Regd. No. A-4

ఉదయం THE LARGEST CIRCULATED TELUGU DAILY

ANDHRA PRABHA, VIJAYAWADA.



ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA & CHITTOOR

సంపుటి: 28 సంచిక: 30 ★ విజయవాడ 1-2-1963 శుక్రవారం ★ 8 పేజీలు వెల: 7 నయాపైసలు

809555

జాతీయ విహంగం

న్యూఢిల్లీ, జనవరి 1:– నెమలిని జాతీయ విహంగంగా పరిగణించడానికి భారత ప్రభుత్వం నిశ్చయించింది. 1960 మే లో టోకియోలో జరిగిన అంతర్జాతీయ విహంగ రక్షణ సంఘం సూచనపై రాష్ట్ర ప్రభుత్వాలతోను, పత్రికలవారితోను సంప్రదించిన మీదటనే ఈ నిర్ణయం జరిగింది.

బొండిలా వద్ద చైనీస్ సైనికుల దారుణ విధ్వంసకాండ

ఆక్రమిత ప్రాంతాలనుంచి వైదొలగుతూ ఆస్తిపాస్తులకు అపారంగా నష్టం కలుగజేసిన వైనం

ఆస్పత్రులను కొల్లకొట్టడమేగాక పంటలనుకూడా దోచుకున్నట్లు ప్రభుత్వ ప్రతినిధి ప్రకటన

న్యూ ఢిల్లీ, జనవరి 31:– ఈశాన్య సరిహద్దు ప్రాంతంలో కామెంగ్ డివిజన్‌లోని బొండిలాలోను, పరిసర ప్రాంతాలలోను దాదాపు 25 లక్షల రూపాయలు విలువచేసే ఆస్తిపాస్తులను చైనీస్ సైనికులు దోచుకోవడంగాని, నాశనం చేయడంగాని చేసినట్లు విదేశవ్యవహారాల మంత్రిత్వశాఖ ప్రతినిధి ఒకరు నేడు ఇక్కడ వెల్లడించారు.

నెలరోజుల ఆక్రమణ అనంతరం చైనీస్ సైనికులు బొండిలాను ఖాళీచేసి వెళ్ళిపోయిన తర్వాత భారత సివిల్ అధికారులు డిసెంబరు 17 వ తేదీన అక్కడ ప్రవేశించేసరికి నగరం యావత్తు పూర్తిగా కొల్లగొట్టబడి హృదయ విదారకంగా కానవచ్చింది. ఉపయోగకరమైన ప్రతి వస్తువును చైనావారు తుడిచిపెట్టి తీసుకుపోయారు.

ఆసుపత్రులలో మందుకు ఒక వస్తువుకూడా లేదు. నగరంలోని ఆహార వస్తువులన్నీ పూర్తిగా అదృశ్యమైనాయి. విద్యుచ్ఛక్తి పరికరాలు కూడా. వాలుగైదు గ్రామాలనుంచి కొత్తగా పండిన ఆహార ధాన్యాలను కూడా చైనావారు పూర్తిగా కొల్లగొట్టుకుపోయారు. ప్రభుత్వ వ్యవసాయ క్షేత్రంలోని పశువులన్నిటిని తోలుకుపోయారు.

సియాంగ్ డివిజన్‌లోని మచూకా, మనిగాంగ్ కేంద్రాలలో చైనావారు ఈ దోపిడీలు ఎక్కువగా సాగించారు.

మచూకాలో లక్షరూపాయలు ఖరీదుచేసే ఆస్తులను, మనిగాంగ్‌లో 50 వేల రూపాయలు ఖరీదుచేసే ఆస్తులను చైనీస్ సైనికులు ఎత్తుకుపోయారు.

ఇండియాకు మిగ్ విమానాల రాక?

(మన విలేఖరి) ఢిల్లీ, జనవరి 31:– ఈపాటికి నాలుగు సోవియెట్ మిగ్ విమానాలు ఇండియాకు అందజేయబడి వుంటాయని ఇక్కడ భావించబడుతున్నది. జనవరి 28 వ తేదీనాడు ఇవి ఇండియాకు చేరవలసి వున్నది.

మిగ్ విమానాలు వాటి గమ్యస్థానాన్ని చేరిన పిమ్మటగాని ఈ విషయాన్ని గురించి తాను వ్యాఖ్యానించజాలనని ఒక ప్రభుత్వ ప్రతినిధి నేడిక్కడ తెలియజేశారు. అయితే, ఆ గమ్యస్థాన మేదో మాత్రం ఆయన చెప్పలేదు.

సుబాంద్రియోకు నెహ్రూ విందు

ఢిల్లీ, జనవరి 31:– ప్రధాని నెహ్రూ నేటిరాత్రి ఇండొనీసియా విదేశాంగమంత్రి డాక్టర్ సుబాంద్రియో గౌరవార్థం తన గృహంలో విందుచేశారు.

చైనీస్‌చే మొంపాజాతి బాలుని అపహరణ

తవాంగ్ ప్రాంతంలో సంఘటన

తేజ్‌పూర్, జనవరి 31:– చైనీస్ ఇటీవల తవాంగ్ ప్రాంతంనుండిఉపసంహరించుకుంటున్న సమయంలో తవాంగ్‌కు దాదాపు 2 మైళ్ళలోగల ఒక గ్రామానికి చెందిన మొంపాజాతి కుర్రవానిని ఒకణ్ణి ఎత్తుకుని పోయినట్లు నిన్న ఇక్కడ అందిన ఒక వార్తద్వారా తెలియవచ్చింది.

ఈ పిల్లవాణ్ణి పెకింగ్‌కు పంపించడమో లేక మనస్సు మార్చి చైనీస్ సిద్ధాంతాలు బోధించడానికి తీసుకొని పోవడమో జరిగిందని ఆవార్త పేర్కొన్నది.

చైనీస్ తవాంగ్ ప్రాంతాన్ని ఆక్రమించుకుని ఉన్న మూడు మాసాలలోను మొంపాజాతి వారిని కనీసం 10 మంది నైనా వధించి ఉంటారని ఇప్పుడు ఇక్కడ అందిన సమాచారాన్నిబట్టి తెలుస్తున్నది. తమతో సహకరించనందువల్ల చైనీస్ వీరిని కాల్చి చంపారు. ఒక సందర్భంలో చైనీస్ థాగ్లా పర్వత శ్రేణిపై దాడి జరిపినప్పుడు ఒక మొంపాజాతి అతను లుంపొవద్దగల భారత సైనికులకు సహాయం చేస్తుండగా చైనీస్ అతన్ని బ దీగా పట్టుకుని కాల్చి వధించడం జరిగింది.

15 మైళ్ళ పొడవునగల తవాంగ్ — బూమ్లా రోడ్డును నిర్మించడంతో కామెంగ్ డివిజన్‌లోని మొంపాలు చైనీస్‌కు ఎంతమాత్రం సహకారం ఇవ్వలేదు.

నీఫాలో అన్ని ప్రాంతాలలోను సివిల్ పరిపాలన పునరుద్ధరణ

పక్షంరోజులలో పూర్తికాగలదని అధికార ప్రతినిధి ప్రకటన

తేజ్‌పూర్, జనవరి 31:– ఈశాన్య సరిహద్దురంగంలో చైనావారు ఖాళీచేసిన దాదాపు అన్ని ప్రాంతాలలోను పదిహేనురోజులలో సివిల్ పరిపాలన పునరుద్ధరించబడుతుందని 'నీఫా' ప్రాంతానికిచెందిన ఒక అధికార ప్రతినిధి నేడు ఇక్కడ విలేఖరులకు చెప్పారు.

దీనితోపాటు చైనీస్ దురాక్రమణ ఫలితంగా అనేక కష్టనష్టాలకు గురిఅయిన కొండజాతి కుటుంబాలవారందరికి పునరావాస సౌకర్యాలు కల్పించబడతాయని కూడా ఆయన అన్నారు.

'నీఫా' తూర్పు ప్రాంతంలో సివిల్ పరిపాలన ఇంతకుముందే పునరుద్ధరింపబడిందని, కాని 'నీఫా' పశ్చిమ ప్రాంతంలోని కామెంగ్ డివిజన్‌లో మాత్రం అధికారులకొరతవల్ల సివిల్ పరిపాలనను పునరుద్ధరించే కార్యక్రమం ఇంకా పూర్తి కాలేదని ఆయన అన్నారు.

'నీఫా'లో తమ కట్టకడపటి స్థావరమైన థాగ్లా పర్వతశ్రేణినుంచి చైనీస్ వైదొలగినదీ లేనిదీ ఆయన ధ్రువీకరించలేదు.


ఢిల్లీలో ఈ నెల 25 వ తేదీని ఆల్ ఇండియా రేడియో ఆడిటోరియంలో జాతీయకవుల సదస్సు జరిగినప్పటి చిత్రం. సదస్సుకు అధ్యక్షతవహించిన సుప్రసిద్ధ తెలుగుకవి శ్రీ విశ్వనాథ సత్యనారాయణ పద్యపఠనం గావిస్తున్న దృశ్యాన్ని దీనిలో చూడవచ్చు.

బెంగాల్ కమ్యూనిస్టు పార్టీలో ముసలం

తిరుగుబాటుదార్లచే పోటీ సంస్థ ఏర్పాటు

కలకత్తా, జనవరి 31:– పశ్చిమ బెంగాల్ కమ్యూనిస్టుపార్టీలో ఇటీవల రాష్ట్రం అంతటా పెద్ద యెత్తున చీలికలు ఏర్పడినవి. మాస్కో అనుకూలవర్గాల వారికి, పెకింగ్ అనుకూలవర్గాలవారికి మధ్య విభేదాలు తీవ్రరూపం ధరించడంతో 450 మంది కమ్యూనిస్టులు పార్టీతో సంబంధాలు తెంచుకొని బైటికి వచ్చేశారు.

వీరిలో పెక్కుమంది రచయితలు, కళాశాలల అధ్యాపకులు, స్కూలు టీచర్లు కూడా ఎందరో ఉన్నారు.

శ్రీ భవానీసేన్, శ్రీ సోమనాథ్‌లాహిరి ఉభయులు పార్టీ నాయకత్వాన్ని స్వీకరించడంతో పెక్కుమంది ప్రముఖ కార్యకర్తలు పార్టీ కార్యకలాపాలను కట్టిపెట్టి తెరవెనుకకు నిష్క్రమించారు కూడా.

ఇది ఇలా ఉండగా శ్రీ సమర్ ముఖర్జీ (ఎమ్. ఎల్. ఎ.) నాయకత్వం క్రింద కొందరు కార్యకర్తలతో విడిగా ఒక పోటీ సంస్థ ఏర్పడినట్లు కూడా తెలుస్తున్నది.

శ్రీ జ్యోతిబాసు ఆదితరులను ప్రభుత్వం అరెస్టు చేసినప్పుడు శ్రీ సమర్ ముఖర్జీ పోలీసు

(మిగతా 3 వ పేజీలో)

వదంతులను లెక్కచేయకండి
వదంతులను వ్యాప్తిచేయకండి

శ్రీ చెన్నుపాటి ఎన్నిక చెల్లదని ట్రిబ్యునల్ తీర్పు

కంకిపాడు నియోజకవర్గంలో తిరిగి ఎన్నికలు జరగాలని జడ్జి ఉత్తర్వులు

(మన విలేఖరి) బందరు, జనవరి 31:– ఆంధ్రప్రదేశ్ శాసనసభకు కంకిపాడునియోజకవర్గంనుంచి ఎన్నిక అయిన కాంగ్రెసు సభ్యుడు శ్రీ చెన్నుపాటి రామకోటయ్య ఎన్నిక చెల్లనేరదని కృష్ణాజిల్లా సెషన్సుజడ్జి శ్రీ ఎం. ఏ. జబ్బార్ నేడు తీర్పు ఇచ్చారు.

శ్రీ జబ్బార్ ఈ ఎన్నిక పిటిషన్‌ను విచారించడానికి ట్రిబ్యునల్‌గా ఎన్నికల ట్రిబ్యునల్‌చే నియమింపబడినారు.

ఈ నియోజకవర్గంలో తిరిగి ఎన్నికలు జరగాలని కూడా జడ్జి తమ తీర్పులో పేర్కొన్నారు.

కృష్ణాజిల్లాలోని కంకిపాడు నియోజకవర్గంనుంచి ఆంధ్రప్రదేశ్ శాసనసభకు ఎన్నిక అయిన శ్రీ చెన్నుపాటి రామకోటయ్య (కాంగ్రెసు), కె. ఆర్. బి. ఎస్. మైనింగ్ కార్పొరేషన్ (విజయవాడ) లో ఒక భాగస్వామి అనీ, ఆ కార్పొరేషన్ రాష్ట్ర ప్రభుత్వ సంస్థ అయిన ఆంధ్రప్రదేశ్ స్టేట్ మైనింగ్ కార్పొరేషన్‌తో కాంట్రాక్టు ఏర్పరచుకున్నదనీ అందుచేత ఈ ఎన్నిక చెల్లదనీ కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ మైనేని లక్ష్మణస్వామి ఎన్నికల పిటిషన్ దాఖలుచేశారు.

పిటిషనర్ తరఫున హైదరాబాద్ హైకోర్టు న్యాయవాది బాలముకుందరెడ్డి, మచిలీపట్నం న్యాయవాది శ్రీ కె. మద్ది రామయ్యచౌదరిగార్లు, అడ్వకేట్ జనరల్ శ్రీ డి. నరసరాజు, శ్రీయుతులు జి. కృష్ణమూర్తి, వి. గంగారావు (గుంటూరు), టి. వి. రామారావు (బందరు) గార్లు మొదటి రెస్పాండెంటు తరఫున వాదించారు. రెండవ రెస్పాండెంటు ఎక్సుపార్టీ అయారు.

ఈ దావాలో మూడవ రెస్పాండెంటు శ్రీ అడుసుమిల్లి దుర్గాప్రసాదరావు.

శ్రీ ముళ్ళపూడి హరిశ్చంద్ర ప్రసాద్ ఎన్నికపై పిటిషన్

ఎన్నికల ట్రిబ్యునల్‌చే త్రోసివేత

(మన విలేఖరి) ఏలూరు, జనవరి 31:– ఆంధ్రప్రదేశ్ శాసన సభకు తణుకు నియోజకవర్గంనుంచి ఎన్నికైన శ్రీ ముళ్ళపూడి హరిశ్చంద్రప్రసాద్ ఎన్నిక చెల్లదంటూ శ్రీ చిట్టూరి ఇంద్రయ్య దాఖలు చేసిన ఎన్నికల పిటిషన్‌ను విచారించిన ఎన్నికల ట్రిబ్యునల్ న్యాయమూర్తి శ్రీ ఎన్. వెంకటరావు (పశ్చిమగోదావరిజిల్లా జడ్జి) నేడు కొట్టివేస్తూ తీర్పుచెప్పారు.

రెస్పాండెంటు ఖర్చులను కూడా వాది చెల్లించాలని న్యాయమూర్తి తీర్పులో పేర్కొన్నారు.

నరసాపురం న్యాయవాది శ్రీ నరసింహం పిటీషనర్ తరఫునా, శ్రీ వి. విశ్వేశ్వరరావు (తణుకు) రెస్పాండెంటు తరఫునా వాదించారు.

బందరుకు శ్రీ భార్గవ రాక

కృష్ణాజిల్లా కాంగ్రెస్ వ్యవహారాల పరిశీలనార్థం

బందరు, జనవరి 31:– కృష్ణాజిల్లా కాంగ్రెస్ వ్యవహారాలను పరిశీలించడానికి అఖిల భారత కాంగ్రెస్ ప్రతినిధి శ్రీ పి. భార్గవ నిన్న రాత్రి యిక్కడకు వచ్చారు. నేటి ఉదయం ఆయన స్థానిక కాంగ్రెస్ ప్రముఖులు శ్రీయుతులు కొడాలి ఆంజనేయులు, కె. పి. మల్లికార్జునుడు, డాక్టర్ అచ్యుతరామయ్యలను వారి వారి ఇళ్ళదగ్గర కలుసుకున్నారు.

జిల్లా కాంగ్రెసు కార్యదర్శి శ్రీ టి. ఎల్. నరసయ్య, శ్రీ భార్గవతో కూడా వున్నారు. శ్రీ భార్గవ స్వర్గీయ డాక్టర్ పట్టాభి సీతారామయ్య ఇంటికి కూడా వెళ్ళి చూశారు.

శ్రీ దాసురాజు పట్టాభి రామారావు కాంగ్రెసువాదిగా శ్రీ భార్గవను కలుసుకుని కాంగ్రెస్ వ్యవహారాలను గురించి చర్చించారు.

(మిగతా 3 వ పేజీలో)

వస్త్రాల దిగుమతులపై భారత, పాకిస్తాన్‌లతో అమెరికా చర్చలు

దిగుమతులలో 75 శాతం వరకు పరిమితం చేయబడినట్టు అమెరికన్ ఉపమంత్రి ప్రకటన

వాషింగ్టన్, జనవరి 31:– అమెరికాకు నూలువస్త్రాలు ఎగుమతిచేస్తున్న ఎనిమిది దేశాల మధ్య ప్రస్తుతం సంప్రతింపులు జరుగుతున్నవని అమెరికా వాణిజ్యశాఖ నేడిచ్చట ప్రకటించింది.

తమనూలువస్త్రాల వాణిజ్యానికి నష్టం కలిగించే చర్యను అమెరికా ప్రభుత్వం తీసుకొన్నదని సంప్రతింపులలో పాల్గొంటున్న ఇండియా, పాకిస్తాన్ ప్రతినిధులు ఫిర్యాదుచేశారు.

రకములస్థాయిని నిర్దేశించడానికై అమెరికా ప్రభుత్వం తన మార్కెట్టుకు చేరిన వస్త్రాలలో నూటికి 90 వంతులభాగాన్ని నిలిపి వుంచవలసి

(మిగతా 3 వ పేజీలో)

విజయవాడ క్లాత్ మార్కెట్ నామకరణ సమస్య: కౌన్సిల్ చర్చ

మంత్రి శ్రీ ఆలపాటి పేరు పెట్టాలనే ప్రతిపాదన ఉపసంహరించాలని నిర్ణయం

విజయవాడ, జనవరి 31:– విజయవాడలో నిర్మించనున్న మునిసిపల్ క్లాత్‌మార్కెట్‌కు రాష్ట్ర మునిసిపల్ వ్యవహారాలమంత్రి శ్రీ ఆలపాటి వెంకటరామయ్య పేరు పెట్టాలనే ప్రతిపాదన నేడిక్కడ జరిగిన పురపాలకసంఘ సమావేశంలో చర్చకు వచ్చినప్పుడు ఆ మార్కెట్ నిర్మాణం చాలాకాలం పడుతుంది గనుక ఇప్పుడు ఆ ప్రతిపాదనను ఉపసంహరించాలని సమావేశం నిర్ణయించినది.

పురపాలక సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ దళవాయి సుబ్బరామయ్య అధ్యక్షత వహించారు.

ఆలాగే మౌలానా అజాద్ మునిసిపల్ ఉరుదూ పాఠశాలకు పురపాలక సంఘ అధ్యక్షుడైన శ్రీ ఎస్. ఎం. ఖుద్దూస్‌పేరు పెట్టాలని అందుకు అవసరమైన బోర్డు (నేంప్లేటు) తయారు చేయడానికి కావలసిన ఖర్చును మంజూరును కూడా నేటి సమావేశం వాయిదా వేసింది.

వైద్యసౌకర్యాల కొరత

కౌన్సిల్ సమావేశ ప్రారంభంలో శ్రీ యల్లా రావు మాట్లాడుతూ బిడవ వార్డులోని ఆస్పత్రి నిర్లక్ష్యం చేయబడిం దన్నారు. ముఖ్యంచి రోగులను సరిగా చూడలేదని ఆయన విమర్శించారు. ఇటీవల ఒకరోగి పరిస్థితి అధ్వాన్నమైందనీ, ఆ రోగిపరిస్థితి చుట్టుప్రక్కలవారిని భయభ్రాంతులను చేసినదనీ అక్కడ రాత్రిపూట కావలావారు లేదని ఆయన అన్నారు.

ఆ ఆస్పత్రి డాక్టరుపై వచ్చిన ఫిర్యాదులు [illegible] ఆ డాక్టరు తన [illegible] నిర్వర్తిస్తున్నాడని

(మిగతా 3 వ పేజీలో)

బొండిలాలో ఆసుపత్రుల పునర్నిర్మాణం

ఢిల్లీలోని వైద్యపరికరాల ఉత్పత్తిదారుల సహాయం

న్యూఢిల్లీ, జనవరి 31:– బొండిలావద్ద 30 పడకలతో ఒక ఆసుపత్రిని నెలకొల్పడానికి అవసరమైన పూర్తిసామగ్రిని ఢిల్లీలోని శస్త్రచికిత్స పరికరాల ఉత్పత్తిదారులు, వ్యాపారస్తుల సంఘంవారు నేడు కేంద్ర ఆరోగ్యమంత్రి శ్రీమతి సుశీలానయ్యర్‌కు బహూకరించారు.

ఇటువంటి విశిష్టమైన కానుక ఇచ్చినందుకు శ్రీమతి నయ్యర్ ఆ సంఘంవారికి కృతజ్ఞత తెలియజేస్తూ దేశంలోని ఇతర ప్రాంతాలలోని శస్త్రచికిత్స పరికరాల ఉత్పత్తిదారులు కూడా వీరు చూపిన మార్గాన్ని అనుసరించడానికి ఇది ప్రోద్బలం ఇవ్వగలదని ఆశిస్తున్నానని అన్నారు.

నీఫాలో చైనీస్ తాము ఆక్రమించిన ప్రాంతాలలో దాదాపు 40 ఆసుపత్రులను నిర్మూలం చేశారని, చిన్నచిన్న పరికరాలు మొదలుకొని [illegible] ఆసుపత్రులలోని [illegible] చైనీస్ సైనికులు తాము అక్కడినుంచి వెళ్ళిపోయేటప్పుడు వెంట తీసుకుని పోయారని శ్రీమతి నయ్యర్ అన్నారు.

[illegible] ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడు శ్రీ కె. జి. [illegible] మాట్లాడుతూ మంత్రికి బహూకరించిన సామగ్రితో ప్రతి వస్తువు ఢిల్లీలోనే ఉత్పత్తి చేయబడిందని అన్నారు.

[illegible], జనవరి 31:– గత ఆదివారం 27 వ తేదీన [illegible] కేంద్రానికి [illegible] శ్రీ [illegible] ప్రారంభోత్సవం చేశారు. కేంద్రంలో 150 మంది చేరారు.



బ్రాంచి ఆఫీసు:
69-సి. రాష్ట్రపతిరోడ్ కింగ్స్‌వే, సికింద్రాబాద్ (ద) ఫోన్, 74605.
డీలర్: ఫోనిక్సు సిండికేట్, కాన్వెంటువీధి, విజయవాడ-1. ఫోన్: 173

తిరిగి మెహబూబ్‌కు అఖండ గౌరవం. మదర్ ఇండియా చిత్రంతో నటీమణి 'నర్గీస్'కు 'పద్మశ్రీ' బిరుదు లభించింది.
సన్ ఆఫ్ ఇండియా చిత్రంతో మెహబూబ్‌ను 'పద్మశ్రీ' బిరుదంతో దేశం గౌరవించింది.



మ్యాట్నీతో ప్రారంభం: విజయవాడ - శ్రీనివాసమహల్, రాజమండ్రి - స్వామిటాకీస్

టెక్కలి డాక్టరుగారి సలహాను తే. 3—2—63
ఉ. 8 నుండి 12 సా. 3 నుండి 5
మీ బిడ్డల లివర్ అండ్ స్ప్లీన్ (బల్ల) వ్యాధుల విషయమై సలహా పొందుడు
హోటల్ బృందావన్, నాంపల్లి, హైదరాబాదు.
ది ఒరిజనల్ లివర్ రెమిడ్ హోమ్ (టెక్కలి) విశాఖపట్నం.



కృష్ణాజిల్లా బొడ్డపాడు (గ్రామకాపురస్తులు) శ్రీ సూర్యదేవర వెంకయ్యగారి కుమార్తు వెంకట కృష్ణారావు (M. Sc., Ph. D.) ఉన్నతశాస్త్ర పరిశోధనకై 31—1—63 న అమెరికాకు వెళ్లారు.

పశువుల వేలం నోటీసు

చింతలదేవి గవర్నమెంటు పశువుల ఫారముకు చెందిన 65 ఒంగోలు జాతి పశువులు, అనగా 11 కోడెలు, 35 ఆవులు, 10 పెయ్యలు 9 దూడలు నెల్లూరు పశువుల ఆసుపత్రి ఆవరణలో ది. 17—2—1963 వ తేదీ, ఆదివారం ఉదయం 11 గం. లగాయితు 2 రోజులు బహిరంగ వేలములో అమ్మబడును. సదరు వేలములో పాల్గొన దలచినవారు వేలము షరతులు, తదితర వివరములు, సూపరింటెండెంటు, గవర్నమెంటు పశువుల ఫారం, చింతలదేవి పోస్టు, నెల్లూరుజిల్లా వారికి వ్రాసి పొందవచ్చును.

గోగినేని ఉమామహేశ్వరరావు,
సూపరింటెండెంటు,
గవర్నమెంటు పశువులఫారం,
చింతలదేవి.

కాఫీ బోర్డు
బెంగుళూరు

మెట్టుపాలెయం, బోర్డు డిపోలో వున్న వివిధ సైజులలో సుమారు 21,000 గోనెలు కొనడానికి సీల్డు టెండర్లు కోరబడుతున్నవి.

టెండరు నోటీసులు, యితర వివరములు అనగా సంఖ్య, రకము, గోనెల సైజు మొదలైనవి కోయంబత్తూరు, పి. బా. నం. 132. కాఫీ బోర్డు, అసిస్టెంటు కాఫీమార్కెటింగు ఆఫీసరు నుండి పొందవచ్చును.

బెంగుళూరులో టెండర్లు 16—2—63 వరకు తీసుకొన బడును.

జి. ఎస్. శ్రీనివాసన్,
చీఫ్ కాఫీ మార్కెటింగ్ ఆఫీసరు,
బెంగుళూరు. 18—1—63

టెండరు నోటీసు
(పశువుల దానా సప్లయి)

1—4—1963 వ తేది నుండి 31—3—1964 వ తేదీ వరకు పశువుల దానా సప్లయి చేసే నిమిత్తము 25—2—63 తేదీ మధ్యాహ్నము 2 గంటలవరకు పలమనేరు ప్రభుత్వ పశువుల ఫారము సూపరింటెండెంటుగారిచే సీలు వేసిన టెండర్లు కోరబడినవి. షరతులు, దానా షెడ్యూలుతోసహా టెండరు ఫారములు పెట్టుకురు 5—10 చెల్లించి చిత్తూరు జిల్లా పలమనేరు పశువులఫారం సూపరింటెండెంటుగారి వద్దనుండి పొంద వచ్చును.

ఫారములు ఒకరివి మరియొకరికి బదిలీ చేసుకొన కూడదు.

సూపరింటెండెంటు,
ప్రభుత్వపశువులఫారం (పి. ఓ.)
పలమనేరు, చిత్తూరుజిల్లా.

టెండరు
ఆంధ్రప్రదేశ్ — పబ్లిక్ హెల్తు
ఇంజనీరింగు శాఖ

పేరువేసిన లంసమ్ కాంట్రాక్టు టెండర్లు ఈ దిగువ ఆఫీసరువారిచే పి.డబ్ల్యు. డి.లోగాని, పబ్లిక్ హెల్తు డిపార్టుమెంటులోగాని రిజిష్టరయి వున్న "ఏ" క్లాసు కంట్రాక్టర్లవద్దనుండి ఈ దిగువ మదహరించిన పనికి 8—3—63 వ తేదీ మధ్యాహ్నం 3 గంటలవరకు తీసుకొనబడును. టెండరు షెడ్యూళ్లు వగైరా 1—2—63 నుండి 1—3—63 వరకు, వాటి ఖరీదు (పోస్టు ఖర్చులు మినహా) చెల్లించి తీసుకొన వచ్చును.

పనిపేరు: ఏలూరు మురికి నీటిపారుదల పథకము క్రింద ట్రీటుమెంటు వర్క్సుకు కావలసిన యంత్రపరికరములు సరఫరాచేసి బిగించి యిచ్చుటకు.

టెండరు షెడ్యూలు ఖరీదు రు. 11—22
ధరావతుసొమ్ము రు. 3,700—

సి. ఆర్. రామ్‌ప్రసాద్,
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్,
పబ్లిక్ హెల్తు డివిజను,
పోస్టుబాక్సు—526, విజయవాడ—3.

శ్రీశుభకృతునామ సంవత్సర
మాఘ శుద్ధ [illegible]
1963 ఫిబ్రవరి 1, శుక్రవారం
శుద్ధ [illegible] రా. 1—22 వరకు
భరణి: తె. 4—21 వరకు
వర్జ్యం: [illegible] 44 నుండి 4—15 వరకు

'పురుషులు కండి!'

మీ నాడులు దృఢమైన వానినిగా చేసుకొండి. ఇనపనాడులు, ఉక్కు కండరాలు మనకు కావాలి. మనం పెద్ద కాలం శోకములు పెట్టి వున్నాము, చాలును. ఇక శోకించవద్దు. లేచి మీ పాదాలపై నిలబడండి. పురుషులు కండి. పురుషులను సృష్టించేమతం, సిద్ధాంతాలే మన కిప్పుడు కావాలి. —శ్రీ వివేకానంద

ఆంధ్రప్రభ

1963 ఫిబ్రవరి 1, శుక్రవారం

కృతనిశ్చయం

"ఇండియా, చైనాలమధ్య సంభవించిన వివాదంలో భారతదేశ స్వాతంత్ర్యం, భారత జాతి ప్రతిష్ఠ రెండూ ఇమిడి వున్నాయి. తన భూభాగాన్ని, తన ఆత్మగౌరవాన్ని సంరక్షించుకొనజాలని దేశం భూమిపై మనడానికే హక్కు లేదు..."

దేశభక్తిగల ప్రతి పౌరుని హృదయం మార్మోగునట్లు ప్రధాని నెహ్రూ ప్రస్తుత క్లిష్ట పరిస్థితులలో భారతప్రజల కృతనిశ్చయాన్ని పై వాక్యాలలో వెల్లడించారు.

సూత్రప్రాయంగా తొలుత కొలంబో ప్రతిపాదనలను అంగీకరించినట్లు ప్రకటించిన చైనా వాటిని నిరాకరించడానికిప్పుడు సాకులు వెతకడంచేత, ఇండియా — చైనా సరిహద్దు పోరాటంలో నూతన పరిస్థితి ప్రారంభం కానున్నది.

తటస్థరాజ్య ప్రతినిధులు అందజేసిన వివరణలతో కొలంబో ప్రతిపాదనలు భారత ప్రభుత్వం సూచించిన షరతులకు అనుకూలంగా వుండడంచేత భారత పార్లమెంటు ఉభయ శాసనసభలుకూడా, ఆ ప్రతిపాదనలను ఆమోదించాయి.

కొలంబో ప్రతిపాదనలను అంగీకరించినంతమాత్రాన సరిహద్దు వివాదంలో తనకుగల హక్కులపై భారత ప్రభుత్వం ఏవిధంగానూ రాజీ పడలేదు. చైనాకూడా కొలంబో ప్రతిపాదనలను సూత్రంగా ఆమోదించే షరతుపైనే చైనా, ఇండియాల ప్రతినిధులు ముఖాముఖి సంప్రతింపులు జరపడానికి ఇండియా అంగీకరించింది.

ప్రశాంత పరిస్థితులలో సంప్రతింపులు కొనసాగాలని చైనా నిజంగా అభిలషించినపక్షాన కొలంబో ప్రతిపాదనలను అది నిర్నిబంధంగా ఆమోదించి ఉండవలసింది. కాని, కొలంబో ప్రతిపాదనలకు 'భారతప్రభుత్వం సూచించిన నిర్వచనాలు' ఇండియాకు అనుకూలంగా వున్నవనే నెపంతో చైనా వాటి నిప్పుడు త్రోసిరాజనడంవల్ల మొత్తం కథ అడ్డంగాతిరిగే అవకాశ మేర్పడింది.

చైనా ఆరోపించినట్టు కొలంబో ప్రతిపాదనలకు భారత ప్రభుత్వం తానుగా ఎట్టి నిర్వచనాలనూ కల్పించలేదు. సందిగ్ధంగా విడిచిపెట్టబడిన కొన్ని అంశాలపై వివరణలనుమాత్రమే ఇండియా కోరింది. కొలంబో సభ సమావేశ కర్తలు వాటిని భారతప్రభుత్వానికి అందజేశారు. సెప్టెంబరు 8 వ తేదీ నాటి పరిస్థితులకు అవి ఇంచుమించు అనుకూలంగా వుండడంచేత, తటస్థరాజ్యాలవారి అభిమతాన్ని మన్నించి చైనాతో సంప్రతింపులకు ఇండియా తన సమ్మతిని ప్రకటించింది

కొలంబో ప్రతిపాదనలను ఆమోదించకుండానే ఇరుదేశాల మధ్య ముఖాముఖి సంప్రతింపులు జరగాలని చైనా కోరడంలో సంప్రతింపులనాటా ఇండియాను లొంగదీయాలనని అది ఆశిస్తున్నట్లు స్పష్టం.

దురాక్రమణమూలంగా తాను వశపరుచుకొన్న భారత భూభాగాలను వదులుకొనడానికి చైనా సిద్ధంగా లేదు. పరిస్థితి సంప్రతింపులన్న ప్రపంచాన్ని మభ్యపరచడానికి మాత్రమే ననీ ఇప్పటికైనా తటస్థరాజ్యాలవారు గ్రహించగలరనే మేము భావిస్తున్నాము.

కొలంబో సభ సమావేశ కర్తలేమి, ఆసియా ఆఫ్రికా ఖండాలకు చెందిన తదితర రాజ్యాలవారేమి ఇటుపై చైనా విషయంలో ఎట్టి వైఖరిని అవలంబించగలరో అది ముందుముందు తేలవలసిన విషయం.

భారతదేశానికి సంబంధించినంతవరకు దాని విధానం సుస్పష్టం. కొలంబో ప్రతిపాదనలకు చైనా ఏమాత్రం వెంటాలగినా దానితో సంప్రతింపులమాట ఇక చెల్లదు. ఎంత త్యాగం చెయ్యవలసివచ్చినా, ఎంతకాలం పోరాడవలసివచ్చినా దురాక్రమణ పూర్తిగా ఉపసంహరించబడేవరకు భారతజాతికి విశ్రాంతి అన్నది లేదు.

కండకావరంచే కన్నుగానని చైనా ఆసియాఖండంలో నేడు తన కత్తికి ఎదురు లేదనీ, యావత్ప్రపంచాన్ని తాను ధిక్కరించగలననీ భ్రమచెంది ఉండవచ్చు. ఒకసారి వంచించబడిన భారతదేశం తిరిగి అట్టి వంచనకు లోనుకాదు.

అట్లాంటిక్ వ్యవస్థకు బ్రిటిష్ విమానబలం

కొంత ప్రత్యేకించడానికి బ్రిటన్ సంసిద్ధత

లండన్, జనవరి 30:— ఉత్తర అట్లాంటిక్ రక్షణ వ్యవస్థకు తన బాంబర్ విమాన దళంలో కొన్ని విమానాలను బ్రిటన్ కేటాయించ గలదని బ్రిటిష్ ప్రధాని శ్రీ హెరాల్డ్ మాక్మిలన్ నేటి రాత్రి యిక్కడ పేర్కొన్నారు.

కామన్స్ సభలో రెండురోజులపాటు రక్షణ సమస్యలపై చర్చను ప్రారంభిస్తూ పోలారిస్ రాకెట్ల విషయంలో అమెరికా, బ్రిటన్లమధ్య యిటీవల కుదిరిన ఒప్పందాన్ని శ్రీ మాక్మిలన్ సమర్థించారు.

పాశ్చాత్య రాజ్యాల రక్షణ పథకం పరంగా

(మిగతా 7 వ కాలంలో)

పారిశ్రామికరంగంలో మొదటినుండీ ఆంధ్రప్రదేశ్‌కు జరుగుతున్న అన్యాయం

రచన: శ్రీ పొత్తూరు పుల్లయ్య

భారీవిద్యుత్ పరికరాల ఫ్యాక్టరీ నిర్మాణాన్ని నిలిపివేయాలని కేంద్రంనుండి ఇచ్చిన [illegible] ఆంధ్రప్రజలను దిగ్భ్రాంతులను చేసింది. ఆంధ్రప్రదేశ్‌కు ఇదివరకు జరిగిన అన్యాయాలన్నిటికంటె ఇది తీవ్రమైనది, దీనిని [illegible] రాష్ట్రంలోని సమస్త రాజకీయ పక్షాల వారు, ప్రముఖులు ఉద్యమిస్తున్నారు. ఏవో సాంకేతిక కారణాలవల్ల ఈ ఫ్యాక్టరీని నిలిపివేయవలసి వచ్చిందని, ఇవి సర్దుబాటైనతరువాత పని ప్రారంభిస్తామని కేంద్రంనుండి వచ్చే గాలివార్తలను ఎవరూ నమ్మటంలేదు.

ఒక్క ఫ్యాక్టరీ నిర్మాణాన్ని నిలిపివేసినంత మాత్రాన ఆంధ్రప్రజలు ఎందుకు యింత ఆందోళన పడాలి? అనేక సంవత్సరాలుగా, ఒకదానితరువాత ఒకటి వరుసగా అన్యాయాలకు గురిఅవుతూ వచ్చిన కారణంగానే ఆంధ్రప్రజలు అకస్మాత్తుగా పూడిపడిన ఈ వార్తపట్ల ఆందోళన ప్రకటిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికంగా వెనుకబడింది. బెంగాల్, మహారాష్ట్ర, పంజాబు, మద్రాసు, ఆఖరుకు మైసూరు, ఒరిస్సా రాష్ట్రాలతోపోల్చినా మన రాష్ట్రం బాగా వెనుకబడింది. పరిశ్రమలననుసరించేరాష్ట్రాల ఆదాయంకూడా వుంటుంది. 1959—60 లో ఆంధ్రప్రదేశ్‌లో తలసరి ఆదాయం 288 రూపాయలుమాత్రమే. అఖిలభారత స్థాయిలో వ్యక్తిగత ఆదాయం 313. అక్షరాస్యతలో కూడా మనం బాగా వెనుకబడి వున్నాము. 1961 జనాభా లెక్కలప్రకారం దేశమంతటా 23.7 శాతం చదువుకున్నవారు వున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో చదువుకున్నవారు 20.8 శాతం మాత్రమే. మనకంటే అస్సాం మహారాష్ట్ర, గుజరాత్, కేరళ, మద్రాస్, మైసూరు, ఒరిస్సా, పంజాబు, బెంగాల్ రాష్ట్రాలు ముందున్నాయి. రాష్ట్రం ఆర్థికవ్యవస్థ వెనుకబడి వున్నప్పుడు ఇతర రంగాలలో కూడా వెనుకబడివుండడం సహజమే. అభివృద్ధికి పునాది పరిశ్రమలు. పారిశ్రామికాభివృద్ధితోపాటు, విద్యా వైజ్ఞానిక రంగాలలో పురోభివృద్ధి సాధ్యం అవుతుందనేది అందరకు తెలిసినదే.

ఆంధ్రప్రదేశ్‌కు పారిశ్రామికంగా మొదటినుండి అన్యాయం జరుగుతున్నదని మనం విమర్శిస్తున్నాము. కేవలం ప్రాంతీయ దృష్టితో, సంకుచిత తత్వంతో (ప్రాంతీయాభిమానంలో) ఈ విమర్శలు సాగిస్తున్నామని కొందరు చెప్పవచ్చు. నిజానికి ఈనాడు జాతీయసమైక్యసాధనగురించి, విచ్ఛిన్నకరశక్తుల నిర్మూలనావశ్యకత గురించి కబుర్లు చెప్పే ప్రముఖులు (ప్రాంతీయ దురభిమానాలతో వ్యవహరిస్తున్నారు. కేంద్రంలోని కొందరు మంత్రులు ప్లానింగ్ కమిషన్ పెద్దల 'సంకుచిత వైఖరి' ఫలితంగానే మనకు అన్యాయము జరుగుతూవుంది. గత 14 సంవత్సరాలలోను ఆంధ్రప్రదేశ్‌కు కేంద్రంనుండి పారిశ్రామికంగా ఎంతవరకు సహాయం లభించిందో పరిశీలిద్దాం.

స్వాతంత్ర్యం వచ్చిన తరువాత కేంద్రప్రభుత్వముక్రిందవున్నపరిశ్రమలువాలకొద్దిమాత్రమే. రైల్వేలు, రక్షణశాఖకుచెందిన పరిశ్రమలు మినహాయిస్తే, కేంద్రప్రభుత్వానికి చెందిన పరిశ్రమలు 1947 నాటికి లేవు. ప్రథమ పంచవర్ష ప్రణాళిక ప్రారంభమయ్యే నాటికి కేంద్ర ప్రభుత్వానికి చెందిన పరిశ్రమల పెట్టుబడి 29 కోట్ల రూపాయలుమాత్రమే. ఆయా ప్రభుత్వ శాఖల నిర్వహణలో వున్న పరిశ్రమలను మినహాయించడం జరిగిందని ముందే చెప్పాను. ఇలాంటి వాటిలో రైల్వేలు ఒకటి. రైల్వే నిర్మాణ ప్రత్యేకశాఖ [illegible] వున్నాయి.

ప్రథమ ప్రణాళికలో జరిగిన అన్యాయం

ప్రథమ పంచవర్ష ప్రణాళికాకాలంలో కేంద్రప్రభుత్వం పరిశ్రమలపై కేంద్రీకరించలేదు. అయినప్పటికీ మొదటి ప్రణాళిక ముగిసేనాటికి వివిధ పరిశ్రమలలో కేంద్రం పెట్టిన పెట్టుబడి మొత్తం 29 కోట్లనుండి 81 కోట్ల రూపాయలకు పెరిగింది. 1956 నాటికి సుమారు 20 ప్రధాన పరిశ్రమలను కేంద్రం ప్రారంభించింది. వానిలో హిందూస్థాన్ మందుల ఫ్యాక్టరీ, కేబుల్స్ ఫ్యాక్టరీ, యంత్రపరికరాల ఫ్యాక్టరీ, టెలిఫోన్ ఫ్యాక్టరీ, భారత్ ఎలక్ట్రానిక్స్ మొదలైన ఫ్యాక్టరీలు వున్నాయి. వాటిలో ఒక్కటికూడా ఆంధ్రకు దక్కలేదు. విశాఖపట్టణంలోని నౌకానిర్మాణ పరిశ్రమను సింధియావారు నష్టంవస్తున్నదని కేంద్రానికి అప్పగించారు. కాబట్టి విశాఖపట్టణంలోని నౌకానిర్మాణ పరిశ్రమ వున్నప్పటికీ అది కేంద్రప్రభుత్వం 'ఉదార వైఖరి' ఫలితం కాదు. ప్రథమ పంచవర్ష ప్రణాళికాకాలంలో కేంద్రం స్థాపించిన లేక ప్రారంభించిన పరిశ్రమలలో ఎక్కువభాగం మహారాష్ట్ర, బెంగాల్, మద్రాసు, మైసూరు రాష్ట్రాలకు దక్కాయి. 1956 నాటికి అనగా, తెలంగాణా కలుపుకొని ఆంధ్రప్రదేశ్ అవతరించేనాటికి కేంద్రం స్వయముగా ఆంధ్రలో ఒకపరిశ్రమను కూడా నెలకొల్పలేదు. కాని ఇదేకాలంలో ప్రతి రాష్ట్రంలోను కేంద్రం కొన్ని పరిశ్రమలను నెలకొల్పింది లేదా ప్రారంభించింది. బెంగుళూరులో యంత్రపరికరాల ఫ్యాక్టరీ, టెలిఫోన్‌ఫ్యాక్టరీ, ఎలక్ట్రానిక్స్ ఫ్యాక్టరీని స్థాపించింది. మహారాష్ట్రంలో పెన్సిలిన్ ఫ్యాక్టరీ మరికొన్ని మందుల ఫ్యాక్టరీలు నెలకొల్పడానికి నిర్ణయించింది. మధ్యప్రదేశ్‌లో న్యూస్‌ప్రింట్, భారీవిద్యుత్ పరికరాల ఫ్యాక్టరీని ప్రారంభించింది. బెంగాల్‌లో కేబుల్స్ ఫ్యాక్టరీ మొదలైనవి ప్రారంభించారు. బీహార్, ఒరిస్సాలలో ఉక్కు ఫ్యాక్టరీలకు పునాదులు పడ్డాయి. ప్రథమ పంచవర్ష ప్రణాళికనాటికి ఇది పరిస్థితి. ఈ కాలంలో ఆంధ్రలో పరిశ్రమలను పెట్టడానికి కేంద్రం ముందుకు రాలేదు.

రెండవ ప్రణాళికలో

ద్వితీయ పంచవర్ష ప్రణాళిక కాలంలో కేంద్రప్రభుత్వం పరిశ్రమలపైన కేంద్రీకరించింది దీనికి అనుగుణంగా ప్రణాళికను కూడా రూపొందించింది. భారీపరిశ్రమలను ప్రభుత్వ రంగంలో నెలకొల్పాలన్న నిర్ణయంకూడ జరిగింది. ఈ లక్ష్యంతో దేశంలో కేంద్రం అనేక పరిశ్రమలను నెలకొల్పింది. ద్వితీయ ప్రణాళిక ముగిసేనాటికి కేంద్రప్రభుత్వం వివిధ రాష్ట్రాలలో తన పరిశ్రమలలో పెట్టిన పెట్టుబడి 953 కోట్లకు పెరిగింది. మొత్తం దేశమంతటా అప్పటికి 42 ప్రధాన పరిశ్రమలను నిర్మించడంకాని, ప్రారంభించడంకాని జరిగింది.

రెండవ ప్రణాళికాకాలంలో కేంద్రం పెట్టిన పెట్టుబడిలో ఎక్కువ భాగం మూడు ఉక్కు ఫ్యాక్టరీలు [illegible]. కాని ఇదేకాలంలో నైవేలీ లిగ్నైటు ఫ్యాక్టరీ, [illegible], భారీ ఇంజనీరింగ్ ఫ్యాక్టరీల నిర్మాణానికి నిర్ణయించారు. 1961 మార్చి నాటికి రూర్కెలా, దుర్గాపూర్, భిలాయ్ ఫ్యాక్టరీలలో 606 కోట్ల రూపాయల పెట్టుబడిని కేంద్రం పెట్టింది. ద్వితీయ ప్రణాళికనాటికి కేంద్రప్రభుత్వంక్రింద ప్రత్యక్షంగా వున్న పరిశ్రమలలో పెట్టుబడి దాదాపు వేయి కోట్ల రూపాయలు, ఆంధ్రప్రదేశ్ జనాభా మూడున్నర కోట్లు దాటింది. జనాభారీత్యా చూసుకొన్నా దేశంలో మన జనాభా 10 శాతం వుంది. ఈవిధంగా చూసినా 1961 నాటికి ఆంధ్రప్రదేశ్‌లో నూరుకోట్ల రూపాయలకు పైగా కేంద్రం పెట్టుబడి పెట్టి వుండవలసింది.

ఆంధ్రప్రదేశ్‌లో కేంద్రంక్రిందవున్న పరిశ్రమలు ప్రాగాటూల్సు ఫ్యాక్టరీ, విశాఖపట్టణంలోని షిప్‌యార్డ్ మాత్రమే. ఇందులో ప్రాగాటూల్సు హైదరాబాదు ప్రభుత్వ కాలంలో 1940 లోనే స్థాపించారు. కాని దురదృష్టవశాత్తూ అది అనుకున్నంతగా అభివృద్ధి కాలేదు. కేంద్రంనుండి తగినంతసహాయం, శ్రద్ధ లేకపోవడమే దీనికి కారణం. విశాఖపట్టణంలోని షిప్‌యార్డును మొదట ప్రైవేటు కంపెనీ స్థాపించింది. కాని చివరకు నష్టం భరించలేక ప్రభుత్వానికి యివ్వడం జరిగింది. ఈ రెండుతప్ప రాష్ట్రంలో కేంద్రం పర్యవేక్షణక్రింద స్థాపించిన పరిశ్రమలు లేవు.

రెండు ప్రణాళికల కాలంలోను రాష్ట్రానికి అన్యాయం జరగడంవల్ల సహజంగా ఆంధ్రులలో అలజడి బయలుదేరింది. హైదరాబాదుకు వచ్చిన ప్రతికేంద్రమంత్రి మనసష్టాన్నసానుభూతిచూపారు. ఢిల్లీకి వెళ్ళి మన మంత్రులు చెప్పినప్పుడుకూడా ఇదే మాట అన్నారు. రాష్ట్ర ప్రజలుకూడా ఆందోళన జరిపారు. ఆందోళన ఫలితంగా నేటికి భారీవిద్యుత్ పరికరాల ఫ్యాక్టరీని యిచ్చారు. దీనిని కూడా పూర్తిగా యివ్వలేదు. ఇందులో సగం భాగాన్ని —బాయిలర్ ఫ్యాక్టరీని మద్రాసుకు తరలించారు. ఆ ఫ్యాక్టరీ నిర్మాణం చకచక సాగిపోతూవుంది. భారీ విద్యుత్‌పరికరాల ఫ్యాక్టరీ తరువాత, రష్యా సహాయంతో కొన్ని మందుల ఫ్యాక్టరీల నిర్మాణానికి కూడా అంగీకరించింది. కాని ఇందులో భారీ విద్యుత్‌పరికరాలకు సుస్పష్టమైనట్లే ఒకవేళ దీని నిర్మాణం జరిగినా తృతీయప్రణాళికా కాలంలో సాధ్యంకాదు.

తృతీయ ప్రణాళికనాటికి పరిస్థితి

తృతీయ ప్రణాళిక నాటికి దేశమంతటా వివిధ పరిశ్రమలలో కేంద్రం పెట్టే పెట్టుబడి 2500 కోట్ల రూపాయలు వుండగలదు. అత్యావర పరిస్థితివున్నా ఈ అంకెలో పెద్దమార్పు వుండదు. మొత్తం ఈ అయిదేళ్ళలోను 1500 కోట్ల రూపాయలను పరిశ్రమలలో పెట్టుబడి పెట్టాలని కేంద్రం సంకల్పించింది. జనాభా నిష్పత్తి ప్రకారం కనీసం మనరాష్ట్రంలో 250 కోట్ల రూపాయల పెట్టుబడి వుండాలి. ఇందులో అయిదవవంతుకూడా 1965 నాటికి ఆంధ్రప్రదేశ్‌లో వుండదు.

ఒక మాటలో చెప్పాలంటే స్వాతంత్ర్యం వచ్చినతరువాత 16 సంవత్సరాల కాలంలోనూ ఆంధ్రప్రదేశ్‌లో కేంద్రం స్వయంగా స్థాపించే పరిశ్రమ ఒక్కటీ వుండదన్నమాట. కాని ఇదే కాలంలో ప్రతిరాష్ట్రంలోను కొన్ని ముఖ్య పరిశ్రమలను నెలకొల్పింది. అంతకుముందున్న వాటిని అభివృద్ధి చేసింది. పొరుగునవున్న మద్రాస్ రాష్ట్రాన్ని ఉదాహరణకు పరిశీలిద్దాము. 1956 లో నైవేలి లిగ్నైట్ కార్పొరేషన్ ప్రారంభమయింది. రష్యా సహాయంతో 120 కోట్ల రూపాయలుఖర్చుపెట్టి అక్కడ థర్మల్ కేంద్రాన్ని

(మిగతా 6 వ పేజీలో)

ప్రాచ్యపశ్చిమ సంస్కృతుల సమన్వయం

అవసరమని సుప్రసిద్ధ తత్త్వవేత్త శ్రీ జాన్సన్ ఉద్ఘాటన

మద్రాసు, జనవరి 31:— ఆధ్యాత్మిక తత్త్వాన్ని విజ్ఞానశాస్త్రాన్ని సమన్వయపరచడమే ఆధునిక యుగ ప్రధాన సమస్య అని నిన్న యిక్కడ దివ్యజ్ఞాన సమాజ సమావేశంలో ప్రముఖ ఆంగ్ల తత్త్వవేత్త [illegible] జాన్సన్ ఉద్ఘాటించారు.

మన చేతులలో, విధ్వంసకర శక్తులు పెద్ద ఎత్తున వున్నాయని, కాని సర్వం నాశనంచేయగల శక్తులను అరికట్టే నిజమైన [illegible] మాత్రం మనకు లోపించినదని, అదే నేటి విషాదమయ జీవితానికి నాంది అని ఆయన అన్నారు.

పశ్చిమ దేశాల విజ్ఞానశాస్త్ర పరిశోధనలలో మెల్లగా సాగుతున్నంతసేపు, ఆధ్యాత్మికవిజ్ఞాన శాస్త్రాలమధ్య నైతిక శక్తులు సమతూకాన్ని వుంచేటట్లు చేసేవని, కాని విజ్ఞాన శాస్త్రం ప్రభుత్వాలు ఉపయోగించుకునేదశ ఏర్పడినపిదప వాటి భేదం విపరీతమైపోయినదనీ దానికి కారణం విజ్ఞానశాస్త్రపరిశోధనలూ, సత్యాన్వేషణ కొరకు జరుగక పోవడమేనని ఆయన పేర్కొన్నారు.

ఈ ఆధునిక సమస్యను పరిష్కరించాలంటే ప్రాక్పశ్చిమదేశాలు పరస్పరహితం చేయవలసివుంటుందని, కొన్ని తరాలవరకు పశ్చిమ దేశాల జీవితం కేవలం విజ్ఞాన శాస్త్రం సాంకేతిక జ్ఞానాలపై ఆధారపడి వుండగా, ప్రాక్‌దేశాల జీవితం ఆధ్యాత్మిక చింతనపై, ఆధారపడివున్నదని ఆయన అన్నారు.

మనోవీణ

భారతి పాటలంటే అవి కేవలం పాటలు కావు. అవి జాతీయతా భావ స్ఫోరకాలు.

ఆయనను గురించి చెప్తూ శ్రీ చామరాజ వడయార్ అలా కవిగా వ్రాస్తూ, [illegible] కూడా దేశంకోసం పోరాడడం విశేషమన్నారు.

తొలినుంచీ మన దేశంలో కవులు కేవలం కవులు కారు.

తాత్త్వికులూ, ద్రష్టలూ కూడా కేవలం అంతలోనే ఆగిపోలేదు.

అలనాటివారిని గురించి మనకు పూర్తి వివరాలు తెలియకపోవచ్చును. కాని తెలిసినంత వరకు అందరూ తామున్నదీ, తాము వ్రాసినదీ ఆచరణలో పెట్టి చూపడానికి సర్వదా ప్రయత్నం చేసినవారే.

భూతదయ మంచిదని చెప్పిన బుద్ధుడు అలా చేసి, చేయించి తరించినవాడే.

శంకరులు కేవలం భాష్యాలు వ్రాయడంతో ఆగక ఆ భావాలను విశ్వవ్యాప్తం చెయడానికి సర్వకాల సర్వావస్థలలోనూ ప్రయత్నించినవాడే.

అలా [illegible] రోజంలో విభేదాలని చెప్పిన వారు కూడా ఆ రోజంలోని వారందరికీ ఆ భావాలు నూరిపోయడానికే ప్రయత్నించారు.

తాము చెప్పినది ఆచరించడానికే ప్రయత్నించారు.

○ ○ ○

అయితే కవులను గురించి మట్టుకు కేవలం వారేదో కల్పనా ప్రపంచంలో విహరిస్తూ ఉంటారని ఒక ప్రథ ఏర్పడింది.

అందులో సత్యం చాలా తక్కువ.

తొలినుంచీ మన కవులు కేవలం కవిత్వం కోసం కవిత్వం వ్రాసినవారు కారు.

కల్పన ఎంతున్నా ఆ కల్పనను, వాస్తవ జగద్వివరణ మరింత వివరంగా, సులువుగా బోధపరిచేందుకే వారు వినియోగించుకున్నారు.

కావ్యాలు వ్రాసినా, నాటకాలు వ్రాసినా సరే పురాణాలూ పుక్కిటి కథలూ చెప్పినా ఎప్పుడూ వారు లోకంతో సంబంధం లేకుండా వ్రాయలేదు.

వారి వ్రాతలలో ఏదో ఒక ఆశయమో లేదో శ్రోతలకో, ప్రేక్షకులకో, చదువరులకో ఒకానొక రీతిలో బోధించడానికే ప్రయత్నం జరిగింది.

అందరూ నోరువిడిచి ధర్మప్రబోధం చేయక పోవచ్చు. కర్తవ్యాన్ని ఉపదేశించక పోవచ్చు.

అందరూ ఇలా నడవాలనో, ఇలా చేయాలనో స్పష్టంగా చెప్పకపోవచ్చు.

కానీ వారు వ్రాసినవన్నీ చదివితే మీలో ఉద్బుద్ధమయ్యే భావం మటుకు ఆనంద సమ్మిళితమై ఏదో ఒక కర్తవ్యాన్నే ప్రేరేపుతుంది.

అది లేకపోతే వారు వ్రాయడమే పడదు.

○ ○ ○

అలాంటివికాక కొన్ని ఖండికలో, ముక్తకాలో కేవలం ఏదో ఒక రసస్ఫూర్తి నిమాత్రం కల్పించి వదలలేని కావచ్చు.

కాని వానిద్వారా ఆర్ద్రమైన మానవ మనస్సు మంచికోసం మమతపడి తీరుతుంది.

అస్తమయంగూర్చి ఒక చిత్రమో, గేయమో ఉంటుందనుకోండి.

నిజానికది ఏ ప్రబోధమూ చేయదు.

కాని మీలో ఒకానొక సౌందర్య పిపాసను రేకెత్తిస్తుంది.

మీ మనసు నొకఅవ్యయానందంలో ముంచి వేస్తుంది.

ఆ విధంగా మీ మనోమాలిన్యాన్ని అది తొలగిస్తుంది. మీ చిత్త సంస్కారాన్ని పెంపొందిస్తుంది.

మీలో ఆగి ఉన్న మానసిక వికారాలను నిర్మూలించడానికి ప్రయత్నిస్తుంది.

ఇలా పరోక్షంగా అది మిమ్మలను మీ మనోధర్మాన్ని ఉత్తమపథం వేపు నడిపించి, మిమ్మలను ఉత్తమ మానవులుగా దిద్ది తీర్చేందుకు జతనంచేసి ఆ విధంగా అది లోకోపకారకం విశ్వశ్రేయస్సంధాయకం అవుతుంది.

○ ○ ○

మరి అలా పరోక్షంగా జనక్షేమంకరాలు కాక కొన్ని ఆయా సమయసందర్భాలనుబట్టి మనిషికి ప్రత్యక్షంగా కర్తవ్యం బోధించేవి కవితలూ, కళలూ కలవు.

వైదిక సాహిత్యంలోనే మనకు అనేకంగా అలా ప్రబోధకాలైన బుక్కులు కానవస్తాయి.

అనుదిన జీవనంలో అవసరమైన వానిని చెప్పేవి కూడా వానిలో లేకపోలేదు.

అలాగే మనిషిలో మంచిని పెంచడానికే కాక, ఆయా తరుణంలో అతని ఎడద కొక ఉత్తేజనం కల్పించి, అతని కొక ధైర్యం కల్పించి, అతనిని ముందుకు నడవమని చెప్పేవీ ఉన్నవి.

అలా ప్రాసంగికంగా చెప్పినవి కాక, దేశభక్తినో, మరొక భక్తినో, మరొక కర్తవ్యపరాయణతనో ప్రబోధించేందుకే ఉత్పన్నమైనవ కావ్యాలూ, కళలూ చాలానే వస్తూ వచ్చినవి.

○ ○ ○

కత్తీ, కలం సవ్యసాచుల్లా ఇరుచేతులా వినియోగించి తాము నమ్మినదానికోసం పోరినవారూ, అందులో బలి అయిపోయినవారూ, అందులో ఆరితేరి విజేతలైనవారూ కూడా మనకు తొలినుంచీ ఉంటున్నారు.

అలాంటివారు లేని రోజులు లేవని కాదు.

వారున్న రోజులూ, వారితో ప్రభావితమైన రోజులూ మన చరిత్రలో చాలానే కానవస్తాయి.

మరి అనూచానంగా వస్తున్న ఆ లక్షణం భారతస్వాతంత్ర్యమహాసంగ్రామం రోజులలోనూ ప్రబుద్ధమై ఉజ్వలత నందుకొనదా మరి.

ఆ కాలంలో ఆటు రణభేరిని తన కావ్యాల ద్వారా వినిపిస్తూనే తాను కూడా రణరంగంలో దుమికి మహావీరులై పోరిన కవులున్నారు, రచయిత లున్నారు.

కావలసినంతమంది ఉన్నారా అనేది ప్రస్తుతం కాదు. ఉన్నారన్నదే ముఖ్యం.

అలాంటి కోవలో కొలికిపూసగా భారతి నిలుస్తాడు.

—విశ్వం

బొంబాయి, జనవరి 30:— మహారాష్ట్రంలోని పన్వేల్‌లోగల ప్రముఖ ఆయుర్వేద వైద్యసంస్థ ధూతపాపేశ్వర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ ఈశాన్యరంగంలో పోరాడుతున్న భారత సైనికుల కోసం బ్రహ్మ అమ్మలైలం రెండు అవున్సులవి 10 వేల సీసాలు అందజేసినట్లు తెలుస్తున్నది.

"ఏమైనాసరే శ్రీశైలం, పోచంపాడు ప్రాజెక్టుల నిర్మాణం తథ్యం"

—మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి ప్రకటన

నెల్లూరు, జనవరి 31:— శ్రీశైలం, పోచంపాడు ప్రాజెక్టుల నిర్మాణంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముందుకు సాగిపోవడం ముమ్మాటికీ నిశ్చయమని ఇరిగేషన్ శాఖామంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి యిక్కడ వక్కాణించారు.

మంత్రి నిన్న పత్రికా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతూ పైని పేర్కొన్న విషయం తెలియజేశారు. ఈ రెండు ప్రాజెక్టుల విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కృతనిశ్చయమై ఉన్నదని ఆయన స్పష్టీకరించారు. వచ్చే సంవత్సరానికి కోటి 50 లక్షలరూపాయలు ప్రత్యేకించబడినవని ఆయన తెలియ జేశారు. ఈ సొమ్ము కాఫర్‌డాం, డైవర్షన్ కాలువలు, తూముల పనులకు వినియోగింప బడగలదు. పోచంపాడు ప్రాజెక్టుకు తెలంగాణా సెక్యూరిటీస్‌నుంచి ఒక కోటి రూపాయలు కేటాయించబడినవి.

విపత్కరపరిస్థితి ఏర్పడి వున్నప్పటికీ నాగార్జునసాగర్ ప్రాజెక్టు వచ్చే సంవత్సరానికి అంచనా వేయబడిన ఖర్చు ఎంతమాత్రం తగ్గించబడదని కూడా ఆయన స్పష్టీకరించారు.

విద్యుచ్ఛక్తి సమస్య

నిధులు చాలినంతగా లేకపోవడంచేత విద్యుచ్ఛక్తి పథకాన్ని విస్తృతం చేయడానికి వీలు కాదని మంత్రి శ్రీ సుబ్బారెడ్డి అన్నారు. విద్యుదుత్పత్తి యింకా ప్రధాన సమస్యగానేవున్నదని, ఈ విషయమై ప్రభుత్వం ఆలోచిస్తున్నదని శ్రీ సుబ్బారెడ్డి చెప్పారు.

మార్చినెలలోగా మాచ్‌ఖండ్‌నుంచి హైదరాబాద్‌కు, నాగార్జునసాగర్ ప్రాంతంమీదుగా లైను వేయబడగలదు. దీనివల్ల తెలంగాణాకు ఉపయోగం కలుగగలదు. శ్రీశైలం ప్రాజెక్టుకు అమెరికా సహాయం లభించ గలదనే ఆశాభావంతో వున్నానని ఆయన చెప్పారు. ఇటీవల శ్రీశైలం వచ్చిచూసిన అమెరికన్ నిపుణుడు ఈ ప్రాజెక్టువల్ల విశేషప్రయోజనం కలుగగలదన్న నమ్మకం ప్రకటించాడని మంత్రి అన్నారు.

(3 వ కాలం తరువాయి)

పోలారిస్ రాకెట్లను బ్రిటన్ తయారు చెయ్యడానికి మూడు నాలుగు సంవత్సరాలు పట్టవచ్చునన్నారు.

కనుకనే క్రిందటి నెలలో బహామాస్‌లో తాను ప్రెసిడెంట్ కెన్నెడీని కలుసుకొన్నప్పుడు బ్రిటన్ లోని బాంబర్ విమానబలంలో కొంత ఉత్తర అట్లాంటిక్ రక్షణ వ్యవస్థకు ప్రత్యేకించగలమనే సూచన చేశామని, దీనివల్ల బ్రిటన్ సంకుచిత జాతీయ ప్రయోజనాన్ని అనుసరించడం లేదని రక్షణ వ్యవస్థతో కలిసి పనిచెయ్యడానికి సిద్ధంగానే వున్నట్లు రుజువు కాగలదని శ్రీ మాక్మిలన్ అన్నారు

పులి ఒకరికి.. తోక ఒకరికి!

క్రిందటి వ్యాసంలో, ధ్వజాలను గురించి పతాకాలను గురించి కొంత వరకు వ్రాశాను. రామాయణ కాలంనాటి చిహ్నాల్ని పేర్కొన్నాను. భారత కాలంనాటికి, ధ్వజానికి, పతాకానికి భేదం కల్పించారు.

పతాకాన్ని వీరు మూడుభాగాలుగా చేశారు. కేతు, బృహత్‌కేతు, సహస్రకేతు...అని వాటికి నామకరణం చేశారు. భారత కాలంలో వీరులు తలొక పతాకం ఏర్పరచుకొన్నారు. అర్జునుడి పతాకంలో హనుమంతుని విగ్రహం వుండేది. తిరుపతి వెంకటకవులు "జెండాపై కపిరాజు" అనే పద్యం వ్రాశారు. ఇది ఎంతో ప్రచారంలోకి వచ్చిన పద్యం. ఎందుకో తెలియదుగాని, ఈ కపిరాజుతోక చాలా పెద్దదిగా చిత్రించ బడేదట.

అశ్వత్థామ పతాకంమీద బంగారు వర్ణంలో 'పులితోక' వుండేదట...పులిరూపమంతా వదిలి ఒక్కతోకనే ఆయనెందుకు వరించారో తెలియదు. భావకవుల్లాగా ఆయన కూడా తోకవేసి 'తక్కిందంతా మీరే వూహించుకోండి' అని వదిలి వేశారేమో! కర్ణుని పతాకంలో పులిగుర్తు వుండేది. కృపాచార్యులవారి పతాకంలో వృషభం గుర్తు వుండేది. భీష్మాచార్యుల పతాకంలో బంగారు గుడ్డుగల సింహం వుండేది.

గురువులైన ద్రోణాచార్యులవారు తమ పతాకంలో 'కమండలం' చిత్రించుకొనేవారు. అస్త్రవిద్యలో అమోఘశక్తిసామర్థ్యాలు గల ఈ ఆచార్యులవారు సాధు జీవనానికి ఆనవాలైన కమండలం వుంచుకోవడ మేమోతెలియదు. మనస్సు వేదాంతంవైపుకు లాగుతున్నా... వృత్తి చిత్తవృత్తిసిలా ధనుర్విద్య మీదనే వుంచి వుంటుంది.

ధర్మరాజుగారి పతాకంమీద తళతళలాడే చంద్రుడు మిలమిలలాడే నక్షత్రాలూ వుండేవట. ఆయన మనస్సంతా నిర్మలమనీ, ఆయనలోగల శాంతి ప్రియత్వ మలాటి వెన్నెలతో సమానమనీ చెప్పడానికి తగ్గట్లుగా వుండాగుర్తు.

కాని ద్రోణాచార్యులవారు వుపయోగించిన 'కమండలం' గుర్తుకూడా ఈయనగారికి బాగానే వుండేది. ఎందువల్లనంటే, కురుక్షేత్ర యుద్ధం ప్రారంభమైనప్పటినుంచి ఈయన ఏ [illegible] ధరణి ఏలగ జాల''—నన్నుపోనీయండి వెళ్లి తపస్సుచేసుకొంటాను అంటూనే వున్నాడు పాపం.

నకులుని పతాకంమీద శరభమృగం వుండేదిట. దాని వీపుమాత్రం బంగారు వర్ణంలో చిత్రించే వారట. సహదేవుని పతాకంలో కాలికి గజ్జెలు, మెళ్లో హారాలువున్న హంసవుండేదిట. అభిమన్యుని పతాకంలో "సారంగపక్షి" వుండేది. ఈ చిహ్నం అచ్చిరాలేదా యువక వీరునికి!

హెడ్‌మాష్టర్ జెండా ఎగరకొట్టాలోయ్.

ఈ ఉదాహరణలనుబట్టి ప్రతివీరుడూ, తన ప్రత్యేకతను నిలబెట్టుకోవడంకోసం, ప్రాభవాన్ని రుజువు చేసుకోవడంకోసం, తలో జెండా ప్రతిష్ఠించుకొన్నారన్నారు. లేకపోతే అయిదుగురు అన్నదమ్ములుంటే అయిదురకాల జెండాలా! ద్రోణాచార్యుడి కోజెండా అయితే, కొడుక్కో జెండా! ఎవడికి వాడే భండనభీము డనిపించుకోవాలని తాపత్రయమా!

ఈ ధ్వజాల్ని వారి వారి రథాలమీద ఎగరవేసేవారు. అందువల్ల యుద్ధసేనను "ధ్వజిని" అనేవారు. ఈధ్వజాల్ని చీల్చడంకోసం, ప్రత్యేకమైన బాణాలుండేవట. వాటి అంచులు అర్ధచంద్రాకారంగావుండి, రివ్వునపోయి పతాకాన్ని చీల్చివేసేవట. ఆ బాణాన్ని 'భల్ల'మనేవారుట. అశ్వత్థామ నకులుడి పతాకం చీల్చడంకోసం ఈ బాణం వదిలాడని పేర్కొన్నారు.

ఇలాటి అశ్వత్థాములు ఈ రోజుల్లో లక్షలాది వున్నారు. 'భల్లాలు' వారికి కొదవ లేదు. పూర్వం ఏదోపగతో అలాటి బాణాలు విసిరేవారు. ఇప్పుడు పగ అక్కర్లా...చేతిలోటా, మనస్సులో మెదిలితే చిలిపివేటా చాలు. ఏ రంగంలోనన్నా చూడండి... తెల్లవారేసరికి పాతధ్వజాలు చిరిగి ఎక్కడో పడుతున్నాయి...క్రొత్తవి వచ్చినిలుస్తున్నాయి.

మావూళ్లో ఒక మాష్టరుగారుండేవారు. ఆయన్ని కలుసుకొని "ఏమిటి మాష్టారు అలా వున్నారు?" ఆరోగ్యం సరిగాలేదా? అంటే.. "ఆరోగ్యానికేం చక్కగావుంది. కాని మనస్సు శాంతిలేదు" అనేవారు.

"ఎందువల్లసార్" అంటే—

"ఏం లేదోయ్! ఆ హెడ్‌మాష్టర్‌గాడి జెండా ఎలాగో అలా ఈ ఎంపత్సరంపేకి అవతల పారెయ్యాలి. అక్కడ మన జెండా పాతాలి. అప్పుడు చూడాలి మన తడాఖా ' అని గర్వంగా చెప్పేవాడు.

"మీరు తలుచుకొంటే ఎంతసేపు మాష్టారూ! అంటే

"తలుచుకొన్నానోయ్! ధ్వజానాశనం' అని జపంచేస్తున్నా మూడుసంవత్సరాలనుంచి. కాకపోతే, గట రాళ్లువేసి కూరుకొన్నాడోయ్ జెండా కర్ర. అందువల్ల పెకలించడం ఆలస్యమవుతోంది అనేవాడు. ఇలా అంటూనే పాపమాయన జీవితమంతా గడిపేశాడు—

వాడిజెండాక్రిందవానావల్ల ప్రేమిటి?

మనవాళ్లు ఎక్కువగా వాడుతూవుంటారు "జెండా పీకేశాడు" అనే మాట. ఒకచోట వున్నవాడు మరో చోటికి వెళ్లాడంటే. "జెండా పీకాడు" అనడం మామూలు. ఒక వ్యక్తిని గురించి ప్రస్తావన వచ్చినప్పుడు "అబ్బే! ఆజెండా సంగతి నమ్మకంలేదు. గట్టిగాపాతిన బావుటా కాదు...ఎప్పుడు పీకి భుజానపెట్టుకుపోతాడో తెలియదు' అనడంకద్దు.

ఒక యువకుడు వుద్యోగందొరక్క అన్నగారి ఇంట్లోవుండి తింటూవుండేవాడు. అది వదినగారికి కష్టంగా వుండేది. తనుచెప్పడం బాగుండదని ఇంటికి వచ్చిన ఒకముసలమ్మతో మరిదికి బుద్ధి చెప్పించింది.

ఆసందర్భంలో ముసలమ్మ వాడిన పదాలివి: 'నాయనా! మీ అన్నయ్య ఏదో తల ఎత్తాడు. తనజెండా తనుఎగరవేసుకొన్నాడు. నువ్వువాడి జెండాపట్టుకొని ఎన్నాళ్లు వాన వల్లిస్తావు తిరుగుతావు? నీదారి నువ్వుచూసుకో...నీజెండా నువ్వుపాతుకో"...ఈ ముసలిముండ మాట కాస్త చెవిని వేసుకో..?'' అని.

సంపాదన బాగావున్నవాళ్లని గురించి చెప్పాల్సి వచ్చినప్పుడు "వాడికేం? జెండా తాడి ఎత్తున ఎగురుతోంది..దాన్ని చూచి వాళ్లెగురుతున్నారు.. దాన్ని దించేవాళ్లూ, వాణ్నిపొంచేవాళ్లూ ఎక్కడా కనిపించడంలేదు' అనడం కద్దు...

ఉద్యోగాలు చేస్తున్నవాళ్లను పైవాళ్ల ప్రాబల్యం వుండాలనడానికి "అన్నిటికన్నాముందు జెండాకో మంచి కర్ర చూచుకోవాలి...అది దొరికితే జెండా ఎగరడానికేం?'' అంటారు.

పొడుగాటిగడకర్రచూచుకో!

మొన్న ఒక ఉద్యోగి, తోటి ఉద్యోగి కిలా సలహా ఇస్తున్నాడు "నీజెండా కేం చాలా బాగుంది. నాలుగురంగులున్నాయి.. పసిడి అంచులున్నాయి...

కాని, మహ్వక తెలివి తక్కువ పనిచేస్తున్నావు. జెండా చంకలో పెట్టుకు తిరుగుతున్నావు...ఏం లాభం? ఒక గడకర్రచూచుకో...మనకు నాలుగైదు గడలున్నాయి (అధికారులు) వాటిలో ఒక పొడుగాటి దాన్ని సంపాదించు...'దాసోహ'మనే త్రాడుకట్టి ఆగడమీద ఎగరెయ్యి...వెయ్యి తుపానులొచ్చినా ఫర్వాలేదు. అప్పుడు పతాక వందనం జేసేవారు వందలూ, వేలూ తయారవుతారు'' అని.

మేమెరుగున్న ఇంట్లో రాజమ్మగారనే ముసలమ్మ వుండేది. అయిదుగురు కొడుకులున్నా ఇంటి పెత్తనమంతా ఆవిడే చూచుకొనేది. వాళ్లనుగురించి ఏదిచెప్పినా "రాజమ్మ" పేరు ముందు వచ్చేది. ఆవిడ కుమారుల్ల విషయం చెప్పవలసి వచ్చినపుడు "ఆ రాజమ్మ ఎత్తిన ధ్వజంక్రింద ఈ పాజయ్యులు పట్టీలుకొడుతున్నారు'' అంటూవుండేవారు.

భర్త పరకాంతా వ్యామోహంలోపడి పరుగులు తీస్తున్నప్పుడు ఆ ఇల్లాలు బాధతో ఇలా అనుకొంటుంది. "ఆయన రథానికి నేను గుర్రాన్ని, ఆ మోజులరంభ కీర్తిధ్వజం అయ్యాం'' అని.

"పంటపొలాలగట్లవెంట నడిచిపోయే పడుచుకత్తెకు పైరుగాలికి ఎగిరే పైటచెంగే విజయపతాక" అని వర్ణిస్తూ వుంటారు కవులు.

అప్పుడప్పుడే జీవితాన్ని సరిదిద్దు కొంటున్న వారిని గురించి చెప్పవలసి వచ్చినప్పుడు "అప్పుడే ఏం చెపుతాం ఆయన్ని గురించి? ఇప్పుడిప్పుడే జెండా కట్టు కొంటున్నాడు...ఇంకో ఏడాది పోతేగాని ఎగరేసి పగలబడి నవ్వడం ప్రారంభం కాదు' అంటారు.

చమత్కారం, దానికి అవసరమైన తెలివితేటలూ వున్నస్త్రీని గురించి చెప్పాల్సి వచ్చినప్పుడు "అమ్మో ఆవిడే! పది జెండాలు పట్టుకు తిరుగుతూ వుంటుంది. ఏది ఎగరవేస్తే లాభమో చూచి అది మాత్రం ఎగరేస్తూ వుంటుంది.

'వంటింట్లో జెండావేరు, సావిట్లో జెండావేరు—వసారాలో జెండావేరు...వాకిట్లో జెండావేరు...ఒక జెండా కనిపెట్టేనవాళ్లుంటారుగాని ఇలావదింటిని ఒక్కసారే కనిపెట్టిన వారెక్కడా కనిపించరు''—అంటూవుంటారు.

పుట్టింటిజెండా అత్తింట ఎగరదు!

ఒక అత్తగారు కోడల్ని తరుచు అంటూ వుండేది "ఓసేవ్! పుట్టింటికాడ ఎగిరే జెండాలిక్కడ ఎగరవే! వాటిని ముడిచి ఒకమూలపారెయ్యి ఇక్కడ జెండా ఎగరాలంటే ఇంకా కొంత కాలం పడుతుంది. నే దాటిపోయిన తర్వాత...నీ జెండాల వాటంతెలిసిందా?' అని. ధ్వజాలు, పతాకాలు—వీటికి సంబంధించిన విషయాలు కొన్నిచూశాం. వచ్చే వ్యాసంలో "ఛత్రం'' చరిత్ర చూద్దాం.

—రావూరు

'నిలిచి గెలిచే నిబ్బరం భగవద్గీత కలిగిస్తుంది'

నేడు భారతీయులకు అదే శరణ్యమని రాష్ట్రపతి రాధాకృష్ణన్ ఉద్ఘాటన

న్యూఢిల్లీ, జనవరి 31:— 'జీవిత సంగ్రామ రంగంనుంచి జటిల సమయాలలో వెన్నిచ్చి పరుగెత్తడం అవివేకం. నిలిచిగెలిచినవాడే సాధకుడు. జీవన సమరంలోనుంచి మానవుడు నిష్క్రమించకుండా కార్యశూరతతో నిలిచి నిశ్చితార్థం సాధించి కృతకృత్యుడు కావడానికి గీతా సందేశం అనూచానంగా మనను ఉత్తేజితులను చేస్తున్నది' అని రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ రక్షణమంత్రి శ్రీ చవన్‌కు తాను వ్రాతలపై వివరించిన గీత ప్రతిని భారతజాతి పక్షాన అందజేస్తూ ఉద్ఘాటించారు.

ప్రాచీన భారత సంస్కృతి పరిరక్షణ సమాజం వారు ఆధీనకారిత మాసానికి పూర్వం 'భగవద్గీత' రాజీనామ సంచిక ఉత్సవం స్వయంగా జరిపింది.

భారత ప్రజా కోటిపై అతిశయ ప్రభావాన్ని ప్రసరింపజేసిన మహోత్తమ గ్రంథం భగవద్గీత అని భారతీయులను స్వయం ఉత్తేజితులను చేసిందని రాష్ట్రపతి చెప్పారు.

భగవద్గీతను అనేకమంది పండితులు, యోగులు వివిధ రీతుల వ్యాఖ్యానించారని, కాని శ్రీ బాలగంగాధర తిలక్ 'గీత'ను కార్యాచరణను ఉద్బోధించే శాసనంగా పేర్కొన్నారని ఆయన అన్నారు.

'భగవద్గీత మానవుని సర్వసంగ పరిత్యాగశక్తి అలవరచుకోవాలని బోధిస్తుంది. అయితే ప్రాపంచిక బాధ్యతలలోనైతం పాలు పంచుకొనగల శక్తి, ఓర్పు ఉండాలనికూడా శాసిస్తున్నది. అభ్యుదయ గామియై మానవుడు ఉద్ధతి నందడానికి జీవన సమరంలో పాల్గొనాలనేదే గీతాసందేశం. జీవన సమర వీరుడై సాధకుడుగా మనడానికే మానవజన్మ సృష్టింపబడింది. సమర రంగంనుంచి జటిల సమయంలో పలాయనం చిత్తగించరాదు. ఇటువంటి సమయంలోనే అర్జునునికి శ్రీకృష్ణభగవానుడు గీతోపదేశం చేశాడు' అని డాక్టరు రాధాకృష్ణన్ వివరించారు.

భగవద్గీత తాత్పర్యంత ప్రతిని శ్రీ చవన్‌కు సమర్పిస్తూ రాష్ట్రపతి అర్జునుని బోధించినట్లే శ్రీకృష్ణ భగవానుడు శ్రీ చవన్ తన విధులను నిర్వహించాలని అభిలషిస్తున్నట్లు దీవించుటగాక అని ఆకాంక్షించారు.

జవాబునిస్తూ శ్రీ చవన్ గీతాసందేశం ఆచరణకు కోట్ల భారతీయులను ఉత్తేజితులను చేసి కార్యరంగానికి ఉద్యమింపజేయగలదన్నారు. మన దేశ భద్రత [illegible] ప్రాచీన సంస్కృతియా అలోను, ఆచార వ్యవహారాలలోను ముడిపడి ఉన్నదని ఉద్ఘాటించారు. ప్రధాని నెహ్రూ, రాష్ట్రపతి రాధాకృష్ణన్‌ల నాయకత్వాన విజయం మనకు తప్పక సిద్ధించగలదని, ధర్మం మన పక్షాన ఉండటం అందుకు మరొక బలమైన కారణమని అన్నారు.

భారత సేవాసంఘం అధ్యక్షుడు శ్రీ ధర్మప్రకాశ్ స్వాగతం చెబుతూ భారత సంస్కృతి, వార సత్వాలను నాశనం చేయదలచి చైనా జరిపిన దురాక్రమణను ఆత్మబలిదానం చేసి ప్రతి భారతీయ వీరుడు ప్రతిఘటించాలని, చైనా కలలు కల్లలు కాక తప్పవని ఉద్ఘాటించారు.

ఇండియాకు అమెరికా ఆర్థిక సహాయం

వచ్చే ఏడు రు. 43.5 కోట్లు వుండగలదని వార్త

న్యూఢిల్లీ, జనవరి 31:— [illegible] ఆర్థిక సంవత్సరంలోవలెనే వచ్చే ఆర్థిక సంవత్సరంలో కూడా అమెరికా మన దేశానికి 43.5 కోట్ల రూపాయలను ఇవ్వ [illegible]. మొత్తంలో ఈ ఆర్థిక సహాయం [illegible] ఏడు తగ్గి ఉండగలదని ఉద్దేశిస్తున్నారు.

విశాఖపట్నం 'కె' కాలనీలో డిస్పెన్సరీ

రిపబ్లిక్ దినోత్సవంనాడు ప్రారంభోత్సవం

(మన విలేఖరి)

విశాఖపట్నం, జనవరి 31:— విశాఖపట్నం పోర్టు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసరు శ్రీ సి. ఆర్. రెడ్డి, రిపబ్లిక్ దినోత్సవంనాడు 'కె' కాలనీలో విశాఖపట్నం పోర్టు డిస్పెన్సరీకి ప్రారంభోత్సవం చేశారు.

డాక్టర్ పి. సీతారామరావు నివేదిక సమర్పించారు.

శ్రీ సంజీవయ్య గుజరాత్ పర్యటన

అహ్మదాబాద్, జనవరి 31:— కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ డి. సంజీవయ్య ఫిబ్రవరి 11వ తేదినుంచి అయిదు రోజులపాటు గుజరాత్‌లో పర్యటించగలరని ఇక్కడ తెలుస్తున్నది.

ఇండొనీసియా విదేశాంగమంత్రి డాక్టర్ సుబాండ్రియో మంగళవారంనాడు ఢిల్లీకి వచ్చినప్పుడు పాలం విమానాశ్రయంలో భారత విదేశాంగశాఖలో మంత్రి శ్రీమతి లక్ష్మీమీనన్ ఆయనకు స్వాగతమిచ్చినప్పటి చిత్రం

భారత చైనా వివాదాన్ని ఆఫ్రికా ఆసియా దేశాల మహాసభ చర్చించదట

కైరో, జనవరి 31:— టాంగనీకాలోని మోషీవద్ద వచ్చేనెల 4వ తేదిన జరుగనున్న ఆఫ్రికా—ఆసియా దేశాల ప్రతినిధుల మహాసభ, వివాదగ్రస్తమైన చైనా—ఇండియా వివాదాన్ని గురించి ప్రస్తావించబోదని, ఇచ్చట మహాసభ సహాయకార్యదర్శి ముర్సీసాదల్‌దిన్ ప్రకటించారు.

కొన్ని సభ్యుల మంది రూపొందించిన ఎజెండాలో, చైనా—ఇండియావివాదాంశం లేదని, మహాసభకు, ఇండియా, చైనాలను ప్రతినిధులను పంపిస్తున్నవి కనుక, ఈ విషయం ఉభయదేశాలు [illegible] నిష్క్రమిస్తున్నాయని, అయినప్పటికీ [illegible] లేకపోలేదని ఆయన అన్నారు.

మొత్తం 62 దేశాల నుండి ప్రతినిధులు వస్తున్నారు. ఆఫ్రో—ఆసియాసాలిడారిటీ సంఘంలో కమ్యూనిస్టు చర్చించాలని చైనా వారు తాపత్రయం పడుతున్నారు. సోవియట్ రష్యాను అదుపులో పెట్టడానికే చైనా ఇండియా పై దాడి జరిపినట్లు తెలుస్తున్నదని కైరోలోని రాజకీయ వ్యాఖ్యాతలు వ్యాఖ్యానిస్తున్నారు.

భౌగోళికంగా విస్తారం ఆఫ్రికా ఆసియా దేశాలతో సంబంధంలేని ఋషియా, ఆఫ్రికా—ఆసియా దేశాల సమైక్య సంఘంలో సభ్యురాలుగా చేర్పించడానికి చైనా నిరాకరిస్తున్నది. ప్రయత్నం అందరికీ ఆశ్చర్యం కలిగిస్తున్నది.

చైనాతో తనకు గల సిద్ధాంత భేదాభిప్రాయాలను పరిగణించవలసినదిగా సోవియట్ యూనియన్ పలుకు నోటీసు ఇచ్చింది. ఏదేని యుద్ధవిరమణ సమస్యలపై చైనా రష్యాలకు గల అభిప్రాయ భేదాలను సైతం చర్చించాలని సోవియట్ రష్యా కోరుతున్నది.

కమ్యూనిస్టు ఆఫ్రికా—ఆసియా దేశాల సంఘంలో చేర్చడానికి చైనా కాదంటే ప్రతి ప్రయత్నాన్ని తాము ఎదిరించగలమని పేర్కొంటుంది ఆఫ్రికా దేశాల ప్రతినిధులు ప్రకటించారు. తమకు, చైనాకు గల అభిప్రాయ భేదాలు [illegible] రష్యా [illegible]. కాని, చైనా తనపై కొనసాగిస్తున్న వ్యతిరేక ప్రచారం దృష్ట్యా తన నిర్ణయాన్ని [illegible] కున్నారు.

పార్లమెంటు, అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజన

1961 జనాభా లెక్కల ప్రకారం ఏర్పాటు చేసేందుకు కేంద్రంచే కమిషన్ ఏర్పాటు

న్యూఢిల్లీ, జనవరి 31:— లోకసభకూ, రాష్ట్రశాసనసభలకూ జరిగే ఎన్నికలలో నియోజకవర్గాల ఎల్లలను నిర్ణయించేందుకు కేంద్రప్రభుత్వం ఒక కమిషన్‌ను నియమించినది. ఈ సంఘంలో ముగ్గురు సభ్యులు వుంటారు.

శ్రీయుతులు జె. ఎల్. కపూర్, (సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి) పి. పి. సిన్హా, (అస్సాంహైకోర్టు మాజీప్రధానన్యాయమూర్తి) నారలుగాక, ఎన్నికల ప్రధానాధికారి శ్రీ కె. వి. కె. సుందరం ఈ కమీషన్‌లో ఎక్సు అఫీషియో సభ్యుడుగా వుంటారు.

శ్రీ జె. ఎల్. కపూర్ ఈ సంఘం అధ్యక్షుడుగా వుంటారు.

రాజ్యాంగంలోని 82 వ సూత్రం ఆనుసరించి ప్రతిసారి జనాభా లెక్కలు తీసుకున్నప్పుడల్లా లోకసభ నియోజకవర్గాల పునర్విభజన జరుగవలసి వున్నది. అలాగే రాజ్యాంగంలోని 170(3)వ సూత్రం ప్రకారం రాష్ట్ర శాసనసభల నియోజకవర్గాలు కూడా ఇలాగే పునర్విభజన జరగాల్సి వున్నది.

గత డిశంబరులో డిలిమిటేషన్ కమిషన్ చట్టాన్ని పార్లమెంటు ఆమోదించింది. ఈ చట్టం జమ్మూకాశ్మీర్, నాగాల్యాండులకు వర్తించదు. ప్రతి రాష్ట్రంలోనూ ఈ సంఘంవారితో మ్మిది మంది సభ్యులు సహాయం చేస్తారు. అందులో ఆ రాష్ట్రానికి చెందిన నలుగురు లోకసభ సభ్యులు, ఆ రాష్ట్ర శాసనసభలోని నలుగురు సభ్యులూ వుంటారు. ఈ సభ్యులను ఆయా శాసనసభల స్పీకర్లు నామినేట్ చేస్తారు.

ఈ సంఘం తన కార్యక్రమానికి సంబంధించిన విధానాన్ని స్వంతంగా నిర్ణయించుకుంటుంది. దీనికి సివిల్‌కోర్టుకు వుండే హక్కులు, అధికారాలు వుంటాయి.

నియోజకవర్గాలను 1961 జనాభా లెక్కల వివరాలపై ఏర్పాటు చేస్తారు.

'చైనా పట్ల ఏమరుపాటు వలదు'

కేంద్ర హోంమంత్రి ఉద్బోధ

భోపాల్, జనవరి 31:— చైనా దురాక్రమణ ప్రమాదం తొలగి పోలేదని, దానిని ఎదుర్కొనడానికి భారత ప్రజలు సదా సమాయత్తం కావాలని, రక్షణ సన్నాహాలను పటుతరం చేయడానికి మహిళలు అందరికన్నా మిన్నగా వ్యవహరించాలని నిన్న ఇక్కడ కేంద్ర హోంమంత్రి శ్రీ లాల్ బహదూర్‌శాస్త్రి, జాతీయ రక్షణ మహిళా సంఘం సమావేశంలో ప్రసంగిస్తూ ఉద్బోధించారు.

రక్షణ నిధి సంఘం అయనకు 40 వేల రూపాయిలు రొక్కం 48 తులాల బంగారం, 80 సవరన్లు బహూకరించారు.

విశాఖపట్నం వర్తక సంఘం వార్షికోత్సవం

విశాఖపట్నం, జనవరి 31:— విశాఖపట్నం వర్తక సంఘం వార్షిక సమావేశం సోమవారం నాడు స్థానిక కన్యకా పరమేశ్వరి దేవాలయంలో జరిగింది. శ్రీ ఎ. నరసింగరావు అధ్యక్షత వహించారు.

శ్రీ అంగారావు సత్యనారాయణ ప్రార్థనతో సభ ప్రారంభమైనది.

కార్యదర్శి శ్రీ కె. జానకిరామయ్య వార్షిక నివేదికను, కోశాధికారి శ్రీ వి. ఎం. రావు జమా ఖర్చులను ప్రవేశపెట్టారు. వాటిని సభవారు ఆమోదించారు.

నూతన సంవత్సరానికి శ్రీ ఎ. నరసింగరావు అధ్యక్షుడుగాను, శ్రీ కె. వి. కామేశ్వరరావు ఉపాధ్యక్షుడుగాను, శ్రీ కె. జానకిరామయ్య కార్యదర్శిగాను, శ్రీ కె. బంగారురాజు సహాయ కార్యదర్శిగాను, శ్రీ వి. ఎం. రావు కోశాధికారిగాను ఎన్నికైనారు. మరో 15 మంది కార్యవర్గ సభ్యులు కూడా ఎన్నికైనారు.

శ్రీ కె. వి. కామేశ్వరరావు అభినందనతో సభ ముగిసింది.

జాతీయ ప్రయోజనమే ట్రేడ్‌యూనియన్ల ప్రధానాశయంగా వుండాలి

బోధన్ సభలో శ్రీ టి. వి. గురుమూర్తి ఉద్బోధ

హైదరాబాద్, జనవరి 31:— ట్రేడ్ యూనియన్లకు జాతీయ ప్రయోజనాలూ, అధికోత్పత్తి సాధనలు ప్రధాన సూత్రాలుగా వుండాలని, అవి రాజకీయ ప్రయోజనాలకు పివ్విస్తరలుగా ఆస్కారంకారాదని కాంగ్రెస్ సంస్థ ఎప్పుడూ ఈ సూత్రాలను పాటిస్తున్నదని, రాష్ట్ర కార్మిక, రవాణాశాఖల మంత్రి శ్రీ టి. వి. గురుమూర్తి ఈనెల 28వ తేదిన బోధన్‌లో జరిగిన ఒక బహిరంగసభలో అన్నారు.

తమయు దేశంలోని కార్మికోద్యమం కాంగ్రెసు (ఐ. ఎన్. టి. యు. సి.) కమ్యూనిస్టు (ఎ. ఐ. టి. యు. సి.) సోషలిస్టు (హెచ్. ఎమ్. ఎస్.) పార్టీలు [illegible] ఆ యా రాజకీయ పార్టీల సిద్ధాంతాలు ఆ యా కార్మిక సంస్థల సూత్రాలుగా [illegible] అయిన వివరించారు. కాంగ్రెసు సంస్థ నిర్మించిన ఐ. ఎన్. టి. యు. సి. పైనా, ఆదిగాని పార్టీ పైనా ఏక్కువ పెత్తనం వున్నదని కూడా ఆయన విమర్శించారు.

ట్రేడ్‌యూనియన్ల కార్యకలాపాలపై ఆయన సమగ్రమైన ఉపన్యాసం చేశారు.

జాతీయ ఆదాయం పెరిగినందునా, ఉత్పత్తులు అధికమైనందునా కార్మికుని తలసరి ఆదాయం కూడా పెరుగుతుందని ఆయన అన్నారు.

దేశంలో ఏర్పడిన అత్యయిక పరిస్థితివల్ల, దురాక్రమణను ఎదుర్కోవడానికి కార్మికవర్గం అత్యధికంగా సహకరించాలని ఆయన అన్నారు. ఈ పరిస్థితి కొనసాగినంతవరకు సమ్మెలు చేయరాదని కూడా ఆయన కోరారు.

కమ్యూనిస్టుల జాతీయ వ్యతిరేక విధానాలను ఆయన తీవ్రంగా విమర్శించారు.

కార్మిక తగాదాలను తప్పనిసరిగా పరిష్కరించి [illegible] ప్రభుత్వం అనుసరించే విధానాన్ని [illegible] అన్నారు.

జాతీయ రక్షణనిధికి [illegible] కార్మికులు అత్యధిక విరాళం ఇవ్వాలని మంత్రి అభిలషించారు.

అంతకుపూర్వం మంత్రిగారిని పురప్రముఖులు పూలదండలతో సత్కరించారు.

హెచ్. ఎం. ఎస్. అధ్యక్షుడు శ్రీ ఎస్. టి. గిరి, కార్మిక సమస్యలలో మంత్రిగారు చూపుతున్న శ్రద్ధను ప్రశంసించారు.

శాసన సభ్యుడు శ్రీ ఎం. గోపాలరెడ్డి కూడా ప్రసంగించారు.

కెనడా రక్షణ వ్యవహారాలు

అమెరికా విదేశాంగశాఖ ప్రకటనపై డీఫెన్‌బేకర్ విమర్శ

ఒట్టావా, జనవరి 31:— కెనడా రక్షణ వ్యవహారాలపై అమెరికా విదేశాంగశాఖ ప్రకటన చేయడం కెనడా అంతరంగిక వ్యవహారాలలో "అనుచితంగా జోక్యం కలిగించుకోవడమే కాగలదని" కెనడియన్ ప్రధాని శ్రీ జాన్ డీఫెన్‌బేకర్ [illegible] ప్రకటించారు.

పి. ఎస్. పి. సోషలిస్టుపార్టీల విలీనీకరణ సమస్య

పి. ఎస్. పి. కార్యవర్గ తీర్మానం

న్యూఢిల్లీ, జనవరి 31:— ప్రజాసోషలిస్టు, సోషలిస్టు పార్టీల విలీనీకరణ విషయంలో సమష్టి ప్రాతిపదికను నిర్ణయించే నిమిత్తం ఆ పార్టీల ప్రతినిధులతో ఒక సంయుక్త సంఘాన్ని నియమించాలని సూచిస్తూ ప్రజాసోషలిస్టుపార్టీ జాతీయ కార్యవర్గం ఒక తీర్మానం ఆమోదించింది.

గత మూడురోజులుగా ఇక్కడ జరుగుతున్న ప్రజాసోషలిస్టు పార్టీ జాతీయ కార్యవర్గ సమావేశం నేటి సాయంకాలం ముగిసింది.

ఈ సంయుక్త సంఘంలో పి. ఎస్. పి. తరపున శ్రీయుతులు ప్రేమ్‌భాసిన్, హెచ్. వి. కామత్, సురేంద్రనాథ్ ద్వివేది, ఎస్. ఎం. జోషి, చంద్రప్రతాపు తివారి, చంద్రశేఖర్, ఎం. ఆర్. దండావతే గారలు సభ్యులుగా వుండాలని కూడా కార్యవర్గం తీర్మానించింది.

సోషలిస్టుపార్టీ కూడా తమ పార్టీ ప్రతినిధులను నియమించి ఈ విషయంలో సహకరించవలసినదిగా పి. ఎస్. పి. కార్యవర్గం కోరింది.

డార్జిలింగ్‌లో భూకంపం

డార్జిలింగ్, జనవరి 31:— నిన్నరాత్రి 11—05 గంటలకు ఇక్కడ భూమి స్వల్పంగా 15 సెకండ్లపాటు కంపించింది. ఆస్తి, ప్రాణనష్టాలు కలిగినట్లు ఇంతవరకు వార్తలు లేవు.

సిలిగురి, జనవరి 31:— నిన్నరాత్రి ఇక్కడ భూమి దాదాపు ఒక సెకండుసేపు కంపించింది. నష్టం సంభవించిన వార్తలు ఇంతవరకు ఏమీ తెలియలేదు.

కొత్తరకం అంబర్ చర్ఖా

గ్రామోద్యోగ పరిశోధనశాలచే తయారు

అహ్మదాబాద్, జనవరి 31:— ఒకేసారి నాలుగు 'అంటె'ల నూలును తీయగల కొత్తరకం అంబరుచర్ఖాను గ్రామోద్యోగ పరిశోధనశాల ఇక్కడ తయారు చేసింది.

ప్రతి 'అంటె' నూలుకూ విడివిడిగా [illegible] వెళ్ళించవచ్చునని ఖాదీబోర్డు నిబంధనలలో వున్నది. ఈ నిబంధనల ప్రకారం ఈ అంబర్‌చర్ఖా వాడే ప్రతి ఒక వ్యక్తి గంటకు 40 గజాలనూలు సంపాదించడానికి వీలవుతుంది.

ఈ అంబర్‌చర్ఖా వాడటం చాలా తేలిక. ఎవ్వడికైనా సులాయాసంగా తీసుకుపోవచ్చును. దీనిని త్వరలో ఆచార్య వినోబాభావేకు పంపిస్తారు. ఆయన ఆమోదం పొందిన తరువాత ఉత్పత్తికి వినియోగిస్తారు.

దీని ఖరీదు రు. 200 ల వరకూ వుంటుంది.

బందరులో శ్రీ భార్గవ

(1 వ పేజీ తరువాయి)

కాంగ్రెసువారిలోని నైతిక ప్రమాణం పడిపోతున్నందుకు శ్రీ భార్గవ విచారం ప్రకటించారు. శ్రీ ఎం. ఆర్. అప్పారావు రాజీనామా చెయ్యడంవల్ల కృష్ణాజిల్లా కాంగ్రెసు ప్రెసిడెంటు పదవికి ఏర్పడ్డ ఖాళీని ఎంత ఉత్తమంగా భర్తీచెయ్యదగునో విషయసేకరణ చెయ్యడమే తాను వచ్చిన పని అని ఆయన చెప్పారు.

నిష్పాక్షికంగా ఎవ రేది చెబితే అదెల్లా వినడానికి సిద్ధంగా ఉన్నా నన్నారు. ఎవరేమి చెప్పదలచినా తనకు చెప్పవచ్చు నన్నారు. విచారణపూర్తి అయిన తరువాత తన నివేదికను ఎ. ఐ. సి. సి. కి నివేదించగల నన్నారు. శ్రీ భార్గవ రేపటివరకు యిక్కడ వుంటారు. శ్రీ అప్పారావు నేటిసాయంకాలం యిక్కడికి విశాఖపట్నం నుండి వస్తున్నారు.

వస్త్రాల దిగుమతులు

(1 వ పేజీ తరువాయి)

వచ్చినట్లు అమెరికా వాణిజ్యమంత్రిత్వశాఖ ప్రకటించింది. దేశంలో పరిశ్రమను తట్టుకొనడానికి, తన మార్కెట్టుకు వచ్చిపడుతున్న సరుకును ఈవిధంగా కట్టుదిట్టం చేయవలసి వచ్చినదని, గత అక్టోబరునెలలో 23 ప్రభుత్వాలు కావించుకొన్న ఒప్పందం ప్రకారం అంతర్జాతీయ దీర్ఘకాలిక నిబంధనలను అనుసరించి, నూలు వస్త్రాలను ఎగుమతి చేస్తున్న దేశాలకు వ్యతిరేకంగా చర్యలు తీసుకొనబడుతున్నట్లు అమెరికా వాణిజ్యశాఖ ప్రకటించింది.

11 దేశాలతో దిగుమతులకు పరిమితులపై ఏర్పాట్లు పూర్తి అయినవని, మరి 8 దేశాలతో సంప్రతింపులు కొనసాగుతున్నవని, యుపి, ఇండియా, పాకిస్తాన్, కొమింటాంగ్ చైనా, జపాన్, దక్షిణకొరియా, ఫిలిప్పైన్స్, పోలండ్ యుగొస్లావియా దేశాలని అమెరికా వాణిజ్యశాఖ వివరించింది.

నూటికి దిగుమతులపై 75 శాతానికి పరిమితి విధింపబడినదని అమెరికన్ మార్కెట్టును అస్తవ్యస్తంచేసే దిగుమతులకట్టు [illegible] వాణిజ్యశాఖ ఉపమంత్రి హిక్‌మన్ ప్రైస్ ప్రకటించారు.

నూలువస్త్రాల దిగుమతి విధానంతో కాటన్యూ గతడిసెంబరులో ప్రారంభమైంది. స్పెయిన్, [illegible], ఫిలిప్పైన్లనుంచి దిగుమతి ఆయేవస్త్రాల కోటాలో కోతకు సంబంధించిన చర్చలు పూర్తి అయినవి.

ప్రెసిడెంట్ సుకర్నోతో లంకరాయబారి చర్చలు

భారత-చైనా సరిహద్దు వివాదంపై

జకార్తా, జనవరి 31:— ఇండొనీసియా ప్రెసిడెంట్ డాక్టర్ సుకర్నో, సింహళ రాయబారి శ్రీ కె. నాగసుందరం నేడు ఇక్కడ ఇండియా—చైనా సరిహద్దు వివాద పరిష్కారానికి సంబంధించిన వివిధ సమస్యలపై సంభాషణలు జరిపినట్లు అంటారా వార్తాసంస్థ ప్రకటించింది.

వివాద పరిష్కారానికి [illegible] కూడా అంటారా వార్తాసంస్థ [illegible] ప్రకటించింది.

[illegible] డాక్టర్ సుకర్నో, శ్రీ నాగసుందరం నేడు [illegible] 30 నిమిషాలపాటు సంభాషణలు జరిపారు.

ఆఫ్రేషియన్ రాజ్యాలలో పలుకుబడికై రష్యా, చైనాల తాపత్రయం

ప్రపంచంలోని దాదాపు అన్ని కమ్యూనిస్టు పార్టీలు మాస్కోను బలపరుస్తున్న సూచన

[illegible], జనవరి 31:— ఆఫ్రేషియన్ రాజ్యాలను తమవైపు ఆకర్షించడానికి చైనాతో జరుగుతున్న తీవ్రమైన పోటీలో ప్రపంచంలోని దాదాపు అన్ని దేశాల కమ్యూనిస్టుపార్టీలు సోవియట్ యూనియన్‌నే బలపరుస్తున్నవి.

టాంగన్యీకాలో ఫిబ్రవరి నాలుగవ తేదీనుంచి జరుగనున్న ఆఫ్రేషియన్ సమైక్యతా మహాసభ సందర్భంలో రాజకీయ పరిశీలకులు ప్రకటించిన అంచనాలనుబట్టి కేవలం మలయా, ఇండొనీసియా కమ్యూనిస్టు పార్టీలు మాత్రమే చైనాకు అండగా నిలబడాయి.

ఇండియా, సింహళ దేశాలలోని కమ్యూనిస్టు పార్టీలు సోవియట్ యూనియన్‌నే బలపరుస్తున్నాయి.

బర్మీస్ కమ్యూనిస్టులు కూడా ఈ విషయంలో రెండు ముఠాలుగా చీలిపోయారు. కొత్తగా నెలకొల్పబడిన బర్మా యునైటెడ్ వర్కర్స్ పార్టీ సోవియట్ యూనియన్ పక్షం వహిస్తున్నట్లు తెలుస్తున్నది.

జపాన్ కమ్యూనిస్టు పార్టీ తటస్థం వహించినట్లు ప్రకటించింది.

ఆఫ్రికా ఖండంలో [illegible] పాత కూడా [illegible].

సిస్ట్రేలియా, కెనడా దేశాలలోని కమ్యూనిస్టు పార్టీలు సోవియట్ యూనియన్ [illegible] పరుస్తున్నాయి. వియెట్నాం కమ్యూనిస్టు పార్టీ ఇంకా చైనాను బలపరుస్తున్నది.

న్యూజిలాండ్ కమ్యూనిస్టు పార్టీ [illegible]. [illegible] మాత్రమే చైనాకు ఉద్దేశించి [illegible] లేదు.

బెంగాల్ కమ్యూనిస్టు పార్టీలో ముసలం

(1 వ పేజీ తరువాయి)

[illegible] అభ్యర్థనాసంఘంలోకి పెట్టినారు.

పార్టీ ప్రస్తుత నాయకులు శ్రీ [illegible] రాజీనామా చేయవలసినదిగా ఆదేశించారు. కాని దానికి ఆయన అంగీకరించలేదు.

పార్టీ అధ్యక్షులు, సభ్యులు చర్చించి యోగం చేసినాకున్నారు. ఆరోపణలపై శ్రీ జ్యోతిబాసు, (అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుడు) శ్రీ గణేష్‌ఘోష్ (ఎం. ఎల్. ఎ.), శ్రీ ప్రమోద్‌దాస్‌గుప్తా, మాజీ కార్యదర్శి శ్రీ ముజఫర్ అహ్మద్ (పార్టీ వ్యవస్థాపకులలో ఒకరు) గార్లను సస్పెండ్ చేసి వారిపై చర్యలు గైకొనాలని పార్టీ జాతీయ నాయకులు సిఫార్సు చేసినట్లు కూడా వార్తలు వినవస్తున్నాయి. ఢిల్లీలో జరుగనున్న పార్టీ జాతీయ కౌన్సిల్ సమావేశంలో ఈ విషయం చర్చకు రావచ్చునని అనుకుంటున్నారు.

రెండింటి విధానాన్ని బలపరుస్తున్న రాష్ట్ర కమ్యూనిస్టులలో ప్రముఖులైన ఒకవర్గం వారు శ్రీ డాంగేను వ్యతిరేకంగా పార్టీ కార్యవర్గంలో పెద్దమొత్తంలో ప్రచారం సాగిస్తున్నట్లు కూడా తెలుస్తున్నది. పార్టీ చైర్మన్ శ్రీ [illegible] [illegible].

విజయవాడ కౌన్సిల్ చర్చ

(1 వ పేజీ తరువాయి)

మునిసిపల్ ఆరోగ్యశాఖాధికారి చెప్పారు. [illegible] కోరుకు [illegible] వున్నారు.

శ్రీమతి [illegible] (కాంగ్రెసు) మాట్లాడుతూ [illegible] పరిశీలించాలని [illegible] చేయవలసి ఉంటుందని అన్నారు.

కౌన్సిలర్లు [illegible] పూర్తిగా తప్పనిసరి లేదని, ప్రజలకు [illegible] మాలు రావటం లేదని, మునిసిపల్ అధికార్ల [illegible] మంది [illegible] ఒక విధానాన్ని రూపొందించవలసినదిగా ఆమె పురపాలక సంఘం అధ్యక్షుని కోరారు.

ఆరోగ్యశాఖాధికారి మాట్లాడుతూ ఏవరికైనా జబ్బు పొందిన పసువులు [illegible] తెలియపరచవలసినదిగా కౌన్సిలర్లను కోరారు. మశూచి వ్యాధి ఉద్ధృతంగా వ్యాపించినప్పుడు వారిని మునిసిపాలిటీ నియమించగల దన్నారు.

రక్షణమంత్రి చవన్‌తో అమెరికన్-కామన్‌వెల్త్ వైమానికనిపుణుల చర్చలు

[illegible], జనవరి 31:— [illegible] అమెరికా, బ్రిటన్, కెనడా, ఆస్ట్రేలియాల వైమానికదళ [illegible] ప్రతినిధుల నాయకులు [illegible] రక్షణమంత్రి శ్రీ వై. బి. చవన్‌ను [illegible].

[illegible] ఎయిర్ మార్షల్ ఏ. ఎమ్. [illegible] కూడా కలుసుకొన్నారు.

న్యూయార్కు ప్రత్తి

న్యూయార్కు, జనవరి 31:—

నేటి ఓపెనింగ్	34.55
నేటి క్లోజింగ్	34.62

జీతం రోజు

జీతం తీసుకున్న రోజు మరునాటికి మీకేమైన మిగులుతున్నదా?

లేక మీ జీతంవల్ల లాభం పొందేది కిరాణా వర్తకుడు, ఛాకలి, పాలవాడు మాత్రమేనా?

జీతంరోజున మొట్టమొదట మీరే కొంత తీసుకోనండి.

మీ భాగం ఎక్కువగా తీసుకొని దానిని కెనరా బ్యాంకు సేవింగ్సు అకౌంటులో వేయండి.

మీ నిలవలు వడ్డీతో కలిసి అంత కంతకు పెరుగుతుండటం గమనించండి.

ఇప్పుడే కెనరా బ్యాంకు సేవింగ్సు అకౌంటు ప్రారంభించి సాలుకు

3%

చక్రవడ్డీ ఆర్జించండి.

క్రమం తప్పకుండ ఈ బ్యాంకులో నిలవచేయండి

CANARA BANK LTD.

కెనరా బ్యాంక్ లి.

స్థాపితం: 1906

★ సమగ్రమైన సర్వీసు

★ ప్యారిటీ సామ్

రిజిష్టర్డు ఆఫీసు: మంగుళూరు

అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసు: బెంగుళూరు

'నిలిచి గెలిచే నిబ్బరం భగవద్గీత కలిగిస్తుంది'

నేడు భారతీయులకు అదే శరణ్యమని రాష్ట్రపతి రాధాకృష్ణన్ ఉద్ఘాటన

న్యూఢిల్లీ, జనవరి 31:— జీవిత సంగ్రామ రంగంనుంచి జటిల సమయాలలో వెన్నిచ్చి పరుగెత్తడం అవివేకం. నిలిచిగెలిచినవాడే సాధకుడు. జీవన సమరంలోనుంచి మానవుడు నిష్క్రమించకుండా కార్యశూరతతో నిలిచి నిశ్చితార్థం సాధించి కృతకృత్యుడు కావడానికి గీతా సందేశం అనూచానంగా మనను ఉత్తేజితులను చేస్తున్నది' అని రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ రక్షణమంత్రి శ్రీ చవన్‌కు తామ్రపత్రాలపై విరచించిన గీత ప్రతిని భారతజాతి పక్షాన అందజేస్తూ ఉద్ఘాటించారు.

ప్రాచీన భారత సంస్కృతి పరిరక్షణ సమితులు కూడా [illegible] అఖిలభారత మానవసేవాసంఘం 'భగవద్గీత'ను రాగిరేకులపై చెక్కించి ఈ సమర్పణోత్సవం ఏర్పాటు జరిపింది.

భారత ప్రజా కోటిపై అనితర సాధ్యమైన ప్రభావం కలిగించిన మహోత్తమ గ్రంథం భగవద్గీత అనీ అది భారతీయేతరులను సైతం ఉత్తేజితులను చేసిందని రాష్ట్రపతి [illegible].

భగవద్గీతను అనేకమంది పండితులు, యోగులు వివిధ రీతుల వ్యాఖ్యానించారని, కాని శ్రీ బాలగంగాధర్ తిలక్ 'గీత'ను కార్యాచరణను ఉద్బోధించే శాసనంగా పేర్కొన్నారని ఆయన అన్నారు.

'భగవద్గీత మానవుని సర్వసంగ పరిత్యాగశక్తి బలపరచుకొనుమని బోధిస్తుంది. అయితే ప్రాపంచిక బాధ్యతయాలలోసైతం పాలు పంచుకొనగల శక్తి, ఒప్పుదల ఉండాలనికూడా శాసిస్తున్నది. అభ్యుదయ గామియై మానవుడు ఉన్నతి సందర్భానికి జీవన సమరంలో పాల్గొనాలనేదే గీతాసందేశం. జీవన సమర వీరుడై సాధకుడుగా మనడానికే మానవజన్మ సృష్టింపబడింది. సమర రంగంనుంచి జటిల సమయంలో పలాయనం చిత్తగించరాదు. ఇటువంటి సమయంలోనే అర్జునునికి శ్రీకృష్ణభగవాను గీతోపదేశం చేశాడు' అని డాక్టరు రాధాకృష్ణన్ వివరించారు.

భగవద్గీత తామ్రపత్ర ప్రతిని శ్రీ చవన్‌కు సమర్పిస్తూ రాష్ట్రపతి అర్జునుని దీవించినటులే శ్రీకృష్ణభగవానుడు శ్రీ చవన్ తన విధులను నిర్దుష్టంగా నిర్వహింపగలుగుదురుగాక దీవించుగాక అని ఆకాంక్షించారు.

జనాకృతిని స్వీకరిస్తూ శ్రీ చవన్ గీతాసందేశం పలక్షలకోట్ల భారతీయులను ఉత్తేజితులను చేసి కార్యరంగానికి ఉద్యమింపజేయగలదన్నారు. మన దేశ భద్రత [illegible] సంప్రదాయాలలోను, ఆచార వ్యవహారాలలోను ఇమిడివున్నదని ఉద్ఘాటించారు. ప్రధాని నెహ్రూ, రాష్ట్రపతి రాధాకృష్ణన్‌ల నాయకత్వాన విజయం మనకు తప్పక సిద్ధించగలదని, ధర్మం మన పక్షాన ఉండటం అందుకు మరొక బలమైన కారణమని అన్నారు.

మానవ సేవాసంఘం అధ్యక్షుడు శ్రీ ధర్మప్రకాశ్ స్వాగతం చెబుతూ భారత సంస్కృతీ వార సత్వాలను నాశనం చేయదలచి చైనా జరిపిన దురాక్రమణను ఆత్మబలిదానం చేసి ప్రతి భారతీయ పౌరుడు ప్రతిఘటించాలని, చైనా కలలు కల్లలు కాక తప్పవని ఉద్ఘాటించారు.

ఇండియాకు అమెరికా ఆర్థిక సహాయం

వచ్చే ఏడు రు. 43.5 కోట్లు వుండగలదని వార్త

న్యూఢిల్లీ, జనవరి 31:— ఏప్రిల్‌తో ఆరంభమయే ఆర్థిక సంవత్సరంలో ఏర్పడే తృతీయ ప్రణాళిక మూడవ సంవత్సరంలో కూడా అమెరికా మన దేశానికి 43.5 కోట్ల రూపాయలను అప్పుగా ఇవ్వ [illegible] మొదటిలో ఈ ఆర్థిక సహాయం వచ్చే ఏడు తగ్గించబడుతుందని' ఉద్దేశిస్తున్నారు.

విశాఖపట్నం 'కె' కాలనీలో డిస్పెన్సరీ

రిపబ్లిక్ దినోత్సవంనాడు ప్రారంభోత్సవం

(మన విలేఖరి)

విశాఖపట్నం, జనవరి 31:— విశాఖపట్నం పోర్టు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసరు శ్రీ సి. ఆర్. రెడ్డి, రిపబ్లిక్ దినోత్సవంనాడు 'కె' కాలనీవద్ద విశాఖపట్నం పోర్టు డిస్పెన్సరీశాఖను ప్రారంభోత్సవం చేశారు.

డాక్టర్ పి. సీతారామరావు నివేదిక సమర్పించారు.

శ్రీ సంజీవయ్య గుజరాత్ పర్యటన

అహమ్మదాబాద్, జనవరి 31:— కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ డి. సంజీవయ్య ఫిబ్రవరి 11 వ తేదీనుంచి అయిదు రోజులపాటు గుజరాత్‌లో పర్యటించ గలరని ఇక్కడ తెలుస్తున్నది.

జీతం రోజు

జీతం తీసుకున్న రోజు మరునాటికి మీకేమైన మిగులుతున్నదా?

లేక మీ జీతంవల్ల లాభం పొందేది కిరాణా వర్తకుడు, చాకలి, పాలవాడు మాత్రమేనా?

జీతంరోజున మొట్టమొదట మీరే కొంత తీసుకొనండి.

మీ భాగం ఎక్కువగా తీసుకొని దానిని కెనరా బ్యాంకు సేవింగ్స్ అకౌంటులో వేయండి.

మీ నిలవలు వడ్డీతో కలిసి అంత కంతకు పెరుగుతుండటం గమనించండి.

ఇప్పుడే కెనరా బ్యాంకు సేవింగ్స్ అకౌంటు ప్రారంభింపు సాలుపు

3%

చక్రవడ్డీ ఆర్జించండి.

క్రమం తప్పకుండ ఈ బ్యాంకులో నిలవచేయండి

CANARA BANK LTD.

కెనరా బ్యాంక్ లి.

స్థాపితము: 1906

★ సమగ్రమైన సర్వీసు

★ పూర్తి హామీ

రిజిష్టర్డు ఆఫీసు: మంగుళూరు

అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసు: బెంగుళూరు

ఇండోనేసియా విదేశాంగమంత్రి డాక్టర్ సుబాండ్రియో మంగళవారంనాడు ఢిల్లీకి వచ్చినప్పుడు పాలం విమానాశ్రయంలో భారత విదేశాంగశాఖలో మంత్రి శ్రీమతి లక్ష్మీమీనన్ ఆయనకు స్వాగతమిచ్చినప్పటి చిత్రం

భారత చైనా వివాదాన్ని ఆఫ్రికా ఆసియా దేశాల మహాసభ చర్చించదట

నైరోబి, జనవరి 31:— టాంగనీకాలోని మోషీవద్ద వచ్చేనెల 4 వ తేదీన జరుగనున్న ఆఫ్రికా—ఆసియా దేశాల ప్రతినిధుల మహాసభ, వివాద గ్రస్తమైన చైనా—ఇండియా వివాదాన్ని గురించి ప్రస్తావించబోదని, ఇచ్చట మహాసభ సహాయకార్యదర్శి ముర్షిసాదల్ లిన్ ప్రకటించారు.

కొన్నాళ్ళనుంచి రూపొందింప బడుతూ వస్తున్న ఎజెండాలో, చైనా—ఇండియా వివాదాంశం లేదని, మహాసభకు, ఇండియా, చైనాలు తమ ప్రతినిధులను పంపిస్తున్నవి కనుక, ఈ విషయం చర్చనీయాంశం కాబోదని తాను విశ్వసిస్తున్నాననీ, అయినప్పటికీ, యిది చర్చకు రాగల సావకాశం మాత్రం లేకపోలేదని ఆయన అన్నారు.

మహాసభకు 62 దేశాలు తమ ప్రతినిధులను పంపిస్తున్నాయి. ఆఫ్రో—ఆసియా సమైక్య సంఘంలో క్యూబాను చేర్పించాలని చైనా చాలా తాపత్రయం పడుతున్నది. సోవియట్ రష్యాను అవమాన పరచడానికే చైనా యిట్టి పట్టుదలవహిస్తున్నదని కైరోలోని రాజకీయ వ్యాఖ్యాతలు వ్యాఖ్యానిస్తున్నారు.

భౌగోళికంగా ఏమాత్రం ఆఫ్రికా ఆసియా దేశాలతో సంబంధంలేని క్యూబాను, ఆఫ్రికా—ఆసియా దేశాల సమైక్య సంఘంలో సభ్యురాలుగా చేర్పించడానికి చైనా చేస్తున్న ప్రయత్నం అందరిని ఆశ్చర్య చకితులను చేస్తున్నది.

చైనాతో తనకు గల సిద్ధాంత భేదాభిప్రాయాలను చర్చించవలసినదిగా సోవియట్ యూనియన్ సభకు నోటీసు యిచ్చింది. వివాదగ్రస్త మయినట్టి సమస్యలపై చైనా రష్యాలకు గల అభిప్రాయ భేదాలను సైతం చర్చించాలని సోవియట్ రష్యా కోరుతున్నది.

క్యూబాను ఆఫ్రికా—ఆసియా దేశాల సంఘంలో చేర్చడానికి చైనా చేసే ప్రతి ప్రయత్నాన్ని తాము ఎదిరించగలమని పెక్కుమంది ఆఫ్రికా దేశాల ప్రతినిధులు ప్రకటించారు. తమకు, చైనాకుగల అభిప్రాయ భేదాలను పెక్కుల నెట్లు పరిష్కరించాలని రష్యా మొదట నిర్ణయించుకున్నది. కాని, చైనా అందుకు [illegible] దృష్ట్యా తన నిర్ణయాన్ని మార్చుకున్నది.

ఆఫ్రేషియన్ రాజ్యాలలో పలుకుబడికై రష్యా, చైనాల తాపత్రయం

ప్రపంచంలోని దాదాపు అన్ని కమ్యూనిస్టు పార్టీలు మాస్కోను బలపరుస్తున్న సూచన

[illegible], జనవరి 31:— ఆఫ్రేషియన్ రాజ్యాలను తమవైపు ఆకర్షించడానికి చైనాతో జరుగుతున్న తీవ్రమైన పోటీలో ప్రపంచంలోని దాదాపు అన్ని దేశాల కమ్యూనిస్టుపార్టీలు సోవియట్ యూనియన్‌నే బలపరుస్తున్నవి.

టాంగన్యికాలో ఫిబ్రవరి నాల్గవ తేదీనుంచి జరుగనున్న ఆఫ్రేషియన్ సమైక్యతా మహాసభ సందర్భంలో రాజకీయ పరిశీలకులు ప్రకటించిన అంచనాలనుబట్టి కేవలం మలయా, ఇండోనేసియా కమ్యూనిస్టు పార్టీలు మాత్రమే చైనాకు అండగా నిలబడాయి.

ఇండియా, సింహళ దేశాలలోని కమ్యూనిస్టు పార్టీలు సోవియట్ యూనియన్‌నే బలపరుస్తున్నాయి.

బర్మీస్ కమ్యూనిస్టులైతే ఈ విషయంలో రెండు ముఠాలుగా చీలిపోయారు. కొత్తగా నెలకొల్పబడిన బర్మా యునైటెడ్ వర్కర్స్‌పార్టీ సోవియట్ యూనియన్‌ను బలపరుస్తున్నట్లు తెలుస్తున్నది.

జపాన్ కమ్యూనిస్టుపార్టీ అధికారికంగా ఏ పక్షాన్నీ వహిస్తున్నట్లు ప్రకటించలేదు.

ఉత్తర వియత్నాంలో కమ్యూనిస్టు పార్టీ కూడా తటస్థంగానే ఉంది.

మధ్యప్రాచ్యంలో చైనాకు ఏవిధమైన మద్దతు గాని లేదు. యూరపులో అయితే ఒక్క అల్బేనియా మాత్రం చైనాను బలపరుస్తున్నట్లు అందరికీ తెలిసినదే.

నార్వేజియన్ కమ్యూనిస్టు పార్టీ [illegible] ఉంది.

ఆస్ట్రేలియా, ఆసియా దేశాలలోని కమ్యూనిస్టు పార్టీలు సోవియట్ యూనియన్‌ను బలపరుస్తుండగా న్యూజిలాండ్ కమ్యూనిస్టుపార్టీ ప్రతిపక్షం వహించేది ఒక నిర్ణయానికి రావలసి యున్నందున దాదాపు తటస్థంగానే ఉంది.

లాటిన్ అమెరికాలో కూడా చైనా—రష్యా విభేదాలను గురించి వ్యాఖ్యలు ప్రముఖంగా ప్రకటిస్తున్నప్పటికీ చైనాకు ఏవిధమైన మద్దతు కానరాలేదని తెలిసి వస్తున్నది.

పార్లమెంటు, అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజన

1961 జనాభా లెక్కల ప్రకారం ఏర్పాటు చేసేందుకు కేంద్రంచే కమిషన్ ఏర్పాటు

న్యూఢిల్లీ, జనవరి 31:— లోకసభకూ, రాష్ట్రశాసనసభలకూ జరిగే ఎన్నికలలో నియోజకవర్గాల ఎల్లలను నిర్ణయించేందుకు కేంద్రప్రభుత్వం ఒక కమిషన్‌ను నియమించినది. ఈ సంఘంలో ముగ్గురు సభ్యులు వుంటారు.

శ్రీయుతులు జె. ఎల్. కపూర్, (సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి) సి. పి. సిన్హా, (అస్సాం హైకోర్టు మాజీ ప్రధానన్యాయమూర్తి) గారలుగాక, ఎన్నికల ప్రధానాధికారి శ్రీ కె. వి. కె. సుందరం ఈ కమిషన్‌లో ఎక్స్ అఫీషియో సభ్యుడుగా వుంటారు.

శ్రీ జె. ఎల్. కపూర్ ఈ సంఘం అధ్యక్షుడుగా వుంటారు.

రాజ్యాంగంలోని 82 వ సూత్రం అనుసరించి ప్రతిసారీ జనాభా లెక్కలు తీసుకున్నప్పుడల్లా లోకసభ నియోజకవర్గాల పునర్విభజన జరగవలసి వున్నది. అలాగే రాజ్యాంగంలోని 170(3)వ సూత్రం ప్రకారం రాష్ట్ర శాసనసభల నియోజకవర్గాలు కూడా ఇలాగే పునర్విభజన జరగాల్సి వున్నది.

గత డిశంబరులో డీలిమిటేషన్ కమిషన్ చట్టాన్ని పార్లమెంటు ఆమోదించింది. ఈ చట్టం జమ్మూ—కాశ్మీర్, నాగాల్యాండులకు వర్తించదు. ప్రతి రాష్ట్రంలోనూ ఈ సంఘంపనికి తొమ్మిది మంది సభ్యులు సహాయం చేస్తారు. అందులో ఆ రాష్ట్రానికి చెందిన నలుగురు లోకసభ సభ్యులు, ఆ రాష్ట్ర శాసనసభలోని అయిదుగురు సభ్యులు వుంటారు. ఈ సభ్యులను ఆ యా శాసనసభల స్పీకర్లు నామినేట్ చేస్తారు.

ఈ సంఘం తన కార్యక్రమానికి సంబంధించిన విధానాన్ని స్వంతంగా నిర్ణయించుకుంటుంది. దీనికి సివిల్‌కోర్టుకు వుండే హక్కులు, అధికారాలు వుంటాయి.

నియోజకవర్గాలను 1961 జనాభా లెక్కల వివరాలపై ఏర్పాటు చేస్తారు.

'చైనాపట్ల ఏమరుపాటు వలదు'

కేంద్ర హోంమంత్రి ఉద్బోధ

భోపాల్, జనవరి 31:— చైనా దురాక్రమణ ప్రమాదం తొలగి పోలేదని, దానిని ఎదుర్కొనడానికి భారత ప్రజలు సదా సమాయత్తం కావాలని, రక్షణ సన్నాహాలను పటుతరం చేయడానికి మహిళలు అందరికన్నా మిన్నగా వ్యవహరించాలని నిన్న యిచ్చట కేంద్ర హోంమంత్రి శ్రీ లాల్ బహదూర్‌శాస్త్రి, జాతీయ రక్షణ మహిళా సంఘం సమావేశంలో ప్రసంగిస్తూ ఉద్బోధించారు.

రక్షణ నిధి సంఘం ఆయనకు 40 వేల రూపాయల రొక్కం 48 ఉన్ని వస్త్రాలు, 80 మఫ్లర్లు బహూకరించారు.

విశాఖపట్నం వర్తకసంఘం వార్షికోత్సవం

విశాఖపట్నం, జనవరి 31:— విశాఖపట్నం వర్తక సంఘం వార్షిక సమావేశం సోమవారంనాడు స్థానిక కన్యకా పరమేశ్వరి దేవాలయంలో జరిగింది. శ్రీ ఎ. నరసింగరావు అధ్యక్షత వహించారు.

శ్రీ ఆగూరావు సత్యనారాయణ ప్రార్థనతో సభ ప్రారంభమైనది.

కార్యదర్శి శ్రీ కె. జానకిరామయ్య వార్షిక నివేదికనూ, కోశాధికారి శ్రీ ఏ. ఎం. రావు జమా ఖర్చులనూ ప్రవేశపెట్టారు. వాటిని సభవారు ఆమోదించారు.

నూతన సంవత్సరానికి శ్రీ ఎం. నరసింగరావు అధ్యక్షుడుగాను, శ్రీ కె. వి. కామేశ్వరరావు ఉపాధ్యక్షుడుగాను, శ్రీ కె. జానకిరామయ్య కార్యదర్శిగాను, శ్రీ కె. బంగారురాజు సహాయ కార్యదర్శిగాను, శ్రీ ఏ. ఎం. రావు కోశాధికారిగాను ఎన్నికైనారు. మరో 15 మంది కార్యవర్గ సభ్యులు కూడా ఎన్నికైనారు.

శ్రీ కె. వి. కామేశ్వరరావు అభినందనలతో సభ ముగిసింది.

జాతీయ ప్రయోజనమే ట్రేడ్‌యూనియన్ల ప్రధానాశయంగా వుండాలి

బోధన్ సభలో శ్రీ వి. వి. గురుమూర్తి ఉద్బోధ

హైదరాబాద్, జనవరి 31:— ట్రేడ్ యూనియన్లకు జాతీయ ప్రయోజనాలూ, అధికోత్పత్తి సాధనలు ప్రధాన సూత్రాలుగా వుండాలని, అవి రాజకీయ ప్రయోజనాలకు, పిచ్చిస్వార్థాలకు ఆస్కారంకారాదని కాంగ్రెస్ సంస్థ ఎప్పుడూ ఈ సూత్రాలను పాటిస్తున్నదని, రాష్ట్ర కార్మిక, రవాణాశాఖల మంత్రి శ్రీ వి. వి. గురుమూర్తి ఈనెల 28 వ తేదీన బోధన్‌లో జరిగిన ఒక బహిరంగసభలో అన్నారు.

ఇప్పుడు దేశంలోని కార్మికోద్యమం కాంగ్రెసు (ఐ. ఎన్. టి. యు. సి.) కమ్యూనిస్టు (ఎ. ఐ. టి. యు. సి.) సోషలిస్టు (హెచ్. ఎమ్. ఎస్.) పార్టీలు నిర్వహిస్తున్నాయనీ ఆ యా రాజకీయ పార్టీల సిద్ధాంతాలు ఆ యా కార్మిక సంస్థల మూల విధానాలపై ప్రభావం కలిగి వుంటున్నాయనీ ఆయన వివరించారు. కాంగ్రెసు సంస్థ ఏర్పాటు చేసిన ఐ. ఎన్. టి. యు. సి. పైనా, అధికార పార్టీ పైనా ఎక్కువ భారం వున్నదని కూడా ఆయన విశదీకరించారు.

ట్రేడ్‌యూనియన్ల కార్యకలాపాలపై ఆయన సమగ్రమైన ఉపన్యాసం చేశారు.

జాతీయ ఆదాయం పెరిగినందునా, ఉత్పత్తులు అధికమైనందునా కార్మికుని తలసరి ఆదాయం కూడా పెరుగుతుందని ఆయన అన్నారు.

దేశంలో ఏర్పడిన అత్యయిక పరిస్థితివల్ల, చైనా దురాక్రమణను ఎదుర్కోవడానికి కార్మికవర్గం సమైక్యమైనాయని ఇది చాలా ప్రోత్సాహకరమైన విషయమనీ ఆయన అన్నారు. ఈ పరిస్థితి శాశ్వతపద్ధతులపై నెలకొనేటట్లు చూడాలని కూడా ఆయన కోరారు.

కమ్యూనిస్టుల జాతీయ వ్యతిరేక విధానాలను ఆయన తీవ్రంగా విమర్శించారు.

కార్మిక తగాదాలను తప్పనిసరిగా పరిష్కర్తలకు ప్రతిపాదించే విషయం ప్రస్తావించి [illegible] ఆమోదిస్తేగాని ఏమీ చేయలేకున్నారు.

జాతీయ రక్షణనిధికి ఒక్కొక్క రోజు వేతనాన్ని కార్మికులు అత్యధిక విరాళం ఇచ్చినందుకు మంత్రి అభినందించారు.

అంతకుపూర్వం మంత్రిగారిని పురవీధులలో ఊరేగించారు.

హెచ్. ఎం. ఎస్. అధ్యక్షుడు శ్రీ ఎస్. వి. గిరి, కార్మిక సమస్యలతో మంత్రిగారు చూపుతున్న శ్రద్ధను ప్రశంసించారు.

శాసన సభ్యుడు శ్రీ ఎం. గోపాలరెడ్డి కూడా ప్రసంగించారు.

బెంగాల్ కమ్యూనిస్టు పార్టీలో ముసలం

(1 వ పేజీ తరువాయి)

జరు [illegible] అజ్ఞాతవాసంలోకి వెళ్ళిపోయారు.

పార్టీ ప్రస్తుత నాయకులు శ్రీ ముఖర్జీని రాజీనామా ఇవ్వమని ఆదేశించారట. కాని దానికి ఆయన అంగీకరించలేదు.

పార్టీ ఆస్తులు, నిధులను దుర్వినియోగం చేసినారన్న ఆరోపణపై శ్రీ జ్యోతిబాసు, (అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుడు) శ్రీ గణేష్‌ఘోష్ (ఎమ్. ఎల్. ఏ.), శ్రీ ప్రమోద్‌దాస్‌గుప్తా, మాజీ కార్యదర్శి శ్రీ ముజఫర్ అహమ్మద్ (పార్టీ వ్యవస్థాపకులలో ఒకరు) గార్లను సస్పెండ్ చేసి వారిపై చర్యలు గైకొనాలని పార్టీ జాతీయ నాయకులు సిఫార్సు చేసినట్లు కూడా వార్తలు వినవస్తున్నాయి. ఢిల్లీలో జరుగనున్న పార్టీ జాతీయ కౌన్సిల్ సమావేశంలో ఈ విషయం చర్చకు రావచ్చునని అనుకుంటున్నారు.

పెకింగ్ విధానాన్ని బలపరుస్తున్న రాష్ట్ర కమ్యూనిస్టులలో ఒకవర్గం వారు శ్రీ డాంగేకు వ్యతిరేకంగా పార్టీ కార్యకర్తలలో పెద్దయెత్తున ప్రచారం సాగిస్తున్నట్లు కూడా తెలుస్తున్నది. పార్టీ చైర్మన్ శ్రీ డాంగే [illegible] చైనా [illegible] పార్టీ విధానంపట్ల [illegible] జాతీయ కౌన్సిల్ తీర్మానంపై [illegible] యూనియన్ కమ్యూనిస్టుపార్టీ [illegible] పార్టీ [illegible] ఉద్యోగుల తొలగింపు [illegible] గురించి ఆ ప్రశ్నావళిలో ప్రస్తావించబడినది.

విజయవాడ కౌన్సిల్ చర్చ

(1 వ పేజీ తరువాయి)

మునిసిపల్ ఆరోగ్యశాఖాధికారి చెప్పారు. నర్సుల కొరత ఎక్కువగా వున్నదన్నారు.

శ్రీమతి మనోహరం (కాంగ్రెసు) మాట్లాడుతూ నర్సులు సెలవు పెట్టినప్పుడు [illegible] తగినంతవుంది లేకపోతే అప్రెంటిసులను [illegible] చేయడం మంచిది అన్నారు.

కౌన్సిలర్లు అడిగిన సమాచారం అధికారులు పూర్తిగా ఇవ్వడం లేదని, ప్రశ్నలకు సరైన జవాబులు రావడం లేదని, మునిసిపల్ అధికార్లవద్దనుండి సరైన సమాచారం రాబట్టడానికి ఏదైనా ఒక విధానాన్ని రూపొందించవలసినదిగా ఆమె పురపాలక సంఘం అధ్యక్షుని కోరారు.

ఆరోగ్యశాఖాధికారి మాట్లాడుతూ ఎవరైనా శిక్షణ పొందిన నర్సులు వుంటే తనకు తెలియజేయవలసినదిగా కౌన్సిలరును కోరారు. మశూచి వ్యాధి ఉధృతంగా వ్యాపించినప్పుడు వాటిని మునిసిపాలిటీ నియమించగల దన్నారు.

రక్షణమంత్రి చవన్‌తో అమెరికన్-కామన్‌వెల్త్ వైమానికనిపుణుల చర్చలు

ఢిల్లీ, జనవరి 31:— నిన్న ఇక్కడకు వచ్చిన అమెరికా, బ్రిటన్, కెనడా, ఆస్ట్రేలియాల వైమానికదళ నిపుణుల బృందం నాయకులు నేడు భారత రక్షణమంత్రి శ్రీ వై. బి. చవన్‌ను కలుసుకొన్నారు.

తరువాత వీరు ఎయిర్ మార్షల్ ఏ. ఎమ్. ఇంజనీర్‌ను కూడా కలుసుకొన్నారు.

న్యూయార్కు ప్రత్తి

న్యూయార్కు, జనవరి 31:—

నేటి ఓపెనింగ్	34.55
నేటి క్లోజింగ్	34.62

కెనడా రక్షణ వ్యవహారాలు

అమెరికా విదేశాంగశాఖ ప్రకటనపై డీఫెన్‌బేకర్ విమర్శ

ఒట్టావా, జనవరి 31:— కెనడా రక్షణ వ్యవహారాలపై అమెరికా విదేశాంగశాఖ ప్రకటన చేయడం కెనడా ఆంతరంగిక వ్యవహారాలలో "అనవసరంగా జోక్యం కలిగించుకొనడమే కాగలదని" కెనడియన్ ప్రధాని శ్రీ జాన్ డీఫెన్‌బేకర్ నిన్న [illegible] ప్రకటించారు.

పి. ఎస్. పి. సోషలిస్టుపార్టీల విలీనీకరణ సమస్య

పి. ఎస్. పి. కార్యవర్గ తీర్మానం

న్యూఢిల్లీ, జనవరి 31:— ప్రజాసోషలిస్టు, సోషలిస్టు పార్టీల విలీనీకరణ విషయంలో సమష్టి ప్రాతిపదికను నిర్ణయించే నిమిత్తం ఆ పార్టీల ప్రతినిధులతో ఒక సంయుక్త సంఘాన్ని నియమించాలని సూచిస్తూ ప్రజాసోషలిస్టుపార్టీ జాతీయ కార్యవర్గం ఒక తీర్మానం ఆమోదించింది.

గత మూడురోజులుగా ఇక్కడ జరుగుతున్న ప్రజాసోషలిస్టుపార్టీ జాతీయ కార్యవర్గ సమావేశం నేటి సాయంకాలం ముగిసింది.

ఈ సంయుక్త సంఘంలో పి. ఎస్. పి. తరఫున శ్రీయుతులు ప్రేమ్‌భాసిన్, హెచ్. వి. కామత్, సురేంద్రనాథ్ ద్వివేది, ఎస్. ఎం. జోషి, చంద్రప్రతాపు తివారి, చంద్రశేఖర్, ఎం. ఆర్. దండావతే గారలు సభ్యులుగా వుండాలని కూడా కార్యవర్గం తీర్మానించింది.

సోషలిస్టుపార్టీ కూడా తమ పార్టీ ప్రతినిధులను నియమించి ఈ విషయంలో సహకరించవలసినదిగా పి. ఎస్. పి. కార్యవర్గం కోరింది.

డార్జిలింగ్‌లో భూకంపం

డార్జిలింగ్, జనవరి 31:— నిన్నరాత్రి 11—05 గంటలకు ఇక్కడ భూమి స్వల్పంగా 15 సెకండ్లపాటు కంపించింది. ఆస్తి, ప్రాణ నష్టాలు కలిగినట్లు ఇంతవరకు వార్తలు లేవు.

సిలిగురి, జనవరి 31:— నిన్నరాత్రి ఇక్కడ భూమి దాదాపు ఒక సెకండ్‌సేపు కంపించింది. నష్టం సంభవించిన వార్తలు ఇంతవరకు ఏమీ తెలియలేదు.

ప్రెసిడెంట్ సుకర్నోతో లంకరాయబారి చర్చలు

భారత-చైనా సరిహద్దు వివాదంపై

జకార్తా, జనవరి 31:— ఇండోనేసియా ప్రెసిడెంట్ డాక్టర్ సుకర్నో, సింహళ రాయబారి శ్రీ కె. నాగసుందరం నేడు ఇక్కడ ఇండియా—చైనా సరిహద్దు వివాద పరిష్కారానికి సంబంధించిన వివిధ సమస్యలపై సంభాషణలు జరిపినటు అంటారా వార్తాసంస్థ ప్రకటించింది.

వివాద పరిష్కారానికి [illegible] మార్గాలు జరుపవలెనని కూడా అంటారా వార్తా సంస్థ [illegible] ప్రకటించింది. [illegible] ఆరు ఆఫ్రో రాజ్యాల ప్రతినిధులు డాక్టర్ సుకర్నో, శ్రీ నాగసుందరం నేడు [illegible] సమయాలలో [illegible] 30 నిమిషాలపాటు సంభాషణలు జరిపారు.

కొత్తరకం అంబర్ చర్ఖా

గ్రామోద్యోగ పరిశోధనశాలచే తయారు

అహమ్మదాబాద్, జనవరి 31:— ఒకసారి నాలుగు 'అంతె'ల నూలును తీయగల కొత్తరకం అంబరుచర్ఖాను గ్రామోద్యోగ పరిశోధనశాల ఇక్కడ తయారు చేసింది.

ప్రతి 'అంతె' నూలుకూ [illegible] ఖాదీబోర్డు నిబంధనలలో వున్నది. ఆ నిబంధనల ప్రకారం ఈ అంబర్‌చర్ఖాను వాడే ప్రతి ఒక వ్యక్తి గంటకు 40 నయాపైసలు సంపాదించడానికి వీలుంటుంది.

ఈ అంబర్‌చర్ఖా వాడటం చాలా తేలిక. ఎక్కడికైనా సునాయాసంగా తీసుకుపోవచ్చును.

దీనిని త్వరలో ఆచార్య వినోబాభావేకు పంపిస్తారు. ఆయన ఆమోదం పొందిన తరువాత ఉత్పత్తికి ఏర్పాటులు చేస్తారు.

దీని ఖరీదు రు. 200 ల వరకూ వుంటుంది.

బందరులో శ్రీ భార్గవ

(1 వ పేజీ తరువాయి)

కాంగ్రెసువారిలోని నైతిక ప్రమాణం పడిపోతున్నందుకు శ్రీ భార్గవ విచారం ప్రకటించారు. శ్రీ ఎం. ఆర్. అప్పారావు రాజీనామా చెయ్యడంవల్ల కృష్ణాజిల్లా కాంగ్రెసు ప్రెసిడెంటు పదవికి ఏర్పడ్డ ఖాళీని ఎంత ఉత్తమంగా భర్తీ చెయ్యదగునో విషయసేకరణ చెయ్యడమే తాను వచ్చిన పని అని ఆయన చెప్పారు.

నిష్పక్షికంగా ఎవ రేది చెబితే అదెల్లా వినడానికి సిద్ధంగా ఉన్నా నన్నారు. ఎవరేని చెప్పదలచినా తనకు చెప్పవచ్చు నన్నారు. వినడంపూర్తి అయిన తరువాత తన నివేదికను ఎ. ఐ. సి. సి. కి నివేదించగల నన్నారు. శ్రీ భార్గవ రేపటివరకు యిక్కడ వుంటారు. శ్రీ అప్పారావు నేటి సాయంకాలం యిక్కడికి విశాఖపట్టణం నుండి వస్తున్నారు.

వస్త్రాల దిగుమతులు

(1 వ పేజీ తరువాయి)

వచ్చినట్లు అమెరికా వాణిజ్యమంత్రిత్వశాఖ ప్రకటించింది. దేశంలో పరిశ్రమను అట్టుకొనడానికి, తన మార్కెట్టుకు వచ్చిపడుతున్న సరుకును ఈవిధంగా కట్టుదిట్టం చేయవలసి వచ్చినదని, గత అక్టోబరునెలలో 23 ప్రభుత్వాలు కావించుకొన్న ఒప్పందం ప్రకారం అంతర్జాతీయ దీర్ఘకాలిక నిబంధనలను అనుసరించి, నూలు వస్త్రాలను ఎగుమతి చేస్తున్న దేశాలకు వ్యతిరేకంగా చర్యలు గైకొనబడుతున్నట్లు అమెరికా వాణిజ్యశాఖ ప్రకటించింది.

11 దేశాలతో దిగుమతులకు పరిమితుల ఏర్పాట్లు పూర్తి అయినవని, మరి 8 దేశాలతో సంప్రతింపులు కొనసాగుతున్నవని, యుకె, ఇండియా, పాకిస్తాన్, హాంకాంగ్ చైనా, జపాన్, దక్షిణకొరియా, ఫిలిప్పైన్స్, పోలండ్, యుగోస్లావియా దేశాలని అమెరికా వాణిజ్యశాఖ వివరించింది.

నాటికి దిగుమతులపై 75 శాతానికి పరిమితి విధింపబడినదని అమెరికన్ మార్కెట్టును అస్తవ్యస్తంచేసే దిగుమతులకట్టు జాగ్రత్త వహించగలమని వాణిజ్యశాఖ ఉపమంత్రి హిక్‌మన్‌ప్రైస్ ప్రకటించారు.

నూలువస్త్రాల దిగుమతి విధానంలో కాఠిన్యం గతడిసెంబరులో ప్రారంభమైంది. స్పెయిన్, గ్రీస్, ఫిలిప్పైన్స్‌లనుంచి ఎగుమతి అయేవస్త్రాల కోటాలో కోతకు సంబంధించిన చర్చలు పూర్తి అయినవి.

చెల్లించిన శిస్తులకు అచ్చు రశీదులు

ఇవ్వాలని గ్రామోద్యోగులకు మంత్రి హెచ్చరిక

హైదరాబాద్, జనవరి 31: భూమిశిస్తులు చెల్లించిన శిస్తులకు అచ్చు రశీదు ఇవ్వని గ్రామోద్యోగులపై కఠిన చర్య తీసుకొనబడునని రెవిన్యూమంత్రి శ్రీ రామచంద్రారెడ్డి నిన్న ఇక్కడ హెచ్చరించారు. ఈ విషయమై అనేక ఫిర్యాదులు అందాయని, ఇకపై రశీదులు ఇవ్వవలసినదిగా తాము ఉద్యోగులకు ఆదేశించామని, అచ్చు రశీదులు తీసుకొని శిస్తులు చెల్లించవలసినదిగా తాము రైతులకు తెలియ జేశామని ఆయన అన్నారు.

బందరులో వైభవంగా సాంస్కృతికోత్సవాలు

హిందూకళాశాల విద్యార్థిసంఘం యాజమాన్యాన

బందరు, జనవరి 29:— బందరు హిందూ కళాశాల విద్యార్థిసంఘం యాజమాన్యాన, కాలేజి ఆడిటోరియంలో 25 వ తేదీనుంచి 27 వరకు భారతీయ సంస్కృతి మహోత్సవాలు జయప్రదంగా జరిగినవి.

శుక్రవారం శ్రీ చిరుమామిళ్ల సుబ్బారావు మంగళ వాద్యము అనంతరం వేదపఠనంతో కార్యక్రమం ప్రారంభమైంది. విజయవాడ ఎస్. ఆర్. ఆర్. అండ్ సి. వి. ఆర్. ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాలు శ్రీ డి. వి. కృష్ణయ్య ఉత్సవాలకు ప్రారంభోత్సవము జరిపారు. హిందూ కళాశాల ప్రిన్సిపాలు డాక్టరు ఎం. గౌరీనాథశాస్త్రి సభకు అధ్యక్షత వహించారు.

శ్రీ కృష్ణయ్య తమ ప్రసంగంలో నేటి విద్యార్థుల అలసత్వాన్ని విమర్శించారు. కృష్ణా ప్రవంతి ఒడ్డున నివసిస్తూనే విజయవాడ పౌరులు తగినంత దాహోదకం పొందలేకుండా వున్నట్లే కళా, సంస్కృతులకు మూలస్థానమైన బందరులో చదువుకునే విద్యార్థులు భారతీయ సంస్కృతీ సాంప్రదాయాల తత్వాన్ని అలవర్చుకోలేకపోతే అది శోచనీయమైన పరిస్థితి యేనన్నారు.

భారతీయులమైన మన నరనరాలా వున్న సంస్కృతిని, మనశిక్షణద్వారా, అలవాట్లద్వారా, అభిరుచులద్వారా పెంపొందించుకో గలగటం వల్ల సంస్కృతివరులం కాగలమని, మూలాధారమైన సంస్కృతిని అణచివేసే ఆధునిక నాగరికతా పరిణామాలకు తల ఒగ్గితే, మనం సాంస్కృతికంగా పతితులమైనట్లే నన్నారు. అనంతకాలమునుండి వస్తూన్న మన సంస్కృతిని పోగొట్టుకున్న నాడు భారతీయమనుగడకే ప్రత్యేకత లేదన్నారు.

26 వ తేదీన రిపబ్లిక్ దినోత్సవం జరిగింది. శ్రీ పైడిపాటి సుబ్బరామశాస్త్రి అధ్యక్షతను శ్రీ అద్దేపల్లి నాగగోపాలరావు, శ్రీ గురజాడ రాఘవశర్మ, శ్రీ కాజా లక్ష్మీనరసింహారావు కవితాగోష్ఠి జరిపారు. సాయంకాలము శ్రీ ధారారామనాథశాస్త్రి (లెక్చరరు ఒంగోలు) నాట్యావధానము నిర్వహించారు.

ప్రిన్సిపాలు శ్రీ గౌరీనాథశాస్త్రి, బహూకరించిన జిల్లా పోలీసుసూపరింటెండెంట్ శ్రీ కె. రామకృష్ణచెట్టి కిని శ్రీ రామనాథశాస్త్రి కృతజ్ఞత చెప్పారు.

శ్రీ శాస్త్రి తన కృతజ్ఞతలు తెల్పుతూ తనకలంకరించిన పూలమాలను రక్షణనిధికిగా వేలము వేయగా లెక్చరరు శ్రీ వై. వి. రమణారావు రు. 200 కు కొని తిర్గి వేలము వేయగా ప్రసాద్ అనే విద్యార్థి రు. 100 కు కొన్నారు. ఈ రు. 800 శ్రీ రామనాథశాస్త్రి రక్షణనిధికి పంపరు. గాంధీ నెహ్రూ జంటగావున్న చిత్రపటాన్ని డా. టి. వి. యస్. చలపతిరావు వేలము వేయగా రు. 40 కు శ్రీ వేదాంతం రామచంద్రరావు కొన్నారు. ఈ చిత్రాలు ఒక విద్యార్థి రక్తముతో గీయబడ్డవి.

27 వ తేదీని లోక్—అనుకరణసభ, డాక్టరు టి. వి. ఎస్. చలపతిరావు (ఎం.ఎల్.ఏ., విజయవాడ) స్పీకరుగా వ్యవహరించారు. శ్రీ ఎం. గోపాలరావు—ప్రధానమంత్రి, శ్రీ ఎ. ఎం. చౌదరి ప్రతిపక్షనాయకుడు. ప్రతిపాదింపబడిన బిల్లు—డన్ రెగ్యులేషన్సు చివరకు వీగిపోయెను. ఇది ప్రధానమైన విషయము కాదనీ, ప్రస్తుత అత్యవసరపరిస్థితి దృష్ట్యా ప్రభుత్వం రాజీనామా నివ్వ నక్కరలేదనీ స్పీకరు నిర్ణయించారు. 50 ప్రశ్నలతో ప్రశ్నకాలము చాలా వినోదంగా గడచింది. సంగీత గీతావళ పోటీలు నిర్వహింపబడినవి

జయశ్రీ నాట్యబృందము, నాట్యసుందర కళాప్రవీణులు, ఆంధ్రా సిస్టర్సు భరతనాట్య ప్రదర్శనలు జరిపారు. రేడియోగాయకురాలు కుమారి వింజమూరి లక్ష్మి సంగీతజ్యోతి నిర్వహించారు. విద్యార్థుల నాటక ప్రదర్శనలు జరిగాయి.

గుడివాడలో త్యాగరాజ ఆరాధనోత్సవాలు

గుడివాడ, జనవరి 29:— గుడివాడలో శ్రీ త్యాగరాజ ఆరాధనోత్సవాలు శ్రీరామనవమి... అధ్వర్యాన స్థానిక శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో జరిగినవి. శ్రీ జి. యస్. ఆర్. ఆంజనేయులు యీ ఉత్సవాలను ప్రారంభించారు. ప్రముఖగాయకులు శ్రీ చిలకలపూడి వెంకటేశ్వర్లు, శ్రీమతి రామలక్ష్మి రంగనాథన్, కె. జయలక్ష్మి సంతానం, టి. ఎ. సీత, కోకా సత్యవతి, కుమారి శ్రీ రంగగోపాలరత్నం, శ్రీయుతులు యస్. సి. హైమ్, రంగాచార్యులు, మధుర హరిహరయ్యర్, నేదునూరి కృష్ణమూర్తి, వయొలిన్, మృదంగ విద్వాంసులు వి. కమలాకరరావు, ఎ. రామస్వామి, యెల్లాసోమన్న, దుగ్గాడ సాంబ రంగరాజు, తిరుపతి పొన్నారావు, యం. కృష్ణంరాజు ఎ. వెంకటేశ్వరరావు, ఎ. సత్యవతి అక్కి నారాయణ, కె. సీతారాం, కె. హనుమంతరావు ఉత్సవాలలో పాల్గొన్నవారిలో వరరు.

జనాబ్ షేక్ ఆదంసాహెబ్ నాదస్వరం, కచేరి చేశారు. కుమారి కాత్యాయిని, అన్నపూర్ణ, జ్యోత్స్న, నిర్మలల భరతనాట్య ప్రదర్శనం జరిగింది. కార్యదర్శి శ్రీ డి. వి. [illegible] అన్నాభిరామయ్యనముతో కార్యక్రమం సమాప్తమయింది.

అమలాపురం తాలూకాలో రు 39,494 లు

ముఖ్యమంత్రికి నిధి సమర్పణ

అమలాపురం, జనవరి 30:— ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నిన్న సాయంకాలం ఇక్కడకు వచ్చారు. ఆయనవెంట జిల్లా కలెక్టరు [illegible], జిల్లా పోలీసు సూపరింటెండెంటు శ్రీ పి. సి. [illegible], [illegible] శ్రీ ఎం. సి. ఎస్. సుబ్బరాజు, ప్రజా సంబంధాల జిల్లా అధికారి శ్రీ ఎన్. [illegible], శ్రీ వై. వి. [illegible] ఉన్నారు.

ముఖ్యమంత్రి ఆగమన సందర్భంగా ఘనస్వాగతం ఏర్పాటు చేయబడింది. స్థానిక [illegible] తరపున రక్షణ నిధికి 9,205 రూపాయలు విరాళం ప్రకటించారు. బ్యాంక్ ప్రెసిడెంట్ శ్రీ కె. వి. వి. రామన్న 70,125 రూపాయల విరాళం ప్రకటించారు. అమలాపురం రూరల్ బ్లాక్ ప్రెసిడెంటు శ్రీ డి. వి. వి. వరహాలరాజు 54,485 రూపాయలు విరాళం ప్రకటించారు. పి.గన్నవరం బ్లాకు ప్రెసిడెంటు శ్రీ ఆకాశం సన్యాసి 1,05,000 రూపాయలు విరాళం ప్రకటించారు. ముమ్మిడివరం బ్లాకు ప్రెసిడెంటు శ్రీ సిహెచ్. వి. కృష్ణంరాజు 73,159 రూపాయలు తన ప్రాంతం తరపున విరాళం ప్రకటించారు. మొత్తం మీద 3,94,794 రూపాయలు వసూలయింది ఇది ఈ తాలూకా విరాళం. ఇది కాక బంగారపుగాజులు, ఉంగరాలు, నిధికి యివ్వబడినవి.

మండలం కాంగ్రెసు కమిటీ తరపున ముఖ్యమంత్రికి స్వాగత మివ్వబడింది. కోనసీమ నివ్వా జాతి లీగ్ తరపున శ్రీ సిహెచ్. గంగిశెట్టి (ఎం.ఎల్.ఎ.) ఆంధ్రమహాజనసభ తరపున శ్రీ జి. వి. సుబ్బారావు జాతీయ రక్షణ ఆంధ్రప్రదేశ్ అవసరాలను గురించి ముఖ్యమంత్రికి మెమోరాండం సమర్పించారు. కాలేజీ సిబ్బంది, విద్యార్థుల తరపున గాంధీ, నెహ్రూ చిత్రపటాలు బహూకరింపబడినవి.

శ్రీ సంజీవరెడ్డి తన ప్రసంగంలో శ్రీ కళా వెంకటారావుతో తన 25 సంవత్సరాల పరిచయం గురించి ప్రస్తావించారు. శ్రీ ప్రకాశం, శ్రీ కళా దేశానికి చేసిన మహోత్తరకృషి కలకాలం స్మృతిపథంలో వుండగల దన్నారు. గత 15 సంవత్సరాలుగా ప్రణాళికా బద్ధంగా జరుగుతున్న ఆర్థికాభివృద్ధిని గురించి ఆయన చెప్పారు. కొత్తగా స్వాతంత్ర్యం సాధించిన ఏ దేశమూ యింత స్వల్ప కాలంలో యింత అభివృద్ధి సాధించలే దన్నారు. యిప్పటికి జరిగిన, జరుగుతున్న కృషి సంతృప్తికరంగానే వున్నదని చెప్పారు. దేశ రక్షణకు తగినంతసొమ్ము కేటాయించి కృషి చెయ్యకపోవడం పొరపాటయిం దన్నారు. ఆ పొరపాటువల్ల మన సేనలు నష్టపడవలసి వచ్చిం దన్నారు. సమ ఉజ్జీలుగా కాక, పదిమంది శత్రువులతో ఒక్కరు చొప్పున సాగించవలసిన పోరాట మయినది.

ప్రస్తుత రాజీ ప్రయత్నాలు సఫలం కాగలవన్న నమ్మకం ఎవ్వరికీ లేదు. అయితే, అంతర్జాతీయ రాజీప్రయత్నాలకు అంగీకరించక పోవడం మంచిపని కానేరదు. కనుక కొలంబో ప్రతిపాదనల సంగీకరిస్తున్నామని చెప్పారు. అవి సఫలం కాగల అవకాశాలవుకూడ ఎలావున్నా, మన లోపాలను మనందిద్దుకోవలసివున్న దన్నారు. రక్షణకు మనం సర్వసన్నద్ధం కావాలని వక్కాణించారు.

దేశ రక్షణ విషయంలో ఆంధ్రుల ఉత్సాహం తనకు సంతృప్తి కలిగించిందని ముఖ్యమంత్రి అన్నారు. నిధి సేకరణలో అమలాపురం తాలూకా చూపిన ధారాళతకు ఆయన అభినందించారు. అమలాపురం యితర ప్రాంతాలకు మార్గదర్శకమైం దన్నారు. నిధి సేకరణలో కృషిచేసిన అధికార, అనధికారులను ప్రశంసించారు.

ధరల పెరుగుదల నిరోధం

జీవితావసర వస్తువుల ధరలను గురించి ముఖ్యమంత్రి ప్రస్తావించి ధరలను పెరుగకుండా వాటిని అదుపులో ఉంచడానికి శ్రద్ధ వహించి చర్య తీసుకోవలసివున్న దన్నారు. అదనపు పన్నుల విధింపు, అధిక ఆహారోత్పత్తి, ప్రజల సంఘటనశక్తి ఆవశ్యకతను గురించి ఆయన చెప్పారు. కుల మత, పార్టీ, భాషా భేదాలను వదలి వ్యవహరించా లన్నారు. ఇతర రాష్ట్రాలలో దేశ రక్షణ చట్టంలోని నిబంధనలను ఉపయోగించి [illegible] అవసరం లేకపోయినందుకు ముఖ్యమంత్రి తన సంతోషం ప్రకటించారు. ముఖ్యమంత్రి యిటునుండి రామచంద్రపురం వెళ్ళారు.

వైరా సమితిలో రు 18,000 సేకరణ

మధిర, జనవరి 30:— వైరా సమితి ప్రాంతములో జాతీయ రక్షణ నిధికి వసూళ్ళు చాలా చురుకుగా కొనసాగుతున్నాయి. సమితి స్థాయి రక్షణసంఘంఅధ్యక్షులుగావున్నమధిరతహసిల్దార్ శ్రీ [illegible], సభ్యులు శ్రీ కాజా నాగభూషణం, తదితర ప్రముఖులు సమితి ప్రాంతాలలోని ప్రతిగ్రామం పర్యటించారు.

వైరా పంచాయితీ అధ్యక్షులు శ్రీ [illegible] సీతారామయ్య సమితి అధ్యక్షులు కూడా యీ విరాళాల కృషిలో సహకరించారు. శ్రీ సీతారామయ్య, శ్రీ నరసయ్య కృషితో వైరాగ్రామ పంచాయితీ ప్రాంతములో రు. 5000 ల వరకు వసూలైనవి.

రిపబ్లిక్ దినోత్సవం సాయంత్రం నాటికి యీ సమితి ప్రాంతం అంతటా కలిపి రు. 18,049—63 లు విరాళాలు రక్షణ నిధికి పోగైనవి. జనవరి నెలాఖరు వరకు మరొక వేల రూపాయలైనా పూర్తికాగలవని చెప్పబడుతుంది. రక్షణ నిధికి విరాళాల నీయడంలో ప్రజలు, రైతులు పూర్తిగా సహకరించి ఉత్సాహంగా ఉన్నారనీ, ఇంకా ఉత్సాహం పెల్లుబకాలనీ తాము ఆశిస్తున్నామనీ రక్షణసంఘం అధ్యక్షులు శ్రీ యామిన్ టిన్. సలీం అన్నారు.

ఖమ్మం జిల్లాలో కోటాకు మించి నిధి సేకరణ

ఖమ్మం, జనవరి 31:— ఖమ్మంజిల్లాలో జాతీయ రక్షణ నిధికి కోటాకు మించి విరాళాలు వసూలయినవి. ఈ జిల్లాకు రిపబ్లిక్ నాటికి నిర్ణయించిన కోటా 7 లక్షల 50 వేల రూపాయలు కాగా, 8 లక్షల 24 వేల 216 రూపాయల 66 నయాపైసలు వసూలుచెయ్యబడినవి. 26 వ తేదీ వరకు వసూలయిన మొత్తం మిది. ఇవికాక, స్వర్ణాభరణాలు కూడా సేకరింపబడినవి. మొత్తం వసూలయిన బంగారం 2,886.77 గ్రాములు. జాతీయ రూపాయలో 74 వేల రూపాయలు వెచ్చించబడినవి. 380 గ్రాములకు బంగారం బాండ్లు తీసుకోబడినవి.

ఖమ్మం జిల్లా కలెక్టరు శ్రీ [illegible] ఖమ్మం జిల్లా ప్రజలను త్యాగశీలంతో ఉదారంగా విరాళా లిచ్చినందుకు అభినందించారు. ఆయన "ఆంధ్రప్రభ" ప్రతినిధితో మాట్లాడుతూ, మార్చి ఆఖరుకు ఈ జిల్లాకు నిర్ణయింపబడిన కోటా పది లక్షలకు మించి విరాళాలు వసూలు చెయ్యబడగలవని చెప్పారు.

వివేకానందుని సమగ్ర వ్యక్తిత్వం

చీరాల సభలో వివరణ

చీరాల, జనవరి 30:— స్థానిక భారతీయ కళాసమితివారు 27 వ తేదీని శ్రీ స్వామి వివేకానంద శతజయంత్యుత్సవం జరిపారు. నాటి కార్యక్రమానికి శ్రీ కె. ఈశ్వరరావు అధ్యక్షత వహించారు. శ్రీ ఈశ్వరరావు స్వామిజీ జీవిత విశేషాలను గురించి చెప్పారు.

శ్రీ కె. కృష్ణమూర్తి తన ప్రసంగములో వివేకానందుడు భారత జాతీయ గౌరవాన్ని విదేశాలలో ప్రతిష్ఠించిన హిందూ మతోద్ధారకు డన్నారు.

శ్రీ ఎన్. వి. బ్రహ్మం స్వామిజీ జీవితాన్ని శ్రీ రామకృష్ణ పరమహంసను కలిసేవరకు మొదటిఘట్టంగాను, విదేశ పర్యటనకు ముందు రెండవ ఘట్టంగాను, పర్యటనానంతరం మూడవ ఘట్టంగాను విభజించి, చివరి ఘట్టంలో అమూల్యమయిన విశ్వజనీన సందేశాన్ని ఆయన రూపొందించుకోగలిగారని చెప్పారు. భారతీయ తాత్విక దృష్టిని పాశ్చాత్య ప్రజాస్వామిక విలువలతో ముడివేయడానికి స్వామిజీ కృషి చేశారని అన్నారు. మత అనుష్ఠానపరుని భావోద్వేగం భౌతికవాదిలోని భావ విస్తృతి, బౌద్ధులలోని జీవకారుణ్యం, మానవ వాదులలోని ఆత్మవిశ్వాసం, అవసరమని స్వామిజీ తీవ్రంగా ఆకాంక్షించినట్లు సోదాహరణంగా వివరించారు. వివేకానందుడు రాజకీయంగా ద్వేషరహితుడైన అంతర్జాతీయవాది అనీ, సాంఘికంగా భేదభావ మెంచని సంస్కర్త అనీ, తాత్వికంగా ఆవేశపూరితుడైన మానవ నిర్మాత అనీ ఉద్ఘాటించారు.

26 వ తేదీ సాయంత్రం నటరాజ కళాసమితి ఆధ్వర్యమున శ్రీ భ్రమరాంబ సహిత మల్లేశ్వర స్వామివారి ఆలయంలో ఆవరణమున శ్రీ పచ్చిపులుసు వెంకటేశ్వరరావు అధ్యక్షతను శ్రీ వివేకానందుని శతజయంత్యుత్సవసభ జరిగినది. శ్రీ అత్యుతుని బాలకృష్ణమూర్తి వివేకానందుని జీవితం, సందేశమునుగూర్చి ఉపన్యసించారు. తదుపరి విజయవాడవాస్తవ్యులు రేడియో కథకులు శ్రీఅక్కిపెద్ది శ్రీరామశర్మ భాగవతార్ కథాకాలక్షేపం జరిగినది.

యలమంచిలిలో

యలమంచిలి, జనవరి 29:— స్వామి వివేకానంద శతవార్షికోత్సవము జిల్లాపరిషత్ హైయర్ సెకండరీ స్కూలులో శ్రీ వీసం సన్యాసినాయుడు (ఎమ్.ఎల్.ఎ.) అధ్యక్షతను ఇక్కడ 28 వ తేదీని వివేకానందుని సందేశమును గురించి విద్యార్థులకు వ్యాస రచన పోటీలు గావింపబడినవి.

సాయంత్రం బహిరంగసభలో ఆచార్య శ్రీ పి. రామారావు (ఎ. వి. ఎన్. కాలేజి విశాఖపట్టణము) శ్రీయుతులు ఆర్. పి. శర్మ (ఉపాధ్యాయుడు), పి. వి. సూర్యనారాయణ (ఎడ్వకేటు) పెండ్యాల సూర్యనారాయణ (తెలుగుపండితుడు) వివేకానందుని జీవిత చరిత్ర సందేశములను గురించి మాట్లాడారు. అధ్యక్షునిచే విద్యార్థులకు బహుమతులు పంచిపెట్టబడినవి.

ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ఇటీవల విజయవాడ విచ్చేసినపుడు పశ్చిమ గోదావరిజిల్లా గణపవరం పంచాయితీ సమితి తరపున శాసనసభ్యుడు శ్రీ మూర్తిరాజు రు. 14,000 నగదు, 970 గ్రాముల బంగారం రక్షణ నిధికి సమర్పించినప్పటి చిత్రం

దేశరక్షణ కృషిలో పౌరులకు శిక్షణ

—: x :—

వివిధ ప్రాంతాలలో స్వచ్ఛంద సేవాదళ ప్రతుల శిబిరాల నిర్వహణ

బాపట్ల, జనవరి 29:— బాపట్ల పంచాయతీ సమితి ఆధ్వర్యాన యిటీవల యిక్కడ స్వచ్ఛంద సేవాదళపతుల శిక్షణ శిబిరం నిర్వహింపబడింది. శిబిరానికి పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ షేక్ ముగ్దుం ప్రారంభోత్సవం గావించారు. బాపట్ల సమితి ఏరియాలోని 37 పంచాయతీలనుండి 34 మంది సభ్యులు శిబిరంలో పాల్గొన్నారు. వీరికి వ్యవసాయం, సహకారం, కోళ్ళ పెంపకం, ప్రథమ చికిత్స, సాంఘిక విద్య మొదలగు విషయాలలో ప్రత్యేక శిక్షణ యివ్వబడింది.

పట్టణ పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ శ్రీ ఎ. సుబ్బారావు శిక్షితులకు ప్రతిరోజు పోలీసు డ్రిల్లులో శిక్షణ యిచ్చారు. శిబిరం శ్రీ యం. సీతారామరెడ్డి (బి. డి. ఓ.) పర్యవేక్షణకింద జరిగింది. ముగింపు సమావేశానికి శ్రీ యు. సన్యాసిరావు (గ్రామ సేవకుల శిక్షణ కేంద్రం ప్రిన్సిపాల్) అధ్యక్షత వహించారు. దళపతులు వారి గ్రామాలకు వెళ్ళి గ్రామీణ స్వచ్ఛంద దళాలను ఏర్పాటు చెయ్యాలని, ఆ దళాలకు దేశరక్షణ, అధికాహారోత్పత్తి, ప్రజారోగ్య, విద్యావ్యాప్తి మున్నగు వానిలో శిక్షణ యివ్వాలని చెప్పారు. శిబిర నిర్వహణ జరిపిన శ్రీ వెంకటేశ్వరరావు (సాంఘిక విద్యా విస్తరణాధికారి) శిబిరము చేసిన కృషిని గ్రామీణ శ్రామిక బ్యాంకుల వుద్దేశాలను తెల్పారు. శ్రీ సన్యాసిరావు శిక్షణ పొందినవారికి సర్టిఫికెట్లు యిచ్చారు. గ్రామ సేవకులు జాతీయ సమైక్యతను గూర్చి నాటికను ప్రదర్శించారు.

దొడ్డిపట్లలో వేయిమంది ప్రమాణ స్వీకారం

పాలకొల్లు, జనవరి 29:— ఇక్కడకు సమీపమందున్న దొడ్డిపట్ల గ్రామంలో స్వచ్ఛంద దళంకు శాసనసభ్యుడు శ్రీ పరకాల శేషావతారం ప్రారంభోత్సవం చేశారు. సమితి అధ్యక్షులు శ్రీ చేగొండి వెంకట హరరామ జోగయ్య జండా ప్రతిష్ఠించారు. శ్రీ చేగొండి సూర్యనారాయణ రావు అధ్యక్షతన బహిరంగసభ జరిగింది.

రక్షణ శ్రామిక బ్యాంకు ప్రారంభోత్సవం హైస్కూలు ప్రధానోపాధ్యాయులు శ్రీ వి. యల్. సూర్యనారాయణ గావించారు. అరవైమంది సభ్యులు బ్యాంకులో చేరారు. పంచాయతీ బోర్డు అధ్యక్షుడు శ్రీ చేగొండి సత్యనారాయణ మూర్తి ప్రతిజ్ఞా పత్రం పఠించగా సభకు హాజరైన వెయ్యిమంది ప్రమాణం చేశారు.

స్వచ్ఛంద దళంలో ముప్పైమంది సభ్యులు చేరారు. సభ్యులకు గ్రామస్థులు ఉచితంగా యూనిఫారములుయిచ్చారు. నవనవాబ్ పత్రికా సంపాదకులు శ్రీ అడబాల వీరాస్వామిరాజా, శ్రీ వెంపరాల రామమూర్తి తదితర వక్తలు రక్షణ కార్యక్రమాలను వివరించారు. (మ. వి.)

పాలకొండలో

పాలకొండ, జనవరి 29:— పాలకొండ పంచాయితీ సమితిలో నుండుకున్న 48 పంచాయితీలలోని దళపతులకు 19 వ తేదీనుండి 24 వ తేదీవరకు శిక్షణ యీయబడినది. 24 న తేదీని శ్రీ పాలవల్స సంగము నాయుడు (యం. ఎల్. ఎ.) సమితి ప్రెసిడెంటు, బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు, పాలకొండ తహశీల్దారు, గవర్నమెంటు ఆసుపత్రి డాక్టరు పోలీసు సబ్ ఇన్స్పెక్టరు దళపతుల విధులను కర్తవ్యములను గురించిచెప్పి ప్రస్తుతము దేశ మెదుర్కొంటున్న క్లిష్ట పరిస్థితులను వివరించారు. ఈ దళపతులు, రు. 62—50 లు జాతీయ రక్షణ నిధికి విరాళ మిచ్చారు.

గుడివాడలో

గుడివాడ, జనవరి 29:— గుడివాడ పంచాయితీ సమితి ఏరియాలోని పంచాయితీల గ్రామ స్వచ్ఛంధ సేవాదళపతుల శిక్షణా కేంద్రానికి గుడివాడ పంచాయితీ సమితి కార్యాలయంలో గుడివాడ పురపాలకసంఘాధ్యక్షులు శ్రీ కె. రాజబాపయ్య ప్రారంభోత్సవం చేశారు.

సమితి ఉపాధ్యక్షులు శ్రీ కే. తాండవకృష్ణమూర్తి జాతీయపతాకమును ఆవిష్కరించారు. బ్లాక్‌డెవలప్‌మెంట్ ఆఫీసరు శ్రీ కె. సీతారామయ్య గ్రామ స్వచ్ఛంధ సేవాదళములు, కార్మిక రక్షణబ్యాంకుల స్థాపనోద్దేశములను గూర్చి చెప్పారు.

[illegible] శ్రీ కె. [illegible] ప్రజలలో ఎక్కువ [illegible] రక్షణ కృషికి పాటుపడవలెనని అన్నారు. స్థానిక సబ్ ఇన్స్పెక్టరు శ్రీ యస్. పిచ్చయ్య దళపతులకు శిక్షణ ఇచ్చుటకు ఏర్పాటుచేశారు.

నక్కపల్లిలో

యలమంచిలి, జనవరి 29:— యలమంచిలి తాలూకాకు చెందిన నక్కపల్లి పంచాయతీ సమితిలో 26 మంది దళపతులకు 19 వ తేదీనుంచి 24వ తేదీవరకు పోలీసుకవాతు, ప్రాథమికచికిత్స, వ్యవసాయం, పశుసంపద, సహకారము, పంచాయతీ పరిపాలన, పౌరశిక్షణ, పారిశుద్ధ్యము, విద్య మొదలగు విషయములలో శిక్షణ యివ్వబడింది.

పోలీసు సబ్‌యిన్స్‌పెక్టర్ శ్రీ కె. సూర్యం, బ్లాక్‌డెవలప్‌మెంట్ ఆఫీసరు శ్రీ బి. ఎ. రామరాజు, డాక్టర్ సి. ఎ. రామచంద్రరావు, తదితర విస్తరణాధికారులు దళాధిపతులకు శిక్షణ గరిపారు. విశాఖజిల్లా పశుసంపదాధికారి శ్రీ పి. ఎస్. ఆర్. స్వామి పశుసంపదగురించి తెలియజేశారు.

శిక్షణ పొందిన దళపతులు నాటి వారి గ్రామాలలో గ్రామీణ స్వచ్ఛంద సేవాదళాలను నెలకొల్పి ఆవశ్యప్రాయమైన శిక్షణ యివ్వవలసినదిగా ప్రబోధించారు.

కేంద్ర ప్రభుత్వోగులకు హిందీలో శిక్షణ తరగతులు

గుడివాడ, జనవరి 29:— కేంద్రప్రభుత్వోద్యోగులకు హిందీ బోధించే నిమిత్తం స్థానిక పోస్టుఆఫీసు ఆవరణలో హిందీ తరగతులకు తంతి తపాలాశాఖ సీనియర్ సూపరింటెండెంటు శ్రీ యం. ఎ. హాష్మీ ప్రారంభోత్సవం జరిపారు. తంతి తపాలాశాఖ ఆసిస్టెంటు సూపరింటెండెంటు శ్రీ బి. బ్రహ్మాజీ హిందీ ప్రాముఖ్యం, ప్రతి ఉద్యోగి దానిని నేర్చుకొనవలసిన ఆవశ్యకతను గురించి చెప్పారు.

మహామహోపాధ్యాయ శ్రీ వి. సి. రామస్వామి స్థానిక ఎ. యన్. ఆర్. కాలేజీ లెక్చరర్ తరగతులను నిర్వహించుటకు అంగీకరిస్తూ, హిందీ ఉచితంగా బోధించడం దేశసేవలో ఒకభాగమేననీ, ప్రతివారు యీభాష నేర్చుకొని యితరులకు నేర్పుతూ ప్రభుత్వం తలపెట్టిన యీ కార్యక్రమం విజయవంతం చేయాలని అన్నారు.

నందిగామలో

నందిగామ, జనవరి 30:— నందిగామ పంచాయతి సమితిలోని 35 పంచాయతిల దళపతులకు 19 వ తేదీని శిక్షణ ప్రారంభించబడి 24 వ తేదీవరకు నిర్వహించబడినది. దళపతులందరు అత్యంత ఉత్సాహంతోను, శ్రద్ధతోను శిక్షణ పొందారు.

నందిగామ సర్కిల్ ఇన్స్పెక్టర్ పర్యవేక్షణ క్రింద దళపతులకు ప్రతిరోజు ఉదయము, సాయంత్రము వ్యాయామ శిక్షణ గరుపబడినది.

విజయవాడ సబ్‌కలెక్టరు శ్రీ ఎస్ వి గిరి, తాలూకాడెవలప్‌మెంట్‌కమిటీచైర్మన్ శ్రీ [illegible] సూర్యనారాయణరావు, జిల్లా అగ్రికల్చరల్ ఆఫీసరు అడిషనల్ అగ్రికల్చరల్ ఆఫీసరు, బ్లాకు డెవలప్‌మెంట్ ఆఫీసరు శ్రీ ఎ. సత్యనారాయణ, విస్తరణ శాఖాధికారులు, టుబాకో ఎసిస్టెంట్ దళపతులనుద్దేశించి వారికర్తవ్యము బాధ్యతలను గూర్చి చెప్పారు.

నందిగామ తాలూకా రక్షణసంఘం ఉపాధ్యక్షుడు శ్రీ [illegible] ఈ కార్యక్రమాలను ప్రారంభించి జయప్రదముగా నిర్వహించారు. 24 వ తేదీని నందిగామ తాలూకా రక్షణసమితి కార్యదర్శి శ్రీ ఎస్. జె. ఎస్. సుందరరావు (తహసిల్‌దారు) యోగ్యతా పత్రములను దళపతులకు అందజేశారు.

గుడివాడ బార్ కౌన్సిల్ హాలులో ప్రముఖ న్యాయవాదుల చిత్రపటావిష్కరణ

గుడివాడ, జనవరి 29:— జిల్లాజడ్జి శ్రీ జబ్బార్ గౌరవార్థం స్థానిక న్యాయవాదుసంఘం బార్ కౌన్సిల్ కార్యాలయంలో తేనేటివిందు చేసింది. బార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ నాదెళ్ళ గోపీపతిరావు సమావేశానికి అధ్యక్షత వహించారు.

జిల్లాజడ్జి శ్రీ జబ్బార్ సర్కీయు శ్రీ [illegible] సత్యనారాయణ ఛాయాచిత్రాన్ని, శ్రీ [illegible] నరసింహం సర్కీయు శ్రీ [illegible] ధర్మారావు ఛాయాచిత్రాన్ని [illegible] హాలులో ఆవిష్కరించారు.



మంత్రి శ్రీ పి. వి. నరసింహారావుకు హైదరాబాదులోని ఇండియన్ నేషనల్ థియేటర్ అధ్యక్షుడు శ్రీ డి.వి. సుబ్రహ్మణ్యం రక్షణనిధికి రు 501 ల చెక్కు సమర్పిస్తున్న దృశ్యం

నెల్లూరు చైర్మన్‌గా శ్రీ పి.ఎల్. గుప్త ఎన్నిక

నెల్లూరు, జనవరి 31:— నెల్లూరు మునిసిపల్ వైస్ చైర్మన్ శ్రీ పి. లక్ష్మీనారాయణ గుప్త నిన్న మునిసిపల్ చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు.

చైర్మన్ పదవికి ఆయనపేరు శ్రీ వేలూరు సుబ్బారాయుడు ప్రతిపాదించారు. శ్రీ ఆర్. దేవానందం బలపరచారు. మరొక నామినేషన్ లేదు.

ఎన్నిక సమావేశానికి శ్రీ సి. వి. సుబ్బారెడ్డి అధ్యక్షత వహించారు. 31 మంది కౌన్సిలర్లకు 28 మంది హాజరైనారు.

శ్రీ ఎస్. మహబూబ్‌ఖాన్ మృతి కారణంగా ఈ ఎన్నిక అవసరమైంది.

శ్రీ గుప్త రెండు టరంలు వైస్—చైర్మన్‌గా వున్నారు. గత 25 సంవత్సరాలుగా ఆయన కౌన్సిలర్‌గా పనిచేస్తున్నారు.

శ్రీయుతులు సుబ్బారెడ్డి, ఆర్. చిన వెంగయ్య, అబ్దుల్ సలాం, ఇ. సుబ్బారాయుడు, ఎస్. వెంగళాయపెట్టి, దేవానందం, కాంగ్రెస్ పక్షానికి చెందిన తదితర కౌన్సిలర్లు శ్రీ గుప్తను అభినందించారు. పట్టణాభివృద్ధికి ఆయన సమర్థంగా కృషి చెయ్యగలరన్న ఆశాభావాన్ని వారు ప్రకటించారు. శ్రీ యూహ్యాలి, శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి ప్రభృతులను అనుసరించ వలసిందిగా వారు ఆయనకు సూచించారు.

కమ్యూనిస్టు పక్షం నాయకుడు డాక్టర్ పి. వి. రామచంద్రారెడ్డి శ్రీ గుప్తను అభినందిస్తూ ఆయనతో తను సహకరించగలనని వాగ్దానం చేశారు.

తెలుగుభాషకు శ్రీ బండారు తమ్మయ్య సేవ

దేవరపల్లి సన్మానసభలో ప్రశంసలు

గుడివాడ, జనవరి 30:— దేవరపల్లిలో శ్రీ బండారు తమ్మయ్యకు 27 వ తేదీని సన్మానం జరిగింది.

ఉభయభాషా ప్రవీణ శ్రీ బోడేపూడి వెంకటావు సభాధ్యక్షత వహించి 40 సంవత్సరాల నుంచి శ్రీ తమ్మయ్య సాగిస్తున్న సాహితీ సేవను కొనియాడారు.

శ్రీ తమ్మయ్య ఆంధ్రీకరించిన కుమారసంభవము అను కావ్యమును శ్రీ పెద్ది వెంకటేశ్వరరావు ఆవిష్కరించారు.

శ్రీ తమ్మయ్య తాను తెనిగించిన కుమారసంభవమును గురించి చెప్పి దేవరపల్లి వాస్తవ్యులును ఆయుర్వేదవైద్యులును శ్రీ చిమిరాల చంద్రశేఖరయ్యకు కుమారసంభవము కృతి సమర్పణ చేశారు.

చందన తాంబూలములను, కాశ్మీరు శాలువను నూతన వస్త్రములను నూటపదహారు రూపాయలను శ్రీచంద్రశేఖరయ్య, నూతన వస్త్రములను చోరగుడివాస్తవ్యురాలయిన శ్రీమతి చిమిరాలకోటి నాగమ్మ శ్రీ తమ్మయ్య కొసంగి సన్మానించారు.

శ్రీయుతులు నిమ్మభట్ల రామలింగశాస్త్రి, కగంటి దుర్గామల్లికార్జునరావు, చలవాది రాజయ్య, యల్. బి. కే. మల్లయ్య, కొర్ల బాపిరాజు, కే. చెన్నబసప్ప, దేవరపల్లి వెంకట సుబ్బారావు శ్రీ తమ్మయ్య కావ్యములను ప్రశంసించారు.

శ్రీయుతులు గిద్దలూరు చెందుబసవరాజు, బూసా చినవీరయ్య ప్రశంసా పద్యములను చదివారు.

శ్రీ తమ్మయ్య కృతిభర్తను ఆశీర్వదించారు. శ్రీ చంద్రశేఖరయ్య వందనసమర్పణ చేశారు.

పాకిస్తాన్‌కు మార్చిలో శ్రీ జయప్రకాశ్ పయనం

అహమ్మదాబాద్, జనవరి31:— సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్‌నారాయణ్ తాను మార్చి నెలాఖరునో, ఏప్రియల్ మొదటి వారంలోనో పాకిస్తాన్ వెళ్లగలనని నిన్నరాత్రి యిచ్చట ప్రకటించారు.

తాను తన పర్యటనలో, ఇండియా—పాకిస్తాన్ సామరస్యసంఘాన్ని పాకిస్తాన్‌లో నెలకొల్పగలనని ఆయన అన్నారు.



దేవీ బనియనులు
దేవి నిట్టింగ్ కంపెని
GRAMS: "DEVI" తిరుపూర్ S.Rly. PHONE: 150

పాత్రుడుగారి 'బాలసంజీవిని' (Regd)
పిల్లల లివర్ అండ్ స్ప్లీన్ వ్యాధులను నివారించును.
డా. పిల్లా పాపయ్యా పాత్రుడు & బ్రదర్సు
19, దక్షిణ మాడా వీధి, మైలాపూరు, మద్రాసు—4. ఫోను: 71354
బ్రాంచి: 7, శారంగపాణి కోవెల తూర్పు వీధి, కుంభకోణం.
అన్ని మందుల షాపులలోను దొరకును.

దుబారా మానండి
ఎక్కువ పొదుపు చేయుటకు
మీ కుటుంబానికి
దేశానికి
నక్రమంగా పొదుపు చేయుటకు మీకు జీవిత భీమా తోడ్పడుతుంది. దేశ రక్షణకు అతి ప్రధానమైన పరిశ్రమలకు వలసిన ధనం నక్రమంగా వచ్చేలాగ దేశానికి హామీ యిచ్చుటకు నిధులను ఏర్పరచుటలో మీరు చెల్లించే ప్రీమియములు తోడ్పడును. జీవిత భీమా పట్టా మీ కుటుంబానికి సాటిలేని రక్షణ యిస్తుంది. పైగా, అవసర సమయంలో దేశానికి సహాయపడుతుంది.
జీవిత భీమా కార్పొరేషను ప్రథమత: రు. 5 కోట్లను జాతీయ రక్షణ పత్రాలలో పెట్టుబడి పెట్టింది.
జీవిత భీమాద్వారా పొదుపు చేయండి.
లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా
SP/LIC 84

ICC-539 TE


తళతళ మెరుస్తూ వుండడమేగాక వాతావరణాన్ని తట్టుకొని ఎక్కువ కాలం నిలిచి వుండగలదు కనుక 'డ్యూలక్స్'నే నేను ఎన్నుకుంటాను.
'డ్యూలక్స్' రంగు వేయడం తేలిక. స్ప్రే చేయవచ్చు. బ్రష్‌తోను వేసుకోవచ్చు.
బహుళంగా ఆదరణ పొందిన సింథెటిక్ ఎనామెల్ రంగు 'డ్యూలక్స్'ను మాత్రమే నా బస్సుకు వాడుతాను.
ఉత్పత్తిదారులు:
ది ఆల్కలీ & కెమికల్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లి.
సోల్ సెల్లింగ్ ఏజెంట్స్:
ఇంపీరియల్ కెమికల్ ఇండస్ట్రీస్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్.
కలకత్తా బొంబాయి మద్రాసు న్యూఢిల్లీ
ICI నాణ్యతకు చిహ్నం
దేశ రక్షణ నిధికి ధారాళంగా విరాళ మివ్వండి

శివ విష్ణు ఆదిత్యులకు ప్రీతికరమైన మాఘం

మన చాంద్రమాన సంవత్సరంలో పదకొండవ మాసము మాఘము. మఘా నక్షత్రయుక్త పౌర్ణమి యీ మాసమున వచ్చును గాన దీనికి మాఘమనే పేరు వచ్చినది.

ఈ మాసము శివ విష్ణు ఆదిత్యాది దేవతలకు ప్రీతిపాత్రమైనదని పురాణాది గ్రంథరాజములు చాటుచున్నవి. ఈ మాసమున ప్రతినిత్యము సూర్యోదయానికి పూర్వమే స్నాన మొనర్చుటవలన విశేష పుణ్యము లభించునని ధర్మశాస్త్రవేత్తలు నుడువుదురు.

"స్నాత్వా మాఘే శుభే తీర్థే ప్రాప్నువంతీ ప్సితం ఫలమ్" అనురీతిని సూర్యోదయాత్పూర్వము పవిత్రమైన తీర్థములో స్నాన మొనర్చినచో సంకల్పసిద్ధులు కాగలరు.

ఈరీతిని మాఘస్నాన మొనర్చుటకు సర్వులు అర్హులనియే శాస్త్రకారులు నిర్ణయించిరి.

"బ్రహ్మచారీ గృహస్థోవా వానప్రస్థోథ భిక్షుకః బాలవృద్ధ యువానశ్చ నరనారీ నపుంసకాః స్నాత్వా మాఘే శుభే తీర్థే ప్రాప్నువంతీ ప్సితం ఫలం" అను శాస్త్రప్రమాణము ప్రకారము, బ్రహ్మచారులు, గృహస్థులు, వానప్రస్థులు, సన్యాసులు, స్త్రీలు, పురుషులు, పండులు, వర్ణులు మాఘస్నాన మొనర్చుట కర్హులని నిర్ణయించిరి.

"తులామకర మేషేషు, ప్రాతస్స్నాయీ సదా భవేత్ హవిష్యం బ్రహ్మచర్యంచ మాఘ స్నానే మహా ఫలమ్"!

అనురీతిని తులా మాసము లోను, మకర మాసములోను, మేష మాసము లోను ప్రాతఃకాలమున స్నాన మొనర్చుటయు, హవిష్యాశిత్వ బ్రహ్మచర్య నిష్ఠ నిత్యనైష్ఠి యున్నచో గొప్ప మహాఫలము కాగలదు. అట్లు

మాఘ మాసము నక్షత్రములు లేనట్టి అరుణోదయ కాల స్నానము ఉత్తమము. సూర్యు డుదయించు తరినిగాని, ఉదయించిన అనంతరముగాని స్నాన మొనర్చుట హీనమైనది— కనుక నక్షత్రయుక్త కాలమునదగిన బ్రాహ్మీ ముహూర్త ముత్తమమని పెద్దలు వచింతురు.

మాఘ శుక్ల పంచమినాడు సరస్వతీ పూజ యొనర్చుతేని గొప్ప విద్వాంసులు కాగలరని దేవీ భాగవత ప్రమాణ మాధారముగ దొరకుచున్నది.

"మాఘ శుక్ల పంచమ్యాం పూజయేద్యస్సరస్వతీం సంయతో భక్తితో దత్వా చోపచారాన్ షోడశ మహీయతే మణిద్వీపే యావద్బ్రహ్మ దివానిశం సంప్రాప్యచ పునర్జన్మ భవేత్స్ను సంచితః గాయకశ్చాధికం యోహి బ్రహ్మాణాయదదాతిచ సమాంతోసుప్రభవానాన్న తిద్వియుం విష్ణుమందిరే భూపరాగన్న దాతరానోన్న సౌఖ్యంగ్ సేవతే"—అనురీతిని.

మాఘ శుక్ల పంచమీ దినమున సరస్వతీ పూజ యొనర్చినవారు దేవి అనుగ్రహవశమున సుందరులు, ఐశ్వర్యవంతులు కాగలరు. ఈ పంచమి దినమున అపూలను గాని, సువర్ణమును గాని దాన మొసగినవారు వైకుంఠ మునకు వెళ్ళగలరు. పునర్జన్మ గలిగినచో రాజాధిరాజులుగ రాణించగలరు.

మాఘ శుద్ధ షష్ఠి సుబ్రహ్మణ్య షష్ఠి యందురు. మార్గశిర శుద్ధ షష్ఠిగాని, మాఘ శుద్ధ షష్ఠిగాని సుబ్రహ్మణ్యస్వామిని ఆరాధించవలయునని ధర్మశాస్త్రకారుల ఆదేశము. "సేనానివారక స్కంద మహాసేన మహాబల రుద్రోమాగ్నిజ షడ్వక్త్ర గంగాగర్భ నమోస్తుతే"—

ఇతి రానితం స్కందం సంపూజ్య విప్రాయ దద్యాత్. అనురీతిని వెండితో సుబ్రహ్మణ్య స్వామినిచేసి పూజించి, పై వచించిన శ్లోకముతో, ధ్యాన మొనర్చి, ఆ పూజించిన ప్రతిమను దానము యిచ్చినచో సుబ్రహ్మణ్యస్వామి యనుగ్రహమునకు పాత్రులగుదురని వచింతురు.

మాఘశుద్ధ సప్తమి రథసప్తమి.

"సూర్యగ్రహణ తుల్యాతు శుక్లా మాఘస్య సప్తమీ" అను ప్రమాణానుసారము మాఘ శుక్ల సప్తమి మహాపర్వదినము. సూర్య గ్రహణముతో సమానమైన పర్వకాలమని శాస్త్రకారులు నిర్ణయించిరి.

"అరుణోదయ వేళాయాం శుక్లా మాఘస్య సప్తమీ!" అనురీతిని అరుణోదయ కాలానికి యీ సప్తమీ దినమున స్నానాదులొనర్చ వలసిన దనిరి.

ఈ రథసప్తమీ దినమున స్నానదానాదులు యథాశాస్త్రముగ నాచరింతురేని ఆయు రారోగ్య సంపదలతో వర్ధిల్లుదురనిరి.

"మాఘే మాసి సితే పక్షే సప్తమీకోటి భాస్కరా కుర్యాత్స్నానార్ఘ్య దానాభ్యాం ఆయు రారోగ్య సంపదః"

రథసప్తమీ దినమున సూర్యోదయానికి పూర్వమే స్నాన మాచరించుచు నీ శ్లోకములను పఠించవలయుననిరి.

1. యద్యజ్జన్మ కృతంపాపం మయాజన్మసుజన్మసు తన్మే రోగంచ శోకంచ మాకరీ హంతు సప్తమీ.
2. ఏతజ్జన్మ కృతం పాపం యచ్చ జన్మాంతరార్జితం! మనోవాక్కాయజం యచ్చ జ్ఞాతా జ్ఞాతేచ యేపునః
3. ఇతి సప్త విధం పాపం స్నానాన్మే సప్తసప్తికే! సప్తవ్యాధి సమాయుక్తం హరమాకరి సప్తమీ.

ఏతన్మంత్రత్రయం జప్త్వా స్నాత్వాపాదోదకేనరః కేశవాదిత్య మాలోక్యక్షణాన్ని ష్కలుషోభవేత్ అను రీతిని పై మంత్ర త్రయ శ్లోకములను పఠించుచు స్నాన మొనర్చి పిదప సూర్యుని దర్శనము చేసినచో పాపక్షయము కాగలదు.

మరియు స్నానకాలమున "జిల్లేడు ఆకుల పాలు" ... అను ప్రకారము సప్త సంఖ్యగల జిల్లేడు ఆకులు, సప్త సంఖ్యగల రేగాకులు, శిరస్సున నుంచుకొని పై చెప్పిన శ్లోక త్రయమును పఠించుచు స్నాన మొనర్చి మాగు పిండితో చేసిన మధుర పదార్థములను సూర్యునకు నివేదన మొనర్చి విధ్యుక్తముగ పూజించి, ప్రతిమను దాన మొసగినచో అనంత పుణ్యప్రదమగును. ఈ రీతిని రథసప్తమీ దినమున స్నాన, దాన పూజాదులు జరిపినచో "ఆదిత్యస్య ప్రసాదేన ప్రీతస్సన్ సహేసదా దుఃఖ దౌర్భాగ్య దుఃఖఘ్నం, మయా దత్తంతు తారకం —అను న్యాయానురీతిని ఫలము లందగలరు.

మాఘశుద్ధ అష్టమి భీష్మాష్టమియని పేరు. "మాఘే మాసి సితాష్టమ్యాం సతిలం భీష్మ తర్పణం శ్రాద్ధంచ యేనరాః కుర్యుః తేస్యుస్సంతతి భాగినః" అనియు, భారతమున కూడ — శుక్లాష్టమ్యాంతు మాఘస్య, దద్యాద్భీష్మాయ యోజలం సంవత్సర కృతం పాపం తత్క్షణాదేవ నశ్యతి — అను రీతిని మాఘ శుద్ధ అష్టమీ దినమున భీష్మ తర్పణము విహితము.

"భీష్మః శాంతనవోవీరః సత్యవాదీ జితేంద్రియః అభిరద్భిర వాప్నోతు పుత్ర పౌత్రో చితాం క్రియాం వైయాఘ్ర పద్య గోత్రాయ సాంకృత్య ప్రవరాయచ అపుత్రాయ దదామ్యేతత్, జలం భీష్మాయ వర్మణే వసూనా మవతారాయ, శంతనోరాత్మజాయచ అర్ఘ్యం దదామి భీష్మాయ ఆబాల బ్రహ్మచారిణే

అను శ్లోక చతుష్టయ మంత్రములతో భీష్మ తర్పణ మొనర్చ వలయును.

శివరాత్రి ... "మాఘ కృష్ణ చతుర్దశ్యాం ఆదిదేవో మహానిశి శివలింగతయోద్భూతః కోటి సూర్య సమప్రభః" అను రీతిని కోటి సూర్యప్రభతో మాఘకృష్ణ

ఈవిధముగ మాఘ మాసము వైశ్యదేశీయ స్నానాదికములకు అర్హమైనదైనను, అరుణోదయ కాలమున మాఘస్నాన మొనర్చుటకు ఉద్దేశించిన దనిరి. మకర సంక్రమణము మొదలుకొని మాఘస్నానము చేయుట ఒక పక్షము. పుష్య శుద్ధ పౌర్ణమినుండే మాఘస్నాన మొనర్చుట వేరొక పక్షము. పుష్య బహుళ అమావాస్యనుండి మాఘస్నాన మొనర్చుట వేరొక పక్షముగ వచించిరి. సౌకర్యానుసారము స్నానాచరణమునకు ప్రారంభింపవలెననిరి.

"యో మాఘమా స్యుషసి సూర్యకరాభితప్తే స్నానం సమాచరతి చారుపదీ ప్రవాహే ఉద్ధృత్య సప్తపురుషా న్పితృమాతృవంశ్యాన్ స్వర్గం ప్రయాత్యమర దేహ నరోత్యసౌ" అను భవిష్యోత్తర పురాణ వచనమురీత్యా మాఘ మాసములో ఉషఃకాలమున పవిత్రమైన మహానదిలో వే మానవుడైతే మాఘస్నాన మొనర్చునో అట్టి మానవుడు తానొకడే తరించడము కాక, తన తాత ముత్తాతలైన సప్త పురుషాంతరముల వారున్ను తరించిన వారై అమర దేహములతో స్వర్గ భోగములు ననుభవించగలరు.

అశక్తులు ఉష్ణోదక స్నానమైన తప్పక సూర్యోదయాత్పూర్వమే చేయవలసిన దనిరి.

"ఉష్ణోదకేన వాస్నానం అశక్తే సతికుర్వతే వృథేను సర్వగాత్రేషు ఉష్ణోదకం ప్రశస్యతే" అను రీతిని వృద్ధ గాత్రులు విధిగా వదిస్నానము చేయుదగినది. అస్వస్థగాత్రులు ఉష్ణోదక స్నానము చేసియు ప్రీతివాయునము కాగలదనిరి.

మాఘమాసము ప్రతినిత్యము తీర్థములలో స్నానమొనర్చవలయును రీతిని సంకల్పించవలెను. స్నానాదులు లొనర్చవలయును.

"మాఘ మాసె మమం ప్రాప్యం స్నాస్యేహం దేవ మాధవ తీర్థస్యాస్య జలేనిత్యం ..."

అనురీతిని సంకల్పపూర్వకముగ పుణ్యతీర్థములలో స్నాన మొనర్చవలెనని.

స్నానకాలమున "దుఃఖ దారిద్ర్య నాశాయ శ్రీ విష్ణోస్తోషణాయచ! ప్రాతస్స్నానంకరో మ్యద్యమాఘే పాపవినాశనం" అని ఈ శ్లోకమును పఠించుచు స్నాన మొనర్చవలెనని. అటులనే—

"మకరస్థే రవౌ మాఘే గోవిందాచ్యుత మాధవ! స్నానేనానేన మేదేవ యథోక్త ఫలదోభవ!—

అను శ్లోకమును పఠించవలెనియున్నది. "దుఃఖ దారిద్ర్యాది బాధా నివారణార్థము మాఘ మాస ప్రాతఃస్నాన మొనర్చుచున్నాను. నా పాపములు నశింపచేయు మనియు, ఈరీతిని మకర రాశిలో సూర్యుడున్నప్పు మాఘమాసము ప్రయుక్త స్నానమువలన, నాకేసాటి ఫలిత మివ్వవలెనియున్నది" "అని విష్ణు ప్రీతికరమైన ప్రార్థనా శ్లోకములతో స్నానము చేయతగినది.

స్నానానంతరము "పవిత్రే ప్రవిత్రేన పరం ధామ జలేశయ, కృతే జని పరిభష్యం పాపం యాతు సహస్రధా" అను నీ శ్లోకము పఠించుచు సూర్యుని అర్ఘ్య మొసంగవలయును.

"ఉత్తమం స్నానం, మధ్యమం లుప్త తారకం! సవితర్యుదితే భూప తతోహీనం ప్రకీర్తితం" అనురీతిని నక్షత్రములు ఉండగనే బ్రాహ్మీ ముహూర్తమునసే స్నాన మొనర్చు.

శ్రీ షడ్దర్శనం సోమసుందరశర్మ

రిపబ్లిక్ దినోత్సవ సందర్భంలో మోటూరు సమితి అధ్యక్షుడు శ్రీ ఘంటా కృష్ణమూర్తి, తదితర బృందంతో ఇంటింటికి రక్షణనిధి వసూళ్ళకు వెళినప్పుడు రు. 2,780 లు నగదు, 50 గ్రాముల బంగారం వసూలైంది. కుమారి ఘంటా శేషువేణు తన చేతి బంగారు గాజులు బి. డి. ఓ. కు సమర్పిస్తున్న దృశ్యం.

పరిశ్రమలలో ఆంధ్రకు అన్యాయం

(2 వ పేజీ తరువాయి)

నిర్మిస్తున్నారు. అప్పుడే వంద మెగావాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తికూడా ప్రారంభమయింది. విద్యుచ్ఛక్తితోపాటు అక్కడ ఎరువుల ఫ్యాక్టరీ, ఇతర ఉపపరిశ్రమలు నెలకొల్పుతున్నారు. ఇదికాక హెటోఫెయిల్ ఫ్యాక్టరీ, కెమికల్ ఫ్యాక్టరీని కూడా మద్రాసులో నెలకొల్పుతున్నారు. మనకు కేటాయించిన భారీ విద్యుత్ ఫ్యాక్టరీలో భాగమయిన బాయిలర్ ఫ్యాక్టరీ నిర్మాణం చకచకా తిరుచినాపల్లి వద్ద సాగిపోతూవుంది. ఇదికాక కేంద్రప్రభుత్వానికి చెందిన ఇతర శాఖల పరిశ్రమలను ఎన్నో మద్రాసులో నెలకొల్పారు. అందులో ముఖ్యమైనది పెరంబూర్ రైలుపెట్టెల ఫ్యాక్టరీ. ఇటీవల అణువిద్యుత్ కేంద్రాన్ని మహాబలిపురంవద్ద ఏర్పాటుచేయాలని నిశ్చయించారు. ఆవడివద్ద 20 కోట్ల ఖర్చుతో టాంకుల ఫ్యాక్టరీ నిర్మాణానికి శంకుస్థాపన జరిగింది. ఇవన్నీకూడా త్వరితగతిని నిర్మించే ఫ్యాక్టరీలు.

నేను ఇంతవరకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యక్షంగా నెలకొల్పిన పరిశ్రమలనే ఉదహరించాను. ప్రభుత్వశాఖల ఆధ్వర్యాన పుష్ప ఫ్యాక్టరీలు చాలవున్నాయి. అలాంటివాటిలో చిత్తరంజన్ రైల్వే ఫ్యాక్టరీ, కాన్పూరు విమానాలఫ్యాక్టరీ, బొంబాయిలోని అణుశక్తి కేంద్రం, అక్కడే నిర్మిస్తున్న అణువిద్యుత్‌కేంద్రం, పంజాబ్‌లో నెలకొల్పనున్న అణువిద్యుత్ కేంద్రాన్ని ప్రస్తావించలేదు. వీటిలో పెట్టే పెట్టుబడి కొన్ని వందల కోట్ల రూపాయలు వుంటుంది. ఆంధ్రప్రదేశ్‌లో రక్షణ శాఖకు చెందిన ప్రధానపరిశ్రమ ఒకటిలేదు. ఈ విధంగా కేంద్రప్రభుత్వ శాఖలకు చెందిన పరిశ్రమలలో కూడా మనకు అన్యాయం జరిగింది.

ఆభివృద్ధి స్వయంకృషివల్లనే సాధ్యమయింది. ఇందులో కేంద్రం సహాయం ఏమీలేదు. ఉత్తర హిందూస్థానంలోని ప్రతి ఇరిగేషన్ ప్రాజెక్టుకు కేంద్రం సహాయం బాగా లభించింది. విదేశాల సహాయం కూడా లభించింది. భాక్రానంగల్, దామోదర్‌వ్యాలీ, మొదలైనవే ఇందుకు ఉదాహరణ. కాని నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు సహాయం లభించలేదు. పైగా ఈ ప్రాజెక్టు నిర్మాణ బాధ్యతను రాష్ట్రంపైనే పెట్టారు. దామోదర్‌వ్యాలీ మొదలైన ప్రాజెక్టులను కేంద్రం నిర్మించినప్పుడు, పరిశ్రమలలో తిరిగి అన్యాయం జరిగిన ఆంధ్రప్రదేశ్‌కు నాగార్జునసాగర్ విషయంలోనైనా ఎందుకు పూర్తిగా సహాయపడరాదు. శ్రీశైలం, పోచంపాడు ప్రాజెక్టుల నిర్మాణానికి ఎందుకు అనుమతించరాదు! దాదాపు 20 సంవత్సరాల క్రిందట ప్రారంభమయిన తుంగభద్ర ప్రాజెక్టు ఎందుకు పూర్తికాదు? పేకేరు ప్రాజెక్టు విషయం ఇన్నాళ్లు ఎందుకు వుండాలి!

ఒక్క పరిశ్రమలలోనేకాక, వ్యవసాయకరంగంలోకూడా ఆంధ్రప్రదేశ్‌కు కేంద్రంనుండి అన్యాయం జరుగుతూ వస్తున్నది. కేంద్రంలోని పెద్దల సంకుచిత వైఖరే దీనికి కారణం. ప్రాంతీయ ధోరణులు, విచ్ఛిన్నకర విధానాలు ఆంధ్ర ప్రజలకు లేవు. ఇతరులపట్ల ఉదారంగా వ్యవహరించినందునే ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో బాగా నష్టపోయాము. జాతీయ సమైక్యత గురించి మనకు ఎవరు నీతులు చెప్పనక్కరలేదు. ఈ విషయంలో కేంద్ర మంత్రులు, ప్లానింగ్ కమిషన్ పెద్దలే సంకుచిత వైఖరితో వ్యవహరిస్తున్నారనుట స్పష్టం.

వ్యవసాయరంగంలో జరిగిన అన్యాయం

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయికంగా అభివృద్ధి చెందాలని వాదించే ప్రముఖులు వున్నారు. కాని వ్యవసాయరంగంలో కూడా మనకు అన్యాయం జరుగుతూవుంది. దేశమంతటిలోను ఆహార ధాన్యాలలో మిగులు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌లో ఎరువుల ఫ్యాక్టరీ లేదు. వ్యవసాయికంగా మనల్ను అభివృద్ధిపరచడం కేంద్రం లక్ష్యమయితే, సింద్రి ఎరువుల ఫ్యాక్టరీని ఆంధ్రప్రదేశ్‌లోనే నెలకొల్పి వుండాల్సింది. కొత్తగూడెం, విశాఖపట్టణం ఎరువుల ఫ్యాక్టరీలకు ప్రైవేట్ పెట్టుబడిదార్లకు లైసెన్సులు యివ్వడంలోకూడా కేంద్రం ఆలస్యం చేసింది. లైసెన్సులు యిచ్చినా విదేశీమారకం కొరత. ఈ చిక్కులు వుండనే వున్నాయి. రాష్ట్రంలో నెలకొల్పనున్న థర్మల్ కేంద్రాలకు ప్రపంచ బ్యాంకు సహాయం లభిస్తుందని నాలుగు సంవత్సరాలనుండి ఎదురుచూస్తున్నాము. ఇప్పటికి మూడుసార్లు బ్యాంకు ప్రతినిధులు వచ్చివెళ్ళారు. కాని కేంద్ర ప్రభుత్వ హామీతో ప్రపంచ బ్యాంకునుండి ఒక్క తాతా కంపెనీకే రు. 50 కోట్ల ఋణం లభించింది.

రైల్వేల క్రింద జరిగే ఖర్చును మనం పరిశీలించలేదు. తృతీయ ప్రణాళికనాటికి వేయి కోట్లకుపైగా రైల్వేలకు ఖర్చుపెడతారు. కాని ఆంధ్రప్రదేశ్‌లో కొత్త రైలుమార్గం ఒక్కటి నెలకొల్పడానికి కేంద్రం అంగీకరించలేదు. మద్రాసులోను, బీహార్, బెంగాల్‌లోను, రైల్వేల నిర్మాణానికి శ్రద్ధచూపుతున్నారు.

వ్యవసాయరంగంలో ఆంధ్రప్రదేశ్ సాధించిన

అవసరం.

చివరకు ఆంధ్రులకు ఒక మనవి. అంధ్రరాష్ట్రం మొదలుకొని, ఇంతవరకు ఏదీ ఆందోళన లేనిదే మనకు లభించలేదు. నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు ఆందోళన చేయవలసి వచ్చింది. ఆందోళన తరువాతనే ఆదిలభించింది. కృష్ణా—పెన్నార్ ప్రాజెక్టు విరమించాలని ఆందోళన చేశాము. అవిధంగా సాధించాము. భారీవిద్యుత్ ఫ్యాక్టరీ విషయం కూడా ఆందోళనచేసి సాధించాము. ఆందోళన చేయనిదే ఆంధ్రులకు ఏదీ లభించదు. ఆందోళన లేకుండా ఏదీ యింతవరకు లేదు. మద్రాసు, బెంగాల్, మహారాష్ట్ర విషయంలో ఎట్టి ఆందోళన లేకుండానే ఆ రాష్ట్రాలకు పరిశ్రమలు లభిస్తున్నాయి.

కాని ఆంధ్రుల విషయం వేరు. కేంద్రం అనుసరిస్తున్న వైఖరి ఫలితంగానే ఆంధ్రులు ఆందోళన చేయవలసి వస్తున్నది. ఇకముందు ఆందోళనకు ఆంధ్రులు సమాయత్తమౌతారు. దేశంలోని ఇతర రాష్ట్రాలతో సమానంగా పరిశ్రమల విషయంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిపరచాలని కేంద్రంపైఒత్తిడి తీసికొనిరావాలని ప్రచారం జరగాలి.

చతుర్దశి నిశిగమున మహాదేవుడు లింగాకారముగ నావిర్భవించెను.

"శివరాత్రౌ మహాదేవం నిత్యం భక్త్యా ప్రపూజయేత్" అను న్యాయానుసారము శివరాత్రి దినము మహాశివుని భక్తితో పూజింప దగినది.

శివరాత్రి వ్రతం నామ సర్వపాపప్రణాశనం, భుక్తిముక్తిప్రదాయకం—అనుధర్మము ప్రకారము సర్వులు శివరాత్రి వ్రతమును ఆచరింతురేని భుక్తిముక్తి చేకూరగలవు.

"అఖండిత వ్రతోయోహి శివరాత్రి ముపోషయేత్ సర్వాన్కామానవాప్నోతి, శివేన సహ మోదతే—" అనురీతిని శివరాత్రి దినమున ముఖ్యముగ నుపవాస ముండవలయును. ఉన్నచో సర్వకోరికలు నెరవేరగలవనియు శివానుగ్రహమునకు పాత్రులగుదురనియు వచింతురు.

"జాగరం కురుతే తత్ర రుద్రసమతాం వ్రజేత్" అనుచుండు శివరాత్రినాడు ఉపవసించి శివపూజ యొనరించి జాగరము చేసినచో రుద్రాంశ తుల్యుడు కాగలడు.

ఈరీతిని మాఘమాసమున మానవు లాచరించవలసిన స్నాన, దాన, పూజా జాగరణాది విధులను శాస్త్రకారులు విధిగా విధించియున్నారు. వీనినెల్ల సక్రమముగ నెరవేర్చినచో తత్తదుక్త రీతిని ఫలముల నందుకోగలరు. శివ్వయాత్రలకు వేళ్ళనందుకు ఫలములు అందగలరు—అని శాస్త్ర వచన ప్రమాణానుసారము సంక్షేపముగ మాఘ మాస విధిని వివరించితిని.

విశాఖలో కుష్ఠునివారణదినోత్సవం

విశాఖపట్నం, జనవరి 31 :— గాంధీమహాత్ముని వర్ధంతి దినమైన నిన్న యిక్కడి ప్రేమసమాజంలో కుష్ఠు నివారణోత్సవం జరుపబడింది. సమాజం కార్యదర్శి శ్రీ డి. సన్యాసి ఉత్సవ సభకు వచ్చిన సభికులకు స్వాగతం పలికారు.

ఆంధ్ర మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ పి. నరసింహారావు సభకు అధ్యక్షత వహించారు. ... కుష్ఠురోగులకు ... కుష్ఠు నివారణకుగాను, కుష్ఠురోగుల చికిత్సకుగాని ప్రభుత్వంవల్లనే పూర్తి సహాయం సాధ్యంకాదని ప్రజాహిత సంస్థలు ఉదారులైన వ్యక్తులు బాధ్యతవహించాలని ఆయన చెప్పారు.

ఆంధ్రయూనివర్శిటీ సోషల్ సర్వీస్ లెక్చరర్ శ్రీ బి. వి. ఎస్. రావు, శ్రీ సెహెచ్. ఎం. లాజరస్, శ్రీ కె. ఎన్. యానాదాస్ (సమాజం కరస్పాండెంటు) కూడా ప్రసంగించారు.

శ్రీమతి సాధువమ్మ సాంఘిక విద్య

నిండైన మనిషి, దబ్బపండు చాయ, విశాల నేత్రాలు, ఉత్సాహపూర్ణమైన హృదయం, అభ్యుదయ శిఖరాన్ని అందుకోవాలనే సమున్నత లక్ష్యం, ఇవే సాధువమ్మ అంటే. ఆమెను చూస్తుంటే ప్రాచీన ఆంధ్రవీరనారీమణులు తలపునకు వస్తారు. చేపట్టిన కార్యాన్ని విసుగూ విరామం లేకుండా నిష్పరంపరలను ఎదుర్కొంటూ కడముట్టా నిర్వహించే సాహసిక ఆమెలో ఉన్నట్లు ఎందరిలోనో ఉండదు. సామాన్య పౌరునిదగ్గర నుండి మహామంత్రివరకూ ఎవరినైనా సరే, ఆశ్రయించి, నయాన, భయానకూడ పనిని సాధించుకునే నేర్పు ఆమెలో ఉన్నట్లుగా అందరిలోనూ ఉండదంటే ఆశ్చర్యం కాదు. సత్తెనపల్లి తాలూకా పెదమక్కెన గ్రామంలో చెరుకూరి వెంకన్న, మహాలక్ష్మమ్మ దంపతులకు 1902 సంవత్సరంలో సాధువమ్మ జన్మించినది. ఆరికొండలో త్రిపురనేనివారియింట అడుగు పెట్టినది. భర్త త్రిపురనేని అవార్యులుగారు మరణించిన పిదప సాంఘికసేవకే ఈమె జీవితాన్ని అంకితం చేసినది. ఈమె సాంఘికసేవాదృష్టికి మహాత్ముని జాతీయోద్యమం ఉత్తేజాన్ని కలిగించినది. ఎన్నెన్ని రంగాలలోనో తన అభిరుచులకు తగినట్లు విహరించి, సత్కీర్తులను సంపాదించి, ఆంధ్రుల ఆదరాభిమానములకు సాధువమ్మగారు పాత్రమయినారు.

సుమారు రెండు దశాబ్దాల కాలంలో సాధువమ్మగారు సాధించిన కార్యాలు అనేకం. 1946 లో నేను సత్తెనపల్లిలో పనిచేస్తుండేవాడను. ఆ సంవత్సరంలోనే సాధువమ్మగారు శ్రీ కట్టమూరి ఉదయలక్ష్మీనరసింహం దంపతులనుప్రోత్సహించి, ఆ గ్రామంలో బాలికోన్నత పాఠశాలను స్థాపింపజేసినది. గ్రామాంతరాలనుంచి వచ్చే బాలికలకు భోజనాది సౌకర్యాలకోసం ఒక బాలికావసతి గృహాన్ని ఏర్పాటు చేసినది. దానిపేరు "సాధువమ్మ సేవాసదనం." అది ఆనాడు ఒక చిన్న అద్దెయింటిలో ఉండేది. అప్పటినుండి సాధువమ్మగారు చేసిన నిరంతరకృషి వల్ల సేవాసదనమునకు ఈనాడు సుమారు లక్షాఏబది రూపాయల విలువగల భవనాలు ఏర్పడ్డవి. సత్తెనపల్లిలో మనం చూడదగ్గ విశేషాలలో ఈ సాధువమ్మ "సేవాసదనం" ముఖ్యమైనది. ఈ సంస్థలో ఇప్పుడు 200 మంది బాలికలకు అన్ని వసతులూ ఏర్పరచబడ్డవి. ఇందులో కుట్టుపని, అంబర్‌చర్కా, ఎంబ్రాయిడరీ, చాపలనేత ఇంకా ఆ యా చేతిపనులూ నేర్పబడుతున్నవి ఎంతోమంది అనాథ యువతులకు ఈ సంస్థ ఆశ్రయమయి నది.

సేవాసదనములో కుల మత భేదములు పాటించకుండా అందరూ సహపంక్తి భోజనాదులు చేస్తూ, అక్కాచెల్లెండ్రవలె మెలుగుతూ ఉంటారు. అక్కడి పిల్లలు పొందే క్రమశిక్షణా దికం చూడ ముచ్చటగా ఉంటుంది. సాధువమ్మగారి దృష్టి మొదటనుంచీ హరిజనోద్ధరణ కార్యాలపైన పూర్తిగా లగ్నమయినది. అందుకనే ఈ సంస్థలో హరిజనబాలికలకు మొదట ప్రాముఖ్యం చూపబడుతున్నది. అలాగని తక్కిన వారికి అవకాశాలు లేవని అర్థంకాదు. 1952 వరకు మా అమ్మాయిలు చిరంజీవులు సుమతి, సుందరాలు కూడా సాధువమ్మగారి ప్రేమను చూరగొని లాభం పొందినవారే.

సాధువమ్మగారికి ఒక్క సంఘసేవయందే తృప్తి లభ్యం కాలేదు. కళలయాందుకూడా ఆమెకు మంచి అభిమానం ఉన్నది. సాంస్కృతిక కార్యక్రమాలంటే గాఢ దోహదం చేస్తుంటారు. బుర్రకథలు మొదలైనవి చెప్పిస్తూ, నాటకప్రదర్శనాలు కార్యక్రమాలు ఏర్పాటుచేస్తూ, ప్రజలలో విజ్ఞానాన్ని వ్యాపింపజేయుడానికి కూడా ఈమె ఎంతగానో పాటుపడుతున్నది.

1952 లో సాహితీ బంధువులు శ్రీ రాడెపూడి వెంకటరావుగారు శ్రీమతి సాధువమ్మగారు మొదలగువారు కలసి శ్రీ వీరయ్యార్య వాఙ్మయసమితి స్థాపించి ఏటా ఒక కవిసమ్మేళనం నెలకొల్పి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. 1952 రోజే కాకోలు, ప్రథమ కవిసమ్మేళనానికి నాతోపాటు అంకురార్పణ మయినది. తరువాత శ్రీ విశ్వనాథ సత్యనారాయణ, శ్రీమతి నాయని కృష్ణకుమారి, శ్రీ బోయి భీమన్న, శ్రీ తుమ్మల, శ్రీ కాటూరి, శ్రీ కొంపెల్ల వెంకటరావు, శ్రీ సి. నారాయణరెడ్డి, శ్రీ నాసిరెడ్డి వెంకట సుబ్బయ్య, శ్రీ బండారు అప్పయ్య ... ప్రముఖులు సన్మానితులయినారు. ... సాధువమ్మగారు ... నిర్వహిస్తున్నారు.

సేవాసదనం పక్కనే ఒక గ్రంథాలయాన్ని కూడా నెలకొల్పుతున్నారు. ఈ విధంగా సాంఘిక విద్యారంగంలో సాధువమ్మగారు ఒక ... ఆమెకు షష్టిపూర్తి అయినది. ... ఈ ఆమె ... సాధువమ్మగారి సేవా కార్యాలు

లేఖలు

స్వర్ణకారులకు గడియారపు పని

అయ్యా,

'స్వర్ణకార వృత్తి' సంపాదకీయములో 'ఆంధ్రప్రభ' పేర్కొనినట్లు అనేకమంది స్వర్ణకారులు బంగారు కంట్రోలు నిబంధనలమూలంగా నిరుద్యోగులగుట తథ్యము. వారికి ప్రభుత్వము ఇతర వృత్తులు చూపవలసిన బాధ్యతవున్నది. భారతీయ స్వర్ణకారుల నైపుణ్యము అనన్యసామాన్యమైనది. వీరు ఎంత నిశితమైన పనివానికైనా అన్ని చేయగల సమర్థులు. వీరి హస్తకౌశలము వంశపారంపర్యమైనది. ఈ కౌశలము గడియారపు పరిశ్రమకు ఎంతో అవసరం.

ప్రస్తుతము మనదేశములో చేతిగడియారములకు, గోడగడియారములకు, టైంపీస్ గడియారములకు ఎంతో గిరాకీ ఉన్నది. ఈ పరిశ్రమకు విజయముగా పెట్టుబడి, ముడిపదార్థము అంతగా ముఖ్యముకాదు. కావలసినది అనుభవజ్ఞులైన కార్మికులు, చేతినైపుణ్యము. స్విట్జర్లాండులో ఈ పరిశ్రమ ఎక్కువగా అభివృద్ధి చెందినది. దీనికి ముఖ్యకారణము అక్కడి పనివారి అనన్యసామాన్య నైపుణ్యమే. అది ఆదేశంలో వంశపారంపర్యంగా వస్తూ ఉన్నది. పారిశ్రామికంగా పురోభివృద్ధి చెందిన అమెరికాలాంటి దేశాలలో కూడ అట్టి హస్తకౌశలం లేదు.

మన స్వర్ణకారుల ప్రజ్ఞాశక్తులను ఈ పరిశ్రమాభివృద్ధికి వినియోగించుకోవాలి. ప్రభుత్వము వెంటనే మనస్వర్ణకారులకు గడియారపు పరిశ్రమలో శిక్షణనిప్పించుట కేర్పాట్లు చేయవలెను. స్విట్జర్లాండులోవలె ఈ పరిశ్రమ కుటీరపరిశ్రమగా రూపొందించ వీలగును. అప్పుడు మన స్వర్ణకారులు నిరుద్యోగులై పల్లెలను విడచి, పట్టణాల కెగబ్రాక నవసరంలేకనే, వంశక్రమాగతమైన కళాప్రతిభను నిలబెట్టు కొని తమతోబాటు దేశాన్నికూడా పరివృద్ధి చెంద కలరు. —ఎ. వి. హనుమంతరావు, చీరాల.

"బొంకులదిబ్బ"

అయ్యా,

విజయనగరం బంకుల దిబ్బనుగూర్చిన శ్రీ జి.వి. సుబ్బారావుగారి ఉత్తరాన్ని "ఇండియన్ ఎక్స్‌ప్రెస్" లో చదివాను.

శ్రీ సుబ్బారావు "బంకుల దిబ్బను" "బొంకుల దిబ్బ" అనుకొని "మౌంట్ ఆఫ్ లైస్" అని అనువాదం చేశారు. వారేకాక మరికొందరు పెద్దలు కూడా అట్లే అనడం విన్నాను.

ఆంధ్రదేశంలో కృష్ణానదీతీరంలో చైత్యాలయ విహారాది బౌద్ధ ప్రతిష్ఠాపనలు కాలక్రమాన శిథిలాలై, పూడిపోయి దిబ్బలయినవి. బౌద్ధమతావసానదశయందు నింద్యముగా భావింపబడి ఆనాటివారి కర్మకాండవలన ఆ దిబ్బలు ఆరువాతి తరమువారిచే "లంజల దిబ్బ" లని పిలువబడినవిషయము యథార్థమే. ఆ సాదృశ్యాన్నే గ్రహించి విజయనగరంలోనిదిబ్బకూడా "బొంకుల దిబ్బ" యను పేరును పొందియుండవచ్చునని యు, అట త్రవ్వి చూచినచో బౌద్ధావశేషములు దొరకవచ్చుననియు వారిభావన.

బౌద్ధమతం ఆంధ్రదేశంలో విరివిగా వ్యాపించిన మాట వాస్తవమే. కాని, వారి చైత్య విహారస్తూపాది నిర్మాణాలన్నీ కృష్ణా, గోదావరినదీ తీరస్థ ప్రాంతాలలోనే ఎక్కువగా కానవచ్చును. లోపలి ప్రాంతాలలో అప్పుడప్పుడు కన్పించినను విజయనగరప్రాంతాన ఎక్కువగా వున్నట్లు తోపదు.

"బంకు" అను పదమునకు 'రక్షకుడు' అని అర్థము కలదు. (చూ. వాచస్పత్యము) బంకులు అనగా రక్షకులు — కాపలావారు. — వారి కావాసముగుటచే "బంకుల దిబ్బ" యై యుండవలెను. ఈ ప్రదేశముయొక్క ఉనికిని గమనించితిమేని ఇదే సరియగు రూపమని తోచును. ఈ 'దిబ్బ' విజయనగరంలో కోట రాజద్వారము నెదుటినుండి నాలుగు బాటలు కలియుచోటువరకును వ్యాపించియున్నది. కోటరక్షణకు పరియు సైనికుల నుంచుటకు వీలగు ప్రదేశముగా గోచరించుచున్నది. బహుశః ఆ దిబ్బపై రక్షకులుండి దుర్గరక్షణభారాన్ని నిర్వహించెడివారనుకుంటాను. అట్టిరక్షకుల(కాపలావారి) దిబ్బ— 'బంకుల దిబ్బ'. ఆ దిబ్బ కోటమూల ఒక 'టవర్' కూడా ఉన్నట్టు గుర్తు. ఒక 'బంకు' టవరుమూ కెక్కి కాపలా ఉండగా మరి కొంతమంది (క్రింద) అప్రమత్తులై యుండెడివారు కాబోలు!

ఈ 'బంకు'శబ్దం 'బొంకు'గా మారటం భాషాతత్త్వశాస్త్రరీత్యా విడ్డూరం అనిపించదు. పదాదినున్న "అ కారాలు—ఒ కారాలుగా జనుల నోళ్లల్లో వినవస్తూనే వున్నాయి. ఉదా:— వచ్చాను— ఒచ్చాను. వంకర—వొంకర అట్లే "బంకుల దిబ్బ" — "బొంకుల దిబ్బ" అయియుండవచ్చును గదా !

వై. వి. రమణారావు, ఎం.ఎ., మచిలీపట్నం.

విజయవాడలో కోతుల బెడద

అయ్యా,

విజయవాడలో కోతుల బెడద చాలా ఎక్కువగా వున్నది. ఈ విషయంలో మునిసిపల్ కమిషనరు శ్రద్ధవహించడం చాలా అవసరం. చాలా రోజులనుండి కోతులు యింటి పెంకులు పడవేసి, వస్తువులు ఎత్తుకొనిపోతున్నవి. 26 వ తేదీని మాయింటి పంచదారడబ్బా, ఒక టిఫిన్‌క్యారియరు, కూరగాయలు ఎత్తుకొని పోయినవి. నామనుమరాలు చి. కనకరాజ్యలక్ష్మి అను ఆరు సంవత్సరముల వయస్సుగల పిల్లను, ఒక పెద్ద కోతి చేతులతోపట్టి, నోటితో పీకింది. రక్తంపరదలు అయినవి. డాక్టరు సోరి వెంకటేశ్వరశాస్త్రిగారు, డాక్టరు లక్ష్మీకాంతశాస్త్రిగారు చికిత్సచేయుచున్నారు. మా ప్రక్కయింటో మా అప్పగారి కోడలును, వారి బంధువుల అమ్మాయిని కరిచినవి. రాణిగారి తోట పిల్లనా కరిచినవి. మునిసిపల్ కమిషనరు, వాటికళ్ళేర్పాటు ... ఈ బాధనుంచి ప్రజలను కాపాడుదురనుకుంటాను.

దేవరరాజు కృష్ణమూర్తి, పూలబాని చెరువుసందు, విజయవాడ.

ప్రాయాలు. ఆమె షష్టిపూర్తి ... — శ్రీ కొంపెల్ల వీరరాఘవాచార్యులు

"ఆంధ్రప్రభ" చందా వివరాలు

	అధికార నియుక్తులగు ఏజెంట్లుగల ప్రదేశాలలో	పోస్టుద్వారా
	రు. న.	రు. న.
ఒక నెలకు	2.40	2.65
3 నెలలకు	7.00	7.90
6 నెలలకు	14.00	15.50
సంవత్సరానికి	28.00	31.00

కీ॥ శే॥ టి. వి. సుబ్బయ్య

మచిలీపట్టణం, ఉమాగోల్డు కవరింగ్‌వర్క్సు ప్రొప్రయిటరు శ్రీ టి. వి. సుబ్బయ్య కొద్దికాలంనుంచి జబ్బుగావుండి 21-1-63 రా. 9-30 గం. కు అస్తమించెను. ఆయనకు భార్య, 9 సం. దత్తకుమారుడు టి. కామేశ్వరరావు కలరు. ఆయనవద్ద సుమారు 300 నుంచి 400 వరకు గుమాస్తాలు, పనివారు పనిచేస్తున్నారు. ఆయన ఆత్మకు శాంతి కలుగుగాక. పెద్దకర్మ 4-2-63 సోమవారం ఉమామహల్‌లో జరుప బడును.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము - పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటు

చిట్ టెండరు నోటీసు

యీ దిగువ సుదహరించిన పనులకు విడిగా సీలు వేసిన టెండర్లు ర. 2 కాంట్రాకు ఫారములో శ్రీ విజయవాడ సర్కిలు సూపరింటెండింగు యింజనీరు వారిచే విజయవాడలోనున్న వారి ఆఫీసులో ది. 1—3—63 తేదీ సాయంత్రము గం. 4—00 ల వరకు తీసుకోబడును.

వ. నం.	పనిపేరు	ప్రథమ ధరావతు	టెండరుఫారము ఖరీదు
		రు.	రు. న. పై.
1.	విజయవాడ తాలూకాలో మాధవరము గ్రామమువద్ద పులి వాగుకు ఆనకట్ట కట్టుట, మరియు అందుకు సంబంధించిన యితర పనులు	5,300	10—20
2.	గుంటూరు జిల్లా పల్నాడు తాలూకాలోని తటనాకు ఆనకట్టకట్టే కొత్తపల్లి గ్రామములోని గంగ్రకోట చెరువుకు నీళ్ళను మళ్ళించుట	3,600	10—20
3.	గుంటూరు జిల్లా, నరసరావుపేట తాలూకాలోని వేద మంగళం వాగుకు ఆనకట్టకట్టి విప్పర్లపల్లి గ్రామములోని కాకాని చెరువుకు నీరు అందించుట	4,300	10—20

టెండరు ఫారములకొరకు దరఖాస్తులు పెట్టుకొనుటకు ఆఖరు తేదీ 23—2—1963 దరఖాస్తులు మేనేజరు విజయవాడ సర్కిలు ఆఫీసు వారికి పంపవలెను.

(సం) ఎస్. సుబ్బారావు,
సూపరింటెండింగు యింజనీరు
విజయవాడ సర్కిల్

సంగ్రహ ప్రకటనలు

కావలెను

ఎస్. ఆర్. హైస్కూలు, మోతడక
గుంటూరు తాలూకా.

ఈ దిగువ హైస్కూలులో ఖాళీలకు హయ్యర్ గ్రేడు సి. ఇ. టి. అభ్యర్థులనుండి దరఖాస్తులు ఈ క్రిందివారికి పంపవలెను. దరఖాస్తు నకలును డి. ఇ. ఓ. గుంటూరుకు పంపవలెను.

(సం) టి. గంగయ్య
కరస్పాండెంటు, ఎస్. ఆర్. హైస్కూలు,
మోతడక.

పాలసీ పోయినది

లైఫ్ ఇన్స్యూరెన్సు కార్పొరేషన్ ఆఫ్ ఇండియా
డివిజనల్ ఆఫీసు, హైదరాబాదు.

శ్రీ సజ్జనరావు, శెట్టి యప్పు తాలూకా జనరల్ ఇన్స్యూరెన్సు పాస్టుటీచే యివ్వబడిన పాలసీ నెంబరు 62156195 పోయినది. ఈ రోజు మొదలు ఒక నెలలోగా మాకు అభ్యంతరములు చేరనిచో వారికి డూప్లికేటు పాలసీ యివ్వబడును.

(సం) వి. రాము,
డివిజనల్ మేనేజరు,
హైదరాబాదు,
28—1—1693.

ప్రకటనలు

ఈ నెల గుంటూరులో

ఆంధ్రదేశపు అద్భుత జ్యోతిష్కులు ప్రొఫెసర్: "వీరరాఘవశర్మ"గారు 1 వ తేదీనుండి 10 వ తేదీ వరకు ప్రాతఃకాలం, కృష్ణామహల్ సినిమా ఎదుటనున్న, యు. ఎన్. కె. లంచ్ హోమ్‌లో మకాముచేయుదురు.

పాలసీ పోయినది

డా॥ (కుమారి) ఎన్సీకుల హైమావతి, విశాఖపట్టణము, మచిలీపట్టణము ఎల్. ఐ. సి. డివిజనల్ ఆఫీసుచే ఇవ్వబడిన 12911224 నెంబరుగల పట్టా పోయినట్టుగా తెలియజేయుటచే, ఆమెకు డూప్లికేటు పట్టా ఇవ్వబడును. ఎవరికైనా, ఏదైనా అభ్యంతరమున్నచో నేటి నుండి ఒక నెలలోపల మా ఆఫీసుకు తెలియ చేయవలెను.

మచిలీపట్నం, 29—12—62.
పి. ముని. ... డివిజనల్ మేనేజరు.

పాలకొల్లు మునిసిపాలిటి

1963—64 సంవత్సరమునకు పాలకొల్లు మునిసిపాలిటిలోని, (1) కబేళాయజమాన్యము, (2) దినసరిమార్కెట్టు, (3) పశువుల మార్కెట్టు, (4) బండ్లరేవు, (5) మోటారు స్టాండు, (6) పశువుల, ... వద్ద ఫీజు వసూలు చేసుకునే హక్కులు, (7) నగర వీధులలో తదితర స్థలములలో ... పూలపండ్లు ... లోని ... హక్కు, మునిసిపల్ హైస్కూలు, ... పాటకుపుర్చు ... తదితర ... అందరి హెచ్చుపటలపాటయును, ... మునిసిపల్ ... ది 26—2—63 తేదీ ... (అవసరమైన ఎడల ... యుండును) ఉ. 11 గం. ... మునిసిపల్ కమిషనరువారి ఆఫీసులో, ... వేలము వేయ బడును. వేలము షరతులు, ఇతర వివరములు, ఆఫీసు పనివేళలలో ఆఫీసులో తెలుసుకొనవచ్చును.

పాలకొల్లు, 31—1—63.
(సం.) ... మునిసిపల్ కమీషనరు.

అమ్మకము

ఇండ్లు అమ్మబడును

ఏలూరు, ... పాయింటి, ... లో—

1. 360 ... (980 + 375 చ. అ) ... (260 చ.అ) కాంపౌండు.
2. 80 ... (260 + 260 చ. అ) ... లాట్లు.
3. 360 చ. ... కాంపౌండు ... 150 చ. అ.ల ... హౌసు.

... ఎక్కువ ...

విచారించుడు:
... ఆర్కిటెక్ట్, రాజాగారు, విజయనగరం—2.

టెండరు నోటీసు

కాళహస్తి మునిసిపాలిటీ

17—2—63 నుండి 3—3—63 తేదీ వరకు కాళహస్తిలో జరుగు మహాశివరాత్రి బ్రహ్మోత్సవములకు గాను మునిసిపాలిటీవారిచే ఈ క్రింద కనిన పనులకు, ... 6—2—63 తేదీ సా. 4 గంటలలోగా సీల్డు టెండర్లు కమీషనరువారివద్ద గాని లేక వారి అధికారమును పొందబడిన వారివద్దగాని దాఖలు పరచుకొనవలయును. టెండరు ఫారమునకు రు. 1 చెల్లించి టెండరు ఫారము మరియు ... పొంది టెండరు దాఖలు చేయవలయును. టెండర్లు 6—2—63 తేదీ సా. 4—30 గంటలకు తీసినచో వారిచే మునిసిపల్ ఆఫీసులో బహిరంగముగా తెరువబడును.

1. ... తెండివిల్లుల బండ్లు, ... కర్పూరపు కట్టింపు. ... పూజలు చేస్తారా ఎల్లులు.

28—1—1963. కమీషనరు.

కమలాలడంగారం



బాపాలాల్ అండ్ కో
రత్నగిరి బజార్, మద్రాసు-3

ఎల్లప్పుడూ
శ్రీ వల్లీ
బంగారు పొడి వాసంది
మధురమైన పుచి:
తయారు చేసినవారు,
పి. అయ్యా నాడార్ & కంపెనీ
68. పాతార కాళీ అమ్మన్ కోవెలవీధి,
దిండిగల్ (ద. ఇం.)

రేయాన్-గ్రేడ్
కాస్టిక్ సోడ
ద్రవముగాను, ఘనముగాను,
చెక్కలుగాను లభించును
(Lye, solid and flakes)
(98/99% పరిశుద్ధమైనది)
హైడ్రో క్లోరిక్ ఆసిడ్
బ్లీచ్ లిక్కర్
(5% క్లోరైన్ కలది)
సోడియం
హైడ్రో సల్ఫైట్
('హైడ్రోస్')
★ ఒకేరకమైన నాణ్యత. తూకం
★ 75/50 కిలో పోలిథిన్ లైన్డు ఉక్కు పీపాలలో దొరకును.
TCC
ట్రావెన్కూర్ - కొచ్చిన్
కెమికల్సు లిమిటెడ్
ఇండియాలో 'రేయాన్' కాస్టిక్ ప్రముఖ ఉత్పత్తిదారులు.
ఉద్యోగ మండల్ పోస్టు,
అల్వాయి, కేరళ స్టేట్.
THE TRAVANCORE-COCHIN CHEMICALS LIMITED
India's pioneer producers of 'rayon' caustic
Udyogamandal P.O.,
Alwaye, Kerala State.
TC 32.

టెండరు నోటీసు
పంచాయతీసమితి, ఆస్పరి, కర్నూలుజిల్లా

ఆస్పరి పంచాయతీ సమితిలో రిజిష్టరైన కంట్రాక్టర్ల వద్దనుండి ఈ క్రింద సుదహరించిన పనికిగాను నిర్ణీత ఫారములో సీలువేసిన టెండర్లు ఆస్పరి పంచాయతీ సమితి బ్లాక్ డెవలపుమెంటు ఆఫీసరుగారిచే సమితి ఆఫీసులో 15—2—1963 వ తేదీ సాయంకాలం 3 గం. లు తీసుకొనబడును. ఆరోజే సాయంత్రం 5 గం. లకు హాజరైన టెండరుదార్ల సమక్షములో ఆ టెండర్లు బ్లాక్ డెవలెపుమెంటు ఆఫీసరుగారిచే లేక వారిచే నియమించిన అధికారిచే తెరువబడును. ఇదివరకు కాంట్రాక్టుదార్లుగా రిజిష్టరు కాని వారు "ఆస్పరి పంచాయతీ సమితి జనరల్ ఫండ్సు" కు రు. 25 లు చెల్లించి కాంట్రాక్టరుగా నమోదు చేయించుకొనవచ్చును. టెండరు ఫారములు, స్పెసిఫికేషనులు పంచాయతీ సమితి కార్యాలయము పనిచేయు కాలములో 9—2—1963 వ తేదీ నుండి 14—2—63 వరకు అమ్మబడును. సదరు ఫారములు 'ఆస్పరి పంచాయతీ సమితి జనరల్ ఫండ్సు' కు ఆలూరు సబ్ ట్రెజరీలో చెల్లించి చలానాను అప్లికేషను ఫారముతో జతపరచి పొందవచ్చును. ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికేట్లు, సాల్వెన్సీ సర్టిఫికేటు ప్రథమ ధరావతు కట్టిన చలాను టెండరుతో జతపరచవలెను. సకాలములో చేరని టెండర్లు పరిగణింపబడవు. ఏ టెండరుగాని అంగీకరించుటకుగాని, త్రోసివేయుటకుగాని బ్లాక్ డెవలెపుమెంటు ఆఫీసరుగారికి సంపూర్ణాధికారములు గలవు.

కమ్మరచేడు గ్రామములో ప్రైమరీ హెల్తు సెంటరు భవనమును నిర్మించుట.

ఎస్టిమేటు మొత్తం రూ. 46,000
కంట్రాక్టు పద్ధతి: రేటెడ్
టెండరుఫారం ఖరీదు రు. 10—25
ప్రథమ ధరావతు రు. 1,150
కాలపరిమితి: 6 మాసములు

జి. పుల్లారెడ్డి.
బ్లాకు డెవలెపుమెంటు ఆఫీసరు,
పంచాయతీసమితి, ఆస్పరి.

రేడియో
శనివారం — ఫిబ్రవరి, 2
శక 1884 మాఘ 13

హైదరాబాద్ - ఎ 405.4 మీ
ఉ: 6—30 సుప్రభాత్, 6—35 కార్యక్రమ వివరణ, 6—45 భక్తిరంజని, 6—55 సూక్తి ముక్తావళి, 7—00 తె. వా., 7—15 ప్రముతాంశం, 7—20 సంగీత శిక్షణ, 7—30 బృందగానం:దేశభక్తిపాటలు, 7—45 భక్తి సంగీత్ 12—30 కార్మికుల కార్యక్రమము స్వాతంత్ర్య విజయం—రూపకం, 1—30 లలితసంగీత్, 1—50 తె. వా., 2—00 హైదరాబాద్ బి వలె, 2—20 హైదరాబాద్ బి వలె, 3—30 బాలానందం, 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 గ్రా. వా., 7—00 తె. వా., 7—15 ఫీచర్, 7—45 లభిజ్ఞుల అభిప్రాయం, 8—10 వివిధ సంగీతం, 8—40 వివిధ సంగీతము, 8—45 వరివిడయున్నతం, 9—15 ఢిల్లీనుండి విలె, 9.30 అఖిలభారత సంగీత కార్యక్రమము — కాశ్మీర ప్రాంతపు సంగీతము (ఢిల్లీనుండి రిలే).

హైదరాబాద్ - బి 89.42 మీ
11—40 హైదరాబాద్ ఎ వలె, 12—10 వయొలిన్: 12—30 హైదరబాద్ ఎ వలె 2—00 వాతావరణ సూచన, వయొలిన్:నిలయ విద్వాంసుడు, 6—00 హైదరాబాద్ ఎ వలె, 6—20 గ్రామస్థుల కార్యక్రమము, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—45 హైదరాబాద్ ఎ వలె, 8—00 నాదస్వరం కారుకురుచి అరుణాచలం టి. పి. సుబ్రమణ్యపిళ్లై, 8—15 హైదరాబాద్ ఎ వలె.

విజయవాడ - 357.1 మీ
ఉ: 6—30 శుభోదయం, 6—35 ప్రసారవివరాలు, 6—45 భక్తిరంజని: రామచంద్రాష్టకం, 6—55 సూక్తి ముక్తావళి, 7—00 తె.వా., 7—15 నేటి విశేషం, 7—20 సంగీత శిక్షణ, 7—30 ఎస్. వి. రమణమూర్తి, 8—30 ఎ. ఎల్. జానకిరామ్: వీణ, 11—30 రాష్ట్రగానం, 11—40 మాధ్యమిక పాఠశాలలకు గురుదక్షిణ నాటిక—ప్రయాణము—అంతరిక్షములో వర్షావళి, 12—10 గీతమంజరి, 1—00 వనితావాణి, 1—30 విశ్వ విద్యాలయాలకు పునరుద్ధరించ బడిన ప్రసారము: లేక రఘువంశం సంక్షిప్తమైన శ్రీ ప్రబంధమూ లేక రఘువంశం నవసగల మహాకావ్యము, 1—50 తె. వా., — 2—00 వాతావరణసూచన—బొమ్మరిల్లు—పిల్లల కార్యక్రమం, 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 గ్రాం. వా., 6—20 గ్రామస్థుల కార్యక్రమం శాంతి పర్వము: అరిషడ్వర్గములు దర్మార్థకామమోక్షాల వివరణ జముకులకథ, 7—00 తె.వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—30 ప్రసంగము, 7—40 విరామ సంగీతం, 7—45 అభిజ్ఞుల అభిప్రాయములు, 8—00 ఫిల్మ్ సంగీతం, 8—15 ఉభయకుశలోపరి—శ్రోతల ఉత్తరాలకు జవాబులు, 8—40 లలిత సంగీతం, 9—30 అఖిలభారత సంగీత కార్యక్రమం కాశ్మీర ప్రాంతపు సంగీతము (ఢిల్లీనుండి రిలే).

మద్రాస్ - ఎ 416.7 మీ
6—45 మంగళగానం, 7—05 వాద్యసంగీతం, 7—35 సీతా చెల్లప్ప, 8—00 మధురగీతం, 1—00 కదంబం, 1—30 గానమంజరి, 1—50 వాతావరణసూచన, నిలయవిద్వాంసులు 2—30 ఎమ్. ఇ. సుబ్రహ్మణ్యం, 5—30 టి. కె. స్వామినాధన్, 7—30 టి. కె. గోవిందరావు, 8—40 వాద్యగోష్టి, 9—00 ఎస్. వి. పార్థసారధి, 9—15 మధురగీతం, 9—30 అఖిలభారత సంగీత కార్యక్రమం—కాశ్మీర ప్రాంతపు సంగీతము (ఢిల్లీనుండి రిలే).

మద్రాస్—బి 211.3 మీ
ఉ: 6—45 మద్రాస్ ఎ వలె, 7—00 తె.వా. 7—15 సుప్రభాతం—సంస్కృత కార్యక్రమం, 1—00 మద్రాస్ ఎ వలె, 1—40 గీతమంజరి, 1—50 తె. వా., 6—35 కె. రామారావు: గోటు వాద్యం, 7—00 తె. వా., 7—15 సంగీతమాల, 8—30 సుందరి తంపి.

ప్రపంచానికి తగిన నూతన సంస్కృతి

రూపొందించగలశక్తి ఇండియాకు కలదని శ్రీ పణిక్కర్ ఉద్ఘాటన

పుదుచ్చేరి, జనవరి 31:— భారతదేశం సర్వస్వతంత్ర దేశంగా ఆవిర్భవించడం, భారతీయ ప్రాచీన సంస్కృతీ వైభవాన్ని పరిరక్షించడానికే కాక, యావత్ప్రపంచానికి సరిపడే నూతన సంస్కృతిని రూపొందించడానికి తోడ్పడగలదని యిచ్చట టాగూరు కళాశాల ఉత్సవ సభలో ప్రసంగిస్తూ కాశ్మీర్ వైస్—ఛాన్సలర్ శ్రీ పణిక్కర్ ఉద్ఘాటించారు. సాంఘికంగా రాజకీయంగా, పారిశ్రామికంగా ప్రస్తుతం భారత దేశంలో త్రివిధమైన విప్లవ ప్రవాహాలు ఉరకలు వేస్తున్నవని, ఇప్పుడు మున్నెన్నడూ చరిత్రలో కనీవిని ఎరుగనిరీతిగా భారతదేశం ఏకైకభావంతో, ఐక్యంతో, ఆదర్శంతో వున్నదని ఆయన వక్కాణించారు.

మానవకోటికి మహానాయకుడు

లండన్‌లో జరిగిన గాంధీజీ వర్ధంతి సభలో ప్రముఖుల జోహార్లు

లండన్, జనవరి 31:— గాంధి మహాత్ముని 15 వ వర్ధంత్యుత్సవాల సందర్భంగా విస్తృ ఇక్కడ ఒక సభ ఏర్పాటు చేయబడింది.

బ్రిటిష్ పార్లమెంటు సభ్యులాలు మిస్ జెన్నీలీ, లండన్‌లోని భారత హైకమిషనర్ శ్రీ ఎం. సి. చాగ్లాలు భారతజాతి పితకు శ్రద్ధాంజలి ఘటించారు. సభవారు నిలుచుని 2 నిముషాలపాటు మౌనాన్ని పాటించారు.

మిస్ జెన్నీలీ ప్రసంగిస్తూ, గాంధి మహాత్ముడు ఒక్క భారతదేశానికే కాక, ప్రపంచ మానవకోటికంతకూ నాయకుడని పేర్కొన్నారు. ఆయన అమూల్య బోధలు ఈనాడు ప్రపంచానికి ఎంతైనా అవసరమని ఆమె అన్నారు.

మంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య పురుషోత్తమపట్నంలోని యస్. పి. బేసిక్ ట్రైనింగ్ స్కూలు ఇటీవల సందర్శించినప్పుడు శ్రీ తోట రామకోటేశ్వరరావు కుమార్తె శ్రీమతి బి. లక్ష్మీశివసాగర ఐదువేల రూపాయలు విలువగల రత్నఖచితమైన బంగారు చేతివంతెను రక్షణ నిధికి సమర్పిస్తున్న దృశ్యం.

ఆత్యయిక పరిస్థితి నివారణకు ప్రతిపౌరుడుబాధ్యతవహించాలి

త్యాగంతో జాతీయ ధర్మం నిర్వహించాలని రిపబ్లిక్ ఉత్సవాలలో ప్రసంగాలు

తుని, జనవరి 29:— ఇక్కడ 14 వ రిపబ్లిక్ దినోత్సవం శ్రీ రాజావారి ఉన్నత పాఠశాలలోను, జిల్లా పరిషత్తు బాలికల పాఠశాలలోను, మ్యునిసిపల్ ఆఫీసులోను, జెండా చౌకులోనూ యింకా యితర అధికార అనధికార కార్యాలయాలలోను జరిగింది. జెండాలు ఆవిష్కరింపబడినవి. శ్రీ రాజావారి పాఠశాల విద్యార్థులు జరిపిన కవాతు ప్రదర్శనంలో సైనికవందనము ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ వెంకటరత్నం స్వీకరించారు. బాలబాలికలకు మిఠాయి పంచారు.

సాయంత్రము మ్యునిసిపల్ స్థానిక గ్రంథాలయ ఆవరణలోని ఓపెన్ ఎయిర్ థియేటరు నకు స్థానిక శాసనసభ్యులు శ్రీ రాజా బుర్లిబాబు ప్రారంభోత్సవం చేశారు. సమావేశానికి విశాఖపట్టణం ఆనుపత్రి ప్రొఫెసర్ శ్రీ కె. కృష్ణమూర్తి అధ్యక్షత వహించారు. మ్యునిసిపల్ కమీషనరు శ్రీ సుందరరావు స్వాగతం చెప్పారు. శ్రీ బుర్లిబాబు మాట్లాడుతూ, నేటి ఆత్యయిక పరిస్థితిలో ప్రతిపౌరుడూ త్యాగబుద్ధితో ముందుకు రావా లన్నారు. ఈ మ్యునిసిపాలిటీ ఈ కళాశాలమందిరం నిర్మించినందుకు కమీషనరును పలువురు అభినందించారు. శ్రీయుతులు రామారావు, మోహనరావు ప్రభృతులు సమావేశంలో పాల్గొన్నారు. చిరంజీవులు ఉషారాణి, లలితల నాట్యాన్ని పలువురు అభినందించారు.

శ్రీ రాజా చింతలపాటి సీతారామమూర్తి రాజబహద్దూర్ బహుమతులు పంచిపెట్టారు. మ్యునిసిపల్ ఆఫీసు మేనేజరు శ్రీ సుబ్రహ్మణ్యం తమకు సాయంచేసిన శ్రీయుతులు గోపాలరావు, భాస్కరరావు ప్రభృతులకు కృతజ్ఞత చెప్పారు.

ఏలూరులో
ఏలూరు, జనవరి 29:— స్థానిక బేసిక్ ట్రైనింగు స్కూలులో రిపబ్లిక్ దినోత్సవం జరిగింది. డాక్టరు దుగ్గిరాల రాజశేఖరరావు పతాకోత్సవం చేశారు. కష్టించి సంపాదించిన స్వరాజ్య రక్షణకై చైనావారితో పోరుటకు అందరూ సిద్ధంగా వుండాలని, దేశప్రజలు అధిక పంటలు పండించి ఉత్పత్తి పెంచి, దేశభక్తితో వ్యవహరించవలెనని ఉద్బోధించారు.

సాయంకాలం శ్రీ కె. వెంకటేశ్వర్లు (రిక్రూటు గెజెటెడ్ ఆఫీసరు) ప్రసంగించారు. బేసిక్ విద్యా సూత్రములు నీటి, బట్ట, పంట, క్రమశిక్షణకు తోడ్పడునని, అవి నేడు ముఖ్యావసరమనియు ఆయన వక్కాణించారు. శ్రీ గరిమెళ్ల వెంకటేశ్వరరావు (హెడ్‌మాష్టర్) అతిథులకు స్వాగతము పలికి, రిపబ్లిక్‌డే విశిష్టతను గూర్చి చెప్పారు. శ్రీ జి. లారెన్సు వందన సమర్పణతో సభ ముగిసింది.

లంకలకోడేరులో
లంకలకోడేరు, జనవరి 29:— లంకలకోడేరు గ్రామంలో విద్యార్థులు ఉపాధ్యాయులు పూరేగింపు జరిపారు. శ్రీ వేగేశ్న సత్యనారాయణరాజా జెండా ప్రతిష్ఠించారు. ప్రధానోపాధ్యాయుడు శ్రీ డి. లక్ష్మీనారాయణ, శ్రీయుతులు డి. భాస్కరరామయ్య, పెన్మెత్స సత్యనారాయణరాజు రిపబ్లిక్ దినోత్సవ ప్రాముఖ్యాన్ని వివరించారు. స్కౌటు ఎన్. సి. సి. విన్యాసాలు జరిగాయి. (మ. వి.)

రేపల్లెలో
రేపల్లె, జనవరి 29:—ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పరేషన్‌స్థానికశాఖరిపబ్లిక్ దినోత్సవం వైభవంగా జరిపింది. శ్రీ అనగాని భగవంతరావు జెండాఎగురవేశారు. శ్రీయుతులు రామిరెడ్డి మున్సిపల్ చైర్మన్ శ్రీ నేతి వెంకటరమణ, కాండూరి సీతారామయ్య, మండలి సుబ్రహ్మణ్యం ప్రసంగించారు. మున్సిపల్ హైస్కూలులో జరిగిన పౌరసభకు చైర్మన్ శ్రీ నేతి వెంకటరమణ అధ్యక్షత వహించారు. ప్రధానోపాధ్యాయులు శ్రీ పురిపాక గోపాలకృష్ణమూర్తి స్వాగతం చెప్పారు. శ్రీయుతులు వై. భాస్కరరావు (సెకండ్‌క్లాస్ మేజిస్ట్రేటు), చిట్టి సూర్యనారాయణమూర్తి ప్రభృతులు పట్టణంలో ప్రముఖులు పాల్గొన్నారు. తాలూకా ఆఫీసు, మునసబుకోర్టు, పి. డబ్ల్యుడి. ఆఫీసు, ఇతర ఆఫీసులు మల్టి పర్పస్‌స్కూలు, ఆయోవా గరల్సు హైస్కూలు మున్సిపాలిటీ అన్నిప్రాథమిక పాఠశాలలు, మున్సిపాలిటీ ఆఫీసు, రేపల్లె పంచాయతీ సమితి ఆఫీసు భవనాలపై జెండా ప్రతిష్ఠ గావింపబడింది.

రేపల్లె సమితిలోని వెంకటరాజా హరిజనవాడలో రిపబ్లిక్ ఉత్సవం జరిగింది. సమితి అధ్యక్షుడు శ్రీ ఉప్పల చింపయ్య ప్రభృతులు ప్రసంగించారు.

వడ్ల మోపూరులో
నెల్లూరుజిల్లా వెంకటగిరి తాలూకాలోని వడ్లమోపూరు మాధ్యమిక పాఠశాలయందు జనవరి 26 న పంచాయతీ అధ్యక్షులు శ్రీ బంటి సర్వారెడ్డి అధ్యక్షతన రిపబ్లిక్ దినోత్సవం జరుపబడింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ టి. వి. రామయ్య, తెలుగు పండితులు శ్రీ టి. ఆర్. శ్రీనివాసన్ మనస్వాతంత్ర్య సంపాదనగూర్చి, ప్రస్తుత పరిస్థితిలో పౌరులు అనుసరింపవలసిన విధులను గూర్చి మాట్లాడారు.

హెడ్‌మాస్టరు వందన సమర్పణ, జాతీయ గీతముతో సభ ముగిసింది.

వైరాలో
వైరా పంచాయతీ సమితి ప్రాంతంలో భారత రిపబ్లిక్ దినోత్సవాలు జరుపబడినవి. వైరాలో గ్రామ అత్యవసర కమిటీ దళపతి శ్రీ నూతి అనంతరాములు గౌడ్ స్థానిక భారత గ్రంథాలయ సమాచారకేంద్రంవద్ద పతాకాన్ని ఎగురవేశారు.

గ్రామ పంచాయతీ కార్యాలయంమీద అధ్యక్షులు శ్రీ కాఖమూరి సీతారామయ్య, మండల కాంగ్రెసు కార్యాలయంమీద అధ్యక్షులు శ్రీ కాజా నాగభూషణం, పంచాయతీ సమితి కార్యాలయంమీద సమితి అధ్యక్షులు శ్రీ సి. హెచ్. నరసయ్య జాతీయపతాకాలు ఆవిష్కరించారు. దేశరక్షణనిమిత్తం ప్రతిజ్ఞలూ, ప్రమాణ స్వీకారాలు జరిగినవి.

ఖమ్మంలో
రిపబ్లిక్ దినోత్సవ సందర్భాన్ని పురస్కరించుకొని స్థానిక సెంట్‌మేరీస్ మిడిల్ స్కూలులో, స్కూల్ మేనేజర్ శ్రీ ఎల్.ఏ. పుల్లేన్ అధ్యక్షతన బహిరంగసభ జరిగింది.

జిల్లాకలెక్టరు శ్రీ యం. అసదుల్లాసయాద్ జండావందనంజరిపారు. శ్రీయుతులు హీరాలాల్ మోరియా, రాంకిషోర్, జిల్లాకలెక్టరు, కత్తుల శాంతయ్య ప్రసంగించారు.

అతిథులకు పాఠశాల ప్రధానోపాధ్యాయిని శ్రీ జీ. భారతి స్వాగతం చెప్పారు. జాతీయరక్షణనిధికి పాఠశాల మేనేజింగ్ కమిటీ పక్షాన రు. 170—00 లు విరాళము యివ్వబడినది. అల్పాహారవిందు జరిగింది.

రిపబ్లిక్ ఉత్సవ సందర్భంలో ఖమ్మం ప్రభాత్ టాకీస్‌వారి కోత్సవం జరిగింది. ఈసందర్భములో అతిథులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చే నిర్మించబడిన "దేశరక్షణ—మన కర్తవ్యం" ఫిల్ము ప్రదర్శించబడింది. కార్యక్రమ ప్రారంభంలో జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ హీరాలాల్ మోరియా జాతీయపతాక ఆవిష్కరించారు. అతిథులకు యజమాని శ్రీ కె. హెచ్. శర్మ స్వాగతం చెప్పారు.

దుదుకూరులో
రిపబ్లిక్ దినోత్సవ సందర్భమున శ్రీ మూరెళ్ళ సూర్యనారాయణమూర్తి, (కోఆపరేటివ్ సబ్ రిజిస్ట్రార్) అధ్యక్షతను పంచాయతీ సమితి ఎలిమెంటరీ పాఠశాల యెదుట గ్రామస్థులందరు కలిసి ముక్తకంఠంగా చైనా దురాక్రమణను నిరసించి దేశభక్తి ప్రతిజ్ఞ తీసుకున్నారు. ఈ సందర్భంలో గ్రామ దళపతి శ్రీ కొడవలి సత్యనారాయణ వందనస్వీకారము, ప్రతిజ్ఞ తీసుకున్నారు. శ్రీ కంటిపూడి వెంకట్రాజు (ప్రెసిడెంట్ పంచాయతీబోర్డు, దుద్దుకూరు) శ్రీ నిమ్మగడ్డ బ్రహ్మన్న చౌదరి (గ్రామమునసబు) శ్రీ తటవర్తి చెంగల్వ సుబ్రహ్మణ్యేశ్వరరావు (సమితి పాఠశాల హెడ్‌మాస్టరు), స్పెషలు ఎలిమెంటరీస్కూలు టీచర్లు యింకా తదితర పుపాధ్యాయులు గ్రామ ప్రముఖులు వందన స్వీకారము, ప్రతిజ్ఞను తీసుకున్నారు.

కపుతరంలో
ఉదయం శ్రీ నెహ్రూ సందేశం విన్న తదుపరి కపుతరం పంచాయతీ అధ్యక్షులు శ్రీ బొబ్బా యూనాశ్వరరావు అధ్యక్షతను గ్రామరక్షణ కమిటీవారు గ్రామస్థుల సభ జరిపి దేశరక్షణకు దీక్షతో ప్రతిజ్ఞ నైకొన్నారు. సభకు కపుతరం పంచాయతి యెగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ అయినాల సత్యనారాయణగూడా హాజరైనారు. కృష్ణాజిల్లా పంచాయతీ ఆఫీసర్ శ్రీ ఎస్. పుష్పేంద్రరావు శుభాకాంక్షలను అందజేశారు. తెలుగులో సంక్షిప్తపరుపబడిన శ్రీ నెహ్రూ ప్రసంగాన్ని సారాంశమును శ్రీ నెమలూరి శేషనారి, శ్రీ బొబ్బా వీరభద్రయ్య సభవారికి విశదించి చెప్పారు. గ్రామరక్షణ దళాధిపతి శ్రీ తూము కోటేశ్వరరావు స్వచ్ఛంద సేవాదళమును ఏర్పాటుచెయ్యడం ప్రారంభించారు. పంచాయతీ సభలో గ్రామస్థులకు, పిల్లలకు అరటిపండ్లు పంచిపెట్టారు.

మల్లాంలో
నెల్లూరుజిల్లా మల్లాం గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనములకు రిపబ్లిక్ దినం నాడు జిల్లాపరిషత్ అధ్యక్షులు శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి శంకుస్థాపన చేశారు. శాసనసభ్యులు శ్రీ పసుపులేటి సిద్ధయ్యనాయుడు అధ్యక్షత వహించారు. మల్లాంపంచాయతీ అధ్యక్షులు శ్రీ ఈపూరు కుమారస్వామిరెడ్డి ఆహూతులకు స్వాగతం చెప్పారు.

మర్లపల్లి పంచాయతీ అధ్యక్షులు శ్రీ డి. జయరామరెడ్డి, నాయుడుపేట బి. డి. ఓ. శ్రీ దరియాఖాన్ పువన్యసించారు.

వేండ్రలో
వీరవాసరం బ్లాకుకు సంబంధించిన వేండ్రం గ్రామంలో గాంధి స్మారక భవనం ముందు ఆవరణలో గ్రామ రక్షకదళ పేరేడ్ సందర్భములో "రిపబ్లిక్ దినోత్సవ విన్యాసములు" జరిగినవి. సుప్రసిద్ధ కాంగ్రెసువాది శ్రీ సుబ్బరాజ జెండా ఎగురవేశారు. ఆయన పౌరరక్షక దళమువారి వందన స్వీకారము స్వీకరించారు.

శ్రీ రాజగోపాలరాజు ప్రసంగిస్తూ, పవిత్ర భారతభూమినుండి దురాక్రమణదారును పారద్రోలడానికి మనందరం ప్రతిజ్ఞ నైకొనాలని ఈ లక్ష్యాన్ని సాధించడానికి అవసరం వస్తే ఎట్టి త్యాగములకైనా సిద్ధంగా ఉండాలని, రైతులు అధిక పంటలు పండించి, దేశరక్షణ కృషికి తోడ్పడాలని ఉద్బోధించారు.

పెక్కలిలో
సబ్ కలెక్టరు శ్రీ వి. వెంకటనర్సయ్య స్థానిక తాలూకా ఆఫీసులో జాతీయ పతాకము ఎగురవేశారు. పోలీసులు పతాక వందనం జరిపారు. స్థానిక రెడ్‌క్రాస్‌సంఘ కార్యదర్శి డాక్టర్ శ్రీ రామారావు ప్రస్తుత పరిస్థితిలో ప్రజల తోడ్పాటు విరాళముల విశిష్టతగూర్చి ప్రసంగించారు.

హయ్యరు సెకండరిపాఠశాలలో జనాబ్‌సాహెబ్ (భారతసేవక్‌సమాజ్) పతాకఆవిష్కరణ చేశారు. ప్రధానోపాధ్యాయుడు శ్రీ యల్లాపంతుల కృష్ణమూర్తి విద్యార్థుల కర్తవ్యము గూర్చి ప్రసంగించారు.

పాతపట్నంలో
జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ లుకలాపు లక్ష్మణదాసు (ఎం. ఎల్. ఏ.) అధ్యక్షతను రిపబ్లిక్ దినోత్సవం జరుపబడింది.

తాలూకా ఒక లక్షా పదమూడువేల రూపాయలు విరాళముయిచ్చి 1—09 లక్షలకోటాకు మించి నాలుగు వేలు అదనంగా జాతీయ రక్షణ నిధి చేకూర్చినందుకు జిల్లాలో బహుశా ప్రథమ స్థానమును నందుకొన్నదని శ్రీ లక్ష్మణదాసు అన్నారు. జిల్లా పదహారు లక్షల నిధి పైగా వసూలు చేసినట్లు తెలిపారు.

శ్రీయుతులు లక్ష్మణదాసు (ఎం. ఎల్. ఏ.) దుక్క రాజారావురెడ్డి (పంచాయతీసమితి) దారపు అప్పన్న (భూమితనఖా బ్యాంకు అధ్యక్షులు) బంగారునారాయణమూర్తి (సమితి ఉపాధ్యక్షుడు) అంకలక్ష్మీనారాయణ, వై. షణ్ముఖరావు, ఎ. నారాయణరావు ధోరగార్లతో తాలూకా అభివృద్ధి సంఘం నెలకొల్పబడింది. వ్యవసాయ కుటీర పరిశ్రమల అభివృద్ధికి ఈ సంఘము కృషి చేయగలదు. పాతపట్నం సహకార గృహ నిర్మాణ కార్యాలయమునకై నివేశస్థలం కొనుగోలును గూర్చి శ్రీ అంకడాల లక్ష్మీనారాయణకు అధికారమివ్వబడింది.

ఇంగిలిపాకలంకలో
గ్రామీణ స్వచ్ఛంద దళాధిపతి అధ్యక్షతన గ్రామ పెద్దలతోను, పంచాయతీ ప్రెసిడెంటుతోను పతాక ఆవిష్కరణ జరుపబడ మయినది. సదరు కార్యక్రమములో పంచాయతీ ప్రెసిడెంటు వెలురుపిన్ని వెంకయ్య జెండాఆవిష్కరణ చేయుడమైనది. ఆ దేరో జున ఆరోగ్య శాఖా మాత్యులు శ్రీ యార్లగడ్డ శివరామప్రసాద్ ను ఇంగిలిపాకలంక తరుపున రు. 600 లు చెక్కును మండవల్లి బ్లాకు డెవలెపుమెంటు ఆఫీసరు ద్వారా రక్షణ నిధికై సమర్పించడమైనది.

ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ ప్రసంగం రేడియోద్వారా ప్రజలకు వినిపించడమైనది. తరువాత శ్రీ సీతారామా ప్రయివేటు స్కూలు ఉపాధ్యాయుడు శ్రీ తాడంకి రామారావు విద్యార్థులతోను, తదితర పంచాయతీ సమితి ఎలిమెంటరి స్కూలు బాలబాలికలతోను, జనగణమనతో కార్యక్రమము ముగించడ మయినది. 27 వ తేదీని గ్రామీణ స్వచ్ఛంద సేవాదళమును ఏర్పాటు చేయడమయినది.

పూలమాల వెల రు. 400 లు
నాగార్జునసాగర్, జనవరి 30:— ఇచ్చట జరిగిన రిపబ్లిక్ దినోత్సవ సందర్భంలో నాగార్జునసాగర్ వద్ద జాతీయ పతాకావిష్కరణ శ్రీ భావన్నారాయణ (సూపరింటెండెంట్ ఇంజనీరు) చేశారు. ప్రజలు దేశరక్షణకు ఎలాకృషిచేయవలసినదీ చెప్పారు. శ్రీ యం. గోపాలరావు (ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు) డామ్‌లో అందరికంటె ఎక్కువగా పనిచేసి అధికారుల మెప్పు పొందిన ఇంజనీర్లకు, వర్కర్లకు బహుమతులు పంచబడినవి.

ఈ సందర్భంలో శ్రీ భావన్నారాయణకు వేసిన పూలమాలను రక్షణనిధిపేర వేలంవేయగా ఎ తరగతికి చెందిన కంట్రాక్టరు శ్రీ సీతారామయ్య 400 రూపాయలకు వేలంలో కొన్నారు.

కాలనీ మాన్యుట్లు ప్రభుత్వప్రాథమిక పాఠశాలలో ఉదయం తల్లిదండ్రుల సమాఖ్యాధ్యక్షులు శ్రీ మల్లారెడ్డి జాతీయపతాకావిష్కరణ చేశారు. పిల్లలకు బహుమతులు మిఠాయి పంచిపెట్టారు. స్థానిక గాంధీపార్కులో మర్చంట్సు అసోసియేషన్ ఆధ్వర్యాన సంఘసభ్యులైన శ్రీ రాజయ్య జాతీయ పతాకావిష్కరణ జరిపారు. శ్రీ రాజయ్యకు వేసిన పూలమాలను రక్షణనిధికి వేలము వేయగా శ్రీ మురళి శెట్టి వేలములో 55 రూపాయలకు కొన్నారు.

నిధికి లక్కవరపుకోటసమితి విరాళం రు. 23,472
లక్కవరపుకోట, జనవరి 30:— దేశరక్షణనిధికి లక్కవరపుకోట పంచాయతీ సమితి ప్రజలు 25 వ తేదీనాటికి రు. 23,472—88 లు పెట్టించారు. శ్రీ బాదిరెడ్డి అప్పలనాయుడు, కళగాడ వాస్తవ్యులు 20 సెంట్ల భూమి రక్షణనిధికి సమర్పించారు. ఇప్పటివరకు మొత్తం రు. 41,980—30 నగదున్ను, 170 గ్రాముల బంగారం 0—20 సెంట్ల భూమి విరాళం యివ్వబడినవి.

ఎలమర్రులో ఆరోగ్య శిశు వారం
గుడివాడ, జనవరి 30:— గుడివాడ పంచాయతీ సమితి పరిధియందలి ఎలమర్రు ప్రాథమికోపాధ్యాయుసంఘంవారు రిపబ్లిక్ దినమునాడు ఆరోగ్య శిశువారమును జరిపారు. గుడివాడ పంచాయతీ సమితి బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ శ్రీ కె. సీతారామయ్య అధ్యక్షతను సభ జరిగింది. సభను పరిషత్ హైస్కూలు ప్రధానోపాధ్యాయులు శ్రీ యమ్. వి. కృష్ణారావు ప్రారంభించారు.

గుడివాడ సమితి విద్యావిస్తరణ శాఖాధికారి శ్రీ ఆర్. ఎస్. ప్రకాశరావు, ఆరోగ్యవిస్తరణ శాఖాధికారి శ్రీ పి. యస్. నారాయణరావు, ప్రస్తుత విద్యావిధానము గురించి, శిశువుల ఆరోగ్యం, వారి పోషణ గురించి మాట్లాడారు. కృ. జి. ప్రా. ఉ. పరిషత్ అధ్యక్ష, ఉపాధ్యక్షులు శ్రీ యస్. వి. అప్పారావు, శ్రీమతి పి. కనకమ్మకూడా ప్రసంగించారు. సభానంతరం ఆటలలో గెలుపొందిన పిల్లలకు శ్రీ పి. యస్. నారాయణరావు బహుమతులు పంచిపెట్టారు. అనంతరం పిల్లలచే వైజ్ఞానిక ప్రదర్శనలు జరుపబడినవి.

కవిటంలో
రిపబ్లిక్ దినోత్సవ సంబరంగా కవిటం పంచాయతీ ఆఫీసువద్ద పంచాయతీ ఉపాధ్యక్షులు శ్రీ పేడపాటి చినవీరెడ్డి జెండా ప్రతిష్ఠాపన చేశారు. బాలలు జాతీయ గీతములు పాడారు. పంచాయతీ వారు బాలలకు స్వీట్లుపంచిపెట్టారు.

గ్రామంలో రక్షణ సంఘాల సభ్యులచే యిప్పటికి జాతీయ రక్షణ నిధికి రు. 10,544 వసూలు చేశారు.

కొడమంచిలి జిల్లా పరిషత్తు మాధ్యమిక పాఠశాలవారు రిపబ్లిక్ దినోత్సవ సందర్భంగా శ్రీ బాలనాగువంటి అనే కృష్ణమూర్తి జెండా ప్రతిష్ఠాపన చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ వారణాసి హనుమంతరావు పుత్సవ ప్రశస్తి గూర్చి నేటి విద్యార్థుల కర్తవ్యం గూర్చి పువన్యసించారు. పాఠశాల బాలభటు విన్యాసములు వ్యాయామ ప్రదర్శనములు ఏర్పాటు చేయబడినవి. శ్రీ బాలనాగుకృష్ణమూర్తిచే ఉపాధ్యాయులకు, అతిథులకు, తేనీటివిందు, బాలలకు మిఠాయిలుపెట్టారు. వందనసమర్పణతోసభ ముగిసింది.

పోడూరులో
ఆచంట పంచాయతీ సమితి పోడూరు గ్రామములో బాలసంఘం వారు భారత రిపబ్లిక్, దినోత్సవ తమ తొమ్మిదవ వార్షికోత్సవము జరిపారు. పంచాయతీ భవనం బాలసంఘం కార్యాలయం పాఠశాలలపై జాతీయ పతాకాన్ని సమితి ఉపాధ్యక్షులు శ్రీ రుద్రరాజు సూర్యనారాయణరాజు ఆవిష్కరించారు. బ్యాండు వాయిద్యములతో సుమారు 500 మంది బాలల పూరేగింపు జరిగింది. ఆటల పోటీలలో గెలుపొందినవారికి బహుమతులు పంచిపెట్టబడినవి.

బాలల సభలో సమితి పుపాధ్యక్షులు, గ్రామీణ స్వచ్ఛందదళం రక్షణ కార్మిక బ్యాంకుల ఏర్పాటు గూర్చి విశదీకరించి, రక్షణ నిధికి విరాళాలు యివ్వాలని విజ్ఞప్తి చేసి, వారు రక్షణనిధికి రు. 558 లు విరాళం బి. డి. ఓ. కు అందజేశారు. కార్యక్రమం శ్రీ కోనూరి జానకిరామరాజు వందనములతో ముగిసినది.

తాడిపర్రులో
తణుకు తాలూకా, తాడిపర్రు గ్రామంలో జిల్లా విద్యాశాఖాధికారి ఆధ్వర్యాన రిపబ్లిక్ దినోత్సవము జరుపబడింది.

ఉదయము జెండా ప్రతిష్ఠాపన, బడిపిల్లల పూరేగింపు జరిగినవి. మధ్యాహ్నము గ్రామ పంచాయతీ ప్రెసిడెంటు జిల్లా పరిషత్తు హయ్యరు ఎలిమెంటరీ పాఠశాల లేబరు స్కూలు విద్యార్థులు 60 మంది పేద విద్యార్థులకు రూ. 400 బట్టలు, పుస్తకములు, పలకలు, పంచిపెట్టారు. ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు బహుమతులు జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ ఎ. మల్లిఖార్జునుడు పంచిపెట్టారు. అనంతరము మిఠాయి, పండ్లు పంచిపెట్టబడినవి.

జమిదింటకుర్రులో
గుడివాడ తాలూకా, జమిదింటకుర్రులో రిపబ్లిక్ దినోత్సవము విజయవంతముగా జరిగింది. ప్రాథమిక పాఠశాలలో జెండా ప్రతిష్ఠించబడింది. పిల్లలు ఉత్సాహముగా జైహింద్ నినాదములు చేశారు. పిల్లలకు మిఠాయి పంచిపెట్టబడినవి.

భీమవరంలో
భీమవరం పట్టణ మహిళా సంఘం వారు రిపబ్లిక్ దినోత్సవం వైభవోపేతంగా జరిపారు. బహిరంగ సభకు శ్రీమతి పొలారి రంగనాయకమ్మ అధ్యక్షత వహించారు. మహిళా సంఘాధ్యక్షురాలు శ్రీమతి మోచర్ల సుబ్బలక్ష్మి ఉపన్యసిస్తూ, జాతీయ రక్షణకు మహిళల పాత్ర గురించి వివరించారు. ఇప్పటివరకు మహిళా సంఘం ద్వారా తామూ, సంఘ సభ్యులూ కలిసి పుర మహిళల వద్దనుంచి 70 గ్రాముల బంగారమును, 500 రూపాయలనూ సేకరించి పంపినామని చెప్పినారు.

శ్రీమతి కొచ్చెర్లకోట కామేశ్వరి మాట్లాడుతూ, జాతీయ రక్షణ నిధికి స్త్రీలు విరివిగా బంగారము యివ్వవలసినదని ఎవరి శక్త్యనుసారం వారు దేశ రక్షణకు పాటుపడవలయునని వివరించారు. శ్రీమతులు బి. సుబ్బలక్ష్మి, డి. కామేశ్వరి, కుమారి మల్లాది లీల, లలిత సంగీతం పాడారు. బాలబాలికలకుమిఠాయిపంచిపెట్టబడినది.

కృత్రిమమైన గుండె
న్యూఢిల్లీ, జనవరి 30:— పుట్టుకతోనే గుండెవద్దనగల చెడు పదార్థాలు పెరిగిన వారికి శస్త్ర చికిత్స చేసి కృత్రిమమైన గుండెను అమర్చే పద్ధతిని ప్రొఫెసర్ జాన్ వాన్ అనే పోలిష్ వైద్యుడు కనిపెట్టాడు. ఇప్పటికి ఈ కృత్రిమమైన గుండెతో, 38 మందికి జయప్రదంగా శస్త్ర చికిత్స చేశారు. త్వరలోనే పోలెండు లోను, ఇతర దేశాలలోను ఉపయోగించడానికి పది కృత్రిమ మైన గుండెలు సిద్ధంగాగలవని యిక్కడిపోలిష్ యెంబసీ ప్రకటించింది.

మహాత్ముని బోధలే మన జీవిత లక్ష్యం కావాలి
శ్రీమతి రామేశ్వరీనెహ్రూఉద్బోధ

హైదరాబాద్, జనవరి 31:— గాంధీ మహాత్ముని బోధలు దృష్టిలో పెట్టుకుని ఆయన ఆశించిన విధంగా ప్రజలు జీవించడం అవసరమని అఖిలభారత హరిజన సేవక్‌సంఘం అధ్యక్షురాలు శ్రీమతి రామేశ్వరీనెహ్రూ నిన్నయిక్కడ తెలియజేశారు.

గాంధి మహాత్ముని వర్ధంతి సందరంగా గాంధీ భవన్‌లోని గాంధీ జ్ఞానమందిర్‌తో ఏర్పాటు చేయబడిన ఒక ప్రార్థనా సమావేశంలో శ్రీమతి రామేశ్వరీ నెహ్రూ ప్రసంగించారు.

గాంధీజీ సిద్ధాంతాలను మరింత తీవ్రంగా ప్రజలలో ప్రచారం చేయవలసిందని, సర్వోదయ కార్యకర్తలకు ఆమె విజ్ఞప్తి చేశారు. అహింస, సత్యం పీటిద్వారానే ప్రపంచ శాంతిని విశ్వమానవ సౌభ్రాతృత్వాన్ని సాధించగలమని ఆమె పేర్కొన్నారు. ప్రజలలో ఈ సిద్ధాంతాలను వ్యాపింపజేయడం ద్వారా సర్వోదయ కార్యకర్తలు దేశాభ్యున్నతికి తోడ్పడాలని, ప్రజలు తమ నిత్యజీవితంలో ఈ సిద్ధాంతాలను ఆచరణలో పెట్టేటట్లు సర్వోదయ కార్యకర్తలు కృషిచేయాలని ఆమె కోరారు.

అంతకు ముందు ఆంధ్రప్రదేశ్ సర్వోదయ మండలి అధ్యక్షులు శ్రీ ప్రభాకర్‌జీ శ్రీమతి రామేశ్వరీ నెహ్రూకు స్వాగతం ఇచ్చారు.

విచ్ఛిన్నకర శక్తుల యెడల కఠిన చర్య
అవసరమని జనసంఘ నాయకుని హెచ్చరిక

గూడూరు, జనవరి 31:— కమ్యూనిస్టుల యెడ, తదితర విచ్ఛిన్నకర శక్తులయెడ కఠినంగా వ్యవహరించటం అవసరమని అఖిలభారత జనసంఘ నాయకుడు శ్రీ జగన్నాథరావుజోషీ మొన్న సాయంకాలం యిక్కడ ధర్మరాజ మైదానంలో జరిగిన బహిరంగసభలో వక్కాణించారు.

శ్రీ జగన్నాథరావుజోషీ యిక్కడికి నెల్లూరు నుంచి వచ్చారు. ఆయన వెంట రాష్ట్రసంఘ ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీ జి.ఎం. ఠాగూర్‌జీ నెల్లూరు కృష్ణా జిల్లాల ఆర్గనైజింగు సెక్రటరీ శ్రీ కె. వెంకటేశ్వర్లు, నెల్లూరు జనసంఘ నాయకుడు శ్రీ జి. ఎస్. రామచంద్రమూర్తి వున్నారు.

సభకు శ్రీ పొన్నలూరు శ్రీనివాసరెడ్డి అధ్యక్షత వహించారు.

స్వాతంత్ర్యం సిద్ధించినప్పటినుంచి భారత ప్రభుత్వం అవలంబిస్తూ వచ్చిన వైదేశిక నీతిని గురించి శ్రీ జోషి ఆవేశంతో ఉపన్యసించారు. ఇకనయినా వాస్తవిక దృష్టితో వ్యవహరించటం అవసరమని శత్రువులను తరిమి కొట్టడానికి కావలసినంతగా సన్నాహం చేసుకోవడం అవసరమని అన్నారు. భారత కమ్యూనిస్టుల యెడల, తదితర విచ్ఛిన్నకర శక్తుల యెడల ప్రభుత్వం గట్టిచర్యలు తీసుకోనందుకు కాంగ్రెసును ఆయన విమర్శించారు. మన కెవరు మిత్రులో, ఎవరు శత్రువులో తెలుసుకుని నిర్భయంగా వ్యవహరించాలని ఆయన చెప్పారు. దేశరక్షణకు విరాళాల సేకరణ వల్లనే సాధ్యం కాదనీ, మొత్తం జాతి సమైక్య కృషి అవసరమని అన్నారు.

నెహ్రూ అర్జునునివంటివాడనీ, ఆయనకు ప్రెసిడెంట్ రాధాకృష్ణన్ కృష్ణునివలె హితవు గరుపగలరని అన్నారు.

గ్లూకోవిటా
మీకు ఇస్తుంది
అధిక
శక్తి...
అధిక
సత్తువ...



గ్లూకోవిటా
మీకు శక్తినిచ్చే పుష్టికరమైన పానీయము
ప్రతి రోజూ తీసుకొనండి

గ్లూకోవిటా డి విటమినుచేర్చిన పరిశుద్ధమైన గ్లూకోస్ పొడి. ఇది మీకు సత్వరం అధిక శక్తిని ఇస్తుంది. గ్లూకోవిటా నిత్యం తీసుకొంటె ఎముకలు, నరాలు, కండరాలకు మరింత సత్తువ సమకూరుస్తుంది.

కార్న్ ప్రాడక్ట్స్ కో. (ఇండియా) ప్రయివేట్ లి

CPY-4-TEL

వెకో ఏకోచన టాబ్లెట్
కడుపులో మెలిపెట్టదు. అన్ని మెడికల్ షాపులలో, కిరాణా కొట్లలో దొరుకును.
ఇండియన్ డ్రగ్ కంపెనీ, విజయవాడ-2

నా తండ్రిగారైన

బొడ్డు సీతారామస్వామిగారు

వయస్సు 74 సం. ది 24—1—63 న లక్ష్మీవారం రాత్రి 1గంట 45 ని. లకు మమ్ములందరిని దుఃఖసాగరములో ముంచి స్వర్గస్థులైనారు. ది 4—2—63 తేదీన దశాహం.

బొడ్డు పైడన్న.

విజయనగరం, 1—2—63.

ఏజంటు: శ్రీ యన. వి. సుబ్బారావు, శ్రీనివాసా టెక్స్‌టైల్స్, పెడన, కృష్ణా జిల్లా.

పి. ఎస్. పి. సోషలిస్టు విలీనీకరణ సమస్య

జాతీయ కార్యవర్గం ఇంకా చర్చిస్తూనే ఉన్నట్లు వార్త

న్యూఢిల్లీ, జనవరి 31:—మొన్న ఇక్కడ ప్రారంభమైన ప్రజాసోషలిస్టుపార్టీ జాతీయ కార్యవర్గ సమావేశం పి. ఎస్. పి., సోషలిస్టు పార్టీల విలీనీకరణ విషయమై నిన్న కూడా చర్చలు కొనసాగించింది.

అయితే ఇంకా ఎట్టి నిర్ణయానికీ రాలేదని తెలుస్తున్నది.

రెండు పార్టీలు ఐక్యం కావాలని కార్యవర్గం ఏకగ్రీవంగా అభిప్రాయ పడుతున్నదని, అయితే సోషలిస్టు పార్టీ విధించిన కొన్ని షరతులపై చర్చించడంలో ఎక్కువ కాలం పట్టినందున సమావేశం ఇంకా ఒక నిర్ణయానికి రాలేకపోయిందని పార్టీ ప్రతినిధి ఒకరు నిన్న ఇక్కడ తెలియ జేశారు.

సోషలిస్టు పార్టీ ఎన్నికల ప్రణాళికప్రాతి పదికనా ఉభయ పార్టీలు విలీనం కావాలనే ఒక తీర్మానాన్ని భరత్‌పూర్‌లో జరిగిన సోషలిస్టుపార్టీ సమావేశం ఆమోదించింది.

ఏ పక్షంవారు ముందుగా ఎట్టి షరతులు పెట్టకుండా, ఉభయ పార్టీలు విలీనంకావడం ఆదర్శప్రాయంగా ఉంటుందని ప్రతినిధి అన్నారు. ఏమైనప్పటికీ 31 వ తేదీనాటి సమావేశంలో కార్యవర్గం ఒక నిర్ణయం తీసుకోగలదని కూడా ఆయన తెలియ జేశారు.

బొంబాయిలో యుద్ధనౌకల నిర్మాణం

సన్నాహాలు జరుగుతున్నట్లు శ్రీ రఘురామయ్య ప్రకటన

బెంగుళూరు, జనవరి 31:— చైనా ఆక్రమించుకొన్న మన భూభాగాలను మనం ఆయత్తం చేసుకొనసిదే, అత్యవసర పరిస్థితి తొలగిపోజాలదని, మిత్రరాజ్యాలనుంచి భారతదేశానికి సహాయం అందుతున్నప్పటికీ, అది ఎల్లకాలం పొందగలిగినది కాదని, కాగా మన కాళ్లపై మనం నిలబడడానికి సైనిక పరికరాలను మనం ఎక్కువగా ఉత్పత్తి చేసుకోవాలని నిన్న యిచ్చట హిందూస్థాన్ ఎయిర్‌క్రాఫ్ట్ ఫ్యాక్టరీ కార్మికుల సమావేశంలో ప్రసంగిస్తూ కేంద్ర రక్షణ ఉపమంత్రి శ్రీ రఘురామయ్య పేర్కొన్నారు. బెంగుళూర్‌లో మైనింగ్ పరికరాల ఫ్యాక్టరీ నెలకొల్పగలదని ఆయన తెలియజేశారు.

కొన్నింట రక్షణ పరికరాల ఉత్పత్తి రెండింతలు అయినదని, సెమీ — ఆటోమేటిక్ రైఫిల్స్, తదితర ఆయుధాలను ఉత్పత్తి చేయడానికి కొన్ని శాఖలు ప్రారంభింప బడ్డాయని, పనివారి సంఖ్యను ఎక్కువ చేయడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని,

ఆవడివద్ద టాంక్ ఫ్యాక్టరీలో మొదటిటాంక్ 1965 కంటె ముందుగానే ఉత్పత్తి చేయాలని పథకం వేయబడిందని, బొంబాయిలో యుద్ధ నౌకలను తయారు చేయడానికి సైతం ప్రభుత్వం పథకాలు తయారు చేసినదని ఆయన ఎరుకపరిచారు.

(శ్రీ రఘురామయ్య ఫిబ్రవరి నెల 2 వ తేదీన గుంటూరు, కృష్ణా జిల్లాలలో పర్యటించడానికి బయలుదేర నున్నారు.

స్వాతంత్ర్య పరిరక్షణకు సర్వసన్నద్ధులుకండి

అఖిల భారత రచయితల మహాసభకు డాక్టర్ ప్రసాద్ సందేశం

అలహాబాద్, జనవరి 31:— దేశ స్వాతంత్ర్యాన్ని, సర్వసత్తాక ప్రతిపత్తిని కాపాడ టానికి ప్రజలు సర్వ సన్నద్ధులై ఉండాలని, నిన్న సాయంత్రం ఇక్కడ ప్రారంభమైన అఖిల భారత రచయితల మహాసభకు ఒక సందేశం అందజేస్తూ మాజీరాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ ఉద్బోధించారు.

"ఏదేశం పైన యుద్ధం చేయాలని మనం ఎన్నడూ కోరలేదు. శాంతియుత సహజీవనం మన లక్ష్యమేకాక దానిని మనం ఆచరణలో కూడా పెడుతూ వచ్చాం. అయినప్పటికీ మన పొరుగు దేశం మనతో పంచశీల ఒప్పందం చేసుకొని కూడా మనపై దాడిచేసింది." అని తమ సందేశంలో పేర్కొన్నారు మాజీ రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్.

"ఈనాటికీ కూడా శాంతియుత సహజీవనాన్ని పునః స్థాపితం చేయడం, ప్రపంచశాంతిని కాపాడడం — ఇదే మన గమ్యం. అయితే మన దేశ స్వాతంత్ర్యాన్ని, సర్వసత్తాక ప్రతిపత్తిని కాపాడడానికి మనం సర్వవిధాల పూనుకొనితీరాలి" అని ఉద్ఘాటించారు డాక్టర్ రాజేంద్రప్రసాద్.

నిన్న ఇక్కడ ప్రారంభమైన అఖిలభారత రచయితల మహాసభ రెండురోజులపాటు జరుగనున్నది. సక్షకర్‌సదన్ ఆధ్వర్యాన జరుగుతున్న ఈ మహాసభలో మరాటీ, తెలుగు, బెంగాలీ, ఒరియా, గుజరాతీ, తమిళం, మళయాళం, అస్సామీ, హిందీ, సంస్కృతం, ఉర్దూలతో సహా వివిధ భాషలకు చెందిన దాదాపు 200 మంది రచయితలు పాల్గొంటున్నారు.

మహాసభ కన్వీనరు శ్రీమతి మహాదేవి వర్మ ప్రతినిధులకు స్వాగతం ఇచ్చి, భారతీయ సాంస్కృతిక సమైక్యతపై చర్చను ప్రారంభించారు.

మహాసభ తొలి సమావేశానికి ఆంధ్రప్రదేశ్‌కు చెందిన కవిసమ్రాట్ శ్రీ విశ్వనాథ సత్యనారాయణ అధ్యక్షత వహించారు. చర్చలో దాదాపు ఆరగురికి పైగా వక్తలు పాల్గొన్నారు.

గాంధీ బోధల అధ్యయనం

బాపూవర్ధంత్యుత్సవసభలో హితవు

విజయవాడ, జనవరి 31:— "గాంధీజీ అంటే ఆచరణకుచిహ్నం. ఏవిషయమయినా ఆయన ముందు తాను ఆచరించి ఇతరులచేత ఆచరింప జేసాడు. అంతేకాదు ప్రతి ఒక్కనితో ఆయన సమానుడు కాగలిగాడు. అందుకే ఆయన మహాత్ముడు" అని నిన్న సాయంత్రం స్థానిక సర్వోదయ పాత్ర కార్యాలయం ఆవరణలో జరిగిన గాంధి వర్ధంతి బహిరంగ సభలో శ్రీ లవణం చెప్పారు.

సభకు స్థానిక ప్రభుత్వ కళాశాల అర్థశాస్త్రోపన్యాసకులు శ్రీ చతుర్వేదుల రామనరసింహం అధ్యక్షత వహించారు.

అధ్యక్షులు తమ ఉపన్యాసంలో నేటి యువకులు గాంధీజీ బోధలు అధ్యయనం చేయుట యందు శ్రద్ధ చూపడంలేదనీ, ఇది చాల విచారకరమయిన విషయమనీ అన్నారు. గాంధీజీ గంగానదివలె పవిత్రమైన, సముద్రంవలె లోతైన, హిమాలయంవలె ఉన్నతమైన వ్యక్తి అనివర్ణించారు.

శ్రీ లవణం తన ప్రసంగంలో గాంధి జీవితం నుంచి ఎన్నో సంఘటనలను ఉదహరిస్తూ గాంధీజీ సామాన్యునివలె పుట్టి పెరిగాడనీ, అయితే తాను నిజాయతీగా నమ్మిన దానిని ఆచరణలో పెట్టుటకు ఆయన కృషి చేశారనీ అదే ఆయనను మహాత్మునిగా చేసిందనీ అన్నారు. తన వ్యక్తిగత జీవితం, సమాజ జీవితం అనే తేడా లేకుండా మాటకూ—చేతకూ అభేదం సాధించాడనీ, అందుకే ఆయన ప్రపంచానికి మార్గదర్శి కాగలిగాడనీ అన్నారు.

నేటి క్లిష్టస్థితిలో గాంధి జీవితం ప్రతి ఒక్కరికీ ప్రేరణ నిస్తుందనీ, మాటకీ—చేతకీ మధ్య ఏర్పడిన అఖాతాన్ని తొలగించడం ద్వారానే గాంధి విధానాన్ని ముందుకు తీసుకుపోగలిగామనీ లవణం చెప్పారు.

శ్రీ ఆచంట లక్ష్మీనరసింహం ప్రసంగిస్తూ గాంధితత్వ అధ్యయనం ఆవశ్యకతను వివరించారు.

సభానంతరం శ్రీ శిష్ట్లా సత్యనారాయణరాజు శేఖరంగారు వాద్య బృందం సహాయంతో గాంధి బోధలు తెలిపే గేయాలు గానంచేశారు.

దేశ ప్రయోజనాలకు అనుగుణమైన విద్య

అవసరమని న్యాయమూర్తి శ్రీ గోపాల్‌రావ్ ఎక్బోటే ఉద్ఘాటన

హైదరాబాద్, జనవరి 31:— జాతీయ ప్రయోజనాల కనుగుణమైన సరియైన విద్యావిధానం ఏర్పడడం ప్రస్తుతం అత్యవసరమని నేడిచ్చట విద్యాగోష్ఠికి అధ్యక్షత వహిస్తూ న్యాయమూర్తి శ్రీ గోపాల్‌రావ్ ఎక్బోటే నొక్కి వక్కాణించారు.

అమెచ్యూర్ ఆరేటర్స్ క్లబ్ ఆధ్వర్యాన ఏర్పాటైన విద్యాగోష్ఠికి అధ్యక్షత వహిస్తూ, చాలా కాలం కొనసాగే విద్యాజీవితాన్ని అత్యవసర పరిస్థితులదృష్ట్యా ఆకస్మాత్తుగా మార్చడం కష్టమని, యిప్పుడు ఎక్కువమంది విద్యార్థులు విశ్వవిద్యాలయ కళాశాలలలోకాక అనుబంధ కళాశాలలలో చదువుకుంటున్నారని ఆయన అన్నారు. వ్యాయామవిద్య, ఇంజనీరింగ్, వైద్యశాస్త్రాలలో అభివృద్ధి సాధించాలని, ప్రజాస్వామిక జీవన విధాన విలువను, ఒక అఖండదేశంగా భారతదేశ ప్రాధాన్యాన్ని ప్రతి విద్యార్థి గుర్తెరిగి సంచరించాలని, ఈ మూల్యాలను సంరక్షించి త్యాగనిరతిని అలవర్చుకోవాలని ఆయన ఉద్బోధించారు.

గోష్ఠిని శ్రీ వేదాంతాచార్య ప్రారంభిస్తూ ప్రస్తుత అత్యవసర సమయములో సాంకేతిక విద్య చాల అవసరమని అన్నారు.



కొలకలూరులో 700 యకరాల మెట్టభూమికి నీటి సరఫరా

కో-ఆపరేటివ్ పంపింగ్‌స్కీము ప్రారంభోత్సవం

ఈమని, జనవరి 31:— ఈమని సమితికి చెందిన కొలకలూరు గ్రామంలో దాదాపు 700 ఎకరాల మెట్టభూమికి నీరుసరఫరా చేయగల కో—ఆపరేటివ్ పంపింగ్ స్కీముకు సమితి అధ్యక్షులు శ్రీ పుతుంబాక శ్రీరాములు ప్రారంభోత్సవం చేశారు.

పదిసంవత్సరాల వాయిదాలమీద తిర్పేపద్ధతిపై స్కీముకు కావలసిన డబ్బు సమితినుండి అడ్వాన్సుచేయడానికి ఆయన వాగ్దానం చేశారు.

పంపింగ్‌స్కీము అధ్యక్షులు శ్రీ డి.వి. కృష్ణారావు సభికులకు స్వాగతం పలికారు. స్కీముకు 75 వేలరూపాయలు ఖర్చు కాగలదని, ప్రతిరైతు ఎకరానికి రు 70 ల చొప్పున చెల్లించవలసివుంటుందనీ కొమ్మమూరు కాల్వ 15/4 కుడిగట్టుమైలువద్ద పంపులు ఏర్పాటు చేయబడగలవని ఆయన తెలియజేశారు.

అంతర్జాతీయ యువకర్షక ప్రతినిధి కుమారి రూబి అనాహోరిసన్ తను భారతదేశానికి రావడానికిగల కారణాలు వివరించారు. ఉత్పత్తిని పెంపొందించే పథకాన్ని అమలు పరుస్తున్నందుకు కొలకలూరు ప్రజలను ఆమె అభినందించారు.

కూరగాయల పెంపక వారోత్సవం

ఈమని సమితి ఆఫీసు భవనంలో 27 వ తేదీ సాయంత్రం జిల్లావ్యవసాయ శాఖాధికారి శ్రీ కె. రామమోహనరావు అధ్యక్షతను జరిగిన బహిరంగ సభలో కూరగాయల పెంపక వారోత్సవం ప్రారంభింప బడింది. కుమారి రూబి అన్నాహోరిసన్ ఉత్సవాన్ని ప్రారంభించారు.

ఈమని సమితి అధ్యక్షులు శ్రీ పుతుంబాక శ్రీరాములు, శ్రీ ఈపూరి సుబ్బారావు (యం యల్. ఎ), శ్రీ సీతారామారావు (బి. డి. ఓ) శ్రీ యస్. సంగమేశ్వరశర్మ (వసువుపరిశోధన అధికారి పెదపాలెం) కూరగాయల పెంపకం గురించి ప్రసంగించారు.

శ్రీ కె. హరనాథబాబా (వ్యవసాయ విస్తరణాధికారి) వందన సమర్పణ గావించారు.

తదుపరి విమానంపై మందుచల్లిక ఫిల్ము ప్రదర్శనం చూపించ బడింది. గ్రామస్తులకు వుచితంగా కూరగాయల విత్తనములప్యాకెట్లు పంచిపెట్టారు.

దళపతుల శిక్షణ తరగతులు

ఈమని పంచాయతీ సమితికి చెందిన 22 మంది దళపతులకు ఈమనిలో శిక్షణ యివ్వబడింది. శిక్షణ పూర్తి అయినపిదప జరుపబడిన సభలో దళపతుల విధులు, ముందు కార్యక్రమం గ్రామాలకు వెళ్లినపిదప వారుచేయవలసిన కృషి గూర్చి శ్రీ పుతుంబాక శ్రీరాములు(సమితి అధ్యక్షులు) శ్రీ వై. సీతారామారావు (బి. డి. ఓ), కుమారి రూబి అన్నాహోరిసన్ (అంతర్జాతీయ యువ కర్షక మార్పిడి కార్యక్రమ ప్రతినిధి) ప్రసంగించారు. శ్రీ యస్. వై. యస్. శర్మ (కుంచవరందళపతి) సమితి అధికారులకు కృతజ్ఞత చెప్పారు.

శ్రీ పుతుంబాక శ్రీరాములు ఈమని పంచాయతీసమితి ఆఫీసు భవనంపై రిపబ్లిక్ దినోత్సవ సందర్భంలో జాతీయజెండా ఎగురవేసి, రిపబ్లిక్ ప్రతిజ్ఞను చదివారు.

యమునానదిపై వంతెన

ఢిల్లీ చీఫ్‌కమీషనర్‌చే ప్రారంభం

న్యూఢిల్లీ, జనవరి 31:—యమునానదిపై 300 అడుగుల మేర నావపైన, పయనించడానికి వీలుగా అయిదు లక్షల రూపాయలఖర్చుపై నిర్మించబడిన వంతెనకు ఢిల్లీ చీఫ్ కమీషనరు శ్రీ భగవాన్‌సాహే నేడు ప్రారంభోత్సవం చేశారు.

ఢిల్లీకి, యమునా నది మీదుగా వున్న పరిసర స్థలాలకుమధ్య రాకపోకల రద్దీ ఎదురైన దానికి వీలుగా ఢిల్లీమున్సిపల్ కార్పొరేషన్ ఈ వంతెన నిర్మింపజేసింది.

రెండు కొయ్య వంతెనలు కూడా దీనితో పాటు నిర్మించబడినవట.

విపణి వీధి

విజయవాడ బులియన్ మార్కెట్

విజయవాడ, జనవరి 31:—

రఫ్ జ్యూయలరీ 8 గ్రాములు	96—00
వెండి 1 కిలోగ్రాం	215—00
10 గ్రాములు	2—25

మద్రాసు బులియన్ మార్కెట్

మద్రాసు, జనవరి 31:—

వెండి 1 కిలోగ్రాం	233—00
,, చిల్లర 10 గ్రాములు	2—35

మద్రాసు మార్కెట్ ధరలు

వేరుశనగ సీనట్స్	63—00
సుపీరియర్ బోల్డ్సు	66—00
వేరుశనగనూనె ఎక్స్‌ట్రాక్టెడ్ వన్నెతో మద్రాసు గోడౌన్‌వద్ద	163—00
తిరుపుత్తూరు ఆముదము ఎక్సుపెల్లర్ మద్రాసు గోడౌన్	150—00
కొబ్బరినూనె 16— కె.జి. టిన్ను	53—25
రాజా ఆరోన్	52—25
పంచదార పాకు క్వింటాల్	113—00
వేరుశనగ కేక్	29—50

శిశువులలో పోషక పదార్థాల కొరతపై గోష్ఠి

హైదరాబాద్‌లో ప్రపంచఆరోగ్యసంస్థ ఆధ్వర్యాన ప్రారంభం

హైదరాబాద్, జనవరి 30:— శిశువులలో పోషక పదార్థాల లోపంగురించి చర్చించడానికి గాను వివిధదేశాల శిశువైద్యులు పాల్గొంటున్న విద్వద్గోష్ఠి నిన్న ఇక్కడ ప్రారంభమైంది. ప్రపంచ ఆరోగ్యసంస్థ ఆధ్వర్యాన ఈ గోష్ఠి జరుగుతున్నది.

ప్రపంచ ఆరోగ్యసంస్థ వైద్యశాఖ డైరెక్టరు డాక్టర్ యల్. బెర్నార్డ్ మాట్లాడుతూ వెనుకబడిన ప్రాంతాలలో ఈ లోపం బాగా కనిపిస్తున్నదన్నారు.

బలవర్ధక ఆహార పదార్థాల పరిశోధనశాల డైరెక్టరు డాక్టర్ గోపాలన్ ప్రతినిధులకు స్వాగతం చెప్పారు.

ప్రొఫెసర్ సి. సి. డిసిల్వా (సిలన్) అధ్యక్షత వహించారు.

హిందుస్థాన్ ఎయిర్‌క్రాఫ్ట్ ఫ్యాక్టరీలో హెలికాప్టర్ల నిర్మాణం

త్వరలో జరుగనున్నట్లు శ్రీ కె. రఘురామయ్య ప్రకటన

బెంగుళూరు, జనవరి 30:— హిందుస్థాన్ యంత్రపరికరాల కర్మాగారానికి సమీపంగా బెంగుళూరులో, భారీ భూమిత్రవ్వకం పరికరాల కర్మాగారం ప్రారంభించబడుతుందని కేంద్ర ప్రభుత్వ రక్షణ, ఉత్పత్తి వ్యవహారాలమంత్రి శ్రీ కె. రఘురామయ్య నేడిక్కడ అన్నారు.

శ్రీ కె. రఘురామయ్య నేడిక్కడ పత్రికా విలేఖరుల సమావేశంలో ప్రసంగిస్తూ ఎలొట్ హెలికాప్టర్ల నిర్మాణానికి హిందుస్థాన్ విమాన నిర్మాణ సంస్థ ఫ్రాన్సుకు చెందిన ఒక విమాన సంస్థ సహకారంతో కలసి పనిచేస్తుందని శ్రీ రఘురామయ్య చెప్పారు. ఇందునిమిత్తం ఒక నిపుణుల బృందం ఫ్రాన్సుకు త్వరలో వెడుతుందని కూడా ఆయన చెప్పారు. హెలికాప్టర్ల ఇంజన్లు ఏరో ఇంజన్ ఫ్యాక్టరీలోనూ, ఫ్రేమ్‌లు ఎయిర్‌క్రాఫ్ట్ ఫ్యాక్టరీలోనూ నిర్మిస్తారు.

దేశంలో త్వరితగతిని పెరిగిపోతున్న ఆర్థికాభివృద్ధికి భారీ, భూమి త్రవ్వకం యంత్రాలు కావలసి వున్నాయనీ ఇప్పుడు మనకు కావలసిన యంత్రాలన్నీ విదేశాలనుంచి దిగుమతి చేసుకుంటున్నామనీ ఆయన అన్నారు.

ఈ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి అయి యంత్ర పరికరాలు ఉత్పత్తి ప్రారంభించినప్పుడు మనకు ఏడాదికి ఆరుకోట్ల రూపాయల విదేశీద్రవ్యం మిగులుతుంది.

విజయవాడలో చేనేత సప్తాహం

ఫిబ్రవరి 17 నుండి ప్రారంభం

విజయవాడ, జనవరి 31:— చేనేత వస్త్రాల అమ్మకాన్ని అభివృద్ధిపరిచి, వాటి ప్రాముఖ్యాన్ని ప్రజలలో విరివిగా ప్రచారం చేసేనిమిత్తం విజయవాడ నగరంలో చేనేత వస్త్రప్రదర్శన ఫిబ్రవరి 17 నుంచి వారం రోజులపాటు జరుగనున్నది.

చేనేత సప్తాహం జరుగుతున్న ఈ వారం రోజులలోను వస్త్రాల అమ్మకంపై రూపాయికి 10 నయాపైసలు రిబేట్ ఇవ్వడానికి, ఆంధ్ర చేనేత పనివార్ల సహకార సంఘం డైరెక్టర్లబోర్డు, చైర్మన్ శ్రీ రావర్తి జగన్నాధరావు అధ్యక్షతన ఇటీవల గుంటకల్‌లో సమావేశమై నిర్ణయించింది.

ఈ వారం రోజులలోను వినోద కార్యక్రమాలు ఏర్పాటుచేయబడినాయి.

విశాఖరేవుకు రాగల నౌకలు

విశాఖపట్నం, జనవరి 31:— దిగువపేర్కొన్న నౌకలు ఆ యా తేదీలలో విశాఖపట్టణం రేవుకు రాగలవని భావింపబడుతున్నది.

జలఉష, జలపుత్ర, (ఇండియా) ఫిబ్రవరి 3 వ తేదీ, స్లైక్‌మోర్‌హిల్ 4 వ తేదీ, కాంటినెంటల్ పాయినీర్ (నిర్వేజియన్) ఫిబ్రవరి 7 వ తేదీ, కన్నాకోన్ (బ్రిటిష్) ఫిబ్రవరి 8, అస్పర (గ్రీకు) ఫిబ్రవరి మొదటివారం, బార్బరాప్రీవి, పసిఫిక్ ట్రేడర్ ఫిబ్రవరి 2 వ వారం, కొలంబియా ట్రేడర్ ఫిబ్రవరి 3 వ వారం,

వెండితెర నవలలతోను, ఇతర ఆకర్షణలతోను నిండిన కేయన్ పబ్లికేషన్స్‌వారి 'సినిమాలు-కథలు' పత్రిక చదవండి. విడి సంచిక ఒకరూపాయి. మధు బుక్సు, విజయవాడ—2.

Printed and Published by S. V. SWAMY, B.A., on behalf of Andhra Prabha Ltd., and Printed at Andhra Prabha Press and Published at Vijayawada-2. Editor: NEELAMRAJU VENKATASESHAIAH.

Regd. No. A-4

ఉదయం THE LARGEST CIRCULATED TELUGU DAILY

ANDHRA PRABHA, VIJAYAWADA.

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA & CHITTOOR

సంపుటి: 28 సంచిక: 31 ★ విజయవాడ 2-2-1963 శనివారం ★ 6 పేజీలు వెల: 7 నయాపైసలు

"ఆంధ్రప్రభ" చందా వివరాలు

	అధికార నియుక్తులగు ఏజెంట్లుగల ప్రదేశాలలో	పోస్టుద్వారా
	రూ. న.	రూ. న.
ఒక నెలకు	2.40	2.65
3 నెలలకు	7.00	7.90
6 నెలలకు	14.00	15.50
సంవత్సరానికి	28.00	31.00

నవభారతంలో ప్లాసీ ప్రసిద్ధి

జలంధర్, ఫిబ్రవరి 1:—

చరిత్రలో ప్రసిద్ధికెక్కిన పశ్చిమ బెంగాల్‌లోని ప్లాసీ గ్రామం, ఆచార్య వినోబా భావేకు దానం యివ్వబడినట్లు తెలియవచ్చింది. ప్లాసీవద్దనే నవాబ్ సురాజ్—ఉద్దౌలాకు, ఈస్టుఇండియా కంపెనీ సైన్యాలకు 1757 లో యుద్ధం జరిగింది. స్నేహితుడైన మీర్‌జాఫర్, సురాజ్ ఉద్దౌలాను నమ్మించి ద్రోహంచేసి, కంపెనీ బలగాంతో మిలాఖత్ అయి, నవాబ్‌ను ఓడించాడు. ఈ యుద్ధంలో ఈస్టు ఇండియా కంపెనీ విజయం పొందడంతో బెంగాల్‌లోను, పిమ్మట ఇతర ప్రాంతాలలోను బ్రిటిష్ పరిపాలన స్థిరపడడానికి అవకాశం కలిగింది.

కొలంబో ప్రతిపాదనలు ఉభయులూ ఆమోదిస్తేనే చర్చలు

ఇండియా, చైనాలకు ఒకేవిధమైన వివరణలు అందజేశామని శ్రీ సుబాండ్రియో ప్రకటన

—: x :—

పెకింగ్ త్వరలో సమ్మతిని తెలియజేయగలదని ఇండోనీసియా విదేశాంగమంత్రి ఆశాభావం

సుబాండ్రియోకు చౌ ఎన్-లై కొత్త లేఖ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:— ఇండోనీసియా విదేశాంగమంత్రి డాక్టర్ సుబాండ్రియో నేటి సాయంత్రం తలవనితలంపుగా ప్రధాని నెహ్రూను తిరిగి కలిసికొని ఆయనతో సంభాషణలు జరిపారు.

చైనా ప్రధాని చౌ ఎన్—లై నుంచి డాక్టర్ సుబాండ్రియోకు కొత్తగా ఒక లేఖ రావడాన్ని పురస్కరించుకొని ఈ సంభాషణలు జరిగినవి.

డాక్టర్ సుబాండ్రియో గౌరవార్థం ఇండోనీసియా రాయబార కార్యాలయంలో ఏర్పాటు చెయ్యబడిన విందులో పాల్గొనడానికై శ్రీ నెహ్రూ అక్కడికి వచ్చి రావడంతోనే ఈసంభాషణలు ప్రారంభమైనవి.

డాక్టర్ సుబాండ్రియో శ్రీ నెహ్రూను వేరే మరొక గదిలోకి తోడ్కొనివెళ్లి ఒక గంటసేపు ఆయనతో సంభాషణలు జరిపారు.

సంభాషణల అనంతరం డాక్టర్ సుబాండ్రియో పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ ప్రధాని చౌ ఎన్—లై నుంచి కొత్తగా తనకొక లేఖ వచ్చిందని చెప్పారు. కాని లేఖలోని వివరాలను వెల్లడించడానికి ఆయన అంగీకరించలేదు.

అయితే తానెప్పుడూ "ఆశావాదినే" అని ఆయన అన్నారు.

డాక్టర్ సుబాండ్రియో రేపు ఉదయం స్వదేశానికి తిరిగి వెళుతున్నారు.

తిరిగి తటస్థరాజ్యాల సమావేశానికి అవకాశంలేదని వివరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:—

తాను భారతదేశానికి వచ్చేముందు, పెకింగ్ ప్రభుత్వం అదనంగా అందచేసిన వివరణలు, కొలంబో ప్రతిపాదనలను ఇండియా చైనా దేశాలు రెండు మొత్తంగా ఆమోదించడానికి గల అగాధాన్ని తగ్గించడానికి సహాయపడినవని, నేటి ఉదయం ప్రధాని నెహ్రూను కలుసుకొన్న అనంతరం పత్రికా విలేఖరుల గోష్ఠిలో ప్రసంగిస్తూ ఇండోనీసియా విదేశాంగమంత్రి డాక్టరు సుబాండ్రియో ప్రకటించారు.

ఉభయ ప్రభుత్వాలు కొలంబో ప్రతిపాదనలను పూర్తిగా అంగీకరించుచున్నవని ప్రకటించగల తరుణం త్వరలోనే రాగలదని ఆయన ప్రకటించారు.

అధికార స్థాయిలోనో, లేక మరెట్టి స్థాయిలోనో ఉభయ దేశాల ప్రతినిధులు సమావేశం కావడానికి ముందు, కొలంబో ప్రతిపాదనలను ఇండియా చైనాలు పూర్తిగా అంగీకరించవలసి వుంటుందని ఆయన స్పష్టం చేశారు.

చైనా భారత దేశాల మధ్య సంభాషణలు ప్రారంభింపబడడానికి ముందు, కొలంబో ప్రతిపాదనలను ఉభయ దేశాలు పూర్తిగా ఆమోదించవలసి వుంటుందనే భారతదేశ వైఖరిని, ఇండోనీసియా సమర్థిస్తున్నది. ఈవిధంగా భారత దేశ వైఖరిని సమర్థించిన, కొలంబో సమావేశంలో పాల్గొన్న రాజ్యాలలో ఇండోనీషియా నాల్గవది.

చైనా ప్రధాని చౌ ఎన్—లై నుంచి ప్రత్యేక సందేశం తీసుకువచ్చిన ఇండోనీషియా విదేశాంగ మంత్రి డాక్టర్ సుబాండ్రియో, కొన్నిరోజుల నుంచి చౌ ఎన్—లై తో, ఈ సమస్యపై నిత్యం సంప్రతింపులు జరుపుతూనే వున్నారు.

నేటి ఉదయం ఆయన ప్రధాని నెహ్రూను కలుసుకొని బయటకు రాగానే, పత్రికా విలేఖరులు ఆయన్ని చుట్టుముట్టి అనేక ప్రశ్నలు అడిగారు. చైనా ప్రభుత్వం అందచేసిన అదనపు వివరణలు, అభిప్రాయ భేదాలను తగ్గించడానికి తోడ్పడినట్లుగా అర్థం చేసుకోవాలని, కొలంబో ప్రతిపాదనలను స్వూత్రప్రాయంగా చైనా ఆమోదించడం, పూర్తిగా ఇండియా అంగీకరించడం వీటి మధ్యగల అగాధాన్ని అవి తగ్గించినవని, ఆయన అన్నారు.

తాను భారత ప్రధాని నెహ్రూతో సంభాషిస్తున్నప్పుడు, చైనానుంచి తనకు తాజాగా అందిన సందేశాన్ని ఆయనకు తెలియచేశానని, దీనిని పురస్కరించుకొని, తాను పెకింగ్‌తో సంబంధాలు పెట్టుకొని సంప్రతింపులు కొనసాగించానని, కొలంబో ప్రతిపాదనలను నిర్నిబంధంగానో, లేక పూర్తిగానో ఉభయ దేశాలు అంగీకరించిన నని కొద్దికాలంలో తాను చెప్పగల పరిస్థితికి చేరుకొనగలనని ఆయన వివరించారు.

దౌత్యవర్గాలద్వారా పెకింగ్‌నుంచి మరికొన్ని వివరణల కొరకు, తాను ప్రయత్నిస్తున్నానని, అవి త్వరలోనే చేరగలవని తాను ఆశిస్తున్నానని ఆయన వక్కాణించారు.

పెకింగ్‌కు కొలంబో ప్రతిపాదనలు అంగీకారయోగ్యం కానట్లయితే, "అవి నిలబడజాలవని" ఆయన అన్నారు.

కొలంబో ప్రతిపాదనలను భారతదేశం అంగీకరించడంవల్ల మీకుపూర్తిగా సంతృప్తి కలిగిందా? అని విలేఖరులు ప్రశ్నించగా మరొక విధంగా వుండడానికి అవకాశం లేదని" ఆయన ప్రత్యుత్తర మిచ్చారు.

మీకు చైనానుంచి మరికొన్ని వివరణలు చేరగలవని ఆశిస్తున్నారుకదా, వాటి స్వభావమెట్టిది? విలేఖరులు ప్రశ్నించగా, చైనా ప్రభుత్వ వైఖరి ఎలాంటిదైనప్పటికీ, కొలంబో ప్రతిపాదనల అర్థాన్ని సారాన్ని అది మార్చజాలదని ఆయన సమాధానమిచ్చారు.

కొలంబో సమావేశం తిరిగి జరిగే అవకాశం లేదని ఆయన వక్కాణించారు. "మీరింకా ఢిల్లీలో వుంటారా, పెకింగ్ వెడతారా ?" అని విలేఖరులు ప్రశ్నించగా, అట్టి సూచన లేవీ లేవని తాను స్వదేశానికి వెడుతున్నానని" ఆయన సమాధాన మిచ్చారు.

ఇండియా చైనా దేశాల ప్రతినిధులు సమావేశమై "కొలంబో ప్రతిపాదనలను గురించి" తమతమ వ్యాఖ్యానాలను అర్థాలను చర్చించుకొనవచ్చునా అని విలేఖరులు ప్రశ్నించగా, ఉభయ దేశాల ప్రతినిధులు సమావేశం కావడానికి ముందు కొలంబో ప్రతిపాదనలను "తాము ఆమోదించుతున్నట్లు" ప్రకటించవలసి వుంటుందని, కాని, వాటిని అమలుపరచేటప్పుడు ఉత్పన్నమయే అంశాలను గురించి మాత్రం చర్చించవచ్చునని, అయితే దీనికి సంబంధించిన పెక్కు విషయాలపై కొలంబో ప్రతిపాదనలు తమ నిర్ణయాన్ని ప్రకటించియే వున్నాయని, కాగా వీటికి ఉభయ పక్షాలు సమ్మతించవలసి వుంటుందని ఆయన స్పష్టీకరించారు.

లడక్‌లోని నిస్సైన్య మండలంలో, భారత ప్రభుత్వం నెలకొల్ప వీలున్న సివిల్ పోస్టులు, ఈశాన్య సరిహద్దు ప్రాంతంలో మక్‌మోహన్‌రేఖ వరకు భారత సాయుధ సైనికులు ప్రవేశం గురించి విలేఖరులు అనేక ప్రశ్నలు అడుగగా, ఆయన వాటికి సూటిగా సమాధాన మివ్వలేదు.

కొలంబో ప్రతిపాదనలలో, "యుద్ధవిరమణ రేఖ" అనే పదం ప్రయోగింపబడినదని, కనుక తమవైపు సైనికులు, కదలుతున్నప్పుడు, సంఘర్షణలు జరుగకుండా, ముందు జాగ్రత్తకోసం, ఉభయపక్షాలవారూ ఒకరి కొకరు [illegible] డం అవసరమని ఆయన [illegible]

నిస్సైన్య మండలంలో [illegible] తమ సివిల్ కేంద్రాలను నెలకొ[illegible] కొలంబో ప్రతిపాదనలు స్పష్టీక[illegible] ఆయన మరొక ప్రశ్నకు సమా[illegible]

కొలంబో ప్రతిపాదనల[illegible] ప్రభుత్వాల సంభాషణలు [illegible] సాగగలవని ప్రశ్నించగా, [illegible] అంగీకరింపబడిన అంశాల[illegible] గలదని ఆయన ప్రత్యుత్తర మిచ్చారు.

కొలంబో ప్రతిపాదనలకు కొలంబో రాజ్య ప్రతినిధులు యిచ్చిన వివరణలు "ముందు షరతులు" వంటివని పెకింగ్ వ్యాఖ్యానించిన తీరును గురించి ప్రశ్నించుతూ, వాటిని మీరు కూడా ముందుషరతులుగానే భావిస్తున్నారా అని విలేఖరులు అడుగగా, "కొలంబో ప్రతిపాదనల నుంచి, వాటి వివరణలను ఏంతమాత్రం వేరు చేయడానికి వీలులేదని సమాధానం చెబుతూ

(మిగతా 2 వ పేజీలో)



గత బుధవారం మృతవీరుల సంస్మరణ దినోత్సవంనాడు రాజఘాట్‌వద్ద వేలాది ప్రజలు జరిపిన ప్రార్థనలలో రాష్ట్రపతి, ప్రధానమంత్రి, ఉపరాష్ట్రపతికూడా పాల్గొన్నారు.

రాష్ట్రంలో రక్షణ నిధికి రు. 3 కోట్లు

వసూలైనట్లు ప్రకటన

హైద్రాబాద్, ఫిబ్రవరి 1:—తెలంగాణాలోని 9 జిల్లాలలో ఇప్పటివరకు 7 జిల్లాలు రక్షణ నిధి వసూళ్లలో తాము నిర్ణయించుకున్న లక్ష్యాన్ని మించి విరాళాలు వసూలుచేయగలిగినవని, హైద్రాబాద్, నల్గొండ—ఈ రెండుజిల్లాలు మాత్రం నిర్ణయించుకున్నమొత్తాలను ఇంకా వసూలు చేయలేదని రాష్ట్ర రక్షణ మండలి కార్యదర్శి శ్రీ బాలసుబ్రహ్మణ్యం తెలియ జేశారు.

రక్షణ నిధికిగానుఇప్పటివరకు మొత్తం 3.015 కోట్లు రూపాయలు వసూలు అయినవని ఆయన అన్నారు.

శ్రీ భార్గవ పరిశీలన సంపూర్తి

హైదరాబాద్‌కు పయనం

బందరు, ఫిబ్రవరి 1 :— జిల్లా కాంగ్రెసు వ్యవహారాలను [illegible] నుగా పరిశీలించడానికి ఇక్కడకు [illegible] అఖిలభారత కాంగ్రెసు ప్రతినిధి శ్రీ భార్గవ తన పరిశీలనను పూర్తిచేసుకుని హైదరాబాద్ వెళ్లారు.

అక్కడ ఆయన ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిని ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్యను కలుసుకుంటారు.

మంత్రి శ్రీ ఎం.ఆర్. అప్పారావు శ్రీ భార్గవతో రహస్య సంభాషణలు జరిపి, కాకాని వెళ్ళారు.

శ్రీయుతులు పి. మహేశ్వరరావు ఎం. వి. కృష్ణారావు నాయకత్వాన 20 మంది భార్గవాకు ఫిర్యాదులు చేశారు. మొత్తం 40 మంది భార్గవను కలుసుకున్నారు. వారు కాంగ్రెసు వ్యవహారాలను గురించి తమ అభిప్రాయాలు ఆయనకు తెలియజేశారు. సంఘ పాలకవర్గంపై అనుకూలంగా కొందరు, ప్రతికూలంగా కొందరు చెప్పారు.

భారత, చైనాల ప్రధానులకు సిరిమావో ఆహ్వానం

కొలంబోలో సమావేశం కావలసినదిగా సలహా

కొలంబో, ఫిబ్రవరి 1:— కొలంబో ప్రతిపాదనలను పూర్తిగా చైనా ఆమోదించగలదనే సూచన యిప్పటి కింకా కనిపించకపోయినప్పటికీ ఇండియా చైనా ప్రధాను లిద్దరూ సమావేశం కావడానికి అవకాశాలు గలవేమో యిచ్చట చర్చింపబడుతున్నది.

ఉభయ ప్రధానులను కొలంబోకు రావలసినదిగా చర్చించవలసినదిగా తాను ఇరువురిని ఆహ్వానించినట్లు సింహళ ప్రధానమంత్రిణి శ్రీమతి బండారునాయకే ప్రభుత్వపార్టీ కార్యనిర్వాహక వర్గానికి తెలియచేశారు.

బహుశా ఉభయ ప్రధానులు తన ఆహ్వానాన్ని అంగీకరించి కొలంబోకు రావచ్చునని ఆమె, తన పార్టీ కార్యనిర్వాహకవర్గ సమావేశంలో తెలియచేసినట్లు చెప్పబడుతున్నది. కొలంబో తటస్థ దేశానికి చెందిన ప్రాంతంకనుక, కొలంబోలో తటస్థ రాజ్యాల ప్రతినిధుల సమావేశం జరిగింది కనుక, ఉభయప్రధానులు సమావేశం కావడానికి తగిన స్థలం కొలంబో అని, సింహళ ప్రభుత్వం తెలియచేసినట్లు, చైనా భారత ప్రధానులను సంప్రదించుకొనడానికి యిచ్చటకు రమ్మన్నట్లు పత్రికలు వార్తలు ప్రచురించాయి.

శిశువైద్యాభివృద్ధిలో ఆంధ్రప్రదేశ్ ముందంజ

హైద్రాబాద్‌లో అఖిలభారతశిశువైద్యులమహాసభను ప్రారంభిస్తూ సుశీలానయ్యర్ ప్రశంస

హైద్రాబాద్, ఫిబ్రవరి 1:—

శిశు వైద్యంలో రోగనిరోధక చికిత్స, ఆరోగ్య పద్ధతులను సమన్వయ పరిచి ఒక సమగ్రమైన విధానాన్ని దేశంలో అమలు పరచడం ఎంతైనా అవసరమని కేంద్ర ఆరోగ్యమంత్రిణి శ్రీమతి సుశీలానయ్యర్, నేడిక్కడ రవీంద్ర భారతిలో, అఖిలభారత శిశువైద్యులమహాసభకు ప్రారంభోత్సవంచేస్తూ నొక్కి వక్కాణించారు.

జిల్లాల స్థాయిలో అన్ని ఆస్పత్రులలోను శిశువైద్య విభాగాలను ఏర్పాటు చేయడంద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ విధానాన్ని అమలుపరచి దేశంలోని ఇతర రాష్ట్రాలకుఆదర్శప్రాయమైందని ఆమె ప్రశంసించారు. అన్ని వైద్యకళాశాలలోను అర్హులైన శిశువైద్యులతో, ఒక సమగ్రమైన శిశు వైద్య కోర్సును ప్రవేశపెట్టాలని ఆమె సూచించారు. భారతీయ శిశువైద్యసంస్థ, అఖిలభారత శిశువైద్యుల సంఘం ఈ రెండు సంస్థలు ఒకటిగా విలీనమైనందుకు శిశు వైద్యులను డాక్టరు సుశీలానయ్యర్ అభినందించారు. ఈ రెండు సంస్థలు ఒక సంస్థగా రూపొందడం దేశంలో శిశు ఆరోగ్యాభివృద్ధికి చక్కని చిహ్నమని ఆమె పేర్కొన్నారు.

ఆంధ్ర ప్రదేశ్‌లో 8 వైద్య కళాశాలలు కలవని, ఇది ఎంతో హర్షించదగ్గ విషయమని డాక్టరు నయ్యర్ అన్నారు. 50 లక్షల జనాభాకు ఒక వైద్య కళాశాల ఉండాలన్న మొదలియార్ కమిటీ సిఫార్సును ఆంధ్రప్రదేశ్ నెరవేర్చిందని ఆమె చెప్పారు.

గ్రామీణ ప్రాంతాలలో తగినంతగా వైద్య సౌకర్యాలు లేవని రాష్ట్రముఖ్యమంత్రి వెలిబుచ్చిన అభిప్రాయంతోడాక్టరు నయ్యర్ ఏకీభవిస్తూ, ఇది చాలా విచారకరమైన విషయమని, వైద్య పరీక్షలో సంతృప్తికరంగా లేని కారణంగా అనేకమంది యువకులను సమీకరణ కేంద్రాలు చేర్చుకోకుండా నిరాకరించడంజరిగిందని ఈ అసంతృప్తి కరమైన పరిస్థితి మారాలని వివరించారు.

"చైనా మనపై దాడి చేసి మన దేశాన్ని అవమానించాలని, మన జాతీయ ప్రణాళికలను తల్లక్రిందులు చేయాలని ప్రయత్నించింది. కాని భారతప్రభుత్వము, భారతప్రజలూ నేటివరకే ముమ్ముందు కూడా అభ్యున్నతినిసాధించడానికి కృతనిశ్చయులై ఉన్నాయి. జాతీయ తుల్యావసరపరిస్థితి ఏర్పడి నప్పటికీ కూడా ఆరోగ్య పథకాలను మనం కొనసాగించితీరుతాం—అని సభికుల హర్షధ్వానాలమధ్య శ్రీమతి నయ్యర్ వక్కాణించారు.

వైద్య పట్టభద్రుల సంఖ్యను అధికం చేసేటందుకు ఆరోగ్య మంత్రిత్వశాఖ సైతం కొన్ని నిర్ణయాలను గురించి ఆమె తెలియజేశారు. ఈ సంవత్సరం వైద్య కళాశాలలో చేర్చుకునే విద్యార్థుల సంఖ్యను దాదాపు3000కు

(మిగతా 3 వ పేజీలో)

అంకారాపై ఘోర విమాన ప్రమాదం

60 మంది మృతి

అంకారా, ఫిబ్రవరి 1:— నేడు అంకారా నగరంపై ఆకాశంలో రెండు విమానాలు ఒకదానినొకటి ఢీకొన్న ఫలితంగా 60 మంది మరణించారు. మరి 50 మంది గాయపడ్డారు.

ఇండియాపై తిరిగి చైనా దండయాత్ర ప్రమాదం

—: x :—

టిబెట్, సింకియాంగ్‌లు యుద్ధస్థావరాలుగా మార్చివేయబడినట్లుకాశ్మీర్‌ప్రధాని హెచ్చరిక

కరాచీ, ఫిబ్రవరి 1 :—

కాశ్మీర్ తదితర అనుబంధ సమస్యలపై ఇండియా - పాకిస్తాన్ మంత్రుల మధ్య మూడవసారి సంభాషణలు జరగడానికి వారం రోజుల వ్యవధి ఉందో లేదో పాకిస్తాన్ పత్రికలు తిరిగి పెద్దఎత్తున భారత వ్యతిరేక ప్రచారం ప్రారంభించినవి.

గత డిసెంబర్‌లో రావల్పిండిలో జరిగిన చర్చలలో ఉభయదేశాలవారు ఒకరికి వ్యతిరేకంగా మరొకరు ప్రచారం సాగించడాన్ని తాత్కాలికంగా నిలిపివేయడానికి అంగీకరించినప్పటికీ పాకిస్తాన్ మాత్రం దాన్ని ఇంతవరకు ఆచరణలో పెట్టలేదు. పాకిస్తాన్ పత్రికలు ఈ ఒప్పందాన్ని మాటిమాటికి ఉల్లంఘిస్తూ యథాశక్తి భారత

(మిగతా 3 వ పేజీలో)

రక్త దానానికి మీ పేరును రిజిష్టరు చేసుకోండి

ధూమపాన ఆచారం.

వనితలను గమనించండి!



వనితలజతలో నున్నప్పుడు మీకు ముఖ్యావసరమైతేనే ధూమపానం చేయండి. కాని వారికి అసహ్యకరంగా కోపము కలిగించకుండా చూచుకోండి. మీరు ధూమపానము చేయుచుండగా వనితలు కలిసికొనుట తటస్థించేయెడల వారిని అభినందించే ముందు సిగరెట్ తీసివేయండి. వారివద్దనుంచి వెడలిన తరువాత మరల ధూమపానం చేయుట తగిన మర్యాద.

ధూమపానమునకు, బహూకరించుటకును మంచి ఆహ్లాదకరమైనవి

పనామా

ప్రత్యేక సంపాకరు కర్తలు ?
గోల్డెన్ టొబాకో కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్, బొంబాయి-57.

భారతదేశమందు ఇట్టి పరిశ్రమల్లో గొప్ప జాతీయ సంస్థ

GT 617 TEL. Graeme Advtg.

ప్రయాణీకులకు శుభవార్త

శ్రీ రామదాసు మోటారు ట్రాన్సుపోర్టు ప్రయివేటు లిమిటెడ్, కాకినాడ.

ఎక్స్‌ప్రెస్ బస్సు సర్వీసు

కాకినాడ-టు-విశాఖపట్నం

ప్రజల సౌకర్యార్థము ప్రభుత్వము వారిచే తూర్పుగోదావరి జిల్లా ముఖ్య కేంద్రమయిన కాకినాడకును విశాఖజిల్లా ముఖ్య పట్టణమయిన విశాఖపట్టణమునకును మధ్య కొత్తగా అనుమతి పొందిన 'బస్సురూట్'లో ఎక్స్‌ప్రెస్ బస్సు సర్వీసు శ్రీ రామదాసు మోటారు ట్రాన్సుపోర్టు ప్రయివేటు లిమిటెడ్ వారిచే ది. 4—2—1963 నుండి దూర ప్రయాణము మూలమున అలసటలేకుండ అనతికాలంలో సౌకర్యముగా ప్రయాణము చేయుటకు బస్సు నడుపబడునని తెలుపుటకు ఎంతయు సంతసించుచున్నాము.



ఈ ఎక్స్‌ప్రెస్ బస్సు కాకినాడలో ప్రతిరోజు ఉదయం 5 గంటలకు బయలుదేరి 4½ గంటలలోనే అనగా సరిగా 9½ గంటలకు విశాఖపట్నం చేరి తిరిగి మధ్యాహ్నం 1—45 గంటలకు బయలుదేరి సాయంకాలం గం. 6—15 ని.లకు కాకినాడ చేరును. ఈ మధ్యలో పిఠాపురం, కత్తిపూడి, అన్నవరం, తుని, పాయకరావుపేట, నర్సీపట్నం రోడ్డు, ఎలమంచిలి, అనకాపల్లిలలో మాత్రమే ఆగును.

శ్రీ రామదాసు మోటారు ట్రాన్సుపోర్టు ప్రయివేటు లిమిటెడ్, కాకినాడ.

నేలపాటి సత్యనారాయణప్ప

మీ తండ్రి నేలపాటి పెద్దరాయప్ప యిప్పటికి 3 మాసములు క్రిందట చనిపోయినారు. నీవు ఎక్కడవుంటివో మాకు తెలియదు. ఇంటిదగ్గర మీ తల్లి చాల దుఃఖములో దీనస్థితిలో వున్నది. కాబట్టి నీవు త్వరగా యింటికి రావలసినది.

మీ పెద్దతండ్రి, నేలపాటి చంద్రప్ప,
నింబగల్లు (పోస్టు)
ఉరవకొండ సబ్ తాలూకా, అనంతపురంజిల్లా.



కనిపించుటలేదు



రావర్ల కోటేశ్వరరావు

వయస్సు 15 సం. చామనచాయ. కుడిచెవి మీద చిన్నమచ్చ. ఎత్తు 5'3" సుమారు 20 రోజుల నుండి కనుపించుటలేదు. పై ఫోటో 8 సం. క్రితము తీయబడినది. జాడతెలియబరచినను, వప్పగించినను ఖర్చులతో రు 116 లు బహుమతి యియ్యగలవాడను. రావర్ల రత్తయ్య, మోర్జంపాడు, గురజాల తా. గుంటూరు జిల్లా.

సాంఘిక విద్యలో రచయితలకు శిక్షణ

విశాఖలో కేంద్ర నిర్వహణ

విశాఖపట్నం, ఫిబ్రవరి 1:— కేంద్రప్రభుత్వం సూచన ప్రకారం యిక్కడి జిల్లా కేంద్ర గ్రంథాలయంలో రాష్ట్ర ప్రభుత్వం సాహిత్య శిబిరం నిర్వహిస్తున్నది.

సాంఘిక విద్యను గురించి గ్రంథాలు రచియింపించడమేఈ శిబిరలక్ష్యం. ఇందునిమిత్తం 20మంది రచయితలకు యిక్కడ శిక్షణ యివ్వబడగలదు.

ఈ శిబిరం జనవరి 27వ తేదీనుంచి 8వారాలు నిర్వహింపబడగలదు. ఉత్తమంగా గ్రంథాలు రచియింపగల వారికి యోగ్యతాపత్రాలు లిస్తారు.

అధమం రెండు గ్రంథాలయినా వ్రాయాలి. ఈ శిబిరం డైరెక్టరు శ్రీ పి. సత్యనారాయణ.

ఇండియా-ఇండొనేసియాల మధ్య దీర్ఘకాలిక వర్తక ఒడంబడిక

సూత్రప్రాయంగా అంగీకారం కుదిరినటు ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:—ఇండోనేసియా, ఇండియా దేశాలు రెండూ దీర్ఘకాలిక వర్తక ఒడంబడిక కుదుర్చుకోవాలని సూత్రప్రాయంగా అంగీకరించాయి. రెండు దేశాల ప్రతినిధుల మధ్య చాలా రోజులుగా జరుగుతున్న సంప్రతింపులు నిన్నటితో ముగిసాయి.

చర్చలకు సంబంధించిన వివరాలతో కూడిన అధికారపత్రాలను రెండు దేశాల ప్రతినిధులు పరస్పరం మార్చుకున్నారు.

భారత ప్రతినిధివర్గానికి శ్రీ మనూభాయ్ షా నాయకత్వం వహించారు. ఇండోనేసియా ఉప విదేశాంగమంత్రి శ్రీ ఉమర్‌జాతి తనదేశప్రతినిధి వర్గానికి నాయకత్వం వహించారు.

ఇండోనేసియా, భారతదేశాలు తమ రెండు దేశాలమధ్య వర్తకాన్ని పెంచడానికి ఆసక్తి కలిగి వున్నదని చర్చల అనంతరం వెలువడిన ప్రకటనలో పేర్కొనబడింది. రెండుదేశాలు తమ ఎగుమతులను పెంచడానికి కృషిచేస్తాయి.

ఇదే సమయంలో ఇండోనేసియా నెలకొల్పే కొన్ని పరిశ్రమలకు ఇండియా చేయగల సహాయం గురించి కూడా పేర్కొనబడింది.

ఇండోనేసియా వాణిజ్య ప్రతినిధివర్గం మరొకటి ఇండియాకు రావలసిందని శ్రీ మనూభాయ్ షా ఆహ్వానాన్ని ఇండోనేసియా ప్రతినిధులకు అందజేశారు.

మలయా రాజధానికి బ్రూనీ సుల్తాన్ రాక

కౌలాలంపూర్, ఫిబ్రవరి 1:— బ్రూనీ సుల్తాన్ నిన్న ఇక్కడికి విచ్చేశారు.

విమానాశ్రయంవద్ద పెద్దఎత్తున పోలీసు శిబిరారంతో ఆయన బ్రూనీ భవనానికి వెళ్ళారు.

మలయేషియాలో బ్రూనీని చేర్చేవిషయమై, బ్రూనీ సుల్తాన్, మలయా ప్రధాని టుంకూ అబ్దుల్‌రహమాన్‌తో అనధికారచర్చలు జరుపగలరని అధికారవర్గాలవారు తెలియజేశారు.

శ్రీశుభకృత్‌నామ సంవత్సర
మాఘ శుద్ధ నవమి
1963 ఫిబ్రవరి 2, శనివారం
శుద్ధ నవమి రా. 11—36 వరకు
కృత్తిక: రా. 3—19 వరకు
వర్జ్యం: పగ 3-50 నుంచి 5—52 వరకు

సత్యం బలవర్ధకం

సత్యాన్ని గుర్తించడం ఎలా గంటారా? కాయికంగా, మానసికంగా, ఆధ్యాత్మికంగా మిమ్ము దుర్బలులనుగా జేసేది ఏదైనాసరే దానిని విషప్రాయంగా త్రోసివేయండి. దాని యందు జీవశక్తి లేదు. అది సత్యం కాజాలదు. సత్యం బలవర్ధకం, జ్ఞానదాయకం. పవిత్రం.
—శ్రీ వివేకానంద.

ఆంధ్రప్రభ

1963 ఫిబ్రవరి 2, శనివారం

ఎదురు దెబ్బ

యూరపియన్ ఉమ్మడి మార్కెట్‌లో బ్రిటన్ చేరాలనే ప్రయత్నం ఇప్పటికి దాదాపొక సంవత్సరంనుంచీ జరుగుతూ వచ్చింది. చేరడం నిశ్చయమనే అంతా అనుకున్నారు. ఈ చేరిక కామన్వెల్తు రాజ్యాల వాణిజ్యానికి పెద్దదెబ్బగా పరిణమించగల దన్న ఆందోళనను ఒక ప్రక్క గమనిస్తూనేవున్నా బ్రిటన్ ఈ ప్రయత్నం మానుకోక, ఎలాగైనా కొంత సమన్వయం సాధించి ఉమ్మడి మార్కెట్ సభ్యత్వం సంపాదించాలని చాలా తంటాలుపడింది. కాని, తుట్టతుదకు ఎదురుదెబ్బతిని ఆ ఆశ వదులుకొని తాను ఇవతలకు రాక తప్పలేదు.

బ్రిటన్‌కు ఈ ఆశాభంగం కల్పించింది ముఖ్యంగా ఫ్రాంసు అధినేత జనరల్ డిగోల్. 'మా ఉమ్మడి మార్కెట్‌లోకి బ్రిటన్ ప్రస్తుతం రావలసిన పని లేదు. తనకున్న ఇతరబంధనలన్నీ వదిలించుకొని వచ్చి చేరగల స్థితికి తాను వచ్చినప్పుడు ఆ సంగతి చూచుకోవచ్చును' - అని అతడు కట్టె విరిచినటు చెప్పివేయడంతో ఇన్నాళ్ళ ప్రయత్నమూ గాలికెగిరి చక్కాపోయింది. యూరపియన్ ఉమ్మడిమార్కెట్ సమాఖ్యలో బ్రిటన్ చేరదలచుకుంటే బేషరతుగా వచ్చి చేరాలని ప్రెసిడెంటు డిగోల్ అభిప్రాయం.

అసలీ యూరపియన్ ఉమ్మడి మార్కెట్ సమాఖ్య అనేది కమ్యూనిస్టు పలుకుబడిక్రింద వున్న తూర్పు యూరపియన్ రాజ్యాలకు దీటుగా పశ్చిమ యూరపియన్ రాజ్యాలను కూడ గట్టుకొని ఆర్థికంగా బలిష్ఠం చెయ్యడంకోసం సంకల్పించబడింది. క్రమంగా దీనిని రాజకీయంగా కూడా దృఢతరం కావించి, అమెరికా సంయుక్త రాష్ట్రాలవలెనే యూరపియన్ సంయుక్త రాష్ట్రాలనే దానిని రూపొందింపజెయ్యాలనే ఉద్దేశ్యంసైతం లేకపోలేదు. ఈ ఉద్యమంలో తానుకూడా పాల్గొనడం తనకు శ్రేయస్కరమని భావించినందువల్లనే బ్రిటన్ ఈ సంప్రతింపులలోకి దిగింది. అమెరికా కూడా దీనిని ప్రోత్సహించింది. కాని, పశ్చిమ యూరపియన్ సమాఖ్య విషయమై ప్రెసిడెంట్ డిగోల్ అభిప్రాయాలు వేరువిధంగా వున్నాయి. అందుచే ఆశ అడియాస చేసుకొని బ్రిటన్ తిరుగు మొగం పట్టక తప్పలేదు.

యూరపియన్ సమాఖ్యను ఫ్రాంసు పెత్తనంక్రింద నడపాలని ప్రెసిడెంట్ డిగోల్ కోరిక. బ్రిటన్ సభ్యత్వం దీనికి అంతరాయం కల్పిస్తుంది. పైగా, బ్రిటన్‌కు అమెరికాతో అనుబంధం ఎక్కువనీ, ఆ ఆంగ్లో సాగన్ రాజ్యాల పెత్తనం యూరపియన్ రాజ్యాలు సహించరాదని అతని అభిప్రాయం. యూరపులో ఫ్రాంసుకు పూర్వశత్రువు జర్మనీ అనే మాట నిజమే. కాని, ఆ జర్మనీ ఇప్పుడు చీలిపోయి, తూర్పుజర్మనీ పేరట కొంత భాగం రష్యా పలుకుబడిక్రింద వుండగా, మిగిలినది పశ్చిమ జర్మనీ పేరట ఉత్తర అట్లాంటిక్ రక్షణకూటంలో చేరివున్నది. ప్రెసిడెంటు డిగోల్‌కు ఈ ఉత్తర అట్లాంటిక్ కూటంపట్ల ఆదరాభిమానాలు లేవు. అందు అమెరికా పెత్తనం చలామణి అవుతూవుండడమే దానికి కారణం. పశ్చిమ యూరప్ రక్షణ ప్రస్తుతం ఈ కూటంపైన మిక్కిలిగా ఆధారపడివున్నమాట వాస్తవమే. కాని, ఈ పరిస్థితి త్వరలో అంతరించాలనీ, దానిస్థానే ఫ్రాంసు అధ్వర్యాన బలిష్ఠమైన యూరపియన్ సమాఖ్య రూపొందాలని జనరల్ డిగోల్ అభిలాష.

పశ్చిమ జర్మనీని కూడగట్టుకోడం ఈ లక్ష్యసాధనకు అత్యంతావశ్యకమని అతనికి తెలుసు. ఈ వుద్దేశ్యంతోనే అతడు పశ్చిమ జర్మనీ అధినేతయైన డాక్టరు అడినోవర్‌తో ఒక ఒడంబడిక చేసుకున్నాడు. దీని ననుసరించి, సాంస్కృతికంగానే గాక, దేశరక్షణ, వైదేశిక విధానాల్లోకూడా ఈ ఉభయదేశాలూ సన్నిహిత సంబంధం కల్పించుకొని వ్యవహరించవలసి వున్నది. అమెరికాపై ఆధారపడకుండా ఫ్రాంసు పశ్చిమ జర్మనీలు స్వతంత్రమైన రక్షణ విధానాన్ని అనుసరించాలనేకోరిక దీనివెనుక దాగివున్నది. అమెరికా అనుసరిస్తున్న విధానం దీనికి ప్రతికూలంగా వున్నసంగతి లోకవిదితమే. ముఖ్యంగా రష్యా విజృంభణను ప్రతిఘటించడానికి కావలసిన అణ్వాయుధ శక్తిసంపద ఉత్తర అట్లాంటిక్ కూటంలో కేంద్రీకృతమై తాను చేసే సప్లయిలమీద ఆధారపడి వుండాలని అమెరికా ఆశిస్తున్నది. ప్రెసిడెంటు డిగోల్‌కు ఇది ఎంతమాత్రం సమ్మతం కాదు. పశ్చిమ యూరప్ రక్షణ కొరకు ఫ్రాంసుకూడా స్వతంత్రంగా అణ్వాయుధ శక్తిసంపదను వృద్ధిపొందించుకోవాలని అతడభిలషిస్తున్నాడు. మొన్న డాక్టరు అడినోవర్‌తో అతడు చేసుకున్న ఒడంబడిక ముఖ్యాశయం ఇదే.

బ్రిటిష్‌ప్రధాని మాక్మిలన్ ఈ మధ్య బహామాస్‌లో అమెరికన్ ప్రెసిడెంట్ కెన్నెడీతో సంప్రతింపులు జరిపినప్పుడు, అణ్వాయుధశక్తి సంపదను స్వతంత్రంగా పెంపొందించుకునే ప్రయత్నాన్ని బ్రిటన్ వదలుకొని అమెరికా సప్లయి చేస్తానన్న 'పోలారిస్' తో తృప్తి చెందడానికి అంగీకరించాడు. కాని జనరల్ డిగోల్‌ది అలా అంగీకరించే తత్వం కాదు. ఏమైనాసరే స్వతంత్రించి ప్రపంచవ్యవహారాల్లో ఫ్రాంసు ఆధిక్యతను, తద్వారా యూరప్ ఆధిక్యతను సాధించితీరాలని అతని దృఢ నిశ్చయం.

బ్రిటన్ అమెరికా చెప్పుచేతల్లో వుంటుంది కనుక దానిని యూరపియన్ ఉమ్మడి మార్కెట్‌లోనికి రానివ్వరాదని అతడు గట్టిగా సంకల్పించుకొన్నాడు. దాని పర్యవసానంగానే ఉమ్మడి మార్కెట్‌లో చేరడానికి బ్రిటన్ చేసిన దీర్ఘ ప్రయత్నం నేటితో భగ్నమయింది. అయితే, ఈ విపరిణామం ఉమ్మడిమార్కెట్ కూటంలోని ఇతర రాజ్యాలను-అనగా పశ్చిమ జర్మనీ, ఇటలీ, హాలెండ్, బెల్జియం, లగ్జెంబర్గులను సైతం చకితులను చెయ్యడం గమనించదగింది. యూరపియన్ ఉమ్మడి మార్కెట్ సమాఖ్య ఆర్థిక ప్రణాళికకు ఇందువలన ప్రస్తుతం ఏటి భంగపాటు కలుగరపోయినా, యూరపియన్ రాజ్య సమ్మేళనంగా దాని భవిష్యత్పరిణామానికిది గొప్ప ప్రతిబంధకం కాగలదని భావిస్తున్నవారు ఉన్నారు. యూరపియన్ ఉమ్మడి మార్కెట్ వ్యవస్థపైకూడా దీని విపర్యాయాలు ఏ రీతిగా ప్రసరించగలవో చెప్పలేము.

ఏవేవో ఆశలు పెట్టుకొని యూరపియన్ ఉమ్మడిమార్కెట్‌లో చేరడానికి వెంపర్లాడేకంటె, కామన్వెల్తును నమ్ముకోడమే తనకు శ్రేయస్కరమని బ్రిటన్ ఇప్పటికైనా గ్రహించివుండవచ్చు. యూరపియన్ ఉమ్మడి మార్కెట్ వెలుపలవున్న ప్రపంచం గొడ్డుపోలేదు. వెనుకబడివున్న దేశాలు అభివృద్ధి చెందుతున్నకొద్దీ అందు కామన్వెల్తు రాజ్యాలు, బ్రిటను ఉభయతారకంగా నిర్వహించవలసిన పాత్ర ఎంతో వుంటుందనడానికి సందేహం లేదు. కామన్వెల్తుకింకా మంచిరోజు లున్నాయని ఈ సంఘటన సూచిస్తూ వున్నది.

పెకింగ్‌కు శాంతి సంఘం యాత్ర

మార్చి 1 వ తేదీన ఢిల్లీనుంచి ప్రారంభం

జలంధర్, ఫిబ్రవరి 1:— మార్చి మొదటి తేదీన న్యూఢిల్లీనుంచి పెకింగ్‌కు ఒక 'మైత్రీ యాత్ర' ప్రారంభమై అప్పటి కొక శాంతి ప్రతినిధివర్గం చేరుకొనగలదని, అఖిల భారత సర్వసేవా సంఘం సహాయ కార్యదర్శి శ్రీ పూర్ణచంద్‌జైన్ ప్రకటించారు. దీనిలో ఇండియా, బ్రిటన్, అమెరికా తదితర యూరోపియన్ దేశాల, ఆఫ్రికా దేశాల ప్రతినిధులు కూడ వుంటారు.

టిబెట్‌లోని చైనా సైనికాధికారులలో పెద్ద మార్పు

గాంగ్‌టాక్, ఫిబ్రవరి 1:—టిబెట్టులో వున్న చైనా సైనిక దళ ఉద్యోగులలో పెద్దమార్పులు వచ్చినట్లు తెలియవస్తున్నది. చైనా ఇండియా సరిహద్దువద్ద కేంద్రీకరింపబడిన చైనా సైనికుల స్థితిగతులను విచారణచేయడానికి ఉన్నతాధికార చైనాప్రతినిధివర్గం వచ్చిన పిదప ఈ మార్పులు జరిగాయి.

ముఖ్యమైన సైనికాధికారులు మధ్యరంగంలోకి మార్చబడ్డారు. పశ్చిమ టిబెట్‌రంగంలో చైనాసైన్యాధికారి ఎత్తున సైన్యాన్ని సమీకరిస్తున్నాడు.

సుబాంద్రియో ప్రకటన

(1 వ పేజీ తరువాయి)

ఆయన ఇలా స్పష్టంగా ప్రకటించారు: "చైనా ప్రభుత్వానికి, మేము యివే వివరణలను అందచేశాం."

కొలంబో ప్రతిపాదనలు చాల అస్పష్టంగా వున్నాయని, సంప్రతింపులు ప్రారంభించడానికే తప్ప, అవి పరిష్కారం కుదరడానికి ఉపకరించగలవని తాను అభిప్రాయపడలేదని ఆయన తెలియజేశారు.

ఎగుమతి పొగాకుకు ప్రభుత్వం కనీసధరలు నిర్ణయించాలి

రచన: **శ్రీ డి. వి. అప్పారావు**

మన దేశంనుండి విదేశాలకు ఎగుమతి అయే ముఖ్య సరుకులలో పొగాకు ఒకటి. ఇందులోనూ వర్జీనియా పొగాకు మరీ ప్రాధాన్యత వహిస్తున్నది. ఏటా మనం పండించే వర్జీనియా పొగాకు 160 మిలియన్ పౌన్లు కాగా అందులో మనం విదేశాలకు ఎగుమతి చేస్తున్నది సుమారు 105 మిలియన్లు. ఇది గాక ఏటా విడిగా ఎగుమతి చేసే నాటు పొగాకు కూడా ఉంటుంది. ఈ మొత్తం విలువ 16 కోట్ల రూపాయలు. దేశానికి 15 కోట్ల రూపాయల విదేశ మారకద్రవ్యం కూడా లభిస్తున్నది. ఇది గాక, ఎక్సైజ్ సుంకం ద్వారా ప్రభుత్వాదాయం 15 కోట్ల రూపాయలు.

దాదాపు 40 సంవత్సరాల నుండీ కొనసాగుతున్న మన పొగాకు ఎగుమతి వ్యాపారం యీనాటికి అంతర్జాతీయ మార్కెట్లో గణనీయమైన స్థానాన్ని సంపాదించుకొని స్థిరపడింది.

సుమారు 30 దేశాలు మన పొగాకును దిగుమతి చేసుకుంటున్నాయి. ఇందులో 10, 12 దేశాలయినా (ముఖ్యంగానూ, ఎక్కువగానూ ఇంగ్లండు దేశం) తమ సిగరెట్ పరిశ్రమలో మన పొగాకును అనివార్యంగా వాడుతున్నాయి.

అంతేకాదు. 1960 వరకూ ఏటా మనం పండించే పొగాకులో కొంతకొంత భాగం ఖర్చుకాక, సరుకు మిగిలిపోయి "మీరు కొంటారా, మీరు కొంటారా" అంటూ దేశాల వెంట తిరిగే స్థితి మన కుండేది. నేటికి ఆదశ మారింది. మన పొగాకును నిబ్బరంగా అమ్మకం చేసుకొనే స్థితి ఏర్పడింది. ఇంతకు పూర్వం ఏదో అడపాదడపా మాత్రమే మన పొగాకును కొంటూవుండే పోలండ్, హంగేరీ, యుగోస్లేవియా, తూర్పు జర్మనీ మొదలుగాగల దేశాలు 1961, 1962 సంవత్సరాల్లో గణనీయంగానే దిగుమతి చేసుకొన్నాయి. రష్యా దేశం 6, 7 సంవత్సరాలనుండీ క్రమేణా ఎక్కువగా మన పొగాకును కొంటున్నది. 1961 లో 15 మిలియన్ పౌన్ల పొగాకును కొనగా 1962 లో 3 కోట్ల రూపాయల విలువ మేరకు 40 మిలియన్ పౌన్ల పొగాకును కొన్నది. మరో విశేష మేమంటే ఏటా విడిగా లోగ్రేడ్ పొగాకునే కొనేది, 1962 లో హై గ్రేడ్ పొగాకును కూడా బాగా కొన్నది.

15 సంవత్సరాల నాటికి నేటికి విదేశాలతో మన పొగాకు వ్యాపారం క్రమానుబద్ధమైన అభివృద్ధిని చెందింది. ఒకప్పుడు, మిగిలిపోయిన సరుకులను ధర నిర్ణయం లేకుండానే కన్సైన్‌మెంట్ పద్ధతిని ఇంగ్లండులో గాని, యితర కాంటినెంటు దేశాల్లోగాని వున్న బ్రోకర్లకు పంపటం జరిగేది. కొన్ని నెలలు కొన్ని సంవత్సరముల తరబడి ఆ సరుకు అమ్ముడుగాక, అద్దెలు వగైరా ఖర్చులు భరించవలసి వచ్చేది. కొన్నాళ్లకు విసుగుజెంది ఏదో రేటుకు అమ్మితే, ఆడబ్బు ఖర్చులకు జాలక యింకా డబ్బు పంపవలసిందిగా విదేశీ బ్రోకర్ల నోటీసులు యివ్వటం — ఈ రకంగా కొంతమంది ఎగుమతిదార్లు హాస్యాస్పదమూ, విచారకరమూ అయిన పరిస్థితుల్లో పడటం మనమార్కెట్టుకు అనుభవమైన విషయమే. అట్టి దుస్థితినుండి మన వ్యాపారం నేటికి ఎంతో ముందుకు సాగింది. కన్సైన్‌మెంటు పద్ధతిన ఎగుమతులు సంపూర్ణంగా ఆగిపోయాయి. వివిధ దేశాలనుండి కొనుగోలుదార్లు స్వయంగా మనదేశం వచ్చి ధరలు కుదుర్చుకొని ఎల్. సి. లు ఓపెన్‌చేసి, దగ్గరవుండి పొగాకును కొనుక్కునే పరిస్థితులు ఏర్పడటం చూస్తే ఎంతో ఉత్సాహం చెందవలసిన విషయమే. ఈ ఎగుమతి వ్యాపారాని కనుగుణంగానే మన మార్కెట్లోని వ్యాపార వనరులు కూడా క్రమేణా అభివృద్ధి చెందుతూ వచ్చాయి. ఎగుమతి వ్యాపారానికి కేంద్రమైన గుంటూరు జిల్లాలో 200 పైగా పొగాకు కంపెనీ లున్నాయి. అందులో ముఖ్యమైన సంస్థలు 30 పైగా వున్నాయి. ... సంస్థ యొక్క స్థిరమైన ... లక్షల రూపాయలనుండి 20 ... రకూ వుంటుంది. పొగాకు ... లు 26 వున్నాయి. ఏటా ... యాక 4 నెలల వరకు ... 8 నెలల వరకూ 60 ... పరిశ్రమలో పని చేస్తు...

ఇంత అభివృద్ధి ఎలా సాధ్యమయింది?

(1) పొగాకు ఒక వ్యాపార పంటగా బాగా అభివృద్ధి చెందుతూ వస్తున్నది. విదేశాలకు ఎగుమతి అయే ముఖ్య సరుకు గనుక యింకా ఎక్కువ ఆకర్షణలోకి వచ్చింది. శ్రద్ధగా కృషి చేసి నాణ్యాన్ని పెంచ గలిగితే ఆదాయం రెండు మూడు రెట్లు పెరుగుతుంది. ఈ కారణాలవల్ల రైతులు పొగాకు దిగుబడిని, నాణ్యాన్ని పెంచటానికి ప్రతి ఏడూ అమితమైన శ్రద్ధను చూపిస్తున్నారు. తద్వారా క్రమబద్ధమైన అభివృద్ధి జరుగుతూ వచ్చింది. అంతేగాదు.

(2) పొగాకు వ్యాపారంలో వర్తకులు గూడా క్రమేణా మంచి అనుభవాన్ని సంపాదించారు. గ్రేడింగు, రీడ్రయింగు, ప్యాకింగు వగైరా అన్ని దశలలోను నిపుణత్వం చేకూరుతుండటంవల్లనూ, అగ్ మార్కు డిపార్టుమెంటు గూడా పొగాకు గ్రేడ్ల నాణ్యతస్థాయి పడిపోకుండాను, సిగరెట్ పరిశ్రమదారుల అవసరాల కనుగుణ్యంగానూ వుండే లాగున ఎప్పటి కప్పుడు తీసుకొనే జాగ్రత్తల వల్లనూ ఎగుమతి స్థాయిలో కొంత అభివృద్ధిని సాధించ గలిగాం.

(3) గత 10 సంవత్సరాల కాలంలో ప్రభుత్వం గూడా పొగాకు వ్యాపార అభివృద్ధికి ఎంతగానో తోడ్పడింది. మన పొగాకు యెడల ఆసక్తిని చూపించే దేశాలకు వర్తక ప్రతినిధి వర్గాలను అవసరమైనప్పుడల్లా పంపుతూ వుంది. అంతర్జాతీయ పొగాకు మార్కెట్టు కేంద్రాలలో పొగాకు సమాచార శాఖలను నెలకొల్పింది. అన్నిటికంటే ముఖ్యంగా, విదేశాలతో చేసుకొనే వర్తక ఒడంబడికలలో పొగాకుకు గూడా తగు స్థానం వుండేలా జాగ్రత్త వహిస్తూ వస్తున్నది.

(4) ప్రభుత్వ వ్యాపార సంస్థయైన స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్ (ఎస్. టి. సి.) లోగడ 1958—60 సంవత్సరాల్లో మార్కెట్లో పేరుకొని యున్న పాత నిల్వలను విదేశాలకు సరసమైన ధరలకు అమ్మగలగటంలో తోడ్పడుతూ వచ్చింది. అంతేగాక చిన్న వ్యాపారస్తులకు సరుకు తక్కువగా వుంటవని భావించి కాబోలు రష్యా దేశం తన ఆర్డర్లను కొద్దిమంది పెద్ద వ్యాపారస్తులకు మాత్రమే పంచుతూవుంటే, ఎస్. టి. సి. తన ద్వారానే చిన్న వ్యాపారస్తులు గూడా రష్యాకు సప్లై చేసే అవకాశాలను కల్పిస్తూ వస్తున్నది.

(5) అంతర్జాతీయ మార్కెట్లో ఇండియా పొగాకుకు విశిష్టత ఏర్పడటానికి మరో కారణముంది. ప్రపంచంలో మంచి పొగాకు పంటల్లో మనది వకటి. దానికితోడు, అన్ని దేశాల పొగాకు కంటే మనది చౌక. అందువల్లనే కాబోలు కొన్ని దేశాలు ఒక్కొక్కసారి తమ పొగాకును యితర దేశాలకు ఎక్కువ ధరకు అమ్మకొని తక్కువ ధరకు మన పొగాకును కొనుక్కుంటాయి.

ఈ కారణాలన్నిటివల్ల అంతర్జాతీయ పొగాకు మార్కెట్లో మన దేశానికి గణనీయమైన స్థానం వున్నది.

అయితే, యింత ప్రోత్సాహకరమైన స్థానం వుండి గూడా ముఖ్యమైన నష్టానికి మనం గురవుతున్నాం. ఏటా మన వర్జీనియా పొగాకుకు విదేశాల డిమాండు పెరుగుతున్నప్పటికీ ధరలు మాత్రం ఏమాత్రమూ పెరగటంలేదు. నిజానికి ఏడెనిమిది సంవత్సరాల లెక్కలనుబట్టి చూస్తే, వుత్పత్తి, వ్యాపార ఖర్చులు కనీసం 15 నుండి 20 శాతం వరకూ పెరిగాయి. కాని ధరలు మాత్రం పెరగలేదు సరిగదా విడిపోయి, లోగ్రేడ్ల పొగాకును తగ్గుతూ వచ్చాయి. హైగ్రేడ్లు గూడా పెద్దగా పెరిగిందేమీ లేదు.

నిజానికి, డిమాండు తక్కువగాయున్న 1954, 55, 56 సంవత్సరాల్లో ఇండొనేషియా దేశానికి చైనా దేశానికి పి. యల్. గ్రేడు పౌను 1 కి రు 0—4—9 నుండి 0—6—0 రేటు వరకు అమ్మాం. డిమాండు పెరిగిం దనుకున్న 1961, 62 సంవత్సరాల్లో అదే గ్రేడును రష్యాకు, తదితర దేశాలకు అమ్మవలసి వచ్చే సరికి పౌను 1 కి రు 0—15 నయా పైసల నుండి 22 నయా పైసల వరకు మాత్రమే వుంది. అలాగే 1954—55 లో ఇండొనేషియాకు ఎమ్. ఎల్. బి. వై. — గ్రేడుకు పౌను 1 కి రు 1—75 నయా పైసలకు అమ్మాం. 1961—62 సంవత్సరాల్లో అదే గ్రేడుకు పౌను 1 కి రు 1—12 నయా పైసలకు అమ్మాలంటే గగనమవుతున్నది.

మరి ఆశ్చర్యమూ విచారకరమూ అయిన విషయ మేమంటే, 1962 సంవత్సరంలో లోగ్రేడ్ల పొగాకుకు స్థానిక బేరాలలో లభించిన రేట్లకంటే విదేశ ఎగుమతి రేట్లు చాలా తక్కువ అంటే, 1962 ప్రారంభంలోనే విదేశాలతో కాంట్రాక్టులు వ్రాసుకొన్న ఎగుమతిదారులు దరిమిలా స్థానికంగా ధరలు పెరగటాన లోగ్రేడ్ల వరకు నష్టానికి లోనై సప్లై చేయవలసి వచ్చింది. అన్నిటికంటె అధరు గ్రేడ్ అయిన పి. ఎల్. ను సప్లయి చేయవలసి వచ్చేటప్పటికి 100 నుండి 200 శాతం వరకూ నష్టం వచ్చిన సందర్భాలు గూడా వున్నాయి.

ఇందువల్ల అన్నిటా అనుకూలమైన పరిస్థితులుండి గూడా, అసలు విషయం (సరసమైనధర) లో న్యాయమైన లాభాన్ని పొందలేక పోతున్నాం. పైగా నష్టానికి గూడా గురవుతున్నాం? నాణ్యం వుండీ, చురుకైన డిమాండు వుండీ గూడా ఆ దామాషాలో ధరలు పెరగటంలేదు. లోపమెక్కడుంది?

మనం పండించే పొగాకుకు సరిపోయిన సిగరెట్ పరిశ్రమలు మనదేశంలో లేవు. ఉన్నవనిరిగా కొంత (వర్జీనియా పొగాకుకు ఉత్పత్తిలో సగానికి మించి) పొగాకును విదేశాలకు ఎగుమతి చేయవలసిందే. పండించిన పొగాకును మంచి ధర వచ్చే వరకూ నిల్వచేసి వుంచే స్తోమతుగాని, అవకాశాలుగాని రైతుకు లేవు. అందువల్ల ఏదో రేటుకు తొందరబడి అమ్మవలసి వస్తున్నది. అలాగే వ్యాపారస్తులు గూడా ఎవరికి వారు తామే ఎక్కువ ఎగుమతి ఆర్డర్లను సాధించాలని పోటీలుబడి అమ్మకం ధరలను తక్కువలో తక్కువగా నిర్ణయించడంలో విదేశీయులకు పరోక్షంగా తోడ్పడినవా రవుతుంటారు.

విదేశాలలో పొగాకు పంటల పరిస్థితి, విదేశాల సిగరెట్ పరిశ్రమల అవసరాలు — వీటికి సంబం

(మిగతా 6 వ పేజీలో)



ఏదో ఒక అగ్ని పరీక్షలో నెగ్గితేనే కానీ ఏ జాతికానీ పునరుద్ధర్షం కాలేదు.

దాస్యదగ్ధమైన దేశాన్ని సర్వస్వతంత్రం చేసుకోవలసివచ్చినప్పుడు భారతీయులు అలాంటి పరీక్ష నెదుర్కొనవలసి వచ్చింది.

ఆ పరీక్షలో అఖండంగా నెగ్గినారని వేరే చెప్పవలసిన అవసరం లేదు.

అయితే ఆ తర్వాత వెనువెంటనే ఏమీ తోచక కొందరూ, పని ముగిసినది కదా అని కొందరూ, ఇన్నాళ్ళూ కష్టించాం ఇక సైనా సుఖపడదామని కొందరూ, అప్పుడు ప్రతిఫలాపేక్ష లేకుండా పనిచేసినా ఇప్పుడైనా కాస్త ఏదో రూపంలో ప్రతిఫలం పొందుదామని కొందరూ —కావచ్చు— ఏదా అయితేనేం, ఎందుకయితేనేం చాలామంది వుటం తెరిచిన అసరంజితాలయినారు క్రియాపరతకు దూరమైపోయినారేమో!

ఆ యిన్నాళ్ళలో అంతగా దేశంలో కానవచ్చిన కాకలుదీరిన కార్యశూరతా, త్యాగశీలత్వం అదీ ఇదీ కాస్త నివురుగప్పిన నిప్పులాగా అయిపోయింది. కొన్నిచోట్ల ఆ అగ్నిఆరిపోనూ పోయింది.

ఇందులో ఏకొంత ఓటో ఈ జడత్వంనుండి కదిపేకొంటది అవసరమని అనిపించనే లనిపించింది.

అసమయాలు లేకనేం స్వతంత్రతాప్తికంటె తద్వారా సాధించవలసిన సంక్షేమం గొప్పది కదా?

అసలు స్వాతంత్ర్యం సాధనమే కాని సాధ్య సర్వస్వం కాదుగదా!

అంత కష్టపడి సాధించుకున్న స్వరాజ్యాన్ని ప్రజల స్థితిగతులను బాగుపరచేందుకై వినియోగించి, చేయవలసినది చప్పేంత ఉండనేడున్నదికదా!

అడ్డుగీతలూ, నిలువు గీతలూ బోలెడుండగా వానిని చెడిపివేసో, కనీసం అవి అడ్డు కాకుండాచేసో దేశంలో ఏకమత్యం అదీ యిదీ నెలకొల్పవలసి ఉండలేదా?

పేదతనం, రోగాలూ, పాడు బ్రతుకులూ తొలగించి నలుగురూ హాయిగా బ్రతికేట్టుచేయడానికి వీలు లేదనేకదా అసలు పరప్రభుత్వాన్ని పారద్రోలదలచుకున్నదీ, పారద్రోలినదీనీ.

మరి అలాంటి ప్రధానమైన ఆటంకం తొలగినది గనుక, ఇక ఆ పనేదో చూడవలెనే కదా!

అంత మహోదాత్తలక్ష్యం ముందుండగా ఎందుకో అది అందరునూ అంతగా ముందటి స్వతంత్రతా సంగ్రామంవలె కదలించలేకపోయినది.

అందువల్లనే మరొక అగ్ని పరీక్షను ఎదుర్కోవడం తప్పని సరిగా తోచినది.

కొందరిక భారతీయులు ఏకంకావడం అసంభవమనేంత నైరాశ్యంలో మునిగిపోయినారు.

కొంద రిక లాభం లేదు వీరిని మార్చలేమనుకొనేంతదాకా వెళ్లారు.

ఎక్కడి కక్కడ ఎవరికి వారుగా ఆయిపోతారేమోనని కొందరు సంశయం వెలిబుచ్చినారు.

ఇంకేముంది? కొంపమునిగిపోతున్నదనికొందరు గగ్గోలుపెట్టినారు.

అలా వా రనుకుంటేందుకూ అనుమానపడేందుకూ, ఆవేదన చెందేందుకూ అసలు ఆస్కారమే లేదనికూడా చెప్పలేము.

ఏమయితేనేం కొందరు మరీ చేతులు నెత్తిన పెట్టుకొని కూర్చుంటే, మరి కొంద రింత ఆశ వదలు కొనలేదు—అంతే.

అయితే, ఈలోగా ఏదో ఒక బలవత్తరమైన అక్స్యమో అదో ఇదో ఏదో వీరిని కదిపితే తిరిగి తొలినాటి తేజం తలసూపకపోదని అనుకునేవారు చాలామందే ఉంటూ వచ్చినారు.

అందరూ ఆశ విడువక అలా అలా ఏదో చేస్తూ, చేయిమంటూ నడిచారు.

ఈ లోగా ఆకస్మికంగా చీనా దురాక్రమణ వార్తలు పొక్కినవి.

అప్పుడప్పుడే ప్రాగన్నుగా నున్న జాతి జాతీ కాస్త కనుబు నులుము కున్నది.

ఒక్కసారి ఆవులించి, వళ్లు విరుచుకున్నది. లేచి నిలుచున్నది.

ఆ సోమరితనం, ఆ నిర్వ్యాపారత్వం, ఆ నిద్ర మబ్బూ ఒక్కమారు దులిపివేసుకున్నది.

ఏకీభావ మన్నది ఇంకా లేదనుకున్న దల్లా అలా పైకి పొంగివచ్చినది.

ప్రజలలో అంతదాకా లేని సంచలనం, జాగ్రతి పొడచూపినవి.

తిరిగి త్యాగబుద్ధీ అదీ సామాన్య జన తండంలో తలచూపినది.

నాదేశం, నానేల—అన్న భావంలో లోనికి వెళ్లిపోతున్నదల్లా పైకి వచ్చినది.

ఎక్కడి కక్కడ విభిన్నతలతో కొట్టుమిట్టాడుతున్న ప్రజాగణం అందరూ ఒకటే, ఒకే భారతీయులే నన్న అభిప్రాయంతోకట్టుకట్టినది.

పునరుజ్జీవనం పొందిన జాతి తిరిగి అగ్ని పరీక్ష నెదుర్కొనుటకు సర్వసన్నద్ధమైనది.

గతంలోని అగ్ని పరీక్షలలోకెల్ల ఎలా అది తేరినదో అలాగే తిరిగి ఇందులోనూ భారత ప్రజ కాకలుతేరి గడిదేరి తీరుతుంది.

ఇందులో ఇటీవల తలయెత్తిన దుర్లక్షణాలు కొన్ని నశిసిపోవచ్చును. ఇటీవల మరుగుపడిపోయిన మంచి లక్షణాలు కొన్ని మరల తలయెత్తవచ్చును.

ఏమైనా ఈ సంక్షోభంలో కానవచ్చిన ఏకమత్యం, కార్యదీక్షా, త్యాగబుద్ధీ ఇంకా ఎంతో బలపడవలసి ఉన్నది.

ఇది కేవలం దీనికోసమే కాదు, జాతీయ పునర్నిర్మాణ మహాకార్యక్రమంలోనూ అలా సాదుకొని తీవసాగారు.

ఇదెంతగా విస్తృత రూపం దాలిస్తే, అంతగా మన దేశం, ప్రజాప్రభుత్వంలో వచ్చిన విప్నుతని నైనా పారద్రోలగల శక్తి స్థామతలను సాధించుకోగలుగుతుంది.

ఇదేదో అసాధారణపరిస్థితిలోనే కాక తర్వాత కూడా అత్యవసర మన్న పరిజ్ఞానం మనలో ఎంత పెరిగితే అంత మంచిది.

—విశ్వం

హైదరాబాద్, ఫిబ్రవరి 1:— ఎవరు ఏ వృత్తిని స్వీకరించినప్పటికీ, తను పనిలో నైపుణ్యాన్ని సాధించాలని న్యాయశాఖామంత్రి శ్రీ నరసింహారావు నిన్న యిచ్చట అన్నారు.

పతాకాలతో సమంగా ఛత్రాలు

ఛత్రం — ఏకచ్ఛత్రం.... మొదలైన పేర్లు మనంవింటూవుంటాం. ధ్వజాలు, పతాకాలూ తమ ప్రభను వెల్లడించుకొంటున్న రోజుల్లో, ఛత్రాలుకూడా వచ్చి చేరాయి. 'ఛత్రం' సామాన్యగౌరవాన్ని, శక్తినీ తెలియచేసే చిహ్నమైంది.

ప్రఖ్యాత వ్యాకరణకర్త పాణిని ఛత్రాలను గురించి పేర్కొన్నాడు. పంజాబులో యుద్ధమే వృత్తిగాగల సంఘాలు ఏర్పరచుకొన్న గుర్తులే ఛత్రాలు అని ఆయన చెప్పాడు. దీన్నిబట్టి ఆలోచిస్తే — పాణినికాలంలో, ఛత్రాలు పతాకాలకు లొంగివుండేవని బోధపడుతుంది. పైన చెప్పిన సంఘాలను "ఆయుధ జీవన సంఘా" లేవా రని పాణిని ఉటంకించాడు.

అలాటి ఛత్రాలు రాను రాను గొప్ప రాజ్య చిహ్నాలుగా మారిపోయాయి. మౌర్యులకాలంలో ఛత్రాలుకూడా పతాకాలతోపాటు సమాన ప్రతిష్ఠ సంపాదించుకోకలిగినాయి.

కౌటిల్యుడు తన అర్థశాస్త్రంలో —ఛత్రానికీ, పతాకానికీ సమానత్వం కల్పించాడు.

అయితే ఇక్క డొక తమాషా వుంది. ఈ రోజుల్లో పాకలో పెట్టింది — పెద్ద మేడలో పెట్టింది కాఫీహోటలే అయినట్లు— ఆరోజుల్లో వందమంది వున్నా, వదివేలమంది వున్నా అది మహాసైన్యమేనంటూ ఒకపతాకం ఎగరవేసి, బయలుదేరి వెళ్లేందుకు వీల్లేదు.

సైన్యంలో ఎగరవేసే పతాకనుబట్టి, వారు వాయించే యుద్ధవాద్యాలనుబట్టి — ఆ సైన్యం సంఖ్య తెలుసుకోడానికి వీలయ్యేది. అంతేగాని రండోలు వాయించి, లక్ష సైన్యం వుందను కొమ్మనడానికి అవకాశం వుండేదికాదు.

అలెగ్జాండరు దండయాత్ర సమయంలో పంజాబులో ఆచరణలో వున్న యుద్ధనీతిని గురించి ఆరియన్ అనే గ్రీకు రచయిత వ్రాస్తూ శత్రువు అప సైనికసంఖ్యను దాచుకోవలసిన పనేదేలేదు. దాన్ని, గర్వంగా పతాకాలద్వారా వెల్లడించేవాడు, వాడి యుద్ధనీతిలో ధర్మం ఎంతో గోచరిస్తుంది. గొరిల్లాలు అంటిల్లాలు ఇవన్నీ కపటం, మోసం ఎక్కువైన తర్వాత వచ్చినవే!

ఆరియన్ తన చరిత్రలో — భారతీయులు యుద్ధ సమయాలలో ఛత్రాలనుకూడా వుపయోగించేవా రని వ్రాశాడు. వాటి వర్ణనమాత్రం లేదు. అయితే, రాజు యుద్ధరంగంలోకి రావలసివస్తే — పతాకాలున్న చోటున కాకుండా, దూరంగా వుండేవాడట. దీన్నిబట్టి రథానికి జెండాలు కట్టడమనే ఆచారం మారివుంటుంది.

పతాకాన్ని వెనక్కునెట్టి ఛత్రాలు

రాను రాను పతాకాన్ని మించిపోయింది ఛత్రం అది హోదాకి చిహ్నమైంది. అది యుద్ధరంగంనుంచి క్రమంగా దర్బారులోకి వచ్చింది. కౌటిల్యుడు పీటనిగురించి ఇలా వ్రాశాడు — "చక్రవర్తి సింహాసనంలో కూర్చుని వుండగా, అందకత్తె ఒకతె ఛత్రం పట్టుకొని నిలిచేది మరొకతె — వినసకర్రతో విసురుతూవుండేది. ఇంకొకతె బంగారు కలశంతో నిలబడి వుండేది—

పట్టుకొనేవాళ్లు అందకత్తె ... నా ... వినసకర్ర కూడా చేతిక ... నిలబడినా, కలశం మెరుగు ... మృణ్మయపాత్ర అయినా — ... ఈ దృశ్యం మనం సినిమాలలో తరచుచూస్తూ వుంటాం.

ఆ పరిచారికల అందాన్ని గురించి సందేహించక్కర్లేదు. ఎందువల్లనంటే, ఆ చక్రవర్తి వంక చూచినప్పుడు "ఈయనే చక్రవర్తి కాగాలేంది— వాళ్లు పరిచారికలు కాలేరా?" అనిపిస్తుంది. ఈ పరిచారికలు నిద్రమత్తు వచ్చే జీతం చాలదనే కోపంతోనో, మధ్యన ఆ గొడుగు వదిలి పెట్టడం, అది చక్రవర్తి మాడుపట్టిన వడటం తటస్థిస్తుందని కాబోలు — కొందరు తమ సింహాసనాలకే ఛత్రాన్నికూడా బిగించివేస్తారు. ముంగానికే పందిరిగుంజ బిగించినట్టు.

చక్రవర్తి సింహాసనంమీద వున్నప్పుడు, పరిచారికలు గొడుగుపట్టాలి. ఆయన ఎక్కడికైనా వెళ్లినప్పుడు వేగులవాళ్లే పట్టాలి—అని కౌటిల్యుడు సూచించాడు. గొడుగు పట్టడ మొక్కటే కాకుండా, రాజు కెలాటి ప్రమాదం రాకుండా చూచే బాధ్యతకూడా వీరిమీద వుంటుంది. ఇలా గొడుగుపట్టేవారిని ఛత్రధారిణులు అనేవారు.

గుప్తరాజుల కాలంలోనూ, వర్ధనరాజుల కాలంలోనూ 'ఛత్రం' ఎక్కువగా గౌరవించబడుతూ వుండేది. ఛత్రాలలో రెండు తరగతులుండేవి. గుండ్రమైన వివాహాలకూ, నలచదరపు గొడుగులు వీరులకు వుపయోగించేవారు.

రాజ్యం జయించాలనే కోర్కెగల వీరులు తమలో తాము ఇలా అనుకొంటూ వుండేవారేమో "నాఛత్రంతో చదరం గుండ్రంగా ఎప్పుడు మారుతుందో!.... నా వీరఖడ్గం వచ్చిన పిడి బాకుగా మారి ఎప్పుడు సింహాసనంమీద నాతోపాటు చేరుతుందో'' అని.

మా వూళ్లో ఒక రైతుతాత ఎప్పుడూ పాత తాటాకు గొడుగు తీసుకు తిరుగుతూ వుండేవాడు. ఒక ... భుజం బరువెక్కి — ఆగొడుగు ... తాటాకు గొడుగు ...గా ఎప్పుడు మారుతుందో? ఉత్తరీయం, భోగ్గా భుజం ప్రేలాడుతుందో?'' అనుకొనే

'గొడుగుకోసం'

...దేనికి తాతా— వదిరూపాయలు అవతల పారేసి ఒక గొడుగు కొనుక్కోరాదూ!'' అంటే. "వదిరూపాయలు కావాలంటే పంటలు రావాలి—పంటలు వస్తే చాలదు...మాయింటిది నన్నే కంటితో చూచి 'సరే! కొనుక్కో' అనాలి''—అంటూ వుండేవాడు.

ఒక వీరుడో, శూరుడో అనే రాజుగా మారాలనే దురాశతో ఎంత గిలగిలలాడేవాడో అంతకు పదిరెట్లుగా బుట్టమార్కు గొడుగుకోసం ఆ తాతమనసు కొట్టుకొనేది,

ఒకసారి ఆతాత ఇంటికో బుట్ట గొడుగు బంధువొచ్చి జబ్బుపడ్డాడు. ఆయనకు మందుతెస్తానని తాత ఆ గొడుగుతీసుకొని రెండురోజులు పొరుగూరు పోయి వాచ్చాడు.... తిరిగొచ్చి మందు బంధువుకి పారేసి, ఆ గొడుగులో వున్న హుందాతనాన్ని గురించి రామమందిరందగ్గిరలో వువన్యాసిస్తూ వుండేవాడు —

ఆ వచ్చిన బంధువుకి భగవంతుని దయవల్ల రెండురోజుల్లో జబ్బు నయమైంది. మూడో రోజున ఆయన బయలుదేరా డింటికి. రైతు తాత బుట్టగొడుగు పోతోందే అని ఎంతో బాధపడ్డాడు. తన హుందాతనం బంధువొచ్చి ఎత్తుకుపోతున్నట్లనిపించి "పోనీ, ఇంకొక్క రో జుండు బావా! జబ్బు చప్పగా తగ్గిందో లేదో, వైద్యుణ్ణి అడిగొస్తాను'' అన్నాడుట.

"లేదు బావా! పిల్లలు బెంగపడుతారు... వెళ్లా''లని బయలుదేరాడట బంధువు. రైతు తాత "ఇదుగో బావా! పంటలు రానీ, నేనూ బుట్టమార్కుగొడుగు పట్టుకొని మీ ఇంటికి రాకపోతే అప్పు డడుగు అని మీసం మెలివేశాడట.

దాపరికం దేనికి, నాదికాదుబావా!

అది విని బంధువన్నాడుట "ఎందుకొచ్చింది దాపరికం? ఇది నాదుకాదు బావా! లేకపోతే ఇచ్చేసిపోదును! ఎదురింటి కో ఆయన వస్తే ఆయన్నడిగి తెచ్చా— దర్జాకోసం. నీకులేదని తెలిస్తే నేనూ వూరికేనే వచ్చేవాణ్ణి'' అంటూ వెళ్లిపోయాడట.

ఛత్రాల చరిత్రలోకి పోతే — రెండవ చంద్రగుప్తవిక్రమాదిత్యుని కాలంలో వాటికి అమితమైన గౌరవం లభించింది. ఆయనగారు నాణాలమీద తను ఒక ఛత్రచ్ఛాయలో నిలబడినట్లు బొమ్మ వేయించుకొన్నాడు.

బాణభట్టు తన హర్ష చరిత్రలో ఛత్రానికి మంచిస్థానమిచ్చాడు. కనోజ్ ప్రభువైన హర్షవర్ధనునికి అస్సాం రాజు పట్టులో తయారు చేసిన ఒక చక్కటి ఛత్రాన్ని— దూతచేత కానుకగా పంపినట్లు వర్ణించాడు — సామంతులు పంపే కానుకల్లో ఇది అరోజుల్లో గొప్పగా పరిగణింపబడే దన్నమాట.

ఛత్ర చామరాలు దేవాలయాల్లో కూడా వినియోగిస్తారు. వీటినిగురించి.... ప్రస్తుతం అమలులోవున్న గొడుగులను గురించి ఈసారి వ్రాస్తాను.

—రాపూరు

విజయవాడ క్లాత్ మార్కెట్ నామకరణ సమస్య: కౌన్సిల్ చర్చ

మంత్రి శ్రీ ఆలపాటి పేరు పెట్టాలనే ప్రతిపాదన ఉపసంహరించాలని నిర్ణయం

విజయవాడ, జనవరి 31:— విజయవాడలో నిర్మించనున్న మునిసిపల్ క్లాత్‌మార్కెట్‌కు రాష్ట్ర మునిసిపల్ వ్యవహారాలమంత్రి శ్రీ ఆలపాటి వెంకటరామయ్య పేరు పెట్టాలనే ప్రతిపాదన నేడిక్కడ జరిగిన పురపాలకసంఘ సమావేశంలో చర్చకు వచ్చినప్పుడు ఆ మార్కెట్ నిర్మాణం చాలాకాలం పడుతుంది గనుక ఇప్పుడు ఆ ప్రతిపాదనను ఉపసంహరించాలని సమావేశం నిర్ణయించినది.

పురపాలక సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ దం వాయి సుబ్బరామయ్య అధ్యక్షత వహించారు.

అలాగే మౌలానా ఆజాద్ మునిసిపల్ ఉరుదూ పాఠశాలకు పురపాలక సంఘం అధ్యక్షులైన శ్రీ ఎస్. ఎం. ఖుద్దూస్ పేరు పెట్టాలని అందుకు అవసరమైన బోర్డు (వేంట్లేటు) తయారు చేయడానికి కావలసిన ఖర్చులను మంజూరు కూడా నేటి సమావేశం ఆమోదించింది.

వైద్యసౌకర్యాల కొరత

కౌన్సిల్ సమావేశ ప్రారంభంలో శ్రీ యల్లా రావు మాట్లాడుతూ ఇటీవల వార్తలోని ఆస్పత్రి నిర్లక్ష్యం చేయబడిం దన్నారు. మునుపటి రోగులను సరిగా చూడలేదని ఆయన విమర్శించారు. ఇటీవల ఒకరోగి పరిస్థితి అధ్వాన్నమైందని, ఆ రోగిపరిస్థితి చుట్టుప్రక్కలవారిని భయభ్రాంతులను చేసెనదని అక్కడ రాత్రిపూట కాపలాదారు లేడని ఆయన అన్నారు.

ఆ ఆస్పత్రి డాక్టరుపై వచ్చిన ఫిర్యాదులు అస్పష్టంగా వున్నాయనీ, ఆ డాక్టరు తన విధులను సక్రమంగానే నిర్వర్తిస్తున్నాడని మునిసిపల్ ఆరోగ్యశాఖాధికారి చెప్పారు. నర్సుల కొరత ఎక్కువగా వున్నదన్నారు.

శ్రీమతి మనోహరం (కాంగ్రెసు) మాట్లాడుతూ నర్సులు షిఫ్టుపద్ధతిపై పనిచేయడానికి తగినంతమంది లేకపోతే ఆస్పత్రులను మూసివేయడం మంచిది అన్నారు.

కౌన్సిలర్లు అడిగిన సమాచారం అధికార్లు పూర్తిగా ఇవ్వడం లేదనీ, ప్రశ్నలకు సరైన జవాబులు రావడం లేదనీ, మునిసిపల్ అధికార్లవద్ద నుంచి సరైన సమాచారం రాబట్టడానికి ఏదైనా ఒక విధానాన్ని రూపొందించవలసినదిగా ఆమె పురపాలక సంఘం అధ్యక్షుని కోరారు.

ఆరోగ్యశాఖాధికారి మాట్లాడుతూ శిక్షణ పొందిన నర్సులు వుంటే తనకు తెలియజేయవలసినదిగా కౌన్సిలరును కోరారు. ఏదైనా వ్యాధి ఉధృతంగా వ్యాపించినప్పుడు వారిని మునిసిపాల్టీ నియమించగల దన్నారు.

దారుణంగా వృత్తి పన్నుల హెచ్చింపు

సభ్యుల ఆక్షేపణలు

మునిసిపల్ కమిషనర్ శ్రీ బషీర్ అహమ్మద్ మరొక కౌన్సిలరు ప్రశ్నకు సమాధానంగా వృత్తి పన్నులు ఒక నియమాన్ని అనుసరించి నిర్ణయించబడినవని, ఎవరికైనా ఆక్షేపణలుంటే విధించిన పన్నులు చెల్లించి అప్పీలు చేసుకోదగునని చెప్పారు.

కౌన్సిలర్లు ఒకరి తరువాత ఒకరు కమిషనర్ విధించిన పన్నులు విపరీతంగా వున్నవని, అవి నిరంకుశంగా విధింపబడినవని, ఆక్షేపించారు. క్షురకర్మ వృత్తికి చెందిన ఒకనికి అర్ధ సంవత్సరానికి 12 రూపాయలు విధించబడినట్లు శ్రీ మంత్రవాది విశ్వనాథరావు చెప్పారు. టిఫిన్‌షాపులవారికి, సైకిలుషాపుల యజమానులకు కూడా పన్నులుహెచ్చుగా విధింపబడినవని అన్నారు.

శ్రీ ఎస్. జగ్గారావు మాట్లాడుతూ, దర్జీ పనివారు, ఒకటి రెండు మిషన్‌లపై పనిచేసుకుని జీవనం చేసుకునే స్త్రీలకు, పురుషులకు కూడా పన్నులు విధింపబడినవి. వారికి పన్నులు మినహాయించవలసిం దన్నారు.

అప్పీళ్ళను పరిశీలించటమే లేదని శ్రీమతి మనోహరం అన్నారు. న్యాయవాదు లనేకమంది తమ ఆదాయాలను నిరూపిస్తూ, అప్పీళ్ళు చేస్తున్నప్పటికీ వాటినినిర్లక్ష్యంచేసి, ఏటాపన్నులు హెచ్చుగా విధింపబడుతున్నవని ఆమె చెప్పారు.

పన్నులద్వారా మునిసిపాలిటీకి రు. 4,80,000 రూపాయలు వస్తున్నట్లు శ్రీ బషీర్ అహమ్మద్ చెప్పారు. వ్యక్తుల హోదాలను బట్టి పన్నులు విధింపబడుతున్న వన్నారు. ప్రాక్టీసు చేస్తున్న న్యాయవాదులు తమ కాదాయమేమీ లేదని చెబుతుంటే ఎలా నమ్మడమని ఆయన ప్రశ్నించారు. పన్నులు విపరీతంగా విధింపబడిన సందర్భా లేమైనా వుంటే తనకు తెలుపవచ్చునని తాను తప్పక పునఃపరిశీలన చెయ్యగలనని ఆయన వాక్రుచ్చారు.

సరిగా అట్టి విపరీత సందర్భ మొకటి వున్నదని డాక్టర్ జె. దక్షిణామూర్తి చెప్పారు. ఇంతకు పూర్వం అర్ధసంవత్సరానికి తాను 12 రూపాయలు చెల్లిస్తూ వుండేవాడిననీ, ఈ సంవత్సరం 75 రూపాయలకు అసెస్‌మెంటు నోటీసు ఇవ్వబడిందనీ, ఆయన చెప్పారు.

కొత్తపేటలో పశువధశాల నిర్మాణం ఎస్టిమేట్లు మంజూరు చెయ్యకపోవడం వల్ల ఆలస్యమయిందని కమీషనర్ శ్రీ పోతిన చిన్నాకు చెప్పారు. ఇప్పుడు ఎస్టిమేట్లు మంజూరయినందున రెండు రోజులలో పని ప్రారంభం కాగలదని చెప్పారు.

రామరాజ్య నగర్‌నుంచి రోడ్డు (టౌను) పోర్టు కార్పోరేషను ఆఫీసుకు సిటీ బస్సురూట్లను పునరుద్ధరించవలసిందని కౌన్సిలు తీర్మానం ఆమోదించవలసిందిగా శ్రీ చిన్నా కోరారు.

తన ప్రశ్నలకు అధికారులు చాలాకాలంగా సమాధాన మివ్వవలసివుందని శ్రీ ఎస్. అప్పారావు చెప్పారు.

సభ్యులు తగినంత వ్యవధియిచ్చి ప్రశ్నలు అడగాలనీ, ఏ అధికారి అప్పటికప్పుడు సమాధాన మివ్వజాలరని, కమీషనర్ అన్నారు.

సభ్యులెల్లరు అభ్యంతరం తెలుపుతున్నప్పటికీ ప్రశ్నోత్తర కాలం ముగించాలని చైర్మన్ ఉత్తరువు చేశారు.

పూర్ణానందంపేటలో పంపుసెట్టులేని పెట్టలేదని శ్రీ జగ్గారావు అడిగారు. [illegible] మానాలు ప్రతిపాదించిన చైర్మన్ పంపుసెట్టు ఏర్పాటు చేస్తున్నారని శ్రీ కొండలరావు అన్నారు. సమితి అభ్యర్థులు ఎన్నుకోబడిన వార్డులలో పంపుసెట్లు పెట్టకపోవడం చేత కమ్యూనిస్టులే కాక, కాంగ్రెసువారు కూడ యిబ్బందులు పడుతున్నా రన్నారు. చైర్మన్ అనుమతించినచోట్ల కూడా ఇంజనీర్ పెట్టు యివ్వడంలే దన్నారు. తుదకు కౌన్సిలు ఎస్టిమేటు ఆమోదించింది.

6,800 చదరపు గజాల స్థలాన్ని రు. 1,50,000 లకు సేకరించాలన్న ప్రతిపాదనను కౌన్సిలు ఆమోదించింది.

అనేక పద్దుల క్రింద జరుగవలసిన పనులను మంజూరు చెయ్యవలసిందిగా డాక్టర్ డి. రామారావు ప్రతిపాదించిన తీర్మానంపై తీవ్రరూపంలో చర్చ జరిగింది. శ్రీ బి. అప్పలస్వామి ఈ తీర్మానాన్ని యితర అనధికార తీర్మానాలను, 13 మంది సభ్యుల కమిటీకి నివేదించతగునని సూచించారు. శ్రీ బి. కొండలరావు ఈ సూచనను బలపరిచారు. అటువంటి కమిటీలో ప్రతిపక్ష సభ్యులను కూడా చేర్చుకోవడంచేత సభ్యత, పరిపాలనలో సామరస్యం, సత్సంప్రదాయం ఏర్పడగలవని శ్రీ పి.వి. రాఘవయ్య అన్నారు. ఈ సూచన ఆమోదింపబడినందున శ్రీ యు. రామచంద్రరావు కమిటీలో చేర్చదగిన పురపాలక జాబితా పేర్లు సూచించారు. జాబితాలోని కాంగ్రెసు సభ్యులు ఉపసంహరించుకున్నారు. జాబితాలోని మిగిలిన వారి పేర్లకు ఆమోదం లభించలేదు.

ఇకముందు కౌన్సిలు కార్యక్రమాలు తెలుగులోనే జరగాలని శ్రీ చలసాని వెంకటరత్నం ప్రతిపాదించారు. అధికార తీర్మానం యిప్పటి వలె జరుగుతుండవలసిందేనని. ఈ ప్రతిపాదన అస్పష్టంగా ఉందని శ్రీ పి. వి. రాఘవయ్య అన్నారు. "తెలుగులోను, ఇంగ్లీషులోను" అని ఆయన సవరణ ప్రతిపాదించారు.

కృష్ణలంక చుట్టూ వరదకట్ట నిర్మించడానికి పదిలక్షల రూపాయలకు పైగా ఎస్టిమేటు సూచించిన పబ్లిక్‌వర్క్సు డిపార్టుమెంటు యింజనీరు పంపిన నోటీసు కౌన్సిలు ఏకగ్రీవంగా ఆమోదించింది. అయితే, ఈ మొత్తంలో సగం ఖర్చు భరించడానికి అంగీకరిస్తూ, ఆ ప్రాంతంలోనివారు చదరపు గజానికి ఒక రూపాయి చొప్పున చెల్లించాలనీ, మరల మరల కాగల ఖర్చులతో నూటికి పది వంతులు చెల్లించాలనీ, ప్రభుత్వం గ్రాంటు యివ్వాలని తీర్మానంలో వివరించబడింది.

పోలీసు అధికారులతోను, ఇతర డిపార్టుమెంటు అధికారులతోను సంప్రదించి రోడ్లమీద ప్రమాదాల నివారణకు తగు చర్యలు తీసుకోవలసిందిగా కమీషనర్‌ను కోరుతూ, కౌన్సిలు తీర్మానం చేసింది. శ్రీ నూరుద్దీన్ పట్టణంలో జరిగిన ప్రమాదాల [illegible] కౌన్సిలు [illegible] దాలే యివ్వాలి.

ఆంధ్ర తెలంగాణాలు సాధించిన అభివృద్ధి

ఏప్రెల్‌నుండి తెలంగాణా ప్రాంతీయ సంఘం ప్రతినిధుల పర్య[టన]

(ఆంధ్రప్రభ విలేఖరి) హైదరాబాద్, [illegible]

ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాల అభివృద్ధిని పరిశీలిం[చడానికి] తెలంగాణా ప్రాంతీయ సంఘం అధ్యక్షుడు [శ్రీ హయ]గ్రీవాచారి నాయకత్వాన నలుగురు ప్రతినిధులు ఏప్రిల్‌ను లోని అన్ని జిల్లాలలోను పర్యటిస్తారు.

శ్రీ హయగ్రీవాచారికాక, ఈ ప్రతినిధి వర్గంలోని మిగిలిన ముగ్గురు సభ్యుల పేర్లు ఇవి: (1) శ్రీ జంగం వెంగళరావు. స్థానికసంస్థ స్థాయీ సంఘం అధ్యక్షుడు. (2) శ్రీ అరిగెరానుస్వామి విద్యా వ్యవహారాల స్థాయీ సంఘం అధ్యక్షుడు (3) శ్రీ సి.నారాయణరెడ్డి ప్లానింగ్‌వ్యవహారాల స్థాయీ సంఘం అధ్యక్షుడు.

వారానికి ఒక జిల్లా చొప్పున రాము పర్యటించి పరిశీలిస్తామని శ్రీ హయగ్రీవాచారి ప్రకటించారు. పంచాయతీరాజ్, వ్యవసాయ, పారిశ్రామిక, సాంస్కృతిక రంగాలలో ఆయా జిల్లాలు సాధించిన అభివృద్ధిని ప్రతినిధులు పరిశీలిస్తారు.

1956లో ఆంధ్రప్రదేశ్ ఏర్పడినతరువాత అదనపు ఖర్చుతో తెలంగాణా ఎంతవరకు అభివృద్ధి అయినదో పరిశీలించడమే తమ లక్ష్యమని శ్రీహయగ్రీవాచారి తెలియ జేశారు.

కెనడా రక్షణ వ్యవహారాలు

అమెరికా విదేశాంగశాఖ ప్రకటనపై డీఫెన్‌బేకర్ విమర్శ

ఆట్వావా, జనవరి 31:— కెనడా రక్షణ వ్యవహారాలపై అమెరికా విదేశాంగశాఖ ప్రకటన చేయడం కెనడా ఆంతరంగిక వ్యవహారాలలో "అనవసరంగా జోక్యం కలిగించుకోవడమే కాగల"దని కెనడియన్ ప్రధాని శ్రీ జాన్ డీఫెన్‌బేకర్ నేడు కామన్సు సభలో ప్రకటించారు.

శ్రీ తాళ్ళూరి సుబ్బారావు మృతి

ప్రముఖ పత్రికా రచయిత

ఏలూరు, ఫిబ్రవరి 1:— ఆంధ్రప్రభ, ఇండియన్ ఎక్స్‌ప్రెస్ పత్రికలకు ఇక్కడ విలేకరిగా వున్న శ్రీ తాళ్ళూరి సుబ్బారావు అశోక్‌నగర్‌లోని తమ గృహంలో నేటి ఉదయం మరణించారు. ఆయన గత 20 సంవత్సరాలుగా ఈ పత్రికలకు విలేకరిగా వుంటున్నారు.

ఆయన కొంతకాలం తాలూకా బోర్డు సభ్యుడుగానూ, ఆంధ్రయూనివర్సిటీ సెనేట్ సభ్యుడుగానూ పనిచేశారు.

శ్రీ సుబ్బారావు స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్నారు. 1930 లో జైలుకు వెళ్ళారు. ఆయన కన్నడ భాషాకోవిదుడు. అనేక గ్రంథాలను కన్నడంలోనుంచి తెలుగులోకి అనువదించారు.

ఆయనకు భార్య, కుమారుడు, కుమార్తె వున్నారు.

ఇండియాకు మిగ్ విమానాల రాక?

(మన విలేఖరి) ఢిల్లీ, జనవరి 31:— ఈపాటికి నాలుగు సోవియెట్ మిగ్ విమానాలు ఇండియాకు అందజేయబడి వుంటాయని ఇక్కడ భావించబడుతున్నది. జనవరి 28 వ తేదీనాడు ఇవి ఇండియాకు చేరవలసి వున్నది.

మిగ్ విమానాలు వాటి గమ్యస్థానాన్ని చేరిన పిమ్మటగాని ఈ విషయాన్ని గురించి తాను వ్యాఖ్యానించజాలనని ఒక ప్రభుత్వ ప్రతినిధి నేడిక్కడ తెలియజేశారు. అయితే, ఆ గమ్యస్థాన మేదోమాత్రం ఆయన చెప్పలేదు.

జాతీయ ప్రయోజనమే ట్రేడ్‌యూనియన్ల ప్రధానాశయంగా వుండాలి

బోధన్ సభలో శ్రీ బి. వి. గురుమూర్తి ఉద్బోధ

హైదరాబాద్, జనవరి 31:— ట్రేడ్ యూనియన్లకు జాతీయ ప్రయోజనాలూ, అధికోత్పత్తి సాధనలు ప్రధాన సూత్రాలుగా వుండాలనీ, అవి రాజకీయ ప్రయోజనాలకు, విచ్ఛిన్నకరశక్తులకూ ఆస్కారంకారాదనీ కాంగ్రెస్ సంస్థ ఎప్పుడూ ఈ సూత్రాలను పాటిస్తున్నదనీ, రాష్ట్ర కార్మిక, రవాణాశాఖల మంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి ఈనెల 28 వ తేదీన బోధన్‌లో జరిగిన ఒక బహిరంగసభలో అన్నారు.

ఇప్పుడు దేశంలోని కార్మికోద్యమం కాంగ్రెసు (ఐ. ఎన్. టి. యు. సి.) కమ్యూనిస్టు (ఎ. ఐ. టి. యు. సి.) సోషలిస్టు (హెచ్. ఎమ్. ఎస్.) పార్టీలు నిర్వహిస్తున్నాయని ఆ యా రాజకీయ పార్టీల సిద్ధాంతాలు ఆ యా కార్మిక సంస్థల మూలవిధానాలపై పలుకుబడి కలిగి వుంటున్నాయని ఆయన వివరించారు. కాంగ్రెసు సంస్థ ఏర్పాటు చేసిన ఐ. ఎన్. టి. యు. సి. పైనా, అధికార పార్టీపైనా ఎక్కువభారం వున్నదని కూడా ఆయన విశదీకరించారు.

ట్రేడ్‌యూనియన్‌ల కార్యకలాపాలపై ఆయన సమగ్రమైన ఉపన్యాసం చేశారు.

జాతీయ ఆదాయం పెరిగినందువల్లా, ఉత్పత్తులు అధికమైనందునా కార్మికుని తలసరి ఆదాయం కూడా పెరుగుతుందని ఆయన అన్నారు.

దేశంలో ఏర్పడిన ఆత్యయిక పరిస్థితివల్ల, దురాక్రమణను ఎదుర్కోవడానికి కార్మికవర్గాలన్నీ సమైక్యమైనాయనీ ఇది చాలా ప్రోత్సాహకరమైన విషయమనీ ఆయన అన్నారు. ఈ పరిస్థితి శాశ్వతపద్ధతులపై నెలకొనేటట్లు చూడాలని కూడా ఆయన కోరారు.

కమ్యూనిస్టుల జాతీయ వ్యతిరేక విధానాలను ఆయన తీవ్రంగా విమర్శించారు.

కార్మిక తగాదాలను తప్పనిసరిగా పరిష్కర్త తీర్పుకు ప్రతిపాదించే విషయం ప్రస్తావించి ఇరుపక్షాలూ ఆమోదిస్తేగాని ఏమీ చేయలే దన్నారు.

జాతీయ రక్షణనిధికి షక్కర్‌నగర్ కార్మికులు అత్యధిక విరాళం ఇచ్చినందుకు మంత్రి అభినందించారు.

అంతకుపూర్వం మంత్రిగారిని పురవీధులలో ఊరేగించారు.

హెచ్. ఎం. ఎస్. అధ్యక్షుడు శ్రీ ఎస్. బి. గిరి, కార్మిక సమస్యలలో మంత్రిగారు చూపుతున్న శ్రద్ధను ప్రశంసించారు.

శాసన సభ్యుడు శ్రీ ఎం. గోపాలరెడ్డి కూడా ప్రసంగించారు.

విశాఖపట్నం 'కె' కా[illegible] ఫిబ్రవరి 4 న జరుగును

[illegible] సమావేశం [illegible]

రిపబ్లిక్ [illegible], ఫిబ్రవరి 1:— [illegible]పాయ విశ్వవిద్యాలయం [illegible] సంబంధించిన సంయు[illegible] విశాఖపట్నం పోర్టు అడ్మి[illegible] సమావేశం ఫిబ్రవరి 4 [illegible] శ్రీ పి. ఆర్. రెడ్డి, రిపబ్లిక్[illegible] ఆ సమావేశం ఇప్పు[illegible] 'కె' కాలనీవద్ద విశాఖపట్నం [illegible] శాఖకు ప్రారంభోత్సవం చేశారు.

డాక్టర్ పి. నీలాద్రిరావు నివేదిక సమర్పించారు.

డార్జిలింగ్‌లో భూకంపం

డార్జిలింగ్, జనవరి 31:— నిన్నరాత్రి 11—05 గంటలకు ఇక్కడ భూమి స్వల్పంగా 15 సెకండ్లపాటు కంపించింది. ఆస్తి, ప్రాణ నష్టాలు కలిగినట్లు ఇంతవరకు వార్తలు లేవు.

శ్రీ సంజీవయ్య గుజరాత్ పర్యటన

అహమ్మదాబాద్, జనవరి 31:— కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ డి. సంజీవయ్య ఫిబ్రవరి 11 వ తేదీనుంచి అయిదు రోజులపాటు గుజరాత్‌లో పర్యటించగలరని నేడిక్కడ తెలుస్తున్నది.

నిలోఫర్ ఆస్పత్రి సూపరింటెండెంట్, అఖిలభారత శిశువైద్యుల మహాసభ ఆహ్వానసంఘం కార్యదర్శి అయిన డాక్టర్ హరిశ్చంద్ర శుక్రవారంనాడు హైదరాబాద్‌లో రవీంద్రభారతివద్ద కేంద్ర ఆరోగ్యమంత్రి డాక్టర్ సుశీల నయ్యర్‌కు స్వాగత మిచ్చినప్పటి చిత్రం. దీనిలో రాష్ట్ర ఆరోగ్యమంత్రి శ్రీ శివరామప్రసాద్‌ను, మేజర్ కె. ఎన్. రావును, డాక్టర్ పి. తిరుమలరావును కూడా చూడవచ్చు

బెంగాల్ కమ్యూనిస్టు పార్టీలో ముసలం

తిరుగుబాటుదార్లచే పోటీ సంస్థ ఏర్పాటు

కలకత్తా, జనవరి 31 :— పశ్చిమ బెంగాల్ కమ్యూనిస్టుపార్టీలో ఇటీవల రాష్ట్రం అంతటా పెద్ద యెత్తున చీలికలు ఏర్పడినవి. మాస్కో అనుకూలవర్గాల వారికి, పెకింగ్ అనుకూలవర్గాలవారికి మధ్య విభేదాలు తీవ్రరూపం ధరించడంతో 450 మంది కమ్యూనిస్టులు పార్టీతో సంబంధాలు తెంచుకొని బైటికి వచ్చేశారు.

వీరిలో పెక్కుమంది రచయితలు, కళాశాలల అధ్యాపకులు, స్కూలు టీచర్లు కూడా ఎందరో ఉన్నారు.

శ్రీ భవానీసేన్, శ్రీ సోమనాథ్‌లాహిరి ఉభయులు పార్టీ నాయకత్వాన్ని స్వీకరించడంతో పెక్కుమంది ప్రముఖ కార్యకర్తలు పార్టీ కార్యకలాపాలను కట్టిపెట్టి తెరవెనుకకు నిష్క్రమించారు కూడా.

ఇది ఇలా ఉండగా శ్రీ సమర్ ముఖర్జీ (ఎమ్. ఎల్. ఎ.) నాయకత్వం క్రింద కొందరు కార్యకర్తలతో విడిగా ఒక పోటీ సంస్థ ఏర్పడనట్లు కూడా తెలుస్తున్నది.

శ్రీ జ్యోతిబాసు తదితరులను ప్రభుత్వం అరెస్టు చేసినప్పుడు శ్రీ సమర్ ముఖర్జీ పోలీసులకు చిక్కకుండా అజ్ఞాతవాసంలోకి వెళ్ళిపోయారు.

పార్టీ ప్రస్తుత నాయకులు శ్రీ ముఖర్జీని పోలీసులకు లొంగిపొమ్మని ఆదేశించారట. కాని దానికి ఆయన అంగీకరించలేదు.

పార్టీ ఆస్తులు, నిధులను దుర్వినియోగం చేసినారన్న ఆరోపణపై శ్రీ జ్యోతిబాసు, (అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుడు) శ్రీ గణేష్‌ఘోష్ (ఎమ్. ఎల్. ఎ.), శ్రీ ప్రమోద్‌దాస్‌గుప్తా, మాజీ కార్యదర్శి శ్రీ ముజఫర్ అహమ్మద్ (పార్టీ వ్యవస్థాపకులలో ఒకరు) గార్లను సస్పెండ్ చేసి వారిపై చర్యలు గైకొనాలని పార్టీ జాతీయ నాయకులకు సిఫార్సు చేసినట్లు కూడా వార్తలు వినవస్తున్నాయి. ఢిల్లీలో జరుగనున్న పార్టీ జాతీయ కౌన్సిల్ సమావేశంలో ఈ విషయం చర్చకు రావచ్చునని అనుకుంటున్నారు.

పెకింగ్ విధానాన్ని బలపరుస్తున్న రాష్ట్ర కమ్యూనిస్టులలో పలుకుబడిగలిగిన ఒకవర్గం వారు శ్రీ డాంగేకు వ్యతిరేకంగా పార్టీ కార్యకర్తలతో పెద్దయెత్తున ప్రచారం సాగిస్తున్నట్లు కూడా తెలుస్తున్నది. పార్టీ చైర్మన్ శ్రీ డాంగే ఇటీవల కలకత్తాకు వెళ్ళినప్పుడు ఆయనకొక ప్రశ్నావళి సమర్పించారట. కాని దానికి ఆయన సమాధానం ఇవ్వలేదు. యుద్ధవిరమణకు చైనా ఏకపక్షనిర్ణయం, భారత కమ్యూనిస్టు పార్టీ విధానంపట్ల బ్రిటిష్ కమ్యూనిస్టుపార్టీ వైఖరి, జాతీయ కౌన్సిల్ తీర్మానంపై యూరపియన్ కమ్యూనిస్టుపార్టీలవైఖరి, పార్టీ దినపత్రికగా ఉద్యోగుల తొలగింపు మొదలైన విషయాలను గురించి ఆ ప్రశ్నావళిలో ప్రస్తావించబడినదట.

విశాఖపట్నం వర్తకసంఘం వార్షికోత్సవం

విశాఖపట్నం, జనవరి 31:— విశాఖపట్నం వర్తక సంఘం వార్షిక సమావేశం సోమవారం నాడు స్థానిక కన్యకా పరమేశ్వరీ దేవాలయంలో జరిగింది. శ్రీ వి. నరసింగరావు అధ్యక్షత వహించారు.

శ్రీ అగ్గరారపు సత్యనారాయణ ప్రార్థనతో సభ ప్రారంభమైనది.

కార్యదర్శి శ్రీ కె. జానకిరామయ్య వార్షిక నివేదికనూ, కోశాధికారి శ్రీ వి. ఎం. రావు జమా ఖర్చులనూ ప్రవేశపెటారు. వాటిని సభవారు ఆమోదించారు.

నూతన సంవత్సరానికి శ్రీ ఎం. నరసింగరావు అధ్యక్షుడుగాను, శ్రీ కె. వి. కామేశ్వరరావు ఉపాధ్యక్షుడుగాను, శ్రీ కె. జానకిరామయ్య కార్యదర్శిగాను, శ్రీ కె. బంగారురాజు సహాయ కార్యదర్శిగాను, శ్రీ వి. ఎం. రావు కోశాధికారిగానూ ఎన్నికైనారు. మరో 15 మంది కార్యవర్గ సభ్యులు కూడా ఎన్నికైనారు.

శ్రీ కె. వి. కామేశ్వరరావు [illegible] సభ ముగిసింది.

పి. ఎస్. పి., సోషలిస్టుపార్టీల విలీనీకరణ సమస్య

పి. ఎస్. పి. కార్యవర్గ తీర్మానం

న్యూఢిల్లీ, జనవరి 31:— ప్రజాసోషలిస్టు, సోషలిస్టుపార్టీల విలీనీకరణ విషయంలో సమష్టి ప్రాతిపదికను నిర్ణయించే నిమిత్తం ఆ పార్టీల ప్రతినిధులతో ఒక సంయుక్త సంఘాన్ని నియమించాలని సూచిస్తూ ప్రజా సోషలిస్టుపార్టీ జాతీయ కార్యవర్గం ఒక తీర్మానం ఆమోదించింది.

గత మూడురోజులుగా ఇక్కడ జరుగుతున్న ప్రజాసోషలిస్టుపార్టీ జాతీయ కార్యవర్గ సమావేశం నేటి సాయంకాలం ముగిసింది.

ఈ సంయుక్త సంఘంలో పి. ఎస్. పి. తరఫున శ్రీయుతులు ప్రేమ్‌భాసిన్, హెచ్. వి. కామత్, సురేంద్రనాథ్ ద్వివేది, ఎస్. ఎం. జోషి, చంద్రప్రతాప్ తివారి, చంద్రశేఖర్, ఎం. ఆర్. దండావతే గారలు సభ్యులుగా వుండాలని కూడా కార్యవర్గం తీర్మానించింది.

సోషలిస్టుపార్టీ కూడా తమ పార్టీ ప్రతినిధులను నియమించి ఈ విషయంలో సహకరించవలసినదిగా పి. ఎస్. పి. కార్యవర్గం కోరింది.

పి. ఎస్. పి. సూచనపై సోషలిస్టుపార్టీ వైఖరి

జాతీయసంఘం సమావేశంలో చర్చలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:— ప్రజాసోషలిస్టు, సోషలిస్టు పార్టీల విలీనీ కరణవిషయంలో ఒక సంయుక్త ప్రాతిపదికను కనుగొనే నిమిత్తం ఉభయ పార్టీల ప్రతినిధులతో ఒక సంయుక్త సంఘాన్ని నియమించాలని నిన్న పి. ఎస్. పి. జాతీయ కార్యవర్గం చేసిన సూచనను పరిశీలించడానికిగాను సోషలిస్టుపార్టీ జాతీయ సమితి సమావేశం నిన్న ఇక్కడ ప్రారంభమైంది.

సమావేశం రెండు రోజులపాటు జరుగుతున్నది.

పి.ఎస్.పి. తీర్మానంపై తమపార్టీ అభిప్రాయాలను రేపు తెలియ జేయగలదని సోషలిస్టుపార్టీ అధికారప్రతినిధి ఒకరు అన్నారు.

అయితే, పి. ఎస్. పి. జాతీయ కార్యవర్గం చేసిన తీర్మానం ఉభయ పార్టీల విలీనీకరణకు అంతగా దోహదం ఇవ్వడం లేదని సోషలిస్టు జాతీయ సంఘం సభ్యులు కొందరు వ్యక్త పరిచారు.

"ఉభయ పార్టీలు విలీనంకావాలని మేము చేసిన ప్రతిపాదనపై పి. ఎస్. పి. ప్రదర్శించిన వైఖరిని బట్టి చూస్తే, ఉభయ పార్టీలమధ్య ప్రధానమైన విభేదాలు ఉన్నట్లు కనుపిస్తున్నది" అని ఒక ప్రతినిధి అన్నారు.

హైదరాబాద్, ఫిబ్రవరి 1 :— కేంద్ర ఆహారమంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ బొంబాయి నుంచి ఆదివారంనాడు విమానంలో ఇక్కడికివచ్చి ఒకరోజు లేక్‌వ్యూ అతిథి భవనంలో గడిపిన అనంతరం తిరిగి ఆదేరోజు సాయంత్రం బొంబాయి వెడతారు.

న్యూయార్కు ప్రత్తి

న్యూయార్కు, ఫిబ్రవరి 1:—

నిన్నటి క్లోజింగ్	34.62
నేటి ఓపెనింగ్	34.50

హైదరాబాదులో విద్యార్థుల కొట్లాట

ఇరువురికి గాయాలు : ఆరుగురి అరెస్టు

(మన విలేఖరి)

హైదరాబాద్, ఫిబ్రవరి 1:— ఇక్కడ రెండువర్గాలకు చెందిన విద్యార్థులమధ్య జరిగిన సంఘర్షణలో నేడు ఉస్మానియా ఆర్ట్సు కళాశాలకు చెందిన ఇరువురు విద్యార్థులు గాయపడ్డారు.

పోలీసులు ఆరుగుర్ని ఈ సందర్భంగా అరెస్టు చేశారు. అందులో నలుగురు విద్యార్థులు కానివారు.

ఈ సంఘర్షణ నేటి సాయంత్రం 3—30 గంటలకు ఆర్ట్సు కళాశాల ప్రధాన భవనంలో జరిగింది. ఒక వర్గానికి చెందిన విద్యార్థులు టాక్సీలలో వచ్చి ప్రధాన భవనంలో ప్రవేశించి కనపడ్డవారిని అందర్నీ చాకులతో బెదిరించారు. ఈ కథ అంతా ఒక క్షణంలో జరిగింది. తర్వాత వారు ఆ భవనం నుండి పారిపోవడానికి ప్రయత్నించారు.

డ్యూటీమీదవున్న పోలీసు సూపరింటెండెంటు శ్రీ రంగయ్యనాయుడు, ఇన్‌స్పెక్టరు శ్రీ డూబేగారలు వెంటనే అక్కడకువచ్చి ఆవిద్యార్థులను వెంటాడారు. కొంత సంఘర్షణ జరిగింది. ఈ సంఘర్షణలో ఇన్‌స్పెక్టర్ శ్రీడూబేకుకుడిచేతిమీద దెబ్బతగిలింది.

పోలీసు సూపరింటెండెంటుపై ముగ్గురు ఒక్కసారి పడ్డారు. ఆయన వారి దెబ్బలను తప్పించుకున్నారు. ఆయన, ఇన్‌స్పెక్టరు చాలా మందిని పట్టుకుని వారివద్దగల ఆయుధాలను లాగివేశారు.

పోలీసులు కాలేజిచుట్టూ కాపలా కాస్తున్నారు. ప్రధాన భవనం నుండి విద్యార్థు లందర్నీ ఖాళీ చేయించారు. ఉస్మానియా యూనివర్సిటీ వైస్—ఛాన్సలర్ శ్రీ డి. ఎస్. రెడ్డి, రిజిస్ట్రార్ శ్రీ విరల్‌రావు, ఇతర అధికార్లూ వెంటనే అక్కడకు వచ్చి ఆందోళన చెందుతున్న విద్యార్థులను స్థిమిత పరిచారు. గత జనవరి 29 న జాతీయ రక్షణ నిధి సేకరణకై ఆర్ట్సుకళాశాల విద్యార్థులు ఏర్పాటుచేసిన సాంస్కృతిక ప్రదర్శనను చెడగొట్టడానికి సైన్సు కళాశాల విద్యార్థులు ప్రయత్నించారనీ, అదే ఈ తగాదాకు మూలకారణమనీ తెలుస్తున్నది.

'రక్షణ కృషిని సడలించరాదు'

శ్రీ సంజీవయ్య ఉద్ఘాటన

గోరక్‌పూర్, ఫిబ్రవరి 1:— భవిష్యత్తులో దేశంపై దాడి చేయడానికి ప్రయత్నించే దురాక్రమణదారులను తరిమివేయడానికి అవసరమైన ఆర్థిక, సైనిక సంపదను సమకూర్చడానికి జరిగే ప్రయత్నాలను సడలించరాదని కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సంజీవయ్య నేడిక్కడ ప్రకటించారు. నేడిక్కడ జరిగిన బహిరంగసభలో ప్రసంగిస్తూ, చైనాకేవలం అసూయతో ఇండియాపై దాడి జరిపిందని పేర్కొన్నారు.

భారత దేశంలోని తమ అనుచరులు సంక్షోభాన్ని సృష్టించగలరని చైనా ఆశించిందనీ, అలాగే రష్యా తన దురాక్రమణను సమర్థించగలదని పెకింగ్ భావించిందని శ్రీ సంజీవయ్య అన్నారు. ప్రపంచంలో 70 రాజ్యాలు ఇండియాను సమర్థించినవని, అమెరికా, బ్రిటన్ వంటి రాజ్యాలు దురాక్రమణ ప్రతిఘటనకు అవసరమైన సహాయాన్ని వెంటనే ఇండియాకు తరలించినవని పేర్కొన్నారు.

ప్రపంచ ప్రజాభిప్రాయానికి తలఒగ్గి చివరకు చైనా వెనక్కు తగ్గిందని, అయినప్పటికీ మన రక్షణ ప్రయత్నాలను ఎంతమాత్రం సడలించరాదని శ్రీ సంజీవయ్య హెచ్చరిక చేశారు.

రక్షణనిధి వసూళ్లపట్ల ముఖ్యమంత్రి సంతృప్తి

హైదరాబాదు, ఫిబ్రవరి 1:— రక్షణనిధికి విరాళాలను యివ్వడంలో ప్రజలు ఎక్కువ ఉత్సాహాన్ని ప్రదర్శిస్తున్నారని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి నేడిక్కడ అన్నారు. తూర్పుగోదావరి జిల్లా పర్యటన ముగించుకొని తిరిగివచ్చిన ముఖ్యమంత్రి అత్యుత్సాహంతో కనిపించారు.

తూర్పు గోదావరి జిల్లాకు నిర్ణయించిన కోటా పూర్తి అయినందుకు చాల సంతోషిస్తున్నానని ముఖ్యమంత్రి అన్నారు.

భారతదేశంపై పాక్ పత్రికల దుష్ప్రచారం

కాశ్మీర్ సంభాషణలను స్వప్రయోజనాలకై వినియోగించుకున్నట్లు ఆరోపణలు

శ్రీనగర్, ఫిబ్రవరి 1 :— భారతదేశంపై దండయాత్ర సాగించడానికి టిబెట్‌ను, సింకియాంగ్ రాష్ట్రాన్ని చైనావారు యుద్ధ స్థావరాలుగాను, ఆయుధ కర్మాగారాలుగాను మార్చివేశారని కాశ్మీర్ ప్రధాని శ్రీ బక్షీ గులామ్ మహమ్మద్ నిన్న ఇక్కడ హెచ్చరించారు.

చైనీస్ యుద్ధోన్మాదుల ఆంతర్యం ఏటువంటిదైనప్పటికీ భారతదేశంపై తిరిగి మరొకసారి కనుక వారు దండయాత్రను సాగించినట్లయితే లడఖ్‌నుంచి కేరళవరకు గల భారత ప్రజానీకం యావత్తూ వారికి గట్టి గుణపాఠం చెప్పడానికి సర్వసన్నద్ధులై ఉన్నారని శ్రీ బక్షీ గులామ్ మహమ్మద్ అన్నారు.

కాశ్మీర్ రాష్ట్ర ప్రభుత్వ అధికారుల సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ బక్షీ గులామ్ మహమ్మద్ ఇంకా ఇలా అన్నారు:

"చైనీస్ కమ్యూనిస్టు నాయకులు శాంతిప్రియులు, బౌద్ధమతావలంబకులైన టిబెటన్ ప్రజలను సింకియాంగ్‌లోని ముస్లిమ్ ప్రజలను యుద్ధ దేవతకు బలి పశువులుగా సమర్పించడానికి తహతహలాడుతున్నారు. టిబెట్, సింకియాంగ్ రాష్ట్రం లడఖ్‌లో కాశ్మీర్ సరిహద్దులకు అనుకుని ఉన్నవి. టిబెట్ ప్రజలతోను, సింకియాంగ్ ముస్లిమ్‌లతోను శతాబ్దాల తరబడిగా కాశ్మీర్ ప్రజలు సన్నిహిత సంబంధాలు కలిగి ఉన్నారన్న విషయం మనందరికీ విదితమే.

"చైనాను ఎట్టి పరిస్థితులలో విశ్వసించడానికి వీలులేదు. ఈ విషయాన్ని చైనా తనంతట తాను రుజువు చేసుకున్నది. కొలంబోసభ సూచించిన ప్రతిపాదనలను మొదట్లో ఆమోదించినట్లు ప్రకటించి చైనా ఇప్పుడు వాటిని త్రోసిపుచ్చడాన్ని దీని ప్రత్యక్ష నిదర్శనంగా చెప్పుకోవచ్చు.

"దీని దృష్ట్యా మన మాతృదేశాన్ని రక్షించుకొనడానికి వెనుకటికంటె మనం ఇప్పుడు ఎంతో జాగరూకులమై మెలగాలి. ఎట్టి విషమ పరిస్థితినైనా ఎదుర్కొనడానికి సర్వసన్నద్ధులమై ఉండాలి".

సుశీలానయ్యర్ ప్రశంస

(1 వ పేజీ తరువాయి)

హెచ్చించడానికి, కోర్సును 4½ సంవత్సరాలకు తగ్గించడానికి ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు.

శిశు ఆరోగ్యాన్నిగురించి పేర్కొంటూ డాక్టర్ నయ్యర్, పుష్టికరమైన ఆహారంవిషయంలోను, ఆరోగ్యం విషయంలోనుమిక్కిలి శ్రద్ధ తీసుకోవలసిన అగత్యంగల పిల్లలు 4 సంవత్సరాల వయస్సుకు లోపువాళ్ళు దేశంలో 16 కోట్ల 70 లక్షల మంది ఉన్నారని అయినప్పటికీ మనం ఈ విషయంలో అత్యంత పురోభివృద్ధిని సాధిస్తున్నామని అన్నారు.

దేశ జనాభా మొత్తం 80 మంది 5 లక్షల గ్రామాలలో నివసిస్తున్నారని, వీరికి సరైన వైద్య సౌకర్యాలుకలిగించడం అవసరమని, ఈ సందర్భంలో ప్రజలే తమంతట తామే వైద్య కేంద్రాలు ప్రారంభించడానికి ముందుకు వస్తే అప్పుడు రాష్ట్రం, కేంద్ర ప్రభుత్వం కూడా తగిన ఆర్థిక సహాయం, పరికరాలు, మందులు అందజేయడానికి అవకాశం ఏర్పడగలదనివివరించారు.

గ్రామీణప్రాంతాలలో వైద్య సౌకర్యాల కొరత

సభకు ముఖ్యమంత్రి డాక్టరు సంజీవరెడ్డి అధ్యక్షత వహించారు. గ్రామీణప్రాంతాలలోని ప్రజలకు సరైన వైద్య సౌకర్యాలు లభించడం లేదని ముఖ్యమంత్రి తమ ప్రసంగంలోపేర్కొన్నారు. పట్టణాలలో ఆధునిక పరికరాలు మందులు, పెద్ద డాక్టర్లు ఉండగా, గ్రామీణ ప్రాంతాలలో ఒక్క అసిస్టెంటు సర్జను కూడా ఉండక పోవడం శోచనీయమని, ఇట్టి పరిస్థితి ఏర్పాటుకు కూడా గౌరవప్రదమైనది కాదని ఆయన వివరించారు.

ఆరోగ్యమంత్రి శ్రీ శివరామప్రసాద్ ప్రతినిధులకు స్వాగతం యిచ్చారు.

జిల్లా ప్రధానకార్యాలయాలలో గల ఆస్పత్రులకు అనుబంధంగా కొన్ని శిశువైద్య కేంద్రాలు పనిచేస్తున్నవని ఆయన తమ ప్రసంగములో తెలియ జేశారు.

ఈ సభ మూడు రోజులపాటు జరుగుతుంది. దేశంలో ఇలాంటి సభ జరగడం ఇదే ప్రథమం. దీనికి దేశం నలుమూలలనుండి 200మంది ప్రతినిధులు వచ్చారు.

భారత ప్రభుత్వం ఆరోగ్యశాఖ అడిషనల్ డైరెక్టర్ జనరల్, ఆహ్వాన సంఘాధ్యక్షులు అయిన డాక్టర్ కె. ఎన్. రావు ప్రసంగిస్తూ, భారతీయ శిశువైద్యసంస్థ, భారత శిశువైద్యుల సంఘం—ఈ రెండు సంస్థలు 12 సంవత్సరాల పాటు విడివిడిగా పనిచేసినపిదట, నేడు ఒకే సంస్థగా రూపొంది పనిచేయడానికి పూనుకోడం శిశువైద్య చరిత్రలో అత్యంత ప్రధానమైన ఘట్టమని, ఇది ఎంతైనా హర్షదాయకమని పేర్కొన్నారు.

దేశంలో ఆరోగ్య సమస్యలను పరిష్కరించడానికి డాక్టర్ సుశీలానయ్యర్ వైద్యవిధానంలో వివిధ ఆధునిక కార్యక్రమాలను చేపట్టి జయప్రదంగా నిర్వహిస్తున్నారని ఆయన ప్రశంసించారు.

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:— చైనా దురాక్రమణను ఎదుర్కొనడానికి అవసరమైన ఉత్పత్తులను అభివృద్ధి చేయడానికి వీలుగా, పరిపాలనా యంత్రాంగం పనిచేసేటట్లుగా కేంద్ర ప్రభుత్వం [illegible] భారత వాణిజ్య, పరిశ్రమల మండలుల సమాఖ్య నేడు విజ్ఞప్తి చేసింది.

సైన్యంలో చేరే ప్రభుత్వోద్యోగులకు సౌకర్యాలు

రాష్ట్రప్రభుత్వ ప్రకటన

హైదరాబాద్, ఫిబ్రవరి 1:— ప్రస్తుత అత్యవసర పరిస్థితిలో మిలిటరీలో చేరే ప్రభుత్వోద్యోగులకూ, స్థానిక సంస్థల ఉద్యోగులకూ సౌకర్యాలు ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు నేడు ప్రకటించబడింది.

ఈ సౌకర్యాల ననుసరించి సౌరశాఖలలో వుండే ఉద్యోగులకుటుంబాలకు ఇచ్చే వైద్య సౌకర్యాలను వారి కుటుంబాలకుకూడా ప్రభుత్వం కలుగచేస్తుంది.

శాశ్వత ఉద్యోగాలలోవున్న ప్రభుత్వోద్యోగులకు మిలిటరీ సర్వీసు కాలానికి, 'కూడబెట్టుకున్న' శలవు మంజూరు చేస్తారు. తాత్కాలిక ఉద్యోగాలలో వుంటూ మిలిటరీలో చేరిన వారికి మిలిటరీ శలవు నిబంధనలు వర్తిస్తాయి.

కాశ్మీర్ ప్రధాని హెచ్చరిక

(1 వ పేజీ తరువాయి)

వ్యతిరేక ప్రచారాన్ని కొనసాగిస్తూనేవున్నవి. ఉభయపక్షాల మధ్య మూడవసారి సంభాషణలు కరాచీలో ఫిబ్రవరి 7 వ తేదీన లేకరి 8 తేదీన ప్రారంభం కాగలవు.

పాకిస్తాన్‌లోని పెద్ద పెద్ద పత్రికలన్నీ సంపాదకీయ వ్యాఖ్యలలోనేమి, కావాలని కల్పించి ప్రచురిస్తున్న వార్తలలోనేమి — కాశ్మీర్‌లో మిత్రరాజ్యసమితి అజమాయిషీ క్రింద ప్లెబిసైట్ నిర్వహించడానికి భారతదేశం మొండిగా వ్యతిరేకిస్తున్నదని, పశ్చిమ రాజ్యాలనుంచి వీలైనంత ఎక్కువ ఆయుధ సహాయాన్ని పొందడానికి తగినంత వ్యవధిని చేకూర్చుకొనే ఉద్దేశంతో కాశ్మీర్ సంభాషణలను భారతదేశం అనవసరంగా పొడిగించి కాలయాపన చేస్తున్నదని, పైగా పాకిస్తాన్‌పట్ల తాను స్నేహభావంతోనే వ్యవహరిస్తున్నట్లు పశ్చిమ రాజ్యాలవారిని మెప్పించడానికి భారతదేశం ఈ సంభాషణలను ఒకసాధనంగావినియోగించు కుంటున్నదని—ఒకరకాల ఆరోపణలు గుప్పిస్తున్నాయి:

కాశ్మీర్ సంభాషణలుచివరికిఏలాగా విఫలం కాక తప్పవని, స్వంత ప్రయోజనాలకోసం వాటిని అనవసరంగా పొడిగించడానికి భారతదేశం పన్నుతున్న ఎత్తుగడలు కరాచీ సమావేశంలో భగ్నంకాక తప్పవనికూడా పాక్‌పత్రికలు జోస్యం చెప్తున్నాయి.

'మార్నింగ్ న్యూస్' అనే పత్రిక "మొండిపట్టుతో వ్యవహరిస్తున్న నెహ్రూతో సంభాషణలు జరపడం అర్థరహితం" అని అయిదు కాలముల పతాక శీర్షిక క్రింద ప్రముఖంగా ఒక ప్రత్యేక విలేఖరి వ్యాఖ్యను ప్రచురిస్తూ కరాచీ సంభాషణలు విఫలం కాక తప్పదని వ్రాసింది.

ప్రస్తుత సంభాషణలకు ఒక అర్థం అనేది ఉండాలంటే కాశ్మీరు సమస్య పరిష్కారానికి భారత దేశం మరింత నిర్దిష్టవైఖరిని అవలంబించాలని బ్రిటన్, అమెరికాలకు పాకిస్తాన్ తెలియజేసినట్లు కూడా ప్రత్యేక విలేఖరి కథనంలో పేర్కొనబడింది.

రావల్పిండిలోను, ఢిల్లీలోను మంత్రిస్థాయిలో జరిగిన సంభాషణలు ఉభయపక్షాల వైఖరులలోని వ్యత్యాసాన్ని కొట్టవచ్చినట్లు చూపించినవని, కాశ్మీర్ ప్రజల అభిప్రాయాలకు అనుగుణంగా కాశ్మీర్ సమస్య పరిష్కారం రావాలని పాకిస్తాన్ కోరుతుంటే, భారతదేశం దాన్ని వ్యతిరేకిస్తున్నదని కూడా మార్నింగ్ న్యూస్ పత్రిక వ్రాసింది.

భారతదేశంపై దుష్ప్రచారం సాగించడంలో అగ్రతాంబూలం స్వీకరిస్తున్న 'డాన్' పత్రిక రావల్పిండి, ఢిల్లీలలోవలెనే, కరాచీలో జరుగనున్న సంభాషణలలో కూడా కాశ్మీరు పరిష్కారానికి మిత్రరాజ్యసమితి అజమాయిషీ క్రింద ప్లెబిసైట్ నిర్వహించాలన్నదే తిరిగి ప్రధానంగా సూచించబడవచ్చునని వ్రాసింది.

ఇండియా-ఇండోనేసియా సన్నిహిత సంబంధాలు

ఢిల్లీలో సుబాండ్రియో వివరణ

ఢిల్లీ, ఫిబ్రవరి 1:— ఇండియా, ఇండోనేసియాదేశాలు రెండు అత్యంతస్నేహసంబంధాలను ఏర్పరచుకోడానికి కృతనిశ్చయమైవున్నవని ఇండోనేసియా విదేశాంగమంత్రి డాక్టరు సుబాండ్రియో నేడిక్కడ ప్రకటించారు.

నేటి ఉదయం ఇండోనేసియా రాయబారి కార్యాలయంలో పత్రికా విలేఖరుల సమావేశంలో ప్రసంగిస్తూ ఇండియా, ఇండోనేసియాలు పరస్పరం సహకరించుకోగలవని అన్నారు.

ఇండియా, ఇండోనేసియా దేశాల సంబంధాలపైన, నేటి ప్రపంచ పరిస్థితిపైన ప్రధాని నెహ్రూను కలుసుకున్నప్పుడు పరస్పరం అభిప్రాయాలను మార్చుకున్నామని శ్రీ సుబాండ్రియో అన్నారు. ఢిల్లీలో రెండు దేశాల మధ్య దీర్ఘకాలిక వర్తక ఒడంబడిక సూత్రాలను గురించి కూడా చర్చించామని ఆయన అన్నారు.

కెనడాలో తిరిగి ఎన్నికలు జరిగే సూచన

అణ్వస్త్రవిధానంపై అమెరికా విమర్శ ఫలితంగా డీఫెన్‌బేకర్ ఈ చర్య తీసికొనే అవకాశం కలదట

ఒట్టావా, ఫిబ్రవరి 1:—

కెనడా ప్రధాని జాన్ డీఫెన్‌బేకర్ పార్లమెంటును రద్దుచేసి తిరిగి ఎన్నికలు జరిపించే అవకాశం కలదని ఇక్కడ వదంతులు వ్యాపించాయి. కెనడా ఆంతరంగిక వ్యవహారాలలో అమెరికా అనవసరంగా జోక్యం కలిగించుకొన్నదని డీఫెన్‌బేకర్ నిన్న పార్లమెంటులో తీవ్రంగా విమర్శించారు.

నెల్లూరులో మునిసిపల్ కౌన్సిల్ చైర్మన్‌గా ఎన్నికైన శ్రీ పి. లక్ష్మణ గుప్త

కెనడా ప్రభుత్వం అణ్వస్త్రాలతో విమాన విధ్వంసక రాకెట్లను, విమానాలను ఆయత్తం చేయలేదని అమెరికా ప్రభుత్వం చేసిన ప్రకటన కెనడాలోని అన్ని రాజకీయపక్షాల విమర్శకు గురి అయింది. కెనడా పార్లమెంటులో ప్రతిపక్ష సభ్యులు కూడా ఈ ప్రకటనను నిశితంగా విమర్శించారు.

ఇదే సమయంలో అణ్వస్త్ర విధానంపై డీఫెన్‌బేకర్ ప్రభుత్వం అనిశ్చిత వైఖరిని కూడా ప్రతిపక్షాల సభ్యులు విమర్శించారు.

వాషింగ్టన్‌లోని కెనడా రాయబారికి ఏ విధమైన ప్రకటనను అందించటం ముందుగా మాత్రమే అమెరికన్ ప్రభుత్వం ఈ ప్రకటన పాఠాన్ని అందజేసిందని, ఈ అసాధారణ చర్యను తాము అర్థంచేసుకోలేక పోతున్నామని డీఫెన్‌బేకర్ అన్నారు.

సంప్రతింపుల నిమిత్తం వాషింగ్టన్‌లోని కెనడా రాయబారిని వెనక్కు పిలిపిస్తున్నట్లు డీఫెన్‌బేకర్ తెలియజేశారు.

అమెరికా ప్రభుత్వ చర్య అపూర్వమైనదని, కెనడా ఆంతరంగిక వ్యవహారాలలో ఇది జోక్యమేనని కెనడా ప్రధాని స్పష్టం చేశారు.

కెన్నెడీ అనుమతితోనే వాషింగ్టన్ ప్రకటన జరిగిందట

వాషింగ్టన్, ఫిబ్రవరి 1.— అణ్వస్త్రాలను అమర్చుకోవటంలో కెనడా అనిశ్చితంగా వ్యవహరిస్తున్నదని విమర్శిస్తూ వాషింగ్టన్‌లో నిన్న వెలువడిన ప్రకటనపై కెన్నెడీ ముందుగానే ఆమోదించారని ప్రెసిడెంట్ పత్రికా కార్యదర్శి శాలింగర్ వెల్లడించారు.

కాని ఈ ప్రకటనను జారీచేయటానికి కెన్నెడీ స్వయంగా అనుమతించినదీ లేనిదీ చెప్పజాలనని శాలింగర్ అన్నారు.

భారతీయ సంస్కృతితో ఆధునిక విజ్ఞానం సమీకరణ ఆవశ్యకత

మద్రాసురాష్ట్ర ఆస్థానకవి శ్రీ కె. ఎస్. కృష్ణమూర్తిశాస్త్రి వివరణ

ఏలూరు, ఫిబ్రవరి 1:— ఆధునిక విజ్ఞానవిషయం, ప్రాచీన సంస్కృతి పరిజ్ఞానం రెండూ నేటి విద్యార్థి లోకానికి అత్యంత అవసరం అని మద్రాసు రాష్ట్ర ఆస్థానకవి మహామహోపాధ్యాయ, పండితరాజ శ్రీ కె. ఎస్. కృష్ణమూర్తిశాస్త్రి తనకు స్థానిక మున్సిపాలిటీ సమర్పించిన పౌర సన్మానానికి సమాధానమిస్తూ 27వ తేదీని అన్నారు.

చైనా మిత్ర ద్రోహంచేసి దురాక్రమణ జరిపింది. కనుక భారతీయులు చైనాను నిర్జించి స్వీయ స్వాతంత్ర్యాన్ని పరిరక్షించుకోవాలి అని కూడా ఆయన అన్నారు.

బ్రిటిషువారి పారతంత్ర్యము నుండి విముక్తమైనా భారతీయులు పాశ్చాత్యులధైర్య సాహసాలను, సుశిక్షణను అలవరచుకోవాలనికూడ ఆయన గట్టిగా చెప్పారు.

ఒకనాడు భారత జాతి, తన విజ్ఞాన సౌభాగ్యం సంస్కృతి సంపద, కళావైదగ్ధ్యం, చీనా మొదలైన విదేశాలకు చాటిచెప్పి ప్రచురించింది. ఈనాడు మన ప్రాచీన కళావిన్యాసాలు అన్నమయి, 'బొమ్మలాటం' 'కథాకళి' వంటినాట్య విన్యాసాలు, సినిమా సాంప్రదాయాలకు లోనవుతూ, క్రమంగా అసలైన ప్రాచీన సాంప్రదాయాలు అడుగంటే ప్రమాదం ఏర్పడుతున్నది.

ప్రాచీన భారతీయ సంస్కృతి, శిల్పం, కళ లుప్తమయిన నాడు భారత దేశానికి భావిగతి లేదు. కాదా యివి పునరుద్ధరింపబడి పరిరక్షింపబడితేరాలి అని కూడ శ్రీ శాస్త్రి వక్కాణించారు.

శ్రీ రఘునాథాచార్యులు స్వాగతం చెప్పారు. చైర్మన్ శ్రీ పి. ఉమారెడ్డి సభ కధ్యక్షతవహించారు. డాక్టరు టి. ఎస్. మూర్తి వందన సమర్పణ కావించారు. (మ. వి.)

దేశ సంరక్షణకు పూజలు

శాయిబాబా శిష్యుడు శ్రీ సద్గురునారాయణబాబాచే

విశాఖపట్నం, ఫిబ్రవరి 1 .— శ్రీ శాయిబాబా శిష్యులలో నేటికున్న కొద్దిమందిలోను సద్గురు శ్రీ నారాయణబాబా ఒకరు. ఈయన యిక్కడ పోర్టు ఇంజనీర్ శ్రీ రంగనాథం యింటిలో వున్నారు.

దేశ రక్షణార్థం గత ఆదివారం పూజలు, హోమలను అన్నదానం శ్రీ సద్గురు చేశారు. శ్రీ భుజంగరావు సి. ఆర్. రెడ్డి (పోర్టు అడ్మినిస్ట్రేషన్ అధికారి) ప్రభృతులు కార్యక్రమాలలో పాల్గొన్నారు. భక్తులు తండోపతండాలుగా సద్గురు బాబాను దర్శిస్తున్నారు. (మ. వి.)

బిడ్డను అపహరించిన ఆరోపణపై స్త్రీ అరెస్టు

ఒంగోలు, ఫిబ్రవరి 1 .— ఒడుపుల్నోసా తైగం అనే రెండున్నర సంవత్సరాల వయస్సుగల బాలిక గతనెల 29వ తేదీని రైల్వే క్వార్టర్సు ముందర ఆడుకొంటుండగా అపహరింపబడిందట.

బాలిక చెవులకు బంగారం పోగు వున్నవట. పెద్దఅంజిడి జనాబ్ మహబూబ్ హుస్సేన్ (రైల్వే పోలీసు సబ్‌ఇన్స్పెక్టరు)

వెంటనే రైల్వే పోలీసువారు ఒంగోలులో అనుమానాలు వెదకి ఒక స్త్రీ స్వాధీనంలో ఉన్నట్లు చెప్పబడుతున్న బాలికను గుర్తించి ఆమెను పట్టణ పోలీసువారికి అప్పగించారు.

శ్రీ ఎస్. సుబ్బారావు (పట్టణ పోలీసు ఇన్స్పెక్టరు) దర్యాప్తు చేస్తున్నారు.

పట్టణాలలో భూములపై పన్ను విధించడానికి మద్రాసు నిర్ణయం

శాసనసభలో బిల్లు ప్రతిపాదన

మద్రాసు, ఫిబ్రవరి 1:— పట్టణాలలో వ్యవసాయేతర కార్యక్రమాలకు వినియోగించే భూములపై పన్నును విధించడానికి అనుమతించే బిల్లును మద్రాసు శాసనసభలో ఆర్థికమంత్రి శ్రీ భక్తవత్సలం ప్రవేశపెట్టారు. భూముల మార్కెట్ ధరను ఆధారంగా తీసికొని ఈ పన్నును విధిస్తారు.

ఈ బిల్లు ఆమోదం పొందిన తరువాత, 1962 జూలై నుండి అమలులోకి వస్తుంది. మొదట మద్రాసు నగరంలోని భూములకు ఈ బిల్లు వర్తిస్తుంది. ఆ తరువాత ప్రభుత్వం ఇతర పట్టణాలకు కూడా వర్తింపచేయవచ్చు. పట్టణాలలోని భూములపై పన్నులు విధించాలని ప్లానింగ్ కమిషన్, పన్నుల పరిశీలకసంఘం సూచన చేసింది. మద్రాసు ప్రభుత్వం పట్టణాలలోనిభూములపరిశీలనకు ఒకఆఫీసర్‌ను కూడా నియమించింది. ఈ ఆఫీసర్ నివేదికను సమర్పించిన అనంతరం మద్రాసు ప్రభుత్వం ఈ బిల్లును ప్రవేశపెట్టడానికి నిర్ణయించింది.

ఈ బిల్లు అనుసరించి భూముల మార్కెట్ ధరలో 0.5 శాతం పన్నును ప్రభుత్వం విధించవచ్చు.

హిందీలో ఉత్తీర్ణులైనవారికి ప్రమాణ పత్రాలు

విశాఖపట్టణమండలి ఆధ్వర్యాన పంపకం

విశాఖపట్నం, ఫిబ్రవరి 1 :— విశాఖపట్టణ హిందీ ప్రచారక మండలి వార్షిక సమావేశం 27వ తేదీని జరిగింది. శ్రీ ఎ. సి. వి. రాఘవాచార్యులు సభకు అధ్యక్షత వహించారు. కార్యదర్శి శ్రీ వేముగంటి అనంతరావు ఆంధ్రప్రదేశ్ హిందీ ప్రచారక మండలి కార్యకలాపాలను గురించి చెప్పారు. ప్రస్తుతం పాఠశాలలలో హిందీ పండితులు ఎదుర్కొంటున్న వివిధసమస్యలనుగూర్చి ప్రసంగించారు. ఎందరో హిందీ ప్రచారకులు సభలో పాల్గొన్నారు. శ్రీ టి. సుందరరావు, శ్రీ సి. నరసింహమూర్తి, హిందీ ప్రచారకుల కర్తవ్యం గురించి చెప్పారు. హిందీ ప్రేమీ మండలి ఆధ్వర్యమున ఇరువదియవ యోగ్యతా పత్ర వితరణోత్సవము జరిగింది. ప్రేమీ మండలి అధ్యక్షులు శ్రీ సి. [illegible] కూడా సభలో పాల్గొన్నారు. శ్రీమతి బిజిలీ రావూరి విద్యార్థులకు ప్రమాణపత్రాలు, బహుమతులు పంచిపెట్టారు. కార్యదర్శి శ్రీ వేముగంటి అనంతరావు వార్షిక నివేదిక చదివారు. ప్రేమీమండలి కార్యదర్శి శ్రీ వి. వి. ఆర్. యస్. నారాయణ ప్రసంగించారు.

విశాఖపట్టణ హిందీ ప్రేమీమండలి సర్వసభ్య సమావేశం జరిగింది. నూతన సంవత్సరానికి శ్రీ సి. సూర్యప్రకాశం అధ్యక్షులుగాను, శ్రీ ఎ. వి. రామాచార్యులు ఉపాధ్యక్షులుగాను, శ్రీ వి. వి. ఆర్. ఎస్. నారాయణ, శ్రీ వేముగంటి అనంతరావు కార్యదర్శులుగాను, మరి పదిమంది కార్యవర్గ సభ్యులు ఎన్నుకోబడ్డారు.



గత బుధవారం న్యూఢిల్లీ విచ్చేసిన పశ్చిమ రాజ్యాల సంయుక్త వైమానిక ప్రతినిధివర్గం (కుడినుంచి ఎడమకు) బ్రిగేడియర్ జనరల్ జేమ్సు వి. టిప్టన్ (అమెరికా), ఎయిర్ కమొడోర్ సి. జె. మౌంట్ (బ్రిటన్), గ్రూప్ కెప్టెన్ జి. డి. ముర్రే (కెనడా) వారికి పాలం విమానాశ్రయంలో స్వాగతం చెప్పిన భారత ఎయిర్ కమొడోర్ శ్రీహరి.

వివిధ రాష్ట్రాలలో ఆర్థిక సంపద పెంచడానికి యోచన

ఫిబ్రవరి 5న రాష్ట్ర మంత్రులతో శ్రీ మురార్జీ చర్చలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1.—1963—64 ఆర్థిక సంవత్సరంలో వివిధ రాష్ట్రాలలో ఆర్థిక సంపదను పెంచే విషయమై తగిన మార్గాలు అన్వేషించడానికిగాను ఇక్కడ ఫిబ్రవరి 5వతేదీన వివిధ రాష్ట్రాల ఆర్థిక మంత్రులకు, కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ మురార్జీ దేశాయ్‌ల మధ్య జరిగే ఇష్టాగోష్ఠి సమావేశంలో ఏర్పాట్లు జరుగనున్నవని తెలుస్తున్నది.

జనవరి 18వ తేదీన జాతీయ అభివృద్ధి మండలి స్థాయీ సంఘం ఇక్కడ సమావేశమైన సందర్భంలో శ్రీ మురార్జీ దేశాయ్, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులను కలుసుకుని వచ్చే ఆర్థిక సంవత్సరంలో వివిధ రాష్ట్రాలలో వీలయినంత అధికంగా ఆర్థిక సంపదను సమీకరించవలసిన ఆవశ్యకతను గురించి తెలియజేశారు.

ఇందుకుగాను రాష్ట్రాలు గైకొనవలసిన నిర్దిష్ట చర్యలనుగురించి ఫిబ్రవరి 5న జరుగబోయేసమావేశంలో శ్రీ మురార్జీ వివిధరాష్ట్రాల ఆర్థిక మంత్రులతో చర్చించగలరని తెలుస్తున్నది. ఈ చర్చలలో 'అమ్మకం పన్ను' చాలా ప్రధానమైనదని, అది 'కామధేనువు' లాంటిది కనుక రాష్ట్రాలలో ధనాదాయాన్ని ఇనుమడింపజేయడానికి అది ఎంతైనా తోడ్పడగలదని భావిస్తున్నారు.

అణ్వస్త్ర పరీక్షల నిషేధ సమస్యపై న్యూయార్క్ చర్చలు

రష్యా సూచనపై వాయిదా

ఐక్యరాజ్యసమితి, ఫిబ్రవరి 1:— సోవియట్ యూనియన్ సూచన అనుసరించి ప్రస్తుతం న్యూయార్క్‌లో అణ్వస్త్ర పరీక్షల నిషేధంపై జరుగుతున్న సంప్రతింపులను వాయిదా వేసినట్లు అమెరికన్ ప్రతినిధి విలియమ్ పోస్టర్ ప్రకటించారు. జనవరి 14 నుండి న్యూయార్క్, వాషింగ్టన్ నగరాలలో అణ్వస్త్ర పరీక్షలనిషేధంపై అమెరికా, రష్యా, బ్రిటన్‌ల మధ్య సంప్రతింపులు జరుగుతూ వున్నాయి.

ఫిబ్రవరి 12వ తేదీన జెనీవాలో 18రాజ్యాల సమావేశం ప్రారంభం కానున్నందున సంప్రతింపులను వాయిదా వేయాలని రష్యా సూచించింది.

1962 అమెరికా బడ్జెట్‌లో లోటు

200 కోట్ల డాలర్లని వెల్లడి

వాషింగ్టన్, ఫిబ్రవరి 1.— 1962 లో అమెరికా బడ్జెట్‌లో 200కోట్ల డాలర్లమేరకు లోటు వుండగలదని, 1961 తో పోల్చినప్పుడు మాత్రం ఇది తక్కువని అమెరికా ఆర్థికమంత్రి డగ్లస్ డిల్లన్ ప్రకటించారు.

1962 లో అమెరికా బంగారం నిల్వలు 890000000 డాలర్ల పరిమితిని అందుకొన్నాయి. 1961 లో బంగారం నిల్వలు 857000000 డాలర్లు.

జనవరి నుండి తిరిగి అమెరికానుండి విదేశాలకు బంగారం రవాణా పెరిగిందని అన్నారు. ఎగుమతులను పెంచి, ఆర్థిక విస్తరణ కార్యక్రమాన్ని అమలు జరపడానికి అమెరికా ధరలు స్థిరీకరణను సాధించాలని డగ్లస్ డిల్లన్ సూచించారు.

అమెరికా కాంగ్రెస్ ఉభయ ఆర్థిక వ్యవహారాల సంఘం సమావేశంలో ప్రసంగిస్తూ ఆర్థిక స్థైర్యం ఉన్న సహాయ బాధ్యతలను అమెరికాతోపాటు పారిశ్రామికంగా అభివృద్ధి అయిన ఇతర దేశాలు కూడా భరించాలని డిల్లన్ సూచించారు.

సమష్టి మార్కెట్‌కు అమెరికా వ్యవసాయ వస్తువుల ఎగుమతులు

సుంకాల విషయంలో న్యాయం కలుగునట్లు చూడగలమని ప్రెసిడెంట్ కెన్నెడీ ప్రకటన

వాషింగ్టన్, ఫిబ్రవరి 1:—

యూరప్ సమష్టి మార్కెట్ దేశాలకు అమెరికా నుండి ఎగుమతి అయ్యే వ్యవసాయ వస్తువులపై సుంకాల విధింపు విషయంలో న్యాయం కలుగునట్లు అమెరికా ప్రయత్నించగలదని ప్రెసిడెంట్ కెన్నెడీ ప్రకటించారు.

కాంగ్రెస్ కు పంపిన ప్రత్యేక సందేశంలో 1963 లో అనుసరించే వ్యవసాయ విధానం గురించి కెన్నెడీ వివరించారు. నూతనంగా అమలులోకి వచ్చిన వాణిజ్య విస్తరణ చట్టం క్రింద సమష్టి మార్కెట్ దేశాలతో సంప్రతింపులు ప్రారంభించడానికి ప్రథమ చర్యగా న్యాయమైన ఒడంబడిక కుదుర్చుకోవలసిన ఆవశ్యకతగురించి అమెరికా ఇతరదేశాలకు నచ్చజెప్పిందని అన్నారు.

గత సంవత్సరం ఇతర దేశాలకు 510 కోట్ల డాలర్ల విలువగల వ్యవసాయ వస్తువులు అమెరికా ఎగుమతి చేసింది. అమెరికా ఎగుమతి దిగుమతుల వ్యత్యాసాన్ని తగ్గించడానికి వ్యవసాయ వస్తువుల ఎగుమతులు బాగా ఉపయోగపడ్డాయి.

యూరప్ సమష్టిమార్కెట్ దేశాలకు వ్యవసాయ వస్తువుల ఎగుమతి విషయంలో ప్రత్యేక సమస్యలు వున్నవని, అమెరికా తన ఎగుమతుల రక్షణకు అవసరమైన చర్యలను అన్నిటిని తీసికోగలదని కెన్నెడీ తన సందేశంలో సూచించారు. శాంతిసాధనకు ఆహారపదార్థాలను సరఫరాచేసే కార్యక్రమం అమెరికా విదేశాంగవిధానంలో రానురాను ప్రాధాన్యం వహిస్తున్నదని ప్రెసిడెంట్ కెన్నెడీ పేర్కొన్నారు.

యూరప్ సమష్టి మార్కెట్ దేశాలతో ఎగుమతి దిగుమతులపై సుంకాలను తగ్గించుకొనే ఏర్పాట్లను అమెరికా చేసుకోగలదని పారిస్‌లో ప్రెసిడెంట్ కెన్నెడీ ప్రతినిధి క్రిస్టియన్ హెర్టర్ ప్రకటించారు.

విడివిడిగా ఏవో కొన్ని వస్తువులపై సుంకాలు తగ్గించుకొనే ఏర్పాట్లకంటె స్థూలంగా పారిశ్రామిక, వ్యావసాయిక వస్తువులకు వర్తించే ఒడంబడిక కుదుర్చుకోవడం మంచిదని హెర్టర్ అన్నారు.

టారిఫ్ రేట్లను తగ్గించే అవకాశాలు గురించి యూరప్ దేశాలతో సంప్రతింపులు జరిపే నిమిత్తం హెర్టర్‌ను కెన్నెడీ నియమించారు.

సమష్టిమార్కెట్ దేశాలమధ్య సహకారం

ఇప్పుడే సాధ్యం కాదని వివరణ

హేగ్, ఫిబ్రవరి 1:— సమష్టిమార్కెట్‌లో బ్రిటన్ చేరడానికి వీలయిన నూతన పరిస్థితి ఏర్పడేవరకు సమష్టి మార్కెట్ రాజ్యాల మధ్య రాజకీయ సహకారం సాధ్యం కాదని నెదర్లాండు విదేశాంగమంత్రి జోసెఫ్ లన్స్ ప్రకటించారు. ఫ్రాన్సుకాక ఇతర సమష్టి మార్కెట్ రాజ్యాలు బ్రిటన్ పక్షపత్యంపై ఏకాభిప్రాయానికి రావడానికి ఇకముందు వారాలలో ప్రయత్నించగలవని ఆయన అన్నారు.

ఫ్రాన్సు ఉపయుక్తంగా వున్నా బ్రిటన్ ప్రవేశానికి సరియైన పరిష్కార మార్గం రూపొందించి వుండేవారమని నెదర్లాండు విదేశాంగ మంత్రి అన్నారు.

సమష్టి మార్కెట్‌లో బ్రిటన్ ప్రవేశంపై తుది నిర్ణయం జరిగినమాట నిజంకాదని సమష్టి మార్కెట్ కమిషన్ అధ్యక్షుడు వాల్టర్ హాల్‌స్టీన్ ప్రకటించారు. బ్రస్సెల్స్‌లో విలేఖరుల గోష్ఠిలో ప్రసంగిస్తూ బ్రిటన్, సమష్టి మార్కెట్ దేశాల మధ్య సంప్రతింపులు మరికొంత కాలం ఎట్టకేలకు జరుగవలసి ఉన్నదని అన్నారు.

కామన్వెల్తు దేశాలతో బ్రిటన్ వర్తకం

మాక్మిలన్ వివరణ

లండన్, ఫిబ్రవరి 1.— సమష్టిమార్కెట్ దేశాలతో వ్యాపారం బదులు కామన్వెల్తు దేశాలతో వ్యాపారాన్ని ప్రత్యామ్నాయంగా బ్రిటన్ భావించరాదని ప్రధాని మాక్మిలన్ నిన్న స్పష్టం చేశారు.

బ్రిటన్ అనుసరించే ఆర్థిక విధానంలో కామన్వెల్తు దేశాలతో వ్యాపారం ముఖ్యమైనదేనని మాక్మిలన్ అన్నారు.

కామన్స్‌సభలో ఒక లేబర్ సభ్యుడు అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ కామన్వెల్తు దేశాలతో ఎప్పటికప్పుడు సంప్రతింపులు జరుపుతూనే వుండగలమని మాక్మిలన్ అన్నారు.

విజయవాడలో శ్రీ డి. సంజీవయ్య కార్యక్రమం

విజయవాడ, ఫిబ్రవరి 1:— కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ దామోదరం సంజీవయ్య తమ గుంటూరు, కృష్ణాజిల్లా పర్యటన సందర్భంగా ఈ నెల 3వ తేదీ ఆదివారంనాడు ఉదయం 7 గంటలకు హైదరాబాద్‌నుండి పూరీ ప్యాసింజరులో ఇక్కడకు వస్తున్నారు. కావున కాంగ్రెసు కార్యకర్తలు, పౌరులు రైల్వేస్టేషనుకు విచ్చేసి శ్రీ సంజీవయ్య గారికి ఘనమైన స్వాగతం ఇవ్వాలని కోరుతూ పట్టణకాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ మరుపిళ్ళ చిట్టి ఒక ప్రకటన చేశారు.

శ్రీ సంజీవయ్య ఉదయం 8గంటలకు ప్రభుత్వ అతిథిగృహానికి వస్తారు. అక్కడనుంచి 9 గంటలకు బయలుదేరి గుంటూరు వెడతారు. ఆయన తిరిగి సోమవారంనాడు ఉదయం 8 గంటలకు కారులో బయలుదేరి విజయవాడ వచ్చి బందరు వెడతారు.

పొన్నూరులో శ్రీ డి. సంజీవయ్య కార్యక్రమం

నిడుబ్రోలు, ఫిబ్రవరి 1 :— జిల్లా పర్యటనార్థం వస్తున్న అఖిల భారత కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ డి. సంజీవయ్య, 3వ తేదీ ఉదయం యిక్కడ ఎవరో ప్రసంగిస్తారు. ఈ సభ స్థానిక శ్రీనివాస ఆరుబైటు థియేటరులో జరుగుతుంది.

అనాడే కేంద్ర రక్షణ వస్తూత్పత్తిశాఖ ఉపమంత్రి శ్రీ కె. రఘురామయ్య కూడా అక్కడకు మద్రాసునుంచి రానున్నారు.

సభానంతరం నాయకులు [illegible] వెడతారు.

గుంటూరు [illegible] పాతెం వెళ్ళి, అక్కడ శ్రీ [illegible] వెంకట్రాజుగారి [illegible] శ్రీ డి. సంజీవయ్య చూస్తారు.

నాయకుల ప్రయాణం నిమిత్తం [illegible] కాంగ్రెసు కమిటీ [illegible] చేస్తున్నది. (మ. వి.)

పూనా, ఫిబ్రవరి 1— కంబోడియా (దేశాధినేత) ప్రిన్స్ నరోదమ్ సిహనౌక్ నేటి ఉదయం ఇక్కడకు వచ్చారు. పూనా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రభృతులు స్వాగతం చెప్పారు.

రక్షణ పరికరాల ఉత్పత్తిలో ప్రైవేటు సంస్థల సహకారం

పొందటానికి తాము ప్రయత్నించగలమని మద్రాసు సభలో మంత్రి శ్రీ రఘురామయ్య ప్రకటన

మద్రాసు, ఫిబ్రవరి 1: - రక్షణ పరికరాల ఉత్పత్తిని అధికం చేయడానికి అవసరమైన సహాయాన్ని ప్రైవేటు రంగంనుంచి పొందటానికి పలు మంత్రిత్వశాఖలు, ఆర్థిక రక్షణ సమన్వయ శాఖల మంత్రిత్వ సహకారంతో ప్రయత్నించగలదని కేంద్ర ప్రభుత్వంలోని రక్షణ ఉత్పత్తి శాఖ మంత్రి శ్రీ కొత్త రఘురామయ్య నేడిక్కడ వ్యాపారస్తులకు చెప్పారు.

శ్రీ రఘురామయ్య హిందుస్థాన్ వాణిజ్య మండలి సమావేశంలో ఆ మండలి ఉపాధ్యక్షుని ప్రసంగానికి సమాధానం చెప్తూ రక్షణ అవసరాలు చాలా ఎక్కువగా వున్నాయనీ అవి కేవలం ప్రభుత్వ రంగం ఏమాత్రమే తీర్చలేదనీ, తన శాఖకు కావలసిన పరికరాలను ఉత్పత్తి చేయగల యంత్రాలు వున్న ప్రైవేటు సంస్థ ఏదైనా ముందుకు వస్తే ఎలాంటి అభ్యంతరం లేకుండా ఆ సహకారాన్ని తీసుకోగలమని ఆయన అన్నారు.

కాకతీయ మెడికల్ కాలేజీ ప్రగతి

వైస్ ఛాన్సలర్ డాక్టర్ డి. ఎస్. రెడ్డి ధన్యవాదాలు

వరంగల్, ఫిబ్రవరి 1 — స్థానిక కాకతీయ మెడికల్ కళాశాల వార్షికోత్సవాలు జరిగాయి. ఉస్మానియా యూనివర్శిటీ వైస్‌ఛాన్సలర్ డాక్టర్ డి. ఎస్. రెడ్డి ప్రారంభోత్సవం చేశారు. పరీక్షా ఫలితాలలో 95 శాతం సాధించినందుకు కాలేజీ అధికారులను ఆయన అభినందించారు.

ఉస్మానియా యూనివర్శిటీలోవున్న మూడు మెడికల్ కళాశాలలోను ఏనాటమీ పరీక్షలో అగ్రస్థానం పొందిన శ్రీ రాజగోపాల్ ప్రసాద్‌కు ఆయన స్వర్ణపతకం బహూకరించారు.

సభకు మహాత్మాగాంధీ మెమోరియల్ ఆస్పత్రి సూపరింటెండెంటు డాక్టరు ధర్మారావు అధ్యక్షత వహించారు.

ప్రిన్సిపాల్ డాక్టరు టి. లక్ష్మీనారాయణ నివేదిక చదివారు. డాక్టరు టాండన్ వందన సమర్పణ చేశారు. (ఎ. వి.)

నెల్లూరులో వికలాంగులకు ఆహారపదార్థాలు

గాంధీమిషన్ ఆధ్వర్యాన పంపకం

నెల్లూరు, ఫిబ్రవరి 1 :— స్థానిక రంగనాయకులపేటలో [illegible] తేదీని గాంధీమిషన్ [illegible] శాఖ [illegible] గుడ్డి [illegible] తెలుపుతూ [illegible] ఇచ్చారు. [illegible] వికలాంగులకు [illegible] ఈ కార్యక్రమ [illegible] సందర్భమున [illegible] అతిథులుగా [illegible] కార్యక్రమం [illegible] సి. దొరస్వామి అధ్యక్షులను జరుపబడెను.

కుష్ఠురోగులకు ఔషధదానం

స్థానిక కుష్ఠు నివారణసంఘం యాజమాన్యాన ఈ కార్యాలయం ప్రధాన భవనం లోను, గత 30వ తేదీ కుష్ఠు ప్రేమకాలనీ ప్రదేశంలోను, కుష్ఠురోగులకు పేదలకు ఆహారపదార్థాలు, మందులు పంచిపెట్టబడినవి. శ్రీమతి వెంకటలక్ష్మమ్మ (సేవాసంఘ కార్యదర్శిని) గాంధీవర్ధంతి సందర్భంగా [illegible] శ్రీ [illegible] (కార్యదర్శి, కుష్ఠు నివారణసంఘం) [illegible] ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

జాతీయత ఉట్టిపడే రచనలు అవసరం

శ్రీ తారాశంకర్ బెనర్జీ ఉద్ఘాటన

అలహాబాద్, జనవరి 31 :— రెండు రోజులనుంచి జరుగుతున్న అఖిల భారత రచయితల మహాసభ నిన్నటితో సమాప్తమయింది. సభకు అధ్యక్షత వహించిన శ్రీ జైనేంద్రకుమార్, రచయితలు సర్వసామాన్యకోటికి చెందిన కావ్యాలను రచించాలన్నారు. సుప్రసిద్ధ బెంగాలీ రచయిత శ్రీ తారాశంకర్ బెనర్జీ, రచయితలు జాతీయభావాలుగల రచనలు రచించాలన్నారు.

బహామాస్ ఒడంబడికకు కామన్స్‌సభ ఆమోదం

లండన్, ఫిబ్రవరి 1:— అమెరికానుంచి పొలారిస్ రాకెట్ల సరఫరాకు అంగీకరిస్తూ బహామాస్‌లో కెన్నెడీతో మాక్మిలన్ కుదుర్చుకొన్న ఒడంబడికను కామన్స్‌సభ ఆమోదించింది. ఈ ఒడంబడిక ననుసరించి పొలారిస్ రాకెట్లను బ్రిటన్ తన సబ్‌మెరీన్లకు అమర్చుకోగలదు.

లేబర్‌పార్టీ ప్రతినిధులు అందరు ఒడంబడికను వ్యతిరేకించారు.

కడప జిల్లా గజెట్

ఎక్స్ట్రార్డినరీ మునిసిపల్ షీటు జనవరి 1963

కడప మునిసిపాలిటీ

నోటిఫికేషన్

సవరణ కాబడిన 1920వ సంవత్సరపు ఆంధ్రప్రదేశ్ జిల్లా మునిసిపాలిటీల ఆక్టులోని సెక్షన్ 78 లోని సబ్ సెక్షన్ (3) క్రింద 1—4—'63 తేదీ నుండి మునిసిపల్ సరిహద్దులలో యుండు కట్టడములు, మరియు కట్టడములచే ఆక్రమించబడిన లేక చేరికగా యుండు బిడువు జాగాలపై విధింపబడు దీపముల పన్నును ఈ క్రింద అనుబంధములో వివరీకరింపబడిన మేరకు అమలులో యున్న యితర పన్నులు మరియు సర్‌చార్జీలలోను ఏలాటి మార్పు చేయక, ఎక్కువ చేయుటకు కడప మునిసిపల్ కౌన్సిలు వారు నెంబరు 429 తేది 11—1—'63 గల తీర్మానంలో తీర్మానించియున్నారు. సదరు తీర్మానముపై ఆక్షేపణలున్నయెడల మునిసిపల్ ఆఫీసు నోటీసు బోర్డుపై ఈ నోటిఫికేషన్ ప్రచురించిన 45 దినములలోగా సదరు ఆక్షేపణలు మునిసిపల్ ఆఫీసుకు చేరినచో వాటిని విచారింతురు. కాలపరిమితి మీరి వచ్చిన ఆక్షేపణలు విచారించబడవు.

అనుబంధము

ఆస్తిపన్ను యొక్క తరగతి	మున్సిపల్ సరిహద్దులలో యుండు అన్ని కట్టడములు మరియు కట్టడములచే ఆక్రమించబడిన లేక చేరికగా యుండు బిడువు జాగాలపైన అర్ధసంవత్సరమునకు విధింపబడు ప్రస్తుతపు పన్ను రేట్లు	11—1—'63 తేదీ గల నెంబరు 429 గల కౌన్సిలు తీర్మానంలో తీర్మానించబడిన మేరకు మున్సిపల్ సరిహద్దులలో యుండు అన్ని కట్టడములు మరియు కట్టడములచే ఆక్రమించబడిన లేక చేరికగాయుండు బిడువుజాగాలపైన 1—4—63 తేదీ నుండి విధింపబడు పన్నురేట్లు అర్ధసంవత్సరమునకు
1. సాధారణ పనులకు గాను ఆస్తిపన్ను	సంవత్సరమువారి విలువలో 4—3/8 శాతం	సంవత్సరమువారి విలువలో 4—3/8 శాతం
2. నీటిసరఫరా మరియు మురికి కాలువల పన్ను	—డిటో— 5—3/8 శాతం	—డిటో— 5—3/8 శాతం
3. పాకీపన్ను	—డిటో— 1—¾ శాతం	—డిటో— 1—¾ శాతం
4. దీపముల పన్ను	—డిటో— 1 శాతం	—డిటో— 1—¾ శాతం

మున్సిపలు ఆఫీసు, కడప, 22—1—1963

కె. శామ్యూల్, బి. ఏ., బి. ఎల్., మున్సిపలు కమిషనరు

సంగ్రహ ప్రకటనలు

పుస్తకములు

1. ఆయుర్వేద ఇంజక్షన్ చికిత్స రు 3/-
2. ఆపరేషను వైద్యము రు 3/-
3. ప్రసవ వైద్యము రు 3/-

యం. లక్ష్మమ్మ, రేణిగుంట, చిత్తూరుజిల్లా.

ఇంగ్లీషు పుస్తకములు

300 Model Letter Writers & Business Correspondance Rs 2.50 A Dictionary of Idioms & Phrases Rs. 1.50 పోస్టేజి అదనము A. S Money & Co, (P), 24, Veerasami Pillai St, Madras-1.

కావలెను

ఎల్. ఎం. ఇ. అర్హతలతో ఒక మెయింటెనెన్సు సూపర్‌వైజరు కావలెను. మెషినరీ ఎరెక్షన్, మెయింటెనెన్సు స్వయంగా నిర్వహింపగలిగే అనుభవం పొంది వుండవలెను.

ఇంకను మంచి నేర్పరియైన ఫిట్టరు కావలెను. మెకానికల్ ఫిట్టింగులో కనీసం 12సం.ల అనుభవమున్ను, వర్కుషాపు అనుభవమున్ను కలిగి వుండవలెను. అర్హతలు, అనుభవము, కావలసిన కనీస జీతము తెలుపుతూ 15—2—63 లోగా దిగువ అడ్రెసుకు దరఖాస్తులు పంపుకొనవలెను.

బాక్సు నం. 1903, కేరాఫ్ ఆంధ్రప్రభ, విజయవాడ.

పుస్తకములు

FIVE PANDITS NOTES

7 వ ఫారం తెలుగు టెస్టుపేపర్లు 1—50.

7 వ ఫారం సముద్రశ్రీ నోట్సు 0—60

7 వ ఫారం హిందీ నోట్సు 1—25

5 రూ. మించిన ఆర్డర్లకు సొమ్ము ఎం. ఓ. చేసినచో పోస్టేజి మేమే భరించి పంపగలము.

బి. వి. అండ్ కో, రాజమండ్రి—2.

నోటీసు

శేలం డి. ము. కోర్టులో

ఒ. ఎస్. నం. 1122 ఆఫ్ 1962.

వాది : వి. వి. పి. వెంకటదాస్‌చెట్టి, ధనకోటి చెట్టి, రిజిస్టర్డు పరం తరఫున పార్టనరు వి. వి. పి. వెంకటదాస్‌చెట్టి.

ప్రతివాదులు. 1. బాబు స్టోర్సు తరఫున ప్రొప్రయిటరు, సుంకు సుబ్బారాయుడు శెట్టి 2. సుంకు సత్య సుబ్రహ్మణ్య శెట్టి, 3. ఎస్. నారాయణశెట్టి, 4. ఎస్ రామచంద్రయ్యశెట్టి, 5. ఎస్. నాగభూషణం.

లావాదేవీల బాపతు బాకీ రు 2,429—74 ప.పై. రాబట్టుకొనే నిమిత్తం వాది తెచ్చిన పై దావా సీరు హాజరయిందుకు 6—2—63 తేదీకి వాయిదా వేయబడింది. ఆరోజు సీరు కోర్టులో హాజరుకానిచో సీసరోక్షమున దావా డిక్రీ యివ్వబడును.

(సం) ఎస్. రామనాథన్, వాదితరపు అడ్వకేట్, శేలం, 25—1—63.

టెండరు నోటీసులు

సిరివెళ్ల సకలార్థ సహకార పరపతి సంఘము (పి) నెం. 251 రు. సిరివెళ్ల (పోస్టు) ఆళ్లగడ్డ తాలూకా, కర్నూలు జిల్లా.

పై సంఘమునకు గాను సిరివెళ్ల గ్రామంలో సర్వే నెం 543 రు గల భూమిలో రూ. 1,0500—ల విలువ (ఎస్టిమేటు) గల గిడ్డంగి నిర్మాణమునకుగాను అనుమతి పొందబడిన (రిజిష్టర్డు) కంట్రాక్టర్ల నుండి సీలు వేసిన టెండర్లు కోరబడుచున్నవి. సీల్డు టెండర్లు 9—2—1963 వ తేదీన ఉదయం 10—00 గం. వరకు గాని, అంతకుముందు గాని సంఘము ప్రెసిడెంటుగారికి పంపవలయును.

టెండర్లు అదే దినము ఉదయం 10—30 గంటలకు ప్రెసిడెంటుగారిచే సంఘము కార్యాలయంలో అప్పుడు హాజరయిన టెండరర్ల సమక్షమున తెరువబడును. చెల్లించవలసిన ఎర్నెస్టు డిపాజిట్టు రు. 262.50 లు.

ప్రెసిడెంటు, సిరివెళ్ల సకలార్థ సహకార పరపతిసంఘం, సిరివెళ్ల, 26—1—1963

పాలకొండ పంచాయతీ, శ్రీకాకుళం జి.

పాలకొండ పంచాయితీలోని ఈ దిగువ సిత్తులో రుసుములు వసూలు చేసుకొనే హక్కులు తే 11—2—1963 దీన సా. 2—30 గంటలకుండి పాలకొండ పంచాయితీ ఆఫీసువద్ద పంచాయితీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు గారిచే బహిరంగవేలం వేయబడును. షరతులు, రుసుములు రేట్లు, పంచాయితీ ఆఫీసువద్ద పొందగలరు.

1. రోజువారి సంతయు వారపు మార్కెట్టు. ధరావత్తు రూ. 300—
2. కార్టుస్టాండు. ధరావత్తు రూ. 50—
3. బస్సుస్టాండు. ధరావత్తు రూ. 200—
4. కమేలా. ధరావత్తు రూ. 200—

(సం) వి. [illegible] రాజు, కార్యనిర్వాహకోద్యోగి, పాలకొండ.

ఆంధ్ర యూనివర్శిటీ, వాల్తేరు.

వాల్తేరులోని ఆంధ్ర యూనివర్శిటీ హాస్టలుకు ఈ దిగువ వ్రాసిన సామానులు 1.3.63 నుండి 31.8.63 వరకు సరఫరా చేయుటకు సీలువేసిన టెండర్లు కావలయును. సదరు టెండర్లు తే 15—2—63 దీ మధ్యాహ్నము 4 గంటల లోనా దాఖలు చేయవలెను. వివరములు హాస్టలు ఆఫీసునుండి తెలుసుకొనవచ్చును.

1. [illegible], 2 పాలు, 3. నేయి, 4. బియ్యము, 5. విస్తరాకులు, 6. పప్పులు, మిర్చి, చింతపండు, పోపు సామానులు ఎట్సెట్రా. 7. మాంసము, కోడి, చేపలు, కోడిగ్రుడ్లు, 8. దేశవాళీ కూరగాయలు, 9. ఇంగ్లీషు కూరగాయలు, 10. [illegible], 11. పండ్లు.

వార్డెను.

ఎగుమతి పొగాకు

(2 వ పేజీ తరువాయి)

ధించిన సమాచారం సేకరించేందుకు నిర్మాణ యుతమైన సమగ్ర సాధన సంపత్తి మనకులేదు. విదేశాలలో అప్పటప్పటా మన ప్రభుత్వం నెలకొల్పిన మామూలు సమాచార శాఖ లున్నవే గాని పాటి కృషితో సాంకేతిక నైపుణ్యం లేదు. అందు చేత విదేశీ కొనుగోలు దార్లు మన పొగాకును ఎంత కొనవలసి వస్తుందో ఏయే ధరలు మనం అడుగ వీలుంటుందో ముందుగా అంచనాలు వేసుకొనే స్థితి మనకు లేదు. అలాగే మన పంట ఎంత, గ్రేడువారీ దిగుబడి యెంత, ఉత్పత్తి ఖర్చులు, వ్యాపారఖర్చులు ఎంతెంత— మొదలైన వాటిని గురించిగూడా సమగ్ర సమాచారం సేకరించే సాంకేతిక నిపుణత్వమూ, సాధన సంపత్తి లేదు. ఈ కారణంవల్లగూనా అంతర్జాతీయ మార్కెటుస్థాయి ననుసరించి మన పొగాకుకు యేధరలు రాబట్టుకోగలమో శాస్త్రీయమైన అంచనా లేకుండా పోతున్నది.

అయితే పై రెండు విషయాలూ సహకారవ్యాపారాలే. స్వేచ్ఛావ్యాపార సూత్రాలకు కట్టుబడియున్న మన ఆర్థికవ్యవస్థలో వ్యాపారస్తులు తమంతట తాముపోటీలుపడి అమ్మకం ధరలను తగ్గిస్తే, అది దేశానికి అరిష్టమేయైనా, చట్ట రీత్యానూ వ్యక్తిపరమైన నైతిక ధర్మం రీత్యానూ అట్టి చర్య సమర్థనీయమే యవుతున్నది. గనుక పొగాకుకు సరసమైన సరేటును సాధించటానికి నాందిగా ప్రభుత్వం గ్రేడువారీ కనీస రేట్లను నిర్ణయించి, మార్కెటు అట్టి కనీస స్థాయి దాటి క్రిందకు పడిపోకుండా రక్షణ కల్పించటం అవసరం. స్వేచ్ఛామార్కెట్ ఆర్థికవ్యవస్థలో గుత్త వ్యాపారసంస్థలు తమ గుత్త ప్రాబల్యాన్ని ఉపయోగించి మార్కెటును తారుమారు చేయకుండానూ, వ్యాపారస్తులకు, రైతులకు కొంత రక్షణ కల్పించటానికిగాను కొన్ని సందర్భాల్లో అమ్మకం, కొనుగోలు రేట్లకు సందర్భాన్నిబట్టి కనీస గరిష్ఠ రేట్లను అత్యవసరంగానూ అనివార్యంగానూ ప్రభుత్వమే నిర్ణయించి అమలు జరుపవలసి యుంటుంది.

గతంలో, డిమాండు తక్కువగా యుండి అమ్మకం గాక మిగిలిపోయిన దుస్థితిలో మన పొగాకు చౌకగా అమ్మ వలసి వచ్చిందంటే కొంత అర్థముంది. కాని డిమాండు పెరుగుతూన్న నేటి స్థితిలో సరసమైనధరలు రాబట్టుకోగలిగే అవకాశాలు చాలా వున్నాయి. అంతే కాదు పెటోటా రైతులకు ఉత్పత్తి ఖర్చులు (కవున్న), ఎరువులు, వారు, బొగ్గు, కూలి వగైరా), ఎగుమతి దారుకు వ్యాపార ఖర్చులు((గ్రేడింగు తోలకం, పన్నులు, లైసెన్సులు, మురాకూలి) ఎక్కువవుతున్న ఈ పరిస్థితుల్లో లాభాల సంగతి అటుంచి, కనీస గిట్టుబాటుతో బయట పడాలన్నా 1962 కంటే రేట్లు పెరగవలసిన అవసరం ఎంతైనావుంది. కాబట్టి రేట్లు పెరిగేలా చూడగలిగిన అవకాశాలూ, పెరిగేలా చూడవలసిన అవసరం రెండు కలసివచ్చిన తరుణం యిది.

ప్రస్తుత పరిణామాల దృష్ట్యా ప్రభుత్వమే పొగాకుకుకనీస ధరలునిర్ణయించి అమలుజెట్టటం యొక్కటే పటిష్ఠమైనమార్గం. కనీస ధరలు నిర్ణయించడంలో అనేక సాధక బాధకాలుంటాయనేది అందరికీ తెలిసిందే. అందుచేత, రైతు, వ్యాపార, ప్రభుత్వ ప్రతినిధులు ముగ్గురూకలసి పంటదిగుబడి, పంట నాణ్యము, ఉత్పత్తి ఖర్చులు విదేశాల డిమాండు మొదలైన విషయములన్నిటిని ఆలోచించి, సమన్వయ పరచి వివిధ గ్రేడ్లకు కనీస దరలు నిర్ణయించవలసి యుంటుంది. యిది ఎంత ఉపయోగకరమైనవిధానమో అంత క్లిష్టమైన సమస్యగాగూడా. ఒక్కొక్కసారి కనీస ధరలు నిర్ణయించాక, విదేశీవ్యాపారస్తులకు ఆ ధరలు గిట్టుబాటుగాక, వారు కొనకపోతే మనం ఏమి చేయాలి? ఇది ఒక ప్రబలమైన విషయం. సరుకులు నిలిచిపోయి మార్కెటు స్తంభించి ఆర్థిక దిగ్బంధన జరుగుతుంది. దీన్ని రైతుస్థాయిలో రైతు, వ్యాపారస్థాయిలో వర్తకుడు తట్టుకోగలగాలి. ధర తక్కువైనా ఏదోవిధంగా సరుకు విడుదలవుతుంటేనే బావుంటుంది అనే పరితాపం కలుగుతుంది.

ఇట్టి క్లిష్ట సమయాల్లోనే గుత్త వ్యాపార సంస్థలు (ముఖ్యంగా సిగరెట్ పరిశ్రమదారులు) మార్కెట్‌లోని ఒత్తిడిని అవకాశంగా తీసుకొని అసలు కనీస ధరల స్కీముకే ముప్పు వచ్చేలా చేయవచ్చు. కొన్ని సందర్భాలలో తమ అవసర కొను గోలును గూడా తాత్కాలికంగా ఆపుకొని మార్కెట్లో అమ్మకాలు జరుగకుండా అష్ట దిగ్బంధన చేయవచ్చు. దానితో "కనీసధరల నిర్ణయంవల్లనే యీ చిక్కు వచ్చిందనేభావం ప్రబలు తుంది. అప్పుడు, ఏసదుద్దేశంతో యీ కనీస ధరలు నిర్ణయించబడినాయో ఆ పుద్దేశానికేవిఘాత మేర్పడుతుంది. కనీస ధరలు అవసరం లేదనే జనవాక్యంగా రూపొంది వాటిని రద్దు పరచే దశకు ప్రభుత్వంపై వత్తిడిగా మారుతుంది. ఇలాంటిదే చక్కటి అనుభవం మన కొకటి వుంది. అది యిచ్చట వుదహరించటం అప్రస్తుతం కాదనుకుంటున్నాను. 1950, 51 సంవత్సరాల్లో ప్రభుత్వం పొగాకు మార్కెట్లో నిర్బంధవేలం పద్ధతి ప్రవేశ పెట్టినప్పుడు పై తతంగమంతా జరిగిన సంగతి మనందరికీ తెలుసు. నిర్బంధవేలం విధానం విఫలమవటానికి పరోక్షంగా సాగిన ఖరీదుమైన ప్రతి ఘటనకు ప్రభుత్వముగాని, రైతాంగముగాని తట్టుకోలేక పోయారు. నిర్బంధవేలం విధానం జయప్రదమవటానికి నిర్బంధంగా వుండవలసిన ముఖ్య వసరులు 1 అవసరమైనప్పుడు ఎంత సరుకునైనా చెడిపోకుండానిలవ చేసి యుంచగలిగే, శాస్త్రీయ పద్ధతుల్లో నిర్మాణమైన గిడ్డంగు లుండటం. 2 వ్యాపారస్తులు కొనక పోతే సరుకు హామీపై రైతులకు డబ్బు అడ్వాన్సు చేయడం 3 చట్టాన్ని ధిక్కరించి దొంగచాటుగా బేరాలు జరుగకుండా అరికట్టగలిగే కట్టు దిట్టాలు ఏర్పర్చటం. 4 కొత్త కొత్త మార్కెట్లను అన్వేషించి ఆకర్షించటం ఏవీ ఏర్పాటు చేసుకోకుండానే ప్రభుత్వం అట్టి పథకం ప్రవేశ పెట్టటాన అది విఫల మయింది. చివరకు ప్రభుత్వమే దాన్ని రద్దు చేయవలసి వచ్చింది.

గనుక కనీస ధరల సందర్భంలో గూడా ఆయే చిక్కులను ముందుగానే ఆలోచించి వాటి పరిష్కారానికి సర్వ సంసిద్ధంగా వుండాలి. ప్రభుత్వం ఆ కున్న సాధన సంపత్తి, అధికార హోదాంతో ముందుకొచ్చి అవసర సందర్భాల్లో నిల్వయున్న సరుకుల హామీపై కొంతడబ్బు అడ్వాన్సు చేసి మార్కెటు యొక్క నిబ్బరం పడిపోకుండా నిలబెట్టాలి.

ఈ సందర్భంలో మరో విషయం. కనీస ధరల సందర్భాలు ముఖ్యంగా రెండు. ఒకటి రైతుల నుండిజరిగే (ప్రథమ) అమ్మకం సందర్భంలో వుండవలసిన కనీసరేట్లు. ఇది రైతుల ఉత్పత్తి ఖర్చులను, గిట్టుబాటును ప్రధానంగా దృష్టిలో వుంచుకొని నిర్ణయించవలసి యుంటుంది. ఇక రెండవ సందర్భమేమిటంటే, సిగరెట్ పరిశ్రమ దారుకు అమ్మే (ఆఖరు అమ్మకం)రేనా ఎగుమతి సందర్భంలో వుండవలసిన కనీస రేటు. ఇది, వ్యాపారస్తుల పోటీలు పడి గిట్టుబాటు హద్దులను మించి గూడా ధరలు తగ్గించడానికి వీలు లేకుండా కాపాడ కలుగుతుంది.

అయితే పై రెండు సందర్భాల్లోనూ మొదటిది.(రైతుల అమ్మకమునకు కనీస ధరలు) ఎంత ఎక్కువ ప్రయోగకరమో అది అమలు పెట్టటం అంత కష్టతరమూ, క్లిష్టతరమూ గూడాను.

కనీస ధరలు జయప్రదంగా అమలుజరుపటానికి కొన్ని ముఖ్య సూచనలు!

అంతర్జాతీయ మార్కెట్ అవసరాలను మన గిట్టుబాటును సమన్వయపరచి సరసమైన కనీస ధరలను నిర్ణయించి అమలు పరచే అధికారములు గల పటిష్టమైన అధికార, అనధికార నిర్మాణాన్ని ప్రభుత్వం ఏర్పరచటం ద్వారానూ.

మార్కెట్లో కనీస ధరల సూత్రాన్ని వ్యతిరేకించే శక్తులనుండి వచ్చే ప్రతి ఘటనను తట్టుకొనటానికిగాను ప్రభుత్వం రైతుకు, వ్యాపారికి, అవసరమైన గిడ్డంగి సౌకర్యములు, అవసరమైన ధన సహాయం(సరుకు హామీపై అడ్వాన్సు చేయటం)వగైరాలు సర్వ సన్నద్ధంగా సమకూర్చటంద్వారానూ.

చట్టానికి వ్యతిరేకంగా, దొంగచాటుగాజరిగే బేరాలకు సంబంధించినవారికి, స్వార్థప్రయోజనానికి లోబడి అట్టి నేరాలకు లవకాశమిచ్చే లేక రక్షణ యిచ్చే అధికారులకూ కఠినముగా శిక్షించే యంత్రాంగమును, ఏమ్మకమునకు సరుకుగాను పనిచేయుంచడంద్వారానూ,

అంతర్జాతీయ మార్కెట్లో ఇండియా పొగాకు యొక్క నాణ్యమును గురించిన అవగాహన లేని దేశాలకు పరిశోధన, ప్రచార సాధనముల ద్వారా మన పొగాకుయొక్క ప్రాశస్త్యమును తెలియ జేసి ఆకర్షించుటద్వారానూ" కనీస ధరల పథకాన్ని విజయవంతంచేయ వీలుంటుంది.

మన మార్కెటు స్థాయిదృష్ట్యానూ, ప్రభుత్వ స్థానంతు(ఇప్పటికే అనేక అభివృద్ధి ప్రణాళికల బాధ్యతలుండబాన) దృష్ట్యానూ ఆలోచించిన వప్పుడు పైన వివరించిన రెండు స్థాయిలలో కనీస ధరలు నిర్ణయించిఅమలు జరుపు పూనుకోటం సాహసమేయవుతుంది. ప్రథమంగా వ్యాపారస్తుని స్థాయిలో ఎగుమతి పొగాకుమరియు సిగరెట్‌పరిశ్రమ దారుకు అమ్మే పొగాకు మాత్రమే కనీస ధరలు నిర్ణయించటం సముచితంగా యుంటుంది. దీని అమలుకొంత తేలిక గూడాను. దీని వల్ల అంతర్జాతీయమార్కెట్లో నేడు మనకువున్న గౌరవ స్థానం పడిపోకుండా కాపాడుకోగలుగుతాం.దీని అనుభవంతో రైతు స్థాయిలో గూడా కనీసధరలు అమలు పెట్టటం కొంత తేలిక యవుతుంది.

కేంద్ర ప్రభుత్వం గూడా ప్రస్తుతానికి ఎగుమతి పొగాకుకు కనీస ధరల నిర్ణయించాలని ఉన్నత స్థాయిలో ఆలోచిస్తున్నట్లు తెలియవస్తున్నది. అది చాలా ముదావహమైనవిషయం కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంక్రింద నడుస్తూ అధికార అనధికార ప్రతినిధులతో గూడిన టొబాకో ఎక్స్‌పోర్ట్‌ప్రమోషన్‌కౌన్సిలు గూడా ఎగుమతి పొగాకు కనీస ధరల నిర్ణయ అవసరాన్ని గురించి కొన్ని నెలలుగా ఆలోచనలు సాగిస్తున్నది. ఈ సంస్థ అడిగిన మీదట యిప్పటికి ఆరు నెలలకు పూర్వమే గుంటూరులోని ముఖ్యవర్తక సంస్థలయినఇండియన్ టూబాకో ఎస్సోసియేషన్, ఇండియన్ ఛేంబర్ ఆఫ్ కామర్సులు తమ జాయింటు సమావేశంలో యీసమస్యను చర్చించి సలహాలు పంపారు.

1963 పొగాకు మార్కెటింగు సీజను త్వరలో ప్రారంభం కాబోతున్నది. గనుక యీ సమస్యపై యింకేమాత్రమూ జాగు చేయక ప్రభుత్వం తగు నిర్ణయం తీసుకో గలదని ఆశిద్దాం.

శ్రీ మల్లిపూడిపళ్లంరాజు శిలావిగ్రహావిష్కరణ

ముఖ్యమంత్రి చే

రాజానగరం, ఫిబ్రవరి 1:— "నిస్వార్థ దీక్షాదక్షతతో తన జీవిత సర్వస్వాన్ని ధారవోసిన కర్మవీరుడు శ్రీ మల్లిపూడి పళ్ళంరాజు ఆంధ్ర రాజకీయ ప్రజా జీవితచరిత్రతో ఆయన పేరు సువర్ణాక్షరాలతో లిఖింపబడి, భావితరాలకు ఆదర్శప్రాయం అవుతుంది." అని సెంట్రల్ పంచాయతీ సమితికి చెందిన గెస్ట్ మొన్న స్వర్గీయ మల్లిపూడి పళ్లంరాజు విగ్రహాన్ని ఆవిష్కరిస్తూ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి తన ప్రసంగంలో పేర్కొన్నారు.

ఈ సందర్భంగా జరిగిన సభకు మునిసిపల్ శాఖా మంత్రి శ్రీ ఆలపాటి ... మయ్య అధ్యక్షత వహించారు. పద్మనాభం (ఎం. ఎల్. ఎ.) స్వాగతంచెప్పారు.

మంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య ఉపన్యసిస్తూ, శ్రీ బులుసు సాంబమూర్తి, శ్రీ ఆకా వెంకట్రావు, శ్రీ మల్లిపూడి పళ్ళంరాజువంటి మహాపురుషులను గన్న తూర్పుగోదావరిజిల్లా రాజకీయ చరిత్ర సుస్థిరంకావాలని అంటూ శ్రీ పళ్ళం రాజుగారి ఆశయసాధనకు కృషిచేయవలసినదిగా జిల్లా రాజకీయవాదులను కోరారు.

జిల్లా కాంగ్రెసు సంఘాధ్యక్షులు శ్రీ రుద్రరాజు రామలింగరాజు (ఎం. ఎల్. సి.) రాష్ట్రాభివృద్ధికి ప్రతిఒక్కరూ దీక్షాదక్షతతో కృషిచేయాలని ఉద్బోధించారు. జిల్లా పరిషత్తు చేర్మను శ్రీ తోట రామస్వామి ప్రసంగిస్తూ, త్యాగమయ జీవితానికి మారుపేరు "శ్రీ పళ్ళంరాజు" అని అభివర్ణించారు. శ్రీ జ్యోతుల రామస్వామికూడా మాట్లాడారు. (ఎ. వి)

నిరుద్యోగంనుంచి స్వర్ణకారులకు రక్షణ

ఇతరవృత్తులలో సాంకేతిక శిక్షణ నివ్వాలని అభ్యర్థన

భీమవరం, జనవరి 30 —భీమవరం తాలూకా స్వర్ణకారుల సుమారు మూడువేలమంది శ్రీయుతులు లరసమిల్లి వెంకటాచారి, కోసూరి నరహరి, దార్ల కృష్ణమూర్తి, కొమ్మోజు వెంకటరత్నం, అధ్వర్యమున స్థానిక శాసనసభ్యులు శ్రీ నాచు వెంకట్రామయ్య నరసాపురం సబ్ కలెక్టర్ శ్రీ చక్రవర్తి వద్దకు బంగారం చట్టం వలన తమకు యేర్పడిన క్లిష్టపరిస్థితులు వివరించుటకు దాయబారం వెళ్ళి వినతిపత్రం సమర్పించారు.

వివిధ పారిశ్రామికరంగాలలో తమకుతర్ఫీదు యిప్పించుటకు సాంకేతిక శిక్షణ ఇనస్టిట్యూషన్స్‌లో ప్రావీణ్యంగల పనివాండ్రను తీసుకోవలసిందిగాను నీటిలో ఉచిత తర్ఫీతుకు అవకాశం యివ్వవలసిందిగాను వత్తిలేని అప్పులను మంజూరు చేయించవలసిందిగానుతమవినతిపత్రంలోపేర్కొన్నారు. వెంటనే ప్రభుత్వం ఈ విషయం మీద తగు చర్య తీసుకొనకపోతేనిరుద్యోగసమస్య వలన ఆకలిచావులు తప్పవని కూడా తమ వినతిపత్రంలో పేర్కొన్నారు.

హత్యకేసులో హైకోర్టుచే ప్రభుత్వ అప్పీలు త్రోసివేత

(ఆంధ్రప్రభ విలేఖరి)

హైదరాబాదు, ఫిబ్రవరి 1:— శ్రీ అవుల వెంకటసుబ్బయ్య, మరి 14 మంది ముద్దాయిలను ఒక హత్యకేసులో విడుదలచేస్తూ నెల్లూరు జిల్లా అడిషనల్ సెషన్స్‌జడ్జి యిచ్చిన తీర్పుపై ప్రభుత్వం పెట్టుకొన్న అపీలును హైకోర్టు డివిజనల్‌బెంచి త్రోసిపుచ్చింది. 11వ ముద్దాయి హత్యానేరం జరిగిన సమయంలో వేరొకచోట వున్నట్లు చూపిన సాక్ష్యాన్ని సెషన్స్‌జడ్జి అంగీకరించారు. మిగిలిన ముద్దాయిలు అందరూ కలిసి శ్రీ కుంచల వీరయ్యను చంపడానికి ముందుగా నిర్ణయించుకొని, ఆవిధంగా వ్యవహరించలేదని, వారి లక్ష్యం గాయపరచడమేనని జడ్జి తనతీర్పులో పేర్కొన్నారు. ముద్దాయిల ప్రవర్తనవల్ల శ్రీ కుంచల వీరయ్యకు 26 గాయాలు తగిలినవని, ఈ గాయాలవల్ల ఆయన మరణించారని, కాని మరణానికి ఏ గాయం కారణమో చెప్పడం కష్టమని సెషన్స్‌జడ్జి వివరించారు. ముద్దాయిలు చేసిన ఈ నేరానికు సెషన్స్‌జడ్జి తగు శిక్షలు విధించారు.

సెషన్స్‌జడ్జి తీర్పుపై ప్రభుత్వం అప్పీలు పెట్టుకొన్నది. హైకోర్టు డివిజన్ బెంచి సెషన్స్‌జడ్జి తీర్పుతో ఏకీభవించి ఈ అపీలును కొట్టివేసింది.

ప్రయోగాత్మక పారిశ్రామిక ప్రాజెక్టులు

ఏప్రిల్ మొదటివారంలో ప్రారంభోత్సవం

హైదరాబాదు, ఫిబ్రవరి 1:— నల్గొండ, గుంటూరు, అనంతపురం జిల్లాలలో తలపెట్టిన ప్రయోగాత్మక పారిశ్రామిక ప్రాజెక్టులకు ఏప్రిల్ మొదటివారంలో ప్రారంభోత్సవం జరుగగలదని పరిశ్రమలశాఖమంత్రి డాక్టర్ లక్ష్మీనరసయ్య ప్రకటించారు. ప్రతి ప్రాజెక్టుకు 20 లక్షల రూపాయలు కేటాయించామని, ప్రతి ప్రాజెక్టు క్రింద ఏడు బ్లాకులు వుండగలవని అన్నారు.

ఈ పారిశ్రామిక ప్రాజెక్టులవల్ల గ్రామీణ ప్రాంతాల ప్రజలలో పరిశ్రమలపట్ల ఆసక్తి ఎక్కువ కాగలదని ఆశిస్తున్నామని మంత్రి లక్ష్మీనరసయ్య పేర్కొన్నారు.

విశాఖ టెలిఫోన్స్ సబ్‌డివిజనల్ ఆఫీసర్ కార్యాలయం సిబ్బంది విరాళం

విశాఖపట్నం, జనవరి 31:— విశాఖపట్టణంలోని ఫోన్స్ సబ్‌డివిజన్ ఆఫీసర్ కార్యాలయం సిబ్బంది జాతీయ రక్షణనిధికి యింతవరకు 743 రూపాయలు విరాళ మిచ్చారు. ఈ శాఖకు చెందిన ఒక మెకానిక్ ప్రతినెల తన జీతంలో నుంచి అయిదురూపాయలు యిస్తాడనికి తన నిశ్చయాన్ని ప్రకటించారు.

సెంట్రల్ కప్ సభ్యులు నిన్నటివారం యిచ్చిన 200 రూపాయలతో కలిసి యిప్పటికి మొత్తం 900 రూపాయలు జాతీయ రక్షణనిధికి ఇచ్చారు.

గూడూరుసికింద్రాబాద్‌లమధ్య టెలిఫోన్ తీగెల దొంగతనం

:x:

ప్రతిరోజూ జరుగుతూనే వున్నట్లు పోస్టుమాస్టర్ జనరల్ ప్రకటన

హైదరాబాద్, ఫిబ్రవరి 1:— గూడూరు—విజయవాడ, విజయవాడ—సికింద్రాబాద్‌ల మధ్య టెలిఫోన్ ఏర్పాటుకు సంబంధించిన రాగితీగెల దొంగతనం ప్రతి ఖుంచుమించు జరుగుతూనే వున్నదని, మేలిమిరకానికిచెందిన ... ప్రత్యామ్నాయంగా మరొకరకం తీగెలు ఉపయోగాలు సేకరణ చక్కగా కొనసాగడంలేదని, కాగా పోలీసులు ... వహించి, ఈ దొంగతనాన్ని అరికట్టవలెనని నిన్న యిచ్చట ఆంధ్రప్రదేశ్ పోస్టుమాస్టర్ జనరల్ శ్రీ సారంగపాణి ఆంధ్రప్రభ విలేఖరికి తెలియజేశారు.

టెలిఫోన్‌కుసంబంధించిన రాగితీగెలదొంగతనం నిత్యం జరుగుతూనే వున్నదని, విజయవాడ నుంచి విశాఖపట్నంపైపు, గూడూరు నుంచి సికింద్రాబాద్‌వరకు ఈ దొంగతనం పరిపాటిగా జరుగుతున్నదని, విజయవాడలో యిది మరింతగా వున్నదని, రోజూ వెయ్యి, రెండు వేల రూపాయలు ఖరీదుకేసే రాగితీగె దొంగిలింపబడుతున్నదని. ఆంధ్రప్రదేశ్ పోస్టుమాస్టర్ జనరల్ శ్రీ సారంగపాణి ఆంధ్రప్రభ విలేఖరికి తెలియచేశారు.

ఈ తీగెలకు ఉపయోగింపబడిన "విద్యుచ్ఛక్తిశోధింపబడిన రాగి" చాల విలువైనదని, మేలిమిరకానికి చెందినదని, దీనిని దొంగిలించేవారు వర్తకులకు అమ్ముతున్నారని, వర్తకులు పీటితో పాత్రలు తయారుచేస్తున్నారని ఆయన అన్నారు.

దొంగిలింపబడిన ఈ తీగెలను తిరిగి నెలకొల్పడం చాల కష్టమని, దీనికి దీటు అయిన తీగె దొరకక, మరొకరకం తీగను ఉపయోగించడంవల్ల అది అంతగా పనిచేయడంలేదని, టెలిఫోన్‌ద్వారా వార్తలను గ్రహించేశక్తి ఈ తీగెలకు స్వల్పమని ఆయన అన్నారు

రాగితీగెల దొంగతనంగురించి మన ముఖ్యమంత్రికి ఫిర్యాదుచేయగా, తగుచర్య గైకొనగలమని ఆయన వాగ్దానం చేశారు. విజయవాడ నుంచి గతవారంనుంచి ఫిర్యాదులు అందలేదని, అయితే అంతమాత్రాన దొంగతనం నివారింపబడినట్లు కాదని, పోలీసులు ప్రత్యేకశ్రద్ధ తీసుకోవాలి ఆయన అన్నారు.

ఇచ్ఛాపురంలో స్వచ్ఛంద సేవా దళపతులకు శిక్షణ

ఇచ్ఛాపురం, జనవరి 31:— ఇచ్ఛాపురం బ్లాకులోని 41 పంచాయితీల నుండి నియమింపబడిన 41 దళపతులకు జనవరి 19 నుండి 25 వరకు స్థానిక పంచాయితీ సమితి భవనమందు శిక్షణ తరగతులు, వ్యవసాయం, జనాభా విద్య, గ్రామీణ శిక్షణ, ప్రాథమిక చికిత్స, పంచాయితీ పరిపాలన, కుటుంబ నియంత్రణ, మాతా శిశుపోషణ, పారిశుధ్యం, పరిశుభ్రత విషయాలతో బ్లాకు సిబ్బందిచే శిక్షణ యివ్వబడింది.

బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసరు శ్రీ జి. సూర్యనారాయణ పర్యవేక్షణక్రింద ఈ కార్యక్రమం జరుపబడింది. ఈవిధమైన శిక్షణలోని విశిష్టత గురించి కవికుమార్ శ్రీ యస్. నాగభూషణం (యస్. ఇ. ఓ.) ప్రసంగించారు. కవాతులో శిక్షణ స్థానిక పోలీసు సబ్‌ఇన్‌స్పెక్టర్ శ్రీ బాబూరావు, శ్రీ వి. గురుమూర్తి యిచ్చారు.

ఈ బ్లాకులోని పంచాయితీలలో, ఆయా పంచాయితీ అధ్యక్షులు చైర్మన్‌లుగా, పంచాయితీ సభ్యులు సభ్యులుగా అత్యవసర కమిటీలు రూపొందబడినవి. శిక్షితులయిన దళపతులు ఆయా గ్రామాలలో వలంటీరు దళానికి శిక్షణ యివ్వవలసినదిగా జిల్లా వ్యవసాయ అధికారి శ్రీ ఐ. యల్. నరసింహారావు బ్లాక్ సమితి ప్రెసిడెంట్ శ్రీ పీతాంబరరెడ్డి (బి. డి. ఓ.) శ్రీ జి. సూర్యనారాయణ ప్రబోధించారు. శ్రీ యస్. నాగభూషణం (యస్. ఇ. ఓ.) వందన సమర్పణ చేశారు.

అక్ట్రాయి పన్ను పునఃప్రారంభం

నిజామాబాద్ మున్సిపాలిటీకి రు. 2 లక్షల ఆదాయం అంచనా

నిజామాబాదు, ఫిబ్రవరి 1 .— ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జారీ చేసిన కొత్త ఉత్తరువును పురస్కరించుకుని, స్థానిక పురపాలకసంఘం ఫిబ్రవరి 1 వ తేదీ నుండి నిజామాబాదు పట్టణములో అక్ట్రాయి పన్ను (చుంగి) పునఃప్రారంభించుటకు తీర్మానించారు.

దీనివల్ల మున్సిపాలిటీకి సాలీనా సుమారు రు. 2 లక్షలు అదనపు ఆదాయం కలుగుతుంది

వ్యవసాయ విశ్వవిద్యాలయం బిల్లుపై సెలెక్టుకమిటీ

ఫిబ్రవరి 4 న జరుగనున్న సమావేశం ...

హైదరాబాద్, ఫిబ్రవరి 1:— ... ప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయం (1962)కు సంబంధించిన సంయుక్త సంఘం సమావేశం ఫిబ్రవరి 4 వ ... నుండగా, ఆ సమావేశం ఇప్పుడు ... నట్లు తెలుస్తున్నది.

40 తులాల బంగారం అధికార్లచే స్వాధీనం

... ఒకని అరెస్టు

... 1:— భారత ప్రభుత్వం ... బడిన "బంగారు చట్టాన్ని" ... 40 తులాలబంగారాన్నికరిగించి,నగలు ... చేస్తూ వుండిన జంగంపల్లిలో ఒక ... పనివానిని సెంట్రల్ ఎక్సైజ్ శాఖ ... లు అరెస్టుచేసి, బంగారాన్ని జప్తుచేసు ... కేసు రిజిస్టరు చేశారు.

రిటైర్డు చీఫ్ ఇంజనీర్ సయ్యద్ దిల్‌దార్ హుస్సేన్

ఆంధ్ర ముస్లిం ధర్మసంస్థలబోర్డు సభ్యునిగా నియామకం

హైదరాబాద్, ఫిబ్రవరి 1:— రిటైర్డు చీఫ్ ఇంజనీరు (హైదరాబాద్) శ్రీ సయ్యద్ దిల్‌దార్ హుస్సేన్‌ను ఆంధ్రప్రదేశ్ ముస్లిం ధర్మసంస్థల బోర్డు సభ్యునిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నియమించింది.

6 కిలోగ్రాముల గంజాయి, 485 గ్రాముల నల్లమందుజప్తు

నిజామాబాదు, ఫిబ్రవరి 1:— అబ్కారీ ఇన్‌స్పెక్టరు శ్రీ పార్థసారథి ఇక్కడ బర్కత్‌పురాలో నివసించు ఒకని యింటిపైన 39 వ తేదీని దాడిజరిపి, సుమారు వెయ్యి రూపాయలు ఖరీదుచేసే 6 కిలోగ్రాముల గంజాయి, 485 గ్రాముల నల్లమందును జప్తుచేసి, కేసు రిజిస్టరు చేశారు.

నిధికి బంటుమిల్లి సమితి విరాళం

మంత్రి శ్రీ శివరామప్రసాద్‌కు రు. 7,610 సమర్పణ

బంటుమిల్లి, జనవరి 30:— రిపబ్లిక్ దినోత్సవ సందర్భమున ఆరోగ్య శాఖామాత్యులు శ్రీ శివరామప్రసాద్ బంటుమిల్లి సందర్శించిన సందర్భమున సమితి అధ్యక్షులు శ్రీ పిన్నెంటి పమిడేశ్వరరావు మంత్రులకు రెండవదఫా రక్షణ నిధికి రు. 7,610 లు సమర్పించారు.

ముఖ్యమంత్రికి లోగడ సమర్పించిన రు. 19,000 లు కలిసి యిప్పటికి సమితిలో సేకరించిన రక్షణ నిధి సుమారు 26,000 లు, బంగారం కూడా కొంత యివ్వబడింది.

రిపబ్లిక్ ఉత్సవ కార్యక్రమమునకు బంటుమిల్లి పంచాయితీ అధ్యక్షులు శ్రీ పంచకర్ల కుటుంబరావు అధ్యక్షత వహించారు. బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు శ్రీ జి. ఎల్. నరసింహారావు రక్షణ నిధి సేకరణ వివరాలను చదివి వినిపించారు. శ్రీ లింగం శ్రీరాములు సభలో ఉపన్యసించారు. సమితి ఆధ్వర్యమున 19 వ తేదీ నుండి 24 వరకు దళపతుల శిక్షణ శిబిరములు నిర్వహింపబడింది. 24 వ తేదీని బందరు రివిన్యూ డివిజను ఆఫీసరు శ్రీ సుబ్బరామయ్య దళపతులకు చక్కని సందేశాన్ని అందజేశారు. స్థానిక సబ్‌ఇనస్పెక్టరు శ్రీ లక్ష్మీకాంతరావు దళపతులకు కవాతు, వ్యాయామములలో శిక్షణ యిచ్చారు. సోషల్ ఎడ్యుకేషను ఆర్గనైజరు శ్రీ బి. ఆర్థర్ పాల్ దళపతులకు ఆయా అభివృద్ధి కార్యక్రమములపై శిక్షణ తరగతుల నేర్పాటుచేశారు.

దళపతుల శిబిర నాయకులుగా ఎన్నుకోబడిన దళపతి శ్రీ డి. తిమ్మయ్య వందన సమర్పణలో శిబిరం సమాప్తమయింది.

సంతమాగులూరు సమితిలో కోటాకుమించి నిధి వసూలు

ఈమని, జనవరి 31:— గుంటూరు జిల్లా కలెక్టర్ శ్రీ శ్రావణ్‌కుమార్ ఈమని సమితి రక్షణ సంఘ సభ్యుల సమావేశంలో ప్రసంగిస్తూ గుంటూరు జిల్లాలోని సంతమాగులూరి సమితివారు రక్షణనిధికి లక్షరూపాయలకు పైగా వసూలుచేసి వారికి నిర్ణయించిన కోటాను అధిగమించి యితరులకు మార్గదర్శకులయినారన్నారు.

శ్రీ పుతుంబాక శ్రీరాములు (సమితి అధ్యక్షులు) రక్షణ సంఘ సభ్యులను కలెక్టరుకు ఎరుకపరచి సమితి ఏరియాలో రక్షణనిధి వసూళ్లలో జరిగిన కృషిని తెలియజేశారు.

శ్రీయుతులు చిలుకూరి వెంకట సుబ్బారావు (సమితి వుపాధ్యక్షులు) ఈ మూరవనేని రామశేషయ్య నిధి వసూళ్లలోగల సాధక బాధకాలను గురించి ప్రసంగించారు. అతిథులకు తేనీటి విందు జరిగింది.

రాజోలు తాలూకాలో నిధికి భూరి విరాళాలు

అమలాపురం, జనవరి 31:— జిల్లా కలెక్టరు శ్రీ రాంకె. వేపా ప్రభృతులు రిపబ్లిక్ దినోత్సవం నాటికి సేకరించిన నిధివసూళ్ళ సందర్భంలో శ్రీయుతులు జాన వీరభద్రయ్య, నాగమల్లయ్య గారలు చెరి రు. 20,000 లు, శ్రీయుతులు రుద్రరాజు రామలింగరాజు, బొళ్ళ సత్యనారాయణ గారలు చెరో రు. 10,000 లు, శ్రీ చిరంజీవి బాబు, వారి సోదరులు రు. 3,348 లు నిధికి సమర్పించారు.

'ఝాన్సీ' చిహ్నితమైన స్వర్ణపతకం విరాళం

ముఖ్యమంత్రికి శ్రీమతి తోలేటి శేషమ్మచే

రాజమండ్రి, జనవరి 31:— సహాయ నిరాకరణోద్యమం రోజులలో, రాణీ ఝాన్సీ వేషం ధరించి వీర నినాదాలుచేస్తూ, జాతీయగీతాలు పాడుతూ, బ్రిటిష్‌పోలులగుండెల్లో అగ్నులు కురిపిస్తూ, నాటిసభల్లో, సమావేశాల్లో, ఊరేగింపుల్లో, దేశభక్తి ప్రచారం చేస్తూ వుండేది శ్రీ గాడిచెర్ల రామమూర్తి పుత్రి. కాగా యీమెను అంతా 'ఝాన్సీ' అనేవారు. శ్రీరామమూర్తి లారీలకు తలొగ్గి, జైలు శిక్ష అనుభవించిన దేశభక్తుడు.

అలనాటి రాజమండ్రి పౌరులు, కాంగ్రెసు వీరులు యీ ఆంధ్రవీర ఝాన్సీ బాలకు తమ ఆశీర్వాదసూచకంగా 'ఝాన్సీరాణి' చరిత్ర చిహ్నితమైన రెండు తులాల స్వర్ణపతకం ఆశీర్వదించి బహూకరించారు.

నాటి నుంచి అత్యంత ప్రేమాస్పదంగా ధరించుకొంటున్న యీ పతకానుకను, యుక్కడకు 28 వ తేదీన వచ్చినసందర్భంలో దేశరక్షణనిధికి ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డికి యీమె స్వయంగా అందించారు. ముఖ్యమంత్రి కృతజ్ఞతలు చెప్పారు.

ఈమె పేరు శ్రీమతి తోలేటి శేషమ్మ. ఈమె భర్త డాక్టరు తోలేటి కనకరాజు.(ఎ.వి.)

రేడియో

ఆదివారం—ఫిబ్రవరి, 3
శక 1884 మాఘ 14

హైదరాబాద్ - ఎ 405.4 మీ

ఉదయం: 6—30 సుప్రభాత్, 6—35 కార్యక్రమ వివరణ, 6—55 సూక్తి ముక్తావళి, 7—00 తె. వా., 7—15 ప్రస్తుతాంశం, 7—20 సంగీత శిక్షణ, 7—30 అపరవాణి: సంస్కృత కార్యక్రమము, 7—45 శ్యామలాదేవి: ఖయాల్, 8—15 హైదరాబాద్ బి వలె; 8—45పిల్లలకు పాటలు. మధ్యాహ్నం: 12—30 చిత్రజగత్, 1—00 రంగవల్లి: స్త్రీల కార్యక్రమము, 1—30 దేశభక్తి గీతాలు, 1—50 తె. వా., 2—10 వాతావరణ సూచన, ప్రాదేశిక్ సుగమ్ సంగీత్, 2—20 బాలవినోదం. సాయంత్రము: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వా., 6—20 నగరవాణి: త్యాగానికి: ఇదే తరుణం, రాహుకేతువులు: రూపకం, రచన: వి. సహజానంద, 7—00 తె. వా., 7—45 హైదరాబాద్ బి వలె, 8—00 చిత్రసీమ, 8—40 శ్యామలాదేవి: ఖయాల్, 9—45 సుగమ్ సంగీత్, 10—00 శ్యామలాదేవి ఖయాల్.

హైదరాబాద్ - బి 89.42 మీ

ఉదయం: 8—15 వి. ఆర్. ధనం, వి. బి. కనకదుర్గ: వయొలిన్, పి. సుబ్బారావు: మృదంగం. మధ్యాహ్నం: 12—30 హైదరాబాద్ ఎవలె, 2—10 శాస్త్రీయ సంగీతం: ఎస్. ఎల్. వసంతకుమారి, 2—20 హైదరాబాద్ ఎ వలె, సాయంత్రం: 6—00 హైదరాబాద్ ఎ వలె, 6—20 గ్రామస్థుల కార్యక్రమము, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—30 వాద్యబృందం: నిలయవిద్వాంసులు, 8—00 హైదరాబాద్ ఎ వలె, 10—00 సంగీతామృతం: ఎ. కె. సి. నటరాజన్: క్లారినెట్, 10—30 హైదరాబాద్ ఎవలె,

విజయవాడ - 357.1 మీ

ఉదయం: 6—30 శుభోదయం, 6—35 ప్రసార విశేషాలు, 6—45 భక్తిరంజని, 6—55 సూక్తి ముక్తావళి, 7—00 తె. వా., 7—15 నేటి విశేషం, 7—20 సంగీత శిక్షణ. 7—45 త్యాగరాజ కృతిసమాహ్నాయం, టి. కె. రంగాచారి, 8—30 పాలవెల్లి: పిల్లల కార్యక్రమం. మధ్యాహ్నం: 12—30 బిస్మిల్లా, బృందం: శహనాయ్, 1—30 తె. వా., 3—00 కాదంబరి, కదంబ కార్యక్రమము, సమర్పణ: నండూరి విఠల్. సాయంత్రం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వా., 6—20 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—30 సుందరపల్లి సూర్యనారాయణమూర్తి: క్లారినెట్, డి. పాండురంగరాజు: వయొలిన్, డి. రామమోహనరావు: మృదంగం, 8—40 దేశభక్తి గేయాలు, 9—45 లలిత సంగీతం: ఎస్. గోపాలరత్నం, 10—00 సుగంధారామన్, ఖుంతలారామన్.

మద్రాస్ - ఎ 416.7 మీ

ఉదయం: 7—05 వాద్యసంగీతం, 7—35 వేణువు: నిలయవిద్వాంసుడు, 8—00 మధుర గీతం, 8—15 ఎన్. ఎల్. గానసరస్వతి మధ్యాహ్నం: 11—00 కీర్తనమాల, 1—00 హిందుస్థానీ సంగీతం: ఆలీఅక్బర్‌ఖాన్: సరోద్, 1—30 గానమంజరి, 1—50 వాతావరణ సూచన, గీతమంజరి, 2—10 వీణ, వయొలిన్: నిలయవిద్వాంసులు, 2—30 టి. ఆర్ సరోజ, సాయంత్రం 5—30 కె. శంకరిఅమ్మాళ్ 7—30 టి. ఎన్. రామచంద్ర అయ్యర్: వీణ, 8—00 ఎస్. బాలసుబ్రహ్మణ్యం, 8—45 దేశభక్తి పాటలు, 9—00 వెంగళప్ప రంగనాథన్...

మద్రాస్-బి 211.3 మీ

ఉదయం: 7—00 తె. వా., 7—15 సంగీత మంజరి. మధ్యాహ్నం: 10—45 ఆటవిడుపు. పిల్లల కార్యక్రమము, 1—00 వాద్యగోష్ఠి, 1—40 గీతమంజరి, 1—50 తె. వా., 2—00 మధురగీతం, 3—00 మధురై టి. వెంకటేశన్. సాయంత్రం: 6—35 కదంబం, 7—00 తె. వా., 7—15 ముఖవీణ: నిలయవిద్వాంసుడు, 7—45 మద్రాస్ ఎ వలె, 8—30 వి. హరిహర అయ్యర్: వయొలిన్.

ప్రాథమిక ఉపాధ్యాయుల వార్షిక సభ

రేపల్లె, జనవరి 29:— శ్రీ జాలా జోసెఫ్ అధ్యక్షతను రేపల్లె మున్సిపాలిటీ ప్రాథమిక ఉపాధ్యాయుల మూడవ వార్షికసభ ఇచ్చట జరిగినది.

ప్రదేశ్ ఉపాధ్యాయ ప్రతినిధి శ్రీ చెన్నుపాటి లక్ష్మయ్య ఉపాధ్యాయుల విధులు హక్కులు కర్తవ్యముగురించి ఉపన్యసించినారు. చైర్మన్ శ్రీ నేతివెంకటరమణ, కమీషనరు శ్రీ ఐ. ఎల్. నరసింహం కూడా సభలో పాల్గొన్నారు.

నూతన కార్యవర్గానికి అధ్యక్షులుగా శ్రీ కె. భాస్కరరావు, కార్యదర్శి శ్రీ బి. రామలింగయ్య ఉపాధ్యక్షులు శ్రీ కె. భావనారాయణ, సంయుక్త కార్యదర్శి శ్రీమతి జాలాది కమలమ్మ, కోశాధిపతి శ్రీ యస్. కోటేశ్వరరావు ఎన్నికైనారు.

శ్రీ యం. రామారావు వందనాలు సమర్పించారు.

రేపల్లెలో ఫైరుస్టేషను

రేపల్లె, జనవరి 31:— శ్రీ ఈవూరు సుబ్బారావు (యం. యల్. ఎ.) తెనాలిలో ఫైరు సర్వీసెస్ డైరెక్టరును కలుసుకొని రేపల్లెలో ఫైరు స్టేషను స్థాపించు అవశ్యకతను వివరించగా తాత్కాలికంగా వేసవికాలంలో ఫైరుస్టేషన్ రేపల్లెలో స్థాపించే విషయం త్వరలో నిర్ణయించబడగలదని తెలిపినట్లుగా తెలియజేసిరి. శ్రీ సుబ్బారావు శాసనసభలో ఫైరు సర్వీసు స్టేషను స్థాపన విషయం ప్రస్తావించినపుడు ప్రభుత్వంవారు తాలూకా కేంద్రస్థానంలో ఫైరు స్టేషను స్థాపించే విషయం సుముఖంగా ఆలోచించుచున్నట్లు తెల్పిరని తెలియచేశారు.



జర్మెక్స్

అన్ని రకాల చర్మ వ్యాధులకు

ఎగ్జిమా, ఏనుగు దురద, తామర, మొటిమలు, ఉడుకు బొబ్బలు, పుండ్లు ఇతర రకాల చర్మ వ్యాధులను నివారించగలదు.

ఏటిల్సు ఓరియంటల్ బామ్ & ఫార్మస్యూటికల్స్ లిమిటెడ్. మద్రాసు

"ఎడిసన్" ఎలెక్ట్రికల్ అప్లయన్సెస్

ఖరీదుఎక్కువైనా దీర్ఘకాలం పనిచేయును. దేశమంతటా అమ్మబడుచున్నవి

ఆంధ్రప్రదేశ్ కు సోల్ డిస్ట్రిబ్యూటర్లు:

సెంట్రల్ ట్రేడింగ్ కంపెనీ

3120 రాష్ట్రపతి రోడ్డు, సికింద్రాబాద్ [ఏ. పి.]

శిరోజాలు రాలుట

సహజంగా నిలుప వచ్చును విూరు చేయ వలసిం దల్లా ఇంతే

మీరు వాడే తల నూనెలో అర కిలో కొబ్బరి నూనె లేక ఆముదంలో యురంగ్ ఒక సీసాడు కలపండి. ఈ విధంగా తయారైన మిగుల గుణకారియైన నూనెను రోజూ తలకు రాసుకొని శిరోజాలు రాలిపోయే అవస్తను తొలగించుకోండి. ఇంతేగాక మీ శిరోజాలు దట్టంగాను పొడుగాను పెరుగుతాయి.

యురంగ్

పొత్తయిన పొడవగు శిరోజాల కోసం

సోల్ డిస్ట్రిబ్యూటర్లు:- సుగంధ హౌస్, అహమదాబాద్-1
ఏజెంట్లు:- పి నరోత్తమ్ అండ్ కం., బొంబాయి-2.

PPS-TEL

—: స్టాకిస్టులు :—

విశాఖపట్నం: మెసర్సు, వైజాగ్ ఎంపోరియం, మెయిన్ రోడ్డు.
విజయవాడ: మెసర్సు, పువ్వాడ పుల్లయ్య అండ్ సన్స్.
కాకినాడ: మెసర్సు, కృష్ణా ఎంపోరియం.

ఎండుపల్లి సిగిరెట్లు బర్క్లీ బహు మంచివి?

కదుప క్రమంలో మూడవది



బర్క్లీ సిగిరెట్లను తుసుమెంద్రుక ప్రమాణం మీద ప్యాకుచేసి ... యంత్రాలు. ఇందువల్ల ప్రతి బర్క్లీ సిగిరెట్టులోను సరిసమానంగా పొగాకు వుంటుంది. ఈ విధంగా నిర్దుష్ట నాణ్యత కలిపి వుంటున్నందువల్ల ప్రతి బర్క్లీ సిగిరెట్టు కమ్మని రుచి కలిగి, ధారాళమైన పొగ నిస్తుంది.

కమ్మని రుచి ధారాళమైన పొగ

BKC. 8

ప్రతి బర్క్లీ సిగిరెట్టు పెట్టెమీదవున్న పవిత్రం మార్కు...

టిబెట్‌తో నేపాల్ వాణిజ్య పరిస్థితి

చైనీస్ నిర్బంధాల ఫలితంగా చిక్కులు ఏర్పడినటు వార్త

(ఆంధ్రప్రభ విలేఖరి)

గాంగ్‌టాక్, ఫిబ్రవరి 1 :— టిబెట్‌తో వ్యాపారం పూర్తిగా చైనీస్ ఆధిపత్యం క్రింద వున్నందున నేపాల్ వర్తకులు యిబ్బందులకు గురి అవుతున్నారని నేపాల్ అధికారవర్గాలద్వారా తెలుస్తున్నది. నేపాల్–టిబెట్‌లమధ్య వాణిజ్యం కొనసాగడానికి వీలుగా నిర్బంధాలు ఎత్తివేయ వలసిందని చైనీస్ అధికారులను నేపాల్ అధికారులు ఇప్పటికీ కోరుతూనే ఉన్నారట. కాని, నేపాల్ ప్రయత్నాలు యింతవరకు నెరవేరలేదు. ఎగుమతి దిగుమతులపై ఎక్కువ సుంకాలు విధించడం, మారకం రేట్లలో చిక్కులు వుండటం వల్ల నేపాల్ వర్తకులు చాలాచిక్కులలో పడ్డారు.

చైనీస్ అధికారులు నిర్బంధాలను తొలగించనిచో నేపాల్ వర్తకులు తమ వ్యాపారాన్ని కట్టిపెట్టవలసివుంటుంది. గత జనవరి నెలలో ఇండియా, టిబెట్టు వాణిజ్య పరిస్థితి ఏవిధంగావుందో ఇప్పుడు నేపాల్ టిబెట్ వాణిజ్య పరిస్థితి కూడా అవిధంగా ఉంది.

భారతీయ పైలట్‌లకు హెలికాప్టర్లునడపడంలో శిక్షణ

లండన్‌లో ప్రారంభం

లండన్, ఫిబ్రవరి 1:— భారతవైమానిక దళాధికారులు పదిమంది, లండన్‌కు దక్షిణంగా ఉన్న సర్రే రెడ్‌హిల్ ఎయిర్ ఫీల్డ్‌వద్దనిన్నటి నుంచి రెండు మాసాల శిక్షణ తరగతులను ప్రారంభించారు.

ఎయిర్‌వర్క్ సర్వీసుల ట్రైనింగ్, బ్రిటిష్ హెలికాప్టర్ల సంయుక్త ఒప్పందం క్రింద ఈ శిక్షణ తరగతులు ఏర్పాటు చేయబడినట్లు బ్రిటిష్ యునైటెడ్ ఎయిర్వేస్‌వారు తెలియజేశారు.

శిక్షణ పొందుతున్న భారతీయ అధికారులు ఇదివరకే విమాన చోదకులుగా అర్హత సంపాదించుకున్నవారని, హిల్లర్ 12 సి. హెలికాప్టర్లను నడపడంలో వీరి కిప్పుడు శిక్షణ ఇవ్వబడుతున్నదని తెలుస్తున్నది.

బీహార్‌లో టిబెట్ విమోచనసంఘం ఏర్పాటు

పాట్నా, ఫిబ్రవరి 1:— టిబెటన్‌లు తిరిగి తమ సర్వసత్తాక ప్రతిపత్తిని, స్వయం ప్రభుత్వ హక్కును సాధించడంలో తోడ్పడే నిమిత్తం టిబెట్ ''విమోచనసంఘం'' ఒకటి ఇక్కడ ఏర్పాటైంది.

శాసనమండలి సభ్యుడు శ్రీ మహామాయా ప్రసాద్‌సిన్హా (కాంగ్రెస్) దీనికి అధ్యక్షులుగా ఎన్నికైనారు.



లడఖ్ నైసర్గికస్వరూపం

రచన: **డాక్టర్ కె. గోపాలాచారి**

1956-57 లో తూర్పు లడఖ్‌లో సోడా మైదానం, అక్సాయ్‌చిన్, లింగ్జిటాంగ్ ప్రాంతాల ద్వారా 100 మైళ్ల నిడివైన సింకియాంగ్—టిబెట్ రహదారిని చైనీయులు నిర్మించినప్పుడే లడఖ్‌లో చైనీయుల రహస్య దురాక్రమణ ప్రారంభమయింది.

1957 సెప్టెంబరు—1959 నవంబరుల మధ్య ఆ రోడ్డుకు 16—40 మైళ్ల పశ్చిమాన ఉన్న ప్రాంతాలలో చైనీయులు అక్కడా అక్కడా స్థావరా లేర్పరుచుకున్నారు. ఆ తరువాత మరో 60 మైళ్లదూరం పశ్చిమానికి వచ్చి మూడు రోడ్లద్వారా ఆ ప్రాంతాన్ని రహదారితో కలిపారు.

1962 అక్టోబరు 20 వ తేదీన జరిగిన భారీ దురాక్రమణద్వారా శత్రుసేనలు ఇంకా పశ్చిమాన మరో 2,500 చదరపుమైళ్ల భారత భూభాగాన్ని స్వాధీనపరుచుకున్నాయి. ఆవిధంగా 'సంప్రదాయసిద్ధమైన సరిహద్దు' అని వారు చెబుతున్న రేఖవరకూ చొచ్చుకువచ్చి మొత్తంమీద 14,500 చదరపుమైళ్ల భారతభూభాగాన్ని స్వాధీనపరుచుకున్నారు.

జమ్మూ—కాశ్మీరు రాష్ట్రంలో లడఖ్ జిల్లాలో లడఖ్, కార్గిల్, స్కార్డూ అనే మూడు తాలూకాలున్నాయి. వీటిలో లడఖ్ తాలూకాయే పెద్దది. అందులో 15 ఇలాకాలూ, 110 గ్రామాలూ వున్నాయి. జనాభా 25 వేలు జిల్లా విస్తీర్ణం 44 వేలయితే, లడఖ్ తాలూకా విస్తీర్ణం 26 వేల మైళ్లు.

చైనీయులు తమదని చెబుతున్న ప్రాంతం లడఖ్ తాలూకా తూర్పుభాగంలోనే వుంది. దెమ్‌చోక్‌లో తప్ప ఆ ప్రాంతంలో మరెక్కడా జనావాసం లేదు.

లడఖ్‌లో ఆగ్నేయమూలనుంచి వాయవ్యమూలవరకూ సమాంతరంగా పర్వతశ్రేణులున్నాయి. అవి యివి: హిమాలయ పర్వతశ్రేణి, జస్కార్ పర్వతశ్రేణి, లడఖ్ శ్రేణి, ముస్తగ్‌శ్రేణి, క్యూన్‌లూన్ పర్వతశ్రేణి.

లడఖ్ తాలూకా తూర్పుభాగంలో చాలా సరస్సు లున్నాయి. వాటిలో సారిఘ్‌జిల్లా నంగ్ సరస్సుతప్ప తక్కినవన్నీ ఉప్పు సరస్సులే.

ఈ సరస్సులలో ముఖ్యమైనవి ఉత్తరదిశ నుంచి దక్షిణదిశవరకూ యివి : అమోర్తిగల్ సరస్సు, సరిగ్‌జిల్లానంగ్ సరస్సు, స్పాంగూర్ సరస్సు, పాంగాంగ్ సరస్సు, ట్సోమొరారిసరస్సు.

వాటిలో పాంగాంగ్ సరస్సు చాలా పెద్దది. దాని నిడివి 40 మైళ్లు. వెడల్పు 3 నుంచి 4 మైళ్లు, లోతు (గరిష్ఠం) 150 అడుగులు.

స్పాంగూర్ సరస్సు నిడివి 16 మైళ్లు. వెడల్పు 3 మైళ్లు. దీని నీరు చేదుగా వుంటుంది. ఒకప్పుడు అది మంచి నీటి సరస్సు అయివుంటుంది.

లింగ్జిటాంగ్, అక్సాయ్‌చిన్ ప్రాంతాలుబంజరు ప్రాంతాలు. అవి సముద్రమట్టానికి 17—18 వేల అడుగుల ఎత్తున వున్నాయి.

చాంగ్‌చెన్మోలోయ పచ్చికబయళ్లకు ప్రసిద్ధి. శరదృతువులో లుకుంగ్, ఫోబ్రాంగ్, టాంక్సే మొదలైన భారత గ్రామాలనుంచి పశులకాపర్లు తమ పశువులను తోలుకువచ్చి యిక్కడ మేపుతూ వుంటారు.

వాతావరణం

లడఖ్ వాతావరణం విపరీతంగా వుంటుంది. పగటిపూట భరించలేని వేడి, రాత్రిపూట కొరికివేసేటంత చలి. గాలి చాలా పొడిగా వుంటుంది. వర్షపాతం తక్కువ. కాని మంచు తరుచుగా పడుతూ వుంటుంది. ఒక్కొక్కప్పుడు హిమపాతం చాలా హెచ్చుగా వుంటుంది.

ఇక్కడి వాతావరణం పశుగణాలకు చాలా అనుకూలంగా వుంటుంది. కంచరగాడిదలూ, జింకలూ, అడవిజాతి గొర్రెలూ అక్కడ 17 వేల అడుగుల ఎత్తువరకూ తిరుగాడుతూ వుంటాయి.

ప్రజలు

లడఖ్ ప్రజలలో చంపాలూ, లడఖీలూ, బాల్టీలూ, గిల్గిట్‌కు చెందిన దార్డ్‌లూ వున్నారు. ముస్లిములూ, బౌద్ధులూ కూడా కొద్దిమంది వున్నారు. అక్కడి స్త్రీలు ఏకభర్తృకలు కాదు. అనేక భర్తృకలు.

గ్రామస్థు లందరికీ వ్యవసాయమే వృత్తి. స్త్రీ, పురుషులు పాటలుపాడుకుంటూ శ్రమ లేకుండా పనులుచేస్తారు.

వారు బార్లీతో ఆహారం తయారుచేసుకుంటారు. మజ్జిగతో దానిని భుజిస్తారు. ఘాటు తక్కువగావున్న బీర్ (ఛాంగ్) ఎక్కువగా త్రాగుతారు.

పురుషులు దట్టమైన ఉన్నివస్త్రాలు ధరిస్తారు. విచిత్ర మేమిటంటే పురుషులకు ఆభరణాలమీద మోజు ఎక్కువ.

స్త్రీలు నల్లని ఉన్నిజాకెట్లు ధరిస్తారు. మోకాళ్లవరకూ దిగే ఉన్నిపెట్టీ కోరలు వేసుకుంటారు.

లడఖ్ పూర్వరాజకీయాలు

మొదట్లో లడఖ్ స్వతంత్రరాజ్యంగా ఉండేది. పశ్చిమ టిబెట్‌లో చాలా ప్రాంతం ఈ రాజ్యంలో భాగంగా ఉండేది. కాని 10 వ శతాబ్దం ఆఖరున కుటుంబ సభ్యులమధ్య ఆస్తులు విభజించబడడంతో, టిబెట్ ప్రాంతమంతా లడఖ్‌నుంచి వేరైపోయింది.

17 వ శతాబ్దారంభంలో లడఖ్ పటిష్ఠమైన రాజ్యమయింది. 1664 లో అది మొగలాయి సామ్రాజ్యంలో భాగమయింది.

1681—83 లో మంగోలులూ, టిబెటన్లతో కూడిన మిశ్రమ దళాలు లడఖ్‌పై దాడిచేశాయి. కాశ్మీరును పాలిస్తున్న మొగలాయి గవర్నరు సహాయంతో, లడఖ్‌లు ఆ బలాలను త్రిప్పికొట్టారు. 1684 లో ఒక సంధి కుదుర్చుకోవడంతో యీ పోరాటం ఆగిపోయింది. 1834—1840 మధ్య లడఖ్‌ను జమ్మూకు చెందిన గులాబ్‌సింగ్ జయించారు.

1846 లో కాశ్మీరు బ్రిటిషు పాలనక్రిందికి వచ్చింది.

టిబెట్, సింకియాంగ్‌లతో లడఖ్ సరిహద్దు సంప్రదాయసిద్ధంగా వస్తున్నది. అందరికీ తెలిసినదీ, శతాబ్దాలుగా ఉభయపక్షాలూ అంగీకరించినదీని.

చైనాకు బ్రిటిష్ కమ్యూనిస్టునాయకుల పయనం

లండన్, జనవరి 31 :— బ్రిటిష్ కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి జాన్ గల్లన్, డెయిలీ వర్కర్ సంపాదకుడు జార్జిమాత్యూస్‌లు నిన్న యిచ్చటినుండి పెకింగ్‌కు బయలుదేరారు. చైనా రష్యా సిద్ధాంతాభిప్రాయాలను గురించి, చైనా భారతదేశ వివాదాన్ని గురించి వారు చైనా నాయకులతో సంప్రతిస్తారు.

చైనా యిండియా వివాదాన్ని గురించి భారత కమ్యూనిస్టుపార్టీ నాయకుడు డాంగేతో ఏకాభిప్రాయాన్ని ప్రకటించడానికి వెనుకాడిన బ్రిటీష్ కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి చైనా, రష్యాల అభిప్రాయ భేదాలను గురించిన వివాదంలో రష్యాను సమర్థిస్తూ, యిటీవలనే డెయిలీవర్కర్‌లో ఒక ప్రకటన చేశాడు.

63-64 సంవత్సరంలో అమెరికా సహాయం

43.5 కోట్ల డాలర్ల మేరకు వుండగలదని వార్త

(ఆంధ్రప్రభ విలేఖరి) న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:—

తృతీయ ప్రణాళికకు మూడవ సంవత్సరమయిన 1963–64 లో ఇండియాకు అమెరికా ఈ సంవత్సరం యిచ్చిన విధంగానే 43.5 కోట్ల డాలర్ల మేరకు సహాయం చేయవచ్చునని విశ్వసనీయంగా తెలుస్తున్నది. వచ్చే సంవత్సరం అమెరికా సహాయం తక్కువవుండగలదని మొదట భావించారు. కాని ఇది నిజంకాదని తెలుస్తున్నది.

అమెరికా అందజేసే సహాయంలో సగంవంతు మేరకు ఇండియా తనకు నచ్చిన పథకాలకు వినియోగించుకోవచ్చు. అందుచేత అత్యవసరమైన వస్తువుల దిగుమతి నిమిత్తం ఇండియా ఈ సహాయాన్ని వినియోగించుకొనుటకు అవకాశాలు వుండగలవు.

ఈ సంవత్సరం యిచ్చిన 43.5 కోట్ల డాలర్లలోను 24 కోట్ల డాలర్లను ఇండియా తనకు నచ్చిన పథకాలకు వినియోగించుకోడానికి అమెరికా అంగీకరించింది. త్వరలోనే అమెరికా ఆర్థిక సహాయం విషయమై అధికార ప్రకటన వెలువడగలదు. 1961—62, 62—63 సంవత్సరాలలో అమెరికా 98 కోట్ల డాలర్లను సహాయంగా యిచ్చింది.

అమెరికాలోని అంతర్జాతీయ అభివృద్ధిసంస్థ ప్రతినిధి జాన్ ఉలిన్‌స్కీ, ఆ సంస్థ సలహాదారుడు అలెగ్జాండర్ వాగ్లియానో వచ్చేవారం ఢిల్లీకి వస్తారు. 1963—64 సంవత్సరంలో ఆర్థిక సహాయం గురించి, తృతీయ ప్రణాళికకు మిగిలిన సంవత్సరాలలో అవసరమైన ఆర్థిక సహాయం గురించి వీరు ఢిల్లీలో చర్చిస్తారు.

ఆర్థిక సహాయం నిమిత్తం వివిధ ప్రాజెక్టుల పరిశీలన కార్యక్రమాన్ని వికేంద్రీకృతం చేయడానికిగల అవకాశాలను శ్రీ వాగ్లియానో పరిశీలిస్తారు. ప్రస్తుతం ఈ పరిశీలన కార్యక్రమం యావత్తు వాషింగ్‌టన్‌లోనే జరుగుతూ వుంది. కాని ఇకముందు అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ ప్రతినిధులకు ఈ పరిశీలన బాధ్యతను అప్పగిస్తారు.

వాగ్లియానో, ఉలిన్‌స్కీ రెండువారాలపాటు ఢిల్లీలో వుంటారు. ఆ సమయంలో వీరు ప్లానింగ్ కమిషన్ అధికారులు, ఆర్థికమంత్రి, ఇతర సీనియర్ మంత్రులతో వీరు సమావేశమై చర్చిస్తారు. ఇటీవల ఏర్పడిన అత్యవసర పరిస్థితి ప్రభావం తృతీయ ప్రణాళికపై ఎంతవరకు వుండగలదో పరిశీలిస్తారు.

నిత్యవాడకంవస్తువుల ధరలను అదుపులోపెట్టడానికి చర్యలు

ఢిల్లీలో జాతీయ చర్చ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:— నిత్యవాడకం వస్తువుల ధరలను అదుపులో పెట్టడంఎలాగ—అన్న విషయంపై ఢిల్లీలో శనివారంనాడు ఒక జాతీయ చర్చ జరుగుతుంది.

దేశమంతటా గల వివిధ విశ్వవిద్యాలయాలకు చెందిన విద్యార్థులు ఈ చర్చల పోటీలో పాల్గొంటారు.

కేంద్ర సమాజాభివృద్ధి, పంచాయతీరాజ్, సహకార మంత్రిత్వశాఖ తరఫున ప్రణాళికా సదస్సు, ఢిల్లీ విశ్వవిద్యాలయం సంయుక్తంగా ఈ చర్చల పోటీని నిర్వహిస్తున్నారు.

నేటి అత్యవసర పరిస్థితిలో పంచాయతీరాజ్ ఎట్టి పాత్ర నిర్వహించగలదో ప్రారంభంలో విద్యార్థులు చర్చిస్తారు. తరవాతనిత్య వాడకం వస్తువుల ధరలను అదుపులో పెట్టడం ఎలా సాధ్యమో కూడా వీరు చర్చలు జరుపుతారు.

పోటీలో నెగ్గిన విశ్వవిద్యాలయానికి బహుమతులు ఇవ్వబడతాయి.

మంత్రిణి శ్రీమతి టి.ఎస్. సదాలక్ష్మి పర్యటన కార్యక్రమం

హైదరాబాద్, ఫిబ్రవరి 1 :— దేవాదాయశాఖ మంత్రిణి శ్రీమతి టి. ఎస్. సదాలక్ష్మి ఫిబ్రవరి 4 వ తేదీని హైదరాబాదునుండి విజయవాడ మ. 12 గం. లకు చేరతారు. భారత మహిళా మండలి ఉత్సవంలో పాల్గొంటారు. 5 వ తేదీని విజయవాడ విడిచి మ. 12 గం. లకు హైదరాబాద్ చేరతారు.

శిశువులకు బలవర్ధక ఆహారం

సమకూర్చడంలో తగు శిక్షణ అవసరమని ప్రపంచ ఆరోగ్య సదస్సు సలహా

హైదరాబాద్, ఫిబ్రవరి 1: నర్సులకు, వైద్యులకు, తలులకు బలవర్ధక ఆహారాన్ని సమ... తగు శిక్షణ యివ్వా... సంస్థ ఆధ్వర్యాన జరుగుతున్న సదస్సు

ఆస్పత్రులలోని శిశు... శాలల నేర్పరచి, తల్లులకు ... వైద్యుల ప్రత్యక్ష విధానాలను బోధపరచాలని సదస్సు సూచించింది. వీటిని నర్సులకు పాఠశాలలో నేర్పాలని కూడా సదస్సు సలహా యిచ్చింది.

శిశువుకు కొంతకాలం వరకు తల్లి పాలు యివ్వడంవల్ల, మరికొంతకాలానికి బార్లీ నగ్గు ఆహారం యివ్వడంవల్ల బలవర్ధక ఆహారం సమకూరడం లేదని సదస్సు అభిప్రాయ పడింది.

14 క్యారెట్లలో ఆభరణాల తయారీ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:— 14 క్యారెట్ల బంగారంతో అన్నిరకాలైన ఆభరణాలు చేయవచ్చునని, ఢిల్లీకి చెందిన ఒక నగల వర్తకుడు సాక్షాత్తు నిరూపించి, వాటిని కేంద్ర ఆర్థిక మంత్రికి చూపించి ఆయనప్రశంసకు పాత్రుడైనాడు.

తన దుకాణంలోని అన్ని నగలు 14 క్యారెట్ల బంగారంలోనికి మార్చివేయబడినట్లు కూడా ఆయన తెలియచేశారు.

... శరణార్థుల సమస్య

సిక్కిం ప్రభుత్వ యోచన

గాంగ్‌టాక్, ఫిబ్రవరి 1:— టిబెట్టు సరిహద్దులనుదాటి సిక్కింలోనికి వస్తున్న టిబెట్టు శరణార్థులను, కేవలం శరణార్థులవలె పరిగణించడానికి సిక్కిం ప్రభుత్వం వెనుకాడుతున్నది. వీరికి ఆశ్రయం యివ్వడం గొప్ప ఆపదను కొని తెచ్చుకోవడమే అని సిక్కిం ప్రభుత్వం భావించుతున్నట్లు తెలియవస్తున్నది.

టిబెట్టునుంచి శరణార్థులను రానీయకుండా, ఆంక్షవిధించాలని 1962 జూలైలోనే ఒకభావం ప్రబలంగా వున్నదికాని, వారిరాకమాత్రం అరికట్టబడలేదు.

టిబెట్టు శరణార్థులను విదేశీయులుగా ప్రకటించడానికి తగిన చర్యలు గైకొనబడుతున్నాయి. సిక్కిం సరిహద్దులలో వీరిరాకను అరికట్టడానికి హోమ్‌గార్డులను నియమించుతున్నట్లు ప్రభుత్వ ప్రతినిధి ఒకరు తెలియచేశారు.

లేబర్‌పార్టీ నాయకత్వం

ముగ్గురు సభ్యులమధ్య పోటీ

లండన్, ఫిబ్రవరి 1:—లేబరు పార్టీ నాయకత్వం కొరకు 46 సంవత్సరాలప్రాయంలోవున్న హెరాల్డ్‌విల్సన్, జార్జిబ్రౌన్, జేమ్సుకల్‌ఘన్‌లు పోటీ చేస్తున్నట్లు నిన్నరాత్రి యిక్కడ ప్రకటింప బడింది.

ఇప్పుడు పార్టీ ఉపనాయకుడుగా బ్రౌన్‌ఉంటున్నారు. విల్సన్ పార్టీ ప్రచ్ఛన్న మంత్రివర్గంలో విదేశాంగమంత్రిగా వుంటున్నారు. పార్టీలో 248 గురు సభ్యులున్నారు. వచ్చేవారం నాయకత్వ పదవికి ఎన్నిక జరుగుతుంది.

చైనా భాషపట్ల ఆచార్య వినోబాభావే ఆసక్తి

ఇండోర్, ఫిబ్రవరి 1:— భూదానోద్యమ నాయకుడు, ఆచార్య వినోబాభావే ప్రస్తుతం చైనా భాష నేర్చుకుంటున్నారు. ఇటీవల ఆయన విశ్వభారతి వెళ్ళినప్పుడు అక్కడి చైనా ప్రొఫెసరు శ్రీ టన్‌యున్‌షన్ వద్ద ఆచార్య వినోభా ఒక ప్రథమ పాఠాన్ని ప్రారంభించారని తెలియవచ్చింది. ప్రస్తుతం ఆయన కన్ఫ్యూసియస్ సిద్ధాంతాలనే గ్రంథాన్ని చదువుతున్నారు. ఆచార్య వినోబాభావేకు జర్మన్, ఫ్రెంచి, జపానీ, ఇంగ్లీషు భాషలు వచ్చును.

ఆటల పోటీలలో విజేతలకు బహుమతులు

పాచిపెంట రిపబ్లిక్ ఉత్సవంలో

పాచిపెంట, ఫిబ్రవరి 1:— పాచిపెంట గ్రామంలో కవితా సమిద్ధాభవనంవద్ద శ్రీ వి.గోపాలరావు (బ్లాకు డెవలెప్‌మెంటు ఆఫీసరు) స్త్రీ జనాభ్యుదయ కేంద్రములో శ్రీమతి ఎస్. భాగ్యవతి, హైస్కూలు వద్ద శ్రీ పి. భాస్కరరావు, జూనియర్ బేసిక్ పాఠశాలవద్ద శ్రీ జి. ఎల్. నారాయణ, బ్లాక్ కార్యాలయం వద్ద శ్రీఅన్నమరాజా జాతీయపతాకములను ఆవిష్కరించారు. ధ్వజస్థంభమువద్ద శ్రీ వి. సీతారాం పట్నాయక్ జెండా ప్రతిష్ఠ చేశారు. బ్లాకు కార్యాలయము నుంచి విద్యార్థులూ, ఉపాధ్యాయులూ, ఉద్యోగులు, పురజనులు మేళతాళములతో ఊరేగారు. విద్యార్థులకు శ్రీ ఎస్. ఆర్. ధవళ మిఠాయి పంచిపెట్టారు. బ్లాకు డెవలెప్‌మెంటు ఆఫీసరు శ్రీ వి. గోపాలరావు పాచిపెంట ప్రజలచే పౌర ప్రతి జను గైకొన్నారు.

గ్రామస్థులు శ్రమదానంతో ఒక రోడ్డును కొంతవరకు నిర్మించారు. బ్లాకు కార్యాలయం వద్ద శ్రీ అన్నమరాజా అధ్యక్షతను సభ జరిగింది. శ్రీ పి. వి. ఎస్. పాత్రోస్వాగతం చెప్పారు. శ్రీయుతులు వి. గోపాలరావు, (బి. డి. ఓ.) పి. భాస్కరరావు, ధవళ శ్రీరామమూర్తి, శ్రీ యెడ్ల వెంకటస్వామి నాయుడు ప్రభృతులు ప్రసంగించారు.

అధ్యక్షుని హారాన్ని బ్లాకు డెవలెప్‌మెంటు ఆఫీసరు రూ. 30 లకు కొన్నారు. హైస్కూలు ఆటలపోటీలలో గెలుపొందిన విద్యార్థులకు శ్రీ వి. గోపాలరావు (బి. డి. ఓ.) బహుమతి ప్రదానం చేశారు. ఉపాధ్యాయుల్ను, విద్యార్థులు, వినోద ప్రదర్శనములు కావించారు.

పిఠాపురంలో

పిఠాపురంలో స్టా... వర్క్సు మేనేజరు ... పార్కులో మునిసిపల్ ... రావు ప్రభృతులు ... విద్యార్థిసంఘ అధ్యక్షుడు ... పతాకోత్సవం చేశారు. విద్యార్థులకు ... పంచిపెట్టారు. సాయంకాలం ప్రభుత్వ... పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు శ్రీ ... రామారావుఅధ్యక్షతను బహిరంగసభ ... క్రీడలలో గెలుపొందిన విద్యార్థులకు శ్రీ ... మాధవరావు బహుమతి ప్రదానం చేశారు.

మల్లాం గ్రామంలో మాధ్యమిక బేసిక్ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, రిపబ్లిక్ దినోత్సవము జరుపుకున్నారు. తాలూకా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ యాళ్ళ సూర్యనారాయణ మూర్తి జెండా ప్రతిష్ఠ చేశారు. శ్రీ యాళ్ళ సూర్యనారాయణ మూర్తి అధ్యక్షతను జరిగిన బహిరంగసభలో పలువురు మాట్లాడిన అనంతరం శ్రీ బుర్రా హరనాథప్రసాద్ బాలురకు బహుమతులు పంచిపెట్టారు.

శరవేగముతో తయారవుతున్న
శ్రీనివాసా ఆర్ట్సు పిక్చర్సువారి
ఇంటి దీపము
తారాగణం: కాంతారావు, రాజనాల, సి. యస్. ఆర్., కె. బాలసుబ్బారావు, బాలకృష్ణ, రాజబాబు, మంత్రి సత్యం, జయంతి, మీనాకుమారి.
కథ: మునిపల్లె రాజు. సంగీతం: మల్లేశ్వరరావు. కళ: వాలి.
నిర్మాత: ఎం. ఎస్. రావు. దర్శకత్వం: నందూరి, నమ్మాళ్.
వివరములకు: నెం. 3, క్రిసెంటు పార్కు స్ట్రీటు, మద్రాసు-17.

టెండరు నోటీసు

పెదముత్తేవి పంచాయతి

కృష్ణాజిల్లా, దివితాలూకా, పెదముత్తేవి పంచాయతీకిగాను యీ దిగువ ఉదహరించిన పనులు చేయించుటకు సీలు వేసిన టెండర్లు క్రింద సంతకము చేసినవారిచేగాని, వారివల్ల అధికారము పొందినవారిచేగాని 9—2—1963 తేది సాయంత్రము 3 గం.వరకు అందుకొనబడును. అదేరోజు ఆఫీసునందు సాయంత్రము 4 గంటలకు రాబడిన టెండర్లు తెరువబడును.

	విషయము	ఎస్టిమేటు	డిపాజిట్టు
1.	పెదముత్తేవి పంచాయతీ ఏరియాలోని పేరంరాజ చెర్వుకు తూర్పువైపు రేవు(రాంపు)కట్టుటకు.	రు. 750	37—50
2.	పెదముత్తేవి పంచాయతీ ఏరియాలోని రోడ్లులెవల్ చేసి యిసుక, రబ్బిష్ పరచుట.	రు. 5,000	250—00
3.	పెదముత్తేవి పంచాయతీ ఏరియాలోని పేరంరాజు, చీకులవారి చెర్వులకు మట్టిపని చేయుట.	రు. 3,000	150—00
4.	పేరంరాజ చెర్వు కట్టపై మెటలురోడ్డు వేయుట,	రు. 4,800	240—00

యితర వివరములు ఆఫీసు పనిచేయు వేళలందు తెలుసుకొనవచ్చును.

కె. ఎస్. వి. పి. వి. దేవేంద్రరావు,
ప్రెసిడెంట్, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఇన్‌ఛార్జి.

ఏలూరు సహకార భూమి తనఖా బ్యాంకు లిమిటెడ్.

ఆహ్వానము

ఏలూరు రామచంద్రరావు పేటలో ది 5—2—1963 సం. వుదయం 9 గంటలకు ఏలూరు సహకార భూమి తనఖా బ్యాంకు నూతన భవన ప్రవేశోత్సవము ఆంధ్రప్రదేశ్ సహకార కేంద్ర భూమి తనఖా బ్యాంకు అధ్యక్షులు శ్రీ కాసు వెంగళరెడ్డి, యం. సి. గారిచే జరుపబడును. ఆంధ్రప్రదేశ్ సహకార సంఘముల రిజిస్ట్రారు శ్రీ జి. చంద్రశేఖరం నాయుడు యం. ఏ. గారు ప్రారంభోత్సవమునకు అధ్యక్షత వహింతురు. ఈ వుత్సవము అవ్యవధిగా నిర్ణయించుటవలన బ్యాంకు సభ్యులు ప్రతి ఒక్కరికి విడిగా ఆహ్వాన పత్రములు పంప వీలుపడలేదు. గాన యిదియే ఆహ్వానముగా భావించి, ప్రతి సభ్యుడు తమ సోదర సభ్యులతోసహా ఆ సమయమున హాజరయి ప్రారంభోత్సవము జయప్రదమొనర్చి ఆ మధ్యాహ్నం 12—30 గంటలకు జరుగు విందులో పాల్గొన ప్రార్థన.

ఇట్లు,
మాగంటి సీతారామదాసు
ప్రెసిడెంటు, ఇతర పాలకవర్గ సభ్యులు.


అగ్నిజ్వాలలు అన్నిని వారింపవేవు!
రోలింగ్ షట్టర్స్
రోలింగ్ గ్రిల్స్
కొలాప్స్ బుల్ గేట్స్
లైట్ స్ట్రక్చరల్స్
స్టీల్ విండోస్ ఫర్నిచర్ etc.
రోలింగ్ షట్టర్లు ఉపయోగించండి
FOR PARTICULARS CONSULT:
RABINDRANATH SINGH & Co.
PRAKASAM ROAD, VIJAYAWADA-2.
VIJAYAWADA GRAMS: Phone No: 707 "SEEYARSING"
Branch: OLD FEELKHANA, HYDERABAD.
RSC 103 TARAKA

ఇంక్ అనకండి...
క్వింక్
అని అడగండి!
క్వింక్ ఒక్కటే పార్కర్-X ను కలిగియున్న సిరా, పెన్నులను శుభ్రపరచి, కాపాడును.
చెల్‌పార్క్ కంపెనీ లిమిటెడ్, గిండి, మద్రాసు 32.

కాలివేళ్ల మధ్య ఒరుపుడు పుళ్ళు మడమ పగుళ్ళు
చర్మంలో సహజంగా వుండే చమురులు లోపించటంవల్ల కలుగుచున్నవి
కాలివేళ్ళ మధ్య ఒరుపుడు పుళ్ళు, మడమ పగుళ్ళు లిచెన్‌సా వల్ల నయం కాగలవు: ఏమంటే, లిచెన్‌సా చర్మానికి పోషణ ఇస్తుంది, త్వరితగతిని దీర్ఘకాలం నిలిచియుండేట్లు గుణమిస్తుంది.

చర్మరుగ్మతలు **లిచెన్‌సా**కు శీఘ్రంగా లొంగుతవి
నేడే ఒక ట్యూబువాడి చూడండి
DZ 1613 TG



Printed and Published by S. V. SWAMY, B.A., on behalf of Andhra Prabha Ltd., and Printed at Andhra Prabha Press and Published at Vijayawada-2. Editor: NEELAMRAJU VENKATASESHAIAH.

Regd. No. A4

ఉదయం THE LARGEST CIRCULATED TELUGU DAILY

ANDHRA PRABHA, VIJAYAWADA.

"ఆంధ్రప్రభ" చందా వివరాలు

	అధికార నియుక్తులగు ఏజెంట్లుగల ప్రదేశాలలో	పోస్టుద్వారా
	రూ. న.	రూ. న.
ఒక నెలకు	2.40	2.65
3 నెలలకు	7.00	7.90
6 నెలలకు	14.00	15.50
సంవత్సరానికి	28.00	31.00

STATE REGIONAL LIBRARY 3 FEB 1963 A. P. GUNTUR

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA & CHITTOOR

గ్రం 1986

స్పర్శజ్ఞానం

మాస్కో, ఫిబ్రవరి 2:- మాస్కోలో కొందరు వైజ్ఞానికశాస్త్రవేత్తలు అపూర్వ స్పర్శజ్ఞానంగల రోసానుకలేషోవా అనే యువతిని పరీక్షించారు. ఈమె నిఝనితగిల్ అనే యూరల్సు పట్టణవాస్తవ్యురాలు. చేతివ్రేళ్ళతో తాకి వస్తువుల రంగు, చిత్తరువుల రంగు చెప్పగలదు. అంతే కాదు, చదవగల దటకూడా. ఆమె చర్మానికి చేతి వ్రేళ్ళకుగల స్పర్శజ్ఞానం వారికి అచ్చెరువు కలిగించిందట.

సంపుటి: 28 సంచిక: 32 ★ విజయవాడ 3-2-1963 ఆదివారం ★ 12 పేజీలు వెల: 13 నయాపైసలు

ఇండియాపై చైనీస్ దాడి జాతీయ మూలసూత్రాలకే గొడ్డలిపెట్టు

అంతర్జాతీయ శాంతికి సయితం ఇది ప్రమాదం తెచ్చిపెట్టిందని మంత్రి శ్రీ గోపాలరెడ్డి ఉద్ఘాటన

—: x :—

ఈ మహోపద్రవాన్ని దృఢసంకల్పంతో ఎదుర్కోవాలని శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ స్నాతకోపన్యాసంలో ఉద్బోధ

తిరుపతి, ఫిబ్రవరి 2:—

భారతదేశంపై చైనీస్ జరిపిన దురాక్రమణ, కేవలం మన ప్రాంతీయ సరిహద్దులను ఉల్లంఘించడమేకాక మన మూలసూత్రాలకే ముప్పుతెచ్చిపెట్టిందని, ఇది మన స్వాతంత్ర్యం పైన, ప్రజాస్వామ్య విలువలపైన, అంతర్జాతీయ శాంతి అభ్యున్నతి అను మన జాతీయతత్వంపైన ఒకపెద్దదాడి అని నేడిక్కడ శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం 6వ స్నాతకోత్సవ సభలో ప్రసంగిస్తూ కేంద్ర సమాచార, బ్రాడ్‌కాస్టింగ్ శాఖమంత్రి డాక్టర్ బి. గోపాలరెడ్డి వక్కాణించారు.

"ఆసియాలో స్వాతంత్ర్యానికి, ప్రజాస్వామ్యానికి అగ్రేసరులుగా ఉంటున్న మనము, మనమేకాక ప్రపంచంలో శాంతిప్రియులైన ప్రజలందరూను, ఈ మహోపద్రవాన్ని, అరిష్టాన్ని దృఢవిశ్వాసంతో, ధైర్యస్థైర్యాలతో ఎదుర్కోనక తప్పదు —" అని ఉద్ఘాటించారు డాక్టర్ గోపాలరెడ్డి.

"ఎక్కువ సాధక బాధకా లున్నప్పటికీ ఈ సవాలును ఎదుర్కొనడానికి జాతి యావత్తు సన్నద్ధమైంది. భగవత్కృపవలన మనం, మనభవితవ్యంపై అచంచలవిశ్వాసం ఉంచి, మానవపతనం, దాస్యం, యుద్ధోన్మాదం—అనే దుష్టశక్తులపై మానవ ఔన్నత్యం, స్వాతంత్ర్యం, శాంతి అనువని విజయం సాధించడానికి మనం నిరంతరం కృషి చేయగలం —" అని శ్రీ గోపాలరెడ్డి ఉగ్గడించారు.

తక్షణం గైకొనవలసిన భౌతిక కార్యక్రమాలను గురించి చెప్పడం తమ ఉద్దేశ్యం కాదని, వాటిపట్ల తగినంతగా శ్రద్ధ తీసుకోడం జరుగుతూనే ఉన్నదని, అయితే, మన జాతీయ సిద్ధాంతాలు మన జాతీయ తత్త్వము, ఇవి ఎంతవరకు ప్రయోజనం కలిగించగలవనే విషయంపై పలు పురు సందేహాలు, అనుమానాలు వ్యక్తపరవడం తమకు ఆందోళనకరంగా ఉన్నదని, ఆ విషయంపైననే తాము ఇప్పుడు చెప్పదలచామని ఆయన అన్నారు.

"మన జాతీయ సిద్ధాంతాలు, ఆదర్శాలు, విధానాలు యిదివరకే ఎనేక కఠినపరీక్షలకు తట్టుకొని నిలిచాయి. ఇప్పుడు ఉపద్రవం సంభవించిన కారణంగా వాటినిగురించి పునరుద్ఘాటించడం మనబలహీనతకు చిహ్నమే కాగలదు. మన స్వీయ సంప్రదాయాలకు తొలిసారిగా ప్రమాదం వాటిల్లినప్పుడు, వాటిపట్ల వాటి శక్తిసామర్థ్యాలపట్ల మనకు గల విశ్వాసం ఎంతమాత్రం చెక్కుచెదరరాదు. మనం దృఢసంకల్పంతో, విశ్వాసంతో మన ఆదర్శాలను సంప్రదాయాలను పరిరక్షించుకోవాలి" అని ఆయన ఉద్బోధించారు.

మహానాయకులు నిర్మించినజాతి

స్వాతంత్ర్య పోరాటాన్నిగురించి, ఆ పోరాటంతో 'నవభారత నిర్మాతలు'పేరు ఎంచిన ప్రముఖ ప్రాతస గురించి డాక్టర్ గోపాలరెడ్డి తమ స్నాతకోపన్యాసంలో వివరించారు. గోపాలకృష్ణ గోఖలే, బాలగంగాధర తిలక్, రవీంద్రనాథ్ టాగూర్, మహాత్మాగాంధి మున్నగు జాతీయ నాయకులు, నవభారత నిర్మాణంలో కావించిన మహత్తర కృషిని గురించి ఉగ్గడించారు.

జాతీయ సమరకాలంలో ఒక జాతీయ సిద్ధాంతాన్ని రూపొందించడంలో ఈ మహానాయకులందరూ తాము నివసించిన దేశకాల పరిస్థితులకు అనుగుణ్యంగా అప్పటి సవాళ్ళను ఎదుర్కొనే నిమిత్తం, పారంపర్యంగా తాము బేర్చించుకున్న సంప్రదాయాన్ని వ్యాఖ్యానించడానికి, పునరుజ్జీవింపచేయడానికి పూను కున్నారని సమాచార శాఖ మంత్రి విశదీకరించారు.

"నేటి భారతీయ జీవనం, భారతీయజిజ్ఞాస గొప్ప నైతిక శక్తితో మలచబడినది. సాంఘిక ప్రయోజనాలకోసం మన మహానాయకులు తమ మేధాశక్తితోను, జ్ఞానంతోను, అంతర్దృష్టితోను వీటిని రూపొందించారు. తమకు గల జాతీయ సంప్రదాయానికివారు ఎంతో గర్వపడ్డారు. అయితే సంప్రదాయంపై ఆధారపడి దాని ప్రకారం జీవించడంతోనే ఆ మహనీయులు తృప్తి [illegible] పదాయానికితోడు నవజనాత్మ [illegible] పైన ప్రభావం తోను, [illegible] శక్తితోను [illegible] దించారు"—[illegible]

జాతి భవిత [illegible] నౌదజ్ఞానంతో [illegible] రాజకీయ దృక్పథము, తత్[illegible] యన తెలియజేశారు. అయితే [illegible] దు గట్టిసజాతీయాభిమానంగల ఛాందసులు మాత్రం కారని డాక్టరు గోపాలరెడ్డి పేర్కొన్నారు. పాశ్చాత్య రాజకీయ అనుభవాలను వారు స్వేచ్ఛగా స్వీకరించగలిగారని, ప్రాచ్యపాశ్చాత్య సంప్రదాయాలంత గల అత్యుత్తమ గుణాలను సమైక్యపరచడానికి వారు ప్రయత్నించారని వివరించారు.

వారి ఆలోచనలు, వారి క్రియల ఫలితాలు:— ఇవే ఇటీవల కాలంతోను జాతీయ దృక్పథంను మలచబడు మలచగలిగినవని ఆయన అన్నారు.

ఆధునిక కాలాన్ని గురించి పేర్కొంటూ

[మిగతా 11 వ పేజీలో]



జనవరి 29 వ తేదీన న్యూ ఢిల్లీలోని అమెరికన్ రాయబారి నివసించే భవనానికి "రూజ్వెల్టు భవనం" అని నామకరణోత్సవం జరిపిన సందర్భంలో అమెరికా ఉప విదేశాంగమంత్రి శ్రీ టాల్బట్, ప్రధాని నెహ్రూ, అమెరికా రాయబారి శ్రీ గాల్ బ్రైత్, శ్రీమతి గాల్ బ్రైత్, రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్

సింహళ ప్రధానినుంచి నాకెట్టి ఆహ్వానం అందలేదు

ప్రధాని నెహ్రూ ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2 :— సంప్రదింపులు ప్రారంభించడానికై భారత ప్రధాని నెహ్రూ చైనా ప్రధాని చౌఎన్—లై లను సింహళ ప్రధానమంత్రిణి శ్రీమతి బండారనాయకే కొలంబోకు వచ్చేయవలసిందిగా ఆహ్వానించినట్లు వెలువడిన వార్తలను గురించి పత్రికా విలేఖరులు ప్రశ్నించగా "తన కింతవరకు ఎట్టి ఆహ్వానం అందలేదని" ప్రధాని నెహ్రూ ప్రత్యుత్తర మిచ్చారు.

చాలారోజులనుంచి పెకింగ్‌నుండి తన కేలాంటి వర్తమానం అందలేదని కూడా ఆయన అన్నారు.

కాంగ్రెస్ అధ్యక్షుని శ్రీ భార్గవ కలుసుకొంటారట

(ఆంధ్రప్రభ విలేఖరి)

హైదరాబాదు, ఫిబ్రవరి 2:— పి. సి. సి. ఆదేశంపై కృష్ణాజిల్లా కాంగ్రెస్ వ్యవహారాలను దర్యాప్తుచేసి వచ్చిన శ్రీ యమ్. పి. భార్గవ నేడు విలేఖరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సంజీవయ్యను కలుసుకొనగలనని తెలియజేశారు. ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ బ్రహ్మయ్య, ప్రదేశ్ కాంగ్రెస్ కార్యదర్శులు శ్రీ పెమ్మరాజు వెంకటరావు, శ్రీ ఆర్. జె. చొక్కారావు, పి. సి. సి. ఆర్గనైజర్ శ్రీ శివప్ సిద్ధారెడ్డి గార్లను కలుసుకొన్న శ్రీ భార్గవ మాట్లాడారు.

కృష్ణాజిల్లా కాంగ్రెస్ అధ్యక్షపదవికి శ్రీ యమ్. ఆర్. అప్పారావు రాజీనామా యిచ్చిన అనంతరం ఏర్పడిన పరిస్థితిని గురించి పరిశీలించడమే తనపై వున్న బాధ్యత అని శ్రీ భార్గవ వివరించారు.

దర్యాప్తుపై నివేదికను సమర్పిస్తారా అని ప్రశ్నించగా, అసలు నివేదికను సమర్పించక పోవచ్చునని, సమస్య చాల సులభమయినదికాబట్టి లిఖితపూర్వకంగా రికార్డు చేయనవసరం లేకుండానే చర్చలద్వారానే పరిష్కరించుకోవచ్చునని శ్రీ భార్గవ అన్నారు. శ్రీ యమ్. ఆర్. అప్పారావుతోపాటు కాంగ్రెస్ ప్రతినిధు లందరితోను చర్చించానని, హైదరాబాదులో నేడు చర్చలు ముగిస్తున్నానని చెప్పారు.

న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 2:— హిందూమత ప్రపంచ మహాసభ త్వరలో ఇక్కడ ఒరుగుతుంది.

కొలంబో ప్రతిపాదనలపై చైనా వైఖరిలో మార్పులేదు

—: x :—

ఢిల్లీలో భారత విదేశ వ్యవహారాల శాఖ ప్రతినిధి ప్రకటన

ఢిల్లీ, ఫిబ్రవరి 2 :—

ఇండోనేసియా విదేశాంగమంత్రి డాక్టర్ సుబాండ్రియోకు నిన్న పంపిన సందేశంలో చైనా ప్రభుత్వం కొలంబో ప్రతిపాదనలపై తన వైఖరిని మార్చుకో లేదని విశ్వసనీయంగా తెలుస్తున్నది. పెకింగ్ డాక్టర్‌సుబాండ్రియోకు పంపినలేఖను గురించి ప్రశ్నించగా చైనా వైఖరిలో మార్పు వచ్చిన సూచనలు కనిపించడంలేదని భారత విదేశ వ్యవహారాల ప్రతినిధి అన్నారు.

కొలంబో ప్రతిపాదనలను పూర్తిగా ఆమోదించకపోవడమే ఇప్పటికీ చైనా వైఖరి అని విదేశ వ్యవహారాలశాఖ ప్రతినిధి స్పష్టం చేశారు.

కొలంబో ప్రతిపాదనంపై చైనా, ఇండియాల వైఖరులలో తేడా తక్కువయినదని డాక్టర్ సుబాండ్రియో ఢిల్లీలో వుండగా ప్రకటించిన విషయం తెలిసినదే. కాని భారత ప్రభుత్వానికి అందిన సమాచారాన్నిఅనుసరించి చైనావైఖరిలో ఎట్టిమార్పు లేదని విదేశ వ్యవహారాలశాఖ ప్రతినిధి స్పష్టం చేశారు.

చైనా ఇండియా ప్రధానుల సమావేశాన్ని ఏర్పాటు చేయడానికి సింహళ ప్రధాని ప్రయత్నిస్తున్నట్లు వెలువడిన వార్తలుగురించి వ్యాఖ్యానిస్తూ, ఇలాంటి ప్రయత్నాన్ని సింహళ ప్రధాని చేయలేదని విదేశ వ్యవహారాలశాఖ ప్రతినిధి అన్నారు.

రెండు దేశాల ప్రధానుల సమావేశం జరగాలన్న సమస్య నేడు ఉదయించలేదని, కొలంబో ప్రతిపాదనలను చైనాపూర్తిగా అంగీకరించాలని, అప్పటికి కూడా అధికారుల స్థాయిలోనే ముందుగా చర్చలు జరుగగలవని విదేశ వ్యవహారాలశాఖ ప్రతినిధి వివరించారు.

ఢిల్లీలో డాక్టర్ సుబాండ్రియో జరిపిన

(మిగతా 3 వ పేజీలో)

"పి.ఎస్.పి., సోషలిస్టు పార్టీల విలీనీకరణకు అవకాశం లేనట్లే"

—శ్రీ రాజ్ నారాయణసింగ్ ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2:—

ప్రజాసోషలిస్టుపార్టీ యిటీవల ఆమోదించిన తీర్మానానికే కట్టుబడి వున్నంత కాలం తన పార్టీతో అది విలీనం కావడం విషయమై క్రొత్త రాయబారాలకు అవకాశం కనిపించదని సోషలిస్టుపార్టీ అధ్యక్షుడు శ్రీ రాజ్‌నారాయణ్‌సింగు నేడు అన్నారు.

శ్రీ రాజనారాయణ్ పత్రికా ప్రతినిధులతో ప్రసంగిస్తూ, సోషలిస్టు పార్టీ జాతీయ సంఘం భరత్‌పూర్ తీర్మానానికి కట్టుబడి వుండగలదన్నారు. సోషలిస్టు పార్టీ ప్రణాళిక ప్రాతిపదికగానే రెండు పక్షాల విలీనీకరణ జరుగాలని ఈ తీర్మానం పేర్కొన్నది.

సోషలిస్టుపార్టీ ప్రణాళికను సవరణ చేసే అధికారంతో రెండు పార్టీలకు చెందిన ఒక సంయుక్త సంఘాన్ని ఏర్పాటు చెయ్యాలని సూచిస్తూ, పి. ఎస్. పి. జాతీయ కార్యవర్గం తీర్మానించటం ద్వారా రెండు పార్టీలు ఏకంకాగల అవకాశం లోపించిందని కూడా ఆయన అన్నారు.

విద్యుచ్ఛక్తిని మితంగా వాడండి అది పరిశ్రమలకు అధికంగా కావాలి

కార్ నికోబార్ దీవికి శ్రీ లాల్‌బహదూర్ రాక

కార్‌నికోబార్, ఫిబ్రవరి 2:— కేంద్ర హోం మంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి అండమాన్, నికోబార్ దీవులలో మూడురోజుల పర్యటన సందర్భంగా నేటి మధ్యాహ్నం ఇక్కడకు వచ్చారు.

ఈ దీవులకు తొలిసారిగా వచ్చిన శ్రీ శాస్త్రికి విమానాశ్రయంలో స్థానిక ప్రజలు ఘనంగా స్వాగతమిచ్చారు.

స్వాగతమిచ్చినవారిలో చీఫ్ కమిషనర్, బిషప్ రిచర్డ్సన్, స్థానిక కాంగ్రెస్ నాయకులు వున్నారు.

ఇక్కడకు రావడంతోనే హోంమంత్రి దీవిప్రాంతమ చూచి వచ్చారు.

బంగాళాఖాతంలో అండమాన్ దీవులకు దక్షిణంగా వున్న 19 దీవులలోను కార్‌నికోబార్ ఒకటి.

దాగర్తి–రాచర్లకాల్వకు శ్రీ గోపాలరెడ్డిచే శంకుస్థాపన

మూడువేల యకరాలకు నీటి సరఫరా పథకం

నెల్లూరు, ఫిబ్రవరి 2:— నెల్లూరుజిల్లా కోవూరుతాలూకా దాగర్తి గ్రామంతో దాగర్తి—రాచర్ల కాల్వకు కేంద్ర ప్రభుత్వ సమాచారశాఖ మంత్రి డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి నిన్న శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంలో జరిగిన సభకు ఇరిగేషన్ శాఖామంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి అధ్యక్షత వహించారు.

ఈ కాల్వ పొడవు ఏడు మైళ్ళు. ఈ పథకానికి నాలుగులక్షల రూపాయలకు పైగా ఖర్చు కాగలదు. ఈ పథకం పూర్తి అయిన తరువాత మూడువేల యకరాలకు పైగా నీరు సరఫరా కాగలదు.

ఈ కాల్వ కనిగిరి రిజర్వాయర్‌నుంచి బయలుదేరి పైడేరు కాల్వ ఎడమగట్టున ప్రారంభమవుతుంది.

డాక్టర్ గోపాలరెడ్డి ప్రసంగిస్తూ ఆయకట్టుదారులు 15 వేలమంది శ్రమదానం చేసి మూడేళ్ళు పడుతుం దనుకున్న ఈపథకాన్ని ఒక ఏడాదిలో పూర్తిచేయవలసిందిగా కోరారు. గ్రామాలలో [illegible] ద్యాన్ని తుడిచివేయా లంటే ప్రజలు కష్టపడి పనిచేయా లన్నారు. ప్రస్తుత విపత్కర పరిస్థితి దృష్ట్యా అధికాహారోత్పత్తి ఆవశ్యకత మరింత ఎక్కువగా నున్న దన్నారు.

రక్షణనిధి వసూళ్లకు నిర్బంధం తగదు

ప్రధాని నెహ్రూ హెచ్చరిక

న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 2:— దేశరక్షణ నిధికి ప్రజలనుండి ఉద్యోగులు బలవంతంగా విరాళాలను వసూలు చేయడం మంచిది కాదని, ఈవిషయం అనేకసార్లు తెలియజేయడమైనదని ప్రధాని నెహ్రూ పార్లమెంటు సభ్యులు [illegible] గాయత్రీదేవికి వ్రాసిన ఉత్తరానికి సమాధానం వ్రాస్తూ స్పష్టం చేశారు.

వీరభారత ప్రజాకోటికి విజయసిద్ధి తథ్యం

—: x :—

ఢిల్లీలో స్వాగత వచనాలకు సమాధానం చెపుతూ గ్రీస్ రాజు పాల్ ఉద్ఘాటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2 :—

స్థిర సంకల్పంతో వీరోచితంగా అకారణ దురాక్రమణను ప్రతిఘటిస్తున్న భారతప్రజానీకం అభినందనీయమైనదని, ఈ సంఘర్షణలో అంతిమవిజయం భారతావనికే దక్కగలదని గ్రీస్‌రాజుపాల్ నేడు ఉద్ఘాటించారు.

సప్తాంటరోజులపాటు భారత దేశంలో పర్యటన నిమిత్తం సతీసమేతంగా గ్రీస్‌రాజు పాలంవిమానాశ్రయంలో విమానం దిగినవెంటనే రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, ప్రధాని ప్రభృతులు ఘనమైన స్వాగతమిచ్చారు. 21 ఈత ఫిరంగులు గ్రీస్‌రాజు గౌరవార్థం ప్రేల్చబడ్డాయి.

గ్రీస్‌రాజుకు స్వాగతమిస్తూ రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ భారత—చైనా సంఘర్షణలో భారతదేశానికి సానుభూతి చూపినందుకు [illegible] గ్రీస్ ప్రభుత్వానికి కృతజ్ఞత వెల్లడించారు.

గ్రీక్ రాజరికం ప్రజాస్వామ్య పద్ధతిలో నిజ సింహాసనమెక్కిన ఘనత పాల్‌దేనని, చక్కని ప్రజాస్వామ్య సంప్రదాయాన్ని రాజరికంలో నెలకొల్పారని రాష్ట్రపతి ప్రశంసించారు.

అనాదినుంచీ గ్రీస్‌నుంచి ఇండియాకు వచ్చిన అతిథులలో శ్రీ పాల్ ఇప్పటివరకు చివరివారని అలెగ్జాండర్, మెగస్తనీస్, సెల్యూకస్ తర్వాత గౌరవాతిథిగా పాల్ వచ్చారని ఇంకా గ్రీకు అతిథులు ఇలాగే తరచుగా రావాలని ఆకాంక్షిస్తున్నామని ఆయన అన్నారు.

గ్రీస్ చరిత్రలో, మనుగడలో శ్రీ పాల్ జీవనాదిలా నెలకొన్నారని ఆ దేశాభివృద్ధికి ఆయన్ఎంతో తోడ్పాటు చేస్తున్నారని డాక్టర్ రాధాకృష్ణన్ అన్నారు.

స్వాగత వచనాలకు సమాధానమిస్తూ పాల్

(మిగతా 3 వ పేజీలో)

అత్యవసర పరిస్థితి ఇప్పట్లో తొలగబోదు

—: x :—

కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సంజీవయ్య ప్రకటన

హైదరాబాద్, ఫిబ్రవరి 2:—

హైద్రాబాద్ సమీపాన రామచంద్రపురం వద్ద కేంద్రప్రభుత్వం యిదివరకు నిర్మింప తలపెట్టిన భారీ విద్యుత్ పరికరాల ఉత్పత్తి ఫ్యాక్టరీని వేరొకచోటకు తరలించడం గురించి తనకు ఎట్టి సమాచారం చేరలేదని, దీని స్థితిని గురించి తాను కేంద్రభారీపరిశ్రమల మంత్రి వద్దనుంచి సమాచారం అడిగి తెలుసుకొనగలనని, నేడిచ్చట పత్రికా విలేఖరులతో ముచ్చటిస్తూ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సంజీవయ్య ఎరుకపరిచారు.

ఆంధ్రప్రదేశ్‌పట్ల కేంద్ర ప్రభుత్వం ఈ విషయమై అవలంబిస్తున్న వైఖరికి ప్రజలలో నిరుత్సాహం ప్రబలినది కదా, మరి మీరు వివలుకుబడిని వినియోగించ గలరా?అని ప్రశ్నించగా ఆంధ్రప్రదేశ్ వాదనను తెలియచేయడానికి తనకు కొంత సమాచారం తెలియారికదా అని, సమాచారం లేనిదే, మన వైఖరిని కేంద్రానికి ఎలా బోధపరచగలనని ఆయన సమాధానమిచ్చారు. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు కానీ, లేదా ముఖ్యమంత్రి కాని, మీకు పరోక్షంగానో, లేక ప్రత్యక్షంగానో దీనికి సంబంధించిన సమాచారం అందచేయలేదా అని అడుగగా, రాష్ట్ర ప్రభుత్వం వద్దనుంచి గాని, లేదా ప్రదేశ్ కాంగ్రెస్ సంఘం నుంచి కాని తనకు తగిన భోగట్టా ఏదీ అందలేదని, కాంగ్రెస్ అధ్యక్షునిగా తనకు దేశం మొత్తం అభ్యున్నతిపై లక్ష్యం కలదని, అయినప్పటికీ, ఈ భారీ విద్యుత్‌పరికరాల ఫ్యాక్టరీ ఆంధ్రకు సంబంధించిన ముఖ్యసమస్య కనుక, తాను కేంద్ర భారీ పరిశ్రమల మంత్రి వద్దనుంచి ఈ విషయమై తాజా పరిస్థితిని తెలుసుకొనగలనని ఆయన సమాధానం చెప్పారు.

భారీ విద్యుత్ పరికరాల ఫ్యాక్టరీని హైద్రాబాద్ చేరువను రామచంద్రపురంవద్ద నిర్మించాలని శ్రీ సంజీవయ్య ముఖ్యమంత్రిగా వుంటున్నప్పుడు నిర్ణయింపబడినదని, దాని నిర్మాణానికి ఇంతవరకు 3 కోట్ల రూపాయలు ఖర్చు అయినవని మా పాఠకులకు విదితమే.

చైనా — ఇండియాల సరిహద్దు వివాదాన్ని గురించి ప్రస్తావిస్తూ, యింతవరకు వివాదం పరిష్కారం కానందున, శ్రీ రాజగోపాలాచారి సలహా యిచ్చినట్లు దేశంలో అత్యవసరపరిస్థితి తొలగిపోయినట్లు ప్రకటించడం సాధ్యం కాదని శ్రీ సంజీవయ్య పేర్కొన్నారు. చైనా — ఇండియాల వివాదాన్ని పరిష్కరించడానికి కొలంబో ప్రతిపాదనలు ఒక ప్రయత్నం వంటివని, అంతమాత్రాన దీనితో వివాదం సమసిపోయినట్లు భావించరాదని, కాగా జాతీయ అత్యవసర పరిస్థితి కొనసాగగలదని ఆయన అన్నారు.

చైనా — ఇండియా వివాదం పట్ల ప్రభుత్వ విధానం విఫలమైనదని నాదిస్తూ-కొత్తగా ఎన్నికలు జరపవలెనన్న శ్రీ రాజగోపాలాచారి సూచనను ఆయన తిరస్కరించారు.

అత్యవసర పరిస్థితులను కాంగ్రెస్‌పార్టీ తన ప్రయోజనాలకు వినియోగించుకుంటున్నదనే ఆరోపణను ఆయన త్రోసిపుచ్చారు.

కాశ్మీర్ సమస్యను గురించి విలేఖరులు ప్రశ్నించగా, ప్రస్తుతం పాకిస్తాన్ ఇండియాల మధ్య జరుగుతున్న సంప్రతింపులు ఒక పరిష్కారాన్ని సాధించగలవన్న ఆశాభావాన్ని ఆయన ప్రకటించారు. ఢిల్లీలో ఈనెల 20వ తేదీన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం కాగలదని, కొలంబో ప్రతిపాదనలు, కాంగ్రెస్‌ఎన్నికలుగురించి వర్కింగ్ కమిటీ చర్చించగలదని ఆయన తెలియజేశారు.

పార్లమెంటుకు, రాష్ట్ర శాసనసభలకు జరుగవలసివున్న ఉప ఎన్నికలను గురించి కూడా కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ చర్చించగలదని ఆయన ప్రకటించారు.

ప్రయాణీకులకు శుభవార్త

శ్రీ రామదాసు మోటారు ట్రాన్సుపోర్టు ప్రయివేటు లిమిటెడ్, కాకినాడ.

ఎక్స్‌ప్రెస్ బస్సు సర్వీసు

కాకినాడ-టు-విశాఖపట్నం

ప్రజల సౌకర్యార్థము ప్రభుత్వము వారిచే తూర్పుగోదావరి జిల్లా ముఖ్య కేంద్రమయిన కాకినాడకును విశాఖజిల్లా ముఖ్య పట్టణమయిన విశాఖపట్టణమునకును మధ్య కొత్తగా అనుమతి పొందిన 'బస్సురూట్'లో ఎక్స్‌ప్రెస్ బస్సు సర్వీసు శ్రీ రామదాసు మోటారు ట్రాన్సుపోర్టు ప్రయివేటు లిమిటెడ్ వారిచే ది. 4—2—1963 నుండి దూర ప్రయాణము మూలమున అలసటలేకుండ అనతికాలంలో సౌకర్యముగా ప్రయాణము చేయుటకు బస్సు నడుపబడునని తెలుపుటకు ఎంతయు సంతసించుచున్నాము.



ఈ ఎక్స్‌ప్రెస్ బస్సు కాకినాడలో ప్రతిరోజా ఉదయం 5 గంటలకు బయలుదేరి 4½ గంటలలోనే అనగా సరిగా 9½ గంటలకు విశాఖపట్నం చేరి తిరిగి మధ్యాహ్నం 1—45 గంటలకు బయలుదేరి సాయంకాలం గం. 6—15 ని.లకు కాకినాడ చేరును. ఈ మధ్యలో పిఠాపురం, కత్తిపూడి, అన్నవరం, తుని, పాయకరావుపేట, నర్సీపట్నం రోడ్డు, ఎలమంచిలి, అనకాపల్లిలలో మాత్రమే ఆగును.

శ్రీ రామదాసు మోటారు ట్రాన్సుపోర్టు ప్రయివేటు లిమిటెడ్, కాకినాడ.

టెండరు నోటీసు

పంచాయతీసమితి, ఆస్పరి, కర్నూలుజిల్లా

ఆస్పరి పంచాయతీ సమితిలో రిజిష్టరైన కంట్రాక్టర్ల వద్దనుండి ఈ క్రింద వివరించిన పనికిగాను నిర్ణీత ఫారములో సీలుచేసిన టెండర్లు ఆస్పరి పంచాయతీ సమితి బ్లాక్ డెవలెప్మెంటు ఆఫీసరుగారిచే సమితి ఆఫీసులో 15—2—1963 వ తేదీ సాయంకాలం 3 గం. కు తీసుకొనబడును. ఆరోజే సాయంత్రం 5 గం. లకు హాజరైన టెండరుదార్ల సమక్షములో ఆ టెండర్లు బ్లాక్ డెవలెప్మెంటు ఆఫీసరుగారిచే లేక వారిచే నియమించిన అధికారిచే తెరువబడును. ఇదివరకు కాంట్రాక్టరుదార్లుగా రిజిస్టరు కాని వారు "ఆస్పరి పంచాయతీ సమితి జనరల్ ఫండ్సు" కు రు. 25 లు చెల్లించి కాంట్రాక్టరుగా నమోదు చేయించుకొనవచ్చును. టెండరు ఫారములు, స్పెసిఫికేషనులు పంచాయితీ సమితి కార్యాలయము పనిచేయు కాలములో 9—2—1963 వ తేదీ నుండి 14—2—63 వరకు అమ్మబడును. సదరు ఫారములు 'ఆస్పరి పంచాయతీ సమితి జనరల్ ఫండ్సు' కు అలాగూ నస్ (ట్రెజరీలో చెల్లించి చలానాను అప్లికేషనును ఫారముతో జతపరచి పొందవచ్చును. ఇన్కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికేట్సు, సాల్వెన్సీ సర్టిఫికేటు ప్రథమ ధరావతు కట్టిన చలాను టెండరుతో జతపరచవలెను. సకాలములో చేరని టెండర్లు పరిగణింపబడవు. ఏ టెండరుగాని అంగీకరించుటకుగాని, త్రోసివేయుటకుగాని బ్లాక్ డెవలెప్మెంటు ఆఫీసరుగారికి సంపూర్ణాధికారములు గలవు.

కమ్మరచేడు గ్రామములో ప్రైమరీ హెల్తు సెంటరు భవనమును నిర్మించుట.

ఎస్టిమేటు మొత్తం రూ. 46,000
కంట్రాక్టు పద్ధతి : రేటెడ్
టెండరుఫారం ఖరీదు రు. 10—25
ప్రథమ ధరావతు రు. 1,150
కాలపరిమితి : 6 మాసములు

జి. పుల్లారెడ్డి,
బ్లాకు డెవలెప్మెంటు ఆఫీసరు,
పంచాయతీసమితి, ఆస్పరి.



ఆయుర్వేదీయ
అభినవ
సంయుక్త కల్ప

ధూత్‌పాపేశ్వర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్
పన్వెల్-బొంబాయి
may/62/dil 7m.

ధూత్ పాపేశ్వర్ బ్రాంచి:
సుల్తాన్ బజార్
హైదరాబాద్.

రాయలసీమ జిల్లాలతో ఆంధ్రప్రదేశ్‌కు డిస్ట్రిబ్యూటర్లు:
మెసర్స్. జైన్ మెడికల్ స్టోర్స్
ఆదోని.

సర్కార్ జిల్లాలకు డిస్ట్రిబ్యూటర్లు:
మెసర్స్. పద్మా ఏజన్సీస్
గుంటూరు.

శ్రీశుభకృత్ నామ సంవత్సర
మాఘ శుద్ధ దశమి
1963 ఫిబ్రవరి 3, ఆదివారం
శుద్ధ దశమి రా. 10—9 వరకు
రోహిణి: ఉ. 2—35 వరకు
వర్జ్యం: రా 6—42 నుండి 8—15 వరకు

రహస్యోపదేశాలు

రహస్యవదేశాల్లో, సత్యశోధాలు కొన్ని వున్నాయి. అవి సాధారణంగా మానవులను నిర్వీర్యులను చేస్తాయి. ఈ విషయంలో వాటి పూర్వానుభవం వున్నది. ఈ రహస్యమతాలను త్యజించండి. దివ్యమైన, సత్యప్రదమైన, తేజోవంతమైన మీ ఉపనిషత్తులపై మీ దృష్టిని ప్రసరింపజెయ్యండి. అవి బోధించే ధర్మాలు ప్రత్యక్షంగా మీ ఎదుటనే వున్నాయి. వాటిని చేపట్టి ఆచరణలో పెట్టండి. అప్పుడే భారతదేశానికి విముక్తి. —శ్రీ వివేకానంద

ఆంధ్రప్రభ

1963 ఫిబ్రవరి 3, ఆదివారం

శిశు రక్షణ

అఖిలభారత శిశువైద్య మహాసభ హైదరాబాదులో సమావేశమై, శిశుజన రోగనిరోధానికి, ఆరోగ్య పోషణకు సంబంధించిన సమస్యలను చర్చిస్తూ వున్నది. సభకు అధ్యక్షత వహించిన డాక్టరు పి. తిరుమలరావుగారు నుడివినట్టు, భారత దేశంలో సంభవించే మరణాలలో దాదాపు సగం 15 సంవత్సరాలలోపు వయస్సుగల వారికి సంభవిస్తున్నవే నన్న విషయం గుర్తుంచుకుంటే, ప్రత్యేక పరిశోధనకు ఇది ఎంత పాత్రమైన సమస్యో తేలికగా ఊహించుకోవచ్చు.

పదిహేను సంవత్సరాలలోపు వయస్సుగల బాలబాలికలు దేశంలో 17½ కోట్లని లెక్కవేయబడింది. ఇందులో ఆరు సంవత్సరాల లోపు వయస్సుగల పిల్లలు 6 కోట్లు. మరణించే వారి నిష్పత్తి వీరిలోనే మరింత ఎక్కువగా వుంటున్నది. ఈ బాలారిష్టాలు అనివార్యంగా ఇలా మన బాలబాలికలను బలిగొంటూ వుండవలసిందేనా? దీనిని నివారించడానికి ఉపాయాలేమిటి? వైద్యశాస్త్రపరిశోధనలలో ఈ విషయం ప్రత్యేక ప్రాధాన్యం వహించడంసహజం.

మశూచికం మొదలైన అంటువ్యాధులకుతోడు కోరింత, కంఠసర్పి, ధనుర్వాతం, శిశుపక్షవాతం వంటి ఘోరవ్యాధులు శిశువుల పాలిటి భయంకరశత్రువులుగా దాపురిస్తూ వున్నవి. అమెరికా మొదలైన పాశ్చాత్యదేశాలలో వీటిని కొంతవరకు అరికట్టగలిగా రనడానికి అచటి శిశుమరణాలు చాల తగ్గిపోవడమే ప్రబలసాక్ష్యం. అటువంటి విజయసిద్ధి మనదేశంలోకూడా సాధించగలిగే పర్యంతం మన ప్రభుత్వానికి, వైద్యశాస్త్ర పరిశోధకులకు విశ్రాంతి ఉండరాదు.

ఈ దృష్ట్యా చూచినప్పుడు, హైదరాబాదులో సమావేశమైన అఖిలభారత శిశువైద్య మహాసభ ప్రాముఖ్యాన్ని గురించి ప్రత్యేకించి వివరించవలసిన పని లేదు. దేశంలో వివిధ ప్రాంతాలకు చెందిన శిశువైద్యప్రముఖులు ఈ సమావేశానికి విచ్చేశారు. వైద్యశాస్త్రంలో ఈ శిశువైద్యం ఒక ప్రత్యేక విభాగంగా అభివృద్ధి చెందినమాట వాస్తవమే. ఇందు ప్రత్యేకశిక్షణ పొందిన వైద్యులు దేశానికి చాలా అవసరమనే సంగతి కూడా నిజం. కాని, సభాప్రారంభం చేస్తూ కేంద్ర ఆరోగ్య మంత్రి డాక్టరు సుశీలా నయ్యర్ వక్కాణించినటు, ఈ శిశువైద్యంలో సముచిత శిక్షణ వైద్యులెల్లరికీకూడా ఉండవలసినదే. శిశువైద్యాన్ని స్పెషలిస్టులకు మాత్రమే పరిమితంచే సేవపద్ధతి మంచిదికాదు.

పైన పేర్కొన్న శిశువ్యాధులు రాకుండా నిరోధించే 'వాక్సిన్'లను విరివిగా దేశంలోకి దిగుమతిచేసి చౌకగా అంతటా అందజెయ్యడానికి తీవ్ర ప్రయత్నాలు జరుగుతున్నవని డాక్టర్ నయ్యర్ చెప్పారు. శిశువైద్యంలో పరిశోధనలు కొనసాగించడానికి మన ఆంధ్రప్రదేశంలోని విశ్వవిద్యాలయాలు ప్రత్యేక శ్రద్ధ వహించబూనుకోడం ముదావహం. రాష్ట్రంలోని జిల్లా ఆస్పత్రులన్నింటిలోనూ ప్రత్యేకంగా శిశువైద్య విభాగాలను ఏర్పాటుచేస్తున్నందుకు రాష్ట్రప్రభుత్వంకూడా ప్రత్యేక ప్రశంసకు పాత్రమై వున్నది.

అయితే 'వాక్సిన్'లద్వారానే కాక, పుష్టిదాయకమైన ఆహారం బాలబాలికలకు అందజేయడం ద్వారా కూడా ఈ సమస్యను ఎదుర్కోవలసి ఉన్నది. పేద కుటుంబీకులు దారిద్ర్యం మూలంగా తమ పిల్లలకు బలకరమైన ఆహారం ఇవ్వలేకపోతూవుండగా, ధనిక కుటుంబాలవారు అజ్ఞానంవల్ల సరియైన ఆహారం ఇవ్వలేకపోతున్నారని డాక్టరు తిరుమలరావుగారు వాకుచ్చారు. ఈ విషయమై దేశమంతటా విరివిగా ప్రచారం జరగాలనీ, పుష్టికరమైన ఆహారం పేద పిల్లలకు సైతం అందుబాటులోకి వచ్చేవిధంగా పెద్దయెత్తున ఒక పథకాన్ని అమలు జరపాలనీ వారి సూచన.

ఇంతచేసినా, పరిశుభ్రమైన మంచినీటిని త్రాగి, శుద్ధమైనగాలి పీలుస్తూ జీవించే సదవకాశం పిల్లలకు కలుగజేయక పోతే, ఘోరవ్యాధులకు వారు బలి అయ్యే ప్రమాదం ఎప్పటికీ వుండనే వుంటుంది. కనుక, గ్రామీణ, పట్టణ పారిశుద్ధ్య పథకాలపట్ల కూడా ప్రభుత్వం ఏ మాత్రం అశ్రద్ధ వహించడానికి వీలులేదు.

అభినందనలు

ఆంధ్రప్రదేశ్ రక్షణనిధి వసూళ్లు మూడు కోట్ల రూపాయలు మించడం ముదావహం. ఆంధ్ర ప్రజానీకానికి మా అభినందనలు.

మొదట కొంత అలసతను కనుపరిచినా ఇటీవల అన్నిజిల్లాల ప్రజలూ అహమహమికతో పాటుపడి, స్వల్పవ్యవధిలోనే మూడుకోట్లరూపాయలను సేకరించడం మెచ్చదగిన విషయం.

అయితే, ఇంతమాత్రంతోనే మనకర్తవ్యంముగిసిందని తృప్తి చెందరాదు. దేశానికి శత్రుభయ మింకా తొలగలేదు. తటస్థ రాజ్యాలద్వారా ప్రస్తుతం జరుగుతున్న మంతనాలు ఫలించి నప్పటికీ, దురాక్రమణకు లోనైన భారత భూభాగంలోని కట్టకడపటి అంగుళం నేల మనకరగత మవునంతవరకూ ఉభయదేశాల మధ్య యుద్ధం కొనసాగుతున్నట్టే.

అనంతరంకూడా, భారతీయులు నిర్భయంగా నివసించడానికి వీలులేదు. సాహసికుడైన శత్రువుకు హిమాలయం దుర్భేద్యంకాదనీ, అహింస మన చరమ లక్ష్యమైనా, చతురుపాయాలద్వారా శత్రువును నిర్జించి ఆత్మరక్షణచేసుకొనడమే ప్రస్తుత కర్తవ్యమనీ, అన్నిటికంటె ప్రధానంగా చైనీస్‌కమ్యూనిస్టులు యుద్ధోన్మాదులే గాక, విశ్వాస ఘాతుకులనికూడా గ్రహించాము.

అందుచేత, దేశరక్షణ విషయంలో ఇకమీదట ఉపేక్ష పనికిరాదు. అయుధనిర్మాణ సందర్భంలో ప్రమత్తత క్షంతవ్యం కాదు. నిరంతర జాగరూకతతో కంటిని రెప్పవలె దేశాన్ని కాపాడుకోవడమే ప్రతి భారతీయుని పరమధర్మం.

చైనా దురాక్రమణ పూర్తిగా తొలిగేవరకూ దేశరక్షణనిధి సేకరణ కొనసాగవలసిందే. సామాన్య ప్రజలేగాక, శ్రీమంతులుకూడా శక్తివంచన లేకుండా నిధిసేకరణకు సాయపడి ఆంధ్రుల ప్రతిష్ఠను కాపాడగలరని ఆశిస్తున్నాము.

★ రాజధాని విశేషాలు ★

మా ప్రత్యేక ప్రతినిధి

నవ్యకాంతులు వెదజల్లే నర్తనశాల:

కళాతపస్విని, ప్రఖ్యాత నర్తకి, 'కళాక్షేత్ర' నిర్వాహకురాలూ అయిన శ్రీమతి రుక్మిణి అరండేల్ ఈవారం తన బృందంతో హైదరాబాదు నగరానికి వచ్చింది. ఎగ్జిబిషన్ థియేటరులో భారత సంస్కృతినిగూర్చి గొప్పఉపన్యాసమిచ్చింది.

నిన్న మొన్న కళాక్షేత్రబృందం రవీంద్రభారతిలో "ఉషాపరిణయం" "పాదుకాపట్టాభిషేకం" ప్రదర్శనలు జరిగినాయి. ఈరోజు 'గీతగోవిందం' ప్రదర్శించనున్నది. 4 వ తేదీని తిరిగి ఎగ్జిబిషన్ థియేటర్‌లో శ్రీమతి అరండేల్ ఉపన్యాసమిస్తుంది. మొత్తంమీద ఈ వారాన్ని నగరంలో 'కళాక్షేత్ర' వార మనవచ్చు.

'కళాక్షేత్రం' భారతదేశంలో గల ప్రముఖ కళాసంస్థల్లో ఒకటి. శ్రీమతి అరండేల్ దీన్ని 1936 జనవరిలో స్థాపించింది. "భారతదేశ సాంస్కృతిక, కళాసంపదల్ని పునరుద్ధరించడం కోసం ఆధునికసమాజాన్నిపునరుజ్జీవనంచెయ్యడం కోసం ఈ సంస్థ స్థాపించబడిం"దని ఆమె వివరించింది.

ముఖ్యంగా భరతనాట్య సాంప్రదాయాన్ని విస్మృతిగర్భంలో పడిపోకుండా కాపాడడమనే మహత్తర సేవాసౌభాగ్యం శ్రీమతి అరండేల్‌కూ, కళాక్షేత్రానికీ దక్కింది.

ఈ సంకల్పంతోనే ఆమె నాట్యవిద్య నభ్యసించింది. ఈ ఆశయంతోనే కళాక్షేత్రాన్ని స్థాపించింది. ఆమెకూ, ఆమెతోపాటు కళాక్షేత్రం అంతులేని యశస్సు మూటకట్టుకోగలిగారు. కళాక్షేత్రానికిప్పుడు పాతికవర్షాలు దాటినాయి....నవ్యకాంతులు వెదజల్లే నర్తనశాలగా రూపొందింది. నాట్యసరస్వతి ఆలయంలో దివ్యజ్యోతులు వెలిగించింది.

ఈ సంస్థ ఇదివరలో "లైట్‌ఆఫ్ ఏషియా", "భీష్మచరిత్ర", "కుమారసంభవం", "కుట్రాలకురవంజి"(తమిళం) "రామాయణం" మొదలైన నృత్యనాటికలు సృష్టించి దేశమంతటా ప్రదర్శన లిచ్చారు. అవి వారి కళా వైదగ్ధ్యానికి నిదర్శనలుగా నిలిచిపోయాయి. తర్వాత, 'ఉషాపరిణయం', 'పాదుకాపట్టాభిషేకం', 'గీతగోవిందం'— నాటికలు తయారుచేశారు. చివర చెప్పిన ఈ మూడు నాటికలను హైదరాబాద్‌వాసులుచూచిఆనందించే అవకాశం కల్పించింది—హైదరాబాద్ పిల్లల సహాయసంఘం. వీరికి హైదరాబాద్ "లైన్స్ క్లబ్" వారి సహకారంకూడా వుంది. ఈ మూడు ప్రదర్శనాలవల్ల వచ్చిన లాభాన్ని పిల్లల సహాయ సంఘం స్వీకరిస్తుంది. ఈ సంఘచరిత్ర కొంత వివరిస్తాను.

దీనులకూ, అనాథలకూ ఆశ్రయం

'హైదరాబాద్ పిల్లలసంఘం' 1950 లో అప్పటిముఖ్యమంత్రి శ్రీ వెల్లోడిగారి సతీమణి శ్రీమతి వెల్లోడి చేత స్థాపించబడింది. ప్రారంభించిన ముహూర్తబలం మంచిది కావడంవల్ల ఈ సంస్థ ఈ పుష్కరకాలంలో, వివిధ శాఖలతో విస్తరించడమేకాకుండా—అనాథులకు, అశక్తులకూ అద్భుతమైన సేవ చేయకలుగుతున్నది.

ఈ సంస్థ కార్యకలాపాలూ, 'సేవధానం' గమనిస్తే ధర్మదేవతనేత్రాలనతగ్గ మానవతా, సమతా స్ఫురిస్తాయి. దీనాతిదీనులబాలలూ, నిరాధారులూ పసికందులకు కల్పించిన ఆశ్రయం, ఆదరణ ఆయిన గమనిస్తే—హృదయాలు ద్రవిస్తాయి. పుట్టిన శిశువు వద్దనుంచి పద్దెనిమిది వత్సరాల వయస్సువరకూగల బాల బాలికల్ని మన మా సంఘ ప్రాంగణంలో చూడగలం. 'చీకటి జీవితాల్లో చిరు వెలుగులు' కల్పించినసంస్థ నిర్వాహకులను అభినందించగలం.

ఈ సంస్థకు మన ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారిప్పుడు అధ్యక్షులు. వారి సతీమణి శ్రీమతి నీలం రత్నమ్మగారుఉపాధ్యక్షురాలు. మాజీ ఎం. పి. శ్రీ వి. కె. ధాగేగారు గౌరవ కార్యదర్శి. ఆదిలో ఈ సంస్థకు కొంత 'నిధి' ఏర్పాటుచెయ్యబడింది. కాని దినదినం అభివృద్ధిచెందుతున్న ఈ సంస్థకు ధనసహాయం ఎంతో అవసరం. నిజానికి సంస్థకోసం దానంచేసే ప్రతి రూపాయీ, తలితండ్రులకు దూరమైన ఒక పాపాయిని పోషిస్తుందనే విషయం గమనించాలి.

అమృతహస్తాలుగాచే అయిదుశాఖలు

ప్రస్తుతం ఈ సంఘం అయిదు శాఖలు నిర్వహిస్తోంది. ఒకటి — వెల్లోడి బాలల గృహం. ఇందులో నేరస్థులైన పిల్లల్ని చేర్చుకొని, వారికి బుద్ధులు నేర్పి నీతిమంతులైన పెద్దల్నిగా తయారుచేస్తారు. భోజనం, విద్యా సౌకర్యాలన్నీ ఉచితమే. వయస్సువచ్చినతర్వాత వారి నెక్కడైనా వృత్తి సంపాదించుకొమ్మని వీడ్కొలిపి పంపుతూవుంటారు. ఒక్క మాటలో చెప్పాలంటే దొంగల్ని, దొరలుగా మార్చడం ఈ శాఖలాశయం.

రెండోది—వాడ్ నివాస్. దీన్ని 1960 జూలై అప్పటిరాష్ట్రపతి శ్రీ రాజేంద్రప్రసాద్‌జీ ప్రారంభించారు. ఈగృహంలో 'అనాథ బాలబాలికలను చేర్చుకొంటారు. వాళ్ళు విద్యలేనివాళ్ళుగా, నీడలేనివాళ్ళుగా జీవిస్తే .... గత్యంతరంలేక, తిరుగు బోతులుగా, దొంగలుగా మారిపోయే అవకాశా లెక్కువవుంటాయి. పోనుపోను సంఘానికి చీడపురుగులుగా మారిపోతారు. అలాటి ప్రమాదం తప్పించడానికి వారికి తగిన శిక్షణ ఇప్పించడానికి ఈశాఖ ఏర్పడింది. చల్లటి హస్తాలతో వారిని పెంచి పెద్దచేసి ఏదో ఒక వృత్తిలో చేరుమని పంపుతారు.

మూడోది—రాధాకిషన్ హోమ్. గౌరవ కార్యదర్శి ధాగే తండ్రిపేరున ఈ శాఖ నెలకొల్పబడిందట. దీన్ని 1955 లో అప్పటి వైస్ ప్రెసిడెంట్ శ్రీ రాధాకృష్ణన్‌గారు ప్రారంభించారు. ఇక్కడ అవివాహితులైన యువతులకు ఆశ్రయ మిస్తారు.

ఇలాటి అవివాహితలొకప్పుడు ప్రమాదవశాన మాతృత్వం ధరించే స్థితి సంభవిస్తుంది. దీన్ని సాంఘిక దురాచారంగా భావించి, ఆ గర్భవతులు శిశుహత్యకో, ఆత్మహత్యకోపాల్పడటంకద్దు. అలాటి పొరపాటు జరగకుండా కాపాడుతుంది సంస్థ. గర్భవతులకు పురుళ్ళుపోసి, కొంతకాలం వుంచి, అప్పుడు శిశువుల్ని తీసుకొని, తల్లుల్ని పంపిస్తారు. శిశువుల్ని పద్దెనిమిది వత్సరాలవరకూ పెంచుతారు. విద్యాబుద్ధులు నేర్పుతారు. ఎవరైనా పెంచుకొంటామంటే శిశువుల్ని ఇవ్వడం కూడా కద్దు. మొదట ఒక శిశువుతో ప్రారంభమైన ఈ హోమ్‌లో ఇప్పుడు, వివిధ వయస్సులుగలవారు సుమారు ముప్ఫయిమంది వున్నారు. ఇంతటితో—ఈ శాఖచేస్తున్న సేవ అర్థమవుతుంది. మానవసేవ మాధవసేవ' అనే సత్యానికి నిదర్శనం ఈశాఖ. ఏపాపమెరుగని పసిపాపల సంఘం ఏర్పరిచిన దుర్భరశాసనానికి బలికాకుండా కాపాడటంలో ఎంత పుణ్యం వుందో వూహించడం కష్టం.

నాలుగవది — రాధాకిషన్ బాలికాభవన్. తల్లితండ్రుల ఆదరణలేక, దీనాతిదీనులుగా వదలివేయబడ్డ బాలికకు ఆశ్రయమిస్తుంది ఈ శాఖ. బీదతనవల్లనో మరే ఇతర కారణాలవల్లనో కనిపెంచినవారు పెంచలేని దుస్థితిలోపడి బాలికలను వదలివేయడం జరుగుతూ వుంటుంది.

వారిలోనూ ఉత్తమగృహిణులు కాగల ప్రతిభా మాతృమూర్తులై పస్సనలు పొందగల ప్రాభవం వుంటాయి. వాటి కిదోహదం కల్పిస్తున్నది శాఖ. అంతేకాదు—వారికి వివిధ వృత్తుల్లో శిక్షణ ఇస్తుంది. కుట్టుపనీ, ఎంబ్రాయిడరీ, నేత—వగైరా వృత్తు లిక్కడ వున్నాయి. వాటిలో ఉత్తీర్ణులై వారక్కడో అక్కడ పొట్టపోసుకోగలమనే ధైర్యంతో బయటికి వెడుతూవుంటారు. ఈ శాఖలో ప్రస్తుతం ఇరవైనాలుగుమంది వున్నారు.

అయిదవది—రాధాకిషన్ శిశుసదన్. దీనికి 1961 లో ప్రధాని నెహ్రూ ప్రారంభోత్సవం చేశారు. క్షయ, కుష్ఠు మొదలైన క్రూర వ్యాధులకు గురియైన తల్లి దండ్రులు తమ పిల్లల్ని దూరంగా వుంచడం క్షేమమని విడిచిపుచ్చుతూ వుంటారు. వీరి కీ శాఖ ఆశ్రయమిచ్చి విద్యాబుద్ధులు నేర్పించి—పెద్దవాళ్ళయిన తర్వాత వీడ్కోలిస్తూ వుంటుంది. పిల్లలు తల్లిదండ్రుల వద్దకు వెడతామన్నా...తల్లితండ్రులు పిల్లల్ని తిరిగి కోరగా ఇచ్చివెయ్యడం కద్దు. ఇది మరో విధమైన మహత్తర సేవ!

పెద్దనగరం వాడిలో పిల్లలపట్టణం

ఈ అయిదు శాఖలూ గల ప్రాంతాన్ని 'పిల్లల పట్టణం' అనవచ్చు. ఇది హైదరాబాదుకు 10 మైళ్ళలో "నాసల్‌నగరం"లో వుంది. నాసల్ అనే ఆయన హైదరాబాద్‌స్టేటు కాంగ్రెసు ప్రథమ అధ్యక్షుడు. 1951 లో అఖిలభారత కాంగ్రెసు మహాసభ లిక్కడే జరిగాయి. ఇక్కడ మెడికల్ డిస్పెన్సరీ, క్రీడాస్థలం ఏర్పరిచారు. స్కూలు, వృత్తివిద్యల శిక్షణాకేంద్రం వున్నాయి. సంస్థకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రాంట్లు ఇస్తాయి. ఉదారులైనవారు విరాళా లందజేస్తూవుంటారు.

కొద్దిరోజుల్లో మరోశాఖ ప్రారంభించాలని సంకల్పిస్తున్నట్లు తెలిసింది. రోగగ్రస్తులై ఆస్పత్రులలో [illegible] పోతారు, వాటి నివారణ అనం[illegible] వుంటారు. కాని ఇంకా [illegible] తిరిగి శక్తిసంపాదించే [illegible] వరకూ [illegible] అవసరం. పాపం [illegible] వీరిలో [illegible] అవకాశా లుండవు. ఆ తెగవారి [illegible] దించేవరకూ పోషించడానికి [illegible] కృషిచేస్తుందని తెలుస్తున్నది. [illegible] ంతో కొనియాడతగిన సేవ. ఒక జీవిని ఆహారమిచ్చి, ఆదరించి, పోషించడం కన్న గొప్పరక్షణ ఏం వుంటుంది? అలాటి సేవలో ఆధ్యాత్మికచింతన తొంగిచూస్తుంది.

శ్రీ ధాగే, ఆయన సతీమణి తహమీనా ధాగే ఈ సంస్థను నడుపుతూ వుంటారు. వారికి సంతానం లేదు. కాని ఈ అంతులేని సంతానాన్ని చూచుకొని ఆనందిస్తూ వుంటారు. "తల్లులు కాని తల్లులు, తండ్రులు కాని తండ్రులుగా" మారడం అందరికీ అందని వరం.

హైపవర్ ఎలక్ట్రికల్సు — లైటుహౌస్ తిరుగుడు

నారాయణపురంలో భారీ విద్యుత్పరికరాల నిర్మాణాన్ని గురించి బయలుదేరిన ఆందోళన దేశమంతా వ్యాపించింది. ఢిల్లీనుంచి వచ్చేవార్తలు మాత్రం ...'అదంతా అబద్ధం' అంటున్నాయి ఢిల్లీనుంచి వచ్చేవార్తలు అస్పష్టం—అనుమానాస్పదం' అంటున్నాయి ఇక్కడ బయలుదేరే వార్తలు. ముఖ్యమంత్రిగారు ఈ విషయంలో కేంద్రంతో సంప్రదిస్తామని ఇటీవల చెప్పడం వల్ల పోవడం నిజమేమో' ననిపిస్తున్నది కొందరికి. పోవడంమాట ఎలావున్నా...ప్రస్తుతానికి ఆగడం నిజం' అని మరికొంద రనుకొంటున్నారు. మొత్తం ఈ సమస్య ఆంధ్రప్రదేశ్‌మీద లైట్‌హౌస్‌లాగా—కాసేపువెలుగూ, కాసేపుచీకటీ కల్పిస్తోంది.

కూనూరులో పోలియో మందులు ఉత్పత్తి

ప్రభుత్వానికి డాక్టర్ శాబిన్ సిఫారసు!

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2:— పోలియో నివారణకై నోటితో పుచ్చుకొనదగిన మందులను కూనూర్‌లో తయారు చేయడానికై ఏర్పాట్లు కావించ వలసినదని డాక్టర్ ఆల్బర్ట్ శాబిన్, భారత ప్రభుత్వానికి సిఫారసు చేశారు.

పోలియోవ్యాధి నివారణకై ఆయన నోటితో సేవించదగిన మందును కనిపెట్టారు. దానిని సోవియట్ రష్యా మున్నగుదేశాలు వాడుతున్నాయి.

కూనూర్‌లో రెండు నెలలలో ఈ మందును తయారు చేయవచ్చునని ఆయన అన్నారు.

ఇండియాకు సప్లయ్ కానున్న విమానాలు

పార్లమెంటుసభ్యుల ఆందోళన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2:— అమెరికా మరి మూడు కామన్వెల్తు దేశాలు "ఎయిర్ అంబరిల్లా" పథకంక్రింద, భారతదేశానికి సప్లయి చేయనున్న విమానాలను గురించి కొన్ని పత్రికలు వెలువరించిన వార్తలు పూర్తిగా నిజంకాదని ప్రధాని నెహ్రూ నిన్న యిచ్చట తనవద్దకు వచ్చిన పార్లమెంటు సభ్యులకు వివరించారు.

భారత దేశానికి సప్లయి చేయనున్న ఈ విమానాలు ఇండియాలో వుండవని, వీటిని వినియోగించే అవకాశం విదేశీయులకే వదలివేయబడినదని, చెప్పబడుతున్నది. అలా అయినట్లయితే అది భారతదేశానికి నష్టకరమని పార్లమెంటు సభ్యులు ప్రధానికి వివరిస్తూ ఒక విజ్ఞప్తి పత్రం సమర్పించారు.

రేపల్లె, ఫిబ్రవరి 1:— రేపల్లె సమితిపరిధిలో నిగ్రామ స్వచ్ఛంద సేవా దళపతులకు సమితి ఆఫీసులో స్థానిక పోలీసు అధికారులు శిక్షణ యిచ్చారు. పల్లె పట్ల సమితిలోను శిక్షణ తరగతులు నిర్వహించబడినవి.

లేఖలు

ఘుమ్మూరువద్ద యాత్రికుల కడగండ్లు

ఆర్యా,

పుణ్యక్షేత్రములలో నొకటిగా ప్రసిద్ధిగాంచిన భద్రాచలంలో శ్రీరామచంద్రుని దర్శనార్థము అనేక వేలయాత్రికులు ఎక్కువగా వివిధ ఆంధ్ర జిల్లాలనుండి, ఆర్. టి. సి. బస్ సౌకర్యాల నాధారము చేసుకొని, కుటుంబములతో ప్రయాణములు చేయుచున్నారు. ప్రతి బస్సు కొత్తగూడెముద్వారా ఘుమ్మూరు చేరును.

ఘుమ్మూరు పవిత్ర గోదావరి నది కుడికట్టను నది ఒడ్డుకు సుమారు 4—5 ఫర్లాంగుల దూరము ఉండుటచే, ప్రతియాత్రికుడు స్త్రీలతో పిల్లలతో మూటా—ముల్లె నెత్తి పెట్టుకొని, నదితీరమున పడవనెక్కుటకు, ఒడుదుడుకులలో యిసుక దిబ్బలలో కాలిబాటలో ప్రయాణము చేయక తప్పదు. ఆ ఘుమ్మూరు బస్‌స్టాండువద్ద ఒక కల్లుపాక, ఒకసారాయికొట్టు, 3 కాఫీహోటలు పాకలు, 2, 3 యితర దుకాణాలు తప్ప, రానూ—పోనూ ప్రయాణికులు విశ్రమించుటకుపాకగాని, స్త్రీలకు మరుగుగాని లేదు.

మద్యనిషేధము అమలుపరచు నేటిరోజులలో యాత్రికుల రద్దీగల ఆట్టి పవిత్రస్థలములో కల్లు—సారా దుకాణా లుండుట ప్రభుత్వసంకల్పమునకు వ్యతిరేకమేగాక, ప్రయాణికుల శ్రేయస్సుకు కూడా భంగము. కాన, ఈ యిబ్బందులు అధికారులు పరిశీలించి యాత్రికులకు విశ్రాంతి శాల, స్త్రీలకు మరుగు ఏర్పరచి, బాటసరిచేయించి, సారా—కల్లుపాకలను తరలించు ఏర్పాట్లుచేయుట మిక్కిలి ఆవసరమని మనవి చేయుచున్నాను.

ఆదిగాక, నదిలో యాత్రికులను దాటించే ప్రతి లాంచీని, నావను, ప్రతి ట్రిప్పుకు, ఒక పోలీసు అధికారి ఎల్లవేళల పరీక్షించుట అవసరమని మనవి చేయుచున్నాను.

పి. బుచ్చన్నపాత్రుడు, విజయవాడ.

గుణదలవద్ద క్షయ ఆసుపత్రి

ఆర్యా,

కృష్ణాజిల్లా మొత్తంలో క్షయరోగులకు ఒక్క ఆస్పత్రియునులేదు. ఆర్థికదుస్థితివలన పేద ప్రజానీకం వైద్యసౌకర్యాలకు ఎంతో బాధపడుతున్నది. ఈకొరతను నివారించడానికి గుణదల దగ్గర ఎలెక్ట్రిక్ సబ్‌స్టేషన్‌కు ఎదురుగా రైవస్ కాల్వకు ఏలూరు కాల్వకు మధ్యన రామవరప్పాడు రైల్వేస్టేషనుకు రెండు ఫర్లాంగులు ఎగువను ఒక క్లినిక్కును, ఆస్పత్రిని నిర్మించడానికివూనుకున్నాను. మూడు సంవత్సరాలలోపల ఏ క్లాసు రోగనిర్ణయశాల, 100 పడకల ఆస్పత్రి, ఒక సంచార ఆస్పత్రి ఈ మూడింటిని నిర్మించాలని ఆశిస్తున్నాను. ఇందుకు నాందిగా ఫిబ్రవరి 3 నుంచి పై ప్రదేశంలో ఒక క్లినిక్కు, రోగులకు 6 పడకలను ఏర్పాటుచేయబూనుకున్నాను. ఈ సత్కార్యమునకు ప్రజల సహకారాన్ని ఆశిస్తున్నాను.

డాక్టరు కోనేరు మధుసూదనరావు
ఎం. బి., బి. యస్., డి. టి. డి.

ఆంధ్ర యూనివర్సిటీ ఇంటర్మీడియెట్ పరీక్షలు

ఆర్యా,

ఆంధ్రా యూనివర్సిటీ యింటర్మిడియెట్ (ఓల్డు రెగ్యులేషన్,) పరీక్షలకు 1962 సెప్టెంబరుతో గడువుపూర్తి అయింది. ఆ పరీక్షయందు ఉత్తీర్ణులు కానివారు లేక, ఒకటి, రెండుగ్రూపులలో మాత్రమే కృతార్థులైనవారు చాలమంది గలరు. ఓల్డురెగ్యులేషన్ గడువు తీరినదికదా "మా గతి యేమని" యూనివర్సిటీ రిజిస్ట్రారుకు వ్రాసినను ఇదిమిద్దమని వారు సూచింపరైరి. గడువు పొడిగించిరో యేమో తెలియకున్నది. ఇంటర్మీడియట్ లో తప్పిన గ్రూపు పి. యు. సి. పరీక్షకు కట్టి ప్యాసగుట యే శరణ్యమని కొందరు చెప్పుచున్నారు. ఈ రెండు పరీక్షలూ, సమానార్హతలు కలవగుట యెట్లో తెలియదు. యూనివర్సిటీ వారి నిర్ణయము వెంటనే ప్రచురించుట మిక్కిలి అవసరము.

1962 సెప్టెంబరులో ఇంటర్మిడియెట్ పూర్తి చేసిన వారికి డిగ్రీ పరీక్ష గడువు 1964 సెప్టెంబరు తో పూర్తి యగును. (2 సం. వ్యవధానము గావున) అదే వారికి మొదటిదియు, కడపటిదియు అవకాశముగా నున్నది. ఈవిషయమున యూనివర్సిటీవారువ్యవధానమునుతగ్గించి1962 సెప్టెంబరులో ఇంటర్ ప్యాసైన వారలకు 1964 మార్చిలోనే డిగ్రీ పరీక్షకు కూర్చొను అవకాశము కల్పించిరని యనుకున్నారు. ఇది చాల ముదావహము. ఇదియు పత్రికా ముఖమున దృఢపరచుటకై యూనివర్సిటీవారిని పత్రికా ముఖమున ప్రార్థించుచున్నాను.

వి. కృష్ణమూర్తి, రాజమండ్రి.

అత్యవసర పరిస్థితి: జాతీయ ఆశయాలపై దాని ప్రభావం

శ్రీ కె. సంతానం

[పార్లమెంటు సభ్యులు]

మన జాతీయాశయాలపై ప్రస్తుత అత్యవసర పరిస్థితి ప్రభావాన్ని స్పష్టంగానూ, ఖచ్చితంగానూ తెలుసుకోవడం అవసరమూ, వాంఛనీయమూ కూడ. "అవసరం" యుక్తాయుక్తాలను ఎరుగదన్ననానుడి మనందరికీ తెలిసినదే. అవసర సమయంలో ఆశయాలకంటే "అవసరానిదే" పై చేయి అవుతుందనడంలో హెచ్చు సత్యం ఉన్నది. మానవ గౌరవ మర్యాదల దృష్ట్యా ఆశయాలపై 'అవసరం' యొక్క ఆధిపత్య అధికారాలు కనీస పరిధికీ, కనీస గడువుకూ మాత్రం పరిమితమై ఉండాలి.

ప్రజాస్వామ్యానికి "గ్రహణం"

మన తొలిఆశయం, ప్రధానాశయం ప్రజాస్వామ్యం. అత్యవసర పరిస్థితి ఉన్నంతవరకూ ప్రభుత్వం ప్రజాస్వామిక విధానాలనూ, పద్ధతులనూ చాలవరకూ బుట్టదాఖలు చేయవలసి వస్తుందన్న విషయాన్ని ఎవరూ కాదనలేరు. దేశరక్షణచట్టం అమలుతో ఎగ్జిక్యూటివ్ ప్రభుత్వాలకు ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వానికి విశేషాధికారాలు లభించడంతో భారత పౌరులకు ఇంచుమించుగా నియంతృత్వ పాలన క్రిందగల పౌరులకు మించిన హక్కులు ఉండవు. పార్లమెంటు యీ వాస్తవాన్ని గుర్తించే మామూలు సమయంలోకంటే ఎక్కువసార్లు సమావేశం కావాలని నిర్ణయించింది. రాష్ట్ర శాసనసభలు కూడా పార్లమెంటు మార్గాన్నే అనుసరిస్తాయి.

ఇది నిజానికి విలువైన రక్షణే. దేశరక్షణ చట్టం ఏకగ్రీవంగా ఆమోదింపబడి అమలుపరచబడినందున, భారతప్రజలు సామాన్య పౌరసత్వ హక్కులను అనుభవించడం కూడ ఎగ్జిక్యూటివ్ అధికారుల దయా దాక్షిణ్యాలమీద ఆధారపడి ఉంటుంది. ఐతే మంచి మెళుకువతో వ్యవహరించే శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి ఆధిపత్యంలో దేశరక్షణచట్టం ప్రసాదించిన విశేషాధికారాలేమి, ఆ చట్టంక్రింద రూపొందించిన నిబంధనలేమి ముఖ్యంగా అవసరమయినంత మేరకే, అవికూడా మానవ కారుణ్య దృష్టితో, దాక్షిణ్యంతో అమలు పరుస్తున్నారనడంలో నాకెట్టి సందేహంలేదు.

జాతీయ అవసరం పేరుతో, భారత ప్రజాస్వామిక వ్యవస్థకు, తాత్కాలికంగానైనా పరిమితమైన యీ మొరికి ఏర్పడడం నిర్మష్టమైన ప్రజాస్వామ్యవాదినైన నాలో అశాంతి, ఆందోళన, సంచలనాలకు దారితీసిందని ఒప్పుకోకతప్పదు. అందువల్ల యీ మొరికి సాధ్యమయినంత త్వరలో వదిలిపోయేటట్లు చేయడం అత్యవసరం. ఈ పరిణామాలకు అవకాశం కల్పించిన అత్యవసర పరిస్థితిని వీలయినంతవరకూ పరిమితం చేయాలి. యుద్ధకాలంలోను, యుద్ధం తప్పదన్న సూచనలున్నప్పుడీ అత్యవసర పరిస్థితి కొనసాగడంసబబు. నిజాయితీతో కూడిన సంధి కుదిరిననాడు సాధారణ పరిస్థితులు నెలకొల్పి రాజ్యాంగాన్ని మామూలు నిర్వహించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలి. కాని భవిష్యత్తు దురాక్రమణల ప్రతిఘటనకు సైనిక శక్తినీ, పారిశ్రామిక శక్తినీ పటిష్ఠం చేసి పెంపొందించడానికి దీర్ఘకాలికమైన తీవ్ర కృషి ఎల్లాగూ అవసరమే.

చైనా దురాక్రమణవల్ల ఏర్పడిన యీ అత్యవసర పరిస్థితి శాంతి, నిరాయుధీకరణలనే మన జాతీయాశయాలపై దెబ్బతీసింది. ఏరకమయిన ఏకపక్ష నిరాయుధీకరణ కూడ ఆచరణసాధ్యం కాకపోగా, ప్రమాదంతో కూడి ఉన్నదని ఇప్పుడు స్పష్టమైనది. ఈ సూత్రం అణ్వాయుధాలకూ, సంప్రదాయసిద్ధమైన ఆయుధాలకూ కూడ వర్తిస్తుంది. ఐక్యరాజ్య సమితికి విశేషమైన సైనికశక్తిని చేకూర్చి అన్నిదేశాలలోను నిరాయుధీకరణ విధానం అమలుజరపడమొక్కటే తరుణోపాయం. అప్పుడే అంతర్జాతీయ వివాదాలు, దేశంలోని అంతర్ వివాదాల మాదిరిగాన్యాయచట్టానికి లోబడి ఉండగలవు. ఐతే ఇది దీర్ఘకాలిక ఆశయం.

శత్రునిరాయుధీకరణచర్యలు ఆయుధాలతనిఖీ నిబంధనలను ఉల్లంఘించినవారిని దండించే అధికారం సమకూర్చే ఒడంబడికలు, ఒప్పందాలమీద ఆధారపడి ఉన్నాయి. అంతర్జాతీయ వివాదాలన్నీ—ఉభయపక్షాలూ నేరుగా సంప్రదింపులు జరుపుకొని న్యాయమైన గడువులో పరిష్కరించుకోవాలని—ఐక్యరాజ్య సమితిద్వారా లేక ఐక్యరాజ్య సమితియొక్క మధ్యవర్తిత్వానికీ, తీర్పుకూ నివేదించాలని ఒక సర్వసాధారణ ఒప్పందం కుదుర్చుకుని, అగ్రరాజ్యాలు ఆ ఒప్పందాన్ని అమలుజరిపే పక్షంలో ప్రపంచ శాంతిస్థాపనకు మార్గం ఎంతో సుగమం కాగలదు.

ఐతే అట్టి ఒప్పందం అగ్రరాజ్యాలతో చేసినా దానికి వ్యతిరేకంగా అమలు జరపడం సాధ్యంకాదు. శాంతి కార్యకలాపాలు సంబంధించినంతవరకు ఐక్యరాజ్యసమితికి పసుదైక ప్రభుత్వస్థాయి ఏర్పడి చేసిన నిర్ణయాలు అమలుజరిపే అధికారం ఉన్ననాడే అది సాధ్యం కాగలదు. ప్రస్తుతం అణ్వాయుధాలులేని చిన్నదేశాలకు సంబంధించిన అన్ని వివాదాలను పరిష్కరించే అధికారం ఐక్యరాజ్యసమితికి సంక్రమింపజేస్తే ప్రపంచశాంతి సాధనకు విశేషమైన లాభసాటి చర్య కాగలదు.

పరస్పర విరుద్ధమైన ఫలితాలు

అత్యవసర పరిస్థితి దీర్ఘకాలం కొనసాగితే ప్రజాస్వామిక సామ్యవాద(సోషలిజమ్) వ్యవస్థలో పరస్పర విరుద్ధమైన ఫలితాలు చేకూరడానికి అవకాశం ఉంది. ఒక ప్రక్క భారీ పరిశ్రమలు, విద్యుచ్ఛక్తి, రవాణా, కమ్యూనికేషన్ల అభివృద్ధి చేయడంవలన ప్రభుత్వ రంగాన్ని శక్తివంతంచేసి, సోషలిస్టు ఆర్థికవ్యవస్థను పటిష్ఠం చేయడానికి తోడ్పడగలవు. వేరొకప్రక్క యుద్ధకృషికి లేక భవిష్యత్ దురాక్రమణ ప్రతిఘటన కృషికి ప్రభుత్వధనంవిశేషంగా ఖర్చుచేయవలసిఉన్నందున వాడకం పరిశ్రమల అభివృద్ధికేగాక సాంఘిక సంక్షేమ కార్యక్రమాల విస్తరణకు కూడ ప్రయివేటు సంస్థలపైన, వ్యక్తులపైన ఎక్కువగా ఆధారపడవలసిన అవసరం ఏర్పడుతుంది. సాంఘిక భద్రతా చర్యల సత్వర నిర్వహణ వాయిదాపడుతుంది. ఈ దృష్ట్యా ఆదనపు సెకండరీ పాఠశాలలు, ఆర్ట్సుకాలేజీలు, ఇతర విద్యాసంస్థలు, ఆసుపత్రుల [illegible] రక్షణల బాధ్యతలను స్వీకరించవ[illegible] లను కోరితే [illegible] ందుకు వచ్చి అ[illegible] డంలో నా కెట్టి [illegible] దయానికి అత్యవసర [illegible] ద్ధత్వాన్ని తొలగించ [illegible] దానికి [illegible] కాగలదు.

దేశ [illegible] పతో తాత్కాలికంగా నైనా సమకూ[illegible] జాతీయ సమైక్యతగురించి ఒకటి రెండు మాటలు చెపుతాను. భావోద్రేక తరంగాలు క్షణమాత్రం ఉంటాయి. అవి కొలదికాలమే ఉంటాయి. ఆ పొంగు చల్లారకముందే దానిని పూర్తిగా వినియోగం చేసుకోవడం సుసరిపాలనా దక్షుల కర్తవ్యం. ప్రతి గ్రామంనుంచి పాటిక, వరక దృఢకాయులైన యువకులతో దేశవ్యాప్తంగా "ప్రజాసైన్యాన్ని" నవీకరించడానికి ఇది మహదవకాశం. జాతీయ రక్షణ నిధికి విరాళాల సేకరణ కూడ కొత్త పంథాలో జరగాలి.

రక్షణ దళాలకు అవసర వస్తువుల సరఫరా దేశంలోనిఅన్నిప్రాంతాలనుంచి వచ్చేటట్లు చూస్తే జాతీయ రక్షణకృషికి తామందరమూ తోడ్పడుతున్నామనే సంతృప్తి దేశప్రజలు అందరిలో కలుగుతుంది. జాతీయ రక్షణనిధికి లభించిన మొత్తంలో కొంత న్యాయమయిన మొత్తం కుటీర పరిశ్రమల, చిన్నతరహా పరిశ్రమల అభివృద్ధికిగాను ప్రతి రాష్ట్రానికి కేటాయించి, వారి ద్వారా రక్షణ ప్రయోజనాలకు అవసరమయిన సరకులను ఉత్పత్తి చేయించాలి. నగదు విరాళాలు క్రమంగా తగ్గిపోతాయి. వారి స్థానంలో శాశ్వత ప్రయోజనాలు కలిగించే కార్య కలాపాలను దేశవ్యాప్తంగా నిర్వహిస్తే తప్ప ప్రస్తుత జాతీయ సమైక్యత శాశ్వతప్రయోజనా లివ్వకుండానే మధ్యలో అంతరించిపోవచ్చు.

రాజకీయంగాఇతరత్రాను వివాదగ్రస్తమయిన అంశాలన్నిటినీ యీ అత్యవసర పరిస్థితి కాలంలో నిలిపివేయాలా, లేక ఇప్పుడు ఏర్పడిన జాతీయ సమైక్యతను వాటి పరిష్కారానికి వినియోగించుకోవాలా అన్న విషయంలో వివిధ అభిప్రాయాలున్నాయి. ఉదాహరణకు, భాషాసమస్య సంబంధించినంతవరకూ ప్రస్తుత సమైక్యతను ఆ సమస్యా పరిష్కారానికి ఉపయోగించుకోవాలనే నాఉద్దేశ్యం. హిందీ, ఇంగ్లీషులను భారతదేశ సంయుక్త అధికార భాషలుగా చేసే చట్టం ఎంత త్వరగా వస్తే దేశానికి అంత మంచిది.

పై చర్యవల్ల కలిగే ప్రయోజనాలు అపారం కాబట్టి హిందీ ఒక్కటే అధికారభాషగా ఉండాలన్న తీవ్రవాదుల వ్యతిరేకతను ఎదుర్కోవలసి వచ్చినానష్టంలేదు. ఈఅత్యవసరపరిస్థితినిసాకుగా తీసుకొని మద్యనిషేధానికి పూర్తిగా స్వస్తి చెప్పాలనే వారికి లొంగిపోతే అంతకు మించిన దేశద్రోహం వేరొకటి ఉండదు. కొలది సంవత్సరాలుగా పూర్తి మద్యనిషేధం అమలులో ఉన్న మద్రాసు, బొంబాయి, ఆంధ్ర, గుజరాత్ లలోనిప్రజల నైతిక, ఆధ్యాత్మిక విలువలను ధనాదాయం వృద్ధి అవుతుందన్న దృష్టితో వమ్ముచేయడం ఏవిధంగానూ వాంఛనీయంకాదు.

ధనాభావాన్ని ఏవిధంగానైనా తొలగించుకోవచ్చుగాని నైతిక, ఆధ్యాత్మిక ప్రమాణాలు పతనమయితే వాటిని పునరుద్ధరించడం అంత తేలికకాదు. కొన్నిప్రాంతాలలో మాత్రం మద్యనిషేధం అమలులోవున్న రాష్ట్రాలయొక్క మద్యనిషేధం అసలే లేని రాష్ట్రాలయొక్క ప్రజలుకూడా మద్య నిషేధాన్ని పూర్తిగా తొలగించడం గాంధీజీ సిద్ధాంతాలకు తిలోదకాలు ఇవ్వబద్దాయనే భావిస్తారు.

క్విటోలో ప్రమాదం

100 మంది మృతి

క్విటో, ఫిబ్రవరి 2:— 34 సంవత్సరాల క్రితం నిర్మించబడిన కాన్వెంటు స్కూలు భవనం నిన్న సాయంకాలం కూలిపోవడంవల్ల 100 మంది పిల్లలు 3 గురు ఉపాధ్యాయులు చనిపోయారు.

నిధికి రంగంపేటసమితి విరాళం రు.55వేలు, 94 గ్రాముల బంగారం

రాజానగరం, ఫిబ్రవరి 2:— ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి తూర్పు గోదావరిజిల్లా పర్యటనలో పెద్దాపురం వచ్చినప్పుడు సమితి అధ్యక్షులు శ్రీ ఉండవల్లి వీరవెంకటలక్ష్మీపతిరావుగారు రంగంపేట సమితి తరపున రు. 54,617—41 లు నగదు, 94 గ్రాముల బంగారం రక్షణనిధికి సమర్పించారు.

సింగపూర్‌లో అరెస్టులు

ప్రతిపక్ష నాయకులపై ప్రభుత్వం చర్య

సింగపూర్, ఫిబ్రవరి 2:— సింగపూర్ ప్రభుత్వాధికారులు నేటి ఉదయం బరిసాన్ సోషలిస్టుపార్టీ ప్రముఖ సభ్యులను పెక్కుమందిని అరెస్టుచేశారు. వామపక్షపు తీవ్రవాదులైన వీరిలో పార్టీ సెక్రటరీ జనరల్ శ్రీ లిమ్‌చిన్ సియాంగ్ అరెస్టయినాడని అయితే పార్టీలోని యితర పెద్దలు నలుగురు తప్పించుకు పారిపోయారని ప్రభుత్వ వర్గాలవారు అన్నారు.

వారి పేర్లను వెల్లడించడానికి వీరు నిరాకరించారు.

సింగపూర్ ట్రేడ్‌యూనియన్స్ అసోసియేషన్ కార్యదర్శి ఫాంగ్‌స్వేసువాన్‌ను, మరి యిద్దరు ప్రముఖ ట్రేడ్‌యూనియన్ నాయకులను బరిసాన్ సోషలిస్టుపార్టీ సభ్యులు ఎస్. ఉడ్‌హల్, శ్రీ డొమినిక్ పుథియరీలను అరెస్టు చెయ్యాలనే ప్రభుత్వం నిర్ణయించుకొన్నదని ఈ వర్గాలవారు అన్నారు.

"కాశ్మీర్ పై అమెరికా ప్రత్యేక-ప్రతిపాదనను దేనినీ చెయ్యలేదు"

—డీన్ రస్క్ ప్రకటన

వాషింగ్టన్, ఫిబ్రవరి 2 :—

కాశ్మీర్ వివాద పరిష్కార కృషి సందర్భంగా ఇండియా పాకిస్తాన్‌లకు అమెరికా ప్రత్యేకమైన ప్రతిపాదనను దేనిని చెయ్యలేదని అమెరికన్ విదేశాంగమంత్రి శ్రీ డీన్ రస్క్ నిన్న ఉదయం పత్రికా ప్రతినిధుల సమావేశంలో పేర్కొన్నారు.

ఇప్పుడు ఢిల్లీలో వున్న పశ్చిమ ఆగ్నేయ ఆసియా వ్యవహారాల ఉప విదేశాంగ మంత్రి శ్రీ ఫిలిప్ టాల్బోట్ ఏ ప్రత్యేక ప్రతిపాదనను తనతో గొనిపోలేదని కూడా ఆయన అన్నారు.

అయితే శ్రీ టాల్బోట్ ఢిల్లీకి 'కొన్ని పనుల' మీద వెళ్లారనీ, అందులో ఒకటి 'రూజ్‌వెల్ట్ భవనం' ప్రారంభోత్సవం సందర్భంగా ప్రెసిడెంట్ కెన్నెడీ సందేశాన్ని గొనిపోవడం అని శ్రీ రస్క్ అన్నారు.

అయితే ఆయన అక్కడ వున్నప్పుడు కాశ్మీర్‌సహా ఆ ప్రాంతానికి చెందిన పెక్కు సమస్యలను గురించి, రక్షణసమస్యలను గురించి సీనియర్ ఉద్యోగులతోను, యితరులతోను సంభాషణలు జరపవచ్చునని శ్రీ రస్క్ అన్నారు.

క్యూబాలో రష్యనులు

క్యూబాలో సోవియెట్ సైనికులు సుమారు 16,000 మంది వున్నారనీ వీరు వెళ్లగానే క్యూబానుంచి వైదొలగ గలరనీ అమెరికన్ విదేశాంగమంత్రి అన్నారు.

అయితే క్యూబాలో వారి ఉనికికి కారకాసుల నిర్మాణం జరుగుతూ వుండడాన్ని బట్టి "వారి నిష్క్రమణం అంత తొందరలో జరుగక పోవచ్చు"నని శ్రీ రస్క్ అన్నారు.

క్యూబాకు రాకపోకలు సాగించే స్వతంత్రరాజ్యాల నౌకల సంఖ్య గత జులైలో 90 కాగా, అది జనవరిలో 15 కు పడిపోయిందని కూడా శ్రీ రస్క్ అన్నారు.

అణ్వస్త్రసన్నద్ధతపై కెనడాతో పేచీ

కెనెడియన్ బలాలను అణ్వస్త్ర సన్నద్ధం చెయ్యడం విషయంలో ఏర్పడిన వివాదం వరకూ అమెరికా అన్నమాటలు ఏవైనా కెనెడియనులకు మనస్తాపం కలిగించివుంటే అందుకు తాను సంతాపం వెలిబుచ్చుతున్నానని శ్రీ రస్క్ అన్నారు.

ఇదే సమయంలో తమకు నిమిత్తం లేకుండా ఏర్పడిన పరిస్థితిని వివరిస్తూ ఒక ప్రకటన చెయ్యడం అవసరమనీ, దీనికి క్రిందటివారం అట్టావాలో కామన్స్ సభ జరిగినపుడు అమెరికాకు ముందు తెలియజేయకుండా కొందరు వెల్లడించిన విషయాలు కారణమనీ ఆయన అన్నారు.

కెనెడియన్, అమెరికన్ ప్రభుత్వాల మధ్య రహస్యంగా సాగిన ఉత్తర ప్రత్యుత్తరాలు కామన్స్ సభలో వెల్లడి అయినవని కూడా శ్రీ రస్క్ అన్నారు.

కాశ్మీర్ పై చర్చలు : బ్రిటన్ ఆసక్తి

కరాచీ, ఫిబ్రవరి 1:— కాశ్మీర్ సమస్యపై ఇండియా, పాకిస్తాన్‌ల మధ్య జరుగుతున్న సంభాషణలను బ్రిటన్ శ్రద్ధాసక్తులతో గమనిస్తున్నదనీ, "ఉభయ పక్షాలు కోరితే తప్ప" జోక్యం పెట్టుకొనబోదనీ బ్రిటిష్ కామన్వెల్త్ సంబంధాల కార్యాలయం ప్రతినిధి ఒకరు నిన్న లండన్‌లోని పాకిస్తాన్ అసోసియేటెడ్ ప్రెస్ ప్రతినిధితో అన్నారు.

ఇండియా పాకిస్తాన్‌ల మధ్య కాశ్మీర్‌పై ప్రస్తుతం జరుగుతున్న రాయబారాలు నిర్దిష్టమైన ఫలితాల నీయని పక్షాన దాని విభజనకు తగిన ప్రతిపాదనలను అమెరికా సిద్ధం చేస్తున్నట్లు న్యూయార్కు టైమ్సు ప్రచురించిన వార్తపై వ్యాఖ్యానించవలసిందని కోరినప్పుడే ఈ ప్రతినిధి పై విధంగా అన్నారు.

కాశ్మీరు విభజన ప్రతిపాదనపై అమెరికా బ్రిటన్‌లమధ్య సంప్రదింపులు జరుగుతున్నవా అని ప్రశ్నించగా దానికి జవాబివ్వడానికి నిరాకరించారు.

"ఇప్పట్లో ఈ విషయాన్ని గురించి వివరాలు చెప్పదలచుకొనలేదు—పరిస్థితిని మేము పరిశీలిస్తున్నాము"అని ఆయన అన్నారు.

బ్రస్సెల్స్ చర్చల వైఫల్యంవల్ల కలిగే విపరిణామాలు

రోమ్‌లో బ్రిటిష్, ఇటలీ ప్రధానుల చర్చలు

రోమ్, ఫిబ్రవరి 2:— సమిష్టి విపణిలో బ్రిటన్ చేరికకు అడ్డు తగిలిన బ్రస్సెల్స్ వ్యవహారంపై బ్రిటిష్ ప్రధాని శ్రీ హెరాల్డ్ మాక్మిలన్, ఇటలీ [illegible] ని శ్రీ అమిన్‌టోర్ ఫాన్‌ఫానీ నేడు [illegible] బ్రస్సెల్స్ చర్చల వైఫ[illegible] రాజ [illegible] కీయంగానూ [illegible] రాజకీయ [illegible] ట్లు ఇట[illegible] యన్ [illegible]

ఉత్తర [illegible] రాజ్యకూటమి ఆధ్వర్యంలో ఉమ్మడి [illegible] బలం ఏర్పాటువిషయం కూడా చర్చించబడినదట.

ఇటలీ విదేశాంగమంత్రి శ్రీ అట్టిలియో పిక్సియోనీ, బ్రిటిష్ విదేశాంగశాఖ కార్యదర్శి శ్రీ ఎడ్వర్డ్ హీత్ కూడా చర్చలలో పాల్గొన్నారట.

అణ్వస్త్ర పరీక్షల పునఃప్రారంభానికి అమెరికా నిర్ణయం

వాషింగ్టన్, ఫిబ్రవరి 1:— అణ్వస్త్ర పరీక్షల నిషేధంపై సోవియట్ యూనియన్‌తో సంభాషణలు నిలిచిపోయిన దృష్ట్యా, అమెరికా నెవాడాలో తిరిగి భూగర్భంలో అణ్వస్త్ర పరీక్షలకు సన్నాహాలను ప్రారంభించదలచినట్టు విదేశాంగమంత్రి శ్రీ డీన్‌రస్క్ నేడిక్కడ పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ విశదం చేశారు.

ఈ విషయంపై ప్రెసిడెంట్ కెన్నెడీ ఒక ప్రకటన చేయబోతున్నట్టు తనకు తెలియ వచ్చినదని కూడా ఆయన అన్నారు.

ఢిల్లీ, ఫిబ్రవరి 1:— రాష్ట్ర సహకార శాఖామంత్రుల సమావేశం ఫిబ్రవరి 11 వ తేదీని లక్నోలో జరుగుతుంది.

'శత్రు నిర్మూలనకంటె పంచమాంగదళాలపై తీవ్రచర్యలు ముఖ్యం'

—శ్రీ సంజీవయ్య ఉద్ఘాటన

హైదరాబాద్, ఫిబ్రవరి 2:—

ప్రస్తుత అత్యయిక పరిస్థితిలో దేశద్రోహులు కొందరు దేశరక్షణకు భంగంకలిగించే అవకాశంకలదని, వారిపట్ల అతితీవ్రచర్యలు తీసుకొనడం జరుగుతుందని కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ దామోదరం సంజీవయ్య నేటి సాయంకాలం ఇక్కడ జరిగిన బహిరంగసభలో ఉద్ఘాటించారు.

'సాయంత్రం ఏడు గంటలకు ఇక్కడ సంజీవయ్య ఏదోమాట్లాడితే రాత్రి పదకొండు గంటలకల్లా పెకింగ్ రేడియో సంగతులన్నీ ప్రసారం చేసివేస్తుంది. దీనికి బాధ్యులెవరు? జాతీయ వ్యతిరేక శక్తులమూలాన చైనాకు ఈ సమాచారం అందుతున్నది. ఈ శక్తులపట్ల ప్రజలు అప్రమత్తులై మెలగాలి' అని శ్రీ సంజీవయ్య హెచ్చరించారు.

యుద్ధంలో ఎంతటి బలమైన దేశాన్నైనా ఎదుర్కొనవచ్చునని, అయితే అంతశ్శత్రువులను అణచడం బహుకష్టమనీ పంచమాంగ దళాలపట్ల జాగ్రత్తగా మెలగాలని శ్రీ సంజీవయ్య ఉద్బోధించారు.

'చైనాను మరోకసారి విశ్వసించరాదు. చేసిన మేలుమరిచి, భారతదేశ పురోగతి చూసి ఓర్వలేక కన్నుకుట్టి పలు ఒప్పందాలవల్ల స్థిరపడిన సరిహద్దునే చైనా ఉల్లంఘించింది.

కొలంబో ప్రతిపాదనలు ఇండియాకెంతో లాభకరంగా ఉన్నాయి. లడఖ్ రంగంలో మనం కోరిన సెప్టెంబర్ 8 వ తేదీ శ్రేణికంటె కూడా ఆ ప్రతిపాదనలవల్ల ఎక్కువభూభాగం మనకు దక్కగలదు. కొలంబో సూచనలు, సెప్టెంబరు 8 వ తేదీ నాటి శ్రేణీమాపే 'మ్యాపులు' అఖిలభారత కాంగ్రెసు కమిటీ విడుదల చేస్తున్నది, ప్రదేశ్ తదితర కాంగ్రెస్ కమిటీలు పంచిపెట్టగలవు' అని శ్రీ సంజీవయ్య వివరించారు.

శ్రీ నెహ్రూ భారత నాయకుడేకాక సర్వదేశాలకూ మార్గదర్శకుడైన అంతర్జాతీయ నాయకుడని, ఆయన కాకుంటే మనకు నాయకత్వం వహించగలవారెవ్వరని శ్రీ సంజీవయ్య ప్రశ్నించారు.

దేశమే ఆపదలో వుంటే బంగారం, ధనం ప్రజలను కాపాడలేవన్నారు.

సభకు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య అధ్యక్షత వహించారు.

రాష్ట్రానికి 3.5 కోట్లు కేటాయించాలని ఏర్పరచుకొన్న లక్ష్యం అంతటితో పూర్తికాదని రక్షణనిధి వసూళ్ళు కొనసాగగలవని ఆయన అన్నారు. రాష్ట్రాలలోని ధనవంతులు తగినట్టుగా విరాళాలివ్వడంలేదని ఆయన విమర్శించారు.

చాలామంది సభలో రక్షణనిధికి విరాళాలు, వస్తువులు సమర్పించారు.

కమ్యూనిస్టుపార్టీ జాతీయసమితి సమావేశం

తీవ్రసంక్షోభాన్ని ఎదుర్కొనే సూచన

(ఆంధ్రప్రభ విలేఖరి)

లక్నో, ఫిబ్రవరి 2:— ఫిబ్రవరి అయిదు నుండి ఢిల్లీలో ప్రారంభమయ్యే భారత కమ్యూనిస్టుపార్టీ జాతీయ సమితి సమావేశం అనేక చిక్కులను ఎదుర్కొనవచ్చునని తెలుస్తున్నది. పార్టీలో ఆంతరంగికంగా చీలికలు ఎక్కువగా ఏర్పడినందున ఈచిక్కులు తప్పవని తెలుస్తున్నది.

చైనాకు అనుకూలంగా వున్నవారనే సాకుపై అరెస్టు చేయబడిన కమ్యూనిస్టు నాయకుల విడుదలకు పార్టీ నాయకత్వం ఆందోళన చేయలేదనే కారణంపై తీవ్రవిభేదాలు పొడసూపవచ్చునని తెలుస్తున్నది. ప్రస్తుత పార్టీ నాయకులు తమ వ్యతిరేకులను పార్టీ నుండి బయటకు పంపివేయడానికి బుద్ధిపూర్వకంగా ప్రయత్నిస్తున్నారనే ఆరోపణ ఒకటి వుంది.

ఉత్తరప్రదేశ్ కమ్యూనిస్టుపార్టీలోని కార్యకర్తలు చాలమంది తమ వ్యతిరేకులు చైనా ఏజెంట్లుగా తమ్ము చిత్రించడానికి ప్రయత్నించారని విమర్శిస్తున్నారు. కమ్యూనిస్టుపార్టీలోని అన్నిపక్షాలవారు ఇండియాపై దాడి చేయడంలో చైనా తప్పు చేసిందని అంగీకరించారని, కాని ఈ అవకాశాన్ని పలుకుబడిగల నాయకత్వం వినియోగించుకొని మైనారిటీవర్గ నాయకులందరిని అరెస్టు చేయించిందని ఆరోపిస్తున్నారు.

కాశ్మీర్ వివాదంలో అమెరికా జోక్యం

చర్చలు విఫలం కాకుండా ప్రయత్నిస్తుందట

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

వాషింగ్టన్, ఫిబ్రవరి 2:— రావల్పిండిలో కాశ్మీర్‌పై తిరిగి ఇండియా, పాకిస్తాన్‌ల మధ్య ప్రారంభం కానున్న సంప్రదింపులలో ప్రతిష్టంభన ఏర్పడేపక్షంలో చర్చలు కొనసాగునట్లు చేయడానికి బ్రిటన్‌తోకలసి అమెరికా కృషి చేస్తున్నట్లు విశ్వసనీయంగా తెలుస్తున్నది. కాని కాశ్మీర్ వివాదంలో అమెరికా లోతుగా దిగుతున్నదని బయటకు చెప్పడానికి ఇక్కడ ఎవరికి యిష్టంలేదు.

అమెరికా ఉపవిదేశాంగమంత్రి ఫిలిప్సు టాల్‌బట్ భారత, పాకిస్తాన్ ప్రతినిధులతో కాశ్మీర్ సమస్యపై చర్చించిన మాట వాస్తవమేనని వాషింగ్‌టన్ అధికారులు చెపుతున్నారు. కాని ఈ చర్చలు గురించి వీరు వివరాలను వెల్లడి చేయడంలేదు.

కాశ్మీర్ చర్చలు విఫలం కావడం జరిగితే, ఆర్థిక సహాయ కార్యక్రమాల విషయంలో కెన్నెడీ ప్రభుత్వం కాంగ్రెస్ సభలో తీవ్రమైన విమర్శను ఎదుర్కొనే ప్రమాదం వుంది. కెన్నెడీ ప్రభుత్వంలోని అనేక శాఖలలో పాకిస్తాన్ మిత్రులు, సానుభూతిపరులు చాలమందివున్నారు. వీరి ఆసరా వున్నందునే కాశ్మీర్‌పై పాకిస్తాన్ తన మొండి వైఖరిని ఏమాత్రం మార్చుకోవడం లేదు.

కాని గతంలో కలిగిన అనుభవాలను పురస్కరించుకొని, తమ ప్రయోజనాలకు ఏవిధంగా సంబంధంలేని కాశ్మీర్ వివాదంలో తలదూర్చడం అమెరికన్‌లకు ఏమాత్రం యిష్టం లేదు. కాని చర్చలు విఫలమయినప్పుడు మాత్రం అమెరికన్ ప్రభుత్వం ఇండియా, పాకిస్తాన్ ప్రభుత్వాలకు కొన్ని సూచనలుచేసే అవకాశం వుంది.

కాని అమెరికా ప్రభుత్వం అందజేసే ఎట్టి సూచనలు అయినా, అప్పటి పరిస్థితులపై ఆధారపడి వుండగలవు.

అమెరికా, ఇండియాల మధ్య సత్సంబంధాలను నెలకొల్పుటలో ఆసక్తిగల పరిశీలకులు నేటి పరిస్థితిపట్ల నిరాశను వ్యక్తం చేస్తున్నారు. ఏమయినప్పటికీ పాకిస్తాన్‌పై ఎట్టి ఒత్తిడిని ప్రయోగించలేని స్థితిలో కెన్నెడీ ప్రభుత్వం వుంది.

ప్రచ్ఛన్న యుద్ధసమస్యలలో ఇండియా వ్యవహరించిన పద్ధతిలోనే, కాశ్మీర్ సమస్యలో కూడా 'ఉదార వైఖరిని' అవలంబించే దేశంపైన కెన్నెడీ ప్రభుత్వం ఒత్తిడిని ప్రయోగించగలదు. కాని ఇండియా వైఖరిని అమెరికన్ అధికారులు సరిగా అర్థం చేసుకొనకుండా వ్యవహరించే ప్రమాదం వుంది.

వ్యవసాయోత్పత్తులకు హెచ్చు కేటాయింపులు

1963-64 రాష్ట్ర ప్రణాళికలలో జరిగినట్లు శ్రీ శ్రీమన్నారాయణ ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2:—

వివిధ రాష్ట్రాల ప్రణాళికలలో వ్యవసాయానికి గాను 1963—64 లో కేటాయించే పెట్టుబడి మొత్తం ప్రస్తుత సంవత్సరంతో పోల్చిచూస్తే 25 శాతం అధికంగా ఉండగలదని తెలుస్తున్నది.

ప్లానింగు కమీషను సభ్యులు శ్రీ శ్రీమన్నారాయణ్ నేడీ విషయాన్ని యిక్కడ వెల్లడించారు.

మూడవ ప్రణాళికలోని మొదటి రెండు సంవత్సరాల కాలంలో వ్యవసాయానికి కొంత తక్కువ కేటాయింపులు చేయడం జరిగిందనీ, ఇప్పుడు హెచ్చు కేటాయింపులు మూలంగా ఆ లోపాలు భర్తీ కాగలవనీ, ఆయన అన్నారు.

వ్యవసాయోత్పత్తుల పెరుగుదలకు సంబంధించిన కార్యక్రమాల సమావేశంలో శ్రీ శ్రీమన్నారాయణ్ ప్రసంగించారు.

1963—64 సంవత్సరంలో రాష్ట్రాలలో వ్యవసాయ ప్రణాళికలను తయారు చేయడంలో పాల్గొనే నిమిత్తం కేంద్ర ఆహార వ్యవసాయ, సమాజాభివృద్ధి ప్లానింగ్ కమీషను మంత్రిత్వశాఖలకు చెందిన సీనియర్ అధికారుల సంయుక్త బృందాలను వివిధ రాష్ట్రాలకు పంపడానికి కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందని కూడా శ్రీ శ్రీమన్నారాయణ్ వెల్లడించారు. ముసాయిదా ప్రతిపాదనలు రూపొందించిన అనంతరం ఈ బృందాలు ఆయా వాటికి సంబంధించిన మంత్రులతోను, ప్లానింగు కమీషన్ సభ్యులతోను చర్చించగలవని ఆయన అన్నారు. ఆవిధంగా రాష్ట్ర ప్రణాళికలకు రాష్ట్రస్థాయిలో తుది రూపం ఏర్పడిన

(మిగతా 6 వ కాలంలో)

భారతావనికి ఏకైక నాయకుడు నెహ్రూ

చైనీస్ దండయాత్ర ఫలితంగా ప్రజలలో ఆయన పట్ల విశ్వాసం వీసమెత్తుకూడా చెక్కు చెదరలేదని శ్రీ బి. కె. నెహ్రూ ప్రకటన

న్యూయార్కు, ఫిబ్రవరి 1:—

చైనీస్ దాడుల ఫలితంగా భారతప్రజలలో ఏర్పడిన 'అసంతృప్తి' నెహ్రూ నాయకత్వానికి ఎట్టివిధమైన భంగం కలిగించలేదని, భారతదేశంలో "మా అందరి విశ్వాసాన్ని చూరగొన్న ఏకైక నాయకుడు ఇంక ఇప్పటికీ ఆయనే" అని అమెరికాలోని భారత రాయబారి శ్రీ బి. కె. నెహ్రూ గతరాత్రి ఇక్కడ ఉద్ఘాటించారు.

"దేశ నాయకత్వంలో మార్పు రావాలన్న ప్రసక్తి లేనేలేదు" అని అన్నారు ఆయన.

టెలివిజన్ గోష్ఠిలో ప్రసంగిస్తూ ప్రధాని నెహ్రూ పరిపూర్ణమైన ఆరోగ్యంతో ఉన్నారని, హెచ్చుకార్యభారంవల్ల ఇటీవల ఆయన ఆరోగ్యం కొంత దెబ్బతిన్నట్టు పత్రికలలో వార్తలు వెలువడుతున్నప్పటికీ, ఆయన పూర్తిగా కోలుకొని, ఎంతో ఉత్సాహంగా కనవడ్డారని, తనపై ఉంచబడిన బాధ్యలన్నిటిని పట్టుదలతో నిర్వహించాలన్న దీక్ష ఆయనలో మరింత ప్రస్ఫుటంగా కానవచ్చిందని శ్రీ బి. కె. నెహ్రూ అన్నారు.

భారతప్రభుత్వంతో సంప్రదింపులకై ఢిల్లీలో రెండువారాలు గడిపి శ్రీ బి. కె. నెహ్రూ నిన్ననే ఇక్కడికి తిరిగివచ్చారు.

ప్లానింగ్ కమిషన్‌తో సుబాండ్రియో చర్చలు

ఢిల్లీ, ఫిబ్రవరి 1:— [illegible]నేసియా విదేశాంగ మంత్రి డాక్టర్ సుబాండ్రియో నేడిక్కడ ప్లానింగ్ కమిషన్ సభ్యులను కలుసుకొని వారితో ఒక గంటసేపు చర్చలు జరిపారు.

భూవసతిలేని కార్మికుల సమస్య, సహకార సంఘాలు, అభివృద్ధి కార్యక్రమాలలో పబ్లిక్ ప్రయివేటు రంగాల పాత్ర మున్నగు విషయాలను గురించి వీరు చర్చించినట్టు తెలుస్తున్నది.

ఈ సమావేశంలో ప్లానింగ్ కమిషన్ ఉపాధ్యక్షుడు శ్రీ గుల్జారీలాల్ నందా, కమిషన్ సభ్యులు శ్రీ శ్రీమన్నారాయణ్ శ్రీ తార్‌లోక్ సింగ్ పాల్గొన్నారు.

సమావేశానికి ముందు డాక్టర్ సుబాండ్రియో శ్రీ నందాను విడిగా కలుసుకొని కొంచెంసేపు సంభాషించారు.

చైనా వైఖరిలో మార్పులేదు

(1 వ పేజీ తరువాయి)

చర్చలను ప్రస్తావించి కొలంబో ప్రతిపాదనలను ఇండియా పూర్తిగా ఆమోదించగా,చైనా మాత్రం ఈ సూచనలను ఆమోదించ లేదని డాక్టర్ సుబాండ్రియో భావించినట్లు తెలియజేశారు.

అనేక అంతర్జాతీయ సమస్యలపై ప్రధాని నెహ్రూతో డాక్టర్ సుబాండ్రియో అభిప్రాయాలను మార్చుకొన్నారు.

డాక్టర్ సుబాండ్రియోవెంట వచ్చిన ప్రతినిధులు ఆర్థిక వ్యవహారాలపై చర్చలు జరిపారని, ఈ సంప్రతింపుల ఫలితంగా త్వరలోనే ఇండోనీసియా నుండి ఇండియాకు సాంకేతిక నిపుణుల బృందం రాగలదని భారత విదేశ వ్యవహారాలశాఖ ప్రతినిధి అన్నారు.

గుల్హాతీ నివేదికకు రాష్ట్ర సమాధానం

అయిదవతేదీన తుదిసారిగా పరిశీలన

(ఆంధ్రప్రభ విలేఖరి)

హైదరాబాదు, ఫిబ్రవరి 2:— గుల్హాతీ కమిషన్ నివేదికకు పంపదలచిన సమగ్ర సమాధానానికి ఫిబ్రవరి అయిదవ తేదీన రాష్ట్ర ప్రభుత్వం తుదిమెరుగులు దిద్దగలదని విశ్వసనీయంగా తెలుస్తున్నది.

పబ్లిక్‌వర్క్సుశాఖ కార్యదర్శి శ్రీ యస్. ఎ. క్వాదిర్, అదనపు కార్యదర్శి శ్రీ యల్. వెంకట కృష్ణఅయ్యర్, నాగార్జునసాగర్ కాలువల చీఫ్ ఇంజనీర్ శ్రీ ఎ. ఆర్. వెంకట్రామన్, శ్రీశైలం ప్రాజెక్టు ఇంజనీరు శ్రీ జి. ఎ. నరసింగరావు, అంతరరాష్ట్ర వివాదాల డైరెక్టర్ శ్రీ కబీర్ ఖాన్ అనేకసార్లు సమావేశమై సంప్రతింపులు జరిపిన పిమ్మట ఈ సమాధానాన్ని రూపొందించారు.

కేంద్ర ప్రభుత్వానికి పంపే ముందుగా రాష్ట్ర ప్రభుత్వం ఈ సమాధానాన్ని పరిశీలించగలదట.

యూరప్ పర్యటనలో శ్రీ దహ్లావీ ప్రకటనలు

అభ్యంతరకరమని ఇండియా ఆక్షేపణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2:— పశ్చిమ యూరపు దేశాల పర్యటన సందర్భంగా పాకిస్తాన్ విదేశాంగ శాఖ కార్యదర్శి శ్రీ దహ్లావీ చేసిన ప్రకటనలు అభ్యంతరకరమైనవని ఇండియా పాకిస్తాన్ ప్రభుత్వానికి తెలియజేసింది. 'షేక్ అబ్దుల్లాను విడుదల చేయాలని స్టాక్‌హోంలో శ్రీ దహ్లావీ చేసిన ప్రకటన ఇండియా ఆంతరంగిక వ్యవహారాలలో జోక్యమేనని స్పష్టం చేయబడింది.

ఢిల్లీలో భారత విదేశ వ్యవహారాలశాఖ ప్రతినిధి విలేఖరులతో మాట్లాడుతూ గఫర్‌ఖాన్ వంటి రాజకీయ ఖైదీలు పాకిస్తాన్‌లో వందల కొలది వున్న విషయం మరిచిపోరాదని పేర్కొన్నారు.

గ్రీస్ రాజు ఉద్ఘాటన

(1 వ పేజీ తరువాయి)

అమర సంస్కృతీ విలసితమైన భారతదేశానికి అతిథులుగానేకాక యాత్రీకులుగా కూడా తాము వచ్చామని శాంతియుత నిర్మాణ కార్యక్రమంలో భారతీయులు విజయులు కావాలని వాంఛిస్తున్నామని వక్కాణించారు.

ఆయన ఇలా అన్నారు :

'స్థిర సంకల్పంతో వీరోచితంగా చైనీస్ దురాక్రమణను ప్రతిఘటిస్తున్న మీకు అంతిమ విజయం తప్పక సిద్ధిస్తుంది. మరోకసారి స్వాతంత్ర్య పరిరక్షణకై భారతదేశం పోరాడుతున్నది.

వైజ్ఞానిక, ఆధ్యాత్మిక విజయాలను గౌరవించే ప్రాచీన జాతీయ సంస్కృతికే మేమూ చెందినవారము. భారత జాతికి మేము చాలా సన్నిహితులం. ఉత్సాహ, సంకల్ప బలాలతో నిత్య నూతనతగల ప్రాచీనజాతి భారతజాతి. మాది కూడా ప్రాచీన జాతీయతే కనుక మన సన్నిహిత స్నేహానుబంధాలను పురస్కరించుకుని తమద్వారా మాననీయులైన భారతీయులకు శుభాకాంక్షలందజేస్తున్నాము'.

గ్రీస్‌రాజు పాల్, ఆయన సతీమణి ఫ్రెడెరికారాణి, కుమార్తె ఐరిన్ రాకుమారి మరి పదకొండు మంది సహాయకులతోసహా నేటి సాయంకాలం 5—30 గంటలకు ఢిల్లీ రాగానే పాలం విమానాశ్రయంలో సర్వలాంఛనాలతో స్వాగత మివ్వబడింది.

ఢిల్లీ మేయర్ శ్రీ నూరుద్దీన్ అహమ్మద్ పాల్‌కు పూలహారం వేశారు. కేంద్ర మంత్రులు, సివిల్, మిలిటరీ అధికారులను గ్రీస్‌రాజుకు పరిచయం చేశారు.

(8 వ కాలం తరువాయి)

తరవాత వాటిని జిల్లాల స్థాయిలో విడగొట్టడం జరుగుతుందని, తద్వారా జిల్లా, బ్లాక్ గ్రామాల స్థాయిలో ప్రణాళికలు రూపొందించడానికి కృషి జరుగగలదని, శ్రీ శ్రీమన్నారాయణ్ వివరించారు.

ప్రధానంగా వ్యవసాయ ప్రణాళికలపైనే మూడవపంచవర్ష ప్రణాళిక జయాపజయాలు ఆధారపడివున్నవని కూడా ఆయన తెలియజేశారు.

వ్యవసాయానికి తగు ఆర్థిక పెట్టుబడి పెట్టే విషయంలో ఇటు కేంద్రము, అటు రాష్ట్రాలు కూడా శాయశక్తులా కృషిచేస్తున్నవని అన్నారు.

5, 6, తేదీలలో ఉస్మానియా కళాశాలల మూసివేత

బెయిలుమీద అరెస్టయిన విద్యార్థుల విడుదల

హైదరాబాద్, ఫిబ్రవరి 2:— ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థుల మధ్య జరిగిన కొట్లాట ఫలితంగా నిన్న అరెస్టయిన ఏడుగురిని వేయి రూపాయల బెయిలుపైన ఆ మొత్తానికి హామీ యిచ్చిన వ్యక్తిగతమైన బాండ్లపై నేడు విడుదల చేశారు.

హైదరాబాద్ జిల్లా మున్సిఫ్ మేజిస్ట్రేట్ కోర్టులో బెయిలు దరఖాస్తులు పెట్టుకొనగా విడుదల చేయుమని పోలీసులకు ఉత్తర్వు లివ్వబడ్డాయి.

గాయపడిన విద్యార్థిని గాంధీ ఆస్పత్రిలో ప్రవేశపెట్టారు. అతని పరిస్థితి మెరుగుగానే ఉన్నదని తెలుస్తున్నది.

ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్సు, సైన్సు కళాశాలలు జంటనగరాలలోని అనుబంధ కళాశాలలు ఫిబ్రవరి 5, 6 తేదీలలో మూసివేయగలమని రిజిస్ట్రారు నేటి సాయంకాలం ప్రకటించారు.

బ్రిటన్‌కు ఫ్రాన్స్ ద్రోహం తలపెట్టింది

లార్డ్ హోమ్ వ్యాఖ్య

లండన్, ఫిబ్రవరి 2:— యూరోపు సమిష్టి మార్కెట్టులో బ్రిటన్ చేరడం విషయమై ఫ్రెంచి ప్రభుత్వం బ్రిటన్‌కు ద్రోహం చేసినదని అయితే' బ్రస్సెల్స్ సంప్రతింపులు వైఫల్యం బ్రిటిష్ విదేశాంగ నీతికి అపజయమని, అనుకోరాదని బ్రిటిష్ విదేశాంగ కార్యదర్శి లార్డ్ హోమ్ ప్రకటించారు.

ఏలూరులో రామకోటి మహోత్సవాలు

ఏలూరు, ఫిబ్రవరి 2:— శ్రీ భగవాన్ చిద్ఘనానంద మహర్షులవారి ఆధ్వర్యమను యిక్కడ శ్రీ భగవత్‌ప్రార్థన సమాజం 37 వ వార్షిక మహోత్సవాల సందర్భంలో 3 వ తేదీనుంచి 14 వరకు మోతే గంగిరాజు జమీందారువారి పార్కులో శ్రీ రామకోటి మహోత్సవాలు జరుగుతున్నాయి.

3 వ తేదీ ఉపన్యాసకులు: శ్రీయుతులు జమ్ములమడక మాధవరామశర్మ, ములుకుట్ల గోపాలకృష్ణశాస్త్రి. హరికథకులు: శ్రీ అమ్ముల విశ్వనాథ భాగవతార్, శ్రీ పిల్లలమర్రి రామదాసు భాగవతార్.

4 వ తేదీ ఉపన్యాసకులు: శ్రీయుతులు ములుకుట్ల గోపాలకృష్ణశాస్త్రి, చిర్రావూరి అనంతపద్మనాభశాస్త్రి,చెరువు లక్ష్మీనారాయణశాస్త్రి. హరికథకులు: శ్రీయుతులు వేపూరి పోతరాజు, అమ్ముల విశ్వనాథ భాగవతార్. 5 వ తేదీ ఉపన్యాసకులు: శ్రీయుతులు చిర్రావూరి లక్ష్మీనారాయణశాస్త్రి, మల్లాది చంద్రశేఖరశాస్త్రి. హరికథకులు: శ్రీయుతులు వేపూరి కనకరత్నం భాగవతార్, బళ్ల బసవలింగం భాగవతార్. 6 వ తేదీ ఉపన్యాసకులు: శ్రీ మల్లాది చంద్రశేఖర శాస్త్రి, శ్రీమతి మాతాజీ త్యాగీశానంద. హరికథకులు: శ్రీయుతులు వేపూరి కనకరత్నం భాగవతార్, వీర్ల రామచంద్రరావు భాగవతార్. 7 వ తేదీ ఉపన్యాసకులు: శ్రీయుతులు పులిగడ్డ మాధవ కోటేశ్వరశర్మ, ధూళిపాళ అర్క సోమయాజులు, శ్రీమతి మాతాజీ త్యాగీశానంద. హరికథకులు: శ్రీ వీర్ల రామచంద్రరావుభాగవతార్, శ్రీమతి జి. లలితకుమారి భాగవతారిణి.

మిగతా కార్యక్రమం క్రమంగా ప్రకటింపబడును.

ఢిల్లీ, ఫిబ్రవరి 2.— కాలింపాంగ్‌లోని చైనీస్ ప్రాథమిక పాఠశాల ఆస్తిని కొమింటాంగ్ చైనీస్ ముఠాకు అప్పగించినట్లు పెకింగ్ చేసిన ఆరోపణను భారత ప్రభుత్వం ఖండించింది.

ఫిబ్రవరి 18 నుంచి రాజ్యసభ సమావేశం ప్రారంభం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:— రాజ్యసభ వచ్చే సమావేశం ఫిబ్రవరి 18 వ తేదీన ఇక్కడ ప్రారంభం అవుతుంది. రైల్వేబడ్జెట్‌పైనా, బడ్జెట్‌పైనా చర్చల అనంతరం సభ మార్చి19న రెండువారాలపాటు వాయిదా పడుతుంది.

ఫిబ్రవరి 18 వ ప్రారంభమయ్యే లోక్‌సభ సమావేశం మే మొదటివారం వరకు కొనసాగుతుంది.

సుప్రీంకోర్టులో న్యాయవాదిగా శ్రీ కృష్ణమీనన్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:— రక్షణశాఖ మాజీ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ నేడు సుప్రీంకోర్టు ముందు విచారణకు వచ్చిన బీహార్ రాష్ట్రప్రభుత్వానికి సంబంధించిన ఒక దావాలో ఆ రాష్ట్రప్రభుత్వం తరఫున న్యాయవాదిగా వాదించారు.

రాజ్యాంగం చట్టంలోని 32 వ ఆర్టికిల్‌ను అనుసరించి స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్ వేసిన 'రిట్' పిటిషన్ చెల్లుతుందా లేదా అనే విషయంపై 9 మంది జడ్జీలుగల ఒక బెంచి ముందు ఆయన వాదించారు.

ఇండియాకు అమెరికా సైనిక సప్లయిల సంఘం ఏర్పాటు

(మన విలేఖరి)

ఢిల్లీ, ఫిబ్రవరి 1:— ఇండియాకు అమెరికా సైనిక సామగ్రి సప్లయిసంఘం నేడిక్కడ ఏర్పాటు చేయబడింది. ఈ విషయాన్ని ప్రకటిస్తూ, ఈ సంఘానికి అమెరికన్ సైన్యానికి చెందిన బ్రిగేడియర్—జనరల్ జాన్ ఇ. కెల్లీ నాయకుడుగా వుండగలరని అమెరికా రాయబారి కార్యాలయం వివరించింది.

ఈ సంఘం అమెరికన్ రాయబారి శ్రీ జాన్ గాల్‌బ్రైత్ ఆజమాయిషీ క్రింద పనిచేయగలదట.

అమెరికా రక్షణోత్పత్తి నిపుణుల బృందం ఢిల్లీ రాక

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:— 12 మంది సభ్యులుగల అమెరికా రక్షణ ఉత్పత్తి నిపుణుల బృందం ఒకటి నేడిక్కడకు వచ్చింది.

వీరు భారతదేశంలో జరుగుతున్న రక్షణ కృషిని పరిశీలిస్తారు.

ఈ బృందానికి శ్రీ రాబర్ట్ హెడ్వర్ట్ నాయకత్వం వహిస్తున్నారు. వీరు కొన్నాళ్లపాటు ఇక్కడ వుంటారు.

క్షతగాత్రులైన భారత సైనికులు

ఢిల్లీనుంచి ఒకజట్టు బొంబాయి చేరిక

బొంబాయి, ఫిబ్రవరి 1:— క్షతగాత్రులైన భారత సైనికులు కొందర్ని ఢిల్లీనుంచి నేడిక్కడికితీసుకువచ్చారు. తర్వాత వారిని రైలులో పూనానగరంలోని సైనిక ఆసుపత్రిలో చేర్చడానికి అక్కడికి తీసుకువెళ్లారు.

బొంబాయి సెంట్రల్ స్టేషన్‌వద్ద ముఖ్యమంత్రి శ్రీ కన్నంవార్ తదితర ప్రముఖులు వారిని పరామర్శించి క్షేమ సమాచారం తెలుసుకున్నారు. మేజర్ జనరల్ దాస్ ప్రతి ఒక్క సైనికునికి భారత కాంటీన్ శాఖ అందజేసిన బహుమతుల పొట్లాలను సమర్పించారు.

పౌరరక్షణ కమిటీ మహిళా విభాగం సభ్యులు, శ్రీమతి చంద్ ఎస్. దాస్ నాయకత్వాన సైనికాధికారుల సతీమణుల సంఘం సభ్యురాండ్రు జవాన్లకు తేనీటి విందు జరిపారు.

నిడుబ్రోలు, పొన్నూరులకు మునిసిపాలిటీ

రాష్ట్రప్రభుత్వ నిర్ణయం

హైదరాబాద్, ఫిబ్రవరి 1:— అనంతపురం జిల్లాలోని కదిరి, రాయదుర్గం పంచాయితీలను మునిసిపాల్టీలుగా మార్చాలని రాష్ట్రప్రభుత్వం నిర్ణయించింది.

గుంటూరు జిల్లాలోని నిడుబ్రోలు, పొన్నూరు పంచాయితీలను కలిపి ఒక మున్సిపాల్టీని ఏర్పాటు చేయడానికి కూడా రాష్ట్రప్రభుత్వం నిర్ణయించింది.

విశాఖపట్నంలో రక్షణనిధికి 38 లక్షలు వసూలు

విశాఖపట్నం, ఫిబ్రవరి 2:— రక్షణనిధికి యింతవరకు నగదు, బంగారం, బంగారం బాండ్లతోసహా విశాఖపట్నం జిల్లాలో వసూళ్ళు రు. 38 లక్షలు అయినవి.

ఇందులో నగదురూపేణ రు. 26.15 లక్షలు అందాయి. రు. 50,000 ల ఖరీదుచేసే 4819 గ్రా[illegible]ం, విరాళంగా యివ్వబడింది. [illegible] విలువగల 30,000 [illegible] గోలుకై [illegible] రత్నంనాయు[illegible] ర్పించారు.

కర్నల్ భట్టాచార్జీ రిట్ పిటిషన్ త్రోసివేత

ఢాకా, ఫిబ్రవరి 1:— భారత సైనికాధికారి కర్నల్ జె. ఎల్. భట్టాచార్జీ దాఖలుచేసిన హెబియస్ కార్పస్ రిట్ పిటిషన్‌ను నేడు ఢాకా హైకోర్టు స్పెషల్ బెంచి ఏకగ్రీవంగా త్రోసిపుచ్చింది.

పాకిస్తాన్ సుప్రీంకోర్టుకు అప్పీలు చేసుకోడానికి కర్నల్ భట్టాచార్జీ న్యాయవాదికి అనుమతిని ఈస్పెషల్‌బెంచినిరాకరించిందికూడా.

కుష్ఠువ్యాధుల డాక్టరుగారి రాక!!!

మా డాక్టరుగారగు వైద్యశ్రీ

గ్రంధే రఘురామ గుప్తగారు

ఈ క్రింద వివరింపబడిన ప్రకారము పర్యటించెదరు

తిరుపతి, నెల్లూరు, విజయవాడ, రాజమండ్రి, వాల్తేరు, బరంపురం, తుని, వరంగల్, హైదరాబాదు, నిజామాబాదు, అనంతపురం పట్టణములకు రాక!!!

3-2-63 ఆదివారము ఉ॥ 8 గం. నుండి సా॥ 4 గం. వరకు డా. ఆర్. గోపినాథ్ గారి యింటిలో, 28, గంగూంద్ర, మంటపంవీధి,(మార్కెట్ ఎదురుగ) తిరుపతి

4-2-63 సోమవారము పగలు 1గం. నుండి 5-2-63 మంగళవారము పగలు 12 గం. వరకు రూం. నెం. 21, గోకుల బృందావన్ హొటల్, నెల్లూరు

6-2-63 బుధవారము ఉ॥ 8 గం. నుండి సా॥ 5 గం. వరకు రూం. నెం. 8, మాడరన్ హిందూ హొటల్, పార్క్‌రోడ్. విజయవాడ-1.

7-2-63 గురువారము ఉ॥ 8 గం. మొదలు సా॥ 5 గం వరకు హనుమాన్ టాకీస్, రాజమండ్రి

9-2-63 శనివారము ఉ॥ 8 గం. నుండి సా॥ 4 గం. వరకు రోజా క్వార్టర్సు, అల్లిపురం జంక్షన్, వాల్తేరు ఆర్. ఎస్.

10-2-63 ఆదివారము ఉ॥ 10 గం. నుండి సా॥ 4 గం. వరకు జి. వి. వి. సెట్టిగారి సత్రం, రైల్వేస్టేషన్ సమీపమునలో, బరంపురం

11-2-63 సోమవారము పగలు 1 గం. నుండి సా॥ 4 గం. వరకు శ్రీ సమయమంతుల సోమరాజుగారి సత్రం, తుని

13-2-63 బుధవారము ఉ॥ 8 గం. నుండి సా॥ 4 గం. వరకు రూం. నెం. 5, యాసిన్ లాడ్జింగ్, బస్‌స్టాండులో, హనుమకొండ

14-2-63 గురువారము పగలు 2 గం. నుండి 15-2-63 శుక్రవారము పగలు 12 గం. వరకు రూం. నెం. 17, శంకర్ షేర్‌హొటల్, అఫ్జల్‌గంజ్, గౌలిగూడ చమన్‌దగ్గర, హైదరాబాదు

16-2-63 శనివారము ఉ॥ 8 గం. నుండి పగలు 3 గం. వరకు రూం. నెం. 4, ఉడిపి శ్రీకృష్ణభవన్ బోర్డింగ్ అండ్ లాడ్జింగ్. గాంధిచౌక్‌వద్ద, నిజామాబాదు

18-2-63 సోమవారము ఉదయము 8 గం. నుండి సా॥ 5 గం.వరకు శాంతినివాస్ రిటైరింగ్ రూమ్స్ అనంతపురం

బొల్లి, మేహపుచ్చులు, మేహపొడలు, మేహగ్రంథులు, పక్షవాయువు, బోదలు, పిచ్చి, మూర్ఛ, హిస్టీరియా, ఉబ్బసము, టి. బి. డయాబెటిస్ చక్కెర వ్యాధి సుఖవ్యాధులు, పరిణామశూలలు (కడుపునొప్పులు), సన్నపాటివారు లావగుటకు, సమస్త మొండి వ్యాధులకు సలహాలు, ఔషధములు యివ్వబడును. కేటలాగులు కోరికపై ఉచితముగ పంపబడును.

సూచన:— డయాబెటిస్ (చక్కెర వ్యాధి) ఔషధము వెంటనే సప్లయి చేయబడదు. ఔషధమునకై పూర్తి పైకము ముందుగా చెల్లించిన, వారిపేరు రిజిష్టరు చేసికొని, వరుస సంఖ్యలో ఔషధము పంపెదము.

డాక్టరుగారితో సంప్రదించుటకు రుసుము రూ 5 లు.

పాత రోగులకు సలహా ఉచితము.

గమనిక:— ఔషధములు తీసికొనగోరువారు డాక్టరుగారికి పూర్తి పైకము చెల్లించి తీసికోవచ్చును. ఔషధములకు ఆర్డరిచ్చువారు డాక్టరుగారికి కనీసము రు. 20 లు అడ్వాన్సు చెల్లించిన, మిగత పైకమునకు ఔషధములు కంపెనీనుండి వి.పి.గ పంపబడును. ఇచ్చిన మందులు ఏ పరిస్థితులలోను వాపస్ తీసికోబడవు. తీసికొన్న అడ్వాన్సులు వాపస్ యివ్వబడవు.

ఫోన్ నెం: 22.

టెలిగ్రామ్స్: 'లెపిన్స్'

మూర్కాపురం పోసు,

కర్నూలు జిల్లా, (ఏ. పి.)

ఇట్లు,

మేనేజర్,

అమరజ్యోతి ప్రాడక్ట్స్.

పి. బి. నెం. 26.

క్రొత్త స్వతంత్రరాజ్యాల కర్తవ్యం

డాక్టర్ సుబాండ్రియో సూచన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2:— కొత్తగా స్వాతంత్ర్యం పొందిన రాజ్యాలు తమలో తాము సమైక్యతను పెంపొందించుకొని ఎవరి అధికార ప్రాబల్యంతోను నిమిత్తం లేని నవ్య ప్రపంచాన్ని రూపొందించుకో వలసిన అవసరం కలదని ఇండోనేసియన్ విదేశాంగమంత్రి డాక్టర్ సుబాండ్రియో నేడు ప్రపంచ వ్యవహారాల భారతీయ సంఘం సమావేశంలో పేర్కొన్నారు.

ఇప్పుడు సంభవిస్తున్న ప్రపంచ సన్నివేశంలో నూతన స్వతంత్ర రాజ్యాలు పాత్ర నిర్మాణాత్మకమైనదని ఆయన అన్నారు.

టిబెట్‌లో నేపాల్ వర్తకుల చిక్కులు

చైనీస్ అధికారులు విధించిన నిర్బంధాలమూలంగా

ఖట్మండూ, ఫిబ్రవరి 2:— టిబెట్‌లో పెక్కుతరాలనుండి వర్తకం చేసుకొంటున్న నేపాలీస్ వర్తకులకు యిప్పుడు తమ వాణిజ్యం కొనసాగింపడం దుర్ఘటంగా ఉన్నదని అధికార వర్గాలను పేర్కొంటూ నేపాలీస్ పత్రికలు ప్రకటించాయి.

చైనీస్ విధించిన కరెన్సీ నిర్బంధాల మూలంగా లాసాలోవున్న నేపాలీస్ వర్తకులు 20 మంది యిప్పటికే స్వదేశానికి తిరిగి రాలేకుండా వున్నారనీ, 30 లక్షల రూపాయిలకు పైగా వున్న తమ ఆస్తుల విషయంలో వీరు చిక్కుల నెదుర్కొంటున్నారని ఈ వార్తలు తెలుపుతున్నవి.

ఈ ఆస్తులను 'విడుదల' చెయ్యడానికి చైనా అంగీకరించిందని పరాస్తుల తీసుకు పోవడానికి సమ్మతిస్తూ స్వరాష్ట్ర విషయంలో పరిహారం చెల్లిస్తా నన్నదని కూడా ఈవార్త తెలియజేస్తున్నది.

సిల్చారులో కొట్లాట

3 గురు మరణం

గౌహతి, ఫిబ్రవరి 2:— సరస్వతి దేవి విగ్రహాన్ని జలప్రవేశం కావించే ఉత్సవ సందర్భంలో సిల్చారులో నిన్న ఇరు వర్గాలమధ్య సంఘర్షణ ఫలితంగా ముగ్గురు మరణించారు. 26 మంది గాయపడ్డారు. ఉదయం నుంచి సాయంకాలంవరకు కర్ఫ్యూ విధించబడింది.

సంఘటన జరిగిన పరిస్థితి [illegible] 5 గురిని పోలీసులు అరెస్టు చేశారు.

కొత్తగూడెం దొమ్మీ కేసులో 27 మందికి శిక్షలు

2 నుంచి 10 సంవత్సరాల వరకు

ఖమ్మం, ఫిబ్రవరి 2:— ఖమ్మం జిల్లా సెషన్సు జడ్జి శ్రీ బి.ఎల్. [illegible] కొత్తగూడెం కేసులో 31 మంది నేరస్థులలో 27 మందికి 2 సం. నుంచి 10 సం.వరకు కఠిన శిక్షలు విధించారు.

1962 మార్చి 22 వ తేదీన కొత్తగూడెంలో సింగరేణి గనులలో పనిచేస్తున్న స్థానిక కూలీలు కొంతమంది దొమ్మీగా గోరఖ్‌పూర్ కూలీల ఇండ్ల పై దాడి జరిపి నానా భీభత్సం చేసి, ఒకరిని చంపి, కొందరిని గాయపరచిన సందర్భాన్ని పురస్కరించుకుని రిజర్వు పోలీసులను పిలిపించడం, వారు కాల్పులుజరుపుట, కర్ఫ్యూను విధించటం, కొత్తగూడెం గనులలో పని స్తంభించి పోవడం, ఆంధ్రప్రభ పాఠకులకు విదితమే.

ఈ కేసు ప్రాసిక్యూషన్ ఖమ్మం పబ్లిక్ ప్రాసిక్యూటరు శ్రీ మాదిరాజు రామకృష్ణారావు నడిపారు. ఈ కేసు శ్రీ ఆర్. విక్రమ్‌సింగ్, (సర్కిల్ యినస్పెక్టరు మధిర) హైదరాబాదు క్రైంబ్రాంచి సర్కిల్ యినస్పెక్టరు శ్రీ ఎ. సత్యనారాయణ రిజిస్టరు చేశారు.

కేసులో ముద్దాయిల తరఫున శ్రీయుతులు కె. వి. సుబ్బారావు, బి. రాధాకృష్ణ, కె. జనార్దన రెడ్డి, వెంకటరామయ్య, వాదించారు. జడ్జి భారత శిక్షాస్మృతి 143, 144, 148, 454, 427 302, 323, 326, 332, అనుసరించిపున శిక్ష విధించారు.

గానధీర బిరుదు ప్రదానం

తెనాలిలో

శ్రీ ముసిరి సుబ్రహ్మణ్య అయ్యర్‌కు

తెనాలి, ఫిబ్రవరి 2:—కృష్ణలీలాతరంగిణి కర్త శ్రీ నారాయణ తీర్థుల సర్థంతి యిక్కడ శ్రీ సీతారామగానసభ ఆధ్వర్యంలో 27వతేదీని జరిగింది.

ఈ సందర్భంగాదక్షిణదేశ గాయక శిఖామణి శ్రీముసిరి సుబ్రహ్మణ్యఅయ్యర్ గారి కచేరి జరిగింది. శ్రీయుతులు టి. ఎన్. కృష్ణన్, తంజావూరి ఉపేంద్రన్ (పక్క వాద్యాలు నిర్వహించారు.

'గాన ధీర' అనే బిరుదు శ్రీ ముసిరికి యిచ్చిసభవారు ఆయనను సత్కరించారు.

శ్రీ టి. ఎన్. కృష్ణన్‌కు 'వాద్యరత్న'బిరుదును బహూకరించబడినది.

''సొగసుగ మృదంగ తాళము జతగూర్చి నిన్ను చొక్కచేయు ధీరుడెవడు' అని అలనాడు శ్రీ త్యాగరాజుగాన యోగంలో లావణ్యం చెంది శ్రీరామునకుసమోహానాలర్పించి తన్మయుడై తరించాడు. అట్టి శ్రీ త్యాగరాజ కృతులను నేను మైమరచి గానంచేసే శ్రోతలను తన్మయుల చేయుగలధీరుడే శ్రీ ముసిరి సుబ్రహ్మణ్యం. ఆయన గాన మాధురికి హృదయ తంత్రులు స్పందించి, మధుర మధుర రసలహరులు, ఉరకలెత్తిస్తుంది. శ్రీకృష్ణన్ వయొలిన్. వాద్యరత్నం అని గానసభ వ్యవస్థాపకులు శ్రీ ఎస్. సుబ్బారావు అన్నారు.

'శ్రీ త్యాగరాజ, శ్రీ శ్యామశాస్త్రి రచియించిన కృతులు తెలుగులో వున్ననూట యధార్థమే. ఆ కృతులను అత్యంత పవిత్రంగాపాడుకొంటూ, తమిళులు ఉత్తేజితులవుతున్న పాటకాడ యుదార్తమే. కాని, ఆ వాగ్గేయ కారుల కృతుల నుడికారంపు సొంపును, భావాల తీపి, అనుభవించగల నేర్పు పాత్రం తెలుగువారికే. రాగా వీటిని తెలుగువారు విరివిగా ప్రచారంచేయాలని శ్రీముసిరి తనకు జరిగిన సన్మానానికి కృతజ్ఞతలు చెబుతూ అన్నారు.

మృదంగ వాద్యంలో నిరుపమాన ప్రజ్ఞను ప్రదర్శించిన శ్రీ ఉపేంద్రన్‌ను, పలుసభలలో భళి అనిపించుకున్న శ్రీ కృష్ణన్‌ను ఆర్. డి. ఓ. శ్రీ పి. ధనంజయరావు అభినందించారు.

శ్రీ కృష్ణన్ త్వరలోనే విదేశాలలో తమ విద్యాప్రదర్శన కీయ నున్నారు. (ఎ. వి.)

ఖమ్మంజిల్లా యువజన కాంగ్రెస్ కొత్త కార్యవర్గం

ఖమ్మం, ఫిబ్రవరి 2 :— ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెసు నూతన కార్యవర్గానికి ఈ దిగువ పేర్కొన్న సభ్యులు ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శి శ్రీ ఎల్. వెంకటేశ్వరరావు,కార్యదర్శులు శ్రీయుతులు ఇస్మాయిల్, బి. రామయ్య, కోశాధికారి శ్రీ కె. మధుసూదనరావు, సభ్యులు శ్రీయుతులు ఎన్. వి. శివశాస్త్రి, వంగా సుబ్బారావు, పి. రామిరెడ్డి, ఎర్రెల్ల సుందర రామకృష్ణ, ఖాన్ సాజహాన్, సికిందర్ మొహియెద్దీన్, కె. వేదగిరిరావు, మెహబూబ్ అలీ, కె. కృష్ణారావు, పెద్ది లక్ష్మీనారాయణ.

ప్రదేశ్ యువజన కాంగ్రెసు ప్రతినిధిగ శ్రీ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు ఎన్నుకోబడ్డారు.

కమ్యూనిస్టుపార్టీకి రాజీనామా

ఖమ్మం, ఫిబ్రవరి 2 :— ఖమ్మం పట్టణ ప్రముఖ కమ్యూనిస్టు కార్యకర్త శ్రీ సయ్యద్ జాఫర్ కమ్యూనిస్టు పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసినట్లు, కరపత్రం ద్వారా ప్రకటించారు. నేటి జాతీయపరిస్థితి దృష్టిలో ఉంచుకుని కమ్యూనిస్టు పార్టీనుండి తాను వైదొలగుతున్నట్లు ఆ కరపత్రంలో తెలియజేయబడింది.

భీమవరంలో స్వర్ణకారుల గోడు

భీమవరం, ఫిబ్రవరి 2 :— భీమవరం పట్టణ గోల్డు వర్కర్సు అసోసియేషన్ [illegible] వెంకటస్వామి అధ్యక్షత సమావేశమై, [illegible] కంట్రోలు మూలంగా భీమవరం తాలూకాలో 1600 మంది స్వర్ణకారులు నిరుద్యోగులైనారని, ప్రభుత్వం ఈ విషయంలో పునరాలోచించి [illegible] తీర్మానించారు. [illegible] ఈ విషయాన్ని ముఖ్యమంత్రికి, కేంద్ర ప్రభుత్వానికి తంతి ద్వారా తెలియజేశారు. (వి. ఎ.)

ప్రబల భావాలపై సాహిత్యం ప్రభావం

[illegible]

క్యూబాలో రష్యా రాకెట్ స్థావరాలు

అమెరికన్ సెనెటర్ ఆరోపణ

వాషింగ్టన్, ఫిబ్రవరి 1:— [illegible] క్యూబాలో [illegible] రాకెట్ స్థావరాలు నెలకొల్పిందని [illegible] కీటింగ్ నిన్న ప్రకటించారు. [illegible]

సంగ్రహ ప్రకటనలు

EDUCATIONAL

ఇంజనీరింగ్ డిగ్రీకి 1963 ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్సు ఎం. ఐ. ఇ. పరీక్ష, ఏ. ఎం. ఐ. ఇ. పరీక్షలు. లోగడ ప్రశ్నా పత్రములకు, గైడ్ పుస్తకాలకు రు 2—50 పైకి ఆర్డరు చేయండి.

Prabha Publications, Madras-5.

అమ్మకము

వెపోర్‌స్ డీసెల్ యింజన్లతో అమర్చబడిన రెండు ఫోర్డు లారీలు 1944 మోడల్, మరియు ఒకఫోర్డు 1946 మోడల్,పెట్రోలుతో నడిచేది మంచిస్థితిలో వున్నవి అమ్మబడును. వివరములకు గరాజ్ (ప్రైవేట్) లిమిటెడ్, 3—ఏ, స్ప్రింగర్స్‌రోడ్డు, పెదియమెట్టు, మద్రాసు 3 ఫోన్: 32894.

అమ్మకము

ఇండ్లు అమ్మబడును

ఏలూరు, రామచంద్రరావుపేట, పాతుగంటి వారివీధిలో—

1. 360 చ.గ.స్థలములోమేడ(980+375 చ. అ) అవుట్ హౌస్(250 చ.అ) కాపురముకకు.
2. 80 చ.గ. స్థలములోమేడ(260+260 చ. అ)ఆఫీసుకేక లాడ్జికు.
3. 260 చ. గ. చుట్టూ కాంపౌండుగల స్థలములో 150 చ. అ.ల అవుట్ హౌసు.

పై మూడు అయిటములు ఏకమొత్తంగాని విడివిడిగా గాని అమ్మబడును.

వివరములకు:

హిమాంశు బుక్‌డిపో, రాజాబజారు, విజయనగరం—2.

నోటీసు

ఏలూరు మునిసిపాలిటి

ఇందుమూలముగా యావన్మందికీ తెలియజేయునదేమనగా, 1963—64 సం. నకు ఏలూరు మునిసిపాలిటీ తాలూకు, మార్కెట్లు, కార్టుస్టాండ్లు, లారీస్టాండు, జంతువధశాలలలో కుసుము వసూలుచేసుకొనే హక్కున్ను, మరియు బస్‌స్టాండులోని పెట్టె దుకాణములు వాడుకునే హక్కున్ను, మునిసిపల్ టోల్‌గేట్లు వాడుకునే హక్కున్ను, మునిసిపల్ చెరువులలో తామరాకులు కోసుకునే హక్కున్ను, మొదలగు లీజులిప్పించు తా: 20—2—1963 తేదీ బుధవారం ఉదయం గం. 9—00 ల నుండి మునిసిపల్ ఆఫీసు ఆవరణలో కమీషనరుగారిచే గాని, వారిచే అనుమతింపబడువారిచేగాని బహిరంగముగా వేలం వేయబడును. తా 15—12—62 తేదీగల 1963—64 సం. వేలపు నోటీసులోని షరతులన్నియు వర్తించును. వలయువారు మునిసిపల్ కమీషనరుగారి వద్దనుండి దరఖాస్తుపై ఉచితముగా పొందవచ్చును.

వలయు వివరములు ఆఫీసు పనిచేయువేళలలో తెలుసుకొనవచ్చును.

కమీషనరు ఇన్‌ఛార్జి.

టెండరు నోటీసు

కావవరం పంచాయతీ, కృష్ణాజిల్లా.

ఈ దిగువ నుదహరింపబడిన పనులు చేయుటకు సీల్డు టెండర్లు తా. 11—2—63 తేదీ సాయంత్రం 4 గం. ల వరకు యీ దిగువ సంతకము చేసిన వారిచే తీసుకొనబడి అదే దినమే సాయంత్రము 5 గం. లకు హాజరైన టెండరుదార్ల సమక్షమున తెరువబడును. డిపాజిట్లు చెల్లించని వారి టెండర్లు అంగీకరింపబడవు. ఇతర వివరములు ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకోవలెను.

1. కావవరం పంచాయతీ ఆఫీసు భవనం పెరిటి పల్లిలో కట్టుట
   ఎస్టిమేటు రు. 12400
   చెల్లించవలసిన డిపాజిట్ రు. 620
2. చెరుకూరి వెంకటబాపయ్య గారి బజారుకు మట్టి కార్టింగ్ చేయుట
   ఎస్టిమేటు రు. 540
   చెల్లించవలసిన డిపాజిట్ రు. 30
3. చెరుకూరి వెంకటరత్నంగారి బజారుకు మట్టి కార్టింగు చేయుట
   ఎస్టిమేటు రు. 580
   చెల్లించవలసిన డిపాజిట్టు రు. 30
4. చెరుకూరి గం.వెంకటసుబ్బయ్య, యీ మనోహరరావు వగైరా బజారుకు మట్టికార్టింగు చేయుట
   ఎస్టిమేటు రు. 340
   చెల్లించవలసిన డిపాజిట్టు రు. 20

గొట్టిపాటి సత్యనారాయణ, ప్రెసిడెంటు.

కావలెను

పేరొందిన జంపకానాలకు, దుప్పట్లకు, సిల్కు గుడ్డలు వగైరాలకు ఆర్డర్లు సంపాదించడానికి కాన్వాసింగు ఏజంట్లు కావలెను. శాంపిల్సుకు, షరతులకు వ్రాయండి. మునియప్ప టెక్స్ టైల్సు, భవాని (పి. ఓ.) వయా ఈరోడ్డు.

ఏజంట్లు కావలెను

శాలువలకు, షర్టింగులకు ఏజంట్లు కావలెను. రాబడి రు 500లు వరకు. ప్రైజులు అదనము. శాంపిల్సు ఉచితము.

JINDALS, LUDHIANA.

పుస్తకములు

బులుసు వేంకటేశ్వర్లుగారి

1. భారతీయ తత్త్వశాస్త్రము 5 భా. రు. 25
2. భగవద్గీత రు 5
3. మహర్షుల చరిత్రలు 8 భా. రు 20
4. సారస్వత విమర్శలు 2 భా. రు 6
5. రామాయణ నాటకములు రు 5
6. భారత విజయము రు 2

బి. వి. అండ్ సన్సు, రామారావుపేట, కాకినాడ.

కావలెను

రేడియోలు, కుట్టుమెషిన్లు తాళములు, ఎలెక్ట్రికల్ సామానులు వగైరాలకు ఆర్డర్లు బుక్ చేయడానికి కమీషన్‌మీద గాని నెలకు రు 250 మరియు ట్రావెలింగ్ అలవెన్సుమీదగాని ట్రావెలింగ్ ఏజంట్లు కావలెను. వివరములకు:

MADRAS TRADERS (APA), Box 1578, Delhi-6.

వైద్యము

నత్తి యుందా? డా. సూరత్‌కర్ "అంటీ స్టామర్ సెట్టు" వాడి చక్కగా మాట్లాడండి. అనేకులు లాభపడ్డారు. Ramakant Bros, 480 Shanwarapeth, Poona-2. ఉత్తరాలు ఇంగ్లీషులో వ్రాయవలెను.

కావలెను

నెలకు 125 రూ: నుండి 220 రూ: జీతముల గం టెలిగ్రఫిస్టులుగను, టెలిఫోను ఆపరేటర్లుగను, వైర్‌లెస్ ఆపరేటర్లుగను పని చేయుటకు శిక్షణ యివ్వబడును. ప్రాస్పెక్టస్‌కు 50 న. పై. ఎం. ఓ. పంపవలెను.

Pricipal, B.T & T.T. College 6/17th line Brodipet, Guntur-2.

జ్యోతిషము

స్త్రీలు వేసిన కవరులో 5 ప్రశ్నలను పంపిన ఆ కవరును విప్పకనే దేవీ ఉపాసనతో సరియైన జవాబులు పంపబడును. వి పి. రు. 2, శ్రీ గాయత్రీ మంత్రాలయం, పి. బి. నం. 808, బెంగుళూరు—2.

కావలెను

ఎల్. ఎం. ఇ. అర్హతలతో ఒక మెయింటెనెన్సు సూపర్‌వైజరు కావలెను. మెషినరీ ఎరెక్షన్, మెయింటెనెన్సు స్వయంగా నిర్వహించగలిగే అనుభవం కొంత వుండవలెను.

ఇంకను ఒక [illegible] ఫిట్టరు కావలెను. మెకానికల్ ఫిట్టింగులో కనీసం 12సం.ల అనుభవము, వర్కుషాపు అనుభవమున్ను కలిగి వుండవలెను. అర్హతలు, అనుభవము, కావలసిన కనీస జీతము తెలుపుతూ 15—2—63 లోగా దిగువ అడ్రసుకు దరఖాస్తులు పంపుకోవలెను. బాక్సు నం. 1903, కేరాఫ్ ఆంధ్రప్రభ, విజయవాడ.

నోటీసు

నా క్లయింటు కందుకూరు తాలూకా రాపానపకోట (గ్రామస్థుడు కంతరాజు రోశయ్య వరప్పు సుబ్బారావుగారి తండ్రి సింగయ్య(తండ్రి గురవయ్య) తొంబది సంవత్సరముల వృద్ధుడు. మతి స్థిమితములేక యున్నాడు. అతనికి అయిదుగురు కుమారులు కలరు. అతనిపేరయున్న యావదాస్తి వారి జాయంటు కుటుంబ ఆస్తి. అతని మతి స్థిమితములేని సావకాశము చూచుకొని సదరు ఆస్తిని విక్రయించుకొనుటకు ప్రయత్నించుచున్నట్లు తెలియుచున్నది. అందు మూలముగా యెల్లరకు తెలియచేయునది యేమనగా సదరు ఆస్తిని యెవరు విక్రయించుకొన్నను సదరు విక్రయములు నా క్లయింటును గాని [illegible] గాని వారి యొవరిదినిగాని బద్ధపరచవు. సదరు విక్రయములు చెల్లవు.

బాపట్ల, 30—1—63. కె. బి. శర్మ, అడ్వకేటు.

ప్రకటనలు

వివాహ సంబంధములకు

అవివాహితులైన యువతీ, యువకులకు, వితంతువులకు భార్యనుకోల్పోయిన యోగ్యులకు పెండ్లిసంబంధములు కుదర్చబడును. వివరములకు యీక్రింది అడ్రసుకు వ్రాయవలెను. డి. మేనేజరు, మెట్రిమోనియల్ బ్యూరో, పో. బా. నెం. 140, గుంటూరు.

నేను లోకులకు ఏలాటి బుణము లేను. నాయొక్క చర, స్థిర ఆస్తి విషయమై ఏలాంటి విక్రయములు గాని, ట్రాన్స్‌ఫర్ చేయుటగాని, ఎలాంటి ఏర్పాటు ఎవరితోగూడ చేసికొని యుండలేదు. 12—1—63 న బలాత్కారముగా నా వేలి గుర్తులు నాలుగు తెల్ల కాగితములపైన గంగాధరపల్లె బాల చెన్నారెడ్డి వగైరాలు తీసుకొన్నారు. వారిపై పులివెందుల మేజిస్ట్రేటు వారి కోర్టులో దావాచేసియున్నాను. పైన నావద్ద వేయించుకొన్న వేలి ముద్ర కాగితములు చెల్లవు.

16—1—63న నా ఆస్తి అంతయు నా భర్త పెద్దేలు సింగం నారాయణమ్మకు (పాతపల్లి (గ్రామం, అనంతపురంజిల్లా) పులివెందుల సబ్ రిజిష్ట్రారు ఆఫీసునందు దానముగా వ్రాయించినాను.

ముగాలి నారాయణరెడ్డి భార్య ఓబులమ్మ.

కావలెను

ప్రేమ, తత్సంబంధమైన కళలలో ఆసక్తిగల తమిళ కెథోలిక్ యువకుని (29 సం.) వివాహ మాడుటకు, సంస్కృతి, సంపద కలిగివున్న బాలిక కావలెను. జాబులు ఇంగ్లీషులో వ్రాయండి.

Sri A. R. Edison, I.V.P.M., Ranipet (N.A. Dist.)

టెండరు నోటీసులు

నెల్లిమర్ల పంచాయతీ, విశాఖ జిల్లా

నెల్లిమర్ల పంచాయతీ ఆఫీసుకు రూ 9000—ల యెస్టిమేటుతో బిల్డింగు కట్టుటకు తే 11—2—63 దీ మధ్యాహ్నం 4 గంటల వరకు నెల్లిమర్ల పంచాయతీ ఆఫీసులో సదరు పంచాయతీ కార్యనిర్వాహక అధికారి వారిచేగాని సెలవు లేక వారి అనుమతి పొందబడిన వారిచేగాని సీలు వేయబడిన టెండర్లు తీసుకొనబడి, అదేరోజు గం. 4—15 లకు హాజరుగానున్న కంట్రాక్టర్ల సమక్షములో తెరువబడును. టెండరుతో పాటు రూ 450—లు డిపాజిటు చెల్లించ వలెను. షరతులు వగైరా వివరములు ఆఫీసు పనిచేయు వేళలలో పొందవచ్చును.

నెల్లిమర్ల, తే 31—1—63. (సం) డి. అప్పలనాయుడు, కార్యనిర్వాహక అధికారి.

కనిగిరి పంచాయతి, నెల్లూరు జిల్లా

ఈ క్రింద పుదహరింపబడిన పనికి సీలువేయబడిన టెండర్లు తే 8—2—63 ది సాయంత్రము 3—30 గంటలకు కనిగిరి పంచాయతీ ఆఫీసులో ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారిచే తీసుకొనబడును. తదుపరి రాబడిన టెండర్లు నిరాకరించబడును. అదే రోజున 4 గంటలకు హాజరయిన టెండరుదార్ల సమక్షమున టెండర్లు తెరువబడును. 100 కి 5 రూ. వంతున టెండరు డిపాజిటు చెల్లించ వలయును. ఇతరవివరములు ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును.

1. పంచాయతి పార్కుకుచుట్టూ గోడకట్టుట ఎస్టిమేటుమొత్తము రూ. 3400—

(సం) కె. చక్రపాణి, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

జమ్మలమడుగు పంచాయతీ సమితి

జమ్మలమడుగు ప్రగంగి శిక్షణ ఉత్పత్తి కేంద్రములోనున్న సీజన్ చేయబడిన టేకు, [illegible] చేయుటకునాను సీలువేసిన టెండర్లు జమ్మలమడుగు పంచాయతీ సమితి బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరుగారిచే సమితి ఆఫీసులో 10—2—63 సాయంకాలము 4—30 గం.లవరకు తీసుకోబడును. ఆ టెండర్లు అదేదినము 5 గంటలకు బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్‌వారిచే తెరువబడును.

[illegible] చేయవలసిన టేకు, [illegible] పై జాబు వివరములు బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ ద్వారా ఆఫీసు పనిచేయు కాలములో పొందవచ్చును.

ఇతర పూరివారు వివరములు కావలసివచ్చిన [illegible] 9"—4" సైజు కవరు తగినంత స్టాంపులు అంటించి బి. డి. ఓ. గారికి పంపవలెను. [illegible] కవరు లేకుండా పైజాబు వివరములు [illegible] చేయబడదు.

టెండర్లు అంగీకరించుటకు [illegible] కోరబడిన [illegible] చేయవలయును. టెండరుదార్లు వారి కండిషనులు, టాక్సు వివరములు వారి టెండర్లు యందే [illegible] పరచవలయును.

(సం)జి. వెంకటశేషయ్య, బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్, జమ్మలమడుగు.

విక్స్ వేపొరబ్ ఒక ఔషధం దీని మూలంగా...

రొంపనుం[illegible]త్రికిరాత్రే విశ్రాంతి

విక్స్ వేపొరబ్ ముక్కు దిబ్బడను పోగొ[illegible] గొంతుపీడ నుంచి విశ్రాంతి నిస్తుంది, ఊపిరితిత్తులలో పోగైన కఫాన్ని దూరం చేస్తుంది.



రొంప మొదలు కాగానే, (అంటే, తుమ్ములురావడం, ముక్కు దిబ్బడ వేయడం, గొంతుపుండు రావడంమొదలు కాగానే) విక్స్ వేపొరబ్‌తో చికిత్స మొదలు పెట్టండి. దాని చురుకైన ఔషధాలు ముక్కు, గొంతుకా, ఛాతీలలోని పీడను దూరం చేస్తాయి. దీనిమూలంగా రొంపనుంచి రాత్రికి రాత్రే విశ్రాంతి దొరుకుతుంది.

రొంపనుంచి పూర్తిగా విశ్రాంతి పొందేటందుకు విక్స్ వేపొరబ్‌ను రెండు విధాలగా ఉపయోగించ వచ్చు.

విక్స్ వేపొరబ్ రాసుకొనండి

విక్స్ వేపొరబ్‌ను, ముక్కు లోపలా, బయటా, గొంతుక మీదా, ఛాతీమీదా, వీపు అంతటా బాగుగ రాసుకొనండి. విక్స్ వేపొరబ్ యొక్క గుణకారి ఔషధాలు దిబ్బడేసిన ముక్కును తెరుస్తాయి, గొంతుపీడనుంచి విశ్రాంతి నిస్తాయి, అదే సమయంలో వెచ్చని ఔషధాల ఆవిరి చర్మం గుండా లోనికి ప్రవేశించి, రొమ్ములలో భారాన్ని తగ్గించి వేస్తుంది.

విక్స్ వేపొరబ్ యొక్క ఆవిరి పీల్చండి :

ఒక చెమ్చాడు విక్స్ వేపొరబ్‌ను కాగుతున్న గిన్నెడు నీటిలో కలపండి. అపుడు లేచే ఔషధాల ఆవిరిని ముక్కు ద్వారా కొన్ని నిమిషాలు గాఢంగా లోనికి పీల్చండి. దీనితో దిబ్బడేసిన ముక్కు తెరచుకొంటుంది. రొంప తగ్గిపోతుంది. మీరు రాత్రంతా విశ్రాంతిగా నిద్ర పోగలరు. ఉదయానికల్లా మీ రొంప తొలగిపోతుంది—మీరు ఆరోగ్యంగా, ఆనందంగా లేస్తారు. విక్స్ వేపొరబ్ యొక్క నీలపు సీసానుగాని, పచ్చ డబ్బానుగాని సర్వదా ఇంట్లో వుంచుకొనండి.



పెద్ద నీలపు సీసా. పచ్చ డబ్బా

విక్స్ వేపొరబ్

రొంప విషయంలో కుటుంబానికి అంతటికి లాభదాయకమైనది

NATIONAL 49262A

ఆంధ్రపత్రిక కళా సాహిత్య విజ్ఞాన వేదిక

'విక్రమార్జున విజయ' మను కన్నడ భారత గ్రంథకర్త పంపకవి; ఆంధ్రులలో నన్నయభట్టు

గాంధీపథం
ప్రభాకర్‌జీ డైరీ నుండి

యజ్ఞ భంగం

రోజూ మధ్యాహ్నం రెండు గంటలనుండి రెండున్నర గంటలవరకు ఒక అరగంటసేపు సూత్రయజ్ఞం జరుగుతుంది. ఆశ్రమవాసు లందరూ, పిల్లలుకానీ వృద్ధులు కానీ—విధిగా సూత్రయజ్ఞంలో పాల్గొనాలి. బాగా సుస్తీ చేసి లేవలేని స్థితిలో ఉన్నవారు తప్ప మామూలుగా కొద్ది సుస్తీ చేసినవారూ సూత్రయజ్ఞ సమయంలో పని తీరనివారూ సూత్ర యజ్ఞానికి రాకపోయినా ఏదో ఒక సమయంలో అరగంట విధిగా వడకాలి. తీరని పనిఉంటేతప్ప గాంధీజీ కూడా సూత్ర యజ్ఞానికి రావటంమానరు. పిల్లలు పోటీపడి మాకు చిన్న రాట్నాలు చేయించండని మారాము చేస్తూ ఉంటారు.

సాయంత్రం ప్రార్థనానంతరం అందరిపేర్లు పిలుస్తారు. అప్పుడు, ఆనాడు ఎవరెన్ని గజాలు వడికిందీ చెప్తారు. ముందు ''బాపూజీ'' అని పిలుస్తారు. ఎన్ని గజాలు వడికిందీ గాంధీజీ చెప్తారు. అలాగే ఆశ్రమవాసు లందరి పేర్లూ పిలుస్తారు. నూరు అనో రెండునూర్లు అనో ఎవరు వడికినగజాలసంఖ్య వారు చెప్తారు. మహదేవ దేశాయి నియమం తప్పకుండ వడుకు తారు. ఏరోజు ఆయన పేరు పిలిచినా ''మూడు వందల డెబ్భై యైదు గజాలు'' అని చెప్తూ వారు. ఆయన లేనప్పుడైనా ఆయన పేరు పిలిస్తే గాంధీజీ చిరునవ్వుతో ''మూడువందల డెబ్భై యైదు'' అని అంటూ ఉండేవారు. అప్పుడందరూ గొల్లున నవ్వుతారు. ఒకప్పుడు గాంధీజీ ఈమాట అనటంమరిస్తే ఎవరో ఒకపిల్లవాడు ఆ సంఖ్య చెప్పి అందరినీ నవ్వించడము కద్దు.

ఒకనాడు ప్రభాకర్‌జీ వడికేరాటం చెడి పోయింది ఆనాడాయన వడుకకుండా ''ఈరోజు రాటం చెడిపోయింది వడుకలేదు'' అని దిన చర్య పుస్తకంలో వ్రాసుకున్నారు. మర్నాటి రోజు ఉదయం గాంధీజీ నుండి దినచర్య పుస్తకాలన్నీ తిరిగిరాగానే ప్రభాకర్‌జీ తన పుస్తకం విప్పి చూచారు అందులో గాంధీజీ ఇలా వ్రాశారు:

''చరఖా చెడి ఉండవచ్చు, తకిలీ ఉన్నదికదా?''

ఈమాట వ్రాసి గాంధీజీ వూరుకోలేదు. ఉదయం షికారు వెళ్లేటప్పుడు తనతో రావల సిందిగా ప్రభాకర్‌జీకి కబురంపారు. ప్రభాకర్‌జీ గాంధీజీ ననుసరించాడు. అప్పుడు గాంధీజీ ఇలా చెప్పారు:

''నీ వా విధంగా వ్రాశావు, అది నిజమే అయి ఉంటుంది. ఒకపని మీద శ్రద్ధాభక్తులు లోపమైనప్పుడే ఒకటిచెడితే దాని ప్రత్యామ్నాయ మేమిటో తోచదు. చరఖా చెడింది కాబట్టి నేను వడకలేదనేది సామాన్యంగా నూలువడికేవా ళ్ళందరూ చెప్పే సమాధానమే. కాని, నూలు వడక టమనేది మన మొక యజ్ఞంగా భావించి చేస్తు న్నాము. వడకటం మానివేస్తే యజ్ఞ భంగ మైనట్లే కదా? యజ్ఞభంగం సాధకులు సహిం చరు. దేశంలోని దరిద్రనారాయణులను స్మరిస్తూ మన మీ యజ్ఞం నిత్యం చేస్తున్నాము. కాబట్టి యజ్ఞభంగంవాటిల్లకుండా ఏమిచెయ్యాలో యోచించాలి. ఏమి చెప్తున్నానో బోధపడిందా?''

''బోధపడింది బాపూజీ'' అని ప్రభాకర్‌జీ వినమ్రులై అన్నారు.

''సరే వెళ్ళు'' అంటూ గాంధీజీ ముందుకు నడిచారు.

గీటురాయి

రోజూ సాయంత్రం భోజనాలైన పిమ్మట షుమారు ఒకటిన్నర గంటల తరువాత ప్రార్థన సమావేశం జరుగుతుంది. ఈ లోగా గాంధీజీ షికారు వెళ్ళి వస్తారు. ప్రార్థన సమయంలో ఆశ్రమవాసులు సర్వసాధారణంగా 'ఆశ్రమ భజనావళి' నుండే గీతాలు పాడుతుంటారు. ఏరోజు కారోజు ఏ గీతాలు పాడాలో ప్రార్థనను నిర్వహించే ఆశ్రమవాసి ఎన్నిక చేస్తూవుంటాడు.

ఆశ్రమానికి అతిథులుగా వచ్చేవారిలో కొందరు గాయకులూ ఉండడం కద్దు. గాంధీజీకి పాడి విని పించాలని వీరు ఉత్సాహపడుతూ వుంటారు.

కొంతకాలం ప్రభాకర్‌జీ ప్రార్థనను నిర్వ హించారు. గాంధీజీ షికారుకు వెళ్ళి తిరిగి వచ్చే వ్యవధిలో, ఆరోజు ఏ గీతాలు పాడాలో ప్రభాకర్‌జీ ఎన్నికచేస్తూ కూర్చునేవారు.

ఒకనాడు ఆశ్రమానికి అతిథిగా వచ్చిన ఒక గాయకుడు, గాంధీజీకి పాట వినిపించాలనే కుతూహలంతో ప్రభాకర్‌జీని సమీపించాడు. తాను పాడడానికి గాంధీజీ అనుమతి పొందవలసిందని అడిగాడు.

ప్రార్థన వేళకు ఐదు పదినిముషాలు ముందే గాంధీజీ కుటీరానికి వచ్చి, ఆ రోజెం [illegible] తీర్చుకొంటారు. ఈ సమయంలో ప్రభాకర్‌జీ గాంధీజీ సంగతి విన్నవించారు.

గాయకునిగూర్చి, పాడదలచిన పాటనుగూర్చి గాంధీజీ వివరాలు అడిగి తెలుసుకున్నారు. అంతా విన్నమీదట గాంధీజీ నవ్వుతూ, ఇలా అన్నారు:

''ఆశ్రమ భజనావళి అనే పుస్తకం ఎలా రూపొందిందో నీకు తెలుసునా? ఎవరుబడితే వారు పాడిన పాటలసంపుటి కాదు. అనుభవజ్ఞులైన సత్పురుషులు వ్రాసినపాటలలో [illegible] పాడ టానికి అనుకూలమైనవని [illegible]

(మిగతా 8వ పేజీలో)

ఆంధ్రులలో నన్నయభట్టు

విద్వాన్
కె. సుబ్బరామప్ప

తెలుగు కన్నడిగుల సంబంధబాంధవ్యములు అతి ప్రాచీనమైనవి. ఆచార వ్యవహారాలలోగూడ ఉభయులకును వ్యత్యాసము అంతగ గోచరించవు. ఒకరు ఏ పండుగ పర్వమును ఆచరింతురో యింకొకరు కూడా అవే ఆచరించుచున్నారు. ఉభయులూ చాంద్రమానాన్ని అనుసరించుచు న్నారు. 9 వ శతాబ్దమున నృపతుంగుడు వ్రాసిన ''కవిరాజమార్గ'' మను లక్షణ గ్రంథమున కన్నడదేశ విస్తారాన్నిగూర్చి చెప్తుతూ, ''కావేరి ఇంద గోదావరి వరమిర్ద నాడు'' (కావేరి నుంచి గోదావరి వరకు గల దేశము) అని నిర్వచించినాడు. దీనినిబట్టి చూచిన ఈ గోదా వరీ ప్రాంతమువరకు కన్నడభాష వ్యాపించి ఉండిన దేమో అని అనిపించును. భాషా సాహిత్య విషయ ములలో తెలుగువారికిని, కన్నడిగులకును సన్ని హిత సంబంధములు గలవు. లిపియందు చాల పోలిక లున్నవి. సాహిత్యమున గూడ ఇచ్చిపుచ్చు కొనుట అనాదిగ జరిగినది.

ఇప్పుడు కన్నడిగుల ఆదికవియైన పంపకవిని గూర్చియు, అతనికిని, మన తెలుగు సాహిత్య మునకును గల సంబంధమును గూర్చియు స్థూలముగ తెలియజేయుటకు ప్రయత్నింతును.

కన్నడ సాహిత్యమున మేటికవులు పంప, పొన్న, రన్న అనువారు. వీరిని రత్నత్రయ మందురు. తెలుగు సాహిత్యమున కవిత్రయము వంటివారు వీరు. 9 వ శతాబ్దముననే నృపతుం గుడు ''కవిరాజమార్గ''మును వ్రాసినను అది లక్షణగ్రంథ మగుటచేత, 10 వ శతాబ్దమున కావ్యమును వ్రాసిన పంపకవియే కన్నడిగుల ఆదికవి యని ప్రసిద్ధికి వచ్చెను.

పంపకవి ఆంధ్రదేశముతో సంబంధము కల వాడు. ఆంధ్రభాషలతోను, సంప్రదాయముల తోను, ఈతనికి పరిచయము కలదు. శ్రీ నిడద వోలు వేంకటరావుగారు తమ సాహిత్యచరిత్రలో పంపకవి తెలుగునగూడ కవిత్వము వ్రాసినట్లు కొన్ని పద్యముల నుదహరించి యున్నారు. తెలుగు వారికి నన్నయభట్టారకు డెటులనో, కన్నడిగులకు పంపకవియు నట్టివాడు.

ఆనాడు మతము నాశయించుకొని సాహిత్య మభివృద్ధి జెందినది. కన్నడ సాహిత్యము జైన యుగ, వీరశైవయుగ, బ్రాహ్మణయుగ మని విభజింపబడి,చెప్పబడినది. అనగా, సాహిత్యముపై మతములకు [illegible] ప్రము కందో వ్యక్తమగును. పంపకవి సదాచార సంపన్నులైన బ్రాహ్మణ వైదిక కుటుంబమునకు చెందినవాడు. పిమ్మట జైనమతావలంబి యయ్యెను. ఆంధ్రదేశమున ఆనాడు విజృంభించుచున్న వైదికమతము గిట్టకనేమో కన్నడనాడునకు విచ్చేసి యుండును. అటులనే వైదిక కన్నడిగుడైన నారాయణభట్టు కన్నడ దేశమున ఆనాడు ప్రబలుచున్న జైనమతము నరిసడక కాబోలు, ఆంధ్రదేశమునకు వచ్చి రాజ రాజనరేంద్రుని ఆస్థానమునజేరి నన్నయ్యకు భారతరచనలో సహాయపడెను. పంపకవి ముత్తాత మాధవ సోమయాజి. మంత్రసిద్ధి నిబొంది యజ్ఞయాగాది కర్మల నాచరించి, ప్రసిద్ధి కెక్కినవాడు. ఈతని మహిమచేతనే పంపనికి గౌరవము. కాని, ఆతని యాగధూమము నుండి జైనమతావలంబియైన తన కీర్తికి నైల్యము కల్గెనని బహుశః పంపడు వ్యసనపడియుండును. ఈ మాధవ సోమయాజి సంతతిలోని అభి రామదేవుడే పంపని తండ్రి. పంపకవికి అనూచాన ముగ వచ్చిన బ్రాహ్మణసంప్రదాయముతో క్రొత్తగ గైకొన్న జైనధర్మమును కూడ కలిసికొని రెండును పాలును, నీరునువలె కలిసిపోయినవేకాని, ఒకదానితో నొకటి ఘర్షింపలేదు. మతాంతరు డైనను ఈతనియందు వర్ణాంధత మూడలేదు. పంపని యందు రెండు సత్ సంస్కృతుల సారమును చేరికొని పుష్టినొందెను. ఉదార మత్యెను. దీని ఫలితము ఆతని కవిత్వమున కానవచ్చును.

పంపని వంశీయులు వేంగి మండలములోని వేంగిపర్రు అను అగ్రహారమున నుండినవారు. ఇది ఆంధ్రదేశమైనను ఆనాడు కన్నడిగులు కూడా అచట నివసించుచుండిరని గోచరించుచు న్నది. (''కవిరాజమార్గ'') పంపకవి పెద్దవాడై గొప్పకవి అని పేరు వచ్చు సమయమునకు వేంగి మండలమునకు పశ్చిమమునుండు వేములవాడ యందు రాజ్యము సేయుచున్న అరికేసరి ఆస్థాన మును చేరెను. ఈ ప్రభుని ఆశ్రయమున కావ్యరచన గావించి పూజా పురస్కార లాభము లను పొందెను. (''పూజి సెగర్త లాభగు'' అని చెప్పుకొన్నాడు.) పిమ్మట నితడు కన్నడ దేశమున మరలెవాడు ప్రాంతమున సంచరించి అందలి ప్రకృతి రామణీయకమునకు అచ్చెరువంది తన కావ్యమున దానిని సొగసుగ వర్ణించెను. అందులో బనవాసి ఒకటి. దీని నితడు కడు హృద్యముగ చిత్రించెను.

అరికేసరిరాజు పంపకవిని తన ఆస్థానకవిగా జేసికొని ''అతనిచే విక్రమార్జున విజయ'' మను పేర మహాభారతమును కన్నడమున వ్రాయిం చెను. ఒక శతాబ్దము గడచిన వెనుక, తెలుగు దేశమున వేంగిమండలము నేలిన తూర్పుచాళుక్య చక్రవర్తి రాజరాజనరేంద్రుడు రాజమహేంద్ర వరమున నన్నపార్యునిచే కూడ తెలుగున మహాభార తమును వ్రాయించుట గమనార్హము. పంపకవి తొలుత, ''ఆదిపురాణ'' మను జైనతీర్థం కరుని చరిత్రను కావ్యముగా వ్రాసెను. పిమ్మట మహాభారతమును రచించెను. తనకు ఆశ్రయ దాతయైన అరికేసరిని అర్జునునితో పోల్చి, తనవీరుడ ఆతని ధైర్యసాహస పరాక్రమములను వర్ణించి యున్నాడు. అందులకే దీనికి మహా భారతమని పేరిడక ''సాహసవిక్రమార్జునవిజయ'' మని నామకరణ మొనరించెను. ఈ రీతి వర్ణనల పోలిక కొంతవరకు మన నన్నయ భారతమునకూడ కనుపించును.

''రాజకులైక భూషణుడు, రాజమనోహరుడు'' అను మొదలైన అవతారికా పద్యములలో ధర్మ రాజు గుణగణములను మనసున బెట్టుకుని రాజరాజనరేంద్రుని వర్ణించిన చాయ కనుపిం చును. ఇతరత్ర ధర్మరాజును వర్ణించునపుడు ఆ వర్ణనలో రాజరాజు కనుపించును. గ్రంథ ముకు తమ ఆశ్రయదాతల మతమున వ్రాయు పద్ధతికాడః (ఒకవిధముగ అంకితము) నన్నయ పంపని సంప్రదాయమును అనుకరించెనని చెప్ప వచ్చును. పంపకవి గ్రంథాదిలో యుద్ధమల్లుడు మొదలుగాగల చాళుక్య రాజవంశమును బ్రహ్మాం డముగ వర్ణించి యున్నాడు. అప్పటికే శతా బ్దము క్రితము వ్రాయబడి ప్రసిద్ధికి వచ్చిన పంపభారతమును, చాళుక్య నరేంద్రుడైన రాజ రాజనరేంద్రుడు నారాయణభట్టుచే చదివించి వినియుండును. ఇందుకు నిదర్శనముగా రాజ రాజు అభిమతమును గూర్చిన నన్నయభారత అవతారిక, పద్యమును గమనింపుడు.

''బహుభాషల, బహువిధముల, బహుజనముల వలన వినుచు భారతబద్ధ నృహలగువారికి'' ఈ స్పృహ నన్నయభట్టును భారతమును తెను గున వ్రాయుమని కోరునంతవరకు రాజరాజును ప్రోత్సహించినది. ''బహుభాషల'' అనుటలో పంపని కన్నడ భారతమునీ, 'బహుజనముల' అను టలో నారాయణభట్టు అనీ, ''బహువిధముల'' అనుటలో జైనసంప్రదాయమున అని తెలియ నగును. అందులకే నారాయణభట్టు సహాయ మును అపేక్షించి నన్నయ్య భారత రచనకు పూనుకున్నాడు. నారాయణభట్టు పంపభారత మును మన నన్నయ్యకు బాగుగ చదివి అందలి రీతి నీతులను రసనావైఖరిని తెలియజేసినాడు. ''భారత ఘోరరణంబునందు — నారాయణు నట్లు — — అభిమతంబుగ తోడుకాగా'' వ్రాసి నన్నయ్యకు నారాయణభట్టు సంస్కృత మునగాని, తెలుగునగాని, సహాయము చేయ నక్కర లేదుకదా! కాబట్టి నారాయణభట్టు యొక్క సహాయమును ఇంతఇదిగా పొగడుట, నాకు జూడగా, పంప భారత రీతి నీతులను తెలియ జేయడమే అని అనిపించును. అందులకే కొంత వరకు నన్నయభట్టు పంపని అనుసరించినాడు. ఈ అనుకరణను వేరుగ నివేదింతును.

పంపడు కవి మాత్రమే కాదు. యోధుడు. వీరుడు. భారతకథతో అరికేసరి రాజుయొక్క కథను జోడించి, తన పోషకుని కీర్తిని చిరస్థా యిగా నిల్పెను. రాజువెంట రణరంగమునకు కూడ పోయి, శౌర్యముతో పోరాడినాడు. దీని నుండి ప్రభువునకు ఆశ్రితునకును, కావలసినంత ప్రయోజనము కల్గెను. రణరంగములను, అందలి వివిధ విన్యాసములను, సైనికుల దిన చర్యలను, వారి లోపదోషములను, ధైర్య సాహస పరాక్రమములను అతి సైజముగ వర్ణించి యున్నాడు. (ఇది యుద్ధరంగములనుండి పత్రికా విలేఖరులు ప్రత్యక్ష వీక్షణములను రిపోర్టు చేసిన ట్లుండును).

(మిగతా 8 వ పేజీలో)

వీరప్రచోదనము

సోదర! భారతీయ! వినవో, కనవో యదె - దుర్మదాంధ చై
నా దనుజాధముల్ పరమనాస్తికు లక్రమవృత్తిఁ, బూర్వ మ
ర్యాదలఁ ద్రోసి రా జని - కటా! మన పావన మాతృభూమిఁ గా
లూఁదుచు నున్నవార; లెదురొడ్డఁగనో - వడిరమ్ము, లెమ్మికన్.

జననియు, జన్మభూమియుఁ బ్రశస్తిని హెచ్చివి స్వర్గసీమ కం
టెను - మఱి తత్పరక్షణమె నీతి సుపుత్త్రులకున్; దదర్థ మ
ర్పణ మొనరింపఁగాఁ దగును బ్రాణధనంబుల; రండు - దాఁపురిం
చెను సమయంబు; లెం డణఁగఁజేయుఁడు చీనియ నీచదైత్యులన్.

శాంతియు, మైత్రియున్, సమత, సత్యము-మున్నగు నున్నతార్థ సి
ద్ధాంతము లెల్ల మాకును హితంబులె యంచు - హిమాలయోత్తర
ప్రాంతముఁ గొల్లఁగొట్టి, రసుజా! చయనీయులు; శాత్రవధ్వ లి
హంతలు - క్షాత్రశక్తిఁ దెగటార్చెదొ? కూల్చెదొ బ్రాహ్మశక్తినే!

అరయుచు నున్నవారు కనులార్పక స్వర్గమునుండి ధైర్య భూ
ధరములు-దాదభాయ్, తిలకు, దాస్, మఱి బోసు, మహాత్ముఁ డాంధ్ర కే
సరి, మన దేశభక్తుఁడును-చైనియులన్ హతమార్చి యెట్లు జ
య్వారముఖులి స్వతంత్ర భరతావనిఁ గాతురొ యంచుఁ గాంక్షతో.

ఉరుతరుణార్క మూర్తిఁ బురుషోత్తముఁ గాకతి వీరరుద్ర భూ
వరునిఁ, బ్రతాపసింహుని, శివాజి...స్మరించుచు, భారతీయ సో
దరవరులార! చైనియుల దాడి నడంపఁగ రండు రెండు - మో
హరమున నోహటించి విజయాంకులు కండు ధృతాస్త్రశస్త్రులై.

నా చైనీ జొమ్మున నిడి
యీ హోయిన్ దాట కనుచు నే నిల్పితి నిన్;
సీచా! తలఁకింపై దిక,
సీచోపె లేక నీకు సీగ్గియు చైనా!

—శ్రీ కాశీ కృష్ణాచార్యులు

కాళీయమర్దనుడు: భద్రాద్రి రామాలయ కల్యాణమండప శిల్పం

చైనీస్ కవిత్వంలోని సామ్రాజ్యవిస్తరణకాంక్ష

రచన:
శ్రీ దండమూడి మహీధర్

కుతంత్రాలకు, కుయుక్తులకు పేరుగాంచిన చైనా మాంత్రికులు—మావో చావోలు— భారతదేశ సరిహద్దులపై పెద్ద యెత్తున దండ యాత్ర జరిపించి తమ విస్తరణ కాంక్షను వ్యక్తం చేసుకున్నారు. విస్పష్ట చెప్పింది వేదంగా భావించే చైనా రచయితలు సైతం తమ రచనలలో యిదే భావాన్ని వ్యక్తంచేస్తూ వచ్చారు. ఈ ధోర ణులు చైనీయుల కవిత్వంలో విస్తృతంగా కన్పి స్తాయి.

రేవిఏలే అనే న్యూజీల్యాండ్ సైనికుడు చైనాలో కొన్ని సంవత్సరాలు గడిపి చైనాకవులు ముఖ్యంగా యుద్ధాన్ని గురించి వ్రాసిన కొన్ని కవితలను ఇంగ్లీషులోనికి అనువదించాడు! ఈ కవితలు ''ది పీపుల్ స్పీక్ ఔట్'' అనే పేరున ఇంగ్లీషులో ప్రచురిత మయినాయి. ఇందులో చైనీస్‌కవులు తమ యుద్ధతంత్రాన్ని రాజ్యవిస్తరణకాంక్షను గానంచేస్తూ ఎన్నో గీతాలు వ్రాశారు! ఈ భావాలను ద్యోతకంచేసే గీతాలకు కొన్ని ఉదాహర ణలు:

వెంయాంగ్ అనే కవి వ్రాసిన ''రిటన్ టు ది మదర్ ల్యాండ్'' అనే గీతం:

''యాలో నదిమీదుగా ట్రక్కు నన్ను
తీసుకొనిపోతున్నది
అప్పుడుసహచరుని నుద్దేశించి నేనిలాఅన్నాను:
'మిత్రమా! దేశంలో కొత్త
ఫ్యాక్టరీలు ఏర్పడుతున్నాయి
పంచవర్ష ప్రణాళిక ప్రథమ పాదంలో ఉన్నాం
ప్రతిచోటా నవజీవనం తాండవమాడుతున్నది
నలుదిశలా ఫ్యాక్టరీల చిమ్నీలు కన్పిస్తున్నాయి'
'నీ వెక్కడికి వెడుతున్నా'వని తల్లి ప్రశ్నిస్తే
రణరంగానికి వెడుతున్నానని,
ఆమెనురక్షించడానికి వెడుతున్నానని చెప్తాను''

తమ దేశానికి సరిహద్దులే లేవని ఆయూ చాంగ్ అనే కవి ''వెల్‌కంటు 1953'' అనే గీతంలో అంటాడు:

''శత్రువు మనమీద దాడిజరిపాడు
మన సేనలు చెక్కు చెదరలేదు
మన భూమికి సరిహద్దులు లేవు
మంచు పరచుకుని తెల్లగావున్నదంతా మనదే
మనమంతా — పొందివున్నాం
వసంతాగమనం కోసం
మన హలాలు ఆ భూములను దున్నితీరుతాయి
అక్కడ వచ్చ పచ్చని పైరు పెరుగుతుంది
అప్పుడు మన కెంతో కన్నులపండువుగా
వుంటుంది మనమార్గాలు ఎంతవిశాలమైనవి
ఇవి మనలను నూతన నగరాలవైపు
తీసుకు పోతాయి.
పచ్చనచ్చని గ్రామాలవైపు తీసుకెడతాయి
అపార సౌందర్యాన్ని విరజిమ్మే
తావులను చూపుతాయి
శత్రువులను మనం జయించి తీరుతాం
శత్రువు మనముందు మోకరిల్లుతాడు!
ఈ లక్ష్యం సడలిపోదు!''

''వాంగ్‌యాంగ్'' వ్రాసిన 'బొగ్గుగని కార్మి కుడి గీతం' లో సైతం సామ్రాజ్యతత్వం ప్రస్ఫు టిత మౌతున్నది:

''సైనికులవద్ద తుపాకు లున్నాయి
మావద్ద యినుప గునపా లున్నాయి, పార లున్నాయి బొగ్గుగని కార్మికులమైన మేము
ఇనుప టోపీలు ధరించి గనులలో ప్రవేశిస్తాం
బొగ్గును త్రవ్వి బయటకు తీస్తాం

[మిగతా 9 వ పేజీలో]

ప్రతిభగల నటుడు వెంకటేశ్వరరావు

రచన:
శ్రీ ఆకుండి రామశర్మ

ఇటీవలకాలంలో ఆంధ్ర నాటక రంగం ఔత్సాహిక నాటక సమాజాలవల్ల, నటుల వలన అద్వితీయమైన అభ్యుదయాన్ని సాధించి విశేషంగా ప్రజాభిమానాన్ని చూరగొనగల్గిన దన డంలో అతిశయోక్తి లేదు. కాలక్రమంలో ప్రగతి చిహ్నంగా యువనటుల నట సమాజాల సంఖ్య పెరిగి ఉత్తమ కళాకారులు రంగ స్థలముపై తమ ప్రతిభా వైవిధ్యాలను, ప్రత్య త్తులను ప్రదర్శించి ప్రజల మన్ననలకు పాత్రులు కాగల్గుచున్నారు. అట్టి ఔత్సాహిక యువనటుల కోవలో అగ్రతాంబూల మందుకో గల ప్రజ్ఞావంతుడు శ్రీ వెంకటేశ్వరరావు. ఆంధ్రావనిలోనే గాక అఖిలభారత స్థాయిలో కూడా కీర్తికాంతను వలచి వలపించుకొన్న నటవతంసుడాయన.

పశ్చిమగోదావరి జిల్లాలోని చాగల్లులో 1924 వ సంవత్సరంలో జన్మించారు. విద్యా భ్యాసం ఏలూరు, తెనాలి, రాజమండ్రిలలో జరిగింది. నాటకరంగంలో వీరి చిరస్మరణీయ కృషికి నాంది ప్రస్తావన ఒక ఆంగ్ల నాటకంలో పాత్ర నిర్వహణతో ప్రారంభ మైంది. రాజమహేంద్రవరం ఆర్ట్సు కళాశాలలో డాక్టరు అన్నమీ, శ్రీ ఎమ్. ఎన్. ప్రకాశరావుగార్ల ఆధ్వర్యంలో జరిగిన ఒథెల్లో నాటకంలో బ్రబాంటియో పాత్ర ధరించారు. అది వారి నాటకరంగ జీవితంలో తొలి అనుభవ మైనా ఆరితేరిన నటునివలె అతి సమర్థ వంతంగా పోషించారు. తదనంతరం తెలుగు నాటకాలలో పాల్గొని అభినయించాలనే ఔత్సు క్యంతో శ్రీ పింగళి వెంకట్రామయ్యగారి 'కరి జీకం'లోను శ్రీ ముద్దుకృష్ణగారి 'టీకప్పులో తుఫాను'లోను ప్రముఖ పాత్రలను నిర్వహించి ప్రశంసాపాత్రులయ్యారు. పోటీ నాటకాలలో పాల్గొనాలనే ఆసక్తితో తెనాలి ఆంధ్ర నాటక కళాపరిషత్‌వారి ఆధ్వర్యాన జరిగిన నాటక పోటీలలో శ్రీ డి. వి. నరసరాజుగారి 'నాటకం'లో రామానుజం పాత్రను నిర్వహించారు. ఆదే 'నాటకం' విజయవాడలో సాంస్కృతిక సమా వేశాల సందర్భముగా జరిగిన నాటక పోటీలలో 'రఘుపతి' పాత్రను నిర్వహించి తొలిసారి ఉత్తమ నటుడుకాగల్గేరు. అదియే ఆయన విజయపరంపరలకు ప్రథమ సోపానం కాగల్గి నది. తరువాత డాక్టరు కొర్రపాటి గంగాధర రావుగారి 'నాబాబు'లోని 'శ్రీనివాసం' పాత్రకు నాటికి నేటికి జీవం పోసిన నటుల ఆంధ్రా వనిలో వారొక్కరే అనడంలో అత్యుక్తి లేదు. 'నాబాబు' నాటకను వారు ముమ్మారు నాటక పోటీలలో ప్రదర్శించారు. ప్రతి పర్యాయం ధరించిన శ్రీనివాసం పాత్రకు ఉత్తమ నటుడి యోగ్యత లభించినదంటే దానికి ప్రబల కారణం వారి ప్రతిభయే. బందరు ఆంధ్ర నాటక కళా పరిషత్‌లో, విజయనగరం రాఘవ నాటకోత్స వాలలో, బాపట్ల కళావనిలో శ్రీనివాసం పాత్ర ధారణ కుత్తమ నటుడు కాగల్గేరు. ఆంధ్రా వనిలో రాష్ట్ర స్థాయిలో నాటక పోటీలు ఆంధ్ర నాటక కళాపరిషత్ ఆధ్వర్యాన నిర్వి రామంగా గత రెండు దశాబ్దాలకు పైగా నిర్వహింపబడుతున్నాయి. ఒకసారి గుడివాడలో జరిగిన ఆంధ్ర నాటక కళాపరిషత్ పోటీలలో ప్రదర్శించబడిన కొడాలి గోపాలరావు 'దొంగ వీరుడు' నాటకంలో 'రామబ్రహ్మం' పాత్ర నిర్వహ ణకు ఉత్తమ నటుడు కాగల్గేరు. రాజమహేంద్ర వరం లలితకళా నికేతన్‌లో మరల ఆదేపాత్ర నిర్వహణకుత్తమ నటుడి ముద్ర లభించింది. తరువాత విజయనగరం రాఘవ నాటకోత్స వాలలో 'మాస్టర్జీ'లో మాస్టర్జీగా నటించి ఉత్తమ నటుడుగా ఎన్నికయ్యారు.

1958 సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ నుండి నలుగురు ప్రముఖ ఔత్సాహిక నటులు ఢిల్లీ ఏషియన్ థియేటరు సంస్థలో ప్రత్యేక రంగస్థల శిక్షణకై ప్రతినిధులుగా వెళ్ళారు. ఆ నల్గురిలో ఒకరిగా రెండు సంవత్సరాలపాటు యునెస్కో నాటక నిపుణుడు శ్రీ అలెగ్జాండర్ ఎల్మోర్‌వంటి ప్రముఖుల శుశ్రూష గావించి సుశిక్షితులయ్యారు. ఆ సంవత్సరంలోనే ఢిల్లీలో దక్షిణ భారత నటీనట సమాఖ్య స్థాపనగావించి అనేక నాటకాలు, నాటికలు దిగ్విజయంగా ప్రదర్శించి ఢిల్లీ ఆంధ్రులలో అపూర్వమైన సాంస్కృతిక చైతన్యం కల్పించారు. ఆసమయం లోనే 'గుడ్డిలోకం' 'నాబాబు' 'వెంకన్న కాపురం' 'ఆకాశరామన్న' 'దొంగ వీరుడు' మొదలగు నాటికలు, నాటకాలు అనేకం ఉత్సాహవంతముగా



ప్రదర్శించారు. అదే సమాజం నాటినుండి నేటివరకు నిర్విరామ కృషి సల్పుతున్నది. ప్రస్తుత మా సమాజానికి కేంద్ర ప్రభుత్వ సమాచార, ప్రసార శాఖామాత్యులు శ్రీ బెజవాడ గోపాల రెడ్డిగారు, శ్రీ అక్కినేని నాగేశ్వరరావుగారలు పోషకులుగా వున్నారు. భారత రాజధాని నగరం ఢిల్లీలో 1959 అఖిల భారతీయ భాషల నాటక పోటీలు జరిగాయి. వివిధ రాష్ట్రాలనుండి భారతీయ భాషలలో అనేక నాటక సమాజాల వారు పోటీలలో పాల్గొన్నారు. దక్షిణ భారత నటీనట సమాఖ్య (ఢిల్లీ) వారు కూడా పాల్గొని శ్రీ బెల్లంకొండ రామదాసుగారి 'ఆకాశ రామన్న'ను సమర్థవంతముగా ప్రదర్శించారు. ఆయేటి ఉత్తమ నటుడి బహుమతిని గడించుకొనె అఖండ గౌరవం శ్రీ వెంకటేశ్వరరావు వలన ఆంధ్రప్రదేశ్‌కు దక్కింది.

ఆయనకు దేశంలో నాటక కళా వికాసానికై నిర్విరామ కృషి సల్పుతున్న నాటక సమాజాలకు గల అనుబంధము అద్వితీయం. ఢిల్లీలోని ఆర్ట్సు థియేటరు, ఏషియన్ థియేటరు సంస్థ, దక్షిణ భారత నటీనట సమాఖ్య, ఆంధ్రా సంఘం కరోల్‌బాగ్, మొదలగు సంస్థలలో ప్రముఖ సభ్యులుగా పనిచేసి వానికి ఇతోధిక ప్రోత్సాహం కల్పించారు. రెండు దశాబ్దాల కిందట విజయవాడలో వీరు నెలకొల్పిన ర. స. న. సమాఖ్య (రసజ్ఞుల, సహృదయుల, నటీనటుల సమాఖ్య) ఆంధ్ర నాటక రంగంలో వీరవిహారము గావించిన ఏకైక నాటక సమా జము. ఆ సమాజములో సభ్యులుగా నుండిన నటులు కొందరు యుద్యోగాంతరమున మాత్ర సంస్థను వీడివెడలినా మద్రాసు, కాకినాడ, విశాఖపట్నం మొదలగు ప్రదేశాలలో ర. స. న. సమాఖ్య శాఖలనుబంధముగా అనితరోత్సా హంతో నెలకొల్పి నాటకీయ కృషిలో నిమగ్నులై యున్నారు. విజయవాడలో ఇదితర సంస్థలైన నవ్యకళామండలి, రైల్వే ఇన్‌స్టిట్యూట్, ఉది యనీ థియేటర్, ఆంధ్రా ఆర్ట్సు థియేటర్స్, ఆంధ్రా సిమెంటు కంపెనీ కల్చరల్ అసోసి యేషన్ మున్నగు నాటక సమాజాలవారితో కలసి మెలసి పనిచేశారు. ఇదికాక బాపట్లలోని 'కళావని'లోను, జంషెడ్పూరులోని ప్రవా సాంధ్రుల ఆంధ్ర నాటక సాహిత్య సంఘము తోను, మద్రాసులోని యువ నాట్యమండలి, నవయువ కళామండలి, కళాభారతిలోను, అనకా పల్లిలోని గారి లలిత కళాసమితితోను అత్యంత సన్నిహితుడుగా మెలగి ఆ సమాజాల నిరంతర నిస్వార్థ కృషిలో భాగధేయం పంచుకొనిన నట శేఖరుడాయన. ప్రస్తుతం ఆంధ్ర నాటక కళాపరిషత్‌లో సలహా సభ్యులుగా పనిచేస్తూ యున్నారు.

15 సంవత్సరాలపాటు రైల్వే ఉద్యోగిగా ఉంటూనే ఇటు నటనలో, అటు దర్శకత్వంలో, ఆస్థైన నాటక సమాజాల ఆజమాయిషీలో కడు సమర్థవంతముగా నాటకోద్యమములో వీరు సల్పిన కృషి యెనలేనిది. ఔత్సాహిక నాటక ప్రదర్శనలో, నటనా ధోరణిలో, అపూర్వ మైన సంప్రదాయాన్ని తీసుకువచ్చిన వారి నటనా వైదుష్యం నటులకేకాక నట సమాజాలకును, యువతరం వారికి నటనలో ఒరవడిని తీర్చి దిద్దగలవాడనడంలో అత్యుక్తి లేదు. రంగస్థల నటుడికి అనువార్యాలంకారమైన చక్కని వాచకం (డైలాగ్ డెలివరీ) వెంకటేశ్వరరావుగారికి వెన్నతో పెట్టిన విద్య. స్ఫాతోనిలయమైన సంభాషణా చాతురి, హావభావ ప్రకటన, అంగికాభినయము — ఆయన నటనలో ప్రత్యే కంగా ప్రస్ఫుటమై విశేషంగా మనలను ఆకర్షిస్తాయి. ఢిల్లీలో ప్రత్యేక నాటక శిక్షణ పొందిన వెంటనే ఆ యోగ్యతకు సము చితమైన పదవి లభించింది. దక్షిణాది విశ్వ విద్యాలయాలలో ప్రప్రథమంగా ఆంధ్ర విశ్వ విద్యాలయంలో అట్టి మహత్తర అవకాశం కల్పించబడింది. ఔత్సాహిక నటులలో నలు పార్శ్వ రాష్ట్ర స్థాయిలోనేకాక అఖిలభారత ప్రమాణములో కూడా ఉత్తమ నటుడుగా ఎన్నికై, నాటక కళలో రెండు సంవత్సరములు ప్రత్యేక శిక్షణ పట్టమును చేపట్టిన శ్రీ వెంకటేశ్వరరావు ఆంధ్ర విశ్వవిద్యాలయంలో రంగస్థల దర్శకుడి పదవికి నియుక్తులయ్యారు.

1960 సంవత్సరంలో ఢిల్లీలో అఖిల భారత నాటక ప్రదర్శనలో నాటి ఉపరాష్ట్ర పతి డాక్టరు సర్వేపల్లి రాధాకృష్ణన్ ముందు ప్రదర్శింపబడి, విశేషంగా ప్రశంసింపబడిన 'రాగరాగిణి' (రచయిత: శ్రీ కొప్పరపు సుబ్బారావు) నాటక రచనకు [illegible] శ్రీ వెంకటేశ్వరరావుగారి రచ [illegible]

[మిగతా 8 వ పేజీలో]



'నృత్యం, గీత వినోదాలు' — కళ్యాణ మంటపం మెట్లపైని మరొకశిల్పం

పాపికొండలు

(గత ఆదివారం సంచిక తరువాయి)

26

రావయ్యా, రావయ్యా, చెలికాడ
రేవెల్లు దొర జోడ
వేవెల్లు వెలికిమీద
నీ తోవ సుఖమొంది నిండించె శిరిరమ్ము
తెలిప్పించు దూదిమంచుల విశాసిరమ్ము
నీలేత చిరుగంట ప్రేమొతలై పరతెంచె
వెలుగు రేకలపై నిత్తులుగు మూకల రోదలు
నినిడి సాగెనో ఏమొ నీలేడి గమియేచి
వసిడి దూళాల పెల్లు బయలుకెళ్ళెను ప్రాకె
రావయ్యా, రావయ్యా, చెలికాడ
పంచు తుంపురులందు మరితాను మెరిసింది
లేనంతి కొమలాలు సింగారమెరిసించె
పిలిపిలకు పిల్లలో మిరపకిన్నెయుకేల
నీకోసమై పంత విన్నావి ఎత్తినది
రావయ్యా, రావయ్యా, చెలికాడ
ఎన్నాళ్ల కెన్నాళ్ల కేరింతె ఈ ప్రొద్దు
మోద్గానివి మానంగి మనసైన వచ్చితిని.
రావయ్యా, రావయ్యా, చెలికాడ
రేవెల్లు దొర జోడ
వేవెల్లు వెలికిమీద.

అతడు తనలో పాడుకొంటూ అలాగే నిలబడ్డాడు.

"బాబుగారు, బాబుగారు! సామాన్లు స్టేషను బయటికి చేరవేయమంటారా?" పోర్టరు చేతులు కట్టుకొని అడిగాడు.

ఆ ప్రశ్నతో అతడు బాహ్యప్రపంచంలో పడ్డాడు.

"ఇవ్వాలి మారుతున్నాము సార్. పూర్ణోక్కి పోవాలన్నారు కదూ?"

"ఆ!"

సామాన్లన్నీ లెక్కపెట్టి పట్టుకొని బయటికి వచ్చి సర్రవు బండిలో పెట్టిన పోర్టరుకు అతడు అనుకున్నదానికి నోటు ఇచ్చాడు.

"బాబూ, పెద్దనోటే చిల్లర ఎక్కడ తెచ్చేది!"

"అన్నీపెట్టకో చిల్లర ఎవరిమ్మన్నారు?"

పోర్టరు ఆలోచ్చిగా ఎందో నిలబడిపోయి చివరికన్నాడు: "మద్రాసేకి పోవటా. కాదంటే పెద్దమారాజులు అచ్చిరూపాయి పారేస్తారు. అదే చాలు బాబుగారూ!"

"వచ్చిందేదో ఇచ్చాను. తీసుకో. ఇంటివద్ద పిల్లాపెద్దా ఉంటారు ఏదైనా కొనుక్కువెళ్లు."

"పెద్దండి బాబుగారూ! మా అవిడ పూరుకోదు."

"అదేమిటోయ్! నేను పందేళ్లు నిండగానే శీబుకెళ్లి మనిషి ప్రధా లని చెప్పడికి అర్జీ పెట్టేట్టున్నావు?"

"ఆసేకు మితమెక్కువుంది బాబూ!"

"ఏమ్ ఒండి అబ్బాయి! రామస్వామీపేట, ప్రకాశంరోడ్డు పోనియ్," అతడు బండెక్కి కూర్చున్నాడు.

ఇరుకు రోడ్లలో మురికి కాలవలతో ఎర్ర దుమ్ములోడు భవనాలతో చాలుగా ఉన్నా పట్టణం ముదుసలి తల్లివలె అతనికి ముచ్చట గొలిపింది. బండిఅనతికాలంలోనే ప్రకాశంరోడ్డు ప్రవేశించి పోతున్నది. అతడొక పాతగ ఇంటి దగ్గరకు రాగానే బండి ఆపించి సామాన్లు తీసుకునెళ్లి లోపలి పంచలో ఒక ప్రక్కన పెట్టమన్నాడు.

"పెట్టానండి. పంచలో ఎవరూ లేరు."

అతడు బాడుగ ఇచ్చి బండి మనిషిని పంపివేసి లోపలికి వెళ్లాడు.

"ఓరండి మీరు? అయ్యగారిప్పుడే బయటికెళ్లారు." అంటూ బాలయ్య బయటికివచ్చాడు. వచ్చినవాణ్ణి వచ్చినట్లు అమాంతం కౌగిలించుకొని, ఎత్తి, గిరగిర అల్లాడిల్లి తిప్పాడు.

"అమ్మగోరు, అమ్మగోరు! ఎత్తుండ!" బాలయ్య పెద్దకేక పెట్టాడు.

శారద గబగబావచ్చి వాకిట్లో నిలబడిపోయింది.

"గుర్తుపట్టలేదన్నమాట!" అతడు బాలయ్యను దించి నవ్వుతూ దగ్గరకు వచ్చాడు.

"ఏ పూరవ్వారు?" అతన్ని పోల్చుకొనిశారద నవ్వింది.

"ఇంక చిలిపితనం పోలేదు!" అతడు ఆమె శిరస్సు ముద్దిడుకొన్నాడు.

తేరుకొన్న బాలయ్య ఆచనవు చూచి రిత్తవోయి వెర్రిగా చూస్తూ

"ఎవరమ్మగోరూ ఈయన?" అని అడిగాడు.

"ఆదేగా నేనూ అడుగుతున్నది" ఆమె పకాలు మన్నది.

"అంత మారిపోయానా బాలయ్యా? జ్ఞాపకం తెచ్చుకో" అతడు మెల్లగా బాలయ్య వీపున గుద్దాడు.

"గుర్తొచ్చింది, గుర్తొచ్చింది. కొట్టకు మోహన్ బాబు!" బాలయ్య వీపు సవరించుకొన్నాడు.

"నాన్నగా రేరి?" మోహన్ ప్రశ్నించాడు.

"నీ గడియారంలో ఇంకా ఏడైనా కాలేదా? కాకపోతే దిద్దుకోవాలి. ఇది మాదేశం!" శారద వివరించింది.

"ఏడున్నర అయిందే! నాన్నగారు హోస్టలుకు వెళ్లారన్నమాట. ఇంతకు చేతులు కడుక్కొన్నాము, మరొక చోటికి వెళ్లమంటావు!" మోహన్ నవ్వాడు.

"చూస్తూ చూస్తూ ఇవ్వాల ఎలా అంటాను? రేపుగూడా ఇలాగే చెస్తే అమర్యాద తప్పదనుకో. స్నానం చేస్తావా?" శారద మొదటిసారిగా నఖశిఖ పర్యంతం చూస్తూ నిలబడ్డది.

"ఇప్పుడేమి శ్రమపడతా రమ్మగోరు! నేను పట్టుకొత్తా గా!" శారద ఉబ్బు తీసుకెళ్ళమని పిలిచినా వినిపించుకొనకబాలయ్య వెళ్లిపోయాడు

"స్నానం ఎక్కడ చేశా? వెయిటింగ్ రూములోనా? అయ్యగారి వాలకం కనిపిస్తూనే ఉన్నది. సూటు, బూటు తీసేసి దోవతి, లాల్చీ, చెప్పులు తొడిగారన్నమాట!"

"బాగుండలేదా?"

"ఎందుకు బాగుండలేదు? అచ్చగ గంగిరెద్దు గంతలాగా ఉంటే! దయచేయండి లోపలికి. కాళా బజంత్రీల పిలిపించేదాక ప్రవేశించేటట్టు లేవే."

"అన్ని వాద్యాలు ఇదివరకే పలికె. ఇంకా అవి జేనికిలే?" మోహన్ హాలులోకి వెళ్లి కుర్చీలో కూర్చున్నాడు.

కాళ్ళ చేతులు, కాఫీలు అతని ముందు బల్లమీద పెట్టింది. ఇంతలో ధనంజయుడు పరిగెత్తుకొంటూ వచ్చాడు.

"అక్కాయ్ అక్కాయ్! జరూర్ జరూర్! కైంపవుతున్నది.పెళ్ళాలి" హాలు గుమ్మంలో నిలబడి పిలిచాడు. మోహన్ హాలులో కూర్చున్న సంగతి గమనించలేదు.

"సర్రాన్నాకాస్త కట్టేసెయ్. ఏమిటి తొందర?" శారద ప్రశ్నించింది.

"ఇవాళే ఇంటికి వెళ్తున్నాను, చెప్పి పోదామని వచ్చాను, అక్కాయ్."

"అదేం! నీకోసం పార్టీ అరేంజ్ చేస్తుంటేను హాజరుకాకుండా పోతానంటే ఎలా? ఈ పెద్ద మనిషినిమీద పిలిచాను."

"వేళాకోళం మొదలు పెట్టావులే నాకు తెలుసుగా!"

"కాదు, తొందరపడకు. వేళాకోళమైతే ఈ పెద్దమనిషి ఇక్కడ ఎందుకున్నాడంట?"

హాలులోకి తొంగి చూడగానే మోహన్ కనిపించాడు.

శ్రీ జి. వి. కృష్ణరావు

ధనంజయుడు పిల్లి అయ్యాడు. అందని ఇంటుకోసం ఎగిరినట్లు ఎగిరి బుస్సి బుక్కేసింది ముఖకవళికయంత్రో ఎవరని శారదను ప్రశ్నించాడు. వచ్చి చూచి చెప్పుకొమ్మని ఆమె సైగ చేసింది.

"ఎవరది శారదా?" మోహన్ ప్రశ్నించాడు.

ధనంజయుడు లోపలికి వచ్చి "గుడ్‌మార్నింగ్ సార్!" అని ఎదురుగా నిలబడ్డాడు.

"గుడ్‌మార్నింగ్. మిస్టర్ వాటీజ్ యువర్ నేమ్? ఎవరీ అడపిల్ల?" మోహన్ పకాలు మన్నాడు.

"డామ్ ఇన్సల్టు! మా నాన్నగారు నన్నీనా మా అమ్మ ఇప్పుడే కేసు పెడుతుంది."

"కేసు సంగతి తరువాత చూచుకుందాము గాని నీ మట్టుకు నీవు చెప్పు: అడపిల్లవా, మగపిల్లవాడివా?"

"ఏమండోయ్ మీ ఎత్తులు ఇక్కడ సాగవు కోర్టులో నా వాఙ్మూలం దాఖలు చేదామనా?"

"ఇక్కడే టేపురికార్డింగ్ మిషన్ తెరుతే నిజం చెప్పు." మోహన్ అతన్ని అమాంతం రెక్కలు పట్టుకొని, ఎత్తి తన ప్రక్కన ఉన్న కుర్చీలో కూర్చోబెట్టాడు.

"ఇదివరకు అప్పుడప్పుడు చెప్పుతూడు తుండేవి. ఇక రెక్కలు కూడ పడతాయి కామాలు, భగవంతుడా!"

"ఇడి పోయిన చెప్పులు మళ్ళా ఎలా వచ్చాయిరా?" శారద నవ్వింది.

"వృద్ధిక్షయాలనేవి చేతన పదార్థ లక్షణం ఈ మాత్రం తెలియనిదాన్ని యం. ఎ, లో ఎలా చేర్చు కున్నారో! నేనైతే అన్ ది బెంచ్ నాదమ్ అన్ ద్-బెన్చ్, అని నిందుకూసులో సిలబెట్టేవాణ్ణి"

బాలయ్య పొట్లాలు తెచ్చి బల్లమీద పెడుతూ "ఈయన ఎప్పుడో దిగాడే!" అని నవ్వాడు.

"నువ్వు ఇడ్లీ, దోసెలు పట్టు కొస్తావని తెలుసుగా. అందుకే వచ్చాను."

"ఇతరులు తింటూఉంటే చూచి ఆనందించడం మావాడికి సరదా" శారద నవ్వింది.

"ముందుగానే గిట్టు బాటుకాకుండా చేశావు గాని, నేను వస్తా. వెళ్ళివస్తానండిసార్."

"ఎందుకు వచ్చినట్టు? ఎందుకు పోతున్నట్టు?" శారద విసుగు కొన్నది.

"ఆఁ, జ్ఞాపకం వచ్చింది. ఒకటి: శలవు లిచ్చారుగా. ఇంటికి పోతున్నానని చెప్పటానికి వచ్చాను. ఇక రెండోది:మాష్టారు పేపర్లు కట్ట పట్టుకు రమ్మన్నారు. తొందరగా ఇవ్వు, పోవాలి."

"చీటీ తెచ్చావా?"

"చీటీయా?"ధనంజయుడు తెల్లబోయాడు.

"నిన్ను నమ్మింది ఎవరురా? ఆ యాన్సర్ పత్రాలు పారేస్తే ఎవరిది జవాబుదారీ?"

"నా వీపుది. ఇంకా నమ్మకం లేదా?"

"నమ్మను గాని, పోయి ఎవరో మీకోసం వచ్చారని మాష్టారికి చెప్పు."

"ఇన్నాళ్ళు ఏమో అను కొన్నాను. ఇంతలోనే ఉన్నది నమ్మకం. ఇదిగో చీటీ. ఆ పేపర్లు ఇటివ్వు, పోతా" ధనంజయుడు జేబులోనుంచి చీటీ తీశాడు.

"ఆరే ధనంజయుడూ, నీకేమి చెప్పారురా?" శారద తేరి చూస్తూ అడిగింది.

"ధనంజయుడు ఎన్నడైనా చేస్తానన్న పని చేయ కుండా తిరిగి వచ్చాడా? తిరిగి వచ్చినట్టు ఎక్కడైనా చదివావా?"

"తిన్న తరువాత ఆ పనిచేదువుగాని ఇలారా".

పొట్లాలు విప్పి టిఫిన్ తీసుకుంటూ మోహన్ ధనంజయుణ్ణి పిలిచాడు.

నాలుగు కప్పులలోను శారద కాఫీ పోస్తున్నది.

"నో, వెరిమెనీథాంక్స్. హోస్టల్లో మెక్కి వచ్చాను."ధనంజయుడు బయలుదేరబోయాడు.

"ఏమో అను కొన్నాను. నీకు తినే శక్తి కూడా లేదే! రేపు దేనికి పనికివస్తావు?"

"రేపటి సంగతి దేవుడెరుగు. ఇవాళే పనికి రాని కుర్రు గుమ్మడికాయని పారవేసినట్లు పార వేస్తున్నది. మనలో మాట. మిస్ శారదవంటి అమ్మాయి పుట్ట బోదు, పెరగ బోదు. ఇంత సేపటినుంచి మాటాడుతున్నాము కదా, తమ్ము పరిచయం చేసిందేమో చూడండి! వట్టి చుప్పనాతి చూరంగి!"

"ఆ సంగతి పూర్తిగా తెలుసు" మోహన్ గంభీరంగా అన్నాడు. "ఎలా తెలుసునంటారు? మీరు కొత్తవారు కారూ?" ధనంజయుడు విస్తుపోయి అడిగాడు.

"పదిహేనేళ్ళు కలిసిమెలసి ఉన్నాము"

"పదిహేనేళ్ళా! మా అక్కాయకుమల్లేనే మీకు పరాచికాలిష్ట మట్టుంది" నమ్మలేక ధనంజయుడు అన్నాడు.

"అవునురా, ధనూ. సన్యాసీకని ఆయన మోహనరికి బట్ట తలకూ ముడి పెడుతున్నాడులే. కాఫీ అయినా తీసుకో. పాపం.శ్రమ పడివచ్చిన వాణ్ణే ఊరక పంపటం బాగుండదు." శారదకప్పు అందించింది

"ఇంతకూ నేను కాఫీ కోసం వచ్చినట్టుందే!" ధనంజయుడు వెన్నుపొంగారు

పదంటున్న కొంది బాలయ్యకు కూడా శారద కాఫీ ఇచ్చింది. ముగ్గురు కప్పులు తీసుకున్నారు. ధనంజయుడు గబగబా బయటికి వెళ్ళాడు.

"ఒరే ఒరే, ధనూ!" కప్పు కేసులు మీద పెట్టి శారద బయటికి వెళ్ళి ధనంజయుణ్ణి పట్టుకొంది.

"కాఫీ తీసుకోంటావా, లేదా?"

"తప్పకుండా. టు యువర్ హెల్త్ మిస్టర్ మోహన్" ధనంజయుని ముఖంలో హాసరేఖ మెరిసింది.

విస్తుపోయి శారద-బాలయ్య వంక చూచింది.

"ఏమను కొన్నారు? సినిమాదేనిస్తే అమ్మగోరూ!" బాలయ్య నవ్వాడు. ధనంజయుడు నాలుక చాచి శారదను వెక్కిరించాడు.

"బయట పదు సామానులున్నవేమోచూడు బాలయ్యా" మోహన్‌రావు హెచ్చరించాడు.

"మామాయన గుంటే! సూట్‌కేసుమీద అడ్రస్ చూచి వచ్చావా?"

"అక్కా తమ్ముళ్ళ మధ్య జోక్యం కలిగించుకోవటం బాగుండలేదు సార్" ధనంజయుడు మొగం గంటు పెట్టు కొన్నాడు.

"ముందొచ్చిన చెవుల కంటె వెనుక వచ్చిన కొమ్ములు వాడి అంటారు. ఇందుకే కాబోలు!" అతడు నవ్వాడు.

"ఓ ఐసీ! కాస్త ముఖం ఇలా తిప్పండి. థ్యాంక్యు సర్, థాంక్యూ"

"బొమ్మ గీయ దలచుకొన్నావా ఏమిటి?" శారద నవ్వింది.

"ఒక చెవి పట్టుకొంటేనే అబలు లాడుతున్నావే, రేపటినుంచి అన్నా చెల్లెళ్ళు చెరొక చెవి పట్టుకొని సాగ దీస్తారు. తప్పదు. ఇంకెక్కడి బ్రతుకురా భగవంతుడా! నమస్కారమండీ నమస్కారం!" ధనంజయుడు బయటికి పరుగెత్తాడు.

"అరే ధనంజయుడు!" శారద గబగబావరండాలోకి వెళ్ళింది.

"ఎందుకు చంపుతావుగాని అక్కడే వుండు తల్లీ. అక్కడే వుండు" అతడు బజారులోకిదూకి కేక వేశాడు.

"పట్టి గడుగ్గాయి!" శారద హాలులోకి తిరిగి వచ్చి ప్లాస్కు, కప్పులు, ఆకులు పట్టుకొని దొడ్లోకి వెళ్ళింది....

"గట్టివాడే సుమా!" మోహన్ అన్నాడు.

"ఇప్పుడేముంది! అప్పట్లో చూడాలి. అప్పాయిగోరి తడాఖా!"

"ఇంతకు విశేషాలు ఏమిటి బాలయ్యా?"

"ఏమి ఉందాయి? మీరెళ్ళినప్పుడు ఎలా గుండాలయో ఇప్పుడూ అలాగేనండి. నాకపోతే ఏళ్ళు గడచిపోయాయి. నేను ముసలోణ్ణవు తుందాను. మీరు పెద్దోళ్ళయ్యారు"

"అప్పుడే ముసలి తనం వచ్చిందంటావా!"

"రాకపోతే మరేంటిబాబుగోరు? ఇంతలావు మనిషిని గిరిగిరా తిప్పేశారు. పసుపు వయసులో ఉంటే ఈపని కదిలిచ్చేవోణ్ణా? నవ్వుతారేంటి బాబుగోరు? నేను ఒయస్సులో ఉండప్పుడు వచ్చిపేడ తంతే పదారోళ్ళులయ్యేవి"

"ఇంతకూ గొప్ప గొప్ప పనులే చేశావన్నమాట" మోహన్ నవ్వుతూ బాలయ్య వీపుమీద ఒకటి చరచాడు.

"అబ్బబ్బ! బాబుగోరు ఇదివరకు ఎన్ని కొట్టినా ఇబ్బంది ఉండేది కాదు. ఇప్పుడేంటో ఇనపకడ్డీ పుచ్చుకొని కొట్టినట్టుండాది. ఇలాగే ఇంక రెండు మూడుసార్లు చెయ్యి ఆడిస్తారో ఎముకలన్నీ లుక లుకలే!"

"ఎవరో వస్తున్నట్లుంది. నాన్నగారేమో చూడు"

"అయ్యగోరు అయితే అంత తొందరుండదే. పోయి చూత్తాగా", లేచి కిటికీలోనుండా చూచి "అయ్యగోరే!" అంటూ బయటి వరండాలోకి వెళ్ళాడు.

మోహన్ కుర్చీలోనుంచి లేచి ప్రక్కన నిలబడ్డాడు.

"అమ్మా శారదా!" మాధవరావు నేరుగ హాలులోకివచ్చి కుర్చీలో కూర్చున్నాడు.

"వస్తున్నా నాన్నగారు" శారద లోపలినుంచి పలికింది.

"నమస్కారం నాన్నగారు"

"ఆయుష్మాన్‌భవ. ఏమయ్యా బాలయ్యా!"

"అయ్యగోరు". బాలయ్య లోపలికి వచ్చాడు.

"మావాడు పెద్దవాడయ్యాడు. చూసావా?"

మాధవరావు తనకుర్చీ ప్రక్కన క్రిందకూర్చున్నాడు.మోహన్ తల నిమురుతూ నవ్వాడు.

"ఏళ్ళు పెత్తున్నయ్ గదండి" బాలయ్య అందుకొన్నాడు.

నాన్నగారు అప్పుడే ప్రారంభిస్తున్నారే శారద నవ్వుతూ వచ్చి కుర్చీ రెండవప్రక్కన క్రింద కూర్చున్నది.

"అదికాదమ్మా! వస్తున్నానని ఒకముక్క ముందుగా వ్రాస్తే ఏమిపోయింది?"

"వ్రాస్తే ఈ ముక్కెక్కినా అనుండేవాళ్ళు కాదు" శారద అందుకొన్నది.

"మీ స్కూలుగోగవల్లో మీరుంటారు. పైగా శారదవచ్చి నన్ను బొంబాయిలో కలుసుకోవాలని పట్టుపట్టింది. అమెను ఒక్కతెనే పంపటానికి ఇష్టపడి ఉండేవాళ్ళుకారు. ఈ ఇబ్బందులన్నీ వస్తాయని మానేశాను".

తండ్రి కాళ్ళనుంచి చెప్పులు తీసి మోహన్ శారదకు అందించాడు. అమె వాటిని తీసుకువెళ్ళి వరండాలో పెట్టివచ్చింది. మాధవరావు తన పొరపాటు గ్రహించి నాలుక కరచుకొన్నాడు.

"రాత్రి రెండుగంటల బండికి వచ్చి స్టేషనులో కూర్చున్నావా ?"

"అంతేనాన్నగారు. ముందుగా రాయనందుకు అలాగే జరగాలి".

"అదేమమ్మా, ఇంటికివస్తే తలుపుతీయమా"

"నేనుమాత్రం తీయను. పైపెచ్చు అదిరిపోయే గురకపెడతాను."

"సావానాన్నెక్కడ ?"

శారద సిగ్గుపడింది.

"వరండాలో ఉందాయి. ఇప్పుడే ఇంట్లో పెడతానండి" బాలయ్య వరండాలోకి వెళ్ళాడు.

"పోస్ట్."

"ప్రెసిడెన్సీ పోస్టేమిటి ?". మాధవరావు విస్మయపడ్డాడు.

శారద మూడు టెలిగ్రాములు పట్టుకొని వచ్చి మోహన్‌కు అందిచ్చింది.

"అప్పుడే కేబుల్సా!" మాధవరావు చకితుడయ్యాడు.

"ఎక్కడనుంచి అన్నాయ్ ?" శారద కుతూహలంతో అడిగింది.

"ఇది మా బాస్ డాక్టర్ హ్యూస్‌నుంచి. ఇది నా ప్రైవేట్ సెక్రటరి మేరీనుంచి. ఇది ఆల్బెర్ట్ ఫారెల్‌నుంచి."

(మిగతా 8 వ పేజీలో)

చిత్తాన్ని సమాధియోగ్యం చేసే ప్రాణాయామం

యమ నియమములను అనుష్ఠించడంవల్ల, జీవితానికి, చిత్తానికి ఉత్తమ సంస్కారం లభించగలదని, ఆసనాభ్యాసంవల్ల శరీరం అదుపులో ఉండడమేకాక, [illegible] వ్యాధులు తగ్గి శీతోష్ణాది [illegible] కలుగుతుందని [illegible] కొన్నాము. ఈ [illegible] గూర్చి సం[illegible]ంగా [illegible] చేసు కొందాము. [illegible]

ఆసనము సిద్ధించిన ప్రాణాయామాభ్యాసానికి [illegible] వాడగుచున్నాడు. సిద్ధ, భద్ర, పీఠ, [illegible]ద్మాసనాలలో ఏదో ఒకటి వేసికొని జాము సేపు ఉండగలిగిన పిమ్మటనే ప్రాణాయామానికి పూనుకోవలసి యున్నది లేకపోతే కొన్ని అనర్థాలకు గురి కావలసి వస్తుంది. అందుకనే యోగసూత్రకారుడు —

"అస్మిన్ సతి శ్వాసప్రశ్వాసయో ర్గతి
విచ్ఛేదః ప్రాణాయామః"

అన్నాడు. అంటే, ఆసనము సిద్ధించిన పిమ్మట, శ్వాసప్రశ్వాసల యొక్క స్వాభావికగమనమును శాస్త్రీయ మార్గమున నిరోధించడమే ప్రాణాయామమన్ననమాట. ప్రాణవాయువును చక్కగా యిమిడించుట — అనగా స్వాధీనపరచుకొనుటయే ప్రాణాయామమని సారాంశం. పూర్వోక్తములైన అహింసా, సత్యాస్తేయ, బ్రహ్మచర్యాపరిగ్రహ రూపమైన యమములను, శౌచ, సంతోష, తప, స్వాధ్యాయేశ్వర ప్రణిధాన రూపనియమములను హింసా —అసత్యాద్యవగుణములు రూపరిపోయి, సత్య ప్రేమాది కల్యాణగుణములు వృద్ధి చెందుచున్నవి. ఆ సద్గుణాలవల్ల సాధకుడు ఉత్తమగుణ విశిష్టుడూ, దైవీసంపద్విలసితుడూ అగుచున్నాడు. ఆసనంవల్ల శరీరం స్వాధీనమౌను, ద్వంద్వజయం చేకూరుతున్నది ఈవిధముగా వాఙ్మనశ్శరీరములు స్వాధీనములైన పిమ్మట ప్రాణమును, ప్రాణశక్తిని స్వాధీనపరచుకొనజాలు నుపాయమే ప్రాణాయామమగుచున్నది. శరీరమునకంటెను, ఇంద్రియముల కంటెను, ఆ స్థూల శరీరేంద్రియములను కర్మసమర్థముల నొనర్చు ప్రాణము, ప్రాణశక్తియుతోడని అట్టి ప్రాణమును తగిన మార్గమున వశపరచేసి కొన్నచో, శరీరేంద్రియ ప్రాణముల కవ్వలిదైన మనస్సు స్వాధీనము కాగలదు. మనస్సు స్వాధీనమగుటచేత ధారణా, ధ్యాన, సమాధులు సులభములగుచున్నవి. కావున ప్రాణాయామ మనునది మనస్సును సమాధియోగ్యము చేయుటకు పరమ సాధనముగా యోగులు అభ్యసిస్తున్నారు. ఇంతేకాక, ప్రాణాయామంవలన ప్రకాశావరణము కూడ క్షీణిస్తుందని యోగసూత్రం చెప్పుతున్నది

"తతః క్షీయతే ప్రకాశావరణమ్"

సత్వగుణ స్వరూపమైన వివేక జ్ఞానం సర్వమానవులకూ ఉంటుంది. ప్రకాశాత్మకమైన ఆ వివేకశక్తిని అదృష్ట రూపమైన కర్మ (అజ్ఞానం) ఆవరించి వుంటుంది. ఈ కర్మావరణమువల్లనే జీవులు ఆత్మప్రకాశమును, లేక ఆత్మయాథార్థ్యమును గుర్తింపలేక, చికాకుపడి శోకమోహాలకు గురి అవుతున్నారు. ఈ అంశమునే భగద్గీత —

"అజ్ఞానే నావృతం జ్ఞానం
తేన ముహ్యన్తి జన్తవః"

ప్రకాశ స్వరూపమయిన జ్ఞానము అజ్ఞానము చేత ఆవరింపబడినందువల్ల ప్రాణులు మోహమును పొందుతున్నారని చెపుతున్నది.

ఆ భగవద్గీతయే అనంతర శ్లోకంలో—

"జ్ఞానేన తు తదజ్ఞానం
యేషాం నాశితమాత్మనః
తేషా మాదిత్యవజ్జ్ఞానం
ప్రకాశయతి తత్పరమ్"

జ్ఞానప్రదీప్తిచేత ఎవ్వరి అజ్ఞానం నశింపజేయబడుతున్నదో — అనగా చిత్తమాలిన్యం క్షాళితమవుతున్నదో, అటివారి జ్ఞానశక్తి సూర్యుడు వస్తువులను ప్రకాశింపజేసినట్లు, పరమార్థతత్వాన్ని ప్రకాశింపజేస్తుందని నుడువుతున్నది. కాబట్టి ప్రకాశావరణమును క్షీణింపజేయుటకు ప్రాణాయామము ప్రముఖసాధనమని యోగశాస్త్రకారుని యుద్దేశ్యము. ఇంతటి మహాఫలముగల ప్రాణాయామము యొక్క స్వరూపమును పరికించి చూతము.

శరీరంలో సంచరించే వాయువును, అది తిరుగాడే తావులనుబట్టి అయిదురీతులుగా విభజించియున్నారు. హృదయము (గుండె)లోని గాలిని ప్రాణమన్నారు. గుదమునందలి దానిని అపానమన్నారు. నాభి స్థానమందలిది సమాన వాయువు. కంఠమునందుండు నట్టిది ఉదాన వాయువు,సర్వ శరీర వ్యాప్తిగలది వ్యానవాయువు. వీటినే పంచప్రాణములని మనం పేర్కొంటున్నాము. ఈ అయిందింటిలోను గుండెలోనుండి నోటిద్వారాను, ముక్కుద్వారాను బాహ్యాభ్యంతర సంచారం చేసేదే ప్రాణవాయువన్నమాట. ఈ ప్రాణవాయువునుబట్టియే ప్రాణుల జీవనమరణములు తెలియబడుతున్నవి. ఈ ప్రాణవాయువుయొక్క గతిని శాస్త్రీయ మార్గాన్ని నియమించడమే ప్రాణాయామమని పేరు. ఈ ప్రాణాయామం సాధారణముగా పూరకము, కుంభకము, రేచకము అని మూడు విధములుగా ఉంటుంది. ఈ రేచక[illegible]ంభక రూప త్రివిధ ప్రాణాయా[illegible]నానికి పూర[illegible] దగ్గది ఈ [illegible]ందాము. [illegible]ములున్నవని [illegible]. వీటిలో [illegible] ముఖ్యమైనవి మూడు నాడులు [illegible] వాటినే ఇడ, పింగళ [illegible] అని అంటున్నారు. కుడినాసికా[illegible] పింగళానాడి. దీనికి సూర్యుడు అధిదైవతం కాబట్టి సూర్యనాడి అనికూడ దీనిని అంటారు. ఎడమనాసిక ఇడానాడి. దీనికి చంద్రుడు అధిదైవతం కాబట్టి దీన్ని చంద్రనాడి అనిన్నీ అంటారు. ఈ ఇడా పింగళలకుమధ్యగానుండేదే సుషుమ్నానాడి. ఇది బ్రహ్మదైవత మయినందువల్లదీన్ని బ్రహ్మనాడి అంటున్నారు. ఈ మూడునాడులు యోగులకు ఎన్నో సాధనలకు ఉపయోగిస్తవి.అందులోసుషుమ్నానాళంయొక్క ప్రాముఖ్యం చాలా గొప్పది. ప్రాణవాయువును సుషుమ్నా మార్గానపడిపించడానికే యోగీశ్వరులు ఎన్నో సాధనలు చేస్తూ వుంటారు. ఆ నాళం బ్రహ్మరంధ్రవ్యాపి అయినందువల్ల సహస్రారపద్మల ప్రయాణానికి అది అత్యంతమూ ఉపకరిస్తున్నది. ఈ సుషుమ్నానాళ రహస్యములూ, సాధన విశేషాలూ, కేవలమూ గురుముఖాన తెలియదగ్గవేకాని, ఎన్నక్రమములతో వ్రాయతగినవిమాత్రము కావు.

ఎడమ నాసికా రంధ్రము నుండి లోపలి వాయువును బయటికి వదలడమే రేచక ప్రాణాయామం. కుడి నాసికాపుటము ద్వారా వెలుపలి వాయువును లోపలికిపీల్చడంపూరక ప్రాణాయామమవుతున్నది. ఇలా పూరించిన వాయువును లోపలనే బంధించి ఉంచడం కుంభక ప్రాణాయామం. ఈ రేచక, పూరక, కుంభకాలనే వరుసగా బాహ్యవృత్తి, అభ్యంతర వృత్తి, స్తంభవృత్తి, అనిన్నీ అంటారు భగవద్గీత నాలుగో అధ్యాయం అనేకవిధాలైన

శ్రీ కొండూరు వీరరాఘవాచార్యులు

యజ్ఞాలను ఉగ్గడిస్తూ, ప్రాణాయామాన్ని కూడా ఒక యజ్ఞంగా చెప్పినది. ప్రాణాయామ యజ్ఞంలోని హోమవిధానాన్ని గీత ఇలా అభివర్ణించింది.

"అపానే జుహ్వతి ప్రాణం
ప్రాణేஉపానం తథా పరే
ప్రాణాపానగతీ రుద్ధ్వా
ప్రాణాయామపరాయణాః."

కొందరు యోగులు అపానవృత్తియందు ప్రాణమును హోమము చేయుచున్నారు. అంటే, పూరకరూప ప్రాణాయామం చేస్తున్నారని భావం. అలాగే ప్రాణవృత్తియందు అపానమును హోమం చేస్తున్నారు. అంటే రేచక ప్రాణాయామం చేస్తున్నారనిఅర్థం. ప్రాణాపానవ్యాపారాలను రెంటినీ నిరోధించి మరి కొందరు చరిస్తున్నారు. అంటే ప్రాణాపానగతులను ఆపి, కేవలము కుంభక ప్రాణాయామం చేస్తున్నారని భావం ఈ విధంగా నానావిధ యజ్ఞాలలో ప్రాణాయామం ఒక పవిత్ర యజ్ఞంగా గీతాకారునిచేత పేర్కొనబడ్డది.

యాజ్ఞవల్క్య మహర్షి ముందు పూరకంచేసి, తరువాత కుంభకమూ, ఆపల రేచకమూ చెయ్యవలెనని ఒక క్రమం ఆదేశించినాడు. ఇదియే బహుయోగిజన సమ్మతమయిన క్రమం.కొందరు రేచక పూరక కుంభకాలను కూడా వరుసగా పాటిస్తున్నారు. ఏ క్రమమయినా ఆ యా సాధకుల శరీరాది స్థితిగతులను బట్టి గురువు స్వయంగా నిర్ణయించడం సముచితం. అందరికీ ఒకటే క్రమం కాని, ఒక్కటే పద్ధతి గానీ, ఆచరణయోగ్యం కాదని సాధకులు మరచిపోరాదు. రేచించేటప్పుడు లోపలి గాలిని పన్నెండంగుళాలు మొదల్కుని హస్తప్రమాణం వరకు వెలుపలకు విడువవచ్చును. అలాగే పూరించేటప్పుడున్నూ ఆపాదమస్తకం వ్యాపించే టట్లు క్రమక్రమంగా దినసాధనమీద పూరించవచ్చును. ఈ రేచక, పూరక కుంభకాలకు కాలనియమం కూడా ఉన్నది. ఒక హ్రస్వాక్షరాన్ని ఉచ్చరించేపాటి కాలానికి మాత్ర అని పేరు. ఇది ఛందో వ్యాకరణశాస్త్రకారుల మాత్రాప్రమాణం. మోకాలిని చేతితో మూడుసార్లు పరామర్శించి ఒక చిటిక వేయుట కెంతకాలం పడుతుందో అంత కాలాన్ని మాత్ర అని కొంద రన్నారు. ఈ కాలం ఒక్కసారి శ్వాస ప్రశ్వాసలు చేసే కాలానికి సరిపోతుందని వారి ఆశయం. బహుశః ఇది యోగుల మాత్రకు పరిమాణం కావచ్చు. మనం మాత్రాకాలపు పరిమాణాన్ని ఎలా నిర్ణయించుకున్నప్పటికీ ప్రాణాయామాభ్యాసంలో ఇబ్బంది ఉండదు.

వసిష్ఠ మహర్షి పూరకము 16 మాత్రల కాలమూ, కుంభకము 64 మాత్రల కాలమూ, రేచకము 32మాత్రలకాలమూ,చేయవలయునని చెప్పినాడు. యోగీశ్వరుడైన యాజ్ఞవల్క్యముని రేచక, పూరక కుంభకములు మూడూ 12 మాత్రలకాలం చేసినట్లయితే , అది కనిష్ఠ ప్రాణాయామమనీ, 24 మాత్రలకాలం చేస్తే మధ్యమమనీ, 36 మాత్రలకాలం చేస్తే ఉత్తమ ప్రాణాయామమనీ, అన్నాడు. ఈ కాలభేదాల్ని ఉత్తమ, మధ్యమాధమ భేదాలు, వారి వారి యిష్టాన్ని బట్టి ఏర్పరుపబడినవే. అందుకే ఆయా విధానాలలో ఎన్నెన్నో విభేదాలు నానా శాస్త్రాలలో ఆగుపడుతున్నవి.వాటిలోకొన్నిమాత్రమేమంచివనీ తక్కినవి కావనీ, అనుకోవడం పొరపాటు.అందుకే సూత్రకారుడైన పతంజలిఈ సూక్ష్మాతిసూక్ష్మ భేదాలను ఆ యా గురువులే యోగ్యతను బట్టి నిర్ణయించుకుంటారని ప్రత్యేక వివరణ చేయలేదు. మొత్తంమీద ప్రథమావస్థలో మన్న సాధకులు అల్పకాలంతోనే ప్రారంభించి దిన క్రమంగా కాలాన్ని పెంచుతూ పోవాలనే విషయం సాధారణం.

కేవల కుంభకం

పూర్వం చెప్పిన కుంభకం పూరకానంతరం చేయబడుతున్నది. అలాకాకుండ రేచక, పూరకము లనేవి చేయకుండా ఉన్న వాయువును ఉన్నట్లే బంధించడాన్ని కేవల కుంభక ప్రాణాయామ మంటారు. దీన్ని గూర్చి పతంజలి :

"బాహ్యాభ్యంతర విషయాక్షేపీ చతుర్థః"

అన్నాడు. బాహ్యాభ్యంతర వృత్తులు గలవి రేచక పూరకములు. ఆ రెంటినీ అతిక్రమించి చేయబడేదే ఈ కేవలం కుంభక ప్రాణాయామం. కేవల కుంభక ప్రాణాయామం సర్వోత్కృష్టమనే సంగతి బహుధా యోగి సమ్మతమే. వసిష్ఠ సంహిత ప్రాణాయామమును గూర్చి ఇలా చెపుతున్నది. "శరీరానికి చెమట పట్టేవరకు చేయబడేది అధమ ప్రాణాయామం. దేహానికి కంపం కలిగించేవరకు చేయబడేది మధ్యమ ప్రాణాయామం. దేహాన్ని స్థలము నుండిపైకిలేపునట్లు చేసేది ఉత్తమ ప్రాణాయామం. ఈ ఉత్తమ మధ్య మాధమ అవస్థల గంప్రాణాయామాలనుచేసేయోగులనునేను నా చిన్ననాట మా యింట చూచి యున్నాను. ఇప్పటికీ ప్రాణాయామంచేసి భూమిపైన అరగజం ఎత్తున లేచేవా రున్నారు. అయితే, కొందరు దాన్ని ఒక విద్యగా ఉపయోగించుకుంటున్నారేగాని పవిత్ర యోగసాధనముగా భావించడం లేదు. అది శ్రేయోదాయకం కాదు.

ఉచ్ఛ్వాసనిశ్వాసములు శరీరానికి స్వభావసిద్ధములైన గుణాలు. వాటిని ఉత్తమ ప్రాణాయామం వల్ల నశింపచేయవచ్చు. రేచక,పూరక రూపాలైన నిశ్వాసోచ్ఛ్వాసములను నశింపజేసే శక్తిగలయోగి కేవల కుంభక ప్రాణాయామం చేయడానికి సమర్థుడవుతున్నాడు. సాధకుడు మొట్టమొదట పూరక, కుంభక, రేచకములతో ప్రాణాయామాన్ని ప్రారంభించినప్పటికీ, చిట్టచివరకు రేచక పూరకములను అతిక్రమించి కేవల కుంభక ప్రాణాయామం చేయుగల శక్తిని సంపాదించవలసి వున్నాడు. కేవల కుంభకం సమాధి సిద్ధికి దగ్గరి సాధనం కాబట్టి సర్వసాధకులకూ అదే సాధింపదగిన దన్న సంగతి ఎవ్వరూ మరువరాదు. ప్రాణాయామాదిదర్శనం చేసి, వసిష్ఠ సంహిత చిట్టచివరకు కేవల కుంభక ప్రాణాయామ మహిమను ఇలా కొండాడినది —

"కేవలే కుంభకే సిద్ధే రేచక పూరక వర్జితే
నతస్య దుర్లభంకించిత్ త్రిషు లోకేషువిద్యతే"

కేవల కుంభక ప్రాణాయామం సిద్ధించిన యోగికి ముల్లోకములలోను దుర్లభమైన దేదీ లేదు.

రేచక,పూరక, కుంభకభేదంచేత, కేవలకుంభకభేదం చేత నాలుగు రీతులైన ఈ ప్రాణాయామం సగర్భమనీ,అగర్భమనీ మళ్ళీరెండువిధా లవుతుంది. మంత్ర జప సహితముగా చేయబడే ప్రాణాయామము సగర్భము. అమంత్రకముగా చేయబడేది అగర్భము.మంత్రములు శైవ,వైష్ణవ,శాక్తాది భేదములచేత నానావిధము లవుతున్నవి. కొందరు పంచాక్షరి తోను, కొందరు అష్టాక్షరితోను కొందరుగాయత్రీమంత్రముతోను,ఇంకకొందరు

(మిగతా 7 వ పేజీలో)

పాపపుణ్యములు

శ్రీ కంచి కామకోటి జగద్గురు చంద్రశేఖరేంద్ర సరస్వతీ శంకరాచార్యస్వామి



మానవునికి అత్యావశ్యకములైన విషయాలు ఏవి? అని పరిశీలిస్తే, క్షున్నివారణార్థం అన్నం, మానరక్షణార్థం వస్త్రం, శీతవాతాతపములనుండి రక్షణకు, గృహ కుటీరాదులు—ముఖ్యమని తెలుస్తుంది. గృహస్థధర్మాన్ని అనుసరించి, వీనికోసం, తనకేకాక, తనపై ఆధారపడ్డ బంధుమిత్ర పుత్ర కళత్రాదుల పోషణభారాన్ని కూడ మనుష్యుడు వహిస్తున్నాడు. ఐహిక సౌఖ్యాలకు లౌకిక కార్యాలు చేసినట్లే పారమార్థిక ప్రయోజనంగా మనిషి కొన్ని కార్యాలను చేయవలసి వస్తుంది. దానినే ధర్మం అని మనం అనడం.

ఉన్నట్టుండి, ఒకొక్కప్పుడు, ఉదర నిమిత్తమే జీవితమంతా గడచి పోతూఉంటే, మనం ధర్మకార్యాలు చేసేదెపుడు? మోక్షార్థం పాటుపడేదెప్పుడు? అన్న ఆశంక జీవితంలో కలుగుతూ ఉంటుంది. ఇట్టి సద్భావం కలిగిన మనుష్యులు తమకాలంలో చాల భాగం ద్రవ్యార్జనకై వెచ్చించినా ఫరవాలేదు. సాధారణంగా జీవితంలో ఎంతో కాలం పరిహాసాలకూ, ప్రసంగాలకూ, వృథా దర్శనాలకు వ్యయమవుతూంటే, ధనార్జనకై వినియోగింపబడ్డ ఒక్క కాలమేనా దుర్వినియోగమైనది? ధనాన్ని గడించేదానికి అయ్యే కాలాన్ని గణించి, తక్కిన కాలమైనా వృథా చేయక నిశ్రేయసానికి, ఆత్మలాభప్రాప్తికి ఉపయోగిస్తే చాల మంచిది. మనస్సే కలుగవలె కాని, అవకాశమూ రాకపోదు? అవకాశంకోసం ప్రత్యేకంగా పనిగట్టుకొని వెళ్లనక్కరలేదు. తలచిన చోటులలో దైవాన్ని తలచవచ్చు. ట్రాములలో బస్సులలో, బండ్లలో, ఎక్కడ వట్టితే అక్కడ జ్ఞప్తికి వచ్చినప్పుడెల్లా, భగవచ్చింతన చేయగలం మనం అలవాటు ముదిరేకొద్దీ. మనం సంపాదించే ద్రవ్యంలో ఒక్క కాసైనా మనవెంట రాబోదు. వచ్చేది భగవచ్చింతన. అందుచే ఎవరయినా, భగవద్ధ్యానంగానికి, సమయం దొరకటం లేదంటే అది వట్టి అబద్ధం.

ధర్మాన్ని మనం నాలుగు విధాల చేయవచ్చును, శారీరకంగా, మానసికంగా, కాయికంగా, ధనరూపంగా, ఆత్మలాభార్థం దానధర్మాలు చేసి వినియోగించడం. మనమేం దరిద్రులం. ఇక మనము. ఎవరికి ధర్మం చేయవలె? అని అనుకోకూడదు ఉన్నదానిలో, ఒక కాసి ఐనా నిలుపచేసి, దాన్ని దానం చేయడం ధర్మం. ఇందు సంకల్పం ప్రధానం. యథాశక్తి అందరూ దానం చేయతగ్గవారే. విషయేతర సంపర్కంతో కాలాన్ని వృథా చేయకుండా ఉన్న సమయంలో దైవచింతన చేయటం లాభం. తక్కినదంతా నష్టం.

ఒకొక్కప్పుడు 'మనం మహా పాపులమే, ఒక్క పుణ్యకార్యం చేసేదానికి నోచుకోలేదు కదా, మరి మనకు సద్గతి ఎలా ఉంటుంది?' అని మనకు తోచవచ్చును. ఇట్టి మనో దౌర్బల్యానికి మనం ఎడమివ్వకూడదు. మనకంటె మహత్తర పాపాలను ఆచరించి భగవంతుని ఆశ్రయించి పశ్చాత్తాపంతో పాప విముక్తులై తరించినారని భక్తుల చరిత్రలు మనకు తెలుపుతున్నవి. పరమేశ్వరునికున్న బిరుదులలో పతితపావనుడు అనేదొకటి.

ఈలాంటి సందేహమే అర్జునుడికి కల్గింది. అపి చేదసి పాపేభ్యః సర్వేభ్యః పాపకృత్తమః సర్వంజ్ఞానప్లవేనైవ వృజినం సంతరిష్యసి.(గీత)

పాపులలోకెల్ల మహాపాపివైనప్పటికీ, జ్ఞాన నౌకను అధిరోహించినావంటే, భవసాగరాన్ని దాటగలవని భగవానుడే చెప్పుతున్నాడు. అదే గీతలో, అహం త్వా సర్వపాపేభ్యో మోక్షయిష్యామి మాశుచః — పాపాచరణ చేశానే అని శోకించకు, నిన్ను సర్వపాప విముక్తుడినిగ చేసే భారం నాది — యని మరొకచోట చెప్పబడినది.

పాపాచరణలో మానవుడు ఎలా ప్రయుక్తుడవుతున్నాడు? మానసికంగా కొంత, దుష్టాలోచనలతో, వాచికంగా కొంత, ఉత్సాహమైన అశుద్ధ భాషణలతో, కాయికంగా కొంత, అధర్మ చేష్టలతో, ద్రవ్యమూలంగా జరిగే దుష్క్రియారూపంగా — ఇట్లు నిరంతర పాపకార్యాలను చేస్తున్నాము. పాపం చేస్తున్నామని మన మనస్సే చెబుతుంది. ఏదో పిశాచగ్రస్తుడు తనకు తెలియకనే, అనభిలషించే కార్యాలను చేసేటట్లు, మనలను ఏదోఒక అంతఃశక్తి ప్రోత్సాహం చేస్తూ ఉంటుంది. ఇట్లు చేస్తూ చేస్తూ రాగా, పాపాచరణ ఒక అభ్యాసంక్రింద తయారయింది. దీన్నుండి తప్పించుకోవాలంటే, త్రికరణాలతో చేసే కార్యాలను శుద్ధంగా ఉండేటట్లును ద్రవ్యం సద్వినియోగమయ్యేటట్లున్నూ జాగ్రత పడవలెను.

ధర్మేణ పాప మపనుదతి—(నారాయణోపనిషత్తు)

పాపాన్ని ధర్మంచేత నివృత్తి చేయవలె. అధర్మానికి విరుగుడు ధర్మం. పాపానికి తల్లి ఆశ. ఆశావశమై ప్రాణికోటి పాపనియుక్త మవుతూ ఉంది. మనసుకు ఏ కార్యం చేయరాదు అని తోస్తుందో అదే పాపం. ఏది చేస్తే మంచిది. శుభం అని తోస్తుందో అదే పుణ్యం. అన్ని కాలాలలోను మనుష్యుడు పుణ్యఫలాన్ని కోరుకుంటూ వుంటాడు. పాపకార్యం చేస్తూ ఉంటాడు.

పుణ్యస్య ఫలమిచ్ఛంతి
పుణ్యం నేచ్ఛంతి మానవాః
న పాపఫల మిచ్ఛంతి,
పాపం కుర్వంతి యత్నతః.

మానవుడు పుణ్యఫలాన్ని కోరుతుంటాడు కానీ, పుణ్యాన్ని కోరడు. పాపఫలాన్ని కోరుకోడు కానీ, పాపాలను యత్నశీలంగా చేస్తూవుంటాడు.

పుణ్యంయొక్క ప్రయోజనం కష్టంలేనీ లేక సౌఖ్యంగా కాలక్షేపం జరగడం. పుణ్యకార్యాచరణ మూలంగా మనశ్శాంతి, ఆనందమూ కలుగుతుంది. మన పాపకార్యాలకు మన మనస్సే సాక్షి. పుణ్యకార్యాలలో అలసత్వం, పాపకార్యాలలో ఉత్సాహం ఉండటం సాధారణం.పాపఫలం కష్టం. మనస్సాక్షి వద్దన్నా చేస్తుంటాము. సుఖంపై ఇచ్ఛఉంది. పుణ్యం చేయాలన్న కోరికయూ లేకపోలేదు. కానీ, చేసేది నూటికి ఎనభైపాళ్ళు పాపకార్యాలు. దీనికి కారణం ఏమిటి ? మనుష్యుడెందులకు పాపంలో ప్రవర్తిల్లుతున్నాడు ?

అథకేన ప్రయుక్తోஉయం
పాపం చరతి పూరుషః
అనిచ్ఛన్నపి వార్ష్ణేయ
బలాదివ నియోజితః.

మనుష్యుడు యిష్టంలేకపోయినా ఎవరో బలాత్కరిస్తున్నట్లు, ఏదో ఉపద్రవం ముంచుకొనిపోయేటట్లు, ఎవరిచేతనో నియుక్తుడైనట్లు పాపాలను చేస్తున్నాడే ? ఆట్లు పాపపంకంలో మనిషినిత్రోసే ఆ ఆసామి ఎవడు ? పుణ్యం చేయాలన్న జ్ఞానం పూర్తిగాఉన్నా, "పాపం చేయి, పాపం చేయి" అని ప్రోత్సహించే ఆ బలవత్తరశక్తి ఏది ? అని అర్జునుడు ప్రశ్నించినాడు.

కామఏష క్రోధఏష రజోగుణ సముద్భవః
మహాశనోమహాపాప్మా విద్ధ్యేన మిహవైరిణం.

ఒక వస్తువుపై కోరిక పుట్టుతుంది. న్యాయంగా ప్రయత్నిస్తాం దానికోసం. దొరికితే సరి. లేకపోతే అన్యాయానికి వెనుదీయం. ఈ అన్యాయానికి దారితీసేది ఆ తృష్ణయే. అదే కామం. కామముకల్గి, అది ప్రతిహతమైనవు

(మిగతా 8 వ పేజీలో)



లలితవిస్తర మహాపురాణం

మారధర్షణ పరివర్తం

(గత ఆదివారం సంచిక తరువాయి)

బోధిసత్త్వుడు : ''కామం గడ్డిపోచపై నీటిబిందువు వంటిది. శరత్కాలంలోని మేఘం వంటిది. వర్షాగికన్య ఘోషసదృశమైంది. చాల భయంకరమయినది. శక్రసుయామ దేవతలు తుషిత దేవతలు,నముచి(మార)వశగతులయారు. వ్యసన పరీతమయిన వారిగాన్ని ఎవరుకోరుతారు''

మారదుహితలు ''చూడు. ఆ చెట్లు ఎర్రటి చివుళ్ళలో పుష్పించింది. కోకిలాలు, చకోరాలు, భృంగాలు, మధురంగా నినదిస్తున్నాయి. ఎప్పుడు పచ్చగా చిక్కగా పెరిగిన పేలాల మొలకలవంటి గడ్డిపై చెట్లక్రింద యువతులతో ఓ నరసింహ! రమించు.''

బోధిసత్త్వుడు: ఈ చెట్లు కాలవశంతో చిగిర్చాయి. పూచాయి. ఆకల్లి దప్పిపిల్ల మధుకరాలు పూలచెంట తిరుగుతున్నాయి. భాస్కరుడు గడ్డి గాదంట ఎండింపచేస్తాడు నేను పూర్వజినులు అనుభవించిన అమృతంకోసం ప్రయత్నిస్తున్నాను.

మారదుహితలు :— ''ఇదిగో చూడు, చంద్రవదనలు నవనళినీసన్నిభలు, మనోజ్ఞ వచనలు, శ్లక్ష్ణదశనలు, మంచుధూళి వంటివారు, ఈ యువతులు. ఇటువంటి వారు సురలోకంలోనూ, దొరకరు. మనుజపురంలో ఎక్కడ ? సురులు చిరకాలం కోరేవారు. నీకు అయాచితంగా లభించారు.

బోధిసత్త్వుడు : ఈ శరీరం అసహ్యమయినది అశుచి అయినది. క్రిమికుల భరితమైనది. జర్జరమయినది. నశించేది. భిన్నమయ్యేది. సుఖాలు లేనిది. సచరాచరమయిన జగత్తుకు పరమ సుఖకరమో, బుధజనులు మెచ్చేదో అలాటి అద్భుతమయిన పదాన్ని పొందుతాను.

చతుష్షష్టి కామకళా లలితమయిన ఆ మారదుహితలు వస్త్రాలు, జారగా, నూపురమేఖలలు ధ్వనిస్తుండగా, కామశరాహతలై, మదనావేశంతో నివృతగా ఇంతచేసినా నీవు వికారం పొందవే ? ఏమిటి ఆశ్చర్యం ?'' అన్నారు.

''సర్వజన్మల దోషమూ నాకు తెలుసు. కనుకనే రజోగుణం దొరగొట్టుకుని మాట్లాడాను. కామాలు అసికత్తి శూలాయుధ సమానమైనవి. తేనెపూసిన కత్తుల వంటివి. సర్ప శిరస్సువంటివి. కట్నిగ్ని వంటివి. ఈ సంగతి నాకు బాగా తెలుసు. కనుకనే, గుణాలను హరించే ప్రమదలను త్యజిస్తాను.'' అని ఆయన సమాధాన మిచ్చాడు.

ఈవిధంగా ఆ కామదుహితలు సహస్రానేక ప్రమదా హావాలతోను, గజకరభగతి అయిన ఆ సుగతుని మభ్యపెట్ట లేకపోయారు. సిగ్గుపడి ముని చరణాలపై పడి, సంతుష్టితో, గౌరవ ప్రేమలతో ఆ హితకరుని స్తుతించారు. ''నిర్మల పద్మగర్భసదృశుడా, శరత్కాల చంద్రవదనుడా! నేయి ఆహుతిగొన్న అగ్నిశిఖ సముడా, కనకగిరి సమానుడా, నీవు మారు జన్మలనుంచి చేస్తున్న తపస్సు సిద్ధించుచి, చింతితార్థం ఫలించి, నీవు తరించి, వ్యసనాకులమయిన జగత్తును తరింపచేయి.''

వారు ఈ విధంగా కొండగోగు, చంపకపుష్పం—పీటిపంటి గౌతముని బహుప్రకారంగా స్తోత్రం చేసి పర్వతం వలె అచలుడైన అతనికినమస్కరించి తండ్రి దగ్గరికివెళ్లి అతని కాళ్లపై తలవాల్చి ''తండ్రీ, ఆ సురవర గురువయిన సుగతుడు వనానుంచి భయపడలేదు. ఆ పద్మనేత్ర నయనుడు చూస్తాడు. నవ్వుతాడు. కాని రాగంతో చూడడు. ఎవరిని కోపంతో చూడడు. బొమముడిపాటు ఎప్పుడు కలుగదు.ముఖం చిట్లించడు. మేరువు చలించవచ్చు. సముద్రం ఇంకిపోవచ్చు. చంద్రసూర్యులు పడిపోవచ్చు. అదోషదర్శి అయిన విద్వాంసుడు ప్రమదవశుడు కాడు'' అని విన్నవించారు. ఆ మాటలు పాపి అయిన మారుడు విని చాలా దుఃఖపడి, మనస్సు చెడి, తన కుమారులతో అన్నాడు: ''బోధిమండలంనుంచి అతనిని లేవదానికి కాలేదా ? వీరారు పాక్షిలిని చూడ కంతటి మూఢుడా వాడు ?''

మారదుహితలు తండ్రితో ఈ గాథ అన్నారు: (వాటి భావ మిది). ''తండ్రీ ! అతడు తియ్యగా మెల్లగా మాట్లాడుతాడు. కాని అనురక్తుడు కాలేదు. గుహ్యప్రదేశాలను చూస్తాడు, కాని మనస్సు కలుషితం కాలేదు. మా విలాసాలను గని, చూస్తాడు, కాని, వివేకం కోల్పోలేదు. దేహమంతా చూచినా మనసు గంభీరం.

''అతనికి స్త్రీదోషాలన్నీ తెల్పగా తెలుసు. అతని మనస్సు కామవిరక్తం, రాగరక్తం కాదు. అతని మనస్సు తెలుసుకునేవాడు భువిలోను, దివిలోను లేడు.

''మేము చూపిన స్త్రీమాయలకు అతని మనస్సు కరాగమై మాలో ప్రేమ కావలసిందే. కాని, అతని మనస్సు ఒక్కసారి కూడా కంపించలేదు. శైలేంద్రమునివలె అతడు చలించక వున్నాడు.

''అతడు శతపుణ్యతేజోభరితుడు. గుణతేజఃపూర్ణుడు. పెక్కు కల్పకోటులనుంచి తపంచేస్తూ శీలసంపద గడించుకున్నవాడు. బ్రహ్మ శుభతేజస్కులు. విశుద్ధ సత్త్వులు.అయిన దేవతలు అతని పాదాలకు తలలొగ్గి నమస్కరిస్తున్నారు.

''అతడు మారసేనను అణచివేసి,పూర్వజినానుసుతుడై శ్రేష్ఠమైన బోధిని పొందడం నిశ్చయం. తండ్రీ ! మనకు బలవంతులతో వివాదం, యుద్ధం ఎందుకు ? ఈ ప్రయత్నం అసాధ్యమయింది.

''తండ్రీ ! చూడు, ఆకాశంలో మణిరత్న కిరీటాలు ధరించిన సహస్రానేకసంఖ్యలో బోధిసత్త్వులు రత్నాలతో, కుసుమమాలతో, దశబలులతో పూజించడం కోసం ఎదురు చూస్తున్నారు.

''చేతనాచేతనాలు, వృక్షాలు, కొండలు, పక్షులు, ఇంద్ర సురేంద్ర యక్షులు, ఆ గుణపర్వతుని ఎదుట వినతులై ఉన్నారు. ఇక వనం మరలిపోవడం ఉచితం, శ్రేయస్సు.

''అంతేకాక, అతడు గట్టుదాటనిదానిని దాటడు. కూలం సెళకలించలేనిదానిని తప్పడు, ఎవరిని కోపించడు. కోపించిన వానిని క్షమిస్తాడు. ఇతరుల మనస్సును కలుషితం చేయడు.''

భిక్షువులారా! అప్పుడు ఎనిమిది మంది బోధివృక్ష దేవతలు శ్రీ, వృద్ధి, తప, శ్రేయసి, విదు, ఓజోబల, సత్యవాదిని, సమంగిని, ప్రత్యక్షమై, బోధిసత్త్వునిపూజించి,అతనినిషోడశాకారాలక్ష్మితో అతని శరీరాన్ని కాంతిమంతం చేశారు. ఈ విధంగా స్తోత్రం చేశారు :

''ఓ విశుద్ధసత్త్వుడా ! నీవు శుక్లపక్షంలో చంద్రునివలె ప్రకాశిస్తున్నావు. నీవు ఉదయిస్తున్న సూర్యునివలె విరాజిల్లుతున్నావు. నీవు జలమధ్యంలోని తామరపూవువలె వికసిస్తున్నావు. నీవు వనమధ్యంలో పరివారసహితమైన కేసరివలె గర్జిస్తున్నావు. అగ్రసత్వా, నీవుసాగరమధ్యంలో పర్వతరాజంవలె విభ్రాజమానుడవు తున్నావు. నీవు చక్రవాళపర్వతంవలె అవతరించావు. రత్నసంపూర్ణమైన నాగరం వలె నీవు దురవగాహమైనవాడివి. అంచులు లేని గగనం లాగ, నీ బుద్ధి విస్తీర్ణం. సుస్థితబుద్ధి వయిన నీవు ధరణివలె సర్వప్రాణుల ప్రాణమయిన వాడివి. సరస్సు వలె నీవు ఎప్పుడూ ప్రసన్నుడివి, తప్పింకాని వాడివి

శ్రీయుతులు :

తిరుమల రామచంద్ర, బులుసు వేంకటరమణయ్య

కలుషం కానివాడివి. ఓ అనికేతబుద్ధీ ! నీవు వాయువువలె సర్వలోకాలలోను ఎల్లప్పుడూ ప్రసరించి ఉంటావు. నీవు సర్వమన్యురహితుడైన తేజోరాజువలె పొందశక్యం కానివాడివి. నారాయణునివలె బలవంతుడివి. దుర్ధర్షుడివి. నీవు బోధిమండలం నుంచి లేవలేనంతగా ఆసనపరిగ్రహం చేశావు. నీవు ఇంద్రుని చేతినుంచి విసరబడిన వజ్రంలాగా తిరుగులేనివాడివి. నీవు సులభంగా కోరినవాటిని పొందగలిగావు. త్వరలో దశబల సామగ్రిని పొందుతావు. ఈ విధంగా బోధివృక్ష దేవతలు షోడశాకారులైన బోధిసత్త్వునికి కాంతిని వృద్ధిపరిచారు.

ఇది ఇలా వుండగా, శుద్ధ వాసనా కాయికులైన దేవతలు మారుణ్ని పదహారు విధాలుగా దుర్బలపరచసాగినారు. ఆ పదహారు విధాలు ఏవంటే, ''ఓ పాపిష్ఠుడా! నీవు ముసలి క్రౌంచపక్షివలె పొడయిపోయినావు. బురదలో చిక్కుకున్న ముసలి ఏనుగువలె దుర్బలుడై పోయావు. వీరాలు పలికి ఓడిపోయినవానివలె ఒంటరివాడి వయ్యావు. అడవిలో వదలిపెట్టబడిన ఒంటరిగాడివలె తోడు లేకుండా పోయావు. బరువు మోయలేని ఎద్దువలె సత్తువ కోలుపోయావు. గాలికి కూలిపోయిన మానువలె కూలిపోయావు. దారితప్పిన సార్థవాహు లాగ పెడదారి పట్టావు. మత్సరం అయిన దరిద్రునివలె దీనుడు హీనుడు అయావు. కాకిలాగ కేవలం కారుకూతలకు దిగావు. కృతజ్ఞతలేని దుర్వినీతునివలె నీవు తిరస్కృతుడయావు. సింహగర్జన విన్న నక్కలాగ పరుగెత్తుతున్నావు. వైరంభ వాయువేగానికి పక్షి వలె తూలిపడిపోతున్నావు. పుణ్యం నశించిన బిక్షుకునివలె పొద్దుకాలం ఎరుగలేకున్నావు. దుమ్ము కొట్టుకున్న ఓటి కుండవలె నిన్ను అందరూ వదలిపెడరారు. పాములను మంత్రాలతో కట్టి వేసినట్లు బోధిసత్త్వుడు నిన్నిప్పుడు కట్టివేస్తాడు. కాళ్ళు, చేతులు తెగిన మొండెంవలె నీబలాలన్నీ పోయి ఏకాకి వయావు.''

ఈ విధంగా శుద్ధావాస కాయిక దేవపుత్రులు పదహారు విధాలుగా పాపి అయిన మారుణ్ని దుర్బలపరిచారు.

పిదప బోధిపరిచారికులైన దేవపుత్రులు పదహారు విధాలుగా పాపిఅయిన మారుని మనసుపాడు చేయసాగినారు. ఆ పదహారు విధాలు ఏవంటే ''ఓ పాపిష్ఠా! రాజు శత్రుసైన్యం జయించినట్లు నిన్ను బోధిసత్త్వుడు జయిస్తాడు. మహామల్లుడు ప్రత్యర్థిమల్లుణ్ని పట్టుకున్నట్లు బోధిసత్త్వుడు నిన్ను పట్టుకుంటాడు. మిణుగురు పురుగు సూర్యునిముందు వెలవెల పోయినట్లు నీవు అతని ముందు వెలవెలపోతావు. మహామారుతం పిడికెడు మంజిగడ్డిని ఎగురగొట్టేటట్లు నిన్ను అతడు ఎగురగొడుతాడు. సింహం నక్కలనుపరుగెత్తించునట్లు నిన్ను యిప్పుడే అతడు పరుగెత్తిస్తాడు. మొదలు నరికిన చెట్టు లాగ నీవు త్వరలో కూలిపోతావు. మహారాజు శత్రునగరాన్ని ధ్వంసంచేసినట్లు అతడు నిన్ను ఇప్పుడే ధ్వంసం చేస్తాడు. సూర్యుడు చిన్న మడుగు నీటిని ఇంకింపచేసినట్లు నిన్నిప్పుడే అతడు ఎండించేస్తాడు. మరణశిక్ష తప్పి వధ్యస్థానంనుంచి పరుగుతీసేవాడిలాగ నీ విప్పుడే పరుగు తీస్తావు. నిప్పు మంటలకు తేనెటీగలు గుంపులు గుంపులుగా చుట్టిచుట్టి తిరిగినట్లు నీ విప్పుడు అతని ప్రతాపానికి తిరుగుతావు. రాజ్యం కోల్పోయిన ధర్మరాజువలె నీవు ఇప్పుడు ఆటముగిస్తావు. రెక్కలు తెగిన ముసలి క్రౌంచపక్షి లాగ త్వరలో రెక్కలు తెగిపోతాయి. అడవిలో తెచ్చుకున్న పాథేయం అయిపోయినవాడు తిట్టుకుంటున్నట్లు త్వరలో తిట్టుకుంటావు. వోడ పగిలి సముద్రమధ్యంలో ఏడిచే వాడిలాగ త్వరలో ఏడుస్తావు. కల్పాంత మహాగ్నిలా గడ్డి, చెట్లు కాలిపోయేట్లు అతని తేజస్సుకు త్వరలో కాలిపోతావు. మహావజ్రం పర్వత సమూహాన్ని నరికివేసేటట్లు బోధిసత్త్వుడు నిన్ను నరికివేస్తాడు. ''

బోధిపరిచారకులు అయిన దేవపుత్రులు ఈ విధంగా పదహారు విధాలుగా మారుని మనస్సు విరవడానికి ప్రయత్నించారు. అయినా పాపి అయిన మారుడు తిరిగి వెళ్ళలేదు.

అప్పుడు బోధిసత్త్వుడు భూమిని ఆస్ఫాలించాడు. అప్పుడుకంచుపాత్రనుకొట్టినట్లు ఝంగున కలిగిన శబ్దం మారుడు విన్నాడు. ''చంపండి ! పట్టుకొండి కృష్ణబంధువును'' అన్నట్లుగా వినిపించింది. మారుడు ఆ మాటలకు చెమటపట్టి, తేజస్సు కోల్పోయి, [illegible] ముకుళితం[illegible] తనను తా[illegible] కొట్టు[illegible] అని ఏడ్చా[illegible] వెర్రెత్తి[illegible] ''[illegible], రామా[illegible] దయ్యాను'' భ్రమించింది.

అతని సేనలోని గుర్రాలు , ఏనుగులు, యానాలు, రథాలు, భూమిమీద చిందర వందరగా పడిపోయాయి. రాక్షసులు, కుంభాండులు, పిశాచులు భయపడి పారిపోయారు. దారి తెలియలేదు, దిక్కు తెలియలేదు. బలమంతా ఉడిగిపోయింది. దావాగ్నిలోపడిన పక్షిలాగ దాటుకున్నారు.

తల్లి, తండ్రి, సోదరులు, అక్కచెల్లెండ్రు, పుత్రులు, తమ తమవారు ఎక్కడికి పోయారో పరస్పరం అడుగుతున్నారు. అలాగే మొండితనంగా పరస్పరం కలహిస్తున్నారు.

''అయ్యో ! మనం అనవసరంగా ఈ వ్యసనం పొందాము. ఇక దాటే అవకాశమేది ? '' అని ఆందోళన చెందసాగారు.

ఈ విధంగా అక్షోభ్యం విపులం, మహాబలశాలి అయిన ఆ మారసేన చెల్లాచెదరై పారిపోయి, ఏడురోజుల తరువాత పరస్పరం కలుసుకుని, బదికాము ఇంతేచాలు అని సంతోషపడింది.

బోధిమండల వృక్షదేవత దయతలచి మూర్ఛపడిన కృష్ణబంధువును (మారుని) చల్లని నీరు చల్లి మూర్ఛ పోగొట్టి, ''లే, త్వరగా వెళ్ళు. ఇక ఆలస్యం వద్దు. గురువులను ఎదిరించినవారికి ఇలాగే అవుతుంది'' అని సమాధాన పరిచింది.

''నేను నా కుమారుల మంచిమాట వినక శుద్ధసత్త్వుని ఎడ అపరాధంచేసి, దుఃఖం, భయం వ్యసనం, శోకం, వినాశం, అవమాన ధిక్కారం దైన్యం,పొందాను.'' అని మారుడు విచారంతో అన్నాడు.

దేవత అన్నది : ''నిరపరాధులు అయినవారి యెడ అపరాధం చేసే మూఢుడు భయం,దుఃఖం, వ్యసనం, దైన్యం, ధిక్కార వాక్యాలు, వధం, బంధనం, ఇతరానేక దోషాలు పొందుతాడు.

''దేవాసురులు , గరుడ రాక్షస, కిన్నరులు బ్రహ్మ, శక్రుడు, శ్రేష్ఠులయినవారు ''ఓ లోక వీర జయ !'' అని నముచిసేనను నీవు ధ్వంసం చేశావు'' అని జయజయ నినాదాలు చేస్తున్నారు హారాలు, అర్ధచంద్రధ్వజాలు, పతాకాలు, ఛత్రాలు ఎగురవేస్తున్నారు. పూవులు, అగురు, తగరు, చందనంపొడి కురిపిస్తున్నారు. ''ఓ సూరుడా ! జయించిన శత్రుసింహాలు గలవాడా, ద్రుమం క్రింద ఆసనశ్రేష్ఠంపై కూర్చుని బోధిని, ఆవేణిక అయినదశబలయుత అయిన ప్రతిసంవిద్ జ్ఞానం పొందుతావు. ఓ శూరుడా ! శూరుడైన మారుని విపులసేనను మైత్రితో జయించి, సకలబుద్ధ విషయం సంపాదిస్తావు'' అని తూర్య రవాలు ధ్వనింపచేస్తున్నాయి. ''

ఈవిధంగా మారధర్షణం కోసం జరిగిన యుద్ధంలో బోధిసత్త్వుని బలపరాక్రమాలు చూచిన ముప్పయ్యారు కోటి నయుత ప్రాణుల మనస్సు శ్రేష్ఠమయిన బుద్ధబోధిలో లగ్నమయింది.

ఇది లలిత విస్తర మహా పురాణంలో మారధర్షణ పరివర్తమే ఇరవై ఒక్కటవ అధ్యాయం.

ప్రాణాయామం

(6 వ పేజీ తరువాయి)

కేవల ప్రణవ ధ్యానముతోను, ప్రాణాయామం చేస్తూ వుంటారు. మంత్రమనేది దేవునికి నామధేయం కాబట్టి ఆస్తికులు సమంత్రకముగా ప్రాణాయామం చేయడమే మంచిది. నాస్తికులు గూడ శరీరారోగ్యమునకూ, మనోవశీకరణమునకు ప్రాణాయామం చేయవచ్చును. కాబట్టి, వారు అమంత్రకంగానేవిషయాలనుతలంచుతూగాని తలంపులు లేకుండాగాని,చేయవచ్చును. ఉత్తమ సాధకులు ఈశ్వర వాచకమయిన ప్రణవమును జపం చేస్తూనే ప్రాణాయామం చేయడం మంచిది. ప్రణవంలోని అకార, ఉకార, మకారాలు త్రిమూర్తులకూ, జాగ్రత్స్వప్న సుషుప్తులకూ సృష్టి, స్థితి లయములకూ, స్థూల సూక్ష్మ కారణ దేహములకూ, ప్రతీకలు కాబట్టి రేచక, పూరక కుంభకాలకు కూడా అవి చిహ్నములు కావడంలో విరోధంలేదు అందువల్ల మూడక్షరాలతో మూడు రకాల ప్రాణాయామాలను గూడ సాధకులు చేసి కృతార్థులుకావచ్చును.

ఈశ్వర గీతాది గ్రంథాలు కొన్ని వ్యాహృతులతోను, ప్రణవం తోనుకూడుకున్న గాయత్రి మంత్రాన్ని ధ్యానిస్తూ, ప్రాణాయామం చేయడం మంచిదని చెబుతున్నవి. ఇంక కొన్ని పుస్తకాలు పూరించేటప్పుడు నాభిస్థానమున సృష్టికర్తయైన బ్రహ్మనూ, కుంభించే టప్పుడు హృదయ ప్రదేశాన విష్ణుమూర్తినీ, రేచించే టప్పుడు లలాటాదేశాన శివునీ ధ్యానించటం మంచిదని చెబు[illegible] కొందరు సర్వకాలముల యందునూ [illegible] గాపరబ్రహ్మ ధ్యానమే [illegible] [illegible]గారు—నానావిధ నామ రూపాల[illegible] కుండ [illegible] సర్వోత్కృ[illegible] వుండదు. [illegible] మైన ప్రణ[illegible] సర్వశ్రేష్ఠమని అందరూ ఒప్పు[illegible]

(ప్రాణాయామాన్ని గూర్చి) చెప్పవలసినదీ, చేయవలసినదీ చాలా ఉన్నది. సాధకులు ఒక్కొక్క అడుగు ముందుకు వేస్తున్న కొలదీ అనేకానేక సందేహాలు కలుగుతూ ఉంటవి. వాటినన్నిటినీ గురు ముఖతః తీర్చుకుంటూ ముందరి మార్గాన్ని గూర్చి ఉపదేశం పొందుతూ, అతడు ప్రయాణం సాగించాలి. అంతా తెలుసుకున్నాక, ప్రయాణం మొదలు పెట్టవలెనంటే కుదరదు. ఒక్క సాధకుడు తొందరగా ప్రయాణించగలుగుతాడు. ఒక్కొక్కరికి దారి సాగనే సాగదు. అందుకని ఓపికతోను, పట్టుదలతోను, పయనంసాగించాలి.

అందుకే అభ్యాస వైరాగ్యాలు అవసరమని శాస్త్రం చెబుతున్నది. నిరంతరాభ్యాసం వల్ల యోగంలో గరిష్ఠస్థానాన్ని పొందవచ్చు.

ప్రాణాయామం చెయ్యడానికి బ్రాహ్మముహూర్తమూ, మధ్యాహ్నకాలమూ, సాయంకాలమూ నిశీథమూ మిక్కిలి తగినవి. ఆరు మాసముల వరకు విఘ్నం లేకుండా అభ్యాసం చేయవలసి వుంటుంది. యుక్తాహార విహారాలు పాటిస్తూ, నాలుగు సమయాల యందు ప్రాణాయామం చేసేటట్లయితే, ఆరు మాసాలలోనే ప్రాణాయామం కొన్ని సత్ఫలితాలను ఇస్తుం దనడంలో అనుభవరులకు గాఢ విశ్వాసం వున్నది. అయితే ఆకర్షణలకూ, ఆఘాతాలకూ లోనుగాకుండ ప్రాణాయామాన్ని కడు జాగ్రత్తగా అభ్యసించవలసి వున్నది. ప్రాణాయామాదికమైన యోగం పూర్ణంగా సిద్ధించడానికి ద్వాదశవర్షాల నరభ్యసనం కావాలి.

''క్షురస్య ధారా నిశితా దురత్యయా
దుర్గం పథస్తత్కవయో వదన్తి''

“మతమే భారతజాతికి జీవనాడి”: స్వామి వివేకానందుని అమరవాణి

''నాయమాత్మా బలహీనేన లభ్యః'' లను ఉపనిషద్వాక్యము వివేకానందునకు ప్రియతమమైన వాక్యము. సర్వబల స్వరూపమే ఆత్మ. అది బలహీనులకెట్లు లభింపగలదు [illegible] నింకను జనసామాన్య భావములో మనము చెప్పుకొందుమేని, దేవుడు నిర్వీర్యులకు లభింపడు. ఏకాగ్ర చిత్తవృత్తి, పరిశుద్ధ ప్రవర్తనము, ద్వంద్వాతీతనుగు సహిష్ణుతగల దైవ విశ్వాసము, ఈ లక్షణములు గల్గు శౌర్యమును ధైర్యమును గోరును. అలసుడు, నీరసుడు, దుర్బలుడు ఏకార్యమును సాధింపజాలడు. ఆత్మ సాక్షాత్కారము లేక యీశ్వర సందర్శన సిద్ధి అత్యంత సుఖము నిచ్చునది కావున అత్యంత కష్టసాధ్యమైనది. ఈ రహస్యమును స్వామి బాగుగా గుర్తించెను. అందుకే యీ వేదాంత కేసరి, ''బలమే జీవితము. దౌర్బల్యమే మృత్యువు'' అని గర్జించెను.

ఉపదేశము లన్నియు మంచివే. కాని అవి దేశకాలపాత్రల ఔచిత్యమును గుర్తించి, సరియగు వేళ నాటిన విత్తులవలె, ఉపదేశములు వెదజల్లినయెడల, సద్యః ఫలితము సిద్ధించును. శ్రీ వివేకానందుల దివ్యదృష్టి అమోఘ

శ్రీ బులుసు వెంకటేశ్వర్లు

మైనది. భారతజాతికి నాడుగల దౌర్గత్యమునకు హేతువుల నాతడు గ్రహించిన రీతిగా నింకొకరెవ్వరును గ్రహింపగలిగి యుండలేదు. పెక్కు శతాబ్దులనుండి, మొత్తము భారతజాతి జాత్యతర పరిపాలకుల యినుపపాదములక్రింద మర్దింపబడి, ధైర్య స్థైర్యముల కాటపట్టైన ''ఆత్మ విశ్వాస''మును గోల్పోయినది. బ్రిటిషు సామ్రాజ్యవాదుల పరిపాలనముతో నీ ఆత్మ విశ్వాస వినాశము, ప్రవాదస్థితి గొనిపోబడినది. భారతీయ జనసామాన్యము ''మనము పరిపాలనకు బనికిరాము. పాలితులుగా నుండుటే మంచిది. మన ధర్మము మనల రక్షింపజాలదు. పాశ్చాత్య నాగరికత ఉత్కృష్టతరమైనది. సర్వము వారినుండి మనము నేర్చుకోవలసి యున్నది'' అని గట్టిగా నమ్మినది. ఉపనిషన్మతము ననుసరించి, ప్రతి ప్రాణియు సమగ్ర సంపూర్ణత, గర్భమునగల దైవత్వ స్వరూపమేయని చెప్పబడెను. అనగా భగవంతునికిగల సర్వానంత శక్తులు, అనగా అనంత బల ధైర్యజ్ఞాన తేజస్సులు, మానవునికి గలవు. మనము ''దరిద్రులము, దీనులము, దుర్బలులము, పాపులము'' అని నమ్మి అట్లే అయితిమి. ''మనము పాపుల''మని మారిపోయిగా ''నిజముగాపాపులమైతిమి'' ''యద్భావం తద్భవతి''. ఎట్లు నమ్మిన అట్లగుటువు. ఈ యుపదేశరాజమును శ్రీ స్వామి ఎంత అద్భుతముగా బోధించెనో చూతుము. ''నీవొక చిన్న గుమాస్తావు కావలెనని కోరి గుమాస్తా వగుచున్నావు నీవొక కలెక్టరువు కాగలవని నమ్మి కలెక్టరువగుచున్నావు. నీవొక గవర్నరువు కాగలవని నమ్మి గవర్నరువే యగుచున్నావు. నీవొక చక్రవర్తి కాగలవని నమ్మి, చక్రవర్తి వగుచున్నావు. నీవు దేవుడవు కాగలవని నమ్మినచో దేవుడవు కాగలవు. దేవుడవే అగుదువు. చిన్న పదవులేల?''

స్వామి దీనికై యొక కథ చెప్పినాడు. ఒక గర్భవతియగు సింహము లోకువప్పి, అడవిలో నొకచోట మగశిశువును గని, పారిపోయినది. ఒక గొల్లవాడా సింగపు కొదమను తన మేకల మందలోనుంచి పెంచి, పెద్ద దానినిగా జేసెను. కొంతకాల మా సింగపుపిల్ల మేకల మందతో సహవాసముచే, ఆకు అలములు దినుట, మేకవలె నరచుటయు నేర్చెను. క్రమముగా దానికి మేక లక్షణములు వచ్చెను. ఒకనాడొక పెద్ద సింగము దానిని జూచి జాలినొంది, దానిని బలవంతముగా దొడ్డొనిపోయి, యొక నూత దాని నీడను జూపి, ''ఇదిగో నీవు నావలెనుంటివి, నీవును సింగమువే. మేక ననుకొనుచుంటివి అది అజ్ఞానము, నా వలె గర్జించి సింగమువు కమ్మని'' వనమదరిపడునట్లు గర్జించినది. దానితో సింగపు బిల్ల అజ్ఞానము తొలగి, సింగమై వెడలిపోయినది.

మనమందరము పరిపూర్ణ దైవస్వరూపులము. 'అయమాత్మా బ్రహ్మ' కాని, అనిర్వచనీయమైన ఒక అవిద్య లేక అజ్ఞానముచేత మన మల్పులము, దీనులము, మనము దుఃఖము ననుభవింపక తీరదు మున్నగు భావపాశబద్ధులమై ప్రవర్తింయుచున్నాము. మనము నిజముగా బ్రహ్మస్వరూపులమని యెఱిగినచో దానితో మన దుఃఖము నశించి, శాంతి సుఖములు వరదలై ప్రవహింపగలవు.

అందులకే శ్రీ స్వామి, అభయమే దేవుడని గర్జించినాడు. ''అభయం వై బ్రహ్మ'' అభయమే బ్రహ్మ. ఎడతెరపి లేకుండ మంచుతో నిండియున్న పచ్చిక బయలంతయు, సూర్యుడుదయించి, ఒక ముహూర్తములో మంచును చెండాడి ప్రకాశించు రీతిగా, నిర్భయులమై మనము మెలగుటకారంభించుచో భయకారణములన్నియు వాని యంతటవియే కరిగి, అదృశ్యములగును.

భారతజాతి మానవజాతి యంతటిలో అత్యుత్కృష్టమగు మహనీయ లక్షణ సంపన్నతగలది. ఇది యొక మహోద్దేశపూరితమైన జాతి. భారతజాతి మహోద్దేశము సర్వప్రపంచ రక్షకమైనది. ''మతము లేక ఆధ్యాత్మిక జ్ఞాన తత్త్వము భారతదేశమునకు గుండెకాయ. అదియే భారతజాతికి వెన్నెముక. అదియే భారతజాతికి చోదనశక్తి. అది భారత జాతి జీవనాడి, ముఖ్యప్రాణము'' నని శ్రీస్వామి ఘోషించినాడు. మనము మన స్వధర్మమును గుర్తెరిగి,అనుష్ఠాన సహితోపదేశమును లోకమునకు జేయగలుగునపుడే,మనము సత్యసంధులమై దేవునియెదుట మనము నిర్భయముగా నిలువగలము. ''స్వధర్మ మపిచా వేక్ష్య నవికంపితుమర్హసి.'' సర్వ ప్రపంచ మందలి సకల మానవజాతిని బ్రహ్మజ్ఞానోపదేశముచే దైవోన్ముఖులనొనర్చి,మహీ మండలమును స్వర్గ మండలముగా మార్చవలసిన అఖండ బాధ్యత, భారతజాతికి గల పావనతమ కర్తవ్యమై, నిర్వహింపవలసి యున్నది. మనము దీనులమై యుండుట మన కపచారమే కాక లోకాపచారముకూడ నగుటచే, మనకది గర్హ్యమైనది. మనలో భగవానుడు దివ్యజ్యోతియై, సహస్రకోటి రవికాంతి నవహసించు అనల్పకాంతితో ప్రకాశించుచున్నాడు. అది మన స్వరూపమే. మన మొక జాతికి శాశ్వత దాస్యమొనర్చి, ప్రగ్గవలసిన దుఃఖము నేల అనుభవింపవలెను. ''ఉత్తిష్ఠత! జాగ్రత! ప్రాప్యవరాన్ నిబోధత! క్షురస్య ధారా నిశితా దురత్యయా దుర్గం పథస్తత్కవయో వదంతి' దీనినే శ్రీ స్వామి స్వచ్ఛందముగా నిట్లనువదించినాడు.

''లెమ్ము! మేల్కొనుము! గమ్యస్థానము జేరు నరకు ఎప్పుడు ఆగవలదు.''

ఐశ్వర్యముకాని దారిద్ర్యముకాని బాహ్యము నుండి వచ్చునదికాదు. అది కేవల మాంతరంగికము. ఆత్మనుండి ఆకసము, ఆకసము నుండి వాయువు, వాయువునుండి అగ్ని, అగ్ని నుండి అపస్సు లేక జలము, జలమునుండి పృథ్వీభూతము, అందుండి ఓషధులు, అందుండి అన్నము అనగా సర్వసంపదలు గలిగినవి. అందుచే నైశ్వర్యమంతయు ఆత్మ సంజాతమై యున్నది. ఆత్మయందు విశ్వాసముంచి, అఖండైశ్వర్యము ననుభవింపుమని శ్రీ స్వామి బోధించెను. ఈ యాత్మ విశ్వాస దారిద్ర్యముచే బాహ్య దారిద్ర్యము సంభవించినది. అందుకే శ్రీ స్వామి మదరాసుకు అమెరికానుండి తిరిగివచ్చి, పార్థసారథి కోవెల యొద్ద నుపన్యసించుచు, ''మనము భారతజాతిని మేల్కొల్పి, క్రియా పరతంత్ర మొనర్చుటకు, మనకు 500 మంది యువకులు, 5 లక్షల రూకలు గావలసియున్నది. యువకులనగా సచ్ఛీల బలసంపన్నులగు యువకులుగాని, దైన్యమూర్తులుగారు. ఇక ధనము మాట లెక్కలోనిదిగాదు. ధీరత గలిగిన మనుజులు దొరకరుగాని ధనమున కెన్నడును లోటురాదు. ధనము కావలసినచో, పార్థసారథి పాదములపై శిరములు వాల్చి, కృతాంజలులై చూడుడు. సువర్ణ వృష్టి గురియగలదు. ధనమును మనుష్యులు చేయుదురుగాని, మనుష్యులను ధనము చేయుటెన్నడైన జూచితిరా?'' యని పలికెను.

శ్రీ వివేకానంద శంఖారావము, ఆసేతు శీతనగము మారుమ్రోగినది. ''దీర్ఘతమ నిశాకాల మంతరించినది. గాఢనిద్రనుండి మేలుకొనగాంచి భారత-మాత్రమే లేచినది. ప్రపంచములో నే. శక్తియు నా తల్లి పురోగతి నరికట్టజాలదు'' అని శ్రీ స్వామి దివ్యఘోష చేసెను. అమెరికానుండి వచ్చిన జగద్గురు స్వామి వివేకానందుడు కొన యూపిరితోనున్న భారతమాత దైన్యమును బాపి, అంధనము బాపి, పథ్యమిచ్చి, బలము చేకూర్చి ఆరాధించిన వీర పుత్రుడై, భారత జనకోటికి వీర సన్యాసియై, పూజ్యత గాంచెను.

''భారతజాతి తన మితిమీరిన మంచితనముచే — అవమాన దాస్యముల పాలై చెడినది. ప్రతి భారతీయుడు నా సోదరుడు. బ్రాహ్మణుడైనను పెరయా లేకపంచముడైనను,క్రైస్తవుడైనను, ముస్లిమైనను, అందరు నా సోదరులే. అందరికంటె దరిద్ర స్వరూపమున నవతరించిన భిక్షుకకోటి నా రక్తమునకు జెందినవారే, దేవుని జూచుట కెచట వెదకుచున్నావు? మానవునిలో నీవు దేవుని జూడలేకున్న నీకెక్కడ నాతడు గోచరింపడ''ని స్వామి గర్జించి ప్రచండ ప్రచారము చేసి, భారత మాతృ దైన్యమును బాపెను.

ఆనందసూక్తమ్

రాముడు కృష్ణుడేకముయి రాజిలినట్టియశంబు దక్కె నీ
స్వామికి; తద్వచోమధురవాసన వాసనలూద్వజేసి నీ
నామము మార్చె నర్వసుజన స్తవనీయనయప్రవక్తి కా
రామము వై తివీవు ఖరా ! యిది యెట్టితపఃఫలం బొకో !

గురు కరుణాసుధాఝరి అకుంఠిత లుంఠనమై నినున్ మహే
శ్వర పరతేజమున్ గనినవానిగ జేయగ ధన్యమూర్తివై
నరజనసంఘమునందు సగుణస్థితి నిర్గుణనిష్ఠగాంచి తీ
వరుదుగదా! గదాధరుని యాశ్రయ మాశ్రయకల్పకంబుగా !

నీ గళ మొక్కరీతి నవనీతలమెల్లను మారుమ్రోగగా
తీగలు నోగవారి దశదిక్తటముల్ గురుదేవదత్త శం
ఖాగమరాగబంధుర సుఖస్థితి నందినవారి ! యే మహా
యోగులు మూర్తి దాల్చిరికదో భవదీయ తనూవిలాసులై.

పలికినమాట ఒక్కొకటి పార్థశరమ్మయి వార్ధికావలన్
గల తెలిరూపువారల మొగాలకు నూత్నవివేకభానురే
ఖలను లగించి భారతముఖప్రథితశ్రుతిగీతికాసుమాం
జలులు గడించుకొన్నది విశాలయశఃపరిధిప్రసన్నమై.

భారతభూమి పీరులకు పట్టిన కొమ్మ యటంచు పేరు నూ
రూరను చాటి యుచ్చకపుటొజ్జల పజ్జల నుజ్జగించి వి
ద్యారుచిరార్థబోధలు సదా పచరించి పరిష్కరించి, నీ
భారతమాతకున్ మిగులపన్నెనుగూర్చితి వీ వొకండవే.

ఉపనిషదుక్తులన్ నిశితయుక్తులతో వివరించి వాగ్ఝరీ
కృపణుల నోళ్ళు మూసి, పలికించి శ్రుతుల్ విమతుల్ నుతింపగా
త్రపగని; భారతీయ జయదర్ప మెలర్పగ సంచరించితే
నిపుణమతిన్; మహామతివి నీకృతి నేమి వచింతు స్వామిజీ.

ధన్యుడ వాదిశంకరు విధమ్మున, ఆత్మ మతప్రవక్తృ మూ
ర్ధన్యుడ వీశ్వరాగమ విధాన నిధాన పథావలంబివౌ
మాన్యుడ వార్ష వాక్కథనమార్గ నిరర్గళ దివ్య వాగ్ఝరీ
గణ్యుడ విట్టివారలు యుగంబున కొక్కరె యుద్భవించెడున్.

అన్నము వస్త్రమున్ చదువటంచును మూడును గల్గినన్ కదా
యున్నరలోకమెల్ల తరియించెడి నంచు వినూత్నబోధతో
మున్నును మిన్ను నేకమగుమాడ్కి నొకే శ్రుతి గీతపల్కి నా
వున్న దిదే యటంచు గ్రహియించిరి మానవులెల్ల రావయిన్.

ఆనందించిన దానికిన్ ఫలము సంఘారోగ్యమైనన్, మనో
ధ్యానంబందినదానికిన్ ఫలము లోకారాధనంబైన నీ
జ్ఞానంబే సరియైన దంచును స్వదేశశ్రేయముం గోరి బో
ధానందామృతమూర్తివైతివి వివేకానంద విద్యాగురూ!

—శ్రీ యామిజాల పద్మనాభస్వామి

గ్రంథ సమీక్షలు :

మధుర శాకుంతలము

కాళిదాసుని శాకుంతల నాటకమునకు శ్రీ చర్ల గణపతిశాస్త్రిగారి తెనిగింపు. ఆర్ష గ్రంథమాల, సమ్మిశ్రగూడెము, నిడదవోలు పోస్టు, పశ్చిమ గోదావరి జిల్లా, వెల రు. 1—25 న. పై. కాళిదాసు శాకుంతలమువిూద ఎన్నో ఆంధ్రీకరణములు వచ్చినవి. వచ్చుచున్నవి. మూలమందలి మాధుర్య మట్టిది. అనువాదము మచ్చునకు శకుంతల నత్తవారింటికి పంపునప్పుడు కణ్వుడనుకొన్న మాట యిది యొకటి చాలును.

''ఇపుడే యేగు శకుంతలంచు హృదిలో
నేదో పడెన్ ఖెంగ, బా
ష్పపు పొంగాపుట గొంతు బొంగురగు జా
పా మొద్దువారెన్ వ్యథన్
విపినావాసుల మేమె ప్రేమ నిటులన్
జింతిల్ల నింకెట్టి దుః
ఖపు పాలొందుదురో సుతావనవియో
గార్తిన్ గృహస్థుల్ జనుల్ !

ఇందులో తుది పాదమున యతి భంగము కూడను.

త్యాగరాజీయము

కవి : దర్భా వెంకటశాస్త్రిగారు. ముద్రణ సహాయకులు: శ్రీ తాడివాళ్ళ జగన్నాథరావుగారు, భీమవరము,పశ్చిమగోదావరిజిల్లా. ఇది శ్రీత్యాగరాజ స్వామివారి చరిత్ర. పద్యరూపములో కథా ప్రధానముగ రచింపబడినది. భాష సరళము. భావము భక్తిప్రధానమే కాని, పద్యముకంటె వచనములోనే వీరు రచించిన బాగుండెడిది.

—శ్రీ కల్లూరి వెంకటసుబ్రహ్మణ్య దీక్షితులు

సవరణ

జనవరి 14 వ తేదీ ఆంధ్రప్రభ సంక్రాంతి సంచికలో 4 వ పేజీలో ప్రచురించిన ''కావకోటి పీఠమునకు చెందిన రాయలవారి శిలాశాసనము'' అనే వ్యాసములో 4వ కాలములో పాదవూరు బదులు ''పొడవూరు''అని, మదప్పరము, మాదప్పరము అనువానికి బదులు ''మడప్పిరము'' అని, పదయప్పట్టు బదులు ''పడైప్పట్టు''అని, 5వ కాలములో ఎరిప్పటి బదులు ''ఏరిప్పట్టి'' అని, జరితప్పట్టు బదులు ''జీవితపట్టు''అని, తిరువిటప్పరముబదులు''తిరువిళప్పరము''అని, పల్లిక్కండపి బదులు ''పళ్ళిచ్చందమ్'' అని, తిరువాయుం బదులు ''తిరుపయుం'' అని, నిలమాయి.అలగియ తిరుమాదం బదులు ''నిలైమై అళగియతిరుమడం''అని,తిరువావుక్కరశంబదులు ''తిరునావుక్కరశు'' అని, తిరువదుత్తరాయి బదులు ''తిరువావదుతురై'' అని చదువుకోవలసినదిగా కోరుచున్నాము. అదేవ్యాసములో 3 వ కాలంలో ''ఆంద్రార్కము'' అనుటకు బదులు ''ఆచంద్రార్కము'' అని ఉండవలసినదిగా గమనించ కోరెదము. —ఎడిటర్.

గ్రంథస్వీకారం

[illegible]: రచన: బోయి భీమన్న, వెల: రూపాయి, ప్రతులకు: సుధేరా గిరీకస్, 92/2 ఆర్. టి. విజయనగర్‌కాలనీ, హైదరాబాద్.

పంచకర్తి — పరీక్ష: రచన:కొత్త సత్యనారాయణచౌదరి, రెక్టరర్, పి. బి. యస్. కాలేజి, నిడుబ్రోలు, గుంటూరు జిల్లా, వెల:0.75న. పై.

అర్చనశ్రీలు: (సంబ) రచన: వానమామలై, వెల: ఐదు రూపాయలు, ప్రతులకు: తెలుగు వెలుగుయి పబ్లికేషన్సు, వారణాసివారి ఇల్లు, కూచిమంచి అగ్రహారం, అమలాపురం.

అనుభవానికి పాటలు: రచన : చంద్రదనూజీ, (ఆంధ్ర విశ్వ సాహితీ అనుబంధ ప్రచురణ, వెల:1—80న. పై. ప్రతులకు: ఆంధ్ర విశ్వ సాహితి, 208 బోయిగూడా, సికింద్రాబాద్.

విజ్ఞానవాహిని—1, తెలుగు భాషాసమితి ప్రచురణ, ప్రతులకు: విజ్ఞానవాహిని, తెలుగు భాషా సమితి, 27, యూనివర్సిటీ బిల్డింగ్స్, మద్రాసు—5.

చంద్రభాను:(బాలల మాసపత్రిక జనవరి 63, ఎడిటర్:కోలపాటి, విభ్రవతి వెల:50న.పై. ప్రతులకు: మేనేజరు, 'చంద్రభాను', నెల్లూరు.

సౌందర్య: ప్రారంభ సంచిక—జనవరి'63. వెల 40 న. పై. ఎడిటర్ మహతి, 6, అల్లిపట్నమ్ వీధి, మదరాసు—2.

తార:— సచిత్ర మాసపత్రిక—జనవరి'63, ప్రారంభ సంచిక, వెల 50 న. పై. ఎడిటర్: ఎ. హెచ్. టి. రామారావు, సత్యనారాయణపురం, విజయవాడ—3.

శరత్—ఆలేఖ్య—రచన: లత, మూల్యం: రు. 5—00, ప్రతులకు: వంశీ ప్రచురణలు, విజయవాడ—3.

రాగరేఖలు: రచన: జి. వి. కృష్ణారావు, వెల: రు. 3—00, ప్రతులకు: ప్రజా ప్రచురణలు, పవరుపేట, ఏలూరు.

పూర్వస్మృతులు: రచన: నూతి వెంకటేశ్వరరావు, జామి అప్పన్నస్ట్రీట్, సీతన్నపేట, విజయవాడ—3, వెల: 1—00.

బంగారు: రచన: కె. సభా, వెల: 1—25, ప్రతులకు: రమణా పబ్లిషర్స్, హైరోడ్, చిత్తూరు.

హిందూమత తేజఃప్రభ: (గ్రంథకర్త: తిరుక్కోవలూరు పెద్ద స్వాములు, శ్రీ కుమార ఆదినరహాచార్యులు, కేరాఫ్ శ్రీ ఊటుకూరి హయగ్రీవగుప్త, అడ్వకేటు, బాపట్ల, వెల: రు. 1—50.

దేశరక్షణ: రచన: డి. జోగారావు, వెల: 50 న. పై. ప్రతులకు: రిపబ్లిక్ ప్రెస్, కాకినాడ. (శ్రీకృష్ణశీలలు: పాలంకి సూర్యనారాయణ కవి, ఉప్పాడ (పిఠాపురం తాలూకా).

ఉదయసాహితీ పబ్లికేషన్స్, విజయవాడ—1 వారి పుస్తకాలు. 1. పరువు పోయింది (స్త్రీపాత్ర లేని నాటిక), రచన: పెమ్మరాజు భానుమూర్తి, వెల: 0—75 న. పై.

2. ప్రతీకారం—(నాటికలు), రచన: స్వర్ణ రాజ హనుమంతరావు, వెల: ఒక రూపాయి.

3. మహారథి కర్ణ: (ఐదు ఏకపాత్రాభినయ నాటికలు) రచన: సోంపల్లి బాపయ్య, వెల: 0—75.

అక్షర రక్ష—తుదివిజయం మనది నిజం: రచన: కాళోజి నారాయణరావు, హన్మకొండ పోస్టు, వరంగల్, ప్రతులకు: 8 న. పై. పోస్టేజి పంపవలెను.

వివేకవాణి—స్వామి వివేకానంద: మూల్యం: 25 న. పై. జాగృతి ప్రచురణ, విజయవాడ—2

శ్రీ మద్భగవద్గీత: అనువాదకులు: పురాణపండ రామమూర్తి, వెల: రూపాయి, ప్రతులకు: పి. రాధాకృష్ణమూర్తి, కార్యదర్శి: ఆధ్యాత్మిక ప్రచారకసంఘం, విక్రమహాలు, రాజమండ్రి.

శబ్దోత్పత్తి శతకము: 3: గ్రంథకర్త: కోగంటి దుర్గామల్లికార్జునరావు, టవున్ హైస్కూలు, గుడివాడ, వెల: 0—50.

ఏకాంతసేవా విలాసము: మద్దిరాల వెంకటరాయకవి ప్రణీతం, వంగెద్దు శ్రీ గిరిసోదరుల సేకరణ, నడకుదురు టి వీరరాజుకవి పరిష్కృతం వెల: 2—00, ప్రతులకు: కాళహస్తి తమ్మారావు అండ్ సన్సు, రాజమహేంద్రవరం.

జలుబులు, నొప్పులు, బాధలకు
లిటిల్స్ ఓరియంటల్ బామ్

నొప్పులు, బాధలకు లిటిల్స్ ఓరియంటల్ బామ్ తక్షణమే శమనం చేకూర్చి దీర్ఘకాలం గుణమిచ్చును. జలుబులు, నొప్పులు, బాధలు వగైరాలకు సర్వతోముఖంగా అది కల్పించే ప్రత్యేక శమనమువల్లనే, ప్రపంచఖ్యాతి గాంచినది. అందుచేతనే లిటిల్స్ ఓరియంటల్ బామ్ ప్రతి యింటిలో నిత్యంగా వుంచబడుతుంది.

సృష్ట్యాదిగత సౌరాబ్దాలు: కల్పాదిగత సౌరాబ్దాలు

ది 14—1—1963 వ తేదీ ఆంధ్రప్రభలో శ్రీ వడ్లమూడి గోపాలకృష్ణయ్యగారు "కలిగతాబ్దాల గణనలో చిరంగా జరుగుచున్న పొరపాటు" అను శీర్షికతో నొక వ్యాసమును ప్రకటించిరి. అందు 5—4—1962 తేదీ నాటికి భూమి పుట్టి సరిగ్గా నూటతొంభైయేడుకోట్ల పన్నెండు లక్షల, ఇరవై యొక్క వేల డెబ్బై ఐదు సంవత్సరాలు (197,12,21,075) గడచాయి. అని మే నెలలో ప్రకటించినట్లు వ్రాసినారు.

ఇంకను వారి వ్యాసముయొక్క చివరభాగములో నిట్లు వ్రాసినారు:

"కలిగతాబ్దాల విషయంలో చిరకాలంగా జరుగుచున్న పొరపాటును మనదేశంలో ప్రామాణిక పంచాంగకర్తలు కీర్తి గణించిన శ్రీ పిడపర్తి వారు గాని, ఆదరకు కేంద్రప్రభుత్వం నియమించిన పంచాంగ సంస్కరణ సంఘమువారుగాని గుర్తించకపోవడం నా కెంతగా ఆశ్చర్యాన్ని కలిగించ

శ్రీ మధుర కృష్ణమూర్తి శాస్త్రి

లేదు. శాస్త్రీయంగా అనేక గ్రంథరాజాలను సృష్టించిన ఖగోళ జ్యోతిశ్శాస్త్ర వేత్తలైన మన పండితులే గుర్తించలేనప్పుడు యితరుల సంగతి యేమని చెప్పగలం? వచ్చే సంవత్సరం వెలువడే పంచాంగాలలోనైనా 5064 గా వెయ్యక 5076 గా ప్రకటించడంద్వారా చిరకాలంగా జరుగుచున్న పొరపాటును సవరించవలసినదిగా విజ్ఞప్తి చేయుచున్నాను."

"సౌరచాంద్రమానాలు రెండూ ఒక్కటే. సౌరచాంద్రమానాల మధ్య భేదాలున్నాయని, అవి రెండూ భిన్నమానాలనీ చిరకాలంగా పండితులు అభిప్రాయపడడం జరుగుచున్నది. అది కేవలం తాత్కాలికమైన పట్టి భ్రమమాత్రమే. కాగా యీ సృష్టి సంవత్సరాలను చాంద్రమానమన్నా సౌరమానమన్నా ఏర్పడే యిబ్బంది యేమీలేదు" అని తమ అభిప్రాయములను వ్యక్తపరిచిరి.

పంచాంగకర్తలు 5—4—1962 తేదీ (శుభకృత్సంవత్సర చైత్రశుద్ధ పాడ్యమి)కి తమ పంచాంగాలలో సృష్ట్యాది గత సౌరాబ్దములు —— 195,58,85,063 (నూటతొంభై అయిదు కోట్ల ఏభై ఎనిమిది లక్షల యెనభై అయిదువేల అరవై మూడు) అని, కల్యాది గతసౌరాబ్దములు 5063 అని వ్రాసియుండుటకు గల కారణములే క్రింది ప్రమాణ వచనములను బట్టి వేయబడినవి గ్రహించవలసి యున్నది.

పంచాంగ కర్తల కాధారగ్రంథములు సిద్ధాంత గణితములు 3 రకములు. (1) సిద్ధాంత గ్రంథములు (2) తంత్రగ్రంథములు, (3) కరణగ్రంథములు.

సిద్ధాంత గ్రంథములనగా సూర్యసిద్ధాంతము, వశిష్ఠసిద్ధాంతము, పితామహ సిద్ధాంతము మొదలయినవి. వీనియందు కల్పాదినుండే గణితములు చెప్పబడును.

తంత్రగ్రంథములలో కల్యాదినుండి గణితములు చెప్పబడును.

కరణ గ్రంథములలో శాలివాహన శకాది గణితములు చెప్పబడును.

సిద్ధాంత గ్రంథములలో బహుళ ప్రచారమందున్న "సూర్యసిద్ధాంతము" లోకాల గణనమును గురించి 1 వ అధ్యాయములో నిట్లు చెప్పబడినది:

సురాసురాణా మన్యోన్యం అహోరాత్రం విపర్యయాత్!
తత్షష్టిః షడ్గుణా దివ్యం వర్షమాసుర మేవచ" 14 శ్లో.

360 మానుష సౌర సం. రములు 1 దివ్య సంవత్సరమగును.

(365 ది. 15 ఘ. 31 = వి. 30 వి. ల కాలము 1 సౌరసంవత్సరమగును)

తద్ద్వాదశ సహస్రాణి చతుర్యుగము దాహృతం
సూర్యాబ్ద సంఖ్యయాద్విత్రి సాగరై రయుతాహతైః!! 15 శ్లో.

12000 (పన్నెండువేల) దివ్యసంవత్సరములు నాలుగుయుగముల సముదాయ ప్రమాణమగును. (ఒక మహాయుగమగును) అనగా 12000×360 మ. సౌ. సం. = 43,20,000 (నలభై మూడు లక్షల ఇరవైవేల) సౌర సంవత్సరములగును. (కృత, త్రేతా, ద్వాపర, కలియుగముల ప్రమాణము).

యుగస్యదశమోభాగశ్చతుస్త్రి ద్వ్యేకసంగుణః
క్రమాత్కృత యుగాదీనాంషష్ఠాంశః
సంధ్యయోః స్వకః శ్లో 17.

ఒక మహాయుగములోని 10 వ వంతును 4,3,2,1 సంఖ్యలచే గుణించగ వచ్చిన ప్రమాణములు కృతాది యుగ ప్రమాణము లగును.

మన్వంతరమును గురించి,

యుగానాం సప్తతిస్సైకా
మన్వంతర మిహోచ్యతే!
కృతాబ్ద సంఖ్య స్తస్యాంతే
సంధిః ప్రోక్తో జలప్లవః !! 18 శ్లో.

71 మహాయుగముల ప్రమాణము ఒకమన్వంతరము. మన్వంతరమున కంత్యములో కృతయుగ ప్రమాణ సం. రముల కాలము మన్వంతరసంధి కాలము.

ఒకమహాయుగ ప్రమాణము 43,20,000×71 =	30,67,20,000 మన్వంతర ప్రమాణం
సంధికాల ప్రమాణము (కృతయుగ ప్రమాణము)	17,28,000
సంధితో గూడిన ఒక మన్వంతర ప్రమాణ సం. లు.	30,84,48,000

ససంధయస్తే మనవః కల్పేజ్ఞేయాశ్చతుర్దశ
కృతప్రమాణః కల్పాదౌ సంధిః పంచదశః
స్మృతః. 19 శ్లో.

తమ తమ సంధికాలములతో గూడిన 14 మన్వంతరములు కల్పాదియందు ఆది సంధికాలమొక కృతయుగ ప్రమాణ సం. లు కలిపినయెడల ఒక కల్పమగును.

సంధికాలముతో గూడిన ఒక మన్వంతరము 30,84,48,000×14 = 431,82,72 000 + కల్పాది సంధి ప్రమాణము (కృతయుగప్ర) 17,28,000 = 432,00,00,000 (నాలుగువందల ముప్పై రెండు కోట్ల సం. రములు) వచ్చును. ఇది కల్పము యొక్క ప్రమాణముగ చెప్పబడినది. శ్రీ వడ్లమూడి గోపాలకృష్ణయ్య గారిచే నియ్యబడిన ఆధర్వణవేదమందు చెప్పబడిన సృష్టి పరిమాణ సం. లు పైదానితో సమానముగ యున్నవి.

తరువాత సూర్య సిద్ధాంతములో.

కల్పాదస్మాచ్చమనవఃషడ్వ్యతీ తాస్ససంధయః
వైవస్వతస్యచ మనోర్యుగానాం త్రిఘనోగతః
అష్టా వింశాద్యుగా దస్మా ద్యాతమేత త్కృతం యుగం
అతః కాలంప్రసంఖ్యాయ సంఖ్యామేకత్ర పిండయేత్.

ఈ కల్పములో తమసంధికాలములతోగూడిన 6 (ఆరు) మన్వంతరములు గతించినవి. 7 వ మన్వంతరము (వైవస్వత మన్వంతరము) లో 27 (ఇరవైఏడు) మహాయుగములు గతించినవి. ఈ 28 వ మహాయుగములో నీగ్రంథముచెప్పు సమయమునకు కృతయుగము గతించినది. ఈ సంఖ్య నంతను ఒక మొత్తమును చేయవలయును.

బ్రహ్మాగత సం.లు పోగా 195,58,85,063 వచ్చినవి.

ఈశ్లోకములవలన కల్పాదిసంధితో లెక్కచూడవలయునని తేలినది. కల్పాదిసంధినుండి బ్రహ్మకు సృష్టిని పూర్తిచేసి వస్తువులను చైతన్యవంతములుగచేసి వ్యవహారములోనికి తీసుకొని వచ్చుటకు 1,70,64,000 సం. లు పట్టినట్లును, ఆటు తరువాతనే సూర్యచంద్ర నక్షత్రాదుల వ్యవహారము ప్రారంభింప బడినట్లు తెలియుచున్నది.

ఈ కారణములచే సూర్య సిద్ధాంతాది గ్రంథాధారములను బట్టి పంచాంగ కర్తలు తమపంచాంగములలో సృష్ట్యాది గతసౌరాబ్దములను 5—4—1962 కి 195,58,85,063 వ్రాసి అంతస్సూర్వపుపంక్తిలో సృష్టికాల బ్రహ్మాద్యానగత స్యాబ్దబ్రహ్మణః గతసౌరాబ్దాః 1,70,64,000 సం. లను వ్రాయుదురు.

సూర్యసిద్ధాంతములో 1 వ అధ్యాయము 45,46,47 శ్లోకములలో నిట్లున్నది:

షణ్మనూనాం తు సంపీడ్యకాలం
తత్సంధి భిస్సహ
కల్పాదిసంధినా సార్థం వైవస్వత మనోస్తథా
యుగానాంత్రి ఘనం యాతం
తథాకృత యుగంత్విదం
ప్రోజ్ఝ్యసృష్టేస్తతః కాలం
పూర్వోక్తం దివ్య సంఖ్యయా
సూర్యాబ్దసంఖ్యయాజ్ఞేయాః
కృతస్యాంతేగతా అమీ.
ఖచతుష్కయమాద్ర్యగ్నిశరరంధ్ర నిశాకరాః

ఈశ్లోకములలో సంధులతో గూడిన 6 మన్వంతరప్రమాణ కాలమును, కల్పాదిసంధి కాలమును కృతయుగప్రమాణ సమకాలమును వైవస్వత మన్వంతరములో 27 మహాయుగ ప్రమాణ కాలమును, 28 వ మహాయుగములో నీకృతయుగమును మొత్తముచేసి, ఆమొత్తముల నుండి సృష్టి కొరకైన సం. రములను తీసివేయగ యీ కృతయుగాంతమునకైన సౌరసంవత్సరములు 195,37,20,000 (నూట తొంభై అయిదుకోట్ల ముప్పై ఏడులక్షల ఇరవై వేలు) ఈ సంఖ్యకు త్రేతా, ద్వాపర, కలిగత సం. లను 21,65,063 కలిపినయెడల 195,58,85,063 మాత్రమే వచ్చును.

దీనినే సృష్ట్యాదిగతసౌరాబ్దములని వ్యవహరించవలయుననియు, సృష్టిచేయుటకు పట్టిన కాలముతోగూడిన 197,29,49,063 సం. లు కల్పాదినుండి 5—4—62 కి గతాబ్దములని

సంధికాలముతోగూడిన 1 మన్వంతరప్రమాణము	30,84,48,000×6
సంధులతో కూడిన 6 మన్వంతరముల ప్రమాణ కాలము	185,06,88,000
7 వ మన్వంతరములో 27 చతుర్యుగముల ప్రమాణ కాలము	11,66,40,000
43,20,000×27 = 11,66,40,000	196,73,28,000
28 వ మహాయుగములో గతించిన కృతయుగ ప్రమాణము	17,28,000
	196,90,56,00
కల్పాది యందుగల సంధికాలము కృతయుగప్రమాణము	17,28,000
సూ. సి. చెప్పిన నాటికి లయినకాలము	197,07,84,000
28 వ మహాయుగములో త్రేతాయుగం	12,96,000
	197,20,80,000
28 వ మహాయుగములో ద్వాపరయుగము	8,64,000
	197,29,44,000
28 వ మహాయుగములో కలిగతము	5063
	197,29,49063
(ఈ సం. రములు కల్పాది సంధితోకలిసిన సం. లు 5—4—1962 కి (సూ. సి. రీత్యా)	
ఈ సంఖ్యలో కల్పాది సంధిప్రమాణంతీసి 12 సం. రములు కలిపితే వ. గో. గారిచేచెప్పబడిన సం. రములు వచ్చును.	17,28,000
	197,12,21063
	12
ఇవి వ. గో. గారి ప్రకారము వచ్చిన సం.లు.	197,12,21,075

సూర్యసిద్ధాంతరీత్యా కల్పాదిసంధితోగూడ లెక్కగట్ట వచ్చిన సం. రములు (5—4—1962 కి) 197,29,49,063. ఇవి వ. గో గారిచే చెప్పబడిన సంఖ్యకంటె ఎక్కువ.

తరువాత సూర్య సిద్ధాంతములో

గ్రహర్క్ష దేవ దైత్యాది
సృజతోఽస్య చరాచరం
కృతాద్రి వేదదివ్యాబ్దాః
శతఘ్నావేధసోగతాః 24 శ్లో.

(గ్రహములు, నక్షత్రములు, దేవతలు, రాక్షసులు, భూమి, భూధరములు మొదలయినచరాచర జగత్తును సృష్టించుటలో బ్రహ్మకు 4,74,000 దివ్యసం. లు గడచెను.

అనగా 4,74,000×360 మ.సౌ. సం= 1,70,64,000 లు కల్పాది నుండి గతించినవి. దీనిని పై సంఖ్యలో తీసివేయగ శేషమిట్లుక్రింది విధమున వచ్చును:

197,29,49,063 లో నుండి 1,70,64,000 సృష్టించుటలో వ్యవహరించ వలయుననియు, యీరెండు సంఖ్యలకుగల మధ్యతేడా 1,70,64,000 సం. బ్రహ్మసృష్టి ప్రారంభము మొదలు సృష్టి వ్యవహారారంభ కాలమువరకు అయిన సం.రములనియు సూర్యసిద్ధాంతముచే సిద్ధాంతీకరింపబడినది.

శ్రీ గోపాలకృష్ణయ్యగారు కల్పాది సంధిని వదలి కలిలో 12 సం.రములుపెంచి చూపించిన సంఖ్య సూర్యసిద్ధాంతములో చెప్పిన దానికంటె ఒకవిధముగ తక్కువ, ఒకవిధముగ యెక్కువనై యున్నది. పంచాంగ కర్తలు కల్యాది గతాబ్దములను 5063 గా గ్రహించి వేసియుండుటకుగల కారణమును గురించి పర్యాలోచించగ, కలియుగములో 3179 సం. రములలో శాలివాహన శకారంభమై యిప్పటికి 1884 సం. రములు గతించి నందున, యిప్పటికి గతకల్యబ్దములు 5063 అని పంచాంగములలో వాడబడుచున్నది. కల్యాదినుండి 3179 సం. రములలో శాలివాహన

1. 12,000 ÷ 10×4 = 4,800 ది. సం.×360 మ—సౌ—సం = 17,28,000 కృతయుగము.
2. 12,000 ÷ 10×3 = 3,600 ది. సం.×360 మ—సౌ—సం = 12,96,000 త్రేతాయుగము
3. 12,000 ÷ 10×2 = 2,400 ది. సం.×360 మ—సౌ—సం. = 8,64,000 ద్వాపర యుగము
4. 12,000 ÷ 10×1 = 1,200 ది. సం.×360 మ—సౌ—సం = 4,32,000 కలియుగము.

12,000 ది. సం×360 మ—సౌ—సం = 43,20,000 మహాయుగము.

శకారంభమైన దన్నమాట సత్యదూరమే అయిన యెడల 5063 కలిగతాబ్దములు సత్యదూరమే కాగలవు. ఈవిధములైన ఆధారములననుసరించి పంచాంగ కర్తలు సృష్ట్యాది గతాబ్దములని చెప్పచున్నసంఖ్య సూర్యసిద్ధాంతాది సిద్ధాంత సిద్ధాంతమే. పోతే యింక శ్రీ గోపాలకృష్ణయ్యగారి లెక్క అటు కల్పాది నుండిగాక (ఆదిసంధితో గూడిన కల్పాది) ఇటు సృష్టి వ్యవహారారంభ కాలము నుండి గాక మరొక మధ్యమార్గము ననుసరించి వేయబడినది. ఈ సందర్భములో సూర్యసిద్ధాంత ప్రవచన కారుడగు సూర్యాంశ పురుషుడే ప్రమాద భరితుడో లేక గోపాలకృష్ణయ్యగారే ప్రమాద భరితులో విచారించ వలసి యున్నది. సిద్ధాంత రీత్యా అహర్గణానయనము, సౌరచంద్రగణితములు సౌరచాంద్రీకరణము, చాంద్రసౌరకరణము మొదలయిన గణితప్రక్రియలద్వారా యింకా విమర్శించి చూడవలసి యున్నది.

'కొండపడుచులు' శ్రీ ఎం. శంకర్రావు

పాపపుణ్యాలు

(6 వ పేజీ తరువాయి)

డెల్గా క్రోధం పుట్టుకొని పుట్టుతుంది. "కామః సపిష ప్రతిహతః కేన చిత్ క్రోధత్వేన పరిణమతే" అని గీతాభాష్యం చెబుతున్నది. కామం దేనితోను తృప్తి చెందదు. ఉపభోగంతో అది శమించకపోవడమేకాక, అధికర్దన మవుతున్నది. అగ్నికి కృష్ణవర్త్మని పేరు. పోయినచోటంతా మసి చేయడం దాని గుణం. అగ్ని, హవిస్సు పోసేకొద్దీ ప్రవృద్ధ మవుతుంది. కామమూ అంతే. కామం తీరినవెంటనే సంతోషపూర్వకమైన తుష్టి వెనువెంటనే యింకా కావలె అనే అసంతుష్టి పుట్టుతుంది. దాని ఆకలి తీరేది కాదు. అందుకే దాన్ని మహాశనమని అన్నారు. కామం విఫలమైనప్పుడెల్లా, క్రోధం పుట్టుకొస్తున్నది.

నైషధ కావ్యంలో కలిదేవతకు, కామక్రోధ లోభమోహాదులు సైన్యాధిపతులని వర్ణించారు. ఈ సైన్యాధిపతులకు స్తుతిపాఠకు లున్నారు. వారు చెబుతున్నారు. అందు క్రోధుడిని గూర్చిన శ్లోకం.

దుర్గం కామాశుగేనాపి
దుర్లంఘ్య మవలంబ్య యః
దుర్వాసో హృదయం లోకాన్
సేంద్రా నపి దిధిక్షతి —

కాముడికి సర్వత్రా ప్రవేశార్హత, శక్తి ఉన్నది. వాడు పోలేనిచోటు లేదు. అతడు మహావీరుడు. కాని, క్రోధుడు కామునికంటే బలవంతుడు. క్రోధుని దుర్గం కామబాణానికి అలంఘ్యంగా వుంది. వాని బాణం క్రోధుని కోటలోనికి వెళ్ళలేకున్నది. "ఇది నిజంగా దుర్గం. ఈ కోటలో కూర్చున్నానంటే ఈ ఇంద్రాది దేవతలు ఒక లెక్కనా నాకు ? వీరినంతా ఒక చేయిచూస్తాను" అని క్రోధుడు అంటున్నాడట. అట్టి క్రోధుని దుర్గ మేది అని అంటే, దుర్వాసుని హృదయం అట. దుర్వాసుడిముందు పుష్పబాణుడి ప్రతాపం కానికి చెల్లదు. ఎందుకంటే ఆయన క్రోధ భట్టారకుడు.

రజోగుణభావాత్మైన కామ క్రోధములే మనం చేసే పాపాలకు కారణం. మహాశనుడు కాముడు. మహాపాపి క్రోధుడు. ఆశారహితంగా చేసే కార్యం పాపంకాదు· ఆశతో చేస్తేనే పాపం. పాపాచరణ ఒక అభ్యాసమైపోయి, త్రికరణాల తోను పాపం చేస్తున్నాము మనం. పశువులకు వాగింద్రియం లేదు. అవి తమ భావాలను భాషరూపంగా వ్యక్తం చేసుకోలేవు. భగవంతుడు, హృదయంలో ఉన్నది ఉన్నట్లు చెప్పనీ, అని మనకు వాగింద్రియాన్ని ప్రసాదించినాడు. మనం అట్లుచేయకపోతే పీడ మనుష్యుడుగా పుట్టి కూడా గొడ్డులా గున్నాడు అని మరొక జన్మలో పశుజన్మను మనకు నిర్దేశించవచ్చును. భగవన్నామాన్ని రసించడానికే రసనేంద్రియం ఏర్పడినది. దీనిని అభ్యాసం చేసినా, చేసినదానినే మరల చేయాలన్న సంకల్పం ఏర్పడుతుంది. ఇది మంచి ఐనాసరే, చెడ్డ ఐనా సరే. ఈ సంకల్ప పరంపరలనే వాసనలని అంటాము. సత్కార్యాలకు ప్రోత్సహించే సద్వాసనలను అలవరచుకోవాలి మనం. నిష్కామకార్యాచరణతో పాపబీజాలకు తావు లేదు.

అందుచే ఉన్నదాంట్లో దానధర్మాలు చేసుకోవాలి. లేనిది మనకు రాదుకదా! దానికై నిర్దేశించిన ద్రవ్యాన్ని స్వప్రయోజనాలకు వినియోగించరాదు. మనం సంపాదించే అర్థం మొత్తం, మనది కాదనే జ్ఞానం ఉండాలి. ఈ అర్థానికి ప్రయోజనమూ, సంబంధమూ ఈ దేహమున్నంతవరకే. దేహాంతరంకూడాఅదిప్రయోజనకం కావాలంటే అది ధర్మద్రవ్యం కావాలి. అప్పుడు అది ఏ దేశంలోనైనా చెల్లుతుంది. ఎవరు చేసిన ధర్మం వారికే చెందుతుందికాబట్టి పెద్దలుమొదలు పిల్లలవరకుఒక్కొక్కరు ఒక్కొక్కఉంచిని ప్రత్యేకంగాఉంచుకోవాలి.మొదటినుంచే ఇలా చేసేటంటే ఎంతో పుణ్యాన్ని ఆర్జించి ఉండవాళ్ళం. కానీ కర్తవ్యాన్ని విస్మరించినాము. అయినా మించిపోయిన దేమీ లేదు. ఇప్పటికైనా మనపిల్లలకు ధర్మబుద్ధి అంకురించేటట్లు చేస్తే, వారి ఇహలోక సౌఖ్యానికి తైర్గస్వర్గాన్ని చేసినట్లు, పారలౌకిక ప్రయోజనానికి ఆస్పర్ లైఫ్ఇన్స్యూరెన్సు చేసినవాళ్ళ మవుతాము.

వాక్కు నిచ్చినందుకు వేయిమార్లైనా ఈశ్వరనామం జపం చేయవలె. వ్యర్థప్రసంగాలవల్ల పాపం,తత్ఫలితమైన దుష్ట్రదనం భగవన్నామస్మరణతో తొలగిపోతుంది. వేయినొంది భగవన్నాములున్నవి. అందు ఏ ఒక్కటైనా వేయిమార్లు దినమూ జపించిన మంచిది. సిద్ధిపొందినవారిపద్ద చేసుకునే ఉపదేశం శ్రేష్ఠము. అట్లు ఉపదేశం లేనివారు భగవన్నామమును ఉచ్చరించినచో బాధకము కాదు.

ఒక్కక్షణకాలమైనా వ్యర్థం చేయరాదు. దినములో కనీసము కొన్ని నిముషములైనా ఒక చోట స్థిరముగా కూర్చుని భగవద్ధ్యానోపేతులను కావలెను. హృదయం భగవన్నివాస మని గమనించక, దురాలోచనలతో నింపి, దుర్గంధభూయిష్ఠంచేసి ఆయనకు స్వదేశంలోనే చోటు లేనట్లు చేసినాము మనం. అందుచే ఆయనను మళ్ళా ఆహ్వానించి, ఆయన సింహాసనంలో ఆయనను ఉపవిష్టుని చేసి, మనము ఆయన సాన్నిధ్యంలో ఉపవిష్టులము కావలె. కనీసం అరగంట సేపయినా భగవచ్చరణస్మరణచేసే అలవాటు చేసుకోవలె. నియతిగా ఆహారాన్ని ఎట్లు గ్రహిస్తున్నామో, ధ్యాన మనే ఆహారాన్ని దానితోబాటు తీసుకోవాలి మనం. అది ఈశ్వరాను గ్రహానికి అనుకూలిస్తుంది. ద్రవ్యార్జనకై ఎంతకాలం వినియోగిస్తున్నాం ? అర్ధగంటసేపు ఆత్మలాభంకోసం మనం వినియోగించకూడదా ? ధ్యానానికి అభ్యాసమయిన మనిషికి సత్కార్యాచరణ సహజమైపోతుంది. శారీరకంగాచేసేసదాచరణగుళ్ళకు వెళ్ళి దండప్రణామాలుచేయడం,—దండమువలెక్రింద సాగిలపడి ఎనిమిది అంగములునేలను తాకేవిధంగా "ఈ దేహం నాది కాదు, నీది" అన్న భావంతో దైవసన్నిధిలో చేసేదే దండప్రణామం. ఇట్లు చేసూవస్తే పాపం క్షీణించి,అహంభావం క్రమేణ అంతరిస్తుంది. భగవత్సాన్నిధ్యంలో మనం ఎంతెంత లాఘవత్వ మొందుతామోఅంతంత మన మహిమయొక్క గరిమ హెచ్చుతుంది.

స్త్రీలు తమ భర్తలకు నమస్కరిస్తే చాలు. పురుషులలోచాలమందికిఆలయాలకు వెళ్ళడం అనవసరమని భావం. అందుచే వారిబదులు కూడ స్త్రీలు వెళ్ళుతుంటారు. ప్రదక్షిణ నమస్కారాదులుచేస్తుంటారు. కొందరు మూలలింగాన్ని మాత్రందర్శిస్తారు.కొందరుధ్వజస్తంభాన్ని, మరి కొందరు గోపురదర్శనాన్ని చేస్తారు. అధికారులను అనుసరించి విధు లేర్పడినవి.

ప్రయాణకాలే మనసా చలేన
భక్త్యా యుక్తో యోగబలేన చైవ
భ్రువో ర్మధ్యే ప్రాణ మావేశ్య సమ్యక్
సతం పరం పురుషముపైతి దివ్యం (గీత)

దేహాంతరప్రయాణసమయంలో మనస్సు అచలంగా ఉండవలె. పాపభయం లేనప్పుడు మనస్సు అచలంగానే ఉంటుంది. కామక్రోధాలు లేకపోతే పాపభయం లేదు. వీనిని ధ్వంసంచేసేదే ధర్మం. మనం చేసే పాపాలను స్మరిస్తే ఒక పూట అన్నానికైనా మనం పాత్రులమూ అని అనిపిస్తుంది. దేవుడు కరుణాళువు కనుక, దేనినీ లెక్కించక, విపత్కాలమైన మనకు పలు సౌకర్యములను చేస్తున్నాడు. ధర్మకర్మలేకాక, సర్వకర్మలనూ ఈశ్వరార్పణ చేయాలి. ఈశ్వరుణ్ణి హృద్దేశంలో ప్రతిష్ఠించినామంటే మన పాపములను పోకార్చి, స్థిరమైన పరమసౌఖ్యాన్ని ఆయన ప్రసాదిస్తాడు.

—విశాఖ.

గాంధీ పథం

(5 వ పేజీ తరువాయి)

ఆశ్రమం వృద్ధిపొందినకొద్దీ భజనావళి కూడా వృద్ధిపొందుతూ వుంది. ఆశ్రమం ఏ పాటలను సంగ్రహించిందో అనే నాకు ప్రియమైనది. ఎందుకంటే వీనిలో సత్పురుషుల ఆధ్యాత్మికధనం నిండిఉంది. అందుచేత నీ ఒకమారు ఆ గాయకుడు పాడదలచినపాటవిను. నీకు అంగీకారమైతే పాడిం నీవుకూడా నేను చెప్పిన విషయాలను ఆదాలం చేసుకుని అంగీకారానికి రావలసి వుంటుంది. తెలిసిందా ?"

ఈ మాటలు వినగానే ప్రభాకర్ జీకి గాయకుని పాటపై మోజు బూడిదైపోయింది. సర్వశబ్దలకు మూలమైన ఏదో ధ్వని ఆ బూడిదలో నవ్వగా మ్రోగింది. ఏ పాటపాడడానికీ అర్హమైనదో ఇప్పుడు లానే నిర్ణయించగలడు. ఆయన మన మహా గాంధీజీ ఒక గీటురాయి పెట్టారు. దాని మీద ఒక గీటుగీసిచూస్తే, ఏపాట ఎలాంటిదో వెంటనే తెలిసిపోతుంది.

నాటినుంచీ ఏ గాయకుడు వచ్చి పాడదలచినా ఆ గీటురాయిపై పాటను గీచి నిర్ణయిస్తూ వుండేవారు.

—ఉట్ల కొండయ్య

పంపకవి: నన్నయభట్టు

(5 వ పేజీ తరువాయి)

పంపకవి రచించిన "ఆదిపురాణము" "విక్రమార్జున విజయము" (భారతము) లను గూర్చి పరిచయము చేసుకొందము.

ఆదిపురాణము

ఆదిపురాణము ఆదితీర్థంకరుడైన వృషభనాథుని చరి[illegible] వర్ణించును. దీనిని వ్రాయునప్పు[illegible]డు జైనమతాభి మాన[illegible] ఈ గ్రంథ[illegible] సాధింప[illegible]చేను. [illegible] అరువుదు కావ్యధర్మ[illegible] గ్రంథాదిని చెప్పుకొన్నారు. [illegible] అను ని రెంటి సంఘర్షణ [illegible]త్పాదనకు మత ధర్మము అడ్డువచ్చినది. [illegible]చిక తప్పదు. దీనికి ముఖ్యమైన కారణము జైనపురాణ స్వరూపమునందే గలదు. ఆందులో లోకదేశాది విభాగములు, తపోమహిమ, జన్మాంతర కథలు, తీర్థంకరుని ఆఖరు జన్మమున జరుగబోవు పంచమహాకళ్యాణములు, అతడు గావించిన ధర్మోపదేశములు, మొదలైనవి జైనధర్మానుసారముగ వర్ణించియే తీరవలెను. కవి కల్పనాశక్తికి యిచట తావులేదు. ఈ కారణములచే పంపకవికి ఆదిపురాణరచనయందు చేతులు బిగపట్టినట్లైనది. ఈ పురాణ కథనమందు కొన్ని నీరసములైన ఘట్టములను తొలగించిన యెడల నిదియొక ఉత్తమ కావ్యమగును. దీనియందు జైనధర్మాను సారమును రమ్యముగా చిత్రించి యున్నాడు.

మానవుని సహజప్రవృత్తి భోగములకడకే పోవును. అట్లు విషయసుఖములందు వ్యామోహమును గొని వానిని పొందగోరి సంసారమున తగుల్కొని పరితపించును. ఒకవైపు కీర్తిప్రతిష్ఠలపై మోజుపడి వానిని సాధించుటకై ప్రాకులాడును. ఇన్నియు లభించినప్పటికిని చివరకు మిగిలేది అసంతృప్తి. లభించిన భోగములు ఏవైన శాశ్వతముగా నిల్చునా ? చూచుచుండగనే, కంటియెదుటనే అవి మాయమైపోవును. భోగాంత్యమున త్యాగమనీ,వైభవాంత్యమున వైరాగ్యమని తెలుసుకొనువరకు జీవునకు ముక్తి లేదు. ఈ తత్వము భారతదేశమున వైదిక అవైదిక దర్శనముల కన్నింటికిని సమానమే యైనను, తీవ్రమైన తపశ్చర్యను బోధించునట్టి జైనదర్శనమున మాత్రము దీని కెక్కువ ప్రాశస్త్యము [illegible]. ప్రతి జైనతీర్థంకరుని చరిత్రయూ, సంసారమందలి నిస్సారమును, సన్యాసమందలి మహత్వమును బోధించును. ఈ తత్త్వము ఆదిపురాణమందు పంపకవి సొగసుగ కావ్యమయముగ రూపొందించి యున్నాడు.

భారతము

వ్యాసభారతమును "విక్రమార్జున విజయ" మనుపేరిట పంపకవి వ్రాసెనని ఇదివరకే చెప్పితిని.

ఈ కావ్యమున భారతకథతోపాటు తన కృతిభర్తయైన అరికేసరి చరిత్రయూ నేర్పుతో చేర్చియున్నాడు. అరికేసరి యొక్క బిరుదులను అర్జునునికి పోల్చుచు, ఒకరి ప్రశంస వచ్చినప్పుడంతయు వేరొక్కని చరిత్ర సూచితమగునట్లు చిత్రణము గావించి యున్నాడు. ఈతని భారతమున అర్జునుడే కథానాయకుడు. ద్రౌపది పంచభర్తృక కాదు. అర్జునుని భార్య మాత్రమే ఆగును. సుభద్రార్జునుల వివాహమును కవి, లోకాంబికా అరికేసరుల వివాహముతో నేర్పునజోడించి వర్ణించి యున్నాడు. సుభద్రార్జునుల ప్రణయకథకు పంపకవి యెక్కువ ప్రాశస్త్య మిచ్చియున్నాడు.

బహుశః తన ప్రభువును, ప్రభుపత్నిని మెప్పించుటకై యిట్లొనరించి యుండునేమో! సరిగా యిటువంటి ప్రణయ సన్నివేశముకే అరికేసరి వివాహమునగూడ జరిగినవట. కౌరవవధానంతరమే, రాజ్యపట్టాభిషేకము జరిగినది ధర్మరాజునకు కాదు, అర్జునునకే. ధర్మరాజు కూడ దీనికి సమ్మతిని సూచించును. వయోవృద్ధత్వము తన పట్టాభిషేకమునకు ప్రతిబంధకమని ధర్మజుడే చెప్పి, అర్జునునకు పట్టాభిషేక మొనర్చును. పంపకవి వ్యాసభారత కథాంశములను అనేకచోటుల మార్పు చేసియున్నాడు. చేసిన చోటులలో మెరుగు పెట్టినటులున్నదే కాని లోటు కనబడదు. కాని, కృష్ణావతారమునకు ఏలకో తగిన ప్రాశస్త్యము నీయలేదు. మహాభారత ప్రధాన నాయకుల గుణగణములను పేర్కొను సందర్భమునగూడ కృష్ణుని చేర్చలేదు.

అర్జునున కింతటి ప్రాధాన్య మిచ్చిన పంపకవి కర్ణునిగూడ ప్రశంసించకపోలేదు. దుష్ట చతుష్టయమున కర్ణుని చేర్చినను అది స్ఫటికమైన ఆపాదనయే. కర్ణునకు గల్గిన దురదృష్టపరిస్థితులను జాలిగొని వర్ణించి యున్నాడు. 'కర్ణ నీతల భారతం' అను నానుడిని పంపకవియు సమర్థించియున్నాడు.

'కర్ణం గొడ్డిత్తుతల్ భారతం' (కర్ణుని తల భారతం) అను నీమాటను కృష్ణునితో చెప్పించును. ఆదిచాలక అర్జునునితోకూడ చెప్పించి సమర్థించెను. కర్ణుని త్యాగము,స్నేహము గర్వము, శౌర్యపరాక్రమములను గూర్చి చక్కని చిత్రణము గావించినాడు. స్వామిభక్తి పరాయణునిగా ఈతనిని రూపొందించినాడు.

కర్ణునిగూర్చి వర్ణించిన పట్టులలో మచ్చునకు ఒక పద్యము :

"నెనయదిరణ్ణ భారతదోళ్ ఇన్ పెరరారుమం
ఒందె చిత్తదిం[illegible] నం నెనెయ,
కర్ణనోళ్ ఆ[illegible] బ కర్ణన
[illegible]పాతినోళ్
భారతం."
[illegible]నికి విలువేదని
దేనో[illegible]

అతని [illegible] పంపకవికి దేనిపై
ప్రీతి మెండు[illegible] చెప్పుట కష్టము.
ప్రభుని మెప్పించు[illegible] భారతమును, తన ఆత్మ సంతోషమునకై ఆదిపురాణమును వ్రాసినాడట. జినేంద్రుని చరిత్రను కావ్యముగ వ్రాసి పునీతుడు కావలెనను కోరికయే యీతనిని ఆదిపురాణమును వ్రాయనట్లుజేసెను. రత్నత్రయములోని రెండవవాడైన రన్న ఈ కావ్యమును 'ఉపమాతీత'మని పొగడినాడు. పంపని కృతులు కన్నడ సాహిత్యమున ఒక క్రొత్తయుగమునే సృష్టించెను. జైనయుగ మనుటకు మారుగ పంపయుగము య్యెను. పంపూరీతిని రన్న సాగించిన వారందరికినీ—వారు జైనులుకాని కాకపోనీ — క్రీ. శ. 1200 వరకు పంపకవి కావ్యములే ఆదర్శములైనవి. ఆదిపురాణము నందలి గద్యపద్యములలో దీర్ఘములైన సంస్కృత సమాసములు మెండుగ నున్నవి. కొన్నిపద్యములలో పదాంత్యమందలి హళగన్నడ ప్రత్యయములను తొలగించిన అవి కేవలము సంస్కృత రచనలేనా అని అనిపించును. ఈతని రచన "లలిత పదభూయిష్ఠమై ప్రసన్న కథాకలితార్థ" గుణముచే ఒప్పినది. "అక్షర రమ్యత"యు గలదు. పంపకవి తన రచననుగూర్చి చెప్పుకొన్న యీ గుణములనే మన నన్నయ్య కూడా అనుకరించె ననవచ్చును.

భారతము రచించువేళకు సంస్కృతముపై కొంత మోజు తగ్గినది. అచ్చకన్నడ నుడులను భారతమున అనేకచోట్లవాడుచువచ్చెను. లోకానుభవముకూడ అప్పటికి అతిశయించినది. వర్ణనావైశద్యము పంపని సూక్ష్మదృష్టిని తెలియజేయును. యుద్ధవర్ణనలలో ఈతని కీ అనుకూల్యముండెను. అతడు స్వయముగ వీరుడు. రణరంగమున జొరబడి అక్కడి సన్నివేశములను నిర్వాసములను కన్నార గాంచినాడు. అందువలననే యీతని యుద్ధవర్ణన లన్నియు స్వభావోక్తులు. ఈరీతిగ కవియైనవాడు రణరంగములందు సైనికుడుగ పోరాడినది మరియొక సాహిత్యమున అరుదేకా!

ఇతడు ప్రసన్న కథాకథనమందు దక్షుడు. శంతన సత్యవతి సందర్శనము, శతశృంగ పర్వమున పాండురాజు కథ మొదలైనవి యిందుకుదాహరణములు.

నవీన కల్పన, రసానుగుణమైన కథాశరీర రచన, వస్త్వనురూపరస నిర్మాణము, రసమునకు తగిన ఛందస్సును వాడుట, కావ్య సౌందర్యమును చెడనీయక అంగోపాంగములను వర్ణించుట, నానారుచిరార్థ సూక్తులు, పంపని రచనయందు కానవగును. అతడు పాత్రలకు జీవమిచ్చి ఎదుటనిల్చి మాట్లాడునటుల చేయును. సన్నివేశమునకు తగి సహజముగ వర్ణించును. సన్నివేశమునకు తగినట్లు మితిమీరక కథను నడిపించును. బహువిధ ప్రయోగ దక్షతను చూపును. సముచ్చయము లను విరివిగా వాడుట యాతనికి యిష్టము. "లలితపదం, ప్రసన్న కథాకవితార్థగుణం, అక్షర రమ్యత, హితమిత మృదు వచనం, ప్రసన్న గంభీర వతురం,కోమలం, సూక్తిగర్భం, మృదుసందర్భం, 'శావ్యం'" అని తన కావ్యగుణములనుగూర్చి గ్రంథాదిని చెప్పుకొన్నాడు.

పంపకవి మహాభారత మందలి ఒక ఆశ్వాసమైన భీమ దుర్యోధనుల గదాయుద్ధకథనే రన్నకవి "గదాయుద్ధ" అను గొప్ప కావ్యమును వ్రాసినాడు. పంపకవి శైలిని మెచ్చుకొని ఆతని కొన్ని వాక్యములను చిరుమార్పులతో తన గ్రంథమున చేర్చుకొన్నాడు. పంపని కల్పనా చాతుర్యమునకును, శైలికిని ఒక ఉదాహరణమైన నను వోసంగక పోవుట భావ్యముకాదు.

ద్రౌపది కేశపాశమునుబట్టి దుశ్శాసనుడు సభకు ఈడ్చి తెచ్చిన సమయమున చేసిన వర్ణన యిది:

మ. "ఇదరోళ్ శ్వేతాతపత్రన్తగిత దశదిశా
మండలం రాజచక్రం
పుది దక్కొడిత్తదంగిత్తదరొళె కురు
రాజాన్వయం మత్తెతావ
క్కిదరిందం నోడజగుర్వీదిదిదె మహా
భారతక్కాది యాయ్తు, అ
ట్టదళక్కి పెరసామాన్యమె బగెయె
భవత్కేశ పాశప్రపంచం."

ద్రౌపదీ కేశపాశమే ఒక ప్రపంచమైనది. దానియందు అనేక రాజాధిరాజులు అణగిపోయిరి. కౌరవ వంశమే దానియందు అంత్యమయ్యెను. మహాభారత సంగ్రామమునకు అది నాంది అయ్యెను. కౌరవులనుండి ద్రౌపదికి గల్గిన అవమానమే మూలకారణముకదా! ఇది పై పద్యముయొక్క భావము.

నన్నయ అనుకరణ

పంపకవిని నన్నయభట్టు కొన్నిపట్టులలో అనుకరించియున్నాడు. తనకు సహాధ్యాయుడును ఇష్టుడునునైన నారాయణభట్టుచే పంపని రచనారీతులను, వర్ణనా కౌశల్యమును 'ప్రసన్న కథాకవితార్థ యుక్తిని', 'అక్షరరమ్యతను', 'నానారుచిరార్థ 'సూక్తు'లను' తెలిసికొన్నాడు. చాళుక్యులు కన్నడము తెలియనివారు కాదు. చాళుక్యులు కన్నడిగుల సంబంధీకులు (మా. డా. నేలటూరివేంకటరమణయ్యగారు— "భారతి" డిశంబరు 1948 సంచికలో వ్రాసిన వ్యాసం "వేములవాడ చాళుక్యులు"). ఒక శతాబ్దమునకు ముందే రచింపబడినట్టి పంపభారతముయొక్క కీర్తి రాజరాజనరేంద్రుని ఆస్థానమునకు వ్యాపించియేయుండును. కన్నడకవి నారాయణభట్టుయొక్క సహాయమునుగూర్చి నన్నయ్య గ్రంథాదిని గొప్ప ఉపమానములతో ప్రశంసించుటనుబట్టి పంపభారతమును నన్నయ్యకు అతడు బాగుగా పరిచయము చేసినాడని తెల్లమగును. నన్నయ్యకు సంస్కృతమునగాని తెనుగువనగాని సహాయము అనవసరముకదా!

నన్నయ అనుకరించిన పట్టులు విస్తరభీతిచే ఒకటి రెండు మాత్రము సూచింతును :

నన్నయ అవతారికలో వ్రాసిన సారమతిన్ అనే పద్యభావంతో దీక్షైనది. పంపభారతావతారికలోని "లలితపదం ప్రసన్నకథాగుణం" ఇత్యాదితో ప్రారంభమగును. గ్రంథాదిని దేవతాస్తవము, పోషకుని వర్ణన (ఒకవిధముగా అంకిత పద్ధతి) ఆశ్వాసాదిపద్యము, ఆశ్వాసాంత గద్యము మొదలైనవి పంపని అనుకరణయే. ఆదిపర్వమున శకుంతలోపాఖ్యానమందు కణ్వాశ్రమము దుష్యంతుడు దర్శించినప్పుడు ఆశ్రమమున వైరివర్గమును నీడి జంతుజాలము అన్యోన్యముగ నుండుటయు, శుకములు వేదపఠనము చేయుచున్నదియు పంపకవి భారతమున గలదు. పంపభారతమున పాండురాజు శతశృంగ పర్వతమునకు పోయినప్పుడు మున్యాశ్రమము రిట్లుండెనని పంపని కీర్తించియున్నాడు. నన్నయ "శ్రవణ సుఖంబుగా సామగానంబులు" అను సీసపద్యమున వర్ణించియున్నాడు. పంపకవి దీనిని వచనమున వర్ణించియున్నాడు. పంపని వచనము "చోద్యంబట్టు" అని ఆఖరుకాగా నన్నయ సీసము "చోద్యమంది" అని ముగియును. ఇంకను ఛందోనుకరణములు, విభక్తి వల్లనములు (విభక్తి వల్లట అని కన్నడమున అందురు) వర్ణనారీతులు కొన్ని పట్టులలో పంపని అనుకరించినాడని చెప్పవగును.

పంపకవి 'కవితాగుణార్ణవ', 'సుకవి జన మానసోత్తంసహంస', 'సంసార సారోదయ' మొదలైన బిరుదావళిని సంపాదించుకొన్నాడు. లేదేని ఆదిపురాణమును మూడునెలల లోను, విక్రమార్జున విజయమును (భారతము) ఆరునెలలలోను ముగించునా ? మహాకవి అని యనిపించుకొనుట పూర్వజన్మ సుకృతము. ప్రతిభాశాలి కాగల్గుటకు కూడ పుణ్యము చేసియుండవలెను. అటువంటి కవిని బడయుటకు గూడ ప్రజలు నోచియుండవలెను. ఇటువంటి కవిని బడసిన కన్నడిగులు ధన్యులు.

పాపికొండలు

(6 వ పేజీ తరువాయి)

"అప్పుడే చేరావని ఎలా తెలుసు ?" శారద కుతూహలం వెల్లడించింది.

"ప్రోగ్రామ్ షెడ్యూలు చెప్పి ఉంటాడు. దానికేమిగాని విశేషాలేమైనా ఉన్నవా ?"

"విష్ యూ యువర్ ఫాదర్ అండ్ సిస్టర్ ఆల్ హాపీనెస్ స్టాప్ అవర్ కాన్సల్ ఇన్ మెడ్రాస్ వాంట్స్ టు మీట్ యు స్టాప్. ప్లీజ్ సీ హిమ్" అని బాస్ వ్రాశాడు. విష్ యు హాపీ స్టే స్టాప్ మై కాంప్లిమెంట్స్ టు యువర్ సిస్టర్ అని మేరీ, డోంట్ బాదర్ స్టాప్ యువర్ ఎక్స్ పరిమెంట్స్ కెన్ వెయిట్ స్టాప్ విష్ యు హాపీ టైమ్ అని ఫాతెల్ వ్రాశారు.

"బాగానే ఉంది!" మాధవరావు శారదవంక చూచాడు.

"ఇంతకు ప్రయాణం ఒక్కో పెట్టుకు వచ్చావా ?" ఆమె నిరుత్సాహపడ్డది.

"భయపడకు. వెళ్లితే ఈసారి చెప్పే వెళ్తాను!" మోహన్ లేచి లోపలికి వెళ్ళాడు.

"ఇంతకూ బ్రేక్ ఫాస్టుందా ? మాధవరావు శారదను ప్రశ్నించాడు.

"అన్నాయికి ఫస్టే టీ బాలయ్య ఏర్పాటు చేశాడు నాన్నగారూ."

"బాగుందమ్మా, బాగుంది!"

"డబ్బులు ఇస్తానంటే తీసుకోక తానే టిఫిన్ పట్టుకొచ్చాడు. బాలయ్య సంతోషం ఎలాతీరను?

మోహన్ తండ్రికి మంచి చేతికర్ర, విలువగల కలమూ, పెన్సిలూ, శారదకు బ్రేస్‌లెట్, వజ్రపు టుంగరం తెచ్చి బహూకరించాడు.

"ముసలివాడికి కర్రతెచ్చావు బాగుంది. కలమూ, పెన్సిల్ దేనికిరా రిటైరయ్యేవాడికి ?"

"అంటే వీటికి పెట్టిన డబ్బుపెట్టె బాలయ్యకు ఏదైనా తెస్తే కాకపోయిందా అని అభిప్రాయం" శారద నవ్వింది.

"బాలయ్యను మరచిపోతానా ? ఆతనికి తెచ్చినదేదో అలాదుగానే ఉన్నది."

"రహస్యం కాబోలు!" ఆమె అందుకొన్నది.

"రహస్యమేమరి."

అమాట విన్న బాలయ్య "అమ్మగోరూ ఏరైనా ఈ ముసలోణ్ణి ఎప్పుడైన మరిసిపోతారేమోగాని బాబుగోరు మరిసిపోరు" అని మురిసిపోయాడు.

(సశేషం)

ప్రతిభగల నటుడు

(5 వ పేజీ తరువాయి)

నలోను, పాత్రీకరణలోను, సంవిధానములోను ప్రయోగాత్మక దృక్పథంతో జరిగిన సృష్టి రాగరాగిణి. రెండు విభిన్న మనస్తత్వాలు కలిగిన స్త్రీ పురుషుల కలయిక వలన అద్భుత కలశం కావలసిన దాంపత్యం విషభాండంగా మారే యతి వృత్తంతో సాగిన నాటకం." అందులో ప్రముఖ పాత్ర నిర్వహించి, వెంకటేశ్వరరావు గారే దర్శకులుగా యుండి పలుచోట్ల ప్రదర్శించారు.

నాటకోద్యమ నిర్వాహకుడుగా పండారి నాటకానుభవం గడించుకొన్న కమనీయ కళాపుంభావ సరస్వతిగా, నాటక కళాచార్యుడుగా, విజయవంతముగా నాటకమును రక్తికట్టించి ప్రేక్షకుల నురాగాల నాగించు దర్శకునిగా, బహుముఖ ప్రజ్ఞాపాటవములను ప్రదర్శించిన ప్రతిభాశాలి శ్రీ వెంకటేశ్వరరావు. చిన్న నయస్సునుండి నాటక రంగమునకే తన జీవితమును ధారపోసి ప్రజాబాహుళ్యంలో అపూర్వమైన నాటకీయ చైతన్యమును ప్రబోధింపగల్గినాడనుటలో అతిశయోక్తి లేదు.

గత దశాబ్దంలో మొత్తం నాలుగు పదులకు పైగా నాటకాలు, నాటికలు కొన్ని వందల పర్యాయాలు పలుచోట్ల నిర్విరామంగా ప్రదర్శిస్తూ రంగస్థల ప్రగతికి నిస్వార్థంగా నిరాఘాటంగా దానికోసం తపించి తరించిన కళాతపస్వి ఆయన. కనుకనే యావదాంధ్రదేశంలో ఆయన ఘనతకు జనత జేజేలర్పించారు. ఢిల్లీ, మద్రాసు, జంషెడ్‌పూర్, విజయవాడ, విశాఖపట్నం, విజయనగరం, రాజమహేంద్రవరం, ఆకివీడు, అనకాపల్లి మున్నగు పలు ప్రదేశాలలో ఉచిత రీతిని ప్రజావాహిని వారిని సన్మానించింది. ఆయన ఇంకా ఆట్టే సన్మానాలందుకొంటూ, నిరవధికంగా ప్రదర్శనలిస్తూ, ఆరితేరిన రంగస్థల నటులను ఆంధ్రావనికి అందించి, తెలుగు నాటక రంగమును తీర్చిదిద్ది, దాని యుజ్జ్వల భవిష్యత్తునకు ఇతోధిక దోహదము కల్పించగలరని ఆశిద్దాం.

చర్మ వ్యాధులను పోగొట్టి చర్మమును ఆరోగ్యంగాను, పరిశుద్ధంగాను ఉంచడానికి ఎల్లప్పుడు

చంద్రికా ఆయుర్వేదిక్ టాయిలెట్ సబ్బు

వాడండి. ఇది అసలైన ఆయుర్వేద మూలికలతోను, ఉత్తమమైన శాకాహార నూనెలతోను తయారుచేయబడింది. 'చంద్రిక' శరీర సౌందర్యమును, ముఖవికాసమును పెంపొందించును.

S. V. PRODUCTS,
IRINJALAKUDA (KERALA)

బాక్లా

అజీర్ణ దియ్యాతకు, ఉదరశూల, లివరులో నొప్పి, పుల్లతేపులు, కడుపుబ్బు, కడుపులో త్రేప్పులు, అజీర్ణం, కడుపులో మంట, ఆకలిలేమి మొదలగు వాటికి అమోఘంగా పనిచేస్తుంది.

384 గ్రాముల సీసా వెల రూ. 3/-. ఒకసారి 3 డబ్బాలు కొంటే రూ. 8-50. తపాలా ఖర్చులు వేరు. టోకు వ్యాపారస్తులకు ప్రత్యేకమైన రేట్లు. దయచేసి ఉత్తర ప్రత్యుత్తరాలను ఇంగ్లీషు, హిందీలలో వ్రాయండి.

ది బాక్లా ఔషధాలయం 149 మహాత్మా గాంధీ రోడ్, కలకత్తా-7

[illegible] చంద్రబలం

3—2—1963 మొదలు 9—2—1963 వరకు

గ్రహస్థితి

కర్కాటకంలో కుజ, రాహువులు, ధనుస్సులో శుక్రుడు. ధనుర్మకరాలలో బుధుడు. మకరంలో సూర్య శని కేతువులు. కుంభంలో గురుడు. వృషభ మిథున కర్కాటక సింహాలలో చంద్రుడు.

వ్యాపార భవిష్యత్తు :

వ్యాపార పరిస్థితులు మిగుల ఒడుదుడుకులుగా ఉంటవి. స్పెక్యులేషన్ వ్యాపారాలలో పాల్గొనే సమయుంకాదు. (ప్రత్తి—నూలు, వస్త్రములు—స్వల్పంగా పెరుగుతుంది. వెండి—విత్తనములు—స్థిరమందిగా ఉంటుంది. పప్పు— నిలుకడగా ఉండి పెరుగుదలను సూచిస్తుంది.

మేషం

(అశ్వని, భరణి, కృత్తిక 1 పా.)

అందని ఫలితాన్నిఆశించి, ఉన్న అవకాశాన్ని జార విడువకండి. సాంఘిక, వ్యవహారికరంగాలలో మీ ఉద్రేకంపెంచే సంఘటనలు కొన్ని జరుగ వచ్చు. నిబ్బరం అవసరం. ఖర్చులకు కంపోలకుదారి తీసే మార్గాలను తలపెట్టకండి. గాలివార్తలు నమ్మి కర్తవ్యం నిర్ణయించుకోవద్దు. ఉద్యోగ, వ్యాపారాలలో, అధికారులను, అనుచరులను ఒక కంటకనిపెట్టుతూ ముందుకు సాగాల్సినసమయం. మీ అభిప్రాయాలతో బంధువులు ఏకీభవించకపోవచ్చు. శుభకార్యాలోచనలు సుముఖంగా నెరవేరుతవి. విద్యార్థులకు ఆశాభంగం, పురోభివృద్ధికి ఆటంకం.

వృషభం

(కృత్తిక 2, 3, 4పా., రోహిణి ,మృగ.1, 2 పా.)

మీకేకాదు. మీ బిడ్డల ఆరోగ్యంకూడా అంత బావుండదు. నిర్లక్ష్యభావంతో ఉపేక్షించడం తగదు. ఉద్యోగ, వ్యాపారాలలో అభివృద్ధికిపోతగు అవకాశములున్నా మీసోమరితనం, ఆశ్రయించడం అనుసరించడం ఎరుగని కారణం, ముందుకు సాగనీయదు. గౌరవప్రతిపత్తుకు మాత్రం ఎట్టి లోపం లేకుండా కాలం జరిగిపోతుంది. సాహితీ మార్గాలలో గౌరవపదవలాభములు సమకూరుతవి. విద్యార్థులు కొంత ప్రతికూలతను ఎదుర్కొనవలసి వస్తుంది. తరచు గొప్పవారితో సమావేశాలు సంభవిస్తవి. లభించిన ఆదాయం నిరుపయోగంగా ఖర్చువేస్తారు. 7,8 తేదీలలో వృథాశ్రమ, కార్యవిఘ్నం.

మిథునం

(మృగ. 3, 4, పా., ఆర్ద్ర, పున. 1, 2, 3 పా.)

గ్రహబలం చాలదు. విపరీత భావనలు,ఆలోచనలు తోస్తుంటవి. మీతొందరపాటు అనర్థములకు దారితీయవచ్చు.పిచ్చిఆవేశాలు,తీవ్ర ప్రతీకార వాంఛలు స్థల చలనాది, మార్పులకు వేయు యోచనలు పనికిరావు. ప్రయాణములలో ప్రమాదములకు గురియగుట, ధనవ్యయమగుట మొదలగు అశుభసూచనలున్నవి. ఓర్పు అవసరం. వృత్తిలో తోటివారితో తగాదాలు వస్తవి. ఉద్యోగ జీవులకు బదిలీకాగల అవకాశములున్నవి. కుటుంబములోనివారి ఆరోగ్యం అంతబావుండదు. సమయంలో ద్రవ్యం చేతికంది అవసరములు తీరుతవి. 7, 8 తేదీలలో, కలహం, అనారోగ్యం..

కర్కాటకం

(పునర్వసు 4 పా. పుష్యమి, ఆశ్లేష)

అన్ని విధాలా మీకిది పరీక్షాసమయం. అన్నిటికీ మనోనిబ్బరం, ధైర్యం మిగులప్రధానం.వ్యవహారికంగా అనేక చిక్కుసమస్యలను ఎదుర్కొనవలసివస్తుంది. మీ ఉద్రేకంపెంచే సంఘటనలు కొన్ని జరుగవచ్చు. ఆవేశం పనికిరాదు. పరులసలహాలను పాటించకండి.ప్రయాణములలో,వాహనములను యంత్రములను ఉపయోగించుకునే సందర్భాలలో జాగ్రత.అవసరం. చిక్కులను సమర్థించుకొనుచూ ఉద్యోగ వ్యాపారములలో కొలది అభివృద్ధిని సాధించుకోగలుగుతారు. కుటుంబంలో ముఖ్యవిషయాలపై ఏర్పడిన భేదాభిప్రాయాలు తొలగి శుభ సంతోషకార్యాలు నెరవేరుతవి.7,8 తేదీలలో, కార్యహాని, ధననష్టం.

సింహం

(మఖ, పుబ్బ, ఉత్తర 1 పా.)

వివనివేయాలన్నా వెంటనే ఆవకాశంచిక్కదు. ఆర్థికమో,! అనారోగ్యమో! ఆ సమయానికిఅడ్డు వస్తుంది. కుటుంబంలో అనారోగ్యములు వెంబడించి వేధిస్తుంటవి. ఆదాయమును మించి వ్యయమగుచుంటుంది. ఈవారంలో ఎదురుచూస్తున్న ఆదాయంచేతికంది ఇబ్బందులు తీరుతవి. ఉద్యోగములలో నిలుకడచిక్కి ముందుకు పోగల అవకాశములు, అధికారుల ఆదరణ లభిస్తుంది. వ్యాపారములు కొలది లాభదాయకమవుచుంటవి. సజ్జనసహవాసము. సంఘములో గౌరవం. విద్యాలోవిజయం లభిస్తుంది. శుభ సంతోష కార్యాంలో పాల్గొంటారు.7,8 తేదీలలో వృథాశ్రమ ధన వ్యయం.

కన్య

(ఉ.ఫ 2,3,4 పా., హస్త, చిత్త 1, 2 పా.)

అన్నివిధాలా ప్రోత్సాహంగా ఉంటుంది. తలచినపనులు జయప్రదంగాసాగిపోచుంటవి. సంగీత సాహిత్యమార్గాలలో మీ ప్రయత్నాలు సుముఖంగా సాహితీమార్గాలలో గౌరవపదవలాభములుసమకూరుతవి. ఆదాయాభివృద్ధినిగూర్చి నూతన మార్గాలలో మీ ప్రయత్నాలు సుముఖంగా సాగుతవి.శుభ సంతోషకార్యాలునెరవేరుతవి. ఉద్యోగ—వ్యాపారములలో అనుకూలతఅభివృద్ధికపిస్తుంది. ఆదాయం పెరుగుతుంది. తరచుగొప్పవారితో సమావేశాలు సంభవమవుచుంటవి. వ్యవహారికంగా ఇతరుల సలహాలను పాటించవలసిన్నకొన్ని చిక్కులను ఎదుర్కొనవలసివస్తుంది. 3, 4, తేదీలలో కార్యసిద్ధి, ధనలాభం.

తుల

(చిత్త 3, 4 పా., స్వాతి, విశా. 1, 2, 3 పా.)

పారమార్థిక చింతనలో సమయ వ్యవహారములలో చిక్కి వ్యయ ప్రయాసలు [illegible] వస్తుంది. బంధు విరోధాలు [illegible] అవాంతరములొచ్చి [illegible] మున హానినేయు, [illegible] మార్గాలలో ముందుకు పోలేకపోతారు. ఉద్యోగ వ్యాపారాలలో హోదా పెరుగుతుంది. ఆర్థికంగా శ్రమకు తగిన ఫలితం పొందజాలకపోతుంటారు. గృహ భూవసతులనుండి కొందరికి ధనధాన్యములు లాభములు సమకూరుతవి. సంఘ కార్యాలలో గౌరవం లభిస్తుంది. గొప్పవారితో స్నేహంలభిస్తుంది. 5, 6, తేదీలలో, యత్న కార్యాను కూలం, శుభ సంతోష కార్యాలలో పాల్గొంటారు.

వృశ్చికం

(విశాఖ 4 పా., అనూరాధ, జ్యేష్ఠ)

గ్రహబలం బావుంది. ప్రజాదరణ, గౌరవము. వ్యాపారలాభము. ఉద్యోగమున అభివృద్ధి సంతానప్రాప్తి. మొదలగు శుభములు జరుగు సమయం. విద్యార్థులకు విజయంలభిస్తుంది. వివాహాది శుభకార్యములు, నూతననిర్మాణాది కార్యక్రమాలు సుముఖంగా కలసివస్తాయి. ఎదురుచూస్తున్న ఆదాయం చేతికంది అవసరములుగడుస్తవి. ధనసంబంధంగా ఇతరుల మోసాలకు గురియగు అవకాశంకలదు. భ్రాంతికిలోనై జూదం వంటివ్యాపారాలకు, దుర్వ్యసనాలకు దిగరాదు. బంధుమిత్రులతో కలసిశుభ సంతోషకార్యాలలోపాల్గొంటారు.

ధనుస్సు

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా.)

ఇతరుల వ్యవహారాలలో జోక్యం కల్పించుకోవద్దు. సమిష్టిగా సాధింపదలచిన కార్యాలలో కలతలు చెలరేగుతవి. ధనసంబంధంగా బంధుమిత్రులతో వాదనలు పెరుగుతవి. ఓర్పుమిగుల అవసరం. వృత్తి వ్యాపారాలలో శ్రమకుతగిన ఫలితం పొందకలుగుతారు. నూతన వ్యాపారాలలో పెట్టుబడుల అవసరం అధికమవుతుంది. ఏదో విధంగా సమర్థించుకొనుచు ముందుకు పోగలుగుతారు. కుటుంబంలో సామాన్య ఇబ్బందులున్నవ్వ అనారోగ్యములు తప్పవు.కాని సుఖ సంతోషాలకు ఎట్టిలోపం కనుపించదు. శుభ కార్యాలలోపాల్గొంటారు. ప్రయాణాలలో జాగ్రత చూపాల్సినసమయం. 7,8 తేదీలలో, వ్యవహారనష్టం, ధన వ్యయం.

మకరం

(ఉ.షా.2,3,4 పా., శ్రవణం, ధనిష్ఠ. 1,2 పా.)

అన్నిరకాల ఇబ్బందులు ఏకోన్ముఖంగా వచ్చి మీ నిగ్రహశక్తిని పరీక్షిస్తుంటవి. వృత్తి వ్యాపారాలలో నిలుకడ కనుపించదు. ఆకస్మికంగా జరిగే మార్పులనుబట్టి మీ విధానాలనుమలుచుకొనుచు ముందుకు పోకలుగుతారు. స్థలచలనాది మార్పుల వలన ఉద్యోగజీవులు కొన్ని ఇబ్బందుల నెదుర్కొనవలసివస్తుంది. వ్యాపారాలలో భాగస్థులవల్ల నౌకరులవల్ల కొన్ని [illegible]స్తవి. ఎన్ని అనాంతరములొచ్చినా [illegible] ప్రభావమున, అపకారం జరుగకుండా [illegible] బంధువర్గంతో అకారణ [illegible]ంది.

ధనిష్ఠ [illegible] . 1,2,3పా.)

[illegible]ర్యాయంగా చేతికి రాదు.ఒకవే[illegible]ంచినధనం మరొక అవసరానికి విని[illegible]వవలసివస్తుంది. ఇట్టి అంతరాయములతో అనుకున్న పనులకు అవధులు ఏర్పడుచుంటవి. కాని అందువల్ల కలిగే నష్టం అంతగా కనుపించదు. మీమంచితనంతో మీపనులను సక్రమంగా నెరవేర్చుకోకలుగుతారు. వ్యాపారాలలో స్పెక్యులేషన్ అంతగా ఫలించదు. సంఘంలో గౌరవం. సాహితీ మార్గాలలో జయం లభిస్తుంది. కుటుంబంలో శుభములుగూర్చి ఖర్చులు పెరుగుతవి. శుభ సంతోష కార్యాలలో పాల్గొంటారు. 3,4 తేదీలలో, కార్యసిద్ధి ధన లాభం

మీనం

(పూర్వాభాద్ర 4 పా., ఉత్తరాభాద్ర, రేవతి)

వృత్తికి సంబంధించిన పనులలో, మీబాధ్యత పెరుగుతుంది. మీశ్రమకు, ధనవ్యయముకు తగిన ఫలితం పొందగలుగుతారు. వ్యవహార జయం, గౌరవం లభిస్తుంది. అధికారులతోకాగలపనులు అనుకూలంగా నెరవేరుతవి. వ్యాపారాలలో మీ ధైర్యం మీ భావనలు ఫలిస్తవి. ఉద్యోగాభివృద్ధికి నూతన ఉద్యోగములకొరకు, చేయుప్రయత్నములలో అనుకూలత, అధికారుల ఆదరణలభిస్తుంది. శుభ సంతోష కార్యాలు నెరవేరుతవి. నూతనోత్సాహంతో విద్యార్థులు ముందుకు పోకలుగుతారు. 5,6 తేదీలలో ఇష్టకార్యసిద్ధి, శుభవార్తాశ్రవణం.

చదరంగం

అలిఖేన్ రక్షణ

బ—రా 4 తో ప్రారంభింపబడు ఆటలో గు—రా శ 3 తో వేయబడు రక్షణను అలిఖేన్ పద్ధతి అందురు. దీనిలో అంతర్యము ఏమనః తెల్ల బలంవారి బంట్లను పెంపోలో సుందరకు త్రోయునట్లు చేసి, ఆబంట్లమీద దాడి ప్రారంభించి మధ్యరంగంలో నల్లబలను గడబిడచేయ ప్రయత్నించును. బిగువుగా రక్షణ క్రమములు అవాటుగాయేర్పర్చుకొనగలసమర్థులు రూబ్రమే ఈ పద్ధతిని అనుసరించదగును. లేనిచో తెల్ల బలము దాడి తట్టుకొనలేకపోవచ్చు. ఇందులో వచ్చు ముఖ్యక్రమం.

1.	బ—రా 4	గు—రా శ 3
2.	బ—రా 5	గు—మ 4
3.	బ—మ 4	బ—మ 3

రా 5 లోనున్న బంటుమీద ఒత్తిడి ప్రారంభం. ఇప్పట తెల్లబలము తనక్రమం మార్చుకోవచ్చు. ఇది కైలినిటిట్ ఉంటుంది.

దూకుడుగా వచ్చెడి క్రమం:

4.	బ—మ శ 4	గు—గు 3
5.	బ—శ 4	

లేనిచో మంత్రులు సమం.

	....	5. శ—శ 4
6.	శ—రా 3	బ—రా 3
7.	గు—మ శ 3	బ×బ

ఇది గు—ఏ 3 కన్న మెరుగు.

8.	శబ×బ	శ—రా 2
9.	గు—శ 3	0—0
10.	శ—మ 3	శ—గు 3
11.	0—0	గు—ఏ 3

ఈ క్రమంలో నల్లబలము ఒత్తిడి జాస్తి. కాని తెల్లబలము కాయలకు స్వేచ్ఛజాస్తి.

నిదానంగా దాడి ప్రారంభించుటకు అనువగు ఈ క్రింది క్రమం తెల్లబలము అనుసరించుట మంచిది.

1.	బ—రా 4	గు—రాశ 3
2.	బ—రా 5	గు—మ 4
3.	బ—మ 4	బ—మ 3
4.	గు—రాశ 3	శ—గు 5
5.	శ—రా 2	బ—రా 3
	గు—మశ 3 అయిన	6. బ—రా 6
6.	0—0	శ—రా 2
7.	బ—శ 4	గు—గు 3
8.	బ×బ	బ×బ
9.	గు—శ 3	0—0
10.	బ—రాప 3	శ—ఏ 4
11.	శ—రా 3	గు—శ 3

ఇక శ—3 కన్న మెరుగు.

12.	బ—నుగు 3	బ—మ 4

ఈ క్రమంలో ఉభయులు సమానం. ఆట నిదానంగా సాగుతుంది.

గేము నెంబరు: 64

1.	బ—రా 4	గు—రాశ 3
2.	బ—రా 5	గు—మ 4
3.	బ—మశ 4	గు—గు 3
4.	బ—మ 4	బ—మ 3
5.	బ—శ 4	బ—గు 3
6.	గు—మ 3 (అ)	శ—గు 2
7.	గు—శ 3	బ×బ
8.	శబ×గు	శ—గు 5
9.	బ—శ 5	గు—మ 4
10.	మ—గు 3	శ×గు
11.	బ×శ	బ—రా 3
12.	గు×గు	మ—ఏ 5 షా(ఆ)
13.	రా—రా 2	బ×గు
14.	మ×గుబ	మ×మబ
15.	మ—శ 8 షా (ఇ)	రా—రా 2
16.	శ—గు 5 షా	మ—శ 3
17.	మ×బ షా	గు—మ 2
18.	బ×బ షా	శ×బ
19.	మ—మ 6 షా	రా—రా 1
20.	ఏ—మ 1 !!	మ×బషా
21.	ఏ—మ 2	మ—శ 6
22.	మ×బ	శ×శ
27.	మ×శషా	రా—రా 3
24.	మ—రా 4 షా	రా—మ 1
25.	ఏ—శ 2	మ—శ 3
26.	బ—శ 6	ఏ—శ 1
22.	బ—శ 7 షా	ఓటమి అంగీకరించెను.

నోట్సు :

(అ). ఇప్పట బ—శ 5 తో, తొందరపడ నక్కర లేదు. ఈ ఆటలో 8వ ఎత్తువరకు క్రమం అనుసరణీయం.

(ఆ). దీనివల్ల వచ్చిందేమీలేదు. తొందరబాటు మ×గు వేయవచ్చు. అప్పుడు 17. శ—మశ 4, మ×మబ, 14. శ—రా 3, శ×రాబ వేయవచ్చు.

(ఇ). మ×ఏ కన్న మెరుగు. కల్పనవల్ల ఇది సాధ్యం.

(క). మ—రా 4 షా తో మంత్రులు సమంచేయుటము మెరుగు. మంత్రి బంటు పోతుంది.

—పి. ఆర్. శాస్త్రి.

చైనీస్ కవిత్వంలో

(5 వ పేజీ తరువాయి)

కొండలను పిండిచేస్తాం
ఎక్కడ మంచిబొగ్గువున్నదో తెలుసుకుంటాం
ఆ ప్రదేశాలను మేము ఆక్రమించుకుంటాం
మాపేర్లు సువర్ణాక్షరాలతో లిఖింపబడతాయి
మా పేర్లు హీరోల జాబితాలలో
చేరిపోతాయి !''

కె. చుంగ్‌పింగ్ అనే కవి (వ్రాసిన మరోగీతం:

''మేము ఎక్కడనుండి వచ్చాం ?
ప్రజల మధ్యనుండి !
ఎక్కడికి వెడుతున్నాం ?
ప్రజల మధ్యకే !
మా శక్తికి తిరుగులేదు
మాకు సరిహద్దులు లేవు
మేము నూతన ప్రదేశాలను
ఆక్రమించుకుంటాం
మంచుకొండలమీద
కొత్తదారులు సృష్టిస్తాం
ఆ దారులవెంట స్వేచ్ఛగా విహరిస్తాం
అక్కడివారికి స్వేచ్ఛకు కొత్త అర్థాలుచెబుతాం
మాకు విజయం సిద్ధిస్తుంది
మా లక్ష్యం నెరవేరుతుంది! ''

తాయిన్ చాయిన్ అనే కవి ''ప్రోఫెసీ''అనే గీతంలో — ప్రపంచంలో కమ్యూనిజాన్ని వ్యాపింపజేసే ఎర్రజెండాను ప్రతిష్ఠింపజేస్తానని పలుకుతాడు:

''హస్త సాముద్రికంతో నాకు నమ్మకం లేదు
జ్యోతిష[illegible] వలే నమ్మకం లేదు
నా భ[illegible]చి చెప్పగలిగింది
[illegible]
ఎర్ర[illegible]
ఆరో[illegible]
పాతవ్య[illegible]యి
నేను నిత్య[illegible]నునిస్తాను
నేను నవ క[illegible]
నేను నవకవిత్వాన్ని రాస్తాను
విప్లవం వర్ధిల్లుతుంది
అప్పుడు నేను ఈ సమస్త విశ్వాన్ని
ఆవరిస్తాను !''

''ది పీపుల్ స్పీక్‌ఔట్'' అనే కవితా సంకలనంలో ప్రచురితంలోను యిదే ధోరణి కన్పిస్తుంది. సామ్రాజ్యవిస్తరణకాంక్ష చైనా ప్రభుత్వాధినేతలలో ఎంత ప్రబలంగా వ్యాపించియున్నదో అంతకంటెమిక్కుటంగా చైనాకవులలో వ్యాపించి వున్నదని ఈ గీతాలనుబట్టి ద్యోతకమవుతున్నది. ఏది ఏమైనా చైనాముష్కరులు సంప్రదాయసిద్ధమైన మనసరిహద్దులపై పెద్దపెట్టున దురాక్రమణ జరిపారు. భారతదేశంలోని ప్రతిఒక్కరూ దేశరక్షణకు కంకణబద్ధులైనారు. చైనా దురాక్రమణదారులను మన భూమిమీదనుండి గెంటివేయడానికి ప్రతిఒక్కరూ కృతనిశ్చయులైనారు. చైనా అధినేతలు, చిలకపలుకులు పలికే చైనాకవులు తమ పగటికలలను విస్మరించుకోవాలి !

(డాక్టర్ ప్రభాకర్ మాచ్వే (వ్రాసిన వ్యాసం ఆధారంగా)

వైలిన్ వాద్యంలో మొదటి బహుమతి పొందిన శ్రీ తంపెళ్ల సూర్యనారాయణ

గత సెప్టెంబరు నెలలో ఆలిండియా రేడియో వారు నిర్వహించిన సంగీత పోటీలలో వైలిన్ కాంపిటిషన్ (కర్నాటక సంగీతం)లో ప్రథమ బహుమాన మొంది — పరమ పూజనీయులైన మన రాష్ట్రపతి రాధాకృష్ణన్‌గారి చేతి మీదగా సువర్ణవీణను బహుమతిగా పొందిన చి. తంపెళ్ళ సూర్యనారాయణ మన ఆంధ్రుడవడం మనకెంతో ఆనందదాయకమైనవిషయం.

శ్రీ ద్వారం దుర్గాప్రసాద్ తరవాత ఆకాశవాణి సంగీత పోటీలలో ప్రథమ బహుమతి నొందిన మరో ఆంధ్రుడు చి. సూర్యనారాయణే అనుకుంటాను !

పాలూరు తాలూకాలో వున్న శివరాంపురం యితని స్వగ్రామం. ఇతని తాతగారైన మహాదేవశాస్త్రిగారు విరామసమయాలలో ఉత్సాహంగల గ్రామీణులకు రామభజన, చెక్కభజన యిత్యాదివి నేర్పుతూ వుండేవారు. భజనలలో యితను వేసినవిధంగా ఎవరూ అడుగులు వెయ్యలేకపోయేవారుట. అడుగులువెయ్యడంలో శాస్త్రోక్తమైన సాంప్రదాయాన్ని పాటిస్తూ, దర్శనీయమైన చక్కని నాట్యంలాగ భజనలను రక్తికట్టించేవారట ! ఇందువల్ల ఈ ప్రాంతంలో ఆతనికి ''అడుగుల బుగత''అనేనామాంతరంకూడా వడులలో ప్రసిద్ధనామ మయింది. ఇతనికుమారులైన తంపెళ్ళ సత్యనారాయణగారు చక్కని వాగ్గేయకారులుగా ఆంధ్రావనిలో పేరు ప్రఖ్యాతులార్జించినా — లౌలుత వీరి ప్రతిభావ్యుత్పత్తులు ''భామాకలాపం'' ద్వారా యీ ప్రాంతంలో ప్రకటితమయ్యాయి ! భామాకలాపప్రదర్శనంలో ఆంధ్రదేశంలో పేరు ప్రఖ్యాతుల నొందినవారిలో ఒకరైన కే. శే. దామూర్తి సత్యంగారి ప్రియశిష్యులు తంపెళ్ళ సత్యనారాయణగారు. వీరు కే. శే. వట్రాయని చిన సీతారామశాస్త్రిగారివద్ద శాస్త్రీయసంగీతాన్ని అభ్యసించేరు. ఆటుతరువాత గానకచ్చేరీలు చేస్తూ, జీవయాత్ర సాగిస్తూండేవారు.

ముక్కువ గ్రామంలో ఉన్న డాక్టర్ నవుడూరి శ్రీరామమూర్తిగారు చి. సూర్యనారాయణను తన యింటిలోనే అట్టిపెట్టుకుని సెకండరీ ఎడ్యుకేషన్ చెప్పించడానికి పూనుకున్నారు.

నేను యీ చిరంజీవికి సుమారు మూడు సంవత్సరాలపాటు యింగ్లీషు శిక్కలు బోధించేను. అయితే నేనూ, నాతోటి ఉపాధ్యాయులూ చెప్పిన చదువు చి. సూర్యనారాయణ తలకెక్కదు!— మేము చెప్పిన చదువే అతని తలకెక్కినట్లయితే యీసరికి ఓ గుమాస్తాగానో లేక బడి పంతులుగానో జీవితాన్ని కొనసాగిస్తూండేవాడేమో!— ఆతని బుద్ధీ, మనసూ వాయులీనంతో లీనమై యింతటి మనోహరంగా, కమనీయంగా సుధారసధారల్ని విరజిమ్మే మహత్తర శక్తి లోలోన నిద్రాణమై యున్నప్పుడు కేవలం గుమాస్తాపనితో తుల్యమైన పని చెయ్యడానికి మినహా మరెందుకూ పనికిరాని చదువు ఎలా బుర్రకెక్కుతుంది?

తండ్రితో నిర్మొహమాటంగా చెప్పేశాడు ''నాన్నగారూ! నాకే చదువు బుర్రకెక్కదు. నాకు వైలిన్ నేర్చుకోవా లనుంది!'' అని.

మా స్కూలులో చిన్న తరగతులు చదువుతున్న రోజుల్లోనే వైలిన్ చేబట్టేడు. పాఠశాల ఉత్సవాలలో వాయిస్తూండేవాడు. ఈ కళను అతను ప్రయత్నపూర్వకంగా నేర్చుకోలేదు. కేవలం ఆ పరమేష్ఠి ప్రసాదం! అయితే ఎటువంటి వజ్రమైనా సానబట్టకపోతే ప్రకాశించదు కదా!

విజయనగరం మహారాజావారి సంగీత కళాశాలలో ప్రవేశించేడు.

ఇతని తండ్రిగారు సందర్భాన్ని బట్టి అప్పుడప్పుడు మాతో అంటుండేవారు: ఎప్పటికైనా తమ వంశ గౌరవ ప్రతిష్ఠలను యినుమడింపజేసే మహత్తర శక్తి చి. సూర్యనారాయణలో అంతర్లీనమై యున్నదని!

అయితే తన కుమారుడు తన వంశ గౌరవ ప్రతిష్ఠలను ఏవిధంగా యినుమడింపజేసినదీ తెలుసుకొని ఆనందించే అదృష్టం సత్యనారాయణగారికి లేకపోయింది. కుమారుడి సంగీత కళాశాల చదువు పూర్తికాకమునుపే వారు స్వర్గస్థులయేరు.

వారు స్వర్గస్థులయేక తన చదు విక సాగదేమోనని చి. సూర్యనారాయణ చాలా భయపడ్డాడు. అయితే కొంతమంది సహృదయుల ప్రోత్సాహ సహకారములు కోల్పోయిన ధైర్యాన్ని అతనికి ప్రసాదించేయి.

ఎలా అయితేనేం చదువు పూర్తయింది. ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణుడయేడు.

1961 లో ఆకాశవాణి విజయవాడ వారు నిర్వహించిన వైలిన్ పోటీలో చి. సూర్యనారాయణ ప్రథముడిగా ఎన్నుకోబడ్డాడు. ఫైనల్ పోటీకి మద్రాసు పంపేరు. కానీ ఆ సంవత్సరం పోటీకి నిలబడేటందుకు అర్హతగల వ్యక్తులు యితర రాష్ట్రాలనుంచి లాని కారణంగా పోటీ జరగలేదు.

మళ్ళీ 1962 లో జరిగిన ఆకాశవాణి సంగీత పోటీలలో వైలిన్ కాంపిటిషన్ (కర్నాటక సంగీతం)లో చి. సూర్యనారాయణకు ప్రథమ బహుమతి వచ్చింది. గత అక్టోబరు నెలలో ఢిల్లీవెళ్ళి రాష్ట్రపతిచేతిమీదిగా బహుమతి నందుకొనే అదృష్టాన్ని పొందేడు!

—శ్రీ ఆకుండి నారాయణమూర్తి

గ్రీకు నాటక పరిణామ వికాసాల పరిశీలన

(గత ఆదివారం సంచిక తరువాయి)

సోఫోక్లిస్ యూరిపిడిస్ కంటె పదేళ్ళు ముందుగా అంటే దాదాపు క్రీ. పూ. 495 ప్రాంతాన జన్మించిన తొంభైయేళ్ళు జీవించి క్రీ. పూ. 405 లో కీర్తిశేషు డయ్యాడు. ఇతని కుటుంబం సంపన్న మయింది. ప్రభుత్వ కార్యాలయాలలో అనేక పర్యాయాలు ఉద్యోగం చేశాడు. సోఫోక్లిస్ నూట యిరవై నాటకాలు రచించగా, వీటిల్లో దాదావు యేడు మాత్రమే లభ్యమవుతున్నాయి. ఇతని నాటకాలు విషాదాంత నాటకాల పోటీలలో యిరవై పర్యాయాలు విజయంపొందగా అమేయమైన ఖ్యాతి పొందాడు. కళాకౌశలంతోనూ, అతి గంభీరమయిన భావగ్రహణాశక్తితోనూ, పరిణతుడైన సోఫోక్లిస్ ప్రతిభా పరిమితులను నిర్ణయించడానికి విమర్శకులకు సాధ్యమయ్యేది కాదు. ఇతని నాటకా లన్నింటిలోనూ ముఖ్యంగా ''ఎడిపస్ ది కింగ్'' అన్నదానిలో ఇతని నాటకీయతా వైదుష్యం స్పష్టంగా కనపిస్తూ వుంటుంది. ఈ 'ఎడిపస్ ది కింగ్' లోనూ, 'ఎజాక్స్'నాటకం లోనూ 'ఫిలాక్టిటిజ్' లోనూ ఇతను తన రచనా వైదుష్యంతో పరాంకోటి నధిరోహించాడు. వాటిల్లో యీతని పతాకా స్థానకాన్ని (డ్రమాటిక్ ఐరనీ)అధికంగా ఉపయోగించాడు. మానవ జీవితాన్ని గూర్చి యితని దృక్పథం యీటువంటిదో యితని రెండు గేయ

శ్రీ ఎం.ఆర్.అప్పారావు
[మద్యనిషేధశాఖామంత్రి]

నాటకాల్లో స్పష్టంగా గోచరమవుతుంది. 'యాంటిగని'లో మానవీయతాద్భుతాలను 'ఎడిపస్ ది కింగ్' లో స్వర్గసూత్రాలను ప్రతిబింబించాడు. జీవితాన్ని గురించి ''సోఫోక్లిస్'' దృక్పథంలో రెండంశా లున్నాయి. స్వరనిర్దేశాన్ని, దాని శాశ్వత సూత్రాలను అనుసరించి మానవుడు తన గమ్యాన్ని తానే రూపొందించుకోవడం ఒకటి. అనాయాసంగా తనకు తెలియక, తన తల్లినే వివాహమాడి స్వర్గనియమాల నతిక్రమించిన అంతర్మథనమూ, చివరిగా అతని పతనమూ పై అభిప్రాయానికి నిదర్శనాలు.

ఈస్కిలస్ బోధనా విధానము మత తాత్విక శాఖాభిముఖంగా ఉంటుంది. యూరిపిడిస్ ముఖ్యంగా మానవుల విషయాలలో ఆసక్తి కలిగి ఉంటాడు. మానవస్థాయిలో అతి క్లిష్టమయిన మానవ సమస్యల నెదుర్కొనే టప్పుడు వారి మానసిక పరిస్థితుల పట్ల కూడా యితని కాసక్తి వున్నది. ఈ యిద్దరి కవులకూ మధ్యస్థంగా సోఫోక్లిస్ స్థితి వుంటుంది. ఈస్కిలస్ నియతితోపాటు యూరిపిడిస్ మానసిక పరిశీలనం కూడా యితని కున్నాయి. ఇతనిలో ద్వితీయ మానసీయ సంఘర్షణ యెల్లప్పుడూ కన్పిస్తూ ఉంటుంది. ఇతని మానవ జీవిత భావ్యం గభీర మయినదే గాక, విశ్వతోముఖ సార్వభౌమత్వమూ కలది. సృజనాత్మకమయిన పద్ధతి యూరోపు సాహిత్యంలో దీనికి తుల్యమయిన దెక్కడో వక్కటివున్నా యిది అసాధారణమైనదే ననవచ్చును.

యూరిపిడిస్

యూరిపిడిస్ స్థానం ప్రాథమికాంశాల్లోనే యీస్కిలస్ ఆశయానికి ప్రతిద్వంద్విగా క్రీ.పూ. 485—480 మధ్య యితడు జన్మించాడు. పేదకుటుంబానికి చెందిన యితని తల్లి కూర లమ్ముకుంటూ ఉండేది. ఇతని బృందగీత చరణాలలో చిత్రకళా విజ్ఞాన సూచకా లయిన ప్రయోగా లుండడంవల్ల చాలామంది ఇతనికి చిత్రకళ వచ్చునని భావిస్తున్నారు. స్త్రీలపాత్రచిత్రణలో యితను నిస్సంకోచంగా చిత్రిస్తాడు. అందువల్ల యితనికి స్త్రీలతో అతి సన్నిహితంగా అత్యధికమైన అనుభవా లుండేవుంటాయని యితని జీవిత చరిత్రకారులూహించారు. ఇతను అసలు వ్రాయడానికి తొంభై రెండు నాటకాలు వ్రాసినా తన జీవిత కాలంలో యెనభై ఎనిమిది మాత్రమే ప్రచురింపగల్గాడు. పూర్వాచారాలకు దూరమైన యితని నూతనాశయాలు ప్రజామోదం పొందకపోవడం వల్ల యితను పోటీలలో నాలుగు సార్లు మాత్రమే కాహోలు విజయం పొందాడు. ఇతని నాటకాల్లో ప్రబలమైన సంశయాత్మత వ్యక్తమవుతూ వుంటుంది. మహావైభవాన్ననుభవించిన ఎథెన్స్‌నగరం వినాశోన్ముఖమై శిథిలమవుతున్న పెలొపొనీసియన్ యుద్ధ సమాప్తి కాలంలో ఇతడు రచించిననాటకాల్లో అనుమానం, అనిశ్చితత్వం అధికంగా కనుపించుతుంది. ఇతని భావాలు యితని జీవిత కాలంలో ప్రజామోదం పొందక పోయినా, మరణానంతరం విషాదాంత నాటక కవిత్రయంలో ఇతన్ని ఉత్తమునిగా పరిగణించడం జరిగింది. ఇతనిని పదిహేను విషాదాంత నాటకాలు, ఒక పరిహాస నాటకమూ [illegible] నిలిచివున్నాయి. మాసిడోనియాలో కింగ్ ఆర్ఖిలాస్ ఆ స్థానంలో రెండేండ్లుండి క్రీ.పూ. 406 ప్రాంతాన అక్కడే యితను కీర్తిశేషుడయ్యాడు.

నాటక నిర్మాణంలో యూరిపిడిస్ అంతగా నిపుణుడు కాదు. మానవ సమస్యలను నూతన స్థాయిలో పరిశీలించటమే యితని గొప్పతనానికి పెద్ద కారణం. కుశాగ్రబుద్ధిగా యితడు చేసే పాత్ర మనఃపరిశీలనం, ప్రసన్న మయిన యితని కరుణ రసోత్పత్తి దృశ్యాల్లో సంభాషణ నాటకీయతలగూర్చి యితని ఆలోచన సంప్రదాయక గాథలను నూతన నాటకీయ కల్పనతో వ్యాఖ్యానించగల యీతని సామర్థ్యం యివి అన్నీ సమున్నతస్థాయిలో ఉండి,కార్యప్రవణమైన పరిణత మనస్వితనువ్యక్తంచేస్తూ వుంటాయి. మానవుని సమస్యల విషయంలో యితని పరిష్కరణను ఉదహరించ డానికి ''ఆల్‌సెస్టిస్'' గాని, ''మెడియా'' గాని ఉపయోగిస్తుంది. ''హిప్పొలిటస్'' లోని ''ఫీడ్రా'' పాత్రలోనూ, ఎలెక్ట్రాలోని ఎలెక్ట్రాపాత్రలోనూ యింకా అనేక పాత్రలలోనూ, యితనిపాత్రచిత్రణా వైభవం కానవస్తుంది. నాటకీయపథంలో యితడు తన ప్రభావాన్ని అత్యధికంగా చూపించాడు. నాటక కవుల మీద సాంప్రదాయ గాథలకున్న ప్రాబల్యాన్ని యూరిపిడిస్ సడలించాడు. బృందగానాల ప్రాబల్యాన్ని తగ్గించాడు. పాత్రపరిశీలనకోసం యితడిచ్చిన ప్రాముఖ్యమే యితని విశిష్ట కల్పాయనం. ఇంతకు ముందు తెలిపినవిధంగా యితడు ఈస్కిలస్ వలె మతవిషయాలో ఆశక్తి కలవాడు కాదు. బాధలను, ఆరిష్టాలను యెదుర్కొని తలపడే మానవుని నైతిక సమస్యల పట్ల యితనికి ఆశక్తి ఉన్నది. ఇతని జీవిత తత్వజ్ఞతకు ''దిబాక్కీ'' ఒక చక్కని ప్రతిబింబంగా కనిపిస్తుంది. పరిమితిలోనూ, వైభవంలోనూ, ఈ స్కిలస్‌కూ సోఫోక్లిజుకూ ఇతను తగ్గిపోవచ్చునేమో గాని, విశిష్టమయిన తన ఉత్కృష్టగుణంతో నాటకకళ అభివృద్ధి చెందడానికై బాటలు నిర్మించడంలో ప్రత్యేకత విలసిల్లుతున్నాడు.

1. ఈ స్కి ల స్ :—
(1) దిసప్లయంట్సు, (2)దిపర్షియన్స్, (3) దిసెవెన్ ఎగనెస్ట్ థీబ్స్, (4) ప్రొమీథియస్‌బౌండ్,(5) అగామెమ్నన్, (6) దిఛాయ్‌ఫోరి, (7) ఇమనైడిస్.

2. సో ఫో క్లి స్ ర చ న లు :—
(1) ఎజాక్స్, (2) ఎడిపస్ ది కింగ్, (3) యాంటిగని, (4) ట్రాకినియా, (5) ఎలెక్ట్రా, (6) ఫిలాక్టిటాస్, (7) ఎడిపస్ ఎట్ కొలోనస్.

3. యూ రి పి డి స్ :—
(1) ఆల్‌సెస్టిస్,(2) మెడియా,(3) హిపొలిటస్,(4) హెకూబా,(5) ఆండ్రోమక్కి,(6) ది హెరాక్లీడీ,(7) ది సప్లియంట్స్,(8) ది ట్రోజన్ ఉమన్,(9) ఎలెక్ట్రా,(10) ఇఫిజెనియా ఇన్ టారస్,(11) [illegible]టే, (12) హెలెన్, (13) [illegible], (14) ఒరస్టీజ్, (15) ది ఫినిషియన్స్, (16) ది బాక్కి, (17) ఇఫిజీనియా ఇన్ ఆలిస్, (18) రీసస్, (19) ది శైక్లోప్స్.

సుసేరియన్

సుసేరియన్ 'ఇకేరియా' రాష్ట్రీయుడు ఏథెన్సులో క్రీ. పూ. 580—560 మధ్య కాలంలో యితడు మోదాంత నాటకాన్ని ప్రవేశపెట్టాడు. దేశంలో ఉన్న పురాతనాచారకాండకు సంబంధించిన కార్యక్రమాలను స్త్రీమితమైన వాద్యంతో కూడిన ప్రదర్శనంగా యితనే మార్చివేశాడు. లెసాఫెస్టివల్ వాలంటీర్స్ కోడి పుంజుల్లాగ పక్షుల్లాగా వేషాలు వేసుకొనేవారు. క్రీ. పూ. 486 లో దయానీషియా నగరంలోను క్రీ. పూ. 442 లో ల్యాడియా లోను అధికారిక పర్యవేక్షణలో మోదాంత నాటక ప్రదర్శనం నిర్వహింపబడింది. ప్రాచీన మోదాంత నాటకసాహిత్యం, మధ్యకాలికమోదాంత నాటక సాహిత్యం, నూతన మోదాంత నాటక సాహిత్యం సాహిత్యం అని మోదాంత నాటక సాహిత్యం మూడు విధాలుగా విభజింపబడింది ప్రాచీన మోదాంత నాటక సాహిత్యం క్రీ. పూ. 5 వ శతాబ్దితో అంతమయింది. మధ్యకాలిక మోదాంత నాటక సాహిత్యమూ నూతనమోదాంత నాటక సాహిత్యమూ క్రీ.పూ. 340 వరకూ వున్నవి. నూతన మోదాంత నాటక సాహిత్యంలో క్రీ. పూ. 300 ప్రాంతం ఉత్తమ కాలం. మధ్యకాలిక మోదాంత నాటకాలకు ఎలిక్సిస్, యాంటిఫెనిస్ అనే రచయితలు ముఖ్య కర్తలు. ఈ యిద్దరి రచనలు ఒక్కటైనా లభించలేదు. ప్రాచీన మోదాంత నాటకం క్రీ. పూ. నాల్గవ శతాబ్ది ప్రారంభంలో అంతమవ్వడానికి కారణం నాటి రాజకీయాలు, అరిస్టోఫినిస్, క్రెటినస్ [illegible], యూరిపిడిస్, మొదలైన సమకాలిక నాటక కర్తలపై దూష

(మిగతా 8 వ కాలంలో)

[8 వ కాలం తరువాయి]

ణంతో విందిన విమర్శలు కొనసాగడం — ప్రాచీన మోదాంత నాటకానికి మధ్యకాలిక మోదాంత నాటకానికి మధ్య ఒక అర్ధ శతాబ్ది సంధియుగంగా గడచింది. రాజకీయ వ్యక్తిత్వాలను వ్యక్తుల గాథలను యీకాలంలో కావ్యవస్తువులుగా ఎన్నుకోవడాన్ని పరిత్యజించడం జరిగింది. సాహిత్య విమర్శ వికటానుకరణలు వికట పురాణ కథలు — కావ్య వస్తువులుగా పరిగ్రాహ్యాలు కాసాగాయి. నూతన మోదాంత నాటకం నిత్యజీవితాని కంకితంగా రూపొందింది.

ఎపిఖర్‌మస్

ఎపిఖర్‌మస్ అనే యీ రచయిత ''సిసిలీ'' లోని ''మెగారాహిబ్లియా నివాసి. క్రీ. పూ. 485 లో యితడు ''సిరక్యూస్‌కి వలస వెళ్లాడు. అరిస్టాటిలు అభిప్రాయాన్ననుసరించి ప్రాచీన కాలపు గాసట బీసట గాథలకు బదులు సక్రమమైన నాటక ఇతివృత్తాన్ని యితడు కల్పించాడని చెప్పవలసి ఉంటుంది. (గ్రీకు నగరమైన''మెగరా''కు సంబంధించిన సుసేరియన్‌కూ ''సిసిలీ''లోని మెగారాకు చెందిన ''ఎపిఖర్‌మస్''కూ మధ్య స్వామ్యవాదాలు ప్రతి స్వామ్యవాదాలు వుండేవి. (ఒక ''మెగరా'' గ్రీసులోనూ మరొక ''మెగరా'' సిసిలీలోనూ వుండన్న సంగతి గుర్తించాలి.)

క్రేట్స్

ఎపిఖర్‌మస్ వలెనే ''క్రేట్స్'' తన నాటకాలలోని అంశాల నొకే ఒక యితివృత్తానికి సహకారులుగావుండేటట్లు గాఒనర్చాడు.డయనీషియా నగరంలో క్రీ. పూ. 450 లో యితడు ప్రథమ విజయం పొందాడు.

క్రేటిమస్

''క్రేట్స్''కు సమకాలికుడైన ''క్రేటిమస్'' అనేక ప్రాంతాలకు బదులు, ఒకదానికొకటి సంబంధం లేకుండా వుండేట్లుగా మూడు పాత్రలను సృజించాడు. మోదాంతనాటకాల్లో దుష్కృతులను పరిహసించి తిరస్కరించాడు. సుసేరియన్, ఎపిఖర్‌మస్, క్రేట్స్, క్రేటిమస్‌లు, అతి ప్రాచీన(క్రీ.పూ. 565—450)మోదాంత నాటక కర్తలుగా పరిగణింపబడతారు. ప్రాచీన మోదాంత నాటక సాహిత్యం క్రీ. పూ. 450 నుంచి 385 వరకూ వుంటుంది. ఇంతకంటె అతి పురాతన కాలంలోని నాటకం పాత్ర రహితంగా వుండి కేవల నృత్య గాయక బృంద ముక్కలే పాత్రలుగా పాల్గొనడంతో విశిష్టత నొందింది. క్రేటిమస్ తన నృత్యగాయక బృందాన్ని సంభాషణలో పాల్గొనకుండా విరమింపజేసి వారి సంఖ్యను మూడురికి తగ్గించివేశాడు. ఈవిధంగా బృందగాయకులకంటె, బృందగాన నాయకులకంటె భిన్నంగా నటులకు స్థానం లభించింది. నాటకీయ పాత్రాధిపయ్యాన్ని విధంగా యిది మేలవించుకొన్నది. మూడు పాత్రలుగల విషాదాంత నాటక ప్రభావంవల్లనే యిట్లా జరిగిం దనడంలో సందేహం లేదు. పూర్వమున్న రెండు పాత్రలను సోఫోక్లిస్ మూడు పాత్రలుగా మార్చాడు. ప్రాచీన మోదాంత నాటకం దూషణోక్తిని ఒక ప్రబలమైన ఆయుధంగా పెంపొందించుకొన్నది. ఈ అంశమే ప్రాచీన, మధ్య కాలిక నూతనమోదాంత నాటకాలకంటె విశిష్టమైన దీనికి ప్రత్యేకతను సంపాదించింది. డయనీషియా నగరంలో క్రీ. పూ. 452 లో క్రేటిమస్ ప్రథమ విజయం పొందాడు.

ఇక్ఫన్‌టిడేజ్

'ఇక్ఫన్‌టిడేజ్' క్రీ.పూ. 457—453 సంవత్సరాల మధ్య ప్రథమ విజయాన్ని పొందాడు. 'మెగెరియన్ కామెడి' ని ఇతడు చేపట్టాడు.

కియామెడీస్: మాగ్నిస్

కియామిడీడ్, మాగ్నిస్‌ల కాలంలో అంటే క్రీ.పూ.486ప్రాంతంలో ప్రభుత్వం మోదాంత నాటకానికి అధికారికగౌరవాన్ని యిచ్చింది. ఐచ్ఛిక ప్రదర్శనగావున్న బృందగానాలనుకూడా పూర్వాచారానికి విరుద్ధంగా ప్రభుత్వం ఏర్పాటు చేసింది.ది ఎడియాన్స్, ది గాల్ఫ్లైస్, ది హార్సెస్, ది బర్డ్స్ అండ్ ది ఫ్రాగ్స్, అనే నాటకాలను మాగ్నిస్ రచించాడు. ఈ నాటకాలలోని పాత్రలలో కొన్ని ఆ పాత్రలు ధరించే జంతు,పక్షి, కీటకాకృతులుగల కృత్రిమముఖాలను సూచిస్తాయి.

మోదాంత నాటకం ప్రాదుర్భావం

అరిస్టాటిలుననుసరించి మోదాంత నాటకాలు కూడా ఫ్యాలిక్ కర్మకాండలలోని నాయకులతో కూడానద్య కల్పనలవల్ల ప్రాదుర్భావం చెందాయి. ఈ కర్మకాండ బలిస్థానానికి వెళ్లే పూరేగింపుతో కూడి వుంటుంది. బలి, ప్రజాపతి (ఫ్యాలిక్)గీతమైన (కొమస్)ఆమోదగీతంతో కలిసివుండేది. కామెడికి(మోదాంతనాటకానికి) అసలైన అర్థం కోమస్ సాంగ్ ఆమోదగీతి అని. త్రాగి గంతులు వేసే వేషధారులబృందం పాల్గొంటుందని దీని భావం. ప్రజాపతి ఫ్యాలిక్ ఉత్సవపద్ధతిగల ఆమోదగీతినుంచి (కామెడి) మోదాంతనాటకం రూపొందింది.ఆమోదగీతిలో రెండంశాలుంటాయి. భక్తుల పూజాతంత్రాలతో సన్నిధిచెయ్యవలసిందిగా దేవుణ్ణి ప్రార్థించడం ఒకటి— కావు తంత్రానికి సంబంధించిన భావాలతో ఆశువుగా చెప్పే పద్యం రెండవది. వీటిల్లో వ్యక్తులనుద్దేశించే పరిహాసానికి యెక్కువగా అవకాశం వున్నది. ప్రజాపతి(ఫ్యాలిక్)కర్మకాండలు కావ్యసంసిద్ధికే గాక దుష్టభూతాలనుంచి రక్షణ సమకూర్చడానికికూడా ఉద్దేశింపబడ్డాయి.

ప్రాచీన మోదాంత నాటక లక్షణాలు

1. ది ప్రోలోగ్:— మన నాందీప్రస్తావనవంటిదిగా 'ది ప్రోలోగ్' ఉంటుంది. ఇది నటులచేత చెప్పబడుతుంది. నాటకాంశ వివరాలు తెలియజెయ్యడానికి నాటకాభినయ ప్రారంభానికి ఇది ఉపకరిస్తుంది.
2. పరడస్:— పరడస్ అనేది బృంద గాయకుల ప్రవేశగీతం. అరిస్టోఫినిజ్ కాలంనుంచీ కొన్ని సందర్భాల్లో అక్కడక్కడా నటులు పలికే వాక్యాలతోకూడా యిది వుంటుంది.
3. దియాగ్:— దియాగ్ అనేది యిద్దరు నటులమధ్య జరుగుతూ బృందగాయకులచేత బలపరచబడే నాటకీయమైన సంవాదరూపమైన రచన.
4. ది పరబెసిస్:—ముందుకురా అనే అర్థంవున్న గ్రీకుపదం యిది.

నటులు రంగభూమికి దూరంగా వుండడం వల్ల గాయకబృందం ప్రేక్షకులకు బోధించడానికి ముందుకు నడుస్తుంది. పరబెసిస్ ఏడు విభాగాలతో రెండు దళాలుగా ఏర్పడి అందులో మొదటిదళం మూడుచిన్న విభాగాలతోఉంటుంది. కారిఫియస్ (ప్రధాన గాయకుడు యీ విభాగాన్ని నిర్వహిస్తాడు. నాటకీయ విశ్రాంతిని, నాటకంలో ముందు జరగబోయే సంఘటనలతోడి సంబంధాన్ని విడిచిపెట్టి స్వీయగుణ విశేషాలను గురించి కవికిగల భావాలను వెలువరించి జనానీకంనుంచి వట్టి ప్రశంసనే ఆశిస్తాడు. ఇతనికి ప్రతికూలురైన కవుల్ని పరిహసిస్తాడు. ప్రజాసమస్యలను గురించి తన అభిప్రాయాలను ప్రకటిస్తాడు. రెండవదళం నాల్గు విభాగాలతో ఉంటుంది. దీనిని ఎపిర్‌హెమాటిక్ సిజిగే అంటారు. ఇందులో మొదటి భాగం ఒక గేయం. రెండవది ఎపిలీహిమ లేకుండా గాయకబృందంలో సగంమంది క్రమంగా చెప్పే ఉపన్యాసం. దీనికి తక్కిన గాయకబృందమూ దీని నాయకుడూ క్రమంగా యిచ్చే సమాధానం. మూడవ దొక యీనానిటోడీను ఒక యాంటపిరీమ్‌గా ఉంటుంది. ఈ గాయకబృందం సాధారణంగా వేషంతో పాడుతుంది. యోధులు లేవు గుర్రాలను ప్రదర్శిస్తారు. పక్షులు తమ జీవితాలను మానవజీవితాలతో పోల్చుతూ పాటలు పాడడం జరుగుతుంది.

5. ఉపకథలు:— అనంతరం ఉపకథలు నాటకీయ దృశ్యాలు ఒకదానివెంట ఒకటిగా వస్తాయి.

(సశేషం)



రూపవాణి

హాలీవుడ్ కాలింగ్

ప్రపంచం సంపన్నులందరికీ ... ఆల్బర్ట్ ... ''80,000 మంది అనుమానితులు'' అనే చిత్రంలో ప్రముఖ భూమికను నిర్వహించబోతున్నది.

ఒక అంటు వ్యాధి సోకిన పట్నాన్ని బయటి ప్రపంచంతో సంబంధం లేకుండా వేరుచేస్తారు. ఆ పట్నాన్ని గురించిన కథయిది. ఆ అంటు వ్యాధి నిర్మూలనకు పాటుబడిన డాక్టర్లలో ఒక డాక్టరుగా రిచర్డ్ జాన్సన్ నటిస్తారు. అతనికి భార్యగా క్లెయిర్ బ్లూమ్ నటిస్తుంది.

క్లెయిర్ బ్లూమ్ లండన్‌లో జన్మించింది. ద్వితీయ ప్రపంచ సంగ్రామ కాలంలో అమెరికాకు వెళ్ళిపోయింది. 1951లో లైమ్‌లైట్, రిచర్డ్ ది థర్డ్, లుక్ బాక్ ఇన్ యాంగర్, ది ఎక్ట్ ... అనే చిత్రాలలో నటించింది.

నాటకరంగంలో కూడా మంచి పేరు సంపాదించుకుంది.

క్లెయిర్ బ్లూమ్ నటించిన చిత్రాలలో ఈ '80,000 మంది అనుమానితులు' అన్నది నాల్గో చిత్రం. ఇంతకుముందు 'మెనీ సో ...' 'కయిరో' అనే చిత్రాలలో కూడా ఆయన నటించారు.

ప్రసిద్ధ హాలీవుడ్ తార కిమ్ నోవక్ తొలిసారిగా యూరోపియన్ చిత్రంలో నటించబోతున్నది.

సోమర్‌సెట్ మామ్ వ్రాసిన 'ఆఫ్ హ్యూమన్ బాండేజ్' అన్న చిత్రమది.

... నోవక్‌తోపాటు లారెన్స్ హార్వే నాయకుని భూమిక నటిస్తాడు. హెన్రీ హాథావే దైరెక్టు చేస్తాడీచిత్రాన్ని.

ఐర్లాండ్‌లోని ఆర్డ్‌మోర్ స్టుడియోస్‌లో ఈ చిత్రం షూటింగ్ ఫిబ్రవరిలో ప్రారంభమవుతుంది.

'ఆఫ్ హ్యూమన్ బాండేజ్' చిత్రం ఒకసారి యింతకుముందు తయారైంది. అందులో బెట్టీడేవిస్ నాయికగా నటించింది.

ఎం. జి. యం. వారు అగాథాక్రిస్టి నవల 'ఆఫ్టర్ ది ఫ్యూనరల్' ఆధారంగా 'మర్డర్ ఎట్ ది గాలప్' అనే చిత్రం నిర్మిస్తున్నారు.

'శ్రీ కృష్ణార్జున యుద్ధం' చిత్రంలో నాగేశ్వరరావు, బి. సరోజాదేవి

చిత్ర సమీక్ష:

సన్ ఆఫ్ ఇండియా

అందరూ మామూలు ధోరణిలో నిర్మించే చిత్రాలను గాక ఒక ప్రయోజనం కలిగిన కొత్తదనంతో నిండే చిత్రాలను నిర్మించడం శ్రీ మెహబూబ్‌ఖాన్ లక్ష్యం. ఆలక్ష్యంతోనే లోగడ ''మదర్ ఇండియా'' చిత్రం నిర్మించి సెభాష్ అనిపించుకొన్న ఈ నిర్మాత యిప్పుడు 'సన్ ఆఫ్ ఇండియా' చిత్రం టెక్నికలర్ స్కోపు చిత్రంగా రూపొందించారు. ఇది కొత్త తరహా చిత్రం. ఒక నీతినికూడా బోధిస్తుంది. ఎనిమిదేళ్ళ పిల్లవాడు గోపాల్ తన తండ్రిని వెదకబోతూ ఏనాటికి నిలిచి నిలబడి ధైర్య సాహసాలను ప్రదర్శిస్తాడు. ఆ బాలునికి దేవుడంటే అచంచల విశ్వాసం.

తండ్రి కిశోర్ (కమల్‌జిత్) ఒక సంపన్నుడైన దుర్మార్గుడు జంగ్‌బహదూర్ (జయంత్) బెదిరింపులకు జడిసి భార్య కమల (కుంకుం)ను, కుమారుడు గోపాల్ (మాస్టర్ సజిద్) ను వారి ఖర్మానికి వదిలి పారిపోతాడు. తుదకు తిండికీ కూడా టికానాలేక వీధులలో బిచ్చమెత్తుకుంటూ వుంటాడు.

దేరాడూన్‌లోని తమ ఇంటినుంచి ఢిల్లీకి, బెనారస్, అక్కడినుంచి బొంబాయికిచేరుకొంటాడు. గోపాల్ అక్కడే తనతండ్రి, తండ్రికి అన్యాయంచేసిన జంగ్‌బహదూర్‌లు వుంటారు. అనేక చిక్కులను ధైర్యంతో ఎదుర్కొని జంగ్‌బహదూర్‌ను గోపాల్ తుపాకీతో బెదిరించి పోలీసుల వశం చేస్తాడు. తల్లి దండ్రులు ఏకమవుతారు. ఇది చిత్రంలోని కథ సారాంశం.

ప్రస్తుతం దేశం ఎదుర్కొంటున్న ఆర్థ్యయిక పరిస్థితికి అనుగుణమైన ఇతివృత్తాన్ని ఎన్నుకొని, ఆహ్లాదంమైన చిత్రాన్ని మనోహరమైన దృశ్యాలలో రంగులలో నిర్మించిన నిర్మాతను అభినందించక తప్పదు.

గోపాల్, అతన్ని నీడలా వెన్నంటి తన యజమానికి ఎదురయ్యే చిక్కులనుంచి తోడ్పడుతూ వచ్చిన కుక్క—ప్రేక్షకులను ముఖ్యంగా బాలురకు వినోదాన్నేగాక ధైర్యాన్ని, ఉత్తేజాన్ని కూడా కలిగిస్తాయి.

గోపాల్‌గా మాస్టర్ సజిద్ ఎంతో గొప్పగా నటించాడు. అతనితల్లి కమలగా కుంకుం తన పాత్రకున్న అవధులమేరకు బాగా నటించింది.

మూడేళ్ళ వయసుగల బాలుడుగా గోపాల్ పాత్రను నిర్వహించిన మాస్టర్ షహిద్ కనిపించింది కాస్సేపే అయినా ప్రేక్షకులను అలరిస్తాడు.

జంగ్‌బహదూర్‌గా జయంత్, కిశోర్‌గా కమల్‌జిత్, తమ పాత్రలను సమర్థంగా పోషించారు. భావప్రకటనలో కమల్‌జిత్ మరికొంచెం శ్రద్ధవహించివుంటే బాగుండేది.

కుంకుం నృత్యాలు బాగున్నవి.

సాంకేతికంగా పుష్పలత్యాయిలో వున్న ఈ చిత్రానికి శ్రీ నౌషద్ సమకూర్చిన సంగీతం ఆహ్లాదకరంగా వుంది.

ఎనిమిదేళ్ళ బాలుని ప్రాయానికి శక్తియుక్తులకు మించిన పాత్ర యిది అని తోచినప్పటికీ అస్థిరతలుల ప్రేక్షకులను అలరించడంలక్ష్యంగా తయారైన ఈ చిత్రాన్ని తప్పక చూడవలసిందే. వరలక్ష్మి వారు విడుదల చేసిన ఈ చిత్రం యిప్పుడు విజయవాడలోని శ్రీనివాస మహల్‌లో ప్రదర్శింపబడుతూవుంది.

నిర్మాణం: మెహబూబ్ ప్రొడక్షన్స్.
దర్శకుడు: మెహబూబ్‌ఖాన్.
మాటలు: ఆర్. ఎస్. చౌదరి, డాక్టర్ సఫదర్‌ఆహ్, జలాల్ మలీహాబాదీ.
పాటలు: షకీల్ బదాయుని.
సంగీతం: నౌషద్.
నృత్యాలు: గోపీకృష్ణ, హీరాలాల్.
ఛాయాగ్రహణం: ఫరేదూనే. ఇరాని.
శబ్దగ్రహణం: ఎస్. ఎన్. మోడి
నటీనటులు: మాస్టర్ సజిద్, కుంకుం, కమల్‌జిత్, జయంత్, కుమార్, కన్హయలాల్, మాస్టర్‌షహిద్, ఎస్. నజీర్, సిమ్మీ, ముక్రీ మున్నగువారు.

బొంబాయి కబుర్లు

అరబ్ దేశాలలో ప్రదర్శించడానికి వీలుగా బసంత్ పిక్చర్సువారు తమ హిందీచిత్రం 'హాతిం తాయ్' ని అరబ్ భాషలో డబ్‌చేస్తున్నారు. ఈ చిత్రం త్వరలోనే కయిరోలో ప్రదర్శింపబడుతుంది. ఆ తరువాత మధ్యప్రాచ్యంలోను, ఆఫ్రికాలోను, విడుదల అవుతుంది.

హాతింతాయ్ హిందీచిత్రంలో మహిపాల్, షకీలా, ప్రధాన భూమికలు నిర్వహించారు. దూర ప్రాచ్యంలో చైనీస్‌భాష మాట్లాడే ప్రజలకోసం ఈ చిత్రాన్ని శ్రీ హోమీవాడియా మాండరిన్ భాషలో కూడా డబ్ చెయ్యనున్నారు.

''జబక్'' వర్ణచిత్రాన్ని కూడా శ్రీ హోమీ వాడియా అరబ్ భాషలోని సబ్‌టైటిల్స్‌తో తయారు చేశారు. జనవరి 25 న ఈ చిత్రం సిరియారాజధానిడమాస్కస్‌లో ప్రదర్శింపబడింది.

'మెహిందీ లగీ మేరేహాత్' హిందీ చిత్రాన్ని నిర్మించిన నిర్మాత హీరేన్‌ఖేరా యిప్పుడు 'జబ్ జబ్ ఫూల్ ఖిలే' అనే చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

ఈ చిత్రానికి కథను శ్రీ బ్రిజ్ కత్యాల్ వ్రాశారు. కాశ్మీర్ కథారంగంగా నిర్మించబడే ఈ చిత్రంలో శశికపూర్, నందాలు ప్రధానభూమికలు నిర్వహిస్తారు. కల్యాణ్‌జీ, ఆనందజీ, సంగీత దర్శకులు. సూరజ్ ప్రకాశ్‌దర్శకులు.ఆనంద్‌బక్షీ పాటలు వ్రాశారు. వచ్చేనెలనుంచి షూటింగ్ సక్రమంగా కొనసాగుతుంది.

ఎ. ఆర్. కర్దార్ ఈస్ట్‌మన్ కలర్‌లో నిర్మిస్తున్న ''దిల్ దియా దర్ద్ లియా'' హిందీ చిత్రంలో దిలీప్‌కుమార్, వహీదా రహమాన్‌లు ప్రధాన పాత్రలు నిర్వహిస్తున్నారు. రాణి కథక్ నృత్యం యిటీవలనే చిత్రీకరించబడింది.

శ్యామ, సప్రూ, జానీవాకర్, ఎస్. నజీర్, రాజేన్ హక్సార్, బేబి షకీలా, మాస్టర్ అన్వర్‌లు కూడా నటిస్తున్న ఈ చిత్రాన్ని శ్రీ కర్దార్ స్వయంగా డైరెక్టు చేస్తున్నారు. శ్రీ నౌషద్ సంగీతం సమకూర్చుతున్నారు.

ప్రసిద్ధ దాక్షిణాత్యనటుడు శ్రీశివాజీ గణేశన్ క్రిందటివారం బొంబాయిలో మూడు కొత్త తమిళ నాటకాలను ప్రదర్శించారు. 'తెన్ గూడు' 'జహంగీర్', 'వీటియున్ సిరుల్' అన్నవి అవి. మహారాష్ట్ర గవర్నరు శ్రీమతి విజయలక్ష్మీ పండిట్ ప్రారంభోత్సవం చేశారు. బొంబాయిలోని భారతీ కళామందిరం భవన నిర్మాణానికి భాండాగారం ఏర్పాటుకు జాతీయ రక్షణ నిధికి ఈ నాటకాల ప్రదర్శన ఏర్పాటు జరిగింది. ఉత్తరాది, దక్షిణాది ప్రజల మధ్య సమైక్యతా సాధనకు ఈ నాటకాల ప్రదర్శన విశేషంగా దోహద విహాయగాండని శ్రీమతి విజయలక్ష్మీ పండిట్ ప్రశంసించారు.

మొదటిది సాంఘికం, రెండవది చారిత్రాత్మకం మూడవది అపరాధ పరిశోధకం,.ఈ మూడింటిలోను మొదటి రెండు చాల బాగున్నాయి. అని అనేకమంది ప్రశంసించారు.

నటుడు దిలీప్‌కుమార్ ఈ 'మధ్యగంగా జమున చిత్రం విడుదల సందర్భంగా తూర్పు ఆఫ్రికాకు వెళ్ళి వచ్చారు. అక్కడ అడవులను చూశారు. మావ్‌మావ్ , కికుయూ జాతుల వారిని కలుసుకొన్నారు. ఒక అడవిలో కారులో గంటకు 50 మైళ్ల వేగంగా వెడుతున్నపుడు ఒక ఆస్ట్రిచ్‌పక్షి అంత వేగంతోను వెయ్యిగజాల దూరం కారును తరుముకు వచ్చిందని చెప్పారు. ఆ సంఘటనను తాను ఎన్నటికీ మరువలేనన్నారు.

టాడ్ డేనియల్‌విస్కీ, పెరల్ బక్‌లు నటుడు దేవానంద్‌తో కలిసి ఇంగ్లీషు, హిందీభాషలలో నిర్మించనున్న 'ది గైడ్' చిత్రంలో నాయికగా రెండువెర్షన్లలోను నటించడానికి విజయవాద నాట్యతార వహీదారహమాన్ అంగీకరించింది.

అంతర్జాతీయ ఖ్యాతికోసంగాని, హాలీవుడ్ బ్రిటన్‌లలోని చిత్రనిర్మాతల ఆఫర్లకుకోసం గాని ఆమె ఆశపడలేదు. కథ ఇతివృత్తం, సత్యజిత్‌రాయ్ బెంగాలీలో నిర్మించిన 'అభిజాన్' వలె కొత్తగా వుండటంవల్లనే అంగీకరించింది.

''ఇప్పుడు నాగుండెల్లోంచి పెద్ద బరువు తొలగిపోయినట్లుయుంది. ఇతర నటీనటుల ఎన్నిక ఫిబ్రవరి రెండవవారంలో ఔట్‌డోర్ దృశ్యాల చిత్రీకరణకు రాజస్థాన్ వెళ్ళడం ఏర్పాట్లను గురించి చూసుకోవచ్చు'' అన్నాడు నటుడు దేవానంద్.

దేవానంద్ చిత్రోత్సవం

ప్రముఖ హిందీ నటుడు ''దేవానంద్'' నటించిన చిత్రములు విజయవాడ శ్రీ విజయాటాకీసులో రోజుకొక చిత్రము చొప్పున ఫిబ్రవరి 7 నుండి 15 వ తేదీ వరకు ప్రదర్శించుటకు ఏర్పాటు చేయబడినది.

ఫిబ్రవరి 7 నుంచి పాకెట్‌మార్, సోల్వాసాత్, సంటూన్, కాలాబజార్, జాలీనోట్, నౌదోగ్యారా సి. ఐ. డి., బారిష్, ఏక్—కే—బాద్—ఏక్ లు ప్రదర్శింప బడతాయి.



'దిల్ తేరా దివానా' చిత్రంలో షమ్మీకపూర్, మాలాసిన్హా...

చిత్ర సమీక్ష:

దిల్ తేరా దివానా

తమిళంలో 'శభాష్‌మీనా' ఆ తర్వాత తెలుగులో 'శభాష్ పిల్లా' గానూ రూపొంది యిప్పుడు హిందీలో ప్రముఖ తారాగణంతో రూపొందిన చిత్రమిది.

హాస్యం నవ్వు అంటే ప్రేక్షకులకు ఇష్టం కనుక సంభవాసంభవాలమాటకేం అనుకొని ''మూగనోము''పట్టిన వాటిపేరూడా ప్రతిభంగం చేయించడం ప్రతిజ్ఞగా, ప్రణాళికాపూర్వకంగా నిర్మించబడిన ఈ చిత్రం ఇద్దరు యువకుల కథ. ఒకడు తన సంపదలంటే రోతపుట్టిన యువకుడు మోహన్ (షమ్మీకపూర్) ఒకడు తన పేదరికమంటే రోతపుట్టిన యువకుడు అనోఖేలాల్ (మహమూద్).

ఆకతాయితనం మితిమీరిపోయిన మోహన్‌ను సంస్కరించడం తనవల్ల సాధ్యపడదని గ్రహించిన తండ్రి తనపాతస్నేహితుడు రిటైర్డైన జైలు అధికారి కెప్టెన్ దయారాంజంగ్ బహదూర్ (ఓంప్రకాశ్) దగ్గరకు పంపిస్తాడు. ఎంతటి గడుగ్గాయిలైనా నిముషంలో లొంగదీయగలడని పేరుపొందిన ఆ అధికారి ఇంట్లోనే ఒక ఖైదు, సంకెళ్ళు యితర జైలు పరికరాలు వుంటాయి.

మోహన్ అనోఖేలాల్‌లు ఒకరినొకరు కలుసుకొంటారు. మోహన్‌గా చెలామణి కావడానికి అనోఖేలాల్ అంగీకరిస్తాడు. అనోఖేలాల్ స్థానాన్ని మోహన్ స్వీకరిస్తాడు. పేర్లు మార్చుకొంటారు. అనోఖేలాల్ (మహమ్మూద్)మాజీ జైలు అధికారి ఇంటికిరాగానే ఆయన నౌకర్లు హోటల్లోని అతని సామాను తెప్పిస్తారు. ఆసామానులో ఒక ట్రిప్స్ కారియర్ వుంటుంది. అందులో తల్లి రహస్యంగా కొడుకుమీది ప్రేమకొద్దీ పెట్టిన పదివేల రూపాయలున్నాయి. ఆ డబ్బును కెప్టెన్ జంగ్ బహదూర్ చూసి భద్రంగా వుంచి మోహన్‌ను ఎక్కడికీ కదలకూడదని శాసిస్తాడు. జైలరు కుమార్తె మాలతి (శుభాఖోటే) అతన్ని ప్రేమిస్తుంది.

డబ్బులేకుండా హోటల్‌లో దిగబడిపోయిన మోహన్ హోటల్‌వాని బిల్లు యివ్వలేక పారిపోతూ మీనా అనే అనే వంటలమ్మను (మాలాసిన్హా) కలుసుకొంటాడు. త్వరలోనే ఆమె ప్రేమ సంపాదించి అందుడైన ఆమె తండ్రికిగల కారు డ్రైవరుగా చేరుతాడు. అంతకుముందు ఆపని చేస్తూ మీనాను ప్రేమించిన డ్రైవర్ (ప్రాణ్)తో కొన్ని ముష్టియుద్ధాలు జరుగుతాయి.

మోహన్‌ను అతని తలిదండ్రులు చూడ్డానికి రావడంతో అనోఖేలాల్, మోహన్‌లు పట్టుబడకుండా తప్పించుకొనడానికి ప్రయత్నిస్తాడు. అనోఖేలాల్ పారిపోతుంటే అలాగేవున్న ఒక రిక్షావాలా అనుకుంటారు. చివరకు మోహన్, అనోఖే, రిక్షావాలాలు ముగ్గురు పట్టుబడినప్పుడు తప్పుల తమాషా తేలిపోయి కథ సుఖాంతంగా ముగుస్తుంది.

షమ్మీకపూర్,మహమూద్‌లు అసాధారణంగా, అమోఘంగా తమపాత్రలను నిర్వహించారు. అదే చిత్రం విజయానికి ఒక ప్రధానకారణమని చెప్ప వచ్చు. మీనాగా మాలాసిన్హా చాలా అందంగా కనిపించడమే గాక చక్కగా నటించింది. మాలతిగా శుభాఖోటే నటనకూడా బాగుంది.

ఇంద్రరాజ్‌ఆనంద్ మాటలు బాగున్నాయి. హాస్యానికిగల ప్రాధాన్యంతో శంకర్, జైకిషన్‌ల సంగీతం ప్రాశస్త్యం కొంచెం మరుగున పడిపోయింది. మీనా గుడ్డితండ్రిగా మన్‌మోహన్‌కృష్ణ, జైలు అధికారిగా ఓమ్‌ప్రకాష్ మాజీ డ్రైవరుగా ప్రాణ్, మోహన్‌చోటే, ఉల్హాస్ తదితరులు తమ పాత్రలకు న్యాయం చేశారు.

సాంకేతికంగా చిత్రం ఉన్నతస్థాయిలో వుంది. మంచిమనసుతో, హుషారుగా కాలక్షేపం చేయడానికి తగ్గ చక్కని హాస్యరస భరితమైన ఈ చిత్రాన్ని ఆనందలక్ష్మీ ఫిలింస్‌వారు విడుదల చేశారు. విజయవాడలోని సరస్వతీ టాకీస్‌లో యిప్పుడు ప్రదర్శించబడుతూవుంది.

నిర్మాణం: పద్మినీ పిక్చర్స్
నిర్మాత: శ్రీ బి. ఆర్. పంతులు.
కథ: శ్రీ దాదామిరాసి.
స్క్రీన్‌ప్లే: మాటలు: శ్రీ ఇంద్రరాజ్ ఆనంద్.
పాటలు: శ్రీ శైలేంద్ర, హసరత్‌పురి.
సంగీతం: శంకర్ జైకిషన్.
ఛాయాగ్రహణం: శ్రీ పి. రామమూర్తి.
నటీనటులు: షమ్మీకపూర్, మహమూద్, శుభాఖోటే, మాలాసిన్హా, ప్రాణ్, ఓంప్రకాశ్, ఉల్హాస్, మన్‌మోహన్ కృష్ణ మున్నగువారు.



'వాల్మీకి' చిత్రంలో ఎన్. టి. రామారావు, రాజసులోచన

మహాయజ్ఞం

క్రదులోంది భారతప్రజ
వదులోంది జాతికి రుజ!

జాతిలోన నిండు జాగృతి
ద్యోతకమవుతోంది నేడు!
ఇక ఎంతో కాలం నిలు
వలేడు చైనావాడు! కదు

జాతి జాలు విదిల్చింది!
సమైక్యతతో నిల్చింది!
అడ్డెవ్వరు రాలేరు
వచ్చినను నిలువలేరు! కదు

ప్రజాస్వామ్యసూత్రాలను
పునరుద్ధాటించుటకై,
తన చేవను జగతికంత
ఎలుగెత్తి చాటుటకై కదు

ఉద్రేకం ఉరుముతోంది!
ఉత్సాహం ఉబుకుతోంది!
భీతి కింక తావులేదు
జాతి కెట్టి హాని లేదు! కదు

ఇదొక మహాయజ్ఞము
లేదిందుకు విఘ్నము!
శత్రువుల కుతంత్రాలతో
కాబోదిది భగ్నము!

కదులోంది భారతప్రజ
వదులోంది జాతికి రుజ!

పరిగి రాధాకృష్ణ బి. ఇ.
గుంతకల్

బాలవిహారం కలం స్నేహితుల సంఘం

ద్వితీయ వార్షికోత్సవం వివరాలు

బాలవిహారం కలం స్నేహితుల సంఘం ద్వితీయ వార్షికోత్సవం జనవరి 26 వ తేదీ ఉదయం బెజవాడ మెడికల్ అసోసియేషనహాలులో జరిగింది. ఉదయం శ్రీ మోదుకూరి జాన్సన్ బి. ఏ. బి. ఎల్. (తెనాలి) జాతీయ త్రివర్ణ పతాక ఎగురవేయగా కుమారి టి. ఉమాదేవి(తెనాలి) ప్రార్థన చేశారు. శ్రీ వింజమూరి రామమూర్తి రిపబ్లిక్ దినోత్సవాన్ని గురించి మాట్లాడారు.

శ్రీ జె. వి. రాధాకృష్ణయ్య సమావేశానికి అధ్యక్షత వహించారు. కుమారి ఎస్. ఎల్. నిర్మల స్వాగతం చెప్పారు. కలం స్నేహాన్ని గురించి బాలవిహారాన్ని గురించి శ్రీయుతులు ఎం. ఆదిశేషులు ఎం. జాన్సన్, ఎస్. బి. చౌదరి, పులిపాటి శౌరి, కె. లాల్‌మోహన్, వి. విజయరాం, కె. నాగేశ్వరరావు, డి. దేవదాసు, కె. పురుషోత్తమశాస్త్రి, డి. మురళీధర్, జి. దుర్గాప్రసాదరావు, వి. ఎస్. ఎస్. మూర్తి, వింజమూరి రామమూర్తి, ముళ్ళపూడి సత్యనారాయణరావు, కుమారి తెన్నేటి కల్యాణి, తెన్నేటి మాధవరావు, కుమారి సి. హెచ్. ప్రభాకుమారి, బి. హెచ్. ఎల్. ఎస్. ప్రసాద్, ఎం. సాంబశివరావు, వల్లూరి రామారావు ప్రసంగించారు. కుమారి బి. ఎస్. చంద్ర కార్యక్రమం నిర్వహించారు.

ఫిలిప్పైన్స్ ఎంబసి, బ్రిటిష్ ఇన్‌ఫర్మేషన్ సర్వీస్, కేరళ గవర్నరు శ్రీ వి. వి. గిరి జగద్గురు శ్రీ శంకరాచార్యులవారు, కుమారి సంధ్య ఎం.ఏ., ఎ. సరస్వతి ఎం.ఎ., (ఏలూరు) ఎ. ఆర్. నారాయణి(కొచ్చిన్), కరుణాకర్, పరిగి రాధాకృష్ణ, సి. బాబు, జి. అప్పారావు మున్నగువారు పంపిన సందేశాలు చదువబడ్డాయి.

శ్రీ ఎ. ఎస్. హనుమంతరావు, బి. టి. పద్మిని, ఎ. జాన్సన్ బి. ఏ. బి. ఎల్ , కమలకుమార్, టి. ఉమాదేవి, ఏ. ఎస్. బాబు, కె. కృపానిధిరావు, (హౌల్ఆర్గన్) పాటలు పాడారు. బొమ్మిసెట్టి వెంకటేశ్వరరావు, కొర్నిపాటి బాలసుబ్రహ్మణ్యం, విచిత్ర వేషాలు ప్రదర్శించారు. బొమ్మిసెట్టి వెంకటేశ్వరరావు సీతారామరాజు పాత్రాభినయం చేశాడు.

నే తప్పిపోయాను అనే స్కిట్ వి. విజయరాం, జయంతి, కె. నరసింహారావు ప్రదర్శించారు. వీరపాండ్య కట్టబొమ్మన్ కె. ప్రభాకరరావు ఏకపాత్రాభినయం చేశారు. హౌల్ ఆర్గన్‌కూడా వాయించారు. శ్రీ ముఖ్య ప్రాణరావుగారి కుమార్తెలు హేమ, శ్యామ రాధాకృష్ణ నృత్యం చేశారు. సిహెచ్. విజయలక్ష్మి నిర్వహించింది.

కుమారి సిహెచ్. సరోజ, స్వయంప్రభ ''పంటసిరి'' జానపదనృత్యం చేశారు. కె. నరసింహారావు, కె. ఎస్. కృపానిధి, కె. లాల్‌మోహన్, సిహెచ్. వి. నాగభూషణం, వి. సుబ్బరాయశర్మ, ఎం. రామారావు, 'ఉద్ధారకులు' నాటికను, ఎం. సత్యనారాయణరావు, వి. రామమూర్తి, ఏ. శ్యామలరావు, జి. దుర్గాప్రసాద్, సిహెచ్. సరోజ మాస్టర్ అనంత్ 'దేశంకోసం'నాటికను ప్రదర్శించారు.

సభ్యులకు సౌకర్యాలు సమకూర్చడంలోఎం. సాంబశివరావు, ఏ. రామచంద్రరాజు, టి. హనుమంతరావు విశేషంగా తోడ్పడ్డారు. తేనీటివిందు జరిగింది.

కార్యదర్శి వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది.

పరమహంస పలుకులు

రామునికోసం భరతుడు కైకేయిని ఎదిర్చి నట్లు, దేవునికోసం తనవైనారిని ఎదిరించటమూతో అనిష్టయత లేదు.

ఎవనికైతే విశ్వాసము, నమ్మకము ఉంటుందో వానికి ఈ ప్రపంచములో అన్నీ సుఖాలే.

అనుమానంతో మృత్యువును కోరితెచ్చుకొనవచ్చు.

ఎవనికైతే పిరికితనము, అసూయ,భయము వుంటాయో వానివద్దకు భగవంతుడు రానేరాడు.

సేకరణ : గబ్బిట దుర్గాప్రసాద్
రాజమండ్రి.

విజయలక్ష్మి వివాహం

బాలవిహారం సభ్యురాలు (నెం. 89) చెల్లి చి. సౌ. దుగ్గిరాల విజయలక్ష్మికి, శ్రీ కంభంమెట్టు వెంకటేశ్వరరావుగారి రెండవ కుమారుడు చి. కేశవ కృష్ణారావుకు ఏలూరు దక్షిణపు వీధి (6—19—22) నెంబరు వధువు స్వగృహంలో ఫిబ్రవరి 9 వ తేదీ ఉదయం గం. 8—36 ని. లకు వివాహంజరుగుతుంది. బాలవిహారం సభ్యులను రావలసినదిగా ఆహ్వానించమని కోరుతూవుంది. — అన్నయ్య.

బాలవిహారం

రాజా రామమోహన్ రాయ్

''నా వున్నత ఆశయాలు, నా ప్రయత్నాలు, లోకం న్యాయదృష్టితో పరిశీలించి, విశ్వాసంతో స్వీకరించుదినం తప్పకుండా వస్తుంది'' అని జీవితంలో ఆత్మవిశ్వాసంతో పురోగమించిన ఆజా ... రామమూర్తి, సంఘ సంస్కర్త ... మోహన్ రాయ్ ... నిర్మాణానికి ...

1772 న ... రామ మోహన్ వంగ ... రఘునాథ్‌పూర్ అనే ... జన్మించారు. ఆయన తల్లి తండ్రి, తా ... రమాకాంతులు. తారిణీదేవిది శైవ సాంప్రదాయం. రమాకాంతునిది వైష్ణవ సాంప్రదాయం. రామమోహనుడు మహామేధావి. చిన్నతనమందే స్కూలులో చదువుకొనుచూ యింట్లో ఒక, 'మౌల్వీ' చే పర్షియను భాష నేర్చుకున్నాడు. తర్వాత, ఆయన అరబ్బీ భాష నేర్చుకొనుటకు పాట్నా వెళ్ళారు. అక్కడ ఆయన యూక్లిడ్, ఎరిస్టాటిల్ రాసిన గణిత ఖగోళ శాస్త్రములను క్షుణ్ణంగా నేర్చుకున్నారు. అరబ్బీభాషలో 'ఖురాన్', మరికొన్నిమత గ్రంథాలు చదివారు. తరువాత కాశీలో సంస్కృత భాషను నేర్చుకున్నారు.

అప్పటి మూఢాచారముల ప్రకారము తండ్రి చిన్నతనమందే రామమోహన్‌కు వివాహం చేశాడు. మతం, ఆచారాల పేరుతో జరుగుతుండే దురన్యాయాలు ఆయన సహించలేకపోయాడు. విగ్రహారాధన మొదలైన విషయాలను ఖండిస్తూ ఆయనదీక్షతో వ్యాసాలు రాస్తూ వుండేవారు. దాని విషయంలో భేదాభిప్రాయాలు తండ్రితో కలిగినందువలన ఆయన 16వ సంవత్సరము నుండే యిల్లు వదలి దేశాటన ప్రారంభించారు. ఆయన టిబెట్టులో 3 సం: వున్నారు. అక్కడగూడా, ఆయన విగ్రహారాధన ఖండించారు. అక్కడి లామాలకు కోపంవచ్చింది. ఆయనపై హత్యా ప్రయత్నం చేయబోగా టిబెట్టు స్త్రీలు ఆవిషయం ఆయనకు చెప్పి తప్పించారు. ఆయన తిరిగి స్వదేశానికి, స్వగృహానికి వచ్చేరు. క్షేమంగా తిరిగి వచ్చినందువల్ల ఆయన తల్లి తండ్రులు సంతోషించారు. మొదటి భార్య స్వర్గస్థురాలైనందువలన, రాజా రామమోహన్‌కు, ఆయన తల్లి తండ్రులు రెండవ వివాహంచేశారు. గృహకలతలవల్ల, మతసిద్ధాంతం భేదాలవల్ల ఆయనకు తండ్రికీ, తరచు వాగ్వివాదాలు జరుగుతూండేవి. అందువలన ఆయన యెక్కువకాలం కాశీలో వుంటూ సంస్కృతంలో పాండిత్యం సంపాదించారు. ఉపనిషత్తులు మొదలయిన వేదాంత గ్రంథాలను ఆమూలాగ్రంగా చదివారు.

ఆయనతండ్రి 1803 లో మరణించారు. 1803 లో రామమోహన్‌రాయ్ యీస్టిండియా వర్తకసంఘములో కొంతకాలం దివానుగా పనిచేశారు. తరువాత కోర్టు శిరస్తాదారుగాను, డిప్యూటీ కలక్టరుకు ముఖ్య గానూ, కలక్టరాఫీసుకు దివానుగానూ, రంగపూర్‌లో ఒక జమీందారి మైనర్లకు గార్డియనుగానూ పనిచేశారు. రంగపూర్‌లో ఆయన వివిధవ్యవహారాలను దక్షతతోనిర్వహిస్తూ,హిందూ మహమ్మదీయ, జైనమతస్థులతో చర్చలు జరుపుతూ సర్వమత సారాన్ని ప్రజలకు ప్రబోధం చేసేవారు. ఆయన కరుణాత్మక హృదయంతో ప్రజల సౌకర్యార్థం చాలా డబ్బుఖర్చు పెట్టేవారు. రంగపురవాసులు, ఆయన అసమాన పాండిత్య ప్రకర కుమున్నట్లై ఆయనను 'మౌల్వీ'అనిపిలిచేవారు.

1815లో ఆయన ఒక నిర్ణీత కార్యక్రమం నిర్ణయించుకొన్నారు. అందువలన కలకత్తాలోనే స్థిరపడిపోయారు.అప్పటికాయనకు 40 సంవత్సరములు. శాశ్వతమగు మత సఖ్యతను ప్రచారము చేయుటకు 'ఆత్మీయసభ' అను సంఘమును స్థాపించారు. ఈ ... కు చాలామంది విద్యావంతులు ధనవంతులు హాజరవుతూండేవారు. 1819లో కారణాంతరాలవల్ల, ఆత్మీయసభను రద్దుచేశారు. ఆయన ముఖ్యమయిన ఉపనిషత్తులను ఇంగ్లీషు, బెంగాలీలలో అనువదించి, వాటిని పుస్తకాలుగా ప్రచురించారు. 1820 లో 'జీసస్ వుపదేశములు' అనే గ్రంథమును ప్రచురించారు.

1821 లో, విలియంఏడందొరతో ఆయన 'యూనిటేరియన్' సంఘమును, ప్రెస్సును స్థాపించారు. కాని దానికి ప్రభుత్వాదరణ లభించక పోవటంతో క్షీణించిపోయింది. తిరిగి ఆయన కలకత్తాలో బ్రహ్మసమాజాన్ని (ఏకేశ్వరోపాసకుల సంఘం)స్థాపించారు. 1830లో ఆయన అచంచల దీక్షతో బ్రహ్మమందిరము నిర్మించి, దానికి ట్రస్టీల నేర్పరిచారు. ప్రభుత్వానికి తగిన శాస్త్ర ప్రమాణములను చూపి ఆయన స్త్రీ సహగమనమును నిషేధించారు.

ఆయన హిందూదేశంలో ఆంగ్లభాషను ప్రవేశపెట్టుటకు చాలా కృషి చేశారు. హిందూ కళాశాలను స్థాపించారు. కలకత్తాలో ఆయన స్వంతముగా యింగ్లీషు స్కూలు స్థాపించి పిల్లలకు సుచితముగా విద్యనేర్పేవారు. ఆయన వివిధభాషలలో పత్రికలు స్థాపించారు. పత్రికా స్వాతంత్ర్యానికి చాలా కృషిచేశారు. ఢిల్లీ పాలకులు ఆయనకు ''రాజా'' అన్న బిరుదునిచ్చి గౌరవించారు.

1830లో రాజారామమోహనరాయ్ సముద్రయానం చేసి లివర్‌పూల్ చేరారు. అక్కడగొప్ప రసాయన శాస్త్రవేత్త, ... శకారుడయిన శ్రీ విలియమ్‌రాస్కోగారి ... కలిసారు. తరువాత ఆయన ... సభలో జరుగుతున్న రాజ్యాంగ సంస్కరణ చర్చ వినుటకు బయలుదేరారు. అప్పట ఆయనకు గౌరవవందన సత్కారాలు ఘనంగా లభించాయి. 'సర్‌ఫిస్కరాజా, డైవన్‌పోర్ట్, మన్‌హ్యుర్, సర్ హెన్రీస్ట్రాచే, సర్‌చార్లెస్‌ఫోర్బ్స్, మున్నగువారందరూ, ఆయనకు ప్రాణస్నేహితులుఅయ్యారు. తరువాత ఆయన ఫ్రాన్సు మొదలయిన దేశాలు సంచారం చేశారు.

1833లో ఆయన, 'యూనిటేరియన్' సంస్థ ఆహ్వానం పురస్కరించుకొని బ్రిష్టల్ నగరం వచ్చారు. విదేశీయ శీతోష్ణస్థితి రామమోహనుడి ఆరోగ్యం కొంతవరకు చెడగొట్టింది. మనోవేదనతో, ఆయన చాలా బాధపడి 1833 లో బ్రిష్టల్ నగరంలో, ఆయన పవిత్ర అంతరాత్మ ఏకేశ్వరోపాసనలో లీనమయింది.

మానవాతీతమయిన అచంచల ఆత్మ విశ్వాసంతో ఆయన సర్వమత సమానత్వం, ఏకేశ్వరోపాసనలో వుందని నిరూపించడానికి చాలా కృషి చేశారు. ఆయన హృదయం దేశభక్తిపూరితం. దేశస్వాతంత్ర్యసంపాదనకు, ఆంగ్లభాషాసంపర్కం, నాగరికత, కొంతవరకూ అవసరమని ఆయన గుర్తించారు. స్త్రీ సహగమన నిషేధానికి ఆయనే మూల కారకుడు. ఆయనయెన్నో భాషలలో పాండిత్యం సంపాదించారు. రాజకీయ సాంఘిక మతైక విషయాలమీద యెన్నో వ్యాసాలు రాశారు. నవ భారత జాతీయ సమైక్యతకు, జీవనానికి,ఆయన జీవితం, అనుభవం తెలుగు రేఖలు.

—వేమకోటి సీతారామశాస్త్రి,
అనంతపురం.



కృషీవలుడు !
చిత్రకారుడు: కె. వి. సుబ్బారావు

సుభాషితాలు

బుద్ధి మానవుని పునాది. ఇది భద్రముగా వుంటే హర్మ్యము చక్కగా నిలుస్తుంది.
—బాల్‌షెవ్—టేవ్

విద్య పూర్ణతగల మానవున్ని తయారుచేస్తుంది. సమావేశము సంసిద్ధతగల మనిషిని తయారు చేస్తుంది. రచన మానవునకు సరళత నొసగుస్తుంది. —బేకర్

ప్రేమ అందర్నీ జయిస్తుంది. అందువలన ప్రేమించుట మంచిది. —వర్జిల్

ప్రతి వ్యక్తికీ తన తల్లి జన్మభూమి స్వర్గము కంటె మిన్న —రామాయణం

డబ్బు మాట్లాడినప్పుడు నిజము నిశ్శబ్దత వహిస్తుంది. —స్వానుభవుడు

సత్యము మంచి తనము వివేకముగల మానవుని ఉత్పత్తి చేయుటే ఒక జాతియొక్క ఒకే లోకముఖ్య విధి. —నెహ్రూ

కష్టించి జీవించుటకై మానవులను భగవంతుడు సృష్టించినాడు. పనిచేయక తినువారిని దొంగలు అనుట మంచిది. —ఒక కవి

త్యాగము చేసిన జీవితము ఆనందాన్నిచేకూర్చుటయేగాక కళకు కోట గోడగా నిలుస్తుంది —గాంధిజీ

బీదవాడు ఆహారము ఎల్లప్పుడు ఏ విధముగా సంపాదించుకోలేడో ధనికుడు దానిని ఆరగించుకొనలేడు. —స్కాట్

మానవుల గౌరవమునునది వారి ప్రవర్తన నుండి గ్రహించవలెనుగాని వారి వృత్తులు హోదాలనుండి కాదు. —ఆనన్

సేకరణ:
ఏ. నరసింహయ్య బి. ఏ.,(స్పెషల్)అనంతపురం.

అనంతపురంశాఖ 13వ సమావేశం

27—1—63 ఆదివారం వుదయం 9 గంటలకు, అనంతపురం బాల విహారంసభ్యులు, కలం స్నేహితులు, లలితకళాపరిషత్తులో శ్రీ డి. సుబ్బారావుగారి అధ్యక్షతన సమావేశమైనారు. శ్రీ కాశీ గురు రాజారావుగారి ప్రార్థనతో సమావేశం ప్రారంభమయినది. శ్రీ డి. సుబ్బారావు, చక్రవర్తి వేణుగోపాల్, స్వామిరావు, క్రమశిక్షణ, కవి—కవిత, గాంధి సాహిత్యం, మున్నగు విషయాల మీద మాట్లాడారు. శ్రీ సత్తార్ ప్రబోధగేయం(స్వీయ కవిత)చదివి వినిపించారు. మరునటి సమావేశం 10—2—63ఆదివారం వుదయం 9 గంటలకు లలితకళాపరిషత్తులో జరుగుతుంది.

మీకు తెలుసా?

మన ముఖ్య శత్రువెవరు?
మనకు ఏది వివరాన్ని కల్గిస్తుంది?
స్నేహితుడంటే ఎవరు?
భయమెక్కడుంది?
విషం ఎక్కడుంది?
అందమెక్కడుంది?
సమాధానాలకు చివరికాలం చూడండి.

పిలుపు

రణరంగమున గెల్వ
రా రమ్మ వీరుడా!
దుష్టులను దండింప
లే లెమ్ము వీరుడా! ॥రణ॥

వీరత్వమును చూప
రావోయి వీరుడా!
దేశఘనతను చాట
రావోయి వీరుడా! ॥రణ॥

వీరగాథలు వెలయ
పదవోయి వీరుడా!
విజయగాథలు వెలయ
నీవోయి వీరుడా! ॥రణ॥

శత్రువును తరలింప
చనవోయి వీరుడా!
కాంతి నెలకొల్పగా
చనవోయి వీరుడా! ॥రణ॥

—కుమారి దాలాంత్రపు
శ్రీ వేంకటరమణ కుమారి

జాగృతి గీతం

భారతవీరా! ఓహో
భారత వీరా!
క్షత్రియభూమి ...
పదపోయ్ ఘోరా!!

సుంతయేని బుద్ధిలేక
పంతమూని నీపై బడి
ముట్టడించె చైనీయుడు
పట్టుకొనగ నీదేశము!!

ఎత్తుజెన్నో వేసినాడు
జిత్తులెన్నో చూపినాడు
మిత్రుడని నమ్మించి
శత్రువయీ కాలు దువ్వె!!

వంచకొల సూత్రాలకు
మసిపూసి చైనీయుడు
సాటిలేని మేటి నినువు
దీటుగాను నిలిచినాడు!!

ఏరులయ్యి నెరత్తమలై
పారినమా భీతిపడకు
నిలబడవోయ్ రణభూమిని
నిల్పగ నీ మాతృభూమిని!!

సాహసమును నీ దీక్షా
సాగించూ అదే రక్ష
నీ దేశపు ఔన్నత్యము
నిల్పవోయ్ అదు నిత్యము!!

జిత్తులమారి ఆ పొట్టి
చైనీయుని ఎత్తు తెరిగి
యుక్తి చూపి ఆ దుష్టుని
చిత్తు చేయరా!!

గొబ్బూరి అప్పారావు.
అంగలకుదురు

''లక్ష్మీనారాయణులు''
చిత్రకారుడు: డి. వి. చలం బాబాజీ

కలం స్నేహితులు

990. కుమారి చిత్తర్వు కాంత, కేరాఫ్ చిత్తర్వు శివరావుగారు, మామిడికోళ్ళ, వయా గుడ్లవల్లేరు, కృష్ణాజిల్లా. చెల్లి ఎస్. ఎస్. ఎల్. సి. చదువుతోంది. వయస్సు 15 సం. సంగీతం, ఉత్తరాలు వ్రాయటం సరదాలు. ఆడపిల్లలతో మాత్రమే స్నేహంచేస్తుంది.

991. సిహెచ్. మీనాక్షి, కేరాఫ్, శ్రీ సి. సుబ్రహ్మణ్యంగారు, డోర్ నెం: 21—174, కోటవీధి, విశాఖపట్నం. వయస్సు 15 సం. పి. యు. సి. చదువుతోంది. డ్రాయింగ్ వేయడం, పుస్తకాలు చదవడం,సరదాలు. సహృదయలైన సోదరీమణుల స్నేహాన్ని వాంఛిస్తూవుంది.

992. డి. గోమతీదేవి, పి. యు. సి. గవర్నమెంట్ కాలేజీ ఫర్ ఉమన్, గుంటూరు. చెల్లి పి.యు. సి. చదువుతున్నది. వయస్సు 16 సం. కేరమ్స్ ఆడటం, కొమ్మూరి సాంబశివరావు, విశ్వప్రసాద్‌గార్ల రచనలు చదవటం, తమిళ, తెలుగు, హిందీ సినిమాలు చూడడం సరదాలు. తమిళంకూడా వచ్చు. ఆభాషలో ఎవరైనా ఉత్తరాలు వ్రాస్తే ఆభాషలోనే జవాబిస్తుంది. సహృదయులైన సోదర సోదరీమణుల స్నేహాభిలాషిణి.

993. కొమ్మూరి మాధురీదేవి. పి. యు. సి. విద్యార్థిని. గవర్నమెంటు కాలేజి ఫర్ ఉమన్, గుంటూరు. వయస్సు 15 సం. షేక్స్పియర్ రచనలు చదవడం-బ్యాట్‌మింటన్, త్రోబాల్ మొదలైనవి ఆడటం-హిందీ, తెలుగుసినిమాలు చూడడం—హాబీలు. సహృదయులైన సోదరీమణుల స్నేహాన్నే అభిలషిస్తున్నది.

994. వింజమూరి వెంకటేశ్వరరావు, తాడేపల్లివారివీధి, సూర్యారావుపేట,విజయవాడ—2. వయస్సు 18 సం. ఎల్. ఇ. ఇ. చదువుతున్నాడు. కలంస్నేహం, సాహిత్యం, నాటకాలు, విదేశాలు, వింతప్రదేశాలను గురించి తెలుసుకోవడం హాబీలు.

995. లక్కాప్రగడ భాగ్యలక్ష్మి, కేరాఫ్ శ్రీ ఎల్. శ్రీరామమూర్తిగారు, రాయప్రోలువారి వీధి, గవర్నర్‌పేట, విజయవాడ—2. వయస్సు 18. పుస్తకాలు చదవడం, పత్రికలకు కథలు వ్రాయడం, ప్రకృతి సౌందర్యాలోకన సరదాలు ఆడపిల్లలతోనే స్నేహంకోరుతుంది. ''తమ్ముళ్ళకు హెచ్చరిక, ఇలా వ్రాసినా మొండితనంగా వ్రాసి ఉత్తరాలను చూడకుండానే చించిపారవేయవలసి 'అని నేను గట్టిగానిర్ణయించుకున్నాను'

996. కె. శ్రీనివాస కమల, కేరాఫ్ శ్రీ కె. నరసింహాచార్యులుగారు. గవర్నర్‌పేట, విజయవాడ—2. వయస్సు 15 సం. 5 వ ఫారం చదువుతోంది. పత్రికలు చదువుతుంది. సినిమాలు చూస్తుంది. ఆడపిల్లలతోనే స్నేహం కోరుతూవుంది.

997. వేమూరి సిస్టర్స్, వి. వి. గిరిరోడ్, సత్యనారాయణపురం, విజయవాడ—3. ఒకరి వయస్సు 16. మరొకరి వయస్సు 14. పెద్ద చెల్లెలు ఎస్. ఎస్. ఎల్. సి. చదువుతోంది. హిందీసినిమాలు చూస్తారు. వీణకచేరీలు వింటారు. వీణ వాయిస్తారు. డిటెక్టివ్ నవలలు చదువుతారు. సోదరీమణులతోనే స్నేహం చేస్తారు. బ్యాట్‌మింటన్ అంటే యిష్టం, క్యారమ్స్ ఆడతారు. ''ఇద్దరూ మీపేర్లు ఇచ్చి వుంచే బాగుండేది. ఇద్దరికీ ఒకరే ఉత్తరాలు రాయడం, ఇద్దరూ ఒకరికే ఉత్తరాలు రాయడం కొంచెం చిక్కేమో? స్థానికసంఘంలోకూడా సభ్యులుగా చేరండి.''

''మీకు తెలుసా?'' జవాబులు

సోమరితనము., అసంతృప్తి, ఆపదలో ఆదుకొన్నవాడు., ధనంలో, క్రూరత్వంలో, వ్యక్తిత్వంలో.

సేకరణ : పి. ఆర్ యమ్ బాబు,
విజయవాడ.

టెండరు నోటీసు
నరసాయపాలెం పంచాయతి

బాపట్ల తాలూకా, నరసాయపాలెం పంచాయతిలో ఈ క్రింది పనులు చేయుటకు సీల్డు టెండర్లు ది. 12—2—63 సాయంత్రం 3 గంటలవరకు పంచాయతి ఆఫీసులో ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు గారిచేగాని, లేక వారిచే అనుమతింపబడినవారిచేగాని టెండర్లు తీసుకొనబడును. అదే రోజు 4 గంటలకు టెండరుదార్ల సమక్షములో టెండర్లు తెరువబడును. ధరావతులేని టెండర్లు అంగీకరించబడవు. మిగతా వివరములు ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును.

పనుల వివరము	ఎస్టిమేటు మొత్తం	చెల్లింపవలసినధరావతు
1. జెట్టి పాపయ్య యింటివద్దనుండి వనం లక్ష్మమ్మ చెట్టు వరకు గల వీధికి మెటలు వేయుట	రూ. 4700—00	రూ. 235—00
2. కళ్లం చంద్రారెడ్డిగారి కొష్టమునుండి జిల్లాబోర్డు బజారు వరకు గల వీధికి మెటలు వేయుట	రూ. 4500—00	రూ. 225—00
3. మిక్కిలివారి బజారుకు మెటలు వేయుట	రూ. 4500—00	రూ. 225—00
4. కోమట్ల చెర్వునుండి మాలకాల్వ వంతెనవరకు గల వీధికి మెటలు వేయుట	రూ. 4700—00	రూ. 235—00
5. పాలపర్తివారి యిండ్లనుండి కోమట్లచెర్వు వరకు గల వీధిని మెటలు వేయుట	రూ. 4700—00	రూ. 235—00
6. పెద్దరేవు బజారుకు మెటలు వేయుట	రూ. 2900—00	రూ. 145—00
7. పూరువర్మె మధ్యబజారుకు మెటలు వేయుట	రూ. 4500—00	రూ. 225—00
8. గ్రామములోని స్కైలాటుకు పోవు బజారుకు మట్టితో మెరక వేయుట	రూ. 2600—00	రూ. 130—00

(సం) జి. ఎ. ప్రకాశరావు.
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

వేలం మరియు టెండరు నోటీసు
కొవ్వూరు పంచాయతీ

పశ్చిమ గోదావరిజిల్లా కొవ్వూరు పంచాయతీయొక్క రోజువారీ వారపు మార్కెట్టు, కార్టు స్టాండు, మరియు పశువధశాలలలో 1963—64 సంవత్సరమునకు ఫీజు వసూలు చేసుకునేహక్కు ది. 15—2—63 వ తేది శుక్రవారం రోజున ఉదయం 11 గంటలు లగాయతు, పంచాయతీ ఆఫీసువద్ద ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారిచేగాని, వారివలన అనుమతి పొందినవారిచే గాని, బహిరంగముగా వేలమువేయబడును. పాటదార్లు నిర్ణయింపబడిన ధరావతు చెల్లించి పాటసరతులకు లోబడి పాటలో పాల్గొనవలెను.

అదేరోజున సాయంత్రము 4—00 గంటలవరకు క్రింద దిగువ సుదహరించినవాటికి టెండర్లు తీసుకొనబడును. టెండరుదారులయెదుట 4—30 గంటలకు టెండర్లు తెరువబడును. టెండరుదార్లు డిపాజిట్టు చెల్లించి టెండర్లు దాఖలు చేయవలెను.

వివరములు		టెండరు డిపాజిట్టు
1. 1963—64 సం. పకు పంచాయతి పశువులకు పట్టి గడ్డి, తవుడు, చిట్టు, వుంటలు తెలగపిండి, సప్లయి చేయుటకు	లయిటనుకు	10—00
2. కొవ్వూరు పంచాయతి ఏరియాలోని (బడ్డి పేటలో 2 పెట్రమాక్సులైట్లు వెలిగించుటకున్నూ, 8 సాధారణ దీపములు వెలిగించుటకు		10—00
3. పంచాయతీయొక్క ఒంగోలు ఎద్దు అమ్మకం		10—00
4. గాధంసెట్టివారి వీధి రిపేర్సు చేయుట		45—00
5. కక్కిరాల సీతికి హైస్కూలు ఫీడుహోద్దులకు గల జంక్షనులో కల్వర్టు కట్టుటకు		35—00
6. కక్కిరాలవారి సందుకు రబ్బిష్ వేయుట		20—00
7. వక్రేవారి సందుకు రబ్బిష్ వేయుట		15—00
8. ఆంద్రోతు(పొత్తుల)వారి సందుకు రబ్బిష్ వేయుట		25—00
9. బండారు వారి వీధి రిపేర్సు వేయుట		30—00

కొవ్వూరు,
1—2—63.
(సం) ఎ. రామారావు.
కార్యనిర్వాహక అధికారి.

రేడియో

సోమవారం— ఫిబ్రవరి, 4
శక 1884 మాఘ 15

హైదరాబాద్ - ఎ 405.4 మీ

ఉ 6—30కు ప్రభాత్, 6—35 కార్యక్రమ వివరణ, 6—45 భక్తిరంజని నారాయణ తీర్థుల తరంగాలు, 6—55 సూక్తిముక్తావళి, 7—00 తె. వా., 7—15 ప్రసునాంతం, 7—30 ... 7—45 ఉత్తమరావ్ పాటిల్ 8—15 ఉత్తమరావ్‌పాటిల్ ... 1—00 డి. 2—00 హైదరాబాద్ బి వలె, ... 7—00 తె. ... 7—45 హైదరాబాద్ బి వలె ... హైదరాబాద్ బి వలె, 9—15 ఢిల్లీనుండి రిలే, 9—30 ఉత్తమరావ్ పాటిల్: ఖయాల్.

హైదరాబాద్ - బి 89.42 మీ

మధ్యాహ్నం: 12—10 వాద్యకదంబం, 2—00 వాతావరణ సూచన, డి. సీతాలక్ష్మి సాయంత్రము 6—20 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—30 వి. అంకయ్య వోరి నాగభూషణం: వయొలిన్, ఎస్. వెంకటరమణయ్య: మృదంగం, 8—40 వి. అంకయ్య, 8—55 హైదరాబాద్ ఎ వలె.

విజయవాడ - 357.1 మీ

ఉదయం: 6—30 శుభోదయం, 6—35 ప్రసార విశేషాలు, 6—55 సూక్తిముక్తావళి, 7—00 తె. వా., 7—15 నేటి విశేషం, 7—20 దేశభక్తిపాటలు, 7—30 వై. సుబ్రహ్మణ్యం: వేణువు, 8—15 హైదరాబాద్ వలె, మధ్యాహ్నము: 11—30 రాష్ట్రగానము, 11—40 మాధ్యమిక పాఠశాలలకు, 12—10 భారతదేశము పై నాభూతము :రూపకము, 12—30 కార్మికుల కార్యక్రమము, 1—00 వై. సుబ్రహ్మణ్యం: వేణువు, 1—30 ఫిల్మ్‌సంగీతము, 1—50 తె. వా., సాయంత్రము: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయవార్తలు, 6—20 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—30 సంగీతచేరీ, 9—15 రసమయి: సాహిత్య కార్యక్రమం, ఆంధ్ర స్క్రీనులో అప్పకవి ప్రాధాన్యం: ప్రసంగము: పి. రామస్వామి నాయుడు, 10—00 భక్తిరంజని: త్యాగరాజ కీర్తనలు.

మద్రాస్ - ఎ 416.7 మీ

ఉదయం: 7—05 వాద్యసంగీతం, 7—35 లక్ష్మీఆర్కుమనన్, 8—00 పంగుగీతం, మధ్యాహ్నము: 12—30 మాధ్యమిక పాఠశాలలకు, 1—30 గానమంజరి, సాయంత్రము: 5—30 టి. రంగస్వామి: వీణ, 7—30 పెట్రోకారినిన్ 7—40 విశ్వవిద్యాలయాలకు, 8—10 వాద్య సంగీతం, 8—55 ఎ. ఆర్. సుందరం, 9—00 కదంబం, 9—30 పర్వతవర్ధనీ బాలసుబ్రహ్మణ్యం: వీణ,

మద్రాస్-బి 211.3 మీ

ఉదయం: 7—00 తె. వా., 7—15 వాద్య గోష్ఠి, మధ్యాహ్నం: 12—30 మద్రాస్ ఎ వలె 1—00కదంబం, 1—40గీతమంజరి, 1—50 తె. వా., 2—00 మధురగీతం, సాయంత్రము 6—50 కదంబం, 7—00 తె. వా., 7—15 సంగీతమాల, 7—30 శ్యామశాస్త్రి కృతులు: ఎస్. రాజం, 8—00 శ్రోతలుకోరిన పాటలు, 8—30 ఎ. ఆర్. సుందరం, 9—30 చిక్కవీరూపాజీ: నాటిక.

గృహనిర్మాణ పథకాలు తగ్గింపకూడదు
—రాష్ట్రాలకు కేంద్రం ఆదేశం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2:—

అత్యవసర పరిస్థితులదృష్ట్యా, 1963-64 లో తమ ప్రణాళికలలో గృహనిర్మాణ పథకాలను తగ్గించుకొన్న రాష్ట్ర ప్రభుత్వాలను, తిరిగి తమ పథకాలను పునర్విచారణచేసి, అవసరమైన గృహ నిర్మాణావకాశాలను కలిగించవలసినదిగా కేంద్రం ఆదేశించింది.

మొత్తం తృతీయ ప్రణాళికలో గృహనిర్మాణ పథకాలకు కేటాయించిన ధనంలో రాష్ట్ర ప్రభుత్వాలు 1963—64 లో నూటికి 9 వంతులు మాత్రమే కేటాయించినట్లు చెప్పబడుతున్నది. అయితే కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు యింతకూడ కేటాయించలేదని, 3 నుంచి 5 శాతం వరకే వినహాయించాయని చెప్పబడుతున్నది.

కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు, మురికివాడల నిర్మూలన, తక్కువ రాబడిగల కుటుంబీకులకు గృహనిర్మాణ పథకాలను సైతం విరమించాయి.

పారిశ్రామిక కార్మికులకు గృహనిర్మాణ పథకాలు మున్నగునవి అత్యవసర పరిస్థితులలో సైతం అవసరమని, దానివల్ల ఉత్పత్తి పెరుగుతుందని కేంద్ర ప్రభుత్వం అభిప్రాయ పడుతున్నది. ఇటీవల ధరల స్థిరీకరణకై నియమించబడిన కమిటీ సైతం, పారిశ్రామిక కార్మికులకు, తక్కువ రాబడిగలవారికి గృహాలు అవసరమని వాటి నిర్మాణాన్ని నిరుత్సాహ పరచరాదని అభిప్రాయపడింది.

ఈనెల 4, 5 వ తేదీలలో బొంబాయిలో జరుగనున్న గృహనిర్మాణ శాఖల మంత్రుల సమావేశం, ఈవిషయాన్ని నొక్కి వక్కాణించ దలుచుకొన్నది.

బ్రహ్మపుత్రానదిలో పడవ ప్రమాదం
21 మంది మృతి

తేజ్‌పూర్, ఫిబ్రవరి 2:— రహదారి పడవ ఒకటి నిన్న సాయంత్రం ఇక్కడ బ్రహ్మపుత్రానదిలో చండీఘాట్‌వద్ద మునిగిపోయిన కారణంగా జననష్టం సంభవించింది.

చాలామంది విద్యార్థులు సరస్వతీదేవి పూజా విగ్రహంతో పడవలో ప్రయాణంచేస్తున్నారని, నది మధ్యలో అకస్మాత్తుగా ప్రమాదం సంభవించి పడవ మునిగిందని తెలుస్తున్నది. ఈ ప్రమాదంలో 11 మంది మరణించినట్లు వార్త అందింది. అయితే దాదాపు 21 మంది దాకా మృతిచెంది ఉంటారని అనధికారవార్తలు తెలుపుతున్నాయి.

వార్త అందిన వెంటనే తేజ్‌పూర్‌నుంచి అధికారులు హుటాహుటి ప్రమాదం జరిగిన ప్రదేశానికి వెళ్ళారు.

గోపాలరెడ్డి ఉద్ఘాటన
(1 వ పేజీ తరువాయి)

డాక్టరు గోపాలరెడ్డి— "ప్రధాని నెహ్రూ యొక్క సోషలిస్టు భావాలతో స్వతంత్రభారతం క్రమ బద్ధమైన అభివృద్ధి కార్యక్రమాలను ఏవిధంగా సాధించగలిగిందో ఉగ్గడించడంభావి చరిత్ర కారుల కర్తవ్యం"—అని తెలియజేశారు.

"మన ప్రణాళిక భారత ప్రజల అభ్యున్నతికి, సంక్షేమానికి కీలకంగా ప్రధానినెహ్రూ రూపొందించిన నూతన ఏథకం" అన్నారు. శ్రీ గోపాలరెడ్డి.

సరిహద్దులో మన రక్షణ కృషి ఎంత ప్రధానమైనదో, మన ప్రజాబాహుళ్యం సుఖప్రదంగా జీవించడానికి ఈ పథకాన్ని జయప్రదంగా కొనసాగించడం అంత ప్రధానమైనదని ఆయన వివరించారు.

విద్యార్థులను గురించి ప్రసంగిస్తూ సభావారసుంత్రి, విద్యార్థులు తమకు అప్పగించిన కార్యాలను సాధించడంలో పట్టుదల, దృఢసంకల్పం, క్రమ శిక్షణ, సమైక్యతతో పనిచేయడం ఎంతైనా అవసరమని ఉద్బోధించారు. ప్రపంచములో గొప్ప జాతిగా పేరు వహించిన భారతజాతి గౌరవప్రతిష్టలను విద్యార్థులు నిలుపవలెనని, గతం నుంచి ఉత్తేజితులు కావడమేకాక, ఆధునిక శాస్త్ర, సాంకేతిక విజయాలనుంచి కూడా ఉత్తేజితులై దేశానికి సేవచేయాలని ఆయన కోరారు.

అంతకుముందు విశ్వ విద్యాలయం, డాక్టరు గోపాలరెడ్డికి, 'సాహిత్యంలో' డాక్టరేట్, గౌరవ పట్ట ప్రదానాన్ని బహూకరించింది.

స్నాతకోత్సవానికి, విశ్వవిద్యాలయచాన్సలర్, ఆంధ్రప్రదేశ్‌గవర్నరు, జనరల్ శ్రీ నగేష్ అధ్యక్షత వహించారు.

బలవర్ధక ఆహారం నిమిత్తం ప్యాకేజి పథకం
డాక్టర్ తిరుమలరావు సూచన

హైదరాబాద్, ఫిబ్రవరి 1:— శిశువులకు బలవర్ధక ఆహారాన్ని సమకూరే నిమిత్తం ఒక సాంద్ర పథకాన్ని ప్రారంభించాలని సమావేశానికి అధ్యక్షత వహించిన డాక్టరు పి. తిరుమలరావు నిన్న జరిగిన అఖిలభారత శిశు వైద్యుల మహాసభలో తమ అధ్యక్షోపన్యాసంలో సూచించారు.

బలవర్ధక ఆహార పదార్థాలుగ చిన్న చిన్న ప్యాకెట్లు' చౌక ధరలకు ఎక్కువమంది పిల్లలకు సరఫరా చేయడానికి వీలుగా ఒక పథకాన్నిఏర్పాటు చేయడం అవసరమని, లక్షలాది శిశువులకు 'ఆహారం' అనే ప్రాతిపదికగా ఈ పథకం ఉపయోగపడాలని, అజ్ఞానంవల్ల, మూఢ నమ్మకాలవల్ల, తమ కుటుంబ ఆహారపు అలవాట్లవల్ల పుష్టికరమైన ఆహారం అందని శిశువులకు ఈ పథకం ప్రయోజనకారి కావాలని ఆయన వివరించారు. 6 సంవత్సరాల లోపు పిల్లలసంరక్షణ విషయంలో ఎక్కువ శ్రద్ధ వహించడం అత్యవసరమని ఆయన పేర్కొన్నారు.

భారతదేశంలో శిశుమరణాలను గురించి పేర్కొంటూ, 1—4 సంవత్సరాల వయస్సుగల శిశుమరణాలసంఖ్య 18 శాతమని, 6—10 సంవత్సరాలవయస్సు గల శిశుమరణాల సంఖ్య 4.7శాతమని, అయితే 1918లోనుండి 1952 వాటికి ఈ మరణాల సంఖ్య చాలవరకు తగ్గిందని వివరించారు. శిశువులలో ఎక్కువగా మరణాలకు మశూచికం, కలరాలాంటి అంటు వ్యాధులే కారణమని, మొదటి 5 ఏండ్లలలో శిశువుల సంరక్షణపట్ల ఎక్కువ శ్రద్ధ గైకొన్నట్లయితే ఈ వ్యాధులను పూర్తిగా నిరోధించడానికి అవకాశంకలదని డాక్టరు తిరుమలరావు తెలియజేశారు.

శ్రీమతి తారాబాయ్ అధ్యక్షతన 'శిశు సంరక్షణ సంఘం' నియమింపబడడం అత్యంత హర్షదాయకమని ఆయన అన్నారు. శిశుసంరక్షణాభివృద్ధికి ఈ సంఘం బహుముఖంగా కృషి చేసినప్పుడు శిశు మరణాల సమస్య చాలవరకు పరిష్కారం కావచ్చునని అన్నారు. 6 సంవత్సరాలు లోపు వయస్సు గల సువారు 6 కోట్లమంది శిశువుల, 15 సంవత్సరాలలోపు వయస్సుగల 17 కోట్ల 60 లక్షల మంది పిల్లల సంరక్షణవిషయంలో శ్రద్ధ వహించడమనేది గొప్ప సమస్యే. అయినప్పటికీ మొత్తం మరణాలలో నూటికి 50 మంది ఈ వయస్సువాళ్లే నన్న విషయం మనం ముఖ్యంగా గుర్తుంచుకోవలసిఉంటుందని ఆయన తెలియజేశారు.

నాలుగు మణుగుల టెలిగ్రాఫ్ తీగెలతో ఇద్దరి అరెస్టు

నర్సరావ్‌పేట, ఫిబ్రవరి 2:— నాలుగు మణుగుల టెలిగ్రాఫ్ తీగెలతోసహ పోస్టల్ శాఖకు చెందిన ఇద్దరిని ప్రత్యేక పోలీసుదళంవారు అరెస్టు చేశారు.

నాగార్జునసాగర్ కెనాల్‌వెంట వేయబడిన టెలిఫోన్ తీగెలను యిప్పటికి మూడు నాలుగు నెలలనుండి తరచుగా తెగగొట్టబడి దొంగిలించబడుతున్నవని, అందువల్ల తమ విధి నిర్వహణకు ప్రతిబంధకాలు కలుగుతున్నవని పి. డబ్ల్యు. డి. అధికారులు చేసిన రిపోర్టునుబట్టి గుంటూరు జిల్లా పోలీసు సూపరింటెండెంటు శ్రీ సి. యం. రాధాకృష్ణ నాయర్ చందోలు పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ సి. వెంకటేశ్వరరావు, తెనాలి అసిస్టెంటు సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ పున్నయ్యలతో దర్యాప్తు చేస్తున్నారు. ఇందుకు వారు నియమించిన జట్టు జనవరి 30 వ తేది రాత్రి 8—30 గంటలకు పోస్టల్ శాఖకు చెందిన పనివారు ఇద్దరిని దొంగిలించబడిన నాలుగు మణుగులు రాగితీగెను అమ్ముటకు ప్రయత్నించిన సమయములో నర్సరావుపేటలో అరెస్టుచేశారు.

రక్షణనిధికి మధ్యప్రదేశ్ విరాళం
శ్రీబి ఏ.మండ్లోయ్‌చే ప్రధానమంత్రికి 10,580గ్రాముల బంగారంబహూకరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:— మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ బి. ఎ. మండ్లోయ్ నేడు ప్రధానమంత్రికి 10,580 గ్రాముల బంగారాన్ని రక్షణనిధికిగాను బహూకరించారు.

ఆయన రు. 1.7 లక్షలు చెక్కు కూడా ఈ సందర్భంలో ప్రధానమంత్రికి బహూకరించారు.

tik-20
టిక్-20 నల్లులను చంపును
గయగీ జయతేవన్
ఒక టాటా-ఫైసన్ ఉత్పత్తి

ఇది జ్ఞాపకం పెట్టుకోతగినది...

మన ప్రజలు చేస్తూన్న మహోపకారాలకు ఇవి కొన్ని ఉదాహరణలు. ఇయ్యగలిగినంత ఇవ్వడమే మన ప్రతి ఒక్కరి కర్తవ్యము అతమం

నేషనల్ డిఫెన్స్ సర్టిఫికేట్లమీద సొమ్ము పెట్టగలరు.
ది ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్ లిమిటెడ్
సెంట్రల్ ఆఫీసు : మద్రాసు
IWT IOB 21 27

శ్రమలేకుండా త్రొక్కుటకు
న్యూహడ్సన్
ఇంగ్లాండు B. S. A. కంపెని వారి సహకారంతో తయారు చేయబడుచున్న వి

మన్నికైన మీా అభిమాన సైకిల్సు
ఛాంపియన్

తయారు చేయువారు:
హిందుస్థాన్ వేహికల్సు లిమిటెడ్
పాట్నా - బీహార్
సెల్లింగ్ ఏజంట్సు: అశోకా ...
ఆంధ్ర డిస్ట్రిబ్యూటర్సు: శ్రీ రాధాకృష్ణా సైకిల్ షాపు (ఏజన్సీస్) వి...
—: అధికారము పొందిన మా స్టాకిస్టులు :—

శ్రీ సుబ్రమణ్యం సైకిల్ స్టోర్సు,	నెల్లూరు	శ్రీ మహాలక్ష్మి ట్రేడర్సు,	...వాడ
శ్రీ శ్రీనివాస ట్రేడింగ్ కార్పొరేషన్,	ఒంగోలు	కృష్ణభగవాన్ సైకిల్ వర్క్సు,	ఏలూరు
జైభారత్ సైకిల్ స్టోర్సు,	తెనాలి	సవిత్రు సైకిల్ షాపు,	భీమవరం
జి. సత్యన్నారాయణ, కె. ఆంజనేయులు,	గుంటూరు	ఉమామహేశ్వర సైకిల్ స్టోర్సు,	రాజమండ్రి
భవాని సైకిల్ మార్టు,	గుంటూరు	శ్రీ సీతారామ సైకిల్ షాపు,	మండపేట
భారత్ సైకిల్ వర్క్సు,	మంగళగిరి	రాజా సైకిల్ ట్రేడింగ్ కో.,	కాకినాడ
భాస్కర్ సైకిల్ స్టోర్సు,	విజయవాడ-2.	రాయ్ అండ్ కంపెని,	విశాఖపట్నం
ది ఓరియంటల్ ఫోటోగ్రాఫిక్ అండ్ సైకిల్ స్టోర్సు,	విజయవాడ-1.	సిటీ సైకిల్ స్టోర్సు,	విశాఖపట్నం
		శ్రీవెంకటేశ్వర సైకిల్‌సప్లయింగ్ కో.,	విజయనగరం
శ్రీ ధనలక్ష్మి సైకిల్ స్టోర్సు,	మచిలీపట్నం	శ్రీ రాజు సైకిల్ మార్టు,	శ్రీకాకుళం.

NVKR'S

దక్షిణ రైల్వే
టెండరు నోటీసు నం. 5 / సియి / సియన్ / 1963 తేది 30—1—1963

చీఫ్ ఇంజనీర్/కన్‌స్ట్రక్షన్, దక్షిణ రైల్వే, ఎగ్మూరు, మద్రాసు-8, దిగువ తెల్పిన పనులకు ఆయావాటికి ఎదురుగ చూపబడిన తేది మ. 1 గం. వరకు సీలువేసిన విడి టెండర్లు కోరుచున్నారు.

వరుస నం.	పని వివరము	మంజూరు నగదు విలువ రు	ధరావతు సొమ్ము రు	టెండరు ఫారము ఖరీదు రు	పని పూర్తి చేయవలసిన కాలము	టెండరుఫారములు జారీచేయబడు ఆఖరు తేది	ధరావతుసొమ్ము కట్టుటకు ఆఖరు తేది	టెండర్లు తీసికొనబడు ఆఖరు తేది	టెండర్లు తెరువబడు తేది
1.	2.	3.	4.	5.	6.	7.	8.	9.	10.
	నార్తు ఈస్టు లైనుమీద దువ్వాడ, గోపాలపట్నం ఖాడుమధ్య ఉద్దేశింపబడిన జంట మార్గముల నిర్మాణం.								
1.	కొత్త డైవర్షన్‌మీద చైనేజి22000 మరియు చైనేజి 24200 వద్ద బ్రిడ్జిలకు, 12 స్పానుల 100 అ.ల స్టీల్ అండర్ స్లంగ్ ట్రయాంగులేటెడ్ పై పు గర్డర్లు తయారు చేసి, సప్లయిచేసి, అమర్చుట.	8,25,600	16,512	50	12 నెలలు	1—4—63	1—4—63	5—4—63	5—4—63
	నార్తు ఈస్టు లైనుమీద తుని, గోపాలపట్టణం బ్లాకు మధ్య జంట మార్గముల నిర్మాణం.								
2.	(ఏ) రేగుపాలెం(మినహా)నుంచి యలమంచిలి(సహా)వరకు ఫార్మేషన్‌తోను, సర్వీస్ రోడ్డులతోను మట్టిపని.	5,59,400	11,188	10	9 నెలలు	4—3—63	4—3—63	8—3—63	8—3—63
	(బి) యలమంచిలి (మినహా) నుంచి అనకాపల్లి(సహా)వరకు డిటోపనులు.	10,66,200	20,000	10	12 నెలలు	4—3—63	4—3—63	8—3—63	8—3—63
	(సి) అనకాపల్లి (మినహా) నుంచి దువ్వాడ (మినహా) వరకు డిటో పనులు.	9,07,000	18,140	10	9 నెలలు	4—3—63	4—3—63	8—3—63	8—3—63

ధరావతు సొమ్ము ఆద్యాన్నుగ పైన వివరించినట్లు ఆయా పనులకు ఎదురుగ తెల్పబడిన తేది మ. 12—00 గం. లోపున చీఫ్ క్యాషియర్, దక్షిణ రైల్వే, పార్కు టవున్, మద్రాసు—3కు చెల్లించి, ఆ రసీదును టెండరుతో తప్పనిసరిగ చేర్చి పంపవలెను.

టెండర్లు ఆయా పనులకు ఎదురుగ తెల్పబడిన తేది మ. 2—30 గం. లకు తెరువబడును.

ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికెటును టెండరుతో తప్పక చేర్చి పంపవలెను. లోగడనేపంపియున్నచో అది ఏ పనికి పంపబడినట్లు రిఫరెన్సు ఇవ్వవలెను.

ఇతర వివరములు, టెండరు ఫారములు (వీటిని ఒకరివి మరొకరికి గూర్చుకొనకూడదు) చీఫ్ ఇంజనీర్, కన్‌స్ట్రక్షన్, దక్షిణ రైల్వే, ఎగ్మూర్, మద్రాసు—8, వారి ఆఫీసునుండి ఆయా పనులకు ఎదురుగ తెల్పబడిన తేది మధ్యాహ్నం 12 గం. లోపున పొందవచ్చును. ఇందుకుగాను ప్రతి టెండరు ఫారము సెట్టు ఖరీదుక్రింద 1 వ అయిటమునకు 50/— లు, అయిటములు 2 (ఏ) (బి) మరియు (సి) లకు టెండరు ఫారముల ఒక్కొక్క సెట్టుకు రు. 10/— చీఫ్ క్యాషియర్, దక్షిణ రైల్వే, పార్కుటౌన్, మద్రాసు—3, కు గాని దక్షిణ రైల్వే లోని ఏ స్టేషన్ మాష్టరుకు గాని చెల్లించి ఆ రసీదును హాజరు పెట్టవలెను. టెండరు ఫారముల ఖరీదుక్రింద చెల్లింపబడు సొమ్ము చీఫ్ ఇంజనీర్ / కన్‌స్ట్రక్షన్, వారిచేనేరుగ స్వీకరింపబడదు. ఈ సొమ్ము ఏ పరిస్థితులలో వాపసు చేయబడదు.

టెండరు నోటీసు

మహబూబునగరు జిల్లా హెడ్ క్వార్టరులోని గొర్రెల ఫారమునకు 1963—64 సంవత్సరమునకుగాను పశుగ్రాసములు సప్లయిచేయుటకు సీలువేసిన టెండర్లు యీ దిగువ సంతకందారుచే తేది 28—2—1963సాయంత్రము 4గంటల వరకు కోరబడుచున్నవి. టెండరు ఫారము మరియు షెడ్యూలు పై తెలిపిన తేదీ లోగా ఆఫీసు పనిచేయు దినములలో ఏ రోజునగాని రెండు ఫారములు గల సెట్టు ఒకటికి రు. 5—10 న. పై (ఐదురూపాయల పదినయాపైసలు) నగదుగాని, మనియార్డరుద్వారాగాని చెల్లించి పొందవచ్చును. ఒకరు తీసుకొన్న ఫారములు మరియొకరికి చెల్లవు.

కె. ఎన్. రెడ్డి,
సూపరింటెండెంటు,
షీప్ బ్రీడింగ్‌ఫారము, మహబూబునగరము.

ఉచిత చికిత్స

బొల్లి వగైరాలకు

మేము ఒక బుక్కి మందు ఉచితంగా యిస్తాము. వాడి చూడండి.

ARUN PHARMACY, N.21
P. O. Katrisarai (Gaya)

మిలిటరీ యింజనీర్ సర్వీసెస్

విశాఖపట్టణంలో నేవల్ వార్పు నిర్మించే నిమిత్తం 15—2—63 రోజా మద్రాసు—9, సదరన్ జోన్, చీఫ్ యింజనీరుచే దరఖాస్తులు కోరబడుతున్నవి. ఎస్టిమేటు ఖరీదు రు. 90 లక్షలు. వివరాలు వివరములు 2—2—63 తేదీ ఇండియన్ ట్రేడ్‌జర్నల్ చూడండి.

DA-208 (24) 62

యూరోపియన్ రాజ్యాల సమైక్యత

చెక్కుచెదరదని డీన్‌రస్క్ ప్రకటన

వాషింగ్టన్, ఫిబ్రవరి 2:— యూరోపు సమిష్టి మార్కెట్టులో బ్రిటన్ ప్రవేశంపట్ల ఫ్రాన్స్, వీటో వేసినప్పటికీ, ఉత్తర అట్లాంటిక్ కూటమి రాజ్యాల, యూరోపియన్ రాజ్యాల సమైక్యత విధానం కొనసాగుతూనే వుంటుందని, అమెరికా విదేశాంగ మంత్రి డీన్ రస్క్ నిన్న యిచ్చటవిలేఖరులతో ప్రసంగిస్తూ ఉద్ఘాటించారు.

బ్రస్సెల్స్ సంప్రతింపులు విఫలమైనందున వర్తకానికి విఘాతం కలిగినప్పటికీ, పశ్చిమరాజ్యాల సమైక్యత చెక్కుచెదరదని ఆయన అన్నారు.

కృతజ్ఞత



కీ. శే. పోలిశెట్టి సోమసుందరంగారు, గుంటూరు (మరణము: **14-1-63**)

తమతండ్రి శ్రీ సోమసుందరం చనిపోయిన సందర్భమున సానుభూతి సందేశము లంపిన బంధువులకు మిత్రులకు పోలిశెట్టి సీతారామాంజనేయులు, ఆయన సోదరులు కృతజ్ఞతాభివందనము లర్పిస్తూ, సందేశములంపినవారికి వ్యక్తిగతంగా కృతజ్ఞత తెలియజేయజాలనందుకు చింతిల్లుచున్నారు.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ మైసూరు

(స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సబ్సిడియరీ)

సంతోషపూర్వకముగా తెలియపరచునది ఏమనగా

దిగువచోట్ల కొత్త బ్రాంచీలు త్వరలో నెలకొల్పబడును

పుంగనూరు — చిత్తూరు జిల్లా (ఆంధ్రప్రదేశ్)
హోసూరు — సేలంజిల్లా (మద్రాస్ స్టేట్)
దండేలి — నార్తు కెనరా డిస్ట్రిక్టు (మైసూరు స్టేట్)

దేశాన్ని పటిష్ఠం చేయడం అవసరం

: x :

కాంగ్రెస్ కార్యకర్తలకు శ్రీ సంజీవయ్య ఉద్బోధ

వారణాసి, ఫిబ్రవరి 2:

దేశాన్ని ఆర్థికంగా సైనికంగా పటిష్ఠం చేయడానికి ప్రజలు, ముఖ్యంగా కాంగ్రెస్ వాదులు అహరహం కృషిచేయాలని నిన్న యిచ్చట కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తూ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సంజీవయ్య ఉద్బోధించారు.

సమావేశానికి యు. పి. కాంగ్రెసు ప్రధాన అధికారి శ్రీ జైన్, ఆర్థికమంత్రి శ్రీ కమలాపతి త్రిపాఠీలు హాజరయినారు.

సమావేశంలో ప్రసంగిస్తూ మన దేశ తటస్థ విదేశాంగ విధానం ప్రపంచ దేశాల మన్ననలను పొందడమేకాక, ప్రపంచ ప్రమాదాన్ని తొలగించిన దని, కాగా మన తటస్థ విధానం మారిపోవాలని వాదించేవారు, శత్రువుల పన్నాగాలలో పడుతున్నట్లు అని ఆయన పేర్కొన్నారు.

ఫ్యాక్టరీలలో, తక్షణ కర్తవ్యమని, పొలాలలో ఉత్పత్తిని అధికం చేయడం మన ఆయుధా లను మనమే ఉత్పత్తి చేసుకోవాలని, దీనికి కాయకష్టం అవసరమని ఆయన వక్కాణించారు. ఫ్యాక్టరీలలో కార్మికులకు యజమానులకు సామరస్యం అవసరమని, దీనివల్ల ఉత్పత్తి ఎక్కువ కాగలదని, ఆయన అన్నారు.

కాంగ్రెసు వాదులు తమ అభిప్రాయ భేదాలను మరిచిపోయి,రక్షణ కృషికి సహాయపడాలని ప్రజలను సమీకరించాలని, ప్రజలలో వ్యాపిస్తున్న నిరుత్సాహాన్ని గందర గోళాన్ని పారద్రోలాలని ఆయన ఉద్బోధించారు.

రక్షణనిధి వసూళ్ల విషయంలో ధనికుల వైఖరి

మంత్రి శివరామప్రసాద్ విమర్శ

హైదరాబాద్, ఫిబ్రవరి 1:— జాతీయ రక్షణ నిధి వసూళ్లకు మంత్రులూ, ఇతర కాంగ్రెసు నాయకులూ పర్యటనకు వెళ్లినపుడు ఆ గ్రామాలలోని ధనికులు వారికి కనపడకుండా తప్పించుకుంటున్నారని రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ వై. శివరామప్రసాద్ నేడిక్కడ వెల్లడించారు.

శ్రీ శివరామప్రసాద్ కృష్ణా జిల్లాలో ఒక వారంరోజులు విస్తృత పర్యటనచేసి గత రాత్రి ఇక్కడకు వచ్చారు. రక్షణ నిధికి బీద, మధ్యరకం ప్రజానీకంనుంచి ఎక్కువ ప్రోత్సాహం లభిస్తున్నదని ఇప్పుడు కొందరు ధనికులు కూడా ముందుకు వస్తున్నారనీ ఆయన అన్నారు.

కృష్ణా జిల్లాలో రు 17 లక్షల వసూలు అయినాయని ఆయన చెప్పారు.

ఆయన మళ్లీ ఫిబ్రవరి 4 న కృష్ణాజిల్లాకు వెడుతున్నారు.

ఉత్తర బోర్నియోపై చర్చల వైఫల్యం

మలేసియా ఫెడరేషన్‌లో చేర్పుకు మనీలా విముఖత

లండన్, ఫిబ్రవరి 2:— ఉత్తర బోర్నియో భావిపై బ్రిటన్, ఫిలిప్పీన్స్‌లమధ్య సమాధానం కుదరలేదనే వారం రోజుల పాటు రెండు దేశాలమధ్య సాగిన సంభాషణలకు పిమ్మట వెలువరింపబడిన తుదిప్రకటన సూచించింది.

ఫిలిప్పీన్ ప్రతినిధివర్గానికి నాయకత్వం వహించిన శ్రీ ఇమ్మాన్యుయెల్ పెలేజ్ ఉత్తర బోర్నియో ఫిలిప్పీన్స్‌కు చెందాలని ప్రతిపాదించగా బ్రిటిష్ విదేశాంగమంత్రి లార్డ్ హోమ్ దానిని తిరస్కరించారు.

మలయా, సింగపూర్,సారవాక్, బ్రూనైలతో ఉత్తర బోర్నియోను కూడా చేర్చే మలేసియా ఫెడరేషన్ ఏర్పాటును బ్రిటన్ బలపరచగలదని ఆయన అన్నారు. అయితే దీనికి ఫిలిప్పీన్స్ విముఖత ప్రదర్శించిందని కూడా ఈ ప్రకటన తెలుపుతున్నది.

మీ గుండె కాపాడుకొనండి

లబ్ - డబ్ - నిజమైన

హృదయ స్పందనము

- నిలకడలేని నాడి.
- మూర్ఛవచ్చేట్టు ఉండడం.
- బరువుగా ఉండడం.
- ఊపిరి ఆడకపోవడం.
- పాలిపోయిన ముఖం.
- ఎడమచేయి నొప్పి.
- కాళ్ల వాపు.
- గుండె దడ.

మొదలైనవి గుండెజబ్బు లక్షణాలు

మంచిఆరోగ్యంతిరిగిపొందటానికి

వెంటనే దిగువవారిని సంప్రదించండి.



కవిరాజ్ పండిత్ దుర్గాదత్తశర్మ. వైద్య వాచస్పతి

NAVRATNA-KALPA PHARMACY, JULLUNDUR CITY (India).

67

ఆంధ్రప్రదేశ్ ఎన్. సి. సి. కి చాంపియన్‌షిప్

న్యూఢిల్లీలో జరిగిన రిపబ్లిక్‌డే పేరేడ్‌లో

హైదరాబాద్, ఫిబ్రవరి 1:— న్యూఢిల్లీలో రిపబ్లిక్ దినోత్సవ పెరేడ్‌లో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ జాతీయవిద్యార్థి సైనిక దళాన్ని చాంపియన్ దళంగా ప్రకటించారు.

ఈ బహుమతి చాలా ప్రధానమైనది.

ఆంధ్రప్రదేశ్ దళానికి ఈ క్రింది వ్యక్తిగత చాంపియన్ షిప్పులు కూడా లభించాయి. అవి ఇంటర్ సర్కిల్ డ్రిల్లు, ఇంటర్ సర్కిల్ లైన్‌డ్రెస్సింగ్, ఇంటర్ సర్కిల్ వంక్సు ఫ్రయాలిటీ, లైన్ డిసిప్లిన్ కాంపిటీషన్లు, ఆలిండియా జూనియర్ డివిజన్ షూటింగ్ ట్రోఫీ, ఇంటర్ సర్కిల్ మౌంటింగ్ కాంపిటీషన్, ఇంటర్ సర్కిల్ ఉత్తమ ఒ. టి. యు. కాడెట్ (మహ్మద్ సలీం జహంగీర్) బహుమతులు.

మన రాష్ట్రానికి 1955 లో ఒకసారి ఉత్తమ బహుమతి వచ్చింది. అప్పుడు మన ఎన్. సి. సి. మద్రాసుతో కలిసివుండేది.

ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తర్వాత 1958 లో మరొకసారి ఈ బహుమతి వచ్చింది.

1959 నుంచి 1961 వరకూ అన్ని సంవత్సరాలలోనూ మన రాష్ట్రం ద్వితీయస్థానంలో వుంటూ వచ్చింది.

ఆంధ్రయూనివర్సిటీలో గాంధేయ సిద్ధాంతాలపై శ్రీ హుమయూన్ కబీర్ ఉపన్యాసాలు

వాల్తేరు, ఫిబ్రవరి 1:— కేంద్ర వైజ్ఞానిక సాంస్కృతిక శాఖ మంత్రి ఆచార్య హుమయూన్ కబీర్ గాంధేయ సిద్ధాంతాలపై ఆంధ్ర యూనివర్సిటీలో రెండు ఉపన్యాసాలు యిస్తారు.

4 వ తేదీ సా. గం. 5—30 లకు మొదటి ఉపన్యాసం, 5 వ తేదీ ఉ. గం. 10 లకు రెండవ ఉపన్యాసం జరుగుతుంది.



Printed and Published by S. V.SWAMY, B.A., on behalf of AndhraPrabha Ltd., and Printed at Andhra Prabha Press and Published at Vijayawada-3, Editor; NEELAMRAJU VENKATASESHAIAH.

Regd. No. A-4 ఉదయం THE LARGEST CIRCULATED TELUGU DAILY ANDHRA PRABHA, VIJAYAWADA.

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య

801987

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA & CHITTOOR

"ఆంధ్రప్రభ" చందా వివరాలు

	అధికార నియుక్తులగు ఏజెంట్లుగల ప్రదేశాలలో	పోస్టుద్వారా
	రూ. న.	రూ. న.
ఒక నెలకు	2.40	2.65
3 నెలలకు	7.00	7.90
6 నెలలకు	14.00	15.50
సంవత్సరానికి	28.00	31.00

పాటకచేరీలలో నిస్తబ్ధత

లండన్, ఫిబ్రవరి 3:— లండన్‌లోని ఫెస్టివల్ హాల్ అధికారులు అక్కడ నృత్య, గాన ప్రదర్శనలు జరిగేటప్పుడు ప్రేక్షకులు దగ్గి ప్రక్కనున్నవారికి యిబ్బంది కలిగించకుండా రెండుమార్గాలు అనుసరించాలని సూచిస్తూ కరపత్రాలు పంచిపెట్టారు. ఒకటి దగ్గును ఆపివేసుకోవడం, రెండవది దగ్గు వచ్చినప్పుడు జేబురుమాలు నోటికి అడ్డు పెట్టుకోవడం.

సంపుటి: 28 సంచిక: 33 ★ విజయవాడ 4-2-1963 సోమవారం ★ 6 పేజీలు వెల: 7 నయాపైసలు

నదీజలాల వివాదంపై దరియాప్తుకు కేంద్ర ప్రతినిధుల బృందం

మంత్రి ఇబ్రహీం నాయకత్వాన త్వరలో రాష్ట్రాలలో పర్యటించగలదని మైసూరు మంత్రి ప్రకటన

ప్రతినిధివర్గసభ్యులు బెంగుళూరు, హైదరాబాద్, బొంబాయిలలో ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులతో చర్చలు జరపగలరని వివరణ

(మన విలేఖరి) హైదరాబాద్, ఫిబ్రవరి 3:— గోదావరి - కృష్ణా జలాల వివాదం విషయంపై ఆంధ్రప్రదేశ్, మైసూరు, మహారాష్ట్ర ముఖ్యమంత్రులతో చర్చలు జరిపే నిమిత్తం కేంద్ర ఇరిగేషన్ మంత్రి శ్రీ హఫీజ్ మహమ్మద్ ఇబ్రహీమ్ నాయకత్వం క్రింద కేంద్రప్రభుత్వ ప్రతినిధుల బృందం ఒకటి త్వరలోనే ఈ మూడు రాష్ట్రాలలోను పర్యటించగలదని మైసూరు పబ్లిక్‌వర్క్సుశాఖా మంత్రి శ్రీ వీరేంద్ర పటేల్ నేడు ఇక్కడ వెల్లడించారు.

ప్రతినిధివర్గం బహుశా ఫిబ్రవరి రెండవ వారంలో బెళ్గేరి రావచ్చునని, బెంగుళూరు, హైదరాబాద్, బొంబాయి నగరాలను వారు దర్శిస్తారని ఆయన అన్నారు.

ప్రతినిధివర్గంలో కేంద్ర జల విద్యుత్ సంఘానికి సంబంధించిన కొందరు సభ్యులతో పాటు గుల్హాటీ కమిషన్ నివేదికను పరిశీలించే నిమిత్తం కేంద్ర ప్రభుత్వం ఇటీవల నియమించిన ప్రత్యేకాధికారి కూడా ఉంటారని శ్రీ వీరేంద్ర పటేల్ అన్నారు.

ప్రతినిధివర్గం ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులతో విడివిడిగా వారి వారి రాజధానులలో సమావేశాలు జరుపుతుందని ఆయన అన్నారు.

కృష్ణానదిలో ప్రస్తుతం అందుబాటులో గల 1300 టి. ఎమ్. సి. నీటిలోను మైసూరుకు తప్పనిసరిగా మూటికి 48 వంతుల వాటా లభించాలని చెపుతూ, కృష్ణానదిలో అదనపు నీరు మిగిలిపోతుందన్న సమస్య లేనేలేదని శ్రీ వీరేంద్ర పటేల్ అన్నారు.

కృష్ణానదినుంచి 1300 టి. ఎమ్. సి. నీరుమాత్రమే లభ్యమవుతుండగా మూడు రాష్ట్రాలవారు కోరుతున్న నీరు దాదాపు దానికి రెట్టింపు ఉన్నదని, వీరి 'డిమాండ్'కు తగినంత నీరు కృష్ణానదిలో లేదనేది సుస్పష్టమేనని, కాబట్టి కృష్ణానదిలో అదనపు నీటి సమస్య అనేది లేనేలేదని ఆయన అన్నారు.

కాబట్టి ఈ పరిస్థితులలో కృష్ణానది ఎగువ ప్రాంతాల అవసరాలు తీరేవరకు, మైసూరులోని మాల్యప్రభ ప్రాజెక్టు నిర్మాణం జరిగేవరకు ఆంధ్రలో నాగార్జునసాగర్ రెండవదశ, మూడవదశ నిర్మాణానికి, శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణానికి మైసూరు ప్రభుత్వం అంగీకరించజాలదని శ్రీ వీరేంద్ర పటేల్ అన్నారు.

మాల్యప్రభ, ఎగువకృష్ణ, ప్రాజెక్టులు తృతీయ ప్రణాళికలోచేర్చబడిఉన్నవని వీటినిర్మాణం విషయంలో సాంకేతిక సంబంధమైన అంశాలపై కేంద్రం అనుమతికోసం ఎదురు చూస్తున్నామని ఆయన అన్నారు.

కృష్ణానది పరీవాహక ప్రాంతంలోని, ప్రత్యేకించి ఆయకట్టు ప్రాంతంలోని వారి ప్రయోజనాలకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలనేది ముఖ్య [illegible] నట్లయితే మైసూరులో ఇరిగేషన్ సౌకర్యాలు ఎంతో తక్కువ స్థాయిలో ఉన్నాయి. ఆంధ్రలో దాదాపు మూటికి 70 వంతులకంటె ఎక్కువ ప్రాంతానికి నీటిసదుపాయాలు లభిస్తుంటే, మైసూరు పరిస్థితి ఎంతో హీనదశలో ఉన్నదని కాబట్టి తనుకోరుతున్న వాటా విషయంలో గట్టిగా పట్టు పట్టడానికి మైసూరుకు అన్నివిధాలా హక్కు ఉన్నదని శ్రీ వీరేంద్రపటేల్ అన్నారు.

మైసూరు వాదాన్ని గట్టిగా బలపరుస్తూ, కృష్ణానది పరీవాహక ప్రాంతంలో చేరిఉన్న మైసూరు ప్రాంతమంతా కరువు కాటకాలతో నిండిఉన్న ప్రాంతమని ఎగువకృష్ణ, మాల్యప్రభ ప్రాజెక్టులను వెంటనే నిర్మిస్తేనేతప్ప ఈ ప్రాంతాన్ని అభివృద్ధిలోకి తేవడం కష్టసాధ్యమైన విషయమని, కాబట్టి ఈ ప్రాజెక్టుల నిర్మాణం విషయంలో ఆ ప్రాంతంలోని ప్రజల హక్కులను ఎవరూ కాదనడానికి వీలులేదని ఆయన అన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమైతే బోలెడంత ధన వ్యయంతో నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణం ఏనాడో ప్రారంభయిందని, కాల్వల త్రవ్వకం కూడా పూర్తి అయిందని, శ్రీశైలం

(మిగతా 3 వ పేజీలో)

విద్యుచ్ఛక్తిని పొదుపుగావాడండి దేశాన్ని పటిష్ఠం చేయండి

సోవియెట్ రోదసీయాత్రికుడు మేజర్ నికొలయెవ్

ఇండోనేసియానుంచి మాస్కో వెడుతూ న్యూఢిల్లీకి రాక

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3:— సోవియెట్ రోదసీయాత్రికుడు మేజర్ ఆండ్రియాన్ నికొలయెవ్, తమ ఇండోనేసియా పర్యటనను ముగించుకొని తిరిగి మాస్కో వెడుతూ నేటి ఉదయం ఢిల్లీ పాలం విమానాశ్రయంవద్ద కొద్దిసేపు ఆగారు.

శాంతి సుహృద్భావ పూరితమైన తమ ఇండోనేసియా పర్యటన చాలా జయప్రదంగా జరిగిందని, విమానాశ్రయంవద్ద పత్రికావిలేఖరులతో ప్రసంగిస్తూ మేజర్ నికొలయెవ్ తెలియజేశారు. ఇండోనేసియాలో తమకు స్నేహపూర్వకమైన గొప్ప స్వాగతం ఇవ్వబడిందని, రిపబ్లిక్‌లోని అత్యున్నత పై నిరుదు 'స్టార్ ఆఫ్ ఇండోనేసియా' అను దానిని ప్రెసిడెంట్ సుకర్నో తమకు బహూకరించారని ఆయన అన్నారు.

మేజర్ నికొలయెవ్ భారత ప్రజలకు తమ శుభాకాంక్షలు అందజేశారు.

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ డి. సంజీవయ్య ఆదివారంనాడు హైదరాబాదునుంచి గుంటూరు వెడుతున్న సందర్భంలో విజయవాడ స్టేషన్‌లో వేలాది పౌరులు ఆయనను పూలమాలాలంకృతులను చేసి స్వాగతం చెప్పారు

థాగ్లాశ్రేణి కేంద్రం లుమ్లాలో తిరిగి భారత ప్రభుత్వ పాలన

జనవరి 20 నాటికే ఈశాన్య ప్రాంతంనుంచి పూర్తిగా చైనీస్ బలాల నిర్గమనం

తేజ్‌పూర్, ఫిబ్రవరి 3:— థాగ్లా పర్వతశ్రేణిసహా ఈశాన్య సరిహద్దు ప్రాంతాన్ని చైనీస్ బలాలు జనవరి 20 వ తేదీనాటికి పూర్తిగా ఖాళీచేసినవని ఆ ప్రాంతం స్పెషల్ కమీషనర్ శ్రీ ఖాటింగ్ పేర్కొన్నారు.

ఇండియా, టిబెట్, భూటాన్ సరిహద్దుల కూడలిస్థానమైన థాగ్లావద్ద జనవరి 20 వ తేదీనుంచి చైనీయులు ఎవరూ కనిపించడంలేదని థాగ్లా పరిపాలనాకేంద్రమైన లుమ్లా వరకూ భారత ప్రభుత్వం పరిపాలనాధికారం తిరిగి విస్తరించబడినదని శ్రీ ఖాటింగ్ విన్న ప్రెస్‌ట్రస్ట్ ప్రతినిధితో అన్నారు.

చైనీస్ బలాలు క్రిందటి సంవత్సరం సెప్టెంబర్ 8 వ తేదీని ముందుగా థాగ్లాపైనే దాడి జరిపాయి.

విశాఖపట్టణం ఎరువుల ఫ్యాక్టరీకి అమెరికానుండి ఋణం

280 లక్షల డాలర వరకు లభించే అవకాశం

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

ఢిల్లీ, ఫిబ్రవరి 3:— వచ్చేజూన్ నాటికి అమెరికాలోని అంతర్జాతీయ అభివృద్ధి సంస్థనుండి భారతీయ పారిశ్రామికాభివృద్ధి కార్పొరేషన్‌కు 50 లక్షలనుండి కోటిడాలర్లవరకు సహాయం లభించే అవకాశంవుంది. ఇప్పటికే అమెరికానుండి కార్పొరేషన్‌కు 30 కోట్లడాలర్ల వరకు సహాయం లభించింది.

ప్రైవేట్ రంగంనుండి విదేశమారకం కావాలని కోరే వారిసంఖ్య పెరుగుతున్నందున అదనంగా సహాయాన్ని అందజేయాలని అంతర్జాతీయ అభివృద్ధి సంస్థను భారతీయ పారిశ్రామికాభివృద్ధి కార్పొరేషన్ కోరింది.

కార్పొరేషన్ పట్ల అమెరికా అనుకూలంగా వున్నందున అదనంగా సహాయం లభించే అవకాశాలు ఎక్కువగా వున్నాయి. అంతర్జాతీయ అభివృద్ధిసంస్థ ప్రతినిధి జాన్ ఉలిన్‌స్కీ త్వరలో ఢిల్లీకి రానున్నారు. ఆసమయంలో ఆర్థిక సహాయం గురించి చర్చలు కొనసాగుతాయి.

1963—64 సంవత్సరంలోనే విశాఖపట్టణం ఎరువుల ఫ్యాక్టరీకి అవసరమైన విదేశ మారక ద్రవ్యం సమకూర్చడానికి 280 లక్షల డాలర్లను అప్పుగా అంతర్జాతీయ అభివృద్ధిసంస్థ యిచ్చే అవకాశం వుంది.

కొలంబో సూచనలపై కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ చర్చ

ఫిబ్రవరి 20 నాటి సమావేశంలో జరుగగలదట

ఢిల్లీ, ఫిబ్రవరి 3:— ఫిబ్రవరి 20 వ తేదీన జరిగే అఖిలభారత కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో చైనా నైఖరిదృష్ట్యా కొలంబో ప్రతిపాదనలను పరిశీలిస్తారు. ఇదే సమావేశంలో పంజాబు ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షపదవిని వదులుకొన్న శ్రీ దర్బారాసింగ్ స్థానంలో ఎవరిని ఎన్నుకోవలసినదీ కూడా నిర్ణయిస్తారు. పంజాబు కాంగ్రెస్ అధ్యక్షుని ఎన్నుకోవలసిన పద్ధతిపై విభేదాలు ఏర్పడినందున వర్కింగ్ కమిటీ స్వయంగా ఈ సమస్యను పరిశీలించవలసివచ్చింది.

కాంగ్రెస్ సంస్థ ఎన్నికలను జరిపించే విషయమై పరిశీలించే సమస్య ఉదయించదని ఏ. ఐ. సి. సి. ప్రతినిధి నేడు స్పష్టంచేశారు. ఇకపోతే పార్లమెంటు, రాష్ట్ర శాసనసభలకు జరగవలసిన ఉప ఎన్నికలగురించి నిర్ణయంచేయవలసిన బాధ్యత ప్రభుత్వంపై కలదని అన్నారు.

మధ్యప్రదేశ్ కాంగ్రెస్ వ్యవహారాలను నిర్వహించడానికి 24 మంది సభ్యులతో అడ్‌హాక్ కమిటీని కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సంజీవయ్య నేడు ఏర్పాటుచేశారు. ఇటీవల మధ్యప్రదేశ్ కాంగ్రెస్ కమిటీని రద్దుచేసిన విషయం తెలిసినదే. ఈ అడ్‌హాక్ కమిటీలో మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ మండ్లోయ్, మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ కట్జూ సభ్యులుగా వున్నారు. అడ్‌హాక్ కమిటీకి మధ్యప్రదేశ్ కాంగ్రెస్ వాదులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

భూసంస్కరణలపై కేంద్ర సలహా సంఘం

ఢిల్లీ, ఫిబ్రవరి 3:— భూ సంస్కరణలపై కేంద్ర సలహాసంఘాన్ని నేడు పునర్నిర్మాణం చేశారు. ప్లానింగ్ కమిషన్‌కు చెందిన వ్యవసాయ ఉపసంఘం సమావేశంలో శ్రీమన్నారాయణ్ ఈ విషయాన్ని ప్రకటించారు.

వ్యవసాయ సంస్కరణలు చాలా అవసరమని వ్యవసాయోత్పత్తులకు సంస్కరణలకు అవినాభావ సంబంధం కలదని శ్రీమన్నారాయణ్ వివరించారు.

భారతీయ పురాభవ వైభవం స్తుతి పాత్రం

ఢిల్లీపౌరసన్మానసభలో గ్రీస్‌రాజుపాల్ జోహార్లు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3:— భారతీయ పురాభవ వైభవమెరిగి ముగ్ధులయి స్వాతంత్ర్య సిద్ధికి అనంతరం భారతదేశం సాధించిన అఖండ విజయాలను కన్నులారా చూడడానికి విచ్చేశామని గ్రీస్ రాజు పాల్ నేటి సాయంకాలం చరిత్రాత్మకమైన ఎర్రకోటవద్ద తమకు జరిగిన పౌర సన్మానానికి సమాధానమిస్తూ వక్కాణించారు.

ఢిల్లీ మేయర్ [illegible] సమాధానమిస్తూ గ్రీస్‌రాజు [illegible] ఫిబ్రవరి 3: [illegible] అన్నారు. భారతదేశ సంస్కృతీ వికాసానికి ఢిల్లీ నగరం దోహదం చేసిందని, అది సార్వజనీనమైన ఖ్యాతిగల మహానగరమని పాల్ ప్రశంసించారు.

గ్రీస్ ప్రజల హృదయపూర్వక శుభాకాంక్షలను భారతీయులకు ఆయన తమ ప్రసంగంలో అందజేశారు.

ఢిల్లీలో జరిగిన పౌర సన్మాన సభలో విదేశ నాయకులందరిలోకీ గ్రీస్‌రాజు అతి క్లుప్తమైన ప్రసంగం చేశారు.

ఢిల్లీ మేయర్ శ్రీ నూరుద్దీన్ అహమ్మద్ స్వాగతం చెబుతూ అనాది అయిన సంస్కృతీ వైభవాలలో నిలిచిన భారత, గ్రీస్ దేశాలు పరస్పర ప్రభావంచేత మరింత సంస్కృతీ సంపన్నమైనవని వివరించారు. అరబ్బులద్వారా గ్రీస్ నుంచి ప్రాచీన వైద్యం మన దేశానికి వచ్చినదని అది నేటి వరకు మన దేశంలో ఉండటమేకాక [illegible] వృద్ధిపొందినదని ఆయన అన్నారు.

వేదాంతం, సంస్కృతి, వైద్యశాస్త్ర విజ్ఞానం ప్రపంచంలో గ్రీస్‌దేశం వల్ల నెలకొని వృద్ధిపొందాయని మానవజాతి గ్రీస్‌కు ఈవిషయంలో చాలా ఋణపడి ఉన్నదని శ్రీ నూరుద్దీన్ అహమ్మద్ వెల్లడించారు.

ప్రజాస్వామ్య వ్యవస్థకు సంబంధించి పూర్వమే గ్రీస్‌లో పునాదులు పడినవని 'నగర రాజ్యాలు' తొలుత గ్రీస్‌లో ఏర్పడినప్పుడే ప్రజాస్వామ్య భావానికి నారులు పోయబడినవని నేటికీ గ్రీస్ రాజరికంలో ప్రజాస్వామ్య భావాలు పెంపొందింపడం అభినందనీయమని అన్నారు.

ప్రధాని శ్రీ నెహ్రూ కూడా ఉత్సవానికి హాజరయినారు. గ్రీస్‌రాజు, రాణి, రాకుమార్తెలకు మేయర్ కాశ్మీర్ శాలువ, వస్త్రాలు బహూకరించారు.

"చైనాను సమైక్యంగా ప్రతిఘటించాలి"

గుంటూరు సన్మాన సభలో కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవయ్య ఉద్బోధ

ఆయుధాల విషయంలో స్వయంసమృద్ధి సాధన అత్యవసరమని శ్రీ కొత్త రఘురామయ్య ఉద్ఘాటన

(ఆంధ్రప్రభ విలేఖరి) గుంటూరు, ఫిబ్రవరి 3:— చైనీస్ దురాక్రమణను భారత ప్రజలందరు సమైక్యంగా ప్రతిఘటించి, ప్రజాస్వామ్య వ్యవస్థను పరిరక్షించుకోవాలని కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సంజీవయ్య నేడిక్కడ జరిగిన బ్రహ్మాండమైన బహిరంగసభలో ప్రసంగిస్తూ విజ్ఞప్తి చేశారు.

చైనా దురాక్రమణకు అసూయ కారణమని, ఇండియా ఆర్థిక రంగంలో సాధించిన అభివృద్ధిని చూసి సహించలేక పెకింగ్ దాడి జరిపిందని కాంగ్రెస్ అధ్యక్షుడు విమర్శించారు.

ఇండియా—చైనా సరిహద్దులు 1842 లోను, ఆతరువాత అనేక సమావేశాలలోను ఉభయదేశాల అంగీకారంపై నిర్ణయింపబడినవని శ్రీ సంజీవయ్య పేర్కొన్నారు.

పంచశీల ఒడంబడికపై సంతకం చేస్తూనే దురాక్రమణకు చైనా పొడిగట్టడం విచారకరమని పేర్కొన్నారు. బర్మాతో మెక్‌మహాన్ రేఖను సరిహద్దుగా అంగీకరించిన చైనా ఇండియా విషయంలో మాత్రం ఇదే సరిహద్దుపై అంగీకరించలేదని అన్నారు.

ప్రభుత్వ ప్రైవేట్ రంగాలలో రక్షణ పరికరాల ఉత్పత్తిని పెంచినందుకు రక్షణ పరికరాల ఉత్పత్తిశాఖ మంత్రి శ్రీ రఘురామయ్యను ప్రశంసించారు.

చైనా కృతఘ్నత

మిత్రరాజ్య సమితిలో చైనాకు సభ్యత్వం కావాలని మొదటినుండి వాదిస్తూ వచ్చిన ఇండియా పట్ల చైనా కృతఘ్నతతో వ్యవహరించిందని, పార్టీ విభేదాలు, తదితర విచ్ఛిన్నకర ధోరణులవల్ల ఇండియా దురాక్రమణను ప్రతిఘటించకపోవచ్చునని, కమ్యూనిస్టులు సృష్టించే 'కల్లోల పరిస్థితి' తనకు సహాయ పడగలదని చైనా భావించిందని శ్రీ సంజీవయ్య వివరించారు. కాని చైనా ఆశించిన వానిలో ఏదీ జరుగలేనందున అది విఫలమయినదని పేర్కొన్నారు.

శ్రీ కొత్త రఘురామయ్య బహిరంగ సభకు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంలో మాట్లాడుతూ ఒక్క చైనాయేకాక, ప్రపంచంలోని అన్య దేశాలు ఏకమై వ్యవహరించినా భారతావని సర్వసత్తాక ప్రతిపత్తిని అపహరించడం అసాధ్యమని శ్రీ రఘురామయ్య ఉద్ఘాటించారు. ప్రజలు అందరు విభేదాలను కట్టిపెట్టి సమైక్యంగా వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు.

చైనా దురాక్రమణకు కారణాలు ఏమిటో స్పష్టంగా వివరించడం కష్టమని, దురాక్రమణ

(మిగతా 3 వ పేజీలో)

ప్రయాణీకులకు శుభవార్త

శ్రీ రామదాసు మోటారు ట్రాన్స్‌పోర్టు ప్రయివేటు లిమిటెడ్.

ఎక్స్‌ప్రెస్ బస్సు సర్వీసు

కాకినాడ-టు-విశాఖపట్నం

ప్రజల సౌకర్యార్థము ప్రభుత్వము వారిచే తూర్పుగోదావరి జిల్లా ముఖ్య కేంద్రమయిన కాకినాడకును విశాఖజిల్లా ముఖ్య పట్టణమయిన విశాఖపట్టణమునకును మధ్య కొత్తగా అనుమతి పొందిన 'బస్సురూట్'లో ఎక్స్‌ప్రెస్ బస్సు సర్వీసు శ్రీ రామదాసు మోటారు ట్రాన్స్‌పోర్టు ప్రయివేటు లిమిటెడ్ వారిచే నేటినుండి దూర ప్రయాణము సుమారుమున అలసటలేకుండ అనతికాలంలో సౌకర్యముగా ప్రయాణము చేయుటకు బస్సు నడుపబడునని తెలుపుటకు ఎంతయు సంతసించుచున్నాము.



ఈ ఎక్స్‌ప్రెస్ బస్సు కాకినాడలో ప్రతిరోజు ఉదయం 5 గంటలకు బయలుదేరి 4½ గంటలలోనే అనగా సరిగా 9½ గంటలకు విశాఖపట్నం చేరి తిరిగి మధ్యాహ్నం 1—45 గంటలకు బయలుదేరి సాయంకాలం గం. 6—15 ని.లకు కాకినాడ చేరును. ఈ మధ్యలో పిఠాపురం, కత్తిపూడి, అన్నవరం, తుని, పాయకరావుపేట, నర్సీపట్నం రోడ్డు జంక్షన్, ఎలమంచిలి, అనకాపల్లిలలో మాత్రమే ఆగును.

శ్రీ రామదాసు మోటారు ట్రాన్స్‌పోర్టు ప్రయివేటు లిమిటెడ్.

నటసామ్రాట్, నటశేఖర యస్. వి. రంగారావు గారు నటిస్తున్న ఉజ్వల నాటక ప్రదర్శనం!

మద్రాసు ఆంధ్రులను, చిత్రసీమలో ప్రముఖులను ఒకే నాటక ప్రదర్శనంలో ఉర్రూతలూగించిన

పంజరంలో పక్షులు

రచన: పినిశెట్టి.

మార్చి నుండి ఆంధ్రప్రదేశ్ ముఖ్య కేంద్రాలలో ప్రదర్శించడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి.

వివరాలకు: మేనేజరు, లీలావతీ నాట్య మండలి

టెలిఫోన్ నెం: 41788) 190, హబీబుల్లా రోడ్, మద్రాసు—17

CHITRALEKHA

శ్రీ పాలకొల్లు కోఆపరేటివ్ అగ్రికల్చర్ అండ్ ఇండస్ట్రియల్ సొసైటీ లిమిటెడ్,

నం. ఎఫ్-21, పాలకొల్లు (పశ్చిమగోదావరిజిల్లా)

(పంచదార ఫ్యాక్టరి)

నోటీసు

పై సొసైటీలోని చెరకు ఉత్పత్తిదారుసభ్యులందరు రాబోవు 1963-64 క్రషింగ్ సీజనులో పై సొసైటి బైలా 39 ననుసరించి పంచదార ఫ్యాక్టరీకి చెరకు సప్లయిచేయవలసి ఉన్నది. అట్లు సప్లయిచేయని వారివద్దనుండి పై బైలాలో సూచించిన మేరకు ఫైను వసూలు చేయబడునని యిందుమూలముగా చెరకు ఉత్పత్తిదారు సభ్యులందరికి తెలియజేయడమైనది.

పాలకొల్లు 30-1-63

అద్దేపల్లి సత్యనారాయణమూర్తి, ఎం.ఎల్.ఏ. ప్రెసిడెంటు.

కావలెను

అనుభవము కలిగిన ఫోటోగ్రాఫరు కావలెయును. వివరములకు.

రమణా ఫోటో స్టూడియో,
నిడుద్రోలు.

సంగ్రహ ప్రకటనలు

కనపడుటలేదు

గంగాధరరావు: నీవువెళ్ళినతర్వాత మీఅమ్మ సూరిబాబు, మీ అక్కాయి విచారంతో వున్నారు. మీ అమ్మ అన్నంతినకుండా బాధపడుచున్నది. ఎక్కడవున్న వెంటనే రావలసినది. వయస్సు 16 సం. చామనచాయ. ఇతనిజాడ తెలిపినా, అప్పగించినా బహుమతి యివ్వబడును.

జంజనం భావనాఋషి,
తూర్పు వీధి, వుప్పువారి సందు, ఏలూరు.

అమ్మకము

మోడల్ డీసెల్ యింజన్లతో అమర్చబడిన రెండు ఫోర్డులారీలు 1944 మోడల్, మరియు ఒకఫోర్డు 1946 మోడల్, పెట్రోలుతో నడిచేది మంచిస్థితిలో వున్నవి అమ్మబడును. వివరములకు గరాజ్ (ప్రైవేట్) లిమిటెడ్, 3—ఏ, స్ట్రింగర్స్‌రోడ్డు, పెరియమెట్టు, మద్రాసు 3 ఫోన్: 32894.

పుస్తకములు

ఎలెక్ట్రిక్ అండ్ రేడియో గైడ్
అభివృద్ధి చేయబడిన కొత్త కూర్పు

ఇంటిలోనే ఎలెక్ట్రికల్ ఇంజనీరింగ్ పూర్తికోర్సు, రేడియో రిపేరింగ్, రేడియో మెకానిజం, ఇండ్ల వైరింగ్ నేర్చుకోండి. ఇంటిలోనే రు. 50 లు ట్రాన్సిస్టర్ రేడియో తయారుచేయుటం నేర్చుకోండి. ఎలెక్ట్రిక్ అండ్ రేడియో పనులకు ఉత్తమ గైడ్. (900 చిత్రపటములు) ధర రు. 10 వి. పి. పి. చార్జి రు. 2.

MADRAS BOOK CO. (AP 12)
BOX 1674—DELHI-6.

హెచ్చరిక

కృష్ణాజిల్లా, నందిగామ తాలూకా రాఘవాపురంగ్రామంలో (1) మా పిత్రార్జిత నివేశన స్థలమున్నూ (2) తిరువూరు తాలూకా కోడూరు గ్రామంలో మాతాతహీపాటుకూరు రావమ్మ గారివల్ల సంక్రమించినట్టిన్నీ, మాతల్లి సుబ్బమ్మ గారి తాలూకున్ను యుండియున్న స్థిరాస్తులలో నాకున్నూ, మా అప్పగారైన కొమ్మవరపు పార్థసారథి గారికిన్నీ, చెరిసమానముగా వాటా హక్కు కలిగివున్నందున ఈ సదరు ఆస్తులను ఎవరైనా కొనదలచినచో మా ఉభయుల అంగీకారముతోనే చేరసవలసి యున్నది. లేనిచో అందుకుకలిగే యావత్తు కష్టనష్టములకు సదరు క్రయదారులు మాత్రమే బాధ్యులగుదురని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

కొమ్మవరపు రామలింగేశ్వరరావు, చిన్నంపేట.

టెండరు నోటీసు

పెనుగొండ పంచాయతీ

పెనుగొండ పంచాయతీ ఏరియాలో సుమారు రు 85000—లకోడ్లు పనులుచేయుటకు సీలు వేయబడిన టెండర్లు పెనుగొండపంచాయతీ ఎగ్జిక్యూటివు ఆఫీసరుగారిచే ది 12—2—1963 నం:రం తేదీ సాయంత్రం గం 4—00 వరకు స్వీకరించబడును. ఆదేరోజు గం. 4—30 లకు టెండర్లు హాజరుఅయిన టెండరుదార్ల సమక్షమున తెరువబడును. నూటికి రు 5—లు ధరావతు సొమ్ము చెల్లించి నిర్ణీతమైన టెండరు ఫారంలో టెండర్లు రిజిష్టర్డు కంట్రాక్టర్లు మాత్రమే దాఖలుచేసుకొనవలెను. ది 31.3.63 నం: రం నాటికే పనులన్నియు పూర్తి చేయవలెను. టెండరు షరతులు, ఇతర వివరములు ఆఫీసు పనివేయుకాలములో తెలుసుకొనవచ్చును.

(సం) సి. హెచ్. శ్రీనివాసరావు,
ఎగ్జిక్యూటివు ఆఫీసరు.

వేలం నోటీసు

చంద్రగిరి పంచాయతీ

చిత్తూరుజిల్లా చంద్రగిరి పంచాయతీ 1963 సంవత్సరం ఏప్రిల్‌నెల 1 వ తేదీ మొదలు 1964 సం. మార్చినెల 31 వ తేదీ వరకు కూడిన 1 సంవత్సరం కాలమునకు చంద్రగిరి పంచాయతీకి చెందిన 1. వారపు కూరగాయల సంత, 2. బస్సుస్టాండు, 3. దినసరి మాంసపు మార్కెట్టులందు రుసుము వసూలు చేసుకొను హక్కులకు చంద్రగిరి పంచాయతీ ఆఫీసునందు 14—2—'63 మధ్యాహ్నం 3 గంటలకు చంద్రగిరి పంచాయితీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు వలనగాని వారిచే అనుమతి పొందినవారిచేగాని వేలము వేయబడును. వేలము పాటలో పాల్గొను వారు ముందుగా రు. 50 లు డిపాజిట్టు చేసి పాట పాడవలయును. పాట పాడుటకు ముందు పాల్గొనేవారు సర్టిఫికెట్టు గ్రామ మునసబు వద్ద నుండి తీసుకొని రావలయును.

షరా:— మిగతా వివరములకు ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును.

దుబాశి వెంకట్రాయశెట్టి,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు ఇన్‌చార్జి.

హైదరాబాద్‌లో అంతర్వర్ణ వివాహం

హైదరాబాద్, ఫిబ్రవరి 3:— కేంద్ర కమ్యూనికేషన్ల మంత్రి శ్రీ జగ్జీవన్‌రాం సమక్షంలో నేడిక్కడ ఒక వర్ణాంతర వివాహం జరిగింది.

వరుడు భంగీకులానికి చెందిన శ్రీ పి. సుకురామ్ వాల్మీకి, వధువు గోవానుంచి వచ్చిన మీరాబాయ్. ఈమెకులం వేరు.

కేంద్రవిద్యాశాఖ పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ ఎం. ఆర్. కృష్ణ ఈ వివాహాన్ని జరిపించారు. తర్వాత అంతర్వర్ణ సమూహవిందు జరిగింది.

యూరప్‌తో బ్రిటన్ రాజకీయ సంబంధాలు

విచ్ఛిన్నం కాకుండా కృషిచేయడానికి బ్రిటన్, ఇటలీ ప్రధానుల అంగీకారం

రోమ్, ఫిబ్రవరి 3:— బ్రిటిష్ ప్రధాని హెరాల్డ్ మాక్మిలన్, ఇటలీ ప్రధాని ప్రొఫెసర్ ఫాన్‌ఫానీ గత రెండు రోజులుగా ఇక్కడ జరిపిన సంభాషణలలో మూడు ప్రధానమైన నిర్ణయాలు గైకొనినట్లు తెలుస్తున్నది.

ఆ నిర్ణయాలు ఇవి.

"ఉత్తర అట్లాంటిక్ కూటమి ఆధ్వర్యం క్రింద ఉమ్మడి అణ్వస్త్రదళ నిర్మాణానికి కృషి చేయడం.

2. యూరపు సమిష్టి మార్కెట్‌లో బ్రిటనుకు సభ్యత్వం సంపాదించడానికి ప్రయత్నాలు కొనసాగించడం.

3. ఈ లక్ష్యాలను, ప్రత్యేకించి రెండవదాన్ని సాధించడానికి పశ్చిమ యూరోపియన్ రాజ్యాల యూనియన్‌ను పునరుజ్జీవింపచేయడం.

బ్రిటన్-ఇటలీ దేశాలమధ్య ఆర్థిక, వాణిజ్య సంబంధాలను పెంపొందించేవిషయంలో ఆంగ్లో-ఇటాలియన్ ఆర్థికసంఘం కృషిని మరింత ప్రవర్తరం చేయడానికి కూడా ఉభయ ప్రధానులు అంగీకరించారు.

బ్రిటిష్ ప్రధాని హెరాల్డ్ మాక్మిలన్, ఇటలీ ప్రధాని ప్రొఫెసర్ ఫాన్‌ఫానీ రెండురోజులపాటు ఇక్కడ జరిపిన సంభాషణలు నిన్న రాత్రితో ముగిసినవి.

సంభాషణల అనంతరం అధికార ప్రతినిధి ఒకరు పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ సమిష్టి మార్కెట్‌లో బ్రిటన్ ప్రవేశాన్ని ఫ్రాన్స్ వీటో చేయడందృష్ట్యా యూరపుతో బ్రిటన్ రాజకీయ సంబంధాలకు విఘాతం కలగకుండా గట్టిగా కృషిచేయడానికి, ఏడు రాజ్యాల పశ్చిమ యూరప్ యూనియన్‌ను ఇందుకు సాధనంగా వినియోగించడానికి ఉభయ ప్రధానులు అంగీకరించారని వెల్లడించారు.

రామచంద్రపురంలో రు 7 లక్షలు సమర్పణ

ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డికి

రామచంద్రపురం, ఫిబ్రవరి 3:— తాలూకా రక్షణ సంఘం ఆధ్వర్యంలో యిక్కడి కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకి ఆవరణలో 29 వ తేదిని సభ జరిగింది. రామచంద్రపురం తాలూకా ప్రజలను రక్షణ నిధికి రు. 7 లక్షలు సమర్పించినందుకు ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి అభినందించారు.

శ్రీ చిక్కాని వెంకటరత్నం బ్యాంకీల తరపున, సిబ్బంది తరపున రు. 7,001 లు నిధికి సమర్పించారు. 27 గ్రాముల బంగారం ముంజేతి గొలుసును కూడా నిధికి ఆయన సమర్పించారు.

మంత్రిని గౌరవించిన పూలమాలను డాక్టర్ ఎస్. సత్యనారాయణ వేలం వేయుగా రు. 1,116 లు వచ్చినవి. శ్రీమతి ముత్యాల సూర్యనారాయణమ్మ (చెల్లూరు) బంగారం గాజును, శ్రీమతి సుబ్బారెడ్డి (పసలపూడి) నాగరం ముఖ్యమంత్రికి సమర్పించారు.

ఖమ్మంజిల్లాలో రు 8 లక్షల రక్షణనిధి

మరొక రు 3 లక్షల సేకరణకు సన్నాహం

ఖమ్మం, ఫిబ్రవరి 3:— జిల్లా రక్షణ సంఘం జిల్లాకలెక్టరు శ్రీ అసదుల్లా సయీద్ అధ్యక్షతను నిన్న యిక్కడ సమావేశమైంది. నిన్నటివరకు నిధికి రు. 8,38,559—40 లు నగదు, 2,886—77 గ్రాముల బంగారం సేకరింపబడింది.

ప్లానింగ్‌మంత్రి శ్రీ యం. చెన్నారెడ్డి 11 వ తేదీని యిక్కడకు రానున్న సందర్భంలో ఆయనకు నిధినిమిత్తం రు. 2 లక్షలును, ఇరిగేషన్ మంత్రి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి 16 వ తేదీని కొత్తగూడెం రానున్నారు కనుక అక్కడ ఆయనకు రు. ఒకలక్ష యివ్వాలని పరిషత్తు చైర్మన్ శ్రీ వెంగళరావ్ ప్రతిపాదించారు. ప్రతిపాదనను సమావేశం ఆమోదించింది.

రక్షణనిధికి 80 శాతం రాబడి సొమ్ము యిచ్చేపద్ధతిని కళాకారులు ప్రదర్శన లీయవలసినదని ఆహ్వానించుటకుకూడా తీర్మానించడమైంది.

నేఫా, లడక్ పటాల ప్రదర్శన, యింకా ఇతర ప్రదర్శనలు ప్రత్యేకంగా శ్రీనివాస మహల్‌లో చూపబడినవి. మహల్ ప్రొప్రయిటర్లు శ్రీయుతులు మద్ది పిచ్చయ్య, రంగారావు స్వాగతంచెప్పారు.

తాళ్ళరేవుసమితి గ్రామాలవిరాళాలు

తాళ్ళరేవు, ఫిబ్రవరి 3:— ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి డా. నీలంసంజీవరెడ్డి పర్యటన సందర్భములో తాళ్ళరేవు సమితినుండి రక్షణ నిధికిగాను రూ. 64,536—38 నగదు, 81 గ్రాముల బంగారం నిధికి సమర్పింపబడింది.

శ్రీ పొన్నాడ పేరయ్య (తాళ్ళరేవు) 1500, శ్రీయుతులు రేమెళ్ళ తిరుపతిరావు (యం. ఎల్. ఏ.) సమితి అధ్యక్షులు, పెరిసెల వెంకట కొండయ్య (మల్లవరం), పెనుమత్స పాలేశ్వరరాజు (పటవల), గండి వీరభద్రరావ్ (మంజేరు), తలొక వేయునూట వరహాల్లు సమర్పించారు.

సమితి గ్రామములలో దుగ్గుదుర్రు 4441 లు, గురజనాపల్లి 3,685 లు, ఇంజరం 2,067 లు, కాజులూరు 4,122 లు, కోలంక 4,200 లు, కొవ్వూరు 1,925 లు, కుయ్యేరు 4,914 లు, పి. మల్లవరం 2,943, మంజేరు 3,187 లు, సీలపల్లి 1,095 లు, పల్లిపాలెం 1,318 లు, పటవల 4,130 లు, పిల్లంక 1,549 లు, పోలేకుర్రు 8,767 లు, శీల 1,968 లు, ఉప్పంగి 1,087 లు, వుప్పంగల 1,800 లు, పరికొన్ని ఏనాళ్ళు జరిగాయి.

గర్భిణీస్త్రీలకు పుష్టికర ఆహారం

దుర్బల శిశుజననాలు నిరోధించడానికి శిశు వైద్యులసభలో చర్చలు

హైదరాబాద్, ఫిబ్రవరి 3:— భారతదేశంలో శిశువుల సమస్యలను గురించి, ముఖ్యంగా పుట్టిన పిల్లలు బరువు తక్కువగా ఉండడాన్ని గురించి ఇక్కడ జరుగుతున్న అఖిలభారత శిశు వైద్యుల మహాసభలో చర్చలు జరిగాయి.

భారతదేశంలో పుట్టే శిశువుల చాలామంది పుట్టినప్పుడు ఉండవలసిన బరువుకంటె చాలా తక్కువ బరువు ఉంటున్నారని చర్చల్లో పాల్గొన్న ప్రముఖులు తెలియజేశారు.

ఈ సందర్భంలో డాక్టర్ ఎ. కె. బాసు, వెయ్యిమంది శిశువుల విషయంలో తాను జరిపిన పరిశీలనలపై ఒక నివేదిక అందజేశారు. స్త్రీలు గర్భవతులుగా ఉన్నప్పుడు పుష్టికరమైన ఆహారం తీసుకోకపోవడం వల్లనే శిశువులు బరువు తక్కువగాను, దుర్బలంగాను జన్మించడం జరుగుతున్నదని ఆయన తెలియజేశారు.

స్త్రీలు గర్భవతులయినప్పటినుంచి కూడా వారి సంరక్షణ విషయంలో ఎక్కువ శ్రద్ధ వహించడం ద్వారా, జన్మించే శిశువుల బరువును అభివృద్ధి పరచడం ఎలాగో సమావేశంలో చర్చించడం జరిగింది.

హైదరాబాద్ గాంధి వైద్య కళాశాల ఆచార్యులు డాక్టర్ పి. తిరుమలరావు సమావేశానికి అధ్యక్షత వహించారు.

ప్రముఖ శిశువైద్యులు డాక్టర్ ఆర్. ఎస్. రామచంద్రన్, డాక్టర్ టి. దత్తా, డాక్టర్ కె. సి. పిమ్మెన్, డాక్టర్ కె. శాండోత్రి ప్రభృతులు, శిశుసమస్యలపైన, శిశు వ్యాధులపైన ప్రసంగించి, పెక్కు సూచనలు చేశారు.

సైన్యంలో ఎమర్జెన్సీ కమిషన్లు

ప్రాథమిక ఇంటర్వ్యూలో ఎన్నిక కానివారు తిరిగి 6 నెలలవరకూ దరఖాస్తు చేయరాదని నిర్ణయం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3 — సైన్యంలో ఎమర్జెన్సీ కమిషన్‌లకు దరఖాస్తు చేసి, ప్రాథమిక ఇంటర్వ్యూ బోర్డుచేతను, సర్వీసెస్ సెలక్షన్ బోర్డుచేతను నిరాకరింపబడినవారి ఎవర్నుంచి ఆరు నెలలలోగా తిరిగి దరఖాస్తులు తీసుకోకూడదని కేంద్రప్రభుత్వం నిర్ణయించింది.

ఈ ఉద్యోగాలకు ఎక్కువమంది దరఖాస్తు చేసినందువల్లనూ, కొత్తవారికి అవకాశం ఇవ్వాలనే సంకల్పంతోనూ ప్రభుత్వం పై నిర్ణయం చేసినట్లుగా నిన్న ఒక అధికార ప్రకటన వెలువడింది.

మితవ్యయంతో మేలిరకం వస్తువుల ఉత్పత్తి

దేశీయ అవసరాలను తీర్చగలగడంతోపాటు ఎగుమతుల అభివృద్ధికి తీవ్రకృషి జరగాలని శ్రీ నందా ఉద్బోధ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3:— దేశంలో వివిధ పరిశ్రమలు ఉత్పత్తి చేస్తున్న వస్తువుల నాణ్యాన్ని పెంచడానికి, ఉత్పత్తి ఖర్చులను తగ్గించడానికి 'స్టాటిస్టికల్ క్వాలిటీ కంట్రోల్' విధానాన్ని విస్తృతం చేయడం ద్వారా వెంటనే తగు చర్యలు గైకొనడం అత్యవసరమని శ్రీ సి డి దేశ్‌ముఖ్ అధ్యక్షతన నిన్న ఇక్కడ జరిగిన 'స్టాటిస్టికల్ క్వాలిటీ కంట్రోల్' సలహాసంఘ సమావేశంలో పదేపదే ఉద్ఘాటించబడింది.

ప్రస్తుత ఆత్యయిక పరిస్థితిలో ఇటు రక్షణ అవసరాలను, అటు పౌర అవసరాలను నెరవేర్చడానికి, భారతదేశపు ఎగుమతులను అభివృద్ధి చేయడానికి ఇట్టి చర్యలు గైకొనడం వేడు మిక్కిలి అవసరమని సలహా సంఘం భావించింది.

ఈ సందర్భంగా దేశరక్షణకు, అభివృద్ధికి, ఎగుమతుల పెంపుదలకు ప్రధానంగా ఉపకరించే పరిశ్రమలు, వాణిజ్య సంస్థలు, తదితర యూనిట్లను విడివిడిగా కేటాయించి, 'స్టాటిస్టికల్ క్వాలిటీ కంట్రోల్' నిబంధనలు, తత్తుల్యమైన ఇతర పద్ధతులను అనుసరించడం ద్వారా వస్తువుల నాణ్యాన్ని పెంచడానికి, ఉత్పత్తి సామర్థ్యాన్ని అభివృద్ధి చేయడానికి ఆయా పరిశ్రమలు తప్పనిసరిగా కృషిచేసేటట్టు చేయడం అత్యవసరమని సూచిస్తూ, ఈ విషయంపై ప్లానింగ్ కమిషన్‌తో సంప్రతింపులు జరపడానికి సలహా సంఘం నిర్ణయించింది.

పరిశ్రమలలో ఉత్పత్తి అయే వస్తువుల నాణ్యాన్ని కంట్రోల్ చేసే నిమిత్తం ప్రస్తుతం ఉన్న సంస్థలన్నిటిని విలీనం చేస్తూ త్వరలోనే ఒక జాతీయ సంస్థ నెలకొల్పబడుతుందని కూడా సమావేశంలో ప్రకటించబడింది. దేశంలో ఉత్పత్తి వస్తువుల నాణ్యాన్ని పెంచడానికై జరుగుతున్న కృషిని మరింత తీవ్రతరం చేయడానికి ఈ జాతీయ సంస్థ ఎంతైనా ఉపకరించగలదు.

కేంద్ర ప్లానింగ్‌మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా సమావేశంలో ప్రసంగిస్తూ పాతపడిపోయిన, అసమర్థమైన ఉత్పత్తి పద్ధతులనే ఇంకా ఇప్పటికీ అనుసరిస్తూ, హెచ్చు ఉత్పత్తి వ్యయంతో నాసిరకం వస్తువులను తయారు చేయడం ఫలితంగా సంభవిస్తున్న నష్టాన్ని దేశం ఇంకా భరించజాలదని, ఇటు ప్రైవేట్‌రంగంలోని పరిశ్రమలు అటు ప్రభుత్వ రంగంలోని పరిశ్రమలు ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించడంలోను, సరుకుల నాణ్యాన్ని పెంపొందించడంలోను కొన్ని హేతుబద్ధమైన ప్రమాణాలకు కట్టుబడి వాటిని ఆచరణలో పెట్టడానికి గట్టిగా కృషిచెయ్యాలని ఉద్బోధించారు.

క్రమశిక్షణనిబంధనావళిపద్ధతిలో వస్తూత్పత్తి, నాణ్యం విషయంలో కూడా ఒక ఉమ్మడి నిబంధనావళిని రూపొందించడం అత్యవసరమని, దేశంలోని పరిశ్రమలన్నీ దాన్ని ఆమోదించి ఆచరణలో పెట్టేటట్టు చూడటానికి ఒక ప్రత్యేక యంత్రాంగాన్ని నెలకొల్పాలని శ్రీ నందా సూచించారు.

నాణ్యత ప్రమాణాన్ని పెంచడానికి సంబంధించి గడిచిన కొద్ది సంవత్సరాలలో కొంత అభివృద్ధి సాధించినందుకు హర్షం వెల్లడిస్తూ 'స్టాటిస్టిక్స్ క్వాలిటీ కంట్రోల్', తత్తుల్యమైన ఇతర పద్ధతులను దేశంలోని పారిశ్రామిక వేత్తలు పరిమిత స్థాయిలోనే ఆచరణలో పెట్టడం విచారకరమైన విషయమని శ్రీ నందా అన్నారు.

ఈ పద్ధతులను త్వరితగతిని విస్తృతస్థాయిలో అమలు పరచడానికి కృషి జరగాలని, వీటివల్ల కలుగగల ప్రయోజనాలను పారిశ్రామికవేత్తలు గుర్తించేటట్లు విస్తృత ప్రాతిపదికపై ప్రచార కార్యక్రమం కొనసాగించాలని ఆయన సూచించారు.

ఎగుమతుల ప్రాధాన్యాన్ని గూర్చి వక్కాణిస్తూ విదేశ సహాయంపై దీర్ఘకాలం ఆధారపడడం మంచిదికాదని, భారతదేశం స్వశక్తిద్వారా తన ఆర్థిక వ్యవస్థను పటిష్ఠతరం చేసుకోవాలని ప్లానింగ్ మంత్రి ఉద్ఘాటించారు.

పరిశ్రమల స్థాపనకు ఉప్పల్‌లో 700 ఎకరాల భూమి కేటాయింపు

జరిగినట్లు మంత్రి శ్రీ లక్ష్మీనరసయ్య వెల్లడి

హైదరాబాద్, ఫిబ్రవరి 3:— కేవలం పరిశ్రమలు స్థాపించేందుకు ఉప్పల్‌వద్ద 700 ల ఎకరాల భూమిని కేటాయించినట్లు రాష్ట్ర పరిశ్రమలమంత్రి డాక్టర్ ఎం. ఎస్. లక్ష్మీనరసయ్య నిన్న ఇక్కడ అన్నారు. ఈ ఏర్పాటు చాలా మంది ఔత్సాహికులైన పారిశ్రామికులకు తోడ్పడగలదని ఆయన అన్నారు.

ప్రొఫెసర్ ఎస్. వి. అయ్యర్‌కు రిట్జ్ హోటల్‌లో ఆంధ్రప్రదేశ్ వాణిజ్య పరిశ్రమల మండలుల సమాఖ్య ఏర్పాటుచేసిన విందు సభలో మాట్లాడుతూ "ఈ పారిశ్రామిక ప్రాంతం పరిశోధన లేబరేటరీలవద్ద ప్రారంభమై ఉప్పల్ వద్ద ఆఖరు అవుతుందని" డాక్టర్ లక్ష్మీనరసయ్య అన్నారు. ఈ ప్రాంతం పరిశ్రమలకు చాలా అనువైనదని కూడా ఆయన చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం సహకారపరిశ్రమలకు ఎక్కువ సహాయపడుతుందని కూడా ఆయన అన్నారు. పరిశ్రమల అభివృద్ధికి ప్రైవేటు పారిశ్రామికులు ప్రభుత్వంతో సహకరించాలని ఆయన విజ్ఞప్తిచేశారు.

ప్రొఫెసర్ ఎస్. వి. అయ్యర్‌ను ఆయన అభినందించారు. సమాఖ్య అధ్యక్షుడు శ్రీ జయచంద్‌లూహాడే స్వాగతం చెప్పారు. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎకనామిక్సు డైరెక్టరుగావున్న ప్రొఫెసరు ఎస్. వి. అయ్యర్ అమెరికాలోని కాలిఫోర్నియా విశ్వవిద్యాలయంలో అధ్యాపకుడుగా వెడుతున్నారు. శ్రీ అయ్యర్ ఉచితరీతిని సమాధానం చెప్పారు.

సమాఖ్య ఉపాధ్యక్షుడు శ్రీ కె. ఎల్. దత్ కృతజ్ఞతాభినందనలు తెలిపారు.

జాతీయ రక్షణ నిధికిగాను మంత్రికి సమాఖ్య తరఫున రు 6001 లు బహూకరించబడింది.

యూరోపియన్ టీ ఎస్టేట్‌లో కార్మికుల దురాగతం

జోర్హాట్, ఫిబ్రవరి 3.— ఇక్కడకు 26 మైళ్ళ దూరంలో యూరోపియన్లు నిర్వహిస్తున్న బాంయిస్‌షాలీ టీ ఎస్టేట్‌లో 500 మంది కార్మికులు మేనేజరు ఆఫీసుపై నిన్న దాడిజరిపి అసిస్టెంట్ మేనేజరును కొట్టారని ఇక్కడకు వార్త అందింది.

పనిలోకి ఆలస్యంగా వచ్చిన 20 మంది స్త్రీ కార్మికులను వెళ్ళిపొమ్మనగా ఈ గలాటా ప్రారంభమయింది.

పోలీసులు వచ్చి 12 మంది కార్మికులను అరెస్టు చేశారు.

గుల్హాతీ అసమదృష్టికి కోయనా పథకం మచ్చుతునక

కృష్ణ జలాలు నిష్ప్రయోజనం చేయడమే కమిషన్ ఆశయం అన్న శ్రీ సుబ్బారెడ్డి విమర్శ

కర్నూలు, ఫిబ్రవరి 3 :— ఏ విధంగా చూసినా గుల్హాతీకమిషన్ నదీజలాల సమస్య విషయంలో, ధర్మంగాను నిష్పాక్షికంగాను [illegible] నిర్వర్తించలేకపోయిందనక తప్పదు ఆ కమిషన్ నివేదిక [illegible] రాజకీయమయం. లేకపోతే అపారమైన కృష్ణా జలాలు అరేబియా సముద్రం పాలుకావటానికి ఈ కమిషన్ అంగీకరించిందేః అని ఇరిగేషన్ మంత్రి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి యివాళ యిక్కడ విమర్శించారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు:

అరేబియన్ సముద్రం పాలుకాకుండా యీ కృష్ణానదీ జలాలు, నేటి ఆత్యయిక పరిస్థితులలో లక్షలాది యకరాలు సాగులోనికి తీసుకు రానీలగును. విదేశీ దిగుమతులపై ఆహార వస్తువులకు దేశం ఆధారపడనవసరం వుండదు. కోయన ప్రాజెక్టు యీ సౌకర్యానికి గొడ్డలిపెట్టు.

ఇక్కడి కో ఆపరేటివు సెంట్రల్ బ్యాంకిలో జిల్లా కాంగ్రెస్ కమిటీ నిర్వహించిన సభలో శ్రీ సుబ్బారెడ్డి ప్రసంగించారు. సభకు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ ఆనం సంజీవరెడ్డి (యం. ఎల్. ఏ.) అధ్యక్షత వహించారు.

గుల్హాతీ నివేదిక ప్రకటింపబడలేదు. అది చేసిన సూచనలు ఆంధ్ర రాష్ట్రంలోని ఇరిగేషను, విద్యుత్ ప్రణాళికలపై యేవిధంగా తన ప్రభావం చూపకలదో తెలుసుకొనే అవకాశమే ప్రజలకు లభించలేదు అని శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

శ్రీయుతులు బొమ్మ శేషురెడ్డి, పి. వెంకటస్వామిరెడ్డి, కె. రామయ్య చౌదరి (యం. ఎల్. ఏ.), పి. వెంకటరెడ్డి (యం. ఎల్. ఏ.), జి. తిరుపతినాయుడు, ఐ. సుబ్రహ్మణ్యం ప్రభృతులు తమ ప్రాంతాల సాగు బాధకాలను మంత్రికి విజ్ఞప్తి చేసుకొన్నారు. మెట్ట ప్రాంతాలలో నూతులనుండి ఇరిగేషన్ సదుపాయం నిమిత్తం నీరు తోడుకొనేందుకు విద్యుత్తును ఆయా ప్రాంతాలకు పొడిగించవలసినదని మెట్ట తాలూకాల వారు మంత్రిని కోరారు. మైనరు ఇరిగేషన్ సదుపాయాలు కూడా విరివిగా తమ ప్రాంతాలలో అభివృద్ధి చేయాలనీ, నాగార్జున పథకం సౌకర్యం తమకు లభించదనీ కూడా ఆ ప్రాంతాలు వారన్నారు.

మంత్రి ఇలా అన్నారు:

ఆహారోత్పాదనాభివృద్ధికి ప్రభుత్వం అత్యంత శ్రద్ధ వహిస్తున్నది. రాగా ప్లాన్‌కాలంలో యెన్నో మైనర్ ఇరిగేషన్ పథకాలు అమలు జరిపి సత్వరం ఫలం పొందాలనేదే ప్రభుత్వ ఆశయం. ఈ పనుల నిమిత్తం సాలీనా 4 కోట్లు [illegible] ప్రాంతాల ప్రజలు తామే తమ పథకాలను నిర్వహించుకొనగలము అన్నట్టయితే, ఆ కార్యక్రమాలు వారివశం చేయటానికి ప్రభుత్వానికి అభ్యంతరంలేదు.

'మూడవ ప్రణాళిక కాలంలో పూర్తి కానేరవని తోచే మధ్యరకం ప్రణాళికలు ప్రస్తుతం విరమింపబడి, ప్లాన్‌కాలం తుదిపాలులో పరీక్షింపబడతవి. నేటి ఆత్యయిక పరిస్థితుల వల్లన, ధనాభావంచేతను యీ పద్ధతి అవలంబింపక తప్పలేదు.

అత్యంత దౌర్భాగ్యం

భారీ ప్రాజెక్టు విషయమై ప్రసంగిస్తూ శ్రీ సుబ్బారెడ్డి గుల్హాతీ కమిషన్‌ను తీవ్రంగా యీలా విమర్శించారు.

'సమదృష్టికల ఏ ఇంజనీర్లు అయినా గుల్హాతీ సూచనలు పక్షికమైనవి అనక మానరు. భారీ ప్రాజెక్టులు దేశ వ్యాప్తమైన ప్రాముఖ్యత కలవిగా వుంటవి. అపార ధనాలు కావాలి వీటికి. ఇట్టివి దేశానికి కంతటి ఉపయోగదాయకం కాగలవు. ఇట్టి అత్యుత్తమ ఆదర్శంతో నిర్మింపబడుతున్నట్టిది నాగార్జున సాగర్ ప్రాజెక్టు. దీని ఆవశ్యకతను గుల్హాతీ కమిషన్ పరిగణింపలేదు సరిగదా పైగా దిగ్ద్రొక్కి కోయన ప్రాజెక్టు విషయంలో మహారాష్ట్రుల వాదాన్ని బలపరచి, కృష్ణానదీ జలాలను నిరుపయోగంగా అరేబియా సముద్రం పాలు కానిచ్చడానికి అంగీకరించింది. ఇది అత్యంత దౌర్భాగ్యం. ధర్మబుద్ధి కలవారెవరు గుల్హాతీ కమిషన్ సూచనలను హర్షింపరు. ఆంధ్ర వాదాన్నే ఆమోదిస్తారు, ఆశీర్వదిస్తారు.

ప్లానింగ్‌కమిషన్ చిత్తశుద్ధి కలిగినట్టిది. రాజకీయ తత్వం అది భరించదు.

శ్రీశైలం ప్రాజెక్టు

'శ్రీశైలం ప్రాజెక్టు ఎట్టి పరిస్థితులలోను విరమింపబడదు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు అమలులోకి రాకపూర్వం ఇది సాధింపబడి తీరుతుంది.

ఈ ప్రాజెక్టు నేడు సాధింపబడనియెడల భావితరాలవారికి నేటి నాయకులు అపచారం చేసిన వారవుతారు.'

ఇండియా, గ్రీస్‌ల సంబంధాలు

ఇంకా బలపడగలవనే రాష్ట్రపతి, గ్రీస్ రాజు అభిప్రాయం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3:— గ్రీస్‌రాజు పాల్ రాష్ట్రపతి రాధాకృష్ణన్ నేడు ఇండియా గ్రీస్‌ల మధ్యగల సంప్రదాయ సిద్ధమైన సంబంధాలనుగురించి పేర్కొని ఈ సంబంధాలు ఇంకా స్థిరపడి బలపడగలవనే తాము విశ్వసిస్తున్నామని అన్నారు.

నేటి సాయంకాలం పాల్‌రాజు యిక్కడకు రాగానే ఇండియాపై చైనా సాగించిన దురాక్రమణను నిరసిస్తూ ఇలా అన్నారు:

"గ్రీస్‌లో వున్న మేము ఇటీవల కొని మాసాలుగా భారతప్రజలు తమపై జరిగిన దురాక్రమణను ధైర్య సాహసాలతో ప్రతిఘటిస్తున్న విధానాన్ని శ్రద్ధగా గమనిస్తున్నాము. భారతప్రజల శౌర్యాన్ని మేము ప్రశంసిస్తున్నాము. గ్రీస్ ప్రజలవలెనే శాంతిప్రియులైన భారత ప్రజలకు వ్యతిరేకంగా జరిగిన ఈ దురాక్రమణను మేము మరింత తీవ్రంగా నిరసిస్తున్నాము. న్యాయం ధర్మం మీపక్షాన వున్నందున విజయం మీకే లభించగలదని మా విశ్వాసం."

పాల్‌రాజు గౌరవార్థం రాష్ట్రపతి భవన్‌లో జరిగిన విందుకు ఆయన పరివారంగాక ఉపరాష్ట్రపతి డాక్టర్ జకీర్ హుస్సేన్, ప్రధాని శ్రీ నెహ్రూ, ఆయన మంత్రులలో కొందరు, శ్రీమతి ఇందిరాగాంధీ, విదేశ దౌత్య మంత్రులు, పెక్కుమంది ఉన్నతోద్యోగులు హాజరైనారు.

రాష్ట్రపతి ప్రసంగిస్తూ ప్రాచీన గ్రీకు తాత్వికులు హేతువాదానికి, ప్రజాస్వామ్యానికీ, విలువల నిచ్చారనీ వాటిని ఆచరణలో పెట్టడానికే తాము ప్రయత్నిస్తున్నామనీ అన్నారు.

తవాంగ్‌లో చైనీయులు సాగించిన దోపిడి

తేజపూర్, ఫిబ్రవరి 2:— తవాంగ్‌లోని బౌద్ధ దేవాలయంలోవున్న విలువైన వస్తువులను చైనా దురాక్రమణదారులు దోపిడీ చేసినట్లు తెలుసుకొన్న స్థానిక ప్రజలు, బౌద్ధుల ఆశ్చర్యానికి అంతులేదు. తవాంగ్ దేవాలయంలోని బుద్ధుని స్వర్ణ విగ్రహం, విలువైన రగ్గులు, జరీవస్తువులు, మొదలైన వానిని చైనావారు తమవెంట తీసికొనివెళ్లారు. [illegible]లకు మాత్రమే ఉద్దేశించిన అన్నీవిహారంలో ప్రవేశించడంద్వారా చైనీయులు స్థానికులమత సాంప్రదాయాలను దారుణంగా ఉల్లంఘించారు.

ఢాగ్లానుండి చైనీస్ ఉపసంహరించుకొన్నట్లు గతరాత్రి కూడా వార్త రాలేదు.

పంచదార కొరత ఎంతమాత్రం లేదు

కేంద్ర ఆహారమంత్రి ఎస్. కె. పాటిల్ ప్రకటన

హైదరాబాద్, ఫిబ్రవరి 3 :— దేశంలో 10 లక్షల టన్నుల పంచదార మిగులు ఉన్నదని, అవసరమైన ప్రాంతాలకు దానిని పెద్దమొత్తాలలో పంపగలమని, కనుక పంచదార కొరత ఉన్నదని ఎవరూ భయపడవలసిన పనిలేదని కేంద్ర ఆహారశాఖామంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ నేడిక్కడ తెలియజేశారు.

గత సంవత్సరంలో పంచదార ఉత్పత్తి అపరిమితంగా జరిగిందని, అయితే దాంతోపాటు దేశంలో పంచదార వాడకం కూడా 20 లక్షల టన్నుల నుండి 24 లక్షల టన్నులకు పెరిగిందని శ్రీ [illegible]



...టిల్ నేడిక్కడ పత్రికా ... పై విషయాలను ... పంచదార ధరల పెరుగుదలను అరికట్టే నిమిత్తం అక్కడికి 20 వేల టన్నుల పంచదార సరఫరా చేయబడిందని తత్ఫలితంగా అక్కడ ధరలు తగ్గిపోతున్నవని శ్రీ పాటిల్ వెల్లడించారు.

పంట ఉత్పత్తిని ఎప్పుడూ తక్కువగా అంచనా వేస్తూను, వస్తువుల కొరతనుగురించి నొక్కి చెపుతూను రాజకీయ వేత్తలు ప్రకటనలు చేస్తుంటారని ఈ ప్రకటనల ప్రభావం ధరలపై మిక్కుటంగా పడుతుంటుందని ఆయన పేర్కొన్నారు. కలకత్తా, బొంబాయి మార్కెట్లు చాలా పెద్దవని, అచ్చటి వ్యాపారస్థులు అత్యంత సమ్మెగ్రాహులుగా ఉండి ఇలాంటి ప్రకటనలను పసికట్టి ధరలను పెంచుతుంటారని శ్రీ పాటిల్ వివరించారు. దీని మూలంగానే పంచదారధర మణుగుకు రు. 2 ల చొప్పున పెరిగిందని అన్నారు. అంతట బొంబాయి ప్రభుత్వం కోరికపై 20 వేల టన్నుల పంచదారను అక్కడికి పంపడం జరిగిందని, దాంతో ధరలు యథాస్థితికి వచ్చినవని ఆయన తెలియజేశారు. పంచదారకు అంతర్జాతీయ ధర పెరిగిందని, ఇది మరొక శుభసూచకమని ఆయన పేర్కొన్నారు.

"ఈ సంవత్సరం మనకు పెద్దగా పంచదార నిల్వలులేవు. కాని మిగులు ఉన్న 10లక్షల టన్నులను మనం ఉపయోగించుకొవచ్చు. పంచదార కొరత ఏర్పడిందని ప్రజలు భయపడవలసిన పనిలేదు. ప్రజలు కావలసినంత పంచదార తినవచ్చు" అని విలేఖరులహర్షధ్వానాల మధ్య ప్రకటించారు శ్రీ పాటిల్.

తవాంగ్ బౌద్ధ విహారాధిపతి కెంపో

త్వరలో స్వస్థానాన్ని చేరుకొం[టారు]

తేజపూర్, ఫిబ్రవరి 2:— తవాంగ్ బౌద్ధ విహార అధిపతి అయిన కెంపో శెసాంగ్ పున్‌ట్సో, తన అనుచరులైన 1300 మంది లామాలతో కలిసి త్వరలోనే తవాంగ్ చేరుకొంటారు. తవాంగ్ మఠ పీఠాధిపతివద్ద దలైలామా పదవికి వారసుడుగా శిక్షణ పొందుతున్న 7 సంవత్సరాల భూటాన్ బాలుడు కూడా వున్నాడు.

తవాంగ్‌లో వున్న బౌద్ధవిహారం 100 సంవత్సరాల నాటిది. ఈ బౌద్ధ విహారాధిపతి కెంపో ప్రస్తుతం బెర్హంపూర్‌లో చికిత్సపొందుతున్నారు.

ఇది యిలా వుండగా మోంపా, తదితర స్థానిక తెగల ప్రజలు పబ్లిక్ పరిపాలన పునరుద్ధరణల్లో భారత ప్రభుత్వానికి సహకారాన్ని అందజేస్తున్నారు.

సింగపూర్‌లో అరెస్టులు

ప్రధాని లీ క్వాన్‌యూ వివరణ

సింగపూర్, ఫిబ్రవరి 3:— సింగపూర్‌లో నిన్న పోలీసులు అరెస్టులు ప్రారంభించిన సందర్భంలో కొందరు కమ్యూనిస్టు నాయకులు అరెస్టు కాకుండా తప్పించుకుపోయారని సింగపూర్ ప్రధాని శ్రీ లీక్వాన్‌యూ నేడు పత్రికా ప్రతినిధుల సమావేశంలో పేర్కొన్నారు.

"వారు ఎవరూ యిప్పటికీ సింగపూర్ లోనో, ఎక్కడినుంచో వుండవచ్చునని ఆయన కౌలాలంపూర్‌నుండి సింగపూర్‌కు తిరిగి రాగానే విమానాశ్రయంలో పత్రికా ప్రతినిధులతో పేర్కొన్నారు.

ఇది కేవలం సింగపూర్ ప్రభుత్వానికే సంబంధించినదైనా ఈ చర్యను తీసుకొనకపోయేవాళ్ళమని, ఆగస్టు 31 వ మలేషియా ఫెడరేషన్ అవతరణ వరకు ఈ చర్యను వదిలివేయడం సింగపూర్ ప్రభుత్వానికే సంభవమై వుండేదని శ్రీ లీక్వాన్‌యూ అన్నారు.

దురదృష్టవశాత్తు కొన్ని కారణాలు పురస్కరించుకొని బ్రిటిష్, మలయన్, సింగపూరు ప్రభుత్వాలమధ్య జరిగిన ఒడంబడికపరంగా ఈ అరెస్టులు సాగినవని ఆయన అన్నారు.

కమ్యూనిస్టు ప్రమాదం యింకా తొలగిపోలేదని, అయితే అధికార ప్రాబల్యం కోసం "యునైటెడ్‌ఫ్రంట్" గా సింగపూర్ కమ్యూనిస్టులు ఎత్తువేస్తున్నారని సింగపూర్ ప్రధాని అన్నారు.

కమ్యూనిస్టు ప్రమాదం పూర్తిగా సమసిపోయేవరకు బందోబస్తు చర్యలు కొనసాగగలవని సింగపూర్ ప్రభుత్వ ఆర్థిక మంత్రి డాక్టర్ గోకెంగ్‌స్వీ అన్నారు.

సింగపూర్ పోలీసులు యిప్పటికీ ప్రముఖ రాజకీయ నాయకులు, ట్రేడ్‌యూనియన్ నాయకుల సహా 107 మంది అరెస్టుచేశారని తెలుస్తున్నది.

పార్లమెంటులోని 13 మంది బరిసాన్ సోషలిస్టు సభ్యులను అరెస్టుచేసే ఆలోచన ఏదీ లేదని ప్రభుత్వవర్గాలవారు అన్నారు.

కయూమ్‌ఖాన్ విషయంలో పందెం

శ్రీ సుహ్రావర్ది 5000 రూపాయలు వోడిపోయిన వైనం

కరాచీ, ఫిబ్రవరి 3:— [illegible] వున్న నేషనల్ డెమొక్రాట్ ఫ్రంట్ నాయకుడు శ్రీ హెచ్. ఎస్. సుహ్రావర్ది యిటీవల మాజీ ముస్లిం లీగ్ ప్రెసిడెంట్ ఖాన్‌అబ్దుల్‌కయూం ఖాన్ విషయంలో ఒక పందెంవేసి 5000 రూపాయలు వోడిపోయారని కరాచీ పత్రిక 'లీడర్' ప్రకటించింది.

ఆర్డినెన్సు పరంగా తనపై విధించబడిన [illegible]లను రద్దుచెయ్యవలసిదిగా కోరుతూ ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్‌కు శ్రీ కయూంఖాన్ విజ్ఞప్తి చేశారన్న వార్త నిజంకాదని శ్రీ సుహ్రావర్దీ ఒక ప్రముఖ రాజకీయవాదితో పందెంవేశారని తన వాదం నిజంకాకపోతే 5వేల రూపాయలు ఇస్తానని అన్నారట. శ్రీ కయూంఖాన్ పాకిస్థాన్ ప్రెసిడెంట్‌ను అలా కోరినమాట నిజమేనని అధికారవర్గాలవారి ద్వారా ధ్రువపడడంతో జబ్బుతో లేవలేని స్థితిలో మంచంమీద వుండగానే అయిదువేల రూపాయలకు ఆయన చెక్కు రాసి యిచ్చారట.

నిజామాబాద్ జిల్లా 'కలరా' ప్రాంతంగా ప్రకటన

హైదరాబాద్, ఫిబ్రవరి 3:— నిజామాబాద్ జిల్లాను రాష్ట్ర ప్రభుత్వం 'కలరా' ప్రాంతంగా ప్రకటించింది. ఈ ఉత్తర్వుద్వారా జిల్లా ఆరోగ్య శాఖాధికారికి ఆంధ్రప్రదేశ్ (తెలంగాణా) అంటువ్యాధులచట్టం (1950) క్రిందగల అధికారాలు లభిస్తాయి.

శ్రీశుభకృత్‌నామ సంవత్సర

మాఘ శుద్ధ ఏకాదశి
1963 ఫిబ్రవరి 4, సోమవారం
శుద్ధ ఏకాదశి రా. 9—2 వరకు
మృగ: రా. 2—10 వరకు
వర్జ్యం: ఉ. 8—5 నుంచి 9—39 వరకు

[illegible]

స్వాతంత్ర్యసంగ్రామంనాటి ఉత్సాహోద్రేకాలు ఏనాడు ఉన్నా ఈనాటికీ తలచుకుంటే ఒడలు గగుర్పాటు చెందుతుంది.

స్వతంత్ర దినోత్సవం ఒకటరో అతి విశిష్ట సందర్భమైనది.

ఆ పతాక వందనం అదీ ఎంతగా జనాన్ని ఉద్రేకాన ఊగించేదని!

"ఝండా ఊంచా రహే హమారా!"

ఆ పాటతో, ఆ మాటతోపాటు భారతీయుల ఎదలకూడా ఉప్పతోస్వరాల్లై త్యాగ వాయువులతో ఉబికిపోయేవి.

లవు దేశభక్తి ఎంతగా అడ్డువచ్చినా త్రోసుకొని పోసువున్న ధైర్యసాహసాలు వద్దన్నా పొంగిపొరలిపోయేవి.

అదేరోజే నేడు రిపబ్లిక్ దినంగా పరిగణింపబడుతున్నది.

ఈనాడు ఆ రోజుకు పూర్వం స్వాతంత్ర్య దినంకంటె వేయిమడుగు లెక్కువ విశిష్టత ఉన్నది.

సర్వతంత్ర స్వతంత్ర ప్రజాసత్తాక ప్రభుత్వం ఏర్పరుచుకున్నా మన్న జ్ఞాపకార్థమేకాదు, ఆ దొరతనాన్ని నిలుపుకొనుటకై పూర్వంకన్నా త్యాగాలు చేయవలసినఅవసరమున్నదన్న విషయం జ్ఞాపకంచేసుకొనడంకోసం నేడీ దినాన్ని వినియోగించుకోవాలి.

అలా అయినప్పుడే ఈ రోజుకు సార్థక్యం.

• • •

ఎన్ని ఏ రకమైన ప్రతిపాదనలున్నా అపాధారణ పరిస్థితి అలాగే ఉన్నది.

ఏకో మూలాంరక్తం పారుతున్నా పారకపోయినా ఏ నిమిషమైనా ఆ పని జరుగగల ప్రమాదం అలాగే నిలిచి ఉన్నది.

ఎవ రెంత వద్దనుకున్నా మన దేశ సేవారేఖను కాపాడుకొనవలసిన భారం ఇనుమడిస్తున్నదని అంగీకరించక తప్పనూ తప్పదు.

ఈనాడు తగ్గినా మరోనాడెనాడో అమిత్రత బగ్గున పరిహద్దున మండుకొన దన్న భరవసా ఎవరి మనసునా తొంగిచూడటం లేదు.

దేశాన్ని సర్వసన్నద్ధంగా చేయడమేకాక, రక్షణ విషయంతో సర్వసన్నద్ధంగా ఉంచడం కూడా మన నిత్యకృత్యాలలో ఒకటిగా ఇక సర్వదా భావించవలసిందేనని కూడా అందరూ అంగీకరించవలసిందే.

మరి ఇలాంటి సమయంలో వచ్చిన ఈరోజుకు ఏకాగ్రతా, విజ్ఞతతా ఎంతైనా ఉన్నది.

అందువల్లనే, అలనాటి అపూర్వోత్సాహమే నేడూ పొడసూపాలి. అలనాటి హృదయస్పందనమే ఈనాడూ కలగాలి.

ఆనాటి క్రియాపరతా, ఆంటోజుల త్యాగ నిరతీ, అప్పటి గుండెబలం నేడు సంపాదించుకోవాలి.

• • •

ఒక్కమారు గతస్మృతులు మన మనసులలో మెదలాలి.

ఎంద రెందరు మహావీరు లీ భారతభూమి స్వతంత్రం కావలెనని అసువు లర్పించిరో ఒకసారి మనసునకు తెచ్చుకోవాలి.

ఎంద రెందరు తమ సర్వస్వాన్నీ తృణప్రాయంగా దేశ మాతృ పాదపద్మాలముందుంచి, అలవోకగా ఆవలి కరిగిరో జ్ఞాపకంచేసుకోవాలి.

ఎన్నెన్ని కుటుంబాలు ఆ రోజులలో చితికిపోయినవో, ఎంద రెందరి భవిష్యత్తు అనాడు అంధకారబంధురమై పోయెనో, ఎందరెందరి బ్రతుకులలో చిచ్చు రాజుకొనెనో అవన్నీ ఒక మారు మననం చేసుకోవాలి.

ఆ అగ్ని పరీక్షలో నెగ్గి ఎందరు మహాతేజస్వులై దేశీయులందరకు పూజనీయులైరో, ఎందరు అమరులైరో, ఎందరు మహాత్ములైరో, ఎందరు చిరంజీవులైరో అవన్నీ మన మొకమారు సింహావలోకనం చేసుకోవాలి.

తిరిగి అలాంటి చరిత్రా, మనుషులూ, వారి సాహసకృత్యాలూ, త్యాగాలూ పునరావృత్తం కావాలి మరి!

• • •

అప్పటిది స్వతంత్రతా సాధనకై చేసిన సంగ్రామమైతే, ఇప్పటిది స్వాతంత్ర్య పరిరక్షణకోసం చేస్తున్న సమరం.

అప్పటిది దాస్యబంధన నిచ్ఛిత్తి కోసమైనదైతే ఇప్పటిది దాస్యబంధనాలను దూరం చేసుకునేందుకై చేస్తున్న పోరాటం.

దానికంటె ఇది గొప్పదో కాదో గాని, దానంతటి గొప్పది ఇదీ.

మన భవితవ్యం మనం నిర్మించుకొనడంలో ఇదొక ప్రధానఘట్టం కావాలి.

అందుకు మనం మన బ్రదుకులను పీడు కట్టాలి.

ఈ తడవ మునుపటివలె అందరూ తమ పనులను వదలి పరువెత్త నక్కరలేదు. ఎవరి పని వారు మరింత శ్రద్ధాసక్తులతో, భయభక్తులతో నెరవేర్చుకొనడమే, దేశానికి మన కృషిని అంకితంచేయడమే చాలు.

మనలను మనం బలపరచుకోవడం ద్వారానే మనం మన శత్రువులను దుర్బలపరుస్తాము. మన బలం, మన సంపద, మన విజ్ఞానం, మన సాహిత్యం మనం అభివృద్ధి చేసుకొనడం ద్వారా మనం పరులపై విజయం సాధిస్తాము.

• • •

మనకు పట్టిన చీడపురుగు మరీ ప్రమాదకరమైనది నిర్వ్యాపారత. దాని నెంతగా వదలించుకో గలిగితే అంత త్వరగా మనం నిలబడగలుగుతాము.

మన లక్ష్యంపై ఎంతగా మనం అభినివేశం కల్పించుకుంటే, అంతగా మనం అసూయా కాలహరణాలకు దూరం కాగలుగుతాము.

మనం చిత్తశుద్ధితో ఎంతవరకు పని చేయగలుగుతామో అంతమేరకు మనలను మనం ఉన్నతులను చేసుకోగలుగుతాము.

ఇవన్నీ ఈనాడు మన ఎదలో మెదలవలసిన తుదిలేని భావాలు.

అవన్నీ అలనాటివలెనే నేడూ మహా ప్రవాహంగా మనలను ఉవ్వెత్తున ఎత్తుకొనిపోయి మరొక సంగతిని ఊహించి కలలు గనే పురసత్తు లేకుండా, ఊపిరిసలుపనిరీతిగా ఒకే ధ్యేయంపై మన ధ్యాసను అటకాయించాలి మరి!

—విశ్వం

రాష్ట్రంలో 2½ లక్షల టన్నుల బియ్యం సేకరణకు ఏర్పాట్లు

: x :

మిగులు జిల్లాలలో సిబ్బంది నియామకం

(ఆంధ్రప్రభ సర్వీసు) విజయవాడ, ఫిబ్రవరి 2 —

రాష్ట్రంలో రెండున్నర లక్షలటన్నుల బియ్యాన్ని సేకరించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒక పథకాన్ని రూపొందించింది. ఈ పథకాన్ని అనుసరించి ఏడు మిగులు జిల్లాలలో బియ్యం సేకరణకు అధికారులను ప్రభుత్వం నియమించింది.

జిల్లాలవారీగా బియ్యం సేకరణకు నిర్ణయించిన కోటాలు యివి: తూర్పు గోదావరి 40 వేల టన్నులు, పశ్చిమగోదావరి జిల్లా 70 వేలటన్నులు, గుంటూరు 35 వేల టన్నులు, కృష్ణా 60 వేల టన్నులు, నెల్లూరు 20 వేల టన్నులు, నిజామాబాదుజిల్లా 15 వేల టన్నులు, వరంగల్ 10 వేల టన్నులు.

బియ్యం సేకరణలో కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వం ఏజెంటుగా వ్యవహరిస్తూ వుంది.

1959 నాటి నిర్ణీతధరలను ఆధారంగా చేసుకొని కేంద్ర ప్రభుత్వం వివిధ రకాల బియ్యానికి మణుగుకు 16—50 రూపాయల నుండి 20 రూపాయలవరకు కేంద్ర ప్రభుత్వం ధరను నిర్ణయించింది. గోనెసంచికాక ఈ ధర నిర్ణయించబడింది.

మిల్లర్లు లెవీకోటాను పూర్తి చేసేటప్పుడు ప్రతి మణుగు బియ్యానికి 75 నయాపైసల బోనస్ లభిస్తుంది. కోటాను పూర్తిచేయలేని పక్షంలో, బోనస్ను పోగొట్టుకోవడమేకాక, మహారాష్ట్ర, గుజరాత్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలకు బంగారుతీగెల బియ్యాన్ని ఎగుమతి చేయడానికిచ్చిన పర్మిట్లను కోల్పోతారు.

ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన ధరలకంటె మార్కెట్లో బియ్యంధర ఎక్కువగా వుంది. కొందరు ధనిక భూస్వాములు బియ్యం నిల్వలు దాచిన ఫలితంగా ధర పెరిగినట్లు భావిస్తున్నారు.

రాష్ట్ర ప్రభుత్వం సాగించే బియ్యం సేకరణ కార్యక్రమంపై పర్యవేక్షణ జరపడానికి డిప్యూటీ డైరెక్టర్ ఆఫీసు విజయవాడలో నెలకొల్పారు. సివిల్ సప్లయిశాఖ డిప్యూటీ డైరెక్టర్ శ్రీ కె. సత్యనారాయణ ఈ ఆఫీసును నిర్వహిస్తారు. తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలు, కృష్ణా గుంటూరు జిల్లాలలో డిప్యూటీ కలెక్టర్లహోదాగల ఆఫీసర్లను బియ్యం సేకరణ నిర్వహించడానికి నియమిస్తారు. నాణ్యమైన బియ్యం సేకరణ జరుగునట్లు చూడడానికి అధికారులవద్ద అవసరమైన పరికరాలు కూడా వున్నాయి.

హైదరాబాదులో ప్రధాన కార్యాలయంగల కేంద్ర ఆహారశాఖ స్పెషల్ డిప్యూటీ డైరెక్టర్ శ్రీ ఇ. యమ్. ఇంగ్లిస్ నేడు యిక్కడకు వచ్చి బియ్యం సేకరణ ఏర్పాట్లను చూశారు.

బియ్యం సేకరణ ఏర్పాట్లు, రైల్వేల మధ్య వ్యవహరించడానికి ఒక అసిస్టెంటు డైరెక్టర్ను నియమిస్తారు. దక్షిణమండలంలోని కేంద్ర ప్రభుత్వ గిడ్డంగికి బియ్యాన్ని వ్యాగన్లలో పంపుతారు. ఈ నిల్వలనుండే కేరళకు అవసరమైన బియ్యం సరఫరా అవుతుంది.

మిల్లర్ల ప్రతినిధి ఒకరు మాట్లాడుతూ ఈ బియ్యం సేకరణ తమకు లాభదాయకం కానప్పటికీ, తామా ఒత్తిడినుండి బయటపడే మార్గం లేనందున బియ్యం సేకరణకు అంగీకరిస్తున్నామని తెలియజేశారు. బియ్యం సేకరణకు 1.35 కోట్ల రూపాయలు ఖర్చు అవుతుంది. ఈ మొత్తాన్ని కేంద్ర ప్రభుత్వం చెల్లిస్తుంది.

'ఢిల్లీలో నా చర్చలు ఫలప్రదమయినవి'

బాంకాక్లో సుబాండ్రియో ప్రకటన

బాంగ్కాక్, ఫిబ్రవరి 2:— బ్రూనీలో ప్రవేశించడానికి వీలుగా ఇండోనేసియన్ వలంటీర్ దళాలు బ్రూనీ సరిహద్దువద్ద కేంద్రీకరించబడినట్లు వెలువడిన వార్తలు నిజం కాదని ఇండోనేసియా విదేశాంగమంత్రి డాక్టర్ సుబాండ్రియో నేడు యిక్కడ స్పష్టం చేశారు.

ఇండియా—చైనా సరిహద్దు వివాదంపై ఢిల్లీలో భారత నాయకులతో డాక్టర్ సుబాండ్రియో చర్చలు ముగించుకొని జకార్తాకు బయలుదేరి వెడుతూ నేడిక్కడ ఆగారు. ఢిల్లీలో తన సంప్రతింపులు ఫలప్రదమయినవని, కొద్ది రోజులలోనే కొలంబో ప్రతిపాదనలను ఆమోదించే అవకాశం కలదని ఆశిస్తున్నానని డాక్టర్ సుబాండ్రియో అన్నారు.

రక్షణ నిధికి రు. 37 కోట్ల వసూలు

ఢిల్లీ, ఫిబ్రవరి 2— జాతీయ రక్షణనిధికి ఇంతవరకు 37.72 కోట్ల రూపాయలు వసూలయింది. ఇందులో ఇంగ్లండునుండి 25లక్షలు, ఇతర దేశాలనుండి వసూలయిన 38 లక్షల రూపాయలు చేరివుంది.

ఇదే సమయంలో రక్షణనిధికి 118799 తులాల బంగారం కూడా లభించింది.

విజయవాడలో అగ్నిప్రమాదం

విజయవాడ, ఫిబ్రవరి 2:— విజయవాడలోని లబ్బీపేటలో నేటి మధ్యాహ్నం సంభవించిన అగ్నిప్రమాదంలో మూడు పెంకుటిండ్లు, మూడు డాబా యిండ్లతోసహా మొత్తం 26 ఇండ్లు కాలిపోయినవి. దాదాపు రు. 30 వేలు ఆస్తినష్టం కలిగినట్లు అంచనా వేయబడింది.

అగ్నిప్రమాదవార్త అందగానే అగ్నిమాపక దళంవారు వచ్చి మంటలు ఆర్పివేశారు.

సనత్ నగర్లో ప్రభుత్వోద్యోగుల సహకారసంఘం

మంత్రి శ్రీ అప్పారావుచే ప్రారంభం

హైదరాబాద్ ఫిబ్రవరి 3:— రాష్ట్ర అబ్కారిశాఖమంత్రి శ్రీ ఎం. ఆర్. అప్పారావు సనత్నగర్వద్ద ప్రభుత్వ ఉద్యోగుల (వినిమయ) సహకార సంఘాన్ని ప్రారంభించారు.

ఎన్. జి. ఓ. ల రాష్ట్రసంఘం అధ్యక్షుడు శ్రీ వి. శ్రీరాములు అధ్యక్షత వహించారు

విమలానంద భారతిస్వామి వర్ధంత్యుత్సవం

విజయవాడ, ఫిబ్రవరి 2:— కుర్తాళంలోని సిద్ధేశ్వరీపీఠం మొదటి అధిపతి విమలానంద భారతిస్వామి ప్రథమ వర్ధంతి యిక్కడ నిన్న ఆయన సమాధి దగ్గర జరుపబడింది.

ఉత్సవసభలో స్వామీజీ శిష్యులు వందమంది పాల్గొన్నారు. నిత్యానందస్వామి స్మృతికి సభలో సంతాప తీర్మానం చేశారు.

పీఠాధిపతి త్రివిక్రమ రామానందభారతీ స్వామి కూడా సభకు వచ్చారు.

కృష్ణలంకలోని విమలేశ్వర స్వామి ఆలయ నిర్వాహణసమితి డైరెక్టర్లలో నొకరైన జనవరి 25 వ తేదీన అకస్మాత్తుగా సిద్ధిపొందిన శ్రీ నిత్యానంద సరస్వతి స్వామివారి మరణంపట్ల సంతాపం ప్రకటింపబడింది. వీరు శ్రీ విమలానందభారతీస్వాములవారి శిష్యులు. పూర్వాశ్రమంలో వీరి నామధేయం బసవరాజు రామచంద్రరావు.

శ్రీ కొల్లి సీతారామయ్య నిరాహారదీక్ష

హైదరాబాద్, ఫిబ్రవరి 3:—తనకురాజకీయ బాధితుడుగా ఇచ్చిన ఐదు ఎకరాలభూమిని ఇటీవల రద్దుచేస్తూ జారీ అయిన ఉత్తర్వులను ఉపసంహరించుకోవలసినదిగా కోరుతూ నరసంపేట వాస్తవ్యుడు శ్రీ కొల్లి సీతారామయ్య అనే వ్యక్తి గత శుక్రవారంనుంచీ కృష్ణా జిల్లా కలెక్టరు కార్యాలయంవద్ద నిరాహారదీక్ష కొనసాగిస్తున్నాడని ఇక్కడకు వార్త అందింది.

ఆర్. కె. నెహ్రూతో బ్రిటిష్ రాయబారి చర్చ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2:— బ్రిటిష్ హైకమిషనర్ శ్రీ పాల్ గోర్ బూత్, [illegible] రాయబారి శ్రీ అహమద్ హుస్సేన్ ఎల్ షేకీ నేడు విదేశాంగశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్. కె. నెహ్రూను విడివిడిగా కలుసుకున్నారు.

రక్షణ నిధికి తంతి-తపాలాశాఖ విరాళం

పోస్టుమాస్టర్ జనరల్ చే రు 4,275 లు శ్రీ జగ్జీవన్రామ్కు సమర్పణ

హైదరాబాద్, ఫిబ్రవరి 3 — ఆంధ్రప్రదేశ్ పోస్టుమాస్టర్ జనరల్ శ్రీ ఎం. బి. సారంగపాణి, కేంద్ర కమ్యూనికేషన్ల [illegible] శ్రీ జగ్జీవన్ రామ్ను రాజభవన్లో కలుసుకొని [illegible] 4,275 లు రక్షణ[illegible]కి సమర్పించారు. ఈ సొమ్మును పోస్టు, [illegible] సిబ్బందివారు ఇటీవల రవీంద్రభారతి[illegible]ంచిన సాంస్కృతిక ప్రదర్శనద్వారా [illegible]రు.

అత్యవసర పరిస్థితిలో పనిచేయడానికి 'వైద్యుల' దళాలు

డాక్టర్ సుశీలానయ్యర్ సూచన

హైదరాబాద్, ఫిబ్రవరి 3:— అత్యవసర పరిస్థితిలో అవసరమైతే పని చేసేందుకు డాక్టర్లు తమకు తాముగా స్వచ్ఛంద దళాలుగా ఏర్పడాలని కేంద్ర ఆరోగ్యశాఖామంత్రిణి డాక్టర్ సుశీలా నయ్యార్ మొన్న సాయంత్రం ఇక్కడ విజ్ఞప్తి చేశారు.

రాజభవన్లో జరిగిన రాష్ట్ర వైద్య సౌకర్యాల అత్యవసర సంఘ సమావేశంలో మాట్లాడుతూ అత్యవసర పరిస్థితిలో ఉపయోగించే ఔషధాలపై ఒక గోష్ఠిని కూడా నిర్వహించాలని కోరారు.

రాష్ట్ర ఆరోగ్యశాఖమంత్రి శ్రీ వై. శివరామప్రసాద్ అధ్యక్షత వహించారు.

కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రికి రాష్ట్ర ఉద్యోగుల విజ్ఞప్తి

హైదరాబాద్, ఫిబ్రవరి 3:— కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య శాఖామంత్రిణి డాక్టర్ సుశీలా నయ్యర్ను ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య, వైద్యశాఖోద్యోగుల సంఘం (ఐ.ఎన్. టి. యు.సి) ప్రతినిధులు కలుసుకుని తమశాఖ ఉద్యోగుల జీతాలను ఆరోగ్యశాఖ మంత్రుల సమావేశం ఆమోదించిన రీతిగా అమలు జరుపవలసినదిగా కోరారు.

'చైనాతో సంధి కుదిరినా రక్షణకృషి మానరాదు'

ఇక ఏకంగ్ను విశ్వసించడం కలలో మాట అని శ్రీ జగ్జీవన్ రామ్ ఉద్ఘాటన

హైదరాబాద్, ఫిబ్రవరి 3:—

'అత్యవసర పరిస్థితి కొనసాగించడం అత్యవసరం. ప్రధాని నెహ్రూ, చౌ ఎన్-లై కలసి శాంతి సంభాషణలు జరిపినా, ఆ చర్చలు విఫలమైనా కూడా దేశంలో అత్యవసర పరిస్థితి అవసరమే. ఒకవేళ చైనాతో సంధి కుదిరినాకూడా మరుక్షణం తిరిగి చైనా ఏమిచేయగలదో తెలియదు కనుక అత్యవసర పరిస్థితి కొనసాగించక తప్పదు' అని కేంద్రమంత్రి శ్రీ జగ్జీవన్రామ్ నేడు ఉద్ఘాటించారు.

ఆంధ్రప్రదేశ్ యువజన సంక్షేమ సంఘం సమావేశంలో ప్రసంగిస్తూ పై కారణాలవల్లనే రక్షణ కృషి మనం సడలించరాదని, ఏది ఏమయినా అత్యవసర పరిస్థితి కొనసాగించి ప్రతి ఒక రూ దేశంకోసం తీవ్రకృషి జరపాలని శ్రీ జగ్జీవన్రామ్ ప్రకటించారు.

'నేడు భారత ప్రజా జీవన రంగా లన్నిటిలోను ఈ అత్యయిక పరిస్థితి పూర్తిగా ఏర్పడింది. ప్రతి ఇల్లు, పొలము, కర్మాగారము కదనరంగమే. ప్రతి వ్యక్తి దేశ స్వాతంత్ర్య గౌరవ పరిరక్షణకు కృషిచేసే సైనికుడే. ఎంటలో చటాకు పిండి తగ్గించి పొదుపుచేసిన వంటవాడు సైతం యుద్ధ కృషికి దోహదం చేసినవాడే. వ్యయం మితిమించినవాడు జాతికి ప్రమాదకారి కాగలడు' అని శ్రీ జగ్జీవన్రామ్ విశదీకరించారు.

కొలంబో సూచనలు శాంతిసంధి ప్రతిపాదన అనే దురభిప్రాయం ప్రజలలో ఉందని, పరస్పరం చర్చలకు భారత — చైనాలను రప్పించడానికే ఈ సూచనలు ఉపకరిస్తాయని ఆయన అన్నారు. కాగా అసలు వివాదంపై కొలంబో సూచనలు తీర్పును కూడా యివ్వలేదని ఆయన వెల్లడించారు.

కమ్యూనిస్టు చైనా ఈ సూచనల కంగీకరించనట్లు కన్పిస్తున్నందున యుద్ధ సన్నాహాలు అప్రమత్తులై భారత ప్రజలు జరుపవలసి ఉన్నదని శ్రీ జగ్జీవన్రామ్ సూచించారు.

'కమ్యూనిస్టు సిద్ధాంతం ద్వారా సర్వమానవ సమానతతో తుంతూగే భూతల స్వర్గం నిర్మిస్తామని చైనీస్ ప్రభుత్వం ప్రగల్భాలు పలికి విఫలమైంది. కమ్యూనిజంద్వారా కాక సమత, ప్రాభవం ప్రజాస్వామ్యం ద్వారా సాధించవచ్చునని ఇండియా బుజువుచేసింది. సాంఘిక సమానత, ఆభ్యుదయం సాధించి ఇండియా ప్రపంచదేశాల మన్ననలందుకొన్నది. ప్రపంచ గౌరవంగల ఇండియాను ఇతర ఆసియాదేశాలు ఆదర్శంగా తీసుకున్నాయి. ఆసియా దేశాలలో నాయకమణిగా ఇండియా వెగడుతున్నది. ఇది తన ఆధిక్యతకు అడ్డురాగా చైనా కన్ను కుట్టి ఈ దురాక్రమణకు ఒడిగట్టింది. ఈ నిజానిజాలు కార్మికులు క్షుణ్ణంగా ఎరిగి ప్రజలకు తెలియజేయాలి' అని శ్రీ జగ్జీవన్రావ్ ఉద్ఘాటించారు.

శ్రీ సంజీవయ్య ఉద్బోధ

(1 వ పేజీ తరువాయి)

ఫలితంగా ఇండియా పతనం కావడం జరిగితే ప్రపంచంలో ఎక్కడా ప్రజాస్వామ్యం మనజాలదని స్పష్టం చేశారు.

భారతదేశంవంటి మహత్తరదేశం ఆయుధాల కొరకు అమెరికా, తదితర దేశాలను ఆశ్రయించడం అవమానకరమని కొన్ని అముఖ్యమైన ప్రాజెక్టులను వదలుకొని అయినా రక్షణావసరాల దృష్ట్యా దేశాన్ని స్వయం సమృద్ధంచేసుకొనడం అవసరమని శ్రీ రఘురామయ్య ఉద్ఘాటించారు.

స్వాతంత్ర్య సంపాదనకంటె పరిరక్షణ కష్టతరమన్న సత్యాన్ని చైనీస్ దురాక్రమణ నిరూపించినదని, దేశ స్వాతంత్ర్య పరిరక్షణకు ప్రజలందరూ అప్రమత్తులై మెలగాలని ఆయన ఉద్బోధించారు. తమబలప్రభావాలను గురించి చైనా పలికే ప్రగల్భాలను బట్టబయలుచేసి గుట్టు వెల్లడించి, ఇండియా గట్టిసమాధానం చెప్పగలిగిందని శ్రీ రఘురామయ్య హర్షం ప్రకటించారు.

కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సంజీవయ్యను, శ్రీ రఘురామయ్యనుసెమలివాహనంపై ఆసీనులను చేసి నగరంలోని ముఖ్యవీధులలో పూరేగించారు. దారిపొడవునా స్వాగత తోరణాలు కట్టారు. పలు చోట్ల ఉభయనాయకులకు ప్రజలు పూలమాలలు వేశారు.

శ్రీ బాచిన సుబ్బారావు నాయకులకు స్వాగతం చెప్పారు. అహ్వానసంఘాధ్యక్షుడు శ్రీ శనక్కాయల అంకమ్మ సన్మానపత్రం సమర్పించగా, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ వెనిగళ్ల సత్యనారాయణ వందన సమర్పణ చేశారు.

కేంద్రబృందం దర్యాప్తు

(1 వ పేజీ తరువాయి)

ప్రాజెక్టును ప్రారంభించకుండా నాగార్జునసాగర్నుంచి నీరు విడుదల చేసినట్లయితే దాని నిర్మాణం కష్టసాధ్యమవుతుందని, మైసూరు అవసరాలను తీర్చడానికి అనుగుణ్యంగా స్వల్ప వ్యయంతో కృష్ణానది ఎగువ ప్రాంతాలకుకూడా కాల్వలను పొడిగించవచ్చునని, కాబట్టి నాగార్జునసాగర్ రెండవదశ నిర్మాణానికి అభ్యంతరం ప్రకటించవలసిన అవసరం ఏంతమాత్రం లేదని వాదిస్తున్నది.

అంతేగాక ప్రస్తుత అత్యయిక పరిస్థితి దృష్ట్యా అధికాహారోత్పత్తి సాధించడానికి ఈ ప్రాజెక్టులను ఎట్టి ఆటంకం లేకుండా వెంటనే కొనసాగించడం అత్యవసరమని నాగార్జున సాగర్, శ్రీశైలం ప్రాజెక్టులు తృతీయ ప్రణాళికలో ఇంతకుముందే జేర్చబడి ఉన్నవి కనుక, ఇంకా నమూనా దశలలో ఉన్న మైసూరు ప్రాజెక్టులకంటె వీటికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలని కూడా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వాదిస్తున్నది.

అయితే మైసూరు మంత్రి శ్రీ వీరేంద్ర పటేల్ ఈ వాదనతో ఏకీభవించలేదు. ఎగువ కృష్ణా, మాలప్రభ ప్రాజెక్టులు తృతీయ ప్రణాళికలో జేర్చబడే ఉన్నవని మైసూరులోని క్షామపీడిత ప్రాంతాలలోని ప్రజల అభివృద్ధికి వెంటనే వీటినినిర్మించడంఅత్యవసరమనిఅన్నారు.

ఈ ప్రాజెక్టులకు సంబంధించిన ప్రాథమిక కార్యక్రమాలు, ప్రాజెక్టు స్థలాలకు రోడ్ల నిర్మాణం మొదలైన వాటిని కొనసాగించడానికి అనుమతి కూడా లభించిందని, ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులను పూర్తిచేయడానికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలనే ఆంధ్రప్రదేశ్ వాదనను అంగీకరించినట్లయితే, మైసూరు ప్రభుత్వం తన ప్రజలకు తానే తీరని నష్టం కలగజేసిన దవుతుందని శ్రీ వీరేంద్ర పటేల్ అన్నారు. "తీరాంధ్రప్రదేశ్ తన ప్రాజెక్టు నిర్మాణం ప్రారంభించిన తర్వాత మాకు నీరు లభించడం దుస్తరమే అవుతుంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అప్పుడు మరొక విధంగా వాదించవచ్చు. డాము నిర్మించాము. బోలెడంత ధనాన్ని వెచ్చించి కాలువలను త్రవ్వాము. వాటిని పొడిగించాము కూడా. కాబట్టి మీకు నీరు అందజేయడానికి ఇక ఏంతమాత్రం అవకాశం ఉండదని వాదించవచ్చు. అప్పుడు మా పరిస్థితి ఏమవుతుంది?" అని ప్రశ్నించారు ఆయన.

కృష్ణాజలాలను కృష్ణానది పరీవాహక ప్రాంతానికి వెలుపల ఉపయోగించడానికి మైసూరు అంగీకరించదు. కాలువలను పొడిగించినట్లయితే, కృష్ణాజలాలను వాటిని ఉపయోగించవలసిన స్థలాలనుంచి అన్యప్రాంతాలకు నిపోయినట్లు అవుతుందని శ్రీ వీరేంద్ర పటేల్ అన్నారు.

గుల్బాతీ కమిషన్ అనేక ప్రత్యామ్నాయ మార్గాలను సూచించింది. గోదావరిలోని అదనపు జలాలను నీటి సాగుకోసం వినియోగించుకొవడం, దానికిగాను గోదావరి జలాలను కృష్ణలోకి మళ్లించడం వీటిలో ఒకటి. గోదావరిలో అదనంగా లభ్యంకాగల 1000 టి. ఎమ్. సి. నీరు కృష్ణా పరివాహక ప్రాంతం మాత్రమేగాక, దానికి అవల ఉన్న ప్రాంతాల అవసరాలకూడా తీర్చగలదని గుల్బాతీ కమిషన్ సూచించింది.

శ్రీ వీరేంద్ర పటేల్ నేడే తిరిగి బెంగుళూరు వెళ్లిపోయారు. గుల్బర్గా ప్రాంతీయ కమిషనర్, తదితర అధికారులు ఆయనకు వీడ్కోలు ఇచ్చారు.

అధికోత్పత్తిసాధనకు కృషిచేస్తున్న సంస్థలు

: x :

అత్యవసర ఉత్పత్తుల సాధక సంఘం వారిచే జాబితా తయారు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3:—

భారత ప్రభుత్వం ఏర్పాటుచేసిన అత్యవసర ఉత్పత్తుల సాధక సంఘంవారు, సాంకేతిక నిపుణుల సహాయంతో ఉత్పత్తులను పెంచడానికి కృషి సలుపుతున్న సంస్థల బృహత్ జాబితాను ఒకదానిని తయారు చేస్తున్నారు.

రాష్ట్ర ప్రభుత్వాలలో చాలవరకున్ను, అనేక పారిశ్రామిక విభాగాలున్ను, అత్యవసర ఉత్పత్తుల సాధక సంఘాలను నెలకొల్పాయి.

కార్మికులు — యజమానుల సహకారంతో అధికోత్పత్తులను సాధించాలని అత్యవసర ఉత్పత్తుల సాధక సంఘం చేసిన సూచనలపట్ల ప్రభుత్వ, ప్రయివేటు రంగాలలోగల పరిశ్రమలు ఎంతో ఉత్సుకతను చూపి ఆ ప్రకారం కృషి చేస్తున్నవని అధికారవర్గాలవారు తెలియజేశారు. ఉత్పత్తి సాధనలో మునుపెన్నడూ లేనంత సత్ఫలితాలను సాధించాలనే ఉత్సుకతను నేటి అత్యవసర పరిస్థితి, నానాటికీ పెంపొందింపజేస్తున్నదని కూడా అధికార వర్గాలవారు అన్నారు.

అధికోత్పత్తి సాధనకు కృషిచేస్తున్న సంస్థల సమస్యలను పరిశీలించి, వారికి తగు సలహాలు ఇవ్వడంలో నిపుణులు ఎంతో తోడ్పడుతున్నారు.

ఇలా సాంకేతిక నిపుణుల సహకారంతో అధికోత్పత్తికి ప్రయత్నిస్తున్న సంస్థల జాబితాను, కేంద్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన అత్యవసర ఉత్పత్తుల సాధక సంఘం తయారుచేస్తున్నది.

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీసంజీవయ్యకు విజయవాడలో ఘనస్వాగతం

విజయవాడ, ఫిబ్రవరి 3 :—

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ దామోదరం సంజీవయ్య నేటి ఉదయం హైదరాబాద్ నుంచి ఇక్కడకు వచ్చారు రైల్వేస్టేషన్ వద్ద ఆయనకు ఘనమైన స్వాగతం ఇవ్వబడింది.

కాంగ్రెసు అధ్యక్ష పదవిని స్వీకరించిన తరువాత ఆయన ఇక్కడకు రావడం ఇదే మొదటిసారి.

పట్టణ కాంగ్రెసు సంఘం, హరిజన్ సేవకసంఘం, నాల్గవ మండల యువజన కాంగ్రెసు కమిటీ, మండల కాంగ్రెసు సంఘాలు, సేవాదళాలు ఈ స్వాగతోత్సవంలో పాల్గొన్నాయి. ఆయనకు అనేకమంది పూలమాలలు వేశారు.

ప్రజలు "సంజీవయ్య జిందాబాద్" అనే నినాదాలు చేశారు.

రైల్వేస్టేషన్వద్ద స్వాగతం చెప్పినవారిలో పట్టణకాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ మర్కాపు చిట్టి, కార్యదర్శి శ్రీ ముమ్మనేని వెంకటరామయ్య, కృష్ణాజిల్లా కాంగ్రెసుకమిటీ కార్యదర్శి శ్రీ చెన్నుపాటి రామకోటయ్య, శాసన సభ్యులు శ్రీ కాకాని వెంకటరత్నం, పేట బాపయ్య, డాక్టర్ టి. వి. యస్. చలపతిరావువిజయవాడపురపాలకసంఘం ఉపాధ్యక్షుడు శ్రీ దళవాయి సుబ్బరామయ్య, విజయవాడ కో—ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు అధ్యక్షుడు శ్రీ ఇ. బాలవీరరాఘవయ్య, పార్లమెంటు మాజీ సభ్యుడు శ్రీ అప్పికట్ల జోసెఫ్, శ్రీ రాపర్తి జగన్నాధరావు ప్రభృతులు వున్నారు.

గుంటూరుజిల్లానుంచి వచ్చినవారిలో కేంద్ర ప్రభుత్వ రక్షణ ఉత్పత్తిశాఖ మంత్రి శ్రీ కొత్త రఘురామయ్య, గుంటూరు జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ వెనిగళ్ల సత్యనారాయణ ప్రముఖ కాంగ్రెసు నాయకుడు శ్రీ ఎన్. వి. ఎల్. నరసింహారావ్, శాసనమండలి సభ్యుడు శ్రీ దామెర్ల రమాకాంతరావు ప్రభృతులు వున్నారు.

కాంగ్రెసు అధ్యక్షుడు రైలుస్టేషన్నుంచి సరాసరి వూరేగింపుగా ప్రభుత్వ అతిథిగృహానికి వెళ్ళారు. శాసనమండలి ఉపాధ్యక్షుడు శ్రీ జి. ఎస్. రాజు శ్రీ సంజీవయ్యను ప్రభుత్వ అతిథిగృహంలో కలుసుకున్నారు.

అక్కడ కొంచెంసేపు గడపిన తరువాత కేంద్ర రక్షణ ఉత్పత్తిశాఖమంత్రి శ్రీ రఘురామయ్యతో కలసి గుంటూరుకు బయలుదేరి వెళ్ళారు. ఆయన గుంటూరు, కృష్ణాజిల్లాలలో నేటినుంచి మూడురోజులపాటు పర్యటిస్తారు.

చిలీలో భూకంపం

మూడు రాష్ట్రా[illegible] ప్రాంతాలకు ఎక్కు[illegible] నష్టం

శాంటియాగ్, చిలీ, ఫిబ్రవరి 3:— [illegible] నిన్న వేర్వేరు ప్రాంతాలలో పెక్కు [illegible] పాటు సంభవించిన భూకంపం ఫలితంగా భవనాలు దెబ్బతిన్నాయి. చిలీలో వారంరోజులుగా భూకంపం తాకిడులు సంభవిస్తున్నాయి. శాంటియాగ్, వాల్పారసో, అకొంకాగువా రాష్ట్రాలలో ఈ తాకిడులు తీవ్రంగా వున్నాయి. అయితే యింతవరకు జననష్టం సంభవించినట్లు సూచించే వార్తలు ఏవీ రాలేదు.

కరీంగంజ్లో 144 వ సెక్షన్

కరీంగంజ్, ఫిబ్రవరి 3:—కరీంగంజ్ సబ్ డివిజనల్ ఆఫీసరు, గత గురువారంనాడు సిల్చార్లో జరిగిన సంఘటన కారణంగా శాంతిభద్రతలు కాపాడడానికి కరీంగంజ్లో 15 రోజుల వరకూ 144 వ సెక్షన్ అమలు జరిపారు.

విద్యార్థులు నిస్వార్థంతో ప్రజాసేవచేయాలి

శ్రీ మురార్జీ ఉద్బోధ

ఉదయపూర్, ఫిబ్రవరి 3:— స్వార్థరహితమైన ప్రజాసేవ చేయడానికి, తమ జ్ఞానాన్ని వెనుకబడిన ప్రజల సముద్ధరణకై వినియోగించడానికి విద్యార్థులు తమ జీవితాలను అంకితం చేయాలని నిన్న ఇక్కడ విద్యాభవన్, గ్రామీణ కేంద్రం 2 వ స్నాతకోత్సవ సభలో ప్రసంగిస్తూ, కేంద్ర ఆర్థికమంత్రి శ్రీమురార్జీదేశాయ్ ఉద్బోధించారు.

స్వార్థరహితమైన సేవను గురించి ప్రస్తావిస్తూ శ్రీ మురార్జీ, ఎవరైనాసరే తాము చేసే పనికి పొందుతున్న జీతాన్నిబట్టికాక, తన శక్తిసామర్థ్యాలనుబట్టి, దేశ అవసరాలను బట్టి సేవ చేయడమే నిస్వార్థమైన సేవఅని వివరించారు.

దేశ స్వాతంత్ర్యాన్ని కాపాడడానికి, సైనిక బలాన్ని, ఆర్థిక సంపదను పెంపొందించడానికి విద్యార్థులు కృషిచేయాలని ఆయన ఉద్బోధించారు.

కేంద్ర విద్యామంత్రి డాక్టర్ శ్రీమాలి ప్రసంగిస్తూ, బేసిక్ విద్యా విధానాలపై పనిచేస్తున్న విద్యాభవన్, గ్రామీణ కేంద్రం కృషిని ప్రశంసించారు.

సివిల్, రూరల్ ఇంజనీరింగ్లలోను, శానిటరీ ఇన్స్పెక్టర్ల కోర్సులోను ఉత్తీర్ణులైన 136 మంది విద్యార్థులకు శ్రీ దేశాయ్, సర్టిఫికెట్లు డిప్లమాలు పంచిపెట్టారు.

యూరోపియన్ దేశాల ఐక్యతకు తీవ్రకృషి

బ్రిటిష్, ఇటాలియన్ ప్రధానుల సంయుక్త ప్రకటన

రోమ్, ఫిబ్రవరి 3:— బ్రిటిష్, ఇటలీ ప్రధానమంత్రులు నేడొక సంయుక్త ప్రకటన చేస్తూ బ్రసెల్స్ చర్చల వైఫల్యాన్ని తీవ్రంగా గర్హించారు. యూరోపియన్ దేశాల ఐక్యతకు శాశ్వతమైన నష్టం ఇందువల్ల వాటిల్లదని వారు ప్రకటనలో వక్కాణించారు.

రెండు రోజులపాటు జరిపిన చర్చల తర్వాత చేసిన ఈ సంయుక్త ప్రకటనలో యూరోపియన్ దేశాల వైజ్ఞానిక, సాంస్కృతిక, ఆర్థిక సంబంధ బాంధవ్యాలు దృఢతరం చేయడానికి ఉభయ ప్రధానమంత్రులు కృషి చేయగలరని వెల్లడి చేశారు.

హైదరాబాద్, ఫిబ్రవరి 3:— [illegible] ఎ.ఎం.ఎల్. కళాశాలకు చెందిన 500 మంది విద్యార్థులు గత శుక్రవారంనుంచి తరగతులకు హాజరు కావడంలేదని ఇక్కడకు [illegible] వారం అందినది.

వ్యవసాయోత్పత్తులను పెంచడానికి రాష్ట్రాలలో ప్రయోగాత్మక పథకాలు

కేంద్రం ఆధ్వర్యాన నెలకొల్పాలని ప్లానింగ్ కమిషన్ నిపుణులసంఘం సూచన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3:—

వ్యవసాయోత్పత్తులను పెంచడానికి ప్రతి రాష్ట్రంలోను కేంద్రం ఆధ్వర్యాన ప్రయోగాత్మక పథకాలను అమలు జరపాలని ప్లానింగ్ కమిషన్కు అనుబంధంగా వున్న వ్యవసాయ సమస్యల నిపుణుల సంఘం సిఫార్సు చేసింది.

రెండురోజులుగా జరుగుతున్న వ్యవసాయ సమస్యల నిపుణుల ఉపసంఘం సమావేశం నేటితో పరిసమాప్తమయింది. ప్లానింగ్ కమిషన్ సభ్యుడు శ్రీ తరలోక్సింగ్ సూచనపై ప్రతి రాష్ట్రంలోను ఇరిగేషన్ ప్రాజెక్టులను పూర్తిగా వినియోగించుకోడానికి ప్రయోగాత్మక పథకాల లక్ష్యం కావాలని నిపుణుల సంఘం అభిప్రాయపడింది. వ్యవసాయ పథకాలలో మానవ శక్తిని ఎక్కువగా వినియోగించుకోవాలన్న సూచనను కూడా ఆమోదించారు. రాష్ట్రాలలో నెలకొల్పే ఈ ప్రయోగాత్మక పథకాలతో ప్లానింగ్ కమిషన్ నిపుణుల సంఘం సభ్యులు సన్నిహిత సంబంధాలు కలిగివుంటారు.

నిన్న జరిగిన సమావేశంలో వ్యవసాయరంగంలో లక్ష్యాలను అందుకోవడంలో విఫలం కావడం జరిగిందని నిపుణుల ఉపసంఘం అభిప్రాయపడింది. కాని అవసరమైన ఎరువులు సమకూర్చితే భారతీయ వ్యవసాయదారులు అనుకొన్న లక్ష్యాలకు వ్యవసాయోత్పత్తులను పెంచగలరని కూడా ఈ సమావేశంలో స్పష్టం చేయడం జరిగింది.

ప్లానింగ్ కమిషన్ నిపుణుల సంఘం చిన్న చిన్న గ్రూపులుగా చీలిపోయి దేశంలోని వివిధ ప్రాంతాలలో స్థానిక రైతులకు వ్యవసాయోత్పత్తులను పెంచడానికి తోడ్పడాలని నిర్ణయించింది. ప్లానింగ్ కమిషన్ నిపుణుల సంఘంతో కొందరు ప్రముఖ రైతులు కూడా సభ్యులుగా వున్నారు.

వ్యవసాయోత్పత్తులకు న్యాయమైన ధరలు

వ్యవసాయోత్పత్తులకు న్యాయమైన ధరలు నిపుణులు జరపాలని, పంటకాలం ముందుగానే మార్కెట్ ధరలను దృష్టిలో పెట్టుకొని, ధరలు నిర్ణయించాలని నిపుణుల సంఘం సూచించింది. వ్యవసాయోత్పత్తులకు న్యాయమైన ధరలు నిర్ణయించాలని ప్లానింగ్ కమిషన్, ప్రభుత్వం ఒక విధానాన్ని నిర్ణయించినప్పటికీ, ఇంతవరకు తగిన చర్యలు తీసికోలేదని నిపుణుల సంఘం పేర్కొన్నది.

తృతీయ ప్రణాళిక మొదటి రెండు సంవత్సరాలలో కలిగిన లోటును మిగిలిన మూడు సంవత్సరాలలో పూర్తి చేయాలని, ఇది జరగనిచో ప్రణాళిక ఇతర రంగాలకు నష్టం కలుగగలదని ప్లానింగ్ మంత్రి శ్రీ జి. యల్. నందా సమావేశంలో సూచించినట్లు తెలుస్తున్నది.

రెండు రోజులపాటు జరిగిన సమావేశంలో రైతులు స్థానికంగా ఎదుర్కొనే చిక్కులుగురించి సభ్యులు వెల్లడి చేశారు. నిపుణుల సంఘానికి అధ్యక్షులైన శ్రీమన్నారాయణ్ ప్రసంగిస్తూ రైతుల ప్రయోజనాల దృష్ట్యా పంట కాలంలోనే వ్యవసాయోత్పత్తులకు ధరలను నిర్ణయించడం తృతీయ ప్రణాళిక విధానమని వివరించారు.

గుజరాత్లో నూనెకొరకు పరిశోధనలు

బరోడా, ఫిబ్రవరి 3:— గుజరాత్లోని కచ్—కథియవార్ ప్రాంతంలో కేంద్ర[illegible], [illegible] కమిషన్ పరిశోధనలు జరిపిస్తున్నది.

అక్కడ పెట్రోలియం వుండవచ్చునని అనుకుంటున్నారు.

కుష్ఠువ్యాధుల డాక్టరుగారి రాక!!!

మా డాక్టరుగారగు వైద్యశ్రీ

గ్రంధే రఘురామ గుప్తగారు

ఈ క్రింద వివరింపబడిన ప్రకారము పర్యటించెదరు

నెల్లూరు, విజయవాడ, రాజమండ్రి, వాల్తేరు, బరంపురం, తుని, వరంగల్, హైదరాబాదు, నిజామాబాదు, అనంతపురం పట్టణములకు రాక !!!



4-2-63 సోమవారము పగలు 1గం. నుండి 5-2-63 మంగళవారము. పగలు 12 గం. వరకు
రూం. నెం. 21, గోకుల బృందావన్ హోటల్, నెల్లూరు

6-2-63 బుధవారము ఉ॥ 8 గం. నుండి సా॥ 5 గం. వరకు
రూం. నెం. 8, మాడరన్ హిందూ హోటల్, పార్క్రోడ్. విజయవాడ-1.

7-2-63 గురువారము ఉ॥ 8 గం. మొదలు సా॥ 5 గం వరకు
హనుమాన్ టాకీస్, రాజమండ్రి

9-2-63 శనివారము ఉ॥ 8 గం. నుండి సా॥ 4 గం. వరకు
రోజా క్వార్టర్సు, అల్లిపురం జంక్షన్, వాల్తేరు ఆర్. ఎస్.

10-2-63 ఆదివారము ఉ॥ 10 గం. నుండి సా॥ 4 గం. వరకు
జి. వి. వి. పెట్టిగారి సత్రం, రైల్వేస్టేషన్ సమీపములో, బరంపురం

11-2-63 సోమవారము పగలు1గం. నుండి సా॥ 4 గం. వరకు
శ్రీ సమయమంతుల సోమరాజుగారి సత్రం, తుని

13-2-63 బుధవారము ఉ॥ 8 గం. నుండి సా॥ 4 గం. వరకు
రూం. నెం. 5, యాత్రిక్ లాడ్జింగ్, బస్స్టాండులో, హనుమకొండ

14-2-63 గురువారము పగలు 2 గం. నుండి 15-2-63 శుక్రవారము పగలు 12 గం. వరకు
రూం. నెం. 17, శంకర్ షేర్ హోటల్, అఫ్జల్గంజ్, గౌలిగూడ చమన్దగ్గర, హైదరాబాదు

16-2-63 శనివారము ఉ॥ 8 గం. నుండి పగలు 3 గం. వరకు
రూం. నెం. 4, ఉడిపి శ్రీకృష్ణభవన్ బోర్డింగ్ అండ్ లాడ్జింగ్. గాంధిచౌక్వద్ద, నిజామాబాదు

18-2-63 సోమవారము ఉదయము 8 గం. నుండి సా॥ 5 గం.వరకు
శాంతినివాస్ రిటైరింగ్ రూమ్స్ అనంతపురం

బొల్లి, మేహమచ్చలు, మేహపొడలు, మేహగ్రంధులు, పక్షవాయువు, బోదలు, పిచ్చి, మూర్ఛ, హిస్టీరియా, ఉబ్బసము, టి. బి. డయాబెటిస్ (చక్కెర వ్యాధి) సుఖవ్యాధులు, పరిణామశూలలు (కడుపునొప్పులు), సన్నపాటివారు లావవుటకు, సమస్తమైన వ్యాధులకు సలహాలు, ఔషధములు యివ్వబడును. కేటలాగులు కోరితే ఉచితముగ పంపబడును.

సూచన:— డయాబెటిస్ (చక్కెర వ్యాధి) ఔషధము వెంటనే సప్లయి చేయబడదు. ఔషధముకై పూర్తి సైకము ముందుగా చెల్లించిన, వారిపేరు రిజిస్టరు చేసికొని, వరుస సంఖ్యలో ఔషధము పంపెదము.

డాక్టరుగారితో సంప్రదించుటకు రుసుము రూ 5 లు.

పాత రోగులకు సలహా ఉచితము.

గమనిక — ఔషధములు తీసికొనగోరువారు డాక్టరుగారికి పూర్తి సైకము చెల్లించి తీసికోవచ్చును. ఔషధమునకు ఆర్డరిచ్చువారు డాక్టరుగారికి కనీసము రు. 20 లు అడ్వాన్సుగ చెల్లించిన, మిగత సైకమునకు ఔషధములు కంపెనీనుండి వి.పి.గ పంపబడును. ఇచ్చిన మందులు ఏ పరిస్థితులలోను వాపస్ తీసికొబడవు. తీసికొన్న అడ్వాన్సులు వాపస్ యివ్వబడవు.

ఫోన్ నెం: 22. ఇట్లు,
టెలిగ్రామ్స్: 'లెపిన్స్' మేనేజర్,
మార్కాపురం పోస్టు. అమరజ్యోతి ప్రాడక్ట్స్.
కర్నూలు జిల్లా, (ఏ. పి.) పి. బి. నెం. 26.

టోకు ఏజంట్లు: దాదా అండ్ కంపెనీ, 86 నైనియప్పనాయకన్వీధి, మద్రాసు—3

ఉత్తరప్రదేశ్‌లో 50 లక్షలమందికి ప్రాథమిక శిక్షణ

పథకం అమలుజరుగుతుందని

శ్రీ మంగళప్రసాద్ వెల్లడి

అలహాబాద్, ఫిబ్రవరి 3.— ఉత్తరప్రదేశ్‌లో 50 లక్షలమంది యువకులకు రక్షణకు సంబంధించిన వివిధ విషయాలలో ప్రాథమిక శిక్షణ ఇవ్వబడుతుందని పౌర రక్షణ సంఘం అధ్యక్షుడు శ్రీ మంగళ ప్రసాద్ నిన్న ఇక్కడ జరిగిన అలహాబాద్ పౌర రక్షణ సంఘం సభలో వెల్లడించారు.

ఈ ప్రకారం తాను ఒక పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించాననీ, దానిని ప్రభుత్వం పరిశీలిస్తున్నదనీ శ్రీ ప్రసాద్ చెప్పారు.

మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ కైలాస్‌నాధ్‌కట్జూ మాట్లాడుతూ ఎలాంటి అనంతర పరిస్థితినైనా ఎదుర్కోవడానికి దేశం సిద్ధంగా వుండాలన్నారు.

మూడు స్థానాలకు ఆరుగురి ఎన్నిక

కో ఆపరేటివు అర్బన్ బ్యాంకి

ఒంగోలు, ఫిబ్రవరి 3.—ఒంగోలు కో-ఆపరేటివు అర్బన్ బ్యాంక్ సర్వసభ్యసమావేశము 31వ తేదీకి వాయిదా వేయబడినది. కాని 27 వ తేదీని కొందరు సభ్యులు సమావేశమై శ్రీయుతులు బొమ్మరాజు పాండురంగారావు, కర్నా సుబ్బారావు, డి. పోలిరెడ్డి గారలను ఖాళీ అయిన స్థానములకు డైరక్టర్లుగా ఏకగ్రీవముగా ఎన్నుకొన్నారు.

మరల 31 వ తేదీ జరిగిన బ్యాంకు సర్వసభ్య సమావేశంలో శ్రీయుతులు చెరువు వెంకట సుబ్రమణ్యశాస్త్రి, ఘడియారం రాఘవయ్య, కరువది వెంకటేశ్వర్లు గారలను డైరెక్టర్లుగా ఏకగ్రీవముగా ఎన్నుకొన్నారు.

ఉభయుల తీర్మానములు పై అధికారులకు అందచేయబడినవి.

కొవ్వూరులో మృత వీరుల సంస్మరణోత్సవం

కొవ్వూరు, ఫిబ్రవరి 2:—ఇచ్చట అఖిలాంధ్ర వీర సంస్మరణ మందిరంలో గిరిజన సేవా పితామహులు మాజీ శాసన సభ్యులు శ్రీ పుసులూరి కోదండరామయ్య అధ్యక్షతను మహాత్మాగాంధీ 15 వ వర్ధంతి జరుపబడింది.

ఈసందర్భంలో అమరవీరుల సంస్మరణదినోత్సవం కూడా జరిపి స్థానిక కాంగ్రెసు ప్రముఖులు హరిజనోద్ధారకులు, స్వర్గీయ శ్రీ బొడ్డుపల్లి లక్ష్మీనారాయణ, నరసింహం చిత్రపటాన్ని స్వర్గీయ శ్రీ వేమూరి రామకృష్ణారావు చిత్రపటాన్ని వీరసంస్మరణమందిరంలో శ్రీకోదండరామయ్య ఆవిష్కరించి, మృతవీరులకు శ్రద్ధాంజలి ఘటించారు.

శ్రీ నరసింహంగార్ని గూర్చి మాట్లాడుతూ, వీరు జాతీయ ఉద్యమంలో మూడు పర్యాయాలు కైదు శిక్ష అనుభవించారనీ, ముఖ్యంగా కొవ్వూరు హరిజనులకు విశేష సేవ చేశారనీ, వీరిని ఆదర్శంగా పెట్టుకుని యువకులు అవసరమయింలో దేశ రక్షణకు తమ తమ రంగాలలో కృషిచేయవలెనని ఉద్బోధించారు.

శ్రీ వేమూరి రామకృష్ణారావు గురించి మాట్లాడుతూ, వీరు బాపూజీపిలుపు నందుకుని ఉద్యోగంకు స్వస్తిచెప్పి జాతీయోద్యమంలో జేరి కైదు శిక్షలు అనుభవించారని, జాతీయ కళాశాలలో పుధ్యాయులుగా కొంతకాలం పనిచేసి విద్యార్థులకు గాంధీయ తత్త్వమును బోధించి నారియు, స్వర్గస్థులయ్యేవరకు గాంధీ సిద్ధాంతాలను పాటించారని చెప్పారు.

శ్రీ చేబియ్యం సోమయ్య శ్రీ సి.కె.హెచ్. రామానుజులు, శ్రీవేమూరి వెంకటరామశర్మ, శ్రీఆర్. వి. జె. ఎన్. రామచంద్రమూర్తి, శ్రీ బి.కె.వి. శాస్త్రి, శ్రీమతి కొరప్రోలు రంగమ్మ, ఉపన్యసించారు.

అఖిలాంధ్ర వీర సంస్మరణ మందిరం వ్యవహర్త శ్రీ కేసరాజు-వెంకటప్ప, సింహాద్రి అప్పారావుగారు అంతకు ముందు సభికులకు స్వాగతమిచ్చి బాపూజీని ఆదర్శంగా పెట్టుకుని యువకులు దేశరక్షణలో ముందంజవేయాలని కోరారు.

నాకాస్
చేతినుండి ఉబ్బసపు వ్యాధితో బాధపడనక్కరలేదు. ఈవ్యాధి నిర్మూలనకుగాను30సం.ల [illegible] పరిశోధనచేసి, పరమ హిత [illegible] మూలికలతో తయారైన [illegible]. ఎంత ముదిరిన వ్యాధియైన ఆక్షణములో బాధ నివారించ చేయుటయేగాక కొంత కాలము సేవించిన తిరిగి రానివ్వదు.
శ్రీ జా. సీసా రు. 3—75. పోస్టేజి ప్రత్యేకము
ఇండియన్ మెడికల్ హాల్,
విజయవాడ—2.

ఖాస్ జనతా

కిరోసిన్ కుక్కర్
వంట బాగా
తేలికగా చేసుకోండి
ది ఓరియంటల్ మెటల్
ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్
77. బౌ బజార్ స్ట్రీట్, కలకత్తా-12.
KALPANA.T8

ఇండియా దృక్పథంలో మార్పు

సంభవించినట్లే తోస్తున్నదని

శ్రీ సోరెన్‌సన్ సూచన

బొంబాయి, ఫిబ్రవరి 2:— పాశ్చాత్యరాజ్యాలకంటె తనదే ఆధ్యాత్మికంగా, నైతికంగా తన ప్రాబల్యమే హెచ్చు అనే భారత ప్రజల అభిప్రాయం యిప్పుడు 'మారిపోతున్నట్లు' ఆయిదు వారాలపాటు ఈ దేశంలో తాను సాగించిన పర్యటనకు పిమ్మట తోచిందని బ్రిటిష్ పార్లమెంటులోని లేబర్‌పార్టీ సభ్యుడు శ్రీ రెజినాల్డ్ సోరెన్సన్ నిన్న ప్రపంచ వ్యవహారాల భారతీయ సంఘం సమావేశంలో పేర్కొన్నారు.

తనతో చాలకాలం స్నేహంగా వున్నట్లు కనుపించిన పొరుగురాజ్యం ఆసియా చర్యలను ఎదుర్కోవడంలో వైఫల్యం పొంది తన తాటస్థ్య విధానాన్ని "పున పరిశీలించుకొన్న తర్వాతనే ఈ 'మానసిక పరివర్తన' కలిగివుండాలని శ్రీ సోరెన్సన్ అన్నారు.

భారతదేశం లోపల తాటస్థ్య విధానాన్ని అనుసరించడం విజ్ఞతాపూర్వకమైన చర్యేనని తను మట్టుకు తాను అభిప్రాయపడ్డాననీ, నైతిక సమస్యలను తాటస్థ్య విధానంతో ముడిపెట్టి ఆ గవ్యస్థితి కల్పించక తన ప్రస్తుత ప్రయోజనాలకు అనుగుణంగా ఏర్పాటుకొనే ఏకైన అది యిప్పటికి విజ్ఞతాపూర్వకమైన చర్య కాగలదనే తాను తలపోస్తున్నానని కూడా ఆయన అన్నారు.

చైనాకు సమితిలో సభ్యత్వం యిచ్చివుంటే ఈ దురాక్రమణ ప్రమాదం 'తక్కువనై' వుండేదంటే తాను నమ్మజాలననీ, అయితే సమితిలో సభ్యత్వం లభించివుంటే యితర రాజ్యాలతో సంప్రదింపుల ఫలితంగా తన దురాక్రమణ స్వభావాన్ని మార్చుకొనే అవకాశం ఏర్పడివుండేదనికూడా శ్రీ సోరెన్సన్ అన్నారు.

బంగారం బాండ్లలో పెట్టుబడి

రెండున్నరకోట్లు దాటినట్లు వెల్లడి

ఢిల్లీ, ఫిబ్రవరి 2:— దేశమంతటా బంగారం బాండ్లలో పెట్టిన పెట్టుబడి రెండున్నరకోట్ల రూపాయలు దాటింది. ప్రారంభంలో బంగారం బాండ్లను కొనడానికి ఎవరు ఉత్సాహాన్ని ప్రదర్శించలేదు. కాని బంగారం కంట్రోలు నిబంధనలు ప్రకటించిన అనంతరం పట్టణాలలో బాండ్లపట్ల కొంత ఉత్సాహాన్ని ప్రదర్శిస్తున్నారు.

ప్రైవేట్ వ్యక్తులవద్ద అంతర్జాతీయ మార్కెట్‌రేటు అనుసరించి 1850 కోట్ల రూపాయలఖరీదుచేసే బంగారం నిల్వలువున్నాయి. బంగారం బాండ్లలో పెట్టుబడిపెట్టడానికి ఇక వారంరోజులు మాత్రమే వ్యవధి వుంది. కాని ఇంతవరకు చాల కొద్దిమంది మాత్రమే బాండ్లను కొనడం జరిగింది.

ఫిబ్రవరి 11 తరువాత కూడా వ్యవధిని పొడిగిస్తే మరికొంత బంగారం లభించగలదని కొందరు భావిస్తున్నారు.

అణ్వస్త్ర పరీక్షల నిషేధంపై చర్చ

తటస్థరాజ్యాలకు రష్యా వివరణ

మిత్రరాజ్య సమితి, ఫిబ్రవరి 2:— అణ్వస్త్ర పాటవ పరీక్షల నిషేధంపై ఒడంబడిక విషయంలో నిన్న రాత్రి మూడు అగ్రరాజ్యాల మధ్య ముగిసిన రాయబారాలను గురించి సోవియెట్ యూనియన్ జెనీవా ఆయుధ విసర్జన సాధక సంఘంలోని 18 రాజ్యాలలోను గల ఎనిమిది తటస్థరాజ్యాల ప్రతినిధులకు వివరించింది

ఈ ఎనిమిది తటస్థ రాజ్యాలలోను ఇండియా కూడా వుంది.

బ్రిటన్, అమెరికా, రష్యాల మధ్య సాగిన సంభాషణలు నిన్న ముగిసినప్పుడు ఈవిషయం తిరిగి ఫిబ్రవరి 12 న సమావేశం కానున్న 18 రాజ్యాల సభకు పంపాలని కోరింది.

అంతర్జాతీయంగా అక్కడికక్కడ తనిఖీ అవసరం లేదనే తన అభిప్రాయ మైనప్పటికీ మూడు తనిఖీలకు తాను అంగీకరించగలననీ పది తనిఖీలు జరగాలన్న అమెరికాపట్టుదలే రాయబారాలు ఫలించకపోవడానికి కారణమనీ సోవియెట్ ప్రతినిధి వివరించారు.

బెర్లిన్‌లో సమితి సైన్యాల ఉనికిని తిరస్కరించ అవసరంలేదు

బ్రిటిష్ ప్రధాని అభిభాషణ

లండన్, ఫిబ్రవరి 1:—బెర్లిన్‌లో మిత్రరాజ్య సమితి సైన్యాల ఉనికిని విధిగా తిరస్కరించ నవసరంలేదని, పశ్చిమ రాజ్యాల సైన్యాలను వుంచడానికి అంగీకరించటం , పశ్చిమ బెర్లిన్ తన జీవన విధానాన్ని తాను ఎన్నుకొనడానికి అంగీకరించటం జరిగినట్లయితే, సమితి సైన్యాల ఉనికిని ఆమోదించడం అసంభవం కానక్కరలేదని, బ్రిటిష్ ప్రధాని మాక్మిలన్ నిన్న కామన్సుసభలో ఒక సభ్యుని ప్రశ్నకు సమాధానంగా తెలియజేశారు.

అయితే, తూర్పు బెర్లిన్‌లో సైనికులు సైతం సమితి ఆధ్వర్యానవుండాలనే ప్రతిపాదన మంచిదేనా అని ప్రశ్నించగా, ఆది నిర్మాణాత్మకమయిన సూచనఅని ఆయన అన్నారు.

ప్రెసిడెంటు కెన్నడీకి, తనకు మధ్య,ల ఒప్పందం పురస్కరించుకుని ఫ్రెంచి ప్రెసిడెంట్ డిగోల్ యూరపు సమిష్టి మార్కెట్టులో బ్రిటను ప్రవేశంపై యిట్టి వైఖరి అనుసరించుతున్నట్లు తాను అనుకోవడంలేదని మాక్మిలన్ అన్నారు. యూరపులో ఒక్క ఫ్రాన్స్‌కు మాత్రమే అణ్వాయుధాలుండాలనే విషయం అంగీకరించజాలననికూడా ఆయన అన్నారు.

ఢిల్లీ, ఫిబ్రవరి 2:— నేలబొగ్గు పరిశ్రమను, పారిశ్రామిక వివాదాల చట్టంక్రింద ఆరుమాసాల వరకు, ప్రజోపయోగకర పరిశ్రమగా కేంద్ర ప్రభుత్వం నేడు ప్రకటించింది.



తణుకులో గీతోపన్యాసములతో ప్రజల నాకర్షించి మన్ననలను పొందిన బాపట్ల వాస్తవ్యులు శ్రీ మద్దుల కోటీశ్వరగుప్త గారిని (ఎడమనుండి రెండవవారు) సన్మానించినప్పటి చిత్రం

హాలెండ్‌చే సమష్టి మార్కెట్టు దేశాల సభ బహిష్కరణ

ఫ్రాన్సు వైఖరిపట్ల ఆక్షేపణ సూచకంగా

(బ్రస్సెల్స్, ఫిబ్రవరి 2:—

యూరోపు సమష్టిమార్కెట్టులో బ్రిటన్ ప్రవేశానికి ఫ్రెంచి ప్రభుత్వం అభ్యంతరం పెట్టడంపట్ల ఆక్షేపణ సూచకంగా, ఈనెల జరుగనున్న సమష్టిమార్కెట్టు దేశాల మంత్రుల సమావేశాన్ని హాలెండ్ బహిష్కరించింది.

ఈనెల జరుగనున్న సమావేశానికి తన ప్రతినిధులెవరూ హాజరు కావడంలేదని, హాలెండ్ ప్రభుత్వ ప్రతినిధి ఒకరు ఎరుక పరిచినట్లు నిన్న రాత్రి యిచ్చట సమావేశ ప్రతినిధి ఒకరు ప్రకటించారు.

ఫ్రెంచి ప్రభుత్వ వ్యతిరేకత దృష్ట్యా, జరిగిన సంప్రతింపులు విఫలం కావడంతో,డచ్చి ప్రభుత్వం యిట్టి వైఖరిని గైకొన్నదని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. ఫిబ్రవరి నెల 20, 21 తేదీలలో సమష్టి మార్కెట్టుకు చెందిన 6 గురు వ్యవసాయమంత్రులు జరుపనున్న సమావేశం దీనితో రద్దుకానున్నదని పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు. ఈనెల 22 వ తేదీన జరుగనున్న సాంఘికసేవా మంత్రుల సమావేశం, 25, 26 తేదీలలో జరుగనున్న మంత్రిమండలి సమావేశం రద్దు కాగలదు.

పాకిస్తాన్ ప్రభుత్వ వ్యాఖ్య

కరాచీ, ఫిబ్రవరి 2:— బ్రిటన్, యూరోపు సమష్టి మార్కెట్టులో ప్రవేశించడంపట్ల జరుగుతున్న సంప్రతింపులు విఫలం కావడంపై పాకిస్తాన్ ప్రభుత్వం "వేచి చూడగలదని" పాకిస్తాన్‌మంత్రి శ్రీ వహీద్‌జామాన్ ప్రకటించారు.

జల మార్గాలలో పనిచేసేవారికి శిక్షణ

కేంద్రప్రభుత్వ పథకం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3.— జలమార్గాలలో పనిచేసేందుకై కావలసిన నిపుణులైన సరంగులు, డ్రైవర్లు, మాస్టర్ల శిక్షణకై దేశంలో మొట్టమొదటిసారిగా సౌకర్యాలు ఏర్పాటు చేసేందుకు కేంద్రప్రభుత్వం ఒక పథకం తయారుచేసింది.

ఈ పథకంక్రింద ప్రతిసంవత్సరం 360 మందికి శిక్షణ లభిస్తుంది. ఈ ఏడాది ఏప్రియల్‌లో ఈ పథకం ప్రారంభమవుతుంది. ఈ శిక్షణలో ప్రతి జట్టుకు 60 మంది చొప్పున తీసుకుంటారు. వీరికి రెండు నెలలు శిక్షణ ఇస్తారు.

1.25 కోట్ల బాలబాలికలకు జాతీయ క్రమశిక్షణ పథకం

అమలుజరపడానికి కేంద్రవిద్యాశాఖనిర్ణయం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3:—

చైనా దురాక్రమణను ఎదుర్కొనడానికి వీలుగా దేశంలోని అన్ని పాఠశాలలలోనూ కేంద్రవిద్యాశాఖ రూపొందించిన ఎన్.డి.ఎస్. జాతీయ క్రమశిక్షణ పథకంలోని సమగ్ర పాఠ్య నిబంధనావళిని అమలు జరుపుతారు. ఈ పథకం నిర్బంధం చేయబడినది. ఇందులో ఒకకోటి ఇరవై ఐదులక్షల మంది బాలబాలికలకు శిక్షణఇస్తారు

ఈ బాల బాలికలు 9 నుండి 11½ సంవత్సరాల వయస్సువారై వుంటారు.

1963—64 సంవత్సరంలో 14 వేల మంది శిక్షకులను కూడా ఈ పథకం క్రింద తయారు చేయడానికి విద్యాశాఖ నిర్ణయించింది.

ఫిబ్రవరి 6 వ తేదీన గ్రీసు రాజదంపతుల గౌరవార్థం జరిగే పెరేడ్‌లో ఈ జాతీయ క్రమశిక్షణ పథకంలో శిక్షణ పొందిన బాలబాలికలు నాలుగువేలమంది పాల్గొంటారు.

చైనాకు ఉత్తర వియత్నాం సమర్థన

మావోను విమర్శించేవారు

పిరికిపందలట

సైగాన్, ఫిబ్రవరి 2:— మాస్కో పెకింగ్‌ల మధ్య సిద్ధాంతరంగంలో చెలరేగిన వివాదంలో ఉత్తర వియత్నాం ప్రభుత్వం బాహాటంగా చైనా వైఖరిని నేడు బలపరచింది. ఎంత భయంకరమైన అణ్వస్త్రాలు కలిగివున్నా సామ్రాజ్యవాదం పతనం కాకుండా రక్షించడం సాధ్యంకాదని ఉత్తర వియత్నాం స్పష్టం చేసింది.

హనోయ్ రేడియో 13 వేల పదాలుగల, వ్యాసాన్ని ప్రసారం చేసింది. సామ్రాజ్యవాదంపై మావో—సే—టుంగ్ అంచనాను విమర్శించే ప్రముఖులు 'పిరికిపందలని', వారికి దూరదృష్టి లేదని ఈ వ్యాసంలో పేర్కొనబడి వుంది.

రష్యా చైనాల మధ్య ప్రారంభమయిన సిద్ధాంత సమరంలో ఉత్తరవియత్నాం పార్టీ ఇంత 'తీవ్రమైన' ప్రకటనను యింతవరకు చేయలేదని పరిశీలకులు వూహిస్తున్నారు.

సరిహద్దు వివాదంపై చైనాప్రధానితో చర్చలకు సిహనౌక్ ప్రయాణం

భారతదేశ పర్యటనానంతరం

బెంగుళూరు, ఫిబ్రవరి 2:— భారతదేశపు ఆత్మగౌరవానికి, స్థాయికి తగినట్లు న్యాయం కలిగే రీతిని కొలంబో రాజ్యాలు భారత—చైనా వివాదపరిష్కారానికి కృషి కొనసాగించగలవని కంబోడియా రాజ్యాధినేత ప్రిన్స్ సిహనౌక్ ప్రకటించారు.

విమానాశ్రయంలో విలేఖరులతో మాట్లాడుతూ ప్రిన్స్‌సిహనౌక్ భారతదేశ పర్యటన పూర్తి కాగానే శ్రీ చౌ ఎన్—లైతో చర్చలకై తాము పెకింగ్ వెళ్ళగలమన్నారు. సరిహద్దు వివాద స్వరూప స్వభావాలు తాము తెలుసుకున్నామని కంబోడియాకు కూడా యిలాంటి సమస్యలే కలవనీ ఈ వివాదం సమసిపోవడానికి చాలాకాలం పట్టవచ్చుననీ ఆయన ప్రకటించారు.

విమానాశ్రయంలో ఆయనకు మైసూరు గవర్నర్ శ్రీ జయచామరాజ వడయార్, ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప స్వాగతమిచ్చారు.

వాషింగ్టన్‌లో భారత రాయబార కార్యాలయ సైనికసలహాదారు మృతి

వాషింగ్టన్, ఫిబ్రవరి 2:— ఇక్కడి భారత రాయబార కార్యాలయ సైనిక సలహాదారు శ్రీ వి. ఎస్. సి. నాయర్ గతరాత్రి మరణించారు.

ఆయనకు గుండెపోటురాగా వాల్టర్ రీడ్ ఆస్పత్రిలో చేర్చారట. అక్కడ ఆయన మరణించారు. ఆయనకు భార్య,ఇద్దరు పిల్లలు ఉన్నారు.

భారతదేశానికి రష్యా ఋణసహాయం

గడచిన దశాబ్దంలో రు 380 కోట్లు

మాస్కో, ఫిబ్రవరి 3:— పరిశ్రమల అభివృద్ధి నిమిత్తం గడిచిన పదేళ్ళలోనూ భారతదేశానికి సోవియెట్‌యూనియన్ 380 కోట్ల రూపాయల మేరకు ఋణసహాయం అందజేసిందని టాస్‌వార్తాసంస్థ నిన్న ప్రకటించింది.

దుర్గాపూర్, రూర్కేలా కర్మాగారాలలో ఉత్పత్తి

అహ్మదాబాద్‌సభలో

భారీపరిశ్రమలశాఖ మంత్రి వివరణ

అహ్మదాబాద్, ఫిబ్రవరి 2:— ఈ ఏడాది ఏప్రియల్ నెలనాటికి ప్రభుత్వ రంగంలో పనిచేస్తున్న దుర్గాపూర్, రూర్కేలా ఉక్కు కర్మాగారాలలో నూటికి నూరుపాళ్ళ ఉత్పత్తిని సాధించగలమని కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నిన్న ఇక్కడ అన్నారు.

గుజరాత్ వాణిజ్య మండలి సభలో మాట్లాడుతూ భిలాయ్ ఉక్కు కర్మాగారంలో ఇదివరకే నూటికి నూరుపాళ్ళు పెరిగిందని ఆయన అన్నారు. ఇప్పుడు దుర్గాపూర్, రూర్కేలా కర్మాగారాలలో నూటికి తొంభైపాళ్ళ ఉత్పత్తి జరుగుతున్నది.

అంతకుముందు ఉక్కు, ఇనుము వ్యాపారస్థుల సభలో మాట్లాడుతూ, వాటి పంపిణీ విధానం సవరించబడగలదని శ్రీ సుబ్రహ్మణ్యం చెప్పారు.

శాంతిసేనలో ప్రజలు విరివిగా చేరాలి

జాంనగర్ సభలో

శ్రీ జయప్రకాశ్ విజ్ఞప్తి

జాంనగర్, ఫిబ్రవరి 3:— శాంతిసేనలో ప్రజలు విరివిగా చేరాలని సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ నిన్న ఇక్కడ విజ్ఞప్తి చేశారు. శ్రీ జయప్రకాశ్ గుజరాత్ రాష్ట్రంలో ఒక వారంరోజులుపాటు పర్యటన జరుపుతున్నారు. ఆయన ఈ పర్యటనలో శాంతిసేన, అహింసోద్యమాలను ప్రచారం చేస్తున్నారు.

భారతదేశంపై చైనా మళ్ళీ దురాక్రమణ జరిపితే ఎదుర్కోవడానికి ఒకలక్షమంది శాంతి సైనికులు సిద్ధంగా వుండాలని ఆయన అన్నారు.

శ్రీ జయప్రకాశ్ 'భజ్' నుండి విమానంలో వచ్చారు. జామ్‌నగర్ పురపాలక సంఘం నిర్మించిన మహాత్మాగాంధి శిలా విగ్రహాన్ని ఆవిష్కరించారు.

మనం తటస్థ విధానాన్ని వదులుకోవాలని, శ్రీమాన్ సి. రాజగోపాలాచారి చెప్పిన వాదాన్ని శ్రీ జయప్రకాశ్ వ్యతిరేకించారు. సైన్యంలో ఎక్కువమందిని చేర్చుకోవాలనడం, శిక్షణ ఇవ్వడం కూడా తనకు అంత ఇష్టమైన పనులుకావని ఆయన చెప్పారు.

రష్యా, చైనాల మధ్య సిద్ధాంతాలలో వచ్చిన విభేదాలు కేవలం కుటుంబ కలహాల వంటివేననీ, సైనికంగా రష్యా ఎప్పుడూ మనకు, చైనాకు వ్యతిరేకంగా సహాయం చేయదనీ ఆయన అన్నారు.

మానవజాతి రక్షణకు బౌద్ధమత సిద్ధాంతాలే శరణ్యం

ప్రిన్స్ సిహనౌక్ ఉద్ఘాటన

బెంగుళూరు, ఫిబ్రవరి 3:— రాగద్వేషాలతో నిండియున్న ప్రపంచం తుదకు బౌద్ధమత సిద్ధాంతాలను పాటించి వినాశనంనుండి మానవజాతిని కాపాడగలదనే ఆశాభావాన్ని కంబోడియా అధినేత ప్రిన్స్‌నరోడమ్ సిహనౌక్ వ్యక్తపరిచారు.

ప్రిన్స్‌సిహనౌక్ గౌరవార్థం నిన్నసాయంత్రం ఇక్కడ మహాబోధి సంఘంవారు స్వాగత సన్మాన సభ ఒకటి ఏర్పాటుచేశారు. ప్రిన్స్‌సిహనౌక్ ప్రసంగిస్తూ, ప్రపంచంలోని ప్రజలు నేటి కాలంలో అన్నివేళలా బౌద్ధమత సిద్ధాంతాల ప్రకారం జీవించడం అంత సులభమైన పని కాదని, అయితే మానవకోటి సుఖప్రదంగా జీవించడానికై బుద్ధభగవానుడు ఇచ్చిన దివ్య సందేశాన్ని వ్యాప్తి చేయడానికి తమ దేశప్రజలు కృషిచేయ గలరని పేర్కొన్నారు.

ఈ సభకు మైసూరు ముఖ్యమంత్రి శ్రీ ఎస్. నిజలింగప్పతో సహా పలువురు ప్రముఖులు హాజరైనారు. బౌద్ధమత సిద్ధాంతాల ప్రకారమే తమ విదేశీవిధానం, తమ జీవిత విధానం, సహనం, మానవ జీవితంపట్ల గౌరవంతో తీర్చిదిద్దబడినవి రూపొందించబడినవని ప్రిన్స్‌సిహనౌక్ ప్రసంగంలో తెలియజేశారు.

హైదరాబాద్ అధికార్ల అంతర్వేది రథోత్సవ సందర్శన

రాజోలు, ఫిబ్రవరి 3:— పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ ఎ.కె. నంబియార్, రెవిన్యూబోర్డు మెంబరు శ్రీ యం. టి. రాజు, ఉస్మానియా యూనివర్సిటీ వైస్ చాన్సలర్ శ్రీ డి. సదాశివరెడ్డి 4 వ తేదీని ఇక్కడికి సమీపమందున్న అంతర్వేదిలో జరుగనున్న రథోత్సవాన్ని దర్శించుటకు రాగలరని తెలియవచ్చింది. ఉత్సవార్థమైన ఏర్పాటులు విరివిగా జరుగుతున్నవి. (మా. వి.)

వ్యవసాయోత్పత్తుల తగ్గుదలకు కారణాలు

నిపుణుల సంఘ సమావేశంలో

సభ్యుల సూచనలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3:— వ్యవసాయోత్పత్తులు తగ్గుదలకు హేతువేమిటో, లోపం ఎక్కడున్నదో తెలుసుకోడానికై ప్లానింగ్ కమిషన్ ఏర్పాటు చేసిన వ్యవసాయ నిపుణుల బృందం నిన్న ఇక్కడ సమావేశమై దాదాపు [illegible] గంటలసేపు చర్చలు జరిపింది.

వ్యవసాయరంగంలో ఉత్పత్తిని సాధించి [illegible] లక్ష్యాలను [illegible] వివిధ దశలలో [illegible] బాధ్యత [illegible] అభిప్రాయపడింది.

నిర్ణయాల ప్రకారం అభివృద్ధి కనబడకపోయినట్లయితే పథకాల నిర్వహణబాధ్యత నిర్దిష్టంగా ఏ ఒకరిపైనైనా ఉంచడం జరగాలని, అంతవరకు పరిస్థితి మెరుగుపడజాలదని ప్లానింగ్‌మంత్రి శ్రీ డి. ఎల్. నందా అభిప్రాయపడినట్లు తెలుస్తున్నది.

వ్యవసాయానికి సంబంధించిన సమస్యలపై సమావేశాలలోను, సదస్సులలోను చర్చించడం జరిగిందని, వ్యవసాయశాఖకు చెందిన పాలక వర్గం ఆశించినంత సమర్థతతో పనిచేయలేకపోవడమే లోపమని ఆయన అన్నారు.

కేంద్రం—రాష్ట్రాలలోనూ, తదితర విధంగాను [illegible] చేయవలెనని, వ్యవసాయోత్పత్తులకు సంబంధించిన బాధ్యత ప్రధానంగా రాష్ట్రాలదేనన్న విషయాన్ని సంఘం నొక్కి చెప్పినట్లు తెలుస్తున్నది.

వ్యవసాయపు పరపతి చేకూర్చడానికి సమాజాభివృద్ధి బ్యాంకులు ఉత్సాహంతో ముందుకు రావడంలేదని కేంద్ర, ఆహార, వ్యవసాయశాఖ స్టేట్‌మంత్రి డాక్టర్ రామ్‌సుభాగ్ సింగ్ తెలియజేశారు. ఇందుమూలంగా అన్ని రాష్ట్రాలలోను ఇదేపరిస్థితి ఉన్నదని, వాస్తవమైన ఇబ్బందులు ఎక్కడున్నవో కనుగొనడానికి ఒక రాష్ట్రాన్ని నిర్ణయించుకున్నట్లయితే, అవసరమైన పరిష్కార మార్గాలను, తక్కిన అన్ని రాష్ట్రాలకు కూడా వర్తింపజేయవచ్చునని శ్రీ సింగ్ సూచించారు. రసాయనిక ఎరువులను దిగుమతి చేసుకోడానికి ఇతోధికంగా విదేశ మారకద్రవ్యం కేటాయింపులు అవసరమనికూడా ఆయన తెలియజేశారు.

వ్యవసాయ రంగంలో అభివృద్ధి కుంటుపడడానికి హేతువు, వివిధ దశలలో సమన్వయం లేకపోవడమేనని పి. ఎస్. పి. నాయకులు శ్రీ అశోక్ మెహతా పేర్కొన్నారు.

కొన్ని వైఫల్యాలకు రాష్ట్రప్రభుత్వాలే కారణమని సమాజాభివృద్ధి శాఖమంత్రి శ్రీ ఎస్. కే. డే తెలియజేశారు. ఇందుకు ఉదాహరణ చెపుతూ, ఆయన, గ్రామ సేవకులు పూర్తిగా వ్యవసాయ పనులకు ఉపయోగించుకోబడాలని జాతీయ అభివృద్ధి మండలి నిర్ణయించిందని, ఇందుకు సంబంధించిన ఆదేశాలుకూడా రాష్ట్రాలకు అందజేయబడినవని, అయితే పనిమాత్రం జరగలేదని విమర్శించారు.

వ్యవసాయ దారులకుగల వాస్తవ అవసరాలను తగిన తరుణంలో తీర్చడానికి పూర్తి ప్రయత్నం జరగలేదని కూడా సంఘం మొత్తం మీద అభిప్రాయపడింది.

37 మంది సభ్యులుగల సంఘం నేడుకూడా చర్చలు జరిపి, మూడవ ప్రణాళిక లక్ష్యాలను సాధించే నిమిత్తం వ్యవసాయోత్పత్తులను అభివృద్ధి పరచడానికి అవసరమైన సూచనలు చేయగలరని తెలుస్తున్నది.

యు.పి, మధ్యప్రదేశ్‌లలో మశూచికవ్యాధి తీవ్రత

చర్యలు గైకొనవలసినదిగా

రాష్ట్రమంత్రులకు కేంద్రం ఆదేశం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3:— దేశంలోని కొన్ని ప్రాంతాలలో మశూచికం అంటు వ్యాధిగా ప్రబలడంపట్ల కేంద్ర ఆరోగ్య మంత్రిణి డాక్టర్ సుశీలా నయ్యర్ తమ తీవ్ర ఆందోళనను వ్యక్తపరుస్తూ రాష్ట్ర ఆరోగ్యమంత్రులకు లేఖలు వ్రాశారని తెలుస్తున్నది.

వ్యాధి ప్రబలిన ప్రాంతాలలో ప్రజలకు టీకాలు వేయడం లాంటి చర్యలను తక్షణం గైకొనవలసిందిగా రాష్ట్ర ఆరోగ్య మంత్రులను డాక్టర్ సుశీలానయ్యర్ కోరారు.

ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలలో అనేక జిల్లాలలోను, మహారాష్ట్ర, రాజస్థాన్ మున్నగు రాష్ట్రాలలో కొన్ని భాగాలలోను మశూచిక వ్యాధి ఉధృతంగా ఉన్నట్లు ఇక్కడ అందిన సమాచారాన్నిబట్టి తెలుస్తున్నది.

ఈ సంవత్సరం మశూచికం ప్రబలం అయే అవకాశం ఉన్నప్పటికీ అన్ని రాష్ట్రాలలోను వ్యాధి నిర్మూలనోద్యమం ప్రారంభించబడింది కనుక, వ్యాధిగల ప్రాంతాలలో ప్రజలకు టీకాలు వేయడం లాంటి తక్షణ చర్యలను గైకొనవలసిందిగా కేంద్ర ఆరోగ్య మంత్రిణి, రాష్ట్రాలకు తెలియజేశారు.

మశూచికంవల్ల యు.పి. లో 14 మంది మరణం

[illegible] ఫిబ్రవరి [illegible] ఉత్తర ప్రదేశ్‌లో గత [illegible] మశూచిక వ్యాధి తీవ్రంగా వ్యాపించడంతో [illegible] నాటికి మొత్తం 1[illegible]77 మందికి వ్యాధి సోకిందని, వారిలో 14 మంది మరణించారని అధికార వార్తలు తెలుపుతున్నాయి.

అలహాబాద్, ఆలహాబాద్, ఝాన్సీ, కాన్పూర్, లక్నో, మీరట్, మధుర మొదలైన జిల్లాలలో వ్యాధి ఉధృతరూపం దాల్చినట్లు తెలుస్తున్నది. వ్యాధి నిర్మూలనానికి రాష్ట్ర ఆరోగ్యశాఖవారు వివిధ చర్యలు తీసుకుంటున్నారు.

అంతర్‌రాష్ట్ర దొంగలముఠా అరెస్టు

లుధియానా, ఫిబ్రవరి 3:— అంతర్ రాష్ట్ర దొంగలముఠాకు చెందిన ఇరువురిని నిన్న ఇక్కడ నగర పోలీసులు అరెస్టు చేశారు. వీరిలో కొందరు మహారాష్ట్రానికి చెందినవారని, ఇదివరకు శిక్షలు పొందారని తెలుస్తున్నది.

వెకో
[illegible]
ఇండియన్ డ్రగ్ కంపెనీ, విజయవాడ-2

BOILER TUBES
స్టీం ఇండ్ హైడ్రాలిక్ పైపులు
M. J. PATEL & CO.,
177, Nagdevi St., BOMBAY-3.
Phone : 321816

మీకు నమ్మకమైన కాఫీపొడి కావాలంటే
పి.యస్.ఆర్ బ్రాండు కాఫీపొడినే
ఎల్లప్పుడు వాడండి
పి.యస్.ఆర్ కాఫీ & వక్కపొడి MFG Co
పోస్టు బాక్సు నెం 173 . విజయవాడ-1

నల్లులను చంపును

ఏ.జెక్స్
బక్సెలిన్-20
సాగ్‌సన్స్ కెమికల్ కొ., మద్రాసు-2

పాన్‌రిస్
ఓమం కర్పూరం

కడుపునొప్పి
అజీర్ణమునకు
అమోఘ చికిత్స
లిటిల్స్ ఓరియంటల్ బామ్ అండ్ ఫార్మస్యూటికల్స్ లి., మదరాసు-2.

తల పోటు?
పూర్తిగా విముక్తి పొందండి
'ఆస్ప్రో'
తీసుకొనండి
నొప్పులు బాధలు, తలనొప్పి, పంటినొప్పి, ఒళ్ళు నొప్పులు, జలుబు, ఫ్లూ, జ్వరం, గొంతునొప్పి, మొదలైన వాటినుండి పూర్తిగా నివారణ పొందండి.
తిరిగి నిజముగా స్వస్థత పొందండి
నికొలాస్‌వారి N తయారు [illegible]

అందం అవతరించింది

మఫత్‌లాల్ గ్రూప్
వాయిల్స్, లినెన్స్
MAFATLAL GROUP
[illegible]

రేడియో

మంగళవారం — ఫిబ్రవరి 5
శక 1884 మాఘ 16

హైదరాబాదు - ఎ 405.4 మీ

ఉదయం: 6—30 సుప్రభాత్, 6—35 కార్యక్రమ వివరణ, 6—55 సూక్తిముక్తావళి, 7—00 తె. వా., 7—15 ప్రసారాంశం, 7—30 వి. యు. రాజార్కర్: భయాన్, 7-45 దేశభక్తిపాటలు, మధ్యాహ్నం: 11—00 ఉన్నతపాఠశాలలు, 12—30 కార్మికుల కార్యక్రమం, ప్రసంగం, 1—30 వాద్యగోష్ఠి, 1—50 తె. వా., 2—00 హైదరాబాద్ బి వలె, 2—20 హైదరాబాద్ బి వలె, సాయంత్రము: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—20 సుగమ్‌సంగీత్, 6—30 నాటికలు, 7—00 తె. వా., 7—45 రేడియో వార్తావాహిని, 8—00 శ్రోతలుకోరిన పాటలు, 8—30 కె. శాంత, 9—15 ఢిల్లీ నుండి రిలే, 10—00 వి. యు. రాజార్కర్: భయాన్, 10—30 ఆం. వా., 10—35 వి. జి. జోగ్: వయొలిన్.

హైదరాబాదు - బి 89.42 మీ

ఉదయం: 11—40 హైదరాబాద్ ఎ వలె, 12—10 నేలపై: నిలయవిద్వాంసుడు, 12—30 హైదరాబాద్ ఎ వలె, 3—00 వాయిద్యసమాచారం, కె. శాంత, సాయంత్రము: 6—00 హైదరాబాద్ ఎ వలె, 6—20 గ్రామస్థుల రేడియోగోష్ఠి, 7—00 తె. వా. 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—30 సాహిత్యసంచిక, 7—45 హైదరాబాద్ ఎ వలె, 10—30 హైదరాబాద్ ఎ వలె, 10—35 వరకు.

విజయవాడ - 357.1 మీ

ఉదయం: 6—30 శుభోదయం, 6—35 ప్రసార విశేషాలు, 6—45 భక్తిరంజని, సింహాచలం కీర్తనలు, 6—55 సూక్తిముక్తావళి 7—00 తె. వా., 7—15 నేటి విశేషం, 7—20 దేశభక్తి గేయాలు, 7—30 ఆంధ్ర కూచి యజ్ఞనారాయణశాస్త్రి: వయొలిన్, 8—15 జి. ఎస్. బాలుబ్రహ్మణ్యం, మధ్యాహ్నము: 11—30 రాష్ట్రగానము, 12—10 భారతదేశము: చైనాదాడి: రూపకము, 1—00 పేరంటం, స్త్రీల కార్యక్రమము, 1—30 లలితసంగీతం, 1—50 తె. వా., సాయంత్రము: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయవార్తలు, 6—20 గ్రామస్థుల రేడియోగోష్ఠి, 7—0 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 8—00 పాంచజన్యం: రూపకం, 8—30 కల్పాంత శ్రోతలుకోరిన పాటలు, 10—00 భీష్మప్రతిజ్ఞ కథాకాలక్షేపం, దుర్గా వెంకటశాస్త్రి, 10—35 కథాకాలక్షేపము.

మద్రాసు - ఎ 416.7 మీ

ఉదయం: 7—05 వాద్యసంగీతం, 7—35 ఎస్. డి. రామనాథన్, 8—00 మధురగీతం, మధ్యాహ్నం: 12—30 మాధ్యమిక పాఠశాలలకు, 1—30 గానమంజరి, 2—10 ఉన్నత పాఠశాలకు, సాయంత్రము: 5—30 ఆర్. సరస్వతి, 6—05 ప్రాంతీయవార్తలు, 7—30 చిత్ర గానం, 8—00 సంగీతమాల, 9—45 సంగీత వాగ్గేయ కార్యక్రమము.

మద్రాస్-బి 211.3 మీ

ఉదయం: 7—00 తె. వా., 7—15 సంగీతమాల, మధ్యాహ్నం: 12—00 కార్మికుల కార్యక్రమం, 12—30 మద్రాస్ ఎ వలె, 1—00 కదంబం, 1—15 వాద్యగోష్ఠి, 1—40 గీతమంజరి, 1—50 తె. వా., 2—00 మధురగీతం, 2—10 మద్రాస్ ఎ వలె, సాయంత్రము: 6—35 పి. వి. కిట్టప్ప, 7—00 తె. వా., 7—15 గోటువాద్యం: నిలయవిద్వాంసుడు.

స్వర్గీయ నోరి రామశాస్త్రి ఆయుర్వేద సేవ

విజయవాడ సభలో జోహార్లు

విజయవాడ, ఫిబ్రవరి 2:— శ్రీ వెంకటేశ్వర ఆయుర్వేద కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు నిన్న కళాశాల వ్యవస్థాపకులు స్వర్గీయ పండిత నోరి రామశాస్త్రి 81 వ జన్మదినోత్సవం జరుపుకున్నారు. శాసన సభ్యులు డాక్టర్ టి. వి. యస్. చలపతిరావు అధ్యక్షత వహించారు.

అనేక కష్టనష్టాలకోర్చి ఆయుర్వేద పరిశోధనకై శ్రీ రామశాస్త్రిగారు కళాశాల స్థాపించి విజయవంతంగా నడిపారని ఆంధ్ర ఆయుర్వేద బోర్డు ప్రెసిడెంటు డాక్టర్ వై. సూర్యనారాయణరావు అన్నారు.

ఆటల పోటీలో అందరిలోకీ, అత్యధికంగా మార్కులు తెచ్చుకున్న శ్రీనారపరెడ్డి అమ్మయ్యకు రజితపతకం బహూకరించారు.

రంగంపేట సమితిలో స్వచ్ఛందదళాల ప్రారంభం

రాజానగరం, ఫిబ్రవరి 2 :— ఇక్కడి రంగంపేటసమితిలో గ్రామీణ స్వచ్ఛందదళానికి సమితి అధ్యక్షులు శ్రీ పుండవల్లి వీర వెంకట లక్ష్మీపతి రావు ప్రారంభోత్సవం చేశారు.

ఈ సమితి అన్ని గ్రామాలలోను ఈ పథకం అమలు జరుపబడుతున్నది. బి. డి. ఒ. శ్రీ గొడవర్తి సుబ్బారావు, ఎస్. ఇ. ఒ. శ్రీ మదనమోహన్‌సేన్ ప్రభృతులు దేశరక్షణ దీక్షను గురించి ప్రబోధించారు.

రాజానగరంలోని సమితికార్యాలయంలో సమితి అధ్యక్షులు శ్రీ వడ్డి ముత్యాలరావు(ఎం.ఎల్.ఎ.) పరిషత్తు హైస్కూలులో హెడ్మాస్టరు శ్రీ పేరి సత్యనారాయణమూర్తి, పరిషత్తు స్వతంత్రంలో జరిగిన సభలో శ్రీ దుర్గా ఏరుల నరసింహమూర్తి దేశరక్షణావశ్యకతనుగూర్చి ప్రసంగించారు.

కోరుకొండ సమితి కార్యాలయంలో జరిగిన కార్యనిర్వాహకులో శ్రీయుతులు ఉన్ని సత్యనారాయణమూర్తి (సమితి అధ్యక్షులు) డి. బసవరాజు, (బి. డి. ఒ.) రావుల సూర్యనారాయణ మూర్తి (ఎస్. ఇ. ఓ.) బొబ్బిలి జనార్దనరావు ప్రభృతులు ప్రజలంతా దేశరక్షణ దీక్షపూని దేశాన్ని సంరక్షించుకోవాలని ప్రజలను ఉత్సాహపరిచారు.

ఆకివీడు బ్లాకులో 1,50,000 లు సేకరణ

భీమవరం, ఫిబ్రవరి 1 :— ఆకివీడు బ్లాకు రక్షణ నిధి కమిటీ ఆధ్వర్యమున యింతవరకు రక్షణ నిధికి ఒక లక్ష యేబదివేల రూపాయలు వసూలు చేశారు. ఉండి శాసనసభ్యులు, ఆకివీడు సమితి అధ్యక్షులు శ్రీ గోకరాజు రంగరాజు(విజయవాడ బి. ఎస్. రాజు పోరుకులు) నాయకత్వాన రక్షణ నిధి సేకరణకై ఈ ప్రాంతములో అవిరళ కృషి చేస్తున్నారు. వాంద్రం గ్రామంలోని ఒక ముసలి ముసలాయన తన తండికోసంగా రూ 10 లు, దేయునివాని గ్రామంలో బాల బాలికలు 3 బస్తాల బియ్యం రక్షణ నిధికి సమర్పించారు.

పర్చూరు సమితిలో పదివేలు సేకరణ

జాప్పు, ఫిబ్రవరి 1:— పర్చూరు సమితి స్త్రీలు రక్షణ సంఘం జాతీయ రక్షణ నిధికి రూ 10,000 లు విరాళం ఎనిమిది వీరియా నుండి వసూలుచేసి గత 24 వ తేదీ గుంటూరులో ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డికి సమర్పించారు.

ఇది గాక గొరిజకొట ఉయ్య, సాలమ్మ, రి వెంకటరత్నమ్మ, గోరంట్ల సుగుణమ్మ, కర్పూర లలితమ్మ, పొత్తూరి సుబ్బమ్మ, బల్ల లలితమ్మ, రావి రత్నమ్మ, కొల్లా సుబ్బమ్మ, చిట్టెకని వెంకటరత్నం, యార్లగడ్డ రత్నమ్మ, యార్లగడ్డ కమలమ్మ, కొల్లా సుబ్బారావు, యం. నాగేశ్వరరావు, ఎ. సుబ్బారావు గార్లు బంగారు ఉంగరాలు, గాజులు విరాళమిచ్చారు.

రక్షణనిధికి రేపల్లె విద్యార్థుల శ్రమదానం

రేపల్లె, ఫిబ్రవరి 1:— స్థానిక జిల్లా పరిషత్ ఎక్స్‌టెన్షన్ స్కూలు విద్యార్థులు తాము మిఠాయికి ఖర్చుచేసే 150 రూపాయలు రిపబ్లిక్ దినోత్సవంనాడు రక్షణ నిధికి యివ్వడానికి తీర్మానించారు. వీరు తోగడ రు. 475 లు రక్షణ నిధికి పంపారు. ఇవికాక ఇచ్చట ప్రభుత్వ రోడ్ రవాణా సంస్థ వారు నిర్మిస్తున్న కట్టడాలలో రు. 200 మట్టిపని చేసి రక్షణ నిధికి యివ్వడానికి తీర్మానించారు. విద్యార్థుల సమావేశానికి జిల్లా మున్సిఫ్ శ్రీ వాడాల వెంకటకృష్ణమూర్తి అధ్యక్షత వహించి, విద్యార్థులు ముఖ్యంగా క్రమశిక్షణ, దేశభక్తి, గురుభక్తి అలవర్చుకోవలెనని బోధించారు. ఆటపాటలలో గెలుపొందిన విద్యార్థులకు యోగ్యతాపత్రాలు బహూకరించారు.

పెద్దాపురం తాలూకాలో రు 72,000 వసూలు

పిఠాపురం, ఫిబ్రవరి 1— ముఖ్యమంత్రి డాక్టర్ నీలంసంజీవరెడ్డి తూర్పుగోదావరిజిల్లాలో పర్యటిస్తూ నిన్న గొల్లప్రోలు వచ్చారు. పెద్దాపురం శాసనసభ్యులు శ్రీ పంతం పద్మనాభం, పరిషత్తు అధ్యక్షులు శ్రీతోటరామస్వామి ఆయనకు స్వాగతమిచ్చారు.

పెద్దాపురం తాలూకారూ.72,000 యుద్ధనిధికివసూలుచేసినందుకుముఖ్యమంత్రి సంతోషం ప్రకటించారు.

శ్రీ నీలంసంజీవరెడ్డి మధ్యాహ్నం 2 గంటలకు గొల్లప్రోలు నుంచి రావపల్లి వచ్చి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనానికి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంలో ముఖ్యమంత్రికి వినతిపత్రాలుసమర్పిస్తూ ప్రత్తిపాడు పంచాయితీ సమితి రు.63,000 లు, శంఖవరం రు. 34,000, గొల్లప్రోలు పంచాయితీ సమితి రు.62,000లు సమర్పించాయి. ఏలేరు ప్రాజెక్టు స్కీమును అమలుపర్చవలసిందిగా కోరారు.

గొల్లప్రోలు హైస్కూలు విద్యార్థులు, ఉపాధ్యాయులు నిన్న వసూలుచేసిన రు. 116—లు ముఖ్యమంత్రికి సమర్పించారు.

రాచపల్లి నుంచి సాయంత్రం పిఠాపురం వచ్చి మునిసిపల్ బహిరంగ నాటకశాలకు ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం చేశారు. పిఠాపురం మునిసిపాలిటీవారు గొప్పనాటకశాలను నిర్మించినందుకు అభినందించారు.

శాసనసభ్యులు శ్రీ రావుభావన్న, మునిసిపల్ అధ్యక్షులు శ్రీ డి. వి. కే. సూర్యారావు, తాలూకా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ యాళ్ళ సూర్యనారాయణమూర్తి, ముఖ్యమంత్రికి వినతిపత్రములు సమర్పించి పిఠాపురంలో నీటిసరఫరా స్కీమును అమలుపరచమని ముఖ్యమంత్రిని కోరారు. శ్రీ సత్తెనపల్లి కుక్కుటేశ్వరరావు వందన సమర్పణ చేశారు.

ఈసభలోపెక్కుమందిబాలురు,బాలికలుబంగారు ఆభరణములు ముఖ్యమంత్రికి సమర్పించారు. అందులో శ్రీ చక్రవర్తుల సత్యరాజ 5 సంవత్సరముల బాలుడు అతను యిదివరకు నుంచి దాచుకొన్న రు. 5 లు పెద్దలకు తెలియకుండా తీసుకొనివచ్చి ముఖ్యమంత్రికి సమర్పించారు.

గూడూరు డివిజన్‌లో రు 2,85,000/—వసూలు

గూడూరు డివిజన్‌లో రక్షణ నిధికి గత డిసెంబర్ 1 వ తేదీనుంచి జనవరి 31 వ తేదీ వరకు 2,85,000 రూపాయలు వసూలయినట్లు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీ డి. రామదాస్ ప్రకటించారు. ఈ మొత్తం డివిజన్‌లో మైకా యజమానులు, ఎగుమతిదారులు,మైకా కార్మికులు యిచ్చినది.

కోరుకొండలో నాటక ప్రదర్శనద్వారా నిధికి రు 3,000 సేకరణ

రాజానగరం, ఫిబ్రవరి 2 :— తూర్పు గోదావరిజిల్లా కోరుకొండ బ్లాకు ప్రజా రక్షణ మండలి ఆధ్వర్యాన యీమధ్య పంచాయితీ సమితి నాట్యమండలి వారిచే జాతీయ రక్షణ నిధి సహాయార్థం ''అపరాధి''నాటక ప్రదర్శనం జరిగింది. సుమారు రు. 3,000 లు విరాళాలు యీ ప్రదర్శనవల్ల వచ్చినవి.

ఈసందర్భంగా కోరుకొండ సమితి అధ్యక్షులు శ్రీ పుల్ల సత్యనారాయణమూర్తి, బి. డి. ఒ. శ్రీ డి. బసవరాజు, ఎస్. ఇ. ఒ. శ్రీ రావుల సూర్య నారాయణమూర్తి, జిల్లా నేషనల్ సేవింగ్సు ఆర్గనైజరు శ్రీ మల్లిడి రఘురామారావు రక్షణ నిధి సేకరణావశ్యకతను గురించి ప్రసంగించారు. శ్రీ బొబ్బిలి జనార్దనరావు నాటకం డైరెక్టు చేశారు. శ్రీయుతులు కొల్లిసేరం వెంకట్రావు, వై. సత్యనారాయణమూర్తి, ఎస్. జాన్, ఆర్. హాస్‌నార్, శ్రీ దేశాల గోవిందరాజులు, కుమారి రాజునకుమారి ప్రభృతులు పాత్రలు ధరించారు.



తణుకులో జరిగిన జూనియర్ రెడ్‌క్రాస్ కౌన్సిలర్ల శిక్షణా కేంద్రంలోని ఉపాధ్యాయులు

నాయుడుపేటలో మంచినీటి సరఫరా పథకం

మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డిచే శంకుస్థాపన

గూడూరు, ఫిబ్రవరి 2:— నాయుడుపేట పంచాయితీ ప్రాంతానికి మంచినీరు సరఫరాచేసే స్కీముకు స్వర్ణముఖి గట్టున ఇరిగేషన్ శాఖ మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి గతబుధవారం శంకుస్థాపన చేశారు.

మంత్రి తనకు సమర్పించిన స్వాగత పత్రానికి సమాధానమిస్తూ సేద్యం అన్నిటిలో వ్యవసాయోత్పత్తులకు అగ్రప్రాధాన్య మివ్వబడుతున్నదని చెప్పారు. నెల్లూరు, కడప, చిత్తూరు జిల్లాలలో ఏటా 80 లక్షల రూపాయలు మైనర్ ఇరిగేషన్ స్కీములకు వెచ్చించ బడుతున్నదని తెలియజేశారు. 45 కోట్ల రూపాయలు అంచనా రూపొందింపబడిన సోమశిల, శ్రీశైలం, తుంగభద్ర ప్రాజెక్టులు పూర్తి అయినతరువాత రాయలసీమ జిల్లాలకు విద్యుచ్ఛక్తి సరఫరా కాగలదని వక్కాణించారు. థర్మల్ స్టేషనులో 30 మెగావాట్ల జనరేటర్ ఏర్పాటుచేయడం ప్రారంభించేవరకు నెల్లూరు జిల్లాలో విద్యుత్ కొరత తీరదన్నారు.

ఇంతకుముందు పంచాయితీ ప్రెసిడెంటు శ్రీ పి. శంకరయ్య మంత్రికి స్వాగతపత్రం సమర్పించి సమితి వైద్యశాల సక్రమంగా పని చెయ్యడం లేదని చెప్పారు. ఈ ఆసుపత్రిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవలసిందిగా కోరారు. కైవల్యానదిపై వంతెన నిర్మించ వలసిందని ఇరిగేషన్ పనులకు విద్యుత్ సరఫరా చేయవలసిందని కోరారు.

సోమశిల ప్రాజెక్టు

కోట పంచాయితీసమితి అధ్యక్షుడు శ్రీ ఎన్. శ్రీనివాసులురెడ్డి ఈ జిల్లాలో వ్యవసాయోత్పత్తి పెరుగుదలకు సోమశిల ప్రాజెక్టు నిర్మాణం అనివార్యమన్నారు ఈ ప్రాజెక్టును మంత్రి త్వరలో మంజూరు చెయ్యగలరన్న ఆశాభావాన్ని ఆయన ప్రకటించారు.

జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ ఎన్. చంద్రశేఖరరెడ్డి తన ప్రసంగంలో నీటిసరఫరా పథకానికి అంచనావేయబడినఖర్చులోనూటికి 75 వంతులు ప్రభుత్వం గ్రాంటు లభించడం పంచాయితీ అదృష్టమన్నారు.

అనంతరం మంత్రి పరిషత్ సంక్షేమ కార్యక్రమంక్రింద పేదలయిన యానాదులకు బట్టలు పంచిపెట్టారు.

విరాళాలు

కుమారి చెంబేటి భారతమ్మ మంత్రికి పూలమాలవేసింది. అబాలిక(6) తన చెవికమ్మలు రక్షణ నిధికి మంత్రికిచ్చినది. ఉపాధ్యాయుడు శ్రీ జి. వెంకయ్య, కో ఆపరేటివ్‌బ్యాంక్ ఇన్‌స్పెక్టర్ శ్రీ యం. కస్తూరిరెడ్డి చెరి ఒక బంగారపు ఉంగరం యిచ్చారు. పండ్లవర్తకుడు శ్రీ యం. సుబ్బయ్య చేతి గడియారం యిచ్చాడు.

యలమంచిలిపంచాయతీ బై-ఎలెక్షన్

యలమంచిలి, ఫిబ్రవరి 1 :— యలమంచిలిలోని విల్లక్కుపేట వార్డు సభ్యుడు పంచాయతీ ప్రెసిడెంటు శ్రీ ఓరుగంటి లక్ష్మీనారాయణ చనిపోయిన కారణాన ఖాళీ అయిన సీటుకు గత 29 వ తేదీని ఎన్నికలు జరిగినవి. ఎన్నికలలో పోటీ చేసిన శ్రీ హోరుగంటి కేశవరావుకు 262 వోట్లు, ప్రత్యర్థి శ్రీ రంగా వెంకట్రమణకు 202 వోట్లు వచ్చినందున శ్రీ హోరుగంటి కేశవరావు ఎన్నుకోబడినట్లు ఎన్నికోద్యోగి ప్రకటించారు. శ్రీ కేశవరావు చనిపోయిన శ్రీ లక్ష్మీనారాయణ సోదరుడే.

తాడేపల్లిగూడెంలో నాటకకళాశాల ప్రారంభం

తాడేపల్లిగూడెం,ఫిబ్రవరి ... రక్షణ కళాశాల శ్రీ తిరుపతి వెన్నా ... ప్రారంభింపబడింది. ఈ సందర్భంలో సభకు ... నడింపల్లి నారాయణరాజు భాగవతార్ అధ్యక్షత వహించారు. శ్రీయుతులు మాణిక్యాలరావు ప్రభృతులు ప్రసంగించారు. శ్రీ మల్లాది సూర్యనారాయణ ఈ కేంద్రానికి ప్రధాన శిక్షణాచార్యులుగా వుండుటకు అంగీకరించారు. ఈ కళాశాలలో ప్రస్తుతం 45 మంది శిక్షణ పొందుతున్నారు.

శ్రీ ఎ. బలరామశాస్త్రి, శ్రీయుతులు తిరుపతి రామానుజ సూరి, పి. అప్పారావు గానకచేరీ చేశారు.

కొలంబో ప్రతిపాదనలు

ఆమోదయోగ్యం కావని జనసంఘనాయకుని అభిభాషణ

బాపట్ల, ఫిబ్రవరి 1 :— బాపట్ల పట్టణ భారతీయ జనసంఘం ఆధ్వర్యాన గత 29 వ తేదీని పట్టణ జనసంఘ కార్యాలయం ఎద్ద శ్రీ మానసంపూడి విష్ణువర్ధనరావు అధ్యక్షతను జరిగిన బహిరంగసభలో అఖిలభారత జనసంఘ కార్యదర్శి శ్రీ జగన్నాథరావుజోషి మాట్లాడుతూ, కొలంబో ప్రతిపాదనలు మనకు ఆమోదయోగ్యం కావని, వాటిని అంగీకరించడంవల్ల యిప్పటికే కోల్పోయిన భారత భూభాగంపై మన హక్కును వదులుకోవలసి వుంటుందని అన్నారు. కొలంబో ప్రతిపాదనలు ఆమోదించడం ఆత్మహత్యా సదృశమన్నారు. ఏనాటికైనా చైనావారిని భారత భూభాగంనుండేకాక, టిబెట్టుపై కూడా అధికారం లేకుండా చేయాలని అన్నారు. ప్రభుత్వం వాస్తవిక దృష్టితో నిర్దుష్టమైన, నిర్దిష్ట వైఖరిలో చైనావారితోను, పాకిస్తాన్‌తోను మెలగాలని అన్నారు.

శ్రీ జోషి దేశంలోని రాజకీయ పరిస్థితులను సమీక్షిస్తూ, ప్రభుత్వం ప్రజాస్వామిక విధానాలను అవలంబించడం లేదని, వ్యక్తిగత, ముఠా రాజకీయాలకే ప్రాధాన్యం యిస్తూ, దేశంలోని వివిధ పక్షాలను పెల్లుబికివచ్చే ప్రజాభిప్రాయాన్ని సమీకరించలేక పోతున్న దన్నారు. కమ్యూనిస్టులను గూర్చి మాట్లాడుతూ, జాతీయ సమైక్యానికి భారత కమ్యూనిస్టుపార్టీ విఘాతం కలిగిస్తున్నదని, వారి చర్యలను జాగ్రత్తగా కనిపెడుతూ, అదుపులో పెట్టాలని అన్నారు.

ఆంధ్రప్రాంత జనసంఘ కార్యదర్శి శ్రీ కొల్లిపర్ల వెంకటేశ్వర్లు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విధానాలను గూర్చి మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రజాస్వామిక విధానాలకు యేనాడో స్వస్తి చెప్పిందని, దానికి తార్కాణం భూమిశిస్తు విధానాలు, ఇంగ్లీషు బోధన ముప్పుగునని అని అన్నారు.

శ్రీ రామాచార్యులు కూడ మాట్లాడారు.

బాపూజీ వర్ధంత్యుత్సవంలో పారిశుద్ధ్య కార్యక్రమం

పెరవలి, ఫిబ్రవరి 2:— గాంధీజీ వర్ధంతి సందర్భంలో పశ్చిమగోదావరిజిల్లా పెరవలి శ్రామిక విద్యాకేంద్ర పరిసరాలలో గత 30 వ తేదీ ఉదయం శ్రీ ప్రత్తి శేషయ్య, శ్రీ టి. నారాయణమూర్తి ఆధ్వర్యాన పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహించ బడినది.

విద్యాకేంద్రంలో శ్రీ తల్లాప్రగడ నారాయణమూర్తి ఆచార్యత్వాన ఈశ్వరోపాసన సూత్రయజ్ఞం, పూజ్యబాపూజీ జీవితవిశేషాల సంస్మరణ జరుపబడినవి.

నరేంద్రపురంలో అఖిలభారత బాల్ బాడ్మింటన్ పోటీలు

రాజానగరం, ఫిబ్రవరి 2 :— ఇక్కడ నరేంద్రపురంలో 8 వ తేదీ నుంచి 12 వరకు త్రిమూర్తులవారి కల్యాణోత్సవాలు జరుగుతవి. ఈ సందర్భంలో నాటక, నాట్య ప్రదర్శనలు జరుగుతవి. ఆలయంవద్ద ఆలిండియా బాల్‌బాడ్మింటన్ సింగిల్స్ అండ్ డబుల్సు పోటీలు నిర్వహింపబడును. నెగ్గినవారికి రన్నర్సు అప్‌కు రజత పాత్రలు, బహూకరింపబడును.

నిడమర్రు చెడుగుడు పోటీలలో మంగళగిరిజట్టు గెలుపు

నిడమర్రు, ఫిబ్రవరి 1 :— కృష్ణాజిల్లా 'నిడమర్రు'లో ఆదివారం యువజనసంఘం నిర్వహించిన తృతీయ చెడుగుడు టోర్నమెంటు పిరాంజనేయ మెమోరియల్స్ మంగళగిరి (కెప్టెన్ శ్రీ బి. రాజారావుజట్టు) విన్నర్సు గాను, ఎం. బి. టి. రిక్రియేషన్‌క్లబ్ విజయవాడ (కెప్టెన్ శ్రీ జె. బయ్యార్జునరావు) జట్టు రన్నర్స్ గాను వచ్చారు.

స్పెషలు బహుమతిని శ్రీ బి. కోటేశ్వరరావు (ఎం. బి. టి.) అందుకున్నారు.

తెనాలిలోని మోడరన్ ఇన్‌స్టిట్యూటు విద్యార్థి సంఘం ఏడవ వార్షికోత్సవం శ్రీ టి. వీరరాఘవస్వామి అధ్యక్షతను యీమధ్య జరిగింది. ప్రిన్సిపల్ శ్రీ డి. నారాయణరావు స్వాగతం చెప్పారు. శ్రీయుతులు బి. సుబ్రహ్మణ్యశాస్త్రి, హెడ్మాస్టరు శ్రీ కె. రాజబాలయ్య ప్రసంగించారు. డాక్టరు యం. ఎన్యాసమ్మ (సఫల్య ఆస్పత్రి అసిస్టెంట్ సర్జన్) పోటీలలో నెగ్గినవారికి బహుమతులు పంచారు. (మ. వి.)

శ్రేయోరాజ్యానికి మతం కూడా ముఖ్యమే

విజయవాడ న్యాయవాద సంఘంలో శ్రీ కుర్తాళం స్వామి వివరణ

విజయవాడ, ఫిబ్రవరి 2:— దైనందిన న్యాయవాదవృత్తికి సంబంధించిన విషయాలలో కంటె న్యాయశాస్త్ర ప్రత్యేకశాఖలలో క్షుణ్ణమైన పరిజ్ఞానం పొందడానికి యువ న్యాయవాదులు కృషిచేయవలెనని కుర్తాళం సిద్ధేశ్వరీ మఠాధిపతి శ్రీ స్వామీ త్రివిక్రమ రామానంద భారతి సూచించారు.

స్థానిక న్యాయవాద సంఘంలో ప్రసంగిస్తూ శ్రీ రామానంద భారతి శ్రేయోరాజ్యానికి శాసనసభ, నిర్వాహకవర్గం, న్యాయస్థానం— ఈ మూటితోపాటు మతం కూడా ముఖ్యమని నిజానిజాలు వేర్పరచి వాదించగల న్యాయవాదులు సంఘానికి నేతలు కాదగినవారని వ్యాఖ్యానించారు.

వెంకటగిరి సింహాసనం మీది బంగారం

రక్షణబాండ్లకు వినిమయం

గూడూరు, ఫిబ్రవరి 2:— రవూరము ఆరు కలాబ్దాలు వెంకటగిరి జమీందారు శ్రీ వి. ఎస్. కృష్ణయ్యచంద్ర బహదూర్‌కు తరతరాలుగా సంక్రమిస్తున్న సింహాసనంపై పొదిగిన బంగారు రేకులు 7,460 గ్రాముల బరువుకలది జాతీయ రక్షణ నిధికి యిచ్చి బాండ్లు తీసుకున్నారు. బంగారాన్ని ఆయన గూడూరులోని స్టేటుబ్యాంకిలో దాఖలుచేశారు.

ఆసమయంలో జాతీయ రక్షణనిధి ఇన్‌చార్జి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్(గనులు) శ్రీ డి. రామదాస్ అక్కడ వున్నారు.

అమరావతిలో క్లబ్‌మాస్టర్ల శిక్షణ శిబిరం

తాడికొండ, ఫిబ్రవరి 1:— భారత్ స్కౌట్సు అండ్ గైడ్సు యాజమాన్యాన, గుంటూరు తాలూకా అమరావతిలో గత17వతేదీనుంచి 23వ తేదీ వరకు కబ్ మాస్టర్ల శిక్షణ శిబిరం నిర్వహింపబడింది. తాడికొండ పంచాయతీసమితిలోని ఏరియాకు ప్రత్యేకింపబడిన ఈ శిబిరానికి విద్యావిస్తరణశాఖాధికారి శ్రీ స్వర్ణ ఆయోధ్య రామయ్య ప్రారంభోత్సవం చేశారు.

గుంటూరు జిల్లా స్కౌట్సు అండ్ గైడ్సు అసిస్టెంటు కమిషనరు శ్రీ జి. రంగారావు శిక్షితులకు ఈ వారంరోజులు శిక్షణ యిచ్చారు.

శిబిరం ముగింపు దినమున జరిగిన సభలో ఉన్నతపాఠశాలహెడ్‌మాస్టరుస్కౌటుమాస్టర్లు శ్రీ సి. హెచ్. కె. సిద్ధాంతి ప్రభృతులు పాల్గొన్నారు. ఈ సమితిలోని 23మంది ఉపాధ్యాయులు యిచట శిక్షణ పొందారు.

శిక్షణాకాలంలో సమితి అధ్యక్షులు శ్రీ జి. కనకయ్య, విస్తరణశాఖాధికారి శ్రీ పి. సత్యనారాయణరావు శిబిరాన్ని సందర్శించారు. (మ. వి.)

సుదిమెళ్లలో దళపతుల శిక్షణ

ఎల్లందు, ఫిబ్రవరి 2 :— సుదిమెళ్ళ బ్లాకు పంచాయితీ సమితులనుంచి ఎన్నుకున్న దళాధిపతులకు శిక్షణ శిబిరం ఏర్పాటు చేయబడింది. బ్లాకు అధ్యక్షులు శ్రీ ఎన్.శంకరరావుచే శిబిరానికి ప్రారంభోత్సవం గావింపబడింది. దళాధిపతులకు బ్లాకు పంచాయితీ ఉద్యోగులచే ఆహార స్వయం పోషకం, అధికాహారోత్పత్తి, పశువైద్యం, గ్రామీణ సహకారం, ప్రాథమిక వైద్యసేవ, మొదలగు విషయాలలో శిక్షణ గరుపబడింది. దళాధిపతులకు కవాతు, డ్రిల్లు, స్థానిక పోలీసు సబ్‌ఇన్స్‌పెక్టరు శిక్షణ జరుపబడింది.

ఆత్యయిక పరిస్థితులలో తీసుకొనదగు రక్షణ విధానం గురించి బోధింపబడింది.

దళాధిపతులకు తమ పంచాయితీగ్రామాలలో రక్షణ దళాలను సమితులద్వారా ఏర్పాటుచేసి శిక్షణ గరుపవలసిన విధానం నేర్పబడింది. ఎల్లందు పట్టణ దళాధిపతి, పురపాలక సంఘ సభ్యులు శ్రీ చేపూరి వెంకన్న స్థానిక భోజనవసతి ఏర్పాటు చేశారు.

నల్లజర్లలో దళపతులకు శిక్షణ కేంద్రం

తాడేపల్లిగూడెం, ఫిబ్రవరి 1:— నల్లజర్లలో దళపతుల శిక్షణ కేంద్రము 19 నుంచి 23 వరకు నిర్వహింపబడింది. అనంతపల్లి పోలీసు సబ్‌ఇన్స్‌పెక్టరు తర్ఫీదు యిచ్చారు. ఇతర విస్తరణాధికారులుయింకా ఉపన్యాసములు యిచ్చారు.

శ్రీ పి. వి. హనుమంతరావు (వ్యాస వెటర్నరీ అసిస్టెంటు అధికారి) శిక్షణ పొందినవారికి సర్టిఫికెట్లు యిచ్చారు.

వివేకానందస్వామి జయంత్యుత్సవంలో వక్తృత్వ పోటీలు

యలమంచిలిలో

యలమంచిలి, ఫిబ్రవరి 2 :— స్వామి వివేకానంద శతవార్షికోత్సవం జిల్లా పరిషత్తు బాలికోన్నత పాఠశాలలో శ్రీ ఆకెళ్ళ పాండురంగారావ్(అధ్యక్షులు)అధ్యక్షతను జరుపబడింది. ఈ సందర్భంలో స్కూలు బాలికలకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు జరుపబడినవి.

సభలో కుమారి జి. లక్ష్మి ప్రధానోపాధ్యాయిని శ్రీమతి కామేశ్వరి, సహోపాధ్యాయిని, వివేకానందుని జీవిత చరిత్ర, సందేశములను గూర్చి మాట్లాడారు.

పోటీ పందెములలో గెలుపొందిన బాలికలకు అధ్యక్షుల నిచే బహుమతులు పంచిపెట్టబడెను. ఉన్నతోపాధ్యాయిని వందన సమర్పణతో సభ ముగిసింది.

ఇంతకు ముందుగా ఈ గ్రామమున గల స్త్రీ భవనములో పరిషత్ ఉన్నత బాలికా పాఠశాల ప్రధానోపాధ్యాయిని కుమారి వంపాలక్ష్మి అధ్యక్షతను వివేకానందుని శతవార్షికోత్సవం జరుపబడింది. కుమారి పి. లలిత, శ్రీమతి కామేశ్వరి, వివేకానందుని జీవితము, సందేశమును గురించి మాట్లాడిరి. సమితి కార్యకర్త శ్రీ పొట్టుముత్తు వెంకట సూర్యనారాయణ వందన సమర్పణను గావించారు.

మతానికి జీవం పోసిన మహాత్ముడు

రాజమండ్రిలో వివేకానందస్వామికి జోహారు

రాజమండ్రి, ఫిబ్రవరి 1 :— వివేకానంద స్వామి శతజయంతి మహోత్సవాల సందర్భంగా గత 30 వ తేదీని శ్రీ రామకృష్ణ సేవాసమితిలో మహిళల బహిరంగసభ జరిగింది. శతజయంతి ఉత్సవ సంఘం రాక్ మెమోరియల్‌సంఘం రాజమండ్రి శాఖ మహిళావిభాగం ఆధ్వర్యాన ఈ సభ ఏర్పాటు గావించబడింది.

మహిళా విభాగ్ కార్యదర్శిని శ్రీమతి వేలూరి కామేశ్వరి సభికులకు స్వాగతం చెప్పారు.

శ్రీమతి ఆదుర్తి భాస్కరమ్మ సభకు అధ్యక్షత వహిస్తూ, ''స్వామి వివేకానంద అనేకమంది హిందువులను పాశ్చాత్య వ్యామోహంలో పడి క్రైస్తవులయిపోకుండా కాపాడాడనీ, అతి ప్రాచీనమైన మన హిందూ మతానికి ఒక కొత్త తేజాన్నీ, వెలుగునూ యిచ్చాడనీ, మతమన్నా, వేదాంతమన్నా, కేవలం ముక్కుమూసుక కూచోవటమే కాక దరిద్ర నారాయణసేవ చేయుమనే సదీవ సందేశాన్నిచ్చారని అన్నారు.

శ్రీమతి ద్రోణంరాజు లక్ష్మీబాయమ్మ (ఎం. ఎల్. సి.) మాట్లాడుతూ, రామకృష్ణ పరమహంస స్వామి వివేకానందులు, 'భారతస్త్రీకి ఇచ్చిన మహోన్నత స్థానమూ, చేసిన మహా గౌరవమూ, స్త్రీజాతి ఎన్నటికీ మరువరాదని స్వామి వివేకానంద అన్యమతాల ఝంఝామారుతాన్ని ఎదిర్చనిల్చి స్వమత తెలివితేటలు హిందూసమాజానికి నేర్పడానికి స్వసుఖాన్ని మరచి, అవిరళకృషి సాగించారని' చెప్పారు.

శ్రీమతి జి. పుల్లమాంబ ''విద్యావతులు వివేకానందుని ఆదర్శములను చదివి గ్రహించి, సాధ్యమైనంత వరకు తాము ఆచరణలో పెడుతూ, జనసామాన్యంలో ప్రచారం చెయ్యాలని స్వామి వివేకానంద రామకృష్ణమఠాన్ని స్థాపించడంతో ఆ ఆశ్రమ గౌరవానికేఒకకొత్తవన్నె వచ్చిం''దనీ, చెప్పారు.

శ్రీమతి అద్దేపల్లి వివేకానందదేవి , శ్రీమతి దాట్ల సత్యవతిరాజ కూడా ప్రసంగించిన తరువాత రాజమండ్రి మునిసిపల్ కమిషనర్ సతీమణి శ్రీమతి విమలా టాకూర్‌లాల్ ఇటీవల మహిళా విభాగ్ పట్టణంలోని వివిధపాఠశాలల విద్యార్థినులలో జరిపిన వక్తృత్వ, వ్యాసరచన (వివేకానంద జీవితంపై) పోటీలలో గెలుపొందిన 11 మంది బాలికలకు బహుమతులు అందజేశారు.

కార్యదర్శిని శ్రీమతి వేలూరి కామేశ్వరి వందన సమర్పణ గావించారు.

తాడిమళ్లలో వివేకానందుని జయంతి

భీమవరం, ఫిబ్రవరి 1 :— వివేకానంద స్వామి శతజయంతి ఉత్సవ సందర్భంగా శ్రీ తాడిమళ్ళ రామమందిరంలో గత 27, 28 తేదీలలో సభలు యేర్పాటు చేయబడినవి. శ్రీయుతులు బొమ్మల ఆద్యుతరామయ్య, డి. అర్కసోమయాజులు, పి. రాజారావు, బి. నరసింహారావు, అద్వైత సిద్ధాంతాలను గురించి ప్రసంగించారు. శ్రీ తాడిమళ్ళ జగన్నాథరావు వందనసమర్పణ చేశారు.

వడ్డేవారిపాలెంలో

రేపల్లె, ఫిబ్రవరి:—1 వడ్డేవారిపాలెం లోని శ్రీమతి సావిత్రిగజేశన్ స్కూలులో శ్రీ కొట్టు సత్యనారాయణఅధ్యక్షతను స్వామి వివేకానంద జయంతి జరిగింది. స్వామి జీవిత విశేషాలను గురించి ప్రముఖులు ఉపన్యసించారు. శ్రీ వడ్డి వెంకటేశ్వరరావు వందనసమర్పణ గావించారు. రిపబ్లిక్ దినోత్సవంతో 1,000 మందికి అన్నప్రదానం చేశారు.

భీమవరంలో వివేకానందజయంతి

భీమవరం, ఫిబ్రవరి 2 :— స్వామి వివేకానంద శత జయంతి ఉత్సవాలు యిచ్చట శ్రీ విజయభారతి ట్యుటోరియల్ కాలేజీ విద్యార్థులు వైభవంగా జరిపారు. కాలేజీ ప్రిన్సిపాలు శ్రీ పులగం సుబ్బారావు, జె. ఎస్. ఆర్. సోమయాజులు, ప్రసంగించారు. స్వామి వివేకానంద చిత్రపటాన్ని స్వామి చైతన్యానంద సరస్వతి ఆవిష్కరించారు.

ఈ సందర్భంలో జరిగిన సభకు శ్రీ చిలుకూరి నీరధ్రదశాస్త్రి అధ్యక్షత వహించారు. శ్రీయుతులు ఎస్.ఆర్.రాజేశ్వరరావు, పోడూరి బోస్, కొండూరి నరసింహం, ఎం. కృష్ణస్వామి, భుజంగరాయమూర్తి ప్రభృతులు మాట్లాడారు.

నర్సాపురం, ఫిబ్రవరి 2:— నర్సాపురం మున్సిపల్ చైర్మన్ శ్రీ కురిశేటి రామకృష్ణమూర్తి తన ద్వితీయ పుత్రిక చిరంజీవి సౌభాగ్యవతి పార్వతీవర్ధనమ్మను, భీమవరం వాస్తవ్యులు శ్రీ మంగిపూడి [illegible] ద్వితీయ పుత్రుడు చి. వెంకటరత్నంకు ఇచ్చి మొన్న వారం తన భవనంలో వివాహం జరిపారు. ఈ సందర్భంలో వేద పండితులకు సత్కారం జరిగింది.

పూవు మీ అదృష్టం చెప్పగలదు

మీ భవిష్యత్తులో ఏమి జరుగబోతున్నదీన్నీ, మీ సరియైన పరిష్కారమును తెలిసికొని మీరు తెలుసుకొనగోరినట్లు యితే ఒక పోస్టు కార్డు పైన మీకు ఇష్టమైన ఒక పుష్పము పేరువ్రాసి మాకు వ్రాయు తేదీ, నెల వివరములున్నా, మీ సరియైన చిరునామాయున్నూ వెంటనే వ్రాసి పంపండి. జ్యోతిష శాస్త్రమునందలి రహస్య గణితము మూలముగా మేము మీరు కార్డు వ్రాసిన తేదీ లగాయతు 12 మాసముల లోని మీయొక్క అదృష్టము, లాభ నష్టములు, జీవిత మార్గము, ఏ వ్యవహారములో మీకు జయము కలుగునో, ఉద్యోగం విషయంలో మంచిచెడ్డలు, మార్పులు, ఆరోగ్య విషయము, పరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, నిధి నిక్షేపములు, లాటరీ, ఆకస్మాత్తు ద్రవ్యలాభము మొదలగువానిని గురించి స్పష్టముగా మావారిగా వ్రాసి రు. 1-25 వ. పై. లకు మాత్రము వి. పి. గా పంపగలము. (వి. పి. చార్జీలు ప్రత్యేకం. దుష్టగ్రహము లేనైనా ఉన్న శాంతివిధానం తెలుపగలము. వివరములు మాపూరీపైన పంపబడును. మాకొట్లు తృప్తిగా లేని ఎడల పైకం వాపసు. ఒకసారి పరీక్షించండి. ఆడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

Pt. Dev Dutt Shastri, Raj Jyothish (AV): JULLUNDUR CITY.

జమ్మివారి లివర్‌క్యూర్
పిల్లల లివర్, స్ప్లీన్ వ్యాధులకు

దిగువచోట్ల క్రమం తప్పకుండ నెలసరి సంప్రతింపులు

స్థలము	తేది	వేళలు	అడ్రసు
నెల్లూరు	6	ఉ. 9 నుండి 12	అజంతా హోటలు, ట్రంక్‌రోడ్
సికిందరాబాద్	8	ఉ. 9 నుండి 12	తాజ్‌మహల్ హోటల్,సరోజినీ దేవి రోడ్.
హైదరాబాద్	9	ఉ. 9 నుండి 12	న్యూ తాజ్ మహల్ హోటల్, రెడ్డెస్ రోడ్డు.
తెనాలి	12	ఉ. 9 నుండి 11	కన్యకాపరమేశ్వరీ సత్రం.
చీరాల	13	సా. 3 నుండి 5	రాజ్‌మహల్ లాడ్జి, రైల్వేస్టేషన్ దగ్గర.
గుంటూరు	14	ఉ. 9 నుండి 12	మెడికల్ స్టోర్సు, కొత్తపేట.
మచిలీపట్నం	16	ఉ. 10 నుండి 12	ఆనంద ఫార్మసీ, నెహ్రూరోడ్.
రాజమండ్రి	19	సా. 3 నుండి 6	ఈశ్వరదాస్ అండ్ కంపెనీ, ఇన్నీసుపేట.
కాకినాడ	20	ఉ. 9 నుండి 11	వి. ఎస్. మూర్తి అండ్ సన్, మెయిన్ రోడ్.
మదనపల్లి	28	ఉ. 9 నుండి 11	బృందావన్ లాడ్జి.
చిత్తూరు	30	ఉ. 9 నుండి 11	ఓరియంటల్ లాడ్జి, హైరోడ్.
తిరుపతి	30	సా. 3 నుండి 5	డాక్టర్ ఆర్. గోపీనాథ్, 28, గంగుంట్ల మంటపంవీధి.

జమ్మి వెంకటరమణయ్య అండ్ సన్స్,
17/283, హిందీ వీధి, గాంధినగర్ పి. ఓ., విజయవాడ-3.

బ్రాంచి:
ఓరుగంటివారి వీధి, విజయనగరం.

గమనిక: ఎప్పుడైనసరే మా క్లినిక్‌లో అన్ని రోజులలోను సలహాలు ఇవ్వబడును.

వనస్పతి

...భారతదేశములో ఆహార శుద్ధతకు ప్రమాణముగా ఉంటోంది!

వనస్పతి ఎంతో శుద్ధమైన ఆహారము కనుక భారతదేశములో లక్షలాది మంది జనులు దానిని ప్రతి రోజు వాడతారు. ప్రజలఆరోగ్యమును కాపాడుటకు ప్రభుత్వము మరియు వనస్పతి తయారీదారులు వనస్పతిని అత్యంత శుద్ధమైనదిగా లభించేలా చూచుటకు కఠినమైన పద్ధతులను నియమించేరు. ఆ పద్ధతులకు సరిగా సరిపోయేలా మాత్రమే వనస్పతి తయారుచేయబడుతోంది. అది శుద్ధమైన, ఎంతో శ్రేష్ఠమైన శాక జిడ్డు పదార్థముగా ఉండేలా నిశ్చయపరచుటకు తయారులో ప్రతి దశలోను అది పరిశీలింపబడుతోంది!

శ్రేష్ఠమైన శాక నూనెలను శుద్ధికరించి, చెడు వాసనను తీసివేసి, హైడ్రొజెనేట్ చేసి మరియు విటమినులుచేర్చి తయారు చేయబడినది వనస్పతి. దాని ప్రతి గ్రాము లోను ఇంటర్‌నేషనల్ యూనిట్లు విటమిను 'ఏ' మరియు 2 ఇంటర్‌నేషనల్ యూనిట్లు విటమిను 'డి'తో పుష్టికరముగా చేయబడినది. కనుక వనస్పతి శ్రేష్ఠమైన పేరుకొన్న జిడ్డుపదార్థము అంత పోషకవంతమైనదీ మరియు మామూలు జిడ్డుపదార్థముల కంటె ఎక్కువ పోషకవంతమైనదీను. అంతేకాకుండా, దాని శుద్ధత మరియు ఆహార విలువ పాడవకుండా గ్యారంటీగా ఉండేలా అది ఆరోగ్యరక్షక పద్ధతులలో డబ్బాలలో ప్యాకుచేయబడి సీలు చేయబడుతోంది. ఈ విధముగా ఒక వంటకు వాడే జిడ్డుపదార్థము యివ్వాలని మనము కోరే శుద్ధత, నాణ్యత, పోషణలే కాకుండా రుచికరమైన వంట, పొదుపు మరియు వాడుకలో సౌకర్యమును కూడ వనస్పతి యిస్తోంది!

ఈ సౌకర్యములన్నిటిని కలుగజేస్తోంది కనుక వనస్పతి మన దేశములో లక్షలాది కుటుంబములలో జనప్రియమైన వంటకు వాడే సాధనగా ఉపయోగింపబడుతోంది! నిజానికి గత 30 ఏళ్ళలో చూస్తే వనస్పతి యొక్క వాడకము 30,000 టన్నుల నుండి 3,38,000 టన్నులకు పైగా వరకు ఎక్కువ అయింది!

వ్యావసాయిక, వైజ్ఞానిక మరియు పారిశ్రామిక శాఖల కృషి ఫలితముగా తయారగు వనస్పతి మన దేశములో...మీ యింట్లో...వంటకు వాడుటకు శ్రేష్ఠమైన జిడ్డు పదార్థముగా ఉంటుంది!

వనస్పతి మరియు అటువంటి జిడ్డు పదార్థములు ప్రపంచమంతటా వాడబడుతున్నాయి!

ఇంకా వివరములకు యీ ఎడ్రసుకు వ్రాయండి:

ది వనస్పతి మ్యాన్యుఫేక్చరర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా
ఇండియా హౌస్, ఫోర్ట్ స్ట్రీట్,
బొంబాయి-1.

JWT-VMA-4282 TE

సేల్సు మేనేజరు

పేరొందిన బ్రిటిష్ ఫెర్టిలైజర్ కంపెనీకి అనుభవం వుండి సమర్థులగు సేల్సు మేనేజరు ఆంధ్ర, తెలంగాణాలలో కావలెను.

వివరములకు:

బాక్సు నం. 252 ఎం.

ఆంధ్రప్రభ, మద్రాసు - 2.

ఖాస్ జనతా



కిరోసిన్ కుక్కర్

వంట బాగా తేలికగా చేసుకోండి

ది ఓరియంటల్ మెటల్ ఇండస్ట్రీన్ ప్రైవేట్ లిమిటెడ్

77, లౌ బజార్ స్ట్రీట్, కలకత్తా-12.

KALPANA.TE

ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు అబ్ స్ట్రాక్టు

ధర్మాదాయములు—తూర్పు గోదావరిజిల్లా—రామచంద్రపురం తాలూకా—కేశవరం గ్రామంలో—ద్వాదశి శ్రీవైష్ణవ సమారాధన ట్రస్టు అవకతవక మేనేజిమెంటు — 1951 హిందూ దేవాదాయ ధర్మాదాయముల చట్టం నిబంధనలను వర్తింపచేయుట—ప్రెలిమినరీ నోటిఫికేషన్ — జారీచేయబడింది.

హోం (ఎండోమెంట్సు - 1) డిపార్టుమెంటు

జి. ఒ. మిస్‌లేనియస్ నం. 2386 తేది 31—12—62.

దిగువ తెలిపినవి చదవవలెనైనది.

1. డిప్యూటీ కమీషనరు, హిందూదేవాదాయ ధర్మాదాయములు (ఏ) శాఖ నుంచి జాబు నం. 2803/61/సిటి 26—10—61 మరియు 31—1—62.

2. కమీషనరు, హిందూ దేవాదాయ ధర్మాదాయముల (అడ్మినిస్ట్రేషన్) డిపార్టుమెంటు నుంచి జాబు నెం. ఏ. 3/15423/58/36 తేది 16—2—62.

3. రివిన్యూబోర్డు నుంచి జాబు నం. బి. ఫే. ఆర్. టి. నం. 2763/62 తేది 20—9—62.

ఉత్తరువు:

ఆంధ్రప్రదేశ్ గజెట్టులో దిగువ నోటిఫికేషన్ ప్రచురింపబడును.

నోటిఫికేషన్

దిగువ షెడ్యూలులో నిర్దేశించిన ప్రకారము తూర్పు గోదావరిజిల్లా — రామచంద్రపురం తాలూకా, కేశవరం గ్రామంలో, ద్వాదశి శ్రీవైష్ణవ సమారాధన ట్రస్టు అనే పేరుతో వ్యవహరింపబడే ధర్మాదాయము మేనేజిమెంటులో అవకతవక లున్నవని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము నకు తెలియజేయబడినందువల్లను,

సదరు ధర్మాదాయము అవకతవకగా నిర్వహింప బడుతున్నదని ప్రభుత్వం నమ్ముటకు కారణ ముండుటవేతను,

సదరు ధర్మాదాయం (శీయన్సు దృష్టిలో) దానికి 1951 ఆంధ్రప్రదేశ్ (ఆంధ్రఏరియా) హిందూ దేవాదాయ మతాదాయముల చట్టం (1951 ఆక్టు 19) అన్ని నిబంధనలను దాని క్రింద చేయబడిన రూల్సును వర్తింప జేయడం అవసరమని ప్రభుత్వం తృప్తిచెందినందువల్లను,

సదరు ఆక్టు, 3వ సెక్షన్ (1) వసబ్ సెక్షన్ ద్వారా సంక్రమింప జేయబడిన అధికారం అనుసరించి, పైన తెలిపిన ధర్మాదాయమునకు సదరు ఆక్టు నిబంధనలను, దానిక్రింద చేయబడిన రూల్సును వర్తింప జేయడానికి ఆంధ్రప్రదేశ్ గవర్నరు ఉద్దేశించి యున్నందువల్లను,

సదరు(1) సబ్‌సెక్షన్ నిబంధనల ప్రకారం యిందుమూలమున తెలియ పరచున దేమనగా సదరు చట్టం నిబంధనలను, దానిక్రింద చేయబడిన రూల్సును పై ధర్మాదాయమునకు వర్తింప జేయుటకు తలపెట్టిన నోటిఫికేషన్ ఎందుకు జారీచేయగూడదో సదరు ధర్మాదాయములో ఆసక్తిగలవారు 25—3—63 లోగా కారణము లను తెలియజేయవలెను.

హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ హోం (ఎండోమెంట్సు) డిపార్టుమెంటు, సెక్రటరీకి పై తేదీలోగా చేరు ఏ మనవి అయినను ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటుచే సక్రమంగా విచారింపబడును.

(ఆంధ్రప్రదేశ్ గవర్నరు పేరను, ఉత్తరువున)

దిల్‌సుఖ్‌రాం,

డిప్యూటీ సెక్రటరీ, గవర్నమెంటు.

షెడ్యూలు

1. ట్రస్టీ అయిన శ్రీ డి. వి. జగన్నాథరావుచే ట్రస్టు ఒప్పుకొనబడలేదు. ఇది ట్రస్టుకు భంగకరము.
2. ట్రస్టు ఆదాయం యావత్తు ట్రస్టీచే దుర్వినియోగపరుపబడుచున్నది.
3. ప్రతి ద్వాదశి దినమున బ్రాహ్మణులకు సంతర్పణచేసి, వైష్ణవ బ్రాహ్మణ కుటుంబమునకు రు. 3—లుగాని, రు. 4—లుగాని దక్షిణ యివ్వడం ట్రస్టు ప్రధానోద్దేశ్యము. ఆవిధంగా జరగడంలేదు.

(అసలైన సకలు)

సూపరింటెండెంటు.

15 ఏళ్లు అజ్ఞాతంగా వున్న పంజాబ్ కమ్యూనిస్టు నాయకుడు శ్రీ తేజసింగ్

—తన రహస్య కార్యకలాపాల వివరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3:—

1948 నుంచి 15 సంవత్సరాలపాటు తాను అజ్ఞాతంలో వుండగలిగడానికి చాలామటుకు కారణం పోలీసుల అసమర్థత, గ్రామస్థులనుంచి సివిల్ మిలిటరీ-ఉద్యోగుల నుంచీ తనకు లభించిన సహాయమని పంజాబ్ కమ్యూనిస్టు నాయకుడు శ్రీ తేజ్‌సింగ్ స్వతంతర్ నిన్న అన్నారు.

28 కేసుల సందర్భంగా పోలీసులు పట్టుకొనదలచిన సమయంలో 1948 మార్చి 28 వ తేదీని మాయమై, అన్ని కేసులు ఉపసంహరించబడిన పిదప శ్రీ తేజ్‌సింగ్ గత డిసెంబరులో కనిపించారు.

గురుదాస్‌పూర్‌లో జన్మించిన ఈ విప్లవకారుని వయస్సు యిప్పుడు 61 సంవత్సరాలు. అజ్ఞాతంగా వున్న 15 ఏళ్లలోను ఈయన కొన్నివందలసార్లు ఢిల్లీకి, అరడజనుసార్లు నేపాల్‌కి వెళ్లివచ్చారు.

ఎన్నో మారుపేర్లతో సంచరిస్తూ వచ్చిన శ్రీ తేజసింగ్‌ను చిన్న చిన్న నేరాలకు పోలీసులు మూడుసార్లు అరెస్టుచేశారు. కాని సంజాయిషీ తీసుకొని ఆ తర్వాత వదిలివేసేవారు. అయితే పోలీసులు ఆయనను గుర్తించలేకపోయేవారు. పంజాబ్ సి. ఐ. డి. ఉద్యోగులు ఎవరూ తన్ను చూసివుండకపోవడం తనకు బాగా ఉపకరించిందన్నారు. తనను బాగా ఎరుగున్న సి. ఐ. డి. ఉద్యోగులు ముస్లిములని, వారు దేశవిభజనతో పాకిస్తాన్‌కు వెళ్లిపోయారని, ఈ 15 ఏళ్లలోను చాలాకాలం తాను భటిండా, సంగ్రూర్, పాటియాలా గ్రామాలలో సాధారణమైన రైతుగా కాలంగడిపానని అన్నారు. మారుపేర్లతో రకరకాల వేషాలు ధరించి కాలక్షేపం చేశారు. నాలుగేళ్లు బాగా జరిగింది. కాని ఆ తర్వాత చిక్కులు ఎదురై 11 ఏళ్లకు మార్చి 1953లో చనిపోయింది. ఇంతకాలం భార్య కూడానే వుంటూ సాయపడింది. 15 రోజులు ఆయన ఒక గుడిలో సాధువుగా గడిపారు.

యూరప్, అమెరికాలలో పర్యటించారు. ఫ్రాన్సులో తన అరెస్టుకు యిప్పటికీ వారంటు వుందన్నారు. ఆయన చిరివసారిగా ధరించిన పేరు యిప్పటికి వోటర్ల జాబితాలోవుంది. క్రిందటి ఎన్నికలలో వోటుకూడా వేశారు. అయితే ఏ పేరుతో ఆయన వోటు వేసినదీ వెల్లడించడానికి నిరాకరిస్తూ, ఆ పేరునే తాను తిరిగి ఉపయోగించడం అవసరం కావచ్చునని చమత్కరించారు.

గత రెండు జనరల్ ఎన్నికలలోను భటిండా ఫిరోజపూర్ నియోజకవర్గంనుంచి శ్రీ తేజసింగ్ అభ్యర్థిగా కూడా నిలబడ్డారు. ఒకసారి ఇప్పుడు పార్లమెంటు స్పీకర్‌గా వున్న శ్రీ హుకుం సింగ్‌తోను రెండవసారి శ్రీ ఇక్బాల్‌సింగ్‌తోను పోటీచేశారు. రెండుసార్లు ఆయన ఓడిపోయారు.

కమ్యూనిస్టుపార్టీ కార్యకలాపాలలో ఆయన విశేషంగా పాల్గొనేవారు. నాయకులు ఆయన రహస్యంగా నివసిస్తున్న చోటుకు వెళ్లి సంప్రతించేవారు. పెక్కుసార్లు ఆయన సమావేశాలలో కూడా ప్రసంగించారు.

దౌర్జన్య చర్యలద్వారానే కమ్యూనిస్టుగా మారిన శ్రీ తేజసింగ్ టర్కీలోని సైనికకళాశాలలో మారుపేరుతో చేరి 1923 నుంచి 1927 వరకు గడిపారు. మరొక మారుపేరుతో 1932 నుంచి 1934 వరకు మాస్కోవిశ్వవిద్యాలయంలో చదువుకున్నారు. దీనికి ముందు అమెరికాలో గదర్ పార్టీని ఏర్పాటుచేసి ఇండియాకు 1940 లో తిరిగి వచ్చిన పిదప ఆఫ్ఘనిస్తాన్‌కు పారిపోవడంలో శ్రీసుభాష్ చంద్రబోస్‌కు సాయం చేశారు.

వచ్చే వారం ఆరంభంలో తాను న్యూఢిల్లీకి వెళ్లి ప్రధాని నెహ్రూను కలుసుకొంటాననీ 1930 ప్రాంతాన భారత స్వాతంత్ర్య సమరంలో తాను పాల్గొన్నపుడు ఆయనను బాగా ఎరుగుదురనీ, భారత కమ్యూనిస్టుపార్టీ కేంద్ర సంఘం నాయకులను కూడా తాను కలుసు కొంటాననీ శ్రీ తేజసింగ్ అన్నారు. తనపార్టీ కోసమే కృషి చేస్తూ వుంటానన్నారు. తాను 215 పౌనుల బరువు వుండేవాడిననీ, అది యిప్పుడు 195 పౌనులకు తగ్గిపోయిందని తనకు విచారకారణమనీ శ్రీ తేజసింగ్ అన్నారు.

సాంకేతిక సంస్థలలో వృత్తులు కల్పించాలి

కృష్ణా కలెక్టరుకు స్వర్ణకారుల విజ్ఞప్తి

బందరు, ఫిబ్రవరి 2:—పారిశ్రామిక సంస్థల సాంకేతిక శాఖల్లో వుండేకాళీపదవులలో ప్రథమావకాశం స్వర్ణకారులకు వచ్చేందుకు అవకాశం కల్గిస్తామని, పేదవారి విషయంలో తాత్కాలిక జీవనోపాధి, వసతిసౌకర్యాల విషయమై కష్టమన్ను ఎక్కువైనా, ప్రభుత్వంతో ఆలోచించి తరువాత నిర్ణయించాల్సి వుంటుందని, ఈ పనివారి కుటుంబాలకు తాత్కాలిక సహాయం విషయమై ప్రభుత్వంతో సంప్రతింప గలమని కృష్ణాజిల్లా కలెక్టరు పర్సనల్ అసిస్టెంటు స్వర్ణకారులసంఘ రాయబారవర్గానికి హామీ యిచ్చినారని తెలియవచ్చింది.

స్వర్ణకారులు వారి కుటుంబాలు పిల్లలతో సహా ఇక్కడ సుమారు 1000 మంది వూరేగింపుతో కలెక్టరు కార్యాలయానికి గతనెల 27 వ తేదీ వెళ్లారు. కలెక్టరు లేనందున పి. ఏ. ను కలుసుకుని తమసంఘీయులు కంట్రోలు (బంగారం) ఉత్తర్వులవల్ల ఎదుర్కొంటున్న సమస్యలు, తన్నివారణకు సహాయాన్ని అర్థిస్తూ మెమోరాండం సమర్పించారు.

అనంతరం బహిరంగసభ జరిగింది. గూడూరు పంచాయితీసమితి అధ్యక్షుడు శ్రీ బూరగడ్డ నిరంజనరావు అధ్యక్షత వహించారు. విజయవాడకు చెందిన శ్రీ శంభాన సన్యాసిరావు ప్రసంగిస్తూ ''ప్రథమంలో ప్రభుత్వం ప్రకటించిన

రాజమండ్రి హాస్పిటల్ అభివృద్ధి

శీఘ్ర చర్యకు ముఖ్యమంత్రికి అభ్యర్థన

రాజమండ్రి, ఫిబ్రవరి 2:— ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి తూర్పుగోదావరిజిల్లా పర్యటన పూర్తిచేసుకొని హైదరాబాద్ తిరిగి వెళ్లిపోతున్న సందర్భంలో మొన్న సాయంత్రం రాజమండ్రి రైల్వేస్టేషన్‌లో శ్రీ పోతుల వీరభద్రరావు (యం. ఎల్. ఎ) జిల్లా యువజన కాంగ్రెస్ కమిటీ కార్యదర్శులు శ్రీ పాలాటి అప్పారావు, శ్రీ మారిన పాపాజీరావు, రాజ్యసభ సభ్యులు డాక్టర్ కె. ఎల్. నరసింహారావు కలుసుకొని రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి గూర్చి ఆయన దృష్టికి తెచ్చారు.

జిల్లా మెడికల్ ఆఫీసర్ హెడ్ క్వార్టర్స్‌గా చేయబడిన రాజమండ్రి గవర్నమెంటు హాస్పిటల్‌లో తాత్కాలికంగా నయినా వంద పడకలను అదనంగా మంజూరు చేయవలసిందని చెవి, ముక్కు, నోటి చికిత్సావార్డు, బ్లడ్‌బాంక్, ఆధునిక పరికరములతో లేబరేటరీ నత్వరమే ఏర్పాటు గావించ వలసిందని హాస్పిటల్ సిబ్బందిపై ప్రజలు చేసిన ఆరోపణలపై తగినచర్యలు తీసుకొన వలసిందని విజ్ఞప్తి చేస్తూ తూర్పు గోదావరిజిల్లా యువజన కాంగ్రెసువారు మెమోరాండం సమర్పించారు.

ముఖ్యమంత్రి మెమోరాండమునకు సమాధానమిస్తూ ఆరోగ్యశాఖామంత్రితో సంప్రతించి రాజమండ్రి హాస్పిటల్‌కు కలుగ చేయవలసిన ముఖ్యసౌకర్యములను చేస్తామన్నారు.

ముఖ్యమంత్రికి స్టేషన్‌లో వీడ్కోలు యిచ్చిన అధికార అనధికార ప్రముఖులలో శ్రీ మంతెన సుబ్బరాజు (చీఫ్‌విప్), శాసనసభ్యులు శ్రీ కాంద్రు పీరన్న, శ్రీ వడ్డి ముత్యాలరావు, శ్రీ బత్తిన సుబ్బారావు, శ్రీ ఎస్. బి. కె. సత్యన్నారాయణరావు (అధ్యక్షులు—కపిలేశ్వరపురం సమితి) మున్సిపల్ కమీషనర్ టాకూర్‌లాల్, సబ్ కలెక్టర్ శ్రీ చంద్రమోహన్‌లాల్ మున్నగువారు కలరు.

శిశువైద్యంలో పరిశోధన పథకాలు

డాక్టర్ ఎ. ఎల్. నారాయణ వివరణ

హైదరాబాద్, ఫిబ్రవరి 2:—శిశువైద్యంలో ప్రయోజనకరమైన పరిశోధన పథకాలు అభివృద్ధి పరచడానికి ఆంధ్రప్రదేశ్‌లోని మూడు విశ్వ విద్యాలయాలు ఎంతో ఉత్సుకత కలిగివున్నవని, నిన్న మధ్యాహ్నం ఇక్కడ అఖిలభారత శిశువైద్యుల మహాసభ తాలూకు శాస్త్రీయ చర్చల సమావేశాన్ని ప్రారంభిస్తూ ఆంధ్ర విశ్వవిద్యాలయం వైస్—చాన్సలర్ డాక్టర్ ఎ. ఎల్. నారాయణ తెలియ జేశారు.

శిశువైద్యంలో పరిశోధన పథకాల విషయమై తక్షణం శ్రద్ధతీసుకుని వాటిని విజయవంతంగా అమలు పరచే నిమిత్తం విశ్వ విద్యాలయాల గ్రాంట్సు కమీషన్‌వారినుండి అవసరమైన సహాయం పొందే విషయంలో విశ్వవిద్యాలయాల అధికారులు తగు కృషిచేయగలరని కూడాఆయన అన్నారు.

పరిశోధనలను, ముఖ్యంగా శిశు ఆరోగ్యం శిశు సంక్షేమాలలో పరిశోధనలను ప్రోత్సహించే నిమిత్తం ఆంధ్రప్రదేశ్‌లోని ప్రసిద్ధ 'ఫార్మస్యూటికల్' సంస్థలన్నీ అవసరమైన ద్రవ్యాలను తయారుచేయగలవనే ఆశాభావాన్ని డాక్టర్ ఎ. ఎల్. నారాయణ వ్యక్తపరిచారు.

'అండర్ గ్రాడ్యుయేట్' స్థాయిలోనే వైద్య విద్యలో సక్రమమైన శిశు వైద్య పునర్వ్యవస్థీకరణావశ్యకతను గురించి నేటి విద్యా సంస్థలు అత్యంత శ్రద్ధ చూపడం, ప్రస్తుత ధోరణులకు అనుగుణ్యంగా శిశు వైద్యంలో శిక్షణ ఇవ్వడంలో ప్రత్యేక శ్రద్ధ చూపడం జరుగుతున్నదని, ఆయన వివరించారు. వీటికి తోడు రాష్ట్రంలోని మూడు విశ్వ విద్యాలయాలలోను శిశు వైద్యంలో 'డిప్లమా కోర్సులు' ఏర్పాటు చేయబడినవని, కాగా ఆంధ్ర, ఉస్మానియా విశ్వ విద్యాలయాలలో డాక్టరేట్ డిగ్రీలుపొందే కోర్సులు కూడా ప్రవేశ పెట్టబడినవని ఆయన అన్నారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయం వైస్—చాన్సలర్ డాక్టరు డి. ఎస్. రెడ్డి అస్వస్థులుగా ఉండి రాని కారణంగా డాక్టరు ఎ. ఎల్. నారాయణఈ సమావేశానికి ప్రారంభోత్సవంజరిపారు.

విజయవాడ సమీపానవున్న పటమటలంక గ్రామ మహిళలు గ్రామ వలంటీరు దళంలో అత్యధికంగా చేరి శిక్షణ పూర్తిచేశారు

బంగారం కంట్రోలు నిబంధనలు సడలింపబోము

: x :

ప్రజలు 14 కారెట్ నగలను వినియోగించుకోవాలని ఆర్థికమంత్రి శ్రీ మురార్జీ ప్రసంగం

ఉదయపూర్, ఫిబ్రవరి 3:

ప్రజలు 18 వ కారెట్ బంగారం నగలు తయారు చేయించుకోవానికి వీలుగా బంగారం కంట్రోలు నిబంధనలను సడలించ వలసినదిగా చేస్తున్న విజ్ఞప్తిని కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ మురార్జీ దేశాయ్ నిన్న ఇక్కడ జరిగిన బ్రహ్మాండమైన బహిరంగసభలో తిరస్కరించారు

14 కారెట్ బంగారంతో నగలు తయారు చేయడం వీలుకాదన్న వాదంలో నిజంలేదన్నారు. అనేక దేశాలలో 14 కారెట్ బంగారు నగలు వాడకంలో వున్నాయనీ, శుద్ధ బంగారంతోనగలు తయారుచేసే పద్ధతి రద్దుకావాలనీ, అది దేశాభివృద్ధికి ఆటంకమనీ ఆయన చెప్పారు.

బంగారు నగలపై పెట్టుబడి పెట్టడం తెలివిమాలిన పని' అని ఆయన అన్నారు. ప్రజలు జాతీయ పొదుపు పథకాలలో పెట్టుబడి పెట్టాలని ఆర్థికమంత్రి కోరారు. వారి సొమ్ముకు ఏవిధమైన అపాయం వుండదపోవడమే గాక వారి పెట్టుబడిమొత్తం వృద్ధితో అభివృద్ధి అవుతుందనీ, పైగా జాతీయ రక్షణకు, అభివృద్ధి పథకాలకు తోడ్పడుతున్నామనే సంతృప్తి కూడా వుంటుందని ఆయన అన్నారు.

'హిందీ ఆవశ్యకతపై ఇక వివాదాలు అనవసరంలేదు

ఖమ్మంలో ప్రమాణపత్ర వితరణోత్సవంలో స్పష్టీకరణ

ఖమ్మం, ఫిబ్రవరి 2 :— దక్షిణ భారత హిందీ ప్రచార సభ ఆంధ్రశాఖ కార్యదర్శి శ్రీ చిట్టూరి లక్ష్మీనారాయణశర్మ, ఖమ్మం హిందీ మహావిద్యాలయ విద్యార్థుల ప్రమాణపత్రవితరణోత్సవ సభలో పాల్గొనే నిమిత్తం మొన్న యిక్కడికి విచ్చేశారు. ఆయనకుజిల్లా హిందీ ప్రేమీమండలి ఉపాధ్యక్షులు డాక్టర్ జి. ఉపేంద్రరావు, కోశాధికారి శ్రీ ఎం. వి. ఎల్. లక్ష్మీనరసింహారావు, కార్యదర్శి శ్రీ కొలిపాక మధుసూధనరావు, హిందీ మహావిద్యాలయ ప్రిన్సిపాలు, అధ్యాపకులు శ్రీయుతులు ఎన్. శోభనాద్రాచార్యులు, జి.రాజగోపాలంగారలు, ఇంకా విద్యార్థులు ఘన స్వాగత మిచ్చారు.

ఉత్సవసభకు జిల్లా కలెక్టరు శ్రీ ఎం. అబదుల్లా సయీద్ అధ్యక్షత వహించారు. ఖమ్మం ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాలు శ్రీ వై. విశ్వనాథం సభను ప్రారంభించారు.

హిందీ ప్రేమీమండలి ప్రధాన కార్యదర్శి శ్రీ హీరాలాల్ మోరియా ప్రసంగిస్తూ, సమగ్ర జాతీయభాషగా రూపొందగలిగిన హిందీ భాష విషయమై యిక చర్చలు అవసరం లేదనీ, దేశ ప్రజల ఉజ్వల భవిష్యత్తును సమగ్ర వికాసాన్ని రూపొందించగలిగిన ఈ జాతీయ భాషను అందరూ అత్యుత్సుకతతో అభ్యసించాలనీ, విజ్ఞప్తి చేశారు. ఏ భాషపట్లనైనా మనకు న్యూనతాభావం కూడదనీ, అన్నింటినీ విద్యాతృష్ణతో సంగ్రహించి వికాసం పొందాలనీ, అన్నారు.

శ్రీ చిట్టూరి లక్ష్మీ నారాయణశర్మ ప్రసంగిస్తూ, విద్యార్థులు దైనందిన అవసరానికే, భాషావికాశానికి హిందీ ఎంతో తోడ్పడుతుందనీ, మాతృభాషను కూలంకషంగా అభ్యసించినమీదట వేతోడ హిందీని కూడా అభ్యసించాలనీ, జాతీయ సమగ్ర ప్రయోజనానికి హిందీభాష సోపానమనీ అన్నారు. ఒక భాషలో పాండిత్య పరిచయం పొందగలిగినవారికి మరో భాష నభ్యసించటం ఎంతో తేలిక అని, అన్నారు. హిందీకి, సంస్కృతభాషకూ గల ఆత్మీయ రూపాన్ని సోదాహరణంగా శ్రీ శర్మగారు పేర్కొన్నారు.

రాజ్యసభ్యులు శ్రీ కోట పున్నయ్య, హిందీ ఆవశ్యకతను వివరిస్తూ, జాతీయ ప్రయోజనానికి ఆంగ్లభాషతోపాటు హిందీభాషను కూడా అభ్యసించాలనీ, హిందీభాషను విద్యార్థి దశలో అభ్యసించజాలకపోవడంలోని నష్టాన్ని తా మిప్పుడ పసిగట్టుతున్నాననీ అన్నారు.

ఖమ్మం కళాశాల లెక్చరర్ శ్రీ సం.బి.ఎ.ఆర్ శర్మ హిందీ బోధనాపద్ధతిని వివరించారు. కుమారి ఇందిర వీణాగానం చేసింది.

మహావిద్యాలయ అధ్యాపకులు శ్రీ జి. రాజగోపాలంగారు కృతజ్ఞతతో సభ ముగిసింది. అనంతరం తేనీటివిందు జరిగింది.

బంగారు రక్షణ బాండ్లకు ధనికులు ముందుకు వచ్చి కొనివుంటే యింతతీవ్రమైన ఉత్తర్వులు ప్రభుత్వం జారీచేయక పోయివుండేదన్నారు. 14 వన్నెల ఆభరణాలు యంత్రాల మీదనేగాని చేతిపనితో సాధ్యంకాదనీ, రు. 100 అయినన్ను ఫీజు భరించడం పేదవారికి దుస్సాధ్యమైనదనీ ఆయన అన్నారు.

సాంకేతిక పనులకు సంబంధించిన విషయములో ఈ వృత్తిగలవారికి అవకాశం యిచ్చేందుకు విద్యార్హతలు మినహాయించాలని స్వర్ణకారులు డిగ్రీలు లేకపోయినా అధికమైన నైపుణ్యాన్ని చూపగలరని కూడ ఆయన అన్నారు.

శ్రీయుతులు నాయుడు నాగేశ్వరరావు, కుర్మా బసవయ్య, వందంశెట్టి కృష్ణారావు, కుదరవల్లి జ్వాలాపతిరాం రామచంద్రరావు, శంభాని సన్యాసిరావు ప్రభృతులు కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

సహకారంపై అంతర్విశ్వవిద్యాలయ వక్తృత్వ పోటీలు

ఉస్మానియాకు ద్వితీయబహుమతి లభ్యం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3:— 'సహకారం'పై ఇక్కడ జరిగిన అంతర్ విశ్వవిద్యాలయ వక్తృత్వ పోటీలో రాజస్థాన్ యూనివర్శిటీకి చెందిన శ్రీ ఆర్. ఎస్. బోర్డియాకు ప్రథమ బహుమతి లభించింది. ఈ పోటీలో 'అధికధరలను అరికట్టడానికి వినిమయ దార్ల సహకారసంఘాలు నెలకొల్పాలి' అనే విషయంపై చర్చజరిగింది. ఢిల్లీ యూనివర్శిటీకి చెందిన శ్రీ ఎస్. కె. సింగ్ ఉస్మానియా యూనివర్శిటీకి చెందిన శ్రీ వర్మలకు ద్వితీయ బహుమతి వచ్చింది.

అలీఘుర్ యూనివర్శిటీకి చెందిన కుమారి హమీదా, ఆంధ్రయూనివర్శిటీకి చెందిన శ్రీ జగన్నాద్‌లకు తృతీయ బహుమతి వచ్చింది.

శ్రీ జగన్నాద్ తన బహుమతిని రక్షణనిధికి ఇచ్చారు.

భీమవరం కాలేజీ హరిజన విద్యార్థుల నిరశనవ్రతం

హాస్టలులో సరియైన భోజనం పెట్టనందున

భీమవరం, ఫిబ్రవరి 3:— స్థానిక డబ్ల్యు. జి. బి. కాలేజీలో చదువుతున్న హరిజన హాస్టల్ విద్యార్థులు 336 మంది నిన్నటినుంచి కాలేజీ పరీక్షలకు హాజరగుటలేదు.

హాస్టలులో తమకు భోజనాది సౌకర్యాలు సరిగా వుండటంలేదని యీ విషయమై లోగడ ఎన్ని ఫిర్యాదులు చేసుకొన్నా ఫలితంమాత్రం కలుగలేదని కాగా వారంతా గతనెల 31 వ తేదీ రాత్రి నుంచి భోజనం లేకుండానే గడుపుతున్నారని తెలియవచ్చింది.

నిరశనవ్రతం సాగిస్తూనే కొన్నిపరీక్షలకు హాజరు కాగలిగినట్లు కూడా తెలియవచ్చింది

(మ. వి.)

తూర్పు గోదావరికి జిల్లా కాంగ్రెస్ ప్రశంస

లక్ష్యాన్ని మించిన నిధి సేకరణకు

రాజోలు, ఫిబ్రవరి 3:— అలనాడు దేశ స్వాతంత్ర్య సముపార్జనకోసం జరిగిన శాంతి సమరంలో నేకాదు యీనాడు దేశరక్షణార్థం జరిగిన నిధిసేకరణ రంగంలో కూడా తూర్పుగోదావరి బిడ్డలు నీరులనిపించుకొని లక్ష్యాన్ని అధిగమించి రు. 35 లక్షలు ముఖ్యమంత్రికి అందించారు. వారందరికీ సాధన్యవాదాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రెసిడెంట్ శ్రీ రుద్రరాజు రామలింగరాజు (యం.ఎల్. సి.) వక్కాణించారు. పరిషదధ్యక్షుడును జిల్లాకలెక్టరును ముఖ్యమంత్రికి ఇచ్చిన మాట నిలబెట్టనానికి ప్రజలు నిధిసేకరణకు కృషిచేయాలని కూడా ఆయన అన్నారు,

(మ. వి.)

శ్రీ జలగం వెంగళరావుకు సన్మానం

కొత్తగూడెంలో

కొత్తగూడెం, ఫిబ్రవరి 1:— ఖమ్మం జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ జలగం వెంగళరావు ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్య సమాఖ్య అధ్యక్షులుగా ఎన్నికైన సందర్భాన్ని పురస్కరించుకొని కొత్తగూడెంతాలూకా కాంగ్రెసు కమిటీ వారు కొత్తగూడెం టౌన్ కాంగ్రెసు కమిటీవారు జనవరి 25 వ తేదీన స్థానిక శ్రీరామచంద్ర హైయ్యర్ సెకండరీ పాఠశాలలో సంయుక్తంగా పౌరసన్మానం చేశారు.

తాలూకా కాంగ్రెస్ కమిటీ ఆర్గనైజర్ శ్రీ సి. [illegible] నరసయ్య, తాలూకా, పట్టణ కాంగ్రెస్ [illegible] తరఫున స్వాగత పత్రాలు [illegible] జత చేతులు శ్రీ వెంగళరావుకు సమర్పించారు. టౌన్‌కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ కమిటీలు, సింగరేణికాలరీస్ మజ్దూర్ సంఘ్, షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్‌మెంట్ వర్కర్స్, వెనుకబడిన జాతుల సంస్థలు శ్రీవెంగళరావుకు దుశ్శాలువ సమర్పించారు

జిల్లాకాంగ్రెస్ కార్యదర్శి శ్రీ టి. వెంకటప్పయ్య పంచాయతీరాజ్ అధ్యక్షులుగా శ్రీ వెంగళరావును ఎన్నుకున్నందుకు అభినందిస్తూ ఆయన పర్యవేక్షణ క్రింద ఆంధ్రప్రదేశ్‌లోని పంచాయతీలు అభివృద్ధిచెంది ఇతర రాష్ట్రాలకు మార్గదర్శకం కాగలవన్న అభిప్రాయాన్ని వెలిబుచ్చారు

శ్రీయుతులు రాంనివాస్‌అగర్‌వాల్, ఎ ఆర్. కె. శర్మ, యస్. వెంకటేశం, మహమ్మద్ షరీఫ్, వి. లక్ష్మీనారాయణ, యస్. నారాయణరెడ్డి, టి. రాములు,పానుగంటి పిచ్చయ్యప్రసంగించారు.

శ్రీ వెంగళరావు సన్మానానికి సమాధానమిస్తూ అందరి సహాయ సానుభూతులతో తాసీ పదవిని నిర్వహించగలనన్న హామీనిచ్చారు. శ్రీ గండ్ల భీమయ్య జాతీయ రక్షణనిధికి బహూకరించిన పెన్ వేలం వేయగా శ్రీ తోటకూర వెంకటప్పయ్య దానిని 500 రూపాయిలకు కొన్నారు. రక్షణనిధికి శ్రీ పి. చలపతిరావు రిస్టువాచి, బంగారు ఉంగరం బహూకరించారు. వాటిని వేలంలో శ్రీ బోయినపల్లి గోపాలరావు 116 రూపాయిలకు కొన్నారు. శ్రీ బోడెం జోగయ్య రక్షణనిధికి సమర్పించిన రిస్టువాచిని 116 రూపాయిలకు శ్రీ యెటా గోపయ్య వేలంలో కొన్నారు.

కాఫీ బోర్డు

నోటీసు

అసిస్టెంటు కాఫీ మార్కెటింగ్ ఆఫీసర్ ఆఫీసు మద్రాసు నుంచి శేలంకు తరలింపు.

మద్రాసులోవున్న అసిస్టెంటు కాఫీ మార్కెటింగ్ ఆఫీసరు ఆఫీసు, పరిపాలనా నిర్వహణ సౌకర్యార్థం 15—2—63 నుంచి శేలంకు తరలించబడుతుంది.

శేలంలో సబ్—ఆఫీసు 15—2—63, లగాయతు శేలం నెం. డి—12, ఫెయిర్‌లాండ్సు వద్ద పనిచేయడం ప్రారంభించును.

మద్రాసులోని ఎస్. ఒ. ఆఫీసు ఇప్పుడు చలాయిస్తున్నజూరిస్‌డిక్షను తోపాటు శేలంలోని అసిస్టెంటు కాఫీ మార్కెటింగు ఆఫీసరు, శేలం డిస్ట్రిక్టులోని కాఫీ ఎస్టేట్సుమీద, క్యూరింగ్ వర్కుసుమీద, డిపార్టుమెంటల్ పూల్ డిపోలమీద జూరిస్ డిక్షన్ కలిగిఉండును.

జి. ఎస్. శ్రీనివాసన్,

చీఫ్ కాఫీ మార్కెటింగ్ ఆఫీసరు,

బెంగుళూరు. 29—1—63

అడ్రసు మార్పు

మా ఖాతాదార్లకు, శ్రేయోభిలాషులకు ముఖ్య ప్రకటన.

మా పి. యస్. ఆర్. కాఫీ అండ్ నట్ పౌడర్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ, హెడ్డాఫీస్ యిబ్రాహింపట్నం నుండి విజయవాడ — కొత్తపేట నేకంవారి వీధిలో మా కొత్త బిల్డింగు నందు వర్కుషాపు ది 4—2—1963 నుండి వ్యాపారం ప్రారంభించుచున్నాము. గనుక ఉత్తర ప్రత్యుత్తరములు ఈ క్రింది అడ్రసు వ్రాయుంచ కోరుచున్నాము.

పోస్టు బాక్సు నెం. 173. ఫోను నెం. 2360

పి. యస్. ఆర్. కాఫీ అండ్ నట్ పౌడర్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ, విజయవాడ-1

మీ ఆరోగ్యమునకు అగత్యమయినది — ఇంగువ

ఇంగువలలో ప్రశస్తమైనది

L. G.

ఎల్. జి.

మిశ్ర ఇంగువ

ఇది నికరమైన సరుకునకు గుర్తు;

గమనించి కొనుడు.

లాల్జీగోధూ అండ్ కంపెని

సావుకారుపేట, మదరాసు-1

హెడ్డాఫీసు బొంబాయి

బ్రాంచి కుంభకోణం

No. 3.



Printed and Published by S. V. SWAMY, B.A., on behalf of Andhra Prabha Ltd., and Printed at Andhra Prabha Press and Published at Vijayawada-3, Editor: NEELAMRAJU VENKATASESHAIAH.

Regd. No. A4

ఉదయం *THE LARGEST CIRCULATED TELUGU DAILY*

ANDHRA PRABHA, VIJAYAWADA.

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకటశేషయ్య

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA & CHITTOOR

సంపుటి: 28 సంచిక: 34 ★ విజయవాడ 5-2-1963 మంగళవారం ★ 6 పేజీలు వెల: 7 నయాపైసలు

"ఆంధ్రప్రభ" చందా వివరాలు

	అధికార నియుక్తులగు ఏజెంట్లుగల ప్రదేశాలలో	పోస్టుద్వారా
	రు. న.	రు. న.
ఒక నెలకు	2.40	2.65
3 నెలలకు	7.00	7.90
6 నెలలకు	14.00	15.50
సంవత్సరానికి	28.00	31.00

విదేశభాషలునేర్చేవారికి బోనస్

లండన్, ఫిబ్రవరి 4:— బ్రిటిష్ నైలన్ స్పెన్నర్స్ కంపెనీ ఉద్యోగులు విదేశ భాషలను అభ్యసించినట్లయితే వారికి 155 పౌన్లు బోనస్ యివ్వబడగలదని, ఫ్రెంచి, ఇటాలియన్, జర్మన్ భాషలు అభ్యసించేవారికి ప్రాధాన్య మొసంగబడగలదని నేడిచ్చట ప్రకటింపబడింది.

నదీజలాల వివాద పరిష్కారానికి నెహ్రూ మధ్యవర్తిత్వం వహించాలి

పత్రికా విలేఖరుల సమావేశంలో రాష్ట్ర ఇరిగేషన్ మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి సూచన

ఆంధ్రకు సంబంధించినంతవరకు నాగార్జున సాగర్ ప్రాజెక్టు అంతా ఒకవేదశ అని స్పష్టీకరణ

1951 ఒప్పందాన్ని పూర్తిగామార్చడమంటూ జరగరాదని పునరుద్ఘాటన

హైదరాబాద్, ఫిబ్రవరి 4:— అంతర రాష్ట్రీ నదీజలాల వివాద పరిష్కారానికి ప్రధాని నెహ్రూ మధ్యవర్తిత్వం వహించాలని రాష్ట్రీ ఇరిగేషన్ మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి నేడు సూచించారు అది సాధ్యం కానట్టయితే ఢిల్లీలోని మరొక అగ్రనాయకులెవరైనా మధ్యవర్తిత్వం వహించవచ్చునని, అదికూడా సాధ్యం కానయెడల అప్పుడు విదేశ నిపుణుని మధ్యవర్తిత్వాన్ని కోరవచ్చునని ఆయన అన్నారు.

గుల్హాతీ కమిషన్ నివేదిక, 1951 ఒప్పందం కూడా మధ్యవర్తిత్వానికి ప్రాతిపదికను ఏర్పరుస్తున్నవని కూడా ఆయన తెలియజేశారు. కేంద్ర ఇరిగేషన్ మంత్రి శ్రీ హఫీజ్ మహమ్మద్ ఇబ్రహీం రాకను గురించి అధికారపూర్వకమైన సమాచారం తమకేమీ అందలేదని, ఒకవేళ ముఖ్యమంత్రికి అందినదేమో, తాము ఆయనను కలుసుకోలేదు కనుక తమకు తెలియదని ఏమైనప్పటికీ ఈ విషయమై మంత్రివర్గ స్థాయిలో ఎట్టి సూచన లేదని శ్రీ సుబ్బారెడ్డి వివరించారు. శ్రీ సుబ్బారెడ్డి నేడిక్కడ ఒక పత్రికావిలేఖరుల సమావేశంలో ప్రసంగించారు.

అయితే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వైఖరిని తెలుసుకోవాలన్న తలంపుతో కేంద్రప్రభుత్వాధికారులు, కేంద్రజల, విద్యుచ్ఛక్తి కమిషన్‌వారు మధ్య మధ్య రాష్ట్రానికి రావడం, రాష్ట్ర అధికారులతో సంభాషణలు జరిపి వెళ్ళడం జరుగుతున్నదని ఆయన అన్నారు.

మైసూరు పబ్లిక్ వర్క్సుశాఖమంత్రి శ్రీ వీరేందర్ పాటిల్ చేసిన ప్రకటనను గురించి ప్రస్తావిస్తూ శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి, "నాగార్జునసాగర్ ప్రాజెక్టు మూడవదశ అంటూలేదు. మొదట వెల్లా రెండేసిశలు—నీటి పారుదలదశ, జలవిద్యుచ్ఛక్తిదశ. కాని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి సంబంధించినంతవరకు, ఒకే ఒకదశ— పూర్తిగా నాగార్జునసాగర్ ప్రాజెక్టు"—అని వ్యాఖ్యానించారు.

"రాష్ట్రప్రభుత్వం చేపట్టుతున్న శ్రీశైలం ప్రాజెక్టుకు గుల్హాతీ కమిషన్ అంగీకరించింది. వాస్తవానికి శ్రీశైలం, పోచంపాడు ప్రాజెక్టులు రెంటికీ సాంకేతిక అనుమతి ఏక్షణాన అయినా లభించవచ్చుననే మేం అనుకుంటున్నాం" అని తెలియజేశారు శ్రీ సుబ్బారెడ్డి.

1951 నాటి ఒప్పందం కాని న్యాయసమ్మతమైనదని మంత్రి శ్రీ సుబ్బారెడ్డి పేర్కొన్నారు.

"ఒప్పందానికి సంబంధించిన రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ దృష్ట్యా, ఒప్పందాన్ని కొద్దిగా సవరించడంగాని, మార్పుచేయడంకాని, జరపవచ్చు. అంతేకాని ఒప్పందాన్ని పూర్తిగా మార్చి వేయడం ఎంతమాత్రం జరగరాదు. అలాంటిది జరిగి, మనహక్కులకు భంగం ఏర్పడినట్లయితే మనం న్యాయస్థానంలోనే ఆ వ్యవహారాన్ని తేల్చుకోగలం" అని వక్కాణించారు, ఇరిగేషన్ మంత్రి శ్రీ సుబ్బారెడ్డి.

ప్రపంచ శాంతికి ఆసియా, ఆఫ్రికాదేశాల మహాసభ తోడ్పడాలి

కృశ్చేవ్ సందేశం

మాస్కో, ఫిబ్రవరి 4:— టాంగనీకాలోని మోషీవద్ద నేడు ప్రారంభం కాబోతున్న ఆఫ్రో-ఆసియన్ సమైక్యత మహాసభ, ప్రపంచ ప్రజల దేశాల శాంతి స్వాతంత్ర్యేచ్ఛలను బలపరచడానికి దోహదపడగలదని తానుఆశిస్తున్నట్లు సోవియెట్ ప్రధాని కృశ్చేవ్, నేడిచ్చట ప్రకటించినట్లు టాస్ వార్తాసంస్థ తెలియచేసింది.

మహాసభ అధ్యక్షునకు కృశ్చేవ్ ఒక సందేశం అందచేస్తూ, "ఆఫ్రికా — ఆసియా దేశాల సమైక్యత ఉద్యమం వలసతత్వాన్ని రూపుమాపగలదని, దేశాల స్వాతంత్ర్యానికి రక్షణ కల్పించగలదని, అంతర్జాతీయ సహకారాన్ని ఇనుమడింపచేసి సామ్రాజ్య వాదాన్ని వ్యతిరేకించి నిలబడగలదని" వివరించినట్లు కూడా టాస్ వార్తాసంస్థ పేర్కొన్నది.

ఆఫ్రికా ఆసియా దేశాల ప్రజలు తమ స్వాతంత్ర్యంకోసం సాగించిన పోరాటాలను సోవియెట్ యూనియన్ బలపరచినదని, ఇక ముందుకూడా బలపరచగలదని కృశ్చేవ్ పేర్కొన్నారు.

సోవియెట్ రష్యా కార్మికసమాఖ్య సందేశం

మాస్కో, ఫిబ్రవరి 4:— తృతీయ ఆఫ్రికా—ఆసియా దేశాల మహాసభ జయప్రదంగా కొనసాగాలని సామ్రాజ్యవాద నిర్మూలనకు, వలసతత్వ నిర్మూలనకు మహాసభ తోడ్పడాలని వాంఛిస్తూ సోవియెట్ యూనియన్ కార్మిక సమాఖ్యా కేంద్ర కమిటీ సందేశం పంపింది.

గ్రీస్‌రాజు పాల్, రాణి ఫ్రెడరికా గత శనివారంనాడు ఢిల్లీకి వచ్చిన సందర్భంలో, రాష్ట్రపతి రాధాకృష్ణన్, ఉపరాష్ట్రపతి జకీర్‌హుస్సేన్, ప్రధాని నెహ్రూ ప్రభృతులు వారికి స్వాగతమిచ్చినప్పటి చిత్రం

'విజయంసిద్ధించేవరకు విశ్రమించరాదు'

ఉయ్యూరు సభలో కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవయ్య ఉద్ఘాటన

(ఆంధ్రప్రభ విలేఖరి) విజయవాడ, ఫిబ్రవరి 4:— భారత భూభాగం నుండి శత్రువును పూర్తిగా తరిమివేసి, అంతిమ విజయాన్ని సాధించే వరకు ప్రజలు విశ్రమించరాదని కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సంజీవయ్య నేటి ఉదయం ఉయ్యూరులో జరిగిన పెద్ద బహిరంగసభలో ప్రసంగిస్తూ విజ్ఞప్తి చేశారు.

రక్షణనిధికి ఉదారంగా విరాళాలను యివ్వడమే కాక, ఫ్యాక్టరీలలోను, పొలాలలోను ఉత్పత్తిని పెంచాలని, అవసరమయితే సర్వస్వాన్ని ఒడ్డడానికి సిద్ధపడాలని కాంగ్రెస్ అధ్యక్షుడు విజ్ఞప్తి చేశారు. చైనాతో పోరాటం సాగించడం అహింసా సిద్ధాంతాలకు విరుద్ధమని కొందరు సాగిస్తున్న విమర్శను ఖండిస్తూ అహింసాపద్ధతిని పాటించడం ఎంత ప్రధానమో, స్వాతంత్ర్య పరిరక్షణకూడా అంతప్రధానమని పేర్కొన్నారు.

సమావేశానికి అధ్యక్షత వహించిన శ్రీ కొత్త రఘురామయ్యను శాసన సభ్యుడు శ్రీ కాకాని వెంకటరత్నంగారు సమావేశానికి హాజరయిన ప్రజలకు పరిచయం చేశారు. శ్రీ కొత్త రఘురామయ్యగారు కాంగ్రెస్ అధ్యక్షునితోపాటు కృష్ణా, గుంటూరు జిల్లాలలో పర్యటన సాగిస్తున్నారు. కాంగ్రెస్ కార్యకర్తల తరపున శ్రీ పి. శివరావు కృష్ణయ్య సన్మానపత్రాన్ని సమర్పించారు. దీనితోపాటు సభలో అనేక సంస్థల తరపున సన్మానపత్రాలు సమర్పించడం జరిగింది.

శ్రీ కొత్త రఘురామయ్య ప్రసంగిస్తూ దేశంలో ప్రజలు సమైక్యంగా వ్యవహరించినప్పుడు సరిహద్దులలో పోరాటం సాగించే సైనికులకు మరింత బలం చేకూరగలదని, యుద్ధంలో ఆయుధాలు సైనికులకు ఎంత అవసరమో, ప్రజల నైతిక ప్రవర్తన కూడా అంత ముఖ్యమని పేర్కొన్నారు. సరిహద్దు పోరాటంలో ప్రారంభంలో కొన్ని అపజయాలు కలిగినంత మాత్రాన ప్రజలు ఆందోళన పడరాదని విజ్ఞప్తి చేశారు. అధికోత్పత్తిని సాధించడం ద్వారా ప్రభుత్వం సాగిస్తున్న రక్షణ కృషిలో ప్రజలు పూర్తిగా సహకరించాలని మంత్రి రఘురామయ్య విజ్ఞప్తి చేశారు. చైనా ఎట్టి విద్రోహానికి అయినా ఒడిగట్టగలదని బుజువయినందున ఆయుధాల ఉత్పత్తిని ప్రభుత్వం ఎంతమాత్రం తగ్గించదని స్పష్టం చేశారు.

కాంగ్రెస్ అధ్యక్షుని పర్యటనవివరాలు

కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సంజీవయ్య నేటి ఉదయంనుండి కృష్ణా జిల్లాలో పర్యటనను ప్రారంభించారు. ప్రదేశ్ కాంగ్రెస్ కార్యదర్శులు శ్రీ పెమ్మరాజు వెంకటరావు, శ్రీ జే. చొక్కారావు, జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ మాగంటి బాపినీడుగార్లు కాంగ్రెస్ అధ్యక్షుని వెంట పర్యటనలో పాల్గొన్నారు.

దారిలో ప్రతి గ్రామంవద్ద కాంగ్రెస్ అధ్యక్షునకు ఘనస్వాగతం యివ్వబడింది. పటమట, ఎనమలకుదురు, తాడిగడప, గోసాల మొదలైన గ్రామాల ప్రజలు శ్రీ సంజీవయ్యను పూలమాలాలంకృతుని చేసి గౌరవించారు. పెనమలూరులో పరిషత్తు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ ఏ. పూర్ణచంద్రరావు గ్రామ ప్రజల తరఫున కాంగ్రెస్ అధ్యక్షుని మెడలో పూలమాల వేశారు. కంకిపాడులో శ్రీయుతులు అక్కినేని భాస్కరరావు, [illegible] ప్రభృతులు కాంగ్రెస్ అధ్యక్షునకు, రక్షణ పరికరాల మంత్రి శ్రీ రఘురామయ్యకు స్వాగతం చెప్పారు. రహదారి బంగళాలో విజ్ఞప్తి పత్రాలు సమర్పించడం జరిగింది.

ఈ సందర్భంలో కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సంజీవయ్య ప్రసంగిస్తూ చైనా ఇండియాల మధ్య పోరాటం సరిహద్దు సంఘర్షణ మాత్రమే కాదని, ఆసియాదేశాలన్నిటిపైన పెత్తనాన్ని సంపాదించడమే చైనా లక్ష్యమని వివరించారు. చైనాలో పిల్లలకు కూడా ప్రపంచాన్ని పాలించడానికే వారు జన్మించారని విద్యాబోధ జరుగుతున్నదని పేర్కొన్నారు. భారత కమ్యూనిస్టులు కల్లోల పరిస్థితిని సృష్టించడం ద్వారా తమకు తోడ్పడగలరని చైనా ఆశించిందని, కాని దీనికి వ్యతిరేకంగా చైనా దురాక్రమణను భారత కమ్యూనిస్టులు నిశితంగా ఖండించారని వివరించారు.

చైనా అంతా ఒక పెద్ద కారాగారం వంటిదని,

[మిగతా 3 వ పేజీలో]

కొలంబోరాజ్యాలమధ్య తిరిగి సంప్రతింపులు

చైనా వ్యతిరేక వైఖరి దృష్ట్యా ఇకముందు తీసికోవలసిన చర్యపై ఉత్తర ప్రత్యుత్తరాలు కొనసాగుతున్నట్లు వార్త

కయిరో, ఫిబ్రవరి 4:— కొలంబో ప్రతిపాదనలను చైనా దాదాపు తిరస్కరించినందున, ఇండియా చైనా సరిహద్దు వివాదంపై ఇకముందు తీసికొనవలసిన చర్యలగురించి ఆరు కొలంబో రాజ్యాలమధ్య కొత్తగా సంప్రతింపులు కొనసాగుతున్నట్లు కయిరోలోని అధికారవర్గాలవారు వెల్లడిచేశారు.

సరిహద్దు వివాదంపై ఆరు తటస్థ రాజ్యాల ప్రతిపాదనలకు ఇండియా, చైనా ప్రభుత్వాలు అందజేసిన సమాధానాలను సింహళ ప్రధాని శ్రీమతి సిరిమావో మిగిలిన అయిదు రాజ్యాలకు అందజేశారు. రెండురోజుల క్రిందట అరబ్ రిపబ్లిక్ ప్రధాని ఆలీసబ్రీకి సింహళ ప్రధాని శ్రీమతి సిరిమావో పంపిన సందేశం అందజేయబడింది. ఈ సందేశం వివరాలు తెలియడంలేదు. కాని సరిహద్దు వివాద పరిష్కారానికి ఆరు తటస్థ రాజ్యాలు సాగించిన కృషిని, ఇకముందు తీసికోవలసిన చర్యలు గురించి శ్రీమతి సిరిమావో తన సందేశంలో పేర్కొన్నట్టు తెలుస్తున్నది.

ఇది యిలా వుండగా ఘనా న్యాయశాఖమంత్రి అఫోరీ అట్టా ఇటీవల చేసిన కొన్ని ప్రకటనలపై అరబ్ రిపబ్లిక్ అధికారులు ఘనా ప్రభుత్వానికి ఆక్షేపణ తెలియజేశారని కూడా తెలుస్తున్నది. ఘనా న్యాయశాఖ మంత్రి ఇటీవల పెకింగ్‌ను దర్శించినప్పుడు చేసిన ప్రకటనలపైనే ఈ ఆక్షేపణ జరిగింది.

ఘనా న్యాయశాఖమంత్రి చేసిన కొన్ని ప్రకటనలు కొలంబో ప్రతిపాదనలపై శ్రీమతి సిరిమావోతోసహా కంసే వ్రాతపూర్వకంగా అందజేసిన వివరణలను త్రోసిరాజనడమేనని అరబ్‌రిపబ్లిక్ అధికారులు భావిస్తున్నారు. గతనెలలో ఢిల్లీని దర్శించినప్పుడు ప్రధాని నెహ్రూకు కొలంబో ప్రతిపాదనలపై వివరణలను ఘనా న్యాయ మంత్రి, శ్రీమతి సిరిమావో, అరబ్ రిపబ్లిక్ ప్రధాని ఆలీసబ్రీ అందజేశారు.

ప్రెసిడెంట్ నాసర్ ఈసందర్భంలో ఇండియా చైనా సరిహద్దు వివాదాన్ని వివరిస్తూ అల్జీరియా ప్రధాని బెన్‌బెల్లాకు ఒక లేఖను కూడా వ్రాశారని తెలుస్తున్నది.

ప్రయాణాలు తగ్గించుకోండి రక్షణ కృషికి తోడ్పడండి

కెనడా రక్షణమంత్రి రాజీనామా

అట్టావా, ఫిబ్రవరి 4:— కెనడా రక్షణ మంత్రి శ్రీ డగ్లస్ హార్క్‌నెస్ తన పదవికి రాజీనామా యిచ్చినట్లు నేడు ప్రకటించారు.

అణ్వస్త్రయుక్తమైన రాకెట్‌ల విషయంలో అమెరికాతో ఏర్పడిన విభేదాల కారణంగా తాను రాజీనామా చేసినట్టు శ్రీ హార్క్‌నెస్ వివరించారు.

నెహ్రూతో గ్రీక్ విదేశాంగ మంత్రి సమావేశం

ఢిల్లీ, ఫిబ్రవరి 4:— గ్రీక్ విదేశాంగమంత్రి నేడిక్కడ ప్రధాని నెహ్రూను కలుసుకొని ఆయనతో 45 నిముషాలసేపు సంభాషించారు.

ఆఫ్రో-ఆసియన్ రాజ్యాల మహాసభ ప్రారంభం

దక్షిణాఫ్రికాలో జరుగుతున్న అన్యాయాన్ని అరికట్టాలని ప్రెసిడెంట్ నెయిరీ విజ్ఞప్తి

మోషీం టాంగనీకా, ఫిబ్రవరి 4:— టాంగన్యికా ప్రెసిడెంట్ జూలియస్ నెయిరీ ఆసియా ఆఫ్రికా దేశాల సమైక్యతా సంఘం సమావేశానికి ప్రారంభోత్సవం జరుపుతూ దక్షిణాఫ్రికాలో సోదర ఆఫ్రికన్ ప్రజలు దారుణ నిర్బంధ విధానానికి గురి అవుతున్నంతకాలం చూస్తూ పూరుకొనడం సాధ్యం కాదని స్పష్టంచేశారు.

దక్షిణాఫ్రికాలో ప్రజలకు జరుగుతున్న అన్యాయాన్ని తొలగించి, అక్కడ ప్రజా ప్రతినిధుల ప్రభుత్వం ఏర్పడేవరకు విశ్రమించరాదని టాంగనీకా ప్రెసిడెంట్ స్పష్టం చేశారు.

60 దేశాలకు చెందిన 400 మంది ప్రతినిధులు మోషీలో నేడు ప్రారంభ మయిన ఆసియా ఆఫ్రికారాజ్యాల సమైక్య సంఘం సమావేశానికి హాజరయ్యారు. సమావేశానికి టాంగనీకా హోంమంత్రి ఓస్కార్ కంబానా అధ్యక్షుడుగా వ్యవహరిస్తారు.

దక్షిణాఫ్రికా ప్రజలకు జరుగుతున్న అన్యాయంపై తటస్థవిధానం పనికిరాదని, వాణిజ్య దౌత్య రంగాలలో తీవ్రమైన ఆంక్షలు ప్రవేశపెట్టడంవల్ల దక్షిణాఫ్రికాలోని నియంతృత్వ ప్రభుత్వ పతనానికి తోడ్పడగలదని టాంగనీకా ప్రెసిడెంట్ తన ప్రసంగంలో పేర్కొన్నారు.

ప్రపంచంలో కొన్ని దేశాలు స్వాతంత్ర్యం, సమానత్వ సిద్ధాంతాలను సమర్థిస్తున్నట్లు ప్రకటిస్తూనే, ఆచరణలో దీనికి వ్యతిరేకంగా ప్రవర్తిస్తున్నవని టాంగన్యికా ప్రెసిడెంట్ విమర్శించారు.

దక్షిణాఫ్రికా ప్రజల ప్రయోజనాలకు విరుద్ధంగా వ్యవహరించబోమని ఈ సమావేశానికి హాజరయిన ప్రతినిధులు అందరు స్పష్టంగా పేర్కొనాలని, నూతనంగా స్వాతంత్ర్యం పొందిన దేశాలు వలస రాజ్యాధిపతులను భయాయనం చిత్తగించునట్లు చేయాలని టాంగన్యికా ప్రెసిడెంట్ అన్నారు.

వలస రాజ్యాధినేతలు స్వాతంత్ర్యాన్ని యిచ్చినట్లు నటిస్తూనే దొడ్డిదారినుండి తిరిగి అధికారంలోకి రావడానికి ప్రయత్నించ గలరనుటకు కాంగో చక్కని నిదర్శనమని, ఇలాంటి తప్పిదాన్ని జరుగకుండా చూడాలని ఆయన కోరారు.

రష్యాపై చైనా వ్యతిరేక ప్రచారం

మోషి, టాంగనీకా, ఫిబ్రవరి 4:— ఆఫ్రికా ఆసియా రాజ్యాల సమైక్యతా సంఘం సమావేశానికి హాజరయిన ప్రతినిధులలో రష్యాకు వ్యతిరేకంగా చైనా ప్రతినిధులు తీవ్ర ప్రచారాన్ని సాగిస్తున్నారని తెలుస్తున్నది. ఇండియాతో సరిహద్దు వివాదంపైన, రష్యాతో ఏర్పడిన సిద్ధాంత వివాదంలోను తమ వైఖరికి అనుకూలంగా కొత్తగా స్వాతంత్ర్యం పొందిన దేశాలను త్రిప్పుకోడానికి చైనీస్ ప్రతినిధులు శతవిధాలా ప్రయత్నిస్తున్నారు.

ఇండియా తటస్థ విధానాన్ని విడనాడి, సామ్రాజ్యవాదుల శిబిరంలో చేరిపోయిందని చైనా ప్రచారాన్ని సాగిస్తున్నది. చైనా ఈ సమయంలో పెద్ద ఎత్తున ఆర్థిక సహాయం చేయగలమని కూడా కొన్ని దేశాలను ఆకర్షించడానికి ప్రయత్నిస్తూ వుంది.

టాంగనీకా ప్రెసిడెంట్ జూలియస్ నెయిరీ రష్యా, ఇండియా, చైనా ప్రతినిధులను కలుసుకుని వలస విధానం, సామ్రాజ్యవాదం మొదలైన సమస్యలపై తీవ్ర వివాదాలుసృష్టించ వలదని విజ్ఞప్తి చేశారని తెలుస్తున్నది.

చైనా ప్రచారాన్ని మొదట నిర్లక్ష్యం చేసిన రష్యన్ ప్రతినిధులు చివరకు పెకింగ్ అసత్య ప్రచారాన్ని ఎదుర్కొనుటకు తమ కృషిని ప్రారంభించారు.

ఇండియాతో సరిహద్దు వివాదం విషయంలో

(మిగతా 3 వ పేజీలో)

విజయవాడవీధిలో పట్టపగలు పదివేల రూపాయల చోరీ

విజయవాడ, ఫిబ్రవరి 4:— స్థానిక మిర్చి వర్తకుని గుమాస్తా శ్రీ వెలగపూడి వెంకటేశ్వరరావును మోసగించి పట్టపగలు రు. 9,500, అపహరించిన ఉదంతం నేడిక్కడ తెలియవచ్చింది. శ్రీ వెంకటేశ్వరరావు దుస్తులపై అశుద్ధం అంటినదని చెప్పి ఎవరో తస్కరుడు ఆతను కడుగుకుందామని వెళ్లి వచ్చేలోగా ధనం సంచితో పరారైనాడట.

పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

శ్రీ నెహ్రూతో సర్ కిప్పింగ్ సమావేశం

ఢిల్లీ, ఫిబ్రవరి 4:— బ్రిటిష్ పరిశ్రమల ఫెడరేషన్ డైరెక్టర్ జనరల్ సర్ నార్మన్ కిప్పింగ్ ప్రధాని నెహ్రూను నేడు కలుసుకున్నారు. ఈ సమావేశంలో ఇండియాలో పారిశ్రామిక అభివృద్ధి గురించి తన అభిప్రాయాలను కిప్పింగ్ వివరించారని తెలుస్తున్నది.

సర్ నార్మన్ కిప్పింగ్ నెలరోజులుగా భారత దేశంలో పర్యటిస్తున్నారు.

విజయవాడలో సోమవారంనాడు మహిళామండలి వార్షికసమావేశం జరిగినప్పటి చిత్రం. రాష్ట్రీ దేవాదాయ ధర్మాదాయ శాఖా మంత్రిణి శ్రీమతి టి. ఎన్. సదాలక్ష్మిని (నడిపైనుంచి మూడవవారు) దీనిలో చూడవచ్చు

విద్యుచ్ఛక్తి, నీటి వనరుల అభివృద్ధికై ఉన్నతాధికారసంఘం

అవసరమని కేంద్రమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి ఉద్ఘాటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4:— అఖిలభారత స్థాయిలో విద్యుచ్ఛక్తి నీటి సరఫరా ఏర్పాట్లను అభివృద్ధి చేయడానికై ఒక ఉన్నతాధికారాలుగల సంఘం అవసరమని నేడిచ్చట దేశరక్షణ, ఆర్థిక సమన్వయ వ్యవహారాల శాఖా మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి నొక్కి వక్కాణించారు.

విజ్ఞానభవన్‌లో నేడిచ్చట కేంద్ర నీటిపారుదల విద్యుచ్ఛక్తి బోర్డు సమావేశాన్ని ప్రారంభిస్తూ దేశంలోని వివిధ నీటిపారుదల, విద్యుచ్ఛక్తి ప్రాజెక్టుల వినియోగాన్ని భారతదేశం మొత్తం అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని ఆలోచించవలసివుంటుందని ఆయన పేర్కొన్నారు.

విద్యుచ్ఛక్తి ఏదో ఒక ప్రత్యేక రాష్ట్రానికి చెందినదని ఎవరు వాదించినప్పటికీ అది దేశప్రజలందరికి అన్వయించవలెనని ఆయన వక్కాణించారు.

ఏ రాష్ట్ర ముఖ్యమంత్రి అయినప్పటికీ, నిరంతరం తనరాష్ట్రానికే కావాలని పట్టుపడుతూ, రాష్ట్రాన్ని దేశాన్ని వరదలపాలు చేయడానికి అంగీకరించినట్లయితే అతన్ని శిక్షించడానికి ఒక శిక్షాస్మృతి అవసరమని ఆయన అన్నారు.

మనం యింతవరకు సాధించినది, సంతృప్తికరంగా లేదని, సాధించిన దానితో సంతృప్తి చెందక, ఎక్కువ సాధించవలసివున్నదనే విషయాన్ని అందరం గుర్తించాలని ఆయన చెప్పారు.

అంతకుముందు సభాధ్యక్షుడు శ్రీ కె. పి. యస్. నాయర్ ప్రసంగిస్తూ రాజకీయ ప్రయోజనాల దృష్ట్యాకాక, సాంకేతిక ఆర్థిక ప్రయోజనాల దృష్ట్యా ముమ్మందు దేశంలో అభివృద్ధి పథకాలకు ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు.

భాక్రా-నంగల్ ప్రాజెక్టు ఒకమహాద్భుతదృశ్యం

గ్రీస్‌రాజు పాల్ ప్రశంస

నంగల్, ఫిబ్రవరి 4:— గ్రీస్‌రాజు పాల్ భాక్రా—నంగల్ ప్రాజెక్టును సందర్శించి, తమ సంతృప్తిని వెల్లడించారు.

ఈ ప్రాజెక్టు అత్యద్భుతంగా వున్నది. ఈ దృశ్యం నన్నెంతగానో ఆకర్షించి ముగ్ధుణ్ణి చేసింది''అని అభివర్ణించారు గ్రీస్‌రాజు.

పత్రికా విలేఖరులతో ప్రసంగిస్తూ, ఆయన "మీరు బహుళార్థసాధక ప్రాజెక్టులను ఎక్కువగా నిర్మిస్తున్నారని తెలుసుకున్నాను. ఈ ప్రాజెక్టులన్నీ పూర్తి అయితే మీదేశానికి అపారమైన సంపద చేకూరుతుందనడంలో సందేహంలేదు—" అన్నారు.

గ్రీస్‌రాజు పాల్, రాణి ఫ్రెడరికా, రాకుమార్తె ఐరేన్‌లు మంత్రులు, అధికారుల బృందం వెంటరాగా 740 అడుగుల ఎత్తుగల భాక్రాడామ్—ప్రాంతాన్ని సందర్శిస్తూ దాదాపు ఒక గంటసేపు గడిపారు.

డామ్ జనరల్ మేనేజరు శ్రీ బి. ఆర్. పల్టా, ప్రాజెక్టు చరిత్రను, దానికి సంబంధించిన వివరాలను గ్రీస్ రాజుకు విపులీకరించి చెప్పారు.

అక్కడ పనిచేసే కార్మికులు గుంపులు గుంపులుగా వచ్చి రాజ దంపతులకు, అధికారులకు స్వాగతం ఇచ్చారు.

తరవాత సట్లెజ్‌నది ఒడ్డున ప్రత్యేకంగా ఏర్పాటుచేయబడిన పందిట్లో గ్రీస్‌రాజు బృందం కాఫీ, ఫలహారాలు సేవించారు.

అంతకు ముందు గ్రీస్‌రాజు తమ బృందంతో నేటి ఉదయం న్యూఢిల్లీనుంచి ప్రత్యేక రైలులో ఇక్కడికి రాగానే నంగల్ రైల్వే స్టేషన్ వద్దవారికి ఘనస్వాగతం ఇవ్వబడింది.

పంజాబ్ ఇరిగేషన్ మంత్రి శ్రీ రణబీర్‌సింగ్ అతిథులకు పుష్పమాలలు సమర్పించి ఆహ్వానించారు.

భాక్రాడామ్ నుంచి తిరిగి వచ్చేటప్పుడు గ్రీస్ రాజు, ఆయన బృందమూ, నంగల్ రసాయనిక ఎరువుల ఫ్యాక్టరీనికూడా సందర్శించారు.

మీరు రామేశ్వర యాత్ర చేయదలచినారా?
కరపత్రములకు కార్డు వ్రాయండి.
శ్రీ సీతారామ యాత్రా స్పెషల్,
తిరుపతి, చిత్తూరుజిల్లా (ఏ. పి.)

సిరా బాగా కారును
ఐరిస్ ఇంకులు
రీసర్చి కెమికల్ లేబరేటరీస్
బెంగుళూరు—12 మద్రాసు—20


నేలపాటి సత్యనారాయణప్ప

మీ తండ్రి నేలపాటి పెన్నరాయప్ప యిప్పటికి 3 మాసముల క్రిందట చనిపోయినారు. నీవు ఎక్కడున్నావో మాకు తెలియదు. ఇంటిదగ్గర మీ అమ్మ చాల దుఃఖములో ఉన్నదిగాన వున్నచో తొందరగా ఇంటికి రావలసినది.
మీ ప్రేమండ్రి. నేలపాటి చంద్రప్ప, [illegible]
ఉరుకొండ సబ్ తాలూకా, అనంతపురంజిల్లా

సంగ్రహ ప్రకటనలు

కావలెను

టెలిగ్రాఫిస్టులు, సిగ్నలర్సు, వైర్‌లెస్ ఆపరేటర్సు, టెలిఫోన్ ఆపరేటర్సు ఉద్యోగములో ట్రెయినింగుకు పి.యు.సి., ఎస్.ఎస్.ఎల్.సి., మెట్రిక్, స్త్రీ, పురుషులనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెలిటెక్నాలజీ, రాజమండ్రి—2కి 25 న. పై. పంపి దరఖాస్తులు, పూర్తి వివరములు పొందవలెను.

ప్రకటనలు

ఈ నెల గుంటూరులో

ఆంధ్రదేశపు అద్భుత జ్యోతిష్కులు ప్రొఫెసర్ "పేరూరుశర్మ"గారు 1 వ తేదీనుండి 10 వ తేదీ వరకు మాత్రమే, కృష్ణమహల్ [illegible] ఎన్. కె. ఇంటి హోములో మకాముచేయుదురు.

ఆర్యవైశ్య కన్యావరాన్వేషణవిచారము

వివాహమునకు యోగ్యమైన ఆర్యవైశ్య కన్యావరుల జాతకములు, మైసూరు, మద్రాసు, ఆంధ్రప్రదేశముల నుండి సేకరించినాము. కావలసినవారు పరిశీలించవలయునని కోరుచున్నాము.

పి. ఆర్. వరదయ్యశెట్టి,
ఆర్యవైశ్య నగరసేవాసంఘ, అవిన్యూరోడ్డు,
బెంగుళూరు—2.

పుస్తకములు

మోటారు మాన్యుయల్

మెకానికల్ భాగము రు. 6, ఎలెక్ట్రికల్ భాగము రు 6, స్టీమ్ ఇంజన్ డ్రైవింగ్ రు. 5, ఆయిల్ ఇంజన్ డ్రైవింగ్ రు. 5, మెకానిక్స్ గైడ్ రు.5. అన్నియు తెలుగు పుస్తకములు. కోట యజ్ఞరామశర్మ ఎం.ఇ. చింతగుంటపాలెం. బందరు పోస్టు (కృష్ణాజిల్లా)

'విక్రమాదిత్య' కృతిసమర్పణోత్సవం

అమరావతిలో సాహిత్యసభ కార్యక్రమం

అమరావతి, ఫిబ్రవరి 4:— స్థానిక శ్రీరామకృష్ణవిద్యాపీఠంలో 6 వ తేదీ ఉదయం శ్రీ మహావాది వేంకటరత్నవిరచిత 'విక్రమాదిత్య'కృతి శ్రీ కల్లూరి చంద్రమౌళిగారికి సమర్పింపబడుతుంది.

ఈ సభకు ఆస్థానకవి శ్రీ కాశీ కృష్ణాచార్య అధ్యక్షతవహిస్తారు. శ్రీయుతులు మిన్నికంటిగురునాథశర్మ, కల్లూరి వీరభద్రశాస్త్రి కృతి సమీక్ష జరుపుదురు.

మధ్యాహ్నం సాహిత్య సభజరుగుతుంది. సభకు శ్రీ నీలంరాజు వెంకట శేషయ్యగారు (ఆంధ్రప్రభ సంపాదకులు) అధ్యక్షత వహిస్తారు. ఉపన్యాసకులు:— శ్రీయుతులు జమ్మలమడక మాధవరామశర్మ, దీపాలపిచ్చయ్యశాస్త్రి, తుమ్మల సీతారామమూర్తి, టి. వి. వరదాచార్యులు, జటావల్లభుల పురుషోత్తం, పైడి లక్ష్మయ్య, పుల్లెల శరభాచారి, జంధ్యాల పాపయ్యశాస్త్రి, వావిలాల సోమయాజులు, ఏక్కిరాల రామ కృష్ణమాచార్యులు, రత్నాకరం శ్రీనివాసాచార్యులు, టి. భాస్కరరావు, దీవి దీక్షితులు, కల్లూరి వెంకట సుబ్రహ్మణ్య దీక్షితులు, శివశంకరస్వామి, మహావాది వేంకటరత్నం, కల్లూరి చంద్రమౌళి, గొళ్లమూడి దాసయ్య ప్రభృతులు ప్రసంగిస్తారు.

గ్రామీణ రక్షకదళాలకు సర్టిఫికేట్ల బహూకరణ

కొవ్వూరు, ఫిబ్రవరి 4:— గ్రామీణ రక్షకదళాలకు కొవ్వూరు సమితిలో జరుగుతున్న శిక్షణ పూర్తి అయినది. శిక్షణ పొందినవారికి బి. డి. ఓ. శ్రీ జె. రామకృష్ణారావు సర్టిఫికేట్లు యిచ్చారు.

శ్రీశుభకృతునామ సంవత్సర మాఘ శుద్ధ ద్వాదశి
1963 ఫిబ్రవరి 5, మంగళవారం
శుద్ధ ద్వాదశి రా. 8—16 వరకు
ఆర్ద్ర: రా. 2—9 వరకు
వర్జ్యం: ప.10-34 నుండి 12—10 వరకు.

ఏక మనస్కత

ఏక మనస్కతే సంఘ శక్తికి కేంద్రం. ద్రావిడులు, ఆర్యులు, బ్రాహ్మణులు బ్రాహ్మణేతరులు, ఇట్టి విభేదాలలో మీరు కొట్లాడుకొంటుంటే కాలం భావిభారత భాగ్య నిర్మాణానికి కావలసిన శక్తి సామర్థ్యాలు మీలో సమకూర్చుకొనడం అసంభవం. —శ్రీ వివేకానంద.

1963 ఫిబ్రవరి 5, మంగళవారం

నదీజలాల వివాదం

కృష్ణా గోదావరి జలాల వివాదం విషయమై ఆంధ్రప్రదేశ్, మైసూరు, మహారాష్ట్ర ముఖ్య మంత్రులతో చర్చలు జరిపే నిమిత్తం కేంద్ర ఇరిగేషన్ మంత్రి శ్రీ హాఫీజ్ మహమ్మద్ ఇబ్రహీం నాయకత్వాన ఒక కేంద్ర ప్రభుత్వ ప్రతినిధుల బృందం త్వరలో బయలు దేరి రానున్నదని మైసూరు పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ వీరేంద్రపాటిల్ వక్కాణించారు. ఈ ప్రతినిధివర్గంలో కేంద్ర జల విద్యుత్సంఘానికి చెందిన కొందరు సభ్యులేకాక, గుల్హాతీ కమిషన్ నివేదికను పరిశీలించే నిమిత్తం కేంద్రప్రభుత్వం ఇటీవల నియమించిన ప్రత్యేకాధికారి కూడా వుంటారట.

ప్రచురించకుండా ఇంతవరకూ దాచిపెటిన గుల్హాతీ కమిషన్ నివేదిక పరిశీలనను కేంద్రప్రభుత్వం ఆపదలుచుకోలేదనీ, దాని ననుసరించి చర్చలు జరిపి నిర్ణయాలు గైకొనడానికికూడా సిద్ధపడుతున్నదనీ దీనిని బట్టి వూహించవలసివున్నది. ఇట్టి సందర్భంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆంధ్రశాసనసభ నిర్దేశానికి కట్టుబడి రాష్ట్రప్రయోజనాలను కాపాడడానికై కడు జాగరూకతతో వ్యవహరించడం అత్యంతావశ్యకం.

వివాదగ్రస్తమైన గుల్హాతీ కమిషన్ నివేదిక పరిశీలనను నేటి సంకట పరిసితులదృష్ట్యా వాయిదా వేసి, తృతీయ ప్రణాళికలో చేర్చబడిన వివిధ రాష్ట్రాల ప్రాజెక్టులను కొనసాగింపజెయ్యడం సముచితంగా వుంటుందని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం లోగడ సూచించి వున్నది. కాని, ఇలా జరగడానికి ఎంతమాత్రం వీలు లేదని మైసూరు పబ్లిక్ వర్క్సు మంత్రి వాదిస్తున్నారు. తృతీయ ప్రణాళికలో చేర్చబడినప్పటికీ ఆంధ్రప్రదేశపు నాగార్జున సాగరం ప్రాజెక్టు రెండవదశ, శ్రీశైలం ప్రాజెక్టుల నిర్మాణానికి మైసూరు ప్రభుత్వం సుతరాం అంగీకరింపజాలదట.

పై రెండు ప్రాజెక్టులూ కేంద్రప్రభుత్వాధ్వర్యాన వివిధరాష్ట్ర ప్రభుత్వాలమధ్య 1951 లో జరిగిన ఒడంబడికలోని నీటిపంపిణీ ఏర్పాటుల ననుసరించి తృతీయ ప్రణాళికలో చేర్చబడినట్టివి. మైసూరు ప్రభుత్వం ఇప్పుడు వచ్చి ఈ ప్రాజెక్టుల నిర్మాణం జరగకూడదంటే ఆగిపోవలసిందేనా? దానికి కేంద్రప్రభుత్వం ఆమోదించవలసిందేనా? 1951లో ఇంజనీర్లు వేసినఅంచనాలు, వాటి ననుసరించి జరిగిన నీటి పంపిణీలు ఇంతలోనే త్యాజ్యములైనాయా? త్యాజ్యములుగా వాటిని పరిగణించడం ఆ ఒడంబడిక నిర్మాతలనే అభిశంసించినట్టు కాదా? ఒడంబడికను రూపొందించడంలో తనకు గల భాగస్వామ్యాన్నిబట్టి, కేంద్ర ప్రభుత్వం తనను తానే అభిశంసించుకొన్నట్టు కూడా అవుతున్నది. దీని దుష్పరిణామాలను కేంద్రప్రభుత్వం సరిగా ఆలోచించినట్టు కనిపించదు.

కృష్ణాజలాలలో నూటికి 48 వంతుల వాటా మైసూరుకు ఇచ్చి తీరాలని శ్రీ పాటిల్ ఉద్ఘాటించారు. ఏ సూత్రాలపై ఈ అంచనా వేశారో అర్థం గాలేదు. 1951 ఒడంబడికకు ఆధారమైన సూత్రాలు ఒప్పుకోదగినవికావనేగదా వారి అభిప్రాయం? కేంద్ర జల విద్యుత్సంఘం, ప్రణాళికా సంఘం ఆనాడు ఆమోదించిన సూత్రాలు ఇంతలోనే తప్పుడు సూత్రాలు అయిపోతాయా? నదీ జలాల పంపిణీ సూత్రాలను ఇలా చీటికీ మాటికీ మార్చివేయడానికి చూసే దేశంలో చాల అవ్యవస్థితి ఏర్పడేమాట నిశ్చయం.

మైసూరు నీటివసరుల సమస్యను సానుభూతితో పరిశీలించ వలసినదే అందుకు కావలసిన కొన్ని సరుబాట్లు చెయ్యడానికి ఆంధ్రప్రదేశం సంతోషపూర్వకంగా ఆమోదిస్తుంది. కాని, ఈ సమస్య పేరిట సక్రమమైన ఒడంబడికలనే తారుమారు చెయ్యడానికి ప్రయత్నాలు జరిగితే మాత్రం ఆంధ్రప్రదేశం వాటిని తీవ్రంగా ప్రతిఘటించక తప్పదు కేంద్ర ఇరిగేషన్‌మంత్రి శ్రీ హాఫీజ్ మహమ్మద్ ఇబ్రహీమ్ తాను జరపబోయే చర్చలలో ఇది గుర్తుంచుకోడం అవసరం. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారుకూడా ఈ విషయమై ప్రతిపక్షనాయకులతో సంప్రతిస్తూ రాష్ట్ర ప్రయోజనాల రక్షణపట అప్రమత్తులై మెలగడం అపేక్షణీయం.

ప్రిన్స్ సిహనౌక్‌చే పెరంబూరు ఫ్యాక్టరీ సందర్శన

పారిశ్రామిక ప్రగతికి ప్రశంస

మద్రాస్, ఫిబ్రవరి 4:— కంబోడియా రాజ్యాధినేత ప్రిన్స్‌నరోదమ్ సిహనౌక్, నేడిక్కడ పెరంబూరులో రైలుపెట్టెల నిర్మాణ ఫ్యాక్టరీని చూచి కార్మికులతో గంటసేపు సంభాషించారు.

ఆయన వెంట కేంద్ర నౌకానిర్మాణమంత్రి శ్రీ రాజ్ బహదూర్, మద్రాస్ పరిశ్రమల మంత్రి శ్రీ వెంకట్రామన్‌లు ఉన్నారు.

కంబోడియా తన జాతీయ పరిశ్రమలను అభివృద్ధి చేసుకోడానికి ప్రయత్నిస్తున్నదని, భారతదేశంలో పారిశ్రామికంగా జరుగుతున్న అభివృద్ధిని చూసి కంబోడియా ఉత్సాహపడుతున్నదని ప్రిన్స్ సిహనౌక్ అన్నారు.

పెరంబూరు ఫ్యాక్టరీలో ఉద్యోగుల కార్మికుల నిర్మాణ దక్షత అసమానమైనదని, ఆయన అన్నారు. తన రాకను పురస్కరించుకొని ఆయన ఫ్యాక్టరీ యాజమాన్యానికి వెండి కూజాను బహూకరించారు.

అటుపిమ్మట ఆయన గిండీలోని పారిశ్రామిక ఎస్టేటును చూచారు. ఆయనకు పరిశ్రమల మంత్రి శ్రీ వెంకట్రామన్ నటరాజ విగ్రహాన్ని బహూకరించారు.

ప్రిన్స్‌సిహనౌక్, వెండి సిగరెట్టుపెట్టె, లైటర్ బహూకరించారు. రేడియో పరికరాల ఫ్యాక్టరీని కూడా ఆయన సందర్శించారు.

దేశరక్షణపట్ల మహిళల పాత్ర

శ్రీమతి ఇందిరాగాంధీ ప్రశంస

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4:— చైనా దురాక్రమణ సందర్భంగా ఏర్పడిన పరిస్థితులను ఎదుర్కోడంలో భారత మహిళలు చూపుతున్న త్యాగ సంసిద్ధతకు, కేంద్ర పౌరసమితి అధ్యక్షురాలు శ్రీమతి ఇందిరాగాంధి, నిన్న జోహార్లు అర్పించారు.

జవానుల సంక్షేమానికి ఏర్పాటుచేసిన వినోద ప్రదర్శనకు ఆమె ప్రారంభోత్సవం చేశారు.

ఆ సందర్భంలో ప్రసంగిస్తూ మాతృభూమి రక్షణకు భారత మహిళలు తమ బంగారు నగలు స్వేచ్ఛగా రక్షణనిధికి సమర్పించి దేశ గౌరవాన్ని స్వాతంత్ర్యాన్ని కాపాడటానికి ముందుకువచ్చినందుకు ఆమె అభినందించారు.

స్నేహసంఘం యాత్ర

లండన్, ఫిబ్రవరి 4:— ఢిల్లీనుంచిపెకింగ్‌కు త్వరలోనే ప్రపంచశాంతిబ్రిగేడ్ నాయకత్వాన ఒక మైత్రి ప్రతినిధివర్గం, బయలు దేరి వెళ్ళగలదు. దీనిలో 6 గురు భారతీయులు, 6 గురు ఆసియాదేశీయులు, 2 అమెరికన్‌లు, 2 బ్రిటిష్ వారు, ఒక ఆస్ట్రేలియన్ వుంటారు.

ఈ ప్రతినిధివర్గం మార్చి మొదటి తేదీన ఢిల్లీనుంచి పెకింగ్‌కు బయలు దేరగలదని, దీనివల్ల భారతచైనా దేశాలమధ్య స్నేహం పెంపొందడానికి ప్రాతిపదిక ఏర్పడగలదని ప్రపంచశాంతి బ్రిగేడ్ ప్రకటించింది.

ముజఫర్‌పూర్, ఫిబ్రవరి 4:— సీతామర్హినుంచి ముజఫర్‌పూర్‌కు వస్తున్న ఒక బస్సు [illegible] కారణంగా పితౌబేయ్యా గ్రామం వద్ద జరిగిన ప్రమాదంలో 15 మంది ప్రయాణీకులు తీవ్రంగా గాయపడ్డారు.

నదీ జలాలు మైసూరు, మహారాష్ట్రలకా? వట్టిపోయిన నదులు ఆంధ్ర దేశానికా?

మైసూరు ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప, మైసూరు ఇరిగేషన్‌మంత్రి శ్రీ వీరేంద్ర పాటిల్ యిద్దరు గుల్హాటీకమిషను గోదావరినుండి కృష్ణకు 1000 శ.కో. ఘ.అ.నీరును మళ్లించవలసిందిగాసిఫారసుచేసింది కనుక, అందుచే కృష్ణానీటిని నాగార్జునసాగర్ [illegible] యివ్వవలసిన అవసరంలేదని, [illegible] చెందిన [illegible] ప్రాజెక్టులు పూర్తి అయ్యేటంతవరకు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రాజెక్టు రెండవదశ, మూడవదశ(ఇదినిక్కడిదో)లను అవసరం [illegible] చెప్పారు. దీనినే మరల నిన్న హైదరాబాద్‌లో శ్రీ వీరేంద్ర పాటిల్ పునరుద్ఘాటించుతూ, గుల్హాటీకమిషను సిఫారసులు అమలు జరిపేందుకు ఆంధ్ర, మైసూరు, మహారాష్ట్ర ప్రభుత్వాలమధ్య సమాధానపరిష్కారానికి కేంద్ర జలవిద్యుచ్ఛాఖామాత్యులు శ్రీ హాఫీజ్ మహమ్మద్ ఇబ్రహీం స్వయంగా పర్యటించుతారని అన్నారు.

ఆంధ్రదేశంలో భూములు మంచివని, రైతులు కష్టపడువారని, తెలివైనవారని, ఎక్కువ పంట పండించవలెననే ఉత్సాహంగలవారని కేంద్ర ఆహార మంత్రి ప్రశంసించారు. పైగా, 'కృష్ణా గోదావరులు మహారాష్ట్రలవిద్దని ఆంధ్రులకు యివ్వా'మని అన్నారు. సంతోషించాం. కృష్ణవేణమ్మ గౌనిపోయె'నింత ఫలము లని ఆనాడు [illegible] ఎరితపించిలెస్సి కృష్ణవేణమ్మపోయిందని ఈనాడ పరితపించవలసివస్తే తివచ్చింది ఆంధ్రులకు. కృష్ణలో అదనపునీరులేనందున గోదావరినుండి ఆటుఆల్ లాల్ నుంచి, దిగువ పోలవరంనుండి 300శ.కో.ఘ. అ. నీరును మళ్ళించక తప్పదని గుల్హాతీనివేదిక సూచిస్తే, ఈ రెండునదులుతోనూ లోగడ అనుకున్న దానికంటె ఎక్కువవస్తేరే లభిస్తుందని ఎల్లరు భావిస్తున్నారని కేంద్రప్రభుత్వంఅనడంతో కొండనాలుకకు మందువేస్తే ఉన్ననాలుక పోయే ప్రవాదం దాపురించింది. కృష్ణా గోదావరులనీరు మహారాష్ట్ర, మైసూరుల కిచ్చి నదులు ఎన కివ్వబోతున్నారనిపిస్తున్నది.

గుల్హాతీ కమిషన్ పర్యవసానం నేటి కృష్ణా, గోదావరుల ఆయకట్టలకే ఎసరా?

1951 నాటికి ఒడంబడిక ఆనాటి అంచనా కందిన నీరును రాష్ట్రాలకు వాటాలేస్తూ, అదనంగా లభిస్తే దానివాటాలుకూడా వేశారు. మరి ఈనాడు అదనంగా నీరు లభిస్తే మరల పంపకం ఆలోచన ఎందుకో? అదనపునీరంతా అంచనావేసి, ఇప్పటివాటాలు పెంచి, పైవారికి అదనపువాటా యిచ్చివుంది. వారు అంకెలు యిస్తే గోదావరి నీరు కృష్ణఆయకట్టుకు లభిస్తేనేతప్ప ఈనాటి ఆయకట్టుకూడా ఎండవలసివస్తే రానున్నదేమో అనిపించుచున్నది. కృష్ణలో మైసూరుకు 1000 శ. కో. ఘ.అ. నీరు కావాలన్నారు.

మైసూరు మంత్రులు, మహారాష్ట్రలో కృష్ణనీటిని 225 శ. కో.ఘ.అ అరేబియాలో కలుపుతూ రన్నారు. ఇక మిగిలింది కృష్ణా ఆగు కట్టు ఎండడమో, చూడడమో.

1951 ఒడంబడికలో ఆనాటి ఆయకట్టుకు వాటాలు పంచారు. రానున్న ప్రాజెక్టులకు 25 సంవత్సరాలు వాటాలు తేల్చారు. ఇంకా అదనంగా నీరు లభిస్తే దాని వాటాలు నిర్ణయించారు.

1951 ఒడంబడికనాటికి కృష్ణలో 1715 శ. కో. ఘ.అ. నీరు వుంటుందని విజయవాడలోని ప్రవాహాన్ని బట్టి అంచనా వేశారు.(దీనిని ప్రథమంలో గుల్హాతీ శంకించినా చివరకు నివేదికలు ఈవాదం మానుకున్నారు) ఇక ఆధారపడగల నంవత్సరాల శాతంలో వివాదం తప్పితే నీరుఅంచనాలో వివాదం ప్రసక్తిపోయింది. 1715లో అప్పటికి అమలులోవున్న, నిర్మాణంలోవున్న ప్రాజెక్టులకు కావలసిననీరు ఈ విధంగా నిర్దేశించి వాటాలు వేశారు.

రాష్ట్రం	శ. కో. ఘ. అ.
బొంబాయి	176
హైదరాబాద్	180
మైసూరు	98.5
మద్రాసు	290
	744.5

ఈ ప్రాజెక్టులకు జలాన్ని కేటాయించిన తర్వాత మిగిలిన జలం 970.5 శ. కో. ఘ. అ. దీనిని శాతంలో కూడా అంచనా వేయటానికి వీలుగా 100()గా పరిగణించి ఈ విధంగా రాష్ట్రాలకు వాటాలువేశారు.

రాష్ట్రం	శాతం	శ. కో. ఘ. అ.
బొంబాయి	24	240
హైదరాబాద్	28	280
మైసూరు	1	10
మద్రాసు	47	470

ఇంతేకాదు ఈ 1000 కాక ఏనాటికన్నా ఏ సందర్భంలోనైనా అదనంగా నీరు లభించితే ఆ నీటికికూడా ఏవిధంగా వాటాలువేయవలెనో 1951 నాటికి పరిశీలించి ఆ ఒడంబడికలో నిర్ణయించారు. ఈ వాటాలు ఈ విధంగా వేశారు.

రాష్ట్రం	శాతం
బొంబాయి	30
హైదరాబాద్	30
మైసూరు	1
మద్రాసు	39

అవసరమైతే మైసూరులు అదనంగా1 శాతం మద్రాసు వాటానుండి యివ్వాలన్నారు. కృష్ణానుండి సముద్రంలోకి మళ్ళించే జలం 67.5 శ. కో. ఘ. అ.లకన్న మించకూడ దన్నారు. మరి ఈనాడు అదనంగా నీరులభించిందని అంటే దాని వాటాలు కూడా నిర్ణయించినపుడు కేంద్రం శ్రీ హండాను పంపి యిన్ని సంప్రదింపులు ఎడతెగకుండా ఆంధ్ర, మైసూరు, మహారాష్ట్ర ప్రభుత్వాలతో జరుపవలసినపని యేముంది?

ఊహలో కూడా అదనంగా నీరు లభించని పై రాష్ట్రాలకు వాటాలు అదనంగా పెంచితే ఆ నీటిని వారు ఆకట్టుకుంటే క్రిందివారికి ఆ నీరుకూడా లేకపోతే ఆయకట్టులు ఎండిపోవడమే కదా మిగిలేది.

1951 ఒడంబడికలో అరేబియా సముద్రంలోని 67.5 శ. క. ఘ. అ. నీటికన్నా మళ్ళింపకూడదని చెప్పివున్నా, గుల్హాతీ నివేదికలో 225 శ. క. ఘ. అ. నీరు మళ్ళించబడుతుంది అని తేల్చారు. మైసూరుకు 1000 శ. ఘ. ల. రావాలన్నారు. ఈ రెండు కోరికలను కేంద్రం అంగీకరించినట్లయితే అదనపు నీరు వుండన్నట్లు గ్రహించవలసి వుంది. లేకపోతే అసలు కృష్ణలో ప్రవహించేదే 1715 అయినపుడు అందులో 1000 మైసూరుకు, 225 సముద్రంలోకి పోతే ఫలితం ఏమి అవుతుంది?

మహారాష్ట్ర (బొంబాయి) లభించిన 240 శ. క. ఘ. ల. లో సముద్రపరం కాగల 67.5 పోగా మిగిలిన 172.5 మైసూరుకు, ఆంధ్రకు నీటిపారుదలకుపయోగపడేది. కాని 225 సముద్రంలోకి పోతే మైసూరుకు 1000 అంగీకరిస్తే ఆంధ్రకు మిగిలేది లేదుకదా. 1951 నాటికి ఉన్న ఆయుకట్టుకు— కె. సి. కెనాలు 10, విజయవాడ ఆనకట్ట 200 మొత్తం 210 నిర్ణయించబడింది. 1715 లో 1951 నాటి వున్న ఆయుకట్టుల క్రింద 744·5 పోతే మిగిలిన 970 5 లో 1225 తగ్గించితే విజయవాడ ఆనకట్టకు అసలే నీరుండదు సరికదా కె. సి. కెనాలుకు కూడ 10 బదులు 8 మాత్రమే లభిస్తుంది అని తెలుస్తుంది. అందుకే గుల్హాతీ కమిషను పోలవరంనుండి విజయవాడకు గోదావరి నీటిని మళ్ళించి 211 శ. క ఘ. అ. నీరును కృష్ణా ఆయుకట్టుకు అందించమన్నారు. దానిని ఆధారపరుచుకొని కేంద్రప్రభుత్వం అదనపు నీరు లభించింది అంటున్నారు.

దేశరక్షణలో దేశం ఆహార స్వయం పోషకత్వం సాధించాలె నని అందుకు ఆంధ్ర సహాయపడవలెనని శ్రీ యస్. కె. పాటిల్ ప్రశంసావాక్యాలు చెప్పారు. తరుగు పదిలక్షల టన్నులు పండించేందుకు అవకాశంవుంటే సాగిద్దామని ఆంధ్రులు ఆశలుపడుతున్నారు. పరిహద్దులో లేనందుకుబదులు దేశరక్షణ అధికాహారోత్పత్తిలోనైనా మనపాత్ర నిర్వహించుదామని ఉవ్విళ్ళూరుతున్నాం.

కొండనాలుక సంగతి అటుండ ఉన్న నాలుకకు ఉద్వాసన వచ్చింది. ఈ పై అంచనాలు అంగీకరించి నీటివాటాలు పంచితే [illegible] రాష్ట్రాలు వారికి లభించిన అదనపు నీటిని ఆకట్టుకుంటే ఆంధ్రులకు మిగిలేది ఒకటే మార్గం. కృష్ణానీటి క్రింద ఆయుకట్టు ఎండకట్టుకోవడమో, రేవ 200 శ. క. ఘ. అ. నీటిని పోలవరంనుండి [illegible] మళ్ళించుకోవడమో—ఆవిధంగా మళ్ళించుకోవాలి [illegible] కృష్ణా గోదావరి ఆయకట్టు [illegible] 300 శ. క. ఘ. [illegible] 10[illegible] శ. క. ఘ. అ. నీరుతో ఈనాటి సాగుతో [illegible] వంతునే నీరు [illegible] కోట్ల ఖర్చు [illegible] క్రింద వాడుకుంటు [illegible] శ. క. ఘ. అ. నీరు అట్లే వాడుకుంటామా [illegible] రూపాయలు ఖర్చులు చేయడానికి వీలులేదు. కాదని ఖర్చు చేసి గోదావరిక్రింద ఆయకట్టు మూడింట రెండు వంతులు ఎండబెట్టి కృష్ణా ఆయకట్టు క్రింద సాగుచేయడమా— వివాదం అంతా కేంద్రంనుండి రాష్ట్రాలు పోయి— రాష్ట్రాలనుండి క్రిందికి దిగి చివరకు కృష్ణా ఆయకట్టు దారులను, గోదావరి ఆయకట్టు దారులను క్రొత్తనీటి కోసమూ కాదు, క్రొత్త ప్రాజెక్టుల కోసమూ కాదు అసలు ఈనాడు పారుదల అవుతున్న పొలాలలో దేనిని ఎండకట్టడానికి అనే వివాదంలో ఆంధ్రప్రదేశం పడిపోనున్నది. శ్రీశైలం, నాగార్జునసాగర్‌లుగాని, అటు పోచంపాడుగాని తలుచుకుంటే ఇంకా ఇటు పాత ఆయకట్టు అటు కృష్ణలోగాని, గోదావరిలోగాని తగ్గించుకోవలసిందే. ఇంకా కాదంటే గోదావరినదినుండి ఇచ్చంపల్లివద్ద ప్రారంభించి పైరా మీదుగా 19 మైళ్ళ టన్నలు త్రవ్వి పులిచింతలకు 100 శ. క. ఘ. అ. నీరును అందించుకోవలసిందే. దేశ అవసర పరిస్థితులలో సమైక్యతతో అధికోత్పత్తి సాధించి, ప్రజాసందోహంతో సాధించుకున్న స్వాతంత్ర్యాన్ని ప్రణాళికలను నిర్వహించుకొని స్వయంసమృద్ధి సాధించుకొని దేశాన్నిరక్షించుకోవడానికి ప్రజాస్వామ్య సంరక్షణకు పూనుకుందాం. అందుకు ప్రస్తుతం గుల్హాతీ నివేదికను అందుపై సంప్రదింపులను వాయిదా వేయడమే గత్యంతరం.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య

బడుగుదేశాల అభివృద్ధికి సమావేశం

సమితి ఆధ్వర్యాన ఏర్పాటు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4 — తక్కువ అభివృద్ధి సాధించిన దేశాల అభివృద్ధి కొరకు ఐక్యరాజ్య సమితి ఈ నెల 4 వ తేదీనుంచి 20 వ తేదీవరకు సాంకేతిక నిపుణుల శాస్త్రజ్ఞుల సమావేశాన్ని ఏర్పాటుచేసింది.

ఈ సమావేశానికి సోవియట్‌యూనియన్, అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్, జపాన్‌లు తమ ప్రతినిధులను పంపిస్తున్నారు.

ప్లానింగ్ కమిషన్ సభ్యుడు ప్రొఫెసర్ యం. యస్. థాకర్ సమావేశానికి అధ్యక్షత వహిస్తారు.

భారతదేశంనుంచి ప్రొఫెసర్ థాకర్, ప్రొఫెసర్ పి. సి కాబినెట్, డాక్టర్ హెచ్ జె. భాభా, ప్రొఫెసర్ మహలనోబిస్, జె. ఆర్. డి తాతా, ఆర్. యం. లస్‌ధానా, డాక్టర్ యస్. ఆర్. సేన్, డాక్టర్ జహీర్, డాక్టర్ కె. వి. ఆర్ వి. రావ్, ప్రతినిధివర్గసభ్యులుగా సమావేశంలో పాల్గొంటారు.

శ్రీ థాకర్ అధ్యక్షతవహించనున్న ఈ సమావేశంలో సహజవనరులను గురించి ఉపన్యసించవలసినదిగా డాక్టర్ లస్‌ధానాను అభ్యర్థించారు. ఆర్థిక అభ్యున్నతిలో మానవునిపాత్రను గురించి డాక్టర్ వి. కె ఆర్. వి. రావ్, భారతదేశంలో ప్రణాళికం నిర్వహణను గురించి డాక్టర్ సేన్‌లు ప్రసంగిస్తారు.

విమానాలద్వారా రవాణా సౌకర్యాలను గురించి శ్రీ తాతా చర్చను ప్రారంభిస్తారు. డాక్టర్ భాభా అణుశక్తిని గురించి, డాక్టర్ జహీద్ రసాయనిక ఎరువులు గురించి ప్రసంగిస్తారు. భారతీయ విజ్ఞానశాస్త్రవేత్తలు మొత్తం 60 పత్రాలను సమర్పిస్తారు. సమావేశానికి ప్రపంచమంతటినుంచి 1000 కి పైగా శాస్త్రజ్ఞులు హాజరవుతారు.

'బిరుదు గౌరవం త్యజించతగదు'

శ్రీ జమ్మలమడక మాధవరామశర్మ సూచన

గుంటూరు, ఫిబ్రవరి 4:— శ్రీజమ్మలమడక మాధవరామశర్మ ఇలా వ్రాస్తున్నారు:—

"కళాచతురులు బిరుదులు గొప్పవని భావించరాదన్నవార్తలు అక్కడక్కడ వినవస్తూ ఉన్నాయి. బిరుదులే ముఖ్యమని, తమకర్తవ్యం మానడం మంచిది కాదని దాని అభిప్రాయమని నిశ్చయించాలి.

''కేవలం బిరుదులకంటె వారి ''కృతి'' గౌరవం కలది, అనేది తత్త్వమే. ప్రభుత్వ సంస్థలిచ్చే బిరుదులు విశ్వవిద్యాలయములిచ్చే బిరుదాలు నేను విమర్శించను. లోకంలో అభిజ్ఞులిచ్చే బిరుదాలలో ఒకవిశిష్టత ఉంది. తన బిరుదములు పరిత్యజిస్తున్నా నన్న మొన్నటి చిలకలూరిపేట నాదస్వరశ్రీమాన్యుల ప్రకటనను నే నభినందించలేను. ఈ బిరుదములు వారి కళావైదగ్ధ్యమును భావించి లోకం సాదరంగా సమర్పించింది. వీనిని త్యజిస్తానంటే మనవంటి వారిని అవమాన పరచినట్లుగా బాధ కలుగుతున్నది.

''సమకాల సహృదయ సమర్పితములయిన బిరుదములను గౌరవంగా అందుకున్నారు. అట్టి గౌరవాన్ని త్యజించరాదని, అట్లా త్యజించితే తరు కళాచాతుర్యమునే త్యజిస్తున్నట్లు సహృదయలోకం భావించు తుందేమో అని నేను సూచింపదలచుకున్నాను.''

పశ్చిమ గోదావరిలో నేటికి రు. 26 లక్షలు సేకరణ

కలెక్టరు వివరణ

పాలకొల్లు, ఫిబ్రవరి 4:— ఇప్పటికి రక్షణనిధికి రు 26 లక్షలు సేకరింపబడినవని 'ఆంధ్రప్రభ' ప్రతినిధితో జిల్లా కలెక్టరు శ్రీ జి. ఆర్. నాయరు అన్నారు.

పాలకొల్లు ప్రజల తరపున రు. 8,400—లు శ్రీ బొల్ల సుబ్బారావు నిధినిమిత్తం కలెక్టరుకు యిచ్చారు.

శ్రీ కంచర్ల పురుషోత్తం రు. వేయి యిచ్చారు. ఈయన లోగడ రు. వేయి నిధికి సమర్పించారు. ఇంతవరకు పాలకొల్లునిధికి రు. ఒకలక్షా యిరవై వేలు సమర్పించింది.

సబ్ కలెక్టరు శ్రీ చక్రవర్తి, తహశీల్దారు శ్రీ ప్రసాదరావు నిధిసేకరణకు విరివిగా కృషి చేస్తున్నారు. (మ. వి)

'మానవతా పూర్ణత్వమే' వివేకానందస్వామి

అతని బోధలు మానవకోటికి వెల్లుగుబాట చూపగలవని జయంత్యుత్సవాల్లో సూచనలు

గుంటూరు, ఫిబ్రవరి 4:—వివేకానందస్వామి తాత్త్విక ఆధ్యాత్మిక దృక్పథాన్ని, మానవసేవాపరాయణత్వాన్ని ప్రస్తుతిస్తూ గుంటూరులో శతజయంత్యుత్సవసంబంధంగా జరిగిన పెక్కు సభలలో ప్రముఖులు ప్రసంగించారు. సభలు వివిధసంస్థల యాజమాన్యాన ఏర్పాటుచెయ్యబడినవి.

రోటరీక్లబ్, అమెరికన్ సాంస్కృతిక కేంద్రం సంయుక్త యాజమాన్యాన ప్రపంచంలోని వివిధ మతాలపై విద్వత్‌గోష్ఠి ఏర్పాటుచెయ్యడం ఈ ఉత్సవాలలోని ప్రత్యేకవిశేషం. దీనికి రోటరీక్లబ్ అధ్యక్షుడు శ్రీ వి. ఉమామహేశ్వరరావుఅధ్యక్షత వహించారు. ఆయనసదస్యులకు స్వాగతంపలుకుతూ వివేకానందస్వామి దేశభక్తులలో అగ్రేసరుడని, అతడుమానవతకు చిహ్నమని వక్కాణించారు.

గోష్ఠిని శ్రీ కె. నరసింగరావు నిర్వహించారు.

డాక్టర్ మిస్. నజీరియా (ఫిలాసఫీ లెక్చరర్) ఇస్లామ్ మతం గురించి ఉపన్యసిస్తూ మహ్మద్ పైగంబర్ బోధలను గురించి చెప్పారు.

హిందూకాలేజీ తెలుగులెక్చరర్ శ్రీ వి. వి. సోమయాజులు ఉపనిషన్మతమే నిజమైనహిందూమత మన్నారు. మతసహనమేకాక సకలమతాలు సత్యములని శిరసావహించడమే హిందూమతమని, ఉపనిషన్మతం జీవితవిధానమని ఆయన స్పష్టీకరించారు.

సెయింట్ జోసెఫ్స్ ట్రెయినింగ్ కాలేజీలెక్చరర్ జీసెస్‌సందేశం గురించి వ్యాసం చదివారు.

హిందూ కాలేజీ హిస్టరీ లెక్చరర్ శ్రీ బి. ఎన్. ఎల్. హనుమంతరావు. ఈ యుగంలో విజృంభిస్తున్న సర్వానర్థాలనివారణకు బుద్ధభగవానుడు బోధించిన మార్గమే రాచబాట అన్నారు.

పండిత శ్రీ ఇ. కృష్ణమాచార్య జీహెస్టర్ మతం గొప్పతనంగురించి ప్రసంగించారు

విదేశీయ మిషనరీలతో సహా 500 మంది ప్రముఖులు గోష్ఠికి హాజరైనారు.

జైహింద్‌క్లబ్ ఆధ్వర్యాన వివేకానందుని శతజయంత్యుత్సవం శ్రీ పి. మృత్యుంజయరావుఅధ్యక్షతను జరుపబడింది.

శ్రీయుతులు బి. వి. రమణరావు, యం.గిరిధరరావు, బందా రామమోహన్‌రావు, జె. నమ్మాళ్వార్ మరికొందరు ప్రసంగిస్తూ బాలబాలికలను వివేకానందస్వామి సూచించిన పద్ధతిలో సుశిక్షితులను చెయ్యాలన్నారు.

ప్రముఖ పొగాకువర్తకుడు శ్రీ కె. రామకృష్ణమూర్తి అధ్యక్షతను స్వాన్సీ మర్చంట్స్ అసోసియేషన్‌వారుకూడా వివేకానందుని జయంత్యుత్సవం జరిపారు.

సావరిన్‌క్లబ్ జరిపిన స్వామీజీ జయంత్యుత్సవ సభకు డాక్టర్ కె. సదాశివరావు అధ్యక్షత వహించారు. శ్రీ తుమ్మపూడి శ్రీరాములు వివేకానంద స్వామి చిత్రపటాన్ని ఆవిష్కరించారు. ఈ చిత్రపటాన్ని శ్రీ జి. వి. జి. కృష్ణమూర్తి బహూకరించారు.

శ్రీయుతులు అమరేంద్ర, జె. మాధవరామశర్మ, యం. గిరిధరరావు, కె.కోటయ్యపి. వెంకటేశ్వర్లు మాట్లాడారు.

డాక్టర్ మేరీ బేయర్‌కు జోహార్లు

చీరాలలో రజితోత్సవం

చీరాల, ఫిబ్రవరి 4:— స్థానిక బేయర్ [illegible]న్ ఆస్పత్రి స్వర్ణోత్సవం జరిగింది. ఇంత [illegible] యీ ఆస్పత్రి చేస్తున్న సేవను గురించి డాక్టరు టి. రామారావు ప్రసంగించారు.

డాక్టరు మేరీ బేయరు చిత్రపటాన్ని శ్రీ వి. రామయ్యశ్రేష్ఠి ఆవిష్కరించారు. సంస్థ స్థాపించిన డాక్టరు బేయరుకు శ్రీయుతులు పి. కోటయ్య, శ్రీ జోన్‌డేవిడ్ జోహారు అర్పించారు. ఈ సందర్భంలో ఆస్పత్రి నిర్వహించిన వైద్య ప్రదర్శనలకు డాక్టరు ఎ. వి. సోలమన్ ప్రారంభోత్సవం చేశారు. ఆస్పత్రి సూపరింటెండెంట్ డా. ఐ. ఎన్. జోసఫ్ నివేదిక సమర్పించారు. 1912లో ఈ ఆస్పత్రి ప్రత్యేక మహిళ నిమిత్తం ప్రారంభింపబడి, అవసరం వెంబడిని యింటింటికి వైద్యులు పోయి చికిత్స అందిస్తూ వుండేవారని, మేరీ బేయరును చాలా మంది డాక్టరు అని పిలువక 'అమ్మా' అని సంబోధించేవారని ఆయన అన్నారు. 1927 లో ధాత్రీ—ప్రసూతి శాఖలో శిక్షణ తరగతులు ప్రారంభమయాయని యీ శిక్షణకేంద్రాన్ని 1935 లో ప్రభుత్వం గుర్తించింది.

బావుల సబ్సిడీకి రు. 1 కోటి

1963-64 బడ్జెట్టులో కేటాయించబడినట్లు ఇరిగేషన్‌మంత్రి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి ప్రకటన



నెల్లూ[illegible] సౌకర్యాభివృద్ధికి బావుల [illegible] నిమిత్త[illegible] సంవత్సరం బడ్జెట్టులో [illegible] రూపా[illegible] కేటాయింపబడినవని, ఒక[illegible] బావికి [illegible] రూపాయలు [illegible] యివ్వ[illegible] నిర్ణయించబడిందని ఇరిగేషన్ [illegible] శాఖలమంత్రి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి మొన్న ఇక్కడ తెలియజేశారు.

జిల్లాపరిషత్ చెయిర్మన్ శ్రీ ఎన్. చంద్రశేఖరరెడ్డి అధ్యక్షతను జరిగిన పరిషత్ సమావేశంలో మంత్రి మాట్లాడుతూ పైని పేర్కొన్న విషయం చెప్పారు.

పరిషత్ చైర్మన్ శ్రీ చంద్రశేఖరరెడ్డి మైనర్ ఇరిగేషన్ చెరువులు, పూర్వపు జిల్లా బోర్డు రోడ్లు అధ్వాన్న పరిస్థితిలో వున్నవని, వాటికి మరమ్మత్తులు చెయ్యడం అత్యవసరమని చెప్పారు. పరిషత్‌కుయిచ్చిన గ్రాంటులు చాలా తక్కువ అన్నారు. రోడ్ల నిర్వహణకు, మైనరు ఇరిగేషన్‌కు గ్రాంట్లు యింకా ఎక్కువ మంజూరు చెయ్యాలని కోరారు.

శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి తన సమాధానంలో జిల్లా కలెక్టర్ల అధికారంనుంచి మైనర్ ఇరిగేషన్ వ్యవహారాలను తప్పించినప్పటినుంచి గ్రాంటు తక్కువగా యివ్వబడుతున్నవన్నారు. వచ్చే సంవత్సరానికి చిత్తూరు, కడప, నెల్లూరు జిల్లాలకు కలిపి 80 లక్షల రూపాయలు కేటాయింపబడినవని, ఈమొత్తంలో నెల్లూరు జిల్లాకు 25 లక్షలు లభింపగలవన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాలలోని ఆయా స్థానిక ప్రజలు త్వర త్వరగా తమ అవసరాలకు ఎస్టిమేట్లు తయారుచేసి యిచ్చే పక్షంలో శీఘ్రంగా ఫలించే మైనర్ ఇరిగేషన్ స్కీము వేవేగ అమలు పరచ తగునని ఆయన చెప్పారు. ఎమైనా ప్రభుత్వ గ్రాంటులమీద ఆధారపడక హెచ్చువన్నులు విధించి పరిషత్‌లు తమ ఆర్థిక స్తోమతను వృద్ధిచేసుకోవాలనికూడా మంత్రి సలహాయిచ్చారు.

సాధారణ విద్యకు ప్రణాళికలో కేటాయించిన సొమ్ము తగ్గించినందువల్ల, ప్రాథమిక ఉపాధ్యాయులు వందమందిని తగ్గించవలసి వచ్చిందని పరిషత్ ఆందోళన తెలియజేసింది. ఉన్న స్కూళ్ళలో కొత్త తరగతులను ప్రవేశపెట్టడానికి కొత్త స్కూళ్ళను స్థాపించడానికి వీలు లేక పోతున్నందుకు నిరుత్సాహం తెలియజేసింది. రిట్రెంచిమెంటు ఉత్తరువులను నిలిపివేసే విషయం ఆలోచించవలసిందని ప్రభుత్వాన్ని పరిషత్ కోరింది.

పరిషత్ సమావేశంలో ఈ సంవత్సరం రివైజ్డు బడ్జెటు, 1963—64 సంవత్సరం బడ్జెట్టు ఎస్టిమేట్లు ఏకగ్రీవంగా ఆమోదింప బడినవి. 1963—64 బడ్జెట్టులో రు. 11,68,280 — మిగులు చూపబడింది.

శాస్త్రీయ ప్రసంగాలు ఆరంభిస్తాను మరో ప్రారంభోపన్యాసం ఏమంటివాగు? [illegible] ప్రసంగాలు [illegible] ఉంటుంది. [illegible] ప్రారంభోపన్యాసం [illegible] కదా?—

ఈ మాటన్నది డాక్టర్ డి. యస్. కొఠారి. ఆయన పేరందిన వైజ్ఞానికుడు.

నిజానికి ఈ మాటలు [illegible] మనం రాను రాను మరీ మనుష [illegible] ఎక్కువైపోతున్నదంలో సందేహంలేదు.

మాటలు కోటలు దాటడం మనలో హెచ్చు. అందులోనూ క్రమక్రమంగా, మరీ లాంఛన ప్రాయమైన ఈ ఉపన్యాసాల తతంగం మరీ ఎక్కువయిపోతున్నది.

ప్రతిచిన్నపనికి అది ఆరంభమైనా, అంతమైనా, ఏవో కొన్ని ఏళ్ళు నిండినా, కొన్ని నెలలు దాటినా, ఎవరో వచ్చినా, మరొకరు పుట్టినా ఇంకొకరు కృష్ణ అనుకున్నా అంకురార్పణమనో, ప్రాతిపదిక శిలాస్థాపనమనో, శంకుస్థాపనమనో, అదనో, ఇదనో అన్నిటా సభలే, సమావేశాలే.

ప్రతిచోటా ప్రారంభోపన్యాసం, అధ్యక్షోపన్యాసం, ప్రధానోపన్యాసం, అంత్యోపన్యాసం, ఇత్యాదులు ఉపన్యాసాలు, ప్రకటన కృతజ్ఞతా ప్రసంగం, ఇంకో ధన్యవాదదాన ప్రసంగం, మరొకటి మరొకటన్నా— అన్నీ అవే!

* * *

ఏదో ఒక్కవిషయం మీద, ఆ విషయం క్షుణ్ణంగా చదువుకున్నవారు, అందులో కృషి చేసినవారూ, చేస్తున్నవారూ, మామూలు ఇతరులకు కొన్ని చెప్పవలసిందే. అలా కొంత ఆ విషయం సామాన్యులకు అంతో ఇంతో తెలిసేలా చేయవలసిందే.

కాని అలాంటి ప్రసంగానికి మరో ప్రారంభోపన్యాసం, అధ్యక్షోపన్యాసం, అంత్యోపన్యాసం అనడం ఆ విషయజ్ఞతకు ప్రాధాన్యమివ్వక ఆ మనుషుల ఘనతకు—అదేరకమైనదైనా— ప్రాముఖ్యమివ్వడం జరుగుతుంది.

మరి అప్పుడేమో అనలాయన నిజానికేదో చెప్పదలచుకున్నా, వినేవారు వినదలచుకున్నా ఈ గడబిడలో దానికున్న ప్రాధాన్యం పోయి మిగత వన్నీ అలముకొంటాయి. ఈగొడవలో మామూలు మాటలు ప్రముఖంగా నిలుస్తాయి.

ఇందులో అందరికీ ఆశాభంగమే కాక, అసలు దాని ప్రయోజనమే శూన్యమవుతుంది.

* * *

ఇది భారతీయ సంప్రదాయం ఎలాగూకాదు. పోనీ పైనుంచి వచ్చిన మంచి సంప్రదాయమందామా అదీకాదు.

ఇతర దేశాలలో, ఇన్ని రంగాలలో, ఇన్నిరకాల ఉపన్యాసాలు ఇంతమూక ఉమ్మడిగా మనుషులను ముంచివేస్తున్నట్లు మనకు తెలియదు.

మనలో వాక్చంయమానికి అతి ప్రాధాన్యం ఉన్నది.

మనకు మౌనసీయులు మౌనులేకాని, మాటల ప్రోవులు కారు.

మౌనం కేవలం మాటలకు సంబంధించింది. మాత్రమే కాకపోవచ్చు కాని, అది కూడా అనడం తప్పుకాదు.

మౌనస్వాములకున్న మన్నన ఉపన్యాస స్వాములకుండదు.

పూర్వమైనా ఏవో పురాణాలూ, కథలూ, కాలక్షేపాలూ ఉన్నవే. అవి మాటల ప్రోవులే. కాని అవి ఇంత తరచుగా, ఇన్ని రకాలుగా, ఇందరు పాల్గొనేలా ఉండినవి కావు.

అసలేదో పురాణం చెప్పడమో, కథ చెప్పడమో అదో నేర్చుకొని తరిపీదు పొందిగాని అందరూ అన్నైనా చెప్పేవారు కారు.

ఇప్పుడు ప్రసంగాలకు, ఉపన్యాసాలకూ అలాంటి నియమం, నిబంధనా లేదే మరి!

ఎవరైనా దేన్నిగూర్చి అయినా, ఎంతసేపైనా ఎవరిముందైనా, అనర్గళంగా, గంభీరోపన్యాసం చేయవచ్చు.

కొందరు అందంగా మాట్లాడతారు. కొందరు సంగీతంతో మాట్లాడుతారు. కొందరు గిలిగింతలు పెడుతూ మాట్లాడతారు. కొందరు జోకొడుతూ మాట్లాడతారు. కొందరు తరిమి తరిమి పారిపోయే వాని వీపు బాదుతున్నట్లు మాట్లాడతారు.

ఈ మాటలు కొన్ని అర్థం లేకున్నా చెవికింపుగా ఉంటాయి. కొన్ని ఎంతో గొప్ప భావమున్నా మ్రాగన్ను పడజేస్తాయి.

చెవులు రిక్కించుకుంటేగాని కొన్ని వినబడవు, చెవులలో దూది పెట్టుకున్నా కొన్ని గూబ అదిరి పోజేస్తాయి.

ఇంతకూ వీని ప్రయోజనమేమిట్టకు రాను రాను అలా అవి ఉండడం సంప్రదాయం, ఆచారం అనే క్రిందికి దిగుతున్నవి.

ఏవో కొన్ని పాత ఆచారాలలాగే ఇవీ మన దుంప తెంపేస్తున్నవి. ప్రతిదానికి మనుష్యులు దొరకక కడకు ఒకరే దశావతారాలు తాల్చడమూ వక్తలకు తప్పడంలేదు.

శ్రోతలకేమో వచ్చిన తరువాత విని చావక తప్పడమూలేదు.

* * *

క్రమేణ ఈ సమయం మాటలకు అనుకూలమైనది కాదు.

చేతలతో మనం చేవా జీవం కలవారమని బుజువు చేసుకోవలసిన సందర్భమిది.

ఇలాంటప్పుడు మనం మన గొంతు వినడంలో పొందే ఆనందంకోసమని జనాన్ని వేధించడం ఏమంత బాగుంటున్నట్టు కానరాదు.

మాటల ప్రోవులంకాదని నిరూపించుకునేందుకు శ్రమపడవలసిన తరుణ మిది.

మన శక్తి యుక్తులన్నీ ఈ మాటల మహాయజ్ఞాలలోనే సమిధలై పోతుంటే ఇక మనం చేయగలది అట్టే కనిపించదు.

మౌనవ్రతం పూర్వం జన్మమంతా కొందరు పాలిస్తే, కొందరు వెలకొకరోజో, వారానికో రోజో పాలించేవారు.

ఇప్పుడా అలవాటూ, ఆ ఆచారాన్నీ తిరిగి పునరుద్ధరిస్తే ఎంతైనా బాగుండును.

—విశ్వం

'చైనా దురాక్రమణను నిర్భయంగా ఎదుర్కోవాలి'

ఇందుకు వివేకానందుని జీవితాన్ని ఆదర్శంగా పెట్టుకోదగునని నెహ్రూ ఉద్బోధ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3:— చైనీస్ దురాక్రమణవల్ల ఏర్పడిన పరిస్థితిని ఎట్టి భయసంకోచాలు లేకుండా, ఆత్మవిశ్వాసంతో ఎదుర్కోవాలని ప్రధాని నెహ్రూ నేడు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. చైనా ప్రమాదాన్ని సైనిక రాజకీయ రంగాలలో ఎదుర్కొనుటకు ప్రభుత్వం చేయగలిగినదంతా చేస్తున్నదని, ప్రజలుకూడా నూతనపరిస్థితులకు అనుగుణంగా సిద్ధపడాలని సూచించారు.

స్వామి వివేకానంద శత జయంత్యుత్సవాల సందర్భంగా ఏర్పాటుచేసిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ, భయాన్ని విసర్జించడమే వివేకానందుని వంటి మహనీయులనుండి నేర్చుకోవలసిన విషయమని, భయాన్ని విడనాడినప్పుడు ఎట్టి విపత్కర పరిస్థితి నయినా ప్రజలు వజ్ర సంకల్పంతో ఎదుర్కొన గలరని ప్రధాని వివరించారు.

వివేకానందస్వామి తన బోధనల ద్వారా భారత జాతిని ఉత్తేజితం చేయగలిగారని, బలహీనుడైన మానవుడు జీవితంలో దేనినీ సాధించలేడని ఆయన గుర్తించగలిగారని పేర్కొన్నారు.

"బలహీనమైన దేశం దేనికీ పనికిరాదు. మనకు మంచి ఆశయాలు, లక్ష్యాలు వున్నా, మనం పటిష్టంగా వున్నప్పుడే వాటిని ఆచరించగలం. అందుచేత దేశాన్ని పటిష్టం చేయడానికి నిరంతర కృషి అవసరం" అని అన్నారు శ్రీ నెహ్రూ.

ప్రధాని నెహ్రూ యింకా యిలా అన్నారు: "చైనా మనకు ద్రోహం చేసిన మాట నిజమే. ఈ సంఘటననుండి మనం గుణపాఠాన్ని నేర్చుకోవాలి. ఎప్పుడూ శత్రువుల దోషాలను ఏకరువు పెట్టడంవల్ల ప్రయోజనం వుండదు. మనలో వున్న బలహీనతను పరిశీలించాలి."

"బలహీనతను విడనాడాలి"

"చైనా సవాలునుఎదుర్కొనుటలో ఇండియా అద్భుతమైన చైతన్యాన్ని ప్రదర్శించింది. కాని ఇప్పటికీ మనలో బలహీన గుణాలు వున్నాయి. వీటిని వెంటనే తొలగించాలి."

చైనా దురాక్రమణ జరిగిన తరువాత కొందరు నినాదా లివ్వడం, విమర్శించడం తప్ప, మరేమీ చేయడంలేదని వీరిలో ఆత్మ విశ్వాసం లోపించడమే దీనికి కారణమని శ్రీ నెహ్రూ పేర్కొన్నారు. ప్రధాని ఈ సందర్భంలో ఏ రాజకీయ పార్టీని, వర్గాన్ని ప్రస్తావించలేదు. తమలోని బలహీనతను కప్పిపుచ్చుకోడానికి కొందరు విమర్శలు ప్రారంభించారని ఆయన పేర్కొన్నారు.

వివేకానందస్వామి రచనలన్నిటా జీవశక్తి తొణికిసలాడుతున్నదని, దేశంలోని లక్షలాది ప్రజలను ఆయన సందేశాలు ఉత్తేజితం చేసినవని అన్నారు.

వివేకానందుని జీవితం పాత క్రొత్తల కలయిక అని పేర్కొంటూ శ్రీ నెహ్రూ యింకా యిలా అన్నారు:

"గతాన్ని తలచుకొని గర్వించే వారిని నేను వ్యతిరేకించబోను. నిజం చెప్పాలంటే గత వైభవాన్ని మనం విస్మరించరాదు. ఏవ్యక్తి కయినా, వెనుక పునాది లేనిదే ముందుకు పురోగమించడం సాధ్యం కాదు. కాని ఎల్లప్పుడు వెనుకటి వైభవాన్ని తలచుకుంటూ కాలం గడపడంవల్ల దేనినీ సాధించలేము."

"స్వామి వివేకానంద నూటికి నూరుపాళ్ళు భారతీయులు. ఆయన మతోన్మాది కాదు. సంకుచిత భావాలకు వివేకానందస్వామి అతీతులు. ఈ దృక్పధాన్ని అనుసరించిన ఫలితంగానే భారతావనిలోనే కాక ప్రపంచ మంతటా వివేకానందుని కీర్తి వ్యాపించింది."

బాలలకు ఆదర్శపురుషుడు

దేశంలో బాలబాలికలకు ఆదర్శ పురుషుని గురించి పేర్కొనవలసివస్తే, వివేకానందుని పేరును తాను ప్రస్తావించ గలనని, శ్రీ నెహ్రూ అన్నారు. 40 సంవత్సరాల వయస్సులోనే వివేకానందులు మరణించి నప్పటికే, ఆయన తన జీవితంలో ఎంతో సాధించారని పేర్కొన్నారు.

అనేక రంగాలలో స్వామి వివేకానందులు, మహాత్మా గాంధీజీల దృక్పధంలో సామ్యం కలదని, భారతదేశం యొక్క బలహీనతలతోపాటు, ఉత్తమ ఆశయాలు, లక్ష్యాలు వారికి తెలుసునని వివరించారు.

వివేకానందస్వామి రచనలను చదివి ఉత్తేజితులు కావలసిందని యువజనులకు ప్రధాని నెహ్రూ సలహాయిచ్చారు.

చైనా దురాక్రమణ ఫలితంగా అనేక సమస్యలు ఉత్పన్న మయినవని, ఈ చిక్కులను వెంటనే తొలగించడం సాధ్యం కాదని శ్రీ నెహ్రూ అన్నారు.

అంతకుముందు రామకృష్ణ మిషన్ కార్యదర్శి స్వామి స్వాహానంద ప్రధాని నెహ్రూకు స్వాగతం చెప్పారు.

ప్రపంచ కమ్యూనిస్టు పార్టీలకు మాస్కో లేఖ

ఇండియాపై చైనా చర్య కేవలం దురాక్రమణేనని విమర్శ

లండన్, ఫిబ్రవరి 3:—కృశ్చేవ్ విధానాలపై చైనా సాగిస్తున్న విమర్శలకు సమాధానంగా సోవియెట్ కమ్యూనిస్టుపార్టీ జనవరి 28 వ తేదీన ప్రపంచ కమ్యూనిస్టుపార్టీలు అన్నింటికీ సమాధానం పంపినట్లు విశ్వసనీయంగా తెలుస్తున్నది. మార్షల్ టిటో వంటి రివిజనిస్టుల పట్ల కృశ్చేవ్ విధానాన్ని, క్యూబానుండి రాకెట్ల ఉపసంహరణకు నిర్ణయించినందుకు విమర్శిస్తూ చైనా ఇటీవల పంపిన లేఖకు సమాధానంగా రష్యన్ కమ్యూనిస్టుపార్టీ ఈ లేఖను అన్ని పార్టీలకు అందజేసింది.

భారత కమ్యూనిస్టుపార్టీ అధ్యక్షుడు డాంగే ఇటీవల మాస్కో, లండన్‌లను దర్శించిన అనంతరం బ్రిటిష్ కమ్యూనిస్టులలో చీలికలు బయలు దేరాయి. ఇండియా—చైనా వివాదంలో నెహ్రూ వైఖరిని బ్రిటిష్ కమ్యూనిస్టు పార్టీ ఉపాధ్యక్షుడు శ్రీ పామీదత్తు ఇప్పటికీ విమర్శిస్తున్నాడు. కాని బ్రిటిష్ పార్టీ కార్యదర్శి జాన్‌గాలన్ శ్రీ పామీదత్తు వైఖరితో ఏకీభవించడంలేదు. ఇటీవల జాన్‌గాలన్ మాస్కోను దర్శించి నప్పుడు మాస్కో—పెకింగ్ వివాదంలో గోడమీది పిల్లివాటం వైఖరి పనికిరాదని కృశ్చేవ్ స్పష్టంగా చెప్పినట్లు తెలుస్తున్నది.

సోవియెట్ కమ్యూనిస్టుపార్టీ ఇతర పార్టీ లకు అందజేసిన లేఖలో ఇండియాపై చైనా చర్యను తీవ్రంగా విమర్శించడం జరిగింది. భారత దేశంపై చైనా ఎట్టి కారణం లేకుండా దురాక్రమణ జరిపినట్లు ఇందులో స్పష్టంగా ఆరోపించబడి వుంది.

భారతదేశానికి సోవియెట్ రష్యా, కావించిన వాగ్దానాలను పాటించి, సైనికంగా వాణిజ్య పరంగా సహాయాన్ని అందచేయడానికి నిశ్చయించుకొన్నది. భారతదేశంవంటి ఒక తటస్థ దేశంపై తాను దాడిచేయదలచుకొన్నట్లు, చైనా రష్యాకు ముందుగా మాటవరసకు సూచించనైనా సూచించలేదని, చైనా, భారతదేశాన్ని అకస్మాత్తుగా కవ్వించి కయ్యానికి కాలు దువ్విందనీ చైనా దురాక్రమణ చర్య, సోవియెట్ రష్యాను క్లిష్టదశలో పెట్టినదని, సోవియెట్ రష్యా, తన లేఖలో స్పష్టంచేసింది.

భారతదేశం స్వాతంత్ర్యాన్ని సాధించుకొని, 1956 నుంచి రష్యా చైనాలతో స్నేహసంబంధాల నేర్పరచుకోవడానికి చిత్తశుద్ధితో ప్రయత్నిస్తూ వచ్చినదని, చైనాకు ఈ విషయం తెలుసునని, కాని అది అనవసరంగా భారతదేశంపై దురాక్రమణ జరిపి భారతదేశాన్ని పెట్టుబడిదారీ దేశాల కౌగిట్లోకి వెళ్లేటట్లు చేసినదని, భారత చైనా వివాద పరిష్కారానికై తాను మధ్యవర్తిత్వాన్ని నెరపగలనని రష్యా తెలియచేసినప్పటికే, చైనా, దానిని తిరస్కరించినదని, రష్యా, తన లేఖలో వివరించింది.

సోవియెట్ రష్యా, భారతదేశానికి సహాయం చేస్తూ అమెరికా బ్రిటన్‌ల ఎత్తుగడలను భగ్నం చేసినదని, పరిస్థితులు యింత క్లిష్టదశలో వుండగా, తన దురాక్రమణ చర్యను సమర్థించవలసినదిగా చైనా, రష్యాను అడిగినదని, కమ్యూనిస్టులమని చెప్పుకొనే వారికి, యీ చర్య తగినట్టిది కాదని, భారతదేశంపై చైనా దురాక్రమణ జరపడంవల్ల, మన మాటలను విశ్వసించే విశ్వసనీయులైన భారతీయ మిత్రులను చాలమందిని పోగొట్టుకొన్నామని, మాస్కో లేఖ వివరించింది.

భారతదేశంపై చైనాదాడి జరుపుతున్నప్పుడు, రష్యా భారతదేశానికి అందచేయనున్న ఆయుధాలను నిలిపివేయక తప్పని పరిస్థితి కలిగినదని, కాని చైనా, తనదాడిని ఉపసంహరించుకొన్న పిమ్మట సైనికంగా భారతదేశానికి రష్యా చేయనున్న సహాయాన్ని పూర్తి చేయకుండా ఆపి వుంచడంలో అర్థంలేదని నిర్ణయింపబడినదని, కాని సోవియట్ యూనియన్, తన వాగ్దానాలను పాటించి, ఇండియాకు సహాయం చేస్తున్నదని, మాస్కోలేఖ వివరించింది.

దురాక్రమణలనేదాన్ని పెట్టుబడిదారీ దేశాలకు వదిలిపెట్టి, ఇకనైనా చైనా, ఒక సమానమైన దేశంతో సంభాషించే పద్ధతిలో, భారతదేశంతో శాంతియుతసంప్రదింపులు ప్రారంభించగలదని, రష్యా, ఆశిస్తున్నదని, చైనా మరొకసారి భారతదేశంపై దాడి జరిపినట్లయితే భారతదేశానికి పాశ్చాత్య రాజ్యాల ఆయుధాలు ప్రవాహ గతిని చేరగలవని, చైనా గ్రహించాలని, రష్యా తన లేఖలో హెచ్చరించింది.

ఇక జర్మనీ సమస్యనుగురించి చైనా అనవసరంగా ప్రచారం చేస్తున్నదని, జర్మనీ ప్రజానీకానికి ఉపయోగపడేరీతిగా, ఈ సమస్యను పరిష్కరించుకోవడమెలాగో రష్యాకు తెలుసునని మాస్కో లేఖ స్పష్టం చేసింది.

ఇద్దరు టిబెటన్‌ల అరెస్టు

పితోర్‌గఢ్, ఫిబ్రవరి 3:— నాగోజీది దాటి పితోరగఢ్ జిల్లాలో ప్రవేశించిన ఇద్దరు టిబెటన్లను నేడిక్కడ అరెస్టు చేయడమైనది. వీరు ఇండియాకు వ్యతిరేకంగా ప్రచారం సాగిస్తున్నారు.

అండమాన్ దీవులలో గణనీయమైన అభివృద్ధి

హోంమంత్రి శ్రీ శాస్త్రి ప్రశంస

పోర్టు బ్లెయిర్, ఫిబ్రవరి 3:— అండమాన్ దీవులలో గణనీయమైన అభివృద్ధి కనిపిస్తున్నదని అయితే జరుగవలసిన కృషిమాత్రం ఇంకా ఉన్నదని కేంద్ర హోంమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి అండమాన్‌దీవుల సలహాదారుల సంఘం సమావేశంలో ప్రసంగిస్తూ అన్నారు.

కార్‌నికోబార్ నుంచి శ్రీ శాస్త్రి ఇక్కడకు విమానంలో వచ్చారు.

అండమాన్ ద్వీపం భారత దేశానికి సర్వకారణమైన భూభాగమని, చక్కని అభివృద్ధి [illegible] దని ప్రజా శ్రేయస్సుకు [illegible] ప్రయత్నాలు [illegible] ప్రభుత్వోద్యోగు[illegible] చేయాలని శ్రీ శాస్త్రి అన్నారు.

ఇండియా [illegible] నుంచి [illegible] రాకపోకలు త్వరితం [illegible] నౌకలు, కొన్ని లాంచీలు నిర్మింప బడుతున్నవని, అండమాన్ చీఫ్ కమీషనర్‌కు పాలనా వ్యవహారాలలోను, ఆర్థిక, సాంఘిక, శ్రేయోభివృద్ధి కార్యక్రమాలలో సలహాలిచ్చేందుకు శాశ్వతంగా ఒక కమిటీ నియమింప బడగలదని శ్రీ శాస్త్రి వివరించారు. దూరంవల్ల అనుబంధాలు తక్కువ కావని స్వాతంత్ర్య పరిరక్షణకు జాతి అంతా సమైక్యంగా నిలబడాలని ఆయన గ్రామీణులకు విజ్ఞప్తి చేశారు.

ఇండియా-రష్యాల వర్తక ఒప్పందం

త్వరలోనే మాస్కోకు భారత ప్రతినిధివర్గం పయనం

కలకత్తా, ఫిబ్రవరి 4:— ఇండియా రష్యాల మధ్య వస్తువుల ఎగుమతి దిగుమతులకు సంబంధించి ఈ ఏడు త్వరలోనే ఒక ఒడంబడిక కుదరగలదని ఒప్పందంపై సంతకం పెట్టడానికి ఇండియా నుంచి ప్రతినిధివర్గం త్వరలోనే మాస్కోకు రాగలదని, నేడిచ్చట సోవియట్ విదేశ వ్యాపార మంత్రి పాతొలిచెవ్, డండం విమానాశ్రయం వద్ద విలేఖరులతో ప్రసంగిస్తూ తెలియజేశారు.

ఆయన జపాన్‌తో వర్తక ఒడంబడిక చేసుకొనడానికై టోక్యోవెడుతూ నేడిచ్చట ఆగారు.

కమ్యూనిస్టు పార్టీ కార్యవర్గ సమావేశం

జాతీయసమితి సమావేశానికి ఎజెండా

ఢిల్లీ, ఫిబ్రవరి 3:— కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యవర్గం నేడు సమావేశమై ఫిబ్రవరి అయిదవతేదీన జరిగే జాతీయసమితి సమావేశానికి సంబంధించిన ఏజెండాను రూపొందించింది.

పార్టీ జాతీయసమితి సమావేశం ఎజెండాలోని వివరాలివి: సిద్ధాంత రంగంలో మాస్కో, పెకింగ్‌ల మధ్య విభేదాలు, (2) దేశంలో రాజకీయ పరిస్థితి, (3) పార్టీ నిర్మాణ కార్యక్రమాలు.

నేడు జరిగిన కార్యవర్గ సమావేశానికి శ్రీ డాంగే, శ్రీ నంబూద్రిపాద్, శ్రీ జెడ్. ఎ. అహమ్మద్, శ్రీ పి. సి. జోషి, శ్రీ ఎ. కె. గోపాలన్, శ్రీ నాయర్, శ్రీ భవానీసేన్ హాజరయ్యారు.

ఋణసేకరణ కార్యక్రమం

కేంద్రీకృతం చేయాలన్న ప్రతిపాదన పరిశీలిస్తారట

(ఆంధ్రప్రభ విలేఖరి)

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4:— 1963—64 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల ఋణసేకరణ కార్యక్రమాన్ని కేంద్రీకృతం చేయాలన్న ప్రతిపాదనను రేపు యిక్కడ ప్రారంభమయ్యే రాష్ట్ర ఆర్థిక మంత్రుల సమావేశంలో పరిశీలిస్తారు. ఈ ప్రతిపాదనను ఆమోదిస్తే, కేంద్ర ప్రభుత్వమే స్వయంగా పెద్దమొత్తాన్ని ఋణరూపంలో సేకరించి, ప్రతి రాష్ట్రానికి కొంతభాగాన్ని యివ్వగలదట. ఇటీవలనే రాష్ట్ర ముఖ్యమంత్రులకు కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ ఈ సూచన చేశారని తెలుస్తున్నది.



కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవయ్య, రక్షణ ఉత్పత్తిశాఖా మంత్రి శ్రీ కె. రఘురామయ్య ఆదివారం నాడు గుంటూరు విచ్చేశారు

ఇండియా-చైనా వివాదం:

శాంతియుత పరిష్కార సాధనకు ఆఫ్రేషియన్ రాజ్యాల కృతనిశ్చయం

—శ్రీమతి సిరిమావో ఉద్ఘాటన

కొలంబో, ఫిబ్రవరి 4: ఇండియా-చైనా వివాదాన్ని సంప్రతింపుల ద్వారా పరిష్కరించే నిమిత్తం ఏవిధంగానైనా ఒక మార్గాన్ని సాధించడానికి కొలంబోలో సమావేశమైన ఆఫ్రేషియన్ రాజ్యాలు దీక్ష వహించినవని సింహళప్రధాని శ్రీమతి సిరిమావో బండారనాయకే నేడు ఇక్కడ ఉద్ఘాటించారు.

తమ కృషి ఫలితంగా ఇటీవల అనేక అవహేళనలకు-గురిఅయిన తటస్థవిధానం తిరిగి సగర్వంగా తలయెత్తుకొనగలదని, తటస్థ విధానం సజీవమైన శక్తి అనే విషయం ప్రపంచం అంతటికీ తిరిగి నిరూపితంకాగలదని ఆశిస్తున్నానని శ్రీమతి సిరిమావో అన్నారు.

పదిహేనవ సింహళ స్వాతంత్ర్య వార్షికోత్సవ సందర్భంగా ఇచ్చిన సందేశంలో శ్రీమతి సిరిమావో పైవిధంగా ఉద్ఘాటించారు.

"సరిహద్దు వివాద పరిష్కారానికై చైనా ఇండియాలలో తన పర్యటనను గురించి "విదేశాలలోని కొందరు స్వప్రయోజనపరులు, తన దేశంలోని కొందరు ఆలోచనారహితులు" చేసిన విమర్శలను ప్రస్తావించి ప్రస్తుత ప్రపంచంలో ఏదేశంకూడా తనకు తానై మడిగట్టుకుని ఒంటరిగా ఏకాకిజీవితం గడపజాలదని శ్రీమతి సిరిమావో అన్నారు.

ప్రపంచంలో ఎక్కడో మారుమూల ప్రాంతాలలో జరిగిన సంఘటనల ప్రభావం ఇతర ప్రాంతాలపై కూడా ఉంటుందని చెపుతూ, మనకు పొరుగున ఉన్న ఉపఖండంలో జరిగిన సంఘటనలు సింహళంమీద ఎంతైనా ప్రభావం తెచ్చిపెట్టగల వనే విషయాన్ని వేరే వివరింపనవసరంలే"దని శ్రీమతి సిరిమావో అన్నారు.

"1948 లో సింహళానికి స్వాతంత్ర్యం లభించడం కూడా ఇండియాలో ఆనాడు చెలరేగిన స్వాతంత్ర్యోద్యమప్రభావమే. మనకు పొరుగున ఉన్న ఒక దేశంలో యుద్ధం చెలరేగడం మన స్వాతంత్ర్యానికి భంగకరమేగాక, మన వినాశనానికికూడా దారితీయవచ్చు" అని అన్నారు శ్రీమతి సిరిమావో.

మూడు, లేక నాలుగు వందల సంవత్సరాల వలన దాస్యంనుంచి కొత్తగా విముక్తి పొందిన కొలంబో సభలో పాల్గొన్న ఆఫ్రేషియన్ రాజ్యాలు అందువల్లనే ఇండియా — చైనా వివాదాన్ని శాంతియుతంగా, సంప్రతింపులద్వారా పరిష్కరించడానికి దీక్షవహించారని శ్రీమతి సిరిమావో ఉద్ఘాటించారు.

సింహళంలో స్వాతంత్ర్య దినోత్సవ సందర్భం

కొలంబో, ఫిబ్రవరి 4:— సింహళ ప్రజలు నేడు అత్యంత వైభవోపేతంగా 15 వ స్వాతంత్ర్య వార్షికోత్సవం జరుపుకున్నారు.

ఈ యేడాది స్వాతంత్ర్య దినోత్సవాలు ప్రధానంగా సింహళ ప్రజల ప్రాచీన రాజధాని, వారి సంస్కృతికి, నాగరికతకు పుట్టినిల్లయిన అనూరాధపురంలో కేంద్రీకరించబడ్డాయి.

ఉదయం వేళ దేవాలయాలలో గంటల గణగణారావాలలో, మంత్రపఠనంతో స్వాతంత్ర్య దినోత్సవాలు ప్రారంభమైనాయి.

సైనికదళాల, విద్యార్థుల 'మార్చి పాస్ట్' సాంస్కృతిక ప్రదర్శనలు ప్రధానంగా చెప్పుకొనదగిన ప్రత్యేక ఆకర్షణలు.

స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా అనూరాధపురంలో వ్యావసాయిక, పారిశ్రామిక ప్రదర్శనాన్ని ఏర్పాటు చేశారు.

తెలంగాణా ప్రాంతంలో మరి మూడు కళాశాలలు

కొత్తగూడెం, మహబూబ్‌నగర్, పాలెంలలో స్థాపనకు ఉస్మానియా యూనివర్సిటీ యోచన

హైదరాబాద్, ఫిబ్రవరి 4:— కొత్తగూడెం, మహబూబ్‌నగర్, పాలెంలలో వచ్చే విద్యాసంవత్సరంలో స్థాపించే కళాశాలలకు తన అనుబంధ కళాశాలలుగా గుర్తింపు ఇవ్వడానికి ఉస్మానియా యూనివర్సిటీ యోచిస్తున్నది.

కొత్తగూడెం కళాశాల విషయమై నిర్ణయము జరిగింది. ఇతర రెండుచోట్ల విషయం పరిశీలిస్తున్నారు యూనివర్సిటీ కమిషన్ సభ్యులు పాలెం వెళ్ళారు. ఇంకా మహబూబ్ నగర్‌కు త్వరలో వెళ్ళనున్నారు. మహబూబ్ నగర్ జిల్లాలోని పాలెంకు ఇక్కడనుంచి పత్రికా విలేఖరులను కొందర్ని తీసుకువెళ్ళారు. పాలెం ఇక్కడకు 90 మైళ్ళ దూరంలో వున్నది. మహబూబ్‌నగర్ జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ కొంకటనరసింహారెడ్డి, వివేకవర్ధని మండలి సభ్యుడు శ్రీ వి. రంగాచార్యాచారి గారు, 13 వేలమంది జనాభాగల చిన్నగ్రామమైన 'పాలెం' లో కళాశాల స్థాపనకు తీసుకుంటున్న చర్యలు వివరించారు. ఈ కళాశాల వనపర్తి, కొల్లాపూర్, నాగర్ కర్నూలు, అచ్చంపేట తాలూకాలలోని ప్రజల అవసరాలకు ఈ కళాశాల సరిపోతుందని శ్రీ రామచంద్రారెడ్డి చెప్పారు. కళాశాల ప్రధాన భవనానికిగాను ఆరు ఎకరాల భూమిని సంపాదించారు. 25 ఎకరాల భూమిని సింగ్‌హా సొసైటీనుంచి సంపాదించారు. కళాశాలకు మైలు ప్రాంతంలో వున్న భూమిని అభివృద్ధి చేయాలని ఆలోచిస్తున్నట్లు ఆయన చెప్పారు.

జనవరి 29 న ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి తూర్పు గోదావరి జిల్లా కపిలేశ్వరపురంలో శ్రీమతి బలుసు రామలక్ష్మమ్మ ప్రభుత్వ ప్రసూతి వైద్యశాలకు ప్రారంభోత్సవం జరిపారు

సంజీవయ్య ఉద్ఘాటన

(1 వ పేజీ తరువాయి)

ఇక్కడవున్న ప్రజలకు దేశీయ, విదేశీయ విధానాలలో పాల్గొనే స్వాతంత్ర్యం లేదని దీనికి వ్యతిరేకంగా భారత ప్రజలు మూడుసార్లు జనరల్ ఎన్నికలలో పాల్గొనడంద్వారా తమ ప్రజాస్వామ్య హక్కులను వినియోగించుకో గలిగారని కాంగ్రెస్ అధ్యక్షుడు పేర్కొన్నారు.

'రాజులు, యువరాజులు వద్దు'

శ్రీ కొత్త రఘురామయ్య ప్రసంగిస్తూ నియంతృత్వ దేశాలలో ప్రజాభిప్రాయానికి విలువ ఏమీ వుండదని అన్నారు. నాయకులను 'రాజా, యువరాజా' ఏకైక నాయకుడు' అనే పేర్లుపెట్టి కీర్తించడం తగదని, ఇలా పొగడడం నియంతృత్వ పద్ధతులను సూచిస్తుందని, ఆంధ్రప్రదేశ్‌లో కొంతకాలం క్రిందట ఈవిధంగా కీర్తించడం తాను విన్నానని శ్రీ రఘురామయ్య పేర్కొన్నారు. చైనా యుద్ధ విరమణ ప్రతిపాదనలను విశ్వసించడం సాధ్యం కానందున రక్షణ సన్నాహాలను కొనసాగించ వలసినదేనని సూచించారు. కొలంబో ప్రతిపాదనలు సరిహద్దు వివాద పరిష్కారానికి సూచించబడలేదని, కేవలం సంప్రతింపులు ప్రారంభించడానికి మాత్రం అవి ఉపయోగపడగలవని వివరించారు.

ఆకునూరు సభలో శ్రీ సంజీవయ్య ప్రసంగిస్తూ శ్రీ కాకాని వెంకటరత్నం విరామ మెరుగని ప్రజాసేవకుడని అభినందించారు. శ్రీ కాకాని వలె కృషిచేసివున్నచో రాష్ట్రంలో రక్షణ నిధికి 10 కోట్ల రూపాయలు వసూలయి వుండేవని పేర్కొన్నారు.

వ్యతిరేక ప్రచారం

(1 వ పేజీ తరువాయి)

చైనా ప్రతినిధులు మొదట అప్పుడేపరాజయాలు పొందారు. వార్షిక నివేదికలో కొలంబో ప్రతిపాదనల ప్రస్తావన లేకుండా చేయాలని, ప్రధాని నెహ్రూ సందేశంలో చైనీస్ దురాక్రమణకు సంబంధించిన భాగాలను తొలగించాలని పెకింగ్ ప్రతినిధులు చేసిన ప్రయత్నం విఫలమయింది.

ఇండియా దృక్పథానికి అనుకూలంగా వుండే తీర్మానాన్ని ఒకదానిని ఆరబ్ రిపబ్లిక్ కాని, ఇండోనేసియా ప్రతినిధివర్గం కాని ప్రతిపాదించే అవకాశం వుంది. పాకిస్తాన్‌నుండి మొదటిసారిగా ముగ్గురు ప్రతినిధులు వచ్చారు. పాకిస్తాన్ వైఖరి ఎలా వుండగలదో వేచి చూడవలసి వుంది.

నేపాల్ ప్రతినిధి శ్రీ పురాన్ బహదూర్ భారత ప్రతినిధితో మాట్లాడుతూ 1914 లో టిబెట్ ఇండియాల మధ్య సరిహద్దుపై కుదిరిన ఒడంబడిక పత్రం తాలూకు ఫొటోను చూపించవలసిందని కోరినట్లు తెలుస్తున్నది.

హైదరాబాద్, ఫిబ్రవరి 4:— రక్షణ పరికరాల ఉత్పత్తి శాఖామంత్రి శ్రీ కొత్త రఘురామయ్య ఫిబ్రవరి 7 వ తేదీని హైదరాబాద్‌కు వస్తారు.

ఇక్కడ వుండే రెండు రోజులలోను ఆయన ఎలెక్ట్రానిక్స్ పరిశోధనా సంస్థను సందర్శిస్తారు.

ఆఫ్రేషియన్ సభలో చైనా దురాక్రమణ ప్రసక్తి

తప్పనిసరిగా చర్చకు తీసుకురావడానికి భారత ప్రతినిధివర్గం కృతనిశ్చయం

మోషీ, టాంగన్యీకా, ఫిబ్రవరి 4:— భారత దేశంపై చైనా దండయాత్ర విషయాన్ని గురించి ఆఫ్రేషియన్ సమైక్యతా సంఘం మహాసభలో భారత ప్రతినిధివర్గం తప్పనిసరిగా ఏదో ఒక రూపంలో చర్చ తీసుకువస్తుందని భారత పార్లమెంటు సభ్యుడు డాక్టర్ గోపాల్ సింగ్ నిన్న యిక్కడ ప్రకటించారు.

పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ చైనా దండయాత్ర విషయాన్ని ఏదో ఒక విధంగా చర్చకు తీసుకురాకపోయినట్లయితే ఈ మహాసభలో పాల్గొనడానికి తాను వచ్చేవాడినే కాదని ఆయన అన్నారు.

ఇండియా — చైనా సరిహద్దు వివాదాన్ని చర్చకు ప్రతిపాదించడం చైనీస్ ప్రతినిధివర్గానికి ఇష్టంలేనట్టు తెలుస్తున్నప్పటికీ, భారత ప్రతినిధివర్గం తప్పనిసరిగా దానిపై చర్చ జరిపించి తీరుతుందని ఆయన అన్నారు

మహాసభకు ప్రధాని నెహ్రూ పంపే తమ సందేశంలో చైనా పేరు ఎత్తకుండా భారత దేశంపై ఇటీవల జరిగిన దండయాత్ర విషయాన్ని తప్పనిసరిగా పేర్కొంటారని భారత ప్రతినిధివర్గ సభ్యుడు ఒకాయన అన్నారు.

చైనా దండయాత్రను ఖండిస్తూ, కొలంబో ప్రతిపాదనలను యథాతథంగా చైనా ఆమోదించాలని కోరుతూ మహాసభ ఒక తీర్మానం చెయ్యాలని భారత ప్రతినిధివర్గం అభిలషిస్తున్నదని కూడా ఆయన అన్నారు.

"ఉభయుల మధ్య గల విభేదాలను గురించి శాంతియుతంగా చర్చలు జరగడానికి కొలంబో సభ ప్రతిపాదనలను చైనా అంగీకరించాలని మేము కోరుతున్నాము" అని అన్నారు ఆయన.

రాజ్యాంగ నిబంధన సవరణపట్ల రైల్వే పనివారల ఆందోళన

నాగపూర్, ఫిబ్రవరి 4:— భారత రాజ్యాంగంలోని 311 వ నిబంధనను సవరించాలన్న కేంద్ర ప్రభుత్వ ప్రతిపాదనపట్ల అఖిలభారత రైల్వే పనివారల సమాఖ్యకార్యవర్గం తమ తీవ్ర ఆందోళనను వ్యక్తపరిచింది.

కార్యవర్గం నిన్న ఇక్కడ సమావేశమై, ఈ ప్రతిపాదనను ఉపసంహరించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని అభ్యర్థించింది.

వైద్య, శస్త్ర చికిత్సా రంగాలలో పురోగతి

తగిన వసతులుంటే భారత యువజనులు సాధించగలరని రాష్ట్రపతి ఆశాభావం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4:— 'తగిన వసతులుంటే వైద్య, శస్త్ర చికిత్సాశాస్త్రాల అభివృద్ధికి మన యువజనులు తప్పక పాటుపడగలరు. మేధస్సుఉంది, నిపుణత, సామర్థ్యము ఉన్నాయి. లేనిదల్లా తగిన వసతులే. వైద్య, శస్త్ర చికిత్సాశాస్త్రాల విషయంలో మన వెనుకడుగుకు గల కారణమల్లా ఇదే' అని రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ అఖిలభారత వైద్యశాస్త్ర సంస్థ ప్రథమ స్నాతకోపన్యాసమిస్తూ ఉద్ఘాటించారు.

విశ్వవిద్యాలయ ప్రతిపత్తిగల ఈసంస్థ వైద్యశాస్త్ర పరిశోధనలో పోస్టు గ్రాడ్యుయేట్ శిక్షణ నిచ్చి వైద్యకళాశాలలకు అధ్యాపకులను అందిస్తుంది. 76 ఎం. బి. బి. యస్. డిగ్రీలు, 77 పోస్టు గ్రాడ్యుయేట్ డిగ్రీలు యివ్వబడిన ఈ స్నాతకోత్సవానికి ప్రధాని శ్రీ నెహ్రూ, ఉపరాష్ట్రపతి డాక్టర్ జకీర్‌హుసేన్ లాంటి పలువురు ప్రముఖులు హాజరయినారు. సంస్థ అధ్యక్షురాలు శ్రీమతి రాజకుమారి అమృతకౌర్ అధ్యక్షతవహించారు.

ప్రజల ప్రాథమికావసరం ఆరోగ్యమని, అందుకు శక్తివంచన లేకుండా మనం కృషి చేస్తున్నామని రాష్ట్రపతి అభిభాషించారు. అయితే ఈ కృషిలో బహుదూరం మనం గమించవలసి ఉన్నామన్నారు.

'ఈ సంస్థకు 45 వైద్యశాస్త్ర పరిశోధనా ప్రణాళిక లున్నాయి. వైద్య, శస్త్రచికిత్సా రంగాలలో ప్రపంచం అద్భుతమైన పురోగతి సాధిస్తున్నది. విస్తృత విజ్ఞాన నైపుణ్యాలకై సాగే ఈ పురోగతిలో మన యువతీయువకులు ప్రముఖపాత్ర వహించగలరని మన ఆశ'—అని రాష్ట్రపతి ఉద్ఘాటించారు.

శారీరక బాధలు తొలగించడమే వైద్యవిజ్ఞాన లక్ష్యం కారాదని మానసిక రుజానిర్మూలనం కూడా అయి వుండాలని ఆయన వక్కాణించారు. 'అనుదినం మనం నరాల దౌర్బల్యం, మానసిక సంక్షోభంతో బాధపడేవారిని అనేకమందిని చూస్తున్నాం. ఇట్టి బాధలు మనం తొలగించాలి. శారీరక వ్యాధులకన్నా మానసిక వ్యాధులే ఈనాడు అంతటా ప్రబలి ఉన్నాయి. ప్రజలకు క్రమశిక్షణ నివ్వ అలవరచడంవల్ల మానసిక దౌర్బల్యాలు తొలగిపోగలవు. ప్రశాంతతవల్ల ఆనందం సిద్ధిస్తుంది అంతేకాని ఉపశమనౌషధాలు, మాత్రలు సేవించడంవల్ల కాదు. సమయోచితమైన అలవాట్లవల్ల, నిష్టతోకూడిన క్రమశిక్షణగల జీవనవిధానంవల్ల ప్రశాంతి లభిస్తుంది' అని శ్రీ రాధాకృష్ణన్ వివరించారు.

'విజ్ఞానం నిరంతరం పెరుగుతూ ఉంటుంది. దానికి అవధులు, అడ్డంకులు లేవు. జ్ఞానానికి అడ్డు అజ్ఞానమే. దానిని తొలగించుకుంటే అభ్యుదయం తథ్యం' అని ఆయన స్పష్టీకరించారు.

న్యూయార్కు ప్రత్తి

న్యూయార్కు, ఫిబ్రవరి 4:—

నిన్నటి క్లోజింగ్	34.55
నేటి ఓపెనింగ్	34.50

రష్యా, చైనా వాగ్యుద్ధానికి ఆఫ్రేషియన్ సభ మరొకరంగం కాగలదా?

(మన విలేఖరి)

కయిరో, ఫిబ్రవరి 4:— ఆఫ్రేషియన్ సమైక్యతా సంఘం మహాసభలో చైనాగాని, భారతదేశంగాని ఒకరిపై ఒకరు ప్రత్యక్ష ఆరోపణలకు దిగరాదని సంస్థ కార్యదర్శుల మధ్య ఇక్కడ అంగీకారం కుదిరింది. అయితే ఇండియా — చైనా సరిహద్దు వివాదాన్ని ఇతర దేశాల వారెవరైనా చర్చకు ప్రతిపాదించవచ్చు.

మహాసభకు సెక్రటరీ జనరల్ సమర్పించనున్న నివేదికలో ఇండియా — చైనా వివాదానికి సంబంధించి ఉభయ పక్షాల వారిలో యే ఒకరినీ నొప్పించని విధంగా, క్లుప్తంగా రెండు పేరాలు మాత్రం ఉన్నాయి. ఒకవేళ ఉభయ పక్షాలవారు వాగ్యుద్ధానికి తలపడినట్లయితే చైనా ధాటికి భారత ప్రతినిధివర్గం తట్టుకొని నిలబడలేక పోవచ్చునని, చైనా ప్రతినిధి వర్గానికి నాయకత్వం వహిస్తున్న లియావో—చంగ్—చీ అనర్గళ ప్రసంగాలకు పేరుమోసిన వాడని ఇక్కడి పరిశీలకులు అంటున్నారు.

అయితే అసలైన వాగ్యుద్ధం చైనా, రష్యాల మధ్య జరుగబోతూ ఉంది.

ఇప్పటికి మూడుసార్లు వాయిదా వెయ్యబడిన ఈ మహాసభ ఎజెండా విషయంపై ఇరుపక్షాలవారు పోటా పోటీలు పడ్డారు.

మహాసభకు తూర్పు యూరప్ దేశాలవారిని పరిశీలకులుగా ఆహ్వానింపజేయడానికి రష్యా చేసిన ప్రయత్నాలను చైనీస్ కార్యదర్శి అతి తెలివిగా వమ్ముచేశాడు. సోవియట్ యూనియన్ పెత్తనంక్రింద నడుస్తున్న ప్రపంచ శాంతి సంఘం తరపున ఒక ప్రతినిధిని మాత్రం ఆహ్వానించడానికి అతి కష్టంమీద ఆయన అంగీకరించాడు.

మహాసభలో వలస విధాన వ్యతిరేక తీర్మానాలు అనేకం చర్చకు రావడంతోపాటు, వలస విధానానికి వ్యతిరేకంగా సాగిస్తున్నపోరాటంలో చేయూత నిచ్చే విషయంపై ఆఫ్రికన్ రాజకీయ పక్షాల మధ్య, కమ్యూనిస్టు దేశాల మధ్య ఇంతవరకు వెల్లడికాని కొత్త ఏర్పాట్లు లేక లోపాయకారీ ఒప్పందాలు జరుగవచ్చునని కూడా రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

ఇంతకుముందే సాయుధ సంఘర్షణలు ప్రారంభించిన పార్టీలు కమ్యూనిస్టు దేశాలవారిని డబ్బు, ఆయుధ సహాయం కోరవచ్చు.

వలస విధానానికి వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంలో వివిధ ఆఫ్రేషియన్ దేశాలు సమైక్యంగా నిలబడిన విషయం సుస్పష్టమే. అయితే వారికి రష్యాపట్ల విశ్వాసం ఉన్నదా?

ఆఫ్రేషియన్ దేశాలలోని విప్లవవాదులు అనేకమంది రష్యా విధానంపట్ల అసంతృప్తి ప్రకటిస్తున్నారు. కమ్యూనిస్టులను, వామపక్షకక్షులను అణిచివేస్తున్న అనేక దేశాలకు సోవియెట్ యూనియన్ భారీయెత్తున ఆర్థిక సహాయం అందచేస్తున్నది.

అరబ్ రిపబ్లిక్ ప్రభుత్వం తనదేశంలోని కమ్యూనిస్టుపార్టీని నిషేధించి, పార్టీ సభ్యులు అనేకమందిని జైళ్లలో నిర్బంధించింది. ఇరాక్ కూడా అదేవిధంగా చేసింది. అయినప్పటికీ సోవియెట్ యూనియన్ నుంచి ఈ రెండుదేశాలూ కూడా పోలెడంత సహాయాన్ని పొందుతున్నాయి. అల్జీరియా కూడా ఇటీవల కమ్యూనిస్టుపార్టీని నిషేధించింది. సోవియెట్ యూనియన్‌నుంచి 13 కోట్ల రూపాయల ఋణ సహాయాన్ని పొందిన కొద్ది నెలల తర్వాత టునీసియాకూడా గతనెలలో కమ్యూనిస్టు పార్టీని నిషేధించింది.

చైనాకూడా వలస విధానానికి వ్యతిరేకంగా పోరాటం సాగిస్తున్న దేశాలకు మాత్రమే గాక కమ్యూనిస్టు అతివాద ఉద్యమాలను అణిచివేయడానికి ప్రయత్నిస్తున్న కొన్ని ఆఫ్రేషియన్ దేశాలలోని జాతీయ బూర్జువా ప్రభుత్వాలకు కూడా మద్దతు ఇస్తూ ప్రకటనలు చేసింది. అయితే ఇదే సమయంలో కమ్యూనిస్టు పార్టీలను అణిచివేస్తున్న దేశాలకు సోవియెట్ యూనియన్ సహాయం చేస్తున్నదని అంటూ చైనా విమర్శించడం ప్రారంభించింది.

సోవియెట్ యూనియన్ ఈ విమర్శలకు తలవొగ్గిందో ఏమోమరి చైనావారిని 'బూర్జువా' జాతీయ వాదులపై తనుకూడా దాడి ప్రారంభించింది. అయితే వారి వ్యతిరేకులకు మాత్రం ఇంకా ఇంతవరకు ఎట్టి సహాయాన్ని వాగ్దానం చెయ్యలేదు.

ఇండియాలో కమ్యూనిస్టుల అరెస్టులను విమర్శించినట్టుగానే అల్జీరియాలో కమ్యూనిస్టు పార్టీని నిషేధించడాన్ని గూర్చి కూడా సోవియెట్ యూనియన్ తీవ్రంగా ఖండించింది. ఏది ఏమైనప్పటికీ మోషిలో నేడు ప్రారంభం కానున్న ఆఫ్రేషియన్ సమైక్యతా సంఘం మహాసభలో ఒకే ఒక ప్రధానమైన ప్రశ్న అందర్నీ ఎదుర్కొంటుంది. ప్రస్తుతం తనతో మైత్రికలిగి ఉన్న దేశాలలోని బూర్జువా జాతీయవాదులకు వ్యతిరేకంగా పోరాటం సాగిస్తున్న పార్టీలకు సోవియెట్ యూనియన్ బహిరంగంగా ముందుకు వచ్చి చేయూతనిస్తుందా?

మల్లేపల్లిలో ఒక వ్యక్తి హత్య

హైదరాబాద్, ఫిబ్రవరి 4:— కర్నూలు జిల్లా మల్లేపల్లి గ్రామంలో ఒక కొట్లాట సందర్భంగా, ఒక వ్యక్తి బరిసెలతో పొడవబడి మరణించినట్లు ఇంకొక వ్యక్తి తీవ్రంగా గాయపడినట్లు [illegible]. సంఘటనపై దర్యాప్తు జరుగుతున్నది.

గరీబాబాద్‌లో అగ్నిప్రమాదం

హైదరాబాద్, ఫిబ్రవరి 4:— నిజామాబాద్ జిల్లా గరీబాబాద్‌లో అగ్ని ప్రమాదంవల్ల 10 సంవత్సరాల బాలిక చనిపోయింది. నలుగురు తీవ్రంగా గాయపడ్డారు.

టెండరు నోటీసు

1963—64 సంవత్సరములో నెల్లూరు జిల్లాయందలి గూడూరు గవర్నమెంటు గ్లాసు ఫ్యాక్టరీకి కావలసిన ముడి సరకులు వగైరా సప్లయి చేయుటకును, సరకులను గూడూరు రైల్వే స్టేషను లేక లారీ బుకింగు ఆఫీసులనుండి ఫ్యాక్టరీకి, ఫ్యాక్టరీనుండి రైల్వేస్టేషను లేక లారీ బుకింగు ఆఫీసులకు రవాణా చేయుటకును 8—3—1963 వ తేదీ సాయంత్రము 3—00 గంటలవరకు సీలువేసిన టెండర్లు కోర బడుచున్నవి. సరుకుల వివరములు వాటిని సప్లయిచేయుటకుగల నిబంధనలు ఇతర వివరములు, మనియార్డరు ద్వారా (అమ్మకపు పన్నుతో కలసి) రూ. 2—04 చెల్లించి, గ్లాసు టెక్నాలజిస్ట్, గవర్నమెంటు బ్లాక్ గ్లాస్ వర్క్స్, గూడూరు, నెల్లూరుజిల్లానుండి పొందవచ్చును. ఈ సొమ్ము వాపసు ఇవ్వబడదు.

వాణిజ్య పరిశ్రమల శాఖాధికారి,
ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్.

టెండరు నోటీసు

ఆంధ్రా పేపరు మిల్లు, రాజమండ్రి

రాజమండ్రి ఆంధ్రా పేపరు మిల్లుకు 1963—64 సంవత్సరమునకు కావలసిన ముడి సరుకులు, ఇతర సామానులు సరఫరా చేయుటకును, మరియు మిల్లువద్ద, స్టేషనువద్ద కొన్ని పనులు చేయుటకును తేదీ 7—3—63 సాయంత్రము 5 గంటలవరకు సీలు (లక్కముద్ర) వేసిన టెండర్లు కోరబడుచున్నవి. సప్లయి చేయవలసిన ముడి సరుకుల వివరములను చేయవలసిన పనుల విధానములను మరియు ఇతర వివరములను జనరల్ మేనేజర్, ఆంధ్రా పేపరు మిల్లు, రాజమండ్రి నుండి ప్రతి షెడ్యూలుకు రూ. 2—04 న. పై. మనియార్డరు ద్వారాగాని, స్వయముగా గాని చెల్లించి దరఖాస్తు ఫారములు పొందవచ్చును. చెల్లించిన సొమ్ము వాపసు ఇవ్వబడదు. టెండరు దారులు మనియార్డరు ఫారములో షెడ్యూలు నెంబరు, వివరములు, మనియార్డరు చేయుకారణము, టెండరు దారు చిరునామా వివరముగా తెలుప వలయును. నిర్ణయించిన రుసుము చెల్లించని యెడల కోరబడిన షెడ్యూలు వివరములు పంపబడవు.

1. కావలసిన స్టోర్సు వివరములు

1. ఉపయోగించిన కాగితములు, మొదటి రకము కట్టింగులు, పాత గోనెసంచులు మరియు తెల్లని పాతగుడ్డలు.
2. కెమికల్స్: కాస్టిక్‌సోడా, గ్లాబరుసాల్టు, సోడాయాష్, సున్నపురాయి, సోడియమ్ సిలికేట్ మరియు కర్పూర తైలము వగైరాలు.
3. పేపరు తయారు చేయుటకు పనికివచ్చు [illegible] మరియు డైస్
4. బేలింగు మరియు రీమింగు సామానులు:— హెస్సియన్‌క్లాత్, పురికొస, గమ్‌టేపు.
5. వంటచెరుకు (సిరిమాను మరియు మూరు కాలి.)
6. మెకానికల్ మరియు జనరల్ ఇంజనీరింగు స్టోర్సు.
7. 'డి' రోప్సు, ఫ్లాట్ బెల్టింగులు మరియు హోసు పైపులు.
8. వర్క్‌షాపు టూల్సు మరియు అప్లయన్స్.
9. జి.ఐ. పైపులు, ఫిట్టింగులు.
10. పేకింగ్, జాయింటింగ్ సామానులు.
11. ఎలక్ట్రోడ్సు, వెల్డింగు పరికరములు
12. ఎలక్ట్రికల్ సామానులు.
13. బాయిలర్ హౌస్ సామానులు.
14. స్టీముపైప్స్, ఫిట్టింగులు.
15. వాల్వ్సు.
16. బిల్డింగు సామానులు.
17. బాల్ మరియు రోలర్ బేరింగులు.
18. గేజెస్ మరియు థర్మామీటర్లు.
19. లారీలకు, వ్యాన్‌కు స్పేరు పార్టులు.
20. పెయింట్సు మరియు వార్నిషులు.

2. 1963-64 సంవత్సరమునకు పేపరు మిల్లువద్ద చేయవలసిన పనులు, షెడ్యూలు వివరములు.

1. రాజమండ్రి రైలు స్టేషను వేగన్లనుండి సామానులు దింపుటకు తిరిగి లారీలలో వేయుట మరియు పేపరు బేలులు స్టేషను వద్ద వేగన్లలో నింపుటకు.
2. వెదురు, గోదావరి కోటిలింగాల రేవునుండి పేపరుమిల్లుకుచేర్చ నిర్ణయించిన స్థలములో లాటు కట్టుటకు, లారీలలో వచ్చు వెదురును మిల్లులో లాటు కట్టుటకు.
3. కాల్చిన బొగ్గు, వెదురు దుమ్ము కొనుటకు.
4. హైదరాబాదు, సికింద్రాబాదు నగరములందు గల గవర్నమెంటు ఆఫీసులనుండిన్ని ఆంధ్రప్రదేశ్ మిగతా జిల్లాలందుగల ఆఫీసులనుండి చిత్తు కాగితము ప్రోగు చేయుట.
5. రాజమండ్రి రైలుస్టేషను వేగన్లనుండి క్రొత్త పేపరు మిల్లుకు సంబంధించిన సిమ్మెంటు, మెషినరీ సామానులు వగైరాలు దించుటకు మరియు లారీలలోనికి ఎగుమతి చేసి క్రొత్త పేపరుమిల్లు గోదాములకు తోలించుటకు.

జనరల్ మేనేజరు,
ఆంధ్రా పేపరు మిల్లు, వాణిజ్య పారిశ్రామిక శాఖ, వాణిజ్య పారిశ్రామిక శాఖ డైరెక్టరుగారి ఆఫీసు, ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్.

ఇండియా సాధిస్తున్న అభ్యున్నతి గొప్పది

—మద్రాస్‌లో ప్రిన్స్ సిహనౌక్ ప్రశంస

మద్రాసు, ఫిబ్రవరి 4:— పారిశ్రామికంగా భారతదేశం సాధిస్తున్న అభ్యున్నతి మహత్తరమైనదని, కంబోడియా-ఇండియాల స్నేహ సంబంధాలను మరింత దృఢం చేయడానికి తాను భారతదేశంలో పర్యటిస్తున్నానని, నిన్న యిచ్చట విలేఖరులతో ముచ్చటిస్తూ కంబోడియా రాజ్యాధిపతి ప్రిన్స్ నరోదమ్ సిహనౌక్ ప్రకటించారు.

ప్రిన్స్‌సిహనౌక్, సతీసమేతంగా నిన్న యిచ్చటకు రాగానే విమానాశ్రయం వద్ద ఆయనకు మద్రాస్ ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్ నాడార్ ప్రభృతులు ఘనంగా స్వాగత మిచ్చారు.

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, చెంగల్పట్టు జిల్లా కలెక్టర్, పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్, శాసనసభ స్పీకరు ప్రభృతులను ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్ నాడార్, ప్రిన్స్‌సిహనౌక్‌కు పరిచయం చేశారు.

మద్రాస్ పౌరులు తనకు యిచ్చిన స్వాగతానికి కృతజ్ఞత చెబుతూ, సుందర నగరమైన మద్రాస్‌ను సందర్శించే అవకాశం లభించినందుకు తనకు సంతసంగా వున్నదని, మైసూర్ రాష్ట్రంలో వుండగా, పారిశ్రామికంగా అక్కడ సాగుతున్న అభ్యున్నతిని చూచే భాగ్యం కలిగినదని, కంబోడియా ఇండియాల చిరకాల సంబంధాలను ఇతోధికంగా పెంపొందించడానికి తాను భారతదేశంలో పర్యటిస్తున్నానని ప్రిన్స్ సిహనౌక్ అన్నారు.

సింహళ ప్రజలకు రాధాకృష్ణన్, నెహ్రూల శుభాకాంక్షలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4:— సింహళ స్వాతంత్ర్యదినోత్సవ సందర్భంగా తమ శుభాకాంక్షలను అందచేస్తూ, సింహళ ప్రధానమంత్రిణికి, భారత ప్రధాని నెహ్రూ, ప్రెసిడెంట్ డాక్టర్ రాధాకృష్ణన్‌లు తమ సందేశాలను పంపించారు.

సింహళ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భాన్ని పురస్కరించుకొని సింహళ ప్రభుత్వాన్ని, సింహళ ప్రజలను అభినందించే అవకాశం తనకు కలిగినందుకు చాల ఆనందంగా వున్నదని సింహళ ప్రజల ప్రభుత్వం అభ్యుదయాన్ని తాను అన్ని విధాలా ఆకాంక్షించుతున్నానని ప్రెసిడెంట్ డాక్టర్ రాధాకృష్ణన్ పేర్కొన్నారు.

తన మంత్రివర్గం తరుపున భారతదేశ ప్రజల తరుపున సింహళ ప్రభుత్వానికి ప్రజలకు తన శుభాకాంక్షలను అందచేస్తున్నానని, సింహళం భారత దేశాల స్నేహ సంబంధాలు మరింత దృఢపడి ప్రపంచ శాంతికి దోహదం చేయగలవని తాను ఆశిస్తున్నానని ప్రధాని నెహ్రూ, తమ సందేశంలో పేర్కొన్నారు.

స్వామి వివేకానంద బోధనలు శిరోధార్యం

మద్రాస్ సభలో గోల్వాల్కర్ ప్రశంస

మద్రాసు, ఫిబ్రవరి 4:— స్వామి వివేకానంద నిర్దేశించిన సూత్రాలపై భారతదేశాన్ని పునరుజ్జీవింప చేయాలని నిన్న యిచ్చట వివేకానంద శతజయంత్యుత్సవసభలో ప్రసంగిస్తూ రాష్ట్రీయ స్వయంసేవకసంఘం నాయకుడు శ్రీ గోల్వాల్కర్ ఉద్బోధించారు.

ప్రస్తుతం పాశ్చాత్యదేశాల ఆర్థిక సాంఘిక విధానాలకు భారతదేశం అంధప్రాయంగా అనుసరిస్తున్నదని, యిది తగదని ఆయన అన్నారు.

అంతకుముందు స్వామి చిన్మయానంద ప్రసంగిస్తూ వివేకానందుడు అవతారపురుషుడని, ప్రస్తుత ప్రమాదాన్ని నివారించాలంటే ఆయన బోధనలను మనం శిరసావహించి నడుచుకోవాలని అన్నారు.

నాయర్ సంఘం నాయకుడు శ్రీ మన్నాత్ పద్మనాభన్‌కూడా మాట్లాడారు.

ఇండియాకు ఆయుధ బలం అవసరం

నేపాల్ పత్రిక సంపాదకీయం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4:—ఇండియా స్వతంత్రంగా వుండడానికి, దానికి సైనిక బలం అవసరమని నేపాల్ పత్రిక "హలఖబార్" తన సంపాదకీయంలో పేర్కొన్నది. దేశ రక్షణ విషయంలో ఆయత్తంకాకుండా వుండడం భారతదేశం వంటి దేశానికి మంచిదికాదని, పై పత్రిక వ్యాఖ్యానించింది.

ఆఫ్రికా ఆసియాదేశాలు, భారతదేశంతో స్నేహంగా వుండాలని చైనా ఇండియాల సంప్రతింపులు సదుద్దేశంతో ప్రారంభమయినట్లయితే కొలంబో ప్రతిపాదనలు అంగీకరింపబడగలవని, భారతదేశం శాంతికాముకదేశమని తరతరాలచరిత్ర చెబుతున్నదని, కాని, అంతమాత్రాన భారతదేశం ఆయుధాలులేకుండా వుండడంతగదని, నేపాల్ పత్రిక అన్నది.

ఇండియా నేపాల్‌లమధ్య సిద్ధాంత రూపంలో అభిప్రాయభేదాలులేవని, రెండుదేశాలు పరస్పరం తన ప్రతినిధులను పంపించుకోవడంవల్ల అభిప్రాయభేదాలు సమసిపోయినవని, రాజామహేంద్ర భారతదేశంలో పర్యటించడంవల్ల ఉభయ దేశాల సంబంధాలు సన్నిహితమైనవని స్వతంత్ర సమాచార పత్రిక పేర్కొన్నది.

చైనాపై ఇండియాను రెచ్చగొడుతున్నారట

అమెరికా కామన్వెల్తు సైనిక బృందంపై చైనా పత్రిక వాఖ్య

హాంకాంగ్, ఫిబ్రవరి 4:— యుద్ధంద్వారా చైనాపై ఇండియాను రెచ్చగొట్టడానికి ప్రస్తుతం అమెరికా—కామన్వెల్తు సైనికబృందం, ఇండియాకు వెడుతున్నదని "పెకింగ్ వార్తా పత్రిక నిన్న తిరిగి ఆరోపించింది.

భారత ప్రభుత్వం చైనా వ్యతిరేక ప్రచారాన్ని తీవ్రంచేసినదని, దీనివల్ల ఇండియాకు ఏమీమంచి కలుగబోదని, పై పత్రిక హెచ్చరించింది.

శాన్‌ఫ్రాన్సిస్కో వద్ద విమాన ప్రమాదం

అయిదుగురి మృతి

శాన్‌ఫ్రాన్సిస్కో, ఫిబ్రవరి 4:—న్యూమెక్సికో నుంచి ప్రయాణమై వస్తున్న కాన్‌స్టలేషన్ రవాణా విమానం ఒకటి నిన్నటిదినం ఇక్కడనేల కూలిపోయి అయిదుగురు చనిపోయారు.

పొగమంచుతో కప్పబడిఉన్న విమానాశ్రయంలో దిగడానికిప్రయత్నిస్తుండగా విమానంలో గుద్దుకుని అంటుకుపోయింది. విమానంలో మొత్తం ఏడుగురు ప్రయాణం చేస్తున్నారట.

సిల్చారు గ్రామీణ ప్రాంతాలలో కొట్లాట

ముగ్గురు మరణం

సిల్చర్, ఫిబ్రవరి 4:— నిన్న సిల్చర్ గ్రామీణ ప్రాంతాలలో తిరిగి కొట్లాట జరిగిన ఫలితంగా 3 గ్గురు మరణించారని యిచ్చటకు అధికారరీత్యా సమాచారం చేరింది.

గత లక్ష్మీవారం సిల్చర్ — హైలకండి రోడ్డుపై జరిగిన దుస్సంఘటన పర్యవసానంగా నిన్న తిరిగి కొట్లాటలు జరిగాయి. 6 గురు గాయపడ్డారు. వారిని ఆస్పత్రిలో చేర్చారు. నిన్నరాత్రి చుట్టుప్రక్కల గ్రామాలలో పెక్కు యిండ్లకు నిప్పు అంటించబడినట్లు కూడా వార్తలు అందాయి.

ఉద్రేకపూరితులైన కొందరు ప్రజలు, నగరంలోనికి ప్రవేశించ ప్రయత్నించారు కాని, పోలీసులు గాలిలో తుపాకులు ప్రేల్చి వారిని చెదరగొట్టారు.

కర్ఫ్యూ మూడవ రోజుకూడా అమలులోనే వుంది. హైలకండి కరీంగంజ్ సబ్ డివిజన్‌లలో 144 వ సెక్షన్ విధించబడింది.

ముఖ్యమంత్రి శ్రీ చాలిహా, నిన్న పరిస్థితులను స్వయంగా తెలుసుకోడానికై సిల్చర్ వచ్చారు.

పశ్చిమ బెంగాల్‌లో భూదానోద్యమం

శ్రీ అతుల్యఘోష్ సమావేశకర్తగా 'విస్తృత' సంఘం ఏర్పాటు

కలకత్తా, ఫిబ్రవరి 4:— పశ్చిమ బెంగాల్‌లో భూదానోద్యమాన్ని ఎక్కువ తీవ్రంగా అమలు జరపడానికి కావలసిన సూచనలు, సలహాలు ఇవ్వడానికి రాష్ట్ర కాంగ్రెసు కార్యవర్గం తొమ్మిది మంది సభ్యులతో కూడిన ఒక సంఘాన్ని నియమించింది.

ఈ సంఘానికి రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ అతుల్యఘోష్ కన్వీనరుగా వుంటారు. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేన్ కూడా ఇందులో సభ్యులు.

శ్రీ అతుల్యఘోష్, ఇటీవల భూదానోద్యమ నాయకుడైన ఆచార్య వినోభాభావే తో భూదానోద్యమంపై చర్చలు జరిపారు.

ప్రెసిడెంట్ కెన్నెడీ గడ్డిబొమ్మ దహనం

కెనడా విద్యార్థుల చర్య

బ్రాక్‌డన్, మానిటోబా, ఫిబ్రవరి 4 :— అణ్వస్త్ర దళాలకు సంబంధించి కెనడా అంతరంగిక వ్యవహారాలలో అమెరికా జోక్యానికి నిరసనగా మొన్నరాత్రి ఇక్కడ 25 మంది విద్యార్థులు ప్రెసిడెంట్ కెన్నెడీ గడ్డిబొమ్మను తగులబెట్టారు.

ఈ వార్త తెలిసిన వెంటనే అగ్నిమాపక దళాలవారు హుటాహుటి అక్కడికి వెళ్లారుగాని అప్పటికే పరిస్థితి చెయ్యిదాటిపోయింది. పెట్రోలుతో తడిసి ఉన్న గడ్డిబొమ్మ పూర్తిగా తగులబడి బూడిదైపోయింది.

పాకిస్తాన్ విదేశ వ్యవహారాల మంత్రి

శ్రీ భుట్టో నియామకం

రావల్పిండి, ఫిబ్రవరి 4:— పాకిస్తాన్ ప్రెసిడెంటు శ్రీ అయూబ్‌ఖాన్, పరిశ్రమల సహజవనరుల మంత్రి శ్రీ జల్‌ఫికర్ ఆలీ భుట్టోను విదేశ వ్యవహారాల మంత్రిగా నియమించారు.

శ్రీ భుట్టో, ఇండియా పాకిస్తాన్ సంభాషణలలో పాల్గొన్నారు.

ఇటీవల భువనగిరిలో నల్గొండజిల్లా రక్షణనిధి ఉపసంఘంవారు కుమారి గీతా శేషాచలం నాట్యప్రదర్శనంద్వారా ఐదువేల రూపాయలు రక్షణనిధి సేకరించారు. కుమారి గీతను ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి అభినందించారు

పారిశ్రామిక గృహ నిర్మాణ పథకం

1961లో కేంద్ర ప్రభుత్వ సబ్సిడీతో వివిధ రాష్ట్రాలలో 15,000 గృహాలు నిర్మాణం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4:— కేంద్ర ప్రభుత్వ సబ్సిడీ పథకాన్ని అనుసరించి పారిశ్రామిక గృహనిర్మాణ పథకం క్రింద 1961 లో 15,000 గృహాలను రాష్ట్ర ప్రభుత్వాలు, ఉద్యోగులు, పనివారలూ నిర్వహించే సహకార సంఘాలు నిర్మించాయి.

ఆ సంవత్సరంలో గృహనిర్మాణ కార్య కలాపాలను తెలియజేస్తూ ప్రకటించబడిన 'రివ్యూ'లో 13,000గృహాలు ఇంకానిర్మాణదశలోవున్నట్లుగా తెలియజేయ బడింది.

ఆంధ్రప్రదేశ్ వివరాలు చూస్తే 972గృహాలు నిర్మించాలనుకుని 210ని పూర్తిచేయ కలిగింది. ఇంకా 450 గృహాలు నిర్మాణదశలోవున్నాయి.

రాష్ట్ర ప్రభుత్వాలన్నింటిలోనూ, మహారాష్ట్ర ఈ విషయంలో ముందంజ వేసింది. అక్కడ గత ఏడాదిలో ఈ పథకం క్రింద 3,888 గృహాలు నిర్మించారు. తర్వాత బీహారులో 2,901 గృహాలు, ఉత్తర ప్రదేశ్‌లో 2,280 గృహాలూ నిర్మించి రెండవ, మూడవ స్థానాలు పొందాయి.

గృహనిర్మాణ పథకాలు నిర్దిష్ట ప్రణాళిక ననుసరించి పై మూడు రాష్ట్రాలలోనూ నిర్వహించ బడ్డాయి.

ఈ పథకాల నిర్వహణ గుజరాత్, కేరళ, ఒరిస్సా రాష్ట్రాలలో ఎలావున్నదీ సమాచారంఅందలేదు.

పంజాబ్‌రాష్ట్రం ఈ పథకం అనుసరింపడంలో చాలా వెనుక బడివుంది.

ఇక కేంద్రపాలిత ప్రదేశాలలో చూస్తే ఢిల్లీ 939 గృహాలు కట్టాలని ప్రణాళికవేసుకున్నది, కాని ఒక్కటీపూర్తిచేయలేక పోయింది.

మధ్యప్రదేశ్, మద్రాసు, రాజస్థాన్ రాష్ట్రాలలో పారిశ్రామిక గృహనిర్మాణ పథకాలు అనుకున్న ప్రకారం సాగాయి.

మద్రాసు రాష్ట్రంలో 802 గృహాలు కట్టాలను కున్నారుకాని 198 మాత్రమే పూర్తిచేయ కలిగారు.

అస్సాంరాష్ట్రంలో 100 గృహాలు కట్టాలనుకున్నారు 88 కట్టారు. ఇంకా 6 నిర్మాణ దశలో వున్నాయి.

మైసూరులో 1,596 గృహాలు నిర్మించాలని పథకం వేసుకున్నది. 712 గృహాలు నిర్మించ కలిగింది. ఇంకా 284 నిర్మాణదశలో వున్నాయి.

ఇండియా రష్యాల వర్తకం

రెండింతలు కాగల అవకాశం

జైపూర్, ఫిబ్రవరి 4:— ఇండియా రష్యాల మధ్య వాణిజ్యం పెంపొందుతున్నదనీ, అది త్వరలోనే రెండింతలు కాగలదని, ఇండియాలో రష్యా రాయబారి బెనడిక్టోవ్, నిన్న యిచ్చట విలేఖరులతో ప్రసంగిస్తూ తెలియచేశారు.

ఏటా నూరుకోట్ల రూపాయలు మేరకు వర్తకం జరుగడానికై వచ్చేనెలలో ఒప్పందం కుదురుతుందని' ఇది 1968 వరకు అమలులో వుంటుందని ఆయన తెలియచేశారు.

త్వరలోనే రెండు దేశాలకు ఏటా రెండు వందలకోట్ల రూపాయల మేరకు వర్తకం జరగడానికి కూడా అవకాశం కలదని ఆయన అన్నారు.

సూరత్ వద్ద గుడ్సు ప్రమాదంలో ఇరువురి మృతి

సూరత్, ఫిబ్రవరి 4:— ఇక్కడకు 55 కిలోమీటర్ల దూరంలో గల పలేజ్ వద్ద ఒక గుడ్సు రైలు 'ఢీ' కొన్న కారణంగా రైలుమార్గంపై పనిచేస్తున్న ఇరువురు మృతిచెందారు.

గాంధి సమాధికి గ్రీస్‌రాజు పుష్పాంజలి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3:— గ్రీస్ రాజు పాల్ నేటి ఉదయం రాజఘాట్‌కు వెళ్ళి మహాత్మా గాంధి సమాధికి పుష్పాంజలి ఘటించారు. అక్కడ [illegible] మొక్కను కూడా ఆయన నాటారు.

విజయవాడలో సెంట్రల్ రైల్వే గుడ్సు షెడ్

శ్రీ సి. ఎస్. పరమేశ్వరన్‌చే ప్రారంభోత్సవం

విజయవాడ, ఫిబ్రవరి 4:— సెంట్రల్ రైల్వే గుడ్సుషెడ్‌కు నిన్న సాయంత్రం దక్షిణ రైల్వే, డివిజనల్ సూపరింటెండెంట్ శ్రీ సి. ఎస్. పరమేశ్వరన్ ప్రారంభోత్సవం చేశారు. ఈ గుడ్సుషెడ్డుకోసం వ్యాపారస్తులు చాలా కాలంగా ఆందోళన చేస్తున్నారు. దీనిని నిర్మించడానికి రు. 1.5 లక్షలు ఖర్చు అయింది.

'ఈ కొత్తషెడ్ వ్యాపారస్తుల అవసరాలకు సరిపోగలదనీ, ఈ 'స్థలాన్ని' సక్రమంగా వ్యాపారస్తులు ఉపయోగించుకోవాలని' శ్రీ పరమేశ్వరన్ అన్నారు. సరుకుల రవాణాకు కావలసిన అన్ని సౌకర్యాలనూ అధికారులు చేకూర్చ గలరని ఆయన చెప్పారు. సభకు అధ్యక్షత వహించిన డివిజనల్ ఇంజనీరు శ్రీ జయరావు మాట్లాడుతూ ఈ షెడ్డుకు త్వరలోనే వరండాలు నిర్మించగలమన్నారు.

డివిజనల్ కమర్షియల్ సూపరింటెండెంట డి. జగన్నాథం మాట్లాడుతూ ఏలూరు, తణుకు, భీమవరం, తాడేపల్లి గూడెం, నరసాపురం, నిడుబ్రోలు, ఒంగోలు, చీరాల, గోదావరి, పిఠాపురం, రాజమండ్రి స్టేషన్లలో కూడా వ్యాపారస్తులకు రు. 5 లక్షల ఖర్చుతో రవాణా సౌకర్యాలుచేయుచున్నట్లు చెప్పారు.

రు. 4 లక్షల ఖర్చుతోరిప్యాకింగ్ షెడ్డు ఒకటి ఇక్కడ నిర్మించడానికి నిర్ణయించారని, అనకాపల్లిలో రు. 65 వేల ఖర్చుతో అనకాపల్లి ప్లాట్‌ఫారం పొడుగుచేయబడుతుందని, ఆయనచెప్పారు.

స్టేషన్ సూపరింటెండెంట్ శ్రీ నరసింహం స్వాగతం చెప్పారు.

వేదవచనాలతో, సంప్రదాయ సిద్ధంగా ఈ ప్రారంభోత్సవం జరిగింది.

ప్రజలు ఎక్కువగా కూరలు పండించాలి

ఢిల్లీ సభలో వ్యవసాయమంత్రి డాక్టర్ రామ్‌సుభగ్‌సింగ్ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4:— ఎక్కువగా కూరగాయలు పండించడంలో ప్రజలు చేయగలిగినంత కృషిచేసి, దేశాన్ని ఆ విషయంలో సమృద్ధివంతం చేయాలని కేంద్ర వ్యవసాయ మంత్రి డాక్టర్ రామ్‌సుభగ్ సింగ్ నిన్న ఇక్కడ విజ్ఞప్తి చేశారు.

అఖిలభారత మహిళా ఆహార సమితి ఆధ్వర్యాన జరిగిన పెరటి తోటల పోటీలో గెలుపొందిన వారికి బహుమతులు ఇవ్వడానికి ఏర్పాటైన సభలో మాట్లాడుతూ శ్రీరామ్‌సుభగ్‌సింగ్ ఇంకా ఇలా చెప్పారు. "ఆహార నిపుణుల లెక్కల ప్రకారం ప్రతివారికీ రోజూ 10 ఔన్సుల కూరగాయలు అవసరం. భారతదేశంలో 170 లక్షల టన్నుల కూరగాయలు పండుతున్నాయి. దాని ప్రకారం చూస్తే మనిషికి 1.5 ఔన్సుల మాత్రమే లభించే అవకాశం వుంది. ఈ లోటును మనం భర్తీ చేసుకోవాల్సి వుంది.

పుదుచ్చేరిలో పాలిటెక్నిక్ భవనాలు

కేంద్రమంత్రి హుమయూన్ కబీర్‌చే శంకుస్థాపన

పుదుచ్చేరి, ఫిబ్రవరి 4:— ఫ్రెంచి విద్యకు పుదుచ్చేరి ఒక సాంస్కృతిక కేంద్రంగా నిలిచి ఉండగలదని, ఆసియా అంతటికీ ఉపయోగపడే ఒక ప్రత్యేక విశ్వవిద్యాలయం రాబోయేకాలంలో పుదుచ్చేరిలో ఏర్పడగలదని కేంద్ర శాస్త్రీయ పరిశోధన, సాంస్కృతిక వ్యవహారాల మంత్రి ప్రొఫె మంత్రి ప్రొఫెసర్ హుమయూన్ కబీర్ పేర్కొన్నారు.

ఇక్కడికి సమీపంలో గల లాస్పేటవద్ద [illegible] నెహ్రూ పాలిటెక్నిక్ భవనాలకు ప్రొఫెసర్ కబీర్ శంకుస్థాపన కావించారు.

ఈ భవనాల నిర్మాణానికి సుమారు 23 లక్షల రూపాయలు వ్యయమవుతుందని అంచనా.

సమావేశంలో [illegible] కబీర్ [illegible] సాంకేతిక విజ్ఞానం ప్రజల సాంఘిక [illegible] వైఖరులను మార్చగలదని అన్నారు.

తరువాత ఆయన ఫ్రెంచి ఇన్‌స్టిట్యూట్‌కు వెళ్ళి అక్కడ కొనసాగుతున్న పరిశోధనా కార్యక్రమాలను తిలకించారు.

వినిమయదార్ల సహకార సంఘాలు

వ్యాపారసరళిని అలవర్చుకోవాలని మంత్రి శ్రీ గురుమూర్తి సూచన

హైదరాబాద్, ఫిబ్రవరి 4:— 'ప్రభుత్వోద్యోగులు నిర్వహిస్తున్న వినిమయదార్ల సహకార సంఘాలు వ్యాపార సరళిలో పనిచేయాలని' రాష్ట్ర కార్మిక రవాణా శాఖల మంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి నిన్న ఇక్కడ ప్రకాశం నగర్‌లో బ్రాంచి స్టోర్సుకు ప్రారంభోత్సవం చేస్తూ సూచించారు.

ప్రభుత్వోద్యోగులు విరివిగా ఈ వినిమయదార్ల సహకార సంఘాలలో చేరాలని ఆయన సలహా ఇచ్చారు.

రాష్ట్ర ఎన్. జి. ఓ. ల సంఘం అధ్యక్షుడు శ్రీ ఎ. శ్రీరాములు అధ్యక్షత వహించారు.

శ్రీ ఎ. సత్యనారాయణమూర్తి, శ్రీ ఎస్. సురేంద్రనాథ్ తదితరులు ప్రసంగించారు.

రైతులందరికీ వర్తించే ఒకే విధానం

ఆచరణ సాధ్యం కాదని శ్రీ యస్. కె. పాటిల్ స్పష్టీకరణ

హైదరాబాద్, ఫిబ్రవరి 3:— విభిన్న జీవన పరిస్థితులలో, శీతోష్ణ స్థితులలో వివిధమైన పంటలు పండించే ఆరుకోట్ల రైతు కుటుంబాల ఎట్ల ఆసేతు హిమాచలం ఒకే విధానం అవలంబించడం సాధ్యం కాదని కేంద్ర ఆహార వ్యవసాయ మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ నేడిక్కడ విలేఖరులతో మాట్లాడుతూ వెల్లడించారు. ఇట్టి సార్వజనీనమైన విధాన మొకటి అవలంబించవలెనని అర్థగణాంక శాస్త్రవేత్తలు, విమర్శకులు సూచించారని, అది ఆచరణలో సత్ఫలితాలు కలిగించదని శ్రీ పాటిల్ వివరించారు.

వ్యవసాయిక కార్యక్రమాల అమలు విషయమై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలమధ్య అంగీకారం కుదరలేదని పత్రికలలో వచ్చిన వార్తలపై వ్యాఖ్యానిస్తూ శ్రీ పాటిల్ ఆత్యంతిక పరిస్థితిలో రైతు చేసే కృషి అనన్యమైనదని, ప్రభుత్వంతో చక్కగా భారతీయ రైతాంగం సహకరిస్తుందని వివరించారు.

'పథకాలు రూపొందించడం శాస్త్రవేత్తల వంతు, అవి అమలు జరిపి తనకోసం, జాతికోసం అధికంగా పంటలు పండించమని రైతులను ఒత్తిడి చేయడం ప్రభుత్వం వంతు' అని శ్రీ పాటిల్ వివరించారు.

'వ్యవసాయం పరిశ్రమ వంటిది కాదు. ముడి సరకులు, యంత్రాలు, కార్మికబలం ఉంటే పరిశ్రమలు ఆశించిన ఫలితం యిస్తాయి. కనుక పరిశ్రమలతో వ్యవసాయ రంగాన్ని పోల్చడం సరికాదు. మానవ సమస్యలు, సాధ్యాసాధ్యాలు, శీతోష్ణస్థితి మార్పులపై వ్యవసాయిక ఫలితాలు ఆధారపడి ఉంటాయి. కనుక వ్యవసాయ పథకాలు రూపొందించేవారు పరిశ్రమలతోపాటు దీనిని తులతూచడం తగదు.

గత 50 ఏళ్ళుగా నేనెరిగినంత వరకు యుద్ధ సమయంలో భారతదేశంలో ఉన్నంత మెరుగుగా వ్యవసాయరంగం మరో దేశంలో ఎక్కడాలేదు' అని శ్రీ పాటిల్ స్పష్టీకరించారు.

మీకు రుచికరమైన వక్కపొడి కావాలంటే
పి.యస్.ఆర్ బ్రాండు
వక్కపొడినే వాడండి
పియస్ ఆర్ కాఫీ & వక్కపొడి MFG Co.
పోస్టు బాక్సు నెం 173 • విజయవాడ-1





డీలర్లు: భాస్కర్ ఇంజనీరింగు కంపెనీ, విజయవాడ. హిందూస్థాన్ ఇంజనీరింగు కంపెనీ, విజయవాడ. కనకదుర్గ మిల్లు స్టోర్స్, విజయవాడ. కుసుమ హరనాథ్ ఇంజనీరింగు కంపెనీ, విజయవాడ. ఆటో డీసెల్ వర్క్స్, తాడేపల్లిగూడెం. కిసాన్ ఇంజనీరింగు కంపెనీ, ఏలూరు. ఉమా ఎలెక్ట్రికల్ వర్క్స్, నెల్లూరు. లక్ష్మీ ఇంజనీరింగు కంపెనీ, రాజమండ్రి, గాంధి మిల్ స్టోర్స్, విజయనగరం.

హైవేసు డిపార్టుమెంటు రేవుల వేలంపాట నోటీసు

శ్రీకాకుళం హైవేసు డివిజనులోయున్న (1) సంకిలి, (2) కలింగపట్నం, (3) నివగాం ఫెర్రీలకు ఒక సంవత్సరమునకు అనగా 1—4—[illegible] నుండి [illegible] 31— [illegible] వరకు నడుపుకొనుటకు శ్రీ డివిజనలు ఇంజనీరు హైవేసు శ్రీకాకుళం వారిచేగాని వారి అధికారము పొందిన వారిచేగాని [illegible] తేదీలలో [illegible] స్థలములలో ఆయా ప్రభుత్వాధికారులచే వేలం వేయబడును రేవు వేలం తాలూకు పూర్తి షరతులు ఆఫీసు పున్నరోజులలో, ఆఫీ[illegible]సేయు కాలమందు కట్టవలసిన ధరావత్తు మోతుబరి సర్టిఫికేట్టు ప్రభుత్వమువారి పాట మొత్తం [illegible] దిగువ [illegible] రేవులకు ఎదురుగా గుర్తింపబడియున్నవి.

నెం.	రేవు పేరు.	ఎంత మొత్తము నకు మోతుబరి సర్టిఫికెట్టు యీయవలసి యున్నది.	వేలం తేది.	కట్టవలసిన ధరావతు సొమ్ము.	ప్రభుత్వంవారి పాట ప్రారంభము.	వేలం వేయుస్థలము వివరములు
(1)	(2)	(3)	(4)	(5)	(6)	(7)
		రూ.		రూ.	రూ.	
1.	కళింగపట్నం	10,000—	23—2—63 10 గంటలకు	250—	1640—	బహదారిబంగళా కళింగపట్నం
2.	సంకిలి	15,000—	22—2—63 10 గంటలకు	300—	2357—	సంకిలి
3.	నివగాము	5000—	21—2—63 10 గంటలకు	10—	91—	నివగాము

డివిజనల్ ఇంజనీయరు, హైవేస్.

రేడియో

బుధవారం — ఫిబ్రవరి. 6
శక 1884 మాఘ 17

హైదరాబాద్ - ఎ 405.4 మీ

ఉ. 6—30 సుప్రభాత్, 6—35 కార్యక్రమ వివరణ, 6—45 భక్తిరంజని 6—55 సూక్తిముక్తావళి, 7—00తె. వా., 7—15 ప్రస్తుతాంశం, 7—20 విజయవాడ వలె, 7—3 హిందూస్థానీ సంగీతశిక్షణ, 7—45 శాస్త్రీయ సంగీతం, 8—15 ఎస్. వెంకటరావు: వీణ, 1—40 ఉన్నత పాఠశాలలకు, 12—30 కార్మికుల కార్యక్రమము, 1—00 మహిళా సమాజం, 1—30 ఖయాల్,1—50 తె. వా., 2—00 హైదరాబాద్ బి వలె,2—20 హైదరాబాద్ బి వలె,6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 7—00 తె. వా., 7—55 విరామ సంగీతం, 8—00 అతిథిశాల సంగీత రూపకం రచన: దేవులపల్లి వెంకటకృష్ణశాస్త్రి, 8—45 ఢిల్లీనుండిరిలే, 9—15 ఢిల్లీనుండి రిలే, 9—45 దేశభక్తి పాటలు, 10—00 ఖయాల్, 10—35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్ - బి 89.42 మీ

ఉ: 6—30 హైదరాబాద్ ఎ వలె,11—40 హైదరాబాద్ ఎ వలె, 12—10 వి. లక్ష్మి, 12—30 హైదరాబాద్ ఎ వలె, 2—00వాతావరణ సూచన, ఎస్. వెంకటరావు: వీణ6—00 హైదరాబాద్ ఎ వలె, 6—20 గ్రామస్థుల కార్యక్రమము, 7—0 తె. వా , 7—15 గ్రామస్థుల కార్యక్రమము7—30 కర్నాటక సంగీతం, 8—00 హైదరాబాద్ ఎవలె, 10—00 సంగీతామృతం, 10—30 హైదరాబాద్ ఎ వలె, 10—35 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

విజయవాడ - 357.1 మీ

ఉ: 6—30 శుభోదయం, 6—35ప్రసార విశేషాలు, 6—45 భక్తి రంజని, 6—55 సూక్తిముక్తావళి, 7—00 తె. వా , 7—15 నేటి విశేషం, 7—20 దేశభక్తిగీతాలు,7—30అల్లం కోటేశ్వరరావు: గోటువాద్యం, 8—15 హైదరాబాద్ వలె, 11—30రాష్ట్రగానము,11—40 ఉన్నత పాఠశాలలకు, 12—10 భారత దేశం చైనా భూతము, 12—30 కార్మికుల కార్యక్రమము, 1—00 మహిళా సమాజం,1—30 లలిత సంగీతం: వి. లక్ష్మి,1—50 తె. వా., 2—00 వాతావరణ సూచన, 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయవార్తలు, 6—20 గ్రామస్థుల కార్యక్రమము, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమము , 7—30 డాక్యుమెంటరీ చిత్రసమీక్ష: జి యోహాన్ భాగవతర్, 7—45 విరామ సంగీతం, 7—46 రణ దుందుభి, 8—00 నాటిక, 8—40విరామ సంగీతము, 9—15 ఢిల్లీనుండి రిలే, 9—30 ఢిల్లీనుండి రిలే, 9—45 లలిత సంగీతం:వి.లక్ష్మి 10—15 అల్లం కోటేశ్వరరావు: గోటువాద్యం, 10—35 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

మద్రాస్ - ఎ 416.7 మీ

ఉదయం: 7—05 వాద్య సంగీతం, 7—35 కీర్తనలు వి. ఆర్. సుబ్రహ్మణ్యం, 8—00 మధుర గీతం, మధ్యాహ్నం: 1—30 గానమంజరి, 1—50 వాతావరణ సూచన, గీతమంజరి, 2—10 ఉన్నత పాఠశాలలకు, సాయంత్రం: 5—30 భవాని గణేశన్: వీణ, 8—10 శ్రీరంగం ఆర్. రంగనాథన్, 8—45 ఢిల్లీనుండి రిలే, 9—00 భక్తి పాటలు: టి. ఎస్. గోమతి, 9—30 ఇశైకోలం, 9—45 ఎస్. మోహన రంగం, నాదస్వరం.

మద్రాస్-బి 211.3 మీ

ఉదయం: 7—00 తె. వా., 7—15 వాద్యగోష్ఠి, మధ్యాహ్నం: 1—00 కదంబం, 1—40 గీతమంజరి, 1—50 తె. వా., 2—00 మధుర గీతము, 2—10 మద్రాస్ ఎ వలె, సాయంత్రం: 6—35 కదంబం, 7—00 తె. వా., 7—15 బృందగానం, 7—30 సంగీతమాల, 7—45 భారతీయ సంస్కృతికి దాక్షిణాత్యదోహదము: సాహిత్యము ప్రసంగము 8—30కారైక్కుడి ఎస్. రాజేశ్వరి: వీణ

హైదరాబాద్ కళాశాలల విద్యార్థుల ఆందోళనపై ప్రిన్సిపాల్ చర్చలు

హైదరాబాద్, ఫిబ్రవరి 4:— యూనివర్సిటీ కళాశాలల ప్రిన్సిపాల్స్ సమావేశం ఉస్మానియా యూనివర్సిటీ వైస్—ఛాన్సలర్ శ్రీ డి. ఎస్. రెడ్డి అధ్యక్షతనన్ని ఇక్కడ జరిగింది.

ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన 'విద్యార్థుల అల్లరి' విషయం వీరు చర్చించారు.

రిజిస్ట్రార్ శ్రీ బి. పి. ఆర్. విఠల్ కూడ ఈ సమావేశంలో పాల్గొన్నారు.

నాటక ప్రదర్శనవలన రు 8000 లు నిధి సేకరణ

తాడేపల్లిగూడెం, ఫిబ్రవరి 3:— "హిందవ సామ్రాజ్యం" అనేనాటకమును శ్రీ సర్వదేవ కళామందిర్ (ఏలూరు) వారు గణపవరంలో ప్రదర్శించి, ఆనాటకమునకు వచ్చిన మొత్తం సుమారు రు 6,000—జాతీయ రక్షణ నిధికి ఇచ్చారు.

శ్రీ మూర్తిరాజు (యం. యల్. సి), శ్రీ జి. వెంకటేశ్వరరావు (డిప్యూటీ కలెక్టరు), దేశ రక్షణార్థం నిధిసేకరణావశ్యకతనుగూర్చి ప్రసంగించి నాటకప్రదర్శకులను,ప్రేక్షకులనుఅభినందించారు.

గుంటూరులో రాష్ట్ర బాడ్మింటన్ పోటీలు

గుంటూరు, ఫిబ్రవరి 3:— స్థానిక వెంకటేశ్వరబాల్ బాడ్మింటన్ క్లబ్ మూడవ ఆంధ్ర రాష్ట్ర బాల్ బాడ్మింటన్ పోటీలు 16వ తేదీ నుండి నిర్వహిస్తున్నది.

9వ తేదీలోపున దరఖాస్తులు శ్రీ ఎస్. ఎస్. పరబ్రహ్మమూర్తి, బాపిపేట 6వ లైన్,2 వ క్రాస్ రోడ్, గుంటూరు లను చిరునామాకు పంపవచ్చును.

ప్రణాళికల మార్పులే విద్యాస్థాయి పతనానికి కారణం

తుని సభలో శ్రీ చెన్నుపాటి లక్ష్మయ్య విమర్శ

తుని, ఫిబ్రవరి 1:— తాలూకా ప్రాథమికోపాధ్యాయమహాసభ గతనెల 27 వ తేదీని రాజావారి ఉన్నత పాఠశాలలో జరిగింది. రాష్ట్ర ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషను అధ్యక్షుడు శ్రీ చెన్నుపాటి లక్ష్మయ్య (యం. ఎల్. సి) అధ్యక్షత వహించారు. శ్రీ రాజా బుల్లిబాబు (యం. ఎల్. ఎ) సభను ప్రారంభించారు. మునిసిపల్ కమిషనర్ శ్రీ సుందరరావు పతాకమును ఎగురవేశారు.

జిల్లా ఉపాధ్యాయ సంఘ కార్యదర్శి శ్రీ నరసింహస్వామి ప్రసంగిస్తూ జాతీయము కాకుండా యున్న పాఠశాలలను వెంటనే జాతీయము చేయాలని, ఉపాధ్యాయులకు కల్పించిన త్రివిధ సౌకర్యములలో జీవితభీమా కూడ అమలుజరుగునట్లు చూడాలని కోరారు. తుని, బెండపూడి, కోటనందూరు సమితుల సంఘములకు సభ్యుల ఎన్నికలు జరిగాయి.

ప్రస్తుత విద్యావిధానంలో విద్యావంతులు తగ్గుచున్నారు, విద్యావిధానంలో మాటిమాటికి వచ్చేమార్పులే దీనికి కారణం అని ఆధ్యక్షులన్నారు.

తరువాత శ్రీ రాజా బుల్లిబాబుగారు, శ్రీ ఆదినారాయణ పట్నాయిక్, ప్రధానోపాధ్యాయుడు శ్రీ వెంకటరత్నం ప్రసంగించారు. శ్రీ లక్ష్మయ్యకు శాలువను బహూకరించి సన్మానించారు. నాగేశ్వరశాస్త్రి అభివందనములతో సభ ముగిసింది.

హిందూసంఘం ప్రగతికి కృషి

రాజమండ్రిలో వివేకానందుని జయంతి సభలో ప్రబోధ

రాజమండ్రి, ఫిబ్రవరి 2 :— వేదశాస్త్ర పరిషత్తు ఆధ్వర్యాన నిన్న సాయంకాలం శ్రీ ఉమా మార్కండేయస్వామి దేవాలయంలో స్వామి వివేకానంద శత జయంత్యుత్సవ సందర్భంగా బహిరంగసభ జరిగింది.

గౌతమీ విద్యాపీఠంలో వేదశాస్త్ర పండితులు శ్రీ రేమెళ్ళ సూర్యప్రకాశశాస్త్రి సభకు అధ్యక్షత వహిస్తూ, "వేదము, శాస్త్రము ఏమి ప్రవచించాయో, ఆపద్ధతులు తప్పకుండా మానవ సమాజపు సఖ్యంగా హైందవ సమాజం సనసహోస్నేహంగా ఎల్లప్పుడు ముందుకు వెళ్ళాలని, కర్మఫలత్యాగం ఆధారంగా పరమేశ్వరానుగ్రహం వల్ల ఎవరికి దొరికిన పనిని వారు చెయ్యాలనీ, ప్రేమ, విశ్వమానవకళ్యాణము, ప్రాతిపదికగాలన్ని మతాలవారు తమ తమ అభిమతానుసారం ఏమైనా చెయ్యవచ్చుననీ, వేదాలూ, శాస్త్రాలూ, మానవునిలో ఏ సద్గుణాలు కావాలని చెపుతున్నాయో, ఆ సద్గుణాలన్నింటికీ స్వామిజీ అవుతూ ఆధునిక ప్రపంచంలో ఆంగ్లవిద్య పారంగతులై పాశ్చాత్య వ్యామోహంలో పడికొట్టుకుపోయే వారికికూడాచేసేటట్లు మతధర్మాన్ని ప్రబోధించాడని, అన్నారు.

శ్రీయుతులు లంక నరసింహశాస్త్రి, యరసూరి మల్లికార్జునరావు, ముక్కువిల్లి సూర్యనారాయణ, అవసరాల రామారావు,కూడా ప్రసంగించారు.

పరిషత్తు సహాయ కార్యదర్శి శ్రీ వేలూరి వెంకట్రామయ్య వందన సమర్పణ గావించారు.

తెనాలిలో

తెనాలి, ఫిబ్రవరి 2:— స్వామి వివేకానంద శతజయంత్యుత్సవ సమితి, స్థానికశాఖ ఆధ్వర్యాన ఇటీవల తెనాలి మునిసిపల్ బాలికోన్నత పాఠశాలలో శ్రీ యల్. వి. పి. ఆర్. వీరభద్రేశ్వరశర్మ అధ్యక్షతన బహిరంగసభ జరిగింది.

సభలో వివేకానందుని జీవితవిశేషములను విశదీకరిస్తూ కేవలం చట్టాలవలన, ధనమువలన సమాజాన్ని సంస్కరించ లేమని, స్వార్థరహితమైన, దేశభక్తి ప్రపూరిత వ్యక్తులను తయారు చేయగలిగితేనే సమాజాన్ని ఏకాత్మభావనపై స్థాపించగలమని ఉద్ఘోషించిన మహాయోధుడు స్వామి వివేకానందుడని, శ్రీ మన్నవగిరిధరరావు శ్రీ మన్నవ ఉపేంద్రరావు, శ్రీ కోటలక్ష్మీనారాయణశాస్త్రి ప్రభృతులు ఉపన్యసించారు.

శ్రీ యం. యం. వి. నరసింహారావు వందన సమర్పణతో సభజయప్రదంగా ముగిసినది.

మోదుకూరు, కూచిపూడి, చావారిపాలెం, కొల్లూరు, ఈమని గ్రామములలో కూడ వివేకానందుని ఉత్సవాలు జరిగినవి.

పెందుర్తిలో

విశాఖపట్నం, ఫిబ్రవరి 3:— పెందుర్తి వివేకానంద శత జయంత్యుత్సవ సంఘం ఆధ్వర్యాన ఇక్కడ జరిగిన సభకు సమితి అధ్యక్షులు శ్రీ బి. అప్పలనాయుడు అధ్యక్షత వహించారు. బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరు శ్రీ రామ్‌సింగ్ శ్రీ పి. అప్పలనరసింహం ప్రభృతులు స్వామి వివేకానందుని బోధనలను గురించి ప్రసంగించారు.

శ్రీ డి.సత్యనారాయణఅభినందనలుతెలిపారు.

మాజీమంత్రి శ్రీ పట్టాభి రామారావుకు డాక్టర్ బిరుదు

తిరుపతి విశ్వవిద్యాలయంచే బహూకరణ

తిరుపతి, ఫిబ్రవరి 3— నిన్న ఇక్కడ శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయ, 6వ స్నాతకోత్సవ సందర్భంలో ఆంధ్రప్రదేశ్ మాజీమంత్రి శ్రీ ఎస్. బి. పి. పట్టాభిరామారావుకు 'డాక్టర్ ఆఫ్ లాస్' డిగ్రీ బహూకరించబడింది.

ఈ సందర్భంలోనే విశ్వవిద్యాలయంవారు, కేంద్రసమాచార శాఖమంత్రి డాక్టర్ బి. గోపాలరెడ్డికి, 'సాహిత్యంలో డాక్టరేట్' గౌరవ పట్ట ప్రదానం చేసిన విషయం పాఠకులకు విదితమే.

821 మంది అభ్యర్థులు ప్రత్యక్షంగాను, 394 మంది పరోక్షంగాను తమ డిగ్రీలు పుచ్చుకొన్నారు.

విశ్వవిద్యాలయ వైస్—ఛాన్సలర్ తన నివేదికలో, విశ్వవిద్యాలయానికి అనుబంధంగావున్న అనంతపూర్, నెల్లూరు కళాశాలలలో సాయంకాలపు తరగతులు ప్రారంభించబడినవని తెలియచేశారు. విశ్వవిద్యాలయ భవన నిర్మాణం చురుకుగా కొనసాగుతున్నదని కూడా ఆయన అన్నారు.

తెలుగునాడు

తాడేపల్లిగూడెం

స్థానిక బట్టల హోల్‌సేలు, రిటైలు వర్తకులు సమావేశమై సంఘాన్ని స్థాపించుకొన్నారు. సమావేశముకు శ్రీ కర్రి మాణిక్యాలరావు అధ్యక్షత వహించారు. ఈదిగువ కార్యనిర్వాహకవర్గం ఎన్నుకోబడింది. శ్రీయుతులు కర్రి మాణిక్యాలరావు, అధ్యక్షులు, ఆలపాటి శ్రీరామమూర్తి ఉపాధ్యక్షులు, శ్రీ రాములు కార్యదర్శి, వంక భీమరాజు సహాయకార్యదర్శి, గొల్ల అప్పలరామన్న, మామిడి వెంకటేశ్వరరావు, బత్తుల కృష్ణ, కర్రివెంకట్రావు, వింజమూరి నీరాస్వామి, ద్రోణంరాజు కృష్ణారావు సభ్యులు, పులగంపల్లి రెడ్డి—కోశాధికారి.

తాడేపల్లిగూడెంలో "దోపిడి" [illegible] శ్రీహితకారిణీ [illegible] నిర్మాణం సహాయ [illegible] శత్రు నాట్యమండలి [illegible] ప్రదర్శింపబడింది.

రాజమండ్రిలోని [illegible] వార్షికోత్సవం జరిగింది. [illegible] ఆర్. శ్రీవేణి అధ్యక్షత వహించారు. శ్రీ అవసరాల కామరాజు సభను ప్రారంభించారు. శ్రీయుతులు చతికసూర్యప్రకాశరావు, పాలకోడేటి సూర్యప్రకాశరావు ప్రభృతులు ప్రసంగించారు. పోటీలలో నెగ్గిన వారికి శ్రీమతి కె. వి. రమణమ్మ బహుమతులు అందించారు. 'ఏకపాత్రాభినయం' 'తెలుగుకోసం' నాటిక విద్యార్థులు ప్రదర్శించారు.

కందుకూరు

తెలుగు బాప్టిస్టు కన్వెన్షన్ ప్రెసిడెంటు శ్రీ జే. ఎడ్వర్డ్ బి. ఎ. గారి సందేశము వినుటకు కందుకూరు తెలుగు బాప్టిస్టు ఆలయములో సభ జరిగింది. కన్వెన్షన్ పరిస్థితులను ప్రెసిడెంటు విపులముగా చెప్పారు. కందుకూరు హోం మిషనెరీగా నియమింపబడిన శ్రీ జి. సి. రాజగ్గును సభకు ప్రెసిడెంటు పరిచయపరిచారు. హాజరైన వారిలో మాజి మిషనెరీ, ఫీల్డు ప్రెసిడెంటు, ఫీల్డునాయకులు గలరు. ప్రార్థనలుసంఘం పాస్టరుచేశారు.

బోడువారిపాలెం

మంత్రిపాలెంలోని బొడ్డువారిపాలెంలో శ్రీ కోదండరామ సహకార పరపతి సంఘంకు మంత్రిపాలెం మేజరు పంచాయతీ అధ్యక్షులు శ్రీ వసంత శివరావు ప్రారంభోత్సవంచేసి సహకార సంఘాలవల్ల రైతులకు ముఖ్యంగా కలుగగల లాభములను తెలియచేశారు. పల్లపట్ల కో—ఆపరేటివ్ యక్స్‌టెన్షన్ ఆఫీసరు సంఘవిధులు, డైరెక్టర్ల బాధ్యతలను గురించిచెప్పారు సంఘానికి ప్రెసిడెంటుగా శ్రీ బొడ్డు అంకయ్య సెక్రెటరీగా డైరెక్టర్లుగా శ్రీ జక్కా కనకయ్య శ్రీయుతులు బొడ్డు పెదవెంకయ్య, పట్టపు సోమయ్య, కూచన బసవయ్య ఎన్నికైనారు.

బేసిక్ విద్య ప్రాధాన్యం

పురుషోత్తమపట్నం వారోత్సవాలలో ప్రసంగాలు

పురుషోత్తమపట్నం, ఫిబ్రవరి 1 : ఇటీవల యిక్కడ బేసిక్ వారోత్సవాలు ఎస్. పి. బేసిక్ శిక్షణాలయమ్మునందు జరిగినవి. ఆంధ్రప్రదేశ్ పురపాలకశాఖామాత్యులు శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య కూడా సభలో పాల్గొన్నారు.

మంత్రిని శిక్షణాలయ ప్రధానోద్యోగులు శ్రీ వైరా ప్రసాదరావు, శ్రీ తోట భరతుడు మేనేజరుని పుష్పమాలాలంకృతుని చేసి ఆహ్వానించారు.

మంత్రి శిక్షణాలయపు భవనానికి ప్రారంభోత్సవం చేశారు. గుంటూరు జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ కాసు వెంగళరెడ్డి శిక్షణాలయమునందు గాంధీ విగ్రహప్రతిష్ఠాపన గావించారు. శ్రీ రామయ్య చౌదరి (ఎం. ఎల్. ఎ.) జాతీయ పతాకమును ఎగురవేశారు.

సభా కార్యక్రమము ఆస్థాన కవికులు శ్రీ కాశీకృష్ణాచార్యులు రామకోటినిధితో ప్రారంభించారు.

పురప్రముఖులుస్వాగత పత్రములనుమంత్రికి ఆదితర ప్రముఖులకు సమర్పించారు. శ్రీ తోట రామకోటేశ్వరరావు శ్రీ జాస్తి వెంకటనరసయ్య, స్వాగత పత్రాలను చదివారు. అధ్యక్షులు శ్రీ కాశీ కృష్ణాచార్యులు బేసిక్ విద్య ప్రాముఖ్యతను గురించి సాహిత్యం గురించి ప్రసంగించారు.

శ్రీ తోట రామకోటేశ్వరరావు (శిక్షణాలయపు మేనేజరు) పాఠశాల నివేదిక సమర్పించారు.

మంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య ఉపాధ్యాయులయందు, విద్యార్థులయందు క్రమశిక్షణ పెంపొందించుటకు బేసిక్ విద్య ఏవిధముగా తోడ్పడగలదను విషయమై ముచ్చటించారు. బేసిక్ విద్యావ్యాప్తికై అందర్ని అన్ని విధాల సహాయము, కృషి చేయవలెనండిగా వక్కాణించారు.

శ్రీ వెంగళరెడ్డి, శ్రీ రామయ్య చౌదరి, తదితరులు రక్షణ నిధికి విరాళములు ఎక్కువగా యివ్వవలసిందిగా చెప్పారు.

శిక్షణాలయపు మేనేజరు శ్రీ తోట రామకోటేశ్వరరావు కొమార్తె శ్రీమతి బి. లక్ష్మి శివసాగర రూ. 5000 లు విలువ కలిగిన బేతి బంగారు రాళ్ళ వంకెను మంత్రికి జాతీయ రక్షణ నిధికై సమర్పించారు. శిక్షణాలయ ప్రధానోపాధ్యాయులు శ్రీ బి. ప్రసాదరావు మంత్రికి ఒక అంగుళీయం రక్షణ నిధికై సమర్పించారు. శిక్షణాలయ ఉపాధ్యాయ, విద్యార్థులు ప్రతినెలా రూ. 116 లు రక్షణ నిధికై యిస్తున్నారు. షేక్ మహబూబ్ రూ. 1116 లకు మంత్రి పుష్పమాలను కొన్నారు. వెండికత్తెరను రూ 116 లకు శ్రీ రాచమల్ల వెంకటశేషు గారు కొనిరి. ఇంకను అనేకులు జాతీయ రక్షణ నిధికి విరాళా లిచ్చారు.

శ్రీ పి. ఎం. సుబ్రహ్మణ్యం పిళ్లె వందన సమర్పణ చేస్తూ, ఈ పాఠశాల అన్ని రంగములలో ప్రథమ స్థానము వహించుచున్న విషయమును తెలియజేశారు. ఆనాటి సాయంకాలం గురుకులపతి జనాబ్ షేక్ ఆదంసాహెబ్ అండ్ పార్టీ గానకచ్చేరి జరిగింది.

మరునాడు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ బి.ప్రసాదరావు అధ్యక్షతను జరిగిన సమావేశంలో శ్రీ సి.హెచ్. వి. కె. నరసింహారావు బేసిక్‌విద్య,గాంధీ సిద్ధాంతముల గురించి ఉపన్యసించారు

తరువాత రోజు అధ్యక్షస్థానంలో శ్రీ తోట లక్ష్మినాయుడు [illegible] బేసిక్ విద్యయందు [illegible] శీలమును గురించి [illegible] శ్రీ జాస్తి వెంకటనరసయ్య వివేకానందస్వామిని గురించి ప్రసంగించారు.

మరుసటిదినం శ్రీ ఎం. వి. సుబ్బారావు జెండాను ఎగురవేశారు. తరువాత శిక్షణాలయపు మేనేజరు శ్రీ తోట రామకోటేశ్వరరావు స్వాతంత్ర్యరక్షణ ఉపాధ్యాయుడు—ఉపాధ్యాయుని విధులను గురించి చెప్పారు. సాయంత్రం గాంధీ మహాత్ముని విగ్రహముతో శిక్షణాలయపు ఉపాధ్యాయ విద్యార్థులు పురపాలక ప్రముఖులతో మేళతాళములతో వూరేగింపు జరుపబడింది. రాత్రి శ్రీ కె. సుబ్రహ్మణ్యం ఈ శిక్షణాలయము నుండిఆర్.వి.ఎస్ సి. వి.ఎస్. హయ్యర్‌సెకండరీ స్కూలు, నందుప్రధానోపాధ్యాయులపదవి నలంకరించినందుకు వీడ్కోలు సభ జరుపబడింది. సీనియర్ విద్యార్థులకు కూడ వీడ్కోలు యివ్వబడింది. శిక్షణాలయపు ప్రధానోపాధ్యాయులు శ్రీ బి. ప్రసాదరావు మాట్లాడారు. శ్రీ ఎం. ఎల్. నారాయణ (జిల్లా విద్యాశాఖాధికారి పర్సనల్ అసిస్టెంటు) అధ్యక్షత వహించారు.

రాత్రి విందు జరిగింది. ఆనాటి రాత్రితో బేసిక్ విద్యా వారోత్సవాలు జయప్రదంగా ముగిసినవి.

అనకాపల్లిలో సంగీత కళాశాల స్థాపనకు యత్నం

అనకాపల్లి, ఫిబ్రవరి 2 :— అనకాపల్లి సంగీతవిద్వాంసుల సమావేశం గత 27 వ తేదీని డాక్టర్ ద్విభాష్యం సూర్యనారాయణమూర్తి అధ్యక్షతను శ్రీ రాజేశ్వరీ ఆయుర్వేద నిలయ భవనమందు జరుపబడింది.

శ్రీ కోలపల్లి సూర్యనారాయణ, శ్రీ ముళ్ళపూడి లక్ష్మణరావు, శ్రీఆదిరాజు సూర్యనారాయణ, శ్రీ వాసా జగన్నాధం, శ్రీ కొండముంచిలి వెంకటసుబ్రహ్మణ్యం, శ్రీ దేవులపల్లి రామమోహనరావు, శ్రీ చీపురుపల్లి నారాయణ, శ్రీ కుకునూరి సత్యనారాయణ, శ్రీ రామచంద్రుని సూర్యనారాయణరాజు, శ్రీ కట్టోజు అప్పారావు, శ్రీమతి ఎం. స్వర్ణలత మున్నగు పలువురు విద్వాంసులు సభలో పాల్గొన్నారు.

అధ్యక్షులు శ్రీ కోలపల్లి సూర్యనారాయణ, ఈ గ్రామంలో సంగీత విద్వాంసుల సంఘ మొకటి ఏర్పాటు చెయ్యాలనీ, అందు విద్వాంసులందరూ ఏకమత్యంతో కృషి చేయవలెనని, ప్రతినెలలో ఆఖరుఆదివారం యుపుటివలెనే సమావేశాలుజరిపి సంగీత కళాభివృద్ధి, గ్రామస్థులలో సంగీత కళయందు అభిరుచి కలిగించే పద్ధతులను గురించి తమ తమ అభిప్రాయాలను తెలియజేస్తూండాలని వక్కాణించారు. నెలవారీ కచేరీలు కూడ ఏర్పాటు చేయాలని చెప్పారు.

తరువాత మార్దంగిక కేసరి శ్రీ ముళ్ళపూడి లక్ష్మణరావు శ్రీ వాసా జగన్నాధం, శ్రీ వాసా సీతారామమూర్తి, అధ్యక్షుల అభిప్రాయాల్ని బలపరుస్తూ, పలు విషయములు చర్చించారు.

శ్రీ మాగాడ తమ్మారావు శ్రీ ద్రాక్షారపు వెంకటరమణ, సహకారంతో ఈ గ్రామంలో సంగీత కళాశాల స్థాపింప సంకల్పించినట్లు చెప్పారు. అందుకు సభ్యులందరూ సంతోషం ప్రకటించారు. కార్యకర్త శ్రీ మాగాడ తమ్మారావు వందన సమర్పణతో సభ ముగిసింది.

హత్యా నేరానికి 4 గురికి ఉరిశిక్ష

వరంగల్ జిల్లా సెషన్సు జడ్జితీర్పు

వరంగల్, ఫిబ్రవరి 3:— మొగుల బాలరెడ్డి, మొగుల బాల మల్లారెడ్డి, మొగుల కిష్టారెడ్డి, మొగులపద్మారెడ్డి అనే ముద్దాయీలకు మరణ శిక్ష విధిస్తూ స్థానిక జిల్లా సెషన్సుజడ్జి శ్రీ సి. మురహరిరావు గతనెల 28 వ తేదీని యిక్కడ తీర్పుచెప్పారు.

కేసువివరాలు: ముద్దాయీలంతా సోదరులు, జనగాం తాలూకా వీరన్నపేట గ్రామస్థులు. ముద్దాయీలకు సాలకపూర్ నివాసి కొల్లా పద్మారెడ్డికి స్పర్థలున్నవి. కాగా పద్మారెడ్డిని ముద్దాయీలు గతనవంబరు 15 వ తేదీని హత్య చేశారు.

శ్రీ కె. ప్రకాశరావు ప్రాసెక్యూషను నడిపారు. శ్రీయుతులు అహమ్మద్ షరీఫ్ పి. కేశవరెడ్డి ముద్దాయీల వాదం నిర్వహించారు.

ఆంధ్ర పేపరుమిల్లు కార్మికులకు పరపతి సంఘం

రాజమండ్రి, ఫిబ్రవరి 3:— స్థానిక ఆంధ్రా పేపరుమిల్లు జాతీయ కార్మికుల కోఆపరేటివ్ పరపతి సంఘం మొన్న సొసైటీల డిప్యూటీ రిజిస్ట్రారు శ్రీ ఒ. బాపినీడు అధ్యక్షతను జరిగింది.

పరపతి సంఘానికి వలసిన నిబంధనలు తయారు చేయించడంలో తోడ్పడవలసిందని డిప్యూటీ రిజిస్ట్రారును శ్రీ కలబరిగి రామారావు కోరారు.

కార్మికులు సహకార భావంతో సంఘం అభివృద్ధికి పాటుబడాలని, మిల్లు యజమానులు తమ ఎక్స్ ఆఫీషియో సభ్యుని యీ పరపతి సంఘానికి నియమించ తగునని, వడ్డీలేని వద్ద ఋణ సంఘం సభ్యులకు ఋణ సహాయం కూడా చేయాలని, సంఘం కార్యాలయం పెట్టుకొనేందుకు మిల్లు ఆవరణలో స్థానం కల్పించ వచ్చునని డిప్యూటీ రిజిస్ట్రారు అన్నారు.

పరపతిసంఘం త్వరలోనే రిజిస్టరు చేయాలని సమావేశం తీర్మానించింది.

విశాఖకు జపాన్‌సంస్థ ప్రతినిధుల రాక

విశాఖపట్నం, ఫిబ్రవరి 3:— జపాన్‌లోని ఫూజిబరన్ అండ్ స్టీలు కంపెనీకి చెందిన 12 మంది ప్రముఖుల రాయబారవర్గం ఒకటిమొన్న ఇక్కడకు వచ్చింది. ఈ ప్రతినిధి వర్గానికి శ్రీ శాటో నాయకుడుగా వున్నారు. ఈ రాయబారవర్గంవారు ఇక్కడ సోమవారంవరకూ వుంటారు.

విశాఖరేవు పట్టణంలోగల సౌకర్యాలను పరిశీలిస్తారు.

వేదాధ్యయనం అవశ్యకత

గుంటూరులో వేదపాఠశాల వార్షికోత్సవంలో ఆస్థానకవి ప్రభృతుల ఉద్బోధ

గుంటూరు, ఫిబ్రవరి 2:— వేదపాఠశాల ద్వితీయ వార్షికోత్సవం ఆస్థానకవి శ్రీ కాశీకృష్ణాచార్యుని అధ్యక్షతన, సంస్కృత కళాశాల భవనంలో ఘనంగా జరిగినది. నగరంలోని పలువురు సంస్కృతవిద్వాంసులు, ఆస్తిక మహాజనులు సభ నలంకరించారు.

పాఠశాల విద్యార్థుల వేదప్రవచనా నంతరం పాఠశాల కులపతి శ్రీ చెవ్వెల్లి సూర్యనారాయణ అవధానులను పాఠశాలకమిటీ అధ్యక్షులు డాక్టరు కొలచెన కృష్ణమూర్తి నూతన వస్త్రాలతో బహూకరించారు. ఉపాధ్యక్షులు శ్రీ వి. ఉమామహేశ్వరరావు స్వాగత వచనములు పలికి, పాఠశాల చరిత్రను తెలియజేశారు.

సభాధ్యక్షులు ఆర్షవిద్యా సంప్రదాయులు బొత్తిగా నశించి పోతున్న ఈ సమయములో వాని పునరుద్ధరణకై కృషి చేస్తున్న ఈ సంస్థను అన్ని విధాలా అభినందించాలని ఈ పాఠశాల అభివృద్ధికై పాటుపడుచున్న డాక్టరు కృష్ణమూర్తి మిక్కిలి ప్రశంసార్హులనీ అన్నారు.

వేదపరన ప్రాశస్త్యంగూర్చి ప్రస్తావించి, వేదము చదివే విద్యార్థులు తద్భాష్యమునుగూడ ఆకళింపు చేసికోవాలని, అందుకు సంస్కృత భాషాభ్యాసం అవసరమని, కాన సంస్కృత భాషా సముపార్జనను ఈ విద్యార్థులుపూనుకోవాలని అన్నారు. సంస్కృత భాషా వ్యాప్తియే తమ జీవిత లక్ష్యముగా అందరు ఈ దేవభాషను నేర్చుకొనవలెనని అన్నారు.

ఆంధ్రప్రభుత్వ ఓరియంటల్ స్కూళ్ల ఇన్‌స్పెక్టరు శ్రీ చిపుకుల మార్కండేయశాస్త్రి సభను ప్రారంభించుచు ఈ కళాశాలకు మంచి భవిష్యత్తు కలదని తామాశిస్తున్నామని, ఆయా వృత్తులలో ఉన్నవారుసైతం, ఈ పాఠశాలలో వేదమును నేర్చుకొనుచూ ఒకసారవార్థికస్థాయి నందుకొనుట శోభావహమైన విషయమని, విజయవాడవంటి పెద్దనగరాలలోగూడ గుంటూరులో మాదిరి వేదపాఠశాలలు నెలకొల్పబడాలని అది చాలా అవసరమని వ్యక్తపరిచారు.

శ్రీ జమ్మలమడక మాధవరామశర్మ మాట్లాడుచూ, వేదపాఠశాలలు వృద్ధిపొందవలెనంటే సహాయము లేని ఈ రోజుల్లో ఆస్తిక మహాశయులే పూనుకొనవలెనని, విదయినప్పటికి ఆర్షసంప్రదాయోద్ధరణ అత్యావశ్యకముగా జరుగవలెనని వక్కాణించినారు.

రుద్రాధ్యయన ప్రయోగం గురించి ప్రసంగించుచూ, మన్యుసూక్తముతోపాటు రుద్రాధ్యయనం అంతశ్శత్రునిబర్హణం, బహిశ్శత్రుని బర్హణను సాధిస్తుందని అభిషేకించే పరిభిష ప్రదుడైన ఈశ్వరుడు ప్రసన్నుడు కాగలడని అలా తృప్తిపరచినచో, దేశంలో అరిష్టాలు నశించటమేగాక, పరదేశ దురాక్రమణగూడ తొలగిపోగలదని విశదీకరించినారు.

మంత్రోపాసనతో వాచికం కన్నా మానసికమైన జపం చాలా ఉత్తమమైనదని, మానసిక జపముద్వారా మంత్రశక్తి గణించి మంత్రస్వరూపులు గాగలరని మంత్రోపాసనా విదులను గురుముఖతా నేర్చుకోవాలని శ్రీ శర్మగారు స్పష్టీకరించారు.

ఆయన ఇంకను అనేక అంశాలనుగూర్చి తెలియజేశారు. కార్యదర్శి శ్రీ గుండు కృష్ణమూర్తి వందన సమర్పణ గావించిరి.

భారత పల్లీయుల జీవితవిధానం

పరిశీలనార్థం అమెరికావాసి పర్యటన

తాడేపల్లిగూడెం, ఫిబ్రవరి 3:— అమెరికా నుంచి శ్రీ కె. జె. అక్కిన్స్(4 హెచ్‌క్లబ్ ప్రతినిధి) భారతీయ పల్లె కుటుంబాలతో సన్నిహితంగా వుండి వారి జీవితవ్యవస్థను పరిశీలించే నిమిత్తం పెంటపాడుపంచాయతీసమితి గ్రామమయిన నందమూరులో వున్నారు. ఆయన తనపర్యటన సందర్భంలో పడమటి విప్పర్రులో ఒక సామాజిక కేంద్ర భవనము ప్రారంభించారు. శ్రీ పి. సూర్యనారాయణరావు (యువ వ్యవసాయదార్ల క్లబ్ అధ్యక్షులు) స్వాగతం చెప్పారు.

శ్రీ అడ్కిన్స్, ఒక్కొక్క ప్రాజెక్టు తీసుకుని వ్యక్తిగతంగానేకాక సామాజికంగాకూడ అభివృద్ధి పరచవలసిందని అన్నారు. అమెరికాలో 4 హెచ్ క్లబ్‌ల పాత్ర విపులీకరించారు.

శ్రీ కె. వెంకటేశ్వరరావు (సాంఘిక విద్య ఆర్గనైజరు) యువ వ్యవసాయక్లబ్‌ల ఆశయాలను గురించి వివరించారు. ఈ సందర్భంలో జరిగిన బహిరంగ సభకు బి. డి. ఓ. శ్రీ వి. వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు.

విశాఖపట్టణంలో బ్రూక్‌బాండ్ టీ పోటీలు

విశాఖపట్నం, ఫిబ్రవరి 3:— కనులానెప్రాత్ ఉన్నత పాఠశాల బాలికలకు బ్రూక్‌బ్రాండ్ టీ సంస్థ 'బ్రూక్‌బ్రాండ్ టీ హాస్టెస్'ల పోటీ నిర్వహించారు.

బ్రూక్‌బాండ్ కంట్రోలరు శ్రీ వి. ఎస్. రావు ఈ పోటీ ఆశయాలు వివరించారు.

కుమారి విజయలక్ష్మి, పద్మావతి ఈ పోటీలో గెలిచారు.

ఈ పోటీలు కాబోయే గృహిణులకు ఎంతో ఆకర్షణ, ఉత్సాహం కలిగించాయి.

విశాఖపట్నం లయన్సు క్లబ్ సమావేశం

విశాఖపట్నం, ఫిబ్రవరి 3:— విశాఖపట్నం లయన్సుక్లబ్ సమావేశం డాక్టర్ పి. నరసింహారావు అధ్యక్షతన జరిగింది.

ఆంధ్రయూనివర్సిటీలో రాజకీయశాస్త్రం రీడరుగావున్న డాక్టర్ ఆర్. వి. ఆర్. చంద్రశేఖరరావు, బాల్టిమోర్‌కు చెందిన శ్రీమతి కషింగ్ నెయిల్సులు ప్రసంగించారు.

క్లబ్ కార్యదర్శి డాక్టర్ ఎస్. సూర్యనారాయణ నివేదిక చదివారు.

విశాఖపట్నం బీచ్ అభివృద్ధిని గురించి క్లబ్ అధ్యక్షుడు మాట్లాడారు.

భారత శిశువైద్యుల అకాడమీ ఏర్పాటు

శిశువైద్యుల మహాసభలోనిర్ణయం

హైదరాబాద్, ఫిబ్రవరి 4:—నిన్న ఇక్కడ జరిగిన భారత శిశువైద్యులసంఘం సంయుక్త సమావేశంలో, ఇప్పుడున్న రెండు సంస్థలను విలీనంచేసి, 'భారతశిశువైద్యులఅకాడమీ'అనుపేరుతో ఒకే సంస్థను ఏర్పాటుచేయడానికి నిర్ణయించబడింది.

ఇప్పుడున్న రెండుసంస్థలసంయుక్త ఆధ్వర్యాన ఇక్కడ నిలోఫర్ ఆస్పత్రిలో అఖిలభారత శిశువైద్యులమహాసభజరుగుతున్నది. శిశు సంక్షేమాం దృష్ట్యా రెండు సంస్థలను కలిపివేసి, ఒకే సంస్థగా ఏర్పాటుచేయడానికి సమావేశంలో నిర్ణయించారు.

శిశువులకు శస్త్రచికిత్సకు సంబంధించిన సాధారణ సమస్యలను గురించి శిశువుల శస్త్ర చికిత్స నిపుణులు పలువురు వివరించి చెప్పారు.

ఈ సమావేశానికి మహాసభ అధ్యక్షులు డాక్టర్ పి. తిరుమలరావు అధ్యక్షత వహించారు.

ఆంత్రవ్యాధులకుసంబంధించినవిషయాలపై డాక్టర్ ఎస్. ఆర్. శాక్సేనా, మొదటి కొద్ది మాసాలలో శిశువులకు ఏర్పడే హెంతులవల్ల శిశువులఆరోగ్యం క్షీణించడాన్ని గురించి డాక్టర్ డి. ఆంజనేయులు ప్రసంగించారు.

డాక్టర్ శిశిర్ కె. బోస్ (కలకత్తా), డాక్టర్ మీరాబాయ్(హైదరాబాద్), డాక్టర్ జె. ఆర్. మానిక్ షా ప్రభృతులు ప్రసంగించారు.

డాక్టర్ రామ్‌కుమార్ శిశువులలో సంభవించే రక్తదోషాలను గురించి వివరించారు.

డాక్టర్ శ్రీనివాసులు రెడ్డి(విశాఖపట్నం), శిశువులకు గర్భాశయంలో కలిగే విచిత్రమైన వ్యాధులను గురించి తెలియజేశారు.

శిశువులకుమూర్ఛలు రావడానికిగల కారణాలను గురించి, వాటికి చేయదగు చికిత్సలను గురించి డాక్టర్ శాంతిలాల్ సి. షా (బొంబాయి), తమ ప్రసంగంలో అభివర్ణించారు.

తేనెటీగల పెంపకం లలితమైన కళ

తెనాలి కేంద్రంలో ఆచార్య వి. తిరుమలరావు వివరణ

తెనాలి, ఫిబ్రవరి 3:—ఇక్కడి ఐతానగరంలో గుంటూరు జిల్లా తేనె పారిశ్రామిక రైతు సంఘం ఆధ్వర్యంలో తేనెటీగ పరిపోషకుల శిక్షణకేంద్రం మొన్న ప్రారంభింపబడింది.

మాజీ ప్రభుత్వ వ్యవసాయాధికారి ఆచార్య వి. తిరుమలరావు తేనె పరిశ్రమనుగూర్చి ప్రసంగించారు.

1932 లో యీ పరిశ్రమ ఆర్బు గోదావరిలో ప్రారంభించబడిందని, నేడది ఆంధ్ర రాష్ట్రంలో అత్యుత్తమస్థాయి నందుకొన్నదని ఆయన అన్నారు.

ఇతర వ్యావసాయిక రంగాలలోనే కాక తేనె పరిశ్రమలోకూడ గుంటూరుజిల్లా ముందంజ వేస్తున్నందుకు ఆయన అభినందించారు. తేనె పరిశ్రమ అత్యుత్తమైన కుటీర పరిశ్రమగా దీపించ కలదన్నారు 'తేనెటీగలను మనం మచ్చికచేసుకొని లొంగదీసుకోవాలె' అని కొందరు అంటారు. అది కేవలం అపోహ, భ్రాంతి ఈ గలపట్ల మనకు కోమల ప్రవర్తన,ఆదరణ, దయ ప్రేమభావం అవసరం. ఇది ఒక లలితమైన 'కళ,ఇవన్నీ ఉంటే ఈ గలు వాటంతట అవే మనలను గుర్తించి ప్రేమించి పూజిస్తాయి అని కూడ ఆచార్య తిరుమలరావు గట్టిగా చెప్పారు. ఈదృష్టితోనే శిక్షణ జరుగాలన్నారు.

తనకుటుంబం సాలుకు సుమారు 300పౌన్లు తేనెతింటామని, కాగా అత్యంత ఉత్సాహంతో కార్యక్రమాలు జేసుకోగలుగుతున్నామని బాల్ సంఘం అధ్యక్షుడు శ్రీ సి. హెచ్. శివరామయ్య చౌదరి అన్నారు.

శ్రీయుతులు ఆర్. రామిరెడ్డి, ఈదర రామయ్య, పి. రాధాకృష్ణమూర్తి, కె. ఆర్. చౌదరి, డి. వెంకట్రావు ప్రభృతులు ప్రసంగించారు.

సభకు ఆర్. డి. ఓ. శ్రీ పి. ధనంజయరావు అధ్యక్షత వహించారు. సంఘం అధ్యక్షుడు శ్రీ వాసిరెడ్డి వీనయ్య స్వాగతం చెప్పారు.

విజయవాడ ఆర్.ఎస్.ఎస్.సంఘం వార్షికోత్సవం

విజయవాడ, ఫిబ్రవరి 4:— రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ విజయవాడ శాఖ వార్షికోత్సవం డాక్టర్ జంధ్యాల దక్షిణామూర్తి అధ్యక్షతన నిన్న సాయంత్రం గాంధినగరంలోని ఎస్. కె. పి. వి. వి. హిందూ హైస్కూలులో జరిగింది.

సంఘ సేవకులు వ్యాయామ క్రీడలు ప్రదర్శించారు.

డాక్టర్ దక్షిణామూర్తి మాట్లాడుతూ యువకులు తమ వ్యక్తిత్వాన్ని అభివృద్ధి చేసుకోవడానికి, క్రమశిక్షణ పాటించడానికి కృషి చేయాలన్నారు.

శ్రీ ఎం. సీతారామాచార్యులు మాట్లాడుతూ తమ సంఘం 'ధ్యేయం' అఖండ భారత్ స్థాపనయే నన్నారు.

జిల్లా సంఘం కార్యదర్శి శ్రీ కందర్ప రామచంద్రరావు స్వాగతం చెప్పారు.



టెండర్ నోటీసు నం. 17

దిగువ తెల్పిన పనులకు స్టేట్ పి. డబ్ల్యు. డి., రైల్వేలు, సెంట్రల్ పి. డబ్ల్యు. డి., పేరొందిన ఫరముల రిజిష్టరు కాబడిన ఎలక్ట్రికల్ కంట్రాక్టర్ల వద్దనుండి సీలువేయబడిన టెండర్లు హైదరాబాద్ (ఏ.పి.) కూకట్‌పల్లి, సింథెటిక్ డ్రగ్స్ ప్రాజెక్టు కొరకు కోరబడుచున్నవి.

వ. నం.	పని పేరు	కంట్రాక్టు యొక్క షుమారు మొత్తము	చెల్లింపవలసిన ధరావతు సొమ్ము	అమ్మకపు పన్నుతో సహా టెండరుడాక్యుమెంట్లఖరీదునగదుగ గాని ఎం. ఓ ద్వారా గాని చెల్లింపవలెను.	పూర్తి చేయ వలసిన కాలము
1.	కూకటపల్లి బస్తీలో సిబ్బంది హౌస్టలుకు ఎలెక్ట్రిక్ ఇన్‌స్టలేషన్సు ఏర్పాటు.	రు. 60,000	రు. 1500	రు. 12.24	8 నెలలు

1. టెండర్లు 25—2—63 సా. 3—30 గం. ల వరకు తీసికొనబడును.
2. టెండర్లు 25—2—1963 సా. 4—00 గం. లకు దిగువ సంతకముదారుచే తెరువబడును.
3. షెడ్యూలు, స్పెసిఫికేషన్లువగైరాలతో టెండరుఫారములు11—2—63నుండి20—2—63 వరకు ఆఫీసుదినములలో, పనివేళందు ఉ. 10—00 గం. నుండి సా. 3—30 గం. వరకు అమ్మబడును.
4. ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికెటును హాజరుపెట్టు కంట్రాక్టర్లు మాత్రమే ఈ పనికి టెండరు పెట్ట నర్హులు.
5. పని ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలెక్ట్రిసిటీ బోర్డు స్టాండింగు రూల్సు, స్పెసిఫికేషన్సు ప్రకారము జరుపబడును.
6. ధరావతుసొమ్ము డిపాజిటు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హైదరాబాద్‌లో "ఇండియన్ డ్రగ్స్ అండ్ ఫార్మస్యూటికల్స్ లిమిటెడ్" పేరట జమకట్టవలెను. ఈ పేరట డ్రాఫ్టులు కూడ అంగీకరింపబడును. కాని చెక్కులు అంగీకరింపబడవు.
7. గెలుపొందిన కంట్రాక్టరు ప్రాజెక్టు అధికారులచే నిర్ణీతమైన ఫారము ప్రకారం ఒక అగ్రిమెంటు బాండు వ్రాసి యివ్వవలసి యుండును. (ఎం. డి. ఎస్. ఎస్. లో ఉద్దేశించిన ప్రకారం కే. 2 కంట్రాక్టుఫారం.)
8. బయటిచోట్లనుంచి టెండరు డాక్యుమెంట్లను పొందగోరు కంట్రాక్టర్లు టెండరు డాక్యుమెంట్ల ఖరీదు తాలూకు ఎం. ఒ. రసీదును జతపరచుచు తగినంత ముందుగనే వాటిని తెప్పించు కొనుట మంచిది. పోస్టల్ రవాణాలో సంభవించు ఆలస్యములకు ఈ ఆఫీసు ఎంతమాత్రమును బాధ్యత వహించదు.

24—1—63, ఫర్ ఇండియన్ డ్రగ్స్ అండ్ ఫార్మస్యూటికల్స్ లిమిటెడ్.,
'గాంధిభవన్' బి. పీ ర్ నా థ్ రా య్,
హైదరాబాద్—దక్కన్ (ఏ. పి.) ప్రాజెక్టు ఇంజనీరు.





విపణివీధి

విజయవాడ బులియన్ మార్కెట్

విజయవాడ, ఫిబ్రవరి 4:—

రెడీ జ్యూయలరీ	8 గ్రాములు	96—00
వెండి 1 కిలోగ్రాం		220—00
10 గ్రాములు		2—30

వ్యవసాయవస్తు ధరలు

విజయవాడ, ఫిబ్రవరి 4:— విజయవాడ వ్యవసాయ మార్కెటింగ్ ఆఫీసు వారు నేడు అందజేసిన ఉత్పత్తిదారులనుండి కొనుగోలుచేయు టోకుధరలు ఒక క్వింటాల్ 100 కిలోగ్రాములు లేక 220½ పౌనులు:

ధాన్యం

వడ్లు (?) :	విజయవాడ		44—00
		కొత్తవి	36—00
,,	కాకినాడ		41—77
		కొత్తవి	34—53
ఉక్కుళ్ళు :	విజయవాడ	పాత	37—00
		కొత్తవి	32—50
,,	కాకినాడ	పాత	36—84
		కొత్తవి	30—98
మున్సుకృష్ణ కాటుకలు			
ముకకొలుకులు :	నెల్లూరు		44—12

మిల్లు బియ్యం

వడ్లు (?) :	విజయవాడ		76—00
ఉక్కుళ్ళు :	విజయవాడ	పాత	58—50
		కొత్తవి	49—00
,,	కాకినాడ	పాత	54—26
		కొత్తవి	47—21
మున్సుకృష్ణ కాటుకలు :			
,,	తాడేపల్లిగూడెం		58—94
వడ్లు (?) :	కాకినాడ		69—66
,,	చిత్తూరు		77—78
ముకకొలుకులు :	నెల్లూరు		63—50

వేరుశనగ

కాయలు :	విజయవాడ	62—50
,,	ఆదోని	56—00
,,	విజయనగరం	53—49
పప్పు :	విజయవాడ	83—00
,,	ఆదోని	75—00
,,	విజయనగరం	78—67
నూనె :	విజయవాడ	164—00
,,	నంద్యాల	153—40
,,	విజయనగరం	160—00

అపరాలు

కందులు :	విజయవాడ	41—00
,,	గుంటూరు	40—00
,,	ఆముదాలవలస	43—01
మినుములు :	విజయవాడ	71—00
,,	గుంటూరు	65—00
,,	ఆముదాలవలస	58—06
పెసలు :	విజయవాడ	42—00
,,	గుంటూరు పచ్చవి	44—00
,,	ఆముదాలవలస ,,	44—08
శనగలు :	విజయవాడ	49—00

జొన్నలు

అనంతపురం	తెలుపు	33—00

బెల్లం

మొదటి రకం	అనకాపల్లి	రు. 56—90
మూడవ రకం	,,	47—30
మొదటి రకం	చిత్తూరు	66—99
మూడవ రకం	,,	56—99

జీడిపప్పు

వేటపాలెం అమెరికన్ రకం		477—27
,,	దేశవాళీ	418—18
,,	బద్దలు	372—73
,,	ముక్కలు	295—45

మిర్చి

జీ. 2.1 రకం	గుంటూరు	270—00
చర్ల జీ. రకం	,,	250—00

నెయ్యి

	పల్నాడు	దేశవాళీ
గుంటూరులో	520—00	530—00

జనపనార

విజయనగరం :	మొదటిరకం	61—62
,,	రెండవరకం	56—27
,,	మూడవరకం	48—26

ప్రణాళికముగిసేనాటికి కోటిటన్నులఉక్కుఉత్పత్తి

కేంద్ర మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం వివరణ

జంషెడ్‌పూరు, ఫిబ్రవరి 4:— దేశంలో ఉక్కు ఉత్పత్తి అభివృద్ది పరిచే నిమిత్తం శక్తివంతమైన ఒక పెద్ద ప్రణాళిక ప్రకారం కృషి చేయడం అవసరమని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నేడిక్కడ తెలియజేశారు.

ఇనుము, ఉక్కు తయారీపై ఒక అంతర్జాతీయ గోష్ఠిని నేడిక్కడ ప్రారంభిస్తూ మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం ప్రసంగించారు.

మూడవ ప్రణాళిక ఆఖరునాటికి, అనగా 1965—66 నాటికి 1 కోటి టన్నులు, 1970—71 నాటికి 1 కోటి 80 లక్షల టన్నులు, 1975—76 నాటికి 3 కోట్ల టన్నులు, ఉక్కు పాళాలు ఉత్పత్తి చేయాలని ఇండియా తన లక్ష్యంగా పెట్టుకున్నదని శ్రీ సుబ్రహ్మణ్యం తన ప్రసంగంలో తెలియజేశారు.

భారతదేశంలో ఉక్కు పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలను గురించి ప్రస్తావిస్తూ ఆయన, ఉత్పత్తికి అయే వ్యయాన్ని సాధ్యమైనంత తగ్గించాలని, నిపుణులైన పనివారలను సక్రమంగా ఉపయోగించుకుని ఉత్పత్తిని పెంచే నిమిత్తం తగినంతగా శిక్షణ ఇవ్వడం జరగాలని, పరిశ్రమకు అవసరమైన సాంకేతిక నిపుణులకు ఇంజనీరింగ్ శిక్షణ ఇవ్వాలని సూచించారు.

బ్రిటన్‌లోని ఇనుము, ఉక్కు, సంస్థకు చెందిన ప్రతినిధివర్గం సభ్యులు ఈ గోష్ఠికి హాజరైనారు. ఈ ప్రతినిధివర్గ సభ్యులు ఇప్పుడు భారతదేశంలో పర్యటిస్తున్నారు.

ప్రస్తుతం భారతదేశం 60 లక్షల టన్నుల ఉక్కును ఉత్పత్తి చేయగలుగుతున్నదని, కాగా, జపాన్ తన ఉత్పత్తి 1948 లో 1.7 మిలియన్ల టన్నులు ఉండగా దానిని 1960 నాటికి 22.1 మిలియను టన్నులకు పెంచగలిగిందని అలాగే చైనా 2 కోట్ల టన్నుల ఉక్కు పాళాలను ఉత్పత్తి చేస్తున్నదని శ్రీ సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. తగినంతగా పారిశ్రామిక పునాది ఏర్పడనిదే కేవలం ఉక్కు ఉత్పత్తి చేసినంతమాత్రాన ఆర్థికాభ్యున్నతిని సాధించజాలమని ఆయన వివరించారు. అయితే దేశం పారిశ్రామికవంతం కావడానికి, ఉక్కు ఉత్పత్తిని పెంచాలన్న విషయం ఎవరూ కాదనలేరని తెలియజేశారు.

ప్రస్తుతం మనం ఏడాదికి 100 కోట్ల రూపాయల మేరకు ఉక్కును దిగుమతి చేసుకుంటున్నామని, దీన్నిబట్టి చూస్తే మన సత్వరం ఉత్పత్తిని పెంచుకోవలసిన ఆగత్యం ఉన్నట్లు స్పష్టపడుతున్నదని ఆయన అన్నారు. తగిన తరుణంలో భిలాయ్, దుర్గాపూర్, రూర్కెలా కర్మాగారాలను నెలకొల్పుకుని, ఉక్కు ఉత్పత్తిని అధికం చేయడానికి మనం ప్రయత్నిస్తున్నామని తెలియజేశారు. ఏమైనప్పటికీ ఇతోధికంగా ఉత్పత్తిని సాధించడానికి శక్తివంతమైన ఒక పెద్ద ప్రణాళికను రూపొందించుకుని దాని ప్రకారం మనం కృషిచేయవలసి ఉంటుందని మంత్రి వివరించారు.

ఇతర దేశాలు కొన్నిటితో పోల్చిచూస్తే ఉక్కు ఉత్పత్తికి అయ్యే వ్యయం మనకు ఎక్కువగా ఉంటున్నదని, ఈ వ్యయాన్ని తగ్గించడం అవసరమని ఆయన నొక్కి చెప్పారు.

సాంకేతిక నిపుణుల కొరత

ఉక్కు పరిశ్రమ ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను గురించి శ్రీ సుబ్రహ్మణ్యం విపులీకరించారు. సుశిక్షితులైన సాంకేతిక సిబ్బంది, ముఖ్యంగా ఉక్కు పరిశ్రమకు కావలసిన సాంకేతిక సిబ్బంది అన్ని దేశాలలోను కొరతగా ఉన్నదని, భారతదేశంలో ఈ కొరత మరింతగా ఉన్నదని, నాలుగవ ప్రణాళిక కాలంనాటికి మనదేశంలో ఉక్కు పరిశ్రమలో సుమారు 40 వేలమంది నిపుణులు అవసరమని ఆయన పేర్కొన్నారు.

పరిశ్రమలో పరిశోధనావశ్యకత

భారతదేశంలో ఇనుము, ఉక్కు పరిశ్రమలో మరింత పెద్ద ఎత్తున పరిశోధన జరగడం అవసరమని శ్రీ సుబ్రహ్మణ్యం తెలియజేశారు.

"ఈ పరిశ్రమకు సంబంధించిన వివిధ విభాగాలలోను, కేంద్రాలలోను ఇట్టి పరిశోధనలు జరగగలవనే నేను విశ్వసిస్తున్నాను. ఇప్పుడున్న సంస్థల సహకారంతో దీర్ఘకాలిక పరిశోధన కార్యక్రమం రూపొందించబడగలదనే నేను విశ్వసిస్తున్నాను" అన్నారు శ్రీ సుబ్రహ్మణ్యం.

ఈ గోష్ఠికి భారతీయ మెటల్స్ ఇన్‌స్టిట్యూట్ అధ్యక్షులు డాక్టర్ డి. పి. ఆంటియా అధ్యక్షత వహించారు. వచ్చే 20 ఏండ్లలో భారతదేశంలో ఖనిజ, లోహ పరిశ్రమ తగినంతగా అభివృద్ధి గాంచగలదనే అభిప్రాయాన్ని ఆయన తమ అధ్యక్షోపన్యాసంలో వెలిబుచ్చారు. 1981—82 నాటికి దేశంలో 5 కోట్ల టన్నుల ఉక్కు ఉత్పత్తి కాగలదని అంచనా వేయబడిందని ఆయన తెలియజేశారు.

అదేవిధంగా అల్యూమినియం, రాగి, సీసం, తుత్తునాగం మున్నగు వాటి ఉత్పత్తులుకూడా తగినంతగా అభివృద్ధి గాంచగలవని ఆయన అన్నారు.

ఇనుము, ఉక్కు తయారీలో ఇటీవల వచ్చిన పరిణామాలపై నేటి ఉదయం ఇక్కడ ప్రారంభమైన అంతర్జాతీయ గోష్ఠి 5 రోజులపాటు జరుగుతున్నది.

విదేశాలనుంచి వచ్చిన 100 మంది ప్రతినిధులతోసహా సుమారు 400 మంది ప్రతినిధులు ఈ గోష్ఠికి హాజరవుతున్నారు. వీరిలో పలువురు నిపుణులు ఉన్నారు.

భారతీయ పరిస్థితులకు అనుగుణ్యంగా భారతీయ ముడి వస్తువుల తయారీ, కొత్త కర్మాగారాల స్వరూప, పరిణామాలు మున్నగు విషయాలన్నీ గోష్ఠిలో చర్చించబడతాయి.

గోష్ఠిలో పాల్గొను ప్రసిద్ధులలో ఇనుము ఉక్కు ఇన్‌స్టిట్యూట్ (లండన్) అధ్యక్షులు ఎం. ఎ. ఫిన్నెస్, ఇనుము ఉక్కు సమాఖ్య అధ్యక్షులు సర్ జూలియన్ పోడ్, సర్ చార్లెస్ గుడ్ ఈవ్‌లు ఉన్నారు.

దేశంలో ఆహారపదార్థాల కల్తీ ఎక్కువగా వుంది

దీన్ని అరికట్టాలని త్రిచూర్ సభలో డాక్టర్ నయ్యర్ విజ్ఞప్తి

త్రిచూర్, ఫిబ్రవరి 4:— దేశంలో ఆహార పదార్థాలలో కల్తీ ఎక్కువైనదని, ఇదీ ప్రమాదకరంగా పరిణమించినదనీ కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రిణి డాక్టర్ సుశీలానయ్యర్ నిన్న ఇక్కడ అన్నారు.

అనేకవిధాల ప్రయత్నించినప్పటికీ ఈ సమస్యను పరిష్కరించడంలో అభివృద్ధి ఏదీ కనిపించలేదని ఆమె అన్నారు.

ఏదో కట్టుదిట్టమైన చర్య తీసుకోకపోతే ప్రజల ఆరోగ్యం ఎక్కువ దెబ్బ తింటుందని కూడా ఆమె అన్నారు. డాక్టర్ సుశీలానయ్యర్ నిన్న ఇక్కడ కేరళరాష్ట్ర హెల్త్ ఇన్‌స్పెక్టర్ల హెల్త్ అసిస్టెంట్ల సమావేశాన్ని ప్రారంభించారు.

ప్రజలు మహాత్ముని బోధలుఅనుసరించాలి

కేవలంశిలావిగ్రహాలనునెలకొల్పడం చాలదని శ్రీ జయప్రకాశ్ విజ్ఞప్తి

రాజ్‌కోట్, ఫిబ్రవరి 4:— అసత్యం, అన్యాయం, నిర్బంధాలను ఎదిరించడానికి మహాత్మాగాంధి బోధించిన అహింసా విధానాన్ని ప్రజలు ఎక్కువగా పాటించాలని సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ మొన్నరాత్రి ఇక్కడ జరిగిన ఒక బహిరంగసభలో విజ్ఞప్తిచేశారు.

మహాత్మా గాంధీ, ఇతర జాతీయ నాయకులు బోధించిన విషయాలను అమలు జరపకుండా కేవలం వారి శిలావిగ్రహాలను, ఇతర స్మారక చిహ్నాలను ఏర్పాటుచేయడం శోచనీయమని శ్రీ జయప్రకాశ్ అన్నారు.

శ్రీకాకుళంజిల్లాలో శ్రీ బ్రహ్మయ్య పర్యటన కార్యక్రమం రద్దు

హైదరాబాద్, ఫిబ్రవరి 4:— ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య ఈ నెల 7 వ తేదీనుంచి 10 వ తేదీవరకూ జరగవలసిన తమ శ్రీకాకుళం జిల్లా పర్యటనను రద్దు చేసుకున్నారు.

దురాక్రమణ ప్రతిఘటనకు ప్రజలు సన్నద్ధులుకావాలి

కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ సంజీవయ్య, రక్షణ ఉత్పత్తి శాఖ మంత్రి శ్రీ రఘురామయ్యగార్ల హెచ్చరిక

నిడుబ్రోలు, ఫిబ్రవరి 4:— కొలంబో ప్రతిపాదనలు ఇండియా అంగీకరించింది. అయినా చైనా విషయంలో మాత్రం అవి స్థిరంకాగలవని నమ్మటానికి వీలులేదు ఒడంబడికలు చేసుకొనడం వెంటనే వాటిని ఉల్లంఘించడం చైనాకు పరిపాటే అన్న విషయం జగద్విదితమే. చైనా మాటలు విశ్వసించడంకన్న అత్యంత ప్రమాదకరము, అవివేకమైన పని అయినపని మరొకటి వుండదు, అని కేంద్రమంత్రి శ్రీ రఘురామయ్య ఇక్కడ జరిగిన బహిరంగసభలో నిన్న అన్నారు.

కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ డి. సంజీవయ్య కూడా వచ్చారు. కాంగ్రెసుకార్యదర్శులు శ్రీయుతులు పెమ్మరాజు వెంకటరావు, జె. చొక్కారావు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ వెనిగళ్ళ సత్యనారాయణరావు (యం. ఎల్.సి) శ్రీ డి. రమాకాంతరావు (యం. యల్.సి) శ్రీ సి. హెచ్. రామయ్య చౌదరి (యం. ఎల్. ఎ), వన్నవనేని వెంకటరావు (యం. ఎల్. ఎ) శ్రీ టి. జియ్యర్‌దాసు కూడా ఈ పర్యటనలో వున్నారు.

శ్రీ రఘురామయ్య యింకా యిలాఅన్నారు: 'గతంలో కైయిజరు, హిట్లరు దురాక్రమణలు యుద్ధాలు జరిపారు. ఆదిలో జయాలు పొందామని విర్రవీగారు. కానిపరాజయమే చివరకు వాళ్లకు దక్కింది. దానికి కారణం ఆయా దేశాలువారు, అకుంఠిత సమైక్యతతో, ధృఢ తరదీక్షతో దురాక్రమణ దారులకు ఎదురై నిలిచి వెన్నంటి తరమటమే. ఈనాడు మనభూభాగాలనుండి చైనాను పూర్తిగా వెనుకకుమళ్లించాలి. భారతీయ గౌరవం పరిక్షించుకోవలెనంటే యిదే ఏకైక మార్గం.

ఈ ధృఢ విశ్వాసంతోనే నేడు భారతజాతి ఒకేత్రాటిపై నిలిచి, చైనాకు ఎదురై బారులు తీరి సన్నాహాలు నడుపుతున్నది. ఎట్టి కష్టనష్టాలయినా సరే అధిగమించి మన ఆశయం సాధించుకు తీరాలి. భారతీయుని ధర్మమే భారత జాతికి పరిరక్షణ. పశుబలం ధర్మబలాన్ని నిర్జించలేదు. ధర్మ బుద్ధిని అలవరచుకోనేటట్లు చైనాకు గుణపాఠంనేర్పే సమయం భారతజాతి శాసన్నమైనది.

భారత దేశానికి ఆయుధాలందిస్తున్న విదేశాలకు ఆయన అభినందనలు చెప్పారు. అయినా సదా ఆయుధాలకోసం అన్య దేశాల సహాయం అపేక్షించడం భారత ప్రవృత్తికి లాభకరమైన పని కాదని, తన ఆయుధాలను తానే ఉత్పాదనచేసుకొనడం భారతదేశానికి సముచితమైన కార్యమని శ్రీ రఘురామయ్య అన్నారు.

శ్రీ సంజీవయ్య యిలా అన్నారు: "రిపబ్లిక్ చైనాను గుర్తించినది మొదట ఇండియా. బాండుంగ్ సమావేశంలో ఆసియా రాజ్యాలకు చైనాను పరిచయంచేసింది ఇండియా. కొరియా వివాదంలో చైనాపక్షంవహించి శాంతి సారధ్యం నడిపింది ఇండియాయే.

చైనాకుకూడా మిత్రరాజ్యసమితిలో సభ్యత్వం ఉండాలని ప్రతిపాదించినదికూడా ఇండియాయే. ఇట్టి ఇండియాపైనే, మైత్రిని, శాంతిని మంటకలిపి అమిత్రచర్యకు చైనా పడికట్టింది. ఇది చరిత్ర సహించని మహాపాతకం.

'అయితే చైనా ఇండియాపై దురాక్రమణ ఎందుకు జరపవలె అనే ప్రశ్నరావచ్చు. దీనికి ప్రధాన కారణం, ఇండియా గురుతర అభివృద్ధి పట్ల చైనా 'ఈర్ష్య'. అంతేకాదు మొత్తం ఆసియాకు నాయకత్వం తానే వహించాలనే ఆశ. అదీ కాకపోతే దురంతదురాశ.'

చైనా యుద్ధ విరమణకు కారణాలను తెలుపుతూ శ్రీ సంజీవయ్య యిలా అన్నారు:

'ఇండియా కమ్యూనిస్టులు తన దురాక్రమణకు ఆమోద హర్షాలు ప్రకటిస్తారని చైనా అనుకొన్నది. కాని ఇండియా కమ్యూనిస్టులు కమ్యూనిస్టు చైనాను అసహ్యించుకొన్నారు. దేశం ఏకత్రాటిపై నిలిచింది. భారత సైనికులు విజృంభించారు.

'అమెరికా, ఇంగ్లండులు హుటాహుటిని భారత దేశానికి ఆయుధ సహాయం అందించకలవని చైనా భావించలేదు. రష్యా చైనా చేసిన అవకతవకను ఆమోదించలేదు సరికదా జర్మనీలో జరిగిన ప్రపంచ కమ్యూనిస్టు సమావేశంలో చైనా గొంతు నొక్కి ఇండియాను సమర్థించింది. కాగా శీఘ్రబుద్ధిః పలాయనః' అని నిర్ణయించుకొని తిరోగమనం చిత్తగించింది చైనా. ఏమయినా చైనాది కొంటెబుద్ధి. నమ్మరానిది.'

పొన్నూరు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ వెదురుపర్తి చిన్మయాచార్యులు నాయకులకు స్వాగతం చెప్పారు.

సభకు నేల యీనినట్లు ప్రజాసమూహాలు తండోప తండాలుగా వచ్చారు. శ్రీ సంజీవయ్యకాని శ్రీ రఘురామయ్యకాని రక్షణనిధి నిమిత్తం నయాపైసా కూడా అర్థించలేదు.

మంతెనవారిపాలెం సందర్శన విరమించుకొని నేరుగానాయకులు గుంటూరు వెళ్లారు. (ప్రజా...)

గుంటూరులో పోరులకు రైఫిల్ శిక్షణ

40 మందితో కేంద్రం ప్రారంభం

గుంటూరు, ఫిబ్రవరి 4:— ఇక్కడ పౌర రైఫిల్ శిక్షణ కేంద్రానికి పోలీసు సూపరింటెండెంటు పర్సనల్ అసిస్టెంటు ప్రారంభోత్సవం చేశారు.

సుమారు 40 మంది యిక్కడ శిక్షణ పొందుతున్నారు.

ఈ శిక్షణ 15 రోజులుండగలదని, శిక్షణ అనంతరం పరీక్షచేసి సర్టిఫికెట్లు యీయబడగలవని ఆయన అన్నారు.

ఒంగోలులోను తెనాలిలోను కూడా యిట్టి శిక్షణా కేంద్రాలున్నాయి. బాపట్లలో కూడ ప్రారంభం కానున్నది. (మ. వి.)

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రికి కమ్యూనిస్టునాయకుల విజ్ఞప్తి

హైదరాబాద్, ఫిబ్రవరి 4:— ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు సమితి సభ్యులైన శ్రీమతి అరుట్ల కమలాదేవి (శాసనసభలో ప్రతిపక్ష నాయకురాలు) శ్రీ ముగ్దుం మొహియుద్దీన్ (శాసన మండలిలో ప్రతిపక్ష నాయకుడు) శ్రీ వై. వి. కృష్ణారావు, శ్రీ కె. గోపాలరావు గారలు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిని కలుసుకుని గ్రామీణ వలంటీర్ దళాలు ఏర్పాటు చేయడంలో కేంద్ర ప్రభుత్వం విధించిన సూత్రాలను రాష్ట్ర ప్రభుత్వం పాటించలేదని చెప్తూ ఒక విజ్ఞప్తిని సమర్పించారు.

నికరాగ్వాలో ప్రజలకు సైనికులకు ఘర్షణ

ప్రెసిడెంట్ ఎన్నిక సందర్భంలో ఒకనిమృతి

న్యూయార్కు, ఫిబ్రవరి 4:— నికరాగ్వా ప్రెసిడెంట్ ఎన్నిక సందర్భంగా నిన్నటిదినం మనాగువా పట్టణంలో ప్రభుత్వ సైనిక దళాలకు, ఈ ఎన్నికను వ్యతిరేకిస్తున్న ప్రతిపక్ష ప్రదర్శకులకు మధ్య మూడు గంటలపాటు సంఘర్షణ జరిగింది.

గుంపులను చెదరగొట్టడానికి సైనికులు తుపాకులు కాల్చినట్టు, ప్రదర్శకులలో ఒకరు చనిపోయినట్టు తెలుస్తున్నదని డబ్ల్యు. ఎన్. బి. సి. రేడియో ప్రకటించింది. పన్నెండుమంది పౌరులకు గాయాలు తగిలాయి.

ప్రతిపక్ష నాయకుడు డాక్టర్ ఫెర్నాండోతో రాజీ ఒప్పందం జరిగినమీదట నగరంలో పరిస్థితి చాలావరకు చక్కబడిందని మనాగువాలోని ఒక పత్రికా విలేఖరి డబ్ల్యు. ఎన్. బి. సి. రేడియో కేంద్రానికి టెలిఫోన్‌ద్వారా తెలియజేశాడు.

ఇటీవలనే విదేశాంగ మంత్రి పదవికి రాజీనామా ఇచ్చి ప్రెసిడెంట్ పదవికి పోటీచేస్తున్న లిబరల్‌పార్టీ సభ్యుడు డాక్టర్ రెనెవిక్ ఈ ఎన్నికలో గెలుపొందవచ్చునని అనుకుంటున్నారు.

కన్సర్వేటివ్ పార్టీ సభ్యుడు డాక్టర్ డిగో మాన్యుయెల్ ప్రత్యర్థిగా పోటీచేస్తున్నారు.

విధిబలీయం...

కరాచీ, ఫిబ్రవరి 4:— ఇక్కడ జరిగిన ఒక బస్సు—లారీ ప్రమాదంలో చావును తప్పించుకున్న ఒక ప్రయాణీకురాలు, నాలుగుగంటలతర్వాత జరిగిన మరొక ప్రమాదంలో మరణించినది.

ఈ ప్రమాదం లాహోర్‌వద్ద శనివారంనాడు జరిగింది. ఆమె ఒక టాంగానుంచి పడిపోగా, ఆమె మీదనుంచి బస్సుపోయింది.

ఆమె చనిపోవడానికి ముందుగా తాను అంతకు ముందు మైలుదూరంలో జరిగిన ప్రమాదంలో ఆశ్చర్యకరంగా ఎలా తప్పించుకున్నదీ వర్ణించింది.

మొదట జరిగిన ప్రమాదంలో 5 గురు మరణించారు.

ఇవాంజిలికల్ లూథరన్ చర్చి క్రొత్త కార్యవర్గం

పనిచేయరాదనే క్రిందికోర్టు ఇన్‌జంక్షన్ రద్దు

గుంటూరు, ఫిబ్రవరి 4:— ఆంధ్ర ఇవాంజికల్ లూథరన్ చర్చికి క్రొత్తగా ఎన్నికైన కార్యవర్గంపై క్రింది కోర్టు జారీచేసిన తాత్కాలిక ఇంజక్షన్ ఉత్తరువును రద్దుచేస్తూ ఇక్కడి ప్రిన్సిపల్ సబ్‌జడ్జి శ్రీ జి. గురుమూర్తి మొన్న తీర్పు చెప్పారు.

ఈ తీర్పువల్ల క్రొత్తగా ఎన్నికయిన కార్యవర్గ అధ్యక్షుడు రెవరెండు జి. దేవదానం, కార్యదర్శి జి. కృపాదానం తమ పదవులలో 1963 జనవరి 1 వ తేదీనుంచి రెండేండ్లు వుండకలరు.

లోగడ అధ్యక్షుడుగా వున్న డాక్టరు టి.ఎస్. పాలస్, కార్యదర్శిగా వున్న రెవరెండు కె. కృపాదానం పదవులు 1962 డిశంబరుతోనే అంతమవుతవి. (మ. వి.)

పోర్చుగీసునుంచి భారతీయుల రాక

బొంబాయి, ఫిబ్రవరి 4.— కరంజా నోడలో మొజాంబిక్‌నుంచి (పోర్చుగీసు) తిరిగివచ్చిన 400 మంది భారతీయులు నిన్న ఇక్కడకు చేరుకున్నారు వీరిలో చాలామంది వర్తకులు. ఇదివరకు ఇక్కడకు వచ్చిన 370 మంది భారతీయుల సరకులను కూడా ఈ వోడమీద తీసుకువచ్చారు.

వచ్చే నెలలో 1,050 మంది భారతీయులతో మరొక వోడ మొజాంబిక్‌నుంచి రావచ్చునని అనుకుంటున్నారు.

ఆయుర్వేదంద్వారా మానసిక వ్యాధుల చికిత్స

బెంగుళూరు ఇన్‌స్టిట్యూట్‌లో ప్రయోగాల సాఫల్యం

బెంగుళూరు, ఫిబ్రవరి 4:— బెంగుళూరులోని మానసిక ఆరోగ్యానికి సంబంధించిన అఖిల భారత సంస్థలో, ద్వంద్వ ప్రవృత్తి అను మానసిక వ్యాధిపై ఆయుర్వేదంద్వారా సాగించిన ప్రయోగాలు చాలా ప్రోత్సాహకరమైన ఫలితాలు ఇచ్చాయి. కేంద్ర ఆరోగ్యశాఖా మంత్రి డాక్టర్ సుశీలా నయ్యర్ ఈ విషయం నిన్న ఇక్కడ తెలియజేశారు. పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ డాక్టర్ సుశీలానయ్యర్ ఈసంస్థవారు సాగించిన ప్రయోగ ఫలితాలదృష్ట్యా, సంస్థలో ఇప్పుడున్న వసతులను రెట్టింపుచేసి, తద్వారా మరింత సమగ్రమైన ఫలితాలు సాధించవలసిందిగా తాము అధికారులను కోరామని తెలియజేశారు.

భారత యువకులకు ఇండియా ప్రధాన న్యాయమూర్తి ఉద్బోధ

ఆగ్రా, ఫిబ్రవరి 4:— భారత యువకులు తమ మాతృదేశరక్షణకై నూతన పరిస్థితులను, సాంకేతిక పద్ధతులను అవలంబించాలని సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ బి. పి. సిన్హా నిన్న ఇక్కడ అన్నారు. రాధాస్వామి విద్యాసంస్థ, మహిళాశిక్షణ కళాశాల సంయుక్త స్నాతకోత్సవ సభలో ఆయన ప్రసంగిస్తూ భారత యువకులు, యువతులు ఎలాటి పరిస్థితినైనా ఎదుర్కోవడానికి సిద్ధంకావాలని ఆయన అన్నారు. ఆగ్రా యూనివర్సిటీ వైస్—ఛాన్సలర్ శ్రీ పి. డి. గుప్త అధ్యక్షత వహించారు.

శ్రీ పి. ఎస్. సుబ్రహ్మణ్యం

డిలిమిటేషన్ కమిషన్ కార్యదర్శిగా నియామకం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4:— అసెంబ్లీ, పార్లమెంటు స్థానాల పునర్విభజన చేసేందుకు నియమింపబడిన కమిషన్‌కు ఎన్నికల డిప్యూటీకమిషనర్ శ్రీ పి. ఎస్. సుబ్రహ్మణ్యం కార్యదర్శిగా నియమింపబడ్డారు.

ఆచార్య వినోబాభావే

కాల్నా, (బర్ద్వాన్), ఫిబ్రవరి 4:— భూదానోద్యమ నాయకుడు ఆచార్య వినోబాభావే పూర్వస్థలినుంచి విద్యానగరానికి నిన్న ఉదయం ఇక్కడకు పాదయాత్ర చేసి వచ్చారు.

అడ్రసు మార్పు

మా ఖాతాదార్లకు, శ్రేయోభిలాషులకు ముఖ్య ప్రకటన.

మా పి. యస్. ఆర్. కాఫీ అండ్ నట్ పౌడర్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ, హెడ్డాఫీస్ యీడుపుగల్లునుండి విజయవాడ — కొత్తపేట మేకలవారి వీధిలో మా కొత్త బిల్డింగు నందు పర్మనెంటుగా ది 4—2—1963 నుంచి వ్యాపారం ప్రారంభించుచున్నాము. గనుక ఉత్తర ప్రత్యుత్తరములు ఈ క్రింది అడ్రసు వ్రాయుంచ కోరుచున్నాము.

పోస్టు బాక్సు నెం. 173. ఫోను నెం. 2860

పి. యస్. ఆర్. కాఫీ అండ్ నట్ పౌడర్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ, విజయవాడ-1

రకములో విశిష్టమైనది... ఖర్చు తక్కువతో తిరిగేది...

గణేష్ డిలైట్ ఫానులకు మంచి పనితనము, ఎట్టి ఒడుదుడుకు లేకుండా తక్కువ ఖర్చుతో ఏళ్ళ తరబడి పనిచేయటము మొదలైన ఫానుకు ఉండవలసిన ముఖ్య లక్షణాలన్నీ ఉన్నాయి. కాని ఇంతకంటే కూడా గణేష్ డిలైట్ ఫాన్స్‌లో నవ్యత ఒకటుంది ప్రతి బ్లేడు కూడా అతి కచ్చితంగా శాస్త్ర సమ్మతమైన కోణంలో తగిలించబడింది. బ్లేడును తిప్పటం వంచటంగాని ఇతర సరిచేతలుగాని అవసరంలేదు ప్రతి గణేష్ డిలైట్ ఫాను కూడా డిజైనులో అందంగా వుండి, నిశ్శబ్దంగా అత్యధికంగా గాలిని కలిగిస్తుంది



గణేష్ డిలైట్ ఫాన్స్

గణేష్ ఫ్లోర్‌మిల్స్ కంపెనీ లిమిటెడ్ 84-85 నజఫ్‌గర్ రోడ్, న్యూఢిల్లీ 15

మద్రాసు డిపో: నం 2 తంబుచెట్టివీధి (ఫోన్. 21680)

విజయవాడ డిపో: సామారంగం చౌక్

JWT-GF-2423 TE

ఆంధ్రప్రదేశ్‌కు సోల్ ఏజంట్లు: మధురై సౌత్ ఇండియా కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్. విజయవాడ అండ్ సికింద్రాబాద్.

మరల రేటు కంట్రాక్టుమీద:

రైతులకు

పంచాయత్ సమితులకు, తదితరులకు సలహా

శ్రేష్ఠమైనవాటినే ఎన్నుకొనండి

(స్ప్రేయర్లు, డస్టర్లు వగైరా)

మీరు ఖరీదు పూర్తిగాగాని, 75%గాని చెల్లిస్తున్నారు కాబటి మిక్కిలి శ్రేష్ఠమైనవాటినే ఎన్నుకోడానికి, తక్కువ ప్రమాణంగలవాటిని తిరస్కరించడానికి మీకు హక్కు కలదు.

మీరే నిర్ణయించండి

గత అనుభవాన్నిబట్టి, స్పేరు భాగాలు త్వరగాను, రూఢిగాను సప్లయిలుకావడం, సర్వీస్ సౌకర్యాలు, పరికరాలు వెంటనే సప్లయికావడం మొదలైన అంశాల దృష్ట్యా ఏవి శ్రేష్ఠమైనవో మీరే నిర్ణయించుకొనండి.



'మారుత్' 'ఫస్‌లి' 'గేటార్' 'మారుతి' 'ఆస్‌పీ'
నాప్‌శాక్ డస్టర్ రాకింగ్ ఫుట్ పవర్ స్ప్రేయర్
స్ప్రేయర్ స్ప్రేయర్ స్ప్రేయర్ అండ్ డస్టర్

గత సంవత్సరంవలెనే ఈయేడుకూడ పైవాటిని ఆంధ్ర గవర్నమెంటు రేటు కంట్రాక్టులో చేర్చివున్నారు. మీకు శ్రేష్ఠమైనవి కావాలంటే వీటినే తీసుకొనండి ఆంధ్రలో 50,000 పైగా పరికరములు పనిచేస్తున్నవి:

★ తయారుచేసినవారు: అమెరికన్ స్ప్రింగ్ అండ్ ప్రెస్సింగ్ వర్క్సు ప్రైవేట్ లిమిటెడ్, బొంబాయి.

★ ఆంధ్రలో ఏజంట్లు: శ్రీ రామా కార్పొరేషన్

పి. బి. నం. 31.	పి. బి. నం. 303.
రాజమండ్రి.	విజయవాడ-2.
ఫోన్: 9.	ఫోన్. 598.

1863 1963

ಭಾರತದಲ್ಲಿ ಬ್ಯಾಂಕಿಂಗಿನ 100 ವರ್ಷಗಳ ಸೇವೆ

నేషనల్ అండ్ గ్రిండ్లేస్

సర్వదా మీ సేవకు సంసిద్ధం

నేషనల్ అండ్ గ్రిండ్లేస్‌వారి సమగ్రమైన బ్యాంకింగ్ సర్వీసు ఇప్పుడు ఒక్క ఇండియాలో 40 బ్రాంచీల ద్వారా విస్తృతం చేయబడింది. ప్రతి బ్రాంచి అతి పెద్ద ఖాతానుగాని, అతి చిన్న ఖాతానుగాని సమర్థంతో నిర్వహించగల స్థితిలో కలదు.

మీ స్థానిక బ్రాంచికి వెళ్ళి అది ఎంత సమర్థంగా నిర్వహించబడుతున్నదో చూడండి. మీ బ్యాంకింగ్ సమస్య ఏది అయినా నేషనల్ అండ్ గ్రిండ్లేస్ మీకు సముచితమైన సలహా ఇవ్వగలదు

నేషనల్ అండ్ గ్రిండ్లేస్ బ్యాంక్ లిమిటెడ్

యునైటెడ్ కింగ్‌డమ్‌లో ఇన్‌కార్పొరేట్ చేయబడింది — మెంబర్ల బాధ్యత పరిమితం

హెడ్ ఆఫీసు: 26, బిషప్స్‌గేట్, లండన్ ఇ.సి.2.

బ్రాంచీలు: మద్రాసు: 9, నార్త్ బీచ్‌రోడ్డు; 378 నేతాజీ సుభాస్ చంద్రబోస్ రోడ్డు, (లాయిడ్స్ బ్రాంచి); 6, ఆర్మీనియన్ స్ట్రీట్; 168, మౌంట్ రోడ్డు. హైదరాబాద్: అబిద్ రోడ్.

NGB/50 TEL

Printed and Published by S. V. SWAMY B.A. on behalf of Andhra Prabha Ltd. and Printed at Andhra Prabha Press and Published at Vijayawada-3. Editor: NEELAMRAJU VENKATASESHAIAH

Regd. No. A-4

ఉదయం THE LARGEST CIRCULATED TELUGU DAILY

VIJAYAWADA. ANDHRA PRABHA,

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకటశేషయ్య

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA & CHITTOOR

"ఆంధ్రప్రభ" చందా వివరాలు

	అధికార నియుక్తులగు ఏజెంట్లుగల ప్రదేశాలలో	పోస్టుద్వారా
	రు. న.	రు. న.
ఒక నెలకు	2.40	2.65
3 నెలలకు	7.00	7.90
6 నెలలకు	14.00	15.50
సంవత్సరానికి	28.00	31.00

రక్షణనిధికి బ్రిటిష్ బొమ్మలు

లండన్, ఫిబ్రవరి 5:— బ్రిటిష్ మహిళల పత్రిక పాఠకులు తయారుచేసి విరాళంగా ఇచ్చిన 50 రంగు రంగుల బొమ్మలను ఇటీవల న్యూఢిల్లీలో అమ్మి, వచ్చిన సొమ్మును భారత జాతీయ రక్షణ నిధికి విరాళంగా ఇచ్చారు. "పిన్స్ అండ్ నీడిల్స్" పత్రిక సంపాదకుడు బ్రిటన్‌లో యీ బొమ్మలను సేకరించారు. ఈ బొమ్మలను విరాళంగా ఇచ్చినవారిలో పింఛనుతో విశ్రాంతి పొందుతున్న వయోవృద్ధులూ, ఒక అంధ బాలికా కూడా ఉన్నారు. బొమ్మలలో చాలా వాటికి రకరకాలదుస్తులు ఉన్నవి. బొమ్మలను తయారుచేసినవారి పేర్లూ, విలాసమూకూడా ఉన్నవి. బొమ్మలపై ఒక బొమ్మపై ఉత్తరీయాన్ని అయిదుసంవత్సరాల బాలుడు తయారు చేశాడు. మరొక బొమ్మ జవాన్లపిల్లలకు శుభాభినందనలు తెలియజేస్తున్నది.

సంపుటి: 28 సంచిక: 35 ★ విజయవాడ 6-2-1963 బుధవారం ★ 6 పేజీలు వెల: 7 నయాపైసలు

అత్యవసరపరిస్థితివల్ల గుల్హాతీ నివేదిక పరిశీలన వాయిదా వేయాలి

తుదిపరిష్కారంవరకు 3 రాష్ట్రాల ప్రణాళికా పథకాలు మంజూరు చేయాలని శ్రీ బ్రహ్మయ్య విజ్ఞప్తి

ప్రధానమంత్రి నెహ్రూ ఒక్కరే ఈ వివాదాన్ని నిష్పాక్షికంగా పరిష్కరించగలరని వివరణ

హైదరాబాద్, ఫిబ్రవరి 5:— నదీజలాల వివాదాన్ని పరిశీలించడం నేటి అత్యవసర పరిస్థితిలో ఎంత మాత్రం అభిలషణీయం కాదని ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య నేడు 'ఆంధ్రప్రభ' విలేఖరితో మాట్లాడుతూ తెలియజేశారు.

నదీజలాల వివాద పరిష్కార మార్గం కనుగొనే నిమిత్తం కేంద్ర ఇరిగేషన్ మంత్రి శ్రీ హఫీజ్ మహమ్మద్ ఇబ్రహీం బొంబాయి, హైదరాబాద్, బెంగుళూర్‌లలో పర్యటించనున్నట్లు మైసూరు పబ్లిక్ వర్క్సు మంత్రి చేసిన ప్రకటన విషయమై ప్రశ్నించగా అందుకు శ్రీ బ్రహ్మయ్య, నేటి క్లిష్ట పరిస్థితిలో ఇలాంటి వివాదాస్పదమైన వ్యవహారాలజోలికి పోవడం ఎంతమాత్రం మంచిదికాదని అన్నారు. ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, మైసూరు— ఈ మూడు రాష్ట్రాలలోను తృతీయ ప్రణాళికలో చేర్చిన పథకాలన్నీ వెంటనే మంజూరు చేయబడాలని, తరువాత దశలో 1951 ఒప్పందాన్నీ, గుల్హాతీ కమిషన్ నివేదికను పరిశీలించిన అనంతరం వివాద పరిష్కారానికి తుది నిర్ణయం వెలిబుచ్చాలని ఆయన వివరించారు.

ఈ సమస్యను నిష్పాక్షిక దృష్టితో, ఒక శాశ్వతమైన ప్రాతిపదికపై ప్రధాని నెహ్రూ లాంటి సమర్థులయిన వారు మాత్రమే పరిష్కరించగలరని కూడా శ్రీ బ్రహ్మయ్య పేర్కొన్నారు. అయితే దీని అర్థం ఇతరులు పక్షపాతం కలవారని కాదని, నేటి పరిస్థితులలో ఇలాంటి వ్యవహారాలకై కాలం వినియోగించడానికి ప్రధాని నెహ్రూకు తీరికలేనిమాట వాస్తవమే అయినప్పటికీ వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రుల వివాదాస్పదమైన వాదనల దృష్ట్యా ఆయన మధ్యవర్తిత్వాన్ని కోరక తప్పదని ఆయన అన్నారు.

అయితే భారతదేశం ఒక్కటే అన్న దృష్టితోనే తామందరూ ఈ సమస్యను పరిశీలించాలన్న అభిప్రాయాన్ని ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు వ్యక్తపరిచారు. అన్ని రాష్ట్రాలు సమైక్యంగా కృషిచేసినప్పుడే అధికోత్పత్తిని సాధించగలమని, ఇదికాక మరి ఇతర ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ఈ సమస్యను పరిష్కరించినట్లయితే, మన జీవితానికి అత్యంత ప్రధానమైన విషయం ఉత్పత్తి అనేది తీవ్రంగా దెబ్బతినగలదని శ్రీ బ్రహ్మయ్య తెలియజేశారు.

రామచంద్రపురం వద్ద నిర్మించాలనుకున్న భారీ విద్యుత్పరికరాల ఫ్యాక్టరీ అనుకున్న ప్రకారం

(మిగతా 2 వ పేజీలో)

కమ్యూనిస్టుపార్టీ జాతీయసమితి

ఢిల్లీలో సమావేశాలు ప్రారంభం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5:— కమ్యూనిస్టుపార్టీ జాతీయ సమితి నేడు యిచ్చట ఏడురోజుల సమావేశం ప్రారంభించింది.

నేడు 45 నిమిషాలు మాత్రమే జరిగిన తొలి సమావేశం ముఖ్యంగా ఎజెండా కార్యక్రమాలను ఆమోదించడానికే వినియోగమైంది.

రేపటి సమావేశం పార్టీ అధ్యక్షుడు శ్రీ ఎస్. ఏ. డాంగే గత సమావేశం నాటినుంచి నేటి వరకు దేశంలో సంభవించిన రాజకీయ పరిణామాలపై సమగ్రమైన నివేదికను అందజేయడంతో ప్రారంభమవుతుంది.

నివేదికపై రెండు రోజులపాటు చర్చ జరుగుతుంది.

రష్యా, చైనాల మధ్య సిద్ధాంతాల విభేదాలను గురించి ఫిబ్రవరి 8, 9 తేదీలలో చర్చ జరుగుతుంది. శ్రీ భూపేష్‌గుప్త, వాయుకళ్యాణ పదిమంది సభ్యుల సంఘం అందజేసిన నివేదిక ఈ చర్చకు ప్రాతిపదిక కాగలదు.

ఈ సమస్యపై పార్టీ వైఖరిని వివరించే తీర్మానం ఒకటి ఆమోదించ బడవచ్చు ననుకొంటున్నారు.

ప్రస్తుతం హైదరాబాద్‌లో నాటక ప్రదర్శనాలిస్తున్న అమెరికన్ బృందం చార్‌మినార్ సందర్శించారు

మీ పెరటి తోటలో విరివిగా కూరగాయలు పండించండి

63-64 లో రాష్ట్రాల తరఫున కేంద్రంచే ఋణ సేకరణ

ఢిల్లీలో ఆర్థికమంత్రుల సభ నిర్ణయం: అన్ని రాష్ట్రాలు అదనపు పన్నులను విధించే సూచన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5:— **1963-64** ఆర్థిక సంవత్సరంలో కేంద్రప్రభుత్వం తనకు కావలసిన ఋణంతోపాటు రాష్ట్రాల తరఫునకూడా ఋణ సేకరణ సాగించగలదని విశ్వసనీయంగా తెలుస్తున్నది. నేడు వివిధరాష్ట్రాల ఆర్థిక మంత్రులు కేంద్రమంత్రి శ్రీ మురార్జీదేశాయ్‌ల మధ్య జరిగిన సమావేశంలో ఈ నిర్ణయం తీసుకోబడింది.

నేడు జరిగిన సమావేశంలో వివిధ రాష్ట్రాల ఆదాయాలను పెంచడానికి అనుసరించ వలసిన మార్గాలు గురించి చర్చించారు. కొత్త పన్నులు, ఋణసేకరణ కార్యక్రమం, తృతీయ ప్రణాళిక పథకాలను అమలు జరపడంగురించి కూడా నేడు చర్చించారు.

కేరళ ఆర్థికమంత్రి తప్ప అన్ని రాష్ట్రాల ఆర్థికమంత్రులు కూడా నేటి సమావేశానికి హాజరయ్యారు.

ప్రతి రాష్ట్రం ఇంతవరకు ఆదాయాన్ని పెంచడానికి తీసికొన్న చర్యలు గురించి పరిశీలించారు. అత్యవసర పరిస్థితి ఏర్పడినందున అన్నిరాష్ట్రాలు కూడా హోంగార్డుల స్థాపనకు అదనంగా కొంత సొమ్మును సేకరించవలసి వుంది.

ఆర్థికమంత్రి శ్రీ మురార్జీ దేశాయ్ మాట్లాడుతూ చైనా ప్రమాదాన్ని ఎదుర్కొనడానికి ప్రణాళికను అమలు జరపడానికి అవసరమైన సొమ్మును తప్పనిసరిగా సేకరించాలని స్పష్టం చేశారు.

నేటి సమావేశంలో అదనపు పన్నులు తప్పనిసరి అని ఆర్థికమంత్రులు అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. ప్రణాళిక పథకాలను అమలు జరపడం అవసరమని ఈ పథకాలలో సగంవంతు రక్షణ ప్రయత్నాలకు సంబంధించినవేనని శ్రీ మురార్జీదేశాయ్ తన ప్రసంగంలో వివరించారు.

[మిగతా 3 వ పేజీలో]

పెకింగ్, ఢిల్లీలకు సిరిమావో దౌత్యం

ప్రస్తుతంలో చర్చ తగదని సింహళ ప్రభుత్వం అభిప్రాయం

కొలంబో, ఫిబ్రవరి 5:— ప్రస్తుతపు రాయబారాల మట్టంలో పెకింగ్, ఢిల్లీలకు ప్రధాని శ్రీమతి సిరిమావో బండారనాయకే గొనిపోయిన రాయబారంపై చర్చజరిపించడం అభిలషణీయంకాదనే సింహళ ప్రభుత్వం అభిప్రాయపడుతూవుంది.

శ్రీమతి సిరిమావో బండారనాయకే జనవరి మాసారంభంలో చైనా ఇండియాల మధ్యసంఘర్షణ విరమణకు కొలంబోసభ చేసిన ప్రతిపాదనలను ఆదేశాల ప్రధానులకు వివరించే నిమిత్తం పెకింగ్, ఢిల్లీలను సందర్శించింది.

ప్రభుత్వాభిప్రాయాన్ని ప్రతినిధులసభ (దిగువ సభ) నాయకుడు శ్రీ సి. పి. డి సిల్వా వెలిబుచ్చారు.

లెబనాన్ సరిహద్దువద్ద సిరియన్ సైనికుల కాల్పులు

బీరూట్, ఫిబ్రవరి 5:— ఆదివారం రాత్రి సిరియన్ సాయుధ బలాలు లెబనాన్ సరిహద్దు గ్రామాలపై కాల్పులు జరిపారు. ఈ సందర్భంలో ముగ్గురు గ్రామీణులను ఎత్తుకొని పోయినట్లు కూడా తెలుస్తున్నది.

వెంకటేశ్వర నవల వెల 0—70 న. పై. ప్రతులకు: స్వతంత్ర పబ్లిషర్సు, గాంధీనగరము, విజయవాడ—2.

నెలకు రు 300 సంపాదించండి
ఎలెక్ట్రిక్ అండ్ రేడియో గైడ్

ఎలెక్ట్రికల్ ఇంజనీరింగ్, రేడియో ఇంజనీరింగ్, రేడియో మెకానిజం, హౌంవైరింగ్, వగైరా పూర్తి కోర్సు ఇంటివద్దనే నేర్చుకొని డబ్బు ఆర్జించండి. కొద్ది వ్యయంలో రేడియో, ట్రాన్సిస్టర్ తయారుచేయడం కూడ నేర్చుకొనండి. ఎలెక్ట్రిసిటీ, రేడియో పనులుగురించి, నేర్చుటకు ఇది సాటిలేని గైడు. 400 చిత్రములతో కంప్లీటు. ధర రు. 8—50, పోస్టేజి రు. 2— అదనం.

EVEREST TRADERS (A.P.)
Ganj, P.O. Aonia (Bereilly).

ప్రిన్సు పాకెట్ రేడియో



చిన్నసైజు — సిగరెట్ కేసు కంటె చిన్నసైజు. దానిని సులభంగా జేబులో పెట్టుకొన వచ్చును. ఎలెక్ట్రిసిటీ గాని బ్యాటరీగాని అవసరంలేదు. మంచి శబ్దం నిస్తుంది. ప్రపంచంలో అన్ని స్టేషన్లు విన వచ్చును ధర రు. 28/— స్పెషల్ డీలక్సు రు 34/— వీ. పీ. పీ. చార్జీలు రు. 3/50 ప్రత్యేకం. లైసెన్సు రుసుం అదనం. నేడే వ్రాయండి.

SATISH & CO.,
Jama Masjid — Delhi-6.

ఆగ్నేయ రైల్వే

ఫారిన్ టూపే రశీదుబుక్కు, గుడ్సు వెస్ట్ వర్క్స ఫారిన్ టూపే బుక్కు ఆర్. ఆర్. ఫైయిలు కనపడటం లేదు.

దిగువ తెలిపినవి వాల్తేరు డివిజనులో వరసగా బొగ్గారా, టిటిలాఘర్ స్టేషన్లనుండి పోయినట్లుగా తెలుపబడినది.

(1) ఫారిన్ టు పే రశీదుబుక్కు—నం. ఏ/జి 603700 నుంచి 603749 వరకు వాడనివి
(2) ఆర్. ఆర్. ఫైయిల్ జి ఏ 705811 —గుడ్సు వెస్ట్‌వర్క్సు ఫారిన్ టూపే బుక్కు.

అవి దుర్వినియోగపరుపబడకుండా ప్రజలు జాగ్రతగా వుండవలెనని హెచ్చరింపబడుతున్నారు. అవి ఎక్కడైనను చూచిన యెడల వెంటనే సమీపమునగల స్టేషన్‌మాస్టరుకు తెలియపరచవలెను.

డివిజనల్ కమర్షియల్
సూపరింటెండెంటు, వాల్తేరు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
హైవేసు డిపార్టుమెంటు
డివిజనల్ ఇంజనీరువారి ఆఫీసు, హైవేసు, విజయవాడ.

చిట్ టెండరు నోటీసు

నెం. 4/62—63 ది. 29—1—63

ది 2—3—63 వ తేదీ శనివారము సాయంకాలము 3—00 గంటలవరకు, డివిజనల్ ఇంజనీరు హైవేసు, విజయవాడవారి ఆఫీసులో గవర్నమెంటు రోడ్లు 1963—64 సం. మరమ్మతు పనులకు, సీలువేసిన టెండర్లు తీసికొనబడును. ఆ రోజే సాయంకాలమునవే 3—30 గం. టెండర్లు తెరువబడును.

టెండరు షెడ్యూల్సు ది. 21—2—63 నుండి 28—2—63 వరకు ఆఫీసు పనిచేయు దినములలో డివిజనల్ ఇంజనీరు హైవేసు విజయవాడవారిపేర 'హైవేసు 3 అదర్ రెమిటెన్సు'కు చలానాకట్టి దరఖాస్తు పెట్టిన వారలకుగానీ, సొమ్ము చెల్లించినవారలకుగాని యివ్వబడును. ఈ సొమ్ము ఏ పరిస్థితులలోను వాపసు యివ్వబడదు

ప్రతి టెండరుకు క్రింద ఉదహరించిన ప్రథమ ధరావతు సొమ్ము "రివెన్యూ డిపాజిట్స్" లో కట్టిన చలానా, మరియూ ఇన్‌కమ్‌టాక్సు వెరిఫికేషన్ సర్టిఫికెట్టులు జతపర్చవలెను.

ప్రథమ ధరావతు సొమ్ము, పని పూర్తిచేయు కాలము మొదలైన యితర వివరములు, హైవేసు ఓవర్‌సీయరుగారి ఆఫీసులలోగానీ, అసిస్టెంటు ఇంజనీరుగారి ఆఫీసులలోగానీ, మరి ఏ యితరములైన ఆఫీసులలో నోటీసుబోర్డులకు అంటించిన లిస్టులనుండి, తెలిసికొనవచ్చును.

కాంట్రాక్టు పద్ధతి—లమ్‌సమ్.

(సం) వి. రామారావు.
డివిజనల్ ఇంజనీరు(హైవేసు),
స్పెషల్ డివిజన్, విజయవాడ

ఆగ్నేయ రైల్వే
టెండర్లు

వాల్తేరు ఇంజనీరింగు డివిజనులో దిగువ డిపోలవద్ద హార్డుస్టోన్ బాలస్టు సప్లయి చేయుటకు నిర్ణీత ఫారములలో సీల్డు టెండర్లు అనుభవముగల కంట్రాక్టర్లనుండి దిగువ సంతకం దారుచే కోరబడుతున్నవి.

1. రాయఘడ్—1,70,000 ఘ. అ. (2) బొబ్బిలి—1,00,000 ఘ.అ.లు.

1టవ అయిటముకు ధరావతు సొమ్ము రు 1500/—లు.

2 వ అయిటముకు రు. 1000/—.

టెండర్లు దిగువ సంతకం దారుచే 25—2—63 సా. 3 గం॥వరకు ఆయన ఆఫీసులో తీసుకొనబడును.

టెండరు ఫారములు, టెండరు గురించిన పూర్తి వివరములతో (ఒకరిని మరియొకరికి మార్చుకొనగూడదు) దిగువ సంతకందారువద్ద 8—2—63 నుంచి పెట్టి 1 కి రు. 5/— నగదు చెల్లించి (వాపసు చేయబడదు) పొంద వచ్చును.

టెండర్లు తెరచు తేదీన టెండరు ఫారములు జారీచేయబడవు.

ధరావతు సొమ్ము లేకుండ దాఖలు చేసిన టెండర్లు అంగీకరింపబడవు. ఒక్కొక్క డిపోకు విడివిడిగా టెండరు పంపవలెను.

డివిజనల్ ఇంజనీర్/టిటిలాఘర్.

శ్రీశుభకృత్‌నామ సంవత్సర
మాఘ శుద్ధ త్రయోదశి
1963 ఫిబ్రవరి 6, బుధవారం
శుద్ధ త్రయోదశి రా. 7—51 వరకు
పున: రా. 2—26 వరకు
వర్జ్యం: ప.2—17 నుండి 3—53 వరకు

మాతృదేశ సౌందర్యం

ప్రపంచంలో వివిధ దేశాలు సంచరించడం వల్ల నాకు మేలే కలిగింది. ఆ దేశాలన్నిటినీ సందర్శించినమీదట, నా మాతృదేశ సౌందర్యాన్ని నేను మరింత ఎక్కువగా గ్రహించి ఆనందించగలుగుతున్నాను. —శ్రీ వివేకానంద.

ఆంధ్రప్రభ
1963 ఫిబ్రవరి 6, బుధవారం

ఆఫ్రెషియన్‌మహాసభ

బ్రిటిష్ వలస పరిపాలననుండి విముక్తమై నూతనంగా స్వాతంత్ర్యం పొందిన ఆఫ్రికన్‌రాజ్యం టాంగనీకాలో ఆఫ్రెషియన్ సమైక్య మహాసభ అనేది జరుగుతూవున్నది. ఆఫ్రికా, ఆసియా దేశాలమధ్య ఐకమత్యం పెంపొందింపజేయడం ఈ సభ ముఖ్యలక్ష్యం. యూరపియన్ సామ్రాజ్యతత్వం ఇటీవలి చరిత్రలో ఆఫ్రికా, ఆసియాదేశాలలో యథేచ్ఛగా కొనసాగించిన భీకరతాండవాన్ని ప్రధానంగా దృష్టిలోవుంచుకొని ఈ సమైక్య సాధనం సంకల్పించబడింది.

ద్వితీయ మహాసంగ్రామానంతరం యూరపియన్ సామ్రాజ్య తత్వం తోకముడతపెట్టి, పెక్కు ఆఫ్రెషియన్ దేశాలకు స్వాతంత్ర్యం ఇచ్చేసింది. కాని, స్వాతంత్ర్యం పొందవలసిన దేశాలింకా చిల్లరగా మిగిలి వున్నాయి. వాటికికూడా దాస్య విమోచనంకలిగే పర్యంతం ఈ సమస్య పూర్తిగా పరిష్కారమైనట్టు కానేరదు. అది అలా వుండగా నూతనంగా స్వాతంత్ర్యం పొందిన ఆఫ్రెషియన్ దేశాల అభ్యుదయసాధనకు సంబంధించిన ఉమ్మడి సమస్యలనేకం వున్నాయి. వాటి పరిష్కారం కొరకుకూడా ఈ దేశాలమధ్య ఐకమత్యం, సహకారం అవసరం.

మరొక విశేషంకూడా వున్నది. స్వాతంత్ర్యప్రదానం కొన్ని సందర్భాల్లో చిత్తశుద్ధి పూర్వకంగా జరగదు. స్వాతంత్ర్యం ఇచ్చివేసి సింహద్వారంనుంచి బయటికి నిష్క్రమించినట్టు పైకి కనిపిస్తూ, చాటున దొడ్డిదారిని తిరిగి లోనికి చొరబడి దేశాన్ని గుప్పిట పెట్టుకోడానికి ప్రయత్నించడం సంభవించవచ్చు. కాంగోలో అటువంటిదేకదా జరిగింది. ఈ కుతంత్ర దుష్పరిణామాలనుండి కాంగోను ఉద్ధరించడం మిత్రరాజ్యసమితివంటి ప్రబల సంస్థకు సైతం ఇప్పటికింకా పూర్తిగా చేతకాలేదు. కనుకనే, టాంగనీకాలో సమావేశమైన ఆఫ్రెషియన్ మహాసభను ప్రారంభిస్తూ టాంగనీకా ప్రెసిడెంటు నైరేరీ ఇటువంటి ప్రమాదంపట్ల కడు జాగరూకులమై మెలగాలని సభ్యులకు హెచ్చరిక చేశాడు.

ప్రెసిడెంటు నైరేరీ ప్రసంగంలో మరికొన్ని విశేషాలు కూడా వున్నాయి. ఆఫ్రెషియన్ దేశాలపై పెత్తనం సంపాదించడానికి వెనుకటి శతాబ్దులలో ఒక విధమైన సంరంభం సామ్రాజ్య దేశాలలో ప్రకోపిస్తే, ఇప్పుడు మరొకరకమైన సంరంభం చెలరేగుతున్నదనీ, ఆఫ్రెషియన్ రాజ్యాలు తమలోతాము ఏటి విభేదాలూలేకుండా ఐక్యమత్యంతో మెలగనేర్చుకుంటేతప్ప పరాయివారి భేదతంత్రానికి గురియై విపరీతనష్టాలకు పాల్పడవలసి వస్తుందనీ ఆయన చెప్పినది పూర్తిగా యథార్థం.

నిర్మొగమోటంగా మరొక విషయం కుండ పగలగొట్టినట్టు చెప్పినందుకుకూడా ఆయనను మెచ్చుకోవలసి వుంది. సోషలిస్టు దేశాల పేరట చలామణి అవుతూ సామ్రాజ్యదేశాల పోకడలు పోయేవారి ధోరణులను ఆయన ఖండించాడు. నూతనంగా స్వాతంత్ర్యం పొందిన ఆఫ్రెషియన్ రాజ్యాలు దారిద్ర్యనిర్మూలనంద్వారా అభ్యుదయసిద్ధికి సోషలిజంను గమ్యంగా పెట్టుకొన్నాయి. కాని, ఆ గమ్యాన్ని ఒకే మార్గాన చేరుకోవాలన్న నియమం లేదు అన్నాడాయన. వేర్వేరు మార్గాలను అందుకు అనుసరించవచ్చు. ఏ దేశానికి వీలైన మార్గం ఆ దేశం అనుసరిస్తుంది. ఇది పనికిరాదని ఏ సోషలిస్టు రాజ్యమైనా తోటి ఆఫ్రెషియన్‌రాజ్యాల అంతరంగిక వ్యవహారాల్లో జోక్యం కల్పించుకుంటే, అది రూపాంతరంలో సామ్రాజ్యతత్వ విధానాన్ని అనుసరించడమే అవుతుంది.

సంపద వ్యక్తుల అధికార ప్రాబల్యాలకూ, ఇతరులపై పెత్తనం చలాయించి వారిని అగౌరవ పరచడానికీ వినియోగపడరాదనేది సోషలిజం మూలసూత్రం. కాని, ఇప్పుడు కేపిటలిస్టు దేశాల్లో ధనిక నిర్ధన భేదాలున్నటుగానే సోషలిస్టు దేశాల్లో కూడా ఈ భేదాలు ప్రత్యక్షమై విపరీతపరిణామాలకు దారితీస్తున్నాయి. ప్రెసిడెంటు నైరేరీ ఈ ధోరణులను నిశితంగా విమర్శించాడు. ఆర్థికంగా గాని, రాజకీయంగా గాని, ఇతర దేశాలపై పెత్తనం చెలాయించబూనడం సోషలిస్టు ధర్మానికి విరుద్ధం అని ఆయన ఉద్ఘాటించాడు.

ఫలానా అని పేర్కొనక పోయినా రష్యా చైనాల ధోరణుల నుద్దేశించియే అతడీ విమర్శలు చేశాడనేమాట సుస్పష్టం. ముఖ్యంగా ప్రస్తుతం చైనా ధోరణి ఈనాడు లజ్జావిహీనంగా ఎంత బరితెగిపోయిందో ప్రపంచానికి ప్రత్యక్షంగా కనిపిస్తూనే వుంది. కాని, చిత్రమేమంటే ఈ ఆఫ్రెషియన్ మహాసభలో ఆ చైనాకూడా పాల్గొంటూ సామ్రాజ్యవాదుల దురాక్రమణ బుద్ధులను తెగడి ధర్మోపన్యాసాలను దంచుతూవున్నది. ఈ పరిస్థితిలో చైనాను అదుపులో పెట్టడానికి ఈ మహాసభ ఏమాత్రమైనా ప్రయోజనకారి కాగలుగుతుందా?

భారత ప్రధాని నెహ్రూ ఈ మహాసభకు తాను పంపిన సందేశంలో సహజీవన ధర్మమందు భారతదేశానికి గల అచంచల విశ్వాసాన్ని పునరుద్ఘాటించి, పేరెత్తి కాకుండా చైనా దురాక్రమణను గురించి ప్రస్తావించారు. మహాసభ సమాలోచనలు ఎంతదూరం పోగలుగుతాయో చూడవలసి వుంది.

ఆంధ్ర నాటక కళాపరిషత్తు పోటీలు
హైదరాబాదులో 9 వ తేదీనుంచి 12 వరకు

హైదరాబాద్, ఫిబ్రవరి 5:— స్థానిక రవీంద్ర భారతిలో జరుగనున్న 23 వ ఆంధ్ర నాటక కళాపరిషత్తు నాటక పోటీలకు 9 వ తేదీని మ. గం. 2—30 లకు మంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి ప్రారంభోత్సవం చేస్తారు.

9 వ తేదీనుండి 12 వరకు నాటక పోటీలు జరుగుతవి. ఈ సందర్భంలో సుమారు 7 నాటకాలు, 8 నాటికలు పోటీలలో పాల్గొంటున్నవి.

స్నానానికివెళ్లిన ఇరువురు కర్నూలు విద్యార్థుల దుర్మరణం

కర్నూలు, ఫిబ్రవరి 5:— కర్నూలు వైద్య కళాశాలలో మొదటి సంవత్సరం చదివే విద్యార్థులు ఇరువురు కర్నూలు—కడప కాల్వలో మొన్న ఆదివారం సాయంత్రం మునిగిపోయారని తెలుస్తున్నది.

వీరు ఇతర విద్యార్థులతో కలిసి కాల్వలో స్నానానికి వెళ్లారట. ఇంకా వీరి శవాలు దొరకలేదు.

కాకినాడ, ఫిబ్రవరి 5:— 30 బ్రాందీ, 12 విస్కీ, 18 జిన్ సీసాలను స్థానిక టౌన్ ప్రొహిబిషన్ సబ్ ఇన్‌స్పెక్టరు తన సిబ్బంది సాయంతో పట్టుకొని యున్నదని అరెస్టుచేశారు.

బంగారం అమ్మకం గడువు మారబోదు
—: x :—
కంట్రోలు బోర్డు స్పష్టీకరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5:— 14 కారెట్ల కన్న ఎక్కువ కారెట్ల బంగారంతో తయారైన నగలను అమ్మడానికి ఇచ్చిన గడువును ఫిబ్రవరి 9 నుంచి మరి కొంతకాలం పొడిగించాలని చేసిన విజ్ఞప్తులను బంగారం కంట్రోల్ బోర్డు నిన్న తిరస్కరించినట్లుగా తెలుస్తున్నది.

బంగారం కంట్రోల్ నిబంధనల అమలుపై ఆ పరిశ్రమకు చెందిన ఆరు సంస్థల ప్రతినిధుల రాయబారాలను నాలుగు గంటలసేపు విన్నది.

బంగారు నగల వర్తకుల ప్రతినిధులు కంట్రోలు ఉత్తర్వులను అమలు చేయడంలో పూర్తిగా సహకరించగలమనీ, 14 కారెట్ నగలను బాగా వాడకంలోకి వచ్చేటట్లు కృషిచేయగలమనీ హామీ ఇస్తూ, కొన్ని వివరణలను కోరారు.

విదేశాలకు ఎగుమతుల నిమిత్తం కొన్నికాల నగలను శుద్ధబంగారంతో తయారు చెయ్యడానికి అనుమతించాలని కూడా వీరు కోరారు.

ఈ విషయంలో ఎలాంటి వాగ్దానమూ చేయలేమనీ, అయితే సానుభూతితో పరిశీలిస్తామనీ కంట్రోలుబోర్డు రాయబారవర్గానికి తెలియజేసింది.

ఈ సమావేశం ముగిసిన తర్వాత 14కారెట్ల బంగారం నగలు తయారు చేయడానికి వున్న వ్యతిరేకత ఇప్పుడు తగ్గిపోతున్నదని కంట్రోలు బోర్డు అధ్యక్షుడు శ్రీ జి. బి. కోటక్ పత్రికలవారితో చెప్పారు. కలకత్తా, లక్నో, ఢిల్లీలకు చెందిన కొందరు నగల వర్తకులతో తాను జరిపిన చర్చలలో తనకు ఈ విషయం ద్యోతకమైనదని ఆయన అన్నారు.

శ్రీ కోటక్ నేడు ఆర్థిక మంత్రి శ్రీ మురార్జీ దేశాయ్‌ని కలుసుకున్నారు.

నగలరూపంలోని బంగారం నిల్వలను ప్రకటించడానికి నిర్ణయించిన గడువును మరికొంతకాలం పొడిగించే విషయమూ ఇతర విజ్ఞప్తులనూ పరిశీలించడానికీ కంట్రోలుబోర్డు రేపుకూడా సమావేశం జరుపుతుంది.

రక్షణ కృషిని సడలింపరాదు
నాగపూర్ సభలో జగ్‌జీవన్‌రాం ఉద్బోధ

నాగపూర్, ఫిబ్రవరి 5:— చైనా ప్రకటించిన యుద్ధ విరమణ కారణంగా ప్రజలు ఏమాత్రమూ రక్షణ కృషిని సడలించరాదని, ఇంకా ఎక్కువ ఉత్సాహంతో వాటిని కొనసాగించడం అవసరమనీ, చైనీయులు నమ్మదగినవారు కారనీ, కేంద్ర కమ్యూనికేషన్ల మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ ప్రజలను నిన్న హెచ్చరిక చేశారు.

శ్రీ జగ్‌జీవన్‌రామ్ తంతి, తపాలాశాఖ కేంద్ర కార్యాలయం అధికార్లు, ఉద్యోగులు పాల్గొన్న సమావేశంలో ప్రసంగిస్తూ తంతి తపాలా శాఖ ప్రధానమైనదనీ, ఆశాఖలో ఏమాత్రం ఏమరుపాటు కనిపించినా, రక్షణ కృషి దెబ్బతింటుందని ఆయన అన్నారు.

సరిహద్దులలో తంతి, తపాలాశాఖ నిర్వహించిన ప్రశంసనీయమైన కృషిని ఆయన అభినందించారు.

జాతీయ రక్షణ నిధికి పోస్టుమాస్టర్ —జనరల్, శ్రీ హెచ్. కె. రావు ఇచ్చిన రు. 5,000 విరాళాన్ని స్వీకరిస్తూ చైనా దురాక్రమణవల్ల భారత ప్రజల సమైక్యత ప్రపంచ ప్రజలకు పూర్తిగా విదితమైనదని అన్నారు.

అంతకుముందు పోస్టుమాస్టర్ జనరల్ శ్రీ హెచ్. కె. రావు స్వాగతం చెప్తూ తమ సర్కిల్‌నుంచి ఇంతవరకూ ఒకలక్ష రూపాయలు రక్షణనిధికి వసూలు అయినవన్నారు.

కొలంబో ప్రతిపాదనలపై చైనా వ్యాఖ్యానాలు ముందుషరతులు కావట
చైనా ఉపప్రధాని ప్రకటన

హాంకాంగ్, ఫిబ్రవరి 5:— చైనా భారత దేశ ఉద్యోగుల మధ్య సంప్రతింపులు ప్రారంభం కావడానికి ముందు షరతులుగా, కొలంబో ప్రతిపాదనలపట్ల చైనా రెండు అంశాలలో కావించిన వ్యాఖ్యానం ఉద్దేశింపబడలేదని, ఉభయ దేశాలు కావించిన వ్యాఖ్యానాలకు, సంప్రతింపులలో ఒక సమన్వయం ఏర్పడగలదని తాను ఆశిస్తున్నానని చైనా ఉపప్రధాని చెన్—ఇ—, నిన్న యిచ్చట ప్రకటించారు.

కొలంబో ప్రతిపాదనలను భారతదేశం పూర్తిగా ఆమోదించగా, వాటిని చైనా, సూత్రప్రాయంగా ఆమోదించినట్లు మా పాఠకులకు విదితమే.

చైనాలోని సింహళం రాయబారి బెర్నార్డ్ పెరెరా గౌరవార్థం ఏర్పాటు చేసిన సభలో ప్రసంగిస్తూ చైనా ఉపప్రధాని చెన్—ఇ—, పై విధంగా అన్నట్లు పెకింగ్ రేడియో తెలియచేసింది.

యుద్ధవిరమణను నిస్సైన్యీకరణాన్ని స్థిరీకరించాలంటే, చైనా — ఇండియా సరిహద్దులకు సంబంధించిన అన్ని రంగాలలోను ఇండియా చైనాలకు సరిసమానంగా వర్తించే సూత్రాన్ని అమలుపరచాలని, అప్పుడే, అది సబబుగా ఆచరణ యోగ్యంగా వుంటుందని ఆయన అన్నారు.

చైనా ఇండియా సరిహద్దు వివాదం శాంతియుతంగా పరిష్కరింపబడాలని, అందుకు అన్నివిధాల తాము మొదట్నుంచి కృషి చేస్తున్నామని ఆయన చెప్పుకొన్నారు.

ప్రపంచ శాంతికై సింహళ ప్రభుత్వం గురుతరమైన పాత్రను నిర్వర్తిస్తున్నదని, సింహళ ప్రధాని తమదేశం రావడంవల్ల ఉభయ దేశాల స్నేహం వృద్ధిపొందినదని, ఆయనన్నారు.

సింహళ రాయబారి బెర్నార్డ్ పెరెరా ప్రసంగిస్తూ సంసిద్ధ [illegible] సూత్రాలకు చైనా సింహళ దేశాలు [illegible] పనిచేస్తున్నవని, అన్నారు.

ప్రెసిడెంట్ కెన్నెడీకి అయూబ్‌ఖాన్ లేఖ
ఇండియా, పాకిస్తాన్‌లతో అమెరికా సంబంధాల విషయంపై

వాషింగ్టన్, ఫిబ్రవరి 5:— ఇండియా, పాకిస్తాన్‌లతో అమెరికా సంబంధాలను గురించి పాకిస్తాన్ ప్రెసిడెంట్ శ్రీ అయూబ్‌ఖాన్ ప్రెసిడెంట్ కెన్నెడీకి నిన్న ఒక లేఖ పంపించారు.

అమెరికాలోని పాకిస్తాన్ రాయబారి అజీజ్ అహమ్మద్ ప్రెసిడెంట్ కెన్నెడీకి ఈ లేఖ అందజేశారు.

పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ తన లేఖలో ఇండియా, పాకిస్తాన్‌లకు సంబంధించిన సమస్య లన్నిటినీ పేర్కొన్నారని శ్రీ అజీజ్ అహమ్మద్ అన్నారు.

అంకారా, ఫిబ్రవరి 5:— అంకారా నగరంలో విమాన ప్రమాదంవల్ల గత శుక్రవారం 81గురు చనిపోయినట్లు వివరాలు అందాయి. ప్రమాదంలో 82 గురు గాయబడ్డారు. చనిపోయినవారిలో 67 గురి దేహాలు బయటకు తీయబడ్డాయి.

సిరియన్ నాయకుల హత్యకు కుట్ర
ఇద్దరి లెబనీస్ యువకుల అరెస్టు

డమాస్కస్, ఫిబ్రవరి 5:— సిరియాలోని ప్రముఖ రాజకీయ నాయకులను హత్యచేయడానికి, డమాస్కస్, తదితర నగరాలలో బాంబులు ప్రేలుడులు, మొదలైన విధ్వంసక చర్యలు సాగించడానికి అరబ్ రిపబ్లిక్ ప్రోత్సాహంతో కుట్ర పన్నినట్లు నేరం ఆరోపింపబడిన ఇద్దరు లెబనీస్ యువకులను సిరియన్ పోలీసులు నిన్న అరెస్టు చేశారు.

అరెస్టు చేయబడిన యువకు లిద్దరు తమ నేరం అంగీకరించినమీదట, బీరూట్‌లోని అరబ్ రిపబ్లిక్ రాయబారి శ్రీ అబ్దుల్ హమీద్ గాలిబ్ ప్రతి ఒక్క హత్యకు 100,000 లెబనీస్ పౌండ్లు, ప్రతిఒక్క బాంబు ప్రేలుడుకు 25,000 లెబనీస్ పౌండ్లు బహుమతిగా ఇవ్వడానికి తమకు వాగ్దానం చేసినట్లు కూడా వారు వెల్లడించారని సిరియా ఆంతరంగిక మంత్రిత్వశాఖ ప్రతినిధి ఒకరు ప్రకటించారు.

హత్య చేయడానికి ఉద్దేశింపబడిన రాజకీయ నాయకుల జాబితాలో సిరియా ప్రధాని ఖలీద్ అల్ అజామ్, సోషలిస్టు నాయకుడు అక్రమ్ హౌరాని, మాజీ ప్రధానులు సబ్రీ ఎల్ అస్సాలీ, డాక్టర్ అమాన్‌కుజబారి మొదలైనవారి పేర్లు కలవట.

అరబ్ రిపబ్లిక్ ప్రోద్బలంపై జరిగిన ఈ కుట్రతో సంబంధంగలవారి సందర్భి నెరికి తీయుడానికి సిరియన్ అధికారులు పెద్దయెత్తున గాలింపు ప్రారంభించారు కూడా.

ఉగాండా పార్లమెంటు స్పీకర్ పదవికి భారతీయుని ఎన్నిక

రాంపాలా, ఉగాండా, ఫిబ్రవరి 5:— భారత జాతీయుడు, న్యాయవాది, డిప్యూటీ హోమ్ మంత్రి అయిన శ్రీ నరేంద్ర పటేల్‌ను ఉగాండా పార్లమెంటు నిన్న స్పీకర్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నది.

సర్ జాన్ గ్రిఫిన్ గతనెల 9 వ తేదీన రాజీనామా ఇవ్వడం దృష్ట్యా ఈ ఎన్నిక జరిగినది.

శ్రీ పటేల్ వయస్సు 37 సంవత్సరాలు. భారతదేశంలో నడియాడ్ అనే పట్టణం ఆయన జన్మస్థానం. బొంబాయి యూనివర్శిటీలో విద్యనభ్యసించారు. ఉగాండాకు గత యేడాది అక్టోబర్ 9 వ తేదీని స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత శ్రీ పటేల్ ఉగాండా పౌరసత్వాన్ని స్వీకరించారు.

'దేశరక్షణకు సమగ్రంగా స్వశక్తిని వృద్ధిచేసుకోవాలి'
—: x :—
అధికోత్పత్తిసాధనకు అందరు శ్రద్ధవహించాలని బందరు సభలో శ్రీ రఘురామయ్య, శ్రీ సంజీవయ్యలప్రబోధం

బందరు, ఫిబ్రవరి 5 :— అఖిల భారత కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ డి. సంజీవయ్యకు భారత రక్షణ వస్తూత్పత్తి శాఖా మంత్రి శ్రీ కొత్త రఘురామయ్యకు బందరు మునిసిపాలిటీ నిన్నపౌర సన్మానం చేసింది. మునిసిపల్ చైర్మన్ శ్రీ సన్నాల వేణుగోపాలరావు, కృష్ణాజిల్లా పరిషత్తు చైర్మను శ్రీ మాగంటి అంకినీడు వారికి సన్మాన పత్రాలు సమర్పించారు.

ఆహ్వానసంఘం పక్షాన శ్రీ బూరగడ్డ నిరంజనరావు అతిథులకు స్వాగతం చెప్పారు. కృష్ణాజిల్లా కాంగ్రెసు సంఘం, పట్టణ కాంగ్రెసు సంఘం, పట్టణ యువజన కాంగ్రెసుసంఘం, జిల్లా వెనుకబడిన జాతుల సంఘం, జిల్లా చేనేత కాంగ్రెస్ జిల్లా మహిళా కాంగ్రెసు, పెడన సర్వోదయ వీవర్సుసంఘం కూడా సన్మానపత్రాలు సమర్పించినవి.

శ్రీ సంజీవయ్య, శ్రీ రఘురామయ్యలను పట్టాభి భవనంలో కార్యకర్తల సభానంతరం 12 జతల ఎడ్లు పూన్చిన రథముపై పురవీధుల వెంట ఊరేగింపుతో తీసుకువచ్చారు. జిల్లా కలెక్టరు శ్రీ ఎస్. ఎ. కరీం, కరీం ప్రభుత్వ ప్రభుత్వోద్యోగులు సభకువచ్చారు. పార్కులో సభకు శ్రీ చిన్నకోట వెంకటస్వామినాయుడు అధ్యక్షత వహించారు.

శ్రీ డి. సంజీవయ్య తన ఉపన్యాసంలో ఇలా చెప్పారు:

"దేశ కాలపరిస్థితులు మీకు తెలిసినవే. బుద్ధ భగవానునిపై, పంచశీలపైన నమ్మకం ప్రకటించిన చైనావారు కత్తిదూసి మనపై దాడి చేశారు. 2,400 మైళ్ళకు పైగా వున్న సరిహద్దు సుస్పష్టమైనది. సాంప్రదాయకంగా, చారిత్రకంగా ఒడంబడికలద్వారా సుస్పష్టంగా ఏర్పడినదే అయినా, చైనావారు దానిని కాదంటున్నారు. అందువల్ల రాయబారాలద్వారా వివాదాన్ని పరిష్కరించుకోవాలని శాంతిమార్గగామి శ్రీ నెహ్రూ ప్రయత్నించారు లోగడ. ఉభయ దేశాలు పంచశీలను అనుసరిస్తామని ఉభయ నాయకులూ నెహ్రూ—చౌఎన్—లైలు సంతకాలు చేశారు. ఆ సిరా ఆరకముందే దురాక్రమణకు చైనా సాహసించింది. ఇది చైనావారి నైజప్రవృత్తి.

"సరిహద్దు మధ్య భాగము, తూర్పు,పశ్చిమ భాగాలుగా విభజించవచ్చు. పశ్చిమప్రాంతం విషయం పరిశీలిద్దాం. కాశ్మీరురాజు, చైనారాజు, టిబెట్ ఉన్నతాధికారులు, ఒడంబడిక చేసుకున్నారు. మధ్యభాగం విషయమై మాక్‌మహాన్‌రేఖను సున్నస్పష్టమైనది. ఇక తూర్పున సిక్కిం రక్షణబాధ్యత మనది. ఒడంబడికద్వారా భూటాన్ విషయంలో హిమాలయాలే సరిహద్దు. ఇంత గ్రంథం సాగితే చైనావారు సరిహద్దు తగాదా లేవతీయుటం శోచనీయం. మాక్‌మహాన్‌రేఖ బ్రిటిష్‌వారి ప్రాబల్యంలో జరిగిందికనుక అంగీకరించమంటారు. మరి [illegible] మాక్‌మహాన్ రేఖను అన్నా, చైనా మధ్య అంగీకరింపలేదా ? అంటే జవాబు లేదు.

"పంచశీల వెంటనే చైనావారు దుశ్చర్యలో లడఖ్ ప్రాంతంలో పోస్టులువేసి స్థావరాలు ఏర్పరచుకున్నారు. చివరకు సెప్టెంబరు 8 నుండి దాడి సాగించారు. హోషియార్‌సింగ్, తాతా వగైరా ఎందరో వీరుల నాయకత్వాన మన యోధులు బంగారు అక్షరాలతో లిఖించవలసిన మరపురాని చరిత్రను సృష్టించినారు.

"నా అస్సాము పర్యటనలో నేను తెలుసుకున్న ఉత్తేజకరమైన కథలు భారతావనికి శాశ్వతంగా గర్వకారణ మైనవి."

హిమాలయ పర్వతశ్రేణిలో, యుద్ధరంగంలో శీతాకాలమున ఉన్న పరిస్థితులను చిత్రవిచిత్రంగా వర్ణించి, భారతీయసైనికుల ధైర్యసాహసాలను వర్ణించారు శ్రీ సంజీవయ్య. చైనావారు దొంగవాటు మోసకారీ దాడిని త్రిప్పికొట్టటానికి మన యోధులు సంసిద్ధంగా ఉన్నారన్నారు.

ఆయన ఇంకా యిలా చెప్పారు:

"చైనావారు బాగా నిర్ణయించుకుని ఏమరుపాటున మనపై దాడి సాగించారు. మనమో దేశ పునర్నిర్మాణంలో, పాకిస్తాన్‌నుంచి రక్షణ చర్యలలో నిమగ్నులమై, చైనావారి దురుద్దేశ్యాన్ని ఆకళింపు చేసుకోలేక పోయినాము. చైనా యీ గెలుపును హిట్లర్ తొలివిజయం వంటిదే.

"చైనావారి దాడివల్ల మనలో లోగడ పొడచూపిన అనైక్యత, ప్రాంతీయ, కుల, మత దురభిమానాలు నశించిపోయి ఐక్యత ఏర్పడి దేశ పరువు ప్రతిష్ఠలు నిల్పడానికి ప్రజలు ఒకే త్రాటిపై నిలువగలిగారు.

దురాక్రమణ కారణం

"అసలు చైనా ఎందుకు దాడి జరిపింది ? మరెందుకు తనంతట తానుగా యుద్ధవిరమణ చేసింది ? మన స్నేహ ప్రవృత్తులపై వారికి గల ఈర్ష్య ముఖ్యకారణం. ఆసియా దేశాల నాయకత్వం మనకు దక్కడం వారికి యిష్టం లేదు. పంచవర్ష ప్రణాళికా పరంపరలు మన దేశంలో సాగిపోవడం వారికి హృదయశల్యంగా ఉంది. చైనా దురాక్రమణ భారతదేశంమీద కాదు. ప్రజాస్వామ్యం మీద జరిగిన దాడి.

"కమ్యూనిస్టులు సాయం చేస్తారు, అల్లకల్లోల పరిస్థితులు తెచ్చిపెడతారని నమ్మిఉంటారు. కాని మన కమ్యూనిస్టులుకూడా కేంద్రప్రభుత్వంతో చేయి ఉంటామని తీర్మానించారు. రష్యా తమతో ఉంటుందనుకొని వుండవచ్చు. కాని, వారి చర్యను రష్యా హర్షించక, మిగ్ విమానాలు పంపుతూ, ఫ్యాక్టరీ కూడా పెట్టుకోవడానికి నిపుణులను పంపుతామంటారు. అట్లానే యితర కమ్యూనిస్టు దేశాలవారూను. ఇందుకు జర్మనీలో జరిగిన కమ్యూనిస్టు రాజ్యాల మైత్రి నిదర్శనం.

"దేశంలో ఐక్యత, ధైర్య సాహసాలు వారికి దిగ్భ్రమ కలిగించినవి. అమెరికా, బ్రిటిష్‌వారు విమానాలమీద ఆయుధ సామగ్రిని అందజేయటం చూచి వారికి భయమేర్పడింది. [illegible]

(మిగతా 3 వ పేజీలో)

కృష్ణాజిల్లా కాంగ్రెస్ వ్యవహారాలు
అడ్-హాక్ కమిటీ అవసరం ఉండకపోవచ్చునని శ్రీ భార్గవా భావిస్తున్నారట

హైదరాబాద్, ఫిబ్రవరి 5:— కృష్ణాజిల్లా కాంగ్రెసు కమిటీ పరిస్థితులను, వ్యవహారాలను పరిశీలించడానికై అఖిలభారత కాంగ్రెసుకమిటీ చేత నియమింపబడిన శ్రీ ఎం. పి. భార్గవా, కృష్ణాజిల్లాకు కాంగ్రెస్ అడ్‌హాక్ కమిటీని నియమించాలనే ప్రతిపాదనకు సుముఖంగా లేరని ఇక్కడ నమ్మకంగా తెలిసింది.

శ్రీ భార్గవా తన దర్యాప్తును ముగించుకుని ఢిల్లీ వెళ్లారు. ప్రదేశ్ కాంగ్రెసు నాయకులతో ఆయన జరిపిన చర్చలలో, జిల్లా కాంగ్రెసు కార్యదర్శులలో, ఒకరిపైననే ఎక్కువగా ఫిర్యాదులు వున్నాయని ఆయన సూచన ప్రాయంగా అన్నారట.

శ్రీ ఎం. ఆర్. అప్పారావు రాజీనామా ఇచ్చినందున, కృష్ణాజిల్లా కాంగ్రెసు అధ్యక్ష పదవికి కొత్తవారు ఎన్నికైనప్పుడు ఆ ఆరోపణలు గల కార్యదర్శిని తీసివేస్తే, ఎలాంటి చిక్కు వుండదనీ వ్యవస్థ ఎన్నికలు జరిగేవరకూ ఇప్పటి కార్యవర్గమే కొనసాగవచ్చునని కూడా ఆయన సూచించారట. ఆయన ఈ విషయంలో ఒక సిఫారసును సమర్పిస్తారో లేక ఎ. ఐ. సి. సి. కార్యదర్శి శ్రీ సాదిక్‌అలీకి తెలియజేస్తారో తెలియదు.

జెకోస్లొవేకియా వాణిజ్యప్రతినిధివర్గం
కేంద్రమంత్రి మనూభాయ్‌షాతో చర్చలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5:— శ్రీ నోవాసెక్ నాయకత్వాన ఢిల్లీకి విచ్చేసిన జెకోస్లోవేకియా వాణిజ్య ప్రతినిధివర్గం నిన్న ఇక్కడ అంతర్జాతీయ వాణిజ్యమంత్రి శ్రీ మనూభాయ్ షాను కలుసుకున్నారు.

భారతదేశంలో తయారయే వస్తువులను జెకోస్లొవేకియా ఇతోధికంగా కొనడానికిగల వివిధ ప్రతిపాదనలను గూర్చి వీరు కేంద్ర మంత్రితో చర్చించారు.

భారతదేశంలో తయారయే నూలు వస్త్రాలు, గోనె సంచులు, నూనెలు, మసాలదినుసులు, చర్మంతో తయారయే వస్తువులు ఖరీదు చేయడానికి ప్రతినిధివర్గం ఉత్సుకత కనబరుస్తున్నట్లు తెలుస్తున్నది.

'ఇస్లాం రిపబ్లిక్'గా పాకిస్తాన్ పేరు మార్పు
రాజ్యాంగ సవరణకు పాక్‌ప్రభుత్వ సంకల్పం

కరాచీ, ఫిబ్రవరి 5:— పాకిస్తాన్‌కు 'ఇస్లామిక్ రిపబ్లిక్ ఆఫ్ పాకిస్తాన్' అని పేరుపెడుతూ మార్చి 7 న ఢాకాలో ప్రారంభం కానున్న నేషనల్ అసెంబ్లీ సమావేశంలో పాకిస్తాన్ ప్రభుత్వం, రాజ్యాంగానికి ఒక సవరణను ప్రవేశపెట్టనున్నట్లు నేడిక్కడ అధికారవర్గాలద్వారా తెలియవచ్చింది.

అంటే 1956 రాజ్యాంగం ప్రకారం ఇప్పుడు పేరుకు 'ఇస్లామిక్' అను కొత్తపదం చేర్చబడుతున్నది.

ఈ ప్రతిపాదన శ్రేయస్కరమైంది కాదని కరాచీ వారపత్రిక 'ఔట్‌లుక్' తన సంపాదకీయంలో విమర్శించింది.

పార్లమెంటుకు వినోబాభావే అభినందనలు
కొలంబో ప్రతిపాదనలు ఆమోదించినందుకు

నవద్వీప్, ఫిబ్రవరి 5:— కొలంబో ప్రతిపాదనలను పూర్తిగా బలపరుస్తూ పార్లమెంటు చేసిన తీర్మానానికి ఆచార్య వినోబాభావే నిన్న తమ అభినందనలు తెలియజేశారు.

ఈ నిర్ణయం భారతదేశానికి తటస్థ విధానంపైన, ప్రేమసిద్ధాంతంపైనా, గల నమ్మకాన్ని వ్యక్తీకరిస్తుందని ఆయన అన్నారు.

నవద్వీప్ పట్టణంలో జరిగిన బ్రహ్మాండమైన ప్రార్థనా సమావేశంలో మాట్లాడుతూ చైతన్యస్వామి బోధించిన ప్రేమ సిద్ధాంతాన్ని వివరించారు. మన వంటకాలలో ఉప్పుకు ఎలాంటి ప్రాముఖ్యతగలదో, అలాగే మన జీవితాలలో ప్రేమతత్వానికికూడా అంతే ప్రాముఖ్యత గలదని ఆయన అన్నారు.

శ్రీ బ్రహ్మయ్య విజ్ఞప్తి
(1 వ పేజీ తరువాయి)

నెలకొల్పబడేటట్లు కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ డి. సంజీవయ్య ఢిల్లీలో తమ పలుకుబడిని వినియోగించి కృషిచేయాలని కూడా ఆయన కోరారు.

భారీ విద్యుత్పరికరాల ఫ్యాక్టరీ విషయంలో జరుగుతున్న అన్యాయాన్ని, గత 14 సంవత్సరాలుగా ఆంధ్రప్రదేశ్ పట్ల కేంద్రం చూపుతున్న సవతితల్లి ప్రేమనుగురించి శ్రీ బ్రహ్మయ్య వివరించారు. ఇదే వైఖరి మున్ముందుకూడా కొనసాగినట్లయితే రాష్ట్రంలో కాంగ్రెసు బలహీనం కావచ్చునని, ప్రతిపక్షాలవారు దీనిని అవకాశంగా తీసుకునే ప్రమాదం కలదని, ఈవిషయంలో ప్రజలు ఎంతగానో ఆందోళన చెందుతున్నారని ఆయన విపులీకరించారు.

ఈ విషయంలో తమ శాయశక్తులా కృషి చేయగలమని కాంగ్రెసు అధ్యక్షులు హామీ ఇచ్చారని కూడా శ్రీ బ్రహ్మయ్య తెలియచేశారు.

జనవరి చివరి వారంలో సూర్యాపేట తాలూకాలోని వెంపటి గ్రామంలో ఒక కాంగ్రెస్ కార్యకర్త దారుణంగా హత్యచేయబడిన కారణంగా, శ్రీ బ్రహ్మయ్య అక్కడికి వెళ్ళి తిరిగి వచ్చారు. అక్కడి పరిస్థితులను తాము వివరించామని, తమ అభిప్రాయాలు కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ నాయకులు ముఖ్యమంత్రికి తెలియజేయగలరని ఆయన అన్నారు.

మాణిక్య వీణ

ప్రాచీనులకు వేదాంతం, వ్యాకరణాది శాస్త్రాలూ, యోగాది దర్శనాలూ, కళలూ వాదరాయణులూ ఇలాంటివి తప్ప వైజ్ఞానిక విషయాలలో అంత అభినివేశంలేదని ఒక ప్రథ ఉన్నది.

పాశ్చాత్యులేదో భౌతిక విషయాలపై ఆసక్తి కలవారని, మనమంతా కేవలం ఆధ్యాత్మిక విషయాలలోనే తల మునకలవుతూ ఉంటామని కూడా పలువురు, పలుమారులు అనడం కద్దు.

మన పుట్టుపూర్వోత్తరాలను ఏమాత్రం తెలిసి చూచినవారైనా ఇలా అనుకోవడానికి ఏమాత్రం వీలులేదు.

మనకు ఈ పుట్టుపున కావల ఏమిటి ?— అని ఆలోచనలోపాటు, ఈ పుట్టుపులో ఏలా హాయిగా ఉండడం అన్నది కూడా ఉన్నదే.

ఈ లోకానికి కావల నేమున్నది ? అని ఎంతగా మన మునులు విచారణచేయడానికి పూనుకున్నారో అంతగానూ ఈ లోకంలో ఏమున్నది అని కూడా తర్కించుకొన్నారు.

కేవలం మానసికమైన పరిశోధనలలోనే కాక భౌతికమైన, దైహికమైన పరిశోధనలలో కూడా వారు మునుపెంటి పనిచేసినారు.

• • •

చరక సుశ్రుతాదులలో వెల్లివిరిసిన శరీర పరిజ్ఞానం, రోగనిదాన చికిత్సాదుల ప్రక్రియలూ చూస్తే మనవారు వానికోసం శతథా తమ జీవితాలనే అంకితంచేసి ఎందరెందరో అందులోనేనిమగ్నులైపోయినారని తేటతెల్లమవుతుంది.

అన్నిరకాల వస్తుగుణాలను, రస వేధ సాధనాల వివరాలను, వాని గుణావగుణాలను, వానిని సిందూరం చెయ్యడం, భస్మం చెయ్యడం వగైరాలనుగూర్చి వారు చేసిన పరిశోధనలు, అందులో వారు పొందిన విజయాలు మనకు వానిపై స్ఫూర్తి కన్న అభిలాష అదే స్పష్టం చేస్తూనే ఉన్నవి.

అటు శరీర శాస్త్రంతోనే నాటి పరిజ్ఞానం మొదలు శస్త్ర చికిత్సల దాకా వారు చెందిన విజ్ఞాన మహీరుహాన్ని వూహించుకున్నా చాలు.

ఇటు రసాయనిక శాస్త్రాదులలో అనుషంగికంగానే వారు చేసి తేల్చుకున్న ఫలితాలు పరిశోధనలైనా చాలు.

వారి భౌతిక శాస్త్ర విజ్ఞాన అనంతమని మనకు తెలుస్తుంది.

• • •

వారి ఆ విషయం ఒక్కటే తీసుకున్నా అందుకోసం వారు పరిశోధించిన మందు మాకు లెన్ని ? ఎన్ని తీగెలూ, ఆకులూ, పసరులూ వారు కూలంకషంగా పరిశోధించారు? వారు వానిని ఎన్ని రకాల, ఎంతకాలం ఉపయోగించి ప్రయోగాలు చేసిఉంటే అలా నికరంగా ఇది దీనికి పనుకొస్తుందని తెలుసుకోగలిగారు ?—ఇవన్నీ తెలియవేవే తెలుస్తాయి.

ఒక ప్రాంతంలో మొలిచేవికావు, ఒక కాలంలో మొలిచేవి కాదు—ఎన్నెన్ని వనౌషధులను వారు యావద్భారత దృష్ట్యా పరిశీలించి ఉండాలి ?

అలాగే రస విష గంధకాదులకోసమని ఎంతగా భూగర్భ పరిశోధనలూ అవి కూడా చేసి ఉండాలి.

అలాగే లోహాదులను ఒకదానిని మరొకటిగా మార్చే జతనంలో వారెంత కృషి చేయనిది రసవాదం అంతగా పెరిగింది ?

వీటన్నిటా వారు తమ పరిశోధనా ఫలితాలను ఎంత వివరంగా వ్రాసి ఉంచారు ? ఎంతగా ఈ భౌతిక శాస్త్రాధ్యయనానికి వారు ప్రాముఖ్యమిచ్చారు ?

ఇవన్నీ చూచి కూడా వీరికి ఆధ్యాత్మిక స్ఫూర్తియాలూ, జీవితానంతర చింతాతప్ప మరొకటి లేదంటే ఎలా నమ్మగలం ?

• • •

ఇలా ఒకటి కాదు రెండు కాదు, కోడిపందాలాట మొదలు, అశ్వగజాది పరీక్షలు మొదలు రత్నాలూ రవ్వలూ మొదలైనవాని విశేషమొదలు ప్రతి విషయంగూర్చి వారు అనంతమైన సాహిత్యం సృష్టించారే ?

అవన్నీ కేవలం వూహాపోహాలతో, ప్రయోగిక పరిజ్ఞాన నిరపేకంగా వ్రాశారని అనడానికి ఎన్ని గుండెలు కావాలి ?

అందులోనూ మనకు మిగిలిన గ్రంథ సంతయంకంటే పోయినదే ఎక్కువనేది అందరూ అంగీకరించేదే.

మరి ఉన్నవే ఇన్నున్నవే ఇక పోయిన వెన్ని ?

ఇలాంటివాటిలో వారు చూపిన అనితరసాక్షి అద్వితీయం కదా?

అందువల్లనే మనవారికి భౌతిక విషయాసక్తి లేదనడం అర్థం లేదు. కామశాస్త్రం మొదలు కైవల్య నవనీతం దాకా వారికి అవసరమైనవే— అన్నిటా వారు కృషి చేసినవారే.

• • •

అలా అనంతంగా నడిచిన కృషి కొంతకాలం ఇటీవల ఆగిపోయింది. ఆ దారిలో ఇతర దేశీయులు బ్రహ్మాండంగా కృషి చేశారు, చేస్తున్నారు.

మరి ఇప్పుడు ఆ తెగిపోయిన సూత్రాన్ని ముడి వేసి తిరిగి ఆ పరిశోధనాదులలో ఉత్తీర్ణులు కావటం, అందుకై మనలో కొందరు జీవితాలను అంకితం చేసివేయడం అవసరం కాదా?

ఇలాకాక అంతా ముందే మనవారు కనిపెట్టేశారు. ఇక వేరే జ్ఞానం లేదనే విపరీత భావమొకటి ఉన్నది.

అది మరీ దారుణాతి దారుణం.

విజ్ఞానానికి అంత మేమిటి ? ప్రజ్ఞకు పరాకాష్ఠ ఏమిటి? జ్ఞానానికి సరిహద్దేమిటి?

అలాకాదు పూర్వమున్నదేదో ఉన్నది. ఇదీతెలుసుకొని మరి ముందుకు వెళ్ళవలసి ఉన్నది.

స్వతంత్ర భారతం జ్ఞాన విజ్ఞానాదులలో లేమి. అందుకనే మనవారు విజ్ఞానశాఖను విద్యారంగంలో అతి ప్రాధాన్యమిచ్చి కృషి చేయనున్నారంటే, అందుకు తగినట్లు పడటం చేయనున్నారంటే సంతోషంగా ఉన్నది.

ఇలానా కొనసాగి, భారతీయులు కేవలం ఆకాశాని కేసే చూడు, భూమినికేసే చూడగలవారే [illegible] ?

—విశ్వం

భారతీయసమైక్యతకు ముగ్ధుడైన సిహనౌక్

ఎట్టి అవాంతరమైనా దేశం ఎదుర్కొనగల స్థితిలో ఉన్నదని వివరణ

కలకత్తా, ఫిబ్రవరి 5:— **అత్యవసర సమయంలో భారతజాతి అంతా ఒక్కపై నిలిచిన ఈ అపూర్వ సంఘటన తనను ముగ్ధునిచేసివేసిందని కంబోడియా రాజ్యాధినేత ప్రిన్స్ సిహనౌక్ నేడిక్కడ డండం విమానాశ్రయంలో విలేఖరులతో ముచ్చటిస్తూ పేర్కొన్నారు.**

దేశసేవకు జీవితాలు అంకితంచేయాలనే ఉత్సుకత, అనన్యధైర్యసాహసాలు భారతప్రజలలో నేడు అపారంగా కానవస్తున్నవని ప్రిన్స్ సిహనౌక్ వెల్లడించారు.

రిపబ్లిక్ దినోత్సవంనాడు ఢిల్లీలో జరిగిన హృదయంగమమైన మరపురాని కవాతుప్రదర్శనం చూస్తే భారతదేశం ఎట్టిప్రమాదాన్నైనా తీవ్రంగా ఎదుర్కొనగలదనే విశ్వాసం కలిగిందని ఆయన వివరించారు. దేశంలో అనేక అభివృద్ధి ప్రణాళికలు తిలకించామని ఇండియా బృహత్తర పారిశ్రామిక దేశమై పల్లెప్రజల జీవనస్థాయి పెరుగగలదని ఆయన పేర్కొన్నారు.

కంబోడియనులకు భారతదేశం స్వంతయింటి వంటిదని తమపర్యటనవల్ల అనేక ప్రయోజనాలు సిద్ధించినవనీ ప్రిన్స్ సిహనౌక్ అన్నారు. ప్రస్తుత పరిస్థితిలో ఇండియాకు అండదండలుగా ఉన్న రాష్ట్రపతి రాధాకృష్ణన్, ప్రధాని నెహ్రూల మేధాసంపన్నత, రాజకీయ చతురత తమకు మాననీయమైనవని ఆయన ప్రశంసించారు.

ప్రాచీన శిల్పాలు, కట్టడాలు, నాగరకతారీతులు ఇండియానుంచి కంబోడియాకు తరలివచ్చినవని ఖ్మేర్ జాతీయప్రతిభకు సరిపడే పద్ధతిలో అవి కంబోడియాలో వర్ధిల్లినవని ప్రిన్స్ సిహనౌక్ వివరించారు.

మద్రాసునుంచి ప్రిన్స్ సిహనౌక్ పయనం

మద్రాసు, ఫిబ్రవరి 5:— కంబోడియా రాజ్యాధినేత ప్రిన్స్ నరోదమ్ సిహనౌక్ సతీసమేతంగా నేటి ఉదయం ప్రత్యేక విమానంలో కలకత్తా వెళ్లారు. వారు మద్రాసులో రెండురోజులు గడిపారు.

మీనంబాకం విమానాశ్రయంలో గవర్నర్ శ్రీ విష్ణురాంమేధి, ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్, ఉన్నతాధికారులు వారికి వీడ్కోలు యిచ్చారు.

ధాన్యపుకంకులమాలతో గవర్నర్ ప్రిన్స్‌ను సత్కరించగా ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్ పుష్పగుచ్ఛాలు సమర్పించారు. కేంద్ర నౌకా నిర్మాణ శాఖమంత్రి శ్రీ రాజబహదూర్‌కూడా వారివెంట కలకత్తా వెళ్లారు.

ఇండియాకు రష్యా విమాన విధ్వంసక రాకెట్లు

అందజేసే విషయం తెలియదని ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5:— ఇండియాకు రష్యా విమాన విధ్వంసక రాకెట్లు సరఫరా చెయ్యడానికి వాగ్దానం చేసిన విషయంలో తనకు లోగట్టు ఏమీ అందలేదని భారత ప్రభుత్వ విదేశాంగశాఖ ప్రతినిధి నేడు యిక్కడ అన్నారు.

కొన్ని విదేశ పత్రికలు ఈ వార్తను ప్రకటించాయి.

రష్యా కొత్తవాణిజ్య ప్రతిపాదనలు

పాకిస్తాన్ ప్రభుత్వం పరిశీలన

కరాచీ, ఫిబ్రవరి 5:— సోవియెట్ యూనియన్ ప్రతిపాదించిన 'కొత్త' వాణిజ్య ప్రతిపాదనలను పాకిస్తాన్ ప్రభుత్వం శ్రద్ధగాపరిశీలిస్తున్నట్లు పాకిస్తాన్ న్యూస్ ఏజన్సీ నేడు అన్నది.

సోవియెట్ యూనియన్‌కు, పాకిస్తాన్‌కు మధ్య యిప్పుడు జరుగుతున్న వాణిజ్యాన్ని పదింతలు హెచ్చింపునే ఈ ప్రతిపాదనలు సూచించినవని పాకిస్తాన్ న్యూస్ ఏజన్సీ అన్నది.

వాణిజ్యంలో వైవిధ్యాన్ని సాధించాలన్న తమ విధానాన్ని పురస్కరించుకొని కమ్యూనిస్టుకూటం రాజ్యాలతో తమవాణిజ్య పరిధిని మార్చుకొనడానికి పాకిస్తానీ అధికారులు సుముఖత్వం వెలిబుచ్చారు.

ఈ కొత్తవిధానం పరంగానే పాకిస్తాన్ కమ్యూనిస్టుచైనాతో యిటీవల ఒడంబడిక చేసుకొంది. పోలెండ్, చెకోస్లోవాకియాలతో కూడా సంప్రదింపులు జరుపుతున్నది.

రెండుదేశాలు ఒక్కొక్కటి 14 కోట్ల రూపాయల విలువమేరకు వాణిజ్యసామగ్రి మార్పిడి చేసుకోవాలనే రష్యా సూచించినట్లు ఈ ప్రకటన వివరించింది.

పాక్ పత్రికలద్వారా ఇండియాపై చైనా విష ప్రచారం

కరాచీ, ఫిబ్రవరి 5:— చైనీస్ ప్రభుత్వం ఇండియాకు వ్యతిరేకంగా చిత్తాలరూపంలో ప్రచారం చెయ్యడానికి పాకిస్తానీ పత్రికలను యిప్పుడు ఉపయోగించుకొంటూవుంది.

ఇంతవరకు పాకిస్తానీ పత్రికలు ఇండియాను 'యుద్ధప్రియ' రాజ్యమనీ, 'సామ్రాజ్యవాదుల చేతి కీలుబొమ్మ' అనీ, దురాక్రమణతత్పర రాజ్యమనీ చిత్రిస్తూ పంపిన పెద్ద పెద్ద వార్తలను ప్రచురిస్తూ వచ్చినది. ఇటీవల పాకిస్తాన్ దిన పత్రికలలో ముఖ్యమైనవి—యింతవరకు చైనా పంపిన చిత్రాలను ప్రచురిస్తున్నది. ఈశాన్య ప్రాంతంనుండి చైనీస్ ఉపసంహరణ, యుద్ధఖైదీలు, సైనిక అప్పగింతలను సూచించే చిత్రాలను ప్రకటిస్తున్నవి. ఇండియాకు తిరిగి అప్పగించడానికి ముందు తమకువిక్కిన భారతీయ తుపాకులను చైనీస్ శుభ్రంచేస్తున్న దృశ్యం వంటి వ్యాఖ్యానాలు కూడా ఈ పత్రికలు ప్రచురిస్తున్నవి.

కేంద్రంచే ఋణసేకరణ

(1 వ పేజీ తరువాయి)

ప్రజలు ఒదన్ను పన్నులు ఎట్టి అభ్యంతరాలు లేకుండా భరించగలరన్న ఆశాభావాన్ని ఆర్థికమంత్రి వెలిబుచ్చారు.

వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు అదనంగా విధించనున్న పన్నులు గురించిన సమాచారం రహస్యంగా వుంచబడింది. కాని యింతవరకు ఏలాటి పన్నులపై అమ్మకం పన్నును, భూమిశిస్తు పన్నును పెంచే అవకాశాలు వున్నాయి. ఆంధ్రప్రదేశ్, ఉత్తరప్రదేశ్ వంటి రాష్ట్రాలు భూమిశిస్తు పన్నును పెంచిన విషయం తెలిసినదే.

కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర ప్రభుత్వం ఋణాలను సేకరించేవి. కాని కేంద్ర ప్రభుత్వం స్వయంగా ఎక్కువ ఋణాన్ని సేకరించవచ్చునని భావిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వాలలో కొన్ని అనుకొన్న లక్ష్యం మేరకు ఋణాన్ని సేకరించడంలో ఇబ్బందులను ఎదుర్కొనేవి.

ఈ ఆర్థిక సంవత్సరంలో ప్రతి రాష్ట్రం సేకరించిన ఋణానికి తక్కువకాకుండా కేంద్ర ప్రభుత్వం ప్రతి రాష్ట్ర ప్రభుత్వానికి ఋణాన్ని సేకరించి అందజేయడానికి హామీ యిచ్చింది. కేంద్ర ప్రభుత్వమే దేశమంతటా ఋణాన్ని సేకరించినప్పటికీ రాష్ట్రాలలో విద్యుచ్ఛక్తి బోర్డులు మొదలైనవి ఋణాలను సేకరించడానికి ఎట్టి అడ్డంకులు వుండవు.

న్యూయార్కు ప్రత్తి

న్యూయార్కు, ఫిబ్రవరి 6:—

నేటి ఓపెనింగ్	34.50
నేటి క్లోజింగ్	34.56

ప్రభుత్వ ప్రైవేటు రంగాలలో గృహ నిర్మాణ పథకాలు

అధిక ప్రాధాన్యం యివ్వాలని రాష్ట్ర మంత్రుల సిఫార్సు

బొంబాయి, ఫిబ్రవరి 5:— ప్రభుత్వ ప్రైవేట్ రంగాలలోని ప్రతి పరిశ్రమకార్మికులకు గృహవసతిని కల్పించాలని రాష్ట్రాల గృహ నిర్మాణశాఖ మంత్రులు నిన్న జరిగిన సమావేశంలో సిఫార్సు చేశారు. కార్మికులకు గృహాలను నిర్మించడానికి అవసరమైన భూమిని సేకరించినప్పుడే పరిశ్రమల స్థాపనకు లైసెన్సులను యివ్వాలని రాష్ట్ర మంత్రులు నిర్ణయించారు.

అత్యవసర పరిస్థితిలో పారిశ్రామిక గృహనిర్మాణ పథకాలకు అధిక ప్రాధాన్యం యివ్వాలని కూడా మంత్రులు అభిప్రాయపడ్డారట. కార్మికులకు మంచి గృహ వసతిని నెలకొల్పినప్పుడు ఉత్పత్తి పెరుగగలదని సమావేశంలో మంత్రులు వాదించారు.

రాష్ట్రాల గృహ నిర్మాణ పథకాలకు కేంద్ర సహాయంలో పెద్దఎత్తున కోత విధించినందున కేంద్ర గృహనిర్మాణ బోర్డుకు జీవిత భీమా కార్పొరేషన్ యివ్వనున్న 10 కోట్ల రూపాయలను వినియోగించాలని రాష్ట్ర మంత్రులు సూచించారు. గృహనిర్మాణ పథకాలకు అదనంగా సొమ్మును జీవితభీమా కార్పొరేషన్ అందజేయనున్నదీ లేనిదీ పరిశీలించగలమని కార్పొరేషన్ అధ్యక్షుడు శ్రీ బి. కె. కౌల్ మంత్రులకు హామీ యిచ్చారు.

భారతీయ యుద్ధ ఖైదీల జాబితా

మరి 820 మంది పేర్లు ప్రభుత్వానికి అందినవట

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5:— ఇండియా ఉత్తర సరిహద్దులపై చైనీస్ దండయాత్ర జరిపిన సందర్భంలో ఖైదీలుగా పట్టుబడిన మరి 820 మంది జాబితా భారత రెడ్‌క్రాస్ సంస్థద్వారా భారత ప్రభుత్వానికి అందినట్లు విదేశాంగశాఖ ప్రతినిధి ఒకరు నేడు యిక్కడ పేర్కొన్నారు.

చైనీస్ అధీనంలో మొత్తం 2156 మంది భారతీయులు ఖైదీలుగా వున్నారు. వీరిలో 453 మంది పేర్లు యింతకుముందే భారత ప్రభుత్వానికి అందినవి.

మద్రాసు, ఫిబ్రవరి 5:— మద్రాసు సమీపంలో ఆవడివద్ద సహజవాయువు లభ్యం కాగలదని భూగర్భ పరిశోధనవల్ల తేలింది. ఈ ప్రాంతంలో ఇప్పటికే సర్వే కొనసాగుతున్నదని భూగర్భ పరిశోధక శాఖ ప్రతినిధి నేడు ప్రకటించారు.

అన్యదేశాలపై పెత్తనానికి ప్రాకులాట సామ్యవాద సిద్ధాంతాలకే విరుద్ధం

—: x :—

కమ్యూనిస్టుదేశాలు ఈ విషయంలో ఇంపీరియలిస్టులనే అనుసరిస్తున్నవని ఆఫ్రేషియన్‌సభలో ప్రెసిడెంట్ నైరేరీ ఉద్ఘాటన

మోషీ, టాంగన్యీకా ఫిబ్రవరి 5:— **దారిద్ర్య నిర్మూలనకు సోషలిజం ఒక్కటే శరణ్యమన్న విషయాన్ని ఆసియా, ఆఫ్రికాలలోని ప్రతి ఒక్క దేశం అంగీకరించినదని. అయితే దాన్ని సాధించడానికి మార్గాలు బాలా కలవని టాంగన్యీకా ప్రెసిడెంట్ జూలియస్ నైరేరీ నిన్న ఇక్కడ ఆఫ్రేషియన్ సమైక్యతా సంఘం మహాసభకు ప్రారంభోత్సవం జరుపుతూ ఉద్ఘాటించారు.**

సోషలిస్టు దేశాలు ఇంపీరియలిస్టుల అడుగుజాడలలో నడవడం తగదని, ఇంపీరియలిస్టు దేశాలను దేనికైతే విమర్శించడం జరుగుతున్నదో ఆ తప్పుడు పనులను సోషలిస్టు దేశాలు చెయ్యరాదని ఆయన అన్నారు.

సరికొత్త ప్రమాదం

''వలసతత్వ శక్తులు పలాయనం చిత్తగిస్తున్నాయి. మన కర్తవ్యం ఏమిటంటే వాటిని ఇంకా వెనక్కి, వెనక్కి తరిమివెయ్యాలి. వలస దేశాలలోని ప్రజలందరికి తప్పనిసరిగా స్వాతంత్ర్యం సిద్ధిస్తుంది. అయితే ఆఫ్రేషియన్ దేశాలను తిరిగి మళ్ళీ విషవ్యూహంలో ఇరికించడానికి అగ్రరాజ్యాలు ఒక దానితో ఒకటి పోటీ పడుతూ ముందుకు ఎగబడుతున్నాయి. సైనిక చర్యలద్వారాగాక, కుటిల రాజనీతిద్వారాను, ఆర్థిక సహాయం పేరుతోను ఆఫ్రేషియన్ దేశాలను తిరిగి మళ్ళీ పరదాస్యంలో ముంచెత్తడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఆసియా వాసులు, ఆఫ్రికన్లు తమలో తాము కలతలు పెంచుకొని పరస్పరం కయ్యానికి దిగినట్లయితే మనంతట మనమే ఈ వలలో చిక్కుకున్నవారమవుతాము. కాబట్టి ఆఫ్రేషియన్ ప్రజలంతా ఐక్యతతో నిలచి ఈ నూతన ప్రమాదాన్ని ఎదుర్కోవాలి'' అని అన్నారు శ్రీ జూలియస్ నైరేరీ.

ప్రెసిడెంట్ నైరేరీ తమ ప్రసంగంలో ఇంకా ఇలా అన్నారు :

''ఈ సందర్భంలో మనం మరొక ముఖ్య విషయాన్ని కూడా గమనించాలి. ఇంపీరియలిస్టు దేశాల వారిని మనం ఎట్టి అన్యాయమైన చర్యలకు ఒడబడుతున్నారని ఆరోపిస్తున్నామో అట్టి చర్యలను మనలో ఏ ఒకరూ కూడా తలపెట్టకూడదు. ఒక స్వతంత్ర దేశంయొక్క ఆంతరంగిక వ్యవహారాలలో జోక్యం చేసుకొనడంగాని, లేదా తిరుగుబాటు వర్గాలవారితో కలహానికి దిగడంగాని, లేక కీలుబొమ్మ ప్రభుత్వాలు నెలకొల్పడంగాని, మొదలైన చర్యలకు ఎప్పుడైతే మనం పూనుకొనడం జరుగుతుందో ఇంపీరియలిస్టు దేశాలు తెచ్చిపెడుతున్న కొత్త ప్రమాదం నుంచి రక్షించుకొనే శక్తిని ఆ క్షణంలోనే మనం కోల్పోయినవార మవుతాము.

''మనలో మనకుగల విభేదాలను ఒకరి హక్కులను ఒకరు గౌరవించడంద్వారాను, వాటిని పరిరక్షించడానికి పరస్పరం కృషిచేయడంద్వారాను పరిష్కరించుకోవచ్చు. ప్రతిదేశానికి తాను కోరిన ప్రభుత్వాన్ని నెలకొల్పుకునే హక్కుఉండాలి. వారు ఎన్నుకొన్న నాయకులు సరియైనవారు కారని మనకు అనిపించవచ్చు. నూతన ప్రభుత్వాన్ని ఎన్నుకొనడంలో ప్రజలు తప్పుచేశారని మనం అనుకోవచ్చు. అయినప్పటికీ ఒక దేశంయొక్క ఆంతరంగిక వ్యవహారాలలో జోక్యం చేసుకోవడానికి దాన్ని ఆధారంగాతీసుకొనడానికి ఎన్నటికీ వీలులేదు.

''ఇంపీరియలిస్టులపై దుమ్మెత్తిపోయడం సులభమే అయితే మనలో కొందరు చేస్తున్నట్టు మన ద్వేషం అంతటినీ నిత్యం దాని మీదనే కేంద్రీకరించడం మంచిదికాదు. ప్రపంచంలో మనం ఒక్కరమే గొప్పవారమనీ, అన్ని కాలాలలో, అన్ని విషయాలకు, స్వాతంత్ర్య సాధనకుగాని, ఆర్థిక పునర్నిర్మాణానికిగాని పోరాటం సాగిస్తున్న అన్నిదేశాల వారికీ మనమే దారి చూపగల మనుకోవడం పొరపాటు. ప్రతిదేశం తనకు తోచిన విధంగా తన జీవితాన్ని తానే మలుచుకోవాలి.

''స్వాతంత్ర్య సాధనకై పోరాటం సాగించడంలోని ముఖ్యప్రయోజనాలలో మన మంచిచెడ్డలను గురించి మనకు మనమే ఆలోచించుకొనే హక్కు సంపాదించడం ఒకటి. ఆఫ్రేషియన్ దేశాలవారమైన మనము ఇతరులనుంచి కోరుతున్న విధంగానే పరస్పరం ఒకరి నొకరు గౌరవించుకోవాలి. అంటే దీని అర్థం—మనలో మనకుగల విభేదాలను మిత్రభావంతో, సమానత్వ ప్రాతిపదికపై చర్చలద్వారా, ఒకరి కొకరు నచ్చచెప్పుకొనడంద్వారా పరిష్కరించుకోవాలి'' (సభలో హర్షధ్వానాలు.)

సోషలిస్టుదేశాలలో వర్గవిభేదాలు

సోషలిజాన్ని గురించి ప్రస్తావిస్తూ (రష్యా, చైనా పేర్లు ఎత్తకుండా) ప్రెసిడెంట్ నైరేరీ ఇంకా ఇలా అన్నారు :

''జాతీయ సంపత్తిని వ్యక్తిప్రయోజనాల కోసం, లేక అధికారంకోసం, లేక ఇతరులను అణచివేసే వారిపై పెత్తనం చెలాయించడం కోసం సాధనంగా వినియోగించరాదనేది సోషలిజంయొక్క ప్రధాన ఆశయం. కాని, అంతర్జాతీయంగా చూసినట్లయితే దీనికి భిన్నమైన పరిస్థితి మనకు గోచరమవుతుంది. సోషలిస్టు దేశాలలో కూడా వర్గవిభేదాలు రోజురోజుకు పెచ్చుపెరుగుతున్నాయి. కాపిటలిస్టు దేశాలలో పేద దేశాలు, ధనిక దేశాలు ఉన్నట్లు గానే సోషలిస్టు ప్రపంచంలో కూడా పేద దేశాలు, ధనిక దేశాలు ఉన్నాయి.

''మనుషైక కుటుంబంలో తాము కూడా సభ్యులమని చెప్పుకొంటున్న సోషలిస్టు దేశాలు ఇంతకు పూర్వం కాపిటలిస్టు దేశాలు ఏ నేరాన్నైతే చేశాయో అదే నేరాన్ని ఇప్పుడు చేస్తున్నాయి. తమ సంపత్తిని అంతర్జాతీయస్థాయిలో కాపిటలిస్టు ప్రయోజనాలకోసం, అంటే అధికారం, పరువు ప్రతిష్ఠలను సాధించడంకోసం వినియోగిస్తున్నాయి. ఈ రూపేణా వర్గపోరాటం అనేది జాతీయ పరిధినుంచి అంతర్జాతీయ పరిధిలోకి మారి మనకు ఇరువైపులా సోషలిస్టులు, కాపిటలిస్టులు ఒకరితో ఒకరు పోటీపడుతున్న పరిస్థితిని మనం ఇప్పుడు ఎదుర్కొంటున్నాము. ఆర్థికంగాగాని, రాజకీయంగాగాని ఇతరులపై అధికారంకోసం తాపత్రయపడడం సోషలిస్టు సిద్ధాంతాలకు పూర్తిగా విరుద్ధం. ఈ రెండింటికే పొత్తు కుదరదు.''

మోషీలో నిన్న ప్రారంభమయిన ఈ మహాసభకు 60 దేశాలనుంచి మొత్తం 400 మంది ప్రతినిధులు హాజరైనారు. టాంగన్యీకా హోమ్ మంత్రి ఓస్కార్ కంబోనా సభకు అధ్యక్షునిగా వ్యవహరిస్తారు.

మహాసభ జయప్రదం కావాలని కోరుతూ వివిధ దేశాల అధినేతలు సందేశాలు పంపారు. ప్రారంభ సమావేశంలో అవి చదివి వినిపించబడ్డాయి.

నెహ్రూ సందేశం

ప్రధాని నెహ్రూ తమ సందేశంలో ఆఫ్రేషియన్ దేశాల మధ్యగల సంబంధాలను గూర్చి ప్రస్తావిస్తూ విదేశ ప్రాబల్యం నుంచి విముక్తి పొందడానికి సాగిస్తున్న పోరాటం విషయంలో నైతేనేమి, ఆర్థికంగాను, రాజకీయంగాను, సాంఘికంగాను వెనుకబడి ఉండడంలోనైతేనేమి ఈ దేశాల మధ్య ఎంతైనా సాదృశ్యం కలదని, ఈ దుస్థితినుంచి బైటపడే నిమిత్తం ఈ దేశాలలోని ప్రజలంతా ఒకరితో ఒకరు చేతులు కలపడానికి ఆకాంక్షిస్తున్నారని అన్నారు. బాండుంగ్, బెల్‌గ్రేడ్ సభలలో నిర్దేశించబడిన సూత్రాలకు భారతదేశం కట్టుబడి ఉన్నదని శ్రీ నెహ్రూ తమ సందేశంలో పునరుద్ఘాటించారు.

శ్రీ నెహ్రూ తమ సందేశంలో ఇంకా ఇలా అన్నారు:

''భారతీయులమైన మేము శాంతికి అలవాటుపడి ఉన్నాము. శాంతియుత సహజీవన సిద్ధాంతాల పట్ల మాకు పరిపూర్ణమైన విశ్వాసం ఉంది. ఇటీవల మా దేశంపై జరిగిన దురాక్రమణ ఈ సిద్ధాంతాలపట్ల మా విశ్వాసాన్ని వీసమెత్తుకూడా సడలింపజెయ్యలేదు.''

ప్రధాని నెహ్రూ సందేశం వినిపించినప్పుడు సభలో పెద్ద పెట్టున కరతాళ ధ్వనులు చెలరేగినవి.

చౌ ఎన్—లై సందేశం

చైనా ప్రధాని చౌ ఎన్—లై ఒక సందేశం పంపుతూ ''అమెరికన్ ఇంపీరియలిస్టుల నాయకత్వం క్రింద విజృంభిస్తున్న యుద్ధోన్మాద శక్తులను, దురాక్రమణ శక్తులను ప్రతిఘటించడంతో ఆఫ్రేషియన్ దేశాలకు చైనా అండగా నిలబడుతుందని'' పేర్కొన్నారు.

ఇండియా — చైనా సరిహద్దు వివాదాన్నిగురించిగాని, చైనా — రష్యా విభేదాలను గురించిగాని చౌ ఎన్—లై తమ సందేశంలో పేర్కొనలేదు.

చైనాప్రతినిధి ప్రసంగం

చైనీస్ ప్రధాన ప్రతినిధి శ్రీ లియూనింగ్గియో మహాసభ రెండవ సమావేశంలో ప్రసంగిస్తూ, అంతర్జాతీయ సమస్యలను సమిష్టిగా పరిష్కరించుకోవాలని, ప్రపంచాన్ని ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను, మానవకోటి భవిష్యత్తును ఏవో ఒకటి రెండు అగ్రరాజ్యాలు నిర్ణయించడానికి పూనుకోవడం జరిగినట్లయితే అది దుస్సాహసమేగాక, ప్రస్తుతకాలానికి విరుద్ధమైన విషయమని ఉద్ఘాటించారు.

అటువంటి ప్రయత్నాలు విఫలంకాక తప్పవని, వాటికి బాధ్యులైన వారిని చరిత్ర ఖండించి తీరుతుందని ఆయన అన్నారు.

చైనా విధానాన్ని సమర్థిస్తూ ఇంపీరియలిస్టులు, అభివృద్ధినిరోధకులు చైనాను యుద్ధోన్మాదిగా చిత్రిస్తూ విషప్రచారం సాగిస్తున్నారని ఆరోపించారు.

దక్షిణాఫ్రికాతో వాణిజ్యం బహిష్కరణ

దక్షిణాఫ్రికానుంచి పారిపోయి ప్రవాస జీవితం గడుపుతున్న ఆఫ్రికన్ నేషనల్ కాంగ్రెస్ నాయకులు నిన్న ఇక్కడ ఆఫ్రేషియన్ సభలో పాల్గొనడానికి వచ్చిన జపానీస్ ప్రతినిధులను కలిసికొని దక్షిణాఫ్రికా వాణిజ్యాన్ని నిషేధించే విషయంపై జపాన్‌లో ఆందోళన సాగించ వలసినదిగా వారిని కోరినట్లు సమావేశ వర్గాలవారు వెల్లడించారు.

బహిష్కరణ ప్రతిపాదనను జపానీస్ ప్రతినిధులు సూత్రరీత్యా అంగీకరించినట్లు తెలుస్తున్నదని కూడా ఈ వర్గాలవారు అన్నారు.

రక్షణకృషికి తోడ్పడే వాలంటీర్ల నమోదుకు రాష్ట్రమంతటా కేంద్రాలు

—జిల్లాకలెక్టర్లకు ప్రభుత్వం ఆదేశం

హైదరాబాద్, ఫిబ్రవరి 5 :— **స్వచ్ఛందంగా రక్షణకృషికి తోడ్పడడానికై ముందుకువచ్చే వారిని నమోదు చేసుకొనడానికి జిల్లా, బ్లాకు, మునిసిపల్ స్థాయిలలో తక్షణం రిజిస్ట్రేషన్ కేంద్రాలు నెలకొల్పవలసిందని రాష్ట్రప్రభుత్వం జిల్లా కలెక్టర్లను ఆదేశించింది.**

గ్రామాలలో కూడా నమోదుచేసుకొనడానికి ఏర్పాట్లు జరుగగలవట.

కేంద్ర పౌరసమితి నిర్ణయం ప్రకారం రక్షణ కృషిలో పాల్గొనడానికి దేశ ప్రజానందోహంలో కలిగిన వివరీతమైన ఉత్సాహచైతన్యాలను సక్రమపథంలో మలచడానికి అన్నివర్గాల నుండి స్వచ్ఛంద సేవకులను నమోదుచేసి శిక్షణ నివ్వాలని రాష్ట్రప్రభుత్వం తీర్మానించింది.

ప్రస్తుతానికి జాతీయ వాలంటీర్ రైఫిల్ దళాలు, ఎన్. సి. సి., పౌరరక్షణ వ్యవస్థ, హోంగార్డులు మున్నగువాటికే వాలంటీర్లను నమోదు చేస్తారు.

జాతీయ రైఫిల్ దళానికి 18—35 మధ్య వయస్కులను నమోదుచేయగా, ఎన్. సి. సి. కి కళాశాల విద్యార్థు లందరినీ నమోదుచేయడం జరుగుతుంది. 18—45 మధ్యవయస్కులకు తుపాకీ యుద్ధం, రక్షణ, ప్రథమచికిత్స, హోంగార్డుల శిక్షణ యిస్తారు. ఇవి పౌరరక్షణ వ్యవస్థకు నమోదుచేసే అభ్యర్థులకిచ్చే శిక్షణలు.

ప్రాథమికోపాధ్యాయులను తొలగించకుండా చర్యలు

రు. 20 లక్షలు కేటాయించాలని విద్యాశాఖ డైరెక్టర్ సూచన

(ఆంధ్రప్రభ విలేఖరి)

హైదరాబాదు, ఫిబ్రవరి 5:— నిర్బంధ విద్యావిధాన పథకం క్రింద నియమించబడిన ప్రాథమికోపాధ్యాయులను తొలగించకుండా నిలుపుదల చేయడానికి 20 లక్షల రూపాయలను ఈ ఏడాది కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వానికి విద్యాశాఖ డైరెక్టర్ సూచించారు.

ఈ సంవత్సరం నిర్బంధ విద్యావిధాన పథకం క్రింద చేర్చుకున్న ప్రాథమిక ఉపాధ్యాయులలో 1600 మందిని తీసివేయాలని ప్రభుత్వం నిర్ణయించిన విషయం తెలిసినదే. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల ఉపాధ్యాయులలో ఆందోళన బయలుదేరింది.

సాయంకాలం తరగతులకు హాజరయే పి. యు. సి విద్యార్థులు

వారి కోర్సును సంవత్సరానికి పరిమితం చేయనున్నట్లు వెల్లడి

(ఆంధ్రప్రభ విలేఖరి)

హైదరాబాదు, ఫిబ్రవరి 5:— ఆంధ్ర యూనివర్సిటీక్రింద సాయంత్రం సమయాన నిర్వహించే పి. యు. సి. కోర్సు కాలపరిమితి వచ్చేసంవత్సరంనుండి ఒక ఏడాది వరకు మాత్రమే వుండగలదని వైస్ చాన్సలర్ డాక్టర్ ఎ. యల్. నారాయణ తన్నుకలుసుకొన్న ప్రతినిధివర్గానికి తెలియచేశారు.

యూనివర్సిటీ సిండికేటు రెండురోజుల క్రిందట సమావేశమై ప్రస్తుతం సాయంత్రం క్లాసులకు హాజరయ్యే పి. యు. సి. కోర్సు విద్యార్థులు సెప్టెంబరు పరీక్షలకు హాజరగునట్లు వసతి కల్పించుటకు నిర్ణయించారని ఆయన తెలియజేశారు.

శ్రీ పి. శ్రీరామమూర్తి నాయకత్వాన ప్రతినిధివర్గం వైస్ చాన్సలర్‌ను కలుసుకొని సాయంత్రంపూట క్లాసులకు హాజరయ్యే పి. యు. సి. విద్యార్థుల కోర్సు సంవత్సరానికి పరిమితం చేయాలని విజ్ఞప్తిచేశారు.

కాటంగా పోలీస్ శాఖపై అధికారం

శ్రీ ఇలియో స్వీకారం

ఎలిజబెత్‌విల్, ఫిబ్రవరి 5:— కాటంగాపోలీస్ దళంపై అధికారాన్ని కాంగో కేంద్రప్రభుత్వం కాటంగాలో నియమించిన మంత్రి శ్రీ జోసెఫ్ ఇలియో నేడు అధికారరీత్యా స్వీకరించారు.

కాటంగీస్ పోలీస్‌దళం జాతీయ పోలీస్‌శాఖ డైరెక్టర్ శ్రీ ఆస్కార్‌సుగోమా కంట్రోల్ క్రింద వుండగలదని శ్రీ ఇలియో అన్నారు.

సమష్టిమార్కెట్ బ్రిటన్‌ల మధ్య రాజీమార్గం

ఫ్రెంచి ప్రధాని ప్రకటన

పారిస్, ఫిబ్రవరి 5:— సమిష్టి మార్కెట్, బ్రిటన్ ఆర్థిక ప్రయోజనాలను సమన్వయపరచి, అందరకు ఆమోదయోగ్యమైన ఒక రాజీమార్గం రూపొందించడం సాధ్యంకాగలదన్న ఆశాభావాన్ని ఫ్రెంచిప్రధాని జార్జి పాంపిడవు వెలిబుచ్చారు.

యూరప్ సమిష్టి మార్కెట్‌తో బ్రిటన్ భవిష్యత్తులో ప్రవేశించడం తథ్యమని, కాని సమిష్టి మార్కెట్ నిబంధనల క్రిందనే అది సాధ్యం కాగలదని ఫ్రెంచిప్రధాని స్పష్టంచేశారు. బ్రిటన్ సభ్యత్వంపై బ్రసెల్స్ చర్చలు విఫలమయినంత మాత్రాన పశ్చిమయూరప్ సమైక్యతకు నష్టం కలగదని భావించడం లేదని ఫ్రెంచి ప్రధాని అన్నారు.

కెనడాపై విదేశాంగ శాఖ ప్రకటన

తాను స్వయంగా బాధ్యత వహిస్తానని శ్రీ రస్కు వివరణ

వాషింగ్టన్, ఫిబ్రవరి 5:— అమెరికాను కెనెడియన్ ప్రభుత్వం క్రిందటి వారంలో నిశితంగా విమర్శించడానికి కారణమైన విదేశాంగ శాఖ ప్రకటనకు తాను స్వయంగా బాధ్యత వహిస్తానని అమెరికన్ విదేశాంగ మంత్రి శ్రీ డీన్ రస్కు నిన్న అన్నారు.

సెనెట్ కెనెడియన్ వ్యవహారాల ఉపసంఘం సమావేశంలో అమెరికా, కెనడాల సంబంధాలు క్లిష్టం కావడానికి గల కారణాలను రెండుగంటల పాటు వివరించిన సందర్భంలో శ్రీ రస్కు పైవిధంగా అన్నారు.

ఉపసంఘం అధ్యక్షుడు సెనెటర్ జార్జి ఐకెన్ (రిపబ్లికను) ఈ రహస్య సమావేశానికి పిమ్మట పత్రికా ప్రతినిధులతో ప్రసంగిస్తూ అణ్వస్త్ర రక్షణ విధానంపై కెనెడియన్ పార్లమెంటులో అతి ముఖ్యమైన చర్చజరుగుతున్న సమయంలో అమెరికన్ విదేశాంగశాఖ చేసిన ఈ ప్రకటనకు తానే పూర్తి బాధ్యత వహిస్తానని శ్రీ రస్కు అన్నట్లు వివరించారు.

ఇది కెనడా ఆంతరంగిక వ్యవహారాలలో అవసరంమారిన జోక్యం అని కెనెడియన్ ప్రధాని శ్రీ జాన్ డిఫెన్‌బేకర్ అన్నారు.

ఈ ప్రకటనపట్ల గత శుక్రవారమే శ్రీ రస్కు తన విచారాన్ని వెలిబుచ్చినప్పటికీ కెనెడియన్‌బలాలను అణ్వస్త్ర సన్నద్ధం చెయ్యడం విషయమై అమెరికా వైఖరి మారబోదని కూడా శ్రీ రస్కు నేడు అన్నారు.

దేశంలో ఆరు నదీ జలాలబోర్డులఏర్పాటు

—: x :—

కేంద్రప్రభుత్వ నిర్ణయం; ఇతర అంతరరాష్ట్ర నదులపై బోర్డుల ఏర్పాటుకు సంప్రతింపులు సాగిస్తున్నట్లు వార్త

(ఆంధ్రప్రభ విలేఖరి)

ఢిల్లీ, ఫిబ్రవరి 5:— దేశంలో ఆరు అంతర రాష్ట్ర నదుల విషయమై వెంటనే నదీజలాల బోర్డులను నెలకొల్పాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. మహానంది, మాహీ, తపతి, సట్లెజ్ బియాస్, రావీనదులపై బోర్డులను నెలకొల్పడానికి అంగీకారం కుదిరింది.

మిగిలిన నదుల విషయంలో నదీజలాల బోర్డులను నెలకొల్పడానికి ఆయా రాష్ట్ర ప్రభుత్వాల అంగీకారాన్ని పొందే నిమిత్తం కేంద్రం సంప్రతింపులు సాగిస్తూ వుంది.

కృష్ణా గోదావరి జలాల కమిషన్‌కు అధ్యక్షుడుగా వ్యవహరించిన శ్రీ గుల్హాటీని నదీజలాల బోర్డులను నెలకొల్పడానికి సంబంధించిన ఏర్పాట్లను చూడడానికి కేంద్ర ఇరిగేషన్ శాఖలో స్పెషల్ ఆఫీసర్‌గా నియమించడం జరిగింది.

నదీజలాలపై అంతర రాష్ట్ర వివాదాలను నివారించి, నదీజలాల వినియోగాన్ని క్రమబద్ధం చేయడం ఈ బోర్డుల ప్రధాన బాధ్యత అని తెలుస్తున్నది.

నదీజలాలను పూర్తిగా వినియోగించుటకై రాష్ట్ర ప్రణాళిక పథకాలను సమన్వయపరచి ఈ బోర్డులే స్వయంగా కొన్ని పథకాలను రూపొందించగలవు. ఈ పథకాలను అమలు జరపవలసిందని రాష్ట్ర ప్రభుత్వాలకు నదీజలాల బోర్డులు సలహా యివ్వగలవు. భూసార సంరక్షణ పథకాలను అమలు జరపడానికి కూడా ఈ బోర్డుల సహాయం రాష్ట్రాలకు అందగలదు.

సంజీవయ్య ప్రబోధం

(2 వ పేజీ తరువాయి)

మెచ్చుతగినవి. సదియాక్ గ్రామ ప్రజలు అసలు ఈ క్లిష్టపరిస్థితులలో ఆ ప్రాంతంనుండి కదలనే లేదు. విమానాశ్రయం మొదట నిర్మించి సైన్యానికి అందజేశారు.

''రక్షణ నిధికి అట్టడుగు ప్రజానీకం మున్నిపలు స్త్రీవర్గం నుండి అన్ని తరగతులవారూ విరాళాలు అందచేస్తున్నారు. అమెరికా, బ్రిటనులు ఆధునిక ఆయుధాలు అందించారు. ఎంతకాలం యిస్తారు ? మన ఆయుధసామగ్రి మనమే తయారుచేసుకోవాలి. రఘురామయ్యగారు అందుకు నియమింపబడ్డారు. మన తటస్థ విధానం వల్లనే 70 దేశాలవారు చైనాను నిరసిస్తూ, మనకు బాసటగా నిలిచారు. రష్యా మన పక్షాన స్నేహంగా ఉండటానికి కారణమయింది.

''కొలంబో ప్రతిపాదనలు మనకు అంగీకారమైనవి. చైనావారు అంగీకరించటం లేదు. పరిస్థితులు ఏటువచ్చి ఏటు పోయినా, దేశాన్ని సైనికంగా,పటిష్ఠంగాచేయవలసిన అవసరం ఎంతైనా వుంది'' అనికూడా ఆయన చెప్పారు.

మంత్రి శ్రీ రఘురామయ్య యిలా ప్రసంగించారు: ''నా ఉద్యోగం కష్టతరమైనది. చైనాతో మనకు ప్రస్తుతము వున్న సంఘర్షణ చాలా తీవ్రమైనది. ఈ నాటితో అంతమయ్యేది కాదు. మనము చైనాపై ఉంచిన నమ్మకము వమ్ముచేసుకున్నాము.నమ్మించి మోసగించినవానిని ఎన్నటికీ నమ్మరాదు. కొలంబో ప్రతిపాదనల ఫలితంగా వారితో సంప్రదించ అవకాశ మేర్పడినా, వారు ఆక్రమించిన ప్రతి అంగుళం వదిలిపోయినా వారునమ్మతగినవారుకారు. యుద్ధకార్యక్రమాలు మారువేషాలతో మిషనరీలుగా, సామాన్య ప్రజలలె సమీపించి, కాల్చిన కిరాతకులు వీరు.

''నిరంకుశ ప్రభుత్వం, స్వదేశంలో జరిగేది, పైకి చెప్పుకోకపోగా, తన వారికే చెప్ప నవసరం లేనివారు. ప్రజాస్వామ్యమైన మనం నమ్మ తగ్గ వారు కారు. 10సంవత్సరములలోముగుస్తుందో,100 సంవత్సరములయుద్ధమే అవుతుందో, అన్నింటికీ తయారయ్యే వుండాలి. యుద్ధ ప్రయత్నాలకు కావలసిన పరికరోత్పత్తి ఎక్కడైనా కార్యక్రమాలు సాగిస్తున్నాము. మిత్రరాజ్యాలనుంచి సాయాలు పొందుతున్నాం. ప్రజాబలం, నైతిక స్థైర్యం, ఇతోధికంగా ప్రజలలో వెల్లడి కావాలి. అప్పుడే ఏ విరోధినైనా ఎదిరించగలం.

''ముందు వారి పథకం, రాక్షసుల మనస్సు పూహాతీతం. స్థానిక అవసరాలు, స్థానికాభివృద్ధి, పథకాలు ఆగవచ్చు. పారిశ్రామికాభివృద్ధి, వ్యవసాయాభివృద్ధులపై కేంద్రీకరింపబడింది. సైనిక ఫ్యాక్టరీలలో తుపాకులు, తయారు చేయవచ్చు. స్త్రీల సౌందర్యాన్నిపెంచే లిప్‌స్టిక్ తయారుచేసే ఫ్యాక్టరీలో తుపాకీగుండ్లు తయారు కావచ్చు. పారిశ్రామికంగా దేశం అభివృద్ధి కావాలి. యుద్ధవిమానాలకు కూడా అనువరమైనదే. ఒక్క విమానం 30,40 లక్షల ఖరీదు. ఎన్ని విమానాలు కావాలి ?

''ఈ విధంగా చూస్తే మనకు కావలసిన అన్ని హంగులకూ, ఎంత ధనం కావలసి వుంటుంది ? పంచవర్ష ప్రణాళికలపై కేంద్రీకరించాం. ఇక మార్పు అవసరం. అభివృద్ధి కార్యక్రమాలు కొంత ఆగవలసి రావచ్చు. రక్షణకుగా ఎక్కువ త్యాగాలు అవసరం. పరాయి దేశాల సాయం పరిమితము. అయినా వారికి కృతజ్ఞులమే. అయినా ఎల్లకాలం వారిపై ఆధారపడజాలము. పూర్తి బాధ్యత మనమే వహించాలి. భారతప్రభుత్వం అజాగ్రత్తగా లేదు. సర్వసన్నద్ధంగానే వుంటున్నది. చైనా దురాక్రమణకు భారతదేశం తగిన జవాబు చెప్పి, ప్రజా స్వామ్యాన్ని నిలపెట్టుకోగలిగింది అని చరిత్రకారులు వ్రాసేలా ప్రజలు రక్షణ కార్యక్రమాలలో ఉత్సాహంగా పాల్గొనాలి. పౌరస్థైర్యం చాలా అవసరం. భీతికి, పుకార్లకు తావీయరాదు. ఐకమత్యంగానిలిచి తావీయకండి.''

తెనాలికి కాంగ్రెసు అధ్యక్షుని రాక

దారిలో గ్రామీణప్రజల స్వాగత సత్కారాలు

తెనాలి, ఫిబ్రవరి 5:— కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సంజీవయ్య, కేంద్ర రక్షణ ఉత్పత్తి శాఖ మంత్రి శ్రీ రఘురామయ్యలతో కలసి నేటి ఉదయంవిజయవాడనుంచిబయలుదేరిగుంటూరు జిల్లాలో తిరిగి పర్యటన ప్రారంభించారు.

ఆయనవెంట ఈ పర్యటనలో గుంటూరు జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రెసిడెంటు శ్రీ వెలిగళ్ల సత్యనారాయణ, శ్రీ నిస్సంకరరావు వెంకటరావు, శ్రీ వల్లూరు బసవరాజు, శ్రీ పెమ్మరాజు వెంకటరావు, శ్రీ కాకాని వెంకటరత్నం ప్రభృతులు వున్నారు.

విజయవాడనుండి తెనాలి వరకు దారిలో పోరంపూడి, దుగ్గిరాల, సందిపేలము, చింతలపూడి,కంచెర్లపాలెం, కేతవరంలలో స్వాగతతోరణాలతో కాంగ్రెసు అధ్యక్షునికి ప్రజలు స్వాగతం చెప్పారు.

చైనా-ఇండియా వివాదాన్ని హేగ్ కోర్టుకు నివేదించరాదు

ప్రిన్స్ సిహనౌక్ అభిప్రాయం

మద్రాస్, ఫిబ్రవరి 5:— చైనా—ఇండియా వివాదాన్ని అంతర్జాతీయ న్యాయస్థానమైన హేగ్‌కు నివేదించవలసినదిగా వచ్చిన సూచనకు తాను సుముఖంగా వున్నమాట నిజంకాదని కంబోడియా రాజ్యాధినేత ప్రిన్స్ సిహనౌక్ నేడిచ్చట ప్రకటించారు.

కంబోడియాకు దక్షిణ వియత్నాంలో గల సరిహద్దు సమస్యను పురస్కరించుకొని కలిగిన అనుభవాల దృష్ట్యా, చైనా ఇండియా వివాదాన్ని హేగ్ కోర్టుకు కాని, లేదా చైనాకు సభ్యత్వంలేని మిత్రరాజ్య సమితికిగాని, తీసుకు వెళ్ళవలసినదిగా తాను ఇండియాకు సలహా యివ్వాలనుకొనలేదని ఆయన అన్నారు.

కాలింపాంగ్ చైనీస్ పాఠశాల వ్యవహారం

పెకింగ్‌కు తిరిగి ఢిల్లీ లేఖ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5:— కాలింపాంగ్‌లోని చుంగ్‌హ్వా స్కూలు వ్యవహారంలో కలకత్తాలోని చైనీస్ కాన్సల్ ఉద్యోగులు, కాలింపాంగ్ చైనీస్ పత్రికలు చేసుకున్న జోక్యం ఆక్రమమైనదని న్యాయసమ్మతంకాదని నేడు చైనీస్ ప్రభుత్వానికి పంపిన లేఖలో భారతప్రభుత్వం పునరుద్ఘాటించింది.

స్థానిక నిబంధనల ననుసరించి స్కూలు వ్యవహారాలు నిర్ణయించే అధికారం కాలింపాంగ్ స్థానిక చైనీయుల స్వంత విషయమని ఆ లేఖలో ఇండియా పేర్కొన్నది. ఇప్పుడీ విషయం న్యాయస్థానం తీర్పువల్ల కూడా పూర్తిగా ధృవపడిందని పేర్కొన్నారు.

ఇండియా,పాకిస్తాన్‌ల విమాన బలాబలాలు

మార్పుకు అమెరికా విముఖత

వాషింగ్టన్, ఫిబ్రవరి 5:— తన వైమానిక రక్షణ పథకం పరంగా ఆధునిక ఫైటర్ విమానాలను ఏర్పాటు చేసుకోదలచినట్లు భారత వైమానికదళం తెలిపినకోరికపై కెన్నెడీప్రభుత్వం ఏ నిర్ణయాన్ని చేయకపోవచ్చునని తెలుస్తున్నది. ఏమైనప్పటికీ ఇండియా,పాకిస్తాన్‌ల విమానబలాబలాలలోయున్న సున్నితమైన **పరిస్థితి** తారుమారుకాకుండా వుండడానికే **ప్రభుత్వం** కొంత ప్రయత్నించ గలదనే నూహించగలనిస్తున్నదని యిక్కడిరాజకీయ పరిశీలకులు అన్నారు.

పాకిస్తాన్‌తో ఒడంబడికకు సైనికంగా అంత విలువ లేకపోయినప్పటికీ రాజకీయంగాఅధికవిలువ వున్నదని యిక్కడ భావిస్తున్నారు.

ఒక తటస్థ రాజ్యానికి అనుకూలంగా సాయపడి మిత్రరాజ్యాన్ని కోల్పోయే పక్షాన ప్రభుత్వం తీవ్ర విమర్శలకు లోబడవచ్చుననుకొంటున్నారు.

జనరల్ ఆడావ్స్ ఇండియాను దర్శించిన తర్వాత సిఫారసు చేసిన సహాయంకంటె ప్రభుత్వం చేస్తున్న సహాయం చాలా తక్కువేనని, కొంత ప్రాంతాలలో పోరాడగల ఆరు డివిజన్ల సైన్యం నిర్మాణానికి పిలుగానే అమెరికా తన సహాయాన్ని పరిమితం చేసిందని అభిజ్ఞవర్గాలవారు అన్నారు.

ఈ సహాయం ఇండియా తన కాళ్లపై తాను నిలబడడానికి మాత్రమే చాలగలదట.

ఢాగ్లా శ్రేణినుంచి చైనీస్ నిర్గమనం

వార్త ఇంకా ధ్రువపడలేదని భారతప్రభుత్వ ప్రతినిధి ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5:— ఈశాన్య ప్రాంతంలోని థాగ్లా పర్వతశ్రేణినుంచి చైనీస్ ఉపసంహరించుకొన్నట్లు వ్యాపించిన వార్తలు యింకా ధృవపడలేదని భారత ప్రభుత్వ విదేశాంగశాఖ ప్రతినిధి నేడు యిక్కడ అన్నారు.

'ఈ వార్తను ధృవపరుచుకొనే పరిస్థితిలో మేములేము' అని ఈ ప్రతినిధి అన్నారు.

భారత ప్రభుత్వం ఆమోదించిన కొలంబో సభ ప్రతిపాదనల పరంగా భారత సేనలు థాగ్లా పర్వతశ్రేణి, లాంగ్జూలు తప్ప మెక్‌మహోన్ రేఖ వరకు వెళ్లగలవు.

కాంగోలోని భారతీయ సైనికులు

స్వదేశానికి వచ్చేనెలలో తిరిగిరాగలరట

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5:— కాంగోలోని భారతీయ సైనికులు, సిబ్బంది స్వదేశానికి వచ్చే మాసంలో తిరిగిరానారంభిస్తారు.

అక్కడవున్న 5500 మందిలోను ఐట్టు మార్చి మొదటివారంలో ఓడపై ఇండియా దేరుతుంది.

సైనికులుగాక అనువ్రతులలో పనిచేసేవారు తదితరులు ఏప్రిల్, మే మాసాలలో ఇండియాకు వస్తారు.

జాతీయ సమైక్యతపై గ్రంథాలు

ప్రచురించనున్నట్టు డాక్టర్ కేస్కర్ ప్రకటన

ఢిల్లీ, ఫిబ్రవరి 5:— **జాతీయ సమైక్యత** సాధన కృషిలో భాగంగా భారతదేశ సమగ్ర స్వరూపాన్ని వివరించే గ్రంథాలను వరుసగా ప్రకటించాలని జాతీయ బుక్ ట్రస్ట్ నిర్ణయించింది. ట్రస్టు అధ్యక్షుడు డాక్టర్ బి. వి. కేస్కర్ పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ భారతదేశం ప్రజలు గురించి, వివిధ ప్రాంతాల స్వరూపం గురించి వివరించే గ్రంథాలను ప్రచురించనున్నట్లు తెలియజేశారు.

ఇండియా భూగోళశాస్త్రం, భూగర్భ ఖనిజ సంపద, వృక్షశాస్త్రం, జంతుశాస్త్రం, వ్యవసాయం, పురాతత్వశాస్త్రం, చరిత్ర, భాషలు, సాహిత్యం మొదలైన శీర్షికల క్రింద ఈ గ్రంథాలను ప్రకటించడం జరుగుతుంది. మూడు సంవత్సరాలలో సుమారు 49 గ్రంథాలను ప్రచురించనున్నట్లు డాక్టర్ కేస్కర్ తెలియజేశారు.

కృష్ణాజిల్లాలో రక్షణనిధి రు 16,40,000/-వసూలు

బందరు, ఫిబ్రవరి 4:— జనవరి మాసాంతానికి కృష్ణాజిల్లాలో రక్షణనిధి వసూలు మొత్తం రు 16,40,000, 3,291 గ్రాముల బంగారం సేకరించబడినవి.

శ్రీ ఎస్. ఎ. కరీం, అధ్యక్షతను జిల్లా ... వివిధకార్యాలయాల ఉద్యోగుల మధ్య జనవరి 31 సాయంత్రం శ్రీ ఎస్. మేనులు (డిస్ట్రిక్ట్ పి. ఎ.) నిర్వహించారు.

31 వెండి వస్తువులు 17 వివిధ రకాల వస్తువులు వేలములో మొత్తం రు 1,554—వచ్చాయి.

గతవారం, దివి తాలూకా కొడూరు జి. వ. హైస్కూలు సిబ్బంది వేసిన నాటకంద్వారా వచ్చిన మొత్తం ర. ని. కిరా పరిషత్ కార్యదర్శి శ్రీ బి. బాలకృష్ణమూర్తికి అందజేశారు. ఆసందర్భంలో శ్రీ పి.వెంకయ్య(డిప్యూటీ కార్యదర్శి) ప్రసంగించారు.

ఆర్థికమంత్రితో బంగారం కంట్రోలుబోర్డు సభ్యుల సమావేశం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5:— బంగారం కంట్రోల్ బోర్డు నేడు కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ మురార్జీ దేశాయ్‌ని కలుసుకొంది. ఆర్. రేడ్డి కూడా కలుసుకొని నూతన పద్ధతికు చేసిన ప్రతిపాదనలను పరిశీలించింది.

జపాన్ ఉక్కు సంస్థ పరిశీలక బృందం

విశాఖపట్నం, ఫిబ్రవరి 5:— కాకిరాయి విసుమునులకు సంబంధించిన సాంకేతిక విషయాలను పరిశీలించడానికిగాను జపాన్ నుంచి ఇక్కడకువచ్చిన ఫ్యూజీ ఐరన్ స్టీలు సంస్థకు చెందిన 12 మంది ప్రతినిధుల బృందం నేడు విమానంలో విజయవాడమీదుగా మచిలీపట్నం వెళ్ళారు. ఈ బృందం గత శుక్రవారంనాడు ఇక్కడకు వచ్చింది. దీనికి శ్రీ టి. కాటో నాయకుడు.

ఈ బృందం [illegible] బెంగుళూరు, కాండ్లా మొదలైన ప్రాంతాలకు కూడా వెళతారు.

హైదరాబాద్, ఫిబ్రవరి 5:— రాష్ట్ర ప్రభుత్వోద్యోగులు జాతీయరక్షణ బాండ్లలో మదుపు పెట్టడానికి వీలుగా ప్రభుత్వం వారికి ఒకనెలరోజుల జీతాన్ని అప్పుగా ఇవ్వడానికి నిశ్చయించింది. ఈ సొమ్మును 10 వాయిదాలలో తిరిగి వారివద్ద నుంచి ప్రభుత్వం వసూలుచేస్తుంది. అయితే ఈ వాయిదాలను 20 కి పెంచమని ఉద్యోగులు కోరుతున్నారు.

జూనియర్ ఇంజనీర్ల ఉద్యోగాలు

క్రమబద్ధం చేయవలసినదిగా మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి ఉత్తర్వులు

హైదరాబాద్, ఫిబ్రవరి 5:— "సివిల్, ఎలక్ట్రికల్ శాఖలలో పనిచేసే జూనియర్ ఇంజనీర్ల సర్వీసులను క్రమబద్ధం చేయవలసినదిగా తాను ఉత్తర్వులను జారీచేశా"నని రాష్ట్ర ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి శాఖల మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి నిన్న ఇక్కడ అన్నారు.

ప్రస్తుత చీఫ్ ఇంజనీర్ పదవులలో పెద్ద మార్పులు ఏవీ తాను తలపెట్టలేదని ఆయన చెప్పారు.

సి. పి. డబ్ల్యు. శాఖకు బదిలీ అయి వెళ్ళిన ఇరిగేషన్ శాఖ చీఫ్ ఇంజనీర్ పనులను స్పెషల్ చీఫ్ ఇంజనీర్ శ్రీ ఎల్. వెంకటకృష్ణఅయ్యర్, శ్రీ మల్లారెడ్డిగార్లు చూస్తారు.

కొత్తగూడెం ఎరువుల ఫ్యాక్టరీ వ్యవహారాలకై నియమింపబడిన శ్రీ మల్లారెడ్డిని తిరిగి వెనుకకు పిలిపించారు.

ముఖ్యమంత్రి డా॥ నీలం సంజీవరెడ్డి ఇటీవల పిఠాపురం సందర్శించిన సందర్భంలో శాసనసభ్యులు శ్రీ రావు భావన్న పూలమాలతో అలంకరించుచుండగా, మునిసిపల్ అధ్యక్షులు శ్రీ డి. వి. కె. సూర్యారావు వినతిపత్రం సమర్పించారు

సంగ్రహ ప్రకటనలు

పుస్తకములు

14 భాషల బోధిని

ట్యూటర్ లేకుండా ఇంటిలోనే చైనీస్, జపానీస్, అరవం, ఫ్రెంచి, రష్యన్ వగైరా 14 భాషలను నేర్చుకొనండి. ధర రు 6/— వి. పి. పి. చార్జీలు రు 2/—

CAPITAL TRADERS (A.8.) Box 1477 — DELHI-6.

అమ్మకము

రోజు రు 200— సంపాదించటానికి మంచి అవకాశము రెండు బెడ్‌ఫోర్డు లోడింగ్ లారీలు మోడల్ 60, మార్చి 63 వివరవరకు టాక్సు చెల్లింపబడింది. పర్మిట్ అప్రూవు కాబడింది. (ఆల్ ఆంధ్ర అండ్ ఆల్ తెలంగాణా) మంచి స్థితిలో వున్నది అమ్మబడును. ఒక మంచి ఫోర్డు కారు, ఒక మోటారు సైకిల్ మాచ్‌లెస్ మోడల్ 48 కూడ అమ్మబడును. వివరములకు స్వయంగా వచ్చి కలుసుకొనండి. కేసరి ట్రాన్సుపోర్టు, బేగంబజారువద్ద, హైదరాబాద్, ఫోన్ నం. 4563.

హెచ్చరిక

విజయవాడ భవానీపురంలో మౌలిక ముత్యాలు గార్కి డి. నెం. 84రు. యు. 15—13 లో ప్యాక్టరీ యు. 5—13 సెంట్లలో వ. గ. 335 ఇ. ఖాళీ నివేశన స్థలమును నేను క్రయమునకు పొందుచున్నాను. ఆక్షేపణలున్నవారు 18—2—63 లోగా దిగువ సంతకం దారుకు తెలియచేయవలెను. సదరు తేదీ తరువాత చేరు ఆక్షేపణలు చెల్లనేరవని యిందుమూలముగా, యావన్మందికి తెలియజేయడమైనది.

ఇట్లు
గ్యార్సిలాల్ సన్ ఆఫ్ జయదయాల్, సీతారామా లారీ సర్వీసెస్ ఆఫీసు, కెనాల్ రోడ్డు, విజయవాడ—1, ఫోన్ నం. 974.

వేలం ప్రకటన

నిడదవోలు పంచాయతీ

1963—64 సం. రం. నకు అనగా 1—4—63 నుండి 31—3—64 వరకు నిడదవోలు పంచాయితీ తాలూకు (1) చాపల మార్కెట్టు, (2) పశువులవధశాల, (3) మేకల గొర్రెల వధశాలలలో పీజులు వసూలు చేసుకొను హక్కు బహిరంగముగా ది. 19—2—63 తేదీ ఉదయం 11 గం. కు నిడదవోలు పంచాయితీ కార్యాలయమువద్ద బహిరంగముగా వేలంవేయబడును. పాడగోరువారు సదరు సైముకు ముందుగా వివరములు పంచాయితీ కార్యాలయము నుండి పొందవచ్చును.

నిడదవోలు, [illegible]-2—63. (సం.) ఎం. పుల్లమ్‌రాజు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

టెండరు నోటీసు

నిడదవోలు పంచాయతీ

1963—64 సం. రం. నకు ఈ క్రింది ఉదహరించబడిన వాటిని నిడదవోలు పంచాయితీకి సప్లయి చేయుటకు ది. 19—2—1963 తేదీ సాయంకాలము 4—00 ల వరకు సీలువేయబడిన టెండర్లు పంచాయితీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరువారిచే పంచాయితీ ఆఫీసులో తీసుకొనబడును. టెండరు షరతులు, ఇతర వివరములు పంచాయితీ ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును.

1. పంచాయితీ ఏరియాలోని వీధిలాంతర్లు వెలిగించుటకొరకు కావలసిన తెల్ల కిరసనాయిలు ప్రతినెల సప్లయి చేయుట. టెండరు ధరావతు రు. 25—
2. పంచాయితీ ట్రాక్టరు నిమిత్తం హెచ్. డి. ఆయిలు ప్రతినెల సప్లయి చేయుట. టెండరు ధరావతు. రు. 25—
3. యూనిట్ పైలేరియా స్కీము నిమిత్తం ఎల్—డి ఆయిలు ప్రతినెల సప్లయి చేయుట టెండరు ధరావతు రు. 25—
4. పంచాయితీ దున్నపోతు నిమిత్తం ఆహార పదార్థములు. 1 ఎండుగడ్డి, 2. పచ్చగడ్డి, 3. ఉలవలు, 4. తవుడు, 5. తెలకపిండి, 6. మినరల్ మిక్చరు. టెండరు ధరావతు రు. 25—
5. సిమ్మెంటు దన్నుబిన్ను 50. డయామీటరు 4 అడుగులు, ఎత్తు 2½ అడుగులు టెండరు ధరావతు ఖరీదు మీద 5 శాతం కావలెను.

(సం.) ఎమ్. పుల్లంరాజు. ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్.

కనపడుటలేదు

పొతూరి యీశ్వరమ్మ, వయస్సు షుమారు 12 సం: లు, చామనచాయ, వెనుక వైపు కత్తిరించుకున్నజుట్టు, కుడిచేతిమీదపుట్టు, అమాయకపుపిల్ల, తండ్రిపేరు అంజయ్య, తల్లిపేరు శేషమ్మ, స్వగ్రామం గుంటూరు తాలుకాలోని కుర్నూతల మా ఇంటిలో 1½ సం: నుండి పనిచేయుచూ ది 28.1.63 న పంపుసీళ్ళు తీసుకొని వచ్చుటకువెళ్ళి అప్పటినుండి కనబడుటలేదు. ఈ పిల్లను అప్పగించినవారికి ఖర్చులు యిచ్చి తగిన బహుమతి గూడ యివ్వబడును.

జి. వెంకట్రాయుడు, డా:రామదాస్‌ఆసుపత్రివద్ద కన్నావారితోట, గుంటూరు—4

టెండరు నోటీసులు

శ్రీకాకుళం పంచాయతీ

దివితాలూకా. కృష్ణాజిల్లా.

ఈ క్రింద నమోదు పరచిన ఆర్టికల్సు సప్లయి చేయుటకు సీల్డు టెండర్లు 1963—2—24 తేదీ మధ్యాహ్నం 2 గంటలవరకు పంచాయితీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు గారిచే తీసుకొనబడును. టెండరు ధరావతు రు. 20—లు. ధరావతు లేని టెండర్లు అంగీకరించబడవు. మొత్తముగా గాని, ఐటమువారీగా గాని తీసుకొనబడును. గడువు దాటిన తర్వాత టెండర్లు తీసుకొనబడవు. మిగతా వివరములు ఆఫీసు పనిచేయుకాలములో తెలుసుకొనవచ్చును.

1. స్టేషనరీ ఆర్టికల్సు.
   (1) గోడ గడియారము.
2. ఆఫీసు ఫర్నీచరు (వుడెన్)
   (1) స్టీలు ఫర్నీచరు ఆల్మైరా రికార్డు రేక్ (గాద్రెజి).
3. యినుప పెట్టె (గాద్రేజి).
4. పెట్రొమాక్సు లైటు (ఆఫీసుకు).
5. బోరు హోలు మిషన్ (సెట్టిన్)

తురుమెళ్ళ సీతారామయ్య,
4—2—1963. ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

కాకినాడ అడిషనల్ సబార్డినేటు జడ్జి వారి కోర్టులో

I.A. 1341/1962 O.S. 82/1961

వాది పిటీషనరు:— ఎప్పెర్ల అప్పారావు.

3,4,5 ప్రతివాదులు రెస్పాండెంట్లు:—3. గొల్లకోట రామారావు, 4. గొల్లకోట కృష్ణమూర్తి, 5. కంచిభట్ల కాశమ్మ—హైదరాబాదు.

ఈ నెంబరు పిటీషనరు వాది, పై ప్రతివాదులు వగైరాలపై పొందిన డి. 2—2—62 తేదీ యీ నెంబరు ప్రిలిమనరీ డిక్రీ ననుసరించి తనఖా పైనలుడిక్రీ పాస్ చేయించమని కోరుతూ పిటీషను దాఖలు చేసినందున ఆందుకు యీ నెంబరుపై ప్రతివాదులు రెస్పాండెంట్లకు ఆక్షేపణ ఉన్నయెడల పై కోర్టువారి ఎదుట ది. 7—2—1963 సం.ము తేదీ ఉదయం 10—30 గంటలకు హాజరయి మనవి చేసుకొనవలెను. లేనియెడల పరోక్షముండు తీర్మానించబడునని తెలియపరచడమైనది.

(సం.) వారణాసి సీరభద్రరావు, వాదిపిటీషనరు అడ్వకేటు.

నోటిఫికేషన్

ఆంధ్ర యూనివర్సిటీ, వాల్తేరు.

దిగువ తెలిపిన రాబోవు పరీక్షలు ఆ యా అంశములకు ఎదుట తెలిపిన తేదీలలో ప్రారంభమగును. ఈ పరీక్షలకు దరఖాస్తులు పెట్టిన అభ్యర్థులు తాము సెలెక్టు చేసుకున్న సెంటర్లకు వెళ్ళి, ఆ యా పరీక్షలు ప్రారంభమునకు మూడు రోజులు ముందుగా, ఆ యా సెంటర్ల చీఫ్ సూపరింటెండెంట్లనుండి హాలుటిక్కెట్లు పొందవలెను.

మెట్రిక్యులేషన్, ఓరియంటల్ టైటిల్సు పరీక్ష, (ప్రిలిమినరీ) భాషాప్రవీణ కోర్సుకు అడ్మిషన్ టెస్టు, సంగీతంలో డిప్లొమా పరీక్ష—12—3—63.

ప్రీ యూనివర్సిటీ పరీక్ష, బి. ఏ., బి. ఎస్‌సి., బి. కాం డిగ్రీ పరీక్షలు (ఎస్. ఆర్. అండ్ ఓ. ఆర్.)—25—3—63.

ఓరియంటల్ టైటిల్సు పరీక్ష—ఫైనల్ — 18—3—63.

హిందీలో డిప్లొమా పరీక్ష—4—3—63.

ప్రాచ్య విజ్ఞానంలో (సిఫిషియన్సీ) సర్టిఫికెట్టు—23—3—63.

అగ్రికల్చరులో (ఓ. ఆర్.) ప్రీ ప్రొఫెషనల్ పరీక్ష—6—5—63.

లైబ్రేరియన్‌షిపులో డిప్లొమా మరియు సర్టిఫికేట్ పరీక్షలు—18—3—63.

(అనుమతిని)

యూనివర్సిటీ ఆఫీసు, వాల్తేరు, 1—2—63. కే. వి. గోపాలస్వామి, రిజిస్ట్రారు.

కావలెను

ఆర్యవైశ్య పెండ్లి కుమారులు కావలెను

జాతకం వున్నా లేకున్నా, వివరములతో, కాశీ విశ్వనాధచెట్టియార్, హార్డ్‌వేర్ మర్చెంట్, సేలం—2 మద్రాస్ స్టేట్‌కు వ్రాయనోరడమైనది.

ఏజంట్లు కావలెను

తాళములు, నేంపోర్డులు, ఎంబోసర్లు, బాడ్జీలు వగైరా అమ్మి మంచి కమీషన్ ద్వారా ధనం బాగా ఆర్జించండి. వివరములకు జాబులు యింగ్లీషులో వ్రాయవలెను.

The Office Supply Co., Mamun Bhanja, Aligarh-U.P.

మెషినరి అమ్మకము

ఒక విల్లో కార్డింగ్ మెషిన్ అమ్మబడును. పానిపట్టు (పంజాబ్)లో చేయబడినది. కర్నూలు జిల్లా ఆదోనిలో వున్నది. మంచి స్థితిలో వున్నది. ధర రు. 900— కావలసినవారు వ్రాయండి.

Associated Wool Traders, 26/84 Kidwai Road, Wadala, Bombay-31.

నోటీసు

పిటిషన్ హియరింగ్ నోటీసు

హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఆఫ్ జుడికేచర్.

(ఒరిజనల్ జూరిస్‌డిక్షన్)

కంపెనీ పిటిషన్ నం. 1 ఆఫ్ 1963. 1956 కంపెనీస్ ఆక్టు విషయంలోను, భారత లక్ష్మీబ్యాంక్ లిమిటెడ్ విషయంలోను, పిటిషనరు : భారత లక్ష్మీబ్యాంక్ లిమిటెడ్

ఇందుమూలమున తెలియపరచున దేమనగా 24—11—62 తేదీ జరిగిన సదరు కంపెనీ అసాధారణ సర్వసభ్య సమావేశములో దిగువ తెలిపిన ప్రకారము, మెమోరాండం ఆఫ్ అసోసియేషనులో, ప్రత్యేక రిజల్యూషనుద్వారా ఏకగ్రీవముగా తీర్మానింపబడిన మార్పులను ధ్రువపరచుటకు పైన తెలిపిన బ్యాంకింగు కంపెనీచే కోర్టువారికి 2—1—63 తేదీన ఒక పిటీషను దాఖలు చేయబడినది:—

ప్రస్తుతమున్న క్లాజ్ నం. 3 (జి) ని నం. 3 (హెచ్) గా మార్చి, దిగువ క్లాజును నం. 3 (జి)గా చేర్చుటద్వారా, బ్యాంక్ మెమోరాండం ఆఫ్ అసోసియేషన్ సవరించుటకు తీర్మానించడమైనది.

"పూర్తిగాగాని కొంతభాగంగాని ఈ కంపెనీ ఉద్దేశ్యములతో సమానముగా వున్న ఏ యితర కంపెనీ త్వాలూకు ముఖ్యంగా, షేర్లకు, డిబెంచర్లకు, ఇతర సెక్యూరిటీలకుగాను, కంపెనీకి ఉచితమని తోచినంత ప్రతిఫలమునకు కంపెనీ వ్యవస్థనుగాని, ఆస్తులనుగాని, ఆస్తినిగాని విలీనం గావించుటకు, అమ్ముటకు, ఇతర ఏ విధంగాను వ్యవహరించుటకు, పరిష్కరించుటకున్ను ఏ ఇతర కంపెనీతోనైనా విలీనము చేయబడే లేదా కంపెనీలో కలుపబడే పక్షంలో ఈ కంపెనీ షేరుహోల్డరకు ఆయా షేర్లను, సెక్యూరిటీలను, లేదా డిబెంచర్లను జారీచేయుటకు లేదా అలాటు చేయుటకు తీర్మానింపబడినది."

మరియు యిందుమూలమున తెలియపరచునదేమనగా, సదరు పిటీషను 22—2—63 తేదీ శుక్రవారం విచారణ నిమిత్తం జస్టిసుగారిముందు వాయిదా వేయబడునట్లు డైరెక్టు చేయబడింది. కంపెనీలో ప్రయోజనమున్న ఏ వ్యక్తిగాని, డిబెంచర్ హోల్డర్ క్రెడిటరుగాగాని, మెంబరుగాగాని యితరత్రాగాని, పై మార్పులు జరుగుటకు ఆక్షేపింపదలచిన యెడల అతని ఉద్దేశ్యమును, ఆక్షేపణ కారణములను లిఖితపూర్వకముగా దిగువ సంతకం దారుకు 19—2—63 తేదీ మించకుండా చేరునట్లు పంపి, విచారణ సమయమున స్వయంగాగాని, అడ్వకేటుద్వారాగాని హాజరై కోర్టులో తెలుపుకొనవలెను. పిటీషన్ కాపీ కావలసినవారు నిర్ణీత రుసుమును చెల్లించి దిగువ సంతకందారు నుండి పొందవచ్చును.

వి. పార్థసారథి,
కంపెనీ తరపు అడ్వకేటు,
3—4—134, బరకత్‌పురా, హైదరాబాద్.
ది. 19—1—'63

బడుగుదేశాలకు శాస్త్ర సాంకేతికసహాయానికి కెన్నెడీ, కృశ్చేవ్‌ల హామీ

ప్రొఫెసర్ థాకర్ అధ్యక్షతన 87 రాజ్యాల మహాసభ జెనీవాలో ప్రారంభం

జెనీవా, ఫిబ్రవరి 5:— బడుగుదేశాలకు సహాయం చేయాలన్న ప్రతిపాదనను ప్రెసిడెంట్ కెన్నెడీ, శ్రీ కృశ్చేవ్, శ్రీ హెరాల్డు మాక్మిలన్, ఇంకా ఇతర ప్రపంచ నాయకులు తాము పూర్తిగా సమర్థిస్తున్నామని హామీ ఇచ్చారు.

బడుగుదేశాలకు సహాయం చేయాలన్న సంకల్పంతో ఏర్పాటుచేయబడిన 87 రాజ్యాల మహాసభ నిన్న ఇక్కడ ప్రారంభమైంది. ఈ ఉద్దేశాన్ని తాము పూర్తిగా బలపరుస్తున్నామని అమెరికా ప్రెసిడెంట్ కెన్నెడీ, సోవియట్ ప్రధాని కృశ్చేవ్, బ్రిటిష్ ప్రధాని మాక్మిలన్, ఇంకా ఇతర ప్రపంచనాయకులు హామీ ఇచ్చారు.

మిత్రరాజ్యసమితి పక్షాన జరుగుతున్న ఈ మహాసభకు ప్రెసిడెంట్ కెన్నెడీ ఒక సందేశం అందజేస్తూ, ఎవరికివారు దూరంగా, వ్యతిరేకతతో ఉండిపోవడంకంటే, సహకారం వల్లనే ఈ లోకంలో ఏదైనా ప్రయోజనాన్ని సాధించగలమని తెలియజేశారు.

సోవియట్ ప్రధాని శ్రీ కృశ్చేవ్ "సామ్రాజ్యవాదపు పిడికిలినుండి బయటపడి స్వేచ్ఛ పొందిన దేశాలు సాంఘిక, ఆర్థికాభివృద్ధికై మానవజాతి యావత్తూ సాగిస్తున్న మహత్తర కృషిలో చరిత్రాత్మకమైన ఈ పురోగతి విధానంలో నేడు ప్రారంభింపబడుతున్న మహాసభ ఒక మహా సంఘటన కాగలదు"— అన్న ఆశాభావాన్ని వ్యక్తపరిచారు.

అయితే బ్రిటిష్ ప్రధాని మాక్మిలన్ తమ సందేశంలో, జాతీయస్పర్థలు ప్రవేశించినట్లయితే ఈసభ విఫలం కాగలదని, 2000 మంది ప్రభుత్వ ప్రతినిధులు, శాస్త్రవేత్తలు, నిపుణులు గల మహాసభకు ఒక హెచ్చరిక చేశారు.

పాకిస్తాన్ ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ తమ సందేశంలో ఒక నిర్దిష్టమైన ప్రతిపాదనచేశారు. శాస్త్ర, సాంకేతిక విజ్ఞానాలను ఆచరణ పూర్వకంగా నిర్వహించడానికై మిత్రరాజ్య సమితి సంస్థ నొకదానిని ఏర్పాటుచేసి తద్వారా కృషిచేయడానికిగల అవకాశాలను మహాసభవారు త్వరగా పరిశీలించాలని ఆయన తమ సందేశంలో కోరారు.

ప్రొఫెసర్ థాకర్ ప్రారంభోపన్యాసం

భారత శాస్త్రీయ, పారిశ్రామిక పరిశోధక మండలి డైరెక్టర్ జనరల్ ప్రొఫెసర్ మానెక్ లాల్ థాకర్, ఈ మహాసభకు ప్రారంభోత్సవం చేస్తూ, ప్రపంచంలోని బడుగుదేశాల అభివృద్ధికై సహాయపడడానికి 'మేధావులతో' కూడిన ఒక 'ప్రపంచ సంస్థను' ఏర్పాటుచేయాలని సూచించారు. మానవ అభ్యున్నతికై సాగుతున్న కృషిని పరిశీలించి, తగు సలహాలు ఇవ్వడానికి ఈ సంఘం తరుచుగా సమావేశాలు జరుపుతూ ఉండవచ్చునని కూడా ఆయన తెలియజేశారు.

ప్రొఫెసర్ థాకర్ తమ ప్రారంభోపన్యాసంలో ఇంకా ఈ క్రింది సూచనలు చేశారు:

1. భౌతిక సాధన సంపత్తి విషయంలోను, వాటిని పరిపూర్ణంగా వినియోగించుకునే విషయంలోను సమగ్ర పరిశీలన జరగాలి.
2. మూలధనం ఏర్పాటుచేయడాన్ని ప్రోత్సహించాలి.
3. మానవ సాధన సంపత్తులను అభివృద్ధి పరుచుకోవాలి.

అంతర్జాతీయ వాణిజ్యానికి సంబంధించిన సమస్యలను గురించి పరిశీలించడానికి ఇలాంటి మహాసభనే ఒక దానిని ఏర్పాటుచేయాలని మిత్రరాజ్యసమితి సంకల్పించిందని తెలియజేస్తూ, ప్రొఫెసర్ థాకర్, ఇది ఎంతైనా హర్షనీయమని అన్నారు.

ఒకవిప్లవకరమైన మార్పు ప్రపంచంలో [illegible] మనం అనుకుంటున్నామని ఆ విప్లవాన్ని వెల్లడించడానికే నేటి మహాసభ సమావేశమైనదని ఆయన తెలియజేశారు. ప్రపంచ మేధావులతో కూడిన ఒక సంఘం ఏర్పాటైతే, వారి అభిప్రాయాలు మానవజాతి పురోగతికి ఎంతైనా ఉపకరించగలవని పేర్కొన్నారు. ప్రపంచ ప్రజలమధ్యగల అపారమైన అసమానతలు పేదదేశాలకే కాక ప్రపంచమంతటికీ కూడా ఒక సమస్యను సృష్టిస్తున్నవని, ఈ సమస్యకు సంబంధించిన ఒక బృహత్ ప్రణాళికను శ్రద్ధగా పరిశీలించడానికి 100 రాజ్యాలకు చెందిన 1500మంది ప్రతినిధులు, పెక్కుమంది శాస్త్రజ్ఞులు వచ్చే రెండువారాలలో పూనుకొనున్నారని ప్రొఫెసర్ థాకర్ తెలియజేశారు. నేటి సమావేశంలో అత్యున్నతమైన సాంకేతిక స్వభావం గల విషయాలే ప్రధాన చర్చనీయాంశాలుగా ఉండగలవనీ, ఈ సమావేశానికి బలవత్తరమైన రాజకీయ ప్రాధాన్యత కలదని కూడా ఇక్కడ పరిశీలకులు భావిస్తున్నారని ఆయన వివరించారు.

చంద్రలోకంలో సైనిక స్థావరాలు, శుక్ర, అంగారక గ్రహాలలో వలసరాజ్య స్థాపనకై యుద్ధాలు ఉండరాదని రష్యన్ ప్రతినిధులు అన్నారు. ప్రసిద్ధ విద్యావేత్త శ్రీ ఫెడకోవ్ గత సంవత్సరంలో ఒకానొక అంతర్జాతీయ సంక్షోభం ఏర్పడిందని, అయితే దాంతోపాటు శాంతియుతమైన పరిష్కారం కూడా కుదిరిందని, అట్టి పరిష్కారమే తదితర సమస్యల పరిష్కారానికి కూడా దోహదం చేయగలదని మహాసభ ప్రతినిధులకు తెలియజేశారు.

పారిశ్రామికీకరణకు అణుశక్తి ప్రాధాన్యత

డాక్టర్ హెచ్. జె. భాభా (ఇండియా), 'అభివృద్ధిచెందని ప్రాంతాలలో అణుశక్తి' అన్న విషయముపై ప్రసంగిస్తూ, అభివృద్ధి చెందనట్టి ప్రాంతాలలో పూర్తిపారిశ్రామికీకరణ అణుశక్తి ప్రాతిపదికపైనే దీర్ఘకాలంలో జరగగలదని తెలియజేశారు. జీవనస్థాయి పెరగడానికి అన్నిరకాల ఆధునిక పారిశ్రామికీకరణకు, పుష్కలంగా అణుశక్తి సరఫరా జరగడం అత్యవసరమని డాక్టర్ భాభా పేర్కొన్నారు.

రాష్ట్రపతి రాధాకృష్ణన్ సందేశం

భారత రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ ఈ మహాసభకు ఒక సందేశం అందజేశారు.

ప్రపంచ మంతటాగల కోటానుకోట్ల ప్రజల సుఖశాంతులకు, నేడు ప్రారంభమవుతున్న మహాసభ ఎంతైనా దోహదం చేయగలదని, మిత్రరాజ్య సమితి పక్షాన జరిగిన ఏ మహాసభకు కూడా నేడు జరుగుతున్న సభ అంతటి ప్రాధాన్యత లేదని ఆయన తమ సందేశంలో వివరించారు. శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానం ద్వారా భౌతిక ప్రయోజనాలను సాధించి, తద్వారా ప్రపంచ శాంతి సురక్షితం కావించడం జరగాలని, అయితే ఈ లక్ష్యం ఒకరోజుతో సాధించబడేది కాదని, ఈ మహాసభ అట్టి లక్ష్య సాధనకు దోహదం చేయగలదని తాము విశ్వసిస్తున్నామని భారత రాష్ట్రపతి తమ సందేశంలో వివరించారు.

మిత్రరాజ్యసమితి శాస్త్ర, సాంకేతిక మహాసభకు అధ్యక్షత వహిస్తూ, భారతీయ శాస్త్రజ్ఞుడు ప్రొఫెసర్ థాకర్ అంతకుముందు ప్రసంగించారు.

ప్రపంచ రాబడిలో 1/10 వంతు కూడా అందనటువంటి ప్రపంచ వాసులు నూటికి 57 మంది ఉన్నారని శ్రీ థాకర్ చెప్పారు. ఇందుకు భిన్నంగా ప్రపంచ ఆదాయంలో 60 శాతం పొందుతున్న ప్రపంచ వాసులు 1/10 వంతు ఉన్నారని కూడా ఆయన పేర్కొన్నారు.

అగ్నిప్రమాదంలో నలుగురికి గాయాలు

నిజామాబాద్ జిల్లాలో

నిజామాబాద్, ఫిబ్రవరి 4:— నిన్నరాత్రి గుర్బాబాదిలో జరిగిన అగ్నిప్రమాదంలో ఒక యిల్లు కాలిపోయింది. అందులోని ముగ్గురు పెద్దవారు, ఒక బాలికకు అగ్నివల్ల దేహమంతా కాలింది. అగ్నిమాపుదళంవారువచ్చి మంటలను ఆర్పి, గాయపడిన వారిని ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చారు. బాలిక పరిస్థితి ఆందోళనకరంగానే వుంది.

జనవరి 27 వ తేదీరాత్రి బోధన్ తాలూకాలోని పీనాపారుపల్లి గ్రామంలో అంటాడిల 30 గుడిసెలు, సంగం గ్రామంలోను, అమదాపూరు గ్రామంలోను రెండుయిండ్లు, అగ్నిప్రమాదం వల్ల దగ్ధమయ్యాయి.



ఎస్ ఆర్ ఎమ్ చక్ గ్రేడు 1.
విశ్వసనీయమైన పొర్ట్యాబ్ చక్స్. లభ్యమయ్యే సైజులు: 6" నుంచి 24" వరకు.
తయారుదారులు: శ్రీరాం మిల్స్ లిమిటెడ్ బొంబాయి—13.
BATLIBOI
పంపిణీదారులు: బాట్లిబాయ్ & కంపెనీ
ప్రాంతీయ పంపిణీదారు: భోగీలాల్ లెహెర్‌చంద్ ప్రయివేట్ లి
87, రాష్ట్రపతి రోడ్డు, సికింద్రాబాద్. 13/20, కాన్వెంటువీధి, విజయవాడ











రేడియో

గురువారం — ఫిబ్రవరి 7
శక 1884 మాఘ 18

హైదరాబాద్ – ఎ 405.4 మీ

ఉదయం: 6—30 సుప్రభాత్, 6—35 కార్యక్రమ వివరం, 6—45 భక్తిరంజని, 6—55 సూక్తిముక్తావళి, 7—00 తె. వా., 7—15 ప్రసారాంశం, 7—30 లక్ష్మీయు గాన్, 7—45 భక్తిసంగీత్, మధ్యాహ్నం: — 12—30 కార్మికుల కార్యక్రమము, 1—30 లలిత్ సంగీత్: జాతీయ గీతాలు, 1—50 తె. వా., 2—00 హైదరాబాద్ బి వెలె, 2—20 హైదరాబాద్ బి వెలె, సాయంత్రము: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు 7—00 తె. వా., 7—45 రాగం, తానం, పల్లవి (మద్రాసునుండి రిలే), 8—40 వీరాసు సంగీతం, 8—45 అంజాదాన్ అస్లే: ఖయాల్, 9—15 ఢిల్లీనుండి రిలే, 10—00 అంజాదాన్ అస్లే: ఖయాల్.

హైదరాబాద్ – బి 89.42 మీ

మధ్యాహ్నం: 11—40 హైదరాబాద్ ఎ వెలె, 12—10 వీణ: విలయవిద్యాంబుడు 12—30 హైదరాబాద్ ఎ వెలె, 1—00 హెచ్. ఎస్. గురురాజాచారి, 1—30 హైదరాబాద్ ఎ వెలె, 2—00 వాతావరణ సూచన: హెచ్. ఎస్. గురురాజాచారి, సాయంత్రము, 6—00 హైదరాబాద్ ఎ వెలె, 6—20 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—30 జరుగుతున్న సంఘటనలు సమీక్ష, 7—45 హైదరాబాద్ ఎ వెలె.

విజయవాడ – 357.1 మీ

ఉదయం: 6—30 శుభోదయం, 6—35 ప్రసార విశేషాలు, 6—45 భక్తిరంజని, 6—55 సూక్తిముక్తావళి, 7—00 తె. వా., 7—15 నేటివిశేషం, 7—20 దేశభక్తి గేయాలు, 7—30 శ్రీ ఉమామహేశ్వరరావు, 8—15 కారుకురిచి అరుణాచలం, బృందం, నాదస్వరం, మధ్యాహ్నం: 11—30 రాష్ట్రగానము, 11—40 మాధ్యమిక పాఠశాలలకు, 12—10 భారతదేశం వైనాథాలము రూపకము (తెలుగు) 1—00 శె. కృష్ణమాచార్యులు: వయొలిన్, 1—30 పరిశీలన, 4—50 తె. వా., సాయంత్రము: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—20 గ్రామస్థుల కార్యక్రమము, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—45 రాగం, తానం, పల్లవి, 8—40 వీరాసు సంగీతం, 9—15 ఢిల్లీనుండి రిలే, 10—00 సంగీత రూపకముం నుండి పాటలు, 10—15 నవరచన.

మద్రాస్ – ఎ 416.7 మీ

ఉదయం: 6—00 మంగళగానం, 7—05 వాద్యసంగీతం, 7—35 ఎస్. నటరాజన్: వయొలిన్, 8—00 మధురగీతం, మధ్యాహ్నము: 12—30 మాధ్యమిక పాఠశాలలకు, 1—00 మహిళామండలి, 1—30 గానమంజరి, 1—50 వాతావరణ సూచన, గీతమంజరి, సాయంత్రము: 5—30 వి. కె. కన్నయ్య: నాదస్వరం, 8—15 గీతమంజరి, 8—40 వాద్యసంగీతము, 9—00 ఎ వేదనాయకి, 9—30 సంగీతామృతం.

మద్రాస్–బి 211.3 మీ

ఉదయం: 6—45 మద్రాస్ ఎ వెలె, 7—00 తె. వా., 7—15 సంగీతమంజరి, మధ్యాహ్నం: 12—00 కార్మికుల కార్యక్రమం, 12—30 మద్రాస్ ఎ వెలె, 1—00 కదంబం, 1—40 గీతమంజరి, 1—50 తె. వా., 2—00 మధురగీతం, 2—10 మద్రాస్ ఎ వెలె, సాయంత్రము: 5—30 పాశ్చాత్య సంగీతము, 6—05 మద్రాస్ ఎ వెలె, 6—35 కమలాగోఖలే, 7—00 తె. వా., 7—15 వీణ, వేణువు: నిలయవిద్వాంసుడు, 7—45 రాగం, తానం, పల్లవి, 8—30 శ్రోతలుకోరిన పాటలు,



ప్రజలకు నైతిక బలాన్ని ప్రసాదించినమహావ్యక్తి

—:x:—

ఆంధ్ర విశ్వవిద్యాలయ సభలో గాంధీజీ తత్వంపై ప్రసంగిస్తూకేంద్రమంత్రికబీర్‌ప్రశంస

విశాఖపట్నం, ఫిబ్రవరి 5:—

మహాత్మా గాంధీ అభిప్రాయాలను సరిగా వ్యాఖ్యానించి అర్థం చెప్పడం కష్టమని కేంద్ర సాంస్కృతిక వ్యవహారాలశాఖామంత్రి ప్రొఫెసర్ హుమయూన్ కబీర్ నిన్న యిచ్చట ఆంధ్ర విశ్వవిద్యాలయంలో గాంధీజీ తత్వంపై ప్రసంగిస్తూ పేర్కొన్నారు.

భారతదేశంలో తాత్వికచింతనపై అభిప్రాయాలు ఆయా ప్రముఖుల రచనలలోనే వెదజల్లబడి వున్నాయని, గాంధీజీ విషయంలో కూడా యిదే సూత్రం వర్తిస్తుందని, కాగా గాంధీజీతత్వాన్ని తెలుసుకోవాలంటే, ఆయన రచనలనుంచి తాత్వికాభిప్రాయాలను పొందు పరచవలసి వుంటుందని ఆయన అన్నారు.

గాంధీజీసూత్రాలకు ఆచరణకు మధ్య ప్రధానమైన భేదం కలదని, ఆయన మౌలికమైన కొన్ని సూత్రాలు కాలానికి తట్టుకొని నిలవగలవని ఆయన ఉద్ఘాటించారు. గాంధీజీ వ్యక్తిత్వం సంకీర్ణమైన స్వభావంకలదని, ఆయన ఆలోచనలలో క్లిష్టత కలదని, కాగా ఆయన్ని ప్రజలు అనుసరించడం కష్టమైనదని ఆయన పేర్కొన్నారు.

గాంధీజీ నిరాడంబరవ్యక్తి అని, దారిద్ర్యాన్ని వరించిన వ్యక్తి అని ఆయన అన్నారు. గాంధీలో ప్రత్యేకంగా పేర్కొనదగిన లక్షణాలు లేవని ఆయన ప్రత్యేకంగా పేర్కొనదగిన సాధారణ మానవుడని ప్రొఫెసర్ కబీర్ పేర్కొన్నారు. ఆయన తన వ్యక్తిత్వాన్ని తాను నిర్మించుకొన్నారని, తన జీవితాన్ని ఉత్తమలక్ష్యాలవైపుకు మరలించుకొనగల శక్తిసామర్థ్యాలు కల పురుషుడని, ప్రజలముందు ఆయన మహత్తర ఆదర్శాలను వుంచారని, వాటిని ప్రజలు పాటించగలరని ఆయన విశ్వసించారని శ్రీ కబీర్ అన్నారు.

నిర్భీతిగా వుండవలసినదిగా ఆయన ప్రజలకు బోధపరిచారని, పిరికితనం దుర్మార్గమనే ఒకే నాణెమునకు రెండు వైపులు వంటివని, గాంధీజీ ఎన్నడూ అధైర్యపడి ఎరుగరని, ప్రజలను ధైర్యవంతులుగా ఆయన నడిపించారని శ్రీ కబీర్ పేర్కొన్నారు. గాంధీజీ ఎవరిని ద్వేషించడం ఎరగరని, ప్రజలకు అదే ఆయన బోధించారని ప్రొఫెసర్ కబీర్ పేర్కొన్నారు.

సభకు అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ వెంకట్రామన్ ప్రొఫెసర్ హుమయూన్ కబీర్‌కు స్వాగతమిస్తూ, దేశంలోగల కొద్దిమంది తాత్వికులలో శ్రీ కబీర్ చెప్పుకొనదగినవారని అన్నారు.

విజయవాడలో గత సంవత్సరం అక్టోబర్ నెలనుండీ శ్రీ రొంపిచర్ల అయ్యవారి ఆధ్వర్యాన లోకకళ్యాణార్థం అనుదినం జరుగుతున్న క్రతువు, అన్నదానం వగైరా కార్యక్రమాలు ఈనెల 7వ తారీఖుతో పూర్తికానున్నవి. సోమవారంనాడు 108 మంది దంపతులు తారులుతీర్చి కూర్చొని అష్టోత్తర శత శివకళ్యాణ మహోత్సవం జరిపించిన దృశ్యం చిత్రంలో చూడవచ్చు. నిలబడి వున్నవారు శ్రీ రొంపిచర్ల అయ్యవారు

ఆగ్రాలో గ్రీక్‌రాజ దంపతులు

స్టేషన వద్ద ప్రజలచే ఘనస్వాగతం

ఆగ్రా, ఫిబ్రవరి 5:— నేటి ఉదయం జంగల్‌నుంచి యిచ్చటకు ప్రత్యేక రైలులో విచ్చేసిన గ్రీకు రాజదంపతులకు స్టేషన్‌వద్ద ప్రజలు ఘనంగా స్వాగతమిచ్చారు. ఆగ్రా మేయర్ గ్రీకు రాజుకు స్వాగతమిస్తూ, ఆయనను పూలమాలాంకృతులను కావించారు. గ్రీకు రాజదంపతులు వారి పరివార బృందం, ఫతేపూర్ సిక్రీకి బయలుదేరి వెళ్లారు.

కేంద్ర కాంగో ప్రభుత్వం పట్ల విధేయత

ప్రమాణం చేసేకొనడానికి కాటంగీస్ సైనికాధికారులు లియోపాల్డ్‌విల్‌కు పయనం

ఎలిజబెత్‌విల్, ఫిబ్రవరి 5:— కేంద్ర కాంగో ప్రభుత్వానికి తమ విధేయతను ప్రకటిస్తున్న ప్రమాణపత్రంపై సంతకాలు చేసేనిమిత్తం కాటంగీస్ సైనిక దళాల సర్వసేనాని జనరల్ నార్బెర్ మోకే నిన్న ఇక్కడినుంచి 25 మంది సైనికాధికారులతో కలిసి లియోపాల్డ్‌విల్‌కు బైల్దేరి వెళ్లారు.

జనరల్ నార్బెర్‌వెంట వెళ్లిన సీనియర్ అధికారులలో ఇద్దరు పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ కాటంగా వేర్పాటును విమర్శించినందుకుగాను గత ఆరునెలలుగా కాటంగాలో తాము రాజకీయ ఖైదీలుగా నిర్బంధ జీవితం గడిపినట్టు వెల్లడించారు.

వియత్నాంలో గెరిల్లాల వధ

సైగాన్, ఫిబ్రవరి5:— వియత్నాం కమ్యూనిస్టు గెరిల్లాలతో పోరాట ఫలితంగా ఇద్దరు అమెరికన్ వైమానికులు ఒక దక్షిణ వియత్నాం ఉద్యోగి మరణించారు. చాంగ్‌దీన్ రాష్ట్రంలో ఒక కేంద్రంపై కమ్యూనిస్టు గెరిల్లాలు 150 గురు దాడిచేశారు. గెరిల్లాలలో 58 గురు వధింపబడ్డారు.

ఉత్తర వియత్నాంలో గెరిల్లా పోరాటం ప్రారంభించాలని దక్షిణ వియత్నాం సైనికాధిపతి జనరల్ వర్లీనీలర్ నిన్న ప్రకటించారు.

కమ్యూనిస్టు ఉత్తర వియత్నాంలో దక్షిణ వియత్నాం గెరిల్లాలు పోరాటం ప్రారంభించాలని, ఆయన అన్నారు. దక్షిణ వియత్నాంకు అమెరికా సహాయాన్ని తగ్గించే సూచనలేదని దక్షిణ వియత్నాంలో 1100 మంది అమెరికన్ నిపుణులు గలరని ఆయన అన్నారు.

గృహప్రవేశ మహోత్సవం

విజయవాడ, ఫిబ్రవరి 5:— శాసనసభ్యుడు డాక్టర్ టి. వి. ఎస్. చలపతిరావుగారు హనుమాన్ల పేటలో నిర్మించిన మేడలో నిన్న తెల్లవారు జామున గృహప్రవేశ మహోత్సవం జరిగింది. సాయంత్రం శ్రీ మద్దులపల్లి లక్ష్మీనరసింహశాస్త్రి అండ్ పార్టీవారి సంగీత కచేరీ జరిగింది. రాత్రి డాక్టర్ చలపతిరావుగారు చేసిన విందులో పలువురు పుర ప్రముఖులు హాజరయారు.

వివాహం

హైదరాబాద్, ఫిబ్రవరి 5:— 'ఆంధ్రపత్రిక' హైదరాబాద్ ప్రధాన విలేఖరి శ్రీ పి. వి. ఆర్. శర్మగారు తమ కుమార్తె చి. సౌ కామాక్షమ్మను, శ్రీ యడవల్లి సుబ్బావధాన్లు గారి కుమారుడు చి. విశ్వేశ్వరరావుకు ఇచ్చి మొన్నరాత్రి ఇక్కడ అతి వైభవంగా వివాహం చేశారు. రాష్ట్ర మంత్రులు, హైకోర్టు న్యాయమూర్తులు పలువురు హాజరై వధూవరులను ఆశీర్వదించారు.

సమ్మె విరమణ

హైదరాబాద్, ఫిబ్రవరి 5:— అనకాపల్లి కళాశాల విద్యార్థులు కొనసాగిస్తున్న సమ్మెను ఈనెల 5 వ తేదీన విరమించారు.

యుగోస్లావియా రాయబార కార్యాలయంలో బాంబు ప్రేలుడు

బ్రస్సెల్స్‌లో సంఘటన

బ్రస్సెల్స్, ఫిబ్రవరి 5:— ఇక్కడి యుగోస్లావియా రాయబార కార్యాలయ భవనంలో మొన్న శనివారంరాత్రి బాంబు ప్రేలి విపరీతమైన నష్టం సంభవించింది.

భవనం క్రిందిభాగంలో ఒక కిటికీలో ఉంచిన బాంబు హఠాత్తుగా ప్రేలడంవల్ల రాయబార కార్యాలయానికేగాక ప్రక్కనే ఉన్న ఇతర భవనాలకు కూడా నష్టం సంభవించినట్టు పోలీసులు ప్రకటించారు.



కేంద్ర నూనెగింజల కమిటీ ఉపాధ్యక్షులుగా ఎన్నికైన జి. ఉమామహేశ్వరరావు గౌరవార్థం ఫిబ్రవరి 2న విజయవాడలో సన్మానసభ జరిగింది. అధ్యక్షులు డా॥ టి. వి. యస్. చలపతిరావు ఉపన్యసిస్తున్నారు

చంద్రికా

ఆయుర్వేదిక్ టాయిలెట్ సబ్బు

మీకుటుంబమునకు ఆదర్శమైన సబ్బు

ఇతర సబ్బుల కన్నను 'చంద్రికా' అతి-ఉత్తమమైనది. ఎందుకనగా

1. ఇది 23 సంవత్సరములనుండి వాడుకలో నున్నది:
2. ఇది మీ చర్మమును స్వచ్ఛముగా, అందముగా, మరియు కోమలముగా నుంచును.
3. ఇది ఎక్కువ నురుగునిచ్చును మరియు ఇది మంచి సువాసన కలది.
4. ఇది చర్మవ్యాధులను రాకుండాచేసి మురికిని పారద్రోలును.
5. ఇది ఆయుర్వేద మూలికలతోను మరియు ఉత్తమమైన వనస్పతుల నూనెలతోను తయారు చేయబడినది. చర్మమునకు టానిక్‌వంటిది.
6. రెండు సైజులలో దొరకును. 4 ఔన్సుల సబ్బు 65 న. పై. 2 ఔన్సుల సబ్బు 35 న. పై.

బహుమతులు

హైదరాబాద్, ఏ.ఇ.ఐ. ఎగ్జిబిషన్‌వద్ద నం 702 లేదా 703 స్టాలులో

2. పెద్ద సబ్బులు ఒకేసారి కొనినయెడల ఒక బ్లాంక్ కేలండరు లేక ఒక సబ్బు పెట్టె ఇవ్వబడును.
3. పెద్ద సబ్బులు ఒకేసారి కొనిన ఒకసబ్బుపెట్టె మరియు ఒకబ్లాంకు కేలెండరు ఇవ్వబడును

నిర్మాతలు
ఎస్. వి. ప్రొడక్ట్స్
ఇరింజలాకూడా (కేరళ)
బ్రాంచీలు:
5/8/186 నాంపల్లిరోడు, హైదరాబాద్. (ఏ పి.)
32 ఎం ఎఫ్ నోరోనారోడ్డు, రసెల్ మార్కెట్ ఎదుట బెంగుళూరు-1

అతి తక్కువ ఖర్చుతో

అతిచిక్కని

అత్యంత రుచికరమైన తేనీరు

ముడీస్ సూపర్‌ఫైన్ తేయాకు



ముడీస్ సూపర్‌ఫైన్ తేయాకు పొడి అత్యంత మన్నికమైన తేయాకులతో తయారుచేసినట్టిది కనుక దీనితో తయారుచేసిన తేనీరు బాగా గుబాళింపు వాసనకలిగి, చాలా చిక్కగాను, బంగారు వన్నెలోను వుండగలదు. చిన్న పొట్లంతో చాలా ఎక్కువగా-అనగా అనేక తడవ కప్పుల కొలది చిక్కని తేనీరును తయారుచేసుకోవచ్చు. అందుచేతనే తక్కువ ఖరీదు తేయాకు పొట్లాలలో అమిత ప్రజాదరణ పొందిన ముడీస్‌వారి తేయాకు రకాలలో సూపర్‌ఫైన్ ఒకటి. ముడీస్‌వారి సూపర్‌ఫైన్ కొన్నపుడు మీ కుటుంబీకుల కందరికి మంచి తేనీరును మీరు ఇవ్వగలరన్నమాట. అతి తక్కువ ధర కలిగివున్న మేలిరకం తేయాకు ఇదే. ముడీస్ తేయాకు రకాలు ఇతరంకూడా ఐహా మేలైనవి కలవు:

జనతా— తేయాకు పొడుం; చిక్కనిదని రుచికరమైనదని పేరు పొందినది.

బెస్ట్ ముడీస్ బ్లెండి — అనన్య సామాన్యమైన సువాసన కొరకె ప్రత్యేకంగా ఏరిన తేయాకుతో తయారుచేసినటిది.

BBTC-759 TEL EVEREST

సపట్ మలాం

దగర ఉంచుకొనడానికి మీరు ఇష్టపడతారు.

కామెర, గజ్జి, పాదాలలోను, బొటనవ్రేళ్లలోను పగుళ్ళకు, మొటిమలకు, పుండ్లకు, కురుపులకు దీనిని మీ ఇంటిలో తప్పక ఉంచుకోవండి.

మంట పుట్టదు, చర్మమును మృదువుగా నుంచును.

తయారుచేసినవారు: సపట్ అండ్ కంపెనీ, బొంబాయి-2

ఏజంట్లు:
ట్రేడ్ ప్రమోటింగ్ కార్పొరేషన్,
పి. బి. 350 విజయవాడ—2.

R.P.C.



భవిష్యత్తులోని సవాళ్లను ఎదుర్కొనడానికి అతణ్ణి సమర్థునిగా చేయండి

ఆమె తన బిడ్డకు ఇచ్చిన జీవితమనే బహుమానముతో బాటు, ఆ బిడ్డ భవిష్యత్తులోని సవాళ్లని ఎదుర్కొనే సమర్థత కోసం ఇతర బహుమతులను ఇవ్వవలెనని, ఆలోచనాపరులైన ప్రతి తల్లికి తెలుసును. ఆమె ఆ బిడ్డయొక్క పెరుగుదల అభివృద్ధులను అదృష్టానికి వదలి వేయజాలదు. సర్వసాధారణమైన ఇతర పోషకాలేగాక ముఖ్యంగా కావలసినవి—దృఢమైన పెరుగుదలకు, అంటువ్యాధులనుండి నిరోధకానికి, మంచి కంటి చూపుకి ఎ విటమిను; మరియు గట్టి పండ్లకి, బలమైన ఎముకలకు డి విటమిను.

అడమిన్, ద్రవముగాను లేక క్యాప్సూల్ రూపములోను, ఈ ఎ. డి విటమినులను సరియైన నిష్పత్తిలో కలిగియున్నది. ఈ విటమినుల దైనిక అవశ్యకతను ఉచితముగా పొందుటకు 10 వయసు పైనల కన్నా తీసుకొనుట అవసరము.

Adamin
అడమిన్
ద్రవము మరియు క్యాప్సూల్స్
ఎ, డి విటమినుల దోహదకారులు
ద్రవము 15 ml, 40 ml, 125 ml లలో ఉండబడినది.
క్యాప్సూల్స్ 25, 50, 100 లగా ఉండబడినవి.
గవర్నమెంటు ఆయిల్ ఫ్యాక్టరీ, కాలికట్-1.
విటమినుల నూనెల ఉత్పత్తిలో ప్రథములు. (కేరళ ప్రభుత్వపు ఒక వెంచర్)
SISTA'S-GOF-633

ఇది మనస్తత్వానికి సంబంధించినది...

మన పిల్లలను ఇరుగుపొరుగు పిల్లలతో పోల్చి చెప్పడం మంచిది కాదని మన మనస్తత్వ శాస్త్రజ్ఞులు అంటారు. ఈ విధంగా పోల్చడం వాళ్ళు చక్కగా పెరగడానికి ఆటంకమని చెప్తారు. మెట్రిక్ తూనికల విషయంలోనూ అంతే.

ఈ చిన్న పిల్లలు (మెట్రిక్ తూనికయూనిట్లు) చక్కగా వృద్ధిపొందాలంటే యథాతథంగా స్వీకరించండి.

ఒక సేరుగాకాని, వీశగాకాని చేయడానికి వివిధ ప్రమాణాల మెట్రిక్ రాళ్ళను కలపడం మొదలుపెట్టకండి.

దీనివలన మీ కాలం వృథాకావడమే కాకుండా, మీరు నష్టపోవడం కూడా జరుగవచ్చు.

త్వరితముగాను, న్యాయముగాను క్రయవిక్రయాలు జరుగడానికి

మెట్రిక్ యూనిట్లను

నిండు అంకెలలో ఉపయోగించండి

JA 62/389



ఎల్లోరా

ఈ రంగమందు అత్యంత విశిష్టమైన ఉపకరణములు అత్యుత్తమంగా పనిచేయునవి, మన్నికైనవి, ముగింపుగలవి

ఎల్లోరా ఆర్ట్ ఇండస్ట్రీస్

phone: 34270 grams: Ellorart

శ్రీజీ భువన్, లోహార్ చాల్, బొంబాయి - 2

బాల సాహిత్యంలో తొమ్మిదవ బహుమానముల పోటీ

బాల సాహిత్యపు తొమ్మిదవ బహుమానముల పోటీకి రచయితలు/ప్రచురణకర్తలనుండి ఎంట్రీలు కోరబడుతున్నవి.

మొత్తం యివ్వబడే బహుమతుల సంఖ్య: *15*

పీటిలో హిందీలో రచనలకు (వ్రాతప్రతులు / ప్రచురింపబడిన పుస్తకములు) రెండు బహుమతులు, ఉర్దూ, సింధి, అస్సామీ, బెంగాలీ, గుజరాతీ, కన్నడ, కాశ్మీరీ, మరాటీ, మలయాళం, ఒరియా, పంజాబీ, తమిళం, తెలుగు భాషలలో ఒక్కొక్కటి చొప్పున బహుమతులు యివ్వబడుతాయి.

ఎంట్రీలు చేరడానికి తుది గడువు: మే 1, 1963

ప్రతి పుస్తకము/వ్రాతప్రతికి ఎంట్రీ రుసుము: రచయితలకు రు. 3/—, ప్రచురణకర్తలకు రు. 5/—

ఇతర వివరాలకు:
హిందీ, ఉర్దూ, సింధీ భాషలకు సంబంధించి, అసిస్టెంటు ఎడ్యుకేషనల్ అడ్వయిజరు, సెక్షన్ బి. 3, మినిస్ట్రీ ఆఫ్ ఎడ్యుకేషన్, భారత ప్రభుత్వం, న్యూఢిల్లీకి.
అస్సామీ, బెంగాలీ, గుజరాతీ, కన్నడ, కాశ్మీరీ, మరాటీ, మలయాళం, పంజాబీ, తమిళం, తెలుగుభాషలకు సంబంధించిన ఆయా రాష్ట్రప్రభుత్వాల విద్యాశాఖ కార్యదర్శులకు.
ఒరియా భాష విషయంలో ఒరిస్సా ప్రభుత్వ విద్యాశాఖ డైరెక్టరు, కటక్ (ఒరిస్సా)కు వ్రాసి పొందవచ్చును. డిఎ/735.

ROC. No. 36/63 Dated 1-2-1963.

టెండరు నోటీసు

డెల్టా గన్నవరం పంచాయతి

ది 13—2—63 వ తేదీ బుధవారం మధ్యాహ్నం 2—00 గంటలవరకు యీ దిగువ సుదహరించబడిన పనులకు తూర్పు గోదావరి జిల్లా డెల్టా గన్నవరం పంచాయతీ ఎగ్జిక్యూటివు ఆఫీసరు వారిచేగాని లేక వారి అనుమతి పొందినవారిచేగాని సీలువేయబడిన టెండర్లు పంచాయతీ ఆఫీసులో తీసికొనబడి ఆదేరోజు మధ్యాహ్నం 2—30 గంటలకు హాజరయిన టెండరుదార్ల సమక్షమున తెరువబడును. డిపాజిట్టు లేని టెండర్లు అంగీకరించబడవు. ఇతర వివరములు ఆఫీసు పనిచేయు కాలమందు తెలిసికొనవలెను.

క.నెం.	పని వివరము.	ఎస్టిమేటు.	డిపాజిట్టు
1.	రావిపాడు అంబటివారిపాలెము రోడ్డుచేసి మెటలు వేయుట.	రూ. న.పై. 9450—00	రూ. న.పై. 472—50

క.నెం.	వివరము.	కావలసిన క్వాంటిటి.	డిపాజిట్టు.
2. (1)	1/3 రాజమండ్రి కాకినాడ రోడ్డునుండి గ్రావెలు తీసికొని వచ్చి రావిపాడు వినేటి రోడ్డులో 0/3 టు 0/6 వర్గాంగుల మధ్య స్ప్రెండర్లు నేటికి స్టాకుచేసి ఇచ్చుటకు.	89 యూనిట్లు	126—50
(2)	గోదావరినుండి యిసుక తీసికొని వచ్చి రోడ్డుప్రక్క స్టాకుచేసి యిచ్చుట.	122½ యూనిట్లు	63—00

కె. నరసింహస్వామి,
ఎగ్జిక్యూటివు ఆఫీసరు.

టెండరు కాల్ నోటీసు

నం. 145:— దిగువ పనులకు సీల్డు టెండర్లు నిర్ణీత ఫ్రోఫార్మాలో ఆ యా అంచనాలకు [illegible] తరగతి రిజిస్టర్డు కంట్రాక్టర్ల నుండి దిగువ సంతకం దారుచే 15—2—[illegible] గం.ల వరకు తీసుకొనబడి ఆదేరోజు సా. 3—30 గం. కు హాజరైన టెండరు[illegible] అధికారం పొందినవారి ఏజంట్ల సమక్షములో తెరవబడును. టెండరు ఫారములు ఒక్కొక్కటికి రు. 5— చెల్లించి దిగువ సంతకందారునుండి పొందవచ్చును. సదరు సొమ్ము దరిమిలా సి. డబ్ల్యు. ఫారం—ఎఫ్ 2 లో డ్రా చేయబడవలసి వున్నది. అన్ని పనులు పూర్తి చేయవలసిన తేదీ 15—6—63. పనుల పూర్తికి సదరు నిర్ణీత తేదీ మించి, గడువును పెంచుచు పంపే టెండర్లు అంగీకరింపబడవు.

టెండర్లు స్వీకరింపబడు తేదీన కాల్ నోటీసు అమ్మబడదు. ఏ టెండరుగాని అన్ని టెండర్లు గాని ఎట్టి కారణములు తెలుపకుండనే నిరాకరించుటకు పై అధికారికి హక్కుకలదు.

ఆ యా పనులకు ఎదుట తెలిపిన ఎస్టిమేటు మొత్తములో 1% వంతున ధరావతు సొమ్ము ఎస్.ఎస్.సి. రూపంలో, దిగువ సంతకందారుపేర సక్రమంగా హామీపెట్టి, టెండరుతో జతపరిచి పంపవలెను. ఇతర వివరములు, పని షరతులు నిబంధనలు ఆఫీసు వేళలలో దిగువ సంతకందారు ఆఫీసునుంచి పొందవచ్చును.

వరుస నం.	పని వివరము	సుమారు ఎస్టిమేటు విలువ	ఎస్. ఎస్. సి. రూపంలో చెల్లించవలసిన ధరావతు సొమ్ము	కంట్రాక్టరు తరగతి
1	2	3	4	5
1.	సీలేరు నదిమీద సబ్ మెర్సిబుల్ (బిడ్జి) నిర్మాణం.	రు. 5,67,000	రు. 5,670	బి అంతకుపైన
2.	పల్లపల్లిగడమీద సబ్ మెర్సిబుల్ (బిడ్జి) నిర్మాణం.	2,20,000	2,200	డిటో
3.	పొట్టేరు,గుర్రప్రియో[illegible] మట్టిడాంకు 50'లదూరం లోపల యిసుక (శాంపిలు అప్రూవు కావలెను) చేర్చుట.	70,000	700	సి అంతకుపైన
4.	గోవిందపల్లి రోడ్డుమీద గుర్రప్రియో, మరియు పల్లాన్ నుంచి బలిమెలాకు మట్టిడాంకు 50' దూరం లోపల 3" అంతకు లోపు గులకరాళ్ళు సన్నయి చేసి, చేర్చుట. (సైజు మొత్తం అప్రూవు కావలెను.)	80,000	800	సి అంతకుపైన
5.	[illegible]డాం ఎగువనదికి దిగువ నదికి ఫీల్డులో కలెక్టు చేయబడి అప్రూవు కాబడిన గట్టి రాతి సన్నయి చేసి చేర్చుట.	80,000	800	అంతకుపైన

ఎగ్జిక్యూటివు యింజనీరు.
ఎర్_డాం డివిజన్, బలిమెలా డాం ప్రాజెక్టు, డాంసైట్ కాలనీవద్ద, సి. ఓ. మల్కన్‌గిరి, కోరాపుట్ జిల్లా.

టోరీ ప్రభుత్వంపై అభిశంసన తీర్మానం

236—317 ఓట్లతో ఓటమి

లండన్, ఫిబ్రవరి 5:— బ్రిటిష్ ప్రభుత్వ ఆర్థిక విధానాలపట్ల నిరసన తెలియచేస్తూ, లేబర్‌పార్టీ ప్రతిపాదించిన అభిశంసన తీర్మానం నిన్నరాత్రి పార్లమెంటులో 236—317 వోట్లతో వోడిపోయింది.

లేబర్‌పార్టీ నాయకులు జేమ్సు గలగన్, జార్జిబ్రౌన్, హెరాల్డ్ విల్సన్‌లు ప్రసంగిస్తూ ప్రభుత్వం యధాప్రకారం ఎన్నికలముందున్న పద్ధతిని అనుసరిస్తున్నదని విమర్శించారు. ఆర్థిక విధానం దెబ్బతినిపోయినదని, కాని ప్రభుత్వం మాత్రం, సాధారణ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని బడ్జెటును రూపొందించడానికి మాత్రం తాపత్రయ పడుతున్నదని, పిమ్మట ఆర్థికంగా అనేక పరిమితులను ప్రభుత్వం ఎలాగా విధిస్తూనే వుంటుందని, లేబర్‌పార్టీ సభ్యులు విమర్శించారు.

యూరోపియన్ సమష్టి మార్కెట్టు పట్ల మంత్రులు తమ దృష్టిని కేంద్రీకరించారని, కామన్వెల్తు వర్తకం పడిపోయినదని, తిరిగి మనం మార్కెట్లు సంపాదించాలని విల్సన్ అన్నారు.

సమష్టిమార్కెట్ మంత్రుల సమావేశం వాయిదా

ఫ్రెంచి ప్రభుత్వ చర్యకు నిరసనగా ప్రదర్శనలు

బ్రస్సెల్స్, ఫిబ్రవరి 5:— సమష్టి మార్కెట్టులోని 6 దేశాల శాశ్వత ప్రతినిధులు, మంత్రివర్గ మండలి సమావేశాన్ని ఈనెల 25, 26 వ తేదీలలో జరపడానికి సూత్రప్రాయంగా అంగీకరించినట్లు తెలియ వచ్చింది.

ఈ సమావేశానికి తాను తన మంత్రిని ఒక రాయబారిని పంపించగలనని నెదర్లాండ్స్ ప్రభుత్వం ఎరుకపరిచినట్లు సమావేశ ప్రతినిధులు ఒకరు అన్నారు.

పశ్చిమ జర్మనీ, ఇటలీల అభ్యర్థనపై ఫిబ్రవరి 11, 12 వ తేదీలలో జరగవలసివున్న సమావేశం 25, 26 వ తేదీలకు వాయిదా పడింది. సమష్టి మార్కెట్టులో బ్రిటన్ ప్రవేశాన్ని నిరాకరించిన ఫ్రెంచి ప్రభుత్వచర్యకు ఆక్షేపణ సూచకంగా పశ్చిమ జర్మనీ ఇటలీలో ఈవిధంగా చర్యగైకొన్నారు.

యూరోపియన్ సమష్టి మార్కెట్టులో బ్రిటన్ ప్రవేశాన్ని ఫ్రెంచి ప్రభుత్వం నిరాకరించడానికి, దాని జాతీయతత్వమేకారణమని, బెల్జియం విదేశాంగ మంత్రి స్పాక్, నిన్నటి సమావేశంలో తీవ్రంగా విమర్శించారుకాని, ఫ్రెంచి ప్రభుత్వంపై దీనికి వ్యతిరేకంగా తాము ఎట్టి చర్య గైకొనబోమని ప్రకటించారు.

పశ్చిమజర్మనీలో నిరసన

సమష్టి మార్కెట్టులో బ్రిటన్ ప్రవేశాన్ని త్రోసివుచ్చిన ఫ్రెంచి ప్రభుత్వ వైఖరికి నిరసనగా, పశ్చిమ జర్మనీలో పెక్కు నగరాలలో విద్యార్థులు నిరసన ప్రదర్శనలు జరిపారు. యూరోపులో అడ్డుగోడలు నిర్మించరాదని, బ్రిటన్‌తోనే యూరోపు కలసి వుండాలని, అన్నిదేశాలతోను స్నేహం వర్ధిల్లాలని విద్యార్థులు నినాదాలిస్తూ నిన్న బాన్ నగరంలో పూరేగింపు జరిపారు.

మ్యూనిక్‌లో 400 మంది విద్యార్థులు పూరేగింపు జరుపుతూ, డిగోల్‌కంటె ఎక్కువ కాలమే యూరోపు జీవించగలదని, నినాదాలిచ్చారు.

బాన్‌వద్ద ఫ్రెంచి దౌత్య కార్యాలయం వద్ద 60 మంది విద్యార్థులు నిరసన ప్రదర్శన జరిపారు.

ఆర్థిక కారణాలకంటె రాజకీయ కారణాలనే ఎక్కువగా పురస్కరించుకొని, ఫ్రెంచి ప్రభుత్వం, బ్రిటన్‌ను సమష్టి మార్కెట్టులో ప్రవేశించకుండా అరికట్టినదని, వాషింగ్టన్ నుంచి డగ్లస్ డిల్లన్ ప్రకటించారు.

భీమవరం, ఫిబ్రవరి 4: భీమవరం తాలూకా గ్రామోద్యోగులసంఘ కార్యదర్శి శ్రీ అడివి వెంకట సుబ్బారావు ఆ సంఘం తరఫున రక్షణ నిధికి రు 216—లు సమర్పించారు.

భారతదేశ తటస్థ విధానం మారబోదు

చికాగో పత్రికా సంపాదకునితో ఇంటర్వ్యూలో ప్రధాని నెహ్రూ స్పష్టీకరణ

చికాగో, ఫిబ్రవరి 5:—

చైనా దురాక్రమణను ప్రతిఘటించడానికై భారత దేశానికి అమెరికా అందజేసిన ఆయుధ సహాయంవల్ల భారతప్రభుత్వ తటస్థ విధానం ఎంతమాత్రం మారబోదని, ప్రధాని నెహ్రూ ఇటీవల, న్యూఢిల్లీలోని ఒక అమెరికన్ పత్రికా సంపాదకునితో ప్రసంగిస్తూ స్పష్టీకరించినట్లు చెప్పబడుతున్నది.

తటస్థ విధానానుసరించడంవల్ల భారతదేశం క్రియాపరమైన స్వాతంత్ర్యాన్ని కలిగివుంటున్నదని, ఏదో ఒక కూటంలో చేరినట్లయితే, తన స్వేచ్ఛకు తగినట్లుగా, భారతదేశం పనిచేయలేదని, ఆయన వక్కాణించారు. అమెరికా, భారతదేశానికి అందచేసిన సహాయానికి ఆయన కృతజ్ఞత తెలియచేశారు.

చికాగో సన్—టైమ్సు పత్రికా సంపాదకునికి ప్రధాని నెహ్రూ యిచ్చిన ఇంటర్వ్యూ, నేడు ఆ పత్రికలో ప్రకటింపబడింది.

చైనాతో వివాదం కేవలం ఏవో కొన్ని ప్రాంతాలకు సంబంధించినది మాత్రమేగాక, అంతకంటె ప్రధానమైన మౌలిక విషయాలు యిందులో యిమిడి వున్నవని, చైనా, శాంతి యుత సహజీవనంపట్ల విశ్వాసం లేని దేశమని, కాగా దీనికి ప్రత్యామ్నాయం యుద్ధం అనగా అణుయుద్ధమే కాగలదని ఆయన వక్కాణించారు.

శ్రీ కృష్ణమీనన్ గురించి ప్రస్తావించగా ప్రధాని నెహ్రూ నవ్వుతూ ఇలా అన్నారు:

"ప్రభుత్వంలో ఆయన చేరడానికి ప్రస్తుతం అవకాశంలేదు. ముందు ఏమి జరుగుతుందో, నేను చెప్పలేను."

అమెరికాపట్ల సోవియెట్ రష్యా అనుసరిస్తున్న వైఖరిలో మార్పు రావడంవల్ల ఉభయ దేశాలు, శాంతియుతంగా జీవించగలవని తాను విశ్వసిస్తున్నట్లు ఆయన తెలియచేశారు. అమెరికా పట్ల రష్యన్ వైఖరిలో మార్పు వచ్చినదని, ఉభయదేశాలు తమ అభిప్రాయ భేదాలను పరిష్కరించుకొని శాంతిగా వుండగలవని, ఒప్పందం కుదిరే అవకాశం కలదని, ఒప్పందం కోసం, ఇరుదేశాలు ప్రయత్నిస్తున్నవని ఆయన వివరించారు.

జర్మనీ బెర్లిన్‌లు పరిష్కరింపబడవలసివున్న పెద్ద సమస్యలని, ఈ సమస్యలపట్ల రష్యా అమెరికాలకు ఏకాభిప్రాయం కుదరవచ్చునని ఆయన పేర్కొన్నారు.

విద్యుచ్ఛక్తిబోర్డుకు కొత్త అధ్యక్షుడు

అనధికారిని నియమిస్తున్నట్లు మంత్రి ప్రకటన

హైదరాబాద్, ఫిబ్రవరి 5:— రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డుకు మార్చి నెలాఖరులోగా ఒక అనధికార సభ్యుడు అధ్యక్షుడుగా నియమింపబడుతారని రాష్ట్ర విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి తెలియజేశారు. అధ్యక్షుడు పూర్తికాలం పని చేసే పద్ధతిపై నియమింపబడుతారు.

ఐతే ఆయన సాంకేతిక నిపుణుడు ఐవుంటాడా అని ప్రశ్నించగా 'అవును — అది సాధ్యమైతే' అని మంత్రి జవాబు చెప్పారు. ఇంతవరకూ తమ దృష్టిలో ఎవరూ లేరనికూడా ఆయన చెప్పారు.

హైదరాబాద్, ఫిబ్రవరి 5:— 'కాశ్మీర్ ఫోరం' సర్వసభ్య సమావేశంలో శ్రీ రోషన్ ఆలీఖాన్ అధ్యక్షుడుగానూ, శ్రీ అసన్ ఆలీ మీర్జా ఉపాధ్యక్షుడుగానూ, శ్రీ ఎస్. మసూద్ హష్మీ ప్రధాన కార్యదర్శిగానూ ఎన్నికైనారు.

కార్యవర్గ సభ్యులుగా మహ్మద్ హుస్సేన్, ఎస్. ఎమ్. హదీ అబిద్, ఎస్. ముస్తఫా, కైజర్ జహన్‌బీగం, ఆమీనాబేగం గారలు ఎన్నికైనారు.

పాక్ ప్రభుత్వంపట్ల నానాటికి ప్రజలలో పెరుగుతున్న వ్యతిరేకత

పాకిస్తాన్ మంత్రుల విరుద్ధ ప్రకటన

కరాచీ, ఫిబ్రవరి 5:— పాకిస్తాన్ ప్రభుత్వం పట్ల నానాటికీ పెరిగిపోతున్న వ్యతిరేకత విషయంలో, ఇద్దరు పాకిస్తాన్ మంత్రులు నిన్న రావల్పిండిలో విడివిడిగా జరిగిన పత్రికా విలేఖరుల సమావేశాలలో ప్రసంగిస్తూ, విభిన్నదృక్పథాలుగల ప్రకటనలు చేశారు.

పాకిస్తాన్ న్యాయశాఖామంత్రి షేక్ ఖుర్షీద్ అహమ్మద్ ఒక సమావేశంలో ప్రసంగిస్తూ, ఇప్పుడున్న రాజ్యాంగానికి సవరణలు ప్రతిపాదించడంలో ప్రభుత్వోద్దేశం, వ్యతిరేకంగా వస్తున్న విమర్శలను అణచివేయడమేనని ప్రకటించారు.

పాకిస్తాన్ సమాచారశాఖామంత్రి శ్రీ ఫజిల్ కాదర్ చౌదరీ వేరొక సభలో మాట్లాడుతూ, దేశంలో సంక్షోభాన్ని, కల్లోలాన్ని లేకెత్తించడానికి ప్రయత్నిస్తున్న శక్తులన్నిటిపైన ప్రభుత్వం తీవ్రంగా దెబ్బతీయగలదని తెలియజేశారు.

హైదరాబాద్, ఫిబ్రవరి 5:— రాష్ట్ర చర్మ పరిశ్రమ బోర్డుకు చెందిన ఆరుగురు సభ్యులు, ఆ బోర్డు ఉపాధ్యక్షుడు శ్రీ వి. రామారావు, ఎం. ఎల్. ఏ. నాయకత్వాన ఫిబ్రవరి 8 వ తేదీన ఇక్కడ బయలుదేరి విజయవాడ, ఏలూరు, వరంగల్ పట్టణాలలో పర్యటిస్తారు.

విపణి వీధి

విజయవాడ బులియన్ మార్కెట్

విజయవాడ, ఫిబ్రవరి 5:—

రెడీ జ్యూయలరీ	8 గ్రాములు	96—00
వెండి 1	కిలోగ్రాం	220—00
10	గ్రాములు	2—30





మీరు పూర్తిగా నమ్మదగిన సదరన్ రోడ్‌వేస్ హస్తంలా

మీ సరుకుల రవాణాను సదరన్ రోడ్‌వేస్‌కు అప్పగించినపుడు మీరు అది మరిచి నిద్రపోవచ్చు. సరుకుల రవాణాలోగల చిరకాలానుభవంతో, నమ్మకానికి, తంచనగా క్లైము ప్రకారం సరుకుల బట్వాడాకు వరవడి పెట్టిన సదరన్ రోడ్‌వేస్ వారు సమగ్రమైన పార్సిల్ సర్వీసును నిర్వహిస్తున్నారు.

- ప్రత్యేకంగా శిక్షణ పొందిన సిబ్బంది సరుకుల ఎగుమతి, దిగుమతులను నిర్వహిస్తుంది
- స్టేషన్‌నుంచి బయలుదేరే ముందు ప్రతి లారీకి భద్రతకోసం తాళాలు వేయబడగలవు
- ప్రతి లారీకి టాకోగ్రాఫ్ అమర్చబడి వున్నందున, ఎక్కువ తక్కువలు లేకుండా ఒకే ఒక క్రమమైన పద్ధతిలో అది నడప బడేటట్లు చూడబడుతుంది
- నిర్ణీతమైన వేళలకు ఖచ్చితంగా లారీలు నడపబడగలవు
- 348 స్టేషన్‌లలో గట్టి కప్పులు గల గిడ్డంగులు వున్నందున మీ సరుకులను బట్వాడా చేసేవరకు భద్రంగా వుంచడానికి సాధ్యమౌతుంది
- ప్రతి రోజూ మా లారీలు 50,000 కిలోమీటర్ల దూరంలో ప్రయాణం చేస్తున్నవి!

మీ పార్సిల్‌ను పసిపాపను తీసికొని వెళ్లినంత జాగ్రత్తగా రవాణా చేయగలము

రోడ్డుపై మీసరుకును రవాణా చేయండి

TVS సదరన్ రోడ్‌వేస్ ప్రైవేట్ లిమిటెడ్ (టివియస్ సంస్థ) మధురై

FDS/SR/5 TE

Printed and Published by S V SWAMY B.A on behalf of Andhra Prabha Ltd., and Printed at Andhra Prabha Press and Published at Vijayawada-3. Editor: NEELAMRAJU VENKATASESHAIAH.

Regd. No. A-4

ఉదయం THE LARGEST CIRCULATED TELUGU DAILY

VIJAYAWADA. ANDHRA PRABHA,

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA & CHITTOOR

సంపుటి: 28 సంచిక: 36 ★ విజయవాడ 7-2-1963 గురువారం ★ 6 పేజీలు వెల: 7 నయాపైసలు

మీ అభిమాన హిందీ నటుడు దేవానంద్ నటించిన

చిత్రమాల

విజయవాడ - శ్రీ విజయా టాకీసులో

ఫిబ్రవరి 7 పాకెట్‌మార్, 8 సోల్వా సాల్, 9 ఫంటూష్, 10 కాలాబజార్, 11 జాలీనోట్, 12 నౌ దో గ్యారా, 13 సి ఐ డి, 14 బారిష్, 15 ఏక్–కె–బాద్–ఏక్,

రోజు 3 ఆటలు : : ఆదివారం 4 ఆటలు. ఫ్రీ ప్యాసులు చెల్లవు

హస్తలాఘవం

న్యూయార్క్, ఫిబ్రవరి 5 — ఎలిజబెత్ (న్యూజెర్సీ)లో మొన్న ఒక విచిత్ర సంఘటన జరిగింది. ఒక బస్సులో ప్రయాణం చేస్తున్న ఇద్దరు వ్యక్తులు కుదుపువల్ల తూలి విలియం మార్క్స్ అనే వృద్ధునిపై పడ్డారు. వారు అతనికి క్షమార్పణ చెప్తూ, మనస్సులో కోపం పెట్టుకోననడానికి నిదర్శనంగా తమతో కరచాలనం చెయ్యాలని అతనిని బలవంతపెట్టారు. మార్క్స్ సరేనని వారితో కరచాలనం చేశాడు. తరవాత కొంతసేపటికి మార్క్స్ తన వ్రేలికి వుండే 350 డాలర్ల వజ్రపు టుంగరం అదృశ్యమైన సంగతి తెలుసుకొని నిశ్చేష్టుడైనాడు.

హైదరాబాదుకు ఫిబ్రవరి 12 వ తేదీన శ్రీ హాఫీజ్ మహమ్మద్ రాక

నదీజలాల వివాదంపై రాష్ట్ర ప్రభుత్వంతో చర్చించగలరని శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రకటన

పోచంపాడు, శ్రీశైలం ప్రాజెక్టుల నిర్మాణానికి వెంటనే అనుమతి యివ్వాలని కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం కోరినట్లు వార్త

(ఆంధ్రప్రభ విలేఖరి) హైదరాబాద్, ఫిబ్రవరి 6.—

నదీజలాల వివాదం విషయమై సంప్రతింపుల నిమిత్తం కేంద్ర ఇరిగేషన్, విద్యుచ్ఛక్తిశాఖ మంత్రి శ్రీ హాఫీజ్‌మహమ్మద్ ఇబ్రహీం ఫిబ్రవరి 12 వ తేదీన హైదరాబాదుకు రాగలరని రాష్ట్ర ఆర్థిక మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు ప్రకటించారు.

శ్రీ హాఫీజ్ మహమ్మద్ ఇబ్రహీంవెంట కేంద్ర జల విద్యుత్ సంఘం సభ్యులు ఇతర సాంకేతిక నిపుణులు వుండగలరని ఆర్థిక మంత్రి వెల్లడి చేశారు.

కేంద్ర ఇరిగేషన్ సహాయమంత్రి శ్రీ అలగేశన్ మహారాష్ట్ర, మైసూరు ప్రభుత్వాలతో జరిపిన సంప్రదింపులు గురించి ఫిబ్రవరి 12 న శ్రీ హాఫీజ్ మహమ్మద్ ఇబ్రహీంను కలుసుకొని వివరిస్తారు.

నదీజలాల వివాదం ఒక స్వరూపాన్ని అందుకుంటున్నదని, గుల్హాటీ కమిషన్ ఇదివరకే సూత్రప్రాయంగా ఆమోదించిన పోచంపాడు, శ్రీశైలం ప్రాజెక్టులను వెంటనే ప్రారంభించ వలసిన ఆవశ్యకత గురించి కేంద్ర జలవిద్యుత్ సంఘానికి రాష్ట్ర ప్రభుత్వం తెలియచరచింది.

శ్రీశైలం ప్రాజెక్టును, నాగార్జున సాగర్ రెండవదశ నిర్మాణాన్ని ప్రారంభించ వలసిన అవసరం కలదని రాష్ట్ర ప్రభుత్వం గట్టిగా కేంద్రానికి నొక్కి చెప్పినట్లు శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రకటించారు.

1951 ఒడంబడిక అనుసరించి, రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ ఫలితంగా అవసరమైన చిన్న చిన్న సర్దుబాట్లు చేయాలన్న షరతుకు లోబడి, ఈ ప్రాజెక్టుల నిర్మాణానికి సాంకేతిక సంబంధమైన అనుమతి యివ్వాలని రాష్ట్ర ప్రభుత్వం అభిప్రాయ పడుతున్నట్లు ఆర్థికమంత్రి వివరించారు.

తృతీయ ప్రణాళికలో చేర్చిన పథకాల అవసరాలు గురించి రాష్ట్ర ఇంజనీర్లు వివరాలతో ఒక మెమోరాండంను తయారు చేస్తున్నారు. ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి అత్యవసర పరిస్థితి దృష్ట్యా ముఖ్యమైన పథకాలకు అనుమతిరవలసిన ఆవశ్యకత గురించి శ్రీ హాఫీజ్ మహమ్మద్‌కు తెలియజేస్తారు.

శ్రీ హాఫీజ్ మహమ్మద్ కూడా ముందుగానే ఎట్టి నిర్ణయానికి రాకుండానే ఇక్కడకు వస్తున్నారు. నదీజలాల పంపిణీలో వివిధ రాష్ట్రాలు ఎదుర్కొంటున్న చిక్కులను ఆయన పరిశీలిస్తారు.

నదీజలాల వివాదంపై లేనిపోని ఆవేశాలను తగ్గించుకోవడం జరిగితే, కేంద్ర ప్రభుత్వం ఒక పరిష్కారమార్గాన్ని సూచించ గలదని ఇక్కడ భావిస్తున్నారు. ఉదాహరణకు ప్రస్తుతం నిర్మాణంలోవున్న నాగార్జున సాగర్ ప్రాజెక్టు పనిని ఇకముందు కూడా కొనసాగించడానికి అనుమతి లభ్యవచ్చు. ఈవిధంగా నాగార్జునసాగర్ నిర్మాణానికి ఎట్టి ఆటంకాలు వుండబోవు.

ఇదేవిధంగా శ్రీశైలం ప్రాజెక్టుకు అనుమతి లభించవలసి వుంటుంది. ఇక పోచంపాడుపై వున్న విభేదాలు చాల తక్కువ. కాబట్టి, ఆ ప్రాజె

(మిగతా 3 వ పేజీలో)

మన విజయ సాధన సంకల్పమే మనకు శ్రీరామ రక్ష

పార్లమెంటు బడ్జెట్ సమావేశం

ఫిబ్రవరి 18 న రాష్ట్రపతి ప్రసంగం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6:— రాష్ట్రపతిడాక్టర్ ఎస్. రాధాకృష్ణన్ ఈ నెల 18 వ తేదీనపార్లమెంటు బడ్జెట్ సమావేశాన్ని ప్రారంభిస్తారు. ఆరోజున, రాష్ట్రపతి ఉభయసభల సంయుక్త సమావేశంలో ప్రభుత్వ విధానాలపై వ్యాఖ్యాన కార్యక్రమంగురించి ప్రసంగిస్తారు.

భారత సైనికులకు గ్రీస్ రాజు కానుక

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6:— సరిహద్దు ప్రాంతాలలో భారతీయసైనికుల ఉపయోగానికి గ్రీస్ రాజు పాల్ స్వెటర్లు, మఫ్లర్లు, మేజోళ్లు సహా వెయ్యి ఉన్ని ఉడుపులను నేడుకానుకగా యిచ్చారు.

ఈ కానుకలను రాజు తరపున గ్రీస్ రాజకుమారి నేడు రాష్ట్రపతి భవనంలో శ్రీమతి ఇందిరా గాంధికి అందజేశారు.

ఢిల్లీలో గత సోమవారంనాడు జరిగిన ఆల్‌ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ స్నాతకోత్సవానికి రాష్ట్రపతి రాధాకృష్ణన్, ఉపరాష్ట్రపతి జకీర్ హుస్సేన్, ప్రధాని నెహ్రూ, రాజకుమారి అమృత్‌కౌర్ (ఇన్‌స్టిట్యూట్ అధ్యక్షురాలు) హాజరైనప్పటి దృశ్యం

"దురాక్రమణకు వేరే మరొక అర్థంలేదు"

మాటలకు వక్రభాష్యాలు చెప్పడం తగదని ఆఫ్రేషియన్ సభలో చమన్‌లాల్ హెచ్చరిక

సరిహద్దు వివాదాల పరిశీలక సంఘం ఏర్పాటు ప్రతిపాదనకు భారత ప్రతినిధి సమర్థన

మోషి, టాంగన్యీకా ఫిబ్రవరి 6:—

భారత ప్రతినిధివర్గ నాయకుడు శ్రీ చమన్‌లాల్ నిన్నటిదినం ఆఫ్రేషియన్‌రాజ్యాల మహాసభలో ప్రసంగిస్తూ భారత దేశంపై చైనీస్ దురాక్రమణను గురించి ప్రస్తావించినప్పుడు పెద్దపెట్టున కరతాళ ధ్వనులు చెలరేగినవి.

"మాటలను తల్లక్రిందులుచేసి వాటికి విరుద్ధార్థాలు, అపార్థాలు కల్పించడానికి ప్రయత్నించడం ఎంతమాత్రం మంచిదికాదు శాంతి అంటే శాంతి యుద్ధమంటే యుద్ధమే దురాక్రమణకు వేరే మరొక అర్థంలేదు. స్నేహాన్ని, శత్రుత్వాన్ని ఏకంచేసి మాటాడడం పనికిరాదు శాంతి పరిరక్షణకు ఇది ఒక్కటే మార్గం" అని ఆయన అన్నారు.

శ్రీ చమన్‌లాల్ తమ ప్రసంగంలో ఇంకా ఇలా అన్నారు:

"శాంతియుత సహజీవనసూత్రాలను భారత దేశం పరమధర్మంగా ఆచరిస్తున్నప్పటికీ ఈ సంఘర్షణను మేము బలవంతంగా ఎదుర్కొనవలసి వచ్చినది. దాన్ని మాపై బలవంతంగా రుద్దారు. ఆఫ్రేషియన్ దేశాల మధ్య సమైక్యత, ప్రపంచ శాంతి, తటస్థవిధానం మూలసూత్రాలకే దీనివల్ల తీరని ప్రమాదం ఏర్పడినది."

ఇండియా—చైనా సరిహద్దు వివాదంపై ఉభయపక్షాల మధ్య సంప్రతింపులకు కొలంబో ప్రతిపాదనలు చక్కని ప్రాతిపదిక కాగలవని ఆఫ్రేషియన్ సమైక్యతా సంఘం సెక్రటరీ జనరల్ తన నివేదికలో పేర్కొన్న ప్రశంసావాక్యాలను ప్రస్తావించి శ్రీ చమన్ లాల్ ఇంకా ఇలా అన్నారు:

"ఈ ప్రతిపాదనలు మమ్మల్ని పూర్తిగా సంతృప్తిపరచలేకపోయినప్పటికీ ఆఫ్రేషియన్ దేశాల మధ్య సమైక్య సాధనకు దోహదకారికాగలవన్న ఉద్దేశంతో ఎట్టి షరతులుగాని, మినహాయింపులుగాని లేకుండా వాటిని మేము యథాతథంగా ఆమోదించాము. కొలంబో ప్రతిపాదనలను ఈ మహాసభ ఏకగ్రీవంగా సమర్థిస్తుందని మాకు తెలుసు."

ఇండియా, చైనా సరిహద్దు వివాదాన్ని శాంతియుతంగా పరిష్కరించేవిషయంలో తగువిధంగా తోడ్పడే నిమిత్తం సరిహద్దు వివాదాలపై ఒక కమిటీని నియమించాలన్న ప్రతిపాదనను శ్రీ చమన్‌లాల్ బలపరిచారు.

ప్రపంచశాంతి పరిరక్షణకై సోవియట్ యూనియన్ సాగిస్తున్న కృషిని, ప్రత్యేకించి క్యూబా ప్రతిష్టంభనను నివారించడానికి ప్రధాని కృశ్చేవ్ అవలంబించిన విధానాన్ని శ్రీ చమన్‌లాల్ పరిపరివిధాల ప్రశంసించారు.

స్వాతంత్ర్య సాధనకై పోరాటం సాగిస్తున్న ఆసియా, ఆఫ్రికా దేశాలలోని ప్రజలందరికీ భారత ప్రతినిధివర్గం తరపున, భారత ప్రజల తరపున అభినందనలు తెలియజేస్తూ, భారత దేశం వారికి ఎల్లవేళలా అండగా నిలవగలదని శ్రీ చమన్‌లాల్ ప్రకటించారు.

శ్రీ చమన్‌లాల్ ప్రసంగిస్తున్నంత సేపు చైనీస్ ప్రతినిధులు ముఖాలుముడుచుకొని మౌనంగా కూర్చుండిపోయారు. భారతదేశం చైనాను 'దురాక్రమణదారు'గాచిత్రించినందుకు నిరసనగా సభనుంచి 'వాకౌట్' చేస్తామని చైనీస్ ప్రతినిధులు లోగడ బెదిరించారుగాని, చివరిక్షణంలో వారు ఆవిధంగా చెయ్యలేదు.

సింగపూర్ పీపుల్స్‌పార్టీ ప్రతినిధుల ఆరోపణ

సింగపూర్‌నుంచి వచ్చిన 'పీపుల్స్ యాక్షన్ పార్టీ' ప్రతినిధివర్గం నాయకుడు శ్రీ సదియార్ ఓక్‌మాన్ హోర్డ్ ప్రసంగిస్తూ మలయేషియా సమాఖ్యను తాము బలపరుస్తున్నామన్న కారణంపై మూడవ ఆఫ్రేషియన్ మహాసభకు తమ ప్రతినిధివర్గాన్ని హాజరుకాకుండా చెయ్యడానికి ప్రయత్నాలు జరిగినవని ఆరోపించారు.

మా ప్రతినిధివర్గాన్ని త్వరలో గుర్తించక పోయినట్లయితే, పత్రికా విలేఖరులగోష్ఠిలో దీనికి కారణాలు ఏమిటో ప్రకటించి వెంటనే మా దేశానికి మేము తిరిగి వెళ్లిపోతామని ఆయన అన్నారు.

చైనా, ఇండోనేసియా ప్రతినిధుల ఒత్తిడివల్ల సింగపూర్ పీపుల్స్‌పార్టీ ప్రతినిధివర్గానికి 'అక్రెడిటేషన్' పత్రాలు ఇవ్వడం నిలిపివేయబడిందని ఇక్కడి రాజకీయ పరిశీలకులు అన్నారు.

ఈ పార్టీ తరపున నలుగురు ప్రతినిధులు వచ్చారు.

'బారిసాన్ సోషలిస్టు' పార్టీకి చెందిన మరొక సింగపూర్ ప్రతినిధికి మలయా ప్రభుత్వం

(మిగతా 3 వ పేజీలో)

కాంగ్రెస్ సంస్థపై వచ్చే ఫిర్యాదులు

తప్పక పరిశీలించగలమని హైదరాబాదులో శ్రీ సంజీవయ్య ప్రకటన

(ఆంధ్రప్రభ విలేఖరి) హైదరాబాద్, ఫిబ్రవరి 6:—

అత్యవసర పరిస్థితిపేరుతో కాంగ్రెస్ సంస్థపైన, పార్లమెంటరీ విభాగంపైన వచ్చే ఆరోపణలను హైకమాండు తప్పక పరిశీలించగలదని కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ డి. సంజీవయ్య ప్రకటించారు.

ఆంధ్రప్రాంతంలో పర్యటన ముగించుకొని నేడే హైదరాబాదునుండి ఢిల్లీకి శ్రీ సంజీవయ్య బయలుదేరి వెళ్లారు.

పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ అత్యవసర పరిస్థితి సమయంలో మంత్రివర్గ విస్తరణ లేదా మంత్రుల సంఖ్యను తగ్గించడంవంటి వివాదాస్పద సమస్యలను పరిశీలించడం జరుగదని శ్రీ సంజీవయ్య స్పష్టం చేశారు.

రక్షణ సన్నాహాలకు ప్రజల సహకారాన్ని పొందడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసికొన్న చర్యలు మీకు సంతృప్తిని కలిగించినా అన్న ప్రశ్నకు సమాధానమిస్తూ, ప్రజలసహకారాన్ని ప్రభుత్వం తీసికుంటున్నదనే భావిస్తున్నానని, ప్రజల సహకారాన్ని పొందడానికి ప్రభుత్వం అన్ని చర్యలను తీసికోవాలని శ్రీ సంజీవయ్య పేర్కొన్నారు.

రక్షణ సంఘాలలో కొందరు జిల్లాకాంగ్రెస్ అధ్యక్షులను చేర్చుకోలేదని ఒక విలేఖరి తెలియజేయగా ప్రభుత్వ దృష్టికి ఎ. ఐ. సి. సి. ఈవిషయాన్ని తప్పక తీసికొని రాగలదని కాంగ్రెస్ అధ్యక్షుడు హామీ యిచ్చారు.

గుంటూరు, కృష్ణా జిల్లాల ప్రజలు రక్షణ కృషిపట్ల ప్రదర్శిస్తున్న ఉత్సాహాన్ని కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రశంసించారు. తెనాలిలో లక్షమంది హాజరయినబహిరంగసభలో ప్రసంగించానని, మచిలీపట్టణంలో కూడా జరిగిన సభకు ఇంతమందే హాజరయ్యారని పేర్కొన్నారు.

కృష్ణాజిల్లా కాంగ్రెస్ వ్యవహారం

పంజాబులో శ్రీ దర్బారాసింగ్ మంత్రి పదవి తోపాటు ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్ష పదవిని నిర్వహించినట్లే శ్రీ అప్పారావుగారు కృష్ణా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షపదవినినిర్వహించవచ్చునని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ సమర్థించడం సరియైనదేనా అని ప్రశ్నించగా, ఇది సరియైన వైఖరి కాదని శ్రీ సంజీవయ్య సమాధాన మిచ్చారు.

ఇలాంటి పరిస్థితి ఇతర రాష్ట్రాలలో కలదా అని అడుగగా, తనకు తెలిసి నంతవరకు లేదని సమాధానమిచ్చారు.

కాంగ్రెస్‌లో దొంగ సభ్యత్వంపట్ల తీవ్ర వైఖరి అవలంబించగలమని, అవసరమైనచర్యలను కూడా తీసికోగలమని శ్రీ సంజీవయ్య హెచ్చరిక చేశారు.

మద్య నిషేధంపై కాంగ్రెస్‌పార్టీ విధానాన్ని

[మిగతా 3 వ పేజీలో]

బంగారం నిబంధనలు విఫలం అయితే....

మరీ కట్టుదిట్టం చేయగలము శ్రీ మురార్జీ ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6:— ఇప్పుడు అమలు జరిపిన బంగారం కంట్రోలు నిబంధనలు విఫలం అయినట్లయితే ప్రభుత్వం ఇంకా కట్టుదిట్టమైన చర్యలు అమలుజరిపి ధరలనుఅదుపులోకి తెచ్చి, దొంగరవాణాను అరికట్టగలదని కేంద్ర ఆర్థికశాఖమంత్రి శ్రీ మురార్జీదేశాయ్ నేడిక్కడ అన్నారు.

ఆర్థికమంత్రి నేడు కొందరు కాంగ్రెస్ సేవాదళ వలంటీర్ల శిక్షణసమావేశంలో ప్రసంగిస్తూ ప్రభుత్వం, తను అమలుజరిపిన బంగారం కంట్రోలు విధానం విజయవంతం ఆయేవరకూ, ఒకదానితర్వాత ఒకటిగా చర్యలను తీసుకుంటుందనే మాటనిజమని ఆయన అన్నారు.

ప్రజలు నగలు తయారుచేయించుకోవడానికి అనవసరంగా బంగారాన్ని వాడకుండా చేయాలనేదే ప్రభుత్వ ప్రధానాశయమనిఆయనఅన్నారు.

కొత్త బడ్జెటులో పన్నుల భారం

62-63 లో కంటె రెట్టింపు విధించే సూచన

(ఆంధ్రప్రభ విలేఖరి)

ఢిల్లీ, ఫిబ్రవరి 6:— అభివృద్ధి పథకాలకు దేశ రక్షణకు అదనంగా 500 కోట్ల రూపాయలను సేకరించవలసిన అవసరం వున్నందున, ఆర్థిక మంత్రి శ్రీ మురార్జీదేశాయ్ కొత్త బడ్జెట్‌లో పెద్దఎత్తున పన్నులను విధించడం ఖాయమని తెలుస్తున్నది. నేటి పరిస్థితులలో ఎక్కువగా పన్నులను విధించడం తప్ప మార్గాంతరం ఏమీ లేదు.

పన్నులను ఎక్కువగా విధించి నప్పటికీ, వర్తమాన సంవత్సరం కంటె, వచ్చే ఆర్థిక సంవత్సరంలో లోటు ఆర్థిక విధానాన్ని పెద్ద ఎత్తున అనుసరించవలసి వుంటుంది. 1963—64 లో క్రిందటేడుకంటె రెట్టింపు పన్నులు విధించే అవకాశం వుంది. 1962—63 బడ్జెట్‌లో 68 కోట్ల రూపాయల మేరకు పన్నులను విధించిన విషయం తెలిసినదే.

ప్రత్యక్ష పన్నులు ఎక్కువగా వున్నవని, ఇప్పుడే గరిష్ఠ పరిమితిని దేశంలో అందుకున్నవని పేర్కొనుదులు వున్నప్పటికీ, ఆదాయంపన్ను రేట్లను శ్రీ మురార్జీదేశాయ్ పెంచే అవకాశం వుంది. ఇదేవిధంగా కంపెనీ పన్నులను పెంచడం లేదా అభివృద్ధిరిబేట్లను రద్దుచేయడంవంటి ప్రతిపాదనలు కూడా పరిశీలనలో కలవట.

ప్రత్యక్ష పన్నులు కాక పరోక్ష పన్నుల భారం కూడా బాగా ఎక్కువయ్యే అవకాశం వుంది. మొత్తంమీద విలాసవస్తువులన్నిటిపైన పన్నులు ఎక్కువయ్యే అవకాశం వుంది.

1962—63 లో రక్షణకు మొదట 343 కోట్ల రూపాయలు కేటాయించి నప్పటికీ, ఆతరువాత సప్లిమెంటరీ డిమాండ్లు ప్రవేశపెట్టి రక్షణ వ్యయాన్ని 433 కోట్లకు పెంచడం జరిగింది. 1963—64 లో రక్షణ వ్యయం 600 నుండి 700 కోట్ల రూపాయల వరకు పెరిగే అవకాశం వుంది.

ఇదేవిధంగా 1963—64 లో ప్రణాళికా వ్యయం కూడా 1744 కోట్ల రూపాయలు వుండగలదు. 1962—63 లో ప్రణాళికా వ్యయం 1425 కోట్ల రూపాయలు మాత్రమే.

1962—63 లో 89 కోట్ల రూపాయల వరకు లోటుబడ్జెట్ విధానాన్ని అనుసరించవలసి వుంటుందని ఆర్థికమంత్రి ఆనాడు చెప్పారు. కాని ఆర్థికవ్యయం పెరిగే అవకాశం వున్నందున ఈ లోటు ఆర్థికవిధానం ఎక్కువయ్యే అవకాశం వుంది.

చైనాకు సంయుక్తంగా విజ్ఞాపన చెయ్యడానికి కొలంబో రాజ్యాల యత్నం

తమ ప్రతిపాదనలను పూర్తిగా ఆమోదించాలని కోరగలవట

కయిరో, ఫిబ్రవరి 6:—

కొలంబోలో సమావేశమైన ఆరు తటస్థ రాజ్యాలు తమ ప్రతిపాదనలను యథాతథంగా ఆమోదించవలసినదిగా చైనాకు సంయుక్త విజ్ఞాపన నందజేయడానికి ఆలోచిస్తున్నవని నేడు యిక్కడి అభిజ్ఞ వర్గాలవారు అన్నారు.

ఈ ప్రతిపాదనలను వాటి స్పష్టీకరణలను ఇండియా యథా తథంగా అంగీకరించగా చైనా తన పాటుకు తానే ఏవో సొంత భాష్యాలను చెబుతున్నది.

ఈ ప్రతిపాదనలను ఇండియా ఆమోదించ దండుప్పుట్యా తమ ప్రతిపాదనలను చైనా సూత్రప్రాయంగా ఆమోదించి అనుకూలవైఖరిని ప్రదర్శించిందని ప్రపంచానికంతటికీ చాటిన కొన్ని కొలంబోసభ రాజ్యాలు చైనా అదే పనిగాజాప్యం చెయ్యడంపట్ల ఆందోళన చెందుతున్నవని తెలుస్తున్నది.

తమ ప్రతిపాదనలను అంగీకరించవలసినదిగా చైనాకు కొత్త విజ్ఞాపన చేయడానికి కొలంబో సభలో పాల్గొన్న రాజ్యాలలోఒక్క బర్మాతప్ప మిగిలిన అయిదురాజ్యాలు అంగీకరించినవని ఈ వర్గాలవారు అన్నారు. ఆరు రాజ్యాలకలసి విజ్ఞాపన చెయ్యడానికివీలుగా బర్మానుకూడా కూడగట్టు కొనడానికి యిప్పుడు ప్రయత్నాలు జరుగుతున్నాయి.

కొలంబో ప్రతిపాదనలకు చైనా ప్రాతికూల్యం

భారత విదేశాంగశాఖ ప్రతినిధి ప్రకటన

న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 6:— చైనీస్ ఉపప్రధాని ఫిబ్రవరి 4 వ తేదీన చేసిన ప్రకటనను బట్టి కొలంబో ప్రతిపాదనలను చైనీస్ ఆమోదించలేదనే తేటపడుతున్నదని భారత ప్రభుత్వ విదేశాంగశాఖ ప్రతినిధి నేడు అన్నారు.

టాంగన్యీకాలోని మోషి వద్ద జరిగిన ఆఫ్రేషియన్ సమావేశంలో సోవియట్ ప్రతినిధి ప్రసంగంపై వ్యాఖ్యానించిన సందర్భంలోని విదేశాంగ శాఖ ప్రతినిధి పైవిధంగా అన్నారు.

తమ సంభాషణలకు ప్రాతిపదికగా స్వీకరించడానికి ఇండియా చైనాలు అంగీకరించిన ప్రతిపాదనలు చేసిన కొలంబో రాజ్యాలను సోవియట్ ప్రజలు హర్షించారని సోవియట్ ప్రతినిధి అన్నారు.

చైనీస్ ఉపప్రధాని కొలంబో ప్రతిపాదనలు న్యాయసమ్మతంగా గాని ఆచరణ సాధ్యంగాగాని లేవన్నారనీ, కొలంబో ప్రతిపాదనలను చైనీస్ ప్రభుత్వం యథాతథంగా ఆమోదించే వరకు సంభాషణల ప్రసక్తి రాబోదని విదేశాంగశాఖ ప్రతినిధి ఒక పత్రికా ప్రతినిధి ప్రశ్నకు జవాబిచ్చారు.

ఆగ్రా, ఫిబ్రవరి 6:— గ్రీస్‌రాజు పాల్, రాణి ఫ్రెడరికా ఆగ్రాలో తాజ్ మహల్‌ను, ఇతర చారిత్రక స్థలాలను సందర్శించి నిన్న ఇక్కడకు తిరిగి వచ్చారు.

కాశ్మీర్ విభజనకు పాక్ సమ్మతి!

ఇండియా కూడా సుముఖంగావున్నట్లు వార్త

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

లండన్, ఫిబ్రవరి 6:— పాకిస్తాన్ ప్రభుత్వం తన రాజకీయ, ఆర్థిక, రక్షణ ప్రయోజనాలకు ఉపయోగపడే పద్ధతిలో కాశ్మీర్ విభజనకు అంగీకరించ గలదని విశ్వసనీయంగా తెలుస్తున్నది.

పాకిస్తాన్ సూచనకు అనుకూలంగా ఇండియా ఎట్టి సంకోచం లేకుండా సుముఖతను ప్రకటించి, కాశ్మీర్ సరిహద్దు విషయంలో పాకిస్తాన్‌తో శాశ్వత సంధి కుదుర్చుకోడానికి అంగీకరించ గలదని కూడా విశ్వసనీయంగా తెలుస్తున్నది.

బంగారం బాండ్ల అమ్మకాలు

వ్యవధి మరికొంతకాలం పొడిగిస్తారట

బొంబాయి, ఫిబ్రవరి 6:— ఇంతవరకూ మూడుకోట్ల రూపాయల విలువగల బంగారు బాండ్లు అమ్ముడు పోయాయనీ, ప్రజలలో ఈ బాండ్లపైగల కుతూహలం దృష్ట్యా ఫిబ్రవరి 11 వ తేదీతో ముగింపవలసియున్న ఈ బాండ్ల అమ్మకం గడువును మరికొంతకాలం పొడిగించవచ్చునని ఇక్కడ అధికార పూర్వకంగా తెలిసింది.

హైదరాబాద్ వద్ద ఔషధాల కర్మాగారం

1965 చివరలో ఉత్పత్తి ప్రారంభించగలదని కేంద్రమంత్రి శ్రీ కె. సి. రెడ్డి ప్రకటన

(మనవిలేఖ)

హైదరాబాద్, ఫిబ్రవరి 6:—

హైదరాబాద్ వద్ద నెలకొల్పబడుతున్న ఔషధాల కర్మాగారం 1965 చివరలో గానీ, 1966 మొదటోగాని తృతీయ ప్రణాళిక చివరి ఏడాదిలో ఉత్పత్తి ప్రారంభించ గలదని కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ కె సి. రెడ్డి నేడిక్కడ అన్నారు.

దేశంలో నిర్మించనున్న ఇలాంటి నాలుగు ఫ్యాక్టరీలలో ఇది ఒకటి. ఇక్కడ అనుకున్న ప్రకారం పని జరుగుతున్నది. రష్యానుంచి యంత్రాలు వచ్చాయి మరికొన్ని రావలసి వున్నవి. ఈ ఫ్యాక్టరీ నిర్మాణానికి 20 కోట్ల రూపాయలు ఖర్చు అవుతుంది.

శ్రీ కె. సి. రెడ్డి ప్రాజెక్టు అడ్మినిస్ట్రేటరు శ్రీ కె. శ్రీనివాసన్‌తో కలసి ఫ్యాక్టరీ నిర్మించే స్థలాన్ని చూశారు. ఆయనకు అక్కడ జరుగుతున్న కార్యక్రమం వివరించబడింది.

ఈ ప్రాజెక్టు భవనాల నిర్మాణానికి కావలసిన సిమెంటు, ఉక్కు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి సరఫరా చేయబడుతుంది. హృషీకేశ్‌లోని క్రిమిసంహారక ఔషధాల ఫ్యాక్టరీ, మద్రాసులోని శస్త్రచికిత్సా పరికరాల ఫ్యాక్టరీల పని సంతృప్తికరంగా కొనసాగుతున్నదని ఆయన చెప్పారు.

కేరళలో నెరియమంగళంవద్ద నిర్మించాలను కున్న ఫోటోకెమికల్స్ ఫ్యాక్టరీ కొంత ఆలస్యం కావచ్చు ననీ, రష్యన్ నిపుణులు కొత్త పద్ధతిని ఆలోచించారనీ అది ఆర్థికంగా ఇంకా చౌకగా వుండగలదనీ శ్రీ రెడ్డి చెప్పారు.

టెక్స్‌టైల్ మిల్లులు చాలా ప్రారంభించబడుతున్నాయనీ ఈ మిల్లుల అభివృద్ధిని గురించి వచ్చే నివేదికలు ప్రభుత్వానికి చేరుతున్నాయని ఆయన చెప్పారు.

(మిగతా 3 వ పేజీలో)

50 వ రోజు

శ్రీ విజయగోపాల్ ప్రొడక్షన్స్‌వారి

'చిట్టి తమ్ముడు'

జగ్గయ్య, కాంతారావు, రాజనాల, రమణారెడ్డి, బాలకృష్ణ, దేవిక, రాజసులోచన వగైరా....

డైరెక్షన్: తిలక్. పూర్ణా రిలీజ్

ఉన్మాద చికిత్స

ఒక రోజు మందు వలన లాభము గలిగినచో 30 రోజుల మందు వెల రు. 25/— మెంటల్ ఆయిల్ వెల రు. 8/—

రాజవైద్య పం. మనోహర్ లాల్ మిశ్ర
ఆస్పత్రియలం, ఉన్మాద్ చికిత్సాలయం,
చౌక్ మైదాన్ ఖాన్, చార్మినార్
హైదరాబాద్ — ఆం. ప్ర.

దక్షిణ రైల్వే

టెండరు నోటీసు

విజయవాడ, రైల్వేహాస్పిటలుకు 1-4-63 నుంచి 31—3—64 వరకు ఆహార పదార్థములు — పాలు, వెన్న సప్లయిచేసే నిమిత్తం సీల్డు టెండర్లు దిగువ సంతకం దారుచే 28—2—63 మ. 12 గంటలవరకు తీసుకొనబడి ఆయన ఆఫీసులో 1—3—63 మ. 12 గం.కు తెరవబడును.

కావలసిన అయిటముల వివరాలతో టెండరు ఫారములు (ఒకరివి మరియొకరికి మార్చుకొనగూడదు) టెండరు షరతులు కాపీ 1 కి 19—2—63 మ. 12 గం.వరకు ఆఫీసు రోజులలో రు.2—(రెండురూపాయలు మాత్రం) చెల్లించి దిగువ సంతకందారు ఆఫీసునుంచి పొందవచ్చును.

ధరావతు సొమ్ము రు. 200—(రెండువందల రూపాయలు) విజయవాడ, దక్షిణరైల్వే, డివిజనల్ పే మాస్టరుచే 23—2—63 మ. 12 గం వరకు తీసుకొనబడును. చెక్కులు అంగీకరింపబడవు.

డివిజనల్ మెడికల్ ఆఫీసరు,
విజయవాడ, 2—2—63.

ఆగ్నేయ రైల్వే

టెండర్లు

వాల్తేరు ఇంజనీరింగు డివిజనులో దిగువ డిపోలవద్ద హార్డుస్టోన్ బాలస్టు సప్లయి చేయడానికి నిర్ణీత ఫారములలో సీల్డు టెండర్లు అనుభవముగల కంట్రాక్టర్లనుండి దిగువ సంతకం దారుచే కోరబడుచున్నవి.

1. రాయఘడ్—1,70,000 ఘ. అ. (2) బొబ్బిలి—1,00,000 ఘ.అ.లు.

1వ అయిటముకు ధరావతు సొమ్ము రు 1500/—లు.

2 వ అయిటముకు రు. 1000/—.

టెండర్లు దిగువ సంతకం దారుచే 25—2—63 సా. 3 గం.వరకు ఆయన ఆఫీసులో తీసుకొనబడును.

టెండరు ఫారములు, టెండరు గురించిన పూర్తి వివరములతో (ఒకరివి మరియొకరికి మార్చుకొనగూడదు) దిగువ సంతకందారువద్ద 8—2—63 నుంచి సెట్టు 1 కి రు. 5/— నగదు చెల్లించి (వాపసు చేయబడదు) పొందవచ్చును.

టెండర్లు తెరచు తేదీన టెండరు ఫారములు జారీచేయబడవు.

ధరావతు సొమ్ము లేకుండ దాఖలు చేసిన టెండర్లు అంగీకరింపబడవు. ఒక్కొక్క టెండరు విడివిడిగా టెండరు పంపవలెను.

డివిజనల్ ఇంజనీర్/టిటిలాఘర్.

ఆరోగ్యము మరియు ఉత్సాహమునకు

హేమో-ద్రాక్షో మాల్ట్!

హేమో-ద్రాక్షో మాల్ట్ శీఘ్రశక్తిని హెచ్చించి, ఆకలిని పుట్టించే ఒక టానిక్కు. అది మీ ఆరోగ్యమును బాగుచేసి శారీరకమైన మరియు మానసికమైన అలసటను పోగొట్టును.
హేమో-ద్రాక్షో మాల్ట్ లో శక్తినిచ్చే అనేక అంశములు కలవు. అవి రక్తవర్ధకమైనవి కనుక వ్యాధుల పట్టున్న మీకు ఉత్సాహం. చాలా కాలముగా వాడబడుతున్న హేమో-ద్రాక్షో మాల్ట్ మిమ్మల్ని శక్తివంతులుగా ఉంచుటలో సహాయపడుతుంది.



అలెంబిక్ ఉత్పత్తి

A 62-472 TEL

శ్రీశుభకృతనామ సంవత్సర
మాఘ శుద్ధ చతుర్దశి
1963 ఫిబ్రవరి 7, గురువారం
శుద్ధ చతుర్దశి రా. 7—56 వరకు
పుష్యమి: రా. 3—11 వరకు
వర్జ్యం: ప.10 41 నుండి 12—20 వరకు

హిందూమత ప్రాశస్త్యం

మన జాతియు ఏకంలో ... ఎంచేఁ, గొప్పదనం ఉన్నదని తెలియు నేను ఒప్పడా నుంచి ఎంచి కొన్నిసంవత్సరాలు వ్యర్థంచేసిన తర్వాతనే, ప్రపంచంలోకెల్ల హిందూమతంవంటి తృప్తికరమైన మతం ఇంకొకటి లేదని గ్రహించాను. అందుచేతనే, మన దేశీయులలో కొందరు ఈ మతంపట్ల నిర్లక్ష్యభావం చూపుతూ వుంటే నా కెంతో విచారంగా వుంటుంది. ఆలోచనా భావవ్యాప్తిచే ఏర్పడిన భౌతికవాద వాతావరణంలో వారు జీవిస్తూ వుండడమే దీనికి కారణం.

—శ్రీ వివేకానంద

ఆంధ్రప్రభ

1963 ఫిబ్రవరి 7, గురువారం

కాశ్మీర్ సంప్రతింపులు

కాశ్మీరు సమస్యాపరిష్కారానికై ఇండియా పాకిస్తానుల మధ్య మంత్రుల స్థాయిలో సంప్రతింపులు తిరిగి ఈ గురువారంనుంచీ కిరాచీలో ప్రారంభంకానున్నాయి. మూడవసారిగా జరుగుతున్న ఈ చర్చలు ఈ పర్యాయం విజయవంతమై తీరాలనీ, లేనియెడల ఈ వ్యవహారం ఇక భగ్నమైనట్టే ఎంచుకోవలసివుంటుందని పరిశీలకులు భావిస్తున్నారు.

రెండవసారి న్యూఢిల్లీలో లోగడ ఈ సంప్రతింపులు జరిగినప్పుడు, చర్చాఫలితం కొంత తృప్తికరంగానే వున్నట్టు ఉభయ పక్షాలవారూ ప్రకటించారు. తిరిగి సంప్రతింపులు ప్రారంభమయ్యేలోపుగా ఒకరి నొకరు రెచ్చగొట్టుకునే ప్రచారం ఇరువైపులా జరగనివ్వకూడదని కూడా అప్పట్లో అనుకోడం జరిగింది. కాని, ఇటీవల, పాకిస్తాన్ విదేశాంగశాఖ కార్యదర్శి శ్రీ యస్. కె. దెహ్లవీ పశ్చిమ యూరపియన్ దేశాలలో పర్యటిస్తూ చేసిన ప్రచారం చూస్తే, ఇప్పటికీ తగిన చిత్తశుద్ధితో పాకిస్తాన్ ఈవిషయాన్ని సమీక్షిస్తున్నట్టు గోచరించదు.

శ్రీ దెహ్లవీ పనికట్టుకుని పశ్చిమ యూరపియన్ దేశాలను పర్యటించడంలోగల ఉద్దేశ్యం స్పష్టమే. భారతదేశానికి మిలిటరీ సహాయంగాని ఆర్థిక సహాయం గాని చెయ్యడం ప్రమాదకరమని పశ్చిమ యూరపియన్ రాజ్యాల వారికి నచ్చచెప్పాలని, అతని అభిలాష. భారతదేశం తన సైన్యంలో నూటికి ఎనభైవంతును పాకిస్తాన్ సరిహద్దులలోనే తయారుగా నిలబెట్టి వుంచిందట. బొంబాయిరేవులోని భారత నౌకాదళంకూడా వీక్షణంలోనైనా పాకిస్తాన్ మీదికి దండెత్తి రావచ్చునట. సైనికచర్యతో గోవాను కలిపివేసుకున్నటు భారతదేశం పాకిస్తానును కలిపివేసుకోడానికి ప్రయత్నించగలదని అతని ప్రచారం.

బుద్ధివున్నవా రెవ్వరూ ఈ మాటలు విశ్వసించరు. పశ్చిమ రాజ్యాల మిలిటరీ కూటంలోచేరి, వాటి అండతో ఎంతో బలపడివున్న పాకిస్తాన్‌పై భారతదేశం దండయాత్ర చెయ్యడం ఎన్నడైనా సంభవమేనా? అందులోనూ చైనావంటి ప్రబలశత్రువు వలన భయం ఒకవైపున తీవ్రించి వుండగా అట్టిది వూహించడానికే ఎంతమాత్రం అవకాశం లేదు. పైపెచ్చు చైనా దండెత్తి వచ్చినచో పాకిస్తాన్ కూడా దండెత్తి వస్తుందని భయపడవలసినది నిజానికి భారతదేశమే.

భారతప్రభుత్వం షేక్ అబ్దుల్లాను విడుదలచేయించాలంటూ శ్రీ దెహ్లవీ ఈ ప్రచారసందర్భంలో పరోక్షవాదం లేవదీశాడు. ఇది నిశ్చయంగా భారతదేశపు ఆంతరంగిక వ్యవహారాల్లో జోక్యం కలిగించుకోడమే. కాశ్మీరు సమస్యపై ఉభయదేశాలమధ్య సంప్రతింపులు కొనసాగుతున్న తరుణంలో ఇటివాదాలకు దిగడం కేవలం అనుచితం. పాకిస్తాన్ పత్రికలుకూడా ఈమధ్య తీవ్రధోరణిలో కొన్ని విపరీత వ్యాఖ్యానాలు చేశాయి. ఇట్టి పరిస్థితిలో సంప్రతింపు లెంత వరకు విజయవంతం కాగలవో చెప్పలేము.

కాశ్మీరులో సెటిల్మెంటు జరగాలన్న వాదాన్ని పాకిస్తాన్ వదలుకొన్నదని ఇటీవల సూచించబడింది. మంచిదే. కాని, దానితోపాటు కాశ్మీరులోయ తనకు దక్కలుపడితీరాలన్న పట్టుదలను కూడా వదలుకొన్నప్పుడే ఈ సమస్య పరిష్కారం అయ్యే అవకాశంవుంది. కాశ్మీరులోయ ప్రతిపత్తికి భంగంరాని పద్ధతిలో ఏటి సర్దుబాటులు చెయ్యడానికైనా భారతదేశం సిద్ధంగా వున్నట్టు తెలియవస్తున్నది. కిరాచీ సంప్రతింపులు విఫలమయ్యే పక్షంలో రాజీపరిష్కారానికి అమెరికా కొన్ని ప్రతిపాదనలు చెయ్యవచ్చునంటున్నారు. అట్టి ప్రతిపాదన లేవైనా జరిపితే సంప్రతింపులు భగ్నం కాకముందే జరగాలని భారతదేశం కోరుతున్నది.

పాకిస్తాన్‌తో రాజీకుదరడం భారతదేశం ఒక మహద్భాగ్యంగా ఎంచుకొంటుందనడానికి సందేహంలేదు. చైనా వలన కలిగిన ఉపద్రవందృష్ట్యా, పాకిస్తాన్ మైత్రి సంపాదించడానికి ఎంత దూరం పోవడానికి వీలుందో అంతవరకూ పోయి తీరుతుంది గాని ఊరుకోదు. ఇందుకు వ్యతిరేకంగా వ్యవహరించడం స్వదేశాన్ని విస్మరించడమే అవుతుంది. కాని, భారతదేశానికి గల ఈ అవసరాన్ని అవకాశంగా తీసుకొని పాకిస్తాన్ ఇంకా గొంతెమ్మ కోరికలు కోరుతూ కూర్చుంటేమాత్రం సంప్రతింపుల వైఫల్యానికి పాకిస్తానే బాధ్యత వహించవలసివుంటుంది.

భారత పాకిస్తానులు సఖ్యపడాలనీ, చైనాకు వ్యతిరేకంగా భారతదేశానికి తాను చేయబోయే సహాయ సంపత్తులు తన సైనిక కూటంలోని పాకిస్తాన్‌కు చిత్తవిక్షేపం కలిగించేవి కారాదనీ అమెరికా ఆదుర్దా చెందడం సముచితమే. భారత పాకిస్తానుల సఖ్య సాధనకు తాను ఎంతైనా కృషి చెయ్యవచ్చు: కృషిచెయ్యడం తప్పక ప్రశంసనీయమే అవుతుంది. కాని, భారతదేశపు కష్టదశను పాకిస్తాన్ తన స్వార్థానికి దుర్వినియోగ పరచుకొనజూస్తే మాత్రం అట్టి దురుద్యమానికి తానెంత మాత్రం భాగస్వామి కారాదు.

దేశరక్షణలో అలసత్వం తగదు

బీహార్ గవర్నరు శ్రీ అయ్యంగార్ ఉద్బోధ

పాట్నా, ఫిబ్రవరి 6:— దేశరక్షణ సన్నాహాలను ఆయత్తపరచడంలో మనం అలసత్వంతో వుండరాదని, నిన్న యిచ్చట బీహార్‌గవర్నర్ శ్రీ అయ్యంగార్, ఉభయ శాసనసభల సమావేశంలో ప్రసంగిస్తూ హెచ్చరించారు.

స్వాతంత్ర్యానంతరం దేశం విపత్కర పరిస్థితిని ఎదుర్కొంటున్న సమయంలో ఉభయ శాసనసభల సమావేశం జరుగుతున్నదని, భారతదేశ గౌరవప్రతిష్ఠలను కాపాడడానికి భారతదేశ ప్రజలు కృతనిశ్చయులై వున్నారని, ఆయన పేర్కొన్నారు.

నల్గొండకు మంచినీటి సప్లయి పథకం

హైదరాబాద్, ఫిబ్రవరి 6:— నల్గొండపట్టణం అభివృద్ధి సందర్భంగా రు. 15 లక్షల వ్యయంతో ప్రారంభించబడిన మంచినీటి సరఫరా పథకం 1963 మే నెలాఖరు నాటికి పూర్తి కాగలదని భావిస్తున్నామని నల్గొండ మునిసిపాలిటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ లక్ష్మీప్రసాద్ నిన్న ఇక్కడ పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ వివరించారు.

చైనాను 'ఏకాకి' చేసిన భారత తటస్థ విధానం

ఉత్కృష్ట రాజనీతికి నిదర్శనమని నెల్లూరు సభలో కేరళ గవర్నర్ శ్రీ వి.వి. గిరి వివరణ

నెల్లూరు, ఫిబ్రవరి 6:— తా నుచేసిన దుర్నాక్రమణ అవివేకపుపని అని గ్రహించగలిగేలాగ చైనాకు కనువిప్పు కలిగించడానికి యువకులు కృతనిశ్చయులు కావాలని కేరళరాష్ట్ర గవర్నర్ శ్రీ వి వి. గిరి నిన్న యిక్కడ వి ఆర్. కాలేజీ వార్షికోత్సవంలో విద్యార్థుల నుద్బోధించారు.

మన తటస్థ విధానం సత్ఫలసంధాయకమైనదని, ఈ విధానంలోని గుణవిశేషం నేటికి స్పష్టమైనదని, మనవైదేశికనీతివల్ల కమ్యూనిస్టు ప్రపంచంలో చీలికకలిగి చైనా ఏకాకి అయిందని ఆయన వివరించారు.

కాలేజీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు శ్రీ ఎస్. రమణారెడ్డి సభ కధ్యక్షత వహించారు.

కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీ ఆర్. సుబ్బారెడ్డి గవర్నర్‌కు స్వాగతం పలికారు.

విద్యార్థి సంఘం కార్యదర్శి శ్రీ ఎస్. ... సంఘ కార్యకలాపాలను వివరిస్తూ నివేదిక చదివారు.

గవర్నర్ శ్రీ గిరి దేశరక్షణలో విద్యార్థుల సహాయాన్ని ... అభినందించారు. మనం శాంతి ప్రియులమే అయితే అవసరం వచ్చినప్పుడు శాంతి రక్షణకు యుద్ధానికి సహితం సిద్ధపడాలని ఆయన వక్కాణించారు. సవాలు వచ్చినప్పుడు దీరోదాత్తులమై మనం ఎదుర్కోవా లన్నారు. మనం అలా చేస్తే చైనా మరొక పర్యాయం యిటువంటి తప్పుడుపని మరెప్పుడూ చెయ్యదని చెప్పారు.

ఆయన యింకా ఇలా అన్నారు.

"మన తటస్థ విధానం శక్తిమంతమైనది. అది ఉత్కృష్ట రాజనీతి అని స్పష్టమైనది. మన వైదేశికనీతివల్లనే కమ్యూనిస్టు ప్రపంచంలో చీలిక ఏర్పడింది. చైనా ఏకాకి అయింది. సకలదేశాలనుంచి మనకు సహాయసానుభూతులు పుష్కలంగా లభిస్తున్నవి.

"విద్యార్థులు జ్ఞానాతురులయి వినమ్రతతో విద్యాభ్యాసంచేసి, వారు సాధించిన జ్ఞానం, పొందిన అనుభవం దేశ సౌభాగ్యం కోసం వినియోగించాలి. వెనుకటితరంవారు పోరాటంసాగించి, త్యాగాలుచేసి స్వాతంత్ర్యాన్ని సాధించారు. అవిధంగా లభించిన స్వాతంత్ర్యాన్ని విద్యార్థులు,నేటియువకులు భద్రపరచుకొని ఫలప్రదంచేసుకోవాలి. ప్రజాబాహుళ్యానికి ఆర్థికస్వాతంత్ర్యం సాధించవలసివుంది.

"ఆంధ్ర విద్యార్థులు చదువులలో అగ్రేసరులయి ఆలిండియా సర్వీసులలో ప్రాముఖ్యం వహించాలి. వారు తమ విద్యాయోగ్యతను, ప్రజ్ఞను నిరూపించుకోవాలి."

కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీ సుబ్బారెడ్డి క్రికెట్ మాచ్‌లో వసూలయిన 267 రూపాయలు రక్షణనిధి నిమిత్తం గవర్నర్‌కు యిచ్చారు.

పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు గవర్నర్ శ్రీ గిరి బహుమతులు పంచిపెట్టారు.

మాలవీయ శతజయంతి

ఇంతకుముందు మదన మోహన మాలవీయ శతజయంత్యుత్సవసందర్భంలో నెల్లూరుమదన మోహన మాలవీయ సాహిత్య మండలి ప్రత్యేక సంచికను ఆవిష్కరించారు. సభకు ట్రెయినింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీ ఎస్. గోపాలకృష్ణమూర్తి అధ్యక్షత వహించారు. మాలవీయ శతజయంత్యుత్సవ ఆహ్వాన సంఘాధ్యక్షుడు శ్రీ ఆర్ సుబ్బారెడ్డి గవర్నర్‌కు స్వాగతం చెప్పారు. శ్రీపి.బి. రఘువేంద్రరావు మండలి కార్యకలాపాల నివేదిక చదివారు. ప్రముఖులు పంపిన సందేశాలను శ్రీపి. పద్మనాభరావు చదివారు.

శ్రీ వి. వి. గిరి తమ ప్రసంగంలో శ్రీ మాలవీయ మితవాదపక్షానికి చెందినప్పటికీ గాంధికి అండగా నిలిచి, స్వాతంత్ర్యయోధుడై కారాగారవాసక్లేశ మనుభవించా రన్నారు.

దేశంలో ఎన్.సి.సి.లో సభ్యుల సంఖ్య

వచ్చే జూలై నాటికి 8 లక్షలకు పెంపగలదని జనరల్ వీరేంద్ర వివరణ

పాటియాలా, ఫిబ్రవరి 6:— నేషనల్ కేడెట్ కోర్‌లో సభ్యులసంఖ్య వచ్చే జూలై నాటికి నాలుగులక్షలనుంచి ఎనిమిదిలక్షలకు పెంపొందించబడగలదని ఎన్. సి. సి. డైరెక్టర్ —జనరల్ మేజర్—జనరల్ వీరేంద్రసింగ్ నిన్న ఇక్కడ విశదంచేశారు.

స్థానిక మహేంద్ర కళాశాలకు చెందిన ఎన్. సి. సి. ఆఫీసర్లు, కేడెట్ల సమావేశంలో ప్రసంగిస్తూ జనరల్ వీరేంద్ర, ఈ సంస్థలో బాధ్యతతో కూడిన పదవులన్నింటిని ఎన్. సి. సి. ఆఫీసర్లకు, బోధనకు సంబంధించిన పదవులన్నింటిని అర్హులైన సీనియర్ కేడెట్‌లకు అప్పగించడానికి నిర్ణయించబడిందనీ, కళాశాలల్లో పాఠ్యవిషయావళిలో ఎన్. సి. సి. నిర్బంధ విషయంగా వుంటుందనీ, కేడెట్‌లు కనీసం నూటికి 75 వంతుల క్లాసులకు హాజరు కావలసివుంటుందని వివరించారు.

క్యూబాలో సోవియెట్ ఆయుధాల ప్రమాదం

విచారణ జరిపించాలని అమెరికా సెనెట్ సభ్యుల ప్రకటన

వాషింగ్టన్, ఫిబ్రవరి 6 — క్యూబాలో సోవియెట్ ఆయుధాలవల్ల అమెరికాకు కలుగుతున్న ప్రమాదాన్ని దర్యాప్తుచేయడానికై ఉభయ సభల ప్రతినిధులతో కూడిన ఒక విచారణ సంఘాన్ని నియమించాలని, అమెరికా కాంగ్రెసు సభ్యులు ప్రభుత్వాన్ని అభ్యర్థించారు.

క్యూబాలోగల సోవియెట్ రష్యా ఆయుధాల విషయమై, రాకెట్ల విషయమై కొందరు సెనేటర్లు, ప్రభుత్వం కావించిన ప్రకటనలు పరస్పర విరుద్ధంగా వున్నవని, ప్రభుత్వం అంగీకరించిన దానికంటె వీటి ప్రమాదం ఎక్కువగా కలదని, కొందరు పార్లమెంటు సభ్యులు పేర్కొన్నారు.

సెనేటులోని డెమొక్రాటిక్‌పార్టీ ఉపనాయకుడు హ్యూబర్ట్ హంఫ్రీ పత్రికా విలేఖరులతో ప్రసంగిస్తూ, ఈ సమస్యపై బహిరంగంగా విచారణ జరగాలని, కేంద్ర రహస్య పోలీసుశాఖకు చెందిన డైరెక్టర్ జాన్ మకోనీ, ఒక ప్రకటన కావించాలని సూచించారు.

అగ్నిప్రమాదంలో 30 ఇళ్లు దగ్ధం

పెదనీలావతి గ్రామంలో

సోంపేట, ఫిబ్రవరి 5:— మందసా సమితి పెదనీలావతి గ్రామంలో గత రాత్రి అగ్ని ప్రమాదం సంభవింపగా 30 ఇళ్లు తగుల పడి పోయినవి. సమితి అధ్యక్షుడు శ్రీ తులసీదాస్ సంఘటన జరిగినచోటికి వెళ్ళి చూశారు. అగ్నిబాధితులకు బియ్యం పంచిపెట్టారు. సహాయానికి ఆయన తహసీల్దార్‌కు గ్రామస్థులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

ట్రైనింగ్ పాఠశాలలలో సిబ్బంది తగ్గింపు

హైదరాబాద్, ఫిబ్రవరి 5:— రాష్ట్రంలో గల ట్రైనింగు పాఠశాలలలో పనిచేసే సిబ్బందిని పూర్తిగా తగ్గించాలని రాష్ట్ర విద్యాశాఖ అధికారి ఉత్తర్వులు జారీచేశారు. ఈఉత్తర్వులను వెంటనే అమలులో పెట్టాలని కూడా ఆయన తన ఉత్తర్వులలో పేర్కొన్నారు.

ఈ ఉత్తర్వులప్రకారం ట్రైనింగు పాఠశాలలోని ప్రతిసెక్షన్‌లోనూ ఒక ఉపాధ్యాయుడు మాత్రం వుంటాడు. చేతివృత్తి బోధనతోసహా అన్ని విషయాలను ఆయనే బోధించాల్సి వుంటుంది.

నిధికి రామదాసు ట్రాన్స్‌పోర్టు కంపెనీ విరాళం రు. 45,101 లు

కాకినాడ, ఫిబ్రవరి 5:— రామదాస్ మోటారు ట్రాన్స్‌పోర్టు కంపెనీ రక్షణనిధికి యింతవరకు రు. 45,101 లు సమర్పించింది. (ప.వి)

హైదరాబాద్, ఫిబ్రవరి 6:— దేశరక్షణ సన్నాహ ప్రయత్నాలలో మహిళలు శ్రద్ధగా పాల్గొనాలని, నిన్న యిచ్చట దేవాదాయ ధర్మాదాయమంత్రిణి శ్రీమతి సదాలక్ష్మి సలహా యిచ్చారు.

మద్రాస్ మేయర్, డిప్యూటీ మేయర్ పదవులు

తిరిగి ద్రవిడ మున్నేట్రకజగం సభ్యుల ఎన్నిక

మద్రాసు, ఫిబ్రవరి 6:— మద్రాస్ నగర మేయర్ డిప్యూటీ మేయర్లు ద్రవిడమున్నేట్రకజగం సభ్యులు అయిన శ్రీ కుచేలర్, శ్రీ వేదాచలం, తిరిగి రెండవసారి, ఆయా పదవులకు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మద్రాస్ నగర కార్పొరేషన్ చరిత్రలో ఇలా జరగడం ఇది మొదటిసారి.

సంప్రదాయ సిద్ధంగా వస్తున్న ఆచారం ప్రకారం, ఈ ఏడు నగర మేయర్, ఉప మేయర్లు బ్రాహ్మణేతరులు కావలసి వున్నది వీరిద్దరు హరిజనులు. అత్యవసర పరిస్థితుల దృష్ట్యా ఈ ఏడు ఎన్నికలు జరపడం అవసరం లేదని, ఇప్పటివారే, ఇకముందుకూడా ఈ పదవులను నిర్వహించాలని రాష్ట్ర ఆర్థికమంత్రి శ్రీ భక్తవత్సలం సూచించగా, కమ్యూనిస్టులు తదితరులు తప్ప ఈ సూచనను ద్రవిడమున్నేట్ర కజగం, కాంగ్రెసు పార్టీలు ఆమోదించాయి.

బొగ్గు ఉత్పత్తి కేంద్రాలు ప్రారంభం

జాతీయ బొగ్గు అభివృద్ధి కార్పొరేషన్ నిర్ణయం

రాంచీ, ఫిబ్రవరి 6:— జాతీయ బొగ్గు అభివృద్ధి కార్పొరేషన్, తృతీయ ప్రణాళికా కాలంలో రెండుచోట్ల కొత్తగా బొగ్గు ఉత్పత్తి కేంద్రాలను ప్రారంభిస్తుంది. కోటి రూపాయలపెట్టుబడితో బీహారులోని సవాంగ్‌వద్ద బొగ్గుగనులను పునర్నిర్మిస్తుంది. 80లక్షల రూపాయలపెట్టుబడితో మధ్య ప్రదేశ్‌లోని బిటుల్‌వద్ద బొగ్గుగనులను ప్రారంభిస్తుంది.

బొంచినపల్లిలో హత్య

మహిళకుకూడా తుపాకి దెబ్బలు

హైదరాబాద్, ఫిబ్రవరి 6:— ప్రొద్దుటూర్ పోలీసుస్టేషన్‌పరిమితులలోవున్న బొంచినపల్లిలో శ్రీ వి. నాగిరెడ్డి అనే వ్యక్తిపై అతని బావమరిది నారాయణరెడ్డి పెద్దకొండారెడ్డి తుపాకి పేల్చాడని, వెంటనే నాగిరెడ్డి చనిపోయినాడని తెలియవచ్చింది.

ఈ సంఘటనలో పాపులమ్మ అనే స్త్రీకికూడ తుపాకి దెబ్బలు తగిలినట్టు, పోలీసులు సంఘటనను దర్యాప్తు చేస్తున్నట్టు ఇచ్చటి పోలీసు కేంద్రానికి సమాచారం చేరింది.

ఢిల్లీకి హోంమంత్రి పునరాగమనం

ఢిల్లీ, ఫిబ్రవరి 6:— కేంద్ర హోంమంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి, అండమాన్, నికోబార్ దీవులలో మూడురోజులు పాటు పర్యటించి నిన్నరాత్రికి ఇక్కడకు తిరిగి వచ్చారు.

సంఘే శక్తిః కలియుగే" అన్నది మరీ పాత మాట.

అయితేనేం అందులో సత్యం ఉన్నది. అందుకే మరొకసారు అనుకొన్నా పునరుక్తి దోషంలేదు.

ఆ మాటను ఆ అన్న పెద్దలెవరో ఏ అర్థంతో అన్నారో నికరంగా చెప్పలేము.

కాని, మన విస్తృతమైన సంఘాలను చూచుకొని, అలాంటివానినోనే ప్రస్తుతం బలమున్నదని చెప్పుకుంటే అంతగా ఆక్షేపించేందుకు వీలుండదు.

ప్రతి శిల్పానికీ, ప్రతి వృత్తికీ, ప్రతి వ్యాపారానికీ పూర్వం కూడా శ్రేణులనో, అవనో, ఇవనో ఏవో వుండనే వుండేవి కదా!

అలాంటివి నేడు మరీ బలిసిపోయి ప్రతిదానికీ ఒక సంఘం ఏర్పడుతున్నది.

అందులోనూ అలా వృత్తి, జాతి, వ్యాపారాదుల ప్రాతిపదికపైనే కాక, సాహిత్యానికీ, వానికీ ప్రోది చేసేందుకనికూడా చాలా సంఘాలు, సమాజాలు తయారవుతున్నవి.

కొన్ని మరీ కాగితం మీదే నిలిచిపోవచ్చు, కొన్ని ఒకరిద్దరి జేబులలోనే ఉండిపోనూ వచ్చు, మరి కొన్ని పదికాలాలు తా మనుకున్న పనిని చేస్తూనూ ఉండవచ్చు.

కొన్ని కొన్నిటికి బింబాలయితే, మరికొన్ని ప్రతిబింబాలూ కావచ్చు. కొన్ని కొన్నింటికి ఆదర్శాలయితే, మరికొన్ని మరికొన్నిటికి పోటీ సంఘాలూ కావచ్చు.

అందులో కొన్ని హమేషా ఏదో ఒక ప్రత్యేకదినంనాడే ఉన్నట్లు, విరూపించుకుంటాయి.

మరికొన్ని కొన్ని పనులకోసం కొన్ని పట్ల, ఏర్పడి తర్వాత కనులుమూసుకుంటూవుంటాయి.

కొన్ని హడావిడి, అట్టహాసంతో శబ్దం మెక్కువ చేస్తే, మరికొన్ని మరీ మౌనఘోషకే అంకితమవుతాయి.

* * *

అలాంటివి ఒకప్పుడు విపరీతంగా బయలుదేరి అపహాస్యానికీ, ప్రహసనాలకూ, చతోక్తులకూ, హాస్య రచనలకూ కూడ కారణ మయినవి.

కనీసం అలాగైనా వాని ఉనికివి సార్థకం చేసుకున్నట్లే భావించనూ వచ్చును.

ఆ సంఘాల జాబితా లోనికే అప్పుడప్పుడు చిత్రవిచిత్రమైన సంఘాలు తలఎత్తి చేరిపోతూ వుండటం నేటికీ ఉన్నట్లే ఉన్నది.

వెల్లాచెదరుగానున్న దొంగల సంఘాల నన్నిటినీ చేర్చి ఒకానొక ఏకఛత్రాధిపత్యం క్రిందికి తేవాలనీ, వారందరినీ సంఘటితపరచాలనీ కూడా ఒకానొక చోరచక్రవర్తికి తోచిందంటే అది సంఘసేవా పరతంత్రత ప్రతివ్యాయే కావచ్చును.

ఆయనేమో అందుకు వెంటనే సమారంభం చేసి, "డాకూసంఘం" (దొంగల సంఘం) ఒకటి పెట్టాడు.

ఇందుకు కూడా యథావిధిగా ప్రారంభోత్సవం అదీ ఏర్పాటుచేసి, మాంచి పూవులతోనే ఏ అడవులలోనో ఈ సంఘానికి అత్యుత్సాహంతో కరతాళధ్వనులమధ్య పునాదిరాయి వేశారు.

అది అన్ని సంఘాల ప్రారంభోత్సవ వార్తలవలెనే పత్రికలకూ ఎక్కింది.

* * *

ఈ సంఘ వ్యవస్థాపకుడు బంగ్ (బహదూరువో కాదో తెలియదు) పూర్వం కూడా సంఘ సేవకుడేనట, రాజకీయ నాయకుడో, నేత కుడో కూడానట.

ఇంక అంతకంటే ఏం కావాలి ?

వెంటనే చోర సమాజ సంస్థాపనకు కంకణం కట్టుకున్నాడు.

స్థాపించివేశాడు కూడా.

పైగా అది జాతీయ పతాక ఛాయలో గూడనట

"ప్రపంచ చోరులారా ఏకముకండు అని కాక పోయినా, భారత దస్యుసహోదరులారా ఏకము కండు" అని అయినా నినాదాలు దిక్కులు పిక్కటిల్లజేసే ఉంటాయి.

* * *

చౌర్యం కూడా చతుష్షష్టి కళలలో ఒకటని మనవా రన్నారు.

అందును గూర్చి చాలా శాస్త్రగ్రంథాలు బయలుదేరినవి.

ఎలా కన్నం వేయాలి?అందులో రకాలేమిటి? వాని ప్రమాణ మేమిటి ? వాని ఆకార విశేషాలు ఏమిటి ?

చోరునితో ఏమేమి సాధనసామగ్రి ఉండాలి.

ఎలాంటప్పుడు ఎలా ఎలాంటింట్లోఎలాంటి చోట కుడ్యభేదనం చెయ్యాలి ? దీపం వెలుగుతూ వుంటే దాని నెలా ఆర్పివేయాలి ?

ఇలాంటి సవాలక్ష ప్రశ్నలకు సమాధానాలు ఆ గ్రంథాలలో వివరీతంగా దొరుకుతాయి.

వానిని ఉటంకిస్తూ, మృచ్ఛకటికంలో వారు దత్తుని ఇంటికి కన్నం పెట్టిన శార్వాలిక చోరాగ్రేసరుడు చాలా చాలా చెప్పాడు.

అంటే మన పెద్దలు ఆ విషయంలో కూడా ఆరితేరినవారే.

అంతేకాక, అవృత్తిని హీనంగా చూచినవారు కూడా కారు.

జీవితంలో చోరులకు గౌరవం లేకపోవచ్చు. గాని, ఆ చౌర్య విశిష్టతా అవి చెప్పుకునే శాస్త్రజ్ఞులకూ, కళాకారులకూ వాటిమీద అగౌరవమేమాత్రం లేదు.

ఈ దృష్టితో చూస్తే మనవారి కేదైనా సరే, శాస్త్ర నేర్పూ అది అవసరమైనవాటన్నై నిల్లా దిక్కులేనంత అభిమానమూ, ఆదరమూ అని తేటతెల్లమవుతుంది.

మరి ఆ శాస్త్ర మీనాడు ఈ నాటి పరిస్థితులకు అనుగుణంగా పాశ్చాత్య దేశాలలో మరీ పకడ్‌బందీగా పెరుగుతున్నట్లు వింటున్నాము.

మరి మృచ్ఛకటికంలో దొంగ దీప మార్పడానికేదో కీటకాన్ని కొనిపోవా లంటాడు. అయితే, అది ఈనాటి విద్యుద్దీపాల నెలా ఆర్పుతుంది. అందుకని ఈ నాటి దొంగలు ఇందుకనువైన ఉపాయాలు విదేశాలలో అవలంబిస్తున్నారు.

అంతదాకా వెళ్ళకపోయినా, కనీసం సంఘసంస్థాపనంతో నైనా మనచోరు లీమాత్రం పోరవ చూపడం విశేషమే.

అయితే, ఈ దొంగతనం అవసరం లేని సమాజం త్వరలో ఏర్పడనున్నదేమో!

—విశ్వం.

ఆ తాటాకు గొడుగు మా తాతయ్యే!

మనవాళ్ళు చాలాకాలం తాటాకు గొడుగులనే వుపయోగిస్తూ వుండేవారు. వాటిని మొయ్యడం చాలా కష్టమే! ఒక్క ఫర్లాంగు మోస్తే భుజం నొప్పి పుడుతుంది. కాని ఆరోజుల్లో మైళ్లకు మైళ్ళు ఆ గొడుగులతో నడిచిపోయేవారు.

గ్రామవాసులకు చేతికర్ర అలవాటు ఎక్కువగా వుంటుంది. ఇల్లు కదిలితే కర్రా చెప్పులూ వుండి తీరవలసిందే! మరి వానలో గాని, ఎండలో గాని బయలుదేరినప్పుడు తాటాకు గొడుగు వుపయోగించేవారు. ఆ సమయంలో కూడా కర్ర వదలేవారు కాదు. ఆ చేతికర్రలు ఇప్పటి బెత్తాలవంటివా! దుడ్డు కర్రలు ... రెండు వీసెల బరువుండేవి.

ఇంత బరువుగల వస్తువుల్ని వారు తేలిగ్గా మోయగలిగేవారు. వారి కేవీ నొప్పులుండేవి కావు. అప్పుగానూ భావించేవారు కాదు — ఈ కులం ఆ కులం అనకుండా అందరూ ఈ తాటాకు గొడుగులు మోసేవారు. 'తాటి తోపులోనుంచి తాటాకు గొడుగు కనిపిస్తే మా తాతయ్య'నేవారు పల్లెటూళ్ళలో పిల్లలు.—

రానురాను వీటి వాడుక తగ్గి పోయింది. అవి మోసుకోవడం — మోటతనం క్రిందకు వచ్చేసింది. బస్తీల్లో నాగరికత పల్లెటూళ్లల్లోకికూడా దూసుకువచ్చిన తర్వాత ... ఈ గొడుగులు అడుగులు వెనక్కి వెయ్యవలసి వచ్చింది. ఎవరైనా ఒకవేళ తప్పనిసరి అయి, తాటాకు గొడుగు వేసుకొని బయలుదేరితే —

"ఏం కామయ్యగారూ! యాయవారానికి బయలుదేరుతున్నారా" అనేవారు పెద్ద ఆక్షేపణగా. అదే కొంచెం పడుచువా డెవడైనా వేసుకొని బయలుదేరితే "ఏం పెళ్ళికొడుకూ! కాశీయాత్రబయలుదేరుతున్నావా! బావమరిది రావాలి గావన్ను — బతిమాలి వెళ్ళొద్దనని చెప్పడానికి " అని హాస్యం చేస్తూ వుండేవారు.

ఎవర్ని గురించి అయినా చెప్పవలసి వస్తే "అయినింకా పాతరాతపు మనిషి. తాళపత్రచ్ఛత్రంతోనే పూరేగుతూ వుంటాడు వూరివెంట ... బట్ట గొడుగింకా ఈ ఇంట్లో ప్రవేశించలేదు'— అని.కూడా చమత్కరిస్తూ వుండేవారు. పల్లెటూళ్లలో ఏ కొద్దిమందో తప్ప వీటిని వాడేవారు అరుదై పోయారు. ఆ గొడుగుల వ్యాపారం అడుగంటిపోయింది. చేతివృత్తుల పేరుచెప్పి అయినా వీటిని వాడేవారు కనిపించడంలేదు.

వీర ఖడ్గాల స్థానంలో

కర్ర గొడుగులు

బట్ట గొడుగులు ఎలా ప్రపంచంలో తలఎత్తాయో కొంచెం తెలుసుకొందాం. ఈ ఛత్రానికి బ్రిటను మాతృదేశం అంటారు. అదిలో బ్రిటన్‌వారు ముడిచిన గొడుగుల్ని చేతపెట్టుకొని తిరుగుతూ, జల్లులు వచ్చినప్పుడు మెల్లగా వాటిని విప్పి గొప్పగానడిచిపోయే దృశ్యాలు లండను నగరంలో ముందుగా ప్రత్యక్షమైనాయి.

కాని నిజానికి ఈ గొడుగుల్ని కనిపెట్టింది — ఉపయోగంలోకి తెచ్చింది పారిస్ ప్రజలని చరిత్ర చెపుతోంది. సామ్ పోలక్ అనే ఆయన ఈ విషయాన్ని పురస్కరించుకొని వ్రాసిన వ్యాసంలో "ఇవి సరిగ్గా రెండువందల సంవత్సరాల క్రింద లండను నగరంలో వెలసిన ఈ ఛత్రాల్ని ఉపయోగించేవారందరూ చలాకీదార్లుగా భావించబడేవారు. అంతేకాదు... వారంతా ఫ్రెంచివారై వుంటారని కూడా వారి అభిప్రాయం" —

1780 కి ముందు చాలామంది ప్రముఖులు గౌరవంకోసం కానివ్వండి, శీలికోసం కానివ్వండి... కత్తులు చేతపట్టి పుచ్చుకు తిరుగుతూ వుండేవారు. వ్యక్తిలో ధైర్యం వున్నా లేకపోయినా ఖడ్గ ధారులై నడవడం — వీర మర్యాదను కొంచెం దూరం చేస్తూనే వుండేది. అయినా ఆచారం ప్రకారం అలా సంచరిస్తూ వుండేవారు.

ఆ సమయంలో ఈ బట్ట గొడుగులు — ఖడ్గాల గౌరవం కాపాడటానికా? అన్నట్టు వచ్చి పడ్డాయి. గట్టిగా బిగించిన గొడుగులు కాని, పిడి చేతబట్టి పుచ్చుకొని, కొన్నాళ్ల వరకూ ఆ ప్రజలు ఖడ్గపాణుల వలెనే నడుస్తూ వుండేవారు. "గొడుక్కి అంత గొడవేమిటి? ... వళ్లు బిగపట్టడం...కళ్లు పెద్దవి చేసుకోవడం దేనికి?—" అని.

అది కాకుండా, ఆరోజుల్లో గొడుగులు వేసుకొని తిరిగే వాళ్లకు అనుకోని అవస్థలు కొన్ని వెంట పడుతూ వుండేవి. ఎందువల్లనంటారా? వారలా గొడుగులు వేసుకొని ఎండనుంచీ, వాననుంచీ తప్పించుకొంటున్నా రన్నప్పుడు, గుర్రపు బళ్ళవాళ్ళకు అరికాలిమంట నెత్తికొచ్చేది. 'బట్ట గొడుగులొచ్చి మా పొట్ట కొట్టేశాయి' అని గోలపెట్టడం ప్రారంభించారు.

ఆ కోపంతో గొడుగుల వ్యక్తులు కనిపిస్తే వెంటపడి "ఓ పెద్దమనిషీ! మా గుర్రపు బళ్లెక్కక ఈ గొడుగెందుకయ్యా నీకు?" అని అరుస్తూ వుండేవారు. అక్కడితో ఆగినా కొంత బాగుండును. ఒక్కొక్కప్పుడు బురదతీసి కాళ్ల మీద వేసేవాళ్ళు అక్కసుకొద్దీ! వాళ్ళ ఎదురు తిరిగితే కొన్ని సందర్భాల్లో కొరడాలక్కూడా పని చెప్పేవట్టు వ్రాశాడు పోలక్.

మొత్తానికి కత్తులు చేతులనుంచి జారిపోయి గొడుగులు వచ్చాయి. అయితే కత్తులలోవున్న శౌర్యం పిడిల్లోకి రాలేదని చాలామంది ఆక్షేపించేవారు. అలా కాకుండా గొడుగుల్లోకి శౌర్యం రావడం, వాటిని ఆయుధాలలాగా ఉపయోగించడం మొదలైన ఉదాహరణలు కూడా కొన్ని వున్నాయంటాడు పోలక్.

గొడుగుతో పులిని చంపిన వీరుడు

ఆయన చెప్పిన కథ ఒకటి వినండి...

"1958 లో మలయాలో ఒక పులి అమాంతంగా వచ్చి ఒక పిల్లమీద పడబోయిందిట. ఆ సమయంలో ఇద్దరు ఇంగ్లీషు పెద్దలు అదారిని పోతున్నారట... వారిద్దరి చేతుల్లో ఛత్రాలున్నాయి. వాటితోనే ఆ పెద్దపులిని కొట్టి వెనక్కు తరిమి... ఆ పిల్లను కాపాడకలిగారట— అంతటి క్రూరమృగాన్ని తరమకలిగినప్పు డెంత గొప్ప ఆయుధమవుతుంది—గొడుగు!

నిత్యజీవనంలో గొడుగులు చాలా రకాలుగా వినియోగపడుతూ వుంటాయి. కొందరు అర్ధరాత్రివేళ ఏ పందికొక్కో వస్తే.... సమయానికి కర్రదొరక్క... మూలవున్న గొడుగుతీసి కొట్టడానికి బయలుదేరుతూ వుంటారు. భార్య వెనకనుంచి "అయ్యయ్యో, క్రొత్త గొడుగండి.. దాంతో కొట్టకండి" అని గోల చేస్తుంటే— 'పందికొక్కు పాతదికాదే... అదీ క్రొత్తదే' అన్నాడట ఒక గృహస్థు..

ఒకరింట్లో చూశాను... రాత్రిపూట బెడ్‌రూమ్ లైటు వెలిగించి, ఆ వెలుతురు కూడా ఎక్కువనీ, దోమలొస్తాయనీ భయపడి.. ఆ లైటుకి గొడుగువిప్పి అడ్డం పెట్టారు... 'పనికిరావనుకొన్న వస్తువులు పారెయ్యకండి' అనే శీర్షికతో ఇటీవల ఒకావిడ వ్యాసం వ్రాసింది.

అందులో పాత గొడుగుల్ని గురించి ప్రస్తావిస్తూ "వాటిని తిరగవేసి దొడ్లో ప్రేలాడ కట్టి—అందులో ఏ వస్తువులైనా ఎండపెట్టుకోవచ్చు... ఎత్తుగా వుండటంవల్ల ఎండ బాగా తగులుతుంది... వస్తువులు గొడుగులోవుండటంవల్ల ముడిస్తే అవి తేలిగ్గా క్రిందపడతాయి' అని. పాత గొడుగులమీద అభిమానం పెంచడానికితప్ప దీంట్లో కలిసివచ్చేదేమీ కనిపించడం లేదు—

విప్పుల గొడుగులు...

అప్పుల గొడుగులు

"ఎప్పుడూ లేంది ఇప్పుడీ మునలితనంలో గొడుగు కొన్నావేమిటి ?" అని ఒకాయన్ని ప్రశ్నిస్తే...

"ఏంచెయ్యను ఇప్పుడు అప్పులెక్కువైనాయి. తాటాకు గొడుగులైతే అటూ, ఇటూ తిప్పడం కష్టంగా వుంది—అందుకని ఇది కొనక తప్పలేదు' అన్నాడట...

నిజానికి ముఖం చెల్లనివాళ్లకు ఈ గొడుగులు కొంతవరకు వుపయోగిస్తాయి. అయితే ఇందులో ఒక విచిత్రం వుంది. వీరి గొడుగులు ఎండవున్నవైపు వుండవు... అప్పులవాడి తీక్షత ఎటువుంటే అటు వుంటాయి...' దాన్నిబట్టి తేలిగ్గా కనుక్కోవచ్చు—'ఇది ఎండగొడుగుకాదు..అప్పుల గొడుగు' అని.

ముఖం చెల్లనివాళ్ళు—ఒక గొడుగు సంపాదించుకొని, ఎలా దాన్ని దాచుకొంటూ వుంటారో, డైరెక్టరు శాంతారామ్, తన "కుంకుమ" చిత్రంలో చక్కగా చూపించాడు. వయసు మళ్లిన ఒక వృద్ధుడు, మళ్లీ వయస్సొచ్చి మీదపడినట్లు భావించుకొని ఒక పడుచుకత్తెను వివాహమాడతాడు. పర్యవసానం—పశ్చాత్తాపం,

ఆ సమయంలో ఆతని గొడుగే రక్షణ అవుతుంది. కోటకి బయలుదేరితే గొడుగు వుండవలసిందే! మరచిపోయి అతడు గొడుగుతో ఇంట్లోకి వస్తూవుంటాడు. 'ఇంట్లోమాత్రం తక్కినవాళ్లదగ్గిర ఎలా తల ఎత్తడం ?' అన్న భావంతో దర్శకుడిలా చూపించి వుంటాడు—

ఆయన మనస్సు—

'లేడీస్ అంబరిల్లా'

ఈ గొడుగుల్లో మళ్లీ 'మగవారి గొడుగులు..' 'ఆడవారి గొడుగులు' బయలుదేరాయి... స్త్రీల గొడుగులు సున్నితంగా వుండాలని చెప్పడానికో ఏమో—వారిని చిన్నవిగా తయారు చేస్తారు. ఈ గొడుగులకు పట్టే పిడి వుంటుందిగాని.. వంపుండదు. ఆ 'వక్రత' వారి కెందుకు మినహాయించారో తెలియదు.

ఇటీవల ఒక భావకవి సద్భటుడు మాట్లాడుతూ... "ఫలానా ఆయన మనసు చాలా సున్నితంగా సుందరంగా వుంటుంది. ఒక్కమాటలో చెప్పాలంటే... 'లేడీస్ అంబరిల్లా'లాగా వుంటుంది అన్నాడు. మరి ఆ గొడుగుల కెలాటి గౌరవస్థానముందో దీనివల్ల తెలుస్తుంది.

ఈ రోజుల్లో గొడుగులు కూడా చాలావరకు తగ్గాయి... 'వానకోట్లు' వాటి స్థానంలో వచ్చిపడ్డాయి. ఇంట్లోతోవద్దనుంచి, పైపై వారిదాకా బుష్‌కోట్లే!... ఇవి ఈనాటి ఫాషన్‌కు అనవళ్ళు... పాతేపోయాయి బూటాల్లా మేజోళ్ళ....

—రాపూరు

వ్యవసాయ రంగంలో ఎదురౌతున్న ఇబ్బందులు

సమష్టిగా ఎదుర్కోవాలని వ్యవసాయశాఖ అభిప్రాయం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6:— తృతీయ ప్రణాళికలో నిర్దేశితమైన వ్యవసాయోత్పత్తులు సాధించడానికి విఫలమైనట్లయితే దీనికి బాధ్యత ఏదో ఒక శాఖకుమాత్రమే చెందినట్లుగా పరిగణించరాదని, కేంద్ర ఆహార వ్యవసాయ శాఖ వర్గాలు అభిప్రాయపడుతున్నవి.

వ్యవసాయరంగంలో వైఫల్యమనేది, రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర ఆహారశాఖ, ప్లానింగ్ కమిషన్, అను కొక సవాల్‌గా భావించాలని పారిశ్రామిక రంగంలోవలెకాక వ్యవసాయరంగంలో మానవ శక్తి వినియోగానికి ఎక్కువ ప్రాధాన్యం కలదని పై శాఖలోని అభిజ్ఞులు భావిస్తున్నారు.

ఇందుకు సైతం భారతదేశంలోని వాతావరణం ప్రకృతి వైపరీత్యాలకులోబడి, వ్యవసాయ ఉత్పత్తులు కొనసాగుతున్నాయి. ఈఏడు అతి వృష్టి వల్ల పంజాబ్‌లోను, అనావృష్టి వల్ల పశ్చిమ బెంగాల్, ఉత్తరప్రదేశ్, ఒరిస్సాలలోను పంటలు దెబ్బతిన్నాయి. అమెరికావంటి అభివృద్ధి సాధించిన దేశంలో సైతం వాతావరణ ప్రభావంపై పంటలు ఆధారపడుతున్నాయి. ఈఏడు బియ్యం 1961—62లో వలె పండినప్పటికీ, దేశం మొత్తంమీద ఎంతవరకు బియ్యం లభించగలదో ఇప్పుడే అంచనా వేయడం కష్టం. రాష్ట్రాలు 25 మిలియన్ టన్నులు పండించగలవని తెలియచేశాయి కాని, ప్రణాళికలో ఇది 100 మిలియన్ టన్నులకు హెచ్చింపబడింది. పండించవలసిన ధాన్యాలను నిర్ణయించడంతోను, ద్రవ్య సహాయం అందించడంతోను ప్లానింగ్ కమిషన్, నిర్దిష్టమైనపాత్రను నిర్వర్తించింది నీటిపారుదలలు, విత్తనాలు, మున్నగువాటిని వినియోగించుకొనడం రాష్ట్ర ప్రభుత్వాలపై ఆధారపడి వుంటుంది.

ఆహారధాన్యాలు ఎక్కువగా ఉత్పత్తి కాకపోవడానికి కారణం, ఉత్పత్తిదారునకు ఆకర్షణీయమైన ధరలు లేకపోవడమే అని చెప్పబడుతున్నది. ఈ కష్టాలను అధిగమించడానికి పరిష్కార మార్గాలు సిద్ధంగా లేవని, అప్పటి పరిస్థితులను బట్టి వీటిని ఎదుర్కోవాలని ఆహార మంత్రిత్వ శాఖ అభిప్రాయ పడుతున్నది.

రాష్ట్రాలలో వ్యవసాయ కార్యక్రమాలను నిర్వహించడానికై కేంద్ర వ్యవసాయశాఖ ఇటీవల కొన్ని ముఖ్యమైన చర్యలు గైకొన్నది.

చెకోస్లోవేకియా ఇండియాల మధ్య వాణిజ్య సంధి

శ్రీ రాసెక్ ప్రకటన

మదరాసు, ఫిబ్రవరి 6 — ఇండియా, చెకోస్లోవేకియాల మధ్య ఒక వాణిజ్య ఒడంబడికపై ఢిల్లీలో నేడు సంతకాలు జరిగాయని ఇండియాకు వచ్చిన చెక్ వాణిజ్య సంఘం సభ్యుడు శ్రీ జె. ఎ. రాసెక్ నేడు అన్నారు.

ఇండియాకు తన ఎగుమతులను హెచ్చించడానికి, తేయాకు, కాఫీ, ఆముదము, జనుపనార ఇండియానుంచి కొనడానికి చెకోస్లోవేకియా అభిలషిస్తున్నదని ఆయన అన్నారు.

ఢిల్లీనుంచి యిక్కడకు వచ్చిన శ్రీ రాసెక్ త్రివేండ్రం వెడుతున్నారు. కేరళనుంచి పండ్లను, మత్స్యములు కొనడానికిగల అవకాశాలను పరిశీలించడంకోసం తన రాయబార వర్గంలోని మరొక సభ్యుని కలుసుకొంటారు.

సంజీవయ్య ప్రకటన

(1 వ పేజీ తరువాయి)

శ్రీ సంజీవయ్య పునరుద్ఘాటించారు. దేశమంతటా మద్యనిషేధం విషయంలో ఒకే విధానం అవసరమని చెప్పడం తప్ప, ఈ వివాదంలో తల దూర్చడానికి శ్రీ సంజీవయ్య నిరాకరించారు. మద్యనిషేధం ఎప్పుడూ విఫలం కాలేదని, అందుచేత దీనిని గురించి దర్యాప్తు చేయవలసిన అవసరం లేదని పేర్కొన్నారు.

ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిని బీహార్ గవర్నర్‌గా నియమిస్తారని వ్యాపించిన వదంతులను శ్రీ సంజీవయ్య ఖండించారు. ఇలాంటి వదంతులు హైదరాబాదునుండి ఢిల్లీకి, ఢిల్లీనుండి హైదరాబాదువరకు వ్యాపించగలవని చలోక్తిగా అన్నారు.

ఫిబ్రవరి 11 వ తేదీన అహమ్మదాబాదును దర్శించనని మరొక ప్రశ్నకు సమాధానంగా తెలియజేశారు.

కె. సి. రెడ్డి ప్రకటన

(1 వ పేజీ తరువాయి)

లైసెన్సుదార్లనుంచి మిల్లులు అభివృద్ధి తగినంతగాలేదని ప్రభుత్వానికితోస్తేవారి లైసెన్సులు ఎందుకు రద్దు చేయరాదో తెలియజేయ వలసినదిగా నోటీసు ఇచ్చి చర్య తీసుకొనబడుతుందని ఆయన అన్నారు.

ఇంతవరకూ ఎవరూ టెక్స్‌టైల్ లైసెన్సులను అప్పగించడం గాని ఇతరులకు అమ్మటం గాని జరిగినట్లు ప్రభుత్వానికి నివేదిక రాలేదని, మామూలుగా ఈ పరిశ్రమ చాలా పెద్ద లైసెన్సు దున అనేకమంది భాగస్వాములు వుండటం కద్దని ఆయన ఒక ప్రశ్నకు సమాధానం చెప్తూ తెలియజేశారు.

బోధన్‌లో కాగితాల ఫ్యాక్టరీ

బోధన్‌వద్ద ఒక కాగిత పరిశ్రమ స్థాపనకు ఒక ప్రైవేటు సంస్థకు లైసెన్సు ఇచ్చినట్లు ఆయన చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో ఇంకా ఒక రసాయనిక ఎరువుల కర్మాగారానికి, గాజుపలకల కర్మాగారానికి కూడా లైసెన్సులు ఇచ్చినట్లు ఆయన వెల్లడించారు.

కొత్తగూడెం ఎరువుల ఫ్యాక్టరీ

కొత్తగూడెం ఎరువుల ఫ్యాక్టరీ సంగతి ప్రస్తావించి ఆ ఫ్యాక్టరీ స్థాపనకై శ్రీ ఎం. పాటిల్ [illegible] తో చర్చించామని, అక్కడ జరిగిన అభివృద్ధి సంతృప్తికరంగా వున్నదని శ్రీ రెడ్డి చెప్పారు.

ప్రభుత్వ భూమి త్వరలోనే ఫ్యాక్టరీ స్వాధీనం చేసుకుంటుందని తెలుస్తున్నది.

'విక్రమాదిత్య' కృతి సమర్పణమహోత్సవం

అమరావతిలో సాహిత్యసభ విశేషాలు

(మన విలేఖరి) అమరావతి, ఫిబ్రవరి 6—

కవిత్వం హృదయాహ్లాదం కలిగించేదిగా ఉండాలనీ, అట్టి మృదు మధురకవిత అనేక జన్మల సుకృతపరిపాకంవల్లనే లభించగలదని, నేటి ఉదయం ఇక్కడ 'విక్రమాదిత్య' కృతిసమర్పణ మహోత్సవ సభకు అధ్యక్షత వహిస్తూ ఆంధ్రప్రదేశ్ ఆస్థానకవి శ్రీ కాశీ కృష్ణాచార్యులు వక్కాణించారు.

సుప్రసిద్ధ కవులు శ్రీ మహావాది వేంకటరత్నము, తాము రచించిన 'విక్రమాదిత్య' పద్య కృతిని మాజీమంత్రి శ్రీ కల్లూరి చంద్రమౌళికి సమర్పించారు. స్థానిక రామకృష్ణ విద్యాపీఠం ఆవరణలో ఈ కృతిసమర్పణ మహోత్సవం అతి వైభవంగా జరిగింది.

వేద ప్రవచనంతో మహాసభ ప్రారంభమైంది. ప్రసిద్ధ పండితులు, కవులు, సాహిత్య వేత్తలు పలువురు సభకు విచ్చేశారు.

ఆహ్వాన సంఘం తరఫున శ్రీ దినవహి లక్ష్మీపతి, కవి, పండిత బృందానికి స్వాగతం ఇచ్చారు.

ఆస్థానకవి శ్రీ కాశీ కృష్ణాచార్యులు సభకు అధ్యక్షత వహించారు. కృతికర్త శ్రీ మహావాది వేంకటరత్నము, కృతిభర్త శ్రీ కల్లూరి చంద్రమౌళిని చందన పుష్ప తాంబూలాదులతోను, నూతన వస్త్రాలతోను సత్కరించి తాము రచించిన 'విక్రమాదిత్య' పద్య కృతిని ఆయనకు సమర్పించారు. తిరిగి కృతిభర్త, కృతికర్తను యథోచితమైన గౌరవ మర్యాదలతో సమ్మానించి సత్కరించారు.

కృతికర్త శ్రీ మహావాది వేంకటరత్నము, తమ కృతిలోని కృతిభర్త వంశావళిని చదివి వినిపించారు. కృతిభర్త శ్రీ కల్లూరి చంద్రమౌళి ఉచితరీతి సమాధానమిస్తూ, హైందవ, బౌద్ధ నాగరికతలను మిళితం చేసుకుని ప్రసిద్ధ క్షేత్రంగా భాసించిన అమరావతిలో ఈ విద్వత్సభ ఏర్పాటు చేయాలని సంకల్పించుకోగానే, అందుకు అమరావతి ప్రజలు, హైస్కూలు ఉపాధ్యాయ బృందము అత్యుత్సాహంతో ఆమోదించి అన్నివిధాలా సహకరించారని తెలియజేశారు. నేడిక్కడ జరుగుతున్న విద్వత్సభ, అమరావతి ప్రాచీన వైభవం తిరిగి పొందుకొనడానికి నాందిగా భాసించగలదని పేర్కొన్నారు.

తమకు, కృతికర్తకుగల చిరకాలస్నేహాన్ని తెలియజేస్తూ తమను కృతిపతిగా చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

సభా కార్యక్రమాన్ని శ్రీ కల్లూరి సీరభద్ర శాస్త్రి నిర్వహించారు.

సభకు అధ్యక్షత వహించిన ఆస్థానకవి శ్రీ కాశీకృష్ణాచార్యులు, విన్నంతనే హృదయాహ్లాదం కలిగించేదిగా కవిత్వం ఉండాలని ఉత్తమ కవిత అనేక జన్మల సుకృతపరిపాకంవల్లనే లభించగలదని, శ్రీ మహావాదివేంకటరత్నం అట్టి మృదు మధుర కవితను అల్లినవారని, వివరించారు.

అలాంటి ఉత్తమకృతికి కృతిపతిగా శ్రీచంద్రమౌళిలాంటి రసజ్ఞులు లభించడంకూడా సుకృతమని తెలియజేస్తూ, కృతికర్తకూ, కృతిభర్తకూ, తమ ఆశీస్సులు అందజేశారు.

హైస్కూలు విద్యార్థి బృందంవారు శ్రీ వేంకటరత్నకవిని అభినందిస్తూ పద్యాలుచదివారు శ్రీ జాస్తి వేంకట నరసయ్యశ్లోక పఠనం ద్వారా ఆశీర్వదించారు.

అంతకుముందు శ్రీ మహావాది వేంకటరత్నము, తమ గురువులు శ్రీమిన్నకంటి గురునాథ శర్మను చందన పుష్పతాంబూలాదులతోను నూతన వస్త్రాలతోను సత్కరించి తమ గురుభక్తిని వెల్లడించుకున్నారు. శ్రీ శర్మగారు తమకు జరిగిన గురుపూజకు ఉచితరీతిని సమాధానం ఇచ్చారు.

సభా ప్రారంభం కావడానికి ముందు ప్రాతః కాలమందు రచయితలను, శ్రీచంద్రమౌళిని ఆహ్వానితులను, ఆహ్వానసంఘంవారు పురవీధుల గుండా పూరేగించారు.

పావన కృష్ణానదీతీరాన, అమరేశ్వర స్వామి సన్నిధిలో నేడు జరిగిన ఈ సాహిత్యసభఅత్యంత శోభాయమానంగా వెలుగొందింది.

శ్రీ దీపాల పిచ్చయ్యశాస్త్రి, శ్రీ జమ్ములమడక మాధవరామశర్మ, శ్రీ జంధ్యాల పాపయ్య శాస్త్రి, శ్రీ నీలంరాజు వెంకటశేషయ్య, శ్రీ మిన్నికంటి గురునాథశర్మ, మున్నగువిద్వత్కవులు, సాహిత్యవేత్తలు ఈసభకు విచ్చేశారు. అమరావతి ప్రజలు ఈ సభను కన్నుల పండువుగా తిలకించి ఆనందించారు

తిరుపతిలో గత శనివారం నాడు జరిగిన శ్రీ వేంకటేశ్వర యూనివర్శిటీ స్నాతకోత్సవంలో డాక్టర్ బి. గోపాలరెడ్డి ఛాన్సలర్‌వద్ద నుంచి "డాక్టర్ ఆఫ్ లెటర్స్" గౌరవపట్టాన్ని స్వీకరించి నప్పటి చిత్రం

కాశ్మీర్ వివాద పరిష్కార సూచన

ఇండియా 'విపులీకరించ'గలదనే పాకిస్తాన్ ఆశిస్తున్నట్లు శ్రీ భుట్టో ప్రకటన

కరాచీ, ఫిబ్రవరి 6 — కాశ్మీర్ సమస్యపై మంత్రుల స్థాయిని కరాచీలో శుక్రవారంనాడు ప్రారంభం కానున్న మూడవ సమావేశంలో కాశ్మీర్ వివాద పరిష్కారానికి తాను చేసిన ప్రతిపాదనను ఇండియా "విపులీకరించ" గల దనే పాకిస్తాన్ భావిస్తున్నదని పాకిస్తానీ ప్రతినిధి వర్గ నాయకుడు, కొత్త విదేశాంగ మంత్రి అయిన శ్రీ జడ్. ఏ. భుట్టో నేటి మధ్యాహ్నం రావల్పిండి నుంచి యిక్కడకు రాగానే విమానాశ్రయంలో పత్రికా ప్రతినిధులతో అన్నారు.

కేంద్ర రైల్వే మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ నాయకత్వాన భారత ప్రతినిధివర్గం కరాచీకి రేపు రానున్నది.

కాశ్మీర్ వివాద పరిష్కారానికి ఇండియా సూచించగోరుతున్న 'రాజకీయ పరిష్కార' మార్గాన్ని గురించి మీరేమి అభిప్రాయ పడుతున్నారని ప్రశ్నించగా "సెటిల్మెంట్ అంటే ఏమిటి? అది రాజకీయేతర పరిష్కారమార్గమా? అని ఆయన ప్రశ్నించారు.

సెటిల్మెంట్ తప్ప మరో మార్గాన్ని గురించి చర్చించే అవకాశం లేదా అని ప్రశ్నించగా "ఏమార్గాన్ని గురించి అయినా చర్చించవచ్చు" నని శ్రీ భుట్టో అన్నారు.

కాశ్మీర్ సమస్యా పరిష్కారానికి మరొకరు ఎవరూ వివిధమైన ప్రతిపాదన చెయ్యలేదని కూడా ఆయన అన్నారు.

ప్రధాని నెహ్రూతో స్వరణ్‌సింగ్ చర్చ

కరాచీకి బయలు దేరడానికి ముందుగా

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6:— కాశ్మీర్ సమస్యపై కరాచీలో జరగనున్న మూడవ సమావేశానికి బయలుదేరడానికి ముందు భారత ప్రతినిధివర్గ నాయకుడు శ్రీ స్వరణ్‌సింగ్ నేడు ప్రధాని శ్రీ నెహ్రూను కలుసుకొన్నారు.

ఇండియాలోని అమెరికన్ రాయబారి శ్రీ గాల్‌బ్రెయిత్ కూడా నేటి సాయంకాలం ప్రధాని శ్రీ నెహ్రూను కలుసుకొన్నారు.

ఇండియా పాకిస్తానులమధ్య సామరస్య సాధనకు అమెరికా బ్రిటన్‌లు అత్యధికమైన శ్రద్ధాసక్తులను ప్రదర్శిస్తున్నందున కరాచీ సంభాషణల పర్యవసానంపట్ల యిక్కడ పెక్కుమంది ఆశాభావం వెలిబుచ్చుతున్నారు. చైనీస్ దురాక్రమణ వల్లనే ఈ సామరస్యం అవసరమైనది. ఇండియా పాకిస్తానులమధ్య రాజకీయంగా సమాధానం కుదిరితే ఉద్రిక్తత తగ్గడమే గాక సరిహద్దులలో సేనలను నిలిపే అవసరం తగ్గగలదని కూడా అనుకొంటున్నారు.

పాశ్చాత్య రాజ్యాలనుంచి భారీగా దీర్ఘకాలిక సహాయాన్ని ఇండియా పొందడం పాకిస్తాన్‌తో పరిష్కారం కుదుర్చుకొనడం పైనే ఆధారపడి వుంటుందని ఇండియాకు యింతకు ముందే సూచించబడింది. సెటిల్మెంట్ జరగాలని గాని, నిర్దిష్ట ప్రాంతాలు తనకు చెందాలని గాని పట్టుదల వహించక కొత్త మార్గాలను ఆలోచించి ఇండియాతో సమాధానం కుదుర్చుకొనడానికి ప్రత్యేక ప్రయత్నం చెయ్యవలసినదని అమెరికా పాకిస్తాన్‌కు తెలియజేసింది.

కాగా రెండుపక్షాలు లోగడ అవలంబించిన దృక్పథాలలో గాక కొత్త దృక్పథాలలో పరిశీలించవచ్చుననీ, మత ప్రయుక్తంగా గాక భౌగోళిక పరిస్థితుల దృష్ట్యాను, పరిపాలన సౌలభ్యం దృష్ట్యాను ఈ సమస్యను పరిశీలించడానికి ఉభయ పక్షాలు అంగీకరించ వచ్చునని తెలుస్తున్నది.

ఈవిధంగా ఏదైనా పరిష్కారం కుదిరితే చైనీస్ దాడినుంచి లడక్‌ను కాపాడుకొనడానికి వీలుగా కాశ్మీర్ లోయ ఇండియాక్రిందనే వుండగలదని వ్యక్తమవుతున్నది.

పశ్చిమ జర్మనీ అణ్వస్త్ర సన్నద్ధత

ఫ్రాన్సుకు రష్యా హెచ్చరిక

పారిస్, ఫిబ్రవరి 6:— పశ్చిమ జర్మనీని అణ్వస్త్ర సన్నద్ధం చెయ్యడాన్ని తాను 'తక్షణ ప్రమాదంగా' భావించి వెన్వెంటనే తగు చర్యలను తీసుకొనవలసి వుంటుందని రష్యా నేడు ఫ్రాన్సును హెచ్చరించినట్లు యిక్కడి అధికార వర్గాలవారు అన్నారు.

ఫ్రెంచి ప్రభుత్వానికి అందజేయబడిన సందేశంలోనే ఈ హెచ్చరిక కానిపింపబడినదట.

కెనడా పార్లమెంటు రద్దుకు అనుమతి

ఒట్టావా, ఫిబ్రవరి 6:— కెనడా పార్లమెంటు రద్దుకు గవర్నర్ జనరల్ అనుమతిని ప్రధాని డిఫెన్‌బేకర్ నేడు సంపాదించారు. డిఫెన్‌బేకర్ ప్రభుత్వం నేడు పార్లమెంటులో ఓడిపోయిన విషయం తెలిసినదే.

కెనడా పార్లమెంటుకు ఏప్రిల్ 8 వ తేదీన తిరిగి ఎన్నికలు జరుగగలవని డిఫెన్‌బేకర్ ప్రకటించారు.

కొలంబో పథకాన్ని బుట్టదాఖలుచేయడమే పెకింగ్ ఆంతర్యం

—ఢిల్లీ అభిజ్ఞవర్గాల వ్యాఖ్య

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6:—

కొలంబోసభ ప్రతిపాదనలపై చైనా ఉపప్రధాని శ్రీ పో ఇ-పో ఇటీవల చేసిన ప్రకటనసుబట్టి చూసినట్లయితే ఇండియా-చైనా సరిహద్దువివాదాన్ని శాంతియుతంగా పరిష్కరించడానికి కొలంబో రాజ్యాలు సాగిస్తున్న కృషిని వమ్ముచేయడమే పెకింగ్ ఆంతర్యంగా కనిపిస్తున్నదని అభిజ్ఞవర్గాలవారు నిన్న ఇక్కడ వ్యాఖ్యానించారు.

సింహళ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పెకింగ్‌లో జరిగిన ఒక సభలో చైనీస్ ఉపప్రధాని మొన్న ప్రసంగిస్తూ "యుద్ధవిరమణను సుస్థిరం చేయడానికి, సేనల ఉపసంహరణకు సంబంధించిన ఏర్పాట్లు ఉభయ దేశాలవారికి ఒకేవిధంగా వర్తించే సూత్రంపై జరగాలని, అంతేగాక ఇండియా—చైనా సరిహద్దులలో అన్ని రంగాలకు ఈ సూత్రాన్ని వర్తింపజెయ్యాలని, అలా జరిగిననాడే వాటిని సబబైనవిగాను, సహేతుకమైనవిగాను, ఆచరణ సాధ్యమైనవిగాను పరిగణించడానికి వీలుపడుతుందని" అన్నారు.

చైనీస్ నాయకులు చేస్తున్న ఈ ప్రకటనలను బట్టి కొలంబో ప్రతిపాదనల్లో సూచించబడిన షరతులను అంగీకరించడానికి వారు సుముఖులుగా లేరనేవిషయం సుస్పష్టమవుతున్నదని ఢిల్లీలోని అభిజ్ఞవర్గాలవారు వ్యాఖ్యానించారు.

కొలంబో ప్రతిపాదనలపట్ల తాము అనుకూలమైఖరినే ప్రదర్శించినట్లు చైనీస్ నాయకులు ఘోషిస్తున్నప్పటికీ ప్రతిపాదనలను ఖండిస్తూ పెకింగ్ నుంచి అధికార స్థాయిలో ఇటువంటి ప్రకటన వెలువడడం ఇది రెండవసారి.

దీనికి పూర్వం చైనీస్ అధికార ప్రతినిధి ఒకరు కొలంబో ప్రతిపాదనలు ఒకనిర్దిష్టమైన సూత్రానికి కట్టుబడి లేవని, ఉభయపక్షాలవారిని సమానదృష్టితో చూసే లక్షణం వాటిలో లోపించిందని, కాబట్టి వాటిని హేతుబద్ధమైనవిగా, ఆచరణసాధ్యమైనవిగా పరిగణించడానికి వీలులేదని ప్రకటించారు.

కొలంబోసభ ప్రతిపాదనలను వివరించడానికి సింహళ ప్రధాని శ్రీమతి బండారనాయకేఆమధ్య పెకింగ్ వెళ్ళినప్పుడు ఇండియా, చైనాల మధ్య ప్రతిష్టంభనను సడలింపజేయడానికి దోహదం చేయగలవిధంగా ఉభయపక్షాలచేత కొన్ని షరతులను ఆమోదింపజేయడానికి న్యాయసమ్మతమైన, సమదృష్టితోకూడిన ఒక ప్రాతిపదికను సృష్టించడానికే, కొలంబో రాజ్యాలు ఈ ప్రతిపాదనలను రూపొందించినవని స్పష్టంగా ప్రకటించి ఉన్నారు.

అభిజ్ఞవర్గాలవారు ఈ విషయాన్ని గుర్తుకు తెస్తూ, సింహళ ప్రధానిగాని, ఈజిప్టు విదేశాంగ మంత్రి శ్రీ అలిసబ్రీ, ఘనా న్యాయశాఖ మంత్రి శ్రీ ఒఫోరీ ఆట్టాగాని భారత ప్రభుత్వంతో జరిపిన చర్చలలో ఇదే విషయాన్ని నప్పచెప్పడానికి ప్రయత్నించారని, దానిమీద భారత ప్రభుత్వం ఆ ప్రతిపాదనలను యథాతథంగా ఆమోదించడం జరిగిందని అన్నారు. కాని చైనా మాత్రం ఇంతవరకు యథాతథంగా వాటిని ఆమోదించడం జరుగలేదు.

కొలంబో సభకు పూర్వం పరిస్థితి ఏమిటంటే పెకింగ్ సూచించిన త్రిసూత్ర పథకాన్ని భారత ప్రభుత్వం తిరస్కరించింది. 1962 సెప్టెంబర్ 8 వ తేదీకి పూర్వంగల స్థావరాలకు చైనీస్ తమ సేనలను ఉపసంహరించాలన్న భారత ప్రభుత్వ ప్రతిపాదనను పెకింగ్ త్రోసిపుచ్చింది.

కొలంబోలో ఆరు తటస్థరాజ్యాల సమావేశం ప్రారంభం కావడానికి ముందు సరిహద్దు వివాదంపై ఇండియా, చైనాల అభిప్రాయాలు వారికి తెలియజేయబడినసంగతి అందరికీ తెలిసినదేనని అభిజ్ఞవర్గాలవారు అన్నారు.

భారీ విద్యుత్ ఫ్యాక్టరీపైశ్రీ విశ్వనాథం ప్రభుత్వులరాయబారం

శ్రీ సుబ్రహ్మణ్యాన్ని కలుసుకొంటారట

హైదరాబాదు, ఫిబ్రవరి 6 — హైదరాబాదుకు కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం వచ్చినప్పుడు భారీ విద్యుత్ పరికరాల ఫ్యాక్టరీ స్థాపన సమస్యపై శ్రీ తెన్నేటి విశ్వనాథం నాయకత్వాన నేషనల్ డెమాక్రటిక్ సభ్యులు కలుసుకొని చర్చిస్తారు. మూడుకోట్ల రూపాయలు ఖర్చుపెట్టిన తరువాత భారీ విద్యుత్ పరికరాల ఫ్యాక్టరీ నిర్మాణాన్ని నిలిపివేయడం వల్ల రాష్ట్రంలో కలిగిన ఆందోళన గురించి శ్రీ విశ్వనాథం వివరిస్తారు.

విశాఖపట్టణంనుండి శ్రీ విశ్వనాథంగారు నేడే హైదరాబాదుకు వచ్చారు. భారీ విద్యుత్ పరికరాల ఫ్యాక్టరీపై పరస్పర విరుద్ధమైన వార్తలు వస్తున్నందున కేంద్రమంత్రిస్వయంగా పరిస్థితులు వివరించి ఆంధ్రప్రదేశ్‌కు విద్యుత్ పరికరాల ఫ్యాక్టరీ లభించగలదని హామీ యిచ్చి వుండవలసినదని పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ శ్రీ విశ్వనాథం పేర్కొన్నారు.

కృష్ణా గోదావరి జలాల సమస్యపై రాష్ట్ర ప్రభుత్వాలతో చర్చల నిమిత్తం కేంద్ర మంత్రి శ్రీ హఫీజ్ మహమ్మద్ ఇబ్రహింరానున్న విషయం ప్రస్తావించి, 1951 ఒడంబడిక సవరించరాదని పట్టుబట్టి ఆదిలోనే గుల్హాతీ కమిషన్ నియామకాన్ని రాష్ట్ర ప్రభుత్వం వ్యతిరేకించి వున్నచో పరిస్థితి యింతదూరం వచ్చివుండేది కాదని పేర్కొన్నారు. మొత్తం వివాదాన్ని న్యాయవిచారణకు నివేదించి వుండవలసిందని శ్రీ విశ్వనాథం వివరించారు.

ఆంధ్రప్రదేశ్‌లో నదీజలాల సమస్యపై తీవ్ర వివాదానికి అవకాశం లేదని, 1951 ఒడంబడిక విషయంలో మార్పులకు రాష్ట్ర ప్రభుత్వం కాని, ప్రజలుకాని ఎంతమాత్రంఅంగీకరించరాదని శ్రీ విశ్వనాథం స్పష్టం చేశారు. గోదావరి నీటిని కృష్ణలో కలపాలని గుల్హాతీ కమిషన్ చేసిన సూచన రాష్ట్ర ప్రయోజనాలకు తీరని నష్టం కలిగించగలదని, కాబట్టి ఇప్పటికయినా రాష్ట్ర ప్రభుత్వం పరిస్థితిని గుర్తించాలని శ్రీ విశ్వనాథం హెచ్చరిక చేశారు.

వివాహం

విజయవాడ, ఫిబ్రవరి 6 — సౌత్‌ఇండియా రిసెర్చి ఇన్‌స్టిట్యూట్, మేనేజరు శ్రీ ఏలేశ్వరపు సుబ్బారావుగారు తమ ద్వితీయ కుమార్తె చి. సౌ. వెంకట కనకదుర్గాంబను, శ్రీ వారణాసి కామేశ్వరరావుగారి ద్వితీయ పుత్రుడు చి. రామచంద్రరావుకు ఇచ్చి నేటి ఉదయం సుబ్బారావుపేటలోని వారి స్వగృహంలో అతి వైభవంగా వివాహం జరిపారు.

కెనడాలో డీఫెన్‌బేకర్ ప్రభుత్వం పతనం

విశ్వాసరాహిత్య తీర్మానానికి పార్లమెంటు ఆమోదం

ఒట్టావా, ఫిబ్రవరి 6:—

ప్రధాని డీఫెన్‌బేకర్ ప్రభుత్వంపై ప్రవేశపెట్టబడిన విశ్వాసరాహిత్య తీర్మానాన్ని కెనడియన్ కామన్స్‌సభ నిన్నరాత్రి ఆమోదించినది.

జాతీయరక్షణ విషయమై ప్రభుత్వం ఇంత వరకు ఒక నిర్దిష్టమైన విధానాన్ని ప్రకటించలేక పోయిందని, ప్రజల విశ్వాసాన్ని అది కోల్పోయిందనిఆరోపిస్తూ సోషల్ క్రెడిట్‌పార్టీ సభ్యులు ఈ విశ్వాసరాహిత్య తీర్మానాన్ని ప్రవేశపెట్టారు.

లిబరల్‌పార్టీవారు, డెమాక్రటిక్ పార్టీకి చెందినకొందరు సభ్యులు తీర్మానాన్ని బలపరిచారు.

కెనడా తన రాకెట్లకు, 'వూడో' జెట్ విమానాలకు అణుగోళాలను అమర్చడానికి అంగీకరించాలన్న ప్రతిపాదనను వ్యతిరేకించినందుకు విమర్శిస్తూ అమెరికా విదేశాంగశాఖ గత బుధవారంనాడు చేసిన ప్రకటనతో డీఫెన్‌బేకర్ ప్రభుత్వానికి విషమ పరిస్థితి ఏర్పడినది.. నిన్నరాత్రి వోటింగులో అది పరాకాష్ఠనందుకొన్నది.

"నూతన ప్రధానిగా లెస్టర్‌పియర్సన్ ఎన్నిక తథ్యం"

వాషింగ్టన్‌వర్గాల వ్యాఖ్య

వాషింగ్టన్, ఫిబ్రవరి 6:— కెనడాలో ప్రధాని డీఫెన్ బేకర్ ప్రభుత్వ పతనానంతరం జరుగనున్న జనరల్ ఎన్నికలలో అమెరికాకు అనుకూలపక్షమైన లిబరల్‌పార్టీ ఈసారి తప్పనిసరిగా విజయం సాధించవచ్చునని అమెరికన్ పరిశీలకులు విశ్వసిస్తున్నారు.

అధికారరీత్యా అయితే విదేశాంగశాఖ ఇంతవరకు దీనిపై ఎట్టి వ్యాఖ్యానం చెయ్యలేదు.

కాకపోతే లేబర్‌పార్టీ నాయకుడు శ్రీ లెస్టర్ పియర్సన్ ఈసారి కెనడా నూతన ప్రధాని కావచ్చుననే ఆశాభావం సర్వత్రా వినవస్తున్నది. ఉత్తర, దక్షిణ అమెరికాల ఉమ్మడి రక్షణకు, ఉత్తర అట్లాంటిక్ కూటమి ప్రాబల్యాన్ని ఇనుమడింపజేయడానికి కెనేడియన్ జెట్ విమానాలకు, బాంబర్ రాకెట్లకు అణుగోళాలు అమర్చే విషయంలో అమెరికా ప్రతిపాదనను ఆతడు అంగీకరించవచ్చునని కూడా అనుకుంటున్నారు.

బీహార్ బడ్జెట్‌లో రు.13లక్షలు మిగులు

పాట్నా, ఫిబ్రవరి 5:— 1963—64 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బీహార్ ప్రభుత్వ బడ్జెట్‌ను ఆర్థికమంత్రి శ్రీ బీర్‌చంద్ పటేల్ నిన్న శాసనసభలో ప్రవేశపెట్టారు. బడ్జెట్‌లో 13 లక్షల రూపాయలమేరకు నామమాత్రమైన మిగులు చూపబడినది.

లావోస్ రాజు అమెరికా ప్రయాణం

వాషింగ్టన్, ఫిబ్రవరి 6:— లావోస్ రాజు శ్రీ సవాంగ్ వత్తన బహుశా ఈ నెలాఖరున వాషింగ్టన్‌కు రాగలరని నిన్న ఇక్కడ అధికారికంగా ప్రకటించబడింది.

లావోస్‌రాజు అమెరికాకు అధికార హోదాలో రావడం లేదని, ఆయన "ప్రత్యేకమైన పనిమీద" వస్తున్నారనీ వైట్‌హౌస్ ప్రచురణ శాఖ కార్యదర్శి శ్రీ శాలింజర్ విశదం చేశారు.

మద్రాసు, ఫిబ్రవరి 6:— చెకోస్లోవాకియా కొనుగోలు ప్రతినిధివర్గానికి చెందిన శ్రీ ప్రుసా, శ్రీ జిరాక్ ఢిల్లీనుంచి నేటి ఉదయం ఇక్కడకు వచ్చారు.

ఇండియాలో అమెరికన్ కంపెనీల పెట్టుబడులు

చైనీస్ దండయాత్రవల్ల ఎట్టి అంతరాయం సంభవించలేదని శ్రీ గోపాలమీనన్ ప్రకటన

క్లీవ్‌లాండ్, ఫిబ్రవరి 5:—

చైనీస్ దండయాత్రఫలితంగా భారతదేశంలో అమెరికన్ ప్రైవేట్ కంపెనీల పెట్టుబడులకు ఎటువంటి అంతరాయంగాని, ఇబ్బంది గాని కలుగనేరదని న్యూయార్కులోని భారత పెట్టుబడి వ్యవహారాల కేంద్రం డైరెక్టర్ శ్రీ గోపాలమీనన్ నిన్న ఇక్కడ అన్నారు.

క్లీవ్‌లాండ్ వాణిజ్య మండలి ఆధ్వర్యాన ఏర్పాటు చెయ్యబడిన పెట్టుబడులకు సంబంధించిన రౌండ్‌టేబిల్ సమావేశంలో ప్రసంగిస్తూ, భారతదేశంపై చైనీస్ దండయాత్ర, దాన్ని ప్రతిఘటించడానికి జరుగుతున్న యుద్ధకృషి ఫలితంగా ఇండియా ఆర్థికాభివృద్ధి కార్యక్రమాలు కుంటుపడడంమాట అలా ఉంచి మరింత భారీయెత్తున కొనసాగే అవకాశం కలదని శ్రీ గోపాలమీనన్ అన్నారు.

తృతీయపంచవర్ష ప్రణాళికలో సంకల్పించబడిన ప్రాజెక్టులలో నూటికి 80 వంతులు దేశ రక్షణకు అత్యంతావశ్యకమని, కాబట్టి రక్షణ కృషిదృష్ట్యా తృతీయ ప్రణాళికను విజయవంతంగా అమలుపర్చాలనే విషయానికి అత్యధిక ప్రాధాన్యం ఇవ్వబడిందని ఆయన అన్నారు.

ఇండియాలో అమెరికన్ ప్రైవేట్ కంపెనీల పెట్టుబడులు ప్రస్తుతం 30 కోట్ల డాలర్ల వరకు ఉన్నవని, ఇది ఇలా ఉండగా ఇండియాలో కొత్తగా పెట్టుబడులు పెట్టడానికి మరికొన్ని అమెరికన్ కంపెనీలు భారతసంస్థలతో సంప్రదింపులు కొనసాగిస్తున్నవని, ఒప్పందాలపై త్వరలోనే సంతకాలు కూడా జరుగగలవని ఆయన అన్నారు.

'హిమాలయాలలో శతఘ్ని గర్జనలు మార్మోగినప్పటికీ, ఇండియాలో పెట్టుబడి పెట్టిన అమెరికన్ పెట్టుబడిదార్లు స్థిరంగా నిలచిపోవడమేగాక, కొత్తగా పెట్టుబడులు పెట్టడానికై మరికొందరు ముందుకు వస్తున్నారు కూడా అని అన్నారు శ్రీ గోపాలమీనన్.

అయితే పూర్వపు రోజులలోవలెగాక, చైనీస్ దండయాత్ర అనంతరం కొత్త పెట్టుబడిదార్ల రాకడ కొంత తగ్గిందనిమాత్రం చెప్పక తప్పదని ఆయన అన్నారు.

గోవా అభివృద్ధికై 3 కోట్లు కేటాయింపు

ప్లానింగ్ కమిషన్ ప్రతినిధులతో గోవా గవర్నర్ చర్చ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6 — 1963—64లో గోవా అభివృద్ధికై రూపొందించబడిన పథకాన్ని గురించి నేడిక్కడ గోవాగవర్నర్ శ్రీ టి. శివశంకర్, ప్లానింగ్ కమిషన్ ప్రతినిధులతో చర్చించారు.

1963—64 లో గోవా అభివృద్ధికై 3.3 కోట్ల రూపాయలు వినియోగించాలని అంగీకరింపబడింది. వచ్చే సంవత్సరం రవాణా రాకపోకల సౌకర్యాలకై కోటిరూపాయలు ఖర్చుకాగలవని, నీటిపారుదలలు, విద్యుచ్ఛక్తి సరఫరాలకై 50 లక్షలు, వ్యవసాయ కార్యక్రమాల నిర్వహణకు 50 లక్షలు వినియోగం కాగలవని తెలియవస్తున్నది.

చమన్‌లాల్ హెచ్చరిక

(1 వ పేజీ తరువాయి)

విజ్ఞప్తిపై తూర్పు ఆఫ్రికాలో ప్రవేశానికి కీన్యా ప్రభుత్వం అనుమతించలేదు.

యూరప్ సమష్టిమార్కెట్‌పై కీన్యా ప్రతినిధి విమర్శ

కీన్యా ప్రతినిధివర్గం నాయకుడు శ్రీ ఒగిరిగా ఒడింగా యూరప్ సమష్టి మార్కెట్‌ను తీవ్రంగా విమర్శించారు.

"నూతన కలోనియలిజం విధానాన్ని వ్యాప్తిలోకి తేవడానికి తలపెట్టిన ప్రమాదకరమైన సాధనలలో ఇది ఒకటి" అని ఆయన అన్నారు.

ఇండియా—చైనా సరిహద్దు వివాదాన్ని పశ్చిమ రాజ్యాలవారు స్వప్రయోజనాలకోసం వినియోగించుకుంటున్నారని, సోషలిస్టు దేశాలమధ్య ఐక్యత దెబ్బతినడం, చైనా, రష్యాల మధ్య విభేదాలు వారికి ఎంతో ఉత్సాహం కలిగించి మరింత చేయూత నిస్తున్నవని ఆయన అన్నారు.

ఇంపీరియలిస్టులకు వ్యతిరేకంగా సాగిస్తున్న పోరాటానికి, ప్రపంచశాంతి పరిరక్షణకు దీనివల్ల ఎంతైనా ప్రమాదం సంభవించగలదని ఆయన హెచ్చరించారు.

ఆఫ్రేషియన్ దేశాలమధ్య సరిహద్దు వివాదాలు ఇటీవల తరుచుగా తలయెత్తుతున్నవని, వీటిలో ఇండియా—చైనా వివాదం అత్యంత ప్రమాదకరమైనదని ఆయన అన్నారు.

సభ్యదేశాల మధ్య సరిహద్దు వివాదాలను పరిశీలించడానికి ఆఫ్రేషియన్ రాజ్యాల సమైక్యతా సంఘం ఒక స్థాయీసంఘాన్ని నెలకొల్పాలని ఆయన సూచించారు.

అంగోలాలో మూకహత్యాకాండను మరింత విశృంఖలంగా సాగించడానికి పోర్చుగల్‌కు అమెరికా ఆయుధ సహాయాన్ని అందచేయడాన్ని ఆయన తీవ్రంగా నిరసించారు.

బ్రిటన్ కూడా ఇదేవిధంగా దక్షిణాఫ్రికాలోని అమాయక ప్రజలను పూచకోత కోయడానికి ఆయుధాలు అందజేస్తున్నదని ఆయన ఖండించారు.

ఘనా ప్రతినిధి ప్రసంగం

ఉగాండాలో ఘనా హైకమిషనర్ శ్రీ డి. బి. సామ్ ప్రసంగిస్తూ కేవలం తీర్మానాలవల్ల ఇంపీరియలిజం నుంచి, కలోనియలిజం, నుంచి విముక్తిని సాధించలేమనేది మన అనుభవంవల్ల తేలిన విషయమేనని, ఆసియా, ఆఫ్రికా దేశాలను విదేశ దాస్యంనుంచి విముక్తి చెయ్యాలని చిత్తశుద్ధితో మనం కోరుతున్న పక్షంలో కేవలం తీర్మానాలు చెయ్యడంకంటె పట్టుదలతో నిర్మాణాత్మకమైన చర్యలు గైకొని గట్టిగా కృషి చేయడం అత్యవసరమని ఆయన సూచించారు.

లైబీరియా ప్రతినిధి శ్రీ టి. ఓ. దోసుమూ జాన్సన్ కూడా ఇదే అభిప్రాయాలను వెల్లడిస్తూ వలసదాస్యం నుంచి ఆఫ్రేషియన్ దేశాల విముక్తికై కేవలం తీర్మానాలు, నిందారోపణలద్వారా గాక క్రియలో గట్టికృషి చెయ్యాలని అన్నారు.

బ్రూనీ వివాదం

ఇండోనేసియా ప్రతినిధివర్గ నాయకుడు శ్రీ హాజీ సిరాజుద్దీన్ అబ్బాస్ ప్రసంగిస్తూ 'మలయేసియా' సమాఖ్య నిర్మాణం నూతన వలసవిధానం విస్తరణకు తలపెట్టిన పథకమని, ఉత్తర కాలిమాన్‌టన్‌ను (ఉత్తర) అందులో చేర్చకుండా నిలువరించడానికి ప్రధాని షేక్‌అజ్ హారా నాయకత్వంక్రింద ప్రస్తుతం అక్కడ నడపబడుతున్న ప్రభుత్వాన్ని ఆఫ్రేషియన్ పక్ష బలపర్చాలని కోరారు.

'మలయేసియా' సమాఖ్య పథకాన్ని ఇండోనేసియా స్వప్రయోజనాలకోసం వ్యతిరేకించడం లేదని, ఉత్తర బోర్నియో ప్రజలు స్వయం నిర్ణయహక్కును అది ఉల్లంఘిస్తున్నకారణంపై దాన్ని వ్యతిరేకిస్తున్నామని శ్రీ అబ్బాస్ వివరించారు. 'మలయేసియా' నిర్మాణం జరిగినట్లయితే దురాక్రమణోద్దేశ పూర్వకమైన ఆగ్నేయ ఆసియా రక్షణ సంధి మొదలైన రాజ్యకూటాలు ఇండోనేసియా పొలిమేరలవరకు చొచ్చుకొనివచ్చి నష్టం కాగలదని ఆయన అన్నారు.

పశ్చిమ ఇరియన్‌పై అధికారం అప్పగింత

పశ్చిమ ఇరియన్‌పై పరిపాలనాధికారాన్ని ఐక్యరాజ్యసమితి వెంటనే తమకు అప్పగించాలన్న ఇండోనేసియా వాదనను మహాసభ బలపరచాలని కూడా ఆయన కోరారు. పశ్చిమ ఇరియన్‌లో ప్లెబిసైట్ జరపాలన్న ప్రశ్న లేనే లేదని కూడా ఆయన అన్నారు.

అకేరు నదిపై 4 ఆనకట్టల నిర్మాణం

మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి వెల్లడి

(మన విలేఖరి)

వరంగల్, ఫిబ్రవరి 6:— నిర్మాణ సౌకర్యాలు అంతగాలేని కారణంగా అకేరునదిపై, జయపురంవద్ద ప్రాజెక్టు నిర్మించాలన్న పథకాన్ని ప్రభుత్వం ఉపసంహరించుకున్నదనీ దానికిబదులుగా అక్కడ ఖర్చుచేయాలనుకున్న రు.37 లక్షలతో ఆనకట్టలు నిర్మిస్తారనీ, రాష్ట్ర విద్యుచ్ఛక్తి, ఇరిగేషన్ శాఖలమంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి నిన్న ఇక్కడ తెలియజేశారు.

ఇక్కడకు 15 మైళ్ళ దూరంలోగల జయపురంవద్ద జరిగిన అకేరు ప్రాజెక్టు సమావేశంలో మాట్లాడుతూ మొదటి ఆనకట్టపని 20 రోజులలో ప్రారంభంకాగలదనీ, 10లక్షల రూపాయలు ఖర్చుఅవుతుందనీ, శ్రీ ఎ. సి.సుబ్బారెడ్డి అన్నారు.

ఈ సభకు అధ్యక్షత వహించిన రెవెన్యూ మంత్రి శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి మాట్లాడుతూ రైతులు అధిక పంటలుపండించి రక్షణ కృషికి తోడ్పడాలనిఅన్నారు.

తాలూకా కాంగ్రెస్‌కమిటీ, గ్రామపంచాయతీల తరఫున ఇరిగేషన్ మంత్రికి స్వాగతపత్రాలు సమర్పించారు.

శ్రీ పుల్లారెడ్డి విజ్ఞప్తిని సమర్పించారు.

జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ ధర్మారెడ్డి, ప్రాంతీయ సంఘం అధ్యక్షుడు శ్రీ టి. హోతు గ్రీనాచారి, శాసనసభ్యుడు శ్రీ జి. మల్లికార్జునరావు, శ్రీ జి. వెంకటరెడ్డి ప్రభృతులు ప్రసంగించారు.

'రక్షణ సన్నాహాలకు ప్రణాళిక పథకాలపై ఖర్చు వ్యతిరేకం కాదు'

శ్రీ నందా ప్రకటన

ఢిల్లీ, ఫిబ్రవరి 6:— అభివృద్ధి పథకాలను అమలు జరపడానికి ఖర్చుపెట్టడం రక్షణ సన్నాహాలకు విరుద్ధమేమీ కాదని ప్లానింగ్ మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా నేడు రేడియోలో ప్రసంగిస్తూ స్పష్టం చేశారు. రక్షణ సన్నాహాలను సడలించడం ఎంతమాత్రం జరుగదనీ, ఇకముందు రక్షణ వ్యయాన్ని బాగా పెంచగలమని ఈ సందర్భంలో శ్రీ నందా తెలియజేశారు.

ప్రణాళికా పథకాల ప్రాధాన్యంపై రేడియోలో దేశ ప్రజల నుద్దేశించి ప్రసంగిస్తూ రక్షణ సన్నాహాలతోపాటు ఆర్థిక రంగంలో అభివృద్ధిసాధన చాల అవసరమని పేర్కొన్నారు. ఇకమీదట రక్షణ, అభివృద్ధి పథకాలు రెండు జాతీయాభివృద్ధి ప్రణాళికలో భాగంగా పరిగణించబడ్తవని శ్రీ నందా వివరించారు.

బ్రహ్మానందరెడ్డి ప్రకటన

(1 వ పేజీ తరువాయి)

కట్టకు సాంకేతిక అనుమతి యివ్వడంలో ఆలస్యానికి కారణం లేదు.

అమ్మకం పన్నుపై లోకనాథన్ నివేదిక

ఆంధ్రప్రదేశ్‌లో అమ్మకంపన్ను వ్యవస్థలో చేయవలసిన మార్పులు గురించి శ్రీ లోకనాథన్ నివేదిక ఫిబ్రవరి 15 నాటికి అందగలదని ఆర్థికమంత్రి తెలియజేశారు. లోకనాథన్ సిఫార్సులను బడ్జెట్‌లో ప్రవేశ పెడతారా అన్న ప్రశ్నకు సమాధానమిస్తూ నివేదికను తాము పరిశీలించవలసి వుంటుందని , కాబట్టి వెంటనే నివేదికపై చర్య తీసుకోవడం కష్టమని పేర్కొన్నారు.

కేంద్ర ప్రభుత్వం పొగాకు, పంచదార, వస్త్రాలపై విధించే ఎక్సైజ్ సుంకాలు కాక, అమ్మకం పన్నునుండి వచ్చే ఆదాయం 12.5 కోట్ల రూపాయలని ఆర్థికమంత్రి తెలియజేశారు.

అన్ని రాష్ట్రాలలోను ఒకే విధంగా అమ్మకం పన్నును విధించడం సాధ్యంకాదని మరొక ప్రశ్నకు సమాధానమిస్తూ శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు.

ప్రతి రాష్ట్రం ఆదాయాన్ని పెంచడానికి ప్రయత్నించాలని ఢిల్లీలో చేసిన నిర్ణయంగురించి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇదివరకే అదనపు పన్నులను విధించిందని పేర్కొన్నారు.

వినియోగదార్ల సహకార పథకాల గురించి ప్రస్తావించి, కొంతవరకు ఋణ సౌకర్యాలు వున్నప్పుడే ఈపథకం జయప్రదం కాగలదని మంత్రి వివరించారు.

ఆర్థికమంత్రి నేడు అధికారులను కలుసుకుని అమ్మకం పన్నును గురించి చర్చించారు. రాష్ట్రం అమ్మకంపన్ను వసూలుపట్ల మంత్రి సంతృప్తి వెలిబుచ్చారు కూడా.

నాసిరకం బొగ్గును సరఫరాచేసే కంపెనీలపై తీవ్రచర్యలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6:— నాసిరకం బొగ్గును సరఫరాచేసే బొగ్గు గనుల కంపెనీలపై తీవ్రచర్యలు తీసుకోవడానికి కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. దేశంలో కొన్ని కంపెనీలు నాసిరకం బొగ్గును సరఫరా చేస్తున్నట్లు వచ్చిన ఆరోపణం ఫలితంగా ప్రభుత్వం ఈ నిర్ణయానికి వచ్చింది.

వియత్‌నామ్‌లో అమెరికా విమాన ప్రమాదం

సైగాన్, ఫిబ్రవరి 6 — ఒక అమెరికన్ బి. 26 తరగతి బాంబర్ విమానం వియత్‌కాంగ్ (కమ్యూనిస్టు) గెరిల్లాలపై చర్యకు వెడుతూ వుండగా ఎత్తుగావున్న పీఠభూమిపై నేల కూలి పోయింది.

విమానంలో ఇద్దరు అమెరికన్ ఉద్యోగులు, ఒక వియత్‌నమీస్ పరిశీలకుడు వున్నారు. వీరి గతి ఏమైనదీ తెలియలేదు. గత మూడు రోజులలోను కూలిపోయిన రెండవ బి. 26 విమాన ప్రమాదమిది.

న్యూయార్కు ప్రత్తి

న్యూయార్కు, ఫిబ్రవరి 7:—

నేటి ఓపెనింగ్	34.51
నేటి క్లోజింగ్	34.58

సినిమాహాలు అద్దెకు యివ్వబడును

బాపట్ల చిత్ర కళామందిరము అద్దెకు యివ్వబడును. వివరములకు తేది 15—2—1963 లోగా కార్యదర్శిని సంప్రదించవలసినది.

కావలెను

పేరొందిన రోలింగ్ షట్టర్లను మద్రాసు స్టేటు, ఆంధ్రప్రదేశ్ అన్ని జిల్లాలలో అమ్ముటకు వెంటనే సబ్ ఏజంట్లు కావలెను.

అమ్మకం, సర్వీసింగ్ సౌకర్యములను గురించిన పూర్తి వివరములతో దిగువ అడ్రెసుకు వ్రాయండి.

బాక్సు నెం. 124
కేరాఫ్, ఆంధ్రప్రభ, మద్రాసు.

చిరకాల మిత్రునితో నెహ్రూ సమావేశం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6 — సుప్రసిద్ధ విప్లవ వీరుడు, పంజాబ్ మాజీ శాసనసభ్యుడు, శ్రీ కిదర్‌నాథ్ సెహగల్‌ను, ప్రధాని నెహ్రూ నేడు ఆస్పత్రికి వెళ్ళి చూచివచ్చారు. ఆస్పత్రిలో ప్రస్తుతం చికిత్సపొందుతున్న శ్రీ కిదర్‌నాథ్ ప్రధాని నెహ్రూతో, భారతదేశ స్వాతంత్ర్యోద్యమంలో కలసి పనిచేశారు.

ప్రధాని నెహ్రూ, ఆస్పత్రిలో 20 నిముషాలసేపు వుండి, శ్రీ కిదర్‌నాథ్‌తో, తమకుగల ఆలనాటి పరిచయాన్ని స్మృతులను జ్ఞప్తికి తెచ్చుకొన్నారు.

శ్రీ కిదర్‌నాథ్ ఆరోగ్యం సంతృప్తి కరంగా వున్నదని డాక్టర్లు ప్రకటించారు.

ఢిల్లీలో స్కూలుపిల్లల డ్రిల్లు విన్యాసాలు

గ్రీక్ రాజదంపతుల సమక్షంలో

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6 — గ్రీస్ రాజా పాల్, రాణి ఫ్రెడరికా నేటి ఉదయం ఇక్కడ బాలోద్యానవనంలో స్కూలు పిల్లల సామూహిక డ్రిల్లు విన్యాసాలను, కవాతు ప్రదర్శనలను, జానపద నృత్యాలను ఆసక్తితో తిలకించారు.

గ్రీస్ రాకుమారి ఐరీన్, ప్రధాని నెహ్రూ, జాతీయ క్రమశిక్షణ పథకం డైరెక్టర్ శ్రీ జె. కె. భోన్స్లే తదితర ప్రముఖులు ఈ ఉత్సవానికి హాజరైనారు.

పిల్లలు రంగు రంగుల దుస్తులు ధరించి గుజరాత్, రాజస్థానీ, పహరీ నృత్యాలు ప్రదర్శించారు. వ్యాయామ ప్రదర్శనలు కూడా జరిగినవి.

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ఇటీవల కపిలేశ్వరపురంలో బలుసు రామలక్ష్మమ్మ గవర్నమెంటు మెటర్నిటీ హాస్పిటల్‌కు ప్రారంభోత్సవం చేసినప్పటి దృశ్యం.

సిల్చార్ గ్రామీణ ప్రాంతంలో కొట్లాట

కచార్ డిప్యూటీకమీషనర్ ప్రకటన వివరాలు

సిల్చార్, ఫిబ్రవరి 6:— గతనెల 31 న సిల్చార్ గ్రామీణ ప్రాంతంలో జరిగిన సంఘటనలపై కచార్ డిప్యూటీ కమీషనర్ శ్రీ జె. సి. నాంపుయి ఒక ప్రకటన చేశారు. ఆ ప్రకటనలో ఆయన ఇలా వివరించారు:

గతనెల 30 వ తేదీ శ్రీపంచమిరోజున సిల్చార్‌లో సరస్వతీపూజ జరిగింది. అనేకమంది విద్యార్థులు ఉత్సాహంతో మర్నాడు జరిగిన పెద్ద వూరేగింపులో పాల్గొన్నారు. సరస్వతీ దేవివిగ్రహాలు లారీలపై వూరేగించి పెరేడ్ మైదానానికి తీసుకువచ్చారు. ఈ వూరేగింపు వూరంతా తిరిగింది. అంతా ప్రశాంతంగానే జరిగిపోయింది. వూరేగింపులో పాల్గొన్నవారంతా, తమ తమ ఇండ్లకు, విద్యాసంస్థలకూ తిరిగి వెళ్లారు.

సిల్చార్—హైలకండి రోడ్డుపైనగల సొనాయి—అంచాలిక్ పంచాయతీ అధ్యక్షుని ఇంటి ముందుకు రాగానే ఎవరో దుండగులు వూరేగింపు దార్లలోని కొందరిపై రాళ్లురువ్వారు. అప్పుడు అక్కడవున్న వారికీ వూరేగింపుదార్లకూ దెబ్బలాట జరిగింది. దానిమీదట వూరేగింపువార్లు వెనకకు పరుగెత్తివెళ్లి, పంచాయితీ అధ్యక్షుని ఇంటివద్ద వ్యతిరేకవర్గానికి చెందినవారు సరస్వతీదేవి విగ్రహాలను విధ్వంసంచేశారని చెప్పారు. ఆరోజున మార్కెట్ వుంది. రోడ్డుమీద వచ్చేవారిని కొందర్ని వూరేగింపువార్లు తిట్టారు. అలాగే సిల్చార్‌లో మరికొన్నిచోట్ల కూడా కొన్ని సంఘటనలు జరిగాయి.

సొనాయ్ అంచాలిక్ పంచాయితీ అధ్యక్షుడు కూడా ఇంటికి తిరిగివస్తుండగా ఈ సమయంలో ఆయనను కొట్టారు. వెంటనే ఒక ప్రైవేటు జీపుమీద తీసుకువెళ్లి ఆయనను ఆస్పత్రిలో చేర్చారు. అక్కడకు కొందరు యువకులు వెళ్లి ఆయనను మళ్లీ కొట్టారు. ఆయనకు మరీ తీవ్రంగా గాయాలు తగిలాయి. అంతేగాకుండా ఆస్పత్రి సామగ్రిని పాడుచేసి మరీ పారిపోయారు.

ఈ సమాచారం అందగానే పోలీసు సూపరింటెండెంటును వెంటబెట్టుకుని డిప్యూటీ కమీషనర్ అక్కడకు చేరారు. పరిస్థితిని అదుపులోకి తెచ్చారు.

మొత్తం 29 మంది ఆస్పత్రిలో చేరారు. మరో 22 మందికిస్వల్పంగా గాయాలు తగిలాయి. పంచాయితీ అధ్యక్షుని ఆరోగ్య పరిస్థితి ఇప్పుడు మెరుగ్గా వుందని తెలుస్తున్నది.

కొట్లాటలో 5 గురు మరణించారు. వారి శవాలు వారి బంధువులకు అప్పగించబడ్డాయి.

కచార్‌జిల్లా మేజిస్ట్రేటు కర్ఫ్యూ ఉత్తర్వును మూడురోజులపాటు విధించారు. శాంతి భద్రతలు కాపాడేనిమిత్తం డిప్యూటీ కమీషనర్ ఫిబ్రవరి 1 న ఒక సమావేశం ఏర్పాటు చేశారు. అందులో శాసన సభ్యులు, పార్లమెంటుసభ్యులూ, సిల్చార్ మునిసిపల్‌బోర్డు అధ్యక్షుడు పాల్గొన్నారు. వీరంతా దుండగుల ప్రవర్తనను బాధ్యతారహితమని నిరసించారు.

అనధికారులతో ఒక సహాయ సంఘం ఏర్పాటు అయింది. ఇందులో 11 మంది ప్రముఖులు వున్నారు. వీరు గాయపడినవారి కుటుంబాలకు కొట్లాటలో మరణించినవారి కుటుంబాలకూ సహాయం చేస్తున్నారు.

నల్లులను చంపును
ఏ.జిన్ బక్సెలిన్-20
ప్రాగ్‌సన్స్ కెమికల్ కో., మద్రాసు-21

మంచి ఆరోగ్యానికి కీలకం

స్వస్తిక్
మెడిసినల్ కేస్టర్ ఆయిల్
స్వస్తిక్ ఆయిల్ మిల్స్ లిమిటెడ్, బొంబాయి

సంగ్రహ ప్రకటనలు

జ్యోతిషము

వీ భవిష్యత్తు సంబంధ 5 ప్రశ్నలకు జవాబు వ్రాయ రు. 2—00. వి. పి. ఖర్చు 0—80.న.పై. జాతకము లేక ప్రశ్న వ్రాయు కాలము, వయస్సు, వృత్తి వ్రాయాలి. గ్రహదోషాలకు పరిహారం తెలుపబడును. వి. కె. శశిగోపాలాచార్యులు, గాంధీనోస్యులు, తిరుత్తణి. దక్షిణ ఇండియా.

ప్రకటనలు

హోమియోపతి

పోస్టు ద్వారా హోమియోపతి నేర్చుకొని ఎం. డి. హెచ్. డిప్లమో పొందండి.
HIND HOMOEOPATHY COLLEGE, (A.P.V.) Sonepat (Punjab)

తెనాలి మునిసిపాలిటీ

తెనాలి మునిసిపల్ కన్సర్వెన్సీ పనులకు గాను ఆరు (6) దున్నపోతులు కావలయును. దున్నపోతులను విక్రయింప దలచినవారు దున్నపోతులతో సహా 16 వ తేదీన, ఉదయం 8—30 గంటలకు తెనాలి మునిసిపల్ ఆఫీసువద్ద హాజరు కాగోరడమైనది.

కమీషనరు.

ఎస్టేట్సు ఎబాలిషన్ ట్రిబ్యునల్ కోర్టు చిత్తూరు.

ఓ.పి. నెం 51/63

పి. శ్రీరాములురెడ్డి మరి ఇతరులు—వాది

పైన పేర్కొనబడిన మనువుదారు కాళహస్తి తాలూకాలోని ఉమ్మలగుంటకు చేరవలసిన రు. 20760—80 కడపటి పరిహారమును తీయుటకుగాను పై మనువును దాఖలు చేసియున్నాడు. ఇది 20—2—63 ఉ. 11 గంటలకు విచారణకు వేయబడియున్నది.

కె. సుబ్బరామయ్య,
వాది అడ్వొకేటు.

శ్రీ ఖాద్రి లక్ష్మీనృసింహస్వామివారి దేవస్థానం, కదిరి, అనంతపురం జిల్లా

శ్రీ మత్ఖాద్రి శ్రీ లక్ష్మీనృసింహస్వామివారి బ్రహ్మోత్సవములు 5—3—63 (మంగళవారము) మొదలు 19—3—63 (మంగళవారము) వరకు జరుపబడును. కాన యావన్మంది భక్తశ్రేసరులు విచ్చేసి శ్రీవారి అనుగ్రహము పొందుదురుగాక. 13—3—63 (బుధవారము) మోహిని వుత్సవం, 16—3—63 (శనివారం) బ్రహ్మరథోత్సవము జరుగును.

ఉత్సవములు విద్యుద్దీపాలంకరణతోను, అంబారు సోదరులైన కె. సి. శిఖామణి, రాజగోపాల్‌గార్ల నాదస్వర వాద్యములతోనూ, తిరుపతి డోలు విద్యాసాగర, వాద్యధురీణ, విద్యావార్య శ్రీ పి. యం. మునిరామయ్య, బెంగుళూరు డోలు విద్వాన్ శ్రీ పి. మునుస్వామిగార్ల డోలు వాద్యములతోనూ అతి వైభవముగా జరుపబడును.

భక్తుల సౌకర్యార్థం పికాల, ధర్మవరంల మధ్య ప్రత్యేక రైళ్ళున్ను, హిందూపురం అనంతపురం, మదనపల్లి, కడప వగైరా స్థలములనుండి ప్రత్యేక బస్సులున్ను నడచును. మరియు విద్యుద్దీపాలంకరణతో నవీన వసతిగదులు ఏర్పాటు చేయబడినవి.

(సం.) కె. పాపిరెడ్డి,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్.

నోటిఫికేషన్

ఆంధ్ర యూనివర్శిటీ, వాల్తేరు.

దిగువ తెలిపిన రాబోవు పరీక్షలు ఆ యా అంశములకు ఎదుట తెలిపిన తేదీలలో ప్రారంభమగును. ఈ పరీక్షలకు దరఖాస్తులు పెట్టిన అభ్యర్థులు తాము సెలెక్టు చేసుకున్న సెంటర్లకు వెళ్ళి, ఆ యా పరీక్షల ప్రారంభమునకు మూడు రోజులు ముందుగా, ఆ యా సెంటర్ల చీఫ్ సూపరింటెండెంట్లనుండి హాలుటిక్కెట్లు పొందవలెను.

మెట్రిక్యులేషన్, ఓరియంటల్ టైటిల్సు పరీక్ష, (ప్రెలిమినరీ) భాషాప్రవీణ కోర్సుకు అడ్మిషన్ టెస్టు, సంగీతంలో డిప్లమో పరీక్ష—12—3—63.

ప్రీ యూనివర్శిటీ పరీక్ష, బి. ఏ., బి. ఎస్‌సి., బి. కాం డిగ్రీ పరీక్షలు (ఎస్. ఆర్. అండ్ హెచ్. ఆర్.)—25—3—63.

ఓరియంటల్ టైటిల్సు పరీక్ష—ఫైనల్—18—3—63.

హిందీలో డిప్లమో పరీక్ష—4—3—63.

ప్రాచ్య విజ్ఞానంలో (ప్రొఫిషియన్సీ) సర్టిఫికెట్టు—23—3—63.

అగ్రికల్చరులో (ఓ. ఆర్.) శ్రీ ప్రొఫెషనల్ పరీక్ష—6—5—63.

లైబ్రేరియన్‌షిప్‌లో డిప్లమో మరియు సర్టిఫికేట్ పరీక్షలు—18—5—63.

(అనుమతిని)

యూనివర్శిటీ ఆఫీసు, కె. వి. గోపాలస్వామి
వాల్తేరు, 1—2—63. రిజిస్ట్రారు.

అమ్మకము

కార్. చెవ్రలెట్—సెడాన్ 1947 మోడల్ 29.4 హెచ్. పి. మంచి స్థితిలో వున్నది అమ్మబడును. వివరములకు ఫోన్ 570—విశాఖపట్టణం.

వేలం నోటీసులు

పామిడి పంచాయతీ

అనంతపురం జిల్లా, పామిడి పంచాయతీకి చెందిన (1) వారపు సంతమార్కెట్టు (2) బస్సుస్టాండు (3) బండ్లమెట్టు మరియు (4) కమేలా 1963—64 సంవత్సరమునకుగాను సుంకములు వసూలుచేసుకొను హక్కును 1963 సంవత్సరముఫిబ్రవరి నెల 18వతేదీ సోమవారము సాయంత్రము 3 గంటలకు పామిడి పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గారిచే బహిరంగముగ వేలము వేయబడును. పాటదారులు యితర విషయములు పంచాయతీ ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును.

(సం.) సి. యం. కృష్ణారెడ్డి బి.ఏ.,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్,
పామిడి, అనంతపురం జిల్లా.

గణపవరం పంచాయతీ (ప.గో.జి)

గణపవరం పంచాయతీలోని 1 వారపుసంత, 2. రోజువారీ మార్కెట్టు, 3. బండ్లస్టాండు, 4. గొర్రెల మేకల వధశాలల సుంకములు 1963—64 సం. నకు వసూలు చేసుకొను హక్కు ది. 14—2—1963 తేదీ ఉదయం 12 గం. లకు ఎగ్జిక్యూటివు ఆఫీసరుగారిచే పంచాయతీ ఆఫీసువద్ద బహిరంగముగా వేలము వేయబడును గాన పాటలో పాల్గొనదలచిన వారు సదరు ధరావత్తులు చెల్లించి పాల్గొనవలెను. వేలం షరతులు తదితర వివరములు పంచాయతీ ఆఫీసు పనిచేయు వేళలందు తెలుసుకొనవలెను.

(సం.) యం. రామలింగరాజు,
ఎగ్జిక్యూటివు ఆఫీసరు,
గణపవరం పంచాయతీ.

చిట్ టెండరు నోటీసు

కె. కోటపాడు పంచాయతీ

కె. కోటపాడు పంచాయతీ సమితి బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరు వారిచే యీ దిగువ సుదహరింపబడిన పనులకు సీలుచేయబడిన టెండర్లు కోరబడుచున్నవి. టెండరు ఫారము లకు రూ. 10—20 న. పై. "పంచాయితీ సమితి జనరల్ ఫండ్సు—కె. కోటపాడు" నిధికి చోడవరం సబ్‌ట్రెజరీలో జమకట్టి చలానా సమితి ఆఫీసులో దాఖలు చేసికొనవలెను. టెండరు ఫారములు పంచాయతీ సమితి ఆఫీసులో తే 16—2—63 ది వరకు యీయబడును. సీలుచేయబడిన టెండర్లు తే 18—2—63ది 3 గంటలవరకు తీసుకొనబడి 4 గంటలకు కె. కోటపాడు పంచాయతీ సమితి బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరువారిచే తెరువబడును.

టెండరుదార్లు సదరు టెండర్లతో ఎర్నెస్టుమనీ డిపాజిట్టు చలానా 2. ఆదాయపు పన్ను క్లియరెన్సు సర్టిఫికేటు జతపర్చవలెను. అంగీకరింపబడిన టెండరుదారు ఎస్టిమేటులో 2½ శాతము డిపాజిటు చేయవలెను. అగ్రిమెంటు కై 2. సీలుచేయని టెండర్లు అంగీకరింపబడవు. అన్ని హక్కులు కె. కోటపాడు పంచాయతీసమితి బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరుగారికి ప్రత్యేకించబడినవి.

1. కె. కోటపాడులో పంచాయతీ సమితి కార్యాలయం భవనము నిర్మించుట.
 - ఎస్టిమేటు మొత్తం రూ. 46,000—
 - ఎర్నెస్టు మని డిపాజిట్టు రూ. 1,150.
 - సెక్యూరిటీ డిపాజిట్టు రూ. 1,150.
 - పూర్తిచేయవలసిన తేదీ. అగ్రిమెంటు వ్రాసిన ఆరుమాసములు.

ప్రా. రామమూర్తి,
బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరు,
కె.కోటపాడు,పంచాయతీసమితి విశాఖపట్టణంజిల్లా

టెండరు

పంచాయతీ సమితి, కోడూరు బ్లాకు

ఈ దిగువ కనబరిచిన పనులకు సీల్డు టెండర్లు 12—2—1963వ తేదీ 3 గంటలవరకు కోడూరు బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసర్‌వారి కార్యాలయములో తీసికొనబడును. టెండరు షెడ్యూల్సు, మిగతా వివరములు బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ వారినుండి పొందవచ్చును.

పనియొక్క పేరు: కోడూరు రైల్వే పీడరు రోడ్డుకు 'బ్లాక్‌టాపింగు' (Black topping) వేయుట.

ఎస్టిమేటు మొత్తము: రు. 15,600.
టెండరువేయు ముందు కట్టవలసిన ధరావతు మొత్తము: రు. 390.
కంట్రాక్టు వివరము: క. 2 అగ్రిమెంటు.
టెండరు నిర్ణయించిన తరువాత కట్టవలసిన ధరావతు మొత్తము: రు. 390.
టెండరు షెడ్యూలు ఖరీదు: రు. 5—10.

బి. దక్షిణామూర్తి,
బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్,
పంచాయతీ సమితి ఆఫీసు, కోడూరు.

టెండరు

భీమవరం మునిసిపాలిటీ

భీమవరం మునిసిపాలిటీకి 1963—64 లో స్టేషనరీ సామానులు సప్లయి చేసేందుకు సీల్డు టెండర్లు 20—2—63 సా. 4 గం వరకు కమీషనరుచే తీసుకొనబడును. టెండరు ఫారములు షరతులు వగైరా ఆఫీసు వేళలలో మునిసిపల్ ట్రెజరీలో రు. 2/— చెల్లించి మునిసిపల్ ఆఫీసునుంచి పొందవచ్చును.

(సం.) జి. వి. సుబ్బారావు,
కమీషనర్—డెలిగేట్.

నోటిఫికేషన్

ఆంధ్ర విశ్వ విద్యాలయం, వాల్తేరు.

మెట్రిక్యులేషన్, ఇంటర్మీడియేట్, ప్రీ—యూనివర్సిటీ పరీక్షలు 1962 సెప్టెంబరులో జరిగినవాటికి ప్యాసు సర్టిఫికెట్లు నిమిత్తం 18—4—63 వరకు దరఖాస్తులు తీసుకొనబడును. ప్యాసు సర్టిఫికెట్ల నిమిత్తం పంపే దరఖాస్తుతో సరైన ఐడెంటిఫికేషన్ సర్టిఫికెట్టుఒక్కొక్కదానికి రు. 3/— లకు చలాను జతపరచి పంపవలెను. అభ్యర్థులు సరాసరి దరఖాస్తులను పంపినచో అంగీకరింపబడవు. పై తేదీ తరువాత ప్యాసు సర్టిఫికెట్లకు దరఖాస్తులు చేయు అభ్యర్థులుఒక్కొక్కరికి రు. 10/—లు చెల్లించవలసి వుంటుంది. సర్టిఫికెట్లు 1963 జూన్ 15 తరువాత, అభ్యర్థులను ఐడెంటిఫై చేసే వ్యక్తి, లేదా వ్యక్తులపేర పంపబడును.

(అనుమతిని)

యూనివర్శిటీ ఆఫీసు, కె. వి. గోపాలస్వామి,
వాల్తేరు రిజిస్ట్రారు.

టెండరు నోటీసులు

తూర్పు గోదావరి జిల్లాపరిషత్, కాకినాడ తూర్పు గోదావరి జిల్లాపరిషత్ ఆఫీసుకు 1963—64 సం. నకు ప్రింటింగు బైండింగు వర్కు చేయుటకు సీలువేసిన టెండర్లు పిలువడమైనది. సదరు టెండర్లు ది. 18—2—63 తేదీ సాయంకాలము 4 గంటలవరకు జిల్లా పరిషత్తు ఆఫీసు కాకినాడలో తీసుకొనబడును. టెండరు ఫారములు షరతులు దరఖాస్తుపైన జిల్లా పరిషత్తు ఆఫీసునుండి పొందవచ్చును.

జిల్లాపరిషత్తు,కాకినాడ. సం.టి.త్రియంబకము ది. 23—1—63. కార్యదర్శి, జిల్లాపరిషత్తు.

ఈడ్పుగల్లు పంచాయతీ

కృష్ణాజిల్లా ఈడ్పుగల్లు పంచాయతీకి ఈ దిగువ సుదహరించిన పని చేయుటకు సీల్డు టెండర్లు ది. 12—2—63 వ తేదీ సా. 4—00 గం. వరకు పంచాయితీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారిచేగాని, వారి అనుమతి పొందిన వారిచేగాని స్వీకరించబడును. ఆదేరోజు సా. 4—30 గం. లకు హాజరైన టెండరుదార్ల సమక్షములో తెరువబడును. డిపాజిట్టు చెల్లించని వారి టెండర్లు అంగీకరింపబడవు. ఇతర వివరములు ఆఫీసు పనిచేయు కాలములో తెలిసికొనవచ్చును.

1. ఈడ్పుగల్లు గ్రామంలోని గాంధి బజారుకు 6'' గల సిమెంటు మురుగు కాలువ కట్టుట.
 - ఎస్టిమేటు రూ. 5,800—
 - డిపాజిట్టు రూ. 290—

ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్.

పాయకరావుపేట పంచాయతీ

విశాఖజిల్లా పాయకరావుపేట పంచాయతీ తాలూకు యీ దిగువ సుదహరించిన రోడ్ల మరామత్తు పనులు వగైరాల్కుగాను సీలువేయబడిన టెండర్లు ది. 19—2—63 న సాయంత్రం 4 గంటలవరకు సదరు పంచాయతీ ఎగ్జిక్యూటివు ఆఫీసరుగారిచే పంచాయతీ ఆఫీసులో తీసుకొనబడును. దాఖలు చేయబడిన టెండర్లు ఆదేరోజున సాయంత్రం 4—30 గంటలకు తెరువబడును.

1. పదునెనిమిది రోడ్లు మరామత్తు పనులు,
 - ఎస్టిమేట్లు మొత్తం రూ. 8140—
 - చెల్లించవలసిన ధరావత్తు రూ. 415—
2. స్టేషనరీ సామాన్లు సప్లయి చేయుట 1963—64 సం. నకు.
 - చెల్లించవలసిన ధరావత్తు రూ. 10—
3. యీ క్రింది వేలములు వుదయం 11 గంటలకు వేయబడును.
 - (ఎ) కంపోస్టు 1962—63వ సం.తాలూకు చెల్లించవలసిన ధరావత్తు రూ. 20—
 - (బి) చెట్ల ఫలసాయము 1963—64 సం. నకు. చెల్లించవలసిన ధరావత్తు రూ. 10—
 - (సి) పెరయ్య చెరువులోని చేపల వేలం 1963—64 సం. నకు. చెల్లించవలసిన ధరావత్తు రూ. 25—
 - (డి) పాత పెట్రోమాక్సు లైటు—1. చెల్లించవలసిన ధరావత్తు రూ. 5—
 - (ఇ) పాత చెక్కబండి—1. చెల్లించవలసిన ధరావత్తు రూ. 5—

యితర వివరములు పంచాయతీ ఆఫీసు పని చేయు కాలములో తెలుసుకొనవచ్చును.

పాయకరావుపేట (సం.)బి. గోపాలకృష్ణమూర్తి,
4—2—63. ఎగ్జిక్యూటివు ఆఫీసరు.

ఇండియా తన తటస్థ విధానాన్ని త్యజించబోదు

అది అన్ని విధాల అనుగుణమైనదని శ్రీమతి లక్ష్మీమీనన్ స్పష్టీకరణ

కలకత్తా, ఫిబ్రవరి 6.—

చైనాదురాక్రమణ ఫలితంగా, భారతదేశం ఎంతటి సంఘర్షణను ఎన్ని సంక్షోభ పరిస్థితులను ఎదుర్కొనవలసి వచ్చినప్పటికీ. భారతదేశంమాత్రం తన తటస్థవిదేశాంగ విధానాన్ని విడనాడబోదని కేంద్ర విదేశ వ్యవహారాలమంత్రిణి శ్రీమతి లక్ష్మీమీనన్ నిన్న యిచ్చట కలకత్తా విశ్వవిద్యాలయ సమావేశంలో ప్రసంగిస్తూ నొక్కివక్కాణించారు.

కలకత్తా విశ్వవిద్యాలయానికి చెందిన ఆసియా ఆఫ్రికా సంబంధాల సంఘం ఆధ్వర్యాన ఏర్పాటైన సమావేశంలో ప్రసంగిస్తూ ఆమె భారతదేశ తటస్థ విధానాన్ని సమర్థించారు చైనా దురాక్రమణకు భారతదేశ తటస్థ విధానానికి సంబంధంలేదని, ఇతర దేశాలతో అనుసరించదగినదిగా సరియైనదిగా వాస్తవికమైనదిగా మన తటస్థ విధానం భావింపబడినదని, ఆమె పేర్కొన్నారు.

భారతదేశ తటస్థ విధానం, భారతదేశ సంప్రదాయానికి ప్రజల జీవితానికి అనుగుణంగా వున్నదని, ఆమె అన్నారు.

బాండుంగ్ సమావేశంలో పాల్గొన్న తటస్థ విధానాన్ని అవలంబిస్తున్న దేశాలలోచైనా ఒకటి అని, ఆట్టిదేశం, భారతదేశం తన తటస్థ విధానాన్ని త్యజించి, పాశ్చాత్య రాజ్యాల వైపు మొగ్గు చూపుతున్నదని ఆరోపించినదని ఇండియా తన క్లిష్ట పరిస్థితులలో పాశ్చాత్య దేశాల సహాయాన్ని స్వీకరించడం మహా పాపంగా చైనాకు కనబడిందని, ఇండియాకు అమెరికా సైనిక ఒడంబడిక సైతం జరిగినట్లు అది ఆరోపించినదని ఆమె అన్నారు.

భారతదేశం ఏ విధానానికి కట్టుబడి వుండలేదనే మాట నిజంకాదని, శాంతి సహజీవనం పట్ల ఆది కట్టుబడి వున్నదని, భారతదేశ తటస్థ విధానాన్ని మొదట కొన్ని దేశాలు సరిగా అర్థం చేసుకొననప్పటికీ, పిమ్మట కొంతకాలానికి, దానిని అర్థం చేసుకోవడమేగాక, హర్షించినవని, ఆమె పేర్కొన్నారు.

వలస పరిపాలనమునుంచి విముక్తి సంపాదించు కొన్న చిన్నదేశాలు, యుద్ధ ప్రసక్తిని ఎన్నటికీ తేబోవని, తమ ఆర్థిక పరిస్థితులను అభివృద్ధి పరుచుకోడానికి ప్రయత్నిస్తాయని, ఎన్ని అభిప్రాయభేదాలున్నప్పటికీ చిన్న చిన్న దేశాలు వాటిని విస్మరించి, పరస్పరం సహాయం చేసుకోవలసి వుంటుందని, అంతర్జాతీయ వివాదాలను ఆయుధ పోరాటాలద్వారా కాక, శాంతియుత సంప్రతింపులద్వారా, మిత్రరాజ్య సమితి ప్రణాళిక నిర్దేశించిన నాగరక పద్ధతుల ద్వారాపరిష్కరించుకోవలసి వుంటుందని ఆమె వాకొన్నారు.

సైనిక ఒడంబడికలను గురించి ప్రస్తావిస్తూ భారతదేశం ఏదేశంతోను ఎలాంటి ఒప్పందం కుదుర్చుకొనక సైనిక కూటాలకు దూరంగా వుండడం సరియైన విధానమని, ఈ సైనిక ఒడంబడికలు, దేశం ఆంతరంగిక సమస్యలను పరిష్కరించుకొనడానికి తోడ్పడక పోగా, యుద్ధ సన్నాహాలు కావించుకొనడానికి మైమనస్యాన్ని కలిగించడానికి తోడ్పడతాయని ఆగ్నేయాసియాలో కాని, మరెచ్చట కాని, ఏదేశమూ, ఈ సైనిక ఒడంబడికలవల్ల లాభించలేదని, ఇది అంతర్యుద్ధ పరిస్థితులను తెచ్చిపెట్టి, ఆ యా దేశాల ఆర్థిక ప్రగతిని ఆటంక పరిచినదని ఆమె అన్నారు.

చైనాను సోదరరాజ్యం చేయాలని నెహ్రూ వాంఛిస్తున్నారట

శ్రీమాన్ రాజగోపాలాచారిగారి వ్యాఖ్య

మద్రాసు, ఫిబ్రవరి 5:— భారతదేశానికి సహాయ సానుభూతులందించే విదేశాలకు పరిస్థితి ఇదమిద్ధమని తెలియడానికి ఇండియా విస్పష్టమైన విదేశాంగ విధానం అవలంబించవలసి ఉందని శ్రీమాన్ చక్రవర్తి రాజగోపాలాచారిగారు సూచించారు.

అస్పష్టమైన విదేశాంగ విధానంవల్ల ఇండియా విదేశాలనుంచి మనఃపూర్వకమైన తృప్తికరమైన సహాయం పొందలేదని ఇంతవరకు మనవైదేశిక విధానం ఇదమిద్ధంగా లేదని రాజాజీ వివరించారు.

ఒంటరిగా నిలబడి ఇండియా చైనాతో ఆయుధాల పోటీకి తాళజాలదని కమ్యూనిస్టు చైనాను తిరిగి సోదరునిగా చేయడానికి శ్రీ నెహ్రూ ప్రయత్నిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈవిధానంవల్ల దేశం దివాలాతీస్తుందని, దుర్భరమైన పన్నులతో ప్రజలను క్రుంగదీసిన తర్వాత ధైర్యోత్సాహాలుతగ్గి ఎట్టిరక్షణకృషి అక్కరకు రాదని ఆయన హెచ్చరించారు.

పాక్-రష్యాల మధ్య వర్తకసంబంధాలు

సోవియెట్ యూనియన్ ప్రతిపాదనలు

కరాచి, ఫిబ్రవరి 6:— సోవియెట్ యూనియన్ వర్తక ప్రతిపాదనలను పాకిస్థాన్ ప్రభుత్వం శ్రద్ధగా పరిశీలిస్తున్నదని పాక్ రష్యాల మధ్య ఇప్పుడు జరుగుతున్న వర్తకం 10 రెట్లు ఎక్కువ కావడానికి సోవియెట్ ప్రతిపాదనలు సూచిస్తున్నవని ప్రభుత్వ ప్రతినిధి ఒకరు అన్నారు.

తన వర్తక విధానాన్ని మార్చుకొనడానికై పాకిస్థాన్ కమ్యూనిస్టు దేశాలతో వర్తకం సాగించాలని నిర్ణయించుకొన్నది.

దీనిఫలితంగానే, పాకిస్థాన్ ఇటీవల చైనా, జకొస్లావేకియా, పోలండ్‌లతో వర్తక ఒప్పందాలు చేసుకొన్నది.

పాకిస్థాన్ రష్యాల మధ్య 140 మిలియన్ రూపాయల విలువగల వస్తువుల వర్తకం జరగాలని రష్యా సూచించింది.

ప్రజాసోషలిస్టుల నిర్ణయాన్ని ఆమోదించి విలీనీకరణకు తోడ్పడండి

సోషలిస్టులకు శ్రీ గంగాశరణ్‌సిన్హా విజ్ఞప్తి

పాట్నా, ఫిబ్రవరి, 5:— సోషలిస్టు పార్టీల విలీనీకరణ విషయంలో ప్రజాసోషలిస్టుపార్టీ చూపుతున్న ఆదుర్దాను గమనించి సోషలిస్టు పార్టీ నాయకులూ కార్యకర్తలూ సహకరించాలని ప్రజాసోషలిస్టుపార్టీ కేంద్ర పార్లమెంటరీబోర్డు అధ్యక్షుడు శ్రీ గంగాశరణ్‌సిన్హా నిన్న ఇక్కడ విజ్ఞప్తిచేశారు. "మేము మా తలుపులు తెరిచాము. దేశంలోని సోషలిస్టుశక్తుల సమైక్యతకై మేం చేస్తున్న కృషి ఫలించేవరకూ ఆ తలుపులు అలా తెరిచేవుంచుతాము. ఐకమత్యం సాధించడానికి మేము అత్యంత న్యాయ సమ్మతమైన నిర్ణయాలు తీసుకుని సోషలిస్టు పార్టీతో స్నేహం ఆశిస్తుంచాం. అయితే సోషలిస్టు పార్టీ మా నిర్ణయాన్ని ఆమోదించకపోవడం నాకు విచారం కలిగిస్తున్నది. వారు తమ నిర్ణయాన్ని పునరాలోచించుకుని మాతోసహకరించగలరని ఆశిస్తున్నాను అనికూడా శ్రీ సిన్హా తన ప్రకటనలో వివరించారు.

భారతదేశంలోని ఉత్పత్తి సరుకులు

ఎక్సైజ్‌పన్ను సడలించాలని సలహా

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6:— భారతదేశంలో ఉత్పత్తి అవుతున్న వస్తువులపై ఏటా, ఎక్సైజు పన్నులను విధించడం విషయమై భారతదేశ ఆర్థికమంత్రి తన విధానాన్ని పునరాలోచించాలని బ్రిటిష్ పరిశ్రమల ఫెడరేషన్ డైరెక్టర్ జనరల్ సర్‌నార్మన్ కిప్పింగ్ నిన్న సలహా యిచ్చారు.

ఇండియాలో పెట్టుబడులు పెట్టుటను వాటికి సంబంధించిన వాతావరణాన్ని పరిశీలించడానికై ఆయన నెలరోజుల క్రితం భారతదేశానికి వచ్చారు. ఇండియాలో తయారవుతున్న వస్తువులపై ఎక్సైజు పన్నులు విధించడంవల్ల, వాటిఖరీదు ఇతర దేశాల వస్తువుల ఖరీదుకంటే ఎక్కువవుతున్నవని, కాగా వాటికి విదేశాల మార్కెట్లు లభించడం కష్టమవుతున్నదని ఆయన "నూ" అన్నారు.

సిల్చార్ గ్రామీణ ప్రాంతంలో కొట్లాట

బోదవ్యాధి నివారణకై తగు చర్య

అవసరమని కేంద్ర ఆరోగ్యశాఖ ఉపమంత్రి ఉద్ఘాటన

మంగుళూరు, ఫిబ్రవరి 6:—బోద వ్యాధి దక్షిణ దేశప్రాంతంలో జటిలమైన సమస్యఅని, దీనిని ఎదుర్కొనడానికై నీటి సప్లయ్, విధానాన్ని బాగు చేయవలసివుంటుందని, మురుగు నీటి కాల్వల పథకాలను అమలు జరపడంవల్ల ఈ వ్యాధి వ్యాపించకుండా నిరోధించవచ్చునని కేంద్ర ఆరోగ్యశాఖ ఉపమంత్రి డాక్టర్ డి. యస్. రాజు నిన్న ఉడిపి మున్సిపల్ కౌన్సిల్ ఏర్పాటుచేసిన పౌర సన్మానసభలో ప్రసంగిస్తూ తెలియ చేశారు. ఈవ్యాధిని నిరాకరించడానికై ప్రభుత్వం అన్ని విధాలా ప్రయత్నించగలదని ఆయన అన్నారు.

ఇండొనీషియా విప్లవాన్ని భారత ప్రజలు అర్థం చేసుకొంటున్నారు

డాక్టర్ సుబాంద్రియో ప్రకటన

జకార్తా, ఫిబ్రవరి 5:— ఇండొనీషియా విప్లవ స్వభావాన్ని భారతీయులు మరింత శ్రద్ధగా అర్థం చేసుకొంటున్నట్లు తన న్యూఢిల్లీ పర్యటనవల్ల తనకు ఎరుక పడినట్లుగా ఇండొనీషియా విదేశాంగ మంత్రి డాక్టర్ సుబాంద్రియో నిన్న యిచ్చట ప్రకటించారు.

ఇండొనీషియా పోరాటాన్ని ఆఫ్రికా—ఆసియా దేశాల సమైక్యతను ఇండియాపూర్తిగా అర్థం చేసుకొన్నదని ఆయన అన్నారు. ఆయన కావించిన ప్రసంగాన్ని నిన్న యిచ్చట జకార్తా రేడియో ప్రసారం చేసింది.

ఇండియా చైనాల వివాద పరిష్కారానికై తాను న్యూఢిల్లీ పెకింగ్‌లలో కావించిన ప్రయత్నాలను గురించి ప్రస్తావిస్తూ, తన దౌత్యం జయప్రదంగా నెరవేరినదని ఆయన అన్నారు.

ఈ వివాదం శాంతియుతంగా పరిష్కరింపబడగలదని ఆశాభావం ఇమిడింపజేసినదని పరిష్కార సాధనకై ప్రయత్నించడానికై ఉభయ పక్షాలు అంగీకరించినవని, ఆయన అన్నారు.

మలయా కనుక, ఇండొనీషియాలో యిదే విధంగా వైమనస్యంతో ఉన్నట్లయితే, ఉభయ దేశాలకు మధ్య సరిహద్దులంగలవు కనుక, యిది ప్రమాదం కాగలదని ఆయన అన్నారు.

బ్రూనీ ప్రజలు, మలయాసియా ఫెడరేషన్‌లో వున్నట్లయితే తాను సంతృప్తి చెందగలనని ఇండొనీషియాకు బ్రూనీతోకాక ఏ ఇతరదేశంతోనే పేచీలు కలవని ఆయన అన్నారు.

ఏ కోణంనుంచి చూసినా సరే.



మా సైకిల్ దృఢంగావుండి తేలికగావుండ కలదిగా వుండాలని మీరు కోరుకుంటారు. రోవర్ ఈ విషయాల్లో మీకు తృప్తి కలిగిస్తుంది. సరకు రోడ్లమీద సాఫీగా త్రొక్కాలని అభిలాషగా వుంటుంది. మా సైకిల్ చిరకాలం మన్నాలన్నీ కూడా ఉంటుంది.

ఈ విషయంలో సైతం రోవర్ మీకు సంతృప్తికరంగా పనిచేస్తుంది.

అది నాణ్యతలో శ్రేష్ఠమైనది. ధరలో సరసమైనది.

ఎవరెస్టు సైకిల్సు లిమిటెడ్,
గౌహతి
నాణ్యమైన సైకిల్సు, సైకిల్ భాగములు తయారు చేయువారు.

అన్ని వేళలలో నిర్దుష్టంగా పని చేస్తుంది.



సన్ డయల్ గంటలను తప్పక చెపుతుంది. ఎప్పుడు? సూర్యుడు ఎండకాచినప్పుడే

సన్ వాక్యుం ఫ్లాస్కు అన్నివేళలలో, ఎండకాచినా, వానకురిసినా, రాత్రింబగళ్ళు పనిచేస్తుంది.

నూతన సన్ వాక్యుం ఫ్లాస్కు మోడల్ అందంగా వుంటుంది. ఇండియన్ చేపలతో అలంకరింపబడి చూడటానికి యింపుగా వుంటుంది.

MODEL "INDIAN FISHES"

SUN అందరికీ...
ఎప్పుడైనా, ఎక్కడైనా ప్రయోజనకారి
విక్టరీ ఫ్లాస్కు కంపెనీ, ప్రైవేట్ లిమిటెడ్
బొంబాయి * కలకత్తా * ఢిల్లీ * మద్రాసు

ఫారెస్టు డిపార్టుమెంటు, ఆంధ్రప్రదేశ్

తునికి (బీడి) ఆకుల వేలం నోటీసు

దిగువ గోదావరి ఫారెస్టు డివిజను తాలూకు రిజర్వు అన్‌రిజర్వు గవర్నమెంటు వారిచే తీసుకోబడ్డ ఎస్టేటు ఫారెస్టు అడవులలో తునికి ఆకులు తీసుకొని పోయేటి హక్కు మూడు సంవత్సరములకు గాను (62—63 నుండి 64—65 వర్కు) బహిరంగముగా తా. 15—2—63 మధ్యాహ్నం 1 గం. కు అప్పరు గోదావరి జిల్లా ఫారెస్టు ఆఫీసు భద్రాచలంలో అప్పరు గోదావరి జిల్లా ఫారెస్టు ఆఫీసరు వారిచేగాని, వారి అనుమతి పొందిన ఇంకొక ఫారెస్టు ఆఫీసరు గారిచేగాని వేలం వేయబడును. వేలం షరతులకు డిస్ట్రిక్టు ఫారెస్టు ఆఫీసరు, అప్పరు గోదావరి భద్రాచలం వారికి వ్రాయవలెను.

(Sd) T. C. KESAVA RAO.
District Forest Officier
Godavari Upper Division.

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్

అడ్వర్‌టైజ్‌మెంటు నం. (28) 1962—63

ఆంధ్రప్రదేశ్ అగ్రికల్చరల్ సబార్డినేట్ సర్వీసులో డైరెక్టు రిక్రూట్‌మెంట్ ద్వారా చేయబడు 561 మంది అప్పర్ సబార్డినేట్ల నియామకమునకు, దరఖాస్తులు 7—3—63 సా. 5 గం. వరకు కోరబడుతున్నవి. 561 ఉద్యోగములలో 255 ఖాళీలు తెలంగాణా ఏరియాలో 15 సం. ల నివాసపు అర్హత గలిగిన అభ్యర్థులకు కేటాయింపబడినవి.

అర్హతలు: స్టేటులోని ఒక యూనివర్సిటీలో అగ్రికల్చరులో బి. ఎస్. సి., డిగ్రీ కాని దానికి సమానమైన అర్హతగాని (ఇండియన్ లేక విదేశపు) కలిగి వుండవలెను.

వయస్సు: 1—7—63 నాటికి 27సం. లోపు వయస్సు కలిగి వుండవలెను. ఇండియాలో యూనివర్సిటీకాక యితర ఏ యూనివర్సిటీలో అయినా అగ్రికల్చరులో డిగ్రీ గాని డిప్లమోగాని కలిగివున్న అభ్యర్థి గరిష్ఠ వయః పరిమితి 1—7—63 నాటికి 30 సం. ల వరకు ఉండవచ్చును.

గరిష్ఠ వయఃపరిమితిలో సౌకర్యములివ్వబడిన వివరములు యితర తరగతులు "Instructions, etc., to Candidates". 4, 11 పేరాగ్రాఫులలో వివరించ బడినవి.

జీతము: నెలకు రు. 200—10—250—15—400.

పూర్తి వివరములు, దరఖాస్తు ఫారము హైదరాబాద్—దక్కన్ ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషను సెక్రటరీ నుంచి పొందవచ్చును. ఇందుకుగాను ఉద్యోగము పేరు తెలుపుతూ, లిఖిత పూర్వకంగా రిక్విజిషన్ పంపి, స్వంత అడ్రసు వ్రాసి, తగినంత పోస్టేజీ అంటించిన కవరున్నూ, ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీసు కమీషను అసిస్టెంటు సెక్రెటరికి చెల్లింపబడేటట్లు 50 న. పై. లకు ట్రెజరీ రశీదున్నూ, లేదా క్రాసుచేసిన ఇండియన్ పోస్టల్ ఆర్డరున్నూ, జతపరచి పంపవలెను. ట్రెజరీరశీదు విషయములో సదరు సొమ్ముగవర్నమెంటు ట్రెజరీలోగానీ, రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియాలో గానీ, ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు జమలో "XXI—Miscellaneous Departments—(a) Fee for Application form—Andhra Pradesh Public Service Commission" హెడ్ క్రింద చెల్లించవలెను.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ వెలుపల ఏ ట్రెజరీలో అయినా సొమ్ము చెల్లించినచో చలాను పైభాగము కుడిమూల బాగా కనపడేటట్టు ఎర్ర సిరాలో "ఆంధ్రప్రదేశ్ స్టేట్" అనే మాటలు వ్రాయవలెను.

స్టాంపులు ఆర్డర్లు లేదా ట్రెజరీ రశీదులు కాదులు కమీషన్ ఆఫీసులో మనీఆర్డర్లు గాని, నగదుగాని అంగీకరింపబడవు. స్టాంపు అంటించిన కవరున్నూ, ట్రెజరీ రశీదున్నూ లేదా పోస్టల్ ఆర్డరున్నూ జతపరచకుండా పంపే రిక్విజిషను గమనింపబడదు.

గమనిక:— స్వంత అడ్రసు వ్రాసినకవరు 9" పొడవుండి, దానికి 15 న. పై. పోస్టేజీ స్టాంపు అంటించి కవరు పైన "అప్పర్ సబార్డినేట్లు నియామకమునకు దరఖాస్తు ఫారం కొరకు" అని సూపర్‌స్క్రైబు చేయవలెను.

రేడియో

శుక్రవారం — ఫిబ్రవరి, 8
శక 1884 మాఘ 19

హైదరాబాద్ - ఎ 405.4 మీ

ఉ:6—30 సుప్రభాత్, 6—35 కార్యక్రమ వివరణ, 6—45 భక్తిరంజని:శివస్తోత్రం, 6—55 సూక్తి ముక్తావళి, 7—00 తె. వా., 7—15 ప్రస్తుతాంశం రచన:దేవెళ్ళ సత్యనారాయణ సమర్పణ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు, అనంతపురం,7—30 ఎస్.డి. పార్వతీకర్:వేణువు 1—50 తె. వా., 2—00 హైదరాబాద్ బి వలె, 2—20 హైదరాబాద్ బి వలె సా: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాం.వా., 7—00 తె. వా., 7—45 కర్నాటక సంగీత కచేరి(మద్రాస్ నుండి రిలే), 9—15 ఢిల్లీనుండి రిలే, 9—30 నాటకరంగలక్ష్యం, రూపకము రచన, నిర్వహణ: స్థానం నరసింహారావు,9—45 నాటిక(ఉర్దూ), 10—55 ఎస్. డి. పార్వతీకర్: వేణువు.

హైదరాబాద్ - బి 89.42 మీ

12—10 సి. వరలక్ష్మి, 12—30 హైదరాబాద్ ఎ వలె, 2—00 వాతావరణ సూచన, సి. వరలక్ష్మి,6—00 హైదరాబాద్ ఎ వలె,6—20 గ్రామస్థుల కార్యక్రమము, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—45 హైదరాబాద్ ఎ వలె, 9—45 టి. వి. విశ్వనాథన్, 10—30 హైదరాబాద్ ఎ వలె.

విజయవాడ - 357.1 మీ

ఉ: 6—30 శుభోదయం, 6—35 ప్రసార విశేషాలు, 6—55 సూక్తిముక్తావళి, 7—00 తె. వా., 7—15 నేటి విశేషం, 7—20 గాంధీ మార్గము, 7—30 వి. హెచ్. కనకదుర్గాంబ: వీణ, 11—30 రాష్ట్రగానం, 11—40 మాధ్యమిక పాఠశాలలకు ఈ వారపుకథ, 12—10 భారతదేశము: చైనా భూతము, 12—30 కార్మికుల కార్యక్రమము, 1—00 రేడియో కళాశాల, 1—30 సుబ్బన్న సంగీత్, 1—50 తె. వా., 6—00 స్థానిక ప్రకటనలు,6—05 ప్రాం. వా 6—20 గ్రామస్థుల కార్యక్రమం గ్రామాలలో స్త్రీల సహకారం సంస్థలు ప్రసంగం రంగులరాట్నం పిల్లల కార్యక్రమం, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమము, గాంధీ సుభాషితాలు, 7—30 జయభేరి రూపకము, 7—45 సంగీత కచేరి (మద్రాస్‌నుండి రిలే),9—45బి. హెచ్. కనకదుర్గాంబ: వీణ.

మద్రాస్ - ఎ 416.7 మీ

ఉ: 7—05 వాద్య సంగీతం, 8—00 మధుర గీతం, 12—30 మాధ్యమిక పాఠశాలలకు, 1—00 హిందూస్థానీ సంగీతం, 1—30 గాన మంజరి, 1—45 వాతావరణ సూచన,గీతమంజరి 2—10 ఉన్నత పాఠశాలలకు, 2—30 విరామం సంగీతం, 2—45 పాఠశాలలకు(తెలుగు) మన సాంఘిక ఆచారవ్యవహారాలు ప్రసంగము బి.నళినీ కాంతరావు, 5—30 ముఖవీణ: నిలయవిద్వాంసుడు; 6—00 భజన, 7—45 కె. సి. శివానందం: వీణ, 8—00 కదంబం, 9—15 వాద్యగోష్ఠి, 9—30 వెల్లిక్లై, 9—45 సంగీతామృతం ఎమ్. ఎమ్. దండపాణిదేశికర్.

మద్రాస్-బి 211.3 మీ

ఉ: 7—00 తె. వా., 7—15 సంగీతమంజరి, 12—30 మద్రాస్ ఎ వలె, 1—40 గీత మంజరి, 1—50 తె. వా., 2—00 మధుర గీతం, 2—10 మద్రాస్ ఎ వలె, సా:6—35 మీనావళి, 7—00 తె. వా., 7—15 సంగీత మాల ,7—30 జయభేరి: రూపకము (విజయవాడ నుండి రిలే).

రోటరీలో 'క్విజ్' కార్యక్రమం

బందరు, ఫిబ్రవరి 4:— బందరు రోటరీ క్లబ్, 1 వ తేదీని స్థానిక హైస్కూళ్లలో ఎస్. ఎస్. ఎల్. సి. క్లాసుచదివే విద్యార్థులకు క్విజ్ ప్రోగ్రాం ఏర్పాటుచేశారు. బాల బాలికలు 20 మంది పాల్గొన్నారు. శ్రీ జి. వి. జోగారావు, లెక్చరరు, క్విజ్ మాస్టరుగా వ్యవహరించారు. లేడీ ఆంప్తిల్ స్కూలు విద్యార్థిని ప్రథమురాలుగా ఎన్నికైనది. బాలికలలో రెండవ బహుమతి మున్సిపలు హైస్కూలుకును, బాలురలో ప్రథమ, ద్వితీయ బహుమతులు వరుసగా హిందూ హైస్కూలు, నోబుల్ హైస్కూలుకూ అందినవి.

శ్రీ దారా విశ్వేశ్వరరావు అధ్యక్షత వహించి బహుమతి పుస్తకాలు పంచిపెట్టారు.



జనవరి 30 న పెద్దాపురంలో నీటి సరఫరా పథకానికి ముఖ్యమంత్రి డాక్టర్ నీలం సంజీవరెడ్డి ప్రారంభోత్సవం చేశారు. ఆ సందర్భంలో తీయబడిన ఈ చిత్రంలో మున్సిపల్ పరిపాలన శాఖామంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య, మున్సిపల్ ఛైర్మన్ శ్రీ ముప్పన రామారావు తదితర కౌన్సిలర్లు వున్నారు

ఏకాత్మ భావనతో లోకైక్య సాధన

వివేకానందస్వామి జయంత్యుత్సవంలో శ్రీ తెన్నేటి విశ్వనాథం ప్రభృతుల ప్రసంగాలు

చోడవరం, ఫిబ్రవరి 2:— వివేకానంద స్వామి శతజయంతి మహోత్సవ సమితి ఆధ్వర్యాన శ్రీ తెన్నేటి విశ్వనాథం (యం. యల్. ఏ) అధ్యక్షతను విశాఖపట్నంజిల్లా చోడవరం, గ్రామంలో గత 29 వ తేదీని శ్రీ పూసర్ల సీతారామయ్య మెమోరియల్ పంచాయతీ పార్కులో బహిరంగసభ జరుపబడింది.

చోడవరం సమితి అధ్యక్షులు శ్రీ భమిడిపాటి రామసోమయాజులు సభను ప్రారంభించారు.

రోటరీక్లబ్ అధ్యక్షులైన శ్రీ కందర్ప కృష్ణమూర్తి సదస్యులకు స్వాగతం పలికారు.

శ్రీ విశ్వనాథం స్వామిజీ జీవిత విశేషములు సవిస్తరంగా తెలియజేశారు. అద్వైత సిద్ధాంతంలోనున్న ఏకత్వము సనాతన ధర్మతత్త్వమని మానవుడు విదేశానికి చెందినవాడైనను అమృత పుత్రుడేనని మానవులందరు ప్రేమస్వభావం కలవారై సహనంతో జీవించవలెనని స్వామీజీ విశ్వమత మహాసభలో యిచ్చిన సందేశము ప్రస్తుత ప్రపంచములో నున్న విషమపరిస్థితుల నంతమొందించి విశ్వమానవ కల్యాణమునకు తోడ్పడగలదని చెప్పారు. మిత్రరాజ్యసమితి స్వామీజీ బోధించిన సూత్రాలను పాటించ వలెనని వక్కాణించారు.

విశాఖపట్నం ఎ. వి. ఎన్. కాలేజీ లెక్చరర్ శ్రీ పిళ్లా రామారావు స్వామీజీ శతజయంతి సందర్భమున కన్యాకుమారి అగ్రమువద్ద శ్రీ స్వామీజీ కంచువిగ్రహము ప్రతిష్ఠింతురని పై పుణ్య కార్యమునకు దేశప్రజలందరు స్వామివారి యందు తమకున్న భక్తి విశ్వాసములను ప్రదర్శించుకొనుటకు యీ సదవకాశమును వినియోగించుకొని వారి శక్తివంచన లేకుండా తోడ్పడవలెనని విరాళములు విరివిగా యివ్వవలయునని చెప్పారు.

శ్రీ ఆర్య సోమయాజులరామమూర్తి, శ్రీమతి కందర్ప కామేశ్వరమ్మ, శ్రీ నేమాని జగన్నాథరావు కూడ ఉపన్యసించిరి. శ్రీ కందర్ప కృష్ణమూర్తి చోడవరంలో సీతారామయ్య పంచాయతీపార్కులో సభా భవనము నిర్మించవలెనని అందుకు వారు రు 100—విరాళ మిత్తునని చెప్పారు.

చోడవరం సమితి కార్యదర్శి శ్రీ కల్యూరి జగన్నాథం వందన సమర్పణతో సభ ముగిసినది.

రాజమండ్రిలో

రాజమండ్రి, ఫిబ్రవరి 4:— వివేకానంద స్వామి శతజయంత్యుత్సవసంఘ రాక్ మెమోరియల్ కమిటీ రాజమండ్రిశాఖ ఆధ్వర్యాన నిన్న సాయంకాలం శ్రీ సుబ్రహ్మణ్య మైదానంలో నవభారతి గురుకుల సంస్థాపకులు శ్రీ తప్పీరు బుల్లెయ్య ఆధ్యక్షతను బహిరంగసభ జరిగింది.

శ్రీ చెరుకుపల్లి జమదగ్నిశర్మ వివేకానంద రచించిన యతిగీతానికి తమ తెలుగు అనువాదం చదివారు.

కమిటీ కార్యదర్శి శ్రీ కె. బి. ప్రసాదరావు ఈ శతజయంతి వుత్సవాల సందర్భంగా జనవరి 12 వ తేదీనుండి నేటివరకూ జరిగిన కార్యక్రమాన్ని వివరిస్తూ ఈ సంవత్సరంలో ముందు జరుగబోయే కార్యక్రమాన్ని కూడా సూచించారు.

విభాగ్ ప్రచారక శ్రీ కరెడ్ల సత్యనారాయణ మాట్లాడుతూ మహాపురుషుల జీవితాలు అద్దం వంటివని వాటిని ముందుంచుకుని మనజీవితాలు ఎలా గడుపుతున్నామో అడుగడుగునా చూసుకుంటూ సమాజసేవ చేస్తే మనజీవితాలుకూడా కొంత సార్థకం కాగలవని, దీనజనసేవ అత్యంత ముఖ్యమని ప్రతివారిలోనూ నిబిడీకృతమైదాగివున్న దివ్యత్వాన్ని వెలికితీసి స్వామి వివేకానంద చేసిన నైతిక సమాజిక పునాదుల వాధారంగా చేసికొని జాతి పునర్నిర్మాణ కృషిసాగించాలన్నారు.

శ్రీ రామకృష్ణ, శారదాదేవి వివేకానందుల జీవిత చరిత్రలను తెలుగులో వ్రాసి ప్రజాదరణనే కాక ప్రభుత్వాదరణనుకూడా పొందిన శ్రీ స్వామి చిరంతనానందజీ తన ఉపన్యాసంలో ఇలాచెప్పారు:

"అసలు ఆధ్యాత్మికతను అర్థం చేసుకోవాలన్న స్వామివివేకానంద ఏం చెప్పాడో అర్థంచేసుకోవాలి. శాశ్వతంగా ప్రపంచంలో నిలబడగల మానవ ధర్మం ఏది అని ముందు తెలుసుకోవాలి. మానవుని పరిపూర్ణమానవునిగా చేయగలిగింది తోటి మానవులయందు ప్రేమ, ప్రతి జీవియందు ప్రేమ సత్యధర్మబద్ధమైన ప్రేమ — దీనివల్ల జనించే ఆనంద సాక్షాత్కారం, ఈ సాక్షాత్కారానికి వీలుకలిగించే మహాపురుష సంశ్రయం, వీటి కోసం తపన, మధన, పరితాపాలతో అనునిత్యం ప్రయత్నించాలి. ఇదే మానవసేవకు,మాధవ సేవకు, చిత్తశాంతికి, ఆత్మవిజయానికి కావలసిన ప్రధాన విషయం.

"లౌకికంగాను, వైజ్ఞానికంగాను ఎంతైనా ముందుకు వెళ్లవలసిందే. అయితే ఆధ్యాత్మిక చింతన విశ్వమానవప్రేమ లేనిదే అదిపూర్ణ సంతృప్తి నివ్వజాలదు. స్వామి వివేకానంద అద్వైతాన్ని స్థాపించడంలో అపర శంకరాచార్యుడని రామకృష్ణ పరమహంసకు ముందుగానే తెలియును. సత్యాన్ని అర్థంచేసుకోవడం ఏ ఒక్క దేశంవారీ సొంత సొమ్ముకాదు. వివేకానందుడు వేదాంత శిరోభూషణము, హైందవ ధురంధరుడు మారుతము అని, కాగలడని రామకృష్ణ పరమహంసకు తెలియును. అయినను పరమహంస వివేకానందుణ్ణి సమాజంలోని అజ్ఞానాన్ని పారద్రోలి సత్యాన్వేషణకు, సమాజంలో ఏ ఒక్కరికీ అన్నవస్త్రాదులకు కొరత తీర్చదానికి పాటుపడమని స్పష్టంగా చెప్పాడు. ఎవరిమతం ఎంతగొప్పదైనా తమ మతమందు దురభిమానం, ఇతరమతములయెడ ద్వేషమూ వుండకూడదనే విషయానికే ప్రాధాన్యమిచ్చి పనిచేయవలసిందిగా రామకృష్ణ పరమహంస చెప్పారు.

మానవదేహమే దేవుని ఆలయం

"స్వామి వివేకానంద సంస్థాపించిన రామకృష్ణ మఠాలు దేశవిదేశాలలో అన్నదానానికీ, విద్యాదానానికీ, విజ్ఞాన దానానికీ పనిచేస్తున్నాయి. దేవుడు మానవుల శరీరాలలోనే వున్నాడని దేవాలయాలలో ముక్కుమూసుకుని దేవునికోసం వెతుకుతూ కూర్చోవద్దని స్వామి వివేకానంద చెప్పారు. మనం వేసుకునే ప్రణాళికలు చేసేపనులు అన్నాతురులైన ప్రజలకు పూర్తి ప్రయోజనాన్ని కలిగించినపుడే వాటికి సార్థకత వుంది."

శ్రీ పి. వి. నరసింహం వివేకానందుని జీవితాదర్శాంపై తాము రచించిన పద్యాలను చదివారు.

రాక్ మెమోరియల్ నిధికి గాను శ్రీ కె. వి. రత్నం విలువగల పెన్ను బహూకరించారు.

చీరాలలో

చీరాల, ఫిబ్రవరి 4:— స్థానిక భారతీయ కళాసమితి ఆధ్వర్యంలో వివేకానంద శతజయంతి శ్రీ కె. ఈశ్వరరావు అధ్యక్షతను జరిగింది. స్వామిజీ జీవిత విశేషాలను గురించి ఆయన ప్రసంగించారు.

హిందూమతోద్ధారకులలో ఉత్తమునిగను శ్రీ వివేకానంద అని శ్రీ కె.కృష్ణమూర్తి అన్నారు. సనాతన తాత్త్విక సంపదను, ప్రతిభా సౌలభ్యంతో మంచి మతంలో, తత్వంలో, సంఘంలో, వివరకు రాజకీయంలో, అంతర్జాతీయ సమైక్యత సాధింప జూచిన ఉజ్జ్వలమూర్తి స్వామి వివేకానందుడు అని శ్రీ ఎస్. వి. బ్రహ్మం వక్కాణించారు.

ఇక్కడి నటరాజ కళాసమితిలో కూడ శ్రీ వెంకటేశ్వరరావు శ్రేష్ఠి అధ్యక్షతను శతజయంతి జరిగింది. (మ. వి)

తెనాలిలో

తెనాలి, ఫిబ్రవరి 4:— శ్రీ వివేకానంద శతజయంత్యుత్సవ సమితి ఆధ్వర్యాన, వారి స్థానిక శాఖల ఆధ్వర్యాన ఆంధ్రప్రదేశ్ మొత్తంమీద వివిధ ప్రాంతాలలో ఒక వెయ్యికిపైగా వివేకానంద స్వామి జయంత్యుత్సవ మహాసభలు జయంతి వారములో జరుపబడినవి.

అన్ని సభలలోను, పత్రికల ద్వారాను, ఈ సందర్భంలో ప్రత్యేకంగా ప్రచురింపబడిన అనేక కరపత్రములద్వారాను కన్యాకుమారి అగ్రంవద్ద గల, శ్రీ వివేకానంద శైలంపై అఖిలభారత సమితి నిర్మించనున్న శ్రీ స్వామి కాంస్య విగ్రహానికి కావలసిన 6 లక్షల రూ. ల నిధికి వంతెనకు విరివిగా విరాళా లివ్వాలని ప్రజానీకానికి విజ్ఞప్తి చేయబడినది. ఈ సందర్భంలోనే శ్రీ వివేకానందునిమీద కొన్ని గ్రంథములు, సంచికలు ప్రత్యేకంగా ప్రచురించటం జరిగింది. వసూలైన విరాళాలు కేంద్ర సమితికి పంపబడినవి.

పార్వతీపురంలో

పార్వతీపురం, ఫిబ్రవరి 4:— జిల్లాపరిషత్ మల్టీపర్పస్ స్కూలు పార్వతీపురం ప్రధానోపాధ్యాయులు శ్రీ శ్రీపాద లక్ష్మీనారాయణమూర్తి అధ్యక్షతను శ్రీ వివేకానంద స్వామిజీ శతజయంతి సందర్భమున బహిరంగసభ జరిగినది. సభకు పలువురు బాల బాలికలు పురప్రముఖులు, హాజరైనారు. శ్రీ కొత్తపల్లి వెంకట రమణారావు అతిథులను ఆహ్వానించారు. శ్రీ ఎ. వెంకటరావు వివేకానందుని జ్ఞానసంపదను గూర్చి ఉపన్యసించారు. శ్రీ కరెడ్ల సత్యనారాయణ రాజమండ్రి నుండి వచ్చిన వక్తలు శ్రీ స్వామీజీ కార్యసాధనా తపస్వి యని సమాజానికు తమ సంఘటిత పరచదానికి శ్రీ స్వామీజీ పడిన తపన, ఆవేదన గురించి చెప్పారు. భారతదేశములో ప్రతివ్యక్తి, ఒక వివేకానందుడై తన విద్యుక్త ధర్మముపక్షి అవిరళకృషి గావించి ఫలము అనుభవించిననాడే భారతదేశము సర్వతోముఖాభివృద్ధి గాంచగలదని వక్కాణించారు.

సభలో శ్రీ శ్రీపాద లక్ష్మీనారాయణమూర్తి వ్రాసిన పద్యములు, కొన్ని గేయములు చదువబడినవి. అధ్యక్షుని తుది పలుకులలో శ్రీ వివేకానందస్వామి జీవితము, ప్రవర్తన, కార్యదీక్ష యత్యంతానుసరాచరణీయములని, శ్రీ స్వామీజీ నెల్లరు అధికముగా విద్యార్థులు ఆదర్శముగా జీవించి వ్యవహరించ వలెనని ఉపన్యసించారు. శ్రీ వివేకానందస్వామి చిత్రపటమును స్కూలుకు ఆవిష్కరించారు.

హైందవమతం హిమనగ సదృశం

వివేకానందజయంతి సభలో ప్రముఖుల ప్రసంగాలు

ఏలూరు, ఫిబ్రవరి 5:— ఇక్కడ స్వామి వివేకానంద శతజయంతి జిల్లా ఉత్సవ సంఘం ఆధ్వర్యంలో గతనెలలో 15 రోజులు స్థానికంగాను, జిల్లాలోను ఉత్సవాలు సభలు, విరివిగా జరిగినవి. స్వామిజీ సందేశ వాక్యాలు ప్రముఖ ప్రదేశాలలో ప్రదర్శింపబడినవి. జనజాగరణ కార్యక్రమ సందర్భంగా ఇంటింటికి పోయి వివేకానంద వాఙ్మయం అందించబడినది. శ్రీ జటావల్లభుల పురుషోత్తం ప్రభృతులు వివేకానంద సందేశాలను పలు సభలలో వినిపించారు.

స్థానిక మున్సిపల్ కార్యాలయంలో గతనెల 31 వ తేదీని ఉత్సవాంత సభావేశం జరిగింది. సి. ఆర్. ఆర్. కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీ డి. ఎస్. సుబ్రహ్మణ్యం ప్రసంగించారు.

ఆయన యిలా అన్నారు:

"ఈ పవిత్ర భారతావని నా జన్మభూమి. ఇక్కడ హిందువుడనై పుట్టుట నా సుకృతం" అని దేశీయులు గర్వించాలి. హిందూమత వినాశనార్థం అనేక పెనుతుపానులు రకరకాలుగా, దండయాత్రలుగా, చెంగేగి విఫల మయ్యాయి. అవి హిందూమతాన్ని కదలించలేకపోయాయి సరి కదా దృఢతరంచేశాయి. హైందవమతంహిమనగ సదృశం. అది అనంతం, అచలం, సత్యం,దివ్యం."

సభకు స్టేటుబ్యాంకి ఏజంటు శ్రీ కె. సుందరరామయ్య అధ్యక్షత వహించారు. శతజయంతులు జరుపుటేకాక వివేకానందుని ధీర గంభీర సాహస గుణాలను కూడ ప్రజ లలవరచుకొనవలెనని ఆయన వక్కాణించారు. కన్యాకుమారిలో స్థాపింపబడనున్న వివేకానంద విగ్రహానికి అంతావిరివిగావిరాళా లివ్వాలనికోరారు.

ఈ సందర్భంలో జరిగిన వ్యాసరచన, గీతా ప్రవచనం, వ్యాయామ సూర్య నమస్కారాది పోటీలలో జిల్లావ్యాప్తంగా పలువు రత్యుత్సాహంతో పాల్గొన్నారు. నెగ్గినవారికి శ్రీ ఈశ్వరవెంకట్రామయ్య బహుమతులు పంచారు.

కార్యదర్శి శ్రీ ఆర్. గిరిధరరావు వందన సమర్పణ కావించారు.

'చైనా దాడికి అసూయే కారణం'

మంగళగిరి సభలో శ్రీ సంజీవయ్య ఉద్ఘాటన

మంగళగిరి, ఫిబ్రవరి 5:— అఖిలభారత కాంగ్రెసు సంఘాధ్యక్షులు శ్రీ దామోదరం సంజీవయ్య, కేంద్రప్రభుత్వ రక్షణ పరికరాల ఉత్పత్తి శాఖామంత్రి శ్రీ కొత్త రఘురామయ్య, జిల్లా సంఘాధ్యక్షులు శ్రీ వెనిగండ్ల సత్యనారాయణ, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు సంఘ కార్యదర్శులు కాంగ్రెసు నాయకులతో శ్రీ లక్ష్మీనృసింహస్వామివారి దేవాలయమునకు విచ్చేశారు.

జర్నలిస్టు సంఘం తరపున శ్రీ కాళంగి వెంకటరత్నం మరికొందరు మంత్రిగారికి, కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ డి. సంజీవయ్యగార్లకు పుష్పమాలలువేసి స్వాగతమిచ్చారు. శ్రీ లక్ష్మీనృసింహస్వామివారి ఆలయములోకి వెళ్లి పూజలు చేయించి తీర్థ ప్రసాదములు స్వీకరించారు.

దేవాలయము ముందు జర్నలిస్టు సంఘంవారు ఏర్పాటుచేసిన బహిరంగ సభకు విచ్చేసి అఖిలభారత కాంగ్రెసు సంఘాధ్యక్షులు శ్రీ డి. సంజీవయ్య మనదేశంమీద చైనా దాడివల్ల గలిగిన పరిస్థితులు వివరించారు. మహాత్మాజీ చూపిన ధర్మ మార్గము అహింసా విధానములో మన దేశము అనేక త్యాగములుచేసి స్వాతంత్ర్యము సంపాదించుకొని దేశము అభివృద్ధి జేసుకొనుచుండగా మన దేశ అభివృద్ధిని చూచి అసూయపడి దురాక్రమణ చేసినందున దేశ భావి కార్యక్రమమునకు భంగం కలిగినదని ప్రణాళికలకు భంగం కలుగకుండాను దేశరక్షణకు భంగం కలుగకుండా తగు ఏర్పాటు చేసుకొనవలసి వున్నదని చెప్పారు.

కేంద్ర రక్షణ ఉత్పత్తిశాఖామాత్యులు శ్రీ కొత్త రఘురామయ్య మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులు చైనా దాడివల్ల గలిగినవని చైనాతో సంఘర్షణ ఎన్ని సంవత్సరాలు వుండగలదో యిప్పట్లో చెప్పుటకు వీలులేదని అన్నారు.

కాంగ్రెసు సంఘాధ్యక్షులు శ్రీ డి. సంజీవయ్య , రక్షణ పరికరాల శాఖామాత్యులు శ్రీ రఘురామయ్యగార్లు జర్నలిస్టుల సంఘం ఆహ్వానించినంత నే యిచ్చుటకు దయచేసినందులకు కార్యదర్శి వారికి కృతజ్ఞతతెలియజేశారు. యిచ్చట నుండి పెదవడ్లపూడి, దుగ్గిరాలమీదగా తెనాలి వెళ్లారు.

కరువుభత్యం పెంచాలని అజంజాహి మిల్లు కార్మికుల విజ్ఞప్తి

వరంగల్, ఫిబ్రవరి 5:— స్థానిక అజాంజాహి మిల్లు కార్మిక సంఘ సమావేశం శుక్రవారం జరిగింది. శ్రీ బి. హెచ్. నాగభూషణరావు(సంఘం అధ్యక్షుడు)అధ్యక్షత వహించారు.

ఈఏడు కార్మికులకు మూడునెలల బోనసు, మిల్లు యజమానులు ఇవ్వాయవలెనని సమావేశం తీర్మానించింది. ధరవరుల పెరుగుదల దృష్ట్యా కరువుభత్యం పెంచవలెనని కూడ తీర్మానించడమైనది. శలవు దినాలు 12వరకు పెంచాలని కూడ తీర్మానించారు. కార్మికుల సౌకర్యార్థం పరపతి సంఘం స్థాపించాలని నిశ్చయించారు.

పరపతి సంఘం ఆవశ్యకతను గురించి కార్మికుల కోర్కెలను గురించి, శ్రీయుతులు యం. కృష్ణమూర్తి, వై. శాయిలు ప్రసంగించారు. (మ. వి.)

వైరా ప్రాజెక్టు రైతుమహాసభ

మధిర, ఫిబ్రవరి 4:— గత మాసంలో జరుగుటకు నిర్ణయమై వాయిదా వేయబడిన వైరా ప్రాజెక్టు రైతు కాంగ్రెస్ మహాసభ 'వైరా'లో ఫిబ్రవరి 12 వ తేదీన జరుగుతుందనీ, ఈ మహాసభను రాష్ట్ర ఇరిగేషన్ శాఖామంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి ప్రారంభిస్తారనీ, ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ కాజా నాగభూషణం ప్రకటిస్తున్నారు.

12 వ తేదీన, ఈ సందర్భంగా జిల్లాపరిషత్తు అధ్యక్షులు శ్రీ జె. వెంగళరావు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ శీలంసిద్దారెడ్డిలకు సన్మానం కూడా జరుగుతుంది.

జాతీయ రక్షణకు సంబంధించిన 'కవిసమ్మేళనం' బుర్రకథ వుంటాయనీ, రైతులంతా శ్రద్ధగా యీ సభలో పాల్గొని, ప్రాజెక్టు అభివృద్ధికి జరిగే ప్రయత్నాలతో సహకరించాలని శ్రీ నాగభూషణం విజ్ఞప్తి చేస్తున్నారు.

పొందూరులో పండిత సత్కారం

శ్రీ ముట్నూరి సూర్యప్రకాశరావు

శ్రీకాకుళం, ఫిబ్రవరి 4:— పొందూరు దివ్యజ్ఞాన సమాజాలయంలో, ఉభయ భాషాప్రవీణ సువర్ణ కంకణ, నేత్రావధాని, శ్రీ ముట్నూరి సూర్యప్రకాశరావుకు పొందూరు పురజనులు సన్మానం గావించి దుశ్శాలువలు బహూకరించారు.

సభకు ఉభయభాషాప్రవీణ శ్రీ సామవేదం సూర్యనారాయణశాస్త్రి అధ్యక్షత వహించారు. శ్రీకాకుళం జిల్లాపరిషత్ అధ్యక్షులు శ్రీ వాసిరెడ్డి కృష్ణమూర్తినాయుడు(యం. యల్. ఎ) శ్రీ కొత్తపల్లి పున్నయ్య (యం. యల్. ఎ), సాహిత్యభూషణ శ్రీ అల్లంశెట్టి అప్పయ్యకవి కవి పాండిత్య ప్రదర్శను ప్రశంసించారు.

అమెరికా, రష్యాల స్నేహం వాంఛనీయం

డాక్టర్ లోహియా ప్రకటన

హైదరాబాద్, ఫిబ్రవరి 6:— రష్యా అమెరికాల మధ్య స్నేహసంబంధాలు పెంపొందాలని తాను అభిలషిస్తున్నానని, సోషలిస్టు నాయకుడు శ్రీ రామమనోహర లోహియా నిన్న యిచ్చట విలేఖరులతో ప్రసంగిస్తూ పేర్కొన్నారు.

ఇండియా, పాకిస్తాన్‌ల కాన్ఫెడరేషన్, టిబెట్ స్వాతంత్ర్యం లేనిదే ఆస్టేసియాలో నిజంగా శాంతి కలుగబోదని, ఈ విషయాన్ని అమెరికా రష్యాలు గ్రహించి సానుభూతితో పరిశీలించాలని ఆయన సూచించారు.

టిబెట్టు, చైనాలో భాగం కాదని రష్యా గుర్తించేరోజు రాకతప్పదని ఆయన అన్నారు.

"అన్నా ఎంతపని! నా మనుమల కోసం కొన్న ప్యారీ మిఠాయిలు నాలామటుకు తినేశాను!"

ప్యారీ మిఠాయిలు అనివార్యమైనవి. ప్రతీవారు అభిలషిస్తారు. రుచికరమైనవి. పుష్టికరమైనవి.
రుచికరమైన ఈ రకరకాలను కొనండి
లాక్టో బాన్ బాన్స్ • హెల్త్ ఫ్రూట్స్
కాఫీ టాఫీ • సూపర్ బట్టర్ స్కాచ్
ప్యారీ అవునో కాదో గమనించండి రాపర్ మీద పేరు ఉంటుంది
Parry's
తయారీ : ప్యారీస్ కన్‌ఫెక్షనరీ లిమిటెడ్, మద్రాసు.
JWT/PRS/1985



స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్
ప్రత్యేక శాసనం అనుసరించి, భారతదేశంలో వ్యవస్థాపించబడింది;
కర్మూలం, కార్యకలు పరిమితమైనవి
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు
పబ్సిడియరీ
మీ సేవలో
అన్నిరకాల బ్యాంకింగు వ్యాపారాలకు,
విదేశమారకానికి, స్టేట్ బ్యాంక్ ఆఫ్
ఇండియా ఆఫీసులూ మరియు దాని
పబ్సిడియరీలు 1500 లకు పైగా
మీకు సేవచేయగలవు.
మరియు
ప్రపంచమంతా కరెస్పాండెంట్లు గలరు
SISTA'S SBH-9 TEL

నేడే!
మీరు జీవిత భీమా పట్టా తీసుకుందుకు
నాలుగు
కారణాలు —
1. మీరు
2. మీ భార్య
3. మీ పిల్లలు
4. మీ దేశం
అది అత్యావశ్యం. మీకు జీవిత భీమా పట్టా నేడే అవసరం
• మీకు—మీరు బ్రహ్మచారులైతే
• మీకు—మీ భార్యా బిడ్డలకు, మీరు వివాహితులైతే
• మీ దేశానికి—తన రక్షణ కృషికి జీవిత భీమాద్వారా మీ పొదుపులు అవసరం
అనుమానాలకు, ఆలోచనలకు, ఆలస్యానికి, సాకులకు సమయం మించిపోయింది. నేడే ఎల్.ఐ.సి. ఏజెంటును పిల్చుకోండి. మీ అవసరాలకు తగిన పట్టాను అతడు ఏర్పరుస్తాడు. ఇప్పుడే సంప్రదించండి. శుభస్య శీఘ్రం—మీకు, మీ కుటుంబానికి, మీ దేశానికి.
జీవిత భీమాకు
ప్రతిగా మరొకటి లేదు
ASP/LIC 95 TE

లఘుపరిశ్రమల మంత్రి శ్రీ ఎమ్. ఎన్. లక్ష్మీనరసయ్య కాకినాడలో ఇటీవల శ్రీ రామదాసు మోటారు టాన్సుపోర్టువారి మాన్యుఫాక్చరింగ్ సెక్షనులో 'లేలెండు కింగ్‌పిన్'ను పరిశీలించారు. ఈచిత్రంలో శ్రీ నక్కా సూర్యనారాయణమూర్తి, శ్రీ కె.వి ఆర్ చౌదరి, మాజీమంత్రి శ్రీ ఎస్. బి పి. పట్టాభిరామారావుగారు వున్నారు

ఇండియా-చైనా వివాద పరిష్కారానికి సకల విధాల తోడ్పడగలం

—ప్రిన్స్ సిహనౌక్ ప్రకటన

కలకత్తా, ఫిబ్రవరి 6:— ఆసియాలో రెండు పెద్దదేశాలైన చైనా – ఇండియాల సరిహద్దు వివాదాన్ని పరిష్కరించడానికై తగు మార్గాలను కంబోడియా ప్రభుత్వం అన్వేషించి కృషిచేయగలదని నిన్న యిక్కడ తన గౌరవార్థం జరిగిన విందు సందర్భంలో ప్రసంగిస్తూ కంబోడియా రాజ్యాధినేత ప్రిన్స్ సిహనౌక్ ప్రకటించారు.

నిన్నరాత్రి రాజ్‌భవన్‌లో, పశ్చిమ బెంగాల్ గవర్నరు శ్రీమతి పద్మజానాయుడు కంబోడియా రాజ్యాధినేత గౌరవార్థం విందు ఏర్పాటు చేశారు.

విందు సందర్భంలో ప్రిన్స్ సిహనౌక్ ప్రసంగిస్తూ, కంబోడియా, భారత దేశాలు పరస్పరం అవగాహన చేసుకొనడానికై తన భారతదేశ పర్యటన చక్కగా ఉపకరించినదని, ఈవిధంగా ఆసియా దేశాల సమైక్యత ఇనుమడించినదని అన్నారు.

అయితే, ప్రస్తుతం భారతదేశం ఎదుర్కొంటున్న కష్టాలపట్ల తనకు సానుభూతి కలదని, చైనా—ఇండియాల విషాదకర సరిహద్దు వివాదం, మరింత రక్తపాతం జరుగకుండా, శాంతియుతంగా పరిష్కరింపబడగలదని తాను ఆశిస్తున్నానని, తన శక్తికి మించినపని అయినప్పటికీ, ఈ వివాదాన్ని శాంతియుతంగా పరిష్కరించడానికి కంబోడియా అన్నివిధాల పాటుపడగలదని ఆయన వక్కాణించారు.

భారతదేశంలో ప్రధానమైన కేంద్రాలను సందర్శించే అవకాశం తనకు కలిగినదని, భారతదేశ పునర్నిర్మాణానికై భారతదేశ యువకులు సముత్సాహభరితులై ముందుకు ఉరకలు వేయడం తనకెంతో ఆనందం కలిగించినదని, భారతదేశంలో తాను సందర్శించిన ప్రాజెక్టులను దేవాలయాలను ప్రజల ఆర్ద్రతను తానెన్నడూ విస్మరింపజాలనని, ఆయన అన్నారు.

భారతదేశం సాధిస్తున్న అభివృద్ధిని, ఎదుర్కొంటున్న సమస్యలను తాను ఆకళించుకొన్నానని, ఈ భావంతోనే, తాను తన దేశానికి వెడుతున్నానని భారతదేశ ఉజ్జ్వల భవిష్యత్‌ను తాను కాంక్షిస్తున్నానని ఆయన అన్నారు.

భారతదేశ పౌరజీవితంలో భారత మహిళలు పాల్గొనడం భారతదేశానికి ప్రపంచ భవిష్యత్‌కు దోహదం కాగలదని, దక్షిణభారతదేశ ప్రాంతంలోని మహిళలు దేశపునర్నిర్మాణ కార్యక్రమాలలో పాల్గొనేతీరు, తనను ముగ్ధుణ్ణి గావించినదని ఆయన అన్నారు.

గోదావరి వంతెన

దృఢంగానేవుందని సదరన్ రైల్వే పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ స్పష్టీకరణ

మద్రాసు, ఫిబ్రవరి 5:— సదరన్ రైల్వే పబ్లిక్‌రిలేషన్స్ ఆఫీసర్ శ్రీ కె. శ్రీనివాసన్ ఇలా వ్రాస్తున్నారు:—

"జనవరి 14 వ తేదీ "ఆంధ్రప్రభలో" ప్రచురితమైన రాజమండ్రి వార్తలో 9వ తేదీని రోటరీక్లబ్ సమావేశంలో ఇంజనీర్ శ్రీ దేవత రామమూర్తి ప్రసంగిస్తూ రాజమండ్రి దగ్గర గోదావరి వంతెన స్తంభాలు రెండు మూడు దృఢంగాలేవని, అందుచేత ఆమేర రైళ్ళు చాల నెమ్మదిగా నడుస్తున్నవని, యిప్పుడున్న వంతెన పూర్తిగా నిరుపయోగం కాకముందే కొత్తవంతెన నిర్మించడం మంచిదని చెప్పినట్లు వున్నది. ఆయన చెప్పిన మాటలో యథార్థంలేదు.

"38, 42 పయర్స్ దేనిమీద ఆధారపడి వున్నవో ఆ ఆధారం దృఢపడ్డంతో పయర్స్ కొంచెం సడలింపు కలిగింది. ఇది సహజమేనని భూతత్వ సాంకేతిక నిపుణుల అభిప్రాయం. వంతెన ఇనుప దూలాలకు ఏర్పడిన ఖాళీలను పూడ్చడంతో ఈ సడలింపు సర్దుబాటు జరిగింది.

"ఆర్. ఎస్. జె. స్లీపర్లను దృఢపరచే పని జరిగిన కాలంలో రైళ్ళవేగం తగ్గింపబడినమాట నిజమే. రైళ్ళ గమనం గురించి శ్రీ దేవత శ్రీరామమూర్తి చెప్పినమాట అప్పటి విషయమే అయివుండగలదు. ఆపని పూర్తి అయినతరువాత ఎప్పటివేగంతోనే రైళ్ళు నడుస్తున్నవి.

"గోదావరి వంతెనలో లోపమేమీలేదు. వంతెన దృఢంగానే వుంది. రాకపోకల రద్దీ మరింత ఎక్కువయినప్పుడు రద్దీ తగ్గింపడానికి మాత్రమే మరొక వంతెన నిర్మాణం అవసరం. గోదావరి వంతెన దృఢత్వాన్ని గురించి ప్రయాణీకులు రెట్టి సందేహం పెట్టుకోనక్కరలేదు."

యు.పి. మంత్రివర్గ సభ్యుల సంఖ్య తగ్గించాలి

ప్రతిపక్ష సభ్యుల అభ్యర్థన

లక్నో, ఫిబ్రవరి 6:— దేశ విపత్కర పరిస్థితులదృష్ట్యా, ఉత్తరప్రదేశ్ మంత్రి వర్గ సభ్యులను తగ్గించాలని శాసనసభలోని ప్రతిపక్షసభ్యులు నిన్న అభ్యర్థించారు.

గవర్నర్ ప్రసంగానికి అభివందనలు తెలియచేసే తీర్మానంపై చర్చ జరుగుచున్నప్పుడు, ప్రతిపక్ష సభ్యులు ప్రసంగిస్తూ, ప్రస్తుత అత్యవసర పరిస్థితిని తొలగించాలని కోరారు. యుద్ధంతొలగిపోయినదికనుక అత్యవసర పరిస్థితులుతొలగిపోయినట్లేలని, దీనిని యింకా అట్టే పెట్టడం ప్రభుత్వపక్షం తన ప్రయోజనాలను సాధించుకోడానికే ఉపకరిస్తుందని ప్రతిపక్ష నాయకుడు శ్రీ యాదవేంద్రదత్తా విమర్శించారు.

సంస్కృతభాషా వ్యాప్తికి తోడ్పడాలి

మద్రాస్ ప్రభుత్వ ఆస్థాన కవి సూచన

హైద్రాబాద్, ఫిబ్రవరి 6:— సంస్కృత భాషాపరివ్యాప్తికి అన్నివిధాల ప్రయత్నించడం అత్యవసరమని, దీనికై, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సాధించిన అభ్యున్నతి చెప్పుకొనదగినదని ఇటీవల నల్లగుంట ప్రాచ్యభాషా కళాశాల వార్షికోత్సవ సభకు అధ్యక్షతవహిస్తూ మద్రాస్ ప్రభుత్వ ఆస్థానకవి, మహామహోపాధ్యాయ శ్రీ కె. యస్. కృష్ణమూర్తిశాస్త్రి అభిభాషించారు.

ఆయనకు కళాశాల తరఫున 316 రూపాయలు బహూమానం యివ్వబడింది. సంస్కృత శాఖ అధ్యక్షులు శ్రీ ఆర్యేంద్రశర్మ, కవుల సమ్మేళనాన్ని ప్రారంభించారు.

సోషలిస్టుపద్ధతి సమాజ నిర్మాణం

సాధించాలని కేంద్రమంత్రి శ్రీ నందా ఉద్ఘాటన

పాట్నా, ఫిబ్రవరి 6:— దేశంలో అత్యవసర పరిస్థితులు ఆర్థిక రాజకీయ కారణాల ఫలితంగా సామ్యవాద పద్ధతి సమాజ నిర్మాణం ఆలస్యం కారాదని, కేంద్ర మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా, నిన్న యిక్కడ కాంగ్రెస్ శాసనసభ్యుల సమావేశంలో ప్రసంగిస్తూ పేర్కొన్నారు.

అఖిలభారత కాంగ్రెస్ సంఘంలో ఒక భాగంగా కాంగ్రెస్ సోషలిస్టు వేదిక నిర్మింపబడినదని, భారతదేశానికి సరిపడిన సామ్యవాదాన్ని మన ప్రజల సంస్కృతికి నాగరకతకు అనుగుణంగా మనం ఏర్పరచుకోవాలని, సోషలిజం కోసం ప్రజలువాల ఆశతో ఎదురుచూస్తున్నారని ఆయన పేర్కొన్నారు.

కోదాడలో మహిళామండలిస్థాపన

హైదరాబాద్, ఫిబ్రవరి 5:— నల్గొండ జిల్లాలోని కోదాడలో మహిళామండలి శ్రీమతి బాలప్రసాద్ అధ్యక్షతన జరిగిన సభలో ఏర్పాటైంది. శ్రీమతి సావిత్రమ్మ అధ్యక్షురాలిగాను శ్రీమతి వెంకటనరసమ్మ, శ్రీమతి సరోజిని కార్యదర్శులుగాను ఎన్నికైనారు. మహిళామండలి సభ్యురాండ్రు రక్షణనిధికి రు. 150 లు సమర్పించారు. ఒకరు తమ బంగారు ఉంగరాన్ని బహూకరించారు

ఫిరంగిపురం సమితి విరాళం రు 23,294/-

ఫిరంగిపురం, ఫిబ్రవరి 4:— ముఖ్యమంత్రి డాక్టరు నీలం సంజీవరెడ్డి యిటీవల గుంటూరు వచ్చిన సందర్భంలో వారి తులాభారమునకు ఫిరంగిపురం పంచాయతి సమితివారు ప్రత్యేక కృషి సల్పి రు. 23,294 రూపాయలు సమర్పించారు.

సమితి అధ్యక్షులు శ్రీ సి. కోటిరెడ్డి సత్తెనపల్లి తాలూకా తహసీల్దార్ శ్రీ సి. కామేశ్వరరావు, సత్తెనపల్లి సేల్సుటాక్సు ఆఫీసరు, గ్రామ అత్యవసర సంఘ అధ్యక్షులు, బ్లాకు ప్రజారక్షణ సంఘ సభ్యులూ, బ్లాకు విస్తరణాధికారులు, గ్రామసేవకులు, తదితర పెద్దలు అవిరళ కృషి, సహకారములతో సమితి యేరియాలోని గ్రామములో పర్యటించి వసూలు చేసిన సొమ్ము అది.

ఫిరంగిపురం సమితిలో నిధికి విరాళాలిచ్చిన వారిలో నూరురూపాయలకు పైగా యిచ్చిన దాతలు:

శ్రీయుతులు దొడ్డాల భద్రాచలం, ప్రెసిడెంటు—లింగంగుంట్ల రు. 116, మూతక్కి రమణయ్య, లింగంగుంట్ల రు. 116, కాటా వెంకయ్య — మేడికొండూరు రు. 300, మన్నవ లక్ష్మయ్య — పొలదుగు రు. 200, కిష్టపాటి పెదరామిరెడ్డి—గర్నెపూడి రు. 100, వెలనాటి సూర్యనారాయణ—శిరిపురం రు. 100, ధనేకుల అమ్మతరామయ్య—శిరిపురం రు. 100, ధనేకుల వెంకట్రామయ్య—శిరిపురం రు. 100, వేలూరి హనుమంతరావు—వరగాని రు. 158, మన్నవ శివయ్య—ప్రెసిడెంటు, మేడికొండూరు రు. 116, నెలకుదిటి రామచంద్రయ్య — మేడికొండూరు రు. 116, జంగా పెదబుచ్చిరెడ్డి — కొమెరపూడి రు. 116, డేగల చిన కోటయ్య — తాళ్ళూరు రు. 116, శింగు వెంకటరావు అమినబాద రు. 116, మోదడుగు చినరసింహం — అమినబాద రు. 116, బత్తుల వరదయ్య — అమినబాద రు. 100, ఆళ్ళ హనుమయ్య — నందిగామ రు. 116, త్రిపురమళ్ళు ఆంజనేయులు — నందిగామ రు. 116, పొలదుగు వీరరాఘవచంద్రరావు — శిరిపురం రు. 116, కడియాల పరశురామయ్య రు. 116, అడుసుమిల్లి బుల్లెయ్య — శిరిపురం రు. 216, బండి బావయ్య—శిరిపురం రు. 116, బత్తుల వెంకటేశ్వర్లు — అమినబాద రు. 115, పెద్ది వెంకటేశ్వర్లు—అమినబాద రు. 116, కోడూరు గోవిందరాజు — తాళ్ళూరు రు. 100, దండా లింగారెడ్డి — వరగాని రు. 116, వేలూరు వెంకయ్య — వరగాని రు. 200, యేరు సూర్యనారాయణ—వరగాని రు. 176, యనుముల నరసింహారావు — వేమవరము రు. 116, కల్లం బక్కరామిరెడ్డి — కొమరపూడి రు. 116, శనగల హనిమిరెడ్డి — కొమెరపూడి రు. 116, జంగా సుబ్బారెడ్డి — కొమెరపూడి రు. 116, జంగా రోసిరెడ్డి — కంటెపూడి రు. 116, వాగంటి పుల్లయ్య — నందిగామ రు. 116, ముగ్గెంపూడి చలమారెడ్డి—గుడిపూడి రు. 116 కాశేపల్లి అప్పిరెడ్డి — గుడిపూడి రు. 116, పప్పుల వెంకటరెడ్డి—నుదురుపాడు రు. 116 పూర శేషారావు — నుదురుపాడు రు. 160, పూర వెంకటేశ్వర్లు —నుదురుపాడు రు. 120, పూర రామకోటయ్య— నుదురుపాడు రు. 150 పూర రామయ్య — నుదురుపాడు రు. 130, పూర సంగయ్య — నుదురుపాడు రు. 250, కొత్తమాసు శ్రీరాములు — నుదురుపాడు రు. 100, మందాళ్ళ వీరారెడ్డి — అప్పిరెడ్డి— నుదురుపాడు రు. 116, జజ్జూరు ఆదినారాయణ వేమవరం రు. 175, పొట్టి వెంకటేశ్వర్లు — వేమవరం రు. 100, జజ్జూరి కోటి సాంబశివరావు — వేమవరం రు. 200, పొట్టి కోటేశ్వరరావు—వేమవరం రు. 100,

దళపతుల శిక్షణశిబిరం

యిటీవల సమితి కార్యాలయంలో దళపతుల శిక్షణ కార్యక్రమం నిర్వహింపబడింది. 30 పంచాయతీలనుండి ఎన్నుకొనబడిన 30 మంది దళపతులకు వివిధ కార్యక్రమములలో శిక్షణ యివ్వబడినది.

నిధికి తాళ్లరేవు హైస్కూలువిరాళాలు

తాళ్ళరేవు పరిషత్తు హైస్కూలు విద్యార్థులు ఉపాధ్యాయులు శ్రీ పి. పాల్, శ్రీ వాసుదేవ యాజులునాయకత్వమున సైకిలు రాలీ జరిపి వసూలుచేసిన సుమారు 100, విద్యార్థులిచ్చిన రు 100 లు పాఠశాలల స్పెషల్ ఫీజులనుంచి రు 1600 రక్షణ నిధికి జమకట్టారు.

నిధికి జాంగ్రెడపేట స్కూలువిద్యార్థుల విరాళం

జాంగ్రెడపేట, ఫిబ్రవరి 5:— జాంగ్రెడపేట భట్టు వీరన్న అండ్ బీరక నాగయ్య మిడిల్‌స్కూలు విద్యార్థులవద్ద నుండి వసూలైన మొత్తం రు. 100 సదరు స్కూలు హెడ్మాస్టరు శ్రీ బీరక చెంచయ్య రక్షణ నిధికి సమర్పించారు.

ఢిల్లీలో హృద్రోగాల అంతర్జాతీయ మహాసభ

ఫిబ్రవరి 20 వ తేదీనుండి 24 వ తేదీ వరకు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5:— హృద్రోగాలకు సంబంధించిన ఏడవ అంతర్జాతీయ మహాసభను ఫిబ్రవరి 20 వ తేదీని ప్రధాని శ్రీ నెహ్రూ ప్రారంభిస్తారు. ఫిబ్రవరి 20 నుంచి 24 వరకు ఈ మహాసభలు జరుగుతాయి. ప్రారంభోత్సవానికి రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ అధ్యక్షత వహిస్తారు.

400 మంది విదేశీ ప్రతినిధులు, 400 మంది భారతీయప్రతినిధులు ఈ మహాసభలకు హాజరవుతారు.

90 దేశాలలో 8000 మంది పట్టభద్రులు కల అమెరికన్ హృద్రోగనిపుణుల కళాశాల ఈ మహాసభలను ఏర్పాటు చేసింది.

కేంద్ర ఆరోగ్యమంత్రి డాక్టర్ సుశీల నయ్యర్‌కు గౌరవపట్ట ప్రదానం, మరి 100 మంది నిపుణులకు పట్టప్రదానం జరుగుతుంది.

అఖిలభారత శిశువైద్య అకాడమి

డాక్టర్ లాలాప్రసాద్ ఎన్నిక

హైదరాబాదు, ఫిబ్రవరి 5:— అఖిలభారత శిశువైద్య అకాడమీ ప్రథమ అధ్యక్షుడుగా పాట్నా మెడికల్ కాలేజి శిశువైద్య విభాగం ఆచార్యుడు డాక్టర్ లాలా ప్రసాద్ అధ్యక్షుడుగా ఎన్నికయ్యారు. మూడురోజులపాటు హైదరాబాదులో జరిగిన శిశువైద్య మహాసభకు దేశం నలుమూలలనుండి 200 మంది ప్రతినిధులు హాజరయ్యారు. సింహళం, ఫ్రాన్సు, రష్యా, థాయిలెండు దేశాలనుండి పరిశీలకులు కూడా వచ్చి ఈ సమావేశంలో పాల్గొన్నారు.

చిన్న పిల్లలకు మసూచి టీకాలు శాసనం ద్వారా నిర్బంధం చేయాలని శిశువైద్య మహాసభ తీర్మానించింది. మహాసభ అధ్యక్షుడు డాక్టర్ పి. తిరుమలరావు ప్రసంగిస్తూ దేశంలోని శిశువైద్యులందరు ఒకే సంఘాన్ని ఏర్పాటు చేసుకొన్నందుకు అభినందించారు.

అఖిలభారత శిశువైద్య అకాడమీ లక్ష్యాలు యివి. శిశువైద్యంలో పరిశోధన, 'ఇండియన్ పెడియాట్రిక్స్' అనే పత్రిక ప్రచురణ. అకాడమీ ప్రధాన కార్యాలయం బొంబాయిలో వుండగలదు.

సభలు – సమావేశాలు

స్థానిక దివ్యజ్ఞాన సమాజ భవనంలో ఈనెల 8 వ తేదీ సాయంకాలం 6—00 గంటలకు బహిరంగసభ జరుగుతుంది. శ్రీ ఎస్. జి. వెంకటరమణన్ (నేషనల్ లెక్చరరు, ఇండియన్ సెక్షను) 'మానవుడు, అద్భుత సృష్టి' పై శ్రీ కాకరపర్తి సత్యనారాయణ (తణుకు) 'ఆత్మబోధ' పై ప్రసంగిస్తారు. యస్. సి. రామానుజాచార్య, కార్యదర్శి.



PHILIPS
ఫిలిప్స్ నోవో సోనిక్ రేడియో
మన్నికకు పనితనమునకు ప్రఖ్యాతిగాంచినవి
మోడరన్ ఆటో స్టోర్సు
పోస్టాఫీస్ రోడ్, గుడివాడ
హెడ్డాఫీసు: విజయవాడ.
ఫిలిప్స్ B 5 CA 97 A
"బై యాంపి" 7 వాల్వులు
రు. 675/—

పెర్టూసిన్
ప్రపంచఖ్యాతిగాంచిన దగ్గుమందు (పెరల్)
పిన్నలకు పెద్దలకు శ్రద్ధమైనది.
తయారుచేసినవారు:
ఫ్రాంక్ రాస్ అండ్ కంపెనీ లిమిటెడ్,
కలకత్తా
FOR ALL COUGHS
UNDER ARRANGEMENT WITH STEPHA LTD.
SCHAAN (Liechtenstein) (Swiss Customs Territory)



పల్లెటూరి వర్తకుడు అంటాడు:
"వర్తకుణ్ణి కనుక, నేను ఖర్చుపెట్టి ప్రతి రూపాయనుంచి వీలైనంత హెచ్చు లాభం పొందాలని చూస్తాను. అందుచేత, సైకిలు కొనబోయినప్పుడు సహజంగా రాలె సైకిలునే కొన్నాను. ఎందుకంటే, అది గట్టిది; చాల బరువు మోస్తుంది; సాఫీగా, సులభంగా వెడుతుంది."
రాలె
బైసికిల్స్‌లో ప్రసిద్ధిగాంచిన మొదటిపేరు
అదనపు సౌకర్యానికై విల్‌కాక్స్ సీటు తీసుకోండి
సెన్-రాలె
SRC-71ATE

సహాయం చేయండర్రోయ్!
ఇంచుమించు ఇలాటి పరిస్థితిలో వుండే మోటారిస్టులు అనేకమందిని ఎరుగుదుం - ఏవుంది - పాత కథే - టైర్ల ఇబ్బంది - ఈ రోజుల్లో ఇదిచాలా ఖరీదైన ఇబ్బందే మరి!
కానీ దీనికో బ్రహ్మాండమైన మార్గం వుంది. బహు కాలంగా చేసిన పరిశోధనల ఫలితం - టైర్‌సోల్స్ పద్ధతితో మీ అరిగిపోయిన టైర్లకు క్రొత్త జీవం పొయ్యగలం. మీరు చేయవలసిందల్లా మీ టైర్లను మావద్దకు తీసుకురావడమే—
టైర్ సోల్స్
TYRESOLES
సన్‌టైర్
అండ్ రబ్బర్ ప్రాడక్ట్స్ లిమిటెడ్
తిరుచ్చి రోడ్ • కోయంబత్తూరు
ఫ్యాక్టరీలు:
మద్రాసు తిరుచ్చి వేలూరు విజయవాడ మంగళూరు కొట్టయం.
సికిందరాబాదు బెంగుళూరు కలకత్తా.
EP-STR-12



హాయిగా, మెల్లమెల్లగా ఊగుతూ విశ్రమించండి. ఆ ఊపులో రాగం మెత్తదనం అలసి సొలసి వున్న మీ అవయవాలకు హాయిని చేకూర్చగలదు. సొంపైన ఆ వొంపు చూడగానే ఒక్కసారి దానిలో పడుకోవాలనిపిస్తుంది. మెత్తని కాన్‌వాస్ పట్టా మీ శరీరాన్ని హత్తుకొని మీకు ఎంతో హాయిని చేకూర్చగలదు. సుఖాన్నిచ్చి, ఆనందం కలిగించడమేగాక ఉక్కు గొట్టాలతో తయారుచేయబడిన ఈ ఊగుడు పడక కుర్చీలు మడత పెట్టడానికి వీలుగా వున్నందున, మీ ఇంటిలో చోటును మింగివేయవు. ముందు పెట్టే ధరలో నేమి, తర్వాత పెట్టే ఖర్చులోగాని తక్కువ కనుక డబ్బు చాలా ఆదా కాగలదు. దృఢంగా నిర్మించబడినందున అనేక ఏళ్ల తరబడి మనగలవు
A CRADLE OF COMFORT
రు. 18.00
(అమ్మకం పన్ను మరియు స్థానిక పన్నులు అదనం)
శ్రేష్ఠమైన గుణాల ప్రోవు
★ ప్రతి లోహపు భాగానికి ఫాస్ఫరపు పూతపూసి, వాతావరణంలోని ఎగుడు దిగుడులను తట్టుకొనగలిగేటట్లు ఎనామెల్ రంగు వేసినందున తుప్పు ఎంతమాత్రం పట్టదు.
★ దట్టిగావుండి, చిరగని కాన్వాస్ అనేక అందమైన రంగులలో దొరకును.
★ మడతపెట్టే పద్ధతి పేటెంట్ చేయబడిన ప్రత్యేకత.
★ తడిగుడ్డతో తుడిస్తే చాలు. చాలా వరకు శుభ్రంగా వుండగలదు.
క్రోమ్‌లైట్ ఉక్కు గొట్టాల మడత కుర్చీల ప్రత్యేకత ఇదే.
CROMELITE MANUFACTURING
ఉత్పత్తిదారులు: క్రోమ్‌లైట్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్,
పి-35, ఇండియా ఎక్స్ఛేంజి ప్లేస్ కలకత్తా-1

ఆరోగ్యము పెంచుకొనండి
సంవత్సరమంతా ఆరోగ్యానికి, కుటుంబ మంతా సేవిస్తుంది.
వాటర్‌బరీస్ కాంపౌండు | ఎర్ర లేబిలు
కేవలం నివారిణియే కాదు నమ్మకమైన టానిక్కు కూడా.
■ వాటర్‌బరీస్ - సంవత్సరమంతా, పిల్లలకూ, పెద్దలకూ, ఆనందదాయకమైన రుచికరమైన టానిక్కు.
■ వాటర్‌బరీస్ రక్తాన్ని బలపరుస్తుంది—నరాలకు సత్తువ నిస్తుంది.
■ వాటర్‌బరీస్ ఆకలి పుట్టించడానికీ, జబ్బునుంచి తేరుకొనేవారికీ యిది మంచిది. ఆహార లోపాన్ని యిది పూర్తి చేస్తుంది.
■ వాటర్‌బరీస్, కోల్పోయిన ఆరోగ్యాన్ని తిరిగి సమకూర్చుకొనే టందుకు ఇది సాటి లేనిది. అనారోగ్యం, ఆకలిలోపం, అలసట, ఖనిజ లోపం, భౌతిక, మానసిక అలసట — వీటిని దూరం చేస్తుంది.
Waterbury's Compound
వార్నర్-లేంబర్ట్ పార్మసూటికల్ కంపెనీ (పరిమితమైన బాధ్యతలలో యు. ఎస్. ఏలో స్థాపితము)

Printed and Published by S. V. SWAMY, B.A., on behalf of Andhra Prabha Ltd., and Printed at Andhra Prabha Press and Published at Vijayawada-3. Editor: NEELAMRAJU VENKATASESHAIAH.

Regd. No. A-4

ఉదయం THE LARGEST CIRCULATED TELUGU DAILY

VIJAYAWADA, ANDHRA PRABHA,

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA & CHITTOOR

"ఆంధ్రప్రభ" చందా వివరాలు

	అధికార నియుక్తులగు ఏజెంట్లుగల ప్రదేశాలలో రూ. న.	పోస్టుద్వారా రూ. న.
ఒక నెలకు	2.40	2.65
3 నెలలకు	7.00	7.90
6 నెలలకు	14.00	15.50
సంవత్సరానికి	28.00	31.00

గుప్తదానం

లండన్, ఫిబ్రవరి 6:— ఒక బ్రిటిష్ ప్రముఖుడు తన పేరును ప్రకటించవద్దని కోరుతూ, బ్రిటన్‌లో వివేకానంద శతజయంత్యుత్సవ సంఘానికి 1,00,000 పౌనులు విరాళంగా సమర్పించారు. ఈ ధనంతో ఉత్తర లండన్‌లో ఒక వేదాంత కేంద్రాన్ని నిర్మిస్తారు. మొత్తం యూరప్‌లో ప్రప్రథమంగా అవతరించనున్న ఈ కేంద్రంలో ఒక పెద్ద ఉపన్యాసమందిరం, పూజావేదిక, ఒక ఆశ్రమం వుంటాయి.

సంపుటి: 28 సంచిక: 37 ★ విజయవాడ 8-2-1963 శుక్రవారం ★ 8 పేజీలు వెల: 7 నయాపైసలు

ఆఫ్రేషియన్ సభలో పాక్ ప్రతినిధి ప్రసంగానికి ఇండియా నిరసన

భారత - చైనా వివాదంపై ఉద్రేకాలు రెచ్చగొట్టడానికి ప్రయత్నించినట్టు నిందారోపణ

భారత భూభాగంనుంచి వైదొలగడంలో పెకింగ్ 'ఔదార్యం' ప్రదర్శించినదంటూ కరాచీ ప్రతినిధి అసంబద్ధ ప్రలాపం

ఆజాద్‌కాశ్మీర్‌తోసహా అఖిలకాశ్మీర్ ప్రభుత్వాన్ని నెలకొల్పాలన్న సూచనను బలపర్చాలట

మోషీ, ఫిబ్రవరి :— కాశ్మీర్ సమస్యపైన, ఇండియా-చైనా వివాదంపైన పాకిస్థాన్ ప్రతినిధి నిన్నటి దినం ఇక్కడ ఆఫ్రేషియన్ మహాసభలో ఉద్రేకాలు రెచ్చగొట్టే ధోరణిలో అసంబద్ధంగా ప్రసంగించినందుకు భారత ప్రతినిధివర్గం సభాధ్యక్షునికి తీవ్ర ఆక్షేపణ తెలియజేసింది.

కాశ్మీర్ సమస్యపై ఇండియా—పాకిస్థాన్ ప్రతినిధుల మధ్య కరాచీలో నేడో రేపో తిరిగి సంభాషణలు ప్రారంభం కాబోతున్నవని, శాంతికి తీరని అవరోధంగా చాలాకాలంనుంచి వేధిస్తున్న ఈ సమస్యను పరిష్కరించడానికి తొలిచర్యగా ఆజాద్ కాశ్మీర్‌తో సహా అఖిల జమ్మూ—కాశ్మీర్ ప్రభుత్వాన్ని నెలకొల్పాలన్న ప్రతిపాదనను ఆఫ్రేషియన్ మహాసభ బలపర్చాలని పాక్ ప్రతినిధి తమ ప్రసంగంలో సూచించారు. షేక్ అబ్దుల్లాను బేషరతుగా విడుదల చెయ్యాలన్న ప్రతిపాదనను కూడా మహాసభ బలపర్చాలని ఆయన కోరారు.

భారతదేశంపై చైనా దురాక్రమణను గురించి ప్రస్తావిస్తూ భారత భూభాగం నుంచి చైనా తన సేనలను ఉపసంహరించడంలో గొప్ప ఔదార్యాన్ని ప్రదర్శించిందని ఆయన ప్రశంసించారు.

పాకిస్థాన్—చైనా సరిహద్దు సమస్యను శాంతియుతంగా పరిష్కరించినందుకు ప్రెసిడెంటు అయూబ్‌ఖాన్‌కు, చైనా ప్రధాని చౌ ఎన్‌లైకు ఆయన జోహార్లు సమర్పించారు కూడా.

కాశ్మీర్ సమస్యను, ఇండియా—చైనా వివాదాన్ని పాక్ ప్రతినిధి బహిరంగంగా చర్చకు తెచ్చి కయ్యానికి కాలుదువ్వడం జరిగింది కనుక, భారతదేశం దానికి తగినవిధంగానే గట్టిగా సమాధానం చెపుతుందని భారత ప్రతినిధులు అన్నారు.

ప్రధాని చౌ ఎన్-లైను ప్రపంచంలో ప్రస్తుతం ఉన్నమార్క్సిస్టులలో ఉత్తమోత్తమమైన మార్క్సిస్టుగా ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ భావిస్తున్నారని పాక్ ప్రతినిధి అన్నారు. ఈ పొగడ్త చాలామంది ప్రతినిధులకు ఎబ్బెట్టుగా కనిపించింది. తమలోతాము చాలామంది నవ్వుకున్నారు కూడా.

అన్నిరకాలైన కలోనియలిజాన్ని, ఇంపీరియలిజాన్ని పాకిస్థాన్ వ్యతిరేకిస్తుందని, ప్రపంచ రాజ్యాల మధ్య 'సమ ఉజ్జీ'ని చెడగొడుతున్న సైనిక కూటాలను, ఆర్థిక, రాజకీయ కూటాలను, విదేశ సైనిక సహాయాన్ని పాకిస్థాన్ వ్యతిరేకిస్తుందని పాక్ ప్రతినిధి అన్నారు. మహాసభలో చైనీస్ ప్రతినిధి నిన్న సూచించిన ఆరు సూత్రాల పథకాన్ని పాకిస్థాన్ ప్రతినిధి బలపరిచారు. ప్రభుత్వ స్థాయిలో రెండవ ఆఫ్రేషియన్ సభ జరగాలన్న చైనీస్ ప్రతిపాదనను కూడా ఆయన బలపరిచారు.

మద్రాసు, ఫిబ్రవరి 7:— ఇండియా నావికాదళ ప్రధాన సైనికాధికారి వైస్—అడ్మిరల్ బి.యస్. సోమన్ నిన్న యిచ్చటకు చేరుకొన్నారు.

మీ ఆభరణాల వివరాలు చెప్పనవసరంలేదు వాటిని విరాళంగా ఇవ్వవచ్చు

కమ్యూనిస్టు, పాశ్చాత్య రాజ్యకూటాల్లో విభేదాలు

ప్రచ్ఛన్నయుద్ధస్వరూపాన్నే మార్చివేసినవని ప్రధాని నెహ్రూ ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7:— ఒకవైపున కమ్యూనిస్టుకూటం రాజ్యాలలో అభిప్రాయభేదాలు మరొకవైపున పాశ్చాత్యరాజ్యాలకూటంలో విభేదాలు హెచ్చడంతో ప్రచ్ఛన్న యుద్ధ స్వరూపమే మారిపోతున్నదని ప్రధాని శ్రీ నెహ్రూ నేడు పేర్కొన్నారు.

చైనా రష్యాల మధ్య విభేదాలు "చాలా తీవ్రంగా వున్న"వని, అలాగే పాశ్చాత్య రాజ్యాల మధ్య కూడా విభేదాలు ఏర్పడుతున్నవని శ్రీ నెహ్రూ వ్యాఖ్యానించారు. అమెరికా, సోవియెట్ యూనియన్ మధ్యకూడా విభేదాల పరిష్కారానికి ప్రయత్నాలు జరుగుతున్నవని ఆయన అన్నారు.

దీనినిబట్టి ప్రపంచంలో రెండు ప్రధాన రాజ్యాల కూటముల మధ్య నెలకొన్న పట్టుదల, బిరుసుదనం మార్పొందుతున్నట్లు తేటపడుతున్నదని శ్రీ నెహ్రూ అన్నారు.

కాంగ్రెస్ సేవాదళానికి చెందిన ప్రదేశ్ ఉద్యోగుల శిక్షణ శిబిర కార్యక్రమంలో పాల్గొనడంకోసం యిక్కడకు వచ్చిన సందర్భంలో ప్రధాని శ్రీ నెహ్రూ ప్రసంగిస్తూ ఇండియాపై చైనా దండయాత్ర జరిగినప్పుడు దానిని రష్యా హర్షించినట్లు కనిపించిం దన్నారు.

"చైనా రష్యాలు మిత్రరాజ్యాలైనప్పటికీ చైనా ఇండియాల సంఘర్షణ సమదేశంపట్ల

(మిగతా 3 వ పేజీలో)

తెలంగాణా గ్రిడ్‌కు గ్యాస్‌టర్బైన్లు

జూన్ నెలలో రాగల సూచన

హైదరాబాద్, ఫిబ్రవరి 7:— తెలంగాణా గ్రిడ్‌కు 20 మెగావాట్ల విద్యుచ్ఛక్తిని సరఫరా చేసేందుకు ఉపయోగపడే గ్యాస్ టర్బైన్ సెట్లు వచ్చే జూన్‌లోగాని జులైలోగాని ఇక్కడకు చేరగలవని అనుకుంటున్నారు.

ఎర్రగడ్డ వద్ద పునాదులు త్రవ్వడం, బేస్‌మెంటు తయారు చేయడం మొదలైన పనులు సిద్ధం చేస్తున్నారని కూడా నేడొక పత్రికా ప్రకటన తెలియజేస్తున్నది.

కొత్తగూడెంధర్మల్ విద్యుచ్ఛక్తి పథకానికి ప్రపంచ బ్యాంకు సహాయం రావలసివుంది.

1965—66లో ఈ పని పూర్తి కాగలదు. బాయిలర్లకు, జనరేటర్లకు టర్బైన్లను టెండరు పిలిచే పని 1963 లోపూర్తి కాగలదని కూడా పత్రికా ప్రకటన తెలియజేస్తున్నది.

ఈశాన్యరంగంలో మన సైనికులకు వినోద ప్రదర్శనలివ్వడానికి గత మంగళవారంనాడు ఒక కళాకారుల బృందం వెళ్ళింది. వారు ఢిల్లీనుంచి బయలుదేరబోయేముందు కేంద్ర పౌరరక్షణ మండలి అధ్యక్షురాలు శ్రీమతి ఇందిరాగాంధిని కలుసుకున్నారు

గృహ నిర్మాణ పథకాలకు కోటి రూపాయలు

1963-64లో రాష్ట్ర ప్రభుత్వం ఖర్చుచేస్తుందని రాష్ట్రమంత్రి శ్రీ ఆలపాటి ప్రకటన

హైదరాబాద్, ఫిబ్రవరి 7:— వచ్చే సంవత్సరంలో అంటే 1963_64 లో ఒక కోటి రూపాయల ఖర్చుతో గృహనిర్మాణ పథకాలు అమలు జరుపబడతాయని రాష్ట్ర మునిసిపల్ వ్యవహారాలు గృహనిర్మాణ శాఖల మంత్రి శ్రీ ఆలపాటి వెంకటామయ్య నేడిక్కడ తెలియజేశారు.

తక్కువ ఆదాయం వచ్చేవారికి పారిశ్రామిక పథకాలకు, భూముల అభివృద్ధికీ, ఆయా పట్టణాలలో అమలు జరిపేందుకుగాను సమగ్రమైన పథకాలను పంపించ వలసినదిగా రాష్ట్రప్రభుత్వం ఆయా మున్సిపాల్టీలను త్వరలోనే కోరుతుందని ఆయన అన్నారు.

శ్రీ వెంకటరామయ్య వివిధ రాష్ట్రాల గృహనిర్మాణ శాఖల మంత్రుల సమావేశంలో పాల్గొని బొంబాయినుంచి నేడు తిరిగి వచ్చారు.

ఈ పథకాలను ప్రణాళికకు కేటాయించిన సొమ్ములోనుంచి ఖర్చు చేయరనీ, ఇందుకు కేంద్ర

[మిగతా 3 వ పేజీలో]

హైదరాబాద్‌లో కలరావ్యాధి నిరోధక చర్యలు

కార్పొరేషన్ చే అవసరమైన ఏర్పాట్లు

హైదరాబాద్, ఫిబ్రవరి 7:—నగరంలో కలరా వ్యాధి వ్యాపించకుండాను, ఇతరులకు సోకకుండానూ చూసేందుకు హైదరాబాద్ కార్పొరేషన్ అన్ని చర్యలూ తీసుకున్నది. కలరా నిరోధక ఇన్‌జెక్షన్లు ఇవ్వడానికీ, కలరావ్యాధిగల ప్రాంతాలలో ఆహార పదార్థాల అమ్మకాలపై కట్టుదిట్టమైన చర్యలు అమలు జరుపుతారు.

ఇంతవరకూ 114 మంది రోగులు అంటు వ్యాధుల ఆస్పత్రిలో చేర్చబడినారు. రోగులను ఆస్పత్రికి చేరవేయడానికి ఒక అంబ్యులెన్సు కారును ఏర్పాటు చేశారు.

హైదరాబాద్, ఫిబ్రవరి 7:— జంటనగరాలలో విద్యుచ్ఛక్తి సర్ఫరా విషయాలను చూడటానికి రాష్ట్ర విద్యుచ్ఛక్తి శాఖ, మింటు ఆవరణలోని డివిజనల్ ఇంజనీరును నియమించినది.

"ఇండో-పాక్ చర్చలు ఫలప్రదం కాగలవు"

కరాచీకిపయనిస్తూ భారత ప్రతినిధివర్గ నాయకుడు స్వరణ్‌సింగ్ ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7:— ఇండియా పాకిస్తాన్‌ల మధ్య కాశ్మీర్ తదితర సమస్యలను గురించి నేటి మధ్యాహ్నం కరాచీలో ప్రారంభం కానున్న సంభాషణలలో పాల్గొనడానికై కేంద్ర రైల్వే మంత్రి సర్దార్ స్వరణ్‌సింగ్ నేడిచ్చట నుంచి తన ప్రతినిధివర్గంతో బయలుదేరి వెళుతూ, సంప్రతింపులలో అభ్యుదయం సాధింపబడగలదనే ఆశాభావాన్ని ప్రకటించారు.

కాశ్మీర్ తదితర సమస్యలను గురించి ఇండియా పాకిస్థాన్‌ల మధ్య గత డిసెంబరులో రావల్పిండిలో మొదటిసారిగా సంప్రతింపులు ప్రారంభమయాయి. రెండవసారి ఢిల్లీలో గతనెలలో తిరిగి ఈ సంభాషణలు కొనసాగాయి. కాగా యిప్పుడు మూడవసారిగా కరాచీలో సంభాషణలు జరుగబోతున్నవి.

సంప్రతింపులలో పాకిస్థాన్ తరఫున పాకిస్థాన్ విదేశాంగమంత్రి శ్రీ భుట్టో తన ప్రతినిధివర్గానికి నాయకత్వం వహిస్తున్నారు.

ఢిల్లీనుంచి కరాచీకి బయలుదేరే ముందు విమానాశ్రయంవద్ద విలేఖరులతో ప్రసంగిస్తూ ఢిల్లీ సంభాషణలలో కావించబడిన తాత్కాలిక నిర్ణయాలను పురస్కరించుకొని యిప్పుడు, మూడవదశగా కరాచీలో సంప్రతింపులు కొనసాగగలవని సర్దార్ స్వరణ్‌సింగ్ తెలియచేశారు. ఉభయ దేశాల అభిప్రాయ భేదాలను తొలగించడానికి, కరాచీ సంభాషణంలో మరికొంత అభివృద్ధి సాధింపబడగలదని తాను ఆశిస్తున్నట్లు శ్రీ స్వరణ్‌సింగ్ ప్రకటించారు. ఇండియా పాకిస్థాన్ ప్రజలు, ఇరుగుపొరుగున స్నేహితులవలె కలసిమెలసి జీవించాలని వాంఛిస్తున్నారని, వర్తమాన భవిష్యత్ కాలాలకు సంబంధించిన సమస్యలన్నింటిని, స్నేహభావంతో శాంతియుతంగా పరిష్కరించుకోవాలని ఆశిస్తున్నారని, దీనికి సందేహం లేదని ఆయన పేర్కొన్నారు.

ఇండియా పాకిస్థాన్ ప్రజలకు చారిత్రకంగా, సాంస్కృతికంగా ఒకేవిధమైన ప్రాతిపదికలదని స్నేహపూర్వక శాంతియుత మార్గాలద్వారా సమస్యలను పరిష్కరించుకొనడానికి ఉభయ ప్రభుత్వాలు కృషిచేయాలని, ఆయన అన్నారు.

కామన్వెల్తు కార్యదర్శి శ్రీ వై. డి. గుండెవియా, పాకిస్థాన్‌లోని ఇండియా హైకమిష

(మిగతా 2 వ పేజీలో)

ఈ సంవత్సరపు హాలీవుడ్ "ఆస్కార్" బహుమతుల పోటీలకు ఇండియానుండి ఎన్నికైన మేటి చిత్రం



నేడే మ్యాటినీతో ప్రారంభం

విజయవాడ — శేష్‌మహల్
విశాఖపట్నం — పూర్ణా
కాకినాడ — సినిమా మెజస్టిక్

గురుదత్ ఫిలిమ్స్‌వారి

సాహిబ్ బీబీ ఔర్ గులామ్

మీనాకుమారి, వహీదా, గురుదత్, రహిమాన్, ధుమాల్ ము||
సంగీతం: హేమంత్‌కుమార్ దర్శకత్వం: అబ్రార్ అల్వీ
శ్రీ కృష్ణాపిక్చర్సు రిలీజు.

SUVARNA



వైద్యము

సంవత్సరాల తరబడి బాధపడుతూ లేక అర్థం కాని మొండివ్యాధులకు నమ్మకమైన చికిత్సకుయు. వాటి పరీక్ష తో వ్యాధిని నిర్ణయించుతురు. ఆపరేషన్ లేకుండా అనేక వ్యాధులను కుదిర్చిరి. ఇప్పటికి వచ్చుటకువీలులేనివారు ఫారముకొరకు వ్రాయండి.
రావూస్ ప్రొడక్ట్సు, ఫోన్ : 598
సీతన్నారివారితోట, గుంటూరు—1.

ఇండియా గవర్నమెంటు

ఆహార వ్యవసాయ మంత్రిత్వ శాఖ

No. 3 (29)-62-ST-I-Disposals-C:

హైదరాబాదు, తెండూరు, యాదగిరి, వరంగల్లు, జమ్మికుంటలలో సెంట్రల్ స్టోరేజి డిపోలలో పడివున్న తక్కువ ప్రమాణం ఆహార ధాన్యములను ఇండియా ప్రెసిడెంటు తరఫున సీల్డు టెండర్లు మద్రాసు—4, మంగళవిలాస్, నం. 20 లజ్ అవెన్యూలోని సదరన్ రీజియన్ రీజనల్ డైరెక్టరు (ఆహారశాఖ) వారు 27—2—63 సా. 3 గం. వరకు నిర్ణీత ఫారములలో తీసుకొందురు. ఫారములు (ఒకరివి మరియొకరికి మార్చుకొనగూడదు) ఆయన ఆఫీసునుంచి రు. 5— నగదు చెల్లించి (వాపసు చేయబడదు) పొందవచ్చును. సదరు సొమ్ము చెల్లించిన రసీదును టెండరుతో జతపరచి పంపవలెను. లేనియెడల టెండర్లు పరిశీలింపబడవు. గెలుపొందిన టెండరుదారులు యితర జోనులకు స్టాకులను ఎగుమతి చేయుటకు అనుమతింపబడుదురు.

డి—2302(37)62.

సివిల్ ఏరోడ్రోం, విశాఖపట్టణం

పై ఏరోడ్రోములో చెట్ల ఫలసాయమును అనుభవించే హక్కులు, వేలములో ఎయిర్ డ్రోం ఆఫీసరు ఆఫీసువద్ద, 15—2—63 ఉ. 11 గం. కు అమ్మబడును. పాట కొట్టివేయబడిన వెంటనే హెచ్చు పాటదారునుండి ధరావతు సొమ్ముక్రింద పాట మొత్తంలో 50% వరకు వసూలు చేయబడును. మిగతా సొమ్ము, న్యూఢిల్లీ, సివిల్ ఏవియేషన్ డైరెక్టరు జనరలు పాటను అంగీకరించిన తరువాత వసూలు చేయబడును. ఏ పాటనుగాని అన్నిపాటలనుగాని ఎట్టి కారణములు తెలుపకుండనే నిరాకరించుటకు డైరెక్టరు జనరలుకు అధికారం కలదు. మిగతా వివరములు వేలం షరతులు వగైరా ఏరోడ్రోం ఆఫీసరువద్ద ఆఫీసు రోజులలో ఉ. 10 గం. మంచి సా. 4 గం. వరకు పొందవచ్చును.

డి—2179 (65) 62.

ఎట్టి పరిణామాలనైనా ఎదుర్కొనడానికి సంసిద్ధులం కావాలి

కేంద్రమంత్రి నందా ఉద్బోధ

పాట్నా, ఫిబ్రవరి 7:— ప్రస్తుత సంక్షోభ పరిస్థితులవల్ల కొన్ని ప్రధానమైన మార్పులు సంభవించడం తప్పనిసరిఅని, ప్రస్తుత అత్యవసర పరిస్థితులు తొలగిపోయినప్పటికీ సైతం, సత్పరిణామాలో దుష్పరిణామాలో తటస్థించవచ్చునని, దుష్పరిణామాలను సత్పరిణామాలుగా మార్చడానికై కాంగ్రెస్ వాదులు ప్రయత్నించాలని, యిది దేశానికి ఒక సవాల్‌వంటిదని, దానిని పెద్ద పార్టీఅయిన కాంగ్రెస్ మాత్రమే ఎదుర్కొనగలదని, నిన్న యిచ్చట కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తూ కేంద్ర ప్రణాళికామంత్రి శ్రీ నందా అన్నారు.

కాంగ్రెస్‌పార్టీ, అధికారాన్ని చేపట్టినప్పటికీ, తన ఆదర్శాలనుంచి జారుకొన్నదని, ఇప్పుడు కాంగ్రెస్ సంస్థను ఉన్నత ఆదర్శాలపైకి పురోగింపచేయాలని ఆయన ఉద్బోధించారు.

అభిప్రాయ భేదాలతో దెబ్బలాటలతో కాంగ్రెస్ వాదులు తమ శక్తిని నిరుపయోగం చేయక ఏకాభిప్రాయంతో దేశానికి పార్టీకి సేవ చేయాలని ఆయన అన్నారు.

ప్రెసిడెంట్ షోంబీ అంగోలాకు పయనం

విశ్వసనీయవర్గాల వార్త

శాలిస్బరీ, దక్షిణరోడీషియా, ఫిబ్రవరి 7:— కటాంగా ప్రెసిడెంట్ షోంబీ ప్రస్తుతం అంగోలాలో ఉన్నట్టు విశ్వసనీయ వర్గాలద్వారా నిన్నరాత్రి ఇక్కడకు తెలియవచ్చింది.

ఉత్తర రోడీషియా సరిహద్దుకు చేరువలో ఉన్న కిపుషీనుంచి షోంబీ మొన్నరాత్రి విమానంలో అంగోలాలోని పెక్సరాడాసొజా అనే పట్నానికి బైల్దేరి వెళ్ళారు.

దీనికి ముందు షోంబీ మొన్న ఉదయం ఎలిజబెత్‌విల్‌లో పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ కంటిజబ్బుకు చికిత్స నిమిత్తమై రోడీషియాకు వెళ్ళాలని అనుకుంటున్నానని చెప్పారు.

షోంబీ అంగోలాకు ఎందుకు వెళ్ళినదీ కారణం తెలియదు. వైద్యచికిత్స నిమిత్తమై రోడీషియాకు, లేదా యూరపుకు ప్రయాణం కొనసాగించడానికి బహుశా ఆయన అక్కడ వేచి ఉండవచ్చునని భావించబడుతున్నది.

కువైట్ సుల్తాన్ బొంబాయికి రాక

బొంబాయి, ఫిబ్రవరి 7 :— కువైట్ అమీర్ షేక్ అబ్దుల్లా అల్-సలేమ్ కువైట్ నుంచి ప్రత్యేక విమానంలో నిన్న ఇక్కడికి విచ్చేశారు.

మహారాష్ట్ర సహకారశాఖ డిప్యూటీమంత్రి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, బొంబాయిలోని కువైట్ కాన్సల్ జనరల్ ప్రభృతులు శాంతాక్రజ్ విమానాశ్రయం వద్ద కువైట్ అమీర్‌కు స్వాగతం ఇచ్చారు.

శ్రీశుభకృతినామ సంవత్సర

మాఘ పూర్ణిమ
1963 ఫిబ్రవరి 8, శుక్రవారం
పూర్ణిమ రా. 8—23 వరకు
ఆశ్లేష: తె. 4—21 వరకు
వర్జ్యం: ప. 4—37 నుండి 6—18 వరకు

భారతజాతి నశిస్తే ...

భారతజాతి నశిస్తుందా ? నశిస్తే, జగత్తులో ఆధ్యాత్మికతే నశిస్తుంది, నైతిక పరిపూర్ణత్వమే నశిస్తుంది, మతమందు అమితా ఏహాధుర్యమే నశిస్తుంది, ఆశయము లనేవే నశిస్తాయి. ఆ స్థానంలో కామం, భోగం స్త్రీ పురుష దేవతలుగా రాజ్యం చేస్తాయి. వానికి ధనం పౌరోహిత్యం చేస్తుంది. వంచన, దౌర్జన్యం, బలహీనపూర్వకమైన స్పర్థ నిత్యకర్మలవలె అవుతాయి. ఆత్మయే బలియైపోతుంది. అంతటి పని ఎన్నటికీ జరుగ నేరదు. —శ్రీ వివేకానంద.

ఆంధ్రప్రభ

1963 ఫిబ్రవరి 8, శుక్రవారం

'కళంకం తొలగాలి'

తెలుగు విద్యార్థులు పట్టుదలతో కృషిచేసి, ఆలిండియా సర్వీసుల పోటీలలో గెలుపొందడానికీ, దేశ నాయకత్వ స్థాయిని అందుకోడానికీ తగిన యోగ్యతలు సంపాదించుకోవాలని కేరళ గవర్నరు శ్రీ వి. వి. గిరిగారు నెల్లూరు వి. ఆర్. కాలేజీ జయంత్యుత్సవసందర్భాన తిమ్మపసంగంలో ఉద్బోధ చేశారు ప్రస్తుతం ఈ విషయాల్లో ఆంధ్రులు చాలా వెనుకబడి వుంటున్నారన్న సంగతి ఈ హెచ్చరిక చెప్పకయే చెప్పుతున్నది.

శ్రీ గిరిగా రన్నట్టు, ఆంధ్రులకు శక్తిసామర్థ్యాల లోపం లేదు. పరిశ్రమలోకూడా వారు ఇతరుల కెవ్వరికీ తీసిపోయేవారు కాదు. అయినా వారు పైన పేర్కొన్న రంగాలలో ఎంతో వెనుకబడుతున్నారంటే. తగిన లక్ష్యశుద్ధి, ఉత్సాహాతిశయం లేకపోవడమే దానికి కారణమని చెప్పక తప్పదు. ఈ రెండిటినీ చక్కగా పూరించుకుని పనిచేయ గలిగిననాడు. ఆంధ్రులుకూడా ముందంజవేసి దేశంలో ప్రముఖ స్థానాల నందుకోగలుగుతారన దానికి సందేహం లేదు.

పై రెండు లక్షణాలు మన తమిళ, మళయాళీ సోదరులలో ప్రబలంగా ఉన్నందువల్లనే, చిర కాలంనుంచీ వారు దేశంలోఉన్నత స్థానాల నాక్రమించడం జరుగుతూవున్నది. ఆయా స్థానాలకు వారు అనర్హు లని ఎవ్వరూ అనలేరు. వారికి ఆ ప్రాబల్యం కేవలం పక్షపాతాలవల్ల చేకూరుతున్న దనడానికికూడా వీలులేదు. ఏ గుణవిశేషాలు వారిని అలా ఉన్నతికి తెస్తున్నాయో వాటిని అలవరచుకొని ఆంధ్రులు ఉదాత్తమైన స్పర్థతో తీవ్రంగా కృషి చేసి వారి పరుగు నందుకోవడం అవసరం.

జగద్విఖ్యాతమైన రాష్ట్రపతి డాక్టరు రాధాకృష్ణన్ ఆంధ్రుడైనందుకు మనం గర్వించవలసినదే. అమెరికాలో వైద్యశాస్త్ర పరిశోధనలో విశిష్టత గడించి కొని అల్పవయస్సులోనే కీర్తిశేషుడైన యల్లాప్రగడ సుబ్బారావు ఆంధ్రుడని చెప్పుకోడంలో ఘనత లేకపోలేదు. డాకరు కె. యల్. రావువంటి మేటి ఇంజనీరు ఆంధ్రుడు కావడం నిజంగా సంతోషించదగినదే. ఇలా లెక్కవేసుకుంటూపోతే, జగత్ప్రసిద్ధి, అఖిలభారత ప్రసిద్ధి గన్న ఆంధ్రులు మనకు కొంత మంది కనిపించేమాట నిశ్చయం. కాని, ఇంతమాత్రాన మనం సంతృప్తిచెందడానికి వీలులేదు.

విదేశాలలో రాయబారులుగా ఉన్నవారిలోనేమి. మిత్రరాజ్య సమితి సంస్థలలో ప్రముఖ స్థానాలలో ఉన్నవారిలోనేమి. అఖిల భారత స్థాయిలో వివిధ ఉద్యోగాలను నిర్వహిస్తున్నవారిలోనేమి ఆంధ్రులసంఖ్య ఒక్కిలి తక్కువగా వున్నది. దేశ జనాభాలో ఆంధ్రుల జనసంఖ్య నిష్పత్తినిబట్టిచూస్తే ఇది యెంతమాత్రం గౌరవప్రదం కాదు. ఆంధ్రులు ఎవరినీ మించిపోవడం కాదు మనం కోరేది: భారత అభ్యుదయ సాధనలో యథార్థస్థానాన్ని ఆక్రమించడం మాత్రమే. కాని, ఈ పరిమిత లక్ష్యసిద్ధికైనా సరే ఆంధ్రులు ఎంతో తీవ్రంగా కృషిచెయ్యవలసిన అవసరం వుంది.

ఓట్లసంపాదనద్వారా శాసన సభ్యులు కావడానికీ, మంత్రులు కావడానికీ ప్రజ్ఞాపాటవాలు ప్రదర్శించగలవారు ఆంధ్రులలో కొల్లలుగానే వుండవచ్చును కాని, రాష్ట్రపునర్నిర్మాణానికి గాని, దేశపునర్నిర్మాణానికిగాని, ఈ రాజకీయాలే సర్వస్వమనుకుంటే మాత్రం మన ఉన్నతి కది బొత్తుగా సాధనభూతం కానేరదు అభ్యుదయసాధన ఈనాడు అతివేగంగా అభివృద్ధి చెందుతున్న వైజ్ఞానిక సంపత్సమృద్ధిమీదనేకాక దానిని చక్కగా సద్వినియోగపరచుకోగల పరిపాలనాదక్షత్వంపైన కూడా విశేషంగా ఆధారపడి వున్నది. ఈ ఉభయ ప్రజ్ఞలూ విస్తారమైన విద్యాపరిశ్రమ చేతనూ, సునిశితమైన శిక్షణ విశేషంచేతనూ లభ్యపడేవిగాని, కోరినమాత్రంతో ఊరక చేతిలో వచ్చిపడేవి కావు. దేశాభ్యుదయంతోపాటు ఆత్మోన్నతి నభిలషించే విద్యార్థిలోకం ఈ విషయాన్ని శ్రద్ధగా గమనించడం అవసరం.

కళాశాలలో చదువుకొంటున్న కాలం విజ్ఞానసముపార్జన మందే వారి శ్రద్ధాభక్తులు వినియోగపడాలి. అనంతరం జీవిత రంగంలో ప్రవేశించేటప్పుడు, రాష్ట్ర స్థాయిలోనేకాక అఖిల భారత స్థాయిలోకూడా వివిధ ఉన్నతస్థానాల నాక్రమించడానికి వారి శక్త్యుత్సాహాలు పొంగులువారాలి. లక్ష్యశుద్ధితో తీవ్రంగా కృషిచేసినప్పుడు ఆశయసిద్ధి ఎందుకు లభించదు ? ఆలిండియా సర్వీసెస్‌కు జరిగే పరీక్షలందు ఉత్తీర్ణులయ్యే వారిలో ఆంధ్రులపేర్లు అతి విరళంగా కనిపిస్తూ వుండడం లజ్జాకరం కాదా ? గట్టిగా తలుచుకుంటే ఆంధ్రవిద్యార్థులీ మచ్చను ఎందుకు తుడిచివెయ్యలేరు ?

కరాచీ సంభాషణలలో మూడవ పక్షం జోక్యం అవసరమట

లేనిచో సంప్రతింపులు విఫలం కాగలవని పాక్ అధికారుల వ్యాఖ్య

కరాచీ, ఫిబ్రవరి 7:— తృతీయ దశగా యిచ్చట నేడు ప్రారంభంకానున్న ఇండియా—పాకిస్తాన్ సంభాషణలలో అంగీకృతమైన ప్రాతిపదికకొరకు ఉభయదేశాలు ప్రాకులాడుతున్నవని అధికారవర్గాలద్వారా తెలియవస్తున్నది.

రెండుసార్లు సంప్రతింపులు జరిపినప్పటికీ, కాశ్మీర్ సమస్యపై ఉభయ ప్రభుత్వాలకు ఆమోదకరమైన ప్రాతిపదిక ఏర్పడనే లేదని, పాకిస్తాన్ ఇండియా అగ్రనాయకుల సమావేశం జరిగే అవకాశం ఏర్పడలేదని, కాగా ఇప్పుడు కరాచీలో జరుగనున్న సంభాషణలలో మూడవ పక్షం పాల్గొన్నట్లయితే, సంప్రతింపులు విఫలం కాకపోవచ్చునని, కరాచీలోని అధికారవర్గాలు వ్యాఖ్యానిస్తున్నాయి.

బొండిలావద్ద జీప్ ప్రమాదం

మేజర్ ఎన్. జి. రెడ్డితోసహా ముగ్గురి మృతి

తేజ్‌పూర్, ఫిబ్రవరి 6:— ఈశాన్యసరిహద్దు ప్రాంతంలోని బొండిలా సమీపంలో నిన్న జరిగిన ఒక జీపు ప్రమాదంలో టస్కర్ ప్రాజెక్టుల ఇంజనీర్ మేజర్ ఎన్. జి. రెడ్డితో సహా ముగ్గురు మరణించినట్టు బొండిలానుంచి వచ్చిన ఒకవార్త తెల్పుతున్నది. ఈ ప్రమాదంలో మరి యిద్దరు తీవ్రంగా గాయపడ్డారు.

మేజర్ రెడ్డి తన సిబ్బంది కార్యకలాపాలను తనిఖీచేయడానికి సోమవారంనాడు జీపులో వెడుతూ వుండగా జీపునారు అకస్మాత్తుగా ఒక పెద్ద గుంట[illegible] పడిపోయిన ఫలితంగా ఈ ప్రమాదం సంభవించినది.

రియోడిజనీరో, ఫిబ్రవరి 7:— నిన్న యిక్కడకు 125 మైళ్ళదూరంలో ఒక కొండప్రాంతానికి ప్రయాణిస్తున్న బస్సు, లోయలో [illegible] 28 మంది ప్రయాణీకులు వెంటనే చనిపోయారు.

భారత సేనల ధైర్యసాహసాలు

కాంగోలోని భారత రాయబారి ప్రశంస

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6:— కాటంగాలో ఇటీవల ఐక్యరాజ్యసమితి నిర్వహించిన సైనిక చర్యలలో అత్యంత ప్రముఖ పాత్ర వహించిన భారత సైనికదళాలను అభినందిస్తూ వారు ప్రదర్శించిన ధైర్య సాహసాలు ప్రశంసాసూచకంగా కాంగోలోని భారత రాయబారి శ్రీ డి. ఎన్. ఛటర్జీ కోల్వెజిలో విందు జరిపినట్లు నిన్న ఇక్కడికి చేరిన ఒక వర్తమానాన్నిబట్టి తెలుస్తున్నది. శ్రీ ఛటర్జీ ఇటీవల దక్షిణ కాటంగాలో నాయకులతోపాటు పర్యటించారు. ఎలిజబెత్‌విల్‌నుంచి కారులో 200 మైళ్ళ దూరం ప్రయాణంచేసి ఆయన కోల్వెజీకి వెళ్లారు.

ఎలిజబెత్‌విల్‌నుంచి కోల్వెజ్ వరకు గల రహదారి పొడుగున బ్రిగేడియర్ ఆర్. ఎస్. నోరాన్హా నాయకత్వంక్రింద భారత సైన్యాలు కాపలా కాస్తున్నాయి. దిల్‌కుషే నదికి చేరువలో మకాంచేసి ఉన్న భారత ఇంజనీర్లను, అదితర సైనికాధికార్లను కలిసికొని వారితో కొద్దిసేపు ఆయన గడిపారు. లుఫీరా నదిపై వంతెనల నిర్మాణాన్ని అత్యంత శీఘ్రకాలంలో పూర్తిచేసినందుకు భారత ఇంజనీర్లను ఆయన ప్రశంసించారు.

కొత్తగా నిర్మించిన వంతెనలకు యుద్ధరంగంలో అసువులు బాసిన లెఫ్టినెంట్ పి. ప్రెటో, తదితర భారత సైనికుల పేర్లు పెట్టినందుకు ఆయన హర్షం వెల్లడించారు.

స్వరణ్‌సింగ్ ప్రకటన

(1 వ పేజీ తరువాయి)

సర్ శ్రీ బి. పార్థసారథి, సింధునదీజలాల కమిషన్ ప్రతినిధి శ్రీ హెచ్. సి. కాల్‌రా, కాశ్మీర్ వ్యవహారాలశాఖ కార్యదర్శి శ్రీ శంకరప్రసాద్, విదేశ వ్యవహారాల మంత్రిత్వశాఖకు చెందిన శ్రీ బి. యల్. శర్మ, సర్దార్ స్వరణ్‌సింగ్‌వెంట కరాచీ వెళ్లారు.

రావల్పిండి, ఢిల్లీలలో జరిగిన సంప్రతింపులలో ఒక్క కాలేరాతన్న మిగిలినవారంతా పాల్గొన్నారు.

ఇండియా—పాకిస్తాన్ సంప్రతింపులలో, మూడవపక్షం పాల్గొనాలని పాకిస్తాన్ విదేశాంగ మంత్రి శ్రీ భుట్టో నిన్న కరాచీలో కావించిన ప్రకటనపై వ్యాఖ్యానించడానికి ఢిల్లీ అధికార వర్గాలవారు నిరాకరించారు.

ఈ సూచనను భారతదేశం చాలకాలంక్రితమే తిరస్కరించినప్పటికీ, పాకిస్తాన్ ప్రభుత్వం పదేపదే ఇదే సూచన కావిస్తున్నదని మాత్రం పరిశీలకులు వ్యాఖ్యానించారు. గతనెలలో ఢిల్లీలో సంప్రతింపుల అనంతరం విలేఖరులతో మాట్లాడుతూ శ్రీ భుట్టో యీ సూచననే చేశారని, పరిశీలకులు జ్ఞాపకం చేస్తున్నారు.

ఈ సూచనపై భారత ప్రతినిధివర్గ నాయకుడు శ్రీ స్వరణ్‌సింగ్‌ను ఆనాడే ప్రశ్నించగా, తమకు తాముగా ఉభయ పక్షాలు ప్రారంభించిన సంప్రతింపులలో, మూడవపక్షం జోక్యం తగదని, ఆయన స్పష్టీకరించినట్లు మా పాఠకులకు విదితమే.

కాన్‌బెరా, ఫిబ్రవరి 7:— ఆస్ట్రేలియాలోని సోవియట్ రాయబార కార్యాలయ ప్రథమ కార్యదర్శి ఇవాన్ స్క్రిపోవ్‌ను దేశంనుంచి బహిష్కరించడానికి ఆస్ట్రేలియా ప్రభుత్వం నిర్ణయించుకొన్నదని, ఆయన గూఢచార చర్యలలో పాల్గొంటున్నారని, ఆస్ట్రేలియా విదేశ వ్యవహారాలశాఖమంత్రి బార్విక్ ప్రకటించారు.

భారీ విద్యుచ్ఛక్తి పరికరాల ఫ్యాక్టరీని గురించి నిజం ఏమిటి?

హైదరాబాద్ నగరానికి సమీపంలో నెలకొల్పదలచిన భారీ విద్యుచ్ఛక్తి పరికరాల ఫ్యాక్టరీ భవిష్యత్తు అయోమయంగా కన్పిస్తున్నది. ఆ ఫ్యాక్టరీ నిర్మాణ కృషిని నిలిపివేయడానికి కేంద్రం నిర్ణయించినదనీ, ఆ ఫ్యాక్టరీకోసం తొగడ దిగుమతి చేయనున్న యంత్రపరికరాలను మరొకచోటుకు తరలిస్తారనీ రాష్ట్ర పరిశ్రమల మంత్రి ప్రకటన చేసిన తర్వాత ఆ ప్రాజెక్టుకు స్వస్తి చెప్పరన్న మరొకవార్త వచ్చింది.

ఆ ఫ్యాక్టరీ ఉత్పత్తి చేయనున్న విద్యుచ్ఛక్తి పరికరాలకు సంబంధించిన ముఖ్యమయిన సాంకేతిక అంశాలకు సంబంధించిన కొన్ని సందేహాలను ఆ ఫ్యాక్టరీస్థాపనకు తోడ్పడుతున్న చెకోస్లవేకియా సంస్థతో సంప్రతించి తీర్చుకొనేవరకూ పని నిలుపు చేయబడిందనీ, ప్రాజెక్టుకు స్వస్తి జరగదనీ ఆ వార్తను బట్టి తెలుస్తున్నది.

తర్వాత ఆంధ్రప్రదేశ్‌కు చెందిన కొందరు పార్లమెంటు సభ్యులు కేంద్ర భారీపరిశ్రమల మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యంను కలుసుకోగా, ప్రాజెక్టును నిలిపివేయడం కేంద్రం ఉద్దేశం కాదనీ, దానివిషయంలో చేయవలసిన మార్పులను గురించి చర్చించడానికి ఒక అధికార ప్రతినిధివర్గం చెకోస్లవేకియాకు వెడుతున్నదనీ ఆయన చెప్పినట్లు తెలుస్తున్నది. చెకోస్లవేకియా సాంకేతిక నిపుణులు యీ ఫ్యాక్టరీ తయారుచేయబోయే పెద్ద విద్యుచ్ఛక్తి టర్బయిన్లు చేయలేకపోతే రష్యన్ సాంకేతిక నిపుణుల సహాయం తీసుకోడానికి సమాలోచనలు జరుగుతున్నాయని వేరొకవార్త.

జాతీయ అత్యవసర పరిస్థితి కారణంగానూ, ధనాభావంచేతనూ ఆ ఫ్యాక్టరీ స్థాపనకు కేంద్రం స్వస్తిచెప్పిందని హైదరాబాద్‌నుంచి వెలువడిన తొలి ప్రకటనా, కొన్ని సాంకేతిక విషయాలను చెకోస్లవేకియా సంస్థతో చర్చించి సందేహాలు నివృత్తి చేసుకునేవరకూ, లేక వాటికి సమాధానం తేలేవరకూ పని నిలుపుచేయబడింది గాని అసలు ఫ్యాక్టరీకే స్వస్తి చెప్పలేదని అనంతరం వెలువడిన ప్రకటనా సవ్యంగా జరగలేదు. ఈ తికమకకు కారకులెవరోగాని, అది ప్రజాభిమానాన్ని దూరం చేసుకోవడానికి తోడ్పడేది మాత్రమే.

హైదరాబాద్‌లో ఆంధ్రప్రదేశ్‌లో ప్రబలిన ఆశాభంగం, సందిగ్ధం ఎక్కువగా ఉన్న ఇంతవరకు పరిస్థితిని స్పష్టం చేయడానికి ఢిల్లీ పెద్దలు పట్టించుకోలేదు. అనధికార వార్తలు, పత్రికల వూహాగానాలు, కేంద్రమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యంతో మాట్లాడి వచ్చామన్నవారి ప్రకటనలూ తప్ప, ఆ ఫ్యాక్టరీ భవిష్యత్తు గురించిగాని, అసలు ఫ్యాక్టరీ నడుపుతే దానిని హైదరాబాద్‌లోనే నిర్మిస్తారా లేక ఇంకోచోటుకు తరలిస్తారా అన్నవిషయం గురించి అధికారపూర్వకమయిన ప్రకటన చేయడానికి కేంద్రం శ్రద్ధ వహించలేదు.

ప్రస్తుతానికి ఆ ప్రాజెక్టు యథాతథంగా ఉంటుందనీ, లేక స్వస్తి చెప్పబడుతుందా లేక ప్రాజెక్టు ప్రణాళికలో ముఖ్యమయిన మార్పులు జరిగిన తర్వాత కొనసాగించబడుతుందా అన్న విషయాలు చెకొస్లవేకియా వెడుతున్న అధికార ప్రతినిధివర్గం జరిపే సంభాషణల పర్యవసానం మీద ఆధారపడి వుంటుంది.

ఆంధ్రప్రదేశ్‌లో నెలకొల్ప తలపెట్టిన ప్రభుత్వ రంగం భారీ పరిశ్రమ నిర్మాణపు పని తాత్కాలికంగానైనా నిలిచిపోయిందనీ, దాని భవిష్యత్తు అనిశ్చయంగా ఉన్నదన్న ఆందోళన ఈ రాష్ట్రంలో తప్పదు. ఆ ప్రాజెక్టుకు సంబంధించిన కార్యక్రమం [illegible] అయితే అది ఇక్కడినుంచి తరలిపోయే ప్రమాదం లేకుండా నిరోధించడానికి ఏం చేయాలన్నదే ప్రశ్న. ప్రధానమంత్రి యీ విషయంలో జోక్యం కలిగించుకునేటట్లు మనం చేయగలగడం ఒక్కటే తరుణోపాయంగా కనిపిస్తున్నది.

రక్షణ కార్యకలాపాలు యథావిధిగా సాగాలి

కొలంబో సమావేశ ప్రతిపాదనలను భారతదేశం ఆమోదించడం, చైనా "పూర్తిగా" ఆమోదించక పోవడం వల్ల దేశంలో అత్యవసర పరిస్థితి కొంతకాలంపాటు లేదా కొన్నేళ్ళపాటు కొనసాగక తప్పదని ఇప్పుడు స్పష్టపడింది. భారతదేశం చైనాతో సంభాషణలకు సిద్ధపడటానికి ముందు చైనా కొలంబో ప్రతిపాదనలను అంగీకరించాలని భారతదేశం ముందు షరతు విధించినదని మనకు తెలుసు.

చైనా తిరిగి దాడులు ప్రారంభించే ప్రమాదమున్నదని, అందుకు మనం సంసిద్ధంగా ఉండాలని ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ హెచ్చరిక చేశారు. అంటే మన రక్షణ సన్నాహాలు ఎక్కువ శక్తివంతంగా నిర్వహించాలి. దేశంలోని అన్ని ప్రాంతాలలోనూ రక్షణ కృషి చురుకుగా కొనసాగడానికి అవసరమయిన చర్యలన్నీ తీసుకోవాలి. సంఘర్షణ ప్రాంతానికి మనరాష్ట్రం దూరంగా ఉన్నంతమాత్రాన మనం ఏమరుపాటుతో ఉండరాదు.

* * *

క్రిందటి వారాలేఖ విడుదల తర్వాత ఆంధ్రలోని—తూర్పు గోదావరి, పశ్చిమగోదావరి, విశాఖపట్టణం జిల్లాలు రక్షణనిధి విరాళాల సేకరణలో బాగా ముందంజ వేసిన శుభవార్త వచ్చింది. తూర్పుగోదావరి జిల్లా ఇప్పుడు అగ్రస్థానాన్ని అలంకరించింది. పశ్చిమ గోదావరి ద్వితీయ స్థానం సంపాదించింది. మొత్తం వసూళ్ళు ఇప్పుడు షుమారుకోట్ల రూపాయలు మించాయి. నిధిసేకరణ లక్ష్యాన్ని రు. 3న్నర కోట్లు—వచ్చే కొలది రోజులలో సాధించగలం. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి జిల్లాలలో పర్యటించి రక్షణనిధి విరాళాల సేకరణకు విశేష ప్రోత్సాహాన్ని ఇస్తున్నారు.

విరాళాల సేకరణకేమి, రక్షణ కృషి యితర అంశాలు విషయంలోనేమి ప్రతిపక్షాలు ఏమి చేస్తున్నాయన్న ప్రశ్న తిరిగి ఉదయిస్తున్నది. ఈ కార్యకలాపాలు విజయవంతం చేయడం అధికారపక్షం బాధ్యత మాత్రమే అయినట్లూ, విమర్శించడం, తప్పులు పట్టడం ప్రతిపక్షాల పని అయినట్లూ కనిపిస్తున్నది. కాంగ్రెసు పార్టీ ఇతర పక్షాల సహాయ సహకారాలు కోరకపోవడం ఇందుకు కారణమా? లేక దేశాన్ని రక్షించవలసిన బాధ్యత కాంగ్రెసు పార్టీది మాత్రమే అని ప్రతిపక్షాలు భావిస్తున్నాయా?

దేశరక్షణ బాధ్యత ఏ ఒక్క పక్షానిదీ లేక ఒక వర్గ ప్రజలకే కాదు. ఏ ఇతర ప్రజాస్వామిక దేశంలోనైనా అత్యవసర పరిస్థితి ఏర్పడినప్పుడు, జాతీయ భద్రతకు ప్రమాదం వాటిల్లినప్పుడు అన్ని పార్టీలవారు కలిసి ప్రజలలో ధైర్యసాహసాలు పెంపొందించడానికి సమష్టిగా కృషి చేస్తారు. ఈనాడు మనదేశంలో అత్యవసర పరిస్థితి దేశవ్యాప్తంగా ఏర్పడినా, అట్టి వాంఛనీయ ఫలితాలు సిద్ధించలేదు. ప్రభుత్వ పక్ష విధానాలను వ్యవహారవ్వంతనూ ప్రతిపక్షాలు అంగీకరించకపోయినా, రక్షణ కృషి విషయంలో ప్రతిపక్షాల సహాయ సహకారాలను కోరవలసిన బాధ్యత కాంగ్రెసు పక్షానిది. అట్టి సహకారం ఇవ్వడం ప్రతిపక్షాలది అనే విషయం విస్మరించరాదు.

వాలంటీర్ దళాలపని సమన్వయ పరచాలి

గ్రామ వాలంటీరు దళానికి జనవరి 26 న వేడుక రాష్ట్రం అంతటా ప్రారంభోత్సవం జరిగినట్లు వార్తలు వచ్చాయి. ఈ వలంటీరు దళంలో చేరినవారికి తమ విధి బాధ్యతలు అర్థం అయ్యేటట్లు చేయడానికీ, వారి నిమిత్తం సుచితమైన కార్యక్రమాలు రూపొందించడానికి పంచాయతీ సమితులు, గ్రామ పంచాయతీల సభ్యులూ, ప్రభుత్వోద్యోగులూ తగిన జాగ్రత్త తీసుకొన్నారనుకొంటాం. అప్పుడే కార్యక్రమం ఏర్పాటులో పెట్టబడిన శ్రమకు, డబ్బుకు ఫలితాలు ఉంటాయి.

వివిధ గ్రామాలలోనూ లేక కొన్ని గ్రామాలకు కలిపి దళపతులుకు అంటే వలంటీరు దళ నాయకులకు శిక్షణ ఇవ్వడం యీ కార్యక్రమంలోని తొలి అంశం. ఈ నాయకులు విద్యావంతులూ, అనుభవజ్ఞులూ అయి, ప్రభుత్వ శిక్షణతో తాము వ్యవహరించడమేగాక వారి క్రింద గల సిబ్బందికి ప్రాథమిక శిక్షణ అందివ్వ గలిగిన వారుగా ఉండాలి. ఈ దళపతులు ఇతర సభ్యులకు కవాతు, వార్డెంగులలోనూ, ఇచ్చిన ఆదేశాలను నిర్వహించడంలోనూ శిక్షణ ఇవ్వవలసి ఉన్నది. శిక్షణానంతరం, వ్యవసాయ పనులలో రైతులకు తోడ్పడ్డం, చిన్నతరహా నీటివసరుల బాగుసేత, సాంఘిక, వయోజన విద్యాభివృద్ధి, గ్రామపారిశుధ్యం, తదితర కార్య కలాపాలలో సమితులలో విస్తరణాధికారవర్గంతో బాటు వారు కృషి చేయాలి.

ఆ బాధ్యతలన్నింటిలో ప్రస్తుత పరిస్థితి దృష్ట్యా పంట రాబడి హెచ్చింపు, గ్రామ పరిశ్రమల సంస్థాపన, నిర్వహణలు, వయోజన సామూహిక విద్యల అభివృద్ధి ఎంతో ముఖ్యమయినవి. అతి శీతలమయిన యీశాన్య సరిహద్దు ప్రాంతం, లడక్‌లలో ఉన్న మనజవానులకుముఖ్యంగా కావలసిన దుస్తులు తయారుచేయడానికీ, ఉన్ని స్వెట్టర్లు, మేజోళ్ళు అల్లడానికీ, చెడిపోకుండా దీర్ఘకాలం నిలవ వుండే ఆహార వస్తువులు మొదలయిన వాటి తయారీకి గ్రామస్త్రీలను సమీకరించడం కూడ ముఖ్యమే.

వలంటీరు దళ సభ్యులకు ఆ విధులు అప్పగించిన తర్వాత, సమితులస్థాయిలో వివిధ గ్రామాలలో వలంటీరు దళాలు నిర్వహించే కృషిని, జిల్లా స్థాయిలో వివిధ సమితులలో జరిగే కృషిని సమన్వయపరచాలి. ఇందుకు పంచాయతీ రాజ్య సంస్థలకు వ్యవస్థీకరణ విషయంలో విశేషమయిన చాకచక్యం, నేర్పరితనం అవసరం. అంతేకాదు. దేశరక్షణ కృషి అనే ఉమ్మడి బాధ్యతను నిర్వహించడానికి ఆ సంస్థలన్నీ కలిసికట్టుగా కృషిచేయాలి. ఈకార్యక్రమం ఎంతవరకూ జయప్రదంగా మన రాష్ట్రంలో నిర్వహింపబడుతున్నదీ ప్రజలకు తెలియచెప్పడం కూడా చాలా అవసరమే.

వ్యవసాయ విశ్వవిద్యాలయం

రాజేంద్రనగర్‌లో నెలకొల్ప తలపెట్టిన వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని కూడ చతుర్థ ప్రణాళిక వరకూ నిలిపివేయాలన్న నిర్ణయం యీ రాష్ట్రానికి ఆశాభంగం కలిగించింది. ఐతే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆ వ్యవసాయ విశ్వవిద్యాలయ స్థాపన బిల్లును చట్టం చేయడానికి నిర్ణయించడం హర్షదాయకం. కేంద్రంనుంచి

(మిగతా 5 వ పేజీలో)



మునిసిపాలిటీకి పనికిరాకపోతే అసెంబ్లీ కి...

ఈ రోజుల్లో ఫలానివారికి ఫలానా గుణం వుంది—ఫలానాశక్తి వుంది—అనిచెప్పడానికి వీల్లేకుండావుంది. శాంతంగా వుంటున్నవాడే హఠాత్తుగా వీరరసం ప్రదర్శించడం, వీరరసప్రధానుడుగా బైటికి కనిపించేవ్యక్తి సమయంవచ్చేసరికి, 'సలామాలేకం'గాడుగా మారిపోవడం జరుగుతూ వుంటుంది.

'ఆవిడకేం మహాసాధ్వి, సంసారం చేస్తున్నట్టే కనపడదు—అమిత శాంతం' అనుకొన్న ఆవిడే హఠాత్తుగా సర్కస్ గుర్రంలాగా కదనుత్రొక్కడం ప్రారంభిస్తూ వుంటుంది. మరీ మాట్లాడితే—మాతంగి, శివంగిగా మారి కాపురంచేస్తున్న కొంపను కారడవిగా మార్చివెయ్యగలదు... అప్పటి ఆ గాండ్రింపులకు గుండెలు దడదడలాడక తప్పదెంతటివారికైనా!

ఒకవ్యక్తి మన్నుతిన్న పాముల్లే పడివుండవచ్చు కొన్నాళ్లపాటు... అదంతా ఆతనిలో లోటు అని మనం అనుకోవచ్చు. కాని, ఆ మన్ను తిన్నపామే, చివాలున లేచి, నిప్పులు వూదవచ్చు... అందువల్ల గుణాల్ని గురించి, శక్తుల్ని గురించి ఇదమిత్థమని నిర్ణయించడం కష్టం.

ఒకాయన మూడుమాట్లు మునిసిపల్ ఎన్నికల్లో పోటీచేసి చప్పగా ఓడిపోయాడు. ఆవూళ్లో వాళ్లంతా—"అచ్చిరాని పటం" అని కొందరూ "పుచ్చిపోయిన ఘటం" అని కొందరూ ఆక్షేపించడం ప్రారంభించారు. అంటే—పట్టణంలోనే పలుకుబడిలేని అసమర్థుడని తేలిపోయిందిగదా!

అలాటి వ్యక్తి ఏంచేశాడో తెలుసా!.. అదేమిటి ? ఇదేమిటని ? .. ఆ తర్వాత వచ్చిన ఎన్నికల్లో అసెంబ్లీకి నిలబడ్డాడు... దాంతో, అదివరలో వరసగా మూడుసార్లు గెలిచిన ఒక యోధుడుకూలపడ్డాడు. "ఏమిటీ విచిత్రమంటే, విచిత్రమేమి" అందరూ ఆశ్చర్యపోవడం జరిగింది.

మునిసిపాలిటీకి పనికిరాని వ్యక్తి అసెంబ్లీలో [illegible] మూడుసార్లు వరసగా గెలిచిన [illegible] కొట్టాడు. ఇలాటి [illegible] జరుగుతూనే వుంటాయి.

ఎందుకుజరగవు ? జరక్కపోతే ఈ జగత్తులో గమ్మత్తేలేదు. మరి 'కంగారు' మృగం వుంది. 'ఆ ఇదేం పరుగెత్తుతుందిలే' అనుకొంటారు. కాని అది ఒక్కొక్కప్పుడు గుర్రాల్ని కూడా ఓడిస్తుందిట. వాటికివున్న పొడుగైన వెనక కాళ్లతో, అది నలభైమైళ్ల వేగంతో పరుగెత్తగలదట! కాకపోతే ఆ పరుగు చాలా వికృతంగా వుంటుందట... వేగం ప్రధానంగాని వికృతంమాట ఎవరిక్కావాలి ? విజ్ఞానంగల ఎన్ని వికృతపు ముఖాల్ని చూచి మనం సంతోషించడంలేదు ?—

పప్పుకీ, కడుపునొప్పికీ కావాలి సోడావుప్పు

కనుక అవసర సమయంలో,ఆవేశసమయంలో కొన్నికొత్తశక్తులుబయులుదేరుతూవుంటాయి. కొన్ని కొన్ని వస్తువులకు అనేక ప్రయోజనాలుంటాయి. సోడావుప్పు ఉడకని పప్పులో వేయడానికి పనికివస్తుంది. అది ఆరగించి ఆరక్క బాధపడే సమయంలో కడుపునొప్పి మందుగానూ, పనికివస్తుంది.

శొంఠి అజీర్తికి పనికివస్తుంది. తలనొప్పి పట్టుకూ వుపయోగిస్తుంది. ఇంగువ చారుల్లోకి, కూరల్లోకి పనికివస్తుంది.. చెవిలో పోటుకీ పనికివస్తుంది... ఇలా ఒక్కొక్కవస్తువులో అనేక శక్తులుంటాయి. ఆలాగే మనుష్యుల్లో,జంతువుల్లో కూడా!...

కొందరు పెద్దపెద్ద సంస్థల యజమానులుగా వుపయోగపడుతూ వుంటారు. ఇళ్లల్లో 'జవాను'లుగాను రాణిస్తూ వుంటారు. కాకపోతే బైటహోదా బజారుకెక్కుతుంది. ఇంట్లోహోదా వాకిట్లోకూడా రాదు. అడుగు బైటపెడితే అవతారం పూర్తిగా మారే అదృష్టం కొందరికి వుంటుంది. కనుక ఆయన చిత్తవృత్తి కిటికీ చువ్వలానా సొపుగా వుంటుం దనుకోవడాని కెలా వీలు ?

ఒక కుర్రవాణ్ని ఇంటర్‌వ్యూలో ప్రశ్నలు వేస్తూ "మీ నాన్నగారేంచేస్తున్నారు ?" అని ప్రశ్నించారట. "అవసరంవస్తే ఏదిపడితే అదే చేస్తాడు... ఒకటని చెప్పడమెలా ?" అన్నాడుట. నిజమే ఏసమయంలో ఏది చెయ్యాల్సివస్తుందో!

పనులు అవసరాన్నిబట్టి వస్తూ వుంటాయి. శక్తికూడా ఆ అవసరాన్నిబట్టే పెరుగుతూ తరుగుతూ వుంటుంది.

ఈ సందర్భంలో ఏనుగుల శక్తినీ నడకనూ కొంత చెప్పాలి. కడుపునిండా తిని శాంతంగా వున్న సమయంలో ఏనుగు ఒకవేళ నడవాలనుకొని బయలుదేరితే—గంటకు రెండుమైళ్లవేగంతో నడుస్తుందట. అడుక్కీ అడుక్కీ మధ్య రెండు నిముషాలు నిలబడటం, మూడుసార్లు తొండం విసరడం జరుగుతూ వుంటుంది. దీన్ని మనం "గజగమనం అంటాం. స్త్రీలను ఈ స్పీడును బట్టే "మత్తేభయాన" అనడం పరిపాటి అయింది. అంటే అంతకంటే నడవలేరని కాదు అర్థం. అలా నడవడం మంచిదని పెద్దల అభిప్రాయం అయి వుంటుంది.

అంగనలుమాత్రం అంగలువెయ్యలేరా ?

'ఇంట్లో నడిచినా స్త్రీలు శిలవుండంతవరకూ పాదాలు ఇసుకలో కూరుకుపోయినట్లు నడవాలి' అన్నారు పెద్దలు. అలా నడవడంలో అందం వుందని కూడా అనుకొన్నారు పెద్దలు. వారు ఎక్కువగా నడిచేది (పూర్వకాలంమాట) ఇంట్లోనే గనుక గడపలు, గడమంచెలు, గంపలు, గంగాళాలు, అడ్డం వస్తూ వుంటాయి గనుక..కొంచెం మెల్లగా నడవడం మంచిదని కూడా అభిప్రాయపడివుంటారు.

అంతేనేగాని, వారి కాళ్లలో అంతశక్తి వుందని గాని, అంగలు వెయ్యడం వారికి చేతకాదనిగాని తాత్పర్యంకాదు. ఈ సత్యం మత్తేభాలవల్ల రుజువవుతుంది. మామూలు సమయంలో గంటకు రెండుమైళ్ల వేగంతో గమనం సాగించే గజసంతతి, ఆకలి సమయంలో మరింత స్పీడు పెట్టగలవట. గంటకు 4 మైళ్లవరకూ వెళ్లగలవట. అంటే మనిషి స్పీడుతో సమానంగా నడవగల వన్నమాట.

అయితే ఇలా ఎంతసేపో నడవలేవు. కొంతసేపటికి అలసట్లగానే అలసి తూలిపోతాయట. 'శివాపుమన్' అనే ఆయన ఇభరాజాల నడకల్ని గురించి ప్రస్తావిస్తూ చెప్పాడు... "ఏనుగులకు పెద్ద శరీరమిచ్చాడు భగవంతుడు. అంత శరీరానికి తగినంత పెద్దకాళ్లు ఇవ్వలేదు. ఆ ప్రకారం ఆలోచిస్తే ఏనుగుకాళ్లు పొట్టివనే చెప్పాలి.

కాని వాటికి తిక్కవుట్టినప్పుడు, ఆ పొట్టి కాళ్లతోనే, ఆ గుట్టశరీరాన్ని మోసుకొంటూ, గంటకు పాతికమైళ్ల స్పీడున పరుగెత్తగలవు, ఏనుగులకు మెల్లగా నడవడం అలవాటుమాత్రమే గాని, అంతకుమించి నడవలేవనికాదు" అన్నాడు.

స్త్రీల విషయంలోనూ అంతే మందగమనం, సౌందర్యంకోసం, సౌకర్యంకోసం మాత్రమే! స్త్రీ పురుషుడి అడుగుల్లో అడుగులు వేస్తూ నడవాలన్నారు పెద్దలు. కనుక ఆ అడుగులు సరిగ్గా చూసుకొని, తన అడుగులు అందులో ఆతుక్కొనేలాగా వేస్తూ పోవడంలో గమనం మందగించక ఏమవుతుంది!

కనిపించని శక్తులు కథావస్తువులు

అందువల్ల మందంగా వుండటం, చైతన్యంలో పటం ఇవన్నీ మామూలుగా జరిగే విషయాలే! వీటి అన్నిటికీ మూలకారణం, అవసరం, ఆశా—కొన్నిట్లో ఆశయం. నిజానికి కొందరు సిగరెట్లకు పరుగెత్తడంలో వుండే స్పీడు, చింతపండుకోసం బయలుదేరితే వుండదు.

ఆఫీసులకు వెళ్లేవారికి పదోతారీఖు వరకూ వుండే స్పీడు, ఆ తర్వాత వుండదు. పత్రికా విలేఖరుల విషయం తీసుకుంటే, 'టీపార్టీ'లకు బయలుదేరేటప్పుడుండే స్పీడు, వట్టి మీటింగ్‌లకు వెళ్లేటప్పుడు కనిపించదు.

మా మల్లినాథసూరిగారు అంటూ వుండేవారు: "టీపార్టీలంటూ పెట్టకపోతే...మీటింగ్‌లకు వెళ్లి వాళ్ల సోదంతా ఎవడు వింటాడు. ఏదో తింటాడు గనుక ఆ మొహమాటావ కొంతసేపు వుంటాడు. లేకపోతే, డొల్లకడుపులతో, డొక్కుముఖాలతో, వాళ్లుచెప్పే ఆధ్యాత్మిక చింతనలన్నిటినీ ఆలకించే వోపిక ఎక్కడుంటుంది! తిన్నది అరిగేదే విన్నది సరిగా వినిపించదుగదా! అందుకే అలా కూర్చోవడం" ఆయన కిష్టం వొచ్చింది చెప్పనీ.. మనకేం! అని. ఆవే తిన్నది అరిగిన తర్వాత కూడా చెపుతుంటే...పాడి సున్ని పిండి వొంటినిపేసి నలుస్తున్నట్లుండి, మంటలు పుట్టుకొస్తుంది" అని.

కొన్ని కొన్ని శబ్దాలకు, నానార్థాలున్నట్లుగానే, మానవ జీవితాలకూ, జంతు జీవితాలకూ విచిత్రశక్తులుంటాయి. కొన్ని బైటికి కనిపిస్తాయి. కనపడని శక్తులు [illegible] వుంటాయి.

—రాహూరు

మాస్వేచ్ఛను మేము కాపాడుకొంటామని భారతీయులు ఒకప్పుడు ప్రతిజ్ఞ చేశారు. నిజానికిది అవసరమే.

ఆయినా, ఎప్పటి కప్పుడు మనలను మనం విమర్శించుకొనవలసి వుంటుంది. ఎప్పటికప్పుడు సింహావలోకనం చేసుకొనవలసి వుంటుంది.

మనలను మనం మరిచిపోవడం ఎలా అసాధ్యమో, అసంభవమో అలాగే మన దేశ స్వేచ్ఛాస్వాతంత్ర్యాల సంరక్షణ సంగతిని మరిచిపోవడం కూడా అసాధ్యమూ, అసంభవమూ.

కాని, అంతకంటే భిన్నమైనదానిలో పడి [illegible] ప్రమాదం లేకపోలేదు.

అందుకు ఇటీవలి చరిత్రే నిదర్శనం.

స్వతంత్రులమైపోగానే స్వతంత్ర వీరుల నారాధించడం, బహూకరించడం వగైరాలే ప్రధాన పనులనుకున్నాం.అంతేకాని స్వతంత్ర వీరులు చేయవలసిన దింకా కలదని అనుకోలేదు.

స్వేచ్ఛ సంపాదించుకుంటే సరికాదు. దానిని నిలబెట్టుకొనేందుకు చేయవలసింది చాలా ఉన్నదన్న సంగతిని కూడా మనం దాదాపు మరచిపోయాం.

అందుకు తగిన ఫలితం అనుభవించాం.

దొంగచాటుగానైనాసరే మన భూమిని పరశత్రువులు ఆక్రమించుకొన్నారు.

ఆ తర్వాతనైనా మన కీసంగతి గట్టిగాబోధపడలేదు.

ఒకొక్కప్పుడట్లా అత్యమూల్యమైన వానినే మరచిపోతుంటాం గనుక అప్పుడప్పుడూ వానిని జ్ఞాపకం చేసుకుంటూ ఉండడం కూడా అవసరమే.

* * *

ఇంతా అయినా వెనుకనైనా మనం కొంత అప్రమత్తతను అలవరచుకోవడం ముఖ్యం.

ఇల్లలుకగానే పండుగ కాదు.

అలాగే ఇల్లలుకకుండానే పండుగాకాదు.

కొన్ని ప్రాథమిక వ్యవహారాలను సాధించడం కొన్ని తరవాతి మహోదర్మాల పరిగణనకు ప్రాతిపదిక అవుతుంది.

కేవలం ప్రతిజ్ఞలతోనే ఏమీకాదు.

వట్టి ఉత్సాహోద్రేక ప్రదర్శనలతోనూ సర్వం పూర్తికాదు.

కాని, అవి లేకుండా ఎలాగూ ఏదీ జరుగదు

ఆ దృష్టితో చూచినప్పుడు మరొకమారు మన జాతి జాతి తన మనుగడను నిలుపుకోనేందుకై మరొకమారు కంకణం కట్టుకొనడం, మరొకమారు అందుకు ప్రతినబూనడం మెచ్చుకోదగినదే.

* * *

వయోవాళ్ళు ప్రాప్తకాలజ్ఞతా అని అంటూ ఉంటారు.

అందుకు మూడు చేపలకథ ఒకటి చెప్తారు.

అవసరం వచ్చినప్పుడు చూచుకుందాంలే అన్న ధీమా ఉండడం మంచిదే.

కాని అందుతోపాటు అవసరం వస్తున్నదందుకు తగిన రీతిగా చూచుకొనగల చేవ కూడా ఉండాలి.

అదొక నాటిలోనో, ఒక పూటలోనో వచ్చేది కాదు.

దప్పి ఆయినప్పుడు బావులు త్రవ్వుకొనడం ఆరంభించడం ఏమంత దూరదృష్టిని కనపరచదు.

అయితే కనీసం అప్పుడైనా బావి మీదకు దృష్టి మరలడం కూడా ఒకవిధంగా అభినందనీయమే.

అప్పటికీ ఆకసంవేపు చూస్తూ మబ్బుల కోసం వీక్షించడంకంటే అది కొంతనయమే కదా?

మరి ఈ లక్షణం మనలో చాలావరకు జీర్ణించిపోయి ఉందనుకుంటాము.

అన్నీ శిరా మెడకు తగులుకొనే దశకు వచ్చే దాకా, మనం వానిని గురించి ఆలోచించం.

అయితే ఆ స్థితిలో మటుకు గబగబా కాన్ని కళ్ళు నులుముకొని అవులించి లేచి ముందుకు నడవకుండా మాత్రం ఉండం.

* * *

ఏమైనా ఒకసారి లేచి విలువన్న తర్వాత మాత్రం మనజాతి నెహ్రూ ప్రధాని అన్నట్లు అభేద్యమే.

ఎవరెంత బలసంపదలు సంపాదించుకొని సమాయత్తమై వచ్చినా మన నేల మదదిగుక దానిని స్వాహా చేయ జూచినప్పుడు మట్టుకు వారు, ఆశాభంగం చెందక తప్పదు.

మనకు ఏది ప్రియమైనా ఏది కాకపోయినా మాతృదేశం మటుకు మహాప్రియం.

మనదేశంకోసం మనం సర్వస్వత్యాగం చేయడానికైనా సన్నద్ధులమవుతాం

మనలో మనకు చాలా విభేదాలు, విద్వేషాలు ఉండవచ్చు.

మనలో మనకు విపరీతమైన అభిప్రాయ భేదాలూ అవి వుండవచ్చు.

ఏమైనా మామీదకు ఎవరైనా వస్తేమటుకు మేము నూటా అయిదుగురం అని ధర్మరాజన్నాడంటారే అదీ మన వరుస.

అదే మన సంప్రదాయం మరి!

అందువల్లనే ఇంతకాలంగా ఇన్ని ఒడుదుడుకులు వచ్చినా మనదేశంలో ఏకీభావమున్నది ఉండనే ఉంటున్నది.

ఎన్ని ఉప్పెనలు ఎంత ఆకసమెత్తు అలలతో వచ్చినా మన గడ్డ అలా కరిగిపోకుండా నిలిచిఉండనే ఉంటున్నది.

ఎన్ని ఏ దిక్కుగాలులు ఎంత భీషణంగా వీచినా మన మాతృమహీరుహం అలా వూడలు దిగి వనాంతరంలా నిలబడి చెక్కు చెదరకుండా ఉండనే ఉంటున్నది.

* * *

ఈశికెటుకు తెలియక వీరంతా చిన్నాభిన్నమైపోయిన చిట్టెలుకలజాతి లాంటిదనుకొని మహాగజం వచ్చిపడినా దాని అంతుచూచి కానీ మన ప్రజ వదలదు.

మన సోమరితనమంతా ఆ సమయం వచ్చేవరకే. మన నిర్వ్యాపారతంతా ఆ క్షణం వచ్చేవరకే.

అవసరం రాగానే అంతా అన్నీ వదిలిపెట్టి నడుము బిగించి పాలికేక వేసి కదనరంగానికి రావడం ఈనాటిదీ, ఆనాటిదీ కాదు —

—విశ్వం

పడవ ప్రమాదంలో 6 మంది మృతి

కర్నూల్, ఫిబ్రవరి 7:— ఇక్కడకు మూడు మైళ్ల దూరంలోగల సందనగడ్డ సమీపంలో పదిమందిగల ఒక కుటుంబం కాళినదిపై నాటు పడవలో ప్రయాణం చేస్తూఉండగా ఆ పడవ బోల్తాకొట్టగా ఆరుగురు మరణించారు. వారిలో నలుగురు స్త్రీలు. మిగతా నలుగురిని ఆసుపత్రిలో చేర్చారు.

ఆ శవాలపైన దావాపు రు. 8,000 లు దొరికాయి.

సదాశివగడ్‌కు చెందిన ఈ కుటుంబం గత రెండు దశాబ్దాలుగా ఇరాన్‌లో వుంటూ పక్షం రోజుల క్రితమే ఒక వివాహం సందర్భంలో ఈదేశానికి వచ్చేశారు.

హైదరాబాద్‌లో శునక ప్రదర్శన

మంత్రి శ్రీ పి.వి.జి. రాజు అధ్యక్షతన

హైదరాబాద్, ఫిబ్రవరి 7:—శునకానికివున్న విశ్వాసం మనిషికి వుంటే అతడు తప్పక గొప్పవాడు కాగలడని విద్యామంత్రి శ్రీ పి. వి. జి. రాజు నిన్న రాత్రి ఇక్కడ అన్నారు.

అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనలో జరిగిన శునక ప్రదర్శనకు ఆయన అధ్యక్షత వహించారు.

శునకాలు చాలా విశ్వాసం గలజంతువులనీ, మహాభారతంలోకూడా వాటి ప్రత్యేకగుణాలను [illegible]వారని ఆయన అన్నారు.

శునక ప్రదర్శన సంఘం అధ్యక్షుడు డాక్టర్ పి. ఎం. ఎస్. నాయుడు స్వాగతం చెప్పారు.

డాక్టర్ అహ్మద్ ఉద్దీన్ నివేదిక చదివారు.

మంత్రి శ్రీ పి. వి.జి.రాజు బహుమతులు పంచారు.

శ్రీ దయాకర్ శాస్త్రి అభినందనలు తెలిపారు.

దేశరక్షణ కృషిలో విద్యార్థుల ముందంజ

వేల సంఖ్యలో ఎన్. సి. సి. దళాలలో చేరడమేగాక రక్షణ నిధికి ధనాన్ని, రక్తాన్ని ధారపోస్తున్న వైనం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7:—

దేశరక్షణ కృషిలో విద్యార్థిలోకం అందరికంటె ముందు నిలిచి అగ్రగామిత్వం వహించింది.

మాతృభూమి రక్షణకై దేశం నలుమూలలలోని విద్యార్థులు నడుములుబిగించి పనిచేయడమేగాక రక్షణనిధికి విరివిగా విరాళాలు సమర్పిస్తున్నట్లు, తమ రక్తాన్నికూడా దానంచేస్తున్నట్లు ఏరోజుకారోజు ఇక్కడికి చేరుతున్న వార్తలు తెలుపుతున్నవి.

ప్రధాని నెహ్రూ పిలుపును శిరసావహించి వేలాది విద్యార్థులు మహోత్సాహంతో ఎన్. సి. సి. దళాలలో చేరారు.

విద్యార్థి లోకంలో వెల్లువెత్తుతున్న ఈ సద్యోత్సాహానికి జాదవ్‌పూర్ యూనివర్సిటీ విద్యార్థులను ఒక ప్రత్యక్ష నిదర్శనంగా పేర్కొనవచ్చు. ఈ యూనివర్సిటీలోకి వేలమంది విద్యార్థులు సైనిక శిక్షణ పొందుతున్నారు గైర్‌హాజరైన విద్యార్థి మచ్చుకు ఒక్కడుకూడా లేడు.

కేరళలో ఎన్. సి. సి. దళాల సంఖ్యను నూటికి నూరుపాళ్లు పెంచడానికి చర్యలు గైకొనబడినవి. ప్రతి ఒక్క విద్యార్థి ఎన్. సి. సి. లో తప్పనిసరిగా శిక్షణ పొందితీరాలి. కేరళ యూనివర్సిటీ దీన్ని నిర్బంధ సూత్రంగా ప్రవేశపెట్టింది. విద్యార్థినులు కూడా ఎన్. సి. సి. లో గాని, లేక జాతీయ రక్షణకు తోడ్పడగల ఇతర కార్యక్రమాలలోగాని శిక్షణ పొందాలి.

మిలటరీ సర్వీసులో చేరే విద్యార్థులకు ప్రత్యేక సౌకర్యాలను కల్పించే విషయంలో పంజాబ్ యూనివర్సిటీ అందరికంటె ముందంజ వేసింది. మిలటరీ సర్వీసులో చేరినఫలితంగా చదువుకు అంతరాయం ఏర్పడిన విద్యార్థులకు పరీక్షలకు హాజరు కావలసిన అగత్యం లేకుండా ఒక ప్రత్యేక కమిటీ సిఫార్సుపై డిగ్రీలు మంజూరు చేయడానికి యూనివర్సిటీ అధికారులు నిర్ణయించారు. ప్రైవేటుగా పరీక్షలకు హాజరు కావడానికి డబ్బుకట్టి, మిలిటరీ సర్వీసులో చేరిన ఫలితంగా అందుకు వీలులేని ప్రీ—యూనివర్సిటీ, విద్యార్థులకు డబ్బు వాపసు చేయడానికి కూడా నిర్ణయించారు.

రక్షణనిధికి విరాళాలు ఇవ్వడంలో కూడా విద్యార్థిలోకం తామెవరికీ వెనుకబడి లేమని నిరూపించుకున్నది.

విక్రమ యూనివర్సిటీకి చెందిన 5,600 మంది విద్యార్థులు కాన్వకేషన్‌కు హాజరుకాకుండా పోస్టుద్వారా డిగ్రీలు తెప్పించుకొని, దాని మూలంగా ఆదాచేసిన సొమ్మును రక్షణనిధికి సమర్పించారు. ఢిల్లీలోని ఒక పాఠశాల రక్షణ నిధికి 30 వేల రూపాయలు సేకరించింది. ఆ పాఠశాలలో ఈ యేడాది బహుమతులు అందుకున్న విద్యార్థులంతా బహుమతి సొమ్మును రక్షణనిధికి సమర్పించారు.

పైసానిధి

కేరళ రాష్ట్రంలో కన్ననూరులోని స్కూలు పిల్లలు ప్రారంభించిన 'పైసా నిధి' ఉద్యమం మెల్లిమెల్లిగా రాష్ట్రం అంతటా వ్యాపించింది. పాఠశాలల్లోని ప్రతి బాలుడు, ప్రతి బాలిక రోజుకొక నయాపైసా చొప్పున నిల్వచేసి రక్షణ నిధికి దాన్ని సమర్పిస్తున్నారు.

మధ్యప్రదేశ్‌లో ఘుటుకూ అనే గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలోని బాలబాలికలు ఆదివారంనాడు పొలంలో పనిచేసి తద్వారా సంపాదించిన 27 రూపాయల మొత్తాన్ని సైనికుల సంక్షేమం నిమిత్తం నేరుగా ప్రధాని నెహ్రూకు మనియార్డరుద్వారా పంపించారు.

అహమ్మదాబాద్‌లో అంధ పాఠశాలలోని విద్యార్థులు వారానికి ఒకపూట భోజనం మాని వేసి తద్వారా మిగిల్చిన డబ్బును రక్షణనిధికై సమర్పిస్తున్నారు. అంధ విద్యార్థులు రక్తదానం చెయ్యడానికి కూడా నిర్ణయించుకున్నారు.

ఢిల్లీలోని 15 కళాశాలల్లోని 50 మంది విద్యార్థులు జమునా వంతెన నిర్మాణంలో కార్మికులుగా పనిచేశారు.

కురుక్షేత్ర యూనివర్సిటీలోని విద్యార్థినులు, మహిళా అధ్యాపకులు జవాన్లకు ఉన్ని దుస్తులు అల్లి అందజేస్తున్నారు. దేశంలో మిగతా అన్ని ప్రాంతాలలో కూడా విద్యార్థినులు అనేకమంది దేశ రక్షణ కృషిలో యథాశక్తి చేయూత నివ్వడానికి ముందుకు వస్తున్నారు. ఉన్ని దుస్తులు అల్లడమేగాక కొన్నిచోట్ల నర్సులుగా కూడా పనిచేస్తున్నారు. సైనిక కేంద్రాలవద్ద కాంటీన్లు నడుపుతున్నారు.

టోక్యో, ఫిబ్రవరి 7:— జపాన్ సముద్ర ప్రాంతాలలో అమెరికా అణుశక్తి జలాంతర్గాములు సంచరించడంవల్ల దూరప్రాచ్యానికి ప్రమాదం తటస్థించినదని, సోవియట్ ప్రభుత్వం, జపాన్ ప్రభుత్వానికి తన నిరసన ప్రకటిస్తూ ఒకపత్రం అందచేసినట్లు విశ్వసనీయంగా తెలియవచ్చింది.

క్యూబా సంక్షోభనివారణకై ప్రయత్నించిన సోవియట్ ప్రభుత్వం, జపాన్ సముద్రతీరాలలో అమెరికా జలాంతర్గాములు సంచరిస్తూ శాంతికి ప్రమాదం తెచ్చిపెడుతూ వుండగా, [illegible] చూస్తూ ఊరుకోజాలదని రష్యా తన పత్రంలో వివరించింది.

కృష్ణా - గోదావరి నదీ జలాలు

కేంద్ర,మహారాష్ట్ర ప్రతినిధి వర్గాల చర్చలు నేడే ప్రారంభం

బొంబాయి, ఫిబ్రవరి 7:— గుల్హాటి కమిషన్‌నివేదికపై కృష్ణా - గోదావరినదిజలాలపై భారత, మహారాష్ట్ర ప్రభుత్వాలమధ్య రేపు ఉన్నతస్థాయి చర్చలు ప్రారంభమవుతాయి.

భారతప్రభుత్వ ప్రతినిధి వర్గానికి కేంద్ర ఇరిగేషన్ మంత్రి శ్రీ హఫీజ్ మహమ్మద్ ఇబ్రహీం నాయకత్వం వహిస్తారు. ఈ ప్రతినిధి వర్గంలో స్టేట్ మంత్రి శ్రీ జి. ఎ. అలగేశన్, ఏడుగురు సీనియర్ ఉద్యోగులుకూడా వుంటారు.

మహారాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధి వర్గానికి ముఖ్యమంత్రి శ్రీ యం. యస్. కన్నంవార్ నాయకత్వం వహిస్తారు. ఈ ప్రతినిధివర్గంలో రాష్ట్ర ఇరిగేషన్ మంత్రి శ్రీ యస్. బి.చవాన్, ఆర్థికమంత్రి శ్రీ యస్. జి. బార్వే, ఇరిగేషన్ ఉపమంత్రి శ్రీ మధుసూదన వైరాలే కూడ వుంటారు.

ఈ చర్చలు శనివారంనాడుకూడా కొనసాగుతాయి.

కేంద్రప్రభుత్వ ప్రతినిధివర్గం గోనివద్దే ప్రతిపాదనల స్వభావాన్ని గూర్చి తమ కేమీ తెలియదని రాష్ట్ర మంత్రివర్గ ప్రతినిధి ఒకరన్నారు.

ఇండోనీషియాచే పశ్చిమ ఇరియన్ పరిపాలన స్వీకరణ

వచ్చే మేనెల లోపున జరగడానికి ఏర్పాటు

జకార్తా, ఫిబ్రవరి 7 — వచ్చే మే నెల లోపున పశ్చిమ ఇరియన్ పరిపాలనా బాధ్యతను ఇండోనీషియా లాంఛనప్రాయంగా స్వీకరించడానికి మిత్రరాజ్యసమితి అంగీకరించినట్లు ఇండోనీసియా విదేశాంగమంత్రి డాక్టర్ సుబాంద్రియో ప్రకటించారు.

డాక్టర్ సుబాంద్రియో, మిత్రరాజ్యసమితి సహాయకార్యదర్శి శ్రీ సి. వి. నరసింహంతో ప్రసంగించిన పిమ్మట పత్రికా విలేఖరులతో ప్రసంగిస్తూ పశ్చిమ ఇరియన్ స్వీకర్ణకై, శ్రీ నరసింహం, మిత్రరాజ్యసమితి ప్రధానకార్యదర్శి యుథాంట్‌తో సంభాషించిన పిమ్మట ఒక తేదీ నిర్ణయింపబడగలదని వివరించారు.

ఇంతకుముందు జరిగిన ఒప్పందం ప్రకారం మాజీ డచ్చి ప్రాంతమైన పశ్చిమ ఇరియన్‌ను సమితివద్దనుంచి మే ఒకటవతేదీన ఇండోనీసియా స్వీకరించడానికి ఏర్పాటు జరిగింది.

ఫ్రాన్సు - జర్మనీ రక్షణ సంధిపై రష్యా హెచ్చరిక

ముఖ్యంగా యూరోప్‌లో శాంతి విచ్ఛిత్తికే ఉద్దేశించబడినదని విమర్శ

మాస్కో, ఫిబ్రవరి 7—

ఫ్రాన్సు, జర్మనీలు ఇటీవల చేసుకొన్నది "యుద్ధపు ఒడంబడిక" అని, కాగా మొత్తంమీద తమ రక్షణపాటవాన్ని హెచ్చించుకోడానికి కమ్యూనిస్టు రాజ్యాలు కొత్తచర్యలను తీసుకోగలవని సోవియట్ యూనియన్ ఫ్రాన్సు, జర్మనీలకు తెలిపినట్లు టాస్ వార్తా సంస్థ నేడు ప్రకటించింది.

గట్టి పునాదులులేని యూరోపియన్ శాంతి సౌధాన్ని కూల్చి వేయడం కోసమే ఈ ఒడంబడిక వుద్దేశించ బడిందని పారిస్, బాన్‌లకు అందజేసిన సందేశాలలో రష్యా పేర్కొన్నది.

ఫ్రెంచి జర్మన్ నాయకులు యూరోప్ రెండు సైనిక శిబిరాలుగా మారి ఒక శిబిరంపై మరొక శిబిరం రాకెట్లు ప్రయోగించుకొంటూ వుండాలనే కోరుతున్నారనీ, సోవియట్ యూనియన్, దాని మిత్రరాజ్యాలు దీని అర్థాన్ని గ్రహించి తమ రక్షణలను అభివృద్ధి చేసుకోవలసి వుంటుందనీ రష్యా తన సందేశాలలో పేర్కొన్నది.

ఈ ఒడంబడిక ఫ్రాన్సు, జర్మనీల మధ్య సన్నిహితమైన సైనిక రాజకీయ సంబంధాలను నిరూపిస్తున్నవని ఈ సందేశాలు పేర్కొన్నవి.

ముఖ్యంగా యూరోప్‌లో అంతర్జాతీయ ఉద్రిక్తతలను హెచ్చించడానికి, ప్రజల శాంతి భద్రతలను భంగపుచ్చడానికి ఈ ఒడంబడిక ఉపకరించగలదు'' అని కూడా 'టాస్' వార్తాసంస్థ అన్నది.

శత్రువును ప్రతిఘటించడానికి సర్వవిధాలా ఆయత్తంకావాలి

—రక్షణ మంత్రి శ్రీ చవన్ ఉద్బోధ

కలకత్తా, ఫిబ్రవరి 7:—

శత్రువును ప్రతిఘటించడానికి భారతదేశం ఆర్థికంగా వైజ్ఞానికంగా బలోపేతం కావలసి వుంటుందని, రక్షణమంత్రి శ్రీ చవన్, నేడిచ్చట వైద్యశాల, వైద్యశాస్త్రపరిశోధన సంస్థ భవనానికి శంకుస్థాపనకావిస్తూ ఉద్ఘాటించారు.

దేశంలో గొప్ప సైన్యాధిపతులున్నంత మాత్రాన సరిపోదు, గొప్ప శాస్త్రజ్ఞులున్నూ అవసరము, [illegible] శత్రువును [illegible] అని ఆయన అన్నారు.

[illegible]

[illegible]

శ్రీకాకుళంజిల్లా పరిషత్తు చైర్మన్‌పదవి

హైదరాబాద్, ఫిబ్రవరి 7:—శ్రీకాకుళం జిల్లా పరిషత్తుకు చైర్మన్‌గా ఎవర్ని నిర్ణయించాలో చర్చించడానికి గాను రాష్ట్ర ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఆ జిల్లానుంచి ఎన్నికైన అరుగురు శాసనసభ్యులను తనను కలుసుకోవలసినదిగా ఆహ్వానాలు పంపారు. శ్రీయుతులు టి. రాజగోపాలరావు, కె. పున్నయ్య, ఎ. కృష్ణమూర్తినాయుడు (జిల్లా పరిషత్తు ఉపాధ్యక్షుడు) ఎ. పాపారావు, లుకలాపు లక్ష్మణదాసు, కుప్పం [illegible]నాయుడును ఆయన ఆహ్వానించారు.

ఫిబ్రవరి 14 వ తేదీన జిల్లా పరిషత్తు అధ్యక్ష పదవికి ఎన్నిక జరుగుతుంది.

కాంగోలో సమితి సైనిక కార్యకలాపాలు

చాలావరకు పూర్తిఅయినవని, సేనల ఉపసంహరణ దశలవారీగా కొనసాగగలదని ఊథాంట్ ప్రకటన

మిత్రరాజ్యసమితి, ఫిబ్రవరి 6:—

కాంగోలో మిత్రరాజ్యసమితి తలపెట్టిన కార్యక్రమం చాలా వరకు పూర్తిఅయిందని, సైన్యాల ఉపసంహరణ జరిగే వరకు పరిస్థితిని కొంతకాలం కనిపెట్టి చూడవలసిఉంటుందని సమితి కార్యదర్శి శ్రీ థాంట్ భద్రతాసంఘానికి సమర్పించిన ఒక నివేదికలో తెలియజేశారు.

కాంగోలో ఆఖరు పరోక్ష [illegible] సమితి సైన్యాలను కొంత పరిమిత స్థాయిలో నైనా అక్కడ ఉంచవలసి ఉంటుందని ఆయన అన్నారు.

సమితి సైనికచర్యలు తీసుకునే పట్టం పూర్తి అయిందని, అయితే సమితి దళాలను వెంటనే అక్కడినుంచి తరలించడం జరగదని శ్రీ థాంట్ అన్నారు.

ఈ కార్యక్రమం దశలవారీగా జరుగుతుందని, దీన్ని ఏవిధంగా నిర్వహించవలసినదీ వివరాలు రూపొందించబడుతున్నవని, ఫిబ్రవరి నెలాఖరు నాటికి మొదటి దశ కార్యక్రమంపై నిర్ణయాలు జరుగగలవని ఆయన అన్నారు.

కమ్యూనిస్టు చైనాచే అణ్వస్త్ర పరీక్షలు

జపాన్ ప్రధాని ప్రకటన

టోకియో, ఫిబ్రవరి 7:— కమ్యూనిస్టు చైనా "ఒకటి, రెండు సంవత్సరాలలో" అణ్వస్త్ర పాటవ పరీక్షలు జరపవచ్చని తనకు తెలియవచ్చిందని జపాన్ ప్రధాని శ్రీ హయాటో ఇకేడా నిన్న ఇక్కడ విశదం చేశారు.

పార్లమెంటు బడ్జెట్ ఉపసంఘం సమావేశంలో ప్రతికూలపక్ష సభ్యుడు శ్రీ జోటారో యామగూచీ అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ కమ్యూనిస్టు చైనా రెండు మూడేళ్ళలో అణ్వస్త్ర పాటవ పరీక్షలు జరిపినప్పటికీ, అది యుద్ధావసరాలకు అణ్వస్త్రాలను నిల్వచేసుకోడానికి పదేళ్ళు పట్టగలదని ప్రధాని ఇకేడా వివరించారు.

ఆఫ్రికా-ఆసియాసభకు దక్షిణాఫ్రికా ప్రతినిధివర్గం

సభ్యుల హర్షం

మోషి, ఫిబ్రవరి 7:— నిషేధింపబడిన ఆఫ్రికన్ నేషనల్ కాంగ్రెసుకు చెందిన ప్రతినిధి వర్గానికి నిన్న యిచ్చట ఆఫ్రికా—ఆసియా దేశాలమహాసభ హృదయపూర్వకంగా స్వాగతమిచ్చింది.

దక్షిణాఫ్రికా ప్రజల విముక్తికై సహాయం చేయవలసినదిగా ప్రతినిధివర్గ నాయకుడు ఆలివర్ టాంబో నిన్న మహాసభ ప్రతినిధులను విజ్ఞప్తి చేయగా, ప్రతినిధులు హర్షధ్వానాలతో ఆయన ఉపన్యాసాన్ని ఆలకించారు.

ప్రతినిధివర్గంలో [illegible], మకివాన్, అంబ్రోసెమకివాన్, [illegible], నూసెన్ కోటాన్‌లు వున్నారు. దక్షిణాఫ్రికా ఇండియన్ కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ యూసఫ్‌దాదూ, కూడా పరిశీలకునిగా మహాసభకు హాజరయినారు.

శ్రీ ఆలపాటి ప్రకటన

(1 వ పేజీ తరువాయి)

ప్రభుత్వానికి జీవితబీమా కార్పొరేషన్ ఋణాలు ఇస్తుందనీ ఆయన ఆంధ్రప్రభ విలేఖరికి చెప్పారు.

జీవితబీమా కార్పొరేషన్ ఇందుకు 14 కోట్ల రూపాయలు ఇవ్వవచ్చును. అందులో ఆంధ్రప్రదేశ్‌కు ఒక కోటి రూపాయలు లభ్యం అవుతుంది. శ్రీ ఆలపాటి వెంకటరామయ్య కేంద్ర గృహనిర్మాణశాఖ మంత్రి శ్రీ మెహర్‌చంద్ ఖన్నాను కలుసుకున్నారు. ఆంధ్రప్రదేశ్ ఒక కోటి రూపాయల పథకాలను పంపించ గలదని శ్రీ వెంకటరామయ్య శ్రీ ఖన్నాకు చెప్పారు. ఆయన ఆ పథకాలను తప్పక పరిశీలించగలమని చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ హౌసింగ్ బోర్డు త్వరలో ఆంధ్రప్రాంతంలో కూడా గృహనిర్మాణ పథకాలను అమలు జరుపుతుందని శ్రీ వెంకటరామయ్య చెప్పారు.

న్యూయార్కు ప్రత్తి

న్యూయార్కు, ఫిబ్రవరి 7:—

నేటి ఓపెనింగ్	34.64
నేటి క్లోజింగ్	34.60

ధాన్యోత్పత్తి అధికంచేయడానికి విస్తృత పథకం

ఆంధ్రప్రదేశ్‌లో 5 జిల్లాలలో అమలుకు నిర్ణయం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7:— దేశంలోని పదకొండు రాష్ట్రాలలో గల 4 జిల్లాలలో ధాన్యోత్పత్తిని అధికం చేయడానికి నిర్ణయించినట్లుగా ఇక్కడ తెలిసింది. ఆంధ్రప్రదేశ్‌లో నెల్లూరు, కృష్ణా, తూర్పుగోదావరి, గుంటూరు, శ్రీకాకుళం జిల్లాలలో ఈ పథకాన్ని అమలు జరపడానికి నిర్ణయించారు.

ప్రత్తి, నూనెగింజలు, మొక్కజొన్న, పప్పుధాన్యాల పంటలను కూడా అభివృద్ధి చేయడానికి విస్తృత కార్యక్రమం అమలు జరపాలని నిర్ణయించారు కూడా.

రక్షణపరిశ్రమ ఏర్పాటు

ప్రభుత్వ విధానంపై శ్రీ రఘురామయ్య వివరణ

హైదరాబాద్, ఫిబ్రవరి 7:— దేశంలోని ఏ ప్రాంతంలోనైనా రక్షణావసరాల నిమిత్తం పరిశ్రమలను నెలకొల్పడంలో రాజకీయ ఒత్తిడులకు భారత ప్రభుత్వం అవకాశ మివ్వబోదని కేవలం దీనికి దేశం శ్రేయస్సే ప్రధానాంశమని కేంద్ర ప్రభుత్వ రక్షణ పరికరాల ఉత్పత్తి శాఖ మంత్రి శ్రీ కె. రఘురామయ్య నేడు యిక్కడ పత్రికా ప్రతినిధులతో పేర్కొన్నారు.

రక్షణ పరిశ్రమల స్థాపనలో స్థలం, విద్యుచ్ఛక్తి, నీరు, ముడి పదార్థాలు, సాంకేతిక నిపుణులు అన్నిటికి యుద్ధతంత్ర రీత్యా గల ప్రాధాన్యం — యివే ముఖ్యంగా గమనించ బడగలవని ఆయన అన్నారు.

రాష్ట్రంలోని కొన్ని జిల్లాలలో పర్యటనకు పిమ్మట శ్రీ రఘురామయ్య ఇక్కడకు వచ్చారు.

రక్షణ పరికరాల ఉత్పత్తి శాఖ,రక్షణ పరిశోధన శాఖ దేశంలో యితర వైజ్ఞానిక పరిశోధన సంస్థలకు సంబంధం వున్నదని ఆయన అన్నారు.

రక్షణ పరికరాల ఉత్పత్తి హెచ్చించడానికి ప్రభుత్వ, ప్రయివేటు రంగాలలోని పరిశ్రమలను ఉపయోగించుకొనడానికి తమ శాఖ ఆత్రపడుతున్నదని కూడా ఆయన వివరించారు.

నెహ్రూ ప్రకటన

(1 వ పేజీ తరువాయి)

రష్యాకుగల స్నేహాన్ని తగ్గించలేదని శ్రీ నెహ్రూ వివరించారు.

అతి త్వరితంగా మార్పొందుతున్న ప్రపంచ రాజకీయాల సాధకబాధకాలను గ్రహించడానికి ప్రయత్నించ వలసినదిగా సేవాదళ సభ్యులను ప్రధాని కోరారు.

'మన తాటస్థ్య విధానం సరియైనదని కాలమే రుజువుచేసినది. కనుక మనం దానిని అనుసరించితీరాలి'' అని ఆయన అన్నారు.

చైనీస్ దండయాత్రను ఎదుర్కొనడంలో తోడ్పడిన దేశాలకు ఇండియా కృతజ్ఞత తెలుపుతున్నదని ప్రధాని అన్నారు.

''మిత్రరాజ్యాలనుంచి మనం సహాయం పొందాము. అవసరమైతే యింకా పొందుతాము. అయితే విదేశాలు చేసే సహాయంపైనే మనం మరీ ఎక్కువగా ఆధారపడరాదు'' అని కూడా శ్రీ నెహ్రూ అన్నారు.

భారతదేశాన్ని కాపాడుకొనే బాధ్యత ముఖ్యంగా దాని ప్రజలపైనే వున్నదని, స్వాతంత్ర్యానికి ఎప్పుడూ మూల్యం వున్నదని ఆ మూల్యాన్ని [illegible] తామే చెల్లించాలని శ్రీ నెహ్రూ పేర్కొన్నారు.

ఇతరులనుంచి సహాయం స్వీకరించడంలో తాటస్థ్యం అడ్డురాదనీ అయితే యితరులపైన ఎక్కువగా ఆధారపడి వారు మన స్వాతంత్ర్య రక్షణకు [illegible]దార్లుగా వ్యవహరించాలనుకోవడం చాలా తప్పు అని ప్రధాని అన్నారు.

యుద్ధ విరమణను గురించి పేర్కొని సెప్టెంబర్ ఎనిమిదవ తేదీకి పిదప ఈశాన్య ప్రాంతంలో ఆక్రమించుకొన్న భూభాగాన్ని చైనీస్ పూర్తిగా ఖాళీచేశారనీ అయితే వారు రేపేమి చెయ్యనున్నారో ఎవరికీ తెలియదు కనుక ప్రజలు అప్రమత్తులై వుండాలనీ శ్రీ నెహ్రూ హెచ్చరించారు.

చైనీస్ నమ్మదగినవారు కారనీ, ఏపరిస్థితినైనా ఎదుర్కొనడానికి ఎల్లప్పుడు సిద్ధంగా వుండాలనీ — రెండు పాఠాలు తాము చైనా దండయాత్ర మూలంగా నేర్చుకొన్నామన్నారు.

రక్షణను పటిష్టం చేసుకోవాలంటే సైన్యానికి కావలసిన పరికరాలను సాధ్యమైనంత ఎక్కువగా దేశంలో ఉత్పత్తి చేసుకోవడమే మార్గమని ఆయన అన్నారు.

ఆయుధాల విషయంలోను, రక్షణ పరికరాల విషయంలోను దేశం స్వయంపోషకం కావాలని ప్రధాని వక్కాణించారు.

సైనిక పాటవానికి ఆర్థిక పటిష్టానికి పరస్పర సంబంధం వున్నదని,పారిశ్రామిక, వ్యవసాయరంగాలలో పురోభివృద్ధిని సాధించనిదే సైనికంగా బలవత్తరం కావడం సాధ్యంకాదని ప్రధాని పేర్కొన్నారు.

యూనివర్సిటీ స్థాయిలో బోధనాభాష మార్పుకు సలహాబోర్డు సుముఖత

ముందుగా అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచన

బొంబాయి, ఫిబ్రవరి 7:—యూనివర్సిటీ స్థాయిలో బోధనాభాషను మార్చడానికి అంతర్ విశ్వవిద్యాలయ బోర్డు నేడు తన సుముఖత వెల్లడిస్తూ, అది అమలుజరిగేముందు అందుకు అవసరమైన చర్యలన్నీ ముందుగా సిద్ధంచేయాలని సిఫారసు చేసింది.

ఈ బోర్డు సలహాసంఘంగా వుంటున్నది.

అక్టోబరునెలలో ఢిల్లీలో జరిగిన వైస్—ఛాన్సెలర్ల సమావేశం ఈ విషయంలో ఆమోదించిన తీర్మానాన్ని ఈ బోర్డు బలపరిచింది.

కొత్త బోధనాభాషను అమలుజరిపేముందుగా అందుకు అవసరమైన వాచకాలు, రిఫరెన్సు పుస్తకాలు, జాగ్రత్తగా తయారుచేయాలని జాతీయసమైక్యతాసంఘంచేసిన నిర్ణయాన్ని ఈ బోర్డు ఆమోదించింది.

ఈ బోర్డు మూడురోజుల సమావేశం నేటి ఉదయం ఇక్కడ ప్రారంభం అయింది.

బోధనాభాషగా ఇంగ్లీషు వుండక తప్పదని చెప్పే తీర్మానంతో నేటి బోర్డు సమావేశం తన కార్యక్రమాన్ని ఉపక్రమించినటు తెలిసింది. అయితే భాషా సమస్యను ప్రస్తుతానికి పరిశీలించటం జరగదనికూడా తెలిసింది.

కరాచీకి భారతప్రతినిధి వర్గం రాక

కరాచి, ఫిబ్రవరి 7:— కాశ్మీరు మొదలైన సమస్యలపై మంత్రులస్థాయి చర్చలు కొనసాగించడానికి, భారతప్రతినిధివర్గం, సర్దార్ స్వరణ్‌సింగ్ నాయకత్వాన నేటి సాయంత్రం ఇక్కడకు వచ్చినది.

పాకిస్తాన్‌కు ఇండియా జవాబు

ఆఫ్రోషియన్ సభలో

మోషి, టాంగన్యికా, ఫిబ్రవరి 7:— కాశ్మీర్ విషయంలో ఇండియా అనుసరించిన వైఖరిని విమర్శిస్తూ పాకిస్తాన్ ప్రతినిధి నిన్న చేసిన ప్రసంగానికి ఆఫ్రోషియన్ మహాసభలో పాల్గొంటున్న భారతీయ ప్రతినిధి వర్గం నేడు ఒక సమాధానాన్ని ప్రకటించింది.

కాశ్మీర్ సమస్యపై సంభాషణలకు అంతరాయం కలిగించగల ప్రకటనలను నేటినుంచి చెయ్యరాదనీ, చర్యలను తీసుకోరాదనీ ఉభయ పక్షాలు రావల్పిండిలో జరిగిన సమావేశాన అంగీకరించినవనీ,పాకిస్తాన్ ప్రతినిధి ఈఒప్పందాన్ని ఉల్లంఘించారనీ భారత ప్రతినిధివర్గం అన్నది. పాకిస్తాన్ ప్రతినిధి చేసిన ప్రకటనకు జవాబుగా తాము కాశ్మీర్ విషయాన్ని వివరించవలసి వచ్చిందని కూడా భారత ప్రతినిధివర్గం అన్నది.

బడుగుదేశాలలో, పారిశ్రామికీకరణ

సమితి సాంకేతిక సంఘం చర్చ

జెనీవా, ఫిబ్రవరి 7:— బడుగు దేశాల పారిశ్రామికీకరణ పద్ధతులపై, నిన్న యిచ్చట సమితికి చెందిన విజ్ఞానశాస్త్ర సాంకేతిక సంఘ సమావేశంలో, బడుగు దేశాల ప్రతినిధులు అభిప్రాయ భేదాలు ప్రకటించారు.

గత సోమవారం ప్రారంభమైన ఈ సమావేశం నిన్న పారిశ్రామికీకరణ గురించిన సమస్యను చర్చించింది. దీర్ఘకాలిక పథకాలపై, [illegible]గా సవిలపరచబడిన ప్రాతిపదికపై పారిశ్రామికీకరణ కార్యక్రమం కొనసాగాలని [illegible] వ్యాసకులు పేర్కొన్నారు.

స్వర్ణకారుల నిరుద్యోగ సమస్య

పరిష్కరించాలని వివిధ రాష్ట్రప్రభుత్వాలకు బంగారం కంట్రోల్‌బోర్డు అధ్యక్షుని సూచన

బొంబాయి, ఫిబ్రవరి 7—

దేశంలోని వివిధ ప్రాంతాలలో నగల వర్తకులు, స్వర్ణకారులకూ, శిల్పులకూ తగిన పనులు ఇవ్వడంలేదనీ, అందువల్ల గత కొన్ని వారాలుగా అనేక వేలమంది నిరుద్యోగులైనారనీ, స్వర్ణకారుల సంఘాలు బంగారం కంట్రోలుబోర్డుకు చేసిన విజ్ఞప్తులను ఆ బోర్డు తీవ్రంగా పరిశీలిస్తున్నది.

ఇలా నిరుద్యోగులైన స్వర్ణకారులకు తగిన సహాయంచేయమనీ,వృత్తులు కల్పించమనీ తాను వివిధ రాష్ట్ర ప్రభుత్వాలకు త్వరలో వ్రాయనున్నట్లుగా బంగారం కంట్రోలు బోర్డు అధ్యక్షుడు శ్రీ జి. బి. కోటక్ పి. టి. ఐ. విలేకరికి చెప్పారు.

ఆయనరేపు మహారాష్ట్ర కార్మికమంత్రి శ్రీ ఎం. జి. మనేను కలుసుకుని రాష్ట్రంలోని స్వర్ణకారులకు తగు విధంగా సహాయం చేయమని కోరగలనన్నారు.

వారికి ఆర్డినెన్సు ఫ్యాక్టరీలలోనూ, ఇతర సంస్థలలోనూ ఉద్యోగాలు ఇప్పించడంలో ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజిద్వారాసహాయ పడవచ్చునని ఆయన సూచించారు.

14 కారెట్ బంగారం నగలు తయారుచేయడంలో ఈ పనివారికి తోడ్పడమని తాను నగల వర్తకులను కోరగలనికూడా శ్రీకోటక్అన్నారు.

వర్తకులు ఈ విషయంలో తప్పక తోడ్పడగలరని కూడా ఆయన ఆశించారు.

ఇలాంటి పనివారికి పెద్ద ఎత్తున ఆర్థికంగా సహాయం చేయడానికి, పునరావాస సౌకర్యాలు కల్పించడానికీ అంతగా వీలుండదనీ, కానిఇలాంటి పనివారల సంఘాలు 14 కారెట్ల బంగారంనగలు తయారుచేసే పనిలో శిక్షణ ఇచ్చే పథకాలను ప్రారంభిస్తే సహకార సంఘాలద్వారా కొంత ఆర్థిక సహాయం ఇవ్వవచ్చునని బంగారం కంట్రోలు బోర్డు అధ్యక్షుడు అన్నారు.

మామూలు పనివారుకూడా నైపుణ్యం ఏమీ అక్కర్లేకుండానే, 14 కారెట్ బంగారంతో ఏలాంటి నగలైనా తయారు చేయవచ్చునని బోర్డు జరిపిన పరిశోధనవల్ల ఋజువయిందని శ్రీ కోటక్ అన్నారు.

[illegible] లోహాలను మిశ్రమంచేయడం ద్వారా 14 కారెట్ బంగారంతో ఢిల్లీ స్వర్ణకారుడు ఒకరు తయారు చేసినకొన్ని నగలను ఆయన ప్రదర్శించారు. ఆనగలు మామూలుగా 22 కారెట్ బంగారంతో తయారైన నగలకు సమానంగా వున్నాయి.

14 క్యారెట్ల బంగారం నగలు లాభసాటివి

బంగారం కంట్రోలుబోర్డు అధికారి వివరణ

బొంబాయి, ఫిబ్రవరి 7:— 14 క్యారెట్ల బంగారంతో తయారైన నగలు రెండు విధాలుగా ఎంతో లాభసాటిగా వుండగలవని, బంగారం కంట్రోలుబోర్డు అధికారి ఒకరు నేడు ఇక్కడ వివరించారు.

ఈ నగల తయారీకి తక్కువ బంగారం పెట్టడమే గాక, చౌకగా తయారు కాగలవు.

మామూలు బంగారంతో తయారయే నగలు ఈ బంగారంతో రెట్టింపు చేయవచ్చును. మెరుగు మాత్రం 21 నుంచి 14 కారెట్లుతగ్గినా 10 తులాల బంగారంతో నాలుగు హారాలు తయారు అయితే, ఈ మిశ్రమ బంగారంతో దానికి రెట్టింపు హారాలు తయారు చేయవచ్చుననో ఆయన వివరించారు.

మంగళగిరి తెప్పోత్సవం

మంగళగిరి, ఫిబ్రవరి 7 — మంగళగిరి శ్రీ లక్ష్మీనరసింహస్వామి కృష్ణానదితెప్పోత్సవం మాఘపౌర్ణమి (8 వ తేదీ) సాయంత్రం జరుగుతుంది. విజయవాడవైపు కృష్ణానది గట్టువెనుక పడవల రేవుకు రాత్రి 7 గంటలకు శ్రీ స్వామి తెప్పోత్సవం వస్తుంది.

వివాహం

కంకిపాడు, ఫిబ్రవరి 7:— శ్రీ దోనేపూడి బాలభద్ర కాశేశ్వరరావుగారి సోదరుడు చి. సత్యనారాయణకూ, శ్రీ వాసవాముల నంద బ్రహ్మానందం గారి ప్రథమ కుమార్తె చి. సౌ. నాగస్వరాజ్య లక్ష్మీదేవికీ నిన్న రాత్రి ఇక్కడ అతి వైభవంగా వివాహం జరిగింది.

కుష్ఠువ్యాల డాక్టరుగారి రాక!!!

మా డాక్టరుగారగు వైద్యశ్రీ

గ్రంధే రఘురామ గుప్తగారు

ఈ క్రింద వివరింపబడిన ప్రకారము పర్యటించెదరు

వాల్తేరు, బరంపురం, తుని, వరంగల్, హైదరాబాదు, నిజామాబాదు, అనంతపురం పట్టణములకు రాక !!!

9-2-63 శనివారము ఉ॥ 8 గం. నుండి సా॥ 4 గం. వరకు
రోజా క్వార్టర్సు, అల్లిపురం జంక్షన్, వాల్తేరు ఆర్. ఎస్.

10-2-63 ఆదివారము ఉ॥ 10 గం. నుండి సా॥ 4 గం. వరకు
జి. వి. వి. సెట్టిగారి సత్రం, రైల్వేస్టేషన్ సమీపములో, బరంపురం

11-2-63 సోమవారము పగలు 1 గం. నుండి సా॥ 4 గం. వరకు
శ్రీ సమయమంతుల సోమరాజుగారి సత్రం, తుని

13-2-63 బుధవారము ఉ॥ 8 గం. నుండి సా॥ 4 గం. వరకు
రూం. నెం. 5, యాత్రిక్ లాడ్జింగ్, బస్‌స్టాండులో, హనుమకొండ

14-2-63 గురువారము పగలు 2 గం. నుండి **15-2-63** శుక్రవారము పగలు 12 గం. వరకు
రూం. నెం. 17, శంకర్ షేర్‌హోటల్, అఫ్జల్‌గంజ్, గౌలిగూడ చమన్‌దగ్గర, హైదరాబాదు

16-2-63 శనివారము ఉ॥ 8 గం. నుండి పగలు 3 గం. వరకు
రూం. నెం. 4, ఉడిపి శ్రీకృష్ణభవన్ బోర్డింగ్ అండ్ లాడ్జింగ్. గాంధిచౌక్‌వద్ద, నిజామాబాదు

18-2-63 సోమవారము ఉదయము 8 గం. నుండి సా॥ 5 గం.వరకు
శాంతినివాస్ రిఫ్రెషింగ్ రూమ్స్ అనంతపురం

బొల్లి, మేహపుచ్చలు, మేహపొడలు, మేహగండ్రులు, పక్షవాయువు, బోదలు, పిచ్చి, మూర్ఛ, హిస్టీరియా, ఉబ్బసము, టి. బి. డయాబెటిస్ (చక్కెర వ్యాధి) ముఖవ్యాధులు, పరిణామశూలలు (కడుపునొప్పులు), సన్నపాటివారు లావగుటకు, సమస్త మొండి వ్యాధులకు సలహాలు, ఔషధములు యివ్వబడును. కేటలాగులు కోరిన పై ఉచితముగ పంపబడును.

సూచన:— డయాబెటిస్ (చక్కెర వ్యాధి) ఔషధము వెంటనే పంపబడదు. ఔషధమునకై పూర్తి పైకము ముందుగా చెల్లించిన, వారిపేరు రిజిస్టరు చేసికొని, వరుస సంఖ్యలో ఔషధము పంపెదము.

డాక్టరుగారితో సంప్రదించుటకు రుసుము రూ 5 లు.

పాత రోగులకు సలహా ఉచితము.

గమనిక:— ఔషధములు తీసికొనగోరువారు డాక్టరుగారికి పూర్తి పైకము చెల్లించి తీసికోవచ్చును. ఔషధమునకు ఆర్డరిచ్చువారు డాక్టరుగారికి కనీసము రు.20 లు అడ్వాన్సుగ చెల్లించిన, మిగత పైకమునకు ఔషధములు కంపెనీనుండి వి.పి.గ పంపబడును. ఇచ్చిన మందులు ఏ పరిస్థితులలోను వాపసు తీసికొనబడవు. తీసికొన్న అడ్వాన్సులు వాపసు యివ్వబడవు.

ఫోన్ నెం: 22. ఇట్లు,

టెలిగ్రామ్స్: 'LEPSIN' 'లెప్సిన్' మేనేజర్,

మార్కాపురం పోస్టు, కర్నూలు జిల్లా, (ఆ. ప్ర.) అమరజ్యోతి ప్రాడక్ట్స్. పి. బి. నెం. 26.

హాస్యరసపూరితమైనను-సంగీతమయమైన ప్రేమకథాచిత్రం

విజయవాడ..శ్రీసరస్వతీలో విజయవంతమైన 3 వ వారం

8 ఫిబ్రవరి 63 మ్యాటినీతోప్రారంభం! రాజమండ్రి:విజయాలో

పద్మినిపిక్చర్స్

దిల్ తేరా దివానా — హిందీ

షమ్మికపూర్, మాలాసిన్హా, మెహమూద్: శుభాకోటే, ప్రాణ్

SUVARNA సంగీతం: శంకర్‌జైకిషన్ అపరాజితహిట్

విపణివీధి

విజయవాడ బులియన్ మార్కెట్

విజయవాడ, ఫిబ్రవరి 7:-

శిక్కి బ్యాంకులు	8 గ్రాములు	96—00
వెండి 1 కిలోగ్రాం		220—00
10 గ్రాములు		2—30

మద్రాసు బులియన్ మార్కెట్

మద్రాసు, ఫిబ్రవరి 7:-

వెండి 1 కిలోగ్రాం	230—00
,, చిల్లర 10 గ్రాములు	2—35

మద్రాసు మార్కెట్ ధరలు

వేరుశనగ బొల్లు	64—00
సుపీరియర్	68—00
వేరుశనగనూనె ఏక్స్‌ప్రెస్ వస్తుతో మద్రాసు గోడౌన్ వద్ద	159—50
తిరువుత్తూరు ఆముదము ఎక్స్‌పెల్లర్ మద్రాసు గోడౌన్	150—00
కొబ్బరినూనె 16— కె.జి.టిన్ను	54—50
రాజా ఆరోన్	53—50
పంచదార టోకు క్వింటాల్	118—00
వేరుశనగ కేక్	30—00

ఉత్పత్తికి సహాయపడని పథకాలు

ప్రాధాన్యం తగ్గించాలని శ్రీ నందా సలహా

పాట్నా, ఫిబ్రవరి 7:— ఉత్పత్తి సాధనకు ఎక్కువ ప్రాధాన్యమిస్తూ తమ ఆర్థిక పరిస్థితులను పునరుజ్జీవింపచేసుకోవలసినదిగా కేంద్ర ప్లానింగ్ మంత్రి శ్రీ నందా రాష్ట్ర ప్రభుత్వాలకు నేడు సలహా యిచ్చారు.

ఉత్పత్తికి దోహదపడని పథకాలకు ప్రాధాన్యం యివ్వరాదని, లేదా సాధ్యమైనంతవరకు వాటి ప్రాధాన్యాన్ని తగ్గించాలని, అయితే దీని అర్థం ఇతర పథకాలను త్యజించవలెనని చెప్పడం కాదని ఆయన పేర్కొన్నారు.

అర్థికంగా విభిన్నమైన ప్రయత్నాలవల్ల దేశరక్షణ సన్నాహాలను ఇనుమడింపచేయడం సాధ్యమో రాష్ట్ర ప్రభుత్వాలు ఆలోచించుకోవాలని ఆయన అన్నారు.

అమరావతిలో 6 వ తేదీన జరిగిన 'విక్రమాదిత్య' కృతిసమర్పణోత్సవసభలో అధ్యక్ష ప్రసంగం చేస్తున్న ఆంధ్ర ఆస్థానకవి శ్రీ కాశీ కృష్ణాచార్య. కృతికర్త శ్రీ మహావాది వేంకటరత్నము, కృతిభర్త శ్రీ కలూరి చంద్రమౌళి, శ్రీ నీలంరాజు వేంకటశేషయ్య, శ్రీ దీపాల పిచ్చయ్యశాస్త్రి. శ్రీ రాయప్రోలు లింగనసోమయాజి ప్రభృతులను ఈ చిత్రంలో చూడవచ్చు

ప్రవేశ రుసుం లేదు
ప్రతి నెల రు. 200 రు. 100 రు. 50 సంపాదించండి.
రాంతీర్థ (హిందీ) మాసపత్రిక
నుండి గ్రేడులలో మూడు మంచి వ్యాసములు ఎంట్రీలుగా పంపండి.
సాలీనా చందా రు. 5 కాపీ ధర 50 న.పై. పోస్టేజితో 65 న.పై.
అప్లై ఫారంలోను, స్టాంప్ పేపర్ ఎంటరవద్దను, లేదా తిరుగుటపాలు దొరకును.
RAMTIRTH YOGASHRAM,
DADAR, BOMBAY-14.

సంగ్రహ ప్రకటనలు

అమ్మకము

కార్. షెవర్లెట్—సెడాన్ 1947 మోడల్ 29.4 హెచ్. పి. మంచి స్థితిలో వున్నది అమ్మబడును. వివరములకు ఫోన్ 570— విశాఖపట్టణం.

FOR SALE

MULTICOLOUR "STUDENTS" exercise note book wrappers" and alphabetical charts available at moderate rates. Attractive commission offered to Agents & Book Sellers. Complete set can be had from: The Sekar Litho Works, P.B. No. 62, Sivakasi (S.I) on payment of Rs. 2/- towards the Postage & other charges.

ప్రకటన

ఫ్యాన్సీ ఆహ్వానపు కార్డులు, లెటర్సు, ఆకర్షణీయమైన డిజైనులలో వివిధ రంగులలో ఆఫ్‌సెట్టు ప్రింటింగు చేసినవి అమ్మబడును. ఏజంట్లు కావలెను. వివరములకు:
SASIKALA PICTURE MART, 6-1-39, New Road, SIVAKASI.

కావలెను

అనుభవమయిన హెడ్‌మాస్టరు పోస్టు నిర్వహించుటకు యోగ్యత గలిగిన బి. ఏ. లేక బి.ఎస్‌సి., బి. ఇడి. వెంటనే కావలెను. పూర్తి యోగ్యతలు గలవారు మాత్రమే వివరములతో నాకు అప్లికేషన్ పంపుచు, ఒక కాపీని డి. ఇ. ఓ., కాకినాడ వారికి పంపవలెను. వారి స్వంత ఖర్చులతో ఇంటర్వ్యూకు రావలసియుండును.

కటకం విశ్వనాథం, కరస్పాండెంటు, ఎయిడెడ్ హైస్కూలు, చంద్రమాంపల్లి, దివిలి పోస్టు, (వయా) సామర్లకోట.

నోటీసు

మున్సిఫ్ కోర్టు, హుజూర్నగర్
I.A 148/1962 in O.S. 67/1961
మాశెట్టి కృష్ణమూర్తి: వాది.
మహమ్మద్ మవులానాసాహెబు: ప్రతివాది.

పైదావాలో వాది "ఫైనల్ డిక్రీ" నిమిత్తం దరఖాస్తు పెట్టియున్నాడు. అట్టి దరఖాస్తు ప్రతివాదికి నోటీసునిమిత్తం ది16—2—63వ తేదీకి వాయిదా వేసియున్నారు. ఆరోజు ఉదయం గం 11 లకు ప్రతివాది సదరుకోర్టులో హాజరై తన ఆక్షేపణలు తెలుపుకొనవలయును. యం. యం. నరసింహారావు, వాది అడ్వకేటు.

టెండరు నోటీసు

కొత్తపేట పంచాయతీ సమితి
నం. 3/62—63.

కొత్తపేట సమితి పోషణలోనున్న "కొత్తపేట వాడపాలెం రోడ్డునకు స్పెషలు రిపేర్సు చేయుటకు" కొత్తపేట బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరుగారిచే కొత్తపేట పంచాయతీ సమితి రిజిష్టర్డు కంట్రాక్టర్లు వద్దనుంచి సీలు వేయబడిన టెండర్లు ది. 20—2—63 సాయంకాలం 3 గంటల వరకు తీసుకొబడి, అదేరోజు సాయంకాలము 3—30 గం.లకు సమితి ప్రెసిడెంటుగారిచే తెరువబడును. టెండరు షెడ్యూలు ఖరీదు రూ. 5—10 లు. ప్రథమ ధరావత్తు మొత్తం రూ. 342 లు. మిగిలిన వివరములు సమితి కార్యాలయమునుండి పొందవచ్చును.

(సం.) మం. అన్నాజీరావు, బ్లాకుడెవలప్‌మెంటు ఆఫీసరు, కొత్తపేట.

నోటీసు

బెంగుళూరు అడిషనల్ మొదటి మునసబు కోర్టులో
ఓ. ఎస్. నెం. 865 ఆఫ్ 61.

వాది. యు. ఎస్. ఎల్. రామస్వామి చెట్టియార్ అండ్ కో, బట్టల వ్యాపారస్థులు, మోహన్ బిల్డింగ్సు, చిక్‌పేట, బెంగుళూరు సిటీ.
ప్రతివాది: చారుగుండ్ల నారాయణప్ప, బట్టల వర్తకుడు, పత్తికొండ, కర్నూలు జిల్లా, ఆంధ్రప్రదేశ్.

పైన తెలిపిన వాది, ప్రతివాదినుండి బట్టల కొనుగోలు ఖాతాబాపతుసొమ్ము రు.1747-28 లను, కోర్టు ఖర్చులు, ప్రస్తుత వడ్డీతో సహా రాబట్టుకొనేందుకు దావాను దాఖలుచేసి ఉన్నాడు. ఈ దావా 1963 ఫిబ్రవరి 20 వ తేదీ బుధవారంనాటికి విచారణకు వాయిదా వేయబడి యున్నది. ఆ రోజున నీవు స్వయంగాగాని, ప్లీడరు ద్వారాగాని కోర్టులో హాజరై వాదన తెలుపుకోని పక్షంలో దావా ఎక్స్‌పార్టీగా తీర్పు ఇవ్వడం జరుగుతుందని యిందు మూలంగా తెలియజేయడమైనది.

బెంగళూరు, 2—2—63. ఎస్. టి. సుందరస్వామి, వాదితరపు అడ్వకేటు.

ప్రకటనలు

పొదిలి పంచాయతీ

1963—64 సంవత్సరమునకు పొదిలి పంచాయతీ (1) బస్సు స్టాండు (2) బండ్లగేటు (3) జంతువధశాల (4) కూరగాయల మార్కెట్టు (5) పందియెరువు ప్రోగుచేయు హక్కున్నూ (6) పంచాయతీ పాతన్యూస్ పేపర్లు (7) కంపోస్టు యెరువున్నూ తే 20—2—1963 ది బుధవారము సాయంకాలము 2 గంటలనుండి పొదిలి పంచాయతీ ఆఫీసువద్ద కార్యనిర్వాహక అధికారిగారి వలనగాని అతనిచే అధికారము పొందబడిన వారిచే గాని 1957 సం. ఫిబ్రవరినెల నెల్లూరు జిల్లా గెజెట్టునందు ప్రకటించిన షరతుల ననుసరించి బహిరంగవేలము వేయబడును. తదితర వివరములు ఆఫీసు పనిచేయుకాలమందు తెలుసుకొనవచ్చును.

(సం.) కె. సుబ్బయ్య, కార్యనిర్వాహక అధికారి.

ప్రకటన

గంపలగూడెం పంచాయతి

కృష్ణాజిల్లా తిరువూరు తాలూకా గంపలగూడెము పంచాయతీకి ది.18—2—63వ తేదీ సాయంత్రము గం. 3—00 ల లోగా యీ దిగువ యిచ్చిన ఐటమ్సు, గవర్నమెంటు అప్రూవలు పొందిన కంపెనీలనుండి, ఈ పంచాయతీకి సప్లయి చేయుటకుగాను సీలువేసిన కొటేషనులు పంచాయతీ ఎగ్జిక్యూటివు ఆఫీసరుగారికిచ్చేగాని, లేక వారిచే అనుమతింపబడిన వారికేగాని తీసుకొనబడి యదేరోజు సాయంత్రము గం. 4—00 లకు తెరువబడును. పూర్తి వివరములు ఆఫీసు పని చేయుకాలములో తెలుసుకొనవచ్చును.

1. (ఎ) ఆర్. సి. సి. పైపులు 2 అ. డయామీటరుగలవి. 40 అ. పొడవు.
(బి) ఆర్. సి. సి. పైపులు 1½ అ. డయామీటరుగలవి, 100 అ. పొడవు.
(సి) ఆర్. సి. సి. పైపులు, 1 అ. డయామీటరుగలవి, 150 అ. పొడవు.
పైవాటికి డిపాజిట్ రు. 65 లు.
2. స్టీల్ ఫిజిక్‌హోల్ అల్మైరా 1. డిపాజిట్ రు. 15 లు.

సి హెచ్. కోటేశ్వరరావు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్,

వేలం నోటీసులు

నర్సాపురం మునిసిపాలిటి

1963.64 సం: నకు నర్సాపురం మునిసిపల్ రోజువారి మార్కెట్టు, పచ్చగడ్డిబజారు. బళ్ళగేట్లు, జంతువధశాలలలో పన్నువసూలు చేసుకొనేహక్కు కార్టు స్టాండులో పేడచెత్త ప్రోగుచేసుకొనే హక్కు మునిసిపల్ విశ్రాంతి భవనము, రహదారి బంగాళా ఆవరణలోని చెట్ల యొక్క ఫలసాయముఅనుభవించేహక్కు మరియు పాతమునిసిపల్ స్టాల్స్ (నెలవారి అద్దెల మీద లీజుకు యిచ్చుటకు) ది 19—2—63 న 12 గం: ల నుండి మునిసిపల్ ఆఫీసులో మునిసిపల్ కమీషనరు గారిచే బహిరంగముగా వేలము వేయబడును అని యిందు మూలముగా తెలియ చేయడమైనది.

వేలం నిబంధనలు రేట్లు మొదలైన వివరములు గల నోటిఫికేషన్ ఆఫీసు పని చేయు కాలమందు ఆఫీసు నుండి పొందవచ్చును.

(సం) యస్ శీతారామయ్య, కమీషనర్.

ఆలూరు పంచాయతీ (కర్నూలుజిల్లా)

పంచాయతీకి సంబంధించిన మార్కెట్టు, బండ్ల మెట్ట బస్సు స్టాండు, కసాయి శాలలు వగైరాల యందు రుసుము వసూలు చేయు హక్కులు ఆలూరు పంచాయతీ కార్య నిర్వాహకాధికారిచే ప్రతిపద్దుకు ఎదుట తెలిపిన తేదీ బహిరంగ వేలములో అమ్మబడును. ఒకవేళ ఎక్కువకాలము పట్టిన యెడల తరువాత దినములలో జరుపబడును. అమ్మకపు షరతులు వగైరాలను పంచాయతీ కార్యాలయము పని చేయు సమయములందు పొందవచ్చును. సవాలుదారులు నోటిఫికేషనునందు కనుపరచిన మేరకు ధరావతు చెల్లించి, అందుకనుసరించిన షరతులకు లోబడి వేలముపాటకు కూర్చోవలెను.

1. మార్కెట్టు, బండ్లమెట్ట, బస్సు స్టాండు, కసాయిశాలలు వగైరా.
రుసుము వసూలు చేసుకొను కాలము 1—4—63 నుండి 31—3—1964 వరకు—
వేలముతేది— స్థలము
21—2—63 (పంచాయతీ కార్యాలయము) (మధ్యాహ్నం 2 గంటలకు)
2. పంచాయతీ కంపోస్టు ఎరువు వేలము.
వేలముతేది— స్థలము
25—2—63 (పంచాయతీ ఎరువు దిబ్బల దగ్గర.)

(సం) హెచ్. షేక్ సాహెబ్, కార్యనిర్వాహకాధికారి

సమాజ శ్రేయస్సుకు సరియైన కావ్యసృష్టి

కవులలో సత్యదృష్టి, నిర్భీతి ఉన్నప్పుడే సాధ్యమని అమరావతిసభలో వక్తల ఉద్ఘాటన

(మన విలేఖరి) అమరావతి, ఫిబ్రవరి 7:—

కవులు, సాహిత్యవేత్తలు సమ్యగ్దృష్టిని అలవరచుకుని, సత్యాన్ని త్రికరణశుద్ధిగా ఉపాసిస్తూ నిర్భీతితో కావ్యసృష్టి చేయాలని, అట్టి రచనలే సార్వకాలీనతను సిద్ధింప జేసుకుని సమాజ శ్రేయస్సుకు ఉపయుక్తం కాగలవని నిన్న సాయంత్రం ఇక్కడ రామకృష్ణవిద్యాపీఠంలో జరిగిన సాహిత్య సభకు అధ్యక్షతవహిస్తూ శ్రీ నీలంరాజు వేంకట శేషయ్యగారు ప్రసంగించారు.

కవులు త్రికాలవేత్తలు, ద్రష్టలు అని, వారు ప్రాచీనతను జీర్ణించుకుని, వర్తమానాన్ని ఆధారంగా చేసుకుని భవిష్యత్తును తీర్చిదిద్దగల ఉత్తమ రచనలు చేయడం అవసరమని తెలియజేశారు.

నేడు మనదేశము, సంఘము విచిత్రమైన పరిణామం చెందుతున్నవని కూడా వారు పేర్కొన్నారు.

"నేడు మనం రెండు ప్రపంచాల మధ్య జీవిస్తున్నాం. ప్రాచీన సంస్కృతి, సంప్రదాయసిద్ధమైన ప్రపంచం ఒకటి కనుమరుగై పోతున్నది. నూతన ప్రపంచం మరొకటి పూర్తిగా ఆవిర్భవించకుండాను, సమగ్ర స్వరూపం తాల్చకుండాను చేతికి అందకుండాను ఉన్నది. ఈ రెంటి మధ్య నేడు మనం సంఘర్షణను అనుభవిస్తున్నాం. కనుక కవులు, సాహిత్యోపాసకులు సంఘంలో వస్తున్న ఈ విచిత్ర పరిణామాలను మార్పులను నేటి ధోరణులను అవగతం చేసుకుని, తమ బాధ్యతలను నిర్వర్తించవలసి ఉంటుంది." అని వారు వక్కాణించారు.

కావ్యసృష్టిలో వర్తమాన పరిస్థితులు ప్రతిబింబితంకావడం అవసరమని తెలియజేస్తూ శ్రీ వేంకట శేషయ్యగారు, కావ్యానందమే పరమావధిగా పెట్టుకుని రచన సాగించినా సంఘశ్రేయస్సుకు కూడా ఉపకరించాలన్న దృష్టితో రచయితలు రచనలు చేయాలని అన్నారు. సాహిత్య స్వరూపాన్ని అభివర్ణిస్తూ, సత్యమైనదే కళ లేక సాహిత్యం అన్న గాంధీజీ నిర్వచనాన్ని పేర్కొన్నారు. సత్యమే సౌందర్యమని, సత్యం కానిది, సత్యం లేనిది, సౌందర్యం కాదని తెలియజేశారు.

నేడు కవులు, సాహిత్య వేత్తలు ఎదుర్కొనవలసి వస్తున్న బాధలను గురించి వివరిస్తూ, కళ,సాహిత్యాలను ఆదరించడానికి నేడు ప్రభుత్వం అకాడమీల వంటి సంస్థలను ఏర్పాటుచేసినా, ఏదో రూపంలో అధికారులను ఆశ్రయించవలసిన స్థితి కవులకు తప్పడంలేదని, వారు ఇట్టి వ్యామోహాలకు కూడా లోను కాకుండా సత్య దృష్టితోను, నిర్భీతి తోను తమ రచనలు వెలువరించాలని అలాంటి రచనలే సార్వకాలీనతను సిద్ధింపజేసుకుని సమాజశ్రేయస్సుకు ఉపయుక్తం కాగలవని వారు నొక్కి వక్కాణించారు. కవులకు, రచయితలకు సమాజంలో ఉచిత స్థానం ఇవ్వవలసిన బాధ్యత ప్రభుత్వానిదని, ఆ బాధ్యతను నిర్వహించిన ప్రభుత్వం సభ్యమైనదిగాను, కవులను ఆదరించి, గౌరవించడం నేర్చుకున్న సమాజం నాగరికతగల సమాజంగాను, వెలుగొందగలవని వారు ఉగ్గడించారు.

"రచన కేవలం ఒక వ్యాపారం లేక ఒక వృత్తి కాదు. కావ్యసృష్టి ఒక దివ్యవాణి, ఒక అంతర్వాణి. సంపూర్ణతను పొందని బాహ్యసృష్టిని వ్యక్తపరచడానికి కవిత ఒక సాధనం" అని వారు తెలియ జేశారు.

సాహిత్యంపట్ల రవీంద్ర కవీంద్రునకు గల దృక్పథాన్ని శ్రీ వేంకట శేషయ్యగారు సోదాహరణంగా వివరించారు.

ప్రసిద్ధ విమర్శకులు, విద్వత్కవులు శ్రీ దీపాల పిచ్చయ్యశాస్త్రి ప్రసంగిస్తూ, కవులు తమ కావ్యాలను పొట్టకోసం వ్రాయరాదని, విశ్వమానవ కళ్యాణాన్ని దృష్టిలో పెట్టుకుని వ్రాయాలని అన్నారు. నవ్య విమర్శకులు కవి కంటె ఎక్కువ లోకజ్ఞత కలవాడుగా ఉండాలని పేర్కొన్నారు.

భాషలో [illegible] సంప్రదాయం, ప్రయోగం తెలియనివారు మార్పురాదని అన్నారు.

వేంకటరత్న కవి విరచిత 'విక్రమాదిత్య' కావ్యంలోని గుణగణాలను గురించి పేర్కొంటూ, ప్రజాజీవితాన్ని చక్కగా ప్రతిబింబింపజేస్తున్న కావ్యమని ప్రశంసించారు. మంచి శైలిలో అన్వయక్లేశం లేకుండా కవి ఈ కావ్యాన్ని రచించారని చెపుతూ కావ్యంలో హృద్యములైన పద్యాలను కొన్నింటిని చదివి వినిపించారు. కావ్యంలో చక్కని పోకడలు కలవని, తిక్కనను అనుసరించినట్లుగా చక్కని జాతీయాలతో కవి కావ్యరచన చేశారని ప్రశంసించారు.

శాసనసభ్యులు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ప్రసంగిస్తూ, తెలుగు నుడికారంతో కూడిన రచనలు వెలువడినప్పుడే తెలుగుభాష సజీవంగా నిలువగలదని వక్కాణించారు. ఆంధ్ర సంస్కృతి, భాష పరిపుష్టం కావలసిన అవసరం నేడెంతైనా కలదని తెలియజేస్తూ, తెలుగు శబ్దజాలాన్ని, మాండలికాలను క్రోడీకరించి తెలుగు నిఘంటువులు తయారు చేయాలని వివరించారు. తెలుగు పుస్తకాలు ఎక్కువగా చదివే అలవాటును ప్రజలు పెంపొందించుకోవాలని కోరుతూ తెలుగుభాషను సుసంపన్నం చేయవలసిన బాధ్యత నేటి కవులపైన కలదని పేర్కొన్నారు.

శ్రీ జమ్ములమడక మాధవరామశర్మ ప్రసంగిస్తూ, అంగ్లం చదివి అదేరీతిలో కావ్యరచన చేస్తే, వాటికి వేరేవిధంగా గౌరవం ఉంటే ఉండవచ్చుగాని, అది ఎంతమాత్రం క్షమార్హం కాదని, సంస్కృత, ఆంధ్రభాషా సంప్రదాయాలు సంపూర్ణంగా తెలుసుకుని రచనలు చేయడం అవసరమని ఉగ్గడించారు. సంస్కృత సంప్రదాయ బద్ధమైన ఒకానొక విశిష్టతను, సౌష్ఠవాన్ని తెలుగుభాష సంతరించుకున్నదని పేర్కొంటూ నవీన కావ్యాలలో అట్టి సౌష్ఠవం కానరావడం లేదని, సౌష్ఠవంలేని కావ్యం నేడు నిలవదని వివరించారు. ప్రాచీన కావ్యాలలోగల ఉపదేశ దృష్టి, ఒకానొక తత్త్వం 'విక్రమాదిత్య' కావ్యంలో కలవని, ప్రసన్నమైన శైలి, భావనాశక్తిగల ఈ కావ్యంలో కవి, అక్కడక్కడ అవేకవిశేషాలను పొదిగినాడని ప్రశంసించారు. విద్యాభివృద్ధిపట్ల, విద్యాసమస్యలపట్ల మన ప్రభుత్వము, శాసనసభ్యులు అంతగా శ్రద్ధ చూపడం లేదని ఆయన అన్నారు.

శ్రీ జంధ్యాల పాపయ్యశాస్త్రి (కరుణశ్రీ) ఉపన్యసిస్తూ, ప్రాచీన గాథకు స్వతంత్ర కల్పనలతో అలంకారం చేసి సానలు తీరిన జాతిరత్నంగా కవి 'విక్రమాదిత్య' కావ్యాన్ని రచించినాడని ప్రశంసించారు. కార్యదీక్ష, పరాక్రమాది దివ్యగుణాలలో మనం విక్రమాదిత్యునితో సాటి రావాలన్నదే ఈ కావ్యంలో కవి ఉపదేశమని పేర్కొన్నారు.

శ్రీ కల్లూరి వీరభద్రశాస్త్రి ప్రసంగిస్తూ, మానవశక్తికి, దైవశక్తికిగల సంఘర్షణను చిత్రిస్తూ, తుదకు దైవశక్తి జయించగలదన్న సత్యాన్ని 'విక్రమాదిత్య' కావ్యం ఉపదేశిస్తున్నదని చెప్పారు. ఉపనిషత్ తత్త్వం, మర్మం ఈకావ్యంలోగుప్తంగాఉన్నదనిఅన్నారు.

కృతికర్త శ్రీ మహావాది వేంకటరత్నము, తమ 'విక్రమాదిత్య' కావ్యంలోగల విచిత్ర కథా నిర్మాణాది వివరాలను విపులీకరించి చెప్పారు. కావ్యాన్ని ప్రశంసిస్తూ శ్రీ రాయప్రోలు లింగన సోమయాజి, శ్రీ పుంభావి శరభాచారి, శ్రీ రవ్వావఝల, శ్రీనివాసాచార్యులు, శ్రీ టి. [illegible] రావు (స్వామిరెడ్డి), శ్రీ జాస్తి వేంకటనరసయ్య, శ్రీ మిన్నికంటి గురునాథ శర్మ, ప్రభృతి సాహిత్య ముమ్ముగారు ప్రసంగించారు.

[illegible] జరిగింది.

వరంగలు సెంట్రల్ వేర్‌హౌస్ సిబ్బంది విరాళం

వరంగల్ సెంట్రల్ వేర్‌హౌస్ సిబ్బంది, [illegible] రు. 332 లు యిచ్చారు.

నెహ్రూ — ఫతేసింగ్ సమావేశం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7:— అకాలీ నాయకుడు సంత్ ఫతేసింగ్ నేడు ప్రధానమంత్రి నెహ్రూను కలుసుకొని, శిరోమణి గురుద్వారా ప్రబంధక్ కమిటీ తరఫున ఏబదివేల రూపాయలకు చెక్కు సమర్పించారు.

భారత—పాకిస్తాన్ మంత్రుల స్థాయిచర్చలలో పాకిస్తాన్‌లో గురుద్వారాల యాజమాన్యం విషయం కూడా చేర్చవలసినదని శ్రీ ఫతేసింగ్ తాను నెహ్రూతో జరిపిన 40 నిముషాల సంభాషణలలో కోరినట్లు తెలుస్తున్నది.

ఈ సమావేశంలో ఇంకా జైళ్ళలోవున్న శ్రీ మోహన్‌సింగ్‌టూర్, శ్రీ హజారాసింగ్ జిల్ భుతిఅకాలీ ఖైదీల విషయాన్నికూడా ఫతేసింగ్ గౌనివచ్చినట్లు భావిస్తున్నారు.

పంజాబు గురుద్వారా చట్టాన్ని ఇతరరాష్ట్రాలకు కూడా విస్తరింప జేయాలని శ్రీ ఫతేసింగ్ నెహ్రూను కోరారు.

సైనిక దళాలలోకి రిక్రూట్‌మెంటును ఇతోధికంగా కొనసాగించాలని కూడా ఆయను ప్రధానమంత్రిని కోరినట్లు విశ్వసిస్తున్నారు.

బొంబాయికి గ్రీస్ రాజదంపతుల రాక

బొంబాయి, ఫిబ్రవరి 7:— గ్రీస్‌రాజు పాల్, ఫ్రెడరికా రాణి, ప్రిన్సెస్ ఐరీనీ సపరివారంగా విమానంలో ఢిల్లీనుంచి నేడిక్కడకు వచ్చారు. వీరిక్కడ రెండు రోజులు గడుపుతారు.

మహారాష్ట్ర గవర్నరు శ్రీమతి విజయలక్ష్మి పండిట్ రాజదంపతులకు స్వాగతమిచ్చారు. రాష్ట్ర మంత్రివర్గ సభ్యులు వారికి పరిచయం చేయబడ్డారు.

విమానాశ్రయంలో స్వాగతోత్సవం పూర్తి కాగానే గ్రీస్‌రాజదంపతులు, ప్రిన్సెస్ ఐరీనీ గవర్నరుతో కలిసి కారులో రాజభవన్‌కు బయలుదేరి వెళ్ళారు.

మార్కాపురం, ధర్మవరాలకు మున్సిపాలిటీలు

రాష్ట్రప్రభుత్వ యోచన

హైదరాబాద్, ఫిబ్రవరి 7:— కర్నూలు జిల్లాలోని మార్కాపురం, అనంతపురం జిల్లాలోని ధర్మవరం పంచాయతీలకు మున్సిపాల్టీలు ఏర్పాటుచేయాలని రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తున్నది.

విశాఖపట్నం జిల్లాలోని భీమునిపట్నం పంచాయతి సమితిలోని కొన్ని గ్రామాలను భీమునిపట్నం మునిసిపాల్టీకి అనుబంధం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

కృష్ణాజిల్లాలోని గన్నవరం తాలూకా గ్రామాలైన వీరవల్లి, పెద వోగిరాల పంచాయతీలకు పూర్తికాలం పనిచేసే ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లను ఏర్పాటు చేయాలని కూడా ప్రభుత్వం నిర్ణయించింది.

చిత్రకారుడు శ్రీ మొక్కపాటి ప్రతిభకు మంత్రి జోహార్లు

హైదరాబాద్, ఫిబ్రవరి 7:— స్వర్గీయ శ్రీ మొక్కపాటి కృష్ణమూర్తి రచించిన చిత్రాల ప్రదర్శన ఇక్కడ జరుగుతున్న పారిశ్రామిక వస్తు ప్రదర్శనశాల ఆవరణలో ఏర్పాటుచేశారు.

శ్రీ కృష్ణమూర్తి ప్రతిభద్యోతకమయ్యే 11 చిత్ర కళా ఖండాలను ఈ ప్రదర్శనలో ప్రదర్శిస్తున్నారు. ఇందులో వర్ణ చిత్రాలు, లినోకట్స్, రేఖాచిత్రాలు వున్నాయి.

రాష్ట్ర 'ఆబ్కారీ, మద్య నిషేధశాఖమంత్రి శ్రీ ఎం. ఆర్. అప్పారావు ఈ ప్రదర్శనను ప్రారంభిస్తూ సమితుల స్థాయిలో కళా సంఘాలు ఏర్పాటు కావాలని సూచించారు. ఈ సంఘాలు బీద కళాకారులకు సహాయపడాలని ఆయన సూచించారు.

ఈ ప్రదర్శనను శ్రీ మొక్కపాటి కృష్ణమూర్తి గారి కుటుంబానికి సహాయం చేసేందుకు గాను ఏర్పాటు చేశామని శ్రీ ఎల్. ఎన్. గుప్త, (విద్యాశాఖ కార్యదర్శి) అన్నారు.

రాష్ట్రంలో రైఫిల్ దళాల అభివృద్ధికి నిర్ణయం

హైదరాబాద్, ఫిబ్రవరి 7:— అత్యవసర పరిస్థితి దృష్ట్యా రాష్ట్రంలోని వివిధ జిల్లాలలో ఈ ఏడాది 29,600 మంది జాతీయ విద్యార్థి రైఫిల్ దళ సభ్యులను చేర్చుకోవాలని ఎన్. సి. సి. డైరెక్టరు చేసిన సిఫారసును రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించింది.

రాజమండ్రి, ఫిబ్రవరి 6:— [illegible] కంపెనీ రక్షణ నిధికి యింకొక రు. 45,101 లు సమర్పించింది.

రాష్ట్రంలో చర్మపరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వ సహాయం

ముషీరాబాద్ సభలో మంత్రిణి శ్రీమతి సదాలక్ష్మి వివరణ

హైదరాబాద్, ఫిబ్రవరి 7:— చర్మ పారిశ్రామికులు మంచి అభివృద్ధిని చూపిస్తే రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు ఇస్తున్న కోటి రూపాయల మొత్తాన్ని ఇంకా పెంచగలదని రాష్ట్ర ప్రభుత్వ దేవాదాయ ధర్మాదాయశాఖ మంత్రిణి శ్రీమతి టి. ఎన్. సదాలక్ష్మి ముషీరాబాద్‌లో జరిగిన ఒక బహిరంగసభలో అన్నారు.

ఈ సభను నగరంలోని అనేక చర్మ పారిశ్రామిక సంస్థల ప్రతినిధులు ఏర్పాటు చేశారు. తోళ్ల పరిశ్రమ అభివృద్ధికి ఒక కోటి రూపాయలు ఇచ్చినందుకూ, సలహా సంఘాన్ని ఏర్పాటు చేసినందుకూ, రాష్ట్రంలో గల చర్మ పారిశ్రామికులు కృతజ్ఞులై వుండాలని మంత్రి చెప్పారు. ఆమె రాష్ట్రంలోని చర్మపరిశ్రమ పరిస్థితిని సూక్ష్మంగా తెలియజేశారు.

ప్రభుత్వాన్ని ప్రతిదానికీ విమర్శించే పద్ధతి పనికిరాదని,కార్యకర్తలంతా నిర్మాణకార్యక్రమాన్ని చేపట్టాలని శ్రీమతి సదాలక్ష్మి సలహా ఇచ్చారు. ఈ అత్యవసర పరిస్థితిలో అది చాలా అవసరమని కూడా ఆమెఅన్నారు.

చర్మపరిశ్రమ సలహాసంఘం సభ్యుడు శ్రీ సి. ఐ. ఆండ్రూస్ మాట్లాడుతూ వచ్చే ఆర్థిక సంవత్సరానికి తమ బోర్డు ఒక బృహత్ ప్రణాళికను సిద్ధపరిచిందన్నారు. ఇప్పటి కప్పుడే చర్మ పారిశ్రామిక కేంద్రాలకు అనేక లక్షల రూపాయలు మంజూరు చేసిందని, సాంకేతిక శిక్షణ, యంత్ర పరికరాలద్వారా తోళ్లను శుభ్రపరిచే విధానాలను అమలుజరపడానికి ఈ సొమ్ము మంజూరైందని ఆయన చెప్పారు.

సలహాబోర్డు ఉపాధ్యక్షుడు ఈ సభకు అధ్యక్షత వహించారు. సికిందరాబాద్, హైదరాబాద్ లలో ఏర్పాటుచేసిన చర్మకార్మికుల సంఘ శాఖలను పటిష్ఠంచేయమని ఆయన విజ్ఞప్తిచేశారు.

శ్రీయుతులు జి. అబ్బయ్య, పి. ఎల్. స్వామి ప్రభృతులు ప్రసంగించారు.

6 మంచి కారణములు

మీరు 6 హెచ్.పి. లిస్టర్ స్లో-స్పీడు 650 ఆర్.పి.ఎమ్. ఆయిలు ఇంజనును ఎంచుకొనుటకు
1. ఇది క్రూడాయిలుతో పనిచేయును గాన పొదుపుగా నడపవచ్చును!
2. డిజైను తేలికయగుటచే నడుపుట సులభము!
3. అది నమ్మకమైనదని ప్రపంచమంతటా పేరుకాంచినది!
4. ఇది మన్నికగా చాల కాలము పనిచేయును!
5. దాని విడి భాగములు తేలికగా లభిస్తున్నాయి!
6. దీనికి వోల్టాసువారి దేశవ్యాప్తమయిన సర్వీసు, విడి భాగములు అందచేసే సౌకర్యము గలదు!
పేరుగాంచిన బ్రిటిష్ ఇంజనీరింగ్ కంపెనీ అగు మెస్సర్స్. ఆర్. ఎ. లిస్టర్ & కంపెనీ లిమిటెడ్‌వారి లైసెన్సు క్రింద యీ ప్రఖ్యాతిగాంచిన ఇంజను మెస్సర్స్. లక్ష్మీరతన్ ఇంజనీరింగ్ వర్క్స్ లిమిటెడ్ వారిచే భారత దేశములో తయారుచేయబడుతోంది.
VOLTAS వోల్టాస్ లిమిటెడ్ హెడ్ ఆఫీస్: బొంబాయి-1
115-116, ఆర్మీనియన్ వీధి, మద్రాసు—1

ఇంత తెలుపు ముందు ఎన్నడూ చూడలేదు
టినోపాల్ బట్టలను ఎంత తెల్లగా చేస్తుందంటే మీ దుప్పట్లు, గలేబులు, టేబిల్‌క్లాత్‌లు సహజంగా మిరుమిట్లు గొలుపుతాయి. మీ తెల్ల చీరెలు, రవికెలు, చొక్కాలు, పేంట్లు మరింత తెల్లగా మెరుస్తాయి.
మీరు డబ్బు కూడా పొదుపు చేసుకోవచ్చును
మీ బట్టలను తెల్లగా చేసుకొనాలంటే మీరు ఎంతో డబ్బు ఖర్చు పెట్టనక్కర్లేదు. మామూలు సబ్బుతో ఉతికి వాటిని టినోపాల్ కలిపిన నీటిలో ముంచండి. టినోపాల్ ఎంత పొదుపైనదంటే, దాళ్చీరు బట్టలకు టీ చెమ్చాలో నాలుగో వంతు చాలు. అంతేకాదు. మీ బట్టలను ఉతుకుతున్నప్పుడు ప్రతిసారి టినోపాల్ వేయనక్కరలేదు. కారణం— టినోపాల్ తెల్లదనము త్వరగా పోదు.
టినోపాల్ జె. ఆర్. గైగి, ఎస్. ఎ. బాజ్, స్విట్జర్లండ్ వారి రిజిస్టర్డ్ ట్రేడ్ మార్కు.
గుర్తుంచుకొనండి కొంచెము టినోపాల్ తెల్లని బట్టలను అన్నిటికన్న తెల్లగా చేయును
తయారీదారులు: సుహృద్ గైగి లిమిటెడ్ వాపి పోస్ట్, బరోడా
పంపిణీదారులు: సుహృద్ గైగి ట్రేడింగ్ లిమిటెడ్ పోస్టు బాక్సు 965, బొంబాయి-1 బి.ఆర్.
SISTA'S SG-1704

'కొలంబోసూచనలను ఢిల్లీ ఆమోదించడం పెద్ద పొరపాటు'

శ్రీ దేశపాండే ప్రకటన

వారణాసి, ఫిబ్రవరి 6:— "సరిహద్దు వివాదంపై కొలంబో ప్రతిపాదనలను ఇండియా ఆమోదించడం పెద్ద పొరపాటేకాక, దాని ప్రభావం పాశ్చాత్యరాజ్యాల కూటంతో ఇండియా సంబంధబాంధవ్యాలపై దీర్ఘకాలంవరకు కానరాక మానదు" అని అఖిలభారత హిందూమహాసభ అధ్యక్షుడు శ్రీ వి. జి. దేశపాండే నిన్న ఇక్కడ ప్రకటించారు.

పత్రికావిలేఖరుల గోష్ఠిలో ప్రసంగిస్తూ ఆయన ఇంకా యిలా అన్నారు:

"కమ్యూనిస్టు చైనా యుద్ధానికి సన్నాహాలు కొనసాగిస్తున్నది. ప్రస్తుత యుద్ధవిరమణ ఫలితంగా యుద్ధ సన్నాహాలు మందగించక తప్పదు.

"చైనా రాజ్యవిస్తరణ విధానమే అది ఇండియాపై దురాక్రమణ జరపడానికి కారణం. అయితే ఇది రెండు సిద్ధాంతాలమధ్య, కమ్యూనిజం, హిందూజీవనవిధానాలమధ్య సంఘర్షణ అని చెప్పవలసివున్నది. నిజానికి అంతర్జాతీయంగా ఇది ఒక వైపున కమ్యూనిజానికి, మరొక వైపున నాగరక జీవన విధానానికి, నైతిక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక విలువలకు మధ్య సంఘర్షణే".

బంగారం కంట్రోల్ నిబంధనలను గురించి ప్రస్తావించి ఆయన ఇలా అన్నారు:

ప్రభుత్వం బంగారాన్ని నిల్వచేసే వారివిూద బంగారాన్ని మన దేశానికి దొంగతనంగా చేరవేసే వారిమీద కఠిన చర్యలు తీసుకోడానికి బదులు, స్వర్ణకారులకు, మధ్యతరగతి ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నది. ఈ నిబంధనలు క్రింది తరగతుల ప్రజలకు కష్టం కలిగించేవిగా వున్నవి".

'ఇంగ్లీషు వ్యతిరేకదినం'

ఫిబ్రవరి 10 తేదీని "ఆంగ్లభాష వ్యతిరేక దినంగా" పరిగణించాలని శ్రీ దేశపాండే ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

[illegible] సమావేశంలో "అధికారభాషగా ఇంగ్లీషుకొనసాగింపు బిల్లు"ను ప్రవేశపెట్టడం ఎంత మాత్రం మంచిదికాదని ఆయన అన్నారు.

భారతదేశంలో చైనా విషప్రచారం

పెకింగ్ ప్రభుత్వం ఎత్తుగడలు

మ్యాకిల్లీ, ఫిబ్రవరి 6:— చైనా నుంచి వస్తున్న ఉత్తరాలపై, చైనాకు భారతదేశంలో పోస్టుచేయబడుతున్న ఉత్తరాలపై నిషేధం విధించ బడినప్పటికీ, చైనా ప్రభుత్వం ప్రారంభించిన భారతదేశ వ్యతిరేక ప్రచారానికి సంబంధించిన పత్రాలు, భారత ప్రభుత్వ దృష్టికి వస్తూనే వున్నాయని తెలియవస్తున్నది.

భారతదేశానికి పోస్టల్ సర్వీస్‌వున్న ఇతరదేశాలలో, చైనా ప్రచారకులుయిట్టి కరపత్రాలను, ఉత్తరాలను పోస్టు చేస్తున్నారు. ఇతర దేశాలలో చైనా ఇదే విధంగా ఎత్తుగడలు అనుసరిస్తున్నది.

తవాంగ్‌రంగంలో చైనా సైనికులు దోచుకున్న పౌరుల ఆస్తిపాస్తులు

తేజ్‌పూర్, ఫిబ్రవరి 6:—ఈశాన్యసరిహద్దులోని తవాంగ్ రంగంలో చైనా సైనికులు, ఎంత మేరకు పౌరుల ఆస్తులను దోచుకొన్నదీ,వారి వల్ల ఎంత ఆస్తినష్టం వచ్చినదీ, భారతఉద్యోగులు అంచనాలు కడుతున్నారు. చుట్టుప్రక్కల గ్రామాలనుంచి చైనా దురాక్రమణ ఫలితంగా ఖాళీచేసిన పల్లెవాసులు, తిరిగి తమ గ్రామాలకు చేరుకొననిదే, ఈ ఆస్తులను అంచనా వేయడం కష్టంగాఉంది. వీరు, 10 రోజులలో తమ గ్రామాలు చేరుకొంటారు. చైనా దురాక్రమణ జరుగుతున్న సమయంలో గ్రామస్థులు మరణానికి సైతం వెరగొందక, తమవద్దవున్న ఆస్తులను భద్రపరచడానికి ప్రయత్నించారు. వారి విధంగా ప్రయత్నించివుండకపోతే ప్రజల ఆస్తులను అసితంగా చైనా సైనికులు దోచుకుపోయి వుండేవారు.

ధర్మకాంగ్ గ్రామంలోని ఒక వృద్ధుడు, తన గ్రామంలోవున్న బుద్ధుని 10 శిలా విగ్రహాలను ఒక అమూల్యశిల్పాన్ని, చైనీయులకు దొరకకుండ నిక్షిప్త పరచాడు. వాటిని అతడు భారత ఉద్యోగులకు అప్పగించుతూ, వాటిని తవాంగ్ బౌద్ధారామంలో నిక్షిప్త పరచవలసినదిగా అభ్యర్థించారు.

చైనా పట్ల నెహ్రూ విధానం

బలపరచాలని కమ్యూనిస్టుపార్టీ జాతీయసమితిలో శ్రీ డాంగే విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6:— భారతకమ్యూనిస్టు పార్టీ అధ్యక్షుడు శ్రీ ఎస్. ఏ. డాంగే నేడు యిక్కడ జరిగిన పార్టీ జాతీయసమితి సమావేశంలోమాట్లాడుతూ సోవియట్ యూనియన్‌ను, కొన్ని తూర్పు యూరోపియన్ దేశాలను తాను దర్శించినపుడు కలిగిన అభిప్రాయాలను వివరించారు.

నాలుగు గంటలసేపు ప్రసంగిస్తూ ఇండియా చైనాల సంఘర్షణ పూర్వాపరాలను ఈ సంఘర్షణపట్ల విదేశాలలోని కమ్యూనిస్టు నాయకుల వైఖరులనువివరించారు.

ఈ సమావేశానికి పత్రికా ప్రతినిధులను రానివ్వలేదు. వారికి సమావేశంవివరాలు యివ్వనూలేదు.

శ్రీ డాంగే కొలంబో ప్రతిపాదనలను వివరిస్తూ వాటిని ఆమోదించడంద్వారా భారత ప్రభుత్వం సరియైన పనిచేసిన దన్నారు.

కాశ్మీర్ సమస్యపై ఇండియా పాకిస్తాన్‌ల మధ్యజరగనున్న సంభాషణలనుగురించి పేర్కొని, ఈ విషయంలో ఇండియా విదేశాల ఒత్తిడిని ప్రతిఘటించాలనీ, చైనా విషయంలో శ్రీ నెహ్రూ అనుసరించే విధానాన్ని బలపరచవలసిన అవసరం కలదని శ్రీ డాంగే అన్నారు.

ఇండియా తన తాటస్థ్య విధానానికి కట్టుబడి వుండడం చాలా అవసరమన్నారు.

జాతీయసమితి క్రిందటిసారి సమావేశమైన పిదప దేశంలో సంభవించిన రాజకీయ పరిణామ వివరణకే శ్రీ డాంగే తన ప్రసంగంలో విశేషభాగం వినియోగించారని సమితితో సాన్నిహిత్యం కల ఒక వర్గం వారు అన్నారు.

శ్రీ డాంగే ప్రసంగంపై సమితి రేపు చర్చ జరుపుతుంది.

వర్కింగ్ జర్నలిస్టులకు రెండవ వేజ్ బోర్డు

నియమించేసమస్య పూర్తిగా విరమించలేదని కార్మికమంత్రి శ్రీ నందా ప్రకటన

పాట్నా, ఫిబ్రవరి 6:— వర్కింగ్ జర్నలిస్టులకు రెండవవేజ్‌బోర్డు ఏర్పాటుచేసే ఆలోచనను విరమించలేదని కేంద్ర కార్మికమంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా నేడిక్కడ అన్నారు.

బీహార్ జర్నలిస్టుల యూనియన్ సమర్పించిన ఒక విజ్ఞప్తికి సమాధానంచెప్తూ "నేను ఒక ఉద్దేశంతోనూ దృష్టితోనూ ఇలాంటి విషయాలను చూడను. దూరదృష్టితో,విశాల దృక్పథంతో పరిశీలిస్తాను" అని ఆయనఅన్నారు.

దేశంలో ఏర్పడిన అత్యవసర పరిస్థితిదృష్ట్యా ఈ వేజ్‌బోర్డు నియామకం వాయిదా వేయబడిందనీ, అత్యవసర పరిస్థితిలో పరిశ్రమకు కూడా వేజ్‌బోర్డులు నియమించరాదని ప్రభుత్వం నిర్ణయించినదనీ ఆయన చెప్పారు.

ఇప్పుడు పత్రికా పరిశ్రమ చాలా క్లిష్ట పరిస్థితిలో వున్నదనీ, న్యూస్‌ప్రింట్ వాడకం నిబంధనలవల్ల ఇంకా ఎక్కువ కష్టాలను ఆ పరిశ్రమ ఎదుర్కొవలసి వుందనీ శ్రీ నందా అన్నారు. వేజ్‌బోర్డు నియామకం విషయమై, వర్కింగ్ జర్నలిస్టులు చేసే విజ్ఞప్తులను తాను తప్పక చూస్తాననీ, పత్రికా పరిశ్రమ నిర్వాహకులు అందుకు చెప్పే అభ్యంతరాలను కూడా పరిశీలిస్తాననీ శ్రీ నందా అన్నారు. ఇటీవల కేంద్ర కార్మికశాఖ ఉపమంత్రి వర్కింగ్ జర్నలిస్టులకు రెండవ వేజ్‌బోర్డు నియమించ బోవడం లేదని చేసిన ప్రకటనను వ్యతిరేకిస్తూ బీహార్ జర్నలిస్టులు కేంద్ర కార్మికమంత్రికి విజ్ఞప్తి సమర్పించారు.

బర్మీస్ గ్రామంలో భారత సైనికులు

రంగూన్‌పత్రిక వార్తపై ఢిల్లీ ఖండన

రంగూన్, ఫిబ్రవరి 6:— 180 మంది భారతీయ సైనికులు నిన్న ఇండియా బర్మా సరిహద్దు దాటి 30 మైళ్లదూరంలోని ఖువాభింగ్ గ్రామంలో ఆహారపదార్థాలు కొన్నారని రంగూన్‌లోని ఆంగ్ల దినపత్రిక 'నేషన్' నేడు ప్రకటించింది.

వీరు ఇండియా బర్మా సరిహద్దులో వుంచబడిన భారతీయసైనిక పటాలానికి చెందినవారిని ఈ పత్రిక అన్నది.

ఈ వార్త నిజం కాదనీ, సరిహద్దుదాటి భారత సైనికులు 30 మైళ్లవరకు వెళ్లారనడం అసంబద్ధమనీ న్యూఢిల్లీలో భారత ప్రభుత్వ ప్రతినిధి అన్నారు.

చైనీస్ దాడి ప్రమాదం నేటికీ తొలగలేదు

సైనిక శక్తిని బలపరచుకోవాలని అమరవీరుల దినోత్సవంలో గవర్నర్ శ్రీనగేశ్ హెచ్చరిక

హైద్రాబాద్, ఫిబ్రవరి 7:—

దేశానికి చైనీస్ దురాక్రమణప్రమాదం నేటికీ తొలగిపోలేదని, నిన్న ఇక్కడ రాజప్రతాప్‌గిరి కోఠీలో 'అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని' ప్రారంభిస్తూ ఆంధ్రప్రదేశ్ గవర్నర్, జనరల్ శ్రీనగేశ్ ప్రజలను హెచ్చరించారు.

కొలంబో సభ ప్రతిపాదనలను స్థూలంగా భారతదేశం ఆమోదించినప్పటికీ, చైనీస్ నాయకులు వాటిని నేటికీ ఆమోదించలేదని, దీన్ని బట్టి చూస్తే చైనీస్ దురాక్రమణ ప్రమాదం ఇంకా తొలగిపోలేదన్న విషయం స్పష్టపడుతున్నదని గవర్నర్ తెలియజేశారు. దేశరక్షణకోసం ప్రాణాలు అర్పించిన అమరవీరులయిన మన సైనికుల వీర విక్రమాలను, త్యాగాలను ఆదర్శంగా పెట్టుకుని వాటిని అనుసరించడం ద్వారానే మనం వారి ఋణం తీర్చుకోగలమని ఆయన ఉద్బోధించారు.

కొలంబో ప్రతిపాదనలను చైనీస్ ఎట్టి షరతులు లేకుండా ఆమోదించినప్పటికీ, ఉభయ దేశాల మధ్య సంభాషణలు ప్రారంభం కావడానికి అవి దోహదం చేయగలవేకాని, సమస్యను పూర్తిగా పరిష్కరించజాలవని జనరల్ శ్రీనగేశ్ విశదపరిచారు. ఇట్టి పరిస్థితిలో మన సైనిక శక్తిని నిర్మించుకోడానికి ప్రయత్నించడం తప్ప మనకు వేరే గత్యంతరం లేదని ఆయన అన్నారు.

యుద్ధరంగంలో ఎట్టి క్లిష్ట పరిస్థితులలో మనసైనికులు వీరోచితంగా పోరాడినదీ కూడా గవర్నర్ తెలియజేశారు.

రాష్ట్రంలో జాతీయ రక్షణ నిధి వసూళ్ళు తృప్తికరంగా ఉన్నవని పేర్కొంటూ జనరల్ శ్రీనగేశ్, మనం పూర్తిగా యుద్ధానికి సన్నద్ధులం కావాలని కోరారు. ప్రజలందరూ కూడా సైనికులకు వెన్నండగా ఉండి సర్వవిధాలా తోడ్పడాలని, నేటి విపత్కర పరిస్థితులలో మహత్తరమైన ఎట్టి త్యాగానికి కూడా ప్రజలు వెనుకాడరాదని ఉద్బోధించారు.

దురాక్రమణదారును గెంటివేయడానికి దృఢకాయులైన ప్రజలందరూ సైన్యంలో చేరాలని, ఎవరికీ లేని భవిష్యత్తు సైన్యంలో చేరినవారికి కలదని, ఇతరత్రా ఉద్యోగాలు చేసుకుంటున్నవారు కూడా హోంగార్డ్సు దళాలలోను, ప్రాంతీయ సైన్యంలోను చేరి తమ కర్తవ్యాన్ని నిర్వహించవచ్చునని గవర్నర్ విశదపరిచారు.

ఈ సందర్భంలో పట్టణ మోటారు యజమానుల యూనియన్ తరఫున శ్రీ బసప్ప, జాతీయ రక్షణనిధికిగాను రు. 401 లు గవర్నర్‌కు సమర్పించారు.

ఆర్యసమాజ నాయకులు పండిత నరేంద్రజీ డిప్యూటీ మేయర్ శ్రీ జయాచారి ప్రభృతులు ప్రసంగించారు.

అంతకుముందు శ్రీ వందేమాతరం రామచంద్రరావు (శాసనసభ్యులు), గవర్నర్‌కు, అతిథులకు స్వాగతం ఇచ్చారు.

దేశరక్షణకై ఆభరణాలు విరాళం

మహిళలకు డాక్టర్ సుశీలానయ్యార్ ఉద్బోధ

క్విలన్, ఫిబ్రవరి 6:— దేశరక్షణకై మహిళలు తమ బంగారు ఆభరణాలను విరాళా మీయాలని, దేశంలోని ప్రతి అంగుళం భూభాగం నుంచి చైనా సైనికులు తొలగిపోయేవరకు తాము ఆభరణాలు ధరించబోమని శపథం గైకొనాలని, నిన్న యిచ్చట జిల్లా మహిళా మండలి ఏర్పాటు చేసిన సభలో ప్రసంగిస్తూ కేంద్ర ఆరోగ్యశాఖామంత్రిణి శ్రీమతి సుశీలా నయ్యార్ ఉద్బోధించారు.

కమ్యూనిస్టుపార్టీ వైఖరిని గురించి ప్రస్తావిస్తూ చైనా దురాక్రమణ విషయమై ఎలాంటి వైఖరి అనుసరించవలెనో అని కమ్యూనిస్టుపార్టీ చాలకాలం తటపటాయించినదని, ప్రజల వత్తిడి ఫలితంగా, చైనా దురాక్రమణను, వారు, ఖండిస్తూ తీర్మానం చేయవలసివచ్చినదని ఆమె అన్నారు.

గత సాధారణ ఎన్నికలలో కేరళ ప్రజలు, గొప్ప రాజకీయ చైతన్యాన్ని ప్రదర్శించినందుకు ఆమె తన హర్షం ప్రకటించారు.

మంచినీటి సరఫరా ప్రణాళికల ప్రాధాన్యం

క్విలన్, ఫిబ్రవరి 6:— కొలది సంవత్సరాలలోనే భారతదేశంలో పెక్కుచోట్ల మంచినీటి సరఫరా ప్రణాళికలను అమలుపరచడంలో మనం కృతకృత్యులం కాగలమని తాను ఆశిస్తున్నట్లు కేంద్ర ఆరోగ్యశాఖామంత్రిణి శ్రీమతి సుశీలానయ్యార్, నేడిచ్చట క్విలన్ నీటిసరఫరా పథకానికి ప్రారంభోత్సవం చేస్తూ పేర్కొన్నారు.

ఈ నీటిసరఫరా స్కీమునకు 139 లక్షల రూపాయలు నార్వీజియన్ ప్రభుత్వం సహాయం కావించింది.

సమావేశంలో ప్రసంగిస్తూ, ప్రజలు ఆరోగ్యవంతులైనప్పుడే, వ్యవసాయ రంగంలోనైనా, పారిశ్రామిక రంగంలోనైనా ఎక్కువ ఉత్పత్తి సాధించడానికి వీలు కలుగుతుందని దేశంలో వ్యాధులు ప్రబలడానికి, మంచినీటి సరఫరా సరిగా జరగకపోవడమేనని, ఆమె పేర్కొన్నారు.

సింహళానికి అమెరికా ఆర్థికసహాయం

ఇంకా నిర్ణయంకాలేదని ప్రభుత్వ ప్రకటన

వాషింగ్టన్ ఫిబ్రవరి 6:— సింహళానికి అమెరికా ఆర్థిక సహాయాన్ని కొనసాగించడం విషయమై యింతవరకెట్టి నిర్ణయంకావింపబడలేదని, అమెరికా ప్రభుత్వం ప్రకటించింది. సింహళంలోని అమెరికన్ ఆయిల్ కంపెనీలకు నష్టపరిహారం చెల్లించే సమస్యపై సింహళ ప్రభుత్వం నిర్ణయించుకొననందున అమెరికా తన ఆర్థిక సహాయాన్ని తగ్గించుకొనవలసి వచ్చింది. నష్టపరిహారం చెల్లింపు విషయమై ఉభయ ప్రభుత్వాల మధ్య సంప్రతింపులు జరుగుతున్నవని డీన్ రస్క్ ప్రకటించారు.

వ్యభిచారవృత్తి నిర్మూలనచట్టం

త్రివేండ్రం, ఫిబ్రవరి 6:— వివిధ రాష్ట్రాలలో వ్యభిచార నిరోధక చట్టాన్ని ఇంకా పటిష్టంగా అమలు జరపాలని కేంద్ర ఆరోగ్యశాఖమంత్రి డాక్టర్ సుశీలానయ్యార్ నేడిక్కడ విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర వ్యభిచార నిర్మూలన సంఘం కార్యవర్గ సమావేశంలో మాట్లాడుతూ, కొన్ని రాష్ట్రాలు ఈ చట్టాన్ని కట్టుదిట్టంగా అమలు జరుపుతున్నప్పటికీ ఇంకా కొన్నింటిలో సమర్థవంతంగా అమలు జరగవలసి వున్నదని ఆమె అన్నారు.

వ్యభిచార వృత్తివల్ల ఉత్పన్నమయే అధ్వాన్న పరిస్థితిని ఎవరూ గమనించక పోవడం చాలా శోచనీయమనీ, వ్యభిచార గృహాలను నిర్వహించే వారిని శిక్షించడానికి చట్టంలో అవకాశంవున్నా కేసులు పెట్టినవారి సంఖ్య తక్కువగా వున్నదని ఆమె అన్నారు.

దక్షిణ కొరియన్ మంత్రివర్గంలోమార్పు

సోల్, ఫిబ్రవరి 6:— దక్షిణ కొరియన్ సైనిక ప్రభుత్వం నేడు మంత్రివర్గం పునర్నిర్మించ బడినట్లు ప్రకటించింది.

ఈ మార్పుల ఫలంగా వాణిజ్య పరిశ్రమలశాఖా మంత్రి శ్రీ యూ శైక్ కిమ్‌స్థానే ఆర్థిక ప్రణాళికాసంఘాధ్యక్షుడుగా నియమించబడినారు.

శ్రీ పీరి యున్ కిమ్ స్థానే సుప్రీం కౌన్సిల్ ఆర్థిక సలహాదారు శ్రీ చోంగ్ యుల్ ప్యోంగ్ ఆర్థికమంత్రిగా నియమించబడ్డారు.

రవాణాశాఖ మాజీ ఉపమంత్రి శ్రీ యూన్ కికిమ్ మేజర్ జనరల్ చుంగ్ షిక్ పార్క్ స్థానే రవాణాశాఖా మంత్రిగా నియమించబడ్డారు. మేజర్ జనరల్ చుంగ్ సైనికోద్యోగిగానే వుం[illegible]న్నారు.

ఈ నెలలో మంత్రివర్గంలో మార్పులు జరగ[illegible]. [illegible] ఎన్నికలలో పాల్గొ[illegible] ఈ మార్పు [illegible].

రేపల్లెలో మున్సిపల్ స్కూళ్ళకు కొత్త భవనాలు

రేపల్లె, ఫిబ్రవరి 5:— రేపల్లె మున్సిపల్ ఛైర్మన్ శ్రీ [illegible] వెంకటరమణ అధ్యక్షతను జరిగిన కౌన్సిల్ సమావేశంలో [illegible] ప్రాథమిక పాఠశాలలకు నూతన భవనాలు నిర్మించడానికి నిశ్చయించారు. దాదాపు 20 వేల రూపాయలతో [illegible] నేయడానికి తీర్మానించారు.

కేంద్రరాష్ట్రప్రభుత్వాల ఖర్చులలో తగ్గింపు

ప్లానింగ్‌కమిషన్ సభ్యుని వివరణ

కలకత్తా, ఫిబ్రవరి 7 — అత్యవసర పరిస్థితులదృష్ట్యా, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఖర్చులు తగ్గించబడవనే అభిప్రాయంసరియైనది కాదని యిందులో ఏమాత్రం నిజంలేదని,ప్లానింగ్ కమిషన్ సభ్యుడు శ్రీ శ్రీమన్నారాయణ్, 'నిన్న యిచ్చట విలేఖరులకు ఎరుకపరిచారు.

కేంద్రమంత్రులు, ప్లానింగ్ కమిషన్ సభ్యులు జాగ్రత్తగా ఆలోచించి, మామూలు ఖర్చులను, తక్కువ ప్రాధాన్యంగల పథకాలను సాధ్యమైనంతవరకు తగ్గించడానికి ప్రయత్నించారని, 1963—64 లో వివిధ ఆర్థికరంగాలకు సంబంధించి సాధారణ వ్యయం 60 కోట్ల రూపాయలకు తగ్గించబడినదని ఆయన తెలియచేశారు.

ప్రణాళికలో చేరిన, ప్రణాళికలో చేరని అనేక గృహనిర్మాణ పథకాలు తగ్గించబడ్డాయని, ప్రాధాన్యం అంతగా లేని సాంఘికసేవా పథకాలు రద్దుచేయబడ్డాయనీ, ఈ విధంగా రాష్ట్ర ప్రణాళికలలో 75కోట్ల రూపాయలు పొదుపు చేయబడినవని ఆయన తెలియచేశారు.

మొజాంబిక్‌లో పోర్చుగీస్ విమానానికి ప్రమాదం

లిస్బన్, ఫిబ్రవరి 6:— పోర్చుగీస్ విమానదళానికి చెందినఒక విమానం మొజాంబిక్‌లోని [illegible] వద్ద నిన్న కూలిపోయిందని విమానంలో ప్రయాణంచేస్తున్న ఆరుగురు నిహతులైనారని పోర్చుగీస్‌న్యూస్‌ఏజన్సీ నేడు ప్రకటించింది.

వ్యక్తులవద్ద బంగారం ఆభరణాలపై పరిమితి

విధించబోమని బంగారం కంట్రోలుబోర్డు అధ్యక్షునిప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7:— ఆభరణాల రూపములో కాక ముద్ద రూపంలో వున్న తమవద్దనున్న బంగారం వివరాలను తెలియచేసేవారి సంఖ్య, 15 ఏండ్ల బంగారం బాండ్లను కొనేవారి సంఖ్య ఇటీవల కొన్నిరోజులుగా ఎక్కువైనదని, నిన్న యిచ్చట విలేఖరులతో ప్రసంగిస్తూ బంగారం కంట్రోలు బోర్డు అధ్యక్షుడు శ్రీ జి. డి. కోటక్ తెలియజేశారు.

బంగారం బోర్డు సమావేశం నిన్నటితో సమాప్తమైంది. కణికల రూపంలో వున్న బంగారం వివరాలను, బంగారం బాండ్ల విక్రయానికి సంబంధించిన లెక్కలను స్పష్టంగా ఇప్పుడే పేర్కొనడం కష్టమని, దేశం అన్ని మూలలనుంచి వివరాలు అందవలసివుంటుందని ఆయన అన్నారు. బంగారం బోర్డుకు అనుబంధించిన సాంకేతిక నిపుణుల సంఘం సభ్యుల పేర్లను రెండుమూడు రోజులలో ప్రకటించగలమని ఒక వ్యక్తివద్ద ఎంతవరకు బంగారం ఆభరణాలు వుండవచ్చునో పరిమితి విధించే ప్రతిపాదన ఇప్పుడు పరిశీలనలో లేదని, పెర్షియన్ గల్ఫ్, తదితర ప్రాంతాలనుంచి, ఆభరణాలు చేసుకొనడానికి బంగారాన్ని దిగుమతి చేసుకోవడం ఎగుమతి చేయడం అనుమతించబడుతుందని, ఆభరణాల కొరకు సొమ్ము అడ్వాన్స్ యిచ్చి సొమ్ము తిరిగి చెల్లించబడని వ్యక్తికి ఆభరణాలను అమ్ముకొనడానికి స్వేచ్ఛ యివ్వబడుతుందని ఆయన తెలియచేశారు.

మంగళసూత్రం 24 క్యారట్ల బంగారంతో చేయబడాలని కొందరు హిందువులు వాంఛిస్తున్నారు కదా, దానికి అనుమతి ఇవ్వగలరా అని ఒక విలేఖరి ప్రశ్నించగా, మంగళసూత్రంకూడా 14 క్యారెట్ల బంగారుతోనే చేయవలసివుంటుందని, ఆయన సమాధాన మిచ్చారు.

14 క్యారెట్ల బంగారపు ఆభరణాలపై ముద్రవేయడానికి ప్రభుత్వం ఆలోచిస్తున్నది. దొంగ బంగారాన్ని అరికట్టడానికి బంగారం ధరలను అదుపులో పెట్టడానికి బంగారు కంట్రోలు నిబంధనలు రూపొందింపబడ్డాయని ఆయన అన్నారు.

కాంగ్రెస్ నిబంధనావళిని మార్చడం అవసరం

ప్రధాన కార్యదర్శి శ్రీ కె. కె. షా ప్రకటన

బెంగుళూరు, ఫిబ్రవరి 7 —కాంగ్రెస్ సంస్థ నిర్మాణానికి చెందిన నిబంధనావళిని మార్చడం అవసరం అని నిన్నరాత్రి యిచ్చట కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తూ అఖిలభారత కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. కె. షా తెలియజేశారు. కాంగ్రెసు అధ్యక్షులకు, అసెంబ్లీ, పార్లమెంటులలోని కాంగ్రెస్ నాయకులకు సమానహోదా యివ్వాలని ఆయన పేర్కొన్నారు.

రాష్ట్రసంఘాల స్వయం నిర్ణయ హక్కును కాపాడుతునే, కేంద్రసంఘం రాష్ట్రసంఘాలపై ఎక్కువ ఆధారపడకుండా వుండేటట్లు ఈ నిబంధనావళి మార్పు చెందాలని, రాష్ట్రాల, దేశ ప్రయోజనాల దృష్ట్యా కేంద్ర సంఘం బలపడాలని ఆయన అన్నారు.

ఈ మేరకు సూచనలు గల సవరణలను ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీలకు సర్క్యులర్ రూపంలో తెలియచేయబడ్డాయని, ప్రస్తుత సమయంలో నిబంధనావళిని మార్చకపోయినట్లయితే, ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు, కార్యదర్శులు కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీని ఏలుబడి చేసే ప్రమాదం రాగలదని ఆయన పేర్కొన్నారు.

ప్రదేశ్ కాంగ్రెస్ ప్రెసిడెంటుల, ప్రదేశ్ ముఖ్యమంత్రుల మధ్య చక్కటి సంబంధాలు నెలకొల్పబడవలసి వుంటుందని, తాను సూచించిన సవరణలవల్ల ఇట్టి సంబంధం ఏర్పడగలదని, ఆయన అన్నారు.

కాంగ్రెస్ ప్రతిష్ఠను గౌరవాన్ని ఇనుమడింప చేయడానికి కాంగ్రెస్ వాదులు కృషిచేయాలని ఆయన ఉద్బోధించారు.

భారీ విద్యుచ్ఛక్తి....

(2 వ పేజీ తరువాయి)

కోటిడెబ్బయారులక్షల రూపాయలు గ్రాంటుతో నిమిత్తంలేకుండా ఆ వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని మనం నెలకొల్పగలిగితే ఎంతో మంచిది. లేక కొంత మొత్తాన్నయినా రాష్ట్రప్రభుత్వం స్వంత నిధులనుంచి యివ్వగలిగితే, మిగిలిన లోటును ప్రజల విరాళాలద్వారా భర్తీ చేయడానికి ప్రజలను ప్రోత్సహించవచ్చును.

వ్యవసాయం ఆంధ్రప్రదేశ్‌లో ప్రధాన పరిశ్రమ. అయితే రాష్ట్రంలో వ్యవసాయ విద్య రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయం సక్రమ పాత్ర వహించకలిగేటంతగా విస్తరించలేదు. మన రాష్ట్రంలో శాస్త్రీయ వ్యవసాయానికి ఎంతో అవకాశం ఉన్నది. అట్టి వ్యవసాయం విద్యే మన రైతులకూ, వారి బిడ్డలకూ ఎంతో ప్రయోజనం కలిగించగలదు. ఈ విషయాలను రైతాంగానికి తెలియచెప్పితే స్తోమత గల భూస్వాములు విరాళాలు ఇవ్వడానికి తప్పకుండా ముందుకు వస్తారు. పశ్చిమ దేశాలలో అట్టి అనేక ప్రత్యేక సంస్థలు, వాటివల్ల ప్రయోజనాలు పొందేవారి ధన సహాయంతో నిర్మించబడ్డాయి. మన ప్రజలలో కూడ అట్టి సహాయకభావాన్ని పెంపొందించాలి.

ఆ విధంగా ప్రజల సహాయం లభించిన పక్షంలో కేంద్రం తన నిర్ణయాన్ని మార్చుకుని ఏండ్ల తరబడి వేచి ఉండవలసిన అవసరం లేకుండా,వెంటనే అందుకు అవసరమైన గ్రాంట్లు మంజూరు చేయడానికి అవకాశంరావచ్చు. ఇంతకంటె తక్కువ ముఖ్యమైన ప్రాజెక్టులకూ, ఇతరవాటికీ కోట్లకుకోట్లు ఖర్చు పెడుతున్నప్పుడు ఈ విశ్వవిద్యాలయానికి అవసరమయిన రెండు కోట్లు మించని మొత్తం కేంద్రానికి లెక్కలోనిదికాదు.

(కాపీరైట్: ఇండియా న్యూస్ అండ్ ఫీచర్ ఏలయన్స్).

గ్రామాలు ప్రభుత్వంపై ఆధారపడకూడదు

ఆచార్య వినోబా సలహా

నవద్వీప్, ఫిబ్రవరి 7 — స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ, గ్రామాలకు మాత్రం స్వాతంత్ర్యం చేకూరినట్లు కనిపించడంలేదని, గ్రామాలు తమ బ్రతుకుతెరువు కొరకు యిదివరకటివలె, ప్రభుత్వంపై ఆధారపడి వుంటున్నవని, ఆచార్య వినోబాభావే నిన్న పేర్కొన్నారు.

ఇచ్చటకు చేరువనున్న వంగవాణివద్ద అఖిల భారత ఖాదీ కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తూ ఖాదీని ధరించేవ్యక్తి తనవస్త్రాన్ని తానే నేసుకోవాలని గాంధీజీ చెప్పారని, ఆయనఅన్నారు.





ప్రణాళిక ముసాయిదా ప్రచురితమైంది ....
వాణిజ్య ఒడంబడికపై సంతకాలు జరిగాయి ....
వోట్లు వేశారు ....
చట్టాలు అమలు జరిపారు ....
వార్తలు అందించబడ్డాయి ....

జాతీయ జీవనంలో వ్రాత కాగితాలు, అచ్చు కాగితాలు ఎన్ని రకాలుగా ఉపకరించగలవో వివరిస్తూ పోతూ వుంటే దానికి అంతు అంటూ వుండదు. దీని ప్రాముఖ్యతకుతగినట్టుగా అది మేలిరకంగా తయారుచేయబడాలి— అంటే శేషశాయివారు తయారుచేసేవిధంగా నన్నమాట.

శేషశాయివారు తయారుచేసి, మార్కెట్‌లో అమ్ముతున్న వ్రాత కాగితాలు, అచ్చు కాగితాలూ నాణ్యతలో వారి ఇతర ఉత్పత్తులతో సమానంగా తయారుచేయబడ్డాయి.

SPB
నాణ్యతకు వాటర్ మార్క్

శేషశాయి పేపర్ అండ్ బోర్డ్సు లిమిటెడ్
పల్లిపాలెం, సేలం, దక్షిణ ఇండియా.

యంత్రాగార నిర్మాణానికి పునాది తీసిన నాటినుంచి 18 నెలల పూర్తి అయ్యేలోగా కాగితాన్ని ఉత్పత్తిచేసి మార్కెట్‌కు పంపగలిగాం. మాకు సకల విధాల సహాయంచేసిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తదితరులకు కృతజ్ఞతాభివందనాలు.

FDS/SPB.STG



గ్రామ సౌభాగ్యానికి సహకారసంఘాల ప్రాధాన్యం

బుచ్చిరెడ్డిపాలెం సభలో కేరళరాష్ట్ర గవర్నర్ శ్రీ వి. వి. గిరి అభిభాషణ

నెల్లూరు, ఫిబ్రవరి 6 — పంచాయితీరాజ్ విల్ల ప్రభుత్వ యంత్రాంగంలోని కార్యకలాపాలలో విలంబన తగ్గించడానికి దుబారా ఖర్చులను తొలగించడానికి వీలు కలుగగలదని కేరళ రాష్ట్ర గవర్నర్ శ్రీ వి. వి. గిరి బుచ్చిరెడ్డి పాలెంలో నీటిసరఫరా పథకానికి ప్రారంభోత్సవం చేస్తూ చెప్పారు.

బుచ్చిరెడ్డిపాలెం నెల్లూరుకు సుమారు పది మైళ్ల దూరంలో వున్నది. "తొలుత గ్రామ సౌభాగ్యానికి ఫిర్కా అభివృద్ధి పథకాలు, ఉత్పత్తి—కాముగోలు సహకార సంఘాలు శ్రీ టంగుటూరి ప్రకాశం ప్రవేశపెట్టారు. కాని, అప్పుడు వాటి ప్రయోజనాన్ని కొందరు శంకించారు. తరువాత పంచాయితీరాజ్‌కు అవే ప్రాతిపదికలు కావాలని అంగీకరింపబడింది" అని శ్రీ గిరి అన్నారు.

పంచాయితి సభ్యులు పార్టీ విభేదాలకతీతంగా సమష్టి ప్రయోజనంకోసం కృషిచెయ్యవలసిం దిగా ఆయన సలహా యిచ్చారు.

సభకు శ్రీ తిక్కవరపు రామిరెడ్డి అధ్యక్షత వహించారు. పంచాయితీ అధ్యక్షుడు శ్రీ యం. గోపాలకృష్ణారెడ్డి గవర్నర్‌కు స్వాగతం పలికారు.

ఇంతకుముందు శ్రీ గిరి యిక్కడికి రమారమి 18 మైళ్ల దూరంలో శ్రీ అల్లూరి సీతారామ రాజు చిత్రపటాన్ని ఆవిష్కరించారు.

ఆంధ్రప్రదేశ్ ఆదిమజాతి సేవక సంఘం శ్రీ వెన్నెలకంటి రాఘవయ్య ప్రసంగించారు. కోఆపరేటివ్ సొసైటీల డిప్యూటీ రిజిస్ట్రార్ శ్రీ సిద్దిక్ (నెల్లూరు నార్త్) నివేదిక చదివారు.

పి. ఆర్. కాలేజీ సాంస్కృతికోత్సవాలు

కాకినాడ, ఫిబ్రవరి 7:— స్థానిక ప్రభుత్వ పి. ఆర్. కళాశాలలో సాంస్కృతిక వారోత్సవాలు విన్నటితో ముగిశాయి.

నేటి ఆత్యయిక పరిస్థితులలో విద్యార్థులు సునిశ్చితులై కృషిచేయాలని ప్రిన్సిపల్ శ్రీ పిరాట్ల శ్రీరామం విద్యార్థి లోకాన్ని సంబోధించారు.

4 వ తేదీని జరిగిన సభకు డాక్టరు దివాకర్ల వెంకటావధాని అధ్యక్షత వహించారు. శ్రీయుతులు మధునా పంతుల సత్యనారాయణశాస్త్రి, చెరుకుపల్లి జమదగ్నిశర్మ భారతీయ సంస్కృతిని గూర్చి ప్రసంగించారు. అనాటి సాయంత్రం వివేకానంద శతజయంతి జరిగింది. శ్రీ జటావల్లభుల పురుషోత్తం అధ్యక్షత వహించారు.

ఉత్సవాంత దినం శ్రీయుతులు ప్రయాగ నరసింహశాస్త్రి, బి. వి. నరసింహారావు 'వాఙ్మయము—కళ' అనే విషయంపై ప్రసంగించారు. హాస్యకళోపాసకుడు శ్రీ వేణు మాధవ తన ప్రదర్శనలతో ప్రేక్షకులను చకితులను చేశారు.

సాయంత్రం సర్. ఆర్. వెంకటరత్నం నాయుడు శతజయంతి జరిగింది. సభకు విద్యార్థి సంఘ అధ్యక్షుడు శ్రీ బి. రాబర్ట్స్ అధ్యక్షత వహించారు. శ్రీ సి. హెచ్. వి. ఎస్. గోపాలరావు వందన సమర్పణ కావించారు.

సాంస్కృతి, నాటకాది ప్రదర్శనలు ఉత్సవాల సందర్భంలో విరివిగా జరిగినవి. (మ. వి.)

జనవరి 26 వ తేదీన గుంటూరు రోటరీక్లబ్ భారత రిపబ్లిక్ దినోత్సవం, స్వామి వివేకానంద శతజయంత్యుత్సవం సంయుక్తంగా జరిపారు

రాయభూపాల పట్టణంలో మత్స్య పరిశ్రమాభివృద్ధి

మంత్రి డాక్టర్ చెన్నారెడ్డి పరిశీలన

పెద్దాపురం, ఫిబ్రవరి 6:— పెద్దాపురం సమితిలోని రాయభూపాల పట్టణ గ్రామంలో మత్స్య పరిశ్రమాభివృద్ధికి ప్రయోగాత్మక పథకం కింద జరుగుతున్న కృషిని ప్రణాళికశాఖామంత్రి డాక్టర్ యం. చెన్నారెడ్డి సోమవారంనాడు తనిఖీ చేశారు. మత్స్యపరిశ్రమవల్ల గ్రామంలోని చెరువుపల్ల ఆదాయాన్ని రు. 1,880—నుంచి రు. 15,000— లకు వృద్ధిచెయ్యడానికి పంచాయితీ అధ్యక్షుడు శ్రీ ఎస్. సత్యం శ్రద్ధవహిస్తున్నందుకు మంత్రి అభినందించారు. కాని, మత్స్య పరిశ్రమను గరిష్ఠ పరిమితికి పెంపొందించడానికి కూడా కృషిచెయ్యాలని ఆయన చెప్పారు. సమితిద్వారా మత్స్యపరిశ్రమాభివృద్ధికి కావలసిన సాధన సామగ్రినంతనూ పంచాయితీ తెప్పించుకొనదగునని, చేపపిల్లల పెంపకకేంద్రాన్ని నిర్మించవలసిందిగా మంత్రి సూచించారు.

మంత్రివెంట జిల్లాపరిషత్ చెయిర్మన్ శ్రీ టి. రామస్వామి, పంచాయితీ సమితి శ్రీ పి. రాజారావు వున్నారు. మత్స్యపరిశ్రమశాఖ అసిస్టెంటు డైరెక్టర్ శ్రీ జె. వి. హెచ్. దీక్షితులు (రాజమండ్రి), మత్స్యపరిశ్రమశాఖ ఎక్స్‌టెన్షన్ అసిస్టెంటు శ్రీ ఏ. జి. శ్రీధర్ (పెద్దాపురం), ఈ పథకం క్రింద యింతవరకు జరిగిన కృషిని మంత్రికి తెలియజేశారు.

చెరువులో నైలాన్‌వలల సహాయంతో పట్టిన 8 మణుగుల బరువుల చేపను మంత్రికి చూపారు.

రు. 6,500 ల డిఫెన్సు సర్టిఫికెట్లు

గుడివాడ, ఫిబ్రవరి 5:— గుడివాడ సమితిలోని జనార్దనపురం, పుట్టగుంట గ్రామాలలో సమితి బి. డి. ఓ. శ్రీ కె. సీతారామయ్య విస్తరణ శాఖాధికారులు విలేజి లెవెల్ వర్కర్లు కలసి ఆయా పంచాయితీ అధ్యక్షుల, దళపతుల, గ్రామపెద్దల సహకారంతో యింటింటికి వెళ్లి సుమారు రు 6,500—లు విలువగల డిఫెన్సు సేవింగ్సు సర్టిఫికెట్లను కొనిపించారు.

పుట్టగుంట సమితి ప్రాథమిక పాఠశాల విద్యార్థులు వరి పొలములో పరిగ ఏరి సంపాదించిన సొమ్ము రు 7—లు చిన ఎరుకపాడు సమితి ప్రాథమిక పాఠశాల విద్యార్థులు వారి స్వంత ఖర్చులు మానుకొని కూడబెట్టినసొమ్ము రు. 10—35 లు దేశరక్షణనిధికి సమర్పించారు.

బందరులో ఇండస్ట్రియల్ స్కూలు

కలెక్టర్ శ్రీ ఎస్. ఎ. కరీంచే ప్రారంభోత్సవం

బందరు ఫిబ్రవరి 4:— కేంద్ర ప్రభుత్వం ప్రస్తుత ఆత్యవసర పరిస్థితి దృష్ట్యా పారిశ్రామిక రంగంలో నిపుణుల సంఖ్య పెంచే నిమిత్తం శిక్షణ తరగతులు ఏర్పాటు చేస్తున్నది. అటువంటి ఏర్పాటు స్థానిక ఆంధ్ర జాతీయ కళాశాల పారిశ్రామిక శాఖలో కూడ చెయ్యబడినది. 40 మంది శిక్షితులు నూతనంగాచేర్చుకోబడ్డారు.

జనవరి 31 న జరిగిన ఇండస్ట్రియల్ స్కూలు వార్షికోత్సవానికి అధ్యక్షత వహించిన జిల్లా కలెక్టర్ శ్రీ ఎస్. ఎ. కరీం శిక్షణ తరగతులకు ప్రారంభోత్సవం జరిపారు.

శ్రీమతి సెరీన్ కరీం ఆటలపోటీలలో గెలుపొందిన (పాతజట్టుల తాలూకు) విద్యార్థులకు బహుమతులు పంచిపెట్టారు.

కరస్పాండెంటు శ్రీ ఆర్. డి. ఎల్. నరసింహమూర్తి, ఇండస్ట్రియల్ స్కూలుద్వారా నిర్వహిస్తున్న వివిధరకాల శిక్షణా ప్రణాళికలను సమీక్షించారు.

ఆంధ్రా సైంటిఫిక్ కంపెనీ జనరల్ మేనేజరు శ్రీ వై. ఎస్. నారాయణ పారిశ్రామిక రంగంలో ప్రభుత్వం నూతనంగా సృష్టించిన 'అప్రెంటిస్ ట్రైనింగ్' విధానం గురించి చెప్పారు.

ఇండస్ట్రియల్ స్కూలు అధ్యాపకులు, విద్యార్థులు ఈ సందర్భాన రక్షణ నిధికిగాను రు 116 కలెక్టర్లుకు అందజేశారు.

రక్తంతో చిత్రించిన గాంధీపటం

ఒక విద్యార్థి తన రక్తంతో చిత్రించిన గాంధీజీ పటాన్ని శ్రీ కరీం వేలంవేయగా శ్రీ నాదెళ్ల పురుషోత్తమశాస్త్రి రు 201—లకు కొన్నారు. యీ రెండు మొత్తాలు రక్షణనిధికి చేర్చబడ్డవి.

శ్రీకాకుళం పరిషత్ బడ్జెట్

63–64లో 106 లక్షల ఖర్చు అంచనా

శ్రీకాకుళం, ఫిబ్రవరి 4:— శ్రీకాకుళం జిల్లాపరిషత్ సర్వసభ్య సమావేశంలో కార్యదర్శి శ్రీ ఎస్. కృష్ణమూర్తి బడ్జెట్టును ప్రవేశపెట్టారు. 1962—63 రివైజుడ్ బడ్జెట్టు 1963—1964 బడ్జెట్టు ఎస్టిమేట్లు పరిషత్ ఆమోదించింది. 1962—1963 సంవత్సరం బడ్జెట్టుకు 24 లక్షల 88 వేల రూపాయల ప్రారంభ నిల్వవున్నది. సుమారు 99 లక్షల రూపాయలు 62—63 లో ఖర్చుకాగలవని అంచనా వేయబడినది. అన్నిశాఖలకు కాగలఖర్చు కలుపుకుంటే 103 లక్షలవరకు ఖర్చుకాగలదు. 62—63 బడ్జెట్టు అంత్యనిల్వ 19 లక్షల 96 వేలు, 63—64 లో ఆదాయం 106 లక్షలు ఉండునని—ఖర్చు 110 లక్షలు అగునని అంచనా వేయబడినది.

అభ్యుదయ కార్యక్రమములక్రింద బడ్జెట్టులో క్రింది విధముగా కేటాయించబడినది: రహదార్లు: 62—63: 12 లక్షల 27 వేలు, 63—64: 14 లక్షలు 17 వేలు, ప్రజారోగ్యం: 62—63 1 లక్ష 34 వేలు, 63—64 1 లక్ష 8 వేలు, చిన్ననీటివసర్లు: 62—63 13 లక్షల 7 వేలు, 63—64 74 లక్షల 32 వేలు, ఉన్నత విద్య 62—63 31 లక్షల 11 వేలు, 63—64 35 లక్షల 71 వేలు, ప్రాథమికవిద్య: 62—63 19 లక్షల 44 వేలు, 63—64 10 లక్షల 99 వేలు.

గుంటూరులో సంగీత, నృత్య ప్రదర్శనలు

గుంటూరు, ఫిబ్రవరి 4:— త్యాగబ్రహ్మ గానసభవారి ఆధ్వర్యాన ఏకాదండయ్యపంతులు హాలులో రెండురోజులు నాట్య, సంగీత ప్రదర్శనలు వైభవంగా జరిగాయి.

మొదటిరోజున మద్రాసులో శ్రీ ఎం. రామస్వామిగారి శిష్యురాండ్రు కుమారిలు ఉమా, మహేశ్వరీలు నాట్యప్రదర్శన ఇచ్చారు. వీరుచేసిన వాటిలో అలరిప్పు, మండూక శబ్దం, వర్ణం, మధురానగరిలో, తిల్లాన, నాగనృత్యం, శివపార్వతి నృత్యములు సభికులను ఆనందింప చేశాయి.

రెండవరోజున నాదస్వర విద్వాన్ షేక్ చిన మౌలాసాహెబ్‌వారు నాదస్వర కచేరి చేశారు.

సుమారు వెయ్యిమంది ప్రేక్షకులు ముఖ్యంగా స్త్రీలు ఈ రెండురోజుల కార్యక్రమం తిలకించారు.

శ్రీ జంధ్యాల పురుషోత్తమశాస్త్రి, కార్యదర్శి వందన సమర్పణతో కార్యక్రమాలు పూర్తయినాయి.

వీరవాసరంలో రక్షణ లేబర్ బ్యాంకి స్థాపన

వీరవాసరం, ఫిబ్రవరి 4:— వీరవాసరం పంచాయితికి రక్షణ లేబరు బ్యాంకు ఏర్పాటు చేయబడింది. శ్రీయుతులు జి. నరసింహమూర్తి (మండలి కాంగ్రెసు అధ్యక్షులు) వర్ధిపీడి వీరరాఘవులు, మద్దాల నాగబుర్లి తాతయ్య యీ బ్యాంకునకు విరాళాలు యిచ్చారు. శ్రీ విమ్మల అప్పారావు వందన సమర్పణ చేశారు.

యాదవస్కూలు సైన్సు లేబొరేటరీ ప్రారంభం

శ్రీ డి. సంజీవయ్యచే

గుంటూరు, ఫిబ్రవరి 5:— యాదవ కమిటీ హైస్కూలులోని క్రొత్త సైన్సు లేబొరేటరీలకు కాంగ్రెస్ ప్రెసిడెంటు శ్రీ డి. సంజీవయ్య ప్రారంభోత్సవం చేశారు.

సభకు కేంద్ర మంత్రి శ్రీ రఘురామయ్య అధ్యక్షత వహించారు.

సేవాభావం, దయాహృదయం ఇట్టిసంస్థల అభివృద్ధికి ఆవసరం అని శ్రీ సంజీవయ్య అన్నారు. నేటి విపత్కర పరిస్థితిలో రైతులు ఇతోధికంగా శ్రమించి పంటలు విరివిగా పండించాలని కూడ ఆయన అన్నారు.

ప్రపంచంలో విజ్ఞానాత్మకమైన కార్యకలాపాలు విరివిగా సాగుతున్నాయని, కాగా అన్ని రంగాలలోను అభివృద్ధి అవసరమని, దేశరక్షణ కార్యకలాపాలు కూడ అధికంగా అభివృద్ధి చెందాలని శ్రీ రఘురామయ్య అన్నారు.

శ్రీయుతులు మేడూరి నాగేశ్వరరావు, హెడ్‌మాస్టర్ మంతశాస్త్రి, స్కూలు ప్రెసిడెంటు బదినేని సత్యనారాయణ సభలో పాల్గొన్నారు. (మ. వి.)

విద్యుత్పరికరాల కేంద్రం

రామచంద్రపురం నుంచి తరలించరాదని అభ్యర్థన

రాజమండ్రి, ఫిబ్రవరి 4:— రాజమండ్రి పట్టణ కాంగ్రెస్ సంఘ సభ్యులు మొన్న సంఘం అధ్యక్షులు శ్రీ నలమూరి పోతరాజు అధ్యక్షతన సమావేశమై హైదరాబాద్‌వద్ద రామచంద్రపురంనుంచి భారీ విద్యుత్ పరికరాల కేంద్రాన్ని ఇతరచోట్లకు కేంద్ర ప్రభుత్వం తరలించ దలచినదనే వార్తలపై ఆందోళన ప్రకటిస్తూ దానిని అక్కడే వుంచాలని, దేశంలోని ఆత్యవసర పరిస్థితుల దృష్ట్యా ఏమాత్రం జాగుచేయక అవనిని వెంటనే పూర్తి చేయాలని, ఈవిషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రజాబాహుళ్యం నిరసనను నిష్కర్షగా కేంద్ర ప్రభుత్వానికి తెలియచేయాలని కోరుతూ తీర్మానించారు. (మ. వి.)

నిజామాబాదు మెడికల్ అసోసియేషన్ సమావేశం

నిజామాబాదు, ఫిబ్రవరి 4:— ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నిజామాబాదుజిల్లా సమాఖ్య సమావేశం జిల్లా ఆసుపత్రి ఆవరణలో అధ్యక్షులు డాక్టరు గులాంనబి అధ్యక్షతను జనవరి 30 వ తేదీని జరిగింది.

పెక్కు మెడికల్ కేసులపై డాక్టర్ గులాం నబి, డాక్టర్ సుబ్బారావు, డాక్టర్ అబ్దుల్ రజాక్, డాక్టర్ భూమిరెడ్డి ఉపన్యాస లిచ్చారు.

నిజామాబాదు బార్ అసోసియేషన్ ఎన్నికలు

నిజామాబాదు అసోసియేషన్ సమావేశం గత 29 వ తేదీ సాయంత్రము జరిగింది. నూతన సంవత్సరానికి కార్యవర్గం ఎన్నుకోబడ్డది.

అధ్యక్షులు: శ్రీ కె. అనంతరెడ్డి, ఉపాధ్యక్షులు: శ్రీ కె. రామస్వామి, ప్రధాన కార్యదర్శి: శ్రీ యమ్. నారాయణరెడ్డి, సంయుక్త కార్యదర్శి: శ్రీ మురళీధరరావు కాంస్కర్, కోశాధికారి: శ్రీ మదన్‌లాల్‌గుప్తా, లైబ్రేరియన్: యం. యం. రాజ్, సభ్యులు: శ్రీయుతులు నరహరరావు, తెంజల్‌కర్, రషీద్ అహమ్మద్‌బేగ్, గులాం మొహినాజ్, జి. నారాయణరెడ్డి, రాజగజేశ్, యం. గంగారెడ్డి.

రాజమండ్రి తాలూకా రజకసేవా సంఘానికి కార్యవర్గం

రాజమండ్రి, ఫిబ్రవరి 4:— రాజమండ్రి తాలూకా రజక సేవాసంఘ ప్రథమమహాసభ 1 వ తేదీని ఇచటికి అయిదుమైళ్లదూరంలో వున్న కొంతమూరులో శ్రీ నలమూరిపోతరాజు అధ్యక్షతను జరిగింది.

శ్రీయుతులు ముత్యాలరావు, బత్తిన సుబ్బారావు (శాసనసభాసభ్యులు), పెన్నాడ వెంకటాద్రి, నేదునూరి గంగాధరం, చిట్టూరి వెంకట దుర్గాప్రసాదరావు (సీతానగరం పంచాయితిసమితి అధ్యక్షులు) ప్రసంగిస్తూ "రజకులకు వివిధ సమస్యల పరిష్కారంకోసం ఐకమత్యంగా వ్యవహరించాలని వారికి తమ తోడ్పాటు తప్పకుండా వుంటుందని చెప్పారు.

పిమ్మట కార్యవర్గం ఎన్నుకోబడింది. అధ్యక్షుడు: శ్రీ నేదునూరి వీరరాజు, ఉపాధ్యక్షులు: శ్రీ మాతాసీరన్న, కార్యదర్శి: శ్రీ పాతపడ్డ సోమరాజు, సహాయకార్యదర్శి: శ్రీ దుప్పాడ వెంకటేశ్వర్లు, కోశాధికారి: శ్రీ లాటిపాకరామన్న.

నర్సాపురం భూమితనఖా బ్యాంకి పాలకవర్గం గడువు పొడిగింపు

నర్సాపురం, ఫిబ్రవరి 5:— నర్సాపురం భూమితనఖా బ్యాంకు పాలకవర్గ కాలపరిమితిని మూడునెలలు పొడిగిస్తూ డిప్యూటీ రిజిస్ట్రారు ఉత్తరువులు పంపారు.

విద్యుత్ పరికరాల ఫ్యాక్టరీ

సర్వవిధాల సాధించితీరాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి

ఏలూరు, ఫిబ్రవరి 5:— పశ్చిమ గోదావరి జిల్లా కాంగ్రెసు కమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీ మాలేవెంకటనారాయణయిలా వ్రాస్తున్నారు:

"పారిశ్రామికంగా భారతదేశంలో వెనుకబడిన రాష్ట్రం మన ఆంధ్రప్రదేశ్. ఏదోవిధంగా ఈ రాష్ట్రానికి రామచంద్రపురంవద్ద "భారీవిద్యుత్ పరికరాలఫ్యాక్టరీ" సాధించబడింది. ఇందుకు ప్రాథమిక చర్యలన్నీ తీసుకోబడడమే కాక, మూడుకోట్ల రూపాయలు కూడా ఖర్చుపెట్టబడ్డాయి.

"కాని, యింతలోనే కేంద్రప్రభుత్వం దీనిని ఆపివేయడానికి నిశ్చయించిందని పిడుగులాంటి వార్త వినవచ్చింది. ఇది నిజంగా ఆంధ్రులకు ఆవేశపూరితులను చేసివేసింది. కేంద్రంలో కొందరు పలుకుబడి కలవారు చేసే ఈ ఎత్తులను ఎంతమాత్రం జరుగనీయరాదు. అవసరమయితే ఇందుకు మూడున్నర కోట్ల ఆంధ్రులు సర్వసన్నద్ధంగా త్యాగమైనా చేయడానికి వెనుకంజవేయరని కేంద్రంలోని వారికి తెలియజేప్పుట ప్రజలు ప్రజా నాయకులు, పత్రికల విధియై యున్నది.

'ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డినాయకత్వాన చేజారిపోతున్న యీ ఫ్యాక్టరీని ఇదేవిధంగా "వ్యవసాయ విశ్వవిద్యాలయము"ను మనం తప్పక దక్కించుకోవాలని, దానిని సాధించి తీరుతామని, ఆశిస్తూ, ఆంధ్రప్రభుత్వం యిందులకు తీసుకోవలసిన సకలవిధచర్యలు తీసుకోనగోరుతున్నాను."

వివాహమహోత్సవంలో మృత్యుదేవత విలాసం

గుంటూరు, ఫిబ్రవరి 6:—వైభవంగా జరుగుతున్న వివాహమహోత్సవం వరుని తండ్రి ఆకస్మిక మరణంతో పెళ్లికి వచ్చిన వారందరు దుఃఖాక్రాంతులయినారు.

శ్రీ వరపొట్ల సుబ్బారావు తన కుమారునికి వరంగల్‌లో వివాహం చేశారు. పెళ్లిఅయిన వెంటనే ఆయన హృద్రోగంవల్ల హఠాత్తుగా తనువుచాలించారు. ఈ విషయం యిక్కడి రోటరీ క్లబ్ ప్రెసిడెంటు శ్రీ వి. ఉమామహేశ్వరరావు తెలియజేశారు.

పెళ్లివారు తూర్పుగోదావరిజిల్లా కాకేపల్లి కొండ గ్రామం నుంచి వచ్చారు. వరుడు శ్రీ వి. సింహమూర్తి. వరంగల్‌లో పెళ్లి జరిగింది. వధువు వరంగల్ రోటరీక్లబ్‌మాజీ ప్రెసిడెంటు శ్రీవి. వెంకటరావు కొమార్తె చిరంజీవి సౌభాగ్యవతి రాంసీత. కుమారుని పెళ్లిభారం తీరిందన్న సంతృప్తితో శ్రీ సుబ్బారావు బంధు మిత్రులతో మాట్లాడుతుండగా ఈ దుర్ఘటన జరిగింది.

రేడియో కార్యక్రమాలకు తిరుపతిలో స్టూడియో

నెలకొల్ప యత్నించగలనని శ్రీ గోపాలరెడ్డి అభిభాషణ

తిరుపతి, ఫిబ్రవరి 6 — తిరుపతి పురపాలక సంఘంవారు కేంద్రమంత్రి డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డికి 3 వ తేదీని పౌరసన్మానం చేశారు.

సన్మానపత్రాన్ని సంఘాధ్యక్షులు శ్రీ పి. యన్. గురవారెడ్డి సమర్పించారు. తిరుపతి పట్టణమునకు రేడియో ప్రసార కేంద్రము నెలకొల్పవలసినదిగా సన్మానపత్రంలో కోరారు.

శ్రీ గోపాలరెడ్డి సన్మానానికి కృతజ్ఞత తెల్పుతూ యిలా అన్నారు:

"ఆంధ్రప్రదేశానికి హైదరాబాద్‌లోను, విజయవాడలోను రేడియోకేంద్రా లుంటున్నవి. కడప ప్రసార కేంద్రం (రిలేస్టేషన్) రెండు మూడు నెలలలో పూర్తికానున్నది. ఇటువంటి ప్రసారకేంద్రం విశాఖపట్నంలో ఒకటి యేర్పాటుకు కృషిజరుగుతున్నది. ప్రస్తుతం ఈ ప్రాంతంవారు విజయవాడ, హైదరాబాద్ స్టేషన్ల కార్యక్రమాలను ఉదయం, రాత్రితప్ప మధ్యాహ్నం సరిగ్గా వినడం కష్టంగా వున్నది. కాని, కడపరిలే స్టేషన్ యేర్పాటైన పిమ్మట దినమంతా వినుటకు వీలగును. చిత్తూరు, నెల్లూరు, కర్నూలు కడపలో రేడియోలు బాగా వినపడును. అచ్చట కూడ ఒక్క స్టూడియో వుంటుంది. ఇచ్చటివారు కడపకువెళ్లి ప్రసంగాలను రికార్డు చేపించుకోవచ్చును.

"తిరుపతిలోని కళాశక్తిని ఉపయోగించుకొనుటకు యిచ్చట ఒక స్టూడియో యేర్పాటు విషయమై ఆలోచిస్తాము. కాని కడపమాదిరి ఒక రిలేస్టేషన్ యేర్పాటు చెయ్యడం సాధ్యంకాదు. ఈ ప్రాంతంవారికి కడపే కేంద్ర స్థానం."

భీమవరంలో గాంధీజీ వర్ధంతి

భీమవరం, ఫిబ్రవరి 3:— శ్రీ తాడివాళ్ల రామమందిరంలో శ్రీ నండూరి గున్నేశ్వరరావు అధ్యక్షతను మహాత్మాగాంధి వర్ధంతి సభ జరుపబడినది. శ్రీ అయ్యగారి పట్టాభిరామయ్య ప్రార్థన చేశారు. శ్రీ మంగళంపల్లి సూర్యనారాయణ గాంధిని గురించి "నతిశతి" కావ్యగానం చేశారు. గాంధీజీ ఆదర్శాలను గురించి శ్రీ పోడూరి జోగయ్య ప్రసంగించారు.



కాలివేళ్ల మధ్య ఒరుపుడు పుళ్ళు మడమ పగుళ్ళు

చర్మంలో సహజంగా వుండే చమురులు లోపించటంవల్ల కలుగుచున్నవి

కాలివేళ్ళ మధ్య ఒరుపుడు పుళ్ళు, మడమ పగుళ్ళు లిచెన్‌సా వల్ల నయం కాగలవు; ఏమంటె, లిచెన్‌సా చర్మానికి పోషణ ఇస్తుంది. త్వరితగతిని దీర్ఘకాలం నిలిచియుండేట్లు గుణమిస్తుంది.



చర్మ రుగ్మతలు **లిచెన్‌సా**కు శీఘ్రంగా లొంగుతవి

నేడే ఒక ట్యూబువాడి చూడండి

DZ 1613 TC



మీ శిరోజములను ఎలా అలంకరించుకొన్నా స్వస్తిక్ పెర్‌ఫ్యూమ్డ్ కేస్టర్ ఆయిల్ వాడితే వాటికి క్రొత్త శోభ చేకూరుతుంది ఇప్పుడు సొగసైన క్రొత్త రకపు సీసాలో లభిస్తోంది!

స్వస్తిక్ ఆయిల్ మిల్స్ లిమిటెడ్

మునిసిపల్ ఆఫీసు, గుంటూరు.

టెండరు నోటీసు

T. No. 11/62-63 E4 dated 2-2-63

దిగువ పనులకు సీల్డు టెండర్లు 19—2—63 సా. 3 గం. వరకు కమీషనర్ అండ్ స్పెషల్ ఆఫీసరుచే తీసుకొనబడి అదేరోజు సా. 4 గం. కు కమీషనర్ అండ్ స్పెషల్ ఆఫీసరుచే గాని ఆయన అధికారం పొందిన-మరి యే యితర వ్యక్తిచేగాని హాజరైన టెండరుదారుల సమక్షమున తెరవబడును.

టెండరు షెడ్యూల్సు, వాటి ఖరీదు ఆయా అయిటములకు యెదుట తెలిపిన ప్రకారం మునిసిపల్ ట్రెజరీలో చెల్లించి మునిసిపల్ యింజనీరు ఆఫీసునుంచి ఆఫీసు వేళలలో పొందవచ్చును. టెండరు షెడ్యూల్సు 19—2—63 తేదీన జారీ చేయబడవు.

టెండరు ఫారములు పూర్తి చేయకముందు టెండరుదారులు జనరల్ టెండరు నోటీసు షరతులను చూచుకొనవలెను.

టెండర్లు అంగీకరించు కంట్రాక్టు కమిటీగాని, కౌన్సిలుగాని, ఎట్టి కారణములు తెలుపకుండనే ఏ టెండరుగాని అన్ని టెండర్లుగాని నిరాకరించుటకు హక్కు కలిగివుండును.

వ. నం.	పని పేరు	ఎస్టిమేటు మొత్తం రు	టెండరు డిపాజిట్టు రు	టెండరు షెడ్యూలు ఖరీదు రు
1.	కొరిటిపాడు నెహ్రూ పార్కుకు కాంపౌండుగోడ నిర్మాణము.	17,200	860	6—12
2.	రాజావారి తోటలో గోవిందరాజు కొండ్రి, పార్కు వెనుక సెప్టిక్‌టాంకు మరుగుదొడ్ల నిర్మాణం.	4,900	245	3—06
3.	మునిసిపల్ రోడ్లమీద తంతితపాలా శాఖవారిచే చేయబడ్డ రోడ్డు కోతలను పూడ్చి, రోడ్‌సర్ఫేసు చేయుట	1,540	80	1—02
4.	మాలపల్లి కల్వర్టునుంచి రబ్బిష్ డిపో రోడ్డు జంక్షను వరకు తెనాలిరోడ్డు మార్జినులుపూడ్చుట	1,200	60	1—02
5.	నం. 25 వార్డులో గంటలమ్మ చెట్టు వీధికి పాత బుడంపాడురోడ్డు కలిపే రోడ్డుకు బి. టి. ఎస్. ఏర్పాటు చేయుటకు రివైజుడు ఎస్టిమేటు	2,800	140	1—02
6.	నం. 15 వార్డులో (శ్యామలదాసు అగ్రహారం) రోడ్లకు బి. టి. ఎస్. ఏర్పాటు చేయుటకు రివైజుడు ఎస్టిమేటు	8,000	400	4—08
7.	పొన్నూరు రోడ్డునుంచి ఎర్రచెరువు కట్టవరకు మద్దపల్లి డొంకలో రోడ్డు మెటలింగు.	2,000	100	1—02
8.	కృష్ణాశ్రమంనుంచి శ్రీ డి. ఎస్. మూర్తి బంగళా వరకు బృందావన్ గార్డెన్సు రోడ్డుకు బి. టి. ఎస్. ఏర్పాటు.	17,000	850	7—14
9.	కూరగాయల మార్కెటులో బి. ఎస్. టి. రోడ్డు మీద కల్వర్టు, డ్రెయిను నిర్మాణం.	13,000	650	6—12

[సం] ఎస్. సూర్యనారాయణరావు,
కమీషనర్ అండ్ స్పెషల్ ఆఫీసరు
గుంటూరు మునిసిపాలిటీ, గుంటూరు.

భారతదేశమును శక్తివంతం చేసేది **బంగారం**

భారతదేశమునకు స్థిరత్వం చేకూర్చేది **బంగారం**

భారతదేశమునకు కావలసినవి కొనగల్గింది **బంగారం**

మీరు యివ్వగలిగింది **బంగారం**

భారతదేశానికి అత్యవసరంగా కావలసిన నిధులు బంగారం వలన లభ్యమౌతాయి.

ఈ స్వార్థత్యాగం మనవిధి; ఇది గర్వించ తగిన త్యాగం. దేశావసరాల కొరకు మీ బంగారం వుపయోగించండి. శక్తివంచన లేకుండా గరిష్ఠ మొత్తం బంగారమును యివ్వండి.

6½% బంగారు బాండ్లు (1977) కొనండి

రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా, స్టేటు బ్యాంకు ఆఫ్ ఇండియా, దాని అనుబంధ బ్యాంకులు, వాటిశాఖలన్నిటిలో విక్రయింపబడుతున్నాయి.

జాతీయ సంసిద్ధతకు మీ విధిని నిర్వర్తించండి.

DA 63/742

రేడియో

శనివారం — ఫిబ్రవరి, 9
శక 1884 మాఘ 20

హైదరాబాద్ - ఎ 405.4 మీ

ఉదయం: 6—30 సుప్రభాతం, 6—35 కార్యక్రమ వివరణ, 6—55 సూక్తిముక్తావళి, 7—00 తె. వా., 7—15 ప్రసారాంతం, 7—20 సంగీతశిక్షణ, 7—30 భ్రాంతిగానం, 7—45 భక్తిసంగీత్, మధ్యాహ్నం: 11—40 ఉన్నత పాఠశాలలకు, విద్యార్థుల సాహిత్యగోష్ఠి, 12—30 కార్మికుల కార్యక్రమం, 1—30 దేశభక్తి పాటలు, 1—50 తె. వా., 2—00 హైదరాబాద్ బి వకె, 2—20 హైదరాబాద్ బి వకె, 3—30 బాలానందం, సాయంత్రము 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 7—00 తె. వా., 7—15 ఘజల్, 7—45 విజ్ఞుల అభిప్రాయము, 8—10 విరామ సంగీతం, 8—40 విరామ సంగీతం, 8—15 ఏరికయుపత్రం, శ్రోతల ఉత్తరాలకు జవాబులు, 9—30 అఖిల భారత సంగీత కార్యక్రమము, హీరాబాయ్ బరోడేకర్ (ఢిల్లీనుండి రిలే).

హైదరాబాద్ - బి 89.42 మీ

మధ్యాహ్నం: 11—10 హైదరాబాద్ ఎ వకె, 2—00 వాతావరణ సూచన, నేతి శ్రీరామశర్మ, 3—30 హైదరాబాద్ ఎ వకె, సాయంత్రము: 6—00 హైదరాబాద్ ఎ వకె, 6—20 గ్రామస్థుల కార్యక్రమము, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 8—00 లయవిన్యాసం, ఎ. వెంకటేశ్వరరావు: మృదంగం. 8—15 హైదరాబాద్ ఎ వకె.

విజయవాడ - 357.1 మీ

ఉదయం. 6—30 శుభోదయం, 6—35 ప్రసార విశేషాలు, 6—45 భక్తిరంజని: శ్రీ వేంకటేశ్వర సుప్రభాతం, 6—55 సూక్తిముక్తావళి, 7—00 తె. వా., 7—15 నేటి విశేషం, 7—20 సంగీత శిక్షణ, 7—30 వాద్య బృందం, 8—15 మద్దులపల్లి లక్ష్మీనరసింహశాస్త్రి, మధ్యాహ్నం: 11—30 రాష్ట్ర గ్రామము, 12—30 భారతదేశము: చైనాభూతం 1—00 వనితావాణి, 1—30 గానమంజరి, 1—50 తె. వా., 2—00 వాతావరణ సూచన, బొమ్మరిల్లు, సాయంత్రము: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—20 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె.వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమము 7—30 ప్రవచనం, 7—40 విరామసంగీతం, 7—45 విజ్ఞుల అభిప్రాయము, 8—00 సుస్వరసంగీతము, 8—15 ఉభయకుశలోపరి శ్రోతల ఉత్తరాలకు జవాబులు, 8—40 లలిత సంగీతం, 8—45 హైదరాబాద్ వకె, 9—30 అఖిలభారత సంగీత కార్యక్రమము, హీరాబాయ్ బరోడేకర్, (ఢిల్లీనుండి రిలే).

మద్రాస్ - ఎ 416.7 మీ

ఉదయం: 7—05 వాద్యసంగీతం, 7—35 కోయంబత్తూర్ ఆర్. లక్ష్మి, 8—00 మధుర గీతం, మధ్యాహ్నం, 1—30 కదంబం, 1—35 గానమంజరి, 1—50 వాతావరణ సూచన గీతమంజరి, 2—10 వయొలిన్ యుగళం: విజయవిద్యాంబులు, 2—30 లక్ష్మి సూర్యనారాయణ, సాయంత్రము: 5—30 లాల్‌గుడి జయరామ్, 7—30 ఎస్. రాధాకృష్ణ నాయుడు, క్లారినెట్, 8—40 వయొలిన్: విజయవిద్యానుడు, 9—00 సంగీతామృతం, టి. కె. రంగాచారి, 9—15 మధురగీతం, 9—30 అఖిలభారత సంగీత కార్యక్రమము, హీరాబాయ్ బరోడేకర్, (ఢిల్లీనుండి రిలే).

మద్రాస్-బి 211.3 మీ

ఉదయం: 7—00 తె. వా., 7—15 సుప్రభాతం, సంస్కృత కార్యక్రమము, మధ్యాహ్నం: 1—40 గీతమంజరి, 1—50 తె. వా., సాయంత్రము: 6—35 టి. పి. శివశంకరన్: వేణువు, 7—00 తె. వా., 7—15 సంగీతమాల, 8—30 వి. వంజులం.

అమలాపురంతాలూకాలో నిధి సేకరణ

అమలాపురం, ఫిబ్రవరి 7:— అమలాపురం తాలూకాలో రక్షణనిధికిమొత్తం రు.3,94,794 సేకరించబడింది. అమలాపురం పట్టణములో రు.92,205 లు వసూలు చేశారు. (మ. వి.)

ప్రకృతి వైద్యునకు ఘనసన్మానం

శ్రీ స్థానం పార్థసారధికి గాంధీ గ్రామ సేవాసంఘం చే

పెనుగొండ, ఫిబ్రవరి 6:— భీమవరం ప్రకృతి చికిత్సాలయం ప్రధాన వైద్యులు డాక్టరు స్థానం పార్థసారథిని, స్థానిక శ్రీ గాంధీ గ్రామ సేవాసంఘం గాంధీపురంలో, గాంధీ స్మారకనిధి ఆంధ్రశాఖ అధ్యక్షులు డాక్టర్ బి. ఆర్. దేశ్‌ముఖ్ అధ్యక్షతను గాంధీస్మారక నిధి స్టేట్ బోర్డు కౌన్సిల్ సభ్యులు కార్యకర్తలు పలువురు ఘనంగా సన్మానించారు.

స్థానిక ప్రకృతి చికిత్సాలయ వైద్యులు శ్రీ రామచంద్రమూర్తి, శ్రీ పార్థసారథికి సన్మాన పత్రం సమర్పించారు. శ్రీ అయ్యంకి వెంకటరమణయ్య ఆయుసుకు అన్నారు శాలువ సమర్పించారు. శ్రీయుతులు స్వామి రామానంద, డాక్టరు వల్లభుని నాగేశ్వరరావు, పాడు సుబ్రహ్మణ్యం, డాక్టరు పార్థసారథి ప్రతిభా విశేషాలను ప్రశంసించారు. డాక్టరు పార్థసారథి ఉచితరీతిని సమాధానమిచ్చారు.

డాక్టరు యం. వి. కృష్ణారావు, వ్యర్థీయ వేగిరాజు కృష్ణంరాజు చిత్రాన్ని ఆవిష్కరించారు.

డాక్టర్ మేల్కోటే, ప్రకృతి వైద్యంలో పరిశోధనలు జరగాలనీ, ప్రకృతి చికిత్స మహాత్మాగాంధీ దృష్టిని అధికంగా ఆకర్షించిందంటే, అందులో ఎంతో సత్యముందనీ వక్కాణించారు.

కుటుంబ నియంత్రణ ఆవశ్యకత

శ్రీమతి ప్రేమలతాగుప్త సలహా

కొయ్యలగూడెం, ఫిబ్రవరి 5:— ఆంధ్రప్రదేశ్ కుటుంబ నియంత్రణ శాఖాధ్యక్షులు శ్రీమతి ప్రేమలతాగుప్త కొయ్యలగూడెం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం దర్శించారు. డాక్టర్ అమ్మేశ్వరరావు ఆమెకు స్వాగత మిచ్చారు. ఆమె యిచటి నుండి గోపాలపురం వెళ్ళారు. గోపాలపురం ప్రాథమిక ఆరోగ్యకేంద్రము లో శ్రీ పి. వెంకట్రామారెడ్డి అధ్యక్షతను సభ జరిగింది.

సభలో శ్రీమతి ప్రేమలతా గుప్త కుటుంబ నియంత్రణ ఆవశ్యకతను గురించి ప్రసంగించారు. జిల్లా మెడికల్ ఆఫీసరు శ్రీ టి. నారాయణరెడ్డి జిల్లా ఆరోగ్య శాఖాధికారి శ్రీ జి. నాగభూషణరావు బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు (భద్రాచలం) వై. రాయుడు, సమితి అధ్యక్షులు సమితి సిబ్బంది, చుట్టుపట్ల గ్రామస్థులు వచ్చారు.

పోలవరంలో ఆయుర్వేద సభ

పోలవరం తాలూకా, ఆయుర్వేద మండలి సభ పోలవరంలో శ్రీ స్వామి ప్రజ్ఞానందజీ అధ్యక్షతను జరిగింది. డాక్టర్ సోమంచి బాలకృష్ణమూర్తి సభను ప్రారంభించారు. శ్రీ సోమంచి జగన్నాథం, శ్రీ తానింకి వెంకటరత్నం ఆయుర్వేద అభివృద్ధి రిజిస్ట్రేషను గురించి ఉపన్యసించారు. సభలో రిజిస్ట్రేషను ఫారాలు పంచి పెట్టారు.

"ఆంధ్రశౌర్యము" నాటకప్రదర్శనం

విజయవాడ, ఫిబ్రవరి 5:— ఇక్కడి రామమోహన లైబ్రరీ హాలులో యీమధ్య శ్రీ సాయిబాబా నాట్యమండలి (సత్యనారాయణపురం) "ఆంధ్రశౌర్యము" నాటకాన్ని ప్రదర్శించారు. కాకతీయ సామ్రాజ్య పరిపాలకురాలు రుద్రమదేవినాటి కథ యీనాటక యితివృత్తం.

ఈ సందర్భములో డాక్టరు శ్రీ కళా వెంకట సుబ్రహ్మణ్యంగారి అధ్యక్షతను నాటక రచయిత శ్రీ అప్పంరాజు సత్యనారాయణరావుకు నూతన వస్త్రములిచ్చి నాట్యమండలివారు సన్మానించారు. ప్రముఖ నటులు, శ్రీ అద్దంకి శ్రీరామమూర్తి నాటక కళనుగూర్చి ప్రసంగించారు. నాట్యమండలిని ఆశీర్వదించారు. నాటక రచయిత కృతజ్ఞత తెలియజేశారు. రాణీ దర్బారు రంగమున నాట్యప్రదర్శనమిచ్చిన బాలనర్తకి కుమారి స్వర్ణలతకు నాట్యమండలి రజిత సాయిబాబా చిత్రరుపును బహూకరించారు.

నాట్యమండలి పక్షమున శ్రీ సిరిపురపు కోటేశ్వరరావు వందనములు సమర్పించారు.

'భారత సౌభాగ్యానికి పాడి పంటలు ముఖ్యం'

వ్యవసాయంతోపాటు పశు సంపద వృద్ధికావాలని మంత్రి బలరామిరెడ్డి హితవు

తిరుపతి, ఫిబ్రవరి 6:— శ్రీవేంకటేశ్వర వ్యవసాయ కళాశాల, పశువైద్యకళాశాల విద్యార్థుల సంయుక్త సమావేశంలో గత 30 వ తేదీని ఉపన్యసిస్తూ భవిష్యతులో వ్యవసాయం, పశుసంపద, దేశక్షేమానికి అనివార్యమని, అందువలన ఈ రెంటిలో సమగ్రమైన విజ్ఞానాన్ని పొందటం చాలా అవసరమని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వ్యవసాయం, పశుగణాభివృద్ధి మంత్రి శ్రీ ఎ. బలరామిరెడ్డి అన్నారు.

పశు వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. యస్. రాజులు స్వాగతము చెప్పారు. సభకు చిత్తూరు జిల్లాపరిషత్ అధ్యక్షులు శ్రీ ఆర్. నాదమునిరెడ్డి, జిల్లా కాంగ్రెసు కమిటి అధ్యక్షులు శ్రీ కె. ఆదికేశవులునాయుడు హాజరైనారు.

విద్యార్థి సంఘాల కార్యదర్శులు నివేదికలను చదివారు.

శ్రీ బలరామిరెడ్డి యింకా యిలా అన్నారు: "పశుసంపదను గూర్చి చదివే విద్యార్థులు, వ్యవసాయాభివృద్ధిని గూర్చి చదివే విద్యార్థులు సంయుక్తంగా సమావేశం యేర్పాటు చెయ్యడం చాల సంతోషకరమైన విషయం. వ్యవసాయ పశుసంపద అవినాభావ్యమైనవి. నేను విదేశ దేశములో ఒక అగ్రికల్చరల్ ఫారము చూశాను. పేరుమాత్రము అగ్రికల్చరల్ ఫారమేగాని అచ్చట పశుసంపదయే అధికంగా కనపడింది. నిజంగా ఆ ఫారములో ఆదాయం యెక్కువభాగం పశుసంపదమండియే వస్తున్నది. ఈనాడు ఈరెండు కళాశాలల విద్యార్థులు సంయుక్తంగాసమావేశము జరపడం శుభసూచకం, అత్యంత సహజం.

వ్యవసాయ విశ్వవిద్యాలయం

"గత అసెంబ్లీ సమావేశంలో వ్యవసాయ విశ్వవిద్యాలయ స్థాపనకుగాను ఒక బిల్లు ప్రవేశపెట్టాము. దీని ఉద్దేశం విద్య, పరిశోధన, విస్తరణ, ఈ మూడు శాఖలకు అవినాభావ సంబంధం కల్పించుటకే. వ్యవసాయం, పశుసంపద విషయాలను గూర్చి చదువుకొంటారు, ఉద్యోగాలకు వెళ్లిపోతారు. పరిశోధన చేస్తారు తృప్తిపడతారు. కాని, ఈ విద్య పరిశోధనలవల్ల రైతులకు అభివృద్ధికి అనుగుణంగా విజ్ఞానం అందచేయబడడంలేదు. విస్తరణ ఉద్యోగులకు పరిశోధనం ఫలితాలు తెలియడంలేదు. తెలిసినా చాల ఆలస్యంగా తెలుస్తుంది. అందువల్ల వ్యవసాయ రంగంలోను, పశు సంపద విషయంలోను ఉత్పత్తి పెరగడంలేదు— అనుకొన్నంత— ఆశించినంతగా.

"కేంద్ర ప్రభుత్వం, ఈ వ్యవసాయ విశ్వవిద్యాలయ స్థాపనకు మూడవ ప్రణాళికాకాలంలో ధనసహాయం చెయ్యలేదని తెలిసింది. నేను ఢిల్లీకి వెళ్లినప్పుడు మంత్రిని కలుసుకొని అడిగాను ఈ విషయమై. వారు మేము వద్దనడంలేదు. ప్లానింగ్ కమిషన్‌వారు దేశ పరిస్థితి దృష్ట్యా నూతనంగా విశ్వవిద్యాలయాలు స్థాపనం జరుపకూడదన్నారనిరి. దక్షిణ ఇండియాలో ప్రప్రథమంగా ఆంధ్రప్రదేశ్‌కు ఈ విశ్వవిద్యాలయం స్థాపనకు ప్రయత్నము చేయుచున్నది. అందువల్ల యెట్లయిన సహాయపడటం అవసరమని మంత్రితో గట్టిగా చెప్పాను. మన ముఖ్యమంత్రికూడ ముందు కావలసిన పనులుచెయ్యండి అని సలహా యిచ్చారు. యూనివర్సిటీ ప్రారంభించుటకు ప్రయత్నం చేస్తాము. వచ్చేసంవత్సరమైనా ప్రారంభించుటకు వీలగునని ఆశిస్తున్నాము.

ప్రభుత్వము ఈ శాఖలపై అధికారాన్ని వదలుకొనుటకు సిద్ధం. ఎట్లయినను ఈ శాఖలు సమన్వయంగా పనిచేసి వ్యవసాయ రంగంలోను పశు సంపదాభివృద్ధిలో ముందుకు పోవాలనే మా ఆశయం. దానికి ఈ విశ్వవిద్యాలయం యెంతో దోహదమివ్వగలదు. విస్తరణ పనులకు హైదరాబాద్ జిల్లా ఈ యూనివర్సిటి వారికి ఉపయోగంగా ఉండవచ్చును.

"ఇటీవల ఉస్మానియా యూనివర్సిటీకి చెందిన వ్యవసాయ కళాశాలలో ఉపన్యసిస్తుండగా ఒక విద్యార్థి వ్యవసాయ పట్టభద్రునికి అంత గౌరవము చూపడములేదే అన్నారు. నేను అతనినిలా అడిగాను: నీవు వ్యవసాయకళాశాలలో సంపూర్ణ తృప్తితో చేరితివా లేక వైద్య కళాశాలకు దరఖాస్తులు పెట్టి ప్రవేశం లభించకపోతే వ్యవసాయ కళాశాలలో నైన చేరుతామని వచ్చావా? అని. అట్లా వ్యవసాయ విషయంతో సంపూర్ణంగా విశ్వాసముండి రైతులకు సహాయం చేయాలని ఉత్సాహంతో పని చేసిన గౌరవమునకు లోటులేదు. వ్యవసాయం తక్కువ అని అనుకోకూడదు. కేవలం వ్యవసాయ దేశం వ్యవసాయం నీచమని ఎవ్వరు అనుకోరు.

"నూటికి 60, 70 మార్కులు వచ్చిన విద్యార్థులను కళాశాలలో ఉపాధ్యాయ వృత్తికో పరిశోధనలకో వదలివేసిన మిగతా విద్యార్థులకు వ్యవసాయం, పశుసంపద విషయాలను నేర్పించవలసినది. భూములున్న రైతుల బిడ్డలకు ఈ కళాశాలలలో ప్రవేశ మేర్పాటు చేయుట మంచిది.

పశు సంపద

"భూసంస్కరణలవల్ల విచిత్ర పరిణామం యెదుర్కోవలసియున్న ప్రతి వ్యక్తికి చాలినంత భూమి రాకపోవచ్చు. అప్పుడు ప్రతి రైతు పశుసంపదపై ఆధారపడవలసినదే. అందుకే, పశువులను పెంచే అగత్యం యేర్పడియున్నది. పశువులు, కోళ్లు, పందులు వీటిని అధికంగా పెంచిన వ్యవసాయంకంటె కూడ యెక్కువ ఆదాయం చేకూర్చుకో వచ్చును. ప్రయోజనములేని పశువులెన్నోవున్నవి. అవి జాతీయంగా నష్టమే కాని లాభదాయంకాదు. వాటిని ఒకవిధంగా తొలగించి ఉత్కృష్టమైన పశుజాతిని, కోళ్ల జాతులను, పందుల జాతిని పెంచుకోవలసినది."

ఆయన యింకా యిలా అన్నారు:

"ఇటీవల నేను గోదావరిజిల్లాలో పర్యటించితిని. వారికి కావలసినంత రసాయన ఎరువులు సరఫరా చేసితిమి. నేను పోయినప్పుడు నన్ను అడిగారు, మీరు కావలసినంత ఎరువులు సరఫరా చేశారు. కాని, వరిపైర్లకన్న గడ్డి అధికంగా ఉత్పత్తి అయినదన్నారు. దానికి నన్ను అడిగిన ప్రయోజనంలేదు. సాంకేతిక నిపుణులను అనగా వ్యవసాయ శాఖాధికారులను అడగండి అన్నాను. ఎటువంటి ఎరువు యెటువంటి భూమికి తగునో వ్యవసాయ శాఖవారు చెప్పాలి.

"మద్రాసు గేదెలు ఆంధ్రప్రదేశములోకావలసినంత చేరిపోయినవి. పంజాబు వారికికూడ మన రాష్ట్రమునుండియే పోవలసివున్నవి.

నిరుద్యోగ సమస్య

"కొందరు అంటారు పారిశ్రామికంగా అభివృద్ధి అయితే నిరుద్యోగ సమస్య పోతుందని. కాని నాకు పూర్తి నమ్మకంలేదు. నేను పశ్చిమ జర్మనీలో మూసే పరిశుభ్రం చేయు యంత్రశాలను చూశాను. అచ్చట 40, 50 మంది పనిచేస్తున్నారు కాని నేను విశాఖపట్నంలో చూశాను. కొన్నివందలమంది పనిచేస్తున్నారు. అందువల్ల సాంకేతంగా అభివృద్ధి అయ్యే కొద్ది మనుష్యులకు పనే లేకుండ పోవచ్చును. అందువల్ల వ్యవసాయం, పశుసంపద యెప్పటికి మన అండవుంటుంది. వాటిని అభివృద్ధి చేసుకోవడం శ్రేయస్కరం."

వ్యవసాయ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ సి. కృష్ణమూర్తి వందన సమర్పణ కావించారు.

(మ. వి.)

వివేకానందస్వామి రచనల అధ్యయనం

జయంత్యుత్సవంలో హితవు

రాజమండ్రి, ఫిబ్రవరి 6:— స్వామివివేకానంద శతజయంత్యుత్సవ సంఘం ఆధ్వర్యాన హిందూ సమాజంలో శ్రీ తేతలి సత్యనారాయణ అధ్యక్షతను సభజరిగింది.

కార్యదర్శి శ్రీ కె. వి. ప్రసాదరావు సభ్యులకు స్వాగతం చెప్పారు.

శ్రీ న్యాపతి కామేశ్వరరావు "1893 లో స్వామివివేకానంద అమెరికా వెళ్లే ప్రయత్నంలో మద్రాసునుండి కలకత్తా స్టీమరు ప్రయాణమయ్యేముందు మద్రాసు ఆర్యవైశ్యులు ఆయనకు సన్మానం ఏర్పాటుచేశారు. దానికి మా తండ్రి శ్రీ సుబ్బారావు పంతులు అధ్యక్షత వహించారు. స్వామిజీతో మా తండ్రికి కలిగిన సంపర్క ప్రభావం వల్ల మాతండ్రి రాజమండ్రి తిరిగా రాగానే ఈ హిందూసమాజం స్థాపించారని, నాటినుండి ఈ సమాజంలో భగవద్గీత ప్రవారం జరుగుతోంది" అని చెప్పారు.

డాక్టర్ తోలేటి కనకరాజు మాట్లాడుతూ శంకర, మధ్వ, రామానుజాచార్యులవారు మన దేశ సరిహద్దులలోనే హిందూమత ప్రచారం చేశారని, స్వామి వివేకానంద ప్రపంచమంతా మన భారతీయ ఆధ్యాత్మిక విశిష్టతను చాటారని మన మతం తీవ్రంగా పుంగంగా వుండలేకాని, కుక్కిన పేనులా పడివుండరాదని, ఈ శతజయంతి సంవత్సరంలో వారి రచనలను అందరు అధ్యయనం చేయాలని కోరారు.

శ్రీమతి జి. పుల్లమాంబ మాట్లాడుతూ వివేకానందుని బాల్యంనుండి ప్రతిభావిశేషాలు ఎవుతాడనే సూచనలు కనిపించాయని అన్నారు.

శ్రీ కె. వి. ప్రసాదరావు వందన సమర్పణ చేశారు.

చేబ్రోలులో

చేబ్రోలు, ఫిబ్రవరి 5:— గుంటూరు జిల్లా చేబ్రోలులోని శ్రీ నిత్యానందాశ్రమంలో శ్రీ గాదె వెంకటప్పారెడ్డి అధ్యక్షతను, వివేకానంద శతజయంతి జరిగింది.

శ్రీయుతులు అశ్వత్థనారాయణ, సత్యానంద, కె వి. సుబ్బారావు, అధ్యక్షులు వివేకానంద సందేశాలపై ప్రసంగించారు.

రవీంద్రభారతిలో ఠాగూర్‌గ్రంథాలయం

స్థాపించాలని టాగూర్ శతజయంతి ఉత్సవసంఘం నిర్ణయం

హైదరాబాద్, ఫిబ్రవరి 6:—రవీంద్రభారతి ఆవరణలో టాగూరు గ్రంథాలయాన్ని నెలకొల్పాలని 'టాగూరు' శతజయంతి ఉత్సవసంఘంనేటి సాయంత్రం ఇక్కడ నిర్ణయించింది.

ఈ సమావేశానికిరాష్ట్ర విద్యాశాఖమంత్రి శ్రీ పి. వి. జి.రాజు అధ్యక్షత వహించారు.

ఈ గ్రంథాలయంలో రవీంద్రుని రచనలను నెల కొల్పారు.

రవీంద్ర శతజయంతి ఉత్సవసంఘం పని పూర్తి అయినందున దానిని రద్దు చేయాలని ఈ సమావేశం నిర్ణయించింది. గ్రంథాలయం ఏర్పాటుకు వేరే ఒక అనధికార సంఘం నియమించవలసిందిగా ప్రభుత్వానికి ఈ సమావేశం విజ్ఞప్తి చేసింది.

రాజమండ్రిలో గాంధీజీ వర్ధంతి

రాజమండ్రి, ఫిబ్రవరి 5:— రాజమహేంద్రవరం గానసభ వారు గాంధీ వర్ధంతి సభ కళాశాల ఆవరణలో జరిపారు.

గాంధీజీ జీవిత విశేషములను గూర్చి ప్రస్తావించారు.

అధ్యక్షురాలు శ్రీమతి నాళం సుశీలమ్మ ప్రసంగించారు. సభకు పెక్కుమంది మహిళలు, కళాశాల విద్యార్థినులు హాజరైనారు.

వివాహ మహోత్సవం

బందరు, ఫిబ్రవరి 4:— శ్రీ నిమ్మగడ్డ శ్రీమన్నారాయణమూర్తి (ప్రొప్రయిటరు శ్రీ లక్ష్మీ ట్రేడింగు కార్పొరేషన్) గొడుగుపేటలోని స్వగృహమున తన మూడవకుమార్తె చిరంజీవి సౌభాగ్యవతి జయలక్ష్మిని శ్రీ కుటుంబశాస్త్రి (శ్రీ మల్లాది నాగేశ్వరశాస్త్రి కుమారుడు) కిని వివాహం చేశారు.

కాంగ్రెస్ కార్యకర్తపై దౌర్జన్యం

లేసంటపాడు గ్రామంలో

నెల్లూరు, ఫిబ్రవరి 6 — నిన్న రాత్రి యిక్కడికి సుమారు ఐదుమైళ్ళ దూరంలోవున్న లేసంటపాడు గ్రామంలో కాంగ్రెస్ కార్యకర్త శ్రీ శివారెడ్డి శేషురెడ్డిపై దుండగులు కొందరు దౌర్జన్యం చేశారని వార్త వచ్చింది.

ఆయన నెల్లూరునుండి లేసంటపాడు బస్సులో వచ్చారు. బస్సు దిగగానే నలుగురు ఆయనను పట్టుకొని కర్రలతో, కాలిజోళ్ళతో కొట్టారు. "కమ్యూనిస్టు వ్యతిరేక చర్యలలో పాల్గొన్నావా, నీ ప్రేళ్ళు నరికివేస్తాము" అని వారు కత్తి చూపారట.

శ్రీ శేషురెడ్డి కేకలు వేయగా చుట్టుపట్ల జనంవచ్చి ఆయనను కాపాడారు.

కోవూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ శ్రీనివాసులు ఆగ్రామం వెళ్ళి దర్యాప్తు చేస్తున్నారు.

ముఖ్యమంత్రి దగ్గర కు స్వర్ణకారులసంఘ రాయబారం

అమలాపురం, ఫిబ్రవరి 5:— బంగారు కంట్రోలు నిబంధనలవల్ల బంగారు పనివారిలో కలిగిన యిక్కట్లుం గురించి శ్రీ కామాక్షి స్వర్ణకారుల సంఘం వారు తమ అధ్యక్షుడు శ్రీ మానేపల్లి సుబ్బారావు, కార్యదర్శి శ్రీ ఎం. వీరభద్రుడు నాయకత్వాన ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నిసందర్శించి మెమోరాండం సమర్పించారు. సంఘంవారు తమ విజ్ఞప్తిలో ఈ ఉత్తరువుల వల్ల స్వర్ణకారులలో పనిపోయినవారికి ప్రత్యామ్నాయ వృత్తులు కల్పించవలెనని, నిరుపేదలగువారికి భూవసతి, ధనసహాయం, అవసరమని నివేదించారు. ఈ విషయమై తాము శ్రద్ధగా యోచించగలమని ముఖ్యమంత్రి సమాధాన మిచ్చారు.



సూపర్‌ఫాస్ఫేట్ వేయండి

వరి పండించే మీకు ఎకరం నేగుబ రాబడి ఎలా పెరుగుతుందా అని, పంట నాణ్యం ఇనుమడిస్తూ ఆహారం ఎలా పెరుగుతుందా అని తెలుసుకోడం సర్వదా శ్రేయస్కరం. ఇవి అన్నీ సాధ్యమవి, ఇందుకు ఎంతో ఖర్చుపెట్టవవసరంలేదవి, మీరు వేసే వత్రజని ఎడువులో సూపర్ ఫాస్ఫేట్ కలిపితే చాలునని నమ్మకంగా తెలుసుకోండి.

పంట ఏపుగా పెరగడానికి సూపర్ ఫాస్ఫేట్ సముచితమైన ఎరువు. దక్షిణ భారతంలో జరుపబడిన అనేక పరిశోధనలలో ఒక ఎకరానికి వేసే వత్రజని ఎడువులో 88 కిలోగ్రాముల సూపర్‌ఫాస్ఫేట్ కలపడంచేత అదనంగా 114 కిలోగ్రాముల వడ్లు పండటమేగాక, భూసారాభివృద్ధికి సూపర్ ఫాస్ఫేట్ వెన్నెముకవంటిదని రుజువైంది.

మీ పొలానికి కావలసింది

సూపర్‌ఫాస్ఫేట్

పూర్తి వివరాలకు.

సదరన్ రీజనల్ కమిటీ

ది ఫెర్టిలైజర్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా, పి.బి. నెం. 12, మద్రాసు.

FOS/FA/2 TG

ఆ అదనపు సంతృప్తిని ఆనందించండి

లెక్స్ కాల్చండి



లెక్స్

యునైటెడ్ స్టేట్సు ప్రెసిడెంట్‌వారి
స్పెషల్ ఇంటర్‌నేషనల్ ప్రోగ్రాం అధ్యక్షులు
ప్రదర్శనము

ది రాబర్ట్ జఫ్రే నాట్యము

(46 మందికిపైగల బృందము — 14 రకముల వాద్య ఆర్కెస్ట్రా)
రాజా అణ్ణామలై మందిరములో
ది ఇండో అమెరికన్ అసోసియేషన్, మద్రాసు
వారి ఆధ్వర్యమున

జాతీయ యుద్ధ నిధి పురస్కరణగా

ఫిబ్రవరి 10, 11 మరియు 12 తేదీల సాయంకాలము 7 గంటలకు

ప్రతిదినము ప్రోగ్రాం మారును



టిక్కెట్లు లభించు చోట్లు

రిజర్వు తరగతులు: రూ. 15/-లు, మరియు రూ. 10/-లు
ఎలక్ట్రానిక్ సర్వీస్ కంపెనీ, ఆగర్‌చంద్ మాన్‌షన్స్ మద్రాసు-2.

రిజర్వు చేయని తరగతులు: రూ. 5/-లు మరియు రూ. 3/ లు
ఎలక్ట్రానిక్ సర్విస్ కంపెనీ, ఆగర్‌చంద్ మాన్‌షన్స్ మద్రాసు-2. జెమ్ & కంపెనీ, బ్రాడ్వే, మద్రాసు-1. విల్‌ఫ్రెడ్ పెరీరా (ప్రైవేట్ లిమిటెడ్), వెపేరి, మద్రాసు-7. శ్రీరామ్ ఫార్మసీ, పాండి బజారు, మద్రాసు-17.

లిప్టన్ లావోజీ టీ



కమ్మదనమునకు ఎక్కువ దిగుబడికి

LLC-7 TE

కమలా డైమండ్ ...

బాపాలాల్ & కో
రత్తన్ బజార్, మద్రాసు-3

వెకో
విరోచన టాబ్లెట్
కడుపులో మెలిపెట్టదు. అన్ని మెడికల్ షాపులలో, కిరాణా కొట్లలో దొరకును.
ఇండియన్ డ్రగ్ కంపెనీ, విజయవాడ-2

కాపీలు సిద్ధంగా ఉన్నవి.
ఇంగ్లీషులో నా మొదటి పుస్తకము
3వ తరగతి
(ఇంటిగ్రేటెడ్ సిలబస్ అనుసరించి వ్రాయబడింది)
ఓరియంటల్ పబ్లిషింగ్ కంపెనీ,
తెనాలి - గుంటూరు - రాజమండ్రి.

కృతజ్ఞత

మా థియేటరు ప్రారంభించిన తరువాత మూడవ చిత్రం "రక్త సంబంధం" 100 రోజులు విజయవంతముగా నడచుటకు సహకరించిన ప్రేక్షక మహాశయులకు, డిస్ట్రిబ్యూటర్సు ఈస్టిండియా ఫిలిం కంపెనీ వారికి, నిర్మాతలు రాజ్యలక్ష్మీ ప్రొడక్షన్స్‌వారికి, మా శ్రేయోభిలాషులు శ్రీయుతులు సుందర్‌లాల్ నహతా, నిత్యానంద్ భట్, గార్లకు యివే మా కృతజ్ఞతాభివందనములు.

భారతదేశ ఆత్యయిక పరిస్థితి మూలకంగా వేడుకగా జరుపుకోవలసిన యీ చిత్రముయొక్క శతదినోత్సవము విరమించబడినది.

ప్రేక్షక మహాశయులకు యికమీదట మరింత ఉత్తమ చిత్రాలను అందించుటకు మేము సర్వదా ప్రయత్నించెదము.

ఇట్లు
మేనేజిమెంటు
బందరు 8-2-63 విజయలక్ష్మీ టాకీస్ ప్రైవేట్ లిమిటెడ్

కమ్మంతప్పక వాడండి
నీమ్ టూత్‌పేస్ట్
ఆధునిక టూత్ పేస్టులో వాడబడు అవసరమైన ఔషధము లన్నింటితో కలసి, వేపలోని శక్తివంతమైన భాగములన్నియు పొందియున్న ఒకే ఒక టూత్ పేస్ట్

కలకత్తా కెమికల్ కలకత్తా-29
NTP-192-TE

విజయవంతమైన 2 వ వారం
మైమురిపించే నటనతో మిమ్మలను ముగ్ధులను చేసే సాజిద్ నటన మాసే తరాలి!

మెహబూబ్ ప్రొడక్షన్స్
సన్ ఆఫ్ ఇండియా
సంగీతం: నౌషాద్ ★ టెక్నికలర్ స్కోప్ చిత్రం
విజయవాడ: శ్రీనివాసమహల్ | రాజమండ్రి: స్వామి టాకీస్



శ్రీ సారథి స్టూడియోస్ చిత్రం
9 వ, వారం
ఆత్మబంధువు
దర్శకత్వం: రామకృష్ణ
నవయుగ

అన్నాచెల్లెళ్ల ప్రేమకు అమరమైన రూపకల్పన అని ప్రశంసలందుకున్న పవిత్రచిత్రం
రాజలక్ష్మీవారి

రక్తసంబంధం

ఈనాడు 11 కేంద్రాలలో

శ్రీమారుతి	విజయవాడ	సత్యనారాయణ	తెనాలి	మారుతి	భీమవరం
శ్రీరాం	నెల్లూరు	శ్రీవిజయలక్ష్మి	బందరు	శ్రీవీరభద్ర	రాజమండ్రి
న్యూసిటీ	గుంటూరు	వెంకటేశ్వర	ఏలూరు	లక్ష్మి	కాకినాడ

శ్రీరామ విజయనగరం వీరనారాయణ తణుకు

100 రోజుల పండుగ

జరుపుకుంటోంది. ఈ చిత్రాన్ని ఆదరించి గౌరవించిన ఆంధ్ర సోదరసోదరీమణులందరికీ మా హృదయపూర్వక కృతజ్ఞతాభివందనాలు

రామారావు సావిత్రి కాంతారావు దేవిక రేలంగి గిరిజ రమణారెడ్డి సూర్యకాంతం ప్రభాకరరెడ్డి
ముళ్లపూడి వెంకటరమణ (మాటలు)
ఆరుద్ర, కొసరాజు, నారాయణరెడ్డి, దాశరథి (పాటలు) ఘంటసాల (సంగీతం) కృష్ణారావు (ఆర్టు) పసుమర్తి (నృత్యాలు) ప్రకాష్ (ఎడిటర్)
మధుసూదనరావు (దర్శకుడు) సుందర్‌లాల్ నహతా, డూండీ (నిర్మాతలు)

నేడు నిర్మాణంలో వున్న బ్రహ్మాండమైన జానపద చిత్రం (తెలుగు - కన్నడం)
రాజలక్ష్మీవారి
ప్రొడక్షన్ 3 & 4
రామారావు కృష్ణకుమారి
రేలంగి సుమ్మడి రమణారెడ్డి నాగయ్య
ఇ.వి.సరోజ గిరిజ పుష్పవల్లి
దర్శకుడు: విఠలాచార్య
రచన: మహారథి
పాటలు: నారాయణరెడ్డి ఆరుద్ర దాశరథి
సంగీతం: ఘంటసాల కెమెరా: రవికాంత్ ఆర్ట్: కృష్ణారావు
నిర్మాతలు సుందర్‌లాల్ నహతా - డూండీ
పంచరంగుల దృశ్యకావ్యం

'రక్తసంబంధం' నిర్మించిన బృందం - రేపు నిర్మించబోతున్న చిత్రం
రాజలక్ష్మీవారి
గుడిగంటలు
ముఖ్యనటుడు: N. T. రామారావు
రచన: ముళ్లపూడి వెంకటరమణ
దర్శకుడు వి. మధుసూదనరావు
నిర్మాతలు సుందర్‌లాల్ నహతా - డూండీ

- ఈస్టిండియా రిలీజ్

Printed and Published by S V SWAMY, B.A., on behalf of Andhra Prabha Ltd., and Printed at Andhra Prabha Press and Published at Vijayawada-3 Editor: NEELAMRAJU VENKATASESHAIAH

Regd. No. A-4

ఉదయం THE LARGEST CIRCULATED TELUGU DAILY

VIJAYAWADA. ANDHRA PRABHA.

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకటశేషయ్య

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA & CHITTOOR

808559
808559

సంపుటి: 28 సంచిక: 38 ★ విజయవాడ 9-2-1963 శనివారం ★ 6 పేజీలు వెల: 7 నయాపైసలు

"ఆంధ్రప్రభ" చందా వివరాలు

	అధికార నియుక్తులగు ఏజెంట్లుగల ప్రదేశాలలో	పోస్టుద్వారా
	రు. న.	రు. న.
ఒక నెలకు	2.40	2.65
3 నెలలకు	7.00	7.90
6 నెలలకు	14.00	15.50
సంవత్సరానికి	28.00	31.00

ప్రధానిని నయితం లెక్కచేయని లేఖ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7:— అఖిలభారత కాంగ్రెస్ సేవాదళ్ వ్యవస్థాపకుడు శ్రీ ఎన్. ఎ. హర్దీకర్ శిక్షణ శిబిరం తుదిరోజు సమావేశానికి అధ్యక్షత వహించవలసినదిగా ప్రధాని నెహ్రూను కోరుతూ ఢిల్లీలోనే పోస్టులో వేసిన ఉత్తరం ప్రధానికి చేరడానికి 15 రోజులు పట్టింది. ఈ లేఖ తనకు ఆలస్యంగా అందడం వల్ల తన కార్యక్రమాన్ని తుదిక్షణంలో మార్పు చేసుకోవలసివచ్చిందని శ్రీ నెహ్రూ నిన్న సాయంత్రం జరిగిన దళం సభ్యుల సమావేశంలో వెల్లడించారు.

ఇరాక్ ప్రధాని జనరల్ కాశిమ్ హత్య

దేశం అంతటా కర్ఫ్యూ విధించబడినట్లు విప్లవసంఘం నాయకుల ప్రకటన

తిరిగి ప్రకటించేవరకు సరిహద్దులు, విమానాశ్రయాలు మూసివేసినట్లు వార్త

బాగ్దాద్, ఫిబ్రవరి 8—

ఇరాక్‌లో అధికారాన్ని తాము కైవసంచేసుకొని, ప్రధాని లెఫ్టినెంట్ జనరల్ అబ్దుల్ కరీమ్‌కాసిమ్‌ను చంపివేశామని ఒక సైనిక విప్లవ సంఘం నేడు (శుక్రవారం) ప్రకటించింది.

ఇరాక్ అంతటా నేటి మధ్యాహ్నం మూడు గంటలనుంచి కర్ఫ్యూ ప్రకటించబడినట్లు బాగ్దాద్ రేడియోను పేర్కొంటూ కయిరోలో వ్యాపించిన వార్తలు తెలుపుతున్నాయి.

కొత్త "విప్లవసంఘం" చేసిన తొలి ప్రకటనలనుబట్టి అది ఈజిప్టుకు అనుకూలంగా వున్నట్లు సూచనలుకనిపించాయి. తిరుగుబాటును గురించి న ప్రకటనలకు మధ్యగా బాగ్దాద్ రేడియో ఈజిప్షియన్ సంగీతాన్ని బ్రాడ్‌కాస్ట్ చేసింది.

సైనికుడుగా వుంటూ వచ్చిన 49 ఏళ్ల ప్రాయంగల జనరల్ కాశిం 1958 లో రాజరికాన్ని నిర్మూలించి అధికారానికి వచ్చారు. ప్రధాని ప్రాసాదంపై విమానాలు, టాంకులు జరిపిన దాడిలో ఆయన నిహతులైనారని బాగ్దాద్‌నుంచి రేడియోలో ప్రసారం చెయ్యబడిన వార్తలు తెలుపుతున్నాయి.

అయితే బ్రాడ్‌కాస్ట్‌లో వినిపించిన కువాయిట్ రేడియోవార్త జనరల్ కాశిం కాల్చి చంపివేయబడ్డాడని తెలియజేసింది.

సైనిక విప్లవ సంఘానికి కర్నల్ అబ్దుల్ కరీమ్ ముస్తాఫా నాయకుడని అమ్మాన్‌లో వినిపించిన బాగ్దాద్ రేడియోవార్త వివరించింది.

దీనికి ముందు బీరూట్‌కు అందిన ఒక వర్తమానం ఇరాక్ జాతీయ సైన్యానికి అతడు సర్వసేనానిగా నియమించ బడినాడని పేర్కొన్నది.

కర్నల్ ముస్తాఫా వయస్సు సుమారు 35 సంవత్సరాలు. ఇతడు లోగడ పెరాషూట్ దళోద్యోగిగా వుండేవాడు. రాజకీయ కార్యకలాపాలలో పాల్గొంటున్నాడనే ఆరోపణపై సైన్యంనుంచి బర్తరఫ్ చెయ్యబడినాడని మాస్కోలోని ఇరాకీ వర్గాలవారు అన్నారు.

తిరిగి తెలియజేసే వరకు ఇరాక్ అంతటా నేటి మధ్యాహ్నం మూడు గంటలనుంచి కర్ఫ్యూ విధించబడిందనీ, కర్ఫ్యూనిబంధనలను ఉల్లంఘించిన వారు కాల్చి చంపివేయబడ గలరనీ బాగ్దాద్ రేడియో ప్రకటించినట్లు కయిరోనుంచి వచ్చిన వార్తలు తెలుపుతున్నవి.

సరిహద్దులు, విమానాశ్రయాలు తిరిగి ప్రకటించే వరకు మూసివేయబడినవని కూడా ఈ వార్తలు తెలుపుతున్నవి.

విదేశాలకు పెట్రోలు సరఫరాలను కొనసాగించగలమని విప్లవసంఘం రేడియోలో ప్రకటించింది. ఉత్తర ఇరాక్‌లోని కుర్దు జాతివారితో సామరస్యం పెంపొందించుకొన గలమని, జాతీయ సమైక్యతకు కృషి చెయ్యగలమనీ, జాతీయ విధానాలను రూపొందించు కొనడంలో ప్రజలకు కూడా అవకాశం యివ్వబడగలదని టెల్‌అవీవ్‌లో వినిపించిన ఈ వార్త తెలియజేస్తున్నది.

ప్రపంచ కూటాలలో దేనితోనుచేరక తాటస్థ్య విధానాన్నే పాటిస్తూ సామ్రాజ్య వాదాన్ని ప్రతిఘటించ గలమని తిరుగుబాటు జరిపించిన నాయకులు పేర్కొన్నారు.

విప్లవ సంఘం నినాదాలు ప్రకటన ధోరణి ప్రెసిడెంట్ నాసర్ నినాదాల ధోరణిలోనే వున్నవని టెల్‌అవీవ్‌లోని పరిశీలకులు అన్నారు. అయితే ఈ తిరుగుబాటులో విదేశాజోక్యం ఏమీలేదనీ, కేవలం దేశంలోని విషయుంగానే తోస్తున్నదని కూడా వీరు అన్నారు.

తిరుగుబాటుపట్ల హర్షం వెలిబుచ్చిన రాజ్యాలలో మొదటిది కువాయిట్. కువాయిట్ యిరాక్‌కు చెందాలనే జనరల్ కాశిమ్ లోగడ వాదించాడు.

తిరుగుబాటు సైన్యాలు ప్రధాని అబ్దుల్ కరీమ్ కాశిమ్ నివసించు వుండే ఇరాక్ రక్షణ మంత్రిత్వ కార్యాలయాన్ని వశపరుచుకొన్నవని బాగ్దాద్ రేడియో నేటి మధ్యాహ్నం 3—50 గంటలకు ప్రకటించింది. అక్కడ ప్రతిఘటన పూర్తిగా నిలిచిపోయిందని ఈ ప్రకటన అన్నది.

ఇరాకీ ప్రధాని ప్రధాన కార్యాలయంపై దాడిజరిపినపిప బలాల నాయకుడు 600 మందికిపైగా సైనికులు నిహతులైనారని, ప్రతిఘటన పూర్తిగా చెదరగొట్టబడిందనీ అన్నట్లు బాగ్దాద్ రేడియో పేర్కొన్నది.

విద్రోహకులు, నేరస్థుల బసలపై ఇరాకీ విమానాలు బాంబులు వేశాయని టెల్ అవీవ్‌లో వినిపించిన బాగ్దాద్ రేడియోవార్త తెలియజేసింది. విద్రోహకు లన్నది జనరల్ కాశిమ్‌ను గురించే అని భావిస్తున్నారు.

"ఈ విప్లవం నియంతృత్వానికి స్వస్తి చెప్పింది. దయనీతి ననుసరించిన దోషిని పని పూర్తిచేసింది. ఇరాక్‌ను పెద్ద ఖైదుగా చేసి ప్రజలను పీడించిన విద్రోహిని హతమార్చినది" అని బాగ్దాద్ రేడియో ప్రకటించిన ఒక వార్త పేర్కొన్నది.

సాయుధబలాల ఉద్యోగులు తిరుగుబాటును సమర్థించా రన్నది. కొందరు సీనియర్ ఉద్యోగులను లొంగిపోయి విచారణను నెదుర్కొనవలసినదని హెచ్చరించింది.

వ్యక్తులవద్దగల బంగారం నిల్వలు

తెలియజేసే గడువు ఫిబ్రవరి 28 వరకూ పొడిగింపు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8:— వ్యక్తులు తమ ఆధీనంలో గలబంగారం నిల్వను (నగరూపంలో కాని) తెలియజేసే గడువును నేటినుంచి ఫిబ్రవరి 28 వరకూ పొడిగించినట్లు నేడు అధికార పూర్వకంగా ప్రకటించబడింది.

సంబంధిత వ్యక్తులు తమకు ఈ విషయంలో గల ఇబ్బందులను వివరిస్తూ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసిన ఫలితంగా ఈ పొడిగింపు జరిగింది.

బంగారు బాండ్ల అమ్మకాల గడువు కూడా ఫిబ్రవరి 11నుంచి ఈ నెలాఖరువరకూ గాని, ఇంకా వెంనవరకూగాని పొడిగిస్తారు.

ఈ విషయంలో అధికార ప్రకటన రెండు మూడు రోజులలో వెలువడవచ్చును.

నగరూపంలో లేని బంగారంనిల్వలను ప్రకటించేందుకు పోస్టు ద్వారా కూడా సెంట్రల్ ఎక్సైజ్ అధికారులకు ఆ విషయాన్ని ఈ నెలాఖరులోగా తెలియ జేయవచ్చును.

నిర్ణీత కాలంలోగా బంగారంబాండ్ల రూపంలో మదుపు పెట్టేవారంతా తమకు ఆ బంగారం ఏ విధంగా లభించినదీ తెలియజేయనక్కర్లేదు.

22 కారెట్ల బంగారం నగలకు ఢిల్లీలో రద్దీ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8:— బంగారం కంట్రోలు ఉత్తర్వుల ప్రకారం 22 కారెట్ల బంగారం నగల అమ్మకానికి నేడు ఆఖరురోజు అయిన కారణంగా న్యూఢిల్లీలో ప్రజలు విపరీతంగా బంగారం దుకాణాలకు ఎగబడ్డారు.

ఢిల్లీలోగల అన్ని ప్రాంతాలలోనూ బంగారం నగల వర్తకులకు నేడు గిరాకీ ఎక్కువైంది. బంగారం కంట్రోలు వచ్చిన తర్వాత ఇంత పెద్ద అమ్మకాలు ఎప్పుడూ జరగలేదని నగల వర్తకులు అన్నారు.



ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ఇటీవల నెల్లూరులో శ్రీ దొడ్ల సుబ్బారెడ్డి గవర్నమెంటు హెడ్‌క్వార్టర్స్ ఆస్పత్రికి శంకుస్థాపన ఫలకాన్ని ఆవిష్కరించారు

ఆఫ్రేషియన్ సభనుంచి భారత ప్రతినిధివర్గం వాకౌట్

కొలంబో ప్రతిపాదనలను చైనా యథాతథంగా ఆమోదించాలన్న తీర్మానాన్ని ఎజెండాలో చేర్చనందుకు నిరసన

మోషి, టాంగన్యీకా ఫిబ్రవరి 8:—

ఇండియా-చైనా సరిహద్దు వివాద పరిష్కారానికి కొలంబో సభ సూచించిన ప్రతిపాదనలను చైనా యథాతథంగా ఎట్టి షరతులు గాని, మినహాయింపులు గాని లేకుండా ఆమోదించాలని కోరుతూ ప్రతిపాదించిన తమ తీర్మానాన్ని ఎజెండా నుంచి తొలగించినందుకు నిరసనగా ఆఫ్రేషియన్ సమైక్యతాసంఘం రాజకీయ సంఘ సమావేశంనుంచి భారత ప్రతినిధివర్గం నిన్న రాత్రి 'వాకౌట్' చేసింది.

సభలో ప్రవేశపెట్టనున్న తీర్మానాలను పర్యాలోచించి నిర్ణయించడానికి రాజకీయ సంఘం నిన్న సమావేశమైన సందర్భంలో భారత ప్రతినిధివర్గం ఈ తీర్మానాన్ని ప్రతిపాదించగా కమిటీ అధ్యక్షుడు దాన్ని ఎజెండాలో చేర్చడానికి నిరాకరించారు. దానిపై ...న సూచకంగా భారత ప్రభుత్వం వెంటనే సమావేశం నుంచి 'వాకౌట్' చేసి వెళ్ళిపోయింది.

ఇది జరిగిన వెంటనే భారత ప్రతినిధి డాక్టర్ గోపాల్‌సింగ్ పత్రికా విలేఖరులకు ఒక ప్రకటన చేస్తూ ఇలా అన్నారు:

"మేము ప్రతిపాదించిన తీర్మానాన్ని రాజకీయ సంఘం అధ్యక్షుడు శ్రీ కోకే మునానంకా ఎజెండాలో చేర్చడానికి అంగీకరించలేదు. భారత తీర్మానం వివాదగ్రస్తమైన విషయాలతో కూడుకొని ఉన్నదని, వివాద గ్రస్తమైన సమస్యలను మహాసభ చర్చించడం లేదని ఆయన అన్నారు."

భారత ప్రతినిధివర్గ నాయకుడు శ్రీ చమన్ లాల్ రాయిటర్ విలేఖరితో మాట్లాడుతూ చైనీస్ ప్రతినిధివర్గం తెచ్చిన ఒత్తిడివల్లనే తమ తీర్మానాన్ని నిరాకరించడం జరిగిందని అన్నారు.

రాజకీయ సంఘం అధ్యక్షుడు శ్రీ మునానంకా (టాంగన్యీకా ప్రతినిధి) తీర్మానాన్ని నిరాకరిస్తూ వివాదగ్రస్తమైన విషయాలకు అవకాశం ఇవ్వరాదని టాంగన్యీకా హోమ్ మంత్రి శ్రీ ఓస్కార్ కాంబోనా తనకు సూచించినట్లు సమావేశంలో ప్రకటించారని కూడా శ్రీ చమన్ లాల్ రాయిటర్ విలేఖరికి చెప్పారు.

భారత ప్రతినిధివర్గ నాయకుడు శ్రీ చమన్ లాల్ తర్వాత మరొక ప్రకటన చేస్తూ ఇలా అన్నారు:

"ఈ వాకౌట్ తాత్కాలికమైనది కాదు. ఆఫ్రేషియన్ సమైక్యతా సంఘాన్ని బహిష్కరించే ఉద్దేశంతోనే సమావేశం నుంచి మేము లేచి వచ్చేశాము.

"ఆఫ్రేషియన్ సంస్థ నిర్వీర్యమైపోయింది. నిర్వీర్యమైపోయింది. భారతదేశం పాల్గొనకపోతే ఈ సంఘానికి అస్తిత్వమే లేదు."

మహాసభ సెక్రటేరియట్‌కు సంబంధించిన ఒక సీనియర్ ప్రతినిధి ఇండియా వాకౌట్‌ను గురించి మాట్లాడుతూ కార్యనిర్వాహకవర్గం సభ్యులతో సంప్రతించకుండా భారత తీర్మానాన్ని నిరాకరించే అధికారం శ్రీ మునానంకాకు లేదని అన్నారు.

మహాసభలో ప్రతిపాదించిన తీర్మానాలను నిర్ణయించడానికి రాజకీయ సంఘం గతరాత్రి జరిపిన సమావేశంలో భారత ప్రతినిధివర్గం అందజేసిన తీర్మానం చర్చకు రాగా, దాన్ని నిరాక

(మిగతా 4 వ పేజీలో)

ఆఫ్రేషియన్ సభకు భారత ప్రతినిధులు తిరిగి హాజరుకావచ్చు

మోషి, టాంగన్యీకా, ఫిబ్రవరి 8:— భారత ప్రతినిధివర్గ నాయకుడు శ్రీ చమన్‌లాల్‌కు ఆఫ్రేషియన్ సభాధ్యక్షుడు శ్రీ ఆస్కార్ కాంబానాకు, సభ సెక్రెటరీ జనరల్ శ్రీ యూసుఫ్ ఎల్. సబైకు మధ్య నేటి ఉదయం జరిగిన సంభాషణల ఫలితంగా నిన్న రాత్రి రాజకీయ సంఘం సమావేశంనుంచి 'వాకౌట్' జరిపిన భారత ప్రతినిధివర్గం తిరిగి సమావేశాలకు హాజరు కాగలదని సభ కార్యవర్గానికి చెందిన ఒక సీనియర్ ఉద్యోగి నేడు అన్నారు.

కొలంబో ప్రతిపాదనలను యథాతథంగా చైనా ఆమోదించాలని సూచిస్తూ భారత ప్రతినిధివర్గం ప్రతిపాదించిన తీర్మానాన్ని చైనా చెప్పిన అభ్యంతరాలను పురస్కరించుకొని ఆఫ్రేషియన్ సభ రాజకీయ సంఘం ఎజెండానుంచి తొలగించడమే ఈ వాకౌట్‌కు కారణం.

తను సంభాషణల ఫలితంకోసం వేచిచూడవలసిందని శ్రీ లాల్ వద్యుతూ పత్రికా ప్రతినిధులతో అన్నారు.

ఇండియా తీర్మానం వివాదాలకు సంబంధించిన తీర్మానంలో తిరిగి ప్రవేశపెట్ట బడగలదని సెక్రటేరియట్ వర్గంవారు ఒకరు అన్నారు.

నేపాలు ప్రతినిధివర్గాల నాయకులు ఆనివారం నాడు కలుసుకొని తను తీర్మానాలను సిద్ధంచేసి ఫిబ్రవరి 11 వ తేదీ సోమవారం సమావేశంలో ప్రవేశపెడతారనికఒకఅభిజ్ఞ వర్గం వారన్నారు.

లంకకు అమెరికా ఆర్థిక సహాయం రద్దు

వాషింగ్టన్, ఫిబ్రవరి 8:— సింహళ ప్రభుత్వం, నష్టపరిహారం చెల్లించకుండా రెండు అమెరికన్ ఆయిల్ కంపెనీల ఆస్తులను స్వాధీనం చేసుకున్న దృష్ట్యా సింహళానికి అమెరికా ఆర్థిక సహాయాన్ని రద్దుచేసింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో అభివృద్ధి గ్రాంట్ల క్రింద కేటాయించిన మొత్తంలో 8,00,000 డాలర్లు, అభివృద్ధి ఋణం క్రింద కేటాయించినమొత్తంలో 30,00,000 డాలర్లు తో సహా రద్దుచేయబడినట్లు అమెరికా విదేశ సహాయసంస్థ అయిన అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ నేడు తెలియజేసింది.

అయితే 18,47,000 మంది పిల్లలకు పాఠశాలలలో భోజన వసతి కల్పించేందుకు ... సాలు, పిండి, నరుకులు ... ఆహార సహాయ కార్యక్రమం కొనసాగుతుంది.

డబ్బిది ... అందిస్తున్నారు, పసిపిల్లలకు పుష్టికర ఆహార సహాయ కార్యక్రమంకూడా కొనసాగుతుంది.

కాశ్మీర్‌పై ఇండో-పాక్ సంభాషణల మూడవ ఘట్టం ప్రారంభం

కరాచీ, ఫిబ్రవరి 8:—

కాశ్మీర్, దానికి సంబంధించిన ఇతర వివాదాస్పద సమస్యలపై మూడవసారి ఇండియా పాకిస్తాన్ మంత్రుల సమావేశం ఇక్కడ ప్రారంభం కావడంతో, రెండు దేశాలమధ్య సంప్రతింపులు అతి ముఖ్యమైన ఘట్టంలో ప్రవేశించాయి

ఈ చర్చలలో ఇండియా తరఫున రైల్వే మంత్రి సర్దార్ స్వరణ్‌సింగ్, పాకిస్తాన్ తరఫున విదేశాంగమంత్రి జెడ్. ఎ. భుట్టో, రెండు దేశాల ప్రతినిధివర్గాలకు నాయకత్వం వహిస్తున్నారు. కరాచీలోని స్టేట్‌బ్యాంకు భవనంలో నేటి ఉదయం సమావేశం ప్రారంభమయింది.

చర్చలు ప్రారంభమయ్యే ముందు పాకిస్తాన్ ప్రభుత్వస్థాపకుడు మహమ్మదాలీజిన్నాసమాధిపై సర్దార్ స్వరణ్‌సింగ్ పుష్పగుచ్ఛాన్ని వుంచారు. ఆ తరువాత పాకిస్తాన్ విదేశాంగమంత్రి భవనానికి వెళ్లి ఆయనను కలుసుకొన్నారు.

కాశ్మీర్ విభజనద్వారా రాజకీయంగా ఈ సమస్యను పరిష్కరించాలని ఇండియా సూచిస్తున్న పథకం వివరాలకొరకు పాకిస్తాన్ ప్రతినిధివర్గం ఎదురుచూస్తూ వుంది. ఢిల్లీ చర్చలలో ఇండియా సూచించిన పథకం అస్పష్టంగా వుందని, ఈ పథకాన్నితరువాత ఇండియా నిర్దిష్టంగా వివరించగలదని ఆశించామని పాకిస్తాన్ వర్గాలవారు పేర్కొన్నారు.

పాకిస్తాన్ వర్గాలవారు చెవుతున్న కాశ్మీర్ విభజన పథకం వివరా లివి: ఇప్పటికీ అధికారరీత్యా ఇది ధ్రువపడలేదు.

(1) ఉరీ, రాజౌరి, కార్గిల్ ప్రాంతాలతో పాటు టిత్వాల్, హాండ్వా అడవులు పాకిస్తాన్‌కు యివ్వాలి.

(2) కిషన్‌గంగనది, వూలార్‌సరస్సుతో పాటు బారాముల్లా పాకిస్తాన్‌కు లభిస్తాయి.

ఈ ప్రాంతాలు లభించడంవల్ల కేలం, చీనాబ్ నదులపైన, టిత్వాల్, హాండ్వా అటవీ సంపదపైన పాకిస్తాన్‌కు కంట్రోలు లభిస్తుంది.

ఈ ప్రాంతాలకు బదులు ఉత్తరదిశ వున్న దార్స్ ప్రాంతాన్ని ఇండియాకు పాకిస్తాన్ అప్పగించాలి. శ్రీనగర్‌నుండి లే ప్రాంతానికి సరఫరాలకు ఈ ప్రాంతం చాల ముఖ్యం.

కాని ఈ పథకంలోని అంశాలు కాశ్మీర్ సమస్యా పరిష్కారానికి పాకిస్తాన్ సూచిస్తున్న కనీస షరతులకంటె తక్కువగా వున్నవని 'డాన్' పత్రిక వ్యాఖ్యానించింది.

కాశ్మీర్ ప్రజలలో అత్యధిక సంఖ్యాకులయిన కాశ్మీర్‌లోయ ప్రజల అభిప్రాయాలను ఈ పథకం నిర్లక్ష్యం చేస్తున్నదని ఈ పత్రిక విమర్శించింది.

కాశ్మీర్ విభజనకు సూచించే ఏ పథకమయినా, పాకిస్తాన్ ఆర్థిక, రక్షణ ప్రయోజనాలతోపాటు, కాశ్మీర్ ప్రజల నిష్పత్తిని గురించి పరిగణనలోకి తీసికోవలసి వుంటుందని పాకిస్తాన్ అధికార వర్గాలవారు స్పష్టం చేశారు.

నిపుణుల సంభాషణలు

మంత్రుల స్థాయిలో కొంతసేపు సంభాషణలు జరిగిన అనంతరం ఇండియా పాకిస్తాన్‌కు చెందిన 13 మంది నిపుణులు కాశ్మీర్ సమస్యా పరిష్కారానికి సూచించిన ఒక పథకాన్ని పరిశీ

[మిగతా 6 వ పేజీలో]

మరక పడకూడదు...చెడగొట్ట కూడదు!

కాలుతుండే సిగరెట్‌ను ఏ కర్ర సామాను మీదనూ వేయకుండుట, లేదా ఏ శృంగారముగ నున్న బల్లమీదనైనా నొక్కి ఆర్పకుండుట ఆవశ్యకమైన మర్యాద. ఏష్‌ట్రే దగ్గిరుంచు కొండి, మీరు బల్లమీద కాలిన బొబ్బనుగాని లేక చలవరాతి పీటమీద మట్టిరంగు మరక గాని కలిగించకుండా వుండగలరు.



ధూమపానమునకు, బహూకరించుటకు మంచి ఆహ్లాదకరమైనవి

పనామా

ప్రత్యేక నంస్థ ... గోల్డెన్ టొబాకో కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్, బొంబాయి-56.

భారతదేశమందు ఇట్టి పరిశ్రమల్లో గొప్ప జాతీయ సంస్థ

GT 610 TEL Grecos' Advtg.



భారతీయ వస్త్రాల మూలంగా ఒక రాజు తన కిరీటాన్నే గోల్పోయాడు!

ఇది పార్థియను యుద్ధాల కాలంలో జరిగింది. తమ విజయోత్సవాలలో, రోమనులు, ఓడిపోయిన ఆర్మేనియా రాజు టిరిడాటస్‌ను తన కిరీటాన్ని రోమను చక్రవర్తి పాలరాతి విగ్రహపు పాదాల ముందు పెట్టమన్నారు!

ఇంతకీ వస్త్రాలతో దీనికి ఏమి సంబంధం?

అయితే చదవండి!

రోముకూ, భారతదేశానికీ మధ్యగల ప్రధానమైన వర్తక మార్గాలను సంరక్షించేటందుకే, రోమనులు పార్థియను యుద్ధాలు పోరాడారు. భారతదేశపు విలాస వస్తువులు రోముకు చేరే—సముద్ర, భూమార్గాల కోసమే ఈ యుద్ధాలు జరిగాయి. ఈ విలాస వస్తువులు అన్నింటిలోనూ, రోమనుల హృదయాలను చూరగొన్నవి, భారతదేశపు అతి సున్నితమైన, అత్యంత అందమైన దిట్టమైన మస్లిను! ఈ నాడు కూడా భారతీయ వస్త్రాలకు విదేశాలలో గిరాకీ వుంది. ఈ నాడు సాంప్రదాయ సిద్ధమైన నైపుణ్యాలకు, ఆధునాతన ఉత్పత్తి విధానాలు సాయపడుతున్నాయి. వీటి మూలంగా మన వస్త్రాలు ప్రపంచంలో అత్యుత్తమ వస్త్రాలలో ఒకటిగా పేరు పొందినాయి.

రాజేశ్ టెక్స్‌టైల్ మిల్స్ లి.,
(పరువన రోడ్డు బొంబాయి-13

రోహిత్ గ్రూపు పరిశ్రమ

సినిమాహాలు
అద్దెకు యివ్వబడును

బాపట్ల చిత్ర కళామందిరము అద్దెకు యివ్వబడును. వలయువారు తే. 15—2—1963 లోగా కార్యదర్శిని సంప్రదించవలసినది.

అద్దెకు కావలెను

పేరొందిన ఒక బ్యాంకింగు సంస్థకు విశాఖపట్టణం, గుంటూరులలో ఆఫీసుకు స్థలము కావలెను. ప్రధానమైన వ్యాపార కేంద్రంలో వుండవలెను. సుమారు 3000 చ. అ.లు అవసరము. దీర్ఘకాలం అద్దెకు తీసుకొనబడును. పునర్నిర్మాణమునకు, మరమ్మతులకు పెట్టుబడి కావలసినచో పరిశీలింపబడును. వివరములకు:

బాక్సు నం. 1904,
కేరాఫ్ ఆంధ్రప్రభ, విజయవాడ.

స్టాకులలోనుంచి దొరకును
ఎం. ఎస్. రౌండ్స్ ఆఫ్ ¼''; 3/8'' యింకా యితర సైజులు
18 అ.ల పూర్తి పొడవులలో. ఇంకను, 16 అ. నుంచి 30 అ.లవరకు దొరకును.
అన్ని పట్టణములలో ఏజంట్లు కావలెను.
మద్రాసు-1, నం. 48 సెంబుదాస్ వీధిలో త్వరలో సేల్సు ఆఫీసు నెలకొల్పబడనున్నది.
తమిళనాడు స్టీల్ రోలింగ్ మిల్సు
హైక్లాస్ రీ రోలర్సు
నం. 1 మోబిరోడ్డు, మద్రాసు-17.
Grams: "SEABIRD". Phone: 41345.

నోటీసు

కర్నూలుజిల్లా, ఆత్మకూరు గ్రామములో కర్నూలు శ్రీశైలం రోడ్డును ఆనుకొని ఉన్న సర్వే నెం. 920 గల శ్రీ కర్నం ఎల్లయ్యగారి కుమారుడు కృష్ణమూర్తిగారి యి. 3—96 లు సాగులాయకు భూమి ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్డు ట్రాన్సుపోర్టు కార్పొరేషన్‌వారు కొనదలచినారు. ఎవరికైనా సదరు స్థలముపైన ఏట్టి హక్కులు కలిగిఉన్నయెడల వాటి వివరములతో యీ నోటీసు ప్రచురణ అయిన తేదీ మొదలుకొని 14 రోజులలోగా ఆట్టిహక్కులను ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్డు ట్రాన్సుపోర్టు కార్పొరేషనువారికి క్రింద కనబరచిన చిరునామాకు తెలుపవలయును. పైన తెలియబరచిన నిర్ణీత కాలములో ఎవరైన సదరు స్థలము పట్ల వారి హక్కులను తెలుపనియెడల కార్పొరేషనువారు సదరు ఆస్తిని కొనుగోలు పూర్తి చేయగలరు. తదుపరి సదరు ఆస్తి కొనుగోలు పట్ల ఏలాటి ఆక్షేపణలు అంగీకరింపబడవు.

పి. వి. రామారావు,
ముషీరాబాదు, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు,
హైదరాబాదు, ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్డు
తే.28—1—63 ట్రాన్సుపోర్టు కార్పొరేషన్.

హైదరాబాద్, రాజమండ్రి, విజయవాడ మరియు నెల్లూరు పిలుపు

మీ వ్యాధులకు కవిరాజ్ పండిట్ **దుర్గాదత్తశర్మ, వైద్యవాచస్పతిని** దిగువచోట్ల సంప్రదించండి.



1. హైదరాబాదు: ప్రతినెల 11 వ తేదీ (ఉ. 10—00 గం. నుండి సా. 4—00 గం. వరకు) తాజమహల్ హోటల్, కింగ్‌కోటి రోడ్, ఫోన్: 3340.
2. రాజమండ్రి: ప్రతినెల 12వతేదీ (ఉ11—0 గం. నుండి సా. 3—00 గం. వరకు) కాంతి వివాస్, ఫోన్: 22 ఎ.
3. విజయవాడ: ప్రతినెల13వ తేదీ (ఉ. 7–30 గం. నుండి మ. 12—30 గం. వరకు సా. 4 గం. నుండి 7—00 గం. వరకు) వెల్‌కం హోటల్, సుమతి బిల్డింగ్స్, గాంధీనగర్ ఫోన్: 286.
4. నెల్లూరు: ప్రతినెల 14 వ తేదీ (ఉ. 7—30 గం.నుండి మ.12—30గం.వరకు) అజంతా హోటల్, ట్రంకురోడ్డు, ఫోన్: 100

పీసు వేళకు సరిగా హాజరయ్యేందుకు విమానంలో ప్రయాణం చేస్తారు.

పై షెడ్యూలు గమనించి, ఈ దిగువ జబ్బులకు ఆరితేరిన వీరి సలహా పొందండి.

గుండెజబ్బు, నరముల బలహీనత, జీర్ణ సంబంధమైన వ్యాధులు, ఉన్మాదము, అతిమూత్రవ్యాధి, ఉబ్బసము, హిస్టీరియా, బొల్లి, సైనస్, బోదవ్యాధి, పిమ్మట్లు, మూలవ్యాధి, రక్తవిషమెక్కుట ఆదితర క్లిష్ట వ్యాధులకు.

NAVRATNA KALPA PHARMACY, Jullundur City (India). 7.

సోడాగ్యాస్ కేంద్రంలో ప్రమాదం

వారణాసి, ఫిబ్రవరి 8:— షాహాపూర్‌లోని సోడాగ్యాస్ కేంద్రంలో ప్రమాదంవల్ల విష వాయువు ఫలితంగా 3 గ్గురు వ్యక్తులు మరణించారు. 27 గురు వ్యాధిగ్రస్తులయారు.

ప్రమాదానికి గురిఅయిన వ్యక్తులను ఆస్పత్రిలో చేర్చారు. కొందరిని ప్రమాదం నుంచి తప్పించడానికి ప్రయత్నిస్తూ వుండగా ఫ్యాక్టరీ ఇంజనీర్‌కు తలపై బలమైన గాయాలు తగిలాయి.

ఖాట్మండూ, ఫిబ్రవరి 7:— పోఖారాలోవున్న భారతీయ సైనికుల పెంషనుదారుల కేంద్రాన్ని నిన్న రాజు మహేంద్ర సతీసమేతంగా సందర్శించారు.

శ్రీశుభకృతినామ సంవత్సర మాఘ బహుళ పాడ్యమి
1963 ఫిబ్రవరి 9, శనివారం
బహుళ పాడ్యమి రా. 9—17 వరకు
మఖ తె. 5—58 వరకు
వర్జ్యం: సా. 5—10 నుండి 6—52 వరకు

నా అదృష్టం

నాకొక అవతార పురుషుని పాదసన్నిధిలో జీవించే అదృష్టం కలిగింది. ఆయన ఎంతటి అద్వైతో, అంతటి ద్వైతివాది! ఎంతటి జ్ఞానియో, అంతటి భక్తుడు! ముమ్మొందుగా ఈ మహా పురుషుని సాహచర్యం నాకు లభించడం చేతనే, భాష్యకర్తలను గ్రుడ్డిగా అనుసరించడం కంటె స్వతంత్రంగా ఉపనిషత్తులకు, శాస్త్ర గ్రంథాలకు అపూర్వమైన అర్థం చెప్పుకోవలెనన్న సంకల్పం నాకు కలిగింది.

— శ్రీ వివేకానంద.

ఆంధ్రప్రభ
1963 ఫిబ్రవరి 9, శనివారం

ఆఫ్రేషియన్ మహాసభ వింత ధోరణులు

టాంగనీకాలో జరిగే ఆఫ్రేషియన్ సమైక్య మహాసభనుంచి భారత ప్రతినిధివర్గం లేచి రాక తప్పని పరిస్థితులేర్పడ్డాయి. ఆఫ్రేషియన్ రాజ్యాల సమైక్యానికి దోహదం చెయ్యగల లక్షణం ఈ సభాకార్యక్రమంలో బొత్తిగా గోచరించకపోయినప్పుడు. నిజానికి అంతకంటె చేయదగిన దేముంటుంది?

చైనా–ఇండియా సరిహద్దు వివాదంలో కొలంబోసభ ప్రతిపాదనలను ఎట్టి మినహాయింపులూ లేకుండా సంపూర్ణంగా ఆమోదించవలసిందిగా చైనాను కోరుతూ ఈ మహాసభలో తీర్మానింపజెయ్యాలని భారతప్రతినిధివర్గం అభిలషించింది. కాని, తీర్మానాలను రూపొందించడానికి సమావేశమైన పొలిటికల్ కమిటీలో ఇట్టి తీర్మానాన్ని చర్చకు పెట్టడానికి కమిటీ అధ్యక్షుడు అంగీకరించలేదు. కారణం, ఇది చాల వివాదగ్రస్తమైన తీర్మానమట!

చైనా భారతదేశంపై దురాక్రమణ జరిపిందనే నిందారోపణ ఈ తీర్మానంలో ఏమాత్రమూ లేదు. ఇరుదేశాలమధ్య వివాద పరిష్కారానికై సంప్రతింపులు ప్రారంభంకావడానికి కొలంబో సభ చేసిన ప్రతిపాదనలను సమగ్రంగా ఆమోదించవలసిందని చైనాను కోరడంమటుకే ఈ తీర్మానోద్దేశ్యం. కొలంబోసభలో పాలొన్న రాజ్యాలు ఆఫ్రికా, ఆసియాలకు చెందినవే కాని ఇతరములు కావు. అనగా, ఒక విధంగా ఆ ప్రతిపాదనలు ఆఫ్రేషియన్‌రాజ్యాల ప్రతిపాదనలన్న మాట. కాని, చైనా వాటి నామోదించకుండా ఏవేవో పేచీలు పెటుతూ కూర్చున్నది. ఈ పరిస్థితిలో చైనా–ఇండియా వివాదం శాంతియుతంగా పరిష్కారమయ్యే అవకాశం లేదు. ఆఫ్రేషియన్ సమైక్యమహాసభ నిజంగా సమైక్యానికే పాటుపడుతూ వున్నట్టయితే, కొలంబో ప్రతిపాదనల నామోదించవలసిందని చైనాకు సలహా ఇవ్వడం కంటె సమైక్యసాధనకు ఉత్తమోపాయం మరి ఏది దొరుకుతుంది?

చైనాకు ఈ సలహా ఇచ్చేపాటి ధైర్యం మహాసభ పెద్దలకు లేకపోయిందంటే, ఈ సభవలన నెరవేరగల ప్రయోజనం ఏమీ ఉండనేరదనే చెప్పక తప్పదు. పైపెచ్చు, సభా ధోరణులను పరికించి చూడగా, చైనా దుష్ప్రచారాలు యథేచ్ఛగా కొనసాగడానికి మాత్రమే ఇది ఉపయోగపడేటట్టు కనిపించింది. సభలో పెత్తనదారీతనం చెలాయించడానికి చైనా చేసిన ప్రయత్నాలను నిరోధించినవారెవ్వరూ అక్కడ లేకపోయారు. ఇక ఆ మహాసభనుంచి భారతదేశం ఆశించగలిగిన దేముంటుంది?

మహాసభకు తొలుత ప్రారంభోత్సవం జరిపిన టాంగనీకా ప్రెసిడెంటు న్యెరెరే కేపిటలిస్టు రాజ్యాలలోనేకాక సోషలిస్టు రాజ్యాలనేవాటిలో ప్రబలుతున్న సామ్రాజ్యతత్వధోరణులను స్పష్టంగా ఖండించివున్న సంగతి మనకు తెలిసినదే. కాని, మహాసభ చర్చలు అందుకనుగుణంగా నడుస్తున్నట్టు లేవు. పశ్చిమరాజ్యాల కేపిటలిస్టు సామ్రాజ్యతత్వమే ఆఫ్రేషియన్ రాజ్యాలకు ఇప్పటికీ మహోపద్రవకరమైనట్టు చిత్రిస్తూ చైనా చేసిన ప్రతిపాదనలకు మాత్రమే చలామణి లభిస్తూ వున్నది. సోషలిస్టు రాజ్యాల సామ్రాజ్యతత్వంగురించి అంతగా పట్టించుకొన్నవారెవ్వరూ కనిపించడంలేదు.

పాశ్చాత్య సామ్రాజ్యతత్వాన్ని ప్రతిఘటించడానికై ఆఫ్రేషియన్ రాజ్యాలన్నిటిని కూడగట్టడానికై తాను నడుముకట్టి సిద్ధంగావున్నట్టు చైనా ప్రజలు పలుకుతూవుండగా, ఆ చైనాను ప్రశంసించడానికి పాకిస్తాన్ ప్రతినిధివర్గం తయారయింది. చైనా చాల ఉదార బుద్ధితో తన సైన్యాలను భారతదేశ సరిహద్దు ప్రాంతాలనుంచి ఉపసంహరించుకొన్నదట! పాకిస్తాన్‌తో సరిహద్దు సమస్యను చాల సమరసంగా పరిష్కరించుకొన్నదట! చైనా ప్రధాని చౌఎన్–లై ప్రపంచంలోని మార్క్సిస్టులలో కెల్ల ఉత్తమోత్తముడని ప్రెసిడెంటు అయూబ్‌ఖాన్ అభిప్రాయమట! 'అజాద్ కాశ్మీరు'తో కలిపి అఖిల జమ్మూ–కాశ్మీర్ ప్రభుత్వాన్ని నెలకొల్పవలసిందిగా భారత దేశానికి ఆఫ్రేషియన్ మహాసభ హితవు చెప్పాలట! ఇలాగే ఏవేవో అసందర్భప్రసంగాలు చాలా చేశాడు పాకిస్తాన్ ప్రతినిధి, ఈ మహాసభలో.

కరాచీలో కాశ్మీర్‌సమస్యపై ఇండియా – పాకిస్తానుల మధ్య సంప్రతింపులు తిరిగి ప్రారంభమౌతున్న తరుణంలో పాకిస్తాన్ ప్రతినిధి ఇట్టి ధోరణిలో ప్రసంగించడం ఎంత అనుచితమో ప్రత్యేకించి వివరించవలసిన పనిలేదు. చైనా పాకిస్తానుల ఈ సఖ్యానుబంధం విడ్డూరాల్లోకెల్ల విడూరం. ఆఫ్రేషియన్ మహాసభ అనధికారసంస్థ కావడం గుడ్డిలో మెల్ల అని చెప్పవచ్చు. ఈ సభనుంచి భారతదేశం నిష్క్రమించడమే అన్నివిధాలా శ్రేయస్కరం.

శ్రీ ఏ. వెంకటేశ్వరరావు రూపొందించిన కొత్తరకం ప్రీస్ట్రెస్డ్ కాంక్రీటు, దాని విశిష్టత

ప్రస్తుతం మనదేశంలోనూ ఇతరదేశాలలోను 'కాంక్రీటు' పనులు విరివిగా సాగుతున్నవి. ఈ కాంక్రీటుశాశ్వతంగాను, బలంగాను వుండే పద్ధతి కనిపెట్టారు. అదియిది. కాంక్రీటును బలమైన ఉక్కుతీగెల సాయంతో, శాశ్వతంగాను ఒడిసి, నొక్కి, వుంచినయెడల కాంక్రీటుకు బలం పెరుగుతుంది, అని కనిపెట్టారు. ఈ పద్ధతిని 'కంప్రెషన్' అంటారు. కాంక్రీటును యిలా కంప్రెషన్‌లో వుంచడానికే 'ప్రిస్ట్రెస్సింగ్' అంటారు. కాగా 'ప్రిస్ట్రెస్సింగ్' అనగా కాంక్రీటును శాశ్వతంగా కంప్రెషన్‌లో వుంచడం. దీనిలో రెండు పద్ధతులున్నాయి. వాటికే 'ప్రీటెన్షనింగ్' అని, 'పోస్టు టెన్షనింగ్'అని పేరు. ఈ రెండు పద్ధతులలోను కొన్ని సుగుణాలు కొన్ని అవగుణాలు కూడ లేకపోలేదు.

ఈ రెండు పద్ధతులలోని అవగుణాలను విడిచి సుగుణాలనుమాత్రమే యిమాయకలిగింది 'యూనో' పద్ధతిని జరిగే ప్రిస్ట్రెస్సింగు. కాగా ప్రీటెన్షనింగ్ పోస్టు టెన్షనింగ్‌లలోవున్న సుగుణాలు మాత్రమే యీ 'యూనో' పద్ధతివలన లభించకలవు.

ఈ పద్ధతిలో అత్యధికబలముగల ఉక్కుతీగెలను పెద్ద దిమ్మల మధ్యలాగి చాలా బిగువుగ బంధించి వుంచుదురు. ఈ దిమ్మలమధ్య అవసరమైన ఆకారముగల మూసలు(మోల్డ్సు) వుంచి కాంక్రీటును వానిలో నింపుదురు. కాంక్రీటుగట్టిపడిన తర్వాత ఉక్కుతీగలను దిమ్మలనుండి కొద్దికొద్దిగా వదులు చేయుదురు. అట్లు వదులు చేయునపుడు ఉక్కుతీగెలు జారిపోకుండా కాంక్రీటునకు రెండు వైపుల ఉక్కు ప్లేటులకు 'అర్ధ శంఖాకారము' గల ఉక్కుసీలల తీగల చివరలను బిగించెదరు. అట్లు బిగించుట వలన 'ప్రీటెన్షనుడ్, ప్రీస్ట్రెస్డ్' కాంక్రీటులకుగల సహజమైన దుర్లక్షణములు పూర్తిగా నివారింపబడి ఉత్తమ లక్షణములు మాత్రమే లభించకలవు. పైనుదహరించిన దుర్లక్షణములను నివారించుటకు అనేక దేశములలో అనేక ప్రయత్నములు జరుగుచున్నవి. ఇంతవరకు ఎచ్చటను దుర్లక్షణములను పూర్తిగా నివారింపబడలేదు. అందు వలన ఈ పద్ధతి ప్రస్తుతము అమలులోనున్న అన్ని పద్ధతులలో కంటె ఉత్తమమైనది.



శ్రీ ఏ వేంకటేశ్వరరావు

మన దేశములో వ్యవసాయమునకు, పరిశ్రమలకు విద్యుత్ సరఫరా చేయుటకును, టెలిఫోను, టెలిగ్రాము సౌకర్యములుకలిగించుటకును సంవత్సరమునకు 20 లక్షలు స్తంభములు కావలెను. ఇంతవరకు ఉక్కుస్తంభములనే వాడు చుండెడివారు. ప్రస్తుతం అత్యవసర పరిస్థితులు కారణముగా ఉక్కుస్తంభములు లభ్యముగుటలేదు. పాశ్చాత్య దేశములలో రెండవ ప్రపంచయుద్ధానంతరము ఇట్టి అత్యవసరపరిస్థితులు ఏర్పడినప్పుడు 'ప్రీస్ట్రెస్డు' కాంక్రీటు స్తంభములను వాడుచుండిరి. ఉక్కు సరఫరా సులభ సాధ్యమయినప్పుడుకూడా ప్రీస్ట్రెస్డు స్తంభముల వాడుకయే హెచ్చుగా వున్నది. కారణమేమన వాటి ఖరీదు తక్కువ. మన్నికఎక్కువ. బాగుగా అభివృద్ధి చెందిన దేశములలో వాటికి అంత ఆదరణ లభించిన ఎడల మనదేశములో వాటి ఉపయోగముల గుర్తించి ప్రత్యేకముగా చెప్పనవసరములేదు.



కాంక్రీటు స్తంభంలో రెండుభాగాలను కలిపి నిలబెడుతున్న దృశ్యం

'ప్రీస్ట్రెస్డ్' కాంక్రీటు స్తంభములు ఉక్కుస్తంభములంత తేలికగా రవాణా చేయుటకు వీలుపడదు. వాటిని ఎత్తుటలోను, పరుసలో నిలబెట్టుటలోను కొన్ని యిబ్బందులు వుండుటవలన మన 'సాంకేతిక నిపుణులు' కాని, కార్మికులు కాని వాటిని వాడుటకు అంత సుముఖముగాలేరు. ఇప్పుడు నూతన పద్ధతిలో కాంక్రీటు స్తంభములను రెండు భాగములుగా తయారుచేసి మారుమూల గ్రామములకుకూడా తేలికగా రవాణాచేసి అచ్చట రెండు భాగములను కలిపి ఒక స్తంభముగా తయారుచేసి ఉపయోగించుటకు వీలు వున్నది. ఇట్టి ప్రయత్నము ఏయితర దేశములలోను సఫలముకాలేదు. ఈ దిగువ ఛాయా చిత్రములో అట్టి ఏర్పాటులను విశదముగా చూడ వచ్చును.

'ప్రీస్ట్రెస్డు' కాంక్రీటుతో తయారుచేసిన స్లీపరులు చాలకాలముగా పాశ్చాత్యదేశములలో రైలు పట్టాల క్రిందవాడుచున్నారు. దీర్ఘకాల మన్నిక, వ్యయరహితమైన పోషణ దానికి ముఖ్య కారణము. ప్రస్తుతము మనదేశములో కొత్త రైలుమార్గములు వేయుటకుగాని, పాత రైలుమార్గములు బాగుచేయుటకుగాని సంవత్సరమునకుసుమారు ఒకకోటి స్లీపరులు కావలసియున్నవి. ఇంతకు పూర్వము మనము ఉపయోగించెడి స్లీపర్లలోని చాలా భాగము ఇతరదేశములనుండి దిగుమతి చేయించుకొనుచున్నాము. ఇప్పుడు మనకు కావలసిన వస్తువులు ఇతరదేశములపై ఆధారపడకుండా మనదేశములోనే తయారు చేసుకొనవలసిన అవసరములు ఏర్పడినవి. ఇట్టి పరిస్థితులలో, 'ప్రీస్ట్రెస్డు' కాంక్రీటుకన్నా ఉత్తమమైనది వేరే ప్రత్యామ్నాయములేదు. కొయ్యస్లీపర్లు విరివిగాను, చవుకగాను దొరకుదేశములలో కూడా 'ప్రీస్ట్రెస్డు' స్లీపరులనే వాడుచున్నారు. ఈ క్రొత్త విధముగా చేసిన 'ప్రీస్ట్రెస్డు' కాంక్రీటు స్లీపరులు ఇప్పుడు వాడుకలోవున్న అన్ని యితర దేశముల స్లీపరులకన్నా పుత్తమముగా నుండును. అందువలన కొద్దికాలములో ఈ పద్ధతిని స్లీపరు తయారుచేసేవాడుకలో పెట్ట వలసిన అవసరము యెంతైనా వున్నది.

అమెరికా, రష్యావంటి దేశములలో 'ప్రీస్ట్రెస్డు' కాంక్రీటు గృహ నిర్మాణ పరిశ్రమలలోవాడుటవలన ఖర్చు నాల్గవవంతు తగ్గించుటకు వీలయినది. నిర్మాణ కార్యక్రమములుకూడా శీఘ్రగతిని పూర్తి చేయుటకు వీలగుచున్నది. ఈ క్రొత్త విధానము వలన 'ప్రీస్ట్రెస్డు' కాంక్రీటు గృహనిర్మాణ వస్తువులు చాలా బలము, మన్నిక గలవి చవుకగా తయారు చేయుటకు వీలగు చున్నవి. ఇట్టి ఉత్తమమైన వస్తువులు ఏయితర పద్ధతిలోను ఇంతవరకు తయారు చేయబడలేదు.

పైనుదహరింపబడిన ఉపయోగములన్నియు 'యూనో'సిస్టమ్ ప్రకారము తయారుచేసిన వస్తువుల వలన కలుగును. 'ప్రీస్ట్రెస్డు' కాంక్రీటు వస్తువులు తయారు చేయుటకు అవసరమైన పరికరములు యితరదేశములనుండి దిగుమతి చేసుకొన అవసరములులేవు. ఈ నూతనపద్ధతిలో మనదేశములో సులభముగా దొరకు పరికరములు ఉపయోగించుటకు తగినట్లుగా ఏర్పాటు అమర్చ బడినవి.

లేఖలు:
సృష్టి కాల నిర్ణయం

ఆర్యా,

సృష్టికాల నిర్ణయమును గురించి వాఙ్మయ మహోధ్యక్ష శ్రీ పడ్లమూడి గోపాలకృష్ణయ్యగారు ఒక వ్యాసము వ్రాసినారని, అందు పొరబాటున్నదని ఆంధ్ర ఎస్ట్రో రిసెర్చి బ్యూరోనుంచి శ్రీ దోనేపూడి భాస్కరమూర్తిగారు ఆంధ్రప్రభలో లేఖ వ్రాశారు. దానిని చదివిన తర్వాత శ్రీ వాఙ్మయ మహోధ్యక్షుని వ్యాసమును ప్రయత్నముతో సంపాదించి చూచాను. అందు వారు అందరకును తెలివిడిగా నుండునందులకా అన్నట్లు నల్లని బ్లాకులో తెల్లని అక్షరములలో వారి వాదమూలాన్ని ప్రకటించియున్నారు. ఆదివారంతో వారాలు మొదలవుతాయి. ఆదివారముతో ఆరంభమైన తర్వాత 50 వ రోజుకు ఏ వారము వస్తుందని ప్రశ్నిస్తే బాలుడుకూడ లెక్కవేసి వారము లేడుగనుక 7చే భాగించి మిగతా శేషమును ఆదివారముతో మొదలుపెట్టి ఏ వారమో లెక్కవేసి అట్టే చెప్పగలుగునుగదా! అలాగుననే సృష్టికాలం ఎంతైతేనేమి? దానిని 60 పెట్టి భాగించగా మిగిలిన శేషమునకు ఏదో క్రమమునుబట్టి సంవత్సరముల పేరు లుంచ వలయునుగదా! సృష్టికాల మెంతైనను, కలిగత మెంతైనను 60 పెట్టి భాగించటంలో ఆపత్తి యుండకూడదు. శేషములో కూడ పొరబాటు రాదు. కలి గతము 5063 అనుకొని 60 చే భాగించగా 23 మాత్రమే మిగులును. ప్రతి యుగ పరిమాణము 60 చే నిశ్శేషముగ భాగించబడగలదు. కనుక కలియుగాదికి పూర్వమెన్ని యుగములు సంధుల పేరుతోనేగాని, మన్వంతరముల పేరుతోనేగాని జరిగినను వానిని 60 పెట్టి భాగించ నవసరముండదు. ఈ విషయము శ్రీ గోపాలకృష్ణయ్యగారి పెద్దబ్లాకులో తెల్లని భాగములు తేటతెల్లము చేయుచున్నవి. ఇది ఇట్లుండ వారు ఘంటాపథముగ ఎందుకు చెప్పలేరు?

ఇక శ్రీ భాస్కరమూర్తిగారే గాని తదితర వారి మిత్రులేగాని చేయవలసిన దింతకంటె వేరొండు యుండదు. (1) కలియుగ గతము 5063 కాదని అనాలి. (2) లేదా ప్రభవాది షష్ట్యబ్దమానము అనార్షమని అయినా అనాలి. (3) లేదా ప్రభవాదుల నామక్రమమును తారుమారుచేసి కొత్తగణితాన్నైనా ప్రకటించాలి. అటువంటి శుద్ధ ఆర్ష గ్రంథాలను వెలువరించక "షష్ట్యబ్ద స్వస్యర్భిజయాదయః" అని వీరికేదో ఆర్షగ్రంథ మున్నట్లు, ఇతరులకు లేనట్లు 'వారిచ్చిన లెక్కలన్నియు ఏ ఆర్షగ్రంథములో నున్నవో' అని వ్రాయుట విచారకరము.

వీరిచ్చిన ఆర్షవాక్యమునుబట్టి విజయతో ఆరంభించబడిన షష్ట్యబ్దమానము నందనతో పూర్తియగును. వీరి వాక్యములోని యీ వ్యంగ్యమును పాటిద్దాము. అని ఎవరి ఆర్ష గ్రంథములో నుంటేనేం? ఇప్పుడీవిధములో వచ్చినలెక్కాయి గనున్న 23 శేషముతో ముడిపెట్టాలి. అప్పుడు ప్రభవాదుల క్రమములో 27వదిగ మున్న విజయకు కలియుగ శేషం 23 కలిపితే 50 అవుతుంది. అయితే ప్రభవాది వరుసలో 50 వది "నళ"నామ సంవత్సరము. శుభకృతు అయితే ప్రభవాదులలో 36 వది. అది యెటుల 50వదిగాకలుగును? విజయాదినుండి క్రమమును చూచుకొన్నచో శుభకృత్ 10వదియే యగును. శేషమో 23. ఇంకా 13 కొరవడుచున్నవి.

ఈ తీరున ఇరువురకు సమన్వయమానమైనదే. కాకపోతే శ్రీ గోపాలకృష్ణయ్యగారు కలిమానము 5063 నుండి 13 పెంచి 5076గ మారితే శుభకృత్‌కు చెల్లుబడి అగునంటున్నారు. ఇక శ్రీ భాస్కరమూర్తిగారు కాలపురుషుడు భాస్కరుడు కావున 13 పేర్లైనా పెంచి ప్రభవాది నామక్రమములో 50 వదిగామున్న "నళ" నామ సంవత్సరం పేరునైనా పెట్టాలి.

అసలు ఈ రహస్యాన్ని గమనించక శ్రీ గోపాలకృష్ణయ్యగారు సాహసముతో వ్రాశారని ఈర్ష్యను వెల్లడిపరచుటవలన ప్రయోజనమేమి?

"షష్ట్యబ్ద స్వస్యర్భిజయాదయః" అనేది ఏ ఆర్షగ్రంథములో నున్నది? ఆర్షమంటేమిటి? అది ఆర్ష మెట్లవుతుంది? ఆ లెక్కప్రకారము ఇప్పుడు శుభకృత్తు ఎట్లా అవుతుంది? లెక్కవేసి సరిచూపించితే మేలుచేసినవా రగుదురు.

"మే నెల 20 న శ్రీ వాఙ్మయమహోధ్యక్షులు వ్రాసిన లేఖలు తామిప్పుడు రద్దుచేసుకొన్నట్లు" అని కొంత అప్రమేయంగా వ్రాశారు. కాని ఈ వ్యాసములో దానిని రద్దుచేసుకొన్న ప్రస్తావమే లేదు. పైగా సమర్థించారు.

ఈ వ్యాసములో ప్రత్యేకముగ కలి గతము 5075 అని పేర్కొనటమే శ్రీగోపాలకృష్ణయ్యగారి ఆశయము. ఈ లెక్కల ననుసరించియే వారి 15—1—63 నాటి వ్యాసమున్నది. వారి యీ వాదన (5075 అని) 1962 ఏప్రియల్ 5 లోను మే 20 లోను ప్రకటించి యున్నారని శ్రీ గోపాలకృష్ణయ్యగారే ఆరంభంలో పేర్కొన్నారు. (దానినికూడ సరిగ చూడక "భగోళశాస్త్ర విద్యార్థులు ఆరంభంలో ప్రతిరోజూ చదివే పాఠాలలో 9 వ పాఠమిది" అని పేర్కొన్నంత మాత్రమున వీరు సాధించిన దేమున్నది? ఆ పాఠమేమిటో? ఇచ్చట ఎటుల ముడిపెట్టబడగలదో సప్రమాణముగ వ్రాయుట ఉచితం, అవసరం.

శ్రీ వాఙ్మయ మహోధ్యక్షులవారు తమ వ్యాసములో మార్చిన లేక మార్చుకొనవలసిన విషయమేమియు లేదని నాకు స్పష్టముగ గోచరించినది. శ్రీ భాస్కరమూర్తిగారు తమ పొరపాటును గ్రహించి వారు ప్రకటన చేయగలరని ఆశించుచున్నాను.

అన్నే కేశవశాస్త్రి,
యజుర్వేద ఆంధ్ర భాష్యకర్త,
శ్రీవిద్యాయానంద వేదానుసంధాన సదనము,
నారాయణగుడ, హైదరాబాదు—29.

తిరిగి కొలంబో సభ ఏర్పాటు అవసరం కావచ్చు
—ప్రిన్స్ సిహనౌక్ సూచన

కలకత్తా, ఫిబ్రవరి 8:— కొలంబో ప్రతిపాదనలనుకనుక చైనా పూర్తిగా ఆమోదించక పోయినట్లయితే, తిరిగి తాము ఏమి చేయవలసివుంటుందీ చర్చించడంకోసం, కొలంబోరాజ్యాలు మరొకసారి సమావేశం కావాలని కంబోడియారాజ్యాధినేత ప్రిన్స్ సిహనౌక్ నేడిచ్చట సూచించారు.

సతీసమేతంగా భారతదేశంలో పదిహేను రోజులు పర్యటించిన ప్రిన్స్ సిహనౌక్, నేటి ఉదయం కంబోడియా విమానంపై మాండలే బయలుదేరారు. ఆయన అచ్చటనుంచి చైనా చేరుకొంటారు.

డండం విమానాశ్రయంవద్ద విలేఖరులతో ప్రసంగిస్తూ, కొలంబో ప్రతిపాదన లన్నింటిని పూర్తిగా ఇండియా ఆమోదించినరీతిగా, చైనా సైతం ఆమోదించవలసినదిగా తాను చైనా నాయకులకు చెప్పదల్చినట్లు ఆయన తెలియచేశారు.

విమానాశ్రయంవద్ద ప్రిన్స్ సిహనౌక్ దంపతులకు, పశ్చిమ బెంగాల్ గవర్నర్ కుమారి పద్మజానాయుడు, పబ్లిక్‌వర్క్సు డిపార్టుమెంటు మంత్రి, దౌత్య కార్యాలయోద్యోగులు, రాష్ట్ర, కేంద్ర ఉన్నతోద్యోగులు, వీడ్కోలు యిచ్చారు.

చైనా అంగీకరించేటట్లు చేయడానికై కొలంబో ప్రతిపాదనలు సవరించుతారా అని విలేఖరులు ప్రశ్నించగా, ఈవిధంగా సవరించడానికి ప్రారంభించినట్లయితే దీనికిక అంతు అంటూ వుండదని, అంతేకాక వాటిని సవరించినట్లయితే వాటి నిజస్వభావం, ప్రయోజనం మరుగున పడిపోతాయని, కొలంబో ప్రతిపాదనలను సవరించే అవకాశం లేదని తాను అభిప్రాయపడుతున్నానని ప్రిన్స్ సిహనౌక్ సమాధానమిచ్చారు.

ఇండియా చైనాల మధ్య సమరసభావం ఏర్పడేవరకు కొలంబో సమావేశంలో పాల్గొన్న తటస్థ రాజ్యాలు కృషి కొనసాగిస్తూనే వుండాలని ఆయన పేర్కొన్నారు.

చైనా నాయకులతో జరుపనున్న దౌత్యం ఫలించగలదని మీరు ఆశిస్తున్నారా అని ప్రశ్నించగా, ఆయన ఇలా ప్రత్యుత్తరమిచ్చారు: "నాకు అంతగా ఆశాభావం లేదు, కాని నేను నిరాశావాదిని మాత్రంకాను".

ప్రిన్స్ సిహనౌక్, బర్మా ప్రాంతంలో ఒక రోజు వుండి, పిమ్మట కున్మింగ్‌కు బయలుదేరుతారు. అక్కడనుంచి పెకింగ్‌కు తామెప్పుడు బయలుదేరేది ఇంకానిర్ణయించలేదని, అది వాతావరణంమీద ఆధారపడి వున్నదని ఆయన తెలియచేశారు.

కున్మింగ్‌లో ఎన్నిరోజులుంటావో సరిగా చెప్పలేమని, కొన్నిరోజులు మాత్రం తాను కలకత్తా పెకింగ్‌ల మధ్య రాకపోకలు సాగించవచ్చని వున్నదని, ఈనెల 12 వ తేదీకి బహుశా పెకింగ్‌కు తాను వెళ్లవచ్చునని ఆయన వెరుకపరిచారు.

నిర్బంధ సహగమనం

జంధా, ఫిబ్రవరి 8:— ఇక్కడకు నాలుగుమైళ్ల దూరంలో వున్న మక్ హిహాస్ అనే గ్రామంలో భర్తతోపాటు సహగమనంచేస్తున్న ఒక హరిజనయువతి చితిపైనుంచి రక్షించబడింది. ఈ వార్త తెలిసి పోలీసులు వచ్చేటప్పటి సజీవంగా వున్న ఆయువతి దేహం సగంభాగం కాలిపోయినది.

భర్తతోపాటు సహగమనం చేయవలసినదని గ్రామస్థులు తనను నిర్బంధించి, చితిపై చేర్చారని ఆమె పోలీసులకు చెప్పుకొన్నది.

అత్యవసరపరిస్థితి తొలగేవరకు బంగారం కొనరాదు
ప్రజలకు శ్రీమతి తారకేశ్వరిసిన్హా విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8:— అత్యవసర పరిస్థితి తొలగిపోయేవరకు బంగారం కొనరాదని ప్రజలలో విస్తృతంగా ప్రచారం చేయాలని కేంద్ర ఆర్థిక ఉపమంత్రిణి శ్రీమతి తారకేశ్వరి సిన్హా నిన్న యిచ్చట రోటరీక్లబ్‌లో ప్రసంగిస్తూ సూచించారు.

ఇట్టి ప్రచారం ఉదాత్తమైనదని, దేశాన్ని పోలీసు రాజ్యంగా మార్చకుండా ఈ ప్రచారం తోడ్పడుతుందని ఆమె అన్నారు. బంగారం కొనాలనే ప్రజల తహతహను అరికట్టడమెలాగ అనే సమస్యపై బంగారం కంట్రోలు బోర్డు చర్చించగలదని, ఆమె తెలియచేశారు.

బంగారానికి అంతర్జాతీయంగాను దేశంలోను ధరలకు వ్యత్యాసం వుంటున్నప్పుడు, బంగారం దొంగతనంగా చేరవేయడాన్ని అరికట్టడం సులభంకాదని కనుకనే బంగారం క్రయానికి వ్యతిరేకంగా ప్రచారం చేయాలని ఆమె సలహా యిచ్చారు.

బంగారానికి బంగారం యివ్వగలమని ప్రభుత్వం వాగ్దానం చేసి నట్లయితే బంగారం బాండ్లను ప్రజలు ఎక్కువగా కొనగలరనే సూచనను గురించి ప్రస్తావిస్తూ ప్రభుత్వం, బంగారాన్ని తీసుకొని, తిరిగి బంగారం యివ్వడం సాధ్యంకాదని, అలా అయితే విదేశ మారక ద్రవ్యం కొరకు బంగారాన్ని ప్రభుత్వం విక్రయించుకోడానికి అవకాశం వుండదని ఆమె తెలియచేశారు.

యూరప్‌లో రాడార్ తనిఖీ కేంద్రాలు
అట్లాంటిక్ వ్యవస్థ మాజీ సర్వసేనాని సూచన

మినియాపొలిస్, ఫిబ్రవరి 8:— ఆకస్మిక దాడి నివారణకు ప్రథమచర్యగా, రష్యా యూరోప్ సర్వతాలనుంచి బిస్కే అఖాతం వరకుయూరోప్‌లో ఆకాశంలో భూమిపై రాడార్‌ద్వారా తనిఖీ కేంద్రాలను ఏర్పరచాలని అట్లాంటిక్ రక్షణ వ్యవస్థ మాజీ సర్వసేనాని జనరల్ లారిస్‌నార్‌స్టాడ్ సూచించారు.

ఈ ప్రణాళికవల్ల సైనిక బలాలను తగ్గించుకోనక్కరలేదని, సైనికుల ఉపసంహరణ, నిస్సైన్యీకరణం ఆయుధాల పరిమితి అవసరం లేదని ఆయన పేర్కొన్నారు.

ఇట్టి మండలాన్ని ఏర్పరచడానికి ముందు చిత్తు ప్రణాళికలను అందచేసుకోవలసి వుంటుందనీ, ఏయే ప్రాంతాలలో సైనిక కేంద్రాలు కలవో, ఈ ముసాయిదాలు పేర్కొనగలవని, దానినిబట్టి తగుచర్య తీసుకొనవచ్చునని, ఈ ప్రాంతంలో సైనికంగా మార్పులు ఏమైనా సంభవించినట్లయితే వాటిని ఒకరికొకరు ఉభయ పక్షాలు తెలియచేసుకోవాలని, ఆయన వివరించారు.

క్యూబాలో సోవియెట్ ఆయుధాలు లేవు
అమెరికా రక్షణమంత్రి ప్రకటన

వాషింగ్టన్, ఫిబ్రవరి 7 — క్యూబాలోవున్న సోవియెట్ ఆయుధాలన్నీ తొలగింపబడినవని తిరిగి అచ్చటకు ఆయుధాలు చేరలేదని తాను "నిస్సందేహంగా విశ్వసించుతున్నట్లు" అమెరికా రక్షణ శాఖామంత్రి రాబర్ట్ మాక్నమారా నిన్న ప్రకటించారు. నిన్న టెలివిజన్ గోష్ఠిలో ప్రసంగిస్తూ క్యూబాపై అమెరికా సైనిక విమానాల పర్యవేక్షణవల్ల ఈ విషయం విదితమైనదని గత జూలైనుంచి యింతవరకు 400 అమెరికన్ విమానాలు క్యూబాను పర్యవేక్షించినవని, ఆయన తెలియచేశారు.

కాంగోనుంచి తమ సేనల విడుదలకై మలయా విజ్ఞప్తి

మిత్రరాజ్యసమితి, ఫిబ్రవరి 7:— కాంగోలో మిత్రరాజ్యసమితి ఆధ్వర్యం క్రింద పనిచేస్తున్న తమ సైనిక దళాలను స్వదేశానికి పంపివేయవలసినదిగా మలయా ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది.

మలయా సైనిక దళాలకు చెందిన 780 మంది సైనికులు బహుశా వచ్చే కొద్ది వారాలలో వెనుకకు పంపివేయవచ్చునని విశ్వసనీయ వర్గాల వారు అన్నారు.

త్రివేండ్రం, ఫిబ్రవరి 8:— కేరళలో పల్లితురావద్ద రాడార్ ప్రయోగ స్థావరాన్ని నెలకొల్ప నున్నందున ఆ ప్రాంతంనుంచి ఖాళీచేసిన ప్రజలకు పునరావాసం కల్పించేనిమిత్తం కేరళప్రభుత్వం ఒక పథకాన్ని మంజూరు చేసింది.

ఈ పథకంక్రింద రు. 6,16,250 లు వ్యయం కాగలదని తెలుస్తున్నది.

మాంగళ్య వీణ

భారతీయసమాజవ్యవస్థ ఎంత పాతబడిపోయినా కొన్ని ముఖ్యమైన పునాదులు చెక్కు చెదరక పోవడానికి కారణం వానిలోని బలమే.

ఆ బలం ఈనాడూ ఆనాడూ వచ్చినదికాదు. అనూచానంగా వస్తున్నది.

అనాటి అవసరాలు, అనుకూల్యాలను ఆధారంగా చేసుకొని వారు అన్ని వివరాలనూ పరిశీలించి దిక్కు లేనన్ని కట్టుబాట్లు చేసుకున్నారు.

వానితో పరలోకాన్ని గూర్చి ఆలోచించి చేసిన ఆచార వ్యవహారాదులనేకాక, ఈ లోకంలో సుఖంగా జీవించడానికి అనువైనవి చాలానే వారు యోచించి, ప్రయోగాత్మకపర్యవేక్షణల తర్వాత నియమాలుగా ప్రకటించినారు.

ఉదయం లేచింది మొదలు రాత్రిపడుకునే వారా ఏలా ఏయే నియమాలను పాటించాలో వ్రాసి పెట్టినారు.

అవన్నీ హమేషా అందరూ ఆనాడు అనువర్తించినారా లేదా అన్నది ప్రశ్న కాదు. అలా అనువర్తించవలెనని వారు భావించా రన్నంత వరకైనా ఛాయామేగదా!

మరి, అలాంటప్పుడు వానిని ఎవరూ అనుసరించలేకపోతే అవి అంతగా పఠన పాఠన ప్రవచనాదులలోనికి అసలు రాలేవు గదా!

కాబట్టి, ఇంతో అంతో అందరికీ అవి ఆనాడు శిరోధార్యాలుగా ఉండేవే ననవచ్చు.

కాకపోతే కొందరు కొన్నిటిని తు. చ. తప్పకుండా పరిపాలించలేక పోయి వుండవచ్చు.

అవి ఆనాటికీ ఈనాటికీ కూడా అలాంటి వియమాలలో సమానమే.

• • •

గృహ్యసూత్రాలన్నీ ఇలాంటి సామాన్య జనంలో అనుదినం అనువర్తింపవలసిన అనేక నియమాలను ఉద్బోధించేవే.

వానిలో తలమానికం వంటివి ఆపస్తంబ గృహ్యసూత్రాలు.

అలాగే మన్వాది ధర్మశాస్త్రాలలోనూ కేవలం నిత్య నైమిత్తకాది కర్మలను గూర్చేకాక అనుదినజీవనసరళిలో అత్యవసరమైన పారప్రవర్తనాలగురించి అనేకంగా విధులూ, కార్యతలూ నిర్వచించినారు.

ఇవన్నీ ఆనాటి సంబంధం, వారి పరిస్థితులూ, వారి జీవనగతి, వారి ఆర్థికాది వ్యవస్థలూ, వారి నమ్మకాలూ, వారి ఆశయాలూ ఇవన్నిటినీ సమన్వయించి చెప్పినవే.

ఒక్కొక్కమారు ఏ ధర్మసింధువునో చూచి అంతా ఏ ఏకాదశి వ్రత మెప్పుడనో, ఏ అమాసోమవార వ్రత మెప్పుడనో, ఎప్పుడుతర్పణ నివృత్తి అనో ఇలాంటివాటినే చర్చించవారమకోరారు.

అవి కాక మామూలుగా బహిర్భూమికి వెళ్ళడం మొదలు పడుకునేంది పరిశుభ్రతదాకా వారు అతివివరంగా, అతివిశితంగా ఆరోగ్యాది, పారిశుద్ధ్యాది అవసరాలను కూడా ఆలోచించి ఎన్ని నియమాలు చేశారో గమనిస్తే మనకు ఆశ్చర్యమే కలుగుతుంది.

• • •

అరాంటేకాక, రాజ ధర్మ నిర్వచనాదులతో వారెన్నెన్ని విషయాలను సమగ్రంగా ఆలోచించారో కూడా గమనార్హం.

వ్యవహారాదులు, అభియోగాలు, వాని విచారణ, వాని తీర్పులు, శిక్షలు— ఇత్యాదులతోకూడా వారు కేవలం ఆటవికస్థితిలో ఉండిపోకపోవడమేకాదు. చాలా చాలా నాగరికతలో ప్రవేశించా రనే ద్యోతకమవుతుంది.

ఆ రాజులందరూ ఆ ధర్మాలననుసరించే పాలించారా అంటే అది వేరు. కాని, పాలించవలసిన పాటించకపోయినా, వారెలాగో మంచి రాజులు కాదనిపించుకోవడం, మరీ మితిమీరితే పదభ్రష్టులు కావడం కూడా జరుగుతూనే ఉండేది. అందుకే ధర్మ నిర్ణయాలు అనేకం ఇచ్చినకూడా ఉండినవి.

మరి, అలా పై పరిపాలన ఎలా తగులబడినా ఎక్కడి కక్కడ గ్రామాదులలో ఒక సునిర్దిష్ట పద్ధతి—అదీ ఒకరు అమలు జరిపేదికాక, ఎవరికి వారు ఆచేదో విధిగా అనుసరించేది—గట్టిగా నిలబడిఉండిన రోజు లవి.

• • •

ఏమి, ఆర్థికవ్యవస్థ విషయంలోకూడా ఏవో కొన్ని నియమనిబంధనలు ఉంటూవచ్చినవి.

మూడేళ్ళకు ఖర్చు పెట్టాలకు మించి ధనం నిలువ ఆయితే అలాంటి గృహస్థు యజ్ఞయాగాదులు తాను వెంటనేచేసే— అంటే ఆ ధనం కాస్త వ్యయపరచా లన్న నిబంధన ఆలాంటిదేకదా!

మహారాజులూ, చక్రవర్తులూ దిగ్విజయాలు చేసి సంపాదించిన ధనాన్నికూడా అశ్వమేధమో, విశ్వజిద్యాగమో, మరొకటో చేసి దాని నంతటినీ వ్యయంచేయవలసి రావడంకూడా ధనం కేంద్రీకృతమై పోకుండా అప్పటిపరిస్థితులకు తగినరీతిగా రూపొందించుకొన్న సూత్రమే.

ఇలాంటి ఒక సమాలక్ష వారు లౌకికజీవితం విషయంలో తీసుకొన్న శ్రద్ధాసక్తులకు, సునిశిత దృష్టికి నిదర్శనాలుగా కానవస్తాయి.

• • •

అయితే ఇవన్నీ మన ప్రాచీన వ్యవస్థలోని పటిమను చూపిస్తున్నాయనే గాని, వాని నన్నిటినీ అలాగే తిరిగి అమలుజరిపితే అంతా కుదుట పడిపోతుందని నేననడంలేదు.

అది అసాధ్యం, అసంభవం.

ఆయా కాల దేశ పరిస్థితులకు అనువుగా తన్నూ, తన సమాజాన్నీ రూపొందించుకోవడం లోనే మనిషి గొప్పదనం ఉన్నది.

ఆ గొప్పదనాన్ని పూర్వులుపూర్వం రుజువు పరచుకున్నారు. ప్రస్తుతం మనం నిరూపించుకోవాలి.

అందుకు పనికివచ్చేది మాత్రమే పూర్వపరిజ్ఞానం.

అలాకాక వెనుక చాలా గొప్పవారం కనుక, తిరిగి మనం అనాటి సమాజవ్యవస్థనే పునరుజ్జీవితంచేయా అనుకోవడం భ్రమే కాని ప్రమాదం.

ఎంత గొప్పదైనా అది ఆనాటి పరిస్థితులలో గొప్పది. పరిస్థితులకనుగుణంగా మారుతూ రావడంకూడా వానిలోని మరొక గొప్పదనం.

—విశ్వం.

స్వర్ణకారుల నిరుద్యోగ సమస్య

పరిష్కరించాలని వివిధ రాష్ట్రప్రభుత్వాలకు బంగారం కంట్రోల్‌బోర్డు అధ్యక్షుని సూచన

బొంబాయి, ఫిబ్రవరి 7:—

దేశంలోని వివిధ ప్రాంతాలలో నగల వర్తకులు, స్వర్ణకారులకూ, శిల్పులకూ తగిన పనులు ఇవ్వడంలేదనీ, అందువల్ల గత కొన్ని వారాలుగా అనేక వేలమంది నిరుద్యోగులైనారనీ, స్వర్ణకారుల సంఘాలు బంగారం కంట్రోలుబోర్డుకు చేసిన విజ్ఞప్తులను ఆ బోర్డు తీవ్రంగా పరిశీలిస్తున్నది.

ఇలా నిరుద్యోగులైన స్వర్ణకారులకు తగిన సహాయంచేయుమనీ,వృత్తులు కల్పించుమనీ తాను వివిధ రాష్ట్ర ప్రభుత్వాలకు త్వరలో వ్రాయనున్నట్లుగా బంగారం కంట్రోలు బోర్డు అధ్యక్షుడు శ్రీ జి. బి. కోటక్ పి. టి. ఐ. విలేకరికి చెప్పారు.

ఆయనరేపు మహారాష్ట్ర కార్మికమంత్రి శ్రీ ఎం. జి. మనేను కలుసుకుని రాష్ట్రంలోని స్వర్ణకారులకు తగు విధంగా సహాయం చేయుమని కోరగలనన్నారు.

వారికి ఆర్డినెన్సు ఫ్యాక్టరీలలోనూ, ఇతర సంస్థలలోనూ ఉద్యోగాలు ఇప్పించడంలో ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజిద్వారాసహాయ పడవచ్చునని ఆయన సూచించారు.

14 కారెట్ బంగారం నగలు తయారుచేయడంతో ఈ పనివారికి తోడ్పడమని తాను నగల వర్తకులను కోరగలననికూడా శ్రీకోటక్‌అన్నారు.

వర్తకులు ఈ విషయంలో తప్పక తోడ్పడగలరని కూడా ఆయన ఆశించారు.

ఇలాంటి పనివారికి పెద్ద ఎత్తున ఆర్థికంగా సహాయం చేయడానికి, పునరావాస సౌకర్యాలు కల్పించడానికీ అంతగా వీలుండదనీ, కానిఇలాంటి పనివారల సంఘాలు 14 కారెట్ల బంగారంనగలు తయారుచేసే పనిలో శిక్షణ ఇచ్చే పథకాలను ప్రారంభిస్తే, సహకార సంఘాలద్వారా కొంత ఆర్థిక సహాయం ఇవ్వవచ్చునని బంగారం కంట్రోలు బోర్డు అధ్యక్షుడు అన్నారు.

మామూలు పనివారుకూడా నైపుణ్యం ఏమీ అక్కర్లేకుండానే, 14 కారెట్ బంగారంతో ఎలాంటి నగలైనా తయారు చేయవచ్చునని బోర్డు జరిపిన పరిశోధనలవల్ల బుజువుఅయిందని శ్రీ కోటక్ అన్నారు.

తగు పాళ్లలో లోహాలను మిశ్రమంచేయడం ద్వారా 14 కారెట్ బంగారంతో ఢిల్లీ స్వర్ణకారుడు ఒకరు తయారు చేసినకొన్ని నగలను ఆయన ప్రదర్శించారు. ఆనగలు మామూలుగా 22 కారెట్ బంగారంతో తయారైన నగలకు సమానంగా వున్నాయి.

ధాన్యోత్పత్తి అధికంచేయడానికి విస్తృత పథకం

ఆంధ్రప్రదేశ్‌లో 5 జిల్లాలలో అమలుకు నిర్ణయం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7:— దేశంలోని పదకొండు రాష్ట్రాలలో గల 4 జిల్లాలలో ధాన్యోత్పత్తిని అధికం చేయడానికి నిర్ణయించినట్లుగా ఇక్కడ తెలిసింది. ఆంధ్రప్రదేశ్‌లో నెల్లూరు, కృష్ణా, తూర్పుగోదావరి, గుంటూరు, శ్రీకాకుళం జిల్లాలలో ఈ పథకాన్ని అమలు జరపడానికి నిశ్చయించారు.

ప్రత్తి, నూనెగింజలు, మొక్కజొన్న, పప్పుధాన్యాల పంటలను కూడా అభివృద్ధి చేయడానికి విస్తృత కార్యక్రమం అమలు జరపాలని నిర్ణయించారు కూడా.

రక్షణపరిశ్రమ ఏర్పాటు

ప్రభుత్వ విధానంపై శ్రీ రఘురామయ్య వివరణ

హైదరాబాద్, ఫిబ్రవరి 7:— దేశంలోని ఏ ప్రాంతంలోనైనా రక్షణావసరాల నిమిత్తం పరిశ్రమలను నెలకొల్పడంలో రాజకీయ ఒత్తిడులకు భారత ప్రభుత్వం అవకాశ మివ్వబోదనీ కేవలం దీనికి దేశం శ్రేయస్సే ప్రధానాంశమని కేంద్ర ప్రభుత్వ రక్షణ పరికరాల ఉత్పత్తి శాఖ మంత్రి శ్రీ కె. రఘురామయ్య నేడు యిక్కడ విలేఖ ప్రతినిధులతో పేర్కొన్నారు.

రక్షణ పరిశ్రమల స్థాపనలో స్థలం, విద్యుచ్ఛక్తి, నీరు, ముడి పదార్థాలు, సాంకేతిక నిపుణుల అవసరానికి యుద్ధ తంత్ర రీత్యా గల ప్రాముఖ్యం — ఇవే ముఖ్యంగా గమనించ బడతాయని ఆయన అన్నారు.

రాష్ట్రంలోని కొన్ని జిల్లాలలో పర్యటనకు నిన్న శ్రీ రఘురామయ్య ఇక్కడకు వచ్చారు.

రక్షణ పరికరాల ఉత్పత్తిశాఖ,రక్షణ పరిశోధన శాఖ దేశంలో యితర వైజ్ఞానిక పరిశోధన సంస్థలతో సంబంధం వున్నదని ఆయన అన్నారు.

రక్షణ పరికరాల ఉత్పత్తి హెచ్చించడానికి ప్రభుత్వ, ప్రయివేటు రంగాలలోని పరిశ్రమలను ఉపయోగించుకోవడానికి తమ శాఖ ఆతురపడుతున్నదని కూడా ఆయన వివరించారు.

యూనివర్సిటీ స్థాయిలో బోధనాభాష మార్పుకు సలహాబోర్డు సుముఖత

ముందుగా అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచన

బొంబాయి, ఫిబ్రవరి 7:—యూనివర్సిటీ స్థాయిలో బోధనా భాషను మార్చడానికి అంతర్ విశ్వవిద్యాలయ బోర్డు నేడు తన సుముఖత వెల్లడిస్తూ, అది అమలుజరిగేముందు అందుకు అవసరమైన చర్యలన్నీ ముందుగా సిద్ధంచేయాలని సిఫారసు చేసింది.

ఈ బోర్డు సలహాసంఘంగా వుంటున్నది.

అక్టోబరునెలలో ఢిల్లీలో జరిగిన వైస్—ఛాన్సలర్ల సమావేశం ఈ విషయంలో ఆమోదించిన తీర్మానాన్ని ఈ బోర్డు బలపరిచింది.

క్రొత్త బోధనాభాషను అమలుజరిపేముందుగా అందుకు అవసరమైన వాచకాలు, రిఫరెన్సు పుస్తకాలు, జాగ్రత్తగా తయారు చేయాలని జాతీయ పుస్తకసంఘంచేసిన సిఫార్సులను ఈ బోర్డు ఆమోదించింది.

ఈ బోర్డు మూడురోజుల సమావేశం నేటి ఉదయం ఇక్కడ ప్రారంభం అయింది.

బోధనాభాషగా ఇంగ్లీషు వుండక తప్పదని చెప్పే తీర్మానంతో నేటి బోర్డు సమావేశం తన కార్యక్రమాన్ని ఉపక్రమించినట్లు తెలిసింది. అయితే భాషా సమస్యను ప్రస్తుతానికి కట్టిపెట్టడం జరగడానికూడా తెలిసింది.

హైదరాబాద్‌లో శునక ప్రదర్శన

హైదరాబాద్, ఫిబ్రవరి 7:—శునకానికివున్న విశ్వాసం మనిషికి వుంటే అతడు తప్పక గొప్పవాడు కాగలడని విద్యామంత్రి శ్రీ పి. వి. జి. రాజు నిన్న రాత్రి ఇక్కడ అన్నారు.

అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనలో జరిగిన శునక ప్రదర్శనకు ఆయన అధ్యక్షత వహించారు.

శునకాలు చాలా విశ్వాసం గలజంతువులనీ, మహాభారతంలోకూడా వాటి ప్రత్యేకగుణాలు వర్ణించారని ఆయన అన్నారు.

శునక ప్రదర్శన సంఘం అధ్యక్షుడు డాక్టర్ పి. ఎం. ఎస్. నాయుడు స్వాగతం చెప్పారు.

డాక్టర్ అహ్మద్ ఉస్సేన్ [illegible] మంత్రి శ్రీ పి. వి.జి.రాజు [illegible]

శ్రీ దయాకర్ శాస్త్రి అభినందనలు తెలిపారు.

ఇండోనేసియాచే పశ్చిమ ఇరియన్ పరిపాలన స్వీకరణ

వచ్చే మేనెల లోపున జరగడానికి ఏర్పాటు

జకార్తా, ఫిబ్రవరి 7 — వచ్చే మే నెల లోపున పశ్చిమ ఇరియన్ పరిపాలనా బాధ్యతను ఇండొనేసియా లాంఛనప్రాయంగా స్వీకరించడానికి మిత్రరాజ్యసమితి అంగీకరించినట్లు ఇండొనేసియా విదేశాంగమంత్రి డాక్టర్ సుబాండ్రియో ప్రకటించారు.

డాక్టర్ సుబాండ్రియో, మిత్రరాజ్యసమితి సహాయకార్యదర్శి శ్రీ సి. వి. నరసింహంతో ప్రసంగించిన పిమ్మట పత్రికా విలేఖరులతో ప్రసంగిస్తూ పశ్చిమ ఇరియన్ స్వీకర్తకై, శ్రీ నరసింహం, మిత్రరాజ్యసమితి ప్రధానకార్యదర్శి యుథాంట్‌తో సంభాషించిన పిమ్మట ఒక తేదీ నిర్ణయింపబడగలదని వివరించారు.

ఇంతకుముందు జరిగిన ఒప్పందం ప్రకారం మాజీ డచ్చి ప్రాంతమైన పశ్చిమ ఇరియన్‌ను సమితివద్దనుంచి మే ఒకటవతేదీన ఇండొనేసియా స్వీకరించడానికి ఏర్పాటు జరిగింది.

టోక్యో, ఫిబ్రవరి 7:— జపాన్ సముద్ర ప్రాంతాలలో అమెరికా అణుశక్తి జలాంతర్గాములు సంచరించడంవల్ల దూరప్రాచ్యానికి ప్రమాదం తటస్థించినదని, సోవియట్ ప్రభుత్వం, జపాన్ ప్రభుత్వానికి తన నిరసన ప్రకటిస్తూ ఒకపత్రం అందచేసినట్లు విశ్వసనీయంగా తెలియవచ్చింది.

న్యూయార్కు ప్రత్తి

న్యూయార్కు, ఫిబ్రవరి 8:—

నిన్నటి క్లోజింగ్	34.60
నేటి ఓపెనింగ్	34.50

14 క్యారెట్ల బంగారం నగలు లాభసాటివి

బంగారం కంట్రోలుబోర్డు అధికారి వివరణ

బొంబాయి, ఫిబ్రవరి 7:— 14 క్యారెట్ల బంగారంతో తయారైన నగలు రెండు విధాలుగా ఎంతో లాభసాటిగా వుండగలవని, బంగారం కంట్రోలుబోర్డు అధికారి ఒకరు నేడు ఇక్కడ వివరించారు.

ఈ నగల తయారీకి తక్కువ బంగారం పట్టడమే గాక, చౌకగా తయారు కాగలవు.

మామూలు బంగారంతో తయారయే నగలు ఈ బంగారంతో రెట్టింపు చేయవచ్చును. మెరుగు మాత్రం 21 నుంచి 14 కారెట్లుతగ్గినా 10 తులాల బంగారంతో నాలుగు హారాలు తయారు అయితే, ఈ మిశ్రమ బంగారంతో దానికి రెట్టింపు హారాలు తయారు చేయవచ్చునని ఆయన వివరించారు.

ఆఫ్రికా-ఆసియాసభకు దక్షిణాఫ్రికా ప్రతినిధివర్గం

సభ్యుల హర్షం

మోషి, ఫిబ్రవరి 7:— నిషేధింపబడిన ఆఫ్రికన్ నేషనల్ కాంగ్రెసుకు చెందిన ప్రతినిధి వర్గానికి నిన్న యిచ్చట ఆఫ్రికా—ఆసియా దేశాలమహాసభ హృదయపూర్వకంగా స్వాగతమిచ్చింది.

దక్షిణాఫ్రికా ప్రజల విముక్తికై సహాయం చేయవలసినదిగా ప్రతినిధివర్గ నాయకుడు ఆలివర్ టాంబో నిన్న మహాసభ ప్రతినిధులకు విజ్ఞప్తి చేయగా, ప్రతినిధులు హర్షధ్వానాలతో ఆయన ఉపన్యాసాన్ని ఆలకించారు.

ప్రతినిధివర్గంలో [illegible] దక్షిణాఫ్రికా ఇండియన్ కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ యూసఫ్‌దాదూ, కూడా పరిశీలకునిగా మహాసభకు హాజరయినారు.

బడుగుదేశాలలో పారిశ్రామికీకరణ

సమితి సాంకేతిక సంఘం చర్చ

జెనీవా, ఫిబ్రవరి 7:— బడుగు దేశాల పారిశ్రామికీకరణ పద్ధతులపై, నిన్న యిచ్చట సమితికి చెందిన విజ్ఞానశాస్త్ర సాంకేతిక సంఘ సమావేశంలో, బడుగు దేశాల ప్రతినిధులు అభిప్రాయ భేదాలు ప్రకటించారు.

గత సోమవారం ప్రారంభమైన ఈ సమావేశం నిన్న పారిశ్రామికీకరణ గురించిన సమస్యను చర్చించింది. దీర్ఘకాలిక పథకాలపై, [illegible] పారిశ్రామికీకరణ కార్యక్రమం కొనసాగాలని ఉపన్యాసకులు పేర్కొన్నారు.

12 వ తరగతివరకూ బాలికలకు ఉచిత విద్య

రాష్ట్ర స్త్రీవిద్యామండలి విజ్ఞప్తి

హైదరాబాద్, ఫిబ్రవరి 8: —

బాలికలకు 12 వ తరగతి వరకూ ఉచిత విద్యా సౌకర్యాలు కల్పించాలని రాష్ట్ర స్త్రీ విద్యామండలి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

నేటి అత్యవసరపరిస్థితి దృష్ట్యా అది సాధ్యం కాని యెడల ఉపాధ్యాయుల పిల్లలకు ఐనా ఉచిత విద్యా సౌకర్యాలు కల్పించాలని ఈసమితి కోరింది.

శాశ్వత ఉపసంఘం ఒకదానిని ఈ మండలి అధ్యక్షురాలు శ్రీమతి అమ్మన్నరాజా, రాష్ట్ర సాంఘిక సంక్షేమ సలహాబోర్డు అధ్యక్షురాలు శ్రీమతి శ్యామలాదేవి, మహిళాసంక్షేమ శాఖ డైరక్టరు కుమారి బి. శకుంతల, శ్రీమతి నూకలసులోచనా నరోత్తమరెడ్డి గారలతో ఏర్పాటు చేసేందుకు అనుమతి ఇవ్వవలసిందిగా ప్రభుత్వానికి ఈ మండలి విజ్ఞప్తిచేసింది.

ప్రతి హైస్కూలులోనూ ఒక ఉపాధ్యాయిని వుండాలనీ, సహకార సంఘాలకు వచ్చే లాభాలలో అధికశాతంవిద్యార్థినుల సంక్షేమానికి ఇవ్వాలనీ దేవాదాయ నిధులనుంచి స్త్రీల విద్యా సౌకర్యాలకు సొమ్ముఇవ్వాలని ఉపాధ్యాయినులకు విశ్రాంతివేతన్ అలవెన్సు, ఎక్కువ ప్రారంభవేతనం ఇవ్వాలనీ, బాలికలకు పాలిటెక్నిక్ సంస్థలలో ప్రవేశానికి వయో పరిమితి హెచ్చింపు సౌకర్యం,పి. యు.సి తప్పిన బాలికలకు రాజకీయ బాధితుల కుమార్తెలకు స్కాలర్‌షిప్పులు ఇచ్చి స్త్రీ విద్యాభివృద్ధికి తోడ్పడాలనీ ఈ మండలి సూచించింది.

ఉపాధ్యాయులకు గృహ వసతి ఏర్పాట్లకై పంచాయతీ సమితులు తగినచర్యలు తీసుకొనేటట్లుగా ప్రభుత్వం సమితి అధ్యక్షులను కోరాలని ఈ మండలి విజ్ఞప్తి చేసింది.

పాఠశాలలో పారిశుధ్య సౌకర్యాలు సరిగాలేవనీ (క్రిక్కిరిసివుంటున్నాయని) శ్రీమతి అమ్మన్నరాజా విమర్శించారు.

పాలకొల్లులో 87 గ్రాముల బంగారం స్వాధీనం

కేంద్ర ఎక్సైజ్ అధికారుల చర్య

పాలకొల్లు, ఫిబ్రవరి 8:— పోడూరు గ్రామంలో, సెంట్రల్ ఎక్సైజ్ అధికార్లు నేడు 87 గ్రాముల బంగారాన్ని 14 కారెట్లకు మించిన వన్నె కలిగివున్నదనే కారణంగా స్వాధీనం చేసుకున్నారు.

స్వర్ణకారులు నలుగురు, బంగారం కంట్రోలు నిబంధనలను ఉల్లంఘించి నగలు తయారు చేస్తున్నారని చెప్పబడుతున్నది.

సెంట్రల్ ఎక్సైజ్ సూపరింటెండెంటు శ్రీ ఫి. వి. రంగారెడ్డి, (తణుకు) పాలకొల్లుకు చెందిన ఎం. ఒ. ఆర్సు శ్రీ శ్రీరామారావు, శ్రీ ఎస్. ఎ. కె. జిలానీగార్లు ఈ బంగారం స్వాధీనం చేసుకున్నారు.

హైదరాబాద్‌లో కలరా ఉధృతం

గురువారంనాడు 11 మంది మృతి

హైదరాబాద్, ఫిబ్రవరి 8:— హైదరాబాద్‌లోనూ, పరిసర గ్రామాలలోనూ కలరా వ్యాధి ఉధృతంగా ఉన్నది. నిన్న అర్ధరాత్రివరకూ అందిన సమాచారాన్నిబట్టి 11 మంది మరణించారని తెలిసింది.

ఆస్పత్రిలో చేరిన కలరా రోగుల సంఖ్య 146.

నిన్న మరణించిన 11 మందిలోనూ పలువురికి మాత్రమే కలరా సోకిందనీ, మిగిలినవారు ఏవో ఉదర సంబంధమైన వ్యాధుల వల్లమరణించారనీ ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి. రామచంద్రన్ చెప్పారు.

శ్రీ కొల్లి సీతారామయ్య నిరాహార వ్రతం

బందరు, ఫిబ్రవరి 8:—దివితాలూకా యద్దనపూడిలో తనకు కేటాయించిన భూములపట్టాను తిరిగి ఇటీవల ప్రభుత్వంరద్దు చేసినందుకు నిరసన తెలియ జేయడానికి గతవారం రోజులుగా జిల్లా కలక్టరు కార్యాలయం ఆవరణలో నిరాహారవ్రతం చేస్తున్న రాజకీయ బాధితుడు శ్రీ కొల్లి సీతారామయ్య నేడు జిల్లా కలక్టరుకు విజ్ఞప్తిని సమర్పించారు. ఆ తర్వాతఆయన జిల్లా కలక్టరు ఆవరణను వదిలి వెళ్లారు. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీకార్యాలయంవద్ద హైదరాబాద్‌లోగల తమ నిరాహారదీక్షను కొనసాగించగలనని ఆయన చెప్పారు. శ్రీ కొల్లి సీతారామయ్య నీరసంగా కనిపిస్తున్నారు.

మంగళగిరిలో రేడియో కేంద్రానికి ప్రారంభోత్సవం

మంగళగిరి, ఫిబ్రవరి 8:— తాలూకా హరిజన కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ బొల్లా శ్రీనివాసరావు, కాజ గ్రామంలో నేడు రేడియో కేంద్రానికి ప్రారంభోత్సవం చేశారు.

ఈ కేంద్రం రు 1000ల ఖర్చుతో నిర్మించబడింది.

సెంట్రల్ ఎక్సైజ్ అధికారులు ఇక్కడ ఒక బంగారు నగలదుకాణంపై దాడిచేసి 100 గ్రాముల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు.

సైనికకూటాలలో సభ్యత్వంగల పాకిస్తాన్ ధర్మపన్నాలు

ఆఫ్రేషియన్ సభలో పాక్ ప్రతినిధి ప్రసంగానికి ఇండియా ఘాటైన జవాబు

మోషెటాంగన్యికా ఫిబ్రవరి 8:—

కాశ్మీరు సమస్య, ఇండియా-చైనా వివాదాలపై భారతప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిని విమర్శిస్తూ ఆఫ్రేషియన్ సమైక్యతా సంఘం మహాసభలో పాక్ ప్రతినిధి చేసిన ప్రసంగానికి భారతప్రతినిధివర్గం నిన్న తీవ్రంగా సమాధానం ఇచ్చింది.

కాశ్మీర్ సమస్యపై సంభాషణలకు అంతరాయం కలిగించగల ప్రకటనలు వేటినీ చెయ్యరాదని రావల్పిండిలో జరిగిన సమావేశంలో ఉభయపక్షాలు అంగీకరించగా, పాక్ ప్రతినిధి నిన్న తన అసందర్భ ప్రసంగంద్వారా ఈ ఒప్పందాన్ని పూర్తిగా అలక్ష్యం చేశారని భారత ప్రతినిధివర్గం తన సమాధానంలో ఖండించింది.

పాక్ ప్రతినిధి ఇటువంటి అసంబద్ధమైన ప్రసంగం చేసినందువల్ల, కాశ్మీర్ వ్యవహారాన్ని వివరిస్తూ తాము ఒక ప్రకటన చేయవలసి వచ్చిందని కూడా భారత ప్రతినిధివర్గం తన సమాధానంలో పేర్కొన్నది.

భారత ప్రతినిధివర్గం ఒక ప్రకటన రూపంలో అందజేసిన ఈ సమాధానం ప్రతులు మహాసభ ప్రతినిధులందరికీ పంచిపెట్టబడినవి.

కాశ్మీర్ సమస్యపై కరాచీలో మూడవ దఫా జరుగుతున్న చర్చలను ప్రతినిధుల దృష్టికి తెస్తూ భారత ప్రతినిధివర్గం తన సమాధానంలో ఇలా పేర్కొన్నది:

"1962 డిసెంబర్‌లో రావల్పిండిలో జరిగిన తొలి సమావేశంలో కాశ్మీర్‌పై సంభాషణలకు విఘాతం కలిగించగల ప్రకటనలు చెయ్యడం గాని, చర్యలు గైకొనడం గాని జరుగరాదని ఉభయపక్షాలవారు అంగీకరించారు.

"వివిధ దేశాల ప్రతినిధులు హాజరైన ఈ అంతర్జాతీయ సభలో యుక్తాయుక్త జ్ఞానాన్ని విస్మరించి అసంబద్ధమైన ప్రసంగం చెయ్యడంద్వారా పాక్ ప్రతినిధి ఈ ఒప్పందాన్ని పూర్తిగా అలక్ష్యం చేశారు. అంతేగాక కాశ్మీర్ సమస్య నిజ పరిస్థితిని గురించి ప్రతినిధులకు తెలియజేయవలసిన అవసరం కూడా కల్పించారు ఆయన.

"కాశ్మీర్‌పై పాకిస్తాన్ [illegible] దళాలు పెద్ద పెట్టున దురాక్రమణ జరిపాయి.

"అటువంటి కాశ్మీర్‌భారత దేశంలో చట్టసహితంగా చేర్చబడింది. ఈ విలీనీకరణను ఏ న్యాయస్థానంగాని ఖండించలేదు.

"గడచిన పదిహేను సంవత్సరాలలోను భారతదేశంలో కాశ్మీర్ ఒక అంతర్భాగంగా స్థిరపడి అభివృద్ధి చెందుతూ వచ్చింది. కాశ్మీర్‌లో స్వేచ్ఛాయుతమైన ఎన్నికలు జరుగుతున్నాయి. ప్రజాస్వామ్య విధానం అనుసరించబడింది.

"ఇది ఇలా ఉండగా పాకిస్తాన్ అన్యాయంగా ఆక్రమించుకున్న 'ఆజాద్ కాశ్మీర్' సరిహద్దు నిర్ణయం విషయంపై పాకిస్తాన్, చైనా ప్రభుత్వాలు సంప్రతింపులకు పూనుకున్నాయి. భారత ప్రభుత్వం దానికి తీవ్ర అభిక్షేపణ తెలియజేసింది. పాక్ ప్రభుత్వం చేసిన ఈ చర్యవల్ల కాశ్మీర్‌పై ఇండియా పాకిస్తాన్ ప్రతినిధుల మధ్య సంప్రతింపులకు తీరని నష్టం వాటిల్లింది."

కాశ్మీర్‌పై పాకిస్తాన్ జరిపిన దురాక్రమణకు సంబంధించిన విషయాలన్నిటిని వివరించిన అనంతరం భారత ప్రతినిధివర్గం తన ప్రకటనలో కాశ్మీర్ సమస్యను మిత్రరాజ్య సమితి భద్రతా సంఘానికి నివేదించడం, పాకిస్తాన్ సేనలు కాశ్మీర్‌లోకి ప్రవేశించిన విషయాన్ని [illegible] భద్రతా సంఘం ప్రకటించడం [illegible] దృష్టికి తెచ్చింది.

పాకిస్తాన్ ప్రతినిధి [illegible] అంగీకరించక తప్పలేదు. కాశ్మీర్ భూభాగం నుంచి తమ సేనలను ఉపసంహరిస్తామని పాకిస్తాన్ అప్పట్లో వాగ్దానం చేసిందికూడా.

ఇది జరిగి పదిహేను సంవత్సరాలు గడిచిపోయాయి. కాని ఇప్పటికీ దురాక్రమిత ప్రాంతంనుంచి పాకిస్తాన్ ఇంతవరకు వైదొలగలేదని భారత ప్రతినిధివర్గం తన ప్రకటనలో స్పష్టం చేసింది.

ఆ ప్రకటనలలో ఇంకా ఇలా పేర్కొనబడింది:

"విదేశ స్థావరాలను, సైనిక కూటాలను రద్దుచెయ్యాలనేది ఈ మహాసభ ఆదర్శాలలో ఒకటి. పాక్ ప్రతినిధి తన ప్రసంగంలో సైనిక కూటాలను గురించి బ్రహ్మాండంగా విమర్శించిన మాట నిజమేగాని ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న దేశానికి ఆగ్నేయ ఆసియా రక్షణసంధి కూటంలోను, తదితర సైనిక కూటాలలోను ఇంకా ఇప్పటికీ సభ్యత్వం ఉన్నదనే విషయం అందరికీ తెలిసినదే. ఈ సైనిక కూటాలలో పాకిస్తాన్ సభ్యత్వాన్ని ఖండిస్తూ మహాసభ ఒక తీర్మానం చేసినట్లయితే పాక్ ప్రతినిధికి జ్ఞానోదయం కలిగి సైనిక కూటాలనుంచి తన దేశాన్ని తప్పించడానికి పట్టుదలతో కృషిచెయ్యగలరేమోనని మేము విశ్వసిస్తున్నాము."

తెనాలి – చిలుమూరు బస్సు ప్రమాదం

తెనాలి, ఫిబ్రవరి 8:— నేటి ఉదయంఇక్కడ నుంచి చిలుమూరుకు బయలుదేరిన ఒక బస్సు మూడుమైళ్ళు వెళ్ళిన తర్వాత ప్రమాదానికిగురి అయింది.

డ్రైవరుకు స్టీరింగ్‌పై కంట్రోలు తప్పిన కారణంగా ఒకచెట్టుకు కొట్టుకున్నది. ఈ ప్రమాదంలో 17 మందికి గాయాలు తగిలాయి. అందులో 12 మందిని ఆస్పత్రిలో చేర్చారు. కండక్టరు, మరిఇద్దరి పరిస్థితి ప్రమాదంగా వున్నది.

భారీవిద్యుత్‌పరికరాల ఫ్యాక్టరీపై ఆందోళన

ఫిబ్రవరి 14 న ప్రదర్శనలు జరపాలని విజ్ఞప్తి

(ఆంధ్రప్రభ విలేఖరి)

హైదరాబాద్, ఫిబ్రవరి 8:— కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం హైదరాబాదుకు ఫిబ్రవరి 14 వ తేదీన వస్తున్నందున ఆరోజున రాష్ట్రం అంతటా భారీ విద్యుత్ పరికరాల ఫ్యాక్టరీ స్థాపన గురించి ఆందోళన జరపాలని ఆంధ్రప్రదేశ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ విజ్ఞప్తిచేసింది.

ఫిబ్రవరి 14 వ తేదీన రాష్ట్రమంతటా కార్మికులు వూరేగింపులు, ప్రదర్శనలు, సమావేశాలు జరపాలని, తీర్మానాలను కేంద్ర పరిశ్రమల మంత్రికి పంపాలని ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ జె. సత్యనారాయణ తన విజ్ఞప్తిలో సూచించారు. భారీ విద్యుత్ పరికరాల ఫ్యాక్టరీని మరొక ప్రాంతానికి తరలించడం పట్ల మంత్రులు, అన్ని రాజకీయపక్షాల నాయకులు తమ అసమ్మతిని ప్రకటించారని కార్మికులు, ఇతర వర్గాల ప్రజలు ప్రదర్శనలు జరిపి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొని వచ్చి రాష్ట్రంలో ఈ ఫ్యాక్టరీని స్థాపించునట్లు చూడాలని శ్రీ సత్యనారాయణ విజ్ఞప్తి చేశారు.

పారిశ్రామికాభివృద్ధిలోగల ప్రాంతీయ భేదాలను తొలగించడం లక్ష్యమని పదేపదే చెపుతున్నప్పటికీ వెనుకబడివున్న ఆంధ్రప్రదేశ్‌కు పరిశ్రమలలో చాల అన్యాయం జరుగుతున్నదని శ్రీ సత్యనారాయణ విమర్శించారు. హైదరాబాదు వద్ద భారీ విద్యుత్ పరికరాల ఫ్యాక్టరీని నిర్మించనున్నట్లు హామీ అవసరమని ఆయన అన్నారు.

ఫిబ్రవరి 14 వ తేదీన ప్రదర్శనలు జరపవలసిందని కార్మికులకు విజ్ఞప్తి చేస్తూ శ్రీ కె. యస్. మహేంద్ర, శ్రీ కె. నారాయణ కలిసి మరొక ప్రకటన చేశారు.

'జర్నలిస్టులకు రెండవ వేజ్‌బోర్డు ఏర్పరచాలి'

రాష్ట్ర జర్నలిస్టులసంఘం తీర్మానం

(ఆంధ్రప్రభ విలేఖరి)

హైదరాబాదు, ఫిబ్రవరి8:— రెండవ వేజ్ బోర్డును ఏర్పాటు చేయడానికి వెంటనే చర్యలు తీసికోవాలని ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టుల యూనియన్ కార్యవర్గం నేడు తీర్మానించింది. ఈ సందర్భంలో కేంద్ర ప్రభుత్వానికి సమర్పించే నిమిత్తం రాష్ట్రంలోని జర్నలిస్టుల సంతకాలను సేకరించడానికి నిర్ణయించారు.

అత్యవసర పరిస్థితిదృష్ట్యా రెండవ వేజ్ బోర్డును ఏర్పాటు చేయడం అవసరం లేదని కేంద్ర ప్రభుత్వం భావిస్తున్నందుకు సమావేశం ఆశ్చర్యాన్ని వెలిబుచ్చింది. మొదటివేజ్ బోర్డు నిర్ణయించిన జీతాల స్కేళ్ళు చాల తక్కువని, ప్రస్తుతం వున్న జీవన వ్యయానికి సంబంధం లేకుండా వున్నవని ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టుల యూనియన్ కార్యవర్గం తన తీర్మానంలో స్పష్టం చేసింది.

ఇండియాపై తిరిగి దండెత్తి రాగలమని చైనీస్ బెదిరింపు

సరిహద్దుప్రాంతాలప్రజలను పెకింగ్ సైనికులు హెచ్చరించినట్లు శ్రీమతి లక్ష్మీమీనన్ వెల్లడి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8:—

ఉత్తర సరిహద్దులలో పోరాటం విరమింపబడినంత మాత్రాన చైనాదురాక్రమణప్రమాదం తొలగిపోయినదని భ్రమించరాదని, మన సరిహద్దు ప్రాంతాలనుంచి వెనక్కు వెడుతున్నప్పుడు చైనీస్ సైనికులు, తమ ఉపసంహరణ తాత్కాలికమైనదని తాము తిరిగి త్వరలోనే దండెత్తిరాగలమని, అచ్చటి స్థానిక ప్రజలను బెదరించారని నిన్న యిచ్చట జరిగిన సభలో ప్రసంగిస్తూ విదేశ వ్యవహారాలశాఖ మంత్రిణి శ్రీమతి లక్ష్మీమీనన్ తెలియజేశారు.

కొలంబో ప్రతిపాదనలు తనకు అనుకూలంగా లేవని, ఇండియాకు అనుకూలంగా ఆరు తటస్థ రాజ్యాలు వీటిని రూపొందించినట్లు చైనా భావిస్తున్నదని, సంప్రతింపులు ప్రారంభించడానికి ముందు భారతదేశం వీటిని పూర్తిగా అంగీకరించినట్లుగానే, చైనాకూడా అంగీకరించవలసివుంటుందని, ఈ షరతుకు భారతదేశం లోబడివున్నదని ఆమె వక్కాణించారు. సమావేశానికి శ్రీ యం. సి. సెతల్వాడ్ అధ్యక్షత వహించారు.

యుద్ధవిరమణ ప్రతిపాదనలు ఫలితం ఏమయినప్పటికీ, చైనా ఇండియాల సంబంధాలు మునుముందు ఏవిధంగా వుండబోతున్నప్పటికీ, చైనాదేశ బలప్రదర్శనాన్ని భారతదేశం ఎదుర్కొనడానికి సిద్ధంగానే వుండాలని ఆమె అన్నారు.

ఇకముందు ఇదివరకువలె సంఘటనలు తిరిగి జరుగబోవని, హిమాలయాలు మనకు పెట్టనికోటవంటివనే అభిప్రాయాన్ని వదులుకోవాలని, దుష్టమైన పొరుగువానిపక్క మనం నివసిస్తున్నామనే విషయం మరిచిపోరాదని ఆమె హెచ్చరించారు. అత్యవసర పరిస్థితులు ఏర్పడినప్పుడు కలుగవలసిన చైతన్యం మొలకున మన ప్రజలలో అంతగా కనిపించడంలేదని, చైనాదురాక్రమణ జరిగిన తరుణంలో కలిగిన చైతన్యం, ఇప్పుడు మందగించినదని, శాంతిప్రతిపాదనలు వినబడగానే యుద్ధప్రమాదం తొలగిపోయినట్లుగా ప్రజలు భావిస్తూ నెమ్మదిగా ఇదివరకువలె కార్యక్రమాలు జరుపుకోవచ్చునని అలసత్వం ప్రదర్శిస్తున్నారని ఆమె అన్నారు. శాంతినిగురించి మనం మాట్లాడుతున్నామంటే రాజకీయవాస్తవికతను మనం గుర్తించనట్లు కాదని, స్వాతంత్ర్యపరిరక్షణకు తగిన బలంచేకూర్చి అన్నివిధాలా మనం ఆయత్తమయి కానిచో సరిహద్దులలో శాంతికలుగుతుందని అనుకోరాదని ఆమె హెచ్చరించారు.

తటస్థరాజ్యాల వైఖరినిగురించి ప్రస్తావిస్తూ కొన్నిరాజ్యాలు భారతదేశాన్ని బాహాటంగా సమర్థించాయని, మరికొన్నిదేశాలు అంతరంగికసంభాషణలలో ఇండియాపట్ల సానుభూతి చూపించాయని, ఆమె పేర్కొన్నారు.

కొలంబోరాజ్యాలు చైనాను దురాక్రమణదేశంగా పేర్కొనకపోయినప్పటికీ సరిహద్దు ప్రాంతాలనుంచి చైనాసైనికులు ఉపసంహరించబడాలని, భారత సైనికులు ఉపసంహరించబడనక్కరలేదని చెప్పాయని, ఇలా చెప్పడంలో చైనా దురాక్రమణచేసినట్లు అవి సూచించాయని ఆమె అన్నారు.

చైనా ఇండియాల సంఘర్షణకుగల పుట్టుపూర్వోత్తరాలను వివరిస్తూ దలైలామా, ఆయన అనుచరులు ఇండియాకు రావడం చైనా ప్రభుత్వానికి గంగవెర్రులెత్తినట్లు అయిందని, పిమ్మటనే, ఇదివరకు తన దేశ పటాలలో తనవిగా చూపించిన ఇండియా ప్రాంతాలను తనకు రావాలని పట్టుపట్టినదని ఆమె అన్నారు.

భారతదేశంపై చైనా హఠాత్తుగా మెరుపుదాడిజరిపి, ఆకస్మికంగా తన సైనికులను ఉపసంహరించుకోడానికి గల కారణాలు పలువురు పలువిధాల ఊహిస్తున్నారని, ఈశాన్య సరిహద్దులలో చైనాకు ప్రయోజనాలు ఏమీలేవు కాని లడక్‌లో మాత్రం కలవని కొందరు, ఈశాన్యసరిహద్దు ప్రాంతాలనే అది కబళించ జూస్తున్నదని మరికొందరు చెబుతున్నారని, సరిహద్దు ప్రాంతాలకు చెందిన రాజ్యాలను ఒక ఫెడరేషన్‌గా ఏర్పరచడానికి చైనా ప్రయత్నిస్తున్నదని, కనుకనే అది అంత పెద్ద సైన్యంతో తూర్పురంగంలో తన సైనికులను కేంద్రీకరించినదని కొందరు పేర్కొంటున్నారని ఆమె వివరించారు.

మన సరిహద్దుప్రాంతాలనుంచి చైనా సైనికులు ఉపసంహరించుకొని వెడుతున్నప్పుడు అచ్చట స్థానికంగా వున్న ప్రజలకు తాము ప్రస్తుతం తాత్కాలికంగానే వెడుతున్నామని, తిరిగి త్వరలోనే దండెత్తి రాగలమని చెప్పినట్లు తెలియవచ్చినదని ఆమె ఎరుకపరిచారు.

మక్‌మోహన్‌రేఖ చెల్లేదని చైనా అంటున్న వాదనలో అర్థంలేదని, బర్మాతో తాను సరిహద్దు ఒప్పందం చేసుకునేటప్పుడు చైనా ఈ రేఖను అంగీకరించినదని, సిమ్లాలో టిబెట్టు, బ్రిటిష్ చైనాప్రభుత్వాల మధ్య కుదిరిన ఒడంబడిక ప్రకారం, యిది గుర్తింపబడివున్నదని, చైనాకు టిబెట్టుకు గల సరిహద్దు రేఖలనుమాత్రమే చైనా ఆనాడు తన అభ్యంతరాలని తెలియచేసిందని ఆమె వివరించారు.

లడఖ్‌కు సంబంధించినంతవరకు 1842 లో చైనా ప్రభుత్వానికి, కాశ్మీర్ మహారాజుకు కుదిరిన ఒడంబడికలో, అంతర్జాతీయరేఖ గుర్తింపబడినదని, దీనిని [illegible] చైనా తెలియచేసినది ఆమె వివరించారు.

'మన ప్రాంతాలనుంచి చైనా పూర్తిగా వైదొలగాలి'

అప్పుడే చర్చలుప్రారంభించడానికి ఇండియా అంగీకరించాలని ఆచార్య రంగా సలహా

హైదరాబాద్, ఫిబ్రవరి 8:—

తాను దురాక్రమణకావించుకొన్న ప్రాంతాలనుంచి పూర్తిగా వైదొలగటానికి చైనా అంగీకరించేవరకు, భారత ప్రభుత్వం పెకింగ్‌తో సంప్రతింపులు ప్రారంభించడానికి అంగీకరించరాదని, నేడిచ్చట విలేఖరులతో ప్రసంగిస్తూ స్వతంత్రపార్టీ అధ్యక్షులు ఆచార్య రంగా సలహా యిచ్చారు.

టిబెట్టు విముక్తికై మనం, టిబెట్టు ప్రజలకు తోడ్పడాలని, మిత్రరాజ్య సమితి సమావేశంలో ఈ సమస్యను తీసుకొని వచ్చి చైనా వైఖరిని ఖండించేటట్లు చేయడంవల్ల కాని, లేదా, టిబెట్ ప్రజలను ఆదుకోవడానికి ప్రయత్నింపవలసినదిగా మిత్రరాజ్య సమితిని అభ్యర్థించడంద్వారా కాని, భారత ప్రభుత్వం టిబెట్టు ప్రజల స్వాతంత్ర్య సాధనకు తోడ్పడవచ్చునని ఆయన సూచించారు.

ఈ సమస్యపై దేశంలోని అన్ని ప్రజాస్వామిక పార్టీలు ప్రభుత్వానికి చేదోడు వాదోడుగా వుండగలవని ఆయన ప్రకటించారు.

పాకిస్తాన్‌తో సంభాషణలు జరుపుతున్న ప్రధాని నెహ్రూ వైఖరిపట్ల స్వతంత్రపార్టీకి పూర్తి విశ్వాసం కలదని, పాకిస్తాన్ స్వభావాన్ని వారి విధానాన్ని ప్రధాని ఎరుగనివారని, రాజీ పేరట ప్రధాని నెహ్రూ భారతదేశ ప్రయోజనాలకు భంగం కలుగనీయరని తనకు నమ్మకం వున్నదని ఆయన అన్నారు.

అంతేకాక చైనాతో జరుపుతున్న సంప్రతింపులలో ఇలాగే జరుగుతుందని చెప్పజాలమని, చైనా విధానం దాని పద్ధతులు ప్రధాని నెహ్రూకు అవగతం కానిరీతిని అతి నిగూఢంగా వున్నాయని, సరియైన సమయంలో సరియైన వ్యక్తిని సంప్రతింపులు జరపడంకొరకు ఎంచుకోవడం ముఖ్యమని ఇండియా వైఖరిని చెప్పడానికి మాత్రం తాను తగినవాడను కానని, ఈ పని శ్రీ డాంగేకు అప్పగింపబడినదని ఆయన అన్నారు.

మీరు అమెరికాకు భారతదేశ వైఖరిని చెప్పడానికి బహుశా తగినవ్యక్తి అనుకొంటాను అని ఒక విలేఖరి సూచించగా, [illegible] శ్రీ డాంగే [illegible] సమాధానమిచ్చారు.

భారత ప్రభుత్వానికి ప్రతి ఏటా లోటు బడ్జెటు వేయడం పరిపాటి అయినదని, ఇది శ్రీ దేశముఖ్ ఆర్థికమంత్రిగా వున్నప్పటినుంచి ఇప్పటివరకు కొనసాగుతూనే వున్నదని, అత్యవసర పరిస్థితులలో ధరలు స్థిరంగా వుండేటట్లు పాశ్చాత్యరాజ్యాలు ప్రయత్నిస్తాయని, కాని మన దేశంలో ధరలు మరింత పెరిగిపోతున్నవని ఆచార్య రంగా విమర్శించారు.

రాష్ట్రంలోను కేంద్రంలోను వచ్చే ఆర్థిక సంవత్సరం బడ్జెటు కొరతగానే వుంటుందని, పెద్దగా పన్నులు విధింపబడనానికి అవకాశం కనిపిస్తున్నదని, దీనితో మధ్యతరగతి ప్రజల జీవితం మరింత భారమై పోతుందని ఆయన అన్నారు.

ఆహారకొరతలు తెచ్చిపెట్టినదంటూ భారత ప్రభుత్వ విధానాన్ని ఆయన విమర్శించారు. చిన్న, మధ్యతరహా నీటివనరుల అవసరాన్ని కేంద్రం గుర్తించినందుకు తాను సంతసిస్తున్నాననీ, దానిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సరిగా నిర్వహించినట్లయితే ఫలితాలు అద్భుతంగా వుండగలవని నీటివనరుల ప్రాజెక్టులవిషయంలో రాజకీయాలు అడ్డురాకూడదని ఆయన అన్నారు.

నీటివనరుల పథకాలకుఅడ్డువస్తున్నది కేంద్ర విధానమా రాష్ట్రాల విధానమా అని ప్రశ్నించగా రాష్ట్రంలో అన్ని రాజకీయ స్థాయిలలోనూ దీనికి అవరోధం కలుగుతున్నదని ఆయన తేటపరిచారు.

దేశరక్షణ నిధికై విరాళాలను అధికారులు వసూలుచేస్తున్నారని వీటిని ప్రజలు స్వచ్ఛందంగా యిస్తున్నారని ముఖ్యమంత్రి చెబుతున్న వాదనలో అంత నిజం లేదని ఆయన అన్నారు.

వేరుశనగ, ధాన్యంధరలు పడిపోయినవని, అంతేకాక భూమిశిస్తు హెచ్చింపబడినదని ఇది రైతుకు దుస్సాహమని ఆయన అన్నారు.

రాయలసీమ క్షామాన్ని నివారించడానికి, కేంద్రం ఒక అభివృద్ధి సంఘాన్ని నియమించడం హర్షణీయమని, దీనిని ఏ రాష్ట్ర ప్రభుత్వం తనకు తానుగా పరిష్కరించలేదని, [illegible] ప్రవేశపెట్టాలని ఆయన సూచించారు.

న్యాయశాఖలో అటార్నీజనరల్ పదవి విలీనీకరణ సమస్య

ఉపసంహరించుకోడానికి నిర్ణయం; త్వరలోనే కొత్త అటార్నీజనరల్ నియామకం

(ఆంధ్రప్రభ ప్రతినిధి) న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8:—

కేంద్ర న్యాయశాఖతో పాటు అటార్నీ జనరల్ పదవిని ఒకరే నిర్వహించాలన్న ప్రతిపాదనను ఉపసంహరించుకోవాలని న్యాయశాఖమంత్రి శ్రీ ఎ.కె. సేన్ స్వయంగా సూచించారని. ప్రధాని నెహ్రూ ఈసూచనను ఆమోదించారని విశ్వసనీయంగా తెలుస్తున్నది.

ఇదే సమయంలో 1962 చివరి పదవీ విరమణచేసిన శ్రీ యమ్. సి. సెతల్వాడ్ స్థానంలో కొత్త అటార్నీ జనరల్‌ను త్వరలోనే ప్రభుత్వం నియమించనున్నదని కూడా తెలుస్తున్నది.

అటార్నీ జనరల్ పదవిని న్యాయశాఖలోనే కలిపివేయాలన్న ప్రతిపాదన దేశంలో తీవ్ర వాదోపవాదాలకు దారితీసింది. తాను న్యాయశాఖ మంత్రిగావున్నంతకాలం అటార్నీ జనరల్ పదవిని న్యాయశాఖతో కలిపివేయరాదని కోరుతూ ప్రధాని నెహ్రూకు శ్రీ సేన్ ఉత్తరం వ్రాశారు. అటార్నీ జనరల్ పదవిని తనకు ఎలాగో దక్కనున్నట్లు ప్రయత్నిస్తున్నారనే అభిప్రాయం దేశంలో కలుగకుండా చూడాలని శ్రీ ఎ. కె. సేన్ తన లేఖలో కోరినట్లు తెలుస్తున్నది.

న్యాయశాఖమంత్రి శ్రీ సేన్ ప్రదర్శించిన నిర్మాణాత్మక వైఖరిపట్ల ప్రధాని నెహ్రూ హర్షాన్ని వెలిబుచ్చారట.

అటార్నీ జనరల్ పదవిని రాజ్యాంగం నిర్దేశించినది కాబట్టి, ఈ పదవిలో ఎవరినీ నియమించకుండా ఖాళీగా వుంచడం తగదని న్యాయశాస్త్ర నిపుణులు అభిప్రాయపడుతున్నారు. వచ్చేవారం శ్రీ ఎ. కె. సేన్ కలకత్తానుంచి తిరిగి రాగానే ఈ పని గురించి స్వయంగా ఆలోచిస్తారు.

బ్రిటిష్ లేబర్‌పార్టీ నాయకత్వం

విల్సన్‌కు లభించే సూచన

లండన్, ఫిబ్రవరి 8:— బ్రిటిష్ లేబర్ పార్టీ నాయకత్వాన జరిగిన పోటీ ప్రథమ ఘట్టంలో హెరాల్డ్ విల్సన్‌కు ఎక్కువ ఓట్లు వచ్చాయి. నిన్న జరిగిన వోటింగులో లేబర్ పార్లమెంటు సభ్యులు పాల్గొన్నారు. విల్సన్‌కు 115 వోట్లు, జార్జిబ్రౌన్‌కు 88, కేల్లఘాన్‌కు 41 వోట్లు వచ్చాయి. లేబర్ సభ్యులు 249 మందిలోను కనీసం 125 వోట్లు లభించి వుంటే విల్సన్‌కు నాయకత్వం లభించి వుండేది.

పార్లమెంటరీ పార్టీలో అవసరమైన మెజారిటీ వోట్లు లభ్యం కాలేదు కాబట్టి, వారం రోజులపాటు ఈ ఎన్నికలు నిర్వహిస్తారు.

తూర్పు యూరప్ రాజ్యాలలో శ్రీ ఆర్. కె. నెహ్రూ పర్యటన

ఫిబ్రవరి 14 నుంచి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8:— భారత విదేశ వ్యవహారాల శాఖ సెక్రెటరీ జనరల్ శ్రీ ఆర్. కె. నెహ్రూ 14 వ తేదీనుండి తూర్పు యూరపు రాజ్యాలలో 15 రోజులపాటు పర్యటిస్తారు. మొదట యుగోస్లేవియా రాజధాని బెల్‌గ్రేడ్‌ను దర్శించి, అక్కడనుండి బుడాపెస్టు, వార్సా, ప్రాగ్ నగరాలకు వెడతారు. మార్చి రెండవ తేదీనాటికి తిరిగి ఢిల్లీ చేరుకుంటారు.

తూర్పు యూరపు రాజ్యాల ఆహ్వానంపై శ్రీ ఆర్. కె. నెహ్రూ ఆ దేశాలకు బయలు దేరి వెళుతున్నారు. ఈ అవకాశాన్ని వినియోగించుకుని చైనా దురాక్రమణను గురించి శ్రీ ఆర్. కె. నెహ్రూ ఆ దేశాల ప్రభుత్వాలకు వివరిస్తారు.

జర్మెక్స్
అన్ని రకాల చర్మ వ్యాధులకు


ఎగ్జిమా, ఏనుగు దురద, తామర, మొటిమలు, ఉరుకు బొబ్బలు, పుండ్లు ఇతర రకాల చర్మ వ్యాధులను నివారించగలదు.
సిటిల్స్ ఓరియంటల్ ఫామ & ఫార్మస్యూటికల్స్ లిమిటెడ్, మద్రాసు.

ఆకర్షణీయమైన మరొక
సేవింగ్సు స్కీము
రికరింగ్ డిపాజిట్ స్కీము
ప్రత్యేక సౌకర్యములు
★ ప్రతినెలా రు. 5/- ల నుంచి రు. 500/- ల వరకు మీరు రికరింగ్ డిపాజిట్టు ఖాతా ప్రారంభింపవచ్చు.
★ అట్టి డిపాజిట్లు 12, 24, 36, 46, 60 నెలలకు చేయవచ్చును.
★ సొమ్ము చెల్లించడం ఆలస్యమైతే పెనాల్టి లేదు.
★ సాలుకు 4% వంతున చక్రవడ్డీ.
వివరములకు మీ సమీపమునగల బ్రాంచిలో విచారించండి:
కెనరా బ్యాంక్ లిమిటెడ్
(స్థాపితము 1906)
సమగ్రమైన సర్వీసు: సంపూర్ణ భద్రత.
రిజిష్టర్డు ఆఫీసు: మెంగుళూరు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసు: బెంగుళూరు

'చంద్రికా'

ఆయుర్వేదిక్ టాయిలెట్ సబ్బు
మీకుటుంబమునకు ఆదర్శమైన సబ్బు
ఇతర సబ్బుల కన్నను 'చంద్రికా' అతి ఉత్తమమైనది. ఎందుకనగా
1. ఇది 23 సంవత్సరములనుండి వాడుకలో నున్నది:
2. ఇది మీ చర్మమును స్వచ్ఛముగా, అందముగా, మరియు కోమలముగా నుంచును.
3. ఇది ఎక్కువ నురుగునిచ్చును మరియు ఇది మంచి సువాసన కలది.
4. ఇది చర్మవ్యాధులను రాకుండాచేసి మురికిని పారద్రోలును.
5. ఇది ఆయుర్వేద మూలికలతోను మరియు ఉత్తమమైన వస్తువుల నూనెలతోను తయారు చేయబడినది. చర్మమునకు టానిక్‌వంటిది.
6. రెండు సైజులలో దొరకును. 4 ఔన్సుల సబ్బు 65 న. పై. 2 ఔన్సుల సబ్బు 35 న. పై.
బహుమతులు
హైదరాబాద్. ఏ.ఐ.ఐ. ఎగ్జిబిషన్‌వద్ద మా 702 లేదా 703 స్టాలులో
2. పెద్ద సబ్బులు ఒకేసారి కొనినయెడల ఒక బ్లాక్ కేలండరు లేక ఒక సబ్బు పెట్టె ఇవ్వబడును.
3. పెద్ద సబ్బులు ఒకేసారి కొనిన ఒకసబ్బుపెట్టె మరియు ఒకబ్లాకు కేలెండరు ఇవ్వబడును
నిర్మాతలు
ఎస్. వి. ప్రాడక్ట్సు
ఇరింజలాకూడా (కేరళ)
బ్రాంచీలు:
5/8/186 నాంపల్లిరోడు, హైద్రాబాద్. (ఏ. పి.)
32 ఎం ఎఫ్ నోరోనారోడ్డు, రసెల్ మార్కెట్ ఎదుట బెంగుళూరు-1

RONUK
PLATING BARRELS


RONUK INDUSTRIES LTD.
11 ఎ పర్లి సీ ఫేస్
తంతి: RONUKIND బొంబాయి—18. టెలిఫోన్: 63550


రక్షణ పరికరాల ఉత్పత్తిశాఖామంత్రి శ్రీ కొత్త రఘురామయ్య ఇటీవల బందరులో జరిగిన బహిరంగసభలో ఉపన్యసించారు

'కాశ్మీర్ భవితవ్యాన్ని బ్రిటన్, అమెరికాలు నిర్ణయింపజాలవు'

—జమ్మూసభలో ప్రధాని బక్షీ ఉద్ఘాటన

జమ్మూ, ఫిబ్రవరి 7:—

కాశ్మీర్‌ప్రజల భవితవ్యాన్ని అమెరికన్ నాయకులుకాని, లేదా బ్రిటిష్ నాయకులుగాని రూపొందింపజాలరని. కాశ్మీర్ ప్రజలు 1947 లోనే తమ నిర్ణయాన్ని ప్రకటించగా దానిని రాజ్యాంగ పరిషత్తు ధృవీకరించిందని నిన్న యిచ్చట బ్రహ్మాండమయిన బహిరంగసభలో ప్రసంగిస్తూ కాశ్మీర్ ప్రధాని శ్రీ బక్షీగులాం మహమ్మద్ నొక్కి వక్కాణించారు.

కాశ్మీర్ విలీనీకరణ దినోత్సవ సభలో ప్రసంగిస్తూ కాశ్మీర్ ఇండియన్ యూనియన్‌లో చేరిపోయినదని, ఇక ఈ నిర్ణయాన్ని ఎవరో ఒక వ్యక్తికాక కాశ్మీర్ ప్రజలందరు ఏకగ్రీవంగా కావించారని, కాగా ఈ నిర్ణయాన్ని ఏశక్తి మార్చజాలదని ఆయన స్పష్టంగా ప్రకటించారు.

భారతదేశం పాకిస్తాన్‌ల మధ్య స్నేహ సంబంధాలు నెలకొనాలని తాను అభిలషిస్తున్నానని, కరాచీలో కాశ్మీర్ తదితర సమస్యలపై ఉభయ దేశాల ప్రతినిధులు జరుపబోయే సంభాషణలు ఫలించాలని తాను వాంఛిస్తున్నానని ఆయన అన్నారు.

కాశ్మీర్ ప్రజలు ఎన్నో త్యాగాలు చేసి కష్టించి సంపాదించుకొన్న కాశ్మీర్ ప్రతిపత్తిని, ఈ సంభాషణలు మార్చజాలవని, కాశ్మీర్‌కు సంబంధించిన ఏ వ్యవహారాన్నైనా, కాశ్మీర్ శాసనసభ, భారత పార్లమెంటుముందుగా ఆమోదించవలసి వుంటుందని ఆయన పేర్కొన్నారు.

ఇండియన్ యూనియన్‌లో కాశ్మీర్ అంతర్భాగంగా కలసిపోవడాన్ని, కాశ్మీర్ అసెంబ్లీ ధృవీకరించినదని, పిమ్మట వయోజన ఓటింగ్ పద్ధతిద్వారారెండుసార్లు రాష్ట్రంలో జరిగిన సాధారణ ఎన్నికలు ఈ నిర్ణయాన్ని బలపరచాయని ఆయన వ్యాఖ్యానించారు.

కాశ్మీర్‌ను విభజించాలనే ప్రతిపాదన కుట్రతరహాగా వున్నదని, ఆయన అన్నారు. చైనా దురాక్రమణ సందర్భంలో పాకిస్తాన్ పత్రికలు ఇండియాకు వ్యతిరేకంగా దుష్ప్రచారం కావించాయని, ఇప్పుడు సైతం ఉభయదేశాలు సంప్రతింపులు జరుపుతున్నప్పుడు కూడా, పాకిస్తాన్ తన దుష్ప్రచారాన్ని కొనసాగిస్తూనే వున్నదని ఆయన అన్నారు.

ఏ ఇతర దేశ భూభాగాన్ని కబళించాలని ఇండియాకు లేదని, ఏ సైనిక కూటమిలోను అది చేరదలుచుకొ లేదని, ఇతురుల వ్యవహారాలలో జోక్యం కలిగించుకోదని ఆయన ఉద్ఘాటించారు.

ఈశాన్య సరిహద్దు పోరాటంలో ఇండియా కొన్ని పరాజయాలు పొందినప్పటికీ, ద్వితీయ సంగ్రామకాలంలో కొన్ని గొప్ప దేశాలు మొదట పరాజయం పొంది చివరకు నెగ్గినట్లే, ఇండియా సైతం విజయం సాధించగలదని ఆయనఅన్నారు.

జలాంతర్గాముల నిర్మాణ ప్రయత్నం

రక్షణశాఖ నిపుణుల చర్చ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8:— భారతదేశ సముద్ర సరిహద్దు ప్రాంతం 3 వేల మైళ్లను, రక్షించడానికి సబ్‌మెరైన్‌లు అవసరమా కాదా అనే సమస్యను గురించి యిచ్చట రక్షణశాఖ నిపుణులు చర్చిస్తున్నారు.

సబ్‌మెరైన్‌ల ఖరీదు, వాటినిర్వహణకయే ఖర్చులు ఎక్కువ కనుక, యింతవరకు భారత ప్రభుత్వం వీటిపై తనదృష్టిని సారించలేదు. భారతదేశానికి చెందిన సముద్ర ప్రాంతంలో వినియోగించడానికి చైనాకు కొన్ని జలాంతర్గాములు కలవని, కాగా వీటిని భారతదేశం కూడా కలిగి వుండడం మంచిదని ఒక అభిప్రాయం ప్రబలంగా వున్నది.

నావికాదళానికి నవీన సాంకేతిక ఏర్పాట్లు చేయాలని, డిస్ట్రాయర్‌లు, క్రూయిజర్‌లు, మున్నగునవి అవసరమని, మనదేశంలోనే నావలు నిర్మించాలని, యుద్ధనావల నిర్మాణానికి కలకత్తా, బొంబాయిలు తగిన ప్రదేశాలని నిపుణులు భావిస్తున్నారు.

రక్షణశాఖలో పరిశోధన సౌకర్యాలు ఎక్కువ చేయాలని, యుద్ధమేవస్తే ప్రస్తుతం వున్న నావికా స్థావరాలు చాలవని, ఇప్పటికి బొంబాయి, కొచ్చిన్, విశాఖపట్నములలో మాత్రమే మూడు స్థావరాలు కలవని, కాగా తూర్పుతీరంలో మరి కొన్ని స్థావరాలు నిర్మించాలని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

అండమాన్, నికోబార్ దీవులలో కొత్తగా నావికా స్థావరాన్ని ఏర్పరచాలని, అప్పటగత యుద్ధంలో జపాన్ ప్రభుత్వం నావికా స్థావరాన్ని ఏర్పరిచినదని, దీనిని అభివృద్ధి చేయాలని, బంగాళాఖాతంమీదుగా, శత్రువు జొరబడకుండా ఈ దీవులు చక్కగా ఉపయోగపడగలవని నిపుణులు భావిస్తున్నారు.

పార్లమెంటు నియోజకవర్గాలసంఖ్య

హెచ్చుబోదని వార్త

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8:— 1961 లో జనాభా లెక్కలప్రకారం జనాభా నూటికి రెండు వంతులు పెరిగినప్పటికీ లోక్‌సభకుగల ప్రాంతీయ నియోజకవర్గాలసంఖ్య 481 కంటె హెచ్చుబోదని తెలియవస్తున్నది.

కేరళలో 1965 సాధారణ ఎన్నికలు జరుగబోతున్నాయి కనుక నియోజకవర్గాల పునర్విభజనకై పునర్విభజన కమిషన్ యిప్పట్నుంచి ప్రయత్నించగలదు. కేరళలోవలె ఒరిస్సాలోకూడా మధ్యంతరం ఎన్నికలు జరుగునున్నవి. ఇతర రాష్ట్రాలలో 1967 లో సాధారణ ఎన్నికలు జరుగుతవి.

పార్లమెంటరీ నియోజకవర్గంలో 7.3 లక్షలనుంచి 8.8 లక్షలవరకు ప్రజలు వుండగలరని, నియోజకవర్గాల పునర్విభజన ఈ సంవత్సరాంతంలో పూర్తికాగలదని చెప్పబడుతున్నది.

బ్రిగేడియర్ రిఖీ కాంగోకు పయనం

మిత్రరాజ్యసమితి, ఫిబ్రవరి 7:— కాంగోలోని ప్రస్తుత సైనిక పరిస్థితిని పరిశీలించే నిమిత్తం మిత్రరాజ్యసమితి కార్యదర్శి ఉ థాంట్ సైనిక సలహాదారుడైన బ్రిగేడియర్ ఇంద్రజిత్‌రిఖీ కాంగోకు ప్రయాణమై వెళ్లారని, ప్రస్తుతం ఆయన మార్గ మధ్యంలో ఉన్నారని సమితి ప్రతినిధి ఒకరు ప్రకటించారు.

రష్యానుంచి నేపాల్‌కు ఆయిల్ సప్లయి

నేపాల్ వార్తాసంస్థ ప్రకటన

ఖాట్మండూ, ఫిబ్రవరి 7:—దేశంలోనూనెలకొరతను ఎదుర్కొనడానికి నేపాల్ ప్రభుత్వం, సోవియెట్‌యూనియన్ నుండి పెట్రోలు మున్నగు నూనెలను దిగుమతి చేసుకోగలదని నేపాల్ వార్తాసంస్థ ప్రకటించింది.

కిరసనాయిలు, పెట్రోలు పంపిణీలకై సోవియట్ పరికరాలతో ఒక కేంద్రం నెలకొల్పబడగలదని కూడా పైవార్తాసంస్థ ప్రకటించింది.

అత్యవసర పరిస్థితిదృష్ట్యా, ఇంతకాలం భారత దేశం, నేపాల్‌కు సప్లయిచేస్తున్న నూనెల విషయంలో కొంత యిబ్బంది కలగడం సహజమని, నేపాల్ వార్తాసంస్థ పేర్కొన్నది.

కాని, భారతదేశంనుంచి నేపాల్‌కు సప్లయి అయే నూనెలపై భారతప్రభుత్వం పరిమితి విధించలేదు. పెట్రోలు, కిరసనాయిలు విదేశీ మారక ద్రవ్యం పెట్టి, విదేశాలనుంచి తాను దిగుమతి చేసుకొంటున్నప్పటికీ, యు. పి. బీహార్‌లలో కిరసనాయిలు సప్లయికి అవాంతరం ఏర్పడినప్పటికీ, భారతప్రభుత్వం రూపాయి పద్దుపై నేపాల్‌కు వీటిని సప్లయి చేస్తూనేవున్నది.

ఈ నూనెలు ఇండియాకు వ్యతిరేకంగా చైనా ఉపయోగించుకొనడానికి టిబెట్టు చేరకుండా చూడవలసినదిగా మాత్రం నేపాల్‌ప్రభుత్వాన్ని భారతప్రభుత్వం అభ్యర్థించింది.

ఇండియా వాకౌట్

(1 వ పేజీ తరువాయి)

రించే విషయంపై సభ్యులు తమ అభిప్రాయాన్ని తెలియజెయ్యాలని కమిటీ అధ్యక్షుడు శ్రీ మునాంకో కోరారు. మొదట్లో కొద్దిసేపటి వరకు సభ్యులెవరూ మాట్లాడలేదు. తర్వాత తీర్మానాన్ని వ్యతిరేకిస్తూ కొందరు సభ్యులు తమ అభిప్రాయాలు తెలియజేశారు.

భారత ప్రతినిధివర్గ నాయకుడు శ్రీ చమన్ లాల్ వెంటనే లేచి మునుముని అభ్యంతరం తెలపడానికి ప్రయత్నించారుగాని, అధ్యక్షుడు జోక్యం చేసుకొంటూ ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టినట్లయితే తప్పనిసరిగా అది పెద్ద చర్చకు దారితీస్తుందని, దానివల్ల అనవసరంగా కాలాన్ని వృధాచేసినట్టు అవుతుందని అన్నారు. శ్రీ లాల్ దానికి సమాధానం చెపుతూ తీర్మానం మంచి చెడ్డల విషయంపై సమావేశానికి హాజరైన సభ్యులలో ఎవరితోనైనా తాను వాదించడానికి సిద్ధంగా ఉన్నానని ప్రకటించారు.

కాని అధ్యక్షుడు మునాంకో ఆయన మాటలను లక్ష్యపెట్టకుండా తీర్మానాన్ని ఎజెండా నుంచి తొలగించవలసినదేనని పట్టుపట్టారు. దానిపై భారత ప్రతినిధివర్గ నాయకుడు చమన్‌లాల్ తన సహచరులతో సహా సమావేశం నుంచి లేచి బైటికి వచ్చేశారు.

శ్రీ మునాంకో, మరికొందరు ప్రతినిధులు శ్రీ లాల్‌ను సమావేశం నుంచి వెళ్ళిపోవద్దని కోరారు. కాని భారత ప్రతినిధివర్గం వారి విజ్ఞప్తులను ఖాతరు చేయలేదు. సమావేశం నుంచి వాకౌట్‌చేసి బైటికి వచ్చేసింది.

ఈ వాకౌట్‌కు బహిరంగంగా ఆందోళన ప్రకటించినవారు దక్షిణాఫ్రికా నేషనల్ కాంగ్రెస్ ప్రతినిధులు ఒక్కరు మాత్రమే. భారత ప్రతినిధులతోపాటు వారు కూడా లేచి వెళ్లి సమావేశంనుంచి 'వాకౌట్' చెయ్యవద్దని, తిరిగి వెనక్కి రమ్మని పదే పదే కోరారు.

భారత ప్రతినిధివర్గ నాయకుడు శ్రీ చమన్ లాల్ తర్వాత పత్రికా విలేఖరులకు ఒక ప్రకటన చేస్తూ ఢిల్లీకి రేపే తాము తిరిగి వెళ్ళిపోవాలని అనుకుంటున్నామని తెలియజేశారు.

ఈ వాకౌట్ సంగతి విన్న తర్వాత టాంగనీకా హోమ్ మంత్రి శ్రీ ఓస్కార్ కాంబోనా నిన్నరాత్రి భారత ప్రతినిధులను కలిసికొని వారితో రహస్య సంభాషణలు జరిపారు. సమావేశం జరిగిన గది బైట సెక్యూరిటీ దళాలు కావలా ఉంచబడ్డాయి.

మహాసభ ప్రతిపాదించిన తీర్మానాలకు ప్రతినిధివర్గం నాయకులు ఆమోదం ప్రకటించడంతో గత సోమవారంనాడు ప్రారంభమైన ఈ సభ వచ్చే సోమవారంతో ముగుస్తుంది.

ఆసియా, ఆఫ్రికా, మధ్య ప్రాచ్యాల నుంచి దాదాపు 58 దేశాల ప్రతినిధులు మహాసభకు హాజరైనారు. ఇంపీరియలిజమ్, కలోనియలిజమ్, విదేశస్థావరాలు, సైనికకూటాలు, సైనిక సంధులకు వ్యతిరేకంగా జరిగే పోరాటం మొదలుకొని ఆఫ్రో-ఏషియన్ దేశాల మధ్య సాంస్కృతిక సహకారం వరకు అనేక విషయాలు మహాసభ ఎజెండాలో ఉన్నాయి.

కయిరోలోని ఆఫ్రో-ఏషియన్ సమైక్యతా సంఘం శాశ్వత సెక్రెటేరియట్ ఆధ్వర్యం క్రింద ఈ మహాసభ నిర్వహించబడుతున్నది. మొదటి సభ 1957 డిసెంబర్ నుంచి 1958 జనవరి వరకు కయిరోలో జరిగింది. రెండవ సభ గినియాలోని కొనాక్రీ వద్ద జరిగింది.

సైనికకూటాలనుంచి వైదొలగాలని పాకిస్తాన్‌ను కోరాలి

ఆఫ్రో-ఏషియన్ రాజకీయసంఘానికి భారత ప్రతినిధివర్గం తీర్మానం

మోషి, టాంగనీకా, ఫిబ్రవరి 8:— దురాక్రమణోద్దేశపూర్వకమైన ఆగ్నేయ ఆసియా రక్షణసంధి, తదితర కూటాలనుంచి పాకిస్తాన్‌ను వైదొలగవలసినదిగా కోరాలని సూచిస్తూ, భారత ప్రతినిధి వర్గం నిన్న ఆఫ్రో-ఏషియన్ సమైక్యతా మహాసభ రాజకీయ సంఘంలో ఒక తీర్మానం ప్రవేశపెట్టింది.

భారతప్రతినిధి శ్రీ ఎ. ఎస్. ఆర్. చారి మరొక తీర్మానం ప్రతిపాదిస్తూ, సమగ్ర నిరాయుధీకరణసాధనకు అవిరతంగా కృషిజరగాలని, దీన్ని సాధించేలోగా ఏదేశంవారుగాని అణ్వస్త్రాలను ఉత్పత్తిచెయ్యడం, నిల్వచెయ్యడం జరగకుండా నిరోధించడానికి తగు చర్యలు గైకొనాలని సూచించారు.

అణువు బాంబులను ఉత్పత్తి చేయడానికి అవసరమైన సాధనసంపత్తిని, సాంకేతిక పరిజ్ఞానాన్ని కలిగి ఉన్నప్పటికీ భారతదేశం వాటిని ఉత్పత్తి చేయకూడదనే నిర్ణయించిందని ఆ తీర్మానంలో ఆయన పేర్కొన్నారు.

అణువుబాంబులను ఉత్పత్తిచేసే యత్నాలను విరమించాలని ప్రత్యేకించి ఆయన చైనాకు విజ్ఞప్తి చేశారుకూడా.

పశ్చిమ ఇరియన్ పరిపాలనా బాధ్యత

ఇండోనేసియాకు గడువులోగా అప్పగించగలమని సమితి అధికారి ప్రకటన

జకార్తా, ఫిబ్రవరి 8:— గత సంవత్సరం పశ్చిమ ఇరియన్‌పై కుదుర్చుకున్న ఒడంబడిక మేరకు మే ఒకటవతేదీ నాటికి పశ్చిమ ఇరియన్‌పై పరిపాలన బాధ్యతను ఇండోనేసియాకు సమితి అప్పగించగలదని మిత్రరాజ్య సమితి కార్యనిర్వహణాధిపతి శ్రీ సి. వి. నరసింహన్ నిన్న ప్రకటించారు. పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ సమితి నిర్ణయాన్ని ఇండోనేసియా ఆమోదించిందని అన్నారు.

మే నెలకు ముందుగానే పశ్చిమ ఇరియన్‌పై పరిపాలన బాధ్యతను ఇండోనేసియాకు సమితి అప్పగించగలదని వ్యాపించిన వదంతులు శ్రీ సి. వి. నరసింహన్ ప్రకటనతో నిజంకాదని బుజువయింది.

ప్రెసిడెంట్ సుకర్నో, డాక్టర్ సుబాండ్రియోలను కలుసుకున్నప్పుడు మలయేషియా పథకాన్ని గురించి తాను చర్చించానని శ్రీ నరసింహన్ తెలియజేశారు. ఇండోనేసియా మలయా నాయకులతో తాను జరిపిన సంప్రతింపులు గురించి ఉ థాంట్‌కు నివేదికను అందజేయగలనని శ్రీ నరసింహన్ పేర్కొన్నారు.

అంతర్జాతీయ సోషలిస్టు యువజన మహాసభ

కొలంబోలో ప్రారంభం

కొలంబో, ఫిబ్రవరి 8:— సింహళం అనుసరిస్తున్న క్రియాత్మక తటస్థ విధానంవల్ల, ప్రపంచ శాంతికి చాల దోహదం చేకూరినదని, సింహళ ప్రధాన మంత్రిణి శ్రీమతి సిరిమావో బండారునాయకే, నేటి ఉదయం యిచ్చట అంతర్జాతీయ సామ్యవాద యువజన సంస్థ సమావేశానికి ప్రారంభోత్సవం కావిస్తూ ఉద్ఘాటించారు.

అంతర్జాతీయ సోషలిస్టు యువజన సంస్థ ఎల్లవేళల తటస్థ విధానంపట్ల విశ్వాసం చూపుతున్నట్టు తాను భావిస్తున్నానని, పూర్తి నిరాయుధీకరణ జరగాలని ఆఫ్రికా, ఆసియా, లాటిన్, అమెరికాలలో కొత్తగా స్వాతంత్ర్యం పొందిన దేశాలు పూర్తిగా అభివృద్ధి చెందాలని ఈ అంతర్జాతీయ సంస్థ వాంఛిస్తున్నదని తాను విశ్వసిస్తున్నానని ఆమె పేర్కొన్నారు.

ఈ అంతర్జాతీయ యువజన సంస్థ 1946 లో స్థాపింపబడింది. బొంబాయికి చెందిన రాష్ట్ర సేవాదళ సంఘ సభ్యులు నలుగురు, ఈ సమావేశానికి భారతదేశ ప్రతినిధులుగా హాజరయారు.

సమావేశం జయప్రదం కావాలని కాంక్షిస్తూ నార్వే, ఇజ్రాయిల్ ప్రధానమంత్రులు, ఆస్ట్రియా వైస్ చాన్సలర్, డచ్చి విదేశాంగ మంత్రి సందేశాలు పంపించారు.

పంజాబ్‌లో దుక్క ఇనుము ఫ్యాక్టరీ

నిర్మాణానికి ప్రభుత్వ యోచన

చండీఘర్, ఫిబ్రవరి 8:— ఏటా లక్ష టన్నుల దుక్క ఇనుము ఉత్పత్తి చేయడానికై పంజాబ్ ప్రభుత్వం ప్రభుత్వరంగంలో ఒక ఫ్యాక్టరీని నెలకొల్పగలదని అధికారవర్గాలద్వారా తెలియవచ్చింది.

దీనికి 2నుంచి లేదా 3 కోట్ల రూపాయలు ఖర్చు కాగలవు. నిపుణులతో సంప్రతించిన పిమ్మట ఫ్యాక్టరీ స్థలాన్ని నిర్ణయించడం జరుగుతుంది.

కవిరాజు వర్ధంతి

విజయవాడ, ఫిబ్రవరి 8:— కవిరాజు శ్రీ త్రిపురనేని రామస్వామి చౌదరి 20 వ వర్ధంత్యుత్సవసభ ఈ నెల 10వ తేదీ సాయంత్రం 5 గంటలకు విజయవాడ రామమోహన లైబ్రరీలో జరుగుతుంది. సభకు శ్రీ పాటిబండ్ల అప్పారావు అధ్యక్షత వహిస్తారు. శ్రీ దుగ్గిరాల రాఘవచంద్రయ్య చౌదరి సభను ప్రారంభిస్తారు. శ్రీయుతులు దుగ్గిరాల బలరామకృష్ణయ్య, ఆవుల గోపాలకృష్ణమూర్తి, కొత్త సత్యనారాయణ చౌదరి, ఏలూరి మాధవాచార్యులు, నాగెళ్ళ గురుప్రసాదరావు, శ్రీ శ్రీ డేనియల్‌కవి ప్రభృతులు వక్తలు.

సంగ్రహ ప్రకటనలు

కనపడుటలేదు

సాంబిరెడ్డి, 23సం. మూగ, చెవుడు, చామన చాయ, చెవులకు కుట్టుపోగులు, ముక్కుపోగు, నెత్తిన తెల్లమచ్చ, మతి స్థిమితంలేదు. 4రోజులు నుంచి కనపడటంలేదు. ఇతనిజాడ తెలిపినా, వప్పగించినా రు. 116 — బహుమతి యివ్వబడును. రేజాకుల కోటిరెడ్డి, రెడ్డిపాలెం (పొన్నూ) గుంటూరు శివారు, వయా పెదకాకాని.

కావలెను

Y.R.S. MIDDLE SCHOOL, Rentachintala, Guntur (Dt.).

అనుభవముగల బి. ఎ. బిఇడి. గాని లేక రిజిష్టర్డు హైస్కూలు హెడ్మాష్టరుగాని కావలెను. చేరదలచినవారు దరఖాస్తులు 12-2-63 తేదీలోగా చేరునట్లు పంపవలెను. నర్సరావుపేట డి. ఇ. ఓ. గారికి కూడా ఒక కాపీ పంపవలెను.

పెరుమాళ్ళ శేషయ్య, కరస్పాండెంటు.

వైద్యము

కడుపునొప్పి, తలనొప్పులు, దగ్గులు, స్త్రీల ఋతువ్యాధులు, మేహవ్యాధులు, సుఖవ్యాధులు, నరముల బలహీనత, హిస్టీరియా మొదలైన మొండివ్యాధులకు డాక్టరు ఎస్. ఎస్. రావుగారు నాడిపరీక్షతో వ్యాధిని నిర్ణయించి ఆపరేషన్ లేకుండా వైద్యము చేయుదురు. ప్రతినెలా 10 నుండి 12 వ తేదివరకు

X L లాడ్జి, నేవెల్ హాస్పిటల్‌రోడ్, మద్రాసు 3

13 వ తేది: నెల్లూరు, హోటల్ అజంతా, ట్రంకురోడ్ యందు బసచేయుదురు.

సంప్రదించండి.

హెచ్. ఓ. లావుస్ (ప్రొడక్ట్సు), గుంటూరు—1. ఫోన్: 598.

నోటీసు

తాడేపల్లిగూడెం మునిసిపాలిటి

తాడేపల్లిగూడెం మునిసిపాలిటీ తాలూకు కార్టు స్టాండులు, రిక్షాస్టాండుల లోనూ, మరియు మునిసిపల్ ఏరియాలో తిర్గు లారీల మీదనూ, మేకలు, గొర్రెలు, పందులు, పశువుల వధశాలలలోనూ 1963—64 సం॥రం॥ కు ఫీజువసూలు చేసుకొను హక్కున్నూ, 1963—64 సం. లో పంది ఎరువుతొలగించి, అనుభవించుహక్కున్నూ, మునిసిపల్ ఆఫీసువద్ద ది. 19—2—1963 తేది మధ్యాహ్నము 2 గంటలకు బహిరంగముగా కమీషనరుగారిచే వేలం వేయబడును. ది. 22-12-62 తేదీగల సేలు నోటిఫికేషనులోనిషరతులు వర్తించును. సదరు నోటిఫికేషను కాపీలు దరఖాస్తుపై మునిసిపలు ఆఫీసునుండి పొందవచ్చును.

మరియు యితర విషయములు ఆఫీసు పని చేయుకాలములో తెలుసు కొనవచ్చును.

(సం) పి. బాలకృష్ణారావు, కమీషనరు.

ప్రకటన

ఆకివీడు పంచాయతీ (ప.గో. జిల్లా)

ది. 19—2—63 సం. రం. తేదీ మంగళవారం మధ్యాహ్నం 2 గంటలకు ఆకివీడు పంచాయితీ ఆఫీసు భవనమునందు 1963—64 సం. రంలో ఫీజు వసూలు చేసుకొనుటకు యీ దిగువ వేలంపాటలు బహిరంగముగా శ్రీ ఎగ్జిక్యూటివు ఆఫీసరువారిచే గాని, లేక వారి అనుమతి పొందిన మరొకరిచేగాని వేయబడును.

(1) వారపు సంత (2) రోజువారి మార్కెటు (3) కార్టు స్టాండు (4) కమేళా మరియు యీ దిగువ సుదహరించిన వాటిని సప్లయి చేయుటకు టెండర్లు ఆదేరోజు సాయంత్రం 4 గంటలకు తీసుకొనబడును.

1. పశువుల మేతనిమిత్తం పులవలు, చిట్టు, తవుడు మరియు తెలగపిండి. కట్టవలసిన ధరావత్తు రూ. 15—00
2. లైటింగు నిమిత్తం, తెల్ల కిరసనాయిలు, అగ్గిపెట్టు. కట్టవలసిన ధరావత్తు రూ. 15—00
3. లైటింగు సామానులు. కట్టవలసిన ధరావత్తు రూ. 20—00

రుద్రరాజు కృష్ణంరాజు, ఎగ్జిక్యూటివు ఆఫీసరు.

అమ్మకము

మంచి ఆస్తి. 50 ఎకరముల శ్రేష్ఠమైన రకం మామిడితోట్లు—విజయవాడ సమీపంలో. వివరములకు బాక్సునం. 253 ఎం. ,శేరాఫ్ ఆంధ్రప్రభ, మద్రాసు—2.

టెండరు నోటీసు

గుంటూరు మార్కెట్ కమిటీ గుంటూరు.

దిగువ పనికి సీల్డు టెండర్లు దిగువ సంతకం దారుచే 18—2—63 మ. 2 గం. వరకు ఈ ఆఫీసులో తీసుకొనబడును.

టెండరు షెడ్యూల్సు, స్పెసిఫికేషన్లు, డ్రాయింగులు మార్కెట్టు కమిటీ ఆఫీసులో ఆఫీసురోజులలో ఉ. 10—30 గం: నుంచి సా. 5 గం.వరకు రు 10— చెల్లించి పొందవచ్చును.

సత్తెనపల్లిలో కంట్రైండు ఆఫీసు, గెస్టు రూము నిర్మాణము.

టెండరుషెడ్యూల్సు ఖరీదు రు. 10—
ధరావతుసొమ్ము— రు. 750—
సెక్యూరిటీ డిపాజిట్టు రు. 750—
పని పూర్తి చేయవలసినకాలము 10 నెలలు.

షరా:— (1) పి. డబ్ల్యు. డి. మునిసిపాలిటీలు, హైవేస్‌వద్ద రిజిష్టరు కాబడిన కంట్రాక్టర్లు మాత్రమే పై పనికి టెండర్లు పంపనర్హులు (ఏ లేదా బి.తరగతి కంట్రాక్టర్లు మాత్రమే)

2. కంట్రాక్టు స్వభావము—మార్కెట్టు కమిటీలకు నిర్ణయింపబడిన ఫారములో.

3. టెండరు ఫారములు గుంటూరు మార్కెట్టు కమిటీ ఆఫీసునుంచి ఆఫీసు వేళలలో ఎప్పుడైనా పొందవచ్చును.

4. ధరావతు సొమ్ము "Deposit of local funds—Other funds—Other Misc Funds—Market Committee Funds" జమ క్రింద ఏ గవర్నమెంటు ట్రెజరీలో గాని స్టేట్ బ్యాంకు, గుంటూరులో గాని చెల్లింపవచ్చును.

గుంటూరు 6—2—63. (సం) ఎస్. వెంకయ్య సెక్రటరి

వేలం మరియు టెండరు నోటీసు

చిత్తూరు జిల్లా పుత్తూరు తాలూకా నగరి పంచాయితీ తాలూకు ఈ క్రింద పేర్కొన్న గుత్తలను 1963—64 సంవత్సరమునకు 19—2—63 తేది మంగళవారముసాయంత్రం 2—30 గం.లకు నగరి పంచాయితీ ఆఫీసులో సదరు పంచాయితీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు గారిచేగాని లేక వారి అనుమతిపొందిన మరొకరి చేగాని బహిరంగ వేలము వేయబడును. వివరములు ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును.

1. సంతమార్కెట్టు ధరావత్తు రు.200— (రుసుములు వసూలు చేసికొనుట)
2. దినసరిమార్కెట్టు ధరావత్తు రు. 100 (రుసుములు వసూలుచేసికొనుటకు)
3. బస్సుస్టాండు ధరావత్తు రు. 100— (రుసుములు వసూలుచేసికొనుటకు)
4. జంతువధశాల ధరావత్తు రు. 50— (రుసుములు వసూలుచేసికొనుటకు)
5. కంపోస్టు ఎరువు ధరావత్తు రు. 100—

మరియు ఈ క్రిందివి 1963—64—సం. నకు సప్లయిచేయుటకు సీల్డు టెండర్లు 20—2—63 తేది సాయంత్రము 4 గం:ల వరకుతీసికొనబడి 4—30 గం:లకు తెరువబడును. ధరావత్తు చెల్లించగా పొందిన రసీదుగల టెండర్లే స్వీకరించబడును. ఇతర వివరములు ఆఫీసు పని చేయుకాలములో అడిగి తెలుసుకొనవచ్చును.

1. పంచాయితీ కిరసను దీపములకు కిర్సనాయిల్ సప్లయి చేయుట. ధరావత్తు రు. 25—
2. యాంటీ ఫైలేరియా స్కీముకు ఎం. బి. ఆయిల్ సప్లయి చేయుట. ధరావత్తు రు. 50—
3. వీధులలోని గలీజు ప్రాంతములందు చల్లుటకు కావలసిన సున్నము సప్లయిచేయుట. ధరావత్తు రు. 20—
4. ఆఫీసు ఎద్దులకు గడ్డి, పిండి, తౌడు ఎగ్గిరాలు సప్లయిచేయుటకు. ధరావత్తు రు. 10—
5. వీధులు వూడ్చుటకు కావలసిన టెంకాయ వరకపుల్లలు మరియు గంపలు సప్లయిచేయుట. ధరావత్తు రు. 10—

నగరి పంచాయితీ, 2—2—63. (సం.) జి. సాంబశివయ్యశెట్టి, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

ఏజంట్లు కావలెను

సినిమా వ్యాపారమునకు వాటాదార్లు, వాటాదార్లను చేర్పుటకు కమీషను ఏజంట్లు కావలెను. వివరములకు: విశాఖా మువీస్ లిమిటెడ్, సూర్యభాగ్, విశాఖపట్నం—2.

టెండరు నోటీసులు

మచిలీపట్టణం మునిసిపాలిటి

1963—64 సం. కు స్టేషనరీ, ప్రింటింగు, కన్సర్వెన్సీ, సామానులు, సీరాలు, టీకాలు వేయుటకు, పబ్లిక్ వర్క్సు, పాటరు వర్క్సు మొదలుగాగల వాటికి వలయు సామానులు సరఫరా చేయుటకు సీలువేసిన టెండర్లు కమీషనరుగారిచేగాని వారివల్ల అధికారముపొందిన వారిచేగాని ది 20—2—1963 తేదీ సాయంత్రం 3 గం. ల వరకు అందుకొనబడును. అదే తేదీ సాయంత్రం 3—30 గం. లకు హాజరుగావున్న టెండరుదార్ల సమక్షములో టెండర్లు తెరువబడును. టెండరు షరతులు, తగు తపీలబిళ్లలు అంటించిన కవరుతో మునిసిపల్ ఖజానాలో రూ. 0—25 నయాపైసలు చెల్లించి వ్రాత పూర్వకముగా పొందవచ్చును.

(సం.) ఎం. ఎ. బేగ్, కమీషనరు.

కొత్తపేట పంచాయతీ సమితి

కొత్తపేట పంచాయతీ సమితి గ్రంథాలయములకు రమారమి 4500— రూపాయలు విలువగల పుస్తకములకు ది 20—2—63 వ తేదీ మధ్యాహ్నము 1 గంట వరకు సదరు పంచాయతీ సమితి ఆఫీసులో బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరుగారిచే సీల్డు వేయబడిన కవరులో టెండర్లు స్వీకరింపబడును. అవి మధ్యాహ్నము 3—00 గం. లకు తెరువబడును. ప్రతి ఒక్క టెండరుతోపాటు డిపాజిట్టుగా కొత్తపేట పంచాయతీ సమితి జనరల్ నిధికి కొత్తపేట ట్రెజరీలో రూ. 125— లు చెల్లించి చలానా జతపరచవలెను. వివరములు పంచాయతీ సమితి ఆఫీసునుండి పొందవచ్చును. సరఫరా చేయవలసిన పుస్తకముల జాబితా పొందుటకు 3 రూపాయలు రుసుము చెల్లించవలెను.

(సం.) యం. అన్నాజీరావు, బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు.

పంచాయతీ సమితి, పాలేరు

ఈ దిగువ సుదహరించిన భవన నిర్మాణములకు లంప్సం కంట్రాక్టు పద్ధతిపై సీలువేసిన టెండర్లు శ్రీ పాలేరు బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరుగారిచే ది 18—2—1963 మధ్యాహ్నము 3—00 గంటల వరకు స్వీకరించబడి అదే రోజు మధ్యాహ్నము 3—30 గంటలకు తెరువబడును.

భవన పనుల వివరములు:

1. పంచాయితీ సమితి ఆఫీసు ఎక్స్టెన్షను బిల్డింగు పాలేరువద్ద. ఎస్టిమేటు మొత్తం రూ. 37,000— ప్రథమ ధరావతు రూ. 925
2. రహదారిబంగళా మరమత్తులు, పాలేరువద్ద. ఎస్టిమేటు మొత్తం రూ. 2,400— ప్రథమ ధరావతు రూ. 60—

టెండరు పెట్టదలచినవారు ఒక్కొక్కరు రూ. 10—20 న. పై. (పదిరూపాయిల యిరువది నయాపైసలు) చెల్లించి, దరఖాస్తు పెట్టినయెడల ప్రతిపనికి సంబంధించిన నోటీసు ఫారములు, షెడ్యూళ్లు స్పెసిఫికేషనులు వగైరా పొందగలరు.

టెండర్లు యీ ఆఫీసు నిర్ణయించిన ఫారంలో మాత్రమే స్వీకరించబడును. ప్రతి పనికి ఎదురుగా పై పట్టీలో చూపబడిన ధరావత్తుల పైకము, ఖమ్మం జిల్లాలోనున్న హైదరాబాద్ స్టేటుబ్యాంకులో గాని గవర్నమెంటు ఖజానాలో గాని పంచాయితీ సమితి పాలేరు పేరిట ప్రథమ ధరావతుగా చెల్లించవలెను.

"S. Deposits and Advances (Deposits not Bearing Interest) other deposits of Local Bodies and Private Parties. P.S. Funds, Palair."

ఆ చలానాలో వ్రాసి చెల్లించి అట్టి చలానా రసీదును టెండరుతో జతపరచి దాఖలు చేయవలెను. ఆమోదించు టెండరు దారు మాత్రము సెక్యూరిటీ డిపాజిట్ క్రింద ప్రథమ ధరావతు అంత మొత్తమును మరల కట్టవలెను. టెండరు ఆమోదించువారు ఏ ఒక టెండరునుగాని, అన్ని టెండర్లనుగాని కారణములు చూపకయే నిరాకరించుటకు పూర్తి హక్కును కలిగియుందురు.

షరా— టెండర్లకు సంబంధించిన ఫారములు ది. 12—2—63 నుండి 16—2—63 తేదీల వరకు ఆఫీసు పనిచేయు వేళలయందు పొందవచ్చును.

BLOCK DEVELOPMENT OFFICER, P.S. Block, Palair.

రేడియో

ఆదివారం — ఫిబ్రవరి, 10
శక 1884 మాఘ 21

హైదరాబాద్ - ఎ 405.4 మీ

ఉదయం: 6—30 సుప్రభాత్, 6—35 కార్యక్రమ వివరణ. 6—45 భక్తిరంజని, 6—55 సూక్తి ముక్తావళి, 7—0 తె. వా., 7—15 ప్రస్తుతాంశం, 7—20 సంగీతశిక్షణ, 7—45 శైలజా ఎం. హెచ్. బలేశ్వర్‌కర్: ఖయాల్, 8—15 హైదరాబాద్ బి వలె, 8—40 పిల్లల పాటలు. మధ్యాహ్నం: 12—30 చిత్రజగత్ 1—00 రంగవల్లి, 1—50 తె. వా., 2—00 వాతావరణసూచన, ప్రాదేశిక సుగమసంగీత్, 2—20 బాలవినోదం, 3—00 ఖుర్షీశ్వరి, రేడియో సంక్షిప్త చిత్రం. సాయంత్రము: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—20 సురవాణి, త్యాగానికి ఇదే తరుణం, రూపకం, 7—00 తె. వా., 7—45 హైదరాబాద్ బి వలె, 8—00 చిత్రసీమ, 8—40 శైలజా ఎం. హెచ్. బలేశ్వర్‌కర్: ఖయాల్, 9—45 సుగమసంగీత్, దేశభక్తి పాటలు, 10—00 10—00 శైలజా ఎం. హెచ్. బలేశ్వర్‌కర్: ఖయాల్,

హైదరాబాద్ - బి 89.42 మీ

ఉదయం: 8—15 ఇ. నాగరాజా, వేణి (శిరామశర్మ: వయొలిన్, ఎ. వెంకటేశ్వరరావు మృదంగం. మధ్యాహ్నం 12—30 హైదరాబాద్ ఎ వలె, 2—10 శాస్త్రీయసంగీత్, మదురమణి అయ్యర్, 2—20 హైదరాబాద్ ఎ వలె. సాయంత్రము: 6—00 స్థానిక ప్రకటనలు, 6—2 గ్రామస్థుల కార్యక్రమము, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—30 వాద్యబృందము, 8—00 హైదరాబాద్ ఎ వలె, 10—00 సంగీతామృతం: ఎస్. ఎల్. వసంతకుమారి.

విజయవాడ - 357.1 మీ

ఉదయం: 6—30 శుభోదయం, 6—30 ప్రసార విశేషాలు, 6—45 భక్తిరంజని, 6—55 సూక్తిముక్తావళి, 7—00 తె. వా., 7—15 వేటి విశేషం, 7—20 సంగీత శిక్షణ, 7—30 అమరవాణి, హిందూస్థాన్ విద్యుత్కృత సంస్కృత భాషాసేవ, టి. కె. గోపాలస్వామి అయ్యంగార్, 7—45 త్యాగరాజ కృతిసమామ్నాయం, ఎస్. పినాకపాణి, 8—15 ఫిల్మ్ సంగీతము, 8—30 పాలవెల్లి, పల్లెల కార్యక్రమం. మధ్యాహ్నం: 12—30 ఏస్సార్ హుస్సేన్‌ఖాన్, 1—50 తె. వా. సాయంత్రము: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—20 గ్రామస్థుల కార్యక్రమము, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—30 శ్రీరంగం గోపాలరత్నం, ఎస్. పి. వి. జగన్నాథాచార్యులు: వయొలిన్, క్రొవ్విడి హనుమంతరావు: మృదంగం, ఆప్పవరపు గోపాలం: ఘటం, 8—40 దేశభక్తి గేయాలు, 9—45 లలిత సంగీతం, ఫిమలా రాజగోపాల్, 10—00 తిరుపతి పొన్నారావు: వయొలిన్.

మద్రాస్ - ఎ 416.7 మీ

ఉదయం: 7—05 వాద్యసంగీతం, 7—35 గోటువాద్యం: విలయవిద్వాంసుడు, 8—00 మధురగీతం, 8—15 కె. ఆర్. గణపతి: వేణువు; చిత్తూర్ గోపాలకృష్ణన్: వయొలిన్, కుచేంద్రం కృష్ణన్: మృదంగం. మధ్యాహ్నం: 12—30 కీర్తనమాల, 1—00 హిందుస్థానీ సంగీతము, ఎమ్. జనార్దన్: సితార్, 1—30 గానమంజరి, 1—50 వాతావరణ సూచన, గీతమంజరి, 2—10 వీణ, వేణువు: విలయవిద్వాంసుడు, 2—30 ఎస్. వి. కృష్ణమూర్తి, 3—00 ఇంద్రుడు, కొడుకులు: రేడియో సంక్షిప్త చిత్రం (తెలుగు). సాయంత్రము: 5—30 కె. మ. వెంకట్రామన్, 7—30 ఎస్. కె. కళ్యాణకృష్ణన్ భాగవతార్: వీణ, 8—00 శిక్కిల్, ఎస్. గోవిందరాజన్, 8—30 గౌరీ కుప్పుస్వామి, 9—00 ఎమ్. బాలమురళీకృష్ణ, 9—30 ప్రహ్లాద చరిత్ర హరికథ: పి. సరస్వతీబాయ్.

మద్రాస్-బి 211.3 మీ

ఉదయం: 7—00 తె. వా., 7—15 సంగీత మంజరి, 8—15 మద్రాస్ ఎ వలె, 10—45 ఆటవిడుపు. మధ్యాహ్నం: 1—00 వాద్యగోష్ఠి, 1—40 గీతమంజరి, 1—50 తె. వా., 2—00 మధురగీతం. సాయంత్రము: 6—35 కదంబం, 7—00 తె. వా., 7—15 క్లారినెట్: విలయవిద్వాంసులు, 8—00 మద్రాస్ ఎ వలె, 8—30 మద్రాస్ ఎ వలె.

కిర్లంపూడి చక్కెరమిల్లు అధికార్లకు వీడ్కోలు

పిఠాపురం, ఫిబ్రవరి 5 :— స్థానిక కిర్లంపూడి చక్కెర మిల్లులో సెక్యూరిటీ అండ్ ట్రాన్స్‌పోర్టు అధికారిగా వున్న శ్రీ ఎ. వి. చలపతిరావు మిల్లు ఫోర్మన్ శ్రీ ఎ. వీరాచారి యిక్కడనుంచి బదిలీఅయిన సందర్భంలో వారికి వీడ్కోలు సభ జరిగింది. కార్మికులఅభివృద్ధికి సన్మానితులు మిక్కిలి శ్రమించారని, కార్మికసంఘం అధ్యక్షులు శ్రీ ఎం. భావనాచారి అన్నారు. మిల్లు కార్మిక సంఘంకు మాజీ అధ్యక్షులుగా పని చేసిన శ్రీ చలపతిరావుకు ప్రత్యేక అభినందనలు చెప్పారు.

బందరులో రాజకీయబాధితుని నిరాహారదీక్ష

బందరు, ఫిబ్రవరి 5 :— దివి తాలూకా నరసాయపాలెం రాజకీయబాధితుడు శ్రీ కొల్లి సీతారామయ్య జనవరి 31 వ తేదీ రాత్రి నుండి నిరాహారదీక్ష పూని, జిల్లా కలెక్టరు ఆఫీసు వరండాలో —జిల్లా ట్రెజరీకి ఎదురుగా మకాం చేస్తున్నారు.

తనకు లోగడ ప్రభుత్వం యిచ్చిన అయిదు ఎకరాల భూమి రద్దుచేస్తూ, ప్రభుత్వం యిటీవల జారీ చేసిన ఉత్తరువులను గురించి ముఖ్యమంత్రి పేర ఆయన కరపత్రాలు ప్రకటించి పంచిపెడుతున్నారు. జిల్లాకలెక్టరు శ్రీకరీం ఆయనవిషయం రాష్ట్రప్రభుత్వానికి ఎరుక పరిచారు. శ్రీ ఎస్. పేములు (కలెక్టర్ జనరల్ పి. ఏ.) శ్రీ సీతారామయ్యను కలుసుకుని సమస్యాపరిష్కారానికి యిది మార్గము కాదనీ, కోర్టు ద్వారా పరిష్కరించుకోవచ్చుననీ, సలహా యిచ్చారు. కలెక్టరు ఆఫీసులో గాక, తన కార్యక్రమానికి మరొకచోటు ఏర్పాటు చేసుకోవలసిందని చెప్పారు.

నెల్లూరు జిల్లాలో పంటల నష్టం

శిస్తు రెమిషన్‌కు అభ్యర్థన

ఇందుకూరుపేట, ఫిబ్రవరి 5 :— నెల్లూరు జిల్లా రైతు సంఘ కార్యవర్గ సభ్యులు శ్రీ బి. శంకరయ్య నెల్లూరు జిల్లా రైతుల సంఘం కార్యదర్శి శ్రీ పి. దశరథరామయ్య దిగువ ప్రకటనను చేస్తున్నారు:—

''నెల్లూరు జిల్లాలో ప్రధానంగా నెల్లూరు, కోవూరు, తాలూకాలలో 2 లక్షల 30 వేల యకరాలకు పైగా సాగు అవుతున్నది. ప్రతి సంవత్సరము సగటున ఎకరానికి 25 తూములు అంటే 2 లక్షల టొంబై వేల పుట్ల ధాన్యం పండేది. సదరు ధాన్యం విలువ సగటున పుట్టి 1 టికి 325 రూపాయలు లెక్కన ధర వేసుకుంటే 9½ కోట్ల రూపాయలు రైతులకు ఆదాయం వచ్చేది.

''ఈసంవత్సరము అధికవర్షాలవల్ల విపరీతంగా తెగుళ్ళు వచ్చి, పంటలు పోయినవి. నాలు వసంతు 58 వేల యకరాల మాగాణిలో ఎకరానికి 20 తూములు, (8½ క్వింటాళ్ళు) వంతున నాల్గవ వంతులో ఎకరానికి 10 తూములు 1 లక్ష, పది వేల ఎకరాలలో ఎకరానికి ఒక తూము మొదలుకుని 5 తూములు లోపల పండినవి. అంటే 2 లక్షల ముప్పైవేల ఎకరాలలో ఒక లక్షా పిఫ్టై వేల పుట్లు పండినవి. 325 రూ. పుట్టికి ధర వేసుకుంటే 4 కోట్ల డెబ్బై ఐదు లక్షలు రూపాయల పంట యీ సంవత్సరము పండినది. క్రిందటి సంవత్సరానికి 4 కోట్ల 75 లక్షల రూపాయల ధాన్యం యీ సంవత్సరం రైతులకు తగ్గిపోయింది. డెల్టాలోనేగాక, నాన్‌డెల్టాలో కొన్నివేల పుట్ల ధాన్యము పండకుండా పోయినది.

''నాట్లు, కోత, కలుపు, ఎరువులు, కలిసి, ఎకరానికి ఖర్చులు రైతుకు 10 తూములు ధాన్యం ఖర్చు అయినవి. అందువల్ల 1 లక్షా, పదహారు వేల ఎకరాలు రైతులకు తీరనినష్టం యీ సంవత్సరము కలిగింది. 'పెట్టిన వ్యవసాయ ఖర్చులు కూడా రాలేదని రైతాంగం దిగులుపడి నిరుత్సాహంతో ఉన్నారు. పైగా శిస్తులు పెరుగుట, వ్యవసాయ వస్తువులు, నిత్య జీవితావసర వస్తువులు ధరలు విపరీతంగా పెరిగినందున చాలా బాధపడుచున్నారు రైతులు.

''కౌలుదార్లలో నూటికి 50 మందికి వ్యవసాయ ఖర్చులు కూడ రాలేదు. అందువల్ల కౌలుధాన్యం కొలవలేకున్నారు. ఆసాములు మాత్రం ధాన్యం అంతా కొలవమంటున్నారు. ఈవిధంగా కౌలుదార్లు కౌలుకు యిచ్చినవారిమధ్య తీవ్రమైన ఘర్షణ ప్రారంభమైనది. యిట్టి పరిస్థితులలో ఆంధ్రప్రదేశ ప్రభుత్వంవారు రైతుల పంటల నష్టాన్ని గుర్తించి ఈ క్రిందిచర్యలు తీసుకుని, రైతాంగమునకు సహాయపడవలసిందిగా కోరుచున్నాను.

''ఎకరానికి 5 తూములలోపల పండిన రైతులకు వెంటనే కరణాలచేత లెక్కలు తీయించి పూర్తి శిస్తు రెమిషను యివ్వాలి.

''10 తూముల లోపల ఎకరానికి పండిన రైతులకు అర్ధశిస్తు రెమిషను యిప్పించాలి. లేక వచ్చే సంవత్సరానికి వసూలు వాయిదావేయాలి.

''పంటలు పోయిన రైతులకువ్యవసాయ ఖర్చులకు గాను విరివిగా అప్పులు వడ్డీ లేకుండా యిప్పించాలి.

''పూర్తిగా పంటలుపోయినగ్రామాలలోకరువు పనులు కల్పించాలి. పశువులకు గడ్డి సరఫరా చేయాలి.

''కౌలుదార్లు, కౌలుకిచ్చినవారైతులమధ్య వచ్చే తగాదాలకు రివిన్యూఅధికార్లద్వారా రాజీచేయాలి.''

నెల్లూరులో సమాజవికాస కేంద్రం

నెల్లూరు, ఫిబ్రవరి 6:— జాయింట్ కలెక్టర్ శ్రీ ఎస్. ఆర్. శంకరన్ నెల్లూరులో ప్రభుత్వ పాలిటెక్నిక్ సంస్థ దగ్గర సమాజ వికాస కేంద్రానికి ప్రారంభోత్సవం చేశారు. ప్రిన్సిపాల్ శ్రీ సి. బి. గుప్త సభకు అధ్యక్షత వహించారు.

ఈ కేంద్రం జనసామాన్యానికేకాక విద్యార్థులకు అధ్యాపకులకు దేశాభివృద్ధికి సంబంధించిన విషయాలలో విషయపరిజ్ఞానం కలిగించడానికి కృషిచేస్తుంది. ఈ కృషి బహిరంగ సభలు ఏర్పాటు చెయ్యడంద్వారా, ఆ విషయానికి సంబంధించిన సాహిత్య ప్రచురణ, పంపకంద్వారా జరుగుతుంది.

ప్రిన్సిపాల్ శ్రీ సి. బి. గుప్త కలెక్టర్‌కు స్వాగతం పలుకుతూ, 'విద్యార్థులు ప్రథమ చికిత్సలో శిక్షితులు కావాలి. వారు ఎన్.సి.సి.లో చేరారు. తుపాకీ కాల్పులు చెయ్యడానికి వారు సంసిద్ధులయి వున్నారు. వారు రక్షణనిధికి నియామకంగా విరాళీలిస్తున్నారు. పొదుపు అలవరచుకొంటున్నారు'' అని చెప్పారు.

కలెక్టర్ ప్రారంభోత్సవం చేస్తూ విద్యార్థులకు దేశరక్షణ బాధ్యత కలిగించినందుకు అధ్యాపకవర్గాన్ని అభినందించారు.

ఇంజనీరింగ్ విద్యార్థి సంఘం కార్యదర్శి శ్రీ కె. చలపతిరావు వందన సమర్పణ చేశారు.

బాలభటదళ సమావేశం

వి. ఆర్. హైస్కూలులో నెల్లూరు జిల్లా స్కౌట్లు, గైడ్ల సభ శనివారం జరిగింది. ఆత్యయిక పరిస్థితిని గురించి చర్చించడమే ఈ సభ ముఖ్యోద్దేశం. నెల్లూరుజిల్లా భారత స్కౌట్లు, గైడ్ల అధ్యక్షుడు శ్రీ జి. విశ్వనాథరావు సభకధ్యక్షతవహించారు.

అసోసియేషన్ కార్యదర్శి శ్రీ కె. ఎన్. సుందరరాజారావు ఉన్నితోజవాన్‌కోసం స్వెట్టర్లు సాక్సుకుట్టడం నేర్చుకోవలసిందిగాసలహాయిచ్చారు. ఉన్ని ప్రభుత్వం సప్లయి చెయ్యగలదన్నారు. మార్చింగ్, డ్రిల్లు, స్కౌటు కార్యక్రమాలలో విద్యార్థులకు శిక్షణ నివ్వవలసిందిగా విద్యాసంస్థల అధిపతులకు ఆయన విజ్ఞప్తి చేశారు.

బందరు కాలేజీ లెక్చరర్ శ్రీ సి. శివశంకరశాస్త్రి మృతి

బందరు, ఫిబ్రవరి 4:— బందరు హిందూ కళాశాల లెక్చరరు శ్రీ సి. శివశంకరశాస్త్రి నిన్న తెల్లవారుజామున ప్రభుత్వ ఆసుపత్రిలో మరణించారు. ఈయన వయస్సు 37 సంవత్సరాలు. కొద్దిరోజులక్రితం, లివర్ సంబంధమైన జబ్బు చికిత్స నిమిత్తం వీరిని ఆసుపత్రిలో చేర్చారు.

కిటితి (విశాఖజిల్లా) బ్లాక్ కార్యాలయంలో ఇటీవల దళపతుల శిక్షణ జరిగిన సందర్భంలో తీసిన ఛాయాచిత్రం

పోలీసులథియేటర్‌కు ప్రారంభోత్సవం

వరంగల్లులో

వరంగల్లు, ఫిబ్రవరి 5 :— ఇక్కడ హనుమకొండలో జిల్లా సాయుధ పోలీసుల ఓపెన్ ఎయిర్ థియేటరుకు వరంగల్ రేంజి పోలీసు డిప్యూటీ ఇన్‌స్పెక్టరు జనరల్ శ్రీ సి. బి. పాటిల్ మొన్న ప్రారంభోత్సవం చేశారు.

శాంతిభద్రతల పరిరక్షణార్థం పోలీసులకు సుశిక్షణ, సచ్ఛీలం, దేహబలం అత్యంత అవసరం అని ఆయన అన్నారు. పోలీసులకు విధినిర్వహణలో ప్రజలు సాయపడాలనికూడా ఆయన వక్కాణించారు.

ఓపెన్ ఎయిర్ థియేటర్ల వంటివి పోలీసులకు, ప్రజలకు సన్నిహితం ఏర్పరచి అన్యోన్య సహకారానికి తోడ్పడగలవని కూడా ఆయన అన్నారు. కాగా, యీ ఓపెన్ ఎయిర్ థియేటరు కార్యక్రమాలు కేవలం పోలీసులకు మాత్రమే కేటాయింప బడరాదని, ప్రజలు కూడా పాల్గొనేందుకు అవకాశం ఉండాలనీ, ఆయన అన్నారు. ప్రదర్శనలు సంస్కారప్రదంగా ఉండాలనికూడా ఆయన వక్కాణించారు.

ఓపెన్ ఎయిర్ థియేటరు బాలలపార్కు, శ్రమదానంతో పోలీసులు నిర్మించుకున్నారని వరంగల్ పోలీసు సూపరెండెంటు శ్రీ సుశీలకుమార్ అన్నారు.

శ్రీమతి యిందుమతి పాటిల్ బాలల పార్కుకు ప్రారంభోత్సవం చేశారు. ఓపెన్ ఎయిర్ థియేటరు లో శ్రీ వేణుమహదేవ్ ఏకపాత్రాభినయం యితర ప్రదర్శనలు జరిగినవి.

డి. ఎస్. పి. శ్రీ దేవేంద్రరావు వందన సమర్పణ చేశారు. (వ.వి.)

కాకినాడలో అమరవీరుల సంస్మరణోత్సవం

కాకినాడ, ఫిబ్రవరి 5:—''యావత్ ప్రపంచానికే మార్గ దర్శకుడైన మహాత్ముని పదిహేనవ వర్ధంతి అమరవీరుల సంస్మరణదినంగా పరిగణింపబడుచున్నది. దేశ స్వాతంత్ర్య సమరరంగంలో తమ అసువులను బలిగావించిన వీరులందరికీ దేశం నలుమూలలా శ్రద్ధాంజలులు ఘటింపబడుచున్న మహాపర్వదినమిది. నేటి ఉదయం పదకొండు గంటలకు అమరవీరులస్మృతి చిహ్నంగా రెండు నిముషాలపాటు మనమంతా మౌనమును వహించవలసి యున్నది'' అంటూ జనవరి 30 వ తేదీని జరిగిన గాంధి వర్ధంతి సభకధ్యక్షత వహించిన కాకినాడ ఫస్టుక్లాసుబెంచి ఆనరరీ మేజిస్ట్రేట్ శ్రీ రమణశ్రీ వాక్రుచ్చి పూజ్యబాపూజీ చిత్రపటానికి పుష్పమాలలు వేశారు.

సభికులందరూ సరిగా ఉదయం గం. 11 లకు రెండునిమిషాలపాటు శిరవంబువంచి మౌనం వహించారు. త్యాగధనులైన అమరవీరుల క్షాత్రధర్మయశస్సును జ్ఞప్తి చేస్తూ, 'కవిరాజ' శ్రీ ఉప్పాడ రాజారావు (ఆంధ్రాధ్యాపకులు, శ్రీవెంకటేశ్వర కళాశాల, న్యూఢిల్లీ) రచించిన పద్యములను కళాకారులు పఠించారు.

శ్రీమతి ఆదిత్య సౌభాగ్యలక్ష్మి ప్రసంగిస్తూ, గత 15 సంవత్సరాలనుంచి మహాత్ముడు మనమధ్య లేనికొరతను వ్యక్తంచేసి, అడుగునపడి నలిగి పోతున్న జాతుల సముద్ధరణము, దారిద్ర్య నిర్మూలనము, గాంధిజీకి ప్రియతములైన ప్రత్యేక సమస్యలంటూ వచించారు. తాము రచించిన ''అమరవీరులు — ఆంధ్రయోధులు'' అన్న గేయాన్ని ఉత్సుకతతో గానంచేశారు. భారతీయులకు ప్రజాస్వామిక స్వాతంత్ర్యాన్ని సముపార్జించి పెట్టిన పూజ్యబాపూజీ పుణ్యస్మృతికి తమశ్రద్ధాంజలులనూ, మృతవీరులకు జోహారులనూ ఆంధ్రకళాపరిషత్ సభ్యులు అర్పించారు.

కాకినాడ వల్లభాయివీధిలోని విశ్వకళా భవనమందు స్థానిక ఆంధ్ర కళాపరిషదాధ్వర్యంలో యీ అమరవీరుల దినం నిర్వహించబడింది.

అభివృద్ధి కార్యకలాపములతోపాటు, దేశరక్షణ కృషికూడ ఉత్సాహవంతంగా సాగించాలని కవులు, కళాకారులు, పండితులు, పాత్రికేయులు యీ పూనికలో ప్రముఖభూమిక వహించి ప్రజానీకాన్ని ముందుకు నడిపించాలని అధ్యక్షులు ఉద్బోధించారు.

పాపరాజ్కవి, శ్రీయుతులు వై. వి. యస్. కృష్ణంరాజు, జె. జె. శామ్యూయెల్ ప్రభృతులు రచించిన గేయములను సభాప్రారంభమందు పఠించారు. పరిషత్ మహిళాసభ్యులు జాతీయగీతములనుపాడి, సభికులను ఉత్తేజితులను గావించారు. శ్రీమతి సి. వి. బి. దేవి జనగణమన గానంతో సభముగిసింది.

కృష్ణాజిల్లా పెడననగల్లు పరిషదున్నత పాఠశాలలో శ్రీ డి. లక్ష్మణరావు అధ్యక్షతను శ్రీ స్వామి వివేకానందజయంత్యుత్సవము జరిగింది. పాఠశాల యందలి వివిధ సంఘాలు స్వామికి పుష్పాంజలి సమర్పించినవి. ప్రధానోపాధ్యాయులు శ్రీ అప్పారావు వివేకానంద జీవిత విశేషములుగూర్చి ఉపన్యసించారు.

'విచ్ఛిన్నకర శక్తులను ప్రతిఘటించాలి'

బందరులో కాంగ్రెసు కార్యకర్తలకు శ్రీ డి. సంజీవయ్య ప్రబోధం

బందరు, ఫిబ్రవరి 5 :— అఖిలభారత కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ డి. సంజీవయ్య కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో ముచ్చటిస్తూ, ఇలా చెప్పారు.

''నేటి అత్యవసర పరిస్థితిలో ప్రభుత్వం తలపెట్టిన కార్యక్రమాలకు కార్యకర్తలంతా శక్తివంచన లేకుండా సాయపడాలి. మనలో మనకు ఉన్న విభేదాలను విస్మరించి, వాఙ్మనః కర్మలలో క్రమశిక్షణతో వ్యవహరించాలి. భారత ప్రజల ధైర్య స్థైర్యాలకు దెబ్బ తగలేలగా కొన్ని రాజకీయ పార్టీలవారు చేస్తున్న ప్రయత్నాలను నిరోధించడానికి కార్యకర్తలు నడుం కట్టాలి. ప్రజల భయసందేహాలను, సమస్యలను తీర్చడానికి ప్రయత్నించేసి, ప్రజా విశ్వాసం చూరగొనాలి.

''అలీనవిధానం, ప్రజాస్వామ్యం, సోషలిస్టు విధానం, విషయాలపై జనసంఘం, స్వతంత్ర పార్టీలు చేసే ప్రచారాన్ని ఖండిస్తూ కాంగ్రెసు సంఘాలు వెంటనే ప్రచారం సాగించాలి. నిధిసేకరణలో, బంగారు, రక్తదానం, సైనిక సమీకరణలలో కార్యకర్తలు హెచ్చుశ్రద్ధ వహించాలి.''

మంత్రి శ్రీ కొత్త రఘురామయ్య కూడ ప్రసంగించారు.

లక్కవరపుకోటలో దళపతుల శిక్షణ శిబిరం

లక్కవరపుకోట, ఫిబ్రవరి:— లక్కవరపు కోట సమితి దళపతులశిక్షణ శిబిరము లక్కవరపుకోట జూనియర్ బేసిక్ పాఠశాల ఆవరణలో యిటీవల అయిదు రోజులు షేక్ సయ్యద్ మస్తాన్ (యస్. ఇ.ఓ.) పర్యవేక్షణలో నిర్వహింపబడింది. 26 గురు శిక్షణ పొందారు.

శ్రీ టి.నరసింహారావు (బి. డి. ఓ.) శిబిరమును ప్రారంభించి, పతాకావిష్కరణ గావించి ఇటీవల చైనా దురాక్రమణ మూలంగా యేర్పడిన విపత్కర పరిస్థితిని యెదుర్కొనడానికి గ్రామీణ స్వచ్ఛంద దళముల ఆవశ్యకతను, నిర్వహణ కార్యక్రమములను గురించి చెప్పారు. శరీర వ్యాయామము, శ్రమదాన కార్యక్రమము, ప్రథమ చికిత్స, పారిశుద్ధ్యము, నవీన వ్యవసాయ పద్ధతులు మత్స్యపరిశ్రమ, పశుగణాభివృద్ధి, సాంఘిక విద్య, సహకారము, పంచాయితీల విధులు, విద్యా ప్రాముఖ్యత, గృహవైద్యము మొదలుగాగల విషయములపై శిక్షణ యివ్వబడినది. శిక్షణ తరగతులయందు ఆ యా విషయములకు సంబంధించిన విస్తరణాధికారులు ఉపన్యాసించారు.

శిక్షణానంతరమున దళపతులు వలంటీర్ల దళముల నేర్పరచుట, మొదలగు విషయములను విధులను కేంపుఆఫీసరుగారికి తెలియచేసి, వారివద్దనుండి ప్రమాణ స్వీకారమును శిబిరాన్ని సమక్షమున తీసుకున్నారు.

ఏలూరులో రామకోటి ఉత్సవాల కార్యక్రమం

ఏలూరు, ఫిబ్రవరి4:— ఏలూరులోని రామకోటి ఉత్సవాల సందర్భంలో 9 వ తేదీ ఉపన్యాసకులు: శ్రీయుతులు కాశీభొట్ల కామేశ్వరరావు, హరికథకులు: శ్రీమతి వై. సుశీలాదేవి, శ్రీమతి సోలూరి సరోజినీదేవి, శ్రీ ములుకుట్ల సదాశివశాస్త్రి. 10 వ తేదీ ఉపన్యాసకులు: శ్రీయుతులు భాష్యం అప్పలాచార్యులు, మానాప్రగడ శేషశాయి, హరికథకులు: శ్రీమతి వై. సుశీలాదేవి, శ్రీ ములుకుట్ల సదాశివ భాగవతార్, శ్రీ పాడుగు పాండురంగదాస్. 11 వ తేదీ ఉపన్యాసకులు: శ్రీ విద్యానందస్వామి, శ్రీ కల్లూరి వీరభద్రశాస్త్రి, హరికథకులు: శ్రీ పాడుగుపాండురంగదాసు, శ్రీమతి ఆర్. దుర్గాంబ, శ్రీమతి బి. భ్రమరాంబ. 12 వ తేదీ ఉపన్యాసకులు: శ్రీ కల్లూరి వీరభద్రశాస్త్రి, విద్యానందస్వాములవారు. హరికథకులు: శ్రీ కూచిభొట్ల కోటేశ్వరరావు, శ్రీ కోటసచ్చిదానందశాస్త్రి. 13 వ తేదీ హరికథకులు: శ్రీ పెద్దింటి సూర్యనారాయణదీక్షితదాసు, శ్రీ కోటసచ్చిదానందశాస్త్రి.

అంతర్వేది ఉత్సవాలకు ప్రత్యేక బస్సు సౌకర్యాలు

పాలకొల్లు, ఫిబ్రవరి 7:— అంతర్వేది ఉత్సవాల సందర్భంలో రోడ్డు ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్‌వారు నర్సాపురం నుంచి ఈజిల్లాలో వివిధ ప్రాంతాలకు ప్రత్యేక బస్సు సదుపాయాలు చేశారు. వేంకొలది యాత్రికులు సుఖంగా ప్రయాణం చేశారు. రైల్వేవారు కూడా ప్రయాణికులకు ప్రత్యేక సదుపాయాలు కల్పించారు.

బాపట్లతాలూకాలో వరిపంట నష్టం

శిస్తురెమిషన్‌కు అభ్యర్థన

బాపట్ల, ఫిబ్రవరి 8— బాపట్ల తాలూకాలో ఈ సంవత్సరం కురిసిన అధిక వర్షాలవల్ల వచ్చిన వరదలవల్ల ప్రతి రైతు తన భూమి రెండుసార్లు నాటవలసి వచ్చింది. అదిగాక వరి పంటకువచ్చే సమయంలో కోడువ్యాధి సోకింది. ఈ రెండుకారణాల వల్ల మామూలుగా గత సంవత్సరాలలో 20 నుండి 15 బస్తాలు వరిధాన్యం పండే యకరం మాగాణిలో ఈ సంవత్సరం నాలుగునుంచి ఒక బస్తా వరకు ధాన్యం పండింది. ప్రతిసంవత్సరం రైతుకు యకరానికి వ్యవసాయ ఖర్చులు సుమారు రూ. 150— అవుతూ వుండేవి. సంవత్సరం జరిగిన వైపరీత్యాలవల్ల వ్యవసాయ ఖర్చులు యకరానికి సుమారు రు. 300—వరకు అయినవి.

పరికోతలప్పుడు రెవిన్యూ అధికారులు అచ్చటచ్చట పైరును చూసి యకరాకు 10 నుండి 15 బస్తాలవరకు ధాన్యం పండవచ్చునని అంచనా వేశారు. ఈ అవాస్తవిక అధిక అంచనావల్ల రైతుకు ప్రభుత్వంనుండి వచ్చే భూమిశిస్తు రెమిషన్ పోయింది. అదిగాక ఈ సంవత్సరం భూమిశిస్తు కూడా పెంచబడింది. కొన్ని గ్రామాలలో రక్షణనిధికి యకరాకు కొంతచొప్పున రైతులవద్దనుండిగూడా నిర్బంధంగా వసూలు చేయబడుచున్నట్లు తెలియవస్తున్నది. ఈ పరిస్థితులలో రైతుస్థితి మూలిగేనక్కపై తాటికాయపడిన చందంగా వుంది. రైతు ఈ సంవత్సరం వ్యవసాయ ఖర్చులకు పెట్టిన ఖర్చుతో మూడవవంతు అయినా ఫలసాయంవల్ల వచ్చునట్లు లేదు.

బాపట్లకు తూర్పు, ఉత్తర, పడమర ప్రాంత గ్రామాలలో మాగాణి భూములలో ప్రతి దుబ్బులోను యేవో తెల్లని పురుగులు కనుపిస్తున్నవి. ఈ క్రొత్తపురుగు యేమిటో అర్థంగాక రైతులు ఆందోళన చెందుతున్నారు. సస్యరక్షణశాఖవారు యీ దుబ్బులను పరిశీలించి ఆ పురుగు నివారణోపాయం రైతులకుతెలియజేయటం ఎంతోఅవసరం.

సరిపిళ్ళ ఆయినవి గాబట్టి అధికారులు తిరిగి పంటయెంత పండినదీ లెక్కలుకట్టి రైతులకు శిస్తు రెమిషను యిచ్చి సహాయపడటం అవసరమని యిక్కడివారు ఆందోళన చేస్తున్నారు.

ప్రబంధవాఙ్మయం-స్వారోచిష సంభవం ఆవిష్కరణ

గుడివాడ, ఫిబ్రవరి 5:— స్వర్గీయ శ్రీ కాటూరి వెంకటేశ్వరరావుకు విస్సకోట మాధవరావు కృతి ఇచ్చిన ''ప్రబంధ వాఙ్మయపరిశీలన స్వారోచిష సంభవము'' గత 27 వ తేదీని విజయవాడ రేడియో ఆంధ్ర గీర్వాణ సారస్వత కార్యక్రమ నిర్వాహకులు శ్రీ కేశవ పంతుల నరసింహశాస్త్రి ఆవిష్కరించారు. సభ వెంకటేశ్వర కళామందిరంలో డాక్టర్ టి. వెంకటేశ్వరరావు అధ్యక్షతను జరిగింది. ఈ సందర్భంలో శ్రీయుతులు మాచిరాజు వెంకటకృష్ణశర్మ, వేదం రామప్రభువు, రాచకొండ నరసింహమూర్తి మాట్లాడారు. శ్రీ కాకాని నరసింహారావు, శ్రీ తుమ్మలపల్లి శివరావు పద్యాలు చదివారు. కవి కుమారుడు శ్రీ విజయసారధి తమ కృతజ్ఞత తెలియజేశారు. మహోపాధ్యాయ శ్రీ వెంపరాల చినరామస్వామి అభినందనములతో సభ ముగిసింది.

'విద్యార్థులు దేశసేవా దీక్ష వహించాలి'

శ్రీ కల్లూరి చంద్రమౌళి ప్రబోధం

గుంటూరు, ఫిబ్రవరి 7:— విద్యార్థులు తమ విద్యాభ్యాసానంతరం తమ శ్రేయస్సుకోసమే గాక దేశ సేవకై కృషి చేయాలని మంత్రి శ్రీ కల్లూరి చంద్రమౌళి యిక్కడ విద్యార్థులకు ఉద్బోధించారు.

శ్రీ చంద్రమౌళి ఏకాదండయ్యపంతులు హాలులో హిందూకళాశాల కమిటీ అధ్యక్షులు శ్రీ మాధవపెద్ది హనుమంతరావు కమిటీ సభ్యులు శ్రీ అక్కెనప్రగడ లక్ష్మీనారాయణరావు, శ్రీ ఆర్. లింగన సోమయాజి చిత్రపటాలను ఆవిష్కరించారు.

కళాశాల ప్రిన్సిపాలు శ్రీ వల్లభజోస్యుల సుబ్బారావు శ్రీ చంద్రమౌళికి స్వాగతం చెబుతూ ఈ ముగ్గురి జీవితాలు యువకులకు మార్గదర్శకమని అన్నారు.

శ్రీ కలవగుంట నరసింగరావు సభకధ్యక్షత వహించారు. ఆయన ఈ ముగ్గురు మేధాశక్తివల్ల, స్వయంకృషివల్ల తమతమ వృత్తులలో అగ్రస్థానం వహించగలిగారని, ఈ కళాశాల అభివృద్ధికి నిర్విరామ కృషి చేశారని అభినందించారు.

శ్రీ చంద్రమౌళి సేవాతత్పరులైన ఈ ముగ్గురి చిత్రపటాలను ఆవిష్కరించే అవకాశం తనకు చాలసంతోషంగా వుందనీ, వీరు ఈ కళాశాల అభివృద్ధికి ముఖ్యకారకులని అన్నారు.

ప్రస్తుత కాలంలో పాఠశాలలలో క్రమశిక్షణ క్షీణించే రోజుల్లో కూడా ఈ కళాశాల విద్యార్థులు సత్ప్రవర్తకులవు తున్నందుకు కళాశాల ప్రిన్సిపాలు శ్రీ సుబ్బారావును అభినందించారు.

శ్రీ లింగన సోమయాజులు సమాధానమిస్తూ ఈ పాఠశాలతో నాలుగు తరాలనుంచి తమ కుటుంబానికి సంబంధం వున్నదని, వారి మనుమలు వరకు ఇక్కడే చదివారని, ఐదవతరం వారు కూడా వారి జీవితకాలంలో చదవగా చూడాలని ఆసక్తి వున్నదని, ఏదోవిధంగా ఈ సంస్థకు సేవచేసే భాగ్యం గలిగినందుకు సంతోషం ప్రకటించారు.

శ్రీ అక్కెనప్రగడ లక్ష్మీనారాయణరావు మాట్లాడుచు ఈ పాఠశాలలో చేరినందున విద్యాబుద్ధులు నేర్చుకొని సత్ప్రవర్తన నలవరచుకున్నానని, జీవితంలో ఒక స్థాయికి రావడానికి ఈ పాఠశాల కారణమని అన్నారు.

శ్రీ హనుమంతరావు సమాధానమిస్తూ ఈ హైస్కూలులో చదివే రోజుల్లో తమకు పాలకవర్గం అధ్యక్షులు గావాలని కోరిక వుండేదని, ఆ కోరిక ఇప్పుడు నెరవేరిందని, ఆరోజుల్లో పాలకవర్గం వారినిచూస్తే ఉపాధ్యాయులు, విద్యార్థులు అతి భయభక్తులతో మెలగేవారని అన్నారు. ఈసంస్థలు సరిగా నడవడానికి విద్యార్థులు, తలితండ్రులు, ఉపాధ్యాయులు సహకారమే కారణమని, వారికి కృతజ్ఞత తెలియచేశారు.

ఇంగ్లీషు లెక్చరర్ శ్రీ వై. ఎస్. ఆర్. చంద్రన్ వందన సమర్పణ చేశారు.

గుంటూరులో బొబ్బిలి నాటకం

గుంటూరు, ఫిబ్రవరి 4:— గత 30 వ తేదీని యిక్కడ ఏకా దండయ్యపంతులుహాలులో బొబ్బిలి యుద్ధ నాటకం ప్రదర్శింప బడింది. శ్రీ జె. మాధవరామశర్మ ప్రదర్శనకు ప్రారంభోత్సవం చేశారు.

ఈ నాటక ప్రదర్శనం ఆంధ్రవిజ్ఞాన లలితకళాపరిషత్ ఆధ్వర్యాన జరిగింది. పరిషత్ కార్యదర్శి శ్రీ యం. రామలింగేశ్వరరావు స్వాగత వచనాలు పలికారు. ఉగాదినుంచి వారంవారం సంస్కృతి, కళలు, నాటకం, సంగీతంపై సమావేశాలు జరపడానికి సంగీతంలో, నృత్యంలో శిక్షణ తరగతులు నిర్వహించడానికి పరిషత్ సంకల్పించిందని కార్యదర్శి తెలియజేశారు. నాటకం ప్రదర్శించినవారు శ్రీ నటరాజ నాట్యమండలివారు.

పిడుగురాళ్ళలో వీరుల సంస్మరణోత్సవం

పిడుగురాళ్ళ, ఫిబ్రవరి 5 :— స్థానిక అభ్యుదయ కళా సమితి ఆధ్వర్యమున స్వాతంత్ర్య సమరంలో అసువులు అర్పించిన అమరవీరుల సంస్మరణార్థంపూజ్యబాపూజీస్మృత్యర్థంవీధులలో ఎక్కడివారక్కడ లేచి రెండు నిముషములు మౌనం వహించారు. తరువాత శ్రీ మాధవపెద్ది, శ్రీ ఎం. పి. చంద్, రఘుపతిరాఘవ రాజారాం ప్రార్థనగీతం పాడారు. సాయంత్రం శ్రీ ఎస్. అంజనేయులు రెడ్డి (సమితి ప్రెసిడెంటు) అధ్యక్షతను బహిరంగసభ జరుపబడింది. రెవరెండు ఫాదర్ రాయన్న శ్రీ టి. కోదండరామయ్య (హెడ్ మాస్టర్) తదితరులు ప్రసంగించారు.





''ఎడిసన్'' ఎలెక్ట్రికల్ అప్లయన్సెస్
ఖరీదు ఎక్కువైనా దీర్ఘకాలం పనిచేయును. దేశమంతటా అమ్మబడుతున్నవి.
ఆంధ్రప్రదేశ్ కోస్తా జిల్లాలకు సేల్సు రిప్రజెంటేటివులు:
ఆనంద్ ఏజన్సీస్,
గాంధినగర్ పి. ఓ. విజయవాడ-3,

మీ అభిమాన పాత్రమైన కాల్గేట్ డెంటల్ క్రీమ్, కాల్గేట్ టూత్ పౌడర్ సక్రమంగా మీకు అందడంలో తాత్కాలికంగా యిబ్బంది కలుగవచ్చు. మీ ఒక్కరూ ఆవశ్యకంగాని ఒక పరిస్థితివల్లయిలా అవుతున్నది. ప్రస్తుతంకొంత కాలంవరకూ మీ కాల్గేట్ డెంటల్ క్రీమ్ ట్యూబు, మరియు కాల్గేట్ టూత్ పౌడరు డబ్బా ఎక్కువ కాలం వచ్చేట్లు చూచుకొనండి. కాల్గేట్— ఎప్పటిలాగే ! నాణ్యతకు పేరు బడ్డది.

సూచింపబడ్డ కాల్గేట్ డెంటల్ క్రీమ్ వాడకపుదార్లధరలు :

ఎకానమీ సైజు : రు. 2.85		అన్ని స్థానిక పన్నులు కాక
జెయింట్ సైజు : రు. 2.05		
లార్జ్ సైజు : రు. 1.10		
మీడియం సైజు : రు. 0.70		



నోరు ఎక్కువ శుభ్రముగా, తాజాగా ఉండుటకు మరియు పళ్లు ఎక్కువ తెల్లగా ఉండుటకు ప్రపంచములో ఏ యితర పళ్ల తోముకొనే క్రీమ్ కన్న కాల్గేట్ నే ఎక్కువ మంది వాడుతున్నారు



ఆయా ప్రాంతీయ కొనుగోలు షరతులకు దిగువవారిని సంప్రదించండి :—
ఫోన్ : 70372, సికింద్రాబాద్.

తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి.

టెండరు నోటీసు

దిగువ పనులకు సీల్డు టెండర్లు డూప్లికేటులో ఎగ్జిక్యూటివు ఆఫీసరు గారిచే 12—3—63 సా. 4 గం. వరకు తీసుకొనబడును. విగతా వివరములు దేవస్థానం సివిల్ యింజనీరు నుంచి పొందవచ్చును.

వరుస నం.	పనిపేరు	ఎస్టిమేటు మొత్తం	ప్రారంభ డిపాజిట్టు మొత్తం	పూర్తిచేయ వలసినగడువు	టెండరు డాక్యుమెంట్ల ఖరీదు
1	2	3	4	5	6
		రు.	రు.		రు.
1.	తిరుమలై కొండలలో ఉద్దేశం చిన రెండవ సత్రం నిర్మాణం.	13 లక్షలు.	32,500— (దరిమిలా డిపాజిట్ 32,500—)	2 సం.లు	30—
2.	తిరుమలై కొండలలో యాత్రికుల క్వార్టర్సుకు ఒక్కొక్కటి 24 టెనెమెంట్సు వంతున 8 బ్లాకుల నిర్మాణం.	6,24,000 (8 బ్లాకులు)	16,000— దరిమిలా డిపాజిట్ 16,000	1 సం.	5—
	(ప్రత్యామ్నాయంగా (ఒక్కొక్క బ్లాకు.)	78,000	2000— దరిమిలా డిపాజిట్టు రు. 2000—	1 సం.	5—

(సం.) సి. అన్నారావు,
ఎగ్జిక్యూటివు ఆఫీసరు.

ఆల్ ఇండియా చికోరి మాన్యుఫాక్చరర్స్ అసోసియేషన్

పై అసోసియేషన్ అత్యవసర సమావేశం మధురైలో 20—1—63 తేదీ జరిగినది. అందులో 21—1—63 నుంచి అమలులోనికి వచ్చేట్లు, అసోసియేషన్ మెంబర్లు చికోరికి రేట్లు, కమిషన్ నిర్ణయించబడింది.

12—50 కిలో గ్రాముల టిన్ ప్యాకింగులో 50 కి.గ్రా.కు రేటు, గమ్యస్థానమునకుఎఫ్. ఒ. ఆర్.గా రు. 100 నిర్ణయింపబడింది,

ఒక లాటులో	½	మెట్రిక్ టన్ కొంటే	2%	కమీషన్
,,	1	,,	3%	,,
,,	2	,,	4%	,,
,,	3	,,	5%	,,
,,	4	,,	6%	,,
,,	5	,,	7%	,,

టిన్నులు బదులు గోనెం ప్యాకింగు కావాలంటే, ఖరీదులో 5% తగ్గింపబడును. అందరు తమ ఆదరాభిమానములను దూవగలందులకు కోరుచున్నాము.

మెంబర్లు:

స్వామి చికోరి ట్రేడింగ్ కంపెనీ, మధురై.
రత్నం ఫుడ్ స్టఫ్ సప్లయి కంపెనీ, ట్యుటికోరిన్—2,
సీయాలి అండ్ కంపెనీ, మధురై.
మార్షహోన్ టీ సప్లయింగ్ కంపెనీ, ట్యూటికోరిన్.
జయాహిల్సు ప్రొడ్యూస్ కంపెనీ, ట్యూటికోరిన్.
సెరింబా విలాస్ చికోరి ఇండస్ట్రీస్, తిరువళ్ళేలి—5.
లయన్ బ్రాండ్ చికోరి మాన్యుఫ్యాక్చరింగు కంపెనీ, తేనీ,
సరస్వతీ ట్రేడింగ్ కంపెనీ, విరుధునగర్.
కస్తూరి కమర్షియల్ కార్పొరేషన్, విరుధునగర్.
సిండియన్ ట్రేడింగ్ ఏజన్సీ, కురిచి, తిరునల్వేలి—5.

మా అసోసియేషన్‌లో యితరులు చేరదలచినచో, ట్యూటికోరిన్, పోస్టు బాక్సు నం.103, ఆ. ఇ. సి. మాన్యుఫాక్చరర్సు అసోసియేషన్ సెక్రటరీకి మణిఆర్డరుద్వారా రు. 25 పంపి, తమ పేర్లను రిజిష్టరు చేయించుకొనవచ్చును.

దండకారణ్య - బొలాంగీర్ - కిరిబురు రైల్వే ప్రాజెక్టులు

టెండరు నోటీసు నం. కేవి / 34/63 తేదీ 5-2-63

5—12—1962 తేదీనాటి ఈ ఆఫీసు టెండరు నోటీసు నం. కేవి/33/62 రద్దు చేసి యిందుమూలమున తెలియపరచున దేమనగా, దిగువ పనులకు నిర్ణీతఫారములలో సీల్డు టెండర్లు 28—3—63 మ. 3 గం. వరకు తీసుకొనబడి అదేరోజు మ. 3—30 గం.లకు వాల్తేరులోని డి. బి. కె. రైల్వే (ప్రాజెక్ట్సు), చీఫ్ యింజనీరు ఆఫీసులో తెరవబడును.

"సుమారు 794.5 లక్షలు ఘ. అ.ల మట్టిపని 63 బ్రిడ్జీలు (దిగువ తెలిపిన ప్రకారం సెక్షన్లుగా విభజింపబడినవి) ఇమిడివున్న వాల్తేరులోని కొత్త మార్షలింగ్ యార్డు సంబంధించి మట్టిపని, బ్రిడ్జీల నిర్మాణము, యితర చిల్లర పనులు చేయుట.

సెక్షన్ నం.	పని సంగ్రహ వివరణ	సుమారు కంట్రాక్టు విలువ	ధరావతు సొమ్ము
		రు	రు
1.	అప్రోచిలైను — సింహాచలంనుంచి గోపాలపట్నంవద్ద ఫ్లై ఓవర్, సదరన్ రైల్వే డిస్పాచి మరియు రిసెప్షన్ లైన్సు, అప్రోచి లైను సింహాచలంనుంచి ఫ్లై ఓవర్ మద్రాసులైను వగైరా.	13.6 లక్షలు	20,000
2	మెయిన్ లైన్ వగైరా డైవర్షన్	7.8 లక్షలు	15,600
3	రిసెప్షన్ యార్డు, క్లాసిఫికేషన్ యార్డు భాగం వగైరా (బ్రిడ్జీలు మినహా)	18.0 లక్షలు	20,000
4.	డిస్పాచియార్డు, క్లాసిఫికేషన్ యార్డుభాగం, రోడ్ ఓవర్ బ్రిడ్జి అప్రోచెస్‌వగైరా (బ్రిడ్జీలు మినహా)	39.1 లక్షలు	20,000
5	సదరన్ రైల్వే డిస్పాచి మరియు రిసెప్షన్ లైన్సు, ఈస్టరన్ అప్రోచి ఆఫ్ ఫ్లై ఓవర్ హౌరాలైను, ఈస్టరన్ అప్రోచి— మద్రాసు లైనుకు వగైరా.	20.8 లక్షలు	20,000
6.	కరసాలోడ్డు డైవర్షన్ — మరియు కొత్త పోర్టులైను, క్రాసింగ్ లూప్ వగైరా	14.0 లక్షలు	20,000
7.	రిసెప్షన్ యార్డులో బ్రిడ్జీలు. మరియు క్లాసిఫికేషన్ యార్డు భాగం, వగైరా.	8.3 లక్షలు	16,600
8.	డిస్పాచి యార్డులో బ్రిడ్జీలు, మరియు క్లాసిఫికేషన్ యార్డు భాగం, వగైరా.	8.9 లక్షలు	17,800
9.	ఇంజన్‌లైను వాల్తేరు లోకోషెడ్ నుంచి డిస్పాచియార్డుకు, సదరన్ రైల్వే, మరియు ఎస్. ఇ. రైల్వే షంటింగ్ నెక్కు, డైవర్షన్ ఆఫ్‌కొర్దు లైను — కొర్దు జంక్షన్ ఉత్తరం — మరియు సల్లాస్ డైవర్షన్ వగైరా.	14.5 లక్షలు	20,000

టెండరుదారులు ఒక సెక్షనుకుగాని, ఎక్కువ సెక్షనులకుగాని టెండర్లు పంపుకొనవచ్చును. ఈ ప్రాజెక్టులో పర్మనెంటు ధరావతుసొమ్ము రు. 25,000 వున్నవారు వారి పర్మనెంటు ధరావతు సొమ్ముమీద అన్ని సెక్షనులకుగాని, ఎన్నిసెక్షనులకైనాగాని టెండరు పంపవచ్చును.

కంట్రాక్టు షరతులు వగైరాలతో పై పనికి టెండరు ఫారములు వాల్తేరు, డి. బి. కే. రైల్వే (ప్రాజెక్టు) చీఫ్ యింజనీరు ఆఫీసునుంచి, ఆఫీసురోజులలో 27—3—63 వరకు రు 20 (ఇరవై రూపాయలు) నగదు చెల్లించి (వాపసు చేయబడదు) పొందవచ్చును. సదరు సొమ్ము చీఫ్ కాషియర్, డి. బి. కే. రైల్వే (ప్రాజెక్టు), వాల్తేరు ఆర్. ఎస్. కు స్వయంగాగాని, మణిఆర్డరుద్వారాగాని చెల్లించి సదరు రశీదు డాక్యుమెంట్ల నప్లయికి చీఫ్ యింజనీరు ఆఫీసుకు పంపవలెను.

జనరల్ మేనేజరు,
డి. బి. కే. రైల్వే(ప్రాజెక్టు), వాల్తేరు.

దేశ ఆర్థిక స్థిరత్వాన్ని కాపాడడం అవసరం

—:x:—

వర్తకులు, పారిశ్రామికులుదీనినిగుర్తించాలని రక్షణమంత్రి శ్రీ చవన్ ఉద్బోధ

కలకత్తా, ఫిబ్రవరి 8:—

ప్రస్తుత అత్యవసర పరిస్థితులలో మాత్రమేకాక, భవిష్యత్‌లో సైతం, దేశ ఆర్థిక స్థిరత్వాన్ని కాపాడడానికి వాణిజ్య ప్రముఖులు, పారిశ్రామిక దారులు కృషి చేయాలని దేశరక్షణ మంత్రి శ్రీ చవన్ నిన్న యిచ్చట వర్తకుల సమావేశంలో ప్రసంగిస్తూ విజ్ఞప్తి చేశారు.

పశ్చిమ బెంగాల్ దేశరక్షణ సహాయకసంఘం ఆధ్వర్యాన ఏర్పాటైన వర్తకుల సమావేశంలో ప్రసంగిస్తూ దేశరక్షణ సన్నాహాలను ద్విగుణీకృతం చేయడానికి, ఆర్థికస్థిరత్వం అవసరమని, పరిపాలనా యంత్రాంగము, ప్రజలు, వ్యాపారస్థులు పారిశ్రామికులు సహకరించినట్లయితే ఆర్థికస్థిరత్వం చెక్కు చెదరనీయక కాపాడవచ్చునని ఆయన పేర్కొన్నారు.

ధనం యిచ్చినంతమాత్రాన, దేశరక్షణకు పూర్తిగా తోడ్పడినట్లు కాదని, అమాటకువస్తే పేదలు, చాలవరకు ధనంయిచ్చారని, సంఘంలో కీలకస్థానంలో వున్న వర్తకులు, వ్యాపారులు, పారిశ్రామికదారులు, చేయవలసిన కృషి చాలా కలదని ఆయన అన్నారు.

మన పొరుగున కౌటిల్యం మాత్సర్యం గల దేశంవున్నదని దాని దురాక్రమణను ప్రతిఘటించడానికి దేశాన్ని అన్నివిధాల సమాయత్తం చేయాలని, రక్షణమంత్రి శ్రీ చవన్, యిచ్చటకు 9 మైళ్ళ దూరంలోవున్న ఉత్తర పరాలో కార్మికుల సభలో ప్రసంగిస్తూ ఉద్బోధించారు.

ప్రజలు తమ కర్తవ్యాన్ని గుర్తెరిగి, దేశాన్ని సర్వవిధాలా పటిష్టం చేసినట్లయితే, దురాక్రమణ దారుని పూర్తిగా తరిమికొట్టగలమని ఎవరు ఏవృత్తి స్వీకరించినా, దేశస్వాతంత్ర్యానికి వినియోగపడాలనే దీక్షతో కృషిసాగించాలని ఆయన అన్నారు.

తాను ఆక్రమించుకొన్న మన ప్రాంతాలు కొన్నింటినుంచి చైనా వైదొలగినప్పటికీ, తిరిగి ఆది దురాక్రమణకు ఉపక్రమించదని భావించరాదని, ఆయన హెచ్చరించారు.

కాంగ్రెస్ సోషలిస్టు ఫోరం సామ్యవాద భావాలకు విద్యుత్కేంద్రం వంటిది

శ్రీ నందా వివరణ

పాట్నా, ఫిబ్రవరి 8:— కాంగ్రెస్‌పార్టీకి చెందిన సోషలిస్టు ఫోరమ్‌ను, 1934లో ఏర్పడిన కాంగ్రెస్ సోషలిస్టు పార్టీతో సరిపోల్చడానికి వీలులేదని, రెండూ సమానమైనవని భావించడం పొరపాటు అని కాంగ్రెసు సోషలిస్టు పార్టీ కాంగ్రెస్ నుంచివిడివడివేరొకపార్టీగా రూపొందినదని,కేంద్ర ప్రణాళికామంత్రి శ్రీ నందా నిన్న యిచ్చట విలేఖరులతో ప్రసంగిస్తూ వివరించారు. కాంగ్రెస్ సోషలిస్టు ఫోరంతో అభిప్రాయభేదాలున్న సభ్యులు, అనగా సోషలిజంపట్ల విశ్వాసం లేని వ్యక్తులు పార్టీనుంచి వెళ్ళిపోవడం మంచిదని కాంగ్రెసు సోషలిస్టు ఫోరం కాంగ్రెస్ తనలోని సోషలిస్టు భావాలను కేంద్రీకరింపజేసే విద్యుత్ కేంద్రంవంటిదని, ఈ అభిప్రాయాలను అదిఆచరణలో పెడుతుందని ఆయనఅన్నారు.

కేరళ గవర్నర్ శ్రీ వి. వి. గిరి కుమారుని వివాహ మహోత్సవం

నెల్లూరు. ఫిబ్రవరి 8:— కేరళరాష్ట్ర గవర్నర్ శ్రీ వి. వి. గిరి కుమారుడు శ్రీ వి. మల్లిక్ గిరికి శ్రీ విస్సాప్రగ్గడ మూర్తి సోదరి చిరంజీవి సౌభాగ్యవతి లక్ష్మికి నిన్న యిక్కడ వైభవంగా వివాహం జరిగింది.

ఈ మహోత్సవానికి ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి, ఇరిగేషన్‌శాఖా మంత్రి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి, వ్యవసాయశాఖామంత్రి శ్రీ ఎ. బలరామిరెడ్డి, అమెరికన్ కాన్సల్ జనరల్ శ్రీథామస్ సైమన్స్, శ్రీ జి. డి. నాయుడు (కోయంబత్తూరు), నెల్లూరు పురప్రముఖులు వచ్చారు.

ప్రెసిడెంట్ డాక్టర్ రాధాకృష్ణన్, వైస్— ప్రెసిడెంట్ శ్రీ జకీర్‌హుస్సేన్, ప్రధాని జవాహర్‌లాల్ నెహ్రూ ప్రభృతులు వధూవరుల నాశీర్వదిస్తూ సందేశాలు పంపారు.

• • •

తణుకు, ఫిబ్రవరి 6 — తణుకు రిటైర్డు పి. డబ్ల్యు. డి. ఓవర్‌సీర్ శ్రీ తేతలి వెంకట్రామయ్య మనుమరాలు చిరంజీవి సౌభాగ్యవతి సూర్యకాంతమునకును, కంతేరు కాపురస్థులు శ్రీ సత్తిరాజు శ్రీరామరావు కుమారుడు శ్రీ సీతారామయ్యకు తణుకులో జనవరి 29 వ తేదీని వివాహము జరిగింది.

• • •

తణుకులోని ప్రముఖ వసువు వ్యాపారస్థులు శ్రీ భరతం శ్రీధరరావు కుమారుడు శ్రీ వెంకటరామనారాయణరావునకు, పూళ్ల గ్రామస్థులు తల్లాప్రగడ శ్రీరామనాగ మృత్యుంజయరావు పుత్రిక చిరంజీవి సౌభాగ్యవతి రాజ్యలక్ష్మికిని పూళ్లగ్రామంలో జనవరి 29 వ తేదీని వివాహం జరిగింది.

• • •

పశ్చిమగోదావరిజిల్లా మంటూరు వెహికిల్సు యిన్‌స్పెక్టరు శ్రీ చామర్తి సూర్యనారాయణ కుమార్తె చిరంజీవి సౌభాగ్యవతి అన్నపూర్ణకును, తణుకు అడ్వకేటు శ్రీ తేతలి రామచంద్రరావు రెండవ కుమారుడు శ్రీ నాగేశ్వరహరనాథశర్మకు ఫిబ్రవరి 3 వ తేదీని తణుకులో వివాహము జరిగింది.

• • •

తణుకు వాస్తవ్యులు డాక్టరు గాదేపల్లి నూరోనారాయణమూర్తి (బి. ఎ. యం. బి. బి. యస్.) మూడవ కుమారుడు శ్రీ శివరాం (యస్.ఎ.సి సెక్షను హెడ్) కును, గుంటూరు వాస్తవ్యులు శ్రీ వినపాముల సీతారామయ్య మేనకోడలు చిరంజీవి సౌభాగ్యవతి భవానీదేవికిని గుంటూరులో జనవరి 28 వ తేదీని వివాహం జరిగింది. (మ.వి.)

ఇండో-పాక్ చర్చలు

(1 వ పేజీ తరువాయి)

లించడం ప్రారంభించారు. ఉదయం సంభాషణలు ప్రారంభించేముందు ఇండియా పాకిస్తాన్ నాయకులు శ్రీ స్వరణ్‌సింగ్, శ్రీ భుట్టోలు కలసి అరగంటసేపు సమావేశం నిర్వహణకు సంబంధించిన అంశాలను గురించి అరగంటసేపు చర్చించారు.

ఇండియాకు చెందిన ఏడుగురు నిపుణులు, పాకిస్తాన్‌కు చెందిన ఏడుగురు అధికారులు కలసి కాశ్మీర్ సమస్యా పరిష్కారానికి సూచించబడిన పథకాన్ని నేడు కట్టుణ్ణంగా పరిశీలిస్తారు. ఉభయ దేశాలకు చెందిన ఈ నిపుణుల చర్చలపైనే మంత్రుల సమావేశం ఆధారపడి వుంది.

ఉదయం సమావేశం తరువాత విలేఖరులతో మాట్లాడుతూ చర్చలు ఏవిధంగా కొనసాగించవలసినదీ ఆ దేశాలను యిచ్చినట్లు పాక్ ప్రతినిధి వర్గ నాయకుడు శ్రీ భుట్టో తెలియజేశారు. చర్చలలో వ్యాపులను వినియోగిస్తారా అని ప్రశ్నించగా, అవసరమయితే ఉపయోగించ గలమని సమాధాన మిచ్చారు.

కాశ్మీర్ సమస్యపై ఉభయ దేశాల వైఖరులకు భంగం లేకుండానే నిపుణులు చర్చలు సాగించగలరని శ్రీ భుట్టో అన్నారు. నిర్దిష్టమైన పరిష్కారమార్గం గురించి చర్చిస్తున్నారా అన్న ప్రశ్నకు సమాధానమిస్తూ, ఢిల్లీ చర్చలలో చివర విడిచిపెట్టిన దానిని మొదలుకొని తిరిగి పరిశీలిస్తున్నామని పేర్కొన్నారు.

ప్రాథమిక అంశాల పరిశీలన పూర్తి అయిందని, ఇక వివరాల పరిశీలన మాత్రమే మిగిలి వుందని పాకిస్తాన్ ప్రతినిధివర్గానికి చెందిన ఒక అధికారి వెల్లడించేశారు.

సమావేశం ప్రారంభమయ్యే భారత ప్రతినిధి వర్గానికి స్వాగతం చెపుతూ కరాచీలో మూడవ సారి ప్రారంభం అవుతున్న ఈ సమావేశం చివరి సమావేశం కాగలదని ఆశిస్తున్నానని శ్రీ భుట్టో అన్నారు. కాశ్మీర్ సమస్యపై సంకుచితవైఖరిని పాకిస్తాన్ అవలంబించడం లేదని ఆయన స్పష్టం చేశారు.

భారత ప్రతినిధివర్గ నాయకుడు శ్రీ స్వరణ్ సింగ్ సమాధానమిస్తూ కాశ్మీర్ సమస్యను న్యాయసమ్మతంగా పరిష్కరించాలని ఇండియా అభిలషిస్తున్నట్లు తెలియజేశారు.

విభజనద్వారా కాశ్మీర్ సమస్యాపరిష్కారం

కరాచీ చర్చలలో ప్రాధాన్యం వహిస్తున్నట్లు వార్త

(ఆంధ్రప్రభ విలేఖరి)

కరాచీ, ఫిబ్రవరి 8:— కాశ్మీర్ సమస్యా పరిష్కారానికి ప్లెబిసైట్ అంగీకారయోగ్యం కాదని అంగీకరించినందున, ఇతర పరిష్కార మార్గాలను గురించి ఆలోచించడానికి పాకిస్తాన్ అంగీకరించింది. కాశ్మీర్ విభజన ఈ పరిష్కార మార్గాలలో ఒకటి. కేవలం కాశ్మీర్ పరిహద్దుల సర్దుబాటు మాత్రమేకాక, రెండు దేశాలకు సమ్మతంగా వివాదాస్పద ప్రాంతాల సర్దుబాటు గురించి చర్చిస్తారు.

కాశ్మీర్ సమస్య ఉత్పన్నమయి 15 సంవత్సరాల తరువాత కాశ్మీర్ విభజన గురించి చర్చించడం ఇదే మొదటిసారి. రెండుదేశాల ఆర్థిక రక్షణ ప్రయోజనాల దృష్ట్యా మొత్తం కాశ్మీర్ జమ్మూ విభజన గురించి పరిశీలిస్తారు. కాశ్మీర్ రాజకీయ పరిష్కారానికి ప్రభుత్వ పరిపాలన, భౌగోళిక సమస్యలను కూడా పరిగణనలోకి తీసికోవాలని ఇండియా పట్టుబడుతున్నది. రాజకీయ పరిష్కారానికి ఈ అంశాలను ప్రాతిపదికగా తీసికోవాలని అంగీకరించడం కూడా జరిగింది. కాని వీలయినంత త్వరలో మధ్యవర్తిత్వానికి మరొక దేశాన్ని ఆహ్వానించాలని పాకిస్తాన్ కోరుతున్నది. చర్చలలో ప్రతిష్టంభన ఏర్పడకముందే, పాశ్చాత్యదేశాలు జోక్యం కలిగించుకోవడం అవసరమని పాకిస్తాన్ భావిస్తున్నది.

కాశ్మీర్ విభజనకు మూడు పద్ధతులను ప్రస్తుతం సూచించడం జరుగుతున్నది. కాని ఈ మూడు పరిష్కార మార్గాలలో ఏ ఒక్కటి ప్రతిపాదించడానికి వీలులేదు. జమ్మూతో పాటు లడఖ్‌ను ఇండియాకు అప్పగించాలని అందరు అంగీకరిస్తున్నారు. ఇదే పద్ధతిలో ప్రస్తుతం పాకిస్తాన్ ఆక్రమణలో వున్న ప్రాంతం దానికే చెందాలని భావిస్తున్నారు. ముస్లిములు ఎక్కువగా నివసిస్తున్న ముజఫరాబాదు, పూంచి జిల్లాలను పాకిస్తాన్‌కు ఇండియా అప్పగించవచ్చునని వదంతులు వున్నాయి.

కాని కాశ్మీర్ లోయ విభజనపై ఎక్కువ వివాదం వుంది. జీలం నదిపై పాకిస్తాన్ ఆధిపత్యాన్ని అంగీకరించవలసివచ్చటికీ, బారముల్లావరకు నూతన యుద్ధ విరమణ రేఖ పొడిగించడానికి ఇండియా అనుమతించడం చాలా కష్టం.

ప్లెబిస్సైట్ కాక రాజకీయ పరిష్కారానికి అంగీకరించవలసివస్తే, శ్రీనగరంలోని ప్రతి యింటిపైన పాకిస్తాన్ పతాకం ఎగురునట్లు చూడగలమని 'డాన్' పత్రిక సంపాదకీయంలో వ్రాసింది. కాని శ్రీనగర్‌ను, వూలార్ సరస్సు తూర్పు భాగాన్ని వదలుకోవడం జరిగితే చైనీస్ దురాక్రమణ నుండి లడఖ్‌ను రక్షించుకోవడం ఇండియాకు సాధ్యంకాని పని.

విపణివీధి

విజయవాడ బులియన్ మార్కెట్

విజయవాడ, ఫిబ్రవరి 8:—

పకీ జ్యాయలరీ 8 గ్రాములు	96—00
వెండి 1 కిలోగ్రాం	220—00
10 గ్రాములు	2—30

మద్రాసు బులియన్ మార్కెట్

మద్రాసు, ఫిబ్రవరి 8:—

వెండి 1 కిలోగ్రాం	230—00
,, చిల్లర 10 (గ్రాములు)	2—35

మద్రాసు మార్కెట్ ధరలు

వేరుశనగ బోల్డు	64—00
సుపీరియర్	67—00
వేరుశనగనూనె ఏక్స్ప్రెస్‌పన్నుతో మద్రాసు గోడౌన్‌వద్ద	160—00
తిరుపుత్తూరు ఆముదము ఎక్సుపెల్లర్ మద్రాసు గోడౌన్	150—00
కొబ్బరినూనె 16— కె.జి.టిన్ను	54—50
రాజా ఆఫీస్	53—50
పంచదార టోకు క్వింటాల్	117—62
వేరుశనగ కేక్	30—00

అండమాన్ నికోబార్ దీవుల ఆర్థికాభివృద్ధి

కేంద్ర హోంమంత్రి వివరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7:— అండమాన్ నికోబార్ ప్రజలకు పరిపాలన యంత్రాంగంలో ఎక్కువ స్థానం యివ్వబడడమేకాక, అప్పటినుంచి, భారతదేశానికి రాకపోకల సౌకర్యాలు యినుమడింపచేయగలవని నిన్న యిచ్చట కేంద్ర హోంమంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి తెలియచేశారు.

అండమాన్ నికోబార్ దీవులలో మూడు రోజులు పర్యటించి ఆయన నిన్నరాత్రి యిచటకు వచ్చారు. ఈ దీవుల ఆర్థిక సాంస్కృతిక్ సాంఘిక సంక్షేమ కార్యక్రమాల విషయమై పరిపాలన యంత్రాంగానికి సలహా యివ్వడానికై ఆయన ఒక సంఘాన్ని ఏర్పరిచారు.

భారతదేశ తదితర ప్రాంతాలలో అండమాన్ నికోబార్ ప్రజలకు నిత్య సంబంధాలు ఏర్పడేటట్లు ప్రయత్నించగలమని, రాకపోకలకై రెండు నావలు, ఆరు లాంచీలు ఏర్పాటు చేయబడగలవని ఆయన ఎరుకపరిచారు.

నికోబార్ అండమాన్‌ల అభివృద్ధికై అప్పటి ప్రజలు తహతహపడడమేకాక దేశరక్షణపట్ల ఉత్సాహం ప్రదర్శిస్తున్నారని, హోంమంత్రితోపాటు పర్యటన చేసిన ఉద్యోగులు తెలియచేశారు.

దేశరక్షణ నిధికై అప్పటి ప్రజలు 31వేల రూపాయలు విరాళాన్ని శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రికి సమర్పించారు. జవానులకు లక్ష రూపాయలుగల ఉన్ని దుస్తులు బహూకరించారు.

సైన్యంనుంచి తిరిగి వచ్చిన సైనికులకు 10 వేల ఎకరాల భూమిని కేటాయించాలనే ప్రతిపాదన ఆలోచనలో వున్నది. అచ్చట ధాన్యం పంటలను అభివృద్ధి చేయడానికై మరి అవకాశంలేదు కనుక కొబ్బరి, నారింజ, బత్తాయి అరటితోటలను పెంచాలని ప్రయత్నిస్తున్నారు.

జకార్తా, ఫిబ్రవరి 8:— ఇండియా ఇండొనీశియాలు మూడునుంచి అయిదేళ్ళవరకు వర్తకం కొనసాగించుకొనడానికి వీలుగా ఒక ఒప్పందాన్ని కుదుర్చు కొన్నట్లు అంటారా వార్తాసంస్థ ప్రకటించింది.

పిరా బాగా కారును
ఐరిస్ ఇంకులు
రీసర్చి కెమికల్ లేబరేటరీస్
బెంగుళూరు—12 మద్రాసు—20

అరుణ
స్త్రీల ఆరోగ్యసౌభాగ్యాలకు

monita
CREAM WAFER BISCUITS

A REAL CRISP DELIGHT
తయారీ
మోనిటా బేకింగ్ కార్పొరేషన్,
వర్లి, బొంబాయి—18.

ఫోను నెం. 297, 329 & 60 పోస్టుబాక్సు నెం. 42 గ్రామ్స్ 'గ్రీన్'

శ్రీ భాస్కర ఆటోమోబైల్స్ & జనరల్ ఏజన్సీస్,

"శ్రీ రామదాసు బిల్డింగ్స్"
కాకినాడ.

ప్రకటన

ఈ దిగువ సుదహరించిన డీజలు ట్రాక్టర్లు, వ్యవసాయపు నాగళ్ళు, ట్రాక్టరు తొట్టెలు, ఆయిలు యింజనులు, బర్మాషెల్ వారి వ్యవసాయపు మందులు మరియు వోల్టాస్‌వారి వ్యవసాయ పరికరాలు ఎల్లప్పుడు మావద్ద రెడీస్టాకునుండి లభించును.

1. హిందుస్థాన్ సూపర్ 42HP డీజలు ట్రాక్టరు	మెట్ట దుక్కులకు, దుబ్బ నూర్పులకు, దీజు తోడుటకు, శవలింగు పనులకు, పరకురవాణాకు
2. జెటారు 3011.33HP డీజలు అగ్రికల్చరల్ ట్రాక్టరు	దమ్ములకు, అన్నిరకముల వ్యవసాయ పనులకు పరకు రవాణాకు
3. వ్యవసాయపు నాగళ్ళు	వ్యవసాయపు నాగళ్ళు, మెట్ట నాగళ్ళు, బెల్టు నాగళ్ళు దమ్ము నాగళ్ళు, (పేడే డిస్కుహారో) చెరకు రిడ్జర్లు, శవలింగు బ్లేడులు.
4. ట్రాక్టరు తొట్టెలు	మహేంద్ర కంపెనీ వారి 3 నుండి 12 టన్నుల వరకు మోయు తొట్టెలు.
5. ఆయిలు ఇంజన్లు	5 HP నుండి 13 HP వరకూ లిస్టరు, ఇవాని క్రూడాయిలు ఇంజన్లు
6. బర్మాషెల్‌వారి వ్యవసాయపు మందులు	ఎండ్రెక్స్ (ఎండ్రిన్) ఆల్ డ్రెక్స్ డై ఆల్‌డ్రెక్స్
7. వోల్టాస్ వారి వ్యవసాయపు పరికరాలు	యూనివర్సల్ ఆటో స్ప్రేస్ మరియు పనిముట్లు

ఇట్లు,
సేల్సు మేనేజరు.

ఇచ్ఛాపురం పంచాయతి

టెండరు నోటీసు

దిగువ అయిటములకు సీల్డు టెండర్లు దిగువ సంతకందారుచే 15—2—63 సా. 4 గం. వరకు, పంచాయతీ ఆఫీసులో తీసుకొనబడి అదేరోజు సా. 4—30 గం.కు తెరవబడును. ఇతర షరతులు టెండరు ఫారము ఆఫీసు వేళలలో ఆఫీసునుంచి పొందవచ్చును.

	పని పేరు		టెండరు డిపాజిట్టు
		రు.	రు.
1.	కరిజవీధిలో హాస్పిటలుకు తారురోడ్డు వేయుట	3100	155
2.	డబ్బీరువీధిలో డిటో	2700	135
3.	బ్రాహ్మణవీధిలో డిటో	4300	215
4.	హాస్పిటల్‌రోడ్డులో డిటో	2600	130
5.	లాలాపేటలో డిటో	3000	150
6.	బెల్లుపాడ నుంచి వెలెరినరీ ఆస్పత్రికి —	3200	160
7.	గంధీరుపేట నుంచి అప్పునారు గోరీల డిటో	2800	140
8.	కాస్పకోట వీధినుంచి గాడోసేట డిటో	2200	110

కే. నరసింహమూర్తి.
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

Printed and Published by S. V. SWAMY, B.A., on behalf of Andhra Prabha Ltd. and Printed at Andhra Prabha Press and Published at Vijayawada-2, Editor: NEELAMRAJU VENKATASESHAIAH.

Regd. No. A4

ఉదయం THE LARGEST CIRCULATED TELUGU DAILY

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA & CHITTOOR

VIJAYAWADA. ANDHRA PRABHA.

808560

"ఆంధ్రప్రభ" చందా వివరాలు

	అధికార నియుక్తులగు ఏజెంట్లుగల ప్రదేశాలలో	పోస్టుద్వారా
	రూ. న.	రూ. న.
ఒక నెలకు	2.40	2.65
3 నెలలకు	7.00	7.90
6 నెలలకు	14.00	15.50
సంవత్సరానికి	28.00	31.00

నర, కేసరి హృదయ స్పందనలు

కొలంబో, ఫిబ్రవరి 9:— సింహళం విశ్వవిద్యాలయానికి చెందిన ముగ్గురు వైద్యశాస్త్రవేత్తలు ప్రపంచంలో ఇంతవరకు ఎవరూ జరపని ప్రయోగం ఒకటి జయప్రదంగా జరిపారు.

భారీ వన్యమృగాల హృదయ స్పందనాలను వీరు రికార్డు చేశారు. సింహాలు, పెద్దపులులు, ఒంటెలు, ఏనుగులు, మొసళ్లు, కొండచిలువలు – వీటిపై పరిశోధనలు జరిపారు. సింహాల హృదయ స్పందనకు మానవుని హృదయ స్పందనకు తేడా యేమీ లేదని వీరి ప్రయోగ పర్యవసానం!

సంపుటి: 28 సంచిక: 39 ★ విజయవాడ 10-2-1963 ఆదివారం ★ 12 పేజీలు వెల: 13 నయాపైసలు

ఇరాక్ రిపబ్లిక్ కొత్త ప్రెసిడెంట్‌గా కర్నల్ అరీఫ్ నియామకం

నూతన ప్రభుత్వానికి అరబ్ రిపబ్లిక్, అల్జీరియా, కువాయిట్ మున్నగుదేశాల పరిగణన

కాశిం పతనంతో పశ్చిమాసియాలో నాసర్ వర్గం ప్రాబల్యం ఎక్కువకాగలదని పరిశీలకుల వ్యాఖ్య

అకుంఠిత దీక్షతో జాతీయ రక్షణ సన్నాహాలలో పాల్గొనండి

బాగ్దాద్, ఫిబ్రవరి 9:— ఇరాక్‌లో నిన్న తిరుగుబాటుచేసి అధికారాన్ని హస్తగతంచేసుకొన్న తరువాత రిపబ్లిక్ ప్రెసిడెంటుగా కర్నల్ అబ్దుల్ సలాం మహమ్మద్ అరీఫ్‌ను నియమించినట్లు జాతీయ విప్లవసంఘం ప్రకటించింది.

ఇరాక్‌లో ఏర్పడిన నూతన ప్రభుత్వాన్ని అరబ్ రిపబ్లిక్ గుర్తించినట్లు మధ్యప్రాచ్యవార్తాసంస్థ ప్రకటించింది.

అల్జీరియా, కువాయిట్ మొదలైన దేశాలుకూడా ఇరాక్ ప్రభుత్వాన్ని గుర్తించాయి.

ఇరాక్ రిపబ్లిక్ ప్రెసిడెంట్‌గా నియమించబడిన కర్నల్ అబ్దుల్ సలాం మహమ్మద్ అరీఫ్ 1959 తిరుగుబాటులో జనరల్ కాశింతోపాటు పాల్గొన్న వ్యక్తి. ఇంతకాలం కాశిం తరువాత రెండవవాడుగా పరిగణింపబడుతూ వచ్చాడు.

నూతన ప్రభుత్వం డిప్యూటీ ప్రధానిగా అలీ తలేబ్ ఎల్ సాదె నియమించబడ్డారు. రక్షణ మంత్రిగా లెఫ్టినెంట్ కర్నల్ సాలెమహాదీ ఓషీని విప్లవ సంఘం నియమించింది.

1959 లో జనరల్ కాశింపై జరిగిన హత్యా ప్రయత్నం సందర్భంగా కర్నల్ అరీఫ్ అరెస్టు చేయబడ్డారు. ఆ సందర్భంలో బాగ్దాద్ న్యాయస్థానం కర్నల్ అరీఫ్‌కు మరణశిక్ష విధించింది. కాని జనరల్ కాశిం మరణశిక్ష రద్దుచేసి, మూడు సంవత్సరాలు కారాగారశిక్షను అనుభవించిన అనంతరం 1961 లో విడుదలచేస్తూ ఉత్తరువు చేశాడు.

జాతీయ విప్లవ సంఘానికి దేశంలోని సర్వాధికారాలు కలవని, బాగ్దాద్ రేడియో ప్రకటించింది. రిపబ్లిక్ ప్రెసిడెంట్ ఎన్నిక, మంత్రివర్గాన్ని నియమించే అధికారాలు కూడా ఈ విప్లవ సంఘానికి వున్నట్లు రేడియో వెల్లడిచేసింది.

ప్రెసిడెంట్‌గా కర్నల్ అరీఫ్ నియామకంతోపాటు మంత్రివర్గ సభ్యుల పేర్లను కూడా విప్లవ సంఘం ప్రకటించింది.

జనరల్ కాశిం కాల్పులలో మరణించినట్లు మొదట అందిన వార్తలవల్ల తెలిసింది. కాని రక్షణశాఖ కార్యాలయంపై విమానాలతోను, టాంకులతోను జరిపిన దాడిలో జనరల్ కాశిం మరణించాడని మరికొన్ని వార్తలవల్ల తెలిసింది.

ఇరాక్‌లో ఆకస్మికంగా వచ్చిన తిరుగుబాటు ఫలితంగా కువాయిట్ అంతటా అత్యవసరపరిస్థితి ఏర్పడినట్లు ప్రకటింపబడింది. నాలుగురోజుల

(మిగతా 2 వ పేజీలో)

రాష్ట్రాల్లో సంభాషణల అనంతరం గుల్హాతీ నివేదిక ప్రచురణ

బొంబాయిలో చర్చల అనంతరం మంత్రి శ్రీ అలగేశన్ ప్రకటన

బొంబాయి, ఫిబ్రవరి 9:— కృష్ణా—గోదావరి జలాల వివాదంపై గుల్హాతీ కమిషన్ నివేదిక, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ప్రస్తుతం జరుగుతున్న సంభాషణలు ముగిసిన అనంతరం ప్రకటించబడుతుందని కేంద్ర ఇర్రిగేషన్ స్టేట్‌మంత్రి శ్రీ ఒ. వి. అలగేశన్ నేడు ఇక్కడ పత్రికా విలేఖరులకు తెలియజేశారు.

కేంద్ర ఇర్రిగేషన్ విద్యుచ్ఛక్తి శాఖామంత్రి శ్రీ హఫీజ్ మహమ్మద్ ఇబ్రహీం, తాను, మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ యం. యస్. కన్నంవార్‌తోను, ఆయనసహచరులతోను నేడుగంటసేపు

(మిగతా 3 వ పేజీలో)

కాశ్మీర్‌పై ఇండో-పాక్ చర్చలలో పాల్గొంటున్న భారత ప్రతినిధివర్గ నాయకుడు సర్దార్ స్వరణ్‌సింగ్ గురువారంనాడు కరాచీకి బయలుదేరే ముందు పాలం విమానాశ్రయంలో పత్రికా విలేఖరులతో ముచ్చటించారు

"మతప్రాతిపదికపై కాశ్మీర్‌లో సరిహద్దుల పునర్నిర్ణయానికి ఇండియా సమ్మతించబోదు"

—కరాచీ సంభాషణలలో స్పష్టీకరణ

కరాచీ, ఫిబ్రవరి 9:— కాశ్మీర్‌గుండా తన అంతర్జాతీయ సరిహద్దును మత ప్రాతిపదికపై పునర్నిర్ణయం చెయ్యడానికి తాను అంగీకరింపజాలనని ఇండియా పాకిస్తాన్‌కు పూర్తిగా స్పష్టీకరించింది.

కాశ్మీర్‌పై ఇండియా పాకిస్తాన్‌ల మధ్య మంత్రుల స్థాయిని తృతీయఘట్టం చర్చలు ప్రారంభమైన సందర్భాన భారతప్రతినిధివర్గం ఇండియా వైఖరిలోని ఈ ప్రధానాంశాన్ని పాకిస్తాన్ ప్రతినిధులకు రూఢిగా తెలియజేసిందని ఒక అధికారవర్గంవారు నేడు వెల్లడించారు.

మత సంబంధమైన సాధకబాధకాలదృష్ట్యా ఇండియాకు సంబంధించినంతవరకు కాశ్మీర్ వివాద పరిష్కారానికి పరిష్కారమార్గంగా ప్లెబిసైట్‌ను జరిపించే ప్రసక్తికూడా రాబోదని ఈ వర్గంవారు అన్నారు.

భారత పాకిస్తాన్ ప్రతినిధి వర్గాలమధ్య నేడు రెండవరోజు చర్చలు ప్రారంభమైనప్పుడు భారతప్రతినిధివర్గ నాయకుడు సర్దార్ స్వరణ్ సింగ్ పాకిస్తాన్ ప్రతినిధివర్గ నాయకునితో అయిదు నిమిషాలు ఏకాంతంగా సంభాషించారు.

మధ్యాహ్నంకూడా వారు మరొకసారి కలుసుకొన్నారు.

తమ సలహాదారులు లేకుండా తమ మటుకు తామే కలుసుకొనడానికి నిన్నరాత్రి నిర్ణయించుకొవడంతో నిన్న, నేటి ఉదయం నిపుణుల సంఘం సమావేశాలు జరిపే ఏర్పాటు రద్దు చేయబడింది.

ఇద్దరు నాయకులు కలుసుకొనడానికి పూర్వం వారితో వారి వారి సలహాదారులు ముచ్చటించారు. ఇద్దరునాయకులు రెండుగంటలకు కొంచెం ఎక్కువసేపు సంభాషించారు.

ఈ సంప్రదింపుల సందర్భంగా కాశ్మీర్ మ్యాపు ఏదీ గొనిరాబడలేదనీ, కాశ్మీర్‌వివాదానికి రాజకీయపరిష్కారమార్గంగా విభజన కి ఇండియా ఏపథకాన్నీ అధికారరీత్యా ఏపథకాన్నీ సూచించలేదనీ అభిజ్ఞవర్గాలవారు అన్నారు.

ఉభయనాయకులు నేటి ఉదయం అంతరంగికంగా సమావేశం కావడానికిముందు ఒక పాకి

(మిగతా 3 వ పేజీలో)

ఆఫ్రో ఏషియన్ సభలో సరిహద్దు వివాదంపై తీర్మానం

ఆదివారం సమావేశంలో చర్చనీయాంశంగా వుండగలదట

మోషి, టాంగన్యీకా, ఫిబ్రవరి 9:— ఆదివారంనాడు ఆఫ్రో ఏషియన్ రాజ్యాల ప్రతినిధులు తిరిగి సమావేశమైనప్పుడు చర్చనీయాంశాలలో ఇండియా—చైనా సరిహద్దు వివాదం ఒక అంశంగా వుండగలదు. సరిహద్దు వివాదంపైన, మలయేషియా ఫెడరేషన్‌పైన ప్రతిపాదించే తీర్మానాలను పరిశీలించడానికే ప్రతినిధులు తమ కాలాన్ని ఎక్కువగా వినియోగిస్తారు.

నిన్న కుదిరిన రాజీ ఫలితంగా ఇండియా—చైనా సరిహద్దు వివాదంపై తీర్మానాన్ని చర్చ ఎక్కువగా లేకుండానే ఆమోదించవచ్చునని అధికారవర్గాలద్వారా తెలుస్తున్నది. కొలంబో

(మిగతా 2 వ పేజీలో)

చైనాపై రష్యా, బ్రిటన్, అమెరికాలు ఏకమై కత్తికట్టే రోజు రాదు

శ్రీ కృశ్చేవ్ ప్రకటన

మాస్కో, ఫిబ్రవరి 9:— చైనాకు వ్యతిరేకంగా రష్యా, అమెరికా, బ్రిటన్‌లు ఏకం కాగల రోజు రావచ్చునన్న సూచనను సోవియెట్ ప్రధాని శ్రీ నికితా కృశ్చేవ్ నేడు తిరస్కరిస్తూ 'ఆరోజు రాదు' అన్నారు.

కోటీశ్వరుడైన పత్రికా యజమాని శ్రీ రాయ్ థాంప్సన్‌తో క్రెమ్లిన్‌లో రెండు గంటలపాటు జరిపిన ఇంటర్వ్యూలో శ్రీ కృశ్చేవ్ ప్రెసిడెంట్ డిగాల్ యూరప్‌లో మూడవ బలంగా ఒక కూటం ఏర్పాటుకు చేసిన సూచనను త్రోసివేస్తూ సోవియెట్ యూనియన్ ప్రథమ, ద్వితీయ, తృతీయ బలాలకంటె శక్తివంతమైనదన్నారు.

క్యూబాలో సోవియెట్ అణ్వస్త్రాలు ఏవీ లేవనీ, ఆధునిక సోవియెట్ ఆయుధాల ఉపయోగంలో క్యూబనులకు శిక్షణ నివ్వడానికి సోవియెట్ సైనికులు 'కొందరు' వున్నారనీ ఆయన అన్నారు.

రెండు జర్మనీలలోను శాంతి ఒడంబడిక చేసుకోవడమే ఆంగ్లో సోవియెట్ సంబంధాలు చక్కబడడానికి అత్యుత్తమమార్గం కాగలదని శ్రీ కృశ్చేవ్ వక్కాణించారు.

జాతీయ రక్షణనిధికి రు. 39.93 కోట్లు

14,70,440 గ్రాముల బంగారం

న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 9:— నేటి [illegible] జాతీయ రక్షణ నిధికి రు. 39.93 కోట్లు వసూలు అయింది.

బ్రిటన్‌నుంచి వచ్చిన రు. 27 లక్షలు ఇతర దేశాలనుంచి వచ్చిన రు. 40 లక్షలు కూడా ఈ మొత్తంలో చేరి వున్నాయి.

ఇదిగాక 14,70,440 గ్రాముల (1,26,110 తులాలు) బంగారం కూడా విరాళంగా లభించింది.



TARAKA

కావలెను

పేరొందిన రోలింగ్ షట్టర్లను ఏలూరు, ... స్టీల్, ఆంధ్రప్రదేశ్ అన్ని జిల్లాలలో అమ్ముటకు వెంటనే సబ్ ఏజంట్లు కావలెను.

అమ్మకం, సర్వీసింగ్ సౌకర్యములనుగురించిన పూర్తివివరములతో దిగువ అడ్రెసుకువ్రాయండి.

బాక్సు నం. 124.
కేరాఫ్, ఆంధ్రప్రభ, ఏలూరు.

కనపడుటలేదు



సుద్దూరు వెంకట హనుమంతరావు.

నీవు వెళ్ళినప్పటినుండి పితల్లి, అన్నదమ్ములు చాల దిగులుతో వున్నారు. నీవు యెక్కడ వున్నది వెంటనే తెలియపర్చవలెను.

వయస్సు 15 సం. ఎత్తు 5' నామరూపాయి, శివలెంక వాగేశ్వరరావు 18 సం. వారితో సుమారు 15 రోజులనుండి కనిపించుటలేదు. ఆచూకి తెలియబర్చినను వప్పగించినను, ఖర్చులతో తగిన బహుమతి యివ్వబడును.

సుద్దూరు శివరామకృష్ణమూర్తి,
గాంధీనగరం, వాగంవారి వీధి, విజయవాడ—3.

గొప్ప వినోద ప్రదర్శనం

భరతనాట్యం, కూచిపూడి నాట్య ప్రదర్శనములు
పేరొందిన ఫిలిం స్టార్
రాజసులోచనా అండ్ పార్టీచే
10-2-63 ఆదివారము రా. 7-30 గం. కు బెంగుళూరు-2, టౌన్ హాలులో
శ్రీ సరస్వతి విద్యామందిర
విశ్వేశ్వరపురం, బెంగుళూరు
సహాయార్థం జరుపబడును.
శేట్లు: రు. 25, 20, 15, 10 లు.

ఆంధ్ర ఆయుర్వేద బోర్డు పరీక్షలు

4 వ త్యారీ మార్చి 16, 17 తేదీలలో జరుగును.
ఫిబ్రవరి 25 వ తేదీలోగా రుసుము రిజిస్ట్రారు గారికి పంపవలయును.

పాఠ్య గ్రంథములు

1. ఆయుర్వేద సిద్ధాంతములు — శారీరము. రు. 2—50
2. స్వాస్థ్య విజ్ఞానము — ఉంచబడ్డి ప్రణాళిక రు. 2—50
3. ద్రవ్య విజ్ఞానము — నూరు సామాన్య యోగములు. రు. 2—50
4. రోగవిజ్ఞానము — చికిత్స. రు. 5—00
5. ప్రతివిత్తి విజ్ఞానము. రు. 2—00
6. ప్రకృతి విజ్ఞానము. రు. 3—00

గత 1, 2, 3 త్యారీల ప్రశ్న, సమాధానములు, అవసరమైన నోట్సు రు. 5—50
పోస్టేజి రు 3—50 అదనము.
సిలబసు, పరీక్షా దరఖాస్తు ఫారములు పూర్తి వివరములు ఉచితమే!!
క్రియాకల్ప ఫార్మసీ అండ్ స్టోర్సు.
గాంధీనగరం :: విజయవాడ—3.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్సుపోర్టు కార్పొరేషన్

టెండరు నోటీసు

తాడేపల్లిగూడెంలో ఏ. పి. ఎస్. ఆర్. టి. సి. డిపో యార్డుకు మెటలింగుచేసే పనికి సీల్డు టెండర్లు దిగువ సంతకందారుచే పి. డబ్లియు.డి., హైవేస్ వగైరా రిజిస్టర్డు కంట్రాక్టర్లనుండి 22—2—63 మ 3 గం వరకు తీసుకొనబడి అదే రోజు మ 3—30 గం. కు హాజరుకాదలచిన టెండరుదారుల సమక్షమున తెరువబడును. టెండరుదారు ధరావతుసొమ్ము క్రింద రు 344— డిపాజిట్ చేయవలెను. కంట్రాక్టు షైపు: శే—2.

టెండరు షెడ్యూల్సు ఏలూరు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఆఫీసునుంచి 10—2—63 లగాయితు రు 5—10 స్వయంగాగాని మనియార్డరుద్వారాగాని చెల్లించి పొందవచ్చును.

ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు,
ఏ. పి. ఎస్. ఆర్. టి. సి.
ఏలూరు డివిజన్, ఏలూరు.

ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు హైవేసు డిపార్టుమెంటు

చిట్ టెండరు నోటీసు

1. 1963—1964 సంవత్సరము ప్రభుత్వపు రహదార్ల మరమ్మతుల పనులకు టెండర్లు గుంటూరు హైవేస్ డివిజనల్ ఇంజనీరు గారు 21—2—1963 తేదీ పగలు 2 గంటలకు తీసుకొని అదే రోజు 2—30 గంటలకు చూచును.

2. పనులకైన ధరావత్తుసొమ్ము వివరాలు ఆఫీసు నోటీసు బోర్డులో ఉండును.

3. టెండరు ఫారములు ఆఫీసు పనివేళలలో 15—2—63తేది నుండి20.2.63 తేది వరకు హెడ్ గుమస్తాగారివద్ద గొనవచ్చును. టెండరు ఫారముల ఖరీదు ఏట్టి పరిస్థితులలోను వాపసు రాదు.

(సం) ఏ. నాగోజీరావు
గుంటూరు, డివిజనల్ ఇంజనీరు,
21—1—63. హైవేస్, గుంటూరు.

శ్రీశుభకృత్‌నామ సంవత్సర
మాఘ బహుళ విదియ
1963 ఫిబ్రవరి 10, ఆదివారం
... విదియ రా. 10—40 వరకు
వర్జ్యం: ఉ. 2—30 నుండి 4—23 వరకు

శాస్త్రి సమన్వయం

మన శాస్త్రగ్రంథాలు మహోద్యుతమైనవి. వాటిలో పరస్పర వైరుధ్యం ఏమీలేదు. ఒక భావంనుంచిమరొకభావానికి తిన్ననిదారిచూపుతూ అవి సమన్వయం పొందుతున్నాయి. నేనొక సత్యం కనిపెట్టాను, అన్ని ఉపనిషత్తులూ ద్వైతభావాలతోనూ, ... ప్రారంభమై ... అద్వైత భావాలతో ముగుస్తున్నాయి. —శ్రీ వివేకానంద.

ఆంధ్రప్రభ
1963 ఫిబ్రవరి 10, ఆదివారం

ఇరాక్‌లో విప్లవం

రక్తం ప్రవహింపజేసి అధికారం లోకి వచ్చాడు; కాని, ఆ అధికారం తుదకు రక్తప్రవాహం లోనే అంతమొందింది. నాలుగున్నర సంవత్సరాలపాటు ఇరాక్‌లో అధికారం చలాయించిన ప్రధాని అబ్దుల్ కరీమ్ కాశిమ్ నియంతృత్వ పరిపాలనోదంతానికిది సంగ్రహ వ్యాఖ్యానం.

1958 జూలైలో జనరల్ కాశిమ్ ఇరాక్ ప్రభువైన ఫైజల్‌ను, అతని ప్రధానమంత్రి నూరీ అల్ సయద్‌నూ ఆకస్మికంగా తుదముట్టించి అధికారం కైవసం చేసుకున్నప్పుడు, అయిదేండ్లు తిరిగి రాకుండానే అదేగతి తనకుకూడా పట్టబోతున్నదని అతనికి తెలియదు. ఇదే విధి విలాసం.

జనరల్ కాశిమ్ పరిపాలన మొదటినుంచీ ఒక విధంగా దిన దిన గండంగానే నడిచింది. తరచుగా పెక్కు తిరుగుబాట్లను ఎదుర్కొంటూనే అతడు పరిపాలన సాగించాడు. తొలిసారిగా 1959 లో జరిపిన హత్యా ప్రయత్నమప్పుడే అతని జీవితం పరిసమాప్తి కావలసింది. అదృష్టవశాత్తూ అప్పటికెలాగో ఆ గండంనుంచి బయటపడ్డాడు.

ఇరాక్‌లో రాజరికాన్ని తుదముట్టించిన జనరల్ కాశిమ్ యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ అధినేతయైన నాసర్‌కు సన్నిహితుడై మెలగగలడని అప్పట్లో అనుకున్నారు. కాని, ఇరువురి మధ్యా అరబ్ ఆధిపత్యంకోసం స్పర్థమాత్రమే క్రమేణా పెరుగుతూ వచ్చింది. కమ్యూనిస్టు కాకపోయినా రష్యా చైనాల చెలిమి పాటిస్తూ ప్రధాని కాశిమ్ ఒక విధమైన నియంతగా ఇరాక్‌లో పెంపొందసాగాడు.

అతని హయాముకు పూర్వం ఇరాక్ పశ్చిమ రాజ్యాలు రష్యాకు వ్యతిరేకంగా నిర్మించిన బాగ్దాద్‌కూటంలో ప్రముఖ స్థానం వహించివుండేది. అతడు అధికారంలోకి వచ్చినతర్వాత ఇరాక్ ఆ కూటం నుంచి తప్పుకుంది. రష్యానుంచి ఆయుధ సామగ్రినికూడ స్వీకరించింది.

ఇరాక్‌కు దక్షిణాన గల బ్రిటిష్ ప్రొటెక్టరేటు కువాయిట్ స్వతంత్ర మైనప్పుడు, అది ఇరాక్‌లో లీనంకావాలని ప్రధాని కాశిమ్ పెద్ద హంగామా చేశాడు. కాని, కువాయిట్ షేక్ అందుకు అంగీకరించక బ్రిటిష్ సేనల తోడ్పాటుతో అతని దాడిని ప్రతిఘటింపడానికి సిద్ధం కావడంతో అతడు చల్లగా వెనుకకు తగ్గిపోవలసి వచ్చింది.

ప్రధాని కాశిమ్‌కు అటు ఇరాక్ జాతీయవాదులతోనూ ఇటు కమ్యూనిస్టులతోకూడా తగాదాలేర్పన్నట్టు కనిపిస్తుంది. ఉత్తర ఇరాక్‌లోని కుర్దు జాతీయులతో ఒక విధమైన యుద్ధమే కొంతకాలంనుంచీ కొనసాగుతున్నది. వారి మైనారిటీ హక్కులపట్ల అతడు బొత్తిగా నిర్లక్ష్యభావం వహించడమే దీనికికారణం. ఇదిగాక ఇరాక్ విద్యార్థిలోకంతోకూడా అతడు ఘర్షణలే తెచ్చిపెట్టుకున్నాడు.

జనరల్ కాశిమ్ హయాం అంతరించడం ఇప్పుడి అందరికీ సంతోషంగానే వున్నట్టున్నది. ఈ సైనిక విప్లవాన్ని సాధించిన విప్లవసంఘాన్ని అందరూ బలపరుస్తూవున్నారు. విప్లవాన్ని విజయవంతంగా నడపిన అబ్దుల్ కరీమ్ ముస్తఫా సైన్యాధిపతిగా నియమితుడు కాగా, కర్నల్ అబ్దుల్ సలామ్ మహమ్మద్ అరిఫ్ ఇరాక్ రిపబ్లిక్ ప్రెసిడెంటుగా నేషనల్ కౌన్సిలుచే నియుక్తుడైనాడు. ఇతడు మొదట్లో జనరల్ కాశిమ్ కుడిభుజంగావుండి తరువాత అతని అనుగ్రహానికి దూరమైన వాడే.

నూతనప్రభుత్వం విదేశవ్యవహారాల్లో తటస్థవిధానం అవలంబించ గలదనీ, జాతీయ విధానాలను రూపొందించుకోడంలో ప్రజకు విశేషావకాశాలు కల్పించగలదనీ ప్రకటించబడింది. వీటినిబట్టే నూతన ప్రభుత్వ స్వరూపాన్ని అప్పుడే నిర్ణయించడానికి వీలులేదు. అయితే, ఈ నూతన ప్రభుత్వాన్ని మొట్టమొదటగా గుర్తించినది యునైటెడ్ అరబ్ రిపబ్లిక్. ఇరాక్ విధానాలు ఇక మీద ప్రెసిడెంటు నాసర్ ధోరణులననుసరించవచ్చునేమో. జనరల్ కాశిమ్ మరణవార్త నింకా విశ్వసించడానికి వీలులేదనికొందరంటున్నారు. దీని నిజం కూడా నిలకడమీద తేలవలసినదే.

చైనా బలపడినకొద్దీ రష్యాతో పశ్చిమ రాజ్యాలసాన్నిహిత్యం

సంభవమని లార్డ్ గ్లాడ్విన్ సూచన

లండన్, ఫిబ్రవరి 9:— సోవియెట్ యూనియన్ పట్ల సద్భావం చూపించిన సందర్భమొక్కటైనా చూపవలసిందని పాశ్చాత్య దేశాధినేతలకు ఫ్రాన్సులో మాజీ బ్రిటిష్ రాయబారి లార్డ్ గ్లాడ్విన్ గతరాత్రి విజ్ఞప్తి చేశారు.

ఆక్స్‌ఫర్డ్‌లో ప్రసంగిస్తూ శ్రీ గ్లాడ్విన్ చైనీస్ ప్రధాని పగలకన్న శ్రీ కృశ్చేవ్ ప్రతిపాదనలు క్షేమకరమైనవన్నారు. క్యూబా, లావోస్‌లలో జరిగిన సంఘటనలనుబట్టి రష్యన్లతో సామరస్య పరిష్కారాలు తేలిక అని తేలిందన్నారు.

చైనా బలపడుతున్నకొద్దీ రష్యాతో పాశ్చాత్య రాజ్యాలు ఏకీభవించగల అవకాశాలు కన్పిస్తున్నవనీ, అణ్వస్త్ర పాటవ పరీక్షల నిషేధం, బెర్లిన్ మున్నగు పలు అంశాలపై సమాధానం కుదుర్చుకునే వీలు కలదని శ్రీ గ్లాడ్విన్ వక్కాణించారు.

స్నేహ యాత్ర

(1 వ పేజీ తరువాయి)

పెకింగ్ వెడుతున్న స్నేహయాత్రికులకు ఒక సందేశం పంపుతూ ఆచార్య వినోబాభావే యాత్ర స్నేహాన్వేషణకై జరుగుతున్న ఉద్యమమని అభివర్ణించారు. అహింసాత్మక శక్తులు ఉత్పన్నం చేయగల వైజ్ఞానిక ప్రయోగమని ఆచార్య వినోబాభావే 'స్నేహయాత్ర'ను ప్రశంసించారు.

'స్నేహయాత్ర' పథకంలోని వివిధాంశాల నిర్ణయానికి ఫిబ్రవరి 25 నుంచి మూడురోజుల పాటు చర్చలు జరుగుతాయి. ఈ చర్చలలో స్నేహయాత్రబృందంలోని వారందరూ పాల్గొంటారు.

రస్సెల్ సందేశం

'స్నేహయాత్రకు ఉత్సాహంతో ఆశీర్వదిస్తున్నాను. ఈ యాత్రలో నేను కూడా పాల్గొనజాలకపోతున్నందుకు విచారిస్తున్నాను. ఒక్క 20 ఏళ్ళు నా వయస్సు మీరు తగ్గిస్తే నేనూ మీతోపాటే పాదయాత్ర చేసేవాణ్ణి' అని ప్రపంచ ప్రసిద్ధ తత్వవేత్త శ్రీ బెర్ట్రాండ్ రస్సెల్ తమ సందేశంలో పేర్కొన్నారు.

ఆఫ్రేషియన్ సభలో తీర్మానం

(1 వ పేజీ తరువాయి)

ప్రతిపాదనలను ఇండియా, చైనాలు రెండు ఆమోదించాలని ఈ తీర్మానం కోరుతున్నది.

భారత ప్రతినిధులు సిప్పాటి సమావేశంనుండి నిష్క్రమించినందుకు అనేకదేశాల ప్రతినిధులు విచారాన్ని వెలిబుచ్చారు. ఒక రష్యన్ ప్రతినిధి ఈ సంఘటనపై వ్యాఖ్యానిస్తూ 'ఇండియా ప్రతినిధులు సభనుండి నిష్క్రమించవలసిరావడం చాల అవమానకరమని' అన్నారు. చైనా ఇండియా సరిహద్దు వివాద పరిష్కారానికిసియా ఆఫ్రికా దేశాలు సాగిస్తున్న కృషిని ఈ సమావేశం సమర్థించలేని పక్షంలో, ఈ సభ జరగడమే వృథా అని రష్యన్ ప్రతినిధి పేర్కొన్నారు.

మాల్టా ప్రతినిధి ఒకరు మాట్లాడుతూ ఇండియా తనకు అన్యాయం జరిగిందని ఉపసంహరించుకోవడం జరిగితే, ఇక ఆఫ్రేషియన్ సంస్థలో ఏదీవుండదని పేర్కొన్నారు.

★ రాజధాని విశేషాలు ★

— మా ప్రత్యేక ప్రతినిధి

రాజధాని రాజకీయాలలో తెల్లమబ్బు అప్పటిని మబ్బుపెట్టుతూ కొన్నినల్ల మబ్బులు ... వచ్చాయి. వాటిని చెదరకొట్టడానికి ప్రయత్నం జరుగుతోంది. ఒక్కొక్కచోట, రవంతగా అవి పలుచబడుతున్నాయిగాని — పూర్తిగా చెదరిపోవడంలేదు.

వీటిలో ఒక మబ్బు — కృష్ణా, గోదావరి నదీజలాల సమస్య. దీన్ని చెదరగొట్టడానికి గుల్హాటీ కమిషన్ ఎంతకాలంనుంచో ప్రయత్నిస్తోంది. నీరు పూరించిన గాలి, ఆ మబ్బు చెదరిపోవడానికన్న దిక్కుపడటానికే ఎక్కువ వుపయోగించింది.

ప్రస్తుతం దేశ సరిహద్దులో పట్టిన కారుమబ్బు పైన అందరి దృష్టి కేంద్రీకరించబడింది గనుక—ఇక్కడ విషయాలు కొంతకాలం విస్మరించడం మంచిదనుకొన్నారు ఆంధ్రులు. వాని అందరికీ అలాటి భావం లేదు. ఇటీవల ఇక్కడకు వచ్చిన మైసూరుపబ్లిక్‌వర్క్సుమంత్రి వీరేంద్రపటేల్‌గారు చేసిన ప్రసంగం — సవారస భావంకన్న వీరరసమే ఎక్కువగా వుంది...

నాగార్జునసాగర్ ప్రాజెక్టునే ఆపివేస్తామని ఈయనగారు చేసిన 'సవాల్' — రాజకీయ వర్గాల్లో, ప్రజల్లో క్రోధాన్ని రేపినమాట నిజం. ఆ. రా. కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ బ్రహ్మయ్య ఈ అత్యవసర పరిస్థితిలో నదీజలాల వివాదాలు ఆపివెయ్యడం మంచిదని, కాకపోతే, మైసూరు, మహారాష్ట్ర, ఆంధ్ర రాష్ట్రాలకు సంబంధించిన ప్రాజెక్టులన్నీ వెంటనే మంజూరు కావాలన్నారు. నెహ్రూజీవంటి పెద్ద మధ్యవర్తిగా వుండటం అవసరమన్నారు.

ఆరునెలల క్రింద నెహ్రూజీ హైదరాబాదు వచ్చినప్పుడే ముఖ్యమంత్రి సంజీవరెడ్డిగారు స్వయంగా విజ్ఞప్తి చేశారాయనకు "తమ అమూల్యమైన కాలంలో, కొంత వెచ్చించగలిగితే ఈ నదీజలాల తగాయిదా తేలుతుంది. తమ నిర్ణయం అందరంశిరసావహిస్తాం" అని.నెహ్రూజీ ఆతర్వాత కూడా "ఆ విషయంలో నేను తీర్పుచెపుతాను. అంతవరకూ ఆగండి" అని ఆయనా మూడు రాష్ట్రాలవారికి చెప్పివుంటే—ఈ గబ్బపాద చాలా వరకు కొట్టివేసినట్లయ్యేది.

అలాటి హామీ ఏమీ లేకపోవడం వల్లనే, ఎవరికి వారు ఏవో ప్రకటనలుచేసి, సమస్య చల్లారిపోకుండా వెచ్చపరుస్తున్నారు. తప్పకీడుస్తున్నారు.

ఏది ఏమైనా కేంద్ర విద్యుచ్ఛక్తి, ఇరిగేషన్ శాఖామాత్యులు శ్రీహఫీజ మహమ్మద్‌గారు, ఈనెల 12 వ తేదీన హైదరాబాదు వస్తున్నారు. వారివెంట సాంకేతిక నిపుణులు కూడా వుంటారట. ఈ శాఖల సహాయమంత్రి శ్రీ ఆలగేశన్ మైసూరు, మహారాష్ట్ర ప్రభుత్వాలతో సంప్రదించి వారి అభిప్రాయాలు స్వీకరించి ఇక్కడకు వస్తారట. వాటిని ప్రాతిపదికగా తీసుకొని మన ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతారట.

ఈ సందర్భంలో మన మంత్రులు, ప్రజలు, మహమ్మద్ గారితో మన అవసరాలను గురించి వచ్చిచెప్పడం, ఇతర రాష్ట్రాలలోవున్న పొరపులను ఇంతటితో విరిచివేయడం...తక్షణకర్తవ్యం అని చెప్పడం అవసరం. ఇప్పటికే ఎంతో జాప్యం జరిగింది. దేశరక్షణ వ్యవహారాలలో దీక్షతో పనిచేస్తున్నా.. చేయవలసిన పరిస్థితిలో కూడా రాష్ట్రాల మధ్య కయ్యాటలు తగని జాగుచ్చకల్పిస్తున్నాయి. వీటినే పరిష్కరించుకోలేకపోవడం విచారకరం...

మహమ్మద్‌గారి రాక సత్ఫలితాల నందిస్తుందని ఆశించవచ్చు. సమస్యను ఒక కొసకు తేకుండా ఈసారి వదిలివెయ్యడం మాత్రం మంచిదికాదు. ఇప్పటికే ఎందరో 'రెడ్లో' అయ్యారు. ఈసారి సమాలోచనలు చివరి ఆటగా వుండాలిగాని, మరో 'రెడ్డి' రావడానికి మళ్ళీ ఆట మొదలు పెట్టడానికి అవకాశం ఇవ్వకూడదు. మహమ్మద్‌గారు ఈ నదీజలాల పంపిణీ మబ్బును తొలగించి వెడతారని విశ్వసిస్తున్నాం.

శ్రీ సుబ్రహ్మణ్యం రాక

ఆకాశంలోవున్న మరోమబ్బు భారీ విద్యుత్పరికరాల ఫ్యాక్టరీకి సంబంధించింది. దీనికి సంబంధించిన వాక్యాలు, వర్ణనలు వాదాలు ఎన్నో వెలువడినాయి. కాని ఇతమిద్ధమని తేల్చి చెప్పకలిగిన నాధుడు అరుదైనాడు. ఒకరు మచ్చలపురిఅంటే మరొకరు కాదు చారలపురి'అనడం జరుగుతోంది. పులో, పిల్లో తేల్చి చెప్పవలసిన కేంద్ర ప్రభుత్వం—ఏమీ మాట్లాడలేదు. 'ఈ వాదం కొంతకాలం జరగనిద్దాం' అని పూరుకొన్నట్లే వుంది.

ఈ పరిస్థితిలో కేంద్రమంత్రిసుబ్రహ్మణ్యం గారు హైదరాబాదు వస్తున్నారు పైవారంలో సవివార్త వచ్చింది. ఇక్కడ వారి విషయాన్ని తేల్చి చెప్పగలరు.

అటో, ఇటో ... చెప్పివేయడానికి దాకా చెప్పలేం. కానీ, ఆంధ్ర ప్రభుత్వం ప్రజలు—రామచంద్రపురం ఫ్యాక్టరీ మరో భీమచంద్రపురం చేరకుండా పట్టుపట్టడం అవసరం. లేకపోతే, మనంచేసే ప్రయత్నాలకీ, జరిపే ప్రారంభోత్సవాలకి, అర్థం లేదు. సగంలో ఆపి వేయడమనే పరిస్థితేవస్తే, ఇక ప్రభుత్వం దేన్ని నిర్వహించగలదు. ఏ విషయాన్ని సంతోషంతో ప్రకటించగలదు.

కనుక, ఇక్కడగల వాయుకు అందరూ పట్టుబట్టి సుబ్రహ్మణ్యంగారిచేత ఈఫ్యాక్టరీ ఇక్కడే వుంటుందనిపించడం ప్రథమ కర్తవ్యం. మళ్లీ ఏ వెన్నుమ్ము కొట్టకుండా, కార్యక్రమాన్ని ద్విగుణీకృతంగా సాగించడం మరీ అవసరం.సుబ్రహ్మణ్యం గారి మబ్బునుకూడా తుడిచి, వెయ్యగలరనీ—భారీఫ్యాక్టరీ వ్యవహారంపైన భాసురాలు స్వయంగా ప్రసరిస్తాయని ఆశిస్తున్నాం.

వ్యవసాయ కళాశాల

వ్యవసాయ విశ్వవిద్యాలయాన్నిగూర్చిన ప్రకటనలు కూడా అస్తవ్యస్తంగానే వున్నాయి. — మూడో ప్రణాళికలో ఇది నెరవేరదని కొందరంటున్నారు. వ్యవసాయ శాఖామాత్యులు ఇది మూడో ప్రణాళికలోనే ప్రారంభమవుతుంది అనడంవల్ల కొంతమ అశాజనకంగా వుంది. అంతేగాకుండా, ఈ విశ్వవిద్యాలయానికి చెందినబిల్లును వచ్చే ఎసెంబ్లీ సమావేశం చట్టంగారూపొందించబోతున్నారు. దీనివల్ల కూడా కొంత సంతృప్తి కలుగుతోంది.

దీనికికేంద్ర ప్రభుత్వం నుంచివనకు లభించే (గ్రాంటు) వెంటనేవస్తుందో తక్కువో! కేంద్రం దీన్ని ఈ ప్రణాళికలో మంజూరు చెయ్యకపోతే.... ప్రయత్నమంతా విఫలమవుతుంది. వ్యవసాయ కళాశాలు కూడా అత్యవసర పరిస్థితికి సంబంధించినవేనుక, ఈగ్రాంటును కేంద్రం ఆపవలసి వుండదు. ఏలాటి పరిస్థితిలోనైనా 'అధికఫలసాయానికి' ఆగ్రణాజులాల పవ్వవలసిందే! కనుక, ఈ విషయంలో కేంద్రానికి నచ్చచెప్పి, విశ్వవిద్యాలయ స్థాపన వెంటనే జరిపించవలసిన ఆవశ్యకత ఎంతో వుంది. "పోలింగ్ రోజ్మాలన్నీ పిల్లి ఎత్తుకుపోయింది" అన్నట్లున్న పరిస్థితిని మార్పించడంకోసం, మనమెంతైనా కృషిచేయవలసి వుంటుంది. పింజలు పింజలుగావున్న ఈ మబ్బును కూడా తొలగించడం అవసరం.

కేంద్రంలో ఆంధ్ర నిధులు చాలామంది వున్నారు. అఖిల భారత కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ సంజీవయ్యగారు ఇటీవల ప్రసంగిస్తూ "నేను ఏ సమస్యనైనా అఖిల భారత దృష్టిలో ఆలోచించాలి" అన్నారు. ఆ దృష్టితోనే వారు ఆంధ్రరాష్ట్ర సమస్యలు అన్యాయం జరగకుండా చూడవచ్చు. ఒకరికి కేటాయించిన స్కీములను, సంస్థలను మనం ఎత్తుకురావడం లేదు. మనకు మంజూరైనవాటినే మనకు దక్కనియ్యమంటున్నాం. ఇందులో అధర్మమేమీలేదు.

ఈ రెండు కోట్లలోపు మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వం— కొంతకాలంపోతే కొంత అయినా— సర్దుకోవచ్చుననీ, ధనవంతులైన రైతుల వద్దనుంచి వసూలు చెయ్యవచ్చునని కొందరు సూచించినట్లు తెలుస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం అలాటి పరిస్థితిలో లేదు. కేంద్రం వదిలిన వాటిని రాష్ట్రం భరించడమంటే సాధ్యంకాని పని.

ఇక రైతులవద్దనుంచి విరాళాలు వసూలు చెయ్యడమనేది అసాధ్యమైనపని. రైతులు పన్నులు చెల్లించాలి—అదనపు పన్నులు చెల్లించాలి. యుద్ధానికి సాయశక్తులా విరాళా లివ్వాలి, బుణాలకు సంబంధించిన వాయిదా మొత్తాలు చెల్లించి... వ్యవసాయ ఖర్చులు భరించాలి. ఇన్నిటినీ చూసుకొని, సంసారాలు నడుపుకోవాలి... కనుక ఆదనంగా ఇలాటి విరాళాలు రైతులనుంచి కోరడం న్యాయంకాదు.

దేశపరిస్థితిని గమనించి, యుద్ధనిధికి కూడా విరివిగా విరాళాలు అందచెయ్యకుండా తప్పించుకొంటున్నారు ధనికవంతులని మంత్రులే చెప్పారు. అలాటివారినుంచి విరాళాలు సంపాదించకలిగితే... అది మేలే అవుతుంది. ఏది ఎలా అయినా, మన మంత్రులు వ్యవసాయ కళాశాల విషయంలో పట్టుబట్టి, ప్రయత్నం కొనసాగించగలరనే హామీ వినవస్తోంది. వారినీ విషయంలో ప్రశంసించవలసి వుంది. కేంద్రం కూడా వ్యవసాయ విశ్వవిద్యాలయ అవసరం గుర్తించి చెయ్యతలచిన సహాయం చేస్తుందని ఆశిస్తున్నాం.

కుటీరపరిశ్రమగా— పెన్సిళ్ళ తయారీ

విద్యాసంస్థల్లో, ఆఫీసుల్లో, వ్యాపార సంస్థల్లో... ఎక్కడపడితే అక్కడ మనకు 'పెన్సిల్' అవసరమవుతుంది. విద్యార్థులకు ... నాలుగైదు పెన్సిళ్ళు తక్కువ పడుతుంటాయి? ఏటేటా మళ్లీ అవసరాలు... మామూలు, డ్రాయింగ్, కలర్, మొదలైనవెన్నో వుంటాయి... కనుక పెన్సిళ్ళ వ్యాపారం ఎంతో వృద్ధిపొందింది.

భారతదేశంలో 1958—59 లో ఏనిమిదిన్నర లక్షల గ్రోసులు, 1959—60 లో 9 లక్షల గ్రోసులు, 1960—61 లో 10 లక్షల గ్రోసులు పెన్సిళ్ళు అమ్ముడు పోయినట్లు లెక్కలు వేశారు. నిర్బంధ విద్యావిధానం అమలు పెట్టడంతోపాటు ఇంకా వీటిసంఖ్య ఎక్కువ అయ్యే అవకాశాలున్నాయి. దేశం మొత్తంమీద ఏటా ఒకకోటి రూపాయల పెన్సిలు వ్యాపారం జరుగుతోంది.

కాని దేశంలోవున్న పెన్సిలు పరిశ్రమకేంద్రాలు తగినంతగా వాటిని తయారు చెయ్యలేకపోతోంది. కనుక వీటికి తగినంత గిరాకీ వుంది. దీన్ని 'కుటీర పరిశ్రమగా' మార్చే అవకాశాలు కూడా వున్నాయి.

డెహరాడూన్‌లోవున్న 'అటవీ పరిశోధన సంఘం' వారు, పెన్సిళ్ళు కుటీరపరిశ్రమగా మార్చడానికి అవసరమైన పనిముట్లు తయారు చేశారు. పెద్దమొత్తాలు సంపాదించలేకపోయినా, ఈ వృత్తి నవలంబించి జీవనోపాధి గడించవచ్చు.

విద్యాసంస్థలవద్ద కొద్దిరోజులు శిక్షణపొందితే ఈ పరిశ్రమకు అవసరమైన విద్యవస్తుంది.

ఒక్క వ్యక్తికూడా ఈ పరిశ్రమ ప్రారంభించవచ్చు. నలుగురైదుగురు కలిసి, వివిధ భాగాలను తయారు చెయ్యడం మొదలుపెట్టుకొంటే ఎక్కువ వృత్తి చెయ్యవచ్చు. తయారుచేసే వస్తువుల ఖరీదు వందరూపాయలు మించదు.

సైప్రెస్, డియోడర్, ఆల్డర్ ... చేవ ఈ పరిశ్రమ వసిపిస్తుంది. ఇవి కాకుండా ఇతర రకాల చేవ కూడా వుపయోగించవచ్చు. పోతే 'లెడ్' కావాలి. దీన్ని కుటీర పరిశ్రమదారులు తయారు చెయ్యడం కష్టం. మందిరకం 'లెడ్' బజారులో చవకగా దొరుకుతుంది. లేదా పెద్ద పరిశ్రమదారులవద్ద తెచ్చుకోవచ్చు.

ఆంధ్రప్రదేశ్‌లో పెన్సిలు పరిశ్రమ లేదని తెలుస్తోంది. దీన్ని కుటీరపరిశ్రమగా, కమ్యూనిటీ డెవలప్‌మెంటు బ్లాకుల్లో ప్రవేశపెట్టవచ్చు. సహకార సంస్థలుగా రూపొందించవచ్చు. అలా తయారు చెయ్యడంవల్ల కొందరికి వృత్తి లభించడమే కాకుండా, పెన్సిళ్ళ చవకగా అమ్మే అవకాశం కూడా కలుగుతుంది. ఇలా తయారుచేసే పెన్సిళ్ళ ఖరీదు గ్రోసు ఏడునుంచి తొమ్మిది రూపాయలవరకూ వుంటుందని అంచనా వేశారు.

వివరాలు 'అటవీ పరిశోధన సంస్థ' డెహరాడూన్‌నుంచి తెలుసుకోవచ్చు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ పరిశ్రమను ప్రవేశపెట్టి ప్రోత్సహిస్తుందని ఆశిస్తున్నాం.

దేశంలో పారిశ్రామిక ప్రదర్శనల అగత్యం

హైదరాబాద్‌లో గవర్నర్ శ్రీ శ్రీనగేశ్ ప్రసంగం

హైదరాబాద్, ఫిబ్రవరి 9—

అభివృద్ధి పొందుతున్న ఆర్థిక వ్యవస్థ గల చలనాత్మకమైన సమాజానికి, పారిశ్రామిక ప్రదర్శనలు మిక్కిలి ఉపకరించగలవని, పంచవర్ష ప్రణాళికలను అమలుపరచుతున్న ప్రస్తుత దశలో ఇవి మనకు మరింత అవసరమని, నిన్న యిచ్చట అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శన బహుమతుల ప్రధానోత్సవ సభకు అధ్యక్షత వహిస్తూ గవర్నర్ శ్రీ శ్రీనగేష్ వక్కాణించారు.

పథకానుసారం ఆర్థిక ప్రగతిని సాధించుతున్న వ్యవస్థలో, ఎంతవరకు అభివృద్ధి సాధించబడినదీ సమీక్ష చేసుకొనడానికి, ఇకముందు చేయవలసిన కృషిని నిర్ణయించుకొనడానికి, పారిశ్రామిక ప్రదర్శనలు ఉపకరించగలవని ఆయన పేర్కొన్నారు.

ఇట్టి ప్రదర్శనలు, ప్రజలకు మన ఆర్థిక పద్ధతులు పారిశ్రామిక విధానాన్ని గురించి వివరిక పరచడమే గాక, పంచవర్ష ప్రణాళికలను గురించి సమాచారం అందచేయగలవని ఆయన అన్నారు.

ద్వితీయ బహుమతి అహమ్మదాబాద్, హైదరాబాద్‌లకు చెందిన లఘుపరిశ్రమదారు లిద్దరికి లభించింది. తృతీయ బహుమతి కొత్తరకం ఇనుపపెట్టె కనిపెట్టిన వాల్తేరు వాస్తవ్యుడు శ్రీ అప్పారావు, టేపు రికార్డర్‌లో ఎలక్ట్రానిక్ యూనిట్ కనిపెట్టిన శ్రీ డి. వి. మహేంద్రాకర్, శస్త్రచికిత్సపెట్టెను తయారు చేసిన డాక్టర్ కాశ్యపకు, ప్రమాదాలను అరికట్టగల స్టవ్‌మీద భాగాన్ని తయారు చేసిన శ్రీ రంగయ్యకు లభించింది. ఇవిగాక, 24 సర్టిఫికెట్లు యివ్వబడ్డాయి.

ఉత్సవసభకు శ్రీ మాడపాటి హనుమంతరావు, శ్రీ బూర్గుల రామకృష్ణారావు ప్రభృతులు విచ్చేశారు.

శ్రీ ఆంజనేయులు, శ్రీ వెంకటేశ్వరరావులకు ఉత్తమ బహుమతి

హైదరాబాద్, ఫిబ్రవరి 9:— ప్రీస్ట్రెస్ట్ కాంక్రీటు పద్ధతిని కనిపెట్టిన విజయవాడ వాస్తవ్యుడు శ్రీ ఏ. వెంకటేశ్వరరావుకు, రసాయనిక పరిశ్రమకు సంబంధించి, పెనిసిలేట్సులో నూతన పద్ధతిని కనుగొన్న ఢిల్లీ వాస్తవ్యుడు శ్రీ జె. యస్. ఆర్. ఆంజనేయులుగార్లకు అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనలో, ప్రథమ బహుమతి లభించింది. ప్రథమ బహుమతిగా వెయ్యి రూపాయలు నగదు, ఒక బంగారు పతకం యివ్వబడ్డాయి.

నిన్న యిచ్చట గవర్నర్ శ్రీ శ్రీ నగేష్ అధ్యక్షతను జరిగిన బహుమతి ప్రధానోత్సవంలో లఘుపరిశ్రమల శాఖ డైరెక్టర్ శ్రీ పి. సర్వయ్య ప్రసంగిస్తూ ప్రథమ ఉత్తమ బహుమతి, ప్రతి ఏటా ఏర్పరుపబడుతున్నదని అపూర్వమైన కొత్త విషయాలను కనుగొన్న ప్రముఖులను ప్రోత్సహించడానికి ఇది ఏర్పరుపబడినదని, తెలియచేశారు.

ఈవిడు ప్రదర్శనలో స్థాయి హెచ్చినదని, పంజాబ్, బొంబాయి, బీహార్ కేరళ రాష్ట్రాల నుంచి అనేకమంది ప్రదర్శనలో పాల్గొన్నారని, ఆయన అన్నారు.

ఇరాక్ కొత్త ప్రెసిడెంట్ అరీఫ్

(1 వ పేజీ తరువాయి)

పాటు కువాయిట్, ఇరాక్ సరిహద్దులను కూడా మూసివేయడానికి నిర్ణయించారు.

కమ్యూనిస్టులపై హెచ్చరిక

కమ్యూనిస్టులు ప్రజలలో గందరగోళ పరిస్థితిని సృష్టించడానికి ప్రయత్నిస్తున్నారని బాగ్దాద్ రేడియో హెచ్చరిక చేసింది. ప్రజాద్రోహి అయిన కాశింతో సంబంధంగల కమ్యూనిస్టు ఏజెంట్ల చర్యలపట్ల జాగ్రత్తవహించి వుండాలని జాతీయ విప్లవ సంఘం హెచ్చరిక చేసింది.

కమ్యూనిస్టులు ప్రభుత్వ ఉత్తర్వులను, పాటించడం లేదని, శాంతిభద్రతలకు భంగకరంగా ప్రవర్తించేవారిని తుడిచిపెట్టాలని విప్లవ సంఘం ఉత్తరువు చేసింది. 'ద్రోహులను' పట్టియివ్వడానికి ప్రజలు ప్రభుత్వంతో సహకరించాలని కూడా విప్లవ సంఘం కోరింది.

అత్యవసర పరిస్థితి దృష్ట్యా ఇరాక్ నుండి విదేశాలకు డబ్బును తరలించరాదని దేశం విడిచి ఎవరు వెళ్లిపోరాదని నిషేధించబడింది.

ఇరాక్ అంతరంగిక వ్యవహారాలలో బయటివారు జోక్యం కలిగించుకోవడం జరిగితే తాము సహించబోమని జోర్డాన్ ప్రధాని ప్రకటించారు.

బ్రిటన్‌లో చదువుకుంటున్న జనరల్ కాశిం అన్నకొడుకు మిడ్‌కో కాశిం తన పినతండ్రి ఇంకా జీవించి వుంటారనే ఆశాభావాన్ని వెలిబుచ్చారు. కయిరో, బాగ్దాద్, అమ్మాన్ రేడియోలనుండి వచ్చిన వార్తలు పరస్పర విరుద్ధంగా వున్నందున పినతండ్రి కాశిం జీవించి వున్నారనుటను ఆధారాలు కలవని మిడ్‌కో కాశిం అన్నాడు.

ఇరాక్ ప్రభుత్వానికి అల్జీరియా గుర్తింపు

కయిరో, ఫిబ్రవరి 9:— ఇరాక్‌లో ఏర్పడిన నూతన ప్రభుత్వాన్ని అల్జీరియా గుర్తించింది. అల్జీరియా మంత్రివర్గం అత్యవసర సమావేశం జరిపి నూతన ప్రభుత్వాన్ని గుర్తించడానికి నిర్ణయించింది.

కువాయిట్ ప్రభుత్వం కూడా ఇరాక్ ప్రభుత్వాన్ని గుర్తించినట్లు మధ్యప్రాచ్య వార్తాసంస్థ ప్రకటించింది.

లార్డ్‌హోం వ్యాఖ్య

లండన్, ఫిబ్రవరి 9:— ఇరాక్ తిరుగుబాటుపై వ్యాఖ్యానిస్తూ పశ్చిమాసియాలో ఎట్టి తిరుగుబాటు వచ్చినా అక్కడ శాంతి భద్రతలకు ప్రమాదకరమని బ్రిటిష్ విదేశాంగ మంత్రి లార్డ్‌హోం అన్నారు. ఇరాక్‌లో తిరుగుబాటుకు కారణాలు ఇంకా అందలేదని అందుచేత తాను ఏమీ చెప్పజాలనని అన్నారు.

ఇరాక్‌లో తిరుగుబాటు జరిగిందని వార్తరాగానే లండన్ స్టాక్ మార్కెట్‌లో షేర్ల ధరలు పడిపోయాయి. రాయల్‌డచ్, బ్రిటిష్ నూనె కంపెనీల షేర్లు ప్రధానంగా పడిపోవడం జరిగింది,

పశ్చిమాసియాలో నాసర్ వర్గానికి ప్రాబల్యం

ఇరాక్ పరిణామాలవల్ల ఎక్కువ కాగలదని పరిశీలకుల వ్యాఖ్య

కయిరో, ఫిబ్రవరి 9:— ఇరాక్ రాజకీయ రంగంనుండి జనరల్ కాశిం నిష్క్రమణతో అరబ్ ప్రపంచంలో నాసర్ అనుకూల వర్గాల ప్రాబల్యం పెరుగగలదని పరిశీలకులు భావిస్తున్నారు. కయిరో, బాగ్దాద్‌ల మధ్య సత్సంబంధాలు ఏర్పడడంవల్ల జోర్డాన్, సవూదీ అరేబియా, సిరియాదేశాలలో ప్రస్తుతం వున్న ప్రభుత్వాలు బలహీనపడవడంతప్పదు. ఈ దేశాలలో ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ఉద్యమాలు కూడా తీవ్రరూపం దాల్చడం తప్పదు.

కయిరోలోని ఇరాక్ వర్గాలు చెపుతున్నదాన్నిబట్టి చూడగా, బాగ్దాద్‌లోని 11 వ పదాతి దళం కమాండర్ కర్నల్ అబ్దుల్ గని ఎల్‌రావీ తిరుగుబాటులో ప్రధాన పాత్ర నిర్వహించినట్లు తెలుస్తున్నది. కాని ఇంతవరకు కర్నల్ అబ్దుల్ ఎల్ రావీపేరు వెల్లడికాలేదు.

కయిరోలోని ఇరాక్ రాయబారి కార్యాలయంలో ప్రవేశించడానికి కాశిం వ్యతిరేక విద్యార్థులు ప్రయత్నించగా అరబ్ రిపబ్లిక్ అధికారులు రాయబార కార్యాలయంచుట్టూ రక్షణ ఏర్పాట్లు చేశారు.

నూతన రిపబ్లిక్ ప్రెసిడెంట్‌గా నియమించబడిన కర్నల్ అరీఫ్ 1958 తిరుగుబాటులో జనరల్ కాశింతోపాటు పాల్గొన్న వ్యక్తి. ఇరాక్‌లో జనరల్ కాశిం తరువాత రెండవవాడుగా పరిగణించబడుతూ వచ్చాడు.

1959 లో జనరల్ కాశింపై జరిగిన హత్యాప్రయత్నంలో కర్నల్ అరీఫ్‌కు మరణశిక్ష విధించబడింది. ఆతరువాత జనరల్ కాశిం స్వయంగా ఈ శిక్షను రద్దుచేసి 1961 లో విడుదలచేశాడు.

అరబ్ ప్రపంచంలో కయిరో ప్రాబల్యాన్ని, సవాలుకుబడిని గుర్తించడానికి జనరల్ కాశిం నిరాకరించాడు. దీనితో అరబ్ రిపబ్లిక్‌తో సంబంధాలు నానాటికి విషమించడంతోపాటు, అంతరంగికంగా కూడా అసంతృప్తి ఎక్కువయింది.

ఇరాక్‌లో కుర్దిస్తాన్ కావాలని కుర్దిష్ తెగవారు ఆందోళన చేస్తూ వచ్చారు. ఇటీవల వీరి ఆందోళన అంతర్యుద్ధరూపం ధరించింది బాగ్దాద్‌లో ఇటీవల విద్యార్థుల ఆందోళన జరిగింది. దీనికి కారణం ఒక అరబ్ రిపబ్లిక్ దౌత్యప్రతినిధి అని ఆరోపించి ఇరాక్ ప్రభుత్వం నిష్క్రమింపచేసింది.

1958 లో రాజరిక ప్రభుత్వాన్ని కూలద్రోసి అధికారంలోకి వచ్చిన జనరల్ కాశిం 1914 లో జన్మించాడు. ప్రెసిడెంట్ నాసర్‌వలె కాశిం కూడా జాతీయభావాల ప్రభావానికి లోనయిన యువకుడు.

1958 లో నూతన ప్రభుత్వం ఏర్పడగానే జనరల్ కాశిం, డిప్యూటీ ప్రధాని కర్నల్ అరీఫ్‌ల మధ్య అధికారంకోసం పోరాటం ప్రారంభమైంది.

1961 లో అరబ్ రిపబ్లిక్‌కు అనుకూలమైన ఒక రహస్యోద్యమం ఇరాక్‌లో ఏర్పడింది. 1961 లో కువాయిట్ ఇరాక్‌కు చెందినదేనని జనరల్ కాశిం ప్రకటించడంతో ఇతర అరబ్ దేశాలతో బాగ్దాద్‌కుగల సంబంధాలు మరింత చెడిపోయినవి. ఇరాకీ ప్రజలు కువాయిట్‌పట్ల కాశిం వైఖరిని బలపరిచారు. కాని ఆచరణలో కాశిం తన లక్ష్యాన్ని సాధించలేకపోయినందుకు ప్రజలు నిరాశచెందారు.

1961 ప్రారంభంనుండి కుర్దిష్ తెగవారు తిరుగుబాటును తీవ్రం చేశారు. ఇరాక్‌సైన్యం ఎన్ని దాడులు చేసినప్పటికీ కుర్దిష్‌తెగ నాయకుడు ముస్తాఫా బార్జానీ తిరుగుబాటును సాగిస్తూనే వున్నాడు. కుర్దిష్‌తెగ పోరాటానికి సోవియట్ యూనియన్ మద్దతు కూడా వుంది.

కాశిం అధికారంలోకి వచ్చిన తరువాత కొన్ని సంస్కరణలు అమలుజరిపాడు.ఇరాక్‌లోఇంతకు ముందు ఎన్నడూ లేనంత ఎక్కువగా బాలబాలికలు పాఠశాలలకు వెడుతున్నారు. ఇరాక్‌లో భూసంస్కరణను అమలుజరిపిన గౌరవం కూడా జనరల్ కాశింకు దక్కింది

నూతన ప్రభుత్వం ఏర్పాటుతో ఇకముందు పూర్తి ప్రశాంత పరిస్థితి వుండగలదని భావించడానికి వీలులేదు. ఇకముందు అరబ్ జాతీయవాదాన్ని ... మధ్య, ఏదో ఒక విధమైన సోషలిజం కావాలనేవారి మధ్య పోరాటం సాగుతుంది,

యూనివర్సిటీ వీణ

మన జాతీయ విహంగం, మయూరమంటే మనకు తగినట్టుగానే ఉన్నది.

మనలక్షణాలు కొన్నిఅదిలో ఉండడంవల్లనేమో గరుడునికాక నెమలిని మనవా రెన్నుకున్నారు.

మునుపే ఈ రెంటికీ పోటీ వచ్చింది.

అప్పుడూ నెమలినే సింహాసనం ఎక్కించడం మంచిదనిపించింది. అదే జరిగింది. శుభం.

• • •

ఒక్కొక్కరికి ఒక్కొక్క పక్షి ప్రియతమం అవుతూ ఉంటుంది.

మన పూర్వులకున్నూ చాలా ప్రియమైనదీ పక్షి.

అందమైన ఇంద్రధనుస్సులాంటి పురి, తళతళాడే వేయికన్నులూ, రంగు రంగుల తురాయీ—నిజంగా అందాలబరిణ మన నెమలి.

అది మన పురాణాలలో నేమో కుమారస్వామికి వాహనం.

శివునకు ప్రియమైన నాగ కంకణాలు కాస్త గుటకాయస్వాహా చేసేదైనా, దీనిని ఆ శ్రీకంఠుడూ దూరం చేసివేయలేదు.

మరి సుబ్రహ్మణ్యస్వామి లేదా షణ్ముగం, మురగన్ మన దక్షిణాదిలో ప్రధానమైన దైవం; కాబట్టి ఈ ఎన్నికతో కేవలం ఉత్తరాది వారికే కాక, దక్షిణాదివారిని కలుపుకొని రావడం కూడా జరుగుతుంది. ముఖ్యంగా మైలాపురం వారిని పూర్తిగా సంతృప్తి పరచవచ్చు.

ఇదీ జాతీయైకమత్య ప్రతిష్ఠాపనలో ప్రధాన చర్యగా ఇలా పరిణమించినా అచ్చెరువు చెందనక్కరలేదు.

• • •

మరొక విధంగా కళాకారుల కిది ప్రతీక. నాట్యంలో, నృత్యంలో అందెవేసిన చేయిగా దీనిని చెప్తారు.

మబ్బు పట్టగానే మరులుకొని తన నగువు ముందు మయూరం మనోహరంగా చిందులు వేస్తుంది. తనకున్న భరతనాట్య కళాపారంగత్వాన్ని చాటుకొని తన జంట మనసును లోగొనే డంలో ఈ నెమలికున్న నేర్పు అపారమంటారు.

పైగా దీని కంఠం చాలా అందమైనదే. ఆ కంఠ స్వరం కూడా అంతకర్ణపేయమైనదే. షడ్జంలో నెమలి కేక వేస్తుందట. ఆ స్వరానికి ప్రతీక కూడా.

అలా ఈ పక్షిరాజం ఆటు నాట్యంలోనే కాక, సంగీతంలోనూ ఆరితేరిన చేయిగానే భావింపవలసి ఉంటుంది.

అయితే ఇదేమో జలదావృతమైన ఆకాశం చూచి ఆనందంతో కేకవేస్తే, ప్రవాసుల హృదయాలలో తత్తరపాటు చెలరేగుతుందట.

కానీ, ఆ కేకనే తను ప్రయాణభేరిగా చేసుకొని ఈ బాటసారు లందరూ తమతమ నెంపులకు వెళ్ళి, తమ తమ నెంతలను కలుసుకొనే ప్రయత్నం చేస్తారట.

అలాగైనా ఈ మయూర కేంకృతులు మంచి పనే చేస్తున్నా యన్నమాటేకదా!

• • •

వర్ష విరహులకు కాస్త విప్రియకల్పనే చేస్తుందంటారు. కానీ, నెమలిపురిని చూచి తన ప్రియురాలి సిగపోడిమిని తలచుకొన్న కాళిదాసుని, పురూరవుని వంటివారు ఈ పక్షికి బుణపడి ఉన్నట్టే లెక్క.

వానాకాలం అనగానే మన కవులకు జ్ఞాపకం వచ్చే పక్షి, మయూరమే.

కాబట్టి మేఘసందేశాదులలో దీని ప్రశంస అంతగా వస్తుంది. పైగా ఇలా ఆడుతున్న నెమలికి, పాడుతున్న నెమలికి ఆ మబ్బులే ఉరుముల రూపంలో మద్దెల వాయింపునని మన కవిపుంగవులు కనిపెట్టారు.

• • •

ఈవిధంగా చూస్తే పూర్తిగా కళలకు అంకితమై, సౌందర్యానికిప్రతీక అయి, మనసు లోగొనే ఈ పక్షీంద్రమును మనజాతీయపక్షిగా అనడంలో భారతీయులకున్న కళాపిపాసా, సౌందర్యతృష్ణా ద్యోతకం అవుతున్నవి.

అందులోనే మన లక్షణా లున్నట్లే కదా!

గరుత్మంతునిలా గడగడ లాడించడమో, గండరగండ కావడమో కాదు, మనకు కావలసింది. ఇలా సింగారించుకొని సంగీతం పాడుతూ, నృత్యం చేస్తూ మనసు లోగొనే పతంగమూలేవేమో!

మన మనసులోని ఆ వీర్యం, శౌర్యం అలాంటి, వన్నీ ఈనాడు జారిపోయినవి కూడా కావచ్చు.

మన మయూర సింహాసనం మట్టిగలిసినా, మయూరానైనా మనం నిలుపుకోవాలని ఆశిస్తున్నామేమో!

అయితే ఒకటి మాత్రం అనుమానమే.

మనం ముఖ్యంగా తెలుగువాళ్ళం, నాగులకు దగ్గరి వారం. మనం నాగులమే నవారా ఉన్నా రేమో కూడాను.

మరి ఈ నాగులకు పూర్తిగా విరుద్ధమైనదే ఈ విహంగమం అని కించపడితే పడవచ్చు.

కాని దీని నిలా శివభక్త చింతామణులైన నాగుల పోలికి పోకుండా ఆ ఆరుమ్రుగం కొంతకు కొంతైనా అదుపులో పెట్టగలదేమో.

• • •

పూర్వం ఇంటింటా ఒక వేదికా, దానిపై వెదురుగడా,అందుపై ఒకఆసరణా, దాని నెక్కి వడుకునే పెంపుడు నెమలి ఉంటూండేవిట.

మరి అలాంటి సంభారం ఈనాడు లేదు కానీ, చాల చోట్ల పెంపుడు నెమళ్ళుండడం ఈనాటికీ కలదు.

అవి లేనివారు ఏ జంతు ప్రదర్శనశాలలోనికో వెళ్ళి, నెమలి పురివిప్పి నాట్యం చేయడం చూచి సంతోషించడమూ లేకపోలేదు.

ఇంతగా మనకు ఇష్టమైన నట్టువరాలి పాలికి గజ్జెకట్టి, ముకురదర్శనం చేయించి సభలోనికి వదలివేయడం బాగానే ఉంది.

కానీ, ఈ తరుణంలో కూడా మనం ఇలా నృత్యాలకూ, గానా బజానాలకూ మాత్రమే మన సిద్ధాంత మని ... బయటి ... ఏదో ఉంది చెప్పడూ!

—విశ్వం

'లంకలో చైనా స్థావరం కోరినమాట నిజం కాదు'

సింహళ ప్రతినిధుల సభలో ఫెలిక్స్ బండారనాయకె ప్రకటన

కొలంబో, ఫిబ్రవరి 8— సింహళంలో ఒక స్థావరాన్ని ఏర్పాటు చేసుకొనడానికి చైనా అభిలషించిందని, సింహళ ప్రధాని పెకింగ్‌ను దర్శించినపుడు ఈ విషయం చర్చించబడిందని ఒక భారతీయపత్రిక (టైమ్స్ ఆఫ్ ఇండియా) ప్రకటించిన వార్త "పూర్తిగా అసత్య"మని నేడు యిక్కడ ప్రకటించబడింది.

బాధ్యతగల విదేశ వార్తాసంస్థలు ఈవిధంగా అసత్య వార్తలను ప్రచురించడాన్ని ప్రధాని శ్రీమతి సిరిమావో బండారనాయకే నిరసించారనీ, ఈవార్త నిజంకాదనే సంగతిని ప్రకటించ వలసినదిగా లండన్, న్యూ ఢిల్లీలలోని సింహళ హైకమిషనర్లను ఆదేశించారనీ ప్రభుత్వం ప్రకటన తెలుపుతున్నది.

సోవియెట్ ప్రభుత్వానికి ఈసంగతి నివేదించి అగు చర్య గైకొన వలసినదిగా కోరవలసిందని మాస్కోలోని సింహళ రాయబారికి కూడా ఆదేశించ బడినదట.

సింహళ ప్రభుత్వానికి ఈవార్త వలన ఆందోళన కలిగినట్లు పెకింగ్ అధికారులకు తెలియజేయ వలసినదిగా కొలంబోలోని చైనీస్ ప్రభుత్వ రాయబారిని కోరామని కూడా ఈ ప్రకటన తెలుపుతున్నది.

ప్రధాని పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ ఫెలిక్ ఆర్. డియాస్ బండారనాయకే ప్రతినిధుల సభలో ఈ సంగతిని ప్రకటించారు.

నదీజలాల వివాదంపై బొంబాయిలో కేంద్ర మంత్రి చర్చలు

బొంబాయి, ఫిబ్రవరి 8:— కృష్ణా గోదావరి నదీజలాల వివాద పరిష్కారానికి గాను నేడిక్కడ మహారాష్ట్ర ప్రభుత్వ మంత్రులతో చర్చలకై వచ్చిన కేంద్ర ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి శాఖల మంత్రి శ్రీ హఫీజ్ మహ్మద్ఇబ్రహీం ఎలాంటి ప్రతిపాదనలూ తనతో తీసుకురాలేదని ఇక్కడ అధికార పూర్వకంగా తెలిసింది.

మహారాష్ట్ర ప్రభుత్వంలోని సీనియర్ మంత్రులతో ఈ వివాదం పరిష్కారం విషయమై శ్రీ హఫీజ్ మహ్మద్ ఇబ్రహీం ఇక్కడ సచివాలయంలో నేటి మధ్యాహ్నం చర్చలు ప్రారంభించారు. ఈ చర్చలు రెండు గంటలు జరిగినాయి.

1951 లో వివిధ రాష్ట్రాలు నదీజలాల పంపిణీ విషయంలో చేసుకున్న ఒడంబడికను సవరించే విషయమై, గుల్హాతీ కమిషన్ చేసిన సిఫారసులను ఈ సమావేశంలో చర్చించినట్లు తెలుస్తున్నది. గుల్హాతీ కమిషన్ తన నివేదికను ఆగస్టు నెలలో కేంద్ర ప్రభుత్వానికి సమర్పించింది. అది ఇంకా ప్రచురింప బడలేదు.

ఈ చర్చలు రహస్యంగా జరిగాయి.

తిరిగి తాము రేపు సమావేశం అవుతున్నామని శ్రీ హఫీజ్ మహ్మద్ ఇబ్రహీం పత్రికలవారికి చెప్పారు.

నదీజలాల సమస్యపై హైద్రాబాద్‌లో చర్చలు

పబ్లిక్‌వర్క్సు అధికారులతో ముఖ్యమంత్రి సమావేశం

హైదరాబాద్, ఫిబ్రవరి 8:— ఫిబ్రవరి 12 వ తేదీన నదీజలాల సమస్యపై ఇక్కడ జరిగే చర్చలకు అన్ని ఏర్పాట్లూ పూర్తి అయినాయి. కేంద్ర ఇరిగేషన్ మంత్రి శ్రీ హఫీజ్ మహ్మద్ ఇబ్రహీం, స్టేట్‌మంత్రి శ్రీ ఒ. వి. అలగేశన్ గారలు ఇక్కడకు ఈ సందర్భంగా వస్తున్నారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నేడు పర్యటన నుంచి తిరిగి వచ్చిన తర్వాత పబ్లిక్‌వర్క్సుశాఖ సీనియర్ అధికారులతో, గుల్హాతీ కమిషన్‌సిఫారసులనుగురించి చర్చించారు.

అత్యవసర పరిస్థితిదృష్ట్యా నదీజలాలసమస్యపరిశీలన వాయిదా వెయ్యాలి

శ్రీ తెన్నేటి విశ్వనాథం ప్రకటన

హైదరాబాద్, ఫిబ్రవరి 8:— జాతీయ అత్యవసర పరిస్థితి తొలిగే వరకూ కృష్ణా, గోదావరి నదీజలాల వివాద పరిష్కారాన్ని వాయిదా వేయాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఇదివరకు చేసినసూచనకు కట్టుబడి వుండాలని శాసనసభలోని నేషనల్ డెమోక్రాటిక్ పార్టీ నాయకుడు శ్రీ తెన్నేటి విశ్వనాథం నేడిక్కడ సూచించారు.

ఫిబ్రవరి 12 వ తేదీన కేంద్ర ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి శాఖల మంత్రి శ్రీ హఫీజ్ మహ్మద్ ఇబ్రహీం, స్టేట్‌మంత్రి శ్రీ ఒ. వి. అలగేశన్ గార్లుఇక్కడకుఈవిషయంలో చర్చలు జరిపేనిమిత్తం వస్తున్నారు.

1951లోవివిధరాష్ట్రాలమధ్య జరిగిన ఒప్పందాన్ని తిరగతోడే ఏప్రతిపాదనలను ముఖ్యమంత్రి పార్టీకారాదనికూడా శ్రీవిశ్వనాథం తన ప్రకటనలో కోరారు. ఈవిషయాన్ని కేంద్ర మంత్రులకు ముఖ్యమంత్రిస్పష్టంచేయాలని కూడా ఆయనఅన్నారు. రాష్ట్రప్రభుత్వం మనహక్కులను పరిరక్షించగలదని, ప్రజలు ఈవిషయంలో రాష్ట్రప్రభుత్వానికి అండగావుండగలరనీ శ్రీ విశ్వనాథంపేర్కొన్నారు.

ప్రజలు అత్యవసరపరిస్థితి కారణంగా ఇప్పుడువిలాటివిరసన ప్రదర్శనలను నిర్వహించరాదని శ్రీ విశ్వనాథం పేర్కొన్నారు.

దేశం అత్యవసరపరిస్థితిలోవున్నఈసమయంలో ఈమంత్రులు తీరికగా హైదరాబాద్ ఎందుకు వస్తున్నారని శ్రీవిశ్వనాథంప్రశ్నించారు.

ఆయుర్వేదబోర్డు పరీక్షాఫలితాలు

హైదరాబాద్, ఫిబ్రవరి 8:— గత సెప్టెంబరు నెలలో 'బి'క్లాసు ఆయుర్వేద వైద్యులకు ఆయుర్వేదబోర్డు నిర్వహించిన పరీక్షలలో ఈ క్రింది నెంబర్లుగల అభ్యర్థులు ఉత్తీర్ణులైనారని నేడు ప్రకటింపబడింది.

పూర్తిగా ఉత్తీర్ణులైనవారు—82, 122, 146, 164, 259, 292.

కంప్లీటు చేసినవారు—144, 175, 180.

స్వస్థ విజ్ఞానంలో ఉత్తీర్ణులైనవారు:—14 32, 36, 41, 69, 74, 129, 132, 143, 151, 158, 160, 183, 185, 243, 227, 229, 245, 282, 284, 297.

రోగ విజ్ఞానంలో ఉత్తీర్ణులైనవారు:—10, 29, 56, 57, 74, 93, 100, 119, 123, 125, 132, 154, 182, 193, 236 252, 259, 279.

బంగారం నగల వర్తకుల వద్దగల నిల్వలు

రేపటినుంచి ఎక్సైజు అధికారుల తనిఖీ ప్రారంభం

బొంబాయి, ఫిబ్రవరి 8:— బంగారం కంట్రోలు అమలు జరపకముందు తమవద్దగల నగలను అమ్మడానికి, నగలవర్తకులకు ఇచ్చిన గడువు నేటి అర్ధరాత్రితోపూర్తి అయింది.

దేశంలోని 20 వేలమందికిపైగా గల నగలవర్తకులను, వ్యాపారస్తులను తమవద్ద జనవరి 9వాటికి వున్న తుదినిల్వల వివరాలను వెంటనే తెలియజేయ వలసినదిగా ఎక్సైజ్ అధికారులు కోరారు.

ఈ వ్యాపారస్తులందర్నీ ఆయా రాష్ట్రాలలో గల అమ్మకం పన్ను చట్టాలననుసరించి, తమవద్ద జనవరి 8వ తేదీనగల నగల నిల్వలను ఈనెలరోజుల నుంచి ఏ విధంగా అమ్మినదీ వివరంగా తెలియజేయ వలసివున్నది.

రేపటినుంచి ఎక్సైజ్ అధికారులు బంగారం నగల వర్తకుల దుకాణాలవద్దకువెళ్లి వారినిల్వల వివరాలను పరిశీలిస్తారు.

14 కారెట్లను మించిన బంగారంనగలను ఫిబ్రవరి 8వ తేదీ తర్వాత అమ్మరాదని నిషేధం విధించబడింది. ఈ నిషేధపు టుత్తర్వులను ఖచ్చితంగా అమలుజరపాలని ఎక్సైజ్ అధికారులకు సూచనలు ఇవ్వబడ్డాయి.

ఇండియాకు విమాన రక్షణ

ప్రతిపాదనకు నెహ్రూ విముఖత

న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 8:— చైనీస్ ప్రమాదాన్ని ఎదుర్కొనడానికి వీలుగా పాశ్చాత్య రాజ్యాలు ఇండియాకు 'విమాన రక్షణ'నిస్తామన్నట్లు ఒక వార్త విస్తృతంగా వ్యాపించింది. అయితే ఈ సూచన ప్రధాని నెహ్రూకు నచ్చలేదనే తెలుస్తున్నది.

రాష్ట్ర ముఖ్యమంత్రులకు ఈ సంగతిని గురించి వ్రాస్తూ పాశ్చాత్య రాజ్యాలతో ఈ పథకాన్ని గురించి అసలు చర్చించలేదని శ్రీ నెహ్రూ అన్నారని తెలుస్తున్నది.

విదేశాలనుంచి సహాయం స్వీకరించినా భారత భూభాగంపై విదేశ స్థావరాల ఏర్పాటుకు అవకాశమీయరాదన్న ప్రభుత్వ విధానాన్ని గురించి ఆయన నొక్కి వక్కాణించినట్లు విదితమవుతున్నది.

దేశరక్షణకు ఆర్థికంగానేమి, సైనికంగానేమి స్వయంబలంపైన ఆధారపడి వుండాలనే ప్రధాని అభిప్రాయ పడుతున్నారు.

సహజీవన పద్ధతిపట్ల, సోవియెట్, చైనీస్ విధానాలలోని తేడాను గురించి పేర్కొని భిన్న సాంఘిక రాజకీయ వ్యవస్థలుకల దేశాల మధ్య సహజీవనం సాధ్యమని రష్యా విశ్వసించినా, చైనాకు అట్టి విశ్వాసం లేదని ఆయన అన్నారు.

నెవాడావద్ద తిరిగి భూగర్భ అణ్వాస్త్ర పరీక్షలు

అమెరికాచే ప్రారంభం

వాషింగ్‌టన్, ఫిబ్రవరి 9:— నెవాడావద్ద అమెరికా తిరిగి భూగర్భ అణ్వాస్త్ర పరీక్షలను ప్రారంభించింది. భూగర్భ అణ్వాస్త్ర పరీక్షలకు సన్నాహాలను ప్రారంభించవలసిందని ప్రెసిడెంట్ కెన్నెడీ ఉత్తరువు చేశారు.

అణ్వాస్త్ర పరీక్షల నిషేధంపై రష్యా, అమెరికా, బ్రిటన్‌ల మధ్యజరుగుతున్న సంప్రతింపులు వాయిదాగా వేసిన తరువాత భూగర్భ అణ్వాస్త్ర పరీక్షలను తిరిగి ప్రారంభించడానికి కెన్నెడీ నిర్ణయించారు.

రక్షణనిధికి రాష్ట్రంలో రు 4 కోట్లు వసూలు

రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి అభినందనలు

హైదరాబాద్, ఫిబ్రవరి 9:— జాతీయ రక్షణ నిధికిగాను రాష్ట్రంలో దాదాపు 4 కోట్ల రూపాయలు, పెద్ద మొత్తాలలో బంగారం వసూలయినవని ముఖ్యమంత్రి శ్రీ ఎన్. సంజీవ రెడ్డి నేడు తెలియజేశారు.

చైనీస్ దురాక్రమణవలన ఏర్పడిన నేటి అత్యవసరపరిస్థితిని ప్రజలు గుర్తించి, విరివిగా విరాళాలు ఇచ్చినందుకు ముఖ్యమంత్రి ప్రజలకు తమ జోహార్లు అర్పించారు.

వసూలుచేయాలని నిర్ణయించుకున్న లక్ష్యాలను అధిగమించి విరాళాలు వసూలుచేసిన నాలుగ్గు రాష్ట్రాలలోను ఆంధ్ర ప్రదేశ్ ఒకటి అని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రజలు ప్రదర్శించిన దేశభక్తి ఎంతైనా ప్రశంసార్హమని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

చైనీస్ నిర్బంధంలో మరి 32 మంది భారతీయోద్యోగులు

పెకింగ్ రేడియో ప్రకటన

హాంగ్‌కాంగ్, ఫిబ్రవరి 9:— క్రిందటి సంవత్సరం సరిహద్దు సంఘర్షణలో తమకు ఖైదీలుగా పట్టుబడిన భారతీయ సైనికోద్యోగులు మరి 32 మంది వున్నారనీ, యింతవరకు భారత ప్రభుత్వానికి అందజేయబడిన జాబితాలో వీరి పేర్లు చేర్చబడలేదనీ చైనీస్ విదేశాంగ మంత్రిత్వ శాఖ నేడు పెకింగ్‌లోని భారతరాయబారి కార్యాలయానికి తెలియజేసినట్లు యిక్కడ వినిపించిన పెకింగ్ రేడియో వార్త వివరించింది.

ఈ 32 మంది ఉద్యోగులలో, ఇద్దరు కర్నల్స్, ఇద్దరులెఫ్టినెంట్లుకలరని,మరికొందరు ఉద్యోగులు, సైనికులు యుద్ధంలో తీవ్రంగా గాయపడినవారు మరణించారనీ ఈ ప్రకటన తెలియజేస్తున్నది.

కృష్ణలంక నీటి సరఫరా ప్రయోగాత్మక పథకం

ప్రభుత్వం ఏర్పాటుచేసిన సంఘంచే గొట్టపు బావుల పరిశీలన

విజయవాడ, ఫిబ్రవరి 9:— కృష్ణలంక ప్రయోగాత్మక పథకానికి సంబంధించిన సాంకేతిక విషయాలను పరిశీలించడానికై రాష్ట్రప్రభుత్వం ఏర్పాటు చేసిన సంఘం సమగ్ర నీటి సరఫరా పథకంక్రింద కృష్ణలంకలోని గొట్టపు బావులు పనిచేసే వైఖరిని నేటి ఉదయం పరిశీలించింది.

ఈ సంఘంలో ఆరోగ్యశాఖ చీఫ్ ఇంజనీర్ శ్రీ సి. కృష్ణారెడ్డి, రిటైర్డు చీఫ్ ఇంజనీర్ శ్రీ ఎం. శేషావతారం, పార్లమెంటు సభ్యులు డాక్టర్ కె. ఎల్. రావు, సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీ తిమ్మాజీరావు (కార్యదర్శి) లు ఉన్నారు.

డాక్టర్ టి. వి.ఎస్. చలపతిరావు ఎం.ఎల్.ఏ., శ్రీ టి. పోతరాజు ఎం.ఎల్.ఏ., విజయవాడ మునిసిపల్ చైర్మన్ శ్రీ ఎస్. ఎం. ఎ. ఖుద్దూస్, మునిసిపల్ కమిషనర్ శ్రీ బషీర్ అహమ్మద్‌లు కమిటీ సభ్యులను కలుసుకుని, కృష్ణలంకలో గొట్టపు బావులు పనిచేసే తీరును గురించి చర్చలు జరిపారు.

ఇంజనీర్లు సరియైన మేనేజిమెంట్ చేయని కారణంగా కృష్ణలంక ప్రయోగాత్మక పథకం విఫలమైందని, గొట్టపు బావులు సరిగా పనిచేయడంలేదని, ఈ లోపాలను విచారణచేయాలని కోరుతూ ఫిర్యాదు వచ్చినందున అప్పుడు ముఖ్యమంత్రిగా ఉన్న శ్రీ డి. సంజీవయ్య ఒకసంఘాన్ని ఏర్పాటు చేయగలమని, ఆసంఘం 1961జూన్‌లో ఈవిషయాలను పరిశీలించగలదని ప్రకటించారు. ఆ ఉత్తర్వులను పురస్కరించుకునే ప్రస్తుత సంఘం ఏర్పాటుచేయబడింది.

చర్చల అనంతరం శ్రీ కృష్ణారెడ్డి పత్రికా విలేఖరులతో ప్రసంగిస్తూ, ప్రయోగాత్మకపథకాన్ని పరిశీలించడానికి మాత్రమే సంఘానికి సంబంధించిన వ్యవహారాలు పరిమితమై ఉన్నవని అన్నారు. గొట్టపుబావులనుండి అనుకున్నంతగా నీటి సరఫరా జరగలేదని, ఆదృష్టంనుంచి చూస్తే మాత్రం పథకం విఫలమైనట్లు కనపిస్తున్నదని, అంతేకాని పథకానికిగాను పెట్టిన ధనవ్యయం మేరకు అదేమీ విఫలం కాలేదని చీఫ్ ఇంజనీరు వివరించారు. ఈ పథకంక్రింద రు. 25 లక్షలు వృథా చేసినట్లు ప్రజలు భావిస్తున్నారని అయితే ఈ ధనంలో గొట్టపు బావులు త్రవ్వడానికి రు. 1 లక్ష మాత్రమేవ్యయమైనవని, తక్కినధనం గొట్టాలు వేయడానికి, గొట్టపు బావులకు గాను స్థలాలు మొదలయినవాటికి, వ్యయపరుపబడిందని ఆయన తెలియజేశారు.

గొట్టపుబావులనిమిత్తం చేసిన ధన వ్యయానికి తగినట్లుగానే, రోజుకు 10 లక్షల గ్యాలన్ల నీరు లభిస్తున్నదని శ్రీ కృష్ణారెడ్డి పేర్కొన్నారు. గొట్టపుబావులనుండి నిర్దిష్టంగా ఇంత నీరు సరఫరా కాగలదని నిర్ణయించుకోడం వూహాగానమే కాగలదని ఆయన అన్నారు. వచ్చే వేసవిలో పంపుసెట్ల ''హార్స్ పవర్''ను అధికం చేయడానికిగాను అగినకృషి జరగగలదని, ఇప్పుడు పనిచేస్తున్న గొట్టపుబావులన్నీ వాటి శక్తికి తగినంతగా పనిచేయడంలేదని, ఇటీవల మునిసిపాలిటీ ఆమోదించిన కొత్త పథకంక్రింద నిధులు కేటాయించడం జరిగిందని, కొత్తగా మహా 'రిజర్వాయర్లు' నిర్మించబడగలవని ఆయన తెలియజేశారు. ఇంతమాత్రంతో ఈ సంవత్సరం నీటి కొరత పూర్తిగా తీరగలదని చెప్పజాలమని, అయితే వచ్చే సంవత్సరంమాత్రం పుష్కలంగా నీటి సరఫరా లభ్యంకాగలదని ఆయన అన్నారు.

ప్రస్తుత పథకానికిగాను రు 8 లక్షల ఖరీదు అయే 'పైప్‌లైను' వేయడానికి విజయవాడ మునిసిపాలిటీకి డబ్బు అప్పు ఇవ్వడానికి ప్రభుత్వం అంగీకరించిందని కూడా ఆయన తెలియజేశారు.

శాశ్వతంగా నీటికొరతను తీర్చే విషయాన్ని గురించి ప్రస్తావిస్తూ శ్రీ కృష్ణారెడ్డి, 'మెకానికల్ ఫిల్టర్ల' ద్వారా పైభాగంలోని నీటిని తోడి, నీరు సరఫరా చేయడానికి ఒక పథకం తయారుగా ఉన్నదని, అయితే ఈ పథకానికి రు. 50 లక్షలు వ్యయం కాగలదని, నిధులను పెంచే విషయమై తరవాతదశలో ఒక నిర్ణయం తీసుకోబడగలదని వివరించారు.

ఇండియాకు చైనా కొత్త ఆక్షేపణ

శ్పాంగర్ సరస్సువద్ద భారత సైన్యం అక్రమంగా చొరబడుతున్నదట

పెకింగ్, ఫిబ్రవరి 9:— శ్పాంగర్ సరస్సు ప్రాంతంలోనికి భారతసేనలు పదేపదే చొరబడి, అక్రమంగా చైనీస్ భూభాగంలో చొరబడడమే గాక తనకు తామై చైనా జరిపిన యుద్ధవిరమణను 'భంగపరుస్తున్న'వని ఆరోపిస్తూ న్యూ చైనా న్యూస్ ఏజెన్సీ నేడు యిక్కడి భారత రాయబారి కార్యాలయానికి తీవ్రమైన ఆక్షేపణ నందజేసింది.

చైనీస్ ప్రభుత్వం తనకు తామై యుద్ధం విరమించిన పిదప చైనా భూభాగంలోనికి పర్యాలోకన నిమిత్తం తన సైనికులను ఇండియాఅదే పనిగాపంపుతూ వుండడంచాలాతీవ్రమైనవిషయమని రెండు రోజులక్రితం భారతరాయబారి కార్యాలయానికి అందజేయబడిన ఈ సందేశం పేర్కొన్నది.

శ్పాంగర్ సరస్సు ప్రాంతంలో చైనీస్ బలాలు 20 కిలోమీటర్లు (12 మైళ్ళు) ఉపసంహరించుకొనబడినవని, యిటువంటి ప్రమాదకరమైన చర్యలను వెంటనే నిలిపివేయవలసిందని ఈ సందేశం కోరింది.

జనరల్ అంగ్‌గ్యీ రాజీనామా

సైనిక సివిల్‌పదవులను వదులుకొని కచిన్ రాష్ట్రానికి పయనం

రంగూన్, ఫిబ్రవరి 9:— బర్మా విప్లవ సంఘంలో జనరల్ నెవిన్‌కు తర్వాత ముఖ్యుడైన బ్రిగేడియర్ జనరల్ అంగ్‌గ్యీ తన సైనిక, సివిల్ ఉద్యోగాలకు రాజీనామా యిచ్చినట్లు నేటిరాత్రి యిక్కడ ప్రకటించబడింది.

జనరల్ నెవిన్ ఈ రాజీనామాను అంగీకరించారు. తనకు సోషలిజంలో విశ్వాసంవున్నదని, అయితే దానిని అమలుజరపడానికి తీసుకోదగు చర్యల విషయంలో తనకు, తన సహచరులకు మధ్య విభేదాలు ఏర్పడినవని జనరల్ అంగ్‌గ్యీ అన్నారు.

గుంటూరులో లారీ ప్రమాదం

ఇద్దరి మృతి

గుంటూరు, ఫిబ్రవరి 9:— ఇక్కడ వంగడి గుంటవద్ద నేడు సంభవించిన లారీ ప్రమాదంలో ఇద్దరు మరణించారు. శ్రీ చల్లా సోమయ్య (40), శ్రీ డి. ఆదిశేషయ్య (25) అనువారు లారీకి ఎదురు దిక్కుగా వస్తూవుండగా లారీ తీవ్ర వేగంతో వారిపైనుంచి పోయింది. పోలీసు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ టి. రామయ్య, సబిన్‌స్పెక్టర్ శ్రీ రాధాకృష్ణమూర్తి దర్యాప్తు జరుపుతున్నారు.

హైదరాబాద్‌లో కలరావల్ల 17 గురి మృతి

హైదరాబాద్, ఫిబ్రవరి 9:— నగరంలోను, ఆ చుట్టుప్రక్కల ప్రాంతాలలోను బుధవారం రాత్రి వరకు కలరా వల్ల 17 మంది మరణించినట్లు మునిసిపల్ ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ బి. రామచంద్రన్ తెలియజేశారు.

కేవలం అతిసారవిరేచనాలవల్ల బాధపడుతున్న 15 మందిని నేడు ఆస్పత్రిలో చేర్చారు. ఇదివరకు వ్యాధి సోకినవారిలో ఒకరు గురువారం రాత్రి మరణించారు. నగరంలో నేడు కొత్తగా కలరా వ్యాధి సోకినవారు ఎవరూ లేరని, మరణించిన 17 మందిలో 12 మంది పరిసరప్రదేశాలలోని వారు తక్కిన 5 గురు నగరంలోని వారు అని శ్రీ రామచంద్రన్ వివరించారు.

నేడు 4,001 మందికి కలరా ఇంజక్షన్‌లు ఇవ్వబడినవని, వీరితో కలుపుకొని ఇంతవరకు మొత్తం 17,714 మందికి ఇంజక్షన్‌లు ఇవ్వడం జరిగిందని ఆయన వివరించారు.

ఇండియాకు ఆఫ్రోఏషియన్ సభాధ్యక్షుని వాగ్దానం

చైనాపై భారత తీర్మానం ఆమోదించే సూచన

మోషి, టాంగన్యీకా, ఫిబ్రవరి 8:— టాంగన్యీకాహోం మంత్రి, ఆఫ్రోఏషియన్ సభాధ్యక్షుడు అయిన శ్రీ ఆస్కార్ కాంబోనా, సభ సెక్రెటరీ జనరల్ యూసుఫ్ ఎల్ సబై ఇండియా తీర్మానాన్ని రేపు వేర్వేరు ప్రతినిధి వర్గాల నాయకులు సమావేశమైనపుడు ఏకగ్రీవంగా ఆమోదించడానికి తాము నిశ్చయించామని హామీ ఇచ్చారు.

భారత ప్రతినిధి వర్గ నాయకుడు శ్రీ చమన్ లాల్ నేటి ఉదయం సంభాషించిన సమయంలో వారు ఈ హామీ ఇచ్చారుట.

వైద్యంలో డిగ్రీపరీక్షలు

బొంబాయి, ఫిబ్రవరి 8:— వైద్యంలో డిగ్రీ పరీక్షలు నిర్వహించడానికి దేశమంతటకూ ఒకే బోర్డునునియమించాలనేసూచనకు అంతర్ విశ్వవిద్యాలయాలబోర్డు రెండవనాటిసమావేశంలో తిరస్కరించారు.

వ్యవసాయ విశ్వవిద్యాలయం బిల్లు

అసెంబ్లీ జూన్ సమావేశంలో ప్రవేశ పెట్టనున్నట్లు డాక్టర్ చెన్నారెడ్డి ప్రకటన

హైదరాబాద్, ఫిబ్రవరి 9:— వ్యవసాయ విశ్వవిద్యాలయానికి సంబంధించిన బిల్లును జూన్ నెలలోజరిగే అసెంబ్లీ సమావేశంలో ప్రవేశపెట్టగలమని ప్లానింగ్ మంత్రి డాక్టర్ చెన్నారెడ్డి నేడు తెలియజేశారు.

ఆచారానుగుణ్యంగా రాష్ట్ర బడ్జెట్‌కు సంబంధించిన అత్యవసర విషయాలు మాత్రమే ఈనెల 19 వ తేదీన ప్రారంభమయే అసెంబ్లీ సమావేశంలో ప్రవేశపెట్టబడగలవని ఆయన అన్నారు.

రాజేంద్రనగర్‌లోని వ్యవసాయకళాశాలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు పంచిపెడుతూ ప్లానింగ్ మంత్రి, ఆంధ్రప్రదేశ్‌కు ఒక వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉండడం అవసరమని కేంద్ర ఆహార, వ్యవసాయ శాఖామంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ హామీ ఇచ్చారని కూడా విద్యార్థులకు ఆయన తెలియజేశారు.

కాశ్మీర్ విభజనకు బ్రిటన్, అమెరికాల పథకం

వాషింగ్టన్, ఫిబ్రవరి 9:— కాశ్మీర్ విభజనకు అమెరికా బ్రిటన్‌లు కలిసి అందజేసిన పథకాన్ని అనుసరించి శ్రీనగర్‌లోయపై ఇండియాకు ఆధిపత్యం వుండగలదని 'వాషింగ్టన్ పోస్టు' పత్రిక ప్రకటించింది. ప్రస్తుతంవున్న యుద్ధవిరమణ రేఖను పాకిస్థాన్‌కు అనుకూలంగా సవరించడమే అమెరికా బ్రిటన్‌ల పథకంయొక్క లక్ష్యం.

శ్రీనగర్ లోయపై ఇండియాకు ఆధిపత్యం కొనసాగినప్పటికీ ఈ పథకంవల్ల కాశ్మీర్‌లోయలో పాకిస్థాన్ ప్రాబల్యం వ్యాప్తి చెందగలదని వాషింగ్టన్ పోస్టు పత్రిక వ్యాఖ్యానించింది.

మార్చి 1నఢిల్లీనుంచి పెకింగ్‌కు భారతశాంతిసేనస్నేహయాత్ర

తానుకూడా పాల్గొనజాలనందుకు విచారిస్తూ బెర్ట్రాండ్ రస్సెల్ సందేశం

కలకత్తా, ఫిబ్రవరి 9:— భారత శాంతిసేన ఆధ్వర్యాన మార్చి 1 వ తేదీన రాజఘాట్‌లోని మహాత్మాగాంధీ సమాధివద్దనుండి పెకింగ్‌కు స్నేహ యాత్ర జరుగనున్నదని గతరాత్రి సర్వోదయ కార్యాలయం ప్రకటించింది.

స్నేహయాత్రలో పాల్గొనేవారిలో అంతర్జాతీయ ప్రముఖులు కొందరు పాల్గొంటారు. 15 మంది ప్రముఖ శాంతివాదులు కూడా పాల్గొంటారు. ఇందులో సర్వోదయ నాయకుడు శ్రీ శంకరరావ్‌దేవ్, ప్రపంచ శాంతిసేన సహాధ్యక్షుడు రెవరెండ్ మైకేల్ స్కాట్ కూడా ఉన్నారు.

(మిగతా 2 వ పేజీలో)

ఇరాక్ ప్రధాని కాశీమ్ ఉరితీత

మరి ఇద్దరు అనుచరులతోసహా

బాగ్దాద్, ఫిబ్రవరి 9:— పదభ్రష్టుడు కావించబడిన ఇరాక్ ప్రధాని అబ్దుల్ కరీమ్ కాశిమ్ ఆయన అనుచరులు యిద్దరితో సహా నేడు కాల్చి చంపివేయబడినట్లు బాగ్దాద్ రేడియో ప్రకటించింది.

ఆ ఇద్దరు అనుచరులలోను ఒకరు లోగడ బాగ్దాద్‌లోని ప్రజాన్యాయస్థానం అధ్యక్షుడు, కాశిమ్ బంధువూ అయిన అబ్బాస్ ఫడిల్. మరొకరు కర్నల్ తహాబీక్—అహమ్మద్. ఇరాక్‌లో కమ్యూనిజానికి ముఖ్యమైన ఏజంటు ఈయనేనట.

జనరల్ కాశిమ్ ఉరితీయబడినాడన్న వార్త బాగ్దాద్‌రేడియో మామూలు కార్యక్రమాన్ని ప్రసారం చేస్తూండగా మధ్యన ప్రకటించబడింది.

జనరల్ కాశిమ్ అనుచరులలో మరొకడు మేజర్‌ఖలీల్ అహమ్మద్‌కూడాఉరితీయబడినాడని కొత్త ఇరాక్ ప్రభుత్వానికి మిలిటరీ గవర్నర్‌జనరల్ అయిన కర్నల్ రషీద్‌మోస్లే సంతకంచేసిన ప్రకటన తెలుపుతున్నది.

ఇరాక్ సాయుధ బలాలు కాశిం, ముగ్గురు ఉద్యోగులను అరెస్టుచేసిన వెంటనే సైనిక న్యాయస్థానంలో విచారణకు పెట్టి మరణదండన విధించబడగానే ఉరితీశారని ఈ ప్రకటన తెలుపుతున్నది.

సిరియా గుర్తింపు

ఇరాక్ కొత్త ప్రభుత్వాన్ని సిరియన్ ప్రభుత్వము గుర్తించినట్లు డమాస్కస్‌లో నేడు అధికారరీత్యా ప్రకటించబడింది.

2.25 లక్షల మెట్రిక్ టన్నుల పంచదార

మార్కెట్టులో విక్రయానికి విడుదల

ఢిల్లీ, ఫిబ్రవరి 9:— చక్కెర ఫ్యాక్టరీలు మార్కెటులో విక్రయించడానికి మరి 2.25 లక్షల మెట్రిక్ టన్నుల చక్కెరను నిన్న భారత ప్రభుత్వం విడుదలచేసినట్లు కేంద్రఆహార,వ్యవసాయశాఖ ప్రకటించింది.

'రామచంద్రపురంనుంచి తిరుచ్చికి సిమెంటు, ఉక్కు తరలించవద్దు'

మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యంకు శ్రీ తెన్నేటి తంతి

హైదరాబాద్, ఫిబ్రవరి 9— రామచంద్రపురంవద్ద భారీ విద్యుత్పరికరాల ఫ్యాక్టరీకి కేటాయించిన సిమెంటు, ఉక్కు తిరుచిరాపల్లికి తరలించి, భారీ విద్యుత్పరికరాల ఫ్యాక్టరీకి స్వస్తి జరిగిందని వ్యాపించిన వదంతులవల్ల రాష్ట్రంలో ఏర్పడిన ఉద్రిక్తతను మరింత రెచ్చగొట్టవలదని శ్రీ తెన్నేటి విశ్వనాథం, శ్రీ వి. పి. రాఘవాచారి కేంద్రమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యానికి తంతిద్వారా విజ్ఞప్తి చేశారు.

భారీ విద్యుత్పరికరాల ఫ్యాక్టరీ చైర్మన్ శ్రీ మాధుర్ తిరుచ్చిలో ఇటీవల మాట్లాడుతూ రామచంద్రపురంనుంచి సిమెంటు, ఉక్కు తిరుచిరాపల్లికి తరలించవచ్చునని వివరించారని వారు ఆ తంతిలో వెల్లడించారు.

ఫిబ్రవరి 14 వ తేదీని మంత్రి సుబ్రహ్మణ్యం ఎదుట ప్రదర్శనలు

భారీ విద్యుత్పరికరాల ఫ్యాక్టరీ నిర్మాణం ఆపరాదని

హైదరాబాద్, ఫిబ్రవరి 9:— మురుగునీటి పారుదల సిబ్బంది సాధారణ సమావేశం జరిపి అనుకున్న ప్రకారం రామచంద్రపురంలో భారీ విద్యుత్పరికరాల ఫ్యాక్టరీ నెలకొల్పగలమని భారత ప్రభుత్వం మాట యివ్వాలని కోరారు.

ఫిబ్రవరి 14 వ తేదీని కేంద్ర మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం యిక్కడకు వచ్చినప్పుడు ప్రదర్శనలు జరపాలని కూడా ఈ సమావేశం తీర్మానించింది.

ఆంధ్ర నాటక రంగాభివృద్ధికి నూతన సాంకేతిక విధానాలు

అవసరమని ఆంధ్ర నాటకకళోత్సవాలను ప్రారంభిస్తూ శ్రీ బ్రహ్మానందరెడ్డి సూచన

హైదరాబాద్, ఫిబ్రవరి 9:— ఆంధ్ర నాటకకళకు సంబంధించిన ప్రక్రియలు నాటక ప్రదర్శనంలో సాంకేతిక, ఆధునిక పద్ధతులు ఎంతైనా అభివృద్ధి గాంచడం అవసరమని నేటి మధ్యాహ్నం ఇక్కడ రవీంద్రభారతిలో ఆంధ్రనాటక కళాపరిషత్తు 23 వ వార్షికోత్సవాలను ప్రారంభిస్తూ ఆర్థికమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి సూచించారు.

ఆంధ్ర నాటక కళాపరిషత్తు, ఆంధ్రప్రదేశ్ నాట్య సంఘాల అధ్వర్యాన ఆంధ్ర నాటక కళా పరిషత్తు నాటక పోటీలు నేటి మధ్యాహ్నం ఇక్కడ రవీంద్ర భారతిలో ప్రారంభమైనాయి. ఈ ఉత్సవాలను ప్రారంభిస్తూ ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి మన ప్రస్తుత రంగస్థలం, మన నాటకాలస్థాయి, విదేశాలతో సమంగా అభివృద్ధి పరచాలని కోరారు. రంగస్థల అభివృద్ధి కోసం చేయవలసినంతగా ప్రభుత్వం చేయడం లేదని ఆర్థికమంత్రి అంగీకరించారు. అయితే నాటకరంగాన్ని ప్రోత్సహించడానికిగాను ప్రభుత్వం చేయగలిగినదంతా చేయగలదని కళాకారులకు ఆయన హామీ ఇచ్చారు.

సమాచార, న్యాయశాఖామంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ప్రసంగిస్తూ, నేటి క్లిష్టసమయంలో ప్రజలను ఉత్తేజితులను కావించి, వారిలో త్యాగ, శౌర్యాది గుణాలను పెంపొందించగల ఉత్తమ నాటకాలు సృష్టింపబడాలని అన్నారు. నాటక రచనలు యువకులను, వృద్ధులను కూడా ఉత్తేజపరిచి నేటి అవసరాలను వారు గ్రహించగలిగేటట్లు చేసేవిగా ఉండాలని ఆయన తెలియజేశారు. ఈ విషయంలో ప్రభుత్వం కాని సమాచారశాఖ కాని ఏమీ చేయజాలదని, ఈ కార్యాన్ని నిర్వహించవలసినవారు కవులు, నాటకకర్తలేనని శ్రీ నరసింహారావు అన్నారు. ఏ రంగంలో ఎట్టి కార్యం వచ్చినా మొదట ప్రతిస్పందన పొందవలసినవారు కవులు, సాహిత్యవేత్తలేనని ఆయన పేర్కొన్నారు. రక్షణకృషిని అభివృద్ధి పరచడానికి వారు నూతన మానవసృష్టి చేయవలసి ఉన్నదని, రచయితలు కేవలం చైనీస్‌ను విమర్శించినంతమాత్రాన సరిపోదని, రచయితలు ఈ, నూతన మానవసృష్టి తాలూకు సమగ్రభాగాన్ని రూపొందించాలని, కేవలం ప్రచారంనిమిత్తం చేసే రచనలు శాశ్వతంగా నిలువబోవని, మానవ విలువలను సుప్రతిష్ఠితంచేస్తూ కాపించే రచనలకు శాశ్వతత్వం సిద్ధించగలదని ఆయన వివరించారు.

సినిమాల ప్రభావాన్నిగురించి ప్రస్తావిస్తూ మంత్రి శ్రీ నరసింహారావు రంగస్థలంపై నాటకాలకు నూతనదృక్పథాన్ని కల్పించి, నేటి పరిస్థితులకు అనుగుణ్యంగా నాటకకళను అభివృద్ధి పరిచినట్లయితే, నాటకరంగానికి పరిపూర్ణమైన భవిష్యత్తు కలదని మనం గట్టిగా విశ్వసించవచ్చునని తెలియజేశారు. నాటక సాహిత్యంలో నూతనత్వాన్ని, చైతన్యాన్ని తీసుకురావాలని, ప్రస్తుత నాటక పోటీలవంటివి ఈ విషయంలో కొంత సహాయంమాత్రమే చేయగలవని ఆయన అన్నారు.

మద్యపాననిషేధ శాఖామంత్రి, నాటకకళా పరిషత్తు అధ్యక్షులు శ్రీ ఎం.ఆర్. అప్పారావు ఈ ప్రారంభోత్సవానికి అధ్యక్షత వహించారు. నాటక కళాపరిషత్తుకుగాను గుడివాడలో ఒక నాటక శాల నిర్మింప సంకల్పించామని ఆయన తమ ప్రసంగంలో వెల్లడించారు. ఇందుకుగాను ప్రజలనుండి సుమారు 1 లక్ష రూపాయలు సేకరించదలచి, భారతప్రభుత్వంకూడా ఇందుకుగాను పెద్ద మొత్తాన్ని ఇవ్వగలదని ఆయన అన్నారు. ఇటీవల విదేశాలలోని రంగస్థల నిపుణులు కొందరు ఇక్కడికి వచ్చారని, ఆంధ్రప్రదేశ్‌లోని ప్రోత్సాహక నటుల ప్రతిభను వారు శ్లాఘించారని ఆయన తెలియజేశారు. సుమారు 100 మంది నటీనటులలో వృత్తి నాటక సమాజం ఒకదానిని రవీంద్రభారతితో కలిసి ఏర్పాటు చేయడానికికూడా తాము సంకల్పించుకున్నామని, ఈ సమాజంవారు 4 నాటకాలను ఎన్నుకుని, నాటిలో పరిపూర్ణతను సాధించి, ఎక్కడనుంచి ఆహ్వానంవస్తే అక్కడికి వెళ్ళి ప్రదర్శించగలరని శ్రీ అప్పారావు వెల్లడించారు.

నాటకకళాపరిషత్తు ఏటేటా నూరుమంది కొత్త నటీనటులను ప్రోత్సహిస్తున్నదని ఆయన వివరించారు.

శ్రీమతి కాత్యాయిని (గుడివాడ) 'పూజా నృత్యం'తో నాటకోత్సవాలు ప్రారంభమైనాయి. తరవాత రాజీవం, వార్షికోత్సవం అను రెండు నాటికలు, రత్నగర్భ అనునాటకం ప్రదర్శించబడినాయి. పోటీలుఫిబ్రవరి12 వతేదీవరకు కొనసాగుతాయి. ఉత్తమ నాటకాలకు, నాటికలకు, నటీనటులకు బహుమతులు ఇవ్వబడతాయి.

సింహళంలో అమెరికన్ నూనె కంపెనీలకు నష్టపరిహార సమస్య

సంప్రతింపులు నిలిపివేయడానికి నిర్ణయం

కొలంబో, ఫిబ్రవరి 9:— అమెరికన్ నూనె కంపెనీలకు నష్టపరిహారం చెల్లించే సమస్యపై జరుగుతున్న సంప్రతింపులను నిలిపివేయడానికి సింహళ ప్రభుత్వం నిర్ణయించింది. ఆర్థిక సహాయాన్ని నిలిపివేయడానికి అమెరికా నిశ్చయించినందుకు సింహళ ప్రభుత్వం వెంటనే ఈ చర్యను తీసికొన్నది.

ఆర్థిక సహాయాన్ని నిలిపివేసినట్లు అమెరికా ప్రభుత్వ ప్రకటన వెలువడిన ఒకగంటలోనే సింహళ ప్రభుత్వం ఈ చర్య తీసికొన్నది. జాతీయం చేయబడిన అమెరికన్ నూనె కంపెనీలకు నష్టపరిహారం యివ్వడానికి సింహళ ప్రభుత్వం ఇంతవరకు తీసికున్న చర్య తగినవిధంగా లేదనే నెపంపై అమెరికా ప్రభుత్వం ఆర్థిక సహాయాన్ని నిలిపివేసింది.

అమెరికాకు చెందిన కాల్టెక్స్, ఎస్సో నూనె కంపెనీలకు చెందిన 83 నూనె సంస్థలను సింహళ ప్రభుత్వం గత సంవత్సరం జాతీయం చేసింది. సింహళ ప్రభుత్వం జాతీయం చేసిన చట్టం నిబంధనలు అనుసరించి అమెరికా కంపెనీలు లాభనష్టాలు గురించి, నిధులు గురించి వివరాలను తెలియజేయవలసి వుంటుంది. నష్టపరిహారం చెల్లించడానికి ఈ లెక్కలు అవసరమని సింహళ ప్రభుత్వం వాదిస్తున్నది.

కాని అమెరికన్ కంపెనీలు ఈ వివరాలను వెల్లడి చేయడానికి నిరాకరించాయి. ఎస్సో కంపెనీ తనకు 25 లక్షలు డాలర్లు, కాల్టెక్సు కంపెనీ 15 లక్షల డాలర్లు నష్టపరిహారం కావాలని కోరుతున్నాయి. ఇంత పెద్దమొత్తం నష్టపరిహారంగా యివ్వడానికి సింహళప్రభుత్వం అంగీకరించడంలేదు.

స్వీడిష్ టెలివిజన్‌లో సరిహద్దు సమస్యపై చౌ ఎన్-లై ప్రసంగం

ఇంటర్వ్యూ ఏర్పాటు జరిగిందట

స్టాక్‌హోం, ఫిబ్రవరి 9:— ఇండియా—చైనా సరిహద్దు వివాదంపై చైనీస్ ప్రధాని చౌ ఎన్—లైతో ఇంటర్వ్యూను స్వీడిష్ టెలివిజన్ సంస్థ ప్రసారం చేయవచ్చునని తెలుస్తున్నది. చౌ ఎన్—లై పాశ్చాత్య దేశాలకు చెందిన టెలివిజన్ సంస్థకు ఇంటర్వ్యూ ఇవ్వడం ఇదే మొదటి సారి కాగలదు.

సరిహద్దు వివాదంపై సరియైన వివరణకు సంబంధించిన కార్యక్రమాన్ని స్వీడిష్ టెలివిజన్ సంస్థ ప్రదర్శించాలని స్టాక్‌హోంలోని చైనీస్ రాయబారి కార్యాలయ అధికారులు ఇటీవల స్వీడిష్ అధికారులను కోరినట్లు తెలుస్తున్నది. త్వరలోనే పెకింగ్‌లో చౌ ఎన్—లైతో ఇంటర్వ్యూలో స్వీడిష్ టెలివిజన్ సంస్థ అధికారులు ఇంటర్వ్యూను రికార్డు చేస్తారు.

కరాచీ సంభాషణలు

(1 వ పేజీ తరువాయి)

స్థాన్ ప్రతినిధివర్గం సభ్యుడు ఇండియాకు శ్లైకి సైటే సమ్మతం కానందువ పరిష్కారానికి ఒక ''నిర్దిష్టమైన పథకాన్ని'' ఇండియా ప్రతిపాదించగలదనే పాకిస్థాన్ భావిస్తున్నదన్నారు. రాయబారాలకు పరిష్కారానికి సంబంధించిన మూలాలవిషయమై విడివిడిగా శాఖ చర్చలు పూర్తి ఐనందున రెండుదేశాలమధ్య యిప్పుడు సంభాషణలు క్లిష్టమైన ఘట్టంతో సాగుతున్నవని ఈయన వివరించారు.

పరిష్కారానికి గట్టి ప్రయత్నం చెయ్యవలసిన ఆవశ్యకతనుగురించి భారతప్రతినిధివర్గ నాయకునకు నచ్చచెప్పవలసినదిగా ప్రెసిడెంట్ ఆయూబ్‌ఖాన్ శ్రీ భుట్టోకు కొత్త ఆదేశం పంపజేశారన్నవార్త నిజంకాదనీ, చర్చలలో సిద్ధమైనంత ఎక్కువ సత్ఫలితాన్ని సాధించాలని పాకిస్థాన్ ఆదిమంచి అభిలషిస్తున్నదని ఈయన అన్నారు.

బొంబాయి చర్చలు

(1 వ పేజీ తరువాయి)

జరిపిన సంభాషణల అనంతరం శ్రీ అలగేశన్ ప్రకటన చేశారు.

పత్రికా విలేఖరులను నేడు సచివాలయంలోకి పిలిపించి సంభాషణలలో పాల్గొంటున్న కేంద్ర, రాష్ట్ర మంత్రుల తరఫున శ్రీ అలగేశన్ పత్రికా విలేఖరులు వేసిన కొన్ని ప్రశ్నలకు సమాధానం చెప్పారు.

గుల్హాతీ కమిషన్ నివేదికను మరొక 'ఒకటి రెండు'సూచనలతో కేంద్రమంత్రులు మహారాష్ట్ర మంత్రులతో నిన్న రెండుగంటలసేపు, నేడు చర్చించారని శ్రీ అలగేశన్ అన్నారు.

దీర్ఘకాలంగా వుంటున్న ఈ వివాద పరిష్కారానికి కేంద్రమంత్రులు ఏదైనా సూత్రం రూపొందించారా అని ప్రశ్నించగా శ్రీ అలగేశన్ ''ఏదో ఒకటో రెండో సూత్రాలు రూపొందించి అదే పరిష్కారమార్గం అని చెప్పదగినంత సులభమైన విషయం కాదు. మేము మహారాష్ట్ర మంత్రుల అభిప్రాయాలు తెలుసుకున్నాము. మైసూరు, ఆంధ్ర, మద్రాసు మంత్రుల అభిప్రాయాలు తెలుసుకునేందుకు బెంగుళూరు, హైదరాబాదు, మద్రాసు వెడుతున్నాము'' అని అన్నారు.

ఈ సంభాషణల పర్యవసానంగా త్వరలో పరిష్కారం సాధించే అవకాశాలు కన్పిస్తున్నాయా అని అడిగిన ప్రశ్నకు ఆయన ''మేము ఎప్పుడూ ఆశతోనే వున్నాము'' అన్నారు.

నేటి మధ్యాహ్నం సమావేశానికి పూర్వం శ్రీ హాఫీజ్ మహమ్మద్ ఇబ్రహీం, రాష్ట్ర ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి శాఖామంత్రి శ్రీ యస్. బి. చవాన్‌ను విడిగా కలుసుకున్నారు. శ్రీ చవాన్, శ్రీ అలగేశన్ నేటి ఉదయం కలుసుకొని సంభాషణలు జరిపారు.

గుల్హాతీ కమిషన్ చేసిన సిఫార్సులపై కేంద్ర ప్రభుత్వం నిర్ణయం చేయబోయేముందు కేంద్ర మంత్రులు ఇప్పుడు రాష్ట్రమంత్రుల అభిప్రాయాలను తెలుసుకుంటున్నారని భావించబడుతున్నది.

ఈ వివాదంపై తాను ఇదివరలో అందజేసిన మెమోరాండాలో వెలిబుచ్చిన అభిప్రాయాలనే పునరుద్ఘాటించినట్లు విశ్వసించబడుతున్నది.

కాంగ్రెసు వర్గాల ననుసరించి అంతకుముందు నేటి మధ్యాహ్నం మహారాష్ట్ర ముఖ్యమంత్రి బసలో భారత రక్షణ మంత్రి శ్రీ వై. బి. చవాన్‌తో మహారాష్ట్రనుంచి పార్లమెంటుకు ఎన్నుకోబడిన సభ్యులు, ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గ సభ్యులు అసంపూర్తి చర్చలు జరిపినట్లు తెలుస్తున్నది. కేంద్రప్రభుత్వం ప్రస్తుతం గైకొంటున్న చర్యల పర్యవసానం తెలిసేంతవరకూ తమ చర్యలను వారు వాయిదా వేశారు.

కేంద్ర మంత్రుల బృందం రేపు ఉదయం బెంగుళూరు బయలుదేరి వెడతారు.

వైద్యము

సంవత్సరాల తరబడి బాధపడుతూ లేక అర్శం లేని మొండివ్యాధులకు నమ్మకమైన చికిత్సకులు. వారి చికిత్సలో వ్యాధిని నిర్మూలింతురు. ఆపరేషన్ కాకుండా అనేక వ్యాధులను కుదర్చిరి. ఇట్టిటి వచ్చుటకువీలులేనివారు ఫారముకొరకు వ్రాయండి.

రావూస్ ప్రొడక్ట్సు, ఫోన్: 598

పొత్తూరివారితోట, గుంటూరు—1.

పాకెట్ ప్రెస్

పేర్లు, చిరునామాలు, ఉత్తరాలు, లేబెల్సు రబ్బరు స్టాంపులు మీ సహాయంతో ఇంట్లోనే చక్కగా ముద్రించుకోవచ్చును. నెం. 1. రు. 2—50 లు. నెం. 2. రు. 3—50 లు. స్పెషల్ రు. 5—50 లు. అత్యుత్తమమైనవి. రు. 7—50 లు, పోస్టేజి రు. 1—50.

AMERICAN STORE (PA), 265/12 I.C.
Gopal Lal Thakur Road, Calcutta-36.

లోధ్ర

కేసరి కుటీరం (ప్రైవేట్) లిమిటెడ్
రాయపేట, మద్రాసు-14

ఏజంట్లు: సీతారామ జనరల్ స్టోర్సు (ఏజన్సీస్)

స్వాములా

ఆయుర్వేదీయ
అభినవ
సంయుక్త కల్ప

ధూత్‌పాపేశ్వర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్
పనవేల్—బొంబాయి

డూత్ పాపేశ్వర్ బ్రాంచి:
సుల్తాన్ బజార్,
హైదరాబాద్.

రాయలసీమ జిల్లాలలో
పంపిణీదారులు:
మెసర్సు జైన్ మెడికల్ స్టోర్సు
ఆదోని.

నెల్లూరు జిల్లాలకు
డిస్ట్రిబ్యూటర్లు:
మెసర్సు పద్మా ఏజన్సీస్
గుంటూరు.

క్యూబాలో రష్యా తిరిగి రాకెట్లను నెలకొల్పినచో తీవ్ర పరిస్థితి తప్పదు

—ప్రెసిడెంట్ కెన్నెడీ హెచ్చరిక

వాషింగ్టన్, ఫిబ్రవరి 8:—

క్యూబాలోకి సోవియట్ యూనియన్ తిరిగి రాకెట్ ఆయుధాలను ప్రవేశ పెట్టినపక్షంలో, ప్రపంచం ఎన్నడూ కనివిని ఎరుగని తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొనగలదని ప్రెసిడెంట్ కెన్నెడీ నిన్న హెచ్చరికచేశారు. క్యూబాలో రష్యా ఆయుధాలు సైనికుల ఉనికిపట్ల ఆందోళన వ్యక్తంచేస్తూ, అమెరికా ఈ ప్రమాదాన్ని తేలికగా త్రోసివేయదని స్పష్టంచేశారు.

సోవియట్ యూనియన్ తిరిగి రాకెట్ ఆయుధాలను సరఫరా చేయజాలదని కాని, క్యూబాలో రహస్యంగా భూగర్భంలో రాకెట్లను దాచిపెట్టలేదని కాని అమెరికా రుజువు చేయలేదని విలేఖరుల గోష్ఠిలో కెన్నెడీ ప్రకటించారు. కాని సోవియట్ యూనియన్ ఆయుధాల సరఫరా విషయంలో సంయమనంతో విజ్ఞతతో వ్యవహరించగలదని ఆశిస్తున్నానని, అమెరికాకూడా ఇందుకు అనుగుణంగా ప్రవర్తించగలదని పేర్కొన్నారు.

ప్రపంచంలో పెద్ద ఎత్తున యుద్ధం రావాలని సోవియట్ యూనియన్ కోరడంలేదని, కాని యుద్ధంద్వారా కాక మరొకవిధంగా ప్రపంచంలో అధికారాన్ని సంపాదించుకోవడమే సోవియట్ యూనియన్ లక్ష్యమని కెన్నెడీ వివరించారు.

గత అక్టోబరులో క్యూబాలో వున్న రాకెట్ ఆయుధాలు ప్రమాదకరమైనవని, రాకెట్ ఆయుధాల ఉపసంహరణలతోపాటు అయిదువేలమంది సోవియట్ సైనికులు కూడా క్యూబానుండి వెళ్ళిపోయారని కెన్నెడీ వెల్లడిచేశారు. కాని ఇప్పటికీ క్యూబాలో 45 వేలమంది సోవియట్ సైనికులు వున్నట్లు తెలియజేశారు.

క్యూబాపై దాడిచేయబోమని అమెరికా హామీ యివ్వడముందుగా రాకెట్ స్థావరాల ఉనికిపై తనిఖీకి క్యాస్ట్రో ప్రభుత్వం సమ్మతించగలదని తాము విశ్వసించడంలేదని అన్నారు. క్యూబాపై విమానపర్యవేక్షణను సాగిస్తుండడముమిత్రరాజ్య సమితికి అనుమతిని తెలియజేసినచో వీరి వైఖరి ఏమిటని ప్రశ్నించగా, ఉ థాంట్ సూచించిన తనిఖీ ఏర్పాట్లకు క్యూబా ప్రభుత్వం సమ్మతించని ఫలితంగా ఈ పర్యవేక్షణ కొనసాగుతున్నదని కెన్నెడీ సమాధానమిచ్చారు.

కాస్ట్రో పతనం తప్పదట

క్యూబాలో కాస్ట్రో ప్రభుత్వం పతనం తప్పదని కాని ఎప్పుడు ఇది జరుగగలదో తాను స్పష్టంగా చెప్పజాలనని కెన్నెడీ అన్నారు. క్యూబానుండి సోవియట్ సాయుధ బలాల ఉపసంహరణకై క్రుశ్చేవ్‌తో ప్రారంభమయిన సంప్రతింపులు ఇప్పటికీ కొనసాగుతున్నవని వెల్లడి చేశారు.

లాటిన్ అమెరికా దేశాలలో రాజకీయ సాంఘిక పరిస్థితులు అధ్వాన్నంగా వుండడం, ఆర్థికసంపద పంపిణీ అసమానత్వం వీనివల్లనే ఆ దేశాలకు ప్రమాదం ఎక్కువ కలదని కెన్నెడీ పేర్కొన్నారు.

యూరపు, అమెరికాలు విడిపోవడం జరిగితే అది తీవ్ర ప్రమాద పరిస్థితికి దారితీయగలదని ఈ సందర్భంలో కెన్నెడీ మరొక హెచ్చరికచేశారు. సమిష్టి మార్కెట్లో బ్రిటన్ సభ్యత్వానికి, అట్లాంటిక్ కూటమికి ఉమ్మడి అణ్వస్త్ర దళాన్ని ఏర్పాటుచేయడానికి డిగాల్ వ్యతిరేకతపై వ్యాఖ్యానిస్తూ కెన్నెడీ పైవిధంగా అన్నారు.

సమిష్టి మార్కెట్లో బ్రిటన్ సభ్యత్వంపై డిగాల్ వైఖరిపట్ల కెన్నెడీ తన వ్యతిరేకతను వెలిబుచ్చారు. బ్రస్సెల్స్ చర్చలు విఫల మయిన తరువాత అమెరికా, ఫ్రాన్సులమధ్య విభేదాలు ఎక్కువయినట్లు విలేఖరుల గోష్ఠిలో కెన్నెడీ ప్రసంగంపై వ్యాఖ్యానిస్తూ వాషింగ్‌టన్‌లో పరిశీలకులు తెలియజేశారు.

క్యూబాకు రష్యా దీర్ఘకాలిక ఋణం

1963 లో మంజూరు చేయనున్నట్లు ప్రకటన

మాస్కో, ఫిబ్రవరి 8:— 1963లో క్యూబాకు సోవియట్ యూనియన్ దీర్ఘకాలిక ఋణాన్ని యివ్వగలదని టాస్ వార్తాసంస్థ ప్రకటించింది. క్యూబా రష్యా ప్రతినిధుల మధ్య జరుగుతున్న సంప్రతింపులు నిన్ననే ముగిశాయి. 1963 సంవత్సరానికి రెండు దేశాల మధ్య వర్తక ఒడంబడిక కుదిరిందని, ఈ ఒడంబడికపై సంతకాలు జరిగాయని టాస్ ప్రకటించింది.

క్యూబాకు యంత్రాలు, లోహాలు ఎరువులు, రసాయనిక వస్తువులు, కాగితం, యంత్రాలు, ఆహారపదార్థాలు ఇతర ఆహార పదార్థాలు సోవియట్ యూనియన్ సరఫరా చేయడానికి అంగీకరించింది. క్యూబానుండి పంచదార, నికెల్, పొగాకు ఇతర వస్తువులు రష్యాకు ఎగుమతి కాగలవు.

పెకింగ్ రేడియో మౌనం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8:— గత అక్టోబరులో ఇండియాపై చైనా దాడి ప్రారంభించిన అనంతరం మొదటిసారిగా పెకింగ్ రేడియో ప్రసారంలో గత 24 గంటలలోను ఇండియా విషయంలో ప్రచారం మానివేసి మౌనం వహించింది.

కొలంబోలో జరుగుతున్న ఆఫ్రో-ఏషియన్ మహాసభనుండి ఇండియా వాకౌట్ విషయం కూడా పెకింగ్ రేడియో ప్రస్తావించలేదు.

కయిరో, ఫిబ్రవరి 8:— ఈజిప్టు యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ బలాలు ఏమెన్ ఈశాన్య సరిహద్దులలో జరిపిన 'కొత్త దురాక్రమణ'ను చెదరగొట్టి రాయలిస్టు బలగాలను వెనుకకు తరిమి 100 మందిని హతమార్చాయని మిడిల్ ఈస్ట్ న్యూస్ ఏజన్సీ నిన్నరాత్రి పొద్దుపోయిన తర్వాత ప్రకటించింది.

భీమవరం ప్రకృతి చికిత్సాలయం వైద్యులు డాక్టర్ స్థానం పార్థసారథి వీరికి యిటీవల భీమవరంలో గాంధీ గ్రామ సేవాసంఘంలో సన్మానం జరిగింది

'గయానా నుంచి క్యూబా ఆయుధాలు కొన్నవార్త నిజంకాదు'

డాక్టర్ జగన్ ప్రకటన

జార్జిటవున్, ఫిబ్రవరి 8:— తమదేశం నుండి క్యూబా ఆయుధాలు కొన్న విషయం తెలియదని బ్రిటిష్ గయానా ప్రధాని డాక్టర్ చెడ్డీజగన్ నిన్న ప్రకటించారు. సోవియట్ యూనియన్, ఇతర తూర్పు యూరప్ రాజ్యాల నుండి సరఫరా అయ్యే ఆయుధాలను గయానా నుండి క్యూబా దిగుమతి చేసుకుంటున్నదని వాషింగ్‌టన్‌లో నిన్న వెలువడిన వార్తపై వ్యాఖ్యానిస్తూ డాక్టర్ జగన్ పై ప్రకటన చేశారు.

కాంగోలో సమితి క్రిందగల స్వీడిష్ సైనికులు

తగ్గించడానికి నిర్ణయం

స్టాక్‌హోమ్, ఫిబ్రవరి 8:— కాంగోలో మిత్రరాజ్యసమితి ఆధ్వర్యాన పనిచేస్తున్న తన సేనలలో 700 నుండి 500 కు తగ్గించడానికి స్వీడన్ ప్రభుత్వం నిర్ణయించింది. ఏప్రిల్ నెలలో నుండి స్వీడిష్ ప్రభుత్వం చేసిన నిర్ణయం అమలులోకి రాగలదు.

కాంగోలోని సమితి సైనికుల సంఖ్యను క్రమంగా తగ్గించగలమని ఉ థాంట్ నిన్న ప్రకటించిన అనంతరం స్వీడన్ ప్రభుత్వం నిర్ణయం చేసింది. ప్రస్తుతం కాంగోలో సమితి ఆధ్వర్యాన వైమానికులు, సాంకేతిక నిపుణులతో సహా వేయిమంది స్వీడిష్ సైనికులు వున్నారు.

జెనీవా నిరాయుధీకరణ సంఘం సమావేశంలో తటస్థరాజ్యాల వర్గం

ఇండియా, స్వీడన్‌లతోసహా అయిదురాజ్యాలతో ఏర్పాటు

జెనీవా, ఫిబ్రవరి 8:— మంగళవారంనుండి ప్రారంభమయ్యే జెనీవా నిరాయుధీకరణ సంఘం సమావేశంలో ఇండియా, స్వీడన్ దేశాలతోసహా అయిదు తటస్థ రాజ్యాలు ఒకవర్గంగా వ్యవహరించడానికి నిర్ణయించుకున్నాయి. స్వీడన్, ఇండియాలతో కలసి పనిచేయడానికి నిర్ణయించుకున్న రాజ్యాల పేర్లివి: అరబ్ రిపబ్లిక్, బ్రెజిల్, మెక్సికో.

ఈ అయిదు రాజ్యాలు కాక, బర్మా, ఇథియోపియా, నైజీరియా దేశాలు కూడా ఈ వర్గంలో చేరే అవకాశం వుంది. ఈ దేశాల ప్రతినిధులు జెనీవాకు రాగానే తటస్థ రాజ్యాల వర్గంలో చేరుతారు.

ఇదిమొదటి జరిగే సమావేశాలలో తటస్థ వర్గం తరఫున ఒక ప్రతినిధి వ్యాఖ్యాతగా వ్యవహరిస్తారు.

వివిధరాష్ట్రాలలో గృహనిర్మాణ పథకాలు

కేంద్రమంత్రులవద్దకు రాష్ట్రాల మంత్రులు రాయబారంవెళ్లే సూచన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8:— వివిధ రాష్ట్రాలలో గృహనిర్మాణ పథకాలు అమలు జరిపడానికి ఇంకా ఎక్కువ నిధులు ఇవ్వాలని కోరడానికి నాలుగు కేంద్ర ఆర్థిక, ప్రణాళికా శాఖల మంత్రుల వద్దకు, రాష్ట్రాల గృహనిర్మాణశాఖల మంత్రులు త్వరలోనే రాయబారం వెళ్ళగలరని తెలుస్తున్నది.

భారతదేశం స్వయం సమృద్ధిని సాధించాలి

కేంద్రమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం ఉద్ఘాటన

మద్రాసు, ఫిబ్రవరి 9:— సాంకేతిక వ్యవసాయ పారిశ్రామిక రంగాలలో, భారతదేశ స్వయంసమృద్ధిని సాధించాలని నిన్న రసాయన ఎరువుల ఉత్పత్తి ఫ్యాక్టరీని ప్రారంభిస్తూ కేంద్ర భారీపరిశ్రమల మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం వక్కాణించారు.

పారిశ్రామికంగా, వ్యవసాయకంగా అభివృద్ధి సాధించాలంటే సాంకేతికజ్ఞులను, శాస్త్రవేత్తలను మనం విదేశాలనుండి ఆహ్వానించి వారిపై ఆధారపడజాలమని ఆయన అన్నారు.

అవకాశం యిచ్చినట్లయితే మన సాంకేతిక నిపుణులు, శాస్త్రజ్ఞులు, ప్రస్తుతమున్న పరిశ్రమలను నిర్వహించడమేకాక, కొత్తవాటికి పథకాలను తయారు చేయగల శక్తివంతులని రూర్కేలా ఉక్కుఫ్యాక్టరీలో ఒక భాగానికి చెందిన పథకాన్ని మన ఇంజనీర్లు తయారు చేశారని ఆయన తెలియచేశారు.

వ్యవసాయోత్పత్తుల ధరల నిర్ణయానికై సలహా సంఘం

నియమించాలని ప్రభుత్వానికిసలహా

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8:— వ్యవసాయ సమస్యలపై ప్లానింగ్ కమిషన్ ఆధ్వర్యాన నియమింపబడిన ఉన్నత స్థాయి సంఘం నిన్న యిచ్చట సమావేశమై వ్యవసాయోత్పత్తుల ధరల స్థిరీకరణకై ఒక సలహా సంఘాన్ని నియమించాలని కేంద్ర ఆహార వ్యవసాయ శాఖకు సిఫారసు చేసింది.

రైతులకు న్యాయమైన ధరలు గిట్టుబాటు అయేటట్లుగా వ్యవసాయోత్పత్తుల ధరలు నిర్ణయించాలని, ఇతర వస్తువుల ధరలను వ్యవసాయోత్పత్తుల ధరలను ఎప్పటికప్పుడు సమీక్షించుతూ, రైతులకు గిట్టుబాటు అయే రీతిగా వ్యవసాయోత్పత్తుల ధరలను నిర్ణయించవలసినదిగా సిఫారసు చేయడానికి ఒక సలహా సంఘాన్ని ఆహార వ్యవసాయ మంత్రిత్వ శాఖ నియమించడం అవసరమని సమావేశం సలహా యిచ్చింది.

న్యాయస్థానాలలో హిందీ భాష

ఉపరాష్ట్రపతి సలహా

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8:— న్యాయస్థానాలలో హిందీభాషను వినియోగించడానికై జరుగుతున్న ప్రయత్నాలు ప్రశంసనీయమని, అయితే ఈ హిందీ సులభమైన పదాలతో సొంతం ఇంగ్లీషుకు పెట్టకుండా వుండాలేతప్ప జటిలమైన పదాలతో ఆడంబరంగా వుండరాదని అలా అయితే దాని ధ్యేయమే సడలిపోగలదని, నిన్న యిచ్చట అఖిల భారత న్యాయస్థానాల హిందీభాషా సదస్సును ప్రారంభిస్తూ ఉపరాష్ట్రపతి డాక్టర్ జకీర్ హుస్సేన్ సలహా యిచ్చారు.

సభకు అధ్యక్షత వహించిన కేంద్ర రవాణాశాఖ మంత్రి శ్రీ జగ్జీవన్‌రామ్ ప్రసంగిస్తూ సులభమైన పదాలనే పేరట, శబ్ద ప్రయోగంలో ఔచిత్యం విస్మరింపరాదని సూచించారు.

నిర్బంధంగా టీకాలువేసే పద్ధతి

ప్రవేశపెటాలని రాష్ట్రాలకు కేంద్రం సలహా

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8:— మశూచి మున్నగు వ్యాధులు సోకకుండా ముందు జాగ్రత్తకొరకు నిర్బంధ టీకాల పద్ధతిని ప్రవేశపెట్టడానికి దేశ రక్షణ నిబంధనలలో కావింపబడిన సవరణప్రకారం రాష్ట్ర ప్రభుత్వాలు ఉత్తర్వుచేయాలని కేంద్రం సూచించింది.

టీకాలు వేసే పద్ధతిని నిర్బంధంగా అమలు జరపడానికై రాష్ట్ర ప్రభుత్వాలు కొత్తగా చట్టం అమలుచేయవచ్చునని, లేదా యిట్టి అధికారాన్ని యివ్వడానికి వీలుగా అంటువ్యాధుల చట్టం సవరించుకోవాలని కేంద్రం సలహా యిచ్చింది.

చేతిపరిశ్రమల వస్తువులఎగుమతులు

విస్తరణ పథకం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9:— చేతిపరిశ్రమల వల్ల తయారైన వస్తువుల ఎగుమతి పథకాన్ని విస్తృతి చేయడానికై, భారత ప్రభుత్వం ఒక పథకాన్ని రూపొందించింది. దంతపుపెట్టెలు, దంతపు వస్తువులు, రాగిలో చేయబడిన వస్తువులు, మున్నగునవి ఎగుమతి పథకంలో చేర్చబడ్డాయి. ఈ పథకాన్ని అఖిల భారత చేతిపనుల సంఘం అమలులో పెడుతుంది.

పార్లమెంటు, శాసనసభల ఉపఎన్నికలు

రాజకీయపక్షాల ప్రతినిధుల సమావేశం ఏర్పాటు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8:— పార్లమెంటుకు, రాష్ట్ర శాసనసభలకు ఉప ఎన్నికలు జరిపే విషయమై చర్చించడానికిగాను వివిధ రాజకీయపార్టీల ప్రతినిధుల సమావేశాన్ని ప్రధాన ఎన్నికల అధికారి శ్రీ కె. వి. కె. సుందరం ఇక్కడ ఏర్పాటు చేశారు.

ఈ సమావేశం వచ్చే సోమవారం జరుగవచ్చును.

చైనా-ఇండియాలవివాద పరిష్కారానికి సర్వ విధాల కృషి చేస్తాను

భారతదేశ ప్రజలకు వీడ్కోలు సందేశమిస్తూ ప్రిన్స్ సిహనౌక్ ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9:—

చైనా భారత దేశాల సరిహద్దు వివాదాన్ని త్వరలో పరిష్కరింపబడడానికి తాను సర్వవిధాల కృషిచేయగలనని, అయితే పరిష్కారమనేది ఉభయ దేశాలు సరిసమానహోదాతో, చిత్తశుద్ధితో, న్యాయదృష్టితో సంప్రతింపులు ప్రారంభించినప్పుడే కుదరగలదని కంబోడియా రాజ్యాధినేత ప్రిన్స్ సిహనౌక్ తన భారత దేశ పర్యటన ముగించుకొని స్వదేశానికి వెడుతూ భారతప్రజలకు యిచ్చిన వీడ్కోలు సందేశంలో పేర్కొన్నారు.

ఆయన భారతదేశంలో 15 రోజులు పర్యటించి నిన్న కలకత్తానుంచి స్వదేశానికి బయలుదేరారు. ఆల్ ఇండియా రేడియోలో ప్రసంగిస్తూ ఆయన, చైనా—ఇండియా సమస్యను పరిష్కరించడానికి, కొలంబో ప్రతిపాదనలు నూతనావకాశాలను చేకూర్చినవని వక్కాణించారు.

భారతదేశ తటస్థ విధానాన్ని ప్రశంసిస్తూ, బాండుంగ్ సమావేశం పిమ్మట అంతకుముందు నుంచి ఇండియా, కంబోడియాలు, తటస్థ విదేశాంగ విధానాన్ని అవలంబిస్తున్నవని, ప్రస్తుత పరిస్థితులలో అనుసరించదగిన మంచి పద్ధతి ఇంతకంటె వేరొకటిలేదని ఆయన పేర్కొన్నారు.

భారత నాయకుడు శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ, తటస్థ విధానాన్నే భారతదేశం అనుసరించగలదని ప్రకటించడంవల్ల ఈ విధానాన్ని అనుకరిస్తూ ఆసియా దేశాలకు ఉత్సాహం కలిగినదని ఆయన అన్నారు.

గత కొన్నినెలలో ఇండియాలో సంభవించిన సంఘటనలు తనకెంతో విచారం, భయం కలిగించినవని, పరిస్థితి ప్రమాదకరంగా పరిణమించినప్పుడు చేతులు ముడుచుకు కూర్చొనరాదనే సంకల్పంతో కొలంబో సమావేశానికి తాము హాజరైనామని, ఆయన పేర్కొన్నారు.

తనకు భారతదేశ ప్రజలు, ప్రభుత్వం యిచ్చిన స్వాగతానికి, తానెంతో కృతజ్ఞుడనని తాను రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్, ప్రధాని నెహ్రూతో సంభాషించానని, వారు, హృదయం విప్పి నిర్మల మనస్సులతో తనతో సంభాషించారని, రిపబ్లిక్ దినోత్సవంనాడు భారతీయులలో ద్యోతకమైన జాతీయ సమైక్యతా భావాన్ని తాను ఢిల్లీలో చూచి ముగ్ధుడనైనానని, భారతదేశంలో తన పర్యటనానుభవాలు ఎన్నటికీ మరువకూడదని, బొంబాయి, పూనా, బెంగుళూరు మద్రాసులను సందర్శించి దేశం ఆర్థికంగా వివిధంగా పురోగమిస్తున్నదో తాను గమనించానని ఆయన పేర్కొన్నారు.

సాంఘికంగా ఆర్థికంగా ఇండియా కంబోడియాలు పునర్నిర్మాణం కావించుకొనవలసి వున్నదని, ఈ ఉభయదేశాలు పంచవర్ష ప్రణాళికలను అమలు పెట్టడంలో నిమగ్నమై వున్నవని, భారతదేశం అనుభవాలు కంబోడియాకు చాల ఉపకరించగలవని ఆయన అన్నారు.

కంబోడియా రాజ్యాధినేత ప్రిన్స్‌సిహనౌక్, రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్‌కు ఒక సందేశం అందచేస్తూ భారతదేశంలో త్వరలోనే శాంతిపరిస్థితులు ఏర్పడగలవని, అత్యవసర పరిస్థితి తొలగిపోయి, దేశీయులు దేశ పునర్నిర్మాణ పథకాలలో పాల్గొనగలిగే అవకాశం కలుగగలదని తాను ఆశిస్తున్నానని పేర్కొన్నారు. ఆయన బర్మాలోని మాండలే చేరిన పిదప ఈ సందేశాన్ని రాష్ట్రపతికి పంపించారు.

ప్రాణహాని తెచ్చిన ఫుట్‌బోర్డు ప్రయాణం

మద్రాసు, ఫిబ్రవరి 8:—గుంతకల్ గదగ్ ప్యాసెంజరు రైలు ఫుట్‌బోర్డు మీద ప్రయాణం చేస్తున్న ముగ్గురు ప్రయాణీకులు తమ బోగీ, మునీరాబాద్ జినిజిరా స్టేషన్లమధ్య ఒక లారీతో ఢీ కొన్నకారణంగా జరిగిన ప్రమాదంలో మరణించారు. మరో ముగ్గురికి తీవ్రంగా గాయాలు తగిలాయి.

రక్షణనిధికై బలవంతంగా విరాళాలు

వసూలుజేయరాదని కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ షా విజ్ఞప్తి

బెంగుళూరు, ఫిబ్రవరి 9:— దేశరక్షణనిధిని సమకూర్చడానికై ప్రజలవద్దనుంచి బలవంతంగా విరాళాలు వసూలు చేయరాదని తాను అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి కావించుతున్నానని అఖిల భారత కాంగ్రెస్ సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ కె. కె. షా, నిన్న యిచ్చట పత్రికా రచయితల సమావేశంలో ప్రసంగిస్తూ ప్రకటించారు.

రాష్ట్ర ఉద్యోగులు ప్రజలవద్దనుంచి విరాళాలను బలవంతంగా వసూలు చేయడానికి ఏపాటి అవకాశం వున్నప్పటికీ అది దేశానికి హాని కలుగచేయగలదని ఆయన పేర్కొన్నారు.

'కాశ్మీర్‌నుండి దురాక్రమణదార్లను తరిమివేయాలి'

అదొక్కటే సమస్యాపరిష్కారానికి మార్గమని జనసంఘం అధ్యక్షుని సూచన

గౌహతి, ఫిబ్రవరి 9:— భారత భూభాగం నుండి దురాక్రమణదారులను పూర్తిగా తరిమివేయడం ఒక్కటే కాశ్మీర్ సమస్యా పరిష్కారానికి మార్గమని జనసంఘం అధ్యక్షుడు డాక్టర్ రఘువీర నిన్న ప్రకటించారు. అస్సాంలో మూడురోజులపాటు పర్యటించిన అనంతరం డాక్టర్ రఘువీర అగర్తలాకు బయలుదేరి వెళ్లారు.

కరాచీలో ప్రస్తుతం జరుగుతున్న సంప్రతింపులపై వ్యాఖ్యానిస్తూ మన భూభాగాన్ని వదలుకొనడం జరుగదని ఆశిస్తున్నానని శ్రీ రఘువీర అన్నారు.

చైనీస్ ప్రమాదాన్ని ప్రస్తావించి టిబెట్‌లో చైనావారు ఉన్నంతకాలం ఇండియా తన సరిహద్దులను రక్షించుకోవడం కష్టమని, అందుచేత స్వతంత్ర టిబెట్‌ను ఇండియా గుర్తించాలని జన సంఘం అధ్యక్షుడు సూచించారు.

భూమి పొరలలో నీటి వనరులు

ఉపయోగించుకోవాలని కేంద్రమంత్రి శ్రీ మాలవియా సలహా

కలకత్తా, ఫిబ్రవరి 9:— భూమిని త్రవ్వి నీటివనరులు లభింపజేసేవిధా పరిశీలించవలసి వుంటుందని, దీనికితోడు ఖనిజ సంపదను కూడా, కనుగొనవలసి వున్నదని నిన్న యిచ్చట భారతదేశ భూగర్భంలో నీటిసౌకర్యాలు అనే విషయంపై ప్రసంగిస్తూ కేంద్ర ఇంధన మంత్రి శ్రీ కె. డి. మాలవియా సలహాయిచ్చారు.

మధ్యప్రదేశ్, రాజస్థానంలో జనులు నివసించని ప్రాంతాలు ఎక్కువగా వున్నాయని దేశంలోవున్న నిర్మానుష్య ప్రాంతాలలో జనుల నివాసానికి ఏర్పాట్లు చేయాలంటే అచ్చట నీటి సౌకర్యాలు కలుగచేయాలని, కనుక నేలను త్రవ్వి, నీరు ఎంతవరకు లభించగలదో పరిశీలించవలెనని ఆయన సూచించారు.

మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లలోని నిర్మానుష్య ప్రాంతాలలో నీటిసౌకర్యాలు కలుగచేసినట్లయితే, పశ్చిమ బెంగాల్, బీహార్‌ల నుంచి 60 లేదా 70 లక్షలమంది ప్రజలు అచ్చటకు వలస వెళ్లడానికి అవకాశం కలుగుతుందని ఆయన అన్నారు.

రాజకీయ పరిస్థితులపై కమ్యూనిస్టుపార్టీ జాతీయ కౌన్సిల్ చర్చ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9:— నిన్న యిచ్చట సమావేశమైన కమ్యూనిస్టుపార్టీ జాతీయకౌన్సిల్ దేశంలో రాజకీయ పరిస్థితిని గురించి చర్చించింది. నేడు రష్యా చైనాల సిద్ధాంత భేదాలను గురించి చర్చిస్తుంది. నిన్నటి సమావేశంలో శ్రీ భూపేష్‌గుప్తా, శ్రీ పి. సి. జోషి ప్రసంగించారు. కొలంబో ప్రతిపాదనలు, కాశ్మీర్ సమస్య, ఎయిర్ అంబరిల్లా పథకాలను గురించి కూడా చర్చ జరిగింది.

రాజకీయ పరిస్థితులపై పార్టీ వైఖరిని తెలియచేస్తూ తీర్మానం తయారు చేయడానికి శ్రీ డాంగే, శ్రీ అహమ్మద్, శ్రీ భూపేష్‌గుప్తాలు నియమింపబడ్డారు. తీర్మానం ఆదివారం పత్రికలకు విడుదల అవుతుంది.

కాంగ్రెస్‌లో చేరడానికి మాజీ ఫార్వర్డ్‌బ్లాక్ సభ్యుల నిర్ణయం

పాట్నా, ఫిబ్రవరి 9:— ఫార్వర్డ్‌బ్లాక్‌కు చెందిన 100 మంది మాజీ సభ్యులు నిన్న యిచ్చట సమావేశమై కాంగ్రెస్‌లో చేరడానికి నిర్ణయించుకొన్నారు. అఖిల భారత ఫార్వర్డ్‌బ్లాక్ మాజీ కార్యదర్శి శ్రీ శాండిల్య విలేఖరులతో ప్రసంగిస్తూ, అభివృద్ధి కాముకులందరు కాంగ్రెస్‌లో చేరాలని అన్నారు.

బెంగుళూరులో పాశ్చాత్యరాజ్యాల సైనిక ప్రతినిధులు

బెంగుళూరు, ఫిబ్రవరి 9:— చైనీస్‌దాడి నుండి ఇండియాకు వైమానిక రక్షణ యివ్వడానికి సంబంధించిన పథకాన్ని పరిశీలిస్తున్న పాశ్చాత్య దేశాల ప్రతినిధులు నిన్న బెంగుళూరుకువచ్చారు. బెంగుళూరులోని రక్షణశాఖ అధికారులతో వీరు సంప్రతింపులు సాగిస్తారు.

tik-20 టిక్-20 నల్లులను చంపును

గీయిగీ ప్రయోజనప్

ఒక టాటా-ఫైసన్స్ ఉత్పత్తి

సంగ్రహ ప్రకటనలు

కనపడుటలేదు

సాంబిరెడ్డి, 23సం. మూగ, చెవుడు, చామనఛాయ, చెవులకు కుట్టుపోగులు, ముక్కుపోగు, నెత్తిన తెల్లమచ్చ, మతి స్థిమితంలేదు. 4రోజులనుంచి కనపడటంలేదు. ఆచూకీ తెలిపినా, పట్టించినా రు. 116 — బహుమతి యివ్వబడును. లేబాకుల కోటిరెడ్డి, రెడ్డిపాలెం (పోస్టు) గుంటూరు శివారు, వయా పెదకాకాని.

ఔషధములు

క్షయ సంజీవి

క్షయ మరియు దగ్గుకు సంజీవి వంటిది. 15 దినములలో గుణము చూపును. వివరములకు డా. మహాదాశ్యం భాష్యకార్లు, ఆర్.ఐ.ఎం.పి నం. 9493, బ్రాహ్మణవీధి పోష్టాఫీసు ఎదుట, మల్లికార్జునపేట, విజయవాడ—1.

వైద్యము

నత్తి యుందా? డా. నూరత్‌కర్ "ఆంటి స్టామర్ సెట్టు" వాడి చక్కగా మాట్లాడండి. అనేకులు లాభపడ్డారు. Ramakant Bros, 480 Shanwarapeth, Poona-2. ఉత్తరాలు ఇంగ్లీషులో వ్రాయవలెను.

ఏజంట్లు కావలెను

శాలువలకు, షర్టింగులకు ఏజంట్లు కావలెను. రాబడి రు 500లు వరకు. ప్రైజులు అదనము. శాంపిల్సు ఉచితము.
JINDALS, LUDHIANA.

కావలెను

రేడియోలు, కుట్టుమెషిన్లు, తాళాలు, ఎలెక్ట్రికల్ సామానులు వగైరాలకు ఆర్డర్లు బుక్‌చేసే నిమిత్తం ట్రావెలింగ్ ఏజంట్లు కావలెను. నెలకు రు 250/— యింకను ట్రావెలింగ్ అలవెన్సులు యివ్వబడును. రు 9/85 లకు స్పెసిమెన్ యితర పరికరాలు పంపబడును.
GEMINI TRADERS, (A. P.)
P. Box 1607, DELHI-6.

పుస్తకములు

శ్రీ ఖులును వేంకటేశ్వర్లుగారి

1. భారతీయ తత్వశాస్త్రము 5 భా.	రు.	25
2. భగవద్గీత (సర్వేపల్లి రాధాకృష్ణ)	రు	5
3. మహర్షుల చరిత్రలు 8 భాగములు	రు	20
4. సారస్వత విమర్శలు 2 భాగములు	రు	6
5. రామాయణ నాటకములు	రు	5
6. భారత విజయము (చైనాయుద్ధం)	రు	2

బి. వి. అండ్ సన్సు, రామారావుపేట, కాకినాడ.

ప్రకటనలు

పెండ్లి ఆహ్వాను కార్డులు, లేటర్సు, ఆకర్షణీయమైన డిజైనులలో వివిధ రంగులలో ఆఫ్‌సెట్టు ప్రింటింగు చేసినవి అమ్మబడును. ఏజంట్లు కావలెను. వివరములకు:
SASIKALA PICTURE MART,
6-1-39, New Road, SIVAKASI.

క్రైస్తవ పునర్జీవ కూటములు

ఈ నెం 13 వ తేది సాయంకాలము నుండి 18 వ తేదీవరకు విజయవాడలోని గాంధీనగర్‌లోనున్న ఆంధ్ర జింఖానాక్లబ్ ఆవరణములో దిలేమెన్స్ ఇవాంజెలికల్ ఫెలోషిప్పువారు పునర్జీవ కూటములను జరిపెదరు. అందరికి స్వాగతము. పొరుగూళ్ళనుండి వచ్చువారికి వసతు లేర్పాటు చేయబడును.

దిలేమెన్స్ ఇవాంజెలికల్ ఫెలోషిప్పువారు.

గుడివాడ మునిసిపాలిటి

శ్రీ పొట్టి శ్రీరాములు మున్సిపల్ హైస్కూలు వద్దనున్న నెం. 6 నుండి 13 కొట్లను ది 1—4—63 నుండి 31—3—65 తేదీ వరకు అద్దెకు పుచ్చుకొను హక్కు గుత్తలను ది 25—2—63 ఉదయం 9 గంటలకు గుడివాడ పురపాలకసంఘ కార్యాలయమున కమీషనరు గారిచే గాని లేక వారిచే నియమింపబడినవారిచేగాని బహిరంగముగ వేలము వేయబడును.

పాట షరతులను ఆఫీసునుండి ఆఫీసు పనివేయు కాలములో ఉచితముగ పొందవచ్చును.

(సం.) యస్. రామమూర్తి, కమీషనరు.

వేలం నోటీసు

గజపతినగరం పంచాయతీ సమితి

గజపతినగరం పంచాయతీ సమితి యాజమాన్యములోనున్న గజపతి నగరం రోజువారీ మార్కెట్టులో 1963—64 సం.కు హాసీళ్ళు (రుసుములు) వసూలు చేసుకొను హక్కును తే28—2—63 ది ఉదయము 11 గంటలకు గజపతినగరం పంచాయతీసమితి ఆఫీసులో బ్లాకుడెవలప్‌మెంటు ఆఫీసరు వారిచేగాని వారి వల్ల అధికారము పొందిన వారిచేగాని బహిరంగముగా వేలం వేయబడును. పాట షరతులు వగైరా వివరములు 1963 సం. ఫిబ్రవరినెల విశాఖపట్టణము జిల్లాగెజిటు ఎక్స్ట్రార్డినరీ సప్లిమెంటులోగాని సమితి కార్యాలయములో పని వేయు కాలమందుగాని తెలుసుకొనవచ్చును.

(సం.) కె. శ్రీరాములురెడ్డి, బ్లాకుడెవలప్‌మెంటు ఆఫీసరు,

EDUCATIONAL

ఇంజనీరింగ్ డిగ్రీకి 1963 ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి ఎంట్రన్సు పరీక్ష, పి. యు. సి. లు అర్హులు. లోగడ ప్రశ్నాపత్రములకు, గైడ్ పుస్తకాలకు రు.2-50లు మనీ ఆర్డరు చేయండి.
Prabha Publications, Madras-5

మెషినరి అమ్మకము

ఒక వుల్ కార్డింగ్ మెషిన్ అమ్మబడును పానిపట్టు (పంజాబ్) లో చేయబడినది. కర్నూలు జిల్లా ఆదోనిలో వున్నది. మంచి స్థితిలో వున్నది ధర రు. 900— కావలసినవారు వ్రాయండి
Associated Wool Traders, 26/84 Kidwai Road, Wadala, Bombay 31

ఆర్థిక విషయాలు

వేయు తాకట్టు లేకుండ డబ్బు ఏర్పాటు చేస్తాము. నెలసరి వాయిదాలలో చెల్లించవచ్చు వివరములకు: ఇంగ్లీషులో మాత్రమే వ్రాయండి
CITIZEN TRADERS, BOMBAY 54.

ఏజంట్లు కావలెను

మా జంకాణాలకు, దుప్పట్లకు ఆర్డర్లు సేకరించటానికి కమీషన్ పద్ధతిపై ఏజంటు కావలెను. వివరాలకు ఇంగ్లీషులో వ్రాయండి
RELUX TEXTILES,
Jambai P.O. (Via) Bhavani, S I

పుస్తకములు

విద్యార్థులారా! విజయము గ్యారంటీ. 4 వ, మొదలు 5 వ ఫారమువరకు.
యస్. ఆర్. గైడ్స్ చదవండి.
నేడే మీ గ్రామషాపులలో కొనండి.

నోటిఫికేషన్

చీరాల మునిసిపాలిటి

చీరాల మునిసిపల్ మాతా శిశు పోషణాలయములో ఖాళీ అయిన హెల్తు విజిటరు పోస్టులో నియమించిన స్కేలులో పనిచేయుటకు అర్హతగల (స్త్రీలు) వారినుండి ది. 18—2—63 లోపల దరఖాస్తులు మునిసిపలు ఆఫీసుకు చేరునట్లు పెట్టుకొనవచ్చును. దరఖాస్తుదారులు పబ్లిక్ హెల్తు రెగ్యులేషనుల క్రింది అర్హతలైయుండి, వయస్సు, కులము, అర్హతలు, ఎంప్లాయిమెంటు ఎక్చేంజిలో రిజిష్టరు నెంబరుతో వివరములు దరఖాస్తులో చూపవలయును.

(సం.) టి. ఎ. గురుమూర్తి, కమీషనరు.

టెండరు నోటీసులు

40,000 టన్నుల రేగడి మట్టి సప్లయి చేయడానికి ఈ క్రింది అడ్రసువారు సీలు వేసిన టెండర్లు కోరుచున్నారు. టెండరు ఆమోదించిన మొదలు 3 మాసములలో తవరకు సప్లయి చేయవలెను. టెండరు వివరములకు మా ఆఫీసు పనివేసే ఏరోజునైనా తెలుసుకొనవచ్చును. టెండర్లు చేరడానికి ఆఖరు తేదీ 20—2—63 ఎప్పుడైనా టెండర్లను రద్దు చేసే హక్కు మేనేజిమెంటుకు కలదు. దరఖాస్తులు వేరుగా పంపవలెను.

ప్లాంటు మేనేజరు,
ది. కె. సి. పి. లిమిటెడ్.
రామకృష్ణా సిమెంట్సు, మాచర్ల

నందలూరు పంచాయతీ

నందలూరు పంచాయతీ ఆఫీసు భవనము కట్టించు నిమిత్తం సీలువేయబడిన టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు 15—2—63 తేది శుక్రవారము ఉదయం 11 గంటలవరకు పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారికి గాని వారి అనుమతి పొందిన వారికిగాని దాఖలుచేయవలయును. అట్లు రాబడిన టెండర్లు ఆఫీసులో ఆదేరోజు ఉదయం 11—30 గంటలకు హాజరైన టెండరర్ల సమక్షమున తెరువబడును పనియొక్క ప్రతి పద్దునకు అర్పితమైన రేట్లు తెలుపవలయును. టెండరుతోపాటు రూ 430— యిలు పంచాయతీ లెక్కకు జమ్మవాసి పొందిన రసీదు పంపవలయును. పంచాయతీకి అందిన టెండర్లన్నింటిని లేక అందు వేటినైన ఎట్టి కారణములుగాని తెలుపకయే నిరాకరించు హక్కు పంచాయతీ కలిగి ఉండును. కట్టడమునకు కావలసిన సిమెంటు యినుము పంచాయతీ వారిచే సప్లయి చేయబడును. టెండరు పాఠములు పంచాయతీవారిచే రూ. 10— లకు సప్లయిచేయబడును. ఇతర షరతులు వివరములు ఆఫీసులో తెలుసుకొనవలయును.

పనివివరము.	ఎస్టిమేటు మొత్తము. రూ.	డిపాజిటు రూ.
నందలూరు పంచాయతీ ఆఫీసు భవనము కట్టించుట.	20,000	430

నందలూరు, 1—2—63.
(సం.) యం. రామమూర్తి, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

ఆంధ్రప్రభ కళా సాహిత్య విజ్ఞాన వేదిక

గాంధీపథం

ప్రభాకర్‌జీ డైరీనుండి

కొత్త పంట

ఒకనాటి ఉదయం సంబా తాలి మా సంఘ కార్యకర్త ఒకరు ఒక యువతిని వెంటబెట్టుకుని ప్రభాకర్‌జీ వద్దకు వచ్చాడు. వచ్చి ఇలా అన్నాడు. "ఈమె ఆశ్రమంలో ఉండాలనే తలంపుతో తల్లిదండ్రులకు చెప్పకుండా గుంటూరు జిల్లా నుండి విన్నతాలి మా సంఘానికి వచ్చింది. ఆర్యనాయకం, ఆశాదేవిగారలు ఈమెను విన్న అక్కడే విలిపి ఇక్కడకు పంపారు. ఆశ్రమంలో చేర్చుకోవ డెవరున్నారా అని యోచించి, మీరు జ్ఞాప్తికిరాగా మీ వద్దకు పంపారు. మీరు గాంధీజీతో మాట్లాడి ఈమె ఆశ్రమంలో ఉండాని కేర్పాట్లు చేయవలెనని వారి కోరిక" అనిచెప్పి ఆమెను ప్రభాకర్‌జీకి ఒప్పగించి ఆకార్యకర్త సెలవు తీసుకొన్నాడు.

ఎప్పుడు గాంధీజీ లైబ్రరీగదిలో ఉండగా, ప్రభాకర్‌జీ వెళ్లి ఆమె వృత్తాంతంచెప్పారు.

వెంటనే బాపూజీ "ఎప్పుడువచ్చింది?" అని అడిగారు?

"మన దగ్గరికిప్పుడే వచ్చింది బాపూజీ! విన్న వచ్చితాలి మా సంఘంలోఉంది అని ప్రభాకర్‌జీ బదులు చెప్పారు.

"నిన్న వచ్చే రాత్రి ఎక్కడ పడుకుంది? అని మళ్లీ గాంధీజీ అడిగారు.

"నాకు తెలియదు బాపూజీ, ఇప్పుడే తాలిమి సంఘంనుండి పంపించారు." అని ప్రభాకర్‌జీ జవాబి చేశారు.

"ఆశంకోక్రాలి, ఒక యువతి విన్న వచ్చి, ఎక్కడోఉండి ఆశ్రమానికి వచ్చిందంటే అవివరం మనకు తెలిసి ఉండాలి సరే, సాయంత్రం షికారు వేళలో ఆమెతో మాట్లాడతాను. ఇప్పుడామెను ఆశ్రమంలో ఒప్పగించి, వసతులేర్పాటుచేయించు అని గాంధీజీ ఆజ్ఞాపించారు.

ఆమె ఆశ్రమంలో ఉండటానికి ఏర్పాటు చేయటమూ ఆ సాయంత్రం ఆమెతో గాంధీజీ మాట్లాడటమూ జరిగిపోయినవి.

రెండు, మూడు రోజుల తరువాత, గాంధీజీ ఆజ్ఞ చొప్పున ఆమె తండ్రికి వర్తమానం పంపడం జరిగింది. తర్వాత మరొక రెండుమూడు రోజులకు ఆమె తండ్రి ఆశ్రమానికి వచ్చారు. ఆయన కూడా కాంగ్రెసులో పనిచేసినవారే.

ప్రభాకర్‌జీని దుబాసిగా పెట్టుకొని ఆయన గాంధీజీతో మాట్లాడారు.

"మా గుంటూరుజిల్లా పుగాకు పంటకు ప్రసిద్ధికెక్కింది కదా? అని గాంధీజీ ప్రశ్నించారు.

"ఔను బాపూజీ, మాభూమికూడా ఎందుకూ పనికిరాదు. ఏమీ పండదు. అందుచేతనే నేనూ పొగాకే వేయవలసి వస్తున్నది. అని బదులు చెప్పారాయన.

"ఎందుకూ పనికిరాదా? గడ్డి మొలుస్తుందా?" అని చిరునవ్వుతో గాంధీజీ ప్రశ్నించారు.

'మొలుస్తుంది అని ఆయన బదులుచెప్పారు'.

"అయితే పొగాకు వేయకండి, గడ్డి పండించండి. గోశాలపెట్టండి. అని గాంధీజీ సలహా యిచ్చారు.

ఆ సలహాను ఆయన ఆజ్ఞగా శిరసావహించారు. చాలాకాలం ఆయన పొలాన్ని గడ్డిబీడుగాఉంచి చాలా నష్టపోయి చివరకు మాగాణిగామార్చారు.

మహాత్మ దోమ

ఆశ్రమం స్థాపించిన తొలి రోజులలో సేవాగ్రాం ప్రాంతం మలేరియాకు పేరుపొందింది. ఆ ప్రాంతమంతా పెద్ద లోయవలెఉండడంచేత నీరు నిలిచి దోమ లెక్కువగాఉంటాయి. ఇందువేత ఆశ్రమంలో ప్రతి ఒక్కరూ దోమ తెరలో పడుకోవాలనే నియమం ఉంది. ఆశ్రమానికి వచ్చే అతిథులకు, వెంట దోమతెర తెచ్చుకోవలసిందని వ్రాసి ఉండటం కూడ ఆచారంగా ఉండేది.

సేవాగ్రాం ఆశ్రమానికి ఐదుమైళ్ళ పరిసర ప్రాంతంలో మలేరియా మూలాలనుగూర్చి దర్యాప్తు జరిపి, నివారణోపాయాలను సూచించవలసిందిగా ఒకసారి ప్రభుత్వం నిపుణుల సంఘాన్ని ఒకదాన్ని నియమించింది.

మలేరియా నిపుణులు కూలంకషంగా ఆ ప్రాంతమంతా పరిశీలించారు. ఆశ్రమంలోని ప్రతి కుటీరం వేయి కళ్ళతో పరీక్ష చేశారు. తిరిగి వెళ్తూ, తాము జరిపిన దర్యాప్తు ఫలితాలను బాపూజీకి విన్నవించటానికి వచ్చారు.

వారిలో ఒకరు బాపూజీతో "బాపూజీ, అన్నింటికంటే పెద్దదోమ మీ కుటీరంలో కనిపించింది అన్నారు.

వెంటనే బాపూజీ నవ్వుతూ ఇలా అన్నారు. "మహాత్ముడు ఈ కుటీరంలో ఉంటాడని మీకు తెలుసుగా? అందుచేత, మహాత్మదోమకూడ ఇక్కడే ఉండటం సహజం.

ఈ మాట విని నిపుణులు అందరు పొట్ట చెక్కలయ్యేట్లు నవ్వారు.

తుమ్మ చెట్టు

బాపూజీ కుటీరం ముంగిట కట్టిన వెదురు దడికి చిన్న ద్వారం ఉంది. కుటీరంలోనికి పోవాలన్నా కుటీరం నుండి రావాలన్నా ఆ ద్వారం ముందే నడవాలి. ద్వారం ప్రక్క ఒక తుమ్మ మొక్క మొలిచింది. క్రమంగా పెరిగిపెద్దదై వాలుకొండ్ల పెట్టుకుంది. [illegible]

(మిగతా 9 వ పేజీలో)

ప్రక్రియావైవిధ్యాన్ని, పరిణతిని ప్రదర్శించిన దక్షిణాంధ్ర సాహిత్యం

రచన: శ్రీ యస్వీజోగారావు

ఒకనాడు విజయనగర ధ్వజముక్రింద విర్రవీగిన ఆంధ్రసామ్రాజ్యరమ తమిళనాడు నడిబొడ్డునకు తరలిపోవలసివచ్చినది. క్రీ.శ. 1550 ప్రాంతమున తంజావూరు మధురా మండలములలో నాయక రాజులయాజమాన్యమున ఆంధ్ర ప్రభుత్వం నెలకొన్నది. క్రీ.శ 1565 లో జరిగిన రక్కస తంగడి యుద్ధానంతర మాంధ్రదేశమునందలి పరిస్థితు లంతకంతకు దుర్భరము కాగా ఆంధ్రప్రజ విశేషముగ నాయక రాజ్యములకు వలసపోయినది. నిలుకడ గలిగిన కొలదికాలమున కక్కడను క్రమక్రమముగా ఆంధ్రసాహిత్యవిహంగము రెక్కలు జాచినది. అక్కడి రాజుల ప్రజల ఆచారవ్యవహారములు రాయసామ్రాజ్యమువారి ఆచార వ్యవహారములకు నకలుగ నడచుచునే కొంత వింత, క్రొత్తదనమును కూడా సంతరించుకొన్నవి. అందులకప్పటిసాహిత్యము సాక్ష్యము చెప్పగలదు.

ఆంధ్ర వాఙ్మయచరిత్రమున దక్షిణాంధ్ర యుగము కాలపరిమితినిబట్టి సుదీర్ఘము, కవితా పరిణతిని బట్టి కడు విలక్షణమైనది. వాఙ్మయ ప్రక్రియావైవిధ్యము, కళావతుల కవితాకేళి, రసిక శేఖరులైన రాజకవులపరంపర శృంగారరసాధి దేవతా రంగస్థలములు, లలితకళా ఫలభావములు నగువారి యాస్థానములును ఆ యుగ విశిష్టతలు.

దక్షిణ దేశమున నాంధ్ర వాఙ్మయము ప్రవర్తిల్లిన కాలము అనగా మన వాఙ్మయ చరిత్రమునందు చేర్చి చెప్పుకోదగినకాలము క్రీ.శ.1600–1850 రెండున్నర శతాబ్దులు. ఆ కాలమున మధుర, తంజావూరు, చెంజి(పాండ్య, చోళ,తుండీర) మండలములలో మన నాయక రాజులును, తంజావూరిలో నాయకరాజుల తర్వాత (1685–1850)మహారాష్ట్ర ప్రభువులును, మైసూరు లేక కర్ణాటక ప్రాంతమున కెంపగౌడులు, ఒడయరులును, దుక్కోటలో తొండమాన్ ప్రభువులును ప్రధానముగా ఆంధ్ర వాఙ్మయప్రవర్తకులైరి. ఈ మహారాజపోషకులు గాక నాడు రామనాథపురం, చెంగల్పట్టు, సేలం మండలములందు చిన్న చిన్న జమీందారులు, అమాత్యులు, దళపతులును ఆంధ్రకవుల కాశ్రయదాతలైరి. ఆ సంస్థానాధీశు లేదో లాంఛనప్రాయముగా ఆంధ్రకవిపోషకు లగుటకాదు. అందు ఆంధ్రేతరులైన ప్రభువులును దాము స్వయముగా ఆంధ్రమున అనేకకృతులు రచియించి యుండుట విశేషము. ఇట్లు దేశము, ప్రభుత్వము రెండును పరకీయములైన సందర్భములో మరియొక భాషా వాఙ్మయమున కంతప్రచార మేర్పడుట యన్నది ప్రపంచములో ఏ వాఙ్మయ చరిత్రమందైన మిగుల నపూర్వమైన విషయము.

ఈ దక్షిణాంధ్రయుగ వాఙ్మయము పరిణామ చిత్రమైనది. పరిమాణము విస్తృతము. అందు వైవిధ్య మనల్పము. ఈ వాఙ్మయచరిత్రము సంస్థానముల వైనము వారీగా తెలుగు భాషాసమితి ప్రచురణ విజ్ఞాన సర్వస్వము— "తెలుగు సంస్కృతి" అను తృతీయసంపుటమున (829— 835 పుటల నడుమ) సమీక్షించి యుంటిని. (ప్రకృత మా వాఙ్మయ తత్త్వ పరామర్శనతి సంగ్రహముగా చేయుదును)

ఆంధ్రవాఙ్మయచరిత్రమున దక్షిణాంధ్ర యుగమును కొందరు క్షీణయుగమనియు, కొందరు సంధియుగ మనియు నందురు. క్షీణయుగ మనగా కవులలో ప్రతిభ సన్నగిల్లి, అనుకరణపరాయణత్వము ప్రబలిపోయి, భావదారిద్ర్యము సూచించుకాలము. దక్షిణాంధ్రయుగములకు నడిమికాల మట్టిది. కాని దక్షిణాంధ్రయుగ మట్టిది కాదు. ఆ కవులయొద్ద భావసంపద సమృద్ధిగాగలదు. సంధియుగ మనగా పరస్పరవిలక్షణములగు రెండుయుగములకు నడుమ నొక సమన్వయస్ఫూర్తి ప్రదర్శించునది. మన వాఙ్మయ చరిత్రమున శ్రీనాథ, దక్షిణాంధ్ర, వీరేశలింగ యుగము లట్టివి. ప్రక్రియావైవిధ్యము, పరిణతి నెక్కువగా ప్రదర్శించిన యుగములును ఈ మూడే.

రచనాప్రక్రియనుబట్టి సాహిత్యమంతయు ముత్తెరగులు. పద్యము, గద్యము, గేయము ఆ మూటి ప్రత్యేకప్రయోగమునగాని, సంకలన ప్రయోగమునగాని అనేక సాహిత్య ప్రక్రియలను సాధింపవచ్చును. ఆంధ్రమున పదునారవ శతాబ్ది చివరివరకు వెలసిన శిష్టవాఙ్మయ మెక్కువగా గద్య పద్యోభయాత్మకమైన చంపూ ధోరణిలో సాగిన పురాణములును ప్రబంధములే. పద్యకేవలముగా నడచినవి శతకములు. కాని యీనాడు గద్యకేవలముగా నడచు సాహిత్యస్థాయి నందుకొన్న గ్రంథము లతిసకృత్తు. అట్టి గ్రంథములకు దక్షిణాంధ్రయుగమే శరణ్యమైనది. అట్లేగేయ సరస్వతియు దొరినాళ్లలో ఏ పల్లె యిల్లలలోనో పలుకుచున్నను శిష్టులైన కవులచే నుపేక్షింపబడినది. కాని యిష్టపడిన కొన్ని కవులే

(మిగతా 6 వ పేజీలో)

'శిల్పలావణ్యం' భద్రాచల దేవాలయ కల్యాణమండపాలంకరణం

కాటూరి చేసిన గమ్మత్తు

రచన: అమరేంద్ర

కాటూరి వెంకటేశ్వరరావుగారు కేంద్రసాహిత్య ఎకాడమీ ఆదేశానుసారంగా కావ్యమాల అనే సంకలనం సమకూర్చారు. ఆ సంకలనం అప్పటికి ఉపాధ్యక్షులుగా వున్న రాధాకృష్ణ పండితుడు ఆవిష్కరించారు. నవ్యసాహితీ సమితి ఆధ్వర్యంలో హైదరాబాదు నగరంలో వైభవోపేతమైన సభ జరిగింది. కార్యకర్తలు సంకలనకర్త వెంకటేశ్వరరావుగారిని సభావేదిక మీదికి ఆహ్వానించి ఉచితస్థానం ఇవ్వలేదని చాల మంది సాహితీప్రియులు బాధపడ్డారు. కాని కాటూరివారు సభలో ఒక మూల ప్రేక్షకులతో పాటు నిర్లిప్తంగా కూచున్నారు. వారు లీవు కుట్టినంతైనా బాధపడలేదని వారి ప్రశాంత వదనమూ, నిర్మలమందహాసమూ వెల్లడించాయి. ఆ పరిస్థితిలో ఇంకెవరైనా వుంటే సభలో ప్రాముఖ్యం కోసం ఎంత పెనగులాడేవారో, ఉపేక్షించటంచూసి ఎంత నొచ్చుకునేవారో అనిపించింది. తొణుకూ, బెణుకూ లేని ఆయన నిండైన వ్యక్తిత్వానికి జోహారుచెయ్యా లనిపించింది.

ఈ కావ్యమాల విషయంలో ఒక చిత్రం జరిగింది. అందులో చేర్చిన కవులనీ, వారి కృతులనీ చివర పరిచయం చేశారు. అందులో ఆరుద్రని గురించి రాస్తూ "సినీవాలి" అనే కావ్యం రచించినట్లు పేర్కొన్నారు. అప్పటికిఆరుద్ర ప్రచురించిన పేరు "త్వమేవాహం." పొరబాటుపడటంమూలాన 'సినీవాలి' అనటం జరిగింది. అభ్యుదయకవిగా ప్రారంభించిన ఆరుద్ర అప్పటికి సినీకవిగా పరిణమించి అంత్యప్రాసల రాసక్రీడలతో కొత్త ముద్ర వేయటం జరిగింది. వెంకటేశ్వరరావుగారు పొరబాటుచేశారు. కాని చేసిన తప్పుని ఒప్పుకోగల నిజాయితీ, సాహసంఎందరి కున్నాయి? రాజకీయాలలో మహాత్ముడిలాగా నేను హిమాలయమంత తప్పుచేశానని ఒప్పేసుకున్న నాయకులు ప్రపంచంమొత్తంలో ఎంద రున్నారు? చేసినది తప్పైనా నేను పట్టిన కుందేలుకి మూడే కాళ్ళు అని బుకాయించేవాళ్ళు చాలామంది. ప్రతిష్ఠ నిలుపుకోవాలని పెనగులాడుతారు. సత్యాన్ని హృదయపూర్వకంగా ప్రేమించేవాడే నిర్భయంగా తను చేసినది పొరబాటు అని ఒప్పుకుని ఇతరులదృష్టిలో ఎంతో ఎత్తు పెరుగుతాడు. ఇటువంటి నిజాయితీని ఆశ్చర్యజనకమైన రీతిలో కాటూరి ప్రకటించారు. "నిజానికి ఆటువంటి (సినీవాలి) కావ్యం ఆయన (ఆరుద్ర) రాసినవాడు కాడు. మరి నే నెందు కలా అనవలసి వచ్చిందంటే అజ్ఞానంచేత కేవలాజ్ఞానంచేతనూ కాదు. ఆయన 'త్వమేవాహం' అనే కావ్యం రచించాడు. నే నది ఎరుగుదును. ఎరిగివుండిన్నీ కావ్యమాలలో భోగట్టాయిచ్చేవేళకు "త్వమేవాహం" అనే మాట మరుపుతగిలి, ఎందువల్లనో "సినీవాలి" అని చేయిజారిం దనుకొంటాను" అని ఒప్పేసుకున్న వ్యక్తిలో ఎంతటి ఔన్నత్యం వుందో వూహించుకోవలసిందే.

అంతటితో వూరుకోలేదు. సినీవాలీ కావ్యానికి "బారసాలనాడు" అనే ప్రస్తావన సంతరించారు. పుట్టినబిడ్డకి పేరుపెట్టటం అనే సామెతకి చక్కటి నిదర్శనం ఇది అన్నారు. అంతే కాదు. కొంతమంది వయస్సుమళ్ళిన కవుల మాదిరిగా ఆరుద్ర నవ్యమార్గాన్ని చూసి పెదవి విరవలేదు. విశాలహృదయంతో కొత్తకవిత్వాన్ని అవగాహనచేసుకుని, సానుభూతితో అందులో వున్న విశేషాన్ని గ్రహించి ఎంతో ఆప్యాయంగా ఆశీర్వదించారు. తమతోటే కవితా స్రవంతి అంతరించిపోతుం దనే అహంభావంకాని, రానున్నవి చెడురోజు లనే భయంకాని వారిలో వెదకినా దొరకవు. ఎక్కడమంచివున్నా చేతులుసాచి ఆహ్వానించగల సహృదయతా, సౌజన్యమూ ఆయనలో మూర్తీభవించాయి. పెద్దతరంవారిలా పెత్తనం చెలాయించాలనీ, తరవాత వచ్చే వాళ్ళని నిరసనతో నిరుత్సాహపరచాలనీ, గొప్పతనాన్ని తామే గుత్తకి తీసుకున్నామని ఎన్నడూ ఆయన భావించలేదు. అందుకే

"ఆరుద్ర! నీముద్ర బౌదలదాల్చి
విద్రుమ శోభతో వెలిగేటివాణి
భద్రహస్తమ్మున బలికింప వీణ
గగల మను కరకంకణధ్వనుల
కనుగులై కదలిరాయని ముద్దుపట్టి
కాలియందెల ఘలంఘలలు మినుముట్ట
నేలుగావుత సినీవాలితో తూలి"

అంటూ నోరారా దీవించారు. "ఇది కలకాలం నిలవాలి. దీన్ని కన్నయ్యకు కొన్నయ్య జగ్గయ్యకూ కోరికలు పండాలి" అన్నారు.

"చేయి జారితేమాత్రం సినీవాలి అనేది నీ మనసులోకి ఎందుకు రావాలి? మరోపేరు ఎందుకు రాకూడదు? అంటే—మొదలు 'త్వమేవాహం' అనేది అపురూపమైన గ్రంథనామం. ఆరుద్ర అపూర్వమైన కవి. ఆయన వ్రాతలూ, వాటికి పెట్టే పేర్లూ వింతగా ఉంటవి. కనుక ఆ వింత పేరేమిటో మనసు అడుగుపొరల్లో పడిపోయి, ఆ పేరుతో సమానమాత్రలు గలదవుట చేతనో, ఏమో. "సినీవాలి" అనే యీ వింత పేరు పైకి వచ్చింది. ఇది నాచేసిన పొరబాటు" అన్నారు కాటూరి.

"ఇంకొకరైతే ఏదో ముసలాయన పొరబడ్డా సరిపెట్టుకు పోయేవారు. ఆరుద్ర దలాడని ఎందుకు సరిపెట్టు కుంటాడు? సరిపెట్టుకుంటే ఆరుద్ర ఎలా అవుతాడు? వెంటనే ఓ గమ్మత్తు చేశాడు. ఆ గమ్మత్తే ఈ కావ్యం. గమ్మత్తు కాకపోతే మరేమి టిది? ఎవరో ఏదో తెలిసీ తెలియక అన్నమాటను నిజంచేసి పూరకున్నాడు. ఆ పేరు టకీమని సరిపోయేటట్లు ఈ కావ్యరచన చేశాడు. కల నిజం కావటమంటే మరి ఇదే కాబోలు!

"బుషులమాటల వెంట అర్థాలు నడుస్తవన్నాడు భవభూతి. నా మాట నిజంచేశాడు ఆరుద్ర. నాకు మాట దక్కించి ఋషిత్వం కట్టబెట్టాడు. సెభాసు!" అని ఆనందించగల సౌజన్యం ఎంత అరుదైనదో ఎంత విలువైనదో అని పిస్తుంది. క్షుద్రమైన అహంకారాన్ని అతిక్రమించిన అసాధారణ వ్యక్తినుంచే ఇటువంటి మాటలు వినగలుగుతాం. ముదిమితోపాటు పరిణతిని సంపాదించిన పండబారిన వ్యక్తిత్వం ఈ మాటల్లో తేటగా ప్రతిఫలిస్తున్నది.

గద్యరచనలోను, ప్రౌఢమైన పద్య కావ్య శిల్పంలోను సిద్ధహస్తులైనవారు కాటూరి. అయినప్పటికీ కొత్తపోకడలంటే విదగింపు ఏకోశానా లేదు. ఆధునిక కవుల ధోరణిని ఆమోదిస్తూ సినీవాలి కావ్యానికి తిలకంగా ఒక గేయాన్ని రచించారు. తమకుంటే నేమా మీలాగా రాస్తామనిపించారు. కాటూరి రచించిన ఈ గేయం అపురూపమైనది. రచనా విన్యాసమూ, శిల్పమూ సరిక్రొత్తగా వున్నాయి. కాని ఆధునికకవిత్వంలో కనిపించే జుగుప్సనీ, నైరాశ్యాన్నీ, నిస్పృహనీ సున్నితంగా ఎత్తిపొడిచారు. ప్రాచీనమైన ఆధ్యాత్మికభావన ఈ జాతి కవితలో కరువైపోయిం దని సూచించారు.

"కావ్యం సినీవాలి
నవ్యాతినవ్యసందేశం
భవ్యం, మంతవ్యం, నిధిధ్యాసితవ్యం
అందరికీ ఆచరితవ్యం
హవ్యకావ్యాలు
దివ్యస్థలాల పూజాద్రవ్యాలు
అవ్యయానందవర్యాయరసనిష్యత్తి
కావు గంతవ్యాలు, ఇదియొక నూత్న భావ
విచ్చిత్తి
నేటి నాగరికుల కందని సంపత్తి"

అని సూటిగా నేటికీ నిన్నటికీ కవితాదృక్పథంలో ఉన్న వ్యత్యాసాన్ని చాటించారు.

"విరిగిన ఎముకల గూళ్ళూ
తరిగిన చర్మపుడోళ్ళూ
పాచిపట్టిన కాళ్ళూ, వేళ్ళూ, గోళ్ళూ
ఈచుకు పోయిన పరిమళ్ళూ
నేటి బ్రదుకులు పట్టికుళ్ళూ, గవుళ్ళూ!
చేతికందని భోగాలకోసం
మూతివిసాపాలపై తేనెకోసం
వల్లకాళ్ళలో బొల్లిగద్దల్లా
కుళ్ళిన కురుపులపై ఈగల్లా
కల్లబొల్లి లక్కల్లా
ముళ్ళకంపపై కాకుల్లా
తెల్లవార నివ్వరు, ప్రొద్దుక్రుంకనివ్వరు.
అల్లా! అల్లా!
పిశ్వతో ఎల్లా?
కడుపునిండా తినలేరు, కమ్మగా బతకలేరు
వగిగం జీవితపు నూలు వడకలేరు
పూరు తక్కువా, కోరి కెక్కువా!
బారలు చాస్తారు, దూరం చూస్తారు
పరుగులు తీస్తారు,
సురుగులు మేస్తారు
ఎందుకో!
ఇంతేనా?
ఈ బ్రతు కింతేనా?
అంతాన అనావాస్యేనా?
కాదంటుంది సినీవాలి.
చీకటి బరువులు మోసి
ఆకటి ఆరుపులు రోసి
పొటుపోట్ల కరళ్ళు త్రుళ్ళింతలో
రొదగా, గర్వపొదగా
సినీవాలి పాటముందు ఆర్కెస్ట్రా
సొదగా
[illegible]
కవితే ఈ కాలకూటపు వేడివేడి చీకట్ల
నడుమలో
మెరిసే తొలి వెలుగురేఖ!
శీతాపోర్వసుతా సీమంత సిందూరరేఖ!
సినీవాలి!
[illegible]"

(మిగతా 7 వ పేజీలో)

నేనూ - నా జీవితం

ఆచార్య విస్సా అప్పారావు

నేను జన్మించి డెబ్బై తొమ్మిది యేండ్లయినది. నా జన్మస్థానమైన పెద్దాపురములో లోయరుసెకండరీ పరీక్ష ప్యాసయేవరకు వున్నాను. ఆనాటి జీవితములోని విశేషములు కొన్ని చెప్పెదను.

వీధిబడిలో చదువు. గుంట ఓనమాలు వ్రాయుట, గుణింతములు, ఎక్కాలు బడిలోని పెద్ద విద్యార్థి చెప్పుచుండగా, కాస్తుడిస్తే కి, గుక్క దీర్ఘమిస్తే కీ అని, ఏడేళ్లువలనై తొమ్మిది ఏడెమ్మిదు లయాభై ఆర్యారుఅంటూ పిల్లలందరూ ఒక్కపెట్టున అరచేవారు. గోడ కుర్చీలు, కోదండాలు అనే భయంకరమైన శిక్ష లుండేవి. పంతు లంటే హడలు. మొత్తముమీద చిన్న పిల్లలను అదరించి, వారిలోని ప్రతిభను, ప్రజ్ఞను వికసింపజేయుట యనే విషయములు వుండేవి కాదు. బళ్ళోకి వెళ్ళనని నే నెన్నోసార్లు అమ్మను కౌగలించుకొని వలవల ఏడుస్తూవుంటే పంతులు చేయిపట్టుకొని యీడ్చుకొనిపోయేవాడు. చింతబరికెలు, పేపబెత్తాలు నిద్దట్లో కూడ కనపడేవి.

తరువాత బోర్డు స్కూలులో చదువు. పాఠ్య గ్రంథాలలో మార్పుండేది కాదు. పై క్లాసుకు వెళ్ళినవానివద్ద పుస్తకాలు తీసుకొని చదువుకొనవీ లుండేది. పలకలమీదే చాలాపని జరిగేది. నోటుబుక్కులు 2, 3 కంటె వుండేవి కావు. కంఠతా పట్టుట, అప్పగించుట చదువులో ముఖ్యవిషయాలు. ఇంగ్లీషులో మాన్యుయల్ గ్రామరు అంటే భయముగా వుండేది. తెలిసేది కాదు.

మా యింటిదగ్గర వున్న శివాలయములో పూరి పెద్దలు, పిల్లలు, స్త్రీ పురుషు లందరూ తరచు చేరి ఉత్సవములు, పండుగలు జరిపే వారు. సోమవారమునాడు రాత్రి వేదపఠనము వుండేది. విన నెంతో సొంపుగా ఉచ్చైస్స్వరముతో అందరూ శ్రుతికలుపుకొని ఉచ్చరించేవారు. ఆది న స్తోత్రం ఆకర్షించేది. పెద్దాపురసంస్థానమునకు చెందిన, ముప్పిడివారిలో పెద్ద ఒకరు దేవాలయం గోడలమీద రంగులతో శివతాండవము మొదలైన చిత్రములు ఎంతో ఆకర్షణీయముగా వ్రాసేవారు. నేను అలా నుంచుని చూచేవాడిని.

శివరాత్రికి ప్రమిదలు పెట్టి, వీరాంగములు తొక్కుకుంటూ డోలు, వీరణము వాయించే వారు. పోటీచేసుకొనుచుండగా, నాలుకలకు, బుగ్గలకు పొడుగాటి సూదులను గుచ్చుకొన్న వీరశైవులు ముందు నడవగా వూరేగి శివాలయము చేరి "హర్షరభ శరభ, అల్లల్లభీర" అంటూ కోలాహలము జరిపేవారు. ఎంతో చిత్రంగా వుండేది. పర్వదినాలలో దేవు డూరేగే వాడు. అందరూ బియ్యము, పళ్ళు యిచ్చేవారు. రాత్రి దేవదాసీలమేళము జరిగేది. డోలోత్సవములు వైభవముగా జరిగేవి. పెద్ద పెద్ద ముద్దబంతిపువ్వుల దండలతో వుయ్యాల తొట్లలో పూజ ఉత్సవవిగ్రహములు [illegible] అలంకరించి [illegible] దేవదాసీలు పాటలు పాడేవారు. వైశాఖ [illegible] ఏకాదశికి దేవుని కల్యాణం జరిగేది. కార్తీక పౌర్ణమినాడు జ్వాలాతోరణ వుత్సవము జరిగేది. దీపావళి అమావాస్యనాడు దేవాలయముమీదనుండి, చుట్టూ క్రింద నుంచి పైవరకు అంతస్తులుగా ప్రమిదలలో నూనెదీపాలు వెలిగించేవారు. కన్నుల పండువుగా వుండేది.

వేసవిలో ఎండలు విపరీతముగా వుండేవి. తప్పకుండా ఒకటి రెండుసార్లు తాటాకుల యిళ్లు అంటుకునేవి. ఆ బీభత్సము చూచి తీరవలసినదే. ఊరిలో పెద్దలు, యువకులు అచ్చటకు ఒక నిముషములో వాలి అనేకరీతుల సాయపడి, ఇండ్లు తడిపి, పెణకలు కూలదోసి, పిల్లలను, పశువులను భద్రపరచి 5, 6 గంటల సేపు ప్రజాసేవ చేసేవారు. ఉమ్మడి చందా సొమ్ముతో సత్రములో వంటలు చేయించి 2, 3 రోజులు భోజన సౌకర్యా లేర్పరచి, రాలేని వారికి పట్టుకువెళ్ళి అన్నము పెట్టేవారు. సంపన్నుల తోటలలోని తాటిచెట్ల ఆకులు కొట్టి, చెరకు తోటలలోని గడలు తెచ్చి కాలిపోయిన ఇండ్లవారికి అవసరములుబట్టి వుచితముగా ఇచ్చే ఏర్పాట్లు వుండేవి.

విషూచి మొదలగు అంటురోగములు వచ్చినచో పూరిలో పెద్దలు వీధులలోకి వెళ్ళి మందులిచ్చి స్థలములు శుభ్రపరచి ప్రజాసేవ చేసేవారు.

మా వీధి అరుగులమీద ఊరివారి వివిధములైన తగాదాలు మా నాయనగారు, అమ్మమ్మగారు తీర్చేవారు. సంఘ జీవితములో నీతి, కట్టుబాటు, పెద్దలమాటలయందు గౌరవము, ఒకరికొకరు సానుభూతిని చూపుట, ఏదైనా అందరూ కలిసి ఆనందించుట మొదలగు సంఘ పురోభివృద్ధికి, క్షేమమునకు తోడ్పడే సంప్రదాయములు గాఢ విశ్వాసముతో అవలంబింపబడేవి. మాయింటిలోపల సాయంకాలము మా అమ్మగారు పిల్లలకు, పెద్దలకు, లంకాయాగము, కుచేల కథ, ధర్మరాజు జూదము, గజేంద్ర మోక్షము, అధ్యాత్మ రామాయణ కీర్తనలు మొదలైనవి చెప్పేవారు. ఆ కారణముచే నాకు వాటిపరిచయము చిన్ననాడే నోటికి వచ్చేటంతగా కలిగినది.

పెద్దాపురపు కోట ప్రక్కనున్న హవేలీలో వత్సవాయి వారి రాజకుటుంబము లుండేవి. వారికి మా నాయనగారు తలలో నాలుకవలె వుండి, వారి కార్యములు నిర్వహించేవారు. నేను చిన్నతనములో వారి లోగిళ్లలో బాగ మెలిగేవాడను. రాచమర్యాదలు, వారి పిన్న పెద్దల చర్యలు, అలవాట్లు, పెండ్లి కార్యముల వైభవము నాకు సుపరిచితములై యుండెను. మాయింటి జీవితముకూడ రాజావారి జీవిత పోలికలు కలిగి యుండేది. వేషభాషలు, సంప్రదాయములు పాండిత్యము లన్నియు తత్సంబంధమై యుండేవి. వారి సాంగత్య కారణముచేత కోడిపందెములు, గొర్రె పొట్టేళ్ళ పందెములు, పికిలిపిట్ట, గోరువంక, చిలుక పెట్టల పలుకులు, మామిడిపండ్ల దింపు, [illegible] తోట [illegible] విషయములు [illegible] అనుభవము వుండేది. బొమ్మరిల్లు, గారడీలు, పిల్ల [illegible] వైభవములు, తోలుబొమ్మలు, భామా కలాపము, పగటి వేషములు విప్రవినోదములు మొదలగునవి అన్నియు చూచి నేను ఆనందించితిని.

1897 జనవరిలో చదువు నిమిత్తము మెట్రిక్యులేషను బాగా ప్యాసవుతారని ప్రఖ్యాతి చెందియున్న అమలాపురము బోర్డు హైస్కూలుకు మాతామహి తోడురాగా వెళ్ళి మూడేండ్లు చదివి మెట్రిక్యులేషను ప్యాసయినాను. నాటి హెడ్‌మాస్టరుగారు కీ. శే. చాగంటి వీరభద్రయ్యగారు తెలుగుతప్ప అన్ని పాఠములు కడు సమర్థతతో చెప్పగలిగినవారు. మనుచరిత్ర, నీతిచంద్రిక మొదలైనవి పాఠ్యములు. చిన్నయ్య సూరి వ్యాకరణముకాక పరిచ్ఛేదము వరకు పురాణపండ మల్లయ్యశాస్త్రిగారు చెప్పినారు. అది ఎఫ్.ఏ. కి కూడాపనికివచ్చినది. నాడు చదువుభయభక్తులతో వుండేది. పాఠములు వప్పగించుట వుండేది. ఆటలంతగా లేవు. వార్తాపత్రికలు లేవు. ఇతర ప్రపంచ విషయములు తెలియవు. ప్రధానోపాధ్యాయులగు వీరభద్రయ్యగారుసంగీతప్రియులు. పట్నం సుబ్రహ్మణ్య అయ్యర్‌గారి శిష్యులైన సి. యస్. కృష్ణస్వామి అయ్యర్ గారిని రప్పించి యింటనేయుంచి సంగీతము నేర్చుకొన్నారు. నేను వారికి అల్లుడనై వుండుటచేత నాకు సంప్రదాయ కర్ణాటక సంగీతము అరవై ఏండ్లనుండి వినుట కలిగినది. నా వివాహము 1899 ప్రారంభ

(మిగతా 7 వ పేజీలో)

రసాయన శాస్త్రంలో భారతీయులు పరులకు తీసిపోరని రుజువుచేసిన పద్మభూషణ ఆచార్య టి. ఆర్. శేషాద్రి



"ద్వాదశానిక పర్యాజి
మహాక్లేశో కృతో మయా
యది తుష్టాఽసి మే దేవి!
సర్వదా భక్తవత్సలే!
దుర్లభం త్రిషు లోకేషు
రసబద్ధం దదస్వమే"

నేను పండ్రెండేండ్లు ఘోర పరిశ్రమ చేసితిని. అందువలన ఓ దేవీ! నీవు సంతుష్టురాలవే ఐనచో మూడులోకములలో దుర్లభమైన రసాయన శాస్త్రజ్ఞానమును నాకు ప్రసాదింపుము"

రచన: పోరూరి శ్రీనివాసరావు

—జ్ఞాననిధియును, హైందవరసాయన శాస్త్రప్రసిద్ధ ప్రవర్తకుడునగు సిద్ధ నాగార్జునుడు "రసరత్నాకర"మను గ్రంథమున పార్వతిని పై విధముగా సంబోధించినాడు. భారతీయరసాయన శాస్త్రాభ్యుదయము ఆ కాలములోనే (క్రీ. పూ. 13 వ శతాబ్దము) పండ్రెండేండ్లు ఘోర పరిశ్రమ చేయదగినదిగా యుండెడి యన్న మాట! హైందవరసాయన శాస్త్రజ్ఞు లనాటికే [illegible] విజ్ఞాన వీథికల వెలిగించు, విశ్వ విజ్ఞానులకు తలమానికములై యుండెడివా రన్నమాట! ఈనాటికైనను రసాయన శాస్త్రమున భారతీయ శాస్త్రజ్ఞులు విదేశశాస్త్రజ్ఞుల కేమాత్రము తీసిపోరని రుజువుచేసినవారలలో ఆచార్య తిరువేంకట రాజేంద్ర శేషాద్రి యొకరు. ఆచార్యునిగా వారి అశేషశేముషిని, అఖండమౌ విజ్ఞాన వ్యాప్తిని, [illegible] రసాయన శాస్త్ర పరిశోధనలను [illegible]. 1960 వ సంవత్సరమున [illegible] లండన్ రాయల్ సొసైటీ [illegible] శేషాద్రిగారికి [illegible] గౌరవించుకొన్నది. ఈ సంవత్సరము గణతంత్ర దివసమున భారతప్రభుత్వము వారిని "పద్మభూషణు" లను చేసింది.

జననం, విద్యాభ్యాసం

శేషాద్రిగారు 1900 వ సంవత్సరము ఫిబ్రవరి మూడవ తేదీన మద్రాసు రాష్ట్రంలో కావేరి నది తీరమునగల "కులిత్తలై" గ్రామంలో ఒక సాధారణ బ్రాహ్మణకుటుంబంలో జన్మించారు. బాల్యవిద్యాభ్యాసం మత సాంస్కృతిక సంబంధిత విషయ చర్చలకు ప్రసిద్ధిగాంచిన శ్రీరంగం తిరుచిరాపల్లిలలో జరిగింది. బోధనలో వారి గురువులకు గల అసాధారణ ప్రజ్ఞ శేషాద్రిగారి విజ్ఞాన తృష్ణను పెంపొందించింది. వారిని కూడా అరితేరిన ఉపాధ్యాయునిగా తయారు చేసింది.

శేషాద్రిగారి కళాశాలజీవితం వారు ఉన్నత విద్య నిమిత్తం 1917 లో మద్రాసు ప్రెసిడెన్సీ కాలేజీలో ప్రవేశించడంతో ప్రారంభమైంది. స్కాలర్ షిప్పులు వస్తున్నప్పటికిని, మద్రాసు వంటి మహానగరంలో వారు ధనాభావంవల్ల ఇబ్బంది పడవలసివచ్చింది. ఆ సమయంలో మద్రాసులోని శ్రీ రామకృష్ణ మిషను వారిని ఆదుకున్నది. వారికి శ్రీరామకృష్ణ మిషను వారి విద్యార్థి గృహంలో ప్రవేశం లభించింది. అక్కడ ఉంటూనే వారు బియస్సీ ఆనర్సు పూర్తి చేశారు. తరువాత ఒక సంవత్సరంవరకు అప్పుడే శ్రీరామకృష్ణమిషను క్రొత్తగా స్థాపించిన రెసిడెన్షియల్ ఉన్నత పాఠశాలా నిర్వహణలో సహాయపడ్డారు. పిమ్మట మద్రాసు ప్రెసిడెన్సీ కాలేజీలో ప్రొఫెసర్ బి. బి. డే వద్ద రీసెర్చి స్కాలరుగా చేరి వైద్యోపయోగ మూలికల (Medicinal Plants) విషయము, కూమరిన్సు (Coumarins) [illegible] చేశారు.

(మిగతా 6 వ పేజీలో)

విన్నావా, విన్నావా?

మతంలోని వేదాంతీ !
మడిగట్టిన నైష్ఠికుడా !
పఠనాలయ విద్యార్థీ !
పంటపొలం కృషీవలా !

విన్నావా? విన్నావా ?
వెనుకనుంచి విషహాసం !
విషహాసం వెనుకనుంచి
విన్నావా ? విన్నావా ?

నిన్నటిదాకా యేంతో
మన్ననతో మనప్రక్కనె
ఉన్న పౌరుగువాడు దొంగ—
కన్నుమలపినంత మీద
కత్తియెత్తి మనభూముల
కబళించే పిశాచమై
క్రమ్మివచ్చినాడు నేడు.

పరసంస్కృతి పైకొంటే
పైకొంచే పరసంస్కృతి

పగవారలు పైబడితే
పైబడితే పగవారలు

ఏమి తపం ? ఏమిజపం ?
ఏమి చదువు ? ఏమి బ్రతుకు?

పౌరుషహీనుని గాంచిన
భగవంతుడు మెచ్చడోయి!
వదలు మన్ని, కదలు ముందు
పద ధంకా మ్రోగులోంది.

పౌరుషమో రేగితే
వీరగుణం విచ్చితే
అడవిలోని పచ్చాకులు
అగ్గు లగ్గులై మండును

తృణాగ్రాలు కె జారులు
త్రెంచు వైరికంఠాలను
దురాక్రమిత ధరాతలం
పరాక్రమించి నిల్పుకో !

—శ్రీ ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రి

పాపికొండలు

[గత ఆదివారం సంచిక తరువాయి]

మోహన్ అతో జనుల్రావలసిన ఉత్తరాలు, పలుకవలసిన కేబుల్సు పంపి ధర్మారావును రెండు మూడుతీరాలలో చర్చించమని చెప్పి, తనకేర్పాటు చేసిన గదిలో ప్రవేశించి ఏవో లెక్కల్లో నిమగ్నుడయ్యాడు. ఆ సాయంకాలం గురుమూర్తిని, తక్కిన పాత్వర్లను ఇంటివద్ద కలుసుకొని పరామర్శించాడు. తరువాత ప్రతి సహాధ్యాయుల యోగక్షేమాలు కనుక్కొన్నాడు. అర్ధరాత్రి లోపల పెళ్ళైన వెనుక అమెరికాలోని జీవితం, విద్యాభ్యాసం, ప్రజల దృక్పథం ఇంద్రియ విలాస [illegible] ఉండగా శారదకు అతడు వివరించి చెప్పాడు. తొమ్మిదిన్నర కాగానే నిద్రవస్తున్నదని శారద వెళ్ళిపోయింది. ఇతడు తండ్రివంక అలాగే చూస్తూ కూర్చున్నాడు. మోహన్ అనతో ఏదో మాటాడాలని [illegible] సతమతమవుతున్నాడని మాధవరావు గుర్తించి "ఇంకా ఏమిటి విశేషాలు ?" అని అడిగాడు.

"నాన్నగారు!"

"ఏమయ్యా, పెళ్ళయినందుకు సంతోషిస్తున్నావా, సంతోషిస్తున్నావు దేనికి? అడిగినంత [illegible] ఆయిగు, మీ అన్నచెల్లెళ్ళ యోగక్షేమాలకంటె నాకు కావలసింది దేముంటుంది?" ఆయన నవ్వాడు.

"ధర్మారావుగారు ఎవరు ?"

"శారద మీకు వ్రాసిన ఉత్తరంలో పేర్కొన్న వ్యక్తేనా ?"

"శారద ఉత్తరం వ్రాసిన సంగతి మీకు తెలుసన్నమాట!" మోహన్ విస్మితుడయ్యాడు.

"అది ఉత్తరం వ్రాసిందనీ, నీవు రెక్కలు కట్టుకొని వాలుతావని తెలుసు. శారద ఏదీ నా దగ్గర దాచదు."

"ఉత్తరం వ్రాసిన తరువాత మీకు చెప్పిందన్నమాట!" ఆలోచిస్తూ మోహన్ అన్నాడు.

"[illegible] ? ఇక ఇబ్బంది లేదు."

"అంటే ?"

"శోకంపోకడ గుర్తించావు. ఇక నేను ప్రత్యేకించి చెప్పవలసిన పనిలేదు. నీకు రెక్కలు వచ్చాయని తెలుసుకొంటున్నానురా" మాధవరావు నవ్వాడు.

"పరిహసిస్తున్నారా ?" అతడు ఉలికిపడ్డాడు.

"[illegible] అంతరాత్మకాని ఇతరులు పరిహాసమా ?"

మోహన్ కొంచెం ఆలోచించి అన్నాడు: "ధర్మారావుగారు ఎవరో చెప్పారుకారు."

"మన స్కూలుకు ప్రస్తుతం కార్యదర్శి. ఎం. ఏ. శ్రీనివాసయ్యాడు. ఆరేళ్ళక్రితం వెంకన్నగారు [illegible] పంపితే నీవు [illegible] గురుతుందా ? ఆ వెంకన్నగారి అబ్బాయే ఈ ధర్మారావు. మన స్కూలులోనే చదివాడు. అసలు మన స్కూలుకు ఈ వెంకన్నగారే కారణం. అతను నాకు స్నేహితుడు. ఆయన భార్య అన్నపూర్ణమ్మగారు [illegible]."

"మరి ధర్మారావుగారికి మీకూ ఉన్న సంబంధమేమిటి ?"

"ఆయన కార్యదర్శి, నేను హెడ్మాస్టర్ని."

"అంతేనా ?" మోహన్ నిరుత్సాహపడ్డాడు.

"ఇప్పటివరకు అంతే. ఇకముందు ఎలా ఉంటుందో నేను చెప్పలేను."

"మరి శారద అతన్నిగూర్చి ఎందుకు వ్రాసినట్టు ?"

"అతన్ని సిఫార్సు చేస్తే ఎందుకు ఊరకొన్నావనేగా నీ ప్రశ్న ?"

"మీకు తెలియని దేముంది ?" మోహన్ సిగ్గుపడి తలవంచుకొన్నాడు.

"ధర్మారావు చదువుకొన్నాడు. ఆస్తిపాస్తులున్నాయి. పెండ్లి కావలసినవాడు. ఇంతవరకూ నా కీలాంటి యోగ్యుడెవ్వడూ కనిపించలేదు. కాని [illegible] భయం లేకపోలేదు. ఒక శారద అంటే పెండ్లి కావలసినపిల్ల. అతన్ని ప్రేమిస్తున్నది. ఆ సంగతి నాకు తెలుసు. కాని ఎలాగైనా ఎం.ఏ. పూర్తిచేసి ఏదైనా ఉద్యోగంలో చేరిన తరువాత పెండ్లాడితే బాగుండునని నా ఆశ."

"శారద చదవనంటున్నదా ?"

"దానికి చదువుకోవాలనే ఉన్నది. కాని గడచిన [illegible] ఫెల్లోషిప్పులు [illegible] కల్పించుకొని బాధిస్తున్నది. ఏ చిన్నమాటన్నా [illegible]. డాక్టర్ ప్రసాద్ [illegible]. ఇదివరకు [illegible] చెబుతున్నాడు. ఇప్పుడు [illegible] ఏం చేయమంటావు ?"

"పెద్ద ప్రయత్నం మానుకోరాదుకదా!"

"మానుకొమ్మని ఎవ రంటున్నారు ?"

ఆ మరునాడే ధర్మారావు పట్నంనుంచి తిరిగి వచ్చి మోహన్ రాకను విన్నాడు. ఆ సాయంకాలం అతనికి టీపార్టీ ఇవ్వటానికి కావలసిన ఏర్పాట్లు చేసి శోభనాద్రిని, డాక్టర్ ప్రసాదును, [illegible] పిలిచి [illegible] వెళ్ళాడు. మాధవరావు హాలులో కూర్చుని [illegible] శారద [illegible] కుర్చీలోనుంచి లేచి ఆ [illegible] చిత్తం తిలకిస్తున్నది.

"గుడ్ ఈవినింగ్ సర్. మిస్టర్ మోహన్ ఎక్కడ ?" ధర్మారావు హాలులోకి వచ్చాడు.

"గదిలో ఉన్నట్టున్నాడు. కూర్చోండి. ఎప్పుడొచ్చారు ?" మాధవరావు లేచి తన కుర్చీ ధర్మారావుకిచ్చి మరొకకుర్చీలో కూర్చున్నాడు.

శారద ప్రక్కన మరొకకుర్చీలో కూర్చున్నది.

"తెల్లవారుజామున వచ్చాను. ఇంటికిరాగానే మీ అబ్బాయి వచ్చాడని తెలిసింది. ఇవాళ సాయంకాలం టీపార్టీకి ఏర్పాటుచేసి ఇతర కార్యాలలోపాలు పెట్టుకోవద్దని చెప్పిపోవటానికి ఇటు వస్తున్నాను."

"టీపార్టీ ఎవరికి ? ఎవరికి ?" మాధవరావు ప్రశ్నించాడు.

"ఆదేమిటి అలా అడుగుతారు ? మీ అబ్బాయికే."

"అబ్బాయి చూడాలని ముచ్చటపడి శారద ఉత్తరం వ్రాసిందట. వాడికి చూడాలనిపించి వచ్చాడేమో వచ్చాడు. అంతేకాని అక్కడనుంచి పూర్తిగ వచ్చివేయలేదు. ఇక్కడ ఏ ఉద్యోగంకోసం చేరలేదు. అలాంటప్పుడు ఈ ఆర్భాటం దేనికంటారు? [illegible]"

ధర్మారావు శారదవంక చూశాడు. ఆమె అంతలో తలవంచుకొన్నది.

"అలాగేయి ఇలా వస్తున్నవాళ్ళకే పెట్టి పెట్టిన స్వాగతాలు సన్మానాలు జరుగుతుంటే, ఇంజనీరింగులో ఉత్తీర్ణుడై సావానికి టీ ఇవ్వటంలో వింత ఏముంది ? పైగా గొప్పతనం అనేది ఈ రోజుల్లో మనం ఇచ్చుకొంటే వచ్చేది. మీరు విక్కలి మనం తలపెట్టిన సహకారపూర్వక పరిశ్రమకు కూడా ప్రచారం అవసరం. ఏం? లేదా అభ్యంతరపెట్టకండి. అహ్వానాలు పోయాయి. మన స్థానిక యం.పి.ని అధ్యక్షత వహించవలసిందని కోరాను. అసలు రాష్ట్రపరిశ్రమలమంత్రిని పిలవాలని చూశాను కాని అతనికి ఇదివరకే ప్రోగ్రాం నిర్ణీతమైపోయిందట. ఇంతకూ మీ అన్న య్యెక్కడ ? హోటల్లో ఉంచావా ఏమిటి ?" ధర్మారావు నవ్వాడు.

"ఇది ఆడవాళ్ళయుగంకదా! అందుకని ఆ మధ్య మొగవాళ్ళంతా హోటల్లో ఉంటున్నారు."

"నీతో మాటాడటం కష్టం. ఎందుకు వచ్చిన వాదోపవాదాలుగాని మీ అబ్బాయిగారిని [illegible] రమ్మండిరా."

"అన్నాయ్, ఒకసారి వచ్చిపోవాలి!" శారద పిలిచింది.

"ద్వారం క్రింది కున్నది, జాగ్రత్త" మాధవరావు హెచ్చరించాడు.

ఉత్తుంగవిగ్రహం. విశాలవక్షం. పిక్కబాహువులు. నవ్వుతున్న కన్నులు. సిల్కులాల్చీ, గ్లాస్కో ధోవతి. ఆకుచెప్పులు. పచ్చని దేహచ్ఛాయ. మోహన్ వాకిలిదాటి లోపలికి వంగి, మెల్లగా హాలులోకి

శ్రీ జి. వి. కృష్ణరావు

వచ్చాడు. అతన్ని చూడగానే లోలోన విస్మితుడై ధర్మారావు కుర్చీలోనుంచి లేచాడు. అతనితోపాటు మాధవరావుకూడా లేచి "వీరు ధర్మారావుగారు. మా స్కూలు కార్యదర్శి. వీడు మా అబ్బాయండి" అని పరిచయంచేశాడు.

"నమస్కారమండి" మోహన్ భారత సంప్రదాయం పాటించాడు.

"నమస్కారం. లోగడ మనం చూడకొనేవాళ్ళము. కాలం గడవటంవల్ల ఒండొరులకు సరిగా గుర్తులేదేమో. కూర్చోండి" ధర్మారావు కూర్చున్నాడు.

"నా ఉత్తరంలో పేర్కొన్నది వీరినే" శారద జ్ఞాపకం చేసింది.

"ఏదో పనిలో ఉన్నట్టున్నారు?" ధర్మారావు ప్రశ్నించాడు.

"ఏమీ లేదు. ఏవో కాలిక్యులేషన్స్ ఉంటే సరిచూసుకొంటున్నాను. మీరు వస్తారని చెల్లాయి చెప్పిందే ?"

"ఇవాళ తెల్లవారుజామునే వచ్చాను. మీకు కాలహరణంచేయటం న్యాయంకాదు. ఇవాళ సాయంకాలం టౌనుహాలులో టీ ఏర్పాటు చేయాలని. మీకు తెలిసేకదా ? రాత్రికి శోభనాద్రిగారి ఇంట్లో డిన్నర్. అప్పుడే మన స్కూలువిషయం సంగతి మాటాడుకొందాము. ఏమంటారు?"

"వ్రాయమంటే ఏవో నాలుగు వాక్యాలు వ్రాయగలవాణ్ణేకాని, మాటాడటం చేతగాదే. అయినా ఇంతకంటెను అవసరం అంటారా?" మోహన్ నవ్వాడు.

"మీరంటే ఇక్కడ కొంతమందికి భక్తిగౌరవాలున్నాయి. దానికోసం చేయవలసివస్తున్నది. ముఖ్యంగా డాక్టర్ ప్రసాదుకు మీరంటే ఎంతో ఇష్టం. అది అలా ఉండగా పబ్లిసిటీ విలువ మీకు తెలియనిది కాదు."

"నిజమేననుకోండి. కాని నా దృష్టిలో నైపుణ్యం ముఖ్యం. ఏది ఎలా ఉన్నా మీరు వచ్చి అడుగుతున్నప్పుడు కాదనటం భావ్యంకాదు. మీరు తలపెట్టినట్లే కానిండి. కాని ఒక చిన్న సూచన. సాయంకాలం కార్యక్రమంలో ఒక చిన్న అంశం చేర్చండి."

"ఏమి టది ?" ధర్మారావు కుతూహలంతో అడిగాడు.

"మా నాన్నగారు నూతనయంత్రం ఆవిష్కరిస్తారని ప్రకటించండి. దానికిఅభ్యంతర మేమైనా ఉంటుందా ?"

"అభ్యంతర మేమిటి ? అలాగే. ఇంతకూ అది ఏ యంత్రమంటారు? ముందుగా అడగటం భావ్యం కాదనుకోండి. కుతూహలంకొలదికి అడుగుతున్నాను."

శారదా మాధవరావులు రెప్పవేయకుండా(?) చూస్తున్నారు.

"దాన్ని ఎలా వివరించాలో తెలియటం లేదు. లెక్కలలో సున్నా, యంత్రాలలో చక్రం ఎలాంటిదో ఈ ఆవిష్కరింపబడబోతున్నది కూడా అలాంటిదే ననుకోండి."

"ఆరే మోహన్!" మాధవరావు కొడుకును దగ్గరగా పిలిచాడు.

"ఏమిటి నాన్నగారు ? తాగానా లేక పిచ్చెత్తిందా అనేగా మీ అనుమానం. తాగలేదని దగ్గర కూర్చున్న మీ అందరికీ తెలుస్తూనే ఉన్నది. మతి పోయిందా అన్న సంశయమే మిగిలింది. వీరు ధర్మారావుగారు. మీరు నాన్నగారు. అది చెల్లాయి. ఇవాళ జనవరి నాలుగు. ధర్మారావుగారు ఇవాళ తెల్లవారుజామునే పూరినుంచి వచ్చారు. ఈ చెప్పిన విషయాలలో తప్పేమైనా లేదుగా ?" మోహన్ నవ్వాడు.

కొంచెంసేపు ఎవరూ మాటాడలేదు.

"మోహన్‌రావుగారూ మీరు అపార్థం చేసుకోకపోతే ఒకమాట చెబుతాను."

"ఏమి టది ?"

"అలాంటి ముఖ్యమైన ఆవిష్కరణ పెద్దవాళ్ళ సన్నిధిలో జరిగితే బాగుంటుందేమో ఒకసారి ఆలోచించండి."

"ఆ రెండోసూచనకూడా చెప్పండి" మోహన్‌రావు చిరునవ్వు నవ్వాడు.

"రెండో సూచన యేమిటి ?"

"అలాంటి ఆవిష్కరణోత్సవం మాధవరావుగారివంటి అనామకవ్యక్తిచేత చేయించటం దేనికి? ఏ ప్రఖ్యాతవ్యక్తిచేతనో చేయిస్తే ప్రఖ్యాతికి ప్రఖ్యాతి లభిస్తుంది, ప్రతిఫలానికి ప్రతిఫలం దక్కుతుంది అని."

"ఆమాట నిజమేరా" మాధవరావు అందుకొన్నాడు.

"ధర్మారావుగారూ! [illegible]

తెలియదు. [illegible] నా కోసం కప్పు, వచ్చిందండి" మోహన్ [illegible] ధర్మారావు వంక చూశాడు.

"మీ కెలా ఇష్టమైతే అలాగే. ఏమంటారు మాష్టారు ?" ధర్మారావు మాధవరావు అంగీకారం అర్థించాడు.

"ఇప్పుడు నామాట విన్నాడుగనుకనా ?" మాధవరావు తలవంచుకొన్నాడు.

శారద అటు అన్నవైపు, ఇటు తండ్రివైపు చూస్తూ, జంత్రపుబొమ్మలాగ నిలబడిపోయింది.

"నాన్నగారూ! క్షమించాలి. ఏవో అవాకులు చెవాకులు మాటాడుతున్నాననుకోండి. మీ మాట నేనూ వినలేదు. శారదా వినలేదు. వాస్తవం. కాని మామాట మీరు విన్నారు. మీపిల్లలు ఎదిగి గొప్పవాళ్ళు కావాలని ఎంతగానో కోరుకొన్నారు. ఈనాటికీ దానికోసమే ఆరాటపడుతున్నారు. మీకున్నట్లే మాకూ ఒక కోర్కె ఉన్నది. మేము ఎలాంటివాళ్ళమైనా మా నాన్నగారిని నిలువెత్తుగా గొప్పగా చెప్పుకోవాలని ఉన్నది. దానికోసమే నా చేతనైన కృషి ఏదో చేశాను. అది మీ నామాంకితమై లోకంలో ప్రచారం కావాలని కోరుకొంటున్నాను. ఇంతకాలం ఇన్నికోర్కెలు తీర్చుకొంటూ వచ్చిన మీరు ఈ ఒక్కకోరిక కాదనకండి."

"అన్నాయి చెప్పినమాట అక్షరాలా నిజం. కాదనకండి నాన్నగారు" శారద వంతపలికింది.

"మాటారుగా ధర్మారావుగారు! ఇదివరకు! ఇక నాగోడు ఆ పరమాత్మునికి చెప్పుకోవాలి" మాధవరావు వివశత్వంగా నవ్వాడు.

"సరే వస్తా. సాయంకాలం టీపార్టీ. రాత్రి శోభనాద్రిగారింట్లో డిన్నర్. మరచిపోకండి" ధర్మారావు వెళ్ళిపోయాడు.

ఆ సాయంకాలం టౌన్‌హాల్ నిండిపోయింది. యం. పి. గారు ఏమి చెబుతారో విందామని కొందరు, హెడ్‌మాష్టరు ధర్మారావుగారల కోసమని స్కూలు అధ్యాపకులు, మోహన్‌రావు కోసమని అతని మిత్రులు, క్రొత్తయంత్రం మాటేమిటని సామాన్యప్రజలు ఉచితంగా టీ దొరుకుతుందని మరికొందరు, ఈ అంతేనా తెలుసుకొందామని సీతారామయ్య అతని అనుచరులు హాజరయ్యారు. శారద, శ్యామల, వక్కంతి(?), అన్నపూర్ణమ్మ, రాజ్యం స్త్రీలకు ప్రత్యేకింపబడిన స్థానాలలో కూర్చున్నారు. మాధవరావు, డాక్టరు ప్రసాదు, శోభనాద్రి వేదికను సమీపించి ఆసీనులయ్యారు. పార్లమెంటు సభ్యులు [illegible] లోకాభిరామాయణం [illegible]. [illegible] సుబ్బారావు [illegible]. విందు పూర్తికాగానే ధర్మారావు లేచి వేదికపైకి వెళ్ళి అధ్యక్షుల్ని, మోహన్‌రావునుకూడా వేదికనెక్కవలసిందిగా ఆహ్వానించి, నాటిసమావేశతాత్పర్యాన్ని వివరించి అధ్యక్ష సమ్మాననీయులను ఇద్దరినీ సదస్యులకు పరిచయంచేసివచ్చి తన స్థానంలో కూర్చున్నాడు.

అధ్యక్షుడు తన తొలిపలుకులలో కాంగ్రెస్ పుట్టిన దగ్గరనుంచి నాటివరకు జరిగిన విశేషాలను పేర్కొని ప్రభుత్వలక్ష్యాలను వివరించి ఇలా అన్నాడు:— "లోగడ ప్రధాన సమస్య పారతంత్ర్య నివారణం. దానికోసం పోరాడి స్వాతంత్ర్యం సంపాదించాము. ఈనాటి ప్రధాన సమస్య దారిద్ర్య నివారణం. బ్రిటిషువాళ్ళ పుణ్యమా అంటూ మనదేశంలో ఎక్కడ చూచినా దారిద్ర్యం తాండవిస్తున్నది. పిలిస్తే వో యని పలుకుతున్నది. ఈ దారిద్ర్యాన్ని పోగొట్ట సంకల్పించి కాంగ్రెసు పార్టీ, ప్రభుత్వమూ పంచవర్ష ప్రణాళికలు తయారుచేసిఅమలుపరుస్తున్నవి. ప్రజలు సంపూర్ణంగా ప్రభుత్వంతో సహకరించినప్పుడే సంపూర్ణ విజయం లభిస్తుంది. అంతేకాని [illegible] విమర్శలు సాగిస్తే ప్రయోజనం లేదు. అయినదానికి, కానిదానికి ప్రభుత్వాన్ని దుయ్యబట్టటం ఆత్మవంచన, దేశద్రోహం. ఇవాళ ప్రభుత్వం అంటే ఎవరు ? ఏ యుల్లయ్యో మల్లయ్యో కాదు. అలా అనుకొనేరోజులు ఏనాడో గతించాయి. ప్రభుత్వ మంటే ఈనాడు ప్రజలే. అంటే ఇక్కడ సమావేశమైన మనమే. మనస్థితిగతులను మనమే చక్కబరచుకోవాలి.

"ఈ కార్యం [illegible] జరగదు. పరిశ్రమలను, వ్యవసాయాన్ని అభివృద్ధి చేసుకోవాలి. దీనికి ఆధునికవిజ్ఞానం, సాంకేతికవిద్య, నైపుణ్యం అవసరం. మనదేశ భవిష్యత్తు ఈ విజ్ఞానవేత్తలమీదనూ, సాంకేతిక నిపుణులమీదనూ ఆధారపడి ఉన్నది. ఇటీవల ఒక విశేషం జరుగుతున్నది. మనదేశంలోని నిపుణులు ఆ యా శాస్త్రాలలో అధికజ్ఞానం అనుభవం సంపాదించాలని పాశ్చాత్యదేశాలకు వెళ్ళి, వాటిని గడించిపిమ్మట అచటి వేతనాల వ్యామోహానికి లోనయి, మాతృదేశాన్ని మరచిపోయి అక్కడే ఉండిపోతున్నారు. ఇంతకన్నా దేశద్రోహ మేముంటుంది ?

(సశేషం)

సామాన్యధర్మాలు

శ్రీ కంచికామకోటి జగద్గురు చంద్రశేఖరేంద్ర సరస్వతీ శంకరాచార్యస్వామి

మన మతంలో, ఆయా జాతులవారు ఆచరించవలసిన ధర్మములకు విశేషధర్మాలని పేరు. విశేషధర్మాలతోపాటు అందరు పాటింపవలసిన సామాన్య ధర్మములు, అహింస, సత్యము, అస్తేయము, శౌచము, ఇంద్రియనిగ్రహము అని మనుస్మృతి చెప్పుతున్నది. వేదోక్తములైన సామాన్యధర్మములు మాతృభక్తి, పితృభక్తి, గురుభక్తి, దైవభక్తి.

అహింస యోగసాధనము. యోగ మనగా చిత్తవృత్తినిరోధ మని పాతంజలసూత్రము చెప్పుచున్నది. మనస్సున తోచే యోచనలన్నీ చిత్తానికి సంబంధించినవి. వివిధ విషయభారాన్ని వహించేది మనస్సే. 'మన ఏవ మనుష్యాణాం కారణం బంధమోక్షయోః' బంధ మోక్షములకు కారణము మనస్సు. అది మనముకోరిన రీతి ఉండదు. మాట వినే మంచితనము దానికి లేదు. ఒకవిషయాన్ని యోచించుచుంటే, ఏవిధంగానూ ఉపయోగపడని మరొక విషయంపైకి పోయి లగ్నమవుతుంది. 'న కించిదపి చింతయేత్'—'ఏవిషయమునూ చింతించకు'—అని చెప్పితే నన్నేమిరా ఒప్పుకోదు. చేయకూడనివని చెప్పుతున్నవే యని మనకే బుద్ధి చెప్పుతుంది. అన్ని సమయాలలోను అది మనస్వాధీనంలో ఉండక, మనం చెప్పినమాట వినక, విపరీతపు ఆలోచనలతో పూరేగుతుంటుంది. పిచ్చివాడు [illegible] ఏదో నోటికి వచ్చినరీతి వాగుతుంటాడు. మనసు యొక్క స్థితిన్ని అట్లాంటిదే. మనలను వెర్రివాళ్ళను చేసి తన ఆట తాను ఆడుతుంటుంది.

స్వాధీనమైన మనస్సు సంగతి వేరు. 'ఇది [illegible]' అని మనం మనస్సుకు చెప్పా మని అనుకోండి. అది అట్లానే అనుకోవలె. పులిని చూపి 'ఇది సాధుజంతువు, భయముక్కరలేదు' అని చెప్పామనుకోండి. మనమాట విని మనస్సు మన చెప్పుచేతలలో వుండవలె. ఏమి అంటే అది, చెప్పు అంటే అదే సేవాభావం మనస్సు రావాలి. అట్లా లభ్యమయేదాన్నే నిరోధం అని చెప్పడం. మనోనిరోధము కైవసమయిన పిదప, మనసు మన ఆజ్ఞ కెదురుకాకుండా, [illegible] సరిగా నడుచుకొంటూ వుంటుంది. ఇట్లు మనస్సు నిలుపుటను 'తైలధారావత్'—అని అంటారు. అవిచ్ఛిన్నంగా సంధానంగా ప్రవర్తించవలెను. నిజానికి ఈశ్వరదర్శనానికంటె మనోనిగ్రహమే గొప్ప. ఈశ్వరదర్శనంతో కల్గిన ఆనందంలో స్వాధీనమైన మనస్సును నిలపగా ఉండి ఆనందింపలేదోస్తే, ఆనందరసాస్వాదన చేస్తూ కూర్చుంటుంది. స్వామి వంత హృదయానికి సౌఖ్యమైనా, అంతరంగ సాధనలున్నా అత్యంతావశ్యకాలే. చిత్తవృత్తినిరోధానికై చేసే అంతరంగసాధనలలో అహింస ఒకటి. మనస్సు స్వాధీనమయిన తర్వాత మనకు సాధ్యముకాని కార్యమొకటి ఉండదు. [illegible] మనుష్యుల మగటిమి చేతనే మనం ఇంత బలహీనులమై, ఏ కార్యదక్షతయూ లేకుండా ఉన్నాము. మనసు మదపుటేనుగు వంటిది. మదపుటేనుగు మచ్చికచేసిన ఎట్లు సర్వకార్యాలను చేస్తుందో, మచ్చికచేసిన మనస్సు హితం భృత్యుని రీతి ఆజ్ఞానుసారం అనువర్తిస్తుంది. మనోజయాన్ని సాధించిన మహావీరులు కనుకనే విశ్వామిత్ర ఆంజనేయాదులు మహత్కార్యాలను అవలీలగా చేయగలిగినారు. వారివలె మనకూ మనస్సు హస్తగతమైతే మనం చేయజాలని కార్యమంటూ ఉండదు. విక్రమార్కునికి స్వాధీనమైన భేతాళునివలె వశమయిన మనస్సుతో ఏ కార్యాన్నైనా అవలీలగా చేసుకోవచ్చు. మనోజయమే యోగము. అహింస దానికి ఒక అంగము. ధర్మశాస్త్రంలో దానిని సామాన్యధర్మాలలో ఒకటిగాను, యోగశాస్త్రమ్ము యోగాంగముగాను చెప్పినారు.

ఒక కార్యాన్ని చేస్తే దాని ముఖ్యప్రయోజనంతో బాటు, మరొకప్రయోజనముకూడా కల్గుతుంటుంది. మఠానికి వస్తారనుకోండి. ముఖ్యప్రయోజనము పూజచేయుటయు, స్వామి దర్శనమున్నూ. కాని అప్పటికువచ్చిన భక్తుల దర్శనము, వారితో పరిచయమూ, లేక పౌరాణికులు తటస్థించివుంటే వారు చేసే పురాణాన్ని శ్రవణం చేయడమూ ఎదురుచూడని ప్రయోజనాలు. ఇవే అవాంతరప్రయోజనాలు. అహింస ముఖ్యోద్దేశము చిత్తవృత్తినిరోధము. దానితోబాటు అవాంతరప్రయోజనమున్నూ కల్గుతుంది.

"అహింసాప్రతిష్ఠాయాం తత్సన్నిధౌ వైరత్యాగః" —పతంజలి యోగసూత్రము.

అహింస త్రికరణములతో సాధించినవారి ఎదుట అందరు శాంతులై, పరస్పరవైరము మాని వారు సహితము వైరము ముడిగి, స్నేహంగా ఉంటారట. చంపవలెనని వచ్చే హంతకులు సహితము అహింసావ్రతాన్ని పాలించే మహాత్ముని ముందు చేష్టదక్కి నిలిచిపోవుదురట. ఇది అహింసావ్రతంలో కలిగే అవాంతరప్రయోజనము. తానుగ వచ్చును. బ్రాహ్మణులుగనుండి సన్న్యాసాశ్రమాన్ని తీసుకొన్నవాళ్ళు అహింసను పూర్ణంగా పాటించవలెను. 'అభయం సర్వభూతేభ్యో మత్తః' యని సన్యాసులు ప్రతిజ్ఞ నొకదానిని తీసుకొనవలసియున్నది. తనవలన ఏప్రాణికిన్నీ భయములేదని దీని తాత్పర్యము. గృహస్థు స్వధర్మవిషయములను విడచి, తక్కినవాటితో అహింసను తప్పక పాటించవలెను. వేదోక్తము లగు క్రియలలో హింస అంగీకారమే. అందుచే ఆ కార్యాలను తప్పించి తతిమ్మా వాట్లలో అహింసాధర్మము తప్పనిసరిగా ఉండవలెను. గౌతమ ధర్మసూత్రములు, అహింసనుగూర్చిన విషయ ప్రస్తావన చేయును. వేదోక్తకర్మలలో తప్ప తక్కినవాటిలో గృహస్థు [illegible]. సన్యాసికి అహింసావ్రత ముండవలెను. అందుచేతనే సన్యాసికి పచనముచేయుటకానీ, ఆకులను గిల్లుటగానీ అనుచితకార్యములు.

అహింస తర్వాత సామాన్యధర్మము సత్యము. 'వాఙ్మనసయోః ఐకరూప్యం సత్యం' అనుట సత్యముయొక్క లక్షణము. మనోవాక్కుల నేక విషయములు జేయుటయే సత్యము. మనస్సున ఉన్నది ఉన్నట్లు చెప్పుటయే వాక్ప్రయోజనము. గృహస్థునకు అహింసవలెనే, సత్యభాషణకు సహితము రెండు ప్రమాణము లున్నవి. మనము ఇతరుల తప్పులన్నియు కడు శ్రద్ధతో వేరుపరు[illegible] తిట్టుటయును. 'నీవు మూర్ఖుడు, వాడు అయోగ్యుడు' ఇట్టి నిందలను బాహాటముగా నివ్వుచుందురు. మనము చెప్పినది నిజమే ఐ ఉండవచ్చును. వాని [illegible] కేకత్వ మున్నను, ఇట్టి మాటలు సత్యభాషణములు కాజాలవు. 'సత్యం భూతహితం ప్రియం' సత్యము భూతహితమై ప్రియకరముగా నుండవలెను. మనస్సులోనున్నది పైకి చెప్పవలెననుట సామాన్యమైన లక్షణము. అందుకని మనమనస్సులో ఉన్న దంతయు, అప్రియములైనను పరవాలేదని బయట చెప్పరాదు. సత్యము సర్వజీవరక్షణకరమై ఒప్పాలి. కామకారణంగా, క్రోధకారణంగా హృదయమునుండి వాగ్రూపంలో బహిర్గతమయ్యే భాషణలు సత్యం కాజాలవు. సత్యము ఇతరులకు అగౌరవకారకముగా నుండరాదు. వారికి తాపాన్ని, సంతాపాన్ని కల్గించరాదు. మనకూ ఇతరులకున్నూ క్షేమసాధకంగా ఒప్పారవలె. ఏమాటకానీ హితంగా, శాంతంగా చెప్పవలెను.

సత్యము త్రికరణాలతో చేసేది. ఒకటి వాగ్రూపసత్యము, రెండవది మానసికంగా ఆచరించే సత్యవ్రతము, మూడవది కాయికంగా ఆచరించేది. మనం ఒకరోజు స్నానంచేయకపోయినా స్నానం చేసినట్లు నటించడం దైహికంగా చేయబడే అసత్యం. సత్యభాషణానికి ముఖ్యప్రయోజనం చిత్తనిరోధం. అవాంతరప్రయోజనం వాక్శుద్ధి. సత్యవ్రతుని వాక్కు రిత్తపోదు. అతడు ఏమిచెప్పిన అది ఫలించవలసినదే. వారి వాక్కులు శాపానుగ్రహదక్షములై యుండును. నిగ్రహానుగ్రహశక్తి యనుటయు అదే.

మనసాధన ఎంతవరకు వచ్చిన దని పరీక్షించుకోవాలంటే, స్వప్నమే నికషోపలము. 'నాకు [illegible] ఆశలేదు' అని జాగ్రదవస్థలో అంటూ వుంటాము. ఆ మాటనే స్వప్నంలో సహితం అనగలిగితే కాంచనవిజయం కల్గినటనే చెప్పాలి. అట్లే స్వప్నంలోకూడా సత్యభాషణులము కాగలిగితే సత్యం మనకుసిద్ధించిందని చెప్పాలి. అపుడు మనం ఏదిచెప్పితే అదే కొనసాగుతుంది.

"సత్యప్రతిష్ఠాయాం క్రియాఫలాశ్రయత్వమ్." —యోగసూత్రములు.

ఐతే ఈ అవాంతరప్రయోజనాన్ని ఉద్దేశించి మనం సత్యవ్రతం అనుష్ఠించరాదు. సత్యం సత్యాన్వేషణకోసమే చేయవలె.

అంతరంగసాధనలలో వైరాగ్యం ఒకటి. ఆశ లేకుండుటే వైరాగ్యం. శాస్త్రం వైరాగ్యాన్ని గూర్చి చాల బలంగా చెప్పినది. విరాగి కండ్లకు దగ్గవి(?) నిధులు గోచరిస్తవట. 'నేను ఎన్నో ఏండ్లుగా వైరాగ్యాన్ని అవలంబించినాను. ఒక్కనిధికూడా నాకండ్లకు కనపడలేదు' అని ఎవరయినా అంటే, అతని వైరాగ్య మెటువంటిదో సులభంగా తెలిసిపోతుంది. అది నిజమైన వైరాగ్యం కాదు. అవాంతరప్రయోజనంపైగల ఆసక్తియే.

అస్తేయ మంటే దొంగిలింపకుండా ఉండటం. అన్యాయమైన ఆశలు ఉండరాదు. ఇతరుల డబ్బును, ఆస్తిని తస్కరింపరాదు. దొంగ దస్తావేజులపై సంతకాలుచేసి, ఆస్తులను కాజేయడమంత అన్యాయం వేరొకటి లేదు.

శారీరిక శౌచము [illegible]. ఎనుబది ఏండ్లక్రితంలో శౌచం చాల తగ్గిపోయినది. శౌచవిధులను ధర్మశాస్త్రాలు పేర్కొంటవి. మనదేహాన్ని ఎట్లు శుద్ధిచేయడం, ఏఏ జబ్బులలో ఏఏ పదార్థాలను వాడవలె— ఈ విషయాలన్నీ శాస్త్రోక్తములైనవి. శౌచం [illegible]. ఇది అందరున్నూ ఆచరించవలసిన ధర్మము. [illegible] ప్రయోజనం లేదు. కార్యరూపం దాల్చవలె. ఒక్కొక్కరికీ ప్రత్యేకంగా [illegible] పాత్రల నిర్ణీతం చేసుకోవలెను. వాటిని తామే శుద్ధిచేసుకోవలెను. ఏఏ లోహమునకు ఏఏ పదార్థాన్ని శుద్ధిసేసి [illegible] వాడవలెనో శాస్త్రం విధించియున్నది. మనం ఎక్కడికి వెళ్ళినా మనం వాడుకొనే పాత్రలను తీసుకొని వెళ్ళుచుండవలెను. ఇతరుల పాత్రలను వాడరాదు. ఇవి అన్నిజాతులవారున్ను పాటించవలసిన విధులు.

ఇంద్రియనిగ్రహం కడపటిది. ఇంద్రియాలను స్వేచ్ఛగా విడరాదు. ఒకొక్క ఇంద్రియానికిన్నీ ఆహారం నియతిలో నుండవలెను. [illegible] మించి అనుభవ [illegible]. [illegible] అనుభవంలో సుంచుకొను శక్తి కల్గి యుండవలెను. ఈ ఐదు సామాన్యధర్మములూ వైదికమతాన్ని, ఆస్తికమతాన్నీ అనుసరించే అందరూ పాటించవలసిన ప్రధాన ధర్మములు. అందుచే అందరూ అనుష్ఠించవలసిన ధర్మములు.

—వికాళ(?)

దక్షిణాంధ్రసాహిత్యం

(6 వ పేజీ తరువాయి)

కొందరు పద పద్యములకు నడుమ నడుమ వచనమును ప్రక్రియ నొకదానిని స్వీకరించిరి. అదియే ద్విపద. దక్షిణాంధ్రకవులు దానిని గూడ మిగుల నాదరించిరి. పద, పద్య, గద్య కవితారీతుల సన్నిటిని నిముడ్చుకొనగల ప్రక్రియ రూపము. కాని మన కానాడు మార్గ నాటకమువంటి నాటకములు లేవు. ఆ లోటుతీర్చినది యక్షగానమే. దానికిని దక్షిణాంధ్రయుగమే శరణ్యమైనది. దక్షిణాంధ్ర యుగ మనగనే శృంగారప్రబంధములే స్ఫురించును. అవి ముందుగా ప్రచారమును పొందినవి గనుక. కాని కడమ పూర్వాంధ్రసాహిత్య ప్రక్రియ లించుమించు అన్నియు మార్గ దేశి భేదములేకుండ దక్షిణాంధ్రములకు దిగుమతియైనట్లే. దక్షిణాంధ్ర కవులా ప్రక్రియలకును క్రొత్తవాలకములు వేసి పెంపుసొంపులు వెలయించిరి. కావ్యములు కొల్లలుగా రచియించిరి.

ప్రక్రియావైవిధ్యముతోబాటు తొలుతటి కవులకంటె నధికముగా విషయవైవిధ్యమును, రచనాస్వాతంత్ర్యమును, భావనావైలక్షణ్యమును ప్రదర్శించినవారు దక్షిణాంధ్ర కవులు. తొలినాటి భారత, భాగవత, రామాయణాదుల గాథల ననేక ప్రక్రియలద్వారా వెలయించిరి. స్థలమాహాత్మ్యములనురచియించిరి. ప్రబంధములలోమాత్రము శృంగారరసావిష్కరణమున కుపస్కారమగు నంత మట్టుకే పురాణగాథలను స్వీకరించిరి. తద్రచనా రసపోషణాదికమున శ్రీనాథ, తిమ్మనాదిపూర్వకవుల ననుసరించిరి. తాత్కాలికమైన రాజ వృత్తములు, ప్రజాజీవితోదంతములను కావ్యవస్తువులుగా స్వీకరించిరి. వివిధశాస్త్ర విషయములకు సంబంధించిన గ్రంథములనురచించిరి. రచనలో సారళ్యమును సాధించిరి. నాటి వాడుక నుడికారముపై మమకారము ప్రకటించిరి. వారిలో మహాకవి శబ్దవాస్తవ్యులు తెరుగాని వారిరచనలలో వ్యాకరణ మొక త్రోవ పట్టినది. ఆ కవులకు వ్యాకరణము రాక కాదు. దానిపై నంత లక్ష్యములేక. వారు వైయాకరణైకవేద్యమగు ప్రయోగ వైచిత్రిని ప్రదర్శించిరి. వ్యాకరణమును వెటకారమును జేసిరి. వారు పరభాషాప్రభావమునుగూడ అటకాయించినవారు గారు. ఆ కవు లతి చమత్కారప్రియు లయ్యు ఉత్తరాంధ్రకవులవలె చిత్రకవిత్వపు బులుపాటములతోమాత్రము పడిపోలేదు. కాని మరియొక బులుపాటములో పడినారు. అది శృంగారపు బులుపాటము. ముందునాటి ప్రబంధములందును శృంగారప్రధానము లనేకము లున్నవి. వానిలో విప్రలంభశృంగారమునకే ప్రాధాన్యము. అప్పటికవులలో శ్రీనాథ, ధూర్జటి ప్రభృతులను మినహాయించినచో కడమకవులు శృంగార రసాభిజ్ఞతతవిజ్ఞానములుకలవారైన యమాపాగానమే(?). దక్షిణాంధ్రకవు లనుభవసిద్ధులైన రసికులు. వారి ప్రబంధములు సంభోగశృంగార ప్రధానములు. పూర్వాంధ్రకవుల శృంగార మాంగికము. దక్షిణాంధ్రకవులది భావప్రధానము. పూర్వాంధ్రకావ్యములలో నాయిక స్వీయ ఉపాదేయ. దక్షిణాంధ్ర కావ్యములలో పరకీయ. [illegible] నాటికి [illegible] తక్కువైనది. [illegible].

ఇంకొక విశేషము. ఉత్తరాంధ్రకృతులలం దుండి యుండవలసినంత హాస్యరసమునుగూడ నీతిమాత్రముగ నాదరించిరి. దక్షిణాంధ్రకవులు కాని యా హాస్యరసమున హితాహితతలను గణించరైరి. అట్లే ఉత్తరాంధ్ర కవుల కంటె సాహిత్యము నెక్కువగా ప్రజాసన్నిహిత మొనర్చిరి. కాని ప్రజల కొక సందేశమును నందజేయలేకపోయిరి. అన నానాటి ప్రజలు నేరు సందేశమును నాశించినట్లు దోపదు. కళ కళకొరకే యున్న దానాటి సారస్వతపరిపాలకము(?).

నన్నయనాటినుండి ఆంధ్ర వాఙ్మయము రాజుల నాశ్రయించియే వర్ధిలుచు వచ్చినది. ఆ రాజుల అభిరుచుల ప్రభావము వాఙ్మయముపై బడుట సహజము. కాని కవిపోషకులును కవులునైన తొలినాటి తెలుగురాజులు కొంతయుదాత్తులు. కవుల కింత వినియోగపడుట తమ విధి అని నొకటిగా భావించినవారు. కృతి రచించిన కవియు, కృతిగొన్న రాజును తమ పుణ్య కృతార్థతం బొరసినట్లు విశ్వసించినవారు. రాజులు వ్యక్తిగతములైన శృంగారాద్యభిరుచుల ననుభవపు హద్దులలో నుంచుకొనిరి కానికవులనెత్తిన రుద్దినవారు కారు. దక్షిణాంధ్రరాజులకు కృతిరచనాస్వీకృతులు విలాస లాంఛనప్రాయములు. వారిలో కవులను దవుకై వినియోగించుకొన్న ప్రబుద్ధులే యెక్కువమంది. తమ శృంగారాద్యభిరుచులనే కాదు అనుభవములనుగూడ వాఙ్మయమున బాహాటముగా చాటించుకొనిరి, చాటుకొనిరి. దక్షిణాంధ్రరాజకవులలో ముఖ్యులు తంజావూరి రఘునాథుడు, విజయరాఘవుడు, శహాజీ, మైసూరు కంఠీరవరాజు, మధుర విజయరంగ చొక్కనాథుడు, పుదుక్కోట రాయరఘునాథ తొండమాన్, అందు తంజావూరు, పుదుక్కోటల రఘునాథులు, విజయరంగ చొక్కనాథుడునొక్క కోవలోనివారు. తమశృంగారాద్యభిరుచులను ప్రకటించుకొనినను, అంతతో వారిన ధీరలలితులు. కడమ ముగ్గురు నొక్కకోవలోనివారు. వారికవిత్వమునను జీవితమునను చాలపోలికలు గలవు. మువ్వురును రసికశిఖామణులు. మువ్వురకును కవితా భరత గాంధర్వాది కళా ప్రపంచము కేళా కూళియైనది. మువ్వురును యక్షగానప్రియులు. యక్షగానము ప్రజాదరము నెక్కువగా చూరగొన్నది కావున మువ్వురును ప్రజాసాహిత్యప్రవర్తకులనవచ్చును. కాని మువ్వురును లఘుసారులు. వారి సాహిత్యము తత్తదహం ప్రత్యయ ప్రవణమైనది. శృంగారపు సంగతి [illegible]. అందును కంఠీరవరాజు, అతని యాస్థానమును కవు లున్నట్లు గానరాదు. అందుచే స్వీయకృతులలో నాయకుడును దానేయై తన శృంగారమును చాటుకొనినాడు. దాక్షిణాత్యశృంగారాతిరేకమున కది పరమావధి.

దాక్షిణాత్య సాహిత్య తత్త్వ పరిణతికి, ఆ సంస్థానముల సంపన్నత కన్న ఆ కాలమున తరచుగా సంభవించిన యుద్ధముల ప్రభావముకన్న రాజుల పోషకులైన రాజుల వ్యక్తిగతప్రవృత్తుల ప్రభావమే ప్రబలతరకారణమైనది అనిపించును. మొదటి రెండును ఆరాజుల ప్రవృత్తికి దోహదములైన గావచ్చును.

"యథారాజా తథా ప్రజా" యనునట్లు నాటి ప్రజా సామాన్యమును, మతముద్రలతో మడిగట్టుకొన్న రాజగురువులును, అడపుట్టువు పుట్టి చదువుల బిరుదు చదురలైన కవయిత్రులును విలాసపరాయణులే యైరి. ఆనా డందరును శృంగారశూరులే. హాస్య చతురాస్యులే. గీతిసాహితీప్రియులే. జాతివార్తా చమత్కారచతురులే. వారిప్రవృత్తులకు ప్రమాణముగనే యున్నది— వారిసాహిత్యమును. ఇంతటి శృంగార హాస్య రస [illegible] సాహిత్యము నాంధ్రమును మరి కానము. అందు సందేశముతోబాటు ఔచిత్యమును గౌరవపడినది. ఆ కవులలో విశాలదృష్టి, భావసంయమనమును లేవు. వారు "విశ్వశ్రేయః కావ్య"మ్మను నార్యోక్తిని విస్మరించిరి. అయినను ఆంధ్ర వాఙ్మయ చరిత్రలో గతానుగతికములు, పిష్టపేషణములునైన పూర్వ మార్గములందు బడి పోక, క్రొత్త పుంతలు తీసి, చిక్కని తెలుగు పలుకుబడి పాలసమును అతిమాత్రముగా చమత్కారవైవిధ్యమును ప్రదర్శించి, సాహిత్యమును ప్రజాసన్నిహితముచేసిన దక్షిణాంధ్రయుగము వైశిష్ట్యము విస్మరింపరానిది.

ఆచార్య టి. ఆర్. శేషాద్రి

(5 వ పేజీ తరువాయి)

మద్రాసుప్రభుత్వం వీరి పరిశోధనలనుగుర్తించి రెండు రీసెర్చి బహుమతుల నిచ్చింది.

విదేశ విద్యాభ్యాసం

1927 వ సంవత్సరం మార్చినెలలో శేషాద్రిగారు మద్రాసు ప్రభుత్వమిచ్చిన "[illegible] రీసెర్చ్ స్కాలర్‌షిప్పు"తో ప్రపంచ విఖ్యాత రసాయన శాస్త్రవేత్త సర్ రాబర్ట్ రాబిన్‌సన్ (సర్ రాబిన్‌సన్‌కు 1947 లో నోబెల్ బహుమతి లభించింది) దగ్గర పరిశోధనచేయడం కోసం మాంచెస్టరు విశ్వవిద్యాలయానికి వెళ్లారు. ఆ మరుసటి సంవత్సరం సర్ రాబర్ట్ రాబిన్‌సన్ లండన్ విశ్వవిద్యాలయానికి ఆహ్వానింపబడి రసాయన శాస్త్రవిభాగమునకు ప్రధానాచార్యునిగా నియమింపబడినాడు. శేషాద్రిగారుకూడా రాబిన్‌సన్ వెంట లండన్ విశ్వవిద్యాలయానికి వెళ్లారు. గాని పి.హెచ్. డి. థీసిస్ మాత్రం మాంచెస్టర్ విశ్వవిద్యాలయానికే సమర్పణచేశారు. రసాయన శాస్త్రమందలి వివిధ భాగములలో శేషాద్రిగారికి గల ఉత్సాహమునకు వారు ఐరోపాఖండమందలి వివిధ ప్రఖ్యాత రసాయన శాస్త్రవేత్తల వద్ద పొందినశిక్షణయే నిదర్శనం. "ఆర్గానిక్ మైక్రో ఎనాలిసిస్" లో గ్రాజ్ పట్టణమున ప్రొఫెసర్ ఎఫ్. ప్రెగెల్ వద్ద శిక్షణ పొందారు. ఎడింబరో విశ్వవిద్యాలయంలో ప్రొఫెసరు జి. బార్జర్ వద్ద సినిసియో ఆల్కలాయిడ్లపై కొంతకాలం పని చేశారు. తరువాత పైదేశ(?) ఎగ్రికల్చరల్ ఎనలిస్ట్, కేమెరాన్ వద్ద ఎగ్రికల్చరల్ ఎనాలిసిస్‌లో పరిశోధన కొనసాగించారు. 1930 వ సంవత్సరంలో భారతదేశానికి తిరిగివచ్చారు.

ఆంధ్ర విశ్వవిద్యాలయంలో

భారతదేశానికి తిరిగి వచ్చినతరువాత మంచి ఉద్యోగములు వచ్చు అవకాశములున్నప్పటికిని, వానిని నిరసించి శేషాద్రిగారు మద్రాసు విశ్వవిద్యాలయంలో నెలకు రు. 150 ల వేతనముపై రీసెర్చిఫెలోగా చేరారు. కొన్ని నెలల తరువాత కోయంబత్తూరునందలి ఎగ్రికల్చరల్ రీసెర్చి ఇన్‌స్టిట్యూట్‌లో రీసెర్చిఉద్యోగిగా చేరారు. మూడు సంవత్సరాల ప్రభుత్వోద్యోగానంతరం 1933 లో వాల్తేరునందలి ఆంధ్రవిశ్వ విద్యాలయం రసాయనశాస్త్రశాఖలో అధ్యాపకునిగా చేరారు. ఆంధ్ర విశ్వవిద్యాలయమున రసాయన శాస్త్ర శాఖ క్రొత్తగా స్థాపింప బడుటవలన అనేక కష్టముల నెదుర్కొనవలసివచ్చినను నాటి ఆంధ్రవిశ్వవిద్యాలయ వైస్‌ఛాన్సలర్ శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణన్ (నేటి భారతరాష్ట్రపతి) గారి సహాయంతోను, వారి తరువాతి వైస్‌ఛాన్సలర్ కీర్తిశేషులు సర్ కట్టమంచి రామలింగారెడ్డి గారి సహాయసహకారాలతోను వాని నెదుర్కొని రసాయనశాస్త్ర పరిశోధనశాల నభివృద్ధి చేశారు. నేటి ఆంధ్రవిశ్వవిద్యాలయ రసాయనశాస్త్ర భవనము, టెక్నాలజీ భవనములు శేషాద్రిగారి అవిరామకృషికి ఫలితములు. ఆంధ్ర విశ్వవిద్యాలయమునకు వారు చేసిన కొన్ని సేవలు [illegible]. 1934 సంవత్సరములో రసాయన శాస్త్రమునకు రీడరుగా నియోగింపబడి, 1937 లో ఆ శాస్త్రమునకు ప్రధానాచార్యునిగను, కెమికల్ టెక్నాలజీ శాఖాధ్యక్షునిగను నియమింపబడినారు. వారిచే ఆంధ్ర విశ్వవిద్యాలయమున ప్రారంభింపబడిన ఫార్మసీ శాఖ నేడు దేశమందలి ప్రముఖపరిశోధనా కేంద్రములలో ఒకటిగా పేరొందినది.

ఆంధ్రవిశ్వవిద్యాలయమందలి రసాయనశాస్త్ర శాఖ దేశమందలి ప్రముఖ కర్బన రసాయన శాస్త్ర పరిశోధనాశాఖగా పేరొందునరికి రెండవ ప్రపంచయుద్ధము వచ్చినది. వాల్తేరు, విశాఖపట్టణములపై బాంబులు పడుటవలన ఆంధ్రవిశ్వవిద్యాలయపు వివిధశాఖలు ఆంధ్రదేశమందలి వివిధ సురక్షిత ప్రాంతములకు తరలింపబడినవి. రసాయన శాస్త్రశాఖ ఒక సంవత్సరముపాటు గుంటూరునందలిఆంధ్రక్రైస్తవ కళాశాలలోను, మూడేండ్లు మద్రాసు ప్రెసిడెన్సీకాలేజీ, విశ్వవిద్యాలయపు బయోకెమిస్ట్రీ ప్రయోగశాలలోను తలదాచుకొనినది. 1942 నుండి 1946 వరకు యుద్ధమువలన వివిధ యిబ్బందులకు లోనైనను శేషాద్రిగారు పట్టుదలను విడక, తమ విద్యార్థులతోకలిసి పరిశోధనం కొనసాగించి 60 పరిశోధనా వ్యాసాలను ప్రకటించారు!

ఢిల్లీ విశ్వవిద్యాలయంలో

యుద్ధము ముగిసి ఆంధ్రవిశ్వవిద్యాలయము నకు వచ్చిన కొద్దికాలమునకే నాటి ఢిల్లీ విశ్వవిద్యాలయ వైస్‌ఛాన్సలర్ సర్ మారిస్ గ్వయర్ శేషాద్రిగారి ప్రతిభను గుర్తించి తమ విశ్వవిద్యాలయ రసాయనశాస్త్రశాఖయందు ప్రధానాచార్యునిగా పనిచేయుటకు ఆహ్వానించినాడు. 1949 లో శేషాద్రిగారిరాకతో ఢిల్లీవిశ్వవిద్యాలయ రసాయనశాస్త్రశాఖ చరిత్రలో నూతనాధ్యాయం ప్రారంభమైంది. ప్రొద్దున 10గంటలకు తెరువబడి సాయంత్రము 5 గంటలకు మూయబడే ప్రయోగశాలలు ఉదయం 8 గంటలనుండి రాత్రి 8 గంటల వరకు పరిశోధన చేస్తున్న విద్యార్థులతో సందడిగా ఉంటున్నవి. ఆదివారాలు, పండుగ రోజులు, సెలవులు తమ [illegible] కోల్పోయినవి. శేషాద్రిగారు రసాయనశాస్త్ర కౌశలం తీర్చి దిద్దారనటానికి అక్కడకు దేశంలోని వివిధ విశ్వవిద్యాలయాల్నుంచి పరిశోధన కొనసాగించటానికి వచ్చే విద్యార్థులే నిదర్శనం.

పరిశోధనలు

వృక్షసంపదలో భారతదేశానికి ప్రపంచంలో గల ప్రముఖస్థానాన్ని గుర్తించి శేషాద్రిగారు తమ పరిశోధనలను వృక్ష సంబంధ పదార్థాల (plant products) పై కేంద్రీకరించారు. వివిధ వృక్షములు, వైద్యోపయోగ మూలికలు, పుష్పములు, ఫలములనుండి అనేక పదార్థములను కనుగొని వాని సంవిధానము(constitution)లను నిర్ణయించినారు. శేషాద్రిగారు పరిశోధన గావించిన ప్రత్యేక విషయములను 8 భాగములుగా విభజింపవచ్చును: (1) వృక్ష సంబంధమైన రంగులు (plant colouring matters), (2) ఫ్లేవనాయిడులు మరియు తత్సంబంధ పదార్థముల రసాయన సంయోజనములు (syntheses of flavonoids and related compounds) (3) రసాయనిక క్రిమినాశనులు (organic Insecticides), (4) కూమరినులు (Coumarins), (5) క్వినోనులు (Quinones), (6) లైకేను పదార్థముల రసాయన శాస్త్రము (Chemistry of the Lichen substances), (7) ఔషధములు (Drugs), మరియు (8) రామన్ ఫలితము మరియు ఇతర భౌతికధర్మములు (Raman effect and other physicalproperties). ఈ విషయములపై వారు ఇప్పటికి 600 లకు పైగా పరిశోధనావ్యాసాలను ప్రకటించారు. వృక్షములందలి కొన్ని పదార్థముల ఉత్పత్తిని (Biogenisis) గూర్చి శేషాద్రిగారు ప్రతిపాదించిన సిద్ధాంతములు ప్రపంచ రసాయన శాస్త్రవేత్తలందరి ప్రశంసను పొందినవి. వారిఆధ్వర్యమున నేటికిని ఢిల్లీ విశ్వవిద్యాలయ రసాయనశాస్త్రపరిశోధన శాలలో వృక్షసంబంధ పదార్థములపై నిరంతరపు పరిశోధన జరుగుతున్నది.

వివిధవిజ్ఞాన సంసలలో సభ్యత్వం

శేషాద్రిగారు రాయల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమిస్ట్రీ, లండన్ కెమికల్ సొసైటీ, ఇండియన్ ఎకాడమీ ఆఫ్ సైన్సెస్, మరియునేషనల్ ఇన్‌స్టిట్యూట్‌ఆఫ్ సైన్సెస్‌లలోచిరకాలంగాసభ్యులు. ప్రపంచ ప్రఖ్యాత కర్బన రసాయనశాస్త్రవేత్తలలో నొకరుగా గుర్తింపబడ్డారు. ఇండియన్ కెమికల్‌సొసైటీ అభివృద్ధికొరకు శ్లాఘనీయమైన కృషి చేశారు. ఇంటర్నేషనల్ సైన్స్‌కాన్ఫరెన్సులకు ఇండియా తరఫునతరచు వెళ్తుంటారు. 1960 వ సంవత్సరంలో శేషాద్రిగారికి రాయల్ సొసైటీలో సభ్యత్వం లభించింది. రాయల్‌సొసైటీలో సభ్యత్వం లభించిన ప్రథమ భారతీయ కర్బన రసాయన శాస్త్రవేత్త వీరే!

శిష్యవాత్సల్యం

శేషాద్రిగారు నిగర్వి. [illegible] పూర్తిగా గిట్టదు. వారి శిష్యవాత్సల్యం అనుపమానమైనది. ధనాభావంవలన చదువు కొనసాగింపలేని అనేకమంది బీద విద్యార్థులను తమయింట నుంచుకొని చదివించారు.

శేషాద్రిగారిరసాయన కుటుంబం చాలా పెద్దది. దినదినానికీ అభివృద్ధిచెందుతూనే ఉన్నది. ఇప్పటికి వారివద్ద పనిచేసి 65 మంది డాక్టరేట్ పట్టాలను పొందారు. వారి శిష్యులలో అనేకులు ఉన్నతోద్యోగులై ఉత్తమస్థానాల్లో ఉన్నారు. తిరుపతి శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ ప్రధాన రసాయన శాస్త్రాచార్యులు ప్రొఫెసర్ కె. నీలకంఠం, ఆంధ్రవిశ్వవిద్యాలయఫార్మసీ ప్రధానాచార్యులు ప్రొఫెసర్ ఎస్. రంగస్వామి, టెక్నాలజీ అధ్యక్షుడు ప్రొఫెసర్ పి. వెంకటరావు, ఉస్మానియా విశ్వ విద్యాలయ ప్రధాన రసాయన శాస్త్రాచార్యులు ప్రొఫెసర్ ఎస్. వి. సుబ్బారావు, అన్నామలై విశ్వ విద్యాలయ ప్రధాన రసాయన శాస్త్రాచార్యులు ప్రొఫెసర్ వి. బాలయ్య, బెంగుళూర్ ఫారెస్ట్ రీసెర్చి ఇన్‌స్టిట్యూట్ చీఫ్ కెమిస్ట్ డా. పి. ఎస్.రావుగారలు వీరి శిష్యులే!

వైవాహిక జీవితం

శేషాద్రిగారి వివాహం వారి 20 వ ఏట కమలమ్మగారితో జరిగింది. వారిదాంపత్యఫలం వల్ల(?) వారి ధర్మపత్ని కమలమ్మగారికి [illegible] ఆదరాభిమానములే శేషాద్రిగారి శిష్యాకర్షణకు కొంతవరకు కారణములు. ఆ ఆదర్శదంపతులకు ముగ్గురు కుమార్తెలు గలరు.

షష్టిపూర్తి

1960 వ సంవత్సరం ఫిబ్రవరి మూడవ తేదీ శేషాద్రిగారి పూర్వ, ప్రస్తుత విద్యార్థులు కలిసి వారి షష్టిపూర్త్యుత్సవం ఢిల్లీలో జరిపించారు. ఆ సందర్భంలో మాట్లాడుతూ శేషాద్రి గారన్నారు: "నేను ఉపాధ్యాయునిగా [illegible] లాంటి వాణ్ణి. నా ఆధారంతో నా శిష్యులు [illegible] మించినవారు కాగల్గితే నేను ధన్యుణ్ణే".

బాక్లా

అమ్లపిత్తవ్యాధి, ఉదరశూల, లివరులో నొప్పి, పుల్లతేపులు, కడుపుబ్బు, కడుపులో త్రిప్పుట, అజీర్ణం, కడుపులో మంట, ఆకలిలేమి మొదలగు వాటికి అమోఘంగా పనిచేస్తుంది.

384 గ్రాముల పెద్ద సీసా వెల రూ. 3/-. ఒకేసారి 3 సీసాలు కొంటే రూ. 8-50. తపాలా ఖర్చులు వేరు. టోకు వ్యాపారస్థులకు ప్రత్యేకమైన రేట్లు. దయచేసి ఉత్తర ప్రత్యుత్తరాలను ఇంగ్లీషు, హిందీలలో వ్రాయండి.

ది బాక్లా ఔషధాలయం 149 మహాత్మా గాంధీ రోడ్, కలకత్తా-7



శ్రీ రామదాసు మోటారు ట్రాన్స్‌పోర్టు ప్రైవేట్ లి.
సుభాష్ రోడ్డు, కాకినాడ (ఆ. ప్ర.)

స్వామి నిర్వికల్పానంద నిర్వహణలో రాజమహేంద్రవరంలోని రామకృష్ణమఠం

అఖండ గౌతమీతీరం — నానా పూల ఫలభార గురుతిచే పరివేష్టించిన తరులతాన్విత ప్రాంతారం — రాజమహేంద్రవరం.

ఇక్కడే వెలసింది శ్రీ రామకృష్ణమఠం 1951 లో. శాశ్వత నిధితో, భాగ్యగృహవసతులతో నెలకొన్న ఆశ్రమ గంగా మణికర్ణిక వంటి శ్రీ రామకృష్ణుని వేదాంత పీఠిక దినదిన ప్రవర్ధమానమై 1961-62 నాటికి శ్రీ రామకృష్ణ జయంతి వంటి మహోజ్జ్వల వైజయంతులు జరుపుకొనడానికి వేదికకూడా ఒకటి వెలసింది. ఇంతేకాక 3,500 పుస్తకాలు గల గ్రంథాలయం, 35 వివిధ పత్రికలు వచ్చే పఠనమందిరం ఏర్పాటు చేయబడినది.



శ్రీ రామకృష్ణ సమితి ఉపన్యాస మందిరం

రాజమహేంద్రవరంలోను, జయంకూడా 52 ఆధ్యాత్మిక బోధనా తరగతులు, 20 ఉపన్యాసాలు నిర్వహింపబడుతున్నవి.

శ్రీ రామకృష్ణ మిషన్ రాజమహేంద్రవరం శాఖ విద్యార్థి వసతిగృహం నిర్వహిస్తున్నది. అందులో ఉన్న 22 మందిలో 16 మందికి ఉచిత భోజనాదుల ఏర్పాటు జరిగింది. అవసరమైనచోట్ల ధన సహాయంకూడా జరుగుతున్నది.

సమితి ఆవరణలోని విజయనగరం మహారాజావారి సమాధి

శ్రీ పి. వి. జి. రాజు ఒక ఎకరం భూమిని మిషన్ కు బహూకరించారు. అక్కడ పూర్వ గజపతి రాజవంశానికి చెందిన ఆనందగజపతికి స్మృతిచిహ్నం నెలకొల్పబడింది.

హోమియోపతి వైద్యశాఖకూడా ఒకటి నగరంలోని శ్రీ రామకృష్ణ మిషన్ కేంద్రం నిర్వహిస్తున్నది. దినసరి ఇక్కడ 60 మంది రోగార్తులకు చికిత్స జరుగుతున్నది. విడిగా ఈ కేంద్రం నెలకొల్పిన గ్రంథాలయంలో 1,000 గ్రంథాలు, వివిధమైన 40 పత్రికలు లభ్యమవుతాయి.

ఇక్కడ జరిగే మత విషయిక చర్చలకు సుమారు 300 మంది రోజూ హాజరవుతారు.

ప్రస్తుతం ఈ సంస్థ స్వామి నిర్వికల్పానంద నిర్వహణలో నడుస్తున్నది.



శ్రీ రామకృష్ణ మఠం



సమితి నిర్వహణలోని ఉచిత హోమియో వైద్యశాల

ఆచార్య రాయప్రోలు సప్తతి పూర్తి ఉత్సవం

కవుల సహకారం అర్థిస్తూ శ్రీ అయ్యంకి వెంకట రమణయ్య విజ్ఞప్తి

ఆచార్య రాయప్రోలు సుబ్బారావుగారికి రాబోవు మార్చి 9 వ తేదీతో 70 సంవత్సరముల వయస్సు నిండుచున్నది.

అందుచేత రాబోవు మార్చి 10—11 తేదీలలో విజయవాడయందు శ్రీవారి సప్తతి పూర్తి మహోత్సవమును శ్రీ రామమోహన ధర్మపుస్తక భాండాగారము యొక్క ఆధ్వర్యమున జరుపుటకై నిశ్చయించినారు.

శ్రీ సుబ్బారావుగారు [illegible] వైదిక బ్రాహ్మణ కుటుంబములో జన్మించినారు. కవితాధర్మ మర్మములను గుర్తించిన పెద్దలతో సహవాసము చేసినారు. చిన్నతనమునుండియు తెనుగుసంస్కృత అభిమానం గలిగి, తెనుగు [illegible] గ్రంథాలను అధ్యయనం చేసికొన్నారు. ఆంగ్లభాషాధ్యయనం స్వల్పకాలమేయైనను [illegible] ఆంగ్ల సాహిత్యరహస్యాన్ని గ్రహించారు. సంస్కృత హృదయులైన సారస్వతేయుల పరిచయంతో సంతుష్టి కలిగే పర్యంతము సంస్కృతావగాహనం చేసినారు.

సాధనంగా కవితాసాధనములు చేసి, అవధానిజనుల ఆదరమును అందుకొన్నారు. అవ్వారి సుబ్రహ్మణ్య శాస్త్రిగారు, సుబ్బారావుగారు చాల స్థలములలో జంటజంటగా అవధానాలుచేసినారు. నెల్లూరు మండలం [illegible] అవధానంచేసి అందరిని ఆనందింపచేసి, అధికంగా ఆదరాభిమానము నందుకొని— అక్కడనుండి అవధాన సన్యాసం చేసినారు.

1912 సం. నుండి బెజవాడ పట్టణంలో ఉన్న రామమోహన గ్రంథాలయాన్ని అనేక సాంస్కృతిక వైజ్ఞానిక రంగాలకు నిలయముగా మలచి, గ్రంథాలయోద్యమ ప్రవంతి కొనసాగించి, ఉత్తేజమును ప్రసాదించినారు. శ్రీ సుబ్బారావుగారి [illegible] ప్రాచీన [illegible] ఒరు [illegible] చెప్పిన అతిశయోక్తిగాదు.

విస్మృత విశ్వకవి రవీంద్రనాథ టాగూరుగారి శాంతినికేతనానికి 1916 లో వెళ్ళి, రవీంద్రుని వరగా సహవాసంలో అంతేవాసిగా యుండి, తెలిసికొనవలసిన విశేషములన్నిటిని తెలిసికొన్నారు. శ్రీ క్షితిమోహన సేన్, విధుశేఖర భట్టాచార్య విజ్ఞాన రీతులను గుర్తించి తంత్రశాస్త్రము నభ్యసించుకొన్నారు. వంగభాషా భావ ముద్రలను, రాష్ట్రీయమైన భావోద్యమములను బాగా అవగాహనం చేసికొని, రవీంద్రుని అనుయాయులు అభినందింప గలిగేటట్లుగా, ఆంధ్రకవితావిశేషాలను వ్యాఖ్యానిస్తూ అక్కడివారందరికీ ఆదరం కలుగజేసినారు.

అప్పట్లో "నవ్యాంధ్రాలయ సర్వస్వం" పత్రిక శ్రీ సుబ్బారావుగారి రచనలను మొదటగా ప్రకటించినది. శాంతినికేతనానికి వెళ్ళకపూర్వమే అభినవ కవితాముద్రలను స్పష్టంచేస్తూ పద్యాలు రచించిన సుబ్బారావుగారు రవీంద్రుని సాహచర్యంతో బాగా ఉత్తేజం సంపాదించినారు.

అభినవ కవితాచార్యులై ఆంధ్రుల భావోత్తేజనానికి ఆదిమూలపురుషులైనారు. ఆంధ్రభక్తులు శ్రీ సుబ్బారావుగారి కవితలను విరివిగా ప్రచురించారు. చాలామంది నవకవులు వారిని గురువులుగా పెట్టుకొన్నారు. కొంతమంది వారిని అనుకరించారు. వారి కవిత్వ విధ్యం అనేకులు [illegible] ఏర్పరిచింది. వారికవ్యాలున్నా ఆ అధికారమును సంపాదించినది.

[illegible] విశ్వవిద్యాలయంలో— ఆంధ్రవిభాగంలో— [illegible] రవీంద్ర [illegible] ఆ విశ్వవిద్యాలయంలో అత్యున్నతమైన ఆంధ్రాధ్యాపక పదవిని అధిష్ఠించి, ఆంధ్రాచార్య పీఠమును ప్రతిష్ఠించినారు.

వారు ప్రథమంగా 1909 లో "లలిత" అనే కావ్యాన్ని రచించినారు. వారి రెండవ కావ్యం 1913 లో రచించిన తృణకంకణం. ఇవ్విధముగా సద్యస్ఫూర్తి [illegible] అనేకరచనలు చేసినారు.

జాతీయతా—దేశభక్తి ప్రధానం వీరి రచనలలో తొణికిసలాడుతూ యుంటుంది. రాష్ట్రాభిమాన ప్రబోధకములైన గేయములు రచించి, వీరి శ్రోతలను సుప్రసిద్ధ [illegible]

నెల్లూరు నందు జరిగిన ఆంధ్రమహాసభయందు వారు చేసిన రాష్ట్రగానము చేత సమ్మోహితులై—ఆంధ్రరాష్ట్రమునకు వ్యతిరేకంగా "వోటు" చేయుటకు ప్రత్యేక ప్రయత్నము మీద వచ్చిన అనేకవేలమంది ప్రతినిధులు రాష్ట్రమునకు అనుకూలురై—ఆంధ్రుల ప్రతిష్ఠను కాపాడినారు.

వారు రచించిన ఆంధ్రావళి, జడకుచ్చులు, తెనుగుతోట, స్వప్నకుమారము, స్నేహలతాదేవి, వనమాల, కష్టకమల, మొదలైన కావ్యాలు అనేక విధములైన కవితోద్యమాలకు మూలములైన భావబీజములను స్పష్టపరిచినాయి.

శ్రీ సుబ్బారావుగారి కవితాదర్శనం ఏవిధంగా [illegible] తెలిసికొనడానికి [illegible] రాలేదని, వారే, రమ్యాలోకము అనే లక్షణ గ్రంథాన్ని కూడా వ్రాసినారు. సాహిత్యం దర్శనమన్న విశ్వాసం కలిగేటప్పటికి "మాధురీ దర్శనం" వ్రాసి తమ కవితా ప్రస్థానమును నిరూపించినారు.

వారు రచియించిన గేయములు పద్యములు అందరి కంఠాలలోను అనర్గళ ఆవేశమును కలుగజేసినవి.

ఆంధ్రసాహిత్యాచార్యుడైన శ్రీ రాయప్రోలు సుబ్బారావు వరంగల్లులో కాలేజి ప్రిన్సిపాలుగా వ్యవహరించి, ఉద్యోగరీతులలో కూడా గొప్ప భావోద్వేగమును స్పష్టీకరించినారు.

విశ్వవిద్యాలయములలో—సాహిత్య పరిషత్తులలో— అకాడమీ సంస్థలలో సుబ్బారావుగారికి సన్నిహితమైన సంబంధం బాగా ఉన్నది.

ఆయన సంపూర్ణ వ్యక్తిత్వం కలిగిన సారస్వతాచార్యులు. ఆనాడు ఆంధ్రదేశంలో అభినవ కవిత్వమును ఆలపించి ఉత్తేజమును కలిగించిన సుబ్బారావుగారు—ఎల్లోడు ఈనాడు నీతిభారత పాఠకులను ఉన్మత్తం చేస్తున్నారు. ఎన్ని పేరు ప్రతిష్ఠలు సంపాదించినా వినయంతో లలితమైన ప్రవర్తన కలిగియున్నారు.

శ్రీ సుబ్బారావుగారికి పినతల్లి ఉద్బోధము—ఆంధ్రదేవి ఆదేశము—రవీంద్ర విద్యాపీఠ అభిమానము— భారతదేవి గంభీరము—ఉపన్యాస దేవత సౌభాగ్యము — నిత్యం ఆదర్శంగా ఉంటాయి.

ఇటువంటి— అనేక విశేషాలు కల శ్రీ రాయప్రోలు సుబ్బారావు గారికి డెబ్బది సంవత్సరములు పూర్తి అయిన వారి సప్తతి జన్మదిన మహోత్సవమును సారస్వత మహోత్సవంగా ఆంధ్రసారస్వతము జరుపుట యుక్తంగా ఉంటుంది.

నానావిధములయిన కవితోద్యమాలలో సంచరించే కవులందరు, వారి వారి ఉద్యమాల కస్నింటికి మూల వ్యక్తి అయిన శ్రీ సుబ్బారావుగారిని— తమ ఉద్యమాల ఉపాల జావాలతో కూడా అభినందించడానికి ఇది తగిన సమయం.

ఆంధ్రదేశంలో కవులందరు శ్రీ సుబ్బారావు గారిని ఉద్దేశించి, సప్తతి మహోత్సవానికి తమ సాయంతో పోయి సమల సమర్పించెదరుగాక.

ఈ నాడు కవులందరూ భారతజాతి సమర్పించడానికై అభిప్రాయ భేదంలేకుండా ప్రశంసించ గలుగు చున్నారంటే—శ్రీ సుబ్బారావుగారు సంకల్పించిన అభినవ కవితోద్యమం సమరసంగా సఫలమయినదని సహృదయులు అందరూ సంభావించుచున్నారు. ఈ సుసమయంలో రచయితలందరు దీనినే సంప్రార్థనముగా స్వీకరించి, తమ ఉపాయనములను సకాలంలో పంపి శ్రీ సుబ్బారావుగారి సప్తతి పూర్తి మహోత్సవమును జయప్రదముగా గావించవలయునని ప్రార్థించుచున్నాము.

నేనూ - నా జీవితం

(5 వ పేజీ తరువాయి)

[illegible] జరిగెను. వారందరు వేయి [illegible] 1,000 [illegible] సహాయము [illegible] 6 గంటలకు బ్రాహ్మణ [illegible] జరిగింది. ఆనాటి మధ్యాహ్నభోజనమునకు మొదట పంక్తికి రెండు వేలుండిరి. సేరు నెయ్యి, సేరు కందిపప్పు, రెండు సేర్ల అన్నము, 50 జూరెలు సునాయాసముగా భుజించగల బ్రాహ్మణులు నలుసటై డుండిరి. వారికి ఒక సరైన ప్రత్యేకమైన ఏర్పాట్లు జరిగినవి. దురాలలో చేసి ఆరగించిన రాత్రి తాంబూలము అందుకొనువారు కొందరు, వత్తనేవములు మొదలగు విద్యలు నిపుణులచేత ప్రదర్శించేవారు. అవి పూర్వ సంప్రదాయమును సువ్యక్తము చేయు ఆడంబరమైన దృశ్యము.

1900 లో రాజమండ్రిలోని గవర్నమెంటు ఆర్ట్సు కాలేజీలో ఎఫ్.ఏ. క్లాసులో చేరి 1904 కి బి. ఏ. ఫిజిక్సుతో ప్యాసయినాను. ఇంగ్లీషుభాషకు మిక్కిలి గౌరవముండే రోజులవి. మాట్లాడుట, ఉపన్యసించుట ఇంగ్లీషులోనే. తెలుగులో మాట్లాడుట, ఉపన్యసించుట గౌరవప్రదముగా పరిగణింపబడేదికాదు. ఇంగ్లీషులో పాఠ్యములుగావుండే షేక్స్పియర్ నాటకములు కాలేజీ ప్రిన్సిపల్ దొరగారి యాధ్వర్యమున మేమందరము ప్రదర్శించేవారము. ఇంగ్లీషు భాషాగ్రంథములు, నవలలు, నాటకములు ఎక్కువగా వుండే రోజులవి. తెలుగు కూడ ఇంగ్లీషులో సమానముగానే పాఠము చెప్పబడేది. నాడు తెలుగు పాండిత్యము జదువరులకు బాగా వుండేది. శ్రీ వీరేశలింగము పంతులుగారు, శ్రీ కొక్కొండ వెంకటరత్నము పంతులుగారు పత్రికలద్వారా వివాదములుసాగించేకాలమది. వ్యక్తి గతమైన వివాదములేవీ వారికుండేవి కావు. శ్రీ వద్దాది సుబ్బారాయుడుగారు, శ్రీ చిలకమర్తి లక్ష్మీనరసింహంగారు, శ్రీ ఆకొండి వ్యాసమూర్తి శాస్త్రిగారివంటి గొప్పపండితులు రాజమహేంద్రవరములో చైతన్యము కలిగించుచుండేవారు. నాటకాల కంపెనీలు సుబ్బారాయుడుగారు, లక్ష్మీనరసింహంగారి యాజమాన్యమున నిర్వహింపబడేవి.

కాలేజీలోని ఉపాధ్యాయులు చాలవరకు దాక్షిణాత్యులుండేవారు. వారందరు పురమందిరమున ఉపన్యసించేవారు. మేము వారికి సహాయపడేవారము. షటిల్ బాలు, జిమ్నాస్టిక్సు, ఇతర వ్యాయామ పోటీలు వుండేవి. నేను వీటిలో ఉత్సాహముగా పాల్గొనేవాడను. ఫిజిక్సు పాఠములు చెప్పేటప్పుడు ప్రయోగములుచేసి చూపేవారు కారు. అంతా పుస్తకాలలోని విషయములేకాని జీవితములో అవి ఎట్లు ఉపకరించునో తెలియజేసేవారు కారు. 1900 లో రాజమహేంద్రవరములో నేనున్న కాలములో గోదావరి వరద పూర్తి అయినది. నాటివరకు కొవ్వూరు రాజమహేంద్రవరముల వద్ద రెండు పెద్ద స్టీమర్లు రైల్వేవారివని, ఉపాలండిని దాటి ఆవలకు వెళ్ళేవి. 1900 శ్రావణ మందే గోదావరి 62.5 అడుగుల ఎత్తు వచ్చినది. ఆదివరకే నాడుఅంతరాలేదు. ఆధ్యక్షుము చూచుటకై శ్రీ కొక్కొండ వెంకటరత్నం పంతులుగారితో ఏటిగట్టు వద్దున్న సాయంత్రము చేరేవారము. ఆయన వ్యాకరణయుక్తముగ కాని పద్యాలను వాడేవారు. ఆయన వెంటే, బంగారు పద్యములు చెప్పి గోదావరి దృశ్యమును వర్ణించి మాకు అర్థము చెప్పేవారు. వితంతువివాహములు వీరేశలింగము వారి తోటలో జరిగేవి. మాలో ఒక విద్యార్థి ఒకవితంతువును వివాహమాడదలచుట, ఆది ముఖ్యమైన మాలో నాకుజరిగిన వివాదము, తుంటరి వివాహము జరుగుట, భార్యను కలసిన తరువాత అతను తన అనుభవములను చెప్పుట నాకు నేటికిని జ్ఞాపకము.

(గామాన్యభాషా [illegible] వ్యాకరణ [illegible] శ్రీ వెంకటరత్నముగారు వ్యాకరణయుక్తముగా ఉపన్యాసము నిర్దోషముగా చేయుచుండేవారు. ఆవిషయములో ఇరువురకు వారికి పోటాపోటీలుగా వుండేది.

ఫీజుకి చదువుకుని నా నాయనగారు చెప్పి నమా డాక్టయందు ఉన్న మిఠాకల వెస్టువట్టణము లోని ప్రెసిడెన్సీ కాలేజీలో ఫిజిక్సు ఎమ్. ఏ. క్లాసులో 1905 లో చేరినాను. గవర్నమెంటు స్కాలరుషిప్పు సహాయముతో 1905, 1906 లో చదివి ప్యాసయినాను. విక్టోరియా హాస్టలులో వసతి. ఎమ్. ఏ. లో అంతా ప్రయోగాత్మక అభ్యాసమే కాని పాఠములు చెప్పుట వుండేదికాదు. చదువంతా స్వయంకృషే. నా తోటి విద్యార్థులలో డాక్టరు సి. వి. రామన్ ఒకరు. నాకు ఆరోగ్యము సరిగా లేకుండా వుండేది. చదివితే రాత్రులలో నిద్రపట్టేది కాదు. విక్టోరియా హాస్టలులో వుండుటచేత, తెలుగుదేశమందలి అనేక గ్రామములనుండి వచ్చిన వారందరము కూడటంచేత స్నేహమందలి పెరిగినది. తమిళ, మళయాళ, కన్నడ సోదరులతో స్నేహము కలిగినది. ఆరేండ్లలో పార్థసారధి సభలో జరిగే సంగీత కచేరీలకు హాజరయేవాడను. 1907లో రాజమహేంద్రవరములోని ట్రైనింగ్ కాలేజీలో ఎల్. టి. ట్రెయినింగు పొందినాను. ఇది జరుగుచుండగానే కాలేజీలోనే రు. 60 మీద చిన్న మాస్టరుగా నియమింప బడ్డాను. ఆయేడే బిపిన్ చంద్రపాల్ రాజమహేంద్రవరములో ఉపన్యసించారు. చిలకమర్తి లక్ష్మీనరసింహం పంతులుగారు అధ్యక్షులు.

"భరత ఖండంబు చక్కని పాడియావు
హిందువులు లేగదూడలై ఏడ్చుచుండ
తెల్లవారను గడుసరి గొల్లవారు
పితుకుచున్నారు మూతులు బిగియగట్టి"

అనే సుప్రసిద్ధమైన దేశ భక్తి పద్యమును ఆశువుగా చెప్పినారు.

మర్నాడు కాలేజీవిద్యార్థులు వందేమాతరం బిళ్ళలు తగిలించుకొని కాలేజీలో ప్రవేశించగా ప్రిన్సిపాల్ గారికి కోపమువచ్చి కొందరిని చేయి చేసుకొని పంపినారు. దానిమీద వుద్యమము తీవ్రమైనది. శ్రీ హరి సర్వోత్తమరావు మాతోచదువు చుండెను. కాలేజీవదలి వెళ్ళిపోయినాడు. కామరాజు హనుమంతరావు గారు మరియొకరు.

1909లో ప్రెసిడెన్సీకాలేజీలో ఫిజిక్సు ప్రొఫెసరుకు సహాయుడుగా అచ్చట ఐదేండ్లు వున్నాను. ఇంటరు, బి. యే. ఆనర్సు తరగతులు అప్పుడే ఆరంభము. ప్రాక్టికలు క్లాసులు ఏర్పాట్లు, నూతన ప్రయోగశాల నిర్మాణము, క్రొత్త యంత్రాలు తెప్పించివాటిని వుపయోగించుట మొదలగు కార్యములలో నాకు అభిరుచి అధికమైనది. చాలా అనారోగ్యముగ అయిదేండ్లు గడచినవి. అందుచేత 1914 ప్రారంభములో రాజమండ్రి వచ్చివేసినాను. ఆరోగ్యము బాగుపడినది. ప్రథమప్రపంచ సంగ్రామంరోజు లవి. 1917 లో ప్రమోషను మీద అనంతపురములో లేబొరేటరీస్థాపన చేయుటకై నియమితుడైతిని. ఆరేండ్లలో అనంతపురములో ప్లేగు వచ్చుటచేత అత్యంతబాధ మైనది తనిఖీమొదలైనపనులకు నియమింపబడుటచేత, ప్రపంచమందంతట వ్యాపించిన దారుణమైన ఇన్ఫ్లుయంజా వ్యాధి వ్యాపించుటచేత గొప్ప అనుభవములు కలిగినవి.

1919 ఆశ్వయుజమువరకు వుండి తిరిగి రాజమహేంద్రవరమువచ్చాను. త్వరలోనే డిప్యూటి వార్డనుగ (వసతిగృహ)నియమితుడైతిని. మహాత్మా గాంధిగారి సహాయనిరాకరణోద్యమము ముమ్మరముగా సాగుచున్నది. కాలేజినుండి విద్యార్థులంతా వెడలిపొమ్మని దేశనాయకులు ఉద్బోధించు చుండిరి. హాస్టలులోను, కాలేజీలోను చాల అలజడిగా నుండెను. కాలేజీ గుమ్మమువద్ద ఖద్దరు ధరించిన స్త్రీ పురుషులు పిల్లలను, ఉపాధ్యాయులను అడ్డుకొనుచుండిరి. కాలేజీ చాలా ఖాళీగా వుండెను. ప్రిన్సిపాలుకు, ఉపాధ్యాయులకు గిద్దు సమస్యగా ఉండేది. ఊరిలోని కాంగ్రెసు నాయకులు విద్యార్థులకు చదువువద్దని బోధించుచుండిరి. చదువునందుశ్రద్ధ, ఉపాధ్యాయులయందు గౌరవము తగ్గజొచ్చినవి. అనాలోచనవలన కలిగే అనర్థములనెన్నో తలిత్తినవి. అధికారమును తృణీకరించుట ఒక గుణముగా పరిగణింపబడినది. వసతిగృహ నిర్వహణ నాకు సిత్యగండముగా ఉండేది. ప్రిన్సిపాలు తరువాత సీనియరు అగుటచేత కాలేజి బాధ్యత నామీద పడవేసినారు. విద్యార్థుల యోగక్షేమములు కాపాడుటకై ప్రయత్నసరిదంతయు చేయుచుంటిని. నూతనోత్సాహము కలిగిన ఈ దినములలోనే ఆరేడు మాసములు ప్రిన్సిపాలుగా నుంటిని.

1920లో గోదావరీ పుష్కరము వచ్చినది. పుష్కర నిర్ణయములో పంచాంగ కర్తలకు [illegible] ఈ విషయనిర్ణయమునకై రాజమహేంద్రవరములో శ్రీ గుడేశ్వరరావు గారి నాటకశాలలో ఉభయగోదావరి జిల్లాలలోని సిద్ధాంతుల మహాసభ జరిగినది. శ్రీ కాంద్రేపుల శ్రీనివాస జగన్నాథరావు బహద్దూరుగారు ఆహ్వాన సంఘాధ్యక్షులు. వారికోరికపైన నేను ఆ సభలో అధ్యక్షునిగావుండి సిద్ధాంతుల వాదోపవాదములు విని దృక్సిద్ధాంతమునే అనుసరించవలెనని, ప్రాచీన పద్ధతిని మార్చవలెననితీర్పు చెప్పితిని. నాటినుండి పిడపర్తి వారు సూర్యనారాయణ సిద్ధాంతిగారు, వారిపుత్రులు ఆ పద్ధతినే అనుసరించి పంచాంగము వ్రాయుచున్నారు.

1923 ప్రాంతములో నన్నయ భట్టారక 900 ఏళ్ళ వర్ధంతి అతిసైభవముగజరిగినది. ఐతిహాసిక మండలి రాజమహేంద్రవరమున నెలకొని విఖ్యాతి గాంచినది. ఆ ప్రాంతములందే శతావధాన్ని బ్రహ్మశ్రీ దివాకర్ల తిరుపతి శాస్త్రిగారి నిర్యాణమునకు విచారించుచూ సానుభూతి సభ శ్రీ వద్దాది సుబ్బరాయకవిగారి యాజమాన్యమున జరిగినది. ఆనాడు బ్రహ్మశ్రీ చెళ్ళపిళ్ళ వేంకటశాస్త్రిగారు సభలో చేసిన ఉపన్యాసము మరువరానట్టిది. అది యొక అనన్యసామాన్యమగు అనుభవము. దీని తర్వాతనే రాజమహేంద్రవరమందలి పెట్రాకుపు వసతి గృహమందు శ్రీ తిరుపతి సమారాధన శ్రీ వేంకటశాస్త్రిగారి యాజమాన్యమున నెలకొల్పబడినది.

1927 లో ప్రెసిడెన్సీకాలేజీలో ఫిజిక్సు ప్రొఫెసరుగా బదిలీఅయితిని. తొమ్మిదియేండ్లువుంటిని. ఈ దినములలో ఫిజిక్సు ఆనర్సువిద్యార్థులకు నూతనముగా వృద్ధి పొందిన ఫిజిక్సు చెప్పవలసియుండెను. అందుచేత అందులో వాలకృషి చేసియుండుటచేత ఎన్నివిధములనో బుద్ధివికాసజ్ఞానము కలిగినది.

1936లో ట్రెయినింగ్ కాలేజి ప్రిన్సిపాల్ గా బదిలీఅయినాను. ఇది క్రొత్త అనుభవము నిచ్చినది. విద్యాశిక్షణలో ఎట్టిలోటున్నదని, ఎందుచేత మధ్య తరగతి బాల,బాలికల విద్యా ప్రమాణములు తగ్గిపోయినవి, తలిదండ్రులు ఉపాధ్యాయులు పరీక్షా ఫలితాలను గురించి తాపత్రయాలు చెందేది, ఉపాధ్యాయజీవితములో యీ సందర్భములో ఎట్టి సమస్య పుట్టేది తెలియ జొచ్చినది. ఇట్లు జరిగిన కొలది కాలములోనే ఎచ్చట మొదట ఉపాధ్యాయునిగా ప్రవేశించినానో ఆ కాలేజీలోనే 1938 జూన్ లో రిటైరైనాను. 31 సంవత్సరములు సర్వీసు చేసినాను.

(సశేషం)

గాయకవతంసుడు బాలమురళీకృష్ణ

అది ఇరవై రెండేళ్ళ క్రితపు మాట. అవిభక్తమయిన మద్రాసు రాష్ట్రాని కంతటికీ మద్రాసులొక్కటే రేడియోస్టేషను. అపర వామనమూర్తి, 8, 10 ఏళ్ళవయస్సుండే వటువూ అయిన బాలగాయకుణ్ణి ఒకరిని కీర్తిశేషులైన పారుపల్లి రామకృష్ణయ్య పంతులుగారు మద్రాసు తీసుకువచ్చి, అక్కడి దాక్షిణాత్య విద్వాంసులకూ, రేడియోకూ గాయకుడుగా, వయొలిన్ వాదకుడుగా పరిచితి చేశారు. ఆ బాలవటువు ఆనాటి విద్వాంసులందరినీ ఆహా, ఓహో అని అద్భుతానందపరవశుల్ని చేసివేసి, అనతికాలంలోనే అపర త్రివిక్రముడయి దక్షిణదేశాన్నీ, ఆలామాస్తాం దగాసే ఈ ఇరవై సంవత్సరాల్లో భారతదేశం అంతటినీ సమ్మోహపరిచే అగ్రశేణికి చెందిన నవభారతగాయకు డనిపించుకొన్నాడు. ఆ బాల వటువే నేటి బాలమురళీకృష్ణుడు.

శ్రీ బాలాంత్రపు రజనీకాంతరావు

కర్ణాటక శాస్త్రీయ గానంలోగాని, గాత్రసంగీతంలోగాని, వాయులీనవాదనంలోగాని ఆంధ్రులకు దాక్షిణాత్య విద్వత్పరిషత్తులలో గౌరవస్థానం దక్కించుకొన్న కొద్దిమంది పెద్దలలో ఒకరు గాయకసార్వభౌములయిన పారుపల్లివారు. వారి అగ్రశిష్యకోటిలో ఒకరైన మంగళంపల్లి పట్టాభిరామయ్యగారి కుమారుడు కావడంచేత బాలమురళికి పూర్వజన్మసుకృతంవల్ల ఎనిమిదేళ్ళవయస్సులోనే పారుపల్లివారి సరససంగీత ప్రశస్తి సంక్రమించింది. అదికాక ఆంధ్రదేశంలో ఒక యాభై యేళ్ళక్రితం ఇంటింటా మారుమోగిన భక్తి సంప్రదాయకీర్తనలూ, శతకగీతాలూ, సంగీత రచనలూ చేసిన వాగ్గేయకారుడు ప్రయాగ రంగదాసుగారు బాలమురళికి మేనమామగారే. గురుశిష్యపరంపరలో ప్రసిద్ధవాగ్గేయకారుడైన త్యాగరాజస్వామికి ఐదవతరమవుతుంది బాలమురళీకృష్ణుడు.

(త్యాగరాజ — ఆకుమదుల వెంకటసుబ్బయ్య —సుసర్ల దక్షిణామూర్తి—పారుపల్లి—బాలమురళి)

గాయకునింట్లో పుట్టిన ప్రతిశిశువూ గాయకుడు కాలేడు, ప్రతి కవిపుత్రుడూ కవి కానక్కర్లేదు! ఒక గురువు మూసలో తయారైన శిష్యులందరూ ఒకేప్రజ్ఞగాని, ఒకేవిధమయిన పేరుప్రతిష్ఠలుగాని సంపాదించలేరు. అలా సంపాదించగలిగే శిష్యుడు ఒకప్పుడు కొన్నివిషయాలలో గురువునుమించాడా అని సమకాలికులకు అనిపించడం అరుదే. బాలమురళివిషయంలో అరుదూ, అబ్బురమూ కూడా అనిపించే ప్రజ్ఞావిశేషాలున్నాయి. పూర్వులైన ఆంధ్రవిద్వాంసులు, గురువులు [illegible] చెప్పుకొన్న అనేక సంగీత రచనలూ, శాస్త్రరహస్యాలూ, సంస్కృతాంధ్రభాషలలో అసమానతన్మైన ప్రవేశమూ ఇవిచాలవన్నట్లు [illegible] ఇంగ్లీషుమున్నా విద్యాభ్యాసమూ, యూనివర్సిటీ డిగ్రీలూ సంగ్రహించలేదు. అయినా, సంస్కృతాంధ్రభాషలలో 72 మేళకర్తరాగాలలోను, అనేక జన్యరాగాలలోను కీర్తనలు రచించి, కర్ణాటక సంగీత భాండారానికి అమూల్యనిధులను అర్పించిన వాగ్గేయకారుడైనాడు.

దాక్షిణాత్య సంగీతంలో రాగాలాపన, చిట్టస్వర సంప్రదాయాలలో శ్రీ జి. యన్. బాలసుబ్రహ్మణ్యం మున్నగు గాయకులే ప్రవేశపెట్టారని అనుకొంటూ ఉండిన మధ్యమకాల బిరకాలలోకూడిన మెరుపుతీగల మెరికలు బాలమురళికి ఆ బాల్యంనుంచి సొంతమైపోయిన బాణీలయి ఆ బాణీకి ఈనాడు ఆసేతు హిమాచలమూ ఎందరో అభ్యాసపరులైన శ్రోతలూ, అనుకరణపరాయణులైన శిష్యులూ, ఏకలవ్యశిష్యప్రాయులూ ఏర్పడిపోయారు. సునిశితమైన అతని కారయిత్రీశక్తి (కల్పనాశక్తి) ఒక్కొక్కప్పుడు సర్వప్రదాయపు బిరుదులను అధిగమించడానికి వెనకాడదు. ఆకాశవాణిలో ఐదారేళ్ళు లలితసంగీత నిర్వాహకపదవిని నిర్వహించిన మురళిదృష్టిలో లలిత సంగీతమూ, శాస్త్రీయసంగీతమూ అనే వేరుపాటు అసహజం. అనాటకొస్తే, కళాదృష్టితో చూస్తే సంగీతమంతా లలితమే అయి ఉండాలని అతనిమతం! శ్రోతృరంజకమే ఆదర్శమయినప్పుడు అది లలితంకాకపోతే ఎలాగ సాధ్యమని అతనిప్రశ్న. అతని మధురకంఠమే, మధురతరమైన భావనా అతనికి దేవుడిచ్చిన వరాలు. వాటిలో ఎంతటి క్లిష్టశాస్త్రీయ సంగీత ఫణితియైనా లలితమధురం కావలసిందే!

అఖిలభారత జాతీయ కార్యక్రమాల లోనూ ముందు తరానికి చెందిన ద్వారం వెంకటస్వామినాయుడుగారివంటి అగ్రశేణి గాయకులతర్వాత ఆంధ్రదేశము కర్ణాటకసంగీతంలో వెనుకబడకపోవడం అటుంచి, ఆర్వాతి తరవు గాయకులలో బాలమురళీకృష్ణ, ఈమని వేంకటేశ్వర్లువంటి అధునాతన ఆంధ్రగాయకవతంసులద్వారాముందటి ప్రమాణాలూ, విలువలూ దక్కించుకొని ముందుకు సాగిపోతున్నదని సగర్వంగా చెప్పుకోవచ్చును.

కాటూరి చేసిన గమ్మత్తు

(5 వ పేజీ తరువాయి)

కావ్యకర్త సినీవాలా
బ్లాకవుటులోంచి
క్లోజపు సినీవాలి
ఇంకేం కావాలి?
ఇది కలకాలం నిలవాలి.
దీవికన్నయ్యకూ,కొన్నయ్య జగ్గయ్యకూ
కోరికలు పండాలి.
ఇంతకు, మాట దక్కింది నాకు
కాటూరి వెంకటేశ్వరరావుకు"

అని అద్భుతంగా గేయం ముగించారు. సినీవాలి పార్వతిని చేసి కృతిస్వీకరించిన సినీ నటరాజు జగ్గయ్యకు శివత్వం కల్పించారు. అందోళనతో అలజడితో నందడించే ఆధునిక కవిత్వం ఇంకా ఇంకా ముందుకి సాగి సమకాలిక జీవనవిభావరిలో అలినన్ననివెలుగురేకని దర్శించాలని నిర్దేశిస్తూ అమావాస్యలోంచి సినీవాలిలోకి దారి చూపించారు. ఆశాప్రభాతరేఖలని అంధకారంలో మెరపించారు. కాటూరివారి విశిష్టవ్యక్తిత్వాన్ని, సహృదయతని, సౌజన్యాన్ని, హృదయమైశాల్యాన్ని సహస్రనకంఠాలతో "సినీవాలి" కావ్యానికి వారు సమకూర్చిన "బాలసాలనాడు" అనే పీఠిక చాటి చెప్తున్నది. అటువంటి ఉన్నతవ్యక్తిముందు తల వంచనివారు ఎవరు? తన నిండైన వ్యక్తిత్వాన్ని రచించిన ప్రతి పంక్తిలోను ప్రకటించిన మేటి రచయిత కాటూరి. మాటల్లోంచి మనిషి కని పిస్తారు. ఆయన్ని ఎరగనివారైనాసరే ఈ పీఠిక చదివి కాటూరి వెంకటేశ్వరరావుగారి ప్రత్యేకత ఏమిటో గుర్తించవచ్చును. సాహిత్యమూ, సౌహిత్యమూ మూర్తీభవించిన అజాతశత్రువు. కనకనే పుట్టని బిడ్డకు పేరుపెట్టినట్టు ఆయన! "నాకు ముందే తెలుసు మరో" అన్నట్లు బాలసాలనాడు నవ్వుతూ ఆశీర్వదించిన ఋషితుల్యుడైన సత్కవి ఆయన. సాహిత్యం ఒక రూపకల్పనగా, రూపాంతర కల్పనగా భావించిన సాధకుడు.

"మనస్సు బ్రహ్మ. అసలు బ్రహ్మకి ఐదు ముఖాలుండేవి. అవి పంచభూతాలకీ ప్రతీకలు. పంచ భూతాలలో సామాన్యలక్షణమైన ప్రతిధ్వనిని కలిగివున్న ఆకాశాన్ని మినహాయించారు. అప్పుడు ఆయన చతుర్ముఖుడై సృష్టిచేయటం మొదలు పెట్టాడు. సృష్టిచేసే మనస్సుకి సరస్వతిని అంటే మాటని ఇచ్చి పరిణయించేటట్లు. ఇదీ సరస్వతీ చతుర్ముఖుల రహస్యం" అని ఆయన ఒక ప్రసంగంలో అవలీలగా వివరించి నప్పుడు ఆ అపూర్వ భావనా వైభవానికి ముగ్ధుడినైపోయాను. ఆయన ఆలోచనకీ ఆవేశాన్నీ సమన్వయించిన మనస్వి.

"కొడుకులులేనివారలకు
కూరిమిబిడ్డవు మాతృహీనులకు
బుడుతలకెల్ల తల్లివయి
పోషణ సేయుము హా యనంగ లే
కడలెడు దీనులన్ మనువు,
మార్పుల కాదరువై భజింపు, మీ
పుడమి దివమ్ము సల్పు మిదె
హా పరమార్థము"...

అని కవిత్వాన్ని మానవత్వంతో సమన్వయించి కరుణాభరణులైన గౌతమ బుద్ధుని, గాంధీ తపస్వినీ మార్గదర్శకులుగా భావించిన ఉత్తమ సాహితీవేత్త, కాటూరి.

అభిసంబోధన పరివర్తం

భిక్షులారా! బోధిసత్త్వుడు విరోధి అయిన మారుణ్ణి హతంచేసి, మిగిలిన శత్రువులను మర్దించి, యుద్ధంలో విజయాన్ని పొంది, ఛత్రధ్వజ పతాకలను ఉన్నతంగా ఎత్తి, కామములవల్లనూ, పాపములవల్లనూ, అకుశలముల వల్లనూ, దూరంగాఉండి, ప్రీతినీ, సుఖాన్నీ, వివేకాన్నీ కలిగించే మొదటి ధ్యానాన్ని పొంది విహరిస్తూ ఉండినాడు. తర్క, విచారణలతోకూడా మనస్సును ప్రసన్నం చేసుకుని సమాధి నిష్ఠతో ప్రీతి సుఖాన్ని పొందే రెండవ ధ్యానాన్ని పొంది విహరిస్తూ ఉండినాడు. అతడు విరాగంవల్ల ప్రీతిని ఉపేక్షించి విహరించసాగినాడు. స్మృతిమంతుడై కాయంవలాలంగా సుఖాన్ని గ్రహిస్తూ ఉండినాడు. అందువల్లనే ఆర్యులు ఉపేక్షకుడూ, స్మృతిమంతుడూ, సుఖవిహారీ అయిన బోధిసత్త్వుడు ప్రీతివిరహితమైన మూడవ ధ్యానాన్ని పొంది విహరిస్తూ ఉన్నట్లు చెప్పుతారు. అతడు సుఖదుఃఖాలకు అతీతుడై సౌమనస్యాన్ని, దౌర్మనస్యాన్నీ, దూరంచేసి, అదుఃఖమూ, అసుఖమూ, ఉపేక్షాస్మృతి పరిశుద్ధమూ, అయిన నాల్గవ ధ్యానాన్ని పొంది విహరిస్తూ ఉండినాడు.

తర్వాత బోధిసత్త్వుడు చిత్తం పరిశుద్ధమూ, పర్యవదాతమూ, ప్రభాస్వరమూ, కామరహితమూ, క్లేశాలు నశించినదీకాగా, మృదువైన కర్మ అనింద్యమైనది ప్రాప్తించగా, రాత్రి మొదటిజాములో దివ్యమైన చక్షుస్సు ఏది జ్ఞానదర్శన విద్యకు ప్రత్యక్షం చేసికొనడానికి మనస్సును నిశ్చయపరచుకున్నాడు. సిద్ధపరచుకున్నాడు కూడా.

బోధిసత్త్వుడు పరిశుద్ధమూ, మనుష్యులకు అతీతమూ అయిన దివ్యచక్షుస్సుతో ప్రాణులను చూస్తూ ఉండినాడు. జారిపోతున్నవారూ జారనివారూ, సువర్ణులూ, దుర్వర్ణులూ, సుగతులూ, దుర్గతులూ, హీనులూ, ప్రణీతులూ, యథాకర్మోపగులూ,అయిన ప్రాణులను తెలుసుకుంటూ వుండినాడు. ఆతని మనస్సులో ఇట్లు తోచినది. "అయ్యో! ఈ సత్త్వాలు దేహంవల్ల పాపులై వుంటూ, వాక్కుచేతను, మనస్సుచేతను, పాపము చేస్తూవుంటే, ఆర్యులకు అపవాదకులయి, మిథ్యాదృష్టి కల్గి మిథ్యాదృష్టివల్లనూ, మిథ్యాకర్మంవల్లనూ, మిథ్యాధర్మాలవల్లనూ, తమశరీరం పతనమై పడిపోగా నరకంలోపడి అపాయాన్ని, దుర్గతినీ, వినిపాతాన్నీ పొందుతున్నారు.

వీరే కాయంవల్ల సుచరితంపొంది, వాజ్మనస్సుల వల్ల సుచరితులయి, ఆర్యులకు అనపవాదకులయి, సమ్యక్‌దృష్టి కలిగి వున్నట్లయితే, ఆ సమ్యక్‌దృష్టి సమ్యక్కర్మ, సమ్యగ్ధర్మాలూ, పొందిన హేతువుల్ల శరీరం పడిపోయినపిదప స్వర్గలోకంలో సుగతిని పొందగల్గుతారు."

ఈ విధంగా బోధిసత్త్వుడు పరిశుద్ధమూ, మనుష్యులకు అతీతమూ అయిన దివ్యచక్షుస్సుతో ప్రాణులను చూస్తూ వుండినాడు. జారిపోతున్నవారూ, జారనివారూ, సువర్ణులూ, దుర్వర్ణులూ, సుగతులూ, దుర్గతులూ, హీనులూ, ప్రణీతులూ, యథాకర్మోపగులూ, అయిన ప్రాణులను చూస్తూ వుండినాడు.

ఓ భిక్షులారా! బోధిసత్త్వుడు ఈవిధంగా రాత్రి మొదటిజాములో విద్యను సాక్షాత్కరింప జేసుకొని, తమస్సును పోగొట్టి, వెలుగును వ్యాపింపచేస్తూ వుండినాడు.

తర్వాత బోధిసత్త్వుడు చిత్తము పరిశుద్ధమూ, పర్యవదాతమూ, ప్రభాస్వరమూ, అనంగనమూ, క్లేశాలునశించి నదీకాగా, మృదువై పకర్మ అనింద్యమైనది ప్రాప్తించగా, రాత్రియందు మధ్యమయామంలో పూర్వనివాసానుస్మృతి జ్ఞాన దర్శన విద్యను సాక్షాత్కరింపజేసుకొనడానికి మనస్సును నిశ్చయపరచుకున్నాడు. సిద్ధపరచుకొన్నాడు కూడా. ఆయన తన యితరసత్త్వముల పూర్వ నివాసాలను స్మరణకు తెచ్చుకుంటూ, వుండినాడు. ఎట్లనగా ఒక జాతినీ,రెండు,మూడు, నాలుగు, ఐదు, పది, ఇరవై, ముప్పయి, నలభై, ఏభై, జన్మలనూ, నూరు, వెయ్యి, లక్ష జన్మలనూ అనేక లక్షల జన్మలనూ, కోట్లు, నూరుకోట్లు, వేలకోట్ల కోట్ల జన్మలనూ, నయుతకోట్ల జాతులనూ, సహస్రకోట్ల జన్మలనూ, అనేక లక్షల కోట్లనూ, నయుత లక్షలకోట్లనూ, సంవర్తకల్పమూ, వివర్తకల్పమూ, సంవర్త వివర్తకల్పమూ, అనేక సంవర్తవివర్త కల్పములు, అయిన జన్మలను స్మరిస్తూ ఉండినాడు. నేను అక్కడ వుట్టినాను, ఈ గోత్రము, ఈ జాతితో పుట్టినాను, ఈ వర్ణము గలవాడను, నా ఆహారం యిట్టిది. ఇంత ఆయుస్సు ఉండినది. ఇట్లే స్థిర స్థితి కలవాడను, ఇటువంటి సుఖాలూ, దుఃఖాలూ కలిగేవి. నేను అక్కడనుంచి చ్యుతుడనయి ఇక్కడికి వచ్చాను." అని ఈ విధంగా తన జన్మల ఉద్దేశములనూ, స్వరూపాదులనూ, స్మరిస్తూ, బోధిసత్త్వుడు ఇతర సత్త్వాల పూర్వ నివాసాలను కూడా అనుస్మరిస్తూ వుండినాడు.

తర్వాత బోధిసత్త్వుడు చిత్తము పరిశుద్ధమూ, పర్యవదాతమూ, ప్రభాస్వరమూ, అనంగనమూ, క్లేశాలు నశించినదీ కాగా, మృదువై, అనింద్యమైన కర్మ ప్రాప్తించగా, రాత్రియందలి చివరి జాములో అరుణోదయ సమయములో నందీముఖ రాత్రితో, దుఃఖసముదయం నశించగా ఆశ్రవక్షయ జ్ఞానవిద్యను సాక్షాత్కరింపజేసుకొనడానికి మనస్సును నిశ్చయపరచుకున్నాడు. సిద్ధంగా ఉంచుకున్నాడు కూడా.

అప్పుడు అతని మనస్సులో ఇలా తోచినది. "అయ్యో! ఎంత కష్టం! ఈ లోకం ఆపదలకు లొంగి ఉన్నది! ఇది పుట్టి శిథిలమయి నశించి, చ్యుతమవుతూ ఉన్నది. అంతేకాని, కేవలమైన, గొప్పదైన యీ దుఃఖస్కంధము నుంచి తప్పించుకొనడం తెలుసుకోలేకున్నది. జరా వ్యాధి మరణాలతో కూడిన యీ మహాదుఃఖస్కంధాన్ని అంతంచేసే క్రియను తెలుసుకోలేకున్నది."

ఇలా ఆలోచించగా, బోధిసత్త్వుని మనస్సులో ఇట్లు తోచినది. "ఏది ఉన్నప్పుడు జరామరణాలు కలుగుతున్నవి ? ఈ జరామరణాలు కలుగడానికి కారణం యేమిటి ?" అని. ఆలోచించగా, అతనికే సమాధానం తోచినది. "జాతి (అంటే జన్మ) ఉన్నప్పుడు జరా మరణాలు కలుగుతూ వున్నవి. జరామరణాలకు అదే కారణం" అని.

ఆ తర్వాత బోధిసత్త్వునికి మళ్ళీ యిలా ప్రశ్న కలిగింది. "ఏది ఉన్నప్పుడు జాతి కలుగుతున్నది ? ఆ జాతికి కారణం ఏమిటి ?" అని. భవం ఉన్నప్పుడు జాతి వుంటుంది. జాతికి భవమే కారణం' అని అతనికే సమాధానం తోచింది.

"దేనివల్ల భవం కలుగుతుంది ? భవానికి కారణం యేమిటి ?" అని అతనికి ప్రశ్న కలిగి ఉపాదానం వల్ల భవం కలుగుతున్నదనీ, భవమునకు ఉపాదానమే కారణ మనీ తోచినది.

తర్వాత బోధిసత్త్వుడికి "ఏది వుంటే ఉపాదానం కలుగుతుంది ? ఈ ఉపాదానానికి కారణం ఏమిటి ?" అనే ప్రశ్న కలిగింది. తృష్ణ ఉంటేనే ఉపాదానం కలుగుతుందనీ, తృష్ణయే ఉపాదానానికి కారణమనీ సమాధానం తోచింది.

ఆ తర్వాత ఏది వున్నప్పుడు తృష్ణ కలుగుతుందనీ, తృష్ణకు కారణం ఏమిటనీ, ప్రశ్న కలుగగా, వేదన ఉన్నప్పుడు తృష్ణ కలుగుతుందనీ, వేదనయే తృష్ణకు కారణమనీ, అతనికే సమాధానం తోచింది.

తర్వాత అతనికి "ఏది వున్నప్పుడు వేదన కలుగుతుంది ? వేదనకు కారణం ఏది ?" అని ప్రశ్న

శ్రీయుతులు :
తిరుమల రామచంద్ర, బులుసు వేంకటరమణయ్య

కలుగగా, స్పర్శం ఉండగా వేదన కలుగుతుంది. వేదన కలుగుటకు స్పర్శయే కారణం" అని సమాధానం తోచింది.

తర్వాత బోధిసత్త్వుడికి ఏది వున్నప్పుడు స్పర్శ కలుగుతుంది? స్పర్శ కలగడానికి కారణం ఏమిటి? అనే ప్రశ్న కలిగి, "షడాయతనం ఉన్నప్పుడు స్పర్శ కలుగుతుంది, షడాయతనమే స్పర్శకు కారణం" అని తోచింది.

తర్వాత "షడాయతనం ఏది వున్నప్పుడు కలుగుతుందనీ, షడాయతనానికి కారణం యేమిటి అనీ, ప్రశ్న కలిగి, వెంటనే నామరూపాలుంటే షడాయతనం కలుగుతుందనీ, నామరూపాలే షడాయతనానికి కారణమనీ తోచినది.

"ఏది వున్నప్పుడు నామరూపాలు కలుగుతాయి ? నామరూపాలు కలుగడానికి కారణం ఏది? అని బోధిసత్త్వునికి తర్వాత ఆలోచన కలిగింది. ఆలోచించగా, విజ్ఞానం ఉన్నప్పుడే నామరూపాలు కలుగుతాయనీ,విజ్ఞానమే నామరూపాలకు కారణమనీ తెలిసింది.

తర్వాత "ఏది వున్నప్పుడు విజ్ఞానం కలుగుతుంది ? విజ్ఞానానికి కారణం ఏమిటి? " అనే ఆలోచన కలిగి "సంస్కారాలు ఉండగా, విజ్ఞానం కలుగుతుంది, సంస్కారాలే విజ్ఞానానికి కారణం" అని తెలిసింది.

తర్వాత అతనికి "ఏది వున్నప్పుడు సంస్కారాలు కలుగుతవి ? సంస్కారాలు కలుగుటకు ఏది కారణం?" అనే ప్రశ్న కలిగింది. దానికి 'అవిద్య ఉన్నప్పుడే సంస్కారాలు కలుగుతాయి. అవిద్యయే సంస్కారములు కలుగుటకు కారణం" అని సమాధానం తోచింది.

ఓ భిక్షులారా! తర్వాత బోధిసత్త్వుడు ఇట్లు నిర్ణయించుకున్నాడు. 'అవిద్య వలన సంస్కారాలు కలుగుతాయి. సంస్కారాలవలన విజ్ఞానమూ, విజ్ఞానంవల్ల నామరూపాలూ, నామరూపాలవల్ల షడాయతనమూ, షడాయతనం వల్ల స్పర్శమూ స్పర్శంవల్ల వేదన, వేదనవల్ల తృష్ణ, తృష్ణవల్ల ఉపాదానమూ, ఉపాదానంవల్ల భవమూ, భవంవల్ల జాతి, జాతివల్ల జరామరణ శోకపరిదేవ దుఃఖ దౌర్మనస్యోపాయాసములు సంభవిస్తున్నవి. ఈవిధంగా కేవలమూ గొప్పది అయిన దుఃఖస్కంధసముదయం ముప్పై ముమ్మాటికి కలుగుతున్నది" అని.

ఈ విధంగా బోధిసత్త్వునికిపూర్వం ఆశ్రుతాలైన ధర్మాలలో మానసిక కారణమైన బహూళీకారమువల్ల జ్ఞానం కలిగినది. చక్షుస్సు, విద్య, భూతి కలిగినవి. మేధ కలిగింది, ప్రజ్ఞ కలిగింది, తేజస్సు ప్రాదుర్భవించినది. ఏది ఉన్నప్పుడు జరామరణములు కలుగవో, దేని నిరోధమువలన జరామరణముల నిరోధం కలుగునో, అది తెలిసినది. జాతి లేకఉన్నప్పుడే జరామరణాలు ఉండవనీ, జాతి నిరోధం వల్లనే జరామరణాలను నిరోధించవచ్చు నని తెలిసింది.

తర్వాత బోధిసత్త్వునికి ఇలా తోచినది. "ఏది లేనప్పుడు జాతి ఉండదు? దేని నిరోధంవల్ల జాతి నిరోధం కలుగుతుంది ?" అని. భవం ఉంటే జాతి కలుగుతుందనీ, భవ నిరోధం వల్లనే జాతి నిరోధం కలుగుతుందనీ సమాధానం తోచింది కూడా.

తర్వాత బోధిసత్త్వుని మనస్సులో తిరిగి "ఏది విస్తారంగా లేకపోతే సంస్కారాలు లేకుండా ఉంటాయో, దేని నిరోధంవల్ల సంస్కార నిరోధం కలుగుతుందో" అని ప్రశ్న కలిగి, అవిద్య లేకపోతే సంస్కారాలు సంభవించవనీ, అవిద్యానిరోధంవల్ల సంస్కార నిరోధం కలుగుతుందనీ, తోచింది. సంస్కార నిరోధంవల్ల విజ్ఞాన నిరోధం మున్నూ, జాతి నిరోధంవల్ల జరామరణ శోక పరిదేవదుఃఖ దౌర్మనస్యోపాయాసములు నిరోధింపబడునని సమాధానం తోచింది. గొప్పదైన యీ దుఃఖస్కంధాన్ని యీవిధంగా నిరోధింపవచ్చునని ఆయన నిశ్చయించినాడు.

ఓ భిక్షులారా ! ఈ విధంగా బోధిసత్త్వునికి పూర్వం ఆశ్రుతాలైన ధర్మాలలో మానసిక కారణమైన బహూళీకారంవల్ల జ్ఞానం కలిగింది. చక్షుస్సు, విద్య, భూతి, కలిగినవి. మేధ, ప్రజ్ఞ, తేజస్సు కలిగినవి. ఓ భిక్షులారా! ఆ సమయంలో నేనే "యథాభూతమైన యిదంతా దుఃఖ' మని తెలుసుకున్నాను. అది ఆశ్రవ (రోష) సముదాయమనీ, ఆశ్రవ నిరోధమనీ, ఆశ్రవ నిరోధగామిని అనీ, యథాభూతమైనదానిని తెలుసుకొన్నాను. ఇది కామాశ్రవము, ఇది భవాశ్రవము, ఇది అవిద్యాశ్రవము, ఇది దృష్ట్యాశ్రవము — ఈ ఆశ్రవాలన్నీ నిరవశేషంగా అరికట్టబడగలవు. ఇక్కడ ఆశ్రవం నిరవశేషంగా అనాభాసమై అస్తమించగలదు. అది అవిద్య — అది అవిద్యా సముదాయం, అది అవిద్యా నిరోధం, అది అవిద్యా నిరోధగామిని, అని యథాభూతంగా తెలుసుకున్నాను. ఇక్కడ అవిద్య అపరిశేషమై అనాభాసమై అస్తమించగలదని, తెలుసుకున్నాను. ఇది సంస్కారాలు, ఇది సంస్కార సముదయం, ఇది సంస్కార నిరోధము, ఇది సంస్కార నిరోధగామిని, అని యథాభూతంగా తెలుసుకున్నాను. ఇది విజ్ఞానమనీ, ఇది విజ్ఞాన సముదయమనీ, ఇది విజ్ఞాన నిరోధమనీ, ఇది విజ్ఞాన నిరోధగామిని అనీ తెలుసుకున్నాను. ఇది నామరూపమనీ, ఇది నామరూపనిరోధమనీ, ఇది నామరూప నిరోధగామిని అనీ తెలుసుకున్నాను. ఇది షడాయతనమనీ, ఇది షడాయతన నిరోధమనీ, ఇది షడాయతన నిరోధగామిని అని, యథాభూతంగా తెలుసుకున్నాను. ఇది స్పర్శమనీ, ఇది స్పర్శసముదాయమని, ఇది స్పర్శ నిరోధమనీ, , ఇది స్పర్శ నిరోధగామిని అనీ, తెలుసుకున్నాను. ఇది వేదన అనీ, ఇది వేదనా సముదాయమనీ, ఇది వేదనా నిరోధమనీ, , ఇది వేదనా నిరోధగామిని అనీ, యథాభూతంగా తెలుసుకున్నాను. ఇది తృష్ణ అనీ, ఇది తృష్ణా సముదయమనీ, ఇది తృష్ణా నిరోధమనీ, ఇది తృష్ణానిరోధగామిని అనీ, యథాభూతంగా తెలుసుకున్నాను. ఇది ఉపాదానము, ఇది ఉపాదాన సముదయము, ఇది ఉపాదాన నిరోధము, ఇది ఉపాదాన నిరోధగామిని అని, యథాభూతంగా తెలుసుకున్నాను. ఇది భవమూ, ఇది భవసముదయము, ఇది భవనిరోధము, ఇది భవ నిరోధగామిని అని యథాభూతంగా తెలుసుకున్నాను. ఇది జాతి, ఇది జాతి సముదయం, ఇది జాతి నిరోధం, ఇది జాతి నిరోధగామిని అని యథాభూతంగా తెలుసుకున్నాను. ఇది జర, ఇది జరాసముదాయం, ఇది జరానిరోధం, ఇది జరానిరోధగామిని అని యథాభూతంగా తెలుసుకున్నాను. ఇది మరణం, ఇది మరణ సముదయం, ఇది మరణ నిరోధం, ఇది మరణ నిరోధగామిని అని యథాభూతంగా తెలుసుకున్నాను. ఇది శోకపరిదేవదుఃఖదౌర్మనస్యోపాయాసాలనీ, ఈవిధంగా ఏక్కువైన యీ దుఃఖస్కంధం సంభవిస్తుందనీ, యీవిధంగా నిరోధం కలుగుతుందనీ, యథాభూతంగా తెలుసుకున్నాను. ఇది దుఃఖమనీ, ఇది దుఃఖ సముదయమనీ, ఇది దుఃఖ నిరోధమనీ, ఇది దుఃఖ నిరోధగామినిఅనీ, యథాభూతంగా తెలుసుకున్నాను."

ఓ భిక్షులారా! ఈ విధంగా బోధిసత్త్వుడు నందీముఖ రాత్రియందు, రాత్రి చివరిజాములో అరుణోదయ సమయంలో—ఒకానొక సత్పురుషుడూ, అతిపురుషుడూ,మహాపురుషుడూ,పురుషర్షభుడూ, పురుషనాగుడూ, పురుషసింహుడూ, పురుషపుంగవుడూ, పురుష శూరుడూ, పురుష ధీరుడూ, పురుషపద్ముడూ,పురుషపుండరీకుడూ, పురుషధౌరేయుడూ, అనుత్తరుడూ, పురుషదమ్యసారథి, అయిన ఆర్యునిచేత జ్ఞానములాగా జ్ఞాతవ్యమూ, బోద్ధవ్యమూ, ప్రాప్తవ్యమూ, ద్రష్టవ్యమూ, సాక్షాత్కారం పొందదగినదీ అయిన సమస్తమునూ, ఏక చిత్తేక్షణసమాయుక్తితో—ప్రజ్ఞతో — అనుత్తరమై సమ్యక్సంబోధిని తెలుసుకొని త్రైవిద్యను పొందినాడు.

ఓ భిక్షులారా! అప్పుడు దేవతలు ఇలా అన్నారు—"ఓ మార్షులారా! భగవానుడైన బోధిసత్త్వుడు సంబుద్ధిని పొందినాడు. పూలవర్షం కురిపించండి"అని. పూర్వబుద్ధులను చూచిన దేవ పుత్రులు కొందరు—అక్కడికివచ్చినవారు "ఓ మార్షులారా! మీరు తొందరపడవద్దు. భగవానుడు నిమిత్తాన్ని ప్రాదుర్భవింపజేసినప్పుడే పుష్పాలను చల్లవలెను. ప్రాచీనులైన— సమ్యక్సంబుద్ధులు కూడా నిమిత్తాన్ని వెల్లడింపజేసి ఉన్నారు."అని అన్నారు.

ఓ భిక్షులారా! ఆ సమయంలో తథాగతుడు దేవపుత్రులు విమతిని పొంది ఉన్నారని తెలుసుకొని, సప్త తాళముల ప్రమాణానికి ఆకాశం పైకి లేచి, అక్కడనుండియే ఈ ఉదానమును వెల్లడించినాడు.

శ్లో "ఛిన్న వర్త్మోపశాంత రజాః
శుష్కా ఆశ్రవా నపునః శ్రవన్తి,
ఛిన్నే వర్త్మని వర్తత
దుఃఖస్యైషోంత ఉచ్యతే.

(నా దారి భిన్నమైనది. రజస్సుశాంతించినది. ఆశ్రవాలు (దుఃఖాలు) శుష్కించినవి. భిన్నమైన మార్గంలో నడవండి. ఇది దుఃఖానికి అంతము.)

తర్వాత ఆ దేవ పుత్రులు దివ్యములైన పుష్పాలను తథాగతునిపైని వర్షించారు. అవి అతని మోకాళ్లవరకు మాత్రమే వెళ్ళగలిగాయి.

ఓ భిక్షులారా! తథాగతుడు సమ్యక్సంబుద్ధిని పొందగా, తమోంధకారం చెదరిపోయింది. తృష్ణ శోధింపబడినది. దృష్టి త్రుంపబడినది. క్లేశాలు క్షోభపడ్డాయి. శల్యాలు తీసివేయ్యబడినవి. గ్రంథి విప్పబడినది. మానధ్వజం పడగొట్టబడినది. ధర్మ ధ్వజం ఎత్తబడినది. అనుశయాలు(ద్వేషాలు)సమసిపోయాయి. ధర్మం యథార్థత అవగతమైనది. ప్రాణికోటి మేల్కొల్పబడింది. ధర్మ ధాతువుపరిజ్ఞాతమైనది. సత్త్వధాతువుపస్థాపించబడినది. సమ్యక్త్వనియతమై నరాశివర్ణింపబడింది. మిథ్యాత్మనియతమైన రాశి వివర్జింపబడింది. అనియతరాశి పరిగ్రహింపబడింది. సత్త్వేంద్రియాలు వ్యవస్థాపింపబడినవి. సత్త్వచరిత్ర పరిజ్ఞాత మైనది. సత్త్వవ్యాధి తెలుసుకొన బడినది. పత్స్యవమున్నాన సిద్ధమైన ఔషధ ప్రయోగం తెలుసుకో బడినది. వైద్య రాజు జన్మించాడు. అతడు సర్వదుఃఖములనుండియు విడుదలను కలిగించేవాడు. నిర్వాణసుఖాన్ని కలిగిస్తాడు. తథాగత మహాధర్మ రాజాసనమైన—ఆయన కూర్చున్నాడు. సమస్తబుద్ధులచేతను అసంభిన్నమైన ధర్మధాతువు వ్యాప్తి చేయించబడినది.

ఓ భిక్షులారా! తథాగతుడు మొదటి వారం దినములు బోధిమండంలోనే కూర్చుండి ఉన్నాడు "ఇక్కడనేనేను అనుత్తరమై సమ్యక్సంబోధిని తెలుసుకున్నాను. జాతి,జరామరణదుఃఖాలు అంతమొందగలవు" అని ఆయన మనస్సులో అనుకొనినాడు.

ఓ భిక్షులారా! బోధిసత్త్వునికి ఆ వెంటనే సర్వజ్ఞత్వం ప్రాప్తించగా, పదిదిక్కులందును, సమస్త లోక ధాతువులందును, సమస్త ప్రాణులకూ తల్క్షణమే పరమ సుఖం అనుభవించినది. సర్వలోక ధాతువులన్నూగొప్ప అవభాసంతో అవభాసించినవి. లోకాంతరికాలయిన అసుములూ, అనుప్పులాలూ, అంధకారాలూ అవభాసించాయి. షడ్వికారమైన ప్రదేశం, దశ దిక్కులలోనూ ఉన్న సర్వలోక ధాతువులూ మిక్కిలి చలించాయి. ఎంతోక్షోభించాయి. ఎంతో ధ్వనించాయి. మిక్కిలి గర్జించాయి. సర్వబుద్ధులున్నూ అభినందించ్చదైన తథాగతునిగురించి సాధువాదాలుపలుకుతూ ఉండినారు. ధర్మవ్యాపనములను సంస్తుతిస్తూండినారు. అవి త్రిసాహస్ర మహాసాహస్రమైన లోకధాతువును అనేక రత్నాలతోకూడిన ఛత్రాలతోకప్పినవి. ఆ రత్నఛత్రాలనుంచి కాంతి జాలాలు వ్యాపించి, ఆ కాంతి జాలాలవల్ల, దశ దిక్కుల లోనూ అప్రమేయంగానూ, అసంఖ్యేయంగానూ ఉన్న లోక ధాతువులు అవభాసింపసాగినవి. పది దిక్కులలోనూ ఉన్న బోధిసత్త్వులూ, దేవపుత్రులున్నూ ఆనంద శబ్దాన్ని ఉచ్చరింపసాగారు. "సత్త్వసండితుడైన బోధిసత్త్వుడు ఉద్భవించాడు. అతడు జ్ఞాన సరస్సులోనిపద్మం. లోక ధర్మాలతోఅనుపలిప్తుడై అయన అవతరించాడు. అంతటనూ మహాకరుణ మేఘాలను కల్పించి, ధర్మమను భువనంపైని వర్షం కురిపిస్తాడు. ఆ ధర్మ వర్షంవల్ల జనులు [illegible] సర్వ కుశల మూలాంకురములు వృద్ధిపొంది, ముక్తి ఫలాలను [illegible] అయున ప్రసాదించును". (సశేషం)

సైనికుని ఉత్తరం

"కరుణశ్రీ"

ఓ నా దేశప్రజలారా!
ఉభయకుశలోపరి.
ఉత్తరం వ్రాస్తున్నా
ఉత్తరం ఇదిగో మరి.

కరాళమృత్యు దంష్ట్రాల
కురాల చాటునుంచి
గంగా యమునా బ్రహ్మపుత్రలు
జన్మించిన చోటునుంచి
ఉత్తరం వ్రాస్తున్నా
ఉత్తరం ఇదిగో మరి.

అత్యంత అమూల్యమైన
మానవత్వాన్ని
ఆమూలాగ్రం నాశనం చెయ్యాలని
ప్రత్యేకం పనికట్టుకున్నారు
పాతకులు

సత్యాన్నీ ప్రేమనీ శ్రద్ధనీ
హత్యచేస్తున్నారు కిరాతకులు.

ఇద్దరినడుమ సరిహద్దులకోసం
గ్రుద్దులాట కానే కాదిది
సమస్త విశ్వశాంతిని
సవాలుచేసే జటిలసమస్య ఇది.

కుక్కల్లా లెక్కచేయరాని
దిక్కులేని చావు చావటమో
జయించి జీవితపరమార్థాన్ని
మహిమాన్వితం చేయటమో
రణంకాదు రణం కాదిది
రామకార్య నిర్వహణం.

బ్రతుకో చావో పవిత్రజాహ్నవీతీరం
స్వామి కార్యనిర్వహణం.
క్షణభంగురం శరీరం.

దేనికిలే పేరు తమ్ముడూ
నే నొక సైనిక వీరుణ్ణి-
దీనురాలైన ఒకానొక
వితంతువు కుమారుణ్ణి-
బ్రతుకు గతుకుల్లో
ప్రాణాలు బిగబట్టుకొని-
అమ్మ పెంచింది నన్ను
అరచేతుల్లో పెట్టుకొని-
కరిగి నీరైన కన్నతల్లి
నిండుగుండెల కన్నీళ్ళతో-
పెరిగి పెద్దయినాను
విరిగిన నిరాశ పొత్తిళ్ళలో.

గ్రామంపేరు ఏమంటున్నావా
భాయీ!
భారతభూమిలోని గ్రామాలన్నీ
ఒకేలా నాకు కనిపిస్తాయి.
సన్నని సందులు సావిళ్ళు
తిన్నని ఎద్దుబండ్లు
కన్నుల విందుచేసే
చిన్నచిన్న పూరిండ్లు-

పైరుపొలాలు, పంటకుప్పెలలు
పసిడికంకుల కళకళలు-
పడుచు లంగా కలంకారీ
అలంకారాల తళతళలు-

సంధ్యారుణ కాంతుల్లో
స్నానంచేస్తూ
'అంబా'అని అరుస్తూ
కోడెదూడను నాకుతున్న
గోమాత కన్నుల మిలమిలలు-

ఈ కందకంలో పడివుండి
ఈరోజుకు మూడురోజులు
రగిలే పొగలు, పగిలే బాంబులు
మండే మంటలు, మృత్యుదేవత
నీలినీడలు పారాడే గుంటలు.

జాముసేపునుంచీ వాతావరణం
కొంచెం శాంతంగానే వున్నది
సైనికులభాషలో శాంతికి
'మరే'సరైన అర్థం ఏ మున్నది ?

ఎవరివో ఆర్తధ్వనులు
చెవులు బ్రద్దలుచేస్తున్నవి
దొంగతోడేళ్ళ రంగు గడ్డాల
బరబరలు వినవస్తున్నవి.

ఎముకలు కొరుక్కుతినే చలిలో
కాళ్ళుచేతులు కొంగర్లుపోతున్నవి
రక్తం గడ్డకట్టింది.
దృష్టి స్తంభించిపోయింది.

ఎదలో వెచ్చవెచ్చగా
మెదలుతూ పదేపదే
గుర్తుకు వస్తున్నవి

మూడాసవున్న కన్నతల్లి
చల్లని మమతా-
అనురాగమయి అర్ధాంగి
తియ్యని అమాయికతా-
పిల్లల కిచకిచలలో
కిలకిలనవ్వే పాలబుగ్గల
చిట్టిబాబు చిన్నారి పెదవులజతా-
ఎదలో వెచ్చవెచ్చగా
మెదలుతూ పదేపదే
గుర్తుకు వస్తున్నవి.

కనిపిస్తున్నవి అవిగో
అమ్మ కనికరపు కళ్ళు
జలజల కారుతున్నవి
సులివెచ్చని కన్నీళ్ళు
వ్రీల్లిపోతున్నవి గుండెలు
తడిసి ముద్దైనవి చెక్కిళ్ళు.

ప్రక్కనున్న పంచాయతీ రేడియో
ఒక్కడే ఆమెకు తోడు
అక్కడే తుక్కుమంచంలో
అమ్మ పడుకున్నది నేడు
మింటి ముంగిట్లో మిలమిల
మెరుస్తున్న
ఒకే ఒక నక్షత్రంవైపు
అదేపనిగా పరుగిడుతున్నది
అమ్మ చూపు-
ఎవరైనా చెప్పండి అమ్మకు
ధైర్యంగా వుండమని
నా శిరస్సుపై ఆమె
ఆశీస్సులు కురుస్తుండమని.

అమ్మా! నీవు నిబ్బరంగా వుండు
నీ పేరు తలుచుకుంటూ నేను
ముందుకు నడుస్తున్నాను.
నరుతకండలు కొరుక్కుతినే
రక్కసిగ్రద్దల డొక్కలు
చించుతున్నాను

బండలమీద బాది
ముక్కలు ముక్కలు చేస్తున్నాను.
ధన్యమైన నీ స్తన్యంమీద
ఒట్టుపెట్టుకొని
గట్టిగా చెపుతున్నాను తల్లీ!
'వీరమాత' అనే బిరుదం
నీ మెడలో హారంగా అలంకరిస్తాను.

రణరంగంనుంచి తిరిగి
ఇంటికి రాగలిగితే-
నీకాళ్ళు కళ్ళకద్దుకొని
నీచేతులు ముద్దుగొని
నీ పాదధూళి మౌళిపై
పులుముకొని పులకించిపోతాను.

లేదా తల్లీ!
కన్నతల్లి గౌరవానికిమాత్రం
కళంకం తీసుకురాను.
ఎవరు నీవు?
అమ్మప్రక్క నిలుచుండి
అశ్రువులు రాలుస్తున్నావు?
ఎందు కలా వెక్కివెక్కిఏడుస్తావు?
క్షణక్షణం కరిగిపోతూ
జ్వలించే మైనపువత్తిలా-
ఝుంఝూమారుతానికి
చలించే రావాకుల గుత్తిలా-
దురంత దుర్దినం దురా
క్రమణలో నిరాశచెందకు.
నిరంత నిస్పృహతో కుందకు.
నిబ్బరం గోల్పోకు
చింతాక్రాంతురాలివి కాకు.
మంగళమయమైన ఈ సమయంలో
అమంగళంగా అశ్రుత రంగాలు
పొంగి పొరలనీకు
ఇది పూజాసమయం - వేళయింది
జగజ్జనని కాళికాదేవి
ఆలయంతలుపు తెరువబడింది
అగరుధూపం అక్షతలూ తీసుకురా-
అసృక్ బిందుల చిందులతో
తడిసి వికసించిన
అరుణకమలాలు కోసుకురా-
కా దిది ఒకరిద్దరి సంగతి
యావద్దేశానికి సంభవించింది
విపరీత విపత్కర పరిస్థితి
పందలు వేలు వీరసైనికులు
నావంటివారు
పందెం వేసుకొని ముందుకు వచ్చి
పడుతున్నారు

పవిత్ర కర్తవ్య మహాయజ్ఞంలో
ప్రాణాలు ఆహుతి
చెయ్యబోతున్నారు
పరమోత్కృష్టమైన ఇటువంటి
అదృష్టం
బ్రతుకులో ప్రాప్తించటం
ఎంతోకష్టం

అదేదో ఆవేదన గుబగుబ
లాడుతున్నది గుండెలసందున-
ప్రాణం పోయేముందు
ఒక్కమాటు నిన్ను చూడాలి-
పసుపు కుంకుమల బంగారుకాంతి
కెరటాలలో స్నానమాడాలి
ఆలోచనకు సమయంలేదు
ఆత్మార్పణానికి వేళయింది.
విశాలభారత విమోచన
వీరదుందుభి మ్రోగింది
విజయోత్సవం సాగింది.

ఏమాత్రం నీకు నామీద
ప్రేమవున్నా
ఈమాత్రం తప్పకుండా చెయ్యాలి
మన బిడ్డల మనస్సులో
దిక్కులేని వార మనే
దీనభావం తీసెయ్యాలి
వాళ్ళకు ఆత్మగౌరవం
నూరిపొయ్యాలి
వాళ్ళు పెద్దవాళ్ళయి సగర్వంగా
తలెత్తుకు తిరగాలి
వాళ్ళ నాన్నపేరు తలుచుకొని
వాళ్ళదేహాలు నిలువునా
పులకించాలి.

కరుణామయీ! కనీళ్ళుతుడుచుకో.
దుఃఖం దిగమ్రింగు
కర్తవ్య నిర్వహణం - ఇది
కఠోరపరీక్షాక్షణం
ఇంకేమీ అనుమానంలేదు.

నారీజీవనం నాటికి నేటికి
ఇలాగే నడిచిపోతున్నది-
గుండెల్లో మండే దుఃఖ
జ్వాలలు భరించుతూ-
పెదవులపై చిరునవ్వులు
చిందించుతూ-

పౌరుషపూర్ణమైన నా
ప్రతిజ్ఞకు హారతిపట్టు-
పసుపు నిలబెట్టు - భారత
వీరగౌరవానికి జేకొట్టు-

నీ కన్నబిడ్డలకు నిప్పుతో
చెలగాటం నేర్పు-
భావిభారత సంతానానికి మనం
పంచియిచ్చే బహుమానం-
త్రివేణియై ప్రవహించే
శౌర్యం ధైర్యం బలిదానం,

వస్తాను - వస్తాను
తప్పకుండా వచ్చేస్తాను
మువ్వన్నెల విజయపతాకంలా
నవ్వుతూ ఎగిరివస్తాను.

గాండీవధరుని నరుని ప్రతిజ్ఞ
తాండవిస్తున్నది నాజిహ్వాగ్రాన
ఇక లేదు తిరోగమనం
సాగింది పురోగమనం.

తెస్తాను - తెస్తాను
ముమ్మాటికి తెస్తాను
విలువైన విజయోపహారం
తీసుకు వస్తాను
దురాక్రమితమైన దేశగౌరవానికి
విముక్తిగీతం ఆలపిస్తాను.
ఇదుగో ఇప్పుడు
జ్వలించిపోతున్నాను
హిమాచ్ఛాదిత శిఖరాలమీద
దేదీప్యమానంగా
ప్రజ్వలించుతున్నాను
క్రమ్మిన అమావాస్య
చిమ్మచీకట్లను చీల్చివేస్తున్నాను
అచంచల సౌభాగ్యవతి
అమరభారతి అఖండజ్యోతికి
వేడినెత్తురు - అక్షయమైన
ఆజ్యంగా, అమోఘమైన
అర్ఘ్యంగా అర్పిస్తున్నాను.

[ఆలిండియా రేడియోవారి సౌజన్యంతో]

హిందీ మూలం: శ్రీ శివమంగళ్ సింహ 'సుమన్'

కవితా రసపు జల్లుతో గౌతమీతీర
దేశవైభవము చిప్పిల్లజేసిన

శ్రీనాథకవి

"గౌతమీగంగ ముత్యాల కంఠమాల" అని జాతీయత వెల్లివిరిసిన కమ్మని గాత్రముతో కవిసార్వభౌముడు కాశీఖండమున గానము చేసినాడు. కర్ణాట గ్రామ మథిజన మైనా, పాకనాటిలో బందుగులతో విందు లారగించినా, పలనాటిసీమ పర్యటనలోని అనుభవాలను సందర్భ సుభగంగా వర్ణించినా, కొండవీటి రెడ్డిరాజుల కొలువులో కవితాపీఠ మధిష్ఠించినా, ఆన వేమారెడ్డి కొలువుచవికెలో పండిత పరీక్షలు సేయు విద్యా పరీక్షాధికారి యయినా ఆ మహాకవికి గోదావరీనదీమతల్లిపై—తన్మండలాంతర్గత క్షేత్రరాజములపై — ప్రజలపై — పైరు పంటలపై—పరిమళోద్గార పవనాలతో కూడిన యుపవనాలపై ప్రగాఢమైన యభిమానము ఎల్లెడల చిప్పిల్లినట్లు, ఆతని కృతులు చెప్పుచున్నవి. ఆచార్య శ్రీ పింగళి లక్ష్మీకాంతంగారన్నట్లు "గోదావరీమండలమునందలి నదులను,

విద్వాన్ పోచిరాజు శేషగిరిరావు

పర్వతములను, గుళ్ళను, గోపురములను, వనములను,ఆరామములను, క్షేత్రములను,తీర్థములను పద్యకుసుమములతో పూజించిన దేశభక్తుడు శ్రీనాథుడు. బెండపూడి అన్నామాత్యునితోగల చుట్టరికము,నెయ్యము,తియ్యములతోపెంపిరగా సాహిత్య గౌతమీ తీరస్థరాజమహేంద్రవరమును చేరినాడు.

రాజమహేంద్రవరము

అవి గౌతమీ తటమున శ్రీ కంఠచరణ సేవాలాలసుడైన వీరభద్రారెడ్డి చల్లని యేలుబడిసాగిన పున్నెపునాళ్ళు. రెడ్డిమన్నీల పాలనలో బ్రాహ్మణోత్తములు అగ్రహారములతో దర్పవెట్టిడి వెళ్ళ మాణిక్యాంగుళీయకములు, సిగలయందు క్రొత్తవైన చెంగల్వవిరులు, జందెముల సరసను ముత్తియముల హారములు, ఇండ్లయందు వెండిబంగారముల తడబడుచుండ వర్తిల్లినారట! ఆంధ్ర సాహితీరమకు వెలలేని తొడవులు కూర్చిన దొడ్డ ప్రభువులు రెడ్డిభూపతులు. వారు షష్ఠాంశవసూళ్ళధురంధరులు. ఆ వీరభద్రభూపతికర్పూరి, పన్నీరు, కర్పూరము, సంకుమదము మెదిపిన జలముతో వసంతంబాడెడివాడట! రాజమహేంద్రవరము రాజధానిగా విక్రమస్ఫురణతో నాత డేలినట్లు కవిరాజు వాణి. గౌతమీతీరమున సాంద్రవిభవముతోనున్న రాజమహేంద్రవరమును కాశీఖండమున కవి యిట్లభివర్ణించినాడు:

సీ. ఉండు నే వీట మార్కండేయ మునినాథ
సజ్జ లింగ మనంగళాసనుండు
ప్రవహించు నే వీట పశ్చిమప్రాకార
మొరసి గంగమ్మ సాగరవుకొమ్మ
యావిర్భవించినా డే వీటి కోటలో
బలభేది మదన గోపాల మూర్తి
పాలించు నే వీట ప్రాగుదక్కోణంబు
నుమకోటి శ్రీ మల్ల గూరి శక్తి
. . .
సాంద్రవిభవంబు "రాజమహేంద్రవరము."

గోదావరినది కవికొకచో మంగళోత్తుంగగా,వేరొకచో సముద్రుని వలపుటెల్లాలుగా, ఇంకొకచో గద్దనదనత్ గోదావరీవార్ధిహరిగా, మరియొకచో మంచి ముత్యాలపేరుగా దర్శన మిచ్చినది.

సాహిత్య సౌష్ఠవ కారణములెల్ల శ్రీనాథునకు రాజమహేంద్రవరముననే సమకూరినట్లు కాశీఖండమున దెల్పుకొన్నాడు. కావున గోదావరీ మండలాభిమానము పెల్లుబుకునట్లు విద్యావినోదులయిన రెడ్డిభూపతుల యాస్థానమున తన కవితా విభవమును వెలయించినాడు. మా గురుదేవులు పూజ్యులు శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రి గారు "భీమఖండము గోదావరీతీరదేశ దివ్యవైభవ వర్ణనమనదగినది"అన్నారు మణిపూసవంటిమాట. రాజమహేంద్రవరపు వీరభద్రారెడ్డి విద్వాంసుడు శ్రీనాథుడు. ఆతనితో రాచమర్యాదలతో వల్లకిలో భీమయదేవుని సదనవాటియైన దక్షవాటికి, కోటిపల్లికి, భువనసారమయిన పీఠికాపురమునకు, తెలుంగులకు వైకుంఠమయిన సర్పవరమునకు, ఓడూరునకు, పట్టిసమునకు, బ్రహ్మసంవేద్యమునకు, వాతాపేశ్వరమునకు, పలివెలకు, కుండలేశ్వరమునకు దైవదర్శనాభినివేశముతో నేగియుండు ననుటలో విప్రతిపత్తి లేదు. పుణ్యతీర్థగమనానుభవము లుటంకించుటకు చక్కనియనువైన యవకాశము గల కావ్యము భీమఖండము. వ్యాసునిరాక యను వ్యాజమున శ్రీనాథుడు స్వీయానుభవములను చెప్పినట్లు తోచును. కావుననే కవి ఆత్మీయతాముద్రయుం దెల్లడల కొట్టవచ్చినట్లు ప్రస్ఫుటముగా కానవగును. అందు మూలముననే పుట్టురత్నమైన సంస్కృత భీమఖండము తెలుగున నవనాదితమై ధారధళ్యములతో సానలు దీరిన జాతిరత్నమై మెరుగులు గ్రక్కినది.

దాక్షారామము

భీమఖండమునకు రసవత్ కవితా కళాఖండము. గోదావరీ వర్ణనాభాండారము. దాక్షారామము కేంద్రముగా గోదావరీ తీరదేశమంతయు నయనాభిరామముగా నభివర్ణించినాడు. భోగవిశేషప్రవాయుని దక్షారామము. అది భీమయదేవుని నగరు. శివ సౌందర్య వర్ణనా వివశుడై దక్షిణకాశి దాక్షారామమును పొంగులెత్తిన భక్తితో వర్ణించినాడు. ఈశ్వరార్చనకళాశాలి శ్రీనాథుడు.

పర్యంత మందార పారిజాతకవని
రమమాణ నిర్ఝరీ సముదయములు
కాపుచేను సహస్ర కఠిన రంభా టంక
దళన దంతురిత రథ్యాముఖంబు.
. . .

వసుమతి నూపురము 'దక్షవాటి పురము.' పుడమిచేడియ కాలికి కైసేసికొన్న యందెవలె నున్నదట దక్షవాటి! అందలి సానులు అప్సరశ్చంద్రముఖులు. ఆ విలాసినీవతుల నుదుటితో బోలలేక,సిగ్గుతో చివికి శివుని జటాజూటము నందున్న గంగోదకములలో చందురుడుమునిగినాడట. ఎంత రమణీయమైన యూహ! వారు మన్మథుని గెల్చిన భీమనాథుని గెలిపింపవలయునట! ఇదివారి సౌందర్యమునకు పతాకాన్వయి. క్రొత్తపుష్పముల కంచుకంప [illegible] పూల వాసనల [illegible] ఎందు కేదారక్షేత్రములతో, చెరకుతోటలతో నున్న యా ప్రదేశము ప్రకృతికాంతాసాక్షాత్కారమా యనునట్లొప్పారును.

పీఠికాపురము

శ్రీనాథుని వాక్కులో "భువనసార మనదగినది పీఠికాపురవరము." పాటలపుష్పవ్రుముం, మొగలి పూరేకుల పరిమళముతో చిరంతనము గుబాళించుచుండునట! దాని ప్రక్కగా ప్రవహించునది 'ఏలేరు.' ఆ పుడమిసతి యలంకరించుకొన్న ముత్యాలపేరువలె నున్నది."ఏ పట్టణము ప్రోల నేలేరు ప్రవహించు పృథివికి ముత్యాల పేరువోలె" అనినాడు శ్రీనాథుడు. దానినుండి పాయలు పాయలై వచ్చుచున్న పంటకాల్వలు బోరగిలపెట్టిన కొబ్బరియాకు గాడులనుండి పారు నీటిపాటలకలవలె నున్నవి. భువనాభిరామములైన పొలాలు ఇరుగారును పండు ప్రసంగు ధాన్యపు వేలతో,వేరుపనస పండుల తావులతో, పొకపూల వాసనలను పుక్కిలించు వింధ్యాద్రివాయువులతో పొదలుచున్నవి.

సీ. ఏ పేట విరినీట నిరుగారునుం బండు
బ్రాసంగు వరికేను పసిడివాయ
పరిపాకమున వేరుపనసపండుల తావి
యుంపెందిరములకు విందుసేయు
వేకొక పొంపొరు వింధ్యాద్రి పవనంబు
పొకపు వ్రలతా పుక్కిలింప
వేశ్యవాటికలందు విహరించు వలరాజు
ననయంబు చెఱుకువిల్లును ధరింప
. . .
పావల విపణుల్ల "పీఠికా పురవరంబు"

అచ్చటి పచ్చికూరలే తెరచునంత పసందుగా మెచ్చినాడు భోజన రసికుడు. వనదేవత విలాసము కొఱకై దేశవికొన్న వినయక్రమ యన్నట్లు కమనీయముగా నుత్ప్రేక్షించినాడు ఆరటియాకును.

సీ. త్రపుస పుష్పవ్రతామత్కల్ప వటోలికా
కారవేల్లి కూశ్మాకములతోడ
కూశ్మాండ వృంతాక కోశాత కీంచికా
కాయమాన కదంబకములతోడ
. . .
రాజనలతోడ శృంగబేరములతోడ
చిరుగడపు బెండలములతోడ జేమతోడ
నొప్పు నాలుగు పొలములం దువవనములు
భువనసారము పీఠికాపురవరంబు.

అచ్చటి కుక్కుటేశ్వరునకు, హుంకారిణీదేవికి, కుంతీమాధవునకు, పీఠాంబికకు చేతులెత్తి మ్రొక్కినాడు కవిరాజు.

కుమారారామము

పంచారామములలో ప్రసిద్ధికెక్కినది కుమారారామము(నేటి వ్యవహారనామము సామర్లకోట). అది శాక్యుడైన చళుక్య భీమేశ్వరుడు నెలకొన్నచోటు, కుమారారామమున నీవినవనములు కొమరేటిలో విచ్చిన కలువల సురభిళమును నవదరించు కొన్నవి. కొబ్బరితోటలలో నవ్వుకే మొగ్గలు విచ్చిన క్రొత్తకుసుమములకు కన్నెరికము విడుకొలిపినవి. అచ్చరల విలాస భవనములలోని చంద్రకాంత మణులతో నిర్మింపబడిన గవాక్షములనుండి వెలికి జొచ్చి వారిశ్రమను దొలగించినవి. భీమేశ్వరుని కంఠాభరణములైన సర్పహారములకు భుక్తి పెట్టినవి. రాజ నారాయణస్వామి యూరేగిమునైన్న గరుత్మంతునకు నాట్యమును నేర్పినవి.

సీ. కొమరేటి కల్యాణ కమల షండంబులు
సౌరభ భారంబు నవదరించి
నారికేళాటవీ నవపుష్పవాటికా
విరతి కన్నెరికంబు విడుకొల్పి
అప్సరఃకాంతా విహారహాటక హర్మ్య
శశికాంతమణి గవాక్షముల దూటి
భీమనాయక దేవు పేరురంబున గాలు
భుజగ హారములకు భుక్తి వెట్టి
రాజనారాయణస్వామి రథ్య భవన
తార్క్ష్యకేతనపటికి నర్తనము గఱపి
పొలసె నధ్వపరిశ్రాంతి పాపవసంత
మానివరులపై కుమార వనానిలములు.
భీమ. 2 ఆ. 62 పద్య.

సర్పవరము

భావనారాయణస్వామి లోచనోత్సవ మొదవించు మూర్తి,తెలుగునేల పాలిటి వైకుంఠము సర్పవరము. వైష్ణవోత్తములైన పరమభాగవతుల సాత్త్వికగోష్ఠికి వెలియైనయుల్ల లేదట! దాని కిట్లంజలించినాడు.

గీ. వరమగీర్వాణయాగ వైభవము నెలపు
నిఖిలకల్యాణగుణకేళి నిలయ మనగ
దివ్యముల నూట యెనిమిది తిర్పతులకు
బరమపదమైన శ్రీసర్పవరమునందు.
భీమ. 2 ఆ. 66 ప.

అనంతరము 'సంపర'లోని బిల్వవనాంతరమున దలి ముక్తీశ్వరుని కొలువగానేగినాడు. [illegible] పలివెలను, భక్తి పురస్సరముగా వర్ణించినాడు. విమర్శ విశారదులైన శ్రీ [illegible] శాస్త్రిగారిట్లభిప్రాయపడినారు:"శ్రీనాథు డాయా ప్రదేశములలో గానవచ్చిన విశేషములను స్వయముగ కనుగొని, తాను చూచిన వానిని కథానాయకములుగా నొనర్చి, యానాటి విషయములన్నిటిని పాఠకుల కన్నులయెదుట బెట్టినాడు." ఇది సత్యభాషణము. నిజమునకు భీమఖండము కళామహితమైన గోదావరీతీర దేశ భౌగోళికచిత్రము.

గోదావరీ వేణీకలు

గోదావరినది యుపశాఖలైన వృద్ధగంగ, ఏలానది, తుల్యభాగ, సప్తగోదావరము, తత్తీరోద్యానముల వైభవమును జాది కవిరాజు కైవోడ్చినాడు.

సీ. ఒకచోట కోటీశ్వర్యుడురాజకోటీర
విభ్రాజితోత్తుంగ 'వృద్ధగంగ'
యొకచోట, భీమాబ్ధి కోల్పతత్సనభరా
స్ఫాలజర్జరిత కల్లోల 'యేల'
యొకచోట బహుళ నక్రకులశీరపాకీన
తోయగర్వాఢ్యతో 'తుల్యభాగ'
యొకచోట సప్తర్షినికరసం సేవితాం
తరము శ్రీ సప్తగోదావరంబు
నవము నాగరఖండ సిద్ధాంతజాతి
నాగవల్లీ నవప్రాంత భూగభంత
సంకీర్ణోద్యాన వాటికా ఖండ విభవ
ప్రాంత [illegible] భీమమండలి క్షేత్రతతులకు
3 ఆ. 10 ప.

(మిగతా 9 వ పేజీలో)

తారాబలం-చంద్రబలం

10—2—1963 మొదలు 16—2—1963 వరకు

గ్రహస్థితి

కర్కాటకంలో కుజ రాహువులు, ధనుస్సులో శుక్రుడు, మకరకుంభాలలో సూర్యుడు,మకరంలో శని బుధ కేతువులు, కుంభంలో గురుడు. సింహ కన్య తుల వృశ్చికాలలో చంద్రుడు.

వ్యాపార భవిష్యత్తు :

ప్రత్తి, నూలు వస్త్రములు—తేజీ, నూనె విత్తనములు—మందీ, వనస్పు— నిలుకడ.

మేషం

(అశ్వని, భరణి, కృత్తిక 1 పా.)

మంచిరోజులు వచ్చాయి.అభివృద్ధి మార్గాలలో మీ యోచనలు ఫలిస్తాయి. గౌరవంతోబాటు వస్తు, వాహన, సంపదలు అభివృద్ధి చెందుతవి. నూతన నిర్మాణాది శుభ కార్యములు సుముఖంగా నెరవేరుతవి. ఉద్యోగాభివృద్ధియును, వర్తక మూలక ధనలాభమును, గొప్పవారి స్నేహం, లాభ దాయకమగుప్రయాణం. కళత్రపుత్ర సౌఖ్యం మొదలగు శుభములుసమకూరుతవి. విద్యార్థులకు విజయవార్తలు అందుతవి. 14, 15 తేదీలలో మాతృస్నేహం, వ్యాపార లాభం.

వృషభం

(కృత్తిక 2, 3, 4పా., రోహిణి.,మృగ.1, 2 పా.)

ఏవిషయంలోనైనా సాహసప్రయత్నలోపమేకాని,ఫలించకపోవటమంటూఉండదు. వృత్తికి సంబంధించిన విషయంలో మీ ఆశయమునకు తగిన అవకాశములు, గౌరవము లభిస్తవి. అంతస్తు ఆదాయముకూడా పెరిగే సమయం. ఈ రాశిలో జన్మించిన కవులకు గాయకులకుఈ సమయంలో గౌరవ సన్మానములు, ప్రభుత్వ వర్గంలో స్థానంలభిస్తవి. వ్యాపార పరిస్థితులు అభివృద్ధి మార్గాలలో ముందుకు సాగుతవి. స్పెక్యులేషన్ మాత్రం ఫలించదు. శుభ పుణ్యకార్యాలోచనలు సుముఖంగా కలిసివస్తవి.సమయంలో బంధు మిత్రులకు సాయపడ కలుగుతారు.

మిథునం

(మృగ. 3, 4,పా., ఆర్ద్ర, పున. 1, 2, 3 పా.)

అలవాటైన ఆటంకాలకు, అశుభంగాలకు అసంతృప్తిచెందక, వృత్తి వ్యాపారాలలో విధానంగా ముందుకు పోకలుగుతారు. ఈ వారంలో మీశ్రమ ఫలించి, ధన సంబంధమైన అవసరములు గడుస్తవి. గౌరవం దక్కుతుంది. మీ కష్టసుఖాలలో పాల్గొని చేయూతనిచ్చే స్నేహం లభిస్తుంది. సంతాన వంశ సుఖ సంతోషాలు లభిస్తవి. శుభ, పుణ్య కార్యాలోచనలు సుముఖంగా కలిసివస్తవి. శుభ వార్తలుతెలుస్తవి. సోదరులకు మేలుజరుగుతుంది. శుభదాయకమగు ప్రయాణం, వ్యవహార జయం మొదలగు శుభములు సమకూరుతవి.

కర్కాటకం

(పునర్వసు 4 పా. పుష్యమి, ఆశ్లేష)

వ్యవహార రంగంలో పోటీ తీవ్రంగాఉంటుంది. కుటుంబంలో ప్రాధాన్యతనివ్వక పరిస్థితుల ననుసరించి ముందుకు సాగాలి. మీ బుద్ధిబలంతో ప్రతికూల భావం కల కొందరిని వశపరచుకొని మీ ఆశయాన్ని సాధిస్తారు. ఉద్యోగ, వ్యాపారాలలో ప్రతిబంధకములు తొలగి ముందుకు పోగల అవకాశము లేర్పడుతవి. వ్యావహారిక, వ్యాపార రంగాలలో మీ డబ్బు అధికంగా వ్యయమవుతుంది. అవసరము లట్టే అప్పులు పెరుగుతవి. కుటుంబంలో శుభ కార్యాలుగూర్చి ప్రయాణాలు సాగుతవి. 12, 13 తేదీలలో కార్యసిద్ధి, ధనలాభం.

సింహం

(మఖ, పుబ్బ, ఉత్తర 1 పా.)

ప్రతిబంధకములు తొలగి మార్గం సుముఖంగా ఉంటుంది. కష్టసుఖాలలో మిమ్ములను అనుసరించి ఆదుకోగలస్నేహం లభిస్తుంది. మధ్య వర్తుల పై యుక్తిగా వ్యావహారికచిక్కులు ఒకదారికి వచ్చి మనశ్శాంతి లభిస్తుంది. వ్యాపార రంగంలో మీ పెట్టుబడులతో విశేషభవించి ముందుకు నడిపించగల భాగస్థులు తటస్థ పడుతారు. వ్యాపారాభివృద్ధి నిమిత్తం దూరపు ప్రయాణాలు సంభవిస్తవి. ఉద్యోగములలో అధికారుల ఆదరణలభించి అనుకూలమార్పులు వస్తవి. కుటుంబంలో సుఖ సంతోష కార్యాలు నెరవేరుతవి. శుభములుగూర్చి ప్రయాణాలు సాగుతవి. 14, 15 తేదీలలో శుభ వార్తాది శ్రవణం. ఉత్సాహం.

కన్య

ఉ.ష 2,3,4 పా., హస్త, చిత్త 1,2 పా.

ధర్మప్రవృత్తి, ధర్మకార్యాచరణ అభివృద్ధి అవుతుంది. వివిధ రూపాలలో మీ విజ్ఞత స్ఫుటపడుచు సంఘములో గౌరవం చేకూరుస్తుంది. వ్యవహారిక, రాజకీయ రంగాలలో విజయంసాధిస్తారు. అధికారులతో రాజీపనులు అనుకూలంగా నెరవేరుతవి. నూతనోద్యోగములు ప్రాప్తిస్తవి. వృత్తిలో క్రమాభివృద్ధి కనుపిస్తుంది. ఆస్తికి సంబంధించిన పనులు, నూతన నిర్మాణాది కార్యప్రణాళికలు అనుకూలంగా ముందుకు సాగుతవి. బంధుమిత్రులంతో కలిసి శుభ సంతోష కార్యాలలో పాల్గొంటారు. 12, 13 తేదీలలో గౌరవ ప్రాప్తి, సంతోషం.

తుల

(చిత్త 3, 4 పా., స్వాతి, విశా. 1, 2, 3 పా.)

బుద్ధిబలంతో అన్నిరంగాలలోను ముందుకు పోకలుగుతారు. ఆదాయాభివృద్ధి నిమిత్తం నూతన మార్గాలలో మీకార్యకలాపాలు ఉత్సాహంగా ముందుకు సాగుతవి. వృత్తివ్యాపారాలలో అనుకూలత, అభివృద్ధి, కనుపిస్తుంది. ఆర్థికస్థితియనుకూలంత మెరుగ్గా ఉంటుంది. వస్తువాహన సంపదలభివృద్ధి చెందుతవి. వ్యావహారికవిషయాలలో కొలది అనుకూలత. అధికారుల ఆదరణ లభిస్తుంది. ద్వేష భావం తొలగి బంధు వర్గంలో పూజ్యత లభిస్తుంది. సజ్జన సాంగత్యం, సంఘంలో గౌరవం ప్రాప్తిస్తవి. 14, 15 తేదీలలో యత్న కార్యానుకూలం, గౌరవం.

వృశ్చికం

(విశాఖ 4 పా., అనూరాధ, జ్యేష్ఠ)

అన్నివిధాల ప్రోత్సాహంగా ఉంటుంది. అనాయాసంగా యత్నకార్యములు సమకూరు చుంటవి. వ్యాపార వృద్ధి, వారసత్వలాభము, ఆకస్మిక ధనప్రాప్తి. వ్యవహారజయము మొదలగు శుభములు సమకూరుతవి. ఉద్యోగ వ్యాపారాలలో గౌరవంతోబాటు ఆదాయమును కలిసివస్తుంది.నూతన నిర్మాణాది శుభకార్యములు సుముఖంగా నెరవేరుతవి. వృత్తివిద్యలలో మీ సమర్థతకుతగిన అవకాశములు, ప్రభుత్వాదరణ లభిస్తవి. శుభ సంతోష కార్యాలలో పాల్గొంటారు. 12,13 తేదీలలో వ్యవహారజయం.

ధనుస్సు

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా.)

మీ ఆలోచనలకు పరిస్థితులు అనుకూలించి తలచిన పనులు జయప్రదంగా నెరవేరుతవి. వ్యావహారిక రాజకీయ రంగాలలో మీమాటకు ఎదురుండదు. ఉద్యోగంలో రావలసిన [illegible] లభిస్తవి. వ్యాపారంలో [illegible] అభివృద్ధి మార్గాలలో [illegible]. బంధుమిత్రులతో కలిసి శుభసంతోషకార్యాలలో పాల్గొంటారు. 10, 11 తేదీలలో మిత్రలాభం.

మకరం

(ఉత్తరాషాఢ 2,3,4 పా., శ్రవణం, ధనిష్ఠ 1, 2 పా.)

ఉత్సాహపూర్ణ ఉత్సాహం కలిగే సమయంలో వుంటారు. ఆదాయము తగినట్లు, ఆర్థిక అనారోగ్య సమస్యలు ఏదోరూపంలో మీకార్య క్రమాలకు అడ్డువస్తూనే ఉంటవి. వృత్తివ్యాపారాలలో మీ శ్రమ కొంత ఫలించినా ఫలితం సామాన్యమే. అయితే గౌరవ ప్రతిపత్తికు మాత్రం ఎట్టి న్యూనతా సంభవించదు. బంధుమిత్రులరాకపోకలతో ఖర్చులు భారం పెరుగుతుంది. భూ, గృహ వసతులనుండి కొంతరికి ఆదాయము లభిస్తుంది. కుటుంబంలో శుభ పుణ్యకార్యాలు నెరవేరుతవి.

కుంభం

(ధనిష్ఠ 3,4 పా., శత., పూ.భా. 1,2,3పా.)

స్వంతపనులు ఎలాఉన్నా బంధు మిత్రులకు ఉపకారూపంలో సాయపడుతుంటారు. పదుగురు మీ గొప్పతనాన్నిగూర్చి చెప్పుకుంటారు. సాహితీ మార్గాలలో గౌరవ ధనలాభములు సమకూరుతవి. వృత్తి వ్యాపారాలలో నిలుకడ చిక్కి ముందుకు పోగల అవకాశములు లభిస్తవి. స్పెక్యులేషన్ మాత్రం ఫలించదు. ఆదాయం పెద్దగా పెరుగక పోయినా అవసరములకు లోటుండదు. సజ్జన సాంగత్యం సాహిత్య గోష్ఠులతో సుఖంగా కాలం సాగిపోతుంది. 10, 11 తేదీలలో ప్రయాణం ధనలాభం.

మీనం

(పూర్వాభాద్ర 4 పా., ఉత్తరాభాద్ర, రేవతి)

ముందుగా మీశక్తిని అవకాశమును చూచుకొనకుండా శక్తికి మించిన కార్యాలను తలపెట్టకండి. మిత్రుల వలన మీరు ఆశించినంతగా ప్రయోజనం కనుపించదు. పెట్టుబడులతో కూడిన అవసరములను ఏదో విధంగా సమర్థించుకొని మీ వ్యాపారాన్ని ముందుకు నడుపించకలుగుతారు. ఉద్యోగములలో జాగ్రత చూపాల్సిన సమయం. అసహనపరులు కొందరు సమయంకొరకు చూస్తుంటారు. కుటుంబంలో శుభపుణ్యకార్యాల గూర్చి విరివిగా ఖర్చుచేస్తారు. సంఘంలో గౌరవం పెరుగుతుంది.

చదరంగం

రొబాట్స్ రక్షణ

రొబాట్స్ రక్షణలో ముఖ్యసూత్రం రాజు వైపు మూలకటును నల్లబలము ఏర్పరుచుకొనుట. తెల్లబలము బ—రా4 లేక బ—మ4 తో ఆట ప్రారంభించినను, ఈ రక్షణ పద్ధతి అవలంబించవచ్చును. అట్లని తేలిక, మంచిదని అభిప్రాయపడరాదు. కింగ్స్ ఇండియన్, డ్రాగన్ పద్ధతులలోని లోతుతెలిసినగాని ఈ రక్షణ పద్ధతిని అమలు పర్చుట ప్రమాదం.

బ—మ4 తో ప్రారంభించిన వచ్చు క్రమం

1.	బ—మ4	బ—రాగు3
2.	బ—రా4	శ—గు2
3.	బ—మశ4	బ—మ3
4.	గు—మశ3	బ—రా4
5.	బ—మ5	బ—రాశ4
6.	బ×బ	శ×బ
7.	గు—రాశ3	గు—మ2

ఇందువచ్చు ఆట బిగిబిగి పద్ధతిలో నడుచును.

బ—మ 4 వల్ల పై క్రమంలోకి మార్చు వచ్చును.

1.	బ—రా4	బ—రాగు3
2.	బ—రాశ4	

బ—రా4 వల్ల పై క్రమంలోకి మార్చవచ్చును

. . . . .		2గు—శ2
3.	గు—రాశ3	బ—మ3
4.	శ—శ4	శ—గు3
5.	గు—శ3	0—0

ఆట మామూలు పద్ధతిలోకి దిగింది. ఇట్లే అనేక చోట్ల మార్చవచ్చు. అనగా ఇతర రక్షణ క్రమములు ఉభయులకు బాగా వచ్చి ఉండాలి. కొత్తవారిని గాభరా చేయుటకు, నల్లబలము వారికి రొబాట్స్ రక్షణ ఉపయోగపడును. తెలిసినవారిమీద ఇది అవలంబించుట ప్రమాదం.

గేమునెంబరు : 65

1.	బ—రా 4	బ—రాగు 3
2.	బ—మ 4	శ—గు 2
3.	గు—మ శ 3	బ—మ 3
4.	బ—శ 4	గు—రా శ 3
5.	గు—శ 3	0—0 (అ)
6.	శ—మ 3	శ—గు 5
7.	బ—రా ఏ 3	శ×గు
8.	మ×శ	గు—శ 3
9.	మ—శ 2	గు—మ 2
10.	శ—రా 3	గు—గు 5
11.	శ—శ 4	గు—గు 3
12.	శ—గు 3	గు—శ 3 (ఆ)
13.	0—0	గు—ఏ 4
14.	మ ఏ—మ 1	గు(3)—శ 5
15.	శ—శ 1	బ—మ శ 3
16.	బ—శ 5	మ—శ 2
17.	ఏ—మ 3	బ—మ గు 4
18.	ఏ—శ 3	బ—గు 5
19.	గు—రా 2	బ—శ 4
20.	శ×గు	గు×శ
21.	బ—శ 3	బ—మ శ బ
22.	బ×శ బ (3)	బ×మ బ
23.	బ×మ బ	మ—గు 2
24.	గు—శ 3	మ ఏ—శ 1
25.	గు—మ 5	బ×బ (ఇ)
26.	ఏ×బ (ఉ)	బ—శ 3
27.	మ—ఏ 4	గు—గు 3
28.	గు—రా 3	గు—ఏ 5
29.	గు—మ 5	గు—శ 6
30.	శ—రా 3	గు×గు
31.	బ×గు	ఏ—శ 6
32.	మ—రా 4	ఏ—రా శ 2
33.	ఏ(శ 1)—శ 3	శ—శ 1
34.	ఏ—గు 3 షా	రా—ఏ 1
35.	ఏ—ఏ 5	మ—శ 1
36.	మ—గు 6	శ—ఏ 3
37.	మ×ఏ(శ)	ఓటమి అంగీకరించెను

నోట్సు :

(అ) 5...బ—శ 4 అయిన, 6 శ—గు 5 షా, శ—మ 2, 7. బ—రా 5 వల్ల ఒత్తిడి. అయినను పర్వాలేదు.

(ఆ) బ—మ ఏ 4 మెరుగు.

(ఇ) లేనిచో 26. బ—శ 6వల్ల ప్రమాదం

(ఉ) బ—రా 3 అయిన 27. గు—శ6 షా వల్ల పన్ను క్రమంలో ఇబ్బంది.

(ఎ) [illegible] శ×శ వల్ల ప్రమాదం.... ఇరితప్పి ఇరుకున పెనినా, నల్లబలము ఆటసాగించ్చును.

—సి. ఆర్. శాస్త్రి

గ్రంథ సమీక్ష :

జీవనపథం

సంకలనం: శ్రీమతి లిలీ. ఎల్. ఎలెన్. అనువాదం: తిపిర్నేని లక్ష్మీనారాయణ.

సుప్రసిద్ధ అమెరికన్ తత్త్వవేత్త జేమ్స్ ఎలెన్ రచనలనుండి 31 రోజులు ఉదయం, సాయంకాలం ప్రార్థనలకు పనికివచ్చే 62 అంశాలను శ్రీమతి లిలీ. ఎలెన్ సంగ్రహించి ఇంగ్లీషులో ఈ గ్రంథాన్ని ప్రకటించారు. శ్రీ తిపిర్నేని లక్ష్మీనారాయణగారు దీనిని భావప్రధానంగా అనువదించారు. ఎలెన్ సూక్తులు ప్రతిబింబాలవలె ఉపనిషత్తులలోని సూక్తులు, రామాయణ, భాగవతాలలోని ధర్మసూత్రాలను ఈ చిన్నగ్రంథంలో చేర్చడం జరిగింది. తత్త్వవేత్తలు ప్రపంచంలో ఏదేశానికి చెందిన వారైనా వారి ఆలోచనలు—భావాలు ఒకేవిధంగా వుండగలవనుటకు ఇదియొక్కటి ఉదాహరణ. వెల: రు. 1—25. దొరుకుచోటు: తిపిర్నేని లక్ష్మీనారాయణ, [illegible], కృష్ణాజిల్లా.

—పొత్తూరు పుల్లయ్య

గత మాసంలో గుంటూరుజిల్లా రోటరీ మహాసభ సందర్భంలో నాట్యం చేసిన కుమారి నర్రా కనకదుర్గకు మంత్రి శ్రీ గోపాలరెడ్డిచే [illegible]

గ్రీకు నాటక పరిణామ వికాసాల పరిశీలన

[గత ఆదివారం సంచిక తరువాయి]

6. సంగ్రహ బృందగానాలతో ప్రత్యేకింప బడుతుంది. ఈ ప్రాసంగిక వృత్తాలు పూర్వ విజయ (3) పరిణామాలను చిత్రించుతాయి. ఉదాహరణకి— అకారమియన్ శ్ నాటకంలో గడచిన వివాదాంశం డైసీపలిస్ స్పార్టాతో చేసికొన్నట్లు ఆరోపించబడిన సమాధానమూ రాజద్రోహానికి శిక్షింపబడాలా లేదా అనే విషయమూ గ్రహించవచ్చును. 5 వ. భాగంలో ప్రాసంగిక కథ లాడదు. ఆ ఆంతరంగిక శాంతి పరిణామాల ననుభవిస్తున్నట్లు పరిహాస దృశ్యాలలో వరుసగా చిత్రిస్తుంది.

7. ప్రస్థానం — ఎక్సోడస్ లేక గాయక బృంద నిర్గమనం. ఇది భారతవాక్యం—ఫలశ్రుతి— విరమణ గీతాలలో మాత్రమే ఉండవలసింది. కాని యిది గీతానికి తర్వాత జరిగే నాటకశాలా నిర్గమనాన్ని కూడా కలుపుకొంటుంది. క్లిష్టమైన విషయానికి ఒక అసమగ్రమూ విస్తృతమూ అయిన రూపం. కాని ప్రస్తుతం మనకిది సరిపోతుంది. పూర్వమోదాంత నాటకాలలో ప్రతి అంశమూ యీ సూక్ష్మ విభాగాలతో ఉంటుందని చెప్పలేము. ప్రతినాటకంలోను యీ విభాగాలలో ఒకటి రెండంశాలలో తేడా ఉండవచ్చును.

అరిస్టోఫెనిజ్

అరిస్టోఫెనిజ్ ప్రాచీన మోదాంత నాటకాలకు ప్రతినిధి. ఫిలిఫస్ కి జమొద్రాకు పుత్రుడై క్రీ.పూ. 445 ప్రాంతాన ఎటికాలో జన్మించి

శ్రీ ఎం.ఆర్.అప్పారావు
[మద్యనిషేధశాఖామంత్రి]

387 ప్రాంతంలో కీర్తిశేషుడయ్యాడు. చాలా చిన్నతనంలోనే యితడు రచన చెయ్యడం ప్రారంభించాడు. ఇతని ప్రథమ నాటకం "ది బ్యాంక్విటర్స్"—క్రీ.పూ. 427 లో యితని 18 వ యేట యిది ప్రదర్శింపబడింది. నలభై మోదాంత నాటకాలను యితను రచించాడు. తన సమకాలికులచేత గొప్ప నాటకకర్తగా భావించబడ్డాడు. ఇతని నాటకా లోక విశిష్టత కలవి. ఇటువంటి విశిష్టత మళ్ళీ మనకెక్కడా కనిపించదు. ఈ నాటకాల్లో నేటికాలంలోగూడా కనిపించని పూర్తి వాక్స్వాతంత్ర్యం ఉన్నది. వ్యక్తిగాని సంఘంగాని తుదకు దేవుడేగాని యితని లేఖినికి గురికాకుండా యేమాత్రమూ తప్పుకొన లేకపోయారు. ఏథెన్స్ నగరవాసులే ఆరోపణలకు దూషణలకు ఆనందించేవారు. పూర్వమోదాంత నాటకంలో అశ్లీలాలు సమృద్ధిగా ఉండేవి. ఆకాలంలో ప్రజలు భాష మర్యాదలు అటువంటి మొగమాటం లేనివాలంభాషణలపట్ల సుముఖంగా ఉండేవి. ప్రారంభదశలో యితని నాటకాలలో వస్తైక్యం యూనిటీ ఆఫ్ ప్లాట్ లేదు గాని యితర గుణాలున్నాయి. తరువాతి నాటకాలు సమగ్ర నిర్మాణాన్ని ప్రదర్శింపుతాయి. అరిస్టోఫెనిజ్ ప్రత్యేకత యేమంటే ఉజ్వలమైన దిదాపేస్యం. ఇతని భావనాబలం అమోఘమైంది. ఇతని మోదాంత నాటకాలు అనుక్రమంగా ఒకదాని వెంట ఒకటిగా వచ్చిప్రకాశవంతాలైన భావనలవేపలు. ఇతను గ్రీకువారి దృష్టిలో ప్రేమిపాత్రమైన అధరరావనం (లోగ్) అని పగినవాడు. కాని యితనిని అందరూ అసార్థం చేసికొన్నారు. ఇతను న్యాయవంతుడనిపించుకొన్నాడు. కాని యితని చమత్కారం న్యాయాన్యాయాలకు వశంకానిది. కండూతిగల పైలిక ప్రవర్తాలలో విశృంఖలంగా విహరించేది. [illegible] చమత్కారిత్వాన్ని భావనాగోచరమైన అద్భుత సౌందర్యాన్ని కల్పించాడు. ఇతను స్వేచ్ఛా ప్రియుడు [illegible] గొప్పవాడు. ఉజ్వలమైన [illegible] హృదయంకూడా ఉన్నతమైన వ్యక్తి ఇతను.

ఎలిక్విస్, యాంటిఫనిజ్

వీరిద్దరూ మధ్యకాలిక మోదాంత నాటక కర్తలు. ఎలిక్విస్, యాంటిఫనిజ్ ల గురించి వివరాలేమీ తెలియరాలేదు.

మినందర్

నూతన మోదాంత నాటక సాహిత్య సృష్టి కర్తల్లో ప్రముఖుడైన మినందర్ క్రీ. పూ. 342 లో ఏథెన్సులో జన్మించాడు. డియాపితెస్, హెగిస్ట్రాటల కుమారుడు. ఎలెక్సిస్ కి మేనల్లుడు. సుప్రసిద్ధ రచయిత అయిన తన మేనమామవద్ద విద్యాభ్యాసం చేశాడు. సుప్రసిద్ధ తత్త్వవేత్త థియోఫ్రాస్టస్ కు శిష్యుడు అయిన థియో ఫ్రాస్టస్ సన్నిధిని కూడా యితను శుశ్రూషచేసి విద్యగ్రహించాడు. ఇతను స్ఫురద్రూపి అనిపించుకున్నాడు. [illegible] ఇతనికి స్త్రీలపట్ల వ్యామోహం మెండు. శతాధిక నాటకాలను రచించాడు. కాని యెనిమిదిసార్లు మాత్రమే విజయం పొందాడు. క్రీ. పూ. 292 లో జలప్రమాదంలో యితడు కీర్తిశేషుడయ్యాడు. అతి విస్తృతమైన కీర్తి పొందాడు. గ్రీకు సాహిత్యంలో హోమర్, రోమన్ సాహిత్యంలో వర్జిల్ మాత్రమే యితనికంటే గొప్పవారనతగినవారు. ఈతని రచనలన్నిటిలోనూ యిప్పుడున్నది క్రీ. శ. 19 శతాబ్దిలో ఈజిప్టులో తుక్కుగావున్న చిత్తు కాగితాల రాశిలోనుంచి లభించింది. అరిస్టోఫెనిజ్ కూ మినందర్ కూ మధ్య ఉన్న తారతమ్యం యెవరెన్ని అనుకరించారో చెప్పడానికి వీలులేనంత క్లిష్టంగాఉంటుంది.ఆకృతిలోను,ఆశయంలోను శైలిలోనూ విషయంలోనూ వీరిద్దరిలో భేదం చాలాఅత్యధికంగాకనిపిస్తుంది. వీరిద్దరినొకరితో ఒకరిని పోల్చి మినందర్ అరిస్టోఫెనిజ్ కంటే తక్కువవాడనుకొనేటంతటి ప్రమాదంలోమాత్రం పడకూడదు. వీరిద్దరూ భిన్నులు. అందులోనూ మినందర్ తనకంటె ప్రాచీనుడైన అరిస్టోఫెనిజ్ తో సాటిరాగలిగినంత గొప్పవాడుకూడా. మినందర్ ప్రతిభకు ప్రధానలక్షణం సావధాన చాతుర్యం. ఇతని మోదాంత నాటకాలు పరిపూర్ణమైన సామర్థ్యంతోనిర్మించబడ్డాయి. కథా క్లిష్టత అధికంగా ఉన్నా యితని నాటకాల సుస్పష్టతతో ఐక్యతతో గాని వేటికీ తీసిపోవు.

నాటకీయ రచనా పరిపక్వతకు పరిణతిచెందిన అనర్గళ ధారావాహిక శైలీ సంపద కావాలి. మినందర్ కి సంపద అమోఘంగాఉన్నది. తరువాతి శతాబ్దులకు చెందిన సాహిత్యలోకం యితని నాటకాలనుంచి యేరిన ముత్యాలుగా చమత్కార చాటూక్తి సంకలనాలను నిర్మించుకొన్నది. ఈతని భాష ప్రభుత్వ మటువంటిది, అంతటిది. ఈతని శైలి ప్రసన్నమైనది. పద్యాలలో రచింపబడినా యితనినాటకా లెప్పుడూ కవితామయాలై వుండటానికి ప్రసన్నతాగుణంవల్ల యితని కున్న అభిమానమే కారణం.

విషయాన్నిబట్టి చూస్తే నూతన మోదాంత నాటక కర్తలు చాల సంకుచిత రంగంలో వర్తించారని చెప్పవచ్చును. నాటకవస్తువులు చర్విత చర్వణాలుగా కన్పడడం వింతగావుంటుంది. ప్రధానాంశాలలో యేమాత్రమూమార్పువుండదు. జనాకర్షణచేసే దిక్కుమాలిన బానిసకన్నెలు, వారిలో యువకులు, తల్లిదండ్రుల వ్యతిరేకతను బానిసల కుట్రలను అతిక్రమించి చివ్వరికి యువకులను బానిసకన్నెలు వివాహంచేసుకుంటూ వుంటారు. పరిహాసం అణుమాత్రమైనా లేని మినందర్ నాటకాలకు కామెడీ మోదాంత నాటకాలని పేరుపెట్టడం సముచితం కాదు. కథావస్తువులు అబిస్టీన్, హెలెన్వంటి యూరిపిడియా ట్రాజిడీస్ కథావస్తువులను పోలివుంటుంది. ట్రాజిడీస్ లోవలెగాక మినందర్ రచనల్లో నాటకంమోదాంతంఅవుతూవుంటుంది. భాషకూడా హాస్యరసోత్పాదకం కాదు. ఎటువంటి అశ్లీలతలూ భాషలో ఉండవు. సమకాలికులను పరిహాసించడంకూడా వుండదు. ఇతని పాత్రలలో వాటి ప్రతీకారాభినయాలకు మనం కొంత మందహాసం చేస్తాము. ఈవిధంగా మినందర్ గొప్ప నాటక రచయితగా ప్రకాశిస్తాడు. ఇతనివి మూడు నాటకాలు మాత్రమే లభించడం దురదృష్టకరమైన విషయం.

మనకు లభిస్తున్న మోదాంత నాటకాలు

అరిస్టోఫనిజ్.—

1. ది అకార్నియన్స్, 2. దినైట్స్, 3. ది క్లౌడ్స్, 4. దివాస్ప్స్, 5. పీస్, 6. దిబర్డ్స్, 7. లిసిస్ట్రాటా, 8. ది థెస్మోఫోరియాజుస్, 9. ది ఫ్రాగ్స్, 10. ది ఎక్లీసియాజుస్, 11. ది ప్లూటస్.

మినందర్:—

1. ది గర్ల్ ఫ్రమ్ శామోస్, (2) ది ఆర్బిట్రేషన్స్, 3. దిషేరింగ్ ఆఫ్ గ్లెసిరా.

కేంద్ర సాహిత్య ఎకాడమీవారి కోరికమేరకు నేను గ్రీకు నాటకాలను ప్రస్తుతం నేను తెలుగులోకి అనువాదం చేస్తున్నాను. మొట్టమొదటగా "సోఫోక్లిజ్" వ్రాసిన "యాంటిగని" ఉత్తమ నాటకాన్ని యిటీవల అనువదించడం పూర్తిచేశాను. అనువాద మంటే కేవలం అనువాదం కాదు. తెలుగునుడికారం— భావపరంగా తెలుగుతనం ప్రతిబింబించేట్లు నాశక్తికొద్దీ ప్రయత్నించి రచియించాను. ప్రస్తుతం యీ "యాంటిగని" ని గురించి నాలుగు మాటలు వ్రాసి యీ సంగ్రహ గ్రీకునాటక చరిత్రను ముగింపుతాను.

యాంటిగని అవతరణ

యాంటిగని నాటకం అవతరించడానికి అసలు మూలాధారం థీబ్జ్ దేశ రాజరిక సంబంధమైన గాథ.

థీబ్జ్ దేశానికి రాజా, లెబ్డాకస్ కుమారుడూ అయిన లేయస్ జొకాస్టాను వివాహం చేసుకొన్నారు. ఒక రోజున తన కొడుకే తన్ను సంహరించి తల్లినే వివాహం చేసుకొంటాడని జ్యోతి[illegible] [illegible] విధంగా చేసి అతనిని [illegible]నుంచి బ్లౌటపడవచ్చునని ఆశించాడు. కాని ఒక గొల్లవాడు ఆ పసిబిడ్డను చూసి కారింత్ రాజైన పోలిబస్ వద్దకు ఆ బాలుణ్ణి తీసుకొని వెళ్ళాడు. రాజు ఆ కుర్రవాణ్ణి తీసుకొని ఆ బాలునికున్న అంగవైకల్యంవల్ల అతనికి ఎడిపస్ అని నామకరణం చేశాడు. ఎడిపస్ పెరిగి పెద్దవాడయ్యాడు. ఆతరువాత తన జీవితంలో తాను తన తండ్రిని చంపి తల్లిని వివాహం చేసుకొంటాడని జ్యోతిష్యులుచెప్పగా విని తన్ను పెంచి పెద్దచేసిన వారే తల్లిదండ్రులు అనుకొనడం చేత కారింత్ నుంచి పారిపోతే ఈ తప్పిదంనుంచి తప్పుకోవచ్చునని భావించాడు. దేశాన్ని విడిచాడు. ఇతడు బయోషియా వెళ్ళి మార్గమధ్యంలో ఒక తెలియని వ్యక్తితో పోరాడి అతణ్ణి కత్తితోపొడిచి చంపేస్తాడు. ఎడిపస్ తో పోరాడి చనిపోయిన వాడు ఇతణ్ణి కన్నతండ్రి అయిన లేయస్. దివ్య వాణి అయిన జోస్యం సగం నెరవేరిందనే సంగతి యితనికి తెలియదు. ఎడిపస్ తన ప్రయాణాన్ని కొనసాగించి థీబ్జ్ చేరుకొన్నాడు. థీబ్జ్ దేశ ప్రాంతంలో స్త్రీముఖం, వక్షస్థలం, సింహపు శరీరం, పక్షి రెక్కలు ఉన్న ఒక భయంకర రాక్షసి ఆ ప్రాంతాన్నంతటినీ ధ్వంసంచేస్తోందని తెలుసుకొన్నారు. థీబ్జ్ కు వచ్చే దారిలోనే స్ఫింక్స్ అనే ఈ రాక్షసి కాపువేసి వచ్చేపోయే ప్రయాణికులను ఆపి కొన్ని యుక్తప్రశ్నలు వేసేది. ఆ ప్రశ్నలకు సమాధానం చెప్పలేనివారిని ఈ రాక్షసి మింగివేస్తూ ఉండేది. లేయస్ చనిపోయిన తరువాత పరిపాలనకు వచ్చిన క్రియాన్ ఈ రాక్షసి విపత్తు నుంచి నగరాన్ని రక్షించినవారికి రాజమకుటాన్ని, రాణి జొకాస్టాను యిస్తానని ప్రకటిస్తాడు. ఎడిపస్ ఈ బహుమతిని ఎట్లాగైనా స్వీకరించాలని నిశ్చయించుకుంటాడు. స్ఫింక్స్ ఉన్న ప్రాంతానికి వెళతాడు. ఇతన్ని నిలవేసి ఆ రాక్షసి "ఉదయం నాలుగుకాళ్ళు, మధ్యాహ్నం రెండుకాళ్ళు, సాయంకాలం మూడుకాళ్ళు ఉండే జంతువేది?" అని ప్రశ్నిస్తుంది. ఈ ప్రశ్నకు ఎడిపస్ యిట్లా జవాబు చెప్పాడు: 'ఉదయం అంటే బాల్యం, మధ్యాహ్నంఅంటేయౌవనం, సాయంత్రం అంటే వృద్ధాప్యం. మనిషి బాల్యంలో కాళ్ళుచేతులతో పాకుతాడు.కాబట్టి నాలుగుపాదాలమీదనడిచినట్లు లెక్క. యౌవనంలో రెండుకాళ్ళమీదే నడుస్తాడు. కాబట్టి రెండేకాళ్ళు. వార్ధక్యంలో ఒక కర్ర ఆధారంగా నడుస్తాడు కాబట్టి యీకాలంలో మనిషికి మూడుకాళ్ళు. ఒక్కొక్కప్పుడు నాలుగు, మరొకప్పుడు రెండు, ఇంకొకప్పుడు మూడుకాళ్ళున్న జంతువెవరో కాదు, మానవుడే.'' ఈ సమాధానంవిన్న రాక్షసి తనకు తానై సముద్రంలో పడి చచ్చిపోతుంది. దాంతో ఎడిపస్ జొకాస్టాకు భర్త అవుతాడు. థీబ్జ్ కు రాజా అవుతాడు. వీరి సమాగమంవల్ల ఎడియోక్లీస్, పాలినీసస్ అనే యిద్దరు కొడుకులు,యాంటిగని, ఇస్మీనీ అనే ఇద్దరుకుమార్తెలు కలిగారు. ఎడిపస్ తాను తెలియక అమాయకంగా చేసిన నేరద్వయానికి అపకీర్తిపాలవడానికి బదులుగా ఇతడు ప్రజాక్షేమానికి అంకితమైన చక్రవర్తిగా గౌరవింపబడి ప్రఖ్యాతి వహించాడు. ఒక భయంకరమైన అంటువ్యాధి దేశంలో వ్యాపించి జనాభాలో వంతు జనాన్ని నాశనం చేస్తుంది. అనావృష్టి ఏర్పడుతుంది. కరువు కాటకా లేర్పడుతాయి. జ్యోతిష్యులను విచారిస్తే థీబ్జ్ రాజైన లేయస్ ను హత్యచేసిన ఆజ్ఞాతవ్యక్తిని దేశబహిష్కృతుణ్ణి చేసేటంతవరకు యీ ఉపద్రవాలు తగ్గవని సమాధానం వస్తుంది. ఎడిపస్ ఆ హంతకుని కనుగొనడానికి అన్వేషణ మొదలుపెడతాడు. ఈ అన్వేషణవల్ల తానేథీబ్జ్ రాజును చంపినట్లు తెలుస్తుంది. చివరికి తాను వివాహం ఆడిన జొకాస్టాకూడా తనతల్లే అని బయటపడుతుంది. ఎడిపస్ తనకొడుకేనని గ్రహించిన జొకాస్టా విచారంతో వురిపోసుకొని చస్తుంది. ఎడిపస్ తనకళ్ళను పొడిచేసుకుంటాడు. తనకు తానుగా దేశబహిష్కృతుడై ఎటికాలోని కొలనస్ పట్టణంలో కొద్దికాలం వుండి పశ్చాత్తప్తుడై పవిత్ర హృదయంతో ఎవ్వరికీ తెలియకుండా కీర్తిశేషుడవుతాడు. ఎడిపస్ కొడుకులిద్దరూ ఒక్కొక్కడు కొన్ని సంవత్సరాలవంతున పరిపాలన చెయ్యాలని అంగీకారానికి వస్తారు. ఈ నిర్ణయం ప్రకారం ఎడియోక్లీస్ మొదట రాజై తనవరి పాలనాకాలం పూర్తవగానే తన సోదరుడైన పాలినీసస్ కు పరిపాలన అప్పజెప్పటానికి నిరాకరిస్తాడు. దానితో పాలినీసస్ ఆర్గ్యొస్ రాజు తనకు ముత్తాత అయిన ఎడ్రస్టస్ అండజేరి అతని సహాయంతో ఎడియోక్లీస్ మీదకు దండెత్తి వస్తాడు. ఆ యుద్ధంలో అన్నదమ్ములిద్దరికీ ద్వంద్వయుద్ధం జరుగుతుంది. ఈ ద్వంద్వ యుద్ధంలోయిద్దరూమరణిస్తారు. వీరిద్దరిమరణంతో సింహాసనానికి క్రియానేరాజవుతాడు.అయిన వెంటనే పోలినీసస్ మృతదేహానికి సంస్కారం చెయ్యకూడదని,అతనికి అపరకర్మలు జరుగకూడదని శాసిస్తాడు. ఎడియోక్లీసుకు మాత్రం యథావిధిగా కర్మకాండలు జరిపిస్తాడు. క్రియాన్ పెట్టిన శాసనాన్ని ధిక్కరించి యాంటిగని తన సోదరుడైన పోలినీసస్ కర్మకాండను జరుపుతుంది. ఈ యాంటిగని రాజు శాసనధిక్కరణ నేరానికి సజీవసమాధిచేయబడా లని శిక్షింపబడుతుంది. ప్రస్తుత నాటకం యీ శాసనోల్లంఘనానికి, శిక్ష కు సంబంధించింది.

ఈ నాటకంలో క్రియాన్ ది తప్పో, యాంటిగనిది తప్పో నిర్ణయించలేము. క్రియాన్ రాజాజ్ఞ చెల్లాలంటాడు. యాంటిగని భగవదాజ్ఞ నెగ్గాలంటుంది. ఈ రెంటికీ మధ్య సంఘర్షణ అప్పటికీ యిప్పటికీ జరుగుతూనే ఉంది. ఏది తప్పు, ఏది సరైనదనే నిర్ణయం ఎవరివారుకువారు చేసుకోవలసిందే. నేటి ప్రజాప్రభుత్వపు రోజుల్లో కూడా శాసనానికి, వ్యక్తి ఆత్మవిశ్వాసానికి తగవు వచ్చినప్పుడు ఇదే స్థితి ఏర్పడుతుంది. గాంధి మహాత్ముడు వ్యక్తికీ, శాసనంపై ప్రభుత్వంపై సత్యాగ్రహించేసే హక్కున్న దన్నాడు.

ఈ నాటకంలో యాంటిగని గొప్ప వీర వనిత. ప్రపంచసాహిత్యంలోని ప్రముఖ స్త్రీ రత్నాల్లో ప్రత్యేకస్థానం సంపాదించుకొన్నది. సోఫోక్లిజ్ వ్రాసిన నాటకాల్లోకెల్లా గొప్పధర్మ సిద్ధాంత ప్రతిపాదన యాంటిగని దైవాజ్ఞా ప్రాముఖ్యతనుగురించి, మానవబాధ్యతను గురించి చెప్పిన భాగంలో ఉంది. క్రియాన్ సామాన్యమైన రాజు. తన ఆజ్ఞే చెల్లాలంటాడు. చివరకు ఓడిపోతాడు. తక్కినపాత్రల ప్రాముఖ్యత అంతగా లేదు. ప్రాచీన భారతీయులవలె ప్రాచీన గ్రీకులకుకూడా దేవతల మీదా, దేవతలకు మానవులకు గల సన్నిహిత సంబంధాలమీదా విశ్వాసం యెక్కువగా ఉండేది. నమ్మకమే కాదు. దేవతలకు వీరికి సంబంధబాంధవ్యాలు కూడా ఉన్నట్లు కనిపిస్తుంది. ఈ విషయంలో భారతీయ పురాణగాథలకు వీరగాథలకు చక్కని సాదృశ్యం నెలకొనివున్నది. ఆ రోజుల్లో గ్రీకుప్రజా జీవితాన్ని, సంస్కృతిని, నాగరికతను అర్థం చేసుకోడానికి యీ నాటకం ఎంతైనా తోడ్పడుతుంది.

శ్రీనాథ కవి

(8 వ పేజీ తరువాయి)

గోదావరి రేఖాచిత్రము

నాసికాత్ర్యయంబుకమునపుట్టి,ఆర్యావర్తమును [illegible], దండకను ద్రొక్కి,సాపికొండ లొరసి, పట్టిసముకోని వీరభద్రుని సంసేవించి, అనంతభోగేశ్వరమున విజృంభించి,'రుద్రపాదము'ల కడ ప్రోవచేసికొని, కోటిపల్లి సోమేశ్వరునకు వంపలించి, భీమమండలమును దావలించి గౌతమీగంగ లవణాబ్ధిని కౌగిలించినదట! చిత్తరువు గీచినట్లు ఆ ప్రవాహాధిఎన్ని ఒదుగులు, ఒయ్యారములు పోయినదో మహోహరముగా,రూపించినాడు.

సీ. త్ర్యంబకాచల శిఖాగ్రంబునం దుదయించి
పొదలి యార్యావర్తభూమి దఱిసి
మలగి దండకవనీ మధ్యభాగమున నా
ప్రస్రవణాచలప్రస్థ మొరసి
పట్టిస శ్రీ వీరభద్రేశు సేవించి
తిల సోమనాథు మందిరము దాసి
యేచి యనంతభోగేశ్వరస్థానంబు
రుద్రపాదములపై ద్రోవగాగ
కోటిపల్లీశు కోమలాంఘ్రులకు మ్రొక్కి
కుండలాముఖ తీర్థంబు గుస్తరించి
భీమ మండలి దాపల బెట్టికొనుచు
గౌతమీగంగ లవణాబ్ధి గౌగిలించె
3 ఆ. 21 ప.

కోనసీమకోనయందున్న బ్రహ్మసంవేద్యము నుండి పట్టిసమువరకు గల గోదావరినది ఒక హార మనుకుంటే, దానికి నాయకరత్నమై పట్టిస వీరభద్రుడు విరాజిల్లుచున్నాడట!

ఆ యూలవణాబ్ధితరంగము లవలోకించుటతో కవి సార్వభౌముని కవితాహృదయ నీరధి యుత్తరంగితమైనది. సాగరశయానుడైన సాక్షాత్ విష్ణువు కన్నులకు కట్టినాడు కాబోలు! అతని కాకెరటములు అబ్జనాభునకుతూగుటుయ్యాలలై దర్శనమిచ్చినవి! ఎంత కమనీయకమైన కల్పన! నిజముగా శ్రీనాథుడు కవితానాథుడే.

"అబ్జనాభుని తూగుటుయ్యెలలు గంటె
వేనవేలు పయోరాశి వీచికలు"

శ్రీనాథ కవివరేణ్యుడు పైచిన బాటలోనే పోయిన కవిపథికుడు చరిగొండ ధర్మన తన చిత్రభారతమునని ట్లుటంకించినాడు.శివసుందరమైన వర్ణనలో కల్పనా శిల్పాన్ని మేళవించి—

"మొలక కెంజెడలలో మూడు ప్రోవలవిరు
బాలేందురేఖ జంపాల లూగ"

శివుని జటాజూటమున నెలకొన్న గంగాతరంగాలలో ఉయ్యాలలో జంపాలలో యని చంద్రరేఖ పూయల లూగుచున్నది. ముద్దుముద్దైన బాలచంద్రుని నిద్రపుమూర్తిని అద్దమున పట్టి చూపినాడు కళానిధియైన కవి.

గ్రంథ స్వీకారాలు

మణిమకుటము: (నవ్యాంధ్ర కవితా సంకలనము): సంకలిత సంపాదితము, శ్రీ పూషా, వెల: ఐదు రూపాయలు, ప్రతులకు: శోభా ప్రచురణలు, విజయనగరం.

అష్టాదశకల్పసూత్ర సమీక్ష— ప్రథమ సంపుటము, ద్వితీయ సంపుటము—ప్రథమ భాగము—ఆపస్తంభ, వైఖానస గృహ్య సూత్రములు (కృష్ణ యజుర్వేదములు), మూల్యము: ప్రథమ సంపుటము రు. 2—8—0, ద్వితీయ సంపుటము: రు. 2—8—0, పర్యవేక్షకులు: రొంపిచర్ల పార్థసారథి అయ్యంగార్, ప్రతులకు: విజ్ఞాన గ్రంథమండలి, పొన్నూరు.

నలుగురు స్నేహితులు (పంచతంత్రకథలు): కథనం: సింగరాచార్య, చిత్రణ: రజాక్, వెల: రు. 1—20, ప్రచురణ: దక్షిణ భాషా పుస్తకసంస్థ, మద్రాసు—34.

యుగపురుషుడు వీరేశలింగం: వెల: రు. 4—00, ప్రచురణ: శ్రీ కందుకూరి వీరేశలింగం స్మారకోత్సవములసంఘం, హైదరాబాద్.

గాంధీ పథం

[5 వ పేజీ తరువాయి]

అనేక వర్ణాలు అనేకమంది అంటూ ఉండేవారు. దానిని కొట్టి వేయడానికి గాంధీజీ ఒప్పుకోలేదు. ఒప్పుకోక పోగా అది ఒక ప్రక్కగా ఉన్నది కనుక దానికి అడ్డంలేదని కుటీరంలోనికి వెళ్ళేటప్పుడూ, కుటీరంనుండి బయటికివెళ్ళేటప్పుడూ తన కది జాగరూకతను నేర్పుతున్నదని, ముండ్లు గ్రుచ్చడం దానికి స్వభావగుణమని దారిలో ముండ్లు పడి వుంటే చూడగలిగే శక్తిదు తనకంటికి అలవడినందున ముండ్లను ఏరివేయగలుగుతున్నానని గాంధీజీ అంటూ ఉండేవారు. ఎవరెంత చెప్పినా ఆ తుమ్మచెట్టును కొట్టివేయ డానికి ఆయన అంగీకరించలేదు.

ఇది ఇలా ఉండగా అనంతరాం అనే పేరుగల మతితప్పిన మనిషి ఒకనాడు ఆశ్రమానికి వచ్చాడు. ఆశ్రమం తోటలో ప్రవేశించాడు. ఆశ్రమ వ్యవస్థాపకుని అనుమతిగానీ, తోటమాలి అనుమతిగానీ పొందకుండానే తోటలో కాయలూ, పండ్లూ కోస్తున్నాడు. ఆశ్రమవాసులు ఎంత చెప్పినా వినలేదు. పైగా "ఎవరువీరు? మీ అనుమతి నాకెందుకు? ప్రకృతిమాత ఇచ్చిన పండ్లమీద మీ పెత్తనమేమిటి? ఆశ్రమంలో ఇచ్చే నియమాలా?" అంటూ కసిరి కొట్టాడు.

చివరకు ఎలాగైతేనేమి ఆశ్రమ వాసులు అనంతరాంజీకాళ్ళు గడ్డంపట్టుకుని బతిమాలి అతడిని గాంధీజీ సమక్షంలో హాజరు పెట్టారు. బాపూజీ ఎదుటకు రాగానే అతనిలో ఏదో మార్పు గోచరించింది. ఆశ్రమవాసులు ఆయనను గాంధీజీకి పరిచయంచేశారు. అనంతరాంజీ కొంతకాలంపాటు ఆశ్రమంలో ఉండటానికి బాపూజీ చిరునవ్వుతో అనుమతించారు.

అనంతరాంజీకి ప్రత్యేకించి ఏ పని ఇవ్వలేదు. బాపూజీ సాన్నిధ్యంవల్ల అతని చిత్తచాంచల్యం కొంత తగ్గిపోయింది. బాపూజీ అంటే వినలేని భక్తి కుదిరింది. ఆశ్రమంలో తనకేపని కేటాయించక పోయినా తనకు తానే ఏదో ఒక పనిని పురమాయించుకొని తీరిక లేకుండా పని చేస్తూ ఉండేవాడు. బాపూజీ కుటీరం చుట్టూ గడ్డి, గాదం పీకివేయటం, ఆకు, అలం తీసివేయటం, ఆశ్రమంలో కలుపుమొక్కలువగైరా పీకివేయటం, చెట్లకు పాదులుచేయటం, దారిలో రాళ్ళు రప్పలు ఏరి వేయడం, మొదలైన పనులన్నీ అతని కార్యక్రమంలో ఉండేవి. ఇలా క్షణం తీరికలేకుండా ప్రొద్దస్తమానం పని చేస్తున్న అనంతరాంజీకి ఒకనాడు తుమ్మచెట్టు కంట బడింది.

వెంటనే గొడ్డలి భుజానపెట్టాడు తుమ్మచెట్టును సమీపించాడు. "మహాత్మాగాంధి నడిచే దారిలో నీ వడ్డముంటావా?" "మహాత్మా గాంధి నడిచేదారిలో నీవడ్డముంటావా?" అంటూ ఒక్కొక్క మాటకు ఒక్కొక్క వ్రేటు వ్రేయ నారంభించాడు. గన్నేరు చెట్టుక్రింద కూర్చుని వున్న ప్రభాకర్జీ ఈ శబ్దంవిని లేచి, జరుగుతున్న పనిచూశారు. తుమ్మచెట్టువద్దకు పరుగెత్తారు. మరికొందరు ఆశ్రమ వాసులు కూడ పరుగిడి వచ్చారు. ఈలోగా తుమ్మచెట్టు నేల కూలింది. "ఏంపనిచేశావు అనంతరాంజీ" అంటూ అందరూ గోల పెటారు.

ఈ సందడి అంతా వింటున్న బాపూజీ, అందర్నీ కుటీరంలోనికి పిలిపించారు. ఆయనకు అంతా అవగతమైనది. బాపూజీ వాత్సల్యపూర్ణ "అనంతరాంజీ, ఏమి పని చేశావు నాయనా!" అన్నారు.

"బాపూజీ తుమ్మచెట్టు కొట్టి వేశాను. ఆదిమళ్ళీ చిగురు పెడుతుంది. రేపు మొదలంట త్రవ్వి పీకివేస్తాను"అన్నాడు అనంతరాంజీ.

బాపూజీ చాలా వేదనతో గద్గదస్వరంతో అన్నారు. "నన్ను పోతూ ఉన్నప్పుడు సావధాన వర్తనను నాకు నేర్పుతున్న గురువది. దానినికొట్టి వేయటంవల్ల నేనెంత బాధ పడుతున్నానో నీవు తెలుసుకో గలుగుతున్నావా? నీవు చేసినది మంచి పని కాదు. అంధశ్రద్ధవలన ఇలాంటి తప్పులు జరుగుతూవుంటాయి. శ్రద్ధకు వివేకం తోడుగా వుండాలి."తాను చేసిన పనిబాపూజీకింత బాధ పెట్టిందో ఈ మాటలు విన్న తర్వాతగాని అనంతరాంజీకి అవగతంకాలేదు. అతడు చిన్నబోయి, "బాపూజీ,నేను చాలా పెద్ద తప్పు చేశాను నన్ను క్షమించవలసింది"అన్నాడు.

వ్యథతో వ్యాకులమైన బాపూజీ ముఖంమీద చిరునవ్వు మెరిసింది.

—శ్రీ ఉట్ల కొండయ్య

ఆ దగ్గును
కాసాబిన్ తో
ఆపండి
నమ్మకమైన దగ్గు సిరప్
ఈ సిరప్ రుచిగా ఉంటుంది. ఇందులో మందులు చేర్చబడ్డాయి. అవి శ్వాసకోశము లోని నొప్పిని తగ్గించి, కఫాన్ని పలచపరిచి దగ్గును తొలగించును. ఊపిరి ధారాళంగా ఆడునట్లు చేయును.

బెంగాల్
కెమికల్
కలకత్తా : బొంబాయి : కాన్పూర్

మరల రేటు కంట్రాక్టుమీద

రైతులకు
పంచాయత్ సమితులకు, తదితరులకు సలహా
శ్రేష్ఠమైనవాటినే ఎన్నుకొనండి
(స్ప్రేయర్లు, డస్టర్లు వగైరా)
మిరు ఖరీదు పూర్తిగాగాని, 75%గాని చెల్లిస్తున్నారు కాబట్టి మిక్కిలి శ్రేష్ఠమైనవాటినే ఎన్నుకోడానికి, తక్కువ ప్రమాణంగలవాటిని తిరస్కరించడానికి మీకు హక్కు కలదు.



మీరే నిర్ణయించండి
గత అనుభవాన్నిబట్టి, స్పేరు భాగాలు త్వరగాను, రూఢిగాను సప్లయిలువావడం, సర్విస్ సౌకర్యాలు, పరికరాలు వెంటనే సప్లయిచేయడం మొదలైన అంశాల దృష్ట్యా ఏవి శ్రేష్ఠమైనవో మీరే నిర్ణయించుకొనండి.

'మారుత్' 'ఫస్లి' 'గేటార్' 'మారుతి' 'ఆస్పీ'
హాప్ శాక్ డస్టర్ రాకింగ్ ఫుట్ పవర్ స్ప్రేయర్
స్ప్రేయర్ స్ప్రేయర్ స్ప్రేయర్ అండ్ డస్టర్
గత సంవత్సరంవలెనే ఈయేడుకూడ పైవాటిని ఆంధ్ర గవర్నమెంటు రేటు కంట్రాక్టులో చేర్చివున్నారు.
మీకు శ్రేష్ఠమైనవి కావాలంటే వీటినే తీసుకొనండి.
ఆంధ్రలో 50,000 పైగా పరికరములు పనిచేస్తున్నవి.

తయారుచేసేవారు :
అమెరికన్ స్ప్రింగ్ అండ్ ప్రెస్సింగ్ వర్క్సు
ప్రైవేట్ లిమిటెడ్, బొంబాయి.

ఆంధ్రలో ఏజంట్లు :
శ్రీ రామా కార్పొరేషన్
పి. బి. నం. 31, రాజమండ్రి, ఫోన్ : 9.
పి. బి. నం. 303, విజయవాడ-2. ఫోన్ : 598.

రూపవాణి

బొంబాయి కబుర్లు

దేశాల అధినేతలు ఫిలింస్టుడియోలను దర్శించడం అరుదైన విషయం. ఇటీవల నేపాల్ రాజ దంపతులు మహేంద్రరాజు, రాణి రత్నా, రాకుమారి శారద ఫిల్మాలయ స్టుడియో దర్శించారు. ఫిల్మాలయ యజమాని శ్రీ ఎస్. ముఖర్జీ స్వాగతమిచ్చారు. తన సతీమణికి, కుమారులైన శ్రీ సుభోధ్ ముఖర్జీకి, ఆయన సతీమణికి, రాం ముఖర్జీ, సైరాబాను, ఎస్.ఎం., డైరెక్టర్ ఆర్. కె. నయ్యార్, సంగీత దర్శకులు ఉషా ఖన్నా, ఫిల్ము రచయితలు ఆగాజాని కాశ్మీరీ, హరీష్ మోహరాలను పరిచయం చేశారు.

రాజదంపతులు శ్రీ ఎస్. ముఖర్జీ దిలీప్, సైజయంతీమాలలతో నిర్మిస్తున్న ఒక చిత్రం 'సిస్టర్ లీకస్' రష్షెస్ చూశారు. స్టుడియో ఆవరణలోనే వేసిన సెట్టుపై 'సత్యాగ్రహ' చిత్రం షూటింగును గమనించారు. నటి నసీం నేపాలీ నాట్యం హిందీలో వ్యాఖ్యానించె. రాజదంపతులు 'జంగ్లీ' చిత్రం నాయిక సైరాబానును చూసి హర్షం వెలిబుచ్చారు. ఒక గంట సేపు స్టుడియోలో గడిపి రాజదంపతులు వెళ్లిపోయారు. శ్రీ సుభోద్ ముఖర్జీ నేపాల్‌లో ఔట్‌డోర్ దృశ్యాల చిత్రీకరణాభిలాషను వ్యక్తీకరించగా శ్రీ మహేంద్రరాజు వారిని నేపాల్‌కు రావలసినదిగా ఆహ్వానించారు.

• • •

'సన్ ఆఫ్ ఇండియా', 'మదర్ ఇండియా'లే గాక అనేకచిత్రాలు నిర్మించిన మెహబూబ్ ఖాన్‌కు 'పద్మశ్రీ' బిరుదు యివ్వబడినట్లు రిపబ్లిక్ దినోత్సవంనాడు ప్రకటించబడగానే ఫిలింరంగంలోనివారు, బయటివారు కూడా ఆయనకు అభినందన పరంపర నందజేశారు.

టెలిఫోన్‌లో అనేకులు ఆయనను అభినందించారు. అలా అభినందించినవారిలో యింతకు ముందే 'పద్మశ్రీ' బిరుదసత్కారం పొందిన శ్రీ అశోక్‌కుమార్ ఒకరు.

• • •

శివాజీ నాటకమండలిలో మరొక నటి వుంది. టి. కె. చంద్రకాంత. ఆటు నాటకాలలోను, యిటు చలనచిత్రాలలోను కూడా ఆమె నటిస్తున్నది. సంపూర్ణ రామాయణం, మాయా మచేంద్ర చిత్రాలలో నటించింది. 'బంధపాశం' చిత్రంలో పెద్దపేరు సంపాదించింది. ఇప్పుడు తొమ్మిది చిత్రాలలో నటిస్తున్నది. ఆమెకు హిందీ కూడా వచ్చు. అవకాశం లభిస్తే హిందీ చిత్రరంగంలో ప్రవేశించడానికి కూడా ఉత్సాహిస్తున్నది.

'కాలాబజార్' చిత్రంలో దేవానంద్

చిత్రసమీక్ష :

ఢిల్లీ కా దాదా

ఫిలింసాగర్ (బొంబాయి) వారు నిర్మించిన హిందీ చిత్రమిది. ఢిల్లీనగరంలో జరిగే అక్రమాలను అరికట్టడమే తన ప్రధాన లక్ష్యంగా రాజా (షేక్ ముఖ్తార్) అనే యువకుడు వ్యవహరిస్తూ వుంటాడు.

అతడు నిజానికి సంపన్న కుటుంబంలో జన్మించాడు. అతని తండ్రి సేఠ్ జవహర్‌లాల్. కాని చిన్నతనంలో అతడు తప్పిపోయినాడు. ఒక పేదస్త్రీ అతణ్ణి పెంచి పెద్దవాణ్ణి చేసింది. జవహర్‌లాల్‌కు షీలా (సహిరా) అనే కుమార్తె వుంది. రాజాను పెంచిన పేదస్త్రీకి శ్యామ్ (శేఖర్) అనే కుమారుడు వున్నాడు. అతడు షీలాను ప్రేమించాడు.

అయితే సేఠ్ ఆస్తిని, ఆస్తితోపాటు అమ్మాయిని వశపరుచుకోవాలనే ఆశతో కిషన్‌లాల్ ఎన్నో ఎత్తులు వేశాడు. రాజాను పెంచిన పేదస్త్రీ ఒకసారి జవహర్‌లాల్ ఇంటికి వెళ్లినప్పుడు అక్కడ ఒక ఫోటో చూసి, ఆ పిల్లవాడు తనవద్ద పెరుగుతున్నాడని చెప్పింది. దానికి నిదర్శనంగా ఒక లాకెట్ చూపింది. అయితే కిషన్‌లాల్ ఆ లాకెట్‌ను అపహరించి తన స్నేహితుని ఆ ఇంటిలో ఆ తప్పిపోయిన పిల్లవాడని చెప్పి ప్రవేశపెడతాడు.

శ్యామ్, షీలాల వివాహం జరగబోతూవుండగా ఒక కుట్ర పన్ని ఆ వివాహాన్ని భగ్నంచేశాడు. శ్యామ్‌పై ఆరోపించబడిన హత్యానేరంలో కూడా కిషన్‌లాల్‌నే అపరాధిగా నిరూపిస్తాడు రాజా. చివరకు షీలా, శ్యామ్‌ల వివాహం జరగడంతో కథ కంచికి వెడుతుంది.

రాజాగా షేక్ ముఖ్తార్, అతని స్నేహితుడు షేక్‌గా హాస్యనటుడు సుక్రి, షీలాగా సహిరా చక్కగా నటించారు. సహిరా నృత్యాలు బాగున్నవి. ఆర్. ఎస్. తారా దర్శకత్వం నిర్వహించారు. శ్రీ ఎస్. దత్తా సంగీతదర్శకుడు. కల్యాణి ఫిలిమ్స్‌వారు విడుదల చేసిన ఈ చిత్రం విజయవాడలోని శేష్‌మహల్‌లో ప్రదర్శించబడింది.



'పెంపుడుకూతురు' చిత్రంలో హరనాథ్, దేవిక

చిత్రసమీక్ష:

పెంపుడు కూతురు

నిర్మాణం: పద్మినీ పిక్చర్స్.
నిర్మాత, దర్శకుడు: శ్రీ బి. ఆర్. పంతులు.
కథ: ఇరా షణ్ముగం.
స్క్రీన్‌ప్లే, మాటలు: శ్రీ డి.వి. నరసరాజు.బి.ఏ.
పాటలు: సి. నారాయణరెడ్డి, ఆరుద్ర, కొసరాజు.
సంగీతం: శ్రీ టి. జి. లింగప్ప.
శబ్దగ్రహణం: ఇ. ఐ. జీవా.
ఛాయాగ్రహణం: వి. రామమూర్తి.

నటీనటులు: ఎన్. టి. రామారావు, హరనాథ్ బి. ఏ., రేలంగి, రమణారెడ్డి, బాలకృష్ణ, లంకా సత్యం, బి. విశ్వనాథం, దేవిక, జానకి, రమాదేవి, కె. మాలతి, అరుణ శ్రీ మున్నగువారు.

సంగ్రహంగా కథయిది: తిరుపతి (శ్రీ రమణారెడ్డి) రఘు (శ్రీ ఎన్.టి. రామారావు), తండ్రీకొడుకులు. తల్లి సీతమ్మ (కె. మాలతి) తండ్రీ కొడుకులిద్దరూ ఘనాపాటీలే. చీట్లపేక, గుర్రపుందేల్లో. రఘు కుస్తీ పడుతూవుంటాడు. వచ్చిన డబ్బు వదేస్తూవుంటాడు. కుమార్తె ఉమ (దేవిక) రేడియోలో పాడుతూవుంటుంది. స్కూలు టీచరు. జీతం తెచ్చి తల్లికిస్తూ వుంటుంది.

దశావతారం (శ్రీ రేలంగి) ఆ వూరివాడే, సంపన్నుడు. ప్రయివేటు డిటెక్టివు కావాలని ఆశపడతాడు. ఆయన కుమార్తె మంజుల (జానకి) కుమారుడు వాసు (హరనాథ్) కుస్తీలో గెలిచిన రఘుకు బహుమానమీయడానికి ఆహ్వానించబడిన మంజులను రఘు అవమానిస్తాడు. ఆమెకోసంతో వెళ్లి పోతుంది. రఘు తనకు బహుమతిగా వచ్చినకప్పును అమ్మివేశాడని ఉమ కేకలువేస్తుంది.

ఉమ వాసు ప్రేమించుకొంటారు. పెళ్లిచూపుల సమయంలోకూడా రఘు మంజులను అవమానిస్తాడు. ఉమకు సీతమ్మ తన పెంపుడుకూతురని చెబుతుంది. ఉమ వాసుల పెళ్లికి మంజుల అడ్డు చెబుతుంది.

తిరుపతి, రఘు ఉమ తెచ్చిన పరిక్షా పత్రాలు అపహరించి అమ్మేస్తారు. కేసులో తండ్రి కొడుకులకు చెరి 500 జరిమానా విధిస్తారు. వాళ్లను విడిపించడానికి ఉమ ముసలి సింహాచలాన్ని (శ్రీ లంక సత్యం) పెళ్లిచేసుకోడానికి ఒప్పుకొంటుంది. ఇది కిట్టని రఘు మంగళ సూత్రం కట్టే సమయంలో కత్తి విసరబోగా సింహాచలం పట్టుకొంటాడు. పెళ్లి కొడుకు ముఖానికున్న ముసుగుతీస్తే వాసు.

రఘు కష్టపడి సంపాదిస్తూ వుంటాడు. వాసు అమెరికా వెడతాడు పెద్ద చదువుకోసం. మంజులను చూడ్డానికి పెళ్లివారు వస్తారు. నాట్యం చేస్తున్న సమయంలో ప్రమాదం సంభవించి కళ్లు పోతాయి. ప్రమాదానికి ఉమ కారణమంటారు. రఘు మంజులను పెళ్లి చేసుకొంటానంటాడు. తనంటే యిష్టం లేదుకనుక పేరు చెప్పవద్దంటాడు. ఆమె గుర్తించి నిందించగా ఇంటి నుంచి వెళ్లిపోతాడు.

పియ్యంకుసింటు చోరీచేసిన తిరుపతయ్యకు దేహశుద్ధి ఇస్తాడు దశావతారం. తండ్రికి నగలు ఇచ్చిందని అత్తగారు ఉమను వెళ్లగొడుతుంది. రఘు బికారిపనిచేస్తె మంజులకు సేవ చేస్తాడు. ఉమ ఆత్మహత్య చేసుకోనుండగా ఒక రైల్వే పాయింట్స్‌మన్ కాపాడుతాడు. ఆమె బిడ్డను కంటుంది. అమెరికానుంచి వచ్చినవాసు ఉమ కోసం వెతుకుతాడు.

ఆ తర్వాత ఏమౌతుందో ఇక చెప్పనలవికాదు. తెరపైన వీరు చూడవలసిందేమరి.

తిరుపతిగా శ్రీ రమణారెడ్డి, దశావతారాలుగా శ్రీ రేలంగి, ఆయన భార్య పాత్రను శ్రీ రమాదేవి దశావతారాలు నౌకరు శంకర్‌గా బాలకృష్ణ తమ పాత్రలను సమర్థంగా పోషించారు.

రఘుగా శ్రీ ఎన్. టి. రామారావు 'రక్తసంబంధం' చిత్రంలో వలెనే అద్భుతంగా నటించారు. అలాగే ఉమగా దేవిక కూడా ఎంతో గొప్పగా నటించింది. మంజులగా జానకి నటన బాగుంది. ఆమె నృత్యంకూడా బాగుంది. వాసుగా శ్రీ హరనాథ్ చక్కగా నటించాడు.

శ్రీ నరసరాజుగారి మాటలు శ్రీ నారాయణరెడ్డి, ఆరుద్ర, కొసరాజుల పాటలు బాగున్నాయి.

ఇంటిల్లిపాదీ చూసి ఆనందించదగ్గ చిత్రం. విజయావారు విడుదలచేశారు. విజయవాడలోని లక్ష్మీ టాకీసులో యిప్పుడు ప్రదర్శింపబడుతూవుంది.

—రాధాకృష్ణ.

హాలివుడ్ కాలింగ్

ఇర్విన్ బుష్ వ్రాసిన నవల ఆధారంగా ప్రొడ్యూసర్ జో పాస్టర్నక్ 'ది శాప్ ప్రాస్పెక్ట్స్' అనే చిత్రం నిర్మించడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఈ చిత్రాన్ని మెట్రో గోల్డ్విన్ మేయర్ సంస్థ తయారు చేస్తుంది. జాన్‌గే స్క్రీన్‌ప్లే తొలి ముసాయిదా పూర్తిచేశారు. ఇదిగాక 'ది శాప్ ప్రాస్పెక్ట్స్' చిత్రంతోపాటు 'ది ఎర్నీ జానిస్ స్టోరీ' అనే చిత్రాన్ని కూడా శ్రీ పాస్టర్నక్ నిర్మించనున్నారు. ఈ చిత్రానికి జార్జి వెల్స్ స్క్రీన్‌ప్లే వ్రాస్తున్నారు.

• • •

ప్రసిద్ధ ఇటాలియన్ చిత్రనిర్మాత, దర్శకుడు విట్టోరియో డిసికా భారీయెత్తున నాలుగు భాషలలో ఒక చిత్రం నిర్మిస్తున్నారు. ''బైసికిల్ దొంగలు'' చిత్రంతో ప్రపంచ ప్రసిద్ధి పొందిన శ్రీ విట్టోరియో డి సికా ఈ చిత్రంలో చాలభాగం సిలోన్‌లో నిర్మిస్తారు. దీనిపేరు ''రొమాన్స్ ఇన్ సిలోన్.'' డిసికాయే దీనిని డైరెక్టు చేస్తారు.

ఇటాలియన్, జర్మన్, ఫ్రెంచి, ఇంగ్లీష్ భాషలలో తయారయ్యే ఈ చిత్రంలో గినాలోలో బ్రిగిడా, ఎల్విస్ ప్రెస్లీ ప్రధాన భూమికలు నిర్వహిస్తారు. సింహళద్వీపసుందరులు ఇద్దరు మాత్రం ఈచిత్రంలో పాల్గొంటారు. సిలోన్‌లో ఈ చిత్రం ఔట్‌డోర్ దృశ్యాల చిత్రీకరణ మార్చినెలలో ప్రారంభమవుతుంది.

ఫిబ్రవరి 25 కే టెక్నిషియనులు సింహళం చేరుకొంటారు.

• • •

మార్చి 18 వ తేదీని సర్ మైకేల్ బాల్కన్ నిర్మించిన మరొకచిత్రం లండన్ లీసెస్టర్ స్క్వేర్‌లో బ్రిటిష్ రాజదంపతుల సమక్షంలో ప్రదర్శించబడుతుంది. ఇంతకుముందు ఆయన నిర్మించిన 'స్కాట్ ఆఫ్ ది అంటార్కిటిక్' చిత్రం 1948 లోను, 'వేర్ నో వల్చర్స్ ఫ్లై' అనే చిత్రం 1951 లోను బ్రిటిష్ రాజకుటుంబం సమక్షాన ప్రదర్శించబడ్డాయి. ఇప్పుడు ఆయన నిర్మించిన 'శామీ గోయింగ్ సౌత్' అనే చిత్రం ప్రదర్శించబడుతోంది. ఐదులక్షల పౌనుల ఖర్చుపై నిర్మించబడిన ఈ చిత్రంలో ఎడ్వర్డ్ జి. రాబిన్సన్ యింతకుముందెన్నడూ ధరించివుండని కొత్తతరహా పాత్రను ధరిస్తున్నారు.

శ్రీ గోగినేని వెంకటేశ్వరరావుగారు ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్య కలాపానికి నటీ నటులు, ఫిలిం రంగంలోనిపెద్దలు పెక్కుమంది హాజరైనారు.

రాజ్యం పిక్చర్స్ కొత్తచిత్రం

రాజ్యం పిక్చర్స్‌వారి అయిదవ చిత్రానికి 4 వ తేదీ సోమవారంనాడు వాహినీ స్టుడియోస్‌లో

'ఇరుగు పొరుగు' చిత్రంలో ఎన్. టి. రామారావు, కృష్ణకుమారి

'పెంపుడుకూతురు' చిత్రంలో ఒక సన్నివేశం

దోపిడీ ముఠా

ఆంధ్ర–లా–ఫౌంటన్

శ్రీ కవిరావు, రేపల్లె.

నక్క ఒక్కటి చేనిలోపల
మొక్క జొన్నను మేసుకున్నది,
జొన్న చక్కగ పండి యెరిగెను
కన్ను కుట్టుచునుండె చూడగ.

ఒంటెయును ఒకముసలిసింహము
కుంటి గాడిద కుట్రచేసెను,
అందరొకటిగ పట్టపగలే
బందిపోటుకు బయలుదేరెను.

పండి యెరిగిన చేనిలో పడి
కండెలను తెగ మెక్కసాగెను,
నక్క బావను చూచియును ఒక
లెక్కలేనట్టుగ నటించెను.

నక్క యికతా నేమిచేయును?
ఒక్కటై పోయినది పాపము.
చేయగలిగిన దేమి టిక? యో
చించి నవ్వుతు యిట్టులన్నది:

''సింహరాజా! సింహరాజా!
చిన్నతనముగలేద విాకీ
అంటుగుడ్డల మూటమోసే
కుంటిగాడిద తోడ తిరుగగ?''

అనగ సింహం బిట్టు లన్నది:
''అవును నిజముగ నక్కబావా!
గొంటి వేయుము, మడ్డిగాడిద
వెంట నుండిన కూడ హీనము'',

నక్కబా విక కుంటిగాడ్దెను
ఒక్క తీతను తీయగానే
తొంటి నీడుచుకొంటు పాపము
కుంటి గాడిద పరుగుతీసెను.

నక్క మరలా సింహమును గని
వెక్కిరింతగ యిట్టు లన్నది:
''ఘనత జెందిన సింహమున కీ
గబ్బిలాయిల స్నేహ మేమిటి?''

కుంటి గాడిద పోయె నిక యీ
గూని దెందుకు? అసలు విా రి
నాటు రకముతొ తిరిగితే విా
సాటివారలు చూచి నవ్వరు.''

''తక్షణంబే లొట్టిపిట్టను
తరిమి వేయం'' డనెను సింహము
పిచ్చి ఒంటెను నక్క పచ్చడి
పచ్చడయ్యే వరకు దంచెను.

ఒంటె కూడా పారిపోవగ
ఒంటి దైనది ముసలిసింహము,
గుంట నక్కకు చెదరిపోయిన
గుండె ధైర్యము చేరుకున్నది.

''తోటవారల కలిమి బలమున
దోచుకొనగా బయలుదేరిన
మృగ మహారాజాధిరాజును
తగినరీతిని సత్కరించెద.''

నక్క సింహము వెంట బడి యిక
తుక్కుతుక్కుగ దంచుకున్నది,
''మోసపోతిని అరరె!'' అనుకొని
ముసలి సింహము పారిపోయెను.

బలము కలదని బక్కవానిని
జులుముతో బెదరించు నతనికి
నేర్పరులు యోచించి చక్కగ
నేర్పుదురు గుణపాఠ మిట్టుల.

చిక్కు ప్రశ్న

నేను మా స్నేహితులు కలసి ఒకనాటి సాయంత్రము అలా ఏటిఒడ్డుకు షికారుకు వెళ్ళాము. అక్కడ ఒక నారింజచెట్టు ఉన్నది. ఆ చెట్టు నుండి పళ్ళు పడుట చూచాము. కాని చూచిన వారు వెళ్ళలేదు. వెళ్ళినవాడు తీసికొనలేదు. తీసి కొనినవాడు తినలేదు. ఇంతలో చెట్టు యజమాని వచ్చి చూశాడు. యజమాని తిన్నవాడిని కొట్టలేదు. ఇంకొకడిని కొట్టాడు. దెబ్బలుతిన్నవాడు ఏడ్వలేదు. చూచినవాడు తిన్నవాడు ఏడ్చారు. మొత్తము వెళ్ళినది ఎంతమంది. ఈపనులన్నియు ఎలా జరిగాయి?

జవాబుకు చివరి కాలం చూడుడు.

విజయం – మనదండోయ్.

రారండోయ్! రారండోయ్!
కన్నతల్లి మనభరతమాతపై
కన్ను వేసియు కాజేయుటకై
పన్నాగమ్ములు పన్నుచుండినా
పాపాత్ములనూ బారద్రోలగా
రారండోయ్! రారండోయ్!

భరతమాతనూ పరిరక్షింపగ
బద్ధకంకణులలై భండనభూమికి
విజయసాధనో వీరస్వర్గమో
తేల్చుకొంటకై తెగబడి ముందుకు
రారండోయ్! రారండోయ్!

శాంతి కాముకులై చల్లగ బ్రతికే
భారతీయులా సౌభాగ్యమ్మును
గాంచినంతనే కనులుకుట్టినా
చీనావారిని వెనక్కు తరుమగ
రారండోయ్! రారండోయ్!

అధిక సైన్యములు ఆయుధబలమూ
అన్ని వున్న వను ఆర్భాటముతో
యుద్ధ మొనర్పగ సిద్ధమైన ఆ
పెకింగు పెద్దల పీచమణచగా
రారండోయ్! రారండోయ్!

అధికసైన్యములు ఆయుధబలమూ!
మిన్నగ వారికె వున్నప్పటికీ
ఎచ్చట ధర్మమె అచ్చట జయమూ!
కనుకనె విజయం మనదండోయ్!
రారండోయ్! రారండోయ్!

—గుంటూరు గౌరీనాథశాస్త్రి

బాలవిహారం

అలవాట్లు

నేనొక వ్యాసం వ్రాద్దామని డ్రాయరు ముందు కూర్చున్నాను. చేతిలో కలం తెరుచుకొని, ఎప్పుడు తెల్లకాగితం మీదకు ఉరకుదామని, ఎదురుచూస్తుంది. కాని నామనస్సులో ఎక్కడో కొంత నెపం ఏర్పడి, మెమ్మదిగా, నత్తగుల్లలా కూడా ప్రాకడానికి ప్రాణం ఒప్పడం లేదు. అసలాపెన్ను ఎంతో ఖరీదుది. పాపం! ఏప్పుడ్యాట్మెడో దాన్ని నాకు బహూకరించాడు. తన జ్ఞాపకార్థంగా ఉంటుందని. దానితో వ్రాయబోయి నప్పుడల్లా, ఆ చిద్విలాసంతో కూడిన సుందర ముఖారవిందమే, హృదయాని కత్తుకొంటుంది గాని, వ్రాత విషయం మాత్రం కొంతయినా సాగదు. దానికి అసలు కారణం, నాకొక చెడ్డదేకాని ఏదో అలవాటుంది.

ఆ అలవాటు గాడి తప్పినట్లుంది. ఏమిటంటే. నేను సర్వసాధారణంగా పెన్ను ఎక్కువగా వాడను! అప్పుడప్పుడు సంతకాలకు తప్పితే, మిగిలిన ఎటువంటి పనికైనా పెన్సిల్‌తోనే వ్రాయడం 'అలవాటు'. పెన్సిలుతో ఎంత కాలమైనా, రోజులు, వారాలు, నెలలు, సంవత్సరాలు వ్రాస్తాను కూడా. పెన్సిలు కేవలం నాశరీరంలో ఒక అంగంగా మారిపోయిందంటే అతిశయోక్తి లేదు. దాంతోపాటు పెన్సిలుతో వ్రాసే అలవాటు కూడా నాల ఇంకిపోయి, జీర్ణించి పోయింది. ప్రతిఫలంగా నామధ్యవేలు మొదటి కనుపునిాద, స్మృతిచిహ్నంగా ఒక చిన్నబొప్పిలేచి, కాయగా మారి పోయింది. ఇంతకీ చెప్పవచ్చే దేమిటంటే? ఓ పెన్సిల్‌కి నాబుద్ధి లొంగి, అది లేకపోయి నప్పుడు, నా ఆలోచనల్నీ ప్రవహించే నీరుకి, గండిలా, చక్కగా చిక్కని వూహలతో నిండే నామెదడు నిస్సత్తుగా మారిపోతుంది. దానికి కారణం నాచేతిలో మంత్రదండం లాంటి పెన్సిల్ లేకపోవడమే. మధ్యలో పానకంలో పుడకలా ఈ పెన్నుని, నేను ఏంచేసుకోను. దాంతో నేనేం వ్రాయగలను.

ఈవిధంగానే ఒకసారి నాస్నేహితు డొక కథ చెప్పగా విన్నట్లు జ్ఞాపకం. అతనెవరోకాదు. సర్ వాల్టర్ స్కాట్. తన మిత్రుడైన రోగర్స్‌కి చెప్పిన బుల్లికథ.

''మేమప్పుడు స్కూలు ఫైనల్ చదువుకొంటున్నాము. మాక్లాసులో ఒక విద్యార్థి ఉండేవాడు. అతనెప్పుడు అందరి కన్న మిన్నగా ఉండేవాడు. అందుచేత అతనెప్పుడు ప్రథముడుగానే, ఉండేవాడు. అది చూచిన మిగిలిన పిల్లలందరు ఉడుక్కునేవారు. అందులో ఒకడు అతనిస్థానం ఎందుకు మారడంలేదో గ్రహించడం మొదలుపెట్టాడు. కాని చాలా కాలంవరకు అంతుపట్టలేదు. చివరకు మెరుపులాంటి ఆలోచన తట్టింది. అప్పట్నుంచి అతన్ని, తరచి తరచి చూస్తున్నాడు. చివరకు గ్రహించిదేమిటంటే అతని కొక అలవాటుంది. అతను, తనని మాస్టర్లు ఏదైనా ప్రశ్నవేస్తున్నప్పుడు టంచన్‌గా నిలబడి. ఆలోచిస్తూ, యాదాలాపంగా తన కుడిచేతి బొటనవ్రేలు, చూపుడువేలుతో చొక్కాకున్న మూడవ గుండీ చుట్టు గుండ్రంగా తిప్పుతు, ప్రశ్నకి సమాధానం, గడగడ వల్లె వేసినట్లు చెప్పేవాడు. ఈవిధంగా చేయడం ఒకసారి, రెండుసార్లు, ఆవిధంగా ఒక పది పది హేనురోజులు చూచాం. చివరకు అందరం ఒకరోజున, అతని చొక్కాగుండీ ఎట్లాగైనా లేకుండా చేయాలని ఎంతో ప్రయత్నంచేశాం. కాని వీలుచిక్కలేదు. చివర కెట్లాగైతే ఒక రోజున అనుకొన్న విధంగా మా ఉద్దేశ ప్రకారంగా వాళ్ళబట్టలుతికే అతనే గుండీ వూడదీసు కొచ్చాడు. ఆరోజు అతను ఎందుకు తిరిగి ఆగుండీ కుట్టించుకోలేదో అర్థంకాలేదు. కాని ఆరోజే అతని పతనానికి నాంది అయింది. క్లాసులో మిగతా, మాముఠా అంతా అతనిపైపే కుతూహలంగా చూస్తున్నారు. అంతలో ఇంగ్లీషు మాస్టారు అతన్నేదో ప్రశ్నవేశారు. వెంటనే టంచనా నిలబడి, అలవాటు ప్రకారం కుడి చేయివ్రేళ్ళు కోటుగుండీని వెతక బోయింది. కాని, చేతికి తగిలితేగా! దాంతో అతను నిశ్చేష్టుడై నిర్విణ్ణంగా మాసపడి, తెల్లమొహం వేసుకొని గుండీ కొరకు వెతకడంలో పడి ప్రశ్న విషయం పూర్తిగా మర్చిపోయాడు. దాంతో అతన్ని ఆఖరు స్థానంలో దించేసారు. ఆరోజు మాముఠాకి పర్వదినంగా ఉంది? కాని ఆరోజు అతని జీవితం వినాశనానికి మార్గమైంది. ఎప్పుడు ఏదో ఆలోచనతో ఉండేవాడు. ఆతరువాత కొన్ని సంవత్సరాల అనంతరం అప్పుడప్పుడు అతన్ని కలుసుకొనే నాస్నేగాని ఇది వరకటి చలాకీతనం తెలివితేటలు లేవు. చివరకు త్రాగుబోతుగావారి, ఎక్కడో అనామకుడిగా స్వర్గస్థుడైనట్లు తెలిసింది.

అప్పుడు మేముచేసినది, ఒకవేళ చిన్నతనపు చేష్ట అయినా, దాని ఫలితం, ఒకని జీవిత పతనానికి నాంది వాక్యమైంది'' అని చెప్పాడు.

అసలు ఈ అలవాట్లు అనేక రూపాల్లో, అనేక భంగిమలలో ఉంటాయి. కాని ముఖ్యంగా రెండు రకాలుగా ఉంటాయి. ఒకటి మంచి రకానికి చెంది ఉత్కృష్టమైన జీవితాన్ని సృష్టింపజేసేవి. రెండోవి జీవితాలని విషపూరితాలుగా చేసి నాశనమొనరించేవిగా ఉంటాయి. అందుకే ఏది గ్రహింపదగినదో, ఏది విసర్జింపదగినదో ఆలోచించుకోవడం వారి వారి మనస్తత్వాలను బట్టి విభజించి ఆలవరుచుకో వలసిందే. అదేరింది విభజించి ఆలవరుచుకో వలసిందే. ఆదే కాకుండా ఏ అలవాటైనా సరే అలవరుచుకొని నేర్చుకోవడంలో తప్పులేదు కాని దానిబారిపోయి ఆధారపడి వాటి వడిలో వాలి సోలిపోయి జీవితాలను పతనం చేసుకో కూడదు.

ఈ అలవాట్లు ముఖ్యంగా విద్యార్థిదశ యందే ప్రారంభమై భవిష్యత్తు నిర్ణయానికి బాట వేస్తాయి. కాబట్టి విద్యార్థులు ఉత్తమమైనవి, ఉత్కృష్టమైన అలవాట్లనే అలవరుచుకోడానికి ప్రయత్నించాలి.

ఈ అలవాట్లనేవి రహస్యంగా, మనకు తెలియకుండానే మనల నాక్రమిస్తుంటాయి. ఉదాహరణకు ఒక ఉపన్యాసకుడే ఉన్నాడనుకోండి. ఆయన ఉపన్యాసవేదిక ఎక్కి, మాట్లాడుతుంటాడనుకోండి. కేవలం అతను ఒకేస్థాయిగా నిలబడి మాట్లాడలేడు. మాటల్లోనే, భావాల కనుగుణంగా, తన అవయవాలను, భుజాలను కదిలిస్తూ ముఖకవళికలను మారుస్తు ప్రసంగిస్తాడు. అతడిలా చేయకపోతే, తనుచెప్పదలచిన అభిప్రాయాలు, ఉద్దేశాలు వెల్లడిగక్కలేదు. అతడా విధంగా స్టేజిమీద నాట్యమాడుతాడని గాని, నాటక మాడుతున్నాడనికాని మనం అనుకోకూడదు. అతనా విధంగా చేయలేకపోతే అతనిలో భావాలు ధారావాహినిగా చెప్పలేడు. ఆచేతుల కదలికలు, అతని ముఖహావభావాలు అతని పనిని సక్రమంగా చేయడానికెంతో తోడ్పడతాయి.

అదే విధంగా విద్యార్థులు మాట్లాడేటప్పుడు 'మరేం' అనిగాని, 'నన్నడుగు చెప్తా'నని గాని 'ఇది' అని గాని మరే ఊతపదమైనా, తన మాట్లాడే ప్రతి వాక్యం మొదట ఉపయోగించకుండా ఎంతమంది మాట్లాడగలరో గమనించండి అంటే అది చెడ్డ అలవాటని కాదు. అదే మనకు తెలియకుండా మన మాటలు గాని, భావాలు గాని సక్రమంగా సాధ్యమైనంత, త్వరిత కాలంలో వెలువరింప బడటానికి ''ఇంజన్‌లో ఆయిల్ వేస్తే ఎంత ఫ్రీగా'' కదుల్తుందో ఆదేవిధంగా మనం మన దినచర్యలు సక్రమమైన పద్ధతిలో, తక్కువ కాలంలో జరగటానికి కొన్ని అలవాట్లు అలవర్చుకోవడం ముఖ్యం.

విద్యార్థులు, తాము మంచి అలవాట్లు అలవర్చుకొని, వారికన్న చిన్నవాళ్ళకు, ఆమంచి అలవాట్లను నేర్పితే ఎంతో ఉన్నతభావాలు కలవారౌతారు. వారి జీవితాలు సుఖప్రదం అవుతాయి.

(మూలం, ఏ. జి. గార్డినర్)

అనుకృతి: యన్. చంద్రశేఖరాచారి

కలంస్నేహితులు

998. ఎస్. ఎం. లక్ష్మి, కేరాఫ్ మెసర్స్ ఆల్బర్ట్ డేవిడ్ అండ్‌కో, గాంధీనగరం, విజయవాడ—3, చెల్లి ఎస్. ఎస్. ఎల్. సి. ప్యాసైంది. టైపు షార్టుహేండు వచ్చు. హిందీలో ప్రవేశిక పరీక్షలో ఉత్తీర్ణురాలైంది. ఉత్తరాలు రాయడం మొదటి సరదా. అందులోనూ తన వయస్సు పిల్లలతో (చెల్లి వయస్సు 20 ఏళ్ళు), ముఖ్యంగా ఆడపిల్లలతో ఉత్తరాలు రాయటంద్వారా నేమి, మాట్లాడడంద్వారా నేమి ఇంగ్లీషులో ఎక్కువ పరిజ్ఞానం కలిగించుకోవాలనే కోరిక. వెంట వెంటనే జవాబు వ్రాస్తే వరసగా ఉత్తరాలు వ్రాస్తుంది.

999. వి.విజయలక్ష్మి, కేరాఫ్ శ్రీ వడ్డి రంగారావు, రాజుపేట, మచిలీపట్నం. కృష్ణజిల్లా. వయస్సు 14 సం. ఫోర్త్‌ఫారం చదువుతున్నది. నవలలు చదవడం, సినిమాలు చూడటం, స్పోర్ట్సులో పాల్గొనడం, నటించడం హాబీలు. ఫోటోలు తీయడం చాలా యిష్టం. సహృదయులైన సోదరీమణులతోనే స్నేహంచేస్తుంది.

1000. ఎన్. సునంద. కేరాఫ్ దుర్గా ఐరన్ సేఫ్ కంపెనీ, ఏలూరురోడ్డు సెంటర్, గవర్నర్‌పేట, విజయవాడ—2. వయస్సు 18సం. రాలు ఎస్. ఎస్. ఎల్. సి. ప్రవేశిక చదువుతూవుంది. తెలుగులో ఉత్తరాలు వ్రాయడం సరదా. ప్రభ, పత్రిక, డిటెక్టివులు చదువుట, ఎంబ్రాయిడరి హాబీలు, ఆడపిల్లలతో మాత్రమే స్నేహం చేస్తుంది. ''మార్చి 3 న బెజవాడ మెడికల్ అసోసియేషన్‌లో మధ్యాహ్నం 3 గంటలకు సమావేశం. నువ్వు రావచ్చు''

1001. తాళ్ళూరి వెంకటరావు, ఎల్. ఎం. ఇ. సెకండ్ ఇయ్యర్, గవర్నమెంట్ పాలిటెక్నిక్, విజయవాడ. కథలు వ్రాయడం, స్టాంపు కలెక్షన్. ఇంజనీరింగ్ బుక్కు మంచిని చదువుతాడు. సోదర సోదరీమణుల స్నేహాభిలాషి. రాష్ట్రేతరులైతే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తాడు. పెన్‌నేమ్ వి. ఆర్. తాళ్ళూరి.

1002. బోసుబాబు, కేరాఫ్ శ్రీ చెన్నుపాటి శేషగిరిరావుగారు, విజయవాడ—6, వయస్సు 18 ఏళ్ళు. స్టాంపులు, ఫస్ట్‌డే కవర్లు, వ్యూకార్డుల కలెక్షన్, టూరింగ్, ఫోటోగ్రఫీ, రేడియో వినడం. కలంస్నేహం, ఫిలిప్పైన్స్, స్వీడన్‌లలో ఆడపిల్లలు, అమెరికా, బ్రిటన్, సిలోన్, జర్మనీలలో మగపిల్లలు స్నేహితులు. పి. యు. సి. ప్యాసైనాడు. సోదర సోదరీమణుల స్నేహాభిలాషి.

1003. ముమ్మిల్వారు వెంకట సుబ్బారావు టి. ఎస్. (టెయినింగ్ స్కూలు (జూనియర్), అగ్రహారం, ఏలూరు, పశ్చిమ గోదావరిజిల్లా. వయస్సు 19సం. పత్రికా పఠనం, ఫిల్మ్‌సంగీతము, గ్రంథపఠనం సరదాలు. రాజకీయాలంటే చెవికోసుకొంటాడు. ఆటలలో చాలా శ్రద్ధగా పాల్గొంటాడు. ఆదర్శ సోదర సోదరీమణుల స్నేహాభిలాషి.

1004. ఏ. తమ్మిరాజు. పి. యు. సి. ఆనంద చేనువరం (వయా ఆనంద), నర్సాపురం తాలూకా, పశ్చిమగోదావరిజిల్లా. వయస్సు 18 సం. పత్రికలు చదవడం, సినిమాలు చూడడం, ప్రకృతిని ప్రేమించడం, అభిరుచులు. సోదర సోదరీమణుల స్నేహాభిలాషి.

1005. జి. కృష్ణ, వెంగళరావుగారు, వనమాలపురం, చిత్తూరు జిల్లా. తమిళం, హిందీ ఇంగ్లీషు భాషలలో పరిచయం వుంది. ప్రకృతిని చూసి ఆనందించడం, కొత్త ప్రదేశములు చూడటం, కథలు వ్రాయటం, నవలలుచదవడం, ఎంబ్రాయిడరు, చిత్రలేఖనం, అభిరుచులు. సోదర సోదరీమణుల స్నేహాభిలాషి. ''బ్రదర్! వయస్సు చెప్పితిని కాదుగదా!''

1006. ఎస్. రామకృష్ణ, కేరాఫ్ శ్రీ ఎస్. సారంగపాణిగారు, ఇన్‌కంటాక్స్ ప్రాక్టీషనర్ అండ్ ఆడిటర్, గోపువారివీధి, విజయవాడ—2 వయస్సు 8 సంవత్సరాలు, కారప్పు ఆటలు, కథలు చదువుట, సినిమాలు చూచుట ఇష్టం. సోదర సోదరీమణుల స్నేహాభిలాషి.

1007. ఎం. వెంకటేశ్వరరావు, అంగిలకుదురు పోస్టు, తెనాలితాలూకా, గుంటూరుజిల్లా. వయస్సు 18. పి. యు. సి. చదివాడు. సాంఘిక కార్యక్రమాలు, సినిమాపఠనం, రాజకీయాలు సరదాలు.

1008. మోపిదేవారి జాన్సన్, బి. ఏ. బి. ఎల్. నాజరుపేట, తెనాలి, వయస్సు 24. అభిరుచులు, సాహిత్యం, గాథ, నృత్యం, రాజకీయాలు.

1009. ఎస్. బి. చౌదరి, నాజరుపేట, తెనాలి. వయస్సు 20. సాంఘిక కార్యక్రమాలు.

అరుణమత్తుణం

మనిషి మనిషిని వేదచేసే
లోయుక్తికి త్రోసివేసే
దేశాలకు రాజ్యాలని
కలలుకనే చైనా!
ఉండాబుద్ధి నీకు
అసలేమైనా!
నవ్వులతో కవ్విస్తూ
స్నేహంగా ఉంటూనే
రహస్యంగా వెన్నుల్లో
బాకుతీసి పొడిచావే!
''పంచశీల'' పత్రంతో
నీదేశపు ముద్రవేసే
సాయంత్రంలోపుగా
తుపాకి గురిచేశావే!
శాంతిపావురాలను
ఆకసము తెగురవేసి
చాటుగా వాటిని
ఏరంగితో కొట్టావే!
ఏ నత్యత్వంకోసం
ఐ. రా. స. లో మాటలుకడి
నీ కీర్తికోసం
పరుగురితో పోటీపడి
మాయలేని స్నేహాన్ని
వదలలేని మమతల్ని
పెంచుకొని — పెంచుకొని
నా—దేశాన్నే నీవు
కబళించాలని చూచావే!
ఎంత ద్రోహం నీది!
ఎంత దుష్టత్వం నీది!
ఎర్ర జెండాలమధ్య
మిడిసిపడే నిన్ను
ఏడేళ్ళ వాడినుండి
డెబ్బైఏళ్ళ వాడివరకు
ఏవగించు తున్నారు
నాశం చేయాలన్నారు!
మాదేశపు ''జవాన్లే''
పడతోస్తారు నిన్ను జవిాన్లో!
ఉడుకుతున్న మారక్తం!
నిటార్చుల పొగల్లో
నిప్పువిాది మిడతలా
నీవు కాలిపోతావు!
నాదేశపు ఐక్యత
పదును ధైర్యం 'వెన్నెల'తో
వీర కదనరంగంలో
వీరత్వపు ఆవేశంతో
''ఎల్లో పెరిల్'' నైన నిన్ను
తుత్తునియలు చేస్తుంది.
త్రివర్ణ పతాకం విాద
''శాంతి'' ''స్వేచ్ఛ'' వాయువులే
లోకంలో లేకుండా
నిన్ను ''బూడి'' చేస్తాయి.
''అత్యేనియా'' అనే
''చిన్నరాజ్యం'' స్నేహంతో
దురాక్రమణ చేసే నిన్ను
అన్ని దేశాల ''తిట్లు''
ఆటో ఇటో చూచి
మరి
నిశ్శబ్దంగా సమాధిలో
తరిమి పూడ్చి వేస్తాయి.
మాకు కావాలి శాంతి
నీకు కావాలి క్రాంతి
మాదేశం ధర్మరథం
నీదో అన్యాయపథం
జయం మాకు బంధువు
అదే నీకు రాబందు
పెద్ద మనిషినని చెప్పి
మా నెత్తిని మొట్టావు
అబద్ధపు చేతులో
సత్యాన్నే నెట్టావు
అయినా
మాదేశం ధర్మం ముందు
నీవూ నీ ధైర్యమెంత?

—''శ్రీ''

సరుబాట్లు

సభ్యత్వం: 846. ముల్పూరి సాంబశివరావు కేరాఫ్ వాణీనిహాస్, విజయవాడ—2, వయస్సు 19. సాంఘిక సాహితీరాజకీయ చర్చలు, ప్రకృతిని ప్రేమించడం, అందాన్ని తిలకించడం, కథలు వ్రాయడం, చిన్న పిల్లలతో కాలక్షేపం చెయ్యడం, హాబీలు. ఆదర్శ సోదర సోదరీమణుల స్నేహం కోరుతున్నాడు.

తమ్ముడు నారాయణరావు ఉపనయనం

తమ్ముడు కె. ఎల్. నారాయణరావు బి. ఎస్. సి. ఉపనయనం 15—2—63 తేదీ ఉదయం 10—53 గం. లకు బందరు రామానాయుడుపేటలోని పాత ట్రయినింగ్ స్కూలు ఆవరణలోని వారి వసతి గృహంలో జరుగుతుంది బాలవిహారం సభ్యులు బందరులోనివారు, తదితరులు స్వయంగా గాని పోస్టుద్వారాగాని అభినందనలు అందజేయకోర్తాను. —అన్నయ్య

ఏలూరు బాలవిహారం అనుబంధశాఖ

'ఏలూరు బాలవిహారం అనుబంధశాఖ' కార్యవర్గం క్రిందటి సంవత్సరం పద్ధతులలోనే విస్తృత పరిచింది. అధ్యక్షుడు, సి. బాబు, ఉపాధ్యక్షులు టి. ఎస్. చలం, కార్యదర్శి వి. ఎస్. ఎస్. మూర్తి, సహాయకార్యదర్శి ఎస్. రాజేశ్వరరావు.

సుభాషితాలు

అణకువ, సత్ప్రవర్తన జ్ఞానాభివృద్ధి కల్గి మనోవికాసానికి తోడ్పడునటువంటి విద్యనేమనము నేర్చుకొనవలెను. —స్వామి వివేకానంద.

• • •

నిరంతర ఆనందమును చేకూర్చుటే కళలోని సౌందర్యం. —కీట్సు.

సేకరణ:—
ఎ. నరసింహయ్య, బి. ఎ. (స్పెషల్)
అనంతపురం.

చిక్కు ప్రశ్న

జవాబు:— వెళ్ళినది ఒక్కడు. చూచినవి కళ్ళు, వెళ్ళినవి కాళ్ళు, తీసికొన్నదిచేతులు, తిన్నది నోరు, యజమాని వచ్చి కొట్టాడు వీపును, ఏడ్చినవి కళ్ళు, నోరు.

యం. సాంబశివరావు, విజయవాడ-8

రేడియో

సోమవారం—ఫిబ్రవరి 11
శక 1884 మాఘ 22

హైదరాబాదు – ఎ 405.4 మీ

ఉ: 6—35 కార్యక్రమ వివరణ, 6—45 భక్తిరంజని, 6—55 సూక్తి ముక్తావళి 7—00 తె. వా. 7—15 ప్రసారాంశం, 7—30 దేశభక్తిగీతాలు, 7—45 ఎస్. ఎన్. బాలముకుంద్: ఖయాల్, 8—15 ఎస్. ఎన్. బాలముకుంద్: ఖయాల్, 8—30 డి. ఆర్. పార్వతీకర్: దత్తాత్రేయవీణ, మ: 11—40 ఉన్నత పాఠశాలలకు, 1—00 ఎస్. భానుమతి, 1—50 తె. వా. 2—00 హైదరాబాద్ బి వలె, 2—0 హైదరాబాద్ బి వలె, 3—00 స్థానిక ప్రకటనలు, 3—35 ప్రాంతీయ వార్తలు, 6—20 విజయవిపంచి, కదంబ కార్యక్రమము, సమర్పణ: వి. సహజానంద, 7—00 తె. వా. 7—20 గీత్, 7—45 హైదరాబాద్ బి వలె, 8—40 హైదరాబాద్ బి వలె, 9—30 ఎస్. ఎన్. బాలముకుంద్: ఖయాల్, 9—45 రసమయి, సాహిత్య కార్యక్రమము, ఎర్రన సోమన్నల 'హరివంశముల' పరిశీలన, ప్రసంగము.

హైదరాబాద్ – బి 89.42 మీ

మ: 11—40 హైదరాబాద్ ఎ వలె 12—10 వాద్య కదంబం, 12—30 హైదరాబాద్ ఎ వలె, 2—00 వాతావరణ సూచన, ఎస్. భానుమతి, సా: 6—00 హైదరాబాద్ ఎ వలె, 6—20 గ్రామస్థుల కార్యక్రమము, 7—00 తె. వా. 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—30 కర్నాటక సంగీతకచేరి, 8—30 హైదరాబాద్ ఎ వలె, 8—40 కర్నాటక సంగీతకచేరి.

విజయవాడ – 357.1 మీ

ఉ: 6—30 శుభోదయం, 6—35 ప్రసార విశేషాలు, 6—55 సూక్తి ముక్తావళి, 7—00 తె. సా. 7—15 నేటి విశేషం, 7—20 దేశభక్తి పాటలు, 7—30 టి. కె. రంగాచారి, మ: 11—30 గ్రామ్యగానము, 12—10 భారత దేశము: చైనా భూతము, 12—30 కార్మికుల కార్యక్రమము, కార్మికులమైన మనం ఎలా జీవించాలి? ప్రసంగం, మనకర్తవ్యం, 1—00 టి. కె. రంగాచారి, 1—30 ఫిల్మ్‌సంగీతం, 1—50 తె. వా. సా: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—20 గ్రామస్థుల కార్యక్రమము, 7—00 తె. వా. 7—15 గ్రామస్థుల కార్యక్రమం, విజయపథము, రూపకము, 7—30 అయ్యగారి సోమేశ్వరరావు, వీణ, శె. శివపోదశంకర్ శాస్త్రి: మృదంగం 8—40 అయ్యగారి సోమేశ్వరరావు: వీణ, 9—40 విరామసంగీతము, 10—00 భక్తిరంజని, త్యాగరాజకృతులు.

మద్రాస్ – ఎ 416.7 మీ

ఉ: 7—05 వాద్య సంగీతం, 7—35 ఎన్. ఎ. కుమారిమర్తి, 8—00 మధురగీతం, 12—30 మాధ్యమిక పాఠశాలలకు, 1—30 గానమంజరి, 1—50 వాతావరణ సూచన, గీతమంజరి, 5—30ఆర్. మహాలక్ష్మి: వీణ8—10 వాద్య సంగీతం, 8—55పాఠశాల పొన్నమ్మాళ్ 9—00 కదంబం, 9—20 ఎ. నారాయణ అయ్యర్: గోటువాద్యం.

బృందావన్—బి 211.3 మీ

ఉ: 7—00 తె. వా., 7—15 వ ద్యగోష్ఠి, 12—00 కార్మికుల కార్యక్రమం, 12—30 మద్రాస్ ఎ వలె, 1—00 కదంబం, 1—40 గీతమంజరి, 1—50 తె. వా., 2—00 మధుర గీతం, 6—50 కదంబం, 7—00 తె. వా., 7—30 తారావాద్యకచేరి, 7—50 శ్రోతల పరిచయము—శ్రోతల ఉత్తరాలకు జవాబులు, (తెలుగు), 8—00 శ్రోతలు కోరిన పాటలు, 8—30 పాఠశాల పొన్నమ్మాళ్.

వినయాశ్రమంలో నీరాపరిశ్రమ ప్రారంభోత్సవం

వినయాశ్రమం, ఫిబ్రవరి 7:— "తాళ వృక్షము కలియుగ కల్పవృక్షం. దానినుండి మధురాతి మధురమైన తాటిబెల్లం, పంచదార, నీరా, తాటిబుట్టలు, చిప్పట్లు, మతాపా, సువర్ణ పానీయం, మధుదార మొదలగు పదార్థములేగాక, గృహోపయోగ వస్తువులెన్నో మానవాళికి లభ్యమగుచున్నవి. ఇట్టి చెట్లనుండి కల్లు గీయుట, ఆ కల్లును ఉపయోగించుట ఘోరపాపము. మద్య ప్రలోభమునకు గురియైన జాతి మద్య విషాలో చిక్కుబడినజాతి, వీరోచిత కృత్యములను పలుపజాలదు. ప్రస్తుత చైనా దురాక్రమణ దృష్ట్యా మద్యనిషేధమును రద్దుపరచి, ప్రజలకు కల్లు, సారాసందించుచో దేశరక్షణ కార్యక్రమం కుంటువడును. తాటిబెల్లం పరిశ్రమ స్వయం పోషకము కాగలదని వినయాశ్రమ పరిశోధన ఋజువుచేయుచున్నది. నిష్ప్రయోజన వస్తువు నుండి ప్రజోపయోగ వస్తువులను సృష్టించుటయే బాపూజీ బోధలసారం" అని వినయాశ్రమంలో బాపూజీ 15 వ జయంతి సందర్భమున నీరా పరిశ్రమకు ప్రారంభోత్సవం చేస్తూ శ్రీ తుమ్మల బసవయ్య చెప్పారు.

మూత్రయజ్ఞం, ప్రార్థనలు జరుప బడినవి, శ్రీ వనపర్తి గంగన్న చెట్ల గీతను గురించి. నీరా ప్రయోజనములను గురించి చెప్పారు.

హరిజన సేవకుడు డాక్టర్ ద్రోణంరాజు భాస్కరరావు మృతి

విజయవాడ, ఫిబ్రవరి 7 — దేశభక్తుడు, సంఘ సంస్కర్త, హరిజన సేవాతత్పరుడు, తాపేశ్వరం గ్రామకాపురస్థుడు డాక్టరు శ్రీ ద్రోణంరాజు భాస్కరరావు 3 వ తేదీ రాత్రి 9 గం. 15 నిముషములకు స్వర్గస్థులైనారు.

వీరి వయస్సు 58 సంవత్సరాలు. వీరికి భార్య ఇద్దరు కుమారులు కలరు.

శ్రీ భాస్కరరావు జాతీయోద్యమంలో పాల్గొని కారాగారశిక్ష అనుభవించారు. 1945 వ సంవత్సరంలో విశ్వప్రేమ సమాజం స్థాపించి, అనేక పేద విద్యార్థులకు చదువు చెప్పించారు. పేదలకు అన్నదానం చేయించారు. హరిజన సంక్షేమం కొరకు స్వయంగా నాటకాలువేసి ప్రచారము చేశారు. వితంతు వివాహములు చేయించారు. వీరిమృతికి సంతాపసూచకంగా తాపేశ్వరంలోని దుకాణాలు, ఆఫీసులు, ఫ్యాక్టరీలు నాడు మూసి వేశారు. గ్రామప్రజలు వీరి ఆత్మశాంతికై ప్రార్థనలు చేశారు.

ఖమ్మం హిందీమహావిశ్వవిద్యాలయంలో ఇటీవల ప్రమాణపత్ర వితరణోత్సవం జరిగినప్పటి చిత్రం. కూర్చున్నవారిలో జిల్లా కలెక్టరు కళాశాల ప్రిన్సిపాల్, ఆంధ్ర హిందీ ప్రచారసభ కార్యదర్శి, విద్యాలయం ప్రిన్సిపాల్ మున్నగువా రున్నారు

చల్లపల్లి స్కూలు పూర్వ విద్యార్థిసంఘ వార్షికోత్సవం

చల్లపల్లి, ఫిబ్రవరి 8:— శ్రీమంతు రాజా నారి హయ్యర్ సెకండరీ స్కూలు పూర్వవిద్యార్థి సంఘం ఇరువది నాల్గవ వార్షికోత్సవం చల్లపల్లి పాఠశాల భవనమున 2, 3 తేదీలలో వైభవంగా జరిగినవి. 3 వ తేదీ మహాసభకు పూర్వవిద్యార్థి డాక్టర్ గోగినేని హరిప్రసాదరావు (తెనాలి) అధ్యక్షత వహించారు.

సభలో శ్రీ సి. రాజావెంకట శేషయ్యపాశ్చాత్య వ్యామోహాన్ని ఖండిస్తూ భారతీయ నాగరికతా వైశిష్ట్యం గురించి చెప్పారు. సత్ప్రవర్తన, సచ్ఛీలం ఆవశ్యకతను గురించి వక్కాణించారు.

గుడివాడ ఎ. ఎన్. ఆర్. కాలేజి సంస్కృతోపన్యాసకులు శ్రీ యస్. వి. గోపాలరావు "సాహిత్యము—సమాజము" పై ప్రసంగించారు. ఆంధ్రోపన్యాసకులు యస్. రాఘవరావు 'ప్రబంధ కవిత్వము' ను గూర్చి ఉపన్యసించారు. శ్రీ మాలెంపాటి బాలభాస్కరరావు పూర్వవిద్యార్థి సంఘ రాజపోషకులుగు శ్రీమంతు రాజావారిని, ఉపాధ్యాయులను, ప్రస్తుత విద్యార్థులను అభినందించారు.

చల్లపల్లి పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీమంతు రాజా యార్లగడ్డ అంకినీడు ప్రసాద్ రాజపోషకుల తరపున శ్రీ కోట వెంచురామయ్యను ఉపాధ్యాయుల తరపునను, శ్రీ నరహరిశెట్టి రామమోహనరావు ప్రస్తుత విద్యార్థుల తరపునను కృతజ్ఞత చెప్పారు. కార్యదర్శి శ్రీ కోపెళ్ల శ్రీనివాసరావు వార్షిక నివేదిక చదివారు.

వార్షికోత్సవ సందర్భంలో నిర్వహించబడిన ఆటల పోటీలలో గెలుపొందినవారికి రజిత పాత్రలు బహూకరింపబడినవి. పూర్వ ప్రస్తుత విద్యార్థులకు జరిగిన ఆటల పోటీలు అన్నింటిలోను ప్రస్తుత విద్యార్థులే గెలుపొంది ఎవర్ రోలింగ్ కప్పు సంపాదించి పాఠశాలకు గౌరవము చేకూర్చారు. ప్రస్తుత విద్యార్థులకు బహుమతుల నిచ్చారు.

క్రొత్త కార్యవర్గం

నూతన సంవత్సరానికి కార్యవర్గం ఎన్నుకోబడింది.

శ్రీ వాసిరెడ్డి లక్ష్మీపతి (అధ్యక్షులు), శ్రీ మాలెంపాటి శ్రీరాములు (ఉపాధ్యక్షులు), శ్రీ కోపెళ్ల శ్రీనివాసరావు (కార్యదర్శి), శ్రీ ఈడ్పుగంటి వెంకట సుబ్బారావు (సంయుక్త కార్యదర్శి), శ్రీ వి. రాఘవులు (కోశాధికారి), శ్రీ గుత్తికొండ వెంకటేశ్వరరావు (గేమ్సు ఆర్గనైజరు), శ్రీ కాశీభొట్ల వెంకటరామశర్మ (కల్చరల్ ఆర్గనైజరు), శ్రీ మాలెంపాటి బాలభాస్కరరావు, శ్రీ వరచ్చారి రత్నగిరిరావు, శ్రీ నాదెళ్ళ నారాయణరావు, శ్రీ జి. బుల్లియ్య చౌదరి శ్రీ కె. వి. యస్. ఆర్. కె. యస్. వి. ప్రసాద్ సభ్యులు.

ఉత్సవాలు జయప్రదంగా జరగాలని కోరుతూ ప్రముఖులు పలువురు శుభసందేశాలు పంపారు. సభానంతరం కన్యాశుల్కము నాటకము ప్రదర్శింపబడినది.

రాయవరంలో దళపతుల శిక్షణ శిబిరం

రాయవరం, ఫిబ్రవరి 8—రాయవరం గ్రామములో ఇటీవల దళపతుల శిక్షణ శిబిరం నిర్వహింపబడింది. శిబిరానికి జ్లాకు డెవలప్‌మెంట్ ఆఫీసరు శ్రీ సి. కృష్ణశాస్త్రి ప్రారంభోత్సవం చేశారు. అనపర్తి పోలీసు అసిస్టెంట్ సబిన్‌స్పెక్టర్ దళపతులకు వ్యాయామ శిక్షణ నిచ్చారు. ప్రథమచికిత్సయందు అనపర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర మెడికల్ ఆఫీసర్ తర్ఫీదు నిచ్చారు.

అధికాహారోత్పత్తి, వినాదము ఎలుగెత్తి చాటవలెనని చెప్పి, మేలురకపు వ్యవసాయ పద్ధతిని గురించి వ్యవసాయ విస్తరణోద్యోగి ప్రసంగం చేశారు. సహకారము సహజీవనమునకు నాందిఅని, సహకార సంఘముల అభివృద్ధి గ్రామీణ ప్రజల ఆర్థికస్థోమతుకు దోహదమీయగలదని సహకార విస్తరణోద్యోగి చెప్పారు. అనాదినుండి భారత నారీమణులు ముందంజవేయుచున్నారని, స్వచ్ఛంద సేవాదళములలో స్త్రీలపాత్రను ముఖ్య సేవిక వివరపరిచినారు. గ్రామీణ స్వచ్ఛంద సేవాదళము, కార్మిక రక్షణ, బ్యాంకు అత్యవసర కమిటీల ప్రాముఖ్యంగూర్చి సోషల్ ఎడ్యుకేషనల్ ఆర్గనైజర్ ప్రసంగించారు.

ఉత్పత్తి అధికము చేయవలెననెడి తీవ్ర కాంక్ష అలవరచుకొనవలెననియు, మత్స్య పరిశ్రమలోని అంశములను రాజమండ్రి అసిస్టెంట్ డైరెక్టరు తెలియపరిచారు. ఆరోచక కార్యాచరణకు మూలమనియు, అధికాహారోత్పత్తి దృష్ట్యా దుంపకూరలు పండించుకోవలెనని జిల్లా వ్యవసాయ శాఖోద్యోగి విపులీకరించినారు. పశుసంపదనుగురించి విపులముగా జిల్లా పశుశాఖాధికారి చెప్పినారు. కృత్రిమ పిండోత్పత్తి వలన లాభముల గురించి పశు విస్తరణోద్యోగి ప్రసంగించారు.

'సోషలిస్టు సమాజ స్థాపనకు ప్రజలు బాధ్యతవహించాలి'

: x :

ధనికులు హెచ్చు పన్నులు చెల్లించడానికి సిద్ధపడాలని నెల్లూరులో కొత్త హాస్పిటల్‌కు శంకుస్థాపనచేస్తూ శ్రీ సంజీవరెడ్డి హెచ్చరిక

నెల్లూరు, ఫిబ్రవరి 6:—

మన రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమైన సోషలిస్టు సమాజస్థాపన విషయమై ఎవరూ పట్టించుకోనందుకు, కలవారికి లేనివారికిగల అంతరాన్ని తగ్గించడానికి కృషిజరగనందుకు ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ఇక్కడ ఆశాభంగం ప్రకటించారు.

మనలక్ష్యాని కనుగుణంగా ప్రజాభిప్రాయాన్ని తీర్చిదిద్దాలని, సోషలిస్టువ్యవస్థ నిర్మాణాన్ని శీఘ్రగతిని సాధించడానికి ప్రేరణకలిగించాలని ఆయన అభిభాషించారు.

శ్రీ నీలం సంజీవరెడ్డి నిన్న యిక్కడ దుర్గమిట్టలో దొడ్ల సుబ్బారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి ముఖ్యమంత్రి శంకుస్థాపన చేసిన సందర్భంలో పైని పేర్కొన్న విషయం చెప్పారు.

సభకు ఇరిగేషన్ శాఖామాత్యులు శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి అధ్యక్షత వహించారు.

శ్రీ దొడ్ల సుబ్బారెడ్డి (మహ్మదాపురం) ఈ ప్రభుత్వ హెడ్‌క్వార్టర్స్ హాస్పిటల్ నిర్మాణానికి తన విరాళంగా మూడు లక్షల రూపాయలకు చెక్ ముఖ్యమంత్రికి అందజేశారు.

22 లక్షల రూపాయల ఖర్చు అంచనాతో ఈ ఆసుపత్రి నిర్మించడానికి ప్రభుత్వం ఇందుకు దుర్గమిట్టలో 50 యకరాల స్థలం సేకరించబడింది. ఇది నెల్లూరుకు దక్షిణపు కొన ప్రాంతం. మొదట 200 మంచాల ఏర్పాటుతో ఆసుపత్రి నిర్మించడానికి నిర్ణయింపబడింది. ఈ ఆసుపత్రిలో ప్రత్యేకశాఖలన్నీ వుంటవి. నిదానంమీద 500 మంచాల ఏర్పాటు కలుగజెయ్యాలని, దీనికి అనుబంధంగా మెడికల్ కాలేజీకూడా స్థాపించడానికి వీలుండాలనే ఉద్దేశంతో ఈ స్థలం సేకరింపబడింది.

ముఖ్యమంత్రి తన ప్రసంగంలో ప్రభుత్వ లక్ష్యమైన సోషలిస్టు సమాజ వ్యవస్థ స్థాపనకు అనుగుణమైన విధానాన్ని చిత్తశుద్ధితో అమలు పరచాలంటే ప్రజలు పన్నుల భారాన్ని భరించాలన్నారు. ఈసారి అదనపు పన్నులను ధనికులపైనే విధించవలసి వుంటుందని సూచించారు. వచ్చే సంవత్సరం ప్రత్యేకంగా ధనికులపై విధించనున్న పన్ను లెటువంటివో ఆయన సూచించలేదు. కొత్త పన్ను లేరీతిగా వుండగలవో తనకు కూడా యింకా స్పష్టమైన అభిప్రాయం లేదన్నారు. ఢిల్లీలో ఆర్థిక మంత్రుల సమావేశం నుంచి రాష్ట్ర ఆర్థిక మంత్రి వచ్చిన తరువాత ఆయనతో మంత్రివర్గం చర్చించి నిర్ణయించగలదని చెప్పారు. ఆయన యింకా యిలా అన్నారు:

"సాధారణంగా నాకు ధనికులంటే దురభిప్రాయమే. కాని, శ్రీ దొడ్ల సుబ్బారెడ్డివంటి వారిని చూసిన తరువాత నా అభిప్రాయం మార్చుకున్నాను. సంఘంలో ధనికులు వహించవలసిన పాత్ర కలదని గ్రహించాను."

నెల్లూరులో మెడికల్ కాలేజీ స్థాపించాలన్న విజ్ఞప్తికి సమాధానమిస్తూ మూడుకోట్ల 69 లక్షల జనాభాగల ఆంధ్రప్రదేశ్‌లో పది మెడికల్ కాలేజీలున్నవన్నారు. ఇప్పటికి గరిష్ఠ పరిమితి దాటినదని చెప్పారు. 50 లక్షల జనాభాకొక కాలేజీయే వుండాలని నిర్ణీతమైన పరిమితి. లక్ష్మణస్వామి మొదలియార్ కమిటీ చేసిన సిఫారసు అది. కనుక కొత్త వైద్య కళాశాలలను స్థాపించే సంకల్పం ప్రభుత్వానికి లేదుగాని ఉన్నవాటిలో సకల సదుపాయాలు చెయ్యబడగలవన్నారు. ప్రైవేటుగా ఎవరైనా సాహసించి సహాయంతో ముందుకు వచ్చేపక్షంలో ముందు ముందునెల్లూరులోకూడా వైద్యకళాశాలస్థాపించే విషయం ప్రభుత్వం ఆలోచించగలదన్నారు.

మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి దాత శ్రీ దొడ్ల సుబ్బారెడ్డిని అభినందించారు. ప్రణాళికలో చేర్చబడివున్న స్కీముకాదీ క్రొత్త హాస్పిటల్. మూడవ ప్రణాళికలో హాస్పిటల్స్ విస్తృత పరచడానికి కేటాయించబడిన సొమ్ము బహుస్వల్పం. అది పదిలక్షలు మాత్రమే. కనుక ప్రభుత్వం నెల్లూరు హాస్పిటల్‌కు పెద్ద మొత్తం వెచ్చించజాలదు. ఉదారులు, ముఖ్యంగా శ్రీ తిక్కవరపు రామిరెడ్డి, శ్రీ ఆర్. ఎల్. రెడ్డి హాస్పిటల్‌తో వివిధ వార్డుల నిర్మాణానికి ధారాళంగా విరాళా లివ్వడంలో మార్గదర్శకులు కావాలని మంత్రి శ్రీ సుబ్బారెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ కొత్త హాస్పిటల్ పథకం త్వరలో ప్రభుత్వం సంపూర్తి చెయ్యడానికి తోడ్పడవలసిందిగా కోరారు.

మంత్రి శ్రీ ఎ. బలరామిరెడ్డి మాట్లాడుతూ యిప్పుడు ఉన్న హాస్పిటల్సుకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకే డాక్టర్లు, చాలినంత మంది లేనందున హాస్పిటల్సును విస్తృతం చెయ్యడం తనకు సమ్మతం కాదన్నారు. వైద్యములో స్వల్పకాలిక శిక్షణ తరగతులు ఏర్పాటు చెయ్యడానికి కూడా తాను వ్యతిరేకినన్నారు. స్వల్పకాలిక వైద్య శిక్షణవల్ల మిడి మిడి జ్ఞానంగల డాక్టర్లు తయారు కాగలరని కూడా ఆయన స్పష్టీకరించారు.

శ్రీ తిక్కవరపు రామిరెడ్డి నెల్లూరు ప్రభుత్వ హాస్పిటల్‌లో మంచాల సంఖ్య పెంచవలసిందిగా కోరారు.

ముందుగా శాసనసభ్యుడు శ్రీ ఎ. సంజీవరెడ్డి దాత శ్రీ దొడ్ల సుబ్బారెడ్డి తరపున మంత్రులకు స్వాగతమిచ్చారు. నెల్లూరు జిల్లా అభివృద్ధికి శ్రద్ధ వహిస్తున్నందుకు ముఖ్యమంత్రిని అభినందించారు. శ్రీ దొడ్ల సుబ్బారెడ్డి మనదేశంకోసం తన సర్వస్వం త్యాగం చెయ్యాలని ఆలోచిస్తున్నారని, ఈ అవకాశాన్ని ప్రభుత్వం సంపూర్ణ సద్వినియోగం చేసుకొనదగునని శ్రీ ఎ. సంజీవరెడ్డి సూచించారు.

వైద్యశాఖ డైరెక్టర్ శ్రీ అబ్దుల్ ఖాదర్ తహీర్ మంత్రులకు స్వాగతం చెప్పారు. నెల్లూరుకు క్రొత్త హాస్పిటల్ చాలా అవసరమని యిప్పుడున్న హాస్పిటల్ విశేషంగా ఉపయోగపడజాలదని అన్నారు. దానిని ఔట్ పేషంట్స్‌కు, దీర్ఘవ్యాధులవారికి వినియోగింపవలెనన్నారు.

జిల్లా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సి. బి. ఎతిరాజులు హాస్పిటల్ చరిత్ర తెలియచేస్తూ నివేదిక చదివారు. క్రొత్త హాస్పిటల్ స్కీమును గురించి సంగ్రహంగా చెప్పారు.

డాక్టర్ యం. వి. కృష్ణారెడ్డి (యం. యల్. సి.) వందన సమర్పణ చేశారు.

రఘుపతి వెంకటరత్నం నాయుడు శతజయంతి

మే 26 నుంచీ జరపడానికి నిర్వాహణసంఘం సన్నాహాలు

హైదరాబాద్, ఫిబ్రవరి 6:— స్వర్గీయ రఘుపతి వెంకటరత్నం నాయుడు శత జయంతి ఉత్సవ నిర్వాహణసంఘం, రాష్ట్ర ఆబ్కారీ, మద్యనిషేధ శాఖల మంత్రి శ్రీ ఎం. ఆర్. అప్పారావు అధ్యక్షతన సమావేశమై శ్రీ నాయుడుగారి రచనలతోనూ, ప్రముఖులు, రాష్ట్ర మంత్రుల సందేశాలతోనూ ఒక గ్రంథాన్ని ప్రచురించాలని నిర్ణయించింది.

ఆంధ్రా యూనివర్సిటీ రిజిస్ట్రారు శ్రీ కె. వి. గోపాలస్వామినాయుడు ఈ గ్రంథ ప్రచురణ వ్యవహారాలను నిర్వహిస్తారు.

ఈ కమిటీ అధ్యక్షుడు శ్రీ ఎం. ఆర్. అప్పారావు ఇందుకు అవసరమైన ఆర్థిక సహాయాన్ని పొందడానికి కేంద్ర ప్రభుత్వంతో సంప్రదిస్తారు.

శ్రీ నాయుడుగారి జీవిత చరిత్రను శతవార్షికోత్సవం నాటికి ప్రచురించాలని కూడా ఈ కమిటీ నిర్ణయించింది.

శ్రీ దేవులపల్లి కృష్ణశాస్త్రి ఈ గ్రంథం వ్రాయవలసిందిగా కోరారు. తర్వాత దానిని ఇంగ్లీషులోకి అనువదిస్తారు కూడా.

శ్రీ నాయుడుగారి ఉపదేశాలతో మరొకపుస్తకాన్ని కూడా ప్రచురించాలని వీరు నిర్ణయించారు. ఆంధ్రా యూనివర్సిటీలో నాయుడుగారి పేరిట ఉపన్యాసాలు ఇప్పించాలని కూడా వీరు నిర్ణయించారు. ఈ ఉత్సవాలు మే 26 నుంచీ జరుగుతాయి. అది ఆయన సరమదించిన రోజు. జంట నగరాలలో ఈ ఉత్సవాలు మహర్నవమి రోజున జరుగుతాయి. ఇది ఆయన జన్మించినరోజు.

పరిపాలనలో గవర్నర్ల పాత్ర

సత్సంప్రదాయాలను ఏర్పాటు చెయ్యడమని నెల్లూరుసభలో శ్రీ వి. వి. గిరి వివరణ

నెల్లూరు, ఫిబ్రవరి 7:— పరిపాలనను నడిపించడంలో గవర్నర్ నిర్వహించవలసిన పాత్ర ప్రముఖమైనదని కేరళ గవర్నర్ శ్రీ వి. వి. గిరి యిక్కడ కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్‌లో సిటిజన్స్ కమిటీ తనకు చేసిన సన్మానానికి సమాధానమిస్తూ చెప్పారు.

రాజ్యాంగంలో గవర్నర్లకు విస్తృతాధికారాలివ్వకపోయినప్పటికీ రాజ్యాంగాన్ని సవరించకుండా గవర్నర్లు సత్సంప్రదాయాలను ఏర్పాటు చెయ్యవచ్చునని ఆయన అన్నారు.

"ప్రజలందరి క్షేమాన్ని చూడవలసిన బాధ్యత గవర్నర్ వహించవలసివున్నది. మంత్రులకు సలహా లివ్వవలసి వున్నది. మంత్రివర్గంలో ఐక్యాన్ని సాధించవలసి వున్నది" అని శ్రీ గిరి వాక్రుచ్చారు. ఇందుకు ఉదాహరణగా యు. పి. లో తాను మంత్రివర్గంలో తీవ్రవిభేదాలను నివారించిన సందర్భాన్ని పేర్కొన్నారు. గవర్నర్ అలంకార ప్రాయుడుకాదు. నిర్లిప్తవైఖరి వహించరాదు. గవర్నర్ మంత్రివర్గానికి నిజమైన ఆత్మీయుడు కావాలి. కలిసికట్టుగా పనిచేసే కేరళ మంత్రివర్గం, తనతో కలిసి పనిచేసే కార్యకర్తగా తన్నుపరిగణిస్తున్నదని ఆయన వివరించారు.

మునిసిపాలిటీల ఆదాయాభివృద్ధి

తనకు మునిసిపల్ కౌన్సిల్ చేసిన పౌరసన్మానానికి గవర్నర్ శ్రీ గిరి సమాధానమిస్తూ రోడ్డు రవాణా మునిసిపాలిటీల ఆధీనం చెయ్యాలని, లఘుపరిశ్రమలను మునిసిపాలిటీ స్థాపించాలని సూచించారు. కౌన్సిలర్లు కలిసికట్టుగా పనిచెయ్యాలని, నిస్వార్థంగాను ప్రేమపూర్వకంగాను చేసే సేవద్వారా ప్రజావిశ్వాసానికి పాత్రులు కావాలని ఆయన సలహా యిచ్చారు.

గ్రామాల ఆర్థికాభివృద్ధి సాధించడానికి ఆధారప్రాయంగా పనిచెయ్యగల పంచాయతీలనుఏర్పాటు చెయ్యడం కూడా అత్యవసరమని ఆయన సూచించారు.

చెయిర్మన్ శ్రీ పి. లక్ష్మణగుప్త గవర్నర్‌కు స్వాగతం చెప్పారు. సభకు హాజరైన వారిలో ఇరిగేషన్ శాఖామంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి కూడా వున్నారు.

న్యాయవాదుల కర్తవ్యం

న్యాయవాదుల సభలో గవర్నర్ శ్రీ వి. వి. గిరి ప్రసంగిస్తూ పౌరుల ప్రాథమిక హక్కులను రక్షించడానికి న్యాయవాదులు శక్తివంచనలేకుండా కృషిచెయ్యవలసిందిగా హితవు పలికారు.

న్యాయవాద సంఘ సభ్యుడు శ్రీ టి. శివరామయ్య గవర్నర్‌కు స్వాగతం పలికారు.

అటునుంచి శ్రీ గిరి పేరిపాదలోని అనాథ శరణాలయం, యానాది హాస్టల్స్, కుష్ఠురోగుల కాలనీ, సంస్కృత కళాశాల సందర్శించారు. ఆయన ప్రసిద్ధ కాంగ్రెస్ సేవకురాలు శ్రీమతి పొణకా వేదమ్మను చూశారు. ఉస్‌హౌస్‌కాలనీలో షెడ్యూల్డుజాతుల సహకార మత్స్యపరిశ్రమ సంఘానికి కేరళ గవర్నర్ ప్రారంభోత్సవం చేశారు.

తరువాత ఆయన పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ చైనా దురాక్రమణవల్ల ప్రజలకు కమ్యూనిస్టుపార్టీయందు విశ్వాసం పోయిందని చెప్పారు. కేరళలో జనాభా ఒత్తిడి ఒక్కటే యిప్పుడు ప్రజల సమస్యగా వున్నదన్నారు.

కుష్ఠురోగుల కాలనీలో కేరళ గవర్నర్ శ్రీ వి వి గిరిచే బట్టల పంపకం

స్థానిక కుష్ఠు ప్రేమ సంఘం యాజమాన్యాన నిర్వహింపబడుతున్న కుష్ఠు ప్రేమ కాలనీని కేరళ రాష్ట్ర గవర్నర్ శ్రీ వి. వి. గిరి దర్శించి రోగులకు ఈ సంఘంవారు యిచ్చిన దుప్పట్లను పంచిపెట్టారు.

ఈ సంఘం అధ్యక్షులు శ్రీ అనిశెట్టి వెంకట సుబ్బయ్య గవర్నర్‌కు స్వాగతమిచ్చారు. సంఘ కార్యదర్శి శ్రీ అప్పల ఆంజనేయులుగుప్త గవర్నర్‌ను పూలమాలాలంకృతులని చేశారు. శ్రీమతి వెంకట లక్ష్మీదేవి (సమాజ సేవాసంస్థ కార్యదర్శి) రోగులకు ఆహారపదార్థాలు, పండ్లు పంచిపెట్టారు.

శ్రీ రేబాల లక్ష్మీనరసారెడ్డి, శ్రీ వి. రాఘవయ్య, శ్రీ దొరస్వామి, డాక్టర్ దేవరపల్లి సాంబరావు పలువురు సంఘసేవకులు సభలో పాల్గొన్నారు.

వివాహం

విజయవాడ, ఫిబ్రవరి 8:— 'రణాణసమాచార్' సంపాదకులు శ్రీ జిల్లేళ్లపల్లి భాస్కరరావు తమ జ్యేష్ఠపుత్రిక చిరంజీవిసౌభాగ్యవతి రాజేశ్వరిని బందరు వాస్తవ్యులు శ్రీ పోతరాజు కామేశ్వరరావు జ్యేష్ఠ పుత్రుడు శ్రీ శివరామ కృష్ణప్రసాద్‌కు ఇచ్చి నిన్న రాత్రి లబ్బీపేటలో వైభవంగా వివాహం చేశారు.

రాయవరం సమితిలో రు. 2 లక్షలకు పైగా నిధి సేకరణ

తూర్పుగోదావరిజిల్లాలో ముందంజ

రాయవరం, ఫిబ్రవరి 8:— జాతీయరక్షణ నిధి వసూళ్ళలో ఆంధ్రప్రదేశ్‌లో తూర్పుగోదావరి జిల్లా 36 లక్షల రూపాయలిచ్చి అగ్రస్థానం వహించింది. రాయవరం పంచాయతీ సమితి రు. 2,05,703—40 నయాపైసలు సేకరించి తూర్పుగోదావరిజిల్లాలో అగ్రస్థానం వహించింది. జనవరి నెలలో క్రిందనుదహరింపబడిన విరాళములు రక్షణనిధిక్రింద రాయవరం పంచాయతీ సమితిలో వసూలు చేయబడినవి:

వెదురుపాక గ్రామం రు. 4,291, పి.పొవరం రు. 1,340, రాయవరం రు. 16,136—69 మహేంద్రవాడ రు. 3,800, తాళ్ల రు. 2,933, సోమేశ్వరం రు. 3,706, మాచవరం రు. 6,356—70, పులుగుర్త రు. 4, 662, పెదపర్తి రు. 2,023, కుతుకులూరు రు. 6,071, రామవరం రు. 4,957, తాపేశ్వరం రు. 7,637—50, అర్తమూరు రు. 4,521—50, ఇప్పనపాడు రు. 4,053 పొలతోడు రు. 2,000, వెలగతోడు రు. 2,606, మెర్నిపాడు రు. 250, చిన ద్వారపూడి రు. 75, కేసవరం రు. 4,533, జడ్ మేడపాడు రు. 1,083, వేములపల్లి రు. 950, ద్వారపూడి రు. 7,26002 లు, 53 గ్రాముల బంగారం. అనపర్తి రు. 16,166, పొలమూరు రు. 3,187, లు, 7 గ్రాముల బంగారం, ఒక పులెన్‌రగ్గు, కొప్పవరం రు. 2,675, బిక్కవోలు రు. 18.458—25, బలభద్రపురం రు. 4,508, పూలపల్లి రు. 8,211—60, కొంకుదురు రు. 7,165—10. ఆరికరేవుల రు. 2,628—50, మెర్నిపాడు రు. 3,300, పందలపాక రు. 15,590, తొస్సిపూడి రు. 1,478, కొమరిపాలెం రు. 6,289—20.

జనవరినెలలో మొత్తం వసూళ్ళు: రు. 1,81,142—31 లు, 60 గ్రాముల బంగారం, తోగడ వసూళ్ళు రు. 24,56109, 69 గ్రాముల బంగారం.

మొత్తం వసూళ్ళు: రు. 2,05,703—40 లు, 129 గ్రాముల బంగారం.

కొయ్యలగూడెంలో ఎరువుల గిడ్డంగుల ప్రారంభోత్సవం

కొవ్వూరు, ఫిబ్రవరి 5:— పశ్చిమ గోదావరి జిల్లా కోఆపరేటివ్ మార్కెటింగ్ ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ కొమ్మారెడ్డి సూర్యనారాయణ మొన్న యిచ్చటకు సుమారు 20 మైళ్ళ దూరంలోనున్న కొయ్యలగూడెం గ్రామంలో ప్రభుత్వంచే గ్రాంటుగా రూ. 2,500 లు, ఋణరూపేణా యిచ్చిన రు. 7,500 లతో నూతనంగా నిర్మించబోవు సేవా సహకారసంఘ గిడ్డంగులకు శంకుస్థాపన మహోత్సవం గావించారు.

సభకు శ్రీ అల్లూరి బాపినీడు (ఎం. ఎల్. ఎ.) పశ్చిమ గోదావరిజిల్లా పరిషత్తు అధ్యక్షులు అధ్యక్షత వహించారు. ప్రతి పౌరుడురక్షణ నిధికి విరాళములుయివ్వవలెననిఆయన విజ్ఞప్తిచేశారు.

శ్రీ కొమ్మారెడ్డి సూర్యనారాయణ మాట్లాడుతూ! కొయ్యలగూడెం సేవా సహకార సంఘంవారు గిడ్డంగుల నిర్మాణానికి సిమెంటు కొరత గలదని నిరుత్సాహం చెంద నవసరంలేదని సున్నంతో నిర్మించ వచ్చునని అన్నారు.

శ్రీ చిరావూరి బాబూరావు (సేవాసహకార సంఘ అధ్యక్షులు) శ్రీ అల్లూరి బాపినీడు, శ్రీ కొమ్మారెడ్డి సూర్యనారాయణలకు స్వాగత పత్రం సమర్పించారు. ప్రభుత్వం గోదాముల నిర్మాణానికు మంజూరు చేసిన ధన సహాయమునకు తమ కృతజ్ఞత ప్రకటించారు. గిడ్డంగుల నిర్మాణ స్థలానికి పదిసెంట్ల స్థలము దానం చేసిన శ్రీ కొల్లూరి గెరటయ్యకు సంఘం తరపున కృతజ్ఞత ప్రకటించారు.

సేవా సహకార సంఘ అభివృద్ధికి తోడ్పడిన స్వర్గీయ గోదావరి సుబ్రహ్మణ్యశర్మ కృషిని కొనియాడారు.

శ్రీ పిల్లలమర్రి రామదాసు భాగవతార్‌కు సన్మానం

విజయవాడ, ఫిబ్రవరి 8:— ప్రసిద్ధ హరికథా కథకులు శ్రీ పిల్లలమర్రి రామదాసు భాగవతార్ ముత్యాలంపాడు శ్రీరామాలయంలోనూ శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలోను 40 దినములు 124 వ పర్యాయంగా శ్రీమద్రామాయణ మహాకావ్యము హరికథా గానం చేశారు.

ఈ నెల 4 వ తేదీని భాగవతారుకు సన్మానం చెయ్యబడింది. సభ శ్రీ రామాలయంలో జరిగింది. మ్యునిసిపల్ కౌన్సిలర్ డాక్టరు శ్రీ వక్కలపాటి రామారావు శ్రీ దాసు రామాయణ హరికథా గాన దీక్షా దక్షతను ప్రశంసించారు. సత్యనారాయణపురం శివాలయం యెదుట దీర్ఘసత్రయాగముడు జరుపుతున్న శ్రీ కలగ ఆంజనేయ శాస్త్రికూడా శ్రీ రామదాసు భాగవతార్ ప్రజ్ఞావిశేషాలను ప్రస్తుతించారు.

ఇండో-జర్మన్ సౌహార్ద సంఘంలో శ్రీ కె. కృష్ణమాచార్యులు ప్రసంగం

విజయవాడ, ఫిబ్రవరి 8:— ఆంధ్రయూనివర్సిటీలో సివిల్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్ శ్రీ కె. కృష్ణమాచార్యులు గౌరవార్థం స్థానిక ఇండో—జర్మన్ ఫెడరల్ రిపబ్లిక్ సౌహార్ద సంఘంవారు ఒక సభను ఏర్పాటుచేశారు.

సంఘం అధ్యక్షుడు శ్రీ షరీఫ్ ఇక్బాల్‌హుస్సేన్ అహ్మద్ స్వాగతం చెప్పారు.

శాసన సభ్యుడు డాక్టర్ టి. వి. యస్. చలపతిరావు అధ్యక్షత వహించారు.

శ్రీ కృష్ణమాచార్యులు మాట్లాడుతూ దేశ ఆర్థికాభివృద్ధికి పరిశ్రమలు ఎంతో అవసరమన్నారు. పారిశ్రామికులు, పనివారల ఆరోగ్యానికి కూడా ఎక్కువగాశ్రద్ధ వహించాలని శ్రీకృష్ణమాచార్యులు చెప్పారు.

ఆంధ్ర ఆయుర్వేదబోర్డు అధ్యక్షులు డాక్టర్ సై. సూర్యనారాయణరావు గౌరవార్థం ఆంధ్రప్రదేశ్ ఆయుర్వేద మహామండలి ఈనెల 10 వ తేదీ సాయంత్రం విజయవాడ హనుమంతరాయ గ్రంథాలయంలో సన్మానసభ ఏర్పాటు చేసింది.

అద్భుత నివారణ

పక్షవాతముచే పడిపోయిన అవయవములు తిరిగి యథాస్థితిగా బాగుపడినవి

నాకు పక్షవాతరోగము వచ్చి, నా ఎడమ కాలు, చెయ్యి, నడుము పడిపోయి, నేను ఎందులకు పనికిరానివాడనైతిని. ఎన్నో ఔషధములను, ఇంజక్షనులను సేవించుటయేగాక, చివరకు పెద్ద ఆసుపత్రి వైద్యముగూడ, నిష్ప్రయోజనము లైనవి. ఇక నా జన్మము యింతే యనుకున్నాను.

కొనకు విశాఖపట్నం, మహారాణీపేటలో యున్నటువంటి అసాధ్యరోగ నిపుణులగు శ్రీ భిషగ్రత్న డాక్టరు మెంట్రెడ్డిగారి పోలియో క్యూరు సేవించగా 40 దినములలో నా అవయవములు యథాస్థానమునకు వచ్చి, ఉద్యోగమునందు ప్రవేశించగల్గితిని. శ్రీ డాక్టరుగారు ఈలాంటి అసాధ్య మొండిరోగములగు, డయాబిటిస్, ఉబ్బస, కేన్సరు, గాస్ట్రిక్, కడుపునొప్పులు, సర్వ మొండి స్త్రీరోగములకు, అద్భుత శాశ్వతనివారణలు కనిపెట్టి భారతదేశమంతట వేనకు వేలు రోగులను బాగుచేయుటచే పుర ప్రముఖులు, ఆంధ్ర ప్రభుత్వ మంత్రుల సమక్షమున సన్మానసభలు గావించి, బిరుదులు, సువర్ణ పతకములు గైకొన్న సంగతి అతిశయోక్తి కానేరదు. శ్రీ డాక్టరుగార్కి ఆయుర్భాగ్య, ఐశ్వర్యములు భగవంతుడు యిచ్చుగాక.

ఆర్. సంతానము, విశాఖపట్నం.

టెండరు నోటీసు

గణపవరం పంచాయతీ

పశ్చిమ గోదావరిజిల్లా, తాడేపల్లిగూడెం తాలూకా గణపవరం పంచాయతీ ఏరియాలో యీ దిగువ పనుల నిమిత్తం ది. 18—2—63 తేదీ సాయంత్రం 3—30 గంటలు వరకు పంచాయతీ ఎగ్జిక్యూటివు ఆఫీసరుగారిచేగాని వారిచే అధికారము పొందినవారిచేగాని సీలువేసిన టెండర్లు తీసుకొనబడి అదేరోజు సాయంత్రం 4 గంటలకు తెరువబడును. డిపాజిటు లేని టెండర్లు అంగీకరించబడవు. ఇతర విషయములు ఆఫీసు పనిచేయు వేళలందు తెలుసుకొనవచ్చును.

	పని పేరు.	ఎస్టిమేటు మొత్తం.	డిపాజిట్టు మొత్తం.
1.	పాటిదిబ్బ వీధిలో వున్నటువంటి మంచినీటి కుళాయి నుంచి మేడివారి వీధిమీదుగా వుండి—సిప్పర రోడ్డున వున్న వంకాయల రంగనాయకులుగారి యింటివరకు పక్కా డ్రైను కట్టుట.	రు. 3100—	రు. 155—
2.	సువర్ణగుండం చెరువు రిపేరు చేయుట.	రు. 5000—	రు. 250—
3.	సువర్ణగుండం చెరువువద్ద నుంచి భావరాజు చెరువు వరకు మంద బయలురోడ్డు ప్రక్కనగల బోదె మరమ్మతు చేయుట.	రు. 750—	రు. 40—
4.	11 వ వార్డులోగల డ్రైను సువర్ణగుండం చెరువు అవుటులెట్టు వద్దనుండి కోడువరకు రివిటుమెంటు కట్టుట.	రు. 2800—	రు. 140—

[సం] యం. రామలింగరాజు,
ఎగ్జిక్యూటివు ఆఫీసరు.

ASP/HAM.P 3A TEL

ఆమె వారానికి ఒకసారి బజారు వెళ్లుతుంది కారణం-విశాలమైన

విశాలమైన గది లాంటి రిఫ్రిజిరేటరు ... చక్కగా అమర్చ బడిన లోపలి భాగం ... ఆల్విన్ ప్రెస్టికోల్డ్‌లో వారానికి సరిపడ్డ సరుకులు ఉంచుకోవచ్చు. భోజనాల తర్వాత మిగిలిన వాటిని ఉంచడం కోసం చాల చోటు వుంటుంది.

వెల రు. 1,500 (ఎక్సైజు సుంకము, పన్నులు అదనము)

మన ఆహార పరిమాణం: 7.5 కి.గ్రా.—ఐస్ చేసే పరిమాణం: 1.36 కి.గ్రా./గంట—2 అల్యూమినియం ఐస్-క్యూబ్ ట్రేలు—పెద్ద చిల్ ట్రే—8 విశాలమైన అల్యూమినియం అరలు—గాజు మూతగల పెద్ద క్రిస్పేరు—8 గ్రుడ్లు పట్టే అర — వెన్న అర —2 కలుపు అరలు—దానంతట అదే వెలిగే లోపలి లైటు.

హైదరాబాదు ఆల్విన్ మెటల్ వర్క్స్ లి., సనత్‌నగరు, హైదరాబాదు

వివిధ రకముల ఆల్విన్ రిఫ్రిజిరేటర్లను ఎప్పుడైనా వచ్చే యీ క్రింది ఎవరివద్ద నైన చూడగలరు:

షోరూమ్: 216, గన్‌ఫౌండ్రీ, హైదరాబాద్

డీలర్లు

మహమ్మద్ ఇబ్రహీం అండ్ కం. ప్రైవేట్ లిమిటెడ్., 5—8—522, ఆబిడ్ రోడ్డు, హైదరాబాద్., యాబీ అండ్ కంపెనీ, 4—3—377, బ్యాంక్ వీధి, సుల్తాన్ బజార్, హైదరాబాద్., భారత్ ఇంజనీరింగ్ కార్పొరేషన్, [illegible], విశాఖపట్నం., చిత్తూరు యుటిలిటీ ఏజెన్సీస్, హై రోడ్డు, చిత్తూరు., బ్రాహ్మణి అండ్ కం., రాజమండ్రి., పద్మజ కమ్మర్షియల్ కార్పొరేషన్, రాజగోపాలాచారి వీధి, [illegible], గవర్నరుపేట, విజయవాడ—2, పద్మజ కమ్మర్షియల్ కార్పొరేషన్, పి. పి. రోడ్డు, మెయిన్ బజార్, భీమవరం., పద్మజ కమ్మర్షియల్ కార్పొరేషన్, కొత్తపేట, మెయిన్ బజార్, గుంటూరు—1.

ఆతతాయివిద్యార్థులను శిక్షించక తప్పదు

రాష్ట్రవిద్యామంత్రి శ్రీ పి.వి.జి. రాజు హెచ్చరిక

హైదరాబాద్, ఫిబ్రవరి 9:— ఆతతాయి చర్యలకు ఎవరు పూనుకొన్నప్పటికీ వారిని కఠినంగా శిక్షించవలసి వుంటుందని, ఇటీవల జంటనగరాలలో విద్యార్థులు క్రమశిక్షణ నుల్లంఘించి ప్రవర్తించినందుకు తాను చాలా విచారిస్తున్నానని రాష్ట్ర విద్యామంత్రి శ్రీ పి. వి. జి. రాజు నిన్న యిచ్చట మహబూబ్ కళాశాల ఉన్నతపాఠశాల వార్షికోత్సవసభకు అధ్యక్షత వహిస్తూ వక్కాణించారు.

ప్రజాస్వామిక విధానంలో శాంతిభద్రతలకు చాలా ప్రాముఖ్యం కలదని, వీటిని కాపాడవలసిన కర్తవ్యం కలదని, కాగా ఒక దుర్మార్గం జరిగినప్పుడు దానిని మరచిపోయి క్షమించాలనే వాదనలో నిజము లేదని ఆయన పేర్కొన్నారు.

విశ్వవిద్యాలయాలలో విద్యాస్థాయి దిగజారిపోయిన విషయాన్ని గురించి ప్రస్తావిస్తూ, ప్రథమదశనుంచి అవసరమైన చర్యలు గైకొనాలని, విద్య అలవరుచుకోవడం ప్రధానమని విద్యార్థులకు వారి తల్లిదండ్రులు కూడా బోధపరచవలసి వున్నదని ఆయన అన్నారు.

శ్రీ సీతారామయ్య నిరశనదీక్ష విరమణ

హైదరాబాద్, ఫిబ్రవరి 9:— రాజకీయ బాధితుడుగా తనకు వచ్చిన అయిదెకరాల నేలను అక్రమంగా పబ్లిక్‌వర్క్సు శాఖ ఆక్రమించుకున్నందుకు నిరసనగా 'గాంధీభవన్' ఎదుట శ్రీ కొల్లి సీతారామయ్య ప్రారంభించిన ఆమరణ నిరాహారదీక్షను రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య జయప్రదంగా విరమింపజేశారు.

గతరాత్రి శ్రీ బ్రహ్మయ్య గ్లాసెడు నారింజ రసం శ్రీ సీతారామయ్యచేత త్రాగించడంతో నిరశనవ్రతం విరమించబడింది.

కాంగ్రెసు కార్యకర్తలు నిరశనవ్రతాలద్వారా సంస్థల క్రమశిక్షణపై ఒత్తిడి తేరాదని అది మంచి ఉదాహరణ కాజాలదని శ్రీ బ్రహ్మయ్య నొక్కిచెప్పారు.

మద్యనిషేధ సక్రమ నిర్వహణ నిమిత్తం నిరాహారదీక్ష

కురుమద్దాలి, ఫిబ్రవరి 9:— శ్రీ గుళ్లపల్లి శామ్రబ్రహ్మం ఇలా వ్రాస్తున్నారు:

"మండపల్లిలోని గాంధీ సేవాశ్రమంలోవున్న శ్రీ మానేపల్లి మల్లికార్జునుడు మద్యనిషేధం సక్రమంగా అమలు జరగాలని కోరుతూ ఈనెల 1 వ తేదీనుంచి నిరశనదీక్ష వహిస్తున్నారు.

"దీక్ష ఫలితంగా ఆయన తూకం 88 పౌనుల నుంచి 80 పౌనులకు తగ్గింది'' చాలా నీరసించారు. నాడి మందంగా వుంది.''



నేలపాటి సత్యనారాయణప్ప

"మీ తండ్రి నేలపాటి పెద్దరామప్ప యిప్పటికి 3 మాసముల క్రిందట చనిపోయినారు. నీవు ఎక్కడవుండేది మాకు తెలియదు. ఇంటిదగ్గర మీ తల్లి చాల దుఃఖముతో దీనస్థితిలో వున్నది. కాబట్టి నీవు త్వరగా యింటికి రావలసినది.

మీ పెద్దతండ్రి. నేలపాటి చంద్రప్ప.
నింబగల్లు (పోస్టు)
ఉరవకొండ సబ్ తాలూకా, అనంతపురంజిల్లా.

గ్రీసు - ఇండియాల సన్నిహిత సంబంధాలు

అభివృద్ధికావాలని బొంబాయిలో గ్రీసురాజు పాల్ అభిభాషణ

బొంబాయి, ఫిబ్రవరి 8:— ఇండియా గ్రీసుదేశాల మధ్య సన్నిహిత సంబంధాలు అవసరమని గతరాత్రి మహారాష్ట్ర గవర్నర్ శ్రీమతి విజయలక్ష్మి ఏర్పాటు చేసిన విందులో ప్రసంగిస్తూ గ్రీసురాజు పాల్ విజ్ఞప్తి చేశారు. భారతదేశ పర్యటనలో తాను నేర్చుకొన్నది చాల కలదని, ఇకముందుకూడా తెలుసుకొనవలసినది చాల కలదని అన్నారు.

రెండువేల సంవత్సరాలనాడు అలెగ్జాండర్ దండయాత్రను ప్రస్తావించి, వెనుకటి తరానికి చెందిన గ్రీసు చక్రవర్తికంటె తాను మరింత ఎక్కువ స్నేహభావంతో ఇండియాను దర్శిస్తున్నానని గ్రీసురాజు పాల్ అన్నప్పుడు విందుకు హాజరయినవారు గొల్లున నవ్వారు.

అంతకుముందు గవర్నర్ శ్రీమతి విజయలక్ష్మి పండిట్ ప్రసంగిస్తూ గ్రీసు, భారత దేశాల మధ్య సన్నిహిత సంబంధాలు ప్రాచీన కాలంనుండి కలవని, రెండుదేశాలు ఒకదానికొకటి కొత్త ఏమీకాదని పేర్కొన్నారు.

కుమింగ్‌కు ప్రిన్స్ సిహనౌక్ ఆగమనం

విమానాశ్రయంవద్ద చైనా ఉప విదేశాంగమంత్రిచే స్వాగతం

పారిస్, ఫిబ్రవరి 9:— కంబోడియా రాజ్యాధినేత ప్రిన్స్ సిహనౌక్ నిన్న యూనాని రాష్ట్రంలోని కుమింగ్ చేరుకొన్నారని, ఆయనకు విమానాశ్రయంవద్ద యూనాన్ రాష్ట్రగవర్నర్ యు—ఛువాన్, చైనా ఉపవిదేశాంగమంత్రి చిపెంగ్—షీలు స్వాగతమిచ్చారని నవచైనా వార్తాసంస్థ ప్రకటించింది.

యలమంచిలి పంచాయతీ అధ్యక్షుని ఎన్నిక

శ్రీ ఓరుగంటి కేశవరావు

యలమంచిలి, ఫిబ్రవరి 7:— యలమంచిలి పంచాయతీ అధ్యక్షుని ఎన్నిక నిన్న జరిగింది. పోటీ చేసినవారిలో శ్రీ ఓరుగంటి కేశవరావుకు 7 ఓట్లు, శ్రీ అడారి వెంకట రమణయ్యకు 6 ఓట్లు వచ్చినందున శ్రీ కేశవరావు అధ్యక్షుడుగా ఎన్నుకోబడినట్లు ఎన్నికోద్యోగి ప్రకటించారు.

ఈయన, అధ్యక్షుడుగా పనిచేసి మృతి చెందిన శ్రీ ఓరుగంటి లక్ష్మీనారాయణకు సోదరుడు. వయస్సు 34 సంవత్సరాలు. అడ్వొకేటు. ఇంతవరకు యింత చిన్న వయస్సుగల అధ్యక్షుడు ఈ పంచాయతీకి ఎన్నుకోబడలేదు.

తెరువుపల్లి పంచాయతీ అధ్యక్షుని ఎన్నిక

తెరువుపల్లి, ఫిబ్రవరి 8:—తెరువుపల్లి పంచాయతీ బోర్డు ప్రెసిడెంటు శ్రీ తుమ్మపాల రత్నాకరస్వామి తమ పదవికి రాజీనమాచేసినందున, 6 వతేదీని శ్రీ తుమ్మపాల చిన్నయ్య ప్రెసిడెంటుగా ఏక గ్రీవంగా ఎన్నుకోబడ్డారు.



ఈ నెల 1 వ తేదీని రాజమండ్రి సమీపంలోని కొంతమూరులో రాజమండ్రితాలూకా ప్రథమ రజక మహాసభ జరిగింది.

కులమత భేదాలు చూడకుండా అందరికీ సమానావకాశాలు

కల్పించాలని వాకాడు హరిజన విద్యాసంస్థ కృషికి అభినందిస్తూ కేరళ గవర్నర్ శ్రీ వి. వి. గిరి అభిభాషణ

గూడూరు, ఫిబ్రవరి 9:— కేరళ రాష్ట్ర గవర్నర్ శ్రీ వి. వి. గిరి ఆంధ్రప్రదేశ్ ఆదిమ జాతి సేవక సంఘం అధ్యక్షుడు శ్రీ వెన్నెలగంటి రాఘవయ్యతో కలిసి నిన్న వాకాడు వచ్చారు. ఆయన వాకాడులోని హరిజన విద్యాసంస్థలను సందర్శించి, గాంధీ మహాత్ముని విగ్రహాన్ని ఆవిష్కరించారు.

వాకాడు గ్రామం స్వర్ణముఖి నదీతీరాన, గూడూరుకు సుమారు 20 మైళ్ల దూరంలో వుంది.

గవర్నర్‌కు హరిజన విద్యార్థి ఉద్ధారక సంఘం అధ్యక్షుడు శ్రీ ఎన్. బాలకృష్ణారెడ్డి స్వాగత మిచ్చారు. వాకాడులోని హరిజన విద్యాసంస్థ, హాస్టలు ఈయన అజమాయిషీలోనే నిర్వహింపబడుతున్నవి.

గవర్నర్‌కు విద్యార్థులు గార్డ్ ఆఫ్ ఆనర్ యిచ్చారు. 1750 మందివిద్యార్థులకు వసతి కల్పించగలుగుతున్న హాస్టల్‌భవనాలను గవర్నర్ చూశారు. వీరిలో 300 మంది బాలికలు. వందమంది అనాథ విద్యార్థులు. వీరిలో చాలా మంది హరిజనులు, వెనుకబడిన తరగతులకు చెందినవారు. వీరందరికీ ఉచిత భోజన, వసతి సౌకర్యాలు కల్పింపబడుతున్నవి.

గవర్నర్ హైస్కూలు భవనాలను, ఉపాధ్యాయుల బేసిక్ ట్రెయినింగ్ స్కూలుచూసి సంతోషం, ఆశ్చర్యం ప్రకటించారు.

రెండు స్కూళ్ల హెడ్‌మాస్టర్లు శ్రీ జి. జాన్ వివేకన్, శ్రీ ఎన్. జనార్దన్‌రెడ్డి గవర్నర్‌కు స్వాగత మిచ్చారు.

సర్వోదయ ప్రార్థనల అనంతరం గాంధీ నిలువెత్తు విగ్రహాన్ని శ్రీ వి. వి. గిరి ఆవిష్కరించారు. ఈ విగ్రహాన్ని శ్రీ ఎస్. నాగప్ప (మద్రాసు) తయారుచేశారు.

సభాభవనంలో శ్రీ జి. జాన్ వివేకన్ గవర్నర్‌కు స్వాగత పత్రం సమర్పించారు. దశాబ్దాలుగా శ్రీ వి.వి. గిరి దేశానికి చేసినసేవ స్వాగత పత్రంలో ప్రస్తుతింపబడింది. శ్రీ గిరి తన రాజనీతిజ్ఞత, రాజకీయానుభవాలవల్ల కేరళ వంటి రాష్ట్రంలో శాంతి నెలకొల్పగలిగారని పేర్కొనబడింది. తరువాత బాలికలు స్వాగత గేయాలు గానం చేశారు.

పిమ్మట శ్రీ ఎన్. బాలకృష్ణారెడ్డి ఈ హరిజన విద్యాసంస్థ ఎంత నిరాడంబరంగా ప్రారంభమై ఏతీరున ప్రవర్ధమానమవుతున్నదీ వివరించారు. గత యిరువది యైదు సంవత్సరాలుగా ఈ సంస్థల అభివృద్ధి కృషిలో ఎదుర్కొనవలసి వచ్చిన ప్రతిబంధకాలను తెలియజేశారు. మొదట హరిజనుల కొరకే నెలకొల్పబడిన ఈ సంస్థ తరువాత తరువాత వెనుకబడిన తరగతులవారికి సహాయపడుతున్నవని ఆయన చెప్పారు. ఇప్పుడీ సంస్థలు సహాయం చెయ్యదగిన అన్నివర్గాల విద్యార్థులకు ఉపయోగపడుతున్నవి. కుల, మత విభేదాలతో నిమిత్తం లేదు.

చిత్తూరు, కడప, కర్నూలు, అనంతపురం, గుంటూరు, కృష్ణా తదితర జిల్లాల విద్యార్థులకు కూడా ఈ సంస్థలలో ప్రవేశ మివ్వబడుతున్నది. ఇప్పుడు పరిశ్రమలలో కూడా శిక్షణ నిచ్చే విషయం ఆలోచింపబడుతున్నది. ఈ సంస్థలు ప్రభుత్వ సహాయంతో, ప్రజా సహకారంతో నిర్వహింపబడుతున్నవి.

కేరళ రాష్ట్ర గవర్నర్ శ్రీ వి. వి. గిరి సభాసదుల జయ జయ ధ్వానాల మధ్య లేచి యింతటి మహత్తర సంస్థను దర్శించడంవల్ల నేడిది తనకు సుదినమన్నారు. తన్ను తొలుత ఆహ్వానించినప్పుడు ఏవో కొన్ని పాకలు ఉంటవనుకున్నానన్నారు. ఈ మహోన్నతమైన సంస్థను, ఈ భవనాలను చూడగా తనకు సంతోషపరవశత్వం కలుగుతున్నదని చెప్పారు. శ్రీ ఎన్. బాలకృష్ణారెడ్డి త్యాగఫలితంగా వర్ధిల్లుతున్న సంస్థ యిది అన్నారు. ఈ సంస్థ యావదాంధ్ర ప్రదేశ్‌కు మాత్రమే కాక మొత్తం భారతానికే మార్గదర్శకం కాగలదన్నారు. రమారమి రెండువేల మంది— వివిధ వర్గాలకు చెందినవారు, ముఖ్యంగా హరిజనులు ఈ సంస్థలో కలిసి మెలిసి వున్నారంటే యిక్కడ క్రమశిక్షణ సంపూర్ణంగా కలదన్న మాట నిశ్చయమన్నారు. ఇక్కడ విద్యార్థుల నడవడి తీర్చిదిద్దబడుతున్నందుకు సంతోషం ప్రకటించారు. ఆయన యింకా ఇలా చెప్పారు:

"ఈ సందర్భంలో గాంధీ మహాత్ముని బోధలను సంస్మరించుకొనడం సముచితం. వాటిలో ముఖ్యమైనవి సత్యప్రియత్వం, కులమత విభేదాల కతీతమైన సమానత్వం, అందరికీ సమానావకాశాలు, ఆర్థికాభివృద్ధి.

"ఇందు నిమిత్తమే భారత రాజ్యాంగంలో ప్రాథమిక హక్కులకు రక్షణ కల్పింపబడింది. ఈ ప్రయోజనాల స్థాపనకే పంచవర్ష ప్రణాళికలు రూపొందింపబడినవి.

"ఆంధ్రప్రదేశ్ గవర్నర్, ముఖ్యమంత్రి, యితర మంత్రులు, కేంద్ర ప్రభుత్వ విద్యామంత్రి ఈ సంస్థను స్వయంగా చూసి దీని అభివృద్ధికి దోహదమివ్వాలని కోరుతున్నాను. ఈ విషయం నేను వారికి స్వయంగా వ్రాస్తాను. ఈ సంస్థలో వృత్తి విద్యా శిక్షణ నివ్వడం ప్రశంసనీయం. ఈ సంస్థ నిరంతరాధికంగా వర్ధిల్లాలని కోరుతున్నాను."

వాకాడు యానాది కాలనీలోని నిరుపేదలు రు. 25— వసూలు చేసి రక్షణ నిధి నిమిత్తం గవర్నర్‌కు అందజేశారు.

ఇంతకుముందు శ్రీ వి. వి. గిరికి శ్రీయుతులు ఎన్. వి. శ్రీనివాసులురెడ్డి (కోట సమితి అధ్యక్షుడు), కె. రామలింగారెడ్డి (వాకాడు పంచాయతీ ప్రెసిడెంటు) తదితర ప్రముఖులను పరిచయం చేశారు.

తరువాత గవర్నర్ గూడూరు పత్రికా ప్రతినిధులతో తేనీటివిందు ఆరగించారు.

సంప్రతింపులు ప్రారంభంకావడానికిముందు చైనా పూర్తిగా వైదొలగాలి

శ్రీ కృష్ణమీనన్ స్పష్టీకరణ

ఎర్నాకులం, ఫిబ్రవరి 9:— చైనా ఇండియాల సంప్రతింపులు ప్రారంభం కావడానికి ముందు, ఈశాన్య సరిహద్దులో అన్నిరంగాలనుంచి చైనా సైనికులు సెప్టెంబరు 8 వ తేదీనాటి స్థానాలకు ఉపసంహరింపబడితీరాలని కొలంబో ప్రతిపాదనలను ఇండియా అంగీకరించడంలో అంతరార్థమిదే అని, మాజీ రక్షణ మంత్రి శ్రీ కృష్ణమీనన్, నిన్నరాత్రి యిచ్చట బహిరంగసభలో ప్రసంగిస్తూ స్పష్టీకరించారు.

ఈ విషయమై మౌలిక విధానాన్ని ఆమోదిస్తూ మన పార్లమెంటు గత నవంబరులో తీర్మానించినదని, దేశ సార్వభౌమాధికారం ప్రాతిపదికగా తప్ప మరొక విధంగా సంప్రతింపులు ప్రారంభం కావడానికి వీలులేదని, కాగా భారత దేశ ప్రాంతాలనుంచి, చైనా సైనికులు పూర్తిగా వైదొలగాలని ఆయన పేర్కొన్నారు.

జాతి దేశం బలంగా వుండాలంటే, ప్రజలలో సమైక్యత క్రమశిక్షణ అవసరమని, విదేశముగా కేవలం సైనిక, నావికా బలంతో తనను తాను రక్షించుకొనలేదని, మనం మన స్వశక్తిపై ఎంతవరకు నిలబడగలమనే విషయంపై మన భవిష్యత్ ఆధారపడి వుంటుందని, దేశాన్ని సైనికంగా, ఆర్థికంగా, పారిశ్రామికంగా పటిష్ఠం చేయడానికి ప్రజల సర్వశక్తులను సమీకరించాలని ఆయన ఉద్ఘాటించారు.

సభకు కేరళ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ గోవిందనాయర్ అధ్యక్షత వహించారు. పార్లమెంటు సభ్యుడు శ్రీ గోవిందమీనన్ సభలో ప్రసంగించారు.

ఏలూరులో భూమి తనఖాబ్యాంకి సాధించిన విజయం

నూతనభవన ప్రారంభోత్సవంలో ప్రశంస

ఏలూరు, ఫిబ్రవరి 8:—ఏలూరు రామచంద్ర రావుపేటలో ఏలూరు సహకారభూమి తనఖా బ్యాంకువారు ఖరీదుచేసి "శ్రీ సీతారామదాసు సహకార సదనము"అని నామకరణం చేయబడిన నూతనభవన ప్రారంభోత్సవం 5 వ తేదీని ఆంధ్రప్రదేశ్ సహకార కేంద్ర భూమి తనఖాబ్యాంకుఅధ్యక్షులు శ్రీ కానువెంగళరెడ్డి (యం.పి)చేశారు. కేంద్ర సహకార బ్యాంకు కార్యదర్శి శ్రీ మోచర్ల దత్తాత్రేయులుసహకార పతాకఆవిష్కరించారు. సభకు శ్రీ కొమ్మారెడ్డి సూర్యనారాయణ (పశ్చిమ గోదావరిజిల్లాకో—ఆపరేటివ్ మార్కెటింగ్ ఫెడరేషన్ అధ్యక్షులు) అధ్యక్షతవహించారు. ఏలూరు కో—ఆపరేటివ్ సెంట్రల్‌బ్యాంకు అధ్యక్షులు శ్రీ జవ్వాది లక్ష్మయ్యనాయుడు బ్యాంకు ప్రస్తుత అధ్యక్షులు శ్రీ మాగంటి సీతారామదాసు ఛాయాచిత్రాన్ని శ్రీ మాగంటి సీతారామదాసు బ్యాంకు మాజీ అధ్యక్షులు శ్రీ కలగర నాగభూషణ చౌదరి ఛాయా చిత్రాన్ని ఆవిష్కరించారు.

ఆహూతులకు బ్యాంకు అధ్యక్షులు శ్రీమాగంటి సీతారామదాసు స్వాగతం పలికారు.

శ్రీ వెంగళరెడ్డి మాట్లాడుతూ యిప్పటివరకూ యీ బ్యాంకులు దీర్ఘకాలిక ఋణసౌకర్యంకలుగచేయడంలో రైతాంగానికి అపారమైన సేవచేసినవని, యికముందు భూములు అభివృద్ధి పరచటలో వీటిపాత్ర యెన లేనిదిగా వుండవలెనని, అందువల్ల యికనుంచి వీటిని భూమితనఖా బ్యాంకులు అనుటకుబదులు, భూమి అభివృద్ధి బ్యాంకులు అనుట సమంజసముగానుండగలదనిఅన్నారు.

1960—1961 సంవత్సరానికి కేంద్ర బ్యాంకువారి వల్ల ఒకవెండి షీల్డును ఈబ్యాంకు బహుమతిగా పొందినందుకుబ్యాంకు అధ్యక్షులు శ్రీ సీతారామదాసుకు పాలకవర్గానికి, బ్యాంకుసిబ్బందికి అభినందనలు తెలిపారు.

సభాధ్యక్షులు శ్రీ సూర్యనారాయణ పశ్చిమగోదావరి మండలములో సహకారోద్యమం అభివృద్ధి చెందినదని అందుకు సహకార సంస్థలలో పనిచేయు పెద్ద లందరు అభినందన పాత్రులని రాష్ట్రంలో ఏలూరు భూమితనఖాబ్యాంకు ప్రత్యేకస్థానం వహించుట ప్రశంసార్హమని నుడివారు.

శ్రీ ముల్లంగి రామకృష్ణారెడ్డి (ఏలూరు సర్. సి.ఆర్.రెడ్డి కళాశాలఆర్థికశాఖాధిపతులు) సహకార సిద్ధాంతముల ఉదాత్తతను జాతీయ అంతర్జాతీయ సహకారోద్యమాన్ని సమీక్షించి మనదేశ ఆర్థిక సౌభాగ్యమునకు ఈ సహకార సంస్థలు పనిచేయవలసిన తీరు తెన్నులను గురించి చెప్పారు.

ఏలూరు కో—ఆపరేటివ్‌హౌస్‌బిల్డింగ్‌సొసైటీ అధ్యక్షులు శ్రీ వీరమాచనేని వెంకట నారాయణ ఆంధ్ర కేంద్ర భూమి తనఖా బ్యాంకు డైరెక్టరు శ్రీ వాడ్రేవు జగ్గరాజు, భూమి తనఖా బ్యాంకుల డిప్యూటీ రిజిస్ట్రారు శ్రీ మహమ్మద్ ఖాసిం సాహెబ్‌కూడా ప్రసంగించారు.

ప్రాంతీయ సభ

ఆ మధ్యాహ్నంగుంటూరు, కృష్ణా పశ్చిమ గోదావరిమండలములలోని భూమి తనఖాబ్యాంకుల ప్రెసిడెంట్లు, సెక్రటరీలు, సూపర్‌వైజర్లు, కోఆపరేటివ్‌సబ్‌రిజిస్ట్రార్లప్రాంతీయసభ శ్రీకాను వెంగళరెడ్డి ఆధ్వర్యమున జరిగినది. ఆంధ్రప్రదేశ్ భూమి తనఖాబ్యాంకు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ యస్. సుబ్రహ్మణ్యం భూమి తనఖా బ్యాంకులను ప్రస్తుతము ఎదుర్కొనుచున్న సమస్యలను చర్చించి, కేంద్రబ్యాంకు నిర్ణయములను సక్రమముగా అమలు పరచవలసిన ఆవశ్యకతనుగురించి చెప్పారు.

త్యాగరాజ ఉత్సవాలు

తోడ్పాటుకు సద్గురు సంగీతసభ అభ్యర్థన

విజయవాడ, ఫిబ్రవరి 9:— విజయవాడలోని సద్గురు సంగీతసభ యాజమాన్యాన ఫిబ్రవరి 24 వ తేదీనుంచి మార్చి 3 వ తేదీవరకు త్యాగరాజ ఉత్సవాలు జరపడానికి నిర్ణయింపబడింది. ఉత్సవాలలో శ్రీమతులు రాధ—జయలక్ష్మి, శ్రీయుతులు నేదునూరి కృష్ణమూర్తి, బాలమురళీకృష్ణ, రామనాడ్ కృష్ణన్, ఎం. ఎస్. గోపాలకృష్ణన్, లాల్గుడి జయరామన్, పాల్ఘాట్ రఘు ప్రభృత విద్వాంసులు పాల్గొంటారు. ఉత్సవాల జయప్రద నిర్వహణకు అన్నివిధాల తోడ్పడవలసిందిగా సభ కార్యకర్తలు విజ్ఞప్తి చేస్తున్నారు.

విపణి వీధి

విజయవాడ బులియన్ మార్కెట్

విజయవాడ, ఫిబ్రవరి 9:—

వెండి 1 కిలోగ్రాం	220—00
10 గ్రాములు	2—30

మద్రాసు బులియన్ మార్కెట్

మద్రాసు, ఫిబ్రవరి 9:—

వెండి 1 కిలోగ్రాం	230—00
,, చిల్లర (10 గ్రాములు)	2—35

మద్రాసు మార్కెట్ ధరలు

వేరుశనగ బోల్డ్	64—00
సుపీరియర్	68—00
వేరుశనగనూనె ఏక్సైజ్‌పన్నుతో మద్రాసు గోడౌన్‌వద్ద	161—00
తిరుపుత్తూరు ఆముదము ఎక్సుపెల్లర్ మద్రాసు గోడౌన్	150—00
కొబ్బరినూనె 16— కె.జి.టిన్ను	54—50
రాజా ఆరోస్	53—50
పంచదార టోకు క్వింటాల్	117—62
వేరుశనగ కేక్	29—50

బొబ్బిలిసమితి గ్రామాలలో దళపతి శిక్షణశిబిరాలు

బొబ్బిలి, ఫిబ్రవరి 7:— బొబ్బిలి పంచాయతీసమితి ఆధ్వర్యంలో ప్రతిగ్రామ పంచాయతీలోను గ్రామ రక్షణ స్వచ్ఛంద దళాలు ఏర్పరుపబడినవి. దళపతులకు పోలీసు సబ్ యిన్‌స్పెక్టరుచే డ్రిల్లు వగైరా ట్రెయినింగు యివ్వబడింది.

వ్యవసాయము, పశు పోషణము, మత్స్య పరిశ్రమ, ఆరోగ్య రక్షణ, విద్యాభివృద్ధి మలేరియా నిరోధకము మున్నగు వాటిలో ప్రాథమిక శిక్షణ యివ్వబడింది.

సమితి అధ్యక్షులు శ్రీ తెంటులక్ష్మన్నాయుడు శాసనసభ్యులు వస్తువులు బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసర్ ప్రకాశరెడ్డి శిక్షణ తరగతుల నేర్పాటుచేసే సక్రమంగా వాటిని నడిపించుటకు కృషిచేశారు.

ఫిలిప్స్ PHILIPS రేడియో
ఫిలిప్స్ రేడియోలు, బల్బులు, ట్యూబ్ లైట్లు ఇతర పరికరములు ప్రపంచంలో చాల మంది ఎన్నుకొంటారు. మరి మీరుకూడ యీరోజే కొని ఉపయోగించండి.
ఫిలిప్స్ గ్యారంటీగా పనిచేయునని నమ్మండి.
రేడియోలు రిపేరింగు చేయబడును
: అధరైజ్డు ఫిలిప్స్ డీలరు :
మోడరన్ ఆటో స్టోర్సు
పోస్టాఫీసురోడ్డు, గుడివాడ.
హెడ్ ఆఫీసు: విజయవాడ-1.

మశూచి
టీకాలు వేయబడని జనావాసాలలో ప్రారంభమౌతుంది.
టీకాలు మిమ్ములను, మీ కుటుంబాన్ని.
మీ ఇరుగు పొరుగును రక్షిస్తాయి.

ఈ రోజే టీకాలు వేయించుకోండి
ఆలస్యం ప్రమాదకరం
DA 62/736

5 వ వారం
చిత్రానికి మహత్తర సెట్టింగ్ — కథ!
జీవం — రచన! చైతన్యం — చేవలు దరే నటున
హాస్యముక అందం
అశేష ప్రజారంజనమే — దీని చందం!
తలవని తలంపుగా తామొక తమిదరే
చిత్రము దర్శించినామని — ప్రేక్షకులు పదే పదే
తలలూచా ప్రకంసిస్తున్నా

ఎం.ఏ.వి.పిక్చర్సు
రచన ఆచార్య ఆత్రేయ
సంగీతం కె.వి.మహాదేవన్
దర్శకత్వం బి.యస్.నారాయణ
నిర్మాత ఎం.ఏ.వేణు

MAV PICTURES
BHARATH STUDIO
రాజశ్రీ రిలీజ్

తిరిగి చూచుటకు లభించిన అపూర్వ అవకాశం
శతదినోత్సవములు జరుపుకున్న

అన్నపూర్ణా వారి....
వెలుగునీడలు
నిర్మాత : D. మధుసూదనరావు B.A. దర్శకుడు: ఆదుర్తి సుబ్బారావు.
ముఖ్య కేంద్రాలలో అతి త్వరలో విడుదల
— నవయుగ

Printed and Published by S. V. SWAMY, B.A., on behalf of Andhra Prabha Ltd., and Printed at Andhra Prabha Press and Published at Vijayawada-3, Editor: NEELAMRAJU VENKATASESHAIAH.

Regd. No. A-4

ఉదయం THE LARGEST CIRCULATED TELUGU DAILY

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA & CHITTOOR

VIJAYAWADA. ANDHRA PRABHA,

"ఆంధ్రప్రభ" చందా వివరాలు

	అధికార నియుక్తులగు ఏజెంట్లుగల ప్రదేశాలలో	పోస్టుద్వారా
	రూ. న.	రూ. న.
ఒక నెలకు	2-40	2.65
3 నెలలకు	7.00	7.90
6 నెలలకు	14.00	15.50
సంవత్సరానికి	28.00	31.00

సంపుటి: 28 సంచిక: 40 ★ విజయవాడ 11-2-1963 సోమవారం ★ 6 పేజీలు వెల: 7 నయాపైసలు

పుట్టబోయే బిడ్డ ఆడా, మగా?

న్యూయార్కు, ఫిబ్రవరి 10:— రాశిచక్రాన్ని అనుసరించి పుట్టబోయే బిడ్డ ఆడదో మగవాడో కనుగొనే పద్ధతి ఇక్కడ తెలియ వచ్చింది. 78 ఏళ్ల వయస్సుగల రిక్టెల్స్ నర్సు శ్రీమతి విడియాక్లిన్ ఇప్పటికి ఈవిధంగా 73 కేసులు చూసి 69 సరిగా చెప్పివేసింది. క్రితంసారి పుట్టిన బిడ్డ జన్మలగ్నం, పుట్టబోయే బిడ్డకు కారదు జన్మలగ్నం తీసుకుని ఆమె అద్భుతంగా చెబుతున్నది.

కాశ్మీర్ సమస్యపై ఇండియా ప్రతిపాదనలపట్ల పాకిస్తాన్ వైఖరి

భారత హైకమిషనర్ కు తెలియపరచినట్లు పాక్ ప్రతినిధివర్గ నాయకుడు శ్రీ భుట్టో ప్రకటన

ఢిల్లీ ప్రతి సమాధానంపైనే ఇకముందు తీసికోవలసిన చర్య ఆధారపడివుండగలదట

మంత్రులచర్చల్లో నాల్గవఘట్టం ఉండగలదా అన్న ప్రశ్నకు పాక్ విదేశాంగమంత్రి మౌనం

కరాచీ, ఫిబ్రవరి 10:— కాశ్మీర్ సమస్యా పరిష్కారానికి భారత ప్రతినిధివర్గం నిన్న తొలిసారిగా కరాచీ సమావేశంలో సమర్పించిన ప్రతిపాదనలపట్ల పాకిస్తాన్ తన వైఖరిని తెలియజేసిందని పాక్ ప్రతినిధివర్గ నాయకుడు జడ్.ఎ. భుట్టో నేడు ప్రకటించారు.

కాశ్మీర్ వివాద పరిష్కారావకాశం సన్నగిల్లినట్లే

కరాచీ, ఫిబ్రవరి 10:— కాశ్మీర్ వివాద పరిష్కారానికై ఇండియా, పాకిస్తాన్ల మధ్య జరుగుతున్న సంభాషణలు ఫలించే అవకాశాలు సన్నగిల్లినట్లే నేటిరాత్రి కనిపించింది.

కాశ్మీర్ లోయ ఎవరి ఆధీనంలో వుండాలనే అంశంపైనే తృతీయ ఘట్టం సంభాషణలు విఫలమైపోగల సూచనలు కనిపిస్తున్నాయి. తుది క్షణంలో ఏదో ఒక సమాధానం కుదిరితే తప్ప చర్చలలో నాలుగవ ఘట్టం ప్రారంభం కాగల అవకాశం ఏదీ వెంటనే కనిపించడంలేదు.

రెండు సమావేశాలలో సర్దార్ స్వరణ్ సింగ్, శ్రీ జడ్. ఏ. భుట్టోల మధ్య 90 నిమిషాలపాటు జరిగిన సంభాషణలు కాశ్మీర్ విభజనకు అవకాశమిచ్చే పథకంపట్ల వారిని సన్నిహితులను చెయ్యలేకపోయినది.

"సమస్యకు కాశ్మీర్‌లోయ కీలకం. లోయ విషయంలో జరిగేదే ముఖ్యం" అని శ్రీ భుట్టో విదేశ పత్రికా విలేఖరుల సమావేశంలో పేర్కొన్నారు.

రాత్రి విందుకు పిమ్మట సర్దార్ స్వరణ్ సింగ్‌కు తనకు మధ్య జరిగే సమావేశం పరిస్థితిలో మార్పును తెచ్చిపెడితే తప్ప ఉభయ దేశాల దృక్పథాల మధ్య సమాధానం కుదిరే అవకాశం ఏదీ ప్రస్తుతానికి లేనట్లేనని ఆయన అన్నారు.

శ్రీ భుట్టో ఇంకా ఇలా అన్నారు:

"ఇప్పుడు మేము కొంతవరకు అనిశ్చిత

(మిగతా 8 వ కాలంలో)

పాకిస్తాన్ వైఖరికి ప్రతి సమాధానాన్ని అందజేయ వలసిన బాధ్యత ఇండియాపైన కలదని, కాశ్మీర్ సమస్యపై సంప్రతింపులలో ఇకముందు తీసికోవలసిన చర్య దీనిపైనే ఆధారపడి వుండగలదని విలేఖరుల సమావేశంలో శ్రీ భుట్టో పేర్కొన్నారు.

కరాచీలో ప్రస్తుతం జరుగుతున్న సంభాషణ అనంతరం నాలుగవసారి రెండుదేశాల మంత్రుల సమావేశం జరిగే అవకాశం కలదా అన్న ప్రశ్నకు శ్రీ భుట్టో సమాధానం ఇవ్వలేదు.

ఇండియా హైకమిషనర్ శ్రీ జి. పార్థసారధి ఉదయం కలుసుకున్నప్పుడు పాకిస్తాన్ భారత ప్రతిపాదనలపట్ల తమ వైఖరిని తెలియపరచినట్లు శ్రీ భుట్టో వెల్లడిచేశారు.

ఇండియా ప్రతిపాదనలు ఏమిటో వివరించడానికి పాకిస్తాన్ ప్రతినిధివర్గ నాయకుడు నిరాకరించాడు.

రేపు ఉదయం సంయుక్త ప్రకటనను విడుదల చేస్తారు.

సర్దార్ స్వరణ్‌సింగ్, శ్రీ భుట్టో తిరిగి నేటి మధ్యాహ్నం ఒక గంటకు సమావేశం కాగలరని, ఆతరువాత ఇరువురు తిరిగి చర్చలు కొనసాగించ గలరని భారత ప్రతినిధి ఒకరు అన్నారు. నేటి ఉదయం భారత ప్రతినిధివర్గ సభ్యులు సర్దార్‌స్వరణ్‌సింగ్‌ను కలుసుకొని రెండు గంటలపాటు సంభాషించారు.

ప్లెబిసైట్‌తో నిమిత్తం లేకుండా కాశ్మీర్ వివాదాన్ని 'రాజకీయంగా పరిష్కరించుకోవాలనే' భారత ప్రభుత్వం ప్రతిపాదనలు సూచించినట్లు తెలుస్తున్నది.

ఇదేసమయంలో కరాచీలోని అమెరికన్ బ్రిటిష్ రాయబారులు నిన్నరాత్రి భారత ప్రతినిధుల గౌరవార్థం పాకిస్తాన్ విదేశాంగ మంత్రిత్వశాఖ చేసిన విందుకు పిమ్మట విడివిడిగా భారత, పాకిస్తాన్ ప్రతినిధులతో తలొక అరగంట సంభాషించారు.

విందుకు పూర్వం సర్దార్ స్వరణ్‌సింగ్‌కు,

(మిగతా 3 వ పేజీలో)



వ్యవసాయోత్పత్తులను పెంపుదలచేయడంలో ఎదుర్కొవలసివచ్చే సమస్యలను ప్రజలు తెలుసుకునేందుకు విజయవాడలో ఆదివారంనాడు ఏర్పాటుచేయబడిన ఉత్సవానికి రాష్ట్ర వ్యవసాయ మంత్రి శ్రీ బలరామరెడ్డి ప్రారంభోత్సవం జరిపారు. (ఎడమనుంచి కుడికి) వ్యవసాయశాఖడైరెక్టర్ శ్రీ డి. విశ్వనాథరెడ్డి, కృష్ణాజిల్లాకలెక్టర్ శ్రీ యస్.ఏ. కరీం, వ్యవసాయశాఖ జాయింట్‌డైరెక్టర్ శ్రీ టి.వి. రెడ్డి.

బియ్యం కొనుగోలుకు ప్రభుత్వ సంసిద్ధత

రైతులకు ఎట్టిపరిస్థితిలోను నష్టం కలుగనీయమని మంత్రి బలరామరెడ్డి ప్రకటన

ధరల తగ్గుదలపై ప్రభుత్వం త్వరలోనే నిర్ణయం తీసుకోగలదని వివరణ

విజయవాడ, ఫిబ్రవరి 10:— బియ్యం ధరలు కేంద్రప్రభుత్వం నిర్ణయించిన ధరల కంటే కూడా కొన్ని జిల్లాలలో తగ్గిపోతున్నవని, ఇలా తగ్గిపోయే టట్లయితే ప్రభుత్వమే బియ్యం కొనుగోలు చేయడానికి తగు చర్యలు తీసుకోగలదని ఈ విషయంలో ప్రభుత్వం మూడు, నాలుగు రోజులలోనే ఒక నిర్ణయం చేయగలదని వ్యవసాయ మంత్రి శ్రీ ఎ బలరామ రెడ్డి నేడిక్కడ తెలియజేశారు.

వ్యవసాయ ఉత్పత్తులను పెంచడంలోగల సమస్యలనుపురవాసులు అవగతం చేసుకునేటట్లు చేయడానికిగాను గన్నవరంవద్ద గలచెరకువ్యవసాయ క్షేత్రానికి నేటి మధ్యాహ్నం ఒక బృందాన్ని తీసుకుని వెళ్ళడం జరిగింది. బహుమతి పొందిన వ్యవసాయ క్షేత్రం ఇది.

'వ్యవసాయ—పౌర అభినందన దినం' అనే పద్ధతిలో ఈ సరికొత్త విధానాన్ని వ్యవసాయ శాఖవారు రూపొందించారు.

దేశంలో ఇలాంటి కార్యక్రమం జరగడం ఇదే మొదటిసారి. వ్యవసాయ ఉత్పత్తిని పెంచడంలో జాతీయ లక్ష్యాలను వ్యాపారరంగంలోని వారు మరింతగా అభినందించేటట్లు చేయడానికి ఈ కార్యక్రమం ఉద్దేశించబడింది. అన్నిరకాల ప్రజలు దాదాపు 100 మంది వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించారు.

వ్యవసాయ శాఖామంత్రి శ్రీ ఎ. బలరామరెడ్డి, రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ ఆవరణలో నేడే కార్యక్రమానికి ప్రారంభోత్సవం జరిపారు. అంతర్జాతీయ అభివృద్ధికిగాను ఏర్పాటైన అమెరికా ఏజన్సీ సలహాదారు శ్రీ ఎల్ ఐ. జేకన్, వ్యవసాయశాఖవారు ఈ విషయంలో శ్రద్ధవహించినందుకు మంత్రి శ్రీ బలరామరెడ్డి వారిని ఎంతగానో అభినందించారు. వ్యవసాయోత్పత్తుల పెరుగుదల విషయమై ప్రస్తావిస్తూ మంత్రి, రైతుకు పూర్తిగా సహాయం చేయడం ప్రభుత్వానికి సాధ్యం కాదని, ప్రభుత్వం వ్యయపరుస్తున్న రివెన్యూ కూడా రైతుల పూర్తి అవసరాలను తీర్చజాలదని శ్రీ బలరామరెడ్డి తెలియజేశారు. అయితే ప్రత్తి, చెరకు మున్నగు వాటి సంటను అభివృద్ధి పరచడంలో ప్రభుత్వం శాయశక్తులా పనిచేస్తున్నదని ఆయన అన్నారు.

ఈ సంవత్సరం పంటలు 25 నుండి 40 శాతంవరకు, అనేక రకాలుగా దెబ్బతిన్నవని ఆయన చెప్పారు. బియ్యం ధర పెరుగుదలను గురించి ప్రస్తావిస్తూ శ్రీ బలరామరెడ్డి, 1959 నాటి ధరలపై 12½ శాతం పెరుగుదలను రాష్ట్ర ప్రభుత్వం సిఫార్సు చేసిందని, అయితే 4 శాతం మాత్రమే పెంచడానికి కేంద్రం అంగీకరించిందని, అత్యవసర పరిస్థితి దృష్ట్యా ధరలు మరింతగా పెరిగిపోతవనే భీతివల్ల కేంద్రం 12½ శాతం పెంచడానికి అంగీకరించలేదని, వివరించారు.

ధాన్యం ధర తగ్గుదల

నెల్లూరు, చిత్తూరు జిల్లాలలో ధాన్యం ధర కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన ధరకంటె కూడా తగ్గిపోయిందని, పుట్టి ధర 320 రూపాయలకు ప్రభుత్వం నిర్ణయించగా, అది రు.290కి తగ్గిపోయిందని శ్రీ బలరామరెడ్డి తెలియజేశారు. పశ్చిమ గోదావరినుండి కూడా తమకు ఫిర్యాదులు అందుతున్నవని, నిల్వలను కొనడానికి బ్యాంకులు మామూలు ఋణ సదుపాయాలు కలిగించడంలేదన్న కారణంతో మిల్లు యజమానులు రైతులవద్దనుండి నిల్వలను కొనడం లేదని ఆయన అన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరకంటె కూడా బియ్యం ధరలు తగ్గిపోయేటట్లయితే, ప్రభుత్వమే బియ్యాన్ని ఖరీదు చేయగలదని కొన్ని జిల్లాలలోని ప్రస్తుత పరిస్థితి, ప్రభుత్వం దృష్టికి వచ్చిందనీ ఈవిషయంలో మూడు,నాలుగు రోజులలో ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకోగలదని ఆయన అన్నారు. రాష్ట్ర ఆర్థిక సంపదకు వెన్నెముకగావుంటున్న రైతులకు ఎట్టి పరిస్థితిలోను దెబ్బతగలనివ్వమని మంత్రి హామీ ఇచ్చారు. కాలమాన పరిస్థితులనుండి రైతులకు రక్షణ కల్పించే నిమిత్తం పంటల భీమా పథకాన్ని ఏర్పాటు చేయడానికి కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందని కూడా ఆయన అన్నారు.

బావుల త్రవ్వకానికి సబ్సిడీక్రింద రు. 90 లక్షలు

ఈ సంవత్సరం బావుల త్రవ్వకం పథకం క్రింద సబ్సిడీగా రాష్ట్ర ప్రభుత్వం రు. 90 లక్షలు కేటాయించిందని, వచ్చే సంవత్సరం ఈ కేటాయింపు రు. 1 కోటికి పెరగవచ్చునని శ్రీ బలరామరెడ్డి తెలియజేశారు. గొట్టపు బావులు త్రవ్వడానికి కూడా ప్రభుత్వం ఇతోధికంగా సహాయం చేయదలచుకున్నదని అన్నారు.

జిల్లాలో పంటల పోటీలో గెలుపొందినవారికి శ్రీ బలరామరెడ్డి, ధనరూపమైన బహుమతులు పంచిపెట్టారు. ఈ క్రిందివారికి మొదటి బహుమతులు వచ్చాయి. శ్రీ పి. అంజనేయులు, గోపువానిపాలెం (చెరకు), శ్రీ ఎస్. రామయ్య, తునికపాడు (జొన్న), శ్రీ తోట వెంకటప్పయ్య, బూరుగుగూడెం (వేరుశనగ), శ్రీ పి. గోపాలరావు, రుద్రపాక (ధాన్యం).

సభకు వ్యవసాయశాఖ డైరెక్టర్ శ్రీ డి. విశ్వనాథరెడ్డి అధ్యక్షత వహించారు. వ్యవసాయంలో పరిశోధన కార్యక్రమాలు మంచి ఫలితాలను ఇస్తున్నవని ఆయన తమ ప్రసంగంలో తెలియజేశారు.

వ్యవసాయ ఉత్పత్తులను పెంచడంలో గ్రామ పంచాయతీలు నిర్వహించవలసిన పాత్రను గురించి కలెక్టర్ శ్రీ ఎస్. ఎ. కరీం నొక్కి వక్కాణించారు. విద్యావంతులైన యువకులు గ్రామాలకు వెళ్ళి సేవచేయనందుకు ఆయన తమ విచారాన్ని వ్యక్తపరిచారు.

ఎక్స్‌టెన్షన్ సలహాదారు శ్రీ ఎల్ ఐ. జేకన్, ఇండియాలో వ్యవసాయోత్పత్తులను పెంచవలసిన ఆవశ్యకతను గురించి విపులీకరించారు.

గణాంక శాఖ డైరెక్టర్ శ్రీ ఎస్. వి. నరసింహం, శ్రీ మహదేవ్ టాగోర్, డాక్టర్ సి. ఎల్. రాయుడు (గన్నవరం పంచాయతీ సమితి అధ్యక్షుడు), శ్రీ చలసాని నాగభూషణం, శ్రీ పొట్లూరి గోపాలకృష్ణయ్య ప్రభృతులు ప్రసంగించారు.

యునైటెడ్ స్టేట్స్ ఏజన్సీ వ్యవసాయ విభాగం డిప్యూటి డైరెక్టర్ శ్రీ మైకేల్‌గరీ, శ్రీ డోన్‌షోలో ఈ కార్యక్రమానికి హాజరైనారు. శ్రీ డోన్‌షో ప్రత్యేకంగా ఇందు నిమిత్తం వాషింగ్టన్‌నుంచి విచ్చేశారు.

అంతకుముందు అడిషనల్ జిల్లా వ్యవసాయ శాఖాధికారి శ్రీ కె. అప్పలనరసయ్య, మంత్రికి తదితర అతిథులకు స్వాగతం ఇచ్చారు.

కృష్ణాజిల్లా వ్యవసాయశాఖాధికారి శ్రీ ఎం. వి. భాస్కరరావు వందన సమర్పణ కావించారు.

మనోవాక్కాయ కర్మణా దేశసేవ చెయ్యండి

భారీ విద్యుత్పరికరాల ఫ్యాక్టరీ నిర్మాణం విరమించే ప్రసక్తి లేదు

సామగ్రిని తరలించబోమని, అట్టి యోచనే లేదని అధికారకంగా ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10:— ఆంధ్రప్రదేశ్‌లో రామచంద్రపురం వద్ద నిర్మించ సంకల్పించుకున్న భారీ విద్యుత్పరికరాల ఫ్యాక్టరీ నిర్మాణం విరమింపబడలేదని, అయితే ఫ్యాక్టరీ ఉత్పత్తి స్థాయిని పెంచాలన్న దృష్టితో జెకోస్లోవేకియా నిపుణుల సహకారంతో కొన్ని సాంకేతిక విషయాలను పరిశీలించడం మాత్రమే జరుగుతున్నదని నేడిక్కడ అధికారరీత్యా తెలియజేయబడింది.

ఫ్యాక్టరీ నిర్మాణం రద్దుచేయబడిందని ఆంధ్రలోని వివిధ పలుకుబడి వర్గాలవారు భయాందోళనలు వెలిబుచ్చిన కారణంగా నేడీ స్పష్టీకరణ అవసరమైంది.

ఈ ప్రాజెక్టుకోసం ఉద్దేశించిన కొంత సామగ్రిని, పరికరాలను తిరుచునాపల్లి ప్రయోగాత్మక పథకానికి తరలించే అవకాశం కలదని, కనుక ఈ ప్రాజెక్టు నిర్మాణం ప్రస్తుతానికి వాయిదాగా పడినట్లేనని భారీ విద్యుత్పరికరాల కంపెనీ (లిమిటెడ్), చైర్మన్ శ్రీ కె. బి. మాథుర్ ఇటీవలఒక ప్రకటన చెయ్యడం మూలంగా ఆంధ్రలో ఇట్టి భయాందోళనలు రేకెత్తినవని భావించబడుతున్నది.

రామచంద్రపురం వద్ద ఫ్యాక్టరీని 25 మొదలు 60 మెగావాట్ల యూనిట్ల వరకు ఉత్పత్తిని సాధించేదిగా నిర్మించాలని మొదట అనుకోవడం జరిగిందని, అయితే దీని ఉత్పత్తి 100 మెగావాట్ల యూనిట్లవరకు సాధించేదిగా ఏర్పాటు చేయాలని కేంద్ర జల విద్యుచ్ఛక్తి కమిషన్ సిఫార్సు చేసిందని, అంతటా గ్రిడ్‌ను ఏర్పాటు చేయాలన్న దృష్టితో వీటిని బొగ్గుగనుల ప్రాంతంలో నెలకొల్పవలసి ఉన్నదని నేడిక్కడ వివరించబడింది.

వికేంద్రీకరింపబడే యూనిట్ల ప్రాతిపదికగా రామచంద్రపురం ప్రాజెక్టు నిర్మాణం వూహించడం జరిగింది. అయితే ఇప్పుడీ వూహ మారిపోయింది. ఎక్కువ రేటుగల శక్తితో మరింత పెద్ద యూనిట్లు అవసరమని భారీ విద్యుత్పరికరాల కంపెనీ భావించింది. కనుక ఈ ఫ్యాక్టరీ ఉత్పత్తి స్థాయిని పెంచడానికి నిర్ణయించడం జరిగింది. ఇందుకు అవసరమైన సాంకేతిక విషయాలపై జెకొస్లోవేకియా నిపుణులతో సంప్రతింపులు, అవసరమైన పరిశీలనలు జరుగుతున్నాయి. ఇట్టి పరిస్థితిలో రామచంద్రపురం వద్ద ప్రాజెక్టు తుది రూపం తాల్చి నిర్మాణం జరగడానికి ఎంతో ఆలస్యం కావచ్చు. అందాకా ఇక్కడ వృథాగా పడి ఉన్న కొంత సామగ్రిని, పరికరాలను, తిరుచునాపల్లి ప్రయోగాత్మక పథకానికి తరలించి వాటిని సద్వినియోగం చేసుకోవచ్చు. ఈ దృష్టితోనే శ్రీ మాథుర్ పై విధంగా ప్రకటన చేశాడు. అంతకుతప్ప మరో ఉద్దేశంతో కాదు.

రామచంద్రపురం వద్ద ఫ్యాక్టరీ నిర్మాణానికై ఉన్న సామగ్రిని, పరికరాలను ఎంత మాత్రం మరొక చోటికి తరలించడం జరగదని, అలా తరలించాలనే సంకల్పం కూడా లేదని నేడిక్కడ అధికారరీత్యా వెల్లడించబడింది.

ఇరాక్‌లో తిరిగి ప్రశాంత పరిస్థితి

కర్ఫ్యూ తొలగించినట్లు బాగ్దాద్ రేడియో ప్రకటన

బాగ్దాద్, ఫిబ్రవరి 10:— ఇరాక్ అంతటా తిరిగి ప్రశాంతత నెలకొనినట్లు బాగ్దాద్‌రేడియో నేటి ఉదయం ప్రకటించింది.

కర్ఫ్యూ నిబంధనలు రద్దు చేయబడినవని రాత్రి వేళల కర్ఫ్యూ ఇక విధించబడదని కూడా బాగ్దాద్ రేడియో ప్రకటించింది.

దేశం అంతటా రైళ్ల రాకపోకలు తిరిగి ప్రారంభమైనవి. విమానాశ్రయాలు కూడా నేటి సాయంకాలం లోపుగా తిరిగి పనిచేయడం ప్రారంభించవచ్చు. పాఠశాలలు రేపు ఉదయం నుంచి తెరవబడతాయి.

భోపాల్, ఫిబ్రవరి 10:— మధ్యప్రదేశ్ జైళ్లలో త్వరలోనే పారిశుద్ధ్య సౌకర్యాలు ఏర్పాటు చేయనున్నట్లు, రాష్ట్ర జైళ్లమంత్రి శ్రీ దుబే తెలియజేశారు.

[1వ కాలం తరువాయి]

స్థితిలో పడినట్లే. చర్చలలో నాలుగవ ఘట్టం ప్రారంభం కాగల అవకాశాలు లేకపోలేదు గాని యిప్పుడు జరుగుతున్న చర్చలు ఫలించనిదే నాలుగో ఘట్టం జరిపించడంలో అర్థం వుండబోదు. చర్చలు విఫలంకావడం మాకు యిష్టం లేదు. సంభాషణలకు అవకాశం లేకుండా చెయ్యబోము. మా ప్రయత్నాలు ఫలించే అవకాశాలు కొంతవరకు సన్నగిల్లినప్పటికీ వాటిని కొనసాగిస్తాము."

కొలంబో ప్రతిపాదనల సవరణపై పెకింగ్‌తో చర్చలు జరగవు

—హోం మంత్రి శ్రీ శాస్త్రి ప్రకటన

షిల్లాంగ్, ఫిబ్రవరి 10:— కొలంబోసభ ప్రతిపాదనలలో చెయ్యదగు మార్పులను గురించి సవరణలను గురించి ఇండియా చైనాతో కలిసి చర్చించగలదన్న సూచనలు ఎంతమాత్రం నిజంకావని భారత ప్రభుత్వం హోం మంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి నేడు ఇక్కడ స్పష్టీకరించారు.

రెండురోజులపాటు జరిగిన తూర్పు మండల సలహాసంఘసమావేశంలో ఆయన ప్రసంగిస్తూ "కొలంబో ప్రతిపాదనలలో మార్పులను సవరణలను గురించి ఇండియా చైనాతో సమావేశం జరిపి చర్చిస్తుందనుకోవడం పూర్తిగా తప్పేకాగలదు. కొలంబో ప్రతిపాదనలను ఇండియా ఆమోదించింది. మనకు సంబంధించినంతవరకు ఆ వ్యవహారం అంతటితో ముగిసినట్లే. ఇప్పుడు వాటిని ఆమోదించవలసినది, లేక తిరస్కరించవలసినది చైనాదే బాధ్యత" అన్నారు.

మన సన్నాహాలకు చైనీస్ ముట్టడియింకు ముడి పెట్టడం ఎల్లప్పుడు సరియైన పని కాదని ఆయన అన్నారు.

"చైనా ముట్టడి మాట ఎలా వున్నా మన సాయుధ బలాల పాటవాన్ని మనం ఎక్కువగా వృద్ధి చేసుకోవలసి వున్నాము. దీనికి ఆయుధాల ఉత్పత్తేగాక ఆహార ధాన్యాల ఉత్పత్తిని, పారిశ్రామిక వస్తువుల వుత్పత్తిని కూడా హెచ్చించడం అవసరం. ఈ రంగంలో యిప్పటికే అనుకూల పరిస్థితులు ఏర్పడి వుండడం ముదావహం. అయితే ఈ విషయంలో ఇంకా ఎక్కువ కృషి జరగవలసివుంది. ఉధృతమైన సద్ధతిలో కొత్త ప్రయత్నం జరగవలసి వుంది. అని రాష్ట్రాలు ఈ లక్ష్య సాధనకు ప్రయత్నించాలి" అని శ్రీ శాస్త్రి అన్నారు.

చైనీస్ వైఖరిని గురించి ప్రస్తావిస్తూ కొలంబో ప్రతిపాదనలను ఆమోదించనందువల్ల చైనా భారత ప్రభుత్వానికి అంజడి కలిగించడానికి ప్రయత్నించవచ్చునన్నారు.

చైనీస్ దాడికి వెంబడినే భారత ప్రజలలో ద్యోతకమైన చైతన్యోత్సాహాల ఉధృతం చాలకాలం నిలబడకపోవచ్చుననీ అయితే ప్రభుత్వం అప్రమత్తంగా చురుకుగా వ్యవహరిస్తూ వుండాలని ఆయన అన్నారు.

పౌరరక్షణ చర్యలను గురించి పేర్కొని ఇండియాలోని వేర్వేరు ప్రాంతాలలో పర్యటించిన బ్రిటిష్ నిపుణుడు జనరల్ ఇర్విన్ అందజేసిన నివేదికను హోంమంత్రిత్వశాఖ రాష్ట్ర ప్రభుత్వాలకువారి సిఫారసులతోపాటు అందజేస్తున్నదనీ, కందకాలు త్రవ్వించడం, బ్లాకౌట్ రిహార్సల్సు నిలిపివేయవలసినదిగా ప్రభుత్వం ఆదేశించిందని శ్రీ శాస్త్రి వివరించారు.

పౌరరక్షణకు హోంగార్డ్సు చాలా ముఖ్యమనీ, దేశంలో పదిలక్షమందిని హోంగార్డ్సుగా తయారు చేస్తామనీ, వీరి రిక్రూటింగ్‌ను రాష్ట్ర ప్రభుత్వాలు 10, 12 వారాలలో పూర్తి చెయ్యాలని ఆయన అన్నారు. పౌరరక్షణలో శిక్షణ యిచ్చే సంస్థలను రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే ఏర్పాటు చెయ్యాలని కూడా ఆయన సూచించారు.

నదీజలాల వివాదంపై బెంగుళూరులో సంభాషణలు

అన్ని రాష్ట్రాల అవసరాలు తీర్చడానికి వీలైన పథకం రూపొందించడానికి సమ్మతించినట్లు శ్రీ నిజలింగప్ప ప్రకటన

బెంగుళూరు, ఫిబ్రవరి 10:— కృష్ణా—గోదావరి జలాలను వాటికి సంబంధించిన వివిధ రాష్ట్రాల మధ్య పంపిణీ విషయమై కేంద్ర ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి శాఖామంత్రి శ్రీ హాఫీజ్ మహమ్మద్ ఇబ్రహీం నేడు ఇక్కడ మైసూరు ముఖ్యమంత్రి శ్రీ యస్. నిజలింగప్పతో మూడుగంటలపైగా సంభాషణలు జరిపారు.

ఈ సంభాషణలలో కేంద్ర ఇరిగేషన్ స్టేట్‌మంత్రి శ్రీ ఓ. వి. అలగేశన్, కేంద్ర జల విద్యుత్ కమిషన్‌కు చెందిన తదితర ఉద్యోగులు మైసూరు ప్రభుత్వ ప్రతినిధులు, ఉద్యోగులుకూడా పాల్గొన్నారు.

ఈ వివాదంపై పరస్పర అభిప్రాయాలు తెలిసివున్నందున ప్రతి రాష్ట్రంలోను అవసర ప్రాంతాలలో ఈ నదుల జలాలను పూర్తిగా వినియోగించుకోవడానికి వీలుగా ఈ విషయం పరిశీలించడానికి ప్రస్తుతం అంగీకరించినట్లు మైసూరు ముఖ్యమంత్రి నేటి సమావేశానంతరం పత్రికా విలేఖరులకు తెలియజేశారు. తమ చర్చల అనంతరం ఆవిధంగా పథకం రూపొందించడం జరగగలదని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం తమ యెదుట అనేక సమస్యలను వుంచిందన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో కూడా ఇంకా సంప్రతించవలసి వున్నందున ఈ దశలో తాము ఎలాంటి తుది నిర్ణయాన్ని చేయజాలమని శ్రీ హాఫీజు మహమ్మద్ ఇబ్రహీం అన్నారు. ఈ చర్చలు అన్నీ ముగిసిన అనంతరం పరిస్థితి నంతటినీ గమనించి సాధ్యమైనంత త్వరలో తాము ప్రతిపాదనలు రూపొందించవలసి వున్నదని ఆయన అన్నారు.



చదవాలి - సుఖపడాలి!

దాంపత్య జీవితంలో బలహీనులయి, నానమయ్యే వారి సుద్ధరించుటకు ప్రముఖ డాక్టర్లు కనుగొన్న మంచి సులభ దారులు, "జీవిత రహస్యాలు" పుస్తకంలో ఉన్నాయి. ఇంకా అందులో ఒక వంతు ధాతువుకు 80 వంతుల రక్తం నష్టమవుతుందనేది అబద్ధమని ఎలా నిరూపించారు, బీజాల వదులువల్ల ఫలితాలు, వాటిలో గొప్పులవల్ల, బుద్ధ, వరిబీజాలు, సుఖవ్యాధులు, స్వప్నస్ఖలనాలు రాకుండా, తీసుకోవలసిన జాగ్రత్తలు, దాంపత్య జీవితాన్ని ఆనందమయం చేసుకోవడానికి, శిశు స్నానాన్ని ఆపటానికి, యింకా మీ జీవితంలో వెంటనే తెలుసుకోవలసిన అనేక సంగతులు "జీవిత రహస్యాలు" అనే ఈ తెలుగు పుస్తకంలో ఉన్నాయి. వెల రూ 3—50. పోస్టు ఖర్చు ఉచితం. ఇవి క్రింది చోట దొరుకును: దేశసేవ ప్రచురణలు, అశోక నగరు, ఏలూరు ఆంధ్రకు వ్రాస్తే వి. పి. పోస్టు ద్వారా వినాకా పంపబడును.

పాకెట్ రేడియో



సిగరెట్ కేసుకంటె చిన్నది. తేలికైనది. జేబులో యిముడును. స్వంత ఏరియల్ కలది. ఎలెక్ట్రిసిటీ అక్కరలేదు. దీనితో ప్రపంచంలోని అన్ని స్టేషనులను హాయిగాను, మధురంగాను వినవచ్చును. ధర రు 28/— స్పెషల్ డీలక్సు రు 34/— వి. పి. పి. చార్జీలు రు 3—50 అదనం. 2 సం. గ్యారంటీ. నేడే వ్రాయండి.

VERMA CO.
C.C.O., 1/24, Asaf Ali Road, NEW DELHI.

ఆర్టిస్టు కండి

ఫ్రీ హాండ్ - డ్రాయింగు, పెన్సిల్సు ప్రెపేరింగ్ సైన్ బోర్డులు, నేర్చుకొని నైపుణ్యం గల డ్రాయింగు మాస్టరుగను, డ్రాఫ్ట్స్‌మన్‌గను, పెయింటరుగను, డిజైనరుగను, "డ్రాయింగ్, అండ్ పెయింటింగ్" పుస్తకం సహాయంతో, తయారై డబ్బు సంపాదించండి. 400 చిత్రములతోను, అవసరమైన పాఠములతోను, కంప్లీటు రు 6/- పోస్టేజి రు 1/25.

EVEREST TRADERS (S-17) GANJ, P.O. AONLA (Bareilly).

ప్రకటన

1963 మార్చిలో ప్రభుత్వ కంపౌండర్ల (సప్లిమెంటల్) పరీక్ష

(ఆంధ్ర ప్రాంతం)

ఆంధ్రప్రాంతంలో విశాఖపట్నంలోని ఆంధ్ర వైద్యకళాశాలలో 1963 మార్చి 19 వ తేదీన ప్రభుత్వ కంపౌండర్ల (సప్లిమెంటల్) పరీక్ష జరుగుతుందని ఇందుమూలముగా ప్రకటించడమైనది.

1963 మార్చి 9 వ తేదీనాటికి విశాఖపట్నంలోని ఆంధ్ర వైద్య కళాశాల ఫార్మాకాలజీ డిపార్టుమెంటు ప్రొఫెసర్, కంపౌండర్ల పరీక్షకుల బోర్డు డిప్యూటీ చైర్మన్‌కు అందునట్లు అభ్యర్థులు తమ దరఖాస్తులను పంపాలి. ఏదేని ప్రభుత్వ ట్రెజరీలో "XXIII జె. మెడికల్ మిసిలేనియస్" అనే పద్దునకు పరీక్ష రుసుము రు. 12—లు చెల్లించి, చలానాను దరఖాస్తుతో పాటు జత చేయాలి.

చైర్మన్,
కంపౌండర్ల పరీక్షకుల బోర్డు.

నోటీసు

కర్నూలుజిల్లా, ఆత్మకూరు గ్రామములో కర్నూలు శ్రీశైలం రోడ్డును ఆనుకొని ఉన్న సర్వే నెం. 920 గల శ్రీ కర్నం ఎల్లయ్యగారి కుమారుడు కృష్ణమూర్తిగారి య. 3—96 ల పొలమునకు భూమి ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్డు ట్రాన్సుపోర్టు కార్పొరేషన్‌వారు కొన దలచినారు. ఎవరికైనా సదరు స్థలముపైన ఎట్టి హక్కులు కలిగిఉన్నయెడల వాటి వివరములతో యీ నోటీసు ప్రచురణ అయిన తేదీ లగాయతు 14 రోజులలోగా ఆట్టిహక్కులను ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్డుట్రాన్స్‌పోర్టు కార్పొరేషనువారికి క్రింద కనపరచిన చిరునామాకు తెలుపవలయును. పైన తెలియబరచిన నియమిత కాలములో ఎవరైన సదరు స్థలము పట్ల వారి హక్కులను తెలుపనియెడల కార్పొరేషనువారు సదరు ఆస్తిని కొనుగోలు పూర్తి జరుపగలరు. తదుపరి సదరు ఆస్తి కొనుగోలు పట్ల ఏలాటి ఆక్షేపణలు అంగీకరింపబడవు.

పి. వి. రామారావు,
ముషీరాబాదు, చీఫ్‌ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు,
హైదరాబాదు, ఆంధ్రప్రదేశ్‌స్టేట్ రోడ్డు
తే.28—1—63 ట్రాన్సుపోర్టు కార్పొరేషన్.

ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు

హోం (ఎండోమెంట్సు - 1) డిపార్టుమెంటు.

మెమోరాండం నం. 4243/ఇ. ఐ/62/1 తేదీ 28—12—62.

విషయము : ధర్మాదాయములు — కృష్ణాజిల్లా — విజయవాడ టౌను — తాలూకా — శ్రీ వెంకట జానకీరామ ధర్మసత్రంకు — 1951 హెచ్. ఆర్. అండ్ సి. ఇ. ఆక్టు నిబంధనలను వర్తింపచేయుట. 3—12—62 తేదీ జి. ఒ. నం. 2196 హోం కు సవరణ.

రిఫరెన్సు : జి.ఓ.మిస్. నం. 2196 హోం (ఎండోమెంట్సు—1) తేదీ 3—12—62.
కమిషనరునుంచి: హెచ్. ఆర్. అండ్ సి ఇ (ఏ) డిపార్టుమెంటు లెటర్ నం 124/59 తేదీ 18—12—62

మొదట తెలిపిన జి. ఒ. లో జారీ చేయబడ్డ ఉత్తరువులకు దిగువ సవరణ జారీచేయబడినది.

"శ్రీ సిహెచ్. వెంకటేశ్వరరావు" అనే మాటకు బదులు "శ్రీ సిహెచ్. విశ్వేశ్వరరావు" అని చదువుకోవలెను.

జి. యం. జాకోబ్,
అసిస్టెంటు సెక్రెటరి — గవర్నమెంటు,
హైదరాబాద్.

శృంగేరిలో సహస్ర చండీ మహాయజ్ఞం

ఫిబ్రవరి 27 నుంచి ప్రారంభం

మద్రాసు, ఫిబ్రవరి 10:— ప్రపంచశాంతికీ, మానవ కళ్యాణానికీ ఉద్దేశించిన 'సహస్ర చండీ మహాయజ్ఞం' ఫిబ్రవరి 27 నుంచి శృంగేరిలో శృంగేరి పీఠాధిపతి శ్రీ అభినవ విద్యాతీర్థ స్వామివారి సమక్షంలో జరుగుతుంది.

తొలినాడు శృంగేరి శారదాపీఠాధిపత్యం వహించిన శ్రీ చంద్రశేఖర భారతీస్వామి సమాధివద్ద నిర్మించిన నూతన దేవాలయానికి మహా కుంభాభిషేకం జరుగుతుంది. శ్రీ శారదాంబా మందిరం ఈ దేవాలయం. శ్రీ శృంగేరీ పీఠాధిపతుల పాదకానుకలతో ఈ మందిర నిర్మాణం జరిగింది. దేవాలయద్వారం వద్ద 'శిలాగోపురం' నిర్మించారు. నూతన మందిరంలో మహా కుంభాభిషేకం మార్చి 3 వ తేదీని జరుగుతుంది. తరువాత వారంరోజులు జప, యజ్ఞ, హోమాదులు జరుగుతాయి. దేశంలోని పలు ప్రాంతాలనుంచి వచ్చిన వేదపండితులు పాల్గొంటారు.

అఖిలభారత శంకర సేవాసమితి ఈ సందర్భంలో శృంగేరీపీఠ కార్యక్రమాలను గురించి, పీఠాధిపతుల సేవను గురించి ఒక సావనీర్ ప్రకటిస్తుంది.

భారతదేశానికి స్వీడన్ ప్రభుత్వం కానుక

మహారాష్ట్ర గవర్నరుచే స్వీకారం

బొంబాయి, ఫిబ్రవరి 10:— భారతదేశంలోని ప్రాథమిక పాఠశాలల పిల్లలకు ఉపయోగించే వాచకాలను ముద్రించడానికి స్వీడన్ ప్రభుత్వం బహుమతిగా ఇచ్చిన కాగితాన్ని మహారాష్ట్ర గవర్నరు శ్రీమతి విజయలక్ష్మీపండిట్ కేంద్ర ప్రభుత్వం తరపున లాంఛన ప్రాయంగా స్వీకరించారు.

ఒక రోలు తెల్లకాగితాన్ని, సిరిరంగు అట్టకాగితాన్ని ఆమెకు స్వీడిష్ కార్యాలయ సభ్యురాలు కుమారి గునిల్లా, సచివాలయంలో జరిగిన ఒక చిన్న ఉత్సవసభలో బహూకరించారు.

స్వీడన్ ప్రభుత్వం ఈ దఫా 400 టన్నుల కాగితం బహుమతిగా ఇచ్చింది.

గ్వాలియర్, ఫిబ్రవరి 10— పిచోర్ తాలూకాలోని జనక్‌పూర్‌లో ఒక రాజకీయ పక్షానికి చెందిన కార్యకర్త హత్యచేయబడినట్లు నేడిక్కడకు చేరిన ఒక వార్త తెల్పుతున్నది.

మళ్లీవస్తామని చెప్పివెళ్లిన చైనీస్

బొంబాయి, ఫిబ్రవరి 10:— భారత భూభాగంనుంచి ఉపసంహరించుకుంటూ, వీర్కోలు కాదనీ మళ్లీ తిరిగి రాగలమని చైనీస్ ప్రకటించారని రక్షణమంత్రి శ్రీ చవన్ నిన్న వెల్లడించారు.

చైనీస్ దాడి ఏదో స్వల్ప విషయం కాదని, సరిహద్దు దురాక్రమణ మాత్రమే కాక చాలా నిగూఢమైన దురుద్దేశ్యంతో జరిపిన తీవ్రమైన దాడి అని శ్రీ చవన్ అన్నారు.

యువజన సమితి 'సెమినార్'కు ప్రారంభోత్సవం జరుపుతూ శ్రీ చవన్ చైనీయులు విహారయాత్రార్థం రాలేదని, మనకు గుణపాఠం చెప్పడానికి వచ్చారని, ఇక మనం అప్రమత్తులమై మెలగక తప్పదనీ వక్కాణించారు.

టిబెట్‌లో చైనీస్ నిర్బంధాలు

అంత్యక్రియలు నిర్వహించడానికి కూడా టిబెట్ పౌరులు ముందుగా అనుమతి పొందాలట

(ఆంధ్రప్రభ విలేఖరి)

గాంగ్‌టాక్, ఫిబ్రవరి 10:— టిబెట్ ప్రజలు మత సంబంధమైన ఉత్సవాలను కలసి నిర్వహించరాదని చైనీస్ అధికారులు ఇటీవల ఉత్తర్వులు జారీచేసినట్లు తెలుస్తున్నది. ఇండియా సరిహద్దులలో యుద్ధాన్ని చైనా విరమించిన అనంతరం చైనీస్ అధికారులు ఈ ఉత్తరువు చేశారు.

చనిపోయినవారి అంత్య క్రియలకు సన్నిహితులైన బంధువులు తప్ప ఇతరులు హాజరు కారాదని చైనీస్ అధికారులు ఉత్తరువు చేయడం జరిగింది. అంత్యక్రియలుగాని, ఆ తరువాత ప్రతి ఏటా జరిపే శ్రాద్ధ కర్మలకు మూడు రోజులు ముందుగానే చైనీస్ అధికారుల అనుమతిని టిబెట్ పౌరులు పొందవలసివుంది.

1954 తిరుగుబాటు తరువాత టిబెట్ పౌరులను చైనీస్ అధికారులు విశ్వసించడంలేదు. అందుచేతనే క్రమంగా 1959 తరువాత చైనీస్ అధికారులు అనేక నిషేధాజ్ఞలు అమలు జరిపారు.

ఆత్యయిక పరిస్థితిలో శాసనసభా కార్యక్రమ పద్ధతుల సవరణ

—సర్దార్ హుకుంసింగ్ సూచనలు

చండీఘర్, ఫిబ్రవరి 10:—

జాతీయ అత్యవసర పరిస్థితి దృష్ట్యా వివిధ రాష్ట్రాల శాసనసభలపై కొత్త బరువు బాధ్యతలు పడినవని, పరిస్థితులకు తగినట్లు శాసనసభా కార్యక్రమాలు నిర్వహించవలసి ఉందని లోకసభ స్పీకర్ సర్దార్ హుకుంసింగ్ నేడు రాష్ట్ర శాసనసభాపతుల సమావేశానికి అధ్యక్షత వహిస్తూ సూచించారు.

రెండు రోజులపాటు జరుగనున్న ఈ సమావేశం నేటి ఉదయం ఇక్కడ ప్రారంభమైనది.

'అన్ని స్వాతంత్ర్యాలకు మూలం రాజకీయ స్వాతంత్ర్యం. దానికి భంగం వాటిల్లితే ఆత్యయిక స్థితి నెలకొంటుంది. ఆత్యయిక పరిస్థితులలో ప్రజలను విడదీసే ధోరణులకు తావే ఉండదు. పార్లమెంటులో ఈ ధృతి ఉధృతంగా ఉండడం ముదావహం. రాష్ట్ర శాసనసభలలో సైతం ఈ చైతన్యం కలదని తలుస్తాను' అని శ్రీ హుకుంసింగ్ అభిభాషించారు.

శాసనసభ్యులు అత్యుత్తమ బాధ్యతా పరిజ్ఞానంతో ప్రవర్తించాలని, శాసనసభలోగాని, బయటగాని జాతీయ శ్రేయస్సుకు భంగం కలిగించే మాటలు, చేతలు కట్టిపెట్టడం అత్యవసరమని సర్దార్ హుకుంసింగ్ వివరించారు.

ప్రజల ధైర్య సాహసాలను, చైతన్యాన్ని కుంటుపరచే ఎట్టి చర్యకు శాసనసభ్యులు తావు కల్పించరాదన్నారు.

కాగా అందరూ పరస్పర సహకార భావనతో హృదయపూర్వకంగా ప్రవర్తించాలని, శాసనసభా కార్యక్రమాలలో జాతీయ లక్ష్యం నిర్దుష్టంగా, ఉత్కృష్టంగా ప్రతిబింబింప చేయాలని లోకసభ స్పీకర్ హితవు చెప్పారు.

ప్రజాస్వామిక దేవాలయాలుగా వర్ధిస్తూ శ్రీ హుకుంసింగ్ ప్రజలు ఎన్నుకున్న ప్రతినిధులు క్షుణ్ణంగా ప్రభుత్వ విధానాలు చర్చించి నిర్ణయించే శాసనసభలు తమ విధి నేడు విశిష్టంగా నిర్వహించాలన్నారు.

మున్నెన్నడూ కనివిని యెరుగని సాన్నిహిత్యం, సమైక్యత నేడు ప్రజలలో కానవస్తున్నదని, ప్రజాబల సమీకరణం జరుగుతున్నదని సర్దార్ హుకుంసింగ్ వక్కాణించారు.

'ఈ సమైక్యతను ధృవపరచి కలకాలం ఇట్టి అనుబంధాలు నెగడేటట్లు చేయడమే శాసనసభల విధ్యుక్త ధర్మం. ప్రజలను నడిపించగల శాసనసభ్యుల ప్రతిమాటా, చేతా జనులను ఉత్తేజపరచేవిగా ఉండాలి. పార్లమెంటులోను, శాసనసభలలోను ఆమోదించబడిన విధానాలను సామాన్య పౌరులకు తెలియజెప్పి ప్రభుత్వానికి ప్రజల అండదండలు సమకూర్చాలి' అని శ్రీ హుకుంసింగ్ ఉద్బోధించారు.

గత జనరల్ ఎన్నికలలో భారత ప్రజాకోటి చూపిన క్రమశిక్షణ, కార్యదక్షత, ప్రజాస్వామ్యంపట్ల వారికిగల అనన్య భక్తిప్రపత్తులను బట్టి చూస్తే ప్రజల మానసిక పరిపక్వత తేటతెల్లమవుతున్నదన్నారు.

శాసనసభలలో జరుగుతున్న కొన్ని విషయాలను ప్రస్తావిస్తూ శ్రీ హుకుంసింగ్ మంత్రులు మాట్లాడేటప్పుడు శాసనసభ్యులు కొందరు ఒకరకమైన వ్యాఖ్యానాలకు దిగుతూ ఉంటారని పేర్కొన్నారు. ఒక సభ్యుడు మాట్లాడుతుండగా సకారణంగా మరొక సభ్యుడు జోక్యం కలిగించుకోవచ్చునని, అయితే ఆ సభ్యుని అభిప్రాయ ప్రకటన హక్కును అది కాదనేటంతవరకు రారాదని అన్నారు.

ఇట్టి ఆభ్యంతరాలు పలుమార్లు తీసుకురాకుండా సభ్యులను మనం కోరాలి. మన విజ్ఞప్తికి ప్రయోజనం లేనప్పుడు సభా కార్యక్రమాలకు ఆ సభ్యుడు భంగం కలిగించినట్లు భావించి చర్య తీసుకోవాలి' అని సర్దార్ హుకుంసింగ్ సూచించారు.

ఒక సభ్యుడు మాట్లాడుతుండగా మరొక సభ్యుడు 'పాయింట్ ఆఫ్ ఆర్డర్' తీసుకురారాదని, ప్రసంగానంతరం తేవాలని ఆయన చెప్పారు. మూడు 'పాయింట్ ఆఫ్ ఆర్డర్లు' వరుసగా స్పీకర్ తిరస్కరిస్తే ఆ సభ్యుడు వారం రోజులపాటు మరొక 'పాయింట్ ఆఫ్ ఆర్డర్' తీసుకురాకుండా చూడాలన్నారు.

నాగపూర్, మద్రాస్‌ల మధ్య ఉల్కాపాతం జరిగిందా?

'లోనా సరస్సు' దీనివల్లనే ఏర్పడిందని అమెరికన్‌శాస్త్రజ్ఞుడు లాపాండ్ అభిప్రాయం

(ఆంధ్రప్రభ విలేఖరి) మద్రాసు, ఫిబ్రవరి 10:—

కొన్నివేల సంవత్సరాల క్రిందట మద్రాసు, నాగపూర్ నగరాల మధ్య ఔరంగాబాద్ సమీపంలో బ్రహ్మాండమైన ఉల్కాపాతం జరిగిందని, దీని ఫలితంగానే అక్కడ 'లోనా' సరస్సు ఏర్పడిందని సుప్రసిద్ధ అమెరికన్ సముద్ర శాస్త్రవేత్త డాక్టర్ యుజెనె లాపాండ్ అభిప్రాయ పడుతున్నారు.

డాక్టర్ యుజెనె లా పాండ్ త్వరలోనే హిందూ మహాసముద్రంలో ప్రారంభం కానున్న అంతర్జాతీయ శాస్త్ర పరిశోధనలకు నాయకత్వం వహిస్తారు.

ఏప్రిల్ 13 వ తేదీన భారతీయ భూగర్భ శాస్త్రజ్ఞులతో కలసి ఉల్కాపాత సిద్ధాంతాన్ని డాక్టర్ యుజెనె లా పాండ్ పరిశీలిస్తారు. మూడుమైళ్ల పొడవు 400 అగుడుల లోతువుండి, క్రిందభాగంలో ఉప్పునీళ్లు వున్న లోనాసరస్సునిజంగాఉల్కాపాత ఫలితంగా ఏర్పడిన కందకం' తప్ప మరేమీ కాదని 'ఆంధ్ర ప్రభ విలేఖరికి' డాక్టర్ లా పాండ్ తెలియజేశారు.

భారత ప్రభుత్వ భూగర్భ శాస్త్ర సలహాదారుడు డాక్టర్ డి. యన్. వాడియా అభిప్రాయం ప్రకారం అతి ప్రాచీనకాలంలో అగ్నిపర్వతం ప్రేలుడువల్ల లోనా సరస్సు ఏర్పడింది. ఇటీవల ఢిల్లీలో డాక్టర్ లా పాండ్ డాక్టర్ వాడియాను కలుసుకొని లోనా సరస్సు గురించి చర్చించారు. ఆ సందర్భంలో ఉల్కాపాతంవల్ల ఏర్పడిన కందకంవల్ల 'లోనా సరస్సు' ఏర్పడి వుండవచ్చునని డాక్టర్ వాడియా కూడా అంగీకరించారట.

ఏప్రిల్ 13 వ తేదీన లోనా సరస్సు ప్రాంతాన్ని దర్శించినప్పుడు ఉల్కకు సంబంధించిన వస్తువుల కొరకు డాక్టర్ లా పాండ్ పరిశీలిస్తారు. భూమిని ఉల్కలు తాకినప్పుడు సాధారణంగా శంఖాకృతిలో చిన్న చిన్న ముక్కలు చెల్లా చెదురుగా పడిపోవడం జరుగుతుంది. లోనా సరస్సు పరిసరాలలో ఇసుకనుకూడా అమెరికన్ శాస్త్రజ్ఞుడు పరిశీలిస్తారు.

లోనా కందరం భూమి లోపల వున్నందున అగ్నిపర్వతం వల్ల అది ఏర్పడివుండదని, అగ్నిపర్వత కందకాలకు సాధారణంగా భూమికి ఎత్తుగా పెరిగిపోయే స్వభావం వుండగలదని డాక్టర్ లా పాండ్ అభిప్రాయపడుతున్నారు. డాక్టర్ రాబర్ట్స్ డియట్జ్ అను మరొక అమెరికన్ సముద్ర శాస్త్రవేత్త సూచనపై లోనా సరస్సు ప్రాంతాన్ని డాక్టర్ లా పాండ్ పరిశీలించడానికి నిర్ణయించారు.

ఇంతవరకు జరిగిన పరిశీలన వల్ల ఆస్ట్రేలియాలో నాలుగుచోట్ల, ఆఫ్రికాలో నాలుగు స్థలాలలోను యూరప్‌లో ఒక ప్రాంతంలోను, అమెరికాలో అనేక ప్రాంతాలలోను ఉల్కాపాతంవల్ల 'కందకాలు' ఏర్పడిన ప్రదేశాలను కనిపెట్టడం జరిగింది. ఇండియాలో శాస్త్రీయ పద్ధతిలో పరిశీలన జరిపే పక్షంలో అతి ప్రాచీన కాలంలో భారత భూమి అనేక సమయాలలో ఉల్కాపాతానికి గురి అయిన సంఘటనలను కనిపెట్టవచ్చునని డాక్టర్ లా పాండ్ అన్నారు.

సహకార వ్యవసాయ పథకం అమలు జరపాలి

సహకారసంస్థల రిజిస్ట్రార్ల సమావేశంలో సూచన

లక్నో, ఫిబ్రవరి 10:— సహకార వ్యవసాయ పథకాలు తక్షణం అమలుపరచి అందుకు అడ్డు తగిలే ఆర్థిక, నిర్వాహక సమస్యలను తొలగించడం అవసరమని రెండురోజులపాటు ఇక్కడ జరిగిన సహకారశాఖల రిజిస్ట్రార్ల సమావేశం సూచించింది.

సన్నకారు రైతులు వ్యావసాయికోత్పత్తులు పెంచడానికి ఉపకరించే సహకార వ్యవసాయ పథకం జాతీయ ప్రణాళికలో ముఖ్యభాగమైనా కృషి కొంత యిటీవల సడలిందని వీరు పేర్కొన్నారు.

ప్రధాని కాశీమ్ కాల్చివేత

టెలివిజన్‌లో ప్రదర్శనం

బాగ్దాద్, ఫిబ్రవరి 10:— ప్రధాని జనరల్ కాశిమ్‌ను, ఆయన అనుచరులైన మరి ముగ్గురు ఉన్నతాధికారులను కాల్చి చంపివేసిన దృశ్యాన్ని ఇరాక్ టెలివిజన్ సంస్థ నిన్న ప్రసారం చేసింది.

విప్లవ సంఘం నియమించిన సైనిక న్యాయస్థానం వీరి నలుగురికి మరణశిక్ష విధించింది.

నిన్న ఉదయం 10—30 గంటలకు (గ్రీన్‌విచ్ కాలం) వీరిని కాల్చిచంపివేశారు.

గడచిన 24 గంటలలోను ఇరాకీ టెలివిజన్ సంస్థ చేసిన తొలి ప్రసారం ఇదే.

శ్రీశుభకృత్‌నామ సంవత్సర

మాఘ బహుళ తదియ
1963 ఫిబ్రవరి 11, సోమవారం
బహుళ తదియ రా. 12—30 వరకు
పుబ్బ ఉ. 8—00
వర్జ్యం: ప. 3—55 నుంచి 5—42 వరకు

అమెరికాచే మరొక కొత్త ప్రసార ఉపగ్రహం ప్రయోగం

ఫిబ్రవరి 13 వ తేదీన

కేప్‌కానవెరల్, ఫిబ్రవరి 10 — ఖండాంతర వార్తా సంబంధాల నిర్వహణంలో 'టెల్‌స్టార్' సాధించిన విజయాన్ని పురస్కరించుకొని అమెరికా వచ్చే వారం 'సెన్‌కామ్' అని పేరుగల మరొక ఉపగ్రహాన్ని అంతరిక్షంలోకి ప్రయోగించనున్నది.

అట్లాంటిక్ మహా సముద్రంపై వాతావరణంలో మిక్కిలి యెత్తున పరిభ్రమించడానికి వీలుగా ఈ ఉపగ్రహానికి కక్ష్య నిర్ణయించారు.

'టెల్‌స్టార్' వలెగాక వాతావరణంలో చాలా యెత్తునుంచి, లేక అనేక 'వేవ్‌లెంక్త్'లలో ఇది వార్తలను ప్రసారం చేస్తుంది.

ఈ ఉపగ్రహం బరువు 80 పౌండ్లు. ఫిబ్రవరి 13 వ తేదీన థార్—డెల్టా రాకెట్ సహాయంతో దీన్ని అంతరిక్షంలోకి ప్రయోగిస్తారు. ప్రయోగం సవ్యంగా జరిగినట్లయితే గంటకు 6,861 మైళ్ల వేగంతో వాతావరణంలో 22,300 మైళ్ల యెత్తున ఈ ఉపగ్రహం భూమిచుట్టూ పరిభ్రమిస్తుంది.

ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణానికి ప్రజల నుండి ఆర్థికసహాయం

త్వరలోనే ఒక కార్యక్రమాన్ని శ్రీ నిజలింగప్ప ప్రారంభిస్తారట

(ఆంధ్రప్రభ విలేఖరి)

బెంగుళూరు, ఫిబ్రవరి 10:— ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయానికి ఎదురు చూడకుండానే మధ్యరకం, భారీరకం ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణాన్ని త్వరితగతిని ప్రారంభించి, ముగించడానికై ప్రజలనుండి సహాయ సహకారాలను పొందడానికి ఒక కార్యక్రమాన్ని మైసూరు ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప త్వరలోనే ప్రారంభించనున్నారు. ఇరిగేషన్ ప్రాజెక్టులవల్ల మేలు జరిగే ప్రజలు ఎకరానికి 200 నుండి 500 రూపాయల వరకు ముందుగా చెల్లించినచో, ప్రభుత్వం వెంటనే నిర్మాణాన్ని ప్రారంభించవచ్చునని శ్రీ నిజలింగప్ప అన్నారు.

ప్రజలు యిచ్చే డబ్బును అప్పుగా భావించి, తిరిగి వడ్డీతో దానిని చెల్లించవచ్చునని లేదా ఈ సొమ్మును అభివృద్ధి లెవీ క్రింద పరిగణించవచ్చునని శ్రీ నిజలింగప్ప అన్నారు. మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్టులకు అవసరమైన సొమ్మును సేకరించడానికి ఇదే సరియైన మార్గమని ఆయన అన్నారు.

గ్రీస్ రాజదంపతులను ముగ్ధులను చేసిన అజంతా శిల్ప విన్నాణం

ఔరంగాబాద్, ఫిబ్రవరి 10:— గ్రీస్ రాజు పాల్ సతీ పుత్రికా సమేతంగా నిన్న ప్రాచీన భారత శిల్ప కళాలయాలయిన అజంతా గుహలను సందర్శించారు.

నిన్న ఉదయం గ్రీస్ రాజు, ఆయన పరివారం కేంద్ర జల విద్యుత్‌శాఖలో మంత్రి శ్రీ జైశుక్‌లాల్ హాథీ గ్రీస్‌లో ఇండియా రాయబారి శ్రీ జె. యన్. ఖోస్లా వెంటరాగా ప్రత్యేక రైలులో జల్గాన్ చేరారు. జల్గాన్ రైల్వే స్టేషను జండాలతో స్వాగత తోరణాలతో అలంకరించి జనం అఖండ స్వాగత మిచ్చారు.

అజంతా గుహలకు చెందిన 29 గుహలలోను ఏడుగుహలను గ్రీస్ రాజు తిలకించారు. ఆసక్తితో అనేక విషయాలపై ఆయన ప్రశ్నలు వేశారు. గ్రీస్ రాణి ఫ్రెడెరికా గుహలను సందర్శించిన అనంతరం 'ఇది నిజంగా అద్భుత మానవసృష్టి' భారతీయ తత్వశాస్త్ర సూత్రాలను, అతి ప్రాచీనమైన బౌద్ధమతాదర్శాలను సుందరంగా ఇక్కడి చిత్ర, శిల్పకళలు ప్రదర్శిస్తున్నాయి' అని ప్రశంసించారు.

నేడు ఉదయం వారు ఎల్లోరా గుహలను సందర్శించ గలరు.

హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ కాంగ్రెసుపార్టీ నాయకుని ఎన్నిక

హైదరాబాద్, ఫిబ్రవరి 10 — పార్టీ కొత్త నాయకుని ఎన్నుకునే నిమిత్తం హైదరాబాద్ కార్పొరేషన్ కాంగ్రెసుపార్టీ రేపు ఇక్కడ సమావేశం అవుతుంది. పార్టీ నాయకుడుగా ఇంతవరకూ పనిచేస్తున్న శ్రీ ఎర్రం రంగనాయకులుపై విశ్వాసరాహిత్య తీర్మానం ఆమోదించినది.

జకార్తా, ఫిబ్రవరి 10:— ఈశాన్య సరిహద్దు పోరాటంలో క్షతగాత్రులైనవారి ఉపయోగార్థం 425 ఉన్ని బట్టలు, ఇండోనేసియా రెడ్‌క్రాస్ సంఘం, భారతదేశానికి పంపించినది.

అమెరికన్ వ్యవసాయ వస్తువుల దుర్వినియోగం

కలకత్తా పోలీసులచే నిల్వల స్వాధీనం

కలకత్తా, ఫిబ్రవరి 10:— దక్షిణ కలకత్తాలోని చెట్లా ప్రాంతంలో గల ఒక గిడ్డంగినుంచి 1500 బస్తాలకు పైగా గోధుమలు, పాలపొడి, వెన్న, కూరగాయ వస్తువులు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వీటిని అమెరికా ప్రజలు మన దేశంలోని బీదలకు రోగులకు ఉచితంగా పంచిపెట్టమని పంపించారు. వాటి విలువ అనేక లక్షల రూపాయలు వుంటుంది. ఈ వస్తువులు దుర్వినియోగం చేస్తున్నట్లు పోలీసులకు ఫిర్యాదు వచ్చింది. 5 గురు వ్యక్తుల్ని ఈ సందర్భంగా అరెస్టు చేశారు.

సింహళంలో చైనాకు నౌకా స్థావరం

చైనీస్ అధికారి ఖండన

పెకింగ్, ఫిబ్రవరి 10:— సింహళంకు చేస్తున్న భారీ ఆర్థిక సహాయానికి బదులుగా చైనా సిలోన్‌లో నౌకా స్థావరం ఒకటి ఏర్పాటు చేసుకోవాలని యోచిస్తున్నట్లు ఒక భారతీయ పత్రికలో వెలువడిన వార్త 'కట్టు కథ' అని చైనీస్ విదేశాంగశాఖ ప్రతినిధి నిన్న ఖండించారు.

వివేకానందుని సందేశం మంతవ్యం

ఆర్. యస్. యస్. నాయకుడు శ్రీ గోల్వాల్కర్ సూచన

ఇండోర్, ఫిబ్రవరి 10:— ప్రస్తుత యుద్ధ విరమణ, శాంతి ఛాయలూరి భవిష్యత్తులో మహా ప్రమాదం తెచ్చిపెట్టేవిగా ఉన్నవని రాష్ట్రీయ స్వయం సేవకసంఘం నాయకుడు శ్రీ ఎం. ఎస్. గోల్వాల్కర్ సవిస్తారంగా వివరించారు. దేశం ఈనాడు అనేకరకాలైన అంతరంగిక, వైదేశిక దురాక్రమణలు లోనై ఉన్నదని వక్కాణించారు.

ఇసుప కంకరాలు, ఉక్కు గుండులు, పిడుగులంటి మనస్సు లేనిదే ఆత్యయిక పరిస్థితి నుంచి బయటపడలే మన్నారు.

వివేకానంద శత జయంతి ఉత్సవాలలో ప్రసంగిస్తూ శ్రీ గోల్వాల్కర్ శ్రీ వివేకానందుల మహోత్తర సందేశం మననం చేసుకొని ఉత్తేజితులై స్వార్థ బుద్ధులకు స్వస్తి చెప్పవలసిందని విజ్ఞప్తి చేశారు.

సైనికంగానూ, ఆర్థికంగానూ శక్తివంతం కావాలి

శ్రీమతి లక్ష్మీమీనన్ విజ్ఞప్తి

షోలాపూర్, ఫిబ్రవరి 10:— సైనికంగానూ, ఆర్థికంగానూ, పారిశ్రామికంగానూ, భారతదేశం శక్తివంతం కానియెడల భవిష్యత్తులో కూడా, దురాక్రమణకు గురికాగలదని భారత విదేశాంగ వ్యవహారాలశాఖలో మంత్రి శ్రీమతి లక్ష్మీ ఎన్. మీనన్ నిన్న ఇక్కడ అన్నారు.

కళాశాల విద్యార్థుల సమావేశంలో మాట్లాడుతూ, విద్యార్థులు, మాతృదేశ రక్షణకు త్యాగం చేయడానికి ముందుకు రావాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

చైనా దురాక్రమణవల్ల మన దేశ వాతావరణంలో అద్భుతమైన మార్పు వచ్చినదనీ, దేశాభ్యుదయానికీ, రక్షణకూ, ఇప్పుడు పెల్లుబికిన ప్రజల ఉత్సాహాన్ని సక్రమంగా వినియోగపరుచుకోవాలనీ ఆమె అన్నారు.

మహాశివరాత్రికి ప్రత్యేక బస్సులు

హైదరాబాద్, ఫిబ్రవరి 10:— మహాశివరాత్రి సందర్భంగా శ్రీశైలానికి ప్రత్యేక బస్సులు నడపడానికి రాష్ట్ర రోడ్ ట్రాన్సుపోర్టు కార్పొరేషన్ నిర్ణయించింది. ఈ బస్సులు ఫిబ్రవరి 20 న ఉదయం గౌలిగూడా బస్సు స్టాండ్‌నుంచి బయలుదేరి, తిరిగి శ్రీశైలంనుంచి 23 వ తేదీ మధ్యాహ్నం నగరానికి చేరుతాయి.

కాశ్మీర్‌పై అమెరికన్ సంస్థకు అయూబ్ యిచ్చిన ఇంటర్వ్యూ

ప్రసారంకాకుండా పాక్ అధికార్లు అడ్డుపడినారని ఆరోపణ

న్యూయార్కు, ఫిబ్రవరి 10:— కాశ్మీర్ వివాదంపై పట్టుదలను వదులుకొని ఇండియాతో అనేక విషయాలలో సౌకర్యాలు కల్పించవలెనని పాకిస్తాన్ ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ అమెరికాలోని నేషనల్ బ్రాడ్‌కాస్టింగ్ కంపెనీకి యిచ్చిన ఇంటర్వ్యూలో తన సంసిద్ధతను వెలిబుచ్చారని, దాని ఈ ఇంటర్వ్యూ వివరాలు బయటికి రాకుండా పాకిస్తాన్ అధికారులు చేశారని బ్రాడ్‌కాస్టింగ్ సంస్థ అధికారులు ఆరోపించారు.

రావల్పిండిలో అయూబ్‌ఖాన్‌తో ఇంటర్వ్యూ పూర్తి అయిన తరువాత ఇంటర్వ్యూకు సంబంధించిన మూడువేల అడుగులఫిల్మును, మాగ్నెటిక్ రికార్డులను పాకిస్తాన్ అధికారులు ధ్వంసం చేశారని బ్రాడ్‌కాస్టింగ్ సంస్థ అధికారులు వెలిబుచ్చారు.

కాశ్మీర్‌పై అయూబ్‌ఖాన్ నూతన విధానం ప్రపంచానికి తెలియకుండా చేయడానికే ఈ ప్రయత్నం జరిగిందని వీరు ఆరోపిస్తున్నారు. కాశ్మీర్‌పై ఇకముందు పాకిస్తాన్ తీసికొనబోయే చర్య గురించి ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ ఈ ఇంటర్వ్యూలో పొరపాటున వెల్లడి చేశారని తెలుస్తున్నది.

పాకిస్తాన్‌నుండి అమెరికన్ విలేఖరి బహిష్కరణ

కరాచి, ఫిబ్రవరి 10:— అమెరికన్ నేషనల్ బ్రాడ్‌కాస్టింగ్ సంస్థ విలేఖరి అయిన వెలిన్ హాంగెన్‌ను తమ దేశంనుండి వెళిపోవలసిందని పాకిస్తాన్ ప్రభుత్వం ఉత్తరువు చేసింది. ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్, విదేశాంగ మంత్రి భుట్టో పట్ల అమర్యాదకరంగా ప్రవర్తించిన కారణంగా పాకిస్తాన్ ప్రభుత్వం ఈ చర్యను తీసికున్నట్లు తెలియజేసింది.

వెలిన్ హాంగెన్‌కు కాశ్మీర్ సమస్యపై అయూబ్‌ఖాన్ యిచ్చిన ఇంటర్వ్యూకు సంబంధించిన ఫిల్మును, రికార్డులను పాక్ అధికారులు ధ్వంసం చేశారు. ఈవిషయం వెలిన్ హాంగెన్ విదేశ పత్రికా విలేఖరు లందరిముందు పాకిస్తాన్ విదేశాంగ మంత్రికి ఈ విషయాన్ని బాహాటంగా తెలియజేశారు.

లేఖలు:

నాగార్జున సాగర్ విశ్వవిద్యాలయం

ఆర్యా,

దేశంలో ప్రస్తుతం ఏర్పడిన అత్యవసర పరిస్థితి మూలంగా, తృతీయ పంచవర్ష ప్రణాళికలో కేటాయించబడిన విశ్వవిద్యాలయాలస్థాపన రద్దుచేయబడినవని ప్రకటింప బడినది. ఈ నిర్ణయం చాలా అనాలోచితముగా తోచుచున్నది. దేశంలో అత్యవసర పరిస్థితి మూలంగా విద్యావిధానంలో విప్లవకరమైన మార్పులు తీసికొనిరావలసి ప్రభుత్వం కొత్త విశ్వవిద్యాలయాలని స్థాపించటం, మానివేయుటం హ్రస్వదృష్టి. తృతీయ ప్రణాళిక ఆఖరి సంవత్సరంలో గుంటూరు జిల్లాలో నాగార్జున విశ్వవిద్యాలయం ఏర్పాటుకు అవకాశ మేర్పడినది. కాని, ప్రస్తుత ప్రభుత్వ ప్రకటన మూలంగా ఈ నూతన విశ్వవిద్యాలయ స్థాపనకు వీలులేదు.

మాజీ విద్యాశాఖామంత్రి శ్రీ పట్టాభి రామారావు, అప్పటి గవర్నరు శ్రీ భీమసేన్‌సచార్ నాగార్జున విశ్వవిద్యాలయాన్ని గురించి వాగ్దాన మిచ్చారు. రష్యా, బ్రిటన్, అమెరికా లాంటి దేశంలో, ఆయా దేశాలలో అత్యవసర పరిస్థితులు ఏర్పడినప్పుడు, విద్యాపథకాలని కుంచించలేదు. ఆ దేశాల విద్యాపథకాల చరిత్రలు మనకు ఈనాడు కనువిప్పు కల్గించాలి. విద్యావిధానంలో ఎప్పుడూ దగ్గర మార్గాలు పనికిరావు. దేశభవిష్యత్ దృష్ట్యా నూతన విశ్వవిద్యాలయాల స్థాపన విషయాన్ని పునరాలోచించ వలసిందని ప్రభుత్వాని ప్రార్థిస్తున్నాను.

పి. యస్. నారాయణ, చీరాల.

ఎస్. ఎస్. ఎల్. సి. సంస్కృత పాఠ్యం

ఆర్యా,

1963 ఎస్. ఎస్. ఎల్. సి. సంస్కృత పాఠ్యములో మధ్యమ వ్యాయోగమునందలి "మధ్యమోహమవధ్యానామ్" అను శ్లోకములకు "ప్రకాశము" నెడి వ్యాఖ్యానము ఇందు పొందు పరుపబడినది.

సంస్కృతమును ప్రత్యేక పాఠ్యముగా జేసి కొన్న విద్యార్థుల వ్యాఖ్యానమును గమనింప గోరెదను. భాసనాటక చక్రములో నీ వ్యాయోగ మొకటియై యున్నది.

ఘటోత్కచః భో మధ్యమ! త్వాంఖల్వహం శబ్దాపయామి.
భీమః "అతఃఖల్వహం ప్రాప్తః
ఘ కింథవానపి మధ్యమః"?
భీ "న తావదపరః"
శ్లో. "మధ్యమోహ మిత్యారభ్య భ్రాతౄణాం మపి మధ్యమః ఇతియావత్"

వ్యా. హేభద్ర= సౌమ్య! అహమ్= భీమః, అవధ్యానాం= హంతుమయోగ్యానాం (మరణానర్హాణాం). మధ్యమః కుంతీ పుత్రాణాం మధ్యవర్తీ ఇతి భావః! ఉత్సిక్తానాం= నిష్కాసితానాం (రాజ్యాదితియావత్) సౌర్యోద్ధతానాం వా మధ్యే మధ్యమః! అహం= భీమః క్షితౌ లోకే భూలోకే వా మానుష ఇత్యర్థః భ్రాతౄణాం= సహోదరాణాం యుధిష్ఠిరాదీనాం మధ్యే అహం మధ్యమః భీమఇత్యర్థః

మూలము:— ఘ. భవితవ్యమ్.
భీ. "అపిచ" శ్లో. మధ్యమః పంచభూతానాం ఇత్యారభ్య సర్వకార్యేషు మధ్యమ ఇతియావత్.

వ్యా. భీమః భంగ్యంతరేణ పూరోక్తి మేవ పునఃస్పష్టయతిః పంచభూతానాం పృథివ్యాదీనాం మధ్యే, అహం మధ్యమం = మధ్య ఆత్మచ "ఆత్మావై పుత్రనామాసి" ఇతిశృతి వచన మనుసృత్యస్వస్య భూతత్వం పూహ్యం. తథాపివాయోః భూతగ్రామే తురీయత్వం అథవా ద్వితీయత్వంసిద్ధ్యతి నతుతార్తీయతా ఇతిశంక్యమ్. కుత ఇతిచేత్ అస్మాత్తర శ్శేషము ఉపనిషత్తు ఏకస్మిన్ పృథివ్య బ్వాయ్యుగ్నిరాకాశా ఇతిక్రమః సూచితః పృథివ్య ఈశ్వరాస్తేషాం పార్థివానాం = రాజ్ఞాం మధ్యే అహంమధ్యమః భవే= పాదుర్భావే మధ్యమః = మమదోత్పత్తిత్యర్థః లోకే= భువనే,సర్వకార్యేషు = అశేషవ్యాపారేషు మధ్యమః మధ్యస్థ ఇత్యర్థః.

ముట్నూరు అనంత శర్మ,
సంస్కృత భాషాధ్యాపకుడు,
రాజాం, శ్రీకాకుళం జిల్లా.

ప్రాజెక్టుభూములపై అభివృద్ధి పన్ను విధింపులో వ్యత్యాసం

ఆర్యా,

రేపల్లె తాలూకా పెదపల్లివద్ద నిజాంపట్నం కాలువపై నిర్మించిన "పెదపల్లి సైఫన్" స్కీముక్రింద సాగుకువచ్చిన 8000 ఎకరాల భూమిపై పాత మాగాణికి రు 100—00 చొప్పున, క్రొత్తగాసాగులోకి వచ్చిన భూములపై రు 250—00 అభివృద్ధి పన్ను నిర్ణయించబడింది. ఈ పన్నుచెల్లింపుకు రైతులు అంతా సుముఖంగానే ఉన్నారు. అయితే ప్రభుత్వ ఉత్తర్వులో ఈ పన్నుచెల్లింపు విధానంలో చాల వ్యత్యాసం చూపబడింది. ఒక ఎకరంగలరైతు 5 సమాన వాయిదాలలో, 1 మొదలు 10 ఎకరాలవరకుగలరైతు 10 సమాన వాయిదాలలో, అంతకుమించిన భూమిగలరైతు 20 వాయిదాలలో ఈ పన్నుచెల్లించ వలయును.

ఈ పన్నుచెల్లింపు విధానంలో 1 ఎకరం భూమిగల రైతులకు చాల అన్యాయం జరుగుతుంది. ఎకరం ఆదాయంలో శిస్తుక్రింద రు 27—50, పన్నుక్రింద రు 50—00 మొత్తం రు 77—50 చెల్లించవలసి వస్తే ఆతనికి మిగిలినదియేమిటి?ఇది చాలా దారుణము. కాబట్టి ఎకరాల ప్రసక్తి లేకుండా ఆ ప్రాజెక్టుక్రిందగలరైతులందరికి 20 సమాన వాయిదాలు యివ్వడం న్యాయము. తరతమభేదా లుండవు.

ఈ పెదపల్లి సైఫన్ కాలువకు జులై నెలలో నీరువదలుటకు నిర్ణయం జరిగింది. అధిక పన్నులు విధింపుతోపాటు, ఆలస్యంగా నీరువదలితే, పైరులు వెనుకబడి పంటదిగుబడి తగ్గిపోతుంది. ఈ అభివృద్ధిపన్ను చెల్లింపులో రైతు, బకాయిపడక తప్పదు. కాబట్టి నిజాంపట్నం కాలవతోపాటు, ఈ పెదపల్లి సైఫన్ కాలువకు కూడ నీరువదలినప్పుడే, అధికాహారోత్పత్తి లక్ష్యం సాధించబడుతుంది.

కాబట్టి ప్రభుత్వం పై రెండు సూచనలను సానుభూతితో పరిశీలించి, తక్షణం పంపాది రైతులకుమేలు చేయించాలని కోరుతున్నాను.

కనుమూరి వెంకటరాజు, అధ్యక్షులు,
పెదపల్లిసైఫను రైతుసంఘం,
(పెదపల్లి).

యువలోక వీణ

విశ్వవిద్యాలయ విద్యార్థులకు కామశాస్త్ర పరిజ్ఞానం కల్పించే విషయం ఆలోచింపవలసిందిగా డాక్టర్ సుశీలా నయ్యర్ తరుచుగాను పురం ఇవతో ఉపన్యసిస్తూ వున్నది.

ఈ విషయంలో ఆమెగారు కొంతదూరం దృష్టిని ప్రసరించిన దాఖలంలో సందేహంలేదు.

శాస్త్రంగా కొన్నిటిని చెప్పకుండా దాచి పెడితే, దొంగ దారిన కొంత రహస్యంగా పొందు తున్నారన్నది నిత్య సత్యం.

మనం చదవన్నా విద్యార్థులు మరీ పాఠశాలలో చదువుతున్నప్పుడే నవలలూ, నాటకాలూ, కథలూ, వారుణ్యాలూ విపరీతంగా చదువుతున్నారు.

వానిలో ఇష్టం వచ్చినట్లు శృంగార వ్యవహారాలు వ్రాస్తున్నారు. అయినా తలాతోకా లేకుండా, ఎక్కడబడితే అక్కడ శరీరం పులకరించేలా, సరాసరి పాముల్లా పడగలు విప్పేలా వ్రాసుకొని పోతుంటారు.

సన్నివేశాలు, సంభాషణలు, వారి చర్యలు మాత్రమేకాక వానిని వర్ణించే తీరూ ఆదీకూడా చాలా నోరూరేలా— అదేదో తెలియని వారి మాటే — ఉంటూ ఉంటుంది.

ఇవన్నీ లక్ష్యలా విపరీతంగా ఎన్నో తప్పులు వానినే పిల్లలు చదువుతున్నప్పుడు — ఎలాగో వారు వారికి ఈ సంగతులు తెలియకుండా అవలేకపోతున్నప్పుడు — ఇంతకంటే శాస్త్రీయంగా కొన్ని తెలుసుకోవలసిన సంగతులను చెప్పడంలో సంకోచం ఉండకూడదు.

• • •

నిజానికి శాస్త్రీయంగా ఈ విజ్ఞానం లేక పోవడంవల్ల, అదంతా ఏదో ఇంద్రజాలంగా వర్ణించే వర్ణనలు చదివి మరింత ఆటుపట్టు ఆకర్షితు లవుతున్నారు.

తెలియమిచేతనే వానిపై ఆసక్తి పెంచుకొని ముందు వెనుకలు కానక కొందరు కాలుజారి తప్పుతూనూ ఉన్నారు.

అదేదో మహారహస్యంగా, మహాదూరంలో ఉంచడం వల్లనే, అదేదో మాయగా మర్మంగా ఉండడం వల్లనే అందుపై తెగని మమతను పిల్లలు పెంచుకుంటున్నారు.

ఈ పరిస్థితిలో వారెలాగో రానున్న గృహస్థ జీవితాని కెలాగూ తయారు కావలసి ఉన్నది కనుక, మిగతా శాస్త్రాలకంటే పెక్కురకు ఈ శాస్త్ర పరిజ్ఞానం ఎలాగో జీవితంలో అత్యవసరమై ఉన్నది గనుక కొంత ఖచ్చితమైన నిర్మలమైన, వైజ్ఞానికమైన పరిజ్ఞానం వారికి కల్పించడం అవసరం.

ఇతర దేశాలలో ఇలా ఈ విజ్ఞానాన్ని గరపుతూనూ ఉన్నారు.

అసలు సరైన సమాచారం చెప్పకపోతే వారు తప్పుడు సమాచారం సేకరించడం ఎలాగూ తప్పడమూ లేదు.

కాబట్టే మనం కళ్లు మూసుకొని లాభం లేదు.

• • •

ఏదైనా శాస్త్రీయంగా చెప్పినప్పుడు పులకరింపులూ అవీ కలుగవు. అదొక విషయ పరిగ్రహణకై ఉద్దిష్టమైనప్పుడు అందులో ఏదో రహస్యంగా తెలుసుకొనకూడని దానిని తెలుసుకుంటున్నామన్న ఉత్తేజకత ఉండదు.

అలా శాస్త్రీయంగా ఈ విషయం స్త్రీ పురుష సంబంధ బాంధవ్య పరిజ్ఞానం మలువుగా అత్యవసర విషయాలతో బోధించడ మెలాగో అనేక ప్రయోగాలు చేసి, చూసి, వ్రాసిపెట్టిన పాఠాలూ అవీ ఇతర దేశాలలో లభ్యం అవుతూనూ ఉన్నవి.

వానిని మనకు అనుకూలంగా, మన వాతావరణానికి సరిపడునట్లుగా మన పద్ధతిలో తెలివిడిచేసే పుస్తకాలూ అవీ వ్రాయించవచ్చు.

శరీర పరిజ్ఞానం, మనఃపరిజ్ఞానం లాగే కొంత ప్రాథమికమైనదైనా ప్రతివారికీ అవసరమే.

దొడ్డిదారిలో, దొంగచాటుగా అది నానా వికార రూపాలతో లలిత హృదయాలలో చేరి వికృతులను కల్గించడం కన్నా సరిగా, సక్రమ మార్గంలో వాని వికాసానికి తోడ్పడటం ఎంతైనా మంచిది.

• • •

మనం ఏం చేసినా ఇప్పుడు వస్తున్న నానా రకాల పుస్తకాలను పిల్లల చేతబడకుండా చేయడం అసాధ్యం.

వానితో గడిదేరిన వారి కొరకనే కొన్నిటిని అచ్చువేసినా, అవి అందరికీ లభ్యమవుతూనే ఉండడం కళ్లారా చూస్తున్నాం.

ఏం చేసినా వానిని చిన్నతనంనుంచే చదువుతున్నవారు అధికాధికం అవుతూనూ ఉన్నారు.

ఇలాంటి సమయంలో న క్రమ మార్గ మొకటి అవలంబించడమే మంచిది. తెర తొలగించి నిజస్వరూపం నిజాయితీతో తెలుసుకొనే వైరవులు కల్పించడమే మంచిది.

అలా కానప్పుడు అనేక దుర్మార్గానుసరణలకివి దోహదం కాగలవు.

• • •

ఇదే సమయంలోనే ఆమెగారు మరొక మాటా అన్నారు.

బాల బాలికలు దుస్సాంగత్యం పాలుకాకుండా చూడాలని.

కాని అందుతోపాటే పెద్దలు తమ ప్రవర్తనద్వారా పిల్లలకు నీతి నియమాలు నేర్పించాలని అన్నారు.

ఈమాట పైమాటకు వ్యాఖ్యానంగా మనం భావించవచ్చును.

కేవలం వాచా ఎంతగా మనం ఆదర్శాలు బోధించినా అవి ఎవరి తలలోనూ ప్రవేశించవు. ఎవరి హృదయాలలోనికీ చొరబడవు.

ప్రవర్తనలో అలాంటి నీతి నిజాయితీ ప్రస్ఫుటమైతే, వానిపై గౌరవంకల సామాజిక వాతావరణం ఏర్పడితే వద్దన్నా పిల్లలు వాని ననుసరించే ప్రయత్నం చేస్తారు.

అందుకు పెద లు ప్రయత్నించడం అవసరమేమో మరి!

—విశ్వం

ఇండియాలో థోరియమ్ రిజర్వులు

ప్రపంచంలో లభ్యమయ్యే యురేనియమ్‌తో సమానమని వెల్లడి

జెనీవా, ఫిబ్రవరి 9:— ప్రపంచంలో లభ్యమవుతున్న యురేనియమ్ రిజర్వులకు సమానంగా ఇండియాలో థోరియం రిజర్వులు ఉన్నవని ఇక్కడ జరుగుతున్న విజ్ఞాన శాస్త్ర పెట్టుబడి సమావేశంలో భారత నిపుణుడు శ్రీ యమ్. యస్. రాంధవా తెలియజేశారు. డాక్టర్ రాంధవా ప్లానింగ్ కమీషన్‌కు ప్రకృతి సంపద వ్యవహారాలపై సలహాదారుడుగా పనిచేస్తున్నారు.

ఇండియాలో వ్యవసాయిక, పారిశ్రామిక రంగాలలో ఉత్పత్తిని అధికం చేయడానికి అపారమైన అవకాశాలుకలవని డాక్టర్ రాంధవా తెలియజేశారు.

గ్రామదాన, భూదాన ప్రాంతాల సహకార సంఘాలకు పెట్టుబడి

రు. 1 కోటి కేటాయించడానికి ప్రభుత్వ సంకల్పం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9:— భూమిలేని వారి కోసం మూడవ ప్రణాళికలో కేటాయించిన 8 కోట్ల రూపాయలలోను 1 కోటి రూపాయలను గ్రామదానం ఇవ్వబడిన గ్రామాలలోను, భూదాన ప్రాంతాలలోను సహకార సంఘాలకు పెట్టుబడి పెట్టడానికి భారతప్రభుత్వం నిర్ణయించింది.

ఈ పథకంక్రింద భూదాన, గ్రామదాన ప్రాంతాలలో సహకార సంఘాలకు ఉత్పత్తి కార్యక్రమాలను అమలుపరచడానికి సహాయం లభించగలదు.

బంగారుబాండ్ల అమ్మకం గడువు

ఫిబ్రవరి 28 వరకు పొడిగిస్తూ ప్రభుత్వ ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9:— బంగారము, బంగారు నగలు, నాణాలు ఇచ్చి వాటికి మారుగా బంగారపు బాండ్లు కొనడానికి గడువు 1963 ఫిబ్రవరి 28 వ తేదీ వరకు పొడిగిస్తున్నట్లు తెలుపుతూ భారత ప్రభుత్వం నేడొక ప్రకటన చేసింది. ఈబాండ్లసొమ్ము 6న్నర శాతంవడ్డీతో 1977 నాటికి తిరిగి చెల్లించబడుతుంది.

బాండ్ల అమ్మకం 1962 నవంబరు 12 వ తేదీనుంచి ప్రారంభమైంది. 1963 ఫిబ్రవరి 11 వ తేదీతో అమ్మకం ముగియగలదని లోగడ ప్రకటించడం జరిగింది. ఇప్పుడా తేదీని ఫిబ్రవరి ఆఖరువరకు పొడుగిస్తూ ప్రభుత్వం నేడీ ప్రకటనను జారీచేసింది. బాండ్ల అమ్మకం విషయంలో తక్కిన షరతులన్నీ మామూలుగానే ఉంటాయి.

నూలుధర హెచ్చింపు మరింత నష్టదాయకం

శ్రీ ప్రగడ కోటయ్య ప్రకటన

విజయవాడ, ఫిబ్రవరి 9:— చేనేత పనివారు వినియోగించుకొంటున్న నూలు ధరలను హెచ్చించినందుకు ఆంధ్ర చేనేత కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ ప్రగడ కోటయ్య తమ నిరసన తెలియచేశారు.

అసలే నూలుధరలు పెరగడంవల్ల సతమతమవుతున్న చేనేత పనివారు, ఈ హెచ్చింపువల్ల, మరింత కష్టాలపాలు ఎదుర్కొనవలసి వస్తుందని నూలుధరల హెచ్చింపువల్ల చేనేత వస్త్రాలధరలు మాత్రం పెరగలేదని, కాగా యీ హెచ్చింపు, చేనేత కార్మికులకు మరింత నష్టదాయకమని ఆయన అన్నారు.

ఇప్పటికే చేనేత వస్త్రాల అమ్మకం స్తంభించి పోయిందని, సహకార సంఘాలవద్ద నిల్వలమాట అలావుంచి ఇతరత్రా రాష్ట్రంలో రెండుమూడు కోట్ల రూపాయల విలువగల చేనేత వస్త్రాలు నిల్వవున్నవని, ఆయన తెలియచేశారు.

ఇటీవల పెంచిన నూలుధరలు అమలులోకి రాకుండా ప్రభుత్వం ప్రయత్నించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రనియోజకవర్గాల పునర్విభజన సంఘం

లోక్‌సభ స్పీకర్‌చే సభ్యుల నియామకం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9:— వివిధ రాష్ట్రాలలో నియోజకవర్గాల పునర్విభజన సంఘంలో సహసభ్యులుగా కొందరు లోక్‌సభ సభ్యులను లోక్‌సభ స్పీకర్ నియమించారు.

ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వారిలో ఈ క్రింది వారు ఉన్నారు:

శ్రీ బి. రాజగోపాలనాయుడు, శ్రీ జె. రామేశ్వరరావు, శ్రీ మాదల నారాయణస్వామి, శ్రీ పి. వెంకటసుబ్బయ్య.

కేంద్ర సాంఘిక సంక్షేమ బోర్డు పునర్నిర్మాణం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9:— పునర్నిర్మాణం చేయబడిన కేంద్ర సాంఘిక సంక్షేమ బోర్డు ఫిబ్రవరి 7 వ తేదీ లగాయితూ 3 సంవత్సరాలపాటు పనిచేస్తుంది.

కొత్త బోర్డులో ఛైర్మన్‌తో సహా 29 మంది సభ్యులు ఉంటారు. కొత్త బోర్డుకు ఇప్పుడు రాలుగా శ్రీమతి అవ్వమ్మ జాన్ మత్తాయ్ ఉన్నారు. తక్కిన సభ్యులలో ప్రసిద్ధులైన సంఘసేవకులు వివిధ రాష్ట్రాలకు చెందినవారు ఉన్నారు.

తటస్థవిధానమే ఇరాక్ కొత్తప్రభుత్వంధ్యేయం

వాషింగ్టన్‌లోని ఇరాకీ రాయబార కార్యాలయం ప్రకటన

వాషింగ్టన్, ఫిబ్రవరి 10:—

ఇరాక్‌లో కొత్తగా ఏర్పడిన విప్లవప్రభుత్వం తటస్థవిధానాన్ని అనుసరిస్తుందని, అంతర్జాతీయ ఒప్పందాలన్నిటిని గౌరవిస్తుందని వాషింగ్టన్‌లోని ఇరాక్ రాయబార కార్యాలయం నిన్నరాత్రి ప్రకటించింది.

ఇరాక్‌లో ప్రస్తుత పరిస్థితి ప్రశాంతంగానే వున్నదని, విదేశీయుల ప్రాణానికి, ఆస్తిపాస్తులకు ఎట్టినష్టం సంభవించకుండా రక్షణ చర్యలు గైకొనబడినవని రాయబార కార్యాలయం తన ప్రకటనలో వివరించింది.

నూతన ప్రభుత్వానికి విదేశాలలోని ఇరాక్ రాయబారుల మద్దత్తు

బీరూట్, ఫిబ్రవరి 10:— ఇరాక్‌లో కల్నల్ అబ్దుల్ సలామ్ అరీఫ్ నాయకత్వం క్రింద ఏర్పడిన నూతన ప్రభుత్వాన్ని తాము అన్నివిధాలా బలపరుస్తున్నట్టు బీరూట్, డమాస్కస్, కయిరో, మాస్కో లలోని ఇరాక్ రాయబార కార్యాలయాలు నిన్న ప్రకటించాయి. నూతన ప్రభుత్వానికి తమ మద్దత్తును ప్రకటిస్తూ లండన్, బోన్, కరాచీలలోని ఇరాక్ రాయబార కార్యాలయాలకు చెందిన సైనిక సలహాదార్లు సందేశాలు పంపినట్లు బాగ్దాద్ రేడియో ప్రకటించింది.

కయిరోలోని ఇరాకీ దౌత్య వ్యవహర్త డాక్టర్ అబ్దుల్ మోనీమ్ ఎల్ సయద్ ఆలీ ఒక ప్రకటన చేస్తూ 'జనరల్ కాసిమ్ తను సాగించిన నియంతృత్వానికి, అనుసరించిన దమన నీతికి తగిన ఫలితం అనుభవించాడని' పేర్కొనినట్లు కయిరోనుంచి ఇక్కడికి చేరిన ఒకవార్త తెలుపుతున్నది.

"ఇరాక్ విప్లవం తన లక్ష్యాలను సాధించింది"

ఇరాక్ దౌత్యప్రతినిధి ప్రకటన

లండన్, ఫిబ్రవరి 10:— లండన్‌లోని ఇరాకీ చార్జిడీ ఆఫైర్స్ అక్మద్‌ఫరీస్ నిన్న ఇక్కడ పత్రికా విలేఖరుల గోష్ఠిలో మాట్లాడుతూ ఇరాక్ విప్లవం తన లక్ష్యాలను సాధించిందని, ప్రజలలో అత్యధిక సంఖ్యాకులు నూతన ప్రభుత్వాన్ని బలపరుస్తున్నారని చెప్పారు.

నూతన మంత్రివర్గంలో సైన్యానికి చెందినవారు చాలాతక్కువమందిమాత్రమేఉన్నారని, సాధ్యమైనంత త్వరలోనే దేశంలో పూర్తి పౌరపరిపాలన నెలకొనగలదని విశ్వసిస్తున్నానని ఆయన అన్నారు.

బాగ్దాద్‌నుంచి అందిన సమాచారాన్ని బట్టి నగరంలో తిరిగి మామూలు పరిస్థితి నెలకొన్నదని ఆయన అన్నారు.

విదేశాలకు యధాప్రకారం పెట్రోల్ సరఫరాకు నూతన ప్రభుత్వం హామీ ఇస్తుందని, మిత్రరాజ్య సమితి ప్రణాళికను గౌరవిస్తుందని శ్రీ ఫరీస్ ప్రకటించారు.

"ఈ సంధికాలం కొద్దిరోజులలోనే ముగిసి పార్లమెంటరీ ప్రభుత్వాన్ని నెలకొల్పుకొనే సదవకాశం కోసం మేము ఎదురుచూస్తున్నాము" అని అన్నారు శ్రీ ఫరీస్.

నూతన ప్రభుత్వానికి తమ మద్దత్తును తెలియజేస్తూ తన తరపున తన కార్యాలయ సిబ్బంది తరపున బాగ్దాద్‌కు ఒక తంతివార్త పంపినట్టు కూడా విలేఖరులకు ఆయన చెప్పారు.

విలేఖరులు అడిగిన మరికొన్ని ప్రశ్నలకు సమాధానంచెప్పుతూ ఈ విప్లవ వార్తవిని తానేమీ ఆశ్చర్యపడలేదనీ, కాసిమ్ ప్రభుత్వంపట్ల ప్రజలలో అసంతృప్తి నానాటికి పెచ్చుపెరిగిపోయి పరిస్థితి చివరకు ఈవిధంగా పరిణమించిందని శ్రీ ఫరీస్ అన్నారు.

1958 విప్లవంనాటి లక్ష్యాలను నెరవేర్చడమేనూతన విప్లవం లక్ష్యమని, ప్రధాని కాశిమ్ అధికారంలోకి వచ్చినతర్వాత నిరంకుశుడుగా మారిపోయి ఈ లక్ష్యాలు విస్మరించారని శ్రీ ఫరీస్ అన్నారు.

బాగ్దాద్‌తో తన కింకా ప్రత్యక్ష సంబంధాలు ఏర్పడలేదని, నూతన ప్రభుత్వంనుంచి ఎట్టి వర్తమానం గాని, ఆదేశంగాని రాలేదని శ్రీ ఫరీస్ అన్నారు.

అరబ్‌లీగ్‌పట్ల ఇరాక్ వైఖరిలో మార్పు తథ్యం

కయిరో, ఫిబ్రవరి 10:— ఇరాక్‌లో కొత్తగా ఏర్పడిన విప్లవ ప్రభుత్వం అరబ్‌లీగ్ యెడల తన దృక్పథాన్ని సవరించుకుంటుందని కయిరోలోని ఇరాక్ ఛార్జిడీ అఫైర్స్ నిన్న ఇక్కడ ఒక ప్రకటనలో పేర్కొనినట్టు మధ్య ప్రాచ్యవార్తా సంస్థ ప్రకటించింది.

కువైట్‌కు సభ్యత్వం ఇవ్వబడినప్పటినుంచి అరబ్‌లీగ్‌ను ఇరాక్ బహిష్కరిస్తూ వచ్చింది.

పరిగణన విషయాన్ని గురించి బ్రిటన్ ఇంతవరకు యోచించలేదట

లండన్, ఫిబ్రవరి 10:— ఇరాక్ నూతన ప్రభుత్వాన్ని బ్రిటన్ గుర్తించే విషయాన్నిగూర్చి ఇంత త్వరలో ఖచ్చితంగా ఏదీ చెప్పడానికి వీలులేదని బ్రిటిష్ విదేశాంగశాఖ ప్రతినిధి ఒకరు నిన్న ఇక్కడ ప్రకటించారు.

నూతన ప్రభుత్వానికి సవూదీ అరేబియా పరిగణన

అమ్మాన్, ఫిబ్రవరి 10:— ఇరాక్ నూతన ప్రభుత్వాన్ని సవూదీ అరేబియా గుర్తించినట్టు మక్కా రేడియో నిన్నరాత్రి ప్రకటించింది. దీనితో కలిసి నూతన ప్రభుత్వాన్ని ఇప్పటికి ఏడుదేశాలు—అరబ్‌రిపబ్లిక్, జోర్డాన్, సిరియా, అల్జీరియా, కువైట్, యెమెన్, సవూదీ అరేబియా—గుర్తించాయి.

మొరాకోకూడా నూతన ప్రభుత్వాన్ని గుర్తించినట్టు మొరాకో రేడియో నిన్నరాత్రి ప్రకటించింది.

కువైట్ సుల్తాన్ హర్షం

బొంబాయి, ఫిబ్రవరి 10:— ఇరాక్‌లో జనరల్ కాశిమ్ ప్రభుత్వం పతనం కావడం ప్రస్తుతం భారతదేశంలో పర్యటిస్తున్న కువైట్ సుల్తాన్‌కు అనేకవిధాల సంతోషం కలిగించినట్లు ఆయనవెంట వచ్చిన పరివారంలోని కొందరు సభ్యులు అన్నారు.

కువైట్ సుల్తాన్ షేక్ అబ్దుల్లా సలీమ్ ఆలీ—సాబా గత బుధవారంనాడు భారతదేశం వచ్చారు. పెట్రోల్ సంపత్తికి ప్రసిద్ధికెక్కిన కువైట్ ఇరాక్‌కు చెందాలని ప్రధాని కాశీమ్ దానిపై హక్కు ప్రకటించిన సంగతి పాఠకులకు విదితమే.

ఇరాక్ గవర్నర్ జనరల్ అరెస్టు

లండన్, ఫిబ్రవరి:—10 ఇరాక్ గవర్నర్ జనరల్, సైనిక యుద్ధ తంత్ర కార్యాలయాధ్యక్షుడైన మేజర్ జనరల్ అహమ్మద్ సాలేహ్ అబ్దీ అరెస్టు చేయబడినట్టు బాగ్దాద్ రేడియో ప్రకటించింది.

త్వరలోనే ఆయనపై న్యాయవిచారణ జరుగగలదని, ప్రస్తుతానికి ఆయనను నిర్బంధంలో ఉంచారని బాగ్దాద్‌రేడియో ప్రకటించింది.

బ్రిటన్ రాయబార కార్యాలయంవద్ద కాల్పులు: ఇద్దరికి గాయాలు

లండన్, ఫిబ్రవరి 10:— బాగ్దాద్‌లోని బ్రిటిష్ రాయబార కార్యాలయానికి సమీపంలో నిన్న చెదురుబాటుగా జరిగిన కాల్పులలో ఇద్దరు బ్రిటిష్ జాతీయులకు గాయాలు తగిలినట్లు ఇక్కడికి చేరిన వార్తలు తెలుపుతున్నవి.

వారిలో ఒకరు బాగ్దాద్‌లో రాయిటర్ విలేఖరిగా పనిచేస్తున్న కాట్‌రీల్స్. రెండవ వ్యక్తి రోనాల్డ్ బ్రెయిత్‌వైట్ రాయబార కార్యాలయానికి చెందిన అధికారి.

'కమ్యూనిస్టు వ్యతిరేక విప్లవం'

వాషింగ్టన్ అధికారుల ప్రకటన

వాషింగ్టన్, ఫిబ్రవరి 9:— ఇరాక్‌లో వచ్చిన తిరుగుబాటుకు 'కమ్యూనిస్టు వ్యతిరేక' స్వభావం కలదని అమెరికా విదేశాంగ శాఖ ప్రతినిధి ప్రకటించారు. బాగ్దాద్‌లోని అమెరికా దౌత్య ప్రతినిధులనుండి వచ్చిన వార్తలపై వ్యాఖ్యానిస్తూ విదేశాంగ శాఖ ప్రతినిధి పైవిధంగా అన్నారు.

విప్లవం తరువాత అధికారంలోకి వచ్చిన వెంటనే సైన్యంనుండి కమ్యూనిస్టులను తొలగించడం జరిగిందని, విదేశాంగశాఖ ప్రతినిధి అన్నారు.

జాతీయ భావాలు కల 53 మంది ఆఫీసర్లను సైన్యంనుండి తొలగించి, కమ్యూనిస్టు అభిమానులను నియమించడానికి గతవారం జనరల్ కాశిం నిర్ణయించిన ఫలితంగానే ఈ తిరుగుబాటు సంభవించినట్లు విదేశాంగ శాఖ ప్రతినిధి అన్నారు. తిరుగుబాటు దార్లు అందరు ప్రెసిడెంట్ నాసర్‌పట్ల అభిమానం కలవారే అయినప్పటికీ, తిరుగుబాటుకి బయటివారి ప్రోత్సాహం కలదనుటకు ఆధారాలు లేవని ఆయన అన్నారు.

బాగ్దాద్ కారాగారంలో అరబ్‌రిపబ్లిక్ ప్రతినిధి అనుభవాలు

కయిరో, ఫిబ్రవరి 9:— బాగ్దాద్ నుండి ఇటీవల ఇరాక్ అధికారుల నిర్బంధంలోవున్న మొహఫౌజ మెటనానీ అను అరబ్ రిపబ్లిక్ దౌత్య ప్రతినిధి నిన్ననే కయిరోకి తిరిగివచ్చారు. బాగ్దాద్‌లో తన కారాగారం అనుభవాలను వివరిస్తూ చేతులకు కట్టిన గొలుసులతోనే జైలునుండి విమానాశ్రయానికి తీసికొనివచ్చి విమానంలో ఎక్కించి తన్ను కయిరోకు పంపారని మెటనానీ తెలియజేశారు.

జనవరి 22 వ తేదీన రాయబారి కార్యాలయానికి వెళుతున్న సమయంలో తుపాకిని చూపి బెదిరించి తన్ను ఇరాక్ పోలీసులు నిర్బంధించారని, ఆ తరువాత మూడురోజులపాటు నిరశనవ్రతం సాగించారని ఆయన తెలియజేశారు.

ఇరాక్ విప్లవం

డాక్టర్ మాక్సూద్ వ్యాఖ్య

వారణాసి, ఫిబ్రవరి 9:— అరబ్ రాజ్యాల సమాఖ్య ప్రతినిధి డాక్టర్ క్లోవిస్ మాక్సూద్ నేడిక్కడ పత్రికలవారితో ముచ్చటిస్తూ ఇరాక్‌లో జరిగిన కుట్రను గూర్చి వ్యాఖ్యానించడానికి ఇంకా తగిన సమయం రాలేదన్నారు. 1958 విప్లవ లక్ష్యాలనుంచి ఇరాక్ పాలకులు వైదొలగినందునే ఈ కుట్ర జరిగిందని ఆయన వివరించారు.

అరబ్ రాజ్యాలలో ఇరాక్ ప్రముఖస్థానం ఆక్రమించినది అవ్వడంచేత ప్రస్తుత విప్లవం అరబ్ ప్రపంచంలో నూతన పరిస్థితులు సృష్టించగలదని డాక్టర్ మాక్సూద్ అన్నారు.

ఇతర అరబ్ రాజ్యాలతో సమైక్యంగా కలిసి వుండాలని ఇరాక్‌లో ప్రగాఢవాంఛ కలదని, రాజకీయమైన ఈ అభీష్టం అణచడానికి వీలు లేనిదనియునదనీ వివరించారు.

ఇరాక్ తిరుగుబాటు నాయకునకు నాసర్ అభినందన సందేశం

కయిరో, ఫిబ్రవరి 9:— ఇరాక్‌లో తిరుగుబాటు అనంతరం ఏర్పడిన నూతన ప్రభుత్వం ప్రెసిడెంట్ కల్నల్ అబ్దుల్ సలామ్ అరీఫ్‌ను అభినందిస్తూ ప్రెసిడెంట్ నాసర్ సందేశాన్ని పంపారు.

అల్జీరియా, యెమెన్ అరబ్ రిపబ్లిక్ ప్రభుత్వాలు ఇరాక్ నూతన ప్రభుత్వాన్ని గుర్తించాయి.

బాగ్దాద్ నగరంలో తిరుగుబాటు జరిగిన 24 గంటల తరువాత ప్రశాంత పరిస్థితి నెలకొని వుంది.

1958 తిరుగుబాటులో జనరల్ కాశింతో పాటు పాల్గొన్న వారిలో ప్రముఖుడైన మేజర్ జనరల్ టాహెర్ ఏహియాను ఇరాక్ సర్వసేనానిగా జాతీయ విప్లవసంఘం నియమించింది.

జనరల్ కాశిం హయాములో మేజర్ జనరల్ ఏహియా ఇరాక్ పోలీసు అధిపతిగా పనిచేశాడు.

ఇరాక్‌లో తిరుగుబాటు దృష్ట్యా జోర్డాన్ సైన్యం సర్వసన్నద్ధమై వుండవలసిందిగా ఉత్తరువులు జారీచేయబడాయి.

నాసర్‌కు ఇరాక్ ప్రెసిడెంట్ అభినందన సందేశం

బాగ్దాద్, ఫిబ్రవరి 9 :— ఇరాక్ రిపబ్లిక్ కొత్త ప్రెసిడెంట్ కల్నల్ అరీఫ్ నూతన ప్రభుత్వానికి సహాయం చేసినందుకు కృతజ్ఞత వెల్లడిస్తూ ప్రెసిడెంట్ నాసర్‌కు సందేశాన్ని పంపారు.

అరబ్ రిపబ్లిక్ ప్రభుత్వం ప్రజలు అందించిన సహాయాన్ని జాతీయ విప్లవ సంఘం అభినందిస్తున్నదని ఈ సందేశంలో కల్నల్ అరీఫ్ పేర్కొన్నారు.

కెనడా రక్షణ వాణిజ్య మంత్రుల రాజీనామా

రక్షణవిధానంపై విభేదాల ఫలితంగా

ఒట్టావా, ఫిబ్రవరి 10:— కెనడా తాత్కాలిక రక్షణమంత్రి పియరీ సెవిన్నీ, వాణిజ్యమంత్రి జార్జిహీస్ మంత్రివర్గంనుండి రాజీనామా యిచ్చారు. ప్రధాని డీఫెన్‌బేకర్ అనుసరిస్తున్న దేశరక్షణ విధానంతో తాము ఏకీభవించకపోవడం వల్లనే తాము రాజీనామా యిచ్చినట్లు వీరు తెలియజేశారు.

రక్షణ విధానంపై ఏర్పడిన వివాదం ఫలితంగానే గతవారం డీఫెన్‌బేకర్ మంత్రివర్గం పతనమయింది. దీనిఫలితంగానే పార్లమెంటును రద్దుచేసి ఏప్రిల్ నెలలో తిరిగి ఎన్నికలు నిర్వహించడానికి నిర్ణయించారు.

ప్రస్తుతం వున్న రక్షణ మంత్రి సెవిన్నీ తాత్కాలిక మంత్రి మాత్రమే. గతవారమే రక్షణమంత్రి డగ్లస్ హార్క్‌నెస్ మంత్రివర్గం నుండి రాజీనామా యిచ్చారు.

బెల్జియం ఆహ్వానానికి అడౌలా సమ్మతి

బ్రస్సెల్స్, ఫిబ్రవరి 10 — ఈనెలలో ఒకసారి బెల్జియంకు రావలసిందిగా కోరుతూ బెల్జియమ్ ప్రభుత్వం అందజేసిన ఆహ్వానాన్ని కాంగో ప్రధాని శ్రీ సిరిల్ అడవులా ఆమోదించినట్టు విదేశాంగ కార్యాలయం నేడిక్కడ ప్రకటించింది.

బంగారం కంట్రోలు శాసనం చేసిన మేలు

ప్రజల పాతభావాలలో విప్లవాత్మకమైన మార్పులు తెచ్చిందని శ్రీ దేశాయ్ వివరణ

వాడియోడ్, ఫిబ్రవరి 10:—

బంగారం కంట్రోలు శాసనం ప్రజల బూజుపట్టిన పాతభావాలలో విప్లవాత్మకమైన మార్పులు తెచ్చినదని, ప్రజలకది దిగ్భ్రాంతి కలిగించినప్పటికి వారి క్షేమం దృష్ట్యా ప్రభుత్వం కంట్రోలు శాసనం అమలు కొనసాగించ గలదని కేంద్రఆర్థికమంత్రి శ్రీ మురార్జీ దేశాయ్ ప్రకటించారు.

ఇక్కడికి పదిహేనుమైళ్ళ దూరంలో ఉన్న కుంజరావ్ గ్రామంలో హోంగార్డుల శిక్షణ తరగతుల పరిసమాప్తి సందర్భంలో ఏర్పాటయిన సభలో శ్రీ దేశాయ్ ప్రసంగించారు.

చైనీస్ దురాక్రమణ విషయం ప్రస్తావించి శ్రీ మురార్జీదేశాయ్ దుర్బుద్ధితో ప్రవర్తిస్తున్న చైనాకు కూడా హిట్లర్‌కు పట్టిన గతే పడుతుందన్నారు.

గ్రామంలో సేకరించిన 1,714 గ్రాముల బంగారం సభలో ఆయనకు సమర్పించబడింది.

రక్షణ అవసరాల దృష్ట్యా సాంకేతిక సిబ్బంది సంఖ్య

త్వరితగతిని పెంచాలని తూర్పు ప్రాంతీయ మండలి సభలో శ్రీ శాస్త్రి సూచన

షిల్లాంగ్, ఫిబ్రవరి 10:—

ఇంజనీర్లు, డాక్టర్లు మున్నగు సాంకేతిక సిబ్బందిని భారీ సంఖ్యలలో తయారుచేసి దేశరక్షణకృషికి తోడ్పడవలసి ఉందని కేంద్ర హోంమంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి సూచించారు.

తూర్పు ప్రాంతీయ మండలి సమావేశానికి నిన్న అధ్యక్షత వహించిన సందర్భంలో శ్రీ శాస్త్రి ఆ సూచన చేశారు. సమావేశంలో పశ్చిమ బెంగాల్, బీహార్, ఒరిస్సా, అస్సాం, నాగభూమి ముఖ్యమంత్రులు పాల్గొన్నారు.

దేశంలో సాంకేతిక సిబ్బంది పెంపుకు తీసుకోదలచిన చర్యల గురించి ముఖ్యంగా చర్చ జరిగింది. ఇంజనీరింగ్, వైద్య కళాశాలలో అధ్యాపకులకు ఉద్యోగ విరమణ వయః పరిమితి 60 ఏళ్ల వరకు పెంచే విషయమై చర్చించారు. అవసరమయితే ఇంకా ఎక్కువ చేయాలని కూడా వీరు అభిప్రాయం ప్రకటించారు. సాధ్యమైనచోట్ల రిటైరయిన సాంకేతికనిపుణులను తిరిగి సర్వీసులో చేర్చుకొనడం, తీరుబడి వేళలలో కళాశాలల్లో సాంకేతిక బోధనకు ఇంజనీర్లను వినియోగించడం వంటి అంశాలు చర్చించారు.

రక్షణ అవసరాలకై యిస్తున్న శిక్షణ కార్యక్రమాలు త్వరితగతిని అమలు పరచ వలసిందని శ్రీ శాస్త్రి ముఖ్యమంత్రులకు విజ్ఞప్తి చేశారు. తూర్పు ప్రాంతంలో ఇంజనీర్ల సంఖ్య పెంచడం అత్యవసరమని ఆయన వక్కాణించారు. నాగభూమిలో సాంకేతిక సిబ్బంది అవసరాలను గూర్చి కూడా చర్చ జరిగింది.

ఇందుకు ఇతర రాష్ట్రాలు సహకరించాలని నాగరాష్ట్ర ప్రధాన నిర్వహణోద్యోగి శ్రీ ఎం. షిల్లాంగ్‌ఆవో విజ్ఞప్తి చేశారు.

ఈమేరకు శ్రీ శాస్త్రి హామీ యిచ్చి ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు కొత్తగా ఏర్పడిన నాగరాష్ట్రానికి సర్వవిధాలా సహాయం చేయాలన్నారు.

నేపాల్‌నుంచి అస్సాం, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలలోకి దొంగతనంగా గింజాయి రవాణా కాకుండా నేపాల్ ప్రభుత్వాన్ని కోరాలని నిర్ణయించారు. 1962 నుంచి దొంగ వ్యాపారం నిషేధిస్తూ నేపాల్ ప్రభుత్వం శాసనం చేసింది. ఈతూరి సమావేశాలు వచ్చే అక్టోబరులో కోహిమాలో జరపాలని నిర్ణయించబడింది.

గ్వాలియర్, ఫిబ్రవరి 9 :—గ్వాలియర్ డివిజన్‌లో బందిపోటు దొంగలకు పోలీసులకు ఈ వారంలో జరిగిన సంఘర్షణలో ముగ్గురు దొంగలు మరణించారు.

మహరాజ్‌పూర్ గ్రామంలో జరిగిన బందిపోటు దొంగతనం సందర్భంలో పోలీసులు 5గురిని అరెస్టు చేశారు.

బర్మాప్రాంతాలలోనికి భారత సైనికులు ప్రవేశించలేదు

బర్మా ప్రభుత్వ ప్రకటన

రంగూన్, ఫిబ్రవరి 9:— బర్మాకుచెందిన భూభాగాలలోనికి భారతసైనికులు చొచ్చుకు వచ్చినారని "నేషన్" అనే బర్మా పత్రిక ప్రచురించిన వార్త ఎంతమాత్రం నిజంకాదని నిన్న బర్మాప్రభుత్వం ప్రకటించింది.

ఈనెల 4 వ తేదీన 360 మంది భారత సైనికులు, సరిహద్దులను దాటి బర్మాలో 30 మైళ్లదూరంవరకు చొచ్చుకువచ్చారని నేషన్ పత్రిక ప్రకటించింది.

దీనిని ఖండిస్తూ బర్మాప్రభుత్వం నిన్న ప్రకటించింది. హోకాకు దక్షిణంగా 40 మైళ్ల దూరంలో కనిపించిన సాయుధ వ్యక్తులు ఇండియాపై తిరుగుబాటు జరుపుతున్న నాగ విద్రోహులని, అంతేకాని వారు భారత సైనికులు మాత్రం కారని, నాగతిరుగుబాటుదారులను బర్మాప్రాంతంనుంచి తరిమివేయడానికి ప్రభుత్వం అన్నివిధాలా చర్య గైకొంటున్నదని బర్మా ప్రభుత్వం తన ప్రకటనలో స్పష్టీకరించింది.

సోవియెట్ అణుశాస్త్రజ్ఞునికి లెనిన్ బహుమతి

మాస్కో, ఫిబ్రవరి 9:— సుప్రసిద్ధ సోవియట్ అణ్వస్త్ర శాస్త్రజ్ఞుడు బ్రూనో పాంటికోర్వోక్‌కు లెనిన్ బహుమతి యివ్వడానికి సోవియట్ ప్రభుత్వం నిర్ణయించినట్లుగా, టాస్ వార్తా సంస్థ ప్రకటించింది. అణ్వాయుధ నిర్మాణంలో పశ్చిమ దేశాలలోపాటు సరిసమానంగా పురోగమించడానికై ఆయన సోవియట్ యూనియన్‌కు తోడ్పడ్డారు.

ఆయన హార్వెల్స్‌లోని పరిశోధన కేంద్రాలయంలో రెండేండ్లు పనిచేశారు. 1936 నుంచి అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్ మున్నగు దేశాలలో పరిశోధనలు కావించారు. ఆయన 1913 లో ఇటలీలో జన్మించారు.

పెకింగ్‌కు శ్రీ బెనర్జీ పునరాగమనం

పెకింగ్, ఫిబ్రవరి 9:— చైనాలో భారత ఛార్జిడీ ఎఫైర్స్ శ్రీ పి. కె. బెనర్జీ నిన్న హాంగ్‌కాంగ్‌నుండిగా విమానంలో పెకింగ్‌కు చేరారు.

శ్రీ బెనర్జీ సంప్రతింపులకోసం క్రిందటి నెలలో ఢిల్లీకి పిలిపించబడ్డారు.

పెకింగ్ విమానాశ్రయంలో పత్రికా విలేఖరులు భారత—చైనా సరిహద్దు పరిస్థితిని గురించి ప్రశ్నించగా వ్యాఖ్యానించడానికి శ్రీ బెనర్జీ నిరాకరించారు.

ఇండియా, చైనాల మధ్య దౌత్యసంబంధాలు తెగతెంపులు చేసుకోబడాలని రెండు దేశాలలోను ఏదీ కూడా నిర్ణయించుకున్న సూచన లేనందున తాను యథాప్రకారం తనపదవిని నిర్వహించడానికి చైనాకు తిరిగి వచ్చానని ఆయన తెలియజేశారు.

విమానాశ్రయంలో భారత రాయబారి కార్యాలయానికి చెందిన సభ్యులందరు శ్రీ బెనర్జీకి స్వాగతమిచ్చారు. చైనీస్ ఉద్యోగు లెవరూ రాలేదు.

కలకత్తా, ఫిబ్రవరి 9:— నిన్న బర్ద్వాన్‌లోని మెమారి బజార్‌లో ఒక బియ్యంమిల్లు బాయిలర్ ప్రేలిపోయిన ఫలితంగా ఐదుగురు కార్మికులు మరణించినట్లు ఇక్కడ పోలీసులకు చేరినసమాచారం తెల్పుతున్నది.

కరాచీ చర్చలు

(1 వ పేజీ తరువాయి)

శ్రీ భుట్టోకు మధ్య 15 నిమిషాలపాటు సంభాషణలు జరిగినవి.

ఉభయ నాయకులు తిరిగి నేటి సాయంత్రం 5—30 గంటలకు సమావేశ మవుతున్నారు.

సంభాషణలు విఫలమై పోకుండా తిరిగి బహుశా న్యూఢిల్లీలో సమావేశం జరిపించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి.

భారత ప్రతినిధులు రేపు మధ్యాహ్నం ఢిల్లీకి తిరిగి వెళ్లిపోవలసి వున్నారు.

చర్చలలో చిక్కులు

కరాచీ, ఫిబ్రవరి 10:— పాకిస్తాన్ ప్రతినిధి వర్గ నాయకుడు శ్రీ జడ్. ఏ. భుట్టో నేడు ఒక ప్రకటన చేస్తూ కాశ్మీర్ సంభాషణలపై నీలిమబ్బులు వ్యాపించినవనీ చిక్కులు ఎదురైనవని పాకిస్తాని పత్రికా ప్రతినిధులతో అన్నారు. అయితే చర్చలలో యిప్పుడు ఏర్పడిన పట్టం 'తక్షణ విషమస్థితిని'గాని వైఫల్యాన్ని సూచించవని ఆయన వివరించారు.

కాశ్మీర్ విభజనకు సంబంధించిన ప్రతిపాదనలను గురించి చర్చించడానికి పాకిస్తాన్ అంగీకరించినప్పటికే ప్లెబిసైట్‌పట్ల దాని ప్రధాన వైఖరిని వదులుకొన్నట్లు భావించరాదని శ్రీ భుట్టో స్పష్టీకరించారు.

కాశ్మీర్ లోయ ఖాళి, పాకిస్తాన్ ఆర్థిక ప్రయోజనాలు, కాశ్మీర్ ప్రజల అభిమతం—వీటిని దృష్టిలో పెట్టుకొనే పాకిస్తాన్ పరిష్కార మార్గాన్వేషణకు ప్రయత్నిస్తున్నదని కూడా ఆయన అన్నారు.

కాశ్మీర్‌లోయను పాకిస్తాన్‌కు ఇచ్చివేయాలట

(ఆంధ్రప్రభ విలేఖరి)

కరాచీ, ఫిబ్రవరి 10 —కాశ్మీర్‌లో ప్రస్తుతం వున్న యుద్ధవిరమణ రేఖను కొద్దిగా సవరించాలని మాత్రమే, ఇండియా కరాచీ సంభాషణలలో ప్రతిపాదించిందని 'మార్నింగ్ న్యూస్' పత్రిక ప్రకటించింది. ఈ ప్రతిపాదన అనుసరించి శ్రీనగర్, కాశ్మీర్‌లోయ ఈ రెండు ఇండియా ఆధీనంలోనే వుండగలవని, పాకిస్తాన్‌కు తన భూభాగంపై ప్రవహించే నదుల జన్మస్థానాలపై కంట్రోలు వుండడానికి ఇండియా తన ప్రతిపాదనలో అవకాశం కల్పించిందని 'మార్నింగ్‌న్యూస్' పత్రిక పేర్కొన్నది. కాని ఏపద్ధతిలో నయినా ప్లెబిసైట్ నిర్వహణకు ఇండియా వ్యతిరేకమని ఈ పత్రిక ప్రకటించింది.

కాశ్మీర్‌పై సంభాషణల విషయంలో పాకిస్తాన్ పత్రికలు ఎన్నడూ ఆశాభావాన్ని ప్రకటించడంలేదు. కాశ్మీర్‌లోయ పూర్తిగా తనకు అప్పగించాలని, 1947 కు ముందు ముస్లింలు అధిక సంఖ్యగల జమ్మూ రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాలు కూడా తమకు అప్పగించాలని పాకిస్తాన్ నిన్న ప్రతిపాదించినట్లు తెలుస్తున్నది.

కరాచీ చర్చలలో ఇండియా పాకిస్తాన్ ప్రతిపాదనలు

రెంటిటికి ఎట్టి పొంతనం లేదని వార్త

(ఆంధ్రప్రభ విలేఖరి)

వాషింగ్టన్, ఫిబ్రవరి 10:— కరాచీలో కాశ్మీర్‌పై సంప్రతింపులు సాగిస్తున్న ఇండియా పాకిస్తాన్ మంత్రులు పరస్పరం అందచేసుకున్న ప్రతిపాదనల మధ్య ఎట్టి పొంతనం లేదని తెలుస్తున్నది. ఇప్పుడున్న యుద్ధ విరమణ రేఖ ఇరువైపులా స్వల్పమైన మార్పులను, సర్దుబాట్లను సూచిస్తూ భారత ప్రతినిధివర్గం ప్రతిపాదించిందని, దీనికి విరుద్ధంగా కాశ్మీర్ లోయ పూర్తిగా తమకు దక్కాలని పాకిస్తాన్ పట్టుపట్టినట్లు ఇక్కడకు చేరిన వార్తలు తెలుపుతున్నాయి.

కాశ్మీర్ లోయను రెండు దశలలో తమకు అప్పగించాలని పాకిస్తాన్ సూచిస్తున్నది. పాకిస్తాన్ ప్రభుత్వం సూచిస్తున్న రాజీమార్గం ఇదొక్కటే. ఈ ప్రతిపాదన అనుసరించి శ్రీనగర్ వెలుపల అనేక ప్రాంతాలను పాకిస్తాన్‌కు అప్పగించాలి. ప్రాజెక్టుల నిర్మాణానికి వీలుగా జమ్మూలోని రియాసీని కూడా పాకిస్తాన్‌కు అందజేయవలసి వుంటుంది. రెండవదశలో చైనా దురాక్రమణ ప్రమాదం వైదొలగిన తరువాత శ్రీనగర్ భవిష్యత్తును నిర్ణయించాలి.

ఢిల్లీలోని అమెరికన్ రాయబారి గాల్‌బ్రెత్ రూపొందించిన పథకాన్ని అనుసరించి పాకిస్తాన్ ఈ ప్రతిపాదన చేసిందట.

కాశ్మీర్‌నుండి 'గౌరవప్రదంగా' బయట పడడానికి ఇండియా ప్రయత్నిస్తున్నదని ఇక్కడి ఒక దౌత్య ప్రతినిధి అన్నారు. తన పథకానికి అమెరికా బ్రిటన్‌లనుండి మద్దతు సంపాదించడానికి పాకిస్తాన్ ప్రయత్నిస్తున్నదని ఈపథకాన్ని ఆమోదిస్తే, కాశ్మీర్‌నుండి ఇండియా తన సైన్యాలను ఉపసంహరించు కొనవలసివుంటుంది.

మందడంలో గ్రంథాలయం

జిల్లాపరిషత్ అధ్యక్షుడు శ్రీ వెంగళరెడ్డిచే ప్రారంభోత్సవం

(ఆంధ్రప్రభ విలేఖరి)

మంగళగిరి, ఫిబ్రవరి 10:—ఇక్కడకు 8మైళ్ళ దూరంలోవున్న మందడం గ్రామంలో స్వర్గీయ శ్రీ కొమ్మినేని రాఘవయ్యగారి భార్య శ్రీమతి పుష్పావతమ్మ యిచ్చిన రు 10,000—లు విరాళములో నిర్మించిన గుంటూరుజిల్లా లోకలు లైబ్రరీ ఆథారిటీవారి శాఖా గ్రంథాలయమును యీరోజు జిల్లాపరిషత్ అధ్యక్షుడు శ్రీ కాసు వెంగళరెడ్డి (యం. పి.)చే ప్రారంభోత్సవంజరుపబడింది.

జిల్లాలోకల్ లైబ్రరీ ఆథారిటీ అధ్యక్షుడు శ్రీ కొత్తపల్లి ఉమామహేశ్వరరావుసభకు అధ్యక్షత వహించారు.

నాయకులను జాతీయ పతాకములచే అలంకరించిన బండిమీద పూరేగింపు జరిపారు. ఈ గ్రంథాలయమునకు శ్రీనరహరిఅండ్‌చౌదరికంపెనీ గుంటూరువారు రేడియో సెట్టును విరాళముగా యిచ్చారు. శ్రీ యర్రమనేని కృష్ణయ్య గడియారం విరాళమిచ్చారు.

శ్రీ ఆలూరు నాగేశ్వరరావు జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు. శ్రీ వెంగళరెడ్డి యుద్ధానికి విరాళ మివ్వవలెనని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. జిల్లా పరిషత్ హైస్కూలు హెడ్ మాస్టరు శ్రీ టి. వి. రామారావు గ్రంథాలయములవల్ల ప్రజలకు కలుగు ప్రయోజనములు వివరించారు.

శ్రీ వై. పిచ్చయ్య రు 116 విరాళము రక్షణ నిధికియిచ్చి అభివందనలు చెప్పారు.

శ్రీ బల్వంతరాయ్ మెహతా అధ్యక్షతన ప్రజాసహకార సంఘం ఏర్పాటు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10:— కేంద్ర పౌర సమితి, శ్రీ బలవంతరాయ్ మెహతా అధ్యక్షుడుగా ప్రజా సహకార సంఘాన్ని ఏర్పాటుచేసింది.

ఈ సంఘంలో శ్రీ ఎ. బి. వాజపేయి, శ్రీ ఎల్. ఎన్. మిశ్ర, కల్నల్ బి. హెచ్. జైదీ శ్రీ సేవక్‌రామ్ ప్రభృతులు సభ్యులుగావున్నారు.

యూనివర్సిటీ విద్యార్థులకు నిర్బంధంగా 3 ఏండ్లపాటు ఎన్. సి. సి. శిక్షణ

అంతరవిశ్వవిద్యాలయ బోర్డు సిఫార్సు

బొంబాయి, ఫిబ్రవరి 9:— అంతరరాష్ట్ర విశ్వ విద్యాలయ బోర్డులో సభ్యత్వంగల విశ్వవిద్యాలయాలన్నీ దృఢకాయులైన 'అండర్ గ్రాడ్యుయేట్' విద్యార్థులకు తప్పనిసరిగా 3 ఏండ్లపాటు ఎన్. సి. సి. శిక్షణ అమలు పరచడానికి తగు చర్యలు తీసుకోవాలని అంతరరాష్ట్ర విశ్వవిద్యాలయబోర్డు 38 వ వార్షిక సమావేశంలో నేడు ముగింపుసభలో సిఫార్సు చేసింది. శాసన బద్ధం చేయాలనడంతో ఎట్టిప్రసక్తి లేకుండా దీనిని అమలుపరచాలని కూడా సమావేశం సూచించింది.

రక్షణమంత్రి శ్రీ వై. బి. చవాన్ సంక్షిప్తంగా ఒక ప్రసంగం చేసిన అనంతరం బోర్డు ఇందుకు సంబంధించిన ఒక తీర్మానాన్ని ఆమోదించింది.

కాశ్మీర్ సంప్రతింపులపై జఫ్రుల్లాఖాన్ ఆశాభావం

లండన్, ఫిబ్రవరి 10:— కాశ్మీర్ సమస్యను ప్రస్తుతం మిత్రరాజ్య సమితికి నివేదించే సమస్య అంటూ లేదని జనరల్ అసెంబ్లీ అధ్యక్షుడు సర్ జఫ్రుల్లాఖాన్ శుక్రవారంనాడు లండన్‌లో అన్నారు. ఇండియా పాకిస్తాన్ దేశాలు రెండు కాశ్మీర్ సమస్యా పరిష్కారానికి కృషి చేస్తున్నవని ఈసారి సంప్రతింపులు సఫలం కావాలని అందరు ఆశిస్తున్నారని ఆయన అన్నారు.

కాటంగాలో సమితి సైనిక చర్యలు జయప్రద మయినందుకు జఫ్రుల్లాఖాన్ హర్షాన్ని వెలిబుచ్చారు. ఉథాంట్ పథకం జయప్రదమయినందున ఇకముందు కాంగోనుండి కాటంగాను వేరుచేయడానికి ప్రయత్నాలు వుండబోవని ఆయన అన్నారు.

భోపాల్, ఫిబ్రవరి 10:— మధ్యప్రదేశ్ ప్రభుత్వం, ఆధునిక పద్ధతిలో ఆయుర్వేద పరిశోధనలను అభివృద్ధి చేసేందుకు ఒక డిప్యూటీ డైరెక్టరును నియమించింది.

ప్రపంచ కమ్యూనిస్టు పార్టీల సమావేశానికి రష్యా సుముఖత

చైనాతో ద్విపక్ష సంప్రతింపులకు కూడా సంసిద్ధత ప్రకటన

మాస్కో, ఫిబ్రవరి 10—

తమలో తమ విభేదాలు పరిష్కరించుకునే నిమిత్తం ప్రపంచంలోని అన్ని కమ్యూనిస్టు పార్టీల సమావేశానికి సోవియెట్ కమ్యూనిస్టుపార్టీ సుముఖతను ప్రకటించింది.

అంతేగాక మరొక దేశానికి చెందిన యే ఒక పార్టీ అయినా (విభేదాలు ఎంత తీవ్రతరమైనప్పటికీ) ద్విపక్ష సంభాషణలు ప్రతిపాదించిన పక్షంలో ఏ స్థాయిలోనైనా, ఏసమయంలోనైనా దానికి అంగీకరించగలమని కూడా సోవియెట్ కమ్యూనిస్టుపార్టీ ప్రకటించింది.

సోవియెట్ కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కమిటీ నిన్న 'ప్రావదా'లో ప్రచురించిన ఒక వ్యాసంలో ఈ సూచన చెయ్యబడింది.

ప్రపంచ కమ్యూనిస్టు పార్టీల మధ్య విభేదాలను పరిష్కరించుకొనడానికి అనువైన పరిస్థితులు ఇప్పుడు ఏర్పడియే ఉన్నవని, మార్క్సిస్టు లెనినిస్టు సూత్రాల ప్రాతిపదికపై కమ్యూనిస్టు పార్టీల మధ్య ఐక్యతను సాధించవలసిన అవసరం నేడు స్పష్టంగా ఇంతకుముందెన్నడూ లేదని సోవియెట్ కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీ ఆ వ్యాసంలో పేర్కొన్నది.

సోదర పార్టీలు అవసరమని కోరినపక్షంలో ప్రపంచంలోని అన్నిదేశాల ప్రతినిధులతో మరొక మార్క్సిస్టు—లెనినిస్టు సమావేశాన్ని జరపడానికి సోవియెట్ కమ్యూనిస్టుపార్టీ సుముఖంగా వున్నదని, అవసరమైన సన్నాహాలకు తగిన వ్యవధి ఇచ్చి, సందర్భోచితంకాని, ఉద్రేకాలను రెచ్చగొట్టే అనవసర విషయాలకు అవకాశం ఇవ్వకుండా చక్కగా ఆలోచించి కట్టుదిట్టమైన ఏర్పాట్లతో ఈ సమావేశాన్ని నిర్వహించాలని, సమావేశం విజయం ప్రధానంగా దీని మీదనే ఆధారపడి ఉంటుందని ఆ వ్యాసంలో వివరించబడింది.

కమ్యూనిజం భవితవ్యం దృష్ట్యా ఈప్రకటన అత్యంత ప్రధానమైనది

రాజకీయ పరిశీలకుల వ్యాఖ్య

పారిస్, ఫిబ్రవరి 10:— తమలో తమ విభేదాలను పరిష్కరించుకొనడానికి అన్ని కమ్యూనిస్టుపార్టీల సమావేశం జరగాలని సూచిస్తూ సోవియెట్ కమ్యూనిస్టు పార్టీ నిన్నరాత్రి చేసిన ప్రకటనకు—ప్రపంచ కమ్యూనిజం భవితవ్యం దృష్ట్యా—అత్యంత ప్రాధాన్యం కలదని ఇక్కడి రాజకీయవేత్తలు భావిస్తున్నారు.

సోవియెట్ కమ్యూనిస్టుపార్టీ కేంద్రకమిటీ చేసిన ఈ ప్రకటనను టాస్ వార్తాసంస్థ క్లుప్తంగా మాత్రమే ప్రకటించింది.

పూర్తి వివరాలు ఇంకా అందకపోయినప్పటికీ మాస్కో, పెకింగ్‌ల మధ్య విభేదాలను తొలగించడానికి ఈ సమావేశాన్ని ఒక సాధనంగా వినియోగించవలెనన్న ఉద్దేశంతోనే సోవియెట్ కమ్యూనిస్టుపార్టీ ఈ ప్రతిపాదన చేసినట్టు భావించవచ్చునని పరిశీలకులు అన్నారు.

క్రుశ్చేవ్, మావోల మధ్య సమావేశానికి కాకపోయినా, అధమం చైనా, రష్యా అగ్ర నాయకులను సంప్రతింపులకు సమాయత్తం చేయడానికి, సోవియెట్ కమ్యూనిస్టులు యోచిస్తున్నట్టు ఈ ప్రకటనబట్టి భావించవచ్చునని వారు అన్నారు.

చైనీస్ కోరుతున్నట్టుగా, ప్రపంచ కమ్యూనిస్టుపార్టీల సమ్మేళనానికి అవసరమైన ప్రాతిపదికను ఏర్పాటు చేసుకొనడానికి ఇట్టి ఎన్నో సమావేశం ఎంతైనా తోడ్పడుతుంది.

అయితే ప్రపంచ కమ్యూనిస్టు పార్టీల సమావేశాన్ని తొందరపడి ఏర్పాటు చేయడం మంచిదికాదని సోవియెట్ యూనియన్ ఇంకా ఇప్పటికీ భావిస్తున్నదని, ప్రస్తుత ఉద్రేకాలు చల్లారేవరకు వేచి ఉండి, దూరదృష్టితో ప్రతి విషయాన్ని శ్రద్ధగా ఆలోచించి, కట్టుదిట్టమైన ఏర్పాట్లతో అట్టి సమావేశాన్ని ఏర్పాటు చెయ్యాలని సోవియెట్ యూనియన్ భావిస్తున్నదని వారు అన్నారు.

ఈలోగా చైనాతోగల వైషమ్యాన్ని మరింత రెచ్చగొట్టే ఎట్టి చర్యలను గైకొనరాదని సోవియెట్ కమ్యూనిస్టుపార్టీ నిశ్చయించుకున్నదనే విషయం సుస్పష్టమని వీరు అన్నారు.

కేరళ మైసూర్ రాష్ట్రాల విలీనీకరణ

అఖిలభారత కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రతిపాదన

బెంగుళూరు, ఫిబ్రవరి 9:— తన ప్రయత్నాలు విజయం చేకూరగలదనే ఆశాభావం కలిగినప్పుడు, సబబైన ప్రాతిపదిక ఏర్పడినప్పుడు, కేరళ, మైసూర్ రాష్ట్రాల విలీనీకరణ ప్రతిపాదనను తాను కాంగ్రెస్ అధిష్ఠానవర్గం ముందుంచగలనని నిన్న యిక్కడ పత్రికా రచయితల సంఘ సమావేశంలో ప్రసంగిస్తూ అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. కె. షా, తెలియచేశారు.

ఈ విషయమై తాను మైసూర్ కాంగ్రెస్ వాదులతో చూచాయగా ప్రస్తావించగా, వారు దీనికి సుముఖంగా వున్నట్లు కనిపించిందని ఆర్థికంగా మతవిషయకంగా, సాంఘికంగా కేరళకుగల సమస్యలు, ఈ ప్రతిపాదనకు తనను ప్రోత్సాహపరిచినవని, కేరళ రాజకీయాలలో మత ప్రయోజనాలు ప్రధానమైన పాత్రను వహిస్తున్నాయని, కానీ విలీనీకరణద్వారా కేరళ విస్తరింపబడినప్పుడు ఈ మత రాజకీయాలు తొలగిపోగలవని అందువల్ల ఏదో ఒక కులం పొరపాటును గుత్తకు తీసుకొనే ప్రమాదం తొలగిపోతుందని, విలీనీకరణను కేరళ, మైసూరు లు పూర్తిగా ఆమోదించినట్లయితే, తాను తన ప్రయత్నాలు కొనసాగించగలనని ఆయన తెలియచేశారు.

ఖాస్ జనతా

కిరోసిన్ కుక్కర్
వంట బాగా
తేలికగా చేసుకోండి
ది ఓరియంటల్ మెటల్
ఇంతస్ట్రిస్ ప్రైవేట్ లిమిటెడ్
77, జౌ బజార్ స్ట్రీట్, కలకత్తా-12.

KALPANA.TE



నేషనల్ ట్రేడింగ్ కంపెనీ,
బొంబాయి-2. మద్రాసు-32.
ఆంధ్రకు ఏజంట్లు:
కే. వి. నారాయణరావు అండ్ సన్సు,
శివయ్య వీధి, పో. బా. నం. 16, విజయవాడ.

లోకల్ ఏజంట్లు: దాదా అండ్ కంపెనీ,
86 నైనియప్పనాయక్‌వీధి, మద్రాసు—3

పట్టా తీర్చిన చిక్కు

హైదరాబాద్, ఫిబ్రవరి 9 :— ఒక కుక్కకోసం నాదంటే నాదని కొట్లాడుకున్న ఇద్దరి తగవును పాటి మానవులు తీర్చలేకపోయారు. పోలీసులు విస్సుకున్నారు. చివరి కాకుక్కే తగవు చెప్పి తగవు తీర్చివేసింది.

కొన్నాళ్ళక్రితం ఒక వ్యక్తికి చెందిన ఈ అల్సేషియన్ కుక్క తప్పిపోయింది. నిన్న ఇక్కడ అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనంలోని 'కుక్కల ప్రదర్శనం'లో యజమాని తన కుక్కను చూశాడు.

నాదని ఇతనూ కాదని ఆ కుక్కను ప్రదర్శనకు తెచ్చినతనూ వాదులాడుకున్నారు. ప్రదర్శన అధికారులు పోలీసులకు అప్పగించగా వారా సంగతి కుక్కకే వదిలిపెటారు.

పెండ్యాలమైన ఆశ్వాసరాజం ప్రాణంలా లేచివచ్చి తన యజమాని చేతులు పూర్తి నాకింది.

విదేశ స్థావరాలకు సింహళం అనుమతించబోదు

న్యూఢిల్లీలోని సింహళ హైకమిషనర్ కార్యాలయ ప్రతినిధి ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9:— సింహళంలో విదేశ స్థావరాల నిర్మాణానికి సింహళ ప్రభుత్వం ఎన్నటికీ అంగీకరించబోదని, నేడిక్కడ సింహళం హైకమిషనర్ కార్యాలయానికి చెందిన ఒక ప్రతినిధి విలేఖరులతో ప్రసంగిస్తూ ప్రకటించారు.

సింహళంలో ఒక స్థావరాన్ని నిర్మించుకొనుటకై సింహళ ప్రభుత్వం చైనా ప్రభుత్వాన్ని అనుమతించినదని, కొన్ని పత్రికలలో వెలువడిన వార్తలో ఏమాత్రం నిజం లేదని అయన ఖండించారు.

పొరుగు రాష్ట్రంతో కేరళ విలీనీకరణ ప్రతిపాదన

ఎర్నాకులం కాంగ్రెస్ కమిటీ తీవ్ర నిరసన

ఎర్నాకులం, ఫిబ్రవరి 10:— కేరళ రాష్ట్రాన్ని ఏదో ఒక పొరుగు రాష్ట్రంలో విలీనం చేయాలని వినవస్తున్న ప్రతిపాదనను నిన్న ఎర్నాకులం జిల్లా కాంగ్రెస్ కమిటీ తీవ్రంగా ఖండిస్తూ ప్రకటించింది.

'ఈ ప్రతిపాదన అనవసరం, అప్రస్తుతం. ప్రజాస్వామ్య సూత్రాలకు విరుద్ధం. సమస్యలు జటిలంచేసి కొత్త సమస్యలు తెచ్చిపెట్టడం తప్ప దీనివల్ల ప్రయోజనంలేదు' అని కమిటీ ఒక తీర్మానం చేసింది.

ఈ ప్రతిపాదన కందని అఖిలభారత కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ కె. కె. షా బెంగుళూరులో అన్నట్లు తెలుస్తున్నది.

కొలంబో ప్రతిపాదనలు ఆమోదించరాదు

శ్రీ వాజ్‌పాయీ సూచన

కలకత్తా, ఫిబ్రవరి 10:— భారత భూమి నుంచి చైనీస్‌ను నెట్టివేయడానికి దేశంయావత్తూ ఆయత్తమై ఉన్న సమయంలో కొలంబో ప్రతిపాదనలను ఆమోదించడం తప్పు కాగలదని పార్లమెంటులోని జనసంఘవర్గ నాయకుడు శ్రీ అతుల్ బిహారీ వాజ్‌పాయీ నిన్న ప్రకటించారు.

ప్రభుత్వం వెనుక ప్రజానీకమంతా సమైక్యంగా నిలబడివున్న ఈ తరుణంలో దురాక్రమణ దారునిపై కఠిన చర్యలు తీసుకొనడం అవసరమని, అలాకాక ప్రధానమంత్రి బలహీనమైన వైఖరి ప్రదర్శించేటట్లయితే దేశానికి అగౌరవం కలిగించడమే కాగలదని శ్రీ వాజ్‌పాయీ వివరించారు. భారత భూభాగం ఆక్రమంగా శత్రుసైనికులు ఆక్రమించుకున్నప్పుడు ఆదేశంతో చర్చలకు దిగరాదని ఆయన అన్నారు.

కాశ్మీర్ విభజన వార్త నిజమే అయితే అది బయటి ఒత్తిడులకు లొంగిన బలహీన విధానం కాగలదని శ్రీ వాజ్‌పాయీ వివరించారు.

గ్రీస్‌రాజును కదలించిన ఉర్దూ లేఖ

బొంబాయి, ఫిబ్రవరి 9:— గ్రీస్‌రాజు పాల్‌కు దేశంలో యునానీ వైద్యవిద్యా విశారదులైన వందలాది వైద్యులపక్షాన హార్దిక స్వాగత వచనాలతో ఉర్దూలో ఒక కార్డు అందింది.

పంజాబ్‌లోని లూధియానానుంచి ఒక హకీం ఈ లేఖను వ్రాశారు.

ఈ జాబు చదివి వినిపించగా రాజు చాలా చలించారని, ఏతేన్సు చేరగానే ఆ హకీంకు జాబు వ్రాయగలరని ఆయన పరివారంలోనివారు వివరించారు.

శ్రీకాకుళంజిల్లా పరిషత్ అధ్యక్షపదవి

హైదరాబాద్, ఫిబ్రవరి 10:— ఇప్పుడు జిల్లాపరిషత్ ఉపాధ్యక్షుడుగా వున్న శ్రీ వాసిరెడ్డి కృష్ణమూర్తినాయుడుగాని, సీనియర్ కాంగ్రెస్‌వాది శ్రీ తమ్మినేని పాపారావుగాని ఈ ఇరువురిలో ఎవరో ఒకరు శ్రీకాకుళం జిల్లాపరిషత్ అధ్యక్ష పదవికి కాంగ్రెసు అభ్యర్థిగా ఎన్నిక కావచ్చును. వీరిరువురూ శాసనసభ్యులే.

శ్రీకాకుళం జిల్లానుంచి వచ్చిన ఆరుగురు కాంగ్రెసు ప్రముఖులు ఈవిషయమై ముఖ్యమంత్రితోనూ, రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షునితోనూ చర్చించడానికి ఇక్కడకు వచ్చారు.

రాష్ట్ర కాంగ్రెసుఅధ్యక్షుడు శ్రీ బ్రహ్మయ్య త్వరలో శ్రీకాకుళం వెళ్ళి మెజారిటీ సభ్యుల అభిప్రాయం తెలుసుకుని అభ్యర్థి పేరును ప్రకటిస్తారు.

దేశంలోని రాజకీయ పరిస్థితిపై స్వతంత్ర పార్టీ చర్చలు

బొంబాయి, ఫిబ్రవరి 10:— స్వతంత్రపార్టీ కేంద్ర వ్యవస్థాపకసంఘంవారు నిన్న ఇక్కడ సమావేశమై దేశంలోని రాజకీయ పరిస్థితిని సింహావలోకనం చేశారు.

ఈ సమావేశంలో చైనా దురాక్రమణ, యుద్ధవిరమణ, కొలంబో ప్రతిపాదనలను సమీక్షించారు.

ప్రస్తుత పరిస్థితులదృష్ట్యా 'అత్యవసరపరిస్థితిని' కొనసాగించడం, అనవసరమూ కాదా అనే విషయాన్ని ఈ సంఘం చర్చించినదని పార్టీ ప్రతినిధి ఒకరు చెప్పారు.

ఈ సంఘం అభిప్రాయాలు అన్నీ ఒక తీర్మాన రూపంలో తయారు చేశారు. ఈ తీర్మానాలను నూరుమంది సభ్యులుగల జనరల్ కౌన్సిలు ముందు వుంచుతారు.

ఈ సమావేశానికి పార్టీ అధ్యక్షుడు ఆచార్య ఎన్. జి. రంగా అధ్యక్షత వహించారు. శ్రీమాన్. సి. రాజగోపాలాచారి, మరి 25 మంది సభ్యులు పాల్గొన్నారు.

ఈ సమావేశంలో బంగారం కంట్రోలు ఉత్తర్వులు వచ్చే బడ్జెట్ దృష్ట్యా పరోక్ష, ప్రత్యక్ష పన్నులు పెరిగే విషయం, గ్రామాలలో పన్నులు పెంచాలని ప్రణాళికా సంఘం వివిధ రాష్ట్ర ప్రభుత్వాలకుచేసిన సూచనలు విమర్శించారు.

శ్రీయుతులు కె. ఎం మున్షీ, ఎం. ఆర్. మసానీ, హైవాసియానాడే, ఎస్ కె. డి. పాటిల్, కె. ఎస్. సింగ్, ఆర్. ఎన్. సింగ్‌దేవ్ ప్రభృతులు ఈ చర్చలలో పాల్గొన్నారు.

నల్లగొండజిల్లాలో కమ్యూనిస్టుల దౌర్జన్యాలు

శ్రీ సిద్దారెడ్డి వివరణ

మధిర, ఫిబ్రవరి 6:— నల్లగొండ జిల్లాలో కమ్యూనిస్టు లఘాతుక దౌర్జన్య చర్యలు మితిమీరిపోతున్నాయనీ, కాంగ్రెసు కార్యకర్తలపై దౌర్జన్యకాండలతోపాటు జాతీయ రక్షణ కృషికి విఘాతం కల్పించే పనులనుకూడా వీరు చేస్తున్నారని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు ఆర్గనైజర్ శ్రీ కోలం సిద్దారెడ్డి నిన్న పత్రికా విలేఖరులతో చెప్పారు.

నల్లగొండ జిల్లాలో పర్యటించి, శ్రీ సిద్దారెడ్డి యిక్కడికివచ్చారు.

"నల్లగొండ జిల్లాలోని 'నాగారం' అసెంబ్లీ నియోజకవర్గంలో 'వెంపటి' అనే గ్రామంలో శ్రీ ప్రత్తాపరెడ్డి అనే కాంగ్రెస్ కార్యకర్తను ఈమధ్య కమ్యూనిస్టులు దారుణంగా హత్యచేశారు. ఈ సంఘటన ఆ ప్రాంతం కాంగ్రెస్ కార్యకర్తలకు విభ్రాంతిని, ప్రజలకుభయాన్నీ కలిగించింది. తొలి గడ కమ్యూనిస్టుపార్టీ గెల్చుకున్న ఈ నియోజకవర్గాన్ని గత జనరల్ ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థి గెల్చుకోవడంతో కమ్యూనిస్టులు తీవ్రంగా రెచ్చిపోయి ప్రజలమీద, కార్యకర్తలమీద హింసాకాండకిదిగుతున్నారు. ప్రభుత్వం వీటిని తక్షణంఅరికట్టాలి!" అని శ్రీ రెడ్డి తెలిపారు. (మ. ని.)

మానవుని అనంత శక్తియందలి విశ్వాసం

ప్రగతికి అవసరమని బాపట్ల ఎం. ఎన్. రాయ్ వర్ధంతిసభలో వివరణ

చీరాల, ఫిబ్రవరి 7:— తొమ్మిదవ వర్ధంతి సభ గత ఆదివారం శ్రీ చిలంకూరి రాజారెడ్డి అధ్యక్షతన ఇక్కడ పట్టణ రాడికల్ హ్యూమనిస్టు అసోసియేషన్ వారు జరిపారు.

శ్రీ ఎన్. వి. బ్రహ్మం శ్రీ రాయ్ జీవితాన్ని గూర్చి చెప్పారు. ఆయన టెర్రరిస్టుగా, కేవల జాతీయవాదిగా, కమ్యూనిస్టుగా, కేవల మార్క్సిస్టుగా, రాడికల్ ప్రజాస్వామ్యవాదిగా, చివరకు రాడికల్ హ్యూమనిస్టుగా క్రమేణమారుతూ, వివిధదేశాలలోసమకాలిక విప్లవోద్యమాలన్నింటిలో పాల్గొంటూ బహుభాషా పాండిత్యం, విస్తృత జీవితానుభవంపొందుతూ వచ్చినవైనం వారు వివరించారు.

చారిత్రక నియతి వాదాన్ని భౌతిక నియతి వాదంలో భాగంగాను, మార్క్స్ ఆర్థికనియతి వాదానికి భిన్నమైనదిగాను, మానవుని వ్యక్తిగత సంకల్పాన్ని గణించేదిగాను రాయ్ భావించాడనీ, అలాంటి విస్తృత పరిజ్ఞానంతో ఫాసిజం పుట్టుక, భారతస్వాతంత్ర్యం, చైనా దురాక్రమణ వంటి ప్రధాన సంఘటనలను గూర్చి రాజకీయ జోస్యం చెప్పగలిగాడనీ చెప్పారు.

శ్రీ రావిపూడి వెంకటాద్రి రాయ్ తత్త్వశాస్త్రాన్ని గూర్చి మాట్లాడారు. స్వేచ్ఛాపిపాస, సత్యాన్వేషణ, హేతుబద్ధమైన నీతి, సృజనాత్మకమైన సంకల్పం వంటి మానవ సహజ లక్షణాలను రాడికల్ హ్యూమనిజం అన్ని ఒక తార్కిక శాస్త్రీయ క్రమంలోనికి రాయ్ సమన్వయ పరిచాడనీ, అలా ఆయన ప్రాచీననీతి తత్త్వాన్ని ఆధునిక భౌతికవాదంలో చొప్పించగలిగాడనీ చెప్పారు. సమాజానికి మూలంగాను, ప్రతిదానికీ కొలమానంగాను, తన ప్రపంచానికి తానే కర్తగాను రాణించేమానవుడే సమగ్రమైన రాడికల్ హ్యూమనిజానికి కేంద్రవర్తి అని వారు వివరించారు. మానవుని అనంతశక్తి సంపదలో అచంచల విశ్వాసం ప్రకటించడంద్వారా యీతత్త్వశాస్త్రం మొక్కటే అంధకార పూరితమైన నైతిక దుస్థితితో క్రుంగిపోతున్న మానవాళికి ఆశాజ్యోతి కాగలదని వారు ఉద్ఘాటించారు.

శ్రీ రాజారెడ్డి మంచి సిద్ధాంతం గల మంచిమనుష్యులు వినా, మంచి సామాజిక వ్యవస్థ యేర్పడజాలదని రాయ్ నొక్కి చెప్పారని అన్నారు. సమాజం రాజకీయ వ్యవస్థ అయిన రాజ్య సమాజంతో పెనవేసుకొని వుండాలని, సహకార నిబంధనాలతో అల్లబడిన ప్రాంతీయ ప్రజాసంఘాల వికాసమైన పునాదిపై నిర్మించబడిన ఉన్నత శిఖరంగా మాత్రమే ప్రభుత్వం వుండాలనీ రాయ్ వాదించినట్లు వారు వివరించారు.

వ్యక్తి చొరవ, వినియోగార్థం వుత్పత్తి, న్యాయబద్ధమైన పంపిణీ, సహకార పూర్వక ప్రయత్నాలు—రాయ్ సహకార ఆర్థిక విధానానికి ప్రధానాలని వీరు వివరించారు. అయితే అలాంటి వికేంద్రీకృత సామాజిక పునర్నిర్మాణం సాధ్యం కావాలంటే ముందు అధికార దాహంతో తపిస్తున్న రాజకీయ పార్టీలకు ఉద్వాసనం చెప్పడం ఆవశ్యకమని విశద పరిచారు.

హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో ఇటీవల కళాలహరి ప్రొడక్షన్స్‌వారు 'గౌతమబుద్ధ' నాటకం ప్రదర్శించారు. గౌతమబుద్ధ పాత్రధారి శ్రీ మురళీ మోహనరావు

రైతులను వ్యాపారస్థులు దోచుకోవడం మానాలి

భైన్సాసభలో మంత్రి శ్రీ చెన్నారెడ్డి విజ్ఞప్తి

హైదరాబాద్, ఫిబ్రవరి 10:— రైతులను, వ్యాపారస్థులు తమ స్వలాభంకొరకు ఉపయోగించుకునే పద్ధతికి స్వస్తి చెప్పాలని ప్రణాళికాశాఖ మంత్రి డాక్టర్ ఎం. చెన్నారెడ్డి, నిన్న భైన్సా మార్కెటింగ్ సొసైటీ భవనానికి శంకుస్థాపన చేస్తూ అన్నారు.

ఈ భవన నిర్మాణానికి రు. 30 వేలు ఖర్చు అవుతుంది.

ఈ సందర్భంలో మాట్లాడుతూ ఉత్పత్తులు అధికంచేయడంతోపాటు మార్కెటింగ్ పట్ల కూడా రైతులు శ్రద్ధ చూపడం అవసరం అని శ్రీ చెన్నారెడ్డి అన్నారు.

అత్యవసర పరిస్థితిలో ధరలను అదుపులో పెట్టడం వ్యాపారస్థుని ధర్మమని ఆయన అన్నారు.

భైన్సాలో 'జిన్నింగ్' ఫ్యాక్టరీని సహకార పద్ధతిలో స్థాపించమని ఆయన వ్యవసాయ దారులకు, రైతులకు విజ్ఞప్తి చేశారు.

తెలంగాణా ప్రాంతీయ సంఘం అధ్యక్షుడు శ్రీ టి. హయగ్రీవాచారి మాట్లాడుతూ వ్యవసాయ దారులకు మార్కెటింగ్ సౌకర్యాలు కలుగచేయాలని కోరారు.

శ్రీ గోపిడి గంగారెడ్డి ప్రసంగిస్తూ పశువుల వ్యాపారాభివృద్ధి సౌకర్యాలను కలుగచేయవలసిన ఆవశ్యకతను వివరించారు.

శ్రీ చెన్నారెడ్డి, శ్రీయుతులు హయగ్రీవాచారి, రావు పలిస్కర్, గంగారెడ్డిగార్లతో కలిసి బసర్‌లోని సరస్వతీ దేవాలయాన్ని సందర్శించారు.

జాతీయ రక్షణనిధికి రు. 27,106 లు ముదోల్ పంచాయతీ సమితిలోని పంచాయతీలు శ్రీ చెన్నారెడ్డికి సమర్పించాయి.

ఆ సమితి సభ్యుల సమావేశంలో ప్రసంగిస్తూ సీటివనరుల అభివృద్ధికి ప్రభుత్వం అన్ని సౌకర్యాలను కలుగచేస్తున్నదనీ, సర్పంచులు ఉత్సాహంతో కృషిచేసి పనులను నిర్వహించాలని శ్రీ చెన్నారెడ్డి చెప్పారు.

భూగర్భంలో బొగ్గు నిల్వలు

పరిశోధనకు సమగ్రపథకంపై శ్రీ మాళవియా ప్రకటన

కలకత్తా, ఫిబ్రవరి 10:— బొగ్గు యొక్క ఉష్ణోగ్రతాశక్తినిబట్టి బొగ్గును వివిధ తరగతులవారీగా విభజించాలని నిపుణుల సంఘం చేసిన సిఫారసులను తీవ్రంగా పరిశీలిస్తున్నామని కేంద్ర ప్రభుత్వంలో గనులు ఇంధనాలు శాఖ మంత్రి శ్రీ కె. డి. మాళవియా నిన్న ఇక్కడ అన్నారు.

దేశంలోని బొగ్గు నిల్వలను పూర్తిగా పరిశీలించి, అభివృద్ధి చేయడానికి ఒక సమగ్రమైన కార్యక్రమం సిద్ధంచేశామని ఆయన చెప్పారు.

శ్రీ మాళవియా నిన్న ఇక్కడ జరిగిన భూగర్భంలో నీటి వనరుల గోష్ఠిని ప్రారంభించారు.

1957 లో గల 80 లక్షల టన్నుల పెట్రోలియం వస్తువుల వాడకం 1962 లో 90 లక్షల టన్నులకు పెరిగినదని ఆయన చెప్పారు.

1966 కు ఈ వస్తువుల వాడకం 1570 లక్షల టన్నులకు పెరగవచ్చునని కూడా ఆయన అన్నారు. ఈ అదనపు అవసరాలను కొత్తగా దేశంలో కనుగొనబడిన నూనెగనుల నుంచి పొందగలమని శ్రీ మాళవియా చెప్పారు.

భారత ఆర్థిక సహాయసంఘ దేశాల సమావేశం

ఏప్రెల్‌లో జరుగనున్నట్లు వార్త

వాషింగ్టన్, ఫిబ్రవరి 9:— 1963–64 లో ఇండియాకు అవసరమైన విదేశ మారక ద్రవ్యం గురించి పరిశీలన నిమిత్తం ఏప్రిల్‌నెలలో భారత ఆర్థిక సహాయ సంఘ దేశాల సమావేశం జరిగే అవకాశం వున్నట్లు విశ్వసనీయంగా తెలుస్తున్నది. ప్రారంభంలో తృతీయ ప్రణాళికలోని మిగిలిన మూడు సంవత్సరాలకు అవసరమైన విదేశ మారక ద్రవ్యం గురించి పరిశీలించాలని నిశ్చయించారు. కాని చైనీస్ దురాక్రమణ ఫలితంగా రక్షణ అవసరాలకు ఎక్కువ కేటాయించడంతోపాటు, తృతీయ ప్రణాళికను సవరించడం కూడా జరిగింది. అందుచేత వచ్చే ఆర్థిక సంవత్సరానికి అవసరమైన విదేశ మారక ద్రవ్యం గురించి కూడా పరిశీలించడానికి నిర్ణయించారు.

తృతీయ ప్రణాళికలోని మిగిలిన మూడు సంవత్సరాల కాలంలోను కనీసం 250 నుండి 300 కోట్ల డాలర్లవరకు విదేశ మారకం అవసరమని మొదట అంచనా వేశారు. కాని ప్రస్తుతం వెంటనే ఇండియాకు రక్షణ పరికరాల నిమిత్తం నూరుకోట్ల డాలర్లవరకు అవసరం వుంది. ప్రస్తుతం ఇండియాలో వున్న అమెరికన్ సైనిక ప్రతినిధివర్గం పరిశీలన కావిస్తున్నది. వచ్చే ఆర్థిక సంవత్సరంలో ఇండియాకు కనీసం 150 కోట్ల డాలర్లవరకు విదేశ మారక ద్రవ్యం అవసరం.

ఇండియానుండి తిరిగివచ్చిన తరువాత భారత రాయబారి శ్రీ బి. కె. నెహ్రూ ప్రపంచ బ్యాంకు ప్రతినిధులతోను, అమెరికా అధికారులతోను ప్రాథమిక సంభాషణలు సాగిస్తున్నారు.

కాంగ్రెస్ సోషలిస్టు ఫోరం ప్రాముఖ్యం

ఎంతైనా కలదని శ్రీ నందా ఉద్ఘాటన

లక్నో, ఫిబ్రవరి 9:— "కాంగ్రెస్ సోషలిస్టు ఫోరం" ఏర్పాటు చాల ప్రాధాన్యమైనదని, ఆర్థిక విప్లవాన్ని తీసుకు రావడానికి కొన్ని నిర్దిష్టమైన ఆదర్శాలు అవసరమని, నూతన ఆర్థిక వ్యవస్థ నిర్మాణానికి అవసరమైన లక్ష్యాలను పొందుపరచనిదే ప్రజలను ఉత్సాహపరచజాలమని, నిన్న యిచ్చట కాంగ్రెస్ శాసనసభ్యుల సమావేశంలో ప్రసంగిస్తూ కేంద్ర కార్మిక మంత్రి శ్రీ నందా తేటపరిచారు.

స్వాతంత్ర్యానంతరం ప్రథమదశలో కాంగ్రెస్ చక్కగానే పురోగమించినదని, కాని పిమ్మట ప్రజలు ఆశించనంతగా అది, కృషిచేయలేకపోయినదని, మహత్తరమైన సంప్రదాయాలుగల పార్టీగా రూపొందించాలంటే కాంగ్రెస్‌ను తిరిగి పునరుజ్జీవింపచేయాలని ఆయన అన్నారు.

బంగారం నిల్వల అంచనా

కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ మురార్జీ ప్రకటన

అహమ్మదాబాద్, ఫిబ్రవరి 9:— దేశంలో ఎంతవరకు బంగారం కలదో, ఆభరణాలున్నవో లెక్కకట్టడం కష్టమని, కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ మురార్జీదేశాయ్ నిన్న యిచ్చట విలేఖరులతో ప్రసంగిస్తూ పేర్కొన్నారు.

ఫిబ్రవరి 28 వ తేదీలోపున తమవద్ద ఆభరణాలరూపంలో లేని బంగారం ఎంతగలదో వర్తకులు, మతసంస్థలు ప్రకటించడం జరుగుతుంది కనుక, అనంతరం బంగారం నిల్వలను గురించి అంచనా వేయవచ్చునని ఆయన అన్నారు.

బంగారం కంట్రోలు నిబంధనలు ప్రకటింపబడినపిమ్మట, భారత దేశంనుంచి దొంగచాటుగా బంగారం పాకిస్తాన్‌కు చేరవేయబడుతున్నమాట నిజం కాదని ఆయన ఒక ప్రశ్నకు సమాధానంగా తెలియచేశారు.

నావికాదళాన్ని పటిష్ఠం చేయడం అవసరం

వైస్-అడ్మిరల్ సోమన్ ఉద్ఘాటన

మద్రాసు, ఫిబ్రవరి 9:— నావికాదళాన్ని సమర్థవంతంగా నిర్వహించడం ప్రస్తుత పరిస్థితులలో అత్యవసరమని, నావికాదళ అధిపతి వైస్ అడ్మిరల్ బి. యస్. సోమన్, నిన్న సెయింట్ జార్జికోటలో ఐ. యన్. యన్. ఉద్యోగుల సమావేశంలో ప్రసంగిస్తూ నొక్కివక్కాణించారు.

నావల విస్తరణ ప్రథమదశ పూర్తి అయినది కనుక, సర్వీస్‌ను ఇక ప్రారంభించడానికి తగిన సమయం వచ్చినదని ఆయన అన్నారు. మన నావలకు అవసరమైన పరికరాలను సమకూర్చుకొనవలసిన అవసరం కలదని, నావికా దళ నిర్వహణలో, ప్రతి ఉద్యోగి చేయవలసిన పని ఎంతైనా వున్నదని ఆయన అన్నారు.

కాశ్మీర్ లోయ విభజనకు ఇండియా పథకం

కరాచీ సమావేశంలో ప్రతిపాదించారట

వాషింగ్‌టన్, ఫిబ్రవరి 9:— కరాచీలో జరుగుతున్న ఇండియా పాకిస్తాన్ మంత్రుల సమావేశంలో కాశ్మీర్ లోయ విభజనకు భారత ప్రతినిధివర్గం ఒక పథకాన్ని ప్రతిపాదించినట్లు కొలంబియా బ్రాడ్‌కాస్టింగ్ సంస్థ ప్రకటించింది. కాని శ్రీనగర్‌మాత్రం తనక్రిందనే వుండాలని భారత ప్రతినిధివర్గం పట్టుబడుతున్నదని, పాకిస్తాన్ కూడా శ్రీనగర్ తనకు దక్కాలని కోరుతున్నదని కొలంబియా బ్రాడ్‌కాస్టింగ్ సంస్థ తన ప్రకటనలో వెల్లడించేసింది.

భారత ఆఫ్ఘనిస్తాన్‌ల వాణిజ్యం

పరిశీలనకై ఢిల్లీకి ఆఫ్ఘన్ రాయబారవర్గం రాక

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10:— భారత–ఆఫ్ఘనిస్తాన్ దేశాలమధ్య వాణిజ్యాన్ని విస్తృతం చేయడానికి గల అవకాశాలను పరిశీలించేందుకు ఆఫ్ఘనిస్తాన్‌నుంచి ఐదుగురు సభ్యులుగల రాయబారవర్గం ఒకటి నిన్న ఇక్కడకు వచ్చింది.

ఈ రాయబారవర్గం సభ్యులు ఇక్కడ రెండు వారాలు వుంటారు. అంతర్జాతీయవాణిజ్యమంత్రి శ్రీ మనూభాయ్‌షాతోనూ, వాణిజ్య పరిశ్రమల శాఖ ప్రతినిధులతోనూ, వాణిజ్య పరిశ్రమలశాఖ ప్రతినిధులతోనూ వారు చర్చలు జరుపుతారు.

ఆ తర్వాత బొంబాయి, మైసూరు, మద్రాసు కలకత్తాలను సందర్శిస్తారు.

ఈ రాయబారవర్గం నాయకుడుగులాం మహమ్మద్‌షేర్జాద్ వీరికి విమానాశ్రయంలో అంతర్జాతీయ వాణిజ్య మంత్రి శ్రీ మనూభాయ్ షా స్వాగతం చెప్పారు.

పశ్చిమ జర్మనీ సైనిక శక్తుల నుండిప్రపంచానికి ప్రమాదం

కృశ్చేవ్ హెచ్చరిక

మాస్కో, ఫిబ్రవరి 10:— పశ్చిమ జర్మనీలోని 'సైనిక తత్వవాదులనుండి' ప్రపంచానికి ప్రమాదం గలదని సోవియెట్ ప్రధాని కృశ్చేవ్ నిన్న టెలివిజన్ గోష్ఠిలో హెచ్చరిక చేశారు. ఫ్రాన్సు, జర్మనీలు ఇటీవల కుదుర్చుకున్న ఒడంబడికను కూడా కృశ్చేవ్ తీవ్రంగా విమర్శించారు.

కృశ్చేవ్ టెలివిజన్ ప్రసంగాన్ని ఫ్రాన్సులో నిన్న రాత్రి ప్రసారం కావలసివుండగా, ఫ్రెంచి ప్రభుత్వం చివర క్షణంలో నిలిపివేసింది. స్టాలిన్‌గ్రాడ్ యుద్ధం 20 వ వార్షికోత్సవ సందర్భంగా కృశ్చేవ్ టెలివిజన్ ప్రసంగం చేశారు. జర్మనీ సైనిక తత్వంపై జరిగిన పోరాటంలో ఫ్రెంచి, సోవియెట్ ప్రజలమధ్య స్నేహ సంబంధాలు దృఢమైనవని కృశ్చేవ్ తన ప్రకటనలో వివరించారు.

యూరప్‌లో శాంతి స్థాపన వాంఛించేవారందరు 'యుద్ధ ప్రతీకార శక్తులకు' సహాయ పడరాదని కృశ్చేవ్ అన్నారు. యూరప్‌లో తిరిగి యుద్ధ కేంద్రాలు తల ఎత్తకుండా అణచివేయడం అవసరమని అన్నారు.

క్యూబా విషమ పరిస్థితి సమయంలో అణ్వస్త్ర యుద్ధాన్ని సోవియెట్ యూనియన్ నివారించిందని, జర్మనీతో శాంతి సంధి కుదుర్చుకోవడం ఫ్రాన్సు ప్రయోజనాలకే మంచిదని కృశ్చేవ్ పేర్కొన్నారు.

కృశ్చేవ్ తరువాత సోవియెట్ రక్షణ మంత్రి మార్షల్ మాలినోవిస్కీ ఇంటర్వ్యూలో ప్రసంగించారు. ఫ్రెంచి టెలివిజన్ సంస్థతో ఈ ఇంటర్వ్యూ జరిగింది.

ద్వితీయ ప్రపంచ సంగ్రామ కాలంలో సోవియెట్ సైన్యం సాధించిన విజయాలు ఫ్రాన్సు విముక్తికి తోడ్పడినవని మార్షల్ మాలినోవిస్కీ పేర్కొన్నారు. ఫ్రాన్సు విముక్తికి సోవియెట్ యూనియన్ ప్రముఖ పాత్ర నిర్వహించినట్లు 1944 లో జనరల్ డిగోల్ చేసిన ప్రకటనను మాలినోవిస్కీ ఉదహరించారు.

సింగరేణి గనులలో బొగ్గుఉత్పత్తి

హైదరాబాద్, ఫిబ్రవరి 10:— 1963 జనవరి నెలలో సింగరేణి గనులలో 290,731.6 టన్నుల బొగ్గు ఉత్పత్తి అయింది.

బియాస్ నదిపై ప్రాజెక్టు నిర్మాణం

త్వరితగతిని సాగిస్తారట

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10:— సింధు నదీ జలాలపై ఇండియా పాకిస్తాన్ దేశాలు కుదుర్చుకొన్న ఒడంబడికకు అనుబంధంగా బియాస్ నదిపై 94 కోట్ల రూపాయలతో తలపెట్టిన ప్రాజెక్టును వీలయినంత త్వరలోనే నిర్మిస్తారు. ప్రస్తుతం అత్యవసర పరిస్థితి వల్ల ఈ ప్రాజెక్టుకు ప్రమాదం ఏర్పడింది.

త్వరలోనే మట్టి త్రవ్వే యంత్రాలు వచ్చిన తరువాత ప్రాజెక్టు నిర్మాణం పనులను త్వరితగతిని సాగిస్తారు.

బియాస్ ప్రాజెక్టు కంట్రోలు అధికారులు తల్వారా, పోంగ్ మధ్య రైలుమార్గ నిర్మాణానికి నిర్ణయించారు.

1960 లో సింధు నదీజలాలపై కుదిరిన ఒడంబడిక అనుసరించి రావి, బియాస్, సట్లెజ్ నదులపై పంజాబుకు పూర్తి కంట్రోలు లభించింది.

ఐవరీకోస్టులో పెద్దఎత్తున అరెస్టు

అబిడ్జాన్, ఫిబ్రవరి 10:— ఐవరీకోస్టు ప్రెసిడెంట్ హెలిబాయిగ్నీని హత్యచేసి ప్రభుత్వాన్ని కూలద్రోయడానికి విరోధి వర్గాలు చేసినకుట్ర విఫలమైన తరువాత కొన్ని వందలమందిని అరెస్టు చేసినట్లు తెలుస్తున్నది. ఐవరీకోస్టుకు స్వాతంత్ర్యం లభించి దాదాపు రెండు సంవత్సరాలయింది.

ప్రభుత్వాన్ని కూలద్రోయడానికి జరిగిన కుట్ర వివరాలను ఐవరీకోస్టు ప్రభుత్వం వెల్లడి చేయలేదు.

లండన్‌లోని భారత హైకమీషనర్ కార్యాలయానికి చేరిన విరాళం

లండన్, ఫిబ్రవరి 10:— లండన్‌లోని హైకమిషనర్ కార్యాలయానికి వారంరోజులలో 3,300 ల రూపాయలు రక్షణ నిధికి విరాళమైనదని ఈనెల 8 వ తేదీన వెలువడిన ప్రకటన తెలియజేస్తున్నది.

సంగ్రహ ప్రకటనలు

జ్యోతిషము

మీ భవిష్యత్తు, సంబంధ 5 ప్రశ్నలకు జవాబు వ్రాయ రు. 2—00. వి. పి. ఖర్చు 0—80 న.పై. జాతకము లేక ప్రశ్న వ్రాయ రాలము, వయస్సు, వృత్తి వ్రాయాలి. గ్రహదోషాలకు పరిహారం తెలుపబడును. వి. శఠగోపాలాచార్యులు, గాంధీజోస్యులు, తిరుత్తణి, దక్షిణ ఇండియా.

టెండరు నోటీసు

నరసరావుపేట మునిసిపాలిటీ

"వ్యాగ్యానీ" ట్రాక్టరుతో కప్లింగ్‌చేసే నిమిత్తం ఒక ట్రెయిలరు సప్లయి చేయడానికి సీల్డు టెండర్లు కమీషనరుకు 25—2—63 సా. 4 గం. లోగా చేరులాగున కోరబడుచున్నవి. సదరు టెండర్లు అదే రోజు సా. 4—30 గం. కు తెరువబడును. స్పెసిఫికేషన్లు వగైరా సంబంధించిన మిగతా వివరములు దరఖాస్తుమీద ఈ ఆఫీసునుంచి పొందవచ్చును.

(సం.) ఎం. ఎస్. వరప్రసాదరావు, కమీషనర్.

నోటీసు

మా కక్షకర్తయగు కటకం వెంకట్రామయ్య శెట్టి, పదుంగ్రామం, పుంగనూరు తాలూకా పరము నోటీసు ఏమనగా నా కక్షకర్త కుమారుడు కె. వి. ఆంజనేయులు శెట్టి యుటీవల అనగా 1 సం. నుండి దుర్వ్యసనములకు లోనై అన్యాయకారికమైన ఋణములు చేయుచున్నాడనిన్నీ, తెలిసినది. యుటీవల కుటుంబ ఆస్తిని సహా యితరులకు విక్రయములు చేస్తానని, పరాధీనములు చేస్తానని చెప్పుచున్నాడనిన్నీ, అట్లు పరాధీనములు, విక్రయములు చేయుటకు అతనికి ఏలాటి హక్కు లేదనిన్నీ, అతను చేయు బాకీలకు ఆస్తి పూచీకాదనిన్నీ, అట్లు ఏమైనా పరాధీనములు చేసు కొన్న బైండు చేయదనిన్నీ తెలుపడమైనది.

చిత్తూరు, 3—2—1963. జె. కృష్ణమూర్తి, అడ్వకేటు.

టెండరు

విశాఖపట్టణం మునిసిపాలిటీ

దిగువ అయిటములకు సీల్డు టెండర్లు దిగువ సంతకందారుచే 27—2—63 మ. 3 గం. వరకు మునిసిపల్ ఆఫీసులో తీసుకొనబడి అదే రోజు హాజరైన టెండరుదారుల సమక్షమున మ.3—30 గం. కు తెరవబడును. దిగువ వాటికి టెండరుదారులు ప్లానులతో స్పెసిఫికేషన్లు పూర్తి వివరములు తెలుపవలెను.

టెండరు డిపాజిట్టు రు. 500 — లు మునిసిపల్ ట్రెజరీలో 20—2—63 లోగా చెల్లించవలెను.

1. 3 టన్నుల లారీ విశాఖపట్టణం మునిసిపల్ ఆఫీసుకు సప్లయి చేసి డెలివరీ చేయుట. సప్లయి చేయవలసిన గడువు 1 నెల.

షరా:— స్పెసిఫికేషను పూర్తి వివరములు సీల్డు కవరులో పంపవలెను.

2 స్పేరు టైర్లతో సైడ్సు—

2. సామానులు అన్ లోడింగ్ చేయడానికి లిఫ్టింగు ఏర్పాటుతో.

(సం.) అజిత్‌సింగ్, ఐ. ఎ. ఎస్., కమీషనరు అండ్ స్పెషల్ ఆఫీసరు.

ప్రకటన

కృష్ణాజిల్లా విజయవాడ గాంధీనగర్‌లో ఆంధ్రరత్నరోడ్డు, సాంబమూర్తి రోడ్డుకు మధ్యనయున్న షుమారు 1,400 చ. గ. పదునాల్గువందల చ. గజముల స్థలములో నా క్లయింట్లు కాళిదాసు గుర్నాధం, సాహుకారు చిన పెంచులు, అన్నవరెడ్డి రాములు, యింకా 12 పన్నెండుమంది యిప్పటికి షుమారు ముప్పై సంవత్సరములపై కాలమునుంచి, యిండ్లు, పాకలు వేసుకుని కుటుంబములతో కాపురము వుంటూ సదరుస్థలమును అవిచ్ఛిన్నసర్వసంపూర్ణ హక్కు భుక్తములతో అనుభవించుచుండిరి. సదరు స్థలముయందు యితరులు యెవరికీఎట్టి హక్కు భుక్తములు లేవు. సదరు స్థలమును శ్రీ రాజా మేకా వేణుగోపాల శ్వేతాచలపతి అప్పారావు బహద్దరు జమీందారుగారు ఇతరులకు అక్రమముగా, లాలోచీగా, విక్రయించవలెననే వుద్దేశ్యముతో యున్నట్లు నా క్లయింటుకు తెలియ వచ్చినది. సదరు స్థలమును విక్రయించుటకు సదరు శ్రీ రాజా మేకా వేణుగోపాల శ్వేతాచలపతి అప్పారావు బ. రు. జ. రు గార్కి గాని యింకెవరికీ గాని యెట్టి హక్కులేదు కాబట్టి సదరు స్థలమును యెవరు కొనకూడదని, కొనేయెడల నష్టపడుదురని తెలియచేయడమైనది.

ఎన్. వి. ఎస్. ఆర్. గోపాలకృష్ణమాచార్యులు, అడ్వకేటు, 9—2—63.

నోటిఫికేషన్

ఏలూరు మునిసిపాలిటీ

దిగువ స్పెసిఫికేషనులతో రెండు వాటర్ టాంకర్లు సప్లయి చేయడానికి సీల్డు టెండర్లు 23—2—63 లోగా కోరబడుతున్నవి.

"వాటర్ టాంకు — రౌండ్ 1,000 గ్యాలనుల కెపాసిటీ— అంతా స్టీలుతో చేయబడింది-1/8'' మందంఎం.ఎస్. ప్లేటుతో పైన 18'' డయామీటరు కవరుతో ఒకమూతహోలు కలిగినది—లాకింగ్ ఏర్పాటుతో —టోయింగు ఏర్పాటుతో 4 రబ్బరు టైర్ల చక్రములమీద అమర్చబడింది—ఇంకా ఏమైన వివరములతో. టెండరు డిపాజిట్టు రు. 700—

(సం.) ప్రెసిడెంట్, మునిసిపల్ కమీషనరు.

ప్రకటన

గుడివాడ మునిసిపాలిటీ

1963—64 వ సంవత్సరములో కూరగాయల మార్కెట్టు, చేపల, మాంసముమార్కెట్టు జంతువధశాలలు, కార్టుస్టాండు, మరియు టాక్సీ స్టాండు మొదలగు వానిలో రుసుము వసూలు చేసుకొనే హక్కు, గుడివాడ మునిసిపల్ కమిషనరుగారిచే గాని, వారిచే నియమింపబడిన వారిచే గాని, గుడివాడ, పురపాలక సంఘ కార్యాలయములో ది 4—3—63 వ తేదిన ఉదయం 10 గం. లకు బహిరంగముగా వేలమువేయబడును. పాట షరతులను మునిసిపల్ ఆఫీసువద్ద, ఆఫీసు పనిచేయు కాలములో ఉచితముగా పొందవచ్చును.

(సం) యస్. రామమూర్తి, కమీషనరు.

నోటీసు

మా క్లయింట్లు దూరి రామారావుగారి కుమారులు 1. సుబ్బారావు, 2. అప్పారావు, 3. గోపాలకృష్ణ మయినర్లయినందున గార్డియను సోదరి భాగ్యలక్ష్మి గార్ల తరఫున యిందుమూలముగా ఎల్లరకు తెలియజేయునదేమనగా మా క్లయింట్లకుహక్కుగల తుని వీరవరంశివారు ప్రయ్యమ్మపేటలోని 17 రు గల దాబాపెంకుటి లోగిలి, రాయవరం గ్రామంతాలూకా సర్వే 190, 191గల భూమివిషయమై మాక్లయింటు తల్లి తండ్రులువల్ల యితరులు పొందిన అన్యాక్రాంతములు మాక్లయింట్ల హక్కులను బాధించేరవు. మాక్లయింట్ల తల్లితండ్రులకు సదరాస్తులను విక్రయించుటకు ఏ ప్రకారం హక్కులేదు వారలవల్ల యితరులు పొందిన అన్యాక్రాంతములు వల్లసదరు హీలకు ఎట్టిహక్కులు లేవు. మా క్లయింటు అప్పారావు 1955 డిశంబరు నాటికి మయినరయ్యున్నాడు. దాబా యింటికి స్థలమును విక్రయించుటకు కందివళ్ళ వెంకటరాజ కృష్ణారావుగార్కి ఎట్టి హక్కున్నులేదు. భూమిని విక్రయించుటకు దండు నారాయణమూర్తి రాముగారి భార్య వెంకటసుబ్బయ్యమ్మ గార్కిన్ని, అధికంసెట్టి వీరవెంకట సత్యనారాయణమూర్తి గారికిన్ని ఎట్టిహక్కులు కలుగలేదని యిందుమూలముగా తెలియపర్చడమయినది.

కె. వెంకటరమణ, అడ్వకేట్. హైదరాబాద్.

టెండరు

వేల్పూరు పంచాయతీ

ఈ దిగువ వుదహరించిన రోడ్డు పనులకు సీల్డు టెండర్లు పశ్చిమ గోదావరిజిల్లా, తణుకు తాలూకా, వేల్పూరు పంచాయితీ కార్యనిర్వాహకాధికారిచేగాని, వారియొక్క అనుజ్ఞపొందిన మరియొకరిచేగాని ది. 18—2—1963 తేదీ సాయంత్రం 4—0 గంటలకు తీసికొనబడును. ఆదే రోజున అచ్చటకు హాజరైన టెండరుదారుల సమక్షమున సాయంత్రం 4—30 గంటలకు టెండర్లు తెరువబడును. మరి ఏ ఇతర వివరములైనను ఆఫీసు పనిచేయు వేళలందు తెలుసుకొన వచ్చును.

1. గుర్రప్పు నూతివీధి మైన్‌టెనెన్సు		
ఎస్టిమేటు మొత్తం.	రు.	800 —
కట్టవలసిన ధరావతు.		40 —
2. పూరచెర్వు తూర్పుగట్టు వీధి		
ఎస్టిమేటు మొత్తం		900 —
కట్టవలసిన ధరావతు.		45 —
3. సుబ్బారాయుడు గుడివీధి		
ఎస్టిమేటు మొత్తం		900 —
కట్టవలసిన ధరావతు		45—
4. నేతాజీ రోడ్డు		
ఎస్టిమేటు మొత్తం		1,050 —
కట్టవలసిన ధరావతు		55 -

వేల్పూరు, 7—2—63. (సం.) డి. సీసయ్య శాస్త్రి, కార్యనిర్వాహకాధికారి.

'బియ్యం సేకరణలో రైతులు సహకరించాలి'

నెల్లూరులో కో-ఆపరేటివ్ రైస్ మిల్లు ప్రారంభోత్సవంలో శ్రీ బలరామిరెడ్డి విజ్ఞప్తి

నెల్లూరు, ఫిబ్రవరి 9:— ఎన్నడు 1959 వ సంవత్సరంనాటి ధరస్థై నూటికి నాల్గు వంతులు పెంచడానికి ఇండియా ప్రభుత్వం అంగీకరించినదని వ్యవసాయ శాఖా మంత్రి శ్రీ ఎ. బలరామిరెడ్డి నిన్న ఇక్కడ చెప్పారు. ఇందువల్ల పంటకు పుట్టి గుకు 12 అణాల చొప్పున అధికంగా రాగలదన్నారు.

మంత్రి శ్రీ బలరామిరెడ్డి నెల్లూరుజిల్లా కో ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ-ప్రారంభోత్సవం చేస్తూ పైవిశేషాన్ని తెలియజేశారు.

పథకం ఇరిగేషన్ శాఖా మంత్రులు శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి అధ్యక్షత వహించారు.

శ్రీ బలరామిరెడ్డి ప్రసంగిస్తూ ఈ యేడు పంట దిగుబడి తక్కువైనా సున్నంచిన 1959 సంవత్సరం నాటిధరకంటె ఎక్కువధర నూటికి 12 వంతుల చొప్పున పెంచవలసిందిగా తాను కేంద్ర ప్రభుత్వాన్ని కోరానని తెలియజేశారు. ఆహారోత్పత్తిని ప్రోత్సహించడానికి వస్దధర పెంచడం అవసరమన్నారు. ప్రస్తుత విపత్కర పరిస్థితిలో ఉత్పత్తి చాలా ముఖ్యమన్నారు. కాని,నూటికి నాలుగు వంతులుమాత్రమే హెచ్చించడానికి కేంద్రం అంగీకరించినదన్నారు. ఈ హెచ్చుధర ప్రకారం నెల్లూరు మొలగొలకులు పుట్టి వెలరు320 అవుతుంది. ఇవి కొంతసయమేనన్నారు. నెల్లూరు జిల్లాలో 20 వేల టన్నుల బియ్యం సేకరించవలసి వున్నదని, నిర్ణీతకాలంలో ఈ కోటా సేకరించడానికి జిల్లా రైతులు సహకరించవలసిందని మంత్రి కోరారు.

'సహకార రంగంలో ప్రయోగాత్మకంగా నెలకొల్ప బడిన ఈ రైస్‌మిల్లు వర్ధిల్లాలని మంత్రి ఆశీర్వదించారు. నూటికి ఒకటివంతున మాత్రమే లాభం తీసుకొంటూ ఈ మిల్లులో ధాన్యం మరపట్టి తీసుకునే రైతులు కొంతలాభం పొందడానికి అవకాశం కలిగించవలసిందిగా మంత్రి మార్కెటింగ్ సొసైటీ మేనేజిమెంటును కోరారు. గ్రామాలలో వినియోగదారుల సహకార పథకాలు విరివిగా స్థాపించడానికి ప్రభుత్వం నిర్ణయించినదని ఈ మిల్లు అవసరత ఎప్పుడూ వుంటుందని చెప్పారు.

రైతులకు ఉపయోగం కలిగితేనే సహకార రంగంలో రైస్‌మిల్లు స్థాపించడంలోగల ఉద్దేశం నెరవేరగలదని మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి పలికారు. సహకార రంగంలోని వ్యక్తికి ప్రయివేటు వ్యక్తులకున్న భేదం ప్రజలకు తెలిసేట్లు మర్యాదలతో ఈ మిల్లును నిర్వహించవలసిందిగా ఆయన కోరారు.

సొసైటీ ప్రెసిడెంటు శ్రీ జి. వెంకట సుబ్బారెడ్డి వందన సమర్పణ చేశారు.

రసాయనిక ఎరువుల బ్లాక్ మార్కెట్

నిరోధించడం అవసరమని మంత్రి శ్రీ ఎ. బలరామరెడ్డి స్పష్టీకరణ

నెల్లూరు, ఫిబ్రవరి 9:—నెల్లూరు,చిత్తూరు, కడప జిల్లాలలో జాతీయ రక్షణనిధికి విరాళాలు చాలా తక్కువగా వసూలవుతున్నందుకు వ్యవసాయ శాఖామంత్రి శ్రీ ఎ. బలరామరెడ్డి అసంతృప్తి ప్రకటించారు. ఫిబ్రవరి 26 వ తేదీ కల్లా ఆయా జిల్లాలలో నిర్ణీతమైన కోటా పూర్తిగా వసూలుచేసి యివ్వవలసిందిగా మంత్రి విజ్ఞప్తి చేశారు.

నెల్లూరుజిల్లా పరిషత్ చైర్మన్, సభ్యులు నిన్న తనకుచేసిన గౌరవానికి మంత్రి సమాధానమిస్తూ ఈ విజ్ఞప్తిచేశారు. సభకు పరిషత్ చైర్మన్ శ్రీ ఎస్. చంద్రశేఖరరెడ్డి అధ్యక్షతవహించారు. పరిషత్ చైర్మన్ పరిషత్‌లో వసూలు చేసిన రక్షణనిధి 50 వేల రూపాయల చెక్కును మంత్రికి సమర్పించారు.

పెద్దప్రాంతమైన నల్గొండజిల్లా కోటాకు మించి నిధి సేకరించగా నెల్లూరు, చిత్తూరు, కడపజిల్లాలలో కోటాలో సగమైనా వసూలు కాకపోవడం లజ్జాకరమన్నారు.విరాళాలు విరివిగా యివ్వలేదంటే వారిదేశభక్తి అంతంతమాత్రమేనని అర్థమన్నారు.

చైర్మన్, సభ్యులు అందజేసిన విజ్ఞాపన పత్రానికి మంత్రి ప్రత్యుత్తరమిస్తూ ఆహారోత్పత్తిని అధికంచెయ్యడానికి ప్రభుత్వం చెయ్యగలిగినంత చెయ్యలేదన్న ఆరోపణతో తా నేకీభవిస్తున్నానని చెప్పారు. రసాయనికఎరువుల విషయంలో జరుగుతున్న బ్లాక్‌మార్కెటు వ్యాపారానికి మంత్రి విచారం ప్రకటించారు. ఎరువుల సక్రమ పంపకానికి సూచనలు చేయవలసిందిగా ఆయన కోరారు.

బావులకు సబ్సిడీ రు 2,500 లకు హెచ్చించే విషయం ప్రభుత్వం ఆలోచిస్తున్నదని తెలియజేశారు. ఏప్రిల్ నెలలో ఈ జిల్లాకు బావులసబ్సిడీ కోటా ఎక్కువచేసే విషయం ఆలోచించగలనన్నారు.

అడవులవిషయంలో ప్రజలకు చిక్కులుకలుగుతున్నమాట నిజమేనని మంత్రి అన్నారు. కాని, అడవులవిషయంలో రాష్ట్రప్రభుత్వ విధానాలు కేంద్రప్రభుత్వవిధానాలకు భిన్నంగా వుండజాలవన్నారు. ఈ విషయమై చర్చించడానికి ఏప్రిల్‌లోసభ ఏర్పాటుచేసేనిమిత్తం కమిటీనినియమించుకోవలసిందిగా ఆయన సలహాయిచ్చారు.

పరిషత్ చైర్మన్ శ్రీ చంద్రశేఖరరెడ్డి పొదిలితాలూకాలో 150 బావులను మంజూరు చేసినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞత తెలియజేశారు. ఈ జిల్లాలో యిట్టి వెనుకబడిన తాలూకాలు మరి పది కలవని, ఆ తాలూకాలలో పంటలు లోతుబావులపై ఆధారపడివున్నవని చెప్పారు. ఈ జిల్లాకు సబ్సిడీబావులకోటా హెచ్చు చెయ్యవలసిందని కోరారు. రాబీపంటలు వేయడానికి, ఆయిల్ ఇంజన్‌లు కొనడానికి రైతులకు వ్యవసాయఋణాలిప్పించవలసిందని అర్థించారు.

శాసనసభ్యులు శ్రీ ఎస్. వేమయ్య సేద్యయోగ్యమైన అడవులనుకొట్టివేసే ఆ భూములను భూమిలేని పేదలకు పంచి యివ్వవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

పూర్వపు జమీందారీ ప్రాంతంలోని సర్వే సెటిల్మెంటు డిపార్టుమెంటువారు నానాతిప్పలు పెడుతున్నారనిశాసనసభ్యులు శ్రీ పులి వెంకటరెడ్డి తెలియజేశారు.

వెంకటగిరి సమితి ప్రెసిడెంటు శ్రీ పి. వెంకట స్వామిరెడ్డి అటవీశాఖాధికారులు పెట్టిన కేసులను ప్రస్తుతానికి సస్పెండు చేయించవలసిందిగా అర్థించారు.

ఆడవుల ఎల్లలను సరిచేయించవలసిందిగా శ్రీ కె. రామయ్య చౌదరి(యం. యల్. ఏ)కోరారు.

శ్రీ మంతెన వెంకట్రాజు అస్వస్థత

తణుని, ఫిబ్రవరి—

అఖిలభారత కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవయ్య 6వ తేదీ వుదయం తెనాలినుండి మంతెనవారిపాలెం వెళ్లి రక్తపుపోటు వ్యాధికిచికిత్స పొందుతున్న శ్రీ మంతెన వెంకట్రాజును చూచి ఆచటినుండి హైదరాబాద్ ప్రయాణమై వెళ్లిరి. శ్రీ సంజీవయ్యతో శ్రీయుతులు ఫల్నూరి బసవరాజు,కానాలవెంకటరత్నం,వెనిగళ్ళసత్యనారాయణ, న్యాయవాది వెంకట్రామారావు మంతెనవారిపాలెం వెళ్లిరి. ఇప్పుడు శ్రీ రాజుగారి ఆరోగ్యము అభివృద్ధి చెందుతున్నదని, త్వరలోనే పూర్తి ఆరోగ్యం పొందగలరని తెలియుచున్నది.

గుంటూరుజిల్లా గ్రేయిను పర్చేజ్ ఆఫీసు తెనాలిలో గత 26 వ తేదీ నుంచి పనిచేయుచున్నది. శ్రీ కె. నారాయణప్ప (జి. పి. ఒ.) నారు చార్జి తీసుకొని పనిచేయు చున్నారు. ఇప్పుడు జిల్లాలో మిల్లర్లకున్న అగ్రిమెంట్లు ప్రకారం ఇప్పటికి ఇంతవరకు 1100 టన్నుల ప్రొక్యూర్మెంటుఅగ్రిమెంట్లు లిసికొనబడినట్లు తెలుస్తున్నది

రేడియో

మంగళవారం—ఫిబ్రవరి, 12

శక 1884 మాఘ 23

హైదరాబాద్ — ఎ 405.4 మీ

ఉదయం: 6—30 సుప్రభాత్, 6—35 కార్యక్రమ వివరణ, 6—45 భక్తిరంజని, 6—55 సూక్తిముక్తావళి, 7—00 తె. వా., 7—15 ప్రస్తుతాంశం, 7—30 వసుమతి దంతాలే: ఖయాల్, 7—45 రఘునాథ పాణిగ్రాహి, మాధురికౌర్, మధ్యాహ్నం: 11—40 ఉన్నత పాఠశాలలకు, 12—30 కార్మికులకార్యక్రమం1—30 వార్యగోష్ఠి, 1—50 తె.వా., 2—00 హైదరాబాద్ బి వలె, 2—20 హైదరాబాద్ బి వలె, సాయంత్రము: 6—00 స్థానికప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు 6—20 వసుమతిదంతాలే భజన, 6—30 వరవాణి,7—00 తె. వా.,7—45 రేడియో వార్తావాహిని, 8—00 శ్రోతలు కోరిన పాటలు 8—30 వేణువు: విజయవిద్యానందుడు, 9—30 భీష్మ రేడియో సంక్షిప్త శబ్దచిత్రం, (తెలుగు).

హైదరాబాద్ — బి 89.42 మీ

మధ్యాహ్నం: 11—40 హైదరాబాద్ ఎ వలె, 12—10 సి. ఇందిరామణి, 12—30 హైదరాబాద్ ఎ వలె, 2—00 వాతావరణ సూచన, పి. ఇందిరామణి, సాయంత్రము: 6—00 హైదరాబాద్ ఎ వలె, 6—20 గ్రామస్థుల రేడియోగోష్ఠి, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—45 హైదరాబాద్ ఎ వలె.

విజయవాడ — 357.1 మీ

ఉదయం: 6—30 శుభోదయం, 6—35 ప్రసార విశేషాలు, 6—45 భక్తిరంజని: భద్రాద్రిరామ సుప్రభాతం, 6—55 సూక్తిముక్తావళి, 7—00 తె. వా., 7—15 నేటి విశేషం, 7—20 దేశభక్తి గేయాలు, 7—30 ఎస్. రాధాకృష్ణనాయుడు: క్లారినెట్, 8—15 చిత్తూర్ సుబ్రహ్మణ్యంపిళ్లె, మధ్యాహ్నం. 11—30రాష్ట్రగానం,12—10 భారతదేశము: జైనాభారతము, 1—00 పేరంటం, 1—30 గీతమంజరి, 1—50 తె. వా., సాయంత్రము: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—20 గ్రామస్థుల రేడియోగోష్ఠి, 7—00 తె వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—30 సాహిత్య నందివి, 8—00 పాంచజన్యం, రూపకం 8—30 కల్పలత (శ్రోతలఉత్తరాలకు జవాబులు, 9—30 రేడియో సంక్షిప్త శబ్దచిత్రం.

మద్రాస్ — ఎ 416.7 మీ

ఉదయం. 7—05 వాద్యసంగీతము, 7—35 ఇక్కైవర్ణం, 8—00 మధురగీతం, మధ్యాహ్నం: 12—30 మాధ్యమిక పాఠశాలలకు, 1—30 గానమంజరి, 1—50 వాతావరణ సూచన, గీతమంజరి, 2—10 ఉన్నత పాఠశాలలకు, సాయంత్రము: 5—30 వి. కాంత,7—30 చిత్రగానం,7—45 టి.ఎస్. త్యాగరాజని,9—00 సంగీతమాల, 10—00 సంగీతామృతం: లాల్‌గుడి జి. జయరామన్: వయొలిన్, లాల్‌గుడి బి. శ్రీమతి: వయొలిన్.

మద్రాస్—బి 211.3 మీ

ఉదయం: 7—00 తె. వా., 7—15 సంగీతమంజరి, మధ్యాహ్నం: 12—30 మద్రాస్ ఎ వలె, 1—00 కదంబం, 1—15 వాద్యగోష్ఠి, 1—40 గీతమంజరి, 1—50 తె. వా.,2—00 మధురగీతం, 2—10 మద్రాస్ ఎ వలె, సాయంత్రము: 6—35 కె. ఎస్. నారాయణన్, 7—00 తె. వా., 7—15 గోటువాద్యం: సంతానగోపాలన్, 7—45 మద్రాస్ ఎ వలె, 9—00 వాద్యసంగీతము, 10—00 మద్రాస్ ఎ వలె.



విశాఖపట్నంలో ఇటీవల హిందీ ప్రేమీమండలి, హిందీ ప్రచారసంఘలి వార్షికసభ జరిగిన సందర్భంలో తీయబడిన చిత్రం

శంఖవరంలో ఆరోగ్య కేంద్ర భవనం

మంత్రి శ్రీ చెన్నారెడ్డిచే శంకుస్థాపన

పిఠాపురం, ఫిబ్రవరి 8:— శంఖవరం గ్రామంలో యీనెల 4వ తేదీని నూతనముగా నిర్మింపనున్న ''పర్వత సుబ్బాయమ్మ'' ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవన నిర్మాణమునకు పంచాయతీరాజ్య శాఖా మాత్యులు శ్రీ మర్రి చెన్నారెడ్డి శంకుస్థాపన చేసినారు.

స్థానిక ఉన్నత పాఠశాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవననిర్మాణములకు ఉదారముగా విరాళములిచ్చిన శ్రీమతి పర్వత సుబ్బాయమ్మను, వారి కుటుంబికులను శ్రీ చెన్నారెడ్డి అభినందించారు.

ఈ సందర్భములో ఏర్పాటు గావింపబడినబహిరంగసభకు జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ తోట రామస్వామి అధ్యక్షత వహించారు. జిల్లా కలెక్టరు శ్రీరామ్ కే. వేపా పలువురు శాసనసభ్యులు సభలో పాల్గొన్నారు. సభకు సుమారు పదివేలమంది ప్రజలు హాజరైనారు. శ్రీ చెన్నారెడ్డి శంఖవరం బ్లాకులోజరిగిన అభివృద్ధి కార్యకలాపములసమీక్షించి పంచాయతీ అధ్యక్షులు శ్రీ పర్వత వెంకట నరసింహారావు చేస్తున్నకృషిని అభినందిస్తూ మిగతా పంచాయతీఅధ్యక్షులు కూడా ఈ విధముగా గ్రామాభివృద్ధికి తోడ్పడవలసిందిగా హెచ్చరించారు. శంఖవరం గ్రామమునుండి అన్నవరం పుణ్యక్షేత్రంమునకు పైలట్ ప్రాజెక్టు పథకము క్రింద నిర్మాణము కానున్న రోడ్డునకు శ్రీ చెన్నారెడ్డి అనుమతి తెలియపరుస్తూ శంఖవరంబ్లాకులోవలె ఇతర బ్లాకులలో అభివృద్ధి కార్యక్రమములుజరిగిన యెడల రాష్ట్ర ప్రభుత్వము అన్ని రంగములలో చేయూత నిచ్చుటకు ఎట్టి అభ్యంతరముండదని వక్కాణించారు.

శ్రీమతి పర్వత సుబ్బాయమ్మ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనము త్వరితగతిని నిర్మించుటకు తాము తప్పక సహాయపడగలమని శ్రీ చెన్నారెడ్డి హామీ ఇచ్చారు.

మంత్రి గౌరవార్థం శ్రీ పర్వత వెంకట నరసింహారావుగారు, వారి సోదరులు తేనీటి విందు ఏర్పాటు చేశారు.

శంఖవరం బ్లాకు పంచాయతీసమితి అధ్యక్షులు శ్రీ పర్వత వెంకట నరసింహారావు వందన సమర్పణతో సభముగిసింది.

స్వర్ణకారులకు ప్రత్యామ్నాయ వృత్తి

చూపాలని యలమంచిలి సభలో విజ్ఞప్తి

యలమంచిలి, ఫిబ్రవరి 8:— యలమంచిలి తాలూకా స్వర్ణ కారుల బహిరంగసభ మొన్న శ్రీ వీరభద్రస్వామి ఆలయంవద్ద శ్రీ వీసంసన్యాసినాయుడు (ఎం. ఎల్. ఏ) అధ్యక్షతను జరిగింది. 400 మందికి పైగా స్వర్ణకారులు తాలూకా నలుమూలలనుంచి సభకువచ్చారు.

శ్రీయుతులు ఆకెళ్ళ శ్రీహరి, అప్పల్ల వీరభద్రం ప్రభుత్వం అమలు పరచిన బంగారు కంట్రోలు, దేశంలో స్వర్ణకారుల నిరుద్యోగసమస్య 14 కేరట్లతో బంగారు వస్తువులు తయారు చేయలేక పోవుట గురించి ముచ్చటించి స్వర్ణకారులకు వృత్తి కల్పించుటకు, వారిని పరిశ్రమలలో తర్ఫీదు చేయడానికి ప్రభుత్వం బాధ్యత వహించి తగినరక్షణ నివ్వ వలసినదిగా కోరారు.

రాజమండ్రిలో క్రీడోత్సవం

రాజమండ్రి, ఫిబ్రవరి 8:— స్థానిక గవర్నమెంటు ట్రైనింగ్‌కాలేజి ఎథిలెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యాన కాలేజి ఆవరణలో కాలేజి స్పోర్ట్సుడే కాలేజి క్రీడాదినోత్సవం, కాలేజి మోడల్ మల్టీ పర్పస్‌స్కూలు క్రీడాదినోత్సవం ఘనంగా జరుపబడినవి. ఈసందర్భంగాజరిగినసభకునవభారతిగురుకుల సంస్థాపకులు శ్రీ తన్నీరు బుల్లెయ్య అధ్యక్షత వహించారు.

హైస్కూలు ప్రధానోపాధ్యాయులు శ్రీ యం. విశ్వప్రసాద్ సభికులకు స్వాగతం చెప్పారు.కాలేజి కార్యదర్శి శ్రీ బాపిరాజు కాలేజి క్రీడా వార్షిక నివేదిక శ్రీ పి. చక్రవర్తి మోడల్‌స్కూలు క్రీడా వార్షిక నివేదిక చదివారు.

అధ్యక్షులు శ్రీ తన్నీరు బుల్లెయ్య ''విద్యాసముపార్జనతోపాటు విద్యార్థులు దేహదార్ఢ్యాన్ని పెంపొందించుకోవాలని, తమ నిత్యజీవితంలో నైతిక విలువలను, క్రమ శిక్షణను పెంపొందించుకోవాలని ఉద్బోధించారు.

అనంతరం రాజమండ్రి లూథరన్ హాస్పిటల్ బర్సార్ శ్రీమతి జీన్.యల్. జిగ్గెర్ ఆటలపోటీలలో గెలుపొందినవారికి బహుమతులుపంచిపెట్టారు

వివాహమహోత్సవం

భీమవరం, ఫిబ్రవరి 8:— భీమవరం వాణిజ్యమండలి అధ్యక్షులు శ్రీ బొండాడ బంగార్రాజు తన చతుర్థ పుత్రుడు శ్రీ విశ్వేశ్వరరావుకు ఏలూరు వాస్తవ్యులు శ్రీ బొడ్డు బాపిరాజు తృతీయపుత్రిక చిరంజీవి సౌభాగ్యవతి శైల బాలతో పాణిగ్రహ మహోత్సవం జరిపించారు. ఈ సందర్భంలో శ్రీ వెంకట రావు నాట్యమండలి, కూచిపూడివారిచే 'ఉషా పరిణయం'' యక్షగాన ప్రదర్శనంజరిగినవి.

తెలుగునాడు

తాడేపల్లిగూడెం

తాడేపల్లి గూడెంలో రాష్ట్ర నాల్గవతరగతి ప్రభుత్వోద్యోగులస్థానికశాఖ సమావేశం పంకా పుల్లర్లు నైట్ వాచ్‌మెన్, మసాల్జీలను వారి వారి అర్హతలు సర్వీసు ను బట్టి ఎంప్లాయిమెంటు అథారటీ ప్రకారము ఆ యా ఆఫీసుల్లో ఖాళీలు వచ్చినప్పుడు ప్రమోటు చేయుటకు రాష్ట్రసంఘం ప్రభుత్వాన్ని కోరవలసిందని తీర్మానించింది. నూతన కార్యవర్గం ఎన్నికలు జరిగాయి.

శ్రీయుతులు బాపనయ్య,(ఆర్గనైజరు)మాది రెళ్ళ నరసింహామూర్తి,(అధ్యక్షులు), చిటికెన నరసయ్య (ఉపాధ్యక్షులు), ఎం.కమూరి అప్పాయ్య కార్యదర్శి) యం మసలయ్య సహాయ కార్యదర్శి మరికొందరు సభ్యులు.

ఆకివీడు

డాక్టరు యం. ఏ. హైమెయో హాస్పిటల్ అయిదవ వార్షికోత్సవంజరిపారు. ఈ సందర్భంలో అల్పాహారవిందు జరుపబడినది.

• • •

ఆకివీడు భీమేశ్వరస్వామి ఆలయం లోను, ఆకివీడు పెద్దింటమ్మ ఆలయంలోను, లక్షకుంకుమ పూజ జరిగినది. వందలాదిస్త్రీ పురుషులు అర్చనకు వచ్చారు. (మ. ఏ)

మంగళగిరి

మంగళగిరి పంచాయతీసమితిలోని ప్రాథమిక ఉపాధ్యాయుల మహాసభ, టీచర్సు గిల్డు కార్యదర్శి శ్రీ వై. బాపయ్య అధ్యక్షతను 2, 3 తేదీలలో జరిగింది. శ్రీ పి. శ్రీరామమూర్తి (యం. యల్ సి.), మరికొందరు, ఉపాధ్యాయుల యిబ్బందులను గూర్చి చెప్పారు. మంగళగిరి బ్లాకు కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ నాగళ్ల శివరామకృష్ణయ్య సమితి ఉపాధ్యక్షులు శ్రీ పి. ధర్మలింగేశ్వరావు ప్రభృతులు సభకు వచ్చారు. శ్రీ పి. కృష్ణమూర్తి అధ్యక్షులు, శ్రీ పి. కోటేశ్వరావు కార్యదర్శిగను, 11 మంది కార్యవర్గ సభ్యులను కార్యవర్గానికి ఎన్నుకొన్నారు.

'నాటకాలు ఆత్మోన్నతిదాయకం కావాలి'

కాకినాడ మెడికల్‌కాలేజీ సభలో శ్రీ జె. మాధవరామశర్మ వివరణ

కాకినాడ, ఫిబ్రవరి 8:— శ్రీ రంగరాయమెడికల్‌కాలేజీ విద్యార్థి సంఘ ఆధ్వర్యాన జరుపబడిన సాంస్కృతిక సమ్మేళనంలో శ్రీ జమ్మలమడక మాధవరామశర్మ మంగళవారంనాడు జరిగిన వాఙ్మయ మహాసభలో తమ అధ్యక్షోపన్యాసంలో ఇలా చెప్పారు.

''నటుడు— నటనము — నాట్యసిద్ధి'' విషయమై మాట్లాడదలచాను. నిజం చెప్పాలంటే ప్రపంచమే ఒక నర్తనశాల. ప్రతి ఒక్కరూ నటులే ఈ జగన్నాటకంలో, 'నాట్యవిద్య' 'పరకాయ ప్రవేశ విద్య'లాంటిది. ప్రతిగృహం ఒక రంగశాల. వీధికూడా ఒక రంగశాలయే. విద్యాశాలలు కూడ రంగశాలలే. 'కల'లో 'కల' మాదిరి ప్రపంచమనే నర్తన శాలలో అన్నికూడా రంగశాలలే.

''భరతుడు రచించిన నాట్యవేదాన్ని తెలుగులోనికి అనువదిస్తున్నాను. మొదటి సంపుటి వెలువడిందికూడా. రెండవ సంపుటి ప్రజలు కోరినపుడు వెలువడగలదు.

''ఈ అధునాతన యుగంలో నాటకం—దృశ్యకావ్యం అలా 'శ్రావ్య కావ్యంగా' మారుతోంది. అనుకరణ నటనే కాజాలదు. అరిస్టాటిల్ నటనను అనుకరణగా నిర్వచించినారు. నేను ఆయనతో ఏకీభవించను. అభినవగుప్తుడన్నట్లు 'నటన' అంటే ఒక 'మహారససిద్ధి'నటన అనుకరణకాదు. అనుసరణ అంతకన్నకాదు. కేవలం కళాత్మకం. ఈ రోజుల్లో 'సుఖ భోగులు' మాత్రమే నటకులుఅవుతున్నారు. ఒక 'నిరుపేద' పాత్రను ఈ సుఖభోగులు ఎలా పోషించగలరు? ఆధునిక నాటక రచయితలు ఏలనో ఆధ్యాత్మిక సందేశాన్ని అందించలేక పోతున్నారు. బహుశః రాజనీతి చక్రంలో బారుకూడా పరిభ్రమిస్తున్నట్లున్నది. అందుచేతనే కాబోలు ఈ నాటి నాటక రచనలు'నాట్య సిద్ధి'ని పొందలేక పోతున్నది. నాటకాలు చివరికి 'సినిమా నాటకాలు'గా మారిపోయే ప్రమాదమున్నది. ఈ పోకడను మనం అరికటాలి''.

ఇదేసభలో శ్రీ గోరా ఉపన్యసిస్తూ మతప్రాధాన్యం నిర్మూలించబడితేనేకాని విజ్ఞానానికి సంకెళ్లు పోవని, 'విజ్ఞానం' స్వేచ్ఛావాయువులతో పోషించబడితేతప్ప పెడదారులను పట్టే ప్రవంచము ఉనికికే ప్రమాదము తీసుకొనిరాగలదన్నారు. ''మతం అంటే 'ప్రవర్తన' అని నిర్వచించారు. మహాత్మాగాంధీ. ఈ నిర్వచనంతో నేను ఏకీభవిస్తున్నాను. మానవులకు అతీతమయిన శక్తి వున్నదని నమ్ముటంమూలాన విజ్ఞానం పెంపొందే అవకాశాలు సన్నగిలుతవి. మార్క్సిజంకూడా ఒకమతమే తోడి ప్రజలపట్ల మంచి ప్రవర్తనద్వారా సాంఘిక న్యాయాన్ని ధర్మాన్ని మార్క్సిజం స్థాపించగలదు'' అన్నారు గోరా.

తర్వాత శ్రీ ప్రయాగ నరసింహశాస్త్రి తమ గేయ సంపుటితో విద్యార్థి బృందాన్ని ఉత్తేజపరిచారు.

విద్యార్థుల సారస్వత సంఘ కార్యదర్శి శ్రీ కొమ్మూరి వేణుగోపాలరావు సభికులకు వక్తలను ఆదిలో పరిచయం చేశారు.

కార్యదర్శి వందన సమర్పణతో సభ జయప్రదంగా ముగిసింది.

రాత్రి శ్రీ భమిడిపాటి రాధాకృష్ణ రచించిన 'భజంత్రీలు' నాటికను ప్రదర్శించారు.

సారస్వతసంఘ అధ్యక్షులుతంకర భాను కార్యక్రమవన్నింటటినీ చక్కగానిర్వహించ చేశారు.

'ప్రజాస్వామ్యానికి పార్టీ దృష్టిని అతీతించాలి'

ఆంధ్ర విశ్వవిద్యాలయ విద్యార్థుల సభలో శ్రీ గో. రా. వివరణ

విశాఖపట్టణం, ఫిబ్రవరి 7:— ''ఈనాడు ఆసియా దేశాలు నియంతృత్వం సవాలును ఎదుర్కోవలసి వస్తోంది. ప్రజాస్వామిక దేశాలు ఆ సవాలును ఎదుర్కొని నిలబడాలంటే ప్రజలలో రాజకీయ చైతన్యం, ఆత్మవిశ్వాసంఅవసరం. రాజకీయ పార్టీలు ప్రజాక్షేమ దృష్టితోకాక పార్టీ దృష్టితో వ్యవహరిస్తే ప్రజాస్వామికానికి ముప్పువాటిల్లుతుంది. నిజమైన ప్రజాస్వామికం పార్టీ రహితంగానే మనుగడ సాగించగలదు'' అని శ్రీ గో. రా. ఆంధ్రవిశ్వవిద్యాలయం సెనేటు హాలులో 2 వ తేదీన ఆంధ్రవిశ్వవిద్యాలయ విద్యార్థిసంఘం ఆధ్వర్యాన ''ఆసియా దేశాలలో ప్రజాస్వామికం భవిష్యత్తు'' గురించి జరిగిన సభలో ఉద్ఘాటించారు. ఆయన ఇంకా ఇలా చెప్పారు:

''ప్రజాస్వామికంలో వోటు వేసినంతమాత్రాన పౌరుని కర్తవ్యం పూర్తికాదు. ప్రజలు సచేతనమైన పౌరులుగా రూపొందాలి. రాజకీయ చైతన్యం కలిగివుండాలి. సచేతనమైన పౌరుడు ప్రజాస్వామికంలో ప్రధానమంత్రికంటే శక్తివంతుడు. మహాత్మాగాంధి సచేతనమైన పౌరునిగా వుండి ఈ విషయాన్నే నిరూపించారు. ప్రజాస్వామికం సక్రమంగా కొనసాగాలంటే ప్రజలకు ప్రభుత్వానికి మధ్య సన్నిహిత సంబంధం ఉండాలి. ప్రజాస్వామికసూత్రం ప్రకారం ప్రజలు నిజమైన యజమానులు, మంత్రులు శాసనసభ్యులు ప్రజలయొక్క ప్రతినిధులు మాత్రమే. కాని యదార్థంలో ఈనాడు తల్లక్రిందులుగా ఉంది. మంత్రులు—శాసనసభ్యులు ప్రజల యజమానులుగా భావించబడుతున్నారు. తమ అధిక ఆడంబరాలచేత వారు ప్రజలకు చాలా దూరంగా వుంటున్నారు. ప్రజా ప్రతినిధులు నిరాడంబరంగా ఉండి ప్రజలకు సన్నిహితులు కావాలి.

''ఆసియా దేశాలలో ప్రజాస్వామ్యం అభివృద్ధి చెందడానికి రాజకీయ పార్టీలు ఆటంకంగా పరిణమిస్తున్నాయి. పార్టీ దృష్టివల్ల శాసనసభలలో నిర్ణయాలు విషయం మంచిచెడ్డలబట్టి కాక అధికార పార్టీ తన అధిక సంఖ్యాక బలంతో నిర్ణయాలు చేస్తోంది. ప్రతిపక్షాల మాటలకు అధికారపక్షం విలువ యివ్వడంజరగడం లేదు. అదేవిధంగా ప్రతిపక్షాలుకూడా అధికార పార్టీని విమర్శించడంలోనే తమ శక్తి యుక్తులను వృధాపరుస్తున్నాయి.

''ఈనాడు యథార్థానికి ప్రజాస్వామికం పార్టీస్వామ్యంగా రూపొంది ప్రజాక్షేమం మరుగున పడిపోయింది. ప్రజలకు కావలసింది తిండి, బట్ట. ఏపార్టీ అధికారంలోవున్నా వారికి కావలసింది అదే. ప్రజాస్వామికంలో పార్టీలు పరస్పర సంఘర్షణలో సమస్యలు పరిష్కరించలేకుండా వుండటంవలన ఆసియాలోని నియంతృత్వాలు తల ఎత్తుతున్నాయి. పాకిస్తాను, బర్మాదేశాలు యిందుకు ఉదాహరణలు. ప్రజాస్వామికాలు నియంతృత్వం సవాలును ఎదుర్కోవాలి అంటే పార్టీదృష్టిని వదిలిపెట్టాలి. నిజమైన ప్రజాస్వామికం పార్టీరహితమై ఉండాలి. ప్రజలు రాజకీయ చైతన్యంతో నిరంతరం జాగరూకులై వుండాలి.''

సభకు విశ్వవిద్యాలయ కళాశాల ప్రిన్సిపల్ వెంకటరామన్ అధ్యక్షత వహించారు. ఆయన శ్రీ గోరాను సభికులకు పరిచయంచేస్తూ శ్రీ గోరా ప్రజాస్వామికం భవిష్యత్తునుగురించి తీవ్రంగా ఆలోచిస్తున్నవారిలో ఒకరని, పార్టీరహిత ప్రజాస్వామికం, నిరాడంబరత గురించి ప్రధానమంత్రి నెహ్రూకు వివరించడానికి గత సంవత్సరం సేవాగ్రాంనుండి ఢిల్లీవరకు వెయ్యిమైళ్ళు పాదయాత్ర జరిపారని తెలియజేశారు.

రాజకీయ శాస్త్రవిభాగం రీడరు డాక్టర్ ఆర్. వి. ఆర్. చంద్రశేఖరరావు కూడా ప్రసంగించారు. విద్యార్థిసంఘం అధ్యక్షులు శ్రీ థొర వందన సమర్పణ చేశారు.

కన్యాకుమారి దగ్గర స్వామి వివేకానంద విగ్రహ ప్రతిష్ఠాపన

: x :

విరివిగా విరాళాలివ్వవలసిందిగా శతజయంత్యుత్సవంలో విజ్ఞాపన

బొబ్బిలి, ఫిబ్రవరి 7:— వివేకానందస్వామిశతజయంత్యుత్సవాలు బొబ్బిలిలో గత వారమునుగా శ్రీ చెలికాని అచ్యుతరావు అధ్యక్షులుగా శ్రీ జి. సుబ్బిరెడ్డి ఉపాధ్యక్షులుగా శ్రీ వి. వి. సంగమేశ్వరరావు కార్యదర్శిగా ఏర్పడిన స్థానికసమితి ఆధ్వర్యాన వైభవంగా జరుపబడినవి.

బొబ్బిలి ఆంగ్ల కళాశాలలోను, మల్టీపర్పస్ స్కూలులోను, కళామందిర్‌లోను సభలు జరుపబడినవి. విశాఖపట్నంఎ.వి.యన్. కాలేజి లెక్చరర్ శ్రీపి.రామారావు బొబ్బిలికాలేజీతెలుగులెక్చరర్ బి. పురుషోత్తం శ్రీ స్వామివివేకానందుని జీవిత విశేషములను గూర్చి, ఆయన సూక్తులగురించి ఉపన్యాసాలు చేశారు.

శ్రీ సుబ్బిరెడ్డి యువకులను పురికొల్పుచు శ్రీ వివేకానందునివలె భౌతిక మానసిక దౌర్బల్యాన్ని పోగొట్టుకొని ప్రస్తుత చైనా దురాక్రమణనెదుర్కొనుటకు సంసిద్ధులు కావలెనని బోధించిరి. ప్రజలందరు శ్రీ వివేకానంద కాంస్య విగ్రహానికి విరాళము లివ్వవలెనని కార్యదర్శి కోరారు.

సహాయ కార్యదర్శి శ్రీ పప్పు కృష్ణమూర్తి వారితో పనిచేసిన కుర్రాళ్లన్ను వివేకానంద అభిమానులను, వారి రచనలను హెచ్చుగా అమ్మారు.

తాడికొండలో

తాడికొండ, ఫిబ్రవరి 7:— తాడికొండలో వివేకానంద శతవార్షిక జయంతి సందర్భంలో 4వ తేదీని జరిగిన బహిరంగసభకు, సమితి అధ్యక్షులు శ్రీ గోగినేని కనకయ్య అధ్యక్షత వహించారు.వక్తలను శ్రీ తుమ్మలసుబ్బారెడ్డిసభికులకు పరిచయం చేశారు.

గుంటూరుహిందూ కళాశాల లెక్చరర్ శ్రీ ఎం. గిరిధరరావు, వివేకానందుని జీవిత ఘట్టంలోని అను భూతులను కొన్నింటిని గురించి చెప్పారు.

శ్రీ వంగల శ్రీరామ అవధాని వివేకానందుని సూక్తులు, బోధనలపై మాట్లాడుతూ పీడిత ప్రజానీకమునుద్ధరించుటకై భగవదంశ సంభూతులు, అప్పుడప్పు డుద్భవిస్తుంటారని వివేకానందుడట్టి కోవకు చెందినవాడేనని అన్నారు.

సభానంతరం, శ్రీ వేణుగోపాలాచారి వందన సమర్పణచేశారు. (మ. ఏ)

భీమవరంలో గోష్ఠి

భీమవరం, ఫిబ్రవరి 8:— స్వామి వివేకానంద శత జయంత్యుత్సవ సందర్భంగా శ్రీ నరసమాంబా పఠనాలయంలో 'జీవితం నేర్పిన గుణపాఠం' గురించి అభిజ్ఞుల సమక్షంలో చర్చ జరిగింది.

సభకు శ్రీ పి. సుబ్బారెడ్డి ఆడిషనల్ జిల్లా మున్సబు అధ్యక్షతవహించారు. కళాశాలప్రిన్సిపాల్ శ్రీ ఇ. లక్ష్మీనాథరావు, సభను ప్రారంభించారు. శ్రీయుతులు జి. రంగారావు, నూకల రామానుజరావు, ప్రభాకరరావు నిష్కామ కర్మను గూర్చి మాట్లాడారు. డాక్టర్ యం. ఎస్. శాస్త్రిసర్వైవ మతలక్ష్యం గురించి చెప్పారు. శ్రీ వై. విఠల్ రావు వృత్తిగౌరవంఅనేవిషయమై ప్రసంగించారు శ్రీ కె. నరసరాజు సృష్టి రహస్యం గురించి ప్రసంగించారు.

పొన్నూరులో

పొన్నూరు, ఫిబ్రవరి 9:— పొన్నూరు విజ్ఞాన సమితి వివేకానంద జయంత్యుత్సవ కమిటీల సమిష్టి ఆధ్వర్యమున శ్రీ కన్యకాపరమేశ్వరి సత్రంలో ఆదివారం రాత్రి స్వామి వివేకానంద శతజయంతి ఉత్సవములు బహిరంగ సమావేశంతో సమాప్తి చెందినవి.

విజ్ఞాన సమితి అధ్యక్షులు శ్రీ కొత్తమాసు కృష్ణారావు, సదస్యులకు, ఆహూతులకు స్వాగతం చెప్పారు. గుంటూరు హిందూ కళాశాల చార్త్రోపన్యాసకులు శ్రీ మన్నవ గిరిధరరావు వివేకానందుని జీవితములోని ముఖ్యఘట్టములను వివరిస్తూ, నేటి విపత్కర పరిస్థితులలో మనం ఆయన సూక్తులను అవగాహన చేసుకొని, ఆచరణలో పెట్టినట్లయితే అన్ని సమస్యలు పరిష్కారం కాగలవన్నారు.

శుద్ధి ప్రచారకులు శ్రీ వోగేటి సాంబమూర్తి మాట్లాడుతూ వివేకానందస్వామి దేశ ప్రతిష్ఠను యినుమడింపజేసి, జాతిని మేల్కొలిపి, కర్తవ్యోన్ముఖులను చేసిన, భారత వైతాళికుడనీ, ఆయన బోధనలు సర్వదా మనకు ధ్యేయమనీ అన్నారు.

విజ్ఞానసమితి ప్రధాన కార్యదర్శి శ్రీ పి. మురళీధర గుప్త వందన సమర్పణ చేశారు.

వరంగల్లులో వివేకానందరాక్ మెమోరియల్ కమిటీ

వరంగల్, ఫిబ్రవరి 7:— శ్రీస్వామి వివేకానంద శతజయంత్యుత్సవములు దేశమంతటాజరుపబడుటకు అఖిలభారత స్థాయిలో ఒక కమిటీఏర్పడినది.కన్యాకుమారివద్దనున్న వివేకానందగుట్టపై 22 అడుగుల విగ్రహాన్ని ప్రతిష్ఠించడానికి,రాకపోకలసదుపాయము లక్కై సముద్రమునుండి గుట్టవరకు వంతెన నిర్మించడానికి రాక్ మెమోరియల్ కమిటీ ఏర్పడినది. ఈ సందర్భాన్ని అనుసరించివరంగల్ జిల్లాకమిటి ఏర్పాటు చెయ్యడానికి డాక్టర్ వ. ధ. శఠకోపాచార్యులు కన్వీనరుగా రావు కృష్ణ ట్యుటోరియల్ కాలేజీ ఆవరణలో ప్రముఖుల సమావేశము జరిగినది. అందు ఈ క్రిందిసభ్యులతో జిల్లాసమితి ఏర్పడినది.

అధ్యక్షుడు: శ్రీ ఇటికాల మధుసూదనరావు, (యం.పి), ఉపాధ్యక్షులు: శ్రీ కె. చిరంజీవిరావు శ్రీ రామిని మృత్యుంజయ లింగం. ప్రెసిడెంట్ మార్కెట్‌కమిటి, శ్రీ భండారు నాగభూషణరావు (యం. యల్. ఏ) కార్యదర్శి:డాక్టర్ ప్రతివాది భయంకర శఠకోపాచార్యులు., సహాయ కార్యదర్శులు: శ్రీయుతులు శ్రీ పోకల వీరన్న, వేదప్రకాష్, శ్రీ ఓరుగంటి చక్రపాణి, ఈగా శ్రీహరి, కె.వి. నర్సయ్య, కేశోజు కుమారస్వామి, కోశాధికారి ఉప్పుల కుమారయ్య ప్రముఖులు పలువురు సభ్యులు ఎన్నుకోబడ్డారు.

సభలు—సమావేశాలు

విజయవాడ దివ్యజ్ఞాన సమాజం ఆధ్వర్యాన ఫిబ్రవరి 11 సోమవారం సాయంత్రం 5—30 గంటలకు 'అనురక్తం అనే విషయంమీద శ్రీ ఎం. కృష్ణమాచార్యులు ప్రసంగిస్తారు. శ్రీ వి. సోమశంకరశాస్త్రి అధ్యక్షత వహిస్తారు.

గీతోపన్యాసకునికి ఘన సన్మానం

శ్రీ మద్దుల కోటేశ్వరగుప్త

తణుకు, ఫిబ్రవరి 7:— తణుకులోని శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో గత నెలలో మూడువారాలు, గీతోపన్యాసములు జరిగినవి బాపట్ల వాస్తవ్యులు ఉపన్యాస సార్వభౌమ బిరుదాంకితులుపండిత శ్రీ మద్దుల కోటేశ్వరగుప్త యీ గీతోపన్యాసములు గావించారు.

29 వ తేదీని విజయనగర ఆస్థాన విద్వాంసులు శ్రీ గండికోట సుబ్రహ్మణ్యశాస్త్రి అధ్యక్షతను సన్మానసభ జరిగినది. శ్రీయుతులు హోతా వగడ శ్రీరామారావు పిల్లలమర్రి మార్కండేయశాస్త్రి, యన్. శ్రీనివాసాచారి, యమ్ సూర్యనారాయణ, తమిరిశ శ్రీరామ అప్పారావు, పమ్మి లక్ష్మీనారాయణశాస్త్రి, యర్రమిల్లి భానుమతిదేవి ప్రభృతులు శ్రీ గుప్త ప్రతిభను ప్రశంసించారు. శ్రీ గుప్తకు సంఘము తరపున రూ. 516— లు యిచ్చి సత్కరించారు.

శ్రీ గుప్త స్థానిక రోటరీక్లబ్‌లోను శ్రీరంగరాయ మెమోరియల్ క్లబ్‌లోను గీతోపన్యాసము లిచ్చారు. (మ. ఏ.)

కమ్యూనిస్టు రాజీనామా

మధిర, ఫిబ్రవరి 6.— కమ్యూనిస్టుపార్టీసభ్యులుగా వుంటూన్న వైరా గ్రామస్థులు, శ్రీ సూరదేవర నాగేశ్వరరావు, ప్రస్తుతం కమ్యూనిస్టుల్యవలంబిస్తున్న విధానానికి నిరసనగా తమ సభ్యత్వానికి రాజీనామా యిచ్చినట్లు ప్రకటించారు రాజీనామాలేఖ నకలును కాంగ్రెస్ కార్యాలయానికి అందజేశారు. జిల్లా కమ్యూనిస్టుపార్టీ లోలోపల చైనాదురాక్రమణను సమర్థిస్తూనే వున్నదని వీరు తమరాజీనామా లేఖలో తెలిపారు. (మ ఏ)

వెక్స్

ఎ కో చ న టాబ్లెట్

కడుపులో మంట ఎక్కువ ఆమ్ల మెడికల్ షాపులలో, కిరాణా కొట్లలో దొరుకును

ఇండియన్ డ్రగ్ కంపెనీ,విజయవాడ-2

నెర్వోటాల్

నరముల బలహీనతకున్నూ, రక్త పోటునకున్నూ రామబాణము. అనుభవయుక్తముగా చేయబడినది.

8 ఔ. సీసా 5-75 పోస్టేజి 1-75

ఇండియన్ మెడిసిన్ హౌస్,

విజయవాడ-2.

క్లాస్ జనతా



కిరోసిన్ కుక్కర్

వంట బాగా

తేలికగా చేసుకోండి

ది ఓరియంటల్ మెటల్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్

77. బౌ బజార్ స్ట్రీట్, కలకత్తా-12.

KALPANA.TE

THE ONLY REPLY TO FOREIGN MAKE



manufacturers of

M S ROLLING SHUTTERS, GEAR & ELECTRICAL ROLLING SHUTTERS, ROLLING GRILLS & COLLAPSIBLE GATES

with required magnificent special arrangements.

SARVODAYA ROLLING SHUTTERS & ENGINEERING WORKS

Apnaghar, Relief Road, AHMEDABAD-1.

Phone: 20861 — Gram: STEELROLL

ఏజెంట్లు:

శ్రీనివాస్ ఇంజనీరింగ్ కార్పొరేషన్,

పవర్‌పేట, సేషన్‌రోడ్డు,

ఏలూరు (ప. గో. జిల్లా).

అప్పు తీసుకొనండి

రు 250 నుంచి రు 10,000 వరకు స్వంత పూచీమీద, పెండ్లికి, వ్యాపారానికి, యింటికి, కారుకు, స్కూటరు వగైరాలకు స్వంత పూచీలమీద అప్పు తీసుకొని సులభమైన నెలసరి వాయిదాలలో తీర్చండి. ఉచిత ప్రాస్పెక్టసుకు యింగ్లీషులో గాని హిందీలోగాని వ్రాయండి.

KUBER FINANCE (P) LTD., (K-42), Amritsar-5.



టెండరు నోటీసు

ఇందుమూలముగా తెలియపర్చునది దేమనగా కాకినాడ పోర్టు వర్కుషాపు ఆవరణలో యున్న 29 టన్నుల పాత ఇనుము విక్రయించు నిమిత్తం సీలు వేయబడిన టెండర్లు ది. 10-3-1963 పగలు 3—00 వరకు స్టేటు పోర్టు ఆఫీసరు వారిచే తీసికొనబడును.

షరతులతోకూడిన టెండరు నోటీసు ఫారములకు రు. 2—04 నయాపైసలు రొక్కం యీ దిగువవారికి పంపినచో సదరు ఫారములు పొందగలరు.

స్టేట్ పోర్టు ఆఫీసర్,

స్టేటు పోర్టు ఆఫీసు, కాకినాడ.

కర్నూలు మునిసిపల్ ఆఫీసు

కావలెను

దిగువ ఖాయపు ఉద్యోగములకు దరఖాస్తులు నిర్ణీత ఫారములలో దిగువ సంతకందారుచే 25—2—63 వరకు తీసుకొనబడును. నిర్ణీతఫారం మునిసిపల్ ట్రెజరీలోగాని మనీఆర్డరుద్వారా గాని రు 1— చెల్లించి మునిసిపల్ కమీషనరునుండి పొందవచ్చును.

హోదా	జీతం స్కేలు.	ఖాళీలు.	అర్హతలు
1. పబ్లిక్‌వర్క్సు సూపర్ వైజరు	180—7½—200—10 —280—15—400	1	స్టాట్యుటరీ రూల్సు ప్రకారం సివిల్ లేదా శానిటరీ యింజనీరింగులో లైసెన్సియేటు.
2. వాటర్‌వర్క్సు సూపర్ వైజరు.	డిటో	1	డిటో
3. ఎలెక్ట్రీషియన్ సూపరింటెండెంటు	110—4—130—5— 150—7½—180	1	ఎల్. ఇ. ఇ. లేదా ఎల్. ఎం. ఇ. లేదా ఎల్. ఎం. ఇ.ఇ. (డిప్లమో). స్టాచుటరీ రూల్సు ప్రకారం పంపింగ్ స్టేషన్ వగైరాలో 2 సం. ల అనుభవముతో.
4. పైప్‌లైన్ ఫిట్టరు (గేడు—2.	70—2—100	1	స్టాచుటరీరూల్సు ప్రకారం వాటర్ వర్క్సు పైప్‌లైను ఫిట్టర్‌కు ఏ. పి. గవర్నమెంటుచే యివ్వబడిన కాంపిటెన్సీ సర్టిఫికెట్టు.

[సం] డి. రామచంద్రారెడ్డి,

మునిసిపల్ కమీషనరు.

అమలాపురంలో నిధి సేకరణ

వివరాలు

అమలాపురం, ఫిబ్రవరి 8 — ఇటీవల ముఖ్యమంత్రి యిచ్చటకు వచ్చినప్పుడు అమలాపురం పట్టణంలో సమర్పించబడిన మొత్తం రు 93,525 లలో పెద్ద మొత్తలిచ్చిన దాతలు (శ్రీయుతులు కొల్లూరి సత్యనారాయణమూర్తి (గున్నయ్య) రు. 10,000, పచ్చిగోళ్ళ సుబ్బారావు రు 9,600, కొల్లూరి చినవెంకటరత్నం రు. 8,000 నంబూరి నాగరాజు అండ్‌సన్స్ రు. 5,000, కొల్లూరి సత్యనారాయణమూర్తి (పల్లంకుర్రు)రు. 4,000, పెనుమచ్చ నరసింహరాజు రు.3,000 గొట్టుముక్కల జగన్నాథరాజు రు. 1,500, కోనసీమ కోఆపరేటివ్ బ్యాంకి (రెండవ వాయిదా) 1,500, పచ్చిగోళ్ళ వెంకటేశ్వరరావు 1,116, కందర్ప ఆదినారాయణ రు. 1,116, పచ్చిగోళ్ళ జనార్దనరావు అండ్ బ్రదర్సు రు. 1,116, వంకాయల సోమేశ్వరరావు రు. 1,000, వంకాయల రామమోహనరావు రు. 1,000, సేట్ లుంబాజీ కేసరిమల్ రు. 1,477, సేట్ జెవానల్ హిమ్మత్‌లాల్ రు. 1,103, సేట్ హిరాచంద్ రికబ్దాస్ రు. 1,103, సేట్ సుఖరాజా కేవల్ జీంద్, రు. 1,103, సేట్ కేవల్చంద్ కాంతిలాల్ రు. 1,053.

పిఠాపురంలో

ది పిఠాపురం కోఆపరేటివ్ ల్యాండుమార్టిగేజి బ్యాంకు డైరెక్టర్ల సమావేశము జరిపి దేశరక్షణ నిధికి రు.1,116—లు ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డికి అందజేసిరి.

నాటకప్రదర్శనద్వారా రు. 1,000

విరాళం

కోడూరు, ఫిబ్రవరి 8:— కృష్ణాజిల్లా దివి తాలూకా కోడూరు గ్రామంలో పరిషత్ హైస్కూలు సిబ్బంది గత 28వ తేదీనిపురస్కరించి "పండవోద్యగము"లో ప్రథమాంకం ప్రదర్శించి ప్రదర్శనకు వచ్చినలెక్కించెయ్యి రూపాయలు, జాతీయ రక్షణ నిధికిగాను కృష్ణాజిల్లా పరిషత్ కార్యదర్శి శ్రీబి. బాలకృష్ణమూర్తి డిప్యూటీ కార్యదర్శి శ్రీ పి. వెంకయ్యలకు సమర్పించమైనది. ప్రదర్శించుటకు అయిన ఖర్చు నూట ముప్పది రూపాయలు మా పాఠశాలోద్యోగులే భరించారు.

ఆకివీడులో నిధిసేకరణ రు. 961—

ఆకివీడు, ఫిబ్రవరి 7:— ఆకివీడు పంచాయితీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ రుద్రరాజు, కృష్ణంరాజు, పంచాయితీ సిబ్బంది సహాయంతో వర్తకులనుండి రక్షణనిధికి రు 961 లు వసూలు చేసి పశ్చిమ గోదావరి జిల్లా పంచాయితీ ఆఫీసరు శ్రీ కంచర్ల వెంకట కృష్ణారావుకు సమర్పించారు. పంచాయితీ ప్రెసిడెంటు శ్రీ పులవర్తి, వెంకట సుబ్బారావు రు 500—లు రక్షణనిధికి విరాళం వాగ్దానం చేశారు. (మ.వి)

వీరవరంబ్లాక్‌లో రు. 1,83,000 వసూలు

వీరవాసరం, ఫిబ్రవరి8:—"వీరవాసరంబ్లాక్ సివిల్ రక్షణనిధి కమిటీ చైర్మన్ శ్రీ కలిదిండి విజయ నరసింహరాజు, కార్యదర్శి శ్రీ కె. బలరాముడు (బి. డి. ఓ) పంచాయితీ అధ్యక్షులు రెవిన్యూ అధికారులు కలిసి ఈ బ్లాక్‌లో 1 లక్ష 83 వేల రూపాయలు, 200 గ్రాముల బంగారం రక్షణనిధికి వసూలు చేశారు.

కైకలూరు సమితిలో రు. 14 వేలు సేకరణ

కైకలూరు, ఫిబ్రవరి 7:— ఆరోగ్య శాఖా మాత్యులు శ్రీ రాజా యార్లగడ్డ శివరామప్రసాద్ యిటీవల కైకలూరు వచ్చిన సందర్భంలో కైకలూరు పంచాయితీ సమితి అధ్యక్షులు శ్రీనంబూరి వెంకట నరసింహరాజు, స్థానిక శాసనసభ్యులు శ్రీ కమ్మిల అప్పారావు సమితిసభ్యులుతదితర ప్రముఖులు కలిసి వసూలు గావించిన రక్షణనిధి రు— 13,954—25 న.పై: సమర్పించబడినది.

పాలకొల్లు సమితిలో నిధికి భూరివిరాళాలు

పాలకొల్లు, ఫిబ్రవరి 7:— పాలకొల్లు పంచాయితీ సమితిలో మొన్నజిల్లా కలెక్టరు శ్రీజి.ఆర్ నాయర్ అధ్యక్షతన పంచాయితీ అధ్యకుల సమావేశం జరిగింది.

జాయింటు కలెక్టర్ శ్రీ రంగారావు సబ్‌కలెక్టర్ శ్రీ కె. చక్రవర్తి, శాసనసభ్యుడు శ్రీ పరకాల శేషావతారం, శ్రీ భూపతిరాజు నారాయణ రాజు రక్షణ నిధి వసూలు కార్యక్రమాలను సమీక్షించారు.

సమితి అధ్యకులు శ్రీ అల్లూరి తిరుపతిరాజు జిల్లా కలెక్టర్‌కు సమితి తరపున 15 వేల రూపాయలు సమర్పించారు. సమితి వసూలు రు— 74,800— ఇదిగాక రివిన్యూ డిపార్టుమెంటు వసూలు లక్షా ఆరవై వేలు జరిగినట్లు చెప్పారు. వసూలు సందర్భంలో అధికార, అనధికారుల సహకారాన్ని ప్రస్తుతించారు.

బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసర్ శ్రీ కోటేశ్వరరావు వందన సమర్పణచేశారు.

పూలపల్లిలో పి. వి. రాజా విందుచేశారు.అచ్చట నిధికి కలెక్టర్‌కు అయిదువేల రూపాయలు రెండు బంగారు గాజులు, మూడు బంగారు ఉంగరాలు సమర్పించారు.

ఈమని సమితిలో ఖాళీస్థానాలకు కొత్తసభ్యుల ఎన్నిక

ఈమని, ఫిబ్రవరి 7:— ఈమని పంచాయితీ సమితి సాధారణ సమావేశం శ్రీ పుటుంబాక శ్రీరాములు అధ్యక్షతను జరిగింది.

ఒకటవ స్థాయీసంఘ సభ్యులుశ్రీ బొంతు గోపాలరెడ్డి (మున్నంగి) వరుసగా కొన్ని సమావేశాలకు హాజరుకానందున ఖాళీఅయిన వారిస్థానములో శ్రీ పుచ్చా లక్ష్మీ నరసింహశాస్త్రి, శ్రీ లంకిరెడ్డి లక్ష్మారెడ్డి (యం. యల్.ఎ) సమావేశానికి హాజరు కానందున ఖాళీ అయిన నాల్గవ స్థాయీ సంఘానికిశ్రీ వల్లపల్లి సుదర్శనం(రేవేంద్రపాడు) వి మూడవస్థాయీ సంఘమునకు శ్రీ వేదాంతం కృష్ణప్రసాద్ స్థానంలో శ్రీ జంపాల వెంకట్రామయ్య (మోరంపూడి) ని శ్రీ చిలుకూరు వెంకట సుబ్బారావు(సమితి వుపాధ్యక్షులు) ప్రతిపాదించగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు.

వైద్యులు ఆరోగ్యప్రచారం చేయాలి

డాక్టర్ సుశీలానయ్యార్ విజ్ఞప్తి

షోలాపూర్, ఫిబ్రవరి 10:— వైద్యులు ఆరోగ్యవిద్యా ప్రచారకులుగా పనిచేయాలని కేంద్ర ఆరోగ్యశాఖామంత్రిణి డాక్టర్ సుశీలా నయ్యార్ నిన్న ఇక్కడ అన్నారు.

వైద్య ఎట్టభద్రులలో నూటికి 75 మంది ప్రైవేటు ప్రాక్టీసుకు వెళ్ళుతున్నారనీ, అందుకు అభ్యంతరం లేదనీ, కాని వారు మానవసేవకు ఉత్సాహంతో పనిచేయాలనీ ఆమె అన్నారు.

శ్రీమతి నయ్యర్ వాడియా ఆస్పత్రి కొత్త భవనాలకు ప్రారంభోత్సవం చేశారు.

విదేశాంగ వ్యవహారాలశాఖ మంత్రి శ్రీమతి లక్ష్మీమీనన్ అధ్యక్షత వహించారు.

హెడ్‌మాస్టర్ మరి ముగ్గురు టీచర్ల సస్పెన్షన్

సెలవు పెట్టకుండా గైర్ హాజర్ అయినందుకు

ఖమ్మం, ఫిబ్రవరి 10:— సెలవుపెట్టకుండా గైర్ హాజరు అయిన కారణాన మధిర బ్లాక్‌కు చెందిన దెందులూరులోని పరిషత్ మిడిల్‌స్కూలు హెడ్‌మాస్టర్, ముగ్గురు సెకండరీ గ్రేడ్ టీచర్లు సస్పెండు చెయ్యబడినారు. ఒక బంట్రోతుకూడా సస్పెండు చెయ్యబడ్డాడు. పరిషత్ చెయిర్మన్, విద్యాశాఖ డిప్యూటీ కార్యదర్శితో కలిసి ముందు తెలియజెయ్యకుండా ఆకస్మికంగా స్కూలుకు వెళ్ళి తనిఖీ చేశారు. అప్పుడు పైని పేర్కొన్న వారందరు గైర్ హాజర్ అయినట్టు తెలిసింది. అంతట వారు సస్పెండ్ చెయ్యబడ్డారు.

104 గ్రాముల సువర్ణం స్వాధీనం

ఖమ్మంలో ఇద్దరు స్వర్ణకారుల దగ్గరనుంచి

ఖమ్మం, ఫిబ్రవరి 10:— సెంట్రల్ ఎక్సైజు డిప్యూటీ సూపరింటెండెంట్ శ్రీ వి. ఎం. లూథర్, ఎక్సైజు ఇన్‌స్పెక్టర్లు శ్రీయుతులు బి. సీతారామశాస్త్రి,పి. రత్నం సహాయంతో ఖమ్మం సమీపంలోగల తల్లంపాడు గ్రామంపై దాడిచేసి, 14 కేరెట్ల నిబంధనను ఉల్లంఘించి నగలు తయారుచేస్తున్న ఇద్దరు స్వర్ణకారుల దగ్గరనుంచి 104 గ్రాముల బంగారం స్వాధీనం చేసుకున్నారు.

ఇటీవల సెంట్రల్ ఎక్సైజు కలెక్టర్ శ్రీ ఆర్. సి. మెహిరా స్వర్ణకారుల వ్యాపారుల సమావేశం ఏర్పాటుచేసి, బంగారం విషయంపై జారీ చెయ్యబడిన ఆర్డినెన్సుఉద్దేశాన్నిదానిఆవశ్యకతను గురించి తెలియజేశారు.

నిన్న ఈ జిల్లాలోని దుకాణాలలోవున్న నగలను లెక్కచూసుకొని వెళ్ళారు.

ఖమ్మం మునిసిపాలిటీ

8, 12 వార్డుల ఎన్నిక చెల్లనేరదని జడ్జి తీర్పు

ఖమ్మం, ఫిబ్రవరి, 10:— ఖమ్మం మునిసిపాలిటీ 8 వ వార్డుకు 12 వ వార్డుకు వరుసగా ఎన్నుకోబడిన శ్రీయుతులు కస్తూరి గోపాలం, బి. రాములు ఎన్నిక చెల్లనేరదని ఖమ్మం జిల్లా జడ్జి తీర్పు చెప్పారు.

శ్రీయుతులు ఎ. బాలకృష్ణ, బి. లక్ష్మణరావు దాఖలు చేసిన ఎన్నిక పిటిషన్‌ను జడ్జి విచారించి పైని పేర్కొన్న విధంగా తీర్పు చెప్పారు.

చైనీస్‌నుండి తవాంగ్ విహారం వస్తువులను కాపాడిన మోంపా ప్రజలు

షిలాంగ్, ఫిబ్రవరి 10:— తవాంగ్‌లోని బౌద్ధ విహారానికి చెందిన కొన్ని అమూల్యమైన వస్తువులను మోంపా తెగవారు చైనీస్‌నుండి రక్షించారు. చైనీస్ సైన్యం తవాంగ్‌ను సమీపించి నప్పటినుండి బౌద్ధవిహారాన్ని లామాలు వదలిపెట్టి వెళ్లిపోయారు.

ఆ సందర్భంలో సమీపంలోవున్న మోంపా ప్రజలు బౌద్ధ విహారంలోని విలువైన వస్తువును శత్రువుల చేతులో పడకుండా దాచిపెట్టారు. చైనీస్ ఎంత భయపెట్టినప్పటికీ మోంపా గ్రామీణులు దాచిపెట్టిన వస్తువు గురించి వెల్లడించలేదు.

శీతనపల్లిలో గ్రంథాలయ వార్షికోత్సవం

శీతనపల్లి, ఫిబ్రవరి 5:— కైకలూరు పంచాయితీ సమితిలోని శీతనపల్లి గ్రామంలో గత వారంలో గ్రంథాలయ వార్షికోత్సవం జరిగింది పతాకావిష్కరణ శీతనపల్లి పంచాయితీ అధ్యక్షుడు శ్రీ కాజ వెంకట రత్నం గావించారు. గ్రామ ప్రజలు స్వచ్ఛంద దళాలను రక్షణ కార్మిక బ్యాంకులోను చేర్చబడ్డారు. గ్రామస్థులంతా దేశరక్షణకై ప్రతిజ్ఞ తీసుకున్నారు. రాత్రి కార్యక్రమంలో కైకలూరు సమితి బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసర్ శ్రీ కె. సుబ్రహ్మణ్యేశ్వరరావు శీతనపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టరు రామకృష్ణంరాజు మరి కొందరు ఉపన్యసించారు తరువాత యువజనసంఘ సభ్యులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు "దొంగ" నాటకం ప్రదర్శించారు.

తూర్పుగోదావరి జిల్లా గడ్డెంపల్లిలో ఇటీవల గాంధీజీ విగ్రహం సరసన ప్రతిష్ఠించబడిన స్వర్గీయ శ్రీ ఎమ్. పళ్ళంరాజు శిలావిగ్రహాన్ని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ఆవిష్కరించారు

రామచంద్రపురం విద్యుత్ కర్మాగారం

రాష్ట్రప్రభుత్వం నిర్దిష్టంగా ఒక ప్రకటన చేయాలని కమ్యూనిస్టు నాయకుని విజ్ఞప్తి

హైదరాబాద్, ఫిబ్రవరి 10:— రామచంద్రపురం వద్ద నిర్మించనున్న భారీ విద్యుత్ కర్మాగారం విషయంలో అనేక విధాలైన విభిన్న ప్రకటనలు వెలువడుతున్నందున రాష్ట్రప్రభుత్వం వివరంగా ఒక ప్రకటన చేయాలని, కమ్యూనిస్టు నాయకుడు శ్రీ ఎస్. సత్యనారాయణ రెడ్డి నిన ఒక ప్రకటన చేశారు.

కైకలూరు సమితి సిబ్బందివసతి గృహ శంకుస్థాపన

చావైకలూరు, ఫిబ్రవరి 7:— కృష్ణాజిల్లా కలెక్టరు శ్రీ ఎస్. ఎ. కరీంకు ఐ. ఎ. ఎస్. బిరుదు ప్రదానం గావించిన సందర్భంలో కైకలూరు పంచాయితీ సమితి అధ్యక్షులు శ్రీ నంబూరి వెంకటనరసింహరాజు సమితికార్యాలయంలో తేనీటి విందు ఏర్పాటుచేశారు.

కలెక్టరు శ్రీకరీం సమితి సిబ్బంది వసతిగృహాలకు శంకుస్థాపన కావించారు. సభకు స్థానికశాసనసభ్యులు శ్రీ కమ్మిల అప్పారావు అధ్యక్షత వహించారు. సభకు సమితిలోగల వివిధగ్రామ పంచాయితీ అధ్యక్షులందరు తాము వసూలుచేసిన రక్షణనిధిని కలెక్టర్‌కు సమర్పించారు. శ్రీకమ్మిల అప్పారావు దేశ పరిస్థితిని గూర్చి రక్షణనిధి వసూళ్ళ అవసరాన్ని గూర్చి ముచ్చటించారు. మరికొందరుకూడా మాట్లాడారు. కలెక్టరు దేశరక్షణకై రక్షణనిధి ఆవశ్యకతను గూర్చి చెప్పారు. సమితి అధ్యక్షులు శ్రీ నంబూరి వెంకట నరసింహరాజు వందనసమర్పణచేశారు. సమితి సభ్యులు తాము రక్షణనిధి నిమిత్తం వసూలుచేసిన రూ. 10,183—16 న.పై. లు కలెక్టరుకు సమర్పించారు.

ఖమ్మంతహసీల్దారు కార్యాలయంలో పనుల జాప్యం

ఖమ్మం, ఫిబ్రవరి 8:— ఖమ్మం తహసీల్దార్ కార్యాలయంలో పనుల జాప్యం రోజుల తరబడి జరుగుతున్నట్లు, దూరప్రాంతాలనుంచి వచ్చే రైతులు తమ పనులు విచారింప బడడంలో జాప్యం కలుగుటవలన ఎంతో నిరాశకు గురికావలసి వస్తున్నట్లు తెలుస్తున్నది. కార్యాలయంలో అందజేయబడిన మహజర్లు కాలపరిమితి లేకుండా అధికారి దృష్టిలోకి రాకపోవడం, విచిత్రంగా వున్నదని ప్రజలు భావిస్తున్నారు. (మ. వి.)

'మంగళగిరిని యాత్రాకేంద్రంగా అభివృద్ధిచేయాలి'

మంగళగిరి, ఫిబ్రవరి 7:— కేంద్ర రక్షణ పరికరాల ఉత్పత్తిశాఖా మాత్యులు శ్రీ కె. రఘురామయ్య మంగళగిరి శ్రీలక్ష్మీ నరసింహస్వామి దేవాలయానికి వచ్చినపుడు ఎర్కింగే జిన్నింగ్ ల యూనియన్ అధ్యక్షులు శ్రీ యం. ఏ. కర్మ మెమోరాండం సమర్పించారు. మంగళాద్రి క్షేత్రాన్ని భారత యాత్రా కేంద్రంగా ప్రభుత్వం అభివృద్ధి చెయ్యాలని వారు కోరారు.

దొంగిలించిన టెలిగ్రాఫ్ తీగెలతో ఒకని అరెస్టు

మంగళగిరి, ఫిబ్రవరి తాడేపల్లి ప్రాంతాలలో టెలిగ్రాఫ్, రాగితీగెలు దొంగిలిస్తున్న ఒకనిని కృష్ణాజిల్లా తాడేపల్లి పోలీసు సబిన్‌స్పెక్టర్ జనాబ్ అబ్దుల్ రవూఫ, దొంగసొత్తుతో సహా అరెస్టు చేశారు (మ వి)

అనకాపల్లిలో జనవరి 26 రిపబ్లిక్ దినోత్సవ సందర్భంలో కాంగ్రెస్ ఆఫీసులో జాతీయ పతాకం, యువజన కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి శ్రీ వై. నమశ్శివాయ ఎగురవేశారు. పట్టణ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ ఉప్పల శ్రీరామమూర్తి చైనా దురాక్రమణను ఖండించుచు పుపన్యసించినారు. కాంగ్రెస్ పెద్దలు పిన్నలు పలువురు సభలో పాల్గొన్నారు. ఆఫీసు యిన్‌చార్జి శ్రీ వేల్పూరి రామారావు వందన సమర్పణ చేసినారు.

దర్శిలో స్వచ్ఛంద సేవాదళ శిబిరం

దరిశి, ఫిబ్రవరి 9:— నెల్లూరుజిల్లా దరిశి సమితిలోని గ్రామీణ స్వచ్ఛంద సేవాదళపతుల శిక్షణ శిబిర ప్రారంభోత్సవముదరిశిలో నిన్న సమితి అధ్యక్షులు శ్రీ రావిపాటి మహానందంచేజరుప బడినది.

బ్లాకుడెవలప్‌మెంటు ఆఫీసరు శ్రీ కంఠం నరసింహారావు స్వాగతవచనాల అధ్యక్షులు శ్రీ మహానంద మాట్లాడుతూ దేశంలో ఏర్పడిన అవాంతర పరిస్థితుల నెదుర్కొనుటకు ఎవరికి వారు శ్రద్ధవహించి దేశాన్ని రక్షించుకొనుటకు నడుములు బిగించాలని స్వచ్ఛంద సేవాదళములో చేరి శిక్షణపొంది, గ్రామంలోని యువకులందరిని క్రమశిక్షణగల యోధులుగా తయారుచేయాలనీ, దేశద్రోహులు,తిండిదొంగలు, అధికలాభార్జనపరులఆటలు సాగనివ్వకుండా పిడప కనిపెట్టాలని పుద్బోధించిరి.

తర్వాత దర్శి సబ్‌యిన్‌స్పెక్టరు శ్రీ ఆంజనేయులు నాయుడు క్రమశిక్షణగురించి తెల్పిరి.

వివిధ పంచాయితీలనుండి వచ్చిన దళపతులు అమితోత్సాహంతో ప్రతిరోజు డ్రిల్లు, వివిధ విషయాలపై పువ్యాసాలు వినుట, సంగీతగోష్ఠి, కార్యక్రమాలలో పాల్గొంటున్నారు.

విజయవాడ ప్రయివేటు ఉపాధ్యాయ సంఘానికి కార్యవర్గం

విజయవాడ, ఫిబ్రవరి 7:—విజయవాడప్రయివేటు ఉపాధ్యాయసంఘ కార్యవర్గం సర్వసభ్యసమావేశం గతవారంలో సంఘాధ్యక్షులు శ్రీ కప్పగంతుల సత్యనారాయణ అధ్యక్షతన జరిగింది.

జాతీయ రక్షణనిధికి మంత్రి శ్రీ సంజీవరెడ్డి సంఘము రు. 116— సమర్పించినందుకు సభ్యులందరు ఆమోదించడమైనది. తరువాత దిగువ పేర్కొన్నసభ్యులతో కార్యవర్గం ఎన్నుకోబడింది.: అధ్యక్షులు శ్రీ జొన్నలగడ్డ వేణుగోపాలరావు ఉపాధ్యక్షులు: శ్రీ జోస్యుల మహంకాళిశాస్త్రి ., శ్రీ చల్లపల్లి రాజేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి: శ్రీ ఎస్. పి. రామానుజస్వామి, సహాయ కార్యదర్శి:శ్రీ తాడిపర్తి వెంకటేశ్వర్లు, శ్రీ పి. కుమారస్వామి, కోశాధ్యక్షులు: శ్రీ గొట్టిపాటి బసవభాస్కరరావు, పదిమంది సభ్యులు.

గుంటూరుజిల్లా గ్రంథాలయ సంఘానికి కార్యవర్గం

గుంటూరు, ఫిబ్రవరి 7:— ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ గుంటూరుజిల్లా శాఖ సర్వసభ్యసమావేశం ఇటీవల శ్రీ సరస్వతీ గ్రంథాలయమునందు శ్రీ జాస్తి వెంకట నరసయ్య అధ్యక్షతన జరిగింది. నూతన సంవత్సరమునకు కార్యనిర్వాహకసమితికి ఎన్నికలు జరిగాయి.

అధ్యక్షులు:శ్రీ అడుసుమిల్లి శ్రీనివాసరావుఉపాధ్యక్షులుశ్రీ జాస్తి వెంకట నరసయ్య, చావలి కోటేశ్వరరావు ప్రధానకార్యదర్శి, శ్రీత్రిపురమల్లు లక్ష్మయ్యగుప్త సహాయ కార్యదర్శి: శ్రీ కొలిసెట్టి సుబ్రహ్మణ్యం. సభ్యులు శ్రీయుతులు వావిలాల గోపాల కృష్ణయ్య(యం. యల్. ఏ) నాగినేని వెంకయ్య, వమ్మి వెంకటరమణారెడ్డి, గుంటుపల్లి జ్వాలా నరసింహారావు మరి, ఆరుగురుని కోఆప్ చేసుకొనుటకు అధికారము యివ్వడమయినది.

సమావేశములో ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ పాతూరి నాగభూషణంకూడా పాల్గొన్నారు.

గ్రంథాలయ చట్టం, దాని స్వరూపము,గ్రంథాలయోద్యమ వ్యాప్తిని గురించి, స్వర్ణోత్సవ సంచికను గురించి శ్రీయుతులు వావిలాల గోపాలకృష్ణయ్య, పాతూరి నాగభూషణం,నమ్మాళ్వారు వెంకయ్య, లక్ష్మయ్యగుప్త మాట్లాడారు.

మంగళగిరిలో విశ్వకర్మ జయంతి

మంగళగిరి, ఫిబ్రవరి 7:—శ్రీ విశ్వకర్మజయంతి వార్షికోత్సవం,శ్రీతుళ్ళూరు బసవాచార్యులు అధ్యక్షతను నిన్న యిచ్చట జరుపబడింది.

తెనాలి చంద్రాచార్యులు "శిల్పు లందరు వృత్తులు లేక బాధలు పడుతున్నారు. మనమంతా కలిసి సంఘం స్థాపించుకొని దానిద్వారా ప్రభుత్వ సహకారంత వృత్తి కళాశాలను స్థాపించుకొనీ పనులు చేసుకొంటూ దేశ రక్షణకు తగు సహాయము చేయాలి" అని చెప్పారు.

శ్రీ యింకొల్లు కోటయ్యా చార్యులు వందన సమర్పణ చేశారు. (మ.వి)

బంగారు కంట్రోలు నిబంధనలు

సడలింపు అవసరమని చిలకలపూడిసభ అభ్యర్థన

బందరు, ఫిబ్రవరి 8 — 'గోల్డు కంట్రోలు నిబంధనలు ఇమిటేషన్‌నగల పరిశ్రమకు తీరని అవరోధాలు కల్పిస్తున్నవి. పరిశ్రమ అభివృద్ధికి అనుకూలంగా సదరు కంట్రోలు నిబంధనలుసర్దుబాటుచేసినయెడల ఇమిటేషన్ వ్యాపారం అభివృద్ధి చెందుతూ కేంద్రప్రభుత్వము ఆశించిన దానికి దోహదంగా బంగారువాడకం తగ్గటానికి అవకాశం ఏర్పడగలదు.'' అని ఈ నెల 4 న చిలకలపూడిలో జరిగిన ఇమిటేషన్ నగల వుత్పత్తిదారుల, వ్యాపారుల మహాసభ తీర్మానించింది.

ఈ విషయమై గోల్డు కంట్రోలుబోర్డుతో డెప్యుటేషన్ ద్వారాను, ఉత్తర ప్రత్యుత్తరాల ద్వారాను సంబంధం ఏర్పరచుకొని సమస్య ఇమిటేషన్ నగల ఉత్పత్తిదారులకు అనుకూలంగా పరిష్కార మయేట్లు కృషి సల్పుటకు శ్రీ తోట వెంకట శేషగిరిరావు అధ్యక తను కార్యాచరణ సంఘాన్ని ఎన్నుకొన్నారు

భారతీయ సంస్కృతి ఘనత

గుర్తించవలసిందిగా తాడికొండ విద్యార్థుల సభలో హితవు

తాడికొండ, ఫిబ్రవరి 8:—"వీర శివాజి,వీర రాణాప్రతాప్, వీర కృష్ణదేవరాయలవలె, భావి భారత పౌరులుగా, మీరు భారతావనిని తీర్చిదిద్దగల ధీశాలురు కాగలరని, మీవ్యాయామప్రదర్శనవల్ల తేటతెల్లమైంది''. అని యిచట ఉన్నత పాఠశాల 17 వ సారస్వత సంఘ వార్షికోత్సవసందర్భంలో జరిగినసభ "కరుణశ్రీ" జంధ్యాల పాపయ్యశాస్త్రి విద్యార్థులనుద్దేశించి ప్రబోధించారు.

సభకు గుంటూరు ఏ. సి. కళాశాల ప్రిన్సిపాల్ డా: జె. బి. విలియమ్సు అధ్యక్షత వహించారు.

పాఠశాల నివేదికను, ప్రధానోపాధ్యాయులు శ్రీ కె. వి. సుబ్బయ్యచదివారు. సారస్వత సంఘ నివేదికను శ్రీ వంగల శ్రీరామ అవధాని సమర్పించారు. అధ్యక్షులుతమ ప్రారంభోపన్యాసంలో, ఈ పాఠశాల ఉన్నతాశయములకు నెలవై, పెంపొందుచున్న దన్నారు.

"కరుణశ్రీ" ఆదర్శవిద్యార్థుల కుండదగిన నవ లక్షణములను సోదాహరణముగా వివరించి భారత సంస్కృతిని విడనాడి, భారతీయుల నవ్య తపరచవద్దని, హితవుచెప్పి, శకుంతల సంతానమగు భరతునివలె, సింహకిశోరములు కాగలరని, విద్యార్థులను ఆశీర్వదించారు.

డాక్టర్ పర్చూరి వీరయ్యచౌదరి, పాఠశాల ఉపాధ్యక్షురాలు శ్రీమతి అడుసుమిల్లి యశోదమ్మ చిత్రపటాన్ని ఆవిష్కరించి, పలువిధ రోగములలో, తమ వైద్యానుభవం చెప్పారు. "ఉబ్బస" వ్యాధి నివారణౌషధుల, కనిపెట్టి దీనిపై యిప్పటికి 80 శాతం సత్ఫలితముల సాధించ గలిగితిమని చెప్పారు.

శ్రీ మొవ్వా చంద్రశేఖరరావు, ఉన్నత పాఠశాలలో "దానరత్న" విశ్రాంతిభవనానికి ప్రారంభోత్సవంచేశారు. పాఠశాల కార్యదర్శి శ్రీ గోగినేని కనకయ్య విద్యార్థులు క్రమశిక్షణపొంది, యావద్భారతావనిలో కీర్తిగడింతురని, తమఆశాభావాన్ని ప్రకటించారు.

ఆటలలో గెలుపొందిన, వారికి శ్రీమతిఅడుసుమిల్లి యశోదమ్మ బహుమతులు పంచారు. శ్రీ తుమ్మల సుబ్బారెడ్డి వందనసమర్పణ చేశారు. వైజ్ఞానిక ప్రదర్శనల అనంతరం, బాలికలు శ్రీకృష్ణరాయబార నాటకం ప్రదర్శించారు. (వ్యా.వి)

'దేశాన్ని సైనికబల సంపన్నం చేయాలి'

రాజమండ్రి శిక్షణ శిబిరం ప్రారంభోత్సవంలో ప్రబోధం

రాజమండ్రి, ఫిబ్రవరి 8:—భారత్ సేవక్ సమాజ్, రాజమండ్రిశాఖ ఆధ్వర్యాన సమాచార కేంద్రం, ప్రచారక శిక్షణ శిబిరం నిన్న ప్రారంభించ బడ్డాయి. ఇవి పౌరులకు రక్షణ విషయాలలో శిక్షణనిచ్చే నిమిత్తం ఏర్పాటు చేయబడ్డాయి.

ఈ సందర్భంగా జరిగిన సభకు మునిసిపల్ చైర్మన్ శ్రీ నిడమర్తి వెంకట నరసింహం అధ్యక్షత వహిస్తూ రాజమండ్రి పౌరులు దేశరక్షణ విషయాలలో తమ పరిజ్ఞానాన్ని పెంపొందించుకోడంలో ఈ కేంద్రాన్ని పరిపూర్ణంగా వినియోగించు కోవలసినదిగా కోరారు.

శిక్షణ శిబిరానికి, సమాచార కేంద్రానికీ ప్రారంభోత్సవంచేస్తూ శ్రీ అవసరాల రామారావు మన దేశాన్ని సైనికంగా పూర్తిగా బలపరుచుకోవాలంటే మన నాయకులు తలుస్తున్నట్లు రోజుకు కోటి రూపాయలు చాలవని, పద్దెనిమిది వందల ఎనభైకోట్ల రూపాయల మేరకు పన్ను వసూలు చేస్తూ, ఏటా పరిపాలనావ్యయాన్ని కేంద్రమూ, రాష్ట్రాలూ వెయ్యికోట్ల రూపాయలకు పరిమితం చేసి మిగతా ఎనిమిదివందల ఎనభైకోట్లు రూపాయలూ రక్షణక్రింద ఖర్చుపెట్టాలనీ, ప్రత్యేక హిమాలయన్ సైన్యం ఏర్పడాలనికోరారు.

శ్రీ దామెర్ల వెంకట్రావు మనం బలమైన జాతిగా పరిఢవిల్లకపోతే భగవంతుడైనా మనకు సాయం చెయ్యలేడనీ, మన ఆధ్యాత్మిక నైతిక బలంతోపాటు సైనికబలంకూడా పెంచు న్నామంటే, ఏ ఇతరదేశపు ఆపేక్ష మనకు వుండ దన్నారు.

శ్రీ మానా ప్రగడ శేషశాయి జాతీయ ప్రబోధ గీతాలు గానంచేశారు.

శ్రీ వి. వి. యల్. నరసింహారావు చాణక్య, ధృతరాష్ట్ర ప్రోక్తములైన రాజనీతిని వైహావైదేశిక, దేశీయ రాజనీతితో పోలుస్తూ ప్రసంగించారు.

శిక్షార్థులకు శ్రీ దశిక సూర్యప్రకాశరావు "ఆత్యయికపరిస్థితులు—భగవద్గీత" విషయంపైన, శ్రీ చంద్రుపట్ల హనుమంతరావు గాంధితత్త్వం గురించి, శ్రీ దామెర్ల వెంకట్రావు "మనచరిత్ర—దాని వెనుకనున్న రాజకీయాలు. గుణపాఠాలు గురించి,శ్రీ క్రొవ్విడి లింగరాజు "వర్తమాన ఘటనాచక్రాన్ని" గురించి ప్రసంగించారు.

శిబిరంలో 35 మంది పాల్గొంటున్నారు. ప్రతి శని, ఆది, గురువారాలు శిక్షణా తరగతులు నడుస్తాయి.

అమలాపురం పోలీసు అధికారికి వీడ్కోలు

అమలాపురం, ఫిబ్రవరి 7:—గతమూడేండ్లుగా ఇచ్చట పోలీసు అసిస్టెంటు సూపరింటెండెంటుగానున్న శ్రీ పాలకోడేటి జగన్మోహన్ విజయవాడ అసిస్టెంటు సూపరింటెండెంటుగా బదిలీఅయినారు. ఈ సందర్భమున అమలాపురం ఆఫీసర్లక్లబ్బువారును, యితర మిత్రులును వారి గౌరవార్థం టీపార్టీలు, విందులు చేసివారికి వీడ్కోలు యిచ్చారు.

శ్రీ జగన్మోహన్ యిచ్చటనున్న కాలములో తమ విధులనుబహుసమర్థముగను, న్యాయముగను నిర్వర్తించు కొన్నారని ప్రఖ్యాతి బడసిరి. ముఖ్యంగా గత జనరల్ ఎన్నికలలోను, కాలేజీ విద్యార్థుల సమ్మెలలోను, ఎట్టిఒడుదుడుకులకును అవకాశమీయకుండా, క్లిష్ట సమయములలో గూడ బహు శాంతముగను, నిదానముగను, పరిస్థితుల నెదుర్కొనగలుగుట వీరిలో మెచ్చుకోదగ్గ విషయం.



పూవు మీ అదృష్టం చెప్పగలదు

మీ భవిష్యత్తులో ఏమి జరుగబోతున్నదీన్నీ, మీ సరియైన చర్యను టరించీన్నీ మీరు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టుకార్డు పైన మీరు ఒక పుష్పము పేరున్నూ, మీరు వ్రాయు తేదీ, పూర్తి వివరములున్నూ, మీ సరియైన చిరునామాయున్నూ వెంటనే వ్రాసి పంపండి. జ్యోతిష శాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి మీరు కార్డు వ్రాసిన తేదీ లగాయతు 12 మాసముల లోని మీయొక్క అదృష్టము, లాభ నష్టములు, జీవిత మార్గము, ఏ వ్యవహారములో మీకు జయము కలుగునో, ఉద్యోగం విషయంలో మంచిచెడ్డలు, మార్పులు, ఆరోగ్య విషయము, పరదేశగమనము, తీర్థ యాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, విధి విశేషములు, లాటరీ, ఆకస్మాత్తు ద్రవ్యలాభము మొదలగువానిని గురించి స్పష్టముగా మావారిగా వ్రాసి రు. 1-25 న. పై. లకు మాత్రము వి. పి. గా పంపగలము. (వి. పి. చార్జీలు ప్రత్యేకం. దుష్ట గ్రహము లేనైనా వున్న శాంతివిధానం తెలుపగలము. వివరములు మాపూచీపైన పంపబడును. మాకు గోప్యం తృప్తిగా లేని ఎడల పైకం వాపసు. ఒకసారి పరీక్షించండి. అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

Pt. Dev Dutt Shastri, Raj Jyotish (AV): JULLUNDUR CITY.

కోర్స్ ధర్మమా అని

Kores..

ఫౌంటెన్‌పెన్ సిరాలో నాణ్య మిక్కిలి ఉత్తమమైనది లభించినది

కోర్స్ సంస్థ తయారీ అన్నిటికీ నిష్ఠంగా ఉండే పరిశోధన, నాణ్యతాపరీక్ష ఈ ఫౌంటెన్‌పెన్ సిరా యొక్క మేటివినితనానికి దోహదమైనవి. ఇది గడ్డ కట్టదు, కడగదగినది. ఎరుపు, నీలం, ఆకుపచ్చ రంగులలో దొరుకుతున్నది

కోర్స్ (ఇండియా) లిమిటెడ్.

ఉత్పత్తిదార్లు:

కార్బన్ పేపర్లు, టైప్‌రైటర్ రిబ్బన్లు, "డ్రై ప్రెస్" స్టెన్సిళ్ళు, డూప్లికేటింగ్ సిరాలు, స్టాంప్ పాడ్‌లు, సిరాబిళ్ళలు, స్పేర్లు. బొంబాయి: 18

D/K3



ఖర్చు తక్కువతో తిరిగేది...



డిజైనులో అందమై, నిశ్శబ్దంగా తిరుగుతూ గణేష్ డిలైట్ ఫానులు తక్కువ ఖర్చుతో ఎట్టి ఒడుదుడుకులు లేకుండా ఏళ్ళ తరబడి బాగా తిరుగుతాయి. గణేష్ ఫాన్ బ్లేడ్ ప్రతీది కూడా అత్యధికంగా గాలి కలిగించడానికి శాస్త్ర సమ్మత పైస కోణంలో తగిలించబడనది.

గణేష్ డిలైట్ ఫాన్స్,

గణేష్ ఫ్లోర్‌మిల్స్ కంపెనీ లిమిటెడ్, 64 65 నజాఫ్‌గర్ రోడ్. న్యూఢిల్లీ-15

మద్రాసు డిపో: నం 2 తంబుచెట్టివీధి (ఫోన్ 21680)

విజయవాడ డిపో: సామారంగం చౌక్

ఆంధ్రప్రదేశ్‌కు సోల్ ఏజంట్లు

మధురై సౌత్ ఇండియా కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్ విజయవాడ అండ్ సికింద్రాబాద్.

ఆకాశవాణి వినటానికి మీ ఫిలిప్స్ డీలరువద్దకు వెళ్ళండి



వదంతులను వినకండి ధైర్యమును బలపరచండి

SWTPHR 57

దేశపు ప్రస్తుత క్లిష్ట సమయంలో పరిస్థితుల వాస్తవిక వృత్తాంతము వెంట వెంటనే తెలుసుకోటానికి ప్రతివారు తహతహలాడుతూంటారు. కాబట్టే, ఆకాశవాణి వార్తల ప్రసారం తరచుగా ఏర్పరిచింది. ఆకాశవాణి వలన అందజేయబడు వార్తలు, తదితర ప్రోగ్రాములు వినటానికి ఎవరైనాసరే ఫిలిప్స్ డీలర్ల షాపుకు రావచ్చును.

మునుపటికంటె ఎక్కువగా ప్రస్తుతం మీకు రేడియో అవసరం. సదా మీ స్నేహపాత్రుడగు ఫిలిప్స్ డీలరు మీకు సేవనిచ్చుటకు ఎల్లప్పుడు సిద్ధముగా నున్నారు.

PHILIPS ఫిలిప్స రేడియో

అధికారం పొందిన ఫిలిప్స్ రేడియో వర్తకులు

ఆంధ్ర

చంద్రమోహన్ అండ కొ, ట్రంక్‌రోడ్డు, కడప.
సినీ ఆర్ట్ ఎంటర్ ప్రైజెస్.
రేడియో డీలర్లు, మదనపల్లి.
సిటీ ఎంపోరియం,
రేడియో డీలర్లు, తణుకు (ప. గో. జిల్లా)

కె. యస్. కొసిగి అండ్ సన్స్
చౌక్ బజార్. కర్నూలు.
మాడరన్ ఆటో స్టోర్సు, కాన్వెంట్ వీధి. విజయవాడ.
వైజాగ్ రేడియో కంపెనీ,
మెయిన్ రోడ్డు, విశాఖపట్నం.

సాయినాథన్ అండ్ కో, ట్రంక్‌రోడ్డు, నెల్లూరు.
వాసవి జనరల్ ట్రేడర్సు,
పోస్టు బాక్సు నెం. 22, తిమ్మంచర్ల (పి.ఒ) గుంతకల్లు.
విజయ అండ్ కో,
మెయిన్ రోడ్డు, గుంటూరు.

నేషనల్ సౌండ్ ఇంజనీరింగ్ వర్క్సు, మెయిన్ రోడ్డు, కాకినాడ.

Printed and Published by S V SWAMY B.A. on behalf of Andhra Prabha Ltd., and Printed at Andhra Prabha Press and Published at Vijayawada-2. Editor: NEELAMRAJU VENKATASESHAIAH.

Regd. No. A4

ఉదయం THE LARGEST CIRCULATED TELUGU DAILY

VIJAYAWADA. ANDHRA PRABHA,

కె. వోర్ గారి
ఆయుర్వేద
మహాభృంగరాజ తైలము
వెంట్రుకలను రాలనీయదు
మెదడుకు చల్లదనం కలిగించును

STATE REGIONAL LIBRARY
12 FEB 1963
A. P. GUNTUR

80/990

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA & CHITTOOR

సంపుటి: 28 సంచిక: 41 ★ విజయవాడ 12-2-1963 మంగళవారం ★ 6 పేజీలు వెల: 7 నయాపైసలు

మోటార్లతోపాటు మొదవులకూ లైట్లు

లండన్, ఫిబ్రవరి 11:— చీకటిలో...రాత్రిపూట...దీపాలులేని రోడ్లమీద తోలుకువేళ్ళే ఆవులకు ఇకపై, కార్లకు ఉన్నట్లు వెనుక, ముందు లైట్లు అమర్చాలని ఒక ఆంగ్ల న్యాయమూర్తి తీర్పు చెప్పారు. ఇటీవల ఒక మోటారు ఆలమందను ఢీకొన్న సందర్భంగా ఆ కేసులో తీర్పు ఇస్తూ శ్రీ క్లాడ్ డూపీన్ అనే న్యాయమూర్తి ఆవులకు లైట్లు లేకపోతే ప్రమాదం తప్పదన్నారు.

'శ్రీశైలం, పోచంపాడు ప్రాజెక్టులకు వెంటనే అనుమతి అవసరం'

హైదరాబాద్ కు శ్రీ హఫీజ్ మహమ్మద్ చర్చలకై వస్తున్న సందర్భంలో శ్రీ సంజీవరెడ్డి ఉద్ఘాటన

గుల్హాతీ కమిషన్ సయితం ఈ రెండు ప్రాజెక్టుల నిర్మాణానికి సమ్మతించినట్లు వెల్లడి

నదీజలాల వివాదంపై రాష్ట్రరాజధానిలో కేంద్ర ప్రతినిధివర్గం సంప్రతింపులు నేడే

(ఆంధ్రప్రభ విలేఖరి) హైదరాబాద్, ఫిబ్రవరి 11:— కృష్ణా గోదావరి జలాల వివాదంపై ఆంధ్రప్రదేశ్ వైఖరి సుస్పష్టమేనని, పోచంపాడు, శ్రీశైలం ప్రాజెక్టుల నిర్మాణానికి అనుమతిని సంపాదించడమే రాష్ట్రప్రభుత్వ ధ్యేయమని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి నేడు ప్రకటించారు.

కేంద్ర ఇరిగేషన్ మంత్రి హాఫీజ్ మహమ్మద్ ఇబ్రహీం రాక సందర్భంగా పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ నదీజలాల వివాదంపై రాష్ట్ర ప్రభుత్వం వైఖరి స్పష్టం చేయబడిందని ఇక ముందు మరొకసారికూడా చేయగలమని ముఖ్యమంత్రిఅన్నారు. పోచంపాడు, శ్రీశైలంప్రాజెక్టు లను గుల్హాతీకమిషన్ కూడా ఆమోదించిందని ఆయన తెలియజేశారు.

"ఇందులో చిక్కులేమీ లేవు. కాని నేను ఏదైనా చెప్పడానికి ముందుగా కేంద్రం వైఖరి ఏమిటో తెలుసుకోవడం మంచిది" అని అన్నారు శ్రీ సంజీవరెడ్డి.

ఈ ప్రకటనను వివరించ వలసిందని కోరగా, రాష్ట్ర ప్రభుత్వ వైఖరి ఏమిటో వివరించడానికి ముందు కేంద్ర మంత్రి అభిప్రాయం ఏమిటో తెలియదని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

ప్రశ్న: అత్యవసర పరిస్థితి కొనసాగుతుంత కాలం గుల్హాతీ కమిషన్ నివేదికను వాయిదావేసి, ఇప్పుడున్న ప్రాజెక్టుల నిర్మాణాన్ని ప్రారంభించడానికి అనుమతి యివ్వాలని కేంద్రానికి సూచిస్తారా?

శ్రీ సంజీవరెడ్డి: ఈ సూచన చేయడంలో ఇబ్బంది ఏమీ లేదు. కాని మొదట కేంద్రం అభిప్రాయం ఏమిటో తెలుసుకోవాలి. ఏది ఏమైనా దేశమంతటా ఒకటే అన్నది గుర్తుంచుకోవాలి. మైసూరు, మహారాష్ట్ర, మద్రాసు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలున్నా దేశం ఒక్కటే. మనం జాతీయ ప్రయోజనాలను విస్మరించరాదు.'

ప్రశ్న: 1951 ఒడంబడికలో చిన్నచిన్న సర్దుబాట్లు వుండగలవా?

శ్రీ సంజీవరెడ్డి: వీలయినంత వరకు సర్దుబాటు చేయడానికి గల అవకాశాలను మనం పరిశీలించాలి. నేను ఇంతకు ముందు చెప్పిన విధంగా మన వైఖరి ఏమిటో అందరకు తెలిసినదే. ఈ రెండు ప్రాజెక్టులకు వెంటనే అనుమతిని సంపాదించడం మన లక్ష్యం."

ఇరిగేషన్ మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి, పార్లమెంటు సభ్యుడు డాక్టర్ కె. యల్. రావు, చీఫ్ ఇంజనీర్ శ్రీ జి. నరసింహారావు గార్లతో ముఖ్యమంత్రి నేడు చర్చించారు.

రేపు కేంద్ర మంత్రితో చర్చలు ప్రారంభం అవుతాయి. ముఖ్యమంత్రి రేపు సాయంత్రం అనంతపురానికి బయలుదేరి వెడతారు.

ఫిబ్రవరి 13 వ తేదీన కేంద్ర మంత్రి, ఆయన వెంటవున్న ప్రతినిధులు మద్రాసుకు బయలుదేరి వెడతారు.

కేంద్ర ఇరిగేషన్ మంత్రి శ్రీ హాఫీజ్ మహమ్మద్ ఇబ్రహీం నేటి సాయంత్రం బెంగుళూరు నుండి యిక్కడకు వస్తారు. గుల్హాతీ కమిషన్ నివేదికపై ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డితోను, రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులతోను రెండు రోజులపాటు సంప్రతింపులు సాగిస్తారు.

శాంతియుత పరిష్కారానికి ఉభయ పక్షాల అభిలాష

విభేదా లున్నా తిరిగి చర్చలకు అంగీకరించడం మేదానికితార్కాణమని స్వరణ్ సింగ్ ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11:— కాశ్మీర్, దానికి సంబంధించిన ఇతర సమస్యలపై కరాచీలో ఇండో—పాక్ ప్రతినిధుల మధ్య జరిగిన సంభాషణలలో "ప్రధానమైన ఏవి చెప్పుకొనదగిన విభేదాలే" తల యెత్తినవని భారత ప్రతినిధివర్గ నాయకుడు సర్దార్ స్వరణ్ సింగ్ నేడు ఇక్కడ అన్నారు.

అయితే సమస్యా పరిష్కారానికి న్యాయ సమ్మతమైన, గౌరవప్రదమైన మార్గాన్ని సాధించడానికి వీలుగా ఈ విషయాలపై తిరిగి చర్చలు జరపడానికి ఉభయ పక్షాలవారు అంగీకరించారని ఆయన అన్నారు.

సర్దార్ స్వరణ్ సింగ్, ఆయనవెంట వెళ్లిన ప్రతినిధివర్గ సభ్యులు కరాచీనుంచి నేటి సాయంత్రమే ఇక్కడికి తిరిగి వచ్చారు.

పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ విభేదాలు ఉన్నప్పటికీ ఉభయపక్షాలవారు తిరిగి మరొకసారి సమావేశం కావడానికి అంగీకరించారంటే సమస్యను శాంతియుతంగాను, స్నేహభావంతోను పరిష్కరించుకొనడానికి గల అవకాశాలన్నిటిని తరచి చూడడానికి వారు కనపరుస్తున్న అభిలాష అవగతమవుతున్నదని సర్దార్ స్వరణ్ సింగ్ అన్నారు.

ఢిల్లీ సంభాషణలను ఎక్కడైతే వదలిపెట్టడం జరిగిందో కరాచీ సంభాషణలను అక్కడినుంచి ప్రారంభించామని ఆయన అన్నారు.

"వివాదగ్రస్తమైన కొన్ని అంశాలపై నిర్మొహమాటంగా చర్చలు జరపడానికి ఢిల్లీ సంభాషణలలో ఉభయపక్షాలవారు అంగీకరించిన సంగతి అందరికీ విదితమే" అని అన్నారు సర్దార్ స్వరణ్ సింగ్.

[మిగతా 6 వ కాలంలో]

హైదరాబాదుకు శ్రీ హఫీజ్ ప్రభృతుల ఆగమనం

హైదరాబాద్, ఫిబ్రవరి 11:— కేంద్ర ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి శాఖామంత్రి శ్రీ హాఫీజ్ మహమ్మద్ ఇబ్రహీం, స్టేట్ మంత్రి శ్రీ అలగేశన్, కేంద్ర జలవిద్యుత్ కమిషన్‌కు చెందిన ప్రతినిధులు నేడు బెంగుళూరునుంచి విమానంలో ఇక్కడకు వచ్చారు.

విమానాశ్రయం వద్ద వారికి రాష్ట్ర ఇరిగేషన్ మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి తదితర ఉద్యోగులు స్వాగతం చెప్పారు.

నదీజలాల వివాదంపై సంభాషణలు రేపు ప్రారంభం కాగలవని శ్రీ అలగేశన్ పత్రికా విలేఖరులకు తెలియజేశారు.

శ్రీ హాఫీజ్ మహమ్మద్ ఇబ్రహీం ఫిబ్రవరి 14 న మద్రాసు వెడతారు.

కొలంబో, ఫిబ్రవరి 11:— ఇండియా—చైనా సరిహద్దు వివాద పరిష్కారానికై కొలంబో సభ సూచించిన ప్రతిపాదనను ఉభయపక్షాలవారు సూత్రరీత్యా ఆమోదించారు కనుక సాధ్యమైనంత త్వరలోనే ఇరువురిని సంప్రతింపులకు సమాయత్తపర్చడం సాధ్యం కాగలదని సింహళ ప్రధాని శ్రీమతి సిరిమావో బండారనాయకే నేడు విశ్వాసం ప్రకటించారు.

'భారీ విద్యుత్పరికరాల కర్మాగారం విషయమై ఆందోళన తగదు'

రామచంద్రపురంలోనే అది తప్పక నెలకొల్పబడగలదని ప్రధాని నెహ్రూ హామీ

హైదరాబాద్, ఫిబ్రవరి 11:— రు. 25 కోట్ల వ్యయంతో రామచంద్రపురంలో నిర్మించదలచిన భారీ విద్యుత్పరికరాల కర్మాగారం అక్కడే నెలకొల్పడం జరుగుతుందనీ ఆ విషయంలో ఎట్టి ఆందోళనకు అగత్యం లేదని ప్రధాని శ్రీ నెహ్రూ హామీఇచ్చారు.

నేడు విలేఖరుల సమావేశంలో ఈ విషయం వెల్లడిస్తూ, ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి 60 మెగావాట్ల టర్బైన్ యంత్రాల తయారీకి సంబంధించిన ప్రాజెక్టు నివేదికను తయారుచేయడానికి చెక్ నిపుణులు అంగీకరించారని తెలియజేశారు. జలవిద్యుత్‌శాఖ నిపుణులు కూడా ఈ టర్బైన్ యంత్రాలు మిక్కిలి ప్రయోజనకరం కాగలవన్న విషయానికి అంగీకరించారని ముఖ్యమంత్రి వివరించారు.

'ఫిబ్రవరి 2 వ తేదీని కర్నూలు నుంచి ప్రధాని శ్రీ నెహ్రూకు నేను ఈ కర్మాగారం విషయమై ఒక జాబు వ్రాశాను. ప్రధానమంత్రి వెంటనే ఫిబ్రవరి 5 వ తేదీని నాకు జవాబు వ్రాశారు.

ఇంతవేగంగా జవాబు వ్రాయడం ఆంధ్రప్రదేశ్‌లోనే ఈ కర్మాగారం నెలకొల్పాలన్నవారి హృదయపూర్వక అభీష్టానికి నిదర్శనం' అని ముఖ్యమంత్రి వివరించారు.

ఇప్పుడు పరిస్థితులు మెరుగవుతున్నవనీ నవ్యమైన మార్గంలో నడ్డాయనీ ఇక ప్రమాదం లేదని శ్రీ సంజీవరెడ్డి వక్కాణించారు.

'పై విషయాల దృష్ట్యా ఫిబ్రవరి 14 వ తేదీని శ్రీ సి. సుబ్రహ్మణ్యం ఇక్కడకు వచ్చినపుడు ఆంధ్రప్రదేశ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్‌వారు జరుపదలచిన ప్రదర్శనలు విరమించుకాగలవ'ని ఆయన పేర్కొన్నారు.

'నేనైతే ఈ విషయంలో పూనుకుని తగు చర్యలు తీసుకుంటుండగా, ప్రధాని శ్రీ నెహ్రూ నాకు ప్రత్యక్షంగా హామీ యిచ్చిన తర్వాత కూడా యిట్టి ప్రదర్శనలు జరుపడంవల్ల నన్ను, అసలు లక్ష్యాన్నే కూడా బలహీన పరచడమే కాగలదు' అని శ్రీ సంజీవరెడ్డి స్పష్టీకరించారు.

మీరు
విలువనిచ్చేవాటి
రక్షణకై ఎక్కువగా
పొదుపు చెయ్యండి

ముఖ్యమంత్రిప్రభృతులతో జెక్ నిపుణుల చర్చలు

ప్రధాని హామీ ఫలితంగా 14 న జరప దలచిన ప్రదర్శనల నిలుపుదల

హైదరాబాద్, ఫిబ్రవరి 11:— రామచంద్రపురంవద్ద భారీ విద్యుత్పరికరాల ఫ్యాక్టరీని నెలకొల్పే విషయంలో శ్రీ జుకల్ నాయకత్వాన ముగ్గురు జెకోస్లొవేకియా నిపుణుల బృందం నేడిక్కడికి వచ్చి అందుకు సంబంధించిన వ్యవహారాలపై ముఖ్యమంత్రి శ్రీ ఎన్. సంజీవరెడ్డి, పరిశ్రమలమంత్రి డాక్టర్ ఎమ్.ఎన్. లక్ష్మీనరసయ్య, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం.పి. పాయ్‌లతో చర్చలు జరిపింది.

పరిశ్రమల మంత్రి డాక్టర్ లక్ష్మీ నరసయ్య నేటి సాయంత్రం ఇక్కడ 'ఆంధ్ర ప్రభ' విలేఖరికి ఈ సమాచారాన్ని అందజేశారు. ఆంధ్రప్రదేశ్‌లో భారీ విద్యుత్పరికరాల ఫ్యాక్టరీని నెలకొల్పే విషయంలో ఇహ ఇప్పుడు ఎట్టి భయాందోళనలు చెందవలసిన ఆగత్యంలేదని, ప్రధాని నెహ్రూ వద్దనుంచి వచ్చిన లేఖ ఈ విషయాన్ని విస్పష్టంగా తెలియజేస్తున్నదని ఆయన అన్నారు.

జెకొస్లొవేకియానిపుణులు రేపు ఉదయం భారీ విద్యుత్పరికరాల ఫ్యాక్టరీస్థలాన్ని సందర్శించి, అటుపైన విమానంలో బెంగుళూరు వెడతారు.

ఫ్యాక్టరీని నెలకొల్పడంపట్ల కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న వైఖరికి నిరసనగా, ఫిబ్రవరి 14 న తేదీన కేంద్ర భారీ పరిశ్రమల మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం ఇక్కడికి వచ్చినప్పుడు పెద్దపెట్టున ప్రదర్శనాలు ఇవ్వాలని హైదరాబాద్ పట్టణ ట్రేడ్‌యూనియన్ కౌన్సిల్ ఇంతకుముందు నిర్ణయించుకున్నది. అయితే మరింత ఎక్కువ ఉత్పాదక శక్తిగల 60 మెగావాట్ల టర్బైన్ యంత్రాలతో ఫ్యాక్టరీ రామచంద్రపురం వద్దనే నెలకొల్పబడగలదని ప్రధానమంత్రి ఇచ్చిన గట్టి హామీని ప్రాతిపదికగా చేసుకుని ముఖ్యమంత్రి చేసిన అభ్యర్థన ఫలితంగా ఇప్పుడు వారు ఎట్టి ప్రదర్శనలు జరుపరాదని నిశ్చయించుకున్నారు.

హైదరాబాద్ పట్టణ ట్రేడ్‌యూనియన్ కౌన్సిల్, ఒక అత్యవసరసమావేశాన్ని జరిపి పైవిధంగా నిర్ణయించేసింది. ఆంధ్రప్రదేశ్ ట్రేడ్‌యూనియన్ కౌన్సిల్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎన్. సత్యనారాయణరెడ్డి, ఫ్యాక్టరీ విషయంలో ఇప్పుడు వచ్చిన పరిణామాలను గురించి వివరించారు. ఫిబ్రవరి 14 న ఎట్టి ప్రదర్శనలు జరపవద్దని, అనుబంధ ట్రేడ్ యూనియన్ సంస్థ లన్నిటికీ ఆయన విజ్ఞప్తి చేశారు.

కాశ్మీర్‌పై కలకత్తాలో ఇండో-పాక్ మంత్రుల నాలుగవ సమావేశం

—స్వరణ్‌సింగ్-భుట్టో సంయుక్త ప్రకటన

కరాచీ, ఫిబ్రవరి 11:— కాశ్మీర్ సమస్యా పరిష్కారం నిమిత్తం ఇండియా - పాకిస్తాన్‌ల మధ్య మంత్రుల స్థాయిలో మార్చి 9 నుండి 12 వరకు నాలుగవ సమావేశం జరపడానికి అంగీకారం కుదిరింది.

కరాచీ సంప్రతింపుల అనంతరం భారత ప్రతినిధివర్గనాయకుడు శ్రీ స్వరణ్‌సింగ్, పాకిస్తాన్ ప్రతినిధివర్గనాయకుడు శ్రీ భుట్టో కలసి విడుదలచేసిన ప్రకటనలో ఈ విషయాన్ని తెలియచేశారు.

కాశ్మీర్ సమస్యా పరిష్కారానికి సంబంధించిన అనేక అంశాలను కూలంకషంగా ఉభయదేశాల ప్రతినిధులు పరిశీలించారని సంయుక్త ప్రకటనలో పేర్కొనబడింది. ఉభయ దేశాలమధ్య ఈ అంశాలపై పరస్పరం అభిప్రాయాలను తెలియజేయవలసిన అగత్యం కలదని రెండు దేశాల మంత్రులు అంగీకరించారు.

ఈ లక్ష్యంతోనే మార్చి 9 నుండి 12 వరకు కలకత్తాలో తిరిగి సంప్రతింపుల నిమిత్తం రావలసిందని శ్రీ భుట్టోను భారత ప్రతినిధివర్గ నాయకుడు సర్దార్ స్వరణ్‌సింగ్ ఆహ్వానించారు. శ్రీ భుట్టో ఈ ఆహ్వానాన్ని ఆమోదించారు.

కరాచీ సంప్రతింపుల అనంతరం వెలువడిన సంయుక్త ప్రకటన పూర్తి పాఠమిది:

"భారత పాకిస్తాన్ దేశాలు శాంతి యుతంగా స్నేహభావంతో కలసిమెలసి జీవించడానికి వీలుగా కాశ్మీర్ సమస్య, అందుకు సంబంధించిన సమస్యలను పరిష్కరించడానికి తిరిగి కృషి చేయాలని 1962 నవంబరు 29 వ తేదీన ప్రధాని నెహ్రూ ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ ప్రకటన చేశారు."

"ఈ నిర్ణయాన్ని అనుసరించి మొదట రావల్పిండిలోను, ఆ తరువాత ఢిల్లీలోను పాకిస్తాన్ పరిశ్రమల మంత్రి శ్రీ భుట్టో, భారత రైల్వే మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ సంప్రతింపులు సాగించారు. ఢిల్లీ సమావేశంలో ఫిబ్రవరి ప్రారంభంలో కరాచీలో సమావేశంకావాలని నిర్ణయించబడింది."

"శ్రీ స్వరణ్‌సింగ్ తన సలహాదారులతో కలసి ఫిబ్రవరి 7 వ తేదీన సంప్రతింపులు కొనసాగించడానికి కరాచీకి వచ్చారు."

"ఫిబ్రవరి 8 వ తేదీ ఉదయం మహమ్మదాలీ జిన్నా సమాధిపై శ్రీ స్వరణ్‌సింగ్ పుష్పగుచ్ఛాన్ని ఉంచారు. అనంతరం విదేశ వ్యవహారాలమంత్రి శ్రీ భుట్టోను సర్దార్‌స్వరణ్‌సింగ్ కలుసుకొన్నారు."

"ఫిబ్రవరి 8 వ తేదీ ఉదయం పాకిస్తాన్ స్టేట్ బ్యాంకు భవనంలో రెండుదేశాలమంత్రులు తమ సలహాదార్లతో కలసి అనేక సమావేశాలు జరిపారు. ఈ సమావేశాలలో కొన్ని సమయాల్లో సలహాదార్ల సహాయాన్ని మంత్రులు పొందారు. కాశ్మీర్ సమస్యా పరిష్కారానికి సంబంధించిన అనేక అంశాల పరిశీలనకు నిపుణులు సమావేశమై చర్చించారు."

"కాశ్మీర్ సమస్యపై తిరిగి పరస్పరం అభిప్రాయాలను తెలుసుకోవడం అవసరమని రెండు దేశాల మంత్రులు అంగీకరించారు. దీనిని అనుసరించి కలకత్తాలో మార్చి 9 నుంచి 12 వరకు తిరిగి సంప్రతింపులు సాగించడానికి రావలసిందని శ్రీ భుట్టోను సర్దార్‌స్వరణ్‌సింగ్ ఆహ్వానించారు. ఈ ఆహ్వానాన్ని శ్రీ భుట్టో ఆమోదించారు."

ఢిల్లీకి స్వరణ్‌సింగ్ రాక

కరాచీ, ఫిబ్రవరి 11:— కరాచీలో మూడు సార్లు ఇండియా పాకిస్తాన్‌ల మధ్య మంత్రుల స్థాయిలో జరిగిన సమావేశంలో పాల్గొని నేటి ఉదయం భారత రైల్వే మంత్రి సర్దార్ స్వరణ్ సింగ్, ఆయన అనుచరులు ఢిల్లీకి వచ్చారు. వీరందరు కరాచీనుంచిడకోటావిమానంలో ఢిల్లీకి వచ్చారు. కరాచీవిమానాశ్రయంలో పాకిస్తాన్ విదేశాంగమంత్రి శ్రీ భుట్టో, భారత ప్రతినిధివర్గానికి వీడ్కోలు చెప్పారు. కరాచీ విమానాశ్రయంలో వీడ్కోలు చెప్పినవారిలో భారత హైకమిషనర్ శ్రీ జి.పార్థసారథి, పాకిస్తాన్ విదేశాంగశాఖ కార్యదర్శి దహ్లవీ, బ్రిటిష్ హైకమిషనర్ సర్ మారిస్ జేమ్స్ వున్నారు.

నాల్గవ సమావేశం తేదీలలో మార్పు సంభవం

కరాచీ, ఫిబ్రవరి 11:— కాశ్మీర్ సమస్యపై ఇండో—పాకిస్తాన్ ప్రతినిధుల మధ్య నాల్గవ ఘట్టం సంభాషణలకు సంబంధించి నేడు ప్రకటించిన తేదీలలోను, సమావేశస్థలం విషయంలోను మార్పు జరుగవచ్చునని భావించడానికి అవకాశం లేకపోలేదు.

నాల్గవ సమావేశాన్ని మార్చి 9 నుంచి 12 వరకు జరపడానికి నిర్ణయించారు. కాని కలకత్తాలో హోలీ పండుగ ఆరోజులలోనే జరుగుతుంది.

సర్దార్ స్వరణ్‌సింగ్‌కు ఈ విషయం గుర్తుకు తేగా అట్టి సందర్భంలో తనే దక్కాకు రాగలనని శ్రీ భుట్టో చమత్కారంలో ఆ యన అన్నారు.

దీన్నిబట్టి అవసరమైతే సమావేశం తేదీలలోను, స్థలం విషయంలోను మార్పులు జరుగవచ్చు.

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11:— 1963—1973 సంవత్సరాలలో "భారతీయ వ్యవసాయం భవిష్యత్తు" అనే విషయంపై ఇక్కడ జరుగనున్న ఆరు రోజుల గోష్ఠిలో 30 మంది ప్రముఖ వ్యవసాయ శాస్త్రజ్ఞులు పాల్గొంటారు.

(1 వ కాలం తరువాయి)

ఉభయపక్షాలవారు తమ తమ ప్రభుత్వాలు సూచించిన సూత్రాల ప్రకారం ఆ ప్రాతిపదికపై తమ వాదాన్ని కొనసాగించడానికి గట్టిగా ప్రయత్నించారని, సంభాషణల్లో ప్రధానమైనవని చెప్పుకొనదగిన విభేదాలే తలయెత్తినప్పటికీ సమస్యను శాంతియుతంగాను, స్నేహపూర్వకంగాను పరిష్కరించుకొనే నిమిత్తం ఉభయపక్షాలవారు తిరిగి సమావేశానికి అంగీకరించడం గమనించదగిన విషయమని ఆయన అన్నారు.

వచ్చే సమావేశాన్ని కలకత్తాలో ఏర్పాటు చేయడానికి నిర్ణయించడంలో ప్రత్యేకత ఏమైనా ఉన్నదా అని ప్రశ్నించగా పాక్ ప్రతినిధి వర్గ నాయకుడు శ్రీ భుట్టో ఢక్కాలో పార్లమెంటు సమావేశాలకు హాజరుకావలసి ఉంటుంది కనుక, నాల్గవ సమావేశాన్ని కలకత్తాలో జరిపినట్లయితే ఒకవైపు ఈ చర్చలలో పాల్గొంటూ, మరొకవైపు పార్లమెంటు వ్యవహారాలను కూడా చూసుకొనడానికి ఆయనకు వీలుచిక్కుతుందని, ఆ దృష్టిలోనే నాల్గవ సమావేశాన్ని కలకత్తాలో ఏర్పాటు చేశామని సర్దార్ స్వరణ్‌సింగ్ అన్నారు.

'మలయేసియా పథకానికి స్వస్తిచెప్పకపోతే యుద్ధం సంభవించవచ్చు'

ఇండొనేసియా విదేశాంగ మంత్రి హెచ్చరిక

జకార్తా, ఫిబ్రవరి 11:— మలయేసియా నిర్మాణానికై మలయా ప్రధాని శ్రీ తుంకు అబ్దుల్ రెహమాన్ తన పథకాన్ని యథాతీతి కొనసాగించడానికి ప్రయత్నించినట్లయితే మలయా, ఇండోనేసియాల మధ్య యుద్ధం సంభవించవచ్చునని ఇండోనేసియా విదేశాంగ మంత్రి డాక్టర్ సుబాండ్రియో నేడు హెచ్చరించారు.

విదేశ పత్రికా విలేఖరుల నిమిత్తమై తన నివాస భవనంవద్ద ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన గోష్ఠిలో ప్రసంగిస్తూ మలయా ప్రధాని శ్రీ తుంకు అబ్దుల్ రహమాన్ ఇండోనేసియాపై కావాలని కక్షకట్టినట్టు వ్యవహరిస్తున్నారని, సుకర్నో ప్రభుత్వాన్ని రచ్చకీడ్వడానికి ఆయన అన్నివిధాలా కుతంత్రాలు పన్నుతున్నారని డాక్టర్ సుబాండ్రియో ఆరోపించారు.

"మలయాతో మేము ఉమ్మడి సరిహద్దులు కలిగి ఉండటం—దానికితోడు ఇండోనేసియా పట్ల శత్రుభావం వహించిన మలయా మలయేసియా సమాఖ్యకు నాయకత్వం వహించబోవడం—తప్పనిసరిగా కొన్ని అవాంఛనీయ సంఘటనలకు దారితీస్తుంది. యుద్ధాన్ని నివారించడం అట్టి పరిస్థితులలో దుర్ఘటం కావచ్చుకూడా" అని అన్నారు డాక్టర్ సుబాండ్రియో.

మలయేసియా సమాఖ్య నిర్మాణ పథకాన్ని ఇండొనేసియా ఎంతమాత్రం అంగీకరించదని, ఉత్తర బోర్నియోను, తదితర ఇరుగు పొరుగు ప్రాంతాలను దానిలో చేర్చడానికి మేము పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని డాక్టర్ సుబాండ్రియో ప్రకటించారు.

"మా యెడల శత్రుభావంతో వ్యవహరిస్తున్న మలయాకు, మాకు ఉమ్మడిసరిహద్దులు ఉన్నాయి. మలయేసియా సమాఖ్య నిర్మాణం జరిగిన ఎడల ఇరువురి మధ్య సంఘర్షణ సంభవించకుండా ఎలా ఉంటుందో నాకు బోధపడడంలేదు" అని అన్నారు డాక్టర్ సుబాండ్రియో.

ఉభయ దేశాల వారు బహిరంగంగా యుద్ధాన్ని ప్రకటించకపోవచ్చు. అయినప్పటికీ అవాంఛనీయమైన సంఘటనలుమాత్రం తప్పనిసరిగా జరిగితీరుతా యని ఆయన హెచ్చరించారు.

కోర్టు ధిక్కరణక్రింద శిక్షలు

శ్రీ నాగయ్య దరఖాస్తు త్రోసివేత

హైదరాబాద్, ఫిబ్రవరి 11:— రాష్ట్ర విద్యాశాఖ, హోంశాఖ కార్యదర్శులను, దేవాదాయ ధర్మాదాయ కమిషనర్‌ను, తిరుమల తిరుపతి దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌ను, శ్రీ వేంకటేశ్వర కళాశాలకుచెందిన శ్రీ రామారావులను కోర్టు ధిక్కరణ నేరంక్రింద శిక్షింపడం పట్ల తిరుపతి శ్రీ వేంకటేశ్వర కళాశాలకు చెందిన శ్రీ నాగయ్య దాఖలు చేసుకున్న దరఖాస్తును ప్రధాన న్యాయమూర్తి శ్రీ చంద్రారెడ్డి, న్యాయమూర్తి శ్రీ గోపాలకృష్ణన్ నాయర్‌లు నేడు త్రోసివేశారు.

ప్రావ్దా ప్రకటనపట్ల పెకింగ్ అలక్ష్యం

పెకింగ్, ఫిబ్రవరి 11:— సిద్ధాంతపరీత్యా వచ్చిన వివాదాలను పరిష్కరించుకోడానికి తాము ద్వారా 'ఎస్థాంబుల్‌ఫోర్సైన ఏదో' ప్రాతిపదికలో ఒక సమావేశం జరపడానికి రష్యన్ పార్టీ సిద్ధంగా ఉన్నదని సోవియట్ కమ్యూనిస్టు పార్టీ వార్తా పత్రిక 'ప్రావ్దా' నిన్న చేసిన ఒక ప్రకటన పట్ల పెకింగ్ వార్తాపత్రికలు నేడు అలక్ష్యం వహించాయి.

నదీజలాల వివాద పరిష్కారానికి కేంద్రం ప్రతిపాదనలు

రెండుమూడు నెలలలో రూపొందించే సూచన

బెంగుళూరు, ఫిబ్రవరి 11:— కృష్ణా, గోదావరి జలాల వివాద పరిష్కారానికి రెండు మూడు నెలలలో కేంద్రప్రభుత్వం ప్రతిపాదనలు రూపొందించే అవకాశం కలదని కేంద్ర ఇరిగేషన్ మంత్రి హాఫీజ్ మహమ్మద్ ఇబ్రహీం నిన్న యిక్కడ సూచించారు.

మైసూరు ప్రభుత్వంతో సంప్రతింపులు పూర్తి అయినవని, అవసరమయితే సాంకేతిక నిపుణులు తిరిగి మైసూరు ప్రభుత్వ ప్రతినిధులను కలుసుకొనగలరని శ్రీ హాఫీజ్ మహమ్మద్ ఇబ్రహీం అన్నారు.

ఇండియాకు 6 కోట్ల డాలర్ల అమెరికా ఆయుధ సహాయం

బ్రిటన్,కామన్వెల్త్‌దేశాలుకూడా అంతమేరకు సహాయం చేస్తున్నట్లు శ్రీ హారిమన్ ప్రకటన

వాషింగ్టన్, ఫిబ్రవరి 11:— ఇండియాకు సైనిక సహాయ కార్యక్రమంక్రింద అమెరికా అందజేస్తున్న సహాయం మొత్తం 6 కోట్ల డాలరదాకా ఉంటుందని, బ్రిటన్, తదితర కామన్వెల్త్ దేశాలుకూడా ఇంతేమొత్తం సహాయం చేస్తున్నవని అమెరికా దూరప్రాచ్య వ్యవహారాల ఉపమంత్రి శ్రీ ఆవరల్ హారిమన్ నేటిరాత్రి తెలియజేశారు.

నేటిరాత్రి ఒక టెలివిజన్ కార్యక్రమంలో ప్రసంగిస్తూ శ్రీ హారిమన్, ఇంతకంటె ఎక్కువ మొత్తంలో సహాయంచేయవలసిందని ఇండియా కోరలేదని, అయితే ఈ విషయం ఇంకా పరిశీలనలో ఉన్నదని వివరించారు.

భారత సరిహద్దులో చైనీస్ తిరిగి దాడి కొనసాగించేటట్లయితే, దానిని ప్రతిఘటించడానికిగాను పర్వత ప్రాంతాలలోని భారత సైన్యాలకు అమెరికా, బ్రిటిష్ కామన్వెల్తు దేశాల సహాయం ఉపయోగపడుతుందని కూడా ఆయన తెలియజేశారు.

కమ్యూనిస్టు నాయకుడు శ్రీ నంబూద్రిపాద్

పార్టీ ప్రధాన కార్యదర్శి పదవినుండి విరమణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11:— భారత కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి పదవినుండి, పార్టీ పత్రిక 'న్యూఏజ్' సంపాదకత్వంనుండి శ్రీ ఇ. ఎం. ఎస్. నంబూద్రిపాద్ విరమించుకున్నారు.

పై రెండు పదవులకు, పార్టీ కేంద్ర సెక్రటేరియట్ సభ్యత్వానికి శ్రీ నంబూద్రిపాద్ రాజీనామా ఇచ్చారు. అయితే సెక్రటేరియట్‌లో ఉండేటట్లు ఆయన్ను కోరి ఒప్పించడం జరిగింది.

కాని, ప్రస్తుతం ప్రధాన కార్యదర్శి పదవిలో మరొకరిని నియమించడం జరగలేదని, ఆ పదవిలో శ్రీ గోవిందన్ నాయర్‌ను గాని లేదా శ్రీ జడ్. ఎ. అహమ్మద్‌నుగాని పార్టీ అధ్యక్షులు శ్రీ డాంగే నియమించవచ్చునని తెలుస్తున్నది. ప్రధాన కార్యదర్శి పదవికి పై ఇద్దరిపేర్లు ప్రముఖంగా వినవస్తున్నప్పటికీ త్వరపడి నిర్ణయం తీసుకోవడంవల్ల పార్టీలో చీలికలు రావచ్చునని శ్రీ డాంగే భయపడుతున్నట్లు చెప్పుతున్నారు.

స్వర్గీయ అజయఘోష్ తరవాత ప్రధాన కార్యదర్శి పదవిని శ్రీ నంబూద్రిపాద్ స్వీకరించిన విషయం పాఠకులకు విదితమే.

ఆంధ్ర హైకోర్టు న్యాయమూర్తి శ్రీ జి. కె. నాయర్ ప్రమాణ స్వీకారం

హైదరాబాద్, ఫిబ్రవరి 11:— జమ్మూ—కాశ్మీర్ హైకోర్టు మాజీ న్యాయమూర్తి శ్రీ గోపాలకృష్ణన్ నాయర్ నేడు ఆంధ్ర హైకోర్టు న్యాయమూర్తిగా పదవీ స్వీకారం చేశారు.

ప్రమాణ స్వీకరణానంతరం న్యాయమూర్తి శ్రీ జి. కె. నాయర్ ప్రధాన న్యాయమూర్తి శ్రీ చంద్రారెడ్డితో మొదటికోర్టులో ఆసీనులైనారు.

పశ్చిమరాజ్యాల ఆయుధ సహాయం పట్ల కమ్యూనిస్టుపార్టీ ఆందోళన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11:— ఇండియాకు పశ్చిమ రాజ్యాల ఆయుధాల సరఫరా విషయంలో చెప్పబడుతున్న షరతులు, నిబంధనలపట్ల భారత కమ్యూనిస్టుపార్టీ జాతీయమండలి నేడు తీవ్ర ఆందోళనను వెలిబుచ్చింది.

ముఖ్యంగా ఇండియా విమాన రక్షణ విషయంలో జాతీయమండలి తన తీవ్ర ఆందోళనను వ్యక్తపరుస్తూ, ఈ విషయంలో పరిస్థితిని విస్పష్టంచేయవలసిందిగా ప్రభుత్వాన్ని గట్టిగా కోరింది.

టెండరు నోటీసు

ఇందుమూలముగా తెలియపర్చున దేమనగా కాకినాడ పోర్టు వర్కుషాపు ఆవరణలో యున్న 39 టన్నుల పాత ఇనుము విక్రయింపు నిమిత్తం సీలు వేయబడిన టెండర్లు ది. 10-3-1963 పగలు 3—00 వరకు స్టేటు పోర్టు ఆఫీసరు వారిచే తీసికొనబడును.

షరతులతోకూడిన టెండరు నోటీసు ఫారములకు రు. 2—04 నయాపైసలు రొక్కం యీ దిగువవారికి పంపినచో సదరు ఫారములు పొందగలరు.

స్టేట్ పోర్టు ఆఫీసర్,
స్టేటు పోర్టు ఆఫీసు, కాకినాడ.

క్రొత్తగా కనిపెట్టబడింది

పిక్-నిక్ పాకెట్ రేడియో

ధర సగం తగ్గింపబడింది.

జపాన్ పాకెట్ రేడియో సిగరెట్ కేసుకంటె చిన్నదైనా తేలికయినది. దీనితో ప్రపంచమందలి

అన్ని స్టేషన్లను విన వచ్చును. ఇతర రేడియోల కంటె అతి తక్కువ ఖర్చులో ఉపయోగించ వచ్చును. అందమైనది. లైసెన్సుతో వెంటనే వినడానికి వీలగును. ధర నం. ఎల్. ఆర్ 77 రు. 32—. డీలక్సు నం. జి. ఎం. 156 ధర. రు. 45/50. వి.పి.పి. చార్జీలు రు. 3/50 అదనం. రేడియోకు తోలుపెట్టె రు. 5—50 లు. జాబులు యింగ్లీషులో వ్రాయండి.

MADRAS TRADERS
(A.P. 32) Post Box No. 1578,
DELHI-6.

ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు
హైవేసు డిపార్టుమెంటు

చిట్ టెండరు నోటీసు

1. 1963—1964 సంవత్సరము ప్రభుత్వపు రహదార్ల మరమ్మతుల పనులకు టెండర్లు గుంటూరు హైవేస్ డివిజనల్ ఇంజనీరు గారు 21—2—1963 తేది పగలు 2 గంటలకు తీసుకొని ఆదే రోజు 2—30 గంటలకు చూచును.

2. పనులకైన ధరావత్తు సొమ్ము వివరాలు ఆఫీసు నోటీసు బోర్డులో ఉండును.

3. టెండరు ఫారములు ఆఫీసు పనిచేయు కాలములో 15—2—63తేది నుండి20.2.63 తేది వరకు హెడ్ గుమస్తాగారివద్ద గొనవచ్చును. టెండరు ఫారముల ఖరీదు ఎట్టి పరిస్థితులలోను వాపసు రాదు.

(సం) ఎ. నాగోజీరావు
గుంటూరు, డివిజనల్ ఇంజనీరు,
21—1—63. హైవేస్, గుంటూరు.

హైద్రాబాద్, రాజమండ్రి, విజయవాడ మరియు నెల్లూరు పిలుపు

మీ వ్యాధులకు
కవిరాజ్
పండిట్

దుర్గాదత్తశర్మ,
వైద్యవాచస్పతిని
దిగువచోట్ల సంప్రదించండి.

1. హైదరాబాదు: ప్రతినెల 11 వ తేదీ (ఉ. 10—00 గం. నుండి సా. 4—00 గం. వరకు) తాజమహల్ హోటల్, కింగ్‌కోటి రోడ్, ఫోన్: 3340.
2. రాజమండ్రి: ప్రతినెల 12వతేదీ(ఉ11—0 గం. నుండి సా. 3—00 గం. వరకు) శాంతి నివాస్. ఫోన్: 22 ఎ.
3. విజయవాడ: ప్రతినెల13వ తేదీ(ఉ. 7—30 గం. నుండి మ. 12—30 గం. వరకు సా. 4 గం. నుండి 7—00 గం. వరకు) వెల్‌కం హోటల్, సుమతి బిల్డింగ్స్, గాంధినగర్, ఫోన్: 286.
4. నెల్లూరు: ప్రతినెల 14వ తేదీ(ఉ. 7—30 గం.నుండి మ.12—30గం.వరకు) అజంతా హోటల్, ట్రంకురోడ్డు, ఫోన్: 100.

వీరు వేళకు సరిగా హాజరయేందుకు విమానంలో ప్రయాణం చేస్తారు.

పై షెడ్యూలు గమనించి, ఈ దిగువ జబ్బులకు ఆరితేరిన వీరి సలహా పొందండి.

గుండెజబ్బు, నరములబలహీనత, జీర్ణ సంబంధమైన వ్యాధులు, ఉన్మాదము, అతిమూత్రవ్యాధి, ఉబ్బసము, హిస్టీరియా, బొల్లి, సైనస్, బోదవ్యాధి, పిప్పళ్లు, మూలవ్యాధి, రక్తవిషమెక్కుట ఆదితర క్లిష్ట వ్యాధులకు.

NAVRATNA KALPA PHARMACY,
Jullundur City (India). 7.

శ్రీ పోతిన గణపతిరావు శిలావిగ్రహ ప్రతిష్ఠ

విజయవాడ కొత్తపేట చౌకులో

విజయవాడ, ఫిబ్రవరి 11:— విజయవాడ కొత్తపేట చౌకులో నేటి ఉదయం, పట్టణ కాంగ్రెసు కార్యదర్శి శ్రీ ముమ్మనేని వెంకటరామయ్య, పురపాలక సంఘం మాజీ అధ్యక్షుడు స్వర్గీయ పోతిన గణపతిరావు పాత్రుడు శిలావిగ్రహ ప్రతిష్ఠాపన జరిపారు.

ఈ ఉత్సవానికి పలువురు కాంగ్రెసు కార్యకర్తలు, వాణిజ్య ప్రముఖులు 'కార్మికులు' మహిళలు హాజరైనారు.

శ్రీ గణపతిరావుగారి కుమారుడు శ్రీ నాగేశ్వరరావు, వారి సతీమణి వేదోక్తంగా పూజలు జరిపారు. పట్టణ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ మరుపిళ్ళ చిట్టి, వారి సతీమణి శ్రీమతి భ్రమరాంబ, మున్సిపల్ కౌన్సిలర్ శ్రీమతి పోతిన అచ్చాయమ్మ గార్లు ఈ ఉత్సవంలో పాల్గొన్నారు.

పోతిన గణపతిరావు శిలావిగ్రహ కమిటీ కార్యదర్శి శ్రీ బాయిన సింహాచలం కృతజ్ఞతాభివందనలు తెలిపారు.

శ్రీశుభకృతనామ సంవత్సర
మాఘ బహుళ చవితి
1963 ఫిబ్రవరి 12. మంగళవారం
బహుళ చవితి రా. 2—40 వరకు
ఉత్తర ప. 10—27
వర్జ్యం: ప. 7—49 నుండి 9—36 వరకు

ద్వైతి – అద్వైతి

ద్వైతి, అద్వైతి ఒకరితోనొకరు కొట్లాడుకొనవలసిన పనిలేదు. జాతీయ దేహమంలో ఇరువురకూ గొప్పస్థానమున్నది. పరస్పరాశ్రయత్వం ఇరు మనుగడలకు దారిని. ఒకరు దేహం అంటి నాదైతే, రెండవవారు దాని శిఖరం అంటివాడు. వేరువంటివాడొకడు, పండునంటివాడింకొకడు.

—శ్రీ వివేకానందస్వామి.

1963 ఫిబ్రవరి 12, మంగళవారం

పునః ప్రవేశం

హాంగనీకాలో సమావేశమైన ఆఫ్రేషియన్ సమైక్య మహాసభనుంచి భారత ప్రతినిధివర్గం నిరసన పూర్వకంగా నిష్క్రమించవలసి వచ్చిన పరిస్థితులను గురించి లోగడ మేము వ్యాఖ్యానించి వున్నాము. భారత ప్రతినిధివర్గ నిష్క్రమణం మహాసభ ముఖ్య లక్ష్యానికే తీవ్రాఘాతమై పరిణమించగలదని మహాసభ పెద్దలకు అటుపిమ్మట ఆందోళన కలిగిందికాబోలు, వెంటనే తమ ధోరణి మార్చుకొని, భారత ప్రతినిధివర్గం తిరిగి సభాప్రవేశం చెయ్యడానికి వీలుగా తగిన తీర్మానాన్ని సభలో ప్రవేశపెట్టించి ఆమోదింప జేశారు.

ఇంతకూ భారతప్రతినిధివర్గం కోరిందేమిటి ? ఇండియా-చైనా సరిహద్దు వివాదంలో సంప్రతింపులు తిరిగి ప్రారంభం కావడానికి వీలుగా కొలంబో సభ ప్రతిపాదనలను చైనా మినహాయింపులు లేకుండా పూర్తిగా అంగీకరించేటట్లు కోరే ఒక తీర్మానాన్ని మహాసభలో ఆమోదింపజెయ్యా లన్నది. కొలంబో సభ ప్రతిపాదనలు ఒకవిధంగా ఆఫ్రేషియన్ రాజ్యాల ప్రతిపాదనలుగా పరిగణించదగినవే కనుక భారతదేశంవలెనే చైనాకూడా వీటిని ఆమోదించాలని కోరడానికి ఎట్టి సంకోచం పెట్టుకోవలసిన పనిలేదు. కాని, చైనా ప్రతినిధులకు ఎక్కడ కోపం వచ్చిపోతుందోనన్న భయంతో మొదట ఆ తెగింపు మహాసభ పెద్దలు చెయ్యలేకపోయారు.

భారత ప్రతినిధివర్గం సభనుంచి బయటికి వెడలిపోయేసరికి, ఇక ఆఫ్రేషియన్ సమైక్య సాధనకై ఆ తరువాత జరుగబోయే చర్చలు హాస్యాస్పదమై కనిపించాయి. భారత ప్రతినిధివర్గాన్ని తిరిగి సభకు రప్పించుకోడానికి తగిన ప్రయత్నం చేయక తప్పలేదు. కొలంబో ప్రతిపాదనలను ఆమోదించవలసిందని ఒక్క చైనానే హెచ్చరించినట్లుంటే బాగుండదని, ఇండియా చైనాలు రెండూ వాటికి అంగీకరించాలంటూ యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ ప్రతిపాదించిన తీర్మానాన్ని ఆమోదించారు. అయితే, 'బేషరతుగా' అనే మాటను తొలగించాలని చైనా ప్రతినిధులు కోరగా భారత ప్రతినిధులు అందుకు అంగీకరించారని తెలుస్తున్నది.

దీనినిబట్టి, భారత ప్రతినిధివర్గం మొదట్లో కోరిన తీర్మాన స్వరూపానికీ, ఇప్పుడు మహాసభలో ఆమోదించబడినదానికీ కొంత తేడా వున్నదనేది సుస్పష్టం. అయినప్పటికీ, కొలంబో ప్రతిపాదనలను ఇండియా చైనాలు రెండూ ఆమోదించాలనడంలో పూర్తిగా ఆమోదించాలనే అభిప్రాయం కూడా చేరివున్నట్లు భావించుకో వచ్చును కనుక భారతప్రతినిధివర్గం దీనితోనే తృప్తిపడినట్లు కనిపిస్తుంది. ఇంతకంటె విస్పష్టరూపంలో తీర్మానం ఆ సభలో ఆమోదింపబడే అవకాశం లేదు.

తీర్మానం ఆమోదించబడిన అనంతరం భారత ప్రతినిధివర్గం తిరిగి సభాప్రవేశం చేసినప్పుడు. చైనా ప్రతినిధులతోపాటు సభ్యులంతా లేచి నిలబడి కరతాళ ధ్వనులు చేశారు. సభలో తిరిగి సమైక్యం సాధించబడినందుకు అధ్యక్షుడు సంతోషించాడు. భారత ప్రతినిధులు, చైనా ప్రతినిధులు పరస్పరం కరచాలనం చేసుకున్నారు. ఈ దృశ్యం చెప్పు కోడానికి చాల ముచ్చటగానే వినిపించేమాట నిశ్చయం.

కాని,—ఇంత మాత్రాన కొలంబో ప్రతిపాదనలను ఇండియావలెనే చైనాకూడా ఆమోదించి ఇండియాతో కరచాలనం చెయ్యడానికి సిద్ధంగా వున్నట్లేనా ? అలాంటి ఆశలేమీ పెట్టుకోవలసిన పనిలేదు అనధికార సంస్థయైన ఆఫ్రేషియన్ సమైక్య మహాసభ తీర్మానాలు చైనాను ఏమాత్రం బంధించబోవు. చైనా ధోరణిలో ఏదైనా మార్పు రావలసివుంటే, అది ఇతర కారణాలను పురస్కరించుకొని రావలసి వుంటుంది. ఈ ఆఫ్రేషియన్ సమైక్య మహాసభతతంగం ఒక అంతర్నాటకం వంటిది మాత్రమే.

చేనేత వస్త్రాల అమ్మకాలపై రిబేట్

ఒక రూపాయకు 10 నయాపైసలు ఇవ్వాలని మద్రాసు ప్రభుత్వయోచన

మద్రాసు,ఫిబ్రవరి 11:—చేనేత వస్త్రాలపై ఇప్పుడు ఇస్తున్నట్లు, ఒక రూపాయకు 5 నయాపైసలుగాక, 10 నయాపైసలు ఇవ్వాలనే ప్రతిపాదనను మద్రాసు ప్రభుత్వం పరిశీలిస్తున్నది.

చేనేతవస్త్రాల విక్రయాలు ఎక్కువగా పెరుగుతుండడంతో చేనేత సహకార సంఘాలకు సహాయం చేయాలనే తలంపుతో ప్రభుత్వం ఈ సహాయం చేయాలని అనుకుంటున్నది.

కెనడా మంత్రివర్గంనుండి మరికొందరు రాజీనామాలిచ్చే సూచన

అట్టావా, ఫిబ్రవరి 11:— కెనడా మంత్రివర్గంనుండి మరికొందరు రాజీనామా లిచ్చే అవకాశాలుకనిపిస్తున్నాయి.వాణిజ్య,రక్షణమంత్రులు రెండురోజుల క్రిందట రక్షణ విధానంపై విభేదాల కారణంగా రాజీనామా సమర్పించారు.

రక్షణ విధానంపై మంత్రివర్గంలో విభేదాలు ఎక్కువగా వున్నట్లు తెలుస్తున్నది. ఈ విభేదాల ఫలితంగానే పార్లమెంటులో డీఫెన్ బేకర్ మంత్రివర్గం పరాజయాన్ని ఎదుర్కొనవలసి వచ్చింది.

మొగల్‌పురాలో యువకుల దౌర్జన్యం

హైదరాబాద్, ఫిబ్రవరి 11:— నిన్న సాయంత్రం మొగల్‌పురాలో యువకులు కొందరు రెండుముఠాలుగా ఒక వ్యక్తిపై బడి కత్తితో గాయ పరిచారు.

చార్మినార్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

విజయవాడ కృష్ణానది తీరంలో గాంధీఘాట్

నెలకొల్పాలని సర్వోదయమండలి అధ్యక్షుడు శ్రీ ప్రభాకర్‌జీ విజ్ఞప్తి

మహాత్ముల చరిత్రలలో సహా, మహాపురుషులెవరూ ప్రత్యేకంగా ఏమతమునకు చెందియుండలేదు. దివ్యత్వమును పొందిన మహానీయులందరు హార్దిక వ్యవస్థలకు అతీతులుగా సార్వత్రిక సత్‌చిత్ ఆనంద్ స్వరూపులుగానే వర్తించారు. అట్లే పూజ్య బాపూజీ కూడా సర్వమతాల సర్వావస్థల యందు సత్యాన్వేషణతో మెలగి అన్ని సందర్భాలలోను, అన్ని రంగాల వ్యవహారాలను ఏకత్వము వైపు మరల్చుటకే ఎడతెగని కృషిచేశారు.



మహాత్ముల జీవనము, మరణము వారి ప్రగాఢమైన ఆశయమును అనుసరించే యుండుటసహజం. సోక్రటీస్, జీసస్, గాంధీజీల జీవులు భౌతికదేహములను విడచిన ఘట్టాలు, ప్రాపంచిక దృష్ట్యా ఘోరమైనవే. భరించరానివే. అయినను వారి ప్రభావం, భావి తరాలవారి మనస్సులపై బహు విశేషంగా పడుట గమనించదగ్గ విషయం. వారి ఆశయం, దివ్యశక్తి, బలంతో వారు జీవించి యున్ననాటికన్న శీఘ్రగతిని పురోగమించి సఫలీకృతం అవుతూంది.

గాంధీజీని రాజకీయ నేతగానో, లేక ఎట్టి ఆధ్యాత్మిక వాదిగానో చూచుట అసమగ్ర దృష్టియే కాగలదు. మానవ జీవితమునకు సంబంధించిన రంగాల విషయాలు అన్నింటిని సమన్వయదృష్టితో యోచించి, ఆ సమస్యలను సమగ్రంగా పరిశీలించి, మానవకోటి అభ్యుదయ మార్గాన ముందుకు సాగుటకు త్రికరణ శుద్ధితో కృషిచేసిన విశ్వ సంస్కర్త మహాత్మగాంధీ. మానవాళికి మార్గదర్శిగా, ధార్మిక కార్యక్రమాలకు సారథిగా, మొత్తం సామాజిక జీవితమునకు జ్ఞాన జ్యోతిగా వ్యవహరించారు బాపూజీ.

1948 జనవరి 30 తో మనకు పూజ్య బాపూజీతో ప్రత్యక్ష సంబంధం అంతరించింది. ఆ ఫిబ్రవరి 12 వరకు అంత్య క్రియలు సముచిత రీతినిసాగించి, ఆనాడు మహాత్ముని చితాభస్మమును విమానములపై తీసుకువెళ్ళి సముద్రములోను, జీవ నదు లన్నింటిలోను కలుపుట జరిగెను. ఆ విధంగా కలిపినతావులలో సాధారణంగా గాంధీఘాట్‌లను నిర్మించి ప్రతి ఏటా ఫిబ్రవరి 12 న గాంధీజీకి సంబంధించిన ఇతర దినములలోను అధికారంలోనున్న వారు రాజలాంఛనాలతోను, మిగిలినవారు భక్తి, ప్రేమ,గౌరవ,ఆదరాభిమానాలతోను దేశ పితకు శ్రద్ధాంజలి అర్పించుట జరుగుతూంది.

ప్రధానమైన నిర్మాణ కార్యక్రమం 1921లో విజయవాడలో జరిగిన అఖిలభారత కాంగ్రెసు కమిటీ సమావేశంలో ఆమోదించబడింది. దాని ప్రాముఖ్యత కాంగ్రెసు హిస్టరీ లోనే గాకుండా గాంధీజీయొక్క, దేశం యొక్క చరిత్రలోనహితం ఉంది. ఆ విశిష్టత కారణంగానే విజయవాడకు ప్రత్యేకత ఏర్పడింది. అందుచేతనే గాంధీజీ చితాభస్మమును కృష్ణానదిలో విజయవాడవద్ద కలుపుట జరిగెను. ఆనాటినుండి, యీనాటి వరకు 15 ఏండ్లు స్వపరిపాలనే సాగించుకుంటున్నాము. అయినప్పటికి నేటి వరకు కృష్ణ ఒడ్డున, విజయవాడవద్ద, గాంధీ ఘాట్‌ను నిర్మించుకోలేక పోయాము. కాని హైద్రాబాదులో మూసీ, ఈసా నదుల సంగం వద్ద గాంధీజీ చితాభస్మమును కలుపుట, అచ్చట గాంధీ ఘాట్‌ను నిర్మించుట కూడా జరిగింది.

ఈ ఏడాది ఫిబ్రవరి 12 మంగళవారంనాడు ప్రతి ఏటా సాగించే కార్యక్రమాలకు తోడు, ఉదయం 10 లగాయితు 12 గంటల వరకు హైదరాబాదు సంగం గాంధీఘాట్ ఆవరణలోను, విజయవాడవద్ద కృష్ణానది ఒడ్డున అన్ని మతములకు సంబంధించిన ప్రార్థనలు జరుపబడును. తమ కుల, రాజకీయ, సాంఘిక, భాషా, ప్రాంతీయాది విభేదాలు అంతరించి, విశ్వమానవ సౌభ్రాతృత్వంతో మానవాళి, ఏసమైక కుటుంబంగా వర్తించాలనేదిది మహాత్ముని ఆశయం. నేటి పరిస్థితులలో ఈ ఆశయం సత్వరం ఈడేరుట అత్యవసరం. అందుకై సర్వ శక్తులను వినియో

(మిగతా 3 వ కాలంలో)

బంగారం బాండ్లను విరివిగా కొనాలి

కేంద్ర ఆర్థికమంత్రి సలహా

అజ్మీర్, ఫిబ్రవరి 11:— బంగారాన్ని దొంగతనంగా చేరవేయడాన్ని అరికట్టడానికి ప్రభుత్వం కృతనిశ్చయమై వున్నదని, బంగారం రూపంలో వున్న ధనాన్ని ప్రజలు సద్వినియోగం చేసి బంగారం బాండ్లనుకొని దేశరక్షణకు అభివృద్ధి పథకాలకు ప్రజలు సహకరించాలని కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ నిన్నటియిక్కడ బహిరంగ సభలో ప్రసంగిస్తూ అభ్యర్థించారు.

చైనాతో సంప్రతింపులు ప్రారంభం అయినా కాకపోయినా, దేశరక్షణ సన్నాహాలు కొనసాగుతూనే వుంటాయని, అన్నిరంగాలలోను ఉత్పత్తిని పెంపొందించాలని ఆయన ఉద్బోధించారు.

అజ్మీర్ జిల్లా ప్రజల తరఫున ఆయనకు దేశ రక్షణ నిధికై 98 వేల రూపాయలు విరాళంగ సమర్పించబడింది.

పూనా నగరానికి గ్రీస్ రాజు రాక

పూనా, ఫిబ్రవరి 11 — గ్రీస్‌రాజు పాల్, రాణి ఫ్రెడెరికా, వారి కుమార్తె ప్రిన్సెస్ ఐరీన్ అజంతా, ఎల్లోరా గుహలను సందర్శించి సపరివారంగానేటి ఉదయం రైలుబోగీలో పూనాకుచేరారు. వీరివెంట కేంద్ర సమాచారశాఖామంత్రి శ్రీ జయసుఖ్‌లాల్ హాథీ, గ్రీస్‌లోని భారత రాయబారి డాక్టర్ ఖోస్లా కూడా వున్నారు.

గ్రీస్‌రాజా నేటి మధ్యాహ్నం విమానంలో మద్రాసుకు బయలుదేరి వెళతారు.

శ్రీ కె. కె షా సూచనకు కేరళ ముఖ్యమంత్రి నిరాకరణ

త్రివేండ్రం, ఫిబ్రవరి 11:— మైసూరుతోగాని, మద్రాసుతో గాని కేరళ రాష్ట్రాన్ని కలిపివేయాలని కాంగ్రెసు కార్యదర్శి శ్రీ కె. కె. షా చేసిన సూచనను కేరళ ముఖ్యమంత్రి శ్రీ ఆర్.శంకర్ వేసు గాలి కబుర్లుగా తృణీకరించారు.

మాణిక్య వీణ

"గాంధీజీ అసామాన్యుడైన సామాన్యమానవుడు" అన్నారు శ్రీ హుమయూన్ కబీర్.

ఇది కేవలం విరోధాభాసం తోపింపజేయు వచనాల వక్రోక్తికోసం అన్నమాట కాదు.

నిజంగా మహాత్ముడు సామాన్యుడే. కాని,అసామాన్యుడైన సామాన్యుడు.

ఆయన పుట్టగానే చతుష్షష్టి కళలూ నేర్చుకోలేదు.

అంబాడేటనే భగవద్గీత వల్లించలేదు.

పదవ ఏటనే బ్రహ్మ సూత్రాలు వ్యాఖ్యానం వ్రాయలేదు.

అనేకంగా అపూర్వమైన మహిమ లేవీ చూపెట్టలేదు.

మంత్రాలూ, మాయలూ ఏ వయస్సులోనూ చూపి అసాధారణతను ఆపాదించుకొనలేదు.

అపురూపమైన పనులేవీ చిన్నతనంలో చేయలేదు.

విచిత్రమైన మనిషిగానో, విశిష్టమైన మహాత్ముడుగానో, విస్తృతప్రభావ సంపన్నుడుగానో పేరందలేదు.

అతి సామాన్యంగానే పెరిగి పెద్దవాడయినాడు.

అందరిలాగే చదువుసామునుంతో నెమ్మదిగానేపైకి వచ్చినాడు.

అందరిలాగే అన్ని అవస్థలూపడి వృత్తిలో ప్రవేశించినాడు.

అసాధారణ భవిష్యచ్ఛ్రేయాలి లని అనా డెవరూ ఆయన విషయంలో జోతిషం చెప్పలేదు.

అందువల్లనే ఆయన సామాన్య మానవుడు.

• • •

కానీ, అంతసామాన్యంగా ఆరంభమైన జీవితంలోనుంచి స్వయంకృషితో,స్వయంప్రకాశమైనసాధనా కౌశలముతో స్వతంత్రతను వికసితం చేసుకొని అసాధారణుడైనాడు.

ఆయన మహిమతో రత్నాలు సృష్టించి కనులు మిరుమిట్లు గొలుపక, రాష్ట్రంలో గుంటక క్రిందోలి రత్నాలసంత పెట్టుకొన్నాడు.

మామూలు మనుష్యులలో మహాత్మలను లేపి మంచి మనుష్యులను చేసినాడు.

కసిగండ్లపడుతున్న తోడి సోదరులను చూచి, కనులు మూసుకొని ధైర్యంగా వారికేదో సేవచేయాలని ఆరంభించినాడు.

సత్యమేసర్వస్వమని నమ్మి తదనుగుణంగా నడిచి, ఎందరినో నడిపించినాడు.

దేశానికి కావలసినది కేవలం ఏ ఆపూర్వ తాత్విక దృష్టియో, ఏ అసాధారణ మేధా విన్యాసమో, ఏ అనన్య సామాన్య ఉపజ్ఞా విశేషమో కాక, నిజమైన నిజాయితీ, క్రియాపరతంత్రతా సేవానురక్తీ అని తన జీవితంలో నిరూపించ దొరకొన్నాడు.

• • •

ఆయన మహనీయత ఆజన్మ సిద్ధం కాదు. అయన ఆసాధారణత సహజ సముపాత్తం కాదు.

ఆయన గొప్పతనం పుట్టుకతో పుట్టివచ్చినది కాదు.

నిర్వ్యాపారత్వంకాదు, నియతక్రియాప్రవణత మనిషిని ముందుకునడుపుతుందని అందుకై నడుంకట్టినాడు.

ప్రవక్తలవలె తానొక మాతృసిద్ధాంతం కనుగొన్నట్లు ప్రకటించుకొనలేదు.

తాత్త్వికులవలె తానొక కొత్త వ్యాఖ్యానానికి దిదిరినట్లు చెప్పుకొనలేదు.

అన్నిమతాలలోని మంచిని పరిగ్రహించి కేవలం సత్యదృష్టితో మానవ సేవానిరతితో ప్రవర్తిల్లితేచాలు మనిషి పరిపూర్ణుడవుతాడని నమ్మినాడు.

ఆ నమ్మకాన్ని పదుగురలో ప్రచురపరచడమే పరమావధి అనుకోలేదు.

ఆ విశ్వాసానుగుణంగా తాను ముందుప్రవర్తించడమే పరాకాష్ఠ అనుకొన్నాడు.

అహింస కేవలం వైయక్తిక ధర్మపరిపాలనకే కాక, సాముదాయక ధర్మప్రవర్తనకూ కీలకం కాగలదని ప్రాయోగికంగా స్థిరపరచినాడు.

సత్యంఒక్క వైయక్తిక గుణమేకాక,సాంఘిక క్రియలన్నిటా అత్యవసరమైన పరమావధిగా నిరూపించుకొన్నాడు.

తనవిశ్వాసం తనజీవితంలో అనువర్తించవలసినదిగా, తనభావప్రకాండం తనజీవితంలోనే వికసించవలసిన పువ్వుగా,తనధర్మప్రబోధ తన జీవితంలోనే ప్రవర్తిల్లే ప్రవచనప్రాయంగా ఆయన భావించుకున్నారు.

తనవిశ్వాసాలను తనజీవితంలోనే ప్రయోగించిచూచి, వానిని పరమస్వీకార్యాలుగా తాను పరిగ్రహించి,తదుపరి చేరనైనవారు తన్ననుసరింపవచ్చునన్నాడు. అదీ ఆయన అసాధారణత.

• • •

ఆయన తన బతుకునొక ప్రయోగశాలం చేసుకున్నాడు.

తన బతుకుబాటను తానే వేసుకుంటూ పోయినాడు.

అందుకు కావలసిన సాధన సామగ్రిని తానే మోసుకొని తెచ్చుకున్నాడు.

ఆ బాటఎక్కడికి పోతుందో ఎప్పటి కప్పుడు ఏ యింతకానవస్తే ఆ యింతేనంటూ నడచి వెళ్ళినాడు.

సర్వసత్యాలూ తాను ఆవిష్కరించినట్టు ఎన్నడూ చెప్పుకొనలేదు.

సత్యపరమావధి తనకు తెలిసిపోయినదని ఎన్నడూ అనలేదు.

సత్యం సత్యం అని పలవరించడం కాక అనుసరించడానికి అదొక దివ్యదీపికగా వెంటగొని పోయినాడు.

పరపాలనవల్లనే అన్ని చెడుగులూ వచ్చినవని, అదిపోతేసర్వం వచ్చినట్టేనని భావించక మనిషి ఆతని బ్రదుకుతీరూ, అతని విశ్వాసాలు, అతని నియమప్రవృత్తీ—ఇవన్నీ ముఖ్యమని చాటి చెప్పినాడు.

తాను తప్పులుచేయడం అసంభవమనీ, అసాధ్యమనీ భావించక తాను తోచినట్టు చేసినాడు. అది సరిన పరిరావని తెలిసే—అది తప్పని ఒప్పుకొనినా ఒప్పుకున్నాడు. అదే ఆయన అసాధారణత!

—విశ్వం

'ఇండియానుంచి ఎవ్వరూ కాశ్మీర్‌ను విడదీయలేరు'

—: x :—

ప్రధాని బక్షి గులాం మహమ్మద్ ఉద్ఘాటన

గురుదాస్‌పూర్, ఫిబ్రవరి 11—

భారతదేశంలో కాశ్మీర్ విడదీయరాదని అంతర్భాగమని, ప్రపంచంలో ఎవ్వరూ కాశ్మీరును భారత దేశంనుంచి విడదీయజాలరని కాశ్మీర్ ప్రధాని శ్రీ బక్షి గులాంమహమ్మద్ ఉద్ఘాటించారు. కాశ్మీర్ ప్రజల భవితవ్యం భారతీయులతో ముడివేసుకుని ఉన్నదని, ఏదీ ఏమయినా ఈ అవినాభావ సంబంధం కొనసాగితీరగలదని ఆయన వక్కాణించారు.

పఠాన్‌కోటలో ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తూ కాశ్మీర్ ప్రధాని జమ్మూ కాశ్మీర్ ప్రజలు స్వయంగా నిర్ణయిస్తే తప్ప భారతదేశంనుంచి కాశ్మీర్‌ను విడదీయడం కలలోమాట అన్నారు.

కరాచీలో ప్రస్తుతం జరుగుతున్న భారత—పాకిస్థాన్ సంభాషణల విషయం ప్రస్తావిస్తూ 'మా భూమిలో ఒక్క అంగుళమైనా మేం వదులుకోము' అని శ్రీ బక్షి స్పష్టీకరించారు.

చైనీస్ దురాక్రమణ పూర్తిగా తొలగించేవరకు విశ్రమించబోమని ప్రజలు ప్రతిజ్ఞ పూనాలన్నారు. సకాలంలో విదేశాలు చేసిన సహాయానికి హర్షం వెలిబుచ్చుతూ మనశక్తిపై మనం ఆధారపడక తప్పదన్నారు. 'మన ప్రయత్నం చేతనే మన సరిహద్దులు మనం రక్షించుకోగలం' అని శ్రీ బక్షి వివరించారు.

అభివృద్ధి ప్రణాళికలలో కోత అవసరమంటున్న వారి వైఖరిని ఖండిస్తూ ప్రణాళికలు ఇతోధిక ఉత్సాహంతో అమలు జరిపి ఉత్పత్తిని బాగా పెంపుచేయాలని శ్రీ బక్షి సూచించారు.

సర్దార్ హుకుంసింగ్ సూచనలపై చర్చ

శాసనసభల స్పీకర్ల సమావేశంలో ప్రారంభం

చండీఘర్, ఫిబ్రవరి 11:— భారత శాసనసభాపతుల సమావేశం నిన్న లోకసభ స్పీకర్ సర్దార్ హుకుంసింగ్ చేసిన కొన్ని ప్రతిపాదనలను రెండు రోజులపాటు జరిగే సభలలో క్షుణ్ణంగా చర్చించగలదని తెలుస్తున్నది.

అనవసరంగా 'పాయింట్ ఆఫ్ ఆర్డర్లు' తెచ్చి సభా కార్యక్రమాలకు ఆటంకం కలిగించే సభ్యుల ధోరణి, పార్లమెంటరీ కమిటీల ప్రయాణాలు తగ్గింపు వారు చర్చించ గలరట.

పార్లమెంటరీ కమిటీల పర్యటనలు దాదాపు పూర్తిగా తగ్గించుకోవాలని లోకసభ స్పీకర్ సూచించారు.

రైలు ఢీకొని ముగ్గురి మృతి

కలకత్తావద్ద సంఘటన

కలకత్తా, ఫిబ్రవరి 11:— కలకత్తావద్ద బెల్‌గారియా స్టేషన్ సమీపంలో ఒకరైలు ఢీకొని ముగ్గురు మరణించారు. రైలు పట్టాలు దాటుతున్న సమయంలో ఈ ప్రమాదం సంభవించింది.

(6 వ కాలం తరువాయి)

గించి కృషి చేయవలసిన బాధ్యత మన అందరిపైన ఉంది.

అందుచేత అన్ని మతములకు చెందినవారు, ఈ కార్యక్రమంలో పాల్గొని సర్వమానవ సమైక్యతను విశ్వశాంతిని నెలకొల్పుటకై ఎడతెగని కృషి చేయుటకు బద్ధ కంకణులు కావాలి. ఈ సమిష్టి ప్రార్థనలలో సర్వమతముల ఆరాధ్య దైవమైన దివ్యత్వమును, కలసి ఒకే తావులో ధ్యానించుట ద్వారా సమైక్యతను పెంపొందించుటకు కృషి చేయవలసినదిగా సర్వజనులకు సర్వోదయ మండలి విజ్ఞాపన చేస్తూంది.

'భారీ విద్యుత్పరికరాల ఫ్యాక్టరీ ఆపబోము'

కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సంజీవయ్యకు కేంద్రమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం హామీ

హైదరాబాద్, ఫిబ్రవరి 11:—

రామచంద్రపురంలో భారీ విద్యుత్పరికరాల ఫ్యాక్టరీ నిర్మాణం యథాప్రకారం కొనసాగగలదని, ఆ ప్రతిపాదన విరమించలేదని కేంద్ర భారీ పరిశ్రమల మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ దామోదరం సంజీవయ్యకు హామీ ఇచ్చారు

ఫిబ్రవరి, 2 వ తేదీని ఇక్కడ విలేఖరులసమావేశంలో శ్రీ సంజీవయ్య కేంద్రమంత్రిని ఈ విషయమై కలుసుకుని అసలు సంగతి అడిగి తెలుసుకొనగలమని ప్రకటించారు. భారీ విద్యుత్పరికరాల ఫ్యాక్టరీ నిర్మాణం విషయం శ్రీ సంజీవయ్య ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే నిర్ణయించ బడింది.

ఫిబ్రవరి 14 వ తేదీని హైదరాబాదురాగలమని ఫ్యాక్టరీ నిర్మాణం విషయంలో చెలరేగిన అపోహలను పూర్తిగా తొలగించగలమని శ్రీ సంజీవయ్యకు—శ్రీ సుబ్రహ్మణ్యం మాట యిచ్చారట.

శ్రీ సంజీవయ్య ఈ సంగతి మాజీ మంత్రి శ్రీ వల్లూరి బసవరాజుకు టెలిఫోన్‌ద్వారా తెలపగా ఆయన విలేఖరులకు నేడీ విషయం తెలియజేశారు.

ఆలోచన

ఎప్పుడూ ఉడకపెట్టడమేనా!

—కొన్నాళ్లు వేగిద్దాం!

హైదరాబాదు నగరంలో నలభై రోజులు జరిగింది ఎగ్జిబిషన్. ప్రతి సంవత్సరం ఇక్కడిదో గొప్ప పండుగ... చాలామంది వెళ్లొచ్చినతర్వాత ''అనవసరంగా ఇన్ని రూపాయలు దండగ'' అనుకొంటూ వుంటా రనుకోండి. కాని వెళ్లడం మాత్రం మానరు.

ఒకసారి వెళ్లడం మామూలే! రెండు సార్లు మూడుసార్లు కూడా వెళ్లడం కద్దు. ఆ వెళ్లడం మళ్లీ ఒక్కరే కాదు. కుటుంబ సహితంగా! పదిహేను నయాపైసల టిక్కెట్టు కొని లోపలికి తీసుకుపోవడం తేలికేగాని ... వాళ్లను మళ్లీ బయటికి తీసుకురావడం మాత్రం యజమాని వశం కాదు.

నడుగుతూ, గొణుగుతూ వెనక [illegible]దే గాని — ''రండి పోదాము [illegible]క వచ్చేందుకెక్కడ వీలవుతుంది? —[illegible]కాణం కనపడితే అక్కడే మకాం... ఉన్నవాటి ధరలన్నీ అడగడం ... ఒక్కొక్కటే తీసి భర్త ముఖం మీద పెట్టడం, అదిచూచి ఆయనగారు ఉలిక్కిపడటం తటస్థిస్తూ వుంటుం దక్కడ.

మొన్న ఒక గమ్మత్తు జరిగిందిట. వంట సామానులు అమ్మే దుకాణం వుందక్కడ. బంగాళా దుంపలు తరిగే కత్తి ఒకటి వుంది. అచ్చంగా పిడి చాకులాగా! అది చూచిం దొకావిడ. వెంటనే అందిపుచ్చుకొని భర్త ముఖందగ్గిర పెట్టింది.

''ఇదేమిటి? అన్నాడాయన ఉలిక్కిపడి —

''సన్నగా తరిగేస్తుందిట! అన్నదామె.

''ఏవర్ని? ఎందుకు? అన్నాడాయన.

''దుంపల్ని అన్నదామె.

''నాదుంప తరగడానికి నువ్వు చాలవు? ఇది దేనికి? అన్నాడాయన.

''బంగాళా దుంపల్నండీ సన్నగా తరిగేస్తుంది. వేగిస్తే ఎంతో బాగుంటాయి! అన్నదామె.

''నాకు ఉడకపెట్టినే బాగుంటాయి అన్నాడాయన ఆదోరకం ముఖంపెట్టి.

''ఎప్పుడూ ఉడక పెట్టడమేనా! కొన్నాళ్ళు వేగిద్దాం అందామె.

''నన్ను వేపుతున్నావు చాలదు టే! అది అక్కడ పడేసి రావే పోదాం అన్నాడాయన.

— ఆవిడ కోపంకొద్దీ అది అక్కడ పడేసింది. కాని వెనక్కిమాత్రం రాలేదు. పెమ్మలు తీసే చాకొకటి వుంది. అది తీసింది. పాపం, భర్త పరధ్యానంగా వున్న సమయంలో, అది తీసి ముఖం మీద పెట్టింది. ఆయన ''ఆ! ఆ అని అరిచాడు.

ప్రక్కనున్న ఆవిడ, ఆ ఇల్లాలిచెయ్యి గట్టిగా పట్టుకొంది. ''ఎందుకమ్మా ఆయన్ని పొడవబోతున్నావు? చాల్లే అని రెండోచేత్తో ఆ కత్తి లాక్కుంది.

కొంపకు దుంపకూరలు తేకండి...

ఆ ఇల్లాలు ''పొడవడమేమిటి! ఆయన మావారే ... ఇది కొనమంటున్నాను అంది....

''కొనమంటున్నావా! దానికైతే అంత కోపమెందుకు! వళ్లు బిగపట్టితివి — కళ్లు పెద్దవి చేస్తివి ... అది కొనమనడ మెలా అవుతుంది?'' అంటూ ఆప్రక్కనున్న ఆవిడ పకపక నవ్వుతూ వెళ్లిపోయింది.

ఆ ఇల్లాలు ''ఏం, ఇది కొంటారా? అంది భర్తని.

''అసలే భద్రకాళివి — అందులో కత్తి కూడా ఎందుకే అన్నాడాయన.

''అయితే ఈ రోజునుంచీ దుంపకూరలు కొంపకు తేకండి అన్నదామె.

''తెస్తే చెంపలు వాయించు'' అన్నాడాయన.

అక్కడితో ఆవిడ రివ్వున బయలుదేరింది. వెనక ఆయన బయలుదేరారు —

''ఇదుగో! ఇదుగో'' అంటున్నా డాయన.

ఆవిడగారు అంటూ అక్కడున్న 'బ్లడ్ బ్యాంకు'లో ప్రవేశించిందిట. ఆయనగారు కూడా లమేతో పాటే వెళ్లాడు. మరి ఆవిడగారు స్వాతంత్ర్యంలేని ఈ సంసారంతో అనవసరంగా వున్న శక్తి నంతా ధారపొయ్యడ మెందుకని. యుద్ధానికి రక్తదానం చెయ్యబోతుందేమో తెలియదు. 'నేను మాత్రం నీకు తీసిపోతా నంటుకొన్నానా' అని ఆయన కూడా ఆవిణ్ణిమించి రక్తదానానికి అంగీకరించి వుండవచ్చు —

రక్తదాన మంటే పురోవిషయం జ్ఞాపకం వచ్చింది. పల్లెటూరునుంచి వచ్చిన ఒకావిడ ఎగ్జిబిషన్‌తో తిరుగుతోందిట. హైదరాబాద్‌లో చిన్న ఉద్యోగం చేస్తున్న ఒక కుర్రవాడు — ఆవిడకు అక్కడవున్న దుకాణాలు . వగైరాలు చూపిస్తున్నాడు. బ్లడ్‌బ్యాంకు దగ్గిరకురాగానే—

''యుద్ధంకోసం రక్తదానం చెయ్యడంలో ఎంతో పుణ్యముందని, అలా చాలామంది చేస్తున్నారని చెప్పాడట. అదివిని ఆవిడ పెద్ద నిట్టూర్పు విడిచి ''ఉన్నరక్తమంతా ఆయనగారికి ఉచితంగా ధారపోశా! — లోపలకిపోయి అక్కడ వాళ్లతో ''నాయనా నావంట్లో నెత్తురు చచ్చిపోయింది—ఉంటే తప్పకుండా ఇచ్చేదాన్ని అని చెప్పొస్తా'' అంటూ లోపలికి పరుగెత్తిందిట.

ఎగ్జిబిషన్‌లో మధ్యగా ఒక పెద్ద స్తంభం వుంది — చాలా ఎత్తుగా. ప్రతిరాత్రి ఎనిమిది గంటలప్పు డొక వ్యక్తి ఆస్తంభంమీద కెక్కేవాడు. వంటికి నిప్పంటించుకొనేవాడు. సరిగ్గా ఎనిమిది లవగానే అక్కడనుంచి క్రిందవున్న నీళ్లల్లోకి ఉరికేవాడు. ఆ సమయానికి ఎగ్జిబిషన్‌లో ఎక్కడెక్కడున్నవాళ్లు అక్కడికి జేరతారు. అతగాడు ఉరగ్గానే తండోపతండాలుగా బయలుదేరి పోతూవుంటా రటూ ఇటూ.

వొళ్లు మండుతుండే-క్రిందనీళ్ల కనపడుతుండే!

ఒకరోజు అతగాడు పైనుంచి మంటలతో ఉరికాడు. అది చూచి జనం అతి ఆశ్చర్యంతో చెప్పుకొంటున్నారు — ''పాపం మంటలతో ఉరికాడు, అంతఎత్తునుంచి'' అన్నాడొకాయన.

''సరే! ఒళ్లు మండుతుండే ... క్రింద నీళ్లు కనపడుతుండే, ఉరక్కేంచేస్తాడు అందిట ఒక అవ్వ దీర్ఘాలు తీస్తూ.

ఒకావిడ ఉరకడం చూచి ''అమ్మో! అమ్మో! ఎంత ఎత్తునుంచి ఉరికాడు? ఎలా ఉరికాడు? జాలేస్తోంది చూస్తే! అందిట.

''అదివిన్న భర్త ''అంత జాలేస్తోందా? అసలు నీతో జాలిపొరలు ఉన్నాయన్నమాట! ఒక్కమాటూ బైటపెట్టలేదేం! నేను ఇన్ని సంవత్సరాలనుంచి ... నాకూ మంటలు అంటు కొంటున్నాయి ... నేనూ నీళ్ళల్లో ఉరుకుతున్నాను! అన్నాడట.

''మీరు ఉరకడమేమిటి?'' ఉందిట ఆవిడ మూతి తిప్పుతూ.

''నిప్పులు అంటించిన దానవు నీకే తెలియదుటే! కాకపోతే నేను ఉరికేప్పు డింతమంది జనం జేరరు పద వెడదాం'' అని ఆవిణ్ణి పిలుచుకు పోయాడట.

ఒకావిడ దుకాణాలన్నీ తిరిగిన తర్వాత భర్త ''ఇక వెడదామా!'' అన్నాడట.

''అప్పుడేనా, ఆ అబ్బాయి నిప్పులన్నా అంటించుకోలే దింకా'' అందిట స్తంభంవైపు చూచి.

''ఏం నువ్వుంటేగాని ఆతగాడు అంటించుకోడేమిటి?'' అన్నాడుట భర్త కోపంగా.

''ఏంమాటలండీ అవి? ఇంకా ఎనిమిదన్నా కాలే దంటున్నాను. అయినా ఉన్నంతసేపూ ఉండి — అది చూడకుండా వెళ్లడమేమిటి? మన ప్రక్కభాగంలో ఆవిడ అది చూడటానికి అయిదుమా ట్లొచ్చింది'' అన్నదట —

''ఆ అబ్బాయి వాళ కేమన్నా చుట్టమేమో నువ్వెందుకో'' అని ఆవిణ్ణి ఇవతలికి లాక్కొచ్చాడట.

దానికి ఆఫీసు టైంలేదు గనుక— ఎప్పుడో అప్పుడు చేస్తా!

అక్కడ పాల సరఫరాసంఘం ఒకటి వుంది. చిక్కటి పాలు ఎసాల్లోపోసి అమ్ముతారు. చాలామంది పాలుత్రాగి వస్తూంటారు. మొదటి రోజునే వెళ్లిన ఒక జంట — అద్భుత్యం చూచారు. ఆవిడ వెంటనే భర్తతో అందిట —

''ఏమండోయ్! మన పాలవాడు ఎంతచెప్పినా చేతిపాలే తెచ్చిపోస్తున్నాడు. ఆ నీళ్లు త్రాగి ఏంలాభం? నానాటికీ మీరు వక్కొక్కరై పోతున్నారు. ఎగ్జిబిషన్‌వున్న ఈ నలభై రోజులు మీరిక్కడికి వచ్చి రోజుకో సీసెడుపాలు త్రాగిరండి''—

''మందు తినడానికి మండలం కావాలన్నారు పెద్దలు. ఎగ్జిబిషన్ నలభై రోజా లుంటుందిగదా! వుచ్చుకోండి వచ్చి. అవి మీవంటికి పడితే, మీరు కొంచెం ఆరోగ్యం చేసుకొంటే — ఆపైన ఒక గేదెనన్నా కొనుక్కొందాం!'' అందిట.

''గేదెక్కాడా ఎక్కడ చాకిరీ చేస్తానే' అన్నాడట భర్త ...

''మీకు ఆరోగ్యం వస్తుంటే చెయ్యడానికేం! ఇప్పుడు మీకు చేసే చాకిరీ తప్పుడు దానికి చేస్తాను'' అందిట.

''మరి నీకొచ్చే లాభమేమిటి?'' అన్నాడుట ఆయన ముసిముసినవ్వులు నవ్వుతూ.

''లాభం లేకపోయినా, సుఖంవుంది. దానికి ఆఫీసు టైం లేదుగనుక, ఎప్పుడో అప్పుడు నాకు తీరిక వున్నప్పుడు చెయ్యొచ్చు'' అందిట—

ఎగ్జిబిషన్ తమాషాలు మరికొన్ని ఇంకొసారి వ్రాస్తాను.

—రావూరు

ఆసియా, ఆఫ్రికా దేశాల స్వాతంత్ర్య సమరాలను బలపరచాలి

ఆఫ్రేషియన్ మహాసభ తీర్మానాల వివరాలు

మోషి, ఫిబ్రవరి 11—

స్వాతంత్ర్య సాధనకై ఇప్పటికే ఆసియా, ఆఫ్రికా దేశాలలో పోరాటం కొనసాగిస్తున్న ప్రజలకు ఆర్థిక, సైనికసహాయాన్ని అందచేయాలని ఆఫ్రేషియన్ సమావేశం విన్న ఇక్కడ తీర్మానించింది.

ప్రపంచ శాంతి, నిరాయుధీకరణ, అణ్వస్త్ర పరీక్షలు, అణ్వస్త్రాల ఉత్పత్తిపై నిషేధం గురించి మొత్తం అయిదు తీర్మానాలను ఆమోదించడంతో ఆఫ్రేషియన్‌సభ పరిసమాప్తమయింది.

సామ్రాజ్య వాదంతో స్వాతంత్ర్య సాధనకై ఆఫ్రికా ఆసియా దేశాలలో పోరాటం సాగించే రాజకీయ సంస్థలకు, ఉద్యమాలకు సైనిక ఆర్థిక సహాయంతో పాటు శిక్షణ సౌకర్యాలను కల్పించాలని మహాసభ ఆమోదించిన అయిదు తీర్మానాలలోను మొదటిదైన రాజకీయ తీర్మానం కోరుతున్నది. స్వాతంత్ర్య యోధులకు సైనిక శిక్షణ యివ్వాలని స్వాతంత్ర్యోద్యమాలకు రాజకీయ దౌత్య రంగాలలో ఆసియా ఆఫ్రికా దేశాలు సహాయం చేయాలని ఈ తీర్మానం స్పష్టం చేస్తున్నది.

వలస రాజ్యాల నిర్బంధ విధానానికి గురి అయిన జాతీయ వాదులందరకు రాజకీయ ఆశ్రయం కూడా కల్పించాలని ఈ తీర్మానంలో పేర్కొనబడింది.

''సామ్రాజ్య వాదులకు వ్యతిరేకంగా జరిగే పోరాటం రాజకీయ రంగానికి మాత్రమే పరిమితం కాదు. ఆర్థిక దోపిడీనుండి విముక్తికి జరిగే పోరాటంలో అది ప్రారంభం అవుతుంది'' అని ఈ తీర్మానం స్పష్టం చేస్తున్నది. ఆర్థిక సహకారానికి ప్రయత్నించాలని ఆఫ్రేషియన్ రాజ్యాల మహాసభ ఆమోదించిన తీర్మానాలను ఆచరణలో పెట్టవలసిందని ఈ తీర్మానం విజ్ఞప్తి చేస్తున్నది.

నిరాయుధీకరణపై ఆమోదించిన తీర్మానంలో శాంతియుత సహజీవనవిధానాన్ని ఆఫ్రికా ఆసియా దేశాలు సమర్థిస్తున్నట్లు స్పష్టం చేయబడింది. ఆఫ్రికా ఆసియా దేశాలమధ్య వున్న విభేదాలను శాంతియుత సంప్రతింపుల ద్వారా పరిష్కరించుకోవాలని ఈ తీర్మానం కోరుతున్నది.

ఆఫ్రికా, ఆసియా, లాటిన్ అమెరికాలలోగల విదేశ సైనిక స్థావరాలను ఈ తీర్మానం వ్యతిరేకిస్తున్నది.

వలస ప్రాంతాలను తిరిగి స్వాధీనం చేసుకొడానికి సామ్రాజ్య వాదులు 'ధనసహాయం' చేయడంకూడా దురాక్రమణతో సమానమని రాజకీయ తీర్మానంలో వివరం చేయబడింది. కొత్తగా స్వాతంత్ర్యం పొందిన దేశాల సార్వభౌమ ప్రతిపత్తికి ప్రమాదాన్ని తెచ్చిపెట్టడానికి నవీన వలసవాదుల ఎత్తుగడలపట్ల జాగ్రత్త వహించాలని ఈ తీర్మానం హెచ్చరిక చేస్తున్నది.

విదేశ సైనికస్థావరాలు రద్దుకావాలి

విదేశ సైనిక స్థావరాలు రద్దు కావాలని, సైనిక కూటాలను రద్దుచేసి విదేశ సైనికుల ఉపసంహరణ జరగాలని తీర్మానం కోరుతున్నది.

రాజకీయ తీర్మానానికి అనుబంధంగా 30 ప్రత్యేక సమస్యలపై విడివిడిగా తీర్మానాలను ఆమోదించడం జరిగింది. ఈ తీర్మానాలలోని అంశాలు యివి.

(1) బసూటోల్యాండు, స్వాజీల్యాండు బచునాల్యాండుకు బ్రిటన్ స్వాతంత్ర్యం యివ్వాలి.

(2) రొడీషియా ఫెడరేషన్ విచ్ఛిత్తిని త్వరితగతిని బ్రిటన్ ముగించాలి.

(3) వలసరాజ్యాల నిర్బంధాలకు గురి అయిన జాతీయవాదులకు రాజకీయఆశ్రయం కల్పించాలి.

(4) ఇజ్రాయిల్ నూతన వలస విధానం కేంద్రంగా తయారయిందని, అరబ్ రాజ్యాల సమైక్యతకు, సోషలిస్టు వ్యవస్థ నిర్మాణానికి అది అడ్డుగా తయారైందని ఒక తీర్మానంలో స్పష్టం చేయబడింది.

ఇజ్రాయిల్‌తో కుదుర్చుకున్న ఒడంబడికలను రద్దు చేసుకోవాలని ఆసియా ఆఫ్రికా దేశాలకు ఈ తీర్మానం విజ్ఞప్తి చేస్తున్నది.

(5) యెమెన్ ప్రభుత్వాన్ని బలపరుస్తూ మరొకతీర్మానం ఆమోదించబడింది. యెమెన్‌పై దాడి జరిపిన సవూదీ అరేబియా, జోర్డాన్, దురాక్రమణను ఖండించింది.

(6) ఫార్మోజా విముక్తి చేయుటకు చైనాకు హక్కు గలదని మరొక తీర్మానంలో గుర్తించబడింది. ఫార్మోజాపై చైనా అధిపత్యాన్ని ఖండించారు.

(7) కీన్యాలో వెంటనే ఎన్నికలు జరగాలని, 1963 నాటికి స్వాతంత్ర్యం యివ్వాలని మరొక తీర్మానం కోరుతున్నది.

(8) తూర్పు ఆఫ్రికా ఫెడరేషన్ నిర్మాణానికి ఉగాండా, జాంజిబార్, కీన్యా, టాంగన్యికా దేశాలు రూపొందిస్తున్న పథకాన్ని సమర్థిస్తూ మరొక తీర్మానం ఆమోదింపబడింది.

(9) పోర్చుగల్‌పై ఆర్థిక, దౌత్య రంగాలలో ఆంక్షలు విధించాలని ఆసియా ఆఫ్రికా దేశాలను కోరుతూ వేరొక తీర్మానం కోరుతున్నది. పోర్చుగీసు వలసలలో ప్రజలకు అవసరమైన సహాయాన్ని అందజేయాలని ఈ తీర్మానంలో స్పష్టం చేయబడింది.

పోర్చుగల్ విధానాన్ని ఖండిస్తూ భద్రతా సంఘం ఒక తీర్మానాన్ని ఆమోదించునట్లు మిత్రరాజ్య సమితిలోని ఆఫ్రికా ఆసియా దేశాలు కలసి కృషి చేయాలని తీర్మానం సూచిస్తున్నది.

అంగోలాలో జాతీయోద్యమాల మధ్య సమైక్యత అవసరమని తీర్మానంలో నొక్కి చెప్పబడింది. మొజాంబిక్ ప్రజల స్వాతంత్ర్యోద్యమానికి టాంగన్యికా సహాయం చేస్తున్నందుకు తీర్మానంలో హర్షాన్ని వెలిబుచ్చారు.

(10) వుత్తర రొడీషియాలో బ్రిటిష్ ప్రభుత్వం ప్రజాస్వామిక రాజ్యాంగ వ్యవస్థను నెలకొల్పి ఫెడరేషన్‌ను విచ్ఛిన్నం చేయాలని తీర్మానంలో కోరబడింది.

(11) దక్షిణ రొడీషియా ప్రజలు వలస విధానానికి వ్యతిరేకంగా సాగించే పోరాటానికి ఆసియా ఆఫ్రికా దేశాలు సహాయం చేయాలి.

(12) సోమాలీ ప్రజలపై ఫ్రెంచివారు సాగిస్తున్న నిర్బంధ విధానాన్ని మరొక తీర్మానంలో ఖండించారు. ఫ్రెంచి సోమాలీ ల్యాండుకు వెంటనే స్వాతంత్ర్యం యివ్వాలని మహాసభ తీర్మానంలో స్పష్టం చేసింది.

(13) దక్షిణ వియత్నాంలో అమెరికా దురాక్రమణ విధానాన్ని విరమించి, సైన్యాలను ఉపసంహరించుకోవాలని మహాసభ కోరింది.

(14) 1963 నాటికి జాంజిబార్‌కు బ్రిటిష్ ప్రభుత్వం స్వాతంత్ర్యాన్ని యివ్వాలి.

(15) కాంగోలో ప్రస్తుతంవున్న పరిస్థితిని పరిశీలించినప్పుడు, యిప్పుడువున్న మిత్రరాజ్య సమితి అమెరికా సామ్రాజ్య వాదంయొక్క సాధనంగా తయారయిందని మహాసభ ఆరోపించింది. మిత్రరాజ్య సమితిని పునర్నిర్మాణం చేయడానికి ఆసియా ఆఫ్రికా దేశాలు కృషి చేయాలని ఈ తీర్మానంలో కోరుతున్నది.

ఏడెన్ మొదలైన బ్రిటిష్ రక్షిత ప్రాంతాలు ఒకినావాలోని అమెరికన్ సైనిక స్థావరం గురించి ఇతర తీర్మానాలు ఆమోదించబడ్డాయి.

తీర్మానాలకంటె ఆచరణ ముఖ్యం

ప్రతినిధులు దీనిని గుర్తించారని టాంగన్యీకా హోంమంత్రి ప్రకటన

మోషి, ఫిబ్రవరి 11:— తీర్మానాలను మాత్రమే ఆమోదించడం వల్ల ప్రయోజనం లేదని ఆచరణ ముఖ్యమని ఆఫ్రేషియన్ సభకు హాజరయిన ప్రతినిధులు గుర్తించారని మహాసభకు అధ్యక్షత వహించిన టాంగన్యీకా హోంమంత్రి ఓస్కార్ కాంబోనా ప్రకటించారు. ఇజ్రాయిల్‌తో ఒడంబడికలను రద్దు చేసుకోవాలన్న మహాసభ తీర్మానాన్ని ప్రస్తావించి టాంగన్యీకాకు ప్రత్యేకంగా విధానాలు కలవని అన్నారు.

ఇండియా, చైనా, పాకిస్తాన్‌లమధ్య విభేదాలను గురించి చర్చించామని, శాంతియుతంగా వివాదాలను పరిష్కరించాలన్న సూచన ఆమోదించడం అతి ముఖ్యమైన విషయమని టాంగన్యీకా హోంమంత్రి పేర్కొన్నారు.

ఇండియా చైనా సరిహద్దు వివాదంపై భారత ప్రతినిధివర్గ నాయకుడు ప్రకటించినట్లు తీర్మానాన్ని కాక, కేవలం 'ఒక సిఫార్సును' మాత్రమే మహాసభ ఆమోదించిందని టాంగన్యీకా హోంమంత్రి వివరించారు.

తీర్మానానికి సిఫార్సుకు మధ్యగల తేడా ఏమిటని ప్రశ్నించగా ఇండియా చైనాల మధ్య సంప్రతింపులు ప్రారంభం కావడానికి తగిన వాతావరణం కల్పించుటలో కొలంబో రాజ్యాల కృషిని అభినందిస్తూ సిఫార్సు చేయడం జరిగిందని టాంగన్యీకా హోం మంత్రి అన్నారు.

ఒక నవరసుకు రు. 701 లు

జాతీయ రక్షణనిధికి వేలంలో

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10:— జాతీయ రక్షణ నిధి సహాయార్థం ఇక్కడ 4 రోజులపాటు జరుగుతున్న క్రికెట్ ఆటల పోటీ ఉత్సవాలను ప్రారంభిస్తూ రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ ఎగురవేసిన ఒక నవరసును వేడు వేలానికి పెట్టగా 701 రూపాయలు లభించాయి.

అలాగే రాష్ట్రపతి, ప్రధాని నెహ్రూ, క్రికెట్ ఆటగాండ్రు సంతకాలు పెట్టిన రెండు బ్యాట్లు వేలం వేయగా రు. 2102 లు లభించాయి. వీటిని బరోడా మహారాజు రు. 1001 లకు, శ్రీ మాధుర్ రు. 1001 లకు పాట పాడారు.

కతిహార్ వద్ద గంగానదిలో పడవ ప్రమాదం

11 మంది మృతి

కటిహార్, ఫిబ్రవరి 10:— నాటు పడవ ఒకటి గంగానదిలో ఇక్కడికి సమీపంలోగల కరహగోలాఘాట్‌వద్ద గత ఆదివారంనాడు ప్రవాహవేగంలో చిక్కుకుని తల్లక్రిందులైన కారణంగా 11 మంది నదిలో మునిగిపోయి మరణించారు. వీరితో చాలామంది స్త్రీలు, పిల్లలు అని తెలుస్తున్నది.

మరో 11 మంది ప్రయాణీకులు మాత్రం ఎలాగో ఈదుకుంటూ ఒడ్డుకు చేరుకోగలిగారు.

నదిలో మునిగిపోయిన వారి శవాలకోసం ఎంత గాలించినా అంతు చిక్కలేదు.

షిల్లాంగ్, ఫిబ్రవరి 10:— సరస్వతీదేవి విగ్రహాన్ని జలప్రవేశం చేసిన సందర్భాన సిల్చార్‌లో రెండువర్గాల ప్రజల మధ్య జరిగిన సంఘర్షణలో తొమ్మండుగురు మృతినొందిన సంఘటనపట్ల కేంద్ర హోంమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి నేడు సంతాపం వెలిబుచ్చుతూ, ఇటీవల సిల్చార్‌లో సంభవించిన సంఘటనలపట్ల విషయమై అస్సాం ప్రభుత్వందర్యాప్తు చేయించగలదని తాను ఆశిస్తున్నానని అన్నారు.

రంగు రంగుల హిమపాతం

టోకియో, ఫిబ్రవరి 10:— ఇటీవల జపాన్‌లో వివిధ ప్రాంతాలలో విరివిగా హిమపాతం సంభవించినప్పుడు ఆ మంచు ఎరుపు, పసుపుపచ్చ, గోధుమ మొదలైన అనేక రంగులలో వుండడం చూచి ప్రజలు ఆద్భుతపడ్డారు.

ఈ రంగు రంగుల హిమపాతం ఇటీవల అప్పురూపమే అయినా, అపూర్వం మాత్రం కాదని, క్రీస్తుశకం 1105, 1811 సంవత్సరాల మధ్య ఇషికావాలో ఏడుసార్లు, క్రీస్తు శకం 1105, 1772 సంవత్సరాలమధ్య ఫ్యుక్యుయిలో నాలుగుసార్లు ఎర్రటి మంచు కురిసినట్లు హిమపాతపు రికార్డులు తెలుపుతున్నవి.

ఆసియా ఖండంపైనుంచి వీచే ప్రబలమైన గాలులు చైనానుంచి పసుపుపచ్చని ఇసుకను జపాన్‌కు గొనివస్తూ వుంటాయని స్థానిక వాతావరణ నిపుణులు విశ్వసిస్తున్నారు.

జాతీయ రక్షణనిధికి రు. 4 కోట్లు

ఈ నెలాఖరుకు ఆంధ్రప్రదేశ్‌లో వసూలుకాగలవని ముఖ్యమంత్రి ప్రకటన

హైదరాబాద్, ఫిబ్రవరి 11:— ఆంధ్రప్రదేశ్‌లో ఈ నెలాఖరుకు జాతీయరక్షణ నిధి వసూళ్లు నాలుగుకోట్ల రూపాయలకు మించగలవని, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నీలం జీవరెడ్డి నేడిక్కడ వెల్లడించారు.

ఇంతవరకు నగదురూపంలో వచ్చిన విరాళాలు 3.5 కోట్ల రూపాయలు మించినట్లుగా ఆయన పత్రికలవారికి చెప్పారు.

కంబోడియా సర్వదా చైనాను సమర్థిస్తుందట

చౌ ఎన్-లైకి ప్రిన్స్ సిహనౌక్ హామీ యిచ్చినట్లు నవచైనా వార్తాసంస్థ ప్రకటన

పారిస్, ఫిబ్రవరి 10:—

కంబోడియా ఎల్లప్పుడూ చైనా పక్షాన నిలబడగలదని కంబోడియా రాజ్యాధినేత ప్రిన్స్ నరోదమ్ సిహనౌక్ చైనీస్ ప్రధాని చౌ-ఎన్-లైకి తెలియజేసినట్లు నవచైనా వార్తాసంస్థ ప్రకటించింది.

తన గౌరవార్థం చైనీస్ ప్రధాని చేసిన విందు సందర్భంలో మాట్లాడుతూ ప్రిన్స్ సిహనౌక్ పైవిధంగా చెప్పారని చైనా వార్తాసంస్థ వివరించింది.

చైనాలోని కున్‌మింగ్‌లో ఉభయదేశాధినేతలు 'హార్దికమైన స్నేహపూర్వక వాతావరణం'లో కలుసుకుని రహస్య సంభాషణలు జరిపారని కూడా చైనా రేడియో ప్రకటించిందని ఇక్కడ విన్నవారు చెబుతున్నారు.

భారత—చైనాలమధ్య ముఖాముఖి సంప్రదింపులకు అవకాశం కల్పించేనిమిత్తం ప్రిన్స్ సిహనౌక్ చేసిన ప్రయత్నాలకు చైనీస్ ప్రధాని కృతజ్ఞత వెల్లడించారట.

తుపాకి దెబ్బలకు మెక్సికో మాజీ మేయర్ల మృతి

ఎల్‌పాసో (టెక్సాస్), ఫిబ్రవరి 11:— మెక్సికోనగరం మాజీ మేయర్లు ఇరువురు ఒక హోటల్‌లో జరిగిన రాజకీయ పోరాటంలో తుపాకి దెబ్బలకు చనిపోయారని విన్న ఇక్కడ తెలిసింది.

ఆఫ్రేషియన్ సభలో ఇండియా విజయం

కొలంబో ప్రతిపాదనలను ఇండియా, చైనాలు ఆమోదించాలనే తీర్మానానికి ఏకగ్రీవామోదం

మోషి, ఫిబ్రవరి 10:—

చైనా ఇండియాల సరిహద్దు సంఘర్షణ పరిష్కారానికి కొలంబో రాజ్యాలు తలపెట్టిన కృషిని హర్షించి వాటి ప్రతిపాదనలను ఆమోదించవలసినదిగా రెండు రాజ్యాలను కోరుతూ యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ ప్రతిపాదించిన తీర్మానాన్ని తృతీయ ఆఫ్రేషియన్‌సభ నేటి సాయంకాలం సభ్యుల సుదీర్ఘ హర్షధ్వానాల మధ్య ఏకగ్రీవంగా ఆమోదించింది.

ఈ విషయం భారత ప్రతినిధివర్గం పక్షానికు వెన్వెంటనే తెలియజేయబడింది. వారు సమావేశ మంటపంలోనికి రాగానే సభాధ్యక్షుడు సహా ప్రతినిధులందరూ నిలబడి పదేపదే హర్షధ్వానాలు చేశారు.

ఈవిధంగా తన తీర్మానం విషయంలో పట్టుదలతో పోరాడి విజయం సాధించిన భారతీయ ప్రతినిధులను ప్రతినిధుల చేతులను ఆప్యాయంగా ముద్దుపెట్టుకొన్నారు.

ఆఫ్రేషియన్ రాజ్యాల సమైక్యతలో చీలికలు ఏర్పడకుండా కాపాడడానికి మూడురోజులపాటు రాత్రింబవళ్లు సభాధ్యక్షుడు శ్రీ ఆస్కార్ కాంబోనా, సభా సెక్రటరీ జనరల్ శ్రీ యూసుఫ్ ఎల్‌సబై తెరవెనుక చాలా కష్టపడి మంతనాలు సాగించి చైనీస్ ప్రతినిధులకు ఈ తీర్మానం విషయంలో అడ్డుపడవద్దని నచ్చచెప్పారు.

నేటి సమావేశానికి భారత ప్రతినిధులు రాగా చైనీస్ ప్రతినిధులు కూడా లేచి నిలబడి కరతాళ ధ్వనులు చేశారు.

పత్రికల ఫోటోగ్రాఫర్లు ఈ దృశ్యాన్ని ఫోటో తీశారు. భారతీయ ప్రతినిధులు రాగానే ''మనం సమైక్యతను సాధించాము, సభను జయప్రదం కావించాము'' అని అధ్యక్షుడు అనగానే ప్రతినిధులు హర్షధ్వానాలు చేశారు.

ఆ తర్వాత ఆఫ్రేషియన్ దక్షిణ అమెరికన్ రాజ్యాల సభను తమదేశంలో జరిపించాలన్న క్యూబా ఆహ్వానం ఆమోదించడానికి నిర్ణయించబడింది.

దీనికిముందు తుది సర్వసభ్య సమావేశం మూడుసార్లు వాయిదా పడింది. ముందు మధ్యాహ్నానికి, తరువాత సాయంత్రానికి వాయిదా పడింది.

ఇండియా, చైనాలు కొలంబో ప్రతిపాదనలు 'బేషరతుగా ఆమోదించాలన్న పదాని (బేషరతు) తొలగించాలని చైనీస్ సూచించగా అందుకు తాము అంగీకరించామని భారత ప్రతినిధివర్గ నాయకుడు శ్రీ దివాన్ చమన్‌లాల్ అన్నారు.

సభ్యులు హర్షధ్వానాలు చేస్తున్నప్పుడు ఒక చిత్రం జరిగిందని శ్రీ లాల్ అన్నారు. సెక్రటరీ జనరల్ శ్రీ సబై పై తాను చైనీస్ ప్రతినిధులతో కరచాలనం చెయ్యాలని సూచించగా తాను పొరపాటున ఇండొనేసియన్ ప్రతినిధులతో కరచాలనం చేశానన్నారు.

చైనీస్ ప్రతినిధులు ఇండొనేసియనులు ఒకేవిధంగా వున్నందున ఈ పొరపాటు జరిగిందనీ, ఆ తర్వాత చిరునవ్వు నవ్వుతూ నిలబడివున్న ముగ్గురు చైనీస్ ప్రతినిధులను చూసి వారితో కరచాలనం చేశానని ఆయన అన్నారు.

ట్రాం ప్రమాదంలో 8 మంది మృతి

షిమోగా, ఫిబ్రవరి 10:— భద్రావతి ఇనుము కార్ఖానాకు 3 మైళ్ళ దూరంలో ముడి ఇనుము నింపుకుని వస్తున్న ఒక ట్రాము నిన్న పట్టాలు తప్పిన కారణంగా ప్రమాదం సంభవించింది.

ఈ ప్రమాదంలో 8 మంది మరణించారు. 12 మందికి గాయాలు తగిలాయి.

గాయపడిన వారిని భద్రావతి పెద్దాస్పత్రికి చేర్చారు.

కొలంబోసభ ప్రతిపాదనలకు ప్రభుత్వామోదం

స్వతంత్రపార్టీ కేంద్రసమితి విమర్శ

బొంబాయి, ఫిబ్రవరి 10:— కొలంబో ప్రతిపాదనలను భారత ప్రభుత్వం యథాతథంగా ఆమోదించడం దేశం శ్రేయస్సుకు, ఆత్మగౌరవానికి వ్యతిరేకమనీ, 1962 నవంబర్ 14 వ తేదీన పార్లమెంటు ఏకగ్రీవంగా చేసిన ప్రతిజ్ఞకు అనుగుణమైనది కాదనీ స్వతంత్ర పార్టీ కేంద్ర సమితి నేటి సమావేశంలో తీర్మానించింది.

దేశంలోని పరిస్థితుల దృష్ట్యాను, ఇండియా చైనాల మధ్య సైనిక పాటవంలోని వ్యత్యాసం దృష్ట్యాను చైనీస్ దురాక్రమణల విడిన ప్రభుత్వం తన జాతీయ విధానాలను సమీక్షించుకొని వాటి మధ్య సాన్నిహిత్యం సంఘటించుకొనడానికి ప్రయత్నించాలని, 1960 మార్చిలోనే స్వతంత్రపార్టీ ప్రభుత్వాన్ని అర్థించిందని కూడా తీర్మానం పేర్కొన్నది.

కొలంబో ప్రతిపాదనలను ఇండియా తిరస్కరించాలి

కలకత్తా సభలో తీర్మానం

కలకత్తా, ఫిబ్రవరి 11:— భారతప్రభుత్వం కొలంబో ప్రతిపాదనలను తిరస్కరించాలని నిన్న యిక్కడ పశ్చిమ బెంగాల్ హిందూ మహాసభ, జనసంఘం, రివల్యూషనరీ, కమ్యూనిస్టు పార్టీలు సమష్టిగా పూరేగింపు జరిపి బహిరంగసభలో ఒక తీర్మానాన్ని ఆమోదించాయి.

ఆసియాలోకల్లా బ్రహ్మాండమైన సైనిక శక్తిని భారతదేశం నిర్మించుకోవాలని, ఇది దురాక్రమణ ప్రమాదాన్ని నివారించగలదని, తీర్మానం పేర్కొన్నది.

సభకు శ్రీ రమేష్‌చంద్ర మజుందార్ అధ్యక్షత వహించారు. పాకిస్తాన్‌తో రాజీపడడానికి భారతప్రభుత్వం, కాశ్మీర్ విభజనను అంగీకరించగలదనే వార్త అశనిపాతంవలె వెలువడినదని, ఇట్టి విభజన ప్రయత్నాలవల్ల శాంతి ఏర్పడదని, ఇది భారతదేశం గౌరవాన్ని భంగంచేయగలదని తీర్మానం పేర్కొన్నది.

సింహళంలోని విదేశీ పెట్రోలు సంస్థలు

కొలంబో, ఫిబ్రవరి 11:— సింహళంలో గల మూడు విదేశీ పెట్రోలు కంపెనీలను, తమ దేశంలో కొనే స్థాయిలోను సింహళ పెట్రోలియం కార్పొరేషన్ కొంటున్న ధరకు కొనమని కోరాలనే ప్రతిపాదనను సింహళ ప్రభుత్వం త్వరలోనే ప్రతిపాదించనున్నది.

కృష్ణానది మిగులు జలాలు

తమకు కేటాయించాలని మద్రాసు గట్టిగా కోరగలదట

మద్రాసు, ఫిబ్రవరి 11:— కృష్ణానది మిగులు జలాలను మద్రాసు రాష్ట్రంలో నీటి పారుదల ప్రయోజనాలకు, మద్రాసు పట్టణ నీటి సరఫరా నిమిత్తం కేటాయించవలసినదిగా మద్రాసుప్రభుత్వం గట్టిగా ఒత్తిడి చేయగలదని తెలుస్తున్నది.

గుల్హాతి కమిషన్ నివేదికలోని సాధక బాధకాలను పరిశీలించే నిమిత్తం కేంద్ర ఇరిగేషన్ మంత్రి శ్రీ హాఫీజ్ మహమ్మద్ ఇబ్రహీం వచ్చినప్పుడు ఆయనతో ముఖ్యమంత్రి, తదితర మంత్రులు చర్చలు జరిపే సందర్భంలో మద్రాసు ప్రభుత్వం పైవిధంగా గట్టిగా కోరగలదని తెలుస్తున్నది.

కృష్ణా, గోదావరి మిగులు జలాల వినియోగం విషయంలో కేంద్ర ఇరిగేషన్‌మంత్రి శ్రీ హాఫీజ్ మహమ్మద్ ఇబ్రహీం, కేంద్ర ఇరిగేషన్ శాఖలో స్టేట్ మంత్రి శ్రీ ఒ.వి. అలగేశన్‌లు మైసూరు, మహారాష్ట్ర ప్రభుత్వాలతో ఇప్పటికే చర్చలు జరిపారు. ఇప్పుడు కేంద్ర మంత్రులు ఈ విషయమై ఆంధ్రప్రదేశ్‌తో చర్చలు జరుపనున్నారు.

మద్రాసునగరానికి ఏటేటా 1 కోటి 50 లక్షల ఘనపు టడుగుల నీటి సరఫరా అవసరమని, రానున్న 15 సంవత్సరాలలో నగర జనాభా 50 లక్షలకు పెరగగలదనే దాని దృష్ట్యా మద్రాసు ప్రభుత్వం అంచనావేసింది. కృష్ణానది మిగులుజలాలు మద్రాసునగర నీటిసరఫరా అవసరాలను తీర్చగలవని గుల్హాతి కమిషన్ తన నివేదికలో పేర్కొన్నదని కూడా తెలుస్తున్నది.

కేంద్రమంత్రి శ్రీ ఇబ్రహీం ఫిబ్రవరి 14 వ మద్రాసు ముఖ్యమంత్రితో చర్చలు జరపనున్నారు.

చైనా చే లాసా, లాంచూల రైలుమార్గం నిర్మాణం

డార్జిలింగ్, ఫిబ్రవరి 11:— సగంవరకు నిర్మించిన చైనా—టిబెట్ రైలుమార్గాన్ని పూర్తిచేయడానికి చైనా ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని ఇటీవల యిచ్చటకు వచ్చిన టిబెట్టు శరణార్థులద్వారా తెలియనున్నది.

లాసా, లాంచూలను కలిపే 1000 మైళ్ళ పొడవుగల ఈ మార్గాన్ని చైనా, 1960 లో నిర్మించడానికి ప్రారంభించింది. ఇది గత మే నెలలో పూర్తి కాగలదని అంచనా వేయబడింది. కాని యింతవరకు సగం మాత్రమే నిర్మాణం పూర్తి అయింది.

గత సెప్టెంబర్‌లో ఇండియాపై చైనా దాడి జరపడంవల్ల, ఈ నిర్మాణం నిలిపివేయబడింది.

డమాస్కస్‌లో ప్రదర్శనలు

పోలీసులు కాల్పులు జరిపినట్లు కయిరో రేడియో ప్రకటన

కయిరో, ఫిబ్రవరి 11:— సిరియా రాజధాని డెమాస్కస్‌లో పార్లమెంటు భవనం ముందు జరిగిన ప్రదర్శనలపై సిరియన్ పోలీసులు కాల్పులు జరిపినట్లు కయిరో రేడియో ప్రకటించింది. డెమాస్కస్ నగరమంతటా పోలీసులు బందోబస్తు చర్యలు సాగిస్తున్నారని, సవూదీ అరేబియా, జోర్డాన్ రాయబారి కార్యాలయాలకు రక్షణ ఏర్పాట్లు చేశారని కయిరో రేడియో వెల్లడి చేసింది.

ఇరాక్‌లో తిరుగుబాటు అనంతరం సిరియా సరిహద్దులలో రక్షణ ఏర్పాట్లు పటిష్టం చేయడం జరిగింది. సిరియా లెబనాన్ సరిహద్దును ముందు జాగ్రత్త నిమిత్తం అధికారులు మూసివేశారు.

ప్రవాసంలోవున్న ఇరాక్ పౌరులు

దేశానికి ఆహ్వానింపబడగలరని ప్రెసిడెంట్ ఆరిఫ్ ప్రకటన

కైరో, ఫిబ్రవరి 11:— ఇరాక్‌లో కాశిం పరిపాలన జరుగుతున్నప్పుడు దేశం విడిచివెళ్ళిన 'ఇరాక్ పౌరులను' తిరిగి ఆహ్వానించగలమని ప్రెసిడెంట్ ఆరిఫ్, తమ కార్యాలయానికి టెలిఫోన్ ద్వారా తెలియచేసినట్లు కైరో వార్తాపత్రిక అల్ అహ్రామ్ ప్రకటించింది.

సిరియా మాజీ ప్రెసిడెంట్ షుక్రీ ఎల్—కువాట్లీ, ప్రెసిడెంట్ ఆరిఫ్‌కు శుభాకాంక్షల అందజేస్తూ సందేశం పంపించినట్లు బాగ్దాద్ రేడియో ప్రకటించింది.

న్యూయార్కు ప్రత్తి

న్యూయార్కు, ఫిబ్రవరి 11:—

క్రితం క్లోజింగ్	34.55
నేటి ఓపెనింగ్	34.50

కొత్తగూడెంనుంచి విశాఖకు రైలుమార్గం నిర్మాణం

అభివృద్ధిచెందుతున్న పరిశ్రమలదృష్ట్యా అవసరమని రైల్వేల డిప్యూటీ మంత్రి సూచన

భద్రాచలం, ఫిబ్రవరి 11:—

కొత్తగూడెంను విశాఖపట్నంతో కలుపుతూ భద్రాచలం మీదుగా రైలుమార్గం వేసే పథకం మూడవ ప్రణాళికలో లేదు. ఫెర్టిలైజర్ల ఫ్యాక్టరీ, బేరియం కెమికల్సు థెర్మల్ కేంద్రం వంటివి కొత్తగూడెంలో అవతరిస్తున్న సందర్భంలో, యింకా యెన్నో పరిశ్రమలిక్కడ తొందరలోనె అభివృద్ధిలోకి రానుండగా, ప్లానింగ్ కమిషను, రైల్వే మంత్రిత్వశాఖ యీ క్రొత్తమార్గం నిర్మాణ విషయమై పరిశీలించడం చాలా అవసరం అని రైల్వేల డిప్యూటీ మంత్రి శ్రీ వి. రామస్వామి పత్రికా ప్రతినిధులతో యిక్కడ అన్నారు.

''ఇక్కడి సింగరేణి కోలరీసు బొగ్గు ఎగుమతిలో జరుగుతున్న అభివృద్ధి దృష్ట్యా రోజు 380 వ్యాగన్లు రవాణా చేస్తున్నారు. ఇవికాక యింకా 350 వ్యాగన్లు రోజు అవసరం. ఇంతే కాక 800 వ్యాగన్ల బొగ్గు సింగరేణినుంచి కొత్తగూడెం వరకు హౌసుకు నిత్యం ఎగుమతి అవుతున్నది. బొగ్గు సక్రమంగా రవాణా జరుగుటకు వ్యాగన్ల సరఫరా కూడా సక్రమంగా జరగాలి అని కూడ శ్రీ రామస్వామి అన్నారు.

ఓవర్‌బ్రిడ్జిల విషయమై ప్రసంగిస్తూ యీ సందర్భంలో 50 వ శాతం ఖర్చు భరించుటకు మధ్యప్రదేశ్, మహారాష్ట్ర ప్రభుత్వాలు అంగీకరించాయని డిప్యూటీమంత్రి అన్నారు.

భద్రాచలం రోడ్డు రైల్వే స్టేషనులో అదనంగా విశ్రాంతి శాలలు కట్టే విషయమును గార్ల రామవరంవరకు రైలుమార్గం పొడిగించే విషయమును గురించి పరిశీలింపబడ కలదని ఆయన అన్నారు.

ఇక్కడనుంచి డిప్యూటీ మంత్రి విజయవాడ మీదుగా మద్రాసు వెళ్ళారు. (మ. వి.)

మంచుపెళ్ల కరిగి నలుగురు బాలికల మృతి

న్యూయార్క్, ఫిబ్రవరి 11:— న్యూయార్క్ రాష్ట్రంలోని బేబిలాన్‌వద్ద ఒక తటాకంపైన పేరుకున్న మంచుపై ఆడుకుంటూ వుండగా మంచు పెళ్ల కరిగియున్నపో కారణంగా మునిగి నలుగురు చనిపోయారు.

మరో బాలిక ఈ ప్రమాదంనుంచి తప్పించుకున్నది.

915 మంది భారత యుద్ధఖైదీల జాబితా

చైనీస్ రెడ్‌క్రాస్‌సంస్థ ఢిల్లీకి పంపినట్లు పెకింగ్ ప్రకటన

పెకింగ్, ఫిబ్రవరి 10:— 915 మంది భారత యుద్ధ ఖైదీల పేర్ల జాబితా ఒకటి చైనీస్ రెడ్‌క్రాస్ సంస్థ నేడు విమాన టపాద్వారా న్యూఢిల్లీకి పంపిందని న్యూచైనా న్యూస్ ఏజెన్సీ పేర్కొన్నది.

ఈ విషయాన్ని చైనీస్ రెడ్‌క్రాస్ సంస్థ, భారత రెడ్‌క్రాస్ సంస్థకు ఒక కేబిల్‌ద్వారా తెలియజేసింది.

జాబితాలో ఇద్దరు ఫీల్డ్ గ్రేడ్ ఆఫీసర్లు, ఇద్దరు కంపెనీ గ్రేడ్ అధికారుల పేర్లు కూడా చేరి ఉన్నాయి. తీవ్రంగా గాయపడి లేక జబ్బుపడి చికిత్స చేయించుకోడానికి నిరాకరించి మరణించిన 10 మంది పేర్ల జాబితా కూడా న్యూఢిల్లీకి పంపబడింది.

ఈ 915 మంది ఖైదీల విలాసాలు, వారి ఆరోగ్య పరిస్థితి, చనిపోయిన 10 మంది ఏ తారీకున చనిపోయిందీ, ఏ కారణాన మృతినొందిందీమొదలగువివరాలుకూడాపంపబడినాయి.

బొంబాయి, ఫిబ్రవరి 11:— రైల్వే ప్రమాదాల విచారణసంఘం పార్లమెంటు సభ్యుడు శ్రీ జైపాల్‌సింగ్ నాయకత్వాన నేడు ఇక్కడికి వచ్చింది.

తటస్థ విధానం అనుసరణకు ఇరాక్ ప్రభుత్వం శపథం

— అధికార ప్రకటన

బాగ్దాద్, ఫిబ్రవరి 11:—

ఇంపీరియలిజానికి వ్యతిరేకంగా పోరాటం సాగించే విషయంలోను, అరబ్ రాజ్యాలమధ్య సమైక్యతా సాధనకు నూతన ఇరాక్ ప్రభుత్వం తటస్థవిధానాన్ని అనుసరించడానికి శపథం గైకొన్నదని అధికారరీత్యా నేటి ప్రకటనలో పేర్కొనబడినది.

విదేశాంగ మంత్రిత్వ శాఖ వెలువరించిన ఈ ప్రకటనను బాగ్దాద్ రేడియో ప్రసారం చేసినది.

ప్రకటనలోని ముఖ్యాంశాలు ఇవి:

(1) వెనుకటి వాగ్దానాలను, అంతర్జాతీయ ఒప్పందాలను గౌరవించడం.

(2) మిత్రరాజ్య సమితి ప్రణాళికను గౌరవించడం.

(3) నూతన ఇంపీరియలిజానికి వ్యతిరేకంగా పోరాటం సాగించడం.

(4) తటస్థ విధానం అనుసరణ, బాండుంగ్ సభ నిర్దేశించిన సిద్ధాంతాలను ఆచరణలో పెట్టడం.

(5) అరబ్ రాజ్యాల మధ్య సమైక్యతా సాధనకు కొత్తగా కృషి చెయ్యడం.

(6) పాలస్తీనా విముక్తి.

(7) సోదర ముస్లిమ్ దేశాలతోను, ఇతర మిత్రదేశాలతోను స్నేహ బాంధవ్యాలను పెంపొందించుకొనడం.

బాగ్దాద్‌లో ఇంకా ఇప్పటికీ పోరాటం కొనసాగుతున్నదట

బీరూట్, ఫిబ్రవరి 11:— బాగ్దాద్ నగరంలో టైగ్రిస్ నదికి ఇరువైపులా ఉన్న ప్రాంతాలలో ఇంకా ఇప్పటికీ అక్కడక్కడ చెదురువాటుగా పోరాటం కొనసాగుతూనే ఉన్నదని బాగ్దాద్‌నుంచి నేడు ఇక్కడికి తిరిగి వచ్చిన రాయిటర్ విలేఖరి తెలియజేస్తున్నారు.

కాశిమ్ అనుచరవర్గానికి చెందినవారిని, కమ్యూనిస్టులను పూర్తిగా తుడిచిపెట్టడానికి విప్లవకారులు పెద్ద యెత్తున వేట సాగిస్తున్నారట.

కొన్ని ప్రాంతాలలో ఇరుపక్షాల మధ్య బాహాబాహీ పోరాటం కొనసాగుతున్నదని కూడా రాయిటర్ విలేఖరి చెప్పారు.

దేశం అంతటా సైనిక శాసనం కట్టుదిట్టంగా అమలు పర్చబడుతున్నది. పగటిపూట కర్ఫ్యూ తొలగించినప్పటికీ ప్రజలు యేకొద్దిమందోగాని బైటికి రావడంలేదు.

బాగ్దాద్‌లోని విదేశ రాయబార కార్యాలయాలు పరిస్థితిని ఎప్పటికప్పుడు కనిపెట్టి చూస్తూ 24 గంటలు పనిచేస్తున్నాయి.

ప్రధానంగా ఆయిదు ప్రాంతాలలో పోరాటం కొనసాగుతున్నట్లు ధ్రువీకరణ కాని వార్తలు తెలుపుతున్నవి. తుపాకి కాల్పుల ఉధృతం నిన్నటి దినం కొంత తగ్గినది.

బ్రిటన్, పాకిస్తాన్‌ల గుర్తింపు

ఇరాక్‌లో ఏర్పడిన నూతన ప్రభుత్వాన్ని బ్రిటన్, పాకిస్తాన్‌లు నేడు గుర్తించినవి.

పాకిస్తాన్ ప్రభుత్వం కువాయిట్‌ను కూడా గుర్తించింది.

అమెరికా గుర్తింపు

వాషింగ్టన్, ఫిబ్రవరి 11:— ఇరాక్ నూతన ప్రభుత్వాన్ని అమెరికా గుర్తించినట్లు నేడు విదేశాంగశాఖ ప్రకటించింది.

ఇరాక్ నూతనప్రభుత్వానికి పశ్చిమ జర్మనీ పరిగణన

బాన్, ఫిబ్రవరి 11:— ప్రెసిడెంట్ అబ్దుల్ సలామ్ ఆరిఫ్ నాయకత్వం క్రింద ఇరాక్‌లో ఏర్పడిన నూతన విప్లవ ప్రభుత్వాన్ని పశ్చిమ జర్మనీ నేడు గుర్తించినట్లు ప్రకటించినది.

పశ్చిమ జర్మనీ ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని ఇరాక్‌లోని తన రాయబారికి తెలియజేసినది కూడా.

హైదరాబాద్ వద్ద విమాన ప్రమాదం

పైలట్ మృతి

హైదరాబాద్, ఫిబ్రవరి 10:— స్థానిక ఫ్లయింగ్ క్లబ్‌కు చెందిన విమానం ఒకటి ఇక్కడికి సుమారు 27 మైళ్ళ దూరంలోగల ఇబ్రహీంపట్నం సరస్సువద్ద నేటి ఉదయం ప్రమాదానికి లోనైనకారణంగా విమానంలోని పైలట్ మరణించాడు. మరొకరుగాయపడ్డారు.

పైలట్ పేరు హమీర్ రజాఖాన్. బి. యస్. సి. వయస్సు 21 సంవత్సరాలు. అతను అన్వరుల్—ఉలూమ్ కళాశాల విద్యార్థి. గాయపడిన వ్యక్తి పేరు హాదీ అలీఖాన్. అతను గాంధీ వైద్యకళాశాల విద్యార్థి. ఇంజన్ చెడిపోయిన కారణంగా విమానం కూలిపోయినట్లు తెలుస్తున్నది.

కుష్ఠువ్యాధుల డాక్టరుగారి రాక!!!

మా డాక్టరుగారగు వైద్యశ్రీ
గ్రంధే రఘురామ గుప్తగారు

ఈ క్రింద వివరింపబడిన ప్రకారము పర్యటించెదరు

హైదరాబాదు, నిజామాబాదు, అనంతపురం పట్టణములకు రాక !!!

13-2-63 బుధవారము ఉ॥ 8 గం. నుండి సా॥ 4 గం. వరకు
రూం. నెం. 5, యూనిక్ లాడ్జింగ్, బస్‌స్టాండులో, హనుమకొండ

14-2-63 గురువారము పగలు 2 గం. నుండి 15-2-63 శుక్రవారము పగలు 12 గం. వరకు
రూం. నెం. 17, శంకర్ షేర్‌హోటల్, అఫ్జల్‌గంజ్, గౌలిగూడ చమన్‌దగ్గర, హైదరాబాదు

16-2-63 శనివారము ఉ॥ 8 గం. నుండి పగలు 3 గం. వరకు
రూం. నెం. 4, ఉడిపి శ్రీకృష్ణభవన్ బోర్డింగ్ అండ్ లాడ్జింగ్. గాంధిచౌక్‌వద్ద, నిజామాబాదు

18-2-63 సోమవారము ఉదయము 8 గం. నుండి సా॥ 5 గం.వరకు
శాంతినివాస్ రిటైరింగ్ రూమ్స్
అనంతపురం

బొల్లి, మేహమచ్చలు, మేహపొడలు, మేహగ్రంధులు, పక్షవాయువు, బోదలు, పిచ్చి, మూర్ఛ, హిస్టీరియా, ఉబ్బసము, టి. బి. డయాబెటిస్ చక్కెర వ్యాధి సుఖవ్యాధులు, పరిణామశూలలు (కడుపునొప్పులు), సన్నపాటివారు లావగుటకు, సమస్త మొండి వ్యాధులకు సలహాలు, ఔషధములు యివ్వబడును. కేటలాగులు కోరికపై ఉచితముగ పంపబడును.

సూచన:— డయాబెటిస్ (చక్కెర వ్యాధి) ఔషధము వెంటనే సప్లయి చేయబడదు. ఔషధమునకై పూర్తి పైకము ముందుగా చెల్లించిన, వారిపేరు రిజిష్టరు చేసికొని, వరుస సంఖ్యలో ఔషధము పంపెదము.

డాక్టరుగారితో సంప్రదించుటకు రుసుము రూ 5 లు.
పాత రోగులకు సలహా ఉచితము.

గమనిక:— ఔషధములు తీసికొనగోరువారు డాక్టరుగారికి పూర్తి పైకము చెల్లించి తీసికోవచ్చును. ఔషధమునకు ఆర్డరిచ్చువారు డాక్టరుగారికి కనీసము రు. 20 లు అడ్వాన్సుగ చెల్లించిన, మిగత పైకమునకు ఔషధములు కంపెనీనుండి వి.పి.గ పంపబడును. ఇచ్చిన మందులు ఏ పరిస్థితులలోను వాపసు తీసికోబడవు. తీసికొన్న అడ్వాన్సులు వాపసు యివ్వబడవు.

ఫోన్ నెం: 22. ఇట్లు,
టెలిగ్రామ్సు: 'LEPSIN' 'లెప్సిన్' మేనేజర్,
మార్కాపురం పోస్టు, అమరజ్యోతి ప్రొడక్ట్స్.
కర్నూలు జిల్లా, (ఏ. పి.) పి. బి. నెం. 26.

రష్యానుండి బ్రిటన్‌కు ప్రతినిధులు

పంపాలని రాయ్ థాంప్సన్ సూచన

మాస్కో, ఫిబ్రవరి 11:— ఈ వారాంతంలో 160 మంది బ్రిటిష్ పారిశ్రామిక నేతలు మాస్కోను దర్శించిన తరువాత సోవియట్ యూనియన్ నుండి కూడా బ్రిటన్‌కు ఒక ప్రతినిధివర్గం రావాలని కెనడియన్ పత్రికాధిపతి లార్డ్ రాయ్ థాంప్సన్ నిన్న యిక్కడ సూచించారు. ఉభయ దేశాలమధ్య పరస్పరం సంబంధాలు పెంపొందితే ఫలితంగానే అవిశ్వాసం, అసంతృప్తి పోవునని ఆయన అన్నారు.

సోవియట్ యూనియన్ గురించి తెలుసుకోడానికి బ్రిటిష్ ప్రజలు ఉత్సుకతను చూపుతున్నారని థాంప్సన్ పేర్కొన్నారు. బ్రిటన్‌నుండి 160 మంది పారిశ్రామిక నేతలు ఒకే విమానంలో బయలుదేరి మాస్కోకు ఈ వారాంతంలో వెడతారు.

'ఇండియాకు తగినది తటస్థ విధానమే'

షోలాపూర్‌లో శ్రీమతి లక్ష్మీమీనన్ వివరణ

షోలాపూర్, ఫిబ్రవరి 11:— ప్రస్తుత అంతర్జాతీయ పరిస్థితుల దృష్ట్యా తటస్థ విధానమే భారతదేశానికి మేలు అని ఉన్నదని విదేశాంగ శాఖలో మంత్రి శ్రీమతి లక్ష్మీమీనన్ స్థానిక లయన్స్ క్లబ్‌లో ప్రసంగిస్తూ సూచించారు.

మిలిటరీ కూటాలలో చేరిన దేశాలకు స్వతంత్రమైన ప్రభుత్వ పాలన ఏర్పడలేదని, మన తటస్థ విధానం మనకు ఇదమిత్థమైన సత్ఫలితాల్ని కలిగించినదని శ్రీమతి మీనన్ వివరించారు. "యుద్ధ సన్నాహాలకు తప్ప సైనిక సంధులు పనికిరావు. ఇండియా ప్రపంచశాంతి పరిరక్షణకు కృషిచేస్తున్నదేశం, కనుకనే తటస్థ విధానం అవలంబించి సంఘర్షణ వున్నచోట ఇరువర్గాలకు చెందని స్వతంత్ర భావాలద్వారా శాంతికి కృషిచేయ గలుగుతున్నది" అని శ్రీమతి మీనన్ వ్యాఖ్యానించారు.

చైనానుంచి దురాక్రమణ ప్రమాదం తొలగిపోలేదు

మనం నిత్యజాగరూకులమై వుండాలని రక్షణమంత్రి శ్రీ చవన్ హెచ్చరిక

బొంబాయి, ఫిబ్రవరి 11:— చైనా, ఇండియాపై ముట్టడి ప్రారంభించడాన్ని 'సరిహద్దు వివాదంగా' పరిగణించరాదని, సరిహద్దు సమస్య అనే సాకుతో, ఇండియాను కబళించడానికే, చైనా, భారతదేశంపై దాడి జరిపినదని పెకింగ్ ప్రభుత్వం తన దురాక్రమణ విధానాలను అనుసరిస్తున్నంత కాలం, మనం జాగరూకులమై వుండాలని రక్షణమంత్రి శ్రీ చవన్, నిన్న యిచ్చట బొంబాయి ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యాన జరిగిన బ్రహ్మాండమైన సభలో ప్రసంగిస్తూ హెచ్చరించారు.

చైనా భారతదేశాన్ని నమ్మించి వెన్నుపోటు పొడుస్తుందని ఎవరూ అనుకోలేదని, చైనాపట్ల సదా జాగ్రత్తలో వ్యవహరించాలని భారత ప్రభుత్వం తన అనుభవం వల్ల గ్రహించినదని చైనా తిరిగి దాడి జరిపినట్లయితే పోరాటంలో జయాపజయాలు ఎలా వున్నప్పటికీ, చైనాను భారత సైనికులు గట్టిగా ఎదుర్కొనగలరని, అయితే ఇండియావారి తరఫు అనవసర తొందరగా, మొదట జరపదని, ఆయన వక్కాణించారు.

చైనాతో పోరాటం రెండు విధాలతో కూడుకొని వున్నట్టిదని, మొదటిది సాయుధ సంఘర్షణ, రెండవది, దౌత్య రంగంలో సంఘర్షణ అని, మొదట సాయుధ సంఘర్షణ జరిపి, దానిని ఉపసంహరించుకొని, నిన్నటి శాంతిసేవలు ముట్టడి జరపడం చైనా ఎత్తుగడ అని ఆయన పేర్కొన్నారు.

చైనా వ్యూహంలో ప్రచారానికి చాల ప్రాధాన్యం కలదని తాను శాంతిని వాంఛిస్తున్న దేశంగా ప్రపంచానికి ముఖ్యంగా చిన్న రాజ్యాలకు నమ్మకం కలిగేటట్లు ప్రచారం చేయడం చైనా ఎత్తుగడలో ఒక భాగమని, ఆయన పేర్కొన్నారు.

కొలంబో ప్రతిపాదనలను మనం ఆమోదించడం మన విధానాలకు అనుగుణంగా వున్నదని, వీటిని భారత ప్రభుత్వం త్రోసివ్వాలనే సూచన వివేకవంతమైనది కాదని, ఆయన తెలియపరిచారు.

సెప్టెంబరు 8 వ తేదీనాటి స్థావరాలకు చైనా వైదొలగాలనే భారత ప్రభుత్వ వాంఛకు కొలంబో ప్రతిపాదనలు అనుగుణంగా వున్నవని కొలంబో ప్రతిపాదనలపట్ల తాను అనుకూల వైఖరిని అవలంబించినా, ఇండియాయే, శాంతియుత పరిష్కారానికి అంగీకరించడంలేదని చైనా ప్రభుత్వం మొదట కావించిన ప్రచారం మనం కొలంబో ప్రతిపాదనలు ఆమోదించడంవల్ల తుత్తునియలైనదని, దీనివల్ల చైనా కుతంత్రాలు ప్రపంచానికి వెల్లడి అయినవని ఆయన వివరించారు.

భారతదేశ రక్షణ కృషిపట్ల భారతీయులకు అలసత్వం ఏర్పడేటట్లు చేసి, మన చైతన్యాన్ని నిరోధించడం కూడా చైనా వ్యూహంలో ఒక భాగమని కనుక, సాయుధ సంఘర్షణ ఆగిపోయినంతమాత్రాన మనం నిర్లిప్తులం కారాదని, తాము అన్నివిధాల దురాక్రమణను ప్రతిఘటించడానికై దేశీయులు సన్నాహాలు కావించాలని, ఆయన ఉద్బోధించారు.

చిన్న దేశాలను ముఖ్యంగా ప్రజాస్వామిక దేశాలను చావుదెబ్బ కొట్టడానికి తన చెప్పుచేతలలో పెట్టుకోవడానికి, చైనా దురాక్రమణ విధానాన్ని అనుసరిస్తున్నదని, కాగా ఇది సిద్ధాంతాలకు సంబంధించిన సంఘర్షణ అని, దురాక్రమణ ద్వారా తన సిద్ధాంతాలను పర్వతులనుత్తర దేశాలలో వ్యాపింపచేయాలని ప్రయత్నిస్తున్న చైనా, ప్రపంచానికి ప్రమాదకారి అని ఆయన స్పష్టపరిచారు.

ఈ సందర్భంలో ఆయన చైనా రష్యాల సిద్ధాంత భేదాలను గురించి ప్రస్తావిస్తూ ఆయన ఇలా అన్నారు: ''రష్యాతో సిద్ధాంత సంఘర్షణలో చైనా వాదన ఏమిటో, సిద్ధాంతా లేమిటో ప్రపంచానికి వెల్లడి అయాయి. దాని నిజస్వరూపం బయట పడింది.''

సోవియెట్ రష్యా, సంపన్నవంతమై, అన్నివిధాల అభివృద్ధి చెందినదని, అందువల్ల యుద్ధాన్ని వ్యతిరేకిస్తున్నదని, యుద్ధంవల్ల సర్వం నాశనం తప్ప మిగిలేదేదీ వుండదని రష్యాకు తెలుసునని, క్యూబా విషయమై అమెరికాతో సంఘర్షణను నివారించి ప్రపంచాన్ని మహా విలయంనుంచి సోవియెట్ ప్రధాని క్రుశ్చేవ్ తప్పించారని ఆరితేరిన రష్యాను సంరక్షించారని ఆయన ప్రశంసించారు.

క్యూబా విషయమై యిట్టి ఉదాత్త వైఖరిని అవలంబించిన రష్యాను గుండె ధైర్యంలేని దేశంగా చైనా విమర్శిస్తూ దానిని వేధించడానికి ప్రయత్నించినదని, ఆయన పేర్కొన్నారు. భారతదేశం అనుసరిస్తున్న తటస్థ విధానాన్ని గురించి ప్రస్తావిస్తూ, ఈవిధానం సరియైనదని, దీనిని రష్యా అమెరికాలు సైతం ఆమోదించాయని యుద్ధంవల్ల సిద్ధాంత సంఘర్షణలు పరిష్కరించబడవని, అగ్రరాజ్యాలు సైతం యిప్పుడు గుర్తిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు.

చైనా దురాక్రమణను ప్రతిఘటించడానికై ఇండియాకు సహాయం చేయాలని శ్రద్ధవహించిన అమెరికా బ్రిటన్‌లు సంఘర్షణ ప్రాంతం విస్తృతమై ప్రపంచ యుద్ధంగా పరిణమించకుండా ప్రయత్నించాయని ఆయన అన్నారు.

జంట నగరాలలో కలరా

అదుపులోకి వచ్చినట్లు కార్పొరేషన్ ఆరోగ్యశాఖాధికారి ప్రకటన

హైదరాబాద్, ఫిబ్రవరి 11:— జంటనగరాలలో కలరా అదుపులోకి వచ్చిందని హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ పి. రామచంద్రన్ నేడిక్కడ చెప్పారు. ఫిబ్రవరి 8 నుంచి కలరావల్ల ఎవరూ మరణించలేదని ఆయన అన్నారు.

కేరళ విలీనీకరణ ప్రతిపాదన

శ్రీ ఎ. ఎం. థామస్‌చే త్రోసివేత

త్రివేండ్రం, ఫిబ్రవరి 11:— కేరళను మద్రాసుతోగాని, మైసూరుతోగాని కలిపివేయాలంటూ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ కె. కె. షా చేసిన ప్రతిపాదన ఫలించే అవకాశాలు ఏమాత్రమూలేవని, కేంద్ర ప్రభుత్వ ఆహారశాఖ ఉపమంత్రి శ్రీ ఎ. ఎం. థామస్ నేడిక్కడ అన్నారు.

చైనా కమ్యూనిజం వ్యాపించకుండా చూడాలి

శ్రీమాన్ రాజగోపాలాచారి విజ్ఞప్తి

బొంబాయి, ఫిబ్రవరి 11:— చైనా, అణ్వస్త్రాలను తయారుచేసుకొనకముందే, చైనా కమ్యూనిజాన్ని వ్యాప్తి కాకుండా నిరోధించాలని స్వతంత్రపార్టీ స్థాపకుడు శ్రీమాన్ సి. రాజగోపాలాచారి, నిన్న ఇక్కడ శివాజీ పార్కులో జరిగిన బ్రహ్మాండమైన బహిరంగసభలో మాట్లాడుతూ అన్నారు.

భారతదేశం తన మిత్ర దేశాలతో స్నేహాన్ని అభివృద్ధి చేసుకొని పాశ్చాత్య దేశాలతో సన్నిహితమైన ఒడంబడికలను ఏర్పాటుచేసుకోవాలని తమ పార్టీ విధానాన్ని ఆయన ప్రకటించారు. అవిభక్తంగా చైనా, భారతదేశంపై నేరుగా దండయాత్రను ఎదుర్కొనాలని శ్రీమాన్ రాజగోపాలాచారి చెప్పారు. శాంతి పాఠాలను చైనాకు మనం బోధించడం ద్వారా, రక్తపాతాన్ని నిరోధించలేమని ఆయన అన్నారు. స్వతంత్రపార్టీ అధ్యక్షుడు శ్రీ ఎన్. జి. రంగా, పార్లమెంటు సభ్యురాలు శ్రీమతి గాయత్రీదేవి గార్లు కూడా ప్రసంగించారు.

బర్మాకు కొత్త వాణిజ్యమంత్రి నియామకం

రంగూన్, ఫిబ్రవరి 10 — బర్మా విప్లవ నాయక సంఘంలో జనరల్ నెవిన్ తరువాత ముఖ్యుడైన బ్రిగేడియర్ జనరల్ ఆంగ్ గ్యీ నిన్న రాజీనామా చేసిన ఫలితంగా ఏర్పడిన ఖాళీలో సివిల్, సైనిక పదవుల నిర్వహణకు ఇద్దరు నియమించ బడినట్లు నేడిక్కడ అధికారరీత్యా ప్రకటించ బడింది.

బ్రిగేడియర్ జనరల్ ఆంగ్ గ్యీ నిన్నటివరకు బర్మా వాణిజ్య, పరిశ్రమల శాఖకు మంత్రిగాను, యుద్ధతంత్ర కార్యాలయానికి ఉపాధ్యక్షుడుగాను పనిచేశారు.

ఇప్పుడు వాణిజ్య, పరిశ్రమల శాఖా మంత్రిగా కర్నల్ చిట్ మైంగ్, యుద్ధతంత్ర కార్యాలయ ఉపాధ్యక్షుడుగా బ్రిగేడియర్ శాన్ యూ నియమించ బడ్డారు.

మద్రాసు, ఫిబ్రవరి 11:— కోయంబత్తూరులోని సోమసుందరం, కాళీశ్వర మిల్లులకు చెందిన శ్రీ పి. ఎస్. ఎస్. సోమసుందరం 500 గ్రాముల బరువుగల బంగారం ప్లేటును రక్షణనిధికి బహూకరించారు.

'మన స్వాతంత్ర్యానికి తటస్థవిధానం చిహ్నం'

మాజీ రక్షణమంత్రి శ్రీ మీనన్ అభిభాషణ

కాలికట్, ఫిబ్రవరి 11:— ఇండియా విదేశాంగ విధానంలోని తాటస్థ్యం అత్యంతసవ్యమైన మార్గమని మాజీ రక్షణ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ వక్కాణించారు.

దేశ ప్రజల అనుభవమైన పరిస్థితిలో వ్యవహరించగలిగినట్లు ఏ కూటములోనూ చేరి ఎవరి ఉత్తరువులూ స్వీకరించక పోవడమొక్కటే ఇండియా అభిమతమని, స్వాతంత్ర్యానికి తాటస్థ్యం చిహ్నమని శ్రీ కృష్ణమీనన్ వివరించారు.

కాలికట్ జిల్లా కాంగ్రెస్ కమిటీ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ శ్రీ మీనన్ అనేక సంఘర్షణలలో పరస్పర వ్యతిరేక శక్తులను దూరంగావుంచి సంఘర్షణలను ఇండియా నివారించినదని పేర్కొన్నారు. ఇండోచైనా, కొరియా, కాంగోలలో యుద్ధ నివారణకు తటస్థ విధానం వల్లనే ఇండియా కృషిచేయ గలిగిందని శ్రీ మీనన్ అన్నారు.

సైనికసంధులలోకి పోవనందువల్లనే విమర్శలు సరికావని, ఇన్ని వున్నా చైనా దాడిచేసిన అనంతరం ప్రపంచదేశాల వైఖరి ఎలా మారిందో గమనించవలెనని ఆయన విజ్ఞప్తి చేశారు. భారత తటస్థ విధానంవల్ల చైనా ఏకాకి అయిపోయిందని మూడు దేశాలుమాత్రమే చైనాను సమర్థిస్తున్నవని శ్రీ మీనన్ వెల్లడించారు. అభిప్రాయభేదాలున్నా అమెరికా, బ్రిటన్‌లు ఇండియాకు సహాయం చేయబూనడం తాటస్థ్యం వల్లనే అని శ్రీ మీనన్ వివరించారు.

కొన్నివేల సంవత్సరాలుగా ఎన్నడూ ఈనాడున్నంత సమైక్యత దేశంలో లేదని శ్రీ నెహ్రూ నాయకత్వంలో మన సమైక్యత అంతా మూర్తీభవించిందని శ్రీ మీనన్ వక్కాణించారు. భారత ప్రజ ఆశావేశాలకు శ్రీ నెహ్రూ ప్రతిబింబమని ఆయన పేర్కొన్నారు.

ప్రపంచ దేశాలన్నీ చైనాతో సహా నిరాయుధీకరణ అమలు జరిపేవరకు మన ఆర్థిక, మానసిక, సైనిక సామర్థ్యాలను పటిష్ఠం చేసుకోవాలని శ్రీ మీనన్ ఉద్బోధించారు.

మైసూరులో కేరళరాష్ట్రవిలీనీకరణ సూచన

శ్రీ కె. కె. షా సూచనకు శ్రీ నిజలింగప్ప తిరస్కారం

బెంగుళూర్, ఫిబ్రవరి 11:— కేరళ రాష్ట్రాన్ని సమీపరాష్ట్రాలలో ఒకదానితో కలిపివేయమని కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ కె. కె. షా చేసిన ప్రతిపాదనను మైసూరు ముఖ్యమంత్రి శ్రీ ఎస్. నిజలింగప్ప నిన్న ప్రయోగాత్మకం కాదని తిరస్కరించారు.

స్వరాష్ట్ర పత్రికల వారితో మాట్లాడుతూ యథాపూర్వము అలాగే వుండగలదని అని శ్రీ నిజలింగప్ప అన్నారు.

ఆ సూచన అమలు జరపడం ఇప్పుడు సాధ్యపడదు, పని కాదని, నిజానికి అనేక సంవత్సరాల వరకూ ఆచరణయోగ్యం కాదని ఆయన అన్నారు.

3 నెలలలో ప్రెస్ కౌన్సిల్ ఏర్పాటు

రేడియో—సమాచార శాఖ ఉపమంత్రి శ్రీ శామ్‌నాథ్ ప్రకటన

భోపాల్, ఫిబ్రవరి 11:— ప్రెస్‌కమిషన్ సిఫారసు చేసినవిధంగా, ప్రెస్ కౌన్సిలు మూడు నెలలలో ఏర్పాటు చేయబడుతుందని కేంద్ర రేడియో, సమాచారశాఖల ఉప మంత్రి శ్రీ శామ్‌నాథ్ నిన్న ఇక్కడ చెప్పారు.

అఖిలభారత పత్రికా రచయితల సమాఖ్య ఇందుకు ఇప్పుడు అంగీకారం తెలుపకపోయినా ప్రభుత్వం తన కార్యక్రమాన్ని అమలు జరుపుతుందని ఆయన అన్నారు.

ఉన్నత విద్యాభ్యాసానికి కేంద్ర ప్రభుత్వ ఋణ సహాయ పథకం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10:— వచ్చే మూడు సంవత్సరాలలోనూ, ఉన్నత విద్యాభ్యాసం చేసే విద్యార్థులకు అప్పులు ఇచ్చే, జాతీయ ఋణ సహాయ పథకాన్ని ఒకదానిని కేంద్ర ప్రభుత్వ విద్యాశాఖ ప్రారంభించింది. ఈ పథకంక్రింద 70 వేలమందివిద్యార్థులకుసహాయం లభిస్తుంది.

ఈ పథకం ద్వారా ఆర్థిక సహాయం అవసరమైన వారికి, ప్రతిభావంతులైన వారికి ధన సహాయం లభిస్తుంది.

ఈ పథకానికి 9 కోట్ల రూపాయలు ఖర్చు కాగలదని అంచనా వేశారు.

అరబ్ ప్రపంచంలో ఇరాక్ స్థానం పునరుద్ధరణ

తమ లక్ష్యాన్ని వివరిస్తూ ప్రెసిడెంట్ అరిఫ్ ప్రకటన

కయిరో, ఫిబ్రవరి 11:— అరబ్ ప్రపంచంలో ఇరాక్ స్థానాన్ని పునరుద్ధరించడమే విప్లవం యొక్క ప్రధానలక్ష్యమని ఇరాక్ రిపబ్లిక్ కొత్త ప్రెసిడెంట్ అబ్దుల్‌సలామ్ అరిఫ్ కయిరో పత్రిక 'అల్ అహ్రామ్'కు యిచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు.

ఇరాక్ ప్రభుత్వం విదేశాలతో కుదుర్చుకున్న ఒడంబడిక లన్నిటిని పాటించగలదని విదేశాంగమంత్రి తాలిబ్ హుస్సేన్ షబీబీ ప్రకటించారు.

జనరల్ కాశింపై విప్లవానికి ముందే అనేక సార్లు హత్యా ప్రయత్నం జరిగిందని 'అల్ అహ్రామ్' పత్రిక వెల్లడి చేసింది. 1962 మార్చిలో సిరియా సరిహద్దు ప్రాంతానికి జనరల్ కాశిం ప్రయాణం చేస్తున్న విమానాన్ని కూల్చివేయడానికి జాతీయభావాలు గల ఇరాక్ అధికారులు ప్రయత్నించారని, కానివిమానంలోని సిబ్బంది ప్రాణాలను రక్షించడానికి చివరిక్షణంలో ఈ ప్రయత్నం విరమించబడిందని ఈ పత్రిక ప్రకటించింది.

ఇరాక్ రిపబ్లిక్ నూతన విదేశాంగమంత్రి తాలిబ్ హుస్సేన్ షబీబీ ఒక ప్రకటనచేస్తూ ఇరాక్ ఇతర దేశాలతో కుదుర్చుకొన్న ఒడంబడికలను పాటించగలదని, మిత్రరాజ్య సమితి ప్రణాళికకు కట్టుబడి వుండగలదని పేర్కొన్నారు. సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా పోరాటంలో, ఇరాక్ పాల్గొనగలదని, ప్రపంచ శాంతి రక్షణకు కృషిచేస్తూ జాతీయోద్యమాలను బలపరచగలమని ఆయన అన్నారు.

ఇరాక్ ప్రభుత్వం ఇకముందుకూడా తటస్థ విధానాన్ని అనుసరించగలదని, ఆఫ్రో ఏషియన్ రాజ్యాల సమైక్యతా సాధనపై బాండుంగ్ సమావేశం లక్ష్యాలను సాధించడానికి కృషిచేయగలమని తాలిబ్ హుస్సేన్ షబీబీ అన్నారు.

బాగ్దాద్‌లో ఇప్పటికీ చెదురుమదురు కాల్పులు జరుగుతున్నవని బీరూట్ చేరుకొన్న కొందరు బ్రిటిష్ ప్రయాణీకులు తెలియజేశారు. బాగ్దాద్‌లో ఇప్పటికే పరిస్థితి భయానకంగా కలదని వీధులలో టాంకులు, సాయుధ శకటాలు విచ్చలవిడిగా కనిపిస్తున్నవని బీరూట్ చేరుకొన్న ఒక బ్రిటిష్ పారిశ్రామికవేత్త పీటర్‌లోవె తెలియచేశారు.

ఇరాక్ అంతటా ప్రశాంత పరిస్థితి నెలకొన్నదని, కర్ఫ్యూ నిబంధనలను తొలగించడం జరిగిందని బాగ్దాద్ రేడియో ప్రకటించింది.

ఇరాక్‌లో విప్లవం జయప్రదమైనదని, నూతన ప్రభుత్వం సుస్థిరంగా వున్నదని బీరూట్ చేరుకొన్న ప్రయాణీకులవల్ల తెలుస్తున్నది. కాశిం మరణం నిజమేనని వీరు చెపుతున్నారు. రక్షణ శాఖ కార్యాలయంలోనే విచారణ అనంతరం జనరల్ కాశింను కాల్చివేయడం జరిగింది.

ఇరాక్‌లోని అరబ్ బాత్ సోషలిస్టు పార్టీలోని నాసర్ అనుకూల వర్గమే ఈ తిరుగుబాటుకు కారణం. ఇరాక్ నూతన ప్రభుత్వ నాయకులు అందరు ప్రెసిడెంట్ నాసర్ పక్షానికిచెందిన వారే.

కమ్యూనిస్టుల ప్రతిఘటన ప్రమాదం

కాని నూతన ప్రభుత్వం భవిష్యత్తులో కమ్యూనిస్టులనుండి తీవ్ర ప్రతిఘటనను ఎదుర్కొనవలసి వుంటుందని ఇక్కడి రాజకీయ పరిశీలకులు చెపుతున్నారు. జనరల్ కాశిం పతనంతో తమ పలుకుబడి పోయినందున కమ్యూనిస్టులు కొత్త ప్రభుత్వాన్ని తీవ్రంగా ఎదుర్కొనే ప్రమాదంవుంది. కయిరోకు నూతన ప్రభుత్వం సన్నిహితమయ్యేకొలది తమ రోజులు దగ్గరపడుతున్నవని కమ్యూనిస్టులు భయపడుతున్నారు.

సిరియా ప్రెసిడెంట్ డాక్టర్ నాజెమ్ సందేశానికి సమాధానం పంపుతూ ఇరాక్ విప్లవం తన లక్ష్యసాధనకు పురోగమించగలదని నూతన రిపబ్లిక్ ప్రెసిడెంట్ అరిఫ్ హామీ యిచ్చారు.

దేశమంతటా శాంతి భద్రతలు నెలకొన్నట్లు ఇరాక్ పోలీసు అధికారులు తెలియజేశారు.

నూతన ప్రభుత్వాన్ని ప్రజలందరు సమర్థించగలరని పోలీసు అధికారులు తెలియజేశారు.

నియంతృత్వ ప్రభుత్వాన్ని నిర్మూలించినందుకు హర్షాన్ని వెలిబుచ్చుతూ కుర్దిష్ తెగ నాయకుడు అహమ్మద్ బార్జానీ ప్రెసిడెంట్ అరిఫ్‌కు సందేశాన్ని పంపారు.

చైనా విధానాలపట్ల భారత కమ్యూనిస్టుల వ్యతిరేకత

జాతీయమండలి చర్చ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11:— నిన్న యిచ్చట కమ్యూనిస్టుపార్టీ జాతీయమండలి సమావేశంలో మాస్కో—పెకింగ్‌లమధ్య సిద్ధాంత భేదాలను గురించి రెండవ రోజు చర్చలు కొనసాగినవి. పార్టీ అధ్యక్షుడు శ్రీ డాంగే, ఒక చిత్తు తీర్మానాన్ని ప్రతిపాదించారు. అందులో చైనాను విమర్శిస్తూ రష్యాను సమర్థిస్తూ కొన్ని వివరణలను రూపొందించారని, సభ్యులలో అత్యధిక సంఖ్యాకులు మాస్కో వైఖరిని సమర్థించారని, 1960 లో 81 పార్టీల ప్రకటనను చైనా ఉల్లంఘించినదనిపేర్కొన్నారనితెలియవస్తున్నది.

చైనా అంతర్జాతీయ కమ్యూనిజానికి వ్యతిరేకంగా పనిచేస్తున్నదని, చాలామంది సభ్యులు అంతర్జాతీయ పత్రాలను ఉదహరించారని, క్యూబాపట్ల చైనా వైఖరి గర్హ్యనీయమని అభిప్రాయపడ్డారని తెలియవస్తున్నది.

హైదరాబాద్, ఫిబ్రవరి 10 — ప్రణాళికా శాఖ క్రింద పనిచేసే సోషల్ ఎడ్యుకేషన్ ఆర్గనైజర్ పదవులను కొనసాగించాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించినందుకు శాసనమండలి సభ్యుడు శ్రీ పి. పి. రాఘవాచారి తమ హర్షాన్ని ప్రకటించారు. ఇంతకుముందు ఈ పదవులను రద్దుచేయాలని ప్రభుత్వం అనుకున్నది.

ఢిల్లీలో త్యాగరాజ ఆరాధనోత్సవాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11:— రాజధానిలోని అనేక ప్రాంతాలలో స్వామి త్యాగరాజ ఆరాధనోత్సవాలు నిన్న ఇక్కడ జరిగాయి. ఈ సందర్భంగా సంగీత కచేరీలను షణ్ముఖానంద సంగీత సభ, శివానంద సంగీత విద్యాలయం, ఇతర సంస్థలు ఏర్పాటు చేశాయి.

షణ్ముఖానంద సంగీత సభ ఏర్పాటుచేసిన ఉత్సవాలను కేంద్ర ఆర్థిక, రక్షణ సమన్వయ శాఖల మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి ప్రారంభించారు. సంగీత ప్రియులకు త్యాగరాజ స్వామివారి గీతాలు శాశ్వతానందాన్ని కలుగ చేస్తాయని ఆయన అన్నారు.

సంగ్రహ ప్రకటనలు

కావలెను

జీపుకారు నడుపుటలో అనుభవము గల డ్రైవరు వెంటనే కావలెను. వివరములకు: సత్యనారాయణ్ కైతాన్ ప్రైవేట్ లిమిటెడ్, చీపురుపల్లి, ఎస్. ఇ. రైల్వే.

ఆర్థిక విషయాలు

వేము తాకట్టు లేకుండ డబ్బు ఏర్పాటు చేస్తాము. నెలవారి వాయిదాలలో చెల్లించవచ్చు. వివరములకు: ఇంగ్లీషులో మాత్రమే వ్రాయండి. CITIZEN TRADERS, BOMBAY-54.

ప్రకటనలు

పెండ్లి ఆహ్వానపు కార్డులు, లెటర్సు, ఆకర్షణీయమైన డిజైనులలో వివిధ రంగులలో ఆఫ్‌సెట్టు ప్రింటింగు చేసినవి అమ్మబడును. ఏజంట్లు కావలెను. వివరములకు:
SASIKALA PICTURE MART, 6-1-39, New Road, SIVAKASI.

వేలం నోటీసులు

చిత్తూరుజిల్లా పాకాల పంచాయితికి చెందిన (1) దినసరి కూరగాయల మార్కెటు (2) సోమవారము సంత మార్కెటు (3) బస్సు స్టాండులపై రుసుములు వసూలు చేసికొను హక్కులపై 22—2—63 తేది సాయంత్రము 3 గంటలకు పంచాయతి ఆఫీసువద్ద ఈ క్రింద సంతకము చేసినవారిచేగాని, వారి అనుమతిపొందిన వారిచేగాని బహిరంగముగా వేలము వేయబడును. వేలము షరతులు ఆఫీసు పనివేళలలో తెలుసుకొనవచ్చును.

ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు, పాకాల పంచాయతీ.

పుత్తూరు పంచాయితీ అధీనమునందుగల క్రింద నుదహరింపబడినవాటికి సుంకములు వసూలు చేసుకొను హక్కులను 1963—64 వ సంవత్సరమునకు అనగా 1—4—63 నుండి 31—3—64 వరకు పుత్తూరు పంచాయతీ కార్యాలయములో 25—2—63 తేది సోమవారము ఉదయం 10 గంటలకు బహిరంగముగా వేలము వేయబడును. వేలములో పాల్గొనువారు రు. 100—00 ధరావత్తు చెల్లించి పాటపాడవలయును. ఈ పంచాయతీ వారి 30—1—63 తేదినాటి 9 వ తీర్మానమునందు ఆమోదించబడిన వేలపు షరతులకు లోబడి వేలములో పాల్గొనవలెను.

1. దినసరి కూరగాయల మార్కెటు.
2. బస్సు స్టాండుకు రాగల మోటార్లకు ఫీజ వసూలు చేయుట.
3. బండ్ల పిట్టు.
4. స్లాటర్‌హౌసు ఫీజ వసూలుచేయు హక్కు.
5. ఆదెరోజున కుప్పబండ్లకు (రబ్బిష్ బండ్లు) 1 నెల కూలివంతున ఎద్దులను సప్లయిచేయుటకు (అనగా పెద్ద కుప్ప బండ్లకు రెండింటికిని, ప్రత్యేకముగా చిన్న కుప్పబండికి ఒకటికిని) సీల్డు టెండర్లు మధ్యాహ్నం 3 గంటలవరకు తీసుకోబడును. ఒక్కొక్క ఎద్దుకు రు. 50— ధరావత్తు కట్టి, రశీదును జతపరచిన టెండర్లు తీసుకొనబడును.

పుత్తూరుపంచాయతీ, పుత్తూరు,చిత్తూరుజిల్లా
తేది: 7—2—1963.
(సం.) పి. వరదయ్య, కార్యనిర్వహణాధికారి.

కావలెను

ఎంబర్ కింగ్ సైకిల్సు కొనండి. రు. 50— ఆర్డరుతో చెల్లించి మిగతాసొమ్ము 8 నెలవారి వాయిదాలలో రు. 15 — ల వంతున తీర్చవచ్చును. వందలకొలది సైకిల్సు సప్లయి చేయబడినవి. జాబులు యింగ్లీషులో వ్రాయండి. UNITED INDUSTRIES, Bombay-54.

టెండరు

రవాణా పర్మిట్లతోసహా పదకొండు లారీలు, వినిమిటి లారీల విడిభాగాలు,మూడు బస్సులు కొనేందుకు 27—2—1963 తేది సా.3 గం. లోపల సీల్డు టెండర్లు కోరబడుతున్నవి. పూర్తి వివరములు సొసైటీనుండి తెలుసుకొనవచ్చును.

ది నార్తుఆర్కాటు జిల్లా కో—ఆపరేటివ్ మోటారు ట్రాన్స్‌పోర్టు సొసైటీ ఎక్స్ సర్వీస్‌మెన్ లిమిటెడ్.
27, ఆఫీసర్సు లైను, వెల్లూరు.

నోటీసు

ఎస్టేట్ అబాలిషన్ ట్రిబ్యునల్ కోర్టు చిత్తూరు.
ఓ. పి. నెం. 64/63
టి. పి. శేషగిరిరావు — మనువుదారు.

పైన పేర్కొనబడిన మనువుదారు కాళహస్తి తాలూకాలోని కురవకానేరికి చేరవలసిన రు. 10407—10 కడపటి పరిహారమును తీయుటకుగాను పై మనువును దాఖలు చేసియున్నాడు. ఇది 23—2—63 ఉ. 11 గంటలకు విచారణ చేయబడియున్నది.

క. సుబ్బరామయ్య
వాది అడ్వకేటు.

నోటీసు

ఆంధ్రప్రదేశ్ (ఆంధ్ర ఏరియా) 1932 కో ఆపరేటివ్ సొసైటీస్ ఆక్టు 6 సెక్షన్ 51 క్రింద.
నంద్యాల కో ఆపరేటివ్ సొసైటీల ఆర్బిట్రేటరు సమక్షములో
నంద్యాల, కో ఆపరేటివ్ సొసైటీస్ డిప్యూటి రిజిస్ట్రారు వైపులో
క్లెయిము నం. 107/60—61—డి
శ్రీ కే. రామకోటేశ్వరరావుకు, రేటూరు పోస్టు, బాపట్ల తాలూకా, గుంటూరు జిల్లా.

నీ మీద రు. 1,993—10 న. పై. కు కడప, రీజినల్ మార్కెటింగ్ ఆఫీసరు (హ్యాండ్లూం) దావా చేసినందువల్ల, దావాకు సంబంధించిన ప్రశ్నలకు జవాబు చెప్పే నిమిత్తం నీవు నాయెదుట 25—2—63 తేది ఉ. 11 గం. కు గిద్దలూరు సేల్సు ఎంపోరియం వద్ద హాజరు కావలసినదిగా యిందుమూలమున కోరడమైనది. నీవు హాజరయే నిమిత్తం తుది పరిష్కారమునకు వాయిదా తేదీ నిర్ణయింపబడినందున నీవు తగిన సాక్ష్యాధారములతో హాజరుకావలసి వున్నది.

సదరు తేదీన నీవు హాజరుకాని యెడల నీ పరోక్షమున దావా విచారింపబడి తీర్మానింపబడును. నా చేతిముద్రతో ఈ 2—2—63 తేదీన జారీ చేయబడింది.

జి. పి. హనుమయ్య,
కో ఆపరేటివ్ సబ్‌రిజిస్ట్రారు (వివర్సు) అండ్ ఆర్బిట్రేటరు, నంద్యాల.

మీ ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించడానికి



బాట్లిబాయ్ మోటారు

బి. ఎస్. ఎస్. 2613 కు అనుగుణ్యంగా నిర్మించబడినది. పనితనానికి, హెచ్చుకాలం తిరిగేదానికి సంబంధించిన ఎన్నో కఠిన పరీక్షలకు తట్టుకొన్నది. యంత్రపు భాగాలను విడివిడిగా సమగ్రపమాణాలతో తయారు చేయడం మూలంగా డబ్బు కలిసివస్తుంది.

వివరాలకు:
బాట్లిబాయ్ & కంపెనీ
ప్రొప్రయిటర్లు: ఖోగిలాల్ లెహెర్‌చంద్ ప్రయివేట్ లి.
87, రాష్ట్రపతిరోడ్డు, సికింద్రాబాద్.
12/20, కాన్వెంటువీధి, విజయవాడ.

BATLIBOI
participants in planned progress

BBY-26A



పిండికొలదొరొట్టె

చౌకబారు సామగ్రితో సామానులు నిర్మించితే, ఖాతాదారులు వెడలిపోతారు మరియు మీ పేరు చెడిపోతుంది! మేము చూడండి, 'లంగర్ గుర్తు' ప్లైవుడ్ బజారులోనికి వచ్చింది లగాయితు దానికే బద్ధులమై పోయాము. 'ఈ లంగర్ గుర్తు' ప్లైవుడ్ ఎంతో మంచిది, ఎంతో దృఢమైనది. ఎన్ని సంవత్సరాలు వాడినదైనా దీనితో తయారైన సామానులు ఎప్పటికప్పుడే క్రొత్త వనిపించే సొగసుగా వుంటవి. మా ఖాతాదారులు దాని సుగుణాలను అత్యధికంగా మెచ్చుకొని సర్వదా మా దుకాణానికి క్రొత్త ఖాతాదారులను — అన్నగా తమ ప్రత్యేక సామానులను నిర్మించేవారిని పరిచయ పరుస్తుంటారు!



ది ఇండియన్ ప్లైవుడ్ మేన్యుఫేక్చరింగ్ కంపెనీ లిమిటెడ్, 8, వల్లెస్ స్ట్రీట్, ఫోర్ట్, బొంబాయి-1

SRB/IPTF/TL/03

బ్రాంచి ఆఫీసు: బ్యాంక్ ఆఫ్ ఇండియా బిల్డింగ్, రెండవఅంతస్తు, కెంపెగౌడ రోడ్డు, బెంగుళూరు-9
ప్రతినిధిలు: బెస్ట్ అండ్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్, పో.బా. నం. 41, 183/184 రాష్ట్రపతి రోడ్డు, సికింద్రాబాద్, టెలిఫోన్: 74843; పోర్టర్ అగ్రహారంరోడ్డు, విశాఖపట్టణం, టెలిఫోన్: 715; 15/5801, తిలక్‌వీధి, కాకినాడ, టెలిఫోన్ నం. 39; 28/235, శివాలయంరోడ్డు, గవర్నరుపేట, బకింగ్‌హాంపేట పోస్టు, విజయవాడ—2, టెలిఫోన్ నం. 880.



మైథాన్ ఏసి ఫ్యాన్లు డిసి 900 యమ్‌యమ్, 1200 యమ్‌యమ్, 1400 యమ్‌యమ్, 1500 యమ్‌యమ్

AEI

సీలింగ్ మరియు టేబుల్ పంకాలు

ప్రత్యేకమైన ఉపకరణాలతో ఎక్కువ శక్తితో, తక్కువ విద్యుచ్ఛక్తితో నడవ గలట్టు ప్రత్యేకంగా తయారు చేయబడి నవి ఎఈఐ సీలింగ్ మరియు టేబుల్ పంకాలు. నిపుణులు విజ్ఞతతో తయారు చేసిన ఎఈఐ పంకాలు ఇండియాలో కెల్ల విశేషంగా విద్యుత్ పరికరాలను సరఫరా చేసే పెద్ద కంపెనీకి చెందిన అనుభవశాలుర పర్యవేక్షణలో వుంట గలవు.



డీలక్స్ 400 యమ్ యమ్ టేబుల్ మోడల్
- తీసి తగిలించనానికి వీలైన గార్డ్
- కావలసినట్లు పెట్టుకోవడానికి వీలైన ఆసిలేటింగ్ హెడ్
- వుంగవంపిన ఆకారంలో నునుపుగా వుండే అల్యూమినియం బ్లేడ్‌లు
- మూడు తరగతుల స్పీడ్
- అనేక ఎనామిల్ రంగులలో

అసోసియేటెడ్ ఎలక్ట్రికల్ ఇండస్ట్రీస్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్
క్రౌన్ హౌస్, 13, రాజేంద్రనాథ్ ముఖర్జీ రోడ్, కలకత్తా-1
బ్రాంచీలు: బొంబాయి న్యూఢిల్లీ, మద్రాసు, బెంగుళూరు, కోయంబత్తూరు, నాగపూర్
AEI-47A TEL

రేడియో

బుధవారం—ఫిబ్రవరి, 13
శక 1884 మాఘ 24

హైదరాబాద్ – ఎ 405.4 మీ

ఉదయం: 6—30 సుప్రభాత్, 6—35 కార్యక్రమ వివరం, 6—45 భక్తిరంజని, 6—55 వార్తా వివరణలు, 7—00 తె. వా., 7—15 ప్రస్తుతాంశం, 7—30 హిందుస్థానీ సంగీతం: దేశభక్తి పాటలు, 7—45 రైతు రంగం: ఖయాల్, 8—15 ఎమ్. ఎ. సుందరం: వేణువు, మధ్యాహ్నం: 11—40 ఉన్నత పాఠశాలలకు, 1—00 మహిళా సమాజం, పిల్లల కొండి నాటికోసం, 1—30 రైతు రంగం, 1—50 తె. వా., 2—00 హైదరాబాద్ ఎ వలె, 2—20 హైదరాబాద్ బి వలె, సాయంత్రము: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 7—00 తె. వా., 8—00 అమోఘవాక్కు నాటిక, 9—45 సుగం సంగీత్, 10—00 రైతు రంగం: ఖయాల్.

హైదరాబాద్ – బి 89.42 మీ

మధ్యాహ్నం: 11—40 హైదరాబాద్ ఎ వలె, 12—10 శాస్త్రీయ సంగీతం, 2—00 వాతావరణ సూచన, ఎమ్. ఎ. సుందరం: వేణువు, సాయంత్రము: 6—00 హైదరాబాద్ ఎ వలె, 6—20 గ్రామస్థుల కార్యక్రమము, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—30 శాస్త్రీయ సంగీతము, 10—00 సంగీతామృతం: రామ్నాడ్ కృష్ణన్, సి. కుప్పుస్వామి: వయొలిన్, వి. ఎస్. లక్ష్మీనారాయణన్ మృదంగం, 10—30 హైదరాబాద్ ఎ వలె.

విజయవాడ – 357.1 మీ

ఉదయం: 6—30 శుభోదయం, 6—35 ప్రసార విశేషాలు, 7—00 తె. వా., 7—15 నేటి విశేషం, 7—20 దేశభక్తి గీతాలు, 7—30 నేతి శ్రీలామశర్మ, మధ్యాహ్నం: 11—30 రాష్ట్రగానము, 12—10 భారతదేశము: వైనా భూతము, 12—30 కార్మికుల కార్యక్రమము, 1—30 లలితసంగీతం: ఎమ్. రామస్వామి, 1—50 తె. వా., సాయంత్రము: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—20 గ్రామస్థుల కార్యక్రమము 7—00 తె. వా., 7—17 గ్రామస్థుల కార్యక్రమము, 7—45 రణదుందుభి, సంగీతరూపకము, 8—00 అమోఘవాక్కు నాటిక (మద్రాసునుండి రిలే), 9—15 ఢిల్లీనుండి రిలే, 9—45 లలితసంగీతం, ఎస్. రామస్వామి, 10—00 మన్నార్‌గుడి సావిత్రి అమ్మాళ్ గోటువాద్యం,

మద్రాస్ – ఎ 416.7 మీ

ఉదయం: 7—05 వాద్య సంగీతం, 7—35 రామ్నాడ్ కృష్ణన్, 8—00 మధుర గీతం, మధ్యాహ్నం: 12—30 మాధ్యమిక పాఠశాలలకు స్త్రీలకు, 1—30 గానమంజరి, 1—50 వాతావరణ సూచన, గీతమంజరి, 2—10 ఉన్నత పాఠశాలలకు, సాయంత్రము: 5—30 లక్ష్మీలోక సుబ్రహ్మణ్యం: వీణ, 8—30 కల్పకం బాలకృష్ణ: వీణ, 9—00 దేశభక్తి పాటలు, 9—30 వాద్యసంగీతం, 9—45 షేక్ చినమౌలాసాహెబ్ నాదస్వరం.

మద్రాస్–బి 211.3 మీ

ఉదయం: 7—00 తె. వా., 7—15 వాద్యగోష్ఠి, 7—50 దేశభక్తి పాటలు, మధ్యాహ్నము: 12—00 కార్మికుల కార్యక్రమము, 12—30 మద్రాస్ ఎ వలె, 1—00 కదంబం, 1—40 గీతమంజరి, 1—50 తె. వా., 2—00 మధురగీతం, 2—10 మద్రాస్ ఎ వలె, సాయంత్రము: 6—35 కదంబం, 7—00 తె. వా., 7—15 బృందగానము, 7—30 సంగీతమాల, 7—45 విస్మృత కావ్య పరిచయం: కవిరాజ మనోరంజనము: ప్రసంగము రావూరి దొరస్వామిశర్మ, 8—00 అమోఘవాక్కు నాటిక: రచన: కె. కుటుంబరావు, 8—30 మద్రాస్ ఎ వలె.

పంచాయతీ కాంట్రాక్టుల సక్రమ నిర్వహణ

: x :

లోపిస్తే సభ్యులను శిక్షించడానికి చట్టంలో సవరణ అవసరమని సుబ్బారెడ్డి సూచన

నెల్లూరు, ఫిబ్రవరి 11:— పంచాయతీ పనుల నిర్వహణ కార్యకలాపాలు భుజాన వైచుకొని, చివరకు ఆ కాంట్రాక్టు పనులు సక్రమంగా, తృప్తికరంగా జరిగించకుండా అలక్ష్యం వహించే సభ్యులను, అధ్యక్షులను తీవ్రతరంగా శిక్షించే అవకాశం కలిగిస్తూ చట్టాలలో మార్పు అవసరమని, పంచాయతీరాజ్ ఫలవంతం అగుటకు ఇది చాలా ముఖ్యమని ఇరిగేషన్ మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి అన్నారు.

ఇక్కడకు 14 మైళ్ళలోవున్న మరుపూరు గ్రామంలో రు 16,000 లతో నిర్మింపబడిన పరిషత్తు ప్రాథమిక భవనానికి 9 వ తేదీన ఆయన ప్రారంభోత్సవంచేశారు. ఈ భవనానికి ప్రజల విరాళాలు, ప్రభుత్వం లభించినవి. శ్రీ సారంగం సుందరరామయ్య (వ్యైకా పార్టీ విరాళాలు) రు 2,000—లు విరాళమిచ్చారు.

శ్రీ సుబ్బారెడ్డి యింకా యిలాఅన్నారు.

అధమం యు. 20,000—లు అయినా సాగులోనికి తెచ్చే పథకాలను రాబోయే తాలూకా ప్రజలు రూపొందించాలి. ఈ తాలూకాలో చాలా భూమి రికామీగా వుండి పోయింది. దీనికి వలసిన సహాయం చేసి చేయకలను. అంతేకాక కండ్లేరు ప్రాజెక్టు విషయంకూడా త్వరగా ఫలించేటట్లు చూడకలను.'

నెల్లూరు జిల్లా దక్షిణ ప్రాంతం సౌభాగ్యమంతా సోమశిల ప్రాజెక్టుపైన ఆధారపడివున్నదని అది వెంటనే అమలులోనికి వచ్చేటట్లుచూడ వలసినదని వెంకటగిరి పంచాయతీ అధ్యక్షుడు శ్రీ పి. వెంకటస్వామిరెడ్డి, ఇరిగేషన్ మంత్రిని అభ్యర్థించారు.

రక్షణనిధికి ప్రజలు విరివిగా విరాళాలివ్వాలని శ్రీ పసుపులేటి సిద్దయ్య నాయుడు (యం. యల్. ఏ) అభ్యర్థించారు.

వెనుకబడిన పొడకలూరు పంచాయతీ సమితి గ్రామాల అభివృద్ధికి సమితి అధ్యక్షుడు శ్రీకాకాని రామరెడ్డి చేస్తున్నకృషిని శ్రీ ఆనం సంజీవరెడ్డి (యం. యల్. ఏ) ప్రశంసించారు.

శ్రీయుతులు అల్లంకృష్ణయ్య (ఎం. ఎల్. ఏ) కాకాని రామరెడ్డి కూడా ప్రసంగించారు.

మరుపూరు, తోడూరు గ్రామాల బీదయానాదులకు మంత్రి వస్త్రాలు పంచారు. (మ. వి)

సైన్యంలో చేరగోరే వారు వెంటనే పేర్లు నమోదుచేయించాలి

ఖమ్మంజిల్లా ఎంప్లాయిమెంటు ఎక్స్చేంజి ఆఫీసర్ సూచన

ఖమ్మం, ఫిబ్రవరి 10:— ఖమ్మం జిల్లా ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజి ఆఫీసర్ శ్రీ యస్. కృష్ణమూర్తి స్థానిక పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ ఇలా తెలియజేశారు.

"జిల్లాలో ఎంప్లాయిమెంట్ శాఖ ఆధ్వర్యాన 1962 వ సంవత్సరంలో స్త్రీ, పురుషులు మొత్తం 4,074 మంది తమ పేరును నమోదు చేయించుకొనగా యిప్పటికి 657 మందికి ప్రభుత్వోద్యోగాలు లభించినవి. అభ్యర్థులు నియమబద్ధంగా తమ పేరును నమోదుచేయించుని గడువు దాటిన అనంతరం తిరిగి తమ పేరును రిన్యూయల్ చేయించుకొనవలసి వుంటుంది. అట్లా చేసిన ప్రతివారికీ ఇంటర్వ్యూ సకాలంలో లభించగలదు.

"జిల్లాలో భారీఎత్తున ఎరువుల ఫ్యాక్టరీ ఏర్పాటుచేయబడుతున్నది. అందువలన అభ్యర్థులు తమపేర్లను వెంటనే నమోదుచేయించుకోవాలి. ఇంకా సైనిక రిక్రూట్‌మెంట్ కూడా జరుగనున్నది. యువకులు దేశసేవచేయుటానికిది మంచి తరుణం. వెంటనే సైన్యంలో చేరుటకు యువకులు ముందుకురావాలి. సైన్యంలో చేరుటకు 5 అ. 4 అం. ఎత్తు, 115 పౌనుల బరువు, 31 అం. 33 అం. ఛాతి, 17 నుండి 25 సంవత్సరాలలోపువారు తమ పేరును వెంటనే జిల్లా ఎంప్లాయిమెంట్ ఆఫీసులో రిజిస్టర్ చేయించుకోవాలి."

కాంగ్రెసు ప్రతిష్ఠకై యువకులు కృషిచేయాలి

విశాఖపట్నం యువజన కాంగ్రెసు సభలో ప్రసంగాలు

విశాఖపట్నం, ఫిబ్రవరి 11:— కాంగ్రెసు తనకు వస్తూవున్న బలాన్ని కోల్పోతున్నదనీ, యువకులు తమ శక్తికొలదీ కృషిచేసి, దానికి పూర్వప్రతిష్ఠను తీసుకురావాలనీ జిల్లాపరిషత్తు ఉపాధ్యక్షుడు శ్రీ కంచర్ల శ్రీరామమూర్తి, విశాఖపట్నం యువజన కాంగ్రెసు సభలో మాట్లాడుతూ హెచ్చరించారు.

శాసన సభ్యుడు శ్రీ ఎ. వి. భానోజీరావు అధ్యక్షత వహించారు.

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి మాట్లాడుతూ యువకులకు రాజకీయ విజ్ఞానం బోధించాలనీ, దేశభవిష్యత్తు వారి చేతిలో వున్నదనీ అన్నారు.

మాజీ శాసనసభ్యుడు శ్రీ బి. జి. ఎం. ఏ. నరసింగరావు, ఆంధ్రయూనివర్శిటీలో సాంఘిక సేవాశాస్త్రం అధ్యాపకుడు శ్రీ బి. వి. ఎస్. పాత్రుడు, విశాఖజిల్లా యువజనకాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఆరాధ్యుల అప్పారావు ప్రభృతులు ప్రసంగించారు.

ముగ్గురు శాసనసభ్యులకూ వేసిన పూలమాలలను వేలం వేయగా రు. 30 లు లభించాయి. ఈ సొమ్మును రక్షణనిధికి పంపిస్తారు. కార్యదర్శి శ్రీ రంధి రామచంద్రరావు అభినందనలు తెలిపారు.

కొత్త ఎలిమెంటరీస్కూలు ప్రారంభోత్సవం

విజయవాడ, ఫిబ్రవరి 11:— దుర్గాఅగ్రహారంలోని ఏలూరురోడ్డుమీద స్వామి జ్ఞానానంద ఎలిమెంటరీ పాఠశాలకు పశ్చిమ కృష్ణా జిల్లా విద్యా శాఖాధికారిణి శ్రీమతి ఎస్. సీతారామమ్మ ప్రారంభోత్సవం చేశారు.

శ్రీ మహబూబ్ అలీ స్వాగతం చెప్పారు.

దక్షిణభారత చర్చికి చెందిన మిషనరీ కుమారి వాస్కోలాషియా (ఆస్ట్రేలియా) ప్రసంగించారు. రెవరెండ్ సి. హెచ్. డి. పుష్పనాథం ప్రార్థన చేశారు.

పాఠశాల డైరెక్టర్ షెరీఫ్ ఇక్బల్ మొహమ్మద్ అహ్మద్ అభినందనలు తెలిపారు.

'విద్యార్థులలో మాతృదేశాభిమానం ప్రేరేపించాలి'

తుమ్మూరుస్కూలు సభలో పరిషత్ చెయిర్మన్ సూచన

తుమ్మూరు, ఫిబ్రవరి 10:— ఇక్కడ హైస్కూలు సారస్వత సంఘ వార్షికోత్సవం జిల్లాపరిషత్ చెయిర్మన్ శ్రీ కాసు వెంగళరెడ్డి అధ్యక్షతన 5 వ తేదీని జరిగినది.

శ్రీ జమ్ముల సీతారామయ్య జాతీయ పతాకావిష్కరణ చేశారు. గుంటూరు జిల్లాపరిషత్ గ్రాంటుతో నిర్మింపబడిన నూతన భవనానికి పరిషత్ చెయిర్మన్ ప్రారంభోత్సవం చేశారు.

పాఠశాల భవనంలో ఇండియా ప్రెసిడెంట్ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్, నేతాజీ, రవీంద్రుడు, సర్దార్ వల్లభాయి పటేల్ చిత్రపటాలు ఆవిష్కరింపబడినవి. సభకు శ్రీ కాసు వెంగళరెడ్డి అధ్యక్షత వహించారు. శ్రీ గద్దే వీరరాఘవయ్య అతిథులను పరిషత్ చెయిర్మన్‌కు పరిచయం గావించారు.

శ్రీ బి. నారాయణమూర్తి (ప్రధానోపాధ్యాయులు) పాఠశాల నివేదిక సమర్పించారు. గత సంవత్సరము స్కూలు ఫైనల్ పరీక్షా ఫలితములు నూటికి నూరు వచ్చినవి అని పాఠశాలకు కావలసిన సదుపాయములు సమకూర్చినచో ఇక్కట్ల అభివృద్ధి సాధింపవచ్చునని చెప్పారు. రక్షణ నిధికిగాను విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి రు. 179—86 లును, స్పెషల్ ఫీజులనుండి రు. 3,300 లును సమర్పించారని తెలియజేశారు.

శ్రీ గణపారమస్వామి రెడ్డి (యం. ఎల్. ఎ.) తన ప్రసంగంలో పౌరులతో ప్రజా ప్రతినిధులు నిత్యసంబంధం పెట్టుకొని పాటుబడినచో ఇటువంటి అభివృద్ధి కార్యాలు జరుగగలవన్నారు.

శ్రీ గోగినేని కనకయ్య (తాడికొండ పంచాయితీ సమితి అధ్యక్షులు) విద్యా వైద్య ప్రయాణాది సౌకర్యాలకు ప్రజలు ముందుకువచ్చి ప్రభుత్వంతో సహకరించాలన్నారు.

శ్రీ నాగళ్ళ గురుప్రసాదరావు (ఆంధ్రోపన్యాసకులు, లయోలా కాలేజి, విజయవాడ) కవి—సంఘములకు గల సంబంధం గురించి ముచ్చటించారు.

శ్రీ పి. శరభాచారి (జిల్లా విద్యాశాఖాధికారి, గుంటూరు) పురుషులతోబాటు స్త్రీలు కూడా ఎక్కువమంది పాఠశాలలో చేరవలెనని చెప్పారు.

శ్రీ పి. సత్యనారాయణ (బి. డి. ఓ.) తాడికొండ గ్రామస్థులొసరింపవలసిన సహాయ సహకారాలను గూర్చి ప్రసంగించారు.

శ్రీమతి ఆర్. సుభద్రాదేవి (లెక్చరర్ గిసర్ట్స్ మెంటు కాలేజి, విజయవాడ), ఆటలలోను, సారస్వత సంఘ పోటీలలోను గెలుపొందిన బాలబాలికలకు బహుమతి ప్రదానం గావించారు.

అధ్యక్షులు దేశభక్తిని పాఠశాలలో బాలబాలికలకు ఉగ్గుపాలతో అలవరచవలెనని ఉద్బోధించారు. వెండికత్తెరను దేశరక్షణ నిధికి గాను వేలం వేయగా శ్రీ గద్దే బుచ్చియ్య, రు. 116—లకు పాడిరి. శ్రీమతి అలూరి సీతారావమ్మ బంగారు గాజు, శ్రీ గుజ్జర్లపూడి కోటేశ్వరరావు పది రూపాయలు రక్షణ నిధికి సమర్పించారు.

రాత్రి వైజ్ఞానిక ప్రదర్శనములు జరిగినవి.

వెంకటాపురం సమితి ఎన్నికలు

ఫిబ్రవరి 18 వ తేదీని

భద్రాచలం, ఫిబ్రవరి 10:— భద్రాచలం పంచాయితీ సమితి ఎన్నికలు ఫిబ్రవరి 23 వ తేదీని జరుగుతాయి.

వెంకటాపురం పంచాయితీ సమితి ఎన్నికలు ఈనెల 18 వ తేదీని జరుగుతాయి.

ఈ సందర్భంలో ఖమ్మంజిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ జలగం వెంగళరావు, జిల్లా కాంగ్రెసు మహాకార్యదర్శి శ్రీ కోటంరాజు వెంకటసుబ్బయ్య కాంగ్రెసు అభ్యర్థి ఎన్నికయినందుకై (కాంగ్రెస్) గ్రామ పంచాయితీ అధ్యక్షులు 11 మందితోను — గ్రామంలోని పెద్దలు కాంగ్రెసు వాదులతోను సంప్రదింపులు జరిపారు.

భద్రాచలం పంచాయితీ సమితిలో 11 మంది కాంగ్రెస్, తొమ్మిదిమంది కమ్యూనిస్టు 1 ప్రైవేట్ (భద్రాచలం) 1 కమ్యూనిస్టు యం. యల్. ఏ. పోటీచేస్తున్నారు.

"ఆంధ్రప్రభ ప్రతినిధితో శ్రీ వెంగళరావు మాట్లాడుతూ కాంగ్రెసు పంచాయితీ అధ్యక్షులు తమ పదకొండు అధ్యక్షులలోనే సమితి అధ్యక్షుని ఎన్నికచేసికొనగలమని అన్నారని, అలాచేయడం వల్ల బయటివారి ఒత్తిడి చాలవరకు తగ్గగలదని అన్నారని చెప్పారు.

జనరల్ సభ్యులు ఇద్దరిని కో—ఆప్టు చేయుటలోనే పోటీ ఎక్కువగా కనబడుతున్నది.

మిగిలిన నలుగురు చాలవరకు ఏకగ్రీవంగానే ఎన్నుకోబడగలరని తెలుస్తున్నది. వారు శ్రీమతి పి. వాణిరమణరావు (మాజీ యం. యల్. ఏ.), గిరిజన యువతి, శ్రీమతి వరివెల కమలాదేవి (నెల్లిపాక), కణితి రాజులు (గిరిజను), గజ్జల ముత్తయ్య (హరిజన).

"భద్రాచలం" సమితిగా ఈ నెల 1 వ తేదీ నుండి రూపొందిదనివిషయం ఆంధ్రప్రభ పాఠకులకు తెలిసిన విషయమే.



చాలినంత మరియు నిలువకు

ఉపయుక్తం (1 నుండి 10 హెచ్. పి. సెట్‌లు)

Kirloskar

కిర్లోస్కర్ ఎలెక్ట్రిక్ పంపింగ్ సెట్‌లు. ఈ నాడు రైతులకు పొలములందు నీరు కట్టుటకో కొత్త పద్ధతులను అవలంబించే ఆశయంగలరు. నీరు తోడే పాతపద్ధతులు ఇంకెవ్వారమూ వారినివిసిగింపవు. ఎందుకంటే, ఆర్చుకుపోయిన పొలములకు ఏకధారగా ప్రవహించే సమృద్ధమయిన నీరుకట్టుటకు కిర్లోస్కర్ పంపులు తెలివైన ఎన్నికయని బుజువుపరచినవి. అత్యధికంగా పనిచేసే అత్యంత సామర్థ్యంగల కిర్లోస్కర్ ఎలెక్ట్రిక్ పంపింగ్ సెట్‌లు, రైతులను, ఏడాదిపొడుగునా అత్యధికంగా — ఆహారం మరియు రొక్కపు పంటలను — పండింపగలిగించుచున్నవి. చాలినంత మరియు నిలువకు ఉపయుక్తమైన — కిర్లోస్కర్ వారివే మీరు కూడా ఎన్నుకోవలెను.

కిర్లోస్కర్ పంపింగ్ సెట్‌లు ప్రభుత్వపు తక్కావీ ఋణాలపై లభ్యం అవుతవి.

కిర్లోస్కర్ బ్రదర్స్ లిమిటెడ్,
338/2 అండ్ 3, ర్యాష్టపతి రోడ్, సికింద్రాబాద్.
హెడ్ ఆఫీస్:— కిర్లోస్కర్‌వాడి, జిల్లా., సాంగ్లి. (మహారాష్ట్ర స్టేట్)



Sturdy Dependable Safe...

A.C.MOTOR STARTERS

Manufactured by:
THE MYSORE ELECTRICAL INDUSTRIES LTD.
P.O. Box 561, Bangalore 21.

MEI — Safest for everything in electric power control.

Sales & Service:
IAEC (HYDERABAD) PVT. LTD.
Barman Buildings, Gunfoundry, Hyderabad.
Associated Offices at: BOMBAY . DELHI . CALCUTTA . MADRAS . BANGALORE

దీపాలంకరణ నిన్న మరియు



ఇవాళ

"ఇక 'చిరాగ్' (ప్రమిద) తనవెలుగును ఎంతదూరం విరజిమ్మగలదు !"

ఎన్నోఏళ్ళ కాలంలో, భారతదేశంలో ప్రతీయింటా ప్రమిదలే వెలుగునిచ్చేవి. మట్టిప్రమిద, దానిలో నూనె, నూనెలో తేలేవత్తి—ఇదేవెలుగునిచ్చేది. అనేక శతాబ్దాల ఈ చిరాగ్ తనచిన్న మంటతో భారతీయ గృహాలలో వెలుగు ప్రసరించింది.

ఈ నాడు, మారుమూల గ్రామాలలో, మామూలు గృహాలలో మరొక రకపు దీపాలంకరణ కనబడుతుంది. పట్టుకొవడానికి వీలయినది, సురక్షితమైనది, ఎప్పుడూ దీనిమీద ఆధారపడవచ్చు...ఏ వేళనైనా కాంతినిస్తుంది, సర్వదా వెలుగునిస్తుంది...టార్చి బేటరీ యొక్క కాంతివంతమైన వెలుగు.

కాంతివంతమైన వెలుగుకూ, చాలా కాలం మన్నికకూ, మంచి సేవకూ, ఎస్ట్రెలా "112" మరియు "113" ఫ్లాష్‌లైట్ బేటరీలు.

మీ టార్చిలో ఎస్ట్రెలా రాత్రిని పగలుగా మార్చి వేస్తుంది!

ఎస్ట్రెలా

ఫ్లాష్‌లైట్ బేటరీలు
టార్చిలు, బల్బులు

EB.G.TEL.

మానవుడు, పరిసరాలు

దివ్యజ్ఞాన సమాజంలో శ్రీ వెంకటరమణన్ ప్రసంగం

విజయవాడ, ఫిబ్రవరి, 10, 'భగవంతుని సృష్టిలో మానవుడు అత్యద్భుతమైన అంశము. మానవుడు మేధస్సు, యోచనాశక్తి కల జంతువు, అని చెబుతారు. ఈశ్వర సంకల్పం ద్రవ్యంపై ప్రసరించి, ప్రాణశక్తి అంతటా ఆవరిస్తూవుంది. ఖనిజ, తరు, జంతు వర్గాలను అధిగమించి జీవం మానవరూపంలో ప్రవేశిస్తోంది. అక్కడితో పరిణామప్రక్రియ ఆగిపోవడంలేదు. పరమాత్మను వెదుకుతూ ఎన్నో అన్వేషణలు జరుగుతున్నాయి. మానవుడు తన స్థితిని తాను తెలుసుకోగల తత్త్వజ్ఞుడు. తనకర్మను తానే నిర్మించు కుంటున్నాడు. ఈశ్వరవిలాస రచనలో మానవుడు కలంవంటివాడు మానవుడు పరిపూర్ణమైన సమ్యగ్దృష్టి, సమస్వయనము అలవరుచుకుంటే తన పరిసరాలన్నీ స్వర్గతుల్యం చేసుకోగలడు. అన్ని మత గ్రంథాలు యీ విషయాన్ని నొక్కి చెప్పుతున్నాయి. మానవుడు వీటిని క్షుణ్ణంగా తెలుసుకొని వర్తించాలి. అప్పుడే ఈశ్వర సంకల్పం నెరవేరుతుంది' అని శ్రీ ఎస్. జి. వెంకటరమణన్ (నేషనల్ లెక్చరరు, భారతశాఖ, అడయార్) యిక్కడ దివ్యజ్ఞాన సమాజం ఆధ్వర్యాన జరిగిన బహిరంగ సభలో ఉపన్యసిస్తూ అన్నారు.

ఈ సభకు శ్రీ వి. సోమశంకర శాస్త్రి అధ్యక్షత వహించారు.

శ్రీ కాకరపర్తి సత్యనారాయణ (తణుకు) కూడా ప్రసంగించారు.

కార్యదర్శి శ్రీ యస్. వి. రామానుజాచారులు వందన సమర్పణతో సభ ముగిసింది.

WRIGHTS

రైట్స్ ఒలింపిక్ సైకిల్ సీట్లు



95/IS ఒలింపిక్ సింగిల్ కాయిల్ తోలు సీటు

దృఢంగా వుంటుంది... ముచ్చటగొలుపుతూ వుంటుంది— హాయినిస్తుంది

మీరు చక్కని కొత్త సైకిలు కొనేటప్పుడు చక్కని దృఢమైన సీటుకూడా వుండాలిగదా మరి! ప్రయాణం చేసేటప్పుడు బాధాకరంగా వుండకూడదు. అందుకోసం రైట్స్ ఒలింపిక్ సీటునే కొనండి.

రైట్స్ ఒలింపిక్ సీట్లలో రెండురకాలున్నాయి-90/3B ఒలింపిక్ ట్రిబుల్ కాయిల్ తోలుసీటు, 95/IS ఒలింపిక్ సింగిల్ కాయిల్ తోలు సీటు. రెంటికి ముందు భాగంలో లూపు వుంటుంది. రెండూ శ్రేష్ఠమైన తోలుతో అమర్చబడినవే. చాలాకాలం మన్నుతాయి.

హెర్క్యులిస్, ఫిలిప్స్ కొత్తసైకిళ్ళలో రైట్స్ ఒలింపిక్ సీట్లు అమర్చబడినవి.

నిర్మాతలు:
రైట్ శాడిల్స్ ఆఫ్ ఇండియా, అంబత్తూరు (మదరాసు)

Member TI Group
LWT/TIWI 1736 Tel



నరిగిపోయి జవజవలాడే సైకిలు సీటు మీద కూర్చొని సౌఖ్యం దొరగా వుంటుంది. కాని ఒలింపిక్ సీటు అలాకాదు. ఎన్నేళ్లు వాడినా దాని ఆకృతి మారదు.



ఒలింపిక్ సీటుకు మంచి తోలు ఉపయోగించబడు తోంది. ఇది దృఢంగాను చక్కగానూ వుంటుంది.



దృఢంగా వుందనే విషయాన్ని మీరే చూసుకోండి: ఒలింపిక్ సీటును నొక్కి చూస్తే అది దృఢంగా వున్నట్లు మీకే తెలుస్తుంది.



ఎగుడు దిగుడు రోడ్లమీద వెళుతున్నా, ఒలింపిక్ సీటుకు నాలుగు చుట్ల స్ప్రింగు వుండడం వలన బాధ అనిపించదు

1 మొదలు 4 గాలన్ల కెపాసిటీ టిన్ను డబ్బాలు ఉత్పత్తి నేటినుండి ప్రారంభించినామని తెలియజేయుటకు సంతసించుచున్నాము.

కావలసినవారు వివరములతో మమ్ము సంప్రతించండి.

శ్రీ వెంకటేశ్వర కామరాజు టిన్ మాన్యుఫేక్చరింగ్ కంపెనీ,

ఇండస్ట్రియల్ ఎస్టేటు, సామర్లకోట (తూ. గో. జిల్లా)

పుత్తూరు పంచాయతీ
టెండరు నోటీసు

ఈ క్రిందుమూలకముగా తెలియజేయడ మేమనగా యీ దిగువ కనుపరిచిన పనులు పుత్తూరు పంచాయతీ ఏరియాలో చేయవలసియున్నది. సదరు పనులకు సీలు టెండర్లు యీ దిగువ సంతకము చేసినవారిచే గాని, వారి యనుమతి పొందినవారిచే గాని 25—2—63 తేది సాయంత్రము 4 గంటల వరకు తీసుకోబడును. అదేరోజు సాయంత్రము 4—30 గంటలకు సీలు టెండర్లు తెరువబడును. మిగతా వివరములు పంచాయతీ ఆఫీసు పనిచేయు కాలమందు తెలుసుకోవచ్చును.

పని వివరము	ఎస్టిమేటు మొత్తం రు.	ధరావత్తు రు.
1. బజారువీధి, కార్వేటినగరము రోడ్డు కలియుచోట సిమెంటు వారధి కట్టుట (Culvert)	650—	32—50
2. బస్సు స్టాండులోని లైట్రిన్ రిపేరు చేయుట.	610 —	30—50
3. తిరుపతి రోడ్డులో మంచినీళ్ళ (6 వ, ఎల్లముత్తు మొదలియార్) బావి రిపేరు చేయుట.	900 —	45—00
4. కార్వేటి నగరం రోడ్డుయందు ఉత్తరపు దిశ యందు వెస్టువీధినుండి బజారువీధి వరకు సిమెంటు కాలువ కట్టుట.	1600 —	80—00
5. కార్వేటి నగరం రోడ్డుయందు దక్షిణ వైపు యందు కమ్మర ఆదెయ్య యింటి దగ్గరనుండి సంతవీధివరకు సిమెంటు కాలువ కట్టుట.	1950 —	97—50
6. టి. బి. రోడ్డు మెటల్‌రోడ్డు వేయుట.	800 —	40—50
7. బజారు వీధికి మెటల్ రోడ్డు వేయుట.	1500 —	75—00

పుత్తూరు పంచాయతీ,
పుత్తూరు, చిత్తూరుజిల్లా.
తే 7—2—63.

(సం.) పి. నరసయ్య,
కార్యనిర్వహణాధికారి,
పుత్తూరు పంచాయతీ.

టెండరు నోటీసు

చిత్తూరుజిలా పాకాల పంచాయతీ ఏరియాలో యీ క్రింద కనిన పనులు చేయుటకు సీలువేయబడిన టెండర్లు క్రింద సంతకము చేసిన వారిచే 22—2—63 సా. 5 గంటలవరకు స్వీకరించబడును. అదే రోజున సా. 5—30 గంటలకు టెండర్లు పరిశీలించ బడును. యితర వివరములు ఆఫీసులో తెలుసుకొనవచ్చును.

	ఎస్టిమేటు మొత్తం	టెండరు డిపాజిట్
1. ధర్మరాజుల గుడివీధి పల్లికు చేదబావివద్ద ఓవర్ హెడ్ వాటరు ట్యాంకు కట్టు పనికి.	5300—00	265—00
2. కో ఆపరేటివు కాలనీలో ప్లాటు నెం. 4 తూర్పు భాగమున మేసనరి డ్రైనుకట్టు పని.	5100—00	255—00
3. కో ఆపరేటివు కాలనీలో ప్లాటు నెం: 4 పడమర భాగమున మేసనరి డ్రైనుకట్టు పని.	5150—00	257—50
4. పంచాయతీ సేకరించబడు చెత్త కుప్పలను 1963—64 సం. వకు కంపోస్టు యార్డుకు చేర్పించుట.	—	75—00
5. ఆంటి మలేరియల్ ఆయిలు పంచాయతీ ఆఫీసు వద్ద చేర్పించుటకు. గాలను 1¼		సంవత్సరమునకు సుమారు 750 గాలనులు కావలసినదిగా వున్నది.

పాకాల పంచాయతీ,
చిత్తూరు జిల్లా.

ఎగ్జిక్యూటివు ఆఫీసరు.

పంచాయతీసమితి పార్వతీపురం శ్రీకాకుళం జిల్లా
చిట్ టెండరు నోటీసు

ఈ క్రింద నుదహరింపబడిన పనులకు సీల్డు టెండర్లు శ్రీకాకుళం జిల్లా పరిషత్ రిజిస్టర్డు కంట్రాక్టర్ల వద్దనుండి పి. డబ్ల్యు. డి. రిజిస్టర్డు కంట్రాక్టర్ల వద్దనుండి కోరబడు చున్నవి.

వ. నెంబరు.	పనిపేరు.	ఎస్టిమేటు విలువ	ధరావత్తు సొమ్ము	టెండరు డాక్యుమెంటు విలువ	కంట్రాక్టు ఫారం	పని పూర్తి చేయు కాలము
1	2	3	4	5	6	7
1.	ఉర్లిభద్ర విలేజిరోడ్డు (ఎక్స్ డిస్ట్రిక్ట్‌బోర్డు రోడ్డు) 1962—63 సం. కు రిపేరు చేయుట.	4000	150	2—04	కే2	25—3—63
2.	ఆర్తాం దుగ్గి రోడ్డు (ఎక్స్‌డిస్ట్రిక్టుబోర్డు రోడ్డు) 1962—63 సం. కు రిపేరు చేయుట.	6300	150	2—04	కే2	25—3—63
3.	కొమరాడ విలేజి రోడ్డు (ఎక్స్ డిస్ట్రిక్టుబోర్డు రోడ్డు) 1962—63 సం. కు రిపేరు చేయుట.	4000	150	2—04	కే2	25—3—63
4.	గుంప విలేజి రోడ్డు (ఎక్స్ డిస్ట్రిక్టుబోర్డు రోడ్డు) 1962—63 సం. కు రిపేరు చేయుట.	10,000	250	2—04	కే2	25—3—63

1. టెండర్లు తే 18—2—63 ది సాయంకాలము 3 గం. ల వరకు పార్వతీపురం పంచాయతీ సమితి కార్యాలయముసందు తీసుకొనబడును. మరియు ఆ టెండర్లు ఆరోజునే సాయం కాలము 4 గం. లకు పార్వతీపురం పంచాయతీ సమితి బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరుగారిచే కానీ మేనేజరుగారిచే కానీ సమితి కార్యాలయములో టెండరర్ల సమక్షమున తెరువబడును.
2. టెండరు షెడ్యూల్సు 12—2—63 నుండి ఆఫీసు పనిచేయు దినములలో ఆఫీసు మేనేజరువారి యొద్దనుండి సదరు టెండరు డాక్యుమెంటు ఖరీదు పార్వతీపురం పంచాయతీ సమితి జనరల్ ఫండునకు పార్వతీపురం సబ్ ట్రెజరీలో చెల్లించి దరఖాస్తు పెట్టినవారు పొందవచ్చును. యీ సొమ్ము ఎట్టి పరిస్థితులలోను వాపసు చేయబడదు.
3. ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికేట్లు దాఖలుచేసిన కాంట్రాక్టర్లు మాత్రమే టెండర్లు యిచ్చుటకు అర్హులు.
4. బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరువార్కి ఏ టెండరుగాని, అన్ని టెండర్లుగానీ గైరుమంజూరు చేయు అధికారము రిజర్వు చేయబడినది.
5. రేట్లు రూపాయిలు నయాపైసలలో నుండ వలయును.
6. ఇదివరలో పార్వతీపురం పంచాయితీ సమితి పనులకు రిజిస్టరుగాని కంట్రాక్టర్లు రు 25—లు పార్వతీపురం సబ్ ట్రెజరీలో పార్వతీపురం సమితి ఫండ్సు క్రింద చెల్లించిన చలానున్నూ తాలూకా తహశీల్దారు గారినుండి పొందబడిన తమ ఆస్తి మదింపు సర్టిఫికేట్లు కూడా దరఖాస్తుతో జతపర్చి పంపవలయును. సదరు సొమ్ము ఎట్టి పరిస్థితులలోను వాపసు చేయబడదు.

(సం.) కే. ఎస్. శాస్త్రి
బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరు.

ప్రజాస్వామ్యవ్యవస్థలో మున్సిపాల్టీలకు ఎక్కువప్రాధాన్యంకలదు

కాలికట్‌లో శ్రీ కృష్ణమీనన్ ప్రసంగం

కాలికట్, ఫిబ్రవరి 11:— దేశంలోవున్న పురపాలక సంఘాలు అత్యవసర పరిస్థితులలో వాటి బాధ్యతలను గుర్తెరగాలని, అంటే దాని అర్థం పురపాలక సంఘాలు ప్రజలకు కావించ వలసిన సౌకర్యాలు తగ్గించి డబ్బు మిగిల్చాలని కాదని, పుకారులను వ్యాపించకుండా పురపాలక సంఘసభ్యులు నిరోధించాలని మాజీ రక్షణమంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్, నిన్న యిచ్చట కాలికట్ మున్సిపాలిటీ తనకు పౌరస్వాగతమిచ్చిన సందర్భంగా ప్రసంగిస్తూ ఉద్బోధించారు.

పురపాలక సంఘాలలో రాజకీయ పార్టీల వివాదాలకు, అధికార ప్రాబల్యానికి తావు ఇవ్వరాదని, పరిపాలన సంస్థలైన యిట్టివాటిలో రాజకీయాలు ప్రవేశించరాదని, ఆయన అన్నారు. ప్రస్తుతం మనదేశం సంక్షోభ పరిస్థితిని ఎదుర్కొంటున్నదని, దేశభద్రతకు ప్రమాదం వాటిల్లిందని, కాగా ప్రజలు అప్రమత్తులై వుండాలని ఆయన ఉద్బోధించారు.

పార్లమెంటరీ ప్రభుత్వమున్న దేశాలలో పార్లమెంటు సభ్యులు, శాసన సభ్యులు మున్నగు సభ్యులు పురపాలక సంఘాల సభ్యుల సలహోపై ఆధారపడుతూవుంటారని స్థానిక పరిపాలన చక్కబడనిదే పార్లమెంటరీ విధానం జయ ప్రదం కాదని ఆయన అన్నారు

గ్రామాలు పట్టణాలనుంచి ప్రజలకు పరిపాలనలో అనుభవముండాలని మన నాయకులు, శాసన సభ్యులు, పార్లమెంటు సభ్యులు భావించడం అందుకు అవకాశం కలిగించడం అదృష్టమని, స్థానికంగా పెద్ద ఎత్తున ప్రజాస్వామిక పరిపాలనా సంస్థలు భారతదేశంలోనే ఎక్కువగా కలవని ఆయన పేర్కొన్నారు.

సింగరేణిలో విద్యుచ్ఛక్తి ఉత్పత్తి కర్మాగారం

రుమేనియాచే రు. 1 కోటి విలువ చేసే యంత్రాల సప్లయి

మద్రాసు, ఫిబ్రవరి 11:—

సింగరేణిలో విద్యుచ్ఛక్తి ఉత్పత్తి కర్మాగారం నిర్మించేనిమిత్తం రుమేనియా అతి త్వరలో భారతదేశానికి ఒక కోటి రూపాయల విలువచేసే యంత్రాలను పంపుతున్నదని రుమేనియా రాయబారి శ్రీ హోరేషియా ఇయాంచూ నిన్న ఇక్కడ విలేఖరులకు తెలియజేశారు.

ఇండియా, రుమేనియాలమధ్య, యంత్రాల సప్లై నిమిత్తం ఒప్పందంపై సంతకాలుకూడా పూర్తి అయినవి.

సింహళం నుంచి విమానంలో నిన్న సాయంకాలం ఇక్కడకు రాగానే శ్రీ ఇయాంచూ మోటారు ట్రక్కులు, ట్రాక్టర్లు, రహదారులవేసే యంత్రాల తయారీలో రుమేనియా ప్రత్యేకత గడించుకొన్నదనీ సరసమైన ధరలకు కొన్ని వందల యంత్ర పరికరాలు ఇండియాకు సప్లై చేస్తున్నదనీ వివరించారు.

1962 లో ఉభయదేశాలమధ్య వర్తకం రు 10 కోట్లుకాగా 1963లో 13 కోట్లకు పెరుగగలదని భావిస్తున్నట్లు శ్రీ ఇయాంచూ వెల్లడించారు.

నూనె, రసాయనికఖనిజవస్తువుల పరిశుద్ధి యంత్రాలు, సిమెంటు పరిశ్రమకు సంబంధించిన యంత్రాలు రుమేనియా ఇండియాకు ఎగుమతి చేయగా, ముడియినుము, అభ్రకం, మిల్లుబట్టలు చేతిపని వస్తువులు ఇండియానుంచి రుమేనియాకు ఎగుమతి అవుతున్నవని రుమేనియా రాయబారి వెల్లడించారు.

మూన్మతీ నూనెశుద్ధి కర్మాగారం రుమేనియా సహకారంతో నిర్మితమై కేవలంభారత రుమేనియా నిపుణుల ఆధ్వర్యంలో నడపటం ముదావహమని శ్రీ ఇయాంచూ పేర్కొన్నారు.

కృష్ణాజిల్లాలో రక్షణ నిధి రు.18,20,000లు

బందరు, ఫిబ్రవరి 11:— ఫిబ్రవరి 8 తో కృష్ణాజిల్లా జాతీయరక్షణనిధికి రు. 1820000— అయిందని జిల్లా కలెక్టరు శ్రీ కరీం ప్రకటించారు. ఇందులో సుమారు 3200 గ్రాముల బంగారం చేరి వున్నది.

జాతీయ రక్షణనిధికి రు. 600 లు సేకరణ

రేడియో మహిళాసంఘం సభ్యులకృషి

హైదరాబాద్, ఫిబ్రవరి 11:— నిత్యావసర వస్తువులను, బంగారాన్ని పురుషులు దాయకుండా స్త్రీలు నిరోధించాలని పార్లమెంటు సభ్యురాలు శ్రీమతి సంగం లక్ష్మీబాయమ్మ నిన్న ఇక్కడ జరిగిన రేడియో మహిళా సంఘం సభలో విజ్ఞప్తి చేశారు.

శ్రీమతి నాగరత్నమ్మ సంజీవరెడ్డి అధ్యక్షత వహించారు.

రేడియో మహిళాసంఘం సభ్యులు రు.600 లను, 30గ్రాముల బంగారాన్ని ముఖ్యమంత్రి సతీమణి శ్రీమతి నాగరత్నమ్మ సంజీవరెడ్డికి, జాతీయరక్షణనిధికిగాను సమర్పించారు.

ఆంధ్ర మహిళాసభ కార్యదర్శి శ్రీ కె. సుగుణమణి మాట్లాడుతూ రక్షణనిధికి మహిళా సంస్థల తరుపున రు. 1,451 లు, 224 గ్రాముల బంగారం ఇచ్చినట్లు చెప్పారు.

మహిళలు పొదుపు పాటించి, తమ ఇంటి ఖర్చులు తగ్గించుకోవాలన్నారు. శ్రీమతి చంద్రమతీదేవి కూడా ప్రసంగించారు.

రేడియో అక్కయ్య శ్రీమతి న్యాపతి కామేశ్వరి అభినందనలు చెప్పారు.

జాతీయ రక్షణనిధినికి హైద్రాబాద్ జిల్లాపరిషత్‌చే రు. 6 లక్షలు సేకరణ

హైదరాబాద్, ఫిబ్రవరి 11:— హైదరాబాద్ జిల్లాపరిషత్, జాతీయ రక్షణనిధికి 6 లక్షలు వసూలు చేసింది.

తవుజిల్లాలో రు 8 లక్షలు ప్రోగుచేయాలని అనుకుంటున్నామని జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ భోజ్‌రెడ్డి చెప్పారు. ఈ సొమ్ము ప్రధానమంత్రి బరువుతో సమానమైన బంగారంతో సమానమని ఆయన అన్నారు. ప్రతితాలూకారు 1 లక్ష తమ భాగంగా ఇందుకు ఇయ్యడానికి అంగీకరించాయి.

మద్రాసు, ఫిబ్రవరి 11:— 9 మంది సభ్యులుగల రక్షణ ఉత్పత్తి బృందం సభ్యులు నిన్న సాయంత్రం, కలకత్తానుంచి ఇక్కడకు విమానంలో వచ్చారు. ఈ బృందానికి శ్రీ సి. హెచ్. స్టాలీ నాయకుడు.

విపణి వీధి

విజయవాడ బులియన్ మార్కెట్

విజయవాడ, ఫిబ్రవరి 11:—

వెండి 1 కిలోగ్రాం	228—00
10 గ్రాములు	2—30

మద్రాసు బులియన్ మార్కెట్

మద్రాసు, ఫిబ్రవరి 11:—

వెండి 1 కిలోగ్రాం	230—00
,, చిల్లర (10 గ్రాములు)	2—35

మద్రాసు మార్కెట్ ధరలు

వేరుశనగ బోల్డు	63—00	64—00
సుపీరియర్	66—00	67—00
వేరుశనగనూనె ఎక్స్ట్రాజీ విన్నులా మద్రాసు గోడౌన్‌వద్ద		162—00
తిరుపుత్తూరు ఆముదము ఎక్సుపెల్లర్ మద్రాసు గోడౌన్		149—00
కొబ్బరినూనె 16— కి.జి.టిన్ను		54—50
రాజా ఆరోన్		53—50
పంచదార టాకు క్వింటాల్		116—31
వేరుశనగ కేక్		29—50

కేరళ గవర్నర్‌కు చేతికర్ర బహుమతి

గూడూరు, ఫిబ్రవరి 10:— కేరళరాష్ట్ర గవర్నర్ శ్రీ వి. వి. గిరి వాకాడు వచ్చిన సందర్భంలో ఎన్. భాస్కరరెడ్డి అనే ఆరేళ్ళ బాలుడు అందమైన మంచిగంధపు చేతికర్ర బహూకరించాడు. దానిని గవర్నర్ స్వీకరిస్తూ, చేతికర్ర అవసరం తనకింకా కలగలేదని, యికముందు అవసరం కలిగినప్పుడు తాను ఈ చేతికర్రను వినియోగించుకొనగలనని అన్నారు.



తారుణ్యం కొరకు మరియు ఉత్సాహమునకు

ప్రాచీన కాలమునందు వృద్ధుడయిన చ్యవన మహర్షులు "చ్యవన ప్రాస"ను సేవించుటవలన మూలంగా నవతారుణ్యాన్ని మరియు ఉత్సాహాన్ని పొందగలిగినారు. మకరధ్వజయుక్తమైన "చ్యవన ప్రాస" తారుణ్యమును మరియు కోల్పోయిన వుత్సాహాన్ని సమకూర్చుననుటలో ఏ విధమైన సందేహము లేదు. "అర్క-శాలా"వారి మకరధ్వజయుక్తమైన చ్యవనప్రాసను వాడండి. ఈ ఔషధము సర్వవిధములైన శక్తిప్రదాత మరియు ఉత్తమమయిన మూలికల లేహ్యము.

అర్క-శాల చ్యవనప్రాస

'మకరధ్వజ'తో

ఆయుర్వేదీయ అర్క-శాల వి. సతారా

ఆంధ్ర, కేరళ మరియు మైసూరు రాష్ట్రములకు పంపిణీదారులు:— ఆయుర్వేద అర్క-శాలా విక్రయ కేంద్రము: కొప్పీకరు రోడ్డు హుబ్లి. వ్యాపార షరతులకుగాను వ్రాయండి.

Pratibha ARK-62- 7 Tel.

ఏ నమూనా, ఏ తయారైనా



ప్రతి ఇంజనుకు తగినట్లు ఒక మైకో స్పార్క్ ప్లగ్ సిద్ధంగా వున్నది.

సరియైన వేడిమి భరించే మైకో స్పార్క్ ప్లగ్సునే ఎప్పుడూ వాడేటట్లు చూడండి. మీ వర్తకుని అడగండి మీకు సహాయపడగలడు

ప్రపంచ ప్రఖ్యాత బాష్ (జర్మన్) రకము

మోటార్ ఇండస్ట్రీస్ కంపెనీ లిమిటెడ్, బెంగుళూరు.

MICO

C-P/24 ISI

దక్షిణ మండలమునకు డిస్ట్రిబ్యూటర్లు: ర ణె (మద్రాసు) లిమిటెడ్, నం. 5, పెతుల్లో రోడ్డు, మౌంట్‌రోడ్డు, మద్రాసు-2. ప్రెమియర్ ఏజన్సీస్, 141, రాష్ట్రపతి రోడ్డు, సికింద్రాబాద్.

కేశ శృంగారమునకు తగిన హేర్ ఆయిల్

మన దేశ వనితలు చిన్నప్పటినుండియె కేశ శృంగార నిమిత్తం శిరోజాలకు నూనె రాసుకొని తలదువ్వుకొనుటలో బాగా తరిఫీదై యుంటారు. హేర్ ఆయిల్ ను శిరోజాల కుదుళ్లలోంటా రుద్దుట వల్లనే శిరోజాలు సుందరంగా వుంటాయి. అందుచేతనే పుట్టెయందుగల సహజ నూనెలను హెచ్చించే హేర్ ఆయిల్ ను బహు జాగ్రత్తగా ఎన్నుకోవాలి.

టాటావారి హేర్ ఆయిల్స్‌లో ఆరోగ్యవంతమైన శిరోజాలను వొత్తుగా పెంచే శుద్ధమైన, సులభంగా ఇనికిపోయే పోషక సారములు వున్నవి.

టాటావారి కోకోనట్ మరియు కేస్టర్ హేర్ ఆయిల్స్ మనోహరమైన పరిమళం గలవి. మూడు సైజులలో లభించు చున్నవి.

టాటావారి హేర్ ఆయిల్స్

THOY-19 TEL

పరిశ్రమలకు అప్పులు
(ఆంధ్రప్రదేశ్‌లో మాత్రమే)
రు. 10,000 నుంచి రు. 20,00,000 వరకు

• ఉత్పత్తి • పరిరక్షణ • విద్యుచ్ఛక్తి ఉత్పాదన • మైనింగ్ • హోటళ్ళు • రోడ్డుమీద లేక నీటి మీద రవాణా: మొదలైన పరిశ్రమలు నిర్వహిస్తున్న వారికి యివ్వబడును. కాలపరిమితి 10-12 సం.లు డెఫర్డు పేమెంటు గ్యారంటీలు అంగీకరింపబడును.

మిగతా వివరములకు:

ఏ. పి. స్టేట్ ఫైనాన్షల్ కార్పొరేషన్,

ఛాపెల్ రోడ్డు, గన్‌ఫౌండ్రి, హైదరాబాద్, ఆం. ప్ర.

నోటీసు

గుంటూరుజిల్లా మాచర్ల గ్రామములో ఈ దిగువ ఉదహరించిన భూములు ఆంధ్రప్రదేశ్ స్టేటు రోడ్డు ట్రాన్స్‌పోర్టు కార్పొరేషనువారు కొనదలచినారు. ఎవరికైన సదరు స్థలములపైన ఎట్టి హక్కులు కలిగియున్న ఎడల వాటి పూర్తి వివరములతో ఈ నోటీసు ప్రచురణ అయిన తేదీ లగాయితు 14 రోజులలోగా అట్టి హక్కులను వారు ఆంధ్రప్రదేశ్ స్టేటు రోడ్డు ట్రాన్స్‌పోర్టు కార్పొరేషనువారికి క్రింద కనపరచిన చిరునామాకు తెలుపవలయును. పైన తెలియపరచిన నియమిత కాలములో ఎవరైనను సదరు స్థలములపట్ల వారి హక్కులను తెలుపని ఎడల కార్పొరేషనువారు సదరు ఆస్తిని కొనుగోలు పూర్తి జరుపగలరు. తదుపరి సదరు ఆస్థి కొనుగోలు పట్ల ఏలాటి ఆక్షేపణలు అంగీకరింపబడవు.

ఆస్తుల వివరములు:

విక్రయించువారి పేర్లు	గ్రామం	సర్వే నెంబరు	విస్తీర్ణము
1. శ్రీ రంగా సుబ్బారాయుడు ,, రంగా వీరాంజనేయులు	మాచర్ల	634/ఎ1 (పడమర పంపులోగల మెట్ట భూమి)	4366చ.గ.
2. శ్రీ రంగా చంచయ్య ,, రంగా సత్యనారాయణ ,, రంగా శేషయ్య	డిటో	632/ఎ1 పడమర పంపు ఉత్తర మునఉన్న మెట్టభూమి	2252చ.గ.

ముషీరాబాద్,
హైదరాబాద్,
4—2—63.

వి. పి. రామా రావు,
చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు,
ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్డు ట్రాన్సుపోర్టు కార్పొరేషన్.

టెండర్ నోటీసు నం. 17

దిగువ తెల్పిన పనులకు స్టేట్ పి. డబ్ల్యు. డి., రైల్వేలు, సెంట్రల్ పి. డబ్ల్యు. డి., పేరొందిన ఫరముల రిజిష్టరు కాబడిన ఎలక్ట్రికల్ కంట్రాక్టర్ల వద్దనుండి సీలువేయబడిన టెండర్లు హైదరాబాద్ (ఎ.పి.) కూకట్‌పల్లి, సింథెటిక్ డ్రగ్స్ ప్రాజెక్టు కొరకు కోరబడుచున్నవి

వ. నం.	పని పేరు	కంట్రాక్టు యొక్క షుమారు మొత్తము	చెల్లింపవలసిన ధరావతు సొమ్ము	అమ్మకపు పన్నుతో సహా టెండరుడాక్యు మెంట్ల ఖరీదుసగడుగ గాని ఎం. ఓ ద్వారా గాని చెల్లించవలెను.	పూర్తి చేయ వలసిన కాలము
1.	కూకటపల్లి బస్తీలో ఫీల్డు హాస్టలుకు ఎలెక్ట్రిక్ ఇన్‌స్టలేషన్ను ఏర్పాటు.	రు. 60,000	రు. 1500	రు. 12.24	8-నెలలు

1. టెండర్లు 25—2—63 సా. 3—30 గం. ల వరకు తీసికొనబడును.
2. టెండర్లు 25—2—1963 సా. 4—00 గం. లకు దిగువ సంతకముదారుచే తెరువబడును.
3. షెడ్యూలు, స్పెసిఫికేషన్లువగైరాలతో టెండరుఫారములు 11—2—63నుండి 20—2—63 వరకు ఆఫీసుదినములలో, పనివేళలందు ఉ. 10—00 గం. నుండి సా. 3—30 గం. వరకు అమ్మబడును.
4. ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికేటును హాజరుపెట్టు కంట్రాక్టర్లు మాత్రమే ఈ పనికి టెండరు పెట్ట నర్హులు.
5. పని ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలెక్ట్రిసిటీ బోర్డు స్టాండింగు రూల్సు, స్పెసిఫికేషన్సు ప్రకారము జరుపబడును.
6. ధరావతుసొమ్ము డిపాజిటు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హైదరాబాద్‌లో ''ఇండియన్ డ్రగ్స్ అండ్ ఫార్మస్యూటికల్స్ లిమిటెడ్'' పేరట జమకట్టవలెను. ఈ పేరట డ్రాఫ్టులు కూడ అంగీకరింపబడును. కాని చెక్కులు అంగీకరింపబడవు.
7. గెలుపొందిన కంట్రాక్టరు ప్రాజెక్టు అధికారులచే నిర్ణీతమైన ఫారము ప్రకారం ఒక అగ్రిమెంటు బాండు వ్రాసి యివ్వవలసి యుండును. (ఎం. డి. ఎస్. ఎస్. తో ఉద్దేశించిన ప్రకారం కే. 2 కంట్రాక్టుఫారం.)
8. బయటిచోట్లనుంచి టెండరు డాక్యుమెంట్లను పొందగోరు కంట్రాక్టర్లు టెండరు డాక్యుమెంట్ల ఖరీదు తాలూకు ఎం. ఒ. రసీదును జతపరచుచు తగినంత ముందుగనే వాటిని తెప్పించుకొనుట మంచిది. పోస్టల్ రవాణాలో సంభవించు ఆలస్యములకు ఈ ఆఫీసు ఎంతమాత్రమును బాధ్యత వహించదు.

24—1—63,
'గాంధిభవన్'
హైదరాబాద్—దక్కన్ (ఎ. పి.)

ఫర్ ఇండియన్ డ్రగ్స్ అండ్ ఫార్మస్యూటికల్స్ లిమిటెడ్.,
టి. వీర్ నాథ్ రావ్,
ప్రాజెక్టు ఇంజనీరు.

Printed and Published by S. V. SWAMY, B.A., on behalf of Andhra Prabha Ltd., and Printed at Andhra Prabha Press and published at Vijayawada-3. Editor: NEELAMRAJU VENKATASESHAIAH.

Regd. No. A4

ఉదయం THE LARGEST CIRCULATED TELUGU DAILY

VIJAYAWADA. ANDHRA PRABHA,

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA & CHITTOOR

సంపుటి: 28 సంచిక: 42 ★ విజయవాడ 13-2-1963 బుధవారం ★ 8 పేజీలు వెల: 7 నయాపైసలు

"ఆంధ్రప్రభ" చందా వివరాలు

	అధికార నియుక్తులగు ఏజెంట్లుగల ప్రదేశాలలో రూ. పై.	పోస్టుద్వారా రూ. పై.
ఒక నెలకు	2.40	2.65
3 నెలలకు	7.00	7.90
6 నెలలకు	14.00	15.50
సంవత్సరానికి	28.00	31.00

ఆరోగ్యం ఇవ్వటానికి సూర్యుని సాయం

మాస్కో, ఫిబ్రవరి 12:— వంటచెరకును ఆదాచేసుకోవాలనే ఉద్దేశ్యంతో, సాధిస్తున్న విజయా లతోపాటు సూర్యునిచేత వంటచేయించుకోవాలని ఆలోచనకూడా రష్యన్ శాస్త్ర జ్ఞులకు కలిగింది. అది సాధ్యమని మాస్కో విద్యుత్ శాఖ ఇంజనీర్లు వెల్లడించారు. వంటసామాను గడబిడ లేకుండానే సూర్యరశ్మిని అద్దంతో ప్రతిబింబింపజేసి దాని ద్వారా 300 డిగ్రీల వేడిని బాయిలర్‌లో కరిగించి వంట చేసుకొనే విచిత్ర పద్ధతి యిది. దీనితో ఆరోగ్యం పక్కలకు సూర్యుడు వంటకు సాయం వస్తాడు!

భారీ విద్యుత్‌పరికరాల ఫ్యాక్టరీ నిర్మాణంలో ఆలస్యం వుండదు

1966 నాటికి టర్బైన్ల ఉత్పత్తి ప్రారంభం కాగలదని జెక్ అధికారి జుకల్ ప్రకటన

కేంద్ర జల విద్యుత్ సంఘం కోరిన ప్రకారం ఫ్యాక్టరీ డిజైనులో మార్పులు చేసినట్లు వెల్లడి

ఫ్యాక్టరీ నిర్మాణానికి ఇక సాంకేతికమైన ఇబ్బందులు ఏమీ వుండవని వివరణ

(ఆంధ్రప్రభ విలేఖరి) హైదరాబాద్, ఫిబ్రవరి 12:—

హైదరాబాదు వద్ద నిర్మించే భారీ విద్యుత్ పరికరాల ఫ్యాక్టరీ మొదటి దశలో 50 నుండి 60 మెగావాట్ల శక్తిగల ఆరు రకాల టర్బైన్లను, ఆతరువాత రెండవ దశలో 100 మెగావాట్ల టర్బైన్లను ఉత్పత్తి చేయడానికి వీలుగా ప్రాజెక్టు నివేదిక సవరించబడిందని ఢిల్లీలోని జెకొస్లొవేకియా రాయబార కార్యాలయానికి చెందిన ఆర్థిక వ్యవహారాల కౌన్సిలర్ డి. ఐ. జె జుకల్ నేడు యిక్కడ ప్రకటించారు.

1966 నాటికి భారీ విద్యుత్ పరికరాల ఫ్యాక్టరీలో టర్బైన్ల ఉత్పత్తి ప్రారంభం కాగలదని ఆయన అన్నారు.

జెక్ అధికారి జుకల్ చేసిన ఈ విస్పష్ట ప్రకటనతో భారీ విద్యుత్ పరికరాల స్థాపనపై చెలరేగిన వివాదం సమాప్తమయినట్లు భావించవచ్చు. ఫ్యాక్టరీ నిర్మాణ కార్యక్రమం ముందు నిర్ణయించుకొన్నవిధంగా కొనసాగడం తథ్యమని కూడా దీనితో చెప్పవచ్చు.

పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ 100 మెగావాట్ల టర్బైన్ల ఉత్పత్తికి వీలుగా నివేదికలో అవసరమైన మార్పులుచేసి భారత ప్రభుత్వానికి అప్పుడే అప్పగించడం కూడా జరిగిందని జెక్ కౌన్సిలర్ జుకల్ వెల్లడి చేశాడు. ప్రథమ దశలో నిర్మించిన ఫ్యాక్టరీలోనే 100 మెగావాట్ల టర్బైన్ల నిర్మాణానికి వీలుండగలదని, రెండవ దశ ఫ్యాక్టరీ నిర్మాణానికి ఎక్కువ ఖర్చు కూడా అవసరం లేదని జుకల్ స్పష్టం చేశారు.

దీన్నిబట్టి హైదరాబాదు వద్ద భారీ విద్యుత్ పరికరాల ఫ్యాక్టరీ నిర్మాణానికి అడ్డుపడే సాంకేతిక సమస్యలు ఆంటూ ఏమీలేవని జెక్ కౌన్సిల్ విశదం చేశారు.

పత్రికా విలేఖరుల సమావేశంలో జెకొస్లొవేకియాకు చెందిన టెక్నికల్ డైరెక్టర్ కారెల్ వావర్‌ప్టెక్, హైదరాబాదు భారీ విద్యుత్ పరికరాల ఫ్యాక్టరీ చీఫ్ ఇంజనీర్ అలెగ్జాండర్ టోపోర్నిక్ కూడా పాల్గొన్నారు.

శ్రీ స్వామినాథన్ ఆధ్వర్యాన ఫిబ్రవరి 14 వ తేదీన భారత ప్రతినిధి వర్గం ఒకటి జెకొస్లొవేకియాకు బయలుదేరి వెళ్లగలదని ఇండియా, జెకొస్లొవేకియాల మధ్య ఆర్థిక ఒడంబడికకు సంబంధించిన అనేక అంశాలను వీరు చర్చించగలరని, రాంచీవద్ద నిర్మించే ఫౌండ్రీ ఫ్యాక్టరీ, తిరుచినాపల్లి బాయిలర్ ఫ్యాక్టరీ, మొదలైన వానికి ఆర్థిక సహాయాన్ని పెంచే విషయం గురించి కూడా వీరు చర్చిస్తారని జెక్ కౌన్సిలర్ జుకల్ పేర్కొన్నారు.

మొదటి దశలోనే 55 మెగావాట్ల యంత్రాలను తయారుచేసి, ఆ తరువాత క్రమంగా 100 మెగావాట్ల యంత్రాలను ఉత్పత్తి చేయడానికి వీలుగా భారీ విద్యుత్ పరికరాల కర్మాగారాన్ని అభివృద్ధి పరచాలని కేంద్ర జలవిద్యుత్ సంఘం భావించిందని జుకల్ అన్నారు. ఈ సూచన అనుసరించి 1962 నవంబరులో 55 మెగావాట్ల యంత్రాల ఉత్పత్తి చేయుడానికి వీలుగా సప్లిమెంటరీ నివేదికను జెక్ నిపుణులు భారత ప్రభుత్వానికి సమర్పించిందని జుకల్ తెలియజేశారు.

భారీ విద్యుత్ పరికరాల ఫ్యాక్టరీని టర్బైన్లు, బాయిలర్ ఫ్యాక్టరీల క్రింద రెండు భాగాలుగా విభజించాలన్న సూచనను భారత ప్రభుత్వం చేసినదా లేక జెకొస్లొవేకియా నిపుణులు ఈ సూచన చేశారా అన్న ప్రశ్నకు జుకల్ సమాధానం యివ్వడానికి నిరాకరించారు.

100 మెగావాట్ల యంత్రాల ఉత్పత్తి

55 మెగావాట్లనుండి 100 మెగావాట్ల యంత్రాలను ఉత్పత్తి చేయాలని కేంద్ర జలవిద్యుత్ సంఘం ఎందుకు భావించిందని ప్రశ్నించగా, భారీ యంత్రాల ఉత్పత్తికి తగిన ఫ్యాక్టరీ అవసరమని వారు భావించారని, దానికి అనుగుణంగానే నివేదికను సవరించి అందజేశామని జుకల్ తెలియజేశారు. పెద్దరకం యంత్రాలను ఉత్పత్తి చేయడం లాభసాటి కాబట్టి జలవిద్యుత్ సంఘం ఫ్యాక్టరీ డిజైనును మార్చాలని సూచించిందని ఆయన అన్నారు.

ఫ్యాక్టరీ డిజైనులో మార్పులు చేసినప్పటికీ భారీ విద్యుత్ పరికరాల ఫ్యాక్టరీ స్థాపనకై మరొక ఒడంబడిక కుదుర్చుకొనవలసిన అవసరం లేదన్నారు.

(మిగతా 2 వ పేజీలో)

మంత్రగత్తె మాయలు

హైదరాబాద్, ఫిబ్రవరి 12:— హిమాయత్‌సాగర్‌వద్ద ఒకానొక భూతం ఆవేశించిన ఒక కన్య ప్రజలలో ఎక్కడలేని భయాందోళనలకు కారకురాలైంది.

యుక్తవయస్సులో ఉన్న కన్య ఈమె. ఈమె కేదో భూతం పట్టిందట. ఏవో క్షుద్ర మంత్రాలు, మాయలు నేర్చిందట. ఈమె ఏ ఇంట్లో అడుగు పెడితే ఆ ఇల్లు తక్షణం తగలబడుతుంది. ఒక పెద్ద రాళ్ళవాన కురుస్తుంది. ఈ విషయాన్ని అగ్నిమాపకదళంవారు ధృవపరిచారు. ఈ మంత్రకత్తె మంత్రాలను నివారించగల మహామాంత్రికుడు ఎక్కడ దున్నాడా అని ప్రజలు ఎదురు తెన్నులు చూస్తున్నారు.

హైదరాబాద్ జిల్లాలోని కొన్ని గ్రామాలలో అర్ధరాత్రిళ్ళు పైశాచిక సంఘటనలు కూడా కొన్ని జరిగినట్లు తెలుస్తున్నది. పెద్దామల, మారేపల్లి, ..., తాండూర్, రాజేంద్రనగర్ గ్రామాలలో మగపిల్లలను, ఆడపిల్లలను ఎవరో ఎత్తుకొని పోతున్నట్లు వార్తలు అందాయి. వీరిని ఎక్కడో ఎవరికీ తెలియని ప్రదేశంలో ఒకటి రెండు రోజులుంచి వివరీతంగా భయపెడుతున్నట్లు తెలుస్తున్నది.

కోపెన్, ఫిబ్రవరి 12:— భారతదేశంలోని పత్రికలు ముఖ్యంగా ప్రాంతీయ పత్రికలు ఎదుర్కొంటున్న చిక్కులను తొలగించడానికి తగిన సూచనలను కేంద్రప్రభుత్వం ఆహ్వానించుతున్నదని, కేంద్ర సమాచారశాఖ ఉపమంత్రి శ్రీ శ్యాంనాథ్ నిన్న యిచ్చుతహిందీ దినపత్రిక భాస్కర కార్యాలయంలో ప్రసంగిస్తూ ప్రకటించారు.

నదీజలాలసమస్యపైరాష్ట్రప్రభుత్వంతోకేంద్రబృందంచర్చలు

కొద్దివారాలలో ఒక నిర్ణయానికి రాగలమని కేంద్రమంత్రి శ్రీ హఫీజ్ ప్రకటన

నాగార్జునసాగర్ రెండవదశతో సహా అన్ని ప్రాజెక్టులు అమలుజరగగలవని హామీ

హైదరాబాద్, ఫిబ్రవరి 12:—

కృష్ణా-గోదావరీ జలాల వినియోగం విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో చర్చలు ముగిసినవని, ఇక వచ్చే కొద్దివారాలలో ఈ విషయమై తాము ఒక నిర్ణయానికి రాగలమని అనుకుంటున్నామని కేంద్ర ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి శాఖామంత్రి శ్రీ హఫీజ్ మహమ్మద్ ఇబ్రహీం నేడిక్కడ తెలియజేశారు.

ఆంధ్రప్రదేశ్ ప్రతినిధులతో కేంద్ర ప్రతినిధుల సంభాషణలు ముగిసిన అనంతరం, గ్రీన్‌ల్యాండ్సు వద్ద వేచిఉన్న పత్రికావిలేఖరులకు శ్రీ హఫీజ్ వ్రాత పూర్వకమైన ఒక ప్రకటనను అందజేశారు.

"కృష్ణా, గోదావరీనదీజలాల వినియోగానికి సంబంధించిన వివిధసమస్యలపై మేం రాష్ట్ర ముఖ్యమంత్రితోను, తదితర మంత్రులతోను, అధికారులతోను సమగ్రమైన చర్చలు జరిపాం. ఇందుకుసంబంధించినసమస్యలపై మైసూరు మహారాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులతో ఇదివరకే చర్చలు జరిపిఉన్నాం.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతినిధులతో మేం చర్చలు జరుపుతున్నప్పుడు గుల్హాటీ కమిషన్ చేసిన సిఫార్సుల విషయం కూడా పరిశీలించడం జరిగింది. నదీజలాల వినియోగం విషయంలో, ముఖ్యంగా ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టుల దృష్ట్యా, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, తక్కిన మంత్రులు తమ దృక్పథాన్ని స్పష్టంగా మాముందు పెట్టారు. వారి దృక్పథాన్ని దాంతోపాటు ఈ నదీజలాలకు సంబంధించిన ఇతర రాష్ట్ర ప్రభుత్వాల దృక్పథాన్ని మేం సాకల్యంగా పరిశీలించడం సహజం. ఇవన్నీ మేం పర్యాలోచన చేసిన పిదప పరిష్కారానికి ఒక సూచన చేయుగలం. అది ఇందుకు సంబంధించిన రాష్ట్రాలన్నిటికీ అంగీకార యోగ్యంగా ఉండగల దనే నా విశ్వాసం. వచ్చే కొద్ది వారాలలో ఈ విషయంలో ఒకమేం నిర్ణయానికి రాగలమనే అనుకుంటున్నాను" అని తెలియజేశారు శ్రీ హఫీజ్.

కేంద్ర ఇరిగేషన్ మంత్రి శ్రీ హఫీజ్ మహమ్మద్, డిప్యూటీ మంత్రి శ్రీ ఒ. వి. అలగేశన్, కేంద్ర ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి శాఖ అధికారులతో నిన్న ఇక్కడికి విచ్చేశారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ ఎన్. సంజీవరెడ్డి, ఇరిగేషన్ మంత్రి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి, తదితర అధికారులతో వారు నిన్న, నేడు చర్చలు జరిపారు.

పత్రికావిలేఖరులు కొన్ని స్పష్టీకరణలు కోరడాని ప్రయత్నించగా అందుకు శ్రీ హఫీజ్—"నేను వ్రాతపూర్వకమైన ప్రకటనలో

(మిగతా 3 వ పేజీలో)

పెకింగ్ అధిక్షేపణ త్రోసివేత

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12:— స్పాంగర్ సరస్సు ప్రాంతంలోకి భారతసేనలు అక్రమంగా జొరబడినవని ఆరోపిస్తూ చైనా ప్రభుత్వం తెలిపిన అధిక్షేపణను భారత ప్రభుత్వం త్రోసిపుచ్చింది. ఫిబ్రవరి 7 వ తేదీన చైనా ప్రభుత్వం వ్రాసిన లేఖకు భారత ప్రభుత్వం మొన్న ఆదివారంనాడు సమాధానం పంపుతూ ఈ ఆరోపణలు పూర్తిగా నిరాధారమైనవని, కాబట్టి ఈ అధిక్షేపణలు త్రోసిపుచ్చుతున్నామని ఖండితంగా చెప్పివేసింది.

స్పాంగర్ సరస్సుకు సంబంధించి చైనా తన లేఖలో సూచించిన ప్రాంతం అంతర్జాతీయ సరిహద్దుకు సన్నిహితంగా ఉన్నదని, భారత భూభాగంలో అది ఒక భాగమేనని, కాబట్టి భారత సేనలు అక్కడికి అక్రమంగా ప్రవేశించినవన్న ప్రసక్తి లేనేలేదని భారత ప్రభుత్వం తన లేఖలో స్పష్టం చేసింది.

పైపెచ్చు ఇండియా—చైనా సరిహద్దు తూర్పు విభాగంలోను, పశ్చిమ విభాగంలోను, ఇటీవలజరిగిన దురాక్రమణలలో చైనీస్ సైనికులే పెక్కుచోట్ల భారత భూభాగంలోకి అక్రమంగా చొరబడడం జరిగిందని భారత ప్రభుత్వంపేర్కొన్నది.

ఇంత అన్యాయం జరిగినప్పటికీ, చైనాప్రభుత్వం తనంతతానై యుద్ధవిరమణ ప్రకటించినప్పుడు, దాని అమలుకు అవరోధం కలిగించగల ఎట్టి చర్యలకుపూనుకొనవద్దని భారతప్రభుత్వం తన సేనలకు ఆదేశాలు ఇచ్చిందని, సదరు ఆదేశాలు అప్పటికీ, ఇప్పటికీకూడా అనుసరించబడుతూనే ఉన్నవని భారత ప్రభుత్వం తనలేఖలో స్పష్టంచేసింది.

కేంద్రమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం ఫిబ్రవరి 14 న హైదరాబాద్‌కు రాక

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12:—రామచంద్రపురం వద్ద భారీ విద్యుత్పరికరాల ఫ్యాక్టరీ నిర్మాణం మూడవ ప్రణాళికాకాలంలో తప్పక అమలు జరగగలదని రాష్ట్ర అధికారులకు హామీ ఇచ్చేటందుకు కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమల మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం హైదరాబాద్ రాగలరని తెలుస్తున్నది.

శ్రీ సుబ్రహ్మణ్యం ఫిబ్రవరి 14 న హైదరాబాద్ చేరుకుని రాష్ట్ర మంత్రిని కలుసుకుంటారు. ప్రాజెక్టుస్థలాన్ని కూడా ఆయన సందర్శించవచ్చునని తెలుస్తున్నది.

కాచిగూడావద్ద రైలుక్రిందపడి విద్యార్థి మరణం

హైదరాబాద్, ఫిబ్రవరి 12:—కాచిగూడా రైల్వేస్టేషన్‌కు ఉత్తరపు వైపున ఔటర్‌సిగ్నల్ సమీపంలో శ్రీ బి. మోహన్‌రావు (21 సంవత్సరాలు) అను యువకుడు ఒక రైలు క్రిందపడి మరణించాడు. అయితే అదిఏరైలో గుర్తు తెలియడం లేదు.

శ్రీ మోహనరావు డెంటల్ సర్జరీలో రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థి. అతను శ్రీ బి. రామచంద్రరావుగారి మూడవ కుమారుడు. శ్రీ రామచంద్రరావుగారు రాష్ట్ర అపరాధపరిశోధకశాఖకు న్యాయసలహాదారుగా ఉన్నారు.

భారత ఖైదీల చిట్టచివరి జాబితా

రెడ్‌క్రాస్ సంస్థకు చైనాసమర్పణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12:— చైనీస్ చేజిక్కిన భారత ఖైదీలలో చిట్టచివరి 915 మంది జాబితా నేడు భారతప్రభుత్వానికి అందజేయ బడింది.

భారతరెడ్‌క్రాస్ సంస్థకు ఈ జాబితానుఅందజేస్తూ "భారత ఖైదీలపేర్లన్నిటినీ దీనితో అందజేయడం పూర్తి అయింది" అని చైనావారు పేర్కొన్నారు.

1962నవంబరుకుపూర్వంతోఆతర్వాతపట్టుబడిన ఖైదీలలో కలిసి చైనావారు ఇప్పటికి — 4,057 మంది భారత ఖైదీల పేర్లు అందజేశారు.

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12 :— పార్లమెంటు బడ్జెటు సమావేశం జరుగనున్న సందర్భంలో ఫిబ్రవరి 16 వ తేదీన కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ కార్యవర్గం సమావేశం, ఫిబ్రవరి 17 వ తేదీన సర్వసభ్య సమావేశం జరుగుతాయి.

కార్యవర్గం భారత—పాకిస్తాన్ సంభాషణలు, భారత—చైనా వివాదంపై కొలంబోసభ ప్రతిపాదనలు, ఇకముందు చైనావాడులనుండి రక్షణకువిమానరక్షణకై పాశ్చాత్య రాజ్యాలుచేసిన ప్రతిపాదన చర్చించగలదని భావిస్తున్నారు.

వ్యాయశాఖా మంత్రి, అటార్నీ జనరల్ వధవుల విలీనీకరణవిషయం కూడా చర్చించగలరని తెలుస్తున్నది.

ఇండియాతో సంప్రతింపులకు చైనా నిరీక్షిస్తున్నదట

తమకృషిని కొనసాగించవలసినదిగా కొలంబోరాజ్యాలకు చైనా ప్రెసిడెంట్ విజ్ఞప్తి

పెకింగ్, ఫిబ్రవరి 12:—

సరిహద్దు వివాదంపై ఇండియా, చైనాల మధ్య సంప్రతింపులు ప్రారంభింపచెయ్యడానికి సాగిస్తున్న కృషిని - మధ్యలో కొన్ని ఇబ్బందులు ఎదురైనప్పటికీ నిరుత్సాహపడకుండా - కొనసాగించా అని చైనా ప్రెసిడెంట్ శ్రీ లియూ-షా-చీ నేడు కొలంబో రాజ్యాలకు విజ్ఞప్తిచేశారు.

సరిహద్దు వివాదాన్ని పరిష్కరించుకొనడానికై భారతదేశంతో పీఠ్ఠసంతత్సరంలో సంప్రతింపులు ప్రారంభించడం చైనాకుఇష్టమేనని అయితే దానికి అనువైన పరిస్థితిఏర్పడేవరకు చైనా సహనంతో వేచి చూడగలదని ఆయన అన్నారు.

కంబోడియా రాజ్యాధినేత ప్రిన్స్ నరోదమ్ సిహనౌక్ గౌరవార్థం జరిగిన విందులో ప్రసంగిస్తూ చైనీస్ ప్రెసిడెంట్ పైవిధంగా అన్నారు.

ప్రభుత్వ విధానంపై ప్రెసిడెంట్ ఇటువంటి ప్రకటనలు చెయ్యడం ఎంతో అరుదు.

ఉద్రేకాలు రెచ్చగొట్టే చర్యలను కొనసాగించకుండా భారతదేశం వాటికి స్వస్తి చెప్పి, యుద్ధవిరమణ ఏర్పాట్ల సందర్భంలో వివాదగ్రస్తమైనవిగా పరిగణించబడే ప్రాంతాలలోకి ప్రవేశించకుండా ఉన్నట్లయితే, ఇండియా—చైనా సరిహద్దు పరిస్థితిలో చాలవరకు తొలగిపోయిన ప్రతిష్టంభన తిరిగి తలయెత్తే ప్రమాదం ఉండకపోవచ్చునని శ్రీ లియూ—షా—చీ అన్నారు.

వాషింగ్టన్, ఫిబ్రవరి 12:— విదేశాలలో పనిచేసే ఉద్యోగుల శిక్షణ నిమిత్తం ఒక అకాడమీని ఏర్పరచవలసిందని ప్రెసిడెంటు కెన్నెడీ అమెరికా కాంగ్రెసు సభకు విజ్ఞప్తి చేశారు.

శాసనమండలికి శ్రీ సీతారామరెడ్డి ఎన్నిక సమస్య

శ్రీ వెంకట్రామయ్య అప్పీలు సుప్రీంకోర్టుచే త్రోసివేత

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12:— తెలంగాణా పట్టభద్రుల నియోజకవర్గంనుంచి రాష్ట్ర శాసనమండలికి ఎన్నుకోబడిన శ్రీ సీతారామరెడ్డి ఎన్నికను ఖాయపరుస్తూ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఇచ్చిన తీర్పు చెల్లదంటూ శ్రీ కె. వెంకట్రామయ్య దాఖలు చేసుకున్న అప్పీలును నేడు సుప్రీంకోర్టు త్రోసివేసింది.

శ్రీ రెడ్డి 30 సంవత్సరాలలోపు వయస్సుకలవారగుటచేత ఆయనకు అర్హతలేదని, కొందరు రాష్ట్రమంత్రులప్రభావంఓటర్లపైన పడిందని మొదలయిన ఆరోపణలతో శ్రీ వెంకట్రామయ్య శ్రీ రెడ్డి ఎన్నికను సవాలుచేస్తూ పిటిషన్ పెట్టుకున్నారు. ఈ అభ్యంతరాలన్నిటినీ ఎన్నికలట్రిబ్యునల్ త్రోసిపుచ్చింది.

ఎన్నికలపిటిషన్ కొట్టివేయబడింది. అంతట ఆయన అప్పీలుచేసుకోగా హైకోర్టు కూడా ట్రిబ్యునల్ ఉత్తరువును ఖాయపరిచింది.

పాలకొల్లులో దేవస్థానం పైఅంతస్థులో అగ్నిప్రమాదం

పూర్తిగా దగ్ధమైపోయినట్లు వార్త

పాలకొల్లు, ఫిబ్రవరి 12:— పాలకొల్లు మెయిన్‌బజారులోని దేవస్థానం భవనాలపై అంతస్తు విద్యుచ్ఛక్తిపలన సంభవించిన అగ్నిప్రమాదంలో పూర్తిగా దగ్ధమైపోయింది. దాదాపు రు. 50,000 ల ఆస్తి నష్టం సంభవించివుంటుందని అంచనా వేయబడింది.

అగ్నిప్రమాదానికి గురి అయిన గదిలోనే రత్నం కొమ్మర్షల్ ఇన్‌స్టిట్యూట్‌కు చెందిన 12 టైపు రైటర్లు, ఫర్నిచరు, ఇన్‌కంటాక్సు ప్రాక్టీషనర్ శ్రీ డి. కె. ఆర్మానాని ఆఫీసులోని వారి పార్టీలకు చెందిన రిజిస్టర్లు, ఇన్‌కంటాక్సులకు సంబంధించిన దాదాపు 20 ఏళ్ల రికార్డు పూర్తిగా భస్మమైపోయింది. ఈ అగ్నిప్రమాదం నిన్నరాత్రి గం. 12—30 లకు సంభవించింది. పాలకొల్లు ఫైర్ ఆఫీసర్ శ్రీ డేవిడ్ తన సిబ్బందితో వెంటనే వచ్చి మంటలు ఆర్పింది లక్షలాది విలువగల వ్యాపార గిడ్డంగులకు ఎలాంటి నష్టం కలుగకుండా నివారించారు.

ఏప్రిల్ 6, 7 తేదీలలో ఏ.ఐ.సి.సి. సమావేశం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12:— అఖిలభారత కాంగ్రెసు కమిటీ సమావేశం ఏప్రిల్ 6, 7 తేదీలలో న్యూఢిల్లీలో జరుగుతుంది.

అఖిలభారత కాంగ్రెసు కమిటీ సమావేశం ఎప్పుడు జరుగనున్నదీ తెలుసుకొన గోరుతూ శేఠ్ గోవింద దాస్, శ్రీ ముత్తులు రఘునాధసింగ్, మహావీర్ త్యాగి, యస్. యన్. మిశ్రాలకు కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ డి. సంజీవయ్య సమాధానం ఇస్తూ ఈ విషయం తెలియజేశారు.

వెండితెర నవల అమ్మకమునకు సిద్ధంగా వున్నది. వెల 75 న. పై. ప్రతులకు: స్వతంత్ర పబ్లిషేషన్సు, విజయవాడ-3.

హెడన్‌సా

మూలవ్యాధుల
నుండి
త్వరితగతిని
నిరపాయముగ
నివారణ
కలిగిస్తుంది

హెడన్‌సా లో స్వర్ణక్షారము పోగొట్టు మందులేవి లేవు—బట్టలకు మరకకాదు.

DZ-1285 TG

ఉత్తమరకం గడియారాలు మిక్కిలి తగ్గింపబడిన ధరలకు



Each guaranteed 3 years
7 Jewels Waterproof (NC) 40/-
15 Jewels Waterproof (NC) 55/-
7 Jewels Waterproof Calendar 50/-
17 Jewels Waterproof Calendar 65/-

FREE INDIA WATCH Co.
POST BOX NO.6765, CALCUTTA-7

పశువుల వేలం నోటీసు

కాకినాడ క్యాటిల్ కం డైరీ ఫారమునకు చెందిన 26 పెరిచేయబడిన 1 ఒంగోలు గిత్త దూడ, ఒంగోలు ఎడ్లు, 1 ఒంగోలు ఆవు, 4 ముర్రా గిత్తదూడలు, 1 ముర్రా గేదె, 18 మాంద్యా జాతి గొర్రెలు ది28—2—63 తేదీన ఉదయం, గం. 11—00 ం నుండి కాకినాడ క్యాటిల్ కం డైరీ ఫారం ఆవరణలో బహిరంగ వేలము వేయబడును. వేలములో పాల్గొనదలచినవారు పాటకు ముందు రూ.100 ధరావత్తు చెల్లించి పాటలో పాల్గొనవచ్చును. ధరావత్తు సొమ్ము వేలములో గెలుపొందనివారికి తిరిగి ఇచ్చివేయబడును. మిగిలిన వేలము వివరములు ఈ క్రింద ఇచ్చిన అడ్రసుకు వ్రాసి తెలుసుకొనవచ్చును. అమ్మకపు పన్ను అదనముగా చెల్లించవలెను.

(సం) ఎస్. సి. సుందరాచారి.
సూపరింటెండెంటు,
క్యాటిల్ కం డైరీ ఫారం, కాకినాడ.

ఆంధ్ర ఆయుర్వేద బోర్డు పరీక్షలు

4వ బ్యాచి మార్చి 16, 17 లలో జరుగును.
ఫిబ్రవరి 25వ తేదీలోగా రుసుము రిజిస్ట్రారు గారికి పంపవలయును.

పాఠ్య గ్రంథములు
1. ఆయుర్వేద సిద్ధాంతములు — శారీరము. రు. 2—50
2. స్వస్థ్య విజ్ఞానము — పంచశుద్ధి ప్రజాకిక రు. 2—50
3. ద్రవ్య విజ్ఞానము — మూరు సామాన్య యోగములు. రు. 2—50
4. రోగవిజ్ఞానము — చికిత్స. రు. 5—00
5. ప్రతివత్తి విజ్ఞానము. రు. 2—00
6. ప్రసూతి విజ్ఞానము. రు. 3—00

గత 1, 2, 3 బ్యాచీల ప్రశ్న. సమాధానములు, అవసరమైన నోట్సు రు. 5—50 పోస్టేజి రు 3—50 అదనము.
సిలబసు, పరీక్షా దరఖాస్తు ఫారములు పూర్తి వివరములు ఉచితమే!!

క్రియాకల్ప ఫార్మశీ అండ్ స్టోర్సు.
గాంధీనగరం :: విజయవాడ—3.

ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు
నోటిఫికేషన్

కర్నూలు, గవర్నమెంటు జనరల్ ఆస్పత్రిలో 1—3—63 నుంచి ప్రారంభింపబడు డార్కు రూం అసిస్టెంట్ల శిక్షణ పొందదలచిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు 26—2—63 వరకు కోరబడుతున్నవి.

ఎస్. ఎస్. ఎల్. సి. పూర్తిచేసిన అభ్యర్థులు ఈ కోర్సులో చేరుటకు అర్హులు. వివరములు దరఖాస్తు ఫారములు, కర్నూలు గవర్నమెంటు జనరల్ హాస్పిటల్, సూపరింటెండెంట్ ఆఫీసు నుంచి పొందవచ్చును. స్వంత అడ్రసు వ్రాసిన కవరున్నూ, ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటుజనులో "XXIII— Medical—J. Miscellaneous Receipts" క్రింద ఏ ట్రెజరీలో గాని సబ్ ట్రెజరీలోగాని 50 న. పై. చెల్లించి. చలానున్నూ, దరఖాస్తుతో జతపరచి పంపవలెను. ఉత్తర ప్రత్యుత్తరములన్నీ కర్నూలు, గవర్నమెంటు జనరల్ ఆస్పత్రి సూపరింటెండెంట్ అడ్రసుకు పంపవలెనుగాని ఆయన పేర పంపకూడదు.

డి. రాఘవేంద్రరావు.
సూపరింటెండెంట్,
గవర్నమెంట్ జనరల్ ఆస్పత్రి, కర్నూలు.

పెదఉప్పల్‌లో పశువుల సంత మార్కెట్‌కు ప్రారంభోత్సవం

హైదరాబాద్, ఫిబ్రవరి 12:— ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నిన్న పెద్దఉప్పల్‌లో పశువులసంత మార్కెట్‌కు ప్రారంభోత్సవం చేశారు.

శ్రీశుభకృత్‌నామ సంవత్సర
మాఘ బహుళ పంచమి
1963 ఫిబ్రవరి 13, బుధవారం
బహుళ పంచమి తె. 5—7 వరకు
హస్త ప. 1—12
వర్జ్యం: రా.10—11నుండి11—59 వరకు

ఉపనిషత్తుల భాష

ఉపనిషత్తుల భాష, భావం అతి నిశితం, వాటి వేగం అప్రతిహతం. కత్తి విసిరినట్లుగా, పెద్ద సమ్మెటపోటులట్లుగా అవి వచ్చి మీద పడుతాయి. వాటి అర్థాన్ని గురించి పొరపాటు పడడానికి అవకాశం లేదు... అది మానవ రచిత వాఙ్మయమే అయితే, జాతీయ మేధాసంపత్తి ఎంతమాత్రం పొరిపోని ఒక మహాజాతి దానిని రచించి వుంటుందని చెప్పక తప్పదు.

— శ్రీ వివేకానంద.

ఆంధ్రప్రభ

1963 ఫిబ్రవరి 13, బుధవారం

కరాచీ సంప్రతింపులు

కాశ్మీరుసమస్యపై ఇండియా పాకిస్తానులమధ్య కరాచీలో జరిగిన సంప్రతింపులు ఫలప్రదం కాలేదన్నసంగతి సుస్పష్టమే. అట్లని అవి పూర్తిగా విఫలమైనట్లెంచుకోడానికి కూడా వీలు లేదు. చర్చలను తిరిగి వచ్చేనెల కలకత్తాలో కొనసాగించడానికి ఉభయపక్షాలూ అంగీకరించడం ఇంకా కొంత ఆశను కల్పిస్తూ వున్నది.

సంప్రతింపులు భగ్నంకావడం ఇరువురికీ ఇష్టంలేదు. ఎలాగైనా వాటి సాఫల్యసిద్ధికి త్రికరణశుద్ధిగా వారు తంటాలు పడుతున్నారనే నిస్సందేహంగా చెప్పవచ్చు. కనుకనే, పురిటిలోనే ఎన్నెమ్మ కొట్టినట్టు తొలుత రావల్పిండి చర్చలతోనే అవి అంతమైపోకుండా,తరువాత న్యూఢిల్లీ సంప్రతింపులకు, అటు పిమ్మట ఈ కరాచీ సమాలోచనలకు దారితీసి, కలకత్తాలో నాల్గవ సమావేశానికి కూడా ఇంకా అవకాశం కల్పించాయి. ఇందుకు ఎల్లరూ సంతోషించవలసిందే.

కాని, లోగడ రావల్పిండి, న్యూఢిల్లీలలో జరిగిన చర్చలకు, ఇప్పుడు కరాచీలో జరిగినవాటికి ఒక ముఖ్యమైన భేదంవుంది. రాజీ పరిష్కారానికి పూర్వరంగం మాత్రమే మొదటి రెండు సమావేశాలలోనూ తయారయింది. మూడవ సమావేశంలో అసలు పరిష్కారానికి ఇరువురూ తారసిల్లారు. ముఖ్యమైన భేదాభిప్రాయం ఉభయులకూ ఎక్కడవున్నదో ఇక్కడ బాగా స్పష్టపడిపోయింది. అది ఎంతమాత్రం మార్చుకోడానికి వీలులేని దనికూడా ఎవరికివారు దృఢనిశ్చయంతో వుండిపోయారు.

ఒక్కమాటలో చెప్పాలంటే, కాశ్మీరులోని 'కాశ్మీరులోయ' అనేది ఎవరికి చెందాలనే విషయం ముఖ్యాతిముఖ్యమైన సమస్యగా పరిణమించింది. దానినెలాగైనా తమ వాటాలో పడేటట్టు చేసుకోవాలని పాకిస్తాన్ ప్రతినిధులు తంటాలుపడగా, భారత ప్రతినిధులు అందుకు సుతరాం అంగీకరించలేదు. ఏలనంటే, 'కాశ్మీరులోయ'ను పాకిస్తానుకు సమర్పించుకోడమంటే కాశ్మీరును పూర్తిగావదలివేసుకొని దాని ప్రస్తుత ప్రతిపత్తికి భంగం కల్పించడమన్నమాటే. అట్టిదెన్నటికీ జరగడానికి వీలులేదని ప్రధాని నెహ్రూ లోగడనే ఖండితంగా విస్పష్టం చేసివున్నారు.

'కాశ్మీరులోయ'ను పాకిస్తాన్ ఆశించడం 'జాతిద్వయ'సిద్ధాంత ప్రాతిపదికపై జరుగుతూవున్నది. ఆ సిద్ధాంతాన్ని పురస్కరించుకొని ఈ సమస్యా పరిష్కారం చెయ్యడానికి వీలులేదని నెహ్రూ ప్రధాని నిశ్చయం. కనుకనే కాశ్మీరులోయను భారతదేశం నుంచి విడదీయరానిదిగానే పరిగణిస్తూ, సెటి యుద్ధవిరమణ రేఖలో కొన్ని సర్దుబాట్లుచేయడం ద్వారా కాశ్మీరులో కొంత భూభాగాన్ని పాకిస్తాన్ సఖ్యం కోరి ఇచ్చివేయడానికి మాత్రం సంకల్పించబడింది. ఇలా చెయ్యడంలో నదీజలాల హక్కులు కొన్ని పాకిస్తానుకు కలిసివచ్చేలాగు చెయ్యడానికికూడా సుముఖత్వం ప్రదర్శించారు.

కాని, పాకిస్తాన్ దీనికి తృప్తి చెందలేదు. కాశ్మీర్‌లోయకూడా తనకే చెందాలని పట్టుపట్టింది. చైనా దురాక్రమణకు అగమైన లడఖ్ ప్రాంతానికి రాకపోకలు కాశ్మీరులోయ మీదుగానే గనుక నేటి యుద్ధపరిస్థితి తొలగే పర్యంతం కాశ్మీరులోయ భారతదేశాంతర్భాగంగా నేవున్నా అటు తర్వాత పాకిస్తానుకు చెందాలనే విషయం ఇప్పుడే అంగీకరించాలని ప్రతిపాదించింది.— అక్కడికి తానేదో ఉదారవైఖరి అవలంబిస్తున్నట్టు! కేవలం చైనాతో యుద్ధంకోసం కాదు కాశ్మీరులోయ భారతదేశాంతర్భాగంగా వుండితీరాలని మనం వాదించేది.

కాశ్మీరుసమస్యా పరిష్కారానికి ప్లెబిసైట్ జరిపించాలనే వాదాన్ని పాకిస్తాన్ వదలుకొన్నట్టు పైకి కనిపించినంత మాత్రాన సంతోషించడానికి వీలు లేదు. ప్లెబిసైట్‌తో పని లేకుండానే తన వాంఛితాన్ని సంపూర్ణంగా నెరవేర్చుకోవాలని దాని కోరికయైనట్టు సుస్పష్టం. ప్లెబిసైట్‌తోపాటు జాతిద్వయ సిద్ధాంతాన్ని కూడా అది వదలుకోడానికి సిద్ధపడినప్పుడే ఈ సమస్యాపరిష్కారం సుగమమౌతుంది. కలకత్తా సంప్రతింపుల నాటికైనా ఈ విషయంలో పాకిస్తాన్‌వైఖరి మారే అవకాశం వున్నదా?

విషమ సమస్య

రామచంద్రపురంలో నిర్మించదలచిన భారీ విద్యుత్పరికరాల ఫ్యాక్టరీ నిర్మాణాన్నిగురించి ఏ విధమైన ఆందోళన చెందనక్కరలేదని భారత ప్రధాని ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి గారికి తెలియచేసినందుకు సంతోషిస్తున్నాము.

ఆంధ్రప్రదేశ్ ప్రజలూ, ప్రభుత్వంకూడా ఇంతటి ఆందోళనలో మునిగితేలకముందే కేంద్రప్రభుత్వం ఆంధ్రుల అనుమానాలను రహితంచేసి ఉండవచ్చుకదా! "ఎంత చిన్న పామునైనా పెద్దకర్రతో కొట్టక తప్పదు" అనే పరిస్థితిని ప్రతి చిన్నవిషయంలోనూ కేంద్రం ఎందుకు కల్పించవలెనో మాకు బోధపడడంలేదు.

ఏమైనప్పటికీ, ఈ భారీవిద్యుత్పరికరాలఫ్యాక్టరీ నిర్మాణ వ్యవహారం ఇంతటితో పరిష్కారమైనట్టే భావిస్తున్నాము.

పోతే, అన్నిటినీమించిన అత్యంత విషమ సమస్యను— కృష్ణా, గోదావరీజలాల వివాదం రూపంలో ఆంధ్రప్రభుత్వం నేడు ఎదుర్కొంటున్నది. చైనా దండయాత్ర మూలంగా దేశంలోఏర్పడిన అత్యవసరపరిస్థితి అంతమయ్యేవరకైనాఆగకుండా కేంద్రప్రభుత్వం ఈ వ్యవహారాన్ని ఇప్పుడే పరిష్కరించాలని ఎందుచేత పట్టుపట్టిందో ఏమో!

కేంద్రంవైఖరి ఏదైనా, మన రాష్ట్రప్రభుత్వంమాత్రం 'నోరుగలవానిదే రాజ్య'మన్న మాత్రానికి తలవొగ్గరాదని హెచ్చరిస్తున్నాము. శ్రీశైలం, పోచంపాడు ప్రాజెక్టుల నిర్మాణానికి కేంద్రం ఆమోదించితీరాలి అని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి నిన్న హైదరాబాద్‌లో ప్రకటించినందుకు సంతోషం. చివరవరకూ వారు ఇదే వైఖరిని ప్రదర్శిస్తారనికూడా నమ్ముతున్నాము.

కోయనా విద్యుచ్ఛక్తిప్రాజెక్టు ద్వారా కృష్ణలోని నీటినంతా అరేబియన్ సముద్రంపాలు చెయడానికీ, గోదావరి నీటిని కృష్ణకు తరలించడానికీ గుల్హాటీ సంఘంచి అందవచ్చినట్టు సిఫార్సులుచేసిందని వదంతు లున్నాయి. ఆర్థిక సౌష్ఠవానికి, అధికతర ఆహారోత్పత్తికి సాయపడగల శాస్త్రీయమైన విధానాలను గుల్హాటీసంఘంవారు స్వస్తిచెప్పడంవలనూ. రాష్ట్రీ రాజకీయాలకు అతీతంగా వ్యవహరించలేకపోవడం చేతనూ వారి విచారణ ఇట్టి వెర్రితలలను వేసి వుండవచ్చు.

సంకుచిత రాష్ట్రాభిమానాన్ని ప్రకటించడం ఎంత తప్పో, వేలతనాన్ని ప్రదర్శించడంగాని, తనకుమాలిన ధర్మానికి పూనుకొనడంగాని అంత దోషమే. న్యాయమైన మన హక్కులకు భంగంలేకుండా సమరస పరిష్కారానికి కృషిచెయ్యడమే మన ప్రధాన ధర్మం.

"చైనాను ఇక విశ్వసించడం కల్ల"

లండన్‌లో శ్రీ యం. సి. చాగ్లా ప్రకటన

లండన్, ఫిబ్రవరి 12:— భవిష్యత్తులో చైనాను ఇండియా ఎన్నటికీ విశ్వసించబోదని లండన్‌లో భారత హైకమీషనర్ శ్రీ యమ్. సి. చాగ్లా గతరాత్రి ప్రకటించారు. జాతీయ రక్షణనిధి నిమిత్తం లండన్‌లోని భారత వాణిజ్య మండలి ఏర్పాటుచేసిన విందులో ప్రసంగిస్తూ యుద్ధవిరమణ జరిగినందున రక్షణనిధిని వసూలుచేయడం అనవసరమని భావించడం పొరపాటని స్పష్టంచేశారు.

చైనా ఇండియాల మధ్య వివాదం శాంతియుతంగా పరిష్కారమయినప్పటికీ, భారతదేశం ఇకముందు ఎన్నటికీ హిమాలయాలను సహజమైన సరిహద్దులుగా అంగీకరించదని శ్రీ చాగ్లా అన్నారు. చైనాను ఇండియా ఇకవిశ్వసించబోదని స్పష్టంచేస్తూ, అందుచేతనే ఇండియా సర్వసన్నద్ధమై యుండాలని సూచించారు.

ఇండియా శాంతితో విశ్వాసాన్ని ప్రకటిస్తూ వచ్చిందని, కాని చరిత్ర గుణపాఠాలను మరిచిపోరాదని హైకమీషనర్ పేర్కొన్నారు. దురాక్రమణ ప్రమాదానికి గురికాకుండా ఇండియా సర్వసన్నద్ధమై యుండగలదని అన్నారు.

భారీ విద్యుత్ ఫ్యాక్టరీ వివాదంలో ఆంధ్రుల విజయం

శ్రీ వావిలాల హర్షం
(ఆంధ్రప్రభ విలేఖరి)

హైదరాబాద్, ఫిబ్రవరి 12:— ఆంధ్ర ప్రజలు ఆందోళనద్వారా భారీ విద్యుత్ పరికరాల ఫ్యాక్టరీని నిలిపివేయకుండా చేయగలిగినందుకు శాసనసభ్యుడు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య హర్షాన్ని వెలిబుచ్చారు. ఈ వివాదంలో ప్రధాని నెహ్రూ జోక్యం కలిగించుకుని ఆంధ్ర ప్రజలలో ఏర్పడిన అనుమానాలను తొలగించినందుకు కృతజ్ఞత వెలిబుచ్చారు.

కేంద్ర ప్రభుత్వం ఆలస్యం లేకుండా ఫ్యాక్టరీని నిర్మించాలని, ఏమయినప్పటికీ ఆంధ్రులు జాగ్రత్త వహించాలని శ్రీ వావిలాల సూచించారు.

కేరళ రాష్ట్రాన్ని పొరుగు రాష్ట్రాలలో కలిపివేయాలన్న శ్రీ కె. కె. షా సూచనను మద్రాసు, మైసూరు, కేరళ ముఖ్య మంత్రులు వ్యతిరేకించినందుకు కూడా శ్రీ వావిలాల హర్షాన్ని వెలిబుచ్చారు. దేశంలో భాషా రాష్ట్రాలను ఏర్పరచడం కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని, కాని కాంగ్రెస్ కార్యదర్శి ఈ సూచన చేయడం దురదృష్టకరమని అన్నారు.

ఆఫ్రేషియన్ సభ విచ్ఛిత్తికి భారత ప్రతినిధులు ప్రయత్నించారట

నవచైనాకు వార్తాసంస్థ విమర్శ

మోషి, ఫిబ్రవరి 12:— మోషిలో జరిగిన మూడవ ఆఫ్రేషియన్ మహాసభ విచ్ఛిత్తికి భారత ప్రతినిధివర్గం ప్రయత్నించిందని నవచైనా వార్తాసంస్థ నిన్న ఆరోపించింది.

ఇండియా ప్రతినిధులు ఆఫ్రేషియన్ సభకు హాజరయినప్పటినుండి మహాసభ ఉమ్మడి లక్ష్యాలను, ఆశయాలను విస్మరించి, లేనిపోని వివాదాలను రేకెత్తించారని, సమావేశాన్ని విచ్ఛిన్నం చేయడానికి అన్నివిధాలా ప్రయత్నించారని ఈ వార్తాసంస్థ విమర్శించింది.

ఆఫ్రేషియన్ సభ విచ్ఛిత్తికి కొద్దిమంది ప్రతినిధులు చేసిన ప్రయత్నాలను సామ్రాజ్యవాదులు హర్షించి నప్పటికీ, సమావేశానికి హాజరయిన ప్రతినిధులలో అత్యధిక సంఖ్యాకులు భారత ప్రతినిధుల విచ్ఛిన్న ధోరణిని వ్యతిరేకించారని నవచైనా వార్తాసంస్థ తన ప్రకటనలో వివరించింది. ఆఫ్రేషియన్ సభలో భారత ప్రతినిధులు పూర్తిగా ఏకాకి అయిపోయారని ఈ వార్తాసంస్థ పేర్కొన్నది.

విజయవాడలో 'ఆరాత్రి' నాటక ప్రదర్శన

విజయవాడ, ఫిబ్రవరి 11:— కల్పనా కళామందిర్ వారు శ్రీ ఎ. కె. ప్రసాద్ రచించిన 'ఆరాత్రి' నాటికను నిన్నరాత్రి స్థానిక వెలిదండ్ల హనుమంతరాయ గ్రంథాలయంలో ప్రేక్షకులవరికి, ఇతరులకు ప్రత్యేకంగా ప్రదర్శించారు.

అసెంబ్లీ చర్చించనిదే గుల్హాటీ నివేదికపై ఎట్టి నిర్ణయం తగదు

కేంద్ర మంత్రి శ్రీ హఫీజ్ మహమ్మద్‌కు శ్రీ తెన్నేటి విశ్వనాథం విజ్ఞప్తి

హైదరాబాద్, ఫిబ్రవరి 12:— గుల్హాటీ కమిషన్ నివేదికను పరిశీలించడానికై ప్రజలకు, శాసన సభ్యులకు అవకాశ మివ్వకుండా, దానిని గురించి ఎటి నిర్ణయాన్ని అంగీకరింపచేయడానికి బలవంతం చేయవలదని యిచ్చటికు వచ్చిన కేంద్ర నీటిపారుదలల విద్యుచ్ఛక్తిశాఖ మంత్రి శ్రీ హఫీజ్ మహమ్మద్‌కు ప్రజాపార్టీ అధ్యక్షుడు శ్రీ తెన్నేటి విశ్వనాథం విజ్ఞప్తిచేశారు.

గుల్హాటీ కమిషన్ నివేదికవల్ల రాష్ట్ర ముఖ్యమంత్రి ఉన్నతోద్యోగులతో ముచ్చటించి వారి అభిప్రాయాలతెలుసుకొనడానికై ఇచ్చటికువచ్చిన కేంద్రమంత్రి శ్రీ హఫీజ్‌మహమ్మద్ కొక లేఖ వ్రాస్తూ శ్రీ తెన్నేటి విశ్వనాథం గుల్హాటీ కమిషన్ నివేదికకాని, లేదా సిఫారసులు కాని యింతవరకు ప్రచురింపబడలేదని, వీటినిగురించి ప్రజలకు, శాసనసభ్యులకు ఏమీ తెలియదని, కాగా నీటి మంచి చెడ్డలు పరిశీలించడానికి అవకాశం యివ్వాలన్ని పేర్కొన్నారు.

1951 వ సంవత్సరంలో ప్లానింగ్ కమిషన్ అధ్వర్యాన అంతర రాష్ట్ర ప్రతినిధుల సమావేశం జరిగినదని, నీటి కొరతగల ప్రాంతాలను నిర్లక్ష్యం చేయకుండా, నదీజలాల వాటా సమస్యను మొత్తం భారతదేశం దృష్ట్యా పరిశీలించాలని నాటి సమావేశం అభిప్రాయపడినదని ఆయన తెలియచేశారు. అటు పిమ్మట కృష్ణా గోదావరి నదీజలాలు ప్రవహిస్తున్న రాష్ట్రాల మంత్రులు ఇంజనీర్లు తమ దృక్పథాలను వివరించారని, జరిగిన చర్చలదృష్ట్యా ప్రతిపాదనలతో ఒక నివేదికను రూపొందించ వలసినదిగా కేంద్ర జలవిద్యుత్ కమిషన్ అడగబడినదని, ప్రతిపాదనలలోని ప్రతివాక్యం పఠింపబడి పరిశీలింప బడిన పిమ్మట సమావేశం వాటిని ఆమోదించినదని అది యే 1951 వ సంవత్సరపు ఒడంబడిక అని, అటు పిమ్మట ఈ ఒడంబడికను కృష్ణా గోదావరి నదీ జలాలకు సంబంధించిన రాష్ట్రాలు ధృవీకరించినవని వివరించుతూ శ్రీ తెన్నేటి విశ్వనాథం ఇలా ప్రశ్నించారు. "ఈవిధంగా రూపొందింపబడి చర్చించబడి అంగీకరింపబడి ధృవీకరింపబడిన ఒడంబడికనా తిరస్కరించడం? అలాంటప్పుడు తాము చేసుకొన్న ఒడంబడికలను ఆ యా దేశాలు తిరస్కరించడం ఈ రోజులలోఒక ఫ్యాషన్ కావడంలో అబ్బురమేముంది?'' మన ప్లానింగ్ అనే మాటకు విలువ వున్నట్లయితే, పవిత్రీకృతం ప్లానింగ్ కమిషన్ అధ్వర్యాన కుదిరిన ఒడంబడికను, ఏర్పాటులను, ప్లానింగ్‌కమిషన్ జీవించి వుండగా, త్రోసిపుచ్చడానికి అనుమతించరాదని ఆయన అన్నారు.

కృష్ణా గోదావరీ నదీజలాలపై కుదిరిన ఒడంబడికను భగ్నపరచే ధోరణులు గుల్హాటీ కమిషన్ సిఫారసులలో ద్యోతకమవుతున్నవని, గుల్హాటీ కమిషన్ నియామకం న్యాయ విరుద్ధమైనదని, న్యాయసూత్రాల ప్రకారం అది చెల్లనేరదని తన అభిప్రాయమనీ, ఆయన ప్రకటించారు.

వంద సంవత్సరాలనుంచి కృష్ణా నదీ జలాల వల్ల పంటలుపండుతున్న కృష్ణా డెల్టా ప్రాంతానికి ఇకముందునుంచి కృష్ణానదీ జలాలు లభింపబోవని, వార్తాపత్రికలలో ప్రకటింపబడిన వార్తల ప్రకారం మైసూర్ ప్రభుత్వం గొంతెమ్మకోరికలు కోరుతున్నట్లు స్పష్టపడుతున్నదని, నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు సైతం కృష్ణానదీ జలాలను కేటాయించరాదని మైసూర్ ప్రభుత్వం వాదిస్తున్నదని, నాగార్జునసాగర్ ప్రాజెక్టు పార్లమెంటు ఆమోదించిన పథకాలకు చెందిన ఒక భాగమని, మైసూరుకు చెందిన సభ్యులుగల పార్లమెంటుయే దీనిని ఆమోదించినదని, యింతవరకు ప్రాజెక్టుపై 52 కోట్లు ఖర్చు అయినట్లు మైసూర్ ప్రభుత్వానికి తెలుసునని ఆయన పేర్కొన్నారు.

తన అభిప్రాయాన్ని ఇప్పుడే కేంద్ర నీటిపారుదలల మంత్రి అంగీకరించాలని తాను కోరడంలేదని, అత్యవసర పరిస్థితి తొలగిపోయేవరకు గుల్హాటీకమిషన్ నివేదికను సిఫారసులను రాష్ట్ర శాసనసభ పరిశీలించే అవకాశం యివ్వబడేవరకు, ఈ సమస్యను వాయిదా వేయాలని, శ్రీ తెన్నేటి విశ్వనాథం తమ లేఖలో కేంద్రమంత్రి శ్రీ అఫీజ్ మహమ్మద్‌ను అభ్యర్థించారు. ఈవిధంగా సమస్యను వాయిదా వేయడం సబబని సరియైన కాలంలో సరియైన పని చేయడానికై కేంద్రమంత్రికి భగవంతుడు వివేకం కలిగించుగాక అని శ్రీ విశ్వనాథం తమ లేఖలో కోరారు.

హైదరాబాద్‌నుంచి మిరియాల గూడాకు ఎక్స్‌ప్రెస్ బస్సు

ఆర్. టి. సి. చే నేటినుంచి ప్రారంభం

హైదరాబాద్, ఫిబ్రవరి 12:—ఆంధ్రప్రదేశ్ స్టేట్‌రోడ్‌ట్రాన్సుపోర్టు కార్పొరేషన్ నేటినుంచి మిరియాల గూడకు ఒక ఎక్స్‌ప్రెస్ బస్‌ను నడుపుతున్నది. ఈబస్సుఉదయం8—30కు బయలుదేరి మిరియాలగూడకు మధ్యాహ్నం 12.05కు చేరుతుంది. తిరిగి సాయంత్రం 5—30కు మిరియాలగూడలో బయలుదేరి రాత్రి 9—5లకు హైదరాబాద్ చేరుతుంది.

ఇకముందునుంచి కార్పొరేషన్ నడిపే రెండంతస్తుల బస్సులలో రద్దీ వేళలలో 8 మంది ప్రయాణీకులు నిలబడి ప్రయాణంచేసేందుకు సౌకర్యం కలుగజేసింది. అప్పుడు బస్సు వేగం గంటకు 8 మైళ్ళుగా నిర్ణయింపబడింది.

'దేశానికి పెనిమిటి'లా తయారైనఆర్థికమంత్రి

రాజాజీ అభిభాషణ

బొంబాయి, ఫిబ్రవరి 12:— దేశంలోని బంగారమంతా స్వాధీనంచేసుకొనే విధానం అమలు జరుపడంతో యావద్దేశానికీ ఆర్థికమంత్రి శ్రీ మురార్జీదేశాయ్ 'పెనిమిటి'లా తయారయినారని శ్రీ మాన్ చక్రవర్తి రాజగోపాలాచారిగారు అభివర్ణించారు.

''గ్రామీణ భారత దేశంలో లక్షలాదివివాహిత స్త్రీల గృహిణీధర్మానికీ, బాధ్యతకూ బంగారం చిహ్నం. కుటుంబంలో బంగారం 'హామీ'గా పొదుపుకు ప్రోత్సాహకారిగా ఉండి కుటుంబ గౌరవం కాపాడుతుంది. భర్తకు అత్యవసర పరిస్థితులేర్పడినప్పుడు అతడు బంగార మిమ్మని భార్య నడుగుతాడు. తన సొమ్ములు తీసియిచ్చేముందు భర్త నిజమైన అవసరాలలోఉన్నాడా లేదా అని తెల్సుకోడానికి భార్య అనేక ప్రశ్నలు వేస్తుంది. అలాగే ఆర్థికమంత్రినీ, ప్రభుత్వాన్నీ ప్రజలు కూడా 'నిజంగా మీరంత హీన దశకు వచ్చారా? దివాలా తీశారా?'అని స్పష్టంగా అడిగి తీరాలి.

బంగారం అడగ్గానే యివ్వ తగనంతటివిలువగల లోహం. అంత త్వరగా ఎవరూ యివ్వ జాలరు'' అని రాజాజీ అభిభాషించారు.

సోమవారం వాడు బొంబాయిలో స్వతంత్ర పార్టీ సభకు అధ్యక్షతవహించిన సందర్భంలో శ్రీమాన్ రాజగోపాలాచారిగారు ఆ రీతిగా వక్కాణించారు.

జాతీయ రక్షణ నిధికి రు. 1 కోటి

తూర్పుగోదావరిలోవసూలుకాగలదని శాసనసభ్యుడు శ్రీ గంగిచెట్టి ప్రకటన

హైదరాబాద్, ఫిబ్రవరి12:— కోనసీమ నిమ్నజాతుల సంఘం అధ్యక్షుడు శ్రీ సి. హెచ్. గంగిచెట్టి(ఎం. ఎల్. ఏ.) ఇక్కడమాట్లాడుతూ తూర్పు గోదావరి జిల్లాలో త్వరలోనే ఒకకోటి రూపాయిలు జాతీయ రక్షణ నిధికి వసూలుచేసి దేశం అంతటిలోనూ ప్రముఖ స్థానం పొందగలదన్నారు.

ఇటీవల సెంట్రల్ డెల్టాప్రాంతాలలోముఖ్యమంత్రి జరిపిన పర్యటనలో రు 9 లక్షలువసూలు అయినాయనీ, రాష్ట్ర ప్రభుత్వం సెంట్రల్ డెల్టా రైతులకు రెండవ పంట విషయంలో సహాయం చేయాలనీ ఆయన కోరారు.

66నాటికిభారీవిద్యుత్ కర్మాగార నిర్మాణం

(1వ పేజీ తరువాయి)

రెండవ దశలో 100 మెగావాట్ల యంత్రాల ఉత్పత్తిని గురించి జెకోస్లోవేకియా నుండి వచ్చిన 14 మంది నిపుణులు కేంద్ర జల విద్యుత్ సంఘంతో ఢిల్లీలో చర్చిస్తున్నారని తెలియజేశారు. ఫ్యాక్టరీ డిజైనులో మార్పులు చెయ్య పెట్టుబడిని పెంచవలసిన అవసరం వుండదా అన్న ప్రశ్నకు సమాధానమిస్తూ ఢిల్లీలో దీనికి సంబంధించిన అన్ని అంశాలపైన చర్చలు జరుగుతున్నవని వివరించారు.

నిర్మాణంలో ఆలస్యం ఉండదు

ఫ్యాక్టరీ నిర్మాణంలో మార్పులు చేసినప్పటికి ముందు నిర్ణయించిన పథకాన్ని అనుసరించి పని కొనసాగగలదని జుకల్ స్పష్టం చేశారు. భవనాల నిర్మాణం త్వరగా జరిగితే దానిని అనుసరించి ఫ్యాక్టరీ త్వరితగతిని పూర్తి కాగలదని, ఫ్యాక్టరీ నిర్మాణం, భారతీయ నిపుణులకు శిక్షణ యివ్వడం, ఇవిమాత్రమే జెక్ నిపుణులకు సంబంధించిన బాధ్యతలని పేర్కొన్నారు.

ప్రథమ దశలో భారీ విద్యుత్ పరికరాల ఫ్యాక్టరీలో 5, 10, 12, 25, 55 మెగావాట్ల యంత్రాలు ఉత్పత్తి కాగలవని అన్నారు. ప్రారంభ దశలో ఫ్యాక్టరీకి పదివేల కిలోవాట్ల విద్యుచ్ఛక్తి అవసరమని, రెండవ దశలో దీనికంటెఎవిద్యుచ్ఛక్తి అవసరమని పేర్కొన్నారు.

1970 నాటికి రెండవదశ నిర్మాణం

భారీ విద్యుత్ పరికరాల ఫ్యాక్టరీ రెండవదశ నిర్మాణం 1970 నాటికి పూర్తికాగలదు. కాబట్టి ఇప్పుడే ఫ్యాక్టరీలో తయారయ్యే టర్బైన్ల గురించి చెప్పడం సాధ్యం కాదని అన్నారు. ఆధునిక యుగంలో సాంకేతిక విజ్ఞాన రంగంలో క్షణక్షణం మార్పులు వస్తున్నందున మూడు సంవత్సరాల తరువాత నేటి డిజైన్లు పనికిరాకపోవచ్చునని తెలియ జేశారు.

హైదరాబాదులో బ్రౌన్ బవరీ ఫ్యాక్టరీ, ప్రాగా ఫ్యాక్టరీలతో తమకు సంబంధం కందని, ఈ ప్రదేశంలో తిరిగి భారీ విద్యుత్ పరికరాల ఫ్యాక్టరీని తాము నెలకొల్పుతున్నందుకు సంతోషిస్తున్నామని జుకల్ అన్నారు.

అంతకుముందు టెక్నికల్ డైరెక్టర్ కారెల్ నావర్‌స్టెక్ మాట్లాడుతూ 1962 లో అవసరమైన అధికార పత్రాలు అందిన వెంటనే 11 నెలలకు ఫ్యాక్టరీ నిర్మాణానికి నివేదికను జెక్ నిపుణులు అందజేశారని పేర్కొన్నారు.

ఆ తరువాత ఫ్యాక్టరీ నిర్మాణానికి సంబంధించిన నివేదికలో చేసిన మార్పులు గురించి నావర్‌స్టెక్ వివరించారు. భారత ప్రభుత్వం కోరికపై ఫ్యాక్టరీ డిజైనులో జెక్ నిపుణులు చేసిన మార్పులు గురించి వివరించారు.

ఇండియాలో అత్యంత ఆధునికమైన టర్బోసెట్లను నిర్మించగలమని తాము సూచించామని ఈసందర్భంలో నావర్‌స్టెక్ అన్నారు. భారత విద్యుత్ పరికరాల ఫ్యాక్టరీ నిర్మాణం చాల క్లిష్టమైన సాంకేతిక సమస్యలతో కూడుకొన్నది అయినప్పటికీ, అనుకొన్న వ్యవధిలో దీని నిర్మాణం పూర్తిచేయగలమని నావర్‌స్టెక్ అన్నారు.

జెక్ సాంకేతిక నిపుణులు భారీ విద్యుత్ పరికరాల ఫ్యాక్టరీని నిర్మించనున్న స్థలాన్ని నేడు దర్శిస్తారు.

హైదరాబాదువద్ద రామచంద్రపురం భారీ విద్యుత్‌పరికరాల ఫ్యాక్టరీ నిర్మాణానికి సరియైన స్థలమని జెకోస్లోవేకియానిపుణులు60తోనేభారత ప్రభుత్వానికి సూచించారని జుకల్ తెలియజేశారు. కేంద్ర జలవిద్యుత్‌సంఘం కోరినమేరకు ఫ్యాక్టరీ డిజైనులు మార్పులు చేశామని, వీలయినంతవరకు అనుకున్న వ్యవధిలో ఫ్యాక్టరీ నిర్మాణాన్ని పూర్తి చేయడానికి తాము ప్రయత్నించగలమని జుకల్ హామీ యిచ్చారు.

కన్నాపురం హైస్కూలు విరాళం

కొయ్యలగూడెం, ఫిబ్రవరి 10:— కన్నాపురం జిల్లా పరిషత్తు హైస్కూలు నుండి రు. 613 లు, బంగారం వుంగరం రక్షణనిధికి పంపినట్లు శ్రీ బి. శామ్యూలు (హెడ్‌మాస్టర్) తెలియజేస్తున్నారు.

మోషిసభలో ఇండియాకు జరిగిన వంచన

ప్రతినిధులు వెళ్ళిపోగానే తీర్మానం మార్చబడినట్లు చమన్‌లాల్ ప్రకటన

నైరోబి, ఫిబ్రవరి 12:— మోషిలో జరిగిన మూడవ ఆఫ్రేషియన్ సభలో పాల్గొన్న భారతీయ ప్రతినిధివర్గం "వంచించబడిం"దని. తాము మోషి నుంచి నైరోబీకి వెళ్ళిపోగానే ఇండియా చైనాల సంఘర్షణపై అరబ్ రిపబ్లిక్ ప్రతిపాదించిన తీర్మానం ముసాయిదా మార్చివేయబడిందని భారత ప్రతినిధివర్గ నాయకుడు శ్రీ దివాన్ చమన్‌లాల్ నేడు యిక్కడ పత్రికా ప్రతినిధుల సమావేశంలో పేర్కొన్నారు.

అరబ్ రిపబ్లిక్ ప్రతిపాదించిన తీర్మానం ఆమోదించ బడినట్లు సభ సెక్రెటరీ జనరల్ శ్రీ యూసుఫ్ ఎల్ సెబెనుంచి కబురు అందిన మీదటనే భారతీయ ప్రతినిధులు తమ 'బహిష్కరణ'ను రద్దుచేసుకొని సమావేశానికి తిరిగి వెళ్ళారని శ్రీ చమన్‌లాల్ అన్నారు.

టాంగన్యికా హోంమంత్రి, సెక్రెటరీ జనరల్‌తో కలిసి తనతో సమావేశం జరిపినపుడు తీర్మానం యథాతథంగా ఆమోదించ బడగలదనే వాగ్దానం చేశారన్నారు.

మూడురోజులపాటు చైనీస్ ప్రతినిధివర్గంతో చర్చలు సాగిన పిదప ఆదివారంనాటి సమావేశంలో తీర్మానం ఆమోదించ బడగలదని పత్రికలకు కూడా తెలియజేయబడిందనీ, ఆదివారంనాటి రాత్రి ప్రొద్దుపోయిన తర్వాత భారత ప్రతినిధివర్గం మోషినుంచి వెళ్ళిపోగానే శ్రీ అస్కార్ కంబోనా పత్రికా ప్రతినిధులతో ఇండో—చైనా సంఘర్షణపై ఈ క్రింది సిఫారసును సమావేశం ఆమోదించిందని చెప్పాడని శ్రీ చమన్‌లాల్ వివరించారు.

"ఇండియా చైనాల మధ్య ఏర్పడిన వివాదాన్ని శాంతియుతంగా పరిష్కరించుకోగల పరిస్థితులను నెలకొల్పడానికి ఆరు ఆఫ్రేషియన్ తటస్థ రాజ్యాలు చేసిన కృషిని ఈ సమావేశం హర్షిస్తున్నది" అనే శ్రీ కాంబోనా చెప్పారని 'తీర్మానం' అన్నమాట స్థానే 'సిఫారసు' అని ఎందుకు చేర్చారు అని ప్రశ్నించగా శ్రీ కాంబోనా ''రెండింటికీ తేడాలేదు, అర్థం ఒకటే'' నన్నారని శ్రీ చమన్‌లాల్ వివరించారు.

''మేము మోసగించబడ్డాము'' అని ఆయన అన్నారు.

సమావేశం మరొక తీర్మానాన్నే ఆమోదించినప్పటికీ చైనీస్ ప్రతినిధులుపూర్తిగా వోడిపోయినట్లేననీ, తాము ఈ చర్యపట్ల ఆక్షేపణ తెలుపుతామనీ, అయితే సంస్థనుంచి మటుకు వైదొలగబోమనీ కూడా శ్రీ చమన్‌లాల్ అన్నారు.

భారతీయ ప్రతినిధివర్గంలోని మరొకసభ్యుడు డాక్టర్ గోపాలసింగ్ నైరోబీలో తన గౌరవార్థం చెయ్యబడిన విందులో ప్రసంగిస్తూ, ఈవిధంగా తమకు తెలియకుండా తీర్మానం ముసాయిదాను మార్చడం స్వల్పవిషయమే అయినప్పటికీ చైనా దుష్ప్రభావాన్ని వెల్లడిచేస్తున్నదని ఆయన అన్నారు.

మొరాకిన్నా వీణ

"వంగుడు దూది బరువా? మణుగు ఇనుము బరువా?'' అంటే ఇనుమే బరువంటే నవ్వుతాం.

వినోదార్థం ఇలాంటి ప్రశ్నోత్తరాలు జరుపుతుంటారు.

నిజమే! ఇనుము బరువెక్కువా, దూదిబరువు తక్కువా.

అయితే తూకంవేసి పెడితే రెండూ ఒకటే కదా!

ఇంతకూ ఒకటి బరువన్నా, మరొకటి తేలికన్నా ఒకే ప్రమాణం గలవి. ఒకే ప్రమాణంగల స్థలాన్ని ఆక్రమించేవీ ఒకటి తూకమెక్కువా, మరొకటి తూకం తక్కువా ఉంటుందన్నమాటే.

గంపెడు దూది, గంపెడు ఇనుము ఒకటే తూకంలో ఉండవు.

మరి బంగారం బరువెక్కువ.

అందులో ఎంత అచ్చమైనదైతే అంత బరువెక్కువ.

అందులో కల్తీ అయిన కొద్దీ బరువు తగ్గుతుంది.

కానీ, అందుచేతనే అది కాస్త రాగిలో ఎక్కువగా ఉన్నట్టు కానవస్తుంది.

తులం మంచి బంగారంతో తయారుచేసే వస్తువు ఒకటయితే కల్తీ సరుకుతో—రెండు చేయవచ్చును.

ఇందువల్ల ధర తగ్గడమేకాక ఎక్కువ శాల్తీలు కూడా చేయించుకోవచ్చుగదా.

ఈ వారం 14 కారెట్ బంగారం వాడకాన్ని అన్నివిధాల సమర్థించేవారు చేస్తున్నారని పత్రికలంటున్నవి.

• • •

ఇంతకూ సొత్తుల మాటకేమిటి?

ఒక్కొక్కకాలంలో ఒక్కొక్కటి అనాగరికం అవుతుంది.

కొంతకాలం దంతాలతో చేసుకున్నారు. మరి కొన్నాళ్ళు రాగితో చేసుకున్నారు. ఇంకొన్నాళ్ళు గాజులతో చేసుకున్నారు.

ఒకప్పుడు ఇనుము, మరొకప్పుడు మరొకటి ఇవన్నీపోయి పూసలూ, ప్లాస్టిక్కూ ఈనాడు రకరకాల సొమ్ములుగా తయారయి,సుందరాంగుల అంగాంగ శోభను అనురంజితం చేసినా చేయవచ్చు.

పులిగోళ్ళూ, ఏనుగు దంతాలూ, రురుమృగ వాలలోమరాజులూ, హంసతూలికలూ ఇలా ఏవేవో అపురూపమైనవి అనిపించుకొని, అలంకారాలై తర్వాత తర్వాత చరిత్రలో గతంలోనికి కలిసిపోతూ ఉంటాయి.

ఈ రకమైన మోజు మారుతూ రావడానికి చాలా కారణాలు ఉండవచ్చును.

ఒకటి—ఆ వస్తువులు అపురూపంగా దొరకని కావచ్చు.

రెండు:— వాటికి పెట్టవలసిన వెల అధికం కావచ్చు.

మూడు:— వాటి రంగూ రుచి ... లాంటివి అప్పాయంగా అప్పటికి తోచకపోవచ్చు.

నాలుగు:— అలాంటివి బజారుతో ఎక్కువగా కనబడడం కావచ్చు.

అయిదు:— అలాంటివి తాము వాడకూడదనుకునేవారు ధరించడం చూచి కావచ్చు.

ఇలా బోలెడు కారణాలవల్ల కొన్ని కొన్ని కొన్ని కొన్ని సమయాలలో అలా జనంలో ప్రచారం పోతుంటాయి.

అలాగే అవి వాటితో పోటీపడి నిలువలేక మరొక రకం వానికి లొంగిపోయి, జీవొస్తే అవి గతంలో కలిసిపోతూనూ ఉంటాయి. ... ప్రదర్శన శాలలలో ప్రత్యక్షం అవుతూనూ ఉంటాయి.

ఈ మారు మరీ విపరీతంగా ఇటీవల వస్తుండడానికి కారణం, అయా వస్తువులు భారీ ఎత్తున తయారు చేయించి, అమ్మి ప్రచారం చేయగల యజమానులు ఇటువంటి దొరడంకూడా.

• • •

అపరంజితో చేసినవే ధరిస్తే మంచి అభిరుచి అని నాగరకతకోఆనవాలుగా భావిస్తున్న రోజులు పోయి. ఈ తేలికరకం బావతువే శిరోధార్యాలని రోజూ చెవి నిల్లుగట్టుకొని పోరినట్టు ప్రచారంచేసి, అనేకంగా సరుకు అందుతో దయారుచేయించి, రవాణాచేసి, హంగామా చేస్తే అదే నాగరికం కానూవచ్చు.

ఒకప్పుడు వంటినిండా సొమ్ములు దిగవేసుకొనడం కలవారి లక్షణమయితే, మరొకప్పుడు ఎంత నిరాడంబరంగా కానవస్తే అంత ఉన్నవారి లక్షణమూ కావచ్చు.

అయితే, తమకు ఉన్నదని తెలియజేసుకోవడం కోసమే ఈ ప్రయత్నమంతా గనుక, తక్కువ సంఖ్యతోనే ఎక్కువ విలువ చూపెట్టడానికి ప్రయత్నం జరుగుతుంది.

ఒకప్పుడు సువర్ణాభరణా లెక్కువయితే, తర్వాత తర్వాత కేవలం వజ్రాలూ, వైడూర్యాలూ ఎక్కువ కావడాని కదే కారణం.

ఒక ముక్కుపుడకా, ఒక కమ్మల జతతో పదివేలు ఖర్చుచేసి చూడండి మేం కలవాళ్ళమని చెప్పవచ్చుకదా!

• • •

వంం ఇలాంటప్పుడు బరువు తక్కువ గనుక ఈ తేలిక రకంతో ఎక్కువ సొత్తులు వస్తాయన్నది పెద్దగా ఆకర్షకం కాకపోవచ్చు.

కాస్త విలువగలవన్నీ బరువే.

కాస్త తేలిక బావతంతా చౌకే.

అయినా ఈ కారణంతో కాక ఇవి మరింత అందంగా కనబడతాయనో, ఇవి వేసుకోవడం కలవారి లక్షణమనో, ఇవే నాజూకు తనానికి ప్రతీకలనో ఏదో ఒకటి వెరుపుగా ప్రకటనలు వెలువడితే, అందును ఏ పెద్ద పెట్టుబడిదారో పెద్ద మొత్తంతో భారీ ఎత్తున చేసి పారవేసి బయట పడవేస్తే ఎవ్వన్నా అవీ సాగును ఇనుమ డింపజేసేనని జనం నమ్ముతారు.

అంటే ఇప్పుడు మన నమ్మకాలన్నీ పత్రికల్లో ప్రకటనలద్వారా ఏ భాగ్యవంతుని పుణ్యమో, ఏ తెలివిగలవాడో వ్రాసిన వాక్యపరంపరల ద్వారా చాలావరకు ఏర్పడుతున్నవే.

ఇక మరి దేనికైనా వెరవనక్కరలేదు. అన్నిటికీ ప్రచారం ప్రాణం అని ఎలాగూ పెద్దలు గ్రహించినారు. వాళ్ళు,

—విశ్వం

చైనాతో సంఘర్షణ ముగిసినా వివాదం సమసిపోలేదు

—ప్రధాని నెహ్రూ వివరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12—

చైనాతో సంఘర్షణ ప్రస్తుతానికి ముగిసినా వివాదం సమసిపోలేదు. భారత చైనా వివాదం కేవలం సరిహద్దులకే పరిమితంకాదు. దానికి గల ప్రాముఖ్యం చాలా నిగూఢమైనది. చిరకాలం, బహుశః కొన్ని సంవత్సరాలపాటు ఈ సంఘర్షణ కొనసాగుతుంది' అని ప్రధాని శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ గ్రీకు పత్రికా విలేఖరులకిచ్చిన ఇంటర్వ్యూలో వెల్లడించారు.

ఫిబ్రవరి 6 వ తేదీని గ్రీస్‌రాజు వెంటవచ్చిన గ్రీకు విలేఖరులకు శ్రీ నెహ్రూ ఇంటర్వ్యూ యిచ్చారు.

"అతీతకాలంలో ఏం జరిగినా భారత—చైనాల మధ్య ఏర్పడిన మనస్పర్థలు యింతటితో తొలగిపోవని శ్రీ నెహ్రూ వివరించారు. ఏథెన్సు వార్తాసంస్థ ప్రచురణలో ఇంటర్వ్యూ వివరాలన్నీ ప్రకటించబడినాయి.

మరొక ప్రశ్నకు శ్రీ నెహ్రూ జవాబిస్తూ రష్యా — చైనా విభేదాలు పైకి కానవచ్చే దానికంటె నిగూఢంగా వేరుపాతుకుని లోతుగా ఉన్నవని రానురాను అవి స్పష్టమై తీవ్రరూపం దాల్చనున్నవని అభిప్రాయం వెలిబుచ్చారు.

విభిన్న సాంఘిక వ్యవస్థలుకల దేశాలమధ్య సైతం సహజీవనమే మార్గమనీ లేదా యుద్ధం తప్పదనీ శ్రీ నెహ్రూ వక్కాణించారు.

గ్రీస్ రాజకుటుంబం ఇండియాకు రావడం వల్ల ఉభయదేశాలమధ్య ఇతోధిక సన్నిహిత సంబంధాలు ఏర్పడడం ఖాయమని శ్రీ నెహ్రూ అన్నారు. గ్రీస్ విదేశాంగమంత్రి శ్రీ అవరాఫ్‌తో జరిపిన సంభాషణల వల్ల ప్రపంచ సమస్యలపై తమ భావాలు ఏకీభవించిన వన్నారు.

శ్రీ నెహ్రూ ఇలా అన్నారు:

"భారతదేశంపై చైనీస్ దురాక్రమణకు పాల్పడటంలో అసలు ఉద్దేశ్య మేమిటో నాకు ఖచ్చితంగా తెలియదు. నేను కూడా కొన్ని వూహాలు మాత్రమే చెప్పగలను. ముఖ్యంగా మానవజాతి శాంతియుత అభ్యుదయంలో వారికి విశ్వాసం లేదు. యుద్ధం అనివార్యమని వారి సిద్ధాంతం. సోవియట్ యూనియన్‌కున్నట్లు సహజీవనంలో విశ్వాసంలేదు.

"తటస్థ విధానం సాధ్యమని చైనీస్ భావించరు. ఆసియాలో వారి పథకాలకు మేము అడ్డమని వారు భావించి ఉండవచ్చు. ఆసియాలో ప్రముఖ జాతిగా నెలకొనాలనే ఆశవారికి ఉంది. వారి ఆంతరంగిక వ్యవహారాలలో జోక్యం కలిగించుకోవాలనే వాంఛ మాకులేదు. అలాగే మా విషయాలలోనూ వారి జోక్యం మేం అంగీకరించము. భారత — చైనా సంఘర్షణ మూలకారణం అదే నని నాభావం. చిరకాలం బహుశః కొన్ని సంవత్సరాలపాటు ఇది కొనసాగగలదు. రష్యా, తదితర దేశాలకు తుపదే బుజమైన కారణమని మాదే తప్పని నచ్చ చెప్పడమే వారి ధ్యేయం''

రష్యా — చైనా విభేదాలు జాతీయమైనవే నని కేవల సిద్ధాంతాలకే పరిమితమైనవి కావని శ్రీ నెహ్రూ అన్నారు.

అణ్వస్త్ర రహిత మండలాల నిర్మాణంవల్ల పూర్తిగా యుద్ధప్రమాదం తొలగక పోయినా ఉద్రిక్తత తగ్గగలదని అదే ముఖ్యమనీ శ్రీ రపాకీ పథకమేదేనని శ్రీ నెహ్రూ వెల్లడించారు.

నదీజలాలపై చర్చలు

(1 వ పేజీ తరువాయి)

తెలిపిన అంశాలకు ఏమంత చెప్పవేమీలేదు'' అని స్పష్టపరిచారు.

అయితే ప్రకటన అస్పష్టంగా ఉన్నదని, 1951 ఒప్పందంవిషయం మేమీ అందులో పేర్కొనబడలేదని పత్రికావిలేఖరులు శ్రీ హఫీజ్‌ను అడిగారు. రాష్ట్రప్రభుత్వం చేసుకున్న ఒప్పందాలను కేంద్రప్రభుత్వం మన్నిస్తుందో లేదో తాము తెలుసుకోదలచుకున్నామని కూడా వారు ప్రశ్నించారు. అందుకు శ్రీ హఫీజ్ సమాధానమిస్తూ, "ఒప్పందాలను ప్రతిఒక్కరూ విధిగా మన్నించితీరాలి'' అని విస్పష్టంచేశారు. ఇంతకుమించి ఈ అంశంపై తాము చెప్పేదేమీ లేదని అన్నారు.

శ్రీ అలగేశన్ పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ "వివిధ ప్రాజెక్టులను అమలుపరిచేటట్లు చూడడానికే మేం కృషిచేస్తున్నాం'' అని తెలియజేశారు.

అయినప్పటికీ శ్రీ హఫీజ్ అందజేసిన వ్రాతపూర్వకమైన ప్రకటన పలువిషయాలపై మౌనం వహించిందని, తాము కొన్ని స్పష్టీకరణలు కోరదలచామని విలేఖరులు తెలియజేస్తూ కేంద్రమంత్రులను అనేకప్రశ్నలు వేశారు.

కాని సమస్య అనేకరాష్ట్రాలకు సంబంధించి ఉన్నప్పుడు ప్రతివిషయాన్ని స్పష్టం చేయడం సాధ్యంకాదని శ్రీ అలగేశన్ అన్నారు.

"ఒకవేళ ఆమోదయోగ్యమైన పరిష్కార మార్గాన్ని కేంద్రం సూచించలేకపోతుం దను కోండి. అప్పుడు ఏం చేయాలి?'' అని విలేఖరులు ప్రశ్నించారు.

"ఊహాగానంతో మాదిరి ఇలాంటి ప్రశ్నలకు మేం సమాధానం చెప్పజాలం. మా కృషి ఫలవంతమవుతుందనే మా విశ్వాసం'' అన్నారు శ్రీ అలగేశన్.

"వివిధ రాష్ట్రాలలో మూడుప్రణాళికలలో చేర్చబడిన ప్రాజెక్టులను అమలుపరచడంలో గుల్హాతీ కమిషన్ జోక్యంచేసిందన్న విషయం వాస్తవం కాదా?'' అని తిరిగి విలేఖరుల ప్రశ్న.

"ఇందువల్ల ఆలస్యం జరిగిందంటే నేను ఒప్పుకోను. వివిధరాష్ట్రాలమధ్య తెగకుండా వున్న కొన్ని సమస్యల విషయంలో మాత్రమే గుల్హాతీ కమిషన్ వ్యవహరించింది. ప్రాజెక్టులు సత్వరం అమలు జరిగేటట్లు చేయడానికే కేంద్రం ప్రయత్నిస్తున్నది'' అని కేంద్ర మంత్రి జవాబు. "అయితే మరి శ్రీశైలం, పోచంపాడు, నాగార్జునసాగర్ రెండవ దశలకు కేంద్రప్రభుత్వం అనుమతిస్తుందా?'' అని విలేఖరులు ప్రశ్నించగా అందుకు కేంద్రమంత్రి పేర్కొన్న కొన్ని ప్రాజెక్టులవిషయం తాము చర్చించజాలమని తెలియజేశారు.

మరొక అంతర్రాష్ట్ర సమావేశాన్ని జరుపుతారా అని తిరిగి విలేఖరులు ప్రశ్నించగా, "వేచి ఉండండి మీకే తెలుస్తుంది'' అని కేంద్రమంత్రి సమాధానం చెప్పారు.

కేంద్రం కొన్ని వారాలలో ఒక నిర్ణయం తీసుకోగలదని ప్రకటించారే, కొన్నివారాలంటే ఎన్నివారాలు? అని తిరిగి విలేఖరులు ప్రశ్నించగా అందుకు శ్రీ అలగేశన్, ఇట్టి ప్రశ్నలు తమను అడగడం భావ్యంకాదని అన్నారు.

కొన్నిగంటలపాటు ఇలా చర్చ జరిగింది. ఇంకా విస్పష్టీకరణలు కోరడానికి విలేఖరులు పట్టుబట్టగా వాతావరణం ఉద్రిక్తపూరితమైంది.

ఆఖరుకు శ్రీ అలగేశన్ అన్ని ప్రాజెక్టులు అమలు జరిగేటట్లు చేయడానికే కేంద్రం ప్రయత్నిస్తున్నదని, ప్రాజెక్టుల విషయంలో ప్రతిరాష్ట్రంపట్ల తమకు పక్షపాతంలేదని స్పష్టపరిచారు.

నాగార్జునసాగర్ తోసహా అన్ని ప్రాజెక్టులు అమలు

కృష్ణా, గోదావరి జలాల వివాదం విషయంలో ఏర్పాటైన అఖిలపక్ష కార్యాచరణ సంఘం నేటి సాయంత్రం ఇక్కడ కేంద్ర భవనంలో కేంద్రమంత్రి శ్రీ హఫీజ్ మహమ్మద్ ఇబ్రహీంను కలుసుకుని ఈ విషయంలో ఆంధ్రప్రజల వైఖరిని తెలియజేసింది.

ఈ సంఘంలో శ్రీ తెన్నేటి విశ్వనాథం, శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య, శ్రీ మహబూబ్ అలీఖాన్ ఉన్నారు.

తరువాత శ్రీ విశ్వనాథం, ఆంధ్రప్రభ విలేఖరితో మాట్లాడుతూ నాగార్జునసాగర్ రెండవ దశతోసహా ఆంధ్రప్రదేశ్‌లో అన్ని ప్రాజెక్టులు అమలుపరచడం జరుగుతుందని కేంద్ర మంత్రి తమకు హామీ ఇచ్చారు, ఈ విషయంలో ఎట్టి భయాందోళనలు చెందవలసినపనిలేదని తెలియజేశారు.

తాము నిష్పక్షపాతంగా సమస్యను పరిశీలిస్తున్నట్లు, గుల్హాతీ కమిషన్ నివేదిక ప్రచురింపబడిన పిమ్మట దానిపై ప్రజల అభిప్రాయం ఏమిటో కూడా తెలుసుకోనున్నట్లు శ్రీ హఫీజ్ స్పష్టం చేశారని కూడా శ్రీ విశ్వనాథం చెప్పారు. జాతీయదృక్పథంతోనే అన్ని విషయాలను గూర్చి ప్రభుత్వం పరిశీలించ నున్నట్లు చెప్తూ, అత్యవసరపరిస్థితి ఏదురౌతున్నప్పటికీ ఎట్టి ప్రాజెక్టుల ప్రణాళిక అవసరమంటూ జరగదని, శ్రీ హఫీజ్ వివరించారని శ్రీ తెన్నేటి తెలియజేశారు.

శ్రీ తెన్నేటి, వావిలాలగారకు కేంద్రమంత్రి ఆహ్వానం

గుల్హాతీ కమిషన్ నివేదిక ప్రచురింపబడిన తరువాత దానిని పరిశీలించి తమ దృక్పథాన్ని తెలియజేసే నిమిత్తం ఢిల్లీకి రావలసిందిగా శ్రీ తెన్నేటి విశ్వనాథం, శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగార్లను కేంద్రమంత్రి శ్రీ హఫీజ్ ఆహ్వానించారు. శ్రీ హఫీజ్ ఇచ్చిన హామీలకు శ్రీ తెన్నేటి, శ్రీ వావిలాల ఆయనకు తమ కృతజ్ఞతలు తెలియజేశారు.

శ్రీ కె. వి. నారాయణరెడ్డిచే మెమోరాండం సమర్పణ

రాష్ట్ర అసెంబ్లీలో యునైటెడ్ డెమొక్రటిక్ ఫ్రంట్ నాయకులు శ్రీ కె. వి. నారాయణరెడ్డి నేడిక్కడ కేంద్ర మంత్రి శ్రీ హఫీజ్ మహమ్మద్ ఇబ్రహీంను కలుసుకుని ఒక మెమోరాండంను సమర్పించారు.

1951 ఒప్పందంపైననే దక్షిణ మండలం అద్వితీయ భవిష్యత్తు ఆధారపడిఉన్నదని ఆయన తమ మెమోరాండంలో తెలియజేశారు. భాషాప్రయుక్తమైన జాతీయ తత్వాలు, విచ్ఛిన్నకర ధోరణులు 1951 ఒప్పందాన్ని మట్టుపెట్టడానికి ప్రయత్నిస్తున్నవని, ఇట్టి ప్రయత్నాలను ఏమాత్రం ప్రోత్సహించవద్దని ఆయన తమ మెమోరాండంలో పేర్కొన్నారు. పలుకుబడి గలిగిన కొందరి సహాయంతో మైసూరు, మహారాష్ట్ర ప్రభుత్వాలు 1951 ఒప్పందాన్ని విచ్ఛిన్నం చేయడానికి ప్రయత్నిస్తున్నవని, ఇది చాలా తీవ్రమైన విషయమనుని శ్రీ నారాయణరెడ్డి తెలియజేశారు.

విమాన ప్రమాదం

పైలెట్ మృతదేహం కనిపించినట్లు వార్త

హైదరాబాద్, ఫిబ్రవరి 12:— చెరువు వద్ద ఆదివారంనాడు కూలిపోయిన విమానం పైలెట్ హమీద్ రహ్మాన్ మృత కళేబరం 24 గంటల గాలింపు అనంతరం నిన్న కనుగొనబడింది.

ఆ విమానంలోని రెండవ ప్రయాణీకుడైన హాదీ అలీఖాన్ ఉస్మానియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆయన పరిస్థితి ఆందోళనకరంగా వున్నది.



కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో శిశువైద్య విభాగం విస్తరణకు శ్రీమతి చిన్నవెంకమ్మ ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డికి ఈ నెల 10 వ తేదీని 50 వేల రూపాయలకు చెక్కు అందజేస్తున్నప్పటి చిత్రం

మలయేసియా నిర్మాణం: ఇండోనేసియా బెదరింపులు తీవ్రతరమైనవని మలయా ప్రధాని హెచ్చరిక

కౌలాలంపూర్, ఫిబ్రవరి 21—

మలయేసియా నిర్మాణానికి ఇండోనేసియావ్యతిరేకత ప్రకటించడం చాలా తీవ్రతరమైన విషయమని మలయా ప్రధాని శ్రీ తుంకు అబ్దుల్ రెహమాన్ నేడు ఇక్కడ అన్నారు.

'మలయేసియా' నిర్మాణపథకాన్ని కొనసాగించినట్లయితే సాయుధసంఘర్షణకు అది దారితీయవచ్చునని ఇండోనేసియా విదేశాంగ మంత్రి డాక్టర్ సుబాండ్రియో నిన్న చేసిన హెచ్చరికనుగురించి చర్చించడానికి మలయా ప్రధాని తన మంత్రివర్గాన్ని అత్యవసరంగా సమావేశపరచవచ్చునని అభిజ్ఞ వర్గాలవారు అన్నారు.

"ఇది చాలా తీవ్రతరమైన విషయం. దీన్ని గురించి ఒక ప్రకటన చెయ్యడానికి ముందు మంత్రివర్గంతో నేను సంప్రదించాలి. మలయా భద్రత, ప్రజలశ్రేయస్సు ఇందులో ఇమిడి ఉన్నాయి'' అని అన్నారు శ్రీ అబ్దుల్ రెహమాన్.

"మలయేసియానిర్మాణాన్ని కొనసాగించి తీరుతాము''

ఇండోనేసియాకు దీనితో ఎట్టి ప్రమేయంలేదని రక్షణమంత్రి ప్రకటన

సింగపూర్, ఫిబ్రవరి 12:— ఇండోనేసియా నుంచి ఎటువంటి బెదరింపులు వచ్చినప్పటికీ మలయేసియా సమాఖ్య నిర్మాణాన్ని అనుకున్న ప్రకారం సాగించి తీరుతామని మలయా ఉపప్రధాని రక్షణమంత్రి శ్రీ తున్ అబ్దుల్ రజాక్ నిన్నరాత్రి కౌలాలంపూర్‌లో ఒక ప్రకటన చేస్తూ స్పష్టపరిచారు.

మలయేసియా నిర్మాణపథకానికి స్వస్తి చెప్పకపోయినట్లయితే మలయా, ఇండోనేసియాల మధ్య యుద్ధజ్వాలలు రేగవచ్చునని ఇండోనేసియా విదేశాంగ మంత్రి డాక్టర్ సుబాండ్రియో చేసిన హెచ్చరికకు సమాధానంగా ఆయన పైవిధంగా అన్నారు.

మలయేసియా నిర్మాణాన్ని ప్రజలు వాంఛిస్తున్నారని, అనుకున్న ప్రకారం పథకాన్ని తప్పనిసరిగా కొనసాగించి తీరుతామని, ఇండోనేసియాకు దీనితో ఎటువంటి సంబంధం లేదని ఆయన అన్నారు.

మలయాలోని ఇండోనేసియన్లకు హెచ్చరిక

దేశబహిష్కారానికి సిద్ధంగా ఉండవలసినదిగా

కౌలాలంపూర్, ఫిబ్రవరి 12:— మలయా, ఇండోనేసియాల మధ్య దౌత్య సంబంధాలు విచ్ఛిత్తి కాగల పరిస్థితి సంభవించిన పక్షంలో మలయాలో నివసిస్తున్న పదిలక్షల ఇండోనేసియన్లను దేశంనుంచి బహిష్కరించడం జరుగవచ్చునని, దీనికి సిద్ధంగా ఉండవలసినదిగా హెచ్చరిస్తూ మలయాలోని ఇండోనేసియా రాయబార కార్యాలయం ఇండోనేసియన్ జాతీయులందరికీ లేఖలు వ్రాసిందని విశ్వసనీయవర్గాలవారు నేడు ఇక్కడ అన్నారు.

అయితే, ఇండోనేసియన్ రాయబార కార్యాలయం అధికారరీత్యా ఈ వార్తలను ఇంతవరకు ధ్రువపరచలేదు.

మలయేసియా నిర్మాణానికి ఇండోనేసియా వ్యతిరేకత ప్రకటించడం చాలా తీవ్రతరమైన విషయంగా భావిస్తున్నామని, మలయన్ మంత్రివర్గం దీన్నిగురించి చర్చ జరుపగలదని ఒక అధికారప్రతినిధి ప్రకటించారు.

ఎయిర్‌ఫోర్స్ అధికారి గుంటూరు పయనం

హైదరాబాద్, ఫిబ్రవరి 12:— తాంబరం ఎయిర్‌ఫోర్సు స్టేషన్ రిక్రూటింగ్ ఆఫీసరు లెఫ్టినెంట్ ఏ. ఎస్. శర్మ ఈనెల 21 వ తేదీన గుంటూరు వస్తారు. ఆయన ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజివద్ద ఎయిర్ ఫోర్సులో చేరగోరే అభ్యర్థులను ఎన్నిక చేస్తారు.

ఢిల్లీ, ఫిబ్రవరి 12:— ఇండియాలో ప్రభుత్వ ఆధ్వర్యాన ఏర్పాటుచేసిన విజ్ఞానశాస్త్ర పరిశోధనాలయాల పరిశీలనకు ప్రపంచ శాస్త్రజ్ఞులను ఆహ్వానించాలని భారతప్రభుత్వం నిర్ణయించింది. దేశంలో ఈ పరిశోధనాలయాలను నెలకొల్పి పదిసంవత్సరాలయింది.

న్యూయార్కు ప్రత్తి

న్యూయార్కు, ఫిబ్రవరి 12:—

నేటి ఓపెనింగ్	34.58
నేటి క్లోజింగ్	34.58

అణ్వస్త్ర పరీక్షల నిషేధంపై ఒప్పందం అవకాశాలు

ప్రెసిడెంట్ కెన్నెడీ ఆశాభావం

వాషింగ్టన్, ఫిబ్రవరి 12:— అణ్వస్త్ర పాటవ పరీక్షల నిషేధంపై ఒప్పందం కుదురగల అవకాశాలు వెనుకటికంటె ఉత్సాహజనకంగా ఉన్నవని, అయితే అతిముఖ్యమైన కొన్ని విషయాలపై సమాధానానికి రావడానికి ఇంకా కృషి జరుగవలసియున్నదని ప్రెసిడెంట్ కెన్నెడీ నేడు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

అనేకవారాల విరామం అనంతరం జెనీవాలో తిరిగి నిరాయుధీకరణ సమస్యపై 17 రాజ్యాల సమావేశం ప్రారంభమైన సందర్భంలో ప్రెసిడెంట్ కెన్నెడీ వైట్‌హౌస్‌నుంచి ఈ ప్రకటన చేశారు.

సమావేశంలో పాల్గొంటున్న ప్రతినిధులు పరిపూర్ణమైన సమాధానభావంతోను, ప్రమాదకరమైన పరిణామాలకు దారితీయగల ఆయుధాల పోటీని శాశ్వతంగా నివారించాలన్న దీక్షతోను కృషిచెయ్యాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

రహస్యంగా జరిగే భూగర్భ అణ్వస్త్ర పరీక్షలను కనిపెట్టే విషయంలో ప్రత్యక్ష తనిఖీ ఏర్పాట్లకు సోవియట్ ప్రధాని శ్రీ కృశ్చేవ్ గత డిసెంబర్‌లో సూత్రరీత్యా ఆమోదాన్ని ప్రకటించడాన్ని పురస్కరించుకొని ప్రెసిడెంట్ కెన్నెడీ ఈ సందర్భంగా విజయంపట్ల ఆశాభావం వెల్లడించారు.

రాకెట్ స్థావరాల నిర్మూలన

జెనీవా సమావేశంలో రష్యా ప్రతిపాదనలు

జెనీవా, ఫిబ్రవరి 12:— జలాంతర నౌకలు, విమానవాహక నౌకలతో సహా క్షిపణులు మొదలైన అణ్వస్త్రవాహక సాధనాలు ఏదేశస్థావరాల వినియోగాన్ని ఖండిస్తూ నిరాయుధీకరణ చర్చలో పాల్గొంటున్న రాజ్యాలన్నీ ఒక ప్రకటనపై సంతకాలు చెయ్యాలని సోవియట్ యూనియన్ నేడు అభ్యర్థించింది.

కీలక ప్రాధాన్యం కలిగిన అస్థిరపాటు రాకెట్ స్థావరాలను నిర్మూలించాలని కోరుతూ సోవియట్ ప్రతినిధివర్గ నాయకుడు శ్రీ వాసిలీ కుజ్నెట్సోవ్ ఒకపథకాన్ని సమావేశంలో ప్రతిపాదించారు. ఏమువారాల వ్యవధి అనంతరం నిరాయుధీకరణ సమస్యపై 17 రాజ్యాల సమావేశం ఇక్కడ ప్రారంభమైంది.

ఈశాన్యరంగమంతటా పోలీస్‌దళాల ఏర్పాటు

—హోం మంత్రి శ్రీ శాస్త్రి వెల్లడి

షిల్లాంగ్, ఫిబ్రవరి 12:—

యూనియన్ హోం మంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి నిన్న ఇక్కడ విలేఖరులతో మాట్లాడుతూ ఈశాన్య రంగంలో పౌరపరిపాలన తిరిగి నెలకొల్పడంతో ఆ సరిహద్దు ప్రాంతమంతటా పోలీసు దళాలు ఉంచడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు ప్రకటించారు.

ఈశాన్య రంగానికింతవరకు స్వయంగా పోలీసు దళాలంటూ లేవు.

కొలంబో సూచనల ప్రకారం ఈశాన్యరంగానికి సాయుధ సైనిక దళాలు పంపే హక్కు ఇండియాకు కుందని అయినా ఇంతవరకూ ప్రభుత్వము పంపలేదని శ్రీ శాస్త్రి వెల్లడించారు.

అస్సాంకు చెందిన ఐదు పర్వత ప్రాంతపు జిల్లాలకు అదనపు గ్రాంట్లు మంజూరుచేసి అభివృద్ధి కలాపాలకు అవకాశం కల్పించాలని అస్సాం ముఖ్యమంత్రి తమకు చెప్పారని ఢిల్లీ వెళ్ళగానే ప్లానింగ్ కమిషన్‌తో ఈ విషయమై తాము కృషి చేయగలమని శ్రీ శాస్త్రి వివరించారు. కొండప్రాంతాల ఉత్పత్తులకు చక్కని కొనుగోలు వసతులు వృద్ధి చేసి, కమ్యూనికేషన్లు, పరిశ్రమలు, వ్యవసాయం అభివృద్ధి పరచడానికి సత్వరచర్యలు తీసుకొనడానికి కృషి చేయగలమన్నారు.

తూర్పు పాకిస్తాన్ ప్రభుత్వం నిర్మించిన కర్ణఫులి డాంవల్ల మిజోకొండ ప్రాంతాలదక్షిణ భాగమంతా నీట మునిగి పోయిందని ఇటీవల ఆ ప్రాంతాలలో పర్యటించిన అస్సాంముఖ్యమంత్రి తమకు తెలిపారని ఆయన వివరించారు.

కొండప్రాంతాలు అన్నిటికీ కలిపి ప్రత్యేక రాష్ట్రం కావాలని వాదిస్తున్న కొండజాతినాయకులను శ్రీ శాస్త్రి కలుసుకుని ప్రత్యేక రాష్ట్ర వాంఛ తగదని హితవు చెప్పారు. ఈ ఉద్యమం పరిత్యజించవలసిందని ఆయన సూచించారు.

అస్సాం ముఖ్యమంత్రితోను, గవర్నరుతోను కొండజాతి నాయకులు తమ సమస్యలుచర్చించి పరిష్కరించుకొనవచ్చునని, భారత ప్రభుత్వం కూడా వారి కష్ట సుఖాలు విచారించగలదని శ్రీ శాస్త్రి వారికి హామీ యిచ్చారు.

విడిపోవాలనే వాంఛకు ప్రత్యామ్నాయంగా స్కాటిష్‌పద్ధతి పరిపాలన పథకం పరిశీలించబడగలదని శ్రీ శాస్త్రి కొండజాతి నాయకులకు సూచించారు. దాదాపు స్వపరిపాలనగా ఉండే ఈ పద్ధతి కొండప్రాంతాలవారికి తగునని భావిస్తున్నట్లు శ్రీ శాస్త్రి వివరించారు.

నాగా తిరుగుబాటుదారుల నాయకుడు ఫిజో నాగభూమి ముఖ్యమంత్రి శ్రీ షీలూ ఆవోకు నాగా పరస్పర వ్యతిరేక వర్గాలమధ్య శాంతియుత సమాధానం ఏర్పరచవలసినదిగా ఇటీవల లేఖ వ్రాశారని శ్రీశాస్త్రి వెల్లడించారు. ఫిజో లోగడ కన్న ఒక మెట్టు దిగినట్లు కనిపిస్తున్నదని శ్రీ ఆవో ఉద్దేశ్యం తమకు తెలియపరిచారని ఆయన వివరించారు.

నాగభూమిలో శాంతి భద్రతల పరిస్థితులు ఇతోధికంగా సంతృప్తికరంగా ఉన్నాయని హోంమంత్రి ప్రకటించారు. ఏది ఏమైనా నాగ భూమిలో శాంతిభద్రతలు కాపాడి తీరుతామన్నారు.

అస్సాం రాష్ట్రంలోను రాజకీయ నిర్బంధితులను విడుదల చేయడం ఎప్పుడో ప్రారంభించడం జరుగుతున్నదని, చైనీస్ దురాక్రమణానంతరం అరెస్టు చేసిన అనేక మంది కమ్యూనిస్టులను విడుదల చేశామని శ్రీ శాస్త్రి ప్రకటించారు.

చైనా కోరినందువలన నిర్బంధంలో వున్న చైనీస్ జాతీయులను చైనాకు పంపివేయడానికి ఏర్పాట్లు చేయగలమని శ్రీ శాస్త్రి వివరించారు.

సిద్ధేశ్వరీ పీఠాధిపతిచే గీతోపన్యాసములు

విజయవాడ, ఫిబ్రవరి 12:—తిరునల్వేలిజిల్లా కుర్తాళం శ్రీ సిద్ధేశ్వరీ పీఠాధిపతులు శ్రీ మత్పరమహంస పరివ్రాజకాచార్య జగద్గురు శ్రీ శ్రీ శ్రీ త్రివిక్రమ రామానంద భారతీస్వాములవారు ఫిబ్రవరి 13 వ తేదీ బుధవారముమొదలు ప్రతిదినము సాయంత్రం గం.6 నుండి గం7—30 ల వరకు గవర్నరుపేట రామమోహన గ్రంథాలయ హాలులో గీతోపన్యాసములు గావింతురు.

గోదావరిపై భద్రాచలంవద్ద వంతెన నిర్మాణం

డిజైన్లలో మార్పులు చేయడమే ఆలస్యానికి కారణమట!

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12:—ఆంధ్రప్రదేశ్‌లో ప్రఖ్యాత యాత్రాస్థలమైన భద్రాచలంవద్ద గోదావరినదిపై నిర్మిస్తున్న వంతెన నిర్మాణం పూర్తి కావడానికి చాలా సంవత్సరాలుగా ఆలస్యం జరుగుతూవుంది. ఈ ఆలస్యం ఎందుకు జరిగిందో వివరిస్తూ కేంద్రం ఇలా తెలియజేసింది.

1959లో ఈ వంతెన నిర్మాణానికి టెండర్లు పిలిచారు. టెండర్ ఫారంను సిమెంటు కాంక్రీటు పద్ధతిలో నిర్మించాలని నిర్ణయించబడింది. కాని రాష్ట్రప్రభుత్వం ప్రి-స్ట్రెస్‌డు కాంక్రీటు డిజైనుతో ఒక సంస్థ పంపిన టెండర్ను ఆమోదించింది. తరువాత 1960లో పని ఇవ్వబడింది.

రాష్ట్రప్రభుత్వం ఆ డిజైనును కేంద్రం ఆమోదానికి పంపించింది. 1962లో కేంద్రం ఈ డిజైనును రోడ్ల అభివృద్ధి సలహా ఇంజనీరుతో సంప్రదించి, సూపర్‌స్ట్రక్చర్‌లో కొన్ని మార్పులను సూచిస్తూ 1962 జూలైలో ఆ వ్యాఖ్యలను రాష్ట్రప్రభుత్వానికి పంపింది.

కేంద్రం సూచించిన మార్పులను ఆమోదించి, ఆ సంస్థ తిరిగి ఆ డిజైన్లను 1962 డిసెంబరులో పంపించింది. ఆంధ్రప్రదేశ్ హైవేస్ ఇంజనీరు ఈ డిజైను మీద తన అభిప్రాయాన్ని తెలియ చేయవలసివుంది. (యు.పి.)

నిర్మాణం 1964 కు పూర్తికాగలదని ఆంధ్ర చీఫ్ ఇంజనీరు ప్రకటన

హైదరాబాద్, ఫిబ్రవరి 12:— భద్రాచలం వద్ద గోదావరి నదిపై నిర్మిస్తున్న వంతెన 1964 కు పూర్తికాగలదని ఆంధ్రప్రదేశ్ హైవేస్‌శాఖ చీఫ్ ఇంజనీరు శ్రీ శాయనాథరావు నేడిక్కడ అన్నారు.

ఈ వంతెన నిర్మాణంలోగల చిక్కులన్నీ తీరిపోయాయని, నిర్మాణపు పని చురుకుగా సాగుతున్నదని ఆయన చెప్పారు.

ఈ వంతెన నిర్మాణానికి రు. 66 లక్షలు ఖర్చగునని, ఇంతవరకు రు 40 లక్షలు ఖర్చు అయినాయని, నిర్మాణంలో అభివృద్ధి సంతృప్తికరంగా వున్నదని ఆయన అన్నారు.

భారతదేశానికి వలసవచ్చే సింగపూర్ పౌరులపై నిర్బంధాలు

అమలుజరిపినట్లయితే ప్రతిచర్యలు గైకొనవలసిఉంటుందని సింగపూర్ ప్రధాని ప్రకటన

సింగపూర్, ఫిబ్రవరి 12 :— చైనీస్ సంతతికి చెందిన సింగపూర్ పౌరులవిషయంలో భారత ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన వలస నిబంధనలను అమలుపర్చినట్లయితే తాముకూడా భారత పౌరులకు వర్తింపచేస్తున్న వలసనిబంధనలను పునః పరిశీలించవలసిన అవసరం ఏర్పడు తుందని సింగపూర్ ప్రధాని శ్రీ లీకు వాన్ యూ నేడు ప్రకటించారు.

తమతల్లి దండ్రులుగాని, తాతముత్తాతలుగాని చైనీస్ జాతీయులై ఉన్న పక్షంలో అటువంటి సింగపూర్‌పౌరులు భారతదేశానికి వచ్చేటప్పుడు 'వీసా' పొందిఉండాలని భారతప్రభుత్వం ఇటీవల ప్రకటించింది.

సింగపూర్ ప్రధాని శ్రీ లీ పత్రికా విలేఖరుల గోష్ఠిలో దీన్నిగూర్చి ప్రస్తావిస్తూ భారత ప్రభుత్వం ఇటువంటివిధానం అవలంబించడం సింగపూర్‌లో నివసిస్తున్న చైనీస్ జాతీయుల, భారతజాతీయులమధ్య అపోహలకు అవకాశం కల్పిస్తుందని, సింగపూర్ ప్రజలను వివిధజాతులకు చెందినవర్గాలుగా గాక మలయేసియా పౌరులుగా భారతప్రభుత్వం పరిగణించాలని అన్నారు.

14 క్యారెట్ల బంగారపు నగలు

ప్రభుత్వ నిర్ణయానికి కమ్యూనిస్టుపార్టీ ప్రాతికూల్యం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12 :— నగలు చేయడానికి 14 క్యారెట్ల బంగారాన్ని మాత్రమే ఉపయోగించాలన్న ప్రభుత్వనిర్ణయానికి కమ్యూనిస్టు పార్టీ ప్రతికూలంగా ఉన్నది.

పార్టీ అధ్యక్షులు శ్రీ ఎస్. ఎ. డాంగే ఈ విషయాన్ని నేడిక్కడ తెలియజేశారు.

శ్రీ డాంగే పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ ''ఈ 14 క్యారెట్ల బంగారంవిషయం మా కెంతమాత్రం ఇష్టంగా లేదు''—అన్నారు. నగలు స్వచ్ఛమైన బంగారంతోనే చేయబడాలని, మధ్యతరగతిప్రజలు అవి ఒక ఆర్థిక రక్షణగా భావిస్తారని ఆయన వివరించారు. ఏమైనప్పటికీ ఒక పౌరుడివద్ద ఉండవలసిన బంగారునగలవిషయంలో ఒక పరిమితిని విధించడం కమ్యూనిస్టు పార్టీ అభిమతమని ఆయన తెలియజేశారు.

భాగ్యవంతులయినవారు రహస్యంగా దాచుకున్న లెక్కలేనంత స్వచ్ఛమైన బంగారాన్ని ప్రభుత్వం సేకరించలేకపోయిందని, ఇది చాలావిచారకరమని ఆయన అన్నారు.

నేటి అత్యవసరపరిస్థితిలో, హైదరాబాద్ నవాబ్, ఇంకా ఇతర మాజీ రాజులవద్దగల బంగారాన్ని ప్రభుత్వం వినియోగించుకోవాలని శ్రీ డాంగే కోరారు.

దొంగబంగారాన్ని అరికట్టే విషయంలో చర్యలను కమ్యూనిస్టుపార్టీ సమర్థిస్తుందని, అయితే చిన్న చిన్న వృత్తిపనివారలకు, మధ్య తరగతి ప్రజలకు నష్టంగలిగించే చర్యలకు మాత్రం కమ్యూనిస్టుపార్టీ సమ్మతించజాలదని శ్రీ డాంగే స్పష్టపరిచారు.

సోవియట్ వైఖరికి భారత కమ్యూనిస్టు పార్టీ సమర్థన

చైనా విధానాలపట్ల తీవ్రవిమర్శ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12:—సోవియట్‌యూనియన్, చైనాలమధ్య సిద్ధాంతరీత్యా ఉత్పన్నమైన వివాదంలో భారతకమ్యూనిస్టు పార్టీ సోవియట్ విధానాన్ని గట్టిగా బలపరిచింది.

కమ్యూనిస్టుపార్టీ జాతీయసమితి నేడొకతీర్మానం చేస్తూ క్యూబా సమస్య, ఇండియా చైనా వాదం—ఈ రెండువిషయాలలోను చైనాతప్పు చేసిందనిస్పష్టంగా పేర్కొన్నది.

8 రోజులుగా జరుగుతున్న భారత కమ్యూనిస్టుపార్టీ జాతీయసమితి సమావేశం నేటి సాయంత్రంతో ముగిసింది. చైనా మొండి తత్వంతోను, పిడివాదంతోను వ్యవహరిస్తున్నదని, అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమం సామాన్య అవగాహననుండి చైనా వేర్పోతున్నదని భారత కమ్యూనిస్టుపార్టీ చైనాపై ఆరోపించింది.

కమ్యూనిస్టు ప్రపంచంలో సిద్ధాంతరీత్యా ఏర్పడిన విభేదాలను చర్చించుకోడానికి ప్రపంచ కమ్యూనిస్టుపార్టీల మహాసభను జరపాలనే సంకల్పాన్నికూడా జాతీయసమితి తన తీర్మానంలో సమర్థించింది.

సమావేశం అనంతరం పార్టీ అధ్యక్షులు శ్రీ డాంగే పత్రికా విలేఖరులతో ప్రసంగిస్తూ పై విషయాలను తెలియజేశారు. సోవియట్ యూనియన్ క్యూబా విషయంలో ఎంతో విజ్ఞతతో ప్రవర్తించిందని, అణ్వస్త్ర యుద్ధ ప్రమాదం నుండి ప్రపంచాన్ని కాపాడిందని,అలాగే సోషలిస్టు క్యూబా పరువును నిలుపగలిగిందని చెపుతూ శ్రీ డాంగే సోవియట్ వైఖరిని ప్రశంసించారు.

చైనా— భారత సంఘర్షణను గురించి పేర్కొంటూ, కమ్యూనిస్టు చైనా, తటస్థ విధానం అవలంబిస్తూ, శాంతిని అభిలషిస్తూ ప్రజాస్వామిక దేశంగా ఉంటున్న ఇండియా వంటి దేశంపై సాయుధసంఘర్షణకు దిగడం ద్వారా చైనా పెద్ద తప్పుచేసిందని, మార్క్సిస్టు లెనినిస్టు విధానాలకే ఇది విరుద్ధమైన చర్య అని ఆయన వివరించారు.

భారత ప్రభుత్వ విధానాలను గురించి పేర్కొంటూ శ్రీడాంగే,కొన్ని విధానాలను అమలు పరచడంతో మాత్రమే కమ్యూనిస్టు పార్టీ ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నదేకాని, ప్రభుత్వం అనుసరిస్తున్న మూలసూత్రాలనుంచి విడివడి పోలేదని తెలియజేశారు.

ప్రపంచసభ జరపడంద్వారా ప్రపంచకమ్యూనిస్టు ఉద్యమం మరింత బలపడగలదని ఆయన అన్నారు.

ఇండియా వైఖరి సమర్థన

దేశంలోని రాజకీయ పరిస్థితిపై ఒకతీర్మానం చేస్తూ సమితి,కొలంబో ప్రతిపాదనలను ఇండియా ఆమోదించడంపట్ల ప్రభుత్వ వైఖరిని తమపార్టీ పూర్తిగా బలపరిచిందని తెలియజేశారు. ఎట్టి షరతులులేకుండా చైనాకూడా ఈ ప్రతిపాదనలను ఆమోదించగలదనే ఆశాభావాన్ని వ్యక్తపరిచారు.

తాజా వార్త

చౌ ఎన్-లైతో శ్రీ సిహనౌక్ సంభాషణలు

హాంకాంగ్, ఫిబ్రవరి 12:— చైనా ప్రధాని మంత్రి చౌ ఎన్‌లై తో భారత—చైనా సరిహద్దు వివాదంపై తాను "సుదీర్ఘమైన, ఫలప్రదమైన, నిష్కపటమైన, స్నేహపూర్వక సంభాషణలు'' జరిపినట్లు, కంబోడియా అధినేత శ్రీ నరోదమ్ సిహనౌక్ నేటిరాత్రి అన్నారని పెకింగ్ రేడియో తెలియజేసింది.

రెండురోజుల క్రితం శ్రీ సిహనౌక్ కింగ్ మింగ్‌యున్నాన రాష్ట్రంలో పర్యటిస్తుండంగా చౌ—ఎన్‌లై ఆయనను కలుసుకున్నారు.

కాశ్మీర్ చర్చలపట్ల శ్రీ భుట్టో ఆశాభావం

కలకత్తా చర్చలపై వివరణ

డాకా, ఫిబ్రవరి12:—కరాచీ చర్చలకు అనుబంధంగానే కలకత్తాలో ఇండియా—పాకిస్తాన్ మంత్రుల సమావేశం జరుగగలదని, ఈ సమావేశంలో కాశ్మీర్ సమస్యను పరిష్కరించడానికి నూతన మార్గం గురించి అన్వేషణ జరుగగలదని పాకిస్తాన్ విదేశాంగమంత్రి భుట్టో ప్రకటించారు. కరాచీ నుండి నిన్న యిక్కడకు రాగానే విలేఖరులతో మాట్లాడుతూ వెనుక వున్నంత ఆశాభావం లేనప్పటికీ, పూర్తిగా ఆశను వదలుకోలేదని అన్నారు.

కాశ్మీర్ చర్చలువిఫల మయ్యే పక్షంలో, బ్రిటన్, అమెరికాలు జోక్యం కలిగించుకోగలవా అన్న ప్రశ్నకు సమాధానమిస్తూ ఈ రెండు దేశాలు చర్చల పట్ల ఆసక్తిని చూపుతున్నవి, కాని ఈ దేశాలు సంప్రతింపులలో నిర్వహించే పాత్ర గురించి తాను చెప్పజాలనని శ్రీ భుట్టో అన్నారు.

సంప్రతింపులు తిరిగి కొనసాగించడంవల్ల ప్రయోజనం లేదని, అందుచేత వృథాకాలహరణం తప్ప మరేమీ కాదని ఒక విలేఖరి సూచించారు. దీనికి సమాధానమిస్తూ ప్రతిష్టంభన తొలగించడానికి సంప్రతింపులను కొనసాగించవలసి వుంటుందని శ్రీ భుట్టో అన్నారు.

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవయ్య 43 వ జన్మదినోత్సవం

బందరు, ఫిబ్రవరి 12:— కృష్ణాజిల్లా కాంగ్రెసు కార్యదర్శి శ్రీ మత్తి నాగేశ్వరరావుగారు ఫిబ్రవరి14 వ తేదీన కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ డి. సంజీవయ్య 43వ జన్మ దినోత్సవం జరుపవలసిందిగా ఒకవిజ్ఞప్తి చేశారు. ఆవిజ్ఞప్తిలో ఇలా అన్నారు:

1962 సం. జూన్‌లో శ్రీ సంజీవయ్య భారత జాతీయ కాంగ్రెసు అధ్యక్షులుగ నియమింపబడి నేడు భారతజాతికే నాయకులైనారు. కమ్యూనిస్టు చైనా దండయాత్రతో యేర్పడిన క్లిష్టమైన ప్రమాదపరిస్థితులలో సరిహద్దు ప్రాంతాలలో శ్రీ సంజీవయ్య పర్యటించి, ప్రజలలో ధైర్యస్థైర్యములను పెంపొందించారు.

నిరుపేద, నిగర్వి, నిరాడంబరుడు, శ్రామిక ప్రజలకు ఆశాజ్యోతి అయిన శ్రీ సంజీవయ్య 43 వ జన్మదినోత్సవ(14—2—63)సందర్భమున గ్రామ గ్రామాన సమావేశములు యేర్పాటుచేసి, వారికి శుభాకాంక్షలను తెలియజేస్తూ, దేశరక్షణకు శ్రామికప్రజలు యితోధిక కృషి నెరపుటకు ప్రతిన చేయాలని విజ్ఞప్తిచేస్తున్నారు.

అసమయపు సదవకాశము



తేలిక వాయిదాలు - మామూలు ధరకే

ఇప్పుడే కొంటె పెట్టిడి ఉంపుడు



ఉషా

సీలింగ్, టేబిలు పంకాలు అన్ని సైజులలోను రంగులలోను ఇప్పుడు దొరుకుతున్నవి.

దక్షిణ ప్రాంతములో మీకు సమీపములోనున్న ఉషా పంకాల డీలరును సంప్రదించుడు.

జే ఇంజనీరింగ్ వర్క్సు లిమిటెడ్

ఏజంట్లు : మెస్సర్సు. ఉషా సేల్సు ప్రయివేట్ లిమిటెడ్. 120, ఆర్మీనియన్ స్ట్రీట్, మద్రాసు—1.

అధికోత్పత్తి సాధనకు పొదుపు అవసరం

ఖర్చులు తగ్గించుకోవాలని ప్రజలకు ఆర్థికమంత్రి శ్రీ మురార్జీ విజ్ఞప్తి

అజ్మీర్, ఫిబ్రవరి 11:—ఖర్చులు బాగా తగ్గించుకొని ఎక్కువ ధనం పొదుపుచేసి, ఉత్పత్తిని హెచ్చించడానికై తోడ్పడవలసిందిగా, కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ మురార్జీదేశాయ్, నిన్న ఇక్కడ జీవిత భీమా కార్పొరేషన్ కార్యాలయ భవనానికి శంఖు స్థాపన కావిస్తూ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

అధికోత్పత్తి మాత్రమే దేశాన్ని స్వయం సమృద్ధంచేసి సంపన్నవంతం కావించగలదని, సరిహద్దులవద్ద నున్న మన సైనికులకు ప్రతిఘటనకు అవసరమైన ఆయుధాలను సమకూర్చగలదని ఆయన వక్కాణించారు.

ధనం నిలవ చేసుకొనడానికి జీవితభీమా ఒకసాధనమని, యిది వ్యక్తి జీవితాన్ని భీమాచేయడమేకాక, దేశాభివృద్ధికి వనరులను సమకూర్చుకోగలదని, మనం పొదుపుచేసి ఉత్పత్తిని పెంపొందించకపోతే, దేశం ముందుకు పోజాలదని, ఆయన అన్నారు.

జీవిత భీమాలో పెట్టుబడి పెట్టిన ధనానికి ప్రభుత్వం గ్యారంటీ యిచ్చినదని, ప్రభుత్వం ఉన్నంతకాలం ఇది చెక్కుచెదరదని, ఆయన వక్కాణించారు. వీటిని జాతీయం చేయడంవల్ల ఎంతో మేలు జరిగినదని అనుభవం రుజువు చేసినదని ఇది జరిగినప్పుడు, దీనిని గురించి ప్రజలకుజ్ఞానం కలగలేదని, ఇప్పుడు జీవితభీమా పద్ధతి గ్రామాలలో సైతం విస్తరించినదని, ఆయన అన్నారు.

ఇన్సూరెన్స్ ఏజంట్లు, పాలసీలు మురిగిపోకుండా చూడాలని, లేకపోతే కార్పొరేషన్ నష్టపడుతుందని, గ్రామ పంచాయితీలు పాలసీలను చేర్పించడంలో కృషి చేయాలని ఆయన సూచించారు.

బంగారం కంట్రోలు నిబంధనలు గురించి ప్రస్తావిస్తూ, బంగారంపట్ల ప్రజల వ్యామోహాన్ని మరల్చాలని, అలంకరణకోసం, అందం కోసం ఆభరణాలు ధరిస్తారనే మాట నిజమేనని, కాని యిప్పుడు పరిస్థితులు మారిపోయినవని, బంగారం ఒక పెట్టుబడిగా ఎంతోకాలం వుండదని, అది వివిధంగానూ ఉపకరించదని, లాభం తెచ్చిపెట్టని సంపద కాగలదని, కనుక బంగారాన్ని జీవితభీమాలో పెట్టుబడి పెట్టితే, అది ఉపకరించగలదని ఆయన అన్నారు.

రాజస్థాన్ ముఖ్యమంత్రి శ్రీ సుఖాడియా ప్రసంగిస్తూ గ్రామప్రజలు జీవితభీమా ప్రాధాన్యము గుర్తిస్తున్నారని, జీవితభీమా కార్పొరేషన్ కృషికి తమ రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా చేయూత యివ్వగలదని అన్నారు.

అంతకుముందు కార్పొరేషన్ అధ్యక్షుడు శ్రీ కాత్రే ప్రసంగిస్తూ దేశం విపత్కర పరిస్థితులలో వున్నదని, యిప్పుడు జీవితభీమా పద్ధతిద్వారా ధనం నిలవచేయడం అవసరమని అన్నారు.

బంగారం కంట్రోలు నిబంధనలు, జీవితభీమాను అభివృద్ధి చేయడానికి తోడ్పడ్డాయని ఆయన అన్నారు. ఆర్థికమంత్రి శ్రీ మురార్జీ దేశాయ్, నిన్న అజ్మీర్‌కు వస్తూ దారిలో గిదాని వద్ద పంచాయితీఘర్‌కు ప్రారంభోత్సవం చేశారు.

అప్రెంటిసు రిక్రూటింగ్ ఆఫీసరు కార్యక్రమం

భద్రాచలం, ఫిబ్రవరి 11:— విశాఖ అప్రెంటిసు రిక్రూటింగ్ ఆఫీసరు ప్రతినెలా 11, 12 తేదీలలో ఖమ్మం రానున్నారు. నౌకాదళాలలోను, సైన్యాలలోను చేరదలచిన అభ్యర్థులను యీయన చూస్తారు. అభ్యర్థులకు 17 నుంచి 25 సంవత్సరాల వయస్సు వుండాలి.

ఎన్నికయిన అభ్యర్థులు వెంటనే శిక్షణ నిమిత్తం పంపబడుదురు. ఎస్.ఎస్.ఎల్.సి. లో ఉత్తీర్ణులయినవారికి రు 75 లు, కానివారికి రు 60 లు నెలజీతం యీయబడును.

ఇదికాక వసతి, భోజనం, వైద్యం ఉచితంగా లభించగలదు.

ఖమ్మం ప్రజలు యీ సదవకాశాన్ని విరివిగా వినియోగించుకోవాలని రక్షణకమిటీ అధ్యక్షులు, జిల్లా కలెక్టరు శ్రీ అసదుల్లా సయీద్ అన్నారు. (మ.వి)

గుంటూరు తాలూకా మందడంలో ఈ నెల 10 వ తేదీన ప్రారంభోత్సవం జరిగిన గ్రంథాలయ భవననిర్మాణానికి రు. 10,000 లు విరాళమిచ్చిన శ్రీమతి కొమ్మినేని పుష్పావతమ్మగారు

గండేపల్లిలో మిడిల్‌స్కూలు భవన శంకుస్థాపన

గండేపల్లి, ఫిబ్రవరి 11:— గండేపల్లిలో కృష్ణా జిల్లా పరిషత్ -గండేపల్లి మాధ్యమిక పాఠశాల భవననిర్మాణ శంకుస్థాపన మహోత్సవసందర్భమున గ్రామపంచాయతి అధ్యక్షులు శ్రీ తేళ్ల చిన అప్పిరెడ్డి శంకుస్థాపనచేశారు.

కంచికచర్ల పంచాయితీ సమితి అధ్యక్షులు శ్రీ ఆడుసుమిల్లి సూర్యనారాయణరావు భవననిర్మాణానికి శంకుస్థాపన జరిపారు. బహిరంగసభలో శ్రీ దేవాల బుచ్చిరామమోహనరావు, శ్రీ వాసిరెడ్డి సత్యనారాయణ ప్రసాద్ (నందిగామ పంచాయతీసమితి అధ్యక్షులు) శ్రీమతి సూర్యదేవర అన్నపూర్ణమ్మ, శ్రీ డి. చింతాలు (బి. డి. ఒ., కంచికచర్ల బ్లాక్) శ్రీ యస్. వి. నరసింహారావు (మాధ్యమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు) శ్రీ గుడిమెట్ల శివరామ కృష్ణమూర్తి త్వరలో భవన నిర్మాణము గావించి ఉన్నతపాఠశాలగా రూపొందించుకొనుటకు కృషిచేయవలసినదిగా సూచించారు.

సభానంతరం శంకుస్థాపనకు ఉపయోగించిన వెండి తాపీని జాతీయరక్షణనిధి నిమిత్తం వేలం వేయగా శ్రీ తేళ్ళ చిన అప్పిరెడ్డి రు.120 లకు పాడారు. వారికి అధ్యక్షులు సమర్పించిన నాలుగు పూలదండలు వేయగా శ్రీ తేళ్ళ చినఅప్పిరెడ్డి శ్రీ కేసర యోగానందశర్మ శ్రీ దేసపాటి పేర్వర్లు శ్రీ కవికుంజరం విద్వత్కవి రంగాచార్యులుగారు 25, 10, 5, 25—లకు పాడారు. అదే సమయమున శ్రీ పుట్టా వెంకటరెడ్డి రక్షణ నిధికి రు 21 లు సమర్పించారు. మొత్తము రు 206 లు రక్షణ నిధికిజమకట్టబడింది.

గజ్జలకొండ హైస్కూలు వార్షికోత్సవం

గజ్జలకొండ, ఫిబ్రవరి 10:— గజ్జలకొండ దరిశి గురుస్వామిశెట్టి ఉన్నత పాఠశాల వార్షికోత్సవం 5 తేది, కర్నూలుజిల్లా పరిషత్ చెయిర్మన్ మద్దూరు సుబ్బారెడ్డి ఆధిపత్యమున జరిగింది. స్కూలు స్థాపనకు మూలపురుషుడు శ్రీ గౌరావఝుల సీతారామశాస్త్రి ఛాయాపటాన్ని కర్నూలు జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ పి. వెంకట్రామయ్య ఆవిష్కరించారు. శ్రీ సి. వెంకట నర్సయ్య (ప్రధానోపాధ్యాయుడు) శ్రీ ఒ. వి. రమణయ్య (మార్కాపురం) మార్కాపురం సమితి అధ్యక్షులు, జంకె రామిరెడ్డి తదితరులు — సీతారామశాస్త్రి ఈ స్కూలుకు చేసిన సేవను ప్రస్తుతించారు.

స్కూలు ప్రధానోపాధ్యాయుడు శ్రీ సి. వెంకట నర్సయ్య నివేదిక చదివారు. అధ్యక్షులు తమ అంత్యోపన్యాసంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాఠశాలను వృద్ధికి తీసుకు రావలసినదిగా కోరారు. జిల్లా పరిషత్ డిప్యూటీ కార్యదర్శి శ్రీ ఎస్. అబ్దుల్ లతీఫ్ పాఠశాల స్థాపకుని ప్రస్తుతించారు.

తరువాత విద్యార్థుల వినోద ప్రదర్శనలు జరిగినవి. ఆటలపోటీలయందు గెలుపొందిన వారికి జిల్లా విద్యాశాఖాధికారి బహుమతులు పంచిపెట్టారు.

లాభదాయకమైన లఘు పరిశ్రమ ప్రారంభించండి

"అధునాతన కుటీర పరిశ్రమలు" (తెలుగు) పుస్తకంలో లాభదాయకమైన వివిధ పరిశ్రమలు వున్నాయి. ఈ పరిశ్రమలలో వున్నవారు పదిరెట్ల లాభాలను ఆర్జిస్తున్నారు. ప్రతి పరిశ్రమనుగూర్చి సంక్షిప్తమైన వివరాలు, ముడిపదార్థాలు లభించే చోట్లు, ముడిపదార్థాల కొనుగోలుకు, వాయిదాల పద్ధతిన యంత్రాల కొనుగోలుకు ప్రభుత్వం యిచ్చే సహాయం—యిందులో వున్నాయి. లఘుపరిశ్రమలు ప్రారంభించదలచుకున్న వ్యక్తుల సమస్యలకు తగిన పరిష్కార మార్గాలు యిందులో వున్నాయి. పుటలు 878, సుమారు 300 బొమ్మలు, ధర రూ. 13 తపాలా రుసుము రూ.1—61.

Phone : 229835
COTTAGE INDUSTRY (N.A. 83) 1262, Jamuna Road, Delhi-6.

డి. పి. ఎఫ్. సెంట్రిఫ్యూగల్ పంపులు



ఇవి కుదిమట్టరగా వుండి, చాలా చక్కగా పనిచేస్తాయి. మధ్యతరగతి నీటి యిరవు ప్రణాళికలకు అనుకూలంగా వుంటాయి.
2'' నుంచి 6'' వరకు అన్ని సైజులలో దొరుకుతాయి.
"టి. ఇ. ఎఫ్. సి" మోటారుతో "వి. ఎమ్. పి" స్టెప్పు జోడు. వేగంగానూ శక్తి వదిలీ తానూ తిరిగే పుల్లింతో డి. పి. ఎఫ్. స్వయంచలిత సెంట్రిఫ్యూగల్ పంపులు.
ఉత్పత్తిదారులు: దండాయుధపాణి ఫౌండ్రీ ప్రైవేట్ లి, కోయంబత్తూరు
డిస్ట్రిబ్యూటర్లు: బాటలీబాయ్ అండ్ కంపెనీ
ప్రా. భోగిలాల్ శిహార్‌చంద్ ట్రంయిమేట్ లి., 87 రాష్ట్రపతిరోడ్డు, సికింద్రాబాద్., 12/20 కాన్వెంటు వీధి, విజయవాడ.
participants in planned progress
BBY-1028

వ్యవసాయోత్పత్తిని పెంచడానికి సహకార రంగం విస్తరణ

దీనికై రాష్ట్రాలకు కేంద్రం ధనసహాయం చేయగలదని శ్రీ ఎస్. కె. డే వాగ్దానం

లక్నో, ఫిబ్రవరి 12:— సహకారోద్యమ అభివృద్ధికి ఆటంకపరిచే అంతశ్శత్రువులు బాహ్యశత్రువులవలె ప్రమాదకారులని నిన్న యిక్కడ జరిగిన అఖిలభారత రాష్ట్ర సహకారశాఖమంత్రుల సమావేశంలో ప్రసంగిస్తూ కేంద్ర పంచాయితీ సహకారశాఖామంత్రి శ్రీ యస్. కె. డే పేర్కొన్నారు.

తగినంత ద్రవ్యం, లేదా పరిపాలన యంత్రాంగం లోపించడంవల్ల సహకారోద్యమానికి దెబ్బ తగలడంలేదని, రాజకీయ సాంఘిక అభిప్రాయ భేదాలవల్ల ఉద్యమం చక్కగా విస్తరించడానికి అవరోధం కలుగుతున్నదని ఆయన అన్నారు.

విశాల ప్రాతిపదికకు సంబంధించి సూత్రాలపై ఏకాభిప్రాయం వున్నప్పటికీ, సహకారోద్యమానికి చెందిన జాతీయ విధానాన్ని పెద్దలు తోవలు పట్టిస్తున్నారని ఆయన పేర్కొన్నారు.

స్వార్థ ప్రయోజనాలుగల అధికార అనధికార వర్గాల ప్రమేయం వల్ల, సహకార వ్యవసాయ క్షేత్ర నిర్మాణం ఆగిపోయినదని సహకార వ్యవసాయ క్షేత్ర నిర్మాణాన్ని అసలే పనికిరాదని బాహాటంగా వ్యతిరేకించే శత్రువులూ, దానిని అంగీకరించుతున్నట్లు నటించి జాతీయ విధానానికి చెందిన సహకార వ్యవసాయ క్షేత్ర ఉద్యమాన్ని వ్యతిరేకించి, ప్రచ్ఛన్నంగా దానిని నిరోధించే వర్గాలూ సహకార శత్రువులని ఆయన పేర్కొన్నారు.

ఈరకమైన వ్యక్తులు జాతీయ విధానాన్ని ఆమోదించుతున్నట్లు హర్షిస్తున్నట్లు దానిపట్ల విశ్వాసం కలిగివున్నట్లు చెప్పుకుంటూనే, సహకార వ్యవసాయ క్షేత్ర ఉద్యమాన్ని విచ్ఛిన్నం చేస్తున్నారని ఆయన అన్నారు.

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, వ్యవసాయోత్పత్తుల సాధనకు అప్పులు యిచ్చి రైతులకు సహాయం పడడం ద్వారా, జాతీయ విధానాన్ని సంధానపరచడానికి ఉద్దేశించ బడ్డాయని, అయితే, చిన్న కమతాలుగల రైతులను, భూములు లేని కార్మికులను సమీకృతం చేయనిదే వారికి ఈ సంఘాలవల్ల ప్రయోజనం లభించదని ఆయన స్పష్టీకరించారు.

ప్రైవేటు కాంట్రాక్టుదారుల, లో—గ్రేడ్ పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటు ఉద్యోగుల వత్తిడివల్ల, కార్మికుల సహకార సంఘాలుకూడా స్తంభించి పోయాయని, ప్రాథమిక ఉత్పత్తి, మార్కెటింగ్, ప్రాసెసింగ్ మొదలగు వాటికి సైతం సహకార ఉద్యమాన్ని విస్తరింప చేయడం జాతీయ విధానం కాగా, దీనికి అంతరాయం కలిగించడం శోచనీయమని ఆయన అన్నారు.

నేషనల్ కో ఆపరేటివ్ యూనియన్ వంటి నేషనల్ ఫెడరేషన్‌లను ఏర్పరచి, వీటిలో అధికారుల అధికారాన్ని కేంద్రం తగ్గించగా, యిట్టి ఏర్పాటును ప్రధాని, కొందరు రాష్ట్ర ముఖ్యమంత్రులు ఆదేశించిరిగా, యిప్పటికే కొన్ని రాష్ట్రాలలో సహకార శాఖకు చెందిన కొందరు ఉద్యోగులు, సహకార సంఘాలలో నిర్వాహక పదవులను కలిగివుంటున్నారని, ఆయన అన్నారు.

సామ్యవాద పద్ధతి సమాజ నిర్మాణానికి, పబ్లిక్ ప్రైవేటు రంగాలమధ్య సహకార రంగం అత్యవసరమని ఆయన పేర్కొన్నారు. పబ్లిక్ ప్రైవేటు రంగాలు అవసర మైనప్పటికీ, వాటికి పూర్తి స్వేచ్ఛ యిచ్చినట్లయితే, దేశాన్ని విధ్వంసం చేస్తాయని, కనుకనే, సహకార రంగం అత్యవసరమని ఆయన హెచ్చరించారు.

మత్స్య పరిశ్రమ, పాడి పరిశ్రమ కేంద్రాలు, రవాణా, పరిశ్రమలు, సహకార సంస్థలు మున్నగు వాటికి సంబంధించి పరిశీలించి తగు పద్ధతులను సూచించ వలసినదిగా, కేంద్ర సహకార మంత్రిత్వశాఖ ఆరు పరిశీలక సంఘాలను నియమించినదని, సహకారోద్యమాభివృద్ధికి తగిన సూచనలు, ఈ ఆరుసంఘాలు అందచేసిన పిమ్మట ఉన్నత స్థాయి సంఘాన్ని ఏర్పాటు చేయగలమని ఆయన తెలియచేశారు.

ఆహారోత్పత్తిని పెంపొందించే నిమిత్తం సహకార రంగాన్ని పటిష్టవంతం చేయడానికి ప్లానింగ్ కమిషన్ అన్నివిధాల సహకారం చేయగలనని వాగ్దానమిచ్చినదని కేంద్ర ఆర్థికమంత్రిత్వశాఖ, ఆర్థికంగా సహాయం చేయగలదని ఆయన తెలియచేశారు.

రాష్ట్ర ప్రభుత్వాలు సహకార రంగానికి సంబంధించి ఇంతవరకు జరిగిన కృషిని సమీక్షించుకోవాలని, ఇకముందు చేయవలసిన కర్తవ్యాన్ని నిర్ణయించుకోవాలని, సహకారోద్యమాన్ని విస్తరింప చేయడానికి పాటుపడాలని ఆయన వక్కాణించారు.

మెహెర్‌బాబా విగ్రహ ఆవిష్కరణ

కొవ్వూరులో ఫిబ్రవరి 28 వ తేదీని

కొవ్వూరు (మెహెర్‌స్థాన్), ఫిబ్రవరి 11:— శ్రీ పాలకోడేటి రామలింగేశ్వరరావు కొవ్వూరు మెహెర్ కేంద్రమునుంచి ఇలా వ్రాస్తున్నారు:

"కొవ్వూరు గోపదక్షేత్రమున మెహెర్‌బాబా, వారి అంతరంగిక భక్తులు శ్రీ కోడూరి కృష్ణారావు చౌదరి స్వంతద్రవ్యంతో నిర్మాణం కావింపబడిన 'మెహెర్ స్థాన్' భవనమునందు శ్రీ మెహెర్ బాబా కాంస్య విగ్రహ ఆవిష్కరణ మహోత్సవం ఈ నెల 28 వ తేదీని ఏరోడామహారాణి శ్రీమతి శాంతాదేవి చేస్తారు.

"బాబావారి అంతరంగిక కార్యదర్శి ఆదిసె. ఇరానీ పతాక మహోత్సవం జరుపుతారు.

మహర్షి యోగి శుద్ధానందభారతి, శ్రీ యం. ఆర్. అప్పారావు, శ్రీ పైడి లక్ష్మయ్య యింకను పెక్కుమంది ప్రముఖులు బాబావారి దివ్యసందేశము అందజేయగలరు. భారతదేశంనలుమూలలనుంచి భక్తులు ఉత్సవానికి రాగలరు.

గురజాడ అప్పరాయ చిత్రపటావిష్కరణ

రాజమండ్రి జయంత్యుత్సవంలో

రాజమండ్రి, ఫిబ్రవరి 10:— శ్రీ గురజాడ శతజయంతి ఉత్సవసందర్భంగా నిన్న గవర్నమెంటు ట్రెయినింగ్ కాలేజీలో శ్రీ గొడవర్తి సూర్యనారాయణమూర్తి అధ్యక్షతను బహిరంగసభ జరిగింది. అధ్యక్షులు ఇలాచెప్పారు:

"తెలుగు ప్రజలు గురజాడ అప్పారావు తెలుగు భాషకు చేసిన అమోఘమైనసేవకు చిరకృతజ్ఞులై వుండాలి. నాటు సంఘంలో కరుడుగట్టుకు పోయిన అనేక దురాచారాలను తూర్పారబడుతూ ఆంధ్రులకు ప్రీతికరమైన సునిశిత హాస్యాన్ని మేళవించి కన్యాశుల్కం నాటకం రచించారు.

శ్రీ ఆకురాతి కోటేశ్వరరావు చిత్రించిన గురజాడ అప్పారావు త్రివర్ణ తైల చిత్రాన్ని ఆవిష్కరిస్తూ శ్రీ భమిడిపాటి రాధాకృష్ణ శ్రీ గురజాడ అప్పారాయకవి తెలుగుదేశంలో పుట్టడం తెలుగువారి అదృష్టం, ఆయన దురదృష్టం అన్నారు. ఆంధ్రులు మరొకవందసంవత్సరాలలో అప్పరాయకవిని, వారి కన్యాశుల్కాన్ని మరిచిపోయినా గిరీశాన్ని మాత్రం వేలాదిసంవత్సరాలవరకు మెచ్చుకుంటూనే వుంటా రన్నారు.

శ్రీయుతులు వి. వీరరాజు, యస్. లక్ష్మీపతిరాజు, ఎ. సూర్యనారాయణమూర్తి అప్పరాయ కవీంద్రుని రచనలలోని నూతన శైలిని, గాంభీర్యంతో కూడిన వారి భావ వైశిష్ట్యతను, తెలుగువారి మనస్సులను కింకిలా నవ్వించే వారి వ్యంగ్యధోరణులను ప్రశంసిస్తూ ప్రసంగించారు.

రక్షణ నిధి వసూళ్లలో ఆంధ్రప్రదేశ్ ముందంజ

ముఖ్యమంత్రి, ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుల అభినందనలు

హైదరాబాద్, ఫిబ్రవరి 12:— దేశంలోని మూడు ఇతరరాష్ట్రాలతోబాటు జాతీయ రక్షణనిధి విరాళాల సేకరణలో ఆంధ్రప్రదేశ్ కూడా తనలక్ష్యాన్ని అధిగమించి నందుకు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య రాష్ట్ర ప్రజలను అభినందించారు.

శ్రీ బ్రహ్మయ్య శ్రీకాకుళం, విశాఖపట్నం, కృష్ణాజిల్లాల పర్యటనకు బయలు దేరివెళ్లారు. అంతకుముందు ఆంధ్రప్రభ విలేఖరితో మాట్లాడుతూ, విరాళాల సేకరణ చాలావరకు స్వచ్ఛందంగానే జరిగిందనీ, చివరిలో అధికారులసహాయం చేశారనీ ఆయన అన్నారు.

మన రాష్ట్ర ప్రజలు రాష్ట్రానికి నిర్ణయించబడిన లక్ష్యాన్ని పూర్తి చేయడంలో ప్రస్తుత అత్యవసర పరిస్థితిని అర్థం చేసుకుని తోడ్పడ్డారని, ఎక్కువగా పరిశ్రమలు గాని, పెద్ద పెద్ద భూస్వాములుగాని లేక పోయినా, మన రాష్ట్ర ప్రజలు దేశ భక్తిని, త్యాగాన్ని ప్రదర్శించారని శ్రీ బ్రహ్మయ్య ప్రశంసించారు.

ఆయా జిల్లాలలో లక్ష్యాలను పూర్తిచేసిన ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ ప్రతినిధులుగా పనిచేసిన వారు ఈ విషయంలో చేసిన కృషిని ప్రత్యేకంగా ఆయన అభినందించారు. మిగతా జిల్లాలలో కూడా తమ తమ లక్ష్యాలను పూర్తిచేయగలని ఆయన కోరారు.

ఈ నెల 19 నుంచి శాసన సభ సమావేశాలు ప్రారంభం కానున్నందున మంత్రులు ఇతర కాంగ్రెసు వారలూ ప్రత్యేకంగా పర్యటించడానికి వీలు వుండదనీ, అయినప్పటికీ జిల్లాలలో నిధి సేకరణపని యుద్ధప్రాతిపదికన కొనసాగుతుందని ఆయన చెప్పారు.

భారీ విద్యుత్ పరికరాల కర్మాగారం విషయంలో తాను కేంద్రభారీ పరిశ్రమల మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యంతో మాట్లాడగలనని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ డి. సంజీవయ్య ప్రదేశ్‌కాంగ్రెసు అధ్యక్షునికి ఒక లేఖద్వారా తెలియచేశారు. ఈ పర్యటనలో శ్రీ బ్రహ్మయ్య వెంట ప్రదేశ్ కాంగ్రెసు ఆర్గనైజర్ శ్రీ శీలం సిద్ధారెడ్డికూడా వుంటారు. వారు ఫిబ్రవరి 13న శ్రీకాకుళం చేరుకుంటారు. అక్కడ జిల్లా పరిషత్ కాంగ్రెసు సభ్యుల సమావేశంతో పాల్గొంటారు.

ముఖ్యమంత్రి అభినందనలు

ఆంధ్రప్రదేశ్‌ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ఒక ప్రకటన చేస్తూ మన రాష్ట్రం నాలుగు కోట్ల రూపాయలను రక్షణనిధికి సేకరించాలనే సంకల్పంతో కృషిచేస్తున్నదనీ, 3.5కోట్ల లక్ష్యం పూర్తి అయినదనీ నిస్సంకోచంగా అన్నారు.

ఈ సొమ్ములో ఇంతవరకూ ప్రజలనుంచి చేరిన బంగారం విరాళాలను చేర్చలేదని ఆయన అన్నారు.

కొన్ని జిల్లాలలో నిధి సేకరణ చక్కగాజరిగినందుకు ఆయన ప్రత్యేకంగా ప్రశంసించారు.

'నిధి' వసూళ్లలో బలవంతంలేమీ లేదని, విరాళాలు స్వచ్ఛందంగా వచ్చాయనీ ఆయన స్పష్టం చేశారు.

దేశంలోని అన్ని రాష్ట్రాలలోనూ, ఆంధ్రప్రదేశ్ మూడవరాష్ట్రంగాగాని, నాల్గవరాష్ట్రంగాగాని రావచ్చునని ఆయన అన్నారు.

న్యూఢిల్లీలో ఫిబ్రవరి 19న జరిగే కాంగ్రెస్ కార్యవర్గ సమావేశంలోనూ, ఫిబ్రవరి 20న జరిగే కేంద్ర పౌర రక్షణ సమితి సమావేశంలోనూ తాను పాల్గొన నున్నానని శ్రీ సంజీవరెడ్డి చెప్పారు.

ఫిబ్రవరి 23 న కొత్తగూడెంవచ్చి జాతీయ రక్షణ నిధి విరాళాన్ని స్వీకరించమని బొగ్గుగనుల పాలక వర్గమూ, కార్మికులూ పంపిన అహ్వానాన్ని పురస్కరించుకొని కొత్తగూడెం వెడుతున్నారు.

శాసనమండలి ఎన్నికలు

శ్రీయుతులు ఎం. పల్లంరాజు, జెండి కూర్మన్నగారల మృతివల ఏర్పడిన ఖాళీలకు ఈ సమావేశం ముగిసేలోగా ఎన్నికలు జరుగగలవని ఆయన అన్నారు.

పాకిస్తాన్‌చే అమెరికన్ విలేఖరి ఆరోపణ ఖండన

కరాచీ, ఫిబ్రవరి 11:— ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్‌తో అమెరికన్ బ్రాడ్‌కాస్టింగ్ సంస్థకు యిచ్చిన ఇంటర్వ్యూకు సంబంధించిన ఫిల్మును, రికార్డును పాక్ అధికారులు ధ్వంసం చేసినమాట నిజంకాదని పాకిస్తాన్ ప్రభుత్వం ప్రకటించింది. అమెరికన్ నేషనల్ బ్రాడ్‌కాస్టింగ్ సంస్థ విలేఖరి పెరెస్ హాంగెన్ వద్ద అయూబ్‌ఖాన్‌తో ఇంటర్వ్యూకు సంబంధించిన ఫిల్మును పాక్ అధికారులు ధ్వంసం చేసినట్లు ఆరోపించబడింది.

పాకిస్తాన్ నుండి అమెరికన్ విలేఖరి హాంగెన్‌ను బహిష్కరించినప్పటికీ ఆ విలేఖరి నిన్నరాత్రి కూడా కరాచీలో వున్నాడు. పాకిస్తాన్ విదేశాంగ మంత్రి భుట్టోకు హాంగెన్ క్షమాపణ అందచేశారని తెలుస్తున్నది.

రష్యానుండి నూనె దిగుమతిని పెంచే సూచన

(ఆంధ్రప్రభ విలేఖరి)

ఢిల్లీ, ఫిబ్రవరి 12:— సోవియెట్ యూనియన్‌తో ఇటీవల కుదుర్చుకొన్న అయిదు సంవత్సరాల వర్తక ఒడంబడిక క్రింద పెట్రోలును ఎక్కువగా ఇండియా దిగుమతి చేసుకోవచ్చు. విదేశమారక ద్రవ్యం మిగుల్చడానికి భారత ప్రభుత్వం రష్యానుండి నూనె దిగుమతిని పెంచే అవకాశం వుంది.

ప్రస్తుతం ప్రతి ఏటా అయిదు అర్థలక్షలటన్నుల నూనెను రష్యానుండి ఇండియా దిగుమతి చేసుకొంటున్నది. నూనె దిగుమతికి రష్యాతో ఇండియన్ ఆయిల్ కంపెనీ కుదుర్చుకొన్న ఒడంబడిక వ్యవధి 1963 తో పూర్తి అవుతుంది.

నూనె కంపెనీ ఏర్పాట్లు బాగా లేనందున రష్యానుండి ఎక్కువ నూనెను దిగుమతి చేసుకొడానికి ఇండియా సంకోచిస్తున్నది.

విదేశాలనుండి నూనె దిగుమతి ప్రతిఏటా పెరుగుతున్నది. ప్రతిఏటా 95 కోట్ల రూపాయలవిలువచేసేనూనెదిగుమతిచేసుకుంటున్నారు.

బంగారం ఆభరణాలపై నిర్బంధాలువిధించేసమస్య

ప్రభుత్వం పరిశీలిస్తున్నదని శ్రీ మురార్జీ ప్రకటన

అజ్మీర్, ఫిబ్రవరి 11:— వ్యక్తులవద్దగల 14 క్యారెట్లకు మించిన బంగారం ఆభరణాల అమ్మకంపై నిర్బంధాలు విధించే సమస్య ప్రభుత్వ పరిశీలనలో కలదని, కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ మురార్జీదేశాయ్ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో నిన్న యిచ్చట ప్రసంగిస్తూ తెలియ చేశారు. బంగారంపట్ల ప్రజలభావాలను మార్చనిదే దేశం పురోగమించజాలదని ఆయనఅన్నారు.

పామర్రులో కవిరాజు వర్ధంతి

పామర్రు, ఫిబ్రవరి 11:— భారతి సమితి ఆధ్వర్యాన ఇటీవల శ్రీ దత్తాత్రేయ విద్యాలయంలో కవిరాజు త్రిపురనేని రామస్వామి చౌదరి వర్ధంత్యుత్సవం జరిగింది. సభకు శ్రీ టి. వీరాంజనేయులు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు కోగంటి దుర్గామల్లికార్జునరావు, వాగంటి శరభయ్య రామస్వామి చౌదరి సేవను గూనియాడి జోహారు లర్పించారు.

శ్రీ ఓంకారం గురజరాజకవి 70 వ దినోత్సవం గుడివాడలోని శ్రీ వెంకటేశ్వర కళామందిరంలో ఫిబ్రవరి 17వ తేదీ సాయంకాలం 5 గంటలకు శ్రీ ... వార్యులు అధ్యక్షతన జరుగుతుంది.

సంగ్రహ ప్రకటనలు

ప్రకటన

శ్రీ ఎ. షడ్రక్ రిటైర్డు స్కూలు టీచరు. తన 77 వ సం. న ఈ నెల 6 వ తారీకున స్వర్గస్థులైరి. ఆంగ్ల భాషయందు వీరికి వీరే సాటి.

విద్యార్థులు తెలుపు సంతాపము.

కావలెను

వెరాయిటీ వాచీలకు ఆర్డర్లు బుక్‌చేసే నిమిత్తం రు. 20— కమీషన్‌మీద ఏజంట్లు, సేల్సుమెన్ కావలెను. పెట్టుబడి లేదు. నష్టం లేదు. శ్రీ కేటలాగుకు వ్రాయండి.

MORISON WATCH CO.,
232, D. Naoroji Road, Fort, Bombay-1.

టెండరు

కొత్తగూడెంలో ఫ్యాక్టరీ స్థలంవద్ద క్రమం తప్పకుండా ఏ. సి. సి. బ్రాండ్ ఖాళీ సిమెంటు గోనెసంచులు కొనడానికి సీల్డు టెండర్లు కోరబడుతున్నవి. టెండర్లను ప్రాజెక్టు ఇంజనీర్, బేరియం కెమికల్స్ లిమిటెడ్, ఫ్యాక్టరీ ఆఫీసు, కొత్తగూడెం, ఖమ్మం జిల్లా, ఆంధ్రప్రదేశ్ అడ్రెసుకు పంపవలెను.

కావలెను

జీపుకారు నడుపుటలో అనుభవము గల డ్రైవరు వెంటనే కావలెను.

వివరములకు.

సత్యనారాయన్ కైతాన్ ప్రైవేట్ లిమిటెడ్, చీపురుపల్లి, ఎస్. ఇ. రైల్వే.

టెండరు

రీజనల్ ఇంజనీరింగ్ కాలేజి, వరంగల్. ఖాజీపేట పోస్టు.

ఎనిమిది సింగిల్ 'సీటెడ్' హాస్టల్సు, రెండు డైనింగ్ హాల్సు కలిగిన 10 బ్యారక్ షైపు షెడ్లు నిర్మించే నిమిత్తం సీల్డు టెండర్లు కంట్రాక్టర్లనుంచి, పేరొందిన ఫరములనుంచి కోరబడుతున్నవి. కంట్రాక్టు మొత్తం రు. 3,75,000. పని టెండరు మంజూరు చేసిన తేదీనుంచి ఆరునెలలలో పూర్తిచేయవలెను. రేట్ల షెడ్యూలుతో టెండరు ఫారం దిగువ సంతకందారుకు రు. 16— రుసుము చెల్లించి, దరఖాస్తు మీద పొందవచ్చును. టెండరు ఫారములు 1—3—63 నుంచి అమ్మకమునకు దొరకును. 8—3—63 మ. 3-30 గం. తరువాత టెండరు ఫారములు ఏ పరిస్థితులలోను అమ్మబడవు.

కంట్రాక్టు ఫారము పి. డబ్ల్యు. డి. ప్రాక్టీసు లైన్సుమీద లంప్సంలో వుంటుంది. ఒక్కొక్క టెండరుతో రు. 9,380— ధరావతు చెల్లించవలెను.

టెండర్లు 14—3—63 మ. 3—30 గం. వరకు ఖాజీపేటవద్ద, వరంగల్ రీజనల్ యింజనీరింగ్ కాలేజి ప్రిన్సిపాలు ఆఫీసులో తీసుకొనబడును.

ప్రిన్సిపాల్
రీజనల్ యింజనీరింగ్ కాలేజి, వరంగల్. పి. ఒ. ఖాజీపేట.

నోటీసు

హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఆఫ్ జూడికేచర్

(ఒరిజినల్ జూరిస్‌డిక్షన్)

1956 ఇండియన్ కంపెనీస్ ఆక్టు విషయంలోను.

ఆంధ్ర ఇండస్ట్రియల్ సిండికేట్ ప్రైవేట్ లిమిటెడ్ విషయంలోను.

కంపెనీ పిటిషన్ నం. 9 ఆఫ్ 1962.
పిటీషనరు: సందిపాటి ప్రసాదరావు

ఇందుమూలమున తెలియ పరచునదేమనగా, సదరు కంపెనీ హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ హైకోర్టువారిచే వైండింగ్ ఆఫ్ చేయబడుటకు 25—6—1962 తేదీన సదరు కోర్టుకు, కంపెనీ కంట్రిబ్యూటరి అయిన సందిపాటి ప్రసాదరావు కేరాఫ్ రాధాకృష్ణ జనరల్ స్టోర్సు పోస్టుబాక్సు నం. 37, విజయవాడ—1 చే దాఖలుచేయబడిన పిటీషను 8—3—63 తేదీన కోర్టు యెదుట విచారించబడుటకు డైరెక్టు చేయబడింది.

ఏ క్రెడిటరు గాని, కంట్రిబ్యూటరీగాని, యితర వ్యక్తిగాని, సదరు పిటీషన్ మీద ఆర్డరుచేయు విషయంలో, బలపరచ దలచినగాని, లేదా ప్రతిఘటించదలచినగాని ఆవిధంగా తన ఉద్దేశ్యమును పిటీషనరుకు గాని, ఆయన అడ్వకేటుకు గాని, పేరు, అడ్రెసు వగైరా వివరములతో పిటీషనరుకుగాని, ఆయన అడ్వకేటుకు గాని పిటీషను విచారణతేదికి 5 రోజులు ముందు దాటకుండా చేరునట్లు తెలియపరచవలెను. ఏ క్రెడిటరుగాని, కంట్రిబ్యూటరీగాని పిటీషను కాపీ కావలసినయెడల, అందుకుగాను నిర్ణీత రుసుమును చెల్లించి, దిగువ సంతకందారునుండి పొందవచ్చును.

పిటీషను ప్రతిఘటించుటకు ఉపయోగించదలచిన ఏ అఫిడవిట్టు అయినను, కోర్టులో దాఖలు చేయబడవలెను.. దాని కాపీ ఒకటి పిటీషనరుకుగాని, ఆయన అడ్వకేటుకు గాని విచారణ తేదికి 5 రోజులు ముందు మించకుండా చేరునట్లు అందచేయవలెను.

పి. కామేశ్వరరావు,
పిటీషనరు తరపు అడ్వకేట్,
1—8—430/2, చిక్కడపల్లి,
25—1—63. హైదరాబాద్—20.

కావలెను

టెలిగ్రాఫిస్టులు, సిగ్నలర్సు, వైర్‌లెస్ ఆపరేటర్సు, టెలిఫోన్ ఆపరేటర్సు ఉద్యోగములలో ట్రెయినింగు పొందుటకు పి. యు. సి., ఎస్. ఎస్. ఎల్. సి., మెట్రిక్, ప్రీ, ప్యూనుమునుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెలి టెక్నాలజీ, రాజమండ్రి—2 కి 25 న. పై. పంపి పూర్తి వివరములు పొందవలెను.

వేలం ప్రకటన

పెనుగొండ పంచాయతీ

పెనుగొండ పంచాయతీలో 1963—64 సంవత్సరమునకు మార్కెట్లు, కార్టు స్టాండులు, జంతు వధశాల వగైరాలలో ఫీజులు వసూలు చేసుకొనే హక్కును ది. 26—2—63 తేదీ మంగళవారం మధ్యాహ్నము 2—00 గంటలకు పెనుగొండ పంచాయతీ ఆఫీసువద్ద ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారిచే గాని లేదా వారివల్ల అనుమతి పొందినవారిచేగాని బహిరంగముగా వేలము వేయబడును. పాటపాడదలచినవారు ముందుగా సదరు అయిటములకు నిర్ణయించిన ధరావతు పంచాయతీ ఆఫీసులో చెల్లించి సాల్వెన్సీ పత్రములు దాఖలు చేసి పాటలో పాల్గొనవలెను. పాట వివరములు తదితర విషయములు యీ ఆఫీసు పనిచేయుకాలములో తెలుసుకొనవచ్చును.

(సం.) సి. హెచ్. శ్రీనివాసరావు,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్.

నోటిఫికేషన్

ఖమ్మంజిల్లా పరిషత్

సెకండరీ స్కూల్సుకు దిగువ అయిటములు సప్లయిచేసే నిమిత్తం సీల్డు టెండర్లు దిగువ సంతకందారుచే 20—2—63 మ. 3 గం. వరకు కోరబడుతున్నవి. సామాగ్రుల షెడ్యూలుతో సహా టెండరు షరతులు, టెండరు ఫారములు రు. 5— నగదుగాగాని మణిఆర్డరుద్వారా గాని దిగువ సంతకందారుకు చెల్లించి ఖమ్మం జిల్లా పరిషత్ ఆఫీసునుంచి ఆఫీసు వేళలలో పొందవచ్చును.

1. సెకెండరీ స్కూల్సుకు ఫర్నిచరు — రు. 19,000 —
2. సైంటిఫిక్ ఎక్విప్‌మెంట్ రు. 20,000
3. మాన్యుయల్ ట్రెయినింగ్ ఆర్టికిల్సు) రు. 4,600
4. ఎడ్యుకేషనల్ పరికరాలు రు. 6,500
5. తోట సామగ్రి రు. 4,000—

టెండర్లు 20—2—63 మ. 3 గం. కు హాజరైన టెండరుదారుల సమక్షమున దిగువ సంతకందారుచే తెరవబడును.

వై. రామారావ్, ఐ./సి. సెక్రటరీ,
జిల్లాపరిషత్, ఖమ్మం.

పోయినది

ఎస్.ఎస్.ఎల్.సి. రిజిస్టరు పోయినది

నా తాలూకు యస్. యస్. యల్. సి. రిజిస్టరు నెం. 79310 బి. ఒకటి, సెకండరీ గ్రేడ్ ట్రెయినింగ్ సర్టిఫికేటు నెం.28/1963, ఒకటి మరియు పన్నెండు యితర యోగ్యతా పత్రాలు కలసి కైకలూరునుండి విజయవాడ రైలులో వచ్చుచుండగా వారంరోజుల క్రిందట పోయినవి. దొరకినవారు నాకంద చేయప్రార్థన. తగిన బహుమతి యివ్వగలను.

పల్లెం శ్రీనివాసరావు,
కేరాఫ్ రబీంద్రనాథ్‌సింగ్ అండ్ కో,
ప్రకాశం రోడ్, విజయవాడ—2.
ఫోన్ : 707.

ప్రకటనలు

గుంటూరు జిల్లా, రేపల్లె తాలూకా, అరవపల్లి గ్రామములో వేంచేసియున్న శ్రీ బాలకోటేశ్వరస్వామివారి దేవాలయములో మహాశివరాత్రి ఉత్సవము ది. 21—2—1963 నుండి 23—2—1963 వరకు జరుగును. ఈ పరిసర ప్రాంతములలో కలరా వ్యాపించి యున్నందువల్ల సదరు ఉత్సవమునకు వచ్చు యాత్రికులు కలరా ఇంజెక్షన్లు చేయించుకుని రావలయునని కోరడమైనది.

ఎగ్జిక్యూటివు ఆఫీసరు, అరవపల్లి.
శ్రీ బాలకోటేశ్వరస్వామివారి దేవస్థానము.

చాగల్లు పంచాయతీ

పశ్చిమ గోదావరిజిల్లా చాగల్లు పంచాయతీకి ఈ దిగువ చూపిన వస్తువులు యీ ఆఫీసుకు సప్లయి చేయుటకుగాను విడివిడి కొటేషన్లు ది. 22—2—1963 వ తేదీ సాయంత్రము 4 గం. వరకూ ఈ దిగువ సంతకందారుకు చేసినవారిచేగాని లేక వారిచే అధికారము పొందినవారిచేగాని తీసుకొనబడును. ఇతర వివరములు, షరతులు ఆఫీసు పనివేళల కాలములో తెలుసుకొనవచ్చును.

1. గ్రాడేజి బీరువా (పెద్దసైజు) ఒకటి.
2. సిమ్మెంటు డస్టుబిన్సు 2'—6'' డయా 3'-0 ఎత్తు సైజుగలవి (గవర్నమెంటు వారిచే అప్రూవు కాబడిన కంపెనీల నుండి మెషీన్‌చే తయారు కాబడినవి) 30.
3. కిరోసిన్ వీధి లైట్లు స్తంభములు (క్రతో తయారు కాబడిన) లైట్లుతోసహా 20.
4. 1963—64 సం. మునకు తెల్ల కిర్సనాయలు, గుర్రపు డెక్క అగ్గిపెట్టెలు సప్లయి చేయుట.

(సం.)పి. యల్. చౌదరి,
ఎగ్జిక్యూటివు ఆఫీసరు, చాగల్లు పంచాయితీ.

పుస్తకములు

రైల్వే సర్వీస్ కమిషన్ పేపర్లు జవాబులతో సహా రు. 2—50. ఆంధ్రప్రదేశ్ సర్వీస్ కమిషన్ గైడ్ రు. 3—25. పోస్టేజి ఉచితం. పుస్తక బుక్ డిపో, రాజమండ్రి—2.

అమ్మకము

రెండు ఆర్. సి. ఎ. సూపర్ సింప్లెక్సు ప్రొజెక్టర్లను, స్పీకర్లతోసహా ఒక ఆర్. సి. ఎ. ఆంప్లిఫయరును, Complete Equipment తో మంచి స్థితిలోనుండి వాడుకలోనున్నవి. కిమ్మతు రు. 20,000— వివరములకు:

బృందావన్ టాకీస్,
ఫోను నెం. 38, మచిలీపట్టణము.

పుస్తకములు

14 భాషల బోధిని

టీచర్ లేకుండా ఇంటిలోనే చైనీస్, జపానీస్, అరబ్బీ, ఫ్రెంచి, రష్యన్ వగైరా 14 భాషలను నేర్చుకొనండి. ధర రు 6/— పి. పి. పి. చార్జీలు రు 2/—

CAPITAL TRADERS (A 8)
Box 1477 — DELHI-6.

టెండరు నోటీసు

రేపల్లె కో ఆపరేటివు సేలు సొసైటీ లిమిటెడ్, రేపల్లె, ప్రెసిడెంటుగారిచే పోటుమెరక గ్రామములో యీ క్రింది పనికి సీలువేసిన టెండర్లు,ది. 19—2—63 తేదీ సాయంత్రం 4 గంటలకు, అంతకు లోపుగా దాఖలు చేసుకోబడి, అదే దినము సాయంత్రం 5 గంటలకు సేలు సొసైటీలో దాఖలు అయిన టెండర్లు సంఘం ప్రెసిడెంటుగారిచే రేపల్లె సేలుసొసైటీ ఆఫీసులో తెరువబడును. ఏ టెండరు అయినను అంగీకరించుటకుగాని, నిరాకరించుటకు గాని ఏక కారణం తెలుపకనే అన్నీగాని కొన్నిగాని నిరాకరించుటకు సేలు సొసైటీ బోర్డు ఆఫ్ మేనేజిమెంటు వార్కి సర్వాధికారములు గలవు. కంట్రాక్టు వివరములు సేలు సొసైటీ ఆఫీసు పనిచేయు దినములలో చూడవచ్చును.

రేపల్లె సేలు సొసైటీకి పోటుమెరక గ్రామములో గిడ్డంగులు నిర్మించుట.

యస్టిమేటు రూ. 9500—
డిపాజిట్టు మొత్తం రూ. 500—

(సం.) డి. వెంకయ్య ప్రెసిడెంటు,
ది రేపల్లె కో ఆపరేటివు సేలు సొసైటీ లిమిటెడ్, రేపల్లె. 11—2—63.

ప్రకటన

గుంటూరు మార్కెట్ కమిటి, గుంటూరు

మార్కెట్ యార్డులలో పసుపు క్రయ విక్రయాల ప్రారంభం,

గుంటూరు జిల్లాలో పసుపు క్రయవిక్రయాలు, మార్కెట్టు యార్డులలోనే జరుగవలయునని నిర్దేశిస్తూ రాష్ట్రప్రభుత్వంవారు 20—11—62తేదీగల జి.ఓ. నెం. 2209 లో ఉత్తర్వులు యిచ్చి యుండిరి. ఈ ఉత్తర్వుల మేరకు పసుపు ప్రాథమిక క్రయ విక్రయాలు 15—2—63 నుండి ప్రారంభించబడును.

పసుపు వ్యాపారమునకు ప్రధాన కేంద్రమైన దుగ్గిరాలలో పసుపు క్రయ విక్రయాల ప్రారంభోత్సవము 15—2—63 తేదీన ఉదయం 10 గంటలకు జరుగును.

ఉత్సవ ప్రారంభకులు: శ్రీ కె. సుబ్బారావు, బి. ఎస్.సి.,(ఎ.జి.) ఆంధ్రప్రదేశ్ మార్కెటింగ్‌శాఖా డైరెక్టరు.
అధ్యక్షులు: శ్రీ శ్రావణకుమార్, ఐ.ఎ.ఎస్. జిల్లా కలెక్టరు, గుంటూరు.

రైతులు, వ్యాపారస్తులు యావన్మంది పై ఉత్సవములో పాల్గొని జయప్రద మొనరింతగోరుచున్నాను.

గుంటూరు, 7—2—63 యస్. వెంకయ్య, సెక్రటరీ.

వేలం మరియు టెండరు నోటీసు

చెల్లూరు పంచాయతీ

తూర్పుగోదావరి జిల్లా రామచంద్రపురం తాలూకా చెల్లూరు పంచాయతీ వారివు సంతతో 1963—64 సం. రం. నకు ఫీజు వసూలు చేసుకొనే హక్కు ది 28—2—1963 తేదీ గురువారం ఉదయం 10 గంటలు లగాయతు పంచాయితీ ఆఫీసువద్ద ఎగ్జిక్యూటివు ఆఫీసరు గారిచే గాని వారివలన అనుమతి పొందిన వారిచే గాని బహిరంగముగా వేలము వేయబడును. పాటదార్లు నిర్ణయింపబడిన ధరావత్తు చెల్లించి పాట షరతులుకు లోబడి పాటలో పాల్గొనవలెను.

అదేరోజున సాయంత్రము 4—00 గంటల వరకు యీ దిగువ మదహరించిన వాటికి టెండర్లు తీసుకొనబడును. హాజరైన టెండరుదారుల యెదుట 4—30 గంటల్కు టెండర్లు తెరువబడును. టెండరుదార్లు డిపాజిట్టు చెల్లించి టెండర్లు దాఖలు చేయవలెను.

1. 1963—64 సం. రం. నకు పంచాయితీ పశువులకు నట్టుగడ్డి, చిట్టు, పుణవలు సప్లయి చేయుట.
   టెండరు డిపాజిట్టు 1 కి రు. 10
2. 1963—64 సం. రం. నకు పంచాయితీ తాలూకాకు వీధి దీపములు వెలిగించుటకు కిర్సనాయిలు మరియు అగ్గిపెట్టెలు సప్లయి చేయుట.
   టెండరు డిపాజిట్టు రు. 10

యస్. రామచంద్రరావు, బి. ఎ.,
ఎగ్జిక్యూటివు ఆఫీసరు.

చేనేత పరిశ్రమ: నూలు సమస్య

ఏ పరిశ్రమ యొక్క అభివృద్ధి అయినా దానికి కావలసిన ముడి వస్తువులు సరసమైన ధరకు లభించడం, నాణ్యమైనవిగా ఉండడంపైనే ఆధారపడి ఉంటుంది. చేనేత పరిశ్రమకున్న నూలు సమస్యలు కూడ యీవిధముగానే వున్నవి. ఎలాగో శ్రమపడి యింతవరకు మిల్లు పోటీని ఎదుర్కొని మనగలుగుతున్నా, నూలు సరఫరాలో

రచన:
శ్రీ అక్కల కోటయ్య
ఉపాధ్యక్షులు: ఆంధ్ర సహకార నూలుమిల్లు, గుంతకల్లు.

ఏర్పడుతున్న చిక్కులవల్ల ఎప్పటికప్పుడు యీ పరిశ్రమ గతి దినగండముగా వున్నది.

మొదటిది మిల్లులలో బట్ట తయారీకి అందుతున్న నూలు రేటుకంటె చేనేత వస్త్రాల తయారీకి అందుతున్న నూలు రేటు దాదాపు 20 పర్సెంటు వరకు అధికంగా వుంటూ వున్నదన్న విషయం ప్రభుత్వం అంగీకరించిందే. రెండవది చేనేతకు నూలుసరఫరాచేసే యంత్రాలు వేమగ్గాలున్న కేంద్రాలకు చాలదూరంగా వుండడం వలన, అదనంగా అయ్యే రవాణా చార్జీలు,

శ్రీ అక్కల కోటయ్య

మధ్య వర్తకుల లాభాలు, మిల్లు యజమానుల లాభాలు అధికంగా వుండడం. మూడవది మిల్లు నేతకు ఉపయోగించ బడుచున్నంత నాణ్యమైన నూలు చేనేతకు లభించక పోవడం.

అందుకే సహకారపద్ధతిపై నూలుమిల్లులు స్థాపించాలని చాలాకాలంనుండి చేనేతవారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. కేవలం విజ్ఞప్తి చేయడం మాత్రమేకాక, నిరుపేదలైన చేనేత పారిశ్రామికులు తమ సమిష్టి ప్రయత్నంవల్ల యావద్భారత దేశానికి ఆదర్శంగా గుంతకల్లులో 40 లక్షల రూపాయల పెట్టుబడితో ఒక సహకార నూలు మిల్లును స్థాపించుకొన్నారు దీపమునుండి మరియొకదీపమును వెలిగించినట్లు, యీ ఆదర్శము ననుసరించియే యీనాడు యావద్భారత దేశంలోను అక్కడక్కడ సహకార నూలు మిల్లుల స్థాపన జరిగినది. ఆంధ్ర ప్రదేశ్‌లో, గుంతకల్లు తర్వాత, హైదరాబాదు లోను, ముఖ్య చేనేత కేంద్రమైన చీరాలలోను సహకార నూలుమిల్లును స్థాపించుకొని యీనాడు ఉత్పత్తిని ప్రారంభించడం చేనేతవారికే గాక యావదాంధ్రులకానికి ఒక పర్వదినం. చీరాల ఆంధ్రప్రదేశ్‌లో యీనాటికి ఒక ముఖ్య చేనేత కేంద్ర మగుటయే గాక పూర్వకాలమునుండి చేనేత ఔన్నత్యమే చీరాల ఔన్నత్యముగా భావించబడుచున్నది. ఇచ్చట 10 వేల మగ్గాలు 10 మైళ్ళ పొడవున శ్రవణపేయమగు ''టక్కు టక్కు'' ధ్వనులతో పనిచేస్తూ వుంటవి. కుటీర పరిశ్రమలలో వున్న శోభనము, ప్రశాంతతను పరికించవలెనన్న ఇంద్ర ధనస్సువలె రంగురంగుల కాంతులీయును. పడుగుతో చెట్ల నీడను, భార్యాబిడ్డలతో పనిపాటలు సాగించుకొను చేనేత పనివారి నొకసారి ప్రతివారును చూడవలసినదే. ఇచ్చట 40, 60, 80 నంబర్ల నూళ్లనే ఎక్కువగా వుపయోగిస్తూ వుంటారు. గుంతకల్లు, హైదరాబాద్ సహకార నూలు మిల్లులు 20 నెం. నూళ్లను మాత్రమే విశేషముగా ఉత్పత్తి చేయుచుండగా, చీరాల సహకార నూలు మిల్లులో 40 నెం. అపైబడిన నంబర్ల నూళ్ళ మాత్రమే ఉత్పత్తి చేయుటకు సంకల్పించబడినది. ఈ నూళ్ళ బేళ్ళగా కట్టకుండా, కట్టలుగా మాత్రమే కట్టి చేనేత సహకార సంఘాలకు సరఫరా చేయాలని ఉద్దేశ్యము. చేనేతవారికి సరఫరా యగుచున్న నూలు ధరలో ఏ కొంచెగానైనా యీ విధానమువల్ల రాయితీ కాగలదు.

సహకార నూలు మిల్లుల వలన ఏమి ప్రయోజనము కనిపించుటలేదనువారు కొందరున్నారు. కాని వారి వాదము యథార్థము కాదు. ప్రభుత్వము 20, 40 నెం. నూళ్లకు మిల్లు రేట్లను నిర్ణయించింది. కాని 40 నెం. నూలుకు నిర్ణయించబడిన మిల్లు రేటుకంటె, కట్ట 1 కి రూ 10 వరకు అదనముగా చెల్లించి మార్కెట్టులో చేనేతవారు కొనవలసివస్తుంది. కాని 20 నెం. మాత్రము అట్టి విపరీతమైన అదనపు ధరలను చెల్లించవలసి రాకుండా, ధరలను అదుపు చేయడానికి సహకార నూలు మిల్లులు తమ నూళ్లను ప్రభుత్వము నిర్ణయించిన రేట్లకు అమ్ముతూ వుండడమేనన్న సత్యముపై వారు గ్రహించాలి. ఇంతకంటె సహకార నూలు మిల్లు వలన మరే ప్రయోజనము కావాలి? చీరాల కేంద్రములోని చేనేత పరిశ్రమ అవసరాన్ని యీ ఒక్క మిల్లు మాత్రమే తీర్చజాలదు. కాన మరియొక మిల్లు కూడా స్థాపించడం అవసరం.

యిలాగే ప్రతి చేనేత కేంద్రములోను, సహకార నూలు మిల్లులు ఏర్పడడం అవసరం. జిల్లాకొక నూలుమిల్లు ఏర్పాటు చేయాలన్న ప్రభుత్వ సంకల్పం యెంతో హర్షించదగినది. కాని చాలా కాలము క్రిందటనే తక్కువ పెట్టుబడితో నిర్మించబడి, తమ పెట్టుబడికి ఎన్నోరెట్లు లాభాలనార్జించివున్న పెట్టుబడిదారుల మిల్లులతో పోటీగా పనిచేయాలన్నా గుంతకల్లు మిల్లు వలె కేవలం చేనేతవారి పెట్టుబడితోనే మిల్లును నిర్మించాలన్నా యీనాడు సాధ్యము కాదు. అందుచే సహకార నూలు మిల్లులు పెట్టుటకు కావలసిన షేరు ధనంలో నూటికి 75 వంతులు ప్రభుత్వమే భరించాలి, సహకార నూలు మిల్లులకు మొదటి 5 సం. వరకు అయ్యే అరుసుదల చార్జీలు ప్రభుత్వమే నష్టిపోగా యివ్వాలని చేనేతవారు ప్రభుత్వాన్ని అర్థిస్తున్నారు.

సహకార నూలు మిల్లులు

ఆంధ్రప్రదేశ్‌లో నాలుగు లక్షల 50 వేల చేమగ్గములు వున్నవి. ఇప్పటివరకు నాలుగు లక్షల వెయ్యిమగ్గాలు మాత్రమే రిజిష్టరు అయినవి.

మన రాష్ట్రములో యెనిమిది వందల ప్రాథమిక చేనేత సహకార సంఘాలలోను రెండు లక్షల 38 వేలనుంది మాత్రమే సభ్యులుగా చేరియున్నారు.

ప్రయివేటు రంగములోను, సహకారరంగము లోను పనిచేస్తున్న చేనేత పారిశ్రామికునికి కావలసిన ముఖ్యమైన ముడి వస్తువు — నూలు. దీనికోసం చేనేత పారిశ్రామికుడు మొదటినుంచి ప్రయివేటు మిల్లులపైనే ఆధారపడవలసి వస్తున్నది. ఇందువల్ల అతడు సహజంగా కొన్ని చిక్కులను కూడా యెదుర్కొనవలసి వస్తున్నది.

మన చేనేత పారిశ్రామికులకు ఇలాంటి యిబ్బందులు లేకుండా చేసే నిమిత్తం సహకార ప్రాతిపదికపై 1951 లో గుంతకల్లులో ఆంధ్ర సహకార నూలు మిల్లును స్థాపించారు. ఈ మిల్లుకు అవసరమైన పెట్టుబడిని ఆంధ్ర

రచన:
శ్రీ నార్ని రాజవీరయ్య
ఉపాధ్యక్షులు:
ఆంధ్ర చేనేత సహకార సంఘము

రాష్ట్ర చేనేతసహకారసంఘం, ప్రాథమిక చేనేత సహకార సంఘాలు, సమకూర్చినవి. ఈమిల్లు 20, 26 నెంబర్ల నూలును సుమారు ఎనిమిది వందల బేళ్ల వరకు వుత్పత్తి చేస్తున్నది.

ఈ నూలుకు ఆంధ్ర చేనేత సహకార సంఘం ద్వారా, ప్రాథమిక చేనేత సహకార సంఘాలలోని పారిశ్రామికులకు సరసమైన ధరలకు అందజేస్తున్నారు.

పోతే, సహకార ప్రాతిపదికపై చీరాలలో స్థాపించిన మరొక నూలు మిల్లుకూడా వుత్పత్తిని ప్రారంభించనుండడం చేనేత పారిశ్రామికుల అదృష్టమని చెప్పాలి. ఈ మిల్లులో 40, 60 నెంబర్ల సన్నరకపు నూలు మాత్రమే వుత్పత్తి అవుతుంది. రాజమండ్రిలోను, నెల్లూరులోను కూడా సహకార నూలు మిల్లులు, స్థాపించాలని మన రాష్ట్ర ప్రభుత్వం ఆలోచిస్తున్నది.

ఇటీవల ముతక రకపు నూలు దొరకక మన రాష్ట్రములోని చేనేత పారిశ్రామికులు వర్ణనాతీతమైన యిబ్బందులకు గురికావలసి వచ్చింది. పదిహేను కట్టను బ్లాకు మార్కెటులో అయిదారు రూపాయలు యెక్కువపెట్టి కొనవలసి వచ్చింది.

ఇందువల్ల చేనేత పారిశ్రామికులు రాష్ట్ర వ్యాపితంగా పెద్ద యెత్తున ఆందోళన చేశారు.

ఈ ఆందోళన ఫలితముగా ఇండియా ప్రభుత్వం టెక్స్‌టైలు కమిషనర్ జోక్యం కల్పించు

శ్రీ నార్ని రాజవీరయ్య

కొని యావద్భారత దేశానికి వర్తించేటట్లు ఒక నూలు పంపిణీ పథకాన్ని రూపొందించారు. ఈ పథకం ప్రకారం టెక్స్‌టైలు కమిషనరు గారే నూలు మిల్లులకు కోటాలను నిర్ణయించి సహకార సంఘాలకు సరాసరి వారే అందజేసే ఏర్పాటు చేశారు.

మగ్గానికి సగటున 30 పౌన్ల నూలు అవసరం కాగలదు. కాబట్టి యీ లెక్కను మన రాష్ట్రంలోవున్న నాలుగు లక్షల వెయ్యి మగ్గాలకు 1,20,30,000 పౌనులు నూలు కావాలి. కాని మన రాష్ట్రంలోని నూలు మిల్లులు మాత్రం నెలకు 3,20,000 పౌన్లు నూలు మాత్రమే ఉత్పత్తి చేస్తున్నవి. ఈ నూలు 10,666 మగ్గాలకు మాత్రమే సరిపోతున్నది. ఇందువల్ల, మన చేనేత పారిశ్రామికుడు పెక్కు చిక్కులను యెదుర్కొనవలసి వస్తున్నది.

మిగిలిన మగ్గాలకు అవసరమైన నూలులో యెక్కువ భాగాన్ని మనం ఇతర రాష్ట్రాలనుంచే దిగుమతి చేసుకొనవలసి వస్తున్నది. అందువల్ల మన రాష్ట్రంలో మద్రాసుకంటె హెచ్చుగా మగ్గాలువున్న మన రాష్ట్రంలో — మరిన్ని సహకార నూలు మిల్లులు స్థాపించ వలసిన అవసరం కలదని వేరే చెప్పనక్కరలేదు.

కాగా సన్నరకాల నూలును చేనేత సహకార సంఘాలు ప్రయివేటు రంగంలోని మిల్లులనుంచి కొనుక్కోవలసి వస్తున్నది. 40, 60 నెంబర్ల సన్నరకం నూలును చీరాలలోని సహకార నూలు మిల్లు వుత్పత్తి చేయనుండడం చేనేత పారిశ్రామికులకు ఎంతో భవిష్యత్తుపట్ల విశ్వాసం, ఆనందం కల్పిస్తున్నది. ఈ మిల్లులో 12 వేల కదుర్లు వున్నవి. ఈ మిల్లు వాటాధనాన్ని చాలవరకు ప్రాథమిక సహకార సంఘాలే సమకూర్చినవి.

అయితే యీ మిల్లు నెలకు 250 బేళ్ల నూలును మాత్రమే వుత్పత్తి చేయగలుగుతుంది. కాగా మన చేనేత పారిశ్రామికుల అవసరాలు పూర్తిగా తీరాలంటె జిల్లాకు కనీసం ఒక్కొక్క సహకార నూలు మిల్లునైనా స్థాపించాలి.

చేనేత పరిశ్రమాభివృద్ధికి ఆదినుంచి ఎంతో తోడ్పడుతున్న మన రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయాన్ని గట్టిగా ఆలోచించ గలదని ఆశిస్తున్నాను.

ప్రస్తుతం సహకార నూలు మిల్లులలో రాష్ట్ర ప్రభుత్వం తన వాటాధనం క్రింద నూటికి 51 వంతులు మాత్రమే సమకూరుస్తూ వున్నది. ఈ మొత్తం మిల్లులు, సమర్థంగా, ఆర్థిక సౌష్ఠవంతో పనిచేయడానికి చాలదు. అందువల్ల ప్రభుత్వం తన వాటాధనం కింద కనీసం నూటికి 75 వంతులనైనా సమకూర్చడం అవసరమని విజ్ఞప్తి చేస్తున్నాను.

'అత్యయిక పరిస్థితి తొలగిపోలేదు'

అధికోత్పత్తిసాధనకు తెనాలి సభలో శ్రీ సంజీవయ్య, శ్రీ రఘురామయ్య ప్రబోధం

తెనాలి, ఫిబ్రవరి 11:— ''నేటి అత్యయిక పరిస్థితి—దీనికికారణం—ప్రజల ప్రస్తుత కర్తవ్యము'' గురించి కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ డి. సంజీవయ్య యిటీవల యిక్కడ రణరంగచౌక్‌లో జరిగిన బహిరంగసభలో తెలియజేశారు.

యుద్ధకాలంలో నెహ్రూ నాయకత్వం ఉపయోగపడదని కొందరు చేస్తున్న విమర్శలు నిష్ప్రయోజనం, నిష్ఫలం అన్నారు. ఇట్టి విమర్శలవల్ల ఒరిగేదేమీ లేదన్నారు. నెహ్రూ మనదేశనాయకుడేగాక ప్రపంచనాయకులలో ఒకరన్నసంగతి మరచిపోరాదన్నారు. నెహ్రూ యుగపురుషు డని చెప్పారు.

ఆయన, తాను సిఫీ ప్రాంతంలో పర్యటించినప్పుడు అచ్చటి ప్రజలు పటుతరనిశ్చయులయి వుండడం గమనించానన్నారు. విచ్ఛిన్నకరమైన ప్రచారాలు చెయ్యవద్దని ఆయన హెచ్చరించారు. అందరు శ్రమించి, పనిచేసి, అధికోత్పత్తి సాధించవలసిన సమయమిది అని చెప్పారు.

సభకు శ్రీ వి. బి. రాజు అధ్యక్షత వహించారు.

శ్రీ ఎ. కె. చక్రధర్ సభికులకు స్వాగత వాక్యాలు పలికారు.

మునిసిపల్ చైయిర్మన్ శ్రీ తవ్వా శ్రీరాములు శ్రీ సంజీవయ్యకు, రక్షణపరికరాల ఉత్పత్తిశాఖమంత్రి శ్రీ కొత్త రఘురామయ్యకు మునిసిపాలిటీ తరఫున పౌరసన్మానం చేశారు.

శ్రీ కొత్త రఘురామయ్య ఉపన్యసిస్తూ, అత్యయిక పరిస్థితి తొలగిపోయిందనుకోడం పొరబాటన్నారు. ఈ పొరబాటు అపాయకరమని హెచ్చరించారు. ప్రజలు నిర్నిద్రులయి దేశ రక్షణకృషి సాగించవలసినదే నని వాక్రుచ్చారు.

ఇంతకు ముందు నాయకుల వూరేగింపు జరిగింది.

స్థానిక న్యాయవాద సంఘము తరఫున సంఘ అధ్యక్షుడు శ్రీ సి. హెచ్. శివరామయ్య చౌదరి శ్రీ సంజీవయ్యకు, శ్రీ రఘురామయ్యకు సన్మానపత్రం సమర్పించారు. అటార్నీ జనరల్ పదవిని రద్దుచేసే ప్రయత్నాన్ని విరమింపచెయ్యాలని కోరారు.

శ్రీ పి. వి. సుబ్బారావు వందన సమర్పణ చేశారు.

శ్రీ డి. సంజీవయ్య డాక్టర్ వి. ఎస్. కృష్ణ మెమోరియల్ నాన్ రెసిడెంట్ విద్యార్థి కేంద్రానికి ప్రారంభోత్సవం చేశారు. ఇది వి. ఎస్. ఆర్. కాలేజి దగ్గర 45 వేల రూపాయల ఖర్చుతో నిర్మింపబడినది.

శ్రీయుతులు వెలివోలు సీతారామయ్య, పి. వి. సుబ్బారావు, అంబా అహోబలరావు కాంగ్రెస్ అధ్యక్షునికి, రక్షణ పరికరాల ఉత్పత్తిశాఖామంత్రికి స్వాగతమిచ్చారు.

కాలేజీ కార్యదర్శి — కరస్పాండెంటు శ్రీ ఎస్. వెంకటరావు వందన సమర్పణ చేశారు.

'విద్యతోపాటు క్రమశిక్షణ అలవరచుకోవాలి'

విద్యార్థులకు ఖమ్మంజిల్లా పరిషత్ చైయిర్మన్ హితవు

ఖమ్మం, ఫిబ్రవరి 10:— ఖమ్మం తాలూకా గోకినేపల్లి ఉన్నత పాఠశాల క్రీడా వార్షికోత్సవం 7 వ తేదీని పాఠశాల ఆవరణలో వైభవోపేతంగా జరుపబడింది. సభకు జిల్లాపరిషత్ అధ్యక్షులు శ్రీ జలగం వెంగళరావు అధ్యక్షత వహించారు. ప్రత్యేకాహ్వానితులుగా ప్రఖ్యాత నాట్యాచార్యులు కవి, గాయకులు శ్రీ బి. వి. నరసింహారావు పాల్గొన్నారు.

పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ యస్. కామేశ్వరశాస్త్రి అతిథులకు పురప్రముఖులకు స్వాగతం చెప్పారు.

శ్రీ వెంగళరావు విద్యార్థుల నభినందిస్తూ విద్యార్థుల జ్ఞాన సముపార్జనతోపాటు ఆరోగ్యాభివృద్ధికి కృషిచెయ్యాలని, క్రమశిక్షణ అలవరుచుకోవాలని అన్నారు.

శ్రీ రావెళ్ళ వెంకట్రామారావు శ్రీ వెంగళరావును, శ్రీ బి. వి. నరసింహారావును సభికులకు పరిచయం చేశారు. శ్రీ నరసింహారావు బాలబాలికల మానసిక ప్రవృత్తినీ, వారి మనస్తత్వాన్ని గురించి చెప్పారు. ఆయన తాము రచించిన గేయాలను గానంచేశారు.

శ్రీయుతులు కె. శాంతయ్య, చావా వెంకటకోటయ్య, ప్రభృతులుకూడా ప్రసంగించారు.

అనంతరం క్రీడా ప్రదర్శనల్లో ప్రథమ ద్వితీయులుగా వచ్చినవారికి శ్రీ వెంగళరావు బహుమతి ప్రదానం చేశారు. అనంతరం విద్యార్థులు ప్రగతి (బాలలనాటిక) వెంకన్న కాపురం అను రెండు నాటికలు ప్రదర్శించారు.

విశాఖలో బ్యాంకి ఏజెంటు ఇల్లు దోపిడి

విశాఖపట్నం, ఫిబ్రవరి 11:— ద్వారకా నగర్‌లోని ఒక గృహస్థు ఇంటిలో శుక్రవారం రాత్రి దొంగలుపడి దోచుకున్నారు. నాలుగువేల రూపాయల నగలు అపహరింపబడినవి.

ఆ యింటిలో నివసిస్తున్న గృహస్థు శ్రీ వి. ఆర్. భైడ్ (బాంక్ ఆఫ్ ఇండియా స్థానిక శాఖ (బ్రాంచి ఏజెంటు) ఆయన సాయంత్రం 7—30 గంటలకు సకుటుంబంగా యింటినుంచి బయటికి వెళ్ళి రాత్రి 9 గంటలకుతిరిగి వచ్చారు.

వారు వచ్చేసరికి ఇంటి సింహద్వారం తెరిచివుంది. తలుపు పగిలిపోయి వుంది. ఇంటిలో కొంతభాగం సోదా చెయ్యబడివుంది. వస్తువులన్నీ చెల్లాచెదురుగా పడివున్నవి.

పార్వతీపురంలో స్వర్ణకారులకు బట్టల వర్తకుల సహాయం

పార్వతీపురం, ఫిబ్రవరి 11:— ఇక్కడ వృత్తి పోయిన 200 స్వర్ణకారుల కుటుంబాలకు స్థానిక బట్టల వర్తకులు శ్రీ మార్కొండ చిన్నంనాయుడు బియ్యం పంచిపెట్టారు. నగదు రూపంలో కూడా సహాయం చేశారు.

ఈ నెల 3 వ తేదీన గుంటూరులో కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ డి. సంజీవయ్య యాదవహైస్కూలు లేబరేటరీకి ప్రారంభోత్సవం చేశారు

సంగంజాగర్లమూడి హైస్కూలు కృషి

శ్రీ సంజీవయ్య ప్రభృతులప్రశంస

తెనాలి, ఫిబ్రవరి 11:— అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ డి. సంజీవయ్య సంగం జాగర్లమూడిలోని జిల్లా పరిషత్ హైస్కూలు సారస్వత సంఘ వార్షికోత్సవానికి అధ్యక్షత వహించి ఈస్కూలు సాధిస్తున్న కృషిని ప్రశంసించారు.

గుంటూరులోని క్రైస్తవ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ జె. బి. విలియమ్స్ పతాకోత్సవం చేశారు.

శ్రీ డి.సంజీవయ్యకు, రక్షణపరికరాల ఉత్పత్తి పరికరాలశాఖ మంత్రి శ్రీ కొత్త రఘురామయ్యకు గ్రామస్థుల తరపున, విద్యార్థి సంఘం తరపున సన్మానపత్రాలుసమర్పింపబడినవి. సంఘం కార్యదర్శినివేదిక చదివారు. స్కూలు కార్యక్రమాలను తెలియజేస్తూ హెడ్ మాస్టర్ శ్రీ రాజబాబయ్య నివేదిక వినిపించారు.

జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ పి. శరభాచారి ప్రసంగిస్తూ రెండుసంవత్సరాలుగా ఈస్కూలులో నూటికి నూరుమంది పరీక్షలో ఉత్తీర్ణులవుతున్నారని, విద్యార్థులకు నైతికశిక్షణ కూడా యివ్వబడుతున్నదని, ప్రతిసంవత్సరం కొత్త విషయాలు ఈ స్కూలులో ప్రవేశపెట్టబడుతున్నవని తెలియజేశారు.

ఈ స్కూలులో ప్రవేశపెట్టబడిన ''నిజాయతీ తపాలాఫీసు'' చక్కగా పనిచేయడం స్కూలులో పోయిన పెన్సిళ్ళు, కలాలు, పుస్తకాలు మొదలయిన వస్తువులు తిరిగి యిచ్చివేయడం ఈ స్కూలు విద్యార్థుల నైతిక ప్రమాణానికి నిదర్శనలన్నారు.

కవి శ్రీ కాకాని నరసింహారావు ఉత్సవానికి ప్రత్యేకంగా రచించిన పద్యాలు చదివి వినిపించారు.

శాసనసభ్యుడు శ్రీ ఎన్. వెంకటరావు ఉపాధ్యాయుల సమైక్యకృషిని, విద్యార్థుల క్రమశిక్షణను ప్రశంసించారు.

పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు మంత్రి శ్రీ రఘురామయ్యబహుమతులు వంచిపెట్టారు.

భూమితనఖా బ్యాంకులు: అప్పుల మంజూరు

నెల్లూరుజిల్లా ప్రతినిధులసభలో చర్చ

నెల్లూరు, ఫిబ్రవరి 11:—ప్రాథమికభూమి తనఖా బ్యాంకి ప్రతినిధుల జిల్లా సమావేశం యిక్కడ శుక్రవారం జరిగింది. సభకు నెల్లూరుకో ఆపరేటివుభూమి తనఖా బ్యాంకి అధ్యక్షుడు శ్రీ బి. రంగారెడ్డి అధ్యక్షత వహించారు.

ఆంధ్ర కో ఆపరేటివు కేంద్ర భూమి తనఖా బ్యాంకి (హైదరాబాద్) కార్యదర్శి శ్రీ దత్తాత్రేయులు, నిర్వాహకోద్యోగి శ్రీ ఎస్. సుబ్రహ్మణ్యం పరిపాలనాధికారి శ్రీ రామిరెడ్డి భూమితనఖా బ్యాంకిల డిప్యూటీ రిజిష్ట్రారు (విజయవాడ) సభలో పాల్గొన్నారు.

నేటి అత్యయిక పరిస్థితులలో అప్పులు ఇవ్వరాదనే తాత్కాలిక ఆంక్షవలన ఉత్పన్నమైన పరిస్థితులను గురించి సమావేశంలో చర్చలుజరిగినవి. కేంద్ర ప్రభుత్వం యేర్పాటు చేయనున్న 'రిఫైనాన్సింగ్ కార్పొరేషన్' అమలులోకి వచ్చే పర్యంతం వేచివుండాలని సమావేశం నిర్ణయించింది. ఈ కార్పొరేషన్‌నుంచి రు 5 లేక 6 కోట్లు ఆంధ్ర కో ఆపరేటివు కేంద్ర భూమి తనఖా బ్యాంకికి రానవచ్చునని, యీధనం ప్రాథమికభూమి తనఖా బ్యాంకీలకు పంచవీలగునని కూడ సభ ఆశించింది.

అప్పులు మంజూరుచేసే సందర్భంలో జరుగుతున్న ఆలస్య నివారణకు సూచనలు జరిగినవి. ఈసందర్భంలో ప్రాథమిక భూమితనఖా బ్యాంకీల సూపర్వైజర్లకు కట్టుదిట్టంగా శిక్షణ యివ్వాలని సమావేశం తీర్మానించింది. ఈ కార్యక్రమం నిమిత్తం రు 5,000—లు ఆంధ్ర కో ఆపరేటివ్ కేంద్ర భూమితనఖా బ్యాంకు మంజూరు చేసింది. (మ. వి)

డాక్టర్. వై. సూర్యనారాయణరావు సన్మానసభ

విజయవాడ, ఫిబ్రవరి 11:— ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆయుర్వేద బోర్డు అధ్యక్షులుగా ఎన్నికైన డాక్టర్ వై. సూర్యనారాయణరావు ఆంధ్రప్రదేశ్ ఆయుర్వేద మహామండలి, నిన్నసాయంత్రంనెరిదండ్ల హనుమంతరాయ గ్రంథాలయంలో సన్మానం చేసింది. సభకు పలువురు వైద్య ప్రముఖులు హాజరైనారు.

డాక్టర్ ఎం. శోభనాచలచక్రవర్తి అధ్యక్షత వహించారు. శ్రీ నార్ల వెంకటేశ్వరరావు సభను ప్రారంభించారు.

శ్రీయుతులు కిష్టా సుబ్రహ్మణ్యశాస్త్రి, కంభంమెట్టు [illegible], పుల్లాపంతుల గౌరయ్య ప్రభృతులు డాక్టర్ సూర్యనారాయణ రావును అభినందించారు.

మండలి కార్యదర్శి శ్రీ యు. ఎస్. మోహన్ సూర్యనారాయణ రావుగారికి సన్మానపత్రం సమర్పించారు.

డాక్టర్ సూర్యనారాయణరావు ఉచితరీతిని సమాధానం చెప్పారు.

డాక్టర్ అనిసెట్ట నాగభూషణం వందన సమర్పణతో సభ ముగిసింది.

మధ్యతరగతి సంసారి ఆర్థిక పతనం

అత్యయికపరిస్థితివల్ల కలుగలేదని వరంగల్ జిల్లాకలెక్టర్ అభిభాషణ

వరంగల్, ఫిబ్రవరి 11:— ఈ జిల్లాలో ధాన్యసేకరణ కార్యకలాపాలు ప్రారంభమయాయని జిల్లా కలెక్టరు శ్రీ వి. శ్రీనివాసాచారి 'ఆంధ్రప్రభ' ప్రతినిధితో అన్నారు.

వరంగల్ పట్టణంలో 5 టన్నులు, జిల్లాలో 5 టన్నులు మొత్తం 10 టన్నుల ధాన్యం సేకరింపబడగలదు.

అత్యవసరవస్తువుల ధరలు, కలపధరలు క్రమంగా పడిపోతున్నాయని కలెక్టరు అన్నారు. మిర్చి, వస్త్రాల ధరలు నిలబడివున్నాయని, బియ్యం, కందులువంటి ధాన్యాల ధరలు యింకా తగ్గలేదని కూడ ఆయన అన్నారు.

నేటి అత్యయిక పరిస్థితుల కారణంగా వరంగల్ జిల్లాలోని మధ్యతరగతి సంసారుల ఆర్థిక పరిస్థితి యేమాత్రం దెబ్బతినలేదని, శాంతి భద్రతలు సక్రమంగా వున్నాయని కూడ కలెక్టరన్నారు.

స్వర్ణకారుల పరిస్థితినిగూర్చి ప్రభుత్వానికి నివేదింపబడిందని ఆయన అన్నారు.

ఇంతవరకు ఈ జిల్లాలో రు. 16 లక్షల నగదు, రెండువేల గ్రాముల బంగారం ప్రజలు రక్షణనిధికి విరాళ మిచ్చారు. 20 మంది పౌరులు రైఫిల్ శిక్షణపొందారు. గ్రామాలలో స్వచ్ఛంద దళాలు విరివిగా పనిచేస్తున్నవి అని కూడ కలెక్టరన్నారు. (మ. వి.)

సహకార విధానం ప్రాశస్త్యం

రాగోలు శిక్షణ తరగతుల ప్రారంభోత్సవంలో వివరణ

శ్రీకాకుళం, ఫిబ్రవరి 10:— ఆమదాలవలస సమితిలోని రాగోలు గ్రామంలో సహకార సంఘాల కార్యకర్తల, పంచాయతీదార్ల శిక్షణ తరగతులను ప్రారంభిస్తూ, శ్రీకాకుళం సహకార సంఘాల డిప్యూటీ రిజిస్ట్రార్ శ్రీ ఎస్. టి. కె. సత్యనారాయణ సహకారోద్యమ చరిత్రను సమీక్షించారు. ప్రజల ఆర్థిక అభ్యున్నతికే సహకారోద్యమం ప్రారంభమైనదని, సహకార సంఘం కామధేనువువంటిదని, సంఘ నిర్వాహకులు తమ బాధ్యతలను తెలుసుకొని సక్రమ నిర్వహణచేయాలని ఉద్బోధించారు.

సమితి సహకార విస్తరణాధికారి శ్రీ రెడ్డిపంతులు ప్రసంగిస్తూ, పరపతి సౌకర్యాని సద్వినియోగం చేసుకోవాలని, పొదుపును అవలంబించా అన్నారు.

జిల్లా సహకార విద్యాప్రచారక్ శ్రీ వై. ఎస్. నరసింహారావు తరగతుల ప్రాధాన్యాన్ని వివరించి, వందనసమర్పణ గావించారు.

కార్యకర్తల తరగతులు 42 రోజులు జరుగుతవి.

భారతదేశ విజయానికి గీతాపఠన అవశ్యకత

అలమూరులో ప్రచారసభ

అలమూరు, ఫిబ్రవరి 11:—స్థానిక జనార్దనస్వామి ఆలయంలో ఆధ్యాత్మ ప్రచారకసంఘం గీతాప్రచారశాఖ ఆధ్వర్యమున గీతాప్రచారమహాసభ జరిగింది. ఈ సభకు తూర్పు గోదావరిజిల్లా జాయింటుకలెక్టరు శ్రీ యం.వి.రత్నం(ఐ.ఏ.ఎస్) అధ్యక్షత వహించారు. తూర్పు గోదావరిజిల్లా సబ్ కలెక్టరు శ్రీ సి. రామలాల్ సభాప్రారంభంగావించారు. గీతాప్రచారశాఖవారిచే భగవద్గీతలు ఉచితముగా పంచిపెట్టబడినవి.

శ్రీ నరసింహదేవర నరసింహంకు జనార్దనస్వామి ఆలయ ట్రస్టీబోర్డు రజితపాత్రబహూకరించి సన్మానించింది.

శ్రీ పురాణపండ రామమూర్తి నేటి అత్యవసర పరిస్థితిలో గీతాప్రచారావశ్యకతను గురించి వుపన్యసించారు. దేశాభ్యుదయమునకును భారతదేశ విజయమునకును గీతా పఠనము అవసరమనిసబ్ కలెక్టరు అన్నారు. గీతా ప్రచారశాఖ పదివేలు గీతా పుస్తకములు ముద్రించి ప్రజలకు అందజేసినారనియు, మరి 1,00,000 కాపీలు ముద్రింపనున్నారని, ఈ ప్రయత్నమునకు యావదాంధ్రావని తగు సహాయము జేయవలసినదిగా కూడ ఆయన అన్నారు.

అనంతరము విజయ సారధి నాట్యమండలిచే కురుక్షేత్రము ప్రదర్శింపబడినది. జనార్దనస్వామి దేవస్థానము మేనేజింగ్‌ట్రస్టీ భూపతిరాజు వెంకట జోగి జగన్నాథరాజు కృతజ్ఞతాభివందనములతో సభ ముగిసింది.

రాజ్‌భవన్ వార్తలు

హైదరాబాద్, ఫిబ్రవరి 12:— నిన్న ఉదయం గవర్నరుగారు ఆల్విన్ మెటల్‌ఫ్యాక్టరీని సందర్శించారు.

డాక్టరు అప్పారుదై గవర్నరును చూశారు.

రేడియో

గురువారం — ఫిబ్రవరి, 14
శక 1884 మాఘ 25

హైదరాబాద్ - ఎ 405.4 మీ

ఉదయం: 6—30 సుప్రభాత్, 6—35 కార్యక్రమ వివరణ, 7—00 తె. వా., 7—15 ప్రస్తుతాంశం, 7—30 దేశభక్తి పాటలు, 7—45 జాక్ కోనార్, సరోజ్ గుండాని బృందం, మాధురీఖరే, మధ్యాహ్నం: 12—30 కార్మికుల కార్యక్రమం, 1—30 లలిత్‌సంగీత్, 1—50 తె. వా., 2—00 హైదరాబాద్ బి వలె, 2—20 హైదరాబాద్ బి వలె, సాయంత్రము: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 7—0 తె. వా., 7—45 రాగం, తానం, పల్లవి (మద్రాస్‌నుండి రిలే), 8—40 విరామసంగీతము, 8—45 హసన్ మహమ్మద్, 9—15 ఢిల్లీనుండి రిలే, 9—30 అఖిలభారత రూపక కార్యక్రమము, 10—00 ఎస్. ఎ. ముహద్‌కర్: ఖయాల్,

హైదరాబాద్ - బి 89.42 మీ

మధ్యాహ్నం: 11—40 హైదరాబాద్ ఎ వలె, 12—10 వీణ: నిలయవిద్వాంసుడు, 12—30 హైదరాబాద్ ఎ వలె, 1—00 వి. జయమణి, 1—30 హైదరాబాద్ ఎ వలె. 2—00 వాతావరణ సూచన, వి. జయమణి, సాయంత్రము: 6—00 హైదరాబాద్ ఎ వలె, 6—20 గ్రామస్థుల కార్యక్రమం, 6—20 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—30మన కర్తవ్యము: ప్రసంగము, 7—45 హైదరాబాద్ ఎ వలె,

విజయవాడ - 357.1 మీ

ఉదయం: 6—30 శుభోదయం, 6—35 ప్రసార విశేషాలు, 6—45 భక్తిరంజని, 6—55 సూక్తిముక్తావళి7—0తె.వా., 7—15 నేటి విశేషం,7—30పల్లపట్ల కృష్ణమూర్తి,8—15 ఎస్. ఎస్. శ్రీనివాసన్: వేణువు, మధ్యాహ్నం: 11—30 రాష్ట్రగానము, 11—40 మాధ్యమిక పాఠశాలలకు, 12—10 భారతదేశము: వైనాథూతము. రూపకము, 1—00 పల్లపట్ల కృష్ణమూర్తి, 1—30 మణిమాల విభిన్న ప్రాంతముల సంగీతము, 1—50 తె. వా., సాయంత్రము: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయవార్తలు, 6—20 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమము, ఇదిమాదారి రూపకము, 7—45 రాగం, తానం, పల్లవి, (మద్రాస్ నుండి రిలే), 8—40 లలితసంగీతం, 9—15 ఢిల్లీనుండి రిలే, 9—30 అఖిలభారత రూపక కార్యక్రమము, ప్రాంతీయ సైనికదళం (తెలుగు) 10—00 సంగీతరూపకములనుండి పాటలు, నవశక్తి, 10—15 నవరచన: ఓగిరాల వీరరాఘవశర్మ కృతులు,

మద్రాస్ - ఎ 416.7 మీ

ఉదయం: 7—05 వాద్యసంగీతం, 7—35 ఆర్. వెంకటరామన్: వయొలిన్. మధ్యాహ్నం: 12—30 మాధ్యమిక పాఠశాలలకు, 1—0 మహిళామండలి, స్త్రీల కార్యక్రమము, 1—30 గానమంజరి, 1—50 వాతావరణ సూచన, గీతమంజరి, 2—10 ఉన్నత పాఠశాలలకు, మధ్యా సాయంత్రము: 5—30 టి. వి. సుందరేశం: నాదస్వరం, 7—30 హాహోలిమన్రం, 7—40 పాడిపయుగుహోం—పాటనేర్చుకుందాం, 8—15 గానమంజరి, 8—40వాద్య సంగీతము. 9—00 రామా, శారద, 10—00 నేదునూరి కృష్ణమూర్తి.

మద్రాస్ - బి 211.3 మీ

ఉదయం: 7—00 తె. వా., 7—15 సంగీతమంజరి, మధ్యాహ్నం: 12—0 కార్మికుల కార్యక్రమం, 12—30 మద్రాస్ ఎ వలె, 1—00 కదంబం, 1—40 గీతమంజరి, 1—50 తె. వా., 2—00 మధురగీతం, 2—10 మద్రాస్ ఎ వలె, సాయంత్రము: 7—00 తె. వా., 7—15 ఆకాశవాణి రికార్డులు, 7—45 రాగం, తానం, పల్లవి: ద్వారం వెంకటస్వామి నాయుడు: వయొలిన్, ద్వారం మంగతాయారు: వయొలిన్, మద్రాస్ ఎ కణ్ణన్: మృదంగం, 8—30 శ్రోతలు కోరిన పాటలు, 9—30 అఖిలభారత రూపక కార్యక్రమము. ప్రాంతీయ సైనికదళం, (తెలుగు), 10—00 మద్రాస్ ఎ వలె.

విజయేశ్వరస్వామి ఆలయోద్ధరణ

ఫిబ్రవరి 15 వ తేదీని

విజయవాడ, ఫిబ్రవరి 11:— శ్రీ గంగాపార్వతీ సమేత విజయేశ్వరస్వామి సన్నిధిని త్రిపీఠ, ధ్వజస్తంభ శ్రీ విఘ్నేశ్వర బాలసుబ్రహ్మణ్య ఉత్సవ విగ్రహాదిక ప్రతిష్ఠలు లోగడ అనుకున్నట్లు ఫిబ్రవరి 21 వ తారీఖున గాక ఈ నెల 15 వ తారీఖునే స్వాతినక్షత్ర యుక్త కుంభలగ్నమందు ఉదయం గం. 6—30 నిమిషములనుండి గం. 7—30 నిమిషములవరకు జరుగుతవి.

వైద్యవిజ్ఞానశాస్త్ర అకాడమీ విశాఖపట్నంశాఖ సమావేశం

విశాఖపట్నం, ఫిబ్రవరి 11:— వైద్యవిజ్ఞాన శాస్త్ర అకాడమీ విశాఖపట్నం శాఖ సమావేశం, ఆంధ్రమెడికల్ కళాశాల ప్రిన్సిపాల్, డాక్టర్ పి. నరసింహారావు అధ్యక్షతన జరిగింది.

అకాడమీ సమావేశాలు ఇకముందు ప్రతినెలా మొదటి శనివారం, మూడవ శనివారం జరుగుతాయని అధ్యక్షుడు డాక్టర్ నరసింహారావు అన్నారు.

వైద్య చికిత్సా విధానాలకు సంబంధించిన విషయాలపై డాక్టర్లు జఫకర్‌ఖాన్, శ్రీనివాసులు రెడ్డి, బాలపరమేశ్వరరావు ప్రభృతులు ప్రసంగించారు.

డాక్టర్ పిచ్చయ్య అభివందనలు తెలిపారు.

హైదరాబాద్‌లో ఈద్-మిలాప్

హైదరాబాద్, ఫిబ్రవరి 12:—రంజాన్ పండుగ రోజున సింధ్ కాంగ్రెసు కార్య కర్తలు 'ఈద్—మిలాప్' ఉత్సవం జరపాలని నిర్ణయించారు. ఆరోజున బహిరంగసభ జరుగుతుంది. రెండు మతాలకూ చెందిన ప్రముఖులు, జాతీయ సమైక్యతపై ప్రసంగిస్తారు.











చీరాల సహకార నూలు మిల్లులు

చీరాల సహకార నూలుమిల్లుల ప్రారంభోత్సవం

చేనేత పరిశ్రమ- నూలు మిల్లులు

డా. ఎం.ఎస్. లక్ష్మీనరసయ్య
ఆంధ్రప్రదేశ్ పరిశ్రమల శాఖామంత్రి

చేనేత పరిశ్రమ దేశంలో ప్రధానమైన కుటీర పరిశ్రమ. చేనేత వస్త్రాలు, దేశంలోను, విదేశాంతరములలోను, ఖ్యాతిని, అంతేకాక, పేరుపొందినవి. నిపుణులకు మంచి మార్కెట్టు లభించాయి. కాని మిల్లు పరిశ్రమ అభివృద్ధి చెందిన తరువాత చేనేత పరిశ్రమ అనేక చిక్కులను ఎదుర్కొనవలసి వచ్చింది. కొంతకాలం నూలు కొరత వల్లను, కొంతకాలం చేనేత గుడ్డకు మార్కెట్టులో మాంద్యం ఏర్పడటం వల్లను పరిశ్రమకు తీవ్ర పరిస్థితి ఏర్పడింది. అయినా ఇన్ని కష్టాలను అధిగమించి పరిశ్రమ సజీవంగా వుండటాన్నిబట్టి, ఇప్పుల పరిశ్రమపై ప్రసరిస్తున్న దాని ప్రభావాన్నిబట్టి, పరిశ్రమ ఎంత పటిష్టమైనదో, అంతకంతకు మారిపోతున్న పరిస్థితులకు అనుగుణంగా అది వివిధంగా సర్దుబాటు చేసుకొనగలదో తేటతెల్లమవుతున్నది. చేనేత పరిశ్రమ జాతీయ ఆర్థిక వ్యవస్థలో ప్రముఖ పాత్ర వహిస్తున్న దనటానికి ఎట్టి సందేహంలేదు. అనేక వేలది మందికి అది జీవనోపాధిని కల్పిస్తున్నది.



డా. ఎం. ఎస్. లక్ష్మీనరసయ్య

చేనేత పరిశ్రమ అభివృద్ధి పొందుతున్న ప్రధాన రాష్ట్రములలో ఆంధ్రప్రదేశ్ ఒకటి. ఈ స్టేటులో సుమారు 4, 5 లక్షల మగ్గాలున్నవి. అనగా దేశంలోవున్న మొత్తం మగ్గాలలో సుమారు 14 వంతులు ఆంధ్రప్రదేశ్‌లో పనిచేస్తున్నవి. పరిశ్రమ దాదాపు అన్ని జిల్లాలలోను, అన్ని గ్రామీణ ప్రాంతాలలోను కొనసాగుతున్నది.

ఈ పరిశ్రమ ఎదుర్కొనవలసిన అనేక సమస్యలలో ముఖ్యమైనది నూలు సప్లయి. అంతే మిల్లులలోనుంచి భారీ ప్రమాణంలో మొత్తంగా నూలును అపెక్సు సొసైటీలు కొని, సరసమైన ధరలకు ప్రాథమిక చేనేత సహకార సంఘాలకు సప్లయి చేస్తున్న వనుకోండి. అయినా నూలుకు అపెక్సు సొసైటీలు వాయింటు స్పాటు మిల్లులమీద ఆధారపడవలసి వస్తున్నది. సరసమైన ధరలకు కావలసిన నంబరులలో ప్రమాణములలో నూలు దొరకడం కష్టసాధ్యంగా ఉన్నది. ఈ చిక్కును తొలగించడానికి వీవర్సు సొసైటీ ప్రతినిధుల యాజమాన్యం క్రింద సహకార నూలు మిల్లులను స్థాపించడం ఒక సూత్రమును ఉద్దేశించబడింది. సహకార పద్ధతిలో మొదటి నూలుమిల్లు ఆంధ్రప్రదేశ్, గుంతకల్లులో, అపెక్సు వీవర్సు కో ఆపరేటివ్

(తరువాయి 7 వ పేజీలో)



నేడు మిల్లులను ప్రారంభోత్సవం చేస్తున్న డా. ఎన్. సంజీవ రెడ్డి

చీరాల సహకార నూలు మిల్లు

శ్రీ జి. చంద్రశేఖరం, ఎం. ఏ.
కో ఆపరేటివు సొసైటీస్ రిజిస్ట్రార్, ఆంధ్రప్రదేశ్

ఈ దేశంలో గుంతకల్లులోవున్న ఆంధ్ర హాండ్‌లూం వీవర్సు మొట్టమొదటి సహకారనూలు మిల్లును స్థాపించిన ఘనతను సంపాదించారు. దేశంలో అది అట్టి మిల్లులలో మొట్టమొదటిది. రెండవ ప్రపంచ యుద్ధం తరువాత ఏర్పడిన నూలుకొరత సవాలును స్వీకరించి, సహకార రంగంలోని హాండ్‌లూం వీవర్సు తమ స్వంత నూలుమిల్లులను స్థాపించడానికి సాహసోపేతమైన కృషిచేశారు. ప్రారంభంలోనే 12,000 కదుళ్లతో గుంతకల్లు మిల్లు నెలకొల్పడానికి, మూలధనం రు. 36 లక్షలు యావత్తు ప్రాథమిక, అపెక్సు వీవర్సు కో ఆపరేటివ్ సొసైటీలు భరించినవి. తరువాత హైదరాబాదులో నేతా కో ఆపరేటివ్ స్పిన్నింగు మిల్సు లిమిటెడ్, చీరాలలో, చీరాల కో ఆపరేటివ్ స్పిన్నింగ్‌మిల్సు లిమిటెడ్ రిజిస్టరు చేయబడినవి.

శ్రీ జి. చంద్రశేఖరం, ఎం.ఏ.

చీరాల సహకార నూలు మిల్లులో 40 అంతకుపై నంబర్లలో సన్నరకం నూలును తయారు చేయడానికి ఏర్పాటు చేయబడింది. చీరాల ప్రాంతంలో సన్నరకం నూలుకు మంచి గిరాకి వున్నది. అది ఈ స్టేటులో పెద్ద హాండ్‌లూం వీవింగు సెంటరు. ఇప్పటివరకు, ఈ నూలులో విశేష భాగం మద్రాసు స్టేటులోని మిల్లులలో నుంచి సేకరింపబడుతున్నది.

(తరువాయి 7 వ పేజీలో)

ప్రగడ కోటయ్య

చీరాల నూలు మిల్లు

శ్రీ పి. కమలాకరరావు
డిప్యూటి రిజిష్ట్రారు, జనరల్ మేనేజరు

చీరాలలో, చీరాల కో ఆపరేటివ్ స్పిన్నింగ్‌మిల్సు లిమిటెడ్ ప్రారంభించబడటంతో, యిదివరకు తమకు కావలసిన సన్నరకం నూలు సేకరణలో ఆంధ్రప్రదేశ్‌లో సహకార సంస్థల హాండ్‌లూం వీవర్సు చాలాకాలంనుంచి ఎదుర్కొంటున్న చిక్కులు తొలగిపోగలవని ఆశింపవచ్చును. చీరాల కో ఆపరేటివ్ స్పిన్నింగ్‌మిల్సు లిమిటెడ్, కో ఆపరేటివ్ సొసైటీగా 1—12—57 తేదీన రూపొందింపబడి, రిజిస్టరయి, 6—2—58 తేదీన అప్పటి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రివిన్యూశాఖా మంత్రి స్వర్గీయ శ్రీ కళా వెంకటరావుచే ప్రారంభోత్సవం జరుపబడింది.

మన ప్రియ ప్రధానమంత్రి శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ తన పవిత్ర హస్తములతో మిల్లు బిల్డింగులకు 13—10—59 తేదీన శంకుస్థాపన చేశారు.

మిల్లు బిల్డింగుల నిర్మాణం పనులు 1960 జూన్‌లో పూనుకొనబడినవి. కాని 1961 లో 8 నెలలవరకు సిమెంటు సప్లయి కొరతవల్ల పనులు నిలిచిపోయినవి. కావలసిన సిమెంటుకు కోటా సర్టిఫికెట్లు జారీచేసి బిల్డింగులు పూర్తిగా నిర్మింపగలగడానికి స్టేట్ ప్రభుత్వం సహాయపడింది. బిల్డింగులకు అయిన మొత్తం ఖర్చు రు. 8,20,000—

మిల్లు మేనేజిమెంటు బోర్డులో సభ్యులుగా దిగువ తెలిపినవారు నామినేటు చేయబడి యింతవరకు తమ పదవులలో వుంటున్నారు.

1. శ్రీ ప్రగడ కోటయ్య, చైర్మన్.
2. శ్రీ ఎ. వీరభద్రరావు, వైస్ చైర్మన్.
3. శ్రీ ఆర్. జనార్ధనరావు.
4. శ్రీ బుస్సు కుమారస్వామి.

(మిగతా 7 వ పేజీలో)



శ్రీ పి. కమలాకరరావు

మా సోదర సంస్థ

చీరాల కోఆపరేటివు స్పిన్నింగ్ మిల్సు లిమిటెడ్, చీరాల

ప్రారంభోత్సవ సందర్భమున మా హృదయపూర్వక అభినందనలను అందజేస్తున్నాము.

★

ఆంధ్ర కోఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్సు లి.

గుంతకల్లు (ఏ. పి.)

***Telegrams:* "COOPMILLS"** ***Phone:* 34**

సహకార పద్ధతిపై ఆంధ్రప్రదేశ్‌లోని వీవర్స్ కోఆపరేటివ్ సొసైటీలచే వారి సభ్యుల ప్రయోజనం నిమిత్తం నెలకొల్పబడిన మొట్టమొదటి స్పిన్నింగ్ మిల్సు.

అమర్చబడిన కదుళ్లు: 19,928

తయారు చేయబడు శ్రేష్ఠమైన కాటన్ నూలు
10, 20, 26, 30, 32, 36 నంబర్లు

ఇనుమర్తి వీరభద్రరావు, చైర్మన్.

ఎం. కే. రా[illegible]రావు, జనరల్ మేనేజర్.

చీరాల కో ఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్సు లిమిటెడ్,
చీరాల
13-2-63 తేదీన
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి
డాక్టర్ ఎన్. సంజీవరెడ్డిచే
ప్రారంభోత్సవం జరుపబడు సందర్భమున
మిల్సుకు శుభ సౌభాగ్యములు కోరుతూ హృదయపూర్వక అభినందనలు, శుభాకాంక్షలు అందజేస్తున్నాము.

★

మోరి వీవర్సు కో ఆపరేటివ ప్రొడక్షన్ అండ్ సేల్ సొసైటీ లిమిటెడ్, మోరి
(తూర్పు గోదావరి జిల్లా)
అతి సన్నని ధోవతులు, కండువాలకు, దేశంలో పేరుపొందినవి. రాష్ట్రపతి బహుమతిని కూడ పొందిన సహకార సంస్థ.

చీరాల కోఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్సు లిమిటెడ్,
చీరాల
13-2-63 తేదీన
ఆంధ్ర ప్రదేశ్ పరిశ్రమల శాఖామంత్రి
డాక్టర్ ఎం. ఎస్. లక్ష్మీనరసయ్య అధ్యక్షతక్రింద
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి
డా. ఎన్. సంజీవరెడ్డిచే
ప్రారంభోత్సవం జరుపబడు సందర్భమున
మా హృదయపూర్వక అభినందనలు శుభాకాంక్షలు అందజేస్తున్నాము.

★

సోల్ డిస్ట్రిబ్యూటర్లు:
ఆంధ్ర హాండ్‌లూం వీవర్సు కోఆపరేటివు సొసైటీ లిమిటెడ్.
విజయవాడ-2.
అన్ని రకాల కోఆప్ వస్త్రములు స్టేటు అంతటనూ, మద్రాసు, బెంగుళూరు, కలకత్తాలోనుగల మా సెల్లింగ్ యూనిట్లవద్ద లభించును.
1963 ఫిబ్రవరి 17 నుంచి 23 వరకు ప్రత్యేక రిబేటు యివ్వబడును.

చీరాల కో ఆపరేటివు స్పిన్నింగ్ మిల్సు లిమిటెడ్, చీరాల
13-2-63 తేదీన
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి
డాక్టర్ ఎన్. సంజీవరెడ్డిచే
ప్రారంభోత్సవం జరుపబడు సందర్భమున
మిల్సుకు శుభ సౌభాగ్యములు కోరుతూ మా హృదయపూర్వక అభినందనలు, శుభాకాంక్షలు అందజేస్తున్నాము,
★
స్టోన్‌హౌస్‌పేట వీవర్సు కో ఆపరేటివ్ ప్రొడక్షన్ అండ్ సేల్ సొసైటీ లిమిటెడ్,
స్టోన్‌హౌస్‌పేట, నెల్లూరు.

సహకార నూలు మిల్లులు

శ్రీ సి. జోసెఫ్‌రెడ్డి, బి.ఏ.బి.ఎల్. హాండ్‌లూమ్సు డైరెక్టరు, ఆంధ్రప్రదేశ్

చేనేత పరిశ్రమకు కావలసిన ముఖ్యమైన ముడిసరుకు నూలు. నూలు సప్లయికి జాయింట్ స్టాకు మిల్సుమీద చేనేత పరిశ్రమ ఆధారపడ వలసివస్తున్నందున, పరిశ్రమకు చిక్కులు ఏర్పడుతున్నవి. అందువల్ల దేశంలో సహకార పద్ధతిపై నూలు మిల్లులు సంస్థాపించడం కంటె గత్యంతరంలేదు. ఆంధ్ర ఏరియాలోని ప్రాథమిక చేనేత సహకార సంఘాలు ఆపెక్సు

శ్రీ సి. జోసెఫ్‌రెడ్డి, బి. ఏ. బి. ఎల్.

వీవర్సు కో ఆపరేటివు సొసైటీ కలిసి, గుంతకల్లులో సహకార పద్ధతి మీద ఒక మిల్లును నెలకొల్పినవి. షేరు మూలధనం రు. 36లక్షల వరకు ఆపెక్సు సొసైటీ చేతను, ప్రాథమిక చేనేత సహకార సంఘములచేతను చెల్లింపబడింది. మిల్లు నెలకొల్పబడినప్పుడు, మెషినరీ దిగుమతి డ్యూటీ నిమిత్తం సప్సిడీకి తప్ప గవర్నమెంటు నుంచి ఎట్టి సహాయం కోరబడలేదు.

చీరాల నూలు మిల్లులో మధ్యరకం, సన్నరకం నూలు ఉత్పత్తి చేయబడుతుంది. దానికి ప్రాథమిక చేనేత సహకార సంఘాలు ఆంధ్ర హాండ్‌లూం వీవర్సు కో ఆపరేటివు సొసైటీ, ఆంధ్ర కో ఆపరేటివు స్పిన్నింగ్ మిల్సు, ఇంకను కొందరు ఇతర వ్యక్తులు సభ్యులై వున్నారు.

చేనేత పరిశ్రమకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమైన స్థానం. అందువల్ల నూలు సప్లయికి యింకను అనేక మిల్లులు స్థాపించడం ఎంతో అవసరం. స్టేటులో నూలు ఉత్పత్తి పెంచడానికి కనీసం యింకను 6 నూలు మిల్లులైన నెలకొల్పబడవలసి వున్నది.

సిబ్బంది

మిల్లు సమర్థంగా నడవడానికి అనుభవం గల సాంకేతిక ఉద్యోగులు కావలసి ఉన్నారు. ఒక క్వాలిటీ కంట్రోలు ఆఫీసరు, ఒక కాస్టు అకౌంటెంటు మిల్లుకు చాలా అవసరం. వీరు కాక, మిల్లు అంతటిమీద అజమాయిషీ చేయడానికి ఒక జనరల్ మేనేజరు కావలెను. ఆయన కో ఆపరేటివు డిపార్టుమెంటులో ఒక ఆఫీసరై ఉండవలెను. మిల్లులో పనిచేసేవారు చేనేత పనివారికి సంబంధించిన వారుగా ఉండవసరం లేదు. ఇతర కార్మిక వర్గములనుండి కూడ పనివారిని తీసుకొనవచ్చును.

ఇతర అయిటములు

తగినన్ని మిల్లులు నెలకొల్పబడిన యెడల, ఒక కామన్ వర్కుషాపు ఏర్పాటు చేయబడవచ్చును. అందు అవసరమైన పరికరాలు తయారు చేయబడి మిల్లులకు సప్లయి చేయబడుతుంటాయి.

చేనేత పరిశ్రమ...

(6 వ పేజీ తరువాయి)

సొసైటీ, ప్రాథమిక చేనేత సహకార సంఘాల సంయుక్త కృషిమీద నెలకొల్పబడింది. అవి షేరు మూలధనంక్రింద రు. 36 లక్షలు ఇచ్చినవి. ఈ మిల్లు మొట్ట మొదట 11,000 కదుళ్లతో పని ప్రారంభించింది. ఇప్పుడు కదుళ్లు 20,000 వరకు హెచ్చింపబడ్డాయి. దానితో ఉత్పత్తి నెంకు 20, 26 నంబరు నూలు సుమారు 1000 బేళ్ల వరకు పెరిగింది. రెండవ మిల్లు నేతా కో ఆపరేటివు స్పిన్నింగుమిల్సు, హైదరాబాదులో స్థాపింపబడినవి. ఇవి ఉత్పత్తి ప్రారంభించినవి.

అయితే వీవర్సు సొసైటీలకు, మధ్యరకం, సన్నరకం నంబర్ల నూలు కావలసి ఉన్నది. ఈ సందర్భంలో అట్టి నూలును తయారు చేసేందుకు చీరాలలో ఒక మిల్లును స్థాపించడం అవసరమని భావింపబడింది. గవర్నమెంటు ఈ మిల్లుకు యింతవరకు రు. 9.5 లక్షల షేరు మూలధనం పెట్టుబడి పెట్టింది. శ్రీ ప్రగడకోటయ్య నిరంతర కృషివల్లను, ఆయన సహచరుల సహాయ సహకారముల చేతను, బిల్డింగ్సు నిర్మాణం, యంత్రములు వగైరా సేకరణ, మొదలైన కార్యక్రమం పూర్తి అయి, మిల్లు ఉత్పత్తికి ప్రారంభించింది.

అయినప్పటికీ, ఈ నూలు మిల్లులలో తయారయ్యే ఉత్పత్తి, స్టేటులోని వీవర్సుసొసైటీలకు కావలసిన అవసరములను తీర్చలేదు. అందువల్ల యింకను ఎక్కువ నూలు మిల్లులను సహకార పద్ధతిమీద నెలకొల్పడం ఎంతో అవసరం. కనీసము యింకను 6 కో ఆపరేటివు నూలు మిల్లులైనా స్థాపింపవలసి ఉన్నది. ఈ పథకం రూపొందే పక్షంలో, స్టేటులోని చేనేత పనివారు కూడ షేరు మూలధనానికి తమ శక్తికొలది పాలుపడగలరు. ఇంకను ప్రత్తి ఉత్పత్తిదారులు, చేనేత పనివారు మొదలైన వారు కూడ తమకు చేతనైనంత సహాయం చేయుగలరు. తరువాత ప్రభుత్వ సహాయంకూడ పొంది, స్కీమును అమలుపరచవచ్చును. ఈ విషయంలో చేనేత పరిశ్రమ ప్రతినిధులు తగిన పట్టుదల, శక్త్యుత్సాహములు ప్రదర్శింపవలసి ఉన్నది. సహకార పద్ధతిలో యింకను 6 నూలు మిల్లులను నెలకొల్పడం అచరణ సాధ్యమైన కార్యమని భావిస్తున్నాను.

చీరాల నూలు మిల్లు

(6 వ పేజీ తరువాయి)

5. శ్రీ వార్సి రాఘవయ్య.
6. శ్రీ అన్నెల కోటయ్య.
7. శ్రీ పి. ఏ. ప్రసాదరావు.
8. శ్రీ సీరి శ్రీనివాసులుచెట్టి.
9. శ్రీ డి. రమాకాంతరావు ఎం.ఏ.,ఎం.ఎల్.సి.
10. శ్రీ ఎస్. నారాయణప్ప.
11. శ్రీ గ్రంధి వీరరాఘవులు.
12. శ్రీ కుందా రామయ్య ఎం. ఎల్. సి.
13. శ్రీ ఆర్. హరిప్రసాదరావు బి.ఏ.,బి.ఎల్.
14. కో ఆపరేటివ్ సొసైటీస్ రిజిస్ట్రారు, ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్.
15. డైరెక్టర్ ఆఫ్ హాండ్‌లూమ్సు, ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్.
16. ఫైనాన్షియల్ అడ్వయిజరు (ఇండస్ట్రీస్) ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్, హైద్రాబాద్.
17. ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్ నామినీ, హైదరాబాద్.

ఇంతవరకు మిల్లుల స్థాపన నిమిత్తం దిగువ అయిటములకు మూలధనం ఖర్చు చేయబడింది.

1. మిల్సు బిల్డింగులు	రు. 8,20,000
2. ప్లాంటు, మెషినరీ	రు. 20,50,000
3. హ్యూమిడిఫికేషన్	రు. 1,15,000
4. ఎలెక్ట్రిఫికేషన్, పవర్ స్టేషన్, పవర్‌వైరింగ్ లైటింగు.	రు. 2,65,000
మొత్తం	రు. 32,50,000

చీరాల సహకార నూలుమిల్లు

(6 వ పేజీ తరువాయి)

చీరాల కో ఆపరేటివు స్పిన్నింగ్ మిల్సు ఛైర్మన్ శ్రీ ప్రగడ కోటయ్య చేస్తున్న అవిరళ కృషి ఎంతయూ ప్రశంసనీయము. ఈ మిల్లు రిజిస్టరు చేయడానికేకాక, ఉత్పత్తిని ప్రారంభించడానికి యీ మిల్లును యీ స్థితికి తీసుకు రావడానికి కూడ ఆయన శ్రద్ధాసక్తుల ఫలితమే అని చెప్పడానికి ఏమాత్రం సందేహంలేదు. షేరు మూలధనం వసూళ్లలో కానీయండి, గవర్నమెంటు గ్యారంటీమీద స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్‌నుంచి రు. 10 లక్షలు రుణం సేకరింపగలగడంలో కానీయండి శ్రీ కోటయ్య పడిన శ్రమ వర్ణనాతీతము. ఆయన సకాలంలో ప్రయత్నించడంవల్లనే ఈ మిల్లుకు లైసెన్సు, కదుళ్లకు అలాటుమెంటు లభించినవి. 99 సంవత్సరాల దీర్ఘకాలం లీజుమీద లాంఛనంగా ఎకరం 1 కి రు. 1—అద్దెకు, 115 ఎకరాల భూమిని స్టేటు గవర్నమెంటు నుంచి మిల్సుకు సంపాదించడం, మిల్లు బిల్డింగులను అతి శీఘ్రకాలంలో నిర్మించడం, అభ్యమైన రు. 33 లక్షల మూలధనానికి అవసరమైన యంత్రములను తెప్పించడం, ఈ ప్రాజెక్టును పట్టుబట్టి సఫలప్రదంగా నిర్వహించడం, శ్రీ కోటయ్య శక్త్యుత్సాహములకు, దూరదృష్టికి కార్యదక్షతకు ప్రత్యక్ష నిదర్శనములు. ఇంతే కాకుండ, హాండ్‌లూం వీవర్సు సహాయార్థం, తన సహచరులు వరుసగా విజయవాడ ఆంధ్ర హాండ్‌లూం వీవర్సు కో ఆపరేటివు సొసైటీ లిమిటెడ్ ప్రెసిడెంట్లు అయిన సర్వశ్రీ డి. రమాకాంతరావు, ఐ. వీరభద్రరావు, కే. బసవరాజు, ఆర్. జగన్నాధరావు మొదలైన అతిరథుల, మహారథుల హృదయపూర్వక సహకార సహాయములను కూడ పొందగలిగినందుకు శ్రీ కోటయ్యను నేను అభినందిస్తున్నాను.

ఉత్తమశ్రేణికాఫీవిత్తనములసేకరణ,నైపుణ్యంతోమేలువిత్తనాలమేళవింపు
ఉత్పత్తికాలంలో నిరంతరంప్రతిఘట్టంలోజాగరూకత,పొడరుచేయుపద్ధతిలో
శాస్త్రీయతవలన శ్రేష్ఠతలో ఆంధ్రా కాఫీది అగ్రస్థానం.

అనుదినజీవితంలో అసంఖ్యాకులకు
ఆనందప్రదాయిని
ఆంధ్రా కాఫీ
ఎల్లప్పుడు కొనండి.
ఆంధ్రా కాఫీ యిండస్ట్రీ,
హెడ్డాఫీసు:-బ్రాడీపేట గుంటూరు.
బ్రాంచిలు:-బ్రాడీపేట,పట్నంబజారు(గుంటూరు)బాపట్ల,నర్సరావుపేట,సత్తెనపల్లి,హైదరాబాదు.

ఆంధ్ర చేనేత సహకార సంఘము

మాజీ అధ్యక్షులు శ్రీ కాశిన బసవరాజు

మిల్లుల పోటీ ఫలితంగా చితికిపోయిన చేనేత పరిశ్రమను సహకార పద్ధతులపై పునరుద్ధరించుటకై గత 10సంవత్సరాలనుండి ఇండియా ప్రభుత్వం అమలు పరుస్తున్న పథకాలలో ముఖ్యమైనది చేనేత సహకార సంఘాలు తయారు చేస్తున్న బట్టల విడుదలను ప్రోత్సహించుటకని బట్టల అమ్మకముపై వినియోగదారులకు ముదరా ఇవ్వడము. ఈ విధంగా గత 10 సంవత్సరాలలోను ఆంధ్రప్రదేశ్‌లో ముదరాగా యిచ్చిన

శ్రీ కాశిన బసవరాజు

మొత్తము 3½ కోట్లవరకు వుంటుంది. ఇందువల్లనే చేనేత సహకార సంఘాలు తాత్కాలికంగా బట్టలను విడుదల చేసికొనగలిగినప్పటికి చేనేత పరిశ్రమోద్ధరణకు శాశ్వతంగా జరిగిన ప్రయోజనం లేదు. ప్రభుత్వం వెచ్చించేసొమ్ము చేనేత పరిశ్రమకు శాశ్వత ప్రయోజనాన్ని కలిగించ కలగాలి. చేనేత పారిశ్రామికులు మొదటినుండి యీవిషయమై చెప్పుకొంటూనేవున్నారు.

చేనేత సహకార సంఘాలు సంతృప్తికరంగా సాగటానికి కావలసిన నూలు సమయములో న్యాయమైన ధరలకు అందాలి. ప్రయివేటు మిల్లులపై ఆధారపడి వున్నంతకాలం చేనేత పరిశ్రమకు న్యాయం జరగదు. అందుకనే స్వంతంగా చేనేత పారిశ్రామికులు నూలు మిల్లులను స్థాపించుకోవడానికి పూనుకొన్నారు. ఇప్పుడు పని ప్రారంభిస్తున్న చీరాల మిల్లుతో కలుపుకొని, ఆంధ్రలో యేర్పడిన సహకార నూలుమిల్లులు మూడు మాత్రమే. చేనేతబట్టల అమ్మకముపై యిస్తున్న ముదరా మొత్తమును సహకార నూలు మిల్లుల స్థాపనకు కేటాయించి వున్నట్లయితే చేనేత పారిశ్రామికులు నామ మాత్రపు వాటాధనాన్ని చెల్లించివుండినప్పటికి సంవత్సరానికొక మిల్లు చొప్పున యిప్పటికి పది సహకార నూలు మిల్లులు యేర్పడి వుండేవి. ఈ మిల్లులవల్ల చేనేతపరిశ్రమకు స్థిరమైన సహాయం జరిగి వుండేది.

చేనేత సహకార సంఘాలకు నూలు అందిన తర్వాత, బట్టల ఉత్పత్తి విడుదల కార్యక్రమమునకు చాలినంత పెట్టుబడిధనం కావాలి. ఈ పెట్టుబడిధనం అమరక చేనేత సహకారసంఘాలలో 3 లక్షల చేనేత పారిశ్రామికులు చేరి వున్నప్పటికి, పనిచేస్తున్న వారి సంఖ్య ఒక లక్షకు లోపుగనే వుంది.

సహకార సంఘాలలోచేరి, పనిచేస్తున్న చేనేత పారిశ్రామికులు సంపాదించిన ప్రతి రూపాయి మజూరికి ఒక అణా చొప్పున పొదుపునిధిక్రింద జమకట్టుచున్నారు. ఈ పొదుపు నిధిని ప్రావిడెంటు ఫండుగా మార్చి, చేనేత పారిశ్రామికుడు యిచ్చే ప్రతి అణాకు, ప్రభుత్వం సెస్సునిధి నుండి ఒక అణా కలిపిన యెడల, చేనేత పారిశ్రామికులకు నికరమైన ఆర్థిక సహాయం జరుగుతుంది. ఈ ప్రావిడెంటుఫండు సౌకర్యముకల్పించటానికి ప్రభుత్వం తమ వాటాగా యివ్వవలసింది సంవత్సరానికి 7, 8 లక్షల రూపాయలుమాత్రమే.

చైనా దాడితో యేర్పడిన అత్యయిక పరిస్థితుల ఫలితంగా సాలుకు చేనేత పరిశ్రమాభివృద్ధి క్రింద ఖర్చు పెట్టవలసింది రు. 108 లక్షలు అయినప్పటికి మన ప్రభుత్వం బడ్జెట్టులో కేటాయించింది రు. 57 లక్షలు మాత్రమేనని తెలుస్తున్నది. ఈ మొత్తంలో 35—40 లక్షలు చేనేత బట్టల అమ్మకంపై ముదరాక్రింద వెచ్చించుటకంటే చేనేత పరిశ్రమకు శాశ్వత ప్రయోజనం కల్పించగలిగిన చేనేత పారిశ్రామికుల సహకార కేంద్ర బ్యాంకు, నూలుమిల్లుల నిర్మాణమునకు ప్రావిడెంటు ఫండు సౌకర్యము కల్పించటానికి వెచ్చించడము ఉత్తమము.

చీరాల కో ఆపరేటివు స్పిన్నింగ్ మిల్సు లిమిటెడ్, చీరాల
13-2-63 తేదీ
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి
డాక్టర్ ఎన్. సంజీవరెడ్డిచే
ప్రారంభోత్సవం జరుపబడు సందర్భమున
మిల్సుకు శుభ సౌభాగ్యములు కోరుతూ మా హృదయపూర్వక అభినందనలు, శుభాకాంక్షలు అందజేస్తున్నాము.
★
ఘంటసాల జ్ఞానోదయ వీవర్సు కో-ఆపరేటివు ప్రొడక్షన్ అండ్ సేల్ సొసైటీ లిమిటెడ్., ఘంటసాల
సౌఖ్యమైన పక్కారంగు చీరెలకు, ముతక, సన్నరకాల ధోవతులకు పేరుపొందినవి.

చీరాల కో ఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్సు లిమిటెడ్, చీరాలకు
మిల్లుల ప్రారంభోత్సవ సందర్భమున
మా హృదయపూర్వక అభినందనలను,
శుభాకాంక్షలను అందజేస్తున్నాము.
★
టెక్స్‌టూల్ కంపెనీ లిమిటెడ్,
గణపతి పోస్టు,
కోయంబత్తూరు-6.
స్పిన్నింగ్‌మిల్ అన్ని రకాల యంత్రములు తయారుచేయువారు

చీరాల కో ఆపరేటివు స్పిన్నింగ్ మిల్సు లిమిటెడ్, చీరాల
13-2-63 తేదీన
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి
డాక్టర్ ఎన్. సంజీవరెడ్డిచే
ప్రారంభోత్సవం జరుపబడు సందర్భమున
మిల్సుకు శుభ సౌభాగ్యములను కోరుతూ
మా అభినందనలు, శుభాకాంక్షలు అందజేస్తున్నాము.
★
నిడుబ్రోలు వీవర్సు కో ఆపరేటివు ప్రొడక్షన్ అండ్ సేల్ సొసైటీ లిమిటెడ్,
నిడుబ్రోలు (గుంటూరు జిల్లా)

చీరాల కో ఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్సు లిమిటెడ్, చీరాల
13-2-63 తేదీన
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి
డా. ఎన్. సంజీవరెడ్డిచే
ప్రారంభోత్సవం జరుపబడు సందర్భమున
మిల్సుకు శుభ సౌభాగ్యములు కోరుతూ
మా హృదయపూర్వక అభినందనలు
శుభాకాంక్షలు అందజేస్తున్నాము.
★
ఏలూరు వీవర్సు కో ఆపరేటివ్ ప్రొడక్షన్ అండ్ సేల్ సొసైటీ లిమిటెడ్, ఏలూరు
(ప. గో. జిల్లా)

చీరాల కో ఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్సు లిమిటెడ్,
ప్రారంభ దినోత్సవ సందర్భమున
మా హృదయపూర్వక శుభాకాంక్షలు

KEL
జంట సైడుల రీలింగు మెషిన్లు
చీరాల కో ఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్సు లిమిటెడ్‌కు మేము జంటసైడుల రీలింగ్ మెషిన్లు సప్లయిచేసి ఉన్నాము.
తయారుచేసినవారు:
కస్తూరి యింజనీర్స్ లిమిటెడ్
218 అవనాశిరోడ్డు, కోయంబత్తూరు.



డీలర్స్: ఫొనిక్సు సిండికేట్, గాన్నెంటుపేట, విజయవాడ.
ఫోన్: ఆఫీసు: 173 నివాసము: 367.

1,500 మందికి అన్నదానం

రాజమండ్రిలో అమరవీరుల సంస్మరణోత్సవం

రాజమండ్రి, ఫిబ్రవరి 10:— గవర్నమెంటు ట్రైనింగ్ కళాశాల దీర్ఘకాలిక, స్వల్పకాలిక బి. ఇడి. విద్యార్థులు శ్రీ కె. నరసింహరాజు (సోషల్ సర్వీసు లీగ్ ఉపాధ్యక్షుడు) ఆధ్వర్యాన వీరసంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని సుమారు పదిహేనువందలమందికి అన్నదానం చేశారు. సుమారు నలభై కొత్త చేనేత చీరలు స్త్రీలకు పంచిపెట్టారు. తొంభై కొత్త గౌనులు అనాధబాలికలకు ఇచ్చారు. సుమారు వెయ్యి పాతబట్టలుకూడా పంచిపెట్టారు. (ప. వి.)

కేప్‌కెనెవెరల్, ఫిబ్రవరి 12:— పోలారిస్ తాకెటులో మూడు అంచెల రాకెట్ నౌకదానిని అమెరికా నిన్న జయప్రదంగా ప్రయోగించింది.

వర్కింగ్ జర్నలిస్టులకు రెండవ వేజ్‌బోర్డు

కేంద్రకార్మిక మంత్రిత్వశాఖ పరిశీలన

ఇండోర్, ఫిబ్రవరి 12:— వర్కింగ్ జర్నలిస్టులకు సంబంధించిన ద్వితీయ వేతన నిర్ణాయక సంఘం నియామకాన్ని గురించి తన అభిప్రాయాలను కేంద్ర బ్రాడ్కాస్టింగ్ సమాచార మంత్రిత్వశాఖ తెలియజేసినదని, దీనిని నిర్ణయించేది, కార్మిక మంత్రిత్వశాఖయే అని, ఈ విషయాన్ని గురించి కార్మిక మంత్రిత్వశాఖ పరిశీలిస్తున్నదని, నిన్న యిచ్చట కేంద్ర బ్రాడ్కాస్టింగ్ శాఖ ఉపమంత్రి శ్రీ శ్యామనాద్ ప్రెస్ క్లబ్ సమావేశంలో ప్రసంగిస్తూ తెలియజేశారు.

క్రొత్తగా వార్తాసంస్థను నెలకొల్పే ప్రతిపాదనఏదీ ప్రభుత్వంవద్ద లేదని, వార్తాపత్రికల సహకారం లేనిదే దీనిని నెలకొల్పడానికి అనుమతి యివ్వడం చాలకష్టమని ఆయన అన్నారు.

ఆహారధాన్యాల భద్రతకు గిడ్డంగులు

రైతులు పూర్తిగా వినియోగించుకోవాలని కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టరు సలహా

బందరు, ఫిబ్రవరి 12:—

ఇండియాలో ఏటా 10 కోట్ల టన్నుల ఆహారధాన్యాలు పండుతున్నవి. కాని యిందులో ఎలుకల వల్లను, పురుగుల వల్లను, అసంతృప్తికరమైన నిల్వపద్ధతుల వల్లను ఏటా 30 లక్షల టన్నుల ఆహార ధాన్యాలు నష్టమవుతున్నవి. ఈ నష్టాన్ని అరికట్టిన ఏటా విదేశాలనుంచి దిగుమతి చేసుకొనే 10లక్షల టన్నుల ఆహారధాన్యాలు ఆపివేయడమే కాక మరి20 లక్షలటన్నులనరుసుకూడబెట్టుకోగలమని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ, సహకార రంగాలలో ఈ గిడంగుల ఉద్యమం ప్రారంభమైనది. దీనిని రైతులు విరివిగా ఉపయోగించుకోవాలి అని ఆంధ్రరాష్ట్ర వేర్‌హౌస్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టరు శ్రీ మీర్జా అన్వర్ బేగ్ యిక్కడ అన్నారు.

శ్రీ మీర్జా అన్వర్‌బేగ్ గౌరవార్థం మొన్న సాయంకాలం స్థానిక శ్రీ కన్యకా పరమేశ్వరి సత్రంలో, బందరు రైస్ మిల్లర్సు అండ్ డీలర్సు సంఘం అల్పాహారవిందు చేశారు.

ఈ సందర్భంగా జరిగిన సభకు శ్రీ ఆర్. వి. నరసింహారావు, అసిస్టెంటు జనరల్ మేనేజరు ఆంధ్రాబ్యాంకు, అధ్యక్షత వహించారు.

మిల్లర్సు సంఘం అధ్యక్షులు శ్రీ వేమూరి వెంకటరత్నం స్వాగతం చెప్పారు. రిజర్వుబ్యాంకు యీమధ్య విధించిన, వేర్‌హౌసుల స్టాకులపై అప్పుల విషయమైన నిర్బంధాలు, యీ ఉద్యమ వ్యాప్తికి అభ్యంతరమని ఆయన అన్నారు.

ఈ ప్రాంతంలో యీ ఉద్యమాన్ని రైతులు క్రమశః గాని ఉద్యమ లాభాన్నిఅర్థం చేసుకోవడం లేదనీ, వర్తకులు తెలివైనవారుగాన, వెంటనే దానిని ఉపయోగించు కొంటున్నారని శ్రీ మీర్జా అన్వర్‌బేగ్ వక్కాణించారు. అచిరకాలంలో తన స్థానికోద్యోగి శ్రీ డి. వి. ప్రసాదరావుకు ఇచ్చిన ప్రోత్సాహానికి స్థానిక వర్తకసంఘాన్ని ఆయన అభినందించారు.

శ్రీ వెంకటరత్నం సూచించిన రిజర్వు బ్యాంకు నిర్బంధాల విషయం,వేరి చూడాలన్నారు. ఇతర వక్తల విమర్శకు సమాధానమిస్తూ, తాము అవ్యవధిగా రంగంలో ప్రవేశించటంచే, సీజను దాటి పోకూడదన్న ధ్యేయంతోనూటిగా కార్యక్రమంలో దిగామనీ, స్థానిక వార్తా విలేఖరులను, తదితర వర్గాలను కల్పుకునేందుకు వీలుచిక్కలేదనీ, యికముందు ప్రచారాది కార్యక్రమాలలో శ్రద్ధ వహిస్తామనీ, ఆయన వక్కాణించారు. పోనుపోను శాస్త్రీయ పద్ధతిని నిల్వచేసేందుకు అనువైన గిడ్డంగులను ప్రభుత్వమే నిర్మిస్తుందని కూడ ఆయన అన్నారు.

శ్రీయుతులు నేతి నారాయణమూర్తి, చిన్నకోట ధర్మారావు, కె. ఎస్. ఆర్. శాస్త్రి, ఎ. గోపాలకృష్ణమూర్తి కూడ ప్రసంగించారు.

వార్తాపత్రికలకు అవసరమైన న్యూస్‌ప్రింటు

సప్లయ్ చేయడానికి ప్రభుత్వం ప్రయత్నించగలదని కేంద్ర ఉపమంత్రి ప్రకటన

ఇండోర్, ఫిబ్రవరి 12:— న్యూస్‌ప్రింటు కొరతగా వున్నదనే విషయం ప్రభుత్వానికి ప్రభుత్వానికి తెలుసునని, వార్తాపత్రికలకు అవసరమైనంత న్యూస్‌ప్రింటును సప్లయ్ చేసే సమస్యను ప్రభుత్వం సానుభూతితో పరిశీలిస్తున్నదని సాధ్యమైనంత మేరకు దానిని సప్లయి చేయడానికి ప్రయత్నించగలదని కేంద్ర బ్రాడ్కాస్టింగ్ సమాచారశాఖ ఉపమంత్రి శ్రీ శ్యామనాథ్ నిన్న యిచ్చట సమాచార పత్రికా కార్యాలయంలో కొత్త రోటరీ యంత్ర ప్రారంభోత్సవం చేస్తూ ప్రకటించారు.

అత్యవసర పరిస్థితులలో వార్తా పత్రికలకు కావలసివున్న న్యూస్‌ప్రింటును సప్లయ్ చేయడానికై ప్రభుత్వం దానిని విదేశాలనుంచి దిగుమతి చేసుకోగలదని ఆయన తెలియచేశారు.

న్యూస్‌ప్రింటు దిగుమతికి వీలైనంతవరకు విదేశమారక ద్రవ్యాన్ని మంజూర్ చేయవలసినదిగా, వాణిజ్య ఆర్థికమంత్రిత్వ శాఖలు యిప్పటికే కోరబడినవని ఆయన తెలియజేశారు. పెద్ద పత్రికల పోటీకి తట్టుకొని నిలబడడానికి చిన్న పత్రికలకు కొన్ని సౌకర్యాలు కలిగించ సంకల్పించుకొన్నామని, పెద్ద పత్రికలు తమ పేజీలలో 40 శాతానికి అడ్వర్టైజమెంటులకు మాత్రమే పరిమితి విధించుకోవాలని ప్రభుత్వం పెద్ద పత్రికలకు సలహా యిచ్చినదని యిది చిన్నపత్రికల అభివృద్ధికి తోడ్పడగలదని ఆయన పేర్కొన్నారు.

నేపానగర్‌లోని న్యూస్‌ప్రింటుఫ్యాక్టరీ ఒక్కటే వుండడం, అదైనా తక్కువరకం కాగితాన్ని ఉత్పత్తి చేయడం, ఆ కాగితం ధర విదేశాలనుంచి దిగుమతి చేసుకొంటున్న న్యూస్ ప్రింటుకంటె ఎక్కువకావడం మన దురదృష్టమని ఆయన అన్నారు

విజయవాడలో కోతుల దౌర్జన్యం

అధికారుల అలసత్వానికి కౌన్సిలర్ ఆక్షేపణ

విజయవాడ, ఫిబ్రవరి 11:— విజయవాడ మున్సిపల్ కౌన్సిలర్ శ్రీ శృంగవరపు జగ్గారావు యిలా వ్రాస్తున్నారు:

"ఇప్పటికి సుమారు సంవత్సరము నుండి పూర్ణానందం పేటలో కోతుల విహారము చాలా ఎక్కువగా వుండి ప్రజలను చాలా భయభ్రాంతులు చేస్తున్నవి. ఎప్పటి కప్పుడు వాటి సంతతి పెరుగుచున్నది. ఇటీవల కొతావారి వీధిలో ఒక కుర్రవానిని కరవగా అతడు పరుగెత్తబోయి మేడమీదనుండి క్రిందపడి బాగా గాయపడి ఆసుపత్రిలో చేరవలసివచ్చిన సంగతి పాఠకులకు విదితమే. కొద్దిరోజుల క్రిందట లక్ష్మణరావు వీధిలో కె. రామకృష్ణశాస్త్రిగారి అబ్బాయి చేతిమీద, ఇంకా ఇతరచోట్ల కోతులు కొరికివేసినవి. అతనిని కూడ ఆసుపత్రికి తీసుకుపోవలసివచ్చినది.

"ఈ విషయములు శ్రీ కమీషనరుకు హెల్త్ ఆఫీసరుకు, లేఖలపూర్వకముగా వారు తెలియపరచినారు. ఇదేవిధముగా చాలామంది స్త్రీలు, పురుషులు రకరకాలుగా వాటివల్ల బాధలకు గురిఅగుచున్నారు. ఇండ్లలోని కూరగాయలు, వస్తువులు, పెరటి దొడ్లలో పాదులు, చెట్లు ఏమైరాలను వుండనియడం లేదు. ఇంటిపైకప్పులు వుంచనీయు లేదు. దారిన వచ్చే, పోయేవారు చేతులతో పండ్లు, ఫలాలు ఏమైరాలు తీసుకొని వెళ్ళటకు ఆస్కారములేదు.

"కోతులవలన స్కూలుకుపోవు బాలబాలికలు చాలా భయభ్రాంతు లగుచున్నారు. ఇటీవల ఆంధ్రప్రభలోకూడ కోతులబెడద అని లేఖలలో కొంతమంది వ్రాసియున్నారు. యీ విషయమై రెండు, మూడు కౌన్సిలు మీటింగుల్లో పై సందర్భములు పై ఆఫీసర్సుకు చెప్పియున్నాను. నాతోపాటు సోదర కౌన్సిలర్సు శ్రీ ఎస్. తాతబ్బాయి, శ్రీ యం. విశ్వపతి కూడా వారి వారి వార్డులలో కోతులవలన చాలా బాధలకు గురిఅవుతున్నారని పై అధికారులకు చెప్పినారు.

కాని, యింతవరకూ అధికారులు ఏటువంటి చర్యలు తీసుకొనలేదు. ప్రజలు కోతుల వలన ఎన్ని నష్ట కష్టములు పడుచున్నప్పటికీ, ప్రజలచే ఎన్నుకొనబడిన ప్రజా ప్రతినిధులమైన మేము ఎన్నిసార్లు అధికారులకు చెప్పినప్పటికీ యింతవరకు చర్యతీసుకొనక పోవడం చాలా విచారకరమైన విషయం. ఇప్పటికైనా ప్రజాక్షేమమును దృష్టిలోవుంచుకొని కోతులు పట్టేవారిని పిలిపించి, కోతులను పట్టించి మన పట్టణమునకు దూరముగా వున్నటువంటి కొండపల్లి అడవులలో విడిచిపెట్టించి, పూర్ణానందంపేట, తదితర పేటలలోని పౌరులను కోతుల బారికి గురికాకుండా తప్పించవలసినదిగా శ్రీ కమీషనరుకు, వారితోటి ఆఫీసర్లను కోరుతున్నాను."

అమెరికా అణ్వస్త్ర పరిశీలకులపై రష్యా విమర్శ

మాస్కో, ఫిబ్రవరి 11:— భూగర్భ అణ్వస్త్ర పరీక్షలను అమెరికా ప్రారంభించినందుకు సోవియట్‌యూనియన్ తీవ్రంగా విమర్శించింది. అమెరికా తీసికొన్న చర్య అణ్వస్త్ర పోటీని తీవ్రతరం చేయగలదని రష్యా ఆరోపించింది.

జెనీవాలో నిరాయుధీకరణ సంఘం సమావేశం ప్రారంభమయ్యే సమయంలో సరిగా అమెరికా అణ్వస్త్ర పరీక్షలను ప్రారంభించడం వల్ల ఒడంబడిక కుదుర్చుకోవడం కష్టం కాగలదని రష్యా తన ప్రకటనలో వివరించింది.

60 బ్రాందీ సీసాలు స్వాధీనం

తుని వాస్తవ్యు లిద్దరిపై కాకినాడ మెజస్ట్రేటుదగ్గర ఛార్జిషీటుదాఖలు

కాకినాడ, ఫిబ్రవరి12:— తుని వాస్తవ్యు లిరువురి దగ్గరనుంచి 30 బ్రాందీ సీసాలు, 12 విస్కీ సీసాలు, 18 జిన్ సీసాలను అధికారులు స్వాధీనంచేసుకొని, వారిని కాకినాడ జూడిషియల్ సెకండ్ సబ్‌మేజిస్ట్రేటు దగ్గర హాజరుపెట్టారు వారిని యిక్కడ సబు జైలులో రిమాండునందుంచారు. కాకినాడ ప్రొహిబిషన్ సబిన్‌స్పెక్టర్ శ్రీ బి. నరసింహారావు ఛార్జిషీటు దాఖలుచేశారు.

చిరివాడలో పాఠశాలభవన ప్రారంభోత్సవం

హనుమాన్‌జంక్షన్,ఫిబ్రవరి 11:—చిరపల్లి బ్లాకులోనిచిరివాడగ్రామంలో సమితిగ్రామస్థులు పంచాయతీల సహకారంతో 15 వేల రూపాయల ఖర్చుతో పాఠశాల భవనమును నిర్మించారు. దీనికి గుడివాడ రోటరీక్లబ్ అధ్యక్షులు శ్రీ జి. అప్పారావు 6వ తేదీని ప్రారంభోత్సవం చేశారు.

నిమ్మగడ్డ బాబి చిత్రపటమును గుడివాడ రోటరీక్లబ్ కార్యదర్శి శ్రీ టి. పురుషోత్తమరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంలో జరిగినసభకు చిరపల్లి సమితి అధ్యక్షులు శ్రీ వి. వి. కె. రామబ్రహ్మం అధ్యక్షత వహించారు. శ్రీయుతులు కె. కోటేశ్వరరావు, ఎ. మోహన్‌రావు మాట్లాడారు. శ్రీ ఎస్. సీతారామస్వామి వందన సమర్పణతో సభ సమాప్తమయినది.

ఆంధ్ర నాటక కళాపరిషత్తు

హైదరాబాదు, ఫిబ్రవరి 11—

1961 మార్చినెలలో హైదరాబాదు నగరంలో చిరకాలవాంఛితమైన 'థియేటరు' స్థాపన జరిగింది దీనికి రవీంద్రభారతి అని నామకరణం చేశారు. శ్రీరాధాకృష్ణన్‌గారు ప్రారంభోత్సవం జరిపారు.

మహోత్సవం చూసుకోండి, తలపెట్టిన పేరా విశ్లేషించుకోండి. రవీంద్ర భారతి, ఒక్క ఆంధ్ర ప్రదేశ్‌లోని కళాకారులకే కాకుండా, అఖిలభారత కళాకారులకు, విదేశ కళాకారులకుసైతం పవిత్ర ఆలయమైంది.

చక్కటి అవకాశాలతో, అనువైన స్థితిలో అమరిన ఈ థియేటరులో, ఇటీవల ముఖ్యంగా ప్రతి రోజూ ప్రదర్శనాలివ్వబడుతున్నాయి. నృత్యాలు, నాటకాలు, నాటికలు, పాటకచ్చేరీలు, ఎన్నెన్నో జరుగుతున్నాయి.

తొలిసారిగా ఆంధ్ర నాటక కళా పరిషత్తు—రవీంద్ర భారతిలో జరుగుతున్నది. ఇది ఎంతో ఆనందించతగ్గ విషయం. ఎన్నాళ్ళగానో ఆంధ్ర నాటకకళా పరిషత్తు, ఒకనేషనల్ థియేటర్‌నిర్మించాలని హెచ్చరికలు చేస్తూవచ్చింది. ప్రభుత్వానికి విజ్ఞప్తులు పంపింది. ఒక అద్దె సినిమా హాలులో కాకుండా ప్రత్యేక నాటక శాలలో ప్రదర్శనాలివడం వల్ల ఒక మహాదాశయం సిద్ధించినట్లయింది.

నాటక కళాపరిషత్తు అధ్యక్షులు ప్రారంభోత్సవసమయంలో ప్రసంగిస్తూ "ఈనాడురవీంద్ర భారతి వెలసిందంటే—ఇది పరిషత్తుచేసిన కృషేనని చెప్పాలి అన్నారు. దీనిలో కొంత సత్యం లేకపోలేదు. కాని, అన్ని కళా సంస్థలకు రవీంద్ర భారతివంటి సంస్థలు అవసరమే. సంకల్పం ఎవరిదైనా—ఫలితాలు అందరివీ!

ఆర్థికమంత్రిగారు తమ ప్రారంభోపన్యాసంలో 'ఆంధ్ర నాటకరంగానికి ఎదురు లేదన్నారు. ఇతరదేశాల నాటకాలతో పోటీ వెయ్యలేకపోతున్నాయన్నారు. ఆంధ్రప్రదేశ్ అవతరించే కొద్దిరోజులైంది. కళలను ప్రోత్సహించడం ప్రారంభించి మరీ కొద్ది రోజులైంది. అటు ప్రభుత్వం ఇటు ప్రజలు ప్రోత్సహిస్తే తెలుగు నటీనటులు ఎవరికీ తీసిపోరు.

అభివృద్ధికి కావలసిన చైతన్యం కలిగింది దేశంలో. ఈ విషయాన్ని అప్పారావుగారు వివరంగా పేర్కొన్నారు. ఈ చైతన్యంలోనుంచి సజీవమైన జీవన స్రవంతులు బయలుదేరడానికి అవకాశం ఎంతోవుంటుంది. క్రమ పరిణామాన్ని అనుసరించిచూస్తే ఆంధ్ర నాటక రంగం పురోగమిస్తున్నదనే చెప్పాలి.

నా. క. పరిషత్తు చాలా పాతసంస్థ— పలుకుబడిగల సంస్థ: ప్రత్యేకించి వారు చేయవలసిన కృషి ఎంతోవుంది. మంచినాటకాలు వ్రాయించాలి. ఉత్తమమైన ప్రదర్శన లిప్పించాలి. నాటక కళ రాజధానికే అంకితంకాదు. ఆంధ్రదేశమంతా హాలులు కావాలి. వాటిని స్థాపించే ప్రయత్నం జరిగింది. అధ్యక్షులైన అప్పారావుగారు చెప్పారు—గుడివాడలో ఒకహాలు నిర్మించ బోతున్నామని. అది స్వర్గీయ శ్రీ త్రిపురనేని రామస్వామి చౌదరి గారి పేర నిర్మిస్తారట. వారి పేర లక్ష రూపాయలు వసూలు చేస్తారట. ఇలాగే ప్రతిచోట రంగశాలలు కావాలి.

విజయవాడలో నిర్మించదలచిన రంగస్థలం విషయం ఆలాగేవుంది. దాన్నికూడా ప్రారంభించే ప్రయత్నం జరగాలి. వార్షికోత్సవాలనుంచి పరిషత్తు రంగస్థల నిర్మాణానికి క్రమక్రమంగా మార్చుకోవడం అవసరం. అలాటి నాటక కళాశాలల్లోనే రంగస్థలం పెంపొందేది.

ఈ సభలు నగరంలో జరగడం వల్లఅమాత్యవరులు వచ్చే అవకాశం ఎక్కువగావుంది. వారు రావడం, నిర్వాహకులకే కాక నాటక సంఘాలవారికి కూడా మంచి ఉత్సాహంగా ఉంటుంది. ప్రారంభోత్సవానికి ముగ్గురు మంత్రులు హాజరైనారు. నాట్య సంఘం అధ్యక్షులు శ్రీ చెన్నారెడ్డిగారు రాలేకపోవడం కొంత వెలితిగా కనిపించింది.

ఆరాత్రి జరిగిన రత్నగర్భ నాటక ప్రదర్శనానికి ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు, వారి సతీమణివచ్చారు.

కనకదుర్గ నృత్యంలో కళావైభవం

మొదటిసారి కుమారి నర్రా కనకదుర్గ నృత్య ప్రదర్శనం. ఈ ప్రదర్శన ఎంతో ఆకర్షించింది ప్రేక్షకుల్ని. కనకదుర్గ నృత్యంలో సౌలభ్యం వుంది. భావ కలాపంలో ప్రాచీనకళా వైభవం తొంగిచూచింది. 'జయే'—జయ్ సైనిక అనే పాటతో ఆమెచేసిన యుద్ధ గేయనృత్యం అందర్నీ ముగ్ధుల్ని చేసింది.

కొయ్యలగూడెం, ఫిబ్రవరి 10:— స్వామి వివేకానంద జయంత్యుత్సవం వెంకటాయపాలెం సమితి ఎలిమెంటరీ స్కూలులో శ్రీ తానింకి వెంకటరత్నం (హెడ్మాష్టరు) అధ్యక్షతను జరిగింది. వివేకానంద జీవితం గూర్చి, ఆయన సేవను గురించి ఉపన్యసించి బాలబాలికలుఆయన అడుగుజాడలలో నడవాలన్నారు.

విపణి వీధి

విజయవాడ బులియన్ మార్కెట్

విజయవాడ, ఫిబ్రవరి 12:—

వెండి 1 కిలోగ్రాం	220—00
10 గ్రాములు	2—30

మద్రాసు బులియన్ మార్కెట్

మద్రాసు, ఫిబ్రవరి 12:—

వెండి 1 కిలోగ్రాం	230—00
,, చిల్లర (10 గ్రాములు)	2—35

మద్రాసు మార్కెట్ ధరలు

వేరుశనగ బోల్డు	63—00	64—00
సుపీరియర్	67—00	68—00
వెరుశనగనూనె ఏక్స్ఫైక్‌పన్నుతో మద్రాసు గోడౌన్‌వద్ద	163—00	
తిరుపుత్తూరు ఆముదము ఎక్సుపెల్లర్ మద్రాసు గోడౌన్	149—00	
కొబ్బరినూనె 16— కె.జి.టిన్ను	54—50	
రాజా ఆరోప్	53—25	
పంచదార టోకు క్వింటాల్	116—31	
వేరుశనగ కేక్	29—50	

వివాహ మహోత్సవంలో రక్షణనిధికి విరాళం

గుడివాడ, ఫిబ్రవరి 11:— గుడివాడ సమితిలోని భూషణగుళ్ళ వాస్తవ్యులు శ్రీ చలసాని నారాయణమూర్తి (గ్రామమునసబు) ద్వితీయపుత్రిక చిరంజీవి సౌభాగ్యవతి విజయలక్ష్మి పెండ్లి సందర్భంలో 6వ తేదీన రక్షణనిధి నిమిత్తం గుడివాడ బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసర్ శ్రీ కె. సీతారామయ్యకు రూ 116 ఇచ్చినారు. శ్రీ కొల్లి విశ్వనాథం పంచాయతీ అధ్యక్షులు, బ్లాకు సిబ్బంది, శ్రీ నారాయణమూర్తిని అభినందించినారు.

గుడివాడ సబ్ డివిజన్ పోస్టల్ ఇన్‌స్పెక్టరు శ్రీ టి. యన్. సోమయాజులు కైకలూరు తాలూకా లక్ష్మీనరసింహపురంలో బ్రాంచి పోస్టాఫీసుకు ప్రారంభోత్సవంచేశారు. ఇందువల్ల కొల్లేరుప్రాంతల గ్రామాలకు తపాలా సౌకర్యం ఏర్పడగలదు.

కీ. శే. చలంచర్ల నరసింహమూర్తిగారు

ది 4-2-63 తేదీ సోమవారం రాత్రి గం. 2.32 ని. లకు మా తండ్రి నరసింహమూర్తిగారు స్వర్గస్థులైనారు.

ది 13, 14 తేదీలు అనగా బుధవారం, గురువారం పితృకార్యము జరుపబడును. గాన తెలియపర్చడమైనది.

బాదంపూడి 6-2-63 — ఇట్లు చలంచర్ల సత్యనారాయణ

స్టేట్ బ్యాంక్ ఆఫ్ మైసూరు

(స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సబ్సిడియరి)

సంతోషపూర్వకముగా తెలియపరచునదేమన

తమ బ్రాంచి ఆఫీసు

హొసూరు

[సేలంజిల్లా మద్రాసు స్టేటు] లో

15-2-63 శుక్రవారం

నెలకొల్పబడుతున్నది.

చేనేతవస్త్రప్రదర్శనము

17 ఫిబ్రవరి నుండి 23 వ తేదీ వరకు

విజయవాడ జింఖానాక్లబ్ గ్రౌండ్సులో జరుగును

వస్త్ర ప్రదర్శనశాలలలోను, ఆంధ్రదేశమంతా వున్న మా వస్త్ర విక్రయశాలలలోను, ప్రాథమిక చేనేత సహకార సంఘములలోను రూపాయి 1కి 10 నయాపైసల రిబేటు యివ్వబడును.

వస్త్ర ప్రదర్శన ఆవరణలో 17 వ తేదీ నుండి వినోద కార్యక్రమములు జరుపబడును.

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్యగారు ఎం.ఎల్.సి. వస్త్రప్రదర్శనప్రారంభించెదరు

ప్రజలు చేనేత వస్త్రములుకొని తమ అభిమానము చూపవలెనని ప్రార్థించుచున్నాము.

ఆంధ్రచేనేత సహకారసంఘము లిమిటెడ్

విజయవాడ.

ఆచంట పంచాయతీ సమితి, ప. గో. జిల్లా

చిట్ టెండరు నోటీసు

ఈ క్రింద ఉదహరింపబడిన పనులకు సీల్డు టెండర్లు ఆచంట పంచాయతీ సమితి రిజిష్టర్డు కంట్రాక్టర్లనుండియు పేరుపొందిన రిజిష్టర్డు ఫర్ములనుండియు, యితర రిజిష్టర్డు కంట్రాక్టర్లనుండియు కోరబడుచున్నవి.

నెం.	పని పేరు	కంట్రాక్టు విలువ మొత్తం	ధర వత్తు సొమ్ము	టెండరు డాక్యుమెంటులు వెల	కంట్రాక్టు యొక్క ఫారము	పనిపూర్తి చేయవలసిన కాలము
		రూ.	రూ.	రూ.		
	వాంపర్రు కోడ మంచిలి చిన్న మల్లం రోడ్డు 1/5 నుండి 2/6 వరకు.	4000—	200—	2—00	ఎ	31—3—63
	పెనుమర్చెన్స్, ఆచంట ములపర్రు రోడ్డు 0/0 నుండి 2/6	5000—	250—	2—00	బి	31—3—63
	పాలవర్రు ఇలపర్రు రు సిద్ధాంతం రోడ్ 0/3 +48' నుంచి 4/0	6890—	350—	2—00	సి	31—3—63

1. టెండర్లు ది. 20—2—63 వ తేది సాయంకాలము 3 గంటలవరకు తీసికొనబడును. మరియు ఆ టెండర్లు ఆరోజున సాయంకాలము 4 గం. లకు ఆచంట బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరువారిచే సమితి కార్యాలయములో తెరువబడును.
2. టెండరు షెడ్యూల్సు ది. 11—2—63 నుండి ఆఫీసు పనిచేయు దినములలో ఆచంట పంచాయతీ సమితి పండ్సుకు పర్సాపురం సబ్‌ట్రెజరీలోగాని ఆచంట పంచాయతీ సమితి ఆఫీసులోగాని చెల్లించి దరఖాస్తు పెట్టినవారికి యివ్వబడును. ఈ సొమ్ము ఎట్టి పరిస్థితులలో వాపసు యివ్వబడదు.
3. ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికెట్లు దాఖలుచేసిన కంట్రాక్టర్లకు మాత్రమే టెండర్లు యిచ్చుట కర్హులు.
4. బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరుగార్కి ఏ టెండర్లుగాని అన్ని టెండర్లుగాని నిరాకరింపబడు అధికారము రిజర్వు కాబడినది.
5. రేట్లు రూపాయలు నయాపైసలులో నుండవలెను.

బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు, ఆచంట.

అమ్మకములను అద్భుతంగా పెంచు ప్రచార సాధనములు

ఆగ్నేయ రైల్వే



టైమ్ టేబిల్స్

మీ సందేశమును వరుసగా ఆరు నెలలపాటు ప్రతి కోట్లా పదేపదే వినిపించండి

ఒక్కొక్క సంచిక కాపీలు 50,000

వివరాలకు,
పబ్లిక్ రిలేషన్సు ఆఫీసరు,
ఆగ్నేయ రైల్వే
గార్డెన్‌రీచ్
కలకత్తా—43
ఫోన్:— 45.3769/5349

సాంకేతిక శిక్షణకు సరైన లేతు



Kirloskar

హరిహర్ 'ఎంబిడి'

తేలికగా నడపడం—సమర్ధంగాను సాఫీగాను పనిచేయడం—నూతన అభివృద్ధుల చేతిక— ఇవన్నీ కలిపి, సాంకేతిక సంస్థలలోను, వర్కుషాపులలోను, వ్యక్తులకు శిక్షణ ఇవ్వడానికి 'హరిహర్' 'ఎంబిడి' ఆదర్శమైన లేతులుగా చేసినవి. ప్రజాదరణ పొందిన యీ లేతులు వేలాదిగా ఇండియా అంతటా వాడబడుతుండడంలో ఆశ్చర్యం లేదు. ఏ ఇతర మైసూరు కిర్లోస్కర్ ఉత్పత్తివలెనే హరిహర్ 'ఎంబిడి' లేతులు 1 వ గ్రేడు ప్రమాణమునకు తయారుచేయబడి, ఆవిధంగా భారత ప్రభుత్వం ఇన్‌స్పెక్షన్ వింగ్‌చే ఆమోదించ బడినవి. ఈ లేతుకు సంబంధించిన సచిత్రమైన పూర్తి వివరములు కోరినవారికి సంతోషపూర్వకంగా పంపబడును.

తయారు చేసినవారు:
మైసూర్ కిర్లోస్కర్ లిమిటెడ్,

రిజిస్టర్డు ఆఫీసు:
యంత్రపూర్ పోస్టు, (మైసూర్ స్టేట్)

పంపిణీదారులు:
BATLIBOI
బాట్లిబాయ్ అండ్ కంపెనీ
12/20 కాన్వెంట్‌వీధి, విజయవాడ. రాష్ట్రపతిరోడ్డు, సికింద్రాబాద్.

(ప్రొప్రయిటర్లు: భోగిలాల్ లెహర్‌చంద్, ప్రై. లి.)

MK-163

Printed and Published by S. V. SWAMY, B.A., on behalf of Andhra Prabha Ltd., and Printed at Andhra Prabha Press and Published Vijayawada-3, Editor: NEELAMRAJU VENKATASESHAIAH.

Regd. No. A-4

ఉదయం THE LARGEST CIRCULATED TELUGU DAILY

VIJAYAWADA ANDHRA PRABHA,

"ఆంధ్రప్రభ" చందా వివరాలు

	అధికార నియుక్తులగు ఏజెంట్లుగల ప్రదేశాలలో రు. న.	పోస్టుద్వారా రు. న.
ఒక నెలకు	2.40	2.65
3 నెలలకు	7.00	7.90
6 నెలలకు	14.00	15.50
సంవత్సరానికి	28.00	31.00

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA & CHITTOOR

సంపుటి: 28 సంచిక: 43 ★ విజయవాడ 14-2-1963 గురువారం ★ 6 పేజీలు వెల: 7 నయాపైసలు

రక్షణనిధికి స్వర్ణసింహాసనం

భువనేశ్వర్, ఫిబ్రవరి 13:—

నయాఘర్ రాజాసాహెబ్ శ్రీ కృష్ణచంద్రసింగ్ మాంధాత జాతీయ రక్షణనిధికి తన స్వర్ణ సింహాసనాన్ని సమర్పించారు. ఆయనకు అస్వస్థంగా వున్నందున దాస్‌పాలా రాజాసాహెబ్ ఆ సింహాసనాన్ని గవర్నరుకు అందజేశారు.

సమస్త రంగాలలోను సహకార పద్ధతులపై జనబలం సమీకరణ

సోషలిస్టు సమసమాజ సంస్థాపనకు ఏకైకమార్గమని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ఉద్ఘాటన

పరిశ్రమలపై యాజమాన్యాన్ని ఏకొద్దిమందికో విడిచిపెట్టడం ప్రమాదకరమని చీరాల సహకార నూలుమిల్లుకుప్రారంభోత్సవంచేస్తూ హెచ్చరిక

సహకారసంస్థలు స్వశక్తిపై ఆధారపడడం అత్యంత వాంఛనీయమని ఉద్బోధ

చీరాల, ఫిబ్రవరి 13—

సహకారోద్యమం అన్నిరంగాలలోను విస్తరించడంవల్ల మాత్రమే సంపద ఏ కొద్దిమంది వ్యక్తులవద్దనో ప్రోగుబడకుండా నిరోధింపబడగలదని, సహకార పద్ధతులపై మానవశక్తిని వినియోగపరచడానికై కేంద్రీకరించినప్పుడు, ధనప్రాబల్యానికి వ్యతిరేకంగా సామ్యవాదపద్ధతి సమాజాన్ని నిర్మించడానికి వీలుకలుగుతుందని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి నేటి మధ్యాహ్నం ఇచ్చట సహకార నూలుమిలుకు ప్రారంభోత్సవంకావిస్తూ ఉద్ఘాటించారు.

దేశసంపద పరిశ్రమలలో అత్యధికభాగం పదకుటుంబాల ఆధీనంలో వున్నవని, ఉత్పత్తిసాధనాలపై ఈ విధంగా యాజమాన్యం వహించడానికి వ్యక్తులను అనుమతించినట్లయితే అది ప్రమాదకరం కాగలదని ఆయన అన్నారు. పబ్లిక్ రంగంలో భారీపరిశ్రమలున్నప్పటికీ, మధ్యరకం ఫ్యాక్టరీలలో చాలావరకు కొందరి వ్యక్తుల చేతులలో వున్నవని, ప్రజల శక్తిమాత్రమే వీటితో పోటీచేయగలదని ఆయన వక్కాణించారు. కాంగ్రెస్‌పార్టీ తన ఆర్థిక విధానాలకై అంగీకరించిన సామ్యవాద లక్ష్యం కనుచూపు మేరలో కూడా లేదని ఆయన అంగీకరించారు. కాని పెద్ద పెద్ద వ్యాపారస్థులతో పోటీపడడానికి, సహకార పద్ధతులపై ప్రజలను సమీకరించడం ఏకైక సాధనంగా ఉపకరించగలదని ఆయన పేర్కొన్నారు.

అయితే సహకార ఉద్యమం, తన శక్తిని తాను సంపాదించుకోవాలంటే ప్రభుత్వంపై ఆధారపడరాదని ఆయన సలహా యిచ్చారు. సహకార పద్ధతులపై ఏర్పడిన పంచదార మిల్లులు స్వయంసమృద్ధిని సాధించాలంటే, రైతులను ఇతరవర్గాలను కూడాగట్టుకోవాలని సహకార నూలుమిల్లుల విషయంలో, చేనేత కార్మికులు ప్రత్తిపంటదారులు ఎక్కువగా శ్రద్ధతీసుకొని పాల్గొనాలని, ప్రభుత్వ ఋణసహాయంపై ఆధారపడరాదని, అంటే అవసరం వచ్చినట్లయితే ప్రభుత్వం వీటికి సహాయంచేయక విడిచిపెడుతుందని అర్థంకాదని—సిద్ధాంతరీత్యా, ప్రభుత్వఋణసహాయంపై ఆధారపడడం సరియైన పద్ధతి కాదని—ఆయన వివరించారు.

మన రాష్ట్రంలో కోటీశ్వరులు అంతగా లేరు కనుక, ఒకటి రెండు లక్షల రూపాయలు పెట్టుబడి గల వ్యక్తులు పరిశ్రమలు స్థాపించాలని, ప్రజల విశ్వాసాన్నిచూరగొనడానికి ఈ పరిశ్రమలను జయప్రదంచేయడానికి తాము సర్వవిధాలా కృషి చేయవలసి వుంటుందని వీరు గ్రహించాలని ఆయన అన్నారు. వెనుకటి హైదరాబాద్ రాష్ట్రంలో నైజాం స్థాపించిన అనేకపరిశ్రమలు, వాటిని నిర్వహించే వ్యక్తుల స్వార్థప్రయోజనాలవల్ల పాడైపోయిన విషయాన్ని ఆయన ఈ సందర్భంలో గుర్తుచేశారు. సహకార సంస్థలు కేవలం లాభాలు గడించడానికై ఉద్దేశింపబడినట్లు భావించరాదని, తమ ప్రయోజనాలు తీర్చడానికి బోనస్‌లు సంపాదించిపెట్టడానికి ఇవి ఏర్పడినట్లు ఉద్యోగులు తలంచరాదని ఆయన సలహా యిచ్చారు.

ఒకదశలో మిల్లులను గురించి అనేక ఆరోపణలు వచ్చినవని, ఈ ఆరోపణలు శ్రీ ప్రగడ కోటయ్యమీద చేయబడినవని, తాను చీఫ్‌ఇంజనీర్ శ్రీ వెంకటకృష్ణయ్యర్ వంటి కొందరు ఉద్యోగులను నియమించి ఈ ఆరోపణలను గురించి దర్యాప్తు చేయించగా అవి అన్నీ నిరాధారమైనవని ఋజువైనవని, యంత్రాలను కొనడంలో డబ్బు జాగ్రత్తగా ఖర్చుపెట్టబడినదని స్పష్టపడినదని, ప్రజారంగంలో పనిచేస్తున్న వ్యక్తుల నిజాయితీని గురించి ప్రజలు శంకించరాదని, మిల్లులపెట్టుబడికి ధనసహాయంచేయాలని

(మిగతా 3 వ పేజీలో)

చీరాలలో బుధవారంనాడు ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి యంత్రాలకు దూదిని "అందజేస్తూ" కొత్త సహకార నూలుమిల్లుకు ప్రారంభోత్సవం చేశారు. ఎడమవైపున మిల్లులో ఒక భాగాన్ని చూడవచ్చు

చైనా అణ్వస్త్ర పరీక్షను జరిపిందా?

(ఆంధ్రప్రభ విలేఖరి)

గాంగ్‌టాక్, ఫిబ్రవరి 13 — సింకియాంగ్‌లో శివేరల చైనా తన మొదటి ఆటంబాంబును పరీక్షించినట్లు ఇక్కడకు చేరిన వార్తలవల్ల తెలియనున్నది. జనవరి 11 వ తేదీన భూటాన్, సిక్కింలలో 15 సెకండ్లపాటు భూమి కంపించింది.

ఆ సమయంలో సింకియాంగ్ ఎడారుల ప్రాంతమునుండి విద్యుత్ కాంతులతో కూడిన ధూమాలు ప్రజలు తిలకించినట్లు ఇక్కడకు చేరిన వార్తలు తెలియజేస్తున్నాయి.

సింకియాంగ్‌లో అణ్వస్త్ర పరీక్షకు చైనా అధికారులు పెద్దఎత్తున ఏర్పాట్లు సాగిస్తున్నట్లు టిబెట్‌నుండి వచ్చిన శరణార్థులు చెపుతున్నారు. ఇంతవరకు దీనిని గురించి అధికారపూర్వకమైన వార్తలు రావడంలేదు.

త్వరలోనే చైనా ఆటంబాంబును పరీక్షించ గలదని డిసెంబర్ 26 వ తేదీన లాసా రేడియో ప్రకటించింది.

మద్రాసుకు శ్రీ అలగేశన్ పయనం

హైదరాబాదు, ఫిబ్రవరి 13:— కేంద్ర ఇరిగేషన్‌శాఖ సహాయమంత్రి శ్రీ ఓ. వి. అలగేశన్ మద్రాసుకు బయలుదేరి వెళ్లారు.

కేంద్ర మంత్రి శ్రీ హాఫీజ్ మహమ్మద్ రేపు ఉదయం మద్రాసుకు వెడతారు.

కొలంబో సూచనలను అలక్ష్యం చేయడమే పెకింగ్ లక్ష్యం

చైనీస్ ప్రెసిడెంట్ ప్రకటనపై విదేశాంగశాఖ వ్యాఖ్య

(మన విలేఖరి) న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13:—

ఇండియా-చైనా సరిహద్దులో ప్రస్తుత పరిస్థితిని నిరవధికంగా కొనసాగించడమే తనకు లాభదాయకమని పెకింగ్ యోచిస్తున్నట్లు తోస్తున్నది.

చైనా ప్రెసిడెంట్ శ్రీ లూ—షా—చీ నిన్న పెకింగ్‌లో చేసిన ప్రకటనపై విదేశాంగశాఖ ప్రతినిధి ఒకరు నేడు ఇక్కడ వ్యాఖ్యానిస్తూ పై అభిప్రాయాన్ని వెల్లడించారు.

సరిహద్దు వివాదంపై భారతదేశంతో సంప్రతింపులకు చైనా ఎదురుచూస్తున్నదని చెపుతూ దీనికి అనువైన పరిస్థితి ఏర్పడేవరకు చైనా సహనంతో వేచి చూడగలదని చైనా ప్రెసిడెంట్ నిన్న తమ ప్రకటనలో వివరించారు.

విదేశాంగశాఖ ప్రతినిధి దీనిపై వ్యాఖ్యానిస్తూ ''ఈ వేచిచూడడంలోని'' అర్థం సరిహద్దులలో ప్రస్తుత పరిస్థితిని నిరవధికంగా కొనసాగించడమేనని, ఇటీవలి దురాక్రమణలో సాధించిన లాభాలను పటిష్ఠతరం చేసుకొనడమే పెకింగ్ లక్ష్యంకనుక చైనా ప్రెసిడెంట్ ''సహనంతో వేచి చూడగల''మని అనడంలోని అంతరార్థం సుగ్రాహ్యమేనని అన్నారు.

సరిహద్దు వివాదాన్ని శాంతియుతంగా పరిష్కరించడానికై ఉభయ పక్షాలవారికి మిత్రులైన కొలంబో రాజ్యాలు తమంత తామై ముందుకువచ్చి యథాశక్తి కృషి సాగిస్తున్నాయి. చైనా ప్రెసిడెంట్ చేసిన ప్రకటననుబట్టి చూసినట్లయితే దీన్ని పూర్తిగా అలక్ష్యం చేయడమే వారి అభిమతమైనట్టు చెప్పుకొనవచ్చునని కూడా విదేశాంగ శాఖ ప్రతినిధి అన్నారు.

ఇండియా, చైనాల మధ్య ప్రత్యక్ష సంప్రతింపులకు 'కొలంబో' ప్రతిపాదనలు అవరోధం కలిగిస్తున్నవని కూడా చైనా ప్రెసిడెంట్ తన ప్రకటనలో ఆరోపించినట్టు తెలుస్తున్నది. అంతేగాక ప్రత్యక్ష సంప్రతింపులకు గల అవకాశాలను విచ్ఛిన్నం చేయడానికి కొలంబో ప్రతిపాదనలను భారతదేశం ఒక సాధనంగా వినియోగిస్తున్నదని తద్వారా కొలంబోరాజ్యాలను మధ్యవర్తులుగా ఇరుకుపరిస్థితిలో పెట్టడానికి ప్రయత్నిస్తున్నదని కూడా చైనా ప్రెసిడెంట్ ఆరోపించారు.

విదేశాంగశాఖ ప్రతినిధి దీనిపై వ్యాఖ్యానిస్తూ ఇలా అన్నారు:

''కొలంబో ప్రతిపాదనలపై పెకింగ్ అనుసరిస్తున్న ఈ వైఖరిని వివరించి చెప్పడం చాలా కష్టం. సింహళ ప్రధాని శ్రీమతి సిరిమావో బండారనాయకే పేర్కొనినట్టు ఉభయపక్షాల మధ్య ఉద్రిక్తతను తొలగించడానికి దోహదంచేసేవిధంగా కొన్ని షరతులను వారిచేత అనుమోదింపచెయ్యడానికి న్యాయసమ్మతమైన ప్రాతిపదికను రూపొందించడమే కొలంబో ప్రతిపాదనల ప్రధాన లక్ష్యం అన్నది అందరికీ తెలిసినదే. వివాదపరిష్కారానికి ఇది ప్రాథమిక చర్య.

''ఉభయ పక్షాలవారికి తమ ప్రతిపాదనలను గురించి వివరించి చెప్పడానికిగాను సింహళ ప్రధాని, కొలంబో సభకు చెందిన ఇతర ప్రతినిధులు ఢిల్లీ, పెకింగ్‌లలో పర్యటించి వెళ్లారు. ప్రతినిధులు ఢిల్లీకివచ్చినప్పుడు కొలంబో ప్రతిపాదనలను, వాటిపై వారు ఇచ్చిన వివరణలను భారతప్రభుత్వం యథాతథంగా అనుమోదించిన సంగతి కూడా అందరికీ తెలిసిందే.

కాని చైనామాత్రం ఇంతవరకు వాటిని అనుమోదించలేదని, సమస్యా పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషిచేస్తున్న కొలంబోరాజ్యాలను ఇటువంటి సందిగ్ధవైఖరి అవలంబించడంద్వారా పెకింగ్ ప్రభుత్వమే ఇరుకున పెడుతున్నదని, ఉభయ పక్షాల మధ్య ప్రత్యక్ష సంప్రతింపులకు అవరోధం కల్పిస్తున్నది కూడా చైనాయేనని దీనివల్ల స్పష్టమవుతున్నదని విదేశాంగశాఖ ప్రతినిధి అన్నారు.

దేశంలో ఎనిమిది విద్యుచ్ఛక్తిప్రాజెక్టులకు ప్రాధాన్యం

కేంద్రం నిర్ణయం

(ఆంధ్రప్రభ విలేఖరి)

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13:— వివిధ రాష్ట్రాలలో ఎనిమిది విద్యుచ్ఛక్తి ప్రాజెక్టుల నిర్మాణానికి అత్యధిక ప్రాధాన్యం యివ్వాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ సంవత్సరం జూన్‌లోగానే ఈ ప్రాజెక్టుల నిర్మాణాన్ని పూర్తి చేయడానికి వీలుగా త్వరితగతిని నిర్మాణాన్ని సాగించాలని రాష్ట్రాలను కోరినట్లు కూడా తెలుస్తున్నది.

కేంద్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం యిచ్చిన విద్యుచ్ఛక్తి ప్రాజెక్టుల పేర్లివి: (1) బరౌనీ థర్మల్ స్టేషన్ (బీహార్), (2) షాపూర్ థర్మల్ స్టేషన్ (గుజరాత్), (3) పానియార్ హైడ్రో ప్రాజెక్టు (కేరళ), (4) కోయ్నా హైడ్రో ప్రాజెక్టు (మహారాష్ట్ర), (5) గాంధిసాగర్ ప్రాజెక్టు నాలుగవదశ (మధ్యప్రదేశ్), (6) హీరాకుడ్ ప్రాజెక్టు ఆరవయూనిట్ (ఒరిస్సా), (7) కాన్పూరు ఎక్స్‌టెన్షన్ (ఉత్తరప్రదేశ్), (8) ఢిల్లీ 'సి' స్టేషన్.

1961—62 లో ఢిల్లీలో ఏర్పడిన విద్యుచ్ఛక్తి కొరత గురించి ధర్మవీర్ కమిటీ, కుమార్ కమిటీ సమర్పించిన నివేదికలపై కేంద్రప్రభుత్వం కొన్ని నిర్ణయాలను తీసికుంది.

సికిందరాబాద్, ఫిబ్రవరి 13:— స్థానిక త్యాగబ్రహ్మ సంగీత విద్వత్ సమాజం ఈనెల 17, 18 తేదీలలో శ్రీ పురందరదాస, శ్రీ శ్యామశాస్త్రుల సంగీత ఉత్సవాలు నిర్వహిస్తున్నది.

కేంద్రమంత్రి శ్రీ దాతార్ అస్తమయం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13:—

కేంద్ర ప్రభుత్వ హోమ్‌శాఖలో మంత్రి శ్రీ బల్వంత్‌నగేశ్ దాతార్ నేటి సాయంత్రం ఇక్కడ హృద్రోగంవల్ల మరణించారు.

శ్రీ దాతార్ కొంతకాలంగా అస్వస్థులై ఉన్నారు. స్థానిక వెల్లింగ్టన్ ఆసుపత్రిలో స్పెషల్‌వార్డులో చికిత్స పొందుతున్నారు.

ఆసుపత్రిలో నిన్నరాత్రి గుండెపోటు వచ్చింది. ఉదయానికి పరిస్థితిమెరుగయిందని అంతా అనుకున్నారు.

వైస్ ప్రెసిడెంట్ జకీర్ హుస్సేన్, హోమ్ మంత్రి శ్రీ లాల్ బహదూర్‌శాస్త్రి గార్లు నేటి ఉదయం ఆసుపత్రికి వెళ్లి శ్రీ దాతార్‌ను చూసి వచ్చారు కూడా.

కాని, మధ్యాహ్నానికి పరిస్థితి విషమించి సాయంత్రం 5 గంటలకు ఆయన చనిపోయారు.

శ్రీ దాతార్ భౌతికకాయాన్ని ఆసుపత్రినుంచి సఫ్దర్‌జంగ్ రోడ్డువద్దగల ఆయన నివాసభవనానికి తీసుకొని వెళ్లారు.

శ్రీ దాతార్ మరణవార్త విన్నవెంటనే అందరికంటె ముందుగా శ్రీ లాల్ బహదూర్‌శాస్త్రి ఆసుపత్రికి వెళ్లిచూసి వచ్చారు. హోమ్‌శాఖ డిప్యూటీమంత్రి శ్రీమతి ఎమ్. చంద్రశేఖర్ కూడా ఆసుపత్రికి వెళ్లారు.

దాతార్ జీవితసంగ్రహం

శ్రీ దాతార్ వయస్సు 68 సంవత్సరాలు. 1952 నుంచి 1955 వరకుకేంద్ర హోమ్‌శాఖలో ఆయన డిప్యూటీ మంత్రిగా పనిచేశారు. 1955 లో హోమ్‌శాఖలో ఆయనకు స్టేట్ మంత్రి హోదాఇవ్వబడినది. బెల్గామ్(మైసూర్) నియోజక వర్గంనుంచి ప్రస్తుత లోకసభకు ఆయన ఎన్నికైనారు.

శ్రీ దాతార్ మహారాష్ట్రలోని సతారాజిల్లాలో తాస్‌గామ్ అనే గ్రామంలో 1894 ఆగస్టు 13 వ తేదీన జన్మించారు. పూనాలోని నూతన మరాఠీ విద్యాలయంలో హైస్కూలు చదువుపూర్తిచేసి, దక్కన్ కాలేజీలోను(పూనా) బరోడా కాలేజీలోను ఆయన ఉన్నతవిద్య నభ్యసించారు. ఎమ్. ఎ.డిగ్రీ పరీక్షలో వేదాంతంలో హెచ్చు మార్కులు తెచ్చుకున్నందుకు సుజ్ఞానగోకుల్జీబహుమతి ఆయనకు ఇవ్వబడినది.

1920 లో ధార్వార్‌లోని కె. ఇ. సొసైటీస్ ఆర్ట్సు కళాశాలలో శ్రీ దాతార్ సంస్కృతాంగ్ల భాషలలో ప్రొఫెసర్‌గా పనిచేశారు. 1923లో బొంబాయి హైకోర్టులో అడ్వకేట్ పరీక్ష ప్యాసయి బెల్గామ్‌లో కొన్నాళ్ళు న్యాయవాదవృత్తి సాగించారు. 1939నుంచి 1952 వరకుబెల్గామ్‌లోని ఆర్. ఎల్. లా కళాశాలలోపార్ట్‌టైమ్‌లెక్చరర్‌గాపనిచేశారు.బొంబాయియూనివర్సిటీసెనేట్‌లోను, ఫాకల్టీ ఆఫ్ ఆర్ట్సులోను, కన్నడపాఠ్య

(మిగతా 3 వ పేజీలో)

ఒకరినొకరు సవాల్‌చేసుకోవడం మంచిదికాదు

ముఖ్యమంత్రి సలహా

చీరాల, ఫిబ్రవరి 13:— నదీజలాల వివాదం, భారీ విద్యుత్ పరికరాల ఫ్యాక్టరీ తరలింపు మున్నగు సమస్యలు ప్రజలను ఆందోళన పరచినవని, తాను ప్రభుత్వానికి నాయకత్వం వహిస్తున్న వ్యక్తి కనుక, తనకు ఎక్కువగా సంబంధించినప్పటికీ, ఈ సమస్యలపట్ల తాను బహిరంగప్రకటనలు కావించలేదని, నేడు ఇచ్చట సహకారనూలుమిల్లుకు ప్రారంభోత్సవం చేస్తూ ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి తెలియచేశారు.

ఉద్రేకంగా ప్రసంగించడం, ఒకరినొకరు సవాల్‌చేసుకోవడం మనలను ఎచ్చటకు తీసుకుపోజాలదని, ఆయన అన్నారు. కేంద్రనాయకులు శ్రీ హాఫీజ్ మహమ్మద్, శ్రీ అలగేశన్‌లు నదీజలాల వివాద పరిష్కారానికై శాయశక్తులా కృషి చేస్తున్నారని, వారిప్పుడు హైదరాబాద్‌లో రాష్ట్ర మంత్రులతోను ఉద్యోగులతోను సంప్రతించుతున్నారని ఆయన పేర్కొన్నారు.

ఏవిధంగాను ఆంధ్రుల ప్రయోజనాలకు హాని కలుగబోదని, మహారాష్ట్రను పోరాటానికి రావలసినదిగా మనం సవాల్ చేయడం సమస్యపరిష్కారానికి తోడ్పడదని ఆయన అన్నారు. మహారాష్ట్రకు ఆంధ్రను అమ్మడానికి కాని, ఆంధ్రకు మహారాష్ట్రాన్ని అమ్మడానికి కాని ఎవరూ యిష్టపడరని ఆయన అన్నారు.

మన రాష్ట్రాభివృద్ధికి మనకు శ్రీశైలం, పోచంపాడు, నాగార్జునసాగర్ ప్రాజెక్టులు కావాలని, వీటిమేరకు మనకుగల హక్కులను మనం వదులుకోబోమని ఆయన స్పష్టీకరించారు.

భారీ విద్యుత్ పరికరాల ఫ్యాక్టరీ తరలింపబడనున్నదనే వార్త విని, తానుకూడా ఆందోళన చెందానని, కాని యిది తరలింపబడదని కేంద్రమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం హామీ యిచ్చారని మంజూరు కావలసిన మరికొన్ని పరిశ్రమల కంటెని, ఇంతవరకు భారీ విద్యుత్ పరికరాల ఫ్యాక్టరీకి 150 లక్షల రూపాయల ఖర్చు పెట్టబడ్డాక, దానిని తరలించడం సంభవించదని ఆయన అన్నారు.

తాను జకోస్లావేకియా నిపుణులతో సంభాషించానని, ఎన్ని వోల్టేజీలుగల విద్యుత్ పరికరాలైనప్పటికీ నిర్మించడానికి తాము ప్రణాళికలు తయారు చేయగలమని వారు తెలియచేశారని ఆయన అన్నారు.

వెర్రితలలువేసిన చైనా జాతీయతత్వం

భారత కమ్యూనిస్టుపార్టీ విమర్శ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13:— మార్క్సిస్టు లెనినిస్టు పంథానుంచి వైదొలగి పిడివాదం ప్రదర్శిస్తున్న చైనా, ఇండియాపై దురాక్రమణ జరిపి, అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమాన్ని విచ్ఛిన్నం చేస్తున్నదని, మాస్కో-పెకింగ్ సిద్ధాంత భేదాలపై ఒక తీర్మానం ఆమోదిస్తూ భారత కమ్యూనిస్టుపార్టీ తీవ్రంగా విమర్శించింది. ఇండియాపై, చైనా దు

[మిగతా 3 వ పేజీలో]

భారీయెత్తున విదేశీ సహాయం నిలిపివేతకు అమెరికా నిర్ణయం

-అభిజ్ఞవర్గాల వెల్లడి

వాషింగ్టన్, ఫిబ్రవరి 13:—

అమెరికా ఇతరదేశాలకు చేస్తున్న ఆర్థిక సహాయం ఈతూరి పూర్తిగా తగ్గించి వేయడానికి నిర్ణయించినటు అభిజ్ఞ వర్గాలవల్ల తెలుస్తున్నది. చాలా దేశాలకు ఆర్థిక సహాయం ఈ సంవత్సరం నుంచీ అమెరికా ఆపివేయగలదని వారు వెల్లడించారు.

అమెరికా ఆర్థిక సహాయం ఇకపై అవసరం లేని దేశాలకు, లోగడ సహాయనిధులను సద్వినియోగంచేయని దేశాలకు ఇప్పటికీ ఆర్థికసహాయం నిలిపివేయ నిశ్చయించినట్లు అభిజ్ఞవర్గాలు వెల్లడిస్తున్నాయి.

వెనుకబడినదేశాలకు అమెరికా ఆర్థికసహాయ కార్యక్రమాలలో శ్రీ కెన్నెడీ ప్రభుత్వం చేసిన మార్పుల ననుసరించి సహాయం నిలిపివేయాలన్న నిర్ణయం పరిశీలింపబడుతున్నది.

విదేశీ సహాయం ఇకపై అవసరంలేని దేశాలు లిబియా, థాయిలాండ్ అని ఈవర్గాలు వివరించాయి. ఇక నాలుగైదు ఏళ్లలో ఫార్మోజా, ఇజ్రాయిల్, గ్రీస్‌లకు కూడా విదేశీ ద్రవ్య సహాయం అక్కరలేకపోవచ్చునట.

విదేశీ సహాయ వ్యవహారాల అధికారి శ్రీ డేవిడ్ బెల్ పన్నెండుదేశాలకు అమెరికాచేస్తున్న సహాయం దండుగగా ఉన్నదని భావిస్తున్నారట. ఇందులో లాటిన్ అమెరికాకు చెందిన రెండుమూడుదేశాలు కూడా ఉన్నవని తెలుస్తున్నది. వీటికి ఆర్థికసహాయం ఆపివేస్తారట.

పెద్దదేశాలకుచేసే ఆర్థికసహాయంకూడా తగ్గించివేయాలని అమెరికా ఆలోచిస్తున్నదని అభిజ్ఞవర్గాలు వివరించాయి.

ఇండోనేసియాకు చేసే సహాయం పూర్తిగా మానివేయాలని కొందరు, ఇండోనేసియా ప్రభుత్వంలోని అధికారుల నిర్మాణాత్మక వైఖరినిచూసి సహాయం తగ్గించరాదని కొందరు అమెరికన్ ఆర్థికనిపుణులు భావిస్తున్నారట.

ఇండియా, పాకిస్తాన్, నైజీరియా, కొలంబియాలకు అందజేస్తున్నఆర్థికసహాయం అత్యంత ఉపయోగకరంగా ఉన్నదని అమెరికా సంతృప్తి చెందుతున్నదట.

కాంగోనుండి భారత సైన్యం ఉపసంహరణ

మార్చి 14 న మొదటిజట్టు స్వదేశానికి పయనం

ఐక్యరాజ్య సమితి, ఫిబ్రవరి 13:— కాంగోలోని భారత సైన్యానికి చెందిన మొదటి జట్టు మార్చి 14 న యుద్ధ నౌకలో దారెస్ సలామ్ నుండి బయలుదేరుతుంది. మొదటి జట్టులో 2400 మంది సైనికులు వుంటారు.

ఇండియానుండి తిరిగివచ్చిన తరువాత ఇదే నౌకలోనే మిగిలిన భారత సైనికులు స్వదేశానికి బయలుదేరి వెడతారు. కాంగోలో ప్రస్తుతం అయిదువేలమంది సైనికులు వున్నారు.

చైనీస్ దురాక్రమణ జరిగినవెంటనే ఇండియా తన సైన్యాన్ని కాంగోనుండి ఉపసంహరించుకోవాలని నిర్ణయించింది. కాని ఆతరువాత సమితి కోరికపై కొన్నాళ్లపాటు సైనికులను కాంగోలోనే ఉంచడానికి ఇండియా అంగీకరించింది.

వాణిజ్య సంస్థలలో అవినీతి నిర్మూలన

త్వరలోనే రహస్య పరిశోధక సంస్థ ఏర్పాటుకు కేంద్రం నిర్ణయం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13:—

వాణిజ్య సంస్థలలో అవినీతిని అరికట్టే నిమిత్తం వాటి కార్యకలాపాలకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు రహస్యంగా సేకరించడానికి కేంద్ర హోమ్‌మంత్రిత్వశాఖ త్వరలోనే ఒకపరిశోధక సంఘాన్ని (సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్) నెలకొల్పనున్నది.

ఇటు ప్రైవేట్ రంగంలోను, అటు ప్రభుత్వ రంగంలోని వాణిజ్య సంస్థలలో అవినీతి పెచ్చు పెరిగిపోతున్నట్టు వస్తున్న ఫిర్యాదులను పురస్కరించుకొని ఈ సంఘాన్ని నియమించడానికి నిర్ణయమైనది.

ఈ సంఘం ప్రధానంగా ఈ దిగువ విషయాలపై రహస్యంగా పరిశోధన జరుపగలదు: (1) జాయింట్ స్టాక్ కంపెనీలలో పెద్దపెద్ద మోసాలకు సంబంధించిన కేసులు, అవినీతి, నిధుల దుర్వినియోగం.

(2) ప్రభుత్వ శాఖలలోను, ప్రభుత్వ రంగంలోని వాణిజ్య సంస్థలలోను అవినీతి, కేంద్ర ప్రభుత్వోద్యోగులకు సంబంధం కలిగి ఉన్న అవినీతి కేసులు.

(3) కేంద్ర చట్టాల ఉల్లంఘన—ఎగుమతి దిగుమతి నిబంధనలు, విదేశ మారక ద్రవ్యం నిబంధనలు ఉల్లంఘించడం మొదలైనవి. టోకు స్పెక్యులేషన్ల వ్యాపారం, ప్రభుత్వ రహస్యాల చట్టం ఉల్లంఘనకు సంబంధించిన కేసులు.

అఖిలభారతస్థాయిలో పెద్దయెత్తున జరుగు

(మిగతా 3 వ పేజీలో)

కాశ్మీర్ సమస్య:

కలకత్తా చర్చలు ఫలప్రదం కాగల అవకాశాలు మృగ్యం

ఉభయ పక్షాలు తమ దృక్పథాన్ని మార్చుకుంటేతప్ప పరిష్కారం అసాధ్యం

(మన విలేఖరి) కరాచీ, ఫిబ్రవరి 13:—

వచ్చే మూడువారాల వ్యవధిలోను కాశ్మీర్ సమస్యపై ఇండియా, పాకిస్తాన్‌లు తమ ఆలోచనాధోరణిని, దృక్పథాన్ని పూర్తిగా మార్చుకుంటేనే తప్ప-కలకత్తాలో జరుగనున్న నాల్గవఘట్టం సంభాషణలు ఫలప్రదం కాగల అవకాశాలు బహుతక్కువగా ఉన్నట్టు కనిపిస్తున్నది.

ఉభయదేశాల ప్రస్తుత ధోరణి ఎంత పరస్పర విరుద్ధమైనదిగా ఉన్నదో కరాచీలో జరిగిన సంభాషణలు ఋజువుచేసినవి. సంభాషణలను కేవలం కాశ్మీర్‌సమస్యకు పరిమితంచేస్తేనేగాని వ్యవహారం అసలు ముందుకు కదలనే లేదు.

కాశ్మీర్‌లోయను తన అధీనంలో ఉంచుకుంటూనే సమస్యను త్వరితగతిని పరిష్కరించుకోవాలని భారతదేశం కోరుతున్నట్లయితే దానికి ప్రత్యామ్నాయంగా ఇతరత్రా ఏదైనా ఇవ్వడాన్ని గురించి ఆలోచించవలసిఉంటుంది. పాకిస్తాన్ కూడా తన కోరికలను ప్రకటించేవిషయంలో వెనుకటికంటే మరింత వాస్తవిక దృక్పథాన్ని అవలంబించవలసి ఉంటుంది.

కరాచీసంభాషణల్లో చిట్టచివరిరోజున విదేశాంగమంత్రి శ్రీ భుట్టో ప్రదర్శించిన సామరస్యధోరణిని, సహేతుకత్వాన్నిమరింత విస్తృతస్థాయిలో ప్రదర్శించడానికి పాకిస్తాన్ సంసిద్ధమై ఉండాలి.

కరాచీ సంభాషణలు విఫలంకాకుండా రక్షించబడినవంటే ఉభయప్రతినిధివర్గాల నాయకులు ఆఖరిరోజు సమావేశంలో కనపర్చిన సామరస్యపూర్వకమైన వైఖరియే ప్రధానకారణం.

సమస్యాపరిష్కారానికి ఉభయపక్షాలు సూచించిన మార్గాలు పరస్పర విభిన్నమై ఉండడంవల్లనే కరాచీ సంభాషణలు దెబ్బతిన్నాయి.

ఖాట్మండూ, ఫిబ్రవరి 13 :— నేపాలు మాజీ సర్వసేనాని ఫీల్డుమార్షల్ రుద్రశంషేర్ జంగ్ బహదూర్‌రాణా దక్షిణ నేపాల్‌లో మొన్న మరణించారు. ఆయన వయస్సు 78.

శ్రీ శే. పులివాటి శ్రీరాములుగారు

చింతలపూడి (పశ్చిమగోదావరిజిల్లా) గత 40 సంవత్సరములుగా చింతలపూడి తాలూకా అన్నిప్రజాహిత కార్యక్రమములలో ఉత్సాహముగా పాల్గొన్నటువంటి దేశసేవకులైన వీరు ది 4-2-1963 తేదీన రాత్రి 7 గంటలకు భీష్మఏకాదశి సోమవారమునాడు పరమపదించినారు. భార్య, 4కుమారులు, 5 కుమార్తెలు, అల్లుండ్రు, మనుమలు, మనుమరాండ్రు, బంధువులు వీరి ఆత్మశాంతికి భగవంతుని ప్రార్థించుచున్నారు. పెద్దకర్మ ది. 18—2—1963 చింతలపూడిలో జరుగును.

ఇట్లు, జ్యేష్ఠపుత్రుడు,
పులిపాటి పురుషోత్తం

వైద్యము

సంవత్సరాల తరబడి బాధపడుతూ లేక అన్నం లేని మొండివ్యాధులకు నమ్మకమైన చికిత్సలు. నాడి పరీక్షతో వ్యాధిని నిర్ణయింతురు. ఆపరేషన్ కాకుండా అనేక వ్యాధులను కుదిర్చిరి. ఇప్పటికి వచ్చుటకువీలులేనివారు ఫారముకొరకు వ్రాయండి.
రావూస్ ప్రాడక్ట్సు, ఫోన్ : 598
శొత్రాత్రివారితోట, గుంటూరు—1.

అప్పు తీసుకొనండి

రు 250 మంచి రు 10,000 వరకు స్వంత పూచీమీద, పెండ్లికి, వ్యాపారానికి, యింటికి, కారుకు, ఫ్యాక్టరు వగైరాలకు స్వంత పూచీల మీద అప్పు తీసుకొని సులభమైన వసరి వాయిదాలలో తీర్చండి. ఉచిత ప్రాస్పెక్టసుకు ఇంగ్లీషులో గాని హిందీలోగాని వ్రాయండి.
KUBER FINANCE (P) LTD.,
(K-42), Amritsar-5.



ఉన్మాద చికిత్స

ఒక రోజు మందు వలన లాభము కలుగును 30 రోజుల మందు వెల రు. 25/— మెంటల్ ఆయిల్ వెల రు. 8/—
కొటవైద్య వం. మనోహర్ లాల్ మిశ్ర శౌషధాలయం, ఉన్మాద్ చికిత్సాలయం, చౌక్ మైదాన్ ఖాన్, చార్మినార్ హైదరాబాద్ — ఆం. ప్ర.



మీకు
'ZEPHROL'
'జెఫ్రోల్'
కాఫ్ సిరప్
అవసరం
దగ్గులను త్వరగా నిలుపును
పిల్లలకు ప్రీతికరమైనది
జెఫ్రోల్
నిర్మాతలు
మే అండ్ బేకర్ లిమిటెడ్
మే అండ్ బేకర్(ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్
బొంబాయి · కలకత్తా · గౌహతి · మద్రాసు · న్యూఢిల్లీ

పరిషత్తు, సమితులలో కొన్ని ఉద్యోగాల రద్దు

బందరు, ఫిబ్రవరి 12:— దేశంలో ఏర్పడిన అత్యవసర పరిస్థితి దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం కొన్ని ఉద్యోగ పదవులను రద్దుచేయుటంద్వారా పొదుపు సాధించపూనింది.

తదనుగుణంగా, జిల్లా పరిషత్తులలో డిప్యూటీ సెక్రటరీ (జనరల్ శాఖ) ను మార్చి 1 నుండి, పంచాయతీ సమితులలో మేనేజరు పోస్టును ఏప్రిల్ 1 నుండి రద్దు చేస్తున్నారు. ఇది అన్ని జిల్లాలకూ వర్తిస్తుంది. (మ. ప.)

శ్రీశుభకృత్‌నామ సంవత్సర
మాఘ బహుళ షష్ఠి
1963 ఫిబ్రవరి 14, గురువారం
బహుళ షష్ఠి పూర్తి.
చిత్ర సా. 4—08
వర్జ్యము రా.10—26నుంచి 12—14 వరకు

ఉపనిషత్సందేశం

'బలం, బలం', అని ప్రతి పుటనుంచీ ఉపనిషత్తులు ఉద్ఘోషిస్తున్నాయి. మనం గుర్తుంచుకోవలసిన గొప్ప విషయాల్లో ఇది ఒకటి. నా జన్మలో నేను నేర్చుకున్న గొప్ప గుణపాఠంకూడా ఇదే. 'ఓయి మానవుడా, నీవు దుర్బలుడవుగా వుండవద్దు'—అని హెచ్చరిస్తున్నాయి ఉపనిషత్తులు. —వివేకానంద.

ఆంధ్రప్రభ
1963 ఫిబ్రవరి 14, గురువారం

చీరాల నూలుమిల్లు

చేనేత పరిశ్రమకు చిరప్రసిద్ధమైన చీరాలలో ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి నేడు ప్రారంభోత్సవం జరిపిన సహకార నూలుమిలు స్థాపనతో ఆంధ్ర చేనేత పరిశ్రమ తన అభివృద్ధి పథంలో మరొక ముఖ్యఘట్టాన్ని చేరుకుంటున్నది. ఆంధ్ర చేనేత మగ్గాలకు 40 నంబరుకు తగ్గని సన్ననూలును సప్లయిచేయడానికి పూనుకున్న మొట్టమొదటి ఆంధ్ర సహకార నూలు మిల్లు ఇదే.

భారత దేశంలోకెల్ల మొట్టమొదటగా సహకార రంగంలో స్థాపించబడిన గుంతకల్లు నూలు మిలులోనేమి, ఇటీవల హైదరాబాదులో నెలకొల్పబడిన నూలు మిలులోనేమి. 40 నంబరుకు తగ్గిన ముతకనూలు మాత్రమే ఉత్పత్తి అవుతుంది. నూలు సప్లయి విషయంలో ఆంధ్ర చేనేత పరిశ్రమకు పరాశ్రయత్వం తొలగిపోవాలంటే, సన్ననూలు ఉత్పత్తిచేసే మిల్లులు కూడా ఇచట విరివిగా స్థాపన కావడం అత్యంతావశ్యకం.

చేనేత పారిశ్రామికుని పనితనం ముతక రకాలలోకంటె సన్నరకాలలో మరింత వింత హొయలు చూపుతుంది. పేదలనేకాక ధనికులనుసైతం చేనేత వస్త్రాలకు మోజుపడేటట్టుచేసేది రమణీయమైన ఈ నాజూకుతనమే. దీనిని తగినంతగా పోషించనంతకాలం చేనేత పరిశ్రమకు సరియైన పోషణ లభించనట్లే. మధ్యతరగతి కుటుంబాలవారుకూడా సన్నరకం చేనేతవస్త్రాలను మిక్కిలిగా అభిమానిస్తూ వుంటారనేది ఇచట గమనించడం అవసరం.

చేనేత మగ్గాలకు నూలు బట్టలమిల్లులకు గిట్టుబాటయ్యే ధరకు గాక హెచ్చుధరకు లభించే దుస్థితి చేనేత పరిశ్రమాభివృద్ధిని విపరీతంగా కుంగదీస్తున్న సంగతి జగద్విదితమే. పరిశ్రమను వీలైనంత వరకు ఆ దురవస్థనుంచి తప్పించడానికే రాష్ట్రంలో ఈ సహకార మిల్లులస్థాపన ప్రారంభమయింది. మూడవదియైన ఈ చీరాల నూలుమిల్లు స్థాపనను అనేక ప్రతిబంధకాల నెదిర్చి అమోఘమైన కార్యదీక్షతో సాధించిన ఘనత ముఖ్యంగా శ్రీ ప్రగడ కోటయ్యగారిదని చెప్పక తప్పదు.

గుంతకల్లుమిల్లు స్థాపననాడు రు. 36 లక్షల మూలధనాన్ని చేనేత సంఘాలవారే స్వయంగా సమకూర్చుకోగలిగారు. కాని, చీరాలమిలు స్థాపనకు వారు ఇచ్చుకోగలిగిన మొత్తం రు. 9లక్షలు మాత్రమే. సహకార మిలుల స్థాపన రానురాను ఎంత కష్టతరమో దీనిని బట్టి ఊహించుకోవచ్చు. మిల్లుల స్థాపనకు ఇతరత్రా కూడా సహాయ సంపత్తులు సమృద్ధిగా ఒనగూడితేతప్ప ఈ కార్యక్రమం చక్కగా నెరవేరడానికి అవకాశంలేదు. ఇంకా కనీసం ఆరు సహకార నూలుమిల్లులైనా రాష్ట్రంలో నెలకొల్పవలసిన అవసరం వున్నదని నాయకులు గుర్తించుతున్నారు.

సహకార నూలు మిల్లుల మూలధనంలో నూటికి 51 వంతుల వాటాలను ప్రభుత్వం ఇప్పుడు సమకూర్చుతున్నమాట నిజమే. ఆ లెక్కను చీరాల మిల్లుకు ప్రభుత్వం పెటిన పెట్టుబడి రు.9.55 లక్షలుకాగా, స్టేటు ఫైనాన్షియల్ కార్పొరేషన్ నుంచి తీసుకొన్న ఋణం రు. 10 లక్షలతోకూడా చేరి ఈ మొత్తం చేనేత పారిశ్రామికులు చెల్లించిన వాటా మొత్తానికి రెండురెట్లు మాత్రమే అయింది. సహకార రంగంలోని పంచదార మిల్లులకు రైతులు పెట్టుబడి పెట్టేదానికంటె పదిపన్నెండు రెట్లవరకూ ప్రభుత్వ సహాయం, ఋణసౌకర్యం లభిస్తూవుండగా సహకార నూలుమిల్లులకు రెండు రెట్ల సౌకర్యం మాత్రమే లభించడం శ్రీ కోటయ్యగారన్నట్లు యుక్తంగాలేదు. సహకార మిల్లులకు ఏ రూపేణా అయినా ఇతోధిక సౌకర్యం ఒనగూడేటట్లు ప్రభుత్వం తగిన ఏర్పాటులు చెయ్యడం అవసరం.

మిలుల నిర్వహణకు కావలసిన సాంకేతిక సిబ్బందికి, కార్మికులకు శిక్షణ సౌకర్యాలు ఒనగూర్చవలసిన అవసరాన్ని గురించి శ్రీకోటయ్యగారు ప్రత్యేకించి ప్రస్తావించారు. మంగళగిరిలో సాంకేతిక కళాశాలను నిర్వహించే పథకాన్ని ప్రభుత్వం వెంటనే చేపట్ట గలదని ఆశిస్తున్నాము. అదేరీతిగా నూలు మిలులలో కుశలురైన కార్మికులుగా పనిచేయగల యువకులకు పెద్దపెద్ద మిల్లులలో కొంత కాలంపాటు తగిన శిక్షణ నిప్పించే ఏర్పాట్లు చేయడం కూడా అవసరం.

నూలు మిలులను విరివిగా స్థాపించి, సరసమైన ధరకు నూలు చేనేత పారిశ్రామికులకు సమృద్ధిగా అందించ గలిగిన నాడు చేనేత పరిశ్రమ తనకాళ్ళ మీద తాను నిలువగలిగే శక్తిని చాలవరకు సంపాదించుకుంటుందనడానికి సందేహం లేదు. అయితే, స్థాపించబడిన మిల్లులు పటిష్ఠంగా పనిచేసి ఆశించిన ఫలితాలు సాధించవలసిన అవసరం కూడా వున్నది. చీరాల మిల్లు నిర్వాహకులు అట్టి కార్యదీక్షలో పూర్తిగా నిమగ్నులు కాగలుగుతారని ఆశిస్తున్నాము.

బెంగాల్ కమ్యూనిస్టు పార్టీపై కంట్రోలుకు శ్రీడాంగేవర్గంప్రయత్నం

పార్టీ పునర్నిర్మాణానికి అడ్‌హాక్ కమిటీ ఏర్పాటు

(ఆంధ్రప్రభ విలేఖరి)

ఢిల్లీ, ఫిబ్రవరి 13:— భారత కమ్యూనిస్టు పార్టీలో మాస్కో విధానాలను బలపరిచే ప్రస్తుత మితవాద నాయకులు బెంగాలు పార్టీ శాఖను రద్దుపరచుకోడానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. బెంగాలు పార్టీ శాఖను పునర్నిర్మాణం చేయుడానికి శ్రీ సోమనాథలహరి, భవానీసేన్ శ్రీ ఇందర్‌జిత్ గుప్త, శ్రీమతి రేణుకా చక్రవర్తి, శ్రీ విశ్వనాథ ముఖర్జీలతో ఒక అడ్‌హాక్ కమిటీ ఏర్పాటు చేయబడింది. వీరందరు మితవాద వర్గానికి చెందినవారే.

పార్టీ అధ్యక్షులు శ్రీ డాంగేనిన్నసాయంత్రం విలేఖరులతో మాట్లాడుతూ, బెంగాలులో నాయకులందరు జైళ్ళలో ఉన్నందున అక్కడ పార్టీని పునర్నిర్మాణం చేయవలసి వచ్చిందని తెలియచేశారు.

సరిహద్దు వివాదం గురించి మాట్లాడుతూ, బాగా అనుభవంవుండి అధికారంలో ఉన్న చైనీస్ కమ్యూనిస్టు పార్టీ వంటి మార్క్సిస్టు పార్టీ సరిహద్దు వివాదాన్ని సృష్టించి, సాయుధ సంఘర్షణలను ప్రోత్సహించటంపహించరానిదని స్పష్టం చేశారు. ప్రపంచ కమ్యూనిస్టు పార్టీల సమావేశంలో ఇండియా అనుసరిస్తున్న విధానం ప్రశంసనకు గురి అయినదని శ్రీ డాంగే పేర్కొన్నారు.

ప్రపంచ కమ్యూనిస్టు పార్టీల మహాసభను ఏర్పరచటంవల్ల తిరిగి కమ్యూనిస్టు ఉద్యమంలో సమైక్యత ఏర్పడగలదని శ్రీ డాంగే అన్నారు. ప్రపంచ కమ్యూనిస్టు పార్టీల మహాసభను ఏర్పరచాలన్న సూచనను తాము చాలాకాలం క్రిందటనే బలపరిచామని ఆయన అన్నారు.

కొలంబో ప్రతిపాదనలను భారత ప్రభుత్వం ఆమోదించడాన్ని కమ్యూనిస్టుపార్టీ బలపర్చిస్తున్నదని శ్రీ డాంగే వివరించారు.

ఆంధ్రప్రదేశ్‌లో గృహనిర్మాణ పథకాలు

రచన:
శ్రీ సి. వి. హెచ్. రావు

వివిధ గృహనిర్మాణ పథకాలకు గాను జీవిత భీమా కార్పొరేషను రాష్ట్రాలకు ఋణం ప్రకటించిన కేటాయించిన పథకాలకు కోట్ల రూపాయలందులో ఆంధ్రప్రదేశకు 1963—64 వ సంవత్సరానికి కోటి రూపాయలు లభించగలవు. ఆ మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వం స్వల్పాదాయవర్గాల గృహనిర్మాణ పథకంపాటు, శ్రామిక వార్డుకుల గృహనిర్మాణ పథకం, మధ్యమాదాయ వర్గాల గృహ నిర్మాణ పథకాలకువంపిణీచేయవలసి యున్నది. రాష్ట్రంలోని మునిసిపల్ సంఘాలు పథకాలను రూపొందిస్తే, వాటి అవసరంగా రాష్ట్ర ప్రభుత్వం వాటికి ఋణాలను పంచుతారు నేస్తుంది.

భవన నిర్మాణ పరికరాల ఖరీదు పెరుగుదల, ఇనుము, సిమెంటుల కొరతవల్ల ఆ మొత్తంతో ఎన్ని యిండ్లు నిర్మించటం సాధ్యమవుతుందో చెప్పడం కష్టం. ప్రణాళికా వ్యయం తగ్గించు, జాతీయ అత్యవసర పరిస్థితి సందర్భంలో గృహ నిర్మాణ పథకాలకు బలియివ్వడం సంతోషించతగ్గ విషయం కాదు. ఆహారోత్పత్తి పథకాలకు ధనం కేటాయింపును ఎక్కువచేసి, రైతులకు ప్రోత్సాహక విధ్యలు అమలు జరిపి ఆహారోత్పత్తికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నాము. అది అవసరమూ సమంజసమూ కూడ.

మానవునికి ఆహారం తరువాత అవసరం తలదాచుకోడానికి గూడు అన్నసంగతి మరువరాదు. గృహనిర్మాణ ప్రాజెక్టులకు ధనం కేటాయింపు తగ్గించినందున యీ ముఖ్యవిషయాన్ని మనం విస్మరించామనే అనాలి.

అది అలా వుండగా గృహనిర్మాణ కార్యక్రమానికి కేటాయించిన మొత్తం వివిధ పథకాలకు ప్రాధాన్యాన్ని బట్టి కేటాయించడంలో లక్ష్యం దులు పద్ధతిఅనుసరించబడింది. అందులో హెచ్చు మొత్తం ప్రభుత్వోద్యోగులకు ఇండ్లను నిర్మించడానికి ఖర్చుపెట్టనున్నారు. ఇక అప్పుడు ప్రజలలోని ఇతర వర్గాలవారికి ఇండ్లు కట్టడానికి అతి కొద్దిమొత్తం మాత్రం మిగులుతుంది.

దేశంలో గృహకొరత సమస్య దూరదృష్టిలోను, ముందు ఆలోచనతోను, పరిశీలించబడటం లేదు. పారిశ్రామిక కార్మికులకు ఇండ్లు కట్టించే బాధ్యత పూర్తిగా పారిశ్రామికులమీద పెట్టి, ప్రయివేటు గృహనిర్మాణ సంస్థలకు అన్ని సౌకర్యాలూ కల్పిస్తే దేశంలో యిప్పటికంటె ఎక్కువ ఇండ్లు కట్టడానికి ఇళ్ళ కొరత తగ్గించడానికి వీలవుతుంది.

ఈ పథకాల విజయం భవన నిర్మాణ పరికరాలు సరసమయిన ధరలకు లభించడము మీద, నగరాలలో స్థలాలు అమ్మకం వ్యాపారంచేసే ధనవంతుల ఆటలు సాగకుండా చేయుడంమీద ఆధారపడి వున్నది. అట్టి వ్యాపారం సంఘ విద్రోహక చర్యగా పరిగణించి, వారిపై తీవ్రచర్యలు తీసుకోవాలి.

మురికిపేటల నిర్మూలన

నగర ప్రాంతాలలో మురికిపేటల నిర్మూలన పథకాలకూ, స్వల్పాదాయ వర్గాల గృహనిర్మాణ పథకాల విషయంలో రాష్ట్రప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించాలి. హైదరాబాదు హవుసింగ్ బోర్డు కార్యకలాపాలను హైదరాబాద్ నగరం వెలుపలకు కూడా విస్తరింపచేయుదలచుకున్నారు. గృహకొరతను తీర్చడంలో కాని, గృహనిర్మాణవ్యాప్తి తగ్గించడంలోగాని, యీబోర్డు ప్రజల మాన్యానికి పాటుపడుతుండే ప్రసిద్ధి ఉంది. ప్రభుత్వ గృహాలను నిర్మించేపనిలో పాటుపడుతూ, గృహ నిర్మాణం విషయంలో గుత్తాధికారం పొందినప్పుడు యీ బోర్డు వ్యవహరిస్తున్న పద్ధతినే వారంఉంది. పైగా ఈ సంస్థ కల్పించిన ఇళ్ళ ధరలను క్రమంగా పెంచుతున్నదనే వారివల్లకూడా సామాన్య ప్రజలకు వారి గృహనిర్మాణ ప్రయత్నాలకు కూడా అభిప్రాయం బయలుదేరింది. ఈ సంస్థ కార్యక్రమం విస్తరించేయునంతలోగానే పథ పరిశీలను లోబడి వుండేట్లు కూడా చేయాలి.

ఆంధ్రకమ్యూనిస్టుపార్టీలో సంచలనం

ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు పార్టీలో ఇటీవల సంచలనం పెట్టింది. కాని, ఆ సంచలనం దేశ రక్షణ కార్యక్రమాలకు ఏమీ సహాయకారిగా వుండదని చెప్పడానికి వీలులేదు. గ్రామ రక్షణ పథకంలో భాగంగానిర్మిస్తున్న గ్రామ వలంటీరు దళ పథకాన్ని కమ్యూనిస్టుపార్టీ దుయ్యబట్టింది.

గ్రామ వలంటీరు దళాన్ని నిర్మించాలని ప్రభుత్వ నిర్ణయం. పంచాయితీరాజ్య పథకంలోని ప్రజాస్వామిక స్వరూపాన్ని పూర్తిగా మార్చివేసేనది వలంటీరుదళ నిర్మాణంలో కమ్యూనిస్టు సభ్యులనూ, సానుభూతిపరులనూ, మినహాయిస్తున్నారని, ముఖ్యమంత్రికి నచ్చచెప్పడానికి ఆ పార్టీ ఒక రాయబారవర్గాన్ని పంపింది. గ్రామ పరిపాలనా యంత్రాంగంలో చట్టప్రకారం ముఖ్యమైనప్పటికైనా గ్రామ పంచాయితీల ప్రతిపత్తిని యీ వలంటీరుదళం నిర్మాణ నిర్ణయం కించపరచినదని, కూడా వారు ముఖ్యమంత్రితో చెప్పినట్లు తెలుస్తోంది.

ఈ విమర్శ నిరాధారమూ, అర్థరహితమూనూ, వ్యవసాయోత్పత్తుల పెంపుదల, జాతీయ అత్యవసరపరిస్థితి ప్రాముఖ్యాన్ని ప్రజలకు తెలియచెప్పడం విషమ పరిస్థితిని ఎదుర్కోడానికి పౌర రక్షణ ఏజన్సీని నెలకొల్పడం, మొదలైన విషయాలలో పంచాయితీలకు తోడ్పడటమే గ్రామ వలంటీరు దళాల ప్రధాన విధి. ఈ దళాలు గ్రామ పంచాయితీలతో చేదోడు, వాదోడుగా పనిచేస్తుంది. కాని, గ్రామ పంచాయితీలంపైన పెత్తనం చలాయించేది కాదు. గ్రామ పంచాయితీ లేక, 2 పంచాయితీ సమితి అధిపత్యం క్రింద ఆ దళాల క్రింద యీ దళాలు పనిచేస్తాయి. అందువల్ల వలంటీరుదళం కార్యకలాపాలపై చురుకైన అజ్మాయిషీ వహించవలసినది పంచాయితీలు, లేక సమితులు.

గ్రామంలోని వయోజనులు అందరూ ఆ దళంలో సభ్యులుగా వుంటారు కాబట్టి కమ్యూనిస్టు పార్టీ సభ్యులను కేవలం కమ్యూనిస్టులన్న కారణంగా దానినించి మినహాయించడానికి అవకాశం లేదు. అబద్ధపు పుకారులను ప్రచారంలోకి తేవడానికి, పంచమాంగదళంగా వ్యవహరించాయనీ, లేక వలంటీరుదళ లక్ష్యాల సాధనకు గ్రామ ప్రజలు ఐకమత్యంతో పరస్పర సహకారంతో వ్యవహరించకుండా నిరోధించడానికి కమ్యూనిస్టులు, వారి సహచరులు పూనుకున్నప్పుడే గ్రామ వలంటీరు దళం ఏర్పాటు కమ్యూనిస్టు పార్టీకి ఏమయినా యిబ్బంది కలుగజేస్తుంది.

ఆంధ్రప్రదేశ్‌లో నాటకకళ

ఆంధ్రప్రదేశ్ నాట్యకళా పరిషత్తు ఆధ్వర్యాన హైదరాబాదులో నాటకపోటీలు యీ వారంలో జరిగాయి. కొన్ని నాటకసంఘాలు ప్రదర్శనలిచ్చాయి. నాటక కళకు ఎక్కువ ప్రోత్సాహం, వేతం కాగలదు. సహాయం లేని యీ రోజులలో చాలా కొద్ది నాటకసంఘాలు మెప్పుకోదగ్గ ప్రదర్శన లిచ్చాయి. అంటే అది సంతోషకరమయిన విషయం.

ఆంధ్రదేశంలో ఒకప్పుడు గొప్పగా ప్రజాదరణపొంది, అభ్యుదయస్థాయిలో ఉండే నాటక కళ యీమధ్య కొన్ని సంవత్సరాలనుండి వెనుకబడింది. దానికి కారణాలు ఏమైనా, ఆ కళను పునరుద్ధరించి, దానికి ప్రజాభిమానాన్ని, ఆదరణను సంపాదించేందుకు సహాయం చేయడం ఎంతైనా అవసరం. కళ్ళ, సినిమాల ప్రభావం అడుగుపెట్టినందులో నాటకకళా పరిస్థితి యీ సందర్భంలో చేయూత నిస్తే కృషి చెయ్యకపోవడంతప్ప, నాటక కళ తిరిగి యీ స్థితి నుండి యిప్పటికీనా ఉన్నదని చెప్పాలి.

నాటక కళాభివృద్ధికి కావలసిన చర్యలు, వసతులు గురించి విమర్శలు జరుగుతుంటాయి. సహాయాలు చేయుటం, జరుగుతూనేవుంది. రాష్ట్రంలో కొన్ని ప్రాంతాలలో నాటక సంఘాలు బయలుదేరి, నాటక ప్రదర్శనలు ఏర్పాటు చేస్తున్నాయి. వాటి ప్రయత్నాలు, కృషి మెచ్చుకుంటూనే, వాటిని నిర్వహించి సంఘాలను వాటిలో ఉపయోగపడే యువకుల్ని ప్రోత్సాహపరిచి, నాట్యప్రదర్శనల్లో కొత్త పద్ధతులను ప్రవేశపెట్టి ఇంకా నాటకకళను పునరుద్ధరించడానికి కావలసిన యితర చర్యలు తీసుకోడానికి నాట్యకళాపరిషత్ పూనుకోవాలి. వీలయినంత త్వరలో యీ సందర్భంలో వారొక పథకం తయారుచేసి, దానిని నిర్వహించడానికి ప్రభుత్వం నుంచి తగు ఆర్థికసహాయాన్ని సంపాదించాలి.

నాటకాలలో ప్రముఖస్థానం సంపాదించడానికి, ఒక సంస్థ ఏర్పాటుచేసి, ఆ కొత్త వృత్తి నామెట్టు దానిలో శిక్షణ ఏర్పాటుచేసి, కొన్ని వృత్తులలో శిక్షణ ఏర్పాటుచేస్తే, దానివల్ల నాటకకళ అభివృద్ధి కావడానికి దోహదం చేసినట్లు అవుతుంది. ఏ వృత్తిలోనైనా క్రమశిక్షణ అవసరమని ప్రధాన వృత్తులను యీరాటలో మనం గ్రహించాము. నాటకాలలో పాల్గొనే కళాకారులు, కవులు కొంతవరకు అంగీకరించినా, క్రమశిక్షణవల్ల నాటకకళ మరింత వర్ధిల్లుతుందనటంలో సందేహం లేదు.

జాతీయ నాటక ప్రదర్శన మండలి నొకదానిని స్థాపించటం దేశం మొత్తంమీద నాటకకళకు ప్రోత్సాహంగా ఉంటుంది. కాని, అట్టి సంస్థ ఏర్పాటయినప్పటికీ యిబ్బందులున్నప్పటికీ, వివిధ రాష్ట్రాలలో రాష్ట్ర నాటకమండలాళ్ని ఏర్పాటు చేయటం అవసరం. ఆంధ్రరాష్ట్రంలో అట్టి సంస్థను స్థాపించడానికి సంగీత నాటకకళాపరిషత్, నాట్యకళా పరిషత్, ఇతరసంఘాలు కృషి చేయాలి.

(కాపీరైటు :— ఇండియా న్యూస్ అండ్ ఫీచర్ ఏలయన్సు)

ఆఫ్రో-ఏషియన్ సభలో ఇండియా ధోరణి అభ్యంతరకరమట!

—పీపుల్స్ డెయిలీ కువిమర్శ

పెకింగ్, ఫిబ్రవరి 13:— ఇటీవల ఆఫ్రో-ఏషియన్ మహాసభలో ఇండియా ఆఫ్రో-ఏషియన్ సమైక్యతకు భంగకరంగా ప్రవర్తించినదని చైనీస్ కమ్యూనిస్టుపార్టీ అధికార పత్రిక 'పీపుల్స్ డెయిలీ' ఆరోపించింది.

ఆఫ్రో-ఏషియన్ మహాసభలో పాల్గొన్న భారత, ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా ప్రజలు మరింత సన్నిహితులై కృషి చేయాలని ప్రకటిస్తున్నప్పటికీ ఆ తీర్మానాలవల్ల ఉత్తేజితులైన చైనీస్ ప్రజలు చాలా ఆశాభావంతో ఉన్నారనీ 'పీపుల్స్ డెయిలీ' వివరించింది.

ఆఫ్రో-ఏషియన్ మహాసభ విజయవంతమైనదని ఆసియా, ఆఫ్రికా ప్రజల పోరాటానికి చక్కని ప్రణాళికను ప్రతినిధివర్గం చర్చలు ఆసియా, ఆఫ్రికా దేశాల సమైక్యతకు విరుద్ధంగా ఉన్నవని కూడా 'పీపుల్స్ డెయిలీ' కువిమర్శ చేసింది.

మోషీ మహాసభ ప్రధాన తీర్మానాలు సామ్రాజ్యవాదం, వలసతత్వవాదం, నూతన వలస విధానంపూర్తిగా నిర్మూలించడానికి రూపొందించడని పత్రికా నిపుణులు పేర్కొన్నారని కూడా చైనా వార్తాసంస్థ ప్రకటించిందట.

సమైక్యతతో ఆసియా ఆఫ్రికా దేశాలు సామ్రాజ్యవాదులను ప్రతిఘటించాలని మహాసభ తీర్మానించిందట.

'ఈ సమావేశంలో ఒక దేశానికి — ఇండియాకు — చెందిన ప్రతినిధివర్గం మాటలు, చేతలు సమైక్యతకు, సామ్రాజ్యవాద వ్యతిరేక ఉద్యమానికి, కోటానుకోట్ల ఆఫ్రో-ఏషియన్ ప్రజల ఆశయాలకుభంగకరంగా పరిణమించడంవిచారకరం అని 'పీపుల్స్ డెయిలీ' ఆడిపోసుకుంది.

నదీజలాల అఖిలపక్ష కార్యాచరణ సంఘ సమావేశం

హైదరాబాద్, ఫిబ్రవరి 13:— కృష్ణా—గోదావరి నదీజలాల అఖిలపక్ష కార్యాచరణసంఘం ఈనెల 19 వ తేదీన ఉదయం పదిగంటలకు న్యూ ఎం.ఎల్. ఏ. క్వార్టర్సు నెం. 110 ఇంట్లో సమావేశం కాగలదు.

పంజాబ్ పి. సి. సి. లో తీవ్ర విభేదాలు

అధ్యక్షుని ఎన్నిక సందర్భంగా

చండీఘడ్, ఫిబ్రవరి 13:— పంజాబ్‌రాష్ట్ర కాంగ్రెసులో రెండు వర్గాల మధ్య తీవ్రమైన విభేదాలు ఏర్పడ్డవి. ఇందులో ఒక వర్గానికి ముఖ్యమంత్రి సర్దార్ ప్రతాపసింగ్ కైరాన్ రెండవ వర్గానికి మంత్రివర్గ సభ్యుడు సర్దార్ దర్బారాసింగ్ నాయకులు.

ఈ రెండు వర్గాలమధ్య పి. సి. సి. అధ్యక్షునిగాఎవర్ని ఎన్నుకోవాలి అనే విషయంపై తీవ్రమైన విభేదాలు వచ్చాయి.

సర్దార్ ప్రతాపసింగ్ వర్గం శ్రీ భగవత్ దయాల్‌ను, సర్దార్ దర్బారాసింగ్‌వర్గం శ్రీ రామకృష్ణన్‌ను బలపరుస్తున్నట్లుతెలుస్తున్నది. ఫిబ్రవరి 16 వ తేదీ లోగా నామినేషన్లు దాఖలు కావలసివుంది.

ఇరాక్ కొత్త ప్రభుత్వం

ఇండియా పరిగణన

లండన్, ఫిబ్రవరి 12 :— ఇరాక్ కొత్త ప్రభుత్వాన్ని ఇండియా గుర్తించిందని బాగ్దాద్ రేడియో నేడు ప్రకటించింది.

ఇప్పటికి కొత్త ప్రభుత్వాన్ని 25 దేశాలు గుర్తించాయనీ, బాగ్దాద్ రేడియో నేడు అన్నది.

పారిస్, ఫిబ్రవరి 13:— ఇరాక్ ప్రభుత్వాన్ని చైనా ప్రభుత్వం గుర్తించినట్లు నవచైనా వార్తాసంస్థ ప్రకటించింది.

ఈ ప్రపంచంలో మనిషి పరిసరాల కలుషితస్థితి నుండి కాపాడ్డ, చిత్రమైన ఆలోచనలు పుట్టుతాయి.

మనిషి ఆవులాగా సాధువుగా ఉంటే ఎంత బాగుండును!

మనిషి ఏనుగులాగా పనిచేస్తే ఎంత బాగుండును!

మనిషి గాడిదలాగా బరువు మోయగలిగితే...
మనిషి పిల్లిలాగా చల్లగా నడువగలిగితే...
మనిషి నక్కలాగా యుక్తిపరుడైతే...
ఇలాంటివే మరొక ఆలోచనా...
మనిషి కుక్కలాగా విశ్వాసవంతుడైతే....!

కాని, మనిషి మనిషే, జంతువు జంతువే

జంతువులలోని కొన్ని మంచిగుణాలు జంతువులకే చెల్లును!

అలాగే మనిషిలోని మంచిగుణాలు మనిషికే చెల్లును.

మనుష్యులు పూర్తిగా జంతువులైనా, జంతువులు మనుష్యులైనా కొంతఇబ్బందిగానేఉంటుంది.

అవే ఒక్కొకప్పుడు విపరీతగుణాలుగాకూడా కన్పించవచ్చును.

• • •

కుక్క విశ్వాసమయిన జంతువు!

కాదనేదెవరు.

ఎప్పుడో చెప్పినారు పాతాలలోనే చదువుకున్నాము.

కాని అది జంతువిశ్వాసం.

అందులో వివక్షణా, సదక్షణా లేదు.

ఎవరింత కపటించే చేరదీసినా, ఇక అది వారి నాశ్రిత మూతి నాకడం ఆరంభిస్తుంది. కాస్త రెండిళ్ళ వినిపించితే తోకాడిస్తూ చుట్టూ తిరుగుతూ ఉంటుంది.

అది రాను రాను తన్ను చాకుతున్న వానిపై ప్రేమాతిశయం పెంచుకుంటుంది.

వాడు దొంగైనా, దొరైనా, ఖూనీకోరైనా, గుండాకోరయినా, మరొకటయినా మరొకటయినా తనకు స్వామి.

ఆ స్వామియెడ సర్వకాల సర్వావస్థలలోనూ తాను విశ్వాసం ప్రకటించాలి.

ఆ ప్రభుభక్తిపరాయణతలో అతగాడు దొంగతనానికి బయలుదేరినా, ఖూనీలకు బయలుదేరినా, కాపుసారాకు బయలుదేరినా—ఏమైనా ఇది విధిగా కాస్తుంది.

ఆతని నిగతా విషయాలలో దానికి నిమిత్తం లేదు.

అది జంతువు, విశ్వాసంగల జంతువు.

• •

మనిషికి విచక్షణాజ్ఞానం ఉన్నది. అతడు మనిషి, జంతువు కాడు.

కుక్క అంతకంటె కాదు.

తనకున్న స్వామిభక్తికో, మరొక భక్తికో కొన్నిపరిధు లున్నవి.

తన విశ్వాసానికి కొన్ని నియమ నిబంధనలున్నవి.

తన్ను చాకి పంతరించడమో, మరొకటో మరొకటో పించేసినా అందుకు తన కృతజ్ఞత ప్రకటనం ఆలా అంధవిశ్వాసంగా ఆరమ ఆమ పర్తించలేదు.

మీ ఉప్పుతిన్నాం, మీరేంచేసినా మీ సేవ చేస్తాం—అనే బాపతు ఆ కాలానికే, అలనాటి కాలానికే చెల్లింది.

ఈనాడు ఆ ఉప్పు ఆతని రక్తాన్ని స్వేదాన్నే పిండి, తయారుచేసి, అందులో కాస్తే అలా పారజల్లినదే.

తన కున్నదల్లా రెక్కలే గనుక రెక్కల కష్టం అమ్ముకొని తాను జీవిస్తాడు.

ఆ జీవి ఎవరి ఔదార్యంవల్లనో వండిన ఉప్పు కాదు.

తన వంటి వంటే.

కాబట్టే తను వ్యక్తిగా తనకు కొన్ని నమ్మకాలూ, లక్ష్యాలూ, ఆదర్శాలూ కలవాడుగా తాను బ్రతుకుతాడు.

• •

ప్రభుభక్తిపేర అనాడు జనాన్ని కాల్చివేసినవారియెడకంటె, వారికి ఎదురు తిరిగిన వారినే మనం భారత స్వతంత్రవీరులుగా భావించాం.

ఒక ప్రభుత్వోద్యోగి బ్రిటిష్ దొరతనాన్ని ధిక్కరిస్తే వానిని ఆకాశాని కెత్తాం.

ఎందుకు ?

వాడు తన యజమానియెడ కుక్కలా ప్రవర్తించనందుకే.

అంటే ఏమిటి ?

ఏ సమయంలో, ఏ ఆశయంకోసం అతను విశ్వాసత్యాగంచేస్తాడో దాన్నిబట్టే ఆతని గుణ సంపదను ఉగ్గడిస్తాం.

అదే మంచికోసం, మంచిగా ఏదో విశ్వ ప్రయత్నం చేస్తున్న తనవాని క్రిందికి నీళ్ళు తేవడానికి ప్రయత్నిస్తే విశ్వాసఘాతుకుడని నిందిస్తాం.

అంటే వానివిశ్వాసం విశ్వాసమాత్రంగా కాక, అదిఎందుకు, ఎవరియెడ, ఎలాంటప్పుడు—మొదలైనవానిని పురస్కరించుకొని దాని బాగోగులను, యుక్తాయుక్తాలను నిర్ణయిస్తాం.

• • •

అయితే అసలు ఏది మంచి? ఏది ఆశయం ? ఏది ఉత్తమలక్ష్యం?

అంటే ఎలాగూ అది వారి వారి అంతశ్శుద్ధిని బట్టి ఉంటుంది.

కొందరికి మంచిదిగా కనిపించేది మరి కొందరికి అలా కానరాకపోవచ్చు.

తన కిష్టమైనది మంచి, తనకు నచ్చనిది చెడుగు అని నిర్ణయించుకునే విషయంలో ఎవరు ఏంచెప్పే లాభంలేదు.

తనకు లాభకరమైనది మంచి, కానిది కాదు— అనుకున్నా చెప్పగలది ఉండదు.

అలా అనలువిషయాన్నే నిర్వివాదంగా తేల్చి చెప్పడం కష్టం గనుక, ఇలాంటివాటిలో ఏది విశ్వాసం, ఏది ఘాతుకత అన్నది వివాదాస్పదం గానే పరిణమిస్తూ ఉంటుంది.

కుక్కలాగా విచక్షణలేకుండా విశ్వాసం చూపడం మానవలక్షణం కాదు. అట్లని విశ్వాస రహితంగా—అర్థమైనవట్ల ప్రవర్తించడం మానవలక్షణమూ కాదు.

ఏమైనా కుక్కలాగా విశ్వాసంగల జంతువు ఉంటే నయమను వాడు సనేది ఏదో విశ్వాసితో పెంపుడు సిబ్బంది లాంటిదే!

—విశ్వం

బజ్జీలునావి — ఐస్సు టిక్కెట్టు మీది

విలాస వస్తువులకు కొందరు ఎగబడుతుంటే, వినూత్న వస్త్రాలకు కొందరు తాపత్రయపడుతూ వుంటారు. కళాఖండాలకోసం కొందరు బేరమాడుతూ వుంటే — కురాల గొట్టాలు కొనుక్కోవాలని కొందరు చూస్తూ వుంటారు.

ఇలా ఎవరి అభిరుచిని బట్టి వారు చూస్తూ వుంటారు. ఎవరి అవసరాన్ని వారు బైట పెట్టుకొంటూ వుంటారు. అన్నిటినీ విడిచి కొందరు ఎగ్జిబిషన్‌లో కూడా తిండికోసం ఎగబడుతూ వుంటారు.

హైదరాబాదు నగరంలో చాలామంది ఈ నంబైరోజులూ ఒకక్రొత్తరకంపందాలువేయడం ప్రారంభించారు. ఆదేమిటో తెలుసా! ... మిరపకాయ బజ్జీల పందెం! "ఎగ్జిబిషన్‌లో ఎన్ని బజ్జీలు పెట్టిస్తావు?" అని పందాలాడుతున్నారట...

కొందరు వేసే పందాల్లో "బజ్జీలు నావి— ఐస్సు చార్జీలు ఎవరివి వారివి" అని కొన్ని వుంటాయి. ఐస్సు చార్జీలతో సహా అన్ని బజ్జీలు' అని కొన్ని పందాలు. ఈవిధంగా అక్కడ అమ్మే పచ్చిమెరపకాయ బజ్జీల వ్యాపారస్థులకు అంతులేని బేరం వచ్చిపడింది. పళ్లెంలో పిండి మానెలో వేసినప్పటినుంచీ, తుట్టూవున్నవారంతా తన్మయత్వంతో తూలిపోవడమే. దంపతీ యుక్తంగా వెళ్లినవాళ్ళు ఆ పరవశంలో రాధాకృష్ణ తత్వంలో పడిపోతున్నట్లే కనిపించారు. విద్యార్థులు, ఆఫీసుల్లో పనిచేసే గుమాస్తాల బృందాలు — జట్లు జట్లుగా వస్తూవుంటూ రక్కడికి బజ్జీల స్తోత్రం చేస్తూ...

"రండయ్యో! రండయ్యా, పోదాము ఎంబరీ"

—అన్న ఫణితితో, ఇటీవల ఒక బృందం ఇలా పాడుకొంటూ వెళ్లారు—

"రండయ్యో! రండయ్యో!
బజ్జీలు తిందాము —
ఎగ్జిబిషను బజ్జీలూ
ఎంతో కమ్మటి బజ్జీలు
ఎన్ని తినిలినా చాలని బజ్జీలు...
నగరంలో లేనిక
వాటికి ఉజ్జీలు. రండి".

మెమోకి మూడు, లెటర్‌కి రెండూ బజ్జీలు

ఒక ఆఫీసులో టైపిస్టు తన కాగితాలు తరక్క ప్రక్కనున్న మరో టైపిస్టుతో అన్నాడట "అరే! బాబూ! ఓ పదికాగితాలు నువ్వు కొట్టరా! పెందరాళే అయితే ఎగ్జిబిషన్‌కి వెడదాం" అని.

అయితే కాగితానికి ఎన్ని బజ్జీలు అన్నాడు ప్రక్క ఆతడు.

ఆతగాడు మెమోకి మూడు, లెటర్‌కి రెండు, నోటుకి ఒకటి అన్నాడట. ఆలెక్క ప్రకారం అవతల టైపిస్టు ఆ గంటలో నలభై బజ్జీల వర్క్ చేసి అవతల పారేశాడుట.

మాట ప్రకారం మొదటి టైపిస్టు నలభై బజ్జీల నైవేద్యం పెట్టించాడట. మరి ఆవ్వాళ ఆతగాడు భార్యను ఎగ్జిబిషన్‌కు తీసుకు వెడతానని వాగ్దానం చేశాడట. అయిందువరకు గాంధీ భవన్ గేటు దగ్గిర పిల్లలతో సహా వచ్చి నుంచొ వున్నాడుట. అందుకోసం పాపమాయన అంత త్యాగం చెయ్యాల్సి వచ్చిందిట.

ఒక ఆఫీసులో గుమాస్తాలు "ఈ సాయంత్రం ఆయిదు గంటలకే మేనేజరు మనల్ని వదిలివేస్తే ఆయునపేరు చెప్పుకొని రూపాయి బజ్జీలు కొంటాం. సగం తింటాం ... సగం అక్కడున్న బీదవాళ్ల కిస్తాం" అని మొక్కుకొన్నారుట.—

ఒక ఆయన తను ముందు ఒకరోజు బజ్జీలు తినొచ్చి, మర్నాడు భార్యను తీసుకువెళ్లి అవి కొనిపెట్టాడట. ఆవిడ ఒకటి కొరికేసరికి, నోరు మండి లబోలబో గంతులు ప్రారంభించింది. కళ్లవెంట నీళ్లు కారుతున్నాయి... ఆయనగారు "కళ్లు తుడుచుకో" అని కేకలు పెడుతున్నాడు. ఆవిడ చీరకొంగు వుండచేసి నోట్లో పెట్టుకొంది. ఒంటకు ఉరిక్కిపడుతోంది. అది చూసిన ఒక అవ్వ "ఏంచేశావయ్యా! ఎగ్జిబిషన్‌కు తీసుకొచ్చి కొట్టావా! అని ఆవిడ కొంగుతో ఆ అమ్మాయి కళ్ల నీళ్ళు తుడిచిందిట.

"కొట్టడం కాదమ్మా! బజ్జీలు కొనిపెట్టా" అన్నాడా భర్త!

"బజ్జీలా! అయితే కాసిని మంచినీళ్లు పట్టు... లేదా ఏదైనా తీపి కొనిపెట్టు... తర్వాత కొంచెం బుజ్జగించు ... వెన్ను నిమిరితే కన్నీళ్లు ఇంకిపోతాయి అంటూ ఆవిడ వెళ్లిపోయిందిట —

ఆవిడకు ఆరురగడలు కావాలిట

ఒక మిఠాయి దుకాణం దగ్గిరికి వెళ్లి నుంచున్నాను. అక్కడ "పేడరగడ పావలారగడ" అని కేకలు వినిపిస్తున్నాయి.

ఇదేమిటి రగడలంటున్నారు అని ఆలోకించాను. ఒక లావాటి ఆవిడవచ్చి — అక్కడున్న సర్వర్‌కేదో చెప్పింది. ఆతగాడు బిగ్గరగా ఆవిడ గారికి "ఆరు రగడలు" అని అరిచాడు.

ఇన్ని రగడలు ఈవిడెందుకు తెచ్చుకొందా" అనిపించింది. ఇంతలోనే ఇంకో అబ్బాయి "పేడ గప్‌చిప్" అని అరిచాడు. రగడా — గప్‌చిప్' అనే కేకలు ఒకదాని వెనక ఒకటి వినిపిస్తున్నాయి. ఎవరన్నా వచ్చి రగడ చేస్తుంటే, వాళ్ల చేతుల్లో ఒకబేడపెట్టి 'గప్‌చిప్'గా పొమ్మంటున్నారు గావన్ను అనిపించింది.

కాని తీరా అడిగితే అవి రెండూ తినే వస్తువులని తెలిసింది. ఒక పెద్ద పెనంమీద రకరకాల ముక్కలు వేసి ఉడికించు తున్నాడు. ఎవరన్నా అడిగితే, దాన్నే ప్లేటులోవేసి ఇంత పచ్చడి, ఇంత పెరుగూ వేసి ఇస్తున్నాడు. ఆపదార్థంపేరు రగడట. ఆ రగడకు ఎగబడేవా క్లైందరో వున్నారక్కడ.

గోధుమపిండితో చేసిన గుండ్రని పదార్థాలను గప్‌చిప్ అంటారుట. అవి రబ్బరు బుడగల్లా వున్నాయి. ఎవరికన్నా ఇచ్చేటప్పుడు, వాటికి కంత పొడిచి, అందులో కొంచెం పెరుగుపోసి, ఇస్తారు .. అవి మెత్తగా కమ్మగా వుంటాయి. కష్టం కాకుండా నమిలి మింగెయ్యవచ్చు. కనుక వాటిని గప్‌చిప్ అన్నా రనుకొంటా.

ఒకాయన ఎగ్జిబిషన్‌కు వెళ్లి చాలా ప్రొద్దుపోయి వచ్చాడట. రాగానే భార్య అడిగిందిట "ఏమన్నా తిన్నారా అక్కడ? అని. ఆయన "గప్‌చిప్" అన్నాడట. "అమ్మో! గప్‌చిప్‌గా తిరిగి వచ్చేశారా! ఆకలనదా! లెండి భోజనం చేదు రుగాని అని పీట వాల్చిందిట.

పెరుగప్‌చిప్ చేసేది గడబిడ!

ఇంతలో ఆయనగారికి రెండు తేపులు వచ్చాయట. "మరి ఆ తేపులేమిటి? అందిట ఆవిడ ఆశ్చర్యంగా.

ఆయనగారు "గప్‌చిప్" అన్నాడట మళ్లీ.

"అదేమిటండీ! గప్‌చిప్ అంటారు. మళ్లీ తేపుతారు? 'కడుపు గప్‌చిప్‌గా వుంటే తేపులు వస్తాయా అందిట.

"ఆరు గప్‌చిప్‌లు" అన్నాడాయన.

"గప్‌చిప్‌లకు అరేమిటి, ఏడేమిటి?" లేండి భోజనం చేదు రుగాని" అందిట.

"ఇంకా ఎక్కడ తినమన్నావు. ఆరు గప్‌చిప్‌లు కుక్కాను కడుపులో" అన్నారుట.

"నాకేం తెలియడంలేదు... సరిగ్గా చెప్పండి" అందిట ఆవిడ.

అప్పుడు తను తిన్న పదార్థాన్ని వర్ణించి చెప్పాడు. ఒకసారి పులిసిపోయిన గోధుమపిండి తేపులు — మరోసారి పెరుగుతేపులూ వస్తున్నాయని చెప్పాడు.

అదంతా విని "అయితే గప్‌చిప్‌గా వెళ్లి పడుకోండి. నే సన్నంతిని వస్తాను. — రోజూ కాఫీ హోటళ్లలో ఏదో గప్‌చిప్‌గా తిని వస్తూవుండే వారు. — ఇవ్వాళ గప్‌చిప్‌లే తినివచ్చారన్నమాట' అందిట.

ఆయన ముసిముసి నవ్వులు నవ్వుతోంటే మూడు తేపులు వరుసగా వచ్చాయుట.

"పేరు గప్‌చిప్‌నాని గొడవ బాగానే బైట పెడుతున్నాయి" అంటూ అన్నం కలుపుకోవడం ప్రారంభించిందిట.

పానీయాలకునిలయమైన ఈ నగరంలో!...

చాలామంది చెరుకురసం త్రాగడం ప్రారంభించారు ఎగ్జిబిషన్‌లో — అదో పండగ్గా భావించారు శ్రీమంతులు, ఫాయిదా గలవారు... ఆ రసాన్ని స్వీకరించి ఎంతోకులాసాగా కనిపించారు. చాలామంది పెదిమలు చప్పరించుకొంటూ, తీపిలోపం ఇంకా ప్రాకుతూ వుండటంవల్ల — గొంతుక సవరించుకొంటూ పోతూ వచ్చారు.

అలా పెదిమలు చప్పరిస్తూ పెడుతున్న ఒకవిద్యార్థిని చూసి కాలేజీలు, విద్యార్థిపుంగవు డొకాయన —

అధరం, మధురం
వదనం మధురం.
పువ్వులు మధురం
నవ్వులు మధురం

— అని పాడుకొంటున్నా డక్కడ నిలబడి. ఒక మూటలో మనిషి మాత్రం "ఏమిటిమోట పానీయాలు... అందులో 'పానీయాలకు' నిలయమైన, అనేక అనుభూతుల హైదరాబాదులో ఇలాటి పానీయాలా!..." అని కోపంగా చూశాడు.

—రావూరు

మియామీవద్ద ఘోర విమాన ప్రమాదం
—43 మంది ప్రయాణీకుల గల్లంతు

మియామీ, ఫిబ్రవరి 12:— ఒక బోయింగ్ 720 బి విమానం 43 మంది ప్రయాణీకులతో యిక్కడకు పశ్చిమంగా 40 మైళ్ళ దూరంలో వున్న బురదగుంటలో కూలిపోయింది. మియామీ విమానాశ్రయంనుంచి చికాగోకు బయలుదేరిన కొన్ని నిముషాలకే సంభవించిన ఈ ప్రమాదం నుంచి ప్రాణాలతో బయటపడినవా రెవరూ లేరనే తొలివార్తలు సూచించాయి.

నార్త్ వెస్ట్ ఓరియంట్ ఎయిర్ లైన్స్‌కు చెందిన ఈ విమానం శిథిలాలను ఒక హెలికాప్టర్ విమానం పైలట్ 'ఎవర్‌గ్లేడ్స్' వద్ద చూసి విమానంలోని ప్రయాణీకులు ఎవరూ జీవించి వున్న సూచనలు కనిపించలేదని రేడియో ద్వారా తెలియజేశారు.

ఈ విమానం తుఫానులో చిక్కుపడి వుండా లనుకొంటున్నారు. ఆ ప్రాంతంలో అనేక గుంట లున్నవనీ, విమానం రోడ్డుకు 11 మైళ్ళ దూరంలోని ఒక గుంటలో కూలిపోయిందనీ, విమానం పడివున్న పరిస్థితినిబట్టి కూలిపోవడానికి కొన్ని సెకనులకు పూర్వం దానిని మియామీకి తిరిగి తీసుక వెళ్ళడానికే పైలట్ ప్రయత్నించి నట్లు తోస్తుందనీ హెలికాప్టర్‌విమానంపైలట్ అన్నాడు.

విమానం కూలిపోయిన చోటు తెలియగానే 20 ఫొటార్ పడవలు పైగా అక్కడకు వెళ్ళాయి.

చికాగోకు మియామీనుంచి విమానం బయలు దేరిన ఏడు నిమిషాలకే రేడియో ద్వారా వార్తలు పంపడం నిలిచిపోయింది. తుది సందేశంలో విమానం చిక్కులలో పడ్డదని, వాతావరణం తెరిపిలేనందున 25000 అడుగుల ఎత్తుకు వెళ్లడానికి అనుమతించ వలసిందనీ పైలట్ కోరాడు. అందుకు మియామీ విమానాశ్రయం లోని కంట్రోల్ టవర్ అనుమతించింది. ఈ ఘట్టంలోనే వార్తలు నిలిచిపోయినవట.

విమానంలో 39 మంది ప్రయాణీకులు ఏడుగురు విమానం సిబ్బందిలోనివారు కలరని నార్త్‌వెస్ట్ ఒరియంట్ ఎయిర్ లైన్స్ వాషింగ్టన్ కార్యాలయం ప్రకటించింది.

చీరాల నూలుమిల్లు ప్రారంభోత్సవం
(1 వ పేజీ తరువాయి)

ఆయన ఏజ ప్తి-చేశారు. శ్రీ కోటయ్య, ఆయన అనుయాయులు మిల్లులను నెలకొల్పడానికై చాలా శ్రమించారని ఆయన ప్రశంసించారు.

అంతకుముందు మిల్లుల అధ్యక్షులు శ్రీ ప్రగడ కోటయ్య ప్రసంగిస్తూ, ఏడేళ్ళక్రితం గుంతకల్లులో సహకారనూలుమిల్లు స్థాపించ బడిందని నెల్లూరు రాజమండ్రి నగరాలతో పరిశ్రమ అవసరాలను తీర్చడానికై రెండు సహ కార మిల్లులు నెలకొల్పబడగలవని తెలియ చేశారు.

ప్రారంభోత్సవం జయప్రదం కావాలని కాంక్షిస్తూ ప్రధాని నెహ్రూ, మాజీ రాష్ట్రపతి శ్రీ రాజేంద్రప్రసాద్, ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ శ్రీనగేష్, కేరళ గవర్నర్ శ్రీ వి. వి. గిరి, శ్రీ మెహిదీన్‌నవాజ్‌జంగ్, శ్రీమతి విజయలక్ష్మి పండిట్, శ్రీ కామరాజ్, శ్రీ యం. యస్. కన్నమ్‌వార్, శ్రీ రాజగోపాలాచారి ప్రభృతులు సందేశాలు పంపించారు. వాటిని గుంత కల్లు నూలుమిల్లు డైరెక్టర్లబోర్డు అధ్యక్షుడు శ్రీ ఇనుమర్తి వీరభద్రరావు చదివి విని పించారు.

లఘుపరిశ్రమలమంత్రి డాక్టర్ లక్ష్మీ నరసయ్య సభకు అధ్యక్షత వహించారు. చేనేత కార్మికులకు ఉద్యోగసౌకర్యాలు కలిగించడానికి, మరికొన్ని సహకార నూలుమిల్లులు అవసరమని, ఇక నాలుగయిదురోజులలో రాజమండ్రి సహకార నూలుమిల్లు రిజిష్టర్ కాగలదని, యిది ప్రారం భించడానికి అవసరమైన సహాయంచేయడంలో ప్రభుత్వం జాగుచేయదని ఆయనతెలియచేశారు.

శ్రీ అక్కల కోటయ్య ధన్యవాదాలుసమర్పించారు.

చేనేత అభివృద్ధికి చౌకగా నూలుసరఫరా
శ్రీ ప్రగడ కోటయ్య సూచన

చీరాల, ఫిబ్రవరి 13:— 'చాలినంత సన్న నూలు సరసమైన వెలకు లభింపకపోవడంచేత చేనేత పరిశ్రమాభివృద్ధికి ఒక పెద్ద ప్రతిబంధ కంగా వుంది. ఈ అవరోధాన్ని తొలగించడమే ఈ మిల్లు స్థాపనముఖ్యోద్దేశం'' అని నేడు చీరాలలో సహకారనూలుమిల్లు ప్రారంభోత్స వంలో సదస్యులకు స్వాగతం పలుకుతూ మిలు అధ్యక్షులు శ్రీ ప్రగడ కోటయ్య వచించారు.

ఈ సందర్భంలో ఆయన యింకా ఇలా చెప్పారు:

''చేనేత పరిశ్రమ చిరకాలంగా ఎదుర్కొం టున్న చిక్కు సమస్యలకు ప్రయివేటు రంగం లోని మిల్లులపై నూలుకొరకు ఆధారపడటమే ముఖ్య కారణం. చేనేతగుడ్డకు గిరాకీ వున్నప్పుడు చేమగ్గాలకు నూలు అందకుండా పోతున్నది. అందిన నూలు ధరలు ఆకాశాన్నంటివుంటాయి. చేనేతగుడ్డ విడుదల మందగించగనే అంతవరకు అదృశ్యంగావున్న నూలు మార్కెట్టులో గుట్ట లుగా పడివుంటుంది. చేనేత పరిశ్రమకు యెప్పుడు చూచినా నాణ్యమైన పడుగు నూలుకు బదులు పురి తక్కువగావుండే నూలుమాత్రమే సరఫరా చేయబడుచున్నది. ఆ నూలుకూడా పరిమితమైన తూకానికి, కొలకు రాని సందరా లున్నవి. నూలు నాణ్యమును, తూకాన్ని, కొలతలను క్రమ ప్రకారం వుంచటానికి శాస నాలుమాత్రం వున్నాయి. కాని, వాటివలన చేనేత పారిశ్రామికులకు ప్రయోజనం కలగడం లేదు. ''నూలు సరఫరాలో చేనేత పరిశ్రమకు జరుగుచున్న యీ అన్యాయాలకు తోడు, మిల్లుల నేతకు 75 నయాపైసలకు లభ్యమగుచున్న నూలు చేమగ్గానికి చేరుసరికి 100 నయా పైసల ధర వుంటుంది. మిల్లు మగ్గానికి, చేమగ్గానికి ఒకేధరకు నూలు అందునట్లు యేర్పాటుచేయాలని చేనేతపారిశ్రామికులు మొదటినుంచీ మొరపెట్టుకొంటున్నారు.

''ఈ పరిస్థితులలో చేనేతపారిశ్రామికులు స్వంతముగా నూలుమిల్లు లేర్పాటుచేసుకోవడం వలన నాణ్యమైన నూలు న్యాయమైన ధరలకు లభించగల దన్న ఆలోచనతో ముమ్మందుగా ఆంధ్ర చేనేత పారిశ్రామికులు గుంతకల్లులో ఒక సహకార నూలుమిల్లును స్థాపించు కొన్నారు. ఆ మిల్లు 1954 లో పని ప్రారం భించి, యీనాడు చేనేత సహకార సంఘాలకు పలుయు నెం. 20, నెం. 26 రకాల నూలును సరఫరా చేయగలుగుచున్నది. సన్నరకాల నూలు కొరకు చేనేత సహకార సంఘాలు ప్రయివేటు మిల్లులపై ఆధారపడవలసివస్తున్నందున సన్న నూలు ఉత్పత్తికొరకై చీరాలలో ఒక సహకార నూలు మిల్లును స్థాపించాలని సంక ల్పించాము.

సాంకేతిక సలహా

''గడచిన మూడు సంవత్సరాల కాలంలో లేవిలో చాలినంత పెట్టుబడి లేకపోవటము, సకాలములో సాంకేతికసలహాలు లభించక పోవటమువలన అనుకున్నంత తొందరగా పనులు పూర్తిచేయలేకపోయాము. ఇప్పటి అంచనాల ప్రకారము సన్ననూలు ఉత్పత్తి కొరకు 12 వేల కదుర్లతో మిల్లు స్థాపించటానికి కనీసం రూ. 45 లక్షలు కావాలి. కాని, రూ. 34, 35 లక్షల ఖర్చులో ఈమిల్లు నిర్మాణం కావటం విశేషంగా భావిస్తున్నాను.

''ఆంధ్రప్రదేశ్‌లో నూలుమిల్లుల స్థాపన ఒక చిక్కు సమస్యగానే ఉంది. చాలినంత పెట్టుబడి అమరడం కష్టం. ఆ తరువాత నిర్మాణం, నిర్వహణకూడా మరింతకష్టంతో కూడుకున్న పని అని నాకున్న ఈకొద్ది అనుభవ ములో చెప్పగలుగుచున్నాను.

''దక్షిణ దేశములో ముఖ్యంగా మద్రాస్ రాష్ట్రములో—ఒకేచోట ఒకటికి పది మిల్లులు పనిచేస్తున్నందున, అప్పటు ఒక మిల్లు క్రొత్తగా నిర్మాణం కావడం చాల తేలికైన పని.

ఆంధ్రప్రదేశ్‌లోని నూలు మిల్లుల కు [illegible] ఈ అవకాశాలు అన్నీ లేవు. ఒక్క ఆదోనిలో తప్ప, మిగిలిన యే కేంద్రములోను రెండు నూలు మిల్లులు పనిచేయడములేదు. అందువల్ల ఆంధ్రప్రదేశ్‌లో నూలుమిల్లుస్థాపనకు పూనుకొన్న ప్రతిసంస్థ ప్రతి చిన్న విషయానికి యిరుగుపొరుగు రాష్ట్రాలలోనున్న సాంకేతిక నిపుణులపై ఆధారపడవలసివస్తున్నది.

వాటాధనం

''మన రాష్ట్రంలో ప్రయివేటు, సహ కార రంగాలలో యింకను నూలు మిల్లులు యేర్పడ గల సూచనలున్నాయి. ప్రయివేటు రంగంలో 18 మిల్లుల స్థాపనకు లైసెన్సులు యివ్వబడినవి. సహకారరంగంలో మరొక 6 మిల్లులకు కావలసిన 72 వేల మర కదుర్ల కోటా కొరకు ఇండియా ప్రభుత్వమును కోరడం జరిగింది. రాజమండ్రి నెల్లూరు కేంద్రాలలో సహకార నూలుమిల్లులస్థాపనకు ప్రభుత్వం అంగీకరిస్తూ, ఉత్తరువులు జారీచేస్తున్నట్లు తెలిసింది. అయితే సహకార నూలు మిల్లులకు 51 వంతులు కాక 75 వంతులు వాటా ధనమును ప్రభుత్వం సమకూర్చడం అవసరము. అప్పుడే సహకారనూలుమిల్లులస్థాపన సాధ్యం కాగలదు.

''మన నూలు మిల్లుల నిర్వహణకు కావలసిన సాంకేతిక సిబ్బందిని, స్కిల్డు, సెమిస్కిల్డు కార్మికులను, ఉత్తరరాష్ట్రాలనుండి తెచ్చు కొనుటకు బదులుగా, మనమే తర్ఫీదు చేసు కొనుటకుగాను ఆంధ్ర ప్రదేశ్‌లో చేనేత నూలుమిల్లు పరిశ్రమలలో శిక్షణయిచ్చుటకై ఒక సాంకేతికకళాశాలను యేర్పాటు చేయడం అవసరము. ఆంధ్ర చేనేత సహకార సంఘం మంగళగిరిలో తనకుగల 13 యకరాల స్థలము, భవనాలు, యంత్రాలు మొత్తం 10 లక్షలు రూపాయల కిమ్మత్తుగల ఆస్తిని విరాళంగా యిచ్చుటకు అంగీకరించి వుంది. కావున వచ్చే సంవత్సరంనుండి ఆ కళాశాలను ప్రారం భించుటకు ప్రభుత్వం తగుచర్యలు తీసికోగలదని ఆశిస్తున్నాను.

శిక్షితులయిన కార్మికులు

''నూలు మిల్లులలో పనిచేయడానికి వేల సంఖ్యలో శిక్షణపొందిన కార్మికులు కావాలి. కనీసం 8 వ స్టాండర్డు వరకు చదివిన యువకు లకు సమర్థంగా పనిచేస్తున్న పెద్ద నూలు మిల్లులలో 6 మాసాల శిక్షణ యిప్పించుట కొక పథకాన్ని రూపొందించి, అమలు పరవాలి.

''సహకార రంగంలోని పంచదార మిల్లులకు రైతులు రు. 10 లక్షల వాటాధనాన్ని సమ కూర్చుకొని సరిగితే, ప్రభుత్వం వాటా ధనం క్రింద రు. 10 లక్షలను, ఋణం క్రింద రు. 100 లక్షలను, సమకూర్చి మరో 15 లక్షల రూపాయలను వర్కింగు కాపిటల్ క్రింద యిప్పిస్తున్నది. ఈవిధంగా సహకార పంచదార మిల్లులకు రైతులు చెల్లించిన వాటా ధనానికి 11, 12 రెట్లవరకు పెట్టుబడిధనం సమకూరుచున్నది.

''సహకార నూలుమిల్లుల విషయంలో అట్టి సహాయం లభించడము లేదు. ఈ మిల్లుకు చేనేత పారిశ్రామికులు చెల్లించిన వాటాధనం రు. 9,17,950 లు కాగా ప్రభుత్వం సమ కూర్చిన వాటా రు. 9,55,400 మాత్రమే. అందుకు తోడుగా స్టేటు ఫైనాన్షియల్ కార్పొరేషన్ నుండి రు. 10,00,000 లు ఋణంగా తీసికొబడింది. అంతా కలిపిన మొత్తం రు. 28,73,350 లు మాత్రమే. ఈ మొత్తం చేనేత పారిశ్రామికులు చెల్లించిన వాటా ధనానికి రెండు రెట్లు మాత్రమే వుంది. వారిచ్చాలని పెట్టుబడితో నూలు మిల్లులు నిర్మాణంచేసి, నిర్వహించడం కష్టం. ప్రతి పరిశ్రమ చాలినంత పెట్టుబడి లేక లాభ సాటిగా పనిచేయజాలదు. కావున సహకార పంచదార మిల్లులతోపాటు కాకపోయినా, సహ కార నూలు మిల్లుల స్థాపనకు చేనేత పారి శ్రామికులు చెల్లించిన వాటా ధనమునకు కనీసం 5 రెట్లవరకు పెట్టుబడి ధనాన్ని ప్రభు త్వం సమకూర్చి పెట్టాలని కోరుతున్నాను.''

గ్రీసురాజు పాల్ మంగళవారంనాడు మద్రాసులోని పెరంబూరు రైలుపెట్టెల ఫ్యాక్టరీని దర్శించారు. ఫ్యాక్టరీ మేనేజరు హైదరీ గ్రీసురాజుకు ఫ్యాక్టరీ గురించి వివరిస్తున్న దృశ్యం

నాటక కళాపరిషత్ పోటీ ప్రదర్శనలు సమాప్తి
శ్రీ ఎ.సి.సుబ్బారెడ్డిచే బహుమతుల ప్రదానం

హైదరాబాద్, ఫిబ్రవరి 13:—

నాలుగు రోజులపాటు యిచ్చట జరిగిన ఆంధ్ర నాటక కళాపరిషత్ నాటకపోటీ ప్రదర్శనలు నిన్నటితో జయప్రదంగా ముగిశాయి బహుమతి ప్రదానోత్సవ సభకు న్యాయశాఖా మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు అధ్యక్షత వహించారు. నీటి పారుదలల విద్యుచ్ఛక్తి శాఖామంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి బహుమతులను పంచిపెట్టారు.

నాటక ప్రదర్శనం పోటీలు ఆంధ్రనాటక కళాపరిషత్, ఆంధ్రప్రదేశ్ నాట్యసంఘం ఆధ్వ ర్యాన, రవీంద్ర భారతిలో జరిగాయి.

నాటక కళాభ్యున్నతికై ఆంధ్ర నాటక కళా పరిషత్ పోటీలను నిర్వహిస్తున్నందుకు రాష్ట్ర మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి, పరిషత్‌ను అభినందించారు. ఈ పోటీలను ప్రతి సంవ త్సరం జరపడంవల్ల కొత్త కొత్త కళాకారులు వెలుగులోనికి రావడానికి అవకాశం కలుగు తున్నదని ఆయన అన్నారు.

ఆహ్వాన సంఘం తరపున శ్రీ యం. ఆనందం మంత్రులకు స్వాగతం చెప్పారు. శ్రీ పసల సూర్యచంద్రరావు కూడా ప్రసం గించారు. శ్రీ ఎర్రోజు మాధవాచార్యులు ధన్య వాదా లర్పించారు.

మలయా ఫెడరేషన్ సింగపూర్‌ల నుంచి వచ్చిన సాంస్కృతిక ప్రతినిధివర్గ సభ్యులు నిన్న నాటకప్రదర్శనలను కొంతసేపు తిల కించారు. నటరాజ రామకృష్ణ శిష్యురాలు కుమారి శోభ, తదితరులు కూచిపూడి నాట్య ప్రదర్శనం కావించారు.

హైదరాబాద్ విద్యానగర్ కల్చరల్ అసోసియేషన్ ప్రదర్శించిన ''ఆరణి'' నాటకానికి ఉత్తమ ప్రదర్శనలో ప్రథమ బహుమతి వచ్చింది. ప్రదర్శనలో ద్వితీయ బహుమతి సెక్రటేరియట్ కల్చరల్ అసోసి యేషన్ ప్రదర్శించిన ''మనిషిలో మనిషి'' నాటకానికి, ''నాలుగిళ్ల చావిడి'' అనే ఉత్తమ నాటకాన్ని రచించిన శ్రీ రావి కొండలరావుకు ఉత్తమ బహుమతి లభించాయి.

ఉత్తమ నటుడు: మనిషిలో మనిషి నాట కంలో రచించిన శ్రీ ఐ. వెంకటరావు, ఉత్తమ నటి, నాలుగిళ్ల చావిడిలో నటించిన శ్రీమతి రాధాకుమారి, ఉత్తమ హాస్యనటుడు నాలగిళ్ల చావిడిలో నటించిన శ్రీ ఎ. ప్రసాదరావు, ఉత్తమ రంగాలంకరణకు సికింద్రాబాద్ నాటక సమితి ప్రదర్శించిన ''రత్నగర్భ''కు, బహు మతులు వచ్చాయి. ప్రత్యేక బహుమతులు కూడా యివ్వబడ్డాయి.

నాటికలలో ప్రథమ బహుమతి విద్యానగర్ కల్చరల్ అసోసియేషన్ ప్రదర్శించిన ''వాన వెలిసింది'', ద్వితీయ బహుమతి, గుడివాడ కళా ప్రబోధ ప్రదర్శించిన ''ఆశాపాశం'' నాటికలకు లభించాయి. నాటికా ప్రదర్శనలలో ఉత్తమ నటుడు ''సెటి—న్యాయంలో'' నటిం చిన శ్రీ జి. యస్. ఆర్. మూర్తి, ఉత్తమనటి ''చీకటి తెరలలో'' నటించిన శ్రీమతి సుశీలకు లభించాయి.

ఉత్తమ రంగాలంకరణకు వెంకటగిరి అభ్యు దయ నాట్యమండలి ''రాజీవం'' నాటకానికి వచ్చింది. ఇదిగాక నాలుగు ప్రత్యేక బహుమతులు యివ్వబడ్డాయి.

ప్రత్యేక పోటీలో హరిశ్చంద్ర పాత్రాభి నయంలో లొట్టిపల్లి వాస్తవ్యుడు శ్రీ అబ్బా బత్తిన శ్రీ, ప్రథమ బహుమతి విజయవాడ వాస్త వ్యుడు శ్రీ సి. రామమోహనరావుకు వచ్చాయి.

ఇరాక్ కొత్తప్రభుత్వానికి హాలెండ్ పరిగణన

హేగ్, ఫిబ్రవరి 13:— ఇరాక్ కొత్త ప్రభు త్వాన్ని హాలెండ్ గుర్తించినట్లు ఏపీ విదేశాంగ కార్యాలయం నేడిక్కడ ప్రకటించింది.

కమ్యూనిస్టుపార్టీ విమర్శ
(1 వ పేజీ తరువాయి)

క్రమణ, మాస్కో ప్రకటన, మాస్కో పత్రికల లోని ప్రధాన వ్యాసాలకు సంబంధించిన కొన్ని ప్రశ్నలను లేవనెత్తుతున్నదని, చైనా— చైనా సరిహద్దు సమస్య అప్పుడప్పుడు, ఇండియాతో స్నేహ సంబంధాలు ఏర్పరుచు కోవడం అత్యంత ప్రధానంగా ఎంచడం విధానం ప్రకారం సరియైనదే అయినా, దీనిని తోసి పుచ్చి, చైనా ఈ వివాదాన్ని గోరంతలు కొండం తలు చేసి, దురాక్రమణ చేయుడానికై సైతం సాహసించినదని తీర్మానం విమర్శించింది.

కాశ్మీర్ చర్చలపై పాక్ దుష్ప్రచారం
కలకత్తా సమావేశం విఫలం కాగలదని 'డాన్' పత్రిక జోస్యం

కరాచీ, ఫిబ్రవరి 13:—

కాశ్మీర్ సమస్యాపరిష్కారానికి కలకత్తాలో నాలుగవసారి జరిగే ఇండియా, పాకిస్తాన్ మంత్రుల సమావేశాన్ని ప్లెబిసైట్ నినాదాన్ని తిరిగి రేకెత్తించడంద్వారా విఫలమగునట్లు చేయడానికి పాకిస్తాన్‌లోని పలుకుబడిగల రాజకీయవర్గాలు, నాయకులు ప్రయ త్నిస్తున్నారు.

ప్రస్తుతం జరుగుతున్న సంభాషణలను పాకిస్తాన్‌లోని రాజకీయ నాయకులు, తీవ్రంగా విమర్శిస్తున్నారు. ప్రస్తుతం జరుగుతున్న సంప్రతింపులవల్ల కాశ్మీర్ విభజనకు దారితీయ వచ్చునని, పాకిస్తాన్‌కు కాశ్మీర్ లోయ దక్క కుండా పోయే ప్రమాదం గలదని పాక్ పత్రికలు విమర్శిస్తున్నాయి.

పాకిస్తాన్ మాజీ ప్రధాని మహమ్మదాలీ ఒక ప్రకటన చేస్తూ సమితి అధ్వర్యాన ప్లెబి సైట్ ద్వారా తప్ప కాశ్మీర్ సమస్యా పరిష్కారానికి మరొక మార్గం లేదని స్పష్టం చేశారు. పాశ్చాత్య రాజ్యాల ఒత్తిడికి గురి అయ్యే ఏ పాకిస్తాన్ ప్రభుత్వం కూడా ఇండియా సూచించే విధంగా కాశ్మీర్ విభజనకు అంగీకరించబోదని ఆయన స్పష్టం చేశారు.

కాశ్మీర్‌లో చీనాబ్, జీలమ్ నదులపై పూర్తిగా కంట్రోలు లభించినప్పుడే పాకిస్తాన్‌కు ప్రయోజనకరమని రాజకీయ నాయకులు వాది స్తున్నారు. ఈ ప్రతిపాదనను అంగీకరిస్తే చీనాబ్ దక్షిణదిశ కొన్నిమైళ్ల ప్రాంతం తప్ప మిగిలిన భాగంపూర్తిగా పాకిస్తాన్‌కు దక్కగలదు.

కాశ్మీర్ ప్రజల స్వయం నిర్ణయ హక్కు గురించి అజాద్ కాశ్మీర్ ప్రభుత్వ అధ్యక్షుడు కుర్షిద్ తిరిగి ప్రచారం ప్రారంభించారు. కాశ్మీర్ ప్రజల అభిప్రాయాలకు అనుగుణంగా ఈ సమ స్యను పరిష్కరించేవరకుఆసియాలో శాంతిస్థాపన జరుగదని శ్రీ కుర్షిద్ ప్రకటించారు.

నాలుగవసారి జరిగే ఇండియా పాకిస్తాన్ మంత్రుల సమావేశం పూర్తిగా విఫలం కాగలదని డాన్ పత్రిక వ్రాసింది.

సరిహద్దులలో కొత్తగా రోడ్డు నిర్మాణం
దీనితో భారీ పరికరాల రవాణా సులభమయినదని ప్రకటన

ఆగ్రా, ఫిబ్రవరి 13:— సరిహద్దు ప్రాంత ములో కొత్తగా రోడ్డు నిర్మాణం పూర్తి అయి నందున భారీ పరికరాలను అక్కడకు తరలించ డానికి వీలయినదని కేంద్ర రవాణా వార్తాసంబం ధాలమంత్రి శ్రీ జగ్‌జీవన్‌రాం నిన్న యిక్కడ అన్నారు.

విలేఖరులతో మాట్లాడుతూ,అస్సాం మైదా నాలతో సంబంధం కల్పించే రోడ్డు నిర్మాణం వర్షాకాలం ప్రారంభమయ్యేలోగాపూర్తి కాగలదని వెల్లడి చేశారు. ఈ రోడ్డు నిర్మాణం పూర్తి కావడంతో చైనాతో పోరాటంలో ప్రారంభదశలో ఎదుర్కొన్న చిక్కులు ఇకఉండవనిపేర్కొన్నారు.

ఇరాక్‌లో ప్రశాంత పరిస్థితి
నూతన ప్రభుత్వాన్ని అందరూ బలపరుస్తున్నారట

కయిరో, ఫిబ్రవరి 13:— ఇరాక్‌లో ఏర్పడిన నూతన ప్రభుత్వంక్రింద పరిస్థితి అదుపులో కలదని మధ్యప్రాచ్య వార్తాసంస్థ ప్రకటించింది. బాగ్దాద్‌లో పరిస్థితి ప్రశాంతంగా వున్నదని, వీధులలో ప్రజలు స్వేచ్ఛగా తిరుగుతున్నారని, నూతన ప్రభుత్వాన్ని అందరు బలపరుస్తున్నారని ఈ వార్తాసంస్థ తెలియజేస్తున్నది.

దాతార్ అస్తమయం
(1 వ పేజీ తరువాయి)

విషయ నిర్ణాయక సంఘంలోను అయిదేళ్లు (1937—42)సభ్యులుగపనిచేశారు. 1939లో బొంబాయి యూనివర్సిటీ పునర్నిర్మాణసంఘంలో సభ్యులుగాను, 1944 నుంచి 1945 వరకు ప్రాంతీయ సాంఘిక విద్యా వ్యవహారాల సంఘంలో సభ్యులుగాను, 1944నుంచి45వరకు కర్నాటక యూనివర్సిటీ సంఘంలో సభ్యులు గాను, ఆతర్వాత 1950 నుంచి 52 వరకు కర్నా టక యూనివర్సిటీ సెనెట్, సిండికేట్‌లో సభ్యులుగాను వివిధ పదవులను ఆయన నిర్వహిం చారు.

1947 లో కార్యనిర్వాహక, న్యాయశాఖలవిభ జనకు సంబంధించిన సంఘంలోను, 1948లో పబ్లిక్‌ట్రస్ట్ కమిటీలోనుకూడా ఆయన సభ్యు లుగా పనిచేశారు.

శ్రీ దాతార్ 1920 లో కాంగ్రెస్ పార్టీలో సభ్యులుగా చేరారు. కర్నాటకరాష్ట్ర కాంగ్రెస్ కమిటీలోను.ఎ. ఐ. సి. సి.లోను సభ్యులుగా పని చేశారు. బెల్గాన్ పట్టణ కాంగ్రెస్‌కమిటీ అధ్య క్షపదవినికూడా కొంతకాలం నిర్వహించారు.

శ్రీ దాతార్ 1952 ఆగస్టు 10వ తేదీన తొలి సారిగా కేంద్ర హోమ్‌శాఖలో డిప్యూటీ మం త్రిగా నియమితులైనారు. 1957లో బెల్గాన్ నియోజకవర్గంనుంచి లోకసభకు ఎన్నికైనారు. ఆ తర్వాత కేంద్రహోమ్‌శాఖలో తిరిగి ఆయన స్టేట్ మంత్రిగా నియమితులైనారు.

1962 లో బెల్గాన్ నియోజకవర్గంనుంచి లోక్ సభకు తిరిగి ఎన్నికై హోమ్‌శాఖలో తిరిగి మంత్రిగా నియమించబడినారు.

శ్రీ దాతార్‌పట్ల గౌరవసూచకంగా నేడు కేంద్ర కార్యాలయాల మూసివేత

స్వర్గీయ శ్రీ దాతార్ స్మృతికి గౌరవ సూచ కంగా దేశంఅంతటా రేపు ఫిబ్రవరి 14 వ తేదీన కేంద్రప్రభుత్వ కార్యాలయాలన్నీ మూసివేయ బడతాయి.

అన్ని కేంద్రప్రభుత్వ కార్యాలయాలపైన జెండాలను సగంవరకు దించివేస్తారు.

వివిధ రాష్ట్ర రాజధానులలోకూడా ప్రభుత్వ కార్యాలయాలపై జెండాలను సగంవరకు దించి వేయవలసినదిగా రాష్ట్రప్రభుత్వాలను కేంద్రం కోరినది.

కేంద్ర ప్రభుత్వం నేడు ప్రత్యేక గెజెట్‌లో శ్రీ దాతార్ మృతికి గాఢసంతాపం ప్రక టించినది.

కలకత్తా, ఫిబ్రవరి 13:— వచ్చే పంటల కాలంలో భూములులేని రైతులకు మూడులక్షల ఎకరాల భూమిని పంచిపెట్టాలని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం నిర్ణయించింది.

బంగారం కంట్రోలు అన్ని దేశాలలోనూ అమలులోవుంది
ఇండియాలో అమలు జరపడం కొత్తఏమీ కాదని కంట్రోలుబోర్డు కార్యదర్శి ప్రకటన

బొంబాయి, ఫిబ్రవరి 11:—

బంగారంపై కంట్రోలు మనదేశంలోనే కాక అమెరికా, బ్రిటన్ మొదలైన విదేశాలన్నింటిలోనూ కలదనీ, భారత దేశంలో ఇపుడే ఈ విషయంలో నిబంధనలు విధించబడినాయనీ. బంగారం కంట్రోలు బోర్డు కార్యదర్శి డాక్టర్ ఎస్. ఏ. శర్మ నిన్న ఇక్కడ తెలియజేశారు.

బొంబాయిలోని ప్రొగ్రెసివ్ గ్రూపు సమా వేశంలో మాట్లాడుతూ, ఆదేశాలలో ప్రైవేటు వ్యక్తులు బంగారాన్ని కొనడానికి అమ్మడానికి వీలులేదని ఆయన తెలియజేశారు.

విదేశాలలో పారిశ్రామిక అవసరాలకుమాత్రమే బంగారం వస్తువు పరిమితం చేయబడినదని కూడా ఆయన అన్నారు. ఈ సమావేశంలో ఆయన బంగారం కంట్రోలు నిబంధనలను వివరించారు.

బంగారం విదేశాలనుంచి మన దేశానికి దొంగ తనంగా రవాణా అవుతున్న కారణంగా విదేశీమారక ద్రవ్యం కొరత విపరీతంగా ఏర్పడినదని ఆయన అన్నారు.

ఈ సొమ్ము పది సంవత్సరాల క్రింటటి అంచనా వేయబడిన లెఖ్ఖలనుబట్టి సంవత్సరానికి రు.20 కోట్లనీ, ఇప్పుడు ఆసొమ్ము రు. 50 కోట్లు వుంటుందనీ, దీనిని వెంటనే నిరోధించకపోతే అది వచ్చే పది సంవత్సరాలలోనూ రు 100 కోట్లకు పెరుగుతుందనీ ఆయన అన్నారు.

అంతకుముందు బంగారం కంట్రోలుబోర్డు అధ్యక్షుడు శ్రీ బి. బి. కోటక్ మాట్లాడుతూ బంగారంపై ప్రజల వ్యామోహం తగ్గాలనీ అందుకు అందరూసహకరించాలని విజ్ఞప్తిచేశారు. బంగారం కొనకుండా వుండటమే ఈ అత్యవసర పరిస్థితిలో గొప్ప త్యాగమని ఆయన అన్నారు.

దేశరక్షణకై చేసే ఈ త్యాగం ఏమంత పెద్ద విషయం కాదని కూడా శ్రీ కోటక్ అన్నారు. కొన్ని ప్రశ్నలకుజవాబుచెప్తూ బంగారం కంట్రోలు వల్ల ఎక్కువమంది స్వర్ణకారులు నిరుద్యోగు లైనారని అతిశయోక్తిగా ప్రచారం అయినదని ఆయన అన్నారు.

14 కారెట్ల బంగారంతో అన్నిరకాల నగలూ అలంకారాలు చేయవచ్చునని ఆయన సూచించారు. నిరుద్యోగులైన స్వర్ణకారులకు వేరే ఉద్యోగాలు కల్పించాలని బోర్డు ఆలోచిస్తున్నదనీ, రాష్ట్ర ప్రభుత్వాలను కూడా వీరికట్లు ప్రత్యేకశ్రద్ధ చూపమని విజ్ఞప్తి చేశామని ఆయన అన్నారు.

బంగారం కంట్రోల్ బోర్డు సమావేశం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13:— బంగారం కంట్రోలు నిబంధనలకు సంబంధించి కొన్ని ప్రతినిధివర్గాలు కావించిన అభ్యర్థనలను పరిశీ లించడానికై బంగారం కంట్రోలు బోర్డు ఈనెల 14 వ తేదీన యిచ్చట సమావేశం కానున్నది.

వ్యక్తులు, సంస్థలు తమవద్దగల ఆభరణ రూపంలోలేని బంగారం వివరాలను తెలియ చేస్తూ అందచేసిన పత్రాలను కూడా కంట్రోలు బోర్డు పరిశీలిస్తుంది.

ఇంతవరకు నాలుగుకోట్ల రూపాయలకు పైగా విలువగల బంగారం బాండ్లు విక్రయింప బడ్డాయని తెలియవస్తున్నది.

హైద్రాబాద్‌లో కేంద్రమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం కార్యక్రమం

హైదరాబాద్, ఫిబ్రవరి 13:— కేంద్ర భారీ పరిశ్రమల మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం హైదరాబాద్‌లో రెండురోజులు వుండడానికై రేపు యిచ్చటకు రానున్నారు.

ఆయన 14 వ తేదీన కావడిగూడవద్ద ప్రాగా టూల్స్ కార్పొరేషన్ విస్తృత భవనాల బ్లాకు నిర్మాణానికి పునాదిరాయి వేస్తారు. 15 వ తేదీ ఉదయం రామచంద్రపురంవద్ద భారీ విద్యుత్ పరికరాల ప్రాజెక్టును చూస్తారు.

న్యూయార్కు ప్రత్తి

న్యూయార్కు, ఫిబ్రవరి 13:—

నేటి ఓపెనింగ్	34.59
నేటి క్లోజింగ్	34.51

ఫిబ్రవరి 18 నుంచి మే 3 వ తేదీ వరకు పార్లమెంట్ సమావేశం
తొలిరోజున ఉభయసభల సమావేశంలో రాష్ట్రపతి ప్రసంగం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13:— పార్లమెంటు ఉభయసభల సంయుక్త సమావేశంలో రాష్ట్ర పతి డాక్టర్ రాధాకృష్ణన్ ఫిబ్రవరి 18 వ తేదీ ఉదయం 11 గంటలకు ప్రసంగిస్తారు.

రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలియ జేసే తీర్మానంపై ఫిబ్రవరి 20, 21, 22, 25 తేదీలలో లోకసభలో చర్చజరుగుతుంది. రాజ్య సభలో కూడా అతేదీలలోనే చర్చజరుగుతుంది.

ఏప్రిల్ 20 వ తేదీనికి శ్వేతదితర బడ్జెట్‌లు ఓటింగ్‌కు వచ్చేవరకు పెద్దబిల్లులేమీ ఆమో దింపబడే సూచనలులేవు.

వచ్చేవారం రాష్ట్రపతి ప్రసంగంపై జరిగే చర్చలో కొలంబో సూచనలను ఆమోదించని పెకింగ్‌పట్ల మనవైఖరి, అత్యవసరపరిస్థితి కొనసాగింపు, బంగారం కంట్రోలు వ్యవహారాలు ప్రముఖంగా ఉండగలవని తెలుస్తున్నది.

సమావేశం తొలిరోజులలో పార్లమెంటు ఆమోదం ఇంతవరకు పొందని కొన్ని బిల్లులపై చర్చజరుగుతుంది.

ఏప్రిల్ 20 నుంచి మే 3 వ తేదీవరకు పార్ల మెంటు సమావేశాలు జరుగుతాయి.

మెదక్ రోడ్‌పై విమాన ప్రమాదం

హైదరాబాద్, ఫిబ్రవరి 13:— భారత వైమానికదళానికి చెందిన జెట్ విమానం ఒకటి మెదక్ రోడ్డుమీద సోమవారం ఉదయం గొడవ పల్లి గ్రామంవద్ద కూలిపోయింది. ఈ విమానం మామూలుగా జరిగే విన్యాస కార్యక్రమంలో పాల్గొంటుండగా ఈ ప్రమాదం జరిగింది.

విమానం పైలెట్ శ్రీ రాయి ప్రమాదం ఏమీ లేకుండా బయటపడగలిగాడు. పోలీసు కేంద్ర కార్యాలయానికి వచ్చిన సమాచారం ద్వారా ఈ ప్రమాదంలో పౌరులు ఎవరూ గాయపడలే దని తెలిసింది. పైలెట్‌ను చికిత్సకై మెదక్ ఆస్పత్రిలో చేర్చారు. పోలీసులు శిథిలమైన విమానాన్ని కాపలాకాస్తున్నారు.

అవినీతి నిర్మూలన
(1 వ పేజీ తరువాయి)

తున్న కొన్ని నేరాలను గురించి పరిశోధన జరిపే కార్యక్రమంకూడా ఈ సంఘానికి అప్పగించబడవచ్చు.

ప్రస్తుతం స్పెషల్ పోలీసుశాఖ నిర్వహిస్తున్న కార్యక్రమం అంతటినీ ఇకనుంచి ఈ సంఘా నికి అప్పగిస్తారు.

కలకత్తాకు గ్రీస్ రాజు రాక
పశ్చిమబెంగాల్ గవర్నర్, ముఖ్యమంత్రి ప్రభృతుల స్వాగతం

కలకత్తా, ఫిబ్రవరి 13:— గ్రీస్‌రాజు పాల్, రాణి ఫ్రెడరికాలు నేడు యిక్కడకు మద్రాసు నుంచి భారత వైమానికదళం విమానంలో వచ్చారు. రాజ దంపతులతో వారి కుమార్తె రాకుమారి ఇరీని, కేంద్రమంత్రి శ్రీ జైసుఖ్‌లాల్ హాథీ, గ్రీస్‌లోని భారత రాయబారి శ్రీ జె. ఎన్. ఖోస్లా, గ్రీక్ దేశీయ వ్యవహారాల మంత్రి శ్రీ ఎ. లాలిస్ ఆయన పరివారం కూడా వున్నారు.

పశ్చిమ బెంగాల్ గవర్నర్ కుమారి పద్మజా నాయుడు, ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేన్, మంత్రులు, కలకత్తా షెరీఫ్, దౌత్యమంత్రులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వోద్యోగులు స్వాగత మిచ్చారు.

రాజ దంపతులు నేటి మధ్యాహ్నం బేలూరు లోని రామకృష్ణ మఠం సందర్శిస్తారు. నేటి రాత్రి పశ్చిమ బెంగాల్ గవర్నర్ వారి గౌరవార్థం విందుచేస్తారు.

మద్రాసులో వీడ్కోలు

మదరాసు, ఫిబ్రవరి 13:— గ్రీస్‌రాజు పాల్, రాణి ఫ్రెడరికా, వారి కుమార్తె రాకుమారి ఇరీన్‌లు భారత వైమానిక దళానికి చెందిన విమానంలో నేటి ఉదయం కలకత్తాకు బయలు దేరి వెళ్లారు.

విమానం బయలుదేరడానికి ముందు వీడ్కో లుపవచ్చినవారి తో రాజుకరచాలనంచేశారు. మద్రాస్ గవర్నర్ శ్రీ విష్ణురాం మేధీ, మంత్రులు, ఉన్నతోద్యోగులు, దౌత్య మంత్రులు గ్రీస్ రాజ దంపతులను వీడ్కొలుప వచ్చారు.

ఇండియా తనకు చాలా ఎక్కువగా నచ్చిందనీ తిరిగి మరొకసారి రాగలననే ఆశిస్తున్నాననీఆయన అన్నారు.

మహాబలిపురం సందర్శన

పాల్ రాజు, రాణి ఫ్రెడరికా, వారి కుమార్తె నిన్న మధ్యాహ్నం మద్రాసుకు 40 మైళ్ల దూరం లోని మహాబలిపురం సందర్శించి అక్కడ పల్లవ రాజుల కాలంలో రాతిని దొలిచి నిర్మించిన అయిదు రథాలను, షోర్ టెంపుల్‌ను యితర శిల్ప విశే షాలను దర్శించారు. చెంగల్పట్టు కలెక్టరు, స్థానికోద్యోగులు స్వాగతమిచ్చారు.

సాయంత్రం వరకు అక్కడ గడిపి వారు తిరిగి మద్రాసు వెళ్లిపోయారు.

గ్రీస్‌రాజు పాల్, రాణిఫెడరికా, వారికుమార్తె ఐరీన్‌రాకుమారి నిన్న సాయంత్రం ఇక్కడకు రాగానే మీనంబాకం విమానాశ్రయంలో ఘన స్వాగత మివ్వబడింది.

గ్రీస్‌రాజు పాల్ పెరంబూర్ ఇంటిగ్రల్‌కోచ్ ఫ్యాక్టరీ సందర్శించి అక్కడ ఒక గంటసేపు గడిపారు. అక్కడ కార్మికులు వారికి అఖండ స్వాగతమిచ్చారు.

గ్రీస్‌రాణి, రాకుమారి మద్రాసు సేవాసమాజం వారి అనాథశరణాలయం, శిక్షణాలయం సందర్శించారు.

నాన్ రిజిష్టర్డు ఐరన్ అండ్ స్టీల్ డీలర్లకు

28—2—63 లోగా స్టాకులను డిక్లేరుచేయవలసిందనీ, నాన్—స్టాకిస్టులుగా వ్యాపారమును మానివేయవలసిందని ఇటీవల వాణిజ్యపరిశ్రమల శాఖవారు చేసిన ప్రకటన దృష్ట్యా, తమ భావి కార్యక్రమమును చర్చించే నిమిత్తం స్టేటులోని నాన్ రిజిష్టర్డు ఐరన్ అండ్ స్టీల్ డీలర్లు యావన్మంది 17—2—63 ఆదివారము ఉ: 1 గం. కు. హైదరాబాదు సిద్దంబరబజార్ (యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెనుక) బెయిటీభవన్‌లో జరుగు డీలర్ల సమావేశమునకు హాజరు కావలసిందిగా కోరబడుతున్నారు. వివరములకు ఫోన్. నం. 5889, 74341, 74133 లను పిలవండి.

షరా:— వ్యవధి చాల తక్కువగా నున్నందున,దీనినే ఆహ్వానముగా భావించి, సమావే శమునకు దయచేసి హాజరు కావలసిందిగా కోరుతున్నాము.

సమావేశ కర్తలు:
1. సికింద్రాబాద్-హైదరాబాద్ ఐరన్ & స్టీల్ మర్చంట్సు అసోసియేషన్
2. విజయవాడ ఐరన్ అండ్ హార్డువేర్ మర్చంట్సు అసోసియేషన్

కాఫీ-రుచిలో దానికదే సాటి



బ్రూక్ బాండ్
ఫేమిలీ బ్రాండ్ ప్యూర్ కాఫీ
IWT88473

సహకారోద్యమం వ్యాప్తికి సిబ్బంది శిక్షణ

చాల అవసరమని రాష్ట్ర సహకార మంత్రుల సమావేశంలో సూచన

లక్నో, ఫిబ్రవరి 13:—

దేశంలో సహకారోద్యమాన్ని అభివృద్ధి పరచడానికి అధికార, అనధికార ఉద్యోగుల శిక్షణకు ప్రాధాన్యం యివ్వాలని రెండు రోజులపాటు జరిగిన రాష్ట్ర సహకారమంత్రుల సమావేశంలో నొక్కి చెప్పడం జరిగింది.

శ్రీ వై. యల్. మెహతా అధ్యక్షతన ఏర్పడిన కమిటీ సహకార సంస్థల అధికారుల శిక్షణ గురించి, అనధికార సిబ్బంది సమస్యలు గురించి జాతీయ సహకార సంఘంవారు పరిశీలిస్తారు.

గ్రామాలలో ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల పునరుజ్జీవనం గురించి సమావేశం పరిశీలించింది. కొత్త సంఘాల స్థాపనను జనసంఖ్యయికి పరిమితం చేయాలన్న సూచనపై కూడా చర్చ జరిగింది. బలహీనంగావున్న సహకార సంస్థలు పుంజుకోవడానికి కావలసిన సహాయంచాలని ఉత్తరప్రదేశ్ సహకార మంత్రి సూచించారు.

సమావేశంలో పాల్గొన్న ప్రతినిధులలో చిన్న్యవుంది సహకార సంఘాల పునరుజ్జీవన కార్యక్రమంయొక్క ప్రాధాన్యతను వివరించారు.

సహకార సంస్థల ఆర్థిక పరిస్థితిని అభివృద్ధి పరచడానికి తీసుకోవలసిన మార్గాలగురించి కూడా సమావేశంలో చర్చించారు. మునిసిపాలిటీలు, విద్యాసంస్థలు, స్థానిక సంస్థలలోని సిబ్బంది నిధులను సహకార సంఘాలలో వినియోగించాలని ఒక సూచన చేయబడింది.

సహకార వ్యవసాయంపై జరిగిన చర్చలో 1963—64 బడ్జెట్‌లో సహకార సంస్థలకు,

డిప్యూటీ మంత్రిచే సింగరేణిగనుల సందర్శన

భద్రాచలం, ఫిబ్రవరి 13:— కేంద్ర డిప్యూటీమంత్రి శ్రీ వి. రామస్వామి 10 వ తేదీ ఉదయం కొత్తగూడెం వచ్చారు. సింగరేణి బొగ్గు గనుల జనరల్ మేనేజరు శ్రీ విద్యానందర్ అడిషనల్ జనరల్ మేనేజరు శ్రీ శర్మ, ఆర్. డి. ఓ. శ్రీ లాజర్సన్ ఆయనకు ఘనస్వాగతం యిచ్చారు.

భద్రాచలంరోడ్డు రైల్వేస్టేషనునుండి కిలల (?) రైల్వే నిర్మించాలని, భద్రాచలంరోడ్డు స్టేషను నుంచి రామవరం వరకు రైల్వేను పొడిగించాలని, స్టేషనులో మూడవతరగతి ప్రయాణీకులకు విశ్రాంతి శాలలు అభివృద్ధి చేయాలని, ఖమ్మం కాంగ్రెస్ తరఫున శ్రీ లక్ష్మీనారాయణ, డిప్యూటీ మంత్రికి విజ్ఞాపన పత్రం సమర్పించారు.

పరిశీలిస్తామని శ్రీ రామస్వామి అన్నారు.

జనరల్ మేనేజరుతో కూడా డిప్యూటీమంత్రి సింగరేణి బొగ్గు గనులను సందర్శించారు. (ఫ. వి)

సహకార వ్యవసాయానికి తక్కువ కేటాయించినందుకు కేంద్ర సహకార మంత్రి శ్రీ యస్. కె. డే విమర్శించారు. సహకారశాఖ డిప్యూటీమంత్రి శ్రీ బి. యస్. మూర్తి మాట్లాడుతూ గ్రామీణ ప్రజలలో నూటికి 20 వంతులమందికి భూములు లేవని, 40 వంతుల రైతులవద్ద భూములు చాలినంతలేవని వివరించారు. అందుచేత వ్యవసాయ రంగంలో మొదటిసారి నిమిత్తం సహకార వ్యవసాయం ఉత్తమ మార్గమని పేర్కొన్నారు.

దేశంలో అదనంగా న్యూస్‌ప్రింట్ ఫ్యాక్టరీల స్థాపన

కేంద్రం నిర్ణయించినట్లు వార్త

(ఆంధ్రప్రభ విలేఖరి)

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13:— దేశంలో ఇంకా రెండు లేక మూడు న్యూస్‌ప్రింట్ ఫ్యాక్టరీలను స్థాపించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. నిన్న ఇక్కడ విలేఖరులతో మాట్లాడుతూ కేంద్ర సమాచారశాఖ డిప్యూటీమంత్రి శ్రీ శ్యామనాథ్ ఈ విషయాన్ని వెల్లడించారు.

న్యూస్‌ప్రింట్ ఫ్యాక్టరీల స్థాపనకు అనువైన ముడిసరుకులు లభ్యమయ్యే ప్రాంతాలు గురించి వివిధ రాష్ట్రాలలో అన్వేషణ కొనసాగుతున్నట్లు మంత్రి శ్యామనాథ్ తెలియజేశారు. జనవరిలో 1963 వరకు 50 కిలోవాట్ల ట్రాన్స్‌మిటర్‌ను నెలకొల్పగలమని మంత్రి ప్రకటించారు.

జర్నలిస్టులకు మరొక వేజ్‌బోర్డును నియమించడంపట్ల కేంద్ర కార్మికశాఖ ముఖ్యంగా లేదని శ్రీ శ్యామనాథ్ అన్నారు.

హోంమంత్రి ఖాట్మండూ రాకపట్ల నేపాల్ పత్రికల వ్యతిరేక ప్రచారం

ఖాట్మండూ, ఫిబ్రవరి 12:— 1963 మార్చి 7 వ తేదీన ఇక్కడకు రానున్న భారత ప్రభుత్వ హోంమంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రికి ఘనమైన స్వాగతమివ్వడానికి అధికార్లు సన్నాహాలు ప్రారంభించారు.

అయితే నేపాల్ పత్రికలు కొన్ని మాత్రం శ్రీ లాల్‌బహదూర్‌రాకపట్ల ప్రజలలో వ్యతిరేక భావాన్ని కలుగ జేయడానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయి.

1961లో శ్రీ జయప్రకాశ్‌నారాయణ్ ఇక్కడకు వచ్చినప్పుడుకూడా ఇలాగే ఆ పత్రికలు ప్రచారం చేశాయి. కొన్ని పత్రికలు శ్రీ లాల్ బహదూర్‌శాస్త్రి రాకను విమర్శిస్తూ, కొన్ని కార్టూన్లను ప్రకటించాయి.

బ్రిటన్‌కు యెమెన్ హెచ్చరిక

లండన్, ఫిబ్రవరి 12:— యెమెన్ రిపబ్లిక్ నుంచి ఏడురోజుల వ్యవధిలో బ్రిటన్ తన దౌత్య వర్గాన్ని తొలగించాలని యెమెన్ ప్రభుత్వం హెచ్చరించినట్లు విదేశాంగశాఖ ప్రతినిధి ఒకరు నేడు ఇక్కడ వెల్లడించారు.

చైనా చే కొలంబో సూచనల ఆమోదానికి ఉచితమైన వ్యవధి

-భారత విదేశాంగ ప్రతినిధి వెల్లడి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13:—

కొలంబో ప్రతిపాదనలు చైనా ఆమోదించేవరకు 'ఉచితమైన వ్యవధి' యిచ్చి భారతదేశం వేచి చూడగలదని విదేశాంగశాఖ ప్రతినిధి ఒకరు నిన్న వెల్లడించారు.

సంప్రదింపుల ద్వారా భారత — చైనా వివాద పరిష్కారానికి ఇలా కొంత ఉచితమైన వ్యవధి యివ్వడం జరిగిందని ఆయన వివరించారు.

కొలంబో రాజ్యాలు ప్రస్తుతం చైనాతో ఈవిషయమై చర్చలు జరుపుతున్నవనీ బహుశః అతి త్వరలో — కొద్ది వారాలలోనే — చైనా వైఖరి ఏమిటో కొలంబో రాజ్యాలు భారత ప్రభుత్వానికి తెలియపరచగలవని ఆ ప్రతినిధి చెప్పారు.

కొలంబో రాజ్యాలు వివరణలతో సహా చేసిన ప్రతిపాదనలు పూర్తిగా ఇండియా ఆమోదించినదని, భారత వైఖరి యథాతథమేనని మార్పు లేదనీ విదేశాంగశాఖ ప్రతినిధి ప్రకటించారు.

రష్యానుంచి పెట్రోలు క్రయానికి బ్రిటన్ యోచన

చేపలు పట్టుకునే నావల నిర్మాణానికి బ్రిటన్‌కే ఆర్డరు ఇచ్చేపక్షంలో

లండన్, ఫిబ్రవరి 11:— బ్రిటిష్ నౌకా నిర్మాణకర్మాగారాలకు చేపలను పట్టుకొనే నౌకల నిర్మాణానికి రష్యా ఆర్డరు యిచ్చే పక్షంలోసోవియట్ యూనియన్‌నుంచి పెట్రోలును కొనడం విషయమై బ్రిటన్ తన తుది నిర్ణయం చెయ్యగలదని ఒక బ్రిటిష్ అధికార వర్గంవారు అన్నారు.

వాణిజ్య ప్రయోజనాల దృష్ట్యానే బ్రిటన్ తన నిర్ణయం చెయ్యగలదని ఈ వర్గంవారు నొక్కి చెప్పారు.

బ్రిటిష్‌నౌకానిర్మాణకర్మాగారాలు పనిలేక ఖాళీగాఉన్నందునను, నిరుద్యోగ సమస్య ప్రబలినందువల్లను రష్యా తన మత్స్యనావల నిర్మాణానికి బ్రిటన్‌కే ఆర్డరిచ్చే పక్షాన, రష్యానుంచి తాను పెట్రోలుకొనడానికిగలఅవకాశాలుగురించి బ్రిటన్ అమెరికాతోను, ఇతర దేశాలతోను కూడాసంప్రదిస్తున్నదని ఈ వర్గంవారు అన్నారు.

ఇరాక్‌లో 80 మంది ఆస్తుల స్వాధీనం

జాతీయ విప్లవసంఘం ప్రకటన

బాగ్దాద్, ఫిబ్రవరి 12:— ఇరాక్‌లో జనరల్ కాశిమ్ ప్రభుత్వంలో ప్రముఖులైన 80 మంది ప్రముఖుల ఆస్తులు, బ్యాంకు డిపాజిట్లను, ఇళ్లు, వగైరాను ప్రభుత్వం పరంచేసుకొనగలదని ఇరాక్ జాతీయ విప్లవసంఘం నేడు ప్రకటించినట్లు బాగ్దాద్ రేడియో తెలుపుతున్నది.

ఈ 80మందిలోనుండి జాబితాయిబడిన శ్రీ అబ్దుల్ కరీం కాశిం, కుటుంబం, ఆయన అనుచరుడు శ్రీ వాస్పీ తహీర్, కాశిం బంధువు కర్నల్ ఫదీ అబ్బాస్ అలెహుద్ యొక్క కుటుంబాలు, మాజీ పెట్రోలు వ్యవహారాలమంత్రి సహా కొందరు మంత్రులు, కొందరు న్యాయవాదులు, పత్రికా రచయితలు, ఇంజనీర్లు, అధ్యాపకులు కలరు.

పత్రికాప్రచురణపై నిషేధాజ్ఞ

ఇరాక్‌లోని పత్రికల ప్రచురణను నిషేధిస్తూ జాతీయ విప్లవ సంఘం నేడు ఒక ఉత్తరువు చేసినట్లు బాగ్దాద్ రేడియో ప్రకటించింది.

పత్రికలను ప్రచురించగోరేవారు అందుకు సంబంధించిన అధికారులనుంచి అనుమతి పొందాలని ఈ ప్రకటన వివరించింది.

ఇరాక్‌లో పాఠశాలలు తిరిగి తెరువబడినవనీ, గుడ్సురైళ్ల ప్రయాణాలు పునః ప్రారంభమైనవనీ, మామూలు పరిస్థితి ఏర్పడుతున్నదనీకూడా బాగ్దాద్ రేడియో అన్నది.

ఇరాక్‌కు తూర్పుజర్మనీ పరిగణన

బెర్లిన్, ఫిబ్రవరి 12:— ఇరాక్ కొత్త ప్రభుత్వాన్ని తూర్పు జర్మనీ నేడు గుర్తించినట్లు తూర్పు జర్మన్ అధికార వార్తాసంస్థ ఏడియం ప్రకటించింది.

ఇరాక్‌లో పెట్రోలు గనుల కేంద్రమైన బస్రాలో కాశిం అభిమానులు కమ్యూనిస్టులు 70 మంది విప్లవ సైన్యాలతో జరిగిన సంఘర్షణలలో నిహతులైనారని పర్షియాలోని అబడాన్‌కు చేరిన వార్తలు తెలుపుతున్నవి.

స్థానిక ప్రభుత్వ కార్యాలయానికి ప్రదర్శకులు నిప్పు పెట్టిన పిదప అదనపుదళాలు బస్రాకు పంపబడ్డాయి. ప్రదర్శకులు జైలులోనికి చొరబడి, రాజకీయ ఖైదీలను, ఇతర ఖైదీలను కూడా వదిలివేశారు.

శుక్రవారంనాటి తిరుగుబాటు పిమ్మట 5000 మంది పౌరులు నిహతులైనట్లు ఖర్రాంషాహ్‌నుంచి వచ్చిన వార్తలు తెలుపుతున్నాయి. అయితే ఈ వార్తలు ఇంకా ధ్రువపడలేదు.

పశ్చిమ జర్మనీనుండి త్వరలోనేరు 53 కోట్లు ఋణసహాయం

ఢిల్లీ, ఫిబ్రవరి 12:— పశ్చిమ జర్మనీ ప్రభుత్వం మూడు నాలుగు వారాలలో 53 కోట్ల రూపాయల వరకు ఋణాన్ని యివ్వడానికి నిర్ణయించవచ్చునని తెలుస్తున్నది. తృతీయ ప్రణాళిక కాలంలో రూర్కెలా ఉక్కు ఫ్యాక్టరీ విస్తరణకు ఋణాన్ని వినియోగిస్తారు.

రూర్కెలా ఫ్యాక్టరీలో 18 లక్షల టన్నులకు ఉక్కు ఉత్పత్తిని పెంచడానికి నిర్ణయించారు. ఈ విస్తరణ పథకానికి 90 కోట్ల రూపాయలు ఖర్చవుతుంది. పశ్చిమ జర్మనీ యిచ్చే ఋణ సహాయంతో విస్తరణ పథకానికి అవసరమైన యంత్రాలను దిగుమతి చేస్తారు.

ధన్‌బాద్, ఫిబ్రవరి12:—దిగ్వాడిపద్ద వున్న ఇంధన పరిశోధక సంస్థను కేంద్రభారీ పరిశ్రమలమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం ఈ వారం చివర సందర్శించి ఉక్కు కర్మాగారాలకు బొగ్గు సప్లయి చేసే సమస్యగురించి సంస్థ డైరెక్టర్ శ్రీ లాహిరీతో చర్చించారు.

ఆయన సింద్రీరసాయనికఎరువుల ఫ్యాక్టరీని కూడా సందర్శించారు. ఎరువులఫ్యాక్టరీ ఉత్పత్తిని గురించి ఆయన అధికారులతోచర్చించారు.

రష్యా చైనాల అభిప్రాయభేదాలు

డీన్ రస్క్ వ్యాఖ్య

వాషింగ్టన్, ఫిబ్రవరి12:—చైనా — రష్యా మధ్యగల అభిప్రాయ భేదాలు, స్వతంత్రదేశాల భవిష్యత్తుకు చాల ఉపకరించగలవని, నిన్న ఒక టెలివిజన్ గోష్ఠిలో ప్రసంగిస్తూ అమెరికా విదేశాంగమంత్రి డీన్‌రస్క్ అభిప్రాయ పడ్డారు. అవి విధ్వంసకరమైన ధోరణులు కమ్యూనిస్టులలోనే అంతర్గతంగా వున్నాయని, అటి ధోరణులు అధునిక ప్రజాస్వామ్యంలో ఎప్పుడూ అయినవేర్పడ్డాయన్నారు.

పాపిరెడ్డి హత్యాకేసులో ప్రభుత్వ అప్పీలు త్రోసివేత

హైదరాబాద్, ఫిబ్రవరి 13:— మాజీ శాసనసభ్యుడు శ్రీ పాపిరెడ్డి హత్యకేసులో ముద్దాయిలైన 15 మంది విడుదలపై రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టులో దాఖలుచేసిన అప్పీలును న్యాయమూర్తి మనోహర్‌పర్షద్, న్యాయమూర్తి కుమారయ్య గారలతో కూడిన డివిజన్ బెంచి నిన్న త్రోసివేసింది. ఈ కేసులో 15 మంది ముద్దాయిలు వున్నారు.

టిటో మతాను గర్హించడం అవసరం

చైనా పత్రిక పీపుల్సుడెయిలీ అక్కసు

హాంకాంగ్, ఫిబ్రవరి 12:— మాస్కో ప్రకటించిన ప్రకటనలను ఆధారం చేసుకొనివ్రాతపూర్వక అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమ అభిప్రాయభేదాలు పరిష్కరించబడాలని, యుగోస్లావియా రివిజనిస్టు విధానాన్ని తిరస్కరిస్తూ అనాటి పత్రాలలో కావించబడిన ప్రకటనలను ఉల్లంఘించరాదని, చైనా కమ్యూనిస్టుపార్టీ అధికార పత్రిక పీపుల్సు డెయిలీ ప్రకటించినట్లు నవ చైనా వార్తాసంస్థ తెలియజేసింది.

విప్లవ ప్రతి ఘాతుక చర్యలను ఎదుర్కొనుటకై చేయడానికై టిటోమతాకు, ప్రపంచవిప్లవ శక్తులు ఎట్టి పరిస్థితులలోను అవకాశం యివ్వబోవని, పీపుల్సు డెయిలీ హెచ్చరించింది.

ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమంలో పొడసూపిన అభిప్రాయ భేదాలను పరిదిద్దుకోవడానికి, చైనా—రష్యాల సమావేశం అవసరమని మొన్న ప్రావ్దా కావించిన ప్రతిపాదనలకు, యింది సమాధానం అవునో కాదో, దీనిలో ఎట్టి సూచనలేదు.



వ్యాపారస్తులకు శుభవార్త!

అమలాపురంలో శ్రీ రామదాస్ మోటార్సువారి పార్సెల్ లారీ సర్వీసు

15-2-63 న బ్రాంచి ఆఫీసునకు ప్రారంభోత్సవము

మా రెగ్యులర్ పార్శెలు సర్వీసు హైదరాబాదు నుండి కటక్ వరకు వ్యాపించి ఇప్పటికే 55 వ్యాపార కేంద్రములలోని వ్యాపారస్తులకు సదుపాయము కల్పించుచున్నది. 15—2—63 నుండి తూర్పు గోదావరి జిల్లాలోని ముఖ్యవ్యాపార కూడలి అయిన అమలాపురంలో డెలివరీ వ్యాపార కేంద్రముగా పార్శిల్ బుకింగ్ మరియు డెలివరీ ఆఫీసును ప్రారంభించగలమని తెలుపుటకు సంతోషిస్తున్నాము.

సహృదయులయిన మా ఖాతాదారులు, ... అభిమానులు మమ్ములను ప్రోత్సహించెదరని ఆశిస్తున్నాము.

ఇట్లు,

శ్రీ రామదాస్ మోటారు ట్రాన్సుపోర్టు ప్రైవేట్ లి.

మా అమలాపురం ఏజంట్స్: సామసాని గోపాలక్రిష్ణ & బ్రదర్స్.

మా అసోసియేట్సు:
1. మెసర్స్. నదర్న్ రోడ్‌వేస్ ప్రయివేట్ లిమిటెడ్, మధుర.
2. ,, మహాలక్ష్మి ట్రాన్సుపోర్టు ప్రైవేట్ లి., బొంబాయి.
3. ,, బరోడా గూడ్స్ ట్రాన్సుపోర్టు సర్వీసు. బరోడా.

'కాశ్మీర్ ఇండియాలో విలీనం కాక తప్పదు'

ఈ నిర్ణయానికి తిరుగులేదని శ్రీ బక్షీగులాం మహమ్మద్ ఉద్ఘాటన

జమ్మూ, ఫిబ్రవరి 13:—

'కాశ్మీర్ అనాదిగా భారతదేశం అంతర్భాగం. మూడువేల సంవత్సరాలనుంచీ భారత సాంస్కృతిక రాజకీయ మూల్యాలకు కాశ్మీర్ వారసత్వం కలిగి ఉంది. భారతీయులంతా ఒకే లక్ష్యాలకోసం పోరాడారు, వాటిని మనం వదలుకోలేం. కాశ్మీర్ ప్రజల భారత దేశంతోనే కలసి మెలసి జీవించాలనే కృత నిశ్చయాన్ని ఎవరూ కాదనజాలరు' అని కాశ్మీర్ ప్రధాని శ్రీ బక్షీగులాం మహమ్మద్ ఉద్ఘాటించారు.

పార్లమెంటులోను, శాసన సభలలోను, బయట కూడా భారత దేశంలో కాశ్మీర్ విలీనమై పోవాలనే నిర్ణయంపై పూర్తి ఏకాభిప్రాయం ఉన్నదని, ఈ నిర్ణయానికి తిరుగులేదని శ్రీ బక్షీ వక్కాణించారు.

కాశ్మీర్ శాసనసభలో రెండురోజులపాటు జరిగిన చర్చకు జవాబిస్తూ శ్రీ బక్షీ సదర్—ఇ—రియాసత్ ప్రసంగానికి కృతజ్ఞత ప్రకటించారు.

'చిరకాలంగా ఏ ప్రతిపత్తికై, లక్ష్యాలకై, మూల సూత్రాలకై కాశ్మీర్ ప్రజలు పాటుపడ్డారో అవి సాధించే వరకు విశ్రమించరు. ఏది ఏమయినా ఈ నిర్ణయానికి తిరుగులేదు' అని ఆయన ఉద్ఘాటించారు.

కాశ్మీర్‌లోయ విభజన అంటూ వినవస్తున్న మాటలు కేవలంఊహాతకల్పనలనీ అది అసాధ్యమని వివరించారు. ఇండియా పాకిస్తాన్ క్షేమం కోరుతున్నదనే సత్యం గమనించి వాస్తవిక దృక్పథంతో శాసనసభ్యులు తమ లక్ష్యసిద్ధికి పోరాడాలన్నారు.

భారతదేశంలో నాయకత్వం అనేక అగ్ని పరీక్షలకు, ఆదర్శ సంగ్రామాలకు గురి అయి కాలతీరి నెలకొని ధృవపడిందని, పాకిస్తాన్ నాయకత్వం అంతటిది కాదని శ్రీ బక్షీ స్పష్టీకరించారు.

'మన లక్ష్యాల కోసం చావనైనా చస్తాంగాని వాటిని వదులుకొనబోము. హృదయాలు, లక్ష్యాలు ఏకమైన చోట ఎట్టి వైదేశిక శక్తీ ఏమీ చేయజాలదు' అని ఆయన నొక్కి వక్కాణించారు.

కాశ్మీర్‌పై లార్డ్‌హోం జపుల్లాఖాన్‌ల చర్చ

లండన్, ఫిబ్రవరి12:—బ్రిటిష్ విదేశాంగ మంత్రి లార్డ్‌హోం, జనరల్ అసెంబ్లీ అధ్యక్షుడు జఫ్రుల్లా ఖాన్‌ల మధ్య నిన్న జరిగిన సమావేశంలో కాశ్మీర్ సమస్యకూడా చర్చింపబడిందని లండన్‌లోని పాకిస్తాన్ హైకమిషనర్ కార్యాలయం ప్రతినిధి ప్రకటించారు.

లార్డ్‌హోం ఏర్పాటు చేసిన విందులో ఈ చర్చలు జరిగాయి. నిన్నటే జఫ్రుల్లాఖాన్ న్యూయార్క్‌నుంచి ... లండన్‌చేరి వచ్చారు.

రాష్ట్రపతితో నైజీరియా ప్రధాన న్యాయమూర్తి సమావేశం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12:— నైజీరియా ప్రధాన న్యాయమూర్తి సర్ అడెమోలా నిన్న యిచ్చట రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్, ఉపరాష్ట్రపతి డాక్టర్ జకీర్‌హుస్సేన్, ప్రధాని నెహ్రూలను సందర్శించి సంభాషించారు.

అంతకుముందు ఆయన రాజఘాట్‌వద్ద గాంధీజీ సమాధిని దర్శించి, దానిపై పుష్పగుచ్ఛాన్ని వుంచారు.

ఆయన భాక్రా నంగల్, ఆగ్రా, ఎల్లోరాలను సందర్శింస్తారు.

రాజ్యసభకు కాంగ్రెస్ అభ్యర్థిగా శ్రీ చవన్ నియామకం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12:— మహారాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ శ్రీ వినాయకరావు పాండురంగ పాటిల్, తన రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా యిచ్చినందువల్ల ఖాళీఏర్పడిన తత్స్థానానికి దేశరక్షణమంత్రి శ్రీ చవన్ కాంగ్రెస్ అభ్యర్థిగా కేంద్ర పార్లమెంటరీ బోర్డుచే నియమింపబడ్డారు.

ఫిబ్రవరి 14 వ తేదీలోపున నామినేషన్లు దాఖలుచేయవలసి వుంటుంది. అవసరమైతే 28 వ తేదీన ఎన్నికలు జరుగుతాయి.

పాకిస్తాన్‌తో సంప్రదింపులు: శ్రీ దీనదయాళ్ విమర్శ

జైపూర్, ఫిబ్రవరి 12:— చైనా భారత దేశంపై జరిపిన దురాక్రమణను ఎదుర్కొనేందుకుపాకిస్తాన్ ఇండియాకుసహాయం చేయగలదని హామీఇవ్వబడినట్లయితేనే కాశ్మీర్ సమస్యపై పాకిస్తాన్‌తో ఇండియాసంప్రదింపులు జరపడంలో అర్థంలేదని జనసంఘం కార్యదర్శి శ్రీ దీనదయాళ్ ఉపాధ్యాయ వేసిశ్నించ అన్నారు.

సంగ్రహ ప్రకటనలు

టెండరు

కొత్తగూడెంలో ఫ్యాక్టరీ స్థలంవద్ద క్రమం తప్పకుండా ఏ. సి. సి. బ్రాండ్ ఖాళీ సిమెంటు గోనెసంచులు కొనడానికి సీల్డు టెండర్లు కోరబడుతున్నవి. టెండర్లను ప్రాజెక్టు ఇంజనీర్, బేరియం కెమికల్స్ లిమిటెడ్, ఫ్యాక్టరీ ఆఫీసు, కొత్తగూడెం, ఖమ్మం జిల్లా, ఆంధ్రప్రదేశ్ అడ్రెసుకు పంపవలెను.

కావలెను

జీపుకారు నడుపుటలో అనుభవము గల డ్రైవరు వెంటనే కావలెను.

వివరములకు.

సత్యనారాయణ్ కైలాస్ ప్రైవేట్ లిమిటెడ్, చీపురుపల్లి, ఎస్. ఇ. రైల్వే.

కృతజ్ఞత

నా ద్వితీయపుత్రిక చి. సౌ. కాశీసుందరలక్ష్మిని చి. పరచూరి వాగేశ్వరరావు ఎం. ఏ. ఎల్. ఎల్. బి. కి ఇచ్చి విజయవాడలో నా స్వగృహమందు 13—2—63 తేదీ జరిగిన వివాహ సందర్భమున వ్యయంగా విచ్చేసినవారికియు, శుభసందేశములు పంపినవారికియు బంధు మిత్రులకు నాకృతజ్ఞతాభివందనములర్పిస్తూ, వ్యక్తిగతంగా జవాబు వ్రాయలేనందున దీనినే వ్యక్తిగతంగా నా కృతజ్ఞతగా స్వీకరింపవలసిందని కోరుతున్నాను.

తేలుగుంట్ల విశ్వనాథరావు, విజయవాడ.

ప్రకటన

గుంటూరు మార్కెట్ కమిటీ, గుంటూరు మార్కెట్ యార్డులలో పసుపు క్రయ విక్రయాల ప్రారంభం.

గుంటూరు జిల్లాలో పసుపు క్రయవిక్రయాలు, మార్కెట్టు యార్డులలోనే జరుగవలయునని విర్దేశిస్తూ రాష్ట్రప్రభుత్వంవారు 20—11—62తేదీగల జి.ఓ. నెం. 2209లో ఉత్తర్వులు యిచ్చి యుండిరి. ఈ ఉత్తర్వుల మేరకు పసుపు ప్రాథమిక క్రయ విక్రయాలు 15—2—63 నుండి ప్రారంభింపబడును.

పసుపు వ్యాపారమునకు ప్రధాన కేంద్రమైన దుగ్గిరాలలో పసుపు క్రయ విక్రయాల ప్రారంభోత్సవము 15—2—63 తేదీన ఉదయం 10 గంటలకు జరుగును.

ఉత్సవ ప్రారంభకులు: శ్రీ కె. సుబ్బారావు, బి.ఎస్.సి.,(ఎ.జి.) ఆంధ్రప్రదేశ్ మార్కెటింగ్ శాఖా డైరెక్టరు.

అధ్యక్షులు: శ్రీ శ్రావణకుమార్, ఐ.ఏ.ఎస్. జిల్లా కలెక్టరు, గుంటూరు.

రైతులు, వ్యాపారస్తులు యావన్మంది పై ఉత్సవములో పాల్గొని జయప్రద మొనరింప కోరుచున్నాము.

గుంటూరు, 7—2—63. యస్. వెంకయ్య, సెక్రటరి.

వేలం నోటీసు

పలమనేరు పంచాయతి ఆధీనమందుగల క్రింద నుదహరింపబడు పాలినా గుత్తహక్కులను 1963—64సం.కు అనగా 1-4-63 నుండి 31—3—64 వరకు, పలమనేరు పంచాయతి కార్యాలయములో 23—2—63 తేదీ శనివారము పగలు 2 గంటలకు బహిరంగముగా వేలము వేయబడును. వేలములో పాల్గొనువారు రూ. 100—00 ధరావత్తు చెల్లించి పాట పాడవలెను. ఈ పంచాయతి వారి 27—12—62 తేది నాటి 87 వ, తీర్మానమునందు ఆమోదింపబడిన వేలపు షరతులకు లోబడి వేలములో పాల్గొనవలెను. (1) వారపు పశువుల సంత. (2) వారపు పశువుల సంతలో (బ్రోకర్సుల్లైసెన్సు), (3) వారపు కూరగాయలు వగైరా సంత. (4) బస్టాండు ఉత్తరదిశగా కొత్తగా కట్టబోవు దినసరి మార్కెట్టు, (5) బండ్లపేట్టు (6) పలమనేరు పంచాయతీ బస్టాండుకు రాగల మోటారులందు ఫీజువసూలు చేయుట. (7) బస్టాండులోగల నాలుస్టాలులలో అంగళ్ళు, హోటళ్ళు నడుపుకొనుట, (8) దినసరి మాంసపు మార్కెట్టు, మరియు (9) కమేళాయందు (స్లాటర్‌హౌస్) ఫీజు వసూలు చేసుకొను హక్కు.

పలమనేరు పంచాయతి. (సం) పి. ఎరదారెడ్డి, తేది: 8—2—1963. కార్యనిర్వహణాధికారి.

నోటీసు

న్యూసైన్సు కాలేజి

నారాయణగూడ, హైదరాబాద్ ఏ. పి.

రశీదుపుస్తకములో 10732 నుంచి 10800 వరకు (రెండుకలిపి) రశీదులు చెల్లవు. సదరు రశీదుపుస్తకం పోయినందున పై నంబర్లు కలిగిన రశీదుల విషయంలో యీ కాలేజికి బాధ్యతలేదు.

ప్రిన్సిపాల్

టెండరు

అనకాపల్లి మునిసిపాలిటి

నిడసమొద్ది అలోపతిక్ డిస్పెన్సరీకి దిగువ తెలిపిన ప్రకారం అదనపుబ్లాకు నిర్మాణమునకు రోడ్డుపనులకు సీల్డు టెండర్లు కమీషనరుచేగాని ఆయన ప్రతినిధిచేగాని 28—2—63 సా. 4—45 గం. వరకు తీసుకొనబడి అదేరోజు సా. 5 గం. కు హాజరు కాదలచిన టెండరుదారుల సమక్షమున తెరువబడును. టెండరు ఫారములు పనుల వివరములు మునిసిపల్ యింజనీరునుంచి ఆఫీసువేళలలో 25—2—63 సా. 4 గం. వరకు పొందవచ్చును. గడువులేదీ తరువాత టెండరు ఫారములు అమ్మబడవు. కావలసిన డిపాజిట్టు మొత్తం మునిసిపల్ ట్రెజరీలో 28—2—63 మ. 3—30 గం. వరకు చెల్లించి సదరు చలాను ఆయా టెండర్లతో జతపరిచి పంపవలెను.

రోడ్డు మెయింటెనెన్సు పనులు—12లయిటములు, ఖరీదు రు 17,600.

నిడసమొద్ది అలోపతిక్ డిస్పెన్సరీలో అదనపు బ్లాకు నిర్మాణము రు. 7,500.

వి. పరమనాథం కమీషనర్ (డెలిగేట్).

టెండరు నోటీసు

మొగల్తూరు పంచాయతి

మొగల్తూరుకొటరోడ్డు రిపేరుచేయుటకు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు మొగల్తూరు పంచాయతి వారిచేగాని లేక వారిచే అధికార మీయబడిన వారిచేగాని ది 26—2—63 తేది మధ్యాహ్నం గం 2—00 లవరకు సీలువేసిన టెండర్లు తీసుకొనబడి అదేరోజున టెండరుదార్ల సమక్షమున గం 4—00 లకు తెరువబడును. రు. 235—లు డిపాజిట్టు రశీదు టెండరుతో జతపర్చవలెను. తదితర విషయములు తెలిసికొనగోరువారు ఆఫీసు పనిచేయువేళలో వచ్చి తెలుసుకొనవచ్చును.

ఎస్టిమేటు మొత్తం	రు. 4700—
డిపాజిట్టు	రు. 235—

(సం) తె. సి. ఎస్ నాయుడు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

ప్రకటన

కొత్తవలస పంచాయతి

విశాఖపట్నంజిల్లా శృంగవరపుకోట తాలూకా కొత్తవలస పంచాయతి కార్యనిర్వాహక అధికారిచే యీదిగువ తక్తాలో చూపబడిన బాపతులు 1963—64 సంవత్సరములో రుసుములు వసూలుచేసుకుని అనుభవించే హక్కు ది. 25—2—63 సోమవారం మధ్యాహ్నము 2 గంటల్కు వేలము మూలముగా విక్రయించబడును. కావలసిన వారు పాటకు హాజరై పాడుకొనవలెను.

1. బండ్లతావులు
చెల్లించవలసిన ధరావత్తుపైకము రూ. 20
2. బస్సుస్టాండు.
చెల్లించవలసిన ధరావత్తుపైకము రూ. 20
3. డాబాలు మంచినీళ్లచెర్వుగట్టుపై నున్న అయిదుకొబ్బరిచెట్ల ఫలసాయము చెర్వుగట్టుపైని పచ్చగడ్డి అనుభవించే హక్కు.
చెల్లించవలసిన ధరావత్తుపైకము రూ. 10
4. సర్వే నెం. 247 అనగా ఫిరంగి కొండపై గడ్డి అదాచేసుకొని అనుభవించే హక్కు.
చెల్లించవలసిన ధరావత్తుపైకము రూ. 10
5. సర్వే నెం.178 అనగా చీపురువలస మెట్టపై గడ్డి అదాచేసుకొని అనుభవించే హక్కు.
చెల్లించవలసిన ధరావత్తుపైకము రూ. 10
6. అనంతరాయుడు చెర్వుగట్టుపై నున్న తాటియాకులు కొసుకొనే హక్కు.
చెల్లించవలసిన ధరావత్తు రూ. 10

షరా: షరతులు, యితర వివరములు పంచాయతీ ఆఫీసునుండి తెలుసుకొనవలెను.

(సం) హెచ్. జగన్నాథరావు, ఎగ్జిక్యూటివు ఆఫీసరు.

ఇంగ్లీషు పుస్తకములు

300 Model Letter Writers & Business correspondence 15th Edition Rs. 2.50. *A dictionary of idioms & phrases* 11th Edition Rs. 1.50. పోస్టేజి అదనము

A.S. Money & Co., (P), 24, Veerasami Pillai St., Madras-1.

EDUCATIONAL

పిట్‌మన్సు (లండన్) షార్టుహాండు, టైపు రైటింగు కోర్సు (జూన్, 63) పరీక్షలకు 20—3—63 లోగా దరఖాస్తులు పంపవలెను. ఎస్. ఎస్. ఎల్. సి., ఫెయిలైనవారు కూడా చేర్చవచ్చును. వివరములు 25 న. పై. లు

ది మోడరన్ కామర్సు ఇన్‌స్టిట్యూట్, విజయవాడ—1.

అమ్మకం

15 ఇండ్ల స్థలములు అమ్మబడును

కాకినాడ యింజనీరింగుకాలేజికిఉత్తరముగాను కాకినాడ పిఠాపురం రోడ్డుకు తూర్పుగాను చేడిలవెర్వుకు ఆగ్నేయముగాను కట్టుచున్న విద్యానగరమునకున్ను యింజనీరింగు కాలేజి ఆటస్థలములకున్ను పడమరగాను రమణయ్యపేట గ్రామం తాలూకు కొన్నిపాట్లులో లాటిచెట్లుగలవి ఒక్కొక్కప్లాటు 500 లగాయతు 600 చతురపుగజములుగల్గినవి అమ్మబడును. మరిన్నివాకలపూడి గ్రామం పల్లంసాగులో వున్నది గోదావరి డెల్టా రమణయ్యపేట కెనాలు స్కీములోని కాల్వక్రింద య 22—0 అమ్మబడును.

మండ వెంకటరమణమూర్తి, అండు బ్రదర్సు కాకినాడ—2.

Phone: 241PP Tel: NOBLEVIEWS, Kakinada.

ప్రకటనలు

హోమియోపతి

పోస్టు ద్వారా హోమియోపతి నేర్చుకొని ఎం. డి. హెచ్. డిప్లమో పొందండి.

HIND HOMOEOPATHY COLLEGE, (A.P.V.) Sonepat (Punjab)

హిందూపురం మునిసిపాలిటి

1963—64 సం. కు, మార్కెట్టు, బండి మోట్లు బస్సుస్టాండ్, కమేళాలు, మునిసిపల్ టోలుగేట్లు, కొట్లు వగైరాలకు ఫీజు వసూలు చేయు హక్కు కంట్రాక్టర్లు 1963 ఫిబ్రవరి 21 తారీఖు మధ్యాహ్నము 2 గంటలకు కమీషనర్ గారిచేగాని, వారిచే నియమింపబడిన అధికారిచేగాని బహిరంగముగా వేలము వేయబడును. వేలములో పాల్గొనువారు వేలము షరతుల ననుసరించి డిపాజిట్లు చెల్లించి సవాళ్ళలో పాల్గొనవలెను.

మునిసిపల్ ఆఫీసు. ఎస్. రంగరావు, హిందూపురం, 7—2—63, కమీషనర్.

నంద్యాల మునిసిపాలిటి

1963—64 సంవత్సరమునకు నంద్యాల పురపాలక సంఘమువారి స్వాధీనానుభవములో యున్న మార్కెట్టు, మోటారు బస్సు లారీ స్టాండులు, కమేళాలు వగైరా గుత్తలు 1963 వ సంవత్సరము ఫిబ్రవరి నెల 25 వ తేదీ సోమవారము మధ్యాహ్నము 2 గంటల లగాయతు పురపాలక సంఘ కార్యాలయమునందు కమీషనరు గారిచేగాని లేక వారిచే అధికారము పొంది నియమింపబడినవారిచేగాని బహిరంగముగా వేలము వేయబడును. వేలము షరతులు వగైరా ఆఫీసు పనిచేయు వేళలందు తెలిసికొనవచ్చును.

నంద్యాల, (సం) ఆర్. గోపాలకృష్ణయ్య, తేదీ: 4—2—63, కమీషనర్.

ఎస్టేట్స్ అబాలిషన్ ట్రిబ్యూనల్ చిత్తూరు వారి సమక్షమున

O.P. 55/63

H.H. The Geer of Ahobila Mutt represented by the power of Attorney Agent T. Ramaswamy Ayyangar. .. .. Petitioner.

మనుపుదారు తరఫున నోటీసు

కాళహస్తి తాలూకా పోడవరం గ్రామం ఎస్టేటుకుగాను డిపాజిట్టు జాబడిన రూ. 19,639 ఫైనల్ కాంపెన్‌జేషన్ మొత్తమునకు కోర్టునుండి తీసుకొనుటకుగాను మనుపుదారు దాఖల్ చేసియున్న మనుపు 21-2-63 తేదీన ఉ. 11 గంటలకు విచారణకై వాయిదా వేయబడింది.

చిత్తూరు ఏ. కె. రాజగోపాల అయ్యంగారు, 9—2—63. మనుపుదారు అడ్వకేట్.

నోటీసు

గుంటూరుజిల్లా మాచర్ల గ్రామములో ఈ దిగువ ఉదహరించిన భూములు ఆంధ్రప్రదేశ్ స్టేటు రోడ్డు ట్రాన్స్‌పోర్టు కార్పొరేషనువారు కొనదలచినారు. ఎవరికైన సదరు స్థలములపైన ఎట్టి హక్కులు కలిగియున్న ఎడల వాటి పూర్తి వివరములతో ఈ నోటీసు ప్రచురణ అయిన తేదీ లగాయతు 14 రోజులలోగా అట్టి హక్కులను వారు ఆంధ్రప్రదేశ్ స్టేటు రోడ్డు ట్రాన్స్‌పోర్టు కార్పొరేషనువారికి క్రింద కనపరచిన చిరునామాకు తెలుపవలయును. పైన తెలియపరచిన నియమిత కాలములో ఎవరైనను సదరు స్థలములపట్ల వారి హక్కులను తెలుపని ఎడల కార్పొరేషనువారు సదరు ఆస్తిని కొనుగోలు పూర్తి జరుపగలరు. తదుపరి సదరు ఆస్తి కొనుగోలు పట్ల ఏలాటి ఆక్షేపణలు అంగీకరింపబడవు.

ఆస్తుల వివరములు:

విక్రయించువారి పేర్లు	గ్రామం	సర్వే నెంబరు	విస్తీర్ణము
1. శ్రీ రంగా సుబ్బారాయుడు ,, రంగా వీరాంజనేయులు	మాచర్ల	634/ఏ1 (పడమర వంపులోగల మెట్ట భూమి)	4366చ.గ.
2. శ్రీ రంగా చంచయ్య ,, రంగా సత్యనారాయణ ,, రంగా శేషయ్య	డిటో	632/ఏ1 పడమర వంపు ఉత్తర మునఉన్న మెట్టభూమి	2252చ.గ.

ముషీరాబాద్, హైదరాబాద్, 4—2—63.

వి. పి. రామారావు, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు, ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్డు ట్రాన్సుపోర్టు కార్పొరేషన్.



ఫినిక్స్ బట్టలను
కొంటే మంచి బట్టలను కొంటున్నారు!

ఫినిక్స్ మిల్స్ ఒక రుయా సంస్థ

'గ్లోబ్'
డిసిన్ టెగ్రేటర్స్
12" నుండి 30" వరకు మరియు నెం 3½
సైజులలో లభిస్తున్నాయి



వాయిదాల పద్ధతిని సంప్రదించండి

బాట్లిబాయ్ అండ్ కంపెనీ
ప్రొప్రయిటర్లు: ఖోగిలాల్ లెహెర్‌చంద్ ప్రైవేట్ లిమిటెడ్,
87, రాష్ట్రపతిరోడ్డు, సికింద్రాబాద్. 12/20, కాన్వెంట్‌వీధి, విజయవాడ.

BATLIBOI participants in planned progress

BBY-30

ఖర్చు
తగ్గించండి
ఎక్కువ పొదుపు చేయుటకు
మీ కుటుంబానికి
దేశానికి

వక్రమంగా పొదుపు చేయుటకు మీకు జీవిత భీమా తోడ్పడుతుంది. దేశ రక్షణకు అతి ప్రధానమైన పరిశ్రమలకు వలసిన ధనం సక్రమంగా వచ్చేలాగ దేశానికి హామీ యిచ్చుటకు విధులను ఏర్పరచుటలో మీరు చెల్లించే ప్రీమియములు తోడ్పడును. జీవిత భీమా వట్టా మీ కుటుంబానికి పోటీలేన్ని రక్షణ యిస్తుంది. పైగా. అవసర సమయంలో దేశానికి సహాయపడుతుంది.

జీవిత భీమా కార్పొరేషను ప్రథమత: రు. 5 కోట్లను జాతీయ రక్షణ పత్రాలలో పెట్టుబడి పెట్టింది.

జీవిత భీమాద్వారా పొదుపు చేయండి.
లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

ASP/LIC 0-7

రేడియో

శుక్రవారం — ఫిబ్రవరి, 15
శక 1884 మాఘ 26

హైదరాబాద్ — ఎ 405.4 మీ

ఉదయం : 6—30 సుప్రభాత్, 6—35 కార్యక్రమ వివరం, 6—45 భక్తి రంజని, 6—55 మాక్తిముక్తావళి, 7—00 తె. వా., 7—15 ప్రస్తారాలం, 7—20 గాంధీమార్గం, 7—30 హిందూస్థానీ సంగీత కచ్చేరి, 7—45 పాండురంగరావు : సితార్, 9—15 డి. శేషగిరిరావు : వయోలిన్, మధ్యాహ్నము : 1—30 పాండురంగారావు : సితార్, 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 7—00 తె. వా., 7—45 కర్ణాటక సంగీత కచ్చేరి (మద్రాసునుండి రిలే), 10—15 పాండురంగరావు : సితార్

హైదరాబాద్ — బి 89.42 మీ

మధ్యాహ్నం : 11—40 హైదరాబాద్ ఎ వలె, 12—10 ఎస్. వెంకటరామన్, 12—30 హైదరాబాద్ ఎ వలె, 2—00 వాతావరణ సూచన, ఎస్. వెంకటరామన్, సాయంత్రము : 6—00 హైదరాబాద్ ఎ వలె, 6—20 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—30 జయభేరి నాటిక, రచన : పి. దక్షిణామూర్తి, 7—45 హైదరాబాద్ ఎ వలె, 9—45 డి. శేషగిరిరావు వయోలిన్, 10—30 హైదరాబాద్ ఎ వలె,.

విజయవాడ — 357.1 మీ

ఉదయం : 6—30 శుభోదయం, 6—35 ప్రసార విశేషాలు, 7—00 తె. వా., 7—15 నేటి విశేషం, 7—20 గాంధీ మార్గము, 7—30 లాల్‌గుడి జి. జయరామన్, శ్రీమతి : వయోలిన్, మధ్యాహ్నము : 11—30 రాష్ట్రగానము, 11—40 మాధ్యమిక పాఠశాలలకు, మానవసేవ ప్రవృత్తి శక్తులు, ఎక్కడే, ప్రసంగ, డి. ఎస్. శాస్త్రి, హిందీ పాఠము, ఈ వారపు కథ : కపోతోపాఖ్యానము, బి.కృష్ణకుమారి, 12—10 భారతదేశము, చైనా భూతము, 12—30 కార్మికుల కార్యక్రమము, వినోదాల వీరయ్య మన కర్తవ్యము, ప్రస్తుత పరిస్థితులు, 1—0, విశ్వవిద్యాలయాలకు, ఆంధ్రవాఙ్మయ చరిత్రలో పంధొమ్మిదవ శతాబ్ది క్షీణయుగమా ? చర్చ, 1—30 ఫిల్ముసంగీతం, 1—50 తె. వా., సాయంత్రము : 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—20 గ్రామస్థుల కార్యక్రమము, నీలాటిరేవు స్త్రీలకు, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—30 జయభేరి నాటిక, 7—30 సంగీత కచ్చేరి (మద్రాసు నుండి రిలే), 9—30 తప్పు నాటిక, రచన : కొమ్మూరి వేణుగోపాలరావు, 9—45 డి. పాండురంగరాజు,

మద్రాస్ — ఎ 416.7 మీ

ఉదయం : 7—05 వాద్యసంగీతం, 8—00 మధురగీతం, మధ్యాహ్నము : 12—30 మాధ్యమిక పాఠశాలలకు, 1—00 హిందూస్థానీ సంగీతం 1—20 గానమంజరి, 1—50 వాతావరణ సూచన, గీతమంజరి, 2—10 ఉన్నత పాఠశాలలకు, 2—40 వాద్యసంగీతం, 2—45 పాఠశాలలకు, (తెలుగు), జ్ఞానుల బోధలు : రామానుజాచార్య ప్రసంగము, సాయంత్రము : 5—30 వేణువు : నిలయ విద్వాంసుడు, 7—45 జి. ఎన్. బాలసుబ్రహ్మణ్యం, లాల్‌గుడి జయరామన్ : వయోలిన్, కోయంబత్తూర్ ఎస్. రామస్వామి : మృదంగం, 9—00 వార్తాగోష్ఠి, 9—15 కదంబం, 9—30 మెల్లిశై, 9—45 సంగీతామృతం, కె. ఎస్. నారాయణస్వామి : వీణ, వాసా కృష్ణమూర్తి వీణ,

మద్రాస్—బి 211.3 మీ

ఉదయం : 6—45 మద్రాసు ఎ వలె 7—00 తె. వా., 7—15 సంగీత మంజరి, మధ్యాహ్నము : 12—00 కార్మికుల కార్యక్రమం 12—30 మద్రాసు ఎ వలె 1—40 గీత మంజరి, 1—50 తె. వా., 2—00 మధుర గీతం, 2—10 మద్రాసు ఎ వలె, సాయంత్రం : 6—35 సి. సరోజ, సి. లలిత, 7—00 తె. వా., 7—15 సంగీతమాల, 7—30 జయభేరి (నాటిక) (హైదరాబాద్‌నుండి రిలే),

అగ్నిప్రమాదంలో రు. పదివేలు నష్టం

అంబాజీపేటలో

అంబాజీపేట, ఫిబ్రవరి 8:— అంబాజీపేటలో నాల్గవతేది రాత్రి 9 గంటలకు అగ్నిప్రమాదం సంభవించిన కారణంగా పదివేల రూపాయల ఆస్తి అగ్నిపాలయింది. ఐదుయిళ్లు అగ్నికి ఆహుతి అయాయి. బాధితులందరూ కట్టుగుడ్డలతో బయటకు రాగలిగారు. చేనేత వస్త్రాలు నేయుటకు పనికివచ్చే పరికరాలు, మగ్గాలు, ఆహారదినుసులు అన్నీ కాలిపోయాయి. అమలాపురంనుంచి స్టేషన్ ఆఫీసరు శ్రీ బత్తుల వీరయ్య తన సిబ్బందితో వచ్చి మంటలు ఇతరయిళ్లకు వ్యాపించకుండా కృషిచేశారు. నష్టం రమారమి రూ. 10,000 లు ఉంటుందని అంచనా.

దివ్యజ్ఞాన సమాజంలో సభ

విజయవాడ, ఫిబ్రవరి 13:— 'అమృతత్వము జీవ పరిణామ పథములో ఒక స్థితి. భౌతిక, కామ, మనోమయ స్థితులు మూడున్నూ అశాశ్వత మయినవే. మహాపురుషుడయిన భగవంతుని గూర్చిన జ్ఞానము ఒక్కటే యీ అమృతస్థితిని మనకు అందజేయగల సాధనము. ఈ స్థితిని పొందడానికి ప్రపంచాన్ని వదలి వెళ్ల నవసరంలేదు. ఈ కర్మోల్ల ప్రపంచంలో వుంటూనే సాధన చతుష్టయాన్ని అవలంబించి అమృతత్వాన్ని పొందడానికి అవకాశం వున్నది' అని యిక్కడ గత సోమవారం శ్రీ యం. కృష్ణమాచార్యులు ఉపన్యసించారు. స్థానిక దివ్యజ్ఞాన సమాజం ఆధ్వర్యాన జరిగిన ఈ సభకు శ్రీ వి. సోమశంకరశాస్త్రి అధ్యక్షత వహించారు. శ్రీ ఎస్. సి. రామానుజాచార్యులు అభినందనలు తెలిపారు.

నిధి సేకరణకు నృత్య గాన ప్రదర్శన

అమదాలవలసలో

అమదాలవలస, ఫిబ్రవరి 11:— ఆముదాలవలస పంచాయతీ సమితిలో, ఆముదాలవలస సంగీతకారులు శ్రీమతి కోడేపల్లి నాగరాజకుమారి, ఆధ్వర్యంలో 7వ తేదీన నృత్యగాన కార్యక్రమాన్ని నిర్వహించి రూ 500—లు రక్షణ నిధికి సమర్పించినారు. విజయనగరం కె. వ్యాస్, ఎ. హెచ్. సుబ్రహ్మణ్య, హైస్కూలు మనో...రాణి, ఉమారంజని మొదలగు బాలికలు, శ్రీమతి ఎస్. ఎస్ శిల (సితార్) ప్రదర్శనలిచ్చారు.

సంగీత కచేరిద్వారా రు. 25,000 వసూలు

మాచెర్ల, ఫిబ్రవరి 12:— ఇరిగేషన్ శాఖ మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి సమక్షంలో మాచెర్లలోని నాగార్జున కళామందిర్‌లో కుమారి శ్రీరంగం గోపాలరత్నం తన బృందంతో 10 వ తేదీన గానకచేరి చేసింది.

జాతీయ రక్షణ నిధి సేకరణార్థం నాగార్జునసాగర్ కుడి కాల్వల సంఘంవారు ఈ కచేరి ఏర్పాటు చేశారు.

కుమారి గోపాలరత్నం మూడుగంటలపాటు కచేరిచేసి శ్రోతలను ఆనందపరచింది. కచేరి అయిన తరువాత ఆమెకు మంత్రి రజతపాత్రను బహూకరించారు.

కచేరికి వసూలయిన 25 వేల రూపాయలు రక్షణనిధికి యివ్వబడింది.

మంత్రికి వేసిన పూలమాలను వేలం వేయగా రు. 1,116 లకు మాచెర్ల పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ టి. పకీరురెడ్డి కొన్నారు.

మైసూరు కేఫ్ ప్రొప్రయిటర్ శ్రీ శ్యామలరావు రు. 300లు, జేబీన్ క్లబ్‌వారు రు. 116లు రక్షణనిధికి విరాళ మిచ్చారు. శ్రీమతి భేర్‌సింగ్, కుమారి వరలక్ష్మి మంత్రికి బంగారు ఉంగరాలు నిధికి యిచ్చారు.

నిధికి వెయ్యి రూపాయలు అంతకు మించి విరాళ మిచ్చిన దాతలు :

శ్రీ డి. సుబ్బారెడ్డి, ఆంధ్ర కన్‌స్ట్రక్షన్ కంపెనీ; ఐ టెల్ అండ్ కంపెనీ, శ్రీ డి. వెంకురామిరెడ్డి, శ్రీ ఎల్. గోపాలకృష్ణయ్య, శ్రీ కె. జగన్నాథరెడ్డి, లక్ష్మణసింగ్ అండ్ బ్రదర్స్, దుర్గా ఇంజనీరింగ్ అండ్ కన్‌స్ట్రక్షన్ కంపెనీ, జి. రామచంద్రారెడ్డి అండ్ కంపెనీ.

రక్షణ నిధికి రేలంగిస్కూలు కృషి

రేలంగి, ఫిబ్రవరి 11:— స్థానిక టి.ఎం.జిల్లా పరిషత్తు హైస్కూలు ఉపాధ్యాయులు విద్యార్థులు రక్షణనిధికై నాటకములు, నాటికలు నృత్య ప్రదర్శనములు జరిపారు. భీమడోలు వాస్తవ్యులు శ్రీ చోడిసెట్టి పిచ్చయ్య తన అభినయ ముద్రద్వారా ప్రేక్షకులను రంజింపచేశారు.

ఈ సందర్భమున పరిసర గ్రామములగు వేల్పూరు, గుమ్మంపాడు, యిల్లింద్రపర్రు, పాలి మొదలగు గ్రామస్థులు రక్షణనిధికై రూ.350లు. ఈ సొమ్ము ఢిల్లీ రిజర్వు బ్యాంకుకు పంపబడింది.

రక్షణనిధికి కాలిఫ్లవర్ వేలం: రు. 500 లు

భద్రాచలం, ఫిబ్రవరి 10:— రక్షణనిధికి చెర్ల మాధారం మహిళామండలి అధ్యక్షురాలు శ్రీమతి కమలాదేవి సమర్పించిన "కాలిఫ్లవర్" ఖమ్మం జిల్లా అసిస్టెంటు స్రీ జనాభ్యుదయ శాఖాధికారిణి విమలాదేవి వేలం వేయగా రు. 250 లు వచ్చింది. ఆ సొమ్మును నిధికి సమర్పించారు.

మరొక "కాలిఫ్లవర్"ను కొత్తగూడెంలో వేలం వేయగా శ్రీమతి రాంనివాస్ ఆగర్‌వాలా రు. 500 లకు పాడి సదరు సొమ్మును నిధికి సమర్పించారు.

భీమనపల్లి సమితిలో విరాళాలు

భీమనపల్లి, ఫిబ్రవరి :— అమలాపురంతాలూకా భీమనపల్లి పంచాయతీ సమితిలోని గ్రామాలనుండిరక్షణ నిధికి పంపిన వివరాలు:

(1) దొంతుకుర్రు రూ. 1266 లు, (2) భీమనపల్లి రూ. 18,399 లు, (3) నంగవరం రూ. 788 లు, (4) కాట్రేనికోన రూ. 12,856 లు, (5) ఉప్పూడి రూ. 1,555 లు, (6) పెదగాడవిల్లి రూ. 1,549 లు, (7) మునిపల్లి రూ. 4,426 లు, (8) చినగాడవిల్లి రూ. 500 లు, (9) ఉప్పలగుప్తం రూ. 2,091 లు, (10) నిమ్మకాయలకొత్తపల్లి రూ. 1,069 లు, (11) గొల్లవిల్లి రూ. 3,486 లు, (12) నన్నవిల్లి రూ. 1.200 లు, (13) గోపవరం రూ. 1,040 లు, (14) వల్లపల్లి రూ. 1,464 లు, (15) చెయ్యేరు రూ. 2,049 లు, (16) లక్ష్మీవాడ రూ. 242 లు, (17) పెనుమెల్ల రూ. 836 లు, (18) బంటుమిల్లి రూ. 480 లు, (19) అనాతవరం రూ. 6613 లు, (20) పల్లంకుర్రు రూ. 6,257 లు, (21) వన్నె చింతలపూడి రూ. 3619 లు, (22) వినవిల్లి రూ. 1,135లు, (23) కూనవరం రూ. 3,543, (24) సమనసరూ. 1,594 లు, (25) చెయ్యేరు గున్నేపల్లి రూ. 1,116 లు, (26) కందికుప్ప రూ. 24,025 లు, (27) సూరసేనయానం రూ. 116 లు.

సినిమా ప్రదర్శనవలన రు. 1200 వసూలు

బందరు, ఫిబ్రవరి 11:— స్థానిక విజయలక్ష్మి టాకీసు వారి సహాయంతో బందరు పట్టణ రక్షణ కమిటీ కార్యదర్శియు మున్సిపల్ కమీషనరునూ శ్రీ ఎం. ఎ. బేగ్, 'లజ్జవతి' సినిమా ప్రదర్శనం ఫిబ్రవరి 8 సాయంత్రం ఏర్పాటు చేశారు. సుమారు రు. 1200— వసూలయింది.

రక్తసంబంధం శతదినోత్సవంలో రక్షణనిధికి లాటరీ ఏర్పాటు

విజయలక్ష్మి టాకీసు వారు రక్తసంబంధం ప్రదర్శన దినోత్సవం సందర్భంగా రక్షణనిధికి లాటరీ ఏర్పాటు చేశారు.

70 వ దినమునుండి విక్రయమా సినిమా చూసిన ప్రేక్షకుల టిక్కెట్లు యీ లాటరీకి ప్రాతిపదిక.

శ్రీ జిల్లా కలెక్టరు ఎస్. ఎ. కరీం అధ్యక్షత వహించారు. శ్రీమతి పెరిలాకరిం లాటరీతీశారు.

వివేకానందస్వామి సాధించిన సమన్వయం

కాకినాడ సభలో ప్రసంగాలు

కాకినాడ, ఫిబ్రవరి 12:— ఇక్కడ లింగారెడ్డినీటి కాలేజీ నిన్నటి సంఘం ఆధ్వర్యాన జరిగిన వివేకానంద శతజయంత్యుత్సవంలో పి. ఆర్. కాలేజీ తెలుగు శాఖాధిపతి ప్రసంగిస్తూ వివేకానందస్వామి భారతీయ ధార్మిక పునరుజ్జీవనానికి వివేకానందస్వామి చేసిన కృషిని ప్రస్తుతించారు.

సాహిత్యసంఘం ఉపాధ్యక్షుడు డాక్టరు జి. కంకరేశ్వరరావు వక్తలను స్వాగతం పలుకుతూ వివేకానంద ప్రయుక్తులే కాదు, చేత ధర్మాలు కూడా నన్నారు. ఇందువల్ల ఆయన జగన్మాతను, భారతమాతను సేవించగలిగాడన్నారు.

విశాఖపట్టణం ఎ. వి. ఎన్. కాలేజీ తెలుగు అధ్యాపకులు శ్రీ ఆర్. ఎల్. నారాయణ తమ ప్రసంగంలో వివేకానందస్వామి ప్రాశ్చాత్య సంస్కృతుల సమన్వయాన్ని సాధించాడన్నారు. అతని సందేశం అత్యధిక సంఖ్యాక ప్రజల నాకర్షించడానికి అదే కారణమని చెప్పారు.

హైస్కూలుకు వివేకానందుని పేరు

నారాయణపురంలో శతజయంతిసభ

నారాయణపురం, ఫిబ్రవరి 11:— పశ్చిమ గోదావరిజిల్లా తాడేపల్లిగూడెంతాలూకా నారాయణపురంలోని ఎయిడెడ్ హైస్కూలులో 8 వ తేదీని కొవ్వూరు సంస్కృత కళాశాలాధ్యక్షులు శ్రీ ఇటావల్లభుల పురుషోత్తము అధ్యక్షతను వివేకానంద శతవార్షికోత్సవము జరిగింది.

హైస్కూలు పాలకసంఘాధ్యక్షులు శ్రీ చింతలపాటి వరప్రసాదమూర్తిరాజు (ఎం. ఎల్. ఏ) హైస్కూలుపేరు మార్చబడిందని, ఇది మొదట వివేకానంద హైస్కూలు అను పేరు ఈ విద్యాలయమున కుంచునని ప్రకటించిరి. దానికి చిహ్నముగా "వివేకానంద హైస్కూలు" అను బోర్డును ఆయన ఆవిష్కరించారు. హర్షధ్వానములలో మహాసభ కలకలలాడింది.

శ్రీ టి. వి. రామపులు (ఎం. ఎల్. ఏ) స్వామి వివేకానందుని చిత్రపటమును ఆవిష్కరించారు. ప్రధానోపాధ్యాయులు శ్రీ బి. రామమూర్తిరాజు వందన సమర్పణ గావించారు. వినోదప్రదర్శనలు జరిగాయి.

కన్యకా పరమేశ్వరీ అన్నదాన సత్రం విద్యార్థి హాస్టలు వార్షికోత్సవం

విజయవాడ, ఫిబ్రవరి 12:— శ్రీ కన్యకా పరమేశ్వరీ అన్నసత్రం కమిటీ భవనంలో, కన్యకా పరమేశ్వరీ అన్నసత్రం కమిటీ విద్యార్థి వసతిగృహ వార్షికోత్సవం శ్రీ బచ్చు వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది.

పద్మభూషణ డాక్టర్ కె. ఎల్. రావు (ఎం.పి.) సభను ప్రారంభిస్తూ విద్యార్థులు క్రమశిక్షణ అలవరుచుకొనడం అవసరమన్నారు.

శాసనసభ్యుడు డాక్టర్ టి. వి. ఎస్. చలపతిరావు వివేకానందస్వామి చిత్రపటాన్ని ఆవిష్కరించారు.

శ్రీయుతులు వి. వి. ఆర్. సోమయాజి, అన్నప్రగడ లక్ష్మీనారాయణ, ఆదుర్తి కృష్ణమూర్తి, వి. నారాయణరావు, గుడివాడ పేరిరాజు ప్రభృతులు ప్రసంగించారు.

శ్రీ బి. రాధాకృష్ణమూర్తి అభినందనలు తెలిపారు.

కమిటీ కార్యదర్శి శ్రీ గ్రంధి లక్ష్మణస్వామి విద్యార్థులకు బహుమతిప్రదానం చేశారు.

నందిగామ బేసిక్‌స్కూలు హెడ్‌మాస్టర్‌కు సన్మానం

నందిగామ, ఫిబ్రవరి 11:—నందిగామసీనియర్ బేసిక్‌స్కూలు, ప్రధానోపాధ్యాయుడు శ్రీ కోపల్లె రామమోహనరావుగారికి సన్మానసభ యింటివలన జరిగినది. నల్లగొండ జిల్లాపరిషత్తు అధ్యక్షులు శ్రీ బి. యస్. రెడ్డి సభ కధ్యక్షత వహించారు. నందిగామ పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ వాసిరెడ్డి సత్యనారాయణప్రసాద్, కంచికచర్ల పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ ఆదుసుమిల్లి సూర్యనారాయణరావు, జగ్గయ్యపేట సమితి అధ్యక్షులు శ్రీ వి. ఆర్. జి. కె. యస్. ప్రసాదు, శ్రీ రేపాల బుచ్చిరామశేషయ్యశ్రేష్ఠి, శ్రీ ఒ. టిమోతి, శ్రీ నంబూరి శ్రీనివాసరావు ప్రభృతులు సభలో వుపన్యసించారు. సభలో నందిగామ మేజరు పంచాయతీ అధ్యక్షులు, శ్రీ సుంకర సుబ్బారావు సన్మానసంఘము తరపున శ్రీ రామమోహనరావుకు సన్మానపత్రంతోబాటు రు. 1116—00 లు నిధిని సమర్పించారు. మరి కొందరు పూర్వవిద్యార్థులు సభలో సువర్ణాంగుళీయకమును, రజత పాత్రలను నగదును సమర్పించారు.

నందిగామలో ఆర్. సి. యం. వారు కళాశాల స్థాపనకు ప్రయత్నించవలసినదని, అందుకు తాము సర్వవిధముల చేయూతనీయగలమని శ్రీ వాసిరెడ్డి సత్యనారాయణప్రసాద్ తాలూకా ప్రజల తరపున హామీ నిచ్చారు.

బాలబాలికలకు పారితోషిక ప్రదానము జరిగిన తర్వాత, శ్రీ రామమోహనరావు కృతజ్ఞత వెల్లడించుచూ, తమ జనవరిజీతములోనుండి నాల్గవవంతును రక్షణనిధికి సమర్పించుచున్నట్లు జయజయధ్వానములమధ్య పల్కిరి.

వైజ్ఞానిక కార్యక్రమము అనంతరము 'జనగణమన' ఆలాపించుటతో సభ ముగిసింది.

శ్రీ జగదీష్ గురుకుల విద్యాలయ వార్షికోత్సవం ఫిబ్రవరి 17 వ సాయంత్రం 6 గంటలకు విజయవాడలో శ్రీ శివలెంక బసవయ్యశాస్త్రి అధ్యక్షతను శ్రీ రామమోహనశైబరిహాలులో జరుగుతు. శ్రీ ఏ. జి. కృష్ణమూర్తి ఏకపాత్రాభినయం కూడ జరుగుతుంది.

శిక్షణపొందిన గ్రామ సేవకులకు సర్టిఫికెట్ల ప్రదానం

కొత్తగూడెం శిబిరంలో

కొత్తగూడెం, ఫిబ్రవరి 10:— కొత్తగూడెం డ్విజన్‌లోని సేవాకార్యకర్తలో యువకులకు జరుగు గ్రామసేవకుల శిక్షణ శిబిరం నిర్వహించబడింది. యువకులు 70 మంది యువకులు శిక్షణ పొందారు. శ్రీ పి. సుబ్బారావు (బ్లాకు డెవలప్‌మెంటు అధికారి) శిక్షణ శిబిరానికి ప్రారంభోత్సవం చేశారు.

శ్రీ చేకూరి కాశయ్య సాంఘిక విద్యాధికారి శిబిర నిర్వహణోద్దేశ్యం గురించి చెప్పారు.

వ్యవసాయ విస్తరణాధికారి శ్రీ నరసింహారావు ఆధునిక వ్యవసాయ పద్ధతులు ఆధునిక పరికరాల వాడకం ఆవశ్యకతగూర్చి చెప్పారు.

శిబిరం ముగింపుకోజున జరిగిన బహిరంగ సభకు శ్రీ కొండపల్లి రామచంద్రరావు (భద్రాద్రి రామాలయం మేనేజరు) అధ్యక్షత వహించారు.

ఆయన తన అధ్యక్షోపన్యాసంలో భారతీయుల పురాతన సంస్కృతిని, నేటి ఆధ్యాత్మిస్థితిని సమీక్షించారు. గ్రామప్రజలు సమైక్యం, అధికోత్పత్తి సామాజిక దృష్ట్యా, నైతికాభివృద్ధి, రాజకీయ చైతన్యం దేశరక్షణ గురించి ప్రసంగించారు.

శిక్షణ పొందిన యువకులకు సర్టిఫికెట్లు శ్రీ కొండపల్లి రామచంద్రరావు పంచియిచ్చారు.

శ్రీ జలగం కొండలరావు యువకుల ఉత్సాహమును ప్రశంసించారు.

కొత్తగూడెం రాజకుమార్ దళం "చైనా దురాక్రమణ" బుర్రకథ చెప్పింది.

చింతలపూడి హైస్కూలు వార్షికోత్సవం

చింతలపూడి, ఫిబ్రవరి 11:— పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వార్షికోత్సవం, జిల్లాపరిషత్ కార్యాలయ ఉప కార్యదర్శి శ్రీ పి. వెంకట రమణయ్య అధ్యక్షతను వైభవంగా జరుపబడింది.

పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ వాడ్రాతి సూర్యప్రకాశరావు పాఠశాల నివేదికను సమర్పించారు. తదుపరి ఏలూరు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ డి. సుబ్రహ్మణ్యం (యం. యల్. సి.) విద్యార్థుల కర్తవ్యం గురించి ప్రసంగించారు.

శ్రీ ఇందుకూరి సత్యనారాయణరాజు (జీలకర్ర గూడెం) తెలుగుభాష సొగసులను, జిల్లాలో ప్రసిద్ధిగన్న ప్రదేశాల గురించి ఉపన్యసించారు.

తరువాత విద్యార్థుల వినోద ప్రదర్శనలు జరిగినవి. "నాగరికులు", "శ్రీయోగిలాషులు" మున్నగు నాటికలు ప్రదర్శించబడ్డాయి. ఉపాధ్యాయులు చైనాదురాక్రమణగురించి శ్రవ్య నాటికను వినిపించారు.

విజయవాడ, ఫిబ్రవరి 11:— విజయశంకర కళాసమితి సమావేశం నిన్న సమితి కార్యాలయంలో శ్రీ కడియాల జగన్నాథశర్మ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో నాట్యాచార్య శ్రీ నార్ని కేదారీశ్వరుడుకు సన్మానం చేయడానికి నిర్ణయించబడింది. సన్మాన సంఘం త్వరలో ఏర్పాటు చెయ్యడానికి నిర్ణయింపబడింది.

ఉపాధ్యాయులకు కొత్త జీతాల స్కేళ్లు

అన్ని జిల్లా పరిషత్తులు అమలు జరపాలని రాష్ట్రఉపాధ్యాయ సంఘం విజ్ఞప్తి

(మన విలేఖరి)

హైదరాబాద్, ఫిబ్రవరి 12:— కొత్త జీతాల స్కేళ్లను ఉపాధ్యాయులకు నిర్ణయించిన స్కేళ్లను అమలు జరుపుటలో పంచాయతీ సమితులు, జిల్లా పరిషత్తులు చేస్తున్న ఆలస్యపు జాప్యాన్ని నిరసిస్తూ రాష్ట్ర ఉపాధ్యాయుల సంఘకార్యవర్గం నేడొక తీర్మానం ఆమోదించింది. ఈ కారణంవల్ల ఉపాధ్యాయులలో అసంతృప్తి ఎక్కువైనదని ఆ తీర్మానం పేర్కొన్నది.

రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జిల్లాపరిషత్తుల కార్యదర్శులకు, పంచాయతీ సమితుల బ్లాక్ డెవలప్‌మెంటు అధికార్లకూ ఈ సూచనలిచ్చి ఈ విషయంలో ఉపాధ్యాయులలో వ్యాపించిన అసంతృప్తిని తొలగించవలసిందిగా విజ్ఞప్తి చేసింది.

చైనా దురాక్రమణపై రక్షణ సంఘాలు కరపత్రాలను ప్రాంతీయ భాషలలో ప్రచురించాలని ఈ కార్యవర్గం సూచించింది.



కాలివేళ్ల మధ్య ఒరుపుడు
పుళ్ళు మడమ పగుళ్ళు
చర్మంలో సహజంగా వుండే
చమురులు లోపించటంవల్ల
కలుగుచున్నవి

"కాలివేళ్ళ మధ్య ఒరుపుడు పుళ్ళు, మడమ పగుళ్ళు లిచెన్‌సా వల్ల నయం కాగలవు; ఏమంటే, లిచెన్‌సా చర్మానికి పోషణ ఇస్తుంది; త్వరితగతిని దీర్ఘకాలం నిలిచియుండేట్లు గుణమిస్తుంది.



చర్మ రుగ్మతలు లిచెన్‌సా కు శీఘ్రంగా లొంగుతవి
నేడే ఒక ట్యూబువాడి చూడండి

రొంపను దరిచేరనీయకండి
సేవించండి
వాటర్‌బరీస్ కాంపౌండు ఎర్ర లేబిలు
—కేవలం నివారిణియే కాదు నమ్మికమైన టానిక్కు కూడా!

వాటర్‌బరీస్ కాంపౌండు మిక్కిలి తరతరాలుగా, కుటుంబాలు నమ్మకముంచి ఆధారపడడానికిగల అనేక మంచి కారణాలలో నాలుగింటిని ఈ క్రింద ఉదహరిస్తున్నాము.

1. వాటర్‌బరీస్ కాంపౌండులో క్రియోసోట్ మరియు గయాకోల్ గలవు. అవి వాయునాళాలను శుభ్రపరుస్తాయి.
2. వాటర్‌బరీస్ కాంపౌండు దగ్గులను సత్వరం వలప్రదంగా నివారిస్తుంది.
3. వాటర్‌బరీస్ కాంపౌండు నివారిణియేగాక నమ్మకమైన టానిక్కు కూడా. శరీర ప్రతిఘటన శక్తిని పెంపొందించడంలో సాయపడుతుంది.
4. వాటర్‌బరీస్ కాంపౌండు ఆకలిపుట్టిస్తుంది. జీర్ణమగుటలో సాయపడుతుంది. రక్తమును శుభ్రపరుస్తుంది. మరియు అనిజలవణముల నష్టమును భర్తీచేస్తుంది.



వాటర్‌బరీస్ కాంపౌండు ఎర్ర లేబిలు

వార్నర్-లేంబర్ట్ ఫార్మసూటికల్ కంపెనీ (పరిమితమైన బాధ్యతలలో యు. ఎస్. ఎ లో స్థాపితము)

కాజీపేట, విశాఖ-రైలు మార్గ నిర్మాణం ఇప్పుడు వీలుకాదట

వచ్చే ప్రణాళికలో దాని విషయమై చూడగలమని మంత్రి శ్రీ రామస్వామి ప్రకటన

(ఆంధ్రప్రభ విలేఖరి) మద్రాసు, ఫిబ్రవరి 13:—

మద్రాసు - హౌరాల మధ్య 456 మైళ్ల దూరంవరకు జంటరైలు మార్గ నిర్మాణం పూర్తి అయినట్లు రైల్వే డిప్యూటీ మంత్రి శ్రీ యస్.వి. రామస్వామి నిన్న యిక్కడ ప్రకటించారు.

వాల్తేర్, ఖర్గపూర్‌ల మధ్య జంటరైలుమార్గ నిర్మాణంపై సర్వే త్వరలో ప్రారంభం కాగలదని అన్నారు

ప్రస్తుతం వాల్తేరు, ఖరపూర్‌ల మధ్యగల రైలుమార్గం అనుకొని సమానాంతర మార్గాన్ని నిపుణులు సూచించారని, నిపుణుల నివేదిక పరిశీలన అనంతరం సర్వే జరపడానికి సొమ్మును కేటాయించామనిడిప్యూటీమంత్రితెలియజేశారు.

హిందూస్తాన్ వాణిజ్యమండలి వారు ఏర్పాటు చేసిన సన్మానసభలో ప్రసంగిస్తూ ఈ జంట రైలుమార్గం ఎప్పుడు పూర్తి కాగలదో చెప్పలేమని, కాని దీనికి అధిక ప్రాధాన్యం యివ్వబడిందని అన్నారు. హౌరా, మద్రాసులమధ్య 1100 మైళ్ల రైలుమార్గంలోను 450 మైళ్ల మార్గంలో జంట రైలుమార్గ నిర్మాణం పూర్తి ఆయిందని పేర్కొన్నారు.

కృష్ణానదిపై రెండవ రైల్వే బ్రిడ్జి నిర్మాణం జరుగుతూవుందని, గోదావరిపై రెండవ వంతెన నిర్మాణం కూడా తప్పనిసరి అన్నారు. గోదావరి వంతెన నిర్మాణానికి ఆరుకోట్ల రూపాయలు ఖర్చు కాగలదని, అయినప్పటికీ ఈ వంతెన నిర్మాణం తప్పనిసరి అని పేర్కొన్నారు.

కాజీపేట - విశాఖపట్టణం రైలుమార్గ నిర్మాణం

కాజీపేట, విశాఖపట్టణంల మధ్య రైలు మార్గాన్ని వచ్చే ప్రణాళిక కాలంలో డబ్బు లభ్యమయేపక్షంలో ప్రారంభించగలమని శ్రీ రామస్వామి తెలియజేశారు. కాజీపేట విజయవాడల మధ్య జంట రైలుమార్గంతోపాటు ఆగ్నేయ రైల్వేలో ఇతర ప్రాంతాలలో జంట రైలు మార్గాలను ఏర్పాటు చేయడంవల్ల రద్దీ తక్కువ కాగలదని అన్నారు.

మంగళూరు, హసన్, బెంగుళూరు, సేలం మదురై విరుద్‌నగర్ రైలు మార్గాల నిర్మాణం యథావిధిగా కొనసాగుతున్నదని రైల్వే డిప్యూటీ మంత్రి తెలియజేశారు. తాంబరం విల్లుపురంల మధ్య జపాన్‌సంస్థ సహకారంతో విద్యుచ్ఛక్తి రైల్వేమార్గం ఏర్పాటు జరుగుతున్నదని పేర్కొన్నారు.

బొంబాయి మద్రాసుల మధ్య ప్రతిరోజు జనత రైలు నడిపే విషయమై ప్రస్తావించి, అది రైలుమార్గం శక్తిపైన, ఇతర అంశాలపైన ఆధారపడి వుండగలదని శ్రీ రామస్వామి తెలియజేశారు.

రాష్ట్రంలో మరిరెండు పాలిటెక్నిక్‌లు

బాలికలకు స్థాపించాలని ప్రభుత్వ యోచన

హైదరాబాద్, ఫిబ్రవరి 13:— ఆంధ్రప్రదేశ్‌లో తృతీయ ప్రణాళికా కాలంలో మరో రెండు పాలిటెక్నిక్ సంస్థలను బాలికలకై ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తున్నది.

ఈవిషయాన్ని ఆంధ్రప్రభ విలేఖరికి తెలియజేస్తూ, హైదరాబాద్, కాకినాడలలో ఇప్పుడు పనిచేస్తున్న పాలిటెక్నిక్ సంస్థలు సక్రమంగా పని చేస్తున్నాయనీ, ప్రజల ప్రోత్సాహం బాగావున్నదనీ ప్రభుత్వ ప్రతినిధి ఒకరు చెప్పారు.

ఐతే ఈ విద్యాసంస్థలలో ఉత్తీర్ణులైన బాలికలకు ఉద్యోగావకాశాలు ఎలా వుండగలవో ప్రభుత్వం జాగ్రత్తగా పరిశీలించా లనుకుంటున్నది.

ఆతర్వాత 1965—66 లో, తృతీయ ప్రణాళిక, చివరి సంవత్సరంలో కొత్తగా ఇలాంటి పాలిటెక్నిక్ సంస్థలను మరి రెండింటిని ప్రభుత్వం స్థాపించ గలదు.

ఉత్తమ రేడియో గ్రామీణ గోష్ఠికి రు 500 లు బహుమతి

ఇవ్వడానికి రాష్ట్రప్రభుత్వ నిర్ణయం

హైదరాబాద్, ఫిబ్రవరి 13:— రేడియో గ్రామీణ గోష్ఠులను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఒక పథకాన్ని అమలు జరపాలని నిర్ణయించినది. ఈ పథకం క్రింద ప్రతి జిల్లాలోనూ ఉత్తమంగా ఎన్నికైన రేడియో గ్రామీణ గోష్ఠికి రు. 500 లు బహుమతి లభిస్తుంది.

ఈ బహుమతిని నిర్ణయించడానికి ప్రతి జిల్లాలోనూ జిల్లా కలెక్టర్ల అధ్యక్షతన ఒక సంఘాన్ని ఏర్పాటు చేస్తారు.

ఈ సంఘంలో జిల్లా పరిషత్తు అధ్యక్షుడు, జిల్లా ప్రజాసంబంధాల శాఖాధికారి, ప్రాంతీయ వ్యవసాయశాఖ డైరెక్టరు, లేక జిల్లా వ్యవసాయ శాఖాధికారి, విద్యాశాఖ డైరెక్టరు లేక జిల్లా విద్యాశాఖాధికారి, జిల్లా పశువైద్య శాఖాధికారి, అసిస్టెంటు రేడియో ఇంజనీర్‌లు సభ్యులుగా వుంటారు. జిల్లా ప్రజాసంబంధాల శాఖాధికారి కన్వీనరుగా వుంటారు.

మహాశివరాత్రి యాత్రికులకు హెచ్చరిక

తప్పనిసరిగా టీకాలు వేయించుకోవాలని

హైదరాబాద్, ఫిబ్రవరి 13:— శ్రీశైలం, విజయవాడ, కాళహస్తి, కోటప్పకొండ మొదలైన ప్రాంతాలలో శివరాత్రి సందర్భంగా జరిగే ఉత్సవాలకు వెళ్లే యాత్రికులు తప్పనిసరిగా టీకాలు వేయించుకోవాలని కోరుతూ ప్రభుత్వం ఒక పత్రికా ప్రకటన చేసింది.

ఆ ప్రాంతాలకు ఎక్కువమంది యాత్రికులు వచ్చే కారణంగా, కలరా మొదలైన ఉదర సంబంధమైన వ్యాధులు వ్యాపించే ప్రమాదం వున్నదనీ, అందుచేత టీకాలు, కలరా నిరోధ ఇంజక్షన్లు తీసుకున్నట్లు సర్టిఫికెట్లు లేనివారికి ఉత్సవ ప్రాంతాలకు ప్రవేశానుమతి వుండదనీ ప్రభుత్వం ఆ ప్రకటనలో వివరించింది.

మదురైలో ఏకాక్షి జననం

మదురై, ఫిబ్రవరి 12:— స్థానిక ప్రభుత్వ ఎర్స్కిన్ ఆస్పత్రిలో ముప్పై సంవత్సరాల యువతికి నిన్న ఏకనేత్రుడు జన్మించాడు.

ఈ శిశువుకు నుదుటిపైన మధ్యగా ఒక కన్నుమాత్రం వున్నది. ముక్కుమాత్రం లేదు. పోటితో కన్నంమీద శ్వాస పీలుస్తున్నది. ఆస్పత్రి అధికారులు పరీక్ష చేస్తున్నారు.

అమెరికా సాంస్కృతిక కేంద్రంలో చర్చ

హైదరాబాద్, ఫిబ్రవరి12:— మహాత్మా గాంధీ, అబ్రహాం లింకన్ వీరిరువురిలో ఎవరు గొప్పవారు అనే విషయంమీద అమెరికా సాంస్కృతిక వ్యవహారాలకేంద్రం నిర్వహించిన చర్చలో పలువురు యూనివర్శిటీ విద్యార్థులు పాల్గొన్నారు.

ఎవరు గొప్పవారో ఇద మిద్ధంగా చర్చలలో తేలక పోయినా ఎవరి పంథాలో వారుగొప్పవారనే విషయంపై ఏకగ్రీవంగా అంగీకరించారు.

శ్రీ ఎం. ఎస్. జొనాథన్‌మోర్గన్ మోడరేటర్‌గా ఈ చర్చ నిర్వహించారు.

శ్రీ ఎం. ఆర్. అప్పారావు తిరుచిరపల్లి ప్రయాణం

హైదరాబాద్, ఫిబ్రవరి 13:— ఆంధ్రప్రదేశ్ మద్యనిషేధ, అబ్కారీశాఖల మంత్రి శ్రీ ఎం. ఆర్. అప్పారావు ఈనెల 15 న మద్రాసు వెళతారు. అక్కడనుంచి తిరుచిరపల్లి వెళ్లి, జిల్లా కలక్టరుతోను, పోలీసు అధికారులతోను ఫిబ్రవరి 17 న చర్చలు జరుపుతారు. అదేరోజున కరూర్‌వెళ్లి బెల్లం ఉత్పత్తిసంఘాల ప్రతినిధులతో చర్చలు జరుపుతారు. ఫిబ్రవరి 18 న తిరిగిరాజధానికి వస్తారు.

శ్రీ నీలం సంజీవరెడ్డి కార్యక్రమం

హైదరాబాద్, ఫిబ్రవరి 13:— ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ఫిబ్రవరి 15న ద్రోణాచలం వెడతారు. ఆమర్నాడు అనంతపురం వెళ్లి ఆంధ్రప్రదేశ్ మోటార్ యూనియన్ కాంగ్రెస్ 13 వ వార్షిక సమావేశాన్ని ప్రారంభిస్తారు. కర్నూలు మీదుగ ఫిబ్రవరి 17 న రాజధానికి చేరుకుంటారు.

పాంజిం, ఫిబ్రవరి12:—1910వ సంవత్సరపు భారత విద్యుచ్ఛక్తిచట్టం గోవాలో 1963 ఏప్రిల్ 15 నుంచి అమలులోనికి రాగలదని ప్రకటించబడింది.

Printed and Published by S. V. SWAMY, B.A., on behalf of Andhra Prabha Ltd., and Printed at Andhra Prabha Press and Published at Vijayawada-3. Editor: NEELAMRAJU VENKATASESHAIAH.

విలాస వస్తువులపై పదిశాతం అమ్మకం పన్ను

విధించాలని ఢిల్లీలో ఆర్థికమంత్రుల సభలో నిర్ణయం

(ఆంధ్రప్రభ విలేఖరి)

ఢిల్లీ, ఫిబ్రవరి 13:— దేశంలో విలాస వస్తువులపై అన్ని రాష్ట్రాలలో 10 శాతం అమ్మకం పన్ను విధించాలని రాష్ట్ర ఆర్థిక మంత్రుల సమావేశంలో నిర్ణయించబడింది. ప్రస్తుతం వున్న ఏడుశాతంనుండి పది శాతం వరకు విలాసవస్తువులపై అమ్మకం పన్ను పెంచడానికి రాష్ట్ర ఆర్థికమంత్రులు నిర్ణయించారు.

అమ్మకం పన్నును పెంచడానికి నిర్ణయించిన వస్తువులలో మోటారుకార్లు, రిఫ్రిజిరేటర్లు, కాస్మెటిక్కులు మొదలైనవి కలవు.

చైనీస్ అనుకూల ప్రచారం చేస్తున్న విద్యార్థులపై చర్యలు

ముఖ్యమంత్రి వివరణ

హైదరాబాద్, ఫిబ్రవరి 12:— విద్యార్థులలో కొన్ని వర్గాలు చైనీస్ అనుకూల ధోరణులు వహిస్తున్నారనీ వారిపట్ల ప్రభుత్వం తీవ్రచర్యలు తీసుకొనగలదని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ప్రకటించారు.

నిన్న విడుదలఅయిన రాష్ట్ర సమాచారశాఖ అధికార పత్రిక ''ఆంధ్రప్రదేశ్'' లో ముఖ్యమంత్రి ఒక లేఖవ్రాస్తూ ఇటీవల తాను రాష్ట్రములో పర్యటించినప్పుడు ఈ సంగతి తమకు తెలియవచ్చిందనీ, ఇది తమకు చాలా విచారం కలిగిస్తున్నదనీ వివరించారు.

ముఖ్యంగా ఇటువంటి పరిస్థితిలో పట్టించుకొనకుండా ప్రభుత్వం చూస్తూ వూరుకోలేదనీ ఇట్టి జాతీయ వ్యతిరేక ప్రచారాలకు ఒడిగట్టుతున్న వారి క్రమశిక్షణాది విషయాలలో జోక్యం చేసుకుని తీరుతుందని ఆయన స్పష్టీకరించారు.

భారతదేశంపై చైనా దురాక్రమణ ప్రభావం

డాక్టర్ అప్పాదొరై ప్రసంగం

హైదరాబాద్, ఫిబ్రవరి 13 :— భారతదేశంపై చైనా జరిపిన దురాక్రమణ ఫలితంగా ఇదివరకు అంతర్జాతీయ కమ్యూనిస్టు పార్టీలో వున్న విభేదాలు మరింత తీవ్రమైనాయని డాక్టర్ ఎ. అప్పాదొరై ఉస్మానియా యూనివర్సిటీలో ''చైనా దురాక్రమణ, ప్రపంచంపై దాని ప్రభావం'' అనే విషయంమీద ప్రసంగిస్తూ అన్నారు. డాక్టర్ అప్పాదొరై న్యూఢిల్లీలోని అంతర్జాతీయ రాజకీయాల భారత విద్యాసంస్థ డైరెక్టరుగా వుంటున్నారు.

డాక్టర్ అప్పాదొరై ఇక్కడ ఈ విషయంపై రెండు ప్రసంగాలు చేశారు. చైనా దురాక్రమణ వల్ల మన విదేశాంగ విధానం పునర్విమర్శన చేసుకోవలసిన అగత్యం కూడా ఏర్పడినదని ఆయన అన్నారు.

డాక్టర్ రాజగోపాల్ అభినందనలు తెలిపారు.

రాజోలులో అవతార్ మెహర్ బాబా అభిమానుల సమావేశం ఇటీవల మర్కిపురం ఎ.ఎఫ్.డి. టి. హైస్కూలులో జరిగింది. శ్రీ జానివిరభద్రయ్యఅధ్యక్షత వహించారు. శ్రీయుతులు టి. యస్‌కుటుంబశాస్త్రి, (నిడదవోలు), రాజోలు సబ్‌ట్రెజరీ ఆఫీసర్ శ్రీ వాగంటిసుబ్బారావు శ్రీ ప్రసాదరావు(నర్సాపురం) టి. వి. యస్. ప్రసాద్ (పాలకొల్లు)మెహర్ బాబాజీవితఘట్టాలనుగురించి చెప్పారు.

హైదరాబాద్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ

ఆరుగురు ఇండిపెండెంట్ సభ్యుల ప్రవేశం

హైదరాబాద్, ఫిబ్రవరి 13:— హైదరాబాద్ మున్సిపల్ కాంగ్రెస్‌పార్టీ సమావేశం డిప్యూటీమేయర్ శ్రీ జయాచారి అధ్యక్షతన సోమవారంనాడు జరిగింది. ఈ సమావేశంలో ఇండిపెండెంట్లుగా వుంటున్న 8 మంది కౌన్సిలర్లు కాంగ్రెసు పార్టీలో చేరారు. శ్రీయుతులు ఎం. బి. కుమార్, అంజయ్య, సి. నరసింహ, ఆర్. బాబయ్య, జి. బాబురావు, మెహిన్‌బేగ్, ఎం. ఎ. బన్నర్, జె. ఆందయ్యగారలు కాంగ్రెసు పార్టీలో చేరారు.

మున్సిపల్ కాంగ్రెసుపార్టీ నూతన అధ్యక్షుని ఎన్నిక ఈ సమావేశంలో జరగలేదు.

ఇప్పుడు హైదరాబాద్ కార్పొరేషన్‌లో కాంగ్రెసు సభ్యుల సంఖ్య 62 గా వుంది. మొత్తం సభ్యుల సంఖ్య 94 గురు.

రు. 30 కోట్ల ఖర్చుతో పరదీప్‌రేవు అభివృద్ధి

పని ప్రారంభించడానికి ఒరిస్సాకు కేంద్రం అనుమతి

ఢిల్లీ, ఫిబ్రవరి 13:— 30 కోట్ల రూపాయల ఖర్చుతో పరదీప్ రేవును అభివృద్ధి పరచే కార్యక్రమాన్ని కొనసాగించ వలసిందని ఒరిస్సా ప్రభుత్వాన్ని కేంద్రం ఆదేశించినట్లు తెలుస్తున్నది. ఈ రేవుపట్టణం అభివృద్ధికి ఉన్నత స్థాయిలో నిర్ణయం జరిగిందట.

జపాన్ సహకారంతో రెండు దశలలో ఈ రేవుపట్టణం అభివృద్ధిని సాగిస్తారు. భారతదేశంనుండి జపానుకు జరిగే ముడి ఇనుము ఎగుమతి నిమిత్తం ఈరేవును అభివృద్ధి పరచడానికి జపాన్ సహాయం చేస్తూవుంది. 1970 నాటికి రెండు దశలు పూర్తి కాగలవు.

"దీనపోషణశాల" బాలల వివాహమహోత్సవం

వినయాశ్రమం, ఫిబ్రవరి 11:— వినయాశ్రమంలో ''శ్రీమన్నె పిచ్చయ్య దీనపోషణశాల'' స్థాపించబడినది. దీనికై శ్రీ పిచ్చయ్య ఎనిమిది ఎకరముల మాగాణి భూమిని ధర్మాదాయంగా ఏర్పాటుచేశారు. దీనిపై వచ్చే ఆదాయంతో అనాథలగు బాలబాలికలను తెచ్చి పోషించుచూ అర్హులగు రోగులకు, దీనులకు సాయపడుచూ యథాశక్తి సేవజేస్తున్నది.

ఈ దీనపోషణశాలలో పసితనమున చేర్చుకొనబడి, పెంచబడిన చిరంజీవి సౌభాగ్యవతి ప్రభావతిని — మునిపల్లె వాస్తవ్యులు శ్రీ ఆవుల శేషయ్య రెండవకుమారుడు శ్రీ భాస్కరరావుకు, చిరంజీవిసౌభాగ్యవతిశకుంతలను—బాపట్లతాలూకా ఇంకొల్లు వాస్తవ్యులు శ్రీ కరి శంకరయ్య కుమారుడు శ్రీ అంకమ్మకు యిచ్చి శ్రీ తల్లప్రగడ ప్రకాశరాయుడు అధ్వర్యాన వేదోక్తముగా వివాహం జరిపించారు.

వివాహానికి శ్రీయుతులు డాక్టర్ వెంపటి సూర్యనారాయణ, తుమ్మల సీతారామమూర్తి, కొత్తపల్లి వెంకటరత్నం, దాసరి సోమయ్య, కోటయ్య మున్నగు అనేకమంది అధికార అనధికార ప్రముఖులు వచ్చి నూతనవధూవరులను ఆశీర్వదించి గాంధేయ పథమున సర్వోదయ కాముశై వర్థిల్లవలెనని సవసందేశ మిచ్చారు.

రాష్ట్రాల విద్యుచ్ఛక్తి బోర్డుల అధ్యక్షుల సమావేశం

ఫిబ్రవరి 21 న ఏర్పాటు

(ఆంధ్రప్రభ విలేఖరి)

న్యూఢిల్లీ, ఫిబ్రవరి12:—రాష్ట్రాల విద్యుచ్ఛక్తిబోర్డుల అధ్యక్షుల సమావేశం ఫిబ్రవరి 21న ఢిల్లీలో ఏర్పాటు చేయబడింది. వచ్చే పది సంవత్సరాలలో అమలు జరిపే విద్యుచ్ఛక్తి పథకాలు గురించిఈ సమావేశంలో పరిశీలిస్తారు.

వివిధ రాష్ట్రాల విద్యుచ్ఛక్తి అవసరాలనుగురించి సర్వే జరపడానికి కేంద్ర ప్రభుత్వం ఇటీవల నిర్ణయించింది. అమెరికాలో ప్రతిసంవత్సరం రెండు సార్లు సర్వే జరపడం అలవాటు. అమెరికాను అనుసరించే ఇండియాలో కూడా సర్వే జరపడానికి ప్రభుత్వం నిర్ణయించింది.

'కాశ్మీర్‌పై పాకిస్తాన్‌కు ఎట్టి హక్కు లేదు'

శ్రీ బక్షి గులాం మహమ్మద్ ఉద్ఘాటన

జమ్మూ, ఫిబ్రవరి 12:— ఇండియా—పాకిస్తాన్ చర్చలలో జరిగే ఏ నిర్ణయమైనాసరే కాశ్మీర్ రాజ్యాంగం లోగడ అనుసరిస్తూ వచ్చిన మూల విధానాలకు, భావాలకు అనుగుణంగా ఉండగలదని ఆశిస్తున్నామని కాశ్మీర్ ప్రధాని శ్రీ బక్షిగులాంమహ్మద్ ప్రకటించారు.

కాశ్మీర్ సమస్య పరిష్కారానికి మతం భౌత్తిగా ఆధారం కాకూడ దన్నారు.

'మనం తొలినుంచీ ద్విజాతి సిద్ధాంతానికి వ్యతిరేకులం. ప్రజా హక్కుల కోసం పోరాటం మన ధ్యేయం. ఆకారణదురాక్రమణకు ఒడిగట్టిన చైనాతోసైతం ఇండియా సంప్రతింపులు కోరు తున్నది. పరస్పర సంబంధాలు మెరుగు కావాలనే వాంఛయే దానికి కారణం. కాశ్మీర్‌పై జరిగే ఎట్టి దురాక్రమణనైనా కడవరకు ప్రతిఘటిస్తాం. కాశ్మీర్ ప్రాదేశిక సమగ్రతకు ఇండియా ఎన్నడూ భంగం కల్గించదు. పాకిస్తాన్ ప్రజలతో స్నేహ పూర్వకమైన ఇరుగు పొరుగు సంబంధాలను మనం కోరుతున్నాము. ఇక్కడ, ఢిల్లీలో, శ్రీ నెహ్రూతో చర్చలలో పలుమార్లు నేనీ విషయాన్నే వక్కాణించాను'' అని శ్రీ బక్షి వివరించారు.

కాశ్మీర్ సరిహద్దులపై పాకిస్తాన్ చైనాతో సంధి కుదుర్చుకొనడం దిగ్భ్రాంతి కలిగించినదని, అదీ భారత పాకిస్తాన్ చర్చలుజరుగుతున్నప్పుడు కుదుర్చుకొనడం మరీ ఆశ్చర్యకరమనీ, కాశ్మీర్ భూభాగంపై ఇచ్చవచ్చినట్లు ఒప్పందాలు కుదుర్చుకొనే హక్కు పాకిస్తాన్‌కు లేదని శ్రీ బక్షి ఉద్ఘాటించారు.

'కాశ్మీర్ భారత భూమి. మరెవ్వరూ దానిని అమ్మ జాలరు' అని శ్రీ బక్షి స్పష్టీకరించారు.

జమ్మూ అసెంబ్లీలో శ్రీ బక్షి పైవిధంగా ప్రకటించడానికి ముందు చైనీస్‌దాడిప్రతిఘటనలో ప్రాణాల్పించిన వీరుల స్మృతికి సభ్యులందరు రెండు నిమిషాలు మౌనం పాటించారు.

మహబూబాబాద్‌లో వివేకానంద రాక్ మెమోరియల్ కమిటీ

మహబూబాబాద్, ఫిబ్రవరి 11:— స్వామి వివేకానంద రాక్ మెమోరియల్‌కమిటీ మహబూబాబాద్ పట్టణసమితి బాపూజీ గ్రంథాలయంలో సమావేశమై కార్యనిర్వాహకసమితిని ఎన్నుకున్నారు.

అధ్యక్షులు: డాక్టర్ వి. గోపాలరావు, ఉపాధ్యక్షులు:శ్రీయుతులు కె. సాంబిరెడ్డి, ఎల్.షాపూర్, పి. రంగారావు , బి. ఎన్. గుప్త. కార్యదర్శి శ్రీ పి. హెచ్. పురుషోత్తం సంయుక్త కార్యదర్శులు:శ్రీయుతులు విలాస్‌రావ్: కె. వాసుదేవ్, వై. శివలింగం, కోశాధికారి శ్రీ అంబరీష. కన్వీనర్: శ్రీ పి. రామచంద్రమూర్తి.

సాంఘిక సంక్షేమ కార్యక్రమాలు

ప్రజలు సహకరించాలని ఉప్పల్ సభలో ముఖ్యమంత్రి విజ్ఞప్తి

హైదరాబాద్, ఫిబ్రవరి 12:—సాంఘిక సంక్షేమ కార్యక్రమాలు, విద్యాభివృద్ధి కార్యక్రమాలు అమలు జరపడంలో ప్రజలు తాము స్వచ్ఛందంగా పాల్గొని సహకరించాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నిన్న ఇక్కడనొక్కి చెప్పారు.

ఇక్కడకు 5మైళ్ల దూరంలోగల ఉప్పల్‌లో 62 వేల ఖర్చుతో నిర్మిస్తున్న బాపూజీ సేవా సదనానికి ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు.

జిల్లాపరిషత్ అధ్యక్షుడు శ్రీ ఎం.శోక్ రెడ్డి అధ్యక్షత వహించారు.

ప్రభుత్వం ప్రైవేటు సంస్థలకు గ్రాంట్లు రూపంలో సహాయం చేస్తున్నదనీ, విద్యాధికులు, సాంఘిక సేవా కార్యకర్తలూ ప్రజా సహకారాన్ని చేకూర్చాలనీ, ప్రజలు కూడా మంచి పనులు తలపెట్టినప్పుడు సహకరించడానికి సంసిద్ధులు కావాలనీ ఆయన అన్నారు.

సేవాసదనం చేస్తున్న మంచి పనిని ముఖ్యమంత్రి శ్లాఘించారు.

కౌనన సభ్యురాలు శ్రీమతి సుమిత్రాబాయ్ స్వాగతం చెప్పారు.

శ్రీశ్రీరాములు నివేదిక చదివారు. శ్రీమతి రాజమణిదేవి అభ్యందనలు తెలిపారు.

దగ్గుకు

Alembic గ్లైకోడిన్ టెర్పిన్ వసాకా



స్ప్రింగులులేని రథము...

దేవుళ్ల ఊరేగింపుకు మాత్రమే తగిన రథము-దైవ వాహనము!

ఇది దేవాలయ రథం - మంచి చేవగల కలపతోను - ఇనుప ముక్కలతోను - చేయబడిన ఈ రథంలో దేవుళ్ళకు ఏడాది కొకసారి ఊరేగింపు ఉత్సవం జరుగుతుంది - ఈ రథాన్ని భక్తకోటి 24 గంటలలో ఒక మైలు లాగుతుంటారు. ముక్కోణాకారంలోవున్న కొయ్యముక్కలను చక్రంక్రింద పెడుతూ - రథాన్ని నడుపుతుంటారు ఇది ఒక మ్యూజియంలో దాచిఉంచవలసికారు - అయినా రోడ్డుమీద నడుస్తుంది. అది పవిత్రమైనది. ఈ రథానికి యింజనులేదు - క్లచెస్‌లేవు - బ్యాటరిలేదు - గ్యాసోలైన్‌లేదు - స్ప్రింగులులేవు!

ఈనాటి కారు చూడండి - దానిలో మీరు దూర ప్రదేశాలకు ప్రయాణం చేయవలసివస్తుంది - కాలానుగుణంగా పనిచేయవలసిన కారు - వందలాది మైళ్లు రోజుకు - రోడ్లమీద, రప్పలమీద - ప్రయాణం చేయవలసివుంది - ఇది మనుష్యులకు అవసరమైనకారు - దీనికి స్ప్రింగులు అవసరం - అంటే కెనరా స్ప్రింగులే అనుకోండి - ఎందుకంటే కెనరా స్ప్రింగులు అమర్చినప్పుడే కారు హాయిగాను, భద్రంగాను, నమ్మకంగాను నడుస్తుంది. అందువల్లనే పట్టుదలగల కారు యజమానులు ధీమాగా ప్రయాణం చేయడానికి కెనరా స్ప్రింగులనే కోరుతారు.

CANARA SPRINGS



కెనరా వర్కుషాప్స్ లిమిటెడ్
ఫ్యాక్టరీలు: మెంగుళూరు, నాగపూరు.

Regd. No. A-4 ఉదయం THE LARGEST CIRCULATED TELUGU DAILY VIJAYAWADA. ANDHRA PRABHA.

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA & CHITTOOR

మెహర్ క్లాత్ షాప్
ఏలూరు రోడ్డు :: విజయవాడ-2
పండగలకు, వివాహాది శుభకార్యాలకు అందమయిన రంగురంగుల పట్టుచీరలు నాణ్యమయిన అన్నిరకాల వస్త్రాలు దొరికే షాపు.
మా షో రూమ్‌ను ఒకసారి దయచేయండి.
ప్రొ॥ మాజేటి మోహనరావు అండ్ కంపెనీ.

ఆచార్యభావే 'చైనావాచకం'

అమృతసర్, ఫిబ్రవరి 14:— చైనా భాషను నేర్చుకుంటున్న సర్వోదయ నాయకుడు ఆచార్య వినోబాభావే ఇప్పుడు ప్రజల ఉపయోగానికి 'చైనా వాచకాన్ని' సులభ హిందీలో రచిస్తున్నారు. ఈవాచకంలో 5వేల మాటలువుంటాయి. అందులో 450 మాటలను అప్పుడే ఆయన ఎన్నుకొన్నారు. ఈవాచకాన్ని 1964 ఫిబ్రవరిలో విశ్వశాంతి నికేతన్ ప్రకటిస్తుంది.

సంపుటి: 28 సంచిక: 44 ★ విజయవాడ 15-2-1963 శుక్రవారం ★ 6 పేజీలు వెల: 7 నయాపైసలు

భారీవిద్యుత్పరికరాలఫ్యాక్టరీ నిర్మాణం నిర్ణీతకాలంలో పూర్తికావాలి

కేంద్ర మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యంతో జరిపిన చర్చలలో రాష్ట్ర ప్రభుత్వం స్పష్టీకరణ

పారిశ్రామికంగా ఆంధ్రను అభివృద్ధిపరచవలసిన ఆవశ్యకత కలదని వివరణ

చర్చలు అనుకూలంగా వున్నట్లు ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి వెల్లడి

హైదరాబాద్, ఫిబ్రవరి 14:— దక్షిణాదిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పారిశ్రామికంగా ఎంతో వెనుకబడి ఉన్నదని, ఆ లోపాన్ని తొలగించి రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధిపరచడానికిగాను అనుకున్న ప్రకారం నిర్ణయించుకున్న వ్యవధిలో భారీ విద్యుత్పరికరాల ప్రాజెక్టు నిర్మాణం పూర్తిచేయవలసిన ఆవశ్యకత కలదని కేంద్ర భారీపరిశ్రమలమంత్రి శ్రీ సి సుబ్రహ్మణ్యానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రభుత్వం గట్టిగా నచ్చచెప్పినట్లు తెలుస్తున్నది.

మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యంతో నేడిక్కడ గ్రీన్‌ల్యాండ్‌లో ఉన్నత స్థాయిలో జరిగిన సమావేశంలో భారీ విద్యుత్పరికరాల ప్రాజెక్టు నిర్మాణంలో కలుగుతున్న జాగు మూలంగా ప్రజలలో ఏర్పడిన అసంతృప్తిని గురించి రాష్ట్ర ప్రభుత్వం పునరుద్ఘాటించింది.

ఎక్కువ మెగావాట్ల శక్తిగల టర్బైన్లను ఉత్పత్తి చేయడానికి వీలుగా ప్రాజెక్టు నివేదికను కేంద్రం సవరించినట్లు తెలియరావడం హర్షనీయమే అయినప్పటికీ, ఫ్యాక్టరీనిర్మాణంలో ఇక ఎట్టి జాగు ఉండరాదని, రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర మంత్రిని గట్టిగా కోరినట్లు తెలుస్తున్నది. అంతేకాక కేంద్ర ప్రభుత్వం నిర్వహించే పరిశ్రమలను ఆంధ్రప్రదేశ్‌కుకేటాయించడంలో చాలా మందగొడితనం ఉన్నట్లు గత అనుభవం వల్ల నున్నప్పటికీనని, కనుక ఇప్పుడు కూడా ఈ ప్రాజెక్టు విషయంలో ప్రజలు మిక్కిలి ఆందోళన చెందుతున్నారని రాష్ట్ర ప్రభుత్వం మంత్రికి వివరించినట్లు పరిశీలకులు భావిస్తున్నారు.

మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం రాష్ట్ర ముఖ్యమంత్రితో సుమారు ఒక గంటసేపు సమావేశం జరిపారు. చర్చల ధోరణిని తెలుసుకోవాలనే కుతూహలంతో పత్రికా విలేఖరులు గుమికూడడం చూచి శ్రీ సుబ్రహ్మణ్యం, పత్రికా విలేఖరులను తాను రేపు మధ్యాహ్నం కలుసుకుంటాననీ, ప్రస్తుతం ఏమీ చెప్పజాలననీ తెలియజేశారు.

ఏమైనప్పటికీ ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి వ్యక్తపరచిన ఆశాభావాన్నిబట్టి, చర్చలు చాలా అనుకూలంగా ఉన్న సూచనలు కనుపిస్తున్నాయి.

"భారీ విద్యుత్పరికరాల ప్రాజెక్టు విషయంలో ఇబ్బంది ఏమీ లేదు. మరి అలాంటప్పుడు అదెక్కడికి పోతుంది?" — అన్నారు ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి.

కేంద్ర భారీ పరిశ్రమల మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యంతో చర్చలకు హాజరైన వారిలో ముఖ్యమంత్రి శ్రీ ఎన్. సంజీవరెడ్డి, ఇరిగేషన్ మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి, పరిశ్రమల మంత్రి డాక్టర్ ఎం. ఎన్. లక్ష్మీ నరసయ్య, భారీ విద్యుత్పరికరాల వ్యవహారాల అధ్యక్షులు శ్రీ కె. బి. మాథుర్, పరిపాలనాధికారి శ్రీ డి. ఆర్. కోహ్లీ, ఆంధ్రప్రదేశ్ పరిశ్రమల, వాణిజ్య శాఖ కార్యదర్శి శ్రీ సయ్యద్, పరిశ్రమల డైరెక్టర్ శ్రీ బి. ఎ. ఓట్స్, పబ్లిక్‌వర్క్సుశాఖ కార్యదర్శి శ్రీ ఎల్. వెంకటకృష్ణ అయ్యర్, డిప్యూటీ కార్యదర్శి శ్రీ ఎన్. కె. సేథ్‌లు ఉన్నారు.

రాష్ట్ర రాజధానిలో రెండురోజులపాటు పర్యటించే నిమిత్తం కేంద్ర భారీ పరిశ్రమల మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం, భారీ విద్యుత్పరికరాల వ్యవహారాల అధ్యక్షులు శ్రీ కె. బి. మాథుర్‌తోపాటు ప్రత్యేక విమానంలో ఢిల్లీ నుంచి నేడిక్కడికి విచ్చేశారు.

పరిశ్రమల మంత్రి డాక్టర్ ఎం. ఎన్. లక్ష్మీనరసయ్య, ఇరిగేషన్ మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి, రాష్ట్ర ప్రభుత్వాధికారులు విమానాశ్రయం వద్ద శ్రీ సుబ్రహ్మణ్యానికి స్వాగతంచ్చారు.

ప్రాగాటూల్స్ కార్పొరేషన్ డైరెక్టర్ల బోర్డువారు కేంద్ర మంత్రికి మధ్యాహ్నం విందు భోజనం ఏర్పాటు చేశారు.

శ్రీ సుబ్రహ్మణ్యం రేపు రామచంద్రపురం వెళ్ళి అక్కడ భారీ విద్యుత్పరికరాల ప్రాజెక్టు పని ఎలా అభివృద్ధి గాంచుతున్నదీ పరిశీలిస్తారు.

గ్రీస్ రాజదంపతుల భారతపర్యటన సమాప్తి

బాంగ్‌కాక్‌కు పయనం

కలకత్తా, ఫిబ్రవరి 14:— గ్రీసురాజు పాల్, రాణి ఫ్రెడరికా, రాకుమార్తె రాకుమారి ఐరీనీలు భారతదేశంలో 12 రోజులపాటు పర్యటించిన అనంతరం నేడు తమ స్వంత సిబ్బందితోసహా ఇక్కడినుండి విమానంలో బయలుదేరి బాంగ్‌కాక్ వెళ్ళారు.

కయిరోనుంచి నిన్న యిక్కడకు వచ్చిన గ్రీక్ దేశీయ వ్యవహారాలమంత్రి శ్రీ జార్జి [illegible] కూడా రాజబృందంతో కలిసి వెళ్ళారు.

గ్రీస్ రాజదంపతులు దండం విమానాశ్రయానికి వెడుతూ, త్రోవలో ఉత్తర కలకత్తాలో జోరాసంకో వద్ద ప్రసిద్ధ కవి రవీంద్రనాథటాగోర్ నివాస భవనాన్ని సందర్శించారు. వారివెంట రాష్ట్ర గవర్నరు కుమారి పద్మజానాయుడు కూడ ఉన్నారు. రవీంద్రభారతి వైస్‌ఛాన్సలర్ శ్రీ హెచ్. బెనర్జీ వారికి స్వాగతం యిచ్చారు. విశ్వవిద్యాలయ విద్యార్థి బాలికలు గ్రీస్ రాజదంపతులను పుష్పమాలాలంకృతులను కావించి శంఖనాదాలతో స్వాగతం పలికారు.

రవీంద్రకవి నివసించి పరమపదించిన గదిలో గ్రీస్ రాజదంపతులు, గౌరవపురస్సరంగా పుష్పమాలలను ఉంచారు. తరవాత వారు, రవీంద్రుడు చిత్రించిన చిత్రరువులను తిలకించారు.

తరవాత రవీంద్రభారతి విద్యార్థులు, రవీంద్రుని నాటకం 'శ్యామ' లోని ఒక దృశ్యాన్ని ప్రదర్శించారు.

టాగోర్ రచించిన గ్రంథాలను కొన్నింటిని రాజదంపతులకు బహూకరించడం జరిగింది.

"ప్రాగా కార్పొరేషన్ కృషి నిరాశాజనకం"

నిర్ణయాలు అమలు జరపడం అరుదైపోతున్నదని శ్రీ సుబ్రహ్మణ్యం వెల్లడి

హైదరాబాద్, ఫిబ్రవరి 14:— పదిహేడు సంవత్సరాలక్రితం నెలకొల్పబడిన ప్రాగా యంత్రపరికరాల ఉత్పత్తి కార్పొరేషన్, యింతవరకు ఆధునిక పరిశ్రమగా రూపొందలేదని, ఏవిధమైన ఎదుగూబొదుగూలేకుండా అది ఎక్కడ వున్నావే గొంగళీ అంటే వేసినచోటనే ఉన్నాననన్నట్లున్నదని, నేడిచ్చట ప్రాగా యంత్రపరికరాల కార్పొరేషను కార్మికులసమావేశంలో ప్రసంగిస్తూ కేంద్రమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం తీవ్రంగా విమర్శించారు.

ఇక్కడియంత్రాలు, యంత్రభాగాలు 'ఆటవిక కాలానికి చెందినవి కాకపోయినప్పటికీ' పురాతనమైనవని ఆయన అన్నారు. పారిశ్రామికాభివృద్ధికి యంత్ర పరికరాలు, యంత్రాలు తల్లుల వంటివని, వీటిని ఆవిధంగా రూపొందించడంలో ప్రాగా కార్పొరేషన్ సాధించిన ప్రగతి చాల ఆశాభంగంగా వున్నదని ఆయన తన విచారాన్ని ప్రకటించారు.

అయితే ప్రాగానుగురించి తనకు ఆఫీసు కాగితాల ద్వారానే తెలుసునని, దాని సమస్యలు, అవసరాలు, శక్తిసామర్థ్యాల గురించి ఆఫీసు కాగితాల ద్వారా తనకు చాలతక్కువ తెలియ వచ్చినదని ఆయన పేర్కొన్నారు.

ప్రాగా కార్పొరేషన్‌కు సంబంధించిన నిర్ణయాలు చాల ఆలస్యంగా తీసుకోబడుతున్నవని ఈ నిర్ణయాలుసైతం అమలుజరపడం చాల అరుదైపోతున్నదని ఆయన వెల్లడించారు. తాను నిర్ణయాలను త్వరత్వరగా అమలుపెట్టడానికి ప్రయత్నించగలనని సభ్యుల హర్షధ్వానాలమధ్య ఆయన కార్మికులకు వాగ్దానం చేశారు.

మేనేజిమెంటుకు, కార్మికులకు మధ్య సుహృద్భావ పూర్వకమైన వాతావరణం, సత్సంబంధాలు ఏర్పడడం అత్యంతప్రధానమని, ఒక యంత్రం ఎంత ఉత్పత్తి చేయాలో, ఒక మనిషి ఎంత పనిచేయాలో తాను నిర్దేశించి ఈ మేరకు పట్టుదలగా కృషి జరిగేటట్లు చూడగలనని, అప్పుడే వాస్తవికంగా అభ్యుదయాన్ని సాధించగలమని ఆయన తెలియచేశారు.

యాజమాన్యానికి, కార్మికులకు మధ్య సత్సంబంధాలు అవసరమని, అంతేకాక మంచి జీతాలు, ఉత్తమ శిక్షణ మరింత ముఖ్యమని ఆయన అన్నారు.

నాయకునిగా తనకు కార్మికులసమస్యలుతెలుసునని, కనుక కార్మికుల న్యాయసమ్మతమైన న్యాయబద్ధమైన వాంఛలను అమలుపరచడానికి తన నెవ్వరూ వత్తిడిపెట్ట నవసరంలేదని, కార్మికుల యోగక్షేమాలకై తాను తన ప్రయత్నాలు కొనసాగిస్తూనే వుంటానని ఆయన వాగ్దానం చేశారు.

ప్రాగా కార్పొరేషన్ కేంద్ర ప్రభుత్వ రంగంలో వున్నప్పటికీ, దానికి రాష్ట్రప్రభుత్వ సానుభూతి, సహాయం, సలహా అవసరమని, ప్రాగా కార్పొరేషన్ విస్తరణ తాబేటినడకగా సాగుతున్నదని ఫిర్యాదుచేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి సహకారంపై ప్రాగా ఆధునికపారిశ్రామిక సంస్థగారూపొందగలదనిఆయనఅన్నారు.

ఇండియాలో విదేశ సైనికస్థావరాల ప్రసక్తి లేనేలేదు

ప్రధాని నెహ్రూ స్పష్టీకరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14:— భారత భూభాగంపై విదేశ సైనిక స్థావరాలను నెలకొల్పడానికి అవకాశమిచ్చే ఎట్టి ప్రతిపాదనను భారత ప్రభుత్వం అంగీకరించలేదని, నేడిచ్చట తనను కలుసుకొన్న కమ్యూనిస్టు పార్టీ ప్రతినిధి వర్గానికి ప్రధాని నెహ్రూ స్పష్టీకరించారు.

ఇట్టి ఏర్పాటును సూచించే ప్రతిపాదన ఏదీ వున్నట్లు వెలువడిన వార్త పూర్తిగా సత్యదూరమని ఆయన తెలియజేశారు.

ప్రధాని నెహ్రూను సందర్శించిన ప్రతినిధి వర్గానికి శ్రీ ఎస్. ఏ. డాంగే నాయకత్వం వహించారు. ప్రతినిధివర్గంలో శ్రీ ఎ. కె. గోపాలన్, శ్రీ భూపేశ్‌గుప్త, శ్రీ యోగేంద్రశర్మ, శ్రీమతి రేణూచక్రవర్తి వున్నారు.

చైనా అణ్వస్త్ర పరీక్ష జరుపలేదు

విదేశాంగశాఖ ప్రతినిధి వెల్లడి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14:— ఇటీవల చైనీస్ అణ్వస్త్రం ప్రేల్చినట్లు భూకంప పరిశోధనాలయాలలో రికార్డు కాలేదని విదేశాంగశాఖ ప్రతినిధి ఒకరు నిన్న వెల్లడించారు.

సింకియాంగ్ ఎడారిలో తమ తొలి అణ్వస్త్రం చైనీస్ ప్రేల్చినట్లు గాంగ్‌టాక్‌నుంచి ఒక వార్త వచ్చింది. ఉత్తరబెంగాలు సిక్కిం, భూటాన్‌లలో సదుపాయాలు నిమిషంపాటు జనవరి 11 వ తేదీ భూమి కంపించినట్లు ఆవార్త తెలుపుతున్నది.

భూకంపాలలో యంత్రాలన్నీ ఏమీ రికార్డు కాలేదని విదేశాంగశాఖ ప్రతినిధి అన్నారు. కేంద్ర భూకంప పరిశోధనాలయాల డైరెక్టర్ జనరల్ శ్రీ పి. ఆర్. కృష్ణారావు ధృవపరిచారు. అమెరికా, బ్రిటన్ అణుశక్తి అధికారులు కూడా ఈవార్తల నిజం ధృవపరచలేదు.

మైసూరు, ఫిబ్రవరి 14:— మైసూరులో ఆడపోలీసుల తొలిజట్టు 33 మంది నేడు పోలీసు కళాశాలలో శిక్షణను పూర్తిచేసుకొని సర్టిఫికేట్లు పొందారు.

ఈ నెల 14తో 42 సంవత్సరాలు నిండి 43 ప్రారంభమౌతున్న అఖిలభారత కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ దామోదరం సంజీవయ్య, కేంద్ర రక్షణ ఉత్పత్తిశాఖామంత్రి శ్రీ కె. రఘురామయ్య, శ్రీ జి. సి కొండయ్య, శ్రీ కాకాని వెంకటరత్నంగార్లు ఇటీవల తెనాలిలో జరిగిన బహిరంగసభ వేదికపై ఆసీనులై వున్నారు

టిబెట్ నిర్వాసుల ప్రవేశంపై తనిఖీ

అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకూ, కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చినట్లు వార్త

గాంగ్‌టాక్, ఫిబ్రవరి 14:— భారతదేశంలోనికి టిబెట్‌నుంచి వచ్చే నిర్వాసుల విషయమై పూర్తిగా దర్యాప్తుచేసి, తనిఖీచేయనిదే వారికి ప్రవేశాన్ని అనుమతించరాదని అన్ని రాష్ట్రప్రభుత్వాలకూ, కేంద్రప్రభుత్వం సూచనలను ఇచ్చినట్లు ఇక్కడ నమ్మకంగా తెలిసింది.

చాలామంది టిబెట్ పౌరులలో చైనా ఏజంట్లు వుంటున్నారని వచ్చిన ఫిర్యాదులను అనుసరించి ఈ నిర్ణయం తీసుకున్నారు.

గత దశాబ్దంగా చైనీయులు టిబెట్ పౌరులకు డబ్బుఆశచూపించి అనేకమందిని తమ ఏజంట్లుగా తయారు చేస్తున్నారని ఒక టిబెట్ నాయకుడు అన్నారు.

అత్యవసర పరిస్థితి వల్ల అనేక రాష్ట్రాలలోని టిబెట్ పౌరులపై సెక్యూరిటీ నిబంధనలు కట్టుదిట్టం చేయబడ్డాయి. భారతదేశంలో ప్రవేశించేవారికిముంది టిబెట్ పౌరులకు గూఢచారి చర్యలలో చైనావారు శిక్షణ ఇచ్చారు.

సిక్కిం ప్రభుత్వం టిబెట్ సరిహద్దులను మూసివేసింది. అందుచేత ఇప్పుడు టిబెట్ నిర్వాసులు భూటాన్, నేపాలుమీదుగా మనదేశానికి వస్తున్నారు.

టిబెట్ పౌరుల తనిఖీకై అనేక రాష్ట్రాలు తమ సరిహద్దులలో ఎక్కువ గస్తీకేంద్రాలను ఏర్పాటు చేశాయి.

పశ్చిమబెంగాల్ సరిహద్దులో అదనంగా గస్తీ స్థావరాలు

ఏర్పాటుకు రాష్ట్రప్రభుత్వనిర్ణయం

డార్జిలింగ్, ఫిబ్రవరి 14:— సిక్కిం, భూటాన్, నేపాల్‌లను ఆనుకుని ఉన్న పశ్చిమబెంగాల్ సరిహద్దులలో, యుద్ధతంత్రరీత్యా కీలకమైన సరిహద్దు ప్రాంతాలయందు విదేశీయుల ప్రవేశాన్ని, రాకపోకలను అరికట్టే నిమిత్తమున్ను, అవాంఛనీయులైన దొరలు రాష్ట్రంలో అక్రమంగా ప్రవేశించకుండా చేసే నిమిత్తమున్ను, సరిహద్దులలో అదనంగా అనేక గస్తీ స్థావరాలను నెలకొల్పాలని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం నిర్ణయించుకున్నట్లు నిన్న ఇక్కడ అధికారవర్గాల ద్వారా తెలియవచ్చింది.

ఇటీవల అమలుపరచబడిన ఒక ఉత్తర్వు ప్రకారం డార్జిలింగ్ జిల్లాను 'నిషిద్ధప్రాంతం'గా ప్రకటించడం జరిగింది.

డార్జిలింగ్ డిప్యూటీ కమిషనర్ శ్రీ బి. సి. ముఖర్జీ, కలకత్తాలోని అధికారులతో సంభాషణలు జరిపిన అనంతరం నిన్న ఇక్కడికి తిరిగి వచ్చారు. యాత్రికుల రద్దీవలన జిల్లాకు ఎట్టి నష్టం వాటిల్లకుండా చూడడానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోగలదని ఆయన తెలియజేశారు.

ఎం. బి. బి. ఎస్. కోర్సులు 4½ ఏండ్లకు తగ్గింపు

రాష్ట్రాలకు మెడికల్ కౌన్సిల్ సర్క్యులర్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14:— ఎం. బి. బి. ఎస్. కోర్సులను సంక్షిప్తపరచడానికి, కళాశాలలో ఎక్కువ మందిని చేర్చుకోవడానికి, అనుబంధ శిక్షణలనిర్వహించడానికిఅవసరమైన సూచనలతో ఒక సర్క్యులర్‌ను ఇండియన్ మెడికల్ కౌన్సిల్ విశ్వ విద్యాలయాలకు, రాష్ట్రాలలో వైద్య విద్యా కళాశాలలకు పంపించింది.

దేశంలో డాక్టర్ల కొరత తీర్చడానికి, వైద్య శాఖలో ఎక్కువమంది డాక్టర్లను చేర్చుకొనడానికి ఈ చర్య తలపెట్టబడినట్లు మెడికల్ కౌన్సిల్ కార్యదర్శి శ్రీ పురీ తెలియజేశారు.

యం. బి. బి. యస్. కోర్సు నాలుగున్నర సంవత్సరాలకు తగ్గించబడి యున్నప్పటికీ ఇంటర్న్‌షిప్ [illegible] బదులుగా, నిర్బంధ హౌస్ షిప్ ప్రవేశపెట్టబడుతుంది.

దీనిప్రకారం ఆస్పత్రులలో వైద్యవిద్యార్థులను బోధించడానికి, పట్టణాలలోని జిల్లాలలోని ఆస్పత్రులలో వైద్యసేవ చేయడానికి యువ వైద్యులకు అవకాశం లభిస్తుంది.

పూర్తిగా అభివృద్ధిపొందిన వైద్య కళాశాలలో 200మంది విద్యార్థులు వార్షికంగా చేర్చుకోబడతారు. ఇట్టి విస్తరణ కార్యక్రమాలకు అవసరమైన ధనం రాష్ట్రప్రభుత్వాలకు కేంద్రం అందజేస్తుంది.

పరీక్షలలో ఫెయిలయిన విద్యార్థులకు ఏటా నాలుగు సార్లు అనుబంధ పరీక్షలు ప్రవేశపెట్టబడతాయి.

నాలుగున్నర ఏండ్ల తరువాత ఏడాది వైద్యసేవ చేసినవారికి రిజిస్ట్రేషన్ యివ్వబడుతుంది. రిజిస్ట్రేషన్ వున్నా లేకపోయినా, సైన్యంలో పట్టభద్రులు సరాసరి చేరవచ్చును.

బ్రిటిష్ లేబర్‌పార్టీ నాయకుడుగా హెరాల్డ్ విల్సన్‌ఎన్నిక

లండన్, ఫిబ్రవరి 14:— బ్రిటిష్ లేబర్ పార్టీ నూతన నాయకుడుగా స్వర్గీయ గెయిట్‌స్కెల్ స్థానే శ్రీ హెరాల్డ్ విల్సన్ నేటిరాత్రి ఎన్నికైనారు.

రహస్య బ్యాలెట్‌ద్వారా జరిగిన ఎన్నికలో లేబర్‌పార్టీ డిప్యూటీ నాయకుడైన శ్రీ జార్జి బ్రౌన్‌ను 144 వోట్లతో శ్రీ విల్సన్ ఓడించారు. జార్జిబ్రౌనుకు 103 వోట్లు వచ్చినవి.

సిరియా-ఇరాక్ సమాఖ్యకు అవకాశాలు

డమాస్కస్, ఫిబ్రవరి 14:— సిరియా—ఇరాక్‌లను సమాఖ్యగా రూపొందించడానికి ఇప్పుడు మార్గం పూర్తిగా నిష్కంటక మయిందని సిరియా విదేశాంగ మంత్రి నేడు రేడియోలో ప్రసంగిస్తూ ప్రకటించారు.

క్రుశ్చేవ్‌తో సౌవన్నఫౌమా సమావేశం

మాస్కో, ఫిబ్రవరి 14:— సోవియట్ ప్రధాని శ్రీ క్రుశ్చేవ్ నేడిక్కడ క్రెమ్లిన్‌లో లావోస్ ప్రధాని ప్రిన్స్‌సౌవన్నఫౌమాను కలుసుకొన్నట్లు, సోవియట్ వార్తాసంస్థ టాస్ ప్రకటించింది.

ఏటా ఆరు సిమెంటు ఫ్యాక్టరీల నిర్మాణం

కేంద్రభారీ పరిశ్రమలశాఖ ఉపమంత్రి వివరణ

ఉజ్జయిని, ఫిబ్రవరి 14:— ప్రతి సంవత్సరం ఆరు సిమెంటుఫ్యాక్టరీలను నెలకొల్పడానికి కేంద్ర ప్రభుత్వంవద్ద కొన్ని పథకాలు కలవని, ఇందువల్ల రోజుకు ఆరు వందల టన్నుల సిమెంటు దేశంలో అదనంగా ఉత్పత్తి కాగలదని కేంద్ర భారీపరిశ్రమల ఉపమంత్రి శ్రీ ప్రకాశచంద్రసేఠీ ప్రకటించారు.

సిమెంటు ఉత్పత్తి సాలుకు కనీసం పదిలక్షల టన్నులకు ఈ నూతన పథకాల వల్ల పెరగగలదని విలేఖరులతో శ్రీ సేఠీ అన్నారు. చతుర్థ ప్రణాళిక ప్రారంభం నాటికి సిమెంటు కొరత యిబ్బందులు [illegible] ఆయన వివరించారు.

రాష్ట్రాల సిమెంటు కోటాలలో 25 శాతం కోత రక్షణావసరాల దృష్ట్యా జరిగిందని, ప్రస్తుతం ఈ అవసరాల వల్లనే ఏడాదికి పదిలక్షల టన్నుల సిమెంటుకు అక్కర వున్నదని శ్రీ సేఠీ వెల్లడించారు.

కొత్తగా ఏడుఫ్యాక్టరీల నిర్మాణానికి పాతవాటిని పదకొండింటిని విస్తృతం చేయడానికి జరుగవలసిన లాంఛనాలన్నీ లోగడనే పూర్తి అయినవని ఆయన చెప్పారు.

1965నాటికి అన్నీ పని ప్రారంభించ గలవట.

ఇటలీలో భూకంపం

రోం, ఫిబ్రవరి 14:— ఇక్కడికి తూర్పుగా సుమారు 6000 మైళ్ళ దూరంలో రెండు గంటలపాటు తీవ్రమైన భూకంపం సంభవించినట్లు ఉత్తర — మధ్య ఇటలీలు ఫెయింజా వద్దగల భూకంప పరిశోధనాలయంలో రికార్డు చేయబడిందని అన్సా వార్తాసంస్థ నిన్న తెలియజేసింది.

ఆగ్నేయ ఇటలీలో భూమి కంపించటంవల్ల ఒక చర్చి గోపురం పగుళ్ళు బారింది. ప్రజలు భయకంపితులై వీధులలోకి పరుగులు తీశారు. ఈ అలజడిలో క్రిందపడి అనేకమంది ప్రజలు స్వల్పంగా గాయపడ్డారని తెలుస్తున్నది. ఇలాగే అనేక పట్టణాలలో భూకంపం కలిగింది. ఆస్తి నష్టం ఎంతో యింకా తెలియలేదు.

కృష్ణానదీ జలాలలో మద్రాస్‌కువాటాసమస్య

మద్రాసులో రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులతో కేంద్ర మంత్రుల చర్చలు

మద్రాసు, ఫిబ్రవరి 14:— కేంద్ర ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి వ్యవహారాలశాఖామంత్రి శ్రీ హఫీజ్ మహమ్మద్ ఇబ్రహీమ్, స్టేట్‌మంత్రి శ్రీ ఓ. వి. అలగేశన్ నేడు ఇక్కడ మద్రాస్ మంత్రులతోను, అధికారులతోను కృష్ణా, గోదావరిజలాల పంపిణీకి సంబంధించిన విషయాల్పై చర్చలు జరిపారు.

సంభాషణలు దాదాపు ఒకగంటసేపుజరిగినవి.

సమావేశానంతరం శ్రీ ఓ. వి. అలగేశన్ పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ మద్రాస్ పట్టణానికి మంచినీటిని అందజేయవలసిన అవసరాన్ని గూర్చి మద్రాస్ ప్రతినిధులు పదేపదే నొక్కి నొక్కి చెప్పారని, మంచినీటి సరఫరాకు తక్కిన అన్ని విషయాలకంటె అధిక ప్రాధాన్యం ఇస్తూ ఆ విషయాన్ని శ్రద్ధతో పరిశీలించడానికి సమావేశంలో అంగీకరించబడిందని ఆయన అన్నారు.

కృష్ణా, గోదావరి జలాల పంపిణీ సందర్భంలో ప్రధానంగా పరిశీలించవలసిన మరికొన్ని అంశాలను కూడా మద్రాస్ ప్రతినిధులు సూచించారని, వాటిని కూడా దృష్టిలోకి తీసుకొనడానికి సమావేశంలో అంగీకరించబడిందని శ్రీ అలగేశన్ చెప్పారు.

నదీజలాల వివాదానికి సంబంధించిన అన్ని విషయాలపై కేంద్ర ప్రభుత్వ నిర్ణయం కొద్ది వారాలలో ప్రకటించబడుతుందని ఆయన అన్నారు.

కేంద్ర మంత్రులు ఉభయులు మహారాష్ట్ర, మైసూరు, ఆంధ్రప్రదేశ్ ప్రతినిధులతో ఇంతకు ముందే చర్చలు జరిపారు. త్వరలో వారు మధ్యప్రదేశ్, ఒరిస్సా రాష్ట్రాలకు కూడా వెళతారు.

నేటి సంభాషణలలో మద్రాస్ ప్రభుత్వం తరఫున ఆర్థికమంత్రి శ్రీ ఎస్. భక్తవత్సలం, పి. డబ్ల్యు.డి. మంత్రి శ్రీ వి. రామయ్యపాల్గొన్నారు. ఆర్థికశాఖ పి. డబ్ల్యు.డి.శాఖకార్యదర్శులు కూడా వారివెంట సంభాషణల్లో పాల్గొన్నారు.

కృష్ణాజలాలపై మద్రాసుకుగల హక్కును ఈ విషయంపై లోగడ దర్యాప్తు జరిపిన నిపుణుల సంఘాలన్నీ గుర్తించినవని మద్రాస్ ప్రతినిధులు నేటి సంభాషణల్లో గట్టిగా నొక్కి చెప్పినట్లు తెలుస్తున్నది.

కృష్ణా జలాలను వినియోగించుకొనడం ద్వారా మద్రాస్‌లోని కొన్ని ప్రాంతాలకు ప్రయోజనం చేకూర్చడానికి గాను కృష్ణా—పెన్నార్ ప్రాజెక్టుతో సహా గతంలో చేయబడిన అనేక ఇతర ప్రతిపాదనలు కూడా సమావేశంలో ప్రస్తావనకు వచ్చాయి.

కృష్ణాజలాలపై మద్రాస్‌ప్రభుత్వం ప్రకటిస్తున్న హక్కును ఖోస్లా కమిటీతోపాటు గుల్హాటీకమిషన్ కూడా గుర్తించిన దనే విషయాన్ని మద్రాస్ ప్రతినిధులు కేంద్రమంత్రుల దృష్టికి తెచ్చారు.

కృష్ణా— పెన్నారు – ప్రాజెక్టును అమలులోకి తెచ్చినట్లయితే మద్రాస్‌నగరానికి మంచినీటి సరఫరా సమస్య శాశ్వతంగా పరిష్కారంకాగలదని ఖోస్లా కమిటీ సిఫార్సు చేసిందని, వచ్చే 50 సంవత్సరాలలో మద్రాస్ జనాభా 50 లక్షలవరకు పెరిగిపోవచ్చు కనుక కేంద్రం ఈ విషయాన్ని శ్రద్ధతో పరిశీలించాలి వారు కోరారు.

నీటి ఎద్దడి ఫలితంగా మద్రాస్ నగరంలోను, పరిసర ప్రాంతాలలోను పరిశ్రమలఅభివృద్ధికి దెబ్బతగులుతున్నదని మద్రాస్ ప్రతినిధులు కేంద్రమంత్రులకు నచ్చచెప్పినట్లు తెలుస్తున్నది.

కృష్ణానదినుంచి గాక, ప్రత్యామ్నాయంగా కావేరినుంచి మద్రాసునగరానికి మంచినీటిని అందజేయాలంటే, అది ఎంతో వ్యయభరితం

(మిగతా 3 వ పేజీలో)

శ్రీ దాతార్ అంత్యక్రియలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14:— నిన్న సాయంకాలం హృద్రోగంవల్ల ఇక్కడ మరణించిన కేంద్ర ప్రభుత్వం హోంశాఖలో మంత్రి శ్రీ బల్వంత నగేశ్ దాతార్ భౌతిక కాయానికి యమునానది గట్టున వేదోక్తంగా నేటి మధ్యాహ్నం అంత్యక్రియలు జరిగాయి.

శ్రీ దాతార్ జ్యేష్ఠపుత్రుడు శ్రీ హనుమంతరావు కర్మాదికాలను నిర్వహించారు.

ఊరేగింపు

దాతార్ శవాన్ని సఫ్దర్‌జంగ్ రోడ్‌లోని ఆయన నివాసగృహంనుంచి ఊరేగిస్తూ, నిగంబోధ్‌ఘాట్‌కు తీసుకువచ్చారు. ఆయనభౌతికకాయాన్ని త్రివర్ణాలంకృతమయిన వస్త్రంతో కప్పి పూలమాలలతో నింపినసైనికమోటారు శకటంపై ఉంచి ఊరేగించారు. ఊరేగింపులో ఢిల్లీ సాయుధ పోలీసుదళం రహదారికి యిరువైపులా బారులుతీర్చి నిలబడి ఈ శకటం తమ ముందునుంచి వెడుతుండగా, ఆయుధాలు క్రిందకు దించి సైనికవందనం చేసింది.

నేటి ఉదయం రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్, ఉపరాష్ట్రపతి డాక్టర్ జకీర్‌హుస్సేన్, ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ, లోక్‌సభ స్పీకరు సర్దార్ హుకుంసింగ్, హోం మంత్రి శ్రీ లాల్ బహదూర్‌శాస్త్రి ప్రభృతులు శ్రీ దాతార్ నివాసానికి వచ్చి ఆయన భౌతిక కాయంపై పుష్పగుచ్ఛాలు వుంచారు.

కాంగ్రెసు పార్లమెంటరీపార్టీ, కమ్యూనిస్టు పార్టీ, ఢిల్లీ ప్రదేశ్ కాంగ్రెస్‌సంఘం మొదలైన సంస్థలు కూడా పుష్పగుచ్ఛాలు సమర్పించాయి.

శ్మశానవాటిక వరకు వెళ్ళినవారిలో కేంద్ర హోం మంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి, రైల్వే మంత్రి సర్దార్ స్వరణ్‌సింగ్, ఇంధనాలశాఖమంత్రి శ్రీ కె. డి. మాలవియా, విద్యామంత్రి డాక్టర్ శ్రీమాలి ప్రభృతులు అనేకులు వున్నారు.

ఢిల్లీలోని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, కోర్టులు, అన్నీ నేడు మూసివేశారు.

హైదరాబాద్‌లో కేంద్ర కార్యాలయాల మూసివేత

హైదరాబాద్, ఫిబ్రవరి 14:— నిన్న సాయంత్రం న్యూఢిల్లీలో మరణించిన కేంద్ర ప్రభుత్వం హోంశాఖలో మంత్రి శ్రీ దాతార్ గౌరవార్థం, రాజధానిలో గల కేంద్రప్రభుత్వ కార్యాలయాలన్నీ నేడు మూసివేశారు. రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాలపై పతాకాలను అవనతం చేశారు.

వెకో ఏకోవన టాబ్లెట్
మందులలో మెలిపెట్టడు. అన్ని మెడికల్ షాపులలో, కిరాణా కొట్లలో దొరుకును.
ఇండియన్ డ్రగ్ కంపెనీ, విజయవాడ-2

యూనివర్సల్ స్క్రూస్



ఆంధ్ర ప్రదేశ్‌కి సోల్ ఏజంట్లు :
మెసర్స్ మూర్తి ఇండస్ట్రియల్ ఎంటర్ ప్రైజెస్,
రంగయ్యప్పారావు వీధి, విజయవాడ—1.

శ్రీశుభకృత్‌నామ సంవత్సర
మాఘ బహుళ షష్ఠి
1963 ఫిబ్రవరి 15, శుక్రవారం
బహుళ షష్ఠి ఉ. 7—38
స్వాతి రా. 7—5
వర్జ్యం రా.1—19నుంచి 3—6 వరకు

నా హెచ్చరిక

శారీరకంగా మనలను దుర్బలులనుచేసే విషయాలెన్నో కడచిన వేయి సంవత్సరాలనుంచి మనలను వెంటాడుతున్నాయి. మనపై పాదము పెడ విహసించే ప్రతివాని కాలి క్రింద వానపాము వలె గిలగిల తన్నుకుంటూ ప్రాకులాడే దుర్గతి మనకు పట్టింది. కనుకనే సోదరులారా, మీ రక్త బాంధవులలో ఒకడనైన నేను,— మీతో జీవించి మీతో మరణించనున్న నేను—'మనకు బలం కావాలి, సదా మనకు బలమే కావాలి,' అని ఘోషిస్తున్నాను. —శ్రీ వివేకానంద.

ఆంధ్రప్రభ
1963 ఫిబ్రవరి 15, శుక్రవారం

ఉన్నత విద్యలకు ఋణ సౌకర్యం

ఉన్నత విద్యాభ్యాసం చెయ్యడానికి తగిన ఆర్థిక సౌకర్యం లేని విద్యార్థులకు ఋణాలిచ్చి తోడ్పడే ఉద్దేశ్యంతో భారత ప్రభుత్వం వచ్చే యేటి నుంచీ ఒక నూతన పథకాన్ని అమలు జరపబోతున్నది. రానున్న మూడు సంవత్సరాలలో సుమారు 70 వేల విద్యార్థులకు ఉపయోగపడగల ఈ స్కీముకు 9 కోట్ల రూపాయలవరకూ ఖర్చు అవుతుందని అంచనా.

తల్లిదండ్రుల ఆదాయం నెలకు రు. 500 మించని విద్యార్థులంతా ఈ ఋణ సౌకర్యం పొందడానికి అర్హులు. వారు అభ్యసించే ఉన్నత విద్యాస్థాయిని బట్టి సంవత్సరానికి రు.720 మొదలుకొని రు. 1500 వరకూ ఒక్కొక్క విద్యార్థికి అప్పు ఇవ్వబడుతుంది. ఇంజనీరింగు వంటి ఉన్నత విద్యాశిక్షణ పొందే వారికి మరో రు. 250 లు వరకూ కూడా ఈ ఋణ సౌకర్యం పెంచుతారు.

ఇవి వడ్డీలేని ఋణాలు. విద్యార్థి చదువు పూర్తిచేసుకుని ఉద్యోగం సంపాదించుకున్న ఒక సంవత్సరం తర్వాత నుంచీ నెలకింత అని నెల జీతంలోంచి ఈ అప్పు తీర్చుతూ రావలసివుంటుంది. అప్పు వాయిదాలు సక్రమంగా చెల్లించక బకాయిలు పెట్టితే మాత్రం వడ్డీ వసూలు చేస్తారు.

ఉపాధ్యాయ వృత్తిలో ప్రవేశించగోరే వారికి ఇందులో ప్రత్యేకించి మరొక వెసులుబాటు కల్పించారు. వీరు ఈ ఋణాన్ని తమ జీతంలోంచి తీర్చవలసిన పనిలేదు. సంవత్సరానికి పదో వంతు చొప్పున పదిసంవత్సరాలలో ఋణమంతా దానంతటదే తీరిపోయినట్లు ఎంచుకోబడుతుంది. విద్యార్థుల నెక్కువగా ఉపాధ్యాయ వృత్తికి ప్రోత్సహించే నిమిత్తం ఈ సదుపాయం కల్పించబడింది.

వచ్చే సంవత్సరం ఈ పథకం క్రింద సుమారుగా 18 వేల మందికి ఈ సౌకర్యం అందగలదట. నెలకు రు. 500 లలోపు ఆదాయం గలవారి పిల్లలందరికీ ఈ సదుపాయాన్ని కల్పించడం ఎంతైనా సముచితం. విద్యార్థుల జీతాలు, పుస్తకాలకే కాక, భోజన, వసతి సౌకర్యాలకు కూడా విపరీతపు ఖర్చులు అయిపోతున్న ఈ రోజుల్లో ఉన్నత విద్యచెప్పించవలసిన పిల్లలుగల తల్లిదండ్రులకిది ఒక వరప్రసాదమని చెప్పక తప్పదు.

యోగ్యతలను బట్టి, ఆర్థిక స్థితిని బట్టి విద్యార్థులకు కొందరికి ఉచిత విద్యార్థి వేతనాలను ఇచ్చే ఏర్పాటులు కూడా భారత ప్రభుత్వం చేసివుండక పోలేదు. కాని, అటువంటి విద్యార్థి వేతన సౌకర్యం చాలా కొలదిమందికి మాత్రమే లభిస్తుంది. తక్కిన విద్యార్థులంతా మరి ఏమీ కవలేని పై చదువు చదువుకునే అవకాశం లేనప్పుడు ఇక చదువు కట్టిపెట్టి అభివృద్ధిని అరికట్టుకోవలసిందేనా? అక్కరలేదు. ప్రభుత్వం ఇప్పుడు కొత్తగా కల్పించబోయే ఈ ఋణ సౌకర్యంతో వారు చక్కగా పై చదువులు చదువుకోవచ్చును.

విద్యార్థులు ఉద్యోగస్థులైన తరువాత ఈ ఋణం తీర్చవచ్చు ననడంవల్ల రెండు ప్రయోజనాలు కలిసివస్తాయి — ఉన్నత విద్యకు సహాయంపొంది ఉన్నతికి వచ్చిన విద్యార్థి చిన్న చిన్న వాయిదాలమీద శ్రమ లేకుండా క్రమంగా ఋణం తీర్చివేయడంతో మరొక విద్యార్థి ఉన్నత విద్యాభ్యాసానికి కూడా ఇలాగే తోడ్పడినవా డవుతున్నాడు. ఈ తీర్చబడిన ఋణమంతా తిరిగి ఆ ఋణనిధికే చేరి భవిష్యత్కాలంలో కూడా పేద విద్యార్థుల విద్యాభివృద్ధికెంతో సహాయపడుతూ వుంటుంది.

అయితే, ఇప్పుడు సమకూర్చబోతున్న నిధి దేశంలోని అర్హతగల విద్యార్థులందరికీ సరిపడినంతగా ఉన్నదా అనేది విచారించవలసి వున్నది. అలా సరిపడినంతగా ఈ నిధిని ఏర్పాటు చేయగలిగినప్పుడే మనం సగర్వంగా దీనినిగురించి చెప్పుకోడానికి వీలవుతుంది. అర్హులైన విద్యార్థులకీ ఋణాలు ఇవడంలో అక్రమాలేవీ జరగకుండా తగిన కట్టుదిట్టాలు చెయ్యడంకూడా అవసరం.

దేశంలో త్వరితగతిని ఉన్నత విద్యాభివృద్ధి దేశాభ్యుదయ సాధనకు అత్యంత వశ్యకం. ఉన్నత విద్యాభివృద్ధికి మొదటి నుంచీ తగిన పునాదులు వేసుకుంటూ సౌధనిర్మాణం చేయవలసిన వారిలో ముఖ్యులు ఉపాధ్యాయులు. అందుచే యోగ్యులైనవారిని ఈ ఉపాధ్యాయ వృత్తికి ఆకర్షించడానికై ప్రత్యేక శ్రద్ధచూపుతున్న ఈ పథకం నిమిత్తంగానైనా మన విద్యాలయాలు ఉత్తములైన ఉపాధ్యాయులతో అలరారి విద్యాసేవలో వన్నెకెక్కాలని ఆశిస్తున్నాము.

యోగ్యతను మన్నించ నేర్చుకున్నప్పుడే దేశం పునరుద్ధరించుకోగలుగుతుంది. కులమత విచక్షణలతో యోగ్యతను అణగద్రొక్కడం దేశానికే మహాపచారం. యోగ్యులకు విద్యార్థి వేతనాలివ్వడంలో పేదరికాన్ని ముఖ్య ప్రమాణంగా గ్రహించడానికి మైసూరు ప్రభుత్వం ఇటీవల ఎట్టకేలకు ఆమోదించినందుకు సంతోషిస్తున్నాము. సర్వత్రా ఇదేదృష్టి అవశ్యం అవలంబనీయం.

పానుగంటి కవి శత జయంతి

ఉన్నతస్థాయిలో జరపాలని ఆంధ్ర కళాపరిషత్తు అభ్యర్థన

కాకినాడ, ఫిబ్రవరి 14:— స్థానిక ఆంధ్ర కళాపరిషత్తు ఆధ్వర్యంలో ఆదివారం యిక్కడ సమావేశం జరిగింది.

స్థానిక పిఠాపురం వద్దలప్పి 1965 లో రానున్న పానుగంటి కవిశతజయంతిని అత్యుత్తమ స్థాయిలో జరుపవలెనని శ్రీ క. తారకం కోరారు.

గురజాడ అప్పారాయకవి, స్వర్గీయ రఘుపతి వెంకటరత్నం నాయుడు ప్రభృతుల శతజయంతుల స్థాయిలో రాష్ట్ర వ్యాప్తంగా ఆంధ్ర షేక్స్పియర్ స్వర్గీయ పానుగంటి లక్ష్మీనరసింహరావు శతజయంతి కూడా జరుపుటకు ప్రభుత్వం పూనుకొనేటట్లు చేయుటకు యావ జిల్లాలోవున్న శాసనసభ్యులను అభ్యర్థించాలని సభతీర్మానించింది.

చిరస్మరణీయమైన హిందూధాతవంతో, పానుగంటి శతజయంతి తమ ఆంధ్ర కళాపరిషత్తు జరుపుతుందని ప్రధాన కార్యదర్శి శ్రీ రమణశ్రీ ప్రకటించారు. (మ. వి)

హైదరాబాద్, ఫిబ్రవరి 14 :— వాసుదేవరావు హర్సూర్‌గారి కుమార్తె చి. సౌ. కమలకూ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ సి. శ్రీనివాసరావుగారి కుమారుడు చి. పాండురంగారావుకూ సికింద్రాబాదులో నిన్న అత్యంత వైభవంగా వివాహం జరిగింది.

కాంగ్రెస్ కార్యకర్తలకు మంత్రులకు సాన్నిహిత్యం

వాంఛనీయమని శ్రీ సంజీవయ్య హెచ్చరిక

అహమ్మదాబాద్, ఫిబ్రవరి 14:— కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలలోని మంత్రులు తమ పర్యటనలలో సాటి కాంగ్రెస్ కార్యకర్తలను హోదాచూపును దూరంగా ఉంచక, వారితో కలిసిమెలసి వ్యవహరించవలెనని కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ దామోదరం సంజీవయ్య విజ్ఞప్తిచేశారు.

నిన్న సాయంకాలం గుజరాత్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సమావేశంలో మాట్లాడుతూ శ్రీ సంజీవయ్య మంత్రులు తమను దూరంగా ఉంచుతున్నారని దేశంలో అనేకమంది కాంగ్రెస్ కార్యకర్తలు తమకు ఫిర్యాదు చేశారని వారికేమీ ప్రాముఖ్యం ఇవ్వడంలేదని చెప్పారని వివరించారు. ఇతర పార్టీల కార్యకర్తలను చూచినంత ఆప్యాయంగా కాంగ్రెస్ వారిని చూడడంలేదని మొత్తం మీద వినవచ్చే ఫిర్యాదని శ్రీ సంజీవయ్య వెల్లడించారు.

'ఇది వెంటనే సరిదిద్దుకోవలసిన విషయం. మంత్రుల గౌరవ హోదాలు కాంగ్రెసు సంఘాల, కార్యకర్తల గౌరవంపై ఆధారపడి వున్నాయని గ్రహించాలి' అని ఆయన నొక్కి వక్కాణించారు.

ఇది ఒక రాష్ట్రానికి సంబంధించిన ఫిర్యాదు కాదని, అన్ని ప్రాంతాలకు వర్తిస్తుందని అన్నారు.

గుజరాత్ ముఖ్యమంత్రి డాక్టర్ జీవరాజ్ మెహతా కాంగ్రెసు అధ్యక్షునికి వనంలో విందు చేశారు.

శ్రీ సంజీవయ్య హరిజన ఆశ్రమం, 'హృదయ కుంజ్', తిలకించారు. 'హృదయకుంజ్' లో మహాత్మా గాంధి నివసించేవారు.

ఆశ్రమ వాసులను ఉద్దేశించి ప్రసంగిస్తూ మహాత్మా గాంధి నైతిక మూల్యాలకు అత్యధిక ప్రాధాన్యత యిచ్చేవారని, ఆయన ఆశ్రమ వాసులుగా నైతికమూల్యాలను సమగ్రంగా గౌరవించాలని ఉద్బోధించారు.

కొచరబ్ ఆశ్రమంలో స్వామి వివేకానంద శతజయంతి సభకు హాజరయినారు.

వచ్చే ఎన్నికలకు అభ్యర్థుల ఎన్నిక

ప్రస్తుత అత్యాయిక పరిస్థితిలో చేసిన సేవలు, వహించిన పాత్రనుబట్టి భవిష్యత్తులో ఎన్నికలకు కాంగ్రెస్ అభ్యర్థులను ఎన్నిక చేయడం జరుగగలదని శ్రీ సంజీవయ్య వివరించారు.

లోగడ స్వాతంత్ర్యోద్యమంలో వారి ప్రాముఖ్యాన్నిబట్టి అభ్యర్థిత్వంయిచ్చినట్లుగా, ఇప్పుడు అత్యాయిక పరిస్థితిలో వారి కృషి ప్రాతిపదికగా అభ్యర్థిత్వం యివ్వబడుతుందని ఆయన ప్రకటించారు.

ప్రతిపక్షాలతో చేతులు కలపక తప్పని కాంగ్రెస్ అనుభవాలు

శ్రీ సంజీవయ్య వ్యాఖ్య

అహమ్మదాబాద్, ఫిబ్రవరి 14:— ప్రస్తుత అత్యాయిక పరిస్థితిలో ప్రతిపక్షాలతో అతి సన్నిహితంగా సహకరించి కృషి చేస్తున్న కాంగ్రెస్‌పార్టీ అనుభవాలు తమకు విచారం కలిగిస్తున్నవని కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సంజీవయ్యవివరించారు.

ఒకే వేదికపై కాంగ్రెస్‌తోపాటు నిలబడి ప్రతిపక్షాలు నిర్హేతుకంగా విపరీతంగా ప్రభుత్వ విధానాలను, నాయకులను విమర్శిస్తున్నవని ఆయన అన్నారు.

ఇతర పార్టీలను విమర్శించడంలో పద, భావ గౌరవాలు కాంగ్రెస్‌వారు పాటించాలని, అట్లని కువిమర్శలు, కింవదంతులు ఇతరులు వ్యాప్తి చేస్తుంటే మిన్నకుండరాదని శ్రీ సంజీవయ్య సూచించారు.

ఇతర పార్టీలు సభ ఏర్పాటుచేసిన గ్రామాలలో వెంటనే ఒకటి రెండు రోజులలో కాంగ్రెస్ కార్యకర్తలు సభలు జరిపి ప్రజలకు ప్రజాస్వామ్యం, సామ్యవాదం, తాటస్థ్యంగూర్చి వివరించాలని ఆయన కోరారు.

కింవదంతులను బట్టబయలుచేసి ఖండించే కరపత్రాలు, చిన్నపుస్తకాలు ప్రదేశ్ కాంగ్రెస్ సంఘాలు ప్రచురించాలని కూడా ఆయన సూచించారు.

మద్యనిషేధం

మద్యనిషేధ శాసనంలో ఎట్టి మార్పులు చేయదలచినా తుది నిర్ణయాధికారం కాంగ్రెస్ వర్కింగ్ కమిటీదేనని శ్రీ సంజీవయ్య విలేఖరులకు చెప్పారు.

మద్యనిషేధ చట్టంలో ఏ రాష్ట్రమూ తానై మార్పులు తీసుకొని రాజాలదని అఖిలభారత

తూర్పు అమెరికాలో 'ఫ్లూ' వ్యాప్తి

20 మంది మృతి

న్యూయార్క్, ఫిబ్రవరి 14 :— ఆసియా "ఫ్లూ" వ్యాధి తూర్పు అమెరికాలో విపరీతంగా వ్యాపించటంవల్ల కనీసం 20 మంది అయినా మరణించి ఉంటారని నిన్న ఆరోగ్య శాఖాధికారులు తెలియజేశారు.

విద్యార్థులు, ఉపాధ్యాయులు కూడా పాఠశాలలకు గైరుహాజరైనందున అనేక పాఠశాలలు మూసివేయవలసి వచ్చింది.

ఉత్తర కరోలినా ప్రాంతాన్ని 'అంటువ్యాధి ప్రాంతంగా' ప్రకటించారు. అక్కడ కనీసం ఇద్దరైనా మరణించి ఉంటారని, ఫ్లూలాంటి వ్యాధి వలన మరో ముగ్గురు మృతులైనారని తెలుస్తున్నది.

కొలంబియా, వాటర్‌బొరోలలో ఆస్పత్రులు రోగులతో క్రిక్కిరిసి ఉన్నాయి.

వాషింగ్టన్‌లో కూడా 'ఫ్లూ' వల్ల వయస్సు మళ్ళినవారు మరణించారు. అయితే, రాజధాని నగరంలో వ్యాధి ఉధృతంగా వ్యాపించలేదని ఆరోగ్య శాఖాధికారులు తెలియజేశారు.

విద్యార్థులు ఎక్కువగా స్కౌట్ ఉద్యమంలో చేరాలి

మంత్రి శ్రీ ఎం. ఆర్. అప్పారావు సలహా

హైదరాబాద్, ఫిబ్రవరి 14:— విద్యార్థులలో ఇప్పుడు పెరిగిపోతున్న క్రమశిక్షణా రాహిత్యాన్ని నిరోధించడానికి ఎక్కువ సంఖ్యలో బాలబాలికలు స్కౌట్లుగానూ, గైడ్లుగానూ చేరాలని, రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి శ్రీ ఎం. ఆర్. అప్పారావు నిన్న జడిమెట్లలో అన్నారు.

ఇక్కడకు దాపునగల జడిమెట్లలో ప్రథమ శ్రేణి స్కౌట్లు, గైడ్ల శిక్షణశిబిరం 'విజిటర్సుడే' ఉత్సవానికి ఆయన అధ్యక్షతవహిస్తూ 15 లక్షలమంది విద్యార్థులకూ ఒక లక్షమంది మాత్రమే స్కౌటు ఉద్యమంలో పాల్గొంటున్నారని చెప్పారు.

స్కౌట్ కమిషనర్ శ్రీ ఎస్. ఎం. హెచ్. వక్ఫ్ స్వాగతం చెప్పారు.

శ్రీ మల్లికార్జునుని ఉపవాస దీక్ష

మద్యనిషేధానికి సహాయపడాలని ప్రజలకు శ్రీ సాధు సుబ్రహ్మణ్యం విజ్ఞప్తి

విజయవాడ, ఫిబ్రవరి 13:— "గాంధీజీ మన జాతిని నైతికస్వతంత్రం చేయాలని మద్యనిషేధం కొరకు కృషిచేశాడు. మద్యనిషేధం జాతికి ప్రాణం వంటిది. అయినా మన ప్రభుత్వాలు సంపూర్ణ మద్యనిషేధం మాట అటు వుంచి, ప్రవేశపెట్టిన ప్రాంతాలలోకూడ మద్యనిషేధాన్ని చక్కగా అమలుజరుపుట లేదు. సారా లైసెన్సులు పూర్తిగా కల్లుకు లైసెన్సు మారాయి. ఆంధ్రప్రభుత్వానికి ఎన్నిసార్లు ఈ విషయమై నివేదించినా ఫలితం లేకపోయింది. మాటలేగాని చేతలలో కనబడుటలేదు. అందుచేత చివరిదశగా ప్రాయోపవేశమే శరణ్యమని భావించి మల్లికార్జునస్వామి గత 12 రోజులనుంచి నిరశన దీక్షపూనారు. ఆయన పరిస్థితి ప్రమాదకరంగా పరిణమిస్తోంది. దేశాన్ని రక్షణసమస్య ఎదుర్కొంటున్నప్పుడు జాతిని పటిష్ఠంచేయాలంటే మద్యపిశాచిని పారద్రోలుటకు మనం దీక్షపూనాలి, ఇదే గాంధీజీకి మనం అర్పించవలసిన జోహారు" అని నేటి ఉదయం కృష్ణానదీతీరాన గాంధీజీ అస్థికలు నిమజ్జనం చేసిన స్థలంలో జరిగిన సభలో సర్వోదయనాయకులు శ్రీ సాధు సుబ్రహ్మణ్యం ఉద్ఘాటించారు.

శ్రీ లవణం మాట్లాడుతూ గాంధీజీ ప్రతి సమస్యను నైతికదృష్టితో చూశారు. మద్యనిషేధం ఖాదీ, గ్రామ పరిశ్రమలు ఆర్థిక సాంఘిక రాజకీయ సమస్యలవిని నైతిక కొలబద్దతో కొలిచారు. అందుచేతనే 'సమానతలు స్థాపించబడ్డ సమాజంలోనే అహింసాయుత ప్రభుత్వం యేర్పడగలుగుతుంది'. అని తన కార్యక్రమాలన్నీ సమానత్వం స్థాపనకైపు మళ్ళించారన్నారు. అసమానతలు తగ్గించి సమానతలు సాధించుటకు సత్యాగ్రహాన్ని గాంధీజీ నైతిక సాధనంగా సమాజానికి సమర్పించారు. బర్ట్రాండ్ రస్సెల్ అన్నట్లు సత్యాగ్రహశక్తిమీదనే ప్రపంచ శాంతి భవిష్యత్తు ఆధారపడివుంది— అన్నారు.

శ్రీ చర్ల జనార్దనస్వామి గాంధీజీ రచనలు చదివి వినిపించారు. సభకుముందు సుమారు వందమంది నిర్మాణకార్యకర్తలు సర్వోదయపాత్ర కార్యాలయమునుండి కృష్ణానదీతీరంవరకు ఊరేగింపుగా వెళ్ళి అక్కడ కొంతసేపు సూత్రయజ్ఞం జరిపారు. ప్రార్థనకూడా జరుపబడింది.

గ్రీస్ రాజదంపతులచే బేలూరు మఠం సందర్శన

కలకత్తా, ఫిబ్రవరి 14 :— గ్రీస్‌రాజు పాల్, రాణి ఫ్రెడరికా, వారి బృందమూ నిన్న యిక్కడ రామకృష్ణమిషన్ ప్రధాన కార్యస్థానమైన బేలూరు మఠాన్ని సందర్శించారు.

గ్రీసు రాజదంపతులు నిన్న నగరానికి విచ్చేసిన సందర్భంలో ఏర్పాటుచేయబడిన సాధికార కార్యక్రమాలలో ఇది మొదటి అంశం. రాకుమారి ఐరేనీ కూడా వారివెంట ఉన్నది.

గ్రీస్ రాజదంపతులు వారి బృందము బేలూరు మఠంలోని వివిధ భవనాలను, ఆలయాన్ని, మాతృదేవి, స్వామి వివేకానంద ఆలయాలను వారు నివసించిన గృహాలను ప్రార్థనా మందిరాలను సందర్శించారు.

రామకృష్ణ పరమహంస ప్రధాన శిష్యుడు స్వామి వివేకానంద స్థాపించిన మఠం యిది.

భారతదేశంలోని వివిధ మతశిల్పాలను, క్రైస్తవ మత శిల్పాలనువదను సమన్వయపరచి స్వామి వివేకానంద స్వయంగా పథకంవేసి నిర్మించిన ఆలయాన్ని సందర్శించి గ్రీస్ రాజదంపతులు ఎంతో ముగ్ధులైనారు.

వివేకానందస్వామి జీవితం, ఉపదేశాలకు సంబంధించిన గ్రంథ సంపుటాలను రాజదంపతులకు బహూకరించడం జరిగింది.

తరువాత రాజదంపతులు తిరిగి రాజభవన్‌కు వెళ్ళారు.

రాజభవన్‌లో జరిగిన ఒక ప్రత్యేక సభలో చక్కని ఆకర్షణీయమైన ఒక లక్కపెట్టెను, మేలైన భారతీయ తేయాకుతో గ్రీస్ రాజదంపతులకు బహూకరించటం జరిగింది.

కొలంబోదేశాల ప్రతిపాదనలకు కృపలానీ వ్యతిరేకత

భారతప్రభుత్వ విధానంపై విమర్శ

బొంబాయి, ఫిబ్రవరి 14 :— భారత — చైనా సరిహద్దు వివాదంలో కొలంబో దేశాల ప్రతిపాదనలను భారతదేశం ఆమోదించడంపై ఆచార్య జె. బి. కృపలానీ నిన్న తన వ్యతిరేకతను ప్రకటించారు.

నిన్న యిక్కడ జరిగిన ఒక బహిరంగసభలో మాట్లాడుతూ, చైనాతో భారతప్రభుత్వం పదే పదే శాంతి సంప్రదింపులు జరుపుతూ వుండటం మూలంగా ప్రజలు ఉత్సాహం, భారతదేశానికి సహాయం చేయడానికి సిద్ధపడిన మిత్రదేశాలు ఉత్సాహం సన్నగిల్లుతున్నదనికూడా ఆయన అన్నారు.

ఈ బహిరంగసభ 'ఇండియన్స్ ఫర్ విక్టరీ' ఆధ్వర్యాన జరిగింది.

భారతప్రభుత్వం అస్థిరమైన విధానాలను కొనసాగిస్తున్నట్లయితే భారతప్రజలు దాన్ని దింపివేసి ముందుకు పోగలరనికూడా శ్రీ కృపలానీ హెచ్చరించారు.

జబల్‌పూర్ వద్ద రోడ్ ప్రమాదంలో ఒక స్త్రీ మృతి

జబల్‌పూర్, ఫిబ్రవరి 14 :— జబల్‌పూర్ మాండ్లా రోడ్‌మీద నిన్న జరిగిన బస్సుప్రమాదంలో ఒక స్త్రీ మరణించింది. 35 గురు ప్రయాణీకులతో వెడుతున్న బస్సు ఎదురుగా వచ్చే మరో బస్సుతో ఢీకొన్న కారణంగా జరిగిన ప్రమాదంలో పదిమందికి గాయాలు తగిలాయి.

యోగక్షేమ వీణ

వైద్య కళాశాలల్లో ఉత్తీర్ణులైనవారు తిరిగి ఉన్నత పరీక్షలకు వెడితే, అందులో నూటికి ఎనభైమంది తప్పడం ఎందుకో విచారించవలసిందిగా డా. ముదలియార్ విద్యాధికారులను హెచ్చరించడం సబబే.

పైగా అలా పరీక్ష తప్పినవారు విదేశాలకు వెడితే బాగా పైకి వస్తున్నారని కూడా ఆయనే అన్నారు.

బాగా ఆలోచించవలసిన అంశమే.

* * *

పరీక్షలను నికరంగా తెలివినో, చదువునో కొలిచే కొలబద్దలుగా భావించడమే అంతంత మాత్రం.

అందులో అత్యున్నత విద్యలో వాటి కంత ప్రాధాన్య మివ్వడం అర్థం లేదు.

పైకి వెళ్ళిన కొలది ఆ యా విద్యార్థుల వాకచక్యం, తెలివితేటలూ, పాండిత్య గరిమా ఏలాగూ జీవితంలో ఒరపురాయిపైనే వన్నె నిర్ణీతం కాబోతున్నది.

అలాంటప్పుడు అంతదాకా చదువుకొని, నెగ్గుకొని వచ్చినవారిని, ఏ పరీక్షలోనో మార్కులు రాలేదంటూ తప్పేట్టు చేయడంవల్ల సాధించే ప్రయోజన మేమిటో బోధపడదు.

నిజానికి ఈ పరీక్షలూ, వారి తర్వాతి పేరు ప్రతిష్ఠలకూ ఎప్పుడూ అంతగా పొంతనా లేకుండా పోతున్నది.

బాగా మార్కులు తెచ్చుకొన్నవారు, జనంలో పడిన తర్వాత, అతి పరిమితంగా పేరు తెచ్చుకోవచ్చును.

అక్కడ అంతగా రానివారు, ఇక్కడ బాగా రాణించవచ్చును.

దీనికి కారణం కేవలం అదృష్టమో, విధి విలాసమో, అదో ఇదోనని తప్పుకొన జూడడం వాస్తవాన్ని అంగీకరించక పోవడమే.

* * *

ఒక పాఠ్యభాగం ఆ విషయ పరిజ్ఞానాన్ని ఒక మోతాదులో తెలియజేస్తుంది.

అంతలో ఎంతో కొంత ఆకళింపుకు తెచ్చుకోవడం కోసమే అది ఉద్దిష్టం.

మరి ఆ భాగాలను బట్టీపెట్టి అందులో కిటుకులేవో కనిపెట్టి అవి మాత్రం నేర్చుకొనో కొందరు బాగా మార్కులు తెచ్చుకోవచ్చు.

మరొకటి ఆ పరీక్ష సరిగా రాస్తున్న సమయంలో అనేక మానసిక, దైహిక కారణాలవల్లనో, మరొకందువల్లనో కొందరు ఆ విషయం తెలిసినదే అయినా వ్రాయలేకపోవచ్చు.

కాబట్టి, ఆ ఒక్క పత్రం వ్రాసినంత మాత్రంతో వారు సర్వజ్ఞులూ—ఆ విషయంలో మాత్రమే—కానప్పుడు పూర్తిగా అజ్ఞులూ అనుకోవడంలో అర్థంలేదు.

అయిదారేళ్లు ఒక కళాశాలలో ఒక వైద్యశాస్త్రంవంటి భాగంలో చదువుకొని, నెగ్గినవారు కూడా నెగ్గినవారు, మరొక ఉన్నత పట్టంకోసం ప్రయత్నిస్తే అందుకు తగినంత కాలం పఠనం, ఏ ఉపన్యాసాలో వినడం, అందుపై వ్రాయడం—ఇవన్నీ జరిగిన తర్వాత కూడా వారిని పనికిరారు పొమ్మని పట్టం ఇవ్వకపోతే మరి అన్నాళ్ళూ జరిగినదంతా ఏమైనట్టు?

అందులో ఏమీ ప్రయోజనం అటవో, ఆమోపొందనే లేదనడం న్యాయమవుతుందా?

అంతదాకా వచ్చింతర్వాత వారికో పట్టమిచ్చి వారి పాండితీ శౌండీర్యాన్ని జీవితంలో రుజువు చేసుకొమ్మని వదలివేయవచ్చును గదా?

* * *

నిజానికి అత్యున్నత విద్యలకు వెళ్ళేవాళ్ళు తక్కువయిపోతున్నారు.

అందులోనూ సాంకేతిక శాఖల్లో మరీనూ. వైద్యకళాశాలలోనో, ఇంజినీరింగులోనో ప్రవేశించడమే ఒక గండం. అందులో నెగ్గుకొని రావడానికి వెనుక బలం చాలా ఉండాలి.

ఇలాంటప్పుడు ఇందులో అందరినీ విఫలులను చేసివేస్తూపోతే, మరి అంతదాకా వచ్చేవారి సంఖ్య మరింత క్రమక్రమంగా సన్నగిల్లక తప్పదు కదా!

ముఖ్యంగా కళాశాలలో కాక జీవితంలో ప్రాయోగికంగా సమర్థతను రుజువు చేసికొనవలసిన వైద్యాది శాస్త్రాలలో నిజానికి ఈ మార్కులకూ, పట్టాలకూ అతి ప్రాధాన్య మిచ్చి వారిని వేధించడం న్యాయం కాదు.

ఒక పాఠ్య భాగం చదివితే, అందులో ఒక నిర్ణీత సంఖ్యలో ఉపన్యాసాలు వింటే, ఒక నిర్ణీత కాల వ్యవధిలో వారిచ్చిన శిక్షణ ప్రాయోగికంగా పొందితే ఆ తర్వాత తప్పనిసరిగా వారిని ఉత్తీర్ణులను చేసి వదలాలి.

అలాంటిదేదో అవలంబిస్తే తప్ప లాభంలేదు.

* * *

ఏ సాహిత్యమో మరొకటో అయితే అదొక తీరు.

అందులో అయినా మహోజ్జ్వలంగా ఉత్తీర్ణులైనవారు, తర్వాత సాహిత్య ప్రపంచంలో మరుగుజ్జులుగా తయారవుతుండడం మనకు కొత్త కాదు.

అలాంటప్పుడు సాంకేతిక శాఖల్లో ఇలాంటిది ఉండకూడదు.

పూర్వమయితే ఆ విలాంటివి ఒక గురువు దగ్గర శుశ్రూషచేస్తూ, అటు గ్రంథ పఠనం, ఇటు ప్రయోగికంగా శిక్షణా రెండూ పొందుతూ ఒక స్థితిలో ఆయన అనుమతి పొంది బయటికి వచ్చి సొంతం ఏదో చేసుకునేవారు.

అందులోనే మరింతగా ఎదిగి, తమ జీవితంతో పాటు, తమ శాస్త్ర పాండిత్యాన్నీ, నైపుణ్యాన్నీ కూడా మరింత పదును పెట్టుకునేవారు.

అలా కాక కొందరు విఫలులైతే అయే వారు.

అంతే కాని, ఆ శాస్త్రం బోధించేవారే అన్నాళ్ళూ కొనసాగా నేర్పించి, ఆ తర్వాత నీవు పనికి రావడం అలవాటున్నట్టులేదు.

ఈనాడైనా ఇతర దేశాల్లో ఇంత అన్యాయంగా పరీక్షా విధు లుండవని తెలిసినవారు చెప్తారు.

ఇదేదో మారే దారి ఆలోచించడం అవసరమే.

—విశ్వం

లక్నో, ఫిబ్రవరి 13:— ఉత్తర ప్రదేశ్‌లో వరదల నిరోధక కార్యక్రమానికి గత మూడు సంవత్సరాలలో కోటిన్నర రూపాయలకు పైగా ఖర్చు పెట్టబడినట్లు నీటిపారుదల ఉపమంత్రి తెలియజేశారు.

పత్రికలలో ప్రజల దైనందిన సమస్యలు ప్రతిబింబితంకావాలి

అందుకు వార్తాపత్రికలు కొత్త పద్ధతులు చేపట్టాలని కేంద్రమంత్రి గోపాలరెడ్డి సూచన

పాట్నా, ఫిబ్రవరి —: 14

ప్రజల దైనందిన సమస్యలను ప్రతిబింబింపజేసేనిమిత్తం వార్తాపత్రికలు మామూలు సంప్రదాయ పద్ధతులుకాక, అవసరమైతే నూతన పద్ధతులను అనుసరించాలని కేంద్ర సమాచార, బ్రాడ్‌కాస్టింగ్ శాఖామంత్రి డాక్టర్ బి. గోపాలరెడ్డి నిన్న ఇక్కడ సూచించారు.

నిన్న ఇక్కడ బీహార్ పత్రికా సంఘంవారు తమకు ఇచ్చిన స్వాగతానికి సమాధానం ఇస్తూ డాక్టర్ గోపాలరెడ్డి, వార్తా పత్రికలు తమవేనన్న భావన ప్రజలలో కలిగేటట్లు చేయవలసిన బాధ్యత వార్తాపత్రికలయందు యున్నదని తెలియజేశారు.

పత్రికలు అత్యధిక సంఖ్యాకులైన ప్రజలకు అందేటట్లు చేయడానికై, సాధ్యమైనంత ఎక్కువగా వాటి సర్క్యులేషన్ పెరగడానికి పత్రికా పరిశ్రమకు సంబంధించిన వారంతా ఇతోధికంగా కృషి చేయాలని ఆయన సలహా ఇచ్చారు. ప్రజాస్వామ్య విజయానికి ఇది చాలా అవసరమని కూడా ఆయన పేర్కొన్నారు. ప్రజలలో అధికసంఖ్యాకులు తమ స్వీయ వ్యవహారాలు తెలియనివారుగా ఉన్నట్లయితే ప్రజాస్వామ్యవిజయవంతం కాజాలదని ఆయన వివరించారు.

బీహార్‌లో వివిధ ప్రచార శాఖలలో పనిచేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అధికారులను, సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ మంత్రి డాక్టర్ గోపాలరెడ్డి, ప్రజా సంబంధాల శాఖలు 'మధ్యస్థత్వ' శాఖల వంటివని అభివర్ణిస్తూ, అవి ఎంతో ముఖ్యమైన పాత్రను నిర్వహించవలసి ఉన్నదని వక్కాణించారు. ప్రజలు తమలో తమకు గల ద్వేషాలు, ఆవేశాలు, స్థానిక ప్రయోజనాలు మరిచిపోయి, సమైక్యంగా ఒక నూతన మహాభారతాన్ని నిర్మించే నిమిత్తం, వారిని మానసికంగా తయారు చేయడంలో ప్రజాసంబంధాల శాఖలు తమ బాధ్యతలను నిర్వర్తించాలని ఆయన ఉద్బోధించారు. ఎటువంటి క్లిష్ట పరిస్థితులనైనా ఎదుర్కొనేటట్లు ప్రజలు తయారుకావడానికి ప్రజాసంబంధాల శాఖలు వారికి మార్గదర్శకంగా ఉండాలని అన్నారు.

పిల్లల నిమిత్తం ఏర్పాటు చేయబడిన ఒక సభలో ప్రసంగిస్తూ కేంద్ర మంత్రి శ్రీ గోపాలరెడ్డి, పిల్లల కేంద్ర చలనచిత్ర సంఘంవారు నిర్మించిన చలనచిత్రాలు పిల్లల రాష్ట్ర చలనచిత్ర సంఘానికి సరఫరా చేయడానికి తగు చర్యలు గైకొనబడగలవని హామీ ఇచ్చారు. రాష్ట్ర సంఘాలలో చక్కని సమన్వయం ఏర్పరచుకోడానికి అవసరమైతే కేంద్ర సంఘం తగు విధంగా పునర్నిర్మించబడగలదని కూడా ఆయన వివరించారు.

ఎక్సైజు శాఖా మంత్రి, రాష్ట్ర సంఘం అధ్యక్షులు శ్రీ బద్రీనాథ్ వర్మ ప్రసంగిస్తూ, పిల్లలకు అవసరమైన చలనచిత్రాల కొరతవలన రాష్ట్ర సంఘాల అభివృద్ధి కుంటుపడుతున్నదని తెలియజేశారు.

మియామీ వద్ద విమాన ప్రమాదం

మియామీ, ఫిబ్రవరి 13:— 43 మంది ప్రయాణీకులతో నిన్న యిక్కడకు 40 మైళ్ళ దూరంలో కూలిపోయిన బోయింగ్ 720 విమాన శిథిలాలను పరీక్షించడానికి హెలికాప్టర్లలోను, మోటారునావలలోను సివిల్ ఏరోనాటిక్స్‌బోర్డు ఉద్యోగులు, పోలీసు అధికారులు వెళ్లారు.

విమానం కేబిన్ చాలావరకు తగలబడిపోయిందని, రెక్కలు పూడిపోయి వున్నవని, చివరి భాగం విమానంవున్న చోటుకు 100 గజాల దూరంలో పడింది.

ప్రయాణీకులు 35 మంది. వీరిలో చాలా మంది అమెరికనులు. విమానం సిబ్బంది ఎనమండుగురుకూడా మరణించారు.

ఆహార రంగంలో స్వయంపోషకత్వం

భారతదేశాభ్యుదయానికి అత్యావశ్యకమని కేన్సాస్ యూనివర్సిటీ ఉపాధ్యక్షుని హితవు

బాపట్ల, ఫిబ్రవరి 13:— స్థానిక వ్యవసాయ కళాశాల అసెంబ్లీ హాలులో ఏర్పాటు చేయబడిన విద్యార్థుల, ఉపాధ్యాయులసభలో "కేన్సాస్‌రాష్ట్ర విశ్వవిద్యాలయ" (మాన్‌హాటన్, అమెరికా) ఉపాధ్యక్షులు మాట్లాడుతూ తాను బాపట్లరావడం ఇదే ప్రథమ పర్యాయమైనా గతంలో "ఫోర్డ్ ఫౌండేషన్" సంఘంలో సభ్యులుగా భారతదేశానికి వచ్చిభారత ప్రజల ఆహార సమస్యను గూర్చి పర్యవేక్షించామన్నారు. భారత దేశానికి అమెరికా ప్రభుత్వం ఆర్థిక, పారిశ్రామిక, ముఖ్యంగా వ్యవసాయ రంగంలో సహాయం చేస్తున్న దన్నారు. దీనికి కారణం భారతప్రజల సమస్యలను అమెరికా ప్రభుత్వం అర్థంచేసుకోటం, భారత అమెరికా దేశాలు రెండూ ప్రజాస్వామ్య దేశాలుకావడం కారణ మన్నారు. వెనుకబడిన మానవాళియందు అమెరికనులకు విశ్వాసం కలదన్నారు.

శ్రీ వెబ్బార్ తన ఉపన్యాసంలో భారతదేశాన్ని ఎదుర్కొంటున్న సమస్య ఆహారోత్పత్తి, వ్యవసాయ సమస్య అన్నారు. భారతదేశం గత ప్రణాళికా కాలంలో 80 మిలియనుటన్నుల ఆహార ధాన్యాన్ని ఉత్పత్తి చేయబడిందనీ, తృతీయ ప్రణాళిక అంతానికి 100 నుండి 108 మిలియను టన్నుల ఆహార ధాన్యం ఉత్పత్తి చేయ వలసి ఉంటుందని అన్నారు.

భారతదేశ వ్యవసాయోత్పత్తి గత సంవత్సరాలలో మూడు శాతము మాత్రమే సాధించ బడిందని అన్నారు. అమెరికా దేశం సంవత్సరానికి 4 మిలియన్ టన్నుల వంతున పదిహేను మిలియన్ టన్నుల ఆహార ధాన్యాన్ని భారత దేశానికి యిచ్చుటకు ఒప్పుకొన్నదని అన్నారు. ఈ ధాన్యాలను దిగుమతి చేసుకొనే విధానం అంత మంచిది కాదనీ, యిదే విధంగా దిగుమతులు కొనసాగించినట్లైతే భారతదేశం ఆహార, ఆర్థికరంగాలలో భవిష్యత్తులో దెబ్బ తినగలదన్నారు. వ్యవసాయోత్పత్తి ప్రస్తుతంకన్నా ద్విగుణీకృతం కావాలన్నారు. భారత దేశం ఆహార రంగంలో స్వయం సమృద్ధి కానిపక్షంలో దేశ ప్రజాస్వామ్యానికే ముప్పు వాటిల్లగలదన్నారు. ఆయన తమ దేశంనుండి భారతదేశానికి ఆహార రంగంలోనూ వ్యవసాయ రంగంలోనూ కావలసిన సహాయం, సదుపాయం చేయగలమని హామీ యిచ్చారు. వ్యవసాయ విద్యాసంస్థలను వ్యవసాయ రంగంలో పరిశోధకులను ఉద్దేశించి మాట్లాడుతూ కర్షకుడు ఆహారోత్పత్తి చేయుటకు కావలసిన సాంకేతిక సలహాలిచ్చి దేశం ఆహార, వ్యవసాయ రంగాలలో స్వయం సమృద్ధిగా వుండేందుకు తోడ్పడాలన్నారు.

డాక్టర్ వెబ్బార్, కె. ఎస్.యు. యు. ఎస్. ఎయిడ్. ప్రధాన అధికారి హైదరాబాదులోనున్న డాక్టర్ డబ్ల్యు. ఎస్. పికెట్., కాన్సాస్ విశ్వవిద్యాలయ వ్యవసాయ విద్య నిపుణులు డాక్టర్ లార్సన్ గార్లతో కలసి తిరుపతి వ్యవసాయ కళాశాలను సందర్శించి ఈరోజు ఇచటికి రాగా స్థానిక వ్యవసాయ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. అప్పలనాయుడు అతిథులకు స్వాగతపత్రం సమర్పించారు.

డాక్టర్ పికెట్ మాట్లాడుతూ అమెరికా ప్రభుత్వం టి. సి. యమ్. ప్రోగ్రామ్ క్రింద భారతదేశానికి వ్యవసాయ రంగంలో గతంలో చేసిన సహాయాన్ని గురించి చెప్పారు. టి. సి. యమ్. ప్రోగ్రామ్ క్రింద వ్యవసాయ విద్యా సంస్థల వ్యవసాయక పరికరాలు, శాస్త్ర గ్రంథాలు ఇవ్వబడ్డాయనీ ప్రతి సంవత్సరం వ్యవసాయరంగంలో నూతన విధానాలలో శిక్షణ ఇవ్వ బడుచున్నదని చెప్పారు.

డాక్టర్ లార్సన్ మాట్లాడుతూ భారతదేశం నుండి వ్యవసాయవిద్యలో శిక్షణపొందుటకు పరిశోధనా వేత్తలు తమ కాన్సాస్ విశ్వ విద్యాలయానికి వచ్చు చున్నారని భారత విద్యావేత్తలు అన్ని విధాల ముందంజ వేస్తున్నారని అన్నారు. పరిశోధనావేత్తలు తాము చేసే కృషిలో శీఘ్రమైన ఆకృషికి గౌరవం కలిగించాలన్నారు. భారతవ్యవసాయ విధానాలకు, అమెరికా వ్యవసాయ విధానాలకు భేదాలు కలవని పరిశోధనా వేత్తలు పొలములో వ్యయముగ పనిచేసి, రైతు వాస్తవిక కష్టాలను అర్థం చేసికొని, వాటికి నివారణోపాయాలను సూచించాలని డాక్టరు లార్సన్ అన్నారు.

కళాశాలలో అధ్యాపకులు, విద్యార్థి సంఘాధ్యక్షులు, శ్రీ ఎ. పేరరాజు వందన సమర్పణగావించారు.

వ్యవసాయ కళాశాల గ్రంథాలయానికి డాక్టర్ వెబ్బార్ ప్రారంభోత్సవం గావించారు. గ్రంథాలయంలో ఒకభాగం గ్రంథాలు టి. సి. యమ్. ప్రోగ్రామ్ క్రింద అమెరికా దేశంవారు ఇచ్చారని ప్రిన్సిపాల్ శ్రీ బి. అప్పలనాయుడు అన్నారు.

యూరప్‌పై దురాక్రమణ నివారణకు హామీ

అమెరికన్ బలాల ఉనికియేనని బ్రిటిష్ విదేశాంగ మంత్రి ప్రకటన

లండన్, ఫిబ్రవరి 13:— యూరప్‌లో అమెరికన్ బలాల ఉనికి యూరప్ ఖండంపై దురాక్రమణ జరగకుండా వారించడానికి అత్యుత్తమమైన హామీకాగలదని బ్రిటిష్ విదేశాంగమంత్రి లార్డ్‌హోం నేడు ప్రభువుల సభలో పేర్కొన్నారు.

ఉత్తర అట్లాంటిక్ రక్షణ వ్యవస్థపై జరిగిన చర్చ సందర్భంగా ప్రసంగిస్తూ ఉత్తర అట్లాంటిక్ రక్షణ వ్యవస్థ ప్రస్తుతం తన యుద్ధతంత్రాన్ని పునః పరిశీలించుకొంటున్నదన్నారు. సార్వత్రిక అణ్వస్త్రబల నిర్మాణంపట్ల లార్డ్ హోం అనుకూలంగా సంభాషించారు.

సార్వత్రిక అణ్వస్త్ర బలనిర్మాణానికి సంబంధించిన పథకాలను రూపొందించడంలోను, ఆ బలాన్ని ఉపయోగించుకొనడంలోని ఉత్తర అట్లాంటిక్ వ్యవస్థ రాజ్యాలు చేతులు కలపాలనీ, యిందుకు వ్యవస్థలో ఒక ధర్మకర్త ఏర్పాటు సముచితం కాగలదనీ కూడ లార్డ్ హోమ్ అన్నారు.

ప్రధాని నెహ్రూతో శ్రీ డాంగే ప్రభృతుల సమావేశం

పాశ్చాత్య రాజ్యాల సైనిక సహాయంపట్ల కమ్యూనిస్టుల ఆందోళన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14:— కమ్యూనిస్టు పార్టీ అధ్యక్షుడు శ్రీ డాంగే నాయకత్వాన ఒక ప్రతినిధివర్గం, నేడిచ్చట ప్రధాని నెహ్రూను సందర్శించి, భారతదేశానికి పాశ్చాత్యరాజ్యాల ఆయుధ సహాయక ప్రతిపాదనలపట్ల తన ఆందోళన వెలిబుచ్చింది.

ప్రతినిధివర్గం సమావేశానంతరం ఒక ప్రకటన కావిస్తూ భారతదేశంలో సైనిక స్థావరాల నిర్మాణానికి పాశ్చాత్యదేశాలకు అనుమతించే ప్రతిపాదన లున్నట్లు వార్తలు వెలువడినవి, దీనివల్ల, మన ప్రభుత్వ తటస్థ విధానానికి భంగం కలుగుతుందని వివరించింది.

అటార్నీ-జనరల్‌గా శ్రీ సి. కె. దఫ్తరీ

నియమింపబడనున్నట్లు వార్త

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14:— ప్రస్తుతం సొలిసిటర్—జనరల్‌గా వున్న శ్రీ సి. కె. దఫ్తరీ భారతప్రభుత్వ అటార్నీ—జనరల్‌గా నియమించబడుతున్నట్లు నేడిచ్చట తెలియవచ్చింది.

శ్రీ సెతల్వాడ్ పదవీ విరమణానంతరం అటార్నీ జనరల్ పదవి ఈ సంవత్సరారంభంనుంచి ఖాళీగా వున్నది.

బెంగాలుకు క్షామప్రమాదం

కలకత్తా, ఫిబ్రవరి 14:— పశ్చిమ బెంగాల్‌లోని సుందరబన్స్ ప్రాంతంలో ఈ యేడాది పంటలు పూర్తిగా దెబ్బతినడంవల్ల వేలాది ప్రజలు తిండిలేక అల్లాడుతున్నారు. క్షుద్బాధవల్ల ఒక వ్యక్తి, మరణించినట్టు కూడా తెలుస్తున్నది.

కొలంబో ప్రతిపాదనలను చైనా పూర్తిగా, వెంటనే ఆమోదించాలి

పెకింగ్‌కు భారత కమ్యూనిస్టుపార్టీ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14:—చైనా ప్రభుత్వం కొలంబో ప్రతిపాదనలను పూర్తిగా, ఇక ఎంతమాత్రం జాగుచేయక, వెంటనే ఆమోదించాలని భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయమండలి తన తీర్మానంలో విజ్ఞప్తిచేసింది. వీటిని చైనా ఆమోదించడంపై భారత—చైనా దేశాల సంభాషణలు ప్రారంభంకావడం ఆధారపడి వున్నదని తీర్మానం పేర్కొన్నది.

సూత్రప్రాయంగా వీటిని ఆమోదించినట్లు, వీటిపట్ల నిర్మాణాత్మకవైఖరి అవలంబిస్తున్నట్లు మొదట ప్రకటించిన చైనా ప్రభుత్వము, వివాద పరిష్కారనిమిత్తం శాంతియుత సంప్రతింపులు ప్రారంభింపబడడానికి ఆలస్యం చేస్తున్నదని, అంగీకారా వీటిపట్ల కొన్ని మినహాయింపులను కోరినదని, ఇది, వివాద పరిష్కారం త్వరగా కుదరడానికి ఆటంక మేర్పడుతున్నదని, కాగా, అందరికీ యిది ఆశాభంగం కలిగించినదని తీర్మానం వ్యక్తపరిచింది.

జమ్మూ-కాశ్మీర్‌లో 38 బాంబు ప్రయోగాలు

ప్రధాని బక్షీ వివరణ

జమ్ము, ఫిబ్రవరి 14:—జమ్మూ—కాశ్మీర్‌లోని వివిధ ప్రాంతాలలో క్రిందటి సంవత్సరం మొత్తం 38 బాంబు ప్రయోగాలు జరిగినవని, వీటి ఫలితంగా నలుగురు మరణించారనీ నేడు కాశ్మీర్ అసెంబ్లీలో ప్రధాని బక్షీగులాం మహమ్మద్ విశదంచేశారు.

లెబనాన్ ప్రధానితో శ్రీ ఆర్. కె. నెహ్రూచర్చలు

బీరూట్, ఫిబ్రవరి 14:— భారత విదేశాంగ వ్యవహారాలశాఖ సెక్రటరీ జనరల్ శ్రీ ఆర్. కె. నెహ్రూ నేడిక్కడ లెబనాన్ ప్రధాని శ్రీ రషీద్ కరామేను, దేశీయవ్యవహారాలశాఖామంత్రి శ్రీ కమాల్ జంబ్లాట్‌ను కలుసుకొన్నారు.

పశ్చిమ ఆసియా దేశాలలో పర్యటన సందర్భంగా శ్రీ ఆర్. కె. నెహ్రూ నేటి ఉదయం ఢిల్లీనుంచి ఇక్కడకు వచ్చారు.

రేపు శ్రీ నెహ్రూ లెబనాన్ విదేశాంగశాఖ సెక్రెటరీ — జనరల్‌ను కలుసుకొంటారు. రేపు మధ్యాహ్నం బ్రిటిష్ రాయబారితో కలిసి విందారగిస్తారు.

లెబనాన్ ప్రధాని శ్రీ కరామే క్రిందటి నెలలో భారత దేశంలో పర్యటించిన సంగతి పాఠకులకు విదితమే.

శ్రీ దాతార్ మృతిపట్ల కాంగ్రెస్ అధ్యక్షుని సంతాపం

అహమ్మదాబాద్, ఫిబ్రవరి 14:— కేంద్ర హోంశాఖలో మంత్రి శ్రీ బి. యన్. దాతార్ ఆకస్మిక మరణానికి తాము నిర్విణ్ణుల మైనామని కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సంజీవయ్య సంతాపం వెల్లడించారు.

ఆయన గొప్ప దేశభక్తుడనీ, ఆయన మృతివల్ల దేశం ఒక గొప్ప జాతీయ పుత్రరత్నాన్ని కోల్పోయిందని తంతిద్వారా పంపిన సంతాప సందేశంలో శ్రీ సంజీవయ్య ప్రకటించారు.

నిస్వార్థ ప్రజాసేవకుడు

శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి జోహార్లు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14 :— కేంద్ర హోం శాఖలో మంత్రి శ్రీ బి. ఎన్. దాతార్‌మృతి తమకు వ్యక్తిగతంగా తీరనిలోటని హోంమంత్రి శ్రీ శాస్త్రి సంతాపం ప్రకటించారు.

"ప్రేమపాత్రుడైన మంచి సహచరుడు శ్రీ దాతార్, నిర్విరామ కార్యకర్త, భావుకతగలవ్యక్తి, అధికారాలు, పదవులు ఆయన ఎన్నడూ లెక్కచేయలేదు. వాటికోసం ప్రాకులాడలేదు. లోగడ బొంబాయిలోని 1952 నుంచి కేంద్రంలోను మంత్రిగాసమర్థు లనిపించుకున్నారు. గొప్ప న్యాయవాది. చివరివరకు నిర్విరామకృషి చేసినవారు. అని హోంమంత్రి స్వర్గీయ శ్రీ దాతార్‌కు జోహార్లు అర్పించారు.

కేంద్ర నౌకానిర్మాణశాఖా మంత్రి శ్రీ రాజబహదూర్ మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎం. ఎస్. కన్నంవార్, బీహార్ మాజీ గవర్నరు శ్రీ ఆర్. ఆర్. దివాకర్ ప్రభృతులు కూడా శ్రీ దాతార్ మృతికి సంతాపం ప్రకటించారు.

కృష్ణానదీజలాలు

(1 వ పేజీ తరువాయి)

తొక్కాడినదని అసెంబ్లీ, గుల్హాతీ కమిషన్ కూడా ఈ అభిప్రాయంతో ఏకీభవించిందనీ, మద్రాస్ నగరానికి తక్కువ ఖర్చుతో మంచినీటిని అందజేయడానికి కృష్ణాజలాలను వినియోగించుకొనడం ఒక్కటే మార్గమని కమిషన్‌సభ్యులు అభిప్రాయపడినారనీ మద్రాస్‌ప్రతినిధులు వివరించి చెప్పినట్లు తెలుస్తున్నది.

గ్రీస్‌రాణి ఫ్రెడరికా తన కుమార్తె ప్రిన్సెస్ ఐరీన్‌తో కలసి గత మంగళవారంనాడు అడయార్ (మద్రాసు)లోని సేవాసమాజాన్ని సందర్శించారు. రాణి అక్కడ ఒక బాలుని బుజ్జగిస్తున్న దృశ్యాన్ని ఈ చిత్రంలో చూడవచ్చు

ఆంధ్రుల జీవన్మరణ సమస్య

నదీజలాల పంపిణీలో జరుగుతున్న అన్యాయం

శ్రీ కె. తాతారావు

ఆంధ్రప్రదేశ్‌కు ఎలాగో మంజూరయిన రామచంద్రపురం భారీవిద్యుత్ పరికరాలఫ్యాక్టరీని ప్రజాందోళన భయంవలన — శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య మాటలలో మన పత్రికల కృషివలన — మనం నిలుపుకోగలిగామని సంతోషిస్తున్న సమయంలో — శ్రీ తెన్నేటి విశ్వనాథంగారి మాటలలో అంతకంటె వందలరెట్లు అధిక ప్రాధాన్యంగల — కృష్ణా గోదావరి నదీజలాల సమస్య మరింత విషమరూపం దాల్చడం విచారకరంగా ఉంది.

కేంద్ర విద్యుచ్ఛక్తి, నీటిపారుదల మంత్రి శ్రీ హాఫీజ్‌మహమ్మద్ ఇబ్రహీం, అదే శాఖలో స్టేట్‌మంత్రిగా ఉన్న శ్రీ ఒ. వి. అలగేశన్ ప్రభృతులు యీ వివాదంలో ఉన్న రాష్ట్రాలలో పర్యటిస్తూ హైదరాబాద్ వచ్చి వెళ్ళిన తరువాత ఆంధ్రప్రదేశ్‌కు యీ విషయంలో ఏదో అన్యాయం జరుగుతుందనే అనుమానాలు బలపడుతున్నవి.

శ్రీ హాఫీజ్‌కు యీ విషయంలో పాక్షికత్వం ఉండదనలేం. ఆయన ఉత్తరప్రదేశ్‌మనిషి. కేంద్ర కేబినెట్‌లో ముస్లిం ప్రతినిధి. దక్షిణ రాష్ట్రాలలో అభిమానాభిమానాలు ఆయనకు ఉండవలసిన అవసరం లేదు. పైగా ఆయనకు నిర్దిష్టమైన అభిప్రాయా లున్నట్లు కనబడదు. ఉదాహరణకు ఫిబ్రవరి 12 వ తేదీ సాయంత్రం "గ్రీన్ లాండ్స్"లో విలేఖర్లు కలుసుకొని 1951 ఒప్పందాన్ని మన్నించవద్దా? అంటే అన్ని ఒప్పందాల్నీ ప్రభుత్వాలేగాక ప్రతివ్యక్తికూడ మన్నించాలన్నారు. ఆయన ఆ మాటపై నిలబడితే యిక ఆంధ్రప్రదేశ్‌కు సమస్యే లేదు కాని "గ్రీన్ లాండ్స్" నుండి "లేక్‌వ్యూ" అతిథిగృహానికి రాగానే శ్రీ తెన్నేటి విశ్వనాథం, శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ప్రభృతులు కలుసుకొని అదే ప్రశ్నవేస్తే "ఒప్పందాలలో ఏమున్నది?" అన్నారట! మరి యిందులో ఏమాటను నమ్మాలి?

అయితే, ఆ వెనువెంటనే నాగార్జున సాగర్ విషయం శ్రీ తెన్నేటి ప్రభృతులు ఎత్తకముందే "నాగార్జునసాగర్ రెండో దశతో సహా ప్రాజెక్టులన్నీ నిర్మించబడతాయి" అన్నారట.

ఈ మాటే అమలుజరిగితే యిక ఆంధ్రప్రదేశ్‌కు భయమెందుకుంటుంది? కాని యిందులో ఏమాటనూతీసుకోలేం. రెండోదశ విషయంకూడా పత్రికలకు చెప్పాలా, వద్దా అని శ్రీ తెన్నేటి, వావిలాలగార్లు చాలా ఆలోచించారు. తీరా పత్రికల్లో ఆమాట వచ్చిన తరువాత తామలా అనలేదంటే ఏమిటూ? అనేదే వారికి ఎదురైన ప్రశ్న.

ఫిబ్రవరి 11 వ తేదీ రాత్రి శ్రీ హాఫీజ్ అలగేశన్‌లు బెంగుళూరునుండి హైదరాబాద్ వచ్చినప్పుడుగాని, ఫిబ్రవరి 12 వ తేదీ సాయంత్రం "చర్చల" అనంతరం "గ్రీన్‌లాండ్స్"లో విలేఖరులు కలుసుకొన్నప్పుడుగాని వారివైఖరి ఏమంత బాగుండలేదు. శ్రీ అలగేశన్ వైఖరి మరీ శోచనీయంగా ఉంది. ఏదో కుతూహలంకొద్దీ వారి ప్రయివేటు సెక్రటరీలను కలిసి బొంబాయి బెంగుళూరులలో కూడ యిలాగే జరిగిందాలంటే ఆదేమీ లేదని చెప్పారు.

అక్కడ అంతా సామరస్య పూర్వకంగా చర్చలు జరిగినప్పుడు, బెంగుళూరులో యీ చర్చల అనంతరం ఆ ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప మైసూరు ప్రజలకు ఆశాజనకంగా ప్రకటన చేసినప్పుడు హైదరాబాద్ "చర్చల" అనంతరం మన ముఖ్యమంత్రిగాని యితరులుగాని చెప్పడానికి ఏమీ లేకుండా ఉండిపోవడానికి కారణం ఏమిటి? ఈ వ్యత్యాసం ఎందుకు వచ్చింది?

ఇలాంటి ఎన్నో ప్రశ్నలకు శ్రీ అలగేశన్ కారకుడవుతున్నాడు. శ్రీ హాఫీజ్ పరిస్థితి ఆయనకు మరింత దోహదకారిగా ఉంది. తనే సర్వం చెలాయిస్తున్నాడు. వివాద రాష్ట్రాలతో చర్చల పేరుతో పర్యటిస్తున్నప్పుడు ఆంధ్రప్రదేశ్ ప్రతినిధులతో అసలు చర్చలే జరపకపోవడానికి కారణం ఏమిటి? వారేవో ప్రశ్నలు వేస్తుంటే మన ప్రతినిధులు మన వైఖరిని, వాదాన్ని విపులీకరిస్తూ సమాధానం చెబుతూ వచ్చారు. ఆ సమాధానాలపై వారి 'రియాక్షన్' ఏమాత్రం బైటపడలేదు. ప్రశ్నలువేయుడంతప్ప అసలు వారు అన్నిగంటల చర్చలలో మాట్లాడనే లేదట. అలాంటప్పుడు అవి చర్చలు ఎలా అవుతాయి? మహారాష్ట్ర, మైసూరులో అలా జరగలేదని స్పష్టపడుతున్నది. కేవలం మన వాదాన్ని తెలుసుకోడానికే అయితే వారంతా యింతదూరం రావాలా?

కృష్ణా, గోదావరి నదులు వాటి ఉపనదులు ప్రవహిస్తున్న రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, మైసూరు, మధ్య ప్రదేశ్, ఒరిస్సాలే. మద్రాసుకు వీటితో ఎటువంటి సంబంధం లేదు. అయినా శ్రీ అలగేశన్ ప్రమేయంవలన శ్రీ గుల్హాతీ ఆ రాష్ట్రాన్ని వివాదరాష్ట్రాలలో చేర్చారు. కృష్ణాజలాలు మద్రాసుకు అవసరమట. తమ రాష్ట్ర వాదాన్ని మరింత గట్టి చేసుకోడానికి ఫిబ్రవరి 8 నుండి 12 వరకు శ్రీ హాఫీజ్‌తో కలసి పర్యటించిన శ్రీ అలగేశన్ ఒక రోజు ముందే మద్రాసుకు వెళ్ళి అది "తన రాష్ట్రం— అక్కడికి నీళ్ళు రావడం తన కవసరం" అని స్పష్టంచేశారు. ఈ సమస్యతో ఆంధ్ర, మహారాష్ట్ర, మైసూరు అంత కాకపోయినా కొంతయినా సంబంధం ఉన్న మధ్య ప్రదేశ్, ఒరిస్సాలను యీ పర్యటనలో చేర్చకపోవడం ఎందుకు జరిగింది? వారు లిఖిత పూర్వకంగా పంపిన వాదాన్నే పరిగణనకు తీసుకొంటారా?

మైసూరు, ఐదారు వారాలలో ఆయారాష్ట్రాల వాదాల దృష్ట్యా అంతిమ నిర్ణయాన్ని కేంద్రం గైకొంటుందని చెబుతున్నారు. ఇది మరీ ఘోరంగా ఉంది. ఇంతవరకూ అధికారికంగా గుల్హాతీ కమిషన్ నివేదిక ప్రచురించబడలేదు. అనధికారికంగా ఆ నివేదికాంశాలు తెలిసినదాన్నిబట్టి అది మహారాష్ట్ర, మైసూరు రాష్ట్రాలకు చాల అనుకూలంగానూ, ఆంధ్రప్రదేశ్‌కు నష్టదాయకంగానూ ఉంది. ఆంధ్రప్రదేశ్ 1951 ఒప్పందం 25 ఏండ్లా అమలు జరగాలంటే, దాన్ని పమ్ముచేసి గుల్హాతీ సిఫార్సుల ప్రకారం నదీజలాల్ని పునః పంపిణీ చేయాలని మిగిలిన రాష్ట్రాలంటున్నవి. అంటే యిది చాల తీవ్రమైన వ్యత్యాసం. నదీజలాలు తరతరాలుగా ప్రజల భవిష్యత్‌కు సంబంధించినవి. ఈ అత్యవసర పరిస్థితిలోనే యిలాంటి క్లిష్టసమస్య పరిష్కారానికి పూనుకోవడం ఎన్నో అనుమానాలకు దారి తీస్తున్నది. ఒక్క "ఆంధ్ర మినహా మిగిలిన రాష్ట్రాలన్నీ సంతృప్తి చెందితే" అనే విధంగా అంతిమనిర్ణయం జరగవచ్చునని అనుమానాలు కలుగుతున్నవి.

"జాతీయ దృక్పథంలో" సమావేశం. అత్యవసర పరిస్థితిలో ఆందోళనచేయకూడదు అని కేంద్రం ఆంధ్రప్రదేశ్‌కు చెప్పవచ్చును.

అయితే రాష్ట్రప్రభుత్వం, ప్రజలు యీ విషయంలో ఎన్ని త్యాగాలకైనా సిద్ధంగా ఉండాలి. కేంద్రం ప్రభుత్వంలోని రాష్ట్ర ప్రతినిధులు మేల్కొని అవసరమైతే రాష్ట్రపతి డా. రాధాకృష్ణన్ జోక్యాన్ని కోరవలసింది యీ సమయంలోనే.

ఆంధ్రులు ఆందోళనలతో స్వరాష్ట్రాన్ని సాధించుకున్నారు. నాగార్జునసాగర్‌ను సంపాదించారు. భారీ విద్యుత్పరికరాల ఫ్యాక్టరీని నిలుపుకొన్నారు. అలాగే నదీజలాల్ని దక్కించుకోవాలి.

దేశ రక్షణలో చార్టర్డ్ అక్కౌంటెంట్ల పాత్ర

ప్రయోజనకరమైనదని హైదరాబాద్ సమావేశంలో శ్రీ పి. బ్రహ్మయ్య వివరణ

హైదరాబాద్, ఫిబ్రవరి 14 :— తృతీయప్రణాళిక పూర్తి అయేలోపున, దేశానికి పూర్తి శిక్షణ పొందిన, అనుభవంగల చార్టెడ్ అక్కౌంటెంట్లు 10 వేలమంది అవసరమని, విప్లవపరిణామాలను చవిచూస్తున్న మనదేశంలో వీరి పాత్ర మహత్తరమైనదని, నేడిచ్చట దక్షిణ ప్రాంతీయ చార్టర్డ్ అక్కౌంటెంట్లసంస్థ హైదరాబాద్‌శాఖ తన గౌరవార్థం ఏర్పరచిన సమావేశంలో ప్రసంగిస్తూ, అఖిలభారత చార్టర్డ్ అక్కౌంటెంట్ల సంఘ అధ్యక్షుడు శ్రీ పి. బ్రహ్మయ్య ఉద్ఘాటించారు.

పాశ్చాత్య [illegible] ప్రస్తుత పరిస్థితులలో, వీరి [illegible] దానికి వీలులేకపోయినా, [illegible] ప్రభుత్వం గుర్తించినందుకు [illegible] అని, ఆయన వ్యాఖ్యానించారు.

ఆర్థిక వ్యవస్థ భవిష్యత్‌ను [illegible] ప్రణాళికల అవకాశాలు, [illegible] గల చార్టర్డ్ అక్కౌంటెంట్లను స్వీకరించవలసిందిగా ఆయన కామర్స్ విద్యార్థులకు సలహా యిచ్చారు. ఇప్పుడే వృత్తిలో 5 వేలమంది మాత్రమే ఉన్నారని, తృతీయ ప్రణాళిక ముగిసేలోపున 10 వేలమంది కావాలని, ఆయన తెలియచేశారు.

ప్రస్తుత అత్యవసర పరిస్థితులలో చార్టర్డ్ అక్కౌంటెంట్ల పాత్ర గురుతరమైనదని, అక్కౌంట్లను పరిశీలించడం త్వరగా ముగించడానికి, [illegible] వీరు ఎంతో సహాయపడగలరని ఆయన అన్నారు.

పరిశ్రమల [illegible] వనరులను కనుగొని, అవి సరిగా వినియోగించబడుతున్నవో లేదో వీరు పరిశీలించగలరని ఆయన అన్నారు. ఇటీవల తాను గిండీలో [illegible] వనరులను పరిశీలించాననీ, వీటితో [illegible] రెండుపంటలకుపైగా దుబారా చేయబడుతున్నవని పరిశీలనలో స్పష్టపడినదని ఆయన వెల్లడించారు.

ఈ విషయాన్ని దేశ రక్షణ మంత్రిత్వశాఖకు నివేదించినట్లు ఆయన వివరించారు.

ధరల స్థిరీకరణకై [illegible] చార్టర్డ్ అక్కౌంటెంట్లకు [illegible] ఆయన సూచించారు.

అంతకుముందు హైదరాబాద్ ప్రాంతానికి చెందిన శ్రీ ఎ. ఎన్. రాజగోపాల్, ఆయనకు స్వాగతం పలికారు. శ్రీ ఎం. ఎ. మొహియుద్దీన్ ధన్యవాదా లర్పించారు.

సరికొత్త వార్తాప్రసారక ఉపగ్రహం 'సిన్‌కామ్'

అమెరికాచే ప్రయోగం

కేప్‌కానవెరాల్ (ఫ్లారిడా), ఫిబ్రవరి 14:— సరికొత్త వార్తాప్రసారిక ఉపగ్రహం 'సిన్‌కామ్'ను అమెరికా నేడు అంతరిక్షంలోకి ప్రయోగించింది.

దీన్ని ప్రయోగించిన 307 నిమిషాల తర్వాత ఉపగ్రహాన్ని భూమికి 22,300 మైళ్ళ ఎత్తున నిర్ణీత కక్ష్యలోకి ప్రవేశపెట్టడానికి థార్—డెల్టా రాకెట్‌ను ప్రయోగించారు.

'సిన్‌కామ్' ఉపగ్రహం భూమధ్య రేఖపైకి రావడంతోనే సరిగ్గా సమయంచూసి ఈ రాకెట్‌ను పైకి పంపారు. ఇది ఉపగ్రహాన్నికి వెళ్లి తగిలి దాన్ని కక్ష్యలోకి ప్రవేశపెడుతుంది.

ఈ రాకెట్ సరిగ్గా పనిచేసినదీ లేనిదీ కనుగొనడానికి చాలా గంటలు పడుతుందని అమెరికా విమాన, రోదసీ యాన వ్యవహారాల సంఘం ప్రకటించింది.

'సిన్‌కామ్, ఉపగ్రహం భూమితో సమాన వేగంతో భూప్రదక్షిణం చేస్తూ ఉంటుంది.

కేరళ, మద్రాసులలో ధాన్యాల ధరలు

రైతులకు గిట్టుబాటుగా లేవట

మద్రాసు, ఫిబ్రవరి 14:— వడ్ల ధరలు రైతులకు కిట్టుబాటుగా లేవని కేరళ, మద్రాస్ రాష్ట్రాలలో తాను విన్నానని కేంద్ర ఆహారశాఖ ఉపమంత్రి శ్రీ థామస్ నేడిచ్చట విలేఖరులతో ప్రసంగిస్తూ అన్నారు. ఆయన కేరళలో వారం రోజులు పర్యటించి నేటి మధ్యాహ్నం యిచ్చటకు వచ్చారు.

ప్రభుత్వం ప్రకటించిన ప్రొక్యూర్‌మెంట్ ధరలలో మార్పు లేదని ఆయన తెలియచేశారు.

రష్యా, చైనాల మైత్రి శాంతికి కాణాచి

మాస్కో పత్రికల అభివర్ణన

మాస్కో, ఫిబ్రవరి 14:— సోవియెట్‌రష్యా — చైనాల స్నేహఒడంబడిక 13 వ వార్షికోత్సవం సందర్భాన్ని పురస్కరించుకొని సోవియెట్ పత్రికలన్నీ వ్యాసాలు ప్రచురించాయి. ఉభయ దేశాల గాఢస్నేహానికి ఈ ఒడంబడిక ఒక చిహ్నమని, ప్రపంచశాంతికి యిది మిక్కిలి ప్రధానమైన సాధనంగా రూపొందినదని 'ప్రావ్దా' పత్రిక వ్రాసింది.

శాంతి, ప్రజాస్వామ్యం, సోషలిజములకు ఈ ఒడంబడిక కాణాచివంటిదని [illegible] పత్రిక పేర్కొన్నది.

ఇరాక్ కొత్త ప్రభుత్వానికి సింహళం పరిగణన

కొలంబో, ఫిబ్రవరి 14:— ఇరాక్ కొత్త ప్రభుత్వాన్ని సింహళం గుర్తించినట్లు నేటి మధ్యాహ్నం ఇక్కడ అధికారరీత్యా ప్రకటించారు.

ముఖ్యమంత్రి ఢిల్లీ ప్రయాణం

హైదరాబాద్, ఫిబ్రవరి 14:— ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ఫిబ్రవరి 18 వ తేదీని ఇక్కడనుంచి ఢిల్లీకి బయలుదేరి వెడతారు. అక్కడ రెండు రోజులు వుండి 21 వ తేదీకి హైదరాబాద్‌కు తిరిగి వస్తారు.

చైనా యాటంబాంబు నిర్మాణ స్తోమత

జాపనీస్ ప్రముఖుని వివరణ

మద్రాసు, ఫిబ్రవరి 14:— ఎప్పుడు తల్చుకుంటే అప్పుడు యాటంబాంబును నిర్మించుకొనగల స్తోమత చైనీస్‌కు కలదని టోకియో యూనివర్శిటీలో పదార్థ విజ్ఞానశాస్త్రంలో ఆచార్యునిగా పనిచేస్తున్న శ్రీ ఎస్. ఫ్యు కూడా నేడిక్కడ 'ఆంధ్రప్రభ' విలేఖరి కిచ్చిన ఇంటర్వ్యూలో విశదంచేశారు.

జపాన్‌లో అణుశక్తి శాంతికాల వినియోగాన్ని గురించి మాట్లాడుతూ 10 కోట్ల డాలర్ల వ్యయంతో టోకియోకు 60 మైళ్ళ దూరంలో నెలకొల్పుతున్న అణువిద్యుచ్ఛక్తి రియాక్టరు అమెరికా సహకారంతో 1965 నాటికి పని ప్రారంభించగలదని ఆయన విశదంచేశారు.

చైనా అణ్వస్త్ర పరీక్ష

పెకింగ్ అధికారవర్గాల మౌనం

పెకింగ్, ఫిబ్రవరి 14:— గడచిన నెలలో చైనా అణ్వస్త్రాన్ని ప్రయోగించినట్టు భారత పత్రికలలో నిన్న వెలువడిన వార్తలపై ఇక్కడి అధికార వర్గాలవారు ఎట్టి వ్యాఖ్యానం చెయ్యలేదు.

విదేశాంగశాఖ ప్రతినిధి ఒకరు 'రాయిటర్' విలేఖరితో మాట్లాడుతూ ఈ విషయాన్ని గూర్చి తన కేమీ తెలియదని, ఏదైనా సమాచారం ఉంటే తప్పకుండా తెలియజేస్తానని చెప్పారు.

చైనా-రష్యాల స్నేహఒడంబడిక వార్షికోత్సవం

మొక్కుబడి చెల్లింపుగా పెకింగ్ ప్రభుత్వం జరిపించినట్లు వార్త

పెకింగ్, ఫిబ్రవరి 14:— చైనా—సోవియెట్ యూనియన్‌ల స్నేహ ఒడంబడిక 13 వ వార్షికోత్సవాన్ని చైనా నిరుటికంటె ఈ ఏడు మరింత అలసత్వంతో ఏదో మొక్కుబడి చెల్లింపుగా జరిపింది. వార్తాపత్రికలేవీ ఈ ఉత్సవాన్ని గురించి ఇదివరకటివలె సంపాదకీయాలు ప్రచురించలేదు.

ఇండోనేషియా కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి అదిత్, చైనా రష్యాల సిద్ధాంత భేదాలపై చైనాను సమర్థిస్తూ వ్రాసిన నివేదికనుమాత్రం తాటికాయలంతేసి అక్షరాలతో చైనా పత్రికలు ప్రచురించాయి.

చైనా రష్యా అగ్రనాయకులు శుభాకాంక్షలు తెలియచేసుకొంటూ యింతవరకు ఒకరికొకరు సందేశాలు పంపుకోలేదు. కాని ఉభయ ప్రభుత్వాల ఉద్యోగులు మాత్రం శుభాకాంక్షలు అందచేసుకొన్నారు.

ఉత్సవానికి చైనా అగ్రనాయకు లెవరూ హాజరు కాలేదు. 1500 మంది సామాన్యపౌరులు మాత్రం వచ్చారు.

కాశిమ్ ప్రభుత్వంపై తిరుగుబాటు హఠాత్తుగా జరిగినదికాదట

సుదీర్ఘ సన్నాహాల అనంతరం తుదినిర్ణయం గైకొనినట్లు ప్రెసిడెంట్ అరీఫ్ ప్రకటన

బాగ్దాద్, ఫిబ్రవరి 14:— ఇరాక్‌లో జనరల్ కాశిమ్ ప్రభుత్వాన్ని పడగొట్టడానికి గత శుక్రవారంనాడు చెలరేగిన తిరుగుబాటు హఠాత్తుగా జరిగినది కాదని, దాదాపు ఒక యేడాదినుంచి దానికి సన్నాహాలు జరుగుతూ వచ్చినవని నూతన ప్రభుత్వం ప్రెసిడెంట్ కల్నల్ అబ్దుల్ సలామ్ ఆరీఫ్ నేడు ఇక్కడ విలేఖరుల గోష్ఠిలో చెప్పారు.

తిరుగుబాటు సాగించడానికి దాదాపు ఒక యేడాదినుంచి ఆలోచనలు జరుగుతూ వచ్చినవని, తుదినిర్ణయం ఫిబ్రవరి 4 వ తేదీన, అంటే తిరుగుబాటు జరగడానికి నాలుగు రోజులకు ముందు గైకొనబడినదని ఆయన అన్నారు.

విలేఖరుల ప్రశ్నలకు సమాధానంచెపుతూ జనరల్ కాశిమ్‌ను, ఆయన అనుచరులు ముగ్గుర్ని బాగ్దాద్ రేడియో కార్యాలయంలోని సంగీత మందిరంలో కాల్చి చంపినట్లు వెలువడిన వార్తలు నిజంకావని శ్రీ ఆరీఫ్ ఖండించారు. జనరల్ కాశిమ్ నివాసస్థానమైన రక్షణమంత్రిత్వశాఖ కార్యాలయం ఆవరణంలోనే ఈ నలుగుర్నీ సాయుధసైనికదళం కాల్చిచంపివేసినదని ఆయన అన్నారు.

ఇరాక్‌లో ఇద్దరు కమ్యూనిస్టు నాయకుల అరెస్టు

లండన్, ఫిబ్రవరి 14:— ఇరాక్ కమ్యూనిస్టుపార్టీ నాయకులు ఇద్దర్ని ఇరాక్ అధికారులు నేడు అరెస్టు చేసినట్లు కయిరోనుంచి అందిన వార్తలు తెలుపుతున్నాయి.

మిగతా కమ్యూనిస్టు నాయకులకోసం గాలింపు జరుగుతున్నది.

కృష్ణాజిల్లాలో దేశరక్షణనిధికి రు. 18 లక్షలు

హైదరాబాద్, ఫిబ్రవరి 14:— కృష్ణాజిల్లాలో ఈ నెల 9వ తేదీనాటికి రక్షణనిధికై మొత్తం 18,42,705 రూపాయలు 45,19.300 గ్రాముల బంగారం వసూలు అయాయి.

న్యూయార్కు ప్రత్తి

న్యూయార్కు, ఫిబ్రవరి 14:—

నేటి ఓపెనింగ్	34.52
నేటి క్లోజింగ్	34.57



గరిష్ఠ వేగము,
పొదుపు,
పని సవ్యంగా
జరిగేటందుకు,
కొనండి



న్యూటన్ హారిజాంటల్ (ఆటోమేటిక్) లాగ్ బాండ్ మిల్లు

భారీ పనులు చేసేటందుకు అతి బలంగా నిర్మించిన ఈ యంత్రము, పనిచేస్తున్నప్పుడు కంపించదు సరికదా, ఎంతటి పనినైనా అవలీలగా చేయగలదు.

BATLIBOI
participants in planned progress

బాట్లిబాయ్ & కంపెనీ
ప్రొప్రయిటర్లు : భోగిలాల్ లెహెర్‌చంద్ ప్రయివేట్ లి.
87, రాష్ట్రపతి రోడ్డు, సికింద్రాబాద్.
12/20, కాన్వెంటువీధి, విజయవాడ.
BBY-137



హైదరాబాద్‌లో టర్బైన్ల స్థాపన

రు. 1.2 కోట్లు చెల్లించినట్లు మంత్రి ప్రకటన

హైదరాబాద్, ఫిబ్రవరి 14:— హైదరాబాద్‌లో నెలకొల్పనున్న రెండుసెట్ల మెగవాట్ల కూ లకు రాష్ట్ర ప్రభుత్వం రు 1.2 కోట్లు చెల్లించినదని రాష్ట్ర ఇరిగేషన్ శాఖమంత్రి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి నేడిక్కడ అన్నారు.

ఈ యూనిట్స్ జూన్—జులై నెలలో ధాగిలబని ఆసుకుంటున్నారు.

ఆహార వ్యవసాయసంస్థ డైరెక్టర్ జనరల్ శ్రీ సేన్

రోమునుంచి పారిస్‌కు రాక

పారిస్, ఫిబ్రవరి 14:— ఆహార, వ్యవసాయ వ్యవస్థ డైరెక్టర్ జనరల్ శ్రీ బి. ఆర్. సేన్ రోమ్ నగరంనుంచి నిన్న ఇక్కడికి విచ్చేశారు.

ప్రపంచ వ్యాప్తంగా క్షుద్బాధా నివారణోద్యమం విషయంలో శ్రీ సేన్, ఫ్రెంచి నాయకులతో సంభాషణలు జరపనున్నారు.

నేటి సాయంత్రం ఆయన ప్రెసిడెంట్ డిగోల్‌ను కలుసుకోనున్నారు.

ప్రభువుల సభలో కాశ్మీర్‌పై చర్చ

డెవన్‌షైర్ ప్రభువు సమాధానం

లండన్, ఫిబ్రవరి 13:— లార్డ్ కార్ఫ్టే నిన్న ప్రభువుల సభలో కాశ్మీర్ పరిస్థితిని గురించి ప్రశ్నించారు.

ప్రస్తుత సైనిక పరిస్థితిలో ఇండియాకు సహాయం చెయ్యవలసి వచ్చిన సందర్భాన కాశ్మీర్ సమస్య సత్వర పరిష్కారం విషయమై ప్రభుత్వం ఏమని సలహాయిచ్చిందని ప్రశ్నించారు.

పాకిస్థాన్ ఇండియాలకు బ్రిటిష్ ప్రభుత్వం ఏ నిష్పత్తిలో ఆయుధ సహాయం చేస్తున్నదని ఆయన ప్రశ్నించారు.

కాశ్మీర్ సమస్యను పరస్పరంగా సమాధానపడి పరిష్కరించుకోవలసినదిగా ప్రభుత్వం పెక్కు సంవత్సరాలుగా ఇండియా, పాకిస్థాన్‌లను కోరుతున్నదని కామన్వెల్త్ సంబంధాలశాఖ స్టేట్ మంత్రి డెవన్‌షైర్ ప్రభువు జవాబిచ్చారు.

ఉత్తర తైవాన్‌లో భూప్రకంపనం

తైపే, ఫిబ్రవరి 13:— ఉత్తర తైవాన్‌లో నేడు కలిగిన భూప్రకంపనంవల్ల ప్రజలు భయపడి యిండ్లువదలి వీధులలోనికి పరుగెత్తుకున్నారు. ఎంతమంది చనిపోయినదీ, ఏమి నష్టంవాటిల్లినదీ యింతవరకుసమాచారం అందలేదని పోలీసులు ప్రకటించారు.

పాక్, ఆఫ్ఘనిస్థాన్‌ల సంబంధాలు

చక్కబరచడానికి అమెరికా సాగిస్తున్న ప్రయత్నాల విరమణ

వాషింగ్టన్, ఫిబ్రవరి 13:— పాకిస్థాన్, ఆఫ్ఘనిస్థాన్‌ల మధ్య విషమించిన సంబంధాలను బాగుపరచడానికి ఇంతవరకు సాగిస్తున్న ప్రయత్నాలను అమెరికా ఉపసంహరించుకొన్నట్లు విశ్వసనీయంగా తెలుస్తున్నది.

పఖ్తూనిస్థాన్ సమస్యపైన, ఆఫ్ఘనిస్థాన్ పాకిస్థాన్ భూభాగంమీదుగా గల వర్తక హక్కులపైన పరిస్థితి ఇటీవల విషమించింది. ప్రస్తుతం ఇరాక్ భూభాగంమీదుగా అమెరికా సహాయం ఆఫ్ఘనిస్థాన్‌కు అందుతూవుంది.

ఉమ్మడి మార్కెట్‌లో బ్రిటన్ ప్రవేశంపై నిషేధ నిర్ణయం

చాలకాలం నిలబడజాలదని శ్రీ శాండీస్ ప్రకటన

లండన్, ఫిబ్రవరి 12:— యూరప్ ఉమ్మడి మార్కెట్‌లో బ్రిటన్ ప్రవేశాన్ని నిషేధించడానికి బ్రస్సెల్స్‌లో జరిగిననిర్ణయం ఆట్టేకాలం నిలబడజాలదనే తాను అభిప్రాయ పడుతున్నానని బ్రిటిష్ కామన్వెల్త్ శాఖామంత్రి శ్రీ డంకన్ శాండీస్ నిన్న కామన్స్ సభలో పేర్కొన్నారు.

బ్రస్సెల్స్‌లో జరిగిననిర్ణయం పశ్చిమ యూరోప్ ప్రజల అభిరుచులకు, ప్రయోజనాలకు అనుగుణంగా లేదని, అది చరిత్ర ధోరణికే వ్యతిరేకమని శ్రీ శాండీస్ అన్నారు.

బ్రస్సెల్స్‌లో రాయబారాల వైఫల్యానికి పిమ్మట అనుసరించదగు పరిస్థితిని నిర్ణయించడానికే నిశ్చయించుకొని వోటుద్వారా విశ్వాసం ప్రకటించవలసి ప్రభుత్వం కోరిన సందర్భంలోనే శ్రీ శాండీస్ పైవిధంగా అన్నారు.

జెనీవా సమావేశంలో పాల్గొంటున్న తటస్థ రాజ్యాలు

అణ్వస్త్ర పరీక్షల నిషేధంపై చర్చలకు రష్యా ఆహ్వానం

జెనీవా, ఫిబ్రవరి13:—జెనీవా సమావేశంలో పాల్గొంటున్న ఎనిమిది తటస్థ రాజ్యాల ప్రతినిధులకు అణ్వస్త్రప్రయోగ నిషేధ సమస్యను గురించి చర్చించడానికై సోవియట్ రష్యా నిన్న ఆహ్వానించింది.

సోవియట్ ప్రతినిధివర్గ నాయకుడు కుజ్నెట్సోవ్ అందజేసిన ఈ ఆహ్వానం పశ్చిమరాజ్యాలను ఒత్తిడిపెట్టడానికై ఉద్దేశింపబడినట్లు పశ్చిమ రాజ్యాల పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు.

ఇటీవల న్యూయార్కు, వాషింగ్టన్‌లలో అణ్వస్త్ర పాటవ పరీక్షల నిషేధంపై జరిగిన ప్రాథమిక సంప్రతింపులు విఫలం కావడానికి బ్రిటన్, అమెరికాల వైఖరే కారణమని మాస్కో విమర్శించింది.

కరాచీ చర్చలలో తీవ్రవిభేదాలు

వచ్చినమాట నిజమేనని భుట్టో ప్రకటన

ఢాకా, ఫిబ్రవరి 13:— గతవారంలో కరాచీలో కాశ్మీర్‌పై ఇండియా, పాకిస్థాన్‌ల మధ్య జరిగిన సంభాషణలు విఫలమైపోయే స్థితికి వచ్చిన మాట నిజమేనని పాక్ విదేశాంగమంత్రి శ్రీ జడ్. ఏ. భుట్టో నేడిక్కడ విలేఖరుల గోష్ఠిలోవెల్లడించారు.

కరాచీ సంభాషణలలో పాల్గొన్న భారత ప్రతినిధి వర్గనాయకుడు సర్దార్ స్వరణ్ సింగ్ ఢిల్లీకి తిరిగి వెళ్ళడంతోనే చేసిన ప్రకటన పై వ్యాఖ్యానిస్తూ, సర్దార్ స్వరణ్‌సింగ్ మాటలకు, ఉభయ ప్రతినిధి వర్గాలమధ్య తీవ్రమైన విభేదాలు ఏర్పడినవని తాత్పర్యమైతే అది నిజమేనని శ్రీ భుట్టో వివరించారు.

గాంగ్‌టక్, ఫిబ్రవరి 13:— ఉత్తర సిక్కింలోని లీమావద్ద రోడ్డు నిర్మాణంలో పాల్గొంటున్న కార్మికులలో 12 గురు కొండ విరిగి పడడంవల్ల చనిపోయారు.

ఇరాక్‌లో జరిగిన విప్లవం లక్ష్యాలు

స్వాతంత్ర్య, సమైక్యతల స్థాపనయేనని కర్నల్ ఆరిఫ్ ప్రకటన

కైరో, ఫిబ్రవరి 13:—

ఇస్లాం మత నిబంధనలకు లోబడి సమైక్యతను స్వాతంత్ర్యాన్ని, సోషలిజాన్ని సాధించడమే విప్లవం లక్ష్యమని ఇరాక్ కొత్త ప్రెసిడెంట్ కర్నల్ అబ్దుల్ సలాం అరిఫ్ నేడు మధ్యప్రాచ్య వార్తా సంస్థ విలేఖరితో టెలిఫోన్‌లో జరిపిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు.

1961 జులైలో తాను జైలునుంచి విడుదల పొందినది మొదలు కాశిం ప్రభుత్వాన్ని కూలద్రోయడానికి ఆలోచన చేస్తూనే వున్నానని కర్నల్ ఆరిఫ్ అన్నారు.

'ఎన్ను నా ఇంటిలోనే నిర్బంధంలో వుంచారు. ఆయినప్పటికీ కాశింను కూలద్రోయడానికి నా స్నేహితుల తోడ్పాటుతో కృషి చెయ్యగలిగా' నని అన్నారు.

ఇప్పుడు అరెస్టులో వున్న కాశిమ్ మంత్రుల గతి, కౌన్సిల్ సభ్యుల గతి ఏమి కాగలదని ప్రశ్నించగా 'విప్లవ సంఘం న్యాయస్థానం నిందితుల విషయం యింతకుముందే పరిశీలించింది. మరి కొందరి విషయం పరిశీలనలోవుంది. నిర్దోషిత్వం బుజువైన వారిని విడిచిపెడతాము. కాశిం హయాంలో అభివృద్ధి నిరోధకులు, అవకాశవాదులు, కమ్యూనిస్టులు స్వప్రయోజనాలను సాధించడంకోసం జులై 14 వ తేదీ విప్లవ లక్ష్యాలను వమ్ముచేశారు. కాశిం తగువిధంగా శిక్షించబడ్డాడు.'' అని కర్నల్ ఆరిఫ్ అన్నారు.

కువాయిట్ సమస్యను గురించి ప్రశ్నించగా అరబ్ రాజ్యాలలో సామ్రాజ్యవాదం చొరబడడానికి సమ్మతించమని, కువాయిట్‌లోని అరబ్ సోదరులు కోరేపక్షాన సాయం చెయ్యగలమని ఆయన అన్నారు.

కాశిం ఉరితీత వివరాలు

ఇరాక్ ప్రధాని అబ్దుల్ కరీం కాశిం ఆయన అనుచరులు ముగ్గురు గత శనివారం బాగ్దాద్ రేడియోలోని అరబ్ సంగీత మందిరంలో మరతుపాకులతో కాల్చి చంపివేయబడినారని ఆ ఉరిశిక్షను స్వయంగా చూసినవారు అన్నారు.

కాశిం మిగిలినవారి వలె గాక ధైర్యంగానే మృత్యువును ఎదుర్కొన్నాడట.

''నన్ను మీరు చంపివేయగలరు. కాని నా పేరు ఇరాక్ ప్రజల చరిత్రలో శాశ్వతంగా వుండిపోగలదు'' అని ఆయన అన్నారట.

14 గంటలపాటు రక్షణ మంత్రిత్వ కార్యాలయంనుంచి ప్రతిఘటనసాగించి శనివారంఉదయం ఆరుగంటలకు లొంగిపోయాడట.

విప్లవ నాయకులకు, ముఖ్యంగా కర్నల్ ఆరిఫ్‌కు ఫోన్‌లో విజ్ఞాపనచేసి 'నేను చేసిన నేరమేమిటి?' అని ప్రశ్నించాడట.

'మీరు లొంగిపోవాలి' అని కర్నల్ ఆరిఫ్ జవాబివ్వగా తాను ఇరాక్‌నుంచి సురక్షితంగా వెళ్ళిపోవడానికి అవకాశ మీయవలసిందని శ్రీ పుకిష్ కోరారు. ఆ కోరిక తిరస్కరింపబడింది.

కాశించే ఒకప్పుడు ఖైదు చెయ్యబడిన కెప్టెన్ ముసిం హమీద్ కాశింను, మరి ముగ్గురిని కాల్చి చంపివేయడానికి ఎన్నుకొన్నారు. అతడే మరతుపాకితో వారిని కాల్చివేశాడు.

యూరప్‌లో అమెరికన్ సైన్యం

40 వేల మందిని ఉపసంహరించడానికి యోచన

వాషింగ్టన్, ఫిబ్రవరి 13:— బ్రిటన్, స్పెయిన్, ఫ్రాన్సులనుంచి తన సైన్యంలోని 42,000 మంది యుద్ధంలో పోరాడని సైనికులను అమెరికా ఒక ఏడాదిలోపుగా ఉపసంహరించ వచ్చునని నేషనల్ బ్రాడ్‌కాస్టింగ్ కార్పొరేషన్ నేటి రాత్రి పేర్కొన్నది.

అమెరికన్ రక్షణ మంత్రిత్వశాఖ నిజంకాదని అంటున్నప్పటికీ పరిమితంగా అమెరికన్ బలాల ఉపసంహరణ జరగగలదని వారంరోజులుగా యిక్కడ వార్తలు వ్యాపించివున్నవి.

ఇటువంటి వార్తలు కొన్ని యూరోపియన్ దేశాల రాజధాని నగరాలనుంచి కూడా వ్యాపించినవి. ఈ ఉపసంహరణ ఏడాదిలోపుగా జరగగలదని దీనివల్ల విదేశాలకు అమెరికన్ బంగారం రవాణా తగ్గుదల, తమ రక్షణకు యూరోపియన్ దేశాలు ఎక్కువ బాధ్యత వహించి, ఉత్తర అట్లాంటిక్ రక్షణ వ్యవస్థను బలపరచడం జరగగలదనీ అనుకొంటున్నారు.

ఇటీవల పత్రికా ప్రతినిధుల సమావేశంలో ప్రసంగిస్తూ, యూరోప్ రక్షణలో పాల్గొనడానికి తప్పితే అమెరికాకు తన బలాలను యూరోపులో వుంచే అభిలాష లేదని ప్రెసిడెంట్ కెన్నెడీ సూచించారు.

అయితే ప్రెసిడెంట్ డిగోల్ ఎన్నిఅభ్యంతరాలు కల్పించి నప్పటికీ యూరోప్ పట్ల అమెరికా మూల విధానాలు యథాపూర్వం కొనసాగగలవనే తెలుస్తున్నది. యూరప్ ఉమ్మడి మార్కెట్‌లో బ్రిటన్ ప్రవేశాన్ని ప్రెసిడెంట్ డిగోల్ వీటో చేసిన తర్వాత ఆయనతో భావపరివర్తనం కలిగించే ఆశలు సన్నగిల్లాయి.

బాన్‌లోని ఫ్రెంచి రాయబార కార్యాలయం పశ్చిమ జర్మనీని అమెరికానుంచి గాక ఫ్రాన్సునుంచే ఆయుధాలు కొనవలసినదిగా ఒత్తిడి పెడుతున్నవని వాషింగ్టన్‌పోస్ట్ జోసెఫ్ఆల్సోప్ వ్రాశారు.

మోమిన్‌పేట బ్లాక్‌లో సభ

హైదరాబాద్, ఫిబ్రవరి 14:— హైదరాబాద్‌జిల్లా మోమిన్‌పేట బ్లాకులోని కొత్తపల్లి గ్రామంలో జిల్లాపరిషత్ అధ్యక్షుడు శ్రీ ఎం. భోజరెడ్డి అధ్యక్షతన సభ జరిగింది. రక్షణకృషిలో ప్రజల సహకారంపై శ్రీ భోజరెడ్డి వివరించారు. జాతీయ రక్షణనిధికి మోమిన్‌పేట సమితి రు. 10,297 లు సేకరించింది.

పంచాయితీ సమితి అధ్యక్షుడు స్వాగతం చెప్పారు.

శాసనమండలి సభ్యుడు శ్రీ ఏ. పి. రఘుపతి, శాసనసభ్యుడు శ్రీ వందేమాతరం రామచంద్రరావుగారలు ప్రసంగించారు.

బ్రిటిష్ ప్రభుత్వంపై 'అవిశ్వాస' తీర్మానం వోటమి

లండన్, ఫిబ్రవరి 13:— యూరప్ ఉమ్మడి మార్కెట్‌లో ప్రవేశానికి అవకాశం లేకపోవడం ఫలితంగా ఉత్పన్నమైన చిక్కులను ఎదుర్కొనగల పట్టుదల, సమర్థత లేదంటూ లేబర్ ప్రతిపక్షం ప్రతిపాదించిన అవిశ్వాస తీర్మానాన్ని బ్రిటిష్ ప్రభుత్వం నిన్నరాత్రి ఓడించి వేసింది.

కామన్సుసభలో రెండురోజుల చర్చకుపిమ్మట జరిగిన ఈ వోటింగ్‌లో తీర్మానానికి వ్యతిరేకంగా 333 వోట్లు, అనుకూలంగా 227 వోట్లు వచ్చాయి. అతర్వాత ఉమ్మడి మార్కెట్‌లో బ్రిటన్ చేరక పోవడం మూలంగా ఉత్పన్నమయ్యే రాజకీయ, ఆర్థికపరిస్థితి నెదుర్కొనగల సమర్థత పట్టుదల, ప్రభుత్వానికి కలవంటూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన తీర్మానాన్ని కామన్సుసభ ఆమోదించింది.

ఈసారి ఈ తీర్మానానికి అనుకూలంగా 303 వోట్లు వ్యతిరేకంగా 227 వోట్లు వచ్చాయి.

అట్లాంటిక్ రాజ్యాలతో సంబంధాలు

అమెరికా విధానంపై శ్రీ డీన్ రస్క్ వివరణ

హాలీవుడ్ (కాలిఫోర్నియా), ఫిబ్రవరి 14:— యూరోపియన్ ప్రజలలో అధికసంఖ్యాకుల ఆశయాలకు, అభిమతాలకు అనుగుణంగా ఉత్తర అట్లాంటిక్ రక్షణ వ్యవస్థలోని రాజ్యాలతో సంబంధాలను బలపరచుకొనే విధానాన్ని కొనసాగించడానికే అమెరికా నిశ్చయించుకొన్నదని అమెరికన్ విదేశాంగమంత్రి శ్రీ డీన్‌రస్క్ నేడు యిక్కడ అమెరికా విదేశాంగ విధానంపై జరిగిన సమావేశంలో పేర్కొన్నారు.

ఉమ్మడి మార్కెట్‌లో బ్రిటన్ ప్రవేశాన్ని ఫ్రాన్సు వీటోచెయ్యడంతో యూరప్ సమైక్య సాధన కార్యక్రమంలో ఏర్పడిన అంతరాయం 'ఆశాభంగం' కలిగించిందన్నారు.

అయితే కొందరువ్యాఖ్యాతలు అంటున్నట్లు అమెరికా అట్లాంటిక్ విధానాన్ని విచ్ఛిన్నం చెయ్యలేదనీ, ఆ విధానంలోని ప్రధానాంశాలు మరింత ప్రాముఖ్యం వహించినవనీ ఆయన అన్నారు.

కమ్యూనిస్టు కూటంలో విభేదాలు ఏర్పడివున్న సమయంలో ప్రపంచ రాజకీయ సంబంధాలలో మార్పునకు కలిగే అవకాశాలను వినియోగించుకొనడానికి పాశ్చాత్యరాజ్యాలు మరింత సమైక్యంగా వుండడం అవసరమని కూడా శ్రీ రస్క్ అన్నారు.

బొంబాయిలో దట్టమైన మంచు

విమానాల రాకపోకలకు అంతరాయం

బొంబాయి, ఫిబ్రవరి 14:— నేటి ఉదయం బొంబాయిలోని శాంతాక్రజ్ విమానాశ్రయంలో పొగమంచు దట్టంగావున్న కారణంగా పదిగంటల వరకూ ఒక్క విమానం రావడంగాని ఇక్కడనుంచి పోవడంగాని జరుగలేదు. మనిషి, మనిషి కనుపించనంత దట్టంగా ఇక్కడ మంచుకురిసింది.

భారత రక్షణమంత్రి శ్రీ వై.బి. చవన్‌పలాన్ కూడా ఈ ప్రయాణికులలో వున్నారు. ఆయన విమానం రెండుగంటలు ఆలస్యంగా బయలు దేరింది.

రైళ్ళ రాకపోకలకుకూడా కొంత అంతరాయం కలిగింది. బొంబాయి పరిసర ప్రాంతాలలో రైళ్ళు జాగ్రత్తగా నడిపారు.

1961 మార్చి 18 వ తేదీతర్వాత ఇంత దట్టమైన మంచుకురవలేదని కొలాబా వాతావరణ కేంద్రం తెలియజేసింది.

కలకత్తాలో

కలకత్తా, ఫిబ్రవరి 14:— డమ్‌డమ్ విమానాశ్రయంలో నేటి ఉదయం దట్టంగా మంచుపడింది. ఆకారణంగా భారత విమాన సర్వీసులు చాలా ఆలస్యంగా బయలుదేరాయి.

ఇక్కడ దిగవలసిన విమానాలు దిగకుండా సరాసరి వెళ్ళాయి.

ఖమారియా ఆర్డినెన్సు ఫ్యాక్టరీలో ప్రేలుడు

ఒకరి మృతి; ఇద్దరికి గాయాలు

జబల్‌పూర్, ఫిబ్రవరి 14:— ఖమారియా ఆర్డినెన్సు ఫ్యాక్టరీలో నిన్న జరిగిన ఒకప్రేలుడు ప్రమాదంలో ఒక వ్యక్తి మరణించాడు. మరో ఇద్దరు కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు.

పంజాబ్ ప్రభుత్వ ఆహ్వానానికి తారాసింగ్ నిరాకరణ

అమృతసర్, ఫిబ్రవరి 14:—రాష్ట్ర ప్రణాళిక సమితిలో చేరవలసిందిగా పంజాబ్ ప్రభుత్వం తనకు పంపిన ఆహ్వానాన్ని అకాలీ నాయకుడు మాస్టర్ తారాసింగ్ నిన్న తిరస్కరించారు. అనారోగ్య కారణాలవల్ల తాను ఇప్పుడు ఏ కొత్త వ్యవస్థలోనూ చేరదలచుకోలేదని ఆయనచెప్పారు.

మాస్కోలోని అమెరికా బ్రాడ్‌కాస్టింగ్ సంస్థ కార్యాలయం

సోవియెట్ ప్రభుత్వంచే మూసివేత

మాస్కో, ఫిబ్రవరి 13:— మాస్కోలోని అమెరికా నేషనల్ బ్రాడ్‌కాస్టింగ్‌సంస్థ కార్యాలయాన్ని వెంటనే మూసివేయవలసిందని సోవియెట్ ప్రభుత్వం ఉత్తరువు చేసింది. సోవియెట్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఈసంస్థ కొన్ని వార్తలను ఇటీవల ప్రసారంచేసిన కారణంగా తాము ఈచర్య తీసుకున్నట్లుసోవియెట్ ప్రభుత్వం తెలియజేసింది.

'స్టాలిన్ మరణం' 'క్రుశ్చేవ్ అధికారంలోకి వచ్చిన విధానం' అన్న శీర్షికలక్రింద ఇటీవల అమెరికా నేషనల్ బ్రాడ్‌కాస్టింగ్ రెండు టెలివిజన్ కార్యక్రమాలను ప్రసారం చేసింది. స్టాలిన్ మరణానికి సంబంధించిన కొన్ని రహస్యాలు ఈ ప్రసారాలలో వెల్లడిఅయినట్లు తెలుస్తున్నది.

రేడియో

శనివారం—ఫిబ్రవరి, 16

శక 1884 మాఘ 27

హైదరాబాద్ - ఎ 405.4 మీ

ఉదయం: 6—30 సుప్రభాతం, 6—35 కార్యక్రమ వివరణ, 6—45 భక్తిరంజని, 6—55 సూక్తిముక్తావళి, 7—00 తె. వా., 7—15 ప్రస్తుతాంశం, 7—20 సంగీతశిక్షణ 7—30 బృందగానం, దేశభక్తి పాటలు, 7—45 మాధురీభరే, సుషమాలహరా, మధ్యాహ్నం: 12—30 కార్మికుల కార్యక్రమము, 1—30 దేశభక్తి పాటలు, 1—50 తె. వా., 2—00 హైదరాబాద్ బి వలె, 2—20 హైదరాబాద్ బి వలె, 3—30 బాలానందం. సాయంత్రము: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 7—00 తె. వా., 7—45 అభిజ్ఞుల అభిప్రాయము, 8—40 విరామసంగీతము, 8—45 పరిచయపత్రం, శ్రోతల ఉత్తరాలకు జవాబులు, 9—30 అఖిలభారత సంగీత కార్యక్రమము: ఎ. నారాయణఅయ్యర్: గోటువాద్యం గోపాలకృష్ణ: విచిత్రవీణ, (ఢిల్లీనుండి రిలే)

హైదరాబాద్ - బి 89.42 మీ

మధ్యాహ్నం: 12—10 లలితా పంచనదన్ 12—30 హైదరాబాద్ ఎ వలె, 2—00, వాతావరణ సూచన, లలితాపంచనదన్, 3—30 హైదరాబాద్ ఎ వలె, సాయంత్రము: 6—0 హైదరాబాద్ ఎ వలె, 6—20 గ్రామస్థుల కార్యక్రమము, 7—00 తె.వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—45 హైదరాబాద్ ఎ వలె, 8—00 ఆయువిన్యాసం: మిశ్రచాపుతాళం.

విజయవాడ - 357.1 మీ

ఉదయం: 6—30 శుభోదయం, 6—35 ప్రసార విశేషాలు, 6—45 భక్తిరంజని, 6—55 సూక్తి ముక్తావళి, 7—00 తె. వా., 7—15 నేటి విశేషం, 7—20 సంగీత శిక్షణ, 7—30 వాద్యబృందం, 8—15 మధురమణి అయ్యర్ మధ్యాహ్నం 11—30 రాష్ట్రగానము, 11—40 మాధ్యమిక పాఠశాలలకు 12—10 భారతదేశము: వైనాథాతము: రూపకము, 1—00 వనితావాణి, 1—30 గానసుధ, 1—50 తె. వా., 2—00 వాతావరణ సూచన, బొమ్మరిల్లు, సాయంత్రము: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—20 గ్రామస్థుల కార్యక్రమము, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—30 ప్రసంగం, 7—40 విరామ సంగీతం, 7—45 అభిజ్ఞుల అభిప్రాయము, 8—00 ఫిల్మ్‌సంగీతము, 8—15 ఉభయకుశలోపరి, శ్రోతల ఉత్తరాలకు జవాబులు, 8—40 లలిత సంగీతము, 9—30 అఖిల భారత సంగీత కార్యక్రమము, ఎ. నారాయణ అయ్యర్: గోటువాద్యం, గోపాలకృష్ణ: విచిత్రవీణ, (ఢిల్లీనుండిరిలే.

మద్రాస్ - ఎ 416.7 మీ

ఉదయం: 7—05 వాద్యసంగీతము 7—35 శ్రీరంగం గోపాలరత్నం, 8—00 మధురగీతం, మధ్యాహ్నం: 1—00 కదంబం 1—30 గానమంజరి, 1—50 వాతావరణ సూచన, గీతమంజరి, 2—10 వయొలిన్ యుగళం: నిలయవిద్వాంసులు, 2—30 ఎ. వి. చెల్లమ్మాళ్, సాయంత్రము: 5—30 మాలతి దామోదర్, 7—30 విమలా కృష్ణమూర్తి, ఆర్. ఎస్. గోపాలకృష్ణన్; వయొలిన్, కల్యాణి ఎ. రామనాథన్: మృదంగం, 8—40 వాద్యసంగీతం: నిలయవిద్వాంసులు, 9—00 పాత్మార్ ఎ. జి. సుబ్రహ్మణ్యం, 9—15 మధురగీతం, 9—30 అఖిలభారత సంగీత కార్యక్రమము, ఎ. నారాయణ అయ్యర్: గోటువాద్యం, గోపాలకృష్ణ: విచిత్రవీణ, (ఢిల్లీ నుండి రిలే),

మద్రాస్-బి 211.3 మీ

ఉదయం: 7—00 తె. వా., 7—15 సుప్రభాతం, సంస్కృత కార్యక్రమము, మధ్యాహ్నము: 1—00 మద్రాస్ ఎ వలె, 1—40 గీతమంజరి, 1—50 తె. వా., సాయంత్రము: 6—35 టి. ఆర్. జి. రావు: వేణువు, 7—00 తె.వా., 7—15 సంగీతమాల, 8—30 వేలం జి. దేశికన్.

వివాహ మహోత్సవాలు

రాజానగరం, ఫిబ్రవరి 12:— తూర్పుగోదావరి జిల్లా కోరుకొండ వాస్తవ్యులు డాక్టర్ పెన్మెంటి సీతారామభార్గవ, తను కుమార్తె చిరంజీవిసౌభాగ్యవతి అనంతజ్యోతిని, కాటవరం వాస్తవ్యులు డాక్టర్ గోవర్ధనం వెంకటాచార్యులు కుమారుడు శ్రీ రామ్‌బాబుకిచ్చి కోరుకొండలోని స్వగృహంలో, 9వ తేదీని వివాహమహోత్సవం జరిపారు. శ్రీ పెన్మెంటి దీక్షితదాసుగారు హరికథాకాలక్షేపం చేశారు. 'వైద్యకళ' సంపాదకులు వధూవరుల నాశీర్వదించారు.

* * *

ఈమని, ఫిబ్రవరి 7:—శ్రీ అంకిరెడ్డి అన్నారెడ్డి(ఎం.ఎల్.ఏ)కొమార్తె చిరంజీవి సౌభాగ్యవతి భారత విజయలక్ష్మికుమారికి, తూములూరు వాస్తవ్యులు శ్రీకొల్లి కృష్ణారెడ్డి కుమారుడు శ్రీ శివరామరెడ్డికీ పల్లభాపురం గ్రామంలో వివాహం జరిగింది.

వివాహానికి శ్రీ అల్లూరి వెంకట్రామయ్య (మున్సిపల్ వ్యవహారాలమంత్రి) శ్రీ మెనిగళ్ళ సత్యనారాయణ ప్రభృతులు విచ్చేశారు.

జంటనగరాల సర్వే

జరిపించాలని ప్రభుత్వం యోచన

హైదరాబాద్, ఫిబ్రవరి 14:— హైదరాబాద్, సికిందరాబాద్ నగరాల 'సర్వే' జరిపించాలని రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తున్నది. ఇందుకు రు 30 లక్షలు ఖర్చు అవుతుంది. దీనికి సంబంధించిన ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తున్నది. ఈవిషయాన్ని రాష్ట్ర రెవెన్యూమంత్రి నిన్న ఇక్కడ తెలియజేశారు.

రాష్ట్ర ప్రభుత్వానికి జంట నగరాలలో ఎంత భూమి వున్నదో, కార్పొరేషన్‌కు, నిజాంకు చెందిన భూమి ఎంత వున్నదో తెలుసుకోవడంలో చాలా ఇబ్బందులు వస్తున్నాయనీ అందుకు ఈ 'సర్వే' అవసరమనీ ఆయన అన్నారు.

రాజస్థాన్‌లో ధరల పరిశీలన సంఘం

ముఖ్యమంత్రి అధ్యక్షతన రాష్ట్రప్రభుత్వంచే నియామకం

జైపూర్, ఫిబ్రవరి 13:— రాష్ట్రంలో నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలను పరిశీలించి నిరోధించడానికి తగినచర్యలు సూచించేందుకుగాను రాజస్థాన్ ప్రభుత్వం ఒక పరిశీలక సంఘాన్ని 15 మంది సభ్యులతో ఏర్పాటుచేసింది. ఈ సంఘానికి ముఖ్యమంత్రి శ్రీ సుఖాడియా అధ్యక్షులుగా వుంటారు.

కాంబినేషన్ కూలర్
(Combination Cooler)



● పాలు మరియు ఆలాటి ఇతర ఆహార వస్తువులను పెద్ద ప్రమాణంలో చల్లబరచి, స్టోర్ చేయుటకు అనువుగా తయారుచేయబడినది.
● పాలు గడ్డకట్టకుండా చల్లబరచి, ఐస్-క్రీముగా తయారుచేయు పదుపాయంకూడ కలదు.
● ఐస్ క్రీముగా చల్లబరచును. శ్వరత్వరగా పని చేయును. వాడకపు ఖర్చు చాల తక్కువ.
తయారీ, స్థాపన మరియు మరమ్మతులను చేయువారు:
RICHARDSON & CRUDDAS LTD
FIRST LINE BEACH, MADRAS-1.


వీనస్ బనియన్లు
వీనస్ నిట్టింగ్ కంపెనీ, తిరుపూరు.
ఏజంట్లు: శ్రీ యన్. వి. సుబ్బారావు, శ్రీనివాసా టెక్స్‌టైల్స్, పెడన, కృష్ణా జిల్లా.

దగ్గు బిళ్లలు
(Cough-Tabs)
దగ్గు లేదా పడిశం వెందటి నివారణలోనే ఒక డోసు సి ఎం సి కాఫ్ టాబ్స్ కొనండి రాచుకొన్న గొంతుకొస్తేని అవి మాన్చి కఫమును తెగగొట్టును. వాటిలో శుద్ధమైన దేవదారుతైలము చేర్చబడింది.
దిగువచోటనుండి స్టాకులకు ఆర్డరు యివ్వండి.
కాస్టోఫిన్ మాన్యుఫ్యాక్చరింగ్ కంపెనీ
వర్లి, బొంబాయి - 18.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ మైసూరు
(స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సబ్సిడియరీ)
సంతోషపూర్వకముగా తెలియపరచునదేమన
తమ బ్రాంచి ఆఫీసు
హోసూరు
[సేలంజిల్లా మద్రాసు స్టేటు] లో
15-2-63 శుక్రవారం
నెలకొల్పబడుతున్నది.

రిజిస్టర్డు ట్రేడ్ మార్కు.
వైద్యరత్నం పి. ఎస్ వారియర్
ఆర్యవైద్యశాల
కొట్టాకల్ (కేరళ స్టేట్)
స్థాపితము: 1902.
హెడ్డాఫీసు: కొట్టాకల్.
ఫోన్ నం. 44. (తిరూర్ ఎక్స్‌చేంజి)
బ్రాంచీలు:

1.	కాలికోడు	(ఫోన్ నం. 2155)	కల్లై రోడ్డు.
2.	తిరూర్	(ఫోన్ నం. 31)	స్టేషన్ రోడ్డు.
3.	పాల్‌ఘాట్	(ఫోన్ నం. 104)	వడక్కాంతార.
4.	,,	సేల్సు డిపో	జి. బి. రోడ్డు.
5.	ఎర్నాకులం	(ఫోన్ నం. 674)	మహాత్మా గాంధి రోడ్డు.
6.	తిరువనంతపురం	(ఫోన్ నం. 3924)	స్టాచు రోడ్డు.
7.	ఈరోడ్డు	(ఫోన్ నం. 172)	మునిసిపల్ బస్‌స్టాండు ఎదుట.
8.	ఆల్వాయి	సేల్సు డిపో	పాలెస్ రోడ్డు.

కొట్టాకల్ హెడ్డాఫీసులోను, బ్రాంచిలలోను శుద్ధమైన ప్రామాణికమగు ఆయుర్వేద ఔషధములు, అనుభవజ్ఞులైన వైద్యసలహా లభించును. కొట్టాకల్‌లో మా చీఫ్ ఫిజిషియన్ పోస్టుద్వారా వైద్యసలహా యివ్వగలడు. తొట్టిస్నానం, శరీరమర్దనం మొదలైన ప్రత్యేక చికిత్సలు మా చీఫ్ ఫిజిషియన్ పర్యవేక్షణక్రింద మా
గోల్డెన్ జూబిలీ నర్సింగ్ హోంలో చేయబడును.
మిగతా వివరములకు:
మేనేజింగ్ ట్రస్టీ, ఆర్యవైద్యశాల, కొట్టాకల్.

వ్యాపారస్తులకు శుభవార్త!
అమలాపురంలో శ్రీ రామదాస్ మోటార్సువారి
పార్సెల్ లారీ సర్వీసు
15-2-63 న బ్రాంచి ఆఫీసునకు
ప్రారంభోత్సవము
మా రెగ్యులర్ పార్సెలు సర్వీసు హైదరాబాదు నుండి కటక్ వరకు వ్యాపించి ఇప్పటికే 55 వ్యాపార కేంద్రములలోని వ్యాపారస్థులకు సదుపాయము కల్పించుచున్నది. 15—2—63 నుండి తూర్పు గోదావరి జిల్లాలోని ముఖ్యవ్యాపార కూడలి అయిన అమలాపురంలో డెలివరీ వ్యాపార కేంద్రముగా పార్సిల్ బుకింగ్ మరియు డెలివరీ ఆఫీసును ప్రారంభించగలమని తెలుపుటకు సంతోషిస్తున్నాము.
వ్యాపారులయిన మా ఖాతాదారులు, శ్రేయోభిలాషులు, అభిమానులు మమ్ములను ప్రోత్సహించెదరని ఆశిస్తున్నాము.
ఇట్లు,
శ్రీ రామదాస్ మోటారు ట్రాన్సుపోర్టు ప్రైవేట్ లి.
మా అమలాపురం ఏజంట్స్: సామసాని గోపాలకృష్ణ & బ్రదర్స్.
మా అసోసియేట్సు:
1. మెసర్స్. సదర్న్ రోడ్‌వేస్ ప్రయివేట్ లిమిటెడ్, మధుర.
2. ,, మహాలక్ష్మీ ట్రాన్సుపోర్టు ప్రైవేట్ లి., బొంబాయి.
3. ,, బరోడా గూడ్స్ ట్రాన్సుపోర్టు సర్వీసు. బరోడా.

సంగ్రహ ప్రకటనలు

నోటిఫికేషన్

గుడివాడ మునిసిపాలిటి

దిగువ ఆయిటములు 1963—64 సం.కు సప్లయి చేసే నిమిత్తం సీల్డు టెండర్లు మునిసిపల్ ఆఫీసుకు 25—2—63 ఉ. 11 గం. మండి సా. 4 గం. వరకు చేరులాగున గుడివాడ మునిసిపాలిటి కమీషనరుచే కోరబడుచున్నవి.

1. కన్సర్వెన్సీ సామానుల సప్లయి. టెండరు డిపాజిట్టు రు. 100—
2. కన్సర్వెన్సీ ఎద్దుల సప్లయి. టెండరు డిపాజిట్టు రు. 150—
3. శుద్ధమైన ఆవుపాల సప్లయి. టెండరు డిపాజిట్టు రు. 40—
4. మశిరియల్ 'బి' ఆయిల్ సప్లయి. టెండరు డిపాజిట్టు రు. 100—
5. పెట్రోలు సప్లయి. టెండరు డిపాజిట్టు రు. 100—

టెండరు ఫారం మునిసిపల్ ఆఫీసునుంచి ఆఫీసు వేళలలో 12—2—63 తరువాత మునిసిపల్ ట్రెజరీలో రు. 2— చెల్లించి పొందవచ్చును.

ఎస్. రామమూర్తి, కమీషనరు.

టెండరు నోటీసు

కొత్తవలస పంచాయితీ

విశాఖపట్నం జిల్లా, శృంగవరపుకోట తాలూకా కొత్తవలస పంచాయతీ కార్య నిర్వాహక అధికారిచే యీ దిగువ పనులకుగాను టెండర్లు తే. 6—3—63 ది బుధవారం మధ్యాహ్నము 3 గంటలకు తీసుకొనబడును. అదే రోజున 4 గంటలకు తెరువబడును. టెండరు షరతులు యితర వివరములు పంచాయితీ ఆఫీసు నుండి పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును.

1. కొత్తవలస గ్రామంలో సిమ్మెంటు రోడ్డు 1½ furlongs వేయుట. ఎస్టిమేటు రూ. 7400— ధరావతు పైకము రూ. 370—
2. దాబాలు గ్రామంలో సబ్బవరము రోడ్డు 2 furlongs సిమ్మెంటు రోడ్డు వేయుట. ఎస్టిమేటు రూ. 12,000— ధరావత్తు పైకము రూ. 600—
3. కొత్తవలస రామకోవెల జంక్షను నుండి 610 అడుగులు పొడవుగల కాలువ కట్టుట. ఎస్టిమేటు రూ. 2400— ధరావత్తు పైకము రూ. 120—
4. దత్తి గ్రామంనుండి రైల్వే గేటు జంక్షను వరకు మధ్య వున్న రోడ్డు రిపేర్సుచేయుట. ఎస్టిమేటు రూ. 690— ధరావత్తు పైకము రూ. 34—50న.పై.

(సం.) హెచ్. జగన్నాధరావు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

టెండరు ప్రకటన

కోసూరు పంచాయితీ

కృష్ణాజిల్లా దివి తాలూకా కోసూరు పంచాయతీ యేరియాలోని యీ దిగువ పనులు చేయుటకు సదరు పంచాయితీ కార్యనిర్వాహణాధికారిచే ది. 25—2—63 తేదీ సాయంత్రం 4 గం. లలోపుగా సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. దాఖలుకాబడు టెండర్లు ఆదేరోజు సాయంత్రం గం.4—15 గం. కు హాజరుగా వున్న టెండరుదార్ల సమక్షమున తెరువబడును. సదరు పనుల కెదురుగా పేర్కొనబడిన టెండరు డిపాజిట్టు చెల్లించి సదరు రశీదు టెండరుతో జతపరచి దాఖలు చేయవలెను. డిపాజిట్టు చెల్లించని టెండర్లు అంగీకరించబడవు. మిగతా వివరములు, టెండరు షరతులు ఆఫీసు పనిచేయు వేళలందు తెలుసుకొనేది.

1. పెదమాలపల్లెలో మట్టి రోడ్డు ఫార్మేషను చేయుట. యెస్టిమేటు రూ. 2600— టెండరు డిపాజిట్టు రూ. 130—
2. గ్రామములో 13 వీధులలో (యెస్టిమేటు దాఖలా) మట్టిరోడ్లు ఫార్మేషను చేయుట. యెస్టిమేటు రూ. 5000— టెండరు డిపాజిటు రూ. 250—

G. GOPALA RAO, President.
Executive Officer, in charge.

కావలెను

10 వ తరగతి వరకు 30 మంది పిల్లలకు ఇంగ్లీషు, తెలుగు, కన్నడభాషలు చెప్పుటకు ఉపాధ్యాయుడు కావలెను. వసతి ఉచితము. పయనీర్ ఇంజనీరింగ్ సిండికేట్.
హొన్నావరు,
నార్త్‌కెనరా జిల్లా, మైసూరుస్టేట్.

ఆర్థిక విషయాలు

వేము తాకట్టు లేకుండ డబ్బు ఏర్పాటు చేస్తాము. నెలసరి వాయిదాలలో చెల్లించవచ్చు. వివరములకు: ఇంగ్లీషులో మాత్రమే వ్రాయండి. CITIZEN TRADERS, BOMBAY-54.

అమ్మకము

రెండు ఆర్. సి. ఎ. సూపర్ సింప్లెక్సు ప్రొజెక్టర్లును, స్పీకర్లతోసహా ఒక ఆర్. సి. ఎ. ఆంప్లిఫయరును, Complete Equipment తో మంచి స్థితిలోనుండి వాడుకలోనున్నవి. కిమ్మతు రు. 20,000— వివరములకు:
బృందావన్ టాకీస్,
ఫోను నెం. 38, మచిలీపట్టణము.

పోయినది

ఎస్.ఎస్.ఎల్.సి. రిజిస్టరు పోయినది

నా తాలూకు యస్. యస్. యల్. సి. రిజిస్టరు నెం. 79310 బి. ఒకటి, సెకండరీ గ్రేడ్ ట్రయినింగ్ సర్టిఫికేటు నెం.28/1963, ఒకటి మరియు పన్నెండు యితర యోగ్యతాపత్రాలు కలిపి కైకలూరునుండి విజయవాడ రైలులో వచ్చుచుండగా వారంరోజులక్రిందట పోయినవి. దొరికినవారు నాకంద చేయప్రార్థన. తగిన బహుమతి యివ్వగలను.

పల్లెం శ్రీనివాసరావు,
కేరాఫ్ రబీంద్రనాథ్‌సింగ్ అండ్ కో,
ప్రకాశం రోడ్, విజయవాడ—2.
ఫోన్: 707.

ప్రకటనలు

అన్నిరకాల టైపురైటర్ల మరమ్మతులు, రీబిల్డింగు చేయబడును. వివరములకు: ఆంధ్ర టైప్‌రైటర్ మార్టు, 252/14 హైరోడ్డు, చిత్తూరు (ఏ. పి.) ప్రా. కే. జే. గోపాలన్.

సత్తెనపల్లి పంచాయతీ, గుంటూరు జిల్లా

"సత్తెనపల్లి పంచాయితీవారి ఆఫీసులో ఉన్న 1963—64 అఫిషియల్ సంవత్సరమునకుగాను మార్కెట్లలోజంతువధశాలలో రోజువారీసుసుము వసూలు చేసుకునే హక్కును కంపోస్టు ఎరువు ది. 1—3—63 తేదీ శుక్రవారము మధ్యాహ్నము 2 గంటల అగాయితు పంచాయితీ ఆఫీసు భవనము వద్ద ఎగ్జిక్యూటివు ఆఫీసరుగారిచేగాని, వారి అనుమతి పొందినవారిచేగాని బహిరంగవేలము వేయబడును. వేలం షరతులు,వివరములు ఆఫీసు పనిచేయువేళలందు తెలుసుకోవచ్చును.

(సం.) ఎస్. నరసింహులు.,
కార్యనిర్వహణాధికారి.

వేలం నోటీసు

ఈపూరుపాలెం పంచాయతీ

బాపట్ల తాలూకా, ఈపూరుపాలెం పంచాయితీ డైలీ మార్కెట్టులో 1963—64 సంవత్సరమునకు రుసుములు వసూలుచేసుకొనుహక్కున్నూ, జంతువధ శాలలో 1963—64 సం. నకు రుసుములు వసూలుచేసుకొను హక్కున్నూ, ది. 27—2—63 వ తేదీ సాయంత్రం గం. 2—00 లకున్నూ గ. 4—00 లకు న్నూ, వరుసగా యీ దిగువ సంతకము చేసినవారిచేగాని, లేక వారి అధికారము పొందినవారిచేగాని పంచాయితీ కార్యాలయమువద్ద బహిరంగముగా వేలము వేయబడును. కావలసిన యితర వివరములు పంచాయితీ కార్యాలయములో పనిచేయువేళలందు తెలుసుకొనవచ్చును.

(సం.) ఆర్. రాజగోపాల్‌నాయుడు, బి.ఏ.
12—2—63 ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు

వరంగల్ విద్యార్థుల ఉత్తమ క్రమశిక్షణ

పోలీసు సూపరింటెండెంటు ప్రశంస

వరంగల్, ఫిబ్రవరి 13:— స్థానిక సైన్సు అండ్ ఆర్ట్సు కళాశాలవార్షిక క్రీడోత్సవాలు జరిగాయి. ఈ సందర్భంలో 8 వ తేదీన జరిగిన బహుమతి ప్రదానోత్సవ సభలో పోలీసు సూపరింటెండెంటు శ్రీ సుశీలకుమార్ ప్రసంగించారు. ఒకటి రెండు సంవత్సరాలలో విద్యార్థులు మొత్తం ఛాయాళ్యంమీద, క్రమశిక్షణతోను ఉత్తమపుపొందాలతనంతోను ప్రవర్తిస్తున్నందుకు వరంగల్ విద్యార్థిలోకాన్ని అభినందించారు.

వెనకటి ముఖ్యలక్షణాలలోనై ఉడుకు శాంతిని భగ్నంచేసి, సంఘంయొక్క దౌర్భాగ్య పరిణామాలకు లోనుచేసే వికటత్వం విద్యార్థులకు ఆదరణీయము, ఆదర్శప్రాయము, కానేరదని కూడా ఆయన నొక్కి వక్కాణించారు.

కాలేజీ ప్రిన్సిపల్ ఉత్సాహదీక్షవల్ల, వ్యాయామశాఖ సహాయంచేత యీసంవత్సరం కాలేజీకి చక్కని హాకీ, క్రికెట్, ఫుట్‌బాల్ గ్రవుండ్సు లభించాయని, వీని నిమిత్తం ఉస్మానియా యూనివర్సిటీ రు 1,000—లు మంజూరు చేసిందని ఈ వేదికలో ఫిజికల్ డైరెక్టరు శ్రీ మహమ్మద్ అలీ పేర్కొన్నారు. అంతర్ కళాశాల పోటీ పోటీలలో తమకాలేజీ వెన్నెక్కి సంపాదించగలదని ఆయనన్నారు.

ఆటల కమిటీ అధ్యక్షులు శ్రీ ఎ. ఎస్. యం క్యాతి 1962—63లో కాలేజీ క్రీడల నివేదిక చదివారు. క్రీడాకార్యక్రమనిర్వాహకుడు శ్రీ

'రక్షణ కృషికి ప్రజలు సంసిద్ధులు కావాలి'

సత్తెనపల్లి నియోజకవర్గంలో పాదయాత్ర చేస్తున్న శ్రీ వావిలాల ప్రబోధం

సత్తెనపల్లి, ఫిబ్రవరి13:—శాసనసభ్యులైన సత్తెనపల్లి నియోజక వర్గంలో శాసనసభ్యుడు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య తాలూకా కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ ఆమంచి నరసింహారావుతో ఈ నెల 7, 8, 9 తేదీలలో కాలినడకను కామెపల్లి, ధోడం, వెలపరం, సుగాలీతండా, చిల్ల్యం, గోపాలపురం, యిన్నాంబీరాజం, మన్నెసుల్తాన్‌పాలెం, పిపాయపాలెం, మాదాయుపాలెం, నందిరాజపాలెం. చౌటపాపాయపాలెం, నాగిరెడ్డిపాలెం గ్రామాలు పర్యటించి సంభాషణలద్వారా, పర్యటనలద్వారా, సభలద్వారా చైనా దాడిఫలితంగా కలిగిన అత్యవసర పరిస్థితిలో దేశరక్షణకు సర్వత్యాగాలు చేయవలెనని ప్రబోధించారు. కమ్యూనిస్టుగోదావరిజిల్లాల విషయంలో, హైదరాబాదులోని భారీ ఎలక్ట్రికల్ ఎక్విప్మెంట్ కేంద్రం ప్రభుత్వం ఆంధ్రులకు అన్యాయం చేసిందని, అత్యవసర పరిస్థితిలో ఇది మరింత దురదృష్టకరమని అన్నారు. జన్మటు సమావేశంలో పన్నులభారం తగ్గించేందుకు కృషి చేయవలసిందిగా ప్రజానీకం కోరారు.

గొడుగుబహుమ్మట్ క్రీడలలో గెల్చినవారికి బహుమతులు పంచారు.

హైద్రాబాద్ నగరంలో అభివృద్ధి కార్యక్రమాలు

అమలు జరపడానికి కోటి రూపాయలు గ్రాంటుకై కార్పొరేషన్ విజ్ఞప్తి

హైదరాబాద్, ఫిబ్రవరి 14:— కార్పొరేషన్ తలపెటిన అభివృద్ధి కార్యక్రమాలను అమలు జరిపేటందుకు రాష్ట్రప్రభుత్వం తాత్కాలికంగా ఒక కోటి రూపాయలు గ్రాంటు ఇవ్వాలని పలువురు హైదరాబాద్ కార్పొరేషన్ సభ్యులు నిన్న విజ్ఞప్తి చేశారు.

సంవత్సర బడ్జెట్‌ను పరిశీలించేనిమిత్తం మునిసిపల్ కార్పొరేషన్ సమావేశం మేయర్ శ్రీమతి కుముదినీదేవి అధ్యక్షతన జరిగింది.

ఆంధ్రప్రదేశ్ ఏర్పడినతరువాత నగర జనాభా విపరీతంగా పెరిగినందున అనుపు నిర్మాణకార్యక్రమాలు అవసరం ఎంతైనా ఉన్నదని పలువురు సభ్యులు సూచించారు.

తాత్కాలిక గ్రాంటుకు ప్రత్యామ్నాయంగా ఒక కోటి రూపాయలు అప్పుగు లేదా వాయిదాలపై తీర్చుకునేవిధంగా ఇవ్వాలని వారు ప్రభుత్వానికి సూచించారు.

శ్రీ కె. ఆర్. అప్పయ్య (కాం), మాట్లాడుతూ, ప్రభుత్వం యిదివరకు యిచ్చిన రు. 10 లక్షల గ్రాంటు చిన్నాభిన్నం చేసివేశారన్నారు.

శ్రీ వై. వెంకయ్య (కాం). బొంబాయిలో మాదిరిగా రోడ్డురవాణా, విద్యుచ్ఛక్తి, నీటిసారుదలవిషయాలను కార్పొరేషనుకు అప్పగించాలన్నారు.

హైదరాబాద్, సికిందరాబాద్ నగరాలలో ఒకేరకమైన పన్నులు అమలుజరుగాలని శ్రీ కె. వి. నరసింహాచార్యులు (కాం). సూచించారు.

డ్రైనేజీ విభాగాన్ని ఇంజనీరింగ్ విభాగంతో కలిపివేయవలసిందిగా ఆయన సూచించారు.

సయ్యద్ అహ్మద్ (ఇండి) మాట్లాడుతూ, ప్రతిపక్ష సభ్యుల నియోజకవర్గాలలో పనులు అశ్రద్ధచేయబడుతున్నాయని ఫిర్యాదు చేశారు.

సికిందరాబాదులోని రెజిమెంటల్ బజారును జనరల్ బజారును విస్తృతం చేయాలని, నీటిసరఫరా పథకాన్ని మార్చాలని, శ్రీ అప్పయ్య సూచించారు.

శ్రీ బి. ఎం. రాజు (కాం) మాట్లాడుతూ, కాంగ్రెసుపార్టీ అభ్యర్థులు గెలిచిన నియోజకవర్గాలపై అనిమానం చూపుతున్నారని ప్రతిపక్ష సభ్యులు చేసిన ఆరోపణలను ఖండించారు.

కార్పొరేషన్ తిరిగిఫిబ్రవరి 18 న సమావేశం అయి, బడ్జెట్‌పై చర్చను కొనసాగిస్తుంది.

పూర్వం లేవాదాయశాఖ డైరెక్టరుగా పనిచేసిన శ్రీ తలుంజాకార్ మృతికి కార్పొరేషన్ సమావేశంలో సంతాపం ప్రకటిస్తూ, తీర్మానించారు.

ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ప్రారంభోత్సవం

వేలాపూర్

వరంగల్, ఫిబ్రవరి 13:— స్థానికసంస్థల మంత్రి శ్రీ చెన్నారెడ్డి ములుగు తాలూకాలోని వేలాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి శంకుస్థాపన 10 వ తేదీన చేశారు.

గ్రామీణ ఆర్థిక వ్యాకీలు అధిక ఉత్పాదనాభివృద్ధి విషయంలో ప్రభుత్వం సహకరించాలని అక్కడ జరిగిన బహిరంగ సభలో ఆయన అన్నారు.

తెలంగాణా జిల్లాలలో భూముల వర్గీకరణ

జిల్లాకలక్టర్లకు అధికారం ఇచ్చినట్లు రెవెన్యూమంత్రి ప్రకటన

హైదరాబాద్, ఫిబ్రవరి 14:— నిజామాబాద్, కరీంనగర్, నల్గొండజిల్లా, కలెక్టర్లకు ఆదనపు భూమిశిస్తుక్రింద నీటిపన్నులను పరిశీలించి భూముల పునర్వర్గీకరణను నిర్ణయించడానికి అధికారం ఇచ్చినట్లు, రాష్ట్ర రెవిన్యూమంత్రి శ్రీ మాకల రామచంద్రారెడ్డి నిన్న యిక్కడ పత్రికా విలేఖరులతో చెప్పారు.

శ్రీయుతులు సి.హెచ్. హనుమంతరావు, జి. రాజారాం గారలు రెవిన్యూ మంత్రికి చేసిన విజ్ఞప్తుల ఫలితంగా సచివాలయంలో రివిన్యూమంత్రి ఒక సమావేశాన్ని ఏర్పాటు చేశారు.

నిజామాబాద్ జిల్లాలోని ఆర్మూరు తాలూకాలో అనేకవేల యెకరాల భూములకు నిజాంసాగర్ ప్రాజెక్టు నుంచి నీరు అందడంలేదని విజ్ఞప్తి చేయబడింది. ఈ భూములను మొదటితరగతిగా నిర్ణయించి, అదనపుభూమిశిస్తు ఈ భూములకు మాడావర్గుపవచేశారు. (ఎకరానికి రు. 24 చొప్పున పన్ను విధించారు.)

ఇప్పుడు ఆ భూములు మూడవ తరగతి మెట్టలు క్రింద (రు. 14 చొప్పున పన్ను విధింపబడే భూములు) వర్గీకరింపబడవచ్చును.

భూముల తనిఖీ

రెవిన్యూబోర్డు మొదటి సభ్యుడు శ్రీ కె. అనంతరామన్‌ను చీఫ్ ఇంజనీరు శ్రీ రహ్మాన్‌ను ఆ ప్రాంతాన్ని మార్చి 2 వ తేదీన పరిశీలించి రమ్మనమని మంత్రి సూచించారు.

కరీంనగర్, నల్గొండ జిల్లాల రైతులు భూములకు సరైన వర్గీకరణ జరుగాలని విజ్ఞప్తి చేశారు.

జిల్లా కలెక్టర్లు ఆ యా ప్రాంతాలలోని పన్నులను పరిశీలించి, భూములను వర్గీకరించవలసిందని రెవిన్యూమంత్రి సూచనలు యిచ్చారు.

విశాఖపట్నం బీచి అభివృద్ధి

లయన్సు క్లబ్ బృహత్ పథకం

విశాఖపట్నం, ఫిబ్రవరి 14:— విశాఖపట్నం బీచి అభివృద్ధికై స్థానిక లయన్స్ క్లబ్ తలపెట్టిన బృహత్ ప్రణాళికలో యిప్పుడు మహారాణిపేట ప్రాంతంలోవున్న పార్కుకు అదనంగా పిల్లల ఆటస్థలం ఒకదానిని ఏర్పాటు చేయాలని స్థానిక లయన్సు క్లబ్ నిన్న పదివేల రూపాయల ఖర్చును ఏకగ్రీవంగా ఆమోదించింది.

మొన్న జరిగిన లయన్సు క్లబ్ సమావేశానికి అధ్యక్షతవహించిన డాక్టర్ పి. నరసింహారావు మాట్లాడుతూ ఈ కార్యక్రమం నిర్విఘ్నంగా కొనసాగగలదని అనుకుంటున్నా మన్నారు.

శ్రీ కె.వి.గోపాలస్వామి, శ్రీ వై. గురురెడ్డి గారలు ఈ పథకం ప్రాముఖ్యతను వివరించారు. ఇంజనీరు శ్రీహరిరావు ప్లానును వివరించారు.

హైదరాబాద్, ఫిబ్రవరి 14:— సాలార్‌జంగ్ మ్యూజియం ఈనెల 26 వ ఈద్—ఉల్—ఫితర్ కారణంగా మూసి వుంచుతారు.

విజ్ఞాన లక్ష్యం

భీమనపల్లి స్కూలు సారస్వతసంఘ వార్షికోత్సవంలో ప్రసంగం

భీమనపల్లి, (అమలాపురం), ఫిబ్రవరి 13:— "పశుప్రాయుడగు మానవుని ఉన్నతజీవిగా మార్చి దైవసంపదనందిచ్చునది, పిరికివారిని మహావీరులనుగా మార్చునది, స్వార్థపరులను విశ్వప్రేమికులను జేయునది విజ్ఞాన సారస్వతము, మిగిలినదంతా అజ్ఞాన సారస్వతము". అని విద్వాన్ శ్రీ బులుసు వెంకటేశ్వరులు అమలాపురమునకు రెండుమైళ్ళ దూరములోనున్న భీమనపల్లి జిల్లా పరిషత్తు ఉన్నతపాఠశాలా విజ్ఞాన సారస్వత సంఘ వార్షికోత్సవమునకు అధ్యక్షత వహించి పలికారు.

భారతీయ సారస్వతోపాసకులైన ఋషితుల్యులు, కవీంద్రులు, మంత్రోపాసకులు, కావున, వారందించిన సారస్వతము, అజరామరమైనదని ఆయన వక్కాణించారు.

రాజమండ్రి గవర్నమెంటు ట్రయినింగు కాలేజి ఆంధ్రోపన్యాసకురాలు శ్రీమతి జి. పుల్లమాంబ ఎం. ఏ., కవిత్రయ కవితా విశేషాలను చెప్పి స్వీయకవిత చదివి వినిపించిరి. శ్రీ యేలూరిపాటి అనంతరామయ్య "జంఘాలశాస్త్రి" గురించి ఉపన్యసించారు.

కార్యదర్శి శ్రీ ఆకెళ్ళ సుబ్బారావు కృతజ్ఞతా వందనములతో సభ ముగిసెను. విద్యార్థులకు శ్రీ రంగం కుక్కుటేశ్వరరావు బహుమతులు పంచిపెట్టిరి. విద్యార్థులు "కృష్ణరాయబారం" బుర్రకథ నాటికలు ప్రదర్శించారు.

ఇది ప్రకటన మాత్రమే - ప్రాస్పెక్టస్ కాదు మరియు ఇందు ఆసక్తి గలవారు దరఖాస్తు చేసిన యెడల పూర్తి వివరములతో ప్రాస్పెక్టస్ కాపీ పంపబడును.

ఈ కంపెనీయొక్క వాటాలు విడుదలకు క్యాపిటల్ ఇష్యూస్ (కంట్రోల్) ఆక్టు 1947 ప్రకారము 10—10—1962 తేదీన కేంద్ర ప్రభుత్వమువారి అంగీకారము పొందబడినది. దీని పూర్తి నకలు హైదరాబాద్‌నందలి కంపెనీ రిజిష్ట్రార్ల ఆఫీసులో ప్రజల తనిఖీకి బహిరంగపర్చబడియున్నది. కేంద్ర ప్రభుత్వమువారు ఈ వాటాల జారీకి తమ ఆమోదము నివ్వుటద్వారా ఈ కంపెనీయొక్క ప్రణాళికల ఆర్థిక పటిష్టతకుగాని, అందుకు సంబంధించిన వారి ప్రకటనలు అభిప్రాయములయొక్క నిజా నిజములకుగాని యెట్టి బాధ్యతయు వహించరు. ఈ కొత్త పారిశ్రామిక సంస్థ ఆంధ్రప్రదేశ్‌లో నెలకొల్పబడుటకు కేంద్ర ప్రభుత్వమునుండి లైసెన్సు నెం. L23 (1) 367 టెక్స్ (బి)/62/22—5—62 పొందబడినది. ఈ లైసెన్సు కాపీ కంపెనీ రిజిష్ట్రార్ల ఆఫీసులో ప్రజల తనిఖీకి బహిరంగపర్చబడియున్నది. ఈ లైసెన్సు జారీచేయుటవలన ఈ కంపెనీయొక్క ఆర్థిక స్థితికిగాని, లేక అందుకు సంబంధించినవారి ప్రకటనలు, అభిప్రాయముల నిజానిజములకుగాని యెట్టి బాధ్యతయు వహించరు. మద్రాసు స్టాక్ ఎక్స్‌ఛేంజి లిమిటెడ్‌వారికి దరఖాస్తు చేసి, వారి స్టాక్ ఎక్స్‌ఛేంజిలో కంపెనీ వాటాలను చేర్చుకొనుటకు, మరియు కంపెనీ వాటాలను అధికారపూర్వకముగా కొటేషన్ ఇచ్చుటకు ఏర్పాటుచేయబడును. ఈ కంపెనీ వాటాలకు చందాలు తీసికొనుట 1963 ఫిబ్రవరి 20 వ తేదీన బ్యాంకింగ్ పని గంటలతో ప్రారంభమై, 1963 ఫిబ్రవరి 27 వ తేదీన బ్యాంకింగ్ పని గంటల ముగింపుతో అంతమగును. డైరెక్టర్లు, తమ ఇష్టమేరకు, ఈ చందాల వసూలు ఇంకా ముందుగా ముగించవచ్చును. కాని, ఈ పని 1963 ఫిబ్రవరి 25 వ తేదీన బ్యాంకింగ్ గంటల ముగింపుకు ముందుగా మాత్రము చేయబడదు. ప్రజలకు ఇచ్చిన వాటాలకు పూర్తిగా చందాలు వసూలైన తరువాత పై చెప్పబడిన వ్యవధి తదనంతరం ముగింపబడును.

నటరాజ స్పిన్నింగ్ అండ్ వీవింగ్ మిల్స్ లిమిటెడ్

(1962 ఆగస్టు 13 వ తేదీన, 1956, కంపెనీల చట్టము I ప్రకారము ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్‌నందు పబ్లిక్ కంపెనీగా స్థాపింపబడినది)

షేర్ల మూలధనము		రు.
అనుమతింపబడినది:		50,00,000
వాటా ఒకటికి రు. 10/—విలువగలిగి (కంపెనీ పన్ను లేకుండా నిర్ణీత రేట్లప్రకారం ప్రారంభ దశలోనే పన్నులు మినహాయింపుతో సాలుకు 9.5% ఆదాయం వచ్చే క్యుములేటివ్ ప్రిఫరెన్సు వాటాలు	రు. 10,00,000	
వాటా ఒకటికి రు. 10/— విలువగల 4,00,000 యీక్విటీ వాటాలు	40,00,000	
	50,00,000	
ప్రస్తుతం జారీచేసే వాటాల విలువ		25,00,000
వాటా ఒకటికి రు. 10/— విలువగల ప్రిఫరెన్సు వాటాలు 50,000	5,00,000	
వాటా ఒకటికి రు. 10/— విలువగల యీక్విటీ వాటాలు 2,00,000	20,00,000	
	25,00,000	
ప్రస్తుతము జారీచేసే వాటాలలో చందాలు చేసినవి లేక చేయుటకు అంగీకరించినవి.		5,48,070
(i) మెమోరాండం ఆఫ్ అసోసియేషన్ సంతకముదార్లు ఇదివరకే తీసికొన్న 3950 యీక్విటీ వాటాలున్నూ, 857 ప్రిఫరెన్సు వాటాలున్నూ కలిసిన మొత్తం	48,070	
(ii) కంపెనీ ప్రమోటర్లు, డైరెక్టర్లు, వారి మిత్రులు, భాగస్థులు, 50,000 యీక్విటీ వాటాలకు చందాలు ఇచ్చుటకు అంగీకరించి ఉన్నారు. కాబట్టి యీ వాటాలు పూర్తి వారికి కేటాయింపబడగలవు.	5,00,000	
	5,48,070	
బహిరంగముగ ఇవ్వజూపు వాటాలు		19,51,930
ఇతరులకు సరిసరి రొక్కం విలువకు ఇవ్వజూపిన వాటా ఒకటికి రు. 10/— విలువగల 1,46,050 యీక్విటీ వాటాలు	14,60,500	
వాటా ఒకటికి రు. 10/— విలువగల 49,143 ప్రిఫరెన్సు వాటాలు	4,91,430	
	19,51,930	

ప్రస్తుతపు వాటాల జారీలో రొక్కముగా చెల్లింపు వచ్చినవే తప్ప, యే వాటాలోగాని, పూర్తిగా లేక విభాగముగా కేటాయింపు చేయబడవు. కంపెనీ మెమోరాండంనందు సంతకము చేసిన కంపెనీ ప్రమోటర్లు, డైరెక్టర్లు, వారి మిత్రులకు కేటాయింపబడిన 53950 యీక్విటీ వాటాలు, 857 ప్రిఫరెన్సు వాటాలుగాక యీ జారీకి చెందిన వాటాలు తీసికొనుటకై యెట్టి హక్కులు ఇవ్వబడలేదు. ఈ వాటాలమీద కమిషన్‌గాని, బ్రోకరేజిగాని చెల్లించబడదు. ఇందులో ఏ భాగముకూడా అండర్‌రైట్ కాలేదు.

చెల్లింపు షరతులు

ఈక్విటీ మరియు ప్రిఫరెన్సు వాటాలు:

దరఖాస్తుతో: వాటా ఒకటికి రు. 2.50 వంతునను
అలాటుమెంటు జాగానే: వాటా ఒకటికి రు. 2.50 వంతునను
మిగ్గ మొత్తము: రెండు పిలుపులకు వాటా ఒకటికి రు. 2.50 వంతున పిలుపులకు మధ్య మూడు నెలలు తక్కువగాని వ్యవధితో చెల్లించవలెను.

అలాట్‌మెంటు సొమ్ముగాని, లేక పిలుపు వచ్చినప్పుడు పిలుపు సొమ్ముతో యథావిధిగా చెల్లించనియెడల వాటాలు వదలుకొనవలసియుండును.

బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్:

1. శ్రీ సి.ఎస్. లోకనాథమొదలియార్, ఇండస్ట్రియలిస్ట్, 6, వాసువీధి, కీల్పాక్, మద్రాసు.
మేనేజింగ్ డైరెక్టర్: టెక్స్టైల్, ప్రయివేట్ లిమిటెడ్.
డైరెక్టర్: కావేరి స్పిన్నింగ్ & వీవింగ్ మిల్స్ లి., తిరుపతి కాటన్ మిల్స్ లి., తిరువాన్కూరు సిమెంట్స్ లి., కలింగ కన్‌స్ట్రక్షన్ కంపెనీ లి., సౌత్ ఇండియా కార్బానిక్ గ్యాస్ ఇండస్ట్రీస్ లి., తిరువాన్కూర్ రేయాన్స్ లి., ఇండియా సిమెంట్స్ లి., కలింగ ట్యూబ్స్ లి., అరుణ సుగర్స్ లి., ట్యూబ్ సప్లయర్స్ లి., సెంచరీ ఫ్లోర్ మిల్స్ లి., డబ్ల్యు. ఎస్. ఇన్‌సులేటర్స్ ఆఫ్ ఇండియా లి., కెమికల్స్ & ప్లాస్టిక్స్ ఇండియా లి., వగైరా.
2. శ్రీ టి. ఎస్. నారాయణస్వామి, ఇండస్ట్రియలిస్ట్, 2, డాక్టర్ సి. పి. రామస్వామి అయ్యర్ రోడ్, మద్రాసు-18.
డైరెక్టర్: ది ఇండియా సిమెంట్స్ లిమిటెడ్, ది మద్రాస్ అల్యూమినియం కంపెనీ లి., ఇండస్ట్రియల్ కెమికల్స్ లి., ది మద్రాస్ ఇండస్ట్రియల్ ఇన్వెస్ట్‌మెంట్ కార్పొరేషన్ లి., నదరన్ ఇండస్ట్రియల్ కార్పొరేషన్ ప్రైవేట్ లి., ఇంజిన్ వాల్వ్స్ లి., ట్రాన్స్‌ఫార్మర్ & స్విచ్‌గేర్ లి., ది రిట్జ్ కాంటినెంటల్ హోటల్స్ లి., డబ్ల్యు. ఎస్. ఇన్‌సులేటర్స్ ఆఫ్ ఇండియా లి. సదరన్ బ్రిక్ వర్క్స్ లి., జనిత్ ల్యాంప్స్ & ఎలెక్ట్రికల్స్ లి., వగైరా.
3. శ్రీ కే. పళని, ఇండస్ట్రియలిస్ట్, 25, వెంకటనారాయణ రోడ్, మద్రాసు-17.
డైరెక్టర్: నేషనల్ ఇన్స్ట్రుమెంట్స్ (ఇండియా) ప్రై. లి., జే. గోకల్ & కం. ప్రై. లి., ఇండస్ట్రియల్ కెమికల్స్ లి., గోకల్ & హాఫ్‌మెన్ ప్రై. లి., ది రిట్జ్ కాంటినెంటల్ హోటల్స్ లి., ఇంజనీరింగ్ & ఇండస్ట్రియల్ ఎక్విప్‌మెంట్ (ఇండియా) (ప్రై.) లి., ది మద్రాస్ అల్యూమినియం కం. లి., ఇండియా సిమెంట్స్ లి., డబ్ల్యు. ఎస్. ఇన్‌సులేటర్స్ ఆఫ్ ఇండియా లి., వగైరా.
4. శ్రీ పి. సూర్యనారాయణ, ఇండస్ట్రియలిస్ట్, 8, బోగ్‌రోడ్, మద్రాస్—17.
మేనేజింగ్ డైరెక్టర్: యునైటెడ్ ఇండస్ట్రీస్ (పుదుక్కోట్టై) ప్రై. లి., పి. సూర్యనారాయణ & సన్స్, ప్రై. లి.,
డైరెక్టర్: కావేరి స్పిన్నింగ్ & వీవింగ్ మిల్స్ లి., తిరుపతి కాటన్ మిల్స్ లి., సూర్యలక్ష్మి కాటన్ మిల్స్ లి., ఇండియా సిమెంట్స్ లి., ప్యారిస్ కన్‌ఫెక్షనరీ లి., అసోసియేటెడ్ కాటన్ (పేపర్స్) (ప్రై) లి., వగైరా.
5. శ్రీ పి. బలరామశాస్త్రి, ఇండస్ట్రియలిస్ట్, 8, బోగ్‌రోడ్, మద్రాసు—17.
జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్: సర్క్యూట్ ఇండస్ట్రీస్ (ప్రై) లి.,
డైరెక్టర్: తిరుపతి కాటన్ మిల్స్ లి., కోయంబత్తూర్ సూపర్ ఫెర్టిలైజర్స్ లి., పి. సూర్యనారాయణ & సన్స్ ప్రై. లి.,
6. శ్రీ పి. నటరాజశాస్త్రి, ఇండస్ట్రియలిస్ట్, 8, బోగ్‌రోడ్, మద్రాసు—17.
జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్: సర్క్యూట్ ఇండస్ట్రీస్ (ప్రై) లి.,
డైరెక్టర్: తిరుపతి కాటన్ మిల్స్ లి., పి. సూర్యనారాయణ & సన్స్ ప్రై. లి., యునైటెడ్ ఇండస్ట్రీస్ (పుదుక్కోట్టై) ప్రై. లి.,
7. ఆర్. వెంకటసుబ్బారెడ్డి, భూస్వామి & వర్తకుడు, కో ఆపరేటివ్ కాలనీ, కడప,
డైరెక్టర్: తిరుపతి కాటన్ మిల్స్ లి., సుశీలవ ప్రొడక్షన్స్ ప్రై. లి., ఆంధ్రప్రదేశ్ స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్.
8. శ్రీ సి. ఎస్. నరసింహన్, జర్నలిస్ట్, 'సన్‌వ్యూ' లాయిడ్స్‌రోడ్, రాయపేట, మద్రాసు—14.
మేనేజింగ్ డైరెక్టర్: స్వదేశమిత్రన్ లి.,
డైరెక్టర్: కావేరి స్పిన్నింగ్ & వీవింగ్ మిల్స్ లి., తిరుపతి కాటన్ మిల్స్ లి., ప్యారిస్ కన్‌ఫెక్షనరీ లి., జనరల్ పేపర్స్ లి.,
9. శ్రీ పి. హరినారాయణ, వర్తకుడు, 5, నీలకంఠమెహతా వీధి, మద్రాసు—17.
డైరెక్టర్: పి. సూర్యనారాయణ & సన్స్ ప్రై. లి.,
10. లక్ష్మీనారాయణ అగర్వాల్, వర్తకుడు, 8—6—108 ఎ. షాహీద్వార్ జంగ్ సందు, హిమయత్‌నగర్, హైదరాబాద్—29.
మేనేజింగ్ డైరెక్టర్: రవీంద్రకుమార్ & కో ప్రై. లి.,
డైరెక్టర్: సూర్యలక్ష్మి కాటన్ మిల్స్ లి.,

ఎన్నుకొనదలచిన మేనేజింగ్ ఏజంట్లు:

మెసర్స్. పి. సూర్యనారాయణ & సన్స్ ప్రై. లి.
రిజిష్టర్డు ఆఫీసు: III ఫ్లోర్, ఇండియన్ ఛేంబర్ బిల్డింగ్స్, ఎస్ప్లనేడ్, మద్రాసు—1.

బ్యాంకర్స్:

1. ది బ్యాంక్ ఆఫ్ ఇండియా లి., హైదరాబాద్ & మద్రాసు.
2. ది స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్, హైదరాబాదు & మద్రాసు.
3. ది ఇండియన్ బ్యాంక్ లి. మద్రాసు & హైదరాబాదు.

బ్రోకర్లు:

1. మెసర్స్. దలాల్ & కంపెనీ, 362, ఎస్ప్లనేడ్, మద్రాసు—1.
2. మెసర్స్. సోమయాజులు & కో., 337, తంబుచెట్టివీధి, మద్రాసు—1.
3. మెసర్స్. చిత్ర & కంపెనీ, 322/323, లింగిచెట్టివీధి, మద్రాసు—1.
4. మెసర్స్. వి. ఎస్. కృష్ణస్వామి & కో., లి., 106, ఆర్మీనియన్‌వీధి, మద్రాస్—1.
5. మెసర్స్. పి. ఆర్. సుబ్రహ్మణ్యం, 70—ఎ, స్టాక్‌ఛేంజ్ బిల్డింగు, అపోలోవీధి, ఫోర్ట్, బొంబాయి.
6. మెసర్స్. పి. ఆర్. సుబ్రహ్మణ్యం, 'శ్రీ శివ', ప్లాట్ నెం. 6, 4 వ వీధి, కన్నన్ క్రాస్‌రోడ్, బెంగుళూరు—6.

ఆడిటర్లు:

మెసర్స్. ఎం. ఎస్. కృష్ణస్వామి & జగన్నాథం, 5, సాంబశివంవీధి, మద్రాస్-17.
మెసర్స్. బ్రహ్మయ్య & కంపెనీ, హైదరాబాదు.

లీగల్ అడ్వైజర్లు:

శ్రీ పి. వి. చలపతిరావ్, బి. ఎ., బి. ఎల్., అడ్వొకేట్, ఆంధ్ర బ్యాంకు అనెక్స్, లింగిచెట్టివీధి, మద్రాసు—1.
శ్రీ ఎం. వి. గణపతి, ఎం. ఎల్., అడ్వకేట్, 379, ఎస్ప్లనేడ్, మద్రాసు—1.

రిజిష్టర్డ్ ఆఫీసు:

1—2—412/21 (గ్రౌండ్ ఫ్లోర్) గగన్‌మహల్ రోడ్, హైదరాబాద్—29,

హెడ్ ఆఫీసు:

ఇండియన్ ఛేంబర్ బిల్డింగ్స్, ఎస్ప్లనేడ్, మద్రాసు—1.

ఉద్దేశ్యములు, ఉత్తరాపేక్షలు:

ఆంధ్రప్రదేశ్, ఆదిలాబాద్ జిల్లాలోని నిర్మల్‌యందు ఈ కంపెనీ ఒక ప్రత్తి నూలు మిల్లును, నాణ్యమైన 60 నెంబరు నూలు వరకుగల వడకుటకు 12,000 మరకదుర్లుగల మిల్లును నెలకొల్ప సంకల్పించినది. నాణ్యమైన నూలునకు గల విక్రయ అవకాశముల ననుసరించి కంపెనీయొక్క భవిష్యత్తు మిక్కిలి ఆశాజనకముగానున్నది. రెండవ పంచవర్ష ప్రణాళికలో ఉత్పత్తి చేయదలచిన 18900 లక్షల పౌనుల నూలునకు 17600 లక్షల పౌనులే మనము తయారు చేసికొనగలిగియున్నందున యింకా 1300 లక్షల పౌనుల నూలు కొరతపడుచున్నందున తృతీయ పంచవర్ష ప్రణాళిక 22500 లక్షల పౌనుల నూలు ఉత్పత్తిని యెదురుచూస్తుంది.

ఆంధ్రప్రదేశ్‌లో సుమారు 4.6 లక్షల మగ్గాలు గలవు. ఈ మగ్గాల నేతగాండ్రలో చాలామంది తమకు కావలసిన నాణ్యమైన నూళ్ళ సప్లయికి వారికి దూరంగావుండే కోయంబత్తూరు, మధుర వగైరాలపై ఆధారపడియున్నారు. ప్రస్తుతము నాణ్యమైన నూలుకు మంచి అవసరం గలిగి, ఈ అవసరం నానాటికి పెరుగుతున్న తెలంగాణా జిల్లాలలో ఇప్పుడు నాణ్యమైన, అతి నాణ్యమైన నూలు తయారుచేసే మిల్లు ఒక్కటి కూడా లేదు. నాణ్యమైన నూలు తయారు చేయుటవలన హెచ్చు లాభాలు, కూలీ ఖర్చుల్లో మిగులు వగైరాలు వచ్చే అదన అవకాశాలు గలవు. నిర్మల్, ఆంధ్రప్రదేశ్ హస్త నిర్మిత కళా ఖండములకు ప్రఖ్యాతిగాంచిన ప్రదేశము. ఇది ప్రత్తి పండించే ఆదిలాబాద్, భైన్సా, నాందేడ్, పర్బని ప్రాంతములకు కేంద్రంగా ఉన్నది. ఇంతేకాకుండా అధికంగా నూలువాడే కరీంనగర్ జిల్లాకు మిక్కిలి సమీపంలో ఉంటుంది. మధ్యప్రదేశ్‌లో ఇతర ప్రత్తి పండించే ప్రాంతాలకు, నూలు వాడే కేంద్రాలకు కూడా సమీపములో ఉంటుంది. నిర్మల్‌లోని పవర్ స్టేషనుకు రామగుండం పవర్ స్టేషనుకు సమీపంలో ఉన్నందున కావలసినంత కరెంటుకూడా సప్లయి కాగలదు. రామగుండంలో పవర్ జనరేషన్ వృద్ధి చేసేందుకు కూడా ఏర్పాట్లు జరుగుచున్నాయి.

నెలకొల్పదలచిన యంత్రాలు మిక్కిలి ఆధునికమైనవై, శ్రేష్టమైన కూంబ్డ్ నూలు, అల్లిక నూలు, మెర్సిరైజ్డ్ నూలు, జంటనూలు వగైరాలను, కండెల్లో నూలుతోపాటు తయారు చేయగలరు. బ్లోరూము, డ్రాయింగ్ ఫ్రేములు, స్లబ్బర్ యింటర్‌వంటి ప్రారంభపు యంత్రముల దిగుమతికి కావలసిన లైసెన్సులకు దరఖాస్తులు చేయబడినవి. మరియు రింగు ఫ్రేములకు, కార్డింగ్ ఇంజనులకు, ఇండియాలో యంత్రాల నిర్మించేవారివద్ద ఆర్డరు ఉంచబడింది. 1964 ప్రారంభములో 4,000 మరకదుర్లున్నూ, మిగిలిన 8,000 మరకదుర్లు 1964 ఆఖరులోను పని ప్రారంభించగలవని అంచనా వేయబడినది.

పెట్టుబడి మొత్తము, సేకరణ మార్గములు

ఈ పారిశ్రామిక సంస్థ నెలకొల్పుటకు అంచనా మొత్తము (వ్యాపారమునందలి ధనముతో చేరి) రు. 54,25,000. ఈ సొమ్ము సేకరణ విధానము:—

(ఏ) వాటాల జారీవలన	రు. 25,00,000
(బి) బ్యాంకు, ఫైనాన్స్ కార్పొరేషనుల ఋణములద్వారా	రు. 15,00,000
(సి) యంత్రాల సరఫరాదార్లకు చెల్లింపులో వాయిదాలు వేయుట వలనను, యంత్రములమీద, యంత్ర వరికరాలమీద అరుగుదలలు తరుగుదలల క్రింద త్రోవుడు మొత్తాలనుండియు, అభివృద్ధి రాబాకు కేటాయింపు మొత్తాలనుండియు, రిజర్వులు వగైరాల మొత్తాలనుండియు సేకరింపవలన	రు. 14,25,000
	రు. 54,25,000

కనీస చందా

డైరెక్టర్లు ప్రస్తుతము జారీచేయుటకు నిర్ణయించి, కేటాయించి, చందాకు విడుదల చేసిన కనీస మొత్తము రు. 10,00,000.

లాభాల అంచనా

ఈ ఫ్యాక్టరీకి గల వరుసాయములవలనను, ఇన్‌కంటాక్సు చట్టములో క్రొత్త కంపెనీలకుగల ప్రత్యేక వసతులవలనను, కంపెనీ ఉత్పత్తి ప్రారంభించిన కొద్ది కాలములోనే వాటాలపై డివిడెండ్లు చెల్లించే విషయమును డైరెక్టర్లు ఆలోచింపగలుగుటకు కంపెనీ పరుమానము వుండగలదని ఆశింపబడుచున్నది.

డైరెక్టర్లు

కంపెనీ ఆర్టికల్స్ ఆఫ్ అసోసియేషన్ ప్రకారము కంపెనీ డైరెక్టర్లు, నలుగురికంటే తక్కువ లేకుండాను, ఎక్సు అఫీసియో మరియు స్పెషల్ డైరెక్టర్లతోచేరి పదునైదుమందికంటే ఎక్కువ లేకుండాను ఉండగలరు. డైరెక్టర్లబోర్డు కంపెనీ వ్యవహారములను నిర్వహించుటకు, నడుపుటకు హక్కు గలిగి, 1956 కంపెనీల చట్టము 1 కి లోబడి, హామీతోగాని, హామీ లేకుండాగాని, కంపెనీకై అప్పులు చేయవచ్చును. నామినీ డైరెక్టర్‌గాక, ఇతరులు డైరెక్టరు అగుటకు ముఖ్యమైన అర్హత, అతని పేరుమీద రు. 5,000 విలువగల వాటాలు ఉండవలెను.

పారితోషికము

ప్రతి డైరెక్టర్‌కు, నామినీ డైరెక్టరుతో సహా, ప్రతి సమావేశమునకు రు. 100/— వంతున చెల్లింపబడును. సమావేశము వాయిదాపడినా, కమిటీ సమావేశమైనా పై విధంగా చెల్లించబడును. ప్రయాణ ఖర్చులు, హొటల్, వగైరా సక్రమమైన ఖర్చులన్నియు, కంపెనీ తరఫున డైరెక్టర్ హోదాలో చేసిన ప్రయాణములకు సొమ్ము ఇవ్వబడును. కంపెనీ డైరెక్టర్లకు జనరల్ బాడీ మీటింగులో ప్రత్యేక తీర్మానము క్రింద అప్పుడప్పుడు ఆమోదింపబడే తీర్మానముల ననుసరించి, కేంద్ర ప్రభుత్వ అనుమతితో, ఇతర పారితోషికములు చెల్లించబడును.

మేనేజింగ్ ఏజెంట్లు:

తగుమైన అధికారము గలవారియొక్క ఆమోదమునకు లోబడుచూ, మెసర్సు పి. సూర్యనారాయణ అండ్ సన్సు (ప్రయివేట్ లిమిటెడ్, రిజిష్టర్డ్ ఆఫీసు 3 వ అంతస్తు, ఇండియన్ ఛేంబర్ బిల్డింగ్స్, ఎస్ప్లనేడ్—1 వారిని కంపెనీ మేనేజింగ్ ఏజెంట్లుగా, కంపెనీ రిజిష్ట్రార్ల ఆఫీసులో తనిఖీకి బహిరంగపరచబడియున్న ప్రతిపాదించిన షరతులు, నిబంధనలకు లోబడి, నియమించ ఆలోచనలో మున్నది. వీరి ఉద్యోగపు షరతులు ప్రభుత్వ ఆమోదమునకు లోబడియుండును. ప్రతిపాదింపబడిన ఈ మేనేజింగ్ ఏజన్సీయొక్క ముఖ్య కార్యము కంపెనీల మేనేజిమెంటు చేయుట. దీనికి రు. 1,00,000 చందా చేసిన మూలధనము గలదు. శ్రీ పి. సూర్యనారాయణ, శ్రీ పి. బలరామశాస్త్రి, శ్రీ పి. నటరాజశాస్త్రి, శ్రీ పి. హరినారాయణ పై కంపెనీ డైరెక్టర్లు. మరియు వారు ఈ కంపెనీలో కూడా మెంబర్లు, డైరెక్టర్లు. శ్రీ పి. సూర్యనారాయణ సదరు కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్. తిరుపతి కాటన్ మిల్సుకు ఈ కంపెనీ మేనేజింగ్ ఏజెంట్లు. వారి నియామకముమీద షరతులలో (ఎ) వీరిని 10 యేండ్ల కాలము మేనేజింగ్ ఏజెంట్లుగా నియమించుట, (బి) చట్టంలోని సెక్షన్ 348 లో నిర్వచించినట్లు నికరలాభములమీద కమిషన్ చెల్లింపుద్వారా పారితోషికము ఇచ్చుట అనగా వీరికి చెందే మొత్తం రు. 25,000—కనీసమొత్తమునకు లోబడి, లాభముల ననుసరించి, వారికి వచ్చే కమిషన్ వర్సంటేజి మార్పు చెందుచుండును. (సి) ఎక్సు అఫీసియో డైరెక్టర్లను నియమించుటకు అధికారము. (డి) ఈ హోదా వదలుకొనవలసివచ్చినప్పుడు తగుమైన పరిహారము పొందుట.

వివిధ తరగతుల వాటాదార్లకు కంపెనీయందుగల ఆసక్తి స్వభావము, పరిమితి

ఈ కంపెనీ వాటాదార్లకు రెండు రకములైన వాటాలే గలవు. ప్రిఫరెన్సు మరియు ఈక్విటీ వాటాలు. ప్రిఫరెన్సు వాటా ఒకటికి రు. 10— విలువ వంతున ఒక లక్ష వాటాలు గలవు. ఈక్విటీ వాటా ఒకటికి రు. 10 — విలువ వంతున 4 లక్షల వాటాలు గలవు.

ప్రిఫరెన్సు వాటాదార్లు 9.5% వంతున క్యుములేటివ్ ప్రిఫరెన్సు డివిడెండు మూలధనంనుండి పొందుటకు హక్కు గలిగియున్నారు. ఈ సొమ్ము చెల్లించేటప్పుడు కంపెనీ పన్ను మాత్రము ఉండదుగాని, ఇతర పన్నులు వసూలు చేయబడును. కంపెనీ మూసివేసే యెడల వీరి పెట్టుబడి వీరికి ముందుగా చెల్లిస్తారు. అంతకుమించి వీరికి కంపెనీపై యెట్టి హక్కులు ఉండవు. డిక్లేర్ చేయుటకుముందు బోర్డు ఆఫ్ డైరెక్టర్లు కొంత సొమ్ము రిజర్వుగా కేటాయించుటకు అధికారం గలదు. ఈక్విటీ వాటాదార్లకు కంపెనీవారు అప్పటికప్పుడు ప్రకటించే ప్రకారము తమ వాటాలపై డివిడెండ్లు పొందగలరు. ఐతే వీరికి డివిడెండ్లు చెల్లించే ముందు ప్రిఫరెన్సు వాటాదార్లకు చెల్లించిన తరువాత, మరియు ముఖ్యమైన ఆర్టికల్స్ (నెం. 97 నుండి 106 లో చేరిన ఆర్టికల్స్) ననుసరించియు, చెల్లించి పంపబడుచూ, వైడింగు అప్పుడు బాకీదార్ల చెల్లింపుల తరువాత కంపెనీయొక్క మిగత అప్పులు, ప్రిఫరెన్సు వాటాల మొత్తము, ఆ వాటాలమీది డివిడెండ్ల బాకీలు అంతా చెల్లించిన తరువాత మిగతా యీ వాటాలపై పంచబడును.

కంపెనీ సర్వసభ్య సమావేశములో, చేయి ఎత్తి తన వోటు యివ్వుటకు ప్రతి ఈక్విటీ వాటాదారునకు హక్కు గలదు. పోలింగ్ జరిగేటప్పుడు వాటాదారు చెల్లించిన పూర్తి ఈక్విటీ వాటాల దామాషా తానుగాని, తన ప్రాక్సీగాని వోటు వేయవచ్చును. కంపెనీలో తనకుగల వాటాల మొత్తము ఆనాటివరకు చెల్లింపవలసిన కాల్ మొత్తములో పూర్తిగా చెల్లించిననేగాని వాటాదారు సర్వసభ్య సమావేశములో పాల్గొని వోటు వేయు హక్కు పొందడని ఆర్టికల్స్ ఆఫ్ అసోసియేషనునందు నియమము గలదు. ప్రిఫరెన్సు వాటాదార్లకు, చట్టములో తెలిపిన విధముగా వోటింగ్ హక్కులు ఉండగలవు.

ప్రారంభపు ఖర్చులు

కంపెనీ యేర్పాటుకు, రిజిస్ట్రేషన్ వగైరాలకు ప్రారంభపు ఖర్చు రు. 15,000 మొత్తమగునని అంచనా వేయబడినది. ప్రస్తుతం జారీచేసే వాటాల ఖర్చులు, బ్రోకరేజి, కమిషన్ వగైరాలతో చేరి రు. 50,000. ఈ విధముగా ప్రారంభపు ఖర్చుల మొత్తము రు. 65,000 అని అంచనా. ఈ ఖర్చులకు సొమ్ము ప్రారంభములో కంపెనీ డైరెక్టర్లు ప్రమోటర్లు అగు శ్రీ పి. సూర్యనారాయణ మరియు శ్రీ ఎల్. ఎన్. అగర్వాల్‌గార్లచే కంపెనీ తరఫున అవసరమైనంతవరకు తిరిగి చెల్లించే షరతుపై ఖర్చు పెట్టబడును.

డైరెక్టర్లకు, ప్రమోటర్లకు గల ఆసక్తి

1. శ్రీ పి. సూర్యనారాయణ, శ్రీ పి. బలరామశాస్త్రి, శ్రీ పి. నటరాజశాస్త్రి, శ్రీ పి. హరినారాయణ కంపెనీ డైరెక్టర్లు, మెసర్సు పి. సూర్యనారాయణ సన్స్ ప్రయివేట్ లిమిటెడ్‌యొక్క డైరెక్టర్లు. వీరిని (కేంద్ర ప్రభుత్వము, మరియు సర్వసభ్య సమావేశంల ఆమోదమునకు లోబడి) కంపెనీ మేనేజింగ్ ఏజెంట్లుగా నియమించ ఆలోచనలో వున్నది. వీరిని ఆవిధముగా నియమించినచో, మేనేజింగ్ ఏజెంట్లుగా వారికి రావలసిన కమిషన్‌నందు ఆసక్తి కలిగియుండురు.

2. కంపెనీ ప్రారంభపు ఖర్చులు, మరియు కంపెనీ రిజిస్ట్రేషన్‌కు ప్రాజెక్టు ప్రారంభించుటకు, ప్రాస్పెక్టస్ జారీకి మరియు ఇతర చిల్లర ప్రారంభపు ఖర్చు, కంపెనీ సర్టిఫికేటు పొంది ప్రారంభింపబడేవరకు శ్రీ పి. సూర్యనారాయణ, శ్రీ ఎల్. ఎన్. అగర్వాల్ ఖర్చు పెట్టెదరు. వీరికి కంపెనీ ధనమునుండి, వాటాలపై వసూలైన మొత్తములనుండి వారి వారికి రావలసిన మొత్తములు చెల్లింపబడును.

3. డైరెక్టర్లు బోర్డు సమావేశములకు, లేక కమిటీ సమావేశములకు హాజరగుటవలన వారికి చెందవలసిన పారితోషికము మరియు ప్రయాణ ఖర్చులు, ఇతర అవసరమైన ఖర్చులు అలవెన్సులు, ఏమైనవున్న అవియు రాబట్టుకొనుటయందు, కంపెనీలో తమ వాటాలపై రావలసిన డివిడెండ్లు రాబట్టుకొనుటయందు ఆసక్తి గలిగియున్నారు. ఏ డైరెక్టరుగాని, ప్రమోటర్‌గాని, ఇతర కంపెనీ, లేక ఫరము సభ్యుడుగా లేక, స్వతంత్రముగా, కంపెనీ కొనిన లేక కొనబోవు ఆస్తులందు ఆసక్తి కలిగి ఉండలేదు. మరియు వారికి డైరెక్టరు అగుట, లేక ఆ హోదా పొందుటకు యెట్టి సొమ్ము చెల్లించిగాని, లాభము చూపిగాని, లేక చెల్లించుటకు అంగీకరించిగాని, లేక ఇవ్వదలచిగాని, లేక వారిని ప్రోత్సహించుటకొరకై ఇతరులు ఇచ్చిగాని, ఇవ్వదలచిగాని, ఇవ్వ సంగీకరించిగాని ఉండలేదు. మరియు ఈ కంపెనీ స్థాపన విషయములోను, ప్రోత్సహించుటలోను ఏ డైరెక్టరునకుగాని, వారు చేసిన సేవకు, లేక వారు డైరెక్టరుగావున్న కంపెనీ లేక ఫరము చేసిన సేవలకుగాని, యెట్టి సొమ్ము చెల్లించిగాని, లాభం చూపిగానియుండలేదు. మరియు కంపెనీ ప్రమోటర్లలోను, ఆఫీసర్లలోను యెవరికిగాని కంపెనీ పని చేసినందుంకై యెట్టి సొమ్ముగాని లాభముగాని యివ్వలేదు, చెల్లించలేదు లేక యిప్పుడుగాని యివ్వబోవు సుద్దేశ్యం కూడా లేదు.

తనిఖీ

కంపెనీ మెమొరాండం కంపెనీ రిజిష్ట్రార్ల ఆఫీసునందున్నూ, వాటి కాపీలు కంపెనీ హెడ్ ఆఫీసునందున్నూ, చందాల వసూలు పూర్తి అగువరకు ఆఫీసు పనివేళలలో తనిఖీ చేసికొనవచ్చును.

దరఖాస్తుల, వాటాల కేటాయింపు

వాటాల దరఖాస్తు కంపెనీ నిర్ణయించిన ఫారముమీదనే పంపవలెను. ఈ ఫారము ప్రాస్పెక్టస్‌తో కూడా వున్నది. దరఖాస్తును, దరఖాస్తు సొమ్ముతో కంపెనీ హెడ్ ఆఫీసునకుగాని, రిజిష్ట్రార్లు ఆఫీసునకుగాని, లేక కంపెనీ ప్రాస్పెక్టస్‌లో తెలిపిన బ్యాంకర్లకు, లేక బ్రోకర్లకు చందాలు వసూలు గడువులోగా చేరునట్లు పంపవలెను.

వాటాల అలాటుమెంటు చేయునప్పుడు దరఖాస్తు సొమ్ము పూర్తిగా వాడుకచేయబడును. అలాటుమెంటు చేసిన వాటాల మొత్తము దరఖాస్తు చేసిన దానికంటె తక్కువైనా మిగిలిన పై మొత్తమునుండి అలాటుమెంటు చేసిన పిదప చెల్లించవలసియున్న మొత్తమును సర్దుబాటు చేసి, అట్లైన మిగులున్నదే తిరిగి తమకు ఇవ్వబడును. దరఖాస్తుదార్లకు వాపసు చేయవలసియున్న సొమ్మునంతయు చెక్కుద్వారా కంపెనీ బ్యాంకులమీద జారీచేసి, పోస్టుద్వారా పంపబడును. లేదా చందాల వసూళ్ళు ముగించిన తేదీ లగాయతు రెండు నెలలలోగా వాపసు చేయబడును. ఈ సొమ్ముకు కంపెనీ వడ్డీ చెల్లించదు. అలాటుమెంటు చేసిన వాటాలు నెలలోగా షేరు సర్టిఫికేట్లు డెలివరికి సిద్ధముగాగలవు.

ప్రాస్పెక్టస్, దరఖాస్తు ఫారముల కాపీలు, కంపెనీ రిజిష్ట్రార్ల ఆఫీసు, హెడ్ ఆఫీసు నుండిగాని, లేక కంపెనీ బ్యాంకర్ల లేక బ్రోకర్లనుండిగాని పొందవచ్చును.

దరఖాస్తుతో చెల్లించిన మొత్తమునకు రశీదు జారీచేయబడదు. కాని వాటాల అలాట్‌మెంటు అంగీకారపు లెటర్ ద్వారాగాని లేక వాటాల అలాట్‌మెంటు నిరాకరణ లెటర్ ద్వారాగాని, వాటాల అలాట్‌మెంటు పూర్తిగా చేయనియెడల, అదనముగా చెల్లించియున్న సొమ్ము తిరుగు పంపుటద్వారాగాని సొమ్ము చేరినట్లు తెలియపర్చబడును. సొమ్ము వాపస్ చేయబడునప్పుడు మాత్రము బ్యాంకు కమిషన్ యేమైనా చెల్లించవలసియున్నయెడల, దానిని దరఖాస్తుదారే చెల్లించుకొనవలసియుండును.

సి. ఎస్. లోగనాథన్	టి. ఎస్. నారాయణస్వామి
పి. బలరామశాస్త్రి	కే. పళని
పి. సూర్యనారాయణ	సి. ఎస్. నరసింహన్
పి. నటరాజశాస్త్రి	ఎల్. ఎన్. అగర్వాల్
పి. హరినారాయణ	ఆర్. వెంకటసుబ్బారెడ్డి

తేది 1963 ఫిబ్రవరి 15, డైరెక్టర్లు

పాతుమగారి 'బాలసంజీవిని' (Regd)
పిల్లల లివర్ అండ్ స్ప్లీన్ వ్యాధులను నివారించును.
డా. పిల్లా పాపయ్య పాత్రుడు & బ్రదర్సు
19, దక్షిణ వాడా వీధి, మైలాపూరు, మద్రాసు—4. ఫోను: 71354
బ్రాంచి: 7, సారంగపాణి కోవెల తూర్పు వీధి, కుంభకోణం.
అన్ని మందుల షాపులలోను దొరకును.

నిడదవోలు బాకులో ఉత్తమ పంచాయతీలు

నిడదవోలు, ఫిబ్రవరి 13:— పంచాయితీ సమితి అధ్యక్షుడు, జిల్లా పంచాయితీ ఆఫీసరు, జిల్లా వ్యవసాయశాఖాధికారి, కొవ్వూరు రెవిన్యూ డివిజనలు ఆఫీసరు శ్రీ ఎం. శివాజీరావ్ అధ్యక్షతను ఇక్కడ సమావేశమై, నిడదవోలు పంచాయితీ సమితి ఏరియాలో తాడిమళ్ళ పంచాయితీ కొవ్వూరు పంచాయితీ సమితి ఏరియాలో పెనకనమెట్ట పంచాయితీ ఉత్తమ పంచాయితీలని నిర్ణయించడమైనది. (మ. వి.)

జాతి జాగృతికి 'ఆకాశవాణి' జాతీయ గీతాలు

భారీయెత్తున వివిధ భాషలలో ప్రసారం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14:— వివిధ భారతీయ భాషలలో ఉత్తేజకరమైన దేశభక్తి గీతాలను, కదానికి పనికివచ్చే పదాలను, బాణీలను ఆకాశవాణి ప్రసారం చేస్తుంది.

దేశం నలుమూలలనుంచి అందిన వేలాది సమర గేయాలలో వివిధ కేంద్రాలనుంచి వివిధ భారతీయ భాషలకు చెందిన 500 గేయాలను లోగడనే ఆకాశవాణి ప్రసారం చేసింది. ప్రస్తుతం జాతీయ మనస్తత్వం ప్రతిధ్వనించే గీతాలివి.

ఈ గీతాలలో, బాణీలలో కవులు, గాయకులు, సైనిక, పోలీసుబ్యాండు బృందాలు, 'ఆకాశవాణి' వాద్యబృందంవారు సంతరించినవి ఉన్నాయి. ఇందులో కొన్ని పాటలు బొంబాయి, కలకత్తా, మద్రాసుకు చెందిన ప్రసిద్ధ నేపథ్య గాయనీ గాయకులచే పాడించారు. శ్రీ రవీంద్రనాథ్ టాగూర్, డి. యల్. రాయ్, మహమ్మద్ ఇక్బాల్, సుబ్రహ్మణ్యభారతి గీతాలు కూడా యిందులో ఉన్నాయి.

అన్నిభాషలలోకి ఎక్కువ గీతాలు హిందీలో (401) అందాయి. తెలుగులో 73 గీతాలు అందాయి. భారత వైమానికదళం 19 యుద్ధగీతపు బాణీలు సమర్పించారు.

కలకత్తా, ఫిబ్రవరి 13:— 1965 అక్టోబరు 1 నుంచీ పశ్చిమబెంగాల్ రాష్ట్రంఅంతటా వాణిజ్యసంస్థల ఉద్యోగులకు ఎంప్లాయీస్ స్టేట్ ఇన్సూరెన్సుపథకంఅమలుజరపాలనినిర్ణయించింది.

విపణివీధి

విజయవాడ బులియన్ మార్కెట్

విజయవాడ, ఫిబ్రవరి 14:—

వెండి 1 కిలోగ్రాం	220—00
10 గ్రాములు	2—00

మద్రాసు బులియన్ మార్కెట్

మద్రాసు, ఫిబ్రవరి 14:—

వెండి 1 కిలోగ్రాం	230—00
,, చిల్లర (10 గ్రాములు)	2—35

మద్రాసు మార్కెట్ ధరలు

వేరుశనగ బోల్డు	63—00
సుపీరియర్	67—00
వేరుశనగనూనె ఎక్సైజ్‌పన్నుతో మద్రాసు గోడౌన్‌వద్ద	161—00
తిరుపుత్తూరు ఆముదము ఎక్సుపెల్లర్ మద్రాసు గోడౌన్	149—00
కొబ్బరినూనె 16— కె.జి.టిన్ను	54—50
రాజా ఆరోస్	53—25
పంచదార లోకల్ క్వింటాల్	116—25
వేరుశనగ కేక్	29—50

శ్రీకాకుళంలో శానిటరీ పనివారి సమ్మె

కాంపెన్సేటరీ అలవెన్సు నిమిత్తం

శ్రీకాకుళం, ఫిబ్రవరి 14:— ఇక్కడి మున్సిపాలిటీకోని శానిటరీ పనివాళ్ళు 11 వ తేదీ మధ్యాహ్నంనుంచి సమ్మె చేస్తున్నారు.

1961 నవంబరునుంచి 62 నవంబరువరకు కంపెన్సేటరీ అలవెన్సు క్రింద మూడురూపాయలు యివ్వాలని వీరికోరిక. కొత్తస్కేళ్ళు తమకు కావలెనా అనే నిర్ణయాన్ని సకాలంలో ఆయా కార్మికులు తెల్పుకోలేక పోయారు.

కార్మికులకు రావలసిన జీతం బకాయీల విషయమై పూర్వం ఒకదఫా ప్రభుత్వానికి మున్సిపాలిటీ వ్రాసింది కాని నిర్ణయం వచ్చేవరకు సహనం వహించక శానిటరీ కార్మికులు అప్పట్లో కూడా సమ్మెచేశారు.

ఈ సందర్భంలో బకాయి జీతాలు 1962 డిశంబరునుంచి మంజూరైనాయి.

సమ్మె విరమింపచేయడానికి హెల్తుఆఫీసరు ప్రభృతులు యత్నిస్తున్నారు. (మ. వి)

రక్షణ నిధికి లండన్ లోని ఇండియా జర్నలిస్టుల విరాళం

లండన్, ఫిబ్రవరి 13:— లండన్‌లోని ఇండియా జర్నలిస్టుల సంఘంవారు 1560 రూపాయలను రక్షణ నిధికి విరాళంగా యిచ్చారు. భారత హైకమిషనర్ శ్రీ చాగ్లాకు ఈ విరాళాన్ని జర్నలిస్టుల సంఘం అధ్యక్షుడు డాక్టర్ టి. పి. బాసు స్వయంగా అందజేశారు.

విజయవంతమైన 2వ వారం
శేష్‌మహల్ - విజయవాడ
విశాఖపట్టణం - పూర్ణా
కాకినాడ - సినిమా మెజస్టిక్

గురుదత్ ఫిలిమ్స్ వారి
సాహిబ్ బీబీ ఔర్ గులామ్
మీనాకుమారి, వహీదా, గురుదత్,
దర్శకత్వం: అబ్రార్ ఆల్వీ
సంగీతం: హేమంత్ కుమార్
శ్రీ కృష్ణా పిక్చర్సు రిలీజు.
SUVARNA

ఏ.జీస్ నీలగిరి తైలము
★ ఇన్‌ఫ్లుయెంజా
★ జ్వరము
★ నొప్పులకును

శ్రేష్ఠమైన తయారీ. సరైన సైజు.

దేవీ బనియనులు
దేవీ నిట్టింగ్ కంపెని
GRAMS: "DEVI" తిరుపూర్. S.Rly. PHONE: 150

గుంటూరు — శ్రీ లక్ష్మి పిక్చరు ప్యాలెస్
కాకినాడ — మినర్వా టాకీస్
ఏలూరు — శ్రీ గోపాలకృష్ణా టాకీస్
కర్నూలు — విక్టరీ టాకీస్
కడప — శ్రీ కృష్ణా పిక్చర్ ప్యాలెస్



హైద్రాబాద్ కెమికల్ అండ్ ఫెర్టిలైసర్సు లిమిటెడ్

రిజిష్టర్డు ఆఫీసు
100 బషీర్ బాగ్, హైద్రాబాద్



HCF



ఆహార స్వయంసమృద్ధి సాధనకు మరొక మెట్టు
నేటి సాయంత్రం 5-30 గంటలకు
మౌలాలీ - సెంట్రల్ రైల్వే - హైద్రాబాద్ లో
రోజుకు 50 టన్నుల ఉత్పత్తి శక్తిగల సల్ఫూరిక్ యాసిడ్ యంత్రాంగం మరియు
రోజుకు 150 టన్నుల సూపర్ పాస్ఫేట్‌ను ఉత్పత్తిచేసే యూనిట్‌కు
కేంద్రప్రభుత్వ ఖారీవరిశ్రమల మంత్రి
శ్రీ సి. సుబ్రహ్మణ్యం
ప్రారంభోత్సవం చేస్తారని సంతోషపూర్వకంగా ప్రకటిస్తున్నారు
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి
డా. ఎన్. సంజీవరెడ్డి
అధ్యక్షత వహించుటకు దయతో అంగికరించిరి.
ఫ్యాక్టరీ కేంద్రములు:

మౌలాలీ సెంట్రల్ రైల్వే | బెల్లంపల్లి సెంట్రల్ రైల్వే | బోధన్ సెంట్రల్ రైల్వే

Printed and Published by S. V. SWAMY, B.A., on behalf of Andhra Prabha Ltd., and Printed at Andhra Prabha Press and Published at Vijayawada-3. Editor: NEELAM RAJU VENKATASESHAIAH.

Regd. No. A4

ఉదయం THE LARGEST CIRCULATED TELUGU DAILY

VIJAYAWADA. ANDHRA PRABHA.

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA & CHITTOOR

"ఆంధ్రప్రభ" చందా వివరాలు

	అధికార నియుక్తులగు ఏజెంట్లుగల ప్రదేశాలలో	పోస్టుద్వారా
	రు. న.	రు. న.
ఒక నెలకు	2.40	2.65
3 నెలలకు	7.00	7.90
6 నెలలకు	14.00	15.50
సంవత్సరానికి	28.00	31.00

హిప్నాటిజంతో శస్త్ర చికిత్స

(బ్రన్స్‌విక్, జార్జియా ఫిబ్రవరి 14–

బెర్నీ హారిసన్ (క్రెబ్స్) అనే 35 ఏళ్ళ ప్రాయంగల మహిళ వెన్నెముకతో సంబంధించిన వ్యాధితో బాధపడు తున్నందున డాక్టర్ బెర్ అలిన్ ఆమెను యోగనిద్ర (హిప్నాసిస్)లో వుంచి జయప్రదంగా శస్త్రచికిత్స చేశారని నేడు యిక్కడ తెలియవచ్చింది.

సంపుటి: 28 సంచిక: 45 ★ విజయవాడ 16-2-1963 శనివారం ★ 6 పేజీలు వెల: 7 నయాపైసలు

విశాఖవద్ద పెద్ద ఉక్కుఫ్యాక్టరీ స్థాపనకు కేంద్రం యోచన

ప్రాథమిక పరిశీలనకూడా పూర్తిఅయినట్లు హైదరాబాదులో మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం ప్రకటన

:x:

పారిశ్రామికాభివృద్ధి విషయంలో ఏ రాష్ట్రంపట్ల పక్షపాతం చూపడం జరగదని స్పష్టీకరణ

:x:

విద్యుచ్ఛక్తి ఉత్పత్తిలో ఆంధ్రప్రదేశ్ సాధించిన అభివృద్ధికి ప్రశంస

(ఆంధ్రప్రభ విలేఖరి) హైదరాబాద్, ఫిబ్రవరి 15:–

ఆంధ్రప్రదేశ్‌లో పరిశ్రమలను ఎక్కువగా స్థాపించడానికి లైసెన్సులను మంజూరుచేయాలని తాను మొదటినుండి సూచిస్తూ వచ్చానని, కేంద్రంలో మంత్రి అయినతరువాత ఆంధ్రలో పరిశ్రమల స్థాపనకు తాను చాలా కృషిచేశానని భారీ పరిశ్రమల మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం నేడు ప్రకటించారు.

పత్రికా విలేఖరుల సమావేశంలో ప్రసంగిస్తూ సముద్రతీర ప్రాంతాలలో ఉక్కు ఫ్యాక్టరీలను ఏర్పాటు చేయడం చాలా అవసరమని, ఈ సందర్భంలో విశాఖపట్టణంవద్ద, గోవాలోను రెండు ఉక్కు ఫ్యాక్టరీలను నెలకొల్పాలని ఆలోచిస్తున్నామని తెలియజేశారు.

ఈ ఫ్యాక్టరీల స్థాపనవిషయమై ప్రాథమిక పరిశీలన పూర్తిఅయినదని, ఆతరువాత జరుగవలసిన పరిశీలన జరుగుతూ వున్నదని శ్రీ సుబ్రహ్మణ్యం వెల్లడిచేశారు.

గోవా, విశాఖపట్టణాలవద్ద నెలకొల్పే రెండు ఉక్కు ఫ్యాక్టరీలలోను 30 లక్షల నుండి 50 లక్షల టన్నులవరకు ఉక్కు ఉత్పత్తి కాగలదని శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు. సముద్ర తీర ప్రాంతాలలో ఉక్కు ఫ్యాక్టరీలను నెలకొల్పడం దేశంలో ఉక్కు పరిశ్రమ అభివృద్ధికి చాల అవసరమని అందుచేతనే గోవా, విశాఖపట్టణాలలో ఈ ఫ్యాక్టరీలను నెలకొల్పాలన్న ఆలోచన కలిగిందని పేర్కొన్నారు.

కేంద్రంలో తాను మంత్రి అయిన తరువాత ఆంధ్రప్రదేశ్‌కు పరిశ్రమల కేటాయింపులో చాల సహాయంచేశానని ప్రకటించినప్పుడు, ఒక విలేఖరి అందుకొని, ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించిన పరిశ్రమలలో కొన్నిటిని తెలియచేయవలసిందని కోరారు. దానికి సమాధానమిస్తూ వెంటనే తాను సమాధానమివ్వలేనని, కాని అనేక పరిశ్రమలను నెలకొల్పడానికి నిర్ణయించామని శ్రీ సుబ్రహ్మణ్యం మాత్రం వివరించారు.

పక్షపాతం చూపడంలేదట

దేశంలో వివిధ ప్రాంతాలమధ్య అభివృద్ధిలో గల తేడాలను నిర్మూలించాలని విశ్వసిస్తున్నవారిలో తాను ఒకడినని ఈ విధానం గట్టిగా అమలు జరుగు తున్నదని, శ్రీ సుబ్రహ్మణ్యం స్పష్టం చేశారు. దేశంలో ఏ ఒక్క రాష్ట్రంపట్ల పక్షపాత దృష్టితో వ్యవహరించలేదని, పరిశ్రమల విషయమై పట్టుదలచూపని రాష్ట్రాలలో కూడా కేంద్రప్రభుత్వం పరిశీలన సాగించిందని అన్నారు.

ప్రశ్న: పారిశ్రామికంగా అభివృద్ధి అయిన రాష్ట్రాలకు కేంద్రంలోపలుకుబడి వున్నమాట నిజమేనా?

శ్రీ సుబ్రహ్మణ్యం:– ఇది పూర్తిగాతప్పు. మనుషులమై జన్మించాంకనుక కొన్ని పొరపాట్లు వుండవచ్చు. ఈ పొరపాట్లు కొద్దిగామాత్రమే వున్నాయి. నాకు మటుకు నేను ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కువపరిశ్రమలను స్థాపించాలని మొదటినుండి చెపుతూవచ్చాను.

రామచంద్రపురంవద్ద భారీ విద్యుత్‌పరికరాల ఫ్యాక్టరీ స్థాపనగురించిప్రస్తావించి, భోపాల్, తిరుచునాపల్లి, రామచంద్రపురం, రాంచీలవద్ద నిర్మించే ఫ్యాక్టరీల గురించి నివేదికలపై తుది నిర్ణయం చేయడానికి జెకోస్లోవేకియాకు భారత ప్రతినిధులు తరలివెళ్లారని శ్రీ సుబ్రహ్మణ్యం తెలియజేశారు.

ఇంతవరకు ఒడంబడికపై సంతకాలుజరుగనందున రామచంద్రపురం ఫ్యాక్టరీలో మార్పులు జరిగినప్పటికీ కొత్త ఒడంబడిక అవసరంలేదని పేర్కొన్నారు.

రామచంద్రపురంవద్ద నిర్మించే ఫ్యాక్టరీలో మొదట 25 మెగావాట్ల టర్బైన్లు తరువాత 12 మెగావాట్ల టర్బైన్లు ఉత్పత్తి కాగలవని, రెండవ దశలో మూడు మెగావాట్ల టర్బైన్లు తయారు కాగలవని శ్రీ సుబ్రహ్మణ్యం వివరించారు.

ప్రశ్న: 25 మెగావాట్ల టర్బైన్ల ఉత్పత్తి ప్రారంభించడంవల్ల ఉద్యోగావకాశాలు ఎక్కువగా ఉండగలవు. ఆపని ఎందుకు చేయరాదు?

శ్రీ సుబ్రహ్మణ్యం:– భారీ పరిశ్రమల స్థాపన వల్ల ఉద్యోగావకాశాలు పరిమితంగానే వుంటాయి. కాని ఇతర పరిశ్రమలలో ఉద్యోగాల వ్యాప్తికి భారీ పరిశ్రమలు తోడ్పడుతాయి.

ప్రశ్న:–రామచంద్రపురం ఫ్యాక్టరీనుంచి సీడర్ సంపులను వేరుచేస్తున్నామన్నమాట నిజమేనా?

శ్రీ సుబ్రహ్మణ్యం:– ఇది ఎంత మాత్రం నిజంకాదు.

ప్రశ్న:– మూడు మెగావాట్ల టర్బైన్లను ఉత్పత్తి చేయగలమని జెక్ అధికారి ప్రకటించారు. కేంద్ర ప్రభుత్వమే ఎందుకు ప్రకటించలేదు?

శ్రీ సుబ్రహ్మణ్యం:– రెండు వారాల క్రిందట జెక్‌నిపుణుల నివేదిక అందింది. ఢిల్లీలో నిపుణులు ఈ నివేదికను పరిశీలిస్తూవున్నారు.

ఫ్యాక్టరీకి అవసరమైన విద్యుచ్ఛక్తిని సరఫరా చేయ్యగలమని రాష్ట్ర ప్రభుత్వం హామీ యిచ్చిందని కేంద్రమంత్రి అన్నారు.

ఈ సందర్భంలో ప్రక్కనేవున్న ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి జోక్యం కలిగించుకొని రాష్ట్ర అవసరాలను తగ్గించుకొని అయినా విద్యుచ్ఛక్తిని సరఫరాచేయ గలమని హామీ యిచ్చామని అన్నారు.

నాగార్జునసాగర్, శ్రీశైలం ప్రాజెక్టులు

ఆంధ్రప్రదేశ్‌లో విద్యుచ్ఛక్తి కొరత ఎక్కు

[మిగతా 4 వ పేజీలో]



రామచంద్రపురంలో భారీవిద్యుత్పరికరాల కర్మాగారం నెలకొల్పబడనున్న స్థలంవద్ద శుక్రవారంనాడు కేంద్ర మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం, ముఖ్యమంత్రి శ్రీ ఎన్. సంజీవరెడ్డి, పరిశ్రమల మంత్రి శ్రీ ఎమ్. ఎన్. లక్ష్మీనరసయ్య కలసి కర్మాగార నిర్మాణం వివరాలతో కూడిన కరపత్రాన్ని పరిశీలించారు

'భారీవిద్యుత్పరికరాల కర్మాగారం రామచంద్రపురంలోనే సుస్థిరం'

:x:

జనరేటర్ల విషయంలో సాంకేతిక సమస్యలు తొలగినవని శ్రీ సుబ్రహ్మణ్యం ప్రకటన

హైదరాబాద్, ఫిబ్రవరి 15:–

రామచంద్రపురం వద్దనే భారీ విద్యుత్పరికరాల కర్మాగారాన్ని నిర్మించడం జరుగుతుందని కేంద్ర భారీ పరిశ్రమల మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నేడు సుస్పష్టంగా హామీ ఇచ్చారు.

ఫ్యాక్టరీ నిర్మాణం విషయంలో ఏవో అల్పమైన అపోహల కారణంగా ఇటీవల పెద్ద తుపాను బయలుదేరడాన్ని గురించి కేంద్ర మంత్రి ప్రస్తావించారు.

వాణిజ్య మండలుల సభ్యులు ఇచ్చిన స్వాగతానికి సమాధానమిస్తూ శ్రీ సుబ్రహ్మణ్యం "భారీ విద్యుత్పరికరాల ఫ్యాక్టరీకి సంబంధించినంత వరకూ రామచంద్రపురం దృష్టిలో లేకపోవడమంటూ ఎప్పుడూ జరగలేదు. జనరేటర్ల శక్తిని పెంచే విషయంలో మాత్రం సాంకేతికంగా కొన్ని ఇబ్బందులు ఉన్నాయి. అయితే ఎక్కువ శక్తిగలవాటిగా మార్చడానికి జెక్ నిపుణులు ఇప్పుడు అంగీకరించారు" — అని వివరించారు.

యూనిట్ల శక్తిని 60 మెగావాట్లనుండి 100 మెగావాట్లకు మార్చడంలో గతంలో సాంకేతిక ఇబ్బందులను గురించి ప్రస్తావిస్తూ, చివరకు ఇలా మార్చడానికి జెక్ నిపుణులు అంగీకరించారని, ఇక ఈవిషయంలో ఎట్టి అవరోధమూ ఉండబోదనే ఆశిస్తున్నామని ఆయన అన్నారు.

నిపుణులతోనిండిన ఒక భారతీయ బృందమూ భారీ పరిశ్రమల కార్యదర్శి ఇప్పుడు జెకోస్లోవేకియాలోనే ఉన్నారని నాలుగు ప్రాజెక్టులను గురించి వారు చర్చలు జరుపుతున్నారని, ఈ నాలుగు ప్రాజెక్టుల ఏర్పాట్లు తుది రూపం తాల్చినపిదప వారు తిరిగి రాగలరని కేంద్రమంత్రి తెలియజేశారు.

రామచంద్రపురంవద్ద భారీ విద్యుత్ పరికరాల కర్మాగార నిర్మాణం విరమించబడగలదనే లేనిపోని పుకార్లు వ్యాపించడంవల్ల, ఇప్పటికు వచ్చినప్పుడు "తన కెట్టి స్వాగతంలభించగలదో" తనకు తెలుసునని, ఆయన అన్నారు. ఫ్యాక్టరీ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా 6 వేల ఎకరాల స్థలాన్ని యిచ్చినప్పుడు, గత సంవత్సరమల్లా ఫ్యాక్టరీ నిర్మాణ కృషి కొనసాగినప్పుడు, ఈ ఫ్యాక్టరీ నిర్మాణం కొనసాగదని మాటవరసకు సబబైన కారణాన్ని పురస్కరించుకొని, ఎవరు చెప్పినప్పటికీ, ప్రజల కిది నిస్పృహ ఆశాభంగం కలిగించితీరుతుందని ఆయన పేర్కొన్నారు.

అయితే ఇటి ఆశాభంగాన్ని, ప్రజాస్వామికంలో తట్టుకోనడానికి మనం సిద్ధంగా వుండాలని, ప్రజల అభిప్రాయాలను, భావప్రతిభావాలను మనం తెలుసుకోవాలని, కాని తానే ఈ స్థితిలోవున్నట్లయితే ఏవిధంగా యీ పరిస్థితిని గురించి ఏమి భావించేవాడినో

(మిగతా 3 వ పేజీ

రాయబారవర్గానికి కేంద్రమంత్రి హామీ

హైదరాబాద్, ఫిబ్రవరి 15:– భారీ విద్యుత్ పరికరాల ఫ్యాక్టరీ రామచంద్రపురంనుంచి మరొక చోటికి తరలింపబడబోదని కేంద్ర భారీ పరిశ్రమల మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం తన దగ్గరకు శ్రీ తెన్నేటి విశ్వనాథం నాయకత్వాన రాయబారం వచ్చిన జాతీయ ప్రజాస్వామ్యవాదుల(నేషనల్ డెమోక్రాట్స్)కు హామీనిచ్చారు.

మంత్రి రాయబారవర్గంతో ఆంధ్రకు పెద్ద ప్రయోజనాలు కలుగగలవని హామీ ఇచ్చారు. ఎలెక్ట్రికల్స్ పాండ్రి సెక్షన్‌ను

(మిగతా 3 వ పేజీలో)

చీఫ్ ఇంజనీర్ శ్రీ జి. నరసింహారావు రామచంద్రపురం కర్మాగారానికి సంబంధించిన కట్టడాల నిర్మాణంగురించి మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యంకు వివరించారు

"ఇదేమిటండీ! ఒక్క సారిగా వదినోడు బరువు తగ్గిపోయానే!" "ఆ తగ్గినబరువు నీది కాదు. నువ్వు అమ్మేసిన బంగారానిది!"

ఇరాక్ రాజు ఫైజల్ భార్య

న్యూయార్కు న్యాయస్థానంలో తీర్పు

న్యూయార్కు, ఫిబ్రవరి 15:– పారిస్‌లో జన్మించి అమెరికా పౌరసత్వం స్వీకరించిన కుమారి జెనెవిల్ అర్నాల్డు 1958 తిరుగుబాటులో మరణించిన ఇరాక్ రాజు ఫైజల్ భార్య అని న్యూయార్కు న్యాయస్థానానికి చెందిన న్యాయమూర్తి సామ్యూల్ డిఫాల్కో నిన్న తీర్పు చెప్పారు. కుమారి అర్నాల్డు తాను ఫైజల్‌ను 1957 లో బాగ్దాద్‌లోనే వివాహ మాడినట్టు తెలియజేసింది.

ప్రాథమిక ఇంగ్లీషు పుస్తకము

3 వ తరగతి

(ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు వారిచే ప్రకటించబడిన ఇంటిగ్రేటెడ్ సిలబస్ ననుసరించి వ్రాయబడి రంగురంగుల బొమ్మలతో ప్రచురింపబడిన) కాపీలు సిద్ధంగా ఉన్నవి

కవిరాజ పబ్లిషర్సు

మారీస్‌పేట — తెనాలి

రాష్ట్రపతి రోడ్డు — సికింద్రాబాదు



బ్రాంచి ఆఫీసు: 69-సి. రాష్ట్రపతి రోడ్డు, కింగ్సువే, సికింద్రాబాద్. ఫోన్: 74605.

డీలర్లు. ఫొనిక్స్ సిండికేట్, కాన్వెంట్ స్ట్రీట్, విజయవాడ—1. ఫోన్: 173.

ప్రెసిడెంట్ డీగోల్‌పై తిరిగి హత్యాప్రయత్నం

:x:

పారిస్‌లో పెద్దఎత్తున అరెస్టులు

పారిస్, ఫిబ్రవరి 15:–

ఫ్రాన్సు ప్రెసిడెంట్ జనరల్ డీగోల్‌పై తిరిగి నేడు హత్యా ప్రయత్నం జరిగింది. ఈ సందర్భంగా పెద్దఎత్తున అరెస్టులు జరిగినట్లు ఫ్రెంచి అధికారవర్గాలవారు ప్రకటించారు.

పారిస్‌లోని సైనిక కళాశాలను నేటి ఉదయం జనరల్ డీగోల్ దర్శించినప్పుడు హత్యా ప్రయత్నం జరిగినట్లు నగరమంతటా వదంతులు తీవ్రంగా వ్యాపించాయి. ఆ తరువాత పెద్ద ఎత్తున అరెస్టులు సాగినట్లు వార్తలు అందాయి.

కాని ఎంతమంది అరెస్టయినది వివరాలు తెలియడంలేదు. అరెస్టయిన వారిలో నలుగురు ఉన్నతాధికారులు వున్నారని ధ్రువపడని అనధికార వార్తలవల్ల తెలుస్తున్నది.

గత ఆగస్టులో జనరల్ డీగోల్‌పై హత్యా ప్రయత్నం సందర్భంగా అరెస్టయిన 15 మందిపై పారిస్‌వద్ద న్యాయస్థానంలో విచారణ జరుగుతున్నప్పుడు కొత్తగా ఈ అరెస్టులు జరిగినట్లు ప్రకటించబడింది. పోయిన ఆగస్టులో డీగోల్‌పై హత్యా ప్రయత్నం జరిగింది. ఆ సమయంలో అరెస్టయిన వారు తొమ్మిదిమంది. వీరుకాక మరి ఆరుగురిపై పరోక్షంగా విచారణ జరుగుతూవుంది.

డీగోల్‌పై హత్యాప్రయత్నాన్ని ఫ్రెంచి సైనికాధికారులు విఫలం చేయగలిగారు. నేటి ఉదయం డీగోల్ పారిస్‌లోని సైనిక కళాశాలను దర్శించినప్పుడు హత్యా ప్రయత్నం జరుగగలదని వదంతులు వ్యాపించినందున పెద్ద ఎత్తున రక్షణ ఏర్పాట్లు జరిగాయి. డీగోల్ మొత్తం రెండున్నర గంటలపాటు సైనిక కళాశాలలో గడిపి సురక్షితంగా తిరిగి రాగలిగారు.

చాలమంది సైనికాధికారులను గతరాత్రి, నిన్న ఉదయం వారి ఇళ్లవద్దనే అరెస్టు చేసినట్లు ప్రభుత్వాధికారులు తెలియజేశారు.

ఢిల్లీ, ఫిబ్రవరి 15:– ఇరాక్ కొత్త ప్రభుత్వాన్ని ఆఫ్ఘనిస్తాన్ ప్రభుత్వం గుర్తించినట్టు నేడిక్కడ తెలుస్తున్నది.

మద్యనిషేధంపై రాష్ట్రప్రభుత్వాల వైఖరి

యథాతథపరిస్థితిని కొనసాగించడానికి నిర్ణయం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15:– మద్యపాననిషేధ కార్యక్రమాన్ని పూర్తిగా అమలు జరిపినట్లయితే, వచ్చే నష్టంలో సగానికి సగం భరించగలనని కేంద్ర ప్రభుత్వం కావించిన సూచనను రాష్ట్రాలు త్రోసిపుచ్చి ఈ సహాయం చాలదని తెలియజేశాయి.

మద్యపాన నిషేధంవల్ల వచ్చేనష్టాన్ని ఎలా సర్దుకోవాలనే పూర్తిగా ... తన విధానంలో ఎట్టిమార్పు కలుగబోదని ఒరిస్సా రాష్ట్రప్రభుత్వం కేంద్రానికి వివరించింది.

ఆంధ్రప్రదేశ్, అస్సాం, కేరళ, మధ్యప్రదేశ్, మద్రాస్, మహారాష్ట్ర, మైసూర్ ప్రభుత్వాలు మద్యనిషేధం రద్దుచేయబడదని, లేదా సవరించబడదని, అట్టి తలంపు లేనేలేదని ఎరుకపరిచాయి.

మద్యనిషేధాన్ని "మరింత జయప్రదంచేయడానికి, మరింత దీక్షతో" అమలు జరపడానికి తగు చర్యలు గైకొనగలమని మహారాష్ట్ర ప్రభుత్వం తెలియచేసింది.

మద్య నిషేధాన్ని పూర్తిగా ఒకేసారి అమలు జరుపవలెనా, లేక క్రమక్రమంగా అమలుజరుపవలెనా అనే సమస్యపై ప్రజాభిప్రాయాన్ని సేకరించడానికి ప్రయత్నించగలనని, తాను కావించు కున్న ఈ నిర్ణయం దేశంలో ప్రస్తుత అత్య

(మిగతా 3 వ పేజీలో)



స్టాకులలో నుంచి దొరకును
ఎం. ఎస్. రౌండ్స్ అఫ్ ¼": 3/8" యింకా యితర సైజులు
18 అ.ల పూర్తి పొడవులలో. ఇంకను, 16 అ. నుంచి 30 అ.లవరకు దొరకును.
అన్ని పట్టణములలో ఏజంట్లు కావలెను.
మద్రాసు-1,
నం. 48 సెంబుదాస్ వీధిలో
శాఖలో
సేల్సు ఆఫీసు నెలకొల్పబడుచున్నది.
తమిళనాడు
స్టీల్ రోలింగ్ మిల్సు
హైక్లాస్ రీ రోలర్సు
నం. 1 మోలసీరోడ్డు, మద్రాసు-17.
Grams: "SEABIRD". Phone: 41345.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్సుపోర్టు కార్పొరేషన్
టెండరు నోటీసు
1963—64 సం. కు బస్సుటిక్కెట్లు ప్రింటు చేసేందుకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. అందులకుగాను షెడ్యూల్డు టెండరు ఫారములు రు. 5లు చెల్లించి మాపర్చేజి ఆఫీసరు (జనరల్) నుంచి పొందవచ్చును. ఖాళీ టెండరు ఫారములు 25—2—63 నుండి 4—3—63 వరకు జారీచేయబడును. పూర్తిచేసిన టెండర్లు అయినవే 12—3—63 మ. 2—30 గం. లకు తీసుకొనబడి, అదేరోజు మ. 3 గం. కు తెరువబడును.
వి. పి. రామారావు, ఐ. ఏ. ఎస్.
చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు, ముషీరాబాద్
హైదరాబాద్ ఏ. పి.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్డు ట్రాన్సుపోర్టు కార్పొరేషన్
టెండరు నోటీసు
దిగువ వాటికి 1963—64 సం. కు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.
(ఏ) పశ్చిమగోదావరి డివిజన్, ఏలూరు వాటాకు 825×20 మరియు 900×20 సైజు టైర్లకు రీట్రెడింగు, రీకాపింగు.
(బి) బస్సుటిక్కెట్ల ప్రింటింగు
పైవాటికి ఖాళీ టెండరు ఫారములు ఏ మరియు బీ అయిటములకు విడివిడిగా రు. 5— వంతున చెల్లించి 25—2—63 నుంచి 4—3—63 వరకు పర్చేజి ఆఫీసరు (జనరల్) నుంచి పొందవచ్చును. పూర్తిచేసిన టెండర్లు 12—3—63 మ. 2—30 గం.వరకు తీసుకొనబడి అదేరోజు మ. 3 గం.కు తెరవబడును.
వి. పి. రామారావు, ఐ. ఏ. ఎస్.
చీఫ్ ఎగ్జిక్యూటివు ఆఫీసరు,
ముషీరాబాద్, హైదరాబాద్ ఏ. పి.

శూలహరిణి

వరిణాను శూలలకు లేక బదువు నొప్పులకు ప్రసిద్ధి గాంచిన దివ్యౌషధము పై వ్యాధి ఎన్ని సంవత్సరములనుంచి యున్ననూ, ఎంత పొడావున్నూ సేవించి యున్నను, ఏ వైద్యులతో యున్ననూ బాగుచేయబడును. ఆపరేషన్ అవసరం లేదు.
15 రోజుల మందు ఖరీదు రు 20/— ముందుగా రు. 5/- అడ్వాన్సు పంపిరి.
అనుభవ వైద్యశాల
పోస్ట్ ఆఫీస్ నెల్లూరు—2.
బ్రాంచి:
177, గోవిందప్పనాయక వీధి, మద్రాసు—1
Swastik.

కొత్తగా కనిపెట్టబడింది
పిక్-నిక్ పాకెట్ రేడియో
ధర సగం తగ్గింపబడింది.
జపాన్ పాకెట్ రేడియో సిగరెట్ పెట్టెకంటె చిన్నదైనా తేలికైనది. దీనితో ప్రపంచమందలి

అన్ని స్టేషన్లను విన వచ్చును. ఇతర రేడియోల కంటె అతి తక్కువ ఖర్చులో ఉపయోగించ వచ్చును. అందమైనది. శ్రీ పెన్సులో వెంటనే వినడానికి వీలవును. ధర నం. ఎల్. ఆర్ 77 రు. 32—. ఓల్కెస్ నం. జి. ఎం. 156 ధర. రు. 45/50. వి.పి.పి. చార్జీలు రు. 3/50 అదనం. రేడియోకు తోలుపెట్టె రు. 5—50 రు. జాబులు యింగ్లీషులో వ్రాయండి.
MADRAS TRADERS
(A.P. 32) Post Box No. 1578,
DELHI-6.

శ్రీ సి. ఎ. నరసింహన్ ఢిల్లీ రాక

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15:—మలయా, సింగపూర్, ఇండోనేసియా, దేశాలలో పర్యటించిన అనంతరం, మిత్రరాజ్య సమితి ప్రధానకార్యదర్శి కార్యవర్గ నాయకుడు శ్రీ సి. ఎ. నరసింహన్ నిన్న ఇక్కడకు వచ్చారు. పాలం విమానాశ్రయం వద్ద పత్రికలవారితో మాట్లాడుతూ పశ్చిమ ఇరియన్ పరిపాలనను మిత్రరాజ్య సమితికి చెందిన తాత్కాలిక అధికార్ల నుంచి ఇండోనేసియన్ అధికార్లకు అప్పగింత పెట్టడానికి తగిన ఏర్పాట్లు చూడటమే తన ప్రధాన ముఖ్య ఉద్దేశ్యమని ఆయన చెప్పారు.

శ్రీశుభకృత్‌నామ సంవత్సర
మాఘ బహుళ సప్తమి
1963 ఫిబ్రవరి 16, శనివారం
బహుళ సప్తమి ఉ. 10—03
విశాఖ రా. 9—49
వర్జ్యం రా.2—12నుంచి 3—57 వరకు

ఉపనిషత్సూత్రాలు

ఉపనిషత్తులు బలానికి పెన్నిధులు. అన్ని జాతులందు, అన్ని మతములందు, అన్ని సంప్రదాయములందు గల దుర్బలులను, దుఃఖితులను, పీడితులను, శంఖధ్వనివంటి ముక్త కంఠంతో ఆహ్వానించి, 'మీ పాదాలపై మీరు నిలబడండి, స్వతంత్రులై నడవండి', — అని ఉపనిషత్తులు హెచ్చరిస్తున్నాయి. స్వాతంత్ర్యం! శారీరక స్వాతంత్ర్యం, మానసిక స్వాతంత్ర్యం, ఆధ్యాత్మిక స్వాతంత్ర్యం, — ఇవే ఉపనిషత్తుల్లో ప్రధాన సూత్రాలు. — శ్రీ వివేకానంద.

ఆంధ్రప్రభ
1963 ఫిబ్రవరి 16, శనివారం

ముఖ్యమైన హెచ్చరిక

కృష్ణా గోదావరి నదీజలాల పంపిణీ విషయమై కేంద్ర ఇరిగేషన్ మంత్రి శ్రీ హఫీజ్ మహమ్మద్ ఇబ్రహీమ్ హైదరాబాదులో ఆంధ్రప్రభుత్వంతో చర్చలు జరిపిన అనంతరం ఇందునుగురించి కొలది వారాలలో తగు నిర్ణయం చేయగలమంటూ ప్రకటించారు. ఆ సందర్భంలో పత్రికా విలేకరు లడిగిన వివరాలు తెలుపడానికి ఏమాత్రం సందివ్వకపోయినా ఒక్కమాట మటుకు అన్నారు 1951 ఒడంబడికను కేంద్రప్రభుత్వం మన్నిస్తుందా లేదా అని అడిగిన ప్రశ్నకు ఆయన ఇచ్చిన సమాధానం. 'ఏ ఒడంబడికనైనా ప్రభుత్వాలేకాక వ్యక్తులుకూడా మన్నించి తీరవలసిందే'—అని.

ఒడంబడికలపట్ల ఈ అభిప్రాయం శ్రీ ఇబ్రహీమ్ త్రికరణశుద్ధి పూర్వకంగా ప్రకటించినదే నని మేము భావిస్తున్నాము. ఆయననగాని, కేంద్రప్రభుత్వంగాని నేటి నదీజలాల వివాదాన్ని పరిష్కరించేటప్పుడు పై అభిప్రాయానికే కట్టుబడి వ్యవహరించేటట్టయితే, వ్యవహారం అంతా సమరసంగానే పరిష్కారం కాగల దనడానికి సందేహం లేదు. అలాకాకుండా 1951 ఒడంబడిక ఏ విధంగా వున్నప్పటికీ మేము చేయదలచుకున్నది చేసేదే అన్న ధోరణిలో వ్యవహరిస్తే మాత్రం, దానివలన కలుగబోయే దుష్పరిణామాలకు తప్పనిసరిగా తామే బాధ్యత వహించవలసి వుంటుంది.

పరిస్థితుల మార్పునుబట్టి ఒడంబడికను అమలుజరపడంలో కొలది సర్దుబాటులు చెయ్యడం వేరు; అసలా ఒడంబడికనే త్రోసివుచ్చి కొత్త ప్రాతిపదికలపై క్రొత్త నిర్ణయాలు చెయ్యడం వేరు. అందులోనూ, ప్లానింగు కమిషన్ ఆధ్వర్యాన ఆయా రాష్ట్రాలమధ్య చర్చల అనంతరం విపుల విచారణపూర్వకంగా రూపొందిన ఒడంబడికను బుద్ధిపూర్వకంగా తారుమారు చేయడ మంత ప్రమాదకరమైన విషయం మరొకటి వుండదు. ఈ ఒడంబడిక చెల్లగూడ దనేటట్టయితే ఇక చెల్లేఒడంబడిక ఏమి వుంటుంది?

కనుక, కేంద్రప్రభుత్వం తాను వాగ్దానం చేసిన నిర్ణయాలు చేసేటప్పుడు, 1951 ఒడంబడికకు ఇవ్వవలసినగౌరవం ముందు ఇచ్చిన తర్వాతనే ఇతరవిషయాలను పరిశీలించగలదని విశ్వసిస్తున్నాము. జాతీయ ప్రయోజనాలదృష్ట్యా ఎప్పటికప్పుడు ఏమి చేసినా చేసుకోవచ్చుననీ, జాతీయ శ్రేయస్సు కోరేవా రెవ్వరూ అందుకు అభ్యంతరంచెప్పరాదనీ వాదించడం ఇటీవల ఒక 'ఫ్యాషన్' గా పరిణమించింది. అది నిజమే. కాని, జాతీయ ప్రయోజనాల రక్షణ పేరుతో సంకుచిత స్వార్థాలను చెల్లించుకోజూడడంకూడా ఆక్షేపణీయం కాదా? 1951 ఒడంబడిక జాతీయ ప్రయోజనాలకు విరుద్ధమైనదని ముందు రుజువు చేసికదా దానిని మార్చడానికి ప్రయత్నించాలి? అట్టిపనికి పూనుకోడం కేంద్రప్రభుత్వం తనకు తాను అభిశంసించుకోడం కాక మరేమిటి?

రాజకీయపు ఒత్తిడులకు లోనై కేంద్రప్రభుత్వం ఇటీవల మైసూరు, మహారాష్ట్ర ప్రభుత్వాలు క్రొత్తగా వెల్లడించిన కోర్కెలను తీర్చగోరి ఈ దొంకనంతా కదిలించినమాట సుస్పష్టం. ఆ రాష్ట్రప్రభుత్వాలు ఏవేవి కోరినా అవన్నీ విశాల జాతీయ ప్రయోజనాలక్రింద జమకట్టి, ఆంధ్రప్రభుత్వం కోరినవే సంకుచిత రాష్ట్రీయ ప్రయోజనాలుగా పరిగణించే పొరపాటు కేంద్రప్రభుత్వం చేయకుండును గాక యని ఆశిస్తున్నాము. రాష్ట్ర, జాతీయ ప్రయోజనాల సమన్వయం సముచితరీతిని సాధించవలసి వున్నమాట నిశ్చయమే. కాని, ఆ పేరున ఏ అర్థదిద్దు ప్రతిపాదనైనా మాన్యమే అవుతుందా?

కృష్ణా, గోదావరి నదీజలాల పంపిణీవిషయంలో మన పొరుగున వుండే మద్రాసురాష్ట్రపు కోర్కెలనే తీసుకుందాము. శ్రీ హఫీజ్ మహమ్మద్ ఇబ్రహీమ్ మద్రాసువెళ్ళి మద్రాసు ప్రభుత్వ ప్రతినిధులతోకూడా ఈ విషయాలు చర్చించారు. మద్రాసు నగరానికి మంచినీటిని కృష్ణనుంచి తెచ్చుకోవాలనే కోర్కె మద్రాసువారికి చిరకాలంనుంచీ ఉన్నసంగతి ఎల్ల రెరిగిందే. వచ్చే యాభై యేళ్ళలో నూ మద్రాసునగర జనాభా 50 లక్షలకు పెరగగలదు గనుక, ఆ లెక్కను 15 శతకోటి ఘనపుటడుగుల నీరు కృష్ణనుంచి కావలసివున్నదట. కాని, ఇందులో చిత్రమేమిటంటే, ప్రత్యేకించి ఇంతవరకు మాత్రమే తెచ్చుకుంటే ఖర్చు ఎక్కువ అవుతుంది గనుక, మద్రాసు రాష్ట్రంలోని వ్యవసాయ ప్రయోజనాలకుకూడా కలిసివచ్చేటట్టు కృష్ణలో 206 శతకోటి ఘనపుటడుగులనీరు తమకు కేటాయించాలని వారు కోరుతున్నారు. అనగా, పొదుపరితనం పేరట కృష్ణనీటిలో వారు రపేక్షించే వాటా 13రెట్లకు పెరిగింది.

కృష్ణనీటిలో 1951 ఒడంబడిక ప్రకారం ఆంధ్రరాష్ట్రం తన వాటా తాను వాడుకోడానికే మైసూరు, మహారాష్ట్రాలు అవరోధాలు కల్పిస్తున్న పరిస్థితిలో మద్రాసురాష్ట్రం తనకు వాటా వున్నదని ప్రాకులాడడం చిత్రంగానే వున్నది. మద్రాసుకు కావేరినుంచి మంచినీరు తెచ్చుకుంటే ఖర్చు మరీ ఎక్కువైపోతుందట. అందుకని కృష్ణనించే ఎలాగైనా ఇప్పించాలని కోరుతూ, ఇచ్చేది ఎలాగూ ఇస్తున్నారుగనుక ఖర్చు మరింతగా కలిసివచ్చి వ్యవసాయ ప్రయోజనాలకుకూడా కూడివచ్చేటట్టు నీటివాటా 13రెట్లు పెంచమనడం మరింత విడ్డూరంగాలేదా?

కేంద్ర ప్రభుత్వానికి కూడా ఈ విడ్డూరం కొట్టవచ్చినట్టు కనిపించినందువల్ల కాబోలు, వ్యవసాయపథకం ప్రస్తుతానికి ఆపివేసి మంచినీటి పథకానికే ప్రయత్నించండని మద్రాసుప్రభుత్వానికి సలహా యిచ్చిందట. దీనినిబట్టి మద్రాసుకు కృష్ణనుంచి మంచినీటి సప్లయి పథకాన్ని ఆమోదించడానికి కేంద్రం మనసులో నిశ్చయించుకున్నట్టు స్పష్టమౌతున్నది. మంచిదేకాని, ఇలా చెయ్యడంలో ఆంధ్ర ప్రయోజనాలకు భంగం రాబోదని ధైర్యంగా చెప్పుకోవచ్చునా?

మద్రాసుకు మంచినీరు శ్రీశైలం రిజర్వాయరునుంచి రాబట్టుకోడం వీలుగా వుంటుందని యోచించి, అందుకొరకు మన శ్రీశైలం ప్రాజెక్టు కోర్కెను బలపరచడానికి వారు అనుకూలంగా వున్నారట. ఇందులో ఇంకొక తమాషా ఏమంటే, మద్రాసుకు గొంపోయే ఈ మంచినీటికాల్వ నిర్మాణపు ఖర్చులో ఆంధ్రప్రభుత్వంకూడా పాల్గొంటే కొంతనీరు ఆంధ్రరాష్ట్రంకూడా వాడుకోడానికి వీలుగా వుంటుందని వారి ఉపదేశం.

మద్రాసుకు మంచినీరు ఇవ్వకూడదని మా ఉద్దేశంకాదు. కృష్ణలో తగినంత నీరువుంటే ఎక్కడికైనా తీసుకుపోవచ్చు. కాని, ఈపంపిణీలో వివిధరాష్ట్ర ప్రయోజనాలను తృప్తిపరచేటప్పుడు, న్యాయమైన పద్ధతిని ముందువెనుకలు నిర్ణయించి పథకాలు అమలు జరిపించడం అత్యంతావశ్యకం. ముందుది వెనుక, వెనుకది ముందు పెట్టి సమస్యను చీకాకుపరచడం క్షేమదాయకం కానేరదు.

ఇరాక్‌కు దక్షిణ వియత్‌నామ్ గుర్తింపు

సైగాన్, ఫిబ్రవరి 14:— ఇరాక్ కొత్త ప్రభుత్వాన్ని దక్షిణ వియత్నాం గుర్తించినట్లు నేడు యిక్కడ ప్రకటించబడింది.

సహకారపద్ధతిని ఆర్థిక వ్యవస్థ పునర్నిర్మాణం

సోమేశ్వర్ గ్రామంలో రక్షణమంత్రి శ్రీ వై. బి. చవన్ అభిభాషణ

పూనా, ఫిబ్రవరి 14:— "గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో సమగ్రమైన మార్పులు కలిగించి అభివృద్ధి సాధించడానికి, పారిశ్రామిక వ్యవసాయసంఘాన్ని శీఘ్రగతిని స్థాపించడానికి సహకార పరిశ్రమలు, సంస్థలు ముఖ్యమైన పాత్ర నిర్వహింపవలసింది" అని ఇండియా ప్రభుత్వ రక్షణశాఖా మంత్రి శ్రీ వై. బి. చవన్ నేడిక్కడ వక్కాణించారు.

పూనాకు సుమారు 60 మైళ్ళ దూరంలో వున్న సోమేశ్వర్ గ్రామం(పూనాజిల్లా)లో సహకార చక్కెర ఫ్యాక్టరీకి ఆయన ప్రారంభోత్సవం చేసిన సందర్భంలో పై విషయం చెప్పారు.

కార్మికులు ఈ వెనుకపడిన ప్రాంతంలో పెద్ద చక్కెర ఫ్యాక్టరీ స్థాపించినందుకు, తమ కష్టార్జిత ధనంతో వాటాలుకొని ఈ ప్రయత్నానికి తోడ్పడినందుకు మంత్రి శ్రీ చవన్ అభినందించారు.

రాష్ట్రంలో సహకార చక్కెర ఫ్యాక్టరీల స్థాపనకు యిప్పటికి మహారాష్ట్ర కిసాన్‌లు 30 కోట్ల రూపాయలు పెట్టుబడి పెట్టారు. ఇందువల్ల చక్కెర అధికంగా ఉత్పత్తి కాగలగడమే కాక ఇతర పరిశ్రమలలోని కార్మికులలో కూడా సహకారభావం వృద్ధి కాగలదని మంత్రి అభిభాషించారు. త్వరలో స్థాపింపబడనున్న మూడు చక్కెర ఫ్యాక్టరీలతో కలిపి రాష్ట్రంలో 17 వుండగలవన్నారు.



తిరుపతి శ్రీ వెంకటేశ్వర విద్యాలయంలో యిటీవల జరిగిన అంతర్విశ్వ విద్యాలయ క్రీడా ఉత్సవాలలో ఛాంపియన్ షిప్ పొందిన కుమారి సి. శమంతకమణి(తిరుపతి పద్మావతి మహిళా కళాశాల విద్యార్థిని.)

చెరకును అధికంగా పండించడం అవసరం

విదేశీ ద్రవ్యసముపార్జనకు అది తోడ్పడ గలదని ఆహారమంత్రి శ్రీ పాటిల్ విజ్ఞప్తి

లక్నో, ఫిబ్రవరి 14:— చెరకు పంటను ఎక్కువ ఉత్పత్తి చేయవలసిన అవసరం ఎంతైనా కలదనీ, తద్వారా ఇటీవల అంతర్జాతీయంగా పంచదారధర పెరిగిన కారణంగా విదేశీమారకద్రవ్యంమనకు ఎక్కువలభించగలదనీ, కేంద్ర ఆహార వ్యవసాయ శాఖమంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ నిన్న ఇక్కడ నొక్కి చెప్పారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ సి. బి. గుప్తాతో చర్చల అనంతరం పత్రికల వారితో మాట్లాడుతూ, చెరకును బెల్లం ఉత్పత్తికి వినియోగించకుండా, పంచదార ఉత్పత్తులకు మళ్ళించడం ఇప్పటి పరిస్థితిలో అవసరమని అయితే 'చెరకు పంట కాలం' అయిపోయినందున అది సాధ్యం గాక పోవచ్చునని, అయినప్పటికి ఏదైనా చివరి ప్రయత్నంగా ఇందుకు గల అవకాశాలను తాము పరిశీలిస్తున్నామనీ ఆయన అన్నారు.

ఉత్తర ప్రదేశ్‌లో ఎకరానికి పండే పంటను అధికం చేయడం అవసరమని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వమూ, రాష్ట్ర ప్రభుత్వమూ ఇందుకు అవసరమైన ప్రయోగాత్మక పథకాలను ఆలోచిస్తున్నవని శ్రీ పాటిల్ చెప్పారు.

సూపర్ ఫాస్ఫేట్ ఫ్యాక్టరీకి ప్రారంభోత్సవం

శ్రీ పాటిల్ మాగర్వార్లాలోని సూపర్ ఫాస్ఫేటు, లివర్ ఎక్స్ట్రాక్షన్ కర్మాగారాలను ప్రారంభించారు. ఆ సందర్భంలో మాట్లాడుతూ ఎరువులను తగు పాళ్లలో వాడే విధానాలను రైతులకు ఎక్కువగా తెలియ జేయడానికి చర్యలు తీసుకోవాలని చెప్పారు.

ఎస్.ఎస్.ఎల్.సి. ఇంగ్లీషు పుస్తకాలు

విశ్వవిద్యాలయాలవారే ప్రచురిస్తారట

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

తిరుపతి, ఫిబ్రవరి 13— ఎస్. ఎస్. ఎల్. సి. ఇంగ్లీషు పుస్తకాలు దుకాణాలలో లభించక, విద్యార్థులు బాధపడటం జరిగింది. కొందరు ఎక్కువధరకు ఈ పుస్తకాలను కొనుక్కుంటున్నారు. అందువలన విశ్వవిద్యాలయాలవారే ఈ పుస్తకాలను చాలాముందుగానే అచ్చువేసి, సకాలంలో పాఠకులకు అందజేయాలని నిర్ణయించడం జరిగింది. ప్రధానోపాధ్యాయులు ఈ పుస్తకాలను ముందుగానే కొనటానికి, మిగిలిపోయిన ప్రతులను విశ్వవిద్యాలయాలకు వాపసు చేయటానికి ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని తెలియవచ్చింది.

కొట్టగడ్డవారి ఇంట వివాహ మహోత్సవం

విజయవాడ, ఫిబ్రవరి 15:— విజయవాడ వాస్తవ్యులు శ్రీ కొట్టగడ్డ మధుసూదన రావుగారు తన నాల్గవకుమార్తె చి. సౌ. మాధవిని శ్రీ దేవినేని సత్యనారాయణగారి కుమారుడు శ్రీ వెంకటరత్నమున కిచ్చి 14 వ తేదీ రాత్రి మొగలరాజపురంలోని 'మధురాగార్డెన్సు' లో వైభవోపేతంగా వివాహం జరిపినారు. పురిలోని పెద్దలనేకులు విచ్చేసి వధూవరులను ఆశీర్వదించారు.

'పార్టీ సమైక్యతను కాపాడడమే నా ప్రధాన బాధ్యత'

బ్రిటిష్ లేబర్ పార్టీకొత్తనాయకుడు విల్సన్ ప్రకటన

లండన్, ఫిబ్రవరి 15:—బ్రిటిష్ లేబర్ పార్టీ కొత్త నాయకుడు హెరాల్డ్ విల్సన్ నేడు పార్టీ కార్యాలయానికి రాగానే కీర్తిశేషుడైన హ్యూగెయిట్‌స్కెల్ తనకు అప్పగించిన పార్టీ సమైక్యతను కాపాడడమే తన ప్రప్రథమ బాధ్యత అని పేర్కొన్నారు.

"పార్లమెంటులో మొత్తం పార్టీకి, దేశానికి సేవ చెయ్యడమే నా లక్ష్యం. శ్రీ గెయిట్‌స్కెల్ నాయకత్వాన రూపొందించబడిన విధానాలను కొనసాగించడం నా రెండవ బాధ్యత. ఇవి మార్పుబడవు. వచ్చే ఎన్నికలలో పార్టీకి విజయం సాధించడం నా మూడవ బాధ్యత. ఉత్తర అట్లాంటిక్ రక్షణ వ్యవస్థను పూర్తిగా బలపరచడమే పార్టీ లక్ష్యం''అని కూడా శ్రీ విల్సన్అన్నారు.

ఉమ్మడి మార్కెట్ విషయమై బ్రిసెల్స్‌లో జరిగినది గాక యికముందు జరుగవలసినదే ముఖ్యం.'' అని విల్సన్ ఒక ప్రశ్నకు జవాబిచ్చారు.

పార్లమెంటు ప్రతిపక్ష నాయకుడుగా విల్సన్‌కు సాలుకు 3750 స్టర్లింగ్ ఇస్తారు.

కొత్త ఎన్నికలలో లేబరు పార్టీ గెలుపొందితే విల్సన్ బ్రిటన్ చరిత్రలోనే అత్యంతచిన్న వయస్కుడైన ప్రధాని కాగలడు.

పార్టీ నాయకుడుగా ఎన్నికై ప్రధానకార్యాలయానికి రాగానే అక్కడ గుమి గూడివున్న వారులు పెక్కుమంది హర్షధ్వానాలు చేశారు.

పార్టీ కార్యదర్శి శ్రీ లెన్ విలియమ్స్‌కు, శ్రీ విల్సన్‌ను అధికారపూర్వకంగా అందరకూ పరిచయం చేశారు.

'ఏలాటి తర్జనభర్జనలు, తగవులు, ద్వేషాలు లేకుండా ఎన్నిక ముగిసింది. ఇటువంటి పార్టీ సమైక్యత కొనసాగ గలదు''అని ఆయన అన్నారు.

మిత్రరాజ్యసమితి బాండ్

20 లక్షల డాలర్లకు ఇండియాచే కొనుగోలు

మిత్రరాజ్య సమితి, ఫిబ్రవరి 15:— మిత్రరాజ్యసమితి జారీచేసిన 20 లక్షల డాలర్ల విలువ గల బాండును భారతదేశం కొన్నది. ఈ బాండ్లను కొన్న దేశంలో భారతదేశం 40 వది. మిత్రరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి శ్రీ ఉథాంట్‌నుంచి భారత ప్రతినిధి శ్రీ బి. ఎన్. చక్రవర్తి ఈ బాండును పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా మిత్రరాజ్యసమితి కార్యాలయంలో నిరాడంబరంగా ఉత్సవం జరిగింది.

భారత, పాకిస్తాన్ దేశాలతో సహా విదేశాల అభివృద్ధికి సహాయం చేసేందుకు ఫోర్డు ఫౌండేషన్ సంస్థ నిన్న 4,195,500 డాలర్ల గ్రాంటును మంజూరు చేసింది.

శ్రీకాకుళం జిల్లాపరిషత్తు కొత్త చైర్మన్

శ్రీ వి. కృష్ణమూర్తి నాయుడు ఎన్నిక

శ్రీకాకుళం, ఫిబ్రవరి 15: జిల్లాపరిషత్తు చైర్మన్ ఎన్నిక నిమిత్తం ఇక్కడ కలెక్టరు శ్రీ సైయద్ నూర్ హుసేన్ జాఫరీ అధ్యక్షతను నిన్న ప్రత్యేక సమావేశం జరిగింది.

కాంగ్రెస్ తరపున శ్రీ ఎల్. ఎల్. దాస్ శ్రీ టి. పాపారావు పేరు ప్రతిపాదించారు. శ్రీ బి. రాజగోపాలరావు బలపరచారు.

కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ వి. కృష్ణమూర్తి నాయుడు పేరును శ్రీ ఎ. పాపారావు ప్రతిపాదించగా స్వతంత్రపార్టీ అభ్యర్థి శ్రీ ఎస్. జగన్నాథం బలపరచారు.

రహస్య వోటింగు జరిగింది.

శ్రీ కృష్ణమూర్తి నాయుడుకు 28 వోట్లును, శ్రీ పాపారావుకు 27 వోట్లును వచ్చాయి. కాగా శ్రీ కృష్ణమూర్తి నాయుడు చైర్మన్‌గాఎన్నికయినట్లు కలెక్టరుప్రకటించారు.

పరిషత్తులోని కాంగ్రెస్ సభ్యులంతా శ్రీ పాపారావును బలపరచాలని ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ బ్రహ్మయ్య కోరారు. ఆయన నిన్న ఉదయం ఇక్కడకు వచ్చారు.

పరిషత్తు కార్యాలయంలో శ్రీ బెండికూర్మన్న చిత్రపటాన్ని కలెక్టరు ఆవిష్కరించారు. (మ.వి.)

రష్యాలో సర్వోదయ వలంటీర్లకు స్వాగతం

ఇండోర్, ఫిబ్రవరి 14:—గత సంవత్సరం శాంతి యాత్రార్థులయి ప్రపంచ పర్యటనకు బయలు దేరిన సర్వోదయ స్వచ్ఛంద సేవకులు శ్రీసతీశ్‌కుమార్, శ్రీ ఇ. పి. మీనన్ గోర్కీ యా రిపబ్లిక్(సోవియట్ యూనియన్)చేరినట్టు సర్వోదయ పత్రిక వక్రటనలో పేర్కొన బడింది. వేలకొలది మైళ్ళు పాదయాత్ర సాగిస్తున్న ఈ స్వచ్ఛంద సేవకులకు సోవియట్ యూనియన్‌లో ఆదరపూర్వకమైన స్వాగతమివ్వబడింది.

గుణదలలో క్షయ ఆస్పత్రి

12 పడకలతో ప్రారంభానికి మెడికల్ సంఘం సన్నాహం

విజయవాడ, ఫిబ్రవరి 15 :— గుణదల ప్రాంతంలో వున్న రెండు కాల్వలకు మధ్య కట్టబడనున్న క్షయ ఆస్పత్రి స్థలంలో 10 వ తేదీ ఉదయం విజయవాడ మెడికల్ అసోసియేషన్ మొదటి సమావేశం డాక్టర్ కె. ఎల్. రావు అధ్యక్షతన జరిగింది.

శ్రీయుతులు ఎం. కె. గుప్త, జి. బి. రాజారావు, డాక్టర్ కె. మధుసూదనరావు, కొట్టగడ్డ రాజగోపాలరావు,నార్ల వెంకటేశ్వరరావు, వల్లూరు పూర్ణచంద్రరావు, కొప్పురావూరి సత్యనారాయణ, నీలంరాజు వెంకటశేషయ్య, గొట్టిపాటి వెంకటేశ్వరరావు, ఈడ్పుగంటి బాలవీరరాఘవయ్య, డాక్టర్ కె. ఎల్. రావు హాజరయ్యారు. వీరంతా ఈ సంఘ సభ్యులు.

"మెడికల్ ఎడ్యుకేషన్ సొసైటీ విజయవాడ'' అనే పేరుతో ఈ అసోసియేషన్ రిజిష్టరు చేయుటకు తీర్మానించడమైనది.

కావలసిన నియమ నిబంధనావళి ముసాయిదాను రూపొందించే నిమిత్తం అసోసియేషను రిజిష్టరు చేయడానికి ఈ క్రింది వారికి అధికార మీయడమైనది.

శ్రీ గొట్టిపాటి వెంకటేశ్వరరావు, డాక్టర్ కె. మధుసూదనరావు, శ్రీ పోతిన బెనర్జీ, శ్రీ మద్దుల కాశీవిశ్వనాధగుప్త, శ్రీ కొప్పురావూరి సత్యనారాయణ, శ్రీ కొట్టగడ్డ రాజగోపాలరావు, శ్రీ వల్లూరిపూర్ణచంద్రరావు.

ఈ క్రింది కార్యవర్గం ఎన్నుకొనబడింది.

పద్మభూషణ డాక్టర్ కె. ఎల్. రావు(ఎం. పి.) అధ్యక్షులు, శ్రీ గొట్టిపాటి వెంకటేశ్వరరావు (అడ్వొకేటు) ఉపాధ్యక్షులు,డాక్టర్ కోనేరు మధుసూదనరావు(ఎం. బి. బి. ఎస్., డి. టి. డి.,) కార్యదర్శి, శ్రీ మద్దుల కాశీవిశ్వనాధగుప్త కోశాధికారి.

శ్రీ పోతిన బెనర్జీ (వైస్‌ప్రెసిడెంట్, ఛాంబరు)వచ్చిపులను వెంకటసుబ్బారావు(ప్రెసిడెంటు, బట్టల వర్తక సంఘం), శ్రీ నార్ల వెంకటేశ్వరరావు(ఆంధ్రజ్యోతి సంపాదకులు),కొట్టగడ్డ రాజగోపాలరావు(విశాలాంధ్ర సంపాదకులు), శ్రీ నీలంరాజు వెంకటశేషయ్య (ఆంధ్రప్రభ సంపాదకులు), శ్రీ వల్లూరు పూర్ణచంద్రరావు (గొల్లపూడి పంచాయితీ సమితి ప్రెసిడెంటు) శ్రీ వీరమాచనేని రంగారావు (హనుమాన్ మిల్సు స్టోర్సు), శ్రీ బచ్చు వెంకటేశ్వర్లు (ప్రెసిడెంట్ ఛాంబర్ ఆఫ్ కామర్సు), శ్రీ అల్లూరి వెంకట్రామయ్య,(ప్రెసిడెంట్, రైస్ అండ్ ఆయిల్‌మిల్స్ అసోసియేషన్), శ్రీ ఈడ్పుగంటి బాలవీరరాఘవయ్య (ప్రెసిడెంట్ విజయవాడ కో—ఆపరేటివ్ సెంట్రల్‌బ్యాంకు) సభ్యులు.

గుణదలలో శ్రీ వీరమాచనేని రంగారావు ఇచ్చిన స్థలానికి ప్రక్కను, ఏలూరు కాల్వకు దక్షిణంగాను ప్రారంభంలో అధమం 12 పడకలతో క్షయ ఆస్పత్రిని ప్రారంభించుటకు కూడా తీర్మానం జరిగింది.

ఈ ఆస్పత్రి నిర్మాణమునకును, నడుపుటకును అయ్యే ఖర్చును ప్రజలనుండి విరాళాలుగా సేకరించ తీర్మానం జరిగింది.

దొంగనోట్లు ముద్రించే ప్రెస్ స్వాధీనం

ఆంధ్రపోలీసుల ఆచూకీపై మద్రాసు పోలీసుల చర్య

హైదరాబాద్, ఫిబ్రవరి 15:— ఆంధ్రప్రదేశ్ పోలీసులు ఇచ్చినఆచూకీపై, మద్రాసు పోలీసులు మైసూరు రాష్ట్రంలోని బళ్లారిలో దొంగనోట్లను తయారుచేస్తున్నదనే ఆరోపణపై ఒక ముద్రణాలయాన్ని స్వాధీనం చేసుకున్నారు.

అనంతపురంలో అంతకుముందు మరొక ముద్రణాలయాన్ని స్వాధీనం చేసుకున్నారు. 18 మందిని అరెస్టు చేశారు.

ఆంధ్రప్రదేశ్, మైసూరు, మద్రాసు, మహారాష్ట్రంలో పెద్ద ముఠా ఒకటి దొంగనోట్లను చలామణి చేస్తున్నదని పోలీసులు అనుమానిస్తున్నారు.

మద్రాసు పోలీసుశాఖకు చెందిన అసిస్టెంటు కమిషనర్ (క్రైంశాఖ) శ్రీ రామలింగం తన దర్యాప్తు పూర్తిచేశారు. ఛార్జిషీటు త్వరలోనే దాఖలు చేయగలరని భావించబడుతున్నది.

మరికొన్ని బస్సురూట్ల జాతీయకరణకు ఆర్. టి. సి. పథకం

హైదరాబాద్, ఫిబ్రవరి 15:— రాష్ట్రంలో మరికొన్ని బస్సు సర్వీసులను స్వాధీనం చేసుకునేందుకు రోడ్ ట్రాన్సుపోర్టు కార్పొరేషన్ తయారుచేసిన పథకాన్ని స్వల్ప మార్పులతో రాష్ట్ర గవర్నరు ఆమోదించారు. ఈ పథకం నిన్న గెజెట్‌లో ప్రకటించారు.

ఈ కొత్తపథకం అనుసరించి హైదరాబాద్—కర్నూలు మార్గం, గుంటూరు, కర్నూలు జిల్లాలలోని మరికొన్ని మార్గాలు జాతీయం కాగలవు.

గుంటూరు జిల్లాలో ఆర్. టి. సి. స్వాధీనం చేసుకునే బస్సు మార్గాలలో మద్దిరాలపాడు, నాగులుప్పలపాడు మీదుగా ఒంగోలు — కనపర్తి మార్గం, తాడికొండ, తాంలమూరుగా గుంటూరు — పొన్నెకల్లు మార్గాలు వున్నాయి.

కర్నూలు జిల్లాలో సుమారు 26 మార్గాలను ఆర్. టి. సి. స్వాధీనం చేసుకొన గలదని ప్రకటించబడింది.

కర్నూలు నుంచి అనంతపురం, గుత్తి, చిత్తూరు, యెర్రగుడి, వెల్దుర్తి, తొకు టంగుటూరు, సిమెంటునగర్, అంజమాం, కోయిలకుంట్ల, పొద్దుటూరు, నంద్యాల, కంభం, అహోబిలం, బాగలమర్రి, కడప, గడివేముల వెళ్లే బస్సులు ఈ పథకం క్రింద జాతీయం చేయబడతాయి.

ఇతర మార్గాలు:—

కర్నూలు — ఆత్మకూరు, కర్నూలు — ఉరవకొండ, కర్నూలు — ప్రతికోట, కర్నూలు — మిడతూరు, బ్రాహ్మణ కొటూరు — దాగూరు, కర్నూలు — వెలుగోడు. కర్నూలు—మార్కాపూర్, కర్నూలు—శ్రీశైలం, కర్నూలు — మార్కాపూర్, శ్రీశైలం — గుంటకల్, కర్నూలు — కొత్తకోట, కర్నూలు — ముదుమాల.

మాణిక్య వీణ

వైజ్ఞానికుల కేమేమి తెలుసునో తెలిసినవారు తక్కువ. తెలిసినా ఆ సంగతిని అధికారులకు తెలిపేవారు లేరు.

—పరిశోధనకుగా డిగ్రీలనుబట్టి కాక వారి వారి తెలివి తేటలను బట్టి వైజ్ఞానికులను వినియోగించాలి.

—వైజ్ఞానిక పరిశోధనలో పై వారుగాని, పై అధికారులుగాని వ్రేలు పెట్టరాదు.

ఈ మాటలు ప్రొఫెసర్ హాల్డేన్ వంటి సుప్రసిద్ధ వైజ్ఞానికు డన్నవి.

ఆ సంగతి సందర్భాలు తెలియని ఎవరో అన్న మాటలు కావు మరి.

ఆయన ఈ విషయాన్ని వివులీకరిస్తూ, కొన్ని ఉదాహరణలు కూడా ఇచ్చాడు.

• • •

కేవలం డిగ్రీలతో లాభం లేదన్నది ఆ డిగ్రీలు లభ్యంకాక అథవ విరక్తి చెందిన వారంటే అది వేరు మాట.

ఈయన అలా కాదుకదా!

ఈ డిగ్రీల విషయంలో , అందుకై జరిగే పరీక్షల విషయంలో మనవారు చూపుతున్న కరుకుదనం, ఆయా వైజ్ఞానిక శాఖలలోని పరిశోధకుల లోటు పాటులను తెలుసుకొని; వారికి చేయూత నివ్వడంలో చూపడం లేదేమో?

అందువల్లనే ఆ పరిశోధనపై ఆసక్తి, అందులో అధికారం ఉన్నవారిని వినియోగించుకొనలేకపోవడం,అదేం లేనివారిని అనేక కారణాలవల్ల ముందుకు లాగడం జరుగుతూ ఉంటుంది.

ఇందువల్ల వీరికీ, వారికీ కూడా నష్టమే తప్ప, ఎవరూ లాభం పొందడం లేదు.

• • •

అనూచానంగా వస్తున్న ఇలాంటి అవకతవకలవల్లనే అన్నిటా రావలసినవారు రాక, పోవలసినవారు పోక అంతా గాడిద గత్తరగా తయారవుతున్నది.

ఇదొక్క శాస్త్రీయ పరిశోధనా రంగంలోనే కాదు, అన్నిటా ఇది ప్రతిఫలిస్తూనే ఉన్నది.

ఇది ఈ నాటిది కాదు, అలనాటిది.

పూర్వం కూడా ఏ రాజునో ఎంత విలువెత్తు కవి అయినా పండితుడయినా దర్శించుకోవాలంటే, ఆ ఆస్థానంలోని ఏ మరుగుజ్జునో ఆశ్రయించడం తప్పనిసరే అయ్యేది.

అలా ఏ విధంగానో ఎంతో కొంత సమాశ్రయం లభ్యమైనవారి ప్రతిభ ప్రచురణ మయ్యేది.

వారి గ్రంథాలలో, వారిని గూర్చిన కథల్లో, అవో ఇవో దేశంలో ప్రాకి పొయ్యేవి.

వారి చేవ్రాలు శిలాక్షరాలై నిలిచేవి.

అలాంటి ఏ అవకాశం లేనివారెందరో ఎక్కడో నక్కి నక్కి, దిక్కులేక నక్కలపాలయ్యేవారు.

అలాంటివాని కారణంగానే, అతి ప్రజ్ఞాశాలి అయిన భవభూతివంటివాడు "ఉత్పత్స్యతేస్తి మమకోఽపి సమానధర్మా, కాలోహ్యయం నిరవధిః విపులాచపృథ్వీ''— ఎవడో నావంటివాడు జన్మించితీరుతాడు—అని సంతృప్తి పడవలసి వచ్చింది.

• • •

పోతే పోయింది, ఆ కాలం రాజులూ, రాజాశ్రితులూతప్ప మిగతావారు పైకిపన్నే అవకాశం లేదనే అనుకుందాం.

మరి ఇప్పుడు ప్రజాస్వామ్యం అదీ ఇదీ వచ్చిన తర్వాతనైనా పరిస్థితులు మారాలికదా? మారకపోతే ఇక మనం మారినట్లేమిటి లెక్క? ఇప్పుడూ ప్రభుత్వం, తదధికారులూ పాత సంప్రదాయాన్నే—ఈ విషయంలో—పాటిస్తూ పోతే, వైజ్ఞానికరంగంలోనైనా సర్వస్వాతంత్ర్యం లేకుండా చేస్తే ఎలాగు?

శాస్త్రీయ, సాహిత్యాది రంగాలలో కళారంగంలో కేవలం అధికారం, ప్రాపకం పని చేయవు.

పోనీ మిగత వెలా పోయినా, విశ్వోపయోగానికి, ఏ దేశ రక్షణకూ నా రక్షణకూడా పనికివచ్చే విజ్ఞాన పరిశోధనల విషయంలో నైనా విజ్ఞులను పూర్తిగా వినియోగించుకోలేకపోతే ఇక లాభమేమిటి?

• • •

వైజ్ఞానికులు మనకూ పలువురున్నారు. ఆ రంగంలో నిష్ణాతులు అనిపించుకొనే దశకు రానివారున్నారు.

ఎలాగూ పేరూ ఊరూ మరో దేశంలో సంపాదించుకొని వచ్చిన వారికి పెద్ద పీటవేయనే వేస్తాం.

కాని ఇంకా మొగ్గలుగానే ఉన్న వైజ్ఞానికులను ప్రోదిచేసి, వారు వికసించి వలు మూలలకూ సౌరభం వెదజల్లేలా చేయవలసి ఉన్నది.

అక్కడే మన సమయజ్ఞతా, ఉచితజ్ఞతా ప్రకటిత మవుతుంది.

అనేకులకు ఈ రంగంలో ఆదరాభిమానాలు ఉండవచ్చు.

అందుకు తగిన ప్రాథమికాధికారమూ ఉండవచ్చు.

అలాంటప్పుడు వారికితగిన అవకాశం ఇవ్వగలిగితే వారు బాగా దేశానికి ఉపయోగపడతారు.

వారిని ఉద్ధరించడంకోసం కాదు, మనం మనలనూ, మన దేశాన్నీ ఉద్ధరించుకొనడం కోసమే ఈ పనులన్నీ చేయాలి.

ప్రజ్ఞా, ఉపజ్ఞా సద్వినియోగం కావాలి, అందుకు అవసరమైనవన్నీ చేయాలి.

• • •

అలాంటి వేవీ జరుగకుండా, మనకు వైజ్ఞానికులు ఎక్కువగారావడంలేదంటేలాభం లేదు.

విజ్ఞానరంగంలో మనం ప్రవేశించినది అధునిక యుగంలో చాలా ఆలస్యంగానే.

మరి గడచిపోయిన వృథా కాలహరణాన్ని పూర్తిగా భర్తీ చేసుకొనవలెనంటే ఈ విషయంలో తగిన జాగ్రత్తలు అతి వేగంగా తీసుకోవాలి.

కేవలం తొలి దారిలోనే పడి నడిస్తే, హాల్డేన్ అన్నట్టు, అలనాటి వర్రప్రభుత్వపద్ధతులనే తూచా తప్పకుండా అనుసరిస్తే మనం ముందుకు పోవడం జరుగదు.

అన్ని నియమాలూ, నిబంధనలూ, యోగ్యతలూ, వాని నిర్ణయాలూ అన్నీ ఏకైక లక్ష్యమైన దేశ పురోగతికి లోబడి నడవాలి మరి.

అప్పుడే మనకు మోక్షం.

—విశ్వం

విజయవాడలో స్వామీ జ్ఞానానంద ఎలిమెంటరీ పాఠశాలకు కృష్ణాజిల్లా విద్యాశాఖాధికారిణి శ్రీమతి ఎస్. సీతారామమ్మ ప్రారంభోత్సవం చేశారు. ఎడమనుంచి కుడికి: శ్రీమతి ఆర్. మనోహరం, మిస్ కో స్కాలూసియా, శ్రీమతి సీతారామమ్మ, స్కూలు డైరెక్టరు షెరాఫ్ హుస్సేన్

భూమి తనఖాబ్యాంకులకు రెండు కోట్లవరకు ప్రభుత్వం గ్యారంటీ

—: x :—

భూమి తనఖాబ్యాంకుల సభలో శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రకటన

—: x :—

అప్పులు ఇవ్వడంలో ఆలస్యం జరగకుండా చూడాలని సలహా

హైదరాబాద్, ఫిబ్రవరి 15 :—

ఆంధ్రప్రదేశ్ భూమి తనఖాబ్యాంకు, రైతులకు ఎక్కువ అప్పులు ఇచ్చి వ్యవసాయ ఉత్పత్తులు పెరిగేటట్లు చేసేందుకు వీలుగా స్టేటుబ్యాంకు గ్యారంటీని రెండుకోట్ల రూపాయలకు పెంచే విషయం ప్రభుత్వం సానుభూతితో పరిశీలించ గలదని, ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేటి ఉదయం ఇక్కడ ఆంధ్రప్రదేశ్‌లోని భూమి తనఖాబ్యాంకుల సమావేశం ప్రారంభిస్తూ అన్నారు.

ఆంధ్రప్రదేశ్ సహకార భూమి తనఖా బ్యాంకు అధ్యక్షుడు శ్రీ కాసు వెంగళరెడ్డి స్వాగతం చెప్పారు.

రాష్ట్రంలోని భూమి తనఖా బ్యాంకుల కృషిని ఆర్థికమంత్రి ప్రశంసించారు. అప్పులు ఇచ్చే టప్పుడు జాగరూకత వహించాలనీ, వ్యవసాయ ఉత్పత్తులకు మాత్రమే అప్పులు పరిమితం కావాలని ఆయన సలహా యిచ్చారు.

ఇకముందు వసూలు కాని బాకీలు అంటూ వుండరాదనీ, నిర్దుష్టమైన సెక్యూరిటీ వుంటేనే గాని అప్పులు యివ్వరాదనీ, వాటిని పూర్తిగా వసూలు చేయాలని కూడా ఆయన చెప్పారు.

ఉత్పత్తులు పెంచడానికి ఎక్కువగా పనిచేయాలని అప్పుడేధరలు అదుపులోనికి తేవడానికి, వీలవుతుందని ఇన్‌ఫ్లేషన్ పరిస్థితులు కూడా తొలగిపోగలవని ఆయన చెప్పారు.

వ్యవసాయదారునికి తేలికవాయిదాలపద్ధతిపై తీర్చుకొనే విధంగా రు 2,500 ఏక మొత్తం గ్రాంటు ఇవ్వడానికి కూడా ప్రభుత్వం నిర్ణయించినదని ఆయన చెప్పారు. ఈ సొమ్ము ఇదివరకు ఇచ్చిన రు 750 లకు అదనంగాఇస్తారు. రు 125 లక్షలతో ఒక పథకం ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం తయారు చేసిన దని శ్రీ రెడ్డి చెప్పారు. అయితే ఒక రైతు కుటుంబానికి 'ఒక బావి' అనే పథకం ఇప్పుడు అమలు జరుపడం లేదని ఆర్థిక మంత్రి చెప్పారు.

రైతులకు ఆలస్యం లేకుండా అప్పు లిచ్చేటందుకు అనుసరించే పద్ధతిని సులభతరం చేయాలనీ, లేకపోతే దాని ప్రయోజనం నెరవేరకుండా పోతుందనీ ఆయన అన్నారు. అఖిలభారత భూమి తనఖా బ్యాంకు అధ్యక్షుడు శ్రీ భోగరాజు వెంకటరత్నం మాట్లాడుతూ, వ్యవసాయ దార్లకు ఆర్థిక సహాయ సంస్థ యేర్పాటయేందుకు సంబంధించిన చట్టాన్ని త్వరితగతిని పార్లమెంటు సమావేశంలో ఆమోదించాలని అన్నారు.

భూమి తనఖా బ్యాంకుల డిబెంచెర్ల షేర్లు హెచ్చించాలని కూడా ఆయన కోరారు.

ఆంధ్రప్రదేశ్‌కు మరికొన్ని పరిశ్రమలు

కేటాయించనున్నట్లు శ్రీ సుబ్రహ్మణ్యం ప్రకటన

(ఆంధ్రప్రభ విలేఖరి)

హైదరాబాద్, ఫిబ్రవరి 15:— దేశం యొక్క ఆర్థికాభివృద్ధిలో ప్రాంతీయ తరతమ భేదాలు వుండవనీ, ఇప్పుడువున్న తారతమ్యాలు క్రమంగా అంతరించిపోగలవని కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం నేడు ఇక్కడ ప్రకటించారు.

హైదరాబాదులోనేడు ఫల్ప్యూరిక్‌ఆసిడ్‌సూపర్ ఫాస్ఫేటుఫ్యాక్టరీకిప్రారంభోత్సవంజరుపుతూపారిశ్రామిక రంగంలో వెనుకబడిన ఆంధ్రప్రదేశ్‌లో తృతీయ ప్రణాళిక కాలంలోనేమరికొన్ని పరిశ్రమలను నెలకొల్పనున్నట్లు తెలియజేశారు. మద్రాసు మంత్రిగా వున్నప్పుడే పారిశ్రామికాభివృద్ధిలో ప్రాంతీయ తేడాలుండరాదని తాను గట్టిగా జాతీయాభివృద్ధి మండలిలో వాదించాననీ, ప్రస్తుతం కేంద్ర మంత్రి పదవిని నిర్వహిస్తున్న తనపై అన్ని రాష్ట్రాలను అభివృద్ధి చేయవలసిన బాధ్యత పడిందని పేర్కొన్నారు.

ఆంధ్రప్రదేశ్‌కు మరి కొన్ని పరిశ్రమలను కేటాయించుటకు తాను శ్రద్ధగా కృషిచేయ గలనని చతుర్థ ప్రణాళిక కాలంలో ఇతర రాష్ట్రాలను ఆంధ్రప్రదేశ్ మించిపోగలదని ఆశిస్తున్నానని శ్రీ సుబ్రహ్మణ్యం వివరించారు.

వ్యవసాయ, పారిశ్రామిక రంగాలు రెండు ఒకదాని వరసన మరొకటి అభివృద్ధి పొంద వలసిన అవసరం కలదని వివరించారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎరువులు, రసాయన పదార్థాల పరిశ్రమలను నెలకొల్పాలని, ఆహారోత్పత్తికి ఇది చాల అవసరమని శ్రీ సుబ్రహ్మణ్యం సూచించారు.

ఆంధ్రప్రదేశ్‌లో ప్రైవేటు రంగంలో భారీ పరిశ్రమల స్థాపనకు తగిన వాతావరణం కల్పించ గలనని కూడా కేంద్రమంత్రి హామీ యిచ్చారు. కొత్తగూడెం, విశాఖపట్టణాలవద్ద ఎరువుల ఫ్యాక్టరీల స్థాపనపూర్తి కావడంతో రాష్ట్రంలో ఎరువుల కొరత వుండదని పేర్కొన్నారు. దేశమంతటా అదనంగా ఎరువుల ఫ్యాక్టరీల స్థాపన విషయమై ఆలోచిస్తున్నామని, దేశమంతటా ఎరువుల కొరత తీవ్రంగా వున్నదని శ్రీ సుబ్రహ్మణ్యం వివరించారు.

అంతకుముందు సమావేశానికి అధ్యక్షత వహించిన ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ప్రసంగిస్తూ పరిశ్రమలకు తగినంత విద్యుచ్ఛక్తిని సరఫరా చేయగలమని హామీ యిచ్చారు. సమావేశానికి హాజరయిన వారిలో ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, రాష్ట్రపరిశ్రమల మంత్రి శ్రీ లక్ష్మీనరసయ్య వున్నారు.

(5 వ కాలం తరువాయి)

ప్రభ' విలేఖరితో మాట్లాడుతూ, "ప్రాజెక్టు వద్ద ఎంత ఉక్కు నిల్వచేయబడివున్నదో చూడండి. ఉక్కును ఇక్కడినుంచి తరలించటం జరుగలేదు సరిగదా, సివిల్‌వర్క్సు కొనసాగుతున్నది అని తెలియజేశారు. అంతట కేంద్ర మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం అందుకుని "ఫ్యాక్టరీని ఇక్కడనుంచి తరలించడంజరుగలేదని, అది ఇక్కడే పూర్తిచేయబడుతుందనే విషయం ముఖ్యమంత్రి ఇప్పటికైనా విశ్వసించారు. అయితే పత్రికా విలేఖరులు మాత్రం ఇప్పటికీ విశ్వసించరు" అని హర్షధ్వానాలమధ్య చమత్కరించారు.

భారీ విద్యుత్పరికరాల ప్రాజెక్టు అధ్యక్షులు శ్రీ కె. బి. మాథుర్, ప్రధానాధికారి శ్రీ కోహి, ప్రాజెక్టు ఇంజనీర్ [illegible] కొనసాగిన పనిని గురించి కేంద్రమంత్రికి వివరించారు.

4000 ఏండ్లనాటి నగరప్రాకారం

భోపాల్, ఫిబ్రవరి 15:—మధ్యప్రదేశ్ లోని సాగర్‌జిల్లాలో ఇరాన్ వద్ద పురావస్తు పరిశోధన శాఖవారు కొనసాగించిన త్రవ్వకాల ఫలితంగా సుమారు 4 వేల సంవత్సరాలనాటి ప్రాచీన ప్రాకారం ఒకటి బయటపడింది. అర్ధవలయాకారంలో ఉన్న ఒక నగర రక్షణార్థం నిర్మితమైన ప్రాకారం యిది.

సాగర్ విశ్వ విద్యాలయానికి చెందిన ప్రాచీన భారతదేశ చరిత్ర, సంస్కృతి విభాగంవారు గతరెండుబుతువుల బట్టి ఈ త్రవ్వకాలను కొనసాగిస్తున్నారు.

ఇప్పుడు బయల్పడిన ప్రాచీన నగర ప్రాకారంవెడల్పు 147అడుగులు, లోతు 16 అడుగులువున్నది. ఇంకాపరిశోధనలు సాగుతున్నాయి.

యూరప్‌లోవున్న అమెరికన్ సైన్యం

అవసరమైనంతకాలం వుంచబడగలదని కెన్నెడీ ప్రకటన

వాషింగ్టన్, ఫిబ్రవరి 15:— యూరపులో యిప్పుడున్న అమెరికన్ ఆయుధాలను, సైనికులను పశ్చిమ యూరపు భద్రతకు ఉపయోగించడం విషయంలో సందేహం ఏమీలేదని ప్రెసిడెంట్ కెన్నెడీ విన్న జరిపిన పత్రికా ప్రతినిధుల సమావేశంలో పేర్కొన్నారు.

ఉత్తర అట్లాంటిక్ రక్షణ వ్యవస్థ పట్ల యూరపియన్ రాజ్యాల విశ్వాసాన్ని బలపరచదగు చర్యలు గైకొనబడగలవనే ఆశను శ్రీ కెన్నెడీ వెలిబుచ్చారు.

అమెరికన్ బలాలు వుండడంవల్ల తమ భద్రతకు తగిన హామీ కలదని యూరపియన్ ప్రజలు భావించినంతకాలం అవి అక్కడ వుండగలవని, వాటి ఉనికి అవసరం లేదని భావించినప్పుడు ఉపసంహరించబడగలవని ఆయన అన్నారు.

మలయేసియా ఫెడరేషన్‌ను అమెరికా బలపరుస్తున్నదని ఆ ప్రాంతంలో భద్రతకు తగు హామీ యివ్వగలిగినది అదే కనుక, అది శక్తివంతమై వెలయగలదనే తాను ఆశిస్తున్నా నన్నారు.

డిగాల్ విధానాలపట్ల తన వైఖరిని గురించి ప్రశ్నించగా, ఫ్రెంచి నాయకునికి వ్యతిరేకంగా, ఆర్థికంగాగాని, రాజకీయంగాగాని ప్రతీకార చర్యలు తీసుకునే తలంపు తనకు ఎంతమాత్రం లే దన్నారు.

యూరపులోని ఏ దేశమూ అక్కడి అమెరికన్ బలాలను ఉపసంహరించాలనే కోరికను వ్యక్తం చెయ్యలే దన్నారు.

ఉత్తర అట్లాంటిక్ రక్షణ వ్యవస్థ తరఫున సార్వత్రిక అణ్వస్త్రబలం నిర్మాణాన్ని గురించి రాయబారాలను విపులంగా జరిపే నిమిత్తం సుమారు 10 రోజులలో అమెరికన్ దౌత్య ప్రతినిధి శ్రీ లివింగ్‌స్టన్ మర్చెంట్ యూరపుకు వెళ్ళనున్నారని ఆయన అన్నారు.

కేంద్ర మంత్రి హామీ

(1 వ పేజీ తరువాయి)

మరొక చోటికి తరలిస్తారనే వదంతులన్నీ అబద్ధమన్నారు. అట్టి ఆలోచన ఏమీలేదని, అటువంటి చర్య జరగ దని వాగ్దానం చేశారు.

ప్రతినిధివర్గం వెంటనున్న శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు ప్రత్యేకంగా ఒక మెమోరాండం సమర్పించారు. మూడు ప్రణాళికలకాలంలోనూ ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించినది భారీ విద్యుచ్ఛక్తి పరికరాల ఫ్యాక్టరీ ఒకటేనని, అందు చేతదానిని తరలించరాదని శ్రీ గోపాలకృష్ణయ్య కోరారు.

బోధన్‌వద్ద కాగితం ఫ్యాక్టరీ, విశాఖ వద్ద మెరైన్ ఇంజన్ల ఫ్యాక్టరీ, శ్రీశైలంవద్ద అణువిద్యుత్ కేంద్రం వీటి స్థాపనను ఆంధ్రప్రదేశ్ కోర్తోంది, విశాఖపట్టణం, కొత్తగూడెం వద్ద నెలకొల్పే ఎరువుల ఫ్యాక్టరీల [illegible] అనుమానాస్పదంగా వున్నదని శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య తన నివేదికలో వివరించారు.

విజయవాడ, కొత్తగూడెం, విశాఖపట్టణాల వద్ద ఎరువుల ఫ్యాక్టరీల నిర్మాణాన్ని త్వరితగతిని ముగించాలని, శ్రీశైలం వద్ద అణువిద్యుత్ కేంద్రాన్ని కొత్తగూడెంవద్ద ఉక్కు ఫ్యాక్టరీ స్థాపనకు అంగీకరించాలని శ్రీ వావిలాల విజ్ఞప్తి చేశారు.

న్యూయార్కు ప్రత్తి

న్యూయార్కు, ఫిబ్రవరి 15:—

నేటి ఓపెనింగ్	34.57
నేటి క్లోజింగ్	34.52

మద్యనిషేధం

(1 వ పేజీ తరువాయి)

వసరపరిస్థితులవల్ల వాయిదా వేయబడినదని పంజాబ్ ప్రభుత్వం తెల పరిచింది.

దేశంలో అత్యవసరపరిస్థితులదృష్ట్యా రాష్ట్రంలో మద్యనిషేధాన్ని విస్తృత పరచరాదని యథాతథపరిస్థితి కొనసాగించాలని తాను నిర్ణయించుకొన్నట్లు రాజస్థాన్ ప్రభుత్వం విశద పరిచింది. 11 జిల్లాలను మూడు యాత్రాస్థలాలలోను పూర్తి మద్యనిషేధానికి బదులు గత డిసెంబరునుంచి రాష్ట్ర మంతటా మద్య నిషేధ పరిమితవిధానం ఒకేఒక మోస్తరుగా అనుసరించబడినదని, రాష్ట్రమంతటా ఏడాదికి 57 రోజులు మద్యపానం నిషేధింపబడినదని ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం తెలియచేసింది.

పశ్చిమబెంగాల్ అంతటా మద్యపానం అమలులో వున్నదని, మద్యం సప్లయిలో కొన్ని సౌకర్యాలలో ఆంక్షలు విధించబడినవని, యివి మామూలుగా కొనసాగగలవని, పశ్చిమబెంగాల్ ప్రభుత్వం వివరపరిచింది.

ఈ ఏడాది జనవరి 18, 19 తేదీలలో రాష్ట్ర ముఖ్యమంత్రులు సమావేశమై మద్యనిషేధ సమస్యను గురించి సావకాశంగా చర్చించిన సంగతి మా పాఠకులకు విదితమే.

ఢిల్లీ, ఫిబ్రవరి 15:— బ్రిటిష్ యుద్ధతంత్ర కార్యాలయాధ్యక్షుడు జనరల్ సర్ రిచర్డ్ హల్ రేపు ఇక్కడకు వస్తున్నారు. ఆయన ఇక్కడ నాలుగురోజులు వుంటారు.

నదీజలాల వివాద పరిష్కారానికి కేంద్రం పథకం

—: x :—

పార్లమెంటు బడ్జెట్ సమావేశంలోనే శ్రీ హఫీజ్ మహమ్మద్ ప్రకటించే సూచన

(ఆంధ్రప్రభ విలేఖరి)   న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13:—

కృష్ణా, గోదావరి నదీజలాల వివాదాన్ని పరిష్కరించడానికి, వివిధ రాష్ట్రప్రభుత్వాలు వెల్లడిచేసినఅభిప్రాయాలనుదృష్టిలో పెటుకొని, కొద్దిరోజులలోనే కేంద్ర ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి శాఖమంత్రి శ్రీ హఫీజ్ మహమ్మద్ ఇబ్రహీం ఒక పథకాన్ని రూపొందిస్తారని తెలుస్తున్నది.

కేంద్రఇరిగేషన్ శాఖవారు తాము ప్రకటించనున్న 'పరిష్కారమార్గం' అన్నిరాష్ట్రాలను సంతృప్తి పరచగలదని ఆశిస్తున్నారు.

పార్లమెంటు బడ్జెటు సమావేశంలోనే శ్రీ హఫీజ్ మహమ్మద్ ఇబ్రహీం తన పథకాన్ని ప్రకటించే అవకాశం వుంది.

మహారాష్ట్ర, మైసూరు, ఆంధ్రప్రదేశ్, మద్రాసుప్రభుత్వాలతోసంప్రదింపులు ముగించుకొని నేటిరాత్రి శ్రీ హఫీజ్ మహ్మద్, స్టేట్ మంత్రి శ్రీ అలగేశన్ ఢిల్లీ చేరుకుంటారు. మంత్రుల వెంటవెళ్ళిన ఇరిగేషన్‌శాఖ కార్యదర్శి శ్రీ యమ్. ఆర్. సచ్‌దేవ్ అప్పుడే ఢిల్లీ కివచ్చారు.

ఈ వారంలో మద్రాసు, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, మైసూరు ప్రభుత్వాలతో సాగించిన చర్చల ఫలితంగా శ్రీ హఫీజ్ మహమ్మద్ ఇబ్రహీం ఒక స్పష్టమైన అభిప్రాయానికి వచ్చినట్లు తెలుస్తున్నది.

భారీ విద్యుత్పరికరాల కర్మాగారం

(1 వ పేజీ తరువాయి)

తనకు తెలియదని ఆయన నవ్వుతూ వక్కాణించారు.

రాష్ట్రాన్ని శీఘ్రగతిని పారిశ్రామికంచేయుడానికి ప్రధానంగా తగిన వాతావరణం, విద్యుచ్ఛక్తి అవసరమని ఆయన అన్నారు. భారతదేశానికి ధాన్యాగార మని అన్వర్థనామధేయం గల ఆంధ్రప్రదేశ్ వ్యవసాయరంగంలో సాధించిన అభ్యుదయం ఎలా వున్నప్పటికీ, సరియైన పారిశ్రామీకరణ జరగనిదే అభ్యుదయం యించుమించుపూజ్యంకాగలదని ఆయన పేర్కొన్నారు.

మనదేశంలో మన ప్రజల అవసరాలకు సరిపోయే ఆహార ధాన్యాలను ఉత్పత్తి కావించాలనే లక్ష్యం దృష్ట్యా వ్యవసాయరంగంలో మనం ముందుకు పురోగమించినప్పటికీ, వ్యవసాయ రంగాన్ని పారిశ్రామికరంగాన్ని సరిపోల్చి చూచినట్లయితే, పారిశ్రామికంగా మనం సాధించినది చాల తక్కువని, విలాసార్థం ఉపయోగించే వస్తువులుగా పరిగణింపబడిన, ఆధునిక వస్తువులను ఉత్పత్తిచేసి ప్రజలకు అందచేయలేకపోతున్నామని, వ్యవసాయోత్పత్తులను పెంపొందించడానికి, పరిశ్రమలు అభివృద్ధి చెందడం అవసరమని ఆయన పేర్కొన్నారు. దేశంలో వున్న 45 కోట్లమంది ప్రజలకు ముప్పూటలా భోజన సౌకర్యం కలిగించలేకపోవడం చాల విచిత్రంగా కనిపించడమేకాక కేవలం దురదృష్టకరమని, కనుక వ్యవసాయరంగంలో ఏర్పడినా చెప్పుకోదగిన నిర్మాణాత్మకమైన ఫలితాలను సాధించడమంటే, దాని అర్థం ప్రజల కనీస అవసరాలను తీర్చగలగడమే అనిఆయన అన్నారు.

ఆధునిక సాంకేతిక పరికరాల సహాయంతో, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ రంగంలో అభ్యుదయాన్ని సాధించగలగడం ప్రశంసనీయమని, సహజమైన పుష్కలమైన నీటి వనరులు వుండడం ఆంధ్ర ప్రదేశ్‌కు మహాద్భాగ్యమని, గోదావరి కృష్ణానదులు, నీటిపారుదలల విషయంలో ఆంధ్రప్రదేశ్‌కు పెరటికల్పకమువంటిదని, అంతేకాక ఆంధ్ర రైతులు అభ్యుదయభావాలు కలవారని, ఇతర రాష్ట్రాలకు పట్టుబడని, ఆధునిక వ్యవసాయపద్ధతులను ఆంధ్ర రైతులు అనుసరిస్తున్నారని ఆయన ప్రశంసించారు.

అయితే ప్రపంచదేశాలతో సరిపోల్చి చూచినట్లయితే, ఎకరానికి పండించే పంటలో మనం వెనుకబడివున్నామని, దీనికి కారణం మన భారతదేశంలోని వ్యవసాయరంగానికి చక్కగా తోడ్పడడానికి అవసరమైన పారిశ్రామిక రంగం లేకపోవడమేనని ఆయన పేర్కొన్నారు. కాగా, రసాయనిక ఎరువుల ఫ్యాక్టరీలు, ఆధునిక వ్యవసాయ పరికరాల ఉత్పాదక ఫ్యాక్టరీలు నెలకొల్పబడడానికి ఇది ఒక కారణమని ఆయన అన్నారు.

పారిశ్రామీకరణలో పురోగమించడానికి అవసరమైన పరిస్థితులను కలిగించాలని ఇప్పుడు మనం ప్రయత్నిస్తున్నామని, దీనికి ప్రాధాన్యం యిస్తున్నామని, ఈ విషయాన్ని మన మూడు ప్రణాళికలు స్పష్ట పరుచుతున్నాయని ఆయన వక్కాణించారు.

ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ పారిశ్రామికాభివృద్ధిలో వ్యత్యాసాలనుగురించి ప్రస్తావిస్తూ, ఈ వ్యత్యాసం కలదని తాను అంగీకరిస్తున్నానని, ఎక్కువ పరిశ్రమలు అత్యవసరమని, ఈరకమైన పారిశ్రామీకరణ దేశంలో ప్రారంభమైనదని, కేవలం వాంఛ వున్నంతమాత్రాన శీఘ్రగతి పారిశ్రామికీకరణ జరగబోదని ఆయన పేర్కొన్నారు.

విద్యుచ్ఛక్తి సరఫరాకు అన్నింటికంటె ప్రాధాన్యం యివ్వబడినదని, తాను మద్రాస్ రాష్ట్రంలో మంత్రిగా వున్నప్పుడు విద్యుచ్ఛక్తి ప్రాజెక్టులకు ప్రాముఖ్య మిచ్చానని, ప్రథమ ప్రణాళికలో వీటికి 52 కోట్లు, ద్వితీయ ప్రణాళికలో 75 కోట్లు, తృతీయ ప్రణాళికలో 135 కోట్ల రూపాయలు కేటాయించబడ్డాయని, దీనిలో నైవేలీ ప్రాజెక్టు చేరలేదని వివరిస్తూ ఆయన ఇలా అన్నారు:

"ఇదే దృష్టితో మీరు పశ్చిమ బెంగాల్, మహారాష్ట్రాలను చూడండి. శీఘ్రగతి పారిశ్రామికీకరణకు విద్యుచ్ఛక్తి ఎంత అవసరమో బోధపడుతుంది. కనుకనే, విద్యుచ్ఛక్తి రెండింతలు మూడింతలుగా ఉత్పత్తిచేయనిదే ఆంధ్రప్రదేశ్‌లో భారీపరిశ్రమలు నెలకొల్పబడడానికి ఆకరణ కలిగించడం అసాధ్యం."

ప్రాంతీయ పారిశ్రామికీకరణలో వ్యత్యాసాలను తొలగించడమే కేంద్ర ప్రభుత్వం లక్ష్యమని, కనుకనే, ఆంధ్రప్రదేశ్‌కు చాల పరిశ్రమలను కేంద్రం మంజూరు చేసినదని, "ఇకైనంతవరకు మీకు భారీ పరిశ్రమలను మంజూరుచేయువలెనని ఎల్లప్పుడూ మేము సిఫారసు చేస్తూనే వుంటామని" ఆయన వాగ్దాన మిచ్చారు.

ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కువ విద్యుచ్ఛక్తి ఉత్పత్తి చేయుడానికి తగు చర్యలు గైకొనబడుతున్నట్లు ముఖ్యమంత్రి తదితర మంత్రులతో తాను జరిపిన చర్చలవల్ల తెలియవచ్చినదని "ఈవిషయాలలో ఆంధ్రప్రదేశ్ ప్రగతిని సాధించవలె" నని తాను వాంఛిస్తున్నానని ఆయన అన్నారు.

నాల్గవ ప్రణాళికలో స్థైర్యం విద్యుచ్ఛక్తి ఉత్పత్తి ప్రణాళికలను మంచి నిర్వర్తి [illegible]

తృతీయ ప్రణాళిక ముగిసేనాటికో, లేక చతుర్థ ప్రణాళిక ప్రారంభంనాటికో, విద్యుత్ ప్రణాళికలు, ఫలితాల నొసంగగలవని తాను విశ్వసిస్తున్నానని ఆయన రొక్కాన్నారు.

నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు రాష్ట్ర ప్రభుత్వం ఎక్కువ ధనాన్ని మంజూరుచేయవలసివున్నందువల్ల, నాగార్జునసాగర్ ప్రాజెక్టు ప్రథమదశలోనే, మొత్తం 150 కోట్ల రూపాయలు మంజూరుచేయడంవల్ల విద్యుచ్ఛక్తి ప్రాజెక్టులకు అది ఎక్కువ ధనం కేటాయించకపోవడానికి వీలులేకపోయినదని, ఇది సహజమని, ఆయన అన్నారు.

ఈ ఇబ్బంది వున్నప్పటికీ, విద్యుచ్ఛక్తి ప్రాజెక్టులను నెలకొల్పడంలో ఆంధ్రప్రదేశ్ చెప్పుకోదగిన హర్షింపదగిన అభ్యుదయాన్ని సాధించినదని సభ్యుల హర్షధ్వానాల మధ్య ప్రకటించారు.

పారిశ్రామిక రంగాన్ని పూర్తిగా వినియోగించుకొన్నప్పుడే వ్యవసాయరంగంలోని వనరులన్నిటినీ పూర్తిగా వినియోగించుకోవడం సాధ్యమని, కేవలం వ్యవసాయ మనస్తత్వమే కాక పారిశ్రామిక మనస్తత్వం విధిగా అవసరమని, కనుక ఉన్నత స్థాయి పారిశ్రామికీకరణ సాధించడానికి, పారిశ్రామిక వాతావరణాన్ని రూపొందించుకోవాలని ఆయన మరి మరి సలహా యిచ్చారు.

రామచంద్రపురం వద్ద భారీ విద్యుత్పరికరాల ఫ్యాక్టరీ నిర్మాణం త్వరగా పూర్తికావడం మొత్తందేశానికే, ప్రయోజనకరమని, మొత్తం దేశ ప్రయోజనాల దృష్ట్యా యిది త్వరగా పూర్తికావాలని, యిచ్చట ఉత్పత్తి అయే జనరేటర్లు రాంచి, భోపాల్, హరిద్వార్‌లకు ఉపయోగపడగలవని, వీటి ఉత్పత్తిలో ఆలస్యం జరిగినట్లయితే అంతకాలం, మనం విదేశ మారక ద్రవ్యం వెచ్చించి, ఇతర దేశాలనుంచి వీటిని దిగుమతిచేసుకోవలసివస్తుందని, కనుక, ఈ ప్రాజెక్టును నిర్మించడంలో "తాను తన శక్తికొలదీ కృషిచేయగలనని తాను వాగ్దానం చేస్తున్నా"నని ఆయన స్పష్టీకరించారు.

ఆంధ్రప్రదేశ్‌కు ఉజ్జ్వలమైన భవిష్యత్ కలదని, వక్కాణిస్తూ ఆయన ఇలా అన్నారు:

"వ్యవసాయ రంగంలో యింతకంటె ఎక్కువగా మీరు పురోగమించుతారు. బహుశా, అయిదారేండ్లలో ప్రాంతీయ పారిశ్రామికీకరణ వ్యత్యాసాలను అధిగమిస్తారు."

అంతకుముందు వాణిజ్యమండలుల సమాఖ్య అధ్యక్షుడు శ్రీ జైచంద్ మంత్రికి స్వాగతమిచ్చారు. సమాఖ్య ఉపాధ్యక్షుడు శ్రీ యస్. రామాచార్ ధన్యవాదాలు సమర్పించారు.

శ్రీ నెహ్రూకు మైసూరు మెమోరాండం

కృష్ణా, గోదావరి జలాలను న్యాయంగా పంపిణీ చేయాలని కోరగలదట

బెంగుళూరు, ఫిబ్రవరి 15:— 1951 ఒప్పందంవల్ల మైసూరుకు జరిగిన అన్యాయాన్ని నివారించి, కృష్ణాగోదావరి జలాలను న్యాయంగా శాస్త్రీయంగా పంపిణీచేయాలని కోరుతూ ప్రధాని నెహ్రూకు మైసూరు ప్రభుత్వం మెమోరాండంను సమర్పించగలదని తెలుస్తున్నది. మైసూరు ఉత్తర ప్రాంతంలో కరువుకాటకాలకు గురిఅయ్యే రైతుల దుస్థితి గురించి ఈ మెమోరాండంలో వివరించడం జరుగుతుంది.

మైసూరు ప్రభుత్వం ఈ ప్రాంతాలను సస్యశ్యామలంచేయాలని అనేక ప్రాజెక్టుల నిర్మాణానికి తలపెట్టింది.

మైసూరు మంత్రివర్గంయొక్క ఉపసంఘం నేడు సమావేశమై ప్రధాని నెహ్రూకు మెమోరాండంనుఅందజేయడం అవసరమని నిర్ణయించింది.

ప్రాజెక్టు కార్యక్రమాల పరిశీలన

హైదరాబాద్, ఫిబ్రవరి15:—రామచంద్రపురం వద్ద భారీ విద్యుత్పరికరాల ఫ్యాక్టరీని సత్వరం నిర్మించడంలో కేంద్రం రాష్ట్ర ప్రభుత్వం నుండి, ముఖ్యమంత్రినుండి ఎంతైనా సహకారాన్ని పొందుతున్నదని కేంద్ర భారీ పరిశ్రమల మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నేడిక్కడ తెలియ చేశారు.

ఇక్కడికి 20 మైళ్ళ దూరంలో రామచంద్రపురాన్ని సందర్శించి అక్కడ సాగుతున్న పని పట్ల తమ హర్షాన్ని, సంతృప్తిని వెల్లడించారు. కేంద్రమంత్రి వెంట ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి వెళ్ళారు. ముఖ్యమంత్రి 'ఆంధ్ర

(మిగతా 1 వ కాలంలో)









"ఎడిసన్" ఎలెక్ట్రికల్ అప్లయన్సెస్
ఖరీదు ఎక్కువైనా దీర్ఘకాలం పనిచేయును. దేశమంతటా అమ్మబడుచున్నవి
ఆంధ్రప్రదేశ్ కోస్తా జిల్లాలకు సేల్సు రిప్రజెంటేటివులు:
ఆనంద్ ఏజన్సీస్,
గాంధీనగర్ పి. ఓ. విజయవాడ-3,

చైనాలో వర్షాభావం

పెక్కు ప్రాంతాలలో పైర్లకు నష్టం

హాంగ్‌కాంగ్, ఫిబ్రవరి 15:—చైనాలో ఉత్తరం నుండి దక్షిణంవరకు అనేక ప్రాంతాలు తీవ్రమైన వర్షాభావానికి గురియైనవని నిన్న పెకింగ్ రేడియో తెలియ జేసింది.

అనావృష్టికి గురియైన ప్రాంతాలలోత్వరలో వర్షం కాని, మంచుకాని పడనట్లయితే పరిస్థితి మరింత విషమరూపం తాల్చగలదని వాతావరణ శాస్త్రజ్ఞులు పేర్కొన్నారని కూడా పెకింగ్ రేడియో వివరించింది. అనావృష్టికి అధికంగా గురియైన ప్రాంతాలు ఉత్తర చైనా, లోపలి మంగోలియా, ఈశాన్య చైనాలని, ఈ ప్రాంతాలలో వరి, గోధుమపైర్లు పూర్తిగా ఎండిపోతున్నవని రేడియో పేర్కొన్నది.

సనాతన, అధునాతన సంస్కృతుల మేళనంతో ప్రపంచానికి సందేశం

—: x :—

భారతదేశమే ఇవ్వగలదని వీడ్కోలు సందేశంలో గ్రీసురాజు ఉద్ఘాటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15:—భారతదేశం నేడు ఎదుర్కొంటున్న సమస్యలను, సంఘర్షణలను గ్రీస్ మనస్ఫూర్తిగా అవగతం చేసుకున్నదని, ఇండియా వరసనే గ్రీస్ నిలవ గలదని గ్రీస్ రాజు పాల్, భారత దేశంలో 12 రోజుల పర్యటన ముగించుకుని నిన్న కలకత్తానుంచి హాంగ్‌కాంగ్ వెడుతూ భారతప్రజలకు ఇచ్చిన ఒకవీడ్కోలు సందేశంలో తెలియజేశారు.

భారతదేశం సాధించిన అభ్యున్నతిపట్ల గ్రీస్ రాజు తమ హర్షాన్ని, ప్రశంసను వెలిబుచ్చారు. ప్రాచీన భారత మత, తత్త్వజ్ఞానాలను ఆధునిక శాస్త్ర, సాంకేతిక జ్ఞానాలతో విజయవంతంగా మేళవింప జేయుడంలోనే ప్రపంచానికి భారతదేశం ఇచ్చే సందేశం ఆధారభూతమై ఉన్నదని చెపుతూ, విడిపోయిన ప్రపంచాన్ని ఇదే ఒకనాటికి ఏకం చేయ గలదని ఆయన పేర్కొన్నారు.

భారత ప్రజలపట్ల తమకు, తమ దేశానికిగల ప్రేమను వ్యక్తపరుస్తూ గ్రీస్ రాజు, "మహత్తరమైన జాతి మీది. ప్రపంచంలో ఇతర ప్రాంతాలలో ఉన్న మాలాంటి పెక్కుమందికి తరుచుగా మీజాతి ఒక గొప్ప తార్కాణంగా, ఆదర్శంగా ఉంటూ వచ్చింది. ఉజ్వలమైన ప్రధాని నెహ్రూ నాయకత్వాన నేడు మీరు, మీ సరిహద్దులో ఒక దురాక్రమణ ప్రమాదాన్ని దృఢ సంకల్పంతో ఎదుర్కొంటున్నారు. దాంతో పాటు, నేడు మీకు శత్రువులుగా ఉంటున్నవారు ఏనాటికైనా తాము మీ దేశానికి చేసిన అనర్థాన్ని తలచుకుని పరితపించగలరనే ఉజ్వల ఆశాజ్యోతి మీ అంతరంగాలలో నేడు భాసిస్తున్నది. మీ సమస్యలను, మీ పోరాటాలను గ్రీస్ మనఃపూర్వకంగా అవగతం చేసుకున్నదని నేను మీకు హామీ ఇస్తున్నాను. మేము మీపక్షాననే ఉన్నాం. ప్రపంచంలోకెల్లా వీరయోధులుగా పేరుగన్న మీ సైనికులను మేం ఎంతగానో అభినందిస్తున్నాం. ఆధునికంగా మీరు సాధించిన అద్భుతమైన అభ్యున్నతిని మేం ఎంతో శ్లాఘిస్తున్నాం. మాకు స్నేహితో ఎలాగో అలాంటి మహోత్తమ వేత్త మీ జాతికి అధినేతగా లభించడం మీ అదృష్టం. రాజకీయ అపూర్వత్వమూ, తత్త్వజ్ఞానమూ రెండూ ఆయనలో ఒకటిగా మిళితమై ఉన్నాయి. మీకు శాంతి లభించునట్లు ఈశ్వరుడు ఆశీర్వదించు గాక! ప్రేమతో నేను మిమ్మల్ని నిరంతరం తలచుకుంటూ ఉంటాను"— అని వివరించారు.

గ్రీస్ రాజు అందజేసిన వీడ్కోలు సందేశాన్ని ఆకాశవాణి ప్రసారం చేసింది.

గ్రీస్‌రాజు తమ వీడ్కోలు సందేశంలో ఇంకా ఇలా తెలియజేశారు.

"పన్నెండు రోజులపాటు నేను చిహ్నమధ్య పర్యటించాను. ప్రతిచోట మా కుటుంబంపట్ల మా ప్రజలపట్ల, మీరు కనబర్చిన గల స్నేహం, వాత్సల్యం నాకు ద్యోతకమైనాయి. మీరు మాపట్ల చూపిన ఆదరాభిమానాలకు, మాకు ఇచ్చిన ఆతిథ్యానికి మీకు ఇవే నా కృతజ్ఞతాభివందనాలు. నాతరఫున, నా ప్రజలతరఫున, ఆట్టి ప్రేమాదరాలనే స్వీకరించ వలసినదిగా మిమ్ములను కోరుతున్నాను. మహత్తరమైన జాతి మీది. ప్రపంచంలో మావంటి వారికి మీరు ఎప్పుడూ ఆదర్శంగానే ఉంటున్నారు. మహోన్నత సందేశ భరితమైంది మీ ఆత్మ. రక్తపాతం లేకుండా స్వాతంత్ర్యం సాధించిన గొప్పజాతి మీది."

గ్రీస్ రాజు పాల్ భారత రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్‌కు ఒక వీడ్కోలు సందేశం అందజేస్తూ, భారత ప్రజలు తమ శాంతి, సౌభాగ్య, పునర్నిర్మాణాది మహత్తర కృషిలో విజయం కాంచాలని ఆకాంక్ష తెలియజేశారు. భారత ప్రజలు తమకు ఇచ్చిన ఆతిథ్యానికీ, తమపట్ల చూపిన ఆదరాభిమానాలకు గ్రీస్ రాజు కృతజ్ఞతలు అందచేశారు.

విశాఖవద్ద పెద్ద ఉక్కు ఫ్యాక్టరీ

(1 వ పేజీ తరువాయి)

వని ప్రస్తుతం, కేంద్రం గుర్తించవని అలాంటి పుడు నాగార్జునసాగర్, శ్రీశైలం హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టులకు ఎందుకు అనుమతియివ్వ రాదని ఒక విలేఖరి ప్రశ్నించారు. దీనికి సమాధానమిస్తూ నాగార్జునసాగర్ ప్రాజెక్టు మొదటి దశలో 20 లక్షల ఎకరాలకు నీరు అందగలదని, రెండవ దశలో అదనంగా ఎనిమిది లక్షల ఎకరాల భూమికి నీటి పారుదల సౌకర్యం ఏర్పడగలదని అన్నారు.

అందుచేత శ్రీశైలం ప్రాజెక్టుకు అదనంగా నీటిని తరలించే సమస్య ఆతరువాతనే ఉదయించ గలదని ఉన్నారు.

దక్షిణాది రాష్ట్రాలకు విద్యుచ్ఛక్తి సరఫరా విషయంలో ఒకే గ్రిడ్‌ను ఏర్పరచడం అంతిమ లక్ష్యమని, కాని ఎక్కువ విద్యుచ్ఛక్తి ఉత్పత్తిచేసే రాష్ట్రాలు తమ విద్యుచ్ఛక్తిని ఇతరులతో కలిసి పంచుకోడానికి అంగీకరించవని పేర్కొన్నారు. అందుచేతనే అన్ని రాష్ట్రాలు ఎక్కువగా విద్యుచ్ఛక్తిని ఉత్పత్తిచేయాలని కేంద్రం భావిస్తున్నదని వివరించారు.

కేరళ, మద్రాసు, మైసూరు, ఆంధ్రప్రదేశ్ మధ్య మిగులు విద్యుచ్ఛక్తి వినియోగం విషయమై ఏర్పాట్లు జరుగుతున్నవని శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు.

విద్యుచ్ఛక్తిరంగంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి

విద్యుచ్ఛక్తి రంగంలో ఆంధ్రప్రదేశ్ సాధించిన అభివృద్ధిని శ్రీ సుబ్రహ్మణ్యం ప్రశంసించారు. ఆంధ్రప్రదేశ్ సాధించినది తక్కువని విమర్శించడం చాల తేలికని, కొంత ఆలస్యంగా పని ప్రారంభంకావడంవల్ల అనేక చారిత్రక కారణాల్ల కొంతలోటు వున్నదని పేర్కొన్నారు.

ఈ సందర్భంలో ఒక విలేఖరి తిరిగి ప్రశించడానికి ప్రయత్నించగాలోపం ఉన్నదానిని గురించి పదే పదే ప్రశ్నించి ప్రయోజనం లేదని, ఆంధ్రప్రదేశ్ విద్యుచ్ఛక్తి ఉత్పత్తిని రెట్టింపు చేసిందని పేర్కొన్నారు.

ప్రశ్న:— ఇతర రాష్ట్రాలతో పోల్చినప్పుడు ఆంధ్ర అన్నిటికంటె వెనుకబడివుంది?

శ్రీ సుబ్రహ్మణ్యం:— ప్రపంచంతో పోల్చినప్పుడు ఇండియాకూడా వెనుకబడేవుంది. ఎవరో ఒకరు వెనుకబడి వుండవలసిందే.

ప్రశ్న:— హైదరాబాదులోని థర్మల్ కేంద్రాలు చాల పాతవి. ఏక్షణంలో నయినా అవి చెడిపోవచ్చు. కేంద్రం ఈ విషయంలో సహాయపడే అవకాశం వుందా?

శ్రీ సుబ్రహ్మణ్యం:— హైదరాబాదులో ఆంధ్ర కలిసిపోవడంవల్ల ఎంతవరకు ప్రయోజనం కలిగిందో చెప్పలేను కాని, విద్యుచ్ఛక్తి ఉత్పత్తిని పెంచడానికి ఆంధ్రప్రదేశ్ సాగించిన కృషి అభినందనీయం.

పత్రికా విలేఖరుల గోష్ఠి జరిగినంతసేపు శ్రీ సుబ్రహ్మణ్యం ప్రశాంతంగా సమాధానాలు యిచ్చారు. ప్రశ్నలన్నిటికీ సమాధానాలు యివ్వడం విలేఖరులకు సంతృప్తిని కలిగించింది.

విశాఖపట్టణంవద్ద ఉక్కుఫ్యాక్టరీ

విశాఖ పట్టణం, గోవాలవద్ద రెండు ఉక్కు ఫ్యాక్టరీల స్థాపన గురించి పరిశీలన జరుగుతూ వున్నదని శ్రీ సుబ్రహ్మణ్యం ప్రకటించారు. రెండు ఫ్యాక్టరీలలోను 30 నుండి 50 లక్షల టన్నులవరకు ఉక్కు ఉత్పత్తి కాగలదనిఅన్నారు.

ప్రశ్న:— ఈ ఫ్యాక్టరీల స్థాపనకు విదేశసహాయం వుండగలదా?

శ్రీ సుబ్రహ్మణ్యం:— చతుర్థ ప్రణాళికా కాలంలో విదేశసహాయం అవసరం వుండదు. రాంచీలోని భారీ యంత్ర పరికరాల ఫ్యాక్టరీలో పది లక్షల టన్నుల ఉత్పాదక శక్తిగల యంత్రాగారాన్ని ప్రతియేటా తయారుచేయవచ్చు.

రాంచీలో ఈ సంవత్సరమే కొన్ని పరికరాల ఉత్పత్తి ప్రారంభ మయింది. 1965—66 నాటికి రాంచీలో పూర్తి ఉత్పత్తి ప్రారంభమవుతుంది.

కొత్తగూడెంవద్ద దుక్కఇనుము ఫ్యాక్టరీ స్థాపనకై ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికాభివృద్ధి కార్పొరేషన్ లైసెన్సు యివ్వబడిందని ఈసందర్భంలో శ్రీ సుబ్రహ్మణ్యం వెల్లడిచేశారు. దేశంలో భారీ ఉక్కు కర్మాగారాలతో పాటు చిన్నరకం ఫ్యాక్టరీలు కూడా చాల అవసరమని, భారీ ఉక్కు ఫ్యాక్టరీలు లాభసాటి అయినప్పటికీ అవకాశాలు తక్కువగా వున్నచోట చిన్న ఫ్యాక్టరీలు అవసరమని వివరించారు.

ప్రైవేట్ రంగంలో ఉక్కు ఫ్యాక్టరీల స్థాపనకు ఇకముందు అనుమతించరాదని భారతప్రభుత్వం నిర్ణయించిదనీ, కాని ఇప్పుడున్నవాటిని అభివృద్ధిపరచడానికి అనుమతించగలమని విశదం చేశారు. లక్ష టన్నుల దుక్క ఇనుము ఫ్యాక్టరీల స్థాపనకు ఒక ప్రైవేట్ సంస్థకు యిచ్చినప్పటికీ ఇంతవరకు ఫ్యాక్టరీ స్థాపనకు జరిగిన కృషి చాల అసంతృప్తికరంగా వున్నదని పేర్కొన్నారు.

ఉక్కు పంపిణీపై రాజ్ కమిటీ నివేదిక

ఉక్కు పంపిణీ పై శ్రీ రాజ్ కమిటీ సిఫార్సులను త్వరలోనే ప్రకటించగలమని, ఆ తరువాత ప్రజాభిప్రాయాన్ని అనుసరించి ప్రభుత్వం నిర్ణయం తీసుకోగలదని అన్నారు.

తృతీయ ప్రణాళిక నాటికి ఉక్కు ఉత్పత్తి అవసరాలకు తగినంత వుండగలదా అన్నప్రశ్నకు సమాధానమిస్తూ అవసరాలకుమించి ఉత్పత్తి జరిగినప్పుడు, ఉత్పత్తి పడిపోయే ప్రమాదం వుండగలదని వివరించారు. ఉక్కు ఫ్యాక్టరీల స్థాపనకు అవకాశాలున్న ప్రాంతాలలో నెలకొల్పడానికి లైసెన్సులను మంజూరుచేశామని చెప్పుతూ బళ్ళారి-సొండూరు, విశాఖ-బెలా దుల్లా ప్రాంతాలకు ఈ సందర్భంలో శ్రీ సుబ్రహ్మణ్యం ఉదహరించారు.

ప్రభుత్వరంగంలోని ఉక్కు ఫ్యాక్టరీలు 1963 నాటికి ప్రతి ఒక్కటి పదిలక్షలటన్నుల మేరకు ఉక్కును ఉత్పత్తి చేయగలదని, భిలాయ్ ఫ్యాక్టరీ అప్పుడే ఈ ప్రమాణాన్ని అందుకోగలిగిందని పేర్కొన్నారు. మూడు ఉక్కుఫ్యాక్టరీల విస్తరణ కూడా త్వరలోనే కొనసాగగలదని, ప్రైవేట్ రంగంలోని టాటా కంపెనీ 20 లక్షల టన్నులను ఉత్పత్తి చేయగలదని వివరించారు.

భోపాల్‌వద్ద ఉక్కు ఫ్యాక్టరీ స్థాపన పై

(మిగతా 5 వ కాలంలో)

ఫోన్: 2935 SF గ్రామ్స్: పౌండ్రి



ఎస్.ఎఫ్.మోనో బ్లాక్ సెట్లు ధాన్య ఉత్పత్తి రంగంలో ప్రథమ శ్రేణికి చెందినవి.
ప్రత్యేక విశేషములు:
★ తక్కువ ఎలక్ట్రిక్ పవరు
★ దీర్ఘకాలం మన్నిక
★ నమ్మకమైన పనితనము-పొదుపు
సుబ్బయ్య పౌండ్రి
పాప్పనాయకన్ పాళయం, కోయంబత్తూరు-1

సంగ్రహ ప్రకటనలు

కావలెను

మోరిసన్ వాచీలకు ఆర్డర్లు, బుక్‌చేసే నిమిత్తం రు. 20— కమీషన్‌పైన ఏజంట్లు, సేల్సుమెన్ కావలెను. పెట్టుబడి లేదు. నష్టం లేదు. ఫ్రీ కేటలాగుకు వ్రాయండి.
MORISON WATCH CO.,
232, D. Naoroji Road, Fort, Bombay-1.

ఉబ్బసం మందు

రిజిస్టర్డు చిత్రకూట కొండ మూలిక 10—3—63 పూర్ణిమనాడు పాల పాయసం (క్షీరం)తో తీసికుంటే ఉబ్బసం, దమ్ము, దగ్గు, పూపిరాడక పోవటం మొదలైనవి నివారణ మగును. జాబులు ఇంగ్లీషులో వ్రాయండి.
Manager, Shri Mahatma Naga Baba, Ayurvedashram P.O. Chitrakot, U.P.

ఇల్లు అమ్మకము

విజయవాడ, కనకదుర్గమ్మ వారి దేవాలయము, మెట్లవద్ద (వడ్డివారి సందులో) 286 చ. గ. విస్తీర్ణముగల స్థలము, పెంకుటిల్లు, డోరు నెం. 2—329, నివసించుటకు గాని, గోడౌన్సుకుగాని యోగ్యమైనది. అమ్మకమునకు సిద్ధముగా యున్నది. రూ. 17,000—పై టెండర్లు పరిశీలింపబడును. వివరములకు. మెడికల్ సూపరింటెండెంట్, కుష్ఠురు ఆసుపత్రి, గుంటూరు.

అమ్మకం

15 ఇండ్ల సలములు అమ్మబడును.

కాకినాడ యింజనీరింగుకాలేజికిఉత్తరముగాను కాకినాడ పిఠాపురం రోడ్డుకు తూర్పుగాను చేడీలచెర్వుకు ఆగ్నేయముగాను కట్టుచున్న విద్యానగరమునకున్ను యింజనీరింగు కాలేజి ఆటస్థలములకున్ను పడమరగాను రమణయ్యపేట గ్రామం తాలూకు కొత్తస్లాట్లులో లాటెట్లు గలవి ఒక్కొక్కస్లాటు 500 లగాయతు 600 చతురపుగజములుగల్గినవి అమ్మబడును. మరియు వాకలపూడి గ్రామం పల్లంపాగులో వున్నది గోదావరి డెల్టా రమణయ్యపేట కెనాలు స్కీములోని కాల్వక్రింద య 22—0 అమ్మబడును.
మండ వెంకటరమణమూర్తి అండు బ్రదర్సు కాకినాడ—2.
Phone: 241PP Tel: NOBLEVIEWS, Kakinada.

వేలం ప్రకటన

కైకలూరు పంచాయతీ

కైకలూరు పంచాయతీలోని సంతలలో ఫీజులను వసూలు చేసుకొనే లీజు హక్కులు 1963—64 సం. కు ఎగ్జిక్యూటివు ఆఫీసరు వలన పంచాయతీ ఆఫీసు వద్ద28—2—63 తేదీ లక్ష్మీవారం పగలు 2 ఘం.లగాయతు బహిరంగ వేలంలో అమ్మబడును. పాట దారులు పాట కాలమందు తమ సాల్వెన్సీ సర్టిఫికెట్లులను దాఖలు చేయవలెను. పాట ఖాయ పరిచిన వెంటనే ఎగ్రిమెంటును రిజిస్టరుచేసి యివ్వవలెయును. లీజు షరతులు పంచాయతీ ఆఫీసు కాలములో తెలుసుకొన వచ్చును.

1) మంగళవారపు కూరలసంత పాటధరావతు	రు	300
2) బుధవారపు పశువుల సంత	రు	100
3) రోజువారీ కూరల సంత	రు	100
4) రోజువారి మాంసము వ. సంత	రు	100
5) జంతు వధశాల	రు	100

ఎల్. కోటయ్య, ఎగ్జిక్యూటివు ఆఫీసరు.

టెండరు

రీజనల్ ఇంజనీరింగ్ కాలేజి, వరంగల్. ఖాజీపేట పోస్టు.

ఎనిమిది సింగిల్ సీటెడ్ హాస్టళ్ళు, రెండు డైనింగ్ హాళ్ళు కలిగిన 10 బ్యారక్ టైపు బిల్డింగ్సు నిర్మించే నిమిత్తం సీల్డు టెండర్లు కంట్రాక్టర్లనుంచి, పేరొందిన ఫరములనుంచి కోరబడుతున్నవి. కంట్రాక్టు మొత్తం రు. 3,75,000. ఏసి టెండరు మంజూరు చేసిన తేదీనుంచి ఆరునెలలలో పూర్తిచేయవలెను. రేట్సు షెడ్యూలుతో టెండరుఫారం దినుసు సంతకందారులకు రు. 16— రుసుము చెల్లించి, దరఖాస్తు మీద పొందవచ్చును. టెండరు ఫారములు 1—3—63 నుండి అమ్మకమునకు దొరకును. 8—3—63 మ. 3-30 గం. తరువాత టెండరు ఫారములు ఏ పరిస్థితులలోను అమ్మబడవు.

కంట్రాక్టు ఫారము పి. డబ్ల్యు. డి. (హెడ్సిప్ లైన్సుమీద లంప్సంతో వుంటుంది. ఒక్కొక్క టెండరుతో రు. 9,380— ధరావతు చెల్లించవలెను.

టెండర్లు 14—3—63 మ. 3—30 గం. వరకు ఖాజీపేటవద్ద, వరంగల్ రీజనల్ యింజనీరింగ్ కాలేజి ప్రిన్సిపాలు ఆఫీసులో తీసుకొనబడును.
ప్రిన్సిపాల్
రీజనల్ యింజనీరింగ్ కాలేజి, వరంగల్, పి. ఒ. ఖాజీపేట.

కావలెను

శిక్షణ పొందిన నర్సు, వేతనము, అర్హతలను బట్టి. హాస్పిటలులో నివాస సౌకర్యము కలదు. వలయువారు: ఆస్టరు హాస్పిటలు, పాదూరు, పయూ మారు పేరు, పశ్చిమ గోదావరికి వ్రాయవలెను.

టెండరు నోటీసు

కుంటముక్కల పంచాయతీ

ది. 28—1—63 తేదీన కుంటముక్కల పంచాయితీ ఆఫీసువద్ద సాయంత్రము 4 గంటలకు, కుంటముక్కల పంచాయితీ ఏరియాలో రు. 3,840— విలువగల రబ్బిను రోడ్లు వేయుటకు వగైరా పనులకు యీ క్రింది సంతకము చేసిన వారికే సీల్డు టెండర్లు తీసుకొనబడును. గాన, పనిచేయువారు రు. 5 శాతము డిపాజిటు చెల్లించి టెండర్లు పెట్టుకొనవచ్చును. టెండరు షరతులు, ఇతర వివరములు, ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును.
పంచాయితీ అధ్యక్షుడు.

వేలం నోటీసు

మందస పంచాయతీ

శ్రీకాకుళంజిల్లా మందస పంచాయితీ యొక్క రోజువారి మార్కెట్టు, సోమవారపు సంత మరియు బస్ స్టాండులో 1963—64 సం. నకు ఫీజులు వసూలు చేసుకొనే హక్కులకు తే. 25—2—63 సోమవారం మధ్యాహ్నం 2 గంటలనుండి పంచాయితీ ఆఫీసువద్ద బహిరంగముగ వేలం వేయబడునుగాన పాటలో పాల్గొనదలచువారు ముందుగ ప్రతి పాటకు రు. 35— ధరావత్తు చెల్లించి సాల్వెన్సీ సర్టిఫికెట్‌తో సహా పాల్గొనవలసినదిగా ప్రకటించడమైనది.
ఎన్. బి.:—పూర్తి వివరములు ఆఫీసు పనిచేయు వేళలలో తెలుసుకొనవచ్చును.
(సం.) వై. మునియ్య, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

ప్రకటనలు

ప్రొద్దుటూరు మునిసిపాలిటి

1963—64 సంవత్సరమునకు ప్రొద్దుటూరు మునిసిపాలిటీలోని మార్కెట్టులు, బస్సు మరియు, కార్టుస్టాండులు, స్లాటర్‌హవుసులలో ఫీజు వసూలు చేసుకొను హక్కున్ను, క్రొత్తగా నిర్మింపబడిన స్టాలులు, తదితరములను బాడుగకు యిచ్చు హక్కున్ను 25—2—63 తేదీ సోమవారము మధ్యాహ్నం 2 గంటలకు ఆ తరువాత తెరువబడు తేదీలలో నిర్ణయించబడిన వేళలందు మున్సిపలు ఆఫీసు వద్ద కమిషనరు గారిచే బహిరంగవేలము జరుపబడును.

లీజుల వివరములు, షరతులు, తెలియజేయు నోటిఫికేషన్ మున్సిపలు కమిషనరు గారికి వ్రాసి పొందవచ్చును.
(సం). బిపిన్‌చంద్ర., కమిషనర్
8—2—63

లైఫ్ ఇన్స్యూరెన్సు కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

(1956 వ లైఫ్ ఇన్స్యూరెన్సు కార్పొరేషన్ ఆక్టు క్రింద స్థాపించబడినది)

మద్రాసు డివిజనలు ఆఫీసు బి. హెచ్. ఓ. యూనిట్ లైఫ్ ఇన్స్యూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వారి మద్రాసు డివిజనలు ఆఫీసువల్ల శ్రీ ఎం. రామకృష్ణమొదలియార్‌కు ఇచ్చిన 11014193,11014194, 11014195 11014196మరియు11014197నెంబర్లుగల భీమాపాలసీలు దారపోయినట్లు మాకునోటీసు ఇచ్చినందుపై ఈ తేదీలగాయితు ఒక నెలలోగా ఆక్షేపణ ఏదియున్నా మావద్ద దాఖల్ చేయని ఎడల డూప్లికేటుపాలసీలు ఇవ్వబడును.
చిత్తూరు, టి. ఎస్. కృష్ణమూర్తి
9—2—63 ఎస్. ఆర్. డివిజనల్ మేనేజర్.

ఒంగోలు మునిసిపాలిటి

ఈ దిగువ సుదహరించిన సుత్తాలపై 1963—64 సం. లో ఫీజులు వసూలు చేసుకొను హక్కు, వేలములు, పురపాలక సంఘ భవనములో 11—3—63 తేదీ పుదయం 11 గంటల నుండి బహిరంగ వేలము జరుపబడును. ఇందుకు సంబంధించిన యితర విషయములు ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును.
1. మునిసిపల్ మార్కెట్లులలో, గొర్రెలు, జంతువుల, పందుల వధశాలలో ఖర్చులొడ్డి, బస్సు మరియు లారీస్టాండులలో, ఫీజులు వసూలు చేసుకొనుహక్కు.
2. మునిసిపల్ ఆవరణములో పండిపెంచు ఫలసాయము చేసుకొను హక్కు.
3. నాలుగు బ్యాంకట్ చెట్లు (సిడిసిడిగా) వాయకొను హక్కు.
4. రంగారావు చెరువు లంగరు ఆకుగాము తుత్తు కొట్టుట (మూడు సం. లకు)
5. టోలుగేటు రుసుము వసూలు.
ఏ. హార్మిస్, కమీషనరు

కావలెను

ప్రభాత్ మెడికల్ స్టోర్సు

సామారంగంచౌకు—విజయవాడ —1

వాన్‌లో తిరిగి కన్స్యూమరీ కోస్తా జిల్లాలలో అమ్ముటకుఅనుభవశాలియైన సేల్సుమన్, డ్రైవరు వెంటనే కావలెను. స్వయముగా వచ్చి దరఖాస్తులు పెట్టుకోవచ్చును.

శ్రీకాకుళం జిల్లా, పార్వతీపురం బెలగాంలో నువ్వు ప్రైవేటు అనువ తిలోపనిచేయుటకు జి. సి. ఐ. ఎం., లేక ఎల్. ఐ. ఎం. డిగ్రీ పొందిన ఒక యేడాది అనుభవం కల లేడీ డాక్టరు నెల 1 కి రూ. 250 బు స్కేలు మీద కావలెను. ఇతర విషయములు స్వయముగా సంప్రతించవచ్చును.
రాజా నర్సింగ్‌హోం,
బెలగాం, పార్వతీపురం, శ్రీకాకుళం జిల్లా

టెండరు నోటీసు

గుంటూరుజిల్లా పరిషత్తు

1963—64 సంవత్సరమునకు గుంటూరు జిల్లా పరిషత్తుకు అచ్చుపనులు, బైండింగు పనులు చేయుటకు ది 1—3—63 తేదీ సాయంత్రము గం. 4 ల వరకు సీలువేసిన టెండర్లు గుంటూరు జిల్లాపరిషత్తు కారదర్శిగారిచే గాని వారి ఆర్డరు పొందినవారిచేగాని గుంటూరు జిల్లాపరిషత్తు ఆఫీసులో తీసుకొనబడును.

టెండరుఫారము, షరతులు కొరకు రు. 0—50 న. పై. గుంటూరు జిల్లా పరిషత్తు వారికి చెల్లించి జిల్లాపరిషత్తు ఆఫీసు పనిచేయు కాలములో వానిని పొందవచ్చును.
(సం.) బి. లక్ష్మీనారాయణ, కార్యదర్శి.

వేలం నోటీసు

వాయల్పాడు పంచాయితీకి సంబంధించి వారపు సంత,దినకూరగాయల మార్కెట్టు, బస్‌స్టాండు కార్టుస్టాండు,జంతువధశాల, మాంసపు అంగళ్లు 1963—64 సం. నకు రుసుములు వసూలు చేసుకొను హక్కును పదరు పంచాయితీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుచేగాని, వారి ఉత్తర్వు పొందినవారిచేగాని 20—2—63 తేదీ సాయంత్రం 3 గం. లకు పంచాయితీ ఆఫీసువద్ద వేలం వేయబడును. వేలములో పాల్గొనువారు నిర్ణీత డిపాజిటు కట్టి వేలం పాడవలెను. మిగతా వివరములు ఆఫీసు పనిచేయుకాలములో తెలుసుకొనవచ్చును.
(సం). సి. ఆర్. మురేంద్రరెడ్డి.,
ప్రెసిడెంట్, మరియు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఇన్‌చార్జి — వాయల్పాడు పంచాయితీ, చిత్తూరు జిల్లా

నోటీసులు

అనకాపల్లి మునిసిపాలిటి

అనకాపల్లి మున్సిపలు కౌన్సిలుకు చెందిన కూరల మార్కెట్టులోను, చేపల మార్కెట్టులోను, కార్టు, బస్‌స్టాండులలోను, జంతువధశాలలలోను, 9గోడవునులలోను, 1963—64 సం. కు రుసుములు వసూలు చేసుకునేహక్కు బహిరంగవేలములో అనకాపల్లి మున్సిపలు ఆఫీసువద్ద 5—3—63 మంగళవారం మ. 3 గం కున్నూ అవసరమైనచో దరిమిలా రోజులలోనూ సేల్ నోటిఫికేషనులో నిర్దేశించినషరతుల నిబంధనలకు లోబడి అమ్మబడును. సేల్ నోటిఫికేషను కాపీ, దరఖాస్తు మీద పొందవచ్చును.
కె. రామనాథం, కమీషనరు.

చిత్తూరు స్పెషల్ ఆఫీసర్ (జిల్లాజడ్జి)గారికోర్టు
చిత్తూరు ఎలక్ట్రిక్ సప్లయి కార్పొరేషన్ లిమిటెడ్‌కు సంబంధింపబడిన విషయము.
(మెంబర్ల యిష్టముపై ముగింపుకు తేబడిన) క్లయిము పిటీషను నెంబరు 1 ఆఫ్ 1963 చిత్తూరు ఎలక్ట్రిక్ సప్లయి కార్పొరేషన్ లిమిటెడ్ చిత్తూరు తరఫున నియమించబడిన శ్రీ సి. పి. వసంతరాజన్ ఎం. ఏ. బి. ఎల్.,(వకీలు) మరియు శ్రీ కె. శంకరరెడ్డి బి. ఏ. బి. ఎల్., (వకీలు) చిత్తూరు లిక్విడేటర్లు మునుపుదార్లు ఇందును గురించి సంబంధపడిన వార్లకు తెలియ జేయు నోటీసు ఏమనగా

ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు హైదరాబాద్ స్టేట్ బ్యాంకులో నష్టపరిహార మొత్తమునకు ఆయిన పక్కి రు. 2826.91 న. పై. మొత్తమును 8—8—1962 తేదీన డిపాజిట్టు చేసి యున్నది. సదరు మొత్తము పై మునుపుదార్లకు యిచ్చునట్లున్నా, దానిని సదరు మునుపుదార్లకు చెల్లింపుటక్కు ఉత్తరువు కోరి చిత్తూరు ఎలక్ట్రిక్ సప్లయికార్పొరేషన్‌లిమిటెడ్ చిత్తూరు మెంబర్ల తరఫున మునుపుదార్లు సదరు క్లయిము పిటీషన్ దాఖలు చేసియున్నారు. సదరు పనుపు పై చెప్పబడిన స్పెషల్ ఆఫీసర్ వారి కోర్టులో విచారణకు 22—2—1963 తేదీన పగలు 11 గంటలకు వాయిదా వేయబడినది.

చిత్తూరు ఎలక్ట్రిక్ సప్లయి కార్పొరేషన్, లిమిటెడ్‌కు గాను సి. పి. వసంతరాజన్ ఎం. ఏ., బి. ఎల్., కె. శంకరరెడ్డి బి. ఏ. బి. ఎల్. లిక్విడేటర్లు, చిత్తూరు 23—1—63

ప్రకటన

బాపట్ల మునిసిపాలిటి

బాపట్ల మునిసిపాలిటీకి సంబంధించిన కూరగాయల మార్కెట్టు, చేపల మార్కెట్టు, మాంసము మార్కెట్టు, జంతువధశాలలు, బండ్ల స్టాండులు, సత్రాలు 1963—64 సంవత్సరమునకు ఫీజు వసూలు చేసుకొను హక్కును మరియుమున్సిపల్ పెట్టెదుకాణములలో 1963—64సం.కు వ్యాపారము చేసుకునేహక్కు బాపట్ల పురపాలకసంఘకార్యాలయమువద్ద27—2—63 తేదీ సాయంత్రము 3 గంటలకును, ఆటు తరువాతనూ బాపట్లమున్సిపలు కమీషనరు గారిచేగాని, లేక యిందునిమిత్తము వారి ఆధికారము పొందిన వారిచేగాని, బహిరంగముగ వేలము వేయబడునని యిందుమూలముగా తెలియజేయడమైనది. వేలము షరతులు వగైరా మునిసిపల్ ఆఫీసుకు వ్రాసి తెలుసుకొనవచ్చును.
(సం). సి.ఎస్. రాజశేఖరన్, కమీషనరు

టెండరు నోటీసులు

సామర్లకోట మున్సిపాలిటీ

1963—64 సంవత్సరమునకు గాను, యీ క్రింద సుదహరించిన సామానులు సప్లయి చేయుటకుగాను సీలు చేసిన టెండర్లు ది 28—2—63వ తేదీ సాయంకాలము4గం. వరకు మున్సిపల్ కమిషనర్‌గారిచే,మున్సిపల్ ఆఫీసులో తీసుకొన బడును.

1) ప్రింటింగ్ పని, 2) స్టేషనరీ మరియు స్టైపురైటింగు సామానులు, 3) లైటింగు సామానులు, 4) కిర్సనాయిల్, 5) కన్సర్వెన్సీ సామానులు, 6) వేక్సినేషన్, మరియు పుడ్ కొంప్లింగు సామానులు, 7) పశువులకుమేత, 8) డ్రాయింగు సామానులు మొదలగు సామానులు సప్లయి చేయుటకు—ధరావత్తు ఇతర వివరములు, షరతులు, అర్జీమీద ఆఫీసునుండి పొందవచ్చును.
కె. వి. సుబ్రహ్మణ్యేశ్వరరావు, కమిషనర్, స్పెషల్ ఆఫీసర్.

బెండపూడి పంచాయితీ సమితి

బెండపూడి పంచాయితీసమితి పోషణలోనున్న అన్నవరం ఒంటిమామిడిరోడ్డు అభివృద్ధి 17673/- చేయుటకు బెండపూడి బ్లాకు డెవలపుమెంటు ఆఫీసరుచే సీలువేయబడిన టెండర్లు ది. 28—2—63 వరకు తీసుకొబడి, ది. 28—2—63 సాయంకాలం 4—30 గంటలకు బ్లాకు డెవలపుమెంటు ఆఫీసరు వారిచే తెరువబడును. టెండరు షెడ్యూలు ఖరీదు రు. 5—10 లు. ప్రథమ ధరావతు మొత్తం రూ. 442—00 లు మిగిలిన వివరములు సమితికార్యాలయమునుండి పొందవచ్చును.
(సం.)బి. పెదకాపు.,
మండలి వికాసాధికారి., బెండపూడి

కవులూరు పంచాయితీ

విజయవాడ తాలూకా, కవులూరు పంచాయితీ ప్రెసిడెంటుగారిచే ది. 25—2—63 న సా. 3 గం. లకు పంచాయితీ కార్యాలయము వద్ద యీ దిగువ సుదహరించిన పనులకు సీల్డు టెండర్లు తీసుకొనబడును. అదేరోజు సా. 4 గం. లకు టెండర్లు హాజరుగానున్న టెండరుదారుల సమక్షములో పరిశీలింపబడును. యెస్టిమేటు మొత్తములో 5 శాతము డిపాజిట్టు చెల్లించిన టెండర్లు మాత్రమే తీసుకొనబడును. వివరములు ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును.

1. మంచినీళ్ళ బావిరోడ్డు (గ్రావెల్) యెస్టిమేటు మొత్తం	రు.	2000—00
చెల్లించవలసిన ధరావతు	రూ.	100—00
2. ఉప్పుదిబ్బల బజారు గ్రావెలు యెస్టిమేటు మొత్తం	రూ.	1900—00
చెల్లించవలసిన ధరావతు	రు.	95—00
3. పంచాయితీ ఆఫీసు నుండి జిల్లాపరిషత్ రోడ్డువరకు గల మెటులురోడ్డు రిపేర్సు యెస్టిమేటు మొత్తం	రూ.	1800—00
చెల్లించవలసిన ధరావతు	రూ.	90—00
4. బెన్నవారి బజారు (సోలింగ్) యెస్టిమేటు మొత్తం		1900—00
చెల్లించవలసిన ధరావతు		95—00
5. ముస్లింలబజారు రిపేర్సు యెస్టిమేటు మొత్తం	రూ.	750—00
చెల్లించవలసిన ధరావతు	రూ.	37—50
6. నాయుడువారిగల్లీ రిపేర్సు యెస్టిమేటు మొత్తం	రూ.	680—00
చెల్లించవలసిన ధరావతు	రూ.	35—00
7. గరిమెళ్ళ వెంకయ్యగారి బజారు రిపేర్సు యెస్టిమేటు మొత్తం	రూ.	600—00
చెల్లించవలసిన ధరావతు	రూ.	30—00
8. హరిజనవాడ బజారు నెం. 1 యెస్టిమేటు మొత్తం	రూ.	290—00
చెల్లించవలసిన ధరావతు	రూ.	15—00
9. హరిజనవాడ బజారు నెం. 2. యెస్టిమేటు మొత్తం	రూ.	280—00
చెల్లించవలసిన ధరావతు	రూ.	15—00

కవులూరు గుడె తిరుపతిరావు,
12—2—63 ప్రెసిడెంటు

కల్తీ వేరుశనగనూనె అమ్మినందుకు జరిమానా

హైదరాబాద్, ఫిబ్రవరి 15:— హైదరాబాద్ నగర మూడవ మేజిస్ట్రేటు మల్లయ్య అనే ఒక నూనెవర్తకునికీ, బాబయ్య అనే మరొక కిరాణా వర్తకునికీ కల్తీ వేరుశనగనూనె, కారం అమ్మినందుకు చెరి నూరు రూపాయలు జరిమానా విధించారు.

(6 వ కాలం తరువాయి)

అమెరికనులు ప్రాథమిక పరిశీలన పూర్తిచేశారని వారినుండి త్వరలో నివేదిక అందవలసి వుందని ఈ సందర్భంలో శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు.

జపాన్‌నుండి ముడి ఇనుముకు గిరాకీ తగ్గిన మాట నిజమేనని, గోవానుండి జరిగే ఎగుమతులు కూడా తగ్గినవని శ్రీ సుబ్రహ్మణ్యం అంగీకరించారు. ముడిఇనుముఎగుమతివల్ల ఉక్కు ఫ్యాక్టరీలకు ముడిపదార్థాలకొరత ఏర్పడదానని ప్రశ్నించగా, దేశంలో కావలసినంత ముడిఇనుము రిజర్వులు కలవని సమాధానమిచ్చారు.

దేశానికి అవసరమైన స్టెయిన్‌లెస్ స్టీల్ ఉత్పత్తి జరుగుతున్నదనీ, మద్రాసు, మహారాష్ట్రలలో రెండు ఫ్యాక్టరీల స్థాపనకు లైసెన్సులు యిచ్చామని ఈ సందర్భంలో శ్రీ సుబ్రహ్మణ్యం ప్రకటించారు.

ఇతరదేశాలతో పోల్చినపుడు భారతదేశంలో ఉక్కు ఉత్పత్తి ఖర్చు ఎక్కువగా వున్నమాట నిజమేనని శ్రీ సుబ్రహ్మణ్యం అంగీకరించారు.

యూరప్ సమష్టి మార్కెట్ ఏర్పాటువల్ల ఉక్కు దిగుమతులకు ప్రమాదం ఏర్పడగలదా అని ఒకరుప్రశ్నించగాసమాధానమిస్తూ ఇండియా నుండి ఉక్కు ఎగుమతులు తక్కువగా వుండగలవని, తేయాకు, వస్త్రాలు, మొదలైనవాని ఎగుమతులకు ఎక్కువ నష్టం రాగలదని వివరించారు.

ASP/ABF-30 TEL

అమూల్ పాల ఆహారమునకు
గరిష్ఠ చిల్లర ధరలు
500 గ్రాములు రు. 4.30 పన్నులు మినహా
1000 గ్రాములు రు. 8.10 పన్నులు మినహా
పసి పిల్లల అమూల్ పాల ఆహారమునకు ఇవి గరిష్ఠ ధరలు. దయచేసి ఎక్కువ చెల్లించవద్దు. ఈ నాడు ఏ నాటి కన్నా ధరలను తక్కువగా వుంచాలి.
మీ పాపకు కావలసిన 7 విటమినులు అమూల్ పాల ఆహారములో కలవు.

భారతదేశంలో ఏకైక పంపకం దారు: VOLTAS వోల్టాస్ లిమిటెడ్, కేంద్ర కార్యాలయం: 19 గ్రాహం రోడ్ బొంబాయి-1.

క్రొత్త
ప్రొటెక్స్ అన్నింటికి పనికివచ్చే టాల్కం పౌడరు. కుటుంబములోని వారందరూ వాడుటకు దివ్యమైనది



చక్కని సువాసన, సర్వ ప్రయోజనకరమైన మేలు రకం టాల్కు కలది ప్రొటెక్స్. స్నానాల తరువాత, ఎండ రోజులలోను కుటుంబంలో ప్రతి వారు వ్రాసుకోడానికి ఆదర్శప్రాయమైనది. అతి తక్కువ, చవక ధరకు పెద్ద డబ్బా నిండా వచ్చే ప్రొటెక్స్ కొనుక్కోండి.
ప్రొటెక్స్
అన్నింటికీపనికివచ్చే టాల్కం పౌడర్
PTP-8-7 TEL

The newest SAFETY RAZOR
Comet



ఉత్తమమైన నగట్టి లోహముతోను సులభంగా పట్టుకునే హాండిల్ తోను తయారుచేయబడి, బాగా పాలిష్ చేయబడ్డ ఈ కామెట్ సేఫ్టీ రేజర్లు వివిధ రకాలలో దొరకును.

సోల్ డిస్ట్రిబ్యూటర్లు: బాలూభాయ్ అండ్ బ్రదర్సు, 87, కానింగ్ వీధి, కలకత్తా-1.

జర్నలిస్టులకు రెండవ వేజ్ బోర్డు

తప్పక ఏర్పాటుచేయగలమని కేంద్ర ఉపమంత్రి ప్రకటన

విజయవాడ, ఫిబ్రవరి 14:— జర్నలిస్టులకు త్వరలోనే రెండవ వేజ్‌బోర్డు ఏర్పాటుచేయబడుతుందని కేంద్ర కార్మిక, ప్రణాళికా శాఖ ఉప మంత్రి శ్రీ సి.ఆర్. పట్టాభిరామన్ ఇక్కడ అన్నారు.

బడ్జెట్ సమావేశం కారణంగా రెండవ వేజ్ బోర్డును వెంటనే, ప్రభుత్వం ఏర్పాటుచేయలేక పోయినదనీ, వేజ్‌బోర్డు తప్పక ఏర్పాటుచేస్తామనీ కొంచెం కాలవ్యవధి పట్టవచ్చుననీ ఆయన చెప్పారు.

టెండరు నోటీసు

నం. 202 :— దిగువ తెలిపిన పనులకు సీల్డు టెండర్లు నిర్ణీత ఫారములలో ఆయా అంశముల ఎదుట తెలిపిన తరగతి రిజిస్టర్డు కాంట్రాక్టర్లనుండి 25—2—63 మ. 3 గం. వరకు దిగువసంతకముదారుచే కోరబడుచున్నవి. నిర్ణీత టెండరు ఫారములు సెట్టు 1కి రు.5 లు (అయిదురూపాయలు) చెల్లించి దిగువ సంతకముదారు ఆఫీసునుండి పొందవచ్చును. సదరు సొమ్ము పి. డబ్ల్యు. యు. ఫారం నెం. ఎఫ్. 2 లో జరిమానా చేయవలెను. టెండర్లు 25—2—63 మ. 3—30 గం. లకు హాజరైన టెండరుదారుల లేదా అధికారం పొందిన వారి ప్రతినిధుల సమక్షమున తెరువబడును.

వ. నం.	పనిపేరు.	ఎస్టిమేటు విలువ.	ధరావతు సొమ్ము.	పూర్తిచేయ వలసినకాలం,	కంట్రాక్టరు తరగతి.
		రు.	రు.		
1.	బలిమెల డాం ప్రాజెక్టు సెంట్రల్ స్టోరు, మరియు వర్కుషాపు లోపల మెషినరీల పార్కింగు స్థలము, రోడ్ల నిర్మాణము.	92,000	920	2 నెలలు	'బి' అంతకుపైన
2.	బలిమెల డాం స్థలం వద్ద 'బి'టైపు క్వార్టర్సునిర్మాణం (కంకర, యిసుక చేర్పుట).	63,300	633	2 నెలలు	'బి' అంతకుపైన

ధరావతు సొమ్ము ఎస్. పి. ఎస్. సి. లేదా నేషనల్ డిఫెన్సు బాండు రూపంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, రోడ్స్, అండ్ బిల్డింగ్సు డివిజన్, బలిమెలా డాం ప్రాజెక్టు, వారిపేర హామీ పెట్టి టెండరుతో జతపరిచి పంపవలెను.

ప్లాను, స్పెసిఫికేషనులు, పనుల ప్రత్యేక షరతులు, దిగువ సంతకముదారు ఆఫీసులో ఆఫీసు రోజులలో ఉ. 10—30 నుంచి సా. 5—00 గం. వరకు చూచుకొనవచ్చును.

టెండర్లు తీసుకొను రోజున టెండరు పేపర్లు అమ్మబడవు.

ఎట్టి కారణములు తెలుపకుండానే ఏ టెండరునుగాని, అన్ని టెండర్లను గాని నిరాకరించుటకు దిగువ అధికారికి హక్కు కలదు.

(సం.) బి. సేనాపతి

ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, రోడ్స్ అండ్ బిల్డింగ్స్ డివిజన్, బలిమెల డాం ప్రాజెక్టు, చిత్రకొండ, పి. ఓ. మల్కనగిరి, కోరాపుట్ జిల్లా, (ఒరిస్సా).

రేడియో

ఆదివారం — ఫిబ్రవరి, 17
శక 1884 మాఘ 28

హైదరాబాద్ – ఎ 405.4 మీ

ఉదయం: 6—30 సుప్రభాతం, 6—35 కార్యక్రమ వివరణ, 6—45 భక్తిరంజని, 6—55సూక్తిముక్తావళి, 7—00తె. వా., 7—15ప్రసన్నత్రాంగం, 7—20 సంగీతశిక్షణ, 7—30 అమరవాణి, సంస్కృత కార్యక్రమము, 7—45కుమార్ పిప్పేఃఖయాల్, 8—15 దేశభక్తి పాటలు, 8—30 సుబద్ద సంగీత్, 8—45 పిల్లలకు పాటలు, మధ్యాహ్నము 12—30 చిత్రజగత్, 1—0 రంగవల్లి, తె. వా., 2—00 వాతావరణ సూచన, ప్రాదేశికముగన్ సంగీత్, 2—20బాలవినోదం, 3—00 తరుణభారతి, సాయంత్రము: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాం. వా., 6—20సురవాణి, 7—00తె. వా.,7—15 గీత్,7—45హైదరాబాద్ బి వలె, 8—00 చిత్రసీమ, 8—40కుమార పిప్పేఃఖయాల్, 9—45 సుగమ్‌సంగీత్, 10—00 కుమార్ పిప్పేఃఖయాల్, 10—05 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్ – బి 89.42 మీ

ఉదయం:6—30హైదరాబాద్ ఎ వలె, 8—00 హైదరాబాద్ ఎ వలె, 8—30తె. పున్న, వి. బి. కనకదుర్గ:వయొలిన్. మధ్యాహ్నం: 12—10హైదరాబాద్ ఎ వలె, 2—10 శాస్త్రీయ సంగీతం, టి. ఆర్. మహాలింగం వేణువు, 2—20 హైదరాబాద్ ఎ వలె,సాయంత్రము:6—00హైదరాబాద్ ఎ వలె,6—20 గ్రామస్థుల కార్యక్రమము, 7—00తె. వా., 7—15గ్రామస్థుల కార్యక్రమము, 7—30 వాద్యబృందం, 8—00హైదరాబాద్ ఎ వలె, 10—0 సంగీతామృతం, 10—20 హైదరాబాద్ ఎ వలె, 10—35 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ – 357.1 మీ

ఉదయం 6—30 శుభోదయం, 6—35 ప్రసార విశేషాలు, 6—45 భక్తిరంజని: సూర్యమూర్తి, 6—55సూక్తి ముక్తావళి, 7—00 తె.వా., 7—15నేటివిశేషం 7—20 సంగీతశిక్షణ, 7—30 అమరవాణి, సంస్కృత కార్యక్రమం 7—45త్యాగరాజకృతి నవమ్యాయం, 3—00 ఫిల్మ్‌సంగీతము, 3—20 పాలవెల్లి, 9—00 ప్రసారసమాప్తి.. మధ్యాహ్నము: 12—30 కె. పి. ఎస్. రావు:రాగ్ అహిర్ భైరవి, 1—00 రంగవల్లి, 1—50తె. వా., 2—00వాతావరణ సూచన, 3—00 తరుణభారతి, సాయంత్రం: 6—00స్థానిక ప్రకటనలు 6—05 ప్రాం. వా., 6—20 భక్తగోపన్న, సంగీత రూప, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—30ఇద్దరికిద్దరు, సంగీతరూపకం,8—00 డి. పాండురంగరాజు 8—40దేశభక్తి గేయాలు, 9—45లలిత సంగీతం, 10—00 వెరిదిసుబ్బారావు, వేణువు, 10—35వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

మద్రాస్ – ఎ 416.7 మీ

ఉదయం: 7—05 వ్యానంగీతం, 7—35 కె. ఎస్. వెంకటరామన్, 8—00 మధురగీతం, మధ్యాహ్నము: 12—30 కీర్తనమాల, 1—00 హిందూస్థానీ సంగీతం, 1—30 గానమంజరి, 1—50వాతావరణసూచన గీతమంజరి, 2—10 వేణువు:క్లారినెట్:నిలయ విద్వాంసులు, 2—30 కిర్కాశినదాశివంపిళ్లై, 5—30ఆర్. ఎకుమార్లై, 7—30 లలితా సుబ్రహ్మణ్యం: వీణ, 8—00 మనోన్మణి రంగస్వామి, 8—45డి. కిట్టప్ప: గోటువాద్యం, 9—00 టి. ఎస్. వేదాంతం, టి. ఎస్. వీరరాఘవన్, సెంగాలిపురం అనంతరామదీక్షితర్, 10—30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

మద్రాస్–బి 211.3 మీ

ఉదయం: 7—00తె. వా., 7—15 సంగీతమాల, మధ్యాహ్నము: 10—45 ఆటవిడుపు, 1—00వాద్య గోష్ఠి, 1—40 గీతమంజరి, 1—50తె. వా., 2—00మధురగీతం,3—00 రుక్మిణి రాజగోపాలన్, టి. కేశవులు:వయొలిన్, పి.శ్రీనివాసన్:మృదంగం. సాయంత్రము:6—35 కదంబం, 7—00తె. వా., 7—15క్లారినెట్: నిలయవిద్వాంసుడు, 8—45వాద్య సంగీతం, 10—35 ప్రసార సమాప్తి.

యోగ్యతకు సైనిక శాఖలో ప్రోత్సాహం

కలదని గుంటూరుసభలో రిక్రూటింగ్ అధికారి అభిభాషణ

గుంటూరు, ఫిబ్రవరి 13:— "ఏవృత్తిలో చేరాలి అనేది యువకుల జీవితంలో గడ్డుసమస్య. కాగా, తమబిడ్డలకు ఏవృత్తిలో అభిరుచివున్నదో గ్రహించి తదనుగుణంగా నిర్ణయించడం కూడా తలిదండ్రుల కవసరం. ఈ విషయంలో మాత్రం తబ్బిబ్బు కారాదు. అలాకాక అడుగడుగునా వృత్తులు మారుస్తూ మారుస్తూ వుంటే జీవితాలే వ్యర్థమవుతవి" అని దక్షిణమండల రిక్రూటింగు ఆఫీసరు లెఫ్టినెంట్ కర్నల్ ఎ.ఎన్ వరదరాజన్ (బెంగుళూరు) విన్నస్థానిక హిందూ కాలేజీలో జరిగిన విద్యార్థి సమావేశంలో అన్నారు.

సైనికోద్యోగాలకు ఎన్నికలు నిర్దిష్టమైన పద్ధతులలో జరుగుతవి. అందుచేత సైనిక ఉద్యోగాలకు ఎన్నికయిన వారికి, వృత్తి మార్చుకోవలెననే వాంఛయే కలుగదు అని కూడ ఆయన వక్కాణించారు.

అదృష్టం కలిసివస్తే ఆరంభంలోనే కమిషన్డు ఉద్యోగిగా ఎవరైనా ఎన్నిక కావచ్చుననీ, లేదా జవాన్‌గాచేరి కూడా తన ప్రతిభా సంపత్తుల వల్ల కమిషన్డ్ ఆఫీసరుగా అభివృద్ధిలోకి వచ్చే అవకాశంకూడా సైనికవృత్తిలో వున్నదని ఆయన అభిభాషించారు.

ధైర్యసాహసాలలో భారతసైనికులు నాడూ నేడూ కూడ అఖండ ప్రఖ్యాతి నార్జించుకొన్నారని, యీమధ్య జరిగిన చైనా దురాక్రమణను ప్రతిఘటించడంలో భారతసైనికులు పరాక్రమ విక్రమాలు నిరుపమానంగా ప్రకటించారని శ్రీ వరదరాజన్ అన్నారు. (మ. ఏ)

వివాహ మహోత్సవాలు

రేపల్లె, ఫిబ్రవరి 13:— పల్లవట్లలో శ్రీ చిటుకూరు పురుషోత్తమరావు తన జ్యేష్ఠ పుత్రికా చిరంజీవి సౌభాగ్యవతి యశోదాదేవిని ఈమని గ్రామం వాస్తవ్యులు శ్రీ కురిమేటి పిచ్చయ్యకుమారుడు శ్రీ సాంబశివరావుకు, ద్వితీయ పుత్రిక చిరంజీవి సౌభాగ్యవతి ఇందిరాదేవిని పశ్చిమగోదావరి జిల్లా చాడిమెళ్ళ వాస్తవ్యులు శ్రీ వేపూరి జగన్నాథం కనిష్ఠపుత్రుడు శ్రీ రత్నారావుకు వివాహమహోత్సవం జరిపారు.

• • •

తుని, ఫిబ్రవరి 12:— శ్రీ దర్భావెంకయ్య (కాకినాడ)తన జ్యేష్ఠ పుత్రిక చిరంజీవిసౌభాగ్యవతి వెంకట రత్నంను రాజమండ్రి కాపురస్థులు శ్రీ అంబడిపూడి సాంబశివరావు కుమారుడు శ్రీ శివరామసుబ్బారావుకిచ్చి రాజమండ్రిలో తన స్వగృహంలో వివాహం చేశారు.

జస్సు అమ్మకమునకు సిద్ధముగా వున్నది
1956 మోడల్ బెంజ్ 49 సీటర్లు
మంచి కండిషనులో వున్నది.
వివరములకు : ఈ క్రింది అడ్రసుకు తెలుపవలెను.
యం. తంబి నాట్టార్
ప్రొప్రయిటర్ : అయ్యవార్ ట్రాన్స్‌పోర్టు,
తంజావూర్, మద్రాస్ స్టేట్.

NMC PUMPS PROVED Best by every Test



ఎన్ ఎం సి ఎలెక్ట్రిక్ మోటార్లు
3 ఫేజ్ 1 నుంచి 10 హా. వ.
ఇంతేను
ఫ్రాక్షనల్ హెచ్. పి. మోటార్లు
సింగిల్ అండ్ 3 ఫేజ్ కూడ దొరకును.
acclaimed for Reliability & Quality
PHONE 3980
NAVAMANI & COMPANY
PAPPANAICKENPALAYAM
COIMBATORE-1
సేల్సు బ్రాంచి : 30 తంబుచెట్టి వీధి, మద్రాసు-1.

శిరోజాలు రాలుట

సహజంగా నిలుపవచ్చును
నూరుకే చేయు వలసిందల్లా ఇంతే

మీరు వాడే తల నూనెలో అర కిలో కొబ్బరి నూనె లేక ఆముదంలో యురణ్ ఒక సీసాడు కలపండి. ఈ విధంగా తయారైన మిగుల గుణకారియైన నూనెను రోజూ తలకు రాసుకొని శిరోజాలు రాలిపోయే అవస్థను తొలిగించుకోండి ఇంతేగాక మీ శిరోజాలు దట్టంగా నూ పొత్తుగాను పెరుగుతాయి.

యురణ్

పొత్తయిన పొడవగు శిరోజాల కోసం

సోల్ డిస్ట్రిబ్యూటర్లు:- సుగంధ ఫర్ అహమదాబాద్ 1
ఏజెంట్లు:- పి. వరోత్తమ్ అండ్ కం., కొలకతా-2

—: స్టాకిస్టులు :—
విశాఖపట్నం : మెసర్సు, వైజాగ్ ఎంపోరియం, మెయిన్ రోడ్డు.
విజయవాడ : మెసర్సు, పువ్వాడ పుల్లయ్య అండ్ సన్స్.
కాకినాడ : మెసర్సు, కృష్ణా ఎంపోరియం.



తుటూరి బాలికా అంతటికీ ఉపకరించే వమునితమైన సబ్బు

మార్గో సబ్బు



సౌందర్యము, శరీరమునకు వాడదగినదీ ఈ సబ్బు ఫ్రీలంక. పిల్లలకు అతి మృదువుగా వుండే చర్మాన్ని మరిపోపించడంతో పాటిదేవిది. శుద్ధిచేసిన వేపమానెతో తయారుచేసి, సుగంధ పరిమళంతో మేళవించబడిన ఈ సబ్బు చర్మవ్యాధు లన్నింటినీ నివారించి, శరీరాన్ని వన్నె తేవడంతో ప్రసిద్ధికెక్కినది.

ది కలకత్తా కెమికల్ కంపెనీ లిమిటెడ్, కలకత్తా-29



Longer Casing Life Greater Mileage

అరిగిపోయిన మీ టైర్లను క్షేమంగా నడుపుటకు అనువుగా రీట్రెడ్ చేయించి మీ బండియొక్క నిర్వహణపు ఖర్చు తగ్గించుకొనండి. మీ టైర్లను మంచి స్థితిలో ఉంచుకొనండి. శ్రద్ధతోకూడిన ఎన్నికకు, సరైన పద్ధతికి

మీ టైర్లను మాకు వప్పగించండి.

PHONE: 85990 MADRAS TYRES GRAMS: 'MALBAK'
FULL CIRCLE TYRE RETREADERS
55/56-GENERAL PATTERS ROAD-MADRAS-2.

గోద్రెజ్ తయారుచేసిన మరొక మేలిరకం తాళం



రూ. 4.
(అమ్మకం పన్ను అదనం)

పరిశ్రమ వర్ధతిన, యంత్రాలపై వేలవిధములైన మేలిరకం తాళాలు తయారుచేస్తున్న గోద్రెజ్ ఇప్పుడు మీ సైకిళ్ళను భద్రపరచుకొనడానికిగాను ప్రత్యేక రకమైన తాళం తయారుచేసింది.

గోద్రెజ్ గోద్రెజ్ ఏన్-సిలిండర్ సైకిల్ తాళం
చిరకాలం మనగల నల్ల ఎనామెల్ పూత

సైకిళ్ల తాళాలలో నామం గోద్రెజ్ లంగరు మార్కు శ్రద్ధగా గమనించండి

CL 1/12-62 (28 cm x 2) TEL.

కెనరా బ్యాంకులో

నిలవచేస్తే లాభకరం

ఫిక్సెడ్ డిపాజిట్లు
వడ్డీ సాలుకు 51/8% వరకు

క్యాష్ సర్టిఫికెట్లు
చక్రవడ్డీ సాలుకు 4¾% వరకు

రికరింగ్ డిపాజిట్లు
చక్రవడ్డీ సాలుకు 4% వరకు

సేవింగ్సు బ్యాంక్ డిపాజిట్లు
సాలుకు చక్రవడ్డీ 3% వరకు

క్రమం తప్పకుండ నిలవ చేయండి

కెనరా బ్యాంక్ లిమిటెడ్

(స్థాపితము 1906)

సమగ్రమైన సర్వీసు : సంపూర్ణ భద్రత.

రిజిస్టర్డు ఆఫీసు : మెంగుళూరు
అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసు : బెంగుళూరు

దక్షిణ రైల్వే

టెండరు నోటీసు నం. 6 / సియి / సియన్ / 1963 తేది 11—2—1963

చీఫ్ ఇంజనీర్ / కన్‌స్ట్రక్షన్. దక్షిణ రైల్వే. ఎగ్మూరు, మద్రాసు-8. దిగువ తెల్పిన పనులకు ఆయావాటికి ఎదురుగ చూపబడిన తేది మ. 1 గం. వరకు సీలువేసిన విడి టెండర్లు కోరుచున్నారు.

వరుస నం.	పని వివరము	ఉమారు నగదు విలువ రు	ధరావతు సొమ్ము రు	టెండరు ఫారము ఖరీదు రు	పని పూర్తి చేయవలసిన కాలము	టెండరుఫారములు జారీచేయబడు ఆఖరు తేది	ధరావతుసొమ్ము కట్టుటకు ఆఖరు తేది	టెండర్లు తీసికొనబడు ఆఖరు తేది	టెండర్లు తెరువబడు తేది
1.	2.	3.	4.	5.	6.	7.	8.	9.	10
1.	విజయవాడ జంక్షన్ ఏర్పాట్లు: నం. 5, 6 ప్లాటుఫారం మీద ఉద్దేశించిన కవరింగు, స్టీల్ వర్కు కట్టుటము, వన్నులు, అమర్చటం—	2,21,400	5,535	30	6 నెలలు	25—3—63	25—3—63	28—3—63	28—3—63
2.	విరుదునగర్ - మనమదురై రైల్వేనిర్మాణం (ఏ) స్టేషన్ బిల్డింగు, సిబ్బంది క్వార్టర్సు, రైల్‌లెవెల్ ప్యాసింజర్ ప్లాట్ ఫారములు, అప్రోచిరోడ్లు, వర్కుశెటింగు ఏరియా, నిర్మాణం వెల్లంగుడివద్ద —	64,800	1,620	10	6 నెలలు	8—3—63	8—3—63	12—3—63	12—3—63
	(బి) డిటో నాయిక్కుడివద్ద.	55,000	1,375	10	6 నెలలు	8—3—63	8—3—63	12—3—63	12—3—63

ధరావతు సొమ్ము అడ్వాన్సుగ పైన వివరించినట్లు ఆయా పనులకు ఎదురుగ తెల్పబడిన తేది మ. 12—00 గం. లోపున చీఫ్ క్యాషియర్, దక్షిణ రైల్వే, పార్కు టవున్, మద్రాసు3కు చెల్లించి, ఆ రసీదును టెండరుతో తప్పనిసరిగ చేర్చి పంపవలెను.

టెండర్లు ఆయా పనులకు ఎదురుగ తెల్పబడిన తేది మ. 2—30 గం. లకు తెరువబడును.

ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికెటును టెండరుతో తప్పక చేర్చి పంపవలెను. లోగడనేపంపియున్నచో అది ఏనాటి పనికి పంపబడినట్లు రిఫరెన్సు ఇవ్వవలెను.

ఇతర వివరములు, టెండరు ఫారములు(వీటిని ఒకరిని మరొకరికి మార్చుకొనకూడదు) చీఫ్ ఇంజనీర్, కన్‌స్ట్రక్షన్, దక్షిణ రైల్వే, ఎగ్మూర్, మద్రాసు—8, వారి ఆఫీసునుండి ఆయా పనులకు ఎదురుగ తెల్పబడిన తేది మధ్యాహ్నం 12 గం. లోపున పొందవచ్చును. ఇందుకుగాను ప్రతి టెండరుఫారము సెట్టు ఖరీదుక్రింద 1 వ అంశమునకు 30—లు అంశములు 2(ఏ)(బి) లకు టెండరు ఫారముల ఒక్కొక్క సెట్టుకు రు. 10— చీఫ్ క్యాషియర్, దక్షిణ రైల్వే, పార్కుటవున్, మద్రాసు—3, కు గాని దక్షిణ రైల్వేలోని ఏ స్టేషన్ మాస్టరుకు గాని చెల్లించి ఆ రసీదును హాజరు పెట్టవలెను. ఈ సొమ్ము ఏ పరిస్థితులలోను వాపసు చేయబడదు. టెండరు ఫారముల ఖరీదు క్రింద చెల్లించబడు సొమ్ము చీఫ్ ఇంజనీర్, కన్‌స్ట్రక్షన్, వారిపే వేరుగా స్వీకరింపబడదు.

జర్మెక్స్

అన్ని రకాల చర్మ వ్యాధులకు

ఎగ్జిమా, ఏనుగు దురద, తామర, మొటిమలు, ఉడుకు బొబ్బలు, పుండ్లు ఇతర రకాల చర్మ వ్యాధులను నివారించగలదు.

విటిల్స్ ఓరియంటల్ బామ్ & ఫార్మస్యూటికల్స్ లిమిటెడ్, మద్రాసు.

పండిత డి. గోపాలాచార్యులువారి

అరుణ

స్త్రీల ఆరోగ్యసౌభాగ్యాలకు

ఆయుర్వేదాశ్రమం ప్రైవేట్ లిమిటెడ్ మద్రాసు



తెనాలి వద్దగల ఐతానగరంలో ఫీల్డుమెన్ శిక్షణ శిబిరానికి ప్రొఫెసర్ వి. తిరుమలరావు ఇటీవల ప్రారంభోత్సవం చేశారు

ఆతడు తిరోన్ముఖుడు కాలేదు...

1920 వ సంవత్సరంలో, అప్పుడే స్కూలు నుంచి బైటకొచ్చిన పి. కె. ఛటర్జీ అను యువకుడు టాటా స్టీలులో అప్రెంటిస్ డ్రాఫ్ట్సమన్‌గా చేరాడు.

క్రొత్త విషయాలు నేర్చుకోవాలనే వాంఛ, ఆశయం పూర్తిగా అతనిలో ఉప్పొంగుతు న్నందువల్ల, విరామ సమయమందు చదువుకోటానికి సదుపాయమున్న జంషెడ్‌పూర్ టెక్నికల్ స్కూలులో ప్రవేశించాడు. ఇంజనీరింగులో మూడేళ్ళ కోర్సు ప్రథమంగా పూర్తిచేసిన వారిలో ఒకడైనాడు యువక ఛటర్జీ.

అలాగ పనిచేస్తూ కొద్ది ఏళ్ళలో ఛటర్జీ ఇంజనీరింగు డిపార్టుమెంటులో బాగా పైకొచ్చాడు బ్లాస్టు ఫర్నేసులు అతనికి అభిమాన వస్తువులైనవి. జంషెడ్‌పూర్ కర్మాగారములో అతని సహాయముతో పునర్నిర్మాణము కావింపబడిన బ్లాస్టు ఫర్నేసులలో, పూర్తిగా అతని డిజైను ప్రకారం పునర్నిర్మాణం కావింపబడిన ఒక బ్లాస్టు ఫర్నేసు దినమునకు 1000 టన్నుల శక్తి కలిగినది కూడా ఉన్నది — భారత దేశంలో ఇలాటి ప్రయత్నం ఇదే మొదటిసారి.

ప్రత్యేక ప్రణాళికమీద ప్రస్తుతం అసిస్టెంటు ఇంజనీరుగా పనిచేస్తున్న ఛటర్జీ వివిధ ప్రదేశములు సందర్శించి, ప్రపంచమంతటా బ్లాస్టు ఫర్నేసులను డిజైను చేయువారి మన్ననలకు పాత్రుడైనాడు.

జంషెడ్‌పూర్ నగరమందు నిర్మాణ శక్తికి తగు విలువనిచ్చి పెంపొందించబడు సనుటకు ఇది మరొక తార్కాణము. ఆ నగరంలో పరిశ్రమ కేవలం జీవనోపాధియే కాదు, అది ఒక జీవన పథము.



జంషెడ్‌పూర్

ఉక్కు నగరము

The Tata Iron and Steel Company Limited

జాతీయ రక్షణ నిధికి ఉదారంగా విరాళాలివ్వండి

స్త్రీలలో విద్యావ్యాప్తి ఎక్కువగా జరగాలి

—: x :—

శ్రీ బూర్గుల రామకృష్ణరావు ఉద్ఘాటన

హైదరాబాద్, ఫిబ్రవరి 15:— మహిళలలో విద్యావ్యాప్తి ఎక్కువగా జరగాలనీ, నిరక్షరాశ్యత తొలగించాలనీ, ఉత్తరప్రదేశ్ మాజీ గవర్నరు డాక్టర్ బూర్గుల రామకృష్ణరావు నిన్న ఇక్కడ నొక్కి వక్కాణించారు.

ఖాయరెడ్డి మెమోరియల్ బాలికోన్నత పాఠశాలం వార్షికోత్సవ సభకు ఆయన అధ్యక్షత వహించారు.

ప్రధానోపాధ్యాయుని శ్రీమతి చిట్టియమ్మ స్వాగతం చెప్పారు.

పాఠశాల కార్యదర్శి శ్రీ ఎం. బి. గౌతం కార్యదర్శి నివేదిక చదివారు.

o o o

ఆర్. బి. సర్‌భన్సీలాల్ బాలికా విద్యాలయం వార్షికోత్సవం పణిక్రమముఖుడు శ్రీ గోవిందలాల్ బన్సీలాల్ పిట్టీ అధ్యక్షతన జరిగింది. మూడవ తరగతినుంచి ఇంగ్లీషు భాషను బోధించే పద్ధతి ప్రవేశపెట్టడాన్ని ఆయన విమర్శించారు.

1961—62 లో ఉత్తమ ఉపాధ్యాయిని శ్రీమతి కరుణావతికి రు 101 బహుమతి ఇవ్వబడింది.

కార్యదర్శి శ్రీ బద్రివిశాల్‌పిట్టీ నివేదిక సమర్పించారు.

రాజ్యాంగం 311 వ నిబంధన

సవరణ అనుచితమని కేంద్ర ఉద్యోగుల విజ్ఞప్తి

భీమవరం, ఫిబ్రవరి 14:— భీమవరం టెలిఫోన్ ఎక్స్‌చేంజి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యాన స్థానిక కేంద్రప్రభుత్వోద్యోగుల సమావేశం నిన్న సాయంకాలం యిక్కడ జరిగింది. శ్రీ తాడిమళ్ళ జగన్నాథరావు ఈ సభకు అధ్యక్షత వహించారు.

హైదరాబాద్ సర్కిల్ కార్యదర్శి శ్రీ సూర్యనారాయణ శ్రీ ప్రభాకరరావు రాజ్యాంగం 311 వ నిబంధన సవరించడంవల్ల దేశరక్షణకు అన్నివిధాలా త్యాగంచేయడానికి సిద్ధంగావున్న కేంద్రప్రభుత్వోద్యోగుల పనుర్దనను ప్రభుత్వం కోల్పోతుందని అన్నారు.

తరువాత రాజ్యాంగంలోని 311 నిబంధన సవరించరాదని విజ్ఞప్తిచేస్తూ, చేసిన తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించారు. (నం ప.)

సైన్యంలో ఎక్కువమంది చేరాలి

నల్గొండ జిల్లాకలక్టరు హితవు

హైదరాబాద్, ఫిబ్రవరి 15:— సైన్యంలో ఎక్కువమంది చేరాలనీ, ప్రజలలో ఈ విషయమై ఎక్కువ ప్రచారం జరగాలని నల్గొండ జిల్లా కలక్టరు శ్రీ అల్లాయార్‌ఖాన్ పౌరరక్షణ సంఘసమావేశానికి అధ్యక్షత వహిస్తూ సభ్యులకు విజ్ఞప్తి చేశారు.

సూర్యాపేట, భోనగిరి, నల్గొండలలో ఈనెల 20, 24, 26 తేదీలలో రాలీ ప్రదర్శనలు నిర్వహించ నున్నట్లు కూడా ఆయన తెలియజేశారు.

నల్గొండ జిల్లాలో ఇంత వరకూ రు 10.46 లక్షలు నగదు, 2,570 గ్రాముల బంగారం రక్షణనిధికి వసూలు అయినవని ఆయన అన్నారు.

మునుగోడులో రక్షణ శ్రామిక, బ్యాంకు 50 మంది సభ్యులతో ఏర్పాటు అయింది.

మద్యనిషేధం కింద జరిమానాలు

బాపట్ల ప్రాంతంలో

బాపట్ల, ఫిబ్రవరి 13:— బాపట్ల ప్రొహిబిషన్ సబ్‌యిన్స్‌పెక్టరు శ్రీ యస్. జి. కోటేశ్వరరావు జనవరి నెలలో తన ఏరియాలోని వివిధ గ్రామాలలో దాడులు జరిపి 28 మందిని మద్యం తయారుచేస్తున్న నేరానికి, 104గాలన్ల సారా వారి వద్ద వున్ననేరానికి, అయిదుగురినిత్తైపెన్సులు లేకుండా తాటిచెట్లుగీస్తున్నందుకు ముగ్గురుని త్రాగిన నేరాలకు అరెస్టు చేశారు.

జనవరి నెలలో చీరాల, బాపట్ల మేజిస్ట్రేటు కోర్టులలో పెట్టబడినకేసులలో 40 మందికి మూడు వారాలనుండి 3 నెలలవరకు జైలు శిక్ష విధింపబడింది. రూ 3,100— జుల్మానాలు విధింప బడ్డాయి.

విపణివీధి

విజయవాడ బులియన్ మార్కెట్

విజయవాడ, ఫిబ్రవరి 15:—

వెండి	1 కిలోగ్రాం	221—00
	10 గ్రాములు	2—00

మద్రాసు బులియన్ మార్కెట్

మద్రాసు, ఫిబ్రవరి 15:—

వెండి 1 కిలోగ్రాం	230—00
,, చిల్లర (10 గ్రాములు)	2—35

మద్రాసు మార్కెట్ ధరలు

వేరుశనగ బోల్డు	63—00
సుపీరియర్	67—00
వేరుశనగనూనె ఏక్స్‌ట్రాక్ట్‌పన్నుతో మద్రాసు గోడౌన్‌వద్ద	159—00
తిరుపుత్తూరు ఆముదము ఎక్స్‌పెల్లర్ మద్రాసు గోడౌన్	149—00
కొబ్బరినూనె 16— కె.జి.డబ్బు	54—50
రాజా ఆరోన్	53—26
పంచదార డోకు క్వింటాల్	115—55
వేరుశనగ కేక్	29—50



అతి భద్రంగా తీసుకొని వెళ్లవలసిన వాటిని కూడా సదరన్ రోడ్‌వేస్ అత్యంత పదిలంగా రవాణా చేయగలదు

అంతర్జాతీయ శిశు సంరక్షణ సంస్థ సహాయార్థంగా దూరప్రాంత దేశాలనుంచి పంపుతున్న పాల పొడి పెట్టెలను ఆయా ప్రాంతాలకు రవాణా చేసే బాధ్యత సదరన్ రోడ్‌వేస్‌కు అప్పగించ బడింది. అంటే సదరన్ రోడ్‌వేస్ రవాణా సర్వీసు ఎంతగా నమ్మకమైనదో స్పష్టమౌతున్నది. రవాణా సర్వీసులో విశేషానుభవము మాత్రమే గాక అది ఒక సంప్రదాయాన్ని కూడా నెలకొల్ప గలిగింది.

- ప్రత్యేకంగా శిక్షణ పొందిన సిబ్బంది సరుకుల ఎగుమతి, దిగుమతులను నిర్వహిస్తుంది
- స్టేషన్‌నుంచి బయలుదేరే ముందు ప్రతి లారీకి భద్రతకోసం తాళాలు వేయబడగలవు
- ప్రతి లారీకి టాకోగ్రాఫ్ అమర్చబడి వున్నందున, ఎక్కువ తక్కువలు లేకుండా ఒకే ఒక క్రమమైన పద్ధతిలో అవి నడప బడేటట్లు చూడబడుతుంది
- నిర్ణీతమైన వేళలకు ఖచ్చితంగా లారీలు నడుపబడ గలవు
- 348 స్టేషన్‌లలో గట్టి కప్పులు గల గిడ్డంగులు వున్నందున మీ సరుకులను బట్వాడా చేసే వరకు భద్రంగా వుంచడానికి సాధ్యమౌతుంది
- ప్రతి రోజూ మా లారీలు 50,000 కిలోమీటర్ల దూరంలో ప్రయాణం చేస్తున్నవి

మీ పార్సిల్‌ను పసిపాపను తీసికొని వెళ్లినంత జాగ్రత్తగా రవాణా చేయగలము

రోడ్డుపై మీ సరుకును రవాణా చేయండి

TVS

సదరన్ రోడ్‌వేస్ ప్రైవేట్ లిమిటెడ్

(టీవియస్ సంస్థ)

మధురై

PDS/SR/3 TE

పరిశుభ్రంగాను, ఆరోగ్యంగాను, వుండండి

ఆరోగ్యంకోసం, శరీర పరిశుభ్రతకోసం

నహాన్

అంటునిరోధక సబ్బుతో రోజూ స్నానం చేయండి



ఇపుడు కాంతివంతమైన కొత్త రేపర్‌లో దొరుకుతుంది

టాటా ఉత్పత్తి

TNY-23

జూపిటర్ పిక్చర్స్ వారి

వాల్మీకి

రచన- సముద్రాలరాఘవాచార్య

సంగీతం- ఘంటసాల

కెమెరా- రహిమాన్

దర్శకత్వం సి.ఎస్.రావు

నటీనటులు- ఎన్.టి.రామారావు - కాంతారావు
రాజనాల - రఘురామయ్య - పద్మనాభం
రాజసులోచన - లీలావతి - మీనాకుమారి

BARTHA

ఈస్టిండియా రిలీజ్

Printed and Published by S. V. SWAMY, B.A., on behalf of Andhra Prabha Ltd., and Printed at Andhra Prabha Press and Published Vijayawada-3, Editor: NEELAM RAJU VENKATASESHAIAH.

Regd. No. A-4

ఉదయం THE LARGEST CIRCULATED TELUGU DAILY

VIJAYAWADA. ANDHRA PRABHA.

"ఆంధ్రప్రభ" చందా వివరాలు

	అధికార నియుక్తులగు ఏజెంట్లుగల ప్రదేశాలలో	పోస్టుద్వారా
	రు. ప.	రు. ప.
ఒక నెలకు	2.40	2.65
3 నెలలకు	7.00	7.90
6 నెలలకు	14.00	15.50
సంవత్సరానికి	28.00	31.00

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకటశేషయ్య

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA & CHITTOOR

కొత్తరకం దిక్సూచి

లండన్, ఫిబ్రవరి 16:—అయస్కాంతపు దిక్సూచికంటె ఖచ్చితంగా ఉత్తరదిక్కును తెలియజేసే ఒక పరికరాన్ని లండన్‌లోని ఒక సంస్థ తయారుచేసింది. ప్రెసిషన్ ఇండికేటర్ ఆఫ్ ది మెరిడన్ అని దీనిపేరు. కొండగుర్తులు అవసరంలేకుండానే ఉత్తర దిక్కును ఈ పరికరం ఖచ్చితంగా తెలియజేస్తుంది. సివిల్ ఇంజనీరింగ్ పరిశ్రమలకు ఈ పరికరం బాగా ఉపయోగపడుతుందట.

సంపుటి: 28 సంచిక: 46 ★ విజయవాడ 17-2-1963 ఆదివారం ★ 10 పేజీలు వెల: 13 నయాపైసలు

'రాష్ట్రపతి ప్రకటించిన అత్యయిక పరిస్థితిని రద్దుచెయ్యరాదు'

కాంగ్రెసు పార్లమెంటరీపార్టీ నిర్ణయం

—:x:—

ప్రకటించకపోయినా కొలంబో ప్రతిపాదనలను చైనా నిరాకరించినట్లేనని శ్రీ నెహ్రూ ప్రకటన

—:x:—

పాశ్చాత్య రాజ్యాల 'విమాన రక్షణ' ప్రస్తావనే జరగలేదని ప్రధాని వివరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16:—

కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ కార్యవర్గం నేడిక్కడ ప్రధాని నెహ్రూ అధ్యక్షతన సమావేశమై, కొలది సేపు చర్చలు జరిపిన అనంతరం, చైనీస్ దాడిజరిపిన వెంటనే రాష్ట్రపతి దేశంలో ప్రకటించిన అత్యవసర పరిస్థితిని రద్దుచేయరాదనే అభిప్రాయాన్ని ఏకగ్రీవంగా వెలిబుచ్చింది.

ప్రతి పక్షంలో ఒక వర్గంవారు అత్యయిక పరిస్థితిని ఇక తొలగించవచ్చుననే భావనలో ఉన్నందున అధికార పక్షానికి చెందిన కార్యవర్గం తీసుకున్న ఈ నిర్ణయం అత్యంత ప్రధానమైనదిగా భావించబడుతున్నది. అత్యవసర పరిస్థితులలో విధించబడిన నిబంధనలుమితంగా, అమలు జరుపుతూ ఉండవచ్చునని, అంతేకాని అత్యవసర పరిస్థితిని తొలగించరాదని, అలా తొలగించినట్లయితే చైనీస్ ప్రమాదం తొలగిపోయిందనే భావన దేశంలో ఏర్పడి, యుద్ధప్రయత్నాలను పూర్తిగా విరమించడం జరుగవచ్చునని కార్యవర్గ సమావేశంలో పేర్కొనబడింది.

దాదాపు 100నిమిషాలసేపు జరిగిన చర్చలలో, చైనా—భారత సరిహద్దు వివాదపరిష్కారానికై సూచించబడిన కొలంబో ప్రతిపాదనల తాజా పరిస్థితిని గురించి, భారత—పాకిస్థాన్ సంభాషణలను గురించి, ఇండియాకు పాశ్చాత్య దేశాలు వాగ్దానం చేసినట్లు చెప్పబడే వైమానిక దాడి రక్షణ' ఏర్పాట్లనుగురించి సమీక్షించడం జరిగింది.

కొలంబో ప్రతిపాదనలను చైనా తిరస్కరించినట్లే

కొలంబో ప్రతిపాదనలపట్ల చైనా ప్రదర్శిస్తున్న వైఖరిని బట్టి చూస్తే, వారీ ప్రతిపాదనలను తిరస్కరిస్తున్నట్లే తేటపడుతున్నదని అయితే వారీ ప్రతిపాదనలను అధికార పూర్వకంగా ఇంకా నిరాకరించలేదని ప్రధాని నెహ్రూ, సమావేశంలో తెలియజేశారని భావించబడుతున్నది. ప్రధాని నెహ్రూ అభిప్రాయంతో సభ్యులు ఏకీభవిస్తూ, రక్షణ సన్నాహాలనుఎంత మాత్రం మందగింప జేయవద్దని ప్రభుత్వాన్ని గట్టిగా కోరినట్లు తెలుస్తున్నది.

విమానదాడి రక్షణసమస్య

'విమానదాడి రక్షణ' ఏర్పాట్ల విషయంలో పశ్చిమరాజ్యాలుచేసిన ప్రతిపాదనలవిషయంకూడా ఈ సందర్భంలో చర్చకు వచ్చింది. అయితే ఇట్టి ప్రతిపాదనలనుగురించి ప్రభుత్వానికి సంబంధించినంతవరకు పశ్చిమ రాజ్యాలతో ఎన్నడూ చర్చించడం జరుగలేదని, ఈ విషయమై మనం కోరడం గాని, వారు ప్రతిపాదించడం గాని—ఈ రెండు జరుగలేదని ప్రధాని నెహ్రూ, సభ్యులకు విస్పష్టంచేశారు.

భారత ప్రభుత్వం అభ్యర్థనపై పాశ్చాత్య వైమానిక ప్రతినిధివర్గం వచ్చిందని, దేశరక్షణావసరాలను గమనించి, దేశం యుద్ధపాటవాన్ని హెచ్చించడానికి తగు సూచనలు చేయడమే ఆ ప్రతినిధివర్గం లక్ష్యమని సభ్యులకు ప్రధాని నెహ్రూ వివరించారు.

ఇండో-పాక్ చర్చలు

కరాచీలోజరిగిన చర్చల దోరణిని గురించి ఇండో—పాక్ సంభాషణలలో భారతప్రతినిధివర్గ నాయకులు శ్రీ స్వరణ్‌సింగ్, కాంగ్రెసుపార్ల

(మిగతా 3 వ పేజీలో)

పశ్చిమ జర్మనీనుండి రు. 12 కోట్ల ఋణం

త్వరలోనే మంజూరయ్యే సూచన

ఢిల్లీ, ఫిబ్రవరి 16:—పశ్చిమజర్మనీ భారత దేశానికి కొత్తగా 12కోట్ల రూపాయల మేరకు అప్పును మంజూరుచేయవచ్చునని తెలుస్తున్నది. త్వరలోనే ఈఋణానికి సంబంధించిన ఒడంబడికపై సంతకాలు జరుగుతాయి.

తృతీయ ప్రణాళిక మొదటి రెండు సంవత్సరాలలోను పశ్చిమ జర్మనీ యివ్వడానికి అంగీకరించిన 47 కోట్ల మార్కుల ఋణంలో ఇది భాగం మాత్రమే. రూర్కెలా ఫ్యాక్టరీ కాక ఇతర పథకాలకు ఈ ఋణాన్ని వినియోగిస్తారు.

రూర్కెలా విస్తరణ నిమిత్తం 54 కోట్ల రూపాయల ఋణాన్ని మూడు వారాల్లో పశ్చిమ జర్మనీ మంజూరు చేయవచ్చు.

చిత్రజగత్తు!

'ఏమిటయ్యా ... ఈ ఫైల్సు అన్నీ ?....'

"ఇవాండీ!...కాగితం పొదుపు చెయ్యవలసిందంటూ [illegible] మనకు పంపిన ఉత్తరువులండీ!

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16:— తృతీయ ప్రణాళికలోని ప్రస్తుతపు సంవత్సరానికి ప్రపంచ బ్యాంకు ఇండియాకు ఇస్తున్న 30 కోట్ల డాలర్ల ఋణానికి నూటికి సాలుకు [illegible] వడ్డీ పుచ్చుకుంటారట.



మద్రాసు నగరానికి మంచినీరు మాత్రమేకాక, రాష్ట్రంలో సేద్యానికికూడా కృష్ణానదినుంచి నీరు సరఫరా కావాలని మద్రాసు ప్రభుత్వం కోరుతున్నది. ఈ మధ్యనే మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్‌కు గుంటూరులో కరెన్సీనోట్లహారం రూపంలో నిధి సమర్పించబడింది

ప్రజల అజ్ఞానంలో ప్రజాస్వామ్యంవర్ధిల్లదు

—:x:—

జాతీయ ప్రణాళికలను గురించి గ్రామీణ ప్రజలకు వివరించాలని శ్రీ గోపాలరెడ్డి ఉద్బోధ

పాట్నా, ఫిబ్రవరి 16.—

నూటికి తొంభై మంది ప్రజలు దేశంలో ఏం జరుగుతున్నదో తెలుసుకోలేనంతటి అజ్ఞానావస్థలో ఉన్నట్లయితే ప్రజాస్వామ్యం వర్ధిల్లజాలదని కేంద్ర సమాచార, బ్రాడ్‌కాస్టింగ్ శాఖ మంత్రి డాక్టర్ బి. గోపాలరెడ్డి పక్కాణించారు.

ప్రజా సంబంధాల కార్యకలాపాలలో నిమగ్నులైనవారు విధిగా గ్రామాలకు వెళ్లి అక్కడ ప్రజలకు జాతీయ ప్రణాళికలను గురించి, వాటి ప్రయోజనాలను గురించి తెలియ జెప్పవలసి ఉన్నదని డాక్టర్ గోపాలరెడ్డి అన్నారు.

'గ్రామీణ ప్రచారం' అను విషయంపై స్థానిక ప్రజాసంబంధాల క్లబ్ వారు ఏర్పాటు చేసిన ఒక సదస్సుకు నిన్న రాత్రి ఇక్కడ మంత్రి శ్రీగోపాలరెడ్డి ప్రారంభోత్సవం చేశారు. రెండు రోజులపాటు జరుగుతున్న ఈ సదస్సు ప్రజా సంబంధాలకు సంబంధించిన ప్రక్రియలను, సాంకేతికవ్యవహారచనలను, ప్రస్తుతగ్రామీణ భారతంలోని పరిస్థితులకు అన్వయించే టట్లుగా వాటిని ఆచరణలో పెట్టే విధానాలను పరిశీలించే నిమిత్తం ఏర్పాటు చేయబడింది. ఈవిధంగా సంతృప్తికరమైన ఫలితాలు సాధించడమే సదస్సు ఉద్దేశం.

ఈ సదస్సుకు బీహార్ ఇరిగేషన్ మంత్రి శ్రీ దీప్‌నారాయణ్ సిన్హా అధ్యక్షత వహించారు. ప్రజా సంబంధాల కార్యకలాపాలలో నిమగ్నులైనవారు సాగించే ప్రచార విధానం, గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలు సులువుగా అర్థం చేసుకోగలిగేటంత తేలికగా ఉండాలని ఆయన తమ ప్రసంగంలో తెలియజేశారు.

ప్రణాళికలు ప్రవేశపెట్టడానికి ముందు, తమకు ప్రత్యక్షంగా సంబంధించిన జాతీయ ప్రణాళికలలో ప్రజలను పాల్గొనేటట్లు చేయడానికై పరిస్థితిని అభివృద్ధి పరిచే నిమిత్తం ప్రజా సంబంధాల కార్యక్రమాలు ఉద్దేశింప బడినవని కేంద్రమంత్రి డాక్టర్ గోపాలరెడ్డి తెలియజేశారు.

(మిగతా 3 వ పేజీలో)

పంజాబీసుబాను కోరడం రాజ్యాంగ సమ్మతమేనట

సంత్ ఫతేసింగ్ ప్రకటన

(ఆంధ్రప్రభ విలేఖరి)

లూధియానా, ఫిబ్రవరి 16:— పంజాబీ సుభాను కేవలం 'భాషప్రాతిపదిక'పై ఏర్పరచాలని తాము కోరుతున్నామని, అఖిలభారత అకాలీదళ మహాసభలో సంత్‌ఫతేసింగ్ నేడు ఉద్ఘాటించారు. పంజాబీసుబా ఏర్పాటుసమస్య సిక్కులందరకు జీవన్మరణసమస్య అని ఆయన అన్నారు.

పంజాబీసుబాను ఏర్పరచాలని కోరడం రాజ్యాంగరీత్యా సరియైనదేనని, తమకోర్కెను మన్నించవలసిన రోజు తప్పకరాగలదని శ్రీ ఫతేసింగ్ అన్నారు. కాని అత్యవసరపరిస్థితి కాలంలో పంజాబీసుబా నిమిత్తం తాము ఆందోళన జరుపబోమని హామీ యిచ్చారు.

చైనా దురాక్రమణ ఎదుర్కొనే నిమిత్తం మాతృదేశ రక్షణ శక్తిని పెంపొందించడానికి సిక్కులు తోడ్పడాలని ఈ సందర్భంలో శ్రీ ఫతేసింగ్ విజ్ఞప్తి చేశారు.

దేశంలో ప్రజలందరకు సైనిక శిక్షణ ఇవ్వాలని దేశరక్షణలో ఎట్టి త్యాగాలకయినా ప్రజలు వెనుదీయరని శ్రీ ఫతేసింగ్ వివరించారు.

రక్షణ నిధికి రు 41 కోట్లు వసూలు

ఢిల్లీ, ఫిబ్రవరి 16:— జాతీయ రక్షణ నిధికి ఇంతవరకు 41.81 కోట్ల రూపాయలు వసూలయింది. ఇదికాక 1509708 గ్రాముల బంగారం కూడా రక్షణనిధికి లభించింది.

ఆంధ్ర ప్రదేశ్ లోకసభ స్థానాలుమూడుతగ్గగలసూచన

—:x:—

నియోజకవర్గాల పునర్విభజన సంఘం సిఫార్సుల ఫలితం

(ఆంధ్రప్రభ విలేఖరి) న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16:—

1961 జనాభాలెక్కల ప్రాతిపదికపై నియోజకవర్గాల పునర్విభజన సంఘం చేసిన సిఫార్సులఫలితంగా ఆంధ్రప్రదేశ్, మద్రాసు, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలు చెరి మూడు లోకసభ స్థానాలను కోల్పోవలసివస్తున్నది. బీహార్‌రాష్ట్రానికి ప్రస్తుతంవున్న లోకసభస్థానాలలో ఒక స్థానం తగ్గిపోగలదు.

నియోజకవర్గాల పునర్విభజన సంఘం సిఫార్సులవల్ల అస్సాం, కేరళ, మహారాష్ట్ర, మైసూరు, పంజాబ్, రాజస్థాన్ రాష్ట్రాల లోకసభ స్థానాలు ఎక్కువకాగలవు. ఈ రాష్ట్రాలకు తలఒకస్థానం ఈ సిఫార్సులవల్ల లభించగలదు.

పశ్చిమ బెంగాల్‌కు మూడు స్థానాలు అదనంగా లభిస్తాయి. మధ్యప్రదేశ్, ఒరిస్సా రాష్ట్రాల స్థానాలలో మాత్రం ఎట్టిమార్పూ వుండదు. ఉత్తర ప్రదేశ్ పోగొట్టుకొనే మూడు స్థానాలలో షెడ్యూల్డు తరగతుల రిజర్వుస్థానం ఒకటి వుంది.

ఆంధ్రప్రదేశ్ పోగొట్టుకొనే స్థానాలలో షెడ్యూల్డు జాతుల స్థానం ఒకటివుంది. మహారాష్ట్ర మూడు షెడ్యూల్డు తరగతుల రిజర్వు స్థానాలను పోగొట్టుకొన్నప్పటికీ, షెడ్యూల్డు జాతులస్థానం ఒకటి అదనంగా లభిస్తున్నది. కాని మొత్తంమీద మహారాష్ట్ర లోకసభ స్థానాలు 44 నుండి 45 కు పెరుగుతాయి.

పశ్చిమ బెంగాల్‌కు అదనంగా కేటాయించిన మూడు స్థానాలలోనూ రెండు షెడ్యూలుకులాల రిజర్వు స్థానాలు వున్నాయి.

మైసూరు, గుజరాత్ రాష్ట్రాలకు అదనంగా చెరిఒక షెడ్యూల్డు తరగతుల స్థానం కేటాయించారు. రాజస్థాన్‌కు ఒక షెడ్యూల్డు తరగతుల స్థానం, షెడ్యూల్డు జాతుల స్థానాన్ని నియోజకవర్గాల పునర్విభజన సంఘం కేటాయించింది. కాని మొత్తంనిమీదం రాజస్థాన్‌కు అదనంగా ఒక సీటు మాత్రమే లభించింది. కేరళ రాష్ట్రానికి అదనంగా ఒక జనరల్ సీటు లభిస్తున్నది.

(మిగతా 3 వ పేజీలో)

చేనేత వస్త్రప్రదర్శనము

17 ఫిబ్రవరి నుండి 23 వ తేదీ వరకు

విజయవాడ జింఖానాక్లబ్ గ్రౌండ్సులో జరుగును

వస్త్ర ప్రదర్శనశాలలలోను, ఆంధ్రదేశమంతా వున్న మా వస్త్ర విక్రయశాలలలోను, ప్రాథమిక చేనేత సహకార సంఘములలోను రూపాయి 1కి 10 నయాపైసల రిబేటు యివ్వబడును.

వస్త్ర ప్రదర్శన ఆవరణలో 17 వ తేదీ నుండి ప్రతిదినము సా. 6—30 గం. ల నుండి వినోద కార్యక్రమములు జరుపబడును.

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు
శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్యగారు ఎం.ఎల్.సి.
వస్త్రప్రదర్శన ప్రారంభించెదరు.

శ్రీ కే. రఘురామయ్య అండ్ పార్టీ వారిచే "కృష్ణతులాభారం" నాటకం ప్రదర్శింపబడును.

ప్రజలు చేనేత వస్త్రములుకొని తమ అభిమానము చూపవలెనని ప్రార్థించుచున్నాము.

ఆంధ్రచేనేత సహకారసంఘములిమిటెడ్
విజయవాడ.



తప్పక వాడండి
నూర్జహాన్
సెంట్స్, హెయిరాయిల్స్, బ్రిలియన్‌టైన్ & టాల్కంపౌడరు.

వైద్యము

సంవత్సరాల తరుబడి బాధపడుచూ లేక ఆర్థం లేని మొండివ్యాధులకు నమ్మకమైన చికిత్సకులు. నాడీ పరీక్షతో వ్యాధిని నిర్ణయింతురు. ఆపరేషన్ కాకుండా అనేక వ్యాధులను కుదిర్చిరి. ఇప్పటికి వచ్చుటకువీలులేనివారు ఫారముకొరకువ్రాయండి.

రావూస్ ప్రాడక్ట్సు, ఫోన్: 598
పొత్తూరివారితోట, గుంటూరు—1.

టెండరు నోటీసు

1963—1964 సం. నందు 1—4—63 నుండి 31—3—64 వరకు చిత్తూరు రీజినల్ మరియు జిల్లా కోళ్ల ఫారములకు కావలసిన ఆహార పదార్థములు సప్లయి చేయుటకుగాను సీలువేసిన టెండర్లు చిత్తూరు రీజినల్ కోళ్ల ఫారము అధికారి ఆఫీసునందు 5—3—1963 సాయంత్రము 2 గం. ల వరకు అందచేయ వలయును.

టెండరు షరతులు, ఆహార పదార్థముల వివరములు, టెండరు ఫారములు యే దినము నైన ఆఫీసు పనిచేయువేళలయందు పెట్టు ఒక్కింటికి రూ. 5—10 న. పై. ప్రకారము డబ్బు చెల్లించి పై ఆఫీసునుండి పొందవచ్చును. టెండరు ఫారములు ఒకరినుండి మరి ఒకరికి మార్చుట చెల్లనేరదు. టెండరు యిచ్చు వారు లైసెన్సు పొందిన కాంట్రాక్టర్లుగాను, ఇన్‌కమ్‌టాక్సు క్లియరెన్సు సర్టిఫికెటు పొంది సదరు ఆహార పదార్థములను రవాణా చేయుటకు అర్హులుగా నుండవలయును.

పౌల్ట్రీ ఆఫీసరు,
రీజినల్ పౌల్ట్రీ ఫారము, చిత్తూరు.

నోటీసు

చిత్తూరు జిల్లా, మదనపల్లె గవర్నమెంటు ఆసుపత్రిలో 1—3—63 నుండి ప్రారంభించబడు మంత్రసానుల శిక్షణలకుగాను ఈ క్రింద పేర్కొన్న అర్హతలుగల అభ్యర్థినులనుండి దరఖాస్తులు కోరబడును.

(1) విద్య: కనీసము 6 వ తరగతి పరీక్షలో ఉత్తీర్ణులై యుండవలయును.

(2) వయస్సు: 18సంవత్సరములకు పైగా 30 సంవత్సరములకు లోబడి వుండవలయును. చిత్తూరు జిల్లా నివాసులకును, వితంతువులకు, అవివాహితలకు ఎక్కువ విద్యార్హతలుగల వారికి ప్రాధాన్యం ఇవ్వబడును.

దరఖాస్తులు ఈ క్రింద కనబరచిన నమూనాలో, జిల్లా మెడికల్ ఆఫీసర్‌వారికి 20-2-63 లోగా చేరునట్లు పంపవలయును. దరఖాస్తు చేరినట్లు ధృవపరచుకొనవలసినవారు, ... దరఖాస్తుతో ... పంపవలయును.

దరఖాస్తుతోపాటు వారి విద్యార్హత, వయస్సు, కులము, నివాస స్థలము, బుజువు చేయు పత్రముల యొక్క నకళ్ళు పంప వలయును.

జిల్లా మెడికల్ ఆఫీసర్,
చిత్తూరు.

ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటు

సూపరింటెండింగ్ ఇంజనీర్ ఆఫీసు,
ఫ్లడ్ కంట్రోల్ సర్కిల్, ప.గో.జిల్లా.
ఏలూరు.

చిట్ టెండరు నోటీసు

దిగువ పనికి సీల్డు టెండర్లు సూపరింటెండింగ్ ఇంజనీర్, ఫ్లడ్ కంట్రోల్ సర్కిల్, ఏలూరు (పశ్చిమ గోదావరిజిల్లా) ఆంధ్రప్రదేశ్ వారిచే 28—2—63 సా. 4గం. వరకు రిజిష్టర్డు కంట్రాక్టర్లనుండి తీసుకొనబడి అదే రోజు సా. 4—30 గం. కు హాజరైన టెండరు దారుల లేదా వారి అధికారము పొందిన ఏజంట్ల సమక్షమున తెరవబడును.

టెండరు షెడ్యూల్సు (ఋతరడాక్యుమెంటు) ఒక్కొక్క సెట్టుకు రు 10—20 న. పై. (పది రూపాయల యిరవై నయాపైసలు) చెల్లించి (ఈ సొమ్ము ఏపరిస్థితులలోను వాపసు చేయ బడదు) 15-2-63 నుంచి 26-2-63 వరకు (రెండు రోజులుసహా) దరఖాస్తుమీద, ఏలూరు, ఫ్లడ్ కంట్రోలు సర్కిల్ పి.డబ్ల్యు డి. సూపరింటెండింగ్ యింజనీరు, ఆఫీసు మేనేజరు నుండి పొంద వచ్చును.

1. జోగారావుపేటవద్ద, కొరదా ఏడవ ఫ్లడ్ బాంకుకు మై 4/0+60 నుంచి 4/1+696 వరకు గండును పూడ్చుట

ధరావతు సొమ్ము డిపాజిట్టు రు 2500—
పూర్తి చేయువలసిన కాలము అయిదు నెలలు.
కంట్రాక్టు స్వభావం కే.2.

ఏ. సత్యనారాయణ,
సూపరింటెండింగ్ యింజనీరు
ఫ్లడ్ కంట్రోల్ సర్కిల్, ఏలూరు.

మెడిటరేనియన్‌లో అణుశక్తి చోదిత జలాంతర్గాములు

వాషింగ్టన్, ఫిబ్రవరి 15:— అణుశక్తి చోదితములైన మూడు అమెరికన్ జలాంతర్గాములు, పొలారిస్ రాకెట్లుఅమర్చబడినవి1963 ఏప్రిల్ మొదటి తేదీనుంచి మెడిటరేనియన్ సముద్రములోవుంచబడగలవనిఅమెరికన్ ఉపరక్షణ మంత్రి శ్రీ గిల్‌పాట్రిక్, నేడు యిక్కడ ప్రకటించారు.

ఇవి ఉత్తర అట్లాంటిక్ సర్వసేనాని ఆధీనంలో వుండగలవట.

శ్రీశుభకృత్‌నామ సంవత్సర

మాఘ బహుళ అష్టమి
1963 ఫిబ్రవరి 17, ఆదివారం
బహుళ అష్టమి ప. 12—7
అనూ రా. 12—10
వర్జ్యం: తె. 6—10 మొదలు.

స్వాతంత్ర్యం మీలోనిదే!

ప్రపంచంలోని ధర్మగ్రంథాలన్నిటిలోనూ ఉపనిషత్తులు మాత్రమే స్వాతంత్ర్యమును గురించి ఉద్బోధిస్తున్నవి. 'ప్రకృతి బంధముల నుంచి స్వతంత్రులు కండి! దౌర్బల్య బంధాలను త్రెంచివేయండి!' అని హెచ్చరిస్తున్నవి. అంతేకాదు, ఈ స్వాతంత్ర్యం ఇదివరకే మీలో ఉన్నదని కూడా వాని హెచ్చరిక —శ్రీవివేకానంద

ఆంధ్రప్రభ
1963 ఫిబ్రవరి 17, ఆదివారం

కర్తవ్య నిశ్చయం

కొలంబో ప్రతిపాదనలను భారత దేశం ఆమోదించినా చైనా ఆమోదించలేదు. ఆమోదించే సూచనలుకూడా ఏమీ లేవనే చెప్పవచ్చు. ఈ పరిస్థితిలో కొలంబోరాజ్యాల కర్తవ్యం ఏమిటి? తమ ప్రయత్నాలు విఫలమైనాయనీ, చైనాయే ఈ వైఫల్యానికి కారణమనీ అసందిగ్ధంగా ప్రకటించవలసిన అవసరం లేదా?

కొలంబో ప్రతిపాదనలను భారత దేశం తన ఇచ్చ వచ్చిన వ్యాఖ్యానానుసారం ఆమోదించలేదనేది ఇచట ముఖ్యంగా గమనించవలసివుంది. ఆ ప్రతిపాదనలకు కొలంబో సభ రాజ్యాల వారు స్వయంగా చేసిన వివరణనుబట్టేవాటి నంగీకరించింది. కాని,చైనాకుమాత్రం అరాజ్యాల వారు చేసిన వ్యాఖ్యానం సమ్మతం కాలేదు. వారిప్రతిపాదనలకు తాను చెప్పే అర్థం చలామణీ కావాలని చైనా బుకాయింపు.

ఇంత విద్దూరం ఎక్కడా వుండదు. మీ ప్రతిపాదనలకు మీరు చెప్పిన అర్థం సరియైనది కాదంటే ఇక చెయ్యగలిగేదేమిటుంటుంది?ప్రతిపాదనలపట్ల తాను సుముఖంగా వున్నట్టూ, సూత్రప్రాయంగా వాటి నామోదించినట్టూ చైనా లోగడ చేసిన ప్రకటన వట్టి బూటకమని దీనివలన స్పష్టమౌతున్నది. భారతదేశం ఈ ప్రతిపాదనలను తప్పకతిరస్కరించగలదని చైనా మొదట్లో అంచనా వేసుకుంది. అందుచే తాను వాటికి సుముఖంగా వున్నట్టు నటించి వాటి వైఫల్యానికి భారతదేశమే కారణమని యాగీ చేయవచ్చునని ఆశించింది. కాని, తీరా, తలవని తలంపుగా భారతదేశం వాటిని పూర్తిగా ఆమోదించిందనే సరికి దానికి ఊపిరాడక ఉక్కిరిబిక్కిరైనంత పని అయింది.

కాని, ఏమైనప్పటికీ చైనా గుండెలు తీసిన బంటుకదా! అందుచే, గుక్క త్రిప్పుకొని, కుతర్కంతో భారతదేశాన్నే కాక కొలంబో రాజ్యాలను కూడా బుకాయించడం మొదలుపెట్టింది. ఆ ప్రతిపాదనలకు వారు అవిధమైన వివరణ చెయ్యడానికి వీలు లేదట. చేస్తే అది మధ్యవర్తి తీర్పుక్రిందికి వస్తుందట. అలాంటిదానికి తాను కట్టువడి వుండవలసిన బాధ్యత లేదట. కొలంబో సభ రాజ్యాలను ఇరకాటాన పెట్టి వారిచేత మధ్యవర్తి తీర్పు ఇప్పించ దానికి భారతదేశం ప్రయత్నిస్తున్నదట. కొలంబో సభ రాజ్యాలు ఈ ఎత్తులకేమీ లొంగిపోక అతీతులుగావుండి ఆశాభంగం చెందకుండా రాజీ పొసగించే ప్రయత్నాలను ఇంకనూ కొనసాగించాలట! ఈ కుతర్కానికి లోకం నవ్విపోతుందని అయినా చైనా అనుకోదు!

భారతదేశంమాట అటుంచి. కొలంబోసభ రాజ్యాలకు చైనా కుటిలనీతి ఇప్పటికి బాగా అవగతమై వుండాలి. రాజీ పొసగించడానికై ప్రతిపాదనలుచేసిన వారికి వాటి వివరణ చేసే అధికారం లేదంటే ఇంతకంటె విద్దూరం ఏముంటుంది? చైనాను ఒప్పించడం ఇక బ్రహ్మతరం కూడా కాదని వారు బహుశా విస్తుపోతూ వుండవచ్చు. ఆ మాట బయటికి అనివెయ్యడం ఎలాగా అనీ, అనివేస్తే కార్యం సాధించినట్టు కాదేమోననీ మనసులో గుంజాటన పడుతూ వుండవచ్చుకూడా.

కాని, యథార్థం అణచిపెట్టి ఎంతకాలం వూరుకొంటారు? వూరుకొంటేమాత్రం అది కార్యసాధక మౌతుందా? చైనా తమ రాజీ ప్రతిపాదనలను త్రోసిపుచ్చినదనే కాదు, భారతదేశంపై అదిజరిపినది దురాక్రమణ అనికూడా అవి ఇప్పుడు స్పష్టంగా కుండబద్దలుగొట్టినట్టు చెప్పివేయక తప్పదు. తటస్థ రాజ్యాలతరపున అవి చైనా దురాక్రమణ చర్యను నిస్సంకోచంగా ఖండించడమే శాంతి సంస్థాపనకు తాము ఇప్పుడు చేయవలసిన ముఖ్య కర్తవ్యం.

లోకమంతా తన చర్యను గర్హించి తనను వ్రేలుపెట్టిచూపుతున్నప్పుడు ఎంత తెంపరితనం కలిగినదైనా చైనా తిరిగి భారత దేశంపై వెనుకటివలె దూకడానికి సంకోచించి తీరుతుంది. అలా కాకుండా ఒకవేళ తన దురాక్రమణనింకా కొనసాగించడానికే పూనుకున్నా దానిని త్రిప్పికొట్టడంలో భారత దేశానికి తటస్థ రాజ్యాలు, వారితోసహా ఇతర ప్రపంచమంతా బాసటగా నిలువవలసిన బాధ్యత ఎలాగూఉండనే వున్నది.

కొలంబో ప్రతిపాదనలు త్రిశంకు స్వర్గంలో ఇంకాఇలాగే ఊగిసలాడుతూవుండడానికి వీలు లేదు. ప్రతిపాదనలను చైనా ఆమోదించినా భారతదేశానికి విపత్తు తప్పలేదని గుర్తించవలసి వుండగా, ఆమోదించనప్పుడు ఆ విపత్తు మరింత భీకరంగా మనలను చుట్టుముట్టి వున్నదనే సంగతి వేరుగ వివరించవలసిన పనిలేదు. కావుననే, దేశంలో అత్యవసర పరిస్థితి ఏర్పడినట్టు లోగడచేసినప్రభుత్వ శాసనం ఉపసంహృతం కారాదని కాంగ్రెసు పార్లమెంటరీ కార్యవర్గం నిశ్చయించింది. చైనా దురాక్రమణను త్రిప్పికొట్టి దేశ స్వాతంత్ర్యానికి పూర్ణ రక్షణ కల్పించుకోగలిగే పర్యంతం భారతజాతి విశ్రమించ డానికి వీలులేదు.

ప్రోత్సహించదగిన సంస్థ

సామాన్యప్రజల ఆర్థిక దుస్థితిని, అనారోగ్య పరిస్థితులనుబట్టి చూచినట్లయితే మనరాష్ట్రంలో క్షయరోగ చికిత్సకుగాను కనీసం జిల్లాకు ఒక్క ఆస్పత్రినైనా ఆధునిక విధానాలపైన నెలకొల్పడం అవసరం.

ప్రభుత్వమే ఈ పని చెయ్యగలిగితే అత్యంత సంతోషం. కాగా, స్వయంసహాయంతో ప్రజలే ఇట్టి పని కుద్యమించిన పక్షంలో ఆ ప్రయత్నాన్ని అందరూ, అన్ని విధాలా ఆదరించవలసిందే.

దాదాపు మూడులక్షల జనాభా గల విజయవాడ పట్టణం ప్రత్యేక క్షయరోగ ఆస్పత్రికి కాదుకదా, సమగ్రమైన జనరల్ ఆస్పత్రికి సయితం ఈనాటివరకూ నోచుకోలేదన్న విషయం జగద్విదితమే. ఇదివరకెన్నడో జరగవలసిన ఈ ప్రయత్నం ఇప్పుడు దేశంలో ఏర్పడిన అత్యవసర పరిస్థితుల దృష్ట్యా ఇంతటిలో నెరవేర గల అవకాశం లేదు.

పై సందర్భాలన్నిటిని యోచించినట్లయితే, విజయవాడలోని గుణదల ప్రాంతంలో రాగల సంవత్సరాది పండుగనాటికే కనీసం 12 పడకలతో క్షయరోగుల ఆస్పత్రిని ప్రారంభించడానికి స్థానిక ప్రజలు సంకల్పించడం ప్రశంసనీయమని చెప్పక తప్పదు.

పార్లమెంటు సభ్యులు డాక్టర్ కె. ఎల్. రావు అధ్యక్షులుగా ఇటీవల ఏర్పడిన 'మెడికల్ ఎడ్యుకేషన్ సొసైటీ' ఆధ్వర్యం క్రింద డాక్టర్ కె. మధుసూదన రావు నిర్వహణలో స్థాపించబడనున్న ఈ ఆస్పత్రిని కేవలం విజయవాడ పౌరులకుమాత్రమే గాక, కృష్ణాజిల్లాలోని ప్రజలందరకూ వినియోగపడే విధంగా రూపొందించడానికి పై సొసైటీ వారు నిశ్చయించడం కూడా ముదావహం.

స్థానిక ప్రముఖులేమి, కృష్ణా జిల్లా యందలి ప్రజలేమి శ్రీమంతులు, సామాన్యులుకూడా–ఈ సదుద్యమానికి సర్వవిధాలా సహాయపడి అచిరకాలంలోనే విజయవాడలో సర్వాంగసంపన్నమైన క్షయరోగ చికిత్సాలయం వెలసేటట్టు చేస్తారని ఆశిస్తున్నాము.

అటార్నీ జనరల్ న్యాయమంత్రి కార్యాలయాలు

విలీనీకరణ ప్రతిపాదన ప్రస్తుతానికి నిలిపివేసినట్లే

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16:— అటార్నీ జనరల్, న్యాయమంత్రి కార్యాలయాల విలీనీకరణకు వీలుగా రాజ్యాంగాన్ని సవరణ చెయ్యడానికి జరిగిన ప్రతిపాదన ప్రస్తుతానికి వదిలివేయబడినదని భారత ప్రభుత్వ న్యాయశాఖా మంత్రి శ్రీ ఏ. కె. సేన్ నేడు కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ కార్యవర్గం సమావేశంలో పేర్కొన్నారు.

ఈ సమస్యకు సంబంధించిన అన్ని అంశాలను సమగ్రంగా పార్టీ పరిగణించనిదే అధికారరీత్యా ఏవిధమైన చర్య గైకొనబడదట.

ఆంధ్రప్రదేశ్ శాసనసభ బడ్జెట్ సమావేశం

ఫిబ్రవరి 19 నుంచి మార్చి 29 వరకు

హైదరాబాద్, ఫిబ్రవరి 16:— ఆంధ్రప్రదేశ్ శాసనసభా బడ్జెట్ సమావేశాలు ఫిబ్రవరి 19వ తేదీ ప్రారంభమై మార్చి29వ తేదీ వరకు జరుగనున్నాయి.

బడ్జెట్ సమావేశాలలో 1963—64 సంవత్సరపు బడ్జెటు అంచనాలపై చర్చలతో పాటు, మరి తొమ్మిది బిల్లులపై కూడాచర్చ జరుగుతుంది.

ఆరోగ్యశాఖకు చెందిన మూడు బిల్లులను మంత్రి శ్రీ యార్లగడ్డ శివరామప్రసాద్ ప్రతిపాదిస్తారు. చర్చల అనంతరం ఈ మూడు బిల్లులను ప్రాంతీయసంఘానికి పరిశీలనకై పంపుతారు. ఇవి కాక మరో ఆరు బిల్లులు కూడా ఆయన ప్రవేశ పెడతారు.

రెవిన్యూమంత్రి ప్రవేశ పెట్టే బిల్లులలో ఆంధ్రప్రదేశ్ ఇజారా, కౌల్ విషయాలకు చెందిన బిల్లు ఉన్నది.

ఫిబ్రవరి 20వ తేదీ ఉదయం 11 గంటలకు బడ్జెటు ప్రతిపాదన జరుగుతుంది.ఫిబ్రవరి 25, 27, 28 మార్చి 1, 2, తేదీలలోబడ్జెట్ పైన సాధారణ చర్చ జరుగుతుంది.

ఫిబ్రవరి 28 వరకు బడ్జెట్‌పై కోత తీర్మానాలు స్వీకరించబడతాయి.

బడ్జెట్ పద్దులపై వోటింగు మార్చి 4 నుంచి 9 వ తేదీవరకు, 11వ తేదీనుంచి16, 18 నుంచి 23, 25 నుంచి 27 వరకుజరుగుతుంది.

1962—63 అనుబంధపు పద్దులుమార్చి 7వ తేదీ సభకు సమర్పిస్తారు. దానిపై వోటింగు మార్చి 28న జరుగుతుంది.

మార్చి 29వ తేదీ బడ్జెట్ కేటాయింపుల చర్చ, వోటింగు జరుగుతుంది,

ఎలిజబెత్‌విల్‌కు కేంద్ర కాంగోలీస్ సైనికదళం రాక

భారతసైనికుల నిర్గమన సన్నాహాలు

ఎలిజబెత్‌విల్, ఫిబ్రవరి 16:— ఎలిజబెత్ విల్‌కు ఒక కేంద్ర కాంగోలీస్ సైనిక పటాలం వచ్చినట్లు యిక్కడి అభిజ్ఞవర్గాలవారు నిన్న అన్నారు.

గురువారంనాడు పెక్కు విమానాలు కూడా యిక్కడకు వచ్చినవట.

ఇక్కడవున్న సమితి భారతీయ సైనికుల నిర్గమనానికి సన్నాహాలు జరుగుతున్నాయి. భారతీయ సైనికదళాలు స్వదేశానికి తిరిగి వెళ్లిపోతాయి. ఇవి తిరిగి రావు.

సమితిలోని టునీసియన్ బలాలు కూడా వైదొలగడానికి ఆలోచిస్తున్నవనీ, అయితే వాటికి ఇంకా అటువంటి ఉత్తరువు ఏదీ అందలేదనీ, టునీసియన్ సైనిక ప్రధాన కార్యాలయం ప్రకటించింది.

కాంగోనుంచి నిర్గమించే నేపాలుస్థానే ఇండోనీసియన్ బలాలు వుండగలవట.

★ రాజధాని విశేషాలు ★

మా ప్రత్యేక ప్రతినిధి

మూడో తరగతిలోనే ఇంగ్లీషు

ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు ఇటీవల 'ఆంధ్రప్రదేశ్' పత్రికలో ఒకవ్యాసం వ్రాశారు. దానిలో మూడవతరగతినుంచీ ఇంగ్లీషులో విద్యావిధానం అనే విషయాన్ని పురస్కరించుకొని "సైన్సు, టెక్నాలజీవగైరావిద్యలు అభ్యసించడానికి ఇంగ్లీషుభాష అవసరం. అందువల్ల మూడవతరగతినుంచి ఆభాష బోధిస్తే...వారు కాలేజికి వచ్చేసరికి వారుసైన్సు మొదలైన వాటిని చదవడానికి తగినప్రజ్ఞసంపాదించగలరు"అన్నారు.

దేశం శాస్త్రపరిశోధనలరీత్యా చాలాముందుకు పోతున్నది. పురోభివృద్ధి అంతాసైన్సుమీదనే ఆధారపడివుంది...ఈ విషయంలో వెనుకపడిన దేశం... ప్రపంచదేశాలలో వెనుకపడుతుంది. కనుక భారతదేశంలో సైన్సు, టెక్నాలజీలు అభివృద్ధి చెందాలంటే ఎక్కువగా విద్యార్థులువాటిలో ఉత్తీర్ణులు కావాలి. వేలకువేలు ఇంజనీర్లు, డాక్టర్లు, వైద్య శాస్త్రజ్ఞులు, మొదలైనవారుకావాలి. ఈ పరిస్థితికి పునాది వేయడం కోసమే మూడవతరగతినుంచి ఇంగ్లీషులో విద్య ప్రారంభించ వలసినదని ముఖ్యమంత్రి ఉద్బోధించారు.

ఇంత చిన్నతనంలో విద్యార్థులకు ఇంగ్లీషు బోధించడంవల్ల మాతృభాషపైన అభిమానం తగ్గుతుందనీ, దానిలో ఉత్తీర్ణత గడించే అవకాశం వుండదని కొందరు విమర్శిస్తున్నమాట. ఒక్క హిందీ విద్యార్థులకు తప్ప, తక్కిన వారి మాతృభాష, ఇంగ్లీషుతోపాటు హిందీకూడా అభ్యసించ వలసివుంటుంది.

గాంధీజీకూడా, పిల్లలకు చిన్నతనంలో ఇంగ్లీషువిద్య బోధించడం, అంతగా మంచిది కాదని చెప్పారు. వారలాచెప్పడంలోగల భావం... మాతృభాష వెనుకపడుతుందనే. విదేశభాషల కన్న మాతృభాష అభ్యసించడం తేలిక. మనసులో మెదిలే భావ, ఇంట్లో మాట్లాడేభాష, పుట్టుకతోనే వరంగా లభించే భాష అభ్యసించడమంటే, మొగవిచ్చి పువ్వుగామారడమవుతుంది. క్రొత్తభాష అభ్యసించడమంటే అంటుతొక్కి మొగ్గలు తొడిగించి, పూలుపూయించడమే అవుతుంది.

అయినా దేశాభ్యుదయదృష్ట్యా ఇంగ్లీషుభాష చిన్నతనంలోనే అభ్యసించడం అవసరమైంది. ఈ విద్యావర్ధతిని "స్ట్రక్చరల్ మెథడ్" అంటారు. దీన్ని బ్రిటిష్ కౌన్సిలు తయారుచేసింది. ఇంగ్లీషు భాషకు ప్రతినిధి అయిన 'చెల్లోన్' అనే ఆయన దీన్ని రూపొందించాడు. ఈ విద్యలో కొందరు ఉపాధ్యాయులకు శిక్షణ ఇస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ నుంచి నలుగురు వెళ్లారు. 'సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంగ్లీషు' ఈ శిక్షణకు బాధ్యత వహిస్తున్నది. బ్రిటనులో ఈ మార్పు తెప్పించేందుకొక సంస్థ ఏర్పడింది. దాన్ని "స్టెబాక్ ఆర్గనైజేషన్" అంటారు. ఆపద్ధతిలో ఇక్కడ విద్యాబోధనజరుపుతారు.

కాలేజీలు క్రిక్కిరిస్తున్నాయి.

హైస్కూలు తరగతుల నుంచి పైకివచ్చి కాలేజీలలో చేరేవారి సంఖ్య అత్యధికమైపోతున్నది. ఉన్న కాలేజీలను పెంచడానికి అవకాశాలు లేవు. ఇప్పటికే చాలా అయినాయి. విద్యార్థులను ఆపడానికి అంత కన్న వీలు లేదు. దీనికి గానుచెయ్యవలసిందేమిటి? 'విద్యాభివృద్ధి' అంటున్నాం. దానికి గాను బోలెడు సొమ్ము ఖర్చు పెడుతున్నాం.

తల్లిదండ్రులెంత బీదదశలో వున్నా తలతాకట్టు పెట్టి అయినా, తమ బిడ్డలకు విద్య చెప్పించాలనే తాపత్రయ పడుతూవుంటారు. "కనీసం గ్రాడ్యుయేటు అయితే కొంత గట్టెక్కినట్లు"అనుకొంటూ వుంటారు. కనుక కాలేజీ చదువులు వద్దనేవారు తక్కువ.

ఇలాంటి పరిస్థితిలో 'రాత్రి కాలేజీ'లు స్థాపించడం కన్న వేరే మార్గం లేదు. ఇప్పుడు హైదరాబాద్‌లో అలాంటి సౌకర్యాలు వున్నాయి. కొన్ని కాలేజీలలో అధిక సంఖ్య వుండటంవల్ల— రెండుగా చేసి, రాత్రి పూట పాఠాలు చెప్పుతున్నారు.

ఢిల్లీ, కలకత్తా విశ్వవిద్యాలయాల్లో కూడా ఇలాటి రాత్రి పాఠాలు వున్నాయి బొంబాయి మాత్రం ఉదయం పూట కాలేజీలు కూడా ఏర్పరచి ఈ వొత్తిడి తగ్గించుకొంది.

ఇటీవలం వెలువడిన కొఠారి కమిటీకూడా 'రాత్రి కాలేజీలు'స్థాపించడం ద్వారానే ఈ వొత్తిడి తగ్గుతుందని సూచించింది. అంతేకాదు ఈ కాలేజీలలో పోస్టలు విద్యతోపాటు డిప్లొమా కోర్సులు కూడా ఏర్పరచాలని సూచించారు.

పోతే ఉపాధ్యాయుల విషయం ఆలోచించాలి. కొఠారి కమిటీవారి విషయంలో బాధలేదన్నారు. పగలు కాలేజీలలో పనిచేసే ఉపాధ్యాయులతో సమానంవారినే రాత్రి కాలేజీలలో కూడా నియమించవచ్చునన్నారు. అవసరమైనప్పుడు వారినీ, వీరినీ మార్చడం కూడా జరుపవచ్చునన్నారు.

రాత్రికాలేజీలు కావాలి

ఈ రాత్రికాలేజీలలో లైబ్రేరియన్‌షిప్‌మొదలైన కోర్సులు ఏర్పరచ వచ్చునన్నారు.అనికాదు... టైపు—షార్టుహాండ్, సంగీతం, చిత్రలేఖనం, డ్రామా, డాన్సు వగైరాలలో డిప్లొమా కోర్సులు ఏర్పాటు చెయ్యవచ్చునన్నారు.

కొన్ని రాత్రి కళాశాలలు ప్రత్యేకంగాఏర్పాటు చేసి కొంతకాలం పోయిన తర్వాత వాటిని పగటి కాలేజీలుగా కూడా మార్చే అవకాశం కల్పించవచ్చని ఈ సంఘం సూచించింది. ఈ సూచన ప్రకారం, మన ప్రభుత్వం రాజధానిలోనేగాక, జిల్లాలలో కాలేజీలను కూడా వ్యాపింపచెయ్యదలిచారు. కనుక కొంతవరకు ఎద్దడి తగ్గవచ్చు........

కాకపోతే కొందరు "రాత్రిపూట చదివేచదువు, నిద్రచెడుత్త చదువు"అని విమర్శించవచ్చు.కాని, పరిస్థితు లనుసరించి, క్రొత్త ప్రయోగాలు చెయ్యవలసి వస్తుంది. దేశంలో మార్పులు కావాలన్నప్పుడు రాత్రి పగళ్లకు ఎక్కువ తేడావుండదు.

ఈ పద్ధతులన్నీ కాక మరో పద్ధతికూడా ఈ కమిటీ సూచించింది. అది "ఉత్తర ప్రత్యుత్తరాల ద్వారా" విద్యాబోధన. దీన్ని ఢిల్లీ విశ్వవిద్యాలయం ప్రవేశపెట్టింది. విదేశాలలో చాలా మంది — పగలూ రాత్రీ కూడా కాలేజీలకు వెళ్లే అవకాశం లేక ఈ కరస్పాండెన్సు పద్ధతినే అనుసరించి విద్యాభ్యాసం చేస్తున్నారు. వారికి విశ్వవిద్యాలయాలు డిగ్రీలు అందిస్తున్నాయి. మన విశ్వవిద్యాలయాలు కూడా అలా అందించ కలిగితే ఎంతో ఉపయోగకరముగా ఉంటుంది. ఎందరో ఈవిధంగా డిగ్రీలు పొందకలుగుతారు.

ఆం. నా. కళాపరిషత్తు తీర్మానాలు

ఇక్కడ జరిగిన ఆం. నా. కళాపరిషత్తు 23వ వార్షికోత్సవ సమయంలో రెండు తీర్మానాలు చేయబడినాయి. నాటక సంఘాలు, కళాకారులు, ఇతోధికంగా రక్షణ నిధికి తోడ్పడాలనేది మొదటి తీర్మానం.

హైదరాబాదు నగరం ఆంధ్రప్రదేశ్‌కు రాజధాని అయిన తర్వాత సాంస్కృతికంగా అభివృద్ధి చెందుతున్నది. ఏకాడమీలద్వారా కృషి జరుగుతోంది. రవీంద్ర భారతి నాటక, నృత్య ప్రదర్శనాలకు దోహదమిస్తుంది. పోతే ఫిలిం సంస్థలు మద్రాసులోనే ఎక్కువగా వుండిపోయినాయి. ఈ పరిస్థితిలో అన్నపూర్ణ పిక్చర్సువారు ఇక్కడకు వచ్చి చిత్రనిర్మాణం ప్రారంభించడం జరిగింది. ప్రఖ్యాత నటులు అక్కినేని నాగేశ్వరరావుగారు మద్రాసు విడిచి హైదరాబాదులో మకాం పెట్టాలని ప్రకటన చేశారు. కనుక అన్నపూర్ణా వారికి, నాగేశ్వరరావుగారిని, పరిషత్తు అభినందిస్తూ రెండో తీర్మానం చేయబడింది.

పరిషత్తుకు క్రొత్త షీల్డులు

పరిషత్తు ఏటా అందించే కప్పులు షీల్డులు వగైరాలను చాలామంది కళాకారులు, కళాపోషకులు తమ పేరిట ఇచ్చేందుకుగాను విరాళా లందించారు. ఈ పరిషత్తులో కూడా అలాటి వాగ్దానాలు జరిగినాయి. జాతీయతను ప్రదర్శించే నాటకానికి ఒక బహుమతి ఏటా ఇవ్వడానికిగాను ప్రఖ్యాత సినిమా రచయిత శ్రీ ఆచార్య ఆత్రేయ గారు ఒక షీల్డు బహూకరించడానికి వాగ్దానం చేశారు. శ్రీ కారుమంచి వెంకట సుబ్బయ్య గారు (మంగళగిరి) శ్రీ నర్రా గోపాలకృష్ణయ్యగారు (విజయవాడ) పై సంవత్సరం నుంచి చేరి ఒక బహుమానం అందించ డానికి వాగ్దానాలు చేశారు.

ఆత్యయిక పరిస్థితిలో పరిశ్రమల నిర్వహణ

ఆర్థికాభివృద్ధి కుంటుపడకుండా చూడాలని పారిశ్రామికులకు శ్రీ నందా సూచన

కలకత్తా, ఫిబ్రవరి 16:— నేటి అత్యవసర పరిస్థితిలో దేశఆర్థికాభ్యున్నతి ఏవిధంగాను కుంటుపడకుండా ఉండేనిమిత్తం పరిశ్రమలు సరళంగా, సాఫీగా పనిచేయడాన్ని గురించి పారిశ్రామికవేత్తలు ప్రత్యేక శ్రద్ధాసక్తులను, జాగరూకతను వహించాలని కేంద్ర కార్మిక, ప్రణాళిక శాఖామంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా తెలియజేశారు.

నిన్న సాయంత్రం ఇక్కడ కాంగ్రెసు భవనం వద్ద ప్రముఖ పారిశ్రామిక వేత్తలను ఉద్దేశించి శ్రీ నందా ప్రసంగించారు. దేశ అభివృద్ధి కార్యక్రమాలకు విఘాతం కలిగించడానికి ప్రయత్నించే విచ్ఛిన్నకర శక్తులనుఎదుర్కోడానికి కూడా పారిశ్రామిక వేత్తలు సన్నద్ధులై ఉండాలని ఆయన హెచ్చరించారు.

పారిశ్రామిక సామరస్యాన్ని కాపాడవలసిన ప్రాధాన్యతను గురించి నొక్కి వక్కాణిస్తూ శ్రీ నందా, రక్షణ అవసరాలను తీర్చడానికి అన్ని రంగాలలోను ఇతోధికంగా సత్వరాభివృద్ధిని సాధించవలసి ఉన్నదని వివరించారు. దాంతోపాటు, వివిధ పారిశ్రామిక విభాగాలలో ఉపయోగించుకోకుండా ఉన్న ఉత్పాదక శక్తిని సక్రమంగా వినియోగించుకోడానికి అవసరమైన మార్గాలను కూడా వారు అన్వేషించాలని ఆయన అన్నారు. ఈ సందర్భంలో శ్రీ నందా, బొగ్గు ఉత్పత్తిని గురించి ప్రస్తావించారు. బొగ్గు ఉత్పత్తి దేశానికి కావలసినదానికంటె కూడా మించి జరిగిందని ఆయన అన్నారు. అయితే ఈ దశలో ముఖ్యంగా రవాణా ఇబ్బందుల వలన రాష్ట్రంలో బొగ్గు కొరత ఏర్పడుతున్నట్లు పారిశ్రామిక వేత్తలు పేర్కొంటున్నారని, ఈ ఇబ్బందిని తొలగించడానికి ఏదో ఒక మార్గాన్ని అన్వేషించవలసి ఉన్నదని ఆయన విపులీకరించారు.

ముడి వస్తువుల సరఫరా కొరత వలన కొన్ని పరిశ్రమలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గురించి ప్రస్తావిస్తూ శ్రీ నందా, పారిశ్రామిక వేత్తలు ఒక పథకాన్ని రూపొందించుకుని తద్వారా క్రమేపీ ముడివస్తువుల దిగుమతిని తగ్గించుకుని, స్వయంసమృద్ధిని సాధించుకోవాలని సలహా ఇచ్చారు.

బెంగాల్ ముఖ్యమంత్రితో చర్చలు

శ్రీ గుల్జారీలాల్ నందా నిన్న ఇక్కడ పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేన్‌ను కలుసుకుని, ప్రణాళికా ప్రాజెక్టులను అమలు పరచడంలో రాష్ట్రసాధన సంపత్తిని గురించి చర్చలు జరిపారు.

బెంగాల్ ఆర్థికమంత్రి కూడా చర్చల్లో పాల్గొన్నారు.

కలకత్తా నగరంలో రెండురోజులపాటు పర్యటించే నిమిత్తం శ్రీ నందా నిన్న ఉదయం ఢిల్లీనుంచి ఇక్కడికి విచ్చేశారు.

తరవాత శ్రీ నందా, పారిశ్రామిక గణాంక బ్యూరో వార్షిక సమావేశంలో ప్రసంగిస్తూ, దేశంలో పెరిగిపోతున్న జనాభా జీవనస్థాయి అభివృద్ధి గాంచడంలో నేటి ఆర్థికాభివృద్ధి సరిపోదని, మన ఆర్థికాభివృద్ధి మెరుగైనప్పటికీ, మనం సాధించింది ఇంకా సమగ్రం కానేరదని తెలియజేశారు.

ఈ సమావేశానికి పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేన్ అధ్యక్షత వహించారు.

గ్రామీణ ప్రాంతాలలో ఆర్థికాభివృద్ధి అవసరం

గ్రామీణ ప్రాంతాలలో ఆర్థికాభివృద్ధిని సాధించడం అత్యవసరమని, ఇందుకుగాను అక్కడ చిన్నచిన్న పరిశ్రమలను నెలకొల్పాలని శ్రీ నందా అన్నారు. పెద్ద ప్రణాళికలవల్ల గ్రామాలలో సమస్యలు పరిష్కారం కావని, కనుక గ్రామ ప్రాంతాలలో ఇతోధికంగావనరులను వినియోగించుకుని లఘు పరిశ్రమలు నెలకొల్పడం అవసరమని ఆయన వివరించారు.

ప్రణాళికాబద్ధమైన ఆర్థిక సాధనలో గణాంక శాఖ ప్రముఖ పాత్ర వహించగలదని శ్రీ నందా పేర్కొన్నారు.

దేశం సర్వవిధాలా స్వయం సమృద్ధిని సాధించడం అవసరం

కలకత్తా, ఫిబ్రవరి 16:— నిన్న రాత్రి ఇక్కడ పశ్చిమ బెంగాల్ భారత్ సేవక్ సమాజ్ కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తూ కేంద్ర ప్రణాళికా మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా, దేశం సర్వవిధాలా స్వయం సమృద్ధిని సాధించడం అవసరమని తెలియజేశారు.

సమాజ్ కార్యకర్తలు నేటి అత్యవసర పరిస్థితిని చక్కని అవకాశంగా తీసుకుని, ఏఏరంగాలలో ఉత్పత్తి లోపమున్నదో, ఆయా రంగాలలో అధికోత్పత్తిని సాధించి దేశాన్ని సర్వవిధాలా స్వయం సమృద్ధం చేయడానికి కృషి చేయాలని ఉద్బోధించారు.

ఈ సమావేశం రాష్ట్ర ముఖ్యమంత్రి నివాస గృహంలో జరిగింది.

ఇండియా ప్రజాస్వామ్య సోషలిజం వైపు పురోగమిస్తున్నదని, ఆసియాలో కెల్లా అత్యుత్తమమైన తార్కాణంగా భారతదేశం వర్ధిల్లుతున్నదని, ఇట్టి అభ్యున్నతికి భయపడిన కారణంగానే చైనా, భారతదేశంపై దాడి జరిపిందని శ్రీ నందా తమ ప్రసంగంలో పేర్కొన్నారు.

మద్రాసుకు నాలుగు రక్షణ పరికరాల ఫ్యాక్టరీలు

త్వరలో అన్నీ ఉత్పత్తి ప్రారంభించగలవట

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16:— మద్రాసు రాష్ట్రానికిగల పారిశ్రామిక ప్రాముఖ్యతను పురస్కరించుకొని ఆ రాష్ట్రంలో మరి నాలుగు రక్షణ పరికరాల ఉత్పత్తి కర్మాగారాలు నెలకొల్పబడ్డాయి.

సైనిక దుస్తులను తయారుచేసే ఫ్యాక్టరీ ఒకటి ఆవడివద్ద ఒక సంవత్సరంనుంచీ పనిచేస్తున్నది.

రెండవది పారాచూట్ కర్మాగారం. ఇది త్వరితగతిని నిర్మిత మవుతున్నది. పాక్షిక ఉత్పత్తి లోగడనే మొదలైనా వచ్చే కొద్దిమాసాల్లో ఇది పూర్తి ఉత్పత్తి ప్రారంభించనున్నది. పై రెండు ఫ్యాక్టరీలలోను కలసి 2000 మంది కార్మికులు పనిచేస్తున్నారు.

మూడవ ఫ్యాక్టరీ 15 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మితమయ్యే భారీ శకటాల కర్మాగారం. నాల్గవది సముద్ర యానానికి సంబంధించిన డీసిల్ ఇంజన్ల ఫ్యాక్టరీ. పశ్చిమ జర్మనీ సహకారంతో దీనిని నిర్మిస్తున్నారు.

బొంబాయిలో నగల వర్తకుల హర్తాళ్

పనిలేనిస్వర్ణకారులకు తలకురు.1000 వంతున పరిహారమివ్వాలని అభ్యర్థన

బొంబాయి, ఫిబ్రవరి 15:— బొంబాయిలో నగరంలోని ముఖ్యమైన నగలబజారు—జవహరి బజారు—నేడు మూసివేయబడింది. నగల వ్యాపారస్థులు, స్వర్ణకారులు, కమిషన్ ఏజెంట్లు, బంగారం వ్యాపారంతో సంబంధంగల తదితరులు మొత్తం పదివేలమంది హర్తాళ్ చేశారు.

బంగారం కంట్రోలు ఉత్తరువువల్ల కష్టనష్టాలకు గురి అయిన స్వర్ణకారుల సమస్యల మీదికి ప్రభుత్వ దృష్టిని ఆకర్షించడమే ఈ హర్తాళ్ ఉద్దేశం.

శ్రీమాలి అనబడే స్వర్ణకారులు వెయ్యిమంది నేడు నిరశనవ్రతం చేశారు. వేయేండ్లుగా వస్తున్న తమవృత్తిపై క్రొత్తగా విధింపబడిన నిబంధనలకు నిరసన తెలియజెయ్యడంకోసం నిరశనవ్రతం చేశారు.

అఖిలభారత శ్రీమాలిసోని మహామండలి ఆధ్వర్యాన ఈ హర్తాళ్, నిరశనవ్రతం ఏర్పాటు చెయ్యబడినవి. మండలి అధ్యక్షుడు శ్రీ జమ్మన్‌దాస్‌జాడియా యావద్భారతంలో ఈ హర్తాళ్ ఏర్పాటుచెయ్యబడిన దన్నారు. ఈ వర్గానికి చెందిన 20 వేలమందిలో చాలామంది నేడు అన్నం ముట్టరన్నారు.

జవహరి బజారులోని నగల వర్తకులు, బంగారం వ్యాపారస్థులు, నిరుద్యోగులయిన స్వర్ణకారులపట్ల సానుభూతి సూచకంగా హర్తాళ్ చేశారు.

ఫిబ్రవరి 9 వ తేదీనుండే జవహరి బజారులో వ్యాపారం స్తంభించింది. 14 కారెట్ బంగారం నగలు చెయ్యక పోవడంవల్ల ముఖ్యమైన జవహరి బజారులోఅట్టినగలు దుకాణాలలో దొరకటంలేదు.

సాయంకాలం సోనిమహామండలి యాజమాన్యాన సభ జరిగింది. నిరుద్యోగులయిన స్వర్ణకారు లొక్కొక్కరికి వెయ్యిరూపాయల చొప్పున పరిహారమివ్వాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు. నగల వ్యాపారుల దగ్గర పనిచేసే స్వర్ణకారులనుపనిలోనుంచి తొలగించవలదని కోరుతూ మరొక తీర్మానంచేశారు.

బంగారం కంట్రోలు నిబంధనల ప్రకారం ఇవ్వబడిన నెలరోజుల గడువులో నగలవర్తకులు నగలు అమ్మి వేసి ధనం ఆర్జించారు కనుక వారిప్పుడు స్వర్ణకారులకు సహాయం చెయ్యడానికి ముందుకు రావాలని తీర్మానంలో కోరారు.

మహాయుద్ధానికి రష్యా సిద్ధంకావాలట

సోవియెట్ కమ్యూనిస్టుపార్టీ తీర్మానం

మాస్కో, ఫిబ్రవరి 16:— అణ్వస్త్రాలు, రాకెట్లు విస్తృతంగా ఉపయోగించే మహాయుద్ధానికి సోవియెట్‌రష్యా సిద్ధంకావాలని రష్యన్ కమ్యూనిస్టుపార్టీ తీర్మానించినట్లు సోవియెట్ సైన్యానిక సేనాని ఒకరు ప్రకటించారు.

రష్యన్ రక్షణశాఖ పత్రిక 'రెడ్‌స్టార్'లో లెఫ్టినెంట్ జనరల్ ఎస్. స్కొటోవ్ ఒక వ్యాసం వ్రాస్తూ మానవజాతి యింతవరకు కనివిని యెరుగని మహాయుద్ధం సంభవిస్తే అందుకు రష్యా సన్నద్ధం కావలసి ఉందన్నారు.

సామ్రాజ్యవాదదేశాల ఆయుధాల పోటీ ఆయన నిరసించారు. దీని దృష్ట్యా యిప్పుడు భారీయెత్తుగా అణ్వస్త్రాల నిర్మాణం, రాకెట్ల తయారీకి కూడా పూనుకొనవలసి ఉన్నదన్నారు.

సోవియెట్ పదాతిసేనలకు, నావికాసైనికులకు అణ్వస్త్రాలు, రాకెట్లు అందించడంకూడా అవసరమని సోవియెట్ సేనాని సూచించారు.

బంగారం కంట్రోలు నిబంధనలు

వివిధ అంశాలను స్పష్టీకరిస్తూ త్వరలో బోర్డు ప్రకటనచెయ్యగలదట

బొంబాయి, ఫిబ్రవరి 15:— స్వర్ణాభరణాల ఎగుమతి వ్యాపారం, వివిధ పరిశ్రమలలో బంగారం వినియోగం,బంగారంపై విధింపబడిన కంట్రోలు నిబంధనల స్పష్టీకరణ గురించి నిన్న ఢిల్లీలో సమావేశమైన గోల్డు కంట్రోలుబోర్డు చర్చించి నిర్ణయించినట్లు నేడిక్కడ అధికారరీత్యా తెలియ వచ్చింది.

తయారుచెయ్యబడుతున్న నగల మాటేమిటన్నది అత్యంత ముఖ్యవిషయం. 8 వ తేదీ నాటికి (కంట్రోలు ఉత్తరువిచ్చిన గడువు) తయారుచెయ్యబడుతున్న నగల పని పూర్తి అయ్యేవరకు గడువివ్వ వలసిందని స్వర్ణకారులు విజ్ఞప్తి చేశారు. కాని, ఈ విషయమై ఎట్టి నిర్ణయం చెయ్యబడలేదు. వడ్డీ వ్యాపారస్థుల దగ్గర, బంగారం కుదువపెట్టుకొని వడ్డీవ్యాపారం చేసేవారి దగ్గ రవున్న బంగారం విషయమై బోర్డు నిర్ణయం చేసినట్లు తెలుస్తున్నది.

బంగారం కంట్రోలువల్ల నిరుద్యోగులుకాగల స్వర్ణకారుల విషయమై వివరంగా చర్చించబడినట్టు విశ్వసింపబడుతున్నది. చర్చ ఫలితంగా స్వర్ణకారులకు సహాయం చెయ్యదగు పలు విధానాలను అమలు పరచగలదని భావింప బడుతున్నది.

దేశంలోని నానా ప్రాంతాలనుంచి స్వర్ణ వ్యాపారస్థులు, స్వర్ణకారులు, స్వర్ణపరిశ్రమదారులు అడిగిన ప్రశ్నలకు సమాధానంగా కొంది రోజులలో వివిధాంశాలను స్పష్టీకరిస్తూ గోల్డుబోర్డు ప్రకటన చెయ్యగలదు.

ముమ్మిడివరం బాలయోగి

23వ తేదీని వార్షికదర్శనం

రామచంద్రపురం, ఫిబ్రవరి16:—తూర్పు గోదావరి జిల్లా, అమలాపురం తాలూకా, ముమ్మిడివరంలో శ్రీ బాలయోగివారు నిద్రాహారములేక, తపోనిష్ఠలో 15 సంవత్సరములనుంచి వున్నారు. వారు ప్రతి సంవత్సరం శివరాత్రి మరునాడు ఉదయం 4 గంటలనుంచి రాత్రి 12 గంటలవరకు ప్రజలకు దర్శన మిచ్చెదరు. మిగతా రోజులు తలుపులుబంధించి తాళమువేసి వుండును.

ఈ నెల 23 వ తేదీని ఆయన దర్శన మొసంగెదరు.

చీడలనుచంపే కొత్తమందు

మాస్కో, ఫిబ్రవరి 15:— చీడలను చంపే విష పదార్థమొకటి లట్వియాలో కనిపెట్ట బడింది. ఇది జంతువుల కెటువంటి హాని కలిగించదు.

ఈ మందు జల్లబడిన గడ్డిని ఆవులకు, గొర్రెలకూ నిర్భయంగా పెట్టవచ్చు.

'చర్చలకు పెకింగ్ సమ్మతించకపోతే...'

ఎట్టి పరిణామాలనైనా ఎదుర్కొనడానికి సిద్ధపడాలని శ్రీ శాస్త్రి ఉద్ఘాటన

అలహాబాద్, ఫిబ్రవరి 16:— శాంతియుతంగా సరిహద్దు వివాదం పరిష్కరించుకోవాలన్న ఇండియా ఉద్దేశ్యంతో చైనా ఏకీభవించని పక్షంలో ఎట్టి విపరిణామాలనైనా సరే ఎదుర్కొనడానికి దేశం కృతనిశ్చయమై ఉన్నదని కేంద్ర హోంమంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి ఉద్ఘాటించారు.

శ్రీ శాస్త్రి తమ నియోజకవర్గంలో పర్యటిస్తూ విన్న కర్చియా గ్రామంలో జరిగిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ, శాంతి, అహింసా విధానాలలో దృఢ విశ్వాసముండి, సాటిదేశాలతో స్నేహం ఆభిలషిస్తున్నా ఇండియా ఈనాడు చైనీస్ దురాక్రమణదారులు పైదాలగక పోతే ఆయుధాలు చేపట్టక తప్పని పరిస్థితి వచ్చిందన్నారు.

స్వాతంత్ర్యానంతరం ఇండియా అపూర్వమైన ప్రగతి సాధించింది. ప్రజల జీవనసమస్య అనేకం తీర్చింది. కాని 1949 నుంచి కమ్యూనిస్టు చైనా సైనికబలం సంతరించుకున్నదే కాని పేదరికం, క్షామం తొలగించుకొనలేక పోయిందని శ్రీ శాస్త్రి వివరించారు. "ప్రజాస్వామ్య స్వేచ్ఛ చైనీస్‌ను ఆకర్షించరాదని ఇండియాపై దాడి జరిపిందేకాని భారతీయులంతా సమైక్యంగా నిలబడి ప్రతిఘటించే సరికి తానే యుద్ధ విరమణ జరిపింది. ప్రపంచ దేశాలు ఆయుధాలు యివ్వడమేగాకమద్దత్తు కూడా మనకేయిచ్చాయి" అని శ్రీ శాస్త్రి వివరించారు.

'రక్షణ వ్యవస్థలలోను, హోంగార్డులు గాను చేరడంద్వారాను, ప్రజలు తమ ప్రాథమిక విధిని పాటించాలి. కాగా శత్రువులు కన్నెత్తి సైతం చూడలేనంత కట్టుదిట్టంగా దేశాన్ని మనం పునర్నిర్మించుకోవాలి. మనకు ఆత్మగౌరవానికి భంగం లేని రీతిని శాంతికావాలి. అది లభ్యం కానప్పుడు దేశరక్షణకు యుద్ధం తప్పదు' అని శ్రీ శాస్త్రి ఉద్ఘాటించారు.

రాత్రికి రాత్రి దేశంలో జాతీయ సమైక్యత కలగడానికి చైనీస్ దండయాత్ర ఉపకరించినదని ఆది మేలే చేసిందని ఆయన అన్నారు.

దండకారణ్య బాలాంగిర్ కిరిబురు రైల్వే ప్రాజెక్టులు

టెండరు నోటీసు

నం. కేబి/35/63 తేది 12—2—63.

సీల్డు టెండర్లు నిర్ణీత ఫారములలో దిగువ వాటికి అనుభవముగల కంట్రాక్టర్ల నుండి కోర బడుతున్నవి.

నం.361 (బ్రిడ్జి నిర్మాణము(3×100' పర్డరు స్పానులు) గోస్సనీనది మీద— మైలు 89.87 సి హెచ్. 993.42 వద్ద. సిమిలిగూడ—కరకవలస స్టేషన్ల మధ్య—కొత్తవలస-కిరండల్ల కొత్త బ్రాడ్‌గేజి రైల్వేలైనుమీద.

(బ్రిడ్జి నిర్మాణమునకు ప్రత్యామ్నాయముగా కరణమైన డిజైన్లతో— ఉక్కు లేదా రీయిన్‌ఫోర్సుడులేదా ప్రీస్ట్రెస్డ్ సిమెంటు కాంక్రీటులో డెకింగ్, సూపర్ స్ట్రక్చరు కూడా— సబ్‌స్ట్రక్చర్ కూడా— టెండర్లు కోర బడుతున్నవి. (టెండరుదారులకు ఇన్‌స్ట్రక్షన్సు చూడండి)

టెండర్లు 5—4—63 మ. 3 గం. వరకు తీసుకొనబడి అదేరోజు మ. 3—30 గం. కు దిగువ తెలిపిన ఆఫీసులో తెరవబడును. ఇందుకు ధరావతుసొమ్ము రు 4,500—

కంట్రాక్టు షరతులు వగైరాలతో టెండరు ఫారములు దిగువ పంతకందారు ఆఫీసు నుంచి పని వేళలలో 4—4—63 వరకు, రు 15— (పదిహేను రూపాయలు) నగదు చెల్లించి (ఈ సొమ్ము వాపసుచేయబడదు) పొందవచ్చును. సదరు సొమ్ము చీఫ్ కాషియర్, డి. బి.కె. రైల్వేప్రాజెక్ట్సు, వాల్తేరు ఆర్. ఎస్.కు వ్యయంగా గాని, మనీఆర్డరుద్వారాగాని చెల్లించి సదరు రశీదును టెండరు డాక్యుమెంట్ల నిమిత్తం యీ ఆఫీసుకు పంపవలెను.

చీఫ్ ఇంజనీర్,
డి. బి. కె—రైల్వే ప్రాజెక్టులు,
వాల్తేరు ఆర్. ఎస్.

క్రిస్టల్ కెమికల్సు
9-15 స్విన్‌హోలేన్,
కలకత్తా—42.
నూతన కెమికల్
మాన్యుఫాక్చరింగ్ కంపెనీ
సంతోషపూర్వకముగా
తెలియపరచునదేమన
ANNOUNCING
దిగువ వారు
అనగా
M/S. CHEMI-PHARMA DISTRIBUTORS
కెమి-ఫార్మ డిస్ట్రిబ్యూటర్సు
55, కానింగ్ వీధి,
కలకత్తా-1.
ఇండియా అంతటికీ
తమ సోల్‌డిస్ట్రిబ్యూటర్లుగా
నియమింపబడిడున్నారు.
ప్రస్తుతము తయారు చేయ
బడుతున్న అయిటములు :
కాంఫర్ బి.పి., కాంఫర్ టెక్.
సోడియం అసెటేట్, సోడియం నైట్రైట్
ఎంక్వయిరీలను
ఇండియాలో
సోల్‌డిస్ట్రిబ్యూటర్లకు
పంపవలెను.

శ్రీ రాళ్లపల్లి అనంత కృష్ణశర్మకు ఫెలోషిప్

విద్యాశాఖ కార్యదర్శిచే బహూకరణ

హైదరాబాద్, ఫిబ్రవరి 16:— వేదిక్పటు సంగీతనాటక అకాడమీ ఆధ్వర్యాన జరిగిన సభలో శ్రీ రాళ్లపల్లి అనంత కృష్ణ శర్మకు ఫెలోషిప్ యివ్వబడింది. సభకు శ్రీ టి. శేషాచార్యులు అధ్యక్షత వహించారు.

విద్యాశాఖ కార్యదర్శి శ్రీ యల్. ఎన్. గుప్తా ఫెలోషిప్‌ను శ్రీ శర్మగారికి బహూకరించారు. తన నిపిధంగా గౌరవించిన అకాడమీకి ధన్యవాదాలు సమర్పించుతూ, సంగీత శాస్త్రంపై గోష్ఠులు, కచేరీలు సంగీతాభిమానులకు చాల ఉపకరించగలవని శ్రీ శర్మ అన్నారు.

నైవేలి స్టేషన్ విస్తరణకు రష్యాతో ఒప్పందం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16:— మద్రాసు రాష్ట్రంలోని నైవేలి థర్మల్ స్టేషన్ విస్తరణ నిమిత్తం రష్యా, ఇండియాలమధ్య ఒడంబడిక కుదిరింది. ఈ ఒడంబడిక అనుసరించి నైవేలి థర్మల్ స్టేషన్ ఉత్పాదక శక్తిని 250 మెగావాట్లనుండి 400 మెగావాట్లకు పెంచుతారు.

థర్మల్ స్టేషన్ విస్తరణ పథకానికి 15 కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చుకాగలదట.

నేడు కుదిరిన ఒడంబడిక అనుసరించి విస్తరణ పథకాన్ని అమలు జరపడానికి అవసరమైన యంత్రాలను రష్యాయే సమకూర్చవలసి వుంటుంది.

జమ్మూ, ఫిబ్రవరి 16:— నేటి ఉదయం యిచ్చట పిడుగుపడడంవల్ల ఒక కళాశాల విద్యార్థిని మరణించినది. నగరంలో విపరీతంగా వర్షం కురిసిన అనంతరం ఈ దుర్ఘటన జరిగింది.

నదీజలాల వివాద పరిష్కారానికి కేంద్రం పథకం

పార్లమెంటు బడ్జెట్ సమావేశంలోనే శ్రీ హఫీజ్ మహమ్మద్ ప్రకటించే సూచన

(ఆంధ్రప్రభ విలేఖరి) న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13:— కృష్ణా, గోదావరి నదీజలాల వివాదాన్ని పరిష్కరించడానికి, వివిధ రాష్ట్రప్రభుత్వాలు వెల్లడిచేసినఅభిప్రాయాలనుదృష్టిలోపెట్టుకొని, కొద్దిరోజులలోనే కేంద్ర ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి శాఖమంత్రి శ్రీ హఫీజ్ మహమ్మద్ ఇబ్రహీం ఒక పథకాన్ని రూపొందిస్తారని తెలుస్తున్నది.

కేంద్రఇరిగేషన్ శాఖవారు తాము ప్రకటించనున్న 'పరిష్కారమార్గం' అన్నిరాష్ట్రాలను సంతృప్తి పరచగలదని ఆశిస్తున్నారు.

పార్లమెంటు బడ్జెటు సమావేశంలోనే శ్రీ హఫీజ్ మహమ్మద్ ఇబ్రహీం తన పథకాన్ని ప్రకటించే అవకాశం వుంది.

మహారాష్ట్ర, మైసూరు, ఆంధ్రప్రదేశ్, మద్రాసుప్రభుత్వాలతోసంప్రతింపులు ముగించుకొని నేటిరాత్రి శ్రీ హఫీజ్ మహ్మద్, స్టేట్ మంత్రి శ్రీ ఆలగేశన్ ఢిల్లీ చేరుకుంటారు. మంత్రుల వెంటవెళ్లిన ఇరిగేషన్‌శాఖ కార్యదర్శి శ్రీ యస్. ఆర్. సచ్‌దేవ్ అప్పుడే ఢిల్లీకివచ్చారు.

ఈ వారంలో మద్రాసు, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, మైసూరు ప్రభుత్వాలతో సాగించిన చర్చల ఫలితంగా శ్రీ హఫీజ్ మహమ్మద్ ఇబ్రహీం ఒక స్పష్టమైన అభిప్రాయానికి వచ్చినట్లు తెలుస్తున్నది.

శ్రీ నెహ్రూకు మైసూరు మెమోరాండం

కృష్ణా, గోదావరి జలాలను న్యాయంగా పంపిణీ చేయాలని కోరగలదట

బెంగుళూరు, ఫిబ్రవరి 15:— 1951 ఒప్పందంవల్ల మైసూరుకు జరిగిన అన్యాయాన్ని నివారించి, కృష్ణాగోదావరి జలాలను న్యాయంగా శాస్త్రీయంగా పంపిణీచేయాలని కోరుతూ ప్రధాని నెహ్రూకు మైసూరు ప్రభుత్వం మెమోరాండంను సమర్పించగలదని తెలుస్తున్నది. మైసూరు ఉత్తర ప్రాంతంలో కరువుకాటకాలకు గురిఅయ్యే రైతుల దుస్థితి గురించి ఈ మెమోరాండంలో వివరించడం జరుగుతుంది.

మైసూరు ప్రభుత్వం ఈ ప్రాంతాలను సస్యశ్యామలంచేయాలని అనేక ప్రాజెక్టుల నిర్మాణానికి తలపెట్టింది.

మైసూరు మంత్రివర్గంయొక్క ఉపసంఘం నేడు సమావేశమై ప్రధాని నెహ్రూకు మెమోరాండమ్‌నుఅందజేయడం అవసరమని నిర్ణయించింది.

మద్యనిషేధంపై రాష్ట్రప్రభుత్వాల వైఖరి

యథాతథపరిస్థితిని కొనసాగించడానికి నిర్ణయం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15:— మద్యపాననిషేధ కార్యక్రమాన్ని పూర్తిగా అమలు జరిపినట్లయితే, వచ్చే నష్టంలో సగానికి సగం భరించగలనని కేంద్ర ప్రభుత్వం కావించిన సూచనను రాష్ట్రాలు త్రోసిపుచ్చి ఈ సహాయం చాలదని తెలియజేశాయి.

మద్యపాన నిషేధంవల్ల వచ్చేనష్టాన్ని ఎలా సర్దుకోవలెనో పూర్తిగా చర్చించనిదే, ఈవిషయంపై తన విధానంలో ఎట్టిమార్పు కలుగబోదని ఒరిస్సా రాష్ట్రప్రభుత్వం కేంద్రానికి వివరించింది.

ఆంధ్రప్రదేశ్, అస్సాం, కేరళ, మధ్యప్రదేశ్, మద్రాస్, మహారాష్ట్ర, మైసూర్ ప్రభుత్వాలు మద్యనిషేధం రద్దుచేయబడదని, లేదా, సవరించబడదని, అట్టి తలంపు లేనేలేదని, వివరించాయి.

మద్యనిషేధాన్ని "మరింత జయప్రదంచేయడానికి, మరింత తీవ్రతతో" అమలు జరపడానికి తగు చర్యలు గైకొనగలమని మహారాష్ట్ర ప్రభుత్వం తెలియచేసింది.

మద్య నిషేధాన్ని పూర్తిగా ఒకేసారి అమలు జరుపవలెనా, లేక క్రమక్రమంగా అమలుజరుపవలెనా అనే సమస్యపై ప్రజాభిప్రాయాన్ని సేకరించడానికి ప్రయత్నించగలమని, తాను కావించుకున్న ఈ నిర్ణయం దేశంలో ప్రస్తుత అత్యవసరపరిస్థితులవల్ల వాయిదా వేయబడినదని పంజాబ్ ప్రభుత్వం తేటపరిచింది.

దేశంలో అత్యవసరపరిస్థితులదృష్ట్యా, రాష్ట్రంలో మద్యనిషేధాన్ని విస్తృత పరచరాదని యథాతథపరిస్థితి కొనసాగించాలని తాను నిర్ణయించుకొన్నట్లు రాజస్థాన్ ప్రభుత్వం విశద పరిచింది. 11 జిల్లాలను మూడు యాత్రాస్థలాలలోను పూర్తి మద్యనిషేధానికి బదులు గత డిసెంబరునుంచి రాష్ట్ర మంతటా మద్యనిషేధ పరిమితవిధానం ఒకేఒక మోస్తరుగా అనుసరించబడినదని, రాష్ట్రమంతటా ఏడాదికి 57 రోజులు మద్యపానం నిషేధింపబడినదని ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం తెలియచేసింది.

పశ్చిమబెంగాల్‌అంతటా మద్యపానం అమలులో వున్నదని, మద్యం సప్లయ్‌లో కొన్ని సాకర్యాలలో ఆంక్షలు విధించబడినవని, యివి మామూలుగా కొనసాగగలవని, పశ్చిమబెంగాల్ ప్రభుత్వం ఎరుకపరిచింది.

ఈ ఏడాది జనవరి 18, 19 తేదీలలో రాష్ట్ర ముఖ్యమంత్రులు సమావేశమై మద్యనిషేధ సమస్యను గురించి సాకల్యంగా చర్చించిన సంగతి మా పాఠకులకు విదితమే.

విభిన్న భాషా కవుల మధ్య సన్నిహిత సంబంధం

అత్యవసరమని డాక్టర్ బూర్గుల రామకృష్ణరావు ఉద్ఘాటన

హైదరాబాద్, ఫిబ్రవరి 16:— వివిధభాషలకుచెందిన రచయితలమధ్య సన్నిహితసంబంధాలు, సమైక్యత, పరస్పర అవగాహన అత్యవసరమని, పార్లమెంటు సభ్యులు డాక్టర్ బూర్గుల రామకృష్ణరావు నేడిచ్చట భారతరచయితల జాతీయమండలి ఎన్నికలసభకు అధ్యక్షతవహిస్తూ ఉద్ఘాటించారు.

ఇట్టి సత్సంప్రదాయాన్ని ధోరణులను పెంపొందించడానికి, భారతరచయితలజాతీయ మండలి చేయగలదని తాము ఆశిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం దేశంలో జరుగుతున్న సంఘటనలపట్ల రచయితలునిరుపమానమైన దేశభక్తిని ప్రదర్శించారని ఆయన అన్నారు.

భారత రచయితల జాతీయమండలికి ప్రత్యేకమైన ప్రాధాన్యం కలదని, అనేకసంస్కృతులకు నిలయమైన పంచవేణీ సంగమమువంటి హైదరాబాద్‌లో దీని కేంద్రశాఖకలదని ఆయన అన్నారు. భారత సంస్కృతి చరిత్రను అవలోకించినట్లయితే సాంస్కృతిక దృక్పథానికి జాతీయ సమైక్యత ప్రాతి పదికగా వున్నదని గ్రహించగలమని, వివిధరీతుల సంస్కృతి ఏకరాశిగా పెంపొంది భారతీయ సంస్కృతిగా రూపొందినదని ఆయన పేర్కొన్నారు.

భారత రచయితల జాతీయమండలి అధ్యక్షునిగా శ్రీ బూర్గుల రామకృష్ణారావు, ఉపాధ్యక్షులుగా శ్రీ యదువీర్, నవాబ్ అలీ ఖాన్, ప్రధాన కార్యదర్శిగా శ్రీ అల్లా ఉద్దీన్‌హబీబ్, నిర్మాణ వ్యవహారాల కార్యదర్శిగా శ్రీ జవీద్, కోశాధికారిగా శ్రీ రాయ్ జంకిప్రసాద్, ప్రచారశాఖ కార్యదర్శిగా శ్రీ ఇబ్రహీం షెఫెల్‌లు ఎన్నికయ్యారు.

లోకసభ స్థానాలు

(1 వ పేజీ తరువాయి)

ఒరిస్సా స్థానాలలో మార్పులు వుండవు కాని రిజర్వుడు సీట్లలో కొంత సరుబాటు చేయడంవల్ల షెడ్యూల్డు తరగతుల స్థానం తగ్గించడం జరిగింది. కాని అదనంగా షెడ్యూల్డు జాతుల స్థానాన్ని సృష్టించారు.

జమ్మూ కాశ్మీర్ తప్ప అన్ని రాష్ట్రాల సీట్లలోను నియోజకవర్గాల పునర్విభజనసంఘం మార్పులు సూచించింది. లోకసభలో కాశ్మీర్‌కు ఆరుసీట్లు, నాగా ప్రాంతానికి ఒకస్థానం వుంది.

కేంద్రపాలిత ప్రాంతాల ప్రాతినిధ్యం గురించి నియోజకవర్గాల పునర్విభజన సంఘం పరిశీలించలేదు. ప్రస్తుతం కేంద్రపాలిత ప్రాంతాలకు లోకసభలో 20 స్థానాలు వున్నాయి. ఈ సంఖ్యను 25 కు పెంచుతారు.

ఇవి అన్నీకాక ఇద్దరు ఆంగ్లోఇండియన్ సభ్యులను ప్రెసిడెంట్ నామినేట్ చేస్తారు.

వివిధరాష్ట్రాలకు కేటాయించిన స్థానాలు

నియోజకవర్గాల పునర్విభజన సంఘం సిఫార్సులవల్ల వివిధ రాష్ట్రాలకు లోకసభలో కేటాయించిన స్థానాలసంఖ్య వివరాలివి:

ఆంధ్రప్రదేశ్ 40, అస్సాం 13, బీహార్ 52, గుజరాత్ 23, కేరళ 19, మధ్యప్రదేశ్ 36, మద్రాసు 38, మహారాష్ట్ర 45, మైసూరు 27, ఒరిస్సా 20, పంజాబ్ 23, రాజస్థాన్ 23, ఉత్తరప్రదేశ్ 83, పశ్చిమ బెంగాల్ 39.

రాష్ట్రాల జనాభా లోకసభ స్థానాలనిష్పత్తి ప్రాతిపదికపై నియోజకవర్గాల పునర్విభజన సంఘం ఈ సర్దుబాట్లు చేసింది. 1961 జనాభా లెక్కలు అనుసరించి 14 రాష్ట్రాల జనాభా427,732,685.దీనిని481 స్థానాలతో భాగించగా ప్రతి8,80,257 ప్రజలకు ఒక లోకసభ స్థానం వున్నట్లు తేలింది. ప్రతిరాష్ట్రం జనాభాను తిరిగి ఈ సంఖ్యతో భాగించి లోకసభ స్థానాలను నిర్ణయించడం జరిగింది.

షెడ్యూల్డు తరగతులు, జాతుల జనాభాను కూడా లోకసభ స్థానల విభజనలో పరిగణించడం జరిగింది.

వివిధ రాష్ట్రాలకు కేటాయించిన రిజర్వుడు స్థానాల సంఖ్య వివరాలివి: అస్సాం 3, ఆంధ్రప్రదేశ్ 7. బీహార్ 12, గుజరాత్ 5 కేరళ 2, మద్రాసు 7, మధ్యప్రదేశ్ 12, మహారాష్ట్ర 6, మైసూరు 4, ఒరిస్సా 8, పంజాబు 5, రాజస్థాన్ 7, ఉత్తరప్రదేశ్ 17, పశ్చిమబెంగాల్ 10.

రక్షణ నిధికి నల్లజర్లసమితి ప్రజల విరాళాలు

తాడేపల్లిగూడెం, ఫిబ్రవరి16:— ఇక్కడకు సమీపమందున్న నల్లజర్ల సమితిగ్రామాలలోని ప్రజలు రక్షణ నిధికి రు 37,000 లు నగదు 300 గ్రాముల బంగారం యిచ్చారు.(మ.వి.)

ఆంధ్రప్రదేశ్‌కు మరికొన్ని పరిశ్రమలు

కేటాయించనున్నట్లు శ్రీ సుబ్రహ్మణ్యం ప్రకటన

హైదరాబాద్, ఫిబ్రవరి 15:— దేశంయొక్క ఆర్థికాభివృద్ధిలో ప్రాంతీయ తరతమ భేదాలు వుండవని, ఇప్పుడువున్న తారతమ్యాలు క్రమంగా అంతరించిపోగలవని కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం నేడు యిక్కడ ప్రకటించారు.

హైదరాబాదులోనేడు సల్ఫ్యూరిక్‌ఆసిడ్‌సూపర్ ఫాస్ఫేటుఫ్యాక్టరీకిప్రారంభోత్సవంజరుపుతూపారిశ్రామిక రంగంలో వెనుకబడిన ఆంధ్రప్రదేశ్‌లో తృతీయ ప్రణాళిక కాలంలోనేమరికొన్ని పరిశ్రమలను నెలకొల్పనున్నట్లు తెలియజేశారు. మద్రాసు మంత్రిగా వున్నప్పుడే పారిశ్రామికాభివృద్ధిలో ప్రాంతీయ తేడాలుండరాదని తాను గట్టిగా జాతీయాభివృద్ధి మండలిలో వాదించానని, ప్రస్తుతం కేంద్ర మంత్రి పదవిని నిర్వహిస్తున్న తనపై అన్ని రాష్ట్రాలను అభివృద్ధి చేయవలసిన బాధ్యత పడిందని పేర్కొన్నారు.

ఆంధ్రప్రదేశ్‌కు మరి కొన్ని పరిశ్రమలను కేటాయించుటకు తాను శ్రద్ధగా కృషిచేయగలనని చతుర్థ ప్రణాళిక కాలంలో ఇతర రాష్ట్రాలను ఆంధ్రప్రదేశ్ మించిపోగలదని ఆశిస్తున్నానని శ్రీ సుబ్రహ్మణ్యం వివరించారు.

వ్యవసాయ, పారిశ్రామిక రంగాలు రెండు ఒకదాని నరసన మరొకటి అభివృద్ధి పొందవలసిన అవసరం కలదని వివరించారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎరువులు, రసాయన పదార్థాల పరిశ్రమలను నెలకొల్పాలని, ఆహారోత్పత్తికి ఇది చాల అవసరమని శ్రీ సుబ్రహ్మణ్యం సూచించారు.

ఆంధ్రప్రదేశ్‌లో ప్రైవేటు రంగంలో భారీ పరిశ్రమల స్థాపనకు తగిన వాతావరణం కల్పించగలనని కూడా కేంద్రమంత్రి హామీ యిచ్చారు. కొత్తగూడెం, విశాఖపట్టణాలవద్ద ఎరువుల ఫ్యాక్టరీల స్థాపన పూర్తి కావడంతో రాష్ట్రంలో ఎరువుల కొరత వుండదని పేర్కొన్నారు. దేశమంతటా అదనంగా ఎరువుల ఫ్యాక్టరీల స్థాపన విషయమై ఆలోచిస్తున్నామని, దేశమంతటా ఎరువుల కొరత తీవ్రంగా వున్నదని శ్రీ సుబ్రహ్మణ్యం వివరించారు.

అంతకుముందు సమావేశానికి అధ్యక్షత వహించిన ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ప్రసంగిస్తూ పరిశ్రమలకు తగినంత విద్యుచ్ఛక్తిని సరఫరా చేయగలమని హామీ యిచ్చారు. సమావేశానికి హాజరయిన వారిలో ఆరికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, రాష్ట్రపరిశ్రమల మంత్రి శ్రీ లక్ష్మీనరసయ్య వున్నారు.

కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ నిర్ణయం

(1 వ పేజీ తరువాయి)

మెంటరీ పార్టీకార్యవర్గ సభ్యులకు తెలియజేశారు. ఉభయ పక్షాలవారు అవలంబించిన వైఖరిలో ఎక్కువ వ్యత్యాసమున్నదని ఆయన పేర్కొన్నారు.

పాకిస్తాన్ తీవ్రవైఖరిని అవలంబించిందని, అయితే శ్రీ నగర్‌లోయను పాకిస్తాన్‌కు వశపర్చడానికి అవకాశం ఇచ్చి ఎట్టి ప్రాదేశికమార్పులకు ఇండియా సిద్ధం కాదనిఆయన వివరించారు.

ఉభయ పక్షాలవారికి ఆమోదా యోగ్యంగా ఉండే పరిష్కారమార్గాన్ని కనుగొనే నిమిత్తం తిరిగి కలకత్తాలో సంభాషణలు కొనసాగగలవని శ్రీ స్వరణ్‌సింగ్ తెలియ జేశారు.

గోపాలరెడ్డి ఉద్బోధ

(1 వ పేజీ తరువాయి)

వనుకజాతీయపథకాలనుగురించి వాటి ప్రయోజనాలను గురించి ప్రజలకు తెలియ జెప్పవలసిన బాధ్యత, వాటి పట్ల ప్రజల వైఖరిని గమనించవలసిన బాధ్యత ప్రజా సంబంధాల కార్యక్రమాలలో నిమగ్నులైఉన్నవారిదేనని ఆయన స్పష్టపరిచారు.

గాంధీ మహాత్ముడు రాజకీయ రంగంలోకి రాకముందు కాంగ్రెసుసంస్థ కేవలం పట్టణ ప్రాంతాలకు సంబంధించినసంస్థగానే ఉండిపోయిందని, తీర్మానాలు మాత్రమే చేస్తూ ఉండేదని, అయితే గాంధీ మహాత్ముడు ఈ ఉద్యమాన్ని పల్లెపల్లెకు వ్యాపింపజేసిన పిదప అంతకంతకూ ప్రజలు కాంగ్రెసు సంస్థతో సంబంధం కలిగియుంటూ వచ్చారని, స్వరాజ్యం సాధించడంకోసం, ప్రజల క్షేమంకోసం కాంగ్రెసు సంస్థ పాటుపడుతున్నదన్న విషయం రానురాను వారు గ్రహించ సాగారని శ్రీ గోపాలరెడ్డి వివరించారు.

గ్రామీణ ప్రాంతాలలో నివసించే ప్రజల మనోభావాలను ఆకర్షించ గలిగితేతప్ప లేనిచో ఏ ప్రణాళిక, ఏ పథకమూ విజయవంతం కాజాలదని డాక్టర్ గోపాలరెడ్డి నొక్కి వక్కాణించారు.

పత్రికలు, రేడియోలతో సహా ఆధునిక ప్రచార సాధనాలద్వారా ప్రజాసంబంధాల కార్యక్రమాలలో పనిచేసేవారు ప్రజలతో ఇతోధికంగా సంబంధాలు పెట్టుకోవాలని ఆయన సలహా ఇచ్చారు.

ఆయుర్వేదీయ
అభినవ
సంయుక్తకల్ప
ధూత్‌పాపేశ్వర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్
పన్‌వేల్-బొంబాయి
may/62/dil 7
ధూత్ పాపేశ్వర్ బ్రాంచి:
సుల్తాన్ బజార్.
హైదరాబాద్.
రాయలసీమ జిల్లాలకు
ఆంధ్రప్రదేశ్ వ డిస్ట్రిబ్యూటర్లు:
మెసర్స్. జైన్‌మెడికల్ స్టోర్సు
ఆదోని.
నర్సార్ జిల్లాలకు
డిస్ట్రిబ్యూటర్లు:
మెసర్స్. పద్మా ఏజన్సీస్
గుంటూరు.



బ్రాంచి ఆఫీసు: పాత ఫీల్‌ఖానా, హైదరాబాదు.



శ్రమలేకుండా త్రొక్కుటకు


సెల్లింగ్ ఏజంట్సు: అశోకా మార్కెటింగ్ లిమిటెడ్.
ఆంధ్ర డిస్ట్రిబ్యూటర్సు: శ్రీ రాధాకృష్ణా సైకిల్ షాపు (విజయవాడ) విజయవాడ-1
—: అధికారము పొందిన మా సాకీనులు :—

శ్రీ సుబ్రమణ్యం సైకిల్ స్టోర్సు,	నెల్లూరు	శ్రీ మహాలక్ష్మి ట్రేడర్సు,	గుడివాడ
శ్రీ శ్రీనివాస ట్రేడింగ్ కార్పొరేషన్,	ఒంగోలు	కృష్ణభగవాన్ సైకిల్ వర్క్సు,	ఏలూరు
క్రైభారత్ సైకిల్ స్టోర్సు,	తెనాలి	సవితు సైకిల్ షాపు,	భీమవరం
జి. సత్యన్నారాయణ, కె. ఆంజనేయులు,	గుంటూరు	ఉమామహేశ్వర సైకిల్ స్టోర్సు,	రాజమండ్రి
భవాని సైకిల్ మార్టు,	గుంటూరు	శ్రీ సీతారామ సైకిల్ షాపు,	మండపేట
భారత్ సైకిల్ వర్క్సు,	మంగళగిరి	రాజా సైకిల్ ట్రేడింగ్ కో.,	కాకినాడ
భాస్కర్ సైకిల్ స్టోర్సు,	విజయవాడ-2.	రాయ్ అండ్ కంపెనీ,	విశాఖపట్నం
ది ఓరియంటల్ ఫొటోగ్రాఫిక్ అండ్ సైకిల్ స్టోర్సు,	విజయవాడ-1.	సిటీ సైకిల్ స్టోర్సు,	విశాఖపట్నం
		శ్రీవెంకటేశ్వర సైకిల్ సప్లయింగ్ కో.,	విజయనగరం
శ్రీ ధనలక్ష్మి సైకిల్ స్టోర్సు,	మచిలీపట్నం	శ్రీ రాజు సైకిల్ మార్టు,	శ్రీకాకుళం.

NVKR'S

సంగ్రహ ప్రకటనలు

పుస్తకములు

హైస్కూలు మొదటి ఫారముతో చేరు విద్యార్థులకు కల్పతరువు.

యస్. ఆర్. అడ్మిషన్ గైడ్

ఇంగ్లీషు, హిందీ ప్రయుమర్లలో.

అమ్మకము

రెండు ఆర్. సి. ఎ. మూవర్ సింప్లెక్సు ప్రొజెక్టర్లుము, స్పీకర్లతోపాటు ఒక ఆర్. సి. ఎ. అంప్లిఫయరును, Complete Equipment తో మంచి స్థితిలోనుండి వాడుకలోనున్నవి. కిమ్మతు రు. 20,000— వివరములకు:

బృందావన్ టాకీస్,
ఫోను నెం. 38, మచిలీపట్నము.

కృతజ్ఞత

కొవ్వలిలో 27—1—63 తేదీన మా తండ్రి శ్రీ వడ్లపట్ల సూర్యనారాయణ చనిపోయిన సందర్భమున న్యాయంగా విచ్చేసి ఆదరించినట్టియు, సానుభూతి సందేశములను పంపినట్టియు బంధు మిత్రులకు వాక్కృతజ్ఞతాభివందనము లర్పించుచూ దీనినే నా కృతజ్ఞతగా వ్యక్తిగతంగా స్వీకరింప వలెనని కోరుచున్నాను.

డాక్టర్ వి. వి. గోపాలకృష్ణ, పి. హెచ్. డి.

ఔషధములు

క్షయ సంజీవి

క్షయ ఆంత్ర మన్ని వ్యాధులకు మంచి చికిత్స. 15 దినములలో గుణము చూపును. వివరములకు: క్షయవ్యాధి చికిత్సా నిపుణులు.

డాక్టర్ మహాదాశ్యం భాష్యకార్లు, R.I.M.P. బ్రాహ్మణవీధి, పోస్టాఫీసుఎదుట, విజయవాడ-1

ప్రకటన

ఆర్టిస్టు కండి

ఫ్రీహాండ్ డ్రాయింగు, స్కెచ్చింగు, ప్రెస్ [illegible] రింగ్ స్కెచ్‌బోర్డులు, నేర్చుకొని నైపుణ్యం గల డ్రాయింగు మాస్టరుగను, డ్రాఫ్ట్స్‌మన్ గను, పెయింటరుగను, డిజైనరుగను, "డ్రాయింగ్ అండ్ పెయింటింగ్" పుస్తకం సహాయంతో, తయారై డబ్బు సంపాదించండి. 400 చిత్రములతోను, అవసరమైన పాఠములతోను, కంప్లీటు రు 6 — పోస్టేజి రు 1-25.

GARRICKS (INDIA)
(C-17) Mamubhanja, Aligarh.

నోటీసు

శ్రీకాకుళం మునిసిపాలిటీ

సవరణకాబడిన 1920 సం. రం. ఆంధ్ర ప్రదేశ్ (ఆంధ్రఏరియా) జిల్లా మ్యునిసిపాలిటీల ఆక్టు 78 వ సెక్షను ననుసరించి తే 1—4—63 దీ నుండి శ్రీకాకుళం మ్యునిసిపల్ సరిహద్దులలో యుండు (బిల్డింగులు) కట్టడములు, మరియు ఆ కట్టడములచే ఆక్రమింపబడిన జాగాలు, మరియు, వాటికి అత్తియుండు ఖాళీజాగాలపై ఆట్టి స్థలము లేక ఆవరణయొక్క యజమాని, భవనముయొక్క యజమాని వేరువేరు వ్యక్తులు అయినప్పు, విధింపబడు ఆస్తిపన్నులోని భాగము లైన నీటి సరఫరా మరియు మురికికాలువ (వాటరు అండ్ డ్రైనేజి) పన్ను అర్ధసంవత్సరమునకు, సంవత్సరపు విలువలో 1½% నుండి 2%వరకున్నూమరియుపాకీ (స్కావెంజింగు)పన్ను రేటు అర్ధసంవత్సరమునకు, సంవత్సరపు విలువలో 2½ పర్సెంటు నుండి 3 పర్సెంటు వరకున్నూ హెచ్చుచేసి విధించుటకు శ్రీకాకుళం మ్యునిసిపల్ కౌన్సిలువారు తే 25—1—1963 దీ గం 483 వ నెంబరు తీర్మానముతోనున్నూ సదరు తే 25—1—1963 దీ గం 483 వ నెంబరు తీర్మానమునకు సవరణ కాబడిన తే 13—2—1963 దీ గం 557 వ నెంబరు తీర్మానములో మున్నూ, ప్రపోజ చేయుచూ తీర్మానించి యున్నారు. సదరు ప్రపోజలు పై ఆక్షేపణలు యీ నోటీసు "ఆంధ్రప్రభ" దిన పత్రికలో ప్రచురణ కాబడిన తేదీనుండి 33 దినములలోగా, శ్రీకాకుళం మ్యునిసిపల్ కౌన్సిలు వారికి శ్రీకాకుళం మ్యునిసిపల్ ఆఫీసునకు పంప వచ్చును. పై మదారించిన కాలపరిమితిలోగా వచ్చిన ఆక్షేపణలు శ్రీకాకుళం మ్యునిసిపల్ కౌన్సిలువారు ఆలోచించెదరని యిందు మూలముగా ప్రచురణ చేయడమైనది.

వి. వి. నాయుడు,
మునిసిపల్ కమీషనరు.

వేలం మరియు టెండరు నోటీసు

గిద్దలూరు పంచాయతీ, కర్నూలుజిల్లా

25—2—63 వ తేది పుదయం 9 గంటల నుండి పంచాయితీకి చెందిన బస్‌స్టాండు, మార్కెట్టు, బండ్లమెట్టు, కసాయి అంగళ్లు, పశువధ శాలలలో 1963—64 సం. నకు రుసుము వసూలుచేసుకొను హక్కును పంచాయతీ ఆఫీసు వద్ద యెగ్జిక్యూటివ్ ఆఫీసరుచే బహిరంగ వేలం వేయబడును.

అదే దినము సాయంత్రం 4 గంటలవరకు యీ క్రింది వాటికి టెండర్లు తీసుకొనబడును.

1. 1963—64 సం. కవపుమైలబండ్లకు రెండుబల్లిమ్మైన యెద్దులు, ఒక దున్న పోతును ప్రతి దినము సప్లయిచేయుట.
2. 1962—63 సం. పంచాయతీ సిబ్బందికి దుస్తులు సప్లయిచేయుట.

యితర వివరములు పంచాయతీ ఆఫీసు పని వేళయుకాలములో తెలిసికొనవచ్చును.

పి. వేమయ్య, బి. ఏ.,
యెగ్జిక్యూటివ్ ఆఫీసరు.

జ్యోతిషము

స్త్రీలు వేసిన కవరులో 5 ప్రశ్నలను పంపిన ఆ కవరును విప్పకనే దేవీ ఉపాసనతో సరియైన జవాబులు పంపబడును. వి. పి. రు. 2. శ్రీ గాయత్రి మంత్రాలయము, పి. బి. నం. 808, బెంగుళూరు—2.

వైద్యము

నత్తి యుండా? డా. మూరతకర్ "ఆంటి స్టామర్ సెట్టు" వాడి చక్కగా మాట్లాడండి. అనేకులు లాభపడ్డారు. Ramakant Bros, 480 Shanwarapeth, Poona-2. ఉత్తరాలు ఇంగ్లీషులో వ్రాయవలెను.

పుస్తకములు

శ్రీ ఖలుసు వేంకటేశ్వర్లుగారి

1. భారతీయ తత్త్వశాస్త్రము 5 భా. రు. 25
2. భగవద్గీత (సర్వేపల్లి రాధాకృష్ణ) రు 5
3. మహర్షుల చరిత్రలు 8 భాగములు రు 20
4. సారస్వత విమర్శలు 2 భాగములు రు 6
5. రామాయణ నాటకములు రు 5
6. భారత విజయము (వైనాయుకుల్యం) రు 2

బి. వి. అండ్ సన్సు, రామారావుపేట, కాకినాడ.

ప్రకటన

రాజానగరం పంచాయతీ సమితి

తూర్పు గోదావరిజిల్లా.

రాజానగరం పంచాయతీసమితి అధ్వర్యములో వున్న రాజానగరం సంత మార్కెట్టులో 1963—64 సం. రం. నకు రుసుము వసూలుచేయు కొను హక్కును ది 4—3—1963 వ మధ్యాహ్నము గం. 2—00 లకు రాజానగరం పంచాయతీసమితి కార్యాలయమునందు బహిరంగముగ యీదిగువ సంతకము చేసిన వారిచేగాని, వారిచే నియమింపబడిన మరియొకరిచేగాని వేలము వేయబడును. వేలం నిబంధనలు పంచాయతీ సమితి కార్యాలయమునందు తెలిసికొన వచ్చును.

(సం) ఎస్. లక్ష్మయ్య,
బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు.

నోటీసు

ఇందుమూలముగా యావన్మందికీ తెలియ జేయునదేమనగా నాక్లయింటు శ్రీమతి రాళ్ళబండి కన్యాబాయి తన భర్తగారైన లేటు శ్రీ రాళ్లబండి రాజేశ్వరరావు అడ్వకేటుగారు 22—1—1963న చనిపోయినంతలో ఆమె గారి సోదరుడు అమలాపురం కాపురస్థుడు శ్రీ పుప్పులారివెంకట్రావు, టీచరు, ముమ్మిడివరం హైస్కూలు, కర్మాంతరములు రాజమండ్రిలో చేయుదామనిచెప్పివారితాలూకుయావత్తు చరాస్తి అనగా వెండి, బంగారం, ప్రామిసరీనోట్లు, ఇన్సూరెన్సుపాలసీలు, బ్యాంకిపాస్ బుక్కుచెక్కు బుక్కు వగయిరాలొగత్తచేసిఏవని చెప్పివమ్మించి రాజమండ్రిదేర్చి,కర్మాంతరములు జరుగుచుండ గనేసదరువెంకట్రావు ఆమెసంతకము చెక్కుమీద ఫోర్జరీచేసి రు15,000లు హైదరాబాద్ఆంధ్రా బ్యాంకి అక్కవుంటునుంచి తన పేర అమలాపురం ఆంధ్ర బ్యాంకికి తెప్పించుకొన్నాడు. ఆమెగారి తాలూకు మిగతా పై యావత్తుచరాస్తి కాగితములు కూడా తిర్గి యివ్వలేదు. సదరు చెక్కుమీద గాని, యితర కాగితములమీద గాని ఎప్పుడు ఆమెగాని, ఆమె భర్తగారుగాని ఏమి సంతకములు చేయులేదు. నా క్లయింటు సోదరుడు పుప్పులారి వెంకట్రావు కొంతమంది బంధువుల కుమ్మక్కితో కొన్నికాగితములు సృష్టించి నాక్లయింటు ఆస్తిని కాజేయవలెనని ప్రయత్నముచేయుచున్నారని తెలియ వచ్చినది. అట్టి కాగితములు ఏమి సృష్టించినను నాక్లయింటును బైండుచేయవని, తెలుపవడమైనది.

హైదరాబాద్, పి. ఎల్. నరసింహాశర్మ
5—2—63. బి.ఎస్‌సి.,బి.ఎల్. అడ్వకేటు.

EDUCATIONAL

ఇంజనీరింగ్ డిగ్రీకి 1963 ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి ఎంట్రెన్సు పరీక్ష. పి. యు. సి. లు అర్హులు. లోగడ ప్రశ్నపత్రములకు, గైడ్ పుస్తకాంకు రు.2-50లు మనీ ఆర్డరు చేయండి.

PRABHA PUBLICATIONS, Madras-5

ఎలెక్ట్రికల్ సామానులు

ప్రజలు తమకు కావలసిన ఫానులకు అంతకంతకు ఎక్కువగామద్రాసు-1 "ఫాన్‌హౌస్" మీదనే ఆధార పడుతున్నారు. ఎందువల్ల? ఇండియాలో వీరు గొప్ప ఫాన్ డీలర్లు. అన్నిరకాల ఫానులు మంచి స్థితిలో ప్రదర్శింపబడియున్నవి. నమ్మకమైన సర్వీసు. సరసమైన రేట్లు.

నోటీసు

విశాఖపట్టణం డిస్ట్రిక్టు జడ్జి కోర్టులో

ఓ. పి. 2 ఆఫ్ 63

చనిపోయిన దడ్లియు. సీతా మహాలక్ష్మి గుడ్డు విషయములో

పిటీషనరు: వుసుదుర్తి సన్యాసిరాజు.

ఇందుకు సంబంధించిన యావన్మందికి తెలియ పరచునదేమనగా, చనిపోయిన వ్యక్తి 18—2—62 తేదీన వ్రాసిన టెస్టమెంటు, కడపటి వీలునామా ఆధారములనుబట్టి చనిపోయిన వ్యక్తికి రావలసిన బాకీలను రాను వసూలు చేసుకొనుటకు గాను తనకు సక్సెషన్ సర్టిఫికెట్టు మంజూరు చేయవలసినదని కోరుతూ పై పిటీషనరు దాఖలు చేసిన పిటీషను 1—3—63 తేదీ ఉ 11 గం.కు విచారణ నిమిత్తం వాయిదా వేయబడింది. ఆవిధంగా సక్సెషన్ సర్టిఫికెట్టు జారీ చేసే విషయంలో ఎవరికైనా ఆక్షేపణలున్నచో ఆరోజు కోర్టులో హాజరై తెలియ పరచు కొనవలెను.

(సం) బి. బి. శంకరశాస్త్రి
పిటీషనరు తరపు అడ్వకేటు.

ఉరుసు

గుంటూరు తాలూకా పెద్దకాకానిలో హజరత్ సయ్యద్‌బాయిజిద్‌షహీద్ వలియాగారి ఉరుసు ది 24—2—63 తేదీన బహుపేడుకగా జరుగును. ది 25—2—63 తేదీన దీపారాధన జరుగుసుగాన భక్తులెల్లరు రావలసినదిగా ప్రార్థన.

ట్రస్టు, ధర్మకర్తలు.

సవరణ

ఆంధ్రప్రభ దిన పత్రిక 11—2—63 వ తేదీ 4 వ పేజీ—8 వ కాలములో "కే. వెంకటరమణ అడ్వకేటు" పేరుతో ప్రచురింపబడిన ప్రకటనయందు 18 వ లైనులో "వెంకటరాజు" బదులు "వెంకటరావు" అని, 20 వ లైనులో "నారాయణమూర్తిరావు" బదులు "నారాయణ మూర్తిరాజు" అని చదువుకొనవలెను.

వేలం నోటీసులు

గూడూరు మునిసిపాలిటీ

గూడూరు మునిసిపాలిటీ తాలూకు బస్సు స్టాండు, బండ్లస్టాండు, మార్కెటు, స్లాటరు హౌసువగైరా గుత్తలు 1963-64 సం. నకు కౌన్సిల్‌వారిచే నిర్ణయించబడిన రేట్ల ప్రకారం రుసుములు వసూలు చేయు హక్కును బహిరంగముగ గూడూరు మునిసిపల్ ఆఫీసు నందు 25—2—63 తేదీ ఉదయము గం. 10½ లకు వేలము వేయబడును. సవాలుదారులు నోటిఫికేషను షరతులకు లోబడి వేలముపాట పాడవలెను.

వై. వెంకటరమణారెడ్డి,
మునిసిపల్ కమీషనరు.

టెక్కలి పంచాయతీ

(శ్రీకాకుళంజిల్లా)

1963—64 సం.రమునకు, యీ పంచాయతీలో రోజువారి మార్కెట్టు, వారపు మార్కెట్టు, కార్టు, బస్సు, జట్కాస్టాండుల యొక్కరుసుములు, స్లాటరుహౌసు రుసుములు వసూలుచేసుకునే హక్కును 26—2—63 తేదీ మంగళవారము, మధ్యాహ్నము 2—20 గంటలు మొదలు,పంచాయతీ ఆఫీసువద్దను బహిరంగముగా యెగ్జిక్యూటివ్ ఆఫీసరు వారిచేగాని, వారి అనుమతి పొందిన వారిచేగాని వేలము జరుపబడును. పాటదారులు వగైరా ఆఫీసు పనిచేయుకాలములో తెలిసికొన వచ్చును.

(సం.) యమ్. వి. గోపాలస్వామి,
యెగ్జిక్యూటివ్ ఆఫీసరు.

గజపతినగరం పంచాయతీ.

విశాఖపట్టణంజిల్లా.

1963—64 సం. రం.నకు ఈ పంచాయతీపై మార్కెట్టు, బండ్లమెట్టు, వారపు పశువులసంత, కమేళాలలో రుసుములు వసూలు చేసుకొనేహక్కు, వారపుపశువుల సంతలో పేడ చెత్త వగైరా కూడదీసుకొనేహక్కు ఈ పంచాయతీచే ప్రకటన చేయబడిన విశాఖపట్టణంజిల్లా గెజిట్ నోటిఫికేషనులోని షరతులకు లోబడి తే 27—2—63 దీ బుధవారం సాయంత్రం 5 గంటలకు పంచాయతీ ఆఫీసువద్ద శ్రీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరువారిచే గాని వారి అధికారము పొందిన వారిచేగాని బహిరంగ వేలంవేయబడును. పాడదలచినవారు, సాల్వెన్సీ సర్టిఫికెట్లు డిపాజిట్లతో హాజరై పాడవలయును. ఇతరవిషయములు ఆఫీసు పనిచేయుకాలములో తెలుసుకొన వచ్చును.

గజపతినగరం, (సం) బి. ప్రకాశరావు, బి. ఏ.,
తే 11—2—1963 ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

ప్రకటన

ఉండి పంచాయతీ (భీమవరం తా.)

1. ఉండిపంచాయతీ తాలూకు మంగళవారం వారపు మార్కెట్టు రోజువారి మార్కెట్టు, కార్టుస్టాండు, స్లాటరుహౌస్ వగైరా సాలుసరి పాటలు 1963—64 సం.రం. రుసుము వసూలుచేయుహక్కును ది 28—2—63 సం. రం. గురువారం మధ్యాహ్నం 2—0 గంటలు లగాయితు పంచాయతీ ఆఫీసులో బహిరంగవేలం వేయబడును. సదరు వేలం షరతులు వగైరా ఆఫీసు పనిచేయువేళలందు అడిగి తెలుసుకొన వచ్చును.

ఉండి పంచాయతీ ఆఫీసులో యీదిగువ సంతకముచేసిన వారివలన యీదిగువ చూపబడిన అయిటంలకు ది 27—2—63 సం. రం. తేదీ బుధవారం మధ్యాహ్నం 2—0 గంటలవరకు టెండర్లు తీసుకొనబడును. అప్పటికి హాజరైన వారి సమక్షమందు సదరుతేదీన మధ్యాహ్నం 3—00 గంటలకు తెరవబడును.

2. ఉండి పంచాయతీకి రబ్బిష్‌కార్టుకు 1963 ఏప్రిల్ 1 వ తేదీనుండి 1964 సం. మార్చి 31 వ తేదీవరకు యెద్దునున్నయు చేయుటకు నెలసరిరేటు టెండరు ధరావతు రు 10—లు.

3. ఉండి పంచాయతీలో అర్బనరీస్ట్రీటు లైటింగుకు 1-4-63 నుండి 31—3—64 వర్కు కావల్సిన కిరసనాయిలు అగ్గిపెట్టెలు (గుర్రపు డెక్క) వొత్తులపట్టెలు సప్లయి చేయుటకు టెండరు డిపాజిట్టు రు 10—లు.

4. ఉండి పంచాయతీ అర్బనరీస్ట్రీటు లైటింగుకు పెద్దలాంతరు అందులో అయిలు టాంకు బర్నరుచిమ్నీ కలసి ఒకసెట్టుగాయున్నూ మరియు అయిలు టాంకులు బర్నర్లు, చిమ్నీలు ఒక డజనుకు అగురేటు విడివిడిగా టెండరు ధరావతు రు 20—లు.

5. ఉండి పంచాయతీ అర్బనరీస్ట్రీటు లైటింగుకు ఆర్. సి. సిమెంటుపోల్సు 10 కు పోలు 1 కి రేటు టెండరు ధరావతు రు 10—లు. షరా: రెండవ అయిటములో టెండర్లకు వివరములు కోరువారు పంచాయతీ పనిచేయు వేళలందు తెలుసుకొన వచ్చును. మరియు సదరువస్తువులపైన అన్నిసైజులరేట్లు కంపెనీలు వగైరా తెలుపవచ్చును.

ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

వివిధ రంగాలలో ప్రత్యేక శిక్షణ సౌకర్యాలు

మనదేశంలో కలుగచేయాలని ఆర్థికమంత్రి శ్రీ మురార్జీ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15:— దేశంలోని వివిధ రంగాలలో ప్రత్యేక శిక్షణావశ్యకత, దాని ప్రాముఖ్యతను గురించి, కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ మురార్జీ దేశాయ్ నేడిక్కడ చెప్పారు.

జాతీయ ఆర్థిక పరిశోధనా సమితి అధ్వర్యాన జరిగిన 'ఆర్థికాభివృద్ధి' శిక్షణ కార్యక్రమానికి ఆయన ప్రారంభోత్సవం చేస్తూ "మనంవివిధ రంగాలలో తలపెట్టిన ఇకముందు అమలు జరుప నున్న అభివృద్ధి కార్యక్రమాలలో అనేకమంది శిక్షణ పొందవలసి వున్నది." అని అన్నారు.

ప్రత్యేక శిక్షణ పథకాలను అమలు జరపడం ద్వారా విదేశాలకు మనవారిని పంపవలసిన అగత్యం వుండదనీ, విదేశీ మారక ద్రవ్యం ఆదాచేయ వచ్చుననీ ఆయన అన్నారు. మన దేశంలో శిక్షణావకాశాలను కల్పిస్తే, ఎక్కువమంది శిక్షణ పొందడానికి వీలు కలుగుతుందనికూడా శ్రీమురార్జీ అన్నారు.

గణాంకవివరాల ప్రాధాన్యం

లెక్కల వివరాలను నిర్దుష్టంగా తయారు చేయవలసిన అవసరం గురించి కూడా ఆయన నొక్కి చెప్పారు. ఇప్పుడు 'గణాంక వివరాలు' ఆర్థిక ఖావానికి ప్రాతిపదికలనీ, వాటిని వదిలి వేసేందుకు వీలు లేదనీ శ్రీ దేశాయ్ చెప్పారు. గణాంక వివరాలను తెలుసుకోవడానికి, వాటిని అమలు పరచడానికికూడా ప్రత్యేక విజ్ఞానం, శిక్షణ అవసరమని ఆయన అన్నారు.

సమితి డైరెక్టర్—జనరల్ డాక్టర్ పి. ఎస్. లోకనాథన్ స్వాగతం చెప్తూ సమితి తరుపున కొత్తగా ఈ శిక్షణకార్యక్రమం ప్రారంభించామనీ, ఆర్థిక ప్రణాళికా విషయాలలో అభ్యర్థులను నిష్ణాతులుగాచేయడమే ఈ శిక్షణ తరగతుల ముఖ్యోద్దేశమని ఆయన అన్నారు. ఈ మొదటి కోర్సులో 26 గురు శిక్షితులు చేరారు. వీరికి పది వారాలపాటు శిక్షణ ఇస్తారు.

శ్రీ గిడుగు వెంకటరత్నం కాలధర్మం

అమలాపురం, ఫిబ్రవరి 15:— స్థానిక సీనియర్ అడ్వొకేట్లలో నొకరగు శ్రీ గిడుగు వెంకటరత్నంగారు (70) 8 వ తేదీ రాత్రి యిచ్చట చనిపోయిరి. వారికి ఒక కుమారుడు, పలువురు మనుమలు, మనుమరాండ్రు, అనేక మంది మిత్రులు, బంధువులు, కలరు. (ప.ఏ.)

రేడియో

సోమవారం — ఫిబ్రవరి 18
శక 1884 మాఘ 29

హైదరాబాద్ - ఎ 405.4 మీ

ఉదయం: 6—30 సుప్రభాత్, 6—35 కార్యక్రమ వివరణ, 6—45 భక్తిరంజని, 6—55 సూక్తి ముక్తావళి, 7—00 తె. వా., 7—15 ప్రస్తుతాంశం, 7—20 ఇండియన్ మార్చ్‌ట్యూన్స్, 7—30 శాస్త్రీయ సంగీత్, 8—15 దేశభక్తి పాటలు, 8—30 మానిక్‌రావ్ రాయచూర్‌కర్ ఖయాల్, 1—00 ఐ. భువనేశ్వరి, 1—50 తె. వా., 2—00 హైదరాబాద్ బి వశి, 2—20 హైదరాబాద్ బి వశి, 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 7—00 తె. వా., 7—20 దేశభక్తి పాటలు, 7—45 హైదరాబాద్ బి వశి, 8—40 హైదరాబాద్ బి వశి.

హైదరాబాద్ - బి 89.42 మీ

మధ్యాహ్నం: 12—10 వాద్య కదంబం, కారుకురిచి అరుణాచలం: నాదస్వరం, లాల్‌గుడి జయరామన్: వయొలిన్, ఎస్. బాలచందర్: వీణ, 2—00 వాతావరణ సూచన, బి. భువనేశ్వరి. సాయంత్రం: 6—00 హైదరాబాద్ ఎ వశి, 6—20 గ్రామస్థుల కార్యక్రమము, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—30 వేతి శ్రీరామశర్మ, ఎస్. కేశవరావు: వయొలిన్, వి.ఎస్.లక్ష్మీనారాయణన్: మృదంగం, 8—30 హైదరాబాద్ ఎ వశి, 8—40 వేతి శ్రీరామశర్మ, 8—55 హైదరాబాద్ ఎ వశి.

విజయవాడ - 357.1 మీ

ఉదయం: 6—30 శుభోదయం, 6—35 ప్రసార విశేషాలు, 6—55 సూక్తి ముక్తావళి, 7—00 తె. వా., 7—15 నేటి విశేషం, 7—20 దేశభక్తి పాటలు, 7—30 ద్వారం భావనారాయణరావు, 8—15 హైదరాబాద్‌వశి, మ: 11—30 రాష్ట్రగానము, 11—40 మాధ్యమిక పాఠశాలలకు, 12—10 భారతదేశము వైనా భూతము రూపకము, 12—30 కార్మికుల కార్యక్రమం, ఎవరు కార్మికులు, 1—00 ద్వారం భావనారాయణరావు, 1—30 ఫిల్మ్ సంగీతం, 1—50 తె. వా., 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—20 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా., 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 8—40 హైదరాబాద్ వశి, 9—30 అన్నపూర్ణ నాటిక.

మద్రాస్ - ఎ 416.7 మీ

ఉదయం: 6—45 మంగళగానం, 7—05 వాద్య సంగీతం, 8—00 మధురగీతం, మ: 12—30 మాధ్యమిక పాఠశాలలకు, 1—30 గానమంజరి, 1—50 వాతావరణ సూచన, గీతమంజరి, సా: 5—30 శ్యామలా స్వామి: వీణ, 8—40 పద్మా సిమ్హనారాయణన్, 9—00 కదంబం, 9—30 జి. ఎస్. దండపాణి: వీణ, కుచీంద్రం కృష్ణన్: మృదంగం, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాస్ - బి 211.3 మీ

ఉదయం: 7—00 తె. వా., 7—15 వాద్యగోష్ఠి, మ: 12—00 కార్మికులకార్యక్రమం, 12—30 మద్రాస్ ఎ వశి, 1—00 కదంబం, 1—40 గీతమంజరి, 1—50 తె. వా., 2—00 మధురగీతం, సా: 5—30 పాశ్చాత్య సంగీతం, 6—50 కదంబం, 7—00 తె. వా., 7—15 శుద్ధానంద భారతికృతులు: పి. సి. రత్నప్ప, 8—00 శ్రోతలు కోరిన పాటలు, 8—30 పద్మా సిమ్హనారాయణన్, 9—30 అన్నపూర్ణ నాటిక, 10—35 ప్రసార సమాప్తి.

ఇండియాతో స్నేహంగావుండాలనే చైనా కోరుకున్నదట

పెకింగ్, ఫిబ్రవరి 15:— చైనా— ఇండియాల ప్రత్యక్షంగా సంప్రదింపులు జరపడానికి కొలంబో ప్రతిపాదనలు దోహదపడవని, భారతప్రభుత్వం నిర్మాణాత్మకమైన వైఖరిని అవలంబించాలని, ఇండియాతో చైనా స్నేహంగానే వుండాలని అభిలాషిస్తున్నదని, చైనా ప్రధాని చౌ ఎన్—లై పేర్కొన్నట్లు పెకింగ్ రేడియో ప్రకటించింది.

స్పెషల్ స్టేషన్‌లో రైల్వే పోలీసు చర్య

పెక్కుమందికి గాయాలు

మద్రాసు, ఫిబ్రవరి 15:— నిన్నరాత్రి సెంట్రల్ స్టేషన్‌లో ప్యాసింజర్లున్న ఒక రైల్వే పోలీసు పటాలం [illegible] చేత ఒక [illegible] పోలీసు గాయపడినారు.

తీవ్రంగా గాయపడిన ఆరుగురిని ఆస్పత్రిలో చేర్చారు. వీరిలో ఒకని పరిస్థితి ప్రమాదకరంగా వుంది. ఇంకొకవ్యక్తి ఆస్పత్రి బయట వుండి చికిత్స పొందుతున్నాడు.

ఆసియా దేశాల సమస్యలు

ప్రిన్స్ సిహనౌక్ సూచన

[illegible], ఫిబ్రవరి 15:— ఆసియా దేశాల [illegible] "సమస్యలను [illegible] ప్రిన్స్ సిహనౌక్ నిన్న [illegible] చైనా ప్రభుత్వనాయకులు [illegible] సందర్భంలో [illegible] ఆయన పై విధంగా అన్నారు.

విక్స్ వేపోరబ్ ఒక ఔషదం దీని మూలంగా...

రొంపనుంచి రాత్రికిరాత్రే విశ్రాంతి

విక్స్ వేపోరబ్ ముక్కు దిబ్బడను పోగొడుతుంది, గొంతుపిక నుంచి విశ్రాంతి నిస్తుంది, ఊపిరితిత్తులలో పోగైన కఫాన్ని దూరం చేస్తుంది.



రొంప మొదలు కాగానే, (అంటే, తుమ్ములురావడం, ముక్కు దిబ్బడ వేయడం, గొంతునొప్పు రావడంమొదలు కాగానే) విక్స్ వేపోరబ్‌తో చికిత్స మొదలు పెట్టండి. దాని చురుకైన ఔషధాలు ముక్కు, గొంతుకా, ఛాతిలలోని పీడను దూరం చేస్తాయి. దీనిమూలంగా రొంపనుంచి రాత్రికి రాత్రే విశ్రాంతి దొరుకుతుంది.

రొంపనుంచి పూర్తిగా విశ్రాంతి పొందేటందుకు విక్స్ వేపోరబ్‌ను రెండు విధాలగా ఉపయోగించ వచ్చు.

విక్స్ వేపోరబ్ రాసుకొనండి

విక్స్ వేపోరబ్‌ను, ముక్కు లోపలా, బయటా, గొంతుక మీదా, ఛాతి మీదా, వీపు అంతటా బాగుగ రాసుకొనండి. విక్స్ వేపోరబ్ యొక్క గుణకారి ఔషధాలు దిబ్బడేసిన ముక్కును తెరుస్తాయి, గొంతుపీడనుంచి విశ్రాంతి నిస్తాయి. అదే సమయంలో వెచ్చని ఔషధాల ఆవిరి చర్మం గుండా లోనికి ప్రవేశించి, రొమ్ములలో భారాన్ని తగ్గించి వేస్తుంది.

విక్స్ వేపోరబ్ యొక్క ఆవిరి పీల్చండి:

ఒక చెమ్చాడు విక్స్ వేపోరబ్‌ను కాగుతున్న గిన్నెడు నీటిలో కలపండి. అపుడు లేచే ఔషధాల ఆవిరిని ముక్కు ద్వారా కొన్ని నిమిషాలు గాఢంగా లోనికి పీల్చండి. దీనితో దిబ్బడేసిన ముక్కు తెరచుకొంటుంది. రొంప తగ్గిపోతుంది. మీరు రాత్రంతా విశ్రాంతిగా నిద్ర పోగలరు. ఉదయానికల్లా మీ రొంప తొలగిపోతుంది—మీరు ఆరోగ్యంగా, ఆనందంగా లేస్తారు. విక్స్ వేపోరబ్ యొక్క సీలపు సీసానుగాని పచ్చ డబ్బానుగాని సర్వదా ఇంట్లో వుంచుకొనండి.





పెద్ద సీలపు సీసా పచ్చ డబ్బా

విక్స్ వేపోరబ్

రొంప విషయంలో కుటుంబానికి అంతటికి లాభదాయకమైనది

NATIONAL 49262A

ఆంధ్రప్రభ కళా సాహిత్య విజ్ఞాన వేదిక



గాంధీపథం
ప్రభాకర్‌జీ డైరీ నుంచి

దాటిన సమయం

మామూలుగా ప్రార్థనను గాంధీజీయే ప్రారంభిస్తారు. ప్రార్థనకు కూర్చోగానే, "రెండు నిమిషాలు మౌనం" అంటారు. రెండు నిమిషాలైన తర్వాత, "ప్రార్థన" అని ప్రకటిస్తారు. వెంటనే ప్రార్థన ఆరంభ మవుతుంది.

ఒకనాటి ఉదయం ప్రార్థన సమయంలో గాంధీజీ, "రెండు నిమిషాలు మౌనం" అన్నారు. రెండు నిమిషాలయినా, "ప్రార్థన" అన లేదు. అందరూ ఒకరి ముఖాలు ఒకరు చూసు కుంటున్నారు. గాంధీజీ కదల లేదు, మెదలలేదు. ఏదో ధ్యానిస్తూ నిశ్చలంగా ఉన్నారు. బాహ్య ప్రపంచ స్పృహయే ఉన్నట్లు కనిపించలేదు.

ఆ రోజులలో ప్రార్థనను నిర్వహిస్తూ ఉండిన ప్రభాకర్‌జీ ప్రార్థన సమయంలో ఏకతార వాయిస్తుండేవారు. గాంధీజీ "ప్రార్థన" అని ప్రకటించగానే ఏకతార టంగున మ్రోగుతుంది. రెండు, మూడు, నాలుగు నిమిషాలైనా గాంధీజీ "ప్రార్థన" అనక పోవటం చేత, ఏకతార మ్రోగ లేదు. ప్రక్కనున్న ఆశ్రమ వాసులు ప్రభాకర్‌జీని మోచేతితో పొడుస్తూ, "చెప్పు, చెప్పు" అని వత్తిడి చేయసాగారు. విధి లేక ప్రభాకర్‌జీ బాపూజీ, సమయం దాటింది, బాపూజీ సమయం దాటింది" అని మెల్లగా రెండు సార్లు అన్నారు కాని, బాపూజీకి స్పృహరాలేదు.

మరికొంత సేపటికి బాపూజీ కొంచెం కదిలి "నాకు తెలుసును, నేను ప్రార్థన చేస్తున్నాను. సర్వజన హితమైన కార్య చింతన కూడా ప్రార్థన రూపమే పొందుతుంది. ఇక ప్రార్థన ఆరంభించండి" అన్నారు.

"ఇక ప్రార్థన ఆరంభించండి" అన్నమాట ఆశ్రమవాసుల చెవులలో గుడి గంట లాగా మ్రోగింది. ఏకతార పలికింది, ప్రార్థన ప్రారంభమైంది.

అతిథి

ఢిల్లీ సమీపంలోనున్న మురాదాబాద్‌నుండి, ఒక జమీందారు, ఆశ్రమంలో కొంతకాలం ఉండగోరి, గాంధీజీకి వ్రాశారు. వచ్చి వుండ వలసిందిగా గాంధీజీ ప్రత్యుత్తరం పంపారు. జమీందారు భార్యనూ, నౌకరునూ, పెంపుడు కుక్కనూ వెంట బెట్టుకొని ఆశ్రమానికి వచ్చారు.

జమీందారుకూ ఆయన పరివారానికీ అన్ని వసతులు ఏర్పాటు చేసే ప్రయత్నంలో కుక్క విషయంలో ఆశ్రమవాసులకు చిక్కు సమస్యఐంది. కుక్కను అక్కడ ఉంచడం ఆశ్రమనియమాలకు విరుద్ధం. పైగా దానికి మాంసం వాసన ఉంటేగాని ఆహారం రుచించదు. ఏమి చేయాలో ఆశ్రమవాసులకు తోచక గాంధీజీకి విన్న వించారు.

గాంధీజీ చిరునవ్వులొలకబోస్తూ ఇలా అన్నారు: "ఈ జమీందారు నా అతిథి. ఈ అతిథి కుక్కను విడిచి ఉండ లేరు! అంటే, ఈ కుక్క కూడా నా అతిథే నన్నమాట. అతిథులకు కావల సింది పెట్టకపోతే ఇక నా ఆతిథ్యం ఏమిటి? కాబట్టి, ఈ పనికై వేరే ఒక మనిషినిఉంచి, వర్ధా నుండి ఎముకలు తెప్పించి, వండించిపెట్టండి. కాని, వంటశాలలోనికి వెళ్లకుండా గొలుసు కట్టి దానిని జాగ్రత్తగా ఉంచండి."

అహింసా ధర్మాన్ని మించిన గృహస్థధర్మాన్ని అనుష్టించగల లోకగురుని ఆజ్ఞను ఆశ్రమ వాసులు శిరసావహించారు.

వాత్సల్యం

బీహారు నివాసి సయ్యద్ మొహమ్మద్ ఆ కాలములో కాంగ్రెసు కార్యవర్గ సభ్యులుగా ఉండే వారు. కొంతకాలంపాటాయన గాంధీజీ చికిత్స పొందుతూ ఆశ్రమంలో ఉన్నారు. సయ్యద్ మొహమ్మద్ మాంసం తింటారు కనుక మాంసం తెచ్చి, వండిపెట్టటానికి గాంధీజీ ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు కూడా.

ఆయన కుమారు [illegible] ఆయనతోనే ఉండేవారు. [illegible] బాలుడు [illegible] ధ్యాన్ని గురించి [illegible] ఉండేవారు. ప్రతి సారి చిన్న కొడుకుతో అభిప్రాయబేధం పొడసూపుతూ ఉండేది. చిన్న కొడుకు ఊరుకునే రకం కాదు. [illegible] ప్రశ్నలు వేసి తండ్రిని చికాకు పెడుతూవుండేవాడు, నిత్యం ఏదో ఒక వివాదం చేస్తూ మస్తీగా ఉన్న తండ్రికి మనశ్శాంతి లేకుండాచేయడం చిన్నవాడికి పరిపాటి యైపోయింది.

ఈ విషయమంతా గాంధీజీకి తెలిసి, ఒక నాడు చిన్నవాణ్ణి పిలిపించారు. పూర్ణవాత్సల్యంతో అతణ్ణి చూస్తూ ఇలా అన్నారు: "ఈ విషయాలు నాన్నగారితో చర్చించవద్దు, నాతో చర్చించు. నాకు మాత్రం తీరిక ఎక్కడుంది? నోటీస్ [illegible] నాతో [illegible] వా ప్రశ్నలన్నీ నాతోనే వాదన చెయ్యవచ్చు."

ఆ రోజు మొదలు సయ్యద్ మొహమ్మద్ చిన్న కుమారుడు గాంధీజీకి నోటీస్ చేస్తూ, వాదిస్తూ, వాదిస్తూ, నోటీస్ చేస్తున్నాడు.

ఇద్దరు వధువులు

ఒకనాటి ఉదయం గాంధీజీ, ఆదివాసులోని స్నానాల గదినుండి మధ్య గదిలోనికివచ్చారు. అక్కడ తూకం యంత్రం ఉంటుంది. రెండు మూడు రోజుల కొకసారి బరువు చూసుకోవడం గాంధీజీకి అలవాటు. ఆ రోజు బరువు చూసు కొన్నారు.

● [illegible] ప్రభాకర్‌జీ

(మిగతా 8 వ పేజీలో)

కర్ణాటక, ఔత్తరాహ బాణీలు రెంటిలో ప్రతిభావంతంగా పాడగలవోలేటి

సుమారు 12 ఏళ్ల క్రితం—1951 ప్రాంతంలో అంటే అప్పటికివిజయవాడరేడియో ప్రారంభించి మూడేళ్లయింది. అప్పుడు విజయవాడనుంచి సంగీతపాఠ కార్యక్రమాలలో ఆచార్య కంఠంగా ఒక చల్లని, సుతిమెత్తని గొంతు విని పించేది. "అగొంతువొద్ది కలలోను, రాగ సంగతుల తీరులోను అపురూపమైన పోలికేదో కనిపించి నా సన్నిహిత మిత్రులూ, బంధువులూ" "ఆ పాడేది నువ్వే అనుకున్నాంసుమా రజనీ" అనేవారు.

అది వోలేటి వెంకటేశ్వర్లుగారికంఠమని తెలుసుకున్ననాకు కుతూహలం హెచ్చయి, వినగావినగా నాకుకూడా సారూప్యమేదో కనబడి,ఆ గాయకుణ్ణి పరోక్షంగానే నాకెంతో సన్నిహితుణ్ణి చేసింది. రెండు మూడేళ్ల తర్వాత ఆయన మద్రాసులో ఒకటి రెండేళ్ళు ఉండవలసివచ్చింది. అప్పుడు మరింత సన్నిహితుడైన వోలేటి రెండు భిన్న సంగీత వాహినుల కూడలిగా ఉప్పొంగుతున్న స్నేహ సాగరుడుగా ప్రత్యక్షమయాడు. ఆటుతర్వాత కొన్నాళ్లకి ఆయన తిరిగి విజయవాడ చేరుకుని కర్ణాటక సంగీత శాఖ నిర్వహణ చేపట్టారు.

కళా శిల్పుల విషయంలో ప్రతిభ, ప్రజ్ఞ అని రెండు పదాలు సాధారణంగా వాడుతూంటాము. సామాన్యులసంభాషణలో రెండింటినీ ఒకేఅర్థంలో కలగలుపుగా వాడేస్తారు. కాని,'వ్యతీత విషయము లందు స్మృతి ఆగామి గోచర పరిజ్ఞానము, తత్కాలవిషయములందు బుద్ధి కలిగి ఉండే శక్తిని ప్రజ్ఞ అని, ఆటువంటి ప్రజ్ఞ నవనవోన్మేష శాలినియై

శ్రీ బాలాంత్రపు రజనీకాంతరావు

నిత్య నూతన కల్పనా మనోజ్ఞమైన శక్తిగా భాసిస్తే దానిని ప్రతిభ అంటారు. నిత్యలోక పరిశీలనా (సంగీత ప్రయోగ సంప్రదాయ పరిశీలనా) శాస్త్ర మార్గ పరాయణతా, నిత్యసాధనా వీటి ద్వారా అట్టి ప్రతిభ గాయకులకు అలవడుతుందని సంగీత శాస్త్రకారులు చెప్పారు. మన దేశంలో మనం సగర్వంగా చెప్పుకొన తగిన ప్రతిభాశాలులైన గాయక శిఖామణులు కొద్దిమంది లోను వోలేటి ఒకరు.

1928లో జన్మించిన శ్రీ వెంకటేశ్వర్లుకు వారి నాయనమ్మగారివల్లా, భక్త గాయకుడైన తండ్రిగారి శ్రద్ధ వల్లా లౌకిక విద్యాభ్యాసంతోపాటు సంగీత కృషికి కూడా అవకాశం లభించింది. వారి బాల్యగురువులలో అచ్యుత రామయ్యగారొకరూ, ఆతర్వాత అబ్దుల్ కరీంఖాన్ వంటి భారతీయ మహా విద్వాంసులకు సహచరుడుగా తిరిగిన విద్వద్వర్యుడు మునుగంటి వెంకటరావు పంతులు గారొకరూ వోలేటి సంగీతకృషికిఅనల్పమైన దోహదం చేశారు.

మద్రాసులో ఉన్నప్పుడు వోలేటికి శ్రీవారం వెంకటస్వామి నాయుడు సెమ్మన్‌గుడి, అరియక్కుడి, ముడికొండన్ వెంకట్రామయ్యర్,ముసిరి సుబ్రహ్మణ్యఅయ్యర్, రాజరత్నంపిళ్లె,పాపా వెంకట్రామయ్యర్, జయమ్మాళ్ బాల సరస్వతి,మొదలైన ప్రసిద్ధ దాక్షిణాత్య విద్వాంసులను, బడే గులాం అలీఖాన్, రోషనారాబేగం, నిస్సార్ హుసేన్‌ఖాన్, బిస్మిల్లాఖాన్, డాగర్ సోదరుల వంటి ప్రసిద్ధ ఉత్తరాది విద్వాంసులను ప్రత్యక్షంగా వినడమూ, వారితో ముఖాముఖి సంభాషణల ద్వారాను ఆయన మనోగవాక్షాలు బాగా విస్ఫారితములయినాయి. అప్పుడు విశాఖపట్టణములో ఉంటుండే ప్రసిద్ధాంధ్ర గాయకుడు శ్రీపాదపినాకపాణిగారు వోలేటికి సంగీత సంప్ర



దాయములోను, ప్రయోగములోను పూర్వాపర్యములను, అనుగాములను సవిమర్శముగా పరిశీలించి ఒక స్వతంత్ర పంథాను ఏర్పరచుకోడానికి ఎంతో గురుత్వ బాధ్యత వహించారు.

వోలేటి కర్ణాటక సంగీతం పాడుతుంటే శ్రుతి లీనతక్కీ, సంప్రదాయపుబిరుసు అతిక్రమించకుండానే ఆయనచేసే త్రివిక్రమ (త్రిస్థాయి) సంచారాల విన్యాసానికీ, క్రమముతప్పని త్రికాల సంచారాలలోని ఆకస్మిక చాతుర్యాలకూ మురిసి అద్భుతానందాలకు లోనౌతుంటారు శ్రోతలు. ఆయన హిందూస్థానీ రాగాలను ఆలపించి, భజనలను పాడుతుంటే ప్రసిద్ధ హిందూస్థానీ గాయకులే తన్మయులౌతూ వచ్చారు.

కర్ణాటకసంగీతం కాన్త శ్రుతిలీనంగా శక్తిగా ఎవరైనా గాయకుడు పాడుతూంటే, అదో చక్కగా హిందూస్థానీ కలిపాడురా కర్ణాటకంలో అని శ్రోత అనుకోవడమో, లేదా కొందరు కర్ణాటక గాయకులే శ్రోతల మన్నన పొందడంకోసం కర్ణాటకంలో రాగ భావం ఏమైనా, దాన్లో హిందూస్థానీ కలపడమూ అప్పు డప్పుడు చూస్తూంటాము. ఉత్తరాదినిగాని, దక్షిణాదినిగాని,జాతీయ సమైక్యత పేరు చెప్పికూడా సాంప్రదాయికమైన రాగ భావ స్వరూపాలు సంకరమయేరీతిగా బాణీలు కలగలుపు చెయ్యడం విద్వాంసులైన వారెవ్వరూ ఒప్పుకోరు.

కర్ణాటకాన్నీ, హిందూస్తానీని కూడా శ్రోతృరంజకంగా పాడగలిగిన వోలేటి అభిప్రాయం ఈ బాణీల సమైక్యత విషయం ఎలావుంటుందో అని కుతూహలం కలగడం జిజ్ఞాసువులకు సహజం. ఈ విషయమై వోలేటి ఒకప్పుడు వ్రాసిన వ్యాసంలోనుంచి ఆయన అభిప్రాయాలనుఇక్కడ ఉట్టంకిస్తాను.

"మన ఆశ్రద్ధ వల్ల దేశంలో వ్యాప్తి చెందుతున్న కొన్ని యితర సంప్రదాయాల ప్రభావానికి గురియై ఇప్పటికే మన మూలధనములైన యీ సంప్రదాయాలను (ఉత్తరాది, దక్షిణాది బాణీలను) సరియైన పద్ధతులలో పోషించలేక పోతున్నాము. అందువల్లనే యీ సంప్రదాయాలలో కొన్ని లోపాలు ఏర్పడ్డాయి. శ్రోతలలో చాలా మందికి వాటి ప్రత్యేకత బోధపడక, ఆ లోపాలను సవరించుకోవడం ఎలాగో తోచక, ఈ సంప్రదాయాలను రెంటినీ మేళవిస్తే ఎంత బాగుంటుందో అని కలలు కంటున్నారు. ఇలాంటి అభిప్రాయాలు కొందరు గాయకులకు కూడా లేకపోలేదు. వీటికి లొంగిపోయి, యీ సంప్రదాయాలను రెంటినీ ఉన్నత స్థితిలో ప్రదర్శించే శక్తి, జ్ఞానమూ సంపాదించక వాటిని సమ్మేళనం చేద్దామనే ఉద్దేశం అంతమంచిది కాదు. సవ్యమైన పద్ధతులలో వీటిని రెంటిని రెండు విశిష్టమైన శాస్త్రీయ బాణీలుగా దేశంలో అత్యున్నతస్థాయిలో ప్రచారంచెయ్యడమే ఉత్తమ మవుమైనది".

ఉత్తరాది బాణీలో ఏవోకొన్ని మంచి లక్ష

(మిగతా 8 వ పేజీలో)

దేశరక్షణ విధి

శ్రీ విశ్వకర్మ వంశావతంసులుగ; నా
నిర్మవించి రచించు విజ్ఞులార!
రూపహీనులకేని రూపసంపదఁగూర్చి
రాణించు ప్రజ్ఞాధురీణులార!
తలదాచుకొన ధనాఢ్యులకుఁ బేదలకు నా
శ్రయముఁ గల్పించు దీక్షాలులార!
లోహ మెట్టిదియైన మోహనాకృతి సర్వ
వస్తుజాతి సృజించు భవ్యులార!
దక్షులగు మీకు; నిల నసాధ్యమ్ము కలదె?
మంత్రి దేశాయి స్వర్ణ మర్మమ్ము నెఱిఁగి
దేశరక్షణవిధిఁ బ్రవర్తింపఁదగదె?
విశితమతులార! స్వాతంత్ర్యనిరతులార!

—విద్వాన్ గున్నేపల్లి అక్షయలింగకవి

"ఉపమా కాళిదాసస్య"

శ్రీ అక్కిరాజు వేంకటేశ్వరశర్మ

"ఉపమా కాళిదాసస్య
భారవే రర్థగౌరవం
దండినః పదలాలిత్యం
మాఘే సన్తి త్రయోగుణాః."

అను ప్రసిద్ధ శ్లోకము సంస్కృత వాఙ్మయములో చక్కని యుపమాలంకారములను సమయోచితముగా ప్రయోగించుటలో కాళిదాస మహాకవికి సాటిరాగల కవి లేడని చెప్పుచున్నది. మాఘునియందు కాళిదాసుయొక్క ఉపమా సౌందర్యము, భారవియొక్క అర్థగౌరవము, దండియొక్క పదలాలిత్యము కలవని పై శ్లోకము తెలుపుచున్నను తత్త్వాయులు కొంత వరకు కలవనియే కాని, సంపూర్ణముగా కలవను భావము గ్రాహ్యముకాదు. వాల్మీకి మహర్షిని విడిచిపుచ్చిన కాళిదాసమహాకవికి కావ్యప్రపంచమున సాటిరాగల కవి మరియొకడు లేడనుట అతిశయోక్తి కాదు. కాళిదాసుమహాకవియొక్క నిరుపమానమగు ఉపమాశోభను కనికని తనిసి యుప్పొంగిన మనస్సులోని భావములకు అక్షర రూపకల్పనా ప్రయత్నమే ఈ వ్యాసము.

కావ్యశోభాకరములగు అలంకారములలో శబ్దాలంకారములకంటె అర్థాలంకారములకు ప్రాధాన్యము శాస్త్రణీకసమ్మతము. అందు ఉపమాలంకారమునకు అర్థాలంకారము లన్నింటిలోను ప్రాధాన్యము కలదు. మహాపండితులగు అప్పయ్యదీక్షితులవారు తమ చిత్రమీమాంస యను లక్షణగ్రంథమందు ఉపమాలంకార ప్రాధాన్యము నిట్లు వర్ణించిరి:

"ఉపమైకా శైలూషీ
సంప్రాప్తా చిత్రభూమికా భేదాన్
రంజయతి కావ్యరంగే
నృత్యన్తీ తద్విదాం చేతః."

ఉపమలనుపటి చిత్రవిచిత్ర వేషములధరించుచు భిన్న భిన్న రూపములతో భాసించుచు, కావ్య రంగమున నృత్య మొనర్చుచు కావ్యరసజ్ఞులగు సహృదయుల హృదయముల కానందము చేకూర్చుచున్నది అని పై శ్లోకముయొక్క భావము.

అప్పయ్య దీక్షితులవా రుదాహరణపూర్వకముగా ఉపమ బహువిధాలంకారరూపములను కొలదిమార్పులతో పొందగలదని యీ విధముగా నిరూపించిరి:

ముఖము చంద్రునివలె మనోజ్ఞము అన్నచో ఉపమ. చంద్రునివలె ముఖము, ముఖమువలె చంద్రుడు అన్నచో ఉపమేయోపమ. ముఖమువలె చంద్రుడు అన్న ప్రతీపము. చంద్రుని జూచి ముఖమును స్మరించుచున్నాను—ఇది స్మరణము. ముఖమే చంద్రుడు—ఇది రూపకము. ముఖచంద్రునిచే తాపము శమించుచున్నది—ఇది పరిణామము. ఇది ముఖమా, చంద్రుడా?—ఇది సందేహము. చంద్రు డనుకొని చకోరములు నీముఖమువెంట బడుచున్నవి—ఇది భ్రాంతిమంతము. చంద్రు డని చకోరములు,కమల మని సంచరీకములు నీమోగమును జూచి యానందించుచున్నవి—ఇది ఉల్లేఖము. అది ముఖము కాదు, చంద్రబింబమే—ఇది అపహ్నవము. నిక్కముగా చంద్రుడు—అనగా ఉత్ప్రేక్ష. చంద్రబింబమే యిది—అతిశయోక్తి. ముఖముచే చంద్రకమలములు విజితములైనవి—ఇది తుల్యయోగిత. రాత్రియందు చంద్రుడును నీ మొగమును విలసిల్లుచున్నవి—ఇది దీపకము. నీ యాననమును జూచి నేను రంజిల్లుచున్నాను, చంద్రుని జూచి చకోరము రంజిల్లుచున్నది—ఇది ప్రతివస్తూపమ. ఆకాశమున చంద్రుడు, భూమియందు నీమొగము—ఇది దృష్టాంతము. ముఖము చంద్రశ్రీని ధరించుచున్నది—ఇది నిదర్శన. నిష్కళంకమగు ముఖము చంద్రుని అతిశయించుచున్నది—ఇది వ్యతిరేకము. నీ ముఖముతోపాటు చంద్రుడు ప్రకాశించుచున్నాడు—ఇది సహోక్తి. నేత్రాంకరుచిరమస్మితజ్యోత్స్నాశోభితము ముఖము—ఇది సమాసోక్తి. ముఖమునందు చంద్రుడు నిష్ప్రభుడు—ఇది అప్రస్తుతప్రశంస.

ఈ యలంకారములన్నియు సాదృశ్యమూలకములే కనుక వీనికి ఉపమాలంకారము ప్రథమము. ప్రధానమునైనది. దీక్షితులవారు ఈ సందర్భమునవే ఉపమాలంకార ప్రాధాన్యమును ట్లుగ్గడించిరి:

"తదిదం చిత్రం విశ్వం
బ్రహ్మజ్ఞానా దివోపమాజ్ఞానాత్
జ్ఞాతం భవ తీత్యాదౌ
నిరూప్యతే నిఖిలభేదసహితా సా"

బ్రహ్మజ్ఞానము లభించినచో సర్వజ్ఞానము లభించునట్లే కనుక అదేవిధముగా ఉప

మాజ్ఞానమువలన సర్వాలంకారములు విదితప్రాయములే యగునని ఆదియందు నిఖిలభేదసహితముగ ఉపమను నిరూపించుచున్నానని దీక్షితులవారు వచించిరి. అపరిచితమున్నవు యొక్క రూప గుణ క్రియాదులను తెలుపుటకై పరిచితవస్తువును దానితో తుల్య మగుదానిని చెప్పి ఆరెంటికిగల పోలికను తెలుపుట లోకులకు పరిపాటి. కావ్యభాషలో నదియే ఉపమాలంకారము. తార్కికులు ఉపమానము నొక ప్రమాణముగాకూడ స్వీకరించిరి. రమణీయత, చమత్కారములేనిచో నది అలంకారము కాజాలదు. గో సదృశము గవయము. కుక్కవలె నక్క అన్నచో నది కేవలము ఉపమ కావచ్చును గాని ఉపమాలంకారము కాజాలదు.

ఇది యొక అలంకారమని, దీని లక్షణ మిది యని తెలియకయే పెక్కు అలంకారములను తమ సంభాషణలలో నిత్యము ప్రయోగించుచుందురు. వెన్నవంటి మనస్సు, రత్నమువంటి పిల్లవాడు, వింధ్యుకుండవంటి మనుష్యుడు, పాలవంటి కులము—ఇట్టి వెన్నో ఉపమలు వాడుకలో దొరకుచుండును. కనుక లోకమునందు కావ్యలోకమునందు ఉపమకు ప్రాచుర్యము, ప్రాధాన్యము కలదని చెప్పుట కింత చెప్పవలసివచ్చినది.

హీనోపమ, న్యూనోపమ, అధికోపమ, భిన్నలింగవచనోపమలు ఇత్యాదులు దోషములని యాలంకారికు లనిరి. కనుక ముఖ్యముగా కవులు వా రిట్టివి తమకావ్యములందు లేకుండ చూచుకొనవలసిన యావశ్యకత యున్నది.

ఉపమాలంకారమునకు సమగ్రలక్షణ మిది యని చెప్ప ప్రయత్నించిన యాలంకారికులే యొకరు చెప్పిన లక్షణముతో మరియొక రేకీభవింపక వివాదపడినపుడు ఇదియే సమగ్ర లక్షణ మని చెప్పుట సాహసము. కనుక ఉపమాలంకార సౌందర్య పరామర్శ చేయబోవు ముందు దాని స్వరూపపరిజ్ఞానము స్థూలముగానైన చెప్పవలయును.

"ఉపమాన మగుటకు ఉపమేయ మగుటకు అర్హత గల అర్థద్వయమునకు హృద్యమగు సాధర్మ్యము వర్ణితమైనచో నది ఉపమాలంకారము" ఈ లక్షణము దీక్షితుల చిత్రమీమాంసలోనిది. ఉపమాస్వరూపపరిజ్ఞానమున కింతమాత్రము చెప్పిన చాలును గనుక శాస్త్రీయచర్చల జోలికిపోక యిక కాళిదాస మహాకవి కమనీయములగు ఉపమానముల శిల్పసౌందర్యమును దర్శింతము.

కాళిదాస మహాకవి రఘువంశకావ్యములోని సుందరములగు నుపమలను కొన్నింటిని గమనింపుడు. ఇదిగో ఇది వసిష్ఠమహర్షి హోమధేనువు నందిని. సాయంకాలమున వనమునుండి యాశ్రమమునకు తిరిగి వచ్చుచున్నది.

"లలాటోదయ మాభుగ్నం
పల్లవస్నిగ్ధపాటలా
బిభ్రతీ శ్వేతరోమాంకం
సంధ్యేవ శశినం నవమ్."

చిగురాకువలె నునుపై యెఱుపురంగు గల యా ధేనువునుదుట కొంచెము వంగిగ తెల్లని వెండ్రుకలుగల మచ్చను దాల్చి నెన్నుదుట నెలవంకను దాల్చిన సంధ్యాదేవివలె దనరారు చున్నది.

సంజవలె సొంపుగుల్కు యింటికి వచ్చుచున్న యీ కపిలగోవును సంజవేళనే యుపమానముగా చెప్పుట సమయోచితమై శోభ హేతు వగుచున్నది. సంజనుదుట నర్ధచంద్రు డుండగా ధేనువునుదుట అర్ధచంద్రాకారము గల తెల్లనిమచ్చ యున్నది. ఆ ధేనువు కాంతి సంధ్యాకాంతితో సమముగా నున్నది. సంధ్యా కాంతి అస్తాభిముఖముగా జనుచుండగ ధేనువు గృహాభిముఖముగా జనుచున్నది. సంధ్య వేళనేనే ధేనువును సాయంసవనాదులకు హోమాదులకు ప్రయోజనవంతమైనది. అనుకూలించునది. ఇట్లాకృతిలోనే కాక గుణ క్రియాముందుకూడ సామ్యము అవగతమగుచున్నందున నిది సుందరమగు ఉపమాన మనుటకు సందేహ మేమున్నది?

కాంతాసమ్మితముగా ధర్మమును, నీతిని వ్యంగ్యభంగిని బోధింపవలసిన కవి యుప్పటవుట ధర్మ నీతి శాస్త్ర విశేషములను కూడా సుపమానరూపమున పాఠకుల హృదయములలో రమ్యముగా ప్రవేశపెట్టుచుండును. ఈ యుదాహరణములను పరికింపుడు:

దిలీపునితో వసిష్ఠుని వచన మిది: "రాజా! [illegible]

(మిగతా 8 వ పేజీలో)

"పెద్దమామయ్య" సోమశేఖరశర్మగారు

'పెద్ద మామయ్య' లేరంటే నమ్మలేకుండా ఉన్నాను. ఆయనను నేనంటే అవధులు మించిన ఆపేక్ష. నా తొమ్మిదవ ఏట ఆయనవద్దకు వెళ్ళి చదువు ప్రారంభించడం జరిగింది. అప్పు డాయన ఎగ్మోరులో ఉండేవారు. క్రిష్టియన్ కాలేజ్ స్కూలులో స్కూల్‌ఫైనల్ వరకు ఆయన వద్దనే ఉండి చదివాను. చదువుకొనే రోజుల్లో ఆయన నన్నేమీ అనేవారు కాదు. "నాకిలే అనుభవమీద తెలిసిరావాలి. చెబితే తెలుసుకోడం కంటె, అనుభవంమీద వచ్చే జ్ఞానం చిరకాలం ఉంటుందనేవారు. ఒకసారి బాగా కోపం వచ్చి కొట్టారు. అయినా నేను ఏడవలేదు. ఆ తరువాత అంతకొట్టేసని ఆయనకే పశ్చాత్తాపం కలిగి నస్వెంతో గారాబుచేశారు. తినడానికి మిఠాయి, కొనుక్కోడానికి డబ్బులు ఎన్నో యిచ్చారు. ఇంట కడిపెట్టి ఏదో పూలు వెదుతూంటేకూడా [illegible] చెబుతుండేవారు. డబ్బులు తీస్తున్నగు కూడా ఏదుపు

రచన: 'ధనుస్సు'

రాలేదు కాని, మామయ్య చూపించిన ఆపేక్షకు అప్పుడు నాకు ఏడుపొచ్చింది. శర్మగారితమ్ముడు, చెల్లెళ్ళు, కుమారుడు, మేనకోడళ్ళు, మేనల్లుళ్ళు అందరూ వారివద్ద ఉండి చదువుకున్నవారే. ఆయన వద్ద ఉండి చదువుకోవడం అంటే ఒక ప్రాచీనవిద్యాపీఠంలో ఉండి విద్య నభ్యసించడమే. వారివద్ద నేర్చుకోవేవి చాలా ఉన్నాయి. ముఖ్యంగా మన సంప్రదాయం, కుటుంబ మర్యాదలు, వినయం, సహనం, ఆత్మబలం, ధైర్యం—వారి సాహచర్యంలో మేము నేర్చుకొన్నవి.

• • •

మా మామయ్యగారిల్లు ఒక సరస్వతీనిలయం. ఎప్పుడూ ఎవరో కవులు, శిల్పులు, గాయకులు, [illegible] నాకు [illegible] వారు. రావ్యగానందేని వెన్నుపొందడానికి వచ్చేవారు. ఆయనలోని సరసత్వం, సర్వతో ముఖ ప్రజ్ఞ అందరూ గుర్తించినవే. ఆయన [illegible] నా [illegible] ఈ రోజుకీ ఆయనను సదా స్మరిస్తున్నాను. [illegible] ఉదరపోషణకు [illegible] వదలివేసి [illegible]. మనిషికి కావలసిన ఉదర్యాలు [illegible], మర్యాద, వ్యయంశక్తిపై ఆచంచల విశ్వాసం, అని నేర్చారాయన. మామయ్య [illegible]

• • •

[illegible]

ఇల్లు ఎలా గడిచేదో, డబ్బు ఎక్కడినుంచి వచ్చేదో తెలియదు. ఆగస్టు 15, జనవరి 26, సంక్రాంతి, దీపావళి, ప్రతిపర్వదినమనాడు మామయ్యగారింట్లో అతిథు లేవరో ఒకరు పంక్తి భోజనానికి లేవవలసిందే. సమష్టి కుటుంబ వ్యవస్థ మీద ఆయనకి ఎంతో నమ్మకం. అందరూ కలిసి [illegible] కుటుంబంలో అనాదినుంచి వచ్చిన సంస్కృతి నిలబెట్టాలని, ఇంటి గౌరవమర్యాదలు కాపాడాలని ఆయన చెప్పేవారు. వారిద్దరి ప్రేమామృతంలో మునుగుతూ తేలుతూ ముద్దుగా వారిపర్యవేక్షణలో ఆ చదువుకునే రోజులు దొర్లిపోయాయి. అతీతమైన అప్యాయత చూపించే మామయ్య ఇక లేరంటే గుండె బ్రద్దలౌతోంది.

• • •

మామయ్య రచనానైపుణి విశిష్టమైనది. విమర్శకదృష్టి సరళమైనది. గద్య సంపుటాన విపులీకరించడంలో ఆయనకు ఆయనే సాటి [illegible] ఆయన భోజనం, నిద్ర మర్చిపోయేవారు. అంతటి ఏకాగ్రత వారిది. ఆయన అభ్యాసశక్తి అపారమైనది, శివవాల్య

రాజుల వంశావళి, అత్యంత ప్రాచీనవిషయాలు ఆయనకు కరతలామలకాలు. విద్యకి తగ్గ వినయము, వివయానికితగ్గ శాంతం ఆయనలో మూర్తీభవించిన సద్గుణాలు. సమగ్రమైన వస్తుపరిశీలనచేస్తేనేకాని ఒక నిర్ణయానికి వచ్చేవారు కాదు. సత్యానికి కట్టుబడి ఉండేవారు. నారికి సత్యాన్వేషణని తోస్తే ఎంతటివా రొచ్చి వారి వంశావళి,చరిత్రలు వ్రాయమన్నా ఏరచన చేపట్టేవారు కాదు. యీ ఔద్ధత్య దేశంలోనూ, చరిత్ర పరిశోధనలో ప్రముఖశాస్త్రజ్ఞులందరూ శర్మగారిని గుర్తించినవారే.

ఆయన రేడియో నాటికలు శిల్పఖండాలు ఎట్లా వ్రాయడమూ, ఎంత బాగా విపులీకరించడమూ, అవే ఆలోచిస్తూండేవారు. రేపు ప్రోగ్రాం మనగా కూడా కథనుగురించి ఆలోచించే. స్క్రిప్టు అప్పటికీ తయారు అయేది కాదు. ఆఖరికి నాటకరోజునాడు ఒక 4 గంటలముందు, స్క్రిప్టు పూర్తిచేసుకొని హడావిడిగా రేడియో స్టేషనుకు వెళ్ళి స్క్రిప్టు అందజేస్తూ ఉండే వారు. ఎప్పుడు ఏ రాత్రి వ్రాసేవారో మరి.

(మిగతా 8 వ పేజీలో)



దొంగ బెబ్బులులు!

పల్లవి
మంచుకొండల వెనుక
పొంచున్న బెబ్బులులు
మనిషి రక్తం మరిగినాయి.
యెప్పుడో.
మళ్ళీ మనపై దుముకుతాయి;

అనుపల్లవి
రండోయి తంపరా రారండోయ్,
వెచ్చ
రాండో ల్నగారాలు వేయుండోయ్.

పులు లన్న పులుల అవి?
బొబ్బపెట్టని పులులు;
మేకతోలూ దొంగపులులు,
మెల్లగా
'మేమేమే' లన నమ్మి జనులు:
ఎరవన్నే వింత పులులు,
ఆదనెంచి,
ఎల్లరకు పెంచినవి దిగులు.

వేలాది పిరుల్ని
కూలేసి పోయాయి:
గౌరమ్మ పెల్లలోగిట్లో రక్తాల
వారలే పులిమి నా యొట్లో;
కర్రో కత్తో పట్టి లేరా, గౌరమ్మ
కంటతడి పెట్టింది వేరా!

ఏనాటి హిమవంతు
డెంత చల్లని తండ్రి!
దిక్కులేనీ దేవతలను తలపైని
ఎక్కించి నిలిపె కొంపలను
హిమవంతు కొంపనే మొనరు
పెట్టినవి
ఇంక మన కొంపలవు కొసరు,

వెండి బంగారాల
కొండలున్నవి మనకు
కైలాస మందరా లయ్యో!
బెబ్బులులు
కాజేసి కాపుంటె రయ్యో!
పులిదోరి కత్తి విడులంట,
బంగారు
పొన్నులంటిను దందెనుంట!

మాయగా, పోలుగా
మార్కొన్న రుద్రుణ్ణి
నరుడు ఓడించేసినాడు,
పాశుపత-
నామకాస్త్రం లాగినాడు;
కండబలమున దొంగపులులు
మనవారి
కండతిని మను కెన్ని సెలవు?

మేకలల్లే మెలగి,
మెకము లూపిరి దీసి,
అపులల్లే అరుచునేడు. బుద్ధిగల
అలకాపతే నమ్మబోడు;
వెరితల్లి చెలిమిమున్నూ, పెద్దపులి
పేరంటమూ సీవె చెప్పు.

పాల నిచ్చిన తల్లి
పాపమని వా పోవ
జాలియా క్రూర జాతులకు?
కాల్దువ్వి
జడిపించు దానినే, కడకు.
కోటయ్య రూసింది లోకం
నిగ్గేమి?
లోకు 'హావే నక్కా' శోకం!

—'అనంతం'

పాపికొండలు

[గత ఆదివారం సంచిక తరువాయి]

"ఎప్పితుడు మోహన్‌రావు అన్నాడు. అమెరికాలో ఇంజనీరింగ్ కాలేజీలో ప్రొఫెసర్‌గా చేసి వచ్చిన వారికి దేశాభ్యుదయానికి తోడ్పడాలని మాతృదేశానికి సేవచేయాలన్న సంకల్పంతో తిరిగి వచ్చారు. తండ్రిగారి పోయినా దేశభక్తి ఈ మిత్రునికి వారసత్వంగా సంక్రమించింది. దానికే పేరటిష్టా సందేశానికి వచ్చారు. ఆ విజ్ఞానాన్ని సైన్సులు వినియోగించి దేశీయుయంత్రపరిశ్రమలు ఎల్లవిధాలా అభివృద్ధి కావిస్తాడని, వారిని సాంకేతిక నిపుణులను తయారు చేస్తాడని నా విశ్వాసం. అతని ప్రయత్నాలు ఎల్లవిధాలా సఫలీకృతం అవుతాయని ఆశ, ఆకాంక్ష కూడా.

"ఇప్పుడు మిత్రుడు మోహన్‌రావు అమెరికాలో తన అనుభవాలనూ, తాను ఇంజనీరింగు కాలేజీలో కనిపెట్టిన కొత్త విషయాలనూ వివరిస్తాడు" అధ్యక్షుడు ఉపన్యాసం ముగించారు.

మోహన్‌రావు లేచి గొంతు సవరించుకొని ప్రారంభించాడు:— "అధ్యక్షా, మహాశయులారా! వలుగురిలో నిలిచి మాట్లాడటం నాకు అలవాటు లేదు. అందులోను ఆరేళ్ళనుంచి ఈ దేశంలో లేను కాబట్టి తెలుగులో మాట్లాడే అలవాటు పూర్తిగా పోయింది. అందువల్ల తప్పులు, తడబాట్లు, తికమకలు, రావటం సహజమే. వాటిని క్షమించాలి.

"ఈనాడు ఇలా నన్ను సన్మానించిన ఈ కార్యకర్తలకు నా కృతజ్ఞతాపూర్వక నమస్కారాలు.

"అధ్యక్షులవారు చాలచాల విశేషాలు చెప్పారు. నాకు రాజకీయాలు బొత్తిగా తెలియవు. కాబట్టి ఆ విషయాలు నేను ప్రస్తావించను. అమెరికాలోని నా అనుభవాలను, నేను కనిపెట్టిన క్రొత్త విషయాలను విశదీకరించవలసిందని ఆదేశించారు. ఆ ఆదేశం అనుల్లంఘనీయం.

"విదేశాలకు వెళ్ళేవారు ఏదో ప్రత్యేక లక్ష్యం పెట్టుకొని వెళ్తుంటారు. అలాగే నేను ఒక లక్ష్యం పెట్టుకొని వెళ్ళాను. మెకానికల్ ఇంజనీరింగు అంటే ఎంతో అభిమానం. ఆ శాఖలో ఆధునిక శాస్త్రజ్ఞులు కనిపెట్టిన విశేషాలు నేర్చుకొందామని వెళ్ళాను. దానికోసమే కృషిచేశాను. అంతకుతప్ప మరొక విశ్వం నాకు తెలియదు. ఇక ఆ శాస్త్రానికి సంబంధించిన విషయాలు చెప్పాలంటే పెత్తు, మాథమేటిక్సు, కెమిస్ట్రీ ముఖ్యమైన శాస్త్రాలలో వినేవారికి ఒక కొంత పరిచయం ఉండాలి. అలాంటి పరిచయం ఇక్కడ ఎందరి కున్నది? ఎంతమందికిఉన్నది? అలాంటి వారు లేరు కాబట్టి నా అనుభవం వివరించటం వల్ల ప్రయోజనంలేదు. అధ్యక్షులవారు మన్నింపాలి. ఇక తరువాతి విషయం ఉపక్రమించేముందు ఒక విషయం చెప్పాలని ఉంది. ఇలా చెప్పటం సాహసమే. అయినా ఒకసారి ఆలోచిస్తే ధైర్యం పొందుతుంది అంటున్నారు.

"ఈనాడు సాంకేతిక విద్యకు ప్రాముఖ్యం ఎంతైన ఉన్నదని అధ్యక్షులవారు అంగీకరించారు. అంటే సాంకేతికవిద్యకూ సామాజిక జీవనానికీ సంబంధం ఉన్న దన్నమాట. సమాజిక జీవనం ఎలా ఉన్నదో పర్యాలోచించి, అది ఎలా ఉండాలో నిర్ణయించి దానిని సాధించటానికి మార్గాలు చూపేది రాజకీయశాస్త్రమనుకొంటాను. అంతేనంటారా? (అధ్యక్షుడు అవునన్నాడు.) అప్పుడలో సాంకేతిక విద్యకు అంటే సైన్సుకి రాజకీయశాస్త్రానికీ సంబంధం ఉండితీరాలి. ఇదే నిజమైతే రెండింటి అంటే ఏమిటో తెలియనివారు యథార్థ రాజకీయ శాస్త్రజ్ఞులు కావటానికికాని, సామాజికవ్యవస్థ విశ్లేషించటానికి కాని యోగ్యులవుతారా? ఇది ప్రశ్నార్థకమే.

"నేను కనిపెట్టిన వాటినిగురించి చెప్పాలన్నా ఇందాక చెప్పిన బాధలే వస్తాయి. అందువల్ల నేను పాటించిన సూత్రాన్ని చెప్పలేకపోతున్నాను. కాకపోతే ఒక చిన్న యంత్రాన్ని చూపిస్తాను. అది ఎలా పనిచేస్తుంది? ఏమిస్తుంది? ఎలా ఉపయోగపడుతుంది? అన్న సంగతులు మాత్రం చెప్తాను. ఇదే ఒక ఫాన్. విద్యుచ్ఛక్తి లేకుండా తిరిగే ఫాను. ఈ పీటలో తప్పిస్తేనా ఫాన్ తిరుగుతున్నది. దీనికి ఎలక్ట్రిసిటీ వాడను అనే ఉన్నారు. ఈ ప్రశ్నకు సమాధానం చెప్పగలరా? ఏం సందేహం? మీరు కనిపెట్టిన దానిలో ఏముంది? వివరిస్తూ, నేను ఇక్కడకు ఈనాడు వచ్చిన సందర్భంలో మీరందరు చూసి ఆనందించాలని ఉంది. (తలుపు తీసేసరికి చప్పట్లు) ప్రమాదం ఏమీ లేదు. ఈ ఫానులో ఉన్నది విద్యుచ్ఛక్తిగాని కన్వెన్షన్ ఉన్నదేమో చూడండి."

అధ్యక్షుడు: "కన్వెన్షన్ ఏమీ కనిపించటం లేదు."

"ఫాన్‌లోలోనేగాని, ఎక్కడైనా బ్యాటరీలు కాని, వైర్లుకాని ఉన్నాయేమో అని చూడండి."

అధ్యక్షుడు: "లేవు".

"అలాగే ఏమైనా పెట్రోల్ ట్యాంక్ కాని, ఆయిల్ ట్యాంక్ కాని ఉన్నదేమో పరిశీలించి చెప్పండి."

అధ్యక్షుడు: "లేవు".

"అయితే ఒక నిమిషంలో ఆ ఎలక్ట్రిక్ ఫాన్ పనిచేస్తుంది. ఆ ఎలక్ట్రిక్ ఫాన్‌కి విద్యుచ్ఛక్తి కావాలి. దీనికి ఆ విద్యుచ్ఛక్తి అవసరం లేదు. కిరోసిన్ అయినా పెట్టనవసరం లేదు. ఇది ఎంతకాలం పనిచేస్తుందని అనుకుంటున్నారు?"

అధ్యక్షుడు: "ఎంతకాలం పనిచేస్తుంటుంది?"

"ఎంతకాలమైనా పనిచేయవచ్చును. కాని మీరు చూస్తున్న ఈ యంత్రం పదేళ్ళు గట్టిగా పనిచేస్తుంది."

అధ్యక్షుడు: "ఆ తరువాత?"

"పెళ్ళి బాగుచేయాలి. అంతే. దీనికోసం మాధవ్, కార్యదర్శి హైస్కూలు హెడ్‌మాస్టరు గారైన శ్రీ మాధవరావుగారు వచ్చి మీటనొక్కి దీనిని పనిచేయిస్తారు." మోహనరావు వేదికమీద తన కుర్చీలో కూర్చున్నాడు.

అధ్యక్షుడు లేచి అన్నాడు: "మాధవరావు గారు ఈ వేదికమీదకు వచ్చి వారి అభిప్రాయం చెప్పి స్విచ్చి నొక్కి ఈ ఫానును ఆపించవలసిందని కోరుతున్నాను."

మాధవరావు వెంటనే వేదికపైకి పోయి "అధ్యక్షా, మహాశయులారా! నమస్కారాలు. మీట నొక్కి మీకు ఉపకారం చేయాలన్న కాంక్ష ఉన్నది. ఈ సభకు వచ్చిన ప్రముఖులు నను క్షమించాలి" అని వేదిక దిగి నిలబడ్డారు. ఒక ప్రక్కనుంచి గురుమూర్తి, మరొక ప్రక్కనుంచి శారద, వేరొకప్రక్కనుంచి ధర్మారావు వెళ్ళి ఆయనను వరండాలో ఆపారు.

ఇంతలో సభలో కలకలం బయలుదేరింది.

"మాధవరావుగారు ఎందుకు నిరాకరిస్తున్నారు?"

"అంతగౌరవంఇస్తుంటే దక్కించుకోలేమా?"

"దేశం కోసం కొడుకు పదవి నిలబెట్టటానికైనా అవకాశం పోయిందా?"

"అసలు పనిచేయదేమో? వలుగురిలో లేని పోని అపకీర్తి దేనికని మానుకొన్నాడు".

"తండ్రీకొడుకులమధ్య ఏవో తగాదాలు ఉండిఉంటాయి. అందకనే ఆయన నిరాకరిస్తున్నాడు."

"ఈ ఏర్పాట్లన్నీ లోపలే చేసుకొని ఉండవలసింది. ఇప్పుడేమిటి ఈ భాగవతం."

"మాధవరావుగారు అంత తెలివితక్కువవాడు కాదు. ఏదో కిటుకు ఉన్నది."

శ్రీ జి. వి. కృష్ణరావు

"ఏమో అర్థం అని కాసి వెళ్ళి ఉండరు" అని అంటున్నారు.

గురుమూర్తి, మాధవరావు ప్రతిపాదించారు: "మాస్టారూ, మీరు పెద్దలు. కాని, అప్పటికి ఉత్తరుడున్నారు. భయం దేనికి? జరిగిపోయేదేదో జరుగుతుంది. ఇప్పుడు కుర్రవాణ్ణి విమర్శించడం ఎందుకు? ఇవి తేలిగ్గా విన్నామా?"

"అవకాశం ఉండగా మాస్టారూ పనిలో భగవంతునిమీద భారం వెయ్యటం మూర్ఖత్వం. మానవ్యత్యం నా నిర్ణయం మార్పుకోవటం కాదు. తెలిసి తెలిసి లోకానికి నష్టం కల్పించలేను. తల్లిని ఎంతో ఆశ చేసి, తిట్టని మనం చేయలేము. మాస్టారూ! ప్రతిఫలం ఒక తండ్రికే తెలుసు—ఒక తల్లికే తెలుసు."

"నాన్నగారూ! నాన్నగారూ! మీరు మానివా పుత్రవియోగం తప్పదు. ఎటువంటివారైనా అర్థం తొలగిపోయినవారు అర్థమై ఎందుకు విప్పుతారు? సభ్యులకు ఆశాభంగం కలిగింది మీరు ఎందుకు నిందపాలు కావాలి? ఇప్పుడునుంచి వారికోసం త్యాగంచేసిన మీరు ఇదొక లెక్క గాదు. లోపలికి వెళదాము రండి. శారద తండ్రిని పుచ్చుకొన్నది."

"నిజంగా నేనిప్పుడు గుర్తించాను. మీరు మానివుడు చెప్పేదే నాకు లోకం!

"ఆటంకాలెన్నివచ్చినా కనిపెట్టినవాడే మానవుడు బాధపడలేదు. నాశనం పొందలేదు. దీనివల్ల అంతకన్నా వైపరీత్యం జరుగుతుం దంటారా?" ధర్మారావు సర్దిచెప్పటానికి యత్నించాడు.

"వినయమువల్ల నష్టం లేదు. అమృతంవలె దొరికే విషమే విద్యుచ్ఛక్తి పెరుగుతుంది. అయినా నేను సర్వజ్ఞుణ్ణి కాను. ఆ బాధ్యత నానెత్తిన లేదు. మీ అందరికీ నేను ఎందుకు నష్టం కలిగించాలి? తరువాతనే తిరిగినా నా యత్నం నేను విడుచుకుంటాను."

"అదేమిటి అంతమాట అంటారు?" ధర్మారావు చకితుడయ్యాడు.

"అంతకుమించి నాకేమీ కింక మిగిలింది లేదు. పదండి."

మాధవరావు నేరుగా వేదిక పక్క సభ్యులకు నమస్కరించాడు. వెంటనే కరతాళధ్వనులు చెలరేగాయి.

"అధ్యక్షా, మహాశయులారా! నేనొకసారి వచ్చి మీకు కనిపించి తిరిగిపోవడం, మరల వేదికెక్కటం మీకు ఎంతో విడ్డూరంగా కనిపిస్తుంది. ఇటుక మరల అన్నదమ్ములకంటే కొంత మందికి కలిగి ఉండవచ్చును. నేను మీకు నమస్కార పూర్వకంగా ఏమని చేసేదిలేదు. మాధవరావు అన్నపేరు గల వ్యక్తిగా నేను ఇప్పుడు రాలేదు. కేవలం సామాన్యులను కాపాడుదామని నిరూపించుకోవాలనే చెప్తున్నాను. ఏమండి మోహనరావుగారూ! ఏ విధాల నోర్మా అంటారు?"

మోహనరావు లేచినిలబడి "ఈ విధాల ఒకరి దగ్గర పనిచేయటంలేదు కాని నే ఒప్పుకుంటాను."

మాధవరావు అలా చేయగానే ఫాన్ గిర్రున తిరిగి నాదాలింపింది. సభలోనుంచి హర్షధ్వానాలు బయలుదేరాయి. మూగ ప్రస్థానంనుంచి కేమేరాలు తళుక్కుమన్నాయి. సభ్యులు సమస్కరించి మాధవరావు వేదికనుంచి దిగివెళ్ళారు.

అధ్యక్షుడు లేచి ప్రారంభించాడు: "ఇప్పటికే సాలోచితమయినది. మిత్రుడు మోహనరావు ఇవాళ విచిత్రయత్నం చూపి మనలను చకితులను చేశాడు. ఇలాంటి ప్రతిభావంతులు ఉండగా మన దేశానికి ఏ లోటూ కలగదని నా విశ్వాసం. ఇక సభ ముగిసింది."

వ్యవస్థాపకుల తరపున డాక్టర్ ప్రసాద్ అధ్యక్షునికి, మోహనరావుకూ, మాధవరావుకూ, సభకు వచ్చిన ఇతర పెద్దలకూ కృతజ్ఞతాపూర్వక వందనాలు సమర్పించాడు.

గురుమూర్తి మాధవరావు రాకకోసం ప్రక్కవరండాలో నిరీక్షిస్తున్నాడు. ఇంతలోనే తమలో నవ్వుకొంటూ శ్యామల, శారద, పశ్యంతి బయటికి వచ్చి ఆయనను చూసి ఒక్కసారిగా "నమస్కారమండీ మాస్టారూ! కులాసాయేనా?" అని కుశలప్రశ్న వేశారు.

"కులాసాయే అమ్మాయిలూ! అవన్నీ సత్యంతి! నిన్ను చూసి చాలకాలమయినదమ్మా. బాగున్నావా? మీ తల్లీ పిల్లలు సుఖంగా ఉన్నారు కదా?"

'అంత పక్షపాతం పనికిరాదండి మాస్టారూ' శారద నవ్వింది.

"పక్షపాతమా?...అయినా కావచ్చు. కాని ఎలా అదేంటి? అమ్మా శ్యామలా! ఈ కొంటె పిల్లను ఏకకథలోనో నవలలోనో ఎక్కించలేవూ?" గురుమూర్తి నవ్వాడు.

"నిరాకరంత కావచ్చు పక్షపాతమే. ఎందుకంటే పెద్దతనాన్ని బట్టి పలకరిస్తే ముందు శ్యామలను పలకరించాలి. చిన్నవాళ్ళను ముందు పలకరింపవలెనంటే మున్ను పలకరించిన అతిథులున్నారు. నేను పరిచయం మొదలుపెట్టినా సత్యంతి పలకరించినా రంపే పక్షపాతంకాకపోతే ఏమంటారు?"

"పక్షపాతమని ఇదివరకే ఒప్పుకొంటినిగా!"

"ఈ మూడుగాలితోను పలకరించాను. మనం మున్నుగనం. మాష్టారు ఒప్పుకున్నారు కారుగా? సత్యంతి శారదను ఎదురుచూస్తున్నది.

"పోనివ్వండి మాష్టారూ. మీరు చెప్పిననిబట్టి సంపూర్తి ఏమిటో తెలియగానే ఒప్పుకుంటాం మీకొంత."

"ఆలా అన్నారా బాగుంది. అమ్మాయిలూ! ఒకసారి ఆగండి. ఏదో ఇబ్బందిగా పరిగణిస్తారు. ఆ ఇబ్బందులలో దేనిని గురించి చెప్పాలో మీరు పరిశీలించాలి. ఆయా సాంకేతిక నిపుణులందరూ ఈ దేశంలోనే ఉన్నారు. పశ్యంతి ఎవరున్నారు? మాష్టారూ ఇదీ మీ అలవాటుగా ఆయనను మీ పలకరించాలి."

ఇంతలో మాధవరావు వచ్చి "శిష్యురాండ్రు గురువుగారిని ప్రారంభించిన ట్లున్నారే!" అన్నాడు.

"అవునండి. నేను పువ్వులకోసమే వీరు కొంటున్నారు."

"నా శారద ఈ పద్యం కొంటుంటాను నేను నవ్వింది."

"శారదమీద అలాంటి అభాండాలు వేయకండి."

"అయినా సురుశిష్యులు వదంతులు పాతేస్తాం దేనికి తండీ!"

"మీరు వదంతవన్నామేము వెంటపడ్తాము" గురుమూర్తి ముగ్గురినీ పంపివేశాడు.

"మాస్టారూ! క్షమించాలి. ఇందాక ఏదో ఉద్రేకంతో అనివేశాను." మాధవరావు గురుమూర్తి చేతులు పుచ్చుకొన్నాడు.

"పుత్రశోకం ఒక తండ్రికే తెలుసునన్నవాడు కేగా మీరు బాధపడుతున్నది? నేనేమీ నొచ్చుకోలేదు. నొచ్చుకోను. అది మీకూ అర్థమయ్యే ఉండాలి మాట మరచిపోయిన ట్లున్నారు" గురుమూర్తి నవ్వాడు.

"నాన్నవారికి అంతేనా! కాని ఇవాళ కొంచెం తెలివితక్కువగా తొందరపడ్డానేమో అనిపిస్తున్నది."

"అంతటి జీవన్ముక్తులు ఎవ రున్నారు మాస్టారూ? అంతా మానవమాత్రులమే!" గురుమూర్తి నిట్టూర్చాడు.

(సశేషం)



నేనూ - నా జీవితం

ఆచార్య విస్సా అప్పారావు

(గత ఆదివారం సంచిక తరువాయి)

రెక్క రసాగానే ఆంధ్రవిశ్వవిద్యాలయములోని కాలేజీలకు ప్రిన్సిపాలుగా నియమితుడనైతిని. అప్పుడు యుదిపరకుకంటె ఎక్కువ శ్రద్ధతో క్లాసులలో పనిచేయవలసివచ్చినది. ఎన్నో నూతన విషయములలో అనుభవము కలిగినది. దేశమందలి పెద్ద విద్యావేత్తలతో పరిచయభాగ్యము కలిగినది. విశ్వవిద్యాలయమునందు నూతనములు, దేశోపయోగకరములు అగు పలు విజ్ఞాన సాంకేతిక విషయాలు ప్రారంభింపబడినవి. కాని, దేశమందలి వాణిజ్య, పరిశ్రమ, వ్యాపార సంస్థలకు ఉపకరించుటకై వాటితో తగిన అన్యోన్యసంబంధములు లేకపోవుటచే తగినంత ఫలము లభించదాయెను.

రెండవ ప్రపంచ సంగ్రామము ఆరంభమైన రోజు అవి. రాజకీయ వాతావరణము మన దేశమంతట తీవ్రముగా వహించియుండెను. విద్యార్థులను శిక్షణలో వుంచి వ్యవహరించుట గొప్ప సమస్యగా పరిణమించెను. వాళ్ళుచేసే పనులను అణచివేయుటయే కాని తగినంత వాత్సల్యముతో, సానుభూతితో వుండవలసిన అధికారు లుండకపోవుటచేత నిర్వహణ మరింత చిక్కులలోనికి దిగినది. ఒక ముఖ్య తరుణమందు విద్యార్థుల మనస్సులకు నచ్చునట్లు చెప్పినచో వారెట్లు అద్భుతమైన నీతి మార్గము జాపగలరో నాకు స్వానుభవమైనది. అదే ఎప్పటికి మనము గుర్తించుకొని వ్యవహరించ తగిన మార్గము.

కొన్ని ముఖ్యమైన అనుభవములు

1923 ప్రాంతములో కడియములో నివాసముగాన తరుచు శ్రీ వేంకటశాస్త్రిగారు రాజమహేంద్రవరములో నాయింట వచ్చిపుండేవారు. వారిరాకవలన మాయింటిలో విద్యార్థులకును, నాకు, నాకుటుంబమునకు, ఇతరులకు సాహిత్య గోష్ఠిలో శ్రీ శాస్త్రిగారు అమృతవర్షము కురిపించి మమ్ములను కృతార్థులను చేసెవారు. ఆనాపల్లి కాపురస్థులగు శ్రీ కవి కొండల నారాయణమూర్తిగారు నాయింట కొంతకాలము యుండి తరుచు వచ్చుచూ పోవుచూ వుండిరి. వారిది అపూర్వప్రతిభ. ఎవరిగురించి యైనను అడిగినతోడనే వారిచరిత్ర, పూర్వచరిత్ర, భావి అద్భుతరీతిని గబగబ చెప్పేవారు. కాకినాడలో జరిగిన అఖిలభారత కాంగ్రెసు రోజులలో వీరి ప్రతిభ గురించి కాకినాడలో కూడియున్న ఆంధ్రప్రజానీకమునకు హెచ్చరించుచూ ప్రాసిన వ్యాసమును హెడ్‌లైన్సుతో ఆంధ్రపత్రిక అచ్చువేసినది. ఆ దినములలోనే శ్రీ వెంకటశాస్త్రిగారి ద్వారా ఆట్లపాడులోని చిర్రావూరి సుబ్రహ్మణ్యశాస్త్రిగారి (పంచపక్షి ఉపాసకులు) పరిచయభాగ్యము లభించినది. వారు నారాయణమూర్తిగారివలెనే అద్భుతముగా ఎవరి గురించైనా వారి పూర్వచరిత్ర మూడుగానే చెప్పివారు. నేటికి నావద్ద ముక్తపదగ్రస్తయుగు 600 పైబడిన సీసపద్యాలవంటి పాటలలో చెప్పబడియున్నది. ఇది1930లో అచ్చైనది.1938—45లలో జరుగనున్న మహాసంగ్రామ విషయములు జర్మని పాజీలగురించి, ఇంగ్లీషువారు ఉడకుజయించెదరని,హిందూదేశమునకు స్వాతంత్ర్యము వచ్చునని మొదలగు విషయము లున్నవి. నా జీవితమందలి విశేషములన్నియు చిత్రముగా చెప్పబడియున్నవి. అనాడిలో సోదిచెప్పుచున్నాను విను, అని చెప్పుకు పోవుచు మధ్య మధ్య జాతకము నెత్తి దానినిబట్టి సోదిలోని మాటలను సమర్థించుచూ వచ్చెను. మరియు నేను రాజయోగము నకు వెంబడించి... ఇవ్విధముగా నా పరిచయము కారణముచేత నాలో మార్పు కలిగినది. పాశ్చాత్య నాగరికత, శాస్త్ర విజ్ఞానము బోధించునట్టి విషయములకంటె మన హైందవ సంప్రదాయమందు మానసిక మగు ప్రతిభావంతమగు విద్యలు కలవని ప్రత్యక్షనిదర్శనమువలన తెలిసికొంటిని. జ్యోతిష్యమందలి సిద్ధాంత భాగమేగాని, ఫలభాగమందు నాకు నమ్మకత ముండేదికాదు. ఇటు తరువాత నాని విషయమై కొంత శ్రద్ధ వహించి ఫలభాగమును చెప్పు జ్యోతిష్యులపరిచయముచేత ఎన్నో క్రొత్తసంగతులు నేర్చితిని. శ్రీ దండిభట్ల రామమూర్తి శాస్త్రిగారితో జాగా నాకు పరిచయముండేది. నేను జాతకవిషయమై కొంత తెలిసికొంటిని. శ్రీ రామమూర్తిగారు ఆరోజులలో అమోఘముగా ఫలము చెప్పేవారు. ఆట్లపాడు శాస్త్రిగారు చెప్పిన విషయములను శాస్త్రరీత్యా పెప్పి చెప్పి సమర్థించేవారు. వీటిలో నాటికి నేటికి యథార్థమైపోతున్నట్టుగా నిదర్శనములున్నవి. అనుకు కొంతమాత్రము ఏల నిరినాయుండవలెను. గ్రహములతో మనకుగల సంబంధమేమిటి? అనే పెద్ద ప్రశ్న నాకు ఉదయించినది. ఈ దినములలో ఒకనాడు ఒక ప్రతిభావంతుడైన విద్యార్థి యువకుడు, నన్ను చూడవచ్చి అరచేతిలోని రేఖలను చూచి జాతకచక్రములలోని (రాశి, అంశ) గ్రహములను చెప్పెను. నావిషయము తెలిసికొని ఎప్పుడేమో యను భ్రాంతిపోవుటకై యువకులున్నా నా స్నేహితులచేతులను చూడుమంటిని. వారికిని త్రుటి తప్పకుండా జాతకచక్రములు చెప్పివేసెను. ఇట్లు కొన్ని సందర్భములను బట్టి ఏదో కొంత సాముద్రికమునకు జ్యోతిషమునకు సంబంధ మున్నదని వాటి విషయము యింక తెలిసికొనవలెనని నిశ్చయించుకొంటిని. 1927—36 లో పట్నము వెళ్ళియున్నప్పుడు నాడిగ్రంథముగురించి విని, కొన్ని నాడులను చదివి చెప్పేవారివద్దకు వెళ్ళి అప్పుడు జరిగే సవాదాలను పరిశీలించితిని. ఇందులో నాతోకూడా నాస్నేహితుడు జంధ్యాల నారాయణమూర్తిగారు వచ్చుచుండిరి. చాలా నాడులలో మన పేరు వచ్చి తిరిగా. మనపేరు, తలిదండ్రుల పేర్లు వగైరా విషయములు అనాటి వరకు జీవితసంగ్రహము తేడా లేకుండా వుండేది. తరువాత సరిపోయేది కాదు. ఈ నాడులు తాటాకులమీద అరవలిపిలో వ్రాయబడియుండెను. కొందరు మన జాతకమును గుర్తించి యిచ్చేవారు. ఇది జ్యోతిషము కంటె విచిత్రమైన విద్య. ఏనాడో ఎవరో మన జాతకము ఊరు పేరులతో వ్రాయుట బహు ఆశ్చర్యకరము. ఇలాగుండగా కుంభకోణములోని కాకా భుజంగనాడి చూచుట తటస్థించినది. అందులో అన్ని నాడులకంటె అద్భుతముగా విషయములు కలవు. నాజీవితవిషయములు భూతభవిష్యద్వర్తమానములు సమానముగా అనగా చాలావరకు సరిగా చెప్పబడియుండెను.

పార్థనసమయమున ఏవేవో విషయములు గోచరించేవి. వాటిని శాస్త్రిగారికి చెప్పేవారు. వాటి వలన అనేకవిషయములు తెలియవచ్చేవి. రోగుల ముఖ్య చరిత్ర, రోగకారణము, ముందు మార్గము, ఇవిగాక ఏవో అధ్యాత్మికసత్యములు, ఎక్కడో జరుగు విషయములు ఎరుకపడేవి. నవ కాశీలో మహాత్ముని సంచారము చేసే దినాలలో ఆసట ఆయన చేయుచున్న పనులు, కాలుజారి కాలువలో పడిపోవుట, ఇప్పట కొందరు వీరాధి యములు అనుసారికి కప్పకు కట్టినట్టు కనపడేవి. ఈ కారణముచేత 1928 లో యీ ప్రార్థనా సమయములో పొజరైననాటినుండి చాలా వాన సమయములు అన్నివిషయములను పరిశీలించి, యిందుసత్యమున్నదని గ్రహించి నేనుయూ ప్రార్థన చేయదొడగితిని. దానివలన నా కనారోగ్యము క్రమముగా తొలగిపోయినది. నేడు నేను ఎన్నడూ ఎరుగనంత ఆరోగ్యము పొందియున్నాను. అది యంతయు యీ ప్రార్థనావిశేషమే. దానివలన నాకు కలిగే శాంతి, బుద్ధివిశేషము మొదలగునవి అనుభవైకవేద్యములు. శ్రీ శాస్త్రిగారి సాంగత్యముచేత, వారిదయచేత నా కీ పెన్నిధి లభించినది. ఇది నాలో పెద్దమార్పును తెచ్చినది. నాకు, నాతోటివారికి శ్రేయోదాయక మగు మార్గమని నానిరంతరానుభవము.

మరికొన్ని అనుభూతులు

నా స్వగ్రామం అయిన పెద్దాపురంలో చిన్నతనంలో 1896 కు పూర్వం పీర్లపండుగలు వైభవంగా జరిగేవి. పీర్లగుండాన పద్దరోజున యుద్ధరుముగ్గురు పొక్కొక్క పంజాలోంచి పీర్లు చేత బుచ్చుకొని, ఆవేశంతో పంజాముండు చక్రాకారంగా యేర్పర్చబడ్డ నిప్పుగుండాలను ఆవేశంతో తొక్కేవారు. ఆ తరువాత యితర పంజాలకు వదిగెత్తుకుంటూ వెళ్ళి అక్కడి గుండాలు కూడ ప్రొక్కేవారు. ఇతరులుకూడ వాళ్ళవెనక పడి గుండాలు మీదనుంచి అడ్డంగా పరుగెత్తేవారు.

ఆరోజుల్లో ఓడిస్సీకట్ట మునసబుగావచ్చి కందుకూరి వంశమునకు చెందిన ఒకరు శివరాత్రివాడు ఉపవాసంచేసి, సాయంకాలంవేళ మా యింటి వద్దవున్న శివాలయంలో సుబ్రహ్మణ్యేశ్వరుని ఎదురుగుండ నేలమీద ఆరు అడుగుల పొడవు, మూరెడువెడల్పు, ఆరు అంగుళాల లోతుగల గాడి నిండా కణకణలాడే నిప్పులతో వుండే దాని మీద భార్యా సమేతుడై, అయిదారేళ్ళ పిల్లవానితోనహా మూడుమాట్లు ఆ నిప్పుల గుండంమీద నెమ్మదిగ నడిచేవారు. ఇదిచూచుటకు అనేకమంది వచ్చేవారు. నేనూ చూచాను. అందరికీ అద్భుత ఆశ్చర్యాలు కలిగేవి.

ఆరోజుల్లో ఎండలు విపరీతంగా కాసేవి. వూళ్ళోవున్న చెరువులోనున్న నీళ్ళు ఎండిపోయి, త్రాగుటకు నీళ్ళులేక పారుగూరినుండి బళ్ళమీద తెప్పుకొని ప్రాణప్రదంగా వాడుకునేవారు. ఒక్కొక్క సంవత్సరం వానలు దూరమయిపోయి భరింపరాని బాధకలిగినప్పుడు మా నాయనగారు ప్రాతఃకాల అనుష్ఠానములు తీర్చుకొని శుచియై శివాలయంలో శనార్చుని, విరాటపర్వ పురాణం చదివేవారు. వేసుదగ్గరకే కూర్చొనేవాడిని. పఠనం పూర్తయిన కొంతసేపటికి మబ్బుపట్టి బాగా వర్షం కురిసింది. ఇదిరెండుసార్లు జరుగుట జ్ఞాపకం.

1918 లో నేను అనంతపురం కాలేజీలో పనిచేసేటప్పుడు అనంతపురం ... వర్షంలేక, జనం తీవ్రమైన బాధకులోనైనారు. అప్పుడు అనంతపురం పాత వూళ్ళోవున్న శివాలయంలో సహస్రఘటాభిషేకం చేస్తున్నారు.

[మిగతా 8 వ పేజీలో]

ధర్మప్రమాణాలు

—:x:—

శ్రీ కంచికామకోటి జగద్గురు చంద్రశేఖరేంద్ర సరస్వతి శంకరాచార్యస్వామి

విశ్వాసమిచ్చే గ్రంథాలు ప్రపంచంలో చాల కొలది ఉన్నవి. ప్రపంచంలో ఉన్న మతాలన్నీ ఆయా గ్రంథాలమీద ఆధారపడి ఉన్నవి. వాటి వాటి మతాలు వారికి ప్రమాణాలు. ఆ గ్రంథాల ప్రకారమే ఆ మతస్థులు వ్యవహరిస్తారు. ఆయా గ్రంథాలు చెప్పిన విధంగా నడుచుకోవడం కర్తవ్యం. ఇస్లాంమతస్థులకు ఖురాను, జొరాస్ట్రియనులకు జెండ్‌అవెస్తా, క్రైస్తవులకు బైబిలు — ఇట్లా ఒక్కొక్క మతానికి ఒక గ్రంథము ఆధారమైవున్నది. మన ఆత్మకు హితమైనవి ఇవే మూలాలన్న విశ్వాసంతో ఉండే ప్రజానీకాన్ని మనము మారుపలేము.

మరి, మనహిందువులకు ఏది? మన మతగ్రంథమేమిటి? మన కేదైనా పుస్తక మున్నదా? క్రైస్తవుని మీ మత గ్రంథమేమిటని అడిగితే సంకోచం లేకుండా 'బైబిలు' అని బదులుచెప్పగలడు. ఆ విధంగా మహమ్మదీయులకు మతగ్రంథం ఖురాను. వైదికాన్ని పాటించే హిందువులకు మనకు చెప్పుకోవటానికి ఒక్క పుస్తకమూ ఉన్నట్లు కనిపించదు. శైవులకు తేవారము, తిరువాచకము ఉన్నవి. వైష్ణవులకు రామానుజకృత శ్రీ భాష్యము గ్రంథము. అందులో భక్తిమార్గానుయాయులకు రామాయణమే ప్రమాణం. వేదములను నమ్మిన ఘనపాఠికి వేదములే ప్రమాణము. ఇంగ్లీషు చదివి ఏదో కొంత వైదిక శ్రద్ధ యున్నవారికి గీతపై ప్రీతి. నిర్గుణవాదులైన హిందువులకు ... కాని వీరికి ఒక్క పుస్తక మని లేదు. ఒక్కొక్కరికి ఒక్కొక్కటి మతగ్రంథము. ఇతర మతస్థులలో లౌకికజ్ఞానం అలవడుటకు ముందే, బాల్యంలోనే అంతో ఇంతో మతప్రవేశాన్ని కల్పించడానికి ప్రయత్నిస్తారు. అందుచేత వారికి చిన్నతనంలోనే మతసంస్కారాలు కల్గే అవకాశం ఏర్పడుతున్నది. కాని మనవారి వేరు. మనకు శైశవంలో లౌకికవిద్య ప్రధానము; పారమార్థికం అప్రధానం. ఈ భావాలలో మన జీవితాలను మన పెద్దలు కొన్ని విషయాల విద్యాబోధన జరిగిన ప్రయోజన మేమి అని అడిగితే, ఇతరమతాలలో జనిం చిన వారిని చూచి మనవారి నుంచి వారికి కావలసినంతమంది సరిపడా చెప్పగలరు. అద్ది బాల్యమందే మనకూ ఇతరమతస్థులవలె మత విషయిక జ్ఞానాన్ని మన బాలబాలికలకు అందుబాటులో ఉంచగలిగితే, ఇతర మత ప్రసక్తికి కాని, పరమత స్వీకరణకు గాని అవకాశం ఉండదు. కాని, వాస్తవవిషయాన్ని చూస్తే, మనలో సాధారణంగా ఆధ్యాత్మికప్రవృత్తి అరుదై ఎక్కడా గాని కలుగుటయు లేదు. మన పుస్తకాలను మనమే చూపిస్తున్నప్పుడు, ఇతరులు వానిని తిరస్కరిస్తున్నారే యని శోచించటం అనవసరం.

ఉపనయనవిషయాన్ని కొంచెం గమనించండి— ఉపనయనంకోసం ధనమున్నవారు చేసే ఖర్చు అంతా ఇంతా కాదు. ఆ వ్యయంలో ఏ దశాంశమైనా ఉపనయనకారణార్థం ఉపయుక్తమైన వినియోగమైతే, మతవిషయికమైన వైదిక ట్యూషన్‌కై వెచ్చించితే పటువునుగా మత విషయిక పరిజ్ఞానం కలుగుతుంది. అవ్వత్తినే జీవనంగా ఉంచుకొన్న వర్గానికి ఒక జీవనోపాధి యేర్పడుతుంది. అట్లు తయారయిన పిల్లలకు మతసందేహా లుండవు.

ఇట్లు కానందువల్ల, మనలో అభిప్రాయ భేదాలు లెక్కలేనన్ని. ఒకడు నాస్తికుడు, మరొకడు ఆస్తికుడు, ఇంకొకడు భక్తిమార్గావలంబకుడు. ఒక్కొక్కనిది ఒక్కొక్క మార్గం; భిన్నభిన్నమార్గాలూ, భిన్న భిన్న లక్ష్యాలూ. ఇందులో కక్షలు, కయ్యములు, తిట్లు, తీర్పులు, సందేహాలు, సమాధానాలు. బాహ్యమాది మతప్రవేశం మనకు దూరమయినందువల్ల, ఏకప్రాయత వ్యర్థంగా ఉన్నది. ఇవన్నీ అటుంచి, ఏ పుస్తకాన్ని మనం చదవడం? పుస్తకాలెన్నో ఉన్నవి. తలచినవాడెల్ల గ్రంథములు వ్రాయును. అందు మంచి ఉన్నది; చెడ్డయూ లేకపోలేదు. దానిని నిశ్చయించడం మరొక శ్రమ. మతేతరులకు ఏదో ఒకే గ్రంథం ప్రమాణం. మనము దేనిని స్థిరపరచడం?

మనమతంలో చూడబోతే పుస్తకాలకు గాని, అందు చర్చించిన విషయాలకుగాని ఏ విధమైన కొరతయూ లేదు. అనుష్ఠించి, అనుభూతి నొంది ఐకాంతిక ఆనంద నిష్ఠలో, ఆత్మానందంలో తేలినవారు ఒక్కరు కాదు, పలువురు. తాము తరించుటయే కాక, తమ్ము దర్శించినవారిని సహితము అనుకంపచే అనుగ్రహించిన జీవన్ముక్తులు ఎంతమందియో. వీరిని ప్రత్యక్షంగా చూచుచున్నాము. ఇట్టి అసాధారణ అనుభూతిపరులు లభించిన మన మతంలో ప్రమాణ గ్రంథాలు లేకపోతాయా?

ఐతే, మనకు మతం దేనికోసం కావాలి? లేకపోతే వచ్చిన బాధ ఏమిటి? ఎవరో ఒకరు చెప్తారని, దానిని మన మేల వినవలె?

జీవితంలో మనం ఎన్నో కష్టాలను ఎదుర్కొనవలసివస్తుంది. ఎన్నో నష్టాలను అనుభవించవలసి ఉంటుంది. కోరికల కొరతల లెక్కించడానికి మేలులేకుండా ఉన్నది. అవరఅ వచ్చినపుడు ఆలయాలు గుర్తుకు వచ్చివెళ్ళి సేవిస్తున్నాము. కోరికలు నెరవేరినపుడు మహాత్ములకు దర్శనము చేసి అనుగ్రహాభిక్షకై, అర్థిస్తున్నాము. ఉపదేశంకై ఉబలాటపడుతున్నాం. తీర్థాలలో మునిగి క్షేత్రాటనలను చేస్తున్నాము. ఇంత చేసినా మనశ్శాంతి ఏదో కొంతకొంత లభ్యమవుతున్నదే కాని, పరిపక్వమైన శాంతిని అందుకోలేకున్నాము. పరిపూర్ణమైన శాంతి సముద్రాలవలె కనిపించే మహాత్ములనహితం మనకు కనపడుతూనే ఉన్నారు. కొట్టినా, తిట్టినా, దూషించినా, భూషించినా ఏవిధమైన ఆటంకం లేక, పరోపకారము తెలియక, ఆనంద సామ్రాజ్యాధిపతులై ఏకచ్ఛత్ర సామ్రాట్టులో యని కనిపించే మహాత్ములు అన్నిజాతుల లోను పుట్టుతున్నారు. మహాత్ముల అడుగుజాడలలో నడచి, గురుదర్శనం, పురాణపఠనం చేసి శాంతి పొందేవారూ ఉన్నారు. ఈ సందర్భంలో మతం మతం అని చెప్పటం. ధర్మమున్నా ఒక్కటే, మతమున్నా ఒక్కటే. ధర్మం శ్రేయస్సుకు కారణం. ధర్మార్థకామమోక్షము అనే చతుర్విధ పురుషార్థములకు సాధనభూతమైనది మతం.

అర్థము అంటే ఒక్క ద్రవ్యమే కాదు... ఆశించే సమస్తవస్తుజాలమూ అర్థమే. ధనమూ, ధాన్యమూ, వస్తువులూ, వాహనాలూ, గృహారామాదులూ అన్నీ అర్థమే. పురుషుడు దేనిని అర్థిస్తున్నాడో అదే పురుషార్థం. నిజంగా చూస్తే కామమోక్షాలే పురుషార్థములు. మనుష్యుడు సదా దేనికో ఒకదానికై అర్థిస్తూనే వున్నాడు. ఏదో ఒక కోరిక ఉంటూనే వుంటుంది. ఆ కోరిక తీరినపుడు సుఖం అనుభవించడం, అటుపై మరొక్క కోరికపై మనసు పోవడం, అర్థించడం, ఫలప్రాప్తి—మళ్ళా మరో సంకల్పం—ఇట్లు పరంపరలుగా మన జీవితాన్ని ఈ కామవృక్షమనే కల్పవృక్షం అంటిపెట్టుకొని ఉన్నది. సంతోషం రెండురకాలు — ఒకటి అల్పకాలికము; రెండవది నిరవధికము. నిరవధికానందము కాలబాధితము కాదు. వృద్ధిక్షయాలతో కూడిన అల్పకాలికసంతోషాన్ని కామమనీ, కాలబాధితముకాని పరమానందాన్ని మోక్షమనీ పెద్దలు చెబుతున్నారు. ఈ జ్ఞానం లేకుండా మనం అనవరతం క్షణికమై అంతవంతమైన అల్పకాలం ఆనందాన్నిచ్చే కామంకోసం ప్రాకులాడుతున్నాము. అర్థించకనే మోక్షాన్నిచ్చే వాడాన్ని మనం అర్థించటం మానుకున్నాము.

ధనధాన్య గృహ పశు వస్తు వాహన భూతాదులైనవి అర్థం. ఇవి కామమునకు సాధనభూతం. లౌకికసుఖాలద్వారా మనం పొందే ఈ కామఫలం—క్షణికం. తద్వ్యతిరేకమైనది మోక్షం. మోక్షం దేనినుండి? బంధంనుండి. దేహికి ఈ దేహ మొక బంధంగా వున్నది. దేహమంటే ఇంద్రియములనమే. ఇవి కోరికలను పుట్టిస్తున్నాయి. మనలను బంధించే యీ దేహాన్ని చూస్తే మనకు చాల మమత. ఇది అందంగావుంటే, మేము అందంగానేఉన్ని అని అంటున్నాము. వ్యాధిగ్రస్తశరీరాన్ని చూపిస్తూ, జబ్బుపడి ఎంతో చిక్కిపోయాను — అని అంటాము. పోనీ, ఈ దేహం సొంత ఇల్లా అని అంటే—అద్దెకున్న ఇల్లే. స్వస్వరూప మోక్షం. నిరవధికమై, కాల దేశ వర్తమానాలుల కతీతమైనది అది. అర్థం కామమునకెట్లు సాధనభూతమో, అట్లే ధర్మం అర్థానికి సాధనభూతంగా ఉన్నది.

గతజన్మలో ఏదైనా దానము చేసి ఉంటే ఈ జన్మలో ఆ సుకృతి ఫలవంతమై వస్తులాభాన్ని ఆపాదిస్తున్నది. సుకృతాన్ని సాధించేది ధర్మము. ఏకార్యం చేస్తే మంచిదో అదే ధర్మం. వెనుకటికాలపు సుకృతమే ముందుకాలంలో మనం ఏ దానాన్ని చేస్తామో అదే ధర్మము. ఇట్లు ధర్మం అర్థానికీ, అర్థం కామానికి సాధనభూత మవుతున్నవి. అంటే ధర్మము అర్థమూలమున్నూ, కామసాధనమున్నూ.

"మనకు ఏ 'అర్థమూ' వద్దు. ఈశ్వరుడు తలచినది, ఇవ్వనీ"—అని నిష్కామంగా చేసే ధర్మము మనోమాలిన్యాన్ని తొలగిస్తుంది. అట్టి ధర్మం అర్థకారకమూ, కామకరణమూ అగుటయే కాక మోక్షసాధక మవుతున్నది. కామ్యధర్మము ఆ జన్మకు ఉపయోగపడితే, నిష్కామ్యధర్మము మోక్షసాధక మవుతున్నది.

"కర్మం గతం కుప్యతి కర్మ ఏత
సంగీతకం సైకతవారిరీత్యా
ఆనందయ త్యంత తనుప్రవిశ్య
మూక్తః కవేరేవ సథానుగంధా"

కవిరేంద్రలోని పైశ్లోకం సంగీతసాహిత్యాల మధ్యగల భేదాన్ని వివరిస్తూ, సాహిత్య శ్రేష్ఠతను నిర్ణయిస్తున్నది. చెవుమందు తినిపించడానికి తేనె అవసరం. అట్లే సాహిత్యసేవనానికి సంగీతం అవసరం. మహాకవి వాక్కులు అమృతబిందువులు. అమృతాన్ని పానంచేసినవారికి చావు లేదు. కవిభావాలు హృదయస్థమై పోతే వానికి వినాశం లేదు. స్మరించేకొద్దీ సాహిత్యం ఆనందం. శ్రవణంచేసినంతసేపు సంగీతం ఆనందం. కాని సాహిత్యభావాలు మనోఫలకముపై ముద్రితములై శిలాస్థిరంగా వుండిపోతవి. సంగీతం అట్లుకాక, కర్ణగతమైన వెనువెంటనే సైకతవారివలె (ఇసుకలోకలసిపోయిన నీళ్ళు) శోషిస్తున్నది. మనకు

అర్థమంటే ఒక్క ద్రవ్యమే కాదు...

సంగీతానికి సామ్యంగా, అనుభవ మున్నంతసేపే ఆనందాపాదకమై అనంతరం అంతరించిపోతున్నది.

భావి క్షేమార్థం అనుష్ఠించేది ధర్మం. ఏ విధమైన ఆశయు లేనివాడు చేసే ధర్మం మోక్షకారకం. అదే ధర్మం, అదే మతం. ఆ ధర్మాచరణకు ప్రమాణం అవసరం. దానిని చెప్పే గ్రంథాలే ధర్మప్రమాణాలు. ప్రమాణమంటే ఏమి? ప్రమాణమంటే సత్యం. 'ఈ ధర్మమే సత్యం' అని నిర్ధారించేవే ధర్మప్రమాణాలు. ఈ ధర్మానికి పరాకాష్ఠ మోక్షం. ఆ మోక్షం, ఇతర మతస్థులు చెప్పేవిధంగా పారలౌకికంకాక—ఐహికలోకసాధ్యం. దానిని ఈ శ్లోకమందే ప్రస్తావం చేసుకోవచ్చు.

"అంగాని వేద శ్చత్వారో
మీమాంసా న్యాయవిస్తరః
పురాణం ధర్మశాస్త్రం చ
విద్యా హ్యేతా శ్చతుర్దశ"

—మనుస్మృతి

"పురాణ న్యాయమీమాంసా
ధర్మశాస్త్రాంగమిశ్రితాః
వేదాః స్థానాని విద్యానాం
ధర్మస్య చ చతుర్దశ." యాజ్ఞవల్క్యస్మృతి.

మన ప్రమాణగ్రంథాలు పదునాలుగు. సమస్త జ్ఞానమూ ఈ పదునాలుగు గ్రంథముల పరిధిలో పరిమితమై యున్నందున వీనికి విద్యాస్థానము లని పేరు. అవి నాలుగు వేదములు, ఆరు అంగములు, మీమాంస న్యాయ పురాణ ధర్మ శాస్త్రములు.

"అష్టాదశ పురాణాని ...
రక్షా కృతాః ప్రణయా స్వపానిధిః
చతుర్దశత్వం కృతవాన్ కుతః స్వయం
న వేత్సి విద్యాసు చతుర్దశస్వపి."

నైషధంలోని నలుడు హాయి వైదుష్యాన్ని గూర్చిన శ్లోకం దొంకటి జ్ఞప్తికొస్తున్నది. నలుడు చతుర్దశవిద్యలకు (పదునాలుగు విద్యలు) చతుర్దశల (నాలుగు దశలు) నిచ్చెనట — చదువుట, చదివినది గ్రహించుట, దానిని ఆచరించుట కాక ఇతరులకు బోధించుట, తాను ఆచరించుట కాక ఇతరులకు సహితము, అన్నార్థము. బోధించుట— ఇవి చతుర్దశలు. చతుర్దశ విద్యలకు, చతుర్దశలనిచ్చినాడు నలుడు. చతుర్దశ విద్యలకు పురోక నాలుగు చేర్చిన అష్టాదశవిద్య లగును. ఆత్మానుభవజ్ఞానాన్ని సంపాదించిపెట్టేవి ఈ విద్యలు, పద్నుమాము పీఠియం దగినయున్నది.

'ధర్మజ్ఞ సమయః ప్రమాణం వేదాశ్చ'.

—ఆపస్తంబ సూత్రము.

నాలుగింటిలో ధర్మప్రమాణము వేదము. శిక్ష షడంగములు అనగా—శిక్ష, వ్యాకరణము, ఛందస్సు, నిరుక్తము, జ్యోతిషము, కల్పము.

వేదముయొక్క ప్రథమాంగము శిక్ష. ఇది మహర్షులచే వ్రాయబడినది. వారిలో పాణినీయమునకు విశేషప్రచారము. వ్యాకరణకర్తయు పాణినియే. ఇట్లు వేదమునకు శిక్ష ముఖమే చెప్పనగు.

అథ శిక్షాం వ్యాఖ్యాస్యామః—
వర్ణః స్వరః, మాత్రా బలం, సామ సంతానః"
—(తైత్తిరీయో పనిషత్తు).

వేదములు పూర్తిగ మంత్రములు. అందువే వర్ణ, స్వరములకు ప్రాధాన్యత అత్యధికము. అర్థముకన్న వర్ణమే విశేషము. ఉదాహరణకు తెలుమంత్ర మున్నది. దానికి అర్థం చెప్పరాదు అని ప్రవచనం కాదు కనుక. అందు అక్షరాలకే ప్రాధాన్యం, అర్థానికి కాదు. శబ్దవర్ణములకే కొన్నిటికి ప్రత్యేకశక్తి ఉన్నది. శబ్దమునకు మూలము సంస్కృతమునవే ఏల చెప్పవలెను? తమిళంలోనో, ఇంగ్లీషులోనో ఏల చెప్పరాదు? అవున్నీ శబ్దము వేరగును. ఇందు శబ్దము ప్రధానము. అభిచార ప్రయోగాదులు చేసే మంత్రవాదులు శంతము జారిన ఉచ్చారణతో తారుమారైన మంత్రములు ఫలించవు. అందువే వేదమునకు ఉచ్చారణ ముఖ్యం. దాని ఆకృతం శిక్ష.

శిక్ష ఉచ్చారణ, మాత్ర, తలము, సమము సంతానము, అక్షరోత్పత్తి, ఉచ్చార్యమునులు, దీర్ఘ హ్రస్వములు ఓష్ఠ్యములు, అక్షరవిభజనము నిర్ణయ మొనర్చును.

"మంత్రో హీనః స్వరతో వర్ణతో వా
మిథ్యా ప్రయుక్తో న తమర్థ మాహ
స వాగ్వజ్రో యజమానం హినస్తి
యథేంద్రశత్రుః స్వరతో పరాధాత్."

స్వరంలో అపరాధ మేర్పడితే విపరీత ఫలితం ఏర్పడుతుంది.

త్వష్ట స్వరంలో ఉత్పత్తికై హోమమును చేసినాడు. అందు దొక్క స్వరం తప్పిపోయినది. అందుచే అతనికి విపరీతఫలం ప్రాప్తించినది. సంధ్యావందనాన్ని స్వరయుక్తంగా చేయటంచేత దాని ఫలమూ మనకు అధిక గుణ్యంగానే ఉన్నది.

సంస్కృతములోని అక్షరములు 51. వానికి మాతృక అని పేరు. వేదమాత అక్షరస్వరూపిణియై యున్నది. అక్షరమాని కుడియై గెంతునది ఈ అక్షరమునే. ఈ అక్షరములు దాయమే వేదం. శిక్ష వేదపురుషునికి నాశిక — అనగా ప్రాణస్థానము. ఇట్లు షడంగములు వేదపురుషునికి అంగప్రాయమై విలసిల్లుతున్నవి.

—వికాసం.

★ ముక్తగీతి ★

హిరణ్యాక్ష రాక్షసముచే
ప్రళయజలధిపై కప్పిన
వరాహావతార మెత్తి
వసుధ సముద్ధరింపుము!

హిమగిరి శిఖరమ్మెక్కి
ఉన్నతమ స్తకము నెత్తి
భారతీయత త్వమ్మును
ప్రపంచమున కెత్తిగింపుము!

చతుస్సముద్రముద్రితమై
క్షితి సంరక్షణమునంచి
చెలియలికట్టగ నిలబడి
శాంతిసత్త్వ మెలయింపుము!

కొండల గుండెలను గరచి
గంగాతోయమ్ము చిలికి
మానవహృత్సీమల సౌ
భ్రాతృత్వము విరియింపుము!

ఎల్లలనన్నిటిని చెరిపి
ఏకమైన మనుజతతికి
ఏకచ్ఛత్రమ్ము బట్టి
ఋప్తిసార్థ మొనగూర్పుము!

—శశాంక



అభిసంబోధన పరివర్తం

[గత ఆదివారం సంచిక తరువాయి]

ఇక్కడ కొన్ని ప్రాచీన శ్లోకాలున్నాయి వాటి భావ మిది:

పురుషసింహుడైన బోధిసత్త్వుడు స్వయంతో కూడుకొనిఉన్న మారుని జయించి, అభిముఖమైన ధ్యానముఖాన్ని శాసించాడు. దశ బలుడైన ఆయన త్రైవిద్యమపొందగా, పదిదిక్కులూ, క్షేత్రకోటులూ కంపించాయి.

ధర్మకాములు బోధిసత్త్వుని యెదుటికివచ్చి కాళ్ళపైని బడి, '' మిక్కిలి భయంకరమైన మారుని సైన్యాన్ని నీ ప్రజ్ఞా పుణ్యబలంతోనూ, వీర్యబలంతోనూ జయించినావు. ఎక్కడ అలసి పోలేదుకదా!'' అని పలికారు.

అయుత సంఖ్యలలో ఉన్న క్షేత్రాలలోని బుద్ధులు ఛత్రాలనుపంపి '' ఓ సాధూ! మహాపురుషుడా! నీవు మారసైన్యాన్ని చెదరగొట్టి ఉత్తమమూ, శోకరహితమూ, అమృతమూ అయిన స్థానాన్నిపొందావు. శీఘ్రంగా మూడులోకాల్లోనూ ఉత్తమధర్మ వర్షాన్ని కురిపించు'' అని అన్నారు.

పది దిక్కులయందును ఉన్న సత్త్వసారులు బాహువులు చాచి, కల వింక స్వరం గల మాటలతో ''ఓ మహాపురుషుడా! పరిశుద్ధమైన బోధిని నీవు

శ్రీయుతులు:

తిరుమల రామచంద్ర, బులుసు వేంకటరమణయ్య

పొందావు. సర్వమండాలతోడి సర్వాలో సమానుడవు'' అని ప్రశంసించారు.

ఓ భిక్షులారా! తర్వాత కామావచరులైన దేవపుత్రులూ అక్కడికి వచ్చారు. వచ్చి బోధి మండంలో కూర్చుండి ఉన్న తథాగతుని దర్శించారు. ఆయన అభిజ్ఞను పొంది, పరిపూర్ణ సంకల్పుడై, యుద్ధంలో విజయం పొందాడు. విరోధియైన మారుని జయించి, ఎత్తయిన ఛత్రధ్వజపతాకలతో వెలయుచున్న శూరుడు! జయశీలుడు; మహాపురుషుడు; వైద్యోత్తముడు. మహాశల్యాలను హరించే సింహంవంటివాడు. విగతభయుడై, ధ్యానుపాల్వాన్ని పొందిన నాగసదృశుడు! మిక్కిలి దాంతమైన చిత్తం కలవాడు; త్రివిధ మాలలేనివాడు. త్రైవిద్యను పొందినవాడు; చతుర్యోత్తీర్ణుడు; క్షత్రియుడు; వికలత్వచ్ఛత్రాన్ని ధరించినవాడు; త్రైలోక్య బ్రాహ్మణుడు; పాపబుధులలేనివాడు; భిక్షువు; అవిద్యాండకోశాన్ని భేదించినవాడు! శ్రమణుడు; సర్వ సంగములను అతిక్రమించినవాడు. శ్రోత్రియుడు. క్లేశాలను నశింపజేసినవాడు; శూరుడు; ధ్వజాన్ని నిలిపినవాడు; విచక్షణుడు; దశబంధములకును విరోధి; రత్నాకరంవలెనే సర్వధర్మరత్నములతోను సంపూర్ణమైనవాడు. ఈయనను ఈ విధంగా తెలుసుకుని, వారంతా బోధిమండానికి అభిముఖులై కొన్ని గాథలతో స్తుతించారు. వాని అభిప్రాయం యిది:

ఈ బోధిసత్త్వుడు మార సైన్యాన్నిజయించి ప్రమోదరాజమూలంలో ఉన్నాడు. భయంలేకుండా మాటలాడుతున్నాడు; మేరు పర్వతంవలెనే చలనంలేనివాడు; అనేక కల్పకోట్ల సంవత్సరాలు దానదమసంయమం ప్రతిబోధిని పొందాడు. అందువల్ల మిక్కిలి శోభిస్తున్నాడు.

బహుకల్పకోటి సంవత్సరాలు తీవ్రవత తపస్సు చేత ఈయన ఇంద్రుడు, బ్రహ్మమొదలైన వారిని అతిశయించాడు. ఉత్తమబోధిని పొందాడు. బహుకల్పకోటిసంవత్సరాలు క్షాంతిబలం కవచంగా ఫల్లి, దుఃఖాలను జయించాడు. అందువల్లనే బంగారు వర్ణంగల తేజస్సు ఈయనకు కలిగినది.

బహుకల్పకోటి సంవత్సరాల వీర్య బల విక్రమంతో ఈయన మారుని సేన జయించబడి, తరువు గొట్టబడినది. అనేకకల్పకోటి సంవత్సరాలు ధ్యానంతోనూ, అభిజ్ఞా జ్ఞానాలతోనూ ఈయన మునీంద్రులను పూజించి, యిప్పుడు ఆ మునీంద్రులవల్లనే పూజలను పొందుతున్నాడు.

ఈయన బహుకల్పకోటి సంవత్సరాలు ప్రజ్ఞాశతములచేత ఈయనసత్త్వకోటులనుస్వాధీనం చేసుకొని, సులభంగా బోధిని పొందాడు. స్కంధ మారుణ్ణి మృత్యు - క్లేశమారుణ్ణి, 'దేవపుత్ర మారుణ్ణి ఈయన జయించాడు. అందువల్ల ఈతనికి శోకం లేదు.

ఈయన దేవ దేవుడు! దేవతలకున్నూ పూజనీయుడు. మూడు లోకాలకూ పూజార్హుడు. అమృత ఫలాన్ని యిచ్చేవాడు. ఇతడు వర దక్షిణీయుడు! ఈయన అనుత్తరమైన బోధిని పొందాడు.

బహుక్షేత్ర కోటులలో ఈతని తేజస్సు మిక్కిలి విరాజిల్లుతూఉన్నది. అది సూర్య చంద్రుల తేజస్సును అధఃకరిస్తూ, అంధకారము నంతటినీ పోగొట్టి వెలుగును కలిగిస్తూ ఉన్నది. చక్కని రూపంకలవాడూ, వరలక్షణుడూ, హితైషి అయిన ఇతడు త్రైలోక్య పూజ్యుడు.

విశుద్ధ నేత్రుడైన యితడు అనేక విషయాలను, అనేక చిత్తములను, చేతనలను చూడగలడు. విశుద్ధ శ్రోత్రుడైన ఇతడు అనంతాలైన శబ్దాలను దివ్యాలనూ, మానుషాలనూ, జనశబ్దాలనూ వినును.

పెద్ద వాలుకయు, కలవింకస్వరమూ ఇతనికి కలవు. అమృతమయమై, ప్రశాంతమైన యితని ధర్మాన్ని విందుము. మార సైన్యాన్ని చూచినా, ఇతనిమనస్సు కలతపడదు. మేధావియైన ఇతడు దేవ సంఘాలను చూచినా, హర్షించడు.

ఇతడు శస్త్రములచేతను, బాణములచేతను మార సైన్యాన్ని జయించలేదు. దుష్టములు మైన మారుడు ఇతని సత్యవ్రతలనస్నుల చేతనే జయించబడెను. ఇతడు ఆసనంనుంచి చలించకుండ, దేహాన్ని కదపకుండా అతన్ని జయించాడు. స్నేహంగాని, ద్వేషంగాని యితనికిలేదు.

ఓ మహామునీ! నరులకూ, దేవతలకూ నీవల్ల గొప్ప లాభాలు కలిగాయి. నీవు బోధింపదగినదాన్ని విని, వారికి ప్రతిపత్తి కలిగినది. పుణ్య, తేజోరాశివైన ఓ దీపుడా! అందరూ నిన్ను స్తుతించి, మనుష్య చంద్రుడవైన నీతో సమానులుగా— శీఘ్రంగానే కానున్నారు.

పురుషర్షభనాయకుడు బోధిని తెలుసుకొని మారుణ్ణి జయించి, కలవింకస్వరంతో సమానమైన బ్రహ్మ స్వరంతో మొదటిసారి గాథలను భాషించాడు.

ఆతడు సమస్తదుఃఖాలనూ పోగొట్టే పుణ్యవిపాకం! మారుణ్ణి నశింపజేసి, పుణ్యాత్ముడైన వరునికి శీఘ్రంగా బోధిని బోధించగలడు. నిర్వృతివల్ల - శాంతమైన భావం కలవాడై, శాంత మార్గాన్నే గమించగలడు.

పుణ్యాలు చేయడంవల్ల తృప్తి కలుగుతుంది. అమృత ప్రియమైన ధర్మాన్ని వింటే విశేషంగా తృప్తి లభిస్తుంది. విజనమైన వనంలో విహరిస్తే తృప్తి కలుగుతుంది. అర్థసముపార్జనంలో ఆసక్తిలేని సత్త్వం తృప్తి పొందును.

బోధి సత్త్వుడు తన్ను పూజించుటకు వచ్చిన బోధిసత్త్వుల పూజలను గ్రహించి, తన హస్తాన్ని చాచుతూ ''మీ మీ క్షేత్రాలకు వెళ్ళవచ్చును'' అని చెప్పగా, వారందరూ తథాగతుని పాదాలకు ప్రణతులను సమర్పించి, నానావ్యూహాలతో తమ తమ క్షేత్రాలకు వెళ్ళిపోయారు.

నమూచుల ఆ పెద్ద అవన్నిస్తూ, సుగతుని ముక్కు సమీపమైన ఆ విక్రీడితమునూ చూచి, సత్త్వులందరూ మునుప్పును బోధిన్ని గురించి ప్రణిధానం పొందేటట్లు చేస్తూ, స్వస్వ సహివృద్ధైన మారుణ్ణి జయించి అమృతాన్ని పొందగలరు.

ఓ భిక్షులారా! ఆ సమయంలో బోధి వృక్షమూలంలో సింహాసనంపైని కూర్చున్న బోధిసత్త్వునికి అనేక విక్రీడితములు అప్రమేయాలు సంభవించినవి. వానిని సుకరంగా వర్ణించుటకు కల్పాల కొద్దీ సంవత్సరాలు వివరించినా, సమయం చాలదు.

'భూ ప్రదేశం అంతా కరతలంతో సమానమై, బాగునా ఉండినది. పద్మములు వికసించి, రశ్మి జాలాలతో ఒప్పియుండినవి. వేంకోట్ల దేవతలు బోధి మండం చుట్టునూ చేరి నమస్కరిస్తూ ఉండిరి. ఇది సింహాసనమైన అతడు చూపిన మొదటి విక్రీడితము!

అక్షల వృక్షములు బోధిమండంవైపు వంగిఉండినవి. శైలరాజమైన మేరు పర్వతం మొదలైన పర్వతములు వాలావంగి ఉండినవి. బ్రహ్మ, ఇంద్రుడు మొదలైనవారు దళులైన బోధిసత్త్వునికి నమస్కరిస్తూ ఉండిరి. బోధిమండంలో ఇది మనుష్యసింహుడైన బోధిసత్త్వుని రెండవ విక్రీడితం!

అతని శరీరంనుండి లక్షలకొద్దీ కాంతి కిరణాలు వెలువడ్డాయి. మూడు అపాయాలు శాంతించాయి. ఆ క్షణ సమయంలోనే అపాయాలలో ఉండినవారు విముక్తులయ్యారు. ఖిల, మద, దోషాల వల్ల బాధపడలేదు. ఇదికూడా పురుష సింహుడైన బోధిసత్త్వుని మరియొక విక్రీడితం!

సూర్య చంద్రులు, మణులు, అగ్ని మెరుపులు మున్నగువాని తేజమువంటి దివ్యమైన తేజస్సు ఇతనినుండి వెలువడింది. అది యెవ్వరినీ తపింపచేయలేదు. ఎవ్వరునూ శాస్త అయిన బోధిసత్త్వుని కన్నులారా చూడలేరు. ఇది మరియొక విక్రీడితము!

బోధిసత్త్వుని కరతల సంస్పర్శవల్లనే సమస్త భూమండలమూ కంపిస్తూ ఉన్నది. ఆ స్పర్శవల్ల నమునితో సేన దూరదిశకే తొలగిపోయి క్షోభించినది. నమూచి, తన బాణాస్త్రీ తీసుకొని వివారంతో నేలపై రాస్తూ ఉండెను. ఇదికూడా పురుష సింహుడైన బోధిసత్త్వుని విక్రీడితము!

ఇది లలితవిస్తర మహాపురాణంలో అభిసంబోధన పరివర్తమనే ఇరవై రెండవ అధ్యాయం.

(సశేషం)

పెద్ద మామయ్య

(5వ పేజీ తరువాయి)

ఆయన కలంలో రసవాహిని ప్రవహించి అపూర్వమైన నాటకం వెలువడేది. ఆ రచనాపద్ధతి, ఆ శైలి, ఆ దర్శకత్వం, ఆ హాస్యపోషణ విన సొంపుగాను, హృద్యంగమంగాను ఉండేది. వారు కొన్ని నాటికలను ''ఫ్లాష్‌బ్యాక్'' పద్ధతిలో వ్రాశారు. నాటికలన్నీ కౌశ్యరసం ఉప్పొంగుతూ పత్తేజం ఏలిగించేవి. ముఖ్యంగా వారి నాటికలలో నాగశిల్పి, అబ్దుల్ రజాక్, శకవిక్రయం, శానాజీ మార్పులో విశిష్టమైనవి.

* * *

ఉపన్యాసం విషయంలోనూ అంతే. మాట్లాడలేనని ఎన్నో ఆహ్వానాలు ఆయన ఒప్పుకొనేవారు కాదు. కాని కొన్నింటికి వెళ్ళక తప్పేదికాదు. ఒకసారి ఉపన్యాసం ప్రారంభిస్తే రానురాను అనర్గళంగా, ఆ వాగ్ప్రవాహం సాగిపోయేది. స్పష్టమైన ఉచ్చారణతో, చక్కటి పద జాలంతో, భావోద్వేగంతో తనివి తీరేటట్టు ఇంకా వినాలనేటట్లు ఉండే దా ఉపన్యాసం. ఏదిగా మాట్లాడుతూంటే 'వేరే నెమ్మా?' ఎక్కడ మనిసి ఎక్కడ తేల్తాడో తెలిసేదికాదు. ఎప్పుడోకాని పితృవృత్తులు చెప్పేవారు కాదాయన. చిన్నప్పుడు కార్యప్రమాదంతో శిరస్సుకి గాయంతగిలి మృత్యువునెదిరించి నిలిచా రాయన. ఆయన ధైర్యం ప్రదర్శనంతో ప్రతిక్షైట పడటం భగవదనుగ్రహమే. నెల్లూరి మండలయాత్రలో ఆయన చూపిన ధైర్య సాహసాలు వింటూంటే ఒళ్ళు జలదరించేది. ఒకసారి బ్రహ్మజేముడు పల్లరకంతో బాలిక తడుపుకొని బహుప్రయాసతో ప్రాణం నిలబెట్టుకున్నారుట. ఒకసా రేదో పూరు ఒక శిలాశాసనంకోసం వెళ్ళడం జరిగిందట. ఒక పాడుపడిన అమ్మవారిగుడి ఉన్న దా పూళ్ళో. శాసనం గుడిమెట్టవద్ద భూమిలో పూడిపోయి ఉందట. ఆ గుడి ఒక చెరువు గట్టు నానుకుని ఉండేదట. గుడివద్ద త్రవ్వడానికి ఎవరూ ఒప్పుకోలేదుట. అప్పుడు, అపూరి కరణంగారు ఈయన గవర్నమెంటు వాస్తుశాస్త్రజ్ఞుడని, చెరువుల కొలతలు గురించి వచ్చారని, ఆ గుడివద్ద ఆ శాసనంలో చెరువు ప్రమాణాలున్నాయని చెప్పి గ్రామస్థులను ఒప్పించారుట. శాసనం (నకలు) తీసుకొన్నదాకా అసలు విషయం ఎక్కడ తెలుస్తుందో అని ఆయనకు భయంగానే ఉందిట. మాయామర్మం ఎరుగని ఆయనమనస్సు అంత నిర్మలమైనది. ఆయన అనుభవాలు చెబుతూంటే ఆయన తిరిగి నవయౌవనంతో, ఉత్సుకతతో, ''ఆరోజులన్నీ జీవిస్తూనే ఉన్నట్లు'' ఉండేవి. వారి సమగ్రమైన ఆత్మచరిత్ర ఆంధ్రప్రజానీకానికి లేకపోవడం చాలా పెద్దకొరతగానే వుంటుంది.

* * *

ఆయన చిన్నతనంలో పాఠమేమిటిపూడిమగారివద్ద ఉండి చదువుకున్నారు. పెద్దాపురంలో ఉన్నప్పుడు ప్రతిరోజూ ఉదయం పెద్దాపురంనుంచి సామర్లకోటకు కాలినడకన వెళ్ళేవారుట. సాయంత్రం మిత్రబృందంతో పొలాల వెంట పైకి వెళ్ళి వచ్చేవారుట. వారు రాజమండ్రిలో విద్యాభ్యాసంచేసినప్పటి రోజులు మరపురాని చెబుతూండేవారు. గోదావరి ఈదడానికి వెళ్ళేవారుట. ఆ ప్రాంతాల్ని తిరగాలని సామర్లకోట వస్తానని, గోదావరి తీరంవద్ద రావణాసురుని చెక్కిలు (శూర్పణఖ) ఉన్నాయని, అక్కడికి వెళ్ళాలని అనేవారు. రాజోలు తాలూకాలో బైటపడ్డ బౌద్ధ చిహ్నాలు చూడాలని అంటూండేవారు కాని అవన్నీ చూడకుండానే ఆయన పరమపదించారు.

* * *

పెంపుడు జంతువులంటే ఆయనకు చాలా ప్రేమ. చిన్నతనంలో ఒక కుక్కను పెంచేరట. అదెప్పుడూ ఆయన ప్రక్కలోనే ఉండేదట. చదువుకునే రోజుల్లో ఒక ఉడతనికూడా పెంచారట. దాన్ని జేబులో వేసుకుని స్కూలుకు కూడా తీసుకెడుతూ వుండేవారట. పిల్లులంటే వేరే చెప్పనే అక్కర్లేదు. వారింట్లో నల్లపిల్లి ఒకసారి పోతే ఇంట్లోనే దాన్ని, గొయ్యితీసి భూస్థాపితం చేసి కంటతడిపెట్టారు. వాటికి ప్రత్యేక ఆహారం కాని వెయ్యాలి. వేళకు పెరుగు పాలు పొయ్యాలి, అవి అన్నంతినే పళ్ళాలు వేరుగా ఉండాలి. ఇంకా వాటి పురుళ్ళకు ప్రత్యేకగది ఏర్పాట్లు చేసేవారు. అంతటి ప్రేమ పెంపుడు జంతువులంటే ఆయనకు. అయినాకూడా ఆయన కనిపించకపోతే బెంగపెట్టుకొనేవి. ఆఖరికి మామయ్యనింటికి తీసుకొచ్చాక, ఇక 4 గంటలకు పోతారనగా వారి పెంపుడుపిల్లి ఆయన గుండెమీద చేరి ఆయనకోసం ఆక్రోశించింది కూడా.

డిశంబరు 8వ ఆంధ్రయూనివర్సిటీ కాన్వకేషన్‌కు ఆయన ఇద్దరుమేనల్లుళ్లు డిగ్రీ పుచ్చుకోవడానికి వెళ్ళా రాయన దగ్గరికి. ఆరోజా వారి ఆనందానికి హద్దులు లేవు. జబ్బంతా మర్చిపోయానని, ఆరోజు హాయిగా గడిపారు. కాన్వకేషన్‌కుకూడా వెళ్ళా రారోజున. 'మీరే నాధనం' అంటూ వారినిచూచి పొంగిపోయారు. అలాంటి బంధుప్రీతిగల శర్మగా రిక లేరన్న ఆవేదన భరింపరానిది.

* * *

వయస్సుతో ఆయన ధైర్యం సడలలేదు. ఆరోగ్యం సరిగాలేకున్నా నైరాశ్యం అంత కండేనా లేదు. ఆయనవద్ద వెలలేనన్ని పుస్తకాలున్నాయి. ఎక్కడా దొరకని పుస్తకాలున్నాయి. ఆ పుస్తకాలమధ్య, ఆ శాసనాలమధ్య ఆయన తృప్తిగా కాలం గడిపేవారు. 1962 లో కూడా హైదరాబాద్ పురాతత్వశాఖవారు పంపిన శాసనాలు ఎడిట్ చేస్తూ ఆఖరివరకూ ఆయన పరిశ్రమిస్తూనే ఉన్నారు. ఒక్కక్షణకాలం వృథా పుచ్చేవారు కాదు.

వారు ఎడిట్ చేసిన 'సంస్కృతి వాఙ్మయ' ఆంధ్రలోకానికి వారు సమర్పించిన మహాకావ్యం. తెలుగు భాషా సమితి తరపున వెలువడిన ఆ తెలుగు సంస్కృతి సంపుటం ఆయన కీర్తిప్రతిష్ఠలకు నీరాజనం. ప్రతిపుటలోనూ వారిముద్ర కనిపిస్తూనే ఉంటుంది. లేపాక్షి దేవాలయ శిల్పాల గురించి కాని, మరి ఏ ఇతర వ్యాసమైనా కాని చదువుతూంటే ఆయనలోని ఎన్ని జన్మల చైతన్యమో ఆవిర్భవించి, పెల్లుబికి ప్రవహించిన ట్లుంటుంది. ఒకజన్మలో కవియై, ఒక జన్మలో శిల్పియై ఒకజన్మలో కళాతపస్వియై ఒక జన్మలో పరమమాహేశ్వరుడై ఆయా జన్మాంతర సువాసనల సంరంభం, ఈ సాహితీనిర్దేశాన్ని మనకు అందజేసిం దనిపిస్తుంది. ఆయన ఒక పుణ్యపురుషుడు బహుముఖప్రజ్ఞావంతుడు, ఒక మహాతేజః పుంజమూ, ఆ సంస్కారం జన్మతః వచ్చిందాయనకు.

* * *

ఒక ఇల్లులేదు, వాకిలిలేదు, పుస్తకాలొకచోట, తాళొకచోట, ఆరోగ్య మొకప్రక్క, ఎక్కడ స్థిరనివాసమో తెలియదు. అయినప్పటికీ స్వవిషయంలో ఎవ్వరినీ అర్థించి ఎరుగరు. చివరకు మేము వారికి స్థిరనివాసంకూడా ఏర్పరచలేక పోవడం విచారకరమైన విషయం. 72వ ఏట అనారోగ్యంతోఉన్నా ఆయన ఉద్యోగంచేయక గత్యంతరంలేకపోయింది. ఆయన ఉండగా ఆయనకొక ప్రశాంతవాతావరణం కలిగించలేకపోయిన దురదృష్టం మాది. 'ఏది ఎట్లా జరగవలెనో అట్లా జరుగుతుంది. అన్నీ మనమంచికే' అనేవా రాయన. ఆఖరిరోజుల్లో నేను వారిదగ్గర ఉండటం తటస్థపడింది. ''నువ్వు దగ్గ రుంటే సగం బలం వస్తుంది వాయినా!'' అనే వా రాయన. డిశంబరు 7, 8, 9 తేదీలలో చూచాను. మళ్ళా డిశంబరు 23, 24, 25 తేదీలలో చూచాను. అదే ఆఖరి చూపనుకోలేదు. రెండేళ్ళుగా ఆయనకు లివర్ జబ్బు ఉంది. అప్పుడు ఆపరేషన్ అవసరంలే దనుకున్నారు. రెండేళ్ళుగా కొన్నిరోజులు అల్లోపతి వాడారు. కొంతకాలం డా. సదాశివన్ గారు హోమియోపతి వాడారు. హోమియోపతివల్ల గుణం కనిపించింది. కాని డిశంబరు 20వ తేదీనుంచి పైత్యవ్యాధితో బాధపడ్డారు.

డిశంబరు 24వ తారీకున ఆసుపత్రిలో చేరుస్తాను మామయ్యా—అంటే ఆయన వద్దన్నారు. ''తగ్గిపోతుంది. సామర్లకోట వస్తాను. పిల్లవానికి ముహూర్తం పెట్టించు. హైదరాబాద్‌లో పుంజిపోదాము'' అని యోచనచేశారు. అప్పుడే చేర్పిస్తుంటే ఎట్లా ఉండేదో ఆయన ధైర్యంచూచి, ఇంతలో ఇంత అవాంతరం రాదనుకొని డిసెంబరు 25న వెళ్ళిపోయాను. ఆ తరువాత ఆయనను 28వ తేది మద్రాసుకు తీసుకువెళ్ళాలని రమ్మని ఉత్తరంవచ్చింది. కాని 26 రాత్రికి బాగా నీరసపడిపోయారని మళ్ళా ఉత్తరం వచ్చింది. 28 తేదీ రాత్రికే ఆయనకు స్పృహతప్పిపోయేస్థితి ఏర్పడింది. డిసెంబరు 29 రాత్రినుంచి కె. జి. హెచ్. ఆస్పత్రిలో రాత్రింబగళ్ళు ఆయనవద్దనే ఉన్నాము — ఒక్కసారైనా ఆయన వాత్సల్య పూరితనేత్రాలు తెరచి పలుకరిస్తారని. కాని వారుకన్నెత్తైనాచూడలేదు. 29నుంచి డాక్టరు కొప్పుచ్చి కృష్ణమూర్తిగారు, ఆయన సహచరులు మృత్యువుతో హోరాహోరీ పోరాడారు. వైద్యసదుపాయాలన్నీ సమకూర్చారు. డిసెంబరు 29 నుంచి పది రోజుల పాటు మందులతో ప్రాణం నిలబెట్టారు. అనుక్షణం డాక్టర్లు, నర్సులు, అందరూ ఆయనను కనిపెడుతూ వారికి అమోఘమైన సేవచేశారు. కాని ఇన్నిరోజులు కోమాలో ఉండడం ఆఖరికి డాక్టర్లకే నిరాశకలిగింది. జనవరి 6 సాయంత్రానికి ఇంటికి తీసుకెళ్ళిపోవాలని నిశ్చయించాము.

7 ఉదయం 4 గంటలకు ఆయన శాశ్వతంగా కన్నుమూశారు.

జీవితంలో స్వయంకృషితో సంకల్పసిద్ధి పొందిన ప్రతిభాశాలి శ్రీ శర్మగారు. ఆయనజీవితం చిరస్మరణీయం.

మరల రేటు కంట్రాక్టుమీద:

రైతులకు
పంచాయత్ సమితులకు, తదితరులకు సలహా
శ్రేష్ఠమైనవాటినే ఎన్నుకొనండి
(స్ప్రేయర్లు, డస్టర్లు వగైరా)
మీరు ఖరీదు పూర్తిగాగాని, 75%గాని చెల్లిస్తున్నారు కాబట్టి మిక్కిలి శ్రేష్ఠమైనవాటినే ఎన్నుకోడానికి, తక్కువ ప్రమాణంగలవాటిని తిరస్కరించడానికి మీకు హక్కు కలదు.
మీకే నిర్ణయించండి
గత అనుభవాన్నిబట్టి, స్పేరు భాగాలు త్వరగాను, రూఢిగాను సప్లయిచేయడం, సర్వీస్ సౌకర్యాలు, పరికరాలు వెంటనే సప్లయిచేయడం మొదలైన అంశాల దృష్ట్యా ఏవి శ్రేష్ఠమైనవో మీరే నిర్ణయించుకొనండి.
'మారుత్' నాప్‌శాక్ స్ప్రేయర్ 'ఫస్లీ' డస్టర్ 'గేటార్' రాకింగ్ స్ప్రేయర్ 'మారుతి' ఫుట్ స్ప్రేయర్ 'ఆస్పీ' పవర్ స్ప్రేయర్ అండ్ డస్టర్
గత సంవత్సరంవలెనే ఈయేడుకూడ పైవాటిని ఆంధ్ర గవర్నమెంటు రేటు కంట్రాక్టులో చేర్చియున్నారు.
మీకు శ్రేష్ఠమైనవి కావాలంటే వీటినే తీసుకొనండి.
ఆంధ్రలో 50,000 పైగా పరికరములు పనిచేస్తున్నవి.
తయారుచేసినవారు:
అమెరికన్ స్ప్రింగ్ అండ్ ప్రెస్సింగ్ వర్క్సు ప్రైవేట్ లిమిటెడ్, బొంబాయి.
ఆంధ్రలో ఏజంట్లు:
శ్రీ రామా కార్పొరేషన్
పి. బి. నం. 31, రాజమండ్రి. ఫోన్: 9.
పి. బి. నం. 303, విజయవాడ-2. ఫోన్: 598.

కాంగ్డాలోయలో వర్ధిల్లిన భారత కళాశైలి

భారతీయ చిత్రకళలో ఎన్నో సజాతీయమైన శైలులు అనాదికాలంనుంచి మిళితమై ఒకే ఒక భారతీయమైన శైలిని సృష్టించినవి. ఆయా శైలులు ఆయా కాలానికి అనుగుణంగా ఏర్పడి ఆయా సమయాలలో ఏలిన రాజుల ఏలికలో, పోషణక్రింద అభివృద్ధి చెందినవి. అందులో అతిముఖ్యమైనవి రాజపుత్ర చిత్రశైలి. మొగల్ చిత్రశైలి. రాజస్థానంలో పెంపొందినవచ్చి తర్వాత రాజపుత్రశైలిఅయింది. ఈ శైలిలోనే అనేక ఇతర ప్రాంతపు శైలులు కలిసి, దానిని మరింతలీయం చేసినవని చెప్పవచ్చును. రాజస్థానంలో ప్రసిద్ధిచెందిన శైలి 18వ శతాబ్దానికల్లా కొద్దికొద్దిగా క్షీణించటం ప్రారంభించింది. ప్రథమంలో ఉండిన పటుత్వమూ భావ గాంభీర్యతా వర్ణ సంవిధానమూ కౌశలతా రాజస్థానపు చిత్రకళలో కన్పించలేదు. కాని, భారతకళా శైలిలోని ముఖ్యభాగమైన రాజస్థాన శైలి క్రమంగా క్షీణిస్తుండగా, అదే సమయంలో ఉత్తర హిందూస్థానంలో ముఖ్యంగా కాంగ్డా పర్వత ప్రాంతంలో ఒక చిక్కని శైలి చిత్రకళలో వృద్ధిపొందుతూ వచ్చింది. ఆపర్వత ప్రాంతాలను కూడా ఏలిన రాజులుకూడా రాజపుత్ర వీరులకూ, సార్వభౌములకూ సంబంధించిన వారేకావటంతో, వారి పూర్వీకుల, కళాభిరుచులనే కలిగియున్న వారవటంచేత వారి వారి ఏలికలోనున్న చిత్రకారుల కళా పటిమకు తగు ప్రోత్సాహాన్నిస్తూ వారి అస్ఖలితమైన కళాశైలిని వృద్ధిపొందింపజేస్తూ వచ్చారు. అందువల్లనే కావచ్చు, ఆయా పర్వత ప్రాంతపు చిత్రకారులు రచించిన చిత్రాలు, రాజస్థానంలోని చిత్రకారుల భావాలనే అనుగమించినట్లు అర్థం అవుతుంది. ఆ యా చిత్రాలను గమనిస్తే ఈ సత్యం వెల్లడి అవుతున్నది. ఇందులో ఆశ్చర్యకరమైన విషయమేమిటంటే, భారతచిత్రకళాశోభ ఒకవైపునుంచి అంతర్ధాన మగుతూండగా మరొకవైపునకు ద్విగుణీకృతోత్సాహంతో చిత్రకారుల కళాపటిమ వారి అనుపమ చిత్రాలలో కానరావటం!


మోహిని నాయిక (18వ శతాబ్ది)

కాంగ్డా చిత్రకళా శైలిని గూర్చి ఆసాంతం తెలుసుకోవటం ఇప్పటికీ కళాభిజ్ఞులకు వీలుకాకపోయింది. కొన్ని చారిత్రక సత్యాలు పూర్తిగా తెలియని కారణంచేత ఈ ఇబ్బంది కలుగుతూంది. అయినా అందినంతమటుకు మనం దానిని

శ్రీ వేలూరి రాధాకృష్ణ

గూర్చి సమగ్రంగా తెలుసుకోవడం చాలా అవసరం. 17వ శతాబ్దిలో పర్వత ప్రాంతపు చిత్రకళా శైలియైన బసోలి చిత్రశైలి చక్కటి ఆహ్లాదకరమైన రంగులతోనూ చక్కని నాగరికమైన స్త్రీపురుషుల వర్ణనతోనూ, సుకుమారమైన రేఖాగతితోనూ అలరారినది. ఈ బసోలీ శైలి పూర్తి పర్వత ప్రాంతాన్ని వర్ణించి యుండుటచేత మనకు ఆయా ప్రాంతపు వ్యక్తి సేకరణలోగాని ప్రభుత్వ ప్రదర్శనశాలలలో గాని అతి చక్కని త్రివర్ణ చిత్రాలు ఈ శైలిలోనే కానవస్తవి. ఇందులోని భావాలు ముఖ్యంగా హిందీ కావ్యాల్లో రచించిన భావాలకి ప్రతిరూపాలు. నాయికా నాయకులు, కృష్ణ పరమాత్ముని రాసలీల దివ్యజీవనలీల, ఇవన్నీ ఆ చిత్రసరళిలో కానవస్తవి. ఇవే భావాలు రాజపుత్ర శైలిలోకూడా మిక్కుటంగా ఉన్నవిషయం మనకు తెలిసినదే. ఆయాభావాల కనుగుణంగా ఎంతో ప్రజ్ఞతో చిత్రించిన కళాకౌశలం ఆయా చిత్రాలలో కానవస్తుంది. బసోలి చిత్ర సరళిలో కానవచ్చేది ముఖ్యంగా 'చిత్రరసమంజరి' అనే కావ్యానికి అనుగుణంగా రచించిన అనుపమ చిత్రాలు. ఈ చిత్రాలని రచించినది శ్రీ రాజా క్రిపాల్‌పాల్. ఈ చిత్రాలు చాలామటుకు విదేశాలలో ఏర్పాటైన ప్రదర్శనశాలలలో ఇప్పటికీ ప్రదర్శింపబడివున్నవి. కాశీలోనున్న భారత కళాభవనంలో కూడా ఈ చిత్రాలలోనివి కొన్ని ప్రదర్శింపగా కానవస్తవి. ఈ 'చిత్రరసమంజరి' హిందీలో ఒక ఉదాత్తమైన నాయికా నాయకుల విరహాధను తెలిపే మహాకావ్యం. ఈ కావ్యంలోని భావాలను రాజపుత్రస్థానపు చిత్రకారులు కూడా విరివిగా వాడుకున్నారు. ఈ బసోలి చిత్రశైలి ఆ పర్వతప్రాంతంలో 17వ శతాబ్ది అవసాన సమయంనుంచి 18వ శతాబ్ది మధ్యమంవరకు కొనసాగుతూవచ్చింది. క్రొత్త రాజుల పరిపాలనా ప్రారంభంలోనూ, సరిక్రొత్త వాతావరణం, ఆ హిమాలయ ప్రాంతంలో ఏర్పాటు కావటంతో 18వ శతాబ్ది మధ్యమంనుండీ కాంగ్డా చిత్రశైలికి పునాదులు ఏర్పడినవని చెప్పవచ్చును. ఆ సమయానికి చారిత్రికంగా మొగలాయీ పరిపాలన అవసాన దశలో ఉండి ఉండటం తెలుస్తున్నది. ఆయా మొగలాయీ సార్వభౌముల ఐక్య కలయికలేని, అభిప్రాయ భేదం, ప్రస్ఫుటమైన వారి పరిపాలన క్షీణించింది. ఈ అవకాశాన్ని తీసుకొని విదేశీయులైన నాదిర్షా, అబ్దాలీ ఎక్కడబడితే అక్కడ అరాజకం చేశారు. పర్వత సానంగా జనులు, ఢిల్లీని వదిలి, ఎక్కువ ప్రశాంతంగా ఉండే హిమాలయ పర్వత ప్రదేశానికి వలసపోయారు. ఎక్కువగా వ్యాపారానికి దానికి, ఉపయోగపడే దారిబాటలను విడనాడి, సామాన్యంగా కనుగొనలేని పురాతనపు కొండదారులను పట్టి ప్రయాణీకులు పైపైకి వెళ్ళిపోయారు. ఈ దారులలో ముఖ్యమైన ఒక కొండదారి ఈశాన్య సరిహద్దు, కాశ్మీరుమీదుగా వెడుతుంది. ఈ దారే కాంగ్డా, బసోలి ప్రాంతాలమీదుగా కూడా వెడుతుంది. ఈ దారిమూలంగానే వ్యాపారం బాగాపెరిగి ఆయా ప్రాంతాలకు సౌభాగ్యవంతమైనవి. ఆ ప్రశాంతతలో వ్యాపారం హస్తకళ, చిత్రకళ మొదలైన వృత్తి ప్రవృత్తులన్నీ నిరభ్యంతరంగా ప్రవర్ధమానమైనవి. రాజకీయ శాంతికాముకులకేమి ఇతరులకేమి, రక్షణస్థలంగా యేర్పడిపోయింది. ఆయా పర్వత ప్రాంతాల నేలుతున్న రాజులు అల్లాటివారికి మంచి ఆశ్రయాన్నిచ్చి పోషించారు.

ఆవిధంగా విజ్ఞానవంతులూ కళాకోవిదులూ నైన జమ్మూప్రాంతపు రంజిత్‌దేవ్ చాలా మంచి ఏలికగా పేరుపొందాడు. అందువల జమ్మూ ప్రాంతపు రాజరిక స్థానాలలో సకల కళలూ నిరభ్యంతరంగా పోషింపబడి ప్రవర్ధిల్లినవంటే ఆశ్చర్యమేమీఉండదు. రాజా రంజిత్‌దేవ్‌యేకాక, అతని సోదరుడైన రాజా బల్వంతదేవ్‌కూడా కళా పోషకుడుగా చాలా పేరుగాంచాడు. చరిత్రలో అతని విషయం అంత ఎక్కువగా చెప్పినట్లు కనపడదు, ఈయనకు కాలక్షేపం కళ! అందువల్ల కాంగ్డా చిత్రశైలి ఆయన ఆధ్వర్యంలో ఎక్కువ పరిణతిలోనికి వచ్చిందంటే ఆశ్చర్యమేముంటుంది? బల్వంతదేవ్ వ్యక్తిగత జీవిత విశేషాలను వర్ణిస్తూ, ఈ చిత్రశైలిలో అనేక చిత్రాలు మనకు కానవస్తవి. ఆయనను మంచి రసికుడుగా వేత్తగా కళాపోషకుడుగా ప్రకటిస్తవి. ఆయన గడ్డాన్ని చక్కగా కత్తిరించుకున్నట్లుగా ఆయన జమాబందీతోసహా ఒక ప్రజాసన్నధిని దర్శిస్తున్నట్లుగా తోటి పరివారులూ మొదలైనవారు డస్సి వెనుకవాటున నిద్రపోతుండగా, ఆయన నిర్విరామంగా, ఒక మహారచనను చేస్తున్నట్లుగా చూపెస్తున్న చిత్రాలు కూడా మనకు కానవస్తవి. ఆ చిత్రాలలోని అతి నిరాడంబరతా, అతిస్వల్ప రేఖాచిత్రణా మనకు ఎంతగానో కొట్టవచ్చినట్లు కనిపిస్తవి. ఇదే బసోలి చిత్రశైలికీ, కాంగ్డా చిత్రశైలికీ ఉన్న అసలైన భేదం. బసోలిచిత్రాలలో కాగితాన్ని ముందర రంగుతో సమతలాన్ని తయారుచేసి మిగతాపనంతా చేసేవట్లు, ఆ చిత్రాలను చూస్తే అవగతమవుతుంది. కాంగ్డా చిత్రాలలో అదికానరాదు. సామాన్యంగా, ఆ సమయంలో లభ్యమయ్యే తెల్లకాగితంపైనే నేరుగా, చిత్ర రచన చేసినట్లు కనపడుతుంది. ఇంత మవులికత చిత్రరచనలలో ఉన్నప్పటికీ, అక్కడక్కడమాత్రం, మొగల్ చిత్రశైలి పోకడలుమాత్రం కనిపించక పోలేదు. ఆసమయంలోనే ఒక వైపున మొగల్ శైలి వృద్ధి పొందుతూ ఉండటం మూలంగా నేనేమో, దానిప్రభావం, కాంగ్డాలో కనిపించటం.. అయితేనేమి, మొగల్ శైలిలో నున్న ఒకేపద్ధతి ఇందులో లేదు. ఈ శైలిలో చిత్రకారులు క్రొత్త క్రొత్త పుంతలు త్రొక్కారు. వారి చిత్రాలలో గానరూపాన్నికూడా చల్లని రంగుల ద్వారా చూపింప చేయగల్గారు. ఈ కళావైభవం అత్యున్నతస్థానానికి 18వ శతాబ్ది చివరిదశలో వచ్చింది.

కాంగ్డా చిత్రశైలి ప్రభావం కేవలం జమ్మూ ప్రాంతానికే పరిమితమైలేదు. అది ఆ ప్రాంతాన్నిదాటి గూలర్‌సంస్థానంవరకు ప్రాకింది. దానికి కారణం బల్వంతదేవ్ పోషణలో వున్న నైన్‌సుఖ్ అనే చిత్రకారుడూ, అతనిసోదరుడైన మనక్ జమ్మూనుంచి, తదితర పర్వత ప్రాంతపు సంస్థానాలకి కూడా తాత్కాలికంగా వలసపోయి, అక్కడ రాజుల ప్రాపకాన్ని కూడా పొంది, ఆయా రాజుల అభిరుచుల కనుగుణంగా, చిత్రరచన సాగించినట్లు అర్థమవుతుంది. ఈ ఇద్దరు చిత్రకారులూ పండిట్ సియూ కుమారులు. అందువల్లనే, కాంగ్రా, చాంబా, గూలర్ సంస్థానాలలో అతి సుందర మనోజ్ఞమైన చిత్రాలు, ఆయా ఇద్దరు చిత్రకారుల పోకడలో కానవచ్చినవి.

కొందరు పండిట్ సియూ కాశ్మీర్ నివాసి యని చెబుతారు. అదే నిజమయితే కాశ్మీరులో ప్రవర్ధిల్లిన చిత్రకళాశైలికీ, ఈ కాంగ్డా చిత్రశైలికీ అవినాభావసంబంధము 'ఉందనే వాదానికి నిజంగా ఆధారం దొరికినట్లవుతుంది! ఎందుకంటే కాశ్మీరు ఏలిన పఠానీ అయినట్లు, అక్బర్ చక్రవర్తి ఆస్థానంలో పని చేసిన చిత్రకారులంతా కాశ్మీరు ప్రాంతానికి చెందినవారే. కొంతమంది పరిశోధకులు బయలుదేరి అసలు కాశ్మీరులో చిత్రశైలి ఏదైనా వున్నదో లేదో కనుగొనటానికి చాలా ప్రయత్నాలు చేయగా, కొన్ని చిత్రాలు లభ్యం అయినమాట వాస్తవమే. మొగల్ శైలిలో రచించిన అప్పటి చిత్రకారులు, కాంగ్డా శైలినే కాశ్మీరు చిత్రశైలిగా పేర్కొనటం కూడా కద్దు.

కాంగ్డావద్దనున్న గూలర్‌ను ఏలిన రాజా గోవర్ధనచంద్ ఆధ్వర్యంలో, జమ్మూలో చిత్రరచన జరిగినవిధంగా, మంచి చిత్రరచన జరిగింది. ఆయన మంచి కళాపోషకుడు. ఆయనను అభివర్ణించడం చారిత్రికులు, కాంగ్డాశైలి ఆయన హయాములోనే మంచి పరిణతిలోనికి వచ్చిందని కూడా కొనియాడారు. ఇందులో ఎంత సత్యమున్నదీ అంత తెలియదు కాని, 18వ శతాబ్దపు చివరిభాగంలో ఏలిన కాంగ్డా పాలకుడైన రాజా సంసార్‌చంద్ మాత్రం అసమాన కళాకోవిదుడూ, పోషకుడూ, వేత్తగా వన్నెకెక్కినాడు. అతని ఆధ్వర్యంలోనే అసలు కాంగ్డా చిత్రశైలి పతాకస్థాయిని చేరిందని చెప్పాలి! ఈ సాహసియే కాంగ్డాదుర్గాన్ని మొగలాయీ రాజ్యపాలుని నుంచి గెలిచి వశంచేసుకున్నది! తరువాత పొరుగు పర్వత ప్రాంతపు సంస్థానాలకు తన ప్రభావాన్ని ప్రాకింపజేసింది! ఆయనహయాంలో అసంఖ్యాకులైన కళాకారులు పోషింపబడి అసమానమైన సేవచేశారు. ఈ బృందంలోనే పండిట్ సియూ వంశీయులు కూడా ఉన్నారని చెబుతారు, ఆయన వితరణ శీలతకు అచ్చెరువందీ, నిష్కళంక నిష్కామ సేవచేసి, కళాకారులు త్యాగశీలు రయ్యారని కూడా చెబుతారు. ఆయన పరిపాలనలో వారు సర్వసుఖాలనూ అనుభవించారు. కేవలం సౌఖ్యకాములైనవారు కూడా, రాజా సంసార్‌చంద్ వితరణ శక్తితో సంతృప్తిచెందిన వారైనా రని కూడా వినికిడి. అంటే ఆయన చేతికి యెముక లేదనేది స్వతమన్నమాట. ఆయన దానకర్ణుడు!!

ఆయన పరిపాలనలో చిత్రకారులు అసంఖ్యాకమైన చిత్రాలను రచించారు. కృష్ణభగవానుని లీలనన్నిటిని వేరు వేరు విధాల వారి చిత్రాలలో అభివర్ణించారు. ఇవి సర్వజనామోదముగాఉండేవి. పండితులకూ, పామరులకూ కూడ. కొన్ని చిత్రాలలో ఈ భగవంతునికీ, ఆత్మకూ మధ్య ఉండే విరిసకక్తి గోచరమవుతే, మరికొన్ని చిత్రాలలో, మానవప్రేమైక జీవనాన్నే తెలియబర్చినట్లుగా ఉండేది, అదేకాక ప్రముఖ హిందీకావ్యాలలోనుంచి కూడ వారు భావాలను స్వేచ్ఛగా తీసికొని చిత్రాలలో అభివర్ణించారు. ఆవిధంగా నాయికా నాయకుల గాథావర్ణనం ఎక్కువగా కానవస్తుంది. 'బారమాస' చిత్రావళికూడా ఉంది. సకల ఋతువర్ణనం కూడా వారిచిత్రరచనలో ఎక్కువగా కానవస్తుంది. జయదేవుని గీత గోవిందాన్ని అనుసరించిన చిత్రసరళి ఎంతో మనోహరంగా ఉంటుంది. ఆదేవిధంగా భాగవత పురాణాన్ని— అభివర్ణించిన చిత్రాలు కూడా ఆనంద దాయకంగా ఉంటవి. వైష్ణవ, శైవ పురాణాలలోనుంచి ఇబ్బుమిక్కిలిగా చిత్రకారులు భావాలు తీసికొని ప్రకటితం చేశారు. అదేకాక, రామాయణం మరియొక ముఖ్య ఉపకరణ, వారి చిత్రరచనా పటిమకు! ఇక దర్బారుదృశ్యాలు, రాచరిక అభివర్ణనలూ, వారి చిత్రాలలో కొల్లలుకొల్లలు. పిటస్సిటిలోనూ వర్ణసంవిధానం, రేఖాగతి, ఒక క్రమాన్ని తప్పకుండా, సాగుతూనే వచ్చింది కుంటుపడకుండా.


''రాజా బల్వంతదేవ''

ఆవిధంగా కాంగ్డా చిత్రశైలిలో మార్దవం, వర్ణికా భంగం, సమతలాల్లో, చిత్రించిన చిత్రాలలోవలెకాక, ఒక నిర్దుష్టమైన విశిష్టత్వాన్ని కలిగియుండి, చూపరుని అబ్బెరువందింప చేస్తవి. వీటిలో వ్యక్తిగత, చిత్రా అన్ని దృశ్య సౌందర్యాన్ని మనోహరంగా, గాన సరళిలో అభివర్ణించినట్లుతెలుస్తుంది. రాజస్థానపుచిత్రాలల్లో వలె అవి అతి మెరుపులిచ్చే రంగులను ఈ కాంగ్డా చిత్రకారులు వాడనేలేదు. వీరు ఉపయోగించిన రంగులలో చల్లదనం మనకు అనుభవం అవుతుంది. లాలిత్యం తేటతెల్లమేను! మానవ చిత్రణ యేమి, జంతు చిత్రణయేమి, వేటికి కావలసిన వ్యక్తిగత విశేషం వాటికె ఆ చిత్రాలల్లో ప్రస్ఫుటంగా ఇవ్వబడి ఉంది. ప్రకృతి సౌందర్యాన్ని అభివర్ణించటానికి ఆ చిత్రకారులకు ఆ చిత్రకారులే సాటి!

అంతటి సౌందర్యవంతమైన చిత్రశైలి ఆ పర్వత ప్రాంతపు రాజస్థానాలలో 19వ శతాబ్ది మధ్యమంవరకూ చిత్రకారులచే సాధన చేయబడుతూ వచ్చింది. ఈ సరళిలో ముఖ్యంగా కొనియాడదగినది — రామాయణ, భాగవత అభివర్ణనచిత్రాలుకాక 95 చిత్రాలు, కిరాతార్జునీయాన్ని అభివర్ణించినవి. వీటిలోని మవులికత అతి విశేషమైంది. ఇట్టి శైలి భారతీయ చిత్రకళా శైలికి పట్టుకొమ్మ వంటిదని చెప్పకతప్పదు.

రచయితలకు సూచన

కళా, సాహిత్య, విజ్ఞానవేదికకు పంపదలచిన వ్యాసములు సాధారణంగా మూడుకాలములకు మించరాదు. రచన శిష్టవ్యావహారికంలో ఉండవలెను. రచయితలు గమనించ ప్రార్థితులు.

—ఎడిటర్

ఆహ్లాదకరమైన విశిష్టత...
కాంతరిడైన్

హెయిర్ ఆయిల్

బెంగాల్ కెమికల్
కలకత్తా
బొంబాయి
కాన్పూరు

తారాబలం-చంద్రబలం

17—2—1963 మొదలు 23—2—1963 వరకు

గ్రహస్థితి

కర్కాటకంలో కుజ, రాహువులు, ధనుస్సులో శుక్రుడు, మకరంలో బుధ, శని, కేతువులు, కుంభంలో రవి, గురులు, వృశ్చిక ధనుర్మకర కుంభాలలో చంద్రుడు.

వ్యాపార భవిష్యత్తు

వర్తక సరళి నిలుకడగాయుండదు. ఏయిదా వ్యాపారములు ఎక్కువగా లాభించవు.

ప్రత్తి, నూలు, వస్త్రములు: స్వల్పతేజీ. నూనెవిత్తనములు: మందం. పసుపు: నిలకడ.

మేషం

(అశ్వని, భరణి, కృత్తిక 1 పా.)

అభివృద్ధిని సాధించుకొనదగు సమయం. అవకాశాలు బావుంటాయి. సార్వత్రికంగా వ్యాపార రూపంలో ఫలితం పొందగోరువారికి కాలం కలిసివస్తుంది. సాంకేతికవిద్యలలో జయం, ఉద్యోగస్థులకు అనుకూలమార్పులు, ప్రమోషనులు, నూతన ఉద్యోగములు ప్రాప్తిస్తవి. అట్టే ప్రయత్నం ఫలిస్తుంది. వ్యాపారంలో మీ ధైర్యం, మీ స్పెక్యులేషను ఫలిస్తుంది. ఎంచకులవలలో మాత్రం పడకండి. ఆర్థికస్థితి అనుకూలించి వస్తువాహన సంపదలు అభివృద్ధి చెందుతవి. సుఖ సంతోషాలతో కుటుంబవిషయాలు సాగిపోతూ వుంటవి. తీర్థయాత్రా ఫలసిద్ధి.

వృషభం

(కృత్తిక 2,3,4పా., రోహిణి, మృగ.1,2 పా.)

నూతన కార్యక్రమం ఏది తలపెట్టాలన్నా వెంటనే అవకాశం చిక్కదు. సామాన్య ప్రతిబంధకములే సమయానికి అడ్డువస్తుంటవి. డబ్బు వృథాగా వదిలిపోతూ వుంటుంది. వృత్తి వ్యాపారాలలో క్రమాభివృద్ధి, ఆదాయాభివృద్ధి తోడ్పడు మార్గాలు అగుపిస్తవి. వ్యవహారరంగాలలో, సాహితీ మార్గాలలో విజయం, గౌరవం లభిస్తాయి. తరచు గొప్పవారితో సమావేశాలు, సహకారాలు సంభవిస్తవి. కుటుంబములో తరచు పిల్లలకో, పెద్దలకో స్వల్ప అనారోగ్యములు, ఔషధసేవలు కనుపిస్తున్నా, సంతోష కార్యక్రమాలు శుభకార్యక్రమంలో సాగిపోతునే వుంటాయి.

మిథునం

(మృగ. 3, 4, పా., ఆర్ద్ర, పున. 1, 2, 3 పా.)

ఆరోగ్య, ఆర్థికపరిస్థితులు అంత బావుండవు కాని, విత్తవ్యవహారముల కవి అడ్డురావు. చేతనైన లున్నా లేకున్నా, పరపతితో పనులు జరిగిపోతుంటవి. అవసరసమయాలలో మిత్రులు ఆదుకొనుచుంటారు. సాహిత్యపరిశ్రమకు ప్రోత్సాహం లభిస్తుంది. ఉద్యోగవ్యాపారపరిస్థితులు ఇంతకు ముందుకన్నా కొంత మెరుగ్గా ఉంటవి. ఆకస్మికమైనట్టు ఒక్క పర్యాయంగా అందనికారణంగా అనుకున్న ప్రయాణాలు సాగకపోవచ్చు. కుటుంబములోనివారి ఆరోగ్యంకూడా అంత బావుండదు. పట్టువసనవాహనం, సాహిత్యగోష్ఠి, పుణ్యకార్యసిద్ధి, బంధుపూజ్యత మొదలగు శుభములు కలుగుతవి.

కర్కాటకం

(పునర్వసు 4. పా. పుష్యమి, ఆశ్లేష)

కార్యప్రవాహానికి ఎదురీదవలసి వస్తుంది. ధైర్యం వదలకూడదు. మీ న్యాయవర్తనయే మిమ్ము ఒడ్డుకు చేరుస్తుంది. విజయానికి తోడ్పడుతుంది. వ్యవహారిక, రాజకీయ పోరాటములలో చిక్కుడిన చిక్కులు క్రమంగా తొలగుతవి. జారిపోయిన అవకాశములు తిరిగి లభిస్తవి. సాయపడు వ్యక్తులు సమయంలో ఆదుకొనుచుంటారు. ఖర్చులు పెరిగినా, అవసరములకు లోటుండదు. వృత్తి, వ్యాపారాలలో పోటీకి కొందరు సిద్ధపడినా మీ అదృష్టాన్ని తొలగించలేరు. యథాక్రమంలో సర్వకార్యములు సాగిపోవుచునే ఉంటవి. దూరపు ప్రయాణాలు చేస్తారు. కుటుంబంలో సుఖసంతోషాలు లభిస్తవి.

సింహం

(మఖ, పుబ్బ, ఉత్తర 1 పా.)

ఇంతకు ముందుకన్నా మీ పరిస్థితి అన్నివిధాలా మెరుగ్గా ఉంటుంది. కోరకుండానే మిత్రులు మీ శ్రేయాభివృద్ధికి తోడ్పడుచుంటారు. వ్యాపారం లాభదాయకంగా ముందుకు నడుస్తుంది. భాగస్తులతో ఎగ్రిమెంట్లు అనుకూలంగా కుదురుతవి. అభివృద్ధిమార్గాలలో దూరపు ప్రయాణాలు కొంతకాలం ఉత్తరప్రదేశాలలో ఆగిపోవుట సంభవిస్తుంది. ఉద్యోగానుకూలత, అధికారుల ఆదరాభిమానాలు లభిస్తవి. తలవని తలంపుగా ఆదాయం చేతికందితే అవసరములు తీరుతవి. కుటుంబములో శుభ, పుణ్య కార్యాలు నెరవేరుతవి.

కన్య

(ఉత్తర 2,3,4 పా., హస్త, చిత్త 1, 2 పా.)

ఇతరులకు సాయపడే విషయాలలో మీ శ్రమ బాగాఫలిస్తుంది. అనేకసందర్భాలలో మీ మాటకు గౌరవం, విజయం లభిస్తుంది. సాహితీమార్గాలలో ఇంతకు ముందు చేసిన కృషి ఫలరూపంలో అనుభవానికి వస్తుంది. వ్యాపారములలో మీ పెట్టుబడులకు తగిన లాభములు సమకూరుతవి. ఉద్యోగానుకూలత, అభివృద్ధి కనుపిస్తుంది. వేతనాభివృద్ధితో కొందరికి స్థలచలనం సంభవించగల అవకాశాలున్నవి. ఆర్థికస్థితి కొంచెం శ్రమపడవలసి వస్తుంది. ఋణవృద్ధి, బిడ్డల పురోభివృద్ధివిషయాల్లో ఎక్కువగా ధనవ్యయం. పుణ్యకార్యాలు నెరవేరుతవి.

తుల

(చిత్త 3, 4 పా., స్వాతి, విశా. 1, 2, 3 పా.)

పారమార్థిక దృష్టితో బంధుమిత్రుల భారం పైన వేసుకుని కొంత శ్రమ పడవలసి వస్తుంది. మీ గొప్పతనం పదిమంది చెప్పుకుంటారు. సాహితీ మార్గాలలో గౌరవ ధనలాభములు సమకూరుతవి. వివాహాది శుభకార్యాలోచనలు సుముఖంగా కలిసివస్తాయి. దైవ కార్యాలు నెరవేరుతవి. ఆదాయాన్ని మించి ఖర్చులు పెరుగుతవి. ఏదో విధంగా సమర్థించుకొనుచు ముందుకుపోగలుగుతారు. వృత్తికి సంబంధించిన పనులలో అనుకూలత లభిస్తుంది. సజ్జనమైత్రి, సాహిత్యగోష్ఠులతో సుఖంగా కాలం సాగిపోతుంది. శుభకార్యములను గూర్చి ప్రయాణాలు చేస్తారు.

వృశ్చికం

(విశాఖ 4 పా., అనూరాధ, జ్యేష్ఠ)

ముందు ముందు లాభించే కార్యకలాపాల నుద్దేశించి, ప్రస్తుతం పెట్టుబడుల రూపంలో మీ ధనాన్ని వినియోగింపవలసి వస్తుంది. మీ శ్రమకు, ఖర్చుకు తగిన ఫలితం మరొక రూపంలో కనుపిస్తూనే ఉంటుంది. నూతన నిర్మాణాది శుభకార్యములు సుముఖంగానే నెరవేరుతవి. గృహభూ వాహనములనుండి ధన ధాన్య సంపదలు సంప్రాప్తిస్తవి. ఉద్యోగ వ్యాపారములలో క్రమాభివృద్ధి కనుపిస్తుంది. గౌరవంతోపాటు ఆర్థికస్థితియును అభివృద్ధి చెందుతుంది. నూతనోద్యోగములు ప్రాప్తిస్తాయి. విద్యార్థులకు అనుకూల సమయం. తీర్థయాత్రా ఫలసిద్ధులు కలుగుతవి. బంధుమిత్రులతో కలిసి శుభకార్యములలో పాల్గొంటారు. అప్పుడప్పుడు ఆరోగ్యం లోపం కనుపిస్తుంటుంది.

ధనుస్సు

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా.)

ప్రయోజనకర మార్గాలలో మీ యోచనలు కొనసాగి ఫలితాన్ని అందుకుంటాయి. ధనలాభమున కుపకరించు పనులు, అనాయాసంగా అందివస్తవి. రావలసినడబ్బు చేతికంది అభివృద్ధి కార్యక్రమాలు ముందుకు సాగుతవి. కుటుంబములో శుభ, పుణ్యకార్యాలోచనలు సుముఖంగా నెరవేరుతవి. విలువగల వస్త్రాభరణ భూషణములు ప్రాప్తిస్తవి. వ్యవహార రంగంలో అనుకూలత, ఉద్యోగాభివృద్ధి, వర్తక మూలమున ధనలాభము, మొదలగు శుభములు సమకూరుతవి. నూతన వ్యక్తుల పరిచయ స్నేహము లభిస్తుంది. ప్రయాణములు లాభదాయక మవుతవి.

మకరం

(ఉ.షా.2,3,4 పా., శ్రవణం, ధనిష్ఠ 1, 2 పా.)

మంచి సూచన అగుపిస్తవి. అనారోగ్యములు ఆర్థిక చింతలు, క్రమముగా తొలగిపోతవి. వ్యవహార రంగంలో ప్రతికూలభావం కలవారినికూడ ఒక మార్గానికి తీసుకొచ్చి ఫలితం సాధిస్తారు. ఉద్యోగ వ్యాపారాలలో కొంచెం అనుకూలత లభిస్తుంది. ఇంతకు ముందు పోటీగా ఎదుట నిలబడినవారే మీ నంపోను సహాయాన్ని అర్థిస్తారు. ఆర్థికస్థితి కొంత మెరుగవుతుంది. ఇతరులవల్ల రావలసిన ఆదాయం చేతికందుతుంది. శుభ పుణ్యకార్యాలను గూర్చి కుటుంబములో ఖర్చులు పెరుగుతవి. సాహిత్య మార్గాలలో సంఘకార్యాలలో గౌరవం లభిస్తుంది. లాభదాయకమగు ప్రయాణాలు సాగుతవి.

కుంభం

(ధనిష్ఠ 3,4 పా., శత., పూ.భా. 1,2,3పా.)

మీ స్థితిగతులలో అనుకూల మార్పులు అభివృద్ధి సూచనలు అగుపిస్తవి. ఆరోగ్యం బావుంటుంది. అపోహలు, అభిప్రాయభేదాలు తొలగి బంధుమిత్రుల ఆదరాభిమానాలు లభిస్తవి. ఇతర ప్రదేశాలలో వ్యాపార లాభము సమకూరుతుంది. ఉద్యోగములలో రాబడిమాట ఎలావున్నా, హోదా పెరుగుతుంది. కుటుంబంలో శుభముల గూర్చిన యోచనలు ఫలిస్తవి. దైవకార్యాలు, తీర్థయాత్రలు నెరవేరుతవి. తరచు గొప్పవారితో సమావేశాలు సంభవమవుచుంటవి. సాహితీ మార్గాలలో ముందుకు పోగలుగుతారు. వ్యవహారరంగంలో అనుకూలత లభిస్తుంది.

మీనం

(పూర్వాభాద్ర 4 పా., ఉత్తరాభాద్ర, రేవతి)

మనోధైర్యం కొలదీ శక్తికి మించిన భారాన్ని పెంచుకోవడంవల్ల, అపుడపుడు విసుగు, విసుకత కలుగుచుంటుంది. విలువగల వస్తువుల పైనను, నూతన నిర్మాణ, వ్యాపారాభివృద్ధిని గూర్చియును, పెట్టుబడుల రూపంలో మీ ధనాన్ని విస్తారంగా వినియోగింపవలసివస్తుంది. రాబడివాలక అప్పులు అధికమవుతవి. కాని శ్రమకు, ఖర్చుకు తగిన ఉపయోగం కనుపిస్తుంది. ఉద్యోగ, వ్యాపారాలలో నౌకరులవల్లను సాటివృత్తిపరులవల్లను కొన్ని చిక్కులు వస్తుంటవి. ఇతరుల నమ్మి మీ ధనాన్ని చేతికి అందివ్వకండి—ఆరోగ్య విషయంలో అశ్రద్ధ తగదు. శుభ పుణ్య కార్యాలను గూర్చి కుటుంబంలో ఖర్చులు పెరుగుతవి.

బాక్లా

ఆహ్లాదిత్వతకు, ఉదరరోగాల, లివరులో నెప్పి, పుల్లతేపులు, కడుపుబ్బు, కడుపులో త్రిప్పుట, అజీర్ణం, కడుపులో మంట, ఆకలిలేమి మొదలగు వాటికి అమోఘంగా పనిచేస్తుంది.

384 గ్రాముల పట్టా వెల రూ. 3/-. ఒకేసారి 3 డబ్బాలు కొంటే రూ. 8-50. పోస్టేజి ఖర్చులు వేరు. టోకు వ్యాపారస్తులకు ప్రత్యేకమైన రేట్లు. దయచేసి ఉత్తర ప్రత్యుత్తరాలను ఇంగ్లీషు, హిందీలలో వ్రాయండి.

ది బాక్లా ఔషధాలయం 149 మహాత్మా గాంధీ రోడ్, కలకత్తా-7



ఉపమా కాళిదాసస్య

[3 వ పేజీ తరువాయి]

నిరణమునే సీసోపు ప్రసన్నురాలినిగా జేసికొనుము'' (రఘు. 1 సర్గ. 88 శ్లో.).

సతీపతులనుపవు దిలీపుని ధర్మపత్ని గౌరిజుల తాకున రేగిన పవిత్రమగు ధూళిగల నందిని దేనువు సాగ్నమును శ్రుతియున్న యర్థమును స్మృతివలె ననుసరించెను. (రఘు. 2 సర్గ. 2 శ్లో.).

సజ్జనసమ్మాన్య దగు దిలీపునిలోకాదరణీయమగు నరుడెంచుచున్న యా ధేనువు సత్కర్మానుష్ఠానముతో కూడిన యాస్తిక్యబుద్ధివలె ప్రకాశించెను. ఇటువంటి యుపమలలో భావుకుని భావనాశక్తిని పరీక్షింపగలిగినంత భావ సంపద యిమిడియున్నది. పై యుదాహరణములో దిలీపునకు సత్కర్మానుష్ఠానముతోను, నందినీ ధేనువునకు ఆస్తిక్యబుద్ధితోను పోలిక చెప్పబడినది. ఆస్తిక్యబుద్ధితో కూడినప్పుడే అది సత్కర్మానుష్ఠానము కాగలదు. లేనిచో దానికి సఫలము విశేషణము వినగనుగదా! పూర్వము ఒకప్పుడు దిలీపుడు ఇంద్రునకు యుద్ధమందు సాయముచేసి స్వర్గమునుండి భూమికి వచ్చుచు త్రోవలో నున్న కామధేనువును గమనింపలేదు, పూజింపలేదు. కనుక సంతతి రూపమగు సత్ఫలము అతనికి కలుగలేదు. ఆస్తిక్యబుద్ధి మరుగుపడిన వేళ అతని కర్మానుష్ఠానము ఫలప్రదము కాలేదు. ఇపు డాస్తిక్యబుద్ధివంటి నందినీధేనువును అనుసరించి సేవించుచున్నందున సత్కర్మానుష్ఠానతుల్యుడు దిలీపు డాయెను. ఇపు డాతనికి సత్పుత్రప్రాప్తిరూప మగు సత్ఫలము లభింపగలదు. ఇట్టి విశేషము లెన్నియో పాఠకుని యర్హతనుబట్టి ధ్వనింపగలవు.

''లక్ష్మణుడు సీతాయుతుడై మంచి నావనెక్కి సత్యసంధుడు చేసిన ప్రతిజ్ఞను వలె తరించెను'' (రఘు. 14 స. 52 శ్లో.)

నిద్రాముద్రితు డగు అజుని వైతాళికులు ప్రబోధించుచు పలికిన వాక్యములలో ఎంత రమణీయము లగు ఉపమానములు కలవో గమనింపుడు:

''త్వాం ప్రమోదకాసు పతితం తవ పుష్పలేఖా
నిర్వాత్యతాంగులికావిశదం హిమాంశుః
అభాతి లబ్ధపరభాగత యాధరోష్ఠే
లీలాస్మితం సదశనార్చి రివ త్వదీయం.(రఘు.)

పులుగడిసిన ముత్తెములవంటి నిర్మలహిమబిందువు శీర్షప్రభాత వేళ ఎర్రని క్రొంజిగురులపై బడి గుణోత్కర్షము గలిగి దంతకాంతులు ప్రసరింప కెమ్మోవిపై చిందులాడు నీచిరునగవువలె హొయలుమీరుచున్నవి.

రాజా! లోలోన జలించు మనోహరతారకలు (కన్నుగుడ్లు) గల నీ కనుదోయియు లోలో జలించు చంచరీకములు గల తామరలును ఏక కాలమున విప్పారి పరస్పరసాదృశ్యమును వహింతురుగాక. 'రఘు', 5 స. 68 శ్లో.)

పై రెండు ఉపమానములందు ప్రభాతవేళలోని ప్రకృతిసౌందర్యమునకు తత్కాలీనమైన యజుని శరీరసౌందర్యమునకు ఔపమ్య మెంత చక్కగా కుదిరినదో సహృదయులు భావింపగలరు. ఇది కాళిదాసుని సమయోచితవర్ణనాచమత్కృతికి తార్కాణము.

సందర్భోచితమగు మరియొకఉదాహరణమిది:

''తత్ర స్వయంవరసమాహృతరాజలోకం
కన్యాలలామ కమనీయ మజస్య లిప్సోః
భావావబోధకలుషా దయితేవ రాత్రౌ
నిద్రా చిరేణ నయనాభిముఖీ బభూవ.''

''స్వయంవర నిమిత్తము దేశదేశములనుండి రాజకుమారుల రప్పింపగల్గిన దివ్యసౌందర్యవతి యగు ఇందుమతికన్యపై వలపుతలపులతో తల్పమున శయనించిన యజునకు నాటిరేయి ప్రియుని యభిలాష నెరుగని నాయికవలె నిదుర చిరకాలమునకుగాని కనులముందుకు రాలేదు'' ఇందుమతి విరహవేదనను మరచిపోవుటకు నిదుర సాధనము. నిదురలోనైన ఆమె కలలో కనిపించవచ్చునని యొక ఆశ. ఎంత పరితపించుచున్నను ప్రియురాలివలెనే నిదురయును కనులముందుకు రాలేదు. తుదకు నిదుర కనికరించి వరించినది. కలలో ప్రియురాలుకూడ కనికరించియుండును. తెల్లవారుజామున వచ్చిన కల నిజముకాగల దందురు. అజున కది ఫలించెనుగదా! అజునకు ఉత్కంఠితుడగు నాయకునితోను, నిదురకు నాయికతోను ఉపమానము సమయోచితమై ఇందుమతి వృత్తాంతము నిట ధ్వనింపచేయుచున్నది.

మరునాడు స్వయంవరమంటపమున ఇందుమతి యజునే వరించినది. అపుడు సభలో రాజులసంద మెట్లున్నదో యొక్క ఉపమానముతో మహాకవి మనకన్నులకు కట్టినట్లు చూపించుచున్నాడు. చూడుడు:

''వరునివైపునారిమొగము లానందమున విప్పారగా, పరులమోములు విషాదముచే ముడివడగా నిరుతెగలవారితో గూడిన యా సభ ప్రభాతవేళ వికసించిన కమలములతో, ముకుళించిన కలువలతో నొప్పారు సరోవరమువలె నుండెను (రఘు. 6 సర్గ, 86 శ్లో).

ఉపమానముతో చూపిన అనుమాన మగు కవితాశిల్ప మన నిట్టిదే.

విదర్భాధిపతి భోజునిచెల్లెలగు ఇందుమతికి నాడు స్వయంవరము. స్వయంవరమంటపములో రాజులెల్లరు శ్రేణులుతీరి యుచితాసనములందు కూర్చుండియుండిరి. చేత మధూకమాలను దాల్చి ఇందుమతి సౌందర్యలక్ష్మివలె సభలో ప్రవేశించినది. నానారాజ చరిత్రములు తెలిసిన సునందయను ప్రౌఢ ఒక్కొక్కరాజచెంత నామె నిల్పకినాపి యాతని గుణవిశేషములను, లావణ్య తారుణ్యాదులనెల్ల వివరింపగా విని యొకసారి కనులెత్తి చూచి యిందుమతి యా చూపులోనే తిరస్కారము తెలుపడగా తనునన్నతోనే పల్లకిని ముందుకు సాగించుచుండెను. అపు డాకానిరాతల మధ్య కొట్టుమిట్టాడుచున్నసభలోని రాజలోకమును, ఇందుమతిని కవి యిట్లు ఉపమించెను:

''సంచారిణీ దీపశిఖేవ రాత్రౌ
యం యం వ్యతీయాయ పతింవరా సా
నరేంద్రమార్గాట్ట ఇవ ప్రపేదే
వివర్ణభావం స స భూమిపాలః.''

అనురూపుడగు పతిని వరింపగోరి యిందుమతి క్రమముగా నొకరొకరిని దాటి ముందు కేగుచుండెను. ఆమె యేయే రాజ నతిక్రమించి యేగుచుండెనో ఆయా రాజుముఖము రాత్రివేళ రాజవీధిలో సంగమదీపశిఖ యొక్కొక్కగృహమును దాటి ముందుకేగుచుండగా కళాహీనములగుచున్న యాగృహములవలె నల్లవడుచుండెను అని తాత్పర్యము.

సహజలావణ్యముతో రత్నాభరణకాంతితో నిందుమతి దీపశిఖవలె దేదీప్యమానముగా నున్నది. ఇరుదెసల శ్రేణులుతీరిన రాజులకు మధ్యనున్నవీధి రాజవీధివలె నున్నది. ఆరాజులు గృహరాజములవలె నున్నారు. దీపశిఖకు కట్టెదుటనున్న వస్తువు మిక్కిలి ప్రకాశవంతముగా నుండును. దీపకాంతి సమీపించుకొలది వస్తు వెక్కువగా ప్రకాశించుచుండును. దీపకాంతి యావస్తువునతిక్రమించి యుందుకేగినంతనే యావస్తు వంధకారములో మునిగిపోవును (భేటీకిశ్లీలం చేత బట్టుకొని పోవుచున్న ఓడి మన కనుభవములోని విషయమే). అట్టులే రాకుమారి తమ్ము సమీపించుకొలది ఆరాజులమొగములు ఉత్సాహముతోను ఆశతోను కలకలలాడుచుండును. ఆమె తమ్ము అతిక్రమించిపోవునపుడు నిరాశతో నిస్పృహతో వారిముఖములు కళాహీనములై వివర్ణములగుచుండును. సర్వాంగసుందరములగు నిట్టి యుపమలు కాళిదాసుకావ్యములలో నెల్లయెడల కనబడుచుండును.

రఘుమహారాజు తనకుమారునకు అజునకు పట్టాభిషేకముచేసి తాను సన్యసించెను. అపుడు తండ్రికొడుకుల నివృత్తి ప్రవృత్తి ధర్మముల నక్షింపుచు కవికులగురు విట్లనెను.

''ప్రశమస్థిత పూర్వపార్థివం
కుల మభ్యుద్యత నూతనేశ్వరం
నభసా నిభృతేందునా తులాం
ఉదితార్కేణ సమారురోహ తత్.''

ఉడిగిపోవుచున్న ప్రాతరాజు (రఘువు) అభ్యుదయమందుచున్న క్రొత్తరాజు (అజుడు) గల రఘువంశమపుడు అస్తంగతుడు కానున్న చంద్రునితోను, ఉదయోన్ముఖుడగుచున్న సూర్యునితోను కూడిన యంబరసీమను బురుడించుచుండెను.

కాళిదాసమహాకవి మాళవికాగ్నిమిత్రములోని యీ యుపమలసారస్యమును చూడుడు.

''స్మయమాన మాయతాక్ష్యాః
కించి దభివ్యక్తదశనశోభి ముఖం
అసమగ్రలక్ష్య కేసర
ముచ్ఛ్వసదివ పంకజం దృష్టం.''

కనబడీ కనబడని పలువరుసతో చిరునగవు నవ్వుచున్న యీ వాల్గంటి (మాళవిక) మోము కనబడి కనబడని కేసరములతో అలవిచ్చిన పద్మమువలె దనరారుచున్నది.

ఎప్పుడును జ్ఞాపకముంచుకొనదగిన నీతులు రాజనీతులుగూడ నీ యుపమానములలో కొన్ని యెడల కానబడుచుండును. మచ్చున కివి పరికింపుడు.

''మందో ప్యమందతా మేతి
సంసర్గేణ విపశ్చితః
పంకచ్ఛిదః ఫల స్యేవ
నికషే ణావిలం పయః.''

చిల్లగింజగంధముతోకూడి బురదనీరు తేటనీరుగా మారినట్లే పండితజన సంసర్గముతో తెలివితక్కువవాడైనను తెలివిగలవాడు కాగలడు.

''అవిరాధిష్ఠితరాజ్యః
ప్రకృతి ష్వరూఢ మూలత్వాత్
నవసంరోహణశిథిల
స్తరు రివ సుకరః సముద్ధర్తుమ్.''

క్రొత్తగా నాటుబడిన మొక్క పాదుకొనియుండదు గనుక సులభముగా పెరికివేయదగినట్లే క్రొత్తగా రాజ్యపదవి నధిష్ఠించినవాడు ప్రకృతివర్గమందు స్థిరపడియుండడుగనుక నతనిని సులభముగా నిర్మూలింపవచ్చును.

కుమారసంభవములో రతివిలాపఘట్టములోని యీ శ్లోకమును భావింపుడు.

గతః ఏవ న తే నివర్తతే
స సఖా దీప ఇవానిలాహతః
అహ మస్య దశేవ పశ్య మా
మవిషహ్య వ్యసనేన ధూమితామ్.

వసంతా! నీచెలికాడు, నాప్రాణపతి మన్మథుడు గాలితాకున నారిపోయిన దీపశిఖవలె నస్తమించెను. ఇక తిరిగి రాడు. నేనుమాత్రము దీపము ఆరిపోగా పొగమారిన వత్తివలె మిగిలియున్నాను.

తైలము (స్నేహము) అందించి దీపము జీవితములో భాగస్వామిని వత్తి. దీపములేని వత్తి కొక ప్రతిపత్తి లేదు. పొగచూరినవత్తివలె వైధవ్యదుఃఖితయైన రతి యున్నదట.

ఆమె మరియు నిట్లు విలపించుచున్నది:

''క్వను మాం త్వదధీనజీవితాం
వినికీర్య క్షణభిన్నసౌహృదః
నలినీం క్షతసేతుబంధనో
జలసంఘాత ఇవాసి విద్రుతః''

''కట్టతెగినతోడనే తామరతీగెను విడిచిపోవు చెరువునీరువలె నాథా! క్షణములో మనచెలిమి నెల్ల మరచి త్వదధీనజీవిత నగు నన్నేమి చేసి వెళ్ళితివి?''

ఇచట ఉపమానసారస్యము నీ విధముగా భావింపవలెను. పద్మము జలమందే జీవించును. తామరతీవెకు నీరే ప్రాణాధారము. నీరుకొలది తామరతీవెత. నీరు పెరిగినపెరుగుచు, తరిగిన తానును తరుగుచు నీరెండిన, తా నెండుచు అన్నివిధముల సుఖదుఃఖములలో పాలుపంచుకొనుచున్న పద్మిని పతివ్రతయగు రతికి ఉపమానముగా చెప్పబడినది. కట్ట తెగినపుడు నీరు నిలుచుటకు శక్యము కాదు. తనకు తామరతీగెతోగల చిరకాలమైత్రిని త్రెంచుకొని వెంటనే పోకతప్పదు. అట్లే మన్మథుడును కాలపరవశుడై రతిప్రణయము విడిచి పరలోకమున కేగక తప్పలేదు. సాహిత్యము ఆలోచనామృత మనుట కిది యుదాహరణము.

శాకుంతలనాటకమందలి ఈ శ్లోకములోని యుపమాసౌభాగ్యమును గమనింపుడు—ఆశ్రమమందు శకుంతలను దుష్యంతుడు చూచెను. తొలిచూపులోనే యొకరిపై నొకరికి వలపు జనించినది. అది క్రమవికాసమును నంది పరిపాకముగాక మునుపే మునిజనము [illegible] ఆ యువప్రణయమునుండి యాశ్రమవాసుల లక్ష్యించుటను తపోవనము ఆశ్రమమునకు అలజడికలుగకుండ దూరముగా నుంచుటకు దుష్యంతుడు శకుంతలను విడిచి వెళ్ళక తప్పలేదు. అప్పు డా రాజు తనపరిస్థితిని గూర్చి యిట్లు పలికెను:

''గచ్ఛతి పురః శరీరం
ధావతి పశ్చా దసంస్తుతం చేతః
చీనాంశుక మివ కేతోః
ప్రతివాతం నీయమానస్య.''

శరీరము ముందుకు అడుగువేయుచున్నది. శరీరంతో పాటు లేని హృదయము గాలి తీవరుగా కొనిపోవుచున్న కేతనముయొక్క చీనాంశుకమువలె (ఉల్లిపొరవంటి చీనాదేశపు వస్త్రము) వెనుకకే పరుగిడుచున్నది అని శ్లోకార్థము.

కేతువు అనగా పతాక లేక జెండా. అందు కొంగుభాగమును—ఒకటిపెద్దది, రెండవది పైనసన్నటి బడు వస్త్రము. ఈ రెండునుకలసి పతాక యనబడుచున్నవి. ఇందు కర్రలలో ప్రత్యేకత ఏమియు లేదు, అన్నీ కర్రలవంటివే. పై పతాక వస్త్రమునకు ఆధారముగుటయే దాని ప్రయోజనము. ఇది (ధ్వజదండము) దుష్యంత శరీరమునకు ఉపమానము. ప్రధాన మగు ముద్రునకు ధ్వజపటముతో సుపమానము చెరుతరము. ఎదురుగాలితో పోవునపుడు పతాకవస్త్రము తనంతతాను వెనుకకు తెపరెపలాడుచు పరుగిడుచుండును. అట్టులే దుష్యంతమానసము శకుంతలాసౌందర్యకర్షితమై [illegible] వెనుకకు పరుగిడుచున్నది. ఎదురుగాలితో జెండావస్త్రమువలె శరీరమునకన్న ముందు ప్రయుక్త పూర్వకముగా ముందుకు సాగుచున్నది. ఇట్టులే తలంచినకొలది వాచవులూరు మాధుర్యముతో కాళిదాసకృతులలో ఉపమానములు నిరుపమానసౌందర్యముతో హృదయాహ్లాదకరము లగుచుండును.

''నిర్గతాసు నవా కస్య
కాళిదాసస్య సూక్తిషు
ప్రీతి ర్మధురసార్ద్రాసు
మంజరీ ష్వివ జాయతే.''

నేనూ - నా జీవితం

(6 వ పేజీ తరువాయి)

కాలేజీ విడవగానే మేం కొంతమంది వుపాధ్యాయులంకలిసి వూళ్లోకి వెళ్ళి అభిషేకంచూశాం. సాయంత్రం 5 గంటలకు పూర్తయింది. ఏమి జరుగుతుందోనేమో అనుకుంటూ ఎక్స్‌ప్రెషన్స్‌కి చేరామో లేదో దట్టమైన మబ్బుపట్టి, రెండు మూడుడుక్కుల వర్షం కురిసింది. కొన్నాళ్ళు మేమందరమూ దీన్నిగురించే మాట్లాడుకోవడం జరిగింది.

1930 లో నాకు చెన్నపట్నంలో లభించిన కాకాభుజండనాడీలో చెప్పినట్లు, 1939 లో ద్వితీయ ప్రపంచ సంగ్రామం ఆయింది. నాడిలో జర్మన్ నాజీలు అతిఘోర కార్యాలుచేసి ప్రారంభమందు జయముపొందినా చివరకు ఓడిపోతారని ఇంగ్లీషువారికి, వారి స్నేహబృందానికి విజయం కలుగుతుందని వుండుటచేత యుద్ధక్రమంతో జరిగే కార్యాలు యేరోజుల్లో జరుగుతాయో చూద్దామని విక్రమనామసంవత్సర పంచాంగం రాగానే పంచాంగంలో దుష్టగ్రహకూటాలు వున్నరోజులు వరుసగ వ్రాసిపెట్టి వుంచాను. ఆ పంచాంగం నేటికి నావద్దవుంది. ఆ తేదీలయినవి:

ఏప్రిల్ 8, 9, 10, 11 లో నార్వే డెన్మార్కుల మీద జర్మని దండెత్తి ఆక్రమించుట.

మే 10. జర్మనీ, బెల్జియం, హాలెండులపై దండెత్తి ఆక్రమించుకొన్నది.

జూన్ 7. పారిస్‌మీది దాడి.

జూన్ 17. ఫ్రాన్స్ జర్మనీకి దాసోహమనుట.

పై తేదీలన్ని ఒకసిరాతో వ్రాసివుండగ, జరిగిన కార్యాలు వేర్వేరుసిరాలతో ఆరోజుల్లో వ్రాయబడ్డవి. నేను సాయంత్రం క్లబ్బులో టెన్నిస్ ఆడిన తరువాత యుద్ధవార్తలు చర్చించే సమయంలో యీలాగ కొన్నితేదీలు వ్రాసివుంచాను. ఆరోజుల్లోనే యేమవుతుందో చూడాలి అని శ్రీశ్రీశ్రీ విక్రమదేవవర్మ మహారాజాగారితో అన్నాను. ఒక్కొక్కతేదీ రావడం ఆ తేదీలకెదురుగుండ పైన వ్రాసిన ఘోరవిషయాలు జరగడం చూసి మాకే ఆశ్చర్యం కలిగింది. క్లబ్‌లోవున్న కొందరుసభ్యులు మా పరోక్షమందు ఏవేవో అనుకుంటూ, నిందించుచూ వచ్చారు. జూన్ 17 కూడ అయిన తరువాత మూడుతేదీలు దాఖలాయివ్వాయి. ఇక తప్పేనవేమిటని కొందరు వుండబట్టలేక వచ్చి అడిగారు. జూన్ 17 అని చెప్పాను. ఆ నాడు ఫ్రెంచివారు దాసోహం అన్నవార్త, రాగానే క్లబ్‌లో కలిగిన ఆలజడి యింతంతకాదు. [illegible] కొందరం [illegible] రాజుగార్ని చాలనిందించా[illegible] వచ్చాం, కాని ఒకదాని తరువాత ఒకటి వరుసగ మేంచెప్పిన తేదీలలో ఘోర విషయాలు జరుగుతూ వచ్చాయి. నాకు నిన్నరాత్రి నిద్రలేదు, మీకీవన్నీ యెలా తెలుసు, ఏమిటిది? అని అడిగారు. సంగతి తెలుసుకోవాలని యీతేదీలు వ్రాసివుంచాను. ఇలాజరుగుతుందని నాకుమాత్రం యేంతెలుసును. అలాజరిగింది, అని వ్రాసిన పంచాంగం చూపించాను. దాని మీద ఆయనకు కలిగిన సంభ్రమ ఆశ్చర్యాలు యింతంతకాదు. ఇంకా ఏమిటంటే నాకు యీసందర్భంలో బ్రిటిష్‌వారు ఓడిపోవాలని వుందని, హిట్లరుతో ఉత్తర ప్రత్యుత్తరాలున్నాయని ఇక్కడ కొందరనుకున్నారు. 1896 ప్రాంతాలలో పెద్దాపురములో నేనున్నప్పుడు గారడీపంతులు అనే ఆయన నవాబుసాహెబులో ప్రదర్శనం చేశారు. చిన్నవిల్లు, బాణాలతో అనేకవిధమైన విద్యలుచూపారు. ఉత్తర గోగ్రహణకాలములో అర్జునుడు, భీష్మ, ద్రోణ, కృపాచార్యులు వారికి నమస్కార బాణాలువేసినట్లు కుశలబాణాలు చెవు ప్రక్కనుంచి వేసినట్లు ప్రత్యక్షంగా ఆయన చూపించారు. తిన్నగా కాళ్ళ దగ్గరకువెళ్ళి అడ్డంతిరిగి క్రింద పడిపోవుట, చెవుప్రక్కనుంచి అరంగుళందూరములో బాణాలు దూసుకుపోవుట చూపించారు. ఒకరి కళ్ళకు గంతలుకట్టి ఒకకంటిమీద వెండిబేడకాసు వుంచి దాన్ని దూరమునుంచి బాణంతో క్రిందపడేట్టుకొట్టుట ఆశ్చర్యం కలిగించేది.

కొండజాతివారు బజారులో కత్తులు ఎగరవేయడం అనేవిద్య చూపించారు. ఒక్కొక్కకత్తి పిడిపైగా బరువుండేది. పిడిబరువుగా వుండేది. జానెడుపైగా పొడుగు, బెత్తెడు వెడల్పుకలిగి కత్తి పిడిలో బిగించబడి వుండేది. మొదట ఒక కత్తి ఎగురవేసి, తరువాత యింకొకటి ఇలాగ ప్రక్కవాళ్ళు అందించుచుండగా యింకానాలుగుకత్తులు ఎగరవేసేవాడు. అన్నికత్తులువేర్వేరు ఎత్తుతో గాలిలో వుండేవి. కిందపడుతుండగా అందుకొని మడిలపై కెగరేసేవాడు. ఇలా కొంతసేపువేసి తరువాత ఒకదానితరువాత ఒకటి క్రిందపడేసేవారు.

ఒకగారడీవాడు కత్తి ఒరను భూమిలో పాతిపెట్టి 10, 15 అడుగుల ఎత్తునకువెళ్ళి కత్తిని తన నడుముకు కట్టుకొని క్రిందికి దుమికి కత్తి సరిగా ఒరలో పడేట్టుచేసేవాడు. ఇలాగ కత్తులతో అనేక కార్యాలు చిత్రమైనవి చేసేవారు.

కార్తీకపున్నమినాడు బాణాసంచాలతో పోటీలు పడి [illegible] తూటాలు, తారాజువ్వలు, గారకాయలు, వెంకాయలు, కొబ్బరికాయలు విసిరేవారు. మా పెదతండ్రిగారు గొప్పవైభవం కలిగివుండేవారు. మూరెడు గిరిగీసి, గిరిమధ్యలో నుంచుని వెంకాయ అంటించి రివ్వున క్రిందికి వాలి వెంకాయ నిటారుగాపైకి వదిలేవారు. అది పైకివెళ్ళి మందుమూగానే క్రిందపడడంతో ఆగిరిలోనో, రెండడుగుల అవతలో పడేది.

ఆరడుగుల అరటిబోంద మధ్యగా ఇనుపఊచనుదూర్చి బోందను నిలబెట్టి, ఎదురుగా నుంచొని వొంసంగా కత్తిని విసిరి, కుడిచేయిలతో విసిరి అరటి బోందను పదిముక్కలుగా నరుకగ అనంతరము ఆ బోందను ఒకలోపుతోనే పది ముక్కలుగ [illegible].

[illegible] ఆరోజుల్లో సాముగారడీలునేర్పే తాలింఖానాలు ఎన్నో మావూళ్ళో వుండేవి. పెద్దపెద్ద సంగిడి రాళ్ళనుఎత్తి పైకి ఒక వూపున పొడిచి ఎత్తి కొంతసేపుంచేవారు. 10, 15 అంగుళాల వ్యాసంకల రాతిగుళ్లను చెల్లకిలా పరుండి పాదాల దగ్గరనుండి భుజాలవరకు ఒంటిమీద దొర్లించి [illegible] చేసేవారు. [illegible] రెండుమైళ్ళదూరం రోడ్డుమీదనడిచి వచ్చేవాడు. ఎక్కడా ఆగకుండా చేసేవాడు. [illegible] [illegible] వాళ్ళం.

ఆంధ్ర విశ్వవిద్యాలయమునుండి వచ్చిన తరువాత నేటివరకు ఈ క్రింది విషయములతో కాలముగడుపుచున్నాను.

దామెర్లరామారావు స్మృతిచిహ్నంగా రాజమహేంద్రవరమునవున్న చిత్రకళా మందిరము, చిత్రకళా పాఠశాలకు కార్యదర్శిగాను, కోశాధికారిగాను పనిచేయుచున్నాను. గవర్నమెంటువద్దనుండి స్థలమును గ్రాంటుగా పొంది, దేశప్రజలవద్దకువెళ్ళి 15,000 రూపాయలు సంపాదించి కేంద్రప్రభుత్వ సంస్థవారి సానుభూతిమూలమున 10,000 రూపాయలుపొంది, భవనము నిర్మించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ గ్రాంట్ల ఆధారముతో కొన్ని వసతులు కల్పింపగలిగాను.

త్యాగరాజు, క్షేత్రయ్యల యొక్కరచనలకు వ్యాఖ్యానములు, నూతన రచనలు సంపాదించుట స్వరయుక్తముగ వాటిని ప్రచురించుట, అధ్యాత్మరామాయణ కీర్తనలకు స్వరము వ్రాయించి అచ్చొత్తించుట అనుకార్యములనుచేయు కమిటీకి కన్వీనరుగ పనిచేయుచున్నాను. నేటికి ఈ కార్యములన్నియు పూర్తి అయినవి. నాట్యకళకు యథోచితముగ సేవచేయుచున్నాను. తెలుగులో పిల్లలకు, పెద్దలకు వుపయోగపడునట్టి శాస్త్ర విషయములలో పుస్తకములను వ్రాయుట, వ్రాసిన వ్యాసములను సంపుటముగా అచ్చొత్తించుట [illegible] చేయుచున్నాను.

ప్రతిభాశాలి వోలేటి

(5 వ పేజీ తరువాయి)

బాణంచూసే అది దక్షిణాది బాణీలో లేవుగనుకను, దక్షిణాది బాణీలో వుండే కొన్ని ప్రయోగ పద్ధతులు ఉత్తరాది బాణీలో లేవుగనుకనూ మన శ్రోతలలో కలిగే అసంతృప్తిని, అబాణీలరెంటినీ పరిచయంవల్ల సాధించలేమంటారు. వోలేటి గొప్పకృషి, జ్ఞానమూ కలిగినవిద్వాంసులతమతమ బాణీలలో లోటులను తమ సంప్రదాయానికి వెన్నెముకయైన శాస్త్రంగీసిన గీటులను దాటకుండానే దిద్ది సంస్కరించుకోవడం అసాధ్యమైనదికాదనీ, ఆ విధంగాచేస్తే ఏబాణీకి అబాణీ తనవారికేకాకుండా పైవారికి కూడా ఆస్వాదయోగ్యమవుతుందని వోలేటి ఆశయం.

హిందూస్థానీ సంగీతంలో చాలా శ్రుతిపక్వత వుంది, కర్ణాటక సంగీతంలో అది సున్న అని సాధారణంగా మనలో చాలమందికి అనిపిస్తూ ఉంటుంది. దానికిశాస్త్రాన్ని, బాణీనినిందింపవలసిన పనిలేదు. శ్రుతిపక్వత గాయకుల కృషిని పట్టి లభించేవరం. ఉత్తరాదివారికృషి అలాటిది. మనవారికి హిటముందు, శ్రుతిపై దృష్టి ఆతర్వాతే. మనకర్ణాటక గాయకులు శ్రుతిలీనతకై బాగా కృషిచెయ్యాలంటారు వోలేటి.

కర్ణాటకగానపద్ధతిలో మధ్యమ, ద్రుతకాలాలే కాని, విలంబకాల సంచారాలు అరుదు. రాగభావం లోని వివరాలు అస్పష్టములై ద్రుతకాలపు విరుపులు అరుపులుగాను, పరుగులుగాను పరిణమిస్తాయి. హిందూస్థానీవారి విలంబిత్ ఖ్యాల్‌లో సాహిత్యం కురుచగా కొద్దిగానే వినిపించి, పూర్తి అయినదీ లేనిదీ తెలియకుండా సాగిసాగి, ముగిసి, ద్రుతకాలంలో మరొక సాహిత్యం ఆరంభమవుతుంది. ఇదీలోపమే అనకతప్పదు. విలంబకాలసంచారాలలోజారుగమకాన్ని పాటించి, రాగభావానికి పుష్టి కలిగేటట్టు ప్రయోగిస్తే అది ఉత్తరాది బాణీకైనా దక్షిణాది బాణీకైనా మెరుగే.

వివాదిస్వరాలను హిందుస్థానీవారుచెవికింపుగా వినిపించడానికి తగినంత స్వాధీనంలో ఉంచుకొని ప్రయోగిస్తారు. ఈ స్వరాల్ని రక్తికోసం అన్యస్వరాలతోపాటు కలిపిపాడడం వారి సంప్రదాయం. కర్ణాటకంలోకూడా వెంకటమఖి కనిపెట్టిన రాగాలలోను, త్యాగరాజు, దీక్షితులుఆటువంటి ప్రయోగాలున్నరాగాలలో రచించిన కీర్తనలున్నా, సాధనా, నైపుణ్యమూ అంతగా చాలకేమో మన గాయకులు వివాదిదోషం అనే నెపంతో, ఆకీర్తనలజోలికి అంతగాపోరు. అరాగాలు స్వతంత్రరాగాలని వాటిపైని ఒక అస్పృశ్యతా దృష్టి కూడా ఉంది మనవారికి. అయితే, అవి సామాన్య గాయకులకేకాక, గాత్రపుష్టి, భావనాశిల్పమూ, అనుభవమూ, సాధనా గల గాయకులకే లొంగి రక్తి కలిగించవచ్చనేది నిర్వివాదాంశము.

హిందూస్థానీ శాస్త్రీయ గేయ రచనలలో ఖ్యాల్, ఠుమ్రీ, పాడేటప్పుడు సాహిత్య రచన ముగియకుండానే కల్పన ప్రారంభిస్తారు. అందువల్ల ఆరచన విశిష్టతగాని, వాగ్గేయకారుని ప్రతిభగాని ద్యోతకంకాదు. రచన పూర్తిగా పాడాకే ఆలాప్, బోల్‌తాన్, స్వర కల్పన సాగిస్తే రచనలోని విశిష్టతా, గాయకుని ప్రత్యేకతా కనబడతాయి. కర్ణాటకంలో త్రికాలాలలోను రాగ భావాన్ని ప్రదర్శించే స్వరకల్పన చేస్తే, హిందూస్థానీలో వైవిధ్యంలేకుండా అన్ని కాలాలలోను రాగభావంలేని సంచారాలు ఒకప్పుడు విసుగూ ఒకప్పుడాశ్చర్యాన్నీ కలిగిస్తాయి. వీటినికూడా సర్దుకోవచ్చును.

కర్ణాటక సంగీత కచ్చేరిలో పక్కవాద్యాలకుండే ప్రాముఖ్యం హిందూస్థానీ కచ్చేరిలో ఉండదు. ఉభయ బాణీలలోని అవలక్షణాలను తొలగించుకొని, విద్వాంసులైనవారు రెండు సంప్రదాయములను పర్యాలోచించెయ్యాలి.

వోలేటిగారు సూచించినట్లుగా మన రెండు బాణీలకు చెందిన విద్వాంసులిలా కృషి చేస్తే రాగాలా బాణీలూ ప్రస్తుతం కలగలుపుకాకుండానే ఒకచెట్టున పెరిగి దృఢమైన శాఖలే చిలవలు పలవలతో ఆ చెట్టుకంతకూ నీడనిచ్చేటట్టు, భారతీయ సంస్కృతి వృక్షానికి హిందూస్థానీ, కర్ణాటక శాఖలు రెండూ ఏకత్వసిద్ధినే సమకూరుస్తాయని పిస్తుంది.

గాంధీ పథం

(5 వ పేజీ తరువాయి)

మున్నాలాల్ షా అనే మరొక ఆశ్రమవాసికూర్చొని, కాకాకలేల్కర్ రచించిన ''వివాహ విధి'' అనే గ్రంథం చదువుతున్నారు.

బరువు చూసుకొని గాంధిజీ ఆటే వచ్చారు.

''ఏమి చదువు తున్నారు?'' అని ప్రశ్నించారు.

''వివాహ విధి చదువు తున్నాము'' అని వారన్నారు.

''పెండ్లి కావాలా?'' గాంధిజీ అడిగారు.

''ఒకరితో కాదు, ఇద్దరితో'' అన్నారు ప్రభాకర్‌జీ.

''ఆ!'' అంటూ మందహాసం చేశారు బాపూజీ.

''సత్యంతోనూ, అహింసతోనూ'' అన్నారు ప్రభాకర్‌జీ.

''కానియ్యండి, వాటిని కాక మరిచేటనిచేసేస్తారు?''

అంటూ ముసి ముసి నవ్వుతూ బాపూజీ వెళ్ళిపోయారు.

—శ్రీ ఊట్ల కొండయ్య

భాసనాటక గుచ్ఛమ్

ఇది కర్ణభారము, దూతవాక్యము, దూతఘటోత్కచము, ఊరుభంగము, మధ్యమవ్యాయోగము అను అయిదు భాసకవికృత సంస్కృత నాటికల సంపుటి యిది. కల్యాణి గ్రంథమండలి, విజయవాడ— వెల రు. 2-00, భాసుడు కాళిదాసునకు పూర్వుడు. విక్రమార్కుని ఆస్థానమున దున్నవాడని చరిత్రకారులు అనుకుంటున్నారు. భారతమందలి కథావస్తువును తీసుకొని కొలదిమార్పులతో యేకాంకికలుగా నివి రచింపబడినవి. స్వల్ప వ్యవధిలో నటించుట వీలుగా యున్నవి. సంస్కృత భాషాదరము గల్పించుటకు ప్రకాశకులు చేయు నీ కృషి మెచ్చదగినదే.

గ్రంథ సమీక్షలు:

శంకరగ్రంథ రత్నావళి

ప్రథమ సంపుటము. ద్వితీయ ముద్రణము. పుటలు 296. వెల: 4—00, ప్రకాశకులు సాధన గ్రంథమండలి, తెనాలి.

శ్రీమచ్ఛంకర భగవత్పాదులవారు వ్రాసిన ప్రకరణ గ్రంథముల సంకలితమే ఈ సంపుటము. నూరుశ్లోకములకు మించని ఉపదేశ ప్రకరణములు ఇందు నలుపది యున్నవి. ఆచార్యుల రచనలు సర్వతోముఖములు. వారు ఉపనిషద్, గీతా, సూత్రభాష్యములను వ్రాసిరి. వానితోపాటు స్తోత్ర గ్రంథములను వ్రాసిరి. ఉపదేశములను, వేయిశ్లోకములలోను ఒక్కశ్లోకమునందును, చేసిరి. (ఉపదేశ సహస్రి, ఏకశ్లోకి) వారి భాష్యములు దార్శనిక సౌధములునచో, వారి ప్రకరణ గ్రంథములు దానినారోహించుటకై కల్పింపబడిన సోపానములు. పండిత పామరులకును అదేయము. భాష్యార్థముల గురుముఖతః గాని బోధపడవు. ప్రకరణ గ్రంథములట్లుకాక, పెద్దగా సంస్కృత భాషాపరిజ్ఞానము లేనివారికిని అర్థమగును. సాధన మండలివారు వెలువరించిన ఈ గ్రంథమున, శ్రీ నిర్వికల్పానందస్వామి కృతసరళ సంగ్రహాంధ్రానువాదమున్నందున, పుస్తకపు విలువ ఇనుమడించినది. శ్రీ నిర్వికల్పానందుల రచనలు సాధకలోకమునకు పరిచితములు.

గ్రంథము, అద్వైతానుభూతితో ఆరంభమై హస్తామలకముతో ముగియుట ఒకశుభక్రమము. 'యస్య ప్రసాదాదహమేవ విష్ణుర్మయ్యేవ సర్వం పరికల్పితంచ, ఇత్థం విజానామి సదాత్మరూపం, తస్యాంఘ్రి యుగ్మం ప్రణతోస్మి నిత్యం''—అని విష్ణుప్రార్థనతో అద్వైతానుభూతి ఉపక్రమింపబడినది. అనాత్మ శ్రీవిగర్హణ ప్రకరణంలో, లబ్ధావిద్యా రాజమాన్యా తతఃకిం, ప్రాప్తా సంపత్ ప్రాభవాఢ్యా తతఃకిం, భుక్తానారీ సుందరాంగీ తతఃకిం యేనస్వాత్మా నైవసాక్షాత్కృతోభూత్. ఆత్మసాక్షాత్కారం లేకపోతే అన్నీ వృథానే అని అన్నారు ఆచార్యులు. ఆత్మసాక్షాత్కారానికి గురువు అవసరం. సాధకుడు గురుపాద చరణరేణువై పోవాలి. 'మనశ్చేన్న లగ్నం గురోరంఘ్రి పద్మే తతః కిం, తతఃకిం, తతఃకిం, తతఃకిం ?' అని గుర్వష్టకంతో బోధించినారు. 'యోగతారావళిలో' నాదానుసంధానము వివరింపబడినది. తేలికగా సంసారం నుండి విడివడే ఉపాయం, వాక్యవృత్తి ఉపదేశిస్తున్నది. ఆచార్యుల 'వేదాంత డిండిమము' మనన్నపీడను, దూరాకాశంలో 'స్వాత్మప్రకాశిక' యెర్ర డీనే, అనుభూతి 'హస్తామలక' మవుతుంది. మనమూ గ్రంథాంతానికి వస్తాము.

పుస్తకం ముద్రణలో వున్నది. జిజ్ఞాసువులకు ఇది నిత్యపారాయణ గ్రంథం. శంకరుల గ్రంథాలు ఏకత్ర లభించుటచేత శంకర గ్రంథరత్నావళి పేరిట ఈ మండలివారు, ఇరవై ఆరు పుస్తకాలను ప్రకటిస్తారట. రెండవభాగం దాదాపు ముద్రితమైనదని విన్నాను. ఆచార్యుల గ్రంథాలు సరళానువాదాలతో వెలువరించే, సాధనమండలి వారి యత్నం, శుభావహం, ముదావహం, సర్వదా ప్రోత్సాహనీయం.

—వి శా

నదీనదాలు

రచన: బి. నాదమునిరాజా.

ఉద్యోగం నిమిత్తం కర్నూలునుండి బెజవాడ వెడుతున్న సూర్యనారాయణకు దారిలో రైలులో నారాయణరావు అనే లక్షాధికారి పరిచయం అవుతాడు. సూర్యనారాయణలోని అమాయకత్వం, విద్యార్హతలుచూసి ముచ్చటపడి నారాయణరావు తన ఇంటికి తీసుకొని వెడతాడు.

నారాయణరావు ఐశ్వర్యాన్ని, ఆయన నిరాడంబరత్వాన్నిచూసి సూర్యనారాయణ ఆశ్చర్యపోతాడు. మూడవతరగతిలో ప్రయాణించే నారాయణరావు ఐశ్వర్యవంతుడు కావడం సూర్యనారాయణకు ఆశ్చర్యం వేసింది. నారాయణరావుకు ఒకేకూతురు. పేరుసౌదామిని. బెజవాడలో ఆయనకు పెద్దభవనం, కారు వున్నాయి. యువకుడు విద్యావంతుడు అయిన వీరునకు కూతురునిచ్చి ఇంటిలోనే అల్లుణ్ణి వుంచుకోవాలని నారాయణరావు ఆలోచన. కానీ అది చెప్పడు.

నారాయణరావు దగ్గర రాజారావు అనే రచయిత గుమాస్తాపని చేస్తూ వుంటాడు. సూర్యనారాయణకు, రాజారావుకు పరిచయం ఏర్పడుతుంది. రాజారావు ఆశయాలు, ఆయన నిరాడంబర జీవితం సూర్యనారాయణను ఆకర్షిస్తాయి. అన్నిటికంటె రాజారావు చెల్లెలు ఆహల్యపై సూర్యనారాయణ మనస్సు పోతుంది. ఆమెను ప్రేమిస్తున్నట్లు ఉత్తరం కూడా వ్రాస్తాడు.

సౌదామిని మనస్సు మొదట జల్సారాయుడైన కుమార్ అనే యువకునిపై పోతుంది. ఆతరువాత కుమార్‌లోని చపలత్వాన్ని గ్రహించి మొదట తృణీకారంతో చూసిన సూర్యనారాయణలోని ఉదాత్తతను అర్థంచేసుకో గలుగుతుంది. సౌదామిని ఎంతదగ్గిరగా రావాలని ప్రయత్నించినా సూర్యనారాయణ నిర్లిప్తంగా వుండిపోతాడు.

కుమార్ చివరకు తన మేనమామకొడుకని రాజారావు గుర్తిస్తాడు. ఆహల్యను తన కొడుకుకు పెళ్ళిచేసుకోడానికి రాజారావు మేనమామ అంగీకరిస్తాడు. ఆహల్య వివాహం జరిపించి తనబాధ్యత తీరినట్లు రాజారావు భావిస్తాడు. కాని అప్పటికే రోగాలతో శరీరమంతా చెడిపోయిన కుమార్ పెళ్ళిఅయిన మొదటిరాత్రే మరణిస్తాడు.

గుంటూరువద్ద కంట్రాక్టు పనులు నిర్వహిస్తాడు నారాయణరావు మరణించడంతో సూర్యనారాయణ కంట్రాక్టు పనులను నిర్వహించవలసి వస్తుంది. అంతవరకు బయటప్రపంచంతో సంబంధం లేకుండా వుంటూవచ్చిన సూర్యనారాయణ కంట్రాక్టు కూలీలస్థితిని చూసి జాలిపడి తనచేత నంచునంతవరకు 'వారి అభివృద్ధికి పాటుపడుతాడు. సౌదామినికూడా ఆయన కార్యక్రమాలకు తోడ్పడుతుంది. చివరకు ప్రభుత్వ సహాయంతోను, సౌదామిని ధనంతోను 'ఆహల్యానగర్'ను సూర్యనారాయణ నిర్మిస్తాడు. తన సర్వస్వాన్ని విసర్జించిన సౌదామినిని చివరకు సూర్యనారాయణ స్వీకరిస్తాడు. మామూలు కూలీలతో కలిసి వ్యవసాయ జీవనాన్ని సూర్యనారాయణ, సౌదామిని ప్రారంభిస్తారు. ఇదీకథ.

నాదమునిరాజాగారు కథను చక్కగా నడిపించారు. మంచి భాష. దానికి తగ్గట్టు చక్కని ఆశయాలు. ఇవి నవలకు అందాన్నీ యిచ్చాయి. కాని మధ్యమధ్య కథాగమనానికి ఇవి ఆటంకం కలిగించిన మాటనిజమే. వాస్తవికత కొంతవరకు దెబ్బతినడానికి కూడా కారణంయిదే. [illegible] ఆశయాలతోరచింపబడినఈనవల [illegible] పుస్తకం ఇది. వెల: రు 3. [illegible]

—హెచ్చూరు పుల్లయ్య

రూపవాణి

'సవతి కొడుకు' చిత్రంలో ఎన్. టి. రామారావు, జానకి

బొంబాయి కబుర్లు

"ఈ పాట నిజంగా చాలా గొప్ప పాట అయి వుండాలి. అందులోని భావం నా హృదయాన్ని కదిలించి వేసింది. కలచి వేసింది కూడా. ఆ చిన్నపిల్ల ఆ పాట పాడి నాకు కన్నీరు తెప్పించింది." అన్నారు భారతప్రధాని శ్రీ నెహ్రూ డేవిడ్ అబ్రహాము చూసి. ఢిల్లీలో ఫిలిం గాయకగాయనీమణులు ప్రదర్శన జరిపిన సందర్భమది. రెండు లక్షలకుపైన వసూలైంది. ఆ ప్రదర్శనలో కార్యక్రమ నిర్వాహకుడు హాస్య నటుడు డేవిడ్ అబ్రహాం బి. ఏ. బి. ఎల్., ఆ పాట పాడినచిన్న పిల్ల లతామంగేష్కర్, ఆ పాటకు సంగీతంకూర్చి డైరెక్టు చేసినది శ్రీ సి. రామచంద్ర. ప్రదర్శన జరిగినది జనవరి 27న. ఆ ప్రదర్శన ఆనాడు అది చూసి విన్నవారికి మరుపురాని మధురానుభూతి. 'ఆ మెరె వతన్‌కె లోగోన్' అన్న ఆ పాటను రచించినది ప్రదీప్. నేషనల్ స్టేడియంలో ఆ పాటను ఆ నాడు విన్నవారు 50 వేలమంది. ప్రతిపాట ముందు ఆర్కెస్ట్రా నోట్‌కు పిదప ఒక్కొక్కమాట— ఒక్కొక్కపాదం — మనోహరమైన సుమధుర జంత్రవాద్య ధ్వనుల మధ్య వెలువడుతూవుంటే ప్రేక్షకులు మహోత్కంఠతో విన్నారు. వారి నేత్రాలు అశ్రుపూరితమైనాయి. వారి హృదయాలు అమిత వేగంతో స్పందించినాయి.

"ఫిలింరంగానికే ఆ నాడు ఆ గౌరవ ప్రతిష్ఠలు గొనివచ్చింది." అన్నారు. శ్రీ డేవిడ్ అయితే ఆనాటి ప్రదర్శనలో తను పాడిన ఆ పాట అంతగా జనాన్ని ఆకర్షించడానికి

'వాల్మీకి' చిత్రంలో ఎన్. టి. రామారావు

గానే కారణం కాదని, దానిని వ్రాసిన కవికి,సంగీత దర్శకునకు, పాఠకులకు కూడ ఆ ఘనత దక్కాలని లతామంగేష్కర్ అన్నది.

ఆ పాట విన్నతర్వాత భారత రక్షణమంత్రి శ్రీ వై. బి. చవన్ 'ఆ పాట వ్రాసిన కవి ఎవరు?' అని ప్రశ్నించారు. 'ప్రదీప్' అని చెప్పగానే 'ఆయన ఇవాళ యిక్కడకు వచ్చారా?' అని అడిగారు. రాలేదన్నారు. బొంబాయి నుంచి గాయకులను, గాయనీమణులను అంతమందిని రప్పించినపుడు ముగ్గురు నలుగురు కవులనుగూడా గొనివచ్చి వుండవలసిందని చాలమంది అనుకొన్నారు.

ప్రదీప్ నాటి నుంచో జాతీయ స్వాతంత్ర్య ప్రబోధ గేయాలను రచిస్తున్నకవి. ఆయన అనేక చిత్రాలకు అటువంటి పాటలు వ్రాశారు. అవి బహుళ జనాదరణ పొందినవి.

* * *

దక్షిణాదిమంచి తమిళ కథారచయిత సినీ రచయిత, దర్శకుడు కె. ఎస్. గోపాలకృష్ణన్ బొంబాయి వచ్చారు. ఇదే ఆయన బొంబాయికి తొలిసారిగారావడం. 'శారద' అనే చిత్రాన్ని ఆయన క్రిందటి సంవత్సరంలో డైరెక్టుచేశారు. ఈ సంవత్సరంలో వితంతు వివాహం ఇతివృత్తంగా 'దైవతిన్ దైవం'అనే చిత్రాన్ని డైరెక్టు చేశారు. ఇది దక్షిణాదిలో పెద్ద ఊపు తెచ్చింది. చాలాకాల్మ క్రితం శ్రీ వై. వి. రావు కాంచనమాలతో 'మళ్లీ పెళ్లి' చిత్రంతయారుచేసినపుడుకూడా యిదేవిధంగా గొరిదమారం రేగింది.

ఆరో ఏడునుంచి నాటకాలలో వేషాలువేస్తూ ఆ తర్వాత కథా రచయితగా, నాటక రచయితగా ఫిలింరచయితగా, దర్శకుడుగా మారిన శ్రీ గోపాలకృష్ణన్ ప్రొడ్యూసర్, శ్రీ ఏ. ఎల్. శ్రీనివాసన్ హిందీలో 'శాంతి' అనే పేరుతో (శారద తమిళ చిత్రం హిందీ వెర్షన్)నిర్మించనున్న చిత్రాన్ని డైరెక్టు చేయ బోతున్నారు.

ఈ చిత్రానికి శ్రీ హస్రత్‌జైపూరీ పాటలు వ్రాస్తున్నారు.

* * *

అంజలీదేవి, ఆదినారాయణరావు తాము నిర్మిస్తున్న హిందీ చిత్రం 'అంధేరిచిరాగ్'లోని పాటల రికార్డింగ్ కోసం బొంబాయి వచ్చారు. అశోక్‌కుమార్, మనోజ్‌కుమార్, వైజయంతిమాల నటిస్తున్న ఈ చిత్రాన్ని శ్రీ ఇంద్రరాజ్ ఆనంద్ డైరెక్టుచేస్తున్నారు.

ఇది గాక తాము ఒక తెలుగు చిత్రాన్ని కూడా తయారు చేయనున్నామని శ్రీమతి అంజలీదేవి, ఆదినారాయణరావులు వెల్లడించారు.

పెంపుడుకూతురు వెండితెర నవల

పద్మినీ పిక్చర్స్ వారి 'పెంపుడు కూతురు' వెండితెర నవల మా కార్యాలయానికి చేరింది.

శ్రీ డి. దశరథరామిరెడ్డి గారు సంకలనం చేసిన ఈ నవల చక్కని త్రివర్ణ ముఖచిత్రంతో ఆకర్షణీయంగావుంది. మూల్యం 75 న: పై. ప్రచురించినది స్వతంత్ర పబ్లిషర్స్, విజయవాడ—3.

అన్నపూర్ణావారి కొత్తచిత్రం

అన్నపూర్ణావారు డాక్టర్ శ్రీ దేవి కథ ఆధారంగా చదువుకొన్న అమ్మాయిలు అనే చిత్రం నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో శ్రీ నాగేశ్వరరావు, గుమ్మడి, రేలంగి, సావిత్రి, ఇ. వి. సరోజ, అల్లు రామలింగయ్య, ముప్పురువారు నటిస్తున్నారు. శ్రీ ఆదుర్తి సుబ్బారావు దర్శకుడు.

'గైడ్' చిత్రం

దేవానంద్, టోడ్‌గనెవిస్కీలు 'గైడ్' చిత్రం షూటింగ్ కు లొకేషన్లు ఎన్నుకొనడానికి యిటీవల రాజస్థాన్ దర్శించారు.

దేవానంద్, బలరాజ సహానీ, వహిదా రహమాన్ కె. ఎన్. సింగ్ ముప్పురువారు నటిస్తున్న చిత్రమిది.

ఆంగ్ల, హిందీ భాషలలో తయారవుతూవుంది.

హాలీవుడ్ కాలింగ్

మార్క్స్ బ్రదర్స్ హాస్యనటులుగా హాలీవుడ్ చిత్రాలలో పేరు పొందారు. వారిలో ఒక బ్రదర్ హార్పో మార్క్స్. మరొకరు గ్రౌచో. నాటకాల్లోనూ, చలనచిత్రాలలోను, ఒక్కమాటయినా ఆడకుండా నవ్వించి లక్షాధికారి అయినాడు. హార్పో యిటీవల పాంటెడాలో ఒక ఉచిత ప్రదర్శన సందర్భంగా మాట్లాడుతూ, 'నేను చిత్రరంగం నుంచి విరమిస్తున్నాను.'అన్నారు. ఆయన నటుడుగా జీవితం ప్రారంభించినపిదప వేదిక మీద మాట్లాడడానికి ఇది రెండోసారి.

హార్పో వయస్సు 74. కాలిఫోర్నియాలోని పామ్ స్ప్రింగ్స్‌లో ప్రశాంతంగా జీవితాన్ని గడుపుతున్నారు. ఇక రెండవ సోదరుడు గ్రౌచో మాత్రమే చలనచిత్రరంగంలో మిగిలిపోయాడు.

* * *

మార్కరాబ్సన్ గాంధీజీపై నిర్మించిన 'నైన్ అవర్స్ టు రామా'చిత్రాన్ని బ్రిటిష్ ఫిలింపత్రికలు ప్రశంసించాయి. ఇది చాలా గొప్పచిత్రం. గాంధీజీ ప్రభావాన్నిఅద్భుతంగా వ్యాపకం చేయగల చిత్రం. అన్నాయి.

గాంధీజీపాత్ర ధరించిన జె. ఎస్. కాస్యప్ ఎంతో గొప్పగా నటించి గాంధీజీ ఆధ్యాత్మిక ప్రభావాన్ని చిత్రం అంతటా పరివ్యాప్తం చేశారని 'కినిమాటోగ్రాఫ్ వీక్లీ' పత్రికలో జోష్ బిల్లింగ్స్ ప్రశంసించాడు.

ఫిబ్రవరి 21 వ తేదీని లండన్‌లో తొలిప్రదర్శనకు పిమ్మట ఒక నెలరోజులకు బ్రిటన్ అంతటా యిది విడుదల చెయ్యబడుతుంది.

* * *

లిథువేనియాలో జన్మించి బ్రిటన్‌లో ఫిలిం నటుడుగా పేరు పొందిన లారెన్స్ హార్వే "ది సెరిమని" అనే చిత్రాన్ని నిర్మిస్తున్నాడు. ఆయనే ఈచిత్రాన్ని డైరెక్టు చేస్తున్నారు. ఆయన ఒక పాత్రను కూడా నిర్వహిస్తున్నాడు. చాప్లిన్, ఆలివర్, వెల్స్‌లవలె నటుడుగా, నిర్మాతగా, దర్శకుడుగా, వ్యవహరిస్తున్న హార్వే పెక్కుమంది ఇంగ్లీష్,స్పానిష్,ఐరిష్ నటీనటులతో ఈ చిత్రాన్ని పూర్తి చేస్తున్నారు.

* * *

లోగడ డాక్యుమెంటరీచిత్ర నిర్మాతగా పెద్ద పేరు పొందిన ఫ్రెంచి డైరెక్టర్ సెర్జి బోర్గిగ్నాన్ 'సండేస్ అండ్ సిబిలి' అనే చిత్రం నిర్మిస్తున్నాడు. యుద్ధంలో దెబ్బతిన్న 30 ఏళ్ళ యువకుడు ఒంటరిగా బ్రతుకుతున్న 12 ఏళ్ళ అమ్మాయిల కథ యిది. ఈ చిత్రం లండన్‌లో కొలంబియా సినిమాలో విడుదల చెయ్యబడినప్పుడు విమర్శకులు 'సెబాష్'అని మెచ్చుకున్నారు. బెర్నార్డ్ ఎషిస్యూ నవల 'సెడిమాన్ చెస్ డి విల్లే డి అవ్రే' ఆధారంగా నిర్మించబడింది ఈ చిత్రం. ప్యాట్రిసియా గోజీ ఈ చిత్రంలో నాయిక.

* * *

'హౌ ది వెస్ట్ వజ్ వన్' అన్న మెట్రో గోల్డ్విన్ మేయర్ సినరమా చిత్రం లండన్‌లో గత నవంబరులో కాసినో సినిమాలో విడుదలైన పిదప యిప్పటికి 6,50,000 డాలర్లకు పైగా డబ్బు వచ్చిందట. ఇప్పటికి నెలరోజుల ప్రదర్శనకు ముందుగానే టిక్కెట్లు కొనడానికి ప్రజలు క్యూలో నిలబడుతున్నారు.

చిత్రసమీక్ష :

సాహెబ్ బీబీ ఔర్ ఘులాం

19 వ శతాబ్దాంతాన బెంగాల్‌లో జమీందారీ కుటుంబాలదే సంఘంలో ప్రాబల్యమైనపుడు జరిగినకథ యిది.

మంజిలో బాబు చోటీబాబు అన్నదమ్ములు. వారికి పెద్ద భవంతి వుంది—"బడే హవేలి" అది వారిపూర్వీకుల ఆస్తి. పూర్వీకులవలెనే వారు పని పాటులు లేక దుబారా ఖర్చుకు అలవాటుపడ్డారు. వెలయాండ్ర నృత్యగాన మద్యపానాలలో మునిగితేలుతూ వుండేవారు.

చోటీబాబుభార్య భర్త భోగలాలసమయ జీవితానికి అలవడలేకపోయింది.

అయితే అక్కడకు బడే హవేలీలో ఉద్యోగం చేస్తున్న ఒకరి బంధువు భూతనాథ్ నౌకరీకోసం వస్తాడు. మోహినీసిందూర్ ఫ్యాక్టరీలో పని లభిస్తుంది. దానిని యజమాని సువినయబాబు కుమార్తె జబకు అతని అమాయకత్వం చూడగా అభిమానంకలుగుతుంది.

మోహినీ సిందూర్ బొట్టుపెట్టుకుంటే విముఖంగా వున్న భర్త సుముఖుడవుతాడని విని చోటీబాహూ భూతనాథ్‌కు కబురంపిస్తుంది. ఆమెకు అతనంటే నమ్మకం ఏర్పడుతుంది భర్తసంతుష్టికోసం తన నియమబద్ధమైన జీవితాన్ని త్యాగంచెయ్యడానికి అంగీకరించి తను మద్యపానానికి బలిఅవుతుంది.

ఆకుటుంబాన్ని దార్కిద్ర్యం ఆవహిస్తుంది. ఆ తర్వాత కథ చిత్ర విచిత్ర గతులతో నడిచి ప్రేక్షకులను విస్మయానంద వివశుల్ని చేస్తుంది. అది మీరు తెరమీద చూడవలసిందే.

గురుదత్తు ఫిలింస్ ప్రయివేట్ లిమిటెడ్ దీని నిర్మాతలు.

చోటీబాహుగా మీనాకుమారి అసాధారణంగా నటించింది. ఆమె భర్తగా రహమాన్ చాలా హుందాగా నటించాడు.

జబగా వహీదారహమాన్, భూతనాథ్‌గా అభిభట్టాచార్య చక్కగానటించారు. నజీర్ హుస్సేన్, నప్రూ, సజ్జన్, ప్రతిమాదేవి, రంజిత్ కుమారి, నిమ్మో ముప్పురువారు తమ పాత్రలకు న్యాయం చేశారు.

శ్రీ వి. కె. మూర్తి ఛాయాగ్రహణంబాగుంది. హేమంతకుమార్ సంగీతం ఉల్లాసకరంగా వుంది. ఆశాభోన్స్లే, హేమంత్‌కుమార్ లు పాడిన పాటలు బాగున్నవి.

అబ్రార్ఆల్వీదర్శకత్వంప్రతిభావంతంగావున్నది విమల్‌మిత్ర వ్రాసిన నవల ఆధారంగా రూపొందింపబడిన ఈ చిత్రాన్ని భారత ప్రభుత్వ ము హాలీవుడ్ ఆస్కార్ బహుమతికి (విదేశీ చిత్రాలవిభాగం) సంపదగుచిత్రంగా ఎన్నుకొంది

తప్పకుండా చూడవలసిన ఉత్తమ చిత్రం యిది.

శ్రీ కృష్ణాపిక్చర్స్‌వారు విడుదల చేసిన ఈ చిత్రం విజయవాడ శేష్‌మహల్‌లో యిప్పుడు ప్రదర్శింపబడుతూ వుంది.

'అసలీ నకిలీ' చిత్రంలో ఒక సన్నివేశం

'ఎదురీత' చిత్రంలో ఒక సన్నివేశం

దిన్నరిత:

యుక్తి

శ్రీకృష్ణ దేవరాయలు విజయనగరం పరిపాలిస్తున్నపుడు అతనిఆస్థానంలో తెనాలి రామకృష్ణ కవి వుండేవాడు. ఒకడు అతి చతురుడు. [illegible] ప్రతిసమస్యను తన చమత్కారములచే సులభంగా విడదీసేవాడు. ప్రతిరోజు అతనికి మంచి బహుమానములు లభించేవి.

ప్రధానమంత్రి అప్పాజీ, రామకృష్ణుని ఎలాగైనా పరాభవించాలని పట్టుదల కల్గింది.

రాయలకు గుత్తివంకాయ కూరపైన చాల యిష్టం. వారి తోటలో పండిన, ప్రత్యేకమైన వంకాయలతో కూర చేయించుకొని ఎక్కువ యిష్టంతో భుజించేవారు. రాయలు తనతోపాటు భోజనానికి అప్పాజీని కూడా పిల్చేవారు. కాని ఎప్పుడు తెనాలిరామకృష్ణుని పిలువలేదు.

ఒకసారి వంటవాడు, రామకృష్ణునిపై జాలి చెంది, రహస్యంగా అతనికి వంకాయకూర ఇచ్చాడు. తెనాలి రామకృష్ణుడు దానిని తిన్న తర్వాత తన జన్మలో యెప్పుడు యింతమంచి కూర తినలేదని, కూర చాల బాగుందని మెచ్చుకొన్నాడు.

యింటికి పోయినతర్వాత రామకృష్ణుడు భార్యతో, రాయలవారి తోటలోని వంకాయల విషయం ఆ కూరవిషయం అద్భుతంగా పొగిడాడు. అతనిమాటలు వింటూవుంటే ఆమె నోట్లో నీళ్ళూరినాయి. ఎలాగైనా సరే వంకాయలు సంపాదించుకోరమ్మని కోరింది. రామకృష్ణుడు యెంత నచ్చచెప్పినా పట్టు విడువక సాధిస్తుంటే, భార్య కోరికను నిరాకరించలేక పోయాడు.

అర్ధరాత్రి సమయంలో తోటకాపరులందరు మంచినిద్రలో వుండగా, తెనాలిరామకృష్ణుడు దొంగతనంగా తోటలో జొరబడి బుట్టనిండ వంకాయలు కోసుకొని యింటికి తీసుకొచ్చాడు.

అతనిభార్య చూచి చాల సంతోషించింది. అప్పటికప్పుడే ఆమె వంట ప్రారంభించి, ఘుమ ఘుమలాడే కూర తయారు చేసింది. సంతోషంతో తెనాలి రామకృష్ణుడు ముద్దుగాతిని "అద్భుతంగావుంది కూర. ఎంతబాగా చేశావు యింతరుచిగా రాయల వంటవాడు కూడా చేయలేడంటే నమ్ము. త్వరగా నీవు తిని, నిదురించు యిప్పటికే చాల పొద్దు పోయింది" అన్నాడు.

ఆమె తినాలని కూర్చుంది కాని కుమారుడు జ్ఞాపకంరాగానే లేచి నిలుచుంది.

"ఎందుకు" అన్నాడు రామకృష్ణుడు.

"అబ్బాయి అటకపైన నిద్రపోతున్నాడు. బాబును పిల్చి, వాడికికూడా పెడతాను" అందామె.

"వాడిని లేపవద్దు. ఎందుచేత నంటివా, ఒకవేళ రాయలవారు వాణ్ణి ఏమైనా అడిగితే నిజమంతా చెప్పివేస్తాడు. అప్పుడు మన దొంగతనం వెల్లడి అవుతుంది అసలే అప్పాజీ యెలాగైనాసరే నన్ను పరాభవించాలన్న సమయంకోసం యెదురు చూస్తున్నాడు" అన్నాడు.

కాని భార్య వినలేదు. తన పంతం విడవలేదు. తెనాలి రామకృష్ణుడు సందిగ్ధావస్థలో పడ్డాడు దీర్ఘంగా ఆలోచించి ఒక నిర్ణయానికొచ్చాడు.

"సరే! నీవుండు! నేను లేపి తీసుకుని వస్తాను" అన్నాడు రామకృష్ణుడు.

గిన్నెనిండా నీళ్ళు తీసుకొని అటకపైకి ఎక్కాడు. నీళ్ళు కుమారునిపై చిలకరించాడు. కుమారుని బట్టలు తడిసిపోయాయి. పిల్లవానికి మెలకువ వచ్చింది. తడితో, చలికి, అతను వణుకుతున్నాడు.

"చూడు నాయనా! రాత్రంతా వాన కురిసింది. అయినా మీఅమ్మ నిన్ను లేపడం మర్చిపోయింది. నీవు పూర్తిగ తడిసిపోయావు.పద బట్టలు మార్చుకొందువు" అన్నాడు రామకృష్ణుడు.

పిల్లవాని బట్టలు మార్చిన తర్వాత తల్లి,పిల్లవాడు యిద్దరు సంతోషంగా వంకాయకూర తిన్నారు.

ఉదయం కావలా దారులు రాయలుతో వంకాయల దొంగతనంవిషయంభయంతోతెలియజేశారు అప్పాజీ, పరిశోధించి, వంటవాడు, రామకృష్ణునికి, వంకాయకూర యిచ్చినట్లు తెలుసుకొని,తన అనుమానాన్ని, తెనాలి రామకృష్ణునిపై వెల్లడిచేసాడు.

రాయలవారిపుత్ర్యాపై తెనాలిరామకృష్ణుని భటులు తెచ్చి, సభలో ప్రవేశపెట్టారు. రామకృష్ణుడు, వంకాయలసంగతి తనకేమి తెలియదన్నాడు.

అప్పాజి, రామకృష్ణునికుమారుణ్ణి పిల్చుకొనిరమ్మని సిపాయిని పంపాడు. రామకృష్ణునికొడుకు రాగానే, అతనికి మామిడిపండుయిచ్చి యెత్తుకొన్నాడు అప్పాజీ.

"నీవు బంగారు తండ్రివి నిజంచెప్పు. నీవు రాత్రి వంకాయకూర తిన్నావుగదా" అన్నాడు అప్పాజీ.

"అవును,తిన్నాను చాల బాగుంది" అన్నాడు. పిల్లవాడు.

పిల్లవాని నోటినుండి యీ మాటలురాగానే మంత్రి రాయలవైపు విజయగర్వంతో చూచాడు.

"మహారాజా! యింకా మీకు అనుమానంగా వుందా? యితనే దొంగతనంచేసాడు. యితన్ని తప్పక కఠినంగా దండించాలి" అన్నాడు అప్పాజీ.

తెనాలిరామకృష్ణునిముఖంమీద ఏలాటి బాధా చెందలేదు. ప్రశాంతంగావున్నాడు. ఎప్పటివలెనే, సహజ భావంతో, సంతోషంగా, చలాకీగావున్నాడు.

"మహారాజా! ఏమితెలియని పసిబాలునిమాటలను మీరు నమ్మరాదు. వాణ్ణేఅడగండి,వంకాయకూర ఎప్పుడుతిన్నాడో" అన్నాడు రామకృష్ణుడు.

అప్పాజి ఈవిషయమై పిల్లవాణ్ణి ప్రశ్నించాడు

"రాత్రి వర్షం వచ్చింది. నాన్నగారు నన్ను అటకపై నుండి క్రిందకుదించారు. నాఅమ్మ నా తడిసి పోయిన బట్టలుమార్చి, తర్వాత వంకాయకూర పెట్టింది" అన్నాడు పిల్లవాడు.

పిల్లవాని మాటలు విని సభికులంతా నవ్వారు. కారణం, ఆరోజు రాత్రి వర్షంరాలేదు. అప్పాజి తెనాలి రామకృష్ణునిపై నేరారోపణచేసి వందుకు సిగ్గు చెందాడు.

బాలలు! చూసారా! తెనాలిరామకృష్ణుడుముందుగాలోచించి యీ అపనిందనుయుక్తిగా ఎలాతప్పించుకొనేవాడో!

—ఎస్. ఏ. సత్తార్

బాలవిహారం

మంచి దొంగ

రంగారావు చాలా పేద కుటుంబంలో జన్మించాడు. మంచితెలివైన విద్యార్థి. [illegible] చదువుతుండగానే అతని తల్లిదండ్రులు గతించి పోయారు.అంతటితో రంగారావుచదువుకూడా ఆగిపోయింది. తల్లిదండ్రులను కోల్పోయిన రంగారావుకు తిండికి జరగడమే కష్టమైపోయింది. అతని తెలివితేటలవలన ఎలాగో దినపత్రికలమ్మే ఉద్యోగం సంపాయించాడు. కాని అది ఆట్టేకాలంనిలవలేదు. భుక్తి గడిచేందుకని చిల్లరుద్యోగాలు చాలా చేశాడు. కాని ఖాయపు ఉద్యోగం ఒక్కటీ దొరక లేదు. అతనికి పాతికసంవత్సరాలు పై బడ్డాయి. రోజులు మాత్రం గడచి పోతూనే వున్నాయి.

ఆ వూళ్లో ప్రభుత్వంవారు హైస్కూలు ఒకటి స్థాపించారు. దానికి కారణం ఆ పూరి పెద్దలంతా కొంతమొత్తం చందాలు వేసుకుని ఎంతోకాలం కృషిచేసి చివరికి విజయాన్ని పొంద గలిగారు. కానీ ఆ హైస్కూల్లో విద్యార్థుల మొత్తం షుమారు మూడువందల కంటేఎక్కువ లేరు.

డి. దేవదాసు

పెదన

ఆ పూరివాడైన రంగారావ్‌కి హైస్కూలు స్థాపనతో మెరుపులా ఒక ఆలోచన తట్టింది. తనలాంటి పేదవిద్యార్థులకు విజ్ఞానం రావాలంటే బ్రతుకులు హాయిగా గడుపుకోవాలంటే, విద్య ముఖ్యంగా వుండి తీరాలి? హైస్కూలు అందుబాటులో లేని విద్యార్థులకునిరాశ కలుగకుండా చేయాలని, పేద విద్యార్థులు విద్య నభ్యసించలేకపోవడానికి ఆర్థిక దుస్థితేముఖ్య కారణమని, వారికి సహాయంచేసి విద్యయందాసక్తి కలుగజేయాలంటే, హాస్టలొకటి స్థాపించాలని, అలా చేస్తే చాలామందిపేద విద్యార్థులు విజ్ఞాన వేత్తలు కాగలరని, దరిద్ర జీవితాన్నుండి రక్షణపొంది దేశసేవాపరులౌతారని, బ్రహ్మాండంగా ఊహించాడు. ఆ హాస్టలే తనుగనుక స్థాపించ గలిగితే......! అంతటిమహా భాగ్యం, గౌరవం, గొప్పదనం, మరొకటేముంది? అని ఆలోచించాడు. ఆలోచనైతేబాగానేవుంది.హాస్టల్‌స్థాపించాలంటే మాటలా. . .అంతడబ్బెక్కడతేవాలి. . ? కొంత అప్పుతెస్తేమాత్రం? ప్రభుత్వంగ్రాంటు లిచ్చేదాకానైనా పోషించాలాయే. . ? ఎలామరి. .? మరలా ఆలోచించాడు. ఓ బ్రహ్మాండమైన ఆలోచన తట్టింది, అంతే. . . . ఓర్పుదనిశ్చయానికొచ్చాడు.

"భగవంతునికే నాపై అనుగ్రహంవుంటే తప్పక నాఆశయం నెరవేరుతుంది?ఒక మహోన్నత కార్యభారాన్ని నిర్వహించినవాడనౌతాను......ఎంతోమంది నాబోటివాళ్ళను ఉద్ధరిస్తాను." అనుకొని ఓ స్థిర నిశ్చయానికొచ్చాడు. కొద్దిరోజుల్లోనే కర్రసాము, మల్లయుద్ధం, అంతేగాక అప్పుడతను—అనుకున్నవాటిల్లో అతిముఖ్యమైనదిగా భావించిన 'దొంగతనాన్ని' అతిచాకచక్యంగా నేర్చుకొని తగినమెళుకువలను గ్రహించాడు. తరువాత స్వగ్రామం, స్వరాష్ట్రం వదలి ఉత్తరప్రదేశ్ వెళ్ళిపోయాడు.

పరిచయం లేని పరాయారాష్ట్రంలో రంగారావ్ తనక్రియాకార్యరూపంలో పెట్టాడు.పెద్ద పెద్ద జమీందార్లు, భూస్వాములు అనుకున్నవారి గృహాల్లో మాత్రమే దొంగతనంచేసేవాడు. డబ్బు మాత్రమే గ్రహించేవాడు. ఎప్పుడూ ఒకేచోట వుండేవాడుకాదు.ఎన్నో రకరకాల మారు వేషాలు వేసి, ఎన్నెన్నోయుక్తులు పన్ని ఎక్కడా పట్టుబడకుండాతప్పించుకుంటున్నాడు. ఏదైనా ప్రమాదం సంభవిస్తే అతనునేర్చుకున్న కర్రసాము, కుస్తీ పట్లు మొదలైన వాటిద్వారా ఆత్మరక్షణ చేసికొ గలిగేవాడు. అపజయమంటూ ఎక్కడా గలుగలేదు. మరి అతను చేస్తున్నది అతని స్వార్థంకోసంకాదుగా ఒక మహోపకారానికి ప్రాణాలపై ఆశలొదులుకుని పిసినారులు' దయా దాక్షిణ్యస్వభావాలు లేని ధనమదాంధుల్ని కొల్లగొడుతున్నాడు.! "ఘరానా దొంగతనం'' అని పేపర్లనిండా ప్రకటించినా,అసలుమానంమీద ఎంతోమంది జైలుకు పంపబడ్డారు కానీ మనరంగారావెక్కడా పట్టుబడలేదు. అతని ఆశయం సిద్ధించడానికి కావలసినంత డబ్బు సమకూర్చుకుని, ఒక్కసారి ఉత్తరప్రదేశ్‌లో అంతర్ధానమై, ఆంధ్రప్రదేశ్‌లో అవతరించాడు.

రంగారావ్ స్థాపించిన బాలురహాస్టల్‌లో చాలామంది పేద విద్యార్థులు పలు ప్రాంతాలనుండి ప్రవేశించారు. ఇందువలన హైస్కూలు సంఖ్య కూడా పెరిగింది. అందుకు స్కూలు టీచర్లంతా అభినందించారు. అతనిఉదారహృదయానికిపూరిపెద్దలంతా తమ హర్షాన్ని వెలిబుచ్చారు. చుట్టుపట్ల గ్రామాలకే కాక పేపర్లలోకి హాస్టల్ కావడంవల్ల రంగారావ్‌పేరు ఆ ప్రాంతాలలో మారు మ్రోగిపోయింది. ఎంతో మంది అతను చేసినదానికి బహుగా శ్లాఘించారు.'రంగారావెక్కడో పెద్ద వ్యాపారంచేసి ఎంతో. . డబ్బు సంపాయించాడట ! మొన్న మొన్నటివరకు తిండికి కూడా జరుగుబాటులేని వాడు. దిక్కూ మొక్కూ లేనివాడు, అబ్బ. . .'అదృష్టమంటే అలావుండాలి!' అని పూరంతా కోలాహలంగా చెప్పుకున్నారు. కానీ అసలు సత్యం వారికేం తెలుసు?

రంగారావ్ హాస్టల్ విద్యార్థులకు ఏలోటూ రాకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటుచేశాడు.ఫీజులు చెల్లించలేని మరి పేదపిల్లలకు ఫీజులు, అలాగే బట్టలు, పుస్తకాలు, ఇలా అతని శాయశక్తులా వారికి సహాయంచేస్తూ ఎంతో ప్రోత్సాహాన్నిచ్చేవాడు. స్వయంగా తక్కువచదువున్న పిల్లలను ఎంతో శ్రద్ధగా, ఓర్పుగా, ప్రైవేట్ చెప్పేవాడు. క్రమశిక్షణలో టైంప్రకారం, చదివించేవాడు. భోజనం పెట్టడం, నిద్రపొమ్మనిచెప్పడం అన్నీ టైం ప్రకారం జరిగేటట్లు చూసేవాడు.

ఒకరకంగా చెప్పాలంటే హాస్టల్ [illegible] వార్డను, అన్నీఅతనే? ఆ పిల్లలు, [illegible] అంతాఅతన్ని సర్వస్వంలా భావించేవాళ్ళు. అందరంవాళ్ళఅభివృద్ధినికాంక్షిస్తుండేవాడు.అతనివృప్తికి తగినట్లు విద్యార్థులంతాబాగాచదివిమంచి విజయాన్నిసాధించేవారు. కొందరు 'ఫస్టుమార్కులు' తెచ్చుకున్నవారు కూడా లేకపోలేదు. ఆటలపోటీలలో బహుమతులన్నీ తరగతులవారీగా హాస్టల్ పిల్లలకే వచ్చేవి. ఇదంతా రంగారావ్‌కృషి, ప్రోత్సాహమేనని అందరూఅతన్ని ప్రశంసించేవారు. పిల్లలు సాధించిన విజయాలనుచూసి సంతోషంతోమురిసిపోయేవాడు రంగారావ్. అతనిపట్ల బాలురకు బరువు భక్తి విశ్వాసాలకు ఎంతో ఆనందించేవాడు. సంవత్సరాలు గడిచిపోయేకొలదీ హాస్టల్ సంఖ్య పెరిగిపోతోంది.

కొండైనా రోజుకోరాయి చొప్పున తీస్తే ఏమౌతుంది? అలాగే రోజులు సంవత్సరాలుగా దొర్లిపోయేకొలదీ రంగారావ్ ధనంకూడా హారతికర్పూరంలా హరించుకు పోతూ వచ్చింది. ప్రభుత్వం ఎప్పుడో, ఏడాదికోసారి ఆర్నెల్లకోసారి ఇచ్చే గ్రాంటుతో అయితే ఇన్ని సౌకర్యాలతో తనరి హాస్టలు నడుపడమే కష్టమైపోయేది! అసలు ప్రభుత్వంవారిచ్చే గ్రాంటు ఇతను ఖర్చుపెడుతున్న దాన్లో ఎన్నోవంతు? అందరికా పిల్లలనోళ్ళుగొట్టి ఏదో బాపుకుందామనే దురుద్దేశం అసలు రంగారావుకు లేనేలేదాయే! అసలు గ్రాంటైనా ఎప్పుడో ఒకసారి రాగానే. దాన్ని ఉదారబుద్ధితో ఏఅంధుల పాఠశాలకో, కుష్ఠురోగుల సహాయార్థమో పంపుతుండేవాడు.పోనీ ప్రభుత్వంవారిచ్చే గ్రాంటునే పొదుపుగాగడుపుకుందామంటే ఇలాంటి మంచి సౌకర్యాలు చేయలేడు. అంతేకాదు పిల్లలకు చింతకాయపచ్చడి, గోంగూర పచ్చడి ఉప్పు, కారంలేని నీళ్ళ పప్పుచారు ఎర్రగా మట్టిగడ్డలతోనింపి చూడ్డానికే వెగటు పుట్టించే భోజనం తను పెట్టలేడు? ముమ్మాటికీ? "ఏమైనాసరే పెరిగే మొక్కను పెరికివేసినట్టు విద్యలోనూ, వయస్సులోనూ, పెరుగుతూ పెంపొందుతున్నపిల్లలకి అన్యాయం చేయలేను? ఎప్పటిలా సకలసౌకర్యాలు నిర్విఘ్నంగా సాగిపోవాల్సిందే. . .'' అని గట్టిగా నిర్ణయించుకున్నాడు.?

కానీ మళ్ళీ డబ్బు ఎలా వస్తుంది? ప్రశ్న ఎదురైంది. ఎంతోమందిని ఆకర్షిస్తూ, అన్ని విషయాలలోనూ, ఆదర్శప్రాయంగావున్న హాస్టల్ పతనమవుతుందేమో. . . ? బాధతో అతని హృదయం ఆక్రోశించింది. "పోనీ చందాలు వసూలుచేస్తే. . . ? ఇచ్చే ఉదారస్వభావులెవరు? పార్టీలు బడి తగువులతోని డబ్బంతా ఉచితంగా కోర్టులకేపోస్తారు, లేదా జూదాలకి, వినోద విలాసాలకి లెక్కాలేకుండా ఖర్చుపెట్టి ఏదో పెద్ద ఘనకార్యాన్ని సాధించినట్టు ఆనందిస్తారు గానీ. ఇలాంటి విజ్ఞానసంస్థలకు సహాయపడి ప్రోత్సహించే విశాలహృదయాలుగలవారెందరు? అయితే తన హాస్టల్ నాశనమైపోవాల్సిందేనా. . . ?

అంటే మరేదో రాష్ట్రానికి ప్రాణాలకుతెగించిపోవాలి? పోనీ వెళ్లినా అప్పటివరకు దీన్ని పోషించే నాధుడెవరు? అయితే దొంగతనాన్ని ఇక్కడేచేయడం ప్రారంభించాలి? ఖర్మంచాలక పట్టుబడితే నానిజస్వరూపమేమిటో ప్రజలకు తెలిసిపోతుంది. తనకివ్వదున్న గౌరవమర్యాదలు బూడిదపాలైపోతాయి...! అంతేకాదు తనకిక కారాగారవాస అభ్యమయ్యేది....?'' ఇలాకొంతసేపు ఆందోళనపడుతూనే ఆలోచించి చివరికి 'ఏమైనా సరే తన హాస్టల్ పతనం కావడానికి వీల్లేదు. పిల్లల ఉజ్వల భవిష్యత్తును నాశనం చేయలేను. ప్రాణాలైనా బలి చేస్తానుగానీ పేద విద్యార్థుల పురోగమనాన్ని విఘ్నం చేయలేను. అన్నిటికంటే ముఖ్యమైన తన ఆశయాన్ని అంతం చేసుకోలేను! అని దృఢంగా నిశ్చయించుకుని, మనస్సులో భగవంతుని ప్రార్థించాడు.

ఒక రోజురాత్రి షుమారు పన్నెండుగంటలు దాటింది. ఎవరో ముసిలాడు గడ్డం మీసాలు ఇంత బారున పెరిగి బాగా తెల్లబడిపోయాయి. చిరిగిన గుడ్డలుధరించి వొంగి వొంగినడుస్తూ భయోత్పాతాన్ని కలిగించే కటిరాత్రిలో సరాసరి ఓ డాబా ముందర కొచ్చి నిలబడి అటూ ఇటూ ఓ మారు పరిశీలనగా చూసి మెల్లమ్మదిగా లోనికి ప్రవేశించాడు. ఆడాబాలోపలిగదిలో ఏ ముందో బాగా తెలిసినవాడల్లే వుంది. సరాసరి ఓ గదిలోకెళ్ళి చీకట్లోగ ఆదో కాదో అన్నట్టుచేతో తడిమిచూసి సంతోషంతో బొడ్డుదగ్గర పంచలో భద్రంగా దాచుకున్న మారుతాళాపు చెవిని బయటకులాగి చేరువానుమనాయాసంగా ఇచ్చే తెరిచేశాడు! లోపల చెయ్యిపెట్టి చూశాడు. అన్నీ కరెన్సీనోట్ల కట్టలేనని తేలిగ్గా గ్రహించి కొన్నితీసి క్రింద పరిచివున్న తువాల్లో పెట్టమళ్లా మరికొన్ని కొన్నిటికోసం చెయ్యిపెట్టాడు. ఇంతలోకే హఠాత్తుగా బ్యాటరీలైటు కాంతి తనమీద పడ్డం మరుక్షణంలోనే డాం. . . మని పిస్టల్ పేలడం, వృద్ధుడు దభేల్‌మని గచ్చుమీద పడ్డం టకటక జరిగిపోయాయి.

"అయ్యో! ఇంత స్వల్ప వ్యవధిలో ఇంతతేలిగ్గా నా ఆశలు అడుగంటుతాయనుకోలేదు . . . భగవంతుడా ' నాకిది అంత్యదశ..... అయ్యో. నా పేద విద్యార్థులు . . అబ్బా . . .'' అంటూ మూల్గుతున్నాడా వృద్ధుడు. యీ మాటలువిన్న యింటి యజమాని విస్తుపోతూ బ్యాటరీలైటు ఆర్పకుండా అలాగే గబగబ వృద్ధుణ్ణి సమీపించి అతని ముఖంలోకి లైటు వేశాడు. వృద్ధుని కళ్ళు దీనంగా మెరుస్తూ, అశ్రువులు కను కొలకుల నుండి జారుతున్నాయ్. ఇంటి యజమాని దిగ్భ్రాంతి చెందాడు. ఆకారం ముసలి వేషంతోవుంది. కానీ శరీరం చూస్తే చక్కని ఛాయ, దృఢంగావుంది. ఏమీ నిర్ణయించుకోలేక ఇలా ప్రశ్నించాడు

"ఎవరు నువ్వు? ఏమిటీవేషం? ఎందుకీదొంగ పని? అయినా నాయింట్లో దొంగతనం చేయడం అంతతేలికనుకున్నావా? అని తీవ్ర స్వరంతో అడిగాడు.

వృద్ధుడు మారుపల్కకుండాఆవ్యక్తినిచూచి [illegible] జాలిగా చూస్తూ [illegible]. ఇంటి యజమాని మంత్రముగ్ధునిలా వృద్ధునికి దగ్గరగా కూర్చుని ముఖంలోకి ఏమిటోనన్నట్టు ఆశ్చర్యంగా చూస్తున్నాడు.

"ఏమండి మీకు బాలుర హాస్టల్ [illegible] రంగారావుగారుతెలుసా?'' అన్నాడు వృద్ధుడు.

"ఆ. . . [illegible] ఉదారుడూ [illegible] అతనివూరూ. ఆయనను హాస్టల్ ప్రారంభోత్సవం రోజున [illegible] వచ్చాను. ఆయన్ని చూశానుకూడా! అయితే పరిచయంమాత్రంలేదు.అప్పుడుతనవిషయం దేనికి? ఏమీ అర్థంకానట్టు ప్రశ్నించాడు. వృద్ధుని మొహంలో స్పష్టంగా కన్పిస్తున్న సంతోషచిహ్నాలకు ఆశ్చర్యపోయాడు.

"నిజంగా రంగారావ్‌ని మీరు చూశారా? అయితే ఆ రంగారావ్‌నినేనే'' అంటూ వృద్ధుడు కృత్రిమ గడ్డాలు మీసాలు తొలగించాడు.ఆవ్యక్తి ఆశ్చర్య చకితుడై ఆరూపాన్ని కొన్ని క్షణాలు పరిశీలించి రంగారావేని సరిపోల్చుకుని కొంచెంస్వర తీవ్రతతగ్గించి "అయితే ఇలాంటి నీచపుపనేమిటి?" అన్నాడు.

"అదే చెప్ప బోతున్నాను యీ సమయంలో మీరొక్కరే నాదగ్గ రున్నారు. ఇది నిజంగా నాజీవితపుసమాప్తికిఅంతిమఘడియలు. కాకపోతే ఇంత తేలిగ్గా మీచేతుల్లో పడను. నా చరిత్ర నాతోనే అంతరించిపోకుండా మరొకరు వినేట్లు ఏర్పాటుచేసిన భగవంతునికి ఎంతో కృతజ్ఞుణ్ణి. నా చరిత్ర చెప్తాను. మీరు శ్రద్ధతో, సానుభూతితోవిని అర్థంచేసుకోండి. చాలాక్లుప్తంగానే చెప్తాను. వివరాలు పూర్తిగాచెప్పాలంటే అప్పటివరకూ నాప్రాణాలుండవ్'' అంటూ తను ఏ ఉద్దేశంతో దొంగగామారింది? పరాయి రాష్ట్రంలో ఎలాంటివారిని కొల్లగొట్టింది. తన ఆశయంప్రకారం హాస్టల్ ఎలా స్థాపించి ఎలా నడుపుతున్నదీ, మరలా దొంగతనాన్ని ఏందుకు ప్రారంభించింది అంతా వివరంగా చెప్పి మరలా ఇలా అన్నాడు. "నాప్రాణాలు పోయినా నాకేం విచారంలేదు కానీ బాలుర భవిష్యత్తు ఏమౌతుంది! వేనోట్ల పొగిడిన నాకార్యాలు [illegible] దీన్ని స్థాపించాను.? ఇక ఫలితం ఏమౌతుంది? ఎవరునడిపి దానికి బాధ్యత వహిస్తారు? అదే నాబాధ,వేదన'' అంటున్నప్పుడతని కళ్ళు తిరిగాయి. తుపాకిగుండు డొక్కలోంచి దూసుకుపోవడంవలన ఆక్కడపెద్దగాయంపడి రక్తం ఏకధారగాస్రవిస్తుంది.బట్టలన్నీ తడిసిపోతున్నాయి.

రంగారావ్‌యొక్క అతిసాహసోపేతమైన జీవితాన్ని, అతని గజదొంగతనంలోని సదుద్దేశాన్ని, ఉదాత్త భావాలు, ఉత్తమ ఆశయం, అంతా గ్రహించిన ఇంటియజమానిలో ఆకస్మాత్తుగా ఏదోమార్పొచ్చింది.రంగారావిప్పుడంటే అతని దృష్టిలో ఒకమహోన్నత వ్యక్తిగా కన్పించసాగాడు. ఈ ప్రపంచంమీద భోగభాగ్యాలమీద ఇంతవరకు బ్రతుకుమీదకూడా అసహ్యం,అసంతృప్తి కలిగింది. ఇన్నాళ్ళివరకు ఆయనమాహిస్తూ వచ్చిన ఆలోచనలన్నీ ఒక్కసారి పటాపంచలయినయ్. ఆయన శరీరంలో ఏదోతెలియని ఆవేశం,ఉత్సాహంసరసరాల్లో ప్రవహించిపోతోంది. ఉండుండి హఠాత్తుగా "రంగారావ్!...'' అన్నాడు. ఆపిలుపులో ఎంతో ఆత్మీయతాభావం ధ్వనించింది.

ఆకస్మాత్తుగా ఆయననోటినుండి వెలువడిన ఆ ఆత్మీయమైన పిలుపుకి సంతోషంతో పులకితుడై "ఏమండీ..! పిలిచారా . . ?"అన్నాడు రంగారావు ఎంతో నమ్రతతో.

"నీసాహసోపేతమైన జీవితచరిత్రను జాగ్రత్తగావిని అర్థంచేసుకున్నాను. నీగజదొంగ జీవిత చరిత్రలోనిసదుద్దేశాన్ని, సత్యాన్ని గ్రహించిన తరువాత నాకునిజంగాకనువిప్పు కలిగింది. నీవన్నట్టు 'డబ్బు ఆస్తిపాస్తులు మొదలైనవి శాశ్వతంకావు. ఈలోకంలో మానవుడై పుట్టాక అవకాశమున్నంతవరకూసాటిమానవులకుఏదోరూపేణాసహాకారాన్ని, సహాయాన్ని అందించడమే ఉత్తమమానవధర్మం'. ఒక గొప్పకార్యాన్ని నిర్వహించడానికి,ఎంతోమంది పేదపిల్లలను విజ్ఞానవేత్తలుగా చేయడానికి,నీవు గజదొంగవుగా మారి ప్రాణాలైనా బలిచేయడానికి సిద్ధపడ్డావు!కానీ నీవు అందరి దుర్మార్గుల్లాంటి దొంగవికావు. స్వార్థపరుడవికావు.దయా దాన ధర్మ గుణరహితులైన ధనమదాంధుల్ని దోచి మంచి పనులు చేస్తున్న మహావ్యక్తివి. కనుక నీవు నిజంగా 'మంచి దొంగ' వి.

"నీ హాస్టల్ బరువుబాధ్యతలను గురించి,నీ పేద విద్యార్థుల భవిష్యత్తును గురించి నీవేమీభయపడక్కర్లేదు. నాకు పరమేశ్వరుడిచ్చిన ఆస్తి, కొంత సంపాద్యం ఉంది. నాకు పిల్లా జెల్లా ఎవరూలేరు. భార్యకూడా చనిపోయి నాలుగేళ్ళైంది. కనుక నాయావదాస్తిని నీ హాస్టల్‌పేర రిజిస్టరు చేస్తాను. దాని బరువుబాధ్యతలు నేను వహించి సంతోషంగా నిర్వహిస్తాను. ఇకనుండి పిల్లలందరికీ బట్టలు పుస్తకాలు, ఫీజులు, ఉచితంగా ఏర్పాటుచేస్తాను. నీవు ఇన్నాళ్ళివరకుఉదారబుద్ధితోసహాయపడుతూ వచ్చిన'అంధుల పాఠశాలకు, కుష్ఠురోగులకు యథాప్రకారం నీపేరుతో నేసహాయం పంపుతాను. 'పేద విద్యార్థులపాలిటి కల్పవృక్షంలాంటి హాస్టల్‌స్థాపన కర్తవైన నీకాంస్య విగ్రహాన్ని హాస్టల్ ముందర ప్రతిష్ఠిస్తాను. హృదయపూర్వకంగా అంటున్నయీమాటల్ని నీవేమీ అనుమానించక్కర్లేదు. ఇదుగో ప్రమాణం చేస్తున్నాను.'

రంగారావ్ సంతోషంతో పొంగిపోతూ దిగజారిపోతున్న శక్తిని బలవంతానా కూడగట్టుకుని లేచి కూర్చుని ఆయన అమృతహస్తాన్ని గుండెలకు పదేపదే హత్తుకుని, మృదువుగా నిమిరి, ఆనంద భాష్పాలు జలజలారాల్చాడు. ఏదో చెప్పాలనిపెదాలు కదిలించాడుకానీ ఓపికలేక క్రిందపడి పోయాడు. అంతే. . .! రంగారావ్ సంతృప్తితో ప్రాణాల్ని అనంత వాయువుల్లోకి వదిలేశాడు......

దేశం కోసం

దేశం కోసం, మా
దేశం కోసం
ఏమైనా చేస్తాం!
ఎంతైనా ఇస్తాం!''

లేవు మాలో భేదాలు;
లేనేలేవు వాదాలు!
మేమంతా ఒకటే!
మాలక్ష్యం ఒకటే! 'దే'

బెదిరించే దెవడు?
ఎదిరించే దెవడు?
నిలువలేడు వాడు!
నిల్చి గెలువలేడు! 'దే'

శత్రువుమూకపై దూకి
నెత్తురు కళ్లజూస్తాం!
నెత్తురు చిందించైనా
నీతిని నిలబెడతాం! 'దే'

కర్మాగారాలలో
ఘర్మజలం చిందిస్తాం!
ఉత్పత్తిని పెంచి మేము
సత్ఫలితం సాధిస్తాం! 'దే'

ఏ పరిస్థితులలోనూ
నీతిని విడనాడము!
జాతి క్షేమం కోసం
దేనికీ వెనుకాడము!

దేశం కోసం, మా
దేశం కోసం
ఏమైనా చేస్తాం!
ఎంతైనా యిస్తాం!''

—వరిగి రాధాకృష్ణ, బి.ఇ.,
గుంతకల్లు.

ఉమ్మడి మార్కెట్ లో బ్రిటన్ ప్రవేశం సమస్య

త్వరలోనే పశ్చిమ జర్మనీ కొత్త సంప్రదింపులు ప్రారంభించగలదట

బాన్, ఫిబ్రవరి 16:— యూరప్ ఉమ్మడి మార్కెట్లో బ్రిటన్ ప్రవేశ విషయమై పశ్చిమ జర్మనీ ప్రభుత్వం త్వరలోనే కొత్త సంప్రదింపులు ప్రారంభించగలదని ఒక ప్రభుత్వ ప్రతినిధి నేడు ఇక్కడ ప్రతినిధుల సమావేశంలో పేర్కొన్నారు.

ఉమ్మడి మార్కెట్లో బ్రిటన్ ప్రవేశాన్ని సాధించడానికి గల చెక్కు అవకాశాలు పరిశీలనలో వున్నవనీ, అయితే ఏపుజాన్నైన పథకం ఏదీ యింకా లేదన్నారు. పరస్పరం సాధించబడలేదని ఈ ప్రతినిధి అన్నారు.

ఫ్రాన్సు, జర్మనీల ఒడంబడికను ధృవపరచే సమయంలో పశ్చిమజర్మనీ పార్లమెంటు ఏదైనా కొత్త తీర్మానాన్ని ఆమోదిస్తుందేమో చూడవలసివుంది.

పూర్తి సభ్యత్వానికి ఆతర్వాత సన్నిహితంగా ఒక సిఫార్సు చేస్తూ బ్రిటన్‌కు ముందు ఆసోసియేట్ సభ్యత్వం యివ్వడం విషయం ఆలోచనలో వున్నదని పశ్చిమజర్మనీ ప్రభుత్వ వర్గాలవారు అన్నారు.

బకాయిలేకుండా పన్నుల వసూలు

రెవిన్యూ ఉద్యోగులకు మంత్రి డాక్టర్ యం. చెన్నారెడ్డి సూచన

హైదరాబాద్, ఫిబ్రవరి 15:— అభివృద్ధి పథకాల నమలుపరచడానికి వీలుగా రాష్ట్రంలో వసూలు కావలసి ఉన్న పన్నులుపూర్తిగా వసూలు చెయ్యవలసిందని ప్రణాళిక శాఖామంత్రి డాక్టర్ యం. చెన్నారెడ్డి నిన్న మెదక్‌లో జరిగిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ చెప్పారు.

స్వచ్ఛంద సేవాదళాలు, కార్మిక బ్యాంకులు గ్రామాలలో ఏర్పాటు చెయ్యవలసిందిగా మంత్రి పంచాయతీ సమితుల అధ్యక్షులను కోరారు.

సభకు జిల్లాపరిషత్ చెయిర్మన్ శ్రీ యం. భాగరెడ్డి (యం. యల్. ఏ) అధ్యక్షత వహించారు. శ్రీయుతులు ఐ. లింగయ్య (యం. యల్. ఏ) జె. రామిరెడ్డి (పరిషత్ వైస్ చెయిర్మన్) శ్రీమతి రత్నమ్మ (యం. యల్. ఏ) కూడా మాట్లాడారు.

తరువాత మంత్రి సిద్దిపేటలో గాంధీజీ చిత్రపటం ఆవిష్కరించారు. సిద్దిపేట తాలూకా ఇర్కోడు గ్రామంలో విద్యుత్ సరఫరాకు ప్రారంభోత్సవం చేశారు.

ఈ జిల్లా పర్యటనలో కలెక్టర్ శ్రీ సి. ఎస్. శాస్త్రి మంత్రివెంట వున్నారు.

పొన్నూరులో మశూచి ఇద్దరి మృతి

నిరోధకచర్యల కొరత

నిడుబ్రోలు, ఫిబ్రవరి 16:— పొన్నూరులోని 9వ వార్డులో మశూచి రెండువారాలనుంచి వుంటున్నది. ఇద్దరు శిశువులు మరణించారు.

నిరోధక కార్యక్రమాలింకా ప్రారంభం కాలేదు.

వివాహం

విజయవాడ, ఫిబ్రవరి 16:— కృష్ణాజిల్లా కవుతరం వాస్తవ్యులు శ్రీ కానూరి వెంకటపతితమ జ్యేష్ఠపుత్రిక చి. సౌ. లలిత కుమారిని, నెమ్మికూరు గ్రామకాపురస్థుడు శ్రీ సూరపనేని శ్రీరాములు గారి ద్వితీయ పుత్రుడు చి. హృషీకేశ రంగారావుకు యిచ్చి, శుక్రవారం ఉదయం 10—56 గం. లకు, విజయవాడలో గల మారుతీ నగర్‌లో తమవసతి గృహంలో అతి వైభవంగా వివాహం జరిపించారు.

ఉథాంట్ చే అజాద్ ఉపన్యాసాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16:— మిత్రరాజ్య సమితి సెక్రటరీ జనరల్ శ్రీ ఉథాంట్ 1964 ప్రారంభంలో ఆజాద్ స్మారకోపన్యాసాలివ్వడానికి సూత్ర ప్రాయంగా అంగీకరించినట్లు తెలుస్తున్నది.

ఆత్యాయిక పరిస్థితిలో యూనివర్సిటీల పాత్ర

సాంకేతిక, వైజ్ఞానిక ప్రగతి సాధించుటమేనని రామస్వామి అయ్యర్ వివరణ

జబల్పూర్, ఫిబ్రవరి 16:— చైనీస్ సంస్కృతి అన్ని సంస్కృతులకంటె గొప్పదనే మదాంధతతో చరిత్రలో పూర్వకాలంనుంచికూడా చైనా విస్తరణ కాంక్షకొద్దీ దురాక్రమణకు పాల్పడుతున్నది. ఇప్పుడిక కమ్యూనిస్టు చైనా అయిన అనంతరం ఆధిక్యత కోసమే అసూయతో ఇండియాపై పచ్చి దురాక్రమణకు ఒడిగట్టింది. ఇది తాత్కాలికమైన సరిహద్దు తగాయిదా మాత్రం కాదు. అతి నిగూఢమైన దురాశాపూరితమైన పన్నాగం అని డాక్టర్ సి. పి. రామస్వామి అయ్యర్ ఉద్ఘాటించారు.

జబల్పూర్ యూనివర్సిటీ స్నాతకోత్సవంలో ఉపన్యసిస్తూ డాక్టర్ అయ్యర్ దేశాన్ని ఆత్మరక్షణకు మాత్రమే కాక, ఆత్యాయిక పరిస్థితిలో ఉత్పన్నమయ్యే అనేక సాంకేతిక వైజ్ఞానిక అవసరాలను ఎదుర్కొనగలరీతిని ఆయత్తం చేయవలసిందని అపాత్ర విశ్వవిద్యాలయాలు వహించవలెనని సూచించారు.

బహుముఖము, సార్వజనీనము అయిన సమస్య చైనీస్ దాడిమూలంగా దేశంలో ఉత్పన్నమైనదని శ్రీ రామస్వామి అయ్యర్ అన్నారు.

చిరకాలంగా అనుసరిస్తున్న విస్తరణ విధానం మార్క్స్, లెనిన్ సిద్ధాంతాలు వంటపట్టించుకొనడంతో చైనా మరింత పట్టుదలతో తీవ్రతరం చేసిందని ఆయన వివరించారు.

ఆత్యవసర పరిస్థితివల్ల నూతన శాస్త్రరీతులు అభ్యసించి, వైజ్ఞానిక, సాంకేతిక, మానవిక శాస్త్ర పరిజ్ఞానంతో భావి భారతాన్ని తీర్చిదిద్దవలసిన ఆగత్యం ఏర్పడినదని డాక్టర్ అయ్యర్ పేర్కొన్నారు.

'అప్రధానమైన రెండవ తరహా లక్ష్యాలతో మనం తృప్తిపడరాదు. మనపై మన అధికారం సాగకుండా మలుపుదారులకు లాగే ఎట్టి చర్యలకు అలక్ష్యానికి, నిర్లిప్తతకు మనం తావు యివ్వరాదు,' అని డాక్టర్ రామస్వామి అయ్యర్ ఉద్బోధించారు.

భారతీయ సాంఘిక ధర్మం ఎలా పరిణతిచెందినదీ ప్రతి విద్యార్థి గ్రహించాలన్నారు.

ఉన్నత విద్యాభ్యాసం కోసం దేశంలో అవసరాలు శీఘ్రగతిని పెరుగుతున్న ప్రస్తుత సమయంలో బోధనా స్థాయిని పెంచవలసిన అత్యవసర స్థితిని యూనివర్సిటీలు గుర్తించవలెనని ఆయన అన్నారు.

'యూనివర్సిటీ విద్యకు అర్హుడైన ప్రతి వ్యక్తికీ ఉన్నత విద్యావకాశాలు కల్పించాలి. అట్టి అవకాశాలు కల్పించక పోవడం సాధ్యం కాదు. మంచిపని అంతకంటె కాదు. విద్యావసరాలు త్వరితగతిని పెరిగిపోతున్నాయి. స్కూళ్ళు, కళాశాలలు, యూనివర్సిటీలు పెరుగుతున్న సంగతి గమనార్హం' అని డాక్టర్ అయ్యర్ వక్కాణించారు.

మాతృభాషతోపాటె ఇంగ్లీషు, హిందీ వంటి భాషలు కూడా చిన్న తరగతులనుంచీ బోధిస్తే కళాశాలకు రాగానే ఈనాడు విద్యార్థులు ఇంగ్లీషు చదువు అర్థంగాక అయోమయంగా ఉండవలసిన అవసరం లేదని ఆయన చెప్పారు.

'జాతీయ సమైక్యీకరణకు ప్రోత్సాహమిచ్చేది సంస్కృత భాషాధ్యయనం. నిత్య నూతనము, అనూహ్యము అయిన పరిణామ ప్రపంచంలోకి ఇండియా అడుగిడుతున్న సమయంలో విజ్ఞాన సంపద తగినంత ఉండాలన్నారు.

దేశంలోని మేధా సంపదను ఆకర్షించగల దక్షులు అధ్యాపకులని వారికి ఇతోధిక జీతభత్యాలవసరమని డాక్టర్ అయ్యర్ సూచించారు.

హత్యాప్రయత్నం ఆరోపణపై తండ్రి, కొడుకు అరెస్టు

హైదరాబాద్, ఫిబ్రవరి 15:— హుస్సాని బీగంను హత్యచెయ్యడానికి ప్రయత్నించారనే ఆరోపణపై ఆమె భర్తను, కుమారుని నేడిక్కడ పోలీసువారు కస్టడీలోకి తీసుకున్నారు.

హుస్సానిబీగం వయస్సు 30 సంవత్సరాలు. ఆమె బట్టలమీద కిరసనాయిలుపోసి నిప్పంటించడానికి వారు ప్రయత్నించారట. కాని, వారి ప్రయత్నం విఫలమైంది. అనేకగాయాలతో హుస్సానిబీగం ఉస్మానియా హాస్పిటల్‌లో చేర్చబడింది.

దర్యాప్తు జరుగుతున్నది.

రాజమండ్రిలో రు 10 వేల ఆస్తి అగ్గిపాలు

రాజమండ్రి, ఫిబ్రవరి 15:— రాజమండ్రి కోరలమ్మ పేటలో మొన్న హఠాత్తుగా అగ్ని ప్రమాదం సంభవించి ఎనిమిది తాటాకు ఇండ్లు కాలిపోయాయి. వీటిలో పదిహేను కుటుంబాలవారు కాపుర మింటున్నారు. సుమారు పదివేల రూపాయల నష్టముంటుందని అంచనా.

ప్రమాదం సంభవించినంతనే ఫైర్ ఆఫీసర్ శ్రీ డి. సూర్యారావు నాయకత్వాన అగ్నిమాపక దళం వచ్చి మంటలను అదుపులోకి తెచ్చింది.







శ్రీ పార్థసారథి స్వామి సభ, ట్రిప్లికేన్.
నేడు సా. 6-30 గం. కు
కూచిపూడి, ఒడిస్సి
మరియు భరతనాట్యం
యామినీ కృష్ణమూర్తిచే
ప్రదర్శింపబడును.
టిక్కెట్లు రు 10, 5, 3, 2, 1



వెండితెర నవల వెల: 80 న.పై. వి.పి. పద్ధతి లేదు. ప్రతులకు: స్వతంత్ర పబ్లిషర్సు, విజయవాడ-3.

Printed and Published by S. V. SWAMY, B.A., on behalf of Andhra Prabha Ltd., and Printed at Andhra Prabha Press and Published at Vijayawada-3. Editor: NEELAM RAJU VENKATASESHAIAH.

Regd. No. A-4

ఉదయం THE LARGEST CIRCULATED TELUGU DAILY

VIJAYAWADA. ANDHRA PRABHA,

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA & CHITTOOR

సంపుటి: 28 సంచిక: 47 ★ విజయవాడ 18-2-1963 సోమవారం ★ 6 పేజీలు వెల: 7 నయాపైసలు

"ఆంధ్రప్రభ" చందా వివరాలు

	అధికార నియుక్తులగు ఏజెంట్లుగల ప్రదేశాలలో	పోస్టుద్వారా
	రు. న.	రు. న.
ఒక నెలకు	2.40	2.65
3 నెలలకు	7.00	7.90
6 నెలలకు	14.00	15.50
సంవత్సరానికి	28.00	31.00

పతుల ననుగమించని సతులు

గాంగ్‌టక్, ఫిబ్రవరి 16:— కాలింగ్‌పాంగ్ లోని చైనీయులను వివాహమాడిన భారతవనితలు తమ భర్తలవెంట చైనా వెళ్ళడానికి తిరస్కరించినట్లు నేడిక్కడ తెలియవచ్చింది. ఈ విషయంలో తమంతట తామునా ఒకనిర్ణయానికి రావలసిందిగా అధికారులు వీరికి తెలియజేయగా, మొత్తం 20 మంది పై విధంగా నిర్ణయించుకొన్నారు. తాము తమ భర్తలవెంట చైనా వెళ్లినట్లయితే, చైనా ప్రభుత్వం తమ్ము అనుమానించగలదని, లేదా భారతదేశానికి వ్యతిరేకంగా పని చేయవలసినదిగా నిర్బంధపెట్టగలదని భయపడు తున్నట్లు అధికారులకు తెలియజేశారు.

షెడ్యూల్డ్, వెనుకబడిన తరగతులకు ప్రభుత్వోద్యోగాల్లో 55 శాతం

మిగిలిన నియామకాలు అభ్యర్థుల అర్హతలనుబట్టి జరగగలవని రాష్ట్రప్రభుత్వం ప్రకటన

1962 జులై 27 నుంచే ఉత్తర్వు అమలులోకి రాగలదని గజెట్ లో వివరణ

హైదరాబాద్, ఫిబ్రవరి 17:—

ప్రభుత్వ ఉద్యోగాలలో 55 శాతం వెనుకబడిన తరగతులకు, షెడ్యూలు తరగతులవారికి, శేషించిన 45 శాతం యోగ్యతలను బట్టి అర్హతగల అభ్యర్థులకు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది.

ఈ విషయాన్ని గురించి ఇక్కడ తాజా గెజెట్‌లో ప్రకటించబడిన ఉత్తర్వు ఇది 1962 జులై 27 వ తేదీనుంచి అమలులోనికి రాగలదని తెలియజేసింది.

వేరు వేరు తరగతుల ఉద్యోగాలకు కేటాయింపు ఈవిధంగా ఉంటుంది:

షెడ్యూల్డు కులాలు: 14, షెడ్యూల్డు జాతులు: 3, వెనుకబడిన తరగతులు: 38, యోగ్యతలనుబట్టి అభ్యర్థులకు: 45.

ప్రతి 25 ఖాళీలకు ఉద్యోగాల అనుక్రమణికనుబట్టి, ఉద్యోగాలు ఈ క్రిందివిధంగా ఇవ్వబడతాయి. 1. వెనుకబడిన తరగతులు. 2. షెడ్యూల్డు జాతులు. 3. బహిరంగ పోటీ. 4. వెనుకబడిన తరగతులు. 5. బహిరంగపోటీ. 6. బహిరంగపోటీ. 7. వెనుకబడిన తరగతులు. 8. బహిరంగపోటీ. 9. షెడ్యూల్డు కులాలు. 10. వెనుకబడిన తరగతులు. 11. బహిరంగ పోటీ. 12. వెనుకబడిన తరగతులు. 13. బహిరంగ పోటీ. 14. వెనుకబడిన తరగతులు. 15. బహిరంగపోటీ. 16. షెడ్యూల్డు కులాలు. 17. వెనుకబడిన తరగతులు. 18. బహిరంగ పోటీ. 19. వెనుకబడిన తరగతులు. 20. బహిరంగపోటీ. 21. వెనుకబడిన తరగతులు. 22. షెడ్యూల్డు కులాలు. 23. బహిరంగపోటీ. 24. వెనుకబడిన తరగతులు. 25. బహిరంగపోటీ.

చిత్రజగత్తు!

'ఆమె హిందీతారకదూ?'
'కాదు: సన్నంగా వున్నప్పుడు హిందీవాళ్ళు బుక్ చేసుకున్నారు. లావెక్కినప్పటినుంచీ తెలుగు చిత్రాలలో డిమాండ్ పెరిగింది...'

ప్రణాళికకు విదేశాల సహాయం

మాసాంతంలో చర్చలుజరగవచ్చు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17:— ప్రణాళిక తృతీయ సంవత్సరంలో ఇండియాకు అమెరికా నుంచి యితర మిత్రదేశాలనుంచి లభించదగు సహాయం విషయమై ఈ మాసాంతంలో యిక్కడ చర్చలు జరగవచ్చు.

ప్రపంచ బ్యాంకు ఆర్థిక నిపుణుడు శ్రీ పీటర్ రైట్ 1963—64 లో ఇండియా విదేశ మారక ద్రవ్యావసరాలను గురించి నిర్దిష్టంగా తెలుసుకోవడంకోసం ఫిబ్రవరి 25 వ తేదీని వస్తున్నారు. వాషింగ్‌టన్‌లోని ఇండియా ఆర్థిక మంత్రి శ్రీ సి. ఎస్. కృష్ణమూర్తి ఈ చర్చలలో పాల్గొనడంకోసం అప్పటికే యిక్కడకు రాగలరనుకొంటున్నారు.

బాగ్దాద్‌లో తిరిగి చెదురుగా కాల్పులు

కాశింప్రభుత్వనాయకుల నిర్బంధానికి సైనిక పోలీసుదళాల చర్య

బాగ్దాద్, ఫిబ్రవరి 17:— బాగ్దాద్‌లో సైనిక, పోలీసు దళాలు కాశిమ్ ప్రభుత్వంలోని ప్రముఖ నాయకులకోసం వీధులను, ఇళ్లను నిన్న ఉదయం గాలించిన సందర్భంలో చెదురుగా మరతుపాకి కాల్పులు చెలరేగినవని తెలుస్తున్నది.

ఇప్పటికే కర్ఫ్యూ విధించబడివున్న బాగ్దాద్ నగరంలో కోపోద్రిక్తులైన ప్రజలు నగరం నుంచి పారిపోవడంకోసం ఒక గంటలో దాగివున్న కాశిం ప్రజా న్యాయస్థానం మిలిటరీ ప్రాసిక్యూటర్ కర్నల్ మజీద్ మహమ్మద్ అమీన్‌ను కాల్చి చంపివేశారు.

బాగ్దాద్‌లో పెచ్చుపెరిగిపోతున్న కమ్యూనిస్టు వ్యతిరేక దౌర్జన్యాలను గురించి చర్చించడం కోసమే సోవియెట్ రాయబార కార్యాలయంలోని దౌత్య మంత్రులు యిద్దరు నిన్న మాస్కోకు వెళ్లినట్లు కనిపిస్తున్నది.

ఇరాక్‌లో కొత్త ప్రభుత్వం అధికారానికి వచ్చిన వారంరోజులలోపుగానే జనరల్ కాశిం గుర్తులు ఏవీ లేకుండాతుడిచివేయబడుతున్నాయి. నగరంలోని కాశిం కాంస్య విగ్రహాలు అదృశ్యమైనాయి. చిత్తరువులు చించివేయబడ్డాయి. ఉపన్యాసాలలోని వాక్యాలు గోడలమీద వున్నవి తుడిచివేయబడ్డాయి.

ఈ దారుణ దమననీతిపట్ల ప్రపంచ ట్రేడ్ యూనియనుల సమాఖ్య నిన్న తీవ్రమైన ఆక్షేపణ నందజేసింది.

సోవియెట్ కమ్యూనిస్టుపార్టీ కేంద్రసంఘం కూడా ఇరాక్‌తో కొనసాగుతున్న ప్రతీకార చర్యలను నిరసించిందని టాస్ వార్తాసంస్థ ప్రకటించింది.

యెమెన్‌లోని బ్రిటిష్ దౌత్యకార్యాలయం మూసివేత

ఏడెన్, ఫిబ్రవరి 17:— యెమెన్‌లోని బ్రిటిష్ దౌత్య మంత్రి కార్యాలయం ఎమెన్ ప్రభుత్వం ఉత్తరువులపై మూసివేయబడింది. అక్కడి బ్రిటిష్ ఉద్యోగు లిరువురు యిక్కడకు తిరిగి వచ్చారు.

రిపబ్లికన్ ప్రభుత్వాన్ని గుర్తించడానికి బ్రిటన్ నిరాకరించినందుకే యెమెన్ ప్రభుత్వం ఈ ప్రతీకార చర్య తీసుకొంది.

శ్రీ సన్యాల్‌కు సొలిసిటర్ జనరల్ పదవి

(ఆంధ్రప్రభ విలేఖరి)

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17:— శ్రీ సి. కె. దఫ్తరీ స్థానంలో ప్రస్తుతం అడిషనల్ సొలిసిటర్ జనరల్‌గా పనిచేస్తున్న శ్రీ బి. సన్యాల్‌ను సొలిసిటర్ జనరల్‌గా నియమించడానికి భారత ప్రభుత్వం నిర్ణయించింది. శ్రీ దఫ్తరీని అటార్నీ జనరల్‌గా నియమించడానికి ప్రభుత్వం నిర్ణయించిన విషయం తెలిసినదే.

బొంబాయి న్యాయవాదులలో పేరుపొందిన శ్రీ యస్. బి. గుప్తాకు అడిషనల్ సొలిసిటర్ జనరల్ పదవిని యివ్వాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నది.

విజయవాడలో ఆదివారంనాడు ఆంధ్ర చేనేత పారిశ్రామికుల సహకారసంఘంవారు ఏర్పాటుచేసిన చేనేత వస్త్ర ప్రదర్శనానికి ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య ప్రారంభోత్సవం చేశారు

పార్లమెంటుకు, రాష్ట్ర శాసన సభలకు ఉపఎన్నికలు

అత్యయిక పరిస్థితిలో కూడా జరపడానికే భారత ప్రభుత్వం నిర్ణయం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17:—

దేశంలో అత్యవసర పరిస్థితి ఏర్పడినప్పటికీ కూడా, ఇంతవరకు నిలిపి ఉంచబడిన పార్లమెంటు, రాష్ట్ర శాసనసభల ఉపఎన్నికలు జరిపించాలని భారత ప్రభుత్వం నిర్ణయించింది.

అత్యవసరపరిస్థితిలో అనుకూలమైన మార్పు వచ్చినందున ఉపఎన్నికలను నిర్వహించకుండా నిలిపివేయడంతగదని ప్రభుత్వం భావిస్తున్నది. ప్రస్తుతం ఆరు పార్లమెంటుస్థానాలకు, 28 రాష్ట్ర శాసనసభల స్థానాలకు ఉపఎన్నికలను జరపవలసివుంది.

ఏప్రిల్‌నెల తరువాత వేసవికాలంలో ఉపఎన్నికలను జరపడం కష్టమని, ఆ తరువాత నాలుగైదునెలలవరకు ఎన్నికలను ఆపివేయడం మంచిదికాదని ఎన్నికల కమిషన్ నేడు ఒక ప్రకటనలో పేర్కొన్నది.

మార్చినెలలోనే ఎన్నికలను జరపవలసిన తేదీలను నిర్ణయిస్తూ ఎన్నికల కమిషన్ ఒకప్రకటన చేయగలదు. ఏప్రిల్‌నెల మధ్యభాగంలో ఈ ఉపఎన్నికలను నిర్వహిస్తారు.

నాలుగవ నూనెశుద్ధికర్మాగారంసమస్య

దక్షిణ భారతంలో, ప్రభుత్వ రంగంలో నాలుగవ నూనె శుద్ధి కర్మాగారాన్ని నిర్మించే విషయమై 'ఫిలిప్సు ఇంటర్నేషనల్' సంస్థతో సంప్రతింపులు ప్రారంభించాలని కూడా కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది.

నూనె శుద్ధి కర్మాగారం నిర్మాణానికి పైన పేర్కొన్న అమెరికన్ సంస్థ ప్రతిపాదించిన షరతులు చాల అనుకూలాంగా ఉన్నట్లు అధికార సంఘము, ప్లానింగ్ కమిషన్ తెలియజేయడం వలన, వాటి ప్రాతిపదికగా ప్రభుత్వం ఈ నిర్ణయం గైకొన్నది.

కలకత్తాచర్చల తరవాత ఇండో-పాక్ మంత్రుల సమావేశం

జరిగే అవకాశం కలదని శ్రీ భుట్టో వివరణ

రావల్పిండి, ఫిబ్రవరి 17:— కలకత్తా చర్చల తరువాత ఇండియా పాకిస్తాన్ మంత్రుల సమావేశం తిరిగి జరిగే అవకాశంలేదని తాను చెప్పజాలనని పాకిస్తాన్ విదేశవ్యవహారాలమంత్రి శ్రీ భుట్టో నేడు యిక్కడ అన్నారు.

కలకత్తా సమావేశం యింకా జరగలేదని, అందుచేత కలకత్తా చర్చలతో రెండుదేశాలమధ్య సంప్రతింపులు పూర్తికాగలవని తాను చెప్పలేనని అన్నారు.

బెల్‌గ్రేడ్‌కు శ్రీ ఆర్. కె. నెహ్రూ రాక

టిటోకు నెహ్రూవద్దనుంచి లేఖను గొనివచ్చినట్టు వెల్లడి

బెల్‌గ్రేడ్, ఫిబ్రవరి 17:— భారత విదేశాంగ వ్యవహారాలశాఖ సెక్రటరీ జనరల్ శ్రీ ఆర్. కె. నెహ్రూ విమానంలో నేడిక్కడకు వచ్చారు. యుగోస్లేవియా ప్రెసిడెంట్ మార్షల్ టిటోకు ప్రధాని నెహ్రూ వ్రాసిన ఒకలేఖను ఆయన తన వెంటగొనివచ్చారు.

శ్రీ నెహ్రూ సందేశంలో గల అంశాలను బహిర్గతంచేయడానికి ఆయన నిరాకరించారు.

యుగోస్లావ్ అధికారులతో శ్రీ ఆర్. కె. నెహ్రూ తక్కిన విషయాలతోపాటు భారత—చైనా సరిహద్దు వివాదాన్ని గురించి కూడా చర్చించగలరని పరిశీలకులు విశ్వసిస్తున్నారు.

నెహ్రూకు గోపాలన్, భూపేశ్‌గుప్తల విజ్ఞప్తి

నిర్బంధంలోవున్న కమ్యూనిస్టు పార్లమెంటుసభ్యుల విడుదలకై

ఢిల్లీ, ఫిబ్రవరి 17:— లోక్‌సభలోని కమ్యూనిస్టు వర్గం నాయకుడు శ్రీ ఏ. కె. గోపాలన్, రాజ్య సభలోని కమ్యూనిస్టువర్గం నాయకుడు శ్రీ భూపేశ్‌గుప్త నేడు ప్రధాని నెహ్రూకు సంయుక్తంగా ఒక లేఖ వ్రాస్తూ, దేశ రక్షణ నిబంధనల క్రింద ప్రస్తుతం నిర్బంధంలో వుంచబడిన పార్లమెంటులోని కమ్యూనిస్టు సభ్యులను విడుదల చేయించాలని విజ్ఞప్తి చేశారు.

కమ్యూనిస్టుపార్టీకిచెందిన పదిమంది పార్లమెంటు సభ్యులు ప్రస్తుతం నిర్బంధంలోవున్నారని, పార్లమెంటు సమావేశానికి హాజరు కావడానికివీలుగావారినివిడుదల చేయించాలని శ్రీ గోపాలన్, శ్రీ భూపేశ్‌గుప్త తమలేఖలో వివరించారు.

1965 తర్వాతకూడా ఇంగ్లీషుకు అధికార భాషగా ప్రతిపత్తి

పార్లమెంటు బడ్జెట్ సమావేశంలోనే బిల్లును ప్రవేశపెట్టనున్నట్టు శ్రీ నెహ్రూ ప్రకటన

(ఆంధ్రప్రభ విలేఖరి) న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17:—

1965 తరువాత హిందీతోపాటు ఇంగ్లీషును కూడా అధికారభాషగా కొనసాగించడానికి అనుమతించే బిలును పార్లమెంటు బడ్జెట్ సమావేశంలో ప్రవేశపెటదలచినట్టు ప్రధాని నెహ్రూ నేడు కాంగ్రెస్ పార్లమెంటుపార్టీ సమావేశంలో విస్పష్టంగా ప్రకటించారు. ఫైనాన్సు బిల్లును ఆమోదించిన తరువాత ఏప్రిల్ మూడవ వారంలో ఈ బిలును పార్లమెంటులో ప్రభుత్వం ప్రతిపాదిస్తుంది.

ప్రధాని నెహ్రూ ఈ హామీ యివ్వడంతో ఇంగ్లీషు అధికారభాషాప్రతిపత్తిపై యింతవరకు వున్న అనుమానాలువైదొలగినట్లేనని చెప్పవచ్చు.

రేపు ప్రారంభమయ్యే పార్లమెంటు సమావేశంలో ఎదుర్కొనవలసివచ్చే సమస్యలు గురించి కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీసమావేశంలో శ్రీ నెహ్రూ వివరించారు.

ఇంగ్లీషును అధికారభాషగా కొనసాగించే బిల్లును ఉపసంహరించుకొన్నమాట నిజం కాదని, కీర్తిశేషులయిన హోంమంత్రి శ్రీ గోవింద వల్లభపంత్ దక్షిణాది రాష్ట్రాలకు యిచ్చినహామీ తు. చ. తప్పక పాటించగలమని శ్రీ నెహ్రూ స్పష్టంచేశారు. ఇంగ్లీషుకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీలో కొందరు సభ్యులు సాగిస్తున్న ప్రచారంతో శ్రీ నెహ్రూ ఏకీభవించలేదు. పార్టీలో కొందరు ఇంగ్లీషుకు వ్యతిరేకంగా ప్రచారం కొనసాగిస్తూ వున్నప్పటికీ వారి అభిప్రాయాలే అధికార వైఖరిని ప్రతిబింబించడం లేదని అన్నారు.

అధికారభాషా సమస్యపై ప్రభుత్వ నిర్ణయానికి సంబంధించిన గతచరిత్రను యావత్తూ ప్రధాని నేటి సమావేశంలో వివరించారు. అధికార భాషాసమస్యపై వివాదం చెలరేగడం ఎంతో విచారకరమైన విషయమని అన్నారు. సంకుచిత విధానాన్ని అనుసరించడం హిందీ భాషాభివృద్ధికే నష్టం కలిగించగలదని, పేర్కొంటూ, దక్షిణాది రాష్ట్రాలలో హిందీభాషావ్యాప్తి కృషిలో అభివృద్ధి సాధించినందుకు ప్రధాని ప్రశంసించారు.

కొలంబో సూచనలకుచైనా వ్యతిరేకత

చైనా ఇండియా సరిహద్దు వివాదాన్ని ప్రస్తావించి, కొలంబో ప్రతిపాదనలను పెకింగ్ తిరస్కరించినట్లే భావించ వచ్చునని శ్రీ నెహ్రూ ప్రకటించారు. చైనానుండి సింహళ ప్రతినిధులకు వచ్చిన సమాధానంలో ఈవైఖరి స్పష్టమౌతున్నదని, ఇకమీదట కొలంబోరాజ్యాలు ఎట్టి చర్యలు తీసికొనగలవో చెప్పడం కష్టమని శ్రీ నెహ్రూ వివరించారు.

పెకింగ్ వైఖరి ఏవిధంగా వున్నప్పటికీ ఇండియా తన రక్షణసన్నాహాలను కొనసాగించవలసివుంటుందని, స్వాతంత్ర్య రక్షణకు ఎట్టి మూల్యాన్ని చెల్లించవలసి వచ్చినప్పటికీ ప్రజలు వెనుకాడరాదని శ్రీ నెహ్రూ హెచ్చరికచేశారు.

అంతర్జాతీయ వ్యవహారాలపై చైనా రష్యాల మధ్య ఏర్పడిన విభేదాలను ప్రస్తావించి, పిదాంత వివాదాల ముసుగుక్రింద పెకింగ్ తన స్వప్రయోజనాలను సాధించుకోడానికి ప్రయత్నిస్తున్నదని ప్రధాని వివరించారు.

ఇరాక్‌లో ఇటీవల జరిగిన తిరుగుబాటును ప్రస్తావించి అనేక ఆసియాదేశాలలోకంటె ఇండియాలో సుస్థిరమైన ప్రభుత్వవ్యవస్థ కలదని పేర్కొన్నారు. ఇండియా చుట్టూవున్నదేశాలలో ఎట్టిశక్తులు తమప్రాబల్యానికి కృషిచేస్తున్నదీ గుర్తించి, భారతదేశంలో ప్రజలు అప్రమత్తులై వ్యవహరించాలని విజ్ఞప్తిచేశారు.

దేశంలో నెమ్మదిగా అభివృద్ధి జరుగుతున్నప్పటికీ, క్రమపద్ధతిలో అభివృద్ధి కొనసాగుతున్నదని ప్రధాని పేర్కొన్నారు. ఈ సందర్భంలో పార్లమెంటులో కొన్ని ప్రతిపక్షపార్టీల ప్రవర్తనను ప్రధాని నెహ్రూ ప్రస్తావించారు. ప్రతిపక్షపార్టీల విధ్వంసక విధానాలవల్ల దేశంలో పార్లమెంటరీ వ్యవస్థ అభివృద్ధికుంటుపడగలదని హెచ్చరిక చేశారు.

హోంశాఖామంత్రి శ్రీ దాతార్, పార్లమెంటు సభ్యుడు శ్రీ మూల్‌చంద్‌దూబే మృతికి సంతాపాన్ని ప్రకటిస్తూ, కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ తీర్మానించింది.

"అత్యయిక పరిస్థితిని రద్దుచేసే ప్రసక్తేలేదు"

పత్రికారచయితల సదస్సులో నెహ్రూ ప్రకటన

పత్రికానిర్వాహకులు బాధ్యతలను గుర్తించాలని సలహా

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17:—

'అత్యవసర పరిస్థితి' ప్రకటనను రద్దుచేయడం అతి ప్రమాదకరమైన పరిసితిని మనం కావాలని కొనితెచ్చుకోడమే కాగలదని దానిని రద్దుచేసే ప్రసక్తి లేనేలేదని ప్రధాని శ్రీ నెహ్రూ నేడు స్పష్టీకరించారు.

'ప్రస్తుతపరిస్థితి ఖచ్చితంగాలేదు ఏక్షణంలో ఏమి జరిగినా జరుగవచ్చు. కేవలం సరిహద్దులవద్దనే పోరాటం జరుగకపోవచ్చు. అంతమాత్రాన శాంతి నెలకొన్నట్లు మనం భావించరాదు' అని శ్రీ నెహ్రూ వక్కాణించారు.

భారత పత్రికా రచయితల విద్వద్గోష్ఠి చివరి రోజు సమావేశంలో ప్రసంగిస్తూ ప్రధాన మంత్రి అత్యవసర పరిస్థితి రద్దు చేయడంవల్ల ఇండియాలోను, బయట మన శత్రువులుమనం నిద్రావసులమైనట్లు, ఏమరుపాటు పాల్పైనట్లు గ్రహించగలరని, ప్రమాద శంకలేక మనం ప్రమత్తులమైనట్లు భావించగలరని శ్రీ నెహ్రూ హెచ్చరించారు.

పత్రికలకుసంబంధించినంతవరకుభారతీయ రక్షణ చట్టం నిబంధనలు సడలించవలెనని చేసిన సూచనను శ్రీ నెహ్రూ తిరస్కరించారు.

అత్యవసర పరిస్థితి కొనసాగించరాదనేపెద్దలే మన చుట్టూ పరివేష్టించి ఉన్న ప్రమాదాన్ని ప్రజాప్రతినిధులు విస్మరించారని ఏమరుస్తూ ఉంటారనిఆయన వెల్లడించారు.

సామాన్య ప్రజలందరికీ వర్తించే నిబంధనలు పత్రికం వారికి వర్తించకుండాచూడాలనేసూచన ఆయనకు విడ్డూరంగా ఉన్నదంటూ అసామాన్యమైన గొప్పజాతి వారులుగా భావించి గాని, ఎడిటర్‌కో, యజమానికో వచ్చేదనిగాన్ని అందరికీ వర్తించే నిబంధనలు తమ విషయంలో సడలించాలనడం అనుచితమని శ్రీ నెహ్రూ విమర్శించారు.

ఒకేవ్యక్తి యాజమాన్యం క్రింద అనేకపత్రికలు నడపడం, పత్రికల యజమానుల గుత్త ఆధిపత్యం నానాటికి విస్తృతం కావడం శ్రీ నెహ్రూ నిరసించారు.

ఇట్టి గుత్త ఆధిపత్యం, అనేక పత్రికలు నడపడం వంటి పద్ధతుల వల్ల పత్రికా స్వాతంత్ర్యం

(మిగతా 3 వ పేజీలో)

మహారాష్ట్ర ముఖ్యమంత్రికి వెండితో తులాభారం

బొంబాయి, ఫిబ్రవరి 17:— మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎమ్. ఎస్. కన్నంవారును ఉత్తరబొంబాయి. శివారు జుహూకు చెందిన జాలర్లు వెండితో తులాభారం జరిపి ఆ వెండిని (70 కిలోగ్రాములు 173 గ్రాములు) జాతీయరక్షణనిధికి విరాళంగా సమర్పించారు.

ఈ ఉత్సవానికి బొంబాయి మాజీమేయరు శ్రీ వి. బి. వార్లికర్ అధ్యక్షత వహించారు.

చేనేత పరిశ్రమకు ఇతోధిక ప్రోత్సాహం

విజయవాడలో ప్రదర్శనానికి ప్రారంభోత్సవం జరుపుతూ శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య విజ్ఞప్తి

విజయవాడ, ఫిబ్రవరి 17:—

ఆంధ్రప్రదేశ్ చేనేత పారిశ్రామికుల సహకారసంఘం ఆధ్వర్యం క్రింద జింఖానాగ్రౌండ్స్‌లో ఏర్పాటుచెయ్యబడిన చేనేత వస్త్ర ప్రదర్శనానికి ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య నేటిసాయంత్రం ప్రారంభోత్సవం జరిపారు.

చేనేత పరిశ్రమ దేశం నలుమూలాలా లక్షలాది ప్రజలకు జీవనోపాధి కల్పిస్తున్నదని ప్రజలు, ప్రభుత్వంకూడా దాన్ని అన్నివిధాలా ప్రోత్సహించాలని ఆయన అన్నారు.

రాష్ట్రంలో చేనేత పరిశ్రమ అభివృద్ధికి ఆంధ్ర చేనేత పారిశ్రామికుల సహకారం గావించిన కృషిని ఆయన బహుధా ప్రస్తుతించారు.

చీరాలలో సహకార నూలుమిల్లును నెలకొల్పినందుకు హర్షంవెల్లడిస్తూ నూలు ధరలు పెరిగిపోకుండా అరికట్టడానికి, పారిశ్రామికులకు చౌకరేట్లపై నూలును సరఫరా చెయ్యడానికి దీనివల్ల ఎంతైనా అవకాశంఏర్పడగలదని ఆయన అన్నారు.

చేనేత పరిశ్రమ విశిష్టతను గురించి ఉగ్గడిస్తూ పరాయిరాజుల కాలంలో దాన్ని అలక్ష్యం చేయడం జరిగినప్పటికీ, అది గృహపరిశ్రమ కనుక ఎట్టి అనంతరాలనైనా దాటి ప్రజలమధ్య నిలబడగలిగిందని శ్రీ బ్రహ్మయ్య అన్నారు.

చేనేత పరిశ్రమకు, ప్రభుత్వానికిమధ్యసంపూర్ణమైనసహకారం నెలకొనాలని ఒక్కొక్క చేనేత మగ్గానికి ప్రభుత్వం ఇస్తున్న ఆర్థికసహాయం 100 రూపాయలుగాక, 500 రూపాయలవరకు పెరగాలని ఆయన అన్నారు.

ప్రదర్శన నిర్వాహకులు శ్రీ బ్రహ్మయ్యకు ఖాదీ అంగవస్త్రం బహూకరించారు. ప్రదర్శనంలోని ప్రతిశాలకు ఆయనను తోడ్కొనివెళ్ళి అక్కడి విశేషాలను ఆయనకు చూపించారు.

శ్రీ డి.రమాకాంతరావు (ఎం.ఎల్.సి.) ప్రారంభోత్సవానికి అధ్యక్షత వహించారు.

సొసైటీ అధ్యక్షుడు శ్రీ ఆర్. జగన్నాథరావు అతిథులకు స్వాగతం చెపుతూ అత్యయికపరిస్థితి కారణంగా రాష్ట్రప్రభుత్వం ఈ యేడాది ఈ ప్రదర్శన నిర్వహణకు ఎట్టి ఆర్థికసహాయం అందచేయలేదని, గడచిన కొద్ది నెలల్లో చేనేత వస్త్రాల అమ్మకం విపరీతంగా పడిపోయి దాదాపు ఒకటిన్నరకోట్ల రూపాయల విలువగల సరుకు నిల్వ ఉండిపోయినందువల్ల, అమ్మకాలను ప్రోత్సహించడానికిగాను సొసైటీ తన స్వంతఖర్చుల మీదనే ఈ ప్రదర్శనాన్ని ఏర్పాటుచేస్తున్నదని అన్నారు.

చీరాల సహకార నూలుమిల్లు అధ్యక్షుడు శ్రీ ప్రగడకోటయ్య ప్రసంగిస్తూ చేనేత పరిశ్రమకు ప్రభుత్వం సహాయపడగలస్థితిలో లేదన్నమాట సహేతుకమైనదికాదని, బడ్జెట్‌లోఅధమం కోటి రూపాయలు చేనేత పరిశ్రమకు కేటాయించాలని అన్నారు.

శ్రీ ఆర్ జగన్నాథరావు వందన సమర్పణం గావించారు.

శ్రీ కె. రఘురామయ్య బృందంచే శ్రీకృష్ణతులాభారం నాటకం ప్రదర్శించబడినది.

రాష్ట్రపతి డాక్టర్ ఎస్. రాధాకృష్ణన్, నేపాల్ జాతీయదినోత్సవం సందర్భంగా నేపాల్ రాజుకు శుభాకాంక్షలతోకూడిన అభినందన సందేశం పంపించారు.

1963-64లో రాష్ట్రాల వ్యవసాయ పథకాలు

తుదినిర్ణయానికై చర్చల నిమిత్తం త్వరలోనే రాష్ట్రాలకు కేంద్రం అధికారుల రాక

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17:—

వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు 1963—64 లో అమలుజరపవలసిన వ్యవసాయ పథకాలు గురించి తుది నిర్ణయం చేయడానికి కేంద్ర ఆహార వ్యవసాయశాఖ, సమాజాభివృద్ధి, సహకారశాఖలు, ప్లానింగ్ కమిషన్‌కు చెందిన సీనియర్ అధికారులతోకూడిన అయిదు ప్రతినిధి వర్గాలు ఆయా రాష్ట్రాలను త్వరలోనే దర్శించగలవని తెలుస్తున్నది.

జిల్లాస్థాయిలోనూ బ్లాకులు, గ్రామాల స్థాయిలోను అమలుజరిపే వ్యవసాయపథకాలు గురించి ఈ ప్రతినిధులు పరిశీలిస్తారు. ప్రాథమిక పరిశీలన అనంతరం రాష్ట్రప్రభుత్వాలతో ఈ ప్రతినిధివర్గాలు జరిపే చర్చలకు ప్లానింగ్ కమిషన్ సభ్యులు, ఆయాశాఖలకు చెందిన కేంద్ర మంత్రులు హాజరవుతారు.

కేంద్ర శాఖలకు చెందిన ఈ ప్రతినిధులు ఏప్రిల్ నాటికి రాష్ట్రంలో తమ పరిశీలన కార్యక్రమాన్ని పూర్తిచేసే అవకాశం వుంది.

వ్యవసాయ సమస్యలపై ప్లానింగ్ కమిషన్ ఉపసంఘం ఇటీవల జరిపిన సమావేశంలో తీసికొన్న నిర్ణయాలను వెంటనే అమలుజరపడానికి చర్యలు తీసికొంటున్నారు. ఈ ఉపసంఘ అధ్యక్షుడు శ్రీమన్నారాయణ్ మాట్లాడుతూ గ్రామాలు, బ్లాకులస్థాయిలో అత్యవసర ప్రాతిపదికపై కొన్నిప్రత్యేక సమస్యల పరిశీలనకై ప్రయోగాత్మక పథకాలను అమలుజరపాలని కేంద్ర ఆహార వ్యవసాయశాఖ ఒకసమగ్ర కార్యక్రమాన్ని

(మిగతా 3 వ పేజీలో)

చదవాలి - సుఖపడాలి!

దాంపత్య జీవితంలో బలహీనులయి, నానాపాట్లు పడేవారి నుద్ధరించుటకు ప్రముఖ డాక్టర్లు కనుగొన్న మంచి సులభ దారులు, "జీవిత రహస్యాలు" పుస్తకంలో ఉన్నాయి. ఇంకా అందులో ఒక వంతు ధాతువుకు 80 వంతుల రక్తం సన్నమవుతుందనేది అబద్ధమని ఎలా నిరూపించారు, బీజాల వదులువల్ల ఫలితాలు, వాటితో పుట్టలవల్ల, బుడ్డ, వరిబీజాలు, సుఖవ్యాధులు, స్వప్నస్ఖలనాలు రాకుండా, తీసుకోవలసిన జాగ్రత్తలు, దాంపత్య జీవితాన్ని ఆనందమయం చేసుకోవడానికి, శీఘ్ర స్ఖలనాన్ని ఆపటానికి, యింకా వివాహ జీవితంలో వెంటనే తెలుసుకోవలసిన అనేక సంగతులు "జీవిత రహస్యాలు" అనే ఈ తెలుగు పుస్తకంలో ఉన్నాయి. వెల రూ 3—50. పోస్టు ఖర్చు ఉచితం. ఇవి క్రింది చోట దొరకును: దేశసేవ ప్రచురణలు, అశోక నగరు, ఏలూరు ఆంధ్రకు ప్రాన్తే వి. పి. పోస్టు ద్వారా మాకూ పంపబడును.

కనిపించుటలేదు

పి. సతీష్ కుమార్, వయస్సు 12 సంవత్సరములు. చామనచాయ, సుమారు 4 అ. 3 అం. ఎత్తు. 3 వ ఫారం చదువుచున్నాడు. 6-2-63న స్కూలుకువెళ్లిఅటునుండివెళ్లిపోయినాడు.ఆచూకి తెలిపినవారు తగురీతి బహూకరించబడుదురు.

బుజ్జీ నీవు వెంటనే యింటికి తిరిగిరా.విశాఖపట్నంలో వేచియుకొంటున్నాను గాని. భయపడవద్దు.

Dr. P. RAMACHANDRA RAO, M.D.
ప్రొఫెసర్ ఆఫ్ పెథాలజి,
ఆంధ్ర మెడికల్ కాలేజి, విశాఖపట్నము.



అప్పు తీసుకొనండి

రు 250 నుంచి రు 10,000 వరకు స్వంత పూచీమీద, పెండ్లికి, వ్యాపారానికి, యింటికి, కారుకు, స్కూటరు వగైరాలకు స్వంత పూచీల మీద అప్పు తీసుకొని సులభమైన నెలసరి వాయిదాలలో తీర్చండి. ఉచిత ప్రాస్పెక్టసుకు యింగ్లీషులో గాని హిందీలోగాని వ్రాయండి.

KUBER FINANCE (P) LTD.,
(K-42), Amritsar-5.

టెండరు నోటీసు

అనంతపురంజిల్లా హిందూపురంలోని ప్రభుత్వ కోళ్ళఫారమునకు 1963—64 సంవత్సరము నకుగాను కోళ్ళదాణాలు సప్లయిచేయుటకు సీలు వేసిన టెండర్లు యీ దిగువ సంతకము దారుచే 4—3—1963 వ తేది సాయంత్రము 3 గంటల వరకుకోరబడుచున్నవి. పదార్థముల వివరములు పై తెలిపిన తేదీలోగా ఆఫీసు పని చేయుదినములలో ఒక్కొక్క సెట్టు ఒకటికి రూ 5—10 (ఐదురూపాయల పదినయా పైసలు) వసూలుగాని, మనియార్డరు ద్వారా గాని చెల్లించి, జిల్లా వెటరినరి ఆఫీసరుగారి కార్యాలయము నుండి పొందవచ్చును. ఒకరు కొన్న ఫారములు మరియొకరికి చెల్లవు.

(సం) సయ్యద్ కాసిమ్,
జిల్లా వెటరినరి ఆఫీసరు, అనంతపురం.

టెండరు నోటీసు

1963—64 సంవత్సరము నందు కడప జిల్లా ప్రభుత్వ కోళ్ళ ఫారమునకు కావలసిన ఆహార పదార్థములు సప్లయి చేయుటకు గాను సీలువేసిన టెండర్లు, కడపజిల్లా పశువైద్య శాఖాధికారి ఆఫీసునందు 7—3—1963 సాయంత్రము 3—00 గంటలవరకుఅందజేయవలెను.

టెండరు షరతులు, ఆహార పదార్థముల వివరములుటెండరు ఫారములు విడివిడువనైన ఆఫీసు వేళలయందు సెట్టు ఒకటికి రూ. 5—10 చొప్పున డబ్బు చెల్లించి పై ఆఫీసు నుండి పొందవచ్చును. టెండరు ఫారములు ఒకరినుండి మరొకరికి మార్చుట చెల్లనేరదు. టెండరు యిచ్చువారు లైసెన్సుపొందిన కంట్రాక్టర్లుగాను, ఇన్‌కంటాక్సు క్లియరెన్స్ సర్టిఫికేటు పొంది సదరు ఆహార పదార్థములను సరఫరా చేయుటకు అర్హతలు గలిగి యుండవలెను.

జిల్లా పశువైద్య శాఖాధికారి,
కడప.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, సమీకృత పాల ప్రాజెక్టు

సమీకృత పాల ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయం, రెడ్‌హిల్స్, హైదరాబాద్—4.

సవరించబడిన టెండరు ప్రకటన

లాలా పేటలో సమీకృత పాల ప్రాజెక్టు కోసరం రూ. 10.13 లక్షల ఖర్చుతో "పాల క్షేత్రం ప్రధాన భవనాలనిర్మాణానికి" టెండర్లను స్వీకరించే ఆఖరుతేదీ 1963 ఏప్రిల్ 15 వ తేదీ మధ్యాహ్నం 3—00 గంటలకు పొడిగించడం జరిగింది. 1963 ఏప్రిల్ 3 వ తేదీనుంచి 1963 ఏప్రిల్ 10 వ తేదీవరకు దరఖాస్తుపై టెండరు పత్రాలను విక్రయించడం జరుగుతుంది.

లోగడ ప్రకటించిన షరతులలో యెట్టి మార్పులు లేవు.

డిపాజిట్టు బయానా మొత్తం 25,325.00

టెండరు పత్రాల విలువ: 25—50

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్,
సమీకృత పాల ప్రాజెక్టు, హైదరాబాద్.

దేశంలో ఇతోధికంగా సిమెంటు ఫ్యాక్టరీల నిర్మాణం

అవసరమని మంత్రి

శ్రీ సుబ్రహ్మణ్యం ఉద్ఘాటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17:— దేశంలో సిమెంటు ఉత్పత్తిని అధికం చేసేటందుకు సిమెంటు ఫ్యాక్టరీలు సత్వరం నిర్మించబడాలని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం తెలియజేశారు.

సిమెంటు ఉత్పత్తిదారుల సమావేశానికి శ్రీ సి. సుబ్రహ్మణ్యం అధ్యక్షత వహించారు. రక్షణ అవసరాల దృష్ట్యా పౌర వినియోగానికి సిమెంటు కొరతగా ఉన్నదని ఆయన తమ ప్రసంగంలో తెలియజేశారు. ఇప్పుడు దేశంలో ఉన్న సిమెంటు ఫ్యాక్టరీలు, అధికోత్పత్తిని సాధించడమేకాక, కొత్త ఫ్యాక్టరీలుకూడా సత్వరం ఉత్పత్తిని ప్రారంభించడం అవసరమని వివరించారు. కొత్త సిమెంటు ఫ్యాక్టరీలకై ఇదివరకే లైసెన్సులు పొంది, సత్వరం ఫ్యాక్టరీలను నెలకొల్పని పారిశ్రామికవేత్తల లైసెన్సులను రద్దుచేయడానికి ప్రభుత్వం సంకోచించబోదని కూడా మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం హెచ్చరించారు.

అమెరికాకు భారతీయ వస్త్రాలు

ఎగుమతులు పరిమితం కావచ్చు

న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 16:— వచ్చే సంవత్సరం అమెరికాకు తన నూలు వస్త్రాల ఎగుమతిని ఇండియా 2,20,00,000 నుంచి 2,30,00,000 గజాలకు పరిమితం చేసుకోవలసి వుంటుంది.

భారత ప్రభుత్వం ఎంత ప్రయత్నించి నప్పటికీ అమెరికన్ అధికారులు తమ దేశంలో మార్కెట్ తారుమారు కాగలదనే కారణాన 1963—64లో భారతీయవస్త్రాలఎగుమతిపై పరిమితిని విధించడానికే నిశ్చయించుకొన్నట్లు గోచరిస్తున్నది.

అంతర్జాతీయ వాణిజ్యశాఖ ప్రత్యేక కార్యదర్శి శ్రీ డి. ఎస్. జోషి యిటీవల వాషింగ్టన్ దర్శించి నపుడు అమెరికన్ విదేశాంగ శాఖాధికారులతో సంభాషించారుకాని ఆ సంభాషణ అంతగా ఫలించినట్లు కనిపించదు. అయితే అమెరికాయే ఒక నిర్ణయం చెయ్యవలసి వుంది.

కాశ్మీర్‌పై ఇండో-పాక్ మంత్రుల సమావేశం

మార్చి 12న ప్రారంభంకాగలదట

ఢిల్లీ, ఫిబ్రవరి 16:— కాశ్మీర్ మున్నగునమస్యలపై ఇండియా పాకిస్తాన్‌లమధ్య మంత్రుల స్థాయిలో నాలుగవ సమావేశం కలకత్తాలోఅదిలో ప్రకటితమైనట్టు మార్చి 9వ తేదీనికాక మార్చి 12 వ తేదీని ప్రారంభం కాగలదని నేడు ఇక్కడ తెలుస్తున్నది. ఈసమావేశం నాలుగురోజులపాటు జరుగుతుంది.

మలయేసియా వివాదంలో ఉథాంట్ జోక్యానికి అవకాశం

కలదని శ్రీ సి. వి. నరసింహన్ ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16:— మలయేసియా సమస్యపై ఇండొనేసియా, మలయాలమధ్య ఉద్రిక్త పరిస్థితిని తగ్గించడానికి మిత్రరాజ్య సమితి ప్రధానకార్యదర్శి ఉథాంట్ స్వయంగా జోక్యం కలిగించుకొనే అవకాశం కలదని సమితి కార్యవర్గం అధ్యక్షుడు శ్రీ సి. వి. నరసింహన్ నేడిక్కడ ప్రకటించారు. ఇటీవలనేఇండొనేసియా, మలయా, సింగపూర్ ప్రభుత్వాల ప్రతినిధులతో శ్రీ సి. వి. నరసింహన్ సంప్రతింపులు జరిపి ఇక్కడకు వచ్చారు.

మలయేసియా సమస్యపై ఆగ్నేయాసియాలో ఉద్రిక్త పరిస్థితిని తగ్గించే అవకాశం కలదా అని ఒకవిలేఖరి ప్రశ్నించగా,సమితికార్యదర్శి స్వయంగా జోక్యం కలిగించుకోవచ్చునని శ్రీ నరసింహన్ అన్నారు.

200 ఇళ్లు అగ్గిపాలు

ఏలూరులో 3000 మందికి నిరాశ్రయం

ఏలూరు, ఫిబ్రవరి 16:— ఇక్కడ కొత్తపేటలో వుంటున్న లేబరు కాలనీలో నిన్న సాయంత్రం 200 యిళ్లు అగ్గిపాలైనాయి. 3,000 నిరాశ్రయులైనారు.

సమీపంలో పుష్కలంగా నీరు లేనందున ఫైరింజనులు విరివిగా పనిచేయలేకపోయాయి.

జిల్లా కలక్టరు శ్రీ పి. జి. నాయర్ నిరాశ్రయులకు సహాయ కార్యక్రమాలు చేశారు.

జ్యోతిశ్శాస్త్రవేత్త కాలధర్మం

రాజమండ్రి, ఫిబ్రవరి 17:— సుప్రసిద్ధ జ్యోతిశ్శాస్త్రవేత్త శ్రీ సువర్ణ రాజశేఖరశాస్త్రి (57) 10—2—'63 వ తేదీని యిక్కడ కాలధర్మము చెందారు. స్వర్గీయ రాజశేఖర శాస్త్రి చిరకాలం కాశీలో ఉంటూ సుమారు 2 సంవత్సరాల క్రితం రాజమహేంద్రవరంలో స్థిరపడ్డారు. వీరికి ఒక కుమారుడు, భార్య కలరు.

శ్రీశుభకృత్‌నామ సంవత్సర

మాఘ బహుళ నవమి

1963 ఫిబ్రవరి 18, సోమవారం

బహుళ నవమి ప. 1—38

జ్యేష్ఠ రా. 1—54

వర్జ్యం: ఉ 7—53 మొదలు.

పులిపై స్వారీచేసిన ఫలితం



ఇరాక్‌లో మరొక సైనిక విప్లవం సంభవించింది (శంకర్స్ వీక్లీ సౌజన్యంతో)

ఇరాక్‌లో కాశిమ్ హత్య: తదనంతర పరిణామాలు

శ్రీ అన్నాప్రగడ లక్ష్మీనారాయణ

నీవు నేర్పిన విద్యయే నీరజాక్ష'అన్నట్లు సైనిక విప్లవం ద్వారా ఇరాక్ ప్రెసిడెంట్ అబ్దుల్‌కరీమ్ కాశిం అధికారాన్ని చేజిక్కించుకున్నారో మరల అటువంటి సైనిక విప్లవానికి తాను గూడా ఆహుతి కావలసి వచ్చింది. దాదాపు 4½ సంవత్సరాల క్రితం అనగా 1958 జులై నెలలో ఇరాక్ రాజు 'ఫైజల్'ను ప్రధాని 'నూరి ఎస్సెడ్' ను హత్యచేసి సైనిక విప్లవాన్ని జయప్రదంగా నడిపి జనరల్ కాశిం తాను ఇరాక్ అధ్యక్షు లయ్యారు. అధికారాన్ని చేజిక్కించుకున్నాడేగాని దానిని సుస్థిరంచేసుకుని దక్కించుకోలేక పోయాడు.

ఇరాక్‌ను పూర్వం మెసపొటేమియా అని పిలిచేవారు. ఈ మధ్య ప్రాచ్య దేశంయూఫ్రటిస్, టైగ్రస్ నదుల మధ్య నున్నది. దేశ వైశాల్యం 1,72,000 చ. మై. జనాభా సుమారు65 లక్షలు. జనాభాలో సున్నీ, షియా తెగలకు చెందిన ముస్లిమ్‌లే యెక్కువ. క్రైస్తవులు గూడ కొద్దిమంది వున్నారు. దేశంలో'కుర్ద్' అను నొక కొండ తెగ ముఖ్యమైనది. తూర్పున సరిహద్దు రాజ్యంగా ఇరాన్ లేక పర్షియా, పడమర సిరియా, జోర్డాన్, సౌదీ అరేబియాదేశాలున్నవి. జాతీయాదాయంలో చాలాభాగం పెట్రోల్ అమ్మకమువలన వచ్చినదే. గోధుమ, బార్లీ ముఖ్యమైన శీతాకాలపు పంటలు. ఎండాకాలంలో వరి, ప్రత్తి గూడా పెంచుతారు. ఖర్జూరపు పండ్లు యెగుమతిచేసే దేశాలలో ఇరాక్‌ది ప్రథమ స్థానం. పశు పోషణముఖ్య వృత్తులలో నొకటి. గుర్రాలు, గొర్రెలు, మేకలు యెక్కువ. యూఫ్రటిస్, టైగ్రస్ అను రెండు నదులు ఇరాక్ ప్రజలకు ప్రాణాధారము. దేశంలో యెక్కువ జనాభా యీ రెండు నదుల మధ్య నున్న భూభాగంలోనే నివసిస్తుంది. వరదల నివారణ, వ్యవసాయానికి నీటి వనరులు సమకూర్చడం, దేశంలో ముఖ్య సమస్యలు. దేశంలో మూడవ వంతు ఎడారి ప్రదేశం. వర్షపాతం చాలా తక్కువ. ఎడారి దోపిడి మూకల భయం ఎక్కువ. చరిత్రలో ఇరాక్ దేశం బహుకాలంగా అటు అరబ్ ఎడారి మూకలవల్ల, ఇటు పర్షియా కొండజాతివారి వల్ల దాడులకు గురి యైనది.

కాశిం అధికారాన్ని చేపట్టిన తర్వాత దేశంలో కమ్యూనిస్టుల ప్రాబల్యం బాగా పెరిగింది.ఒకవైపు తాను వామపక్ష సిద్ధాంతాలకు అతీతంగా వున్నానని చెప్తూనే కాశిం తన ప్రభుత్వంలోనూ, సైన్యంలోనూ, కీలక స్థానాల్లో కమ్యూనిస్టులనే నియమిస్తూ వచ్చాడు. ఆయన ముఖ్య సలహాదారులలో చాలామంది కమ్యూనిస్టులే. సైన్యంలో కమ్యూనిస్టు వర్గాల ప్రాబల్యం పెరుగుతూ వచ్చిన కారణంగా కమ్యూనిస్టేతర వర్గాలలో తీవ్ర అసంతృప్తి రేకెత్తింది. లోగడ మాసూల్ ప్రాంతంలో తలయెత్తిన సైనిక తిరుగు బాటు నణచివేయడంలో సైన్యంలోని కమ్యూనిస్టు వర్గాలు 'కాశిం'కు అండగా నిలిచినవి. తత్కారణంగా పరిపాలనా యంత్రాంగాన్ని పూర్తిగా కమ్యూనిస్టుల వశం చేసి కాశిం వారి చేతుల్లో కీలు బొమ్మ అయిపోయాడు. ఈ పరిణామం పరస్పరం బద్ధవైరులైన అరబ్ జాతీయవాదులకు, కమ్యూనిస్టులకు తీవ్ర సంఘర్షణకు దారి తీసింది. నాసెర్ కంపెనీను జాతీయం చేసి యీజిప్టు రాజ్యాలతోవిరోధం తెచ్చుకున్నాడు. అరబ్‌లీగునుండి వైదొలగి, అరబ్ రాజ్యాలకు దూరమైనాడు.

కమ్యూనిస్టులకు, అరబ్ జాతీయ వాదులకు మధ్యవచ్చిన భావ సంఘర్షణఫలితం సైనికాధికారులలో గూడా తీవ్ర విభేదాలు పొడచూపి చాలామంది రాజీనామా యివ్వటంకూడా జరిగింది. ప్రభుత్వ వ్యతిరేకులనే నెపంతో కొందరు సైనికోద్యోగులు అరెస్టు చెయ్యబడ్డారు. ఈ నెల 8 వ తేదీన 58 మంది సైనికోద్యోగులను పదవినుండి తొలగించి వారి స్థానే కమ్యూనిస్టులను నియమించడంతో యీ అసంతృప్తి పరిణత స్థాయినందుకొన్నది.

కాశిం, నాజర్ అనుకూలురనూ, అరబ్ జాతీయ వాదులను, కమ్యూనిస్టు వ్యతిరేకులను, యెందరినో నిర్బంధంలో వుంచారు. ప్రప్రథమం నుండి కాశిం ఈ జిప్టు వ్యతిరేక వైఖరి నవలంబిస్తూ వచ్చారు. తానే అరబ్ జాతికి ఏకైక నాయకుడు కావాలనే ఆకాంక్ష కాశింకు మిక్కుటంగా వుండేది. కాని సర్వదా అరబ్ సమైక్యతను భంగం కలిగించే విధంగానే ప్రవర్తించేవాడు. స్వదేశంలో పరిస్థితులుచక్కబెట్టుకొనే సమర్థత లేక పొరుగు దేశాలపై దుమ్మెత్తిపోసేవాడు. దేశంలో నానాటికీ సీరసించి పోయే ఆర్థిక పరిస్థితి ఏమాత్రం మెరుగు చేయలేకపోయాడు. కొన్ని భూ సంస్కరణలు, విద్యాసంస్కరణలు అమలు జరిపినా అవన్నీ అతివాద ధోరణిలోనే నడిచాయి. కాశింలోగల పెద్ద లోపం, మిత్రులను గూడ శత్రువులుగా మార్చేనియంతృత్వధోరణి సన్నిహితులకు గూడఅసహ్యం కలిగించే మొండితనం.

ఇరాక్ ఉత్తరప్రాంతంలో నివసించే కుర్ద్ అను కొండ తెగ చాలా కాలం నుండి ఇరాక్ ప్రభుత్వానికి వ్యతిరేకత ప్రదర్శిస్తూ వచ్చారు. వీరి తిరుగు బాటులో దేశీయ కమ్యూనిస్టులకు గూడ కొంత పాత్ర వున్నది. కాశిం ప్రభుత్వం కుర్ద్ తెగ తిరుగు బాటును యేవిధంగానూ అణచ లేకపోయింది. పైపెచ్చు కుర్ద్ తెగవట్ల కాశిం అవలంబించిన విధానాలవల్ల ఉత్తర ఇరాక్ సులేమనై, దక్షిణ ఇరాక్‌లలో నున్న కుర్ద్ తెగవారందరు యేకమైనారు. తిరుగుబాటురాను రాను విస్తృతం అవుతూ వచ్చింది. దాని నణచటం కాశిం కసాధ్యమైంది.

ప్రస్తుతం ప్రెసిడెంట్‌గా నియమితుడైన 'కల్నల్ అబ్దుల్ సలామ్ ఆరిఫ్, 1958 లో సైనిక విప్లవానికి కాశిం నాయకత్వం వహించినప్పుడు ఆయనకు కుడి భుజంగా వున్నాడు. ఆ సైనిక విప్లవం జయప్రదం కావటానికి పిరిద్ద ఆరిఫ్ గల గారవమైన శ్రీ కొంత కారణం. కాశిం ప్రభుత్వంలో ఆరిఫ్ ఉప ప్రధానిగాగూడా వ్యవహరించారు. ఈయన ప్రెసిడెంట్ నాజర్‌కు చాలా సన్నిహితుడు. ఈజిప్టు ఇరాక్ దేశాలమధ్య సన్నిహిత సంబంధాలు నెలకొల్పేందుకు చాలా ప్రయత్నించారు. కాని ఇతనిధోరణి కాశింకేమీ నచ్చలేదు. ఆరిఫ్ కాశింలమధ్య విభేదాలు తీవ్రరూపం దాల్చి1958 అక్టోబరులో కాశిం ప్రభుత్వంలో పదవులన్నిటికీ ఆరిఫ్‌రాజీనామా యిచ్చాడు. తరువాత ఆరిఫ్‌ను పశ్చిమ జర్మనీకి రాయబారిగా నియమించడం జరిగింది. జర్మనీకి పంపిన మూడవారాలు తిరక్కుండానే అనుమతి లేకుండా బాగ్దాద్‌కు తిరిగివచ్చినందుకు కాశింప్రభుత్వం ఆరిఫ్‌ను అరెస్టుచేసి నిర్బంధంలో వుంచింది. తరువాత 1959 వ సంవత్సరంలో కాశింపై జరిగిన హత్యాప్రయత్నంసందర్భంలో ఆరిఫ్‌కుకొంత ప్రమేయ మున్నదని బుజువై మరణశిక్ష విధించబడినది. తరువాత యీశిక్ష యావజ్జీవశిక్షగా మార్చబడ్డది. 1961 వ సంవత్సరంలో ఆరిఫ్ విడుదల చేయబడి మరల తిరిగి తన యింటియందే నిర్బంధించ బడ్డాడు. ఆయన కాశిం ప్రభుత్వంలో ఉప ప్రధానిగా వున్నప్పుడుగూడ కాశిం అవలంబించే నియంతృత్వ ధోరణి ఈజిప్టుతోకొనిరోధంతెచ్చుకోవడం.అరబ్ రాజ్యాల ఐక్యతకు ప్రతిబంధాలు గల్పించడం పరిపాలనలో కీలకస్థానాలు కమ్యూనిస్టుల హస్తగతం చేయడం తీవ్రవాదుల సంస్కరణల నెక్కువగా పాటించడం ఇటువంటి కాశిం చర్యల నన్నిటినీ విమర్శించేవారు.

నూతన ఇరాక్ ప్రభుత్వానికి కల్నల్ అబ్దుల్ సలామ్ ఆరిఫ్ ప్రెసిడెంట్‌గను, బ్రిగేడియర్ అహమ్మద్ హసన్ బాకర్ ప్రధానిగానూ వియమితులైనారు. లోగడ కాశిం ప్రభుత్వం అరబ్ లీగ్ సభ్యత్వాన్ని తిరస్కరించినా నూతన ప్రభుత్వం అరబ్‌లీగ్ సభ్యత్వాన్నంగీకరించ వచ్చు.

కువైట్‌ను అరబ్‌లీగ్ సభ్యురాలిగా చేసుకున్నందుకు నిరసనగా బాగ్దాద్ సైనిక కూటమి నుండి ఇరాక్‌వైదొలగింది.తత్ఫలితంగా ఆకూటమి 'సియాటో' అనుపేరును'సెంటో'గా మార్చుకోవలసి వచ్చింది. కాశిం ప్రభుత్వం రానురాను రష్యా, చైనాలకు సన్నిహిత మవుతూ వచ్చింది. ప్రక్కనున్న చిన్నదేశమైన కువైట్‌పై ఇరాక్ సామ్రాజ్యాధికారం కలదని కాశిం ప్రకటించారు. ఆదేశంపై దండయాత్రకు కూడా సిద్ధపడుతున్న సమయంలో బ్రిటన్ తన సైన్యాలను కువైట్ రక్షణార్థం పంపింది. ఇజ్రాయిల్‌పైగూడ కాశిం తీవ్రమైన పగబట్టి ప్రవర్తించాడు.

ఎమెన్‌లో సైనిక విప్లవం జరిగిన సమయంలో అరబ్ రాజ్యాల మధ్యనున్న తీవ్ర అభిప్రాయ భేదాలు బాగా బహిర్గత మయ్యాయి, అరబ్ దేశాలన్ని ముందంజ వేశాయి. అటు యూరప్ దేశాలు వాణిజ్య విషయంలో సంఘటితం కావడానికి ప్రయత్నించేస్తూంటే ఇటు ఆఫ్రికా ఆసియా దేశాలు ఐక్యతకై ప్రయత్నాలు జరపుతూంటే ఈ రెండు అరబ్ రాజ్యాలు సన్నిహితం కావటం ఎంతో ముదావహం.ఈ పరిణామాలన్నీ మనదేశం జాగ్రత్తగా గమనించి మన విదేశ నీతిని నెరపాలి. ఇరాక్‌లో వచ్చిన యీనూతన పరిణామంతో అరబ్ రాజ్యాలలో నాజర్ పలుకుబడి బాగా పెరుగుతుంది. ఏవిధంగ సిరియా, సౌదీ అరేబియా జోర్డాన్ దేశాలలో ప్రభుత్వ వ్యతిరేక వర్గాలకుగూడా బలం చేకూరవచ్చు. ముఖ్యంగా చివరి రెండు దేశాలలో రాజరికానికి "యికముందు చాలా గడ్డు రోజులు. అప్పుడేఈజిప్టు పేపర్లు సంపాద కీయాలద్వారా ఆ ప్రభుత్వంను, కాశింకు పట్టిన గతి గమనించి మెలగ వలసిందిగాహెచ్చరించాయి. ప్రతి అరబ్ దేశంలో నాజర్‌కు అనుకూల వర్గాలున్నాయి. ఈ రెండుదేశాల మైత్రి ఫలితంగా ఆ వర్గాలకు కొంత బలం చేకూరుతుంది.

సైనిక విప్లవాలద్వారా అధికారాన్ని చేపట్టిన వారు ప్రజాలనుగుప్పిట్లోపెట్టుకొని జీవించాలి. ఆఫ్రికాలోను, మధ్య ప్రాచ్య దేశాలలోను యీ సైనిక విప్లవాలు ఎక్కువైపోయి, ప్రజాస్వామ్యం అందని పండైపోయే ప్రమాదమున్నది. ప్రజల ఆర్థిక పరిస్థితి మెరుగు గానిదే రాజకీయ సుస్థిరత అసాధ్యం. భవిష్యత్తులోనైనా మనకు సన్నిహితమైన యీమధ్యప్రాచ్య దేశాలలో ప్రజలు శాంతి భద్రతలతో జీవించ గలరని ఆశిద్దాం.

దేశాలలో కొన్ని రాచరికపు పాలనలో నున్నవి వానిలో ముఖ్యమైనవి సౌదీ అరేబియా, జోర్డాన్ మరికొన్ని అరబ్‌రాజ్యాల సైనిక విప్లవాల ద్వారా రాచరికంనుండి విముక్తిపొంది యిటు సైనికపరిపాలన క్రిందనో, లేదా అటు ప్రజాస్వామిక పాలన క్రింద నో వున్నవి. 1962 వ సంవత్సరం సెప్టెంబరు 22 వ తేదీన రాజరికానికి వ్యతిరేకంగా ఎమెన్‌లో సైనిక విప్లవం జరిగింది. ఎమెన్‌రాజు 'బిమామ్' సౌదీఅరేబియాకు పారిపోయి ఆదేశంనుండి సైనికప్రభుత్వంపై దండయాత్ర సాగించాడు. సౌదీ అరేబియా, జోర్డాన్ యింకా రాజరికం క్రిందనే వున్నది గనుక ఆ రెండు రాజ్యాలు ఇమామ్‌కు అండగా నిలచినవి. అటువైపు ఈజిప్టు, సిరియా ఇరాక్ దేశాలు ఎమెన్ సైనిక ప్రభుత్వాన్ని బల పరచాయి. ఈ రకంగా అరబ్ దేశాలు రెండు వర్గాల క్రింద చీలిపోయి అరబ్ ఐక్యత తేలికగా సాధ్యం కాదని నిరూపించింది. ఇటువంటి క్లిష్ట సమయంలో ఈ జిప్టు ఇరాక్‌లు, రాజకీయంగా సైనికంగా సన్నిహిత మవడం అరబ్ ఐక్యతకు ఎంతో శుభ సూచకం. రెండూపెద్ద దేశాలవటమేకాకుండా ఆర్థికంగా గూడ మిగతా అరబ్

రష్యా-భారతదేశాల సహజీవన విధానం

మరింతగాఅభివృద్ధిగాంచగలదనిసోవియెట్ రాయబారి బెనిడిక్టోవ్ ఉద్ఘాటన

త్రివేండ్రం, ఫిబ్రవరి 17:— సోవియెట్ యూనియన్, ఇండియాలు అనుసరిస్తున్న శాంతియుత సహజీవన విధానం, మరింతగా అభివృద్ధిగాంచి ఉభయదేశాల ప్రజలకు మేలు చేకూర్చగలరని ఇండియాలోని సోవియెట్ రాయబారి శ్రీ ఐ. ఎ. బెనిడిక్టోవ్, కేరళ ముఖ్యమంత్రి శ్రీ ఆర్. శంకర్ నిన్న ఇక్కడ వ్యక్తపరిచారు.

భారత — సోవియెట్ సాంస్కృతిక సంఘం వారి ఆధ్వర్యాన ఏర్పాటుచేయబడిన 'నేటి యునైటెడ్ సోవియెట్ సోషలిస్టు రిపబ్లిక్'' అని పిలువబడే ఫోటోగ్రావుల, పుస్తకాల ప్రదర్శనానికి ప్రారంభోత్సవం జరిగిన సందర్భంలో సోవియెట్ రాయబారి, కేరళ ముఖ్యమంత్రి ప్రసంగించారు.

కేరళ ముఖ్యమంత్రి శ్రీ శంకర్ ఈ ప్రదర్శనానికి ప్రారంభోత్సవం జరుపుతూ భారతదేశానికి రష్యా చేస్తున్న సహాయంపట్ల కృతజ్ఞత వ్యక్తపరిచారు.

''భారత—సోవియెట్ యూనియన్‌లమధ్య బహుకాలంగా ఉన్న మైత్రి, సహకారం ప్రపంచంలోని అన్నిదేశాలవారు పరస్పరం శాంతియుత సహజీవనంతో వర్ధిల్లడానికి మార్గదర్శకం కాగలవనడంతో సందేహంలేదు''. అని కేరళ ముఖ్యమంత్రి వివరించారు.

ఇండియాపై చైనీస్ జరిపిన దురాక్రమణ ఫలితంగా భారత — సోవియెట్ యూనియన్‌ల మధ్య నెలకొనిఉన్న మైత్రి సంబంధాలు సన్నగిలగలవని చాలామంది ప్రజలు భయపడ్డారని,అయితే చైనీస్ దురాక్రమణ తరువాత ఉత్పన్నమైన గడ్డుపరిస్థితిలోరష్యాతిలిపిగాచాలాసహాయచక్యంతోను, అవగాహన శక్తితోను వ్యవహరించిందని అందుకు భారత ప్రజలు ఎంతో కృతజ్ఞులై ఉన్నారని శ్రీ శంకర్ స్పష్టపరిచారు.

సోవియెట్ రాయబారి శ్రీ బెనిడిక్టోవ్ ప్రసంగిస్తూ, సోవియెట్—భారత దేశాలకుమధ్య అనేక విధాలుగా పెంపొందుతున్న సహకారాన్ని గురించి తెలియ జెప్పారు.

శ్రీ బెనిడిక్టోవ్ కేరళ రాజధానిలో రెండు రోజులపాటు వుంటారు.

సోవియెట్ శాస్త్రజ్ఞులచే రోదసీ పరిశోధనలు

బొంబాయి, ఫిబ్రవరి 15:—సోవియెట్ యూనియన్ ఇకముందు కూడా రోదసిలో పరిశోధనలు సాగిస్తూనే ఉండగలదని, అంతరిక్షంలోనికి రోదసీయాత్రికులను సంపుతూనే ఉండగలదని ఇండియాలోని సోవియెట్‌రాయబారి శ్రీఐ.ఎ.బెనిడిక్టోవ్‌నిన్న ఇక్కడ తెలియజేశారు.

ఇతర దేశాల ప్రతినిధులు కూడా రోదసీయాత్రలు జరపగలరని ఆయన అన్నారు.

సోవియెట్ రోదసీ యాత్రికులకు సంబంధించిన ఒక ఫోటోగ్రాఫిక్ ప్రదర్శనానికి శ్రీ బెనిడిక్టోవ్ నిన్న ఇక్కడ జహంగీర్ ఆర్టు గ్యాలరీలో ప్రారంభోత్సవం చేశారు. కేంద్ర ప్రభుత్వ అణుశక్తి శాఖవారు ఈ ప్రదర్శనాన్ని ఏర్పాటు చేశారు. ఈ ఉత్సవానికి మహారాష్ట్ర గవర్నరు శ్రీమతి విజయలక్ష్మి పండిట్ అధ్యక్షత వహించారు. ఫోటోగ్రాఫిక్ ప్రదర్శన ప్రారంభించిన అనంతరం 'నక్షత్రమండలిలానికియాత్ర' అను ఒక చలన చిత్రప్రదర్శనం కూడా జరిగింది. పలువురు ప్రముఖులు ఈ సభకు హాజరైనారు.

మానవుల ఉపయోగార్థమే సోవియెట్ ప్రజలు రోదసీ పరిశోధనలను, యాత్రలను సాగిస్తున్నారని శ్రీ బెనిడిక్టోవ్ తమ ప్రసంగంలో వివరించారు.

ద్వాదశ శ్రీ రామకోటి మహోత్సవములు

విజయవాడ, ఫిబ్రవరి 17:— ద్వాదశశ్రీరామకోటి మహోత్సవములు ఇక్కడ కాశేశ్వరరావు మార్కెటుకు ఎదురుగా నున్న మ్యునిసిపల్ ఆఫీసు ఆవరణలో ఫిబ్రవరి 19 నుంచి 25 వరకు జరుగును నిత్యము శ్రీరుద్ర గాయత్రీహవనము పురాణ, భాష్య, ఉపన్యాస, హరికథా, నామసంకీర్తన, కళ్యాణ పట్టాభి షేకాదులు జరుగును.

మెయిలు మోటారు సర్వీసు పనివారి వివాదం

హైదరాబాద్, ఫిబ్రవరి 16:— హైదరాబాద్ లోని మెయిల్ మోటారు సర్వీసులోని పనివారి జీతాల మార్పు విషయమై వచ్చిన వివాదం యిక్కడి ఇండస్ట్రియల్ ట్రిబ్యునల్‌కు నివేదించబడింది.

'తటస్థ విధానం మనకు శ్రేయస్కరం'

శ్రీ సంజీవయ్య వివరణ

సూరత్, ఫిబ్రవరి 16:— తటస్థ విధానం మన దేశానికి శ్రేయస్కర మన్నమాట అటుంచి అంతర్జాతీయ సంబంధ బాంధవ్యాలను మెరుగు పరచడానికి అది ఎంతో దోహదకారి కాగలదని కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సంజీవయ్య నిన్న ఇక్కడ ఒక బహిరంగసభలో వివరించారు.

కొందరు వ్యక్తులు, ప్రతిపక్షాలు ఇండియా పాశ్చాత్య రాజ్యకూటంలో చేరాలని సూచిస్తుండగా చైనా తన ముఠాలోకి ఇండియా చేరాలని వాంఛిస్తున్నదని శ్రీ సంజీవయ్య అన్నారు.

రక్షణ పరికరాలు పూర్తిగా స్వయం శక్తిచేత ఉత్పత్తి చేసుకోవలసిన ఆగత్యంగూర్చి ఆయన నొక్కాణించారు.

చైనీస్ స్వచ్ఛందంగా అమలువరచిన యుద్ధ విరమణలోగల చిక్కులను సామాన్యులకు అవగతమయ్యే రీతిని వివరించి విద్యావంతులు తెలియజెప్పాలని ఆయన సూచించారు. కింవదంతులు వ్యాప్తిచేసి అపోహలు కలిగించే వారినుండి ప్రజలను తప్పించి వారి ధైర్య సాహసాలు చెడకుండా చూడాలన్నారు. శత్రు చర్యలు, పంచమాంగదళాల పాత్ర వారికి తెలియజెప్పాలని ఆయన అన్నారు. ఉద్రేకాలు కార్యరూపం ధరించి ఉత్సాహం ఉడిగిపోకుండా చూడాలన్నారు.

దేశసమైక్యతకు యువకుల కృషి ఎంతైనా అవసరం

బ్రోచ్, ఫిబ్రవరి 16:— ప్రస్తుత సమయంలో దేశంలో సమైక్యతాసాధనకై సాగుతున్న కృషిలోయువకులు ఎంతైనాతోడ్పడాలనికాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ డి. సంజీవయ్య నిన్న యిక్కడ యువకులకు విజ్ఞప్తి చేశారు.

చైనీస్‌తోసహా విదేశ దురాక్రమణదారుల ప్రమాదాన్ని ఎదుర్కొనడంలో దేశం సమైక్యతను ప్రదర్శిస్తున్నదని, ఈ సమైక్యతను కాపాడడానికియువకులు ఎంతైనా కృషి చేయవలసివున్నదని ఆయన వివరించారు.

బ్రోచ్‌జిల్లా యువజన కాంగ్రెసు సమ్మేళనానికి ప్రారంభోత్సవం చేస్తూ శ్రీ సంజీవయ్య, ఎట్టి వదంతులనుప్రజలు విశ్వసించవద్దని హెచ్చరించారు. యువజన కార్యకలాపాలకు కాంగ్రెసు ఎంతో ప్రోత్సాహం యిస్తున్నదని, అయితే, దేశంలో అనేక ప్రాంతాలలో ఈ కార్యకలాపాలు సక్రమైన పద్ధతిలో సమీకరించబడకపోవడం విచారకరమని ఆయన తెలియజేశారు.

అంతకు ముందు సమ్మేళనం అధ్యక్షులు శ్రీ వినోద్‌చంద్ర షా ప్రసంగిస్తూ, దేశ స్వాతంత్ర్యాన్ని, ప్రజా స్వామ్యాన్ని పరిరక్షించడంలో యువకులు కాంగ్రెసుకు వెన్నుదన్నుగా నిలవాలని సలహా యిచ్చారు.

కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ సంజీవయ్య నిన్న అహమ్మదాబాద్‌నుంచి రైలులో యిక్కడికి విచ్చేశారు. గుజరాత్ ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ కార్యదర్శి శ్రీ వినోద్‌చంద్రషా బ్రోచ్ జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ మనుభాయ్‌షా తదితర జిల్లా కాంగ్రెసు ప్రముఖులు యనకు స్వాగతమిచ్చారు.

ఆయుధ విసర్జనపై జెనీవాలో చర్చలు

జెనీవా, ఫిబ్రవరి 17:— అణ్వస్త్ర పాటవ పరీక్షల నిషేధంపై సర్వసభ్య సమావేశంలో మాట్లాడడానికి యిదివరలో పేర్లు యిచ్చినవారి ప్రసంగాలు పూర్తి అయ్యేవరకు చర్చ కొనగించడానికి జెనీవా ఆయుధ విసర్జనసంఘం అమెరికన్, సోవియెట్ సహాధ్యక్షులు నిర్ణయించారు.

అణ్వస్త్ర రాజ్యాల మధ్య యిప్పుడు అధిక సాన్నిహిత్యం ఏర్పడి వున్నందున ఒడంబడిక త్వరలో కుదరడానికి అవకాశం లేకపోలేదని తటస్థ రాజ్యాలు భావిస్తున్నాయి.

తరువాతిచర్య పాశ్చాత్య రాజ్యాలే తీసుకోవాలని రష్యా సూచన

జెనీవా, ఫిబ్రవరి 16:— అణ్వస్త్ర పాటవ పరీక్షల నిషేధం పై రాయబారాలు ఫలించాలంటే తరువాతి చర్యను పాశ్చాత్య రాజ్యాలే తీసుకోవలసి వుంటుందని రష్యా నిన్న 17 రాజ్యాలు ఆయుధ విసర్జన సాధక సంఘం సమావేశానికి తెలియజేసింది.

ఇదే సమయంలో అమెరికన్ ప్రతినిధి ఒక ప్రకటన చేస్తూ అణ్వస్త్ర పాటవ పరీక్షల నిషేధ సాధనకు నియమించబడిన త్రిరాజ్య సంభాషణలను పునః ప్రారంభించడానికి రష్యా సిద్ధంగా లేనట్లు కనిపిస్తుంది అన్నారు.

ఈ ఘట్టంలో అణ్వస్త్ర నిషేధంపై చర్చలు నిలిచిపోకుండా జాగ్రత వహించడం అవసరమని బ్రిటిష్ ప్రతినిధివర్గ నాయకుడు శ్రీ జోసెఫ్ గాడ్బర్ అన్నారు.

సోవియెట్ భూభాగాన్ని సాలుకు రెండుమూడు సార్లు తనిఖీ చేయడానికి అంగీకరించ గలమన్న శ్రీ కృశ్చేవ్ ప్రతిపాదనకు కనీసం ఎనిమిదినుంచి పదిసార్ల వరకు తనిఖీ జరగాలన్న పాశ్చాత్య రాజ్యాల ప్రతిపాదనకు మధ్య సమాధానం కుదరని కారణాన న్యూయార్కులో బ్రిటన్, రష్యాల మధ్య సంభాషణలు క్రిందటినెలలో విఫలమైనాయి.

జబల్పూరులో చెరువుకు గండి

ఎనిమిదిమంది మరణం

జబల్పూరు, ఫిబ్రవరి 16:— జబల్పూరు వద్ద గురువారంనాడు చెరువుకు గండి పడినందున ఎనిమిదిమంది మరణించారు. ఈ సంఘటనలో 10 మందికి గాయాలు తగిలాయి.

సైనికులు నివసించే ప్రాంతాలలో ఈ దారుణ సంఘటన జరిగింది. ఈసంఘటనపై విచారణకు ఒక కమిటీని ఏర్పాటు చేశారు.

చైనాలో పెట్రోలు కొరత

గాంగ్‌టాక్, ఫిబ్రవరి 17:— పెట్రోల్, డీసెల్ నూనెల కొరత ఏర్పడినందున తక్కువ దూరం ప్రయాణాలకు జంతువులనే ఉపయోగించవలసినదిగా టిబెట్‌లోని చైనీస్ అధికారులు సైనికోద్యోగులకు ఉత్తరువు చేసినట్లు తెలుస్తున్నది.

ఆరోగ్య వీణ

కొన్ని రోగాలు వస్తే వదలవని ప్రతీతి. అలాంటివానిలో ఒకటి శ్వాస, కాస.

శ్వాసకాసలు పట్టుకుంటే ఇక అంతేనని ఆయుర్వేద వైద్యులు అనరుగానీ, ఎందుకోగాని మందులతో ఆ రోగం పూర్తిగా నయమైనట్టుగా విన్నది లేదు, కన్నదీ లేదు.

రాజయక్ష్మలాంటి వానికే మందులున్నవి. మశూచికంలాంటి వానికే టీకాలు ఉన్నవి.

మరి ఈ ఉబ్బసం మాత్రం అలా మనిషిని పూపి పారవేస్తూనే ఉన్నది.

దీనిని అల్లోపతిలో అలెర్జి క్రిందకట్టివేస్తారు. లేదా ఇది రోగలక్షణమే కాని , ఇది రోగం కాదంటారు.

ఇస్నోఫీలియా దీనికి మూలకారణం అని అందుకేమో చికిత్సలు చేస్తారు.

అది తగ్గినా ఇది తగ్గదు — అప్పుడే అలెర్జీ అని ఇది కేవలం 'ఉబ్బసం' అని మిన్నకుంటారు. అలెర్జీకి వ్యతిరేకమైనవీ, హిస్టమైన్‌కు వ్యతిరేకమైనవీ అని చాలామందులే ఉన్నవి.

అవి తిన్నా అప్పటికేదో ఉపశమనం తప్ప, పూర్తిగా పోవడమన్నది కానవస్తున్నట్టు లేదు. హోమియోపతిలో గూడా టకీమని ఒక మందవ్వడి లేదు. అది అంతుతో సాధ్యమూకాదు.

అనేక మానసిక, శారీరక లక్షణాలను పరిశీలించి వారు రోగానికి — ఏ రోగానికైనా మూలకారణం నిర్ణయించి చికిత్స చేస్తారు.

అలాంటి పట్లా ఇది ఎందువల్ల వచ్చినా, ఎందుతోనూ పోతున్న సూచన లున్నట్టు కానరావు.

• • •

ఈ వ్యాధి మన దేశంలోనూ అత్యధికమే. కాస్తవయస్సైనవాళ్లలోఎక్కువగాఉన్నప్పటికీ కానవచ్చినా, మరీ పిల్లవాళ్లలోనూ ఇది ప్రత్యక్షం అవుతూనూ ఉంటుంది.

బాగా తీవ్రంగా ఉన్న సమయంలో చూస్తే, ఆ రోగి ఎగశ్వాస దిగశ్వాసగా ఉండి, ఎప్పుడు గుటుక్కుమంటాడో అనిపిస్తుంది.

పడుకునే శక్తికూడా లేక, వాలు కుర్చీలో వంగిపోయి, వాన అవస్థ పడుతూ పూపిరి ఉడికి పోతున్నట్టుగా కానవచ్చే వాని అవస్థ శత్రువుకు కూడా వద్దనిపిస్తుంది.

అది కొందరిలో చలికాలం ప్రకోపించవచ్చు. మరికొందరిలో వేసవికాలం పెరిగిపోవచ్చు. కొందరికి వేడిచేసే పదార్థాలు తింటే రావచ్చు. కొందరికి శీతలం చేసేవి తింటే రావచ్చు. దీని అంతూపొంతూ కనిపెట్టడం బహుకష్టం.

• • •

కొందరేమో కొన్నిటి వాసనలు పీల్చి అక్కరవనుకుంటారు.

కొందరేమో మూర్ఛలు తిని తగ్గుతుందనుకుంటారు.

కొందరు వరే మాత్రలూ అవి మింగి తగ్గదంటారు.

అదీ ఇదీ ఏమని పూర్వం నల్లమందును నర్వకాల సర్వావస్థల తిని, తగ్గుతూ ఉందనుకొంటూ ఆ మందును హెచ్చిస్తూ పోవడమూ కలదు.

కాని మొత్తంమీద మందు మోతాదు హెచ్చవలసిందేకాని, రోగతీవ్రత తగ్గినట్టు కానరాదు.

ఇంకేవో ఆకులూ, పసర్లూ అవీ ఇవీ ఎన్ని గోసాయి చిట్కాలో ఉన్నా అన్నీ ఇంతే.

ఈ గొడవ పడేవారిని చూచి సమాశ్వాసనకోసమోఏమో ఈ వ్యాధిగ్రస్తులు దీర్ఘాయుష్మంతులవుతా రంటారు.

మరి ఆ ఆయుష్షు ఈ రోగంలోని హాయిని చిరకాలం అనుభవించడానికే ఉద్దిష్టమైనదో ఏమో తెలియదు.

• • •

ఏమైతేనేం ఇప్పుడేదో దీని కిటుకు నెవరో కనిపెట్టినా రంటున్నారు.

అందుకనే ఈ తంటాలన్నీ.

ఆస్ట్రేలియాలో ఈ పరిశోధనలేవో కొంత దారిని పడినవట.

న్యూ సౌత్‌వేల్స్ యూనివర్సిటీకి చెందిన వక్షాంతర కళాశాల అధిపతి చెప్పిన దానినిబట్టి, ఆదేదో ఈ రోగానికి కీలకం చిక్కిందట.

ఉబ్బసానికి మూలం ఆ వ్యాధిగ్రస్తుల పూపితిత్తులలో ఒకానొక పదార్థం ఉంటుందట. ఆదే ఇందుకు మూలమని తెలిసిందట. దాని నిప్పుడు జిజిజి అని మాత్రం అంటున్నారు.

హిస్టమైన్ మూలకారణమని, అంటే హిస్టమైన్ మాత్రలు మింగమంటూ వచ్చారు. ఇప్పుడు అది కాదు ఇది వేరేనంటున్నారు.

ఈ మూలకారణాన్ని వేరుపరిస్తే ఇక దానికి తగిన మందును కనుక్కోవడం ఏమాత్రం కష్టం లేదంటున్నారు. శుభం.

• • •

ఇప్పటికైనా ఇదేదో ఒక కొలిక్కి వచ్చి, ఈ పదార్థం అంతుచిక్కి, దీనికో మందు కనిపెడితే ఇక ఈ శ్వాసకాస బాధ తొలగి జనం నిశ్చింతగా నిద్రపోవచ్చు.

అవ లిందులో ఒక గమ్మత్తు, చాలామందిలో, ప్రాథమిక దశలోనైనా ఇది రాత్రిళ్లే ప్రకోపిస్తుంది.

పగలు చూస్తే ఏనుగులా కనిపించే మనిషి, రేయి వచ్చేసరికి పీనుగులా అయిపోతాడు.

అయితే శుద్ధంగా పగలు మహా తరాకీగా కాకున్నా, మామూలుగా కానవచ్చే అవకాశం ఈ రోగంలోనే ఉంది.

మరి అతి పరాకాష్ఠకు వచ్చిన దశలో పగలూ రాత్రీ, చలీ, గాలీ, ఎండా, వానా — ఇలాంటి, వివక్షణ లేవీ లేవనుకొండి.

మామూలు మోతాదులో ఉన్నపోట్ల మాత్రం ఇది బురుదువును పాటిస్తుంది. ఆహారాత్రాలను గమనిస్తుంది. పథ్యం పానం పాటిస్తుంది. దీని కొక నీతీ నియమం ఉంటుంది.

ఇంత చిత్రమైన వ్యాధి మరొకటి మనకు కనిపించదు.

ఉన్నట్టుండి మంచాన పడవేస్తుంది. హఠాత్తుగా పూపిరి తీసుకొనే వ్యవధి ఇవ్వకుండా వేధిస్తుంది. అకస్మాత్తుగా మంచం మరణమైన వ్యక్తిలా చేస్తుంది.

అలాగే ఏవిధా లేనట్టే పేకాలు తిని చేతులు కడుక్కున్నట్టుగా ఒక్కొక్కమారు సడీ చప్పుడూ లేకుండా మాయమై పోతుంది. చిత్రం కదా.

—విశ్వ

ఇండియాపట్ల కమ్యూనిస్టు దేశాలలో సానుభూతి

అపారంగా కలదని శ్రీ డాంగే ప్రకటన

బొంబాయి, ఫిబ్రవరి 17:— ఇతర కమ్యూనిస్టు దేశాలనుండి చైనాను ఏకాకిగ చేయుటలో భారతదేశం అనుసరిస్తున్న అలీన విదేశాంగ విధానం జయప్రద మయిందని కమ్యూనిస్టుపార్టీ అధ్యక్షుడు శ్రీ డాంగే నేడిక్కడ ప్రకటించారు. బొంబాయిలోని కార్మికుల పేటలో నేడు జరిగిన ఒక బహిరంగసభలో ప్రసంగిస్తూ ఇటీవల కమ్యూనిస్టుదేశాలను తాను దర్శించినప్పుడు ఇండియాపట్ల ఆ దేశాలలో అపారమైన సానుభూతిని ప్రదర్శిస్తున్నట్లు చూడ గలిగానని శ్రీ డాంగే పేర్కొన్నారు.

అత్యవసరపరిస్థితిలో సోవియెట్ యూనియన్ నుండి మిగ్ విమానాల రాకగురించి ప్రస్తావించి, మిగ్ విమానాల ఫ్యాక్టరీ స్థాపనకు క్రుశ్చేవ్ అంగీకరించారని శ్రీ డాంగే అన్నారు. చెకోస్లోవేకియా చైనాకు ఆయుధాలను సరఫరా చేసిందనేమాట నిజం కాదని ఆయన పేర్కొన్నారు.

మలయేసియాపై శిఖరాగ్ర చర్చలు

మలయా ప్రధాని షరతు

అలోర్‌స్టార్ (ఉత్తరమలయా) ఫిబ్రవరి 17:— మలయేసియాసమాఖ్య నిర్మాణానికి సంబంధించిన సమస్యలను పరిష్కరించే నిమిత్తం ఆగ్నేయ ఆసియా దేశాలు రౌండు టేబుల్ సమావేశంలో పాల్గొనడానికి తాను సంసిద్ధమేనని మలయా ప్రధాని శ్రీ తుంకు అబ్దుల్‌రహమాన్ నేటి రాత్రి ఇక్కడ పి. టి. ఐ. విలేఖరికి చెప్పారు. అయితే ఈ సమాఖ్య నిర్మాణంలో సంబంధం లేని మరొక తటస్థ దేశం ఈ సమావేశాన్ని ఏర్పాటు చెయ్యాలని, అట్టి షరతు మీదనే సమావేశంలోతానుపాల్గొనగలనని ఆయనఅన్నారు.

హైదరాబాద్‌లో రక్షణ నిధికై నృత్య ప్రదర్శనం

గవర్నర్ శ్రీ శ్రీనగేశ్ ప్రశంస

హైదరాబాద్, ఫిబ్రవరి 17:—మనదేశ సరిహద్దులనుంచి చైనీయులను మైదొలిగేటట్లు చేయవలసిన అవసరం ఎంతైనా వున్నదని నిన్న ఇక్కడ రవీంద్ర భారతిలో జరిగిన నృత్య ప్రదర్శన సందర్భంలో ప్రసంగిస్తూ రాష్ట్ర గవర్నర్ శ్రీ యస్. యమ్. శ్రీనగేశ్ నొక్కి వక్కాణించారు.

దేశ రక్షణ నిధికై లయన్స్‌క్లబ్ శ్రీమతి సుచేతా జోషి నృత్యప్రదర్శనాన్ని ఏర్పాటు చేసింది. చైనీయులను మన సరిహద్దులనుంచి తరిమివేయడానికి ప్రజలు దృఢ సంకల్పులై వున్నారని, దురాక్రమణ అంతం ఆయేవరకు ప్రజలు సర్వస్వం త్యాగంచేయడానికి సిద్ధంగా వున్నారని, యుద్ధప్రయత్నాలకు తోడ్పడే నిమిత్తం ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలకు ప్రజలు తోడ్పడాలని ఆయనఅన్నారు.

శ్రీమతి సుచేతా జోషి, పుష్పాంజలి, తిలానా, అజనర్తకి, దశావతారములు, విశ్వామిత్ర మేనక, వసంత, శివసంధ్యా నృత్యాలను ప్రదర్శించారు.

"అభ్యర్థుల నిర్ణయంలో కులానికి తావివ్వరాదు"

—: x :—

యోగ్యతకు ప్రాధాన్యమివ్వకపోవడంసంస్థకు కళంకమని కాంగ్రెస్ కార్యదర్శి హెచ్చరిక

హైదరాబాద్, ఫిబ్రవరి 17:—

కాంగ్రెస్‌లో దొంగసభ్యత్వాన్ని, పార్లమెంటుకు, అసెంబ్లీలకు పోటీచేసే నిమిత్తం కాంగ్రెస్ టికెట్లకోసం ఎగబ్రాకడాన్ని అరికట్టడానికి గట్టిచర్య తీసుకోవాలని అఖిలభారత కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ జగన్నాథరావు చందేర్కి ఇక్కడ వక్కాణించారు.

ఏ నియోజకవర్గానికి ఏ అభ్యర్థి అర్హుడో కులంతోను, మతంతోను నిమిత్తం లేకుండా ఏ అభ్యర్థి ప్రజల ఆదరాభిమానాలకు పాత్రుడో అట్టివానినే నిర్ణయించాలని ఆయన స్పష్టీకరించారు.

శ్రీ జగన్నాథరావు చందేర్కి హైదరాబాద్ ఖాదీ సమితి ఆధ్వర్యాన ఏర్పాటు చెయ్యబడిన కాంగ్రెసు నిర్మాణ కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తూ పైన పేర్కొన్న విషయాలను చెప్పారు. దొంగసభ్యత్వం, ఎన్నికలకు కాంగ్రెస్ టిక్కెట్టు కోసం ఎగబ్రాకడం అనర్థాలని ఆయన అన్నారు. ఇవి కాంగ్రెస్‌కు లజ్జాకరమైన పనులన్నారు. ఆయన ఇంకా ఇలా చెప్పారు.

ఈ రెండు దోషాలవల్ల కాంగ్రెస్‌కు కళంకం కలిగింది. సరైన అభ్యర్థులను నిర్ణయించడం ముఖ్యం. ఏ నియోజకవర్గంలో ఎవరిని నిర్ణయించాలో ఆలోచించాలి. మత, కుల ప్రాతిపదికలపై కాక ప్రజల ఆదరాభిమానాలకు పాత్రులయిన అభ్యర్థులనే నిర్ణయించాలి. ఈ విషయాలు ఎలెక్షన్ కమిటీ దృష్టిలో పెట్టుకోవాలి.

"ఈవిషయం ప్రజలపై కాంగ్రెస్ పలుకుబడి తగ్గుతున్న కారణంగా మరింత ముఖ్యం. ప్రజలపై కాంగ్రెస్ పలుకుబడి తగ్గుతున్న సంగతి 1952, 1957, 1962 ఎన్నికల ఫలితాలవల్ల స్పష్టమవుతున్నది. కాంగ్రెస్ సాధించవలసినంత విజయం సాధించలేక పోయింది. మహోత్కృష్టమైన గత చరిత్రనుబట్టి, దేశంలోకెల్ల పెద్దసంస్థ కావడంచేత కాంగ్రెస్ యిప్పటికీ తన నాయకత్వాన్ని నిలుపుకోగలుగుతున్నది. అంతే. ఇలా అయితే ప్రజల సద్భావం ఎంతకాలం వుంటుంది? త్యాగం, సేవ కాంగ్రెస్ కార్యకర్తలు నిరంతరం నిరూపిస్తుండడం అవసరం.

"కులాభిమానంతో కాంగ్రెస్ సంస్థను స్వాధీనం చేసుకోడానికి వర్గాలకు వర్గాలే ప్రాకులాడుతున్నవి. ఇంతకంటె విషాదకరమైన స్థితి కాంగ్రెసుకు మరేమి వుండగలదు? అసెంబ్లీలో పార్టీ నాయకుని ఎన్నికకు కులం ప్రాతిపదికపై పలుకుబడిని వినియోగిస్తున్నారు. ఫలాని నియోజకవర్గంలో ఫలాని కులస్థుడే నియమించాలని చెబుతుంటారు. అభ్యర్థుల యోగ్యతలు, సేవ, త్యాగం, విజాయితీ మున్నగు విషయాలను ప్రధానంగా పరిగణించడంలేదు.

"ఇలా జరుగుతుంటే అభ్యర్థుల నియామకంలో ప్రాతికూల్యం, ఆశాభంగం, విమర్శలు రావడంలో అబ్బురమేముంది? ఈ వైఖరిచూసి చూసి విసిగి కాంగ్రెసుకు ఎదురు తిరుగుదామని కూడా కాంగ్రెసులో తలనెరసిన ఒకరనుకున్నారు.

"కేవలం యోగ్యతనునిర్ణయించడం, యోగ్యతనుబట్టి అభ్యర్థులను నిర్ణయించడం ఎలా సాధ్యం అనే ప్రశ్న వస్తుంది. ప్రజాభిప్రాయాన్ని మాత్రం నిర్ణయించడానికి ఉపాయమేమి? అనే ప్రశ్నకూడా వుంది. కాంగ్రెస్ అభ్యర్థుల నిర్ణయం జరిగేతీరు చూసి శ్రీమతి ఇందిరా గాంధి చాలా ఆందోళన చెందారు. కాంగ్రెస్ ప్రజాస్వామికసంస్థ కావడంచేత ఏదోఒక కొలబద్ద చూపినర్వేసర్వత్రా యిదేకర్తవ్యమని ఆదేశించడం సాధ్యం కానిమాట నిజమే. ఇంతటి విశాలదేశంలో ఒకేపద్ధతిని అంతటా అమలు పరచడం కష్టం.

"అభ్యర్థులనుయిప్పటినుంచే నిర్ణయించడం ప్రారంభించవచ్చు. ఎ. ఐ. సి. సి. రిజిస్టర్ ఒకటి పెట్టవచ్చు. ఒక్కొక్క నియోజకవర్గం నుంచి పోటీ చెయ్యదలచిన అభ్యర్థులందరి పేర్లు రిజిస్టర్‌లో వ్రాయ వచ్చు. కాంగ్రెస్ నిర్మాణ కార్యక్రమందృష్ట్యా వారి యోగ్యతలను నిర్ణయించవచ్చు. మద్యనిషేధం, ఖాదీ, గ్రామ పరిశ్రమలు, సేవాదళం, యువజనం, మహిళా సంక్షేమం,క్రమాధికంగా శాసనబద్ధం చెయ్యడం, సోషలిజం. వీటిలో అభ్యర్థి తాను ఏరుకున్న విషయాలపై ప్రచారం చెయ్యవలసిందని కోరవచ్చు. అభ్యర్థి ప్రజలతో సన్నిహిత సంబంధం పెట్టుకోవాలి. ప్రజల విశ్వాసానికి పాత్రుడు కావాలి. ప్రజల ఆదరాభిమానాలు చూరగొనాలి. ఆనియోజకవర్గంలో అభ్యర్థి కృషిచెయ్యాలి. కాంగ్రెసు పార్లమెంటరీ విభాగంతోను, రాజకీయాలతోను సంబంధంలేని ఖాదీసమితివంటి సంస్థలు అభ్యర్థులు చేసిన కృషిపై నిర్ణయం చెయ్యాలి. ఆశించదగిన ఫలితాలను చూపలేని అభ్యర్థులను ఎ. ఐ. సి. సి. జాబితానుంచి తొలగించవలసినదే.

"ఇలా చేస్తే కుల ప్రాబల్యానికి ఆస్కారం లేకుండా పోతుంది.

"ఆయా నియోజకవర్గాలలో అభ్యర్థుల కృషి చెయ్యడానికి గడువు ఆరుమాసాలు నిర్ణయించవచ్చు.కాంగ్రెస్ టిక్కెట్టుకోసం ఎగబ్రాకడం కూడా ఈ పథకంతో తగ్గుతుంది.పోటీ తగ్గుతుంది. ప్రజాసేవాసక్తులయిన స్త్రీ పురుషుల నాకర్షించడం ఎలాగ? కార్యకలాపాలు,వారి వెనుకటి చరిత్ర వివరాలషీటు ఏర్పాటు చెయ్యవచ్చు. అభ్యర్థులకృషి, ఆకృషిని గురించి ప్రజల అభిప్రాయం వ్రాసి, అనుమతి యివ్వవచ్చు."

శ్రీ జగన్నాథరావు చందేర్కి దిగువ ఉదాహరణ చెప్పారు.

మైసూరు రాష్ట్రానికి చెందిన ఒకమైనారిటీ వర్గం అభ్యర్థి మద్రాసు రాష్ట్రంలోని ఒక నియోజకవర్గంలో పోటీ చెయ్య దలచాడు.ఆ నియోజకవర్గంలో అతని కులస్థులే హెచ్చుగా వున్నారు. అతనిని ఆ నియోజకవర్గంలోని పిన్న పెద్ద అందరు బలపరచారు. మెజారిటీ వర్గానికి చెందిన మరొక అభ్యర్థిని కాదని మైనారిటీకమూనిటీ అభ్యర్థినే ఎన్నుకున్నారు. అతడు పెద్ద మెజారిటీతో ఎన్నుకోబడ్డాడు. ఈ ఎన్నికలో కుల ప్రభావమేమీ లేదనడం సుస్పష్టం. ఈ అభ్యర్థి ఆ నియోజక వర్గంలో పనిచేసి ప్రజల ఆదరాభిమానాలు చూరగొన్నాడు. ఇది అందరికీ గమనార్హమైన నిదర్శనం.

దొంగ సభ్యత్వాన్ని నివారించడం గురించి ఆయన యిలా చెప్పారు:

"అభ్యర్థులందరిని నాలుగణాల సభ్యులు ఎన్నుకొనే పద్ధతి వుండరాదు. అభ్యర్థులలో నాల్గవ వంతు మందిని మాత్రమే పావలాసభ్యులు ఎన్నుకోవాలి. మరొక నాల్గవవంతుమంది నిర్మాణ కార్యకర్తలలోనుంచి ఎన్నుకోబడాలి. ఇంకొక నాల్గవవంతు యం. పి. లకు. యం. యల్. ఏ. లకు కేటాయింపబడాలి. కడపటి నాల్గవవంతు పంచాయితీ సమితులకు ప్రత్యేకించాలి. ఈ పద్ధతి వల్ల కొత్తవారికి, ఉత్సాహశీలురకు, ప్రజ్ఞావంతులకు అవకాశం కలుగుతుంది. దొంగసభ్యత్వం నివారింపబడగలదు".

చైనా దురాక్రమణ గురించి ఆయన ప్రస్తావించి యిలా చెప్పారు:

"అత్యయిక పరిస్థితిని ఎదుర్కోడానికి పేదలు, మధ్యతరగతివారు, జవాన్ లకు, ప్రభుత్వానికి జొండగా నిలిచి ధనం, రక్తందానం చేస్తున్నారు. ధనికులు మాత్రం వెనుకబడే వున్నారు".

విజయవాడ సౌత్ ఇండియన్ కల్చరల్ అసోసియేషన్‌లో ఆదివారం నాడు కుమారి ఉమ, కుమారి మహేశ్వరి నృత్యప్రదర్శనం గావించారు

భావసమైక్యతకు దేశభాషాధ్యయనం

—: x :—

అత్యవసరమని కేంద్రమంత్రి డాక్టర్ బి. గోపాలరెడ్డి ఉద్ఘాటన

కలకత్తా, ఫిబ్రవరి 17:—

దేశంలో భావసమైక్యతను సాధించే నిమిత్తం విద్యార్థులు వివిధ భారతీయ భాషలను నేర్చుకోడాన్ని ప్రోత్సహించడంలో రాష్ట్రప్రభుత్వాలు అవసరమైతే నిర్ణీతమైన పరిధులను సయితం అధిగమించి పనిచేయాలని కేంద్ర సమాచార, బ్రాడ్‌కాస్టింగ్ శాఖామంత్రి డాక్టర్ బి. గోపాలరెడ్డి నిన్న తెలియజేశారు.

ఆంధ్ర సాహిత్య అకాడమీ అధ్యక్షులైన కేంద్రమంత్రి డాక్టర్ గోపాలరెడ్డి, నిన్న ఆంధ్ర సాహిత్య పరిషత్తు వార్షికోత్సవానికి అధ్యక్షత వహించారు. వివిధ భారతీయ భాషలను బోధించడానికి ప్రతి రాష్ట్రంలో అనేక పాఠశాలలు నెలకొల్పడం అవసరమని, వివిధ భాషల మధ్య చక్కని సమన్వయం ఏర్పడేటట్లు అవి పనిచేయాలని ఆయన సూచించారు. భాషలు, వాటి ఉచ్చారణలు వేరు కావచ్చునని, అయితే అవన్నీ భారతీయ సంస్కృతికి చెందినవే అని, వాటి ఆత్మ ఒక్కటేనని డాక్టర్ గోపాలరెడ్డి వివరించారు.

గత 100 సంవత్సరాలలో భారతీయ భాషలు సాధించిన గొప్ప అభ్యున్నతిని గురించి ప్రస్తావిస్తూ డాక్టర్ గోపాలరెడ్డి, గత వంద సంవత్సరాల కాలంలోను భారతీయ భాషలు గొప్ప పరిణామాన్ని చెందినవని తెలియజేశారు. ఇలా భారతీయ భాషలు ఎంతగానో అభివృద్ధిగాంచినప్పటికీ, వాటన్నిటికీ మూలమైన సంస్కృతం నుండి మాత్రం అవి వేరుకాలేకపోయినవని ఆయన అన్నారు.

హిందీని బోధించడాన్ని గురించి ప్రస్తావిస్తూ కేంద్ర మంత్రి శ్రీ గోపాలరెడ్డి, దీన్ని గురించి ప్రచారం చేయవలసిన పనిలేదని, కాలక్రమేణా విద్యార్థులు హిందీ భాషను తప్పక నేర్చుకుంటారని అన్నారు.

"అయితే దాంతోపాటు దేశంలో ఇతర భాషలుకూడా తెలిసిన పండితులు ఉండడం అవసరం. లేనట్లయితే దేశ ప్రజలలో భావ సమైక్యత ఏర్పడజాలదు" అని వివరించారు శ్రీ గోపాలరెడ్డి.

విదేశ భాషలు నేర్చుకోవలసిన ఆవశ్యకతను గురించి నొక్కి వక్కాణిస్తూ, ప్రజలు ముందుగా తమ దేశ భాషలను బాగా నేర్చుకుని వాటిలోని ముఖ్య సారాన్ని గ్రహించాలని, తరవాత విదేశ భాషలను కూడా తెలుసుకోవాలని పేర్కొన్నారు.

భారతీయ సంస్కృతి యావత్తు రంగు రంగుల పుష్పాలతో, పరిమళాలతో శోభిల్లే పుష్పదామమని శ్రీ గోపాలరెడ్డి అభివర్ణించారు.

వివిధ భాషలకు, సంస్కృతులకు ప్రాతినిధ్యం వహించే వివిధ రాష్ట్రాల పండితులు పరస్పర అవగాహనతో ఒక వేదికమీదికి రప్పించబడితే దేశంలో చక్కని భావసమైక్యత ఏర్పడుతుందని, భిన్నత్వంలో ఏకత్వం సిద్ధిస్తుందని ఆయన స్పష్టంచేశారు.

హోమ్ నర్సింగ్‌లో హెచ్చుమంది స్త్రీలు శిక్షణ పొందాలి

యుద్ధకాలంలో అది ఎంతైనా తోడ్పడగలదని రాజకుమారి శ్రీనగేశ్ ఉద్ఘాటన

హైదరాబాద్, ఫిబ్రవరి 17:— ప్రథమ చికిత్స,హోమ్‌నర్సింగ్ తరగతులలో ఎక్కువమంది యువతులు, బాలికలు శిక్షణ పొందడం నేడు ఎంతైనా అవసరమని రాష్ట్రగవర్నర్ శ్రీ శ్రీనగేశ్ సతీమణి శ్రీమతి రాజకుమారి శ్రీనగేశ్ నేడు ఇక్కడ వక్కాణించారు.

మహిళా దేశరక్షాసమితి ఆధ్వర్యంక్రింద సికింద్రాబాద్‌లో నడుపబడుతున్న ప్రథమచికిత్స, హోమ్‌నర్సింగ్ తరగతులకు ప్రారంభోత్సవం జరుపుతూ యుద్ధ కాలంలో యువతులు ప్రముఖమైనపాత్ర నిర్వహించవలసి ఉంటుందని శ్రీమతి శ్రీనగేశ్ అన్నారు. శాంతి కాలంలో అయినప్పటికీ యువతులు ఈ విషయంలో శిక్షణ పొంది ఉన్నట్లయితే తమ కుటుంబాలకు తామే సేవ చేయవచ్చునని ఆమె అన్నారు. రక్షణ కృషిపట్ల యువతులలో ఉత్సాహాన్ని పెంపొందించడానికి గాను ఆర్యప్రతినిధిసభ ఆధ్వర్యంక్రింద గడచిన నెలలో మహిళా దేశరక్షా సమితిని ఏర్పాటు చేశారు.

రక్షణ నిధికి నగదురూపంలోను, వస్తురూపంలోను నెలవారీ చందాలు వసూలుచేయడంతోపాటు జవాన్లకోసం మహిళలచేత స్వెట్టర్లు మొదలైన అల్లిక పనులు చేయించడం, తినుబండారాలు, రేడియోసెట్లు సేకరణ మొదలైన కార్యక్రమాలను రక్షాసమితి నిర్వహిస్తుంది.

సమితి ఆధ్వర్యంక్రింద ప్రారంభించబడిన ప్రథమచికిత్స, హోమ్‌నర్సింగ్ తరగతులలో తడవకు 70 మంది స్త్రీలకు శిక్షణ ఇవ్వబడుతుంది.

మహిళా రక్షాసమితి గావిస్తున్న కృషిని అభినందిస్తూ గడచిన నెలలో సమితి అందజేసిన విరాళాలు నేఫా రంగంలో చైనీస్‌తో పోరాడిన జవాన్లకు పంపబడినవని శ్రీమతి శ్రీనగేశ్ అన్నారు.

కన్వీనర్ శ్రీమతి సుశీలాదేవి విద్యాలంకృత సమితి తరఫున రక్షణనిధికి 501 రూపాయల రొక్కాన్ని శ్రీమతి శ్రీనగేశ్‌కు అందజేశారు. ఒకరేడియోసెట్టు, బంగారపు లోలకులు, బంగారపు ఉంగరంకూడా విరాళాలుగా ఇవ్వబడినవి.

వ్యవసాయ పథకాలు

(1 వ పేజీ తరువాయి)

రూపొందిస్తున్నది. ఈ కార్యక్రమాన్ని రూపొందించుటలో సమాజాభివృద్ధి, సహకారశాఖవారి సహాయంకూడా వుంది.

వ్యవసాయరంగంలో ఎదుర్కొంటున్న కొన్ని ప్రత్యేక సమస్యల పరిష్కారానికి త్వరితగతిని కొన్ని పద్ధతులను రూపొందించడానికై ఈ ప్రయోగాత్మక పథకాలను అమలుజరపడానికి కేంద్రం నిర్ణయించింది.

ఇటీవల ఏర్పాటయిన ప్లానింగ్ కమిషన్ ఉపసంఘం సమావేశం చర్చలు అత్యంత సుహృద్భావ వాతావరణంలో జరిగినవని కేంద్రశాఖల నిర్వహణలో లోపాలను ఎత్తిచూపడానికి తాము ప్రయత్నించలేదని శ్రీమన్నారాయణ్ అన్నారు.

ప్రభుత్వరంగంలో పరిశ్రమల నిర్వహణ

ప్రభుత్వ రంగంలోని పరిశ్రమల నిర్వహణను గురించి, ఈ పరిశ్రమలలో ఉత్పత్తి కార్యక్రమాన్ని శాస్త్రీయ పద్ధతిలో నిర్ణయించడానికి ఒకప్రయోగాత్మక పరిశీలన కార్యక్రమాన్ని అమలు జరపాలని ప్లానింగ్ కమిషన్ నిర్ణయించింది ప్రభుత్వరంగం పరిశ్రమల ఉత్పత్తి లక్ష్యాలను సక్రమపద్ధతిలో నిర్ణయించి, వీటిని నిర్ణయించిన గడువులోగా ఈ లక్ష్యాలను అందుకోడానికి ఖచ్చితమైన చర్యలు తీసుకొనే లక్ష్యంతో ఈ పథకాన్ని అమలుజరపడానికి నిర్ణయించారు.

ప్రారంభంలో 15 పరిశ్రమలలో ఈ పరిశీలన సాగించాలని కూడా ప్లానింగ్ కమిషన్ నిర్ణయించినట్లు తెలుస్తున్నది.

ప్రభుత్వరంగంలోని పరిశ్రమల ఉత్పత్తి కార్యక్రమాన్ని ముందుగానే నిర్ణయించని ఫలితంగా కొన్ని ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తున్నది. పరిశ్రమలు ఎంతవరకు అభివృద్ధి అయినది నిర్ణయించడానికి వీలులేని పరిస్థితి ఏర్పడింది. ఈ పరిశీలన సాగించాలని నిర్ణయించారు.

శివరాత్రి యాత్రికులకు ప్రత్యేక బస్సులు

శ్రీశైలం, వేములవాడలకుఏర్పాటు

హైదరాబాద్, ఫిబ్రవరి 17:— శివరాత్రుత్సవానికి వేములవాడ వెళ్ళడానికై స్టేట్ రోడ్ ట్రాన్సుపోర్టు కార్పొరేషన్ యాత్రికులకు ప్రత్యేక బస్‌లు ఏర్పాటు చేస్తున్నది.

బస్సులు హైదరాబాద్, మార్కెట్ స్థలం, అనపర్తి, కొత్తగూడెముల నుంచి బయలుదేరుతాయి. ఈ స్థలాలనుంచి బస్సులు ఈ నెల 20 వ తేదీ ఉదయం నాలుగున్నర గంటలకు బయలుదేరుతాయి. యాత్రాస్థలంనుంచి కూడా యాత్రికులను తిరిగి యిచ్చటకు తీసుకువస్తాయి.

శివరాత్రినాడు శ్రీశైలం వెళ్లే యాత్రికుల సౌకర్యార్థం ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయబడుతున్నాయి. బస్సులలో ప్రత్యేకసీట్లు బుక్ చేసుకునే తేదీ ఈ నెల 19 వ తేదీ వరకు పొడిగింపబడింది.

శ్రీ నెహ్రూ ప్రకటన

(1 వ పేజీ తరువాయి)

వర్ధిల్లజాలదని, ప్రజాభిప్రాయం ప్రకారం, స్వతంత్రుడైన ఒక సంపాదకుని సూచనల ప్రకారం నడిచే పత్రికల కుండే స్వాతంత్ర్యం గుత్త ఆధిపత్యంలో ఉండదని శ్రీ నెహ్రూ వివరించారు.

"వార్తా పత్రిక అనే మాటకుగల అర్థాన్నిబట్టి చూస్తే గుత్త పెత్తనంలో కేవలం ఒక వర్గంవారి అభిప్రాయాలను వెల్లడించే పత్రిక, పత్రికకానేరదు. పాఠకలోకం విస్తృతంగా ఉన్నది కనుక ఈరీతి గుత్త ఆధిపత్యాలు పెరుగకతప్పదనే వాదంతో నేనేకీభవించను. ఈ పెరుగుదల సక్రమంగా లేక అపాయకరంగా ఉన్నప్పుడు దానిని నిలువరించక తప్పదు.

మొత్తంమీద పత్రికలు సవ్య మార్గాన నడుస్తున్నందుకు అభినందించవలసిందే. అయితే అపసవ్యంగా నడుస్తున్న పత్రికలున్నాయి. ఘోరమైన, అవమానకరమైన పద్ధతులలో నడచే పత్రికలపై కఠినచర్యలెందుకు తీసుకొనరాదో తెలియడంలేదు.'

పత్రికా ప్రచురణలకు వీలుగా శాసన సభ్యుల హక్కులను క్రోడీకరించాలనే సూచనపై మాట్లాడుదూ క్రోడీకరణ కంటె ఇట్టి సంప్రదాయాలు మార్పు చేర్పులకు లోనవుతూ పెరిగి కుదురుకొనడం తమ అభిమతమని శ్రీ నెహ్రూ అన్నారు. పత్రికలకు ట్రస్టుల వ్యతిరేకనిబంధనలు వర్తింప చేసి, పెద్ద పరిశ్రమలకు పత్రికలు అనుబంధీకరింప బడకుండాశాసనం చేయడం అవసరమని, ఆవిషయమై ఏమి చేయతగునో ఆలోచించ తగునని శ్రీ నెహ్రూ వివరించారు.

ప్రస్తుత సంఘ వ్యవస్థలో పత్రికలు కీలకమైనవని శ్రీ నెహ్రూ అన్నారు. పత్రికల సక్రమ నిర్వహణ అత్యవసరమన్నారు.

జనసామాన్యంతో రేడియోకుగల సంబంధాలవల్ల కొంత పత్రికల ప్రాముఖ్యత తరిగినట్లు కనిపించినా కొంతకాలంవరకుపత్రికలు'కీలకమైన' స్థానంలో ఉండగలవన్నారు.

రాగల దశాబ్దంలోపత్రికా పరిశీలనసంఖ్యరెండు కోట్ల వరకు పెరుగడం తథ్యమనిపత్రికల 'సర్క్యులేషన్'చాలాతక్కువగాకన్పించడంపట్లతమకు ఆశ్చర్యం కలుగుతున్నదని ఆయన వివరించారు. దీనికి నిరక్షరాస్యత కారణం కాదన్నారు.

ఇండియాలో అత్యధికమైన 'సర్క్యులేషన్' గల పత్రికకంటె కయిరో పత్రికల'సర్క్యులేషన్'. పదిరెట్లు అధికమని ఆయన వెల్లడించారు.

హిందీ పత్రికలలో వెలువడే 'హిందీ'సామాన్య పాఠకులకు అర్థంకాక పోవడం కూడా అపత్రికలకు చెందినంతవరకు 'సర్క్యులేషన్' తగ్గుదలకు కారణ మన్నారు.

పత్రిక ఏ భాషకు చెందినదయినా ఆ భాష సరళముగా నలుగురికీ అర్థమయ్యేటట్లు ఉండాలని ఆయన సూచించారు.'అక్షరాస్యుల సంఖ్య త్వరిత గతిని పెరిగి పోతున్నది. స్కూళ్లలో బాలబాలికలు ఈనాడు 5 కోట్ల 10 లక్షలమంది ఉన్నారు. దీనిప్రకారమే పత్రికా పాఠకుల సంఖ్య కూడా పెరుగుతుందనడంలో సందేహంలేదు. ఈ పెరుగుదల ప్రాంతీయ భాషలలో ఇతోధికమై క్రమంగా దేశభాషా పత్రికలకు ప్రాధాన్యం వస్తుంది."

'పత్రికా స్వాతంత్ర్యం అంటే ప్రభుత్వ జోక్యంమాత్రమేకాదు.ప్రయివేటుస్వలాభాపేక్షాపరులైన వైయక్తికవర్గ జోక్యాలుకూడాలేకుండా ఉండాలి. పత్రికాధిపతుల స్వలాభాపేక్షకు అనుగుణంగా పత్రిక నడిస్తే పత్రికా స్వాతంత్ర్యానికి అర్థమేఉండదు. ప్రభుత్వ జోక్యం లేనంత మాత్రాన వర్గ ప్రయోజనాలకోసం నడిచే పత్రికలకుగల స్వాతంత్రమేమిటో అర్థంకావడం లేదు. ధన ప్రభావం పత్రికా స్వాతంత్ర్యానికి ఈనాడు పెద్ద ప్రతి బంధకం, స్వాతంత్ర్యంతో పాటు బాధ్యత ఉంచేనే పత్రికలకు రాణింపు ఉంటుంది'అని ప్రధానమంత్రి ఉద్ఘాటించారు.

'జపాన్‌లో జర్నలిస్టులుగా జీవయాత్ర సాగించగోరేవారికి కొన్ని విద్యార్హతలు ఉన్నాయి. ఇండియాలో మేథా విశేషంతోపాటు, విద్యార్హతలు కూడాఅంతంత మాత్రంగా ఉన్నవారుకూడా పత్రికా రచయితలు కావడం కద్దు. ఇది చాలా చిత్రమైన సంగతి. కొందరు అందులో సమర్థులే— సందేహంలేదు. అయితే మొత్తం మీద జర్నలిస్టుల స్థాయి పెంచడానికి కృషి జరగాలి' అని ఆయన వక్కాణించారు.

'ఇంగ్లండ్‌లో స్వతంత్రభావ ప్రకటన చేసే పత్రికలు తెరమరుగై వాటిస్థానే కొన్ని జాతీయ పత్రికలు పుంజుకున్నాయి. ఒకటి రెండు భారీ పత్రికలు పాఠకలోకమంతా ప్రాకి ఇతర పత్రికలకు తావులేకుండా చేస్తున్నాయి. అందువల్ల స్వతంత్రభావ ప్రకటన దెబ్బ తింటున్నది. ఒక్కడేయున్న పత్రికలకు యజమాని అయితే అతని భావాలే ప్రకటితం కావాలని, గిట్టని భావాలు ప్రాచుర్యం పొందరాదని అతను భావించడం సహజమే. గుత్త ఆధిపత్యంక్రింద ఉన్న పత్రికలో ప్రకటితమైన భావం అనేకమంది బుద్ధిమంతుల అభిప్రాయంగా ప్రకటితమైనా ఒకప్పుడు అది అన్యాయసూచని స్వకీయాభిప్రాయం కావడం కద్దు. ఇది ధనం ఒకే చోట కేంద్రీకృతం కావడంవల్ల జరిగే మోసం. పత్రికలు దేశంలో పెద్ద పరిశ్రమే. కానిపరిశ్రమలకిది అనుబంధ పరిశ్రమ కావడం వింత.

కొన్నాళ్ల క్రితం ప్రెస్ కమిషన్ ఈ విషయం నిశితంగా పరిశీలించింది. ఇది ఈ నాడు మరింత జటిలమైంది' అని శ్రీ నెహ్రూ వివరించారు.

బ్రిటన్, పశ్చిమ జర్మనీల చర్చలు

ఇండియా సహాయకసంఘ సమావేశం విషయమై

లండన్, ఫిబ్రవరి 15:— బ్రిటన్, పశ్చిమ జర్మనీల మధ్య మంత్రుల స్థాయిని నిన్న యిక్కడ జరిగిన సంభాషణలు వచ్చే మార్చిలోగాని, ఏప్రిల్ లోగాని జరగగలదనుకొంటున్న ఇండియా సహాయక సంఘం సమావేశాన్ని గురించేఅయివుండాలని అనుకొంటున్నారు.

పశ్చిమ జర్మనీ ఆర్థిక సహకారశాఖా మంత్రి శ్రీ హెర్ స్కీల్ నిన్న విడివిడిగా బ్రిటిష్ విదేశాంగ మంత్రి లార్డ్ హోంతోను, కోశాధికారి శ్రీ రెజినాల్డ్ మాడ్లింగ్, కలోనియల్ వ్యవహారాల ఉపమంత్రి లార్డ్ లాన్స్‌డోన్, కామన్వెల్త్ సంబంధాల పార్లమెంటరీ ఉప కార్యదర్శి శ్రీ టిర్నిలతోను సంభాషించారు.

అంతర్జాతీయ సంస్థల ద్వారాను, సహాయం చెయ్యగలదేశాలమధ్యసన్నిహిత సహకారం ద్వారాను సహాయం అందజేయుబడవచ్చునని శ్రీ స్కీల్ అభిప్రాయ పడుతున్నారట.

స్టేట్ కోఆపరేటివ్ బ్యాంక్ బిల్లు

హైదరాబాద్, ఫిబ్రవరి 16:— ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ కమిటీ ఈనెల 14, 15 తేదీలలో శ్రీ హయగ్రీవాచారి అధ్యక్షతను యిచ్చట సమావేశమై తనకు శాసనసభ నివేదించిన 1962 ఆంధ్రప్రదేశ్ స్టేట్ కో ఆపరేటివ్ బ్యాంక్ బిల్లును అంగీకరించింది.

రాజ్యసభకు శ్రీ చవన్ నామినేషన్‌పత్రం

సరిగావున్నదని రిటర్నింగ్ ఆఫీసర్ ప్రకటన

బొంబాయి, ఫిబ్రవరి 16:— మహారాష్ట్ర అసెంబ్లీ నుంచి రాజ్యసభకు ఎన్నికకోరుతూ రక్షణ శాఖమంత్రి శ్రీ చవన్, దాఖలుచేసిన నామినేషన్ పత్రం సరిగావున్నదని రిటర్నింగ్ ఆఫీసర్ నేడిచ్చట స్క్రూటినీ అనంతరం ప్రకటించారు.

మహారాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నాయకుడు శ్రీ వినాయకరావు పాటిల్ వల్ల ఖాళీచేయబడిన ఈస్థానానికిశ్రీచవన్ ఒక్కరే అభ్యర్థి. నామినేషన్ పత్రం ఉపసంహరణకై ఆఖరు రోజు ఈ నెల 19 వ తేదీనాడు, లాంఛనప్రాయంగా ఎన్నిక ఫలితంప్రకటింప బడుతుంది.

బొంబాయికి మిగ్ విమానాల రాక

రక్షణశాఖచే స్వీకరణ

బొంబాయి, ఫిబ్రవరి 16:—గత సోమవారం నాడు యిచ్చటకు వచ్చిన సోవియెట్ నౌకనుంచి నాలుగు రష్యన్ మిగ్ విమానాలు నావనుంచి బయటకు తరలించబడ్డాయి. వీటిని 8,000 టన్నుల బరువుగల డ్రెబుడ్ అనే పేరుగల రష్యన్ నౌక తీసుకొని వచ్చింది.

రష్యా యివ్వనున్న 12 విమానాలకు మొదటి దఫాగా యిచ్చటకు చేరిన ఈ నాలుగు విమానాలను రక్షణశాఖ స్వీకరించింది.

సరిహద్దు వివాదంపై నాసర్‌కు నెహ్రూ లేఖ

—: x :—

కయిరోలో శ్రీ ఆర్. కె. నెహ్రూ అందజేసినట్లు వార్త

కయిరో, ఫిబ్రవరి 17:—

భారత విదేశాంగశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్. కె. నెహ్రూ గత రాత్రి ప్రెసిడెంట్ నాసర్‌ను కలుసుకొని ప్రధాని శ్రీ నెహ్రూ సందేశం ఒకటి అందజేసినట్టు ఇక్కడ ప్రకటించబడింది.

శ్రీ నాసర్, శ్రీ ఆర్. కె. నెహ్రూ ఉభయులూ భారత-చైనా సరిహద్దు వివాదం తాజా పరిణామాలను గూర్చి 90 నిమిషాల పాటు చర్చలు జరిపారని విశ్వసనీయవర్గాలు వెల్లడించాయి.

అంతకుముందు శ్రీ నెహ్రూ యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ ప్రధానమంత్రి శ్రీ ఆలీసబ్రీని కూడా కలుసుకున్నారు.

శ్రీ నాసర్, శ్రీ నెహ్రూ ప్రపంచ సమస్యలను, ఇరాక్ వ్యవహారాన్ని కూడా చర్చించినట్లు తెలియవచ్చింది. భారత—చైనా సరిహద్దు వివాద పరిష్కారానికి కొలంబో రాజ్యాలు చేసిన సూచనలను శ్రీ నాసర్ పూర్తిగా బలపరచారు.

ఈ విషయమై చైనీస్ నాయకులతో చర్చలకు శ్రీ ఆలీసబ్రీఏప్రిల్‌లోపెకింగ్‌వెళ్ళగలరు.

శ్రీ ఆర్. కె. నెహ్రూ నేడు బెల్‌గ్రేడ్ వెడుతున్నారు.

వర్గం అధ్యక్షుడు శ్రీ ఆలీసబ్రీ తదితర ఉద్యోగులను కలుసుకొంటారు.

ఆరు కొలంబో రాజ్యాల ప్రతిపాదనలను చైనా తిరస్కరించడంతో ఉత్పన్నమైన పరిణామాలను గురించి వీరితో శ్రీ ఆర్. కె. నెహ్రూ సంప్రదిస్తారు. ఇండియాకు తిరిగి రావడానికి ముందు చెకోస్లోవాకియా, హంగరీలను కూడా దర్శిస్తారు.

కయిరోకు రావడానికి ముందు ఆయన లెబనాన్ రాజధాని బీరూట్‌లో ఆగారు. లెబనీస్ మంత్రులతో ఇండియా—చైనాల సరిహద్దు వివాదాన్ని గురించి చర్చించా రన్నారు.

కయిరోకు శ్రీ ఆర్. కె. నెహ్రూ ఆగమనం

కయిరో, ఫిబ్రవరి 16:— భారత ప్రభుత్వ విదేశాంగశాఖ సెక్రెటరీ జనరల్ శ్రీ ఆర్. కె. నెహ్రూ రెండురోజులు కయిరో సందర్శనకై నిన్న రాత్రి విమానంతో యిక్కడకు వచ్చారు.

విమానాశ్రయంలో పత్రికా ప్రతినిధులతో ప్రసంగిస్తూ తాను యిక్కడ వుండే రెండు రోజులలోను చైనా ఇండియా సరిహద్దు వివాదంపై యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ అధికారులతో చర్చిస్తానని శ్రీ ఆర్. కె. నెహ్రూ అన్నారు.

భారత ప్రధాని నుంచి ప్రెసిడెంట్ నాసర్‌కు ఒక అంతరంగిక సందేశాన్ని తాను గొనివస్తున్నానని, చైనాతో ఇండియా వివాదం సందర్భంగా యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ నిర్వహించినపాత్రకు భారత ప్రభుత్వం హార్దికంగా అభినందించినట్లు ఆయన అన్నారు.

శ్రీ ఆర్. కె. నెహ్రూ ఆదివారంనాడు బెల్‌గ్రేడ్‌కు బయలుదేరి వెడతారు.

కయిరోలో ఆయన అరబ్ రిపబ్లిక్ కార్య

హత్యానేరం కొట్టివేత

9 మంది గిరిజనుల విడుదల

భద్రాచలం, ఫిబ్రవరి 17:— సాంబే ముత్తయ్యా అనుమానితులైన 8 మందిని జిల్లా సెషన్సు జడ్జి శ్రీ ఎ. ఆర్. బాలిరావు వ్రాసివేశారు.

ముద్దాయిలు దబ్బనూరులో సాంబేసింగయ్యను హత్య చేశారని నేరారోపణ.

శ్రీ కె. ఆర్. చౌదరి, బి. రామకృష్ణన్ ముద్దాయిల వాదం నిర్వహించారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ యం. రామకృష్ణారావు ప్రాసిక్యూషన్ నడిపారు.

హైదరాబాద్, ఫిబ్రవరి 17:— ఫ్రాన్స్ లోని లేయాన్ విశ్వవిద్యాలయంలోని నాగరకతా సంబంధ భారతీయ సంస్థ శాఖ అధిపతి, భాషాశాస్త్రవేత్త ప్రొఫెసర్ శ్రీమతి షార్లెట్ కెలియాట్ ఈనెల 23 వ తేదీని హైదరాబాద్ రానున్నారు.

కాశ్మీర్‌లో నిధి సేకరణ

రు. 22,61,000 లు

జమ్ము, ఫిబ్రవరి 17:— జాతీయ రక్షణ నిధికి కాశ్మీర్‌లో ఫిబ్రవరి 12 వ తేదీ వరకు రు. 22,61,000— వసూలు అయినట్లు కాశ్మీర్ ప్రధాని శ్రీ బక్షీ గులాంమహమ్మద్ నిన్న ఇక్కడ తెలియజేశారు.

ఈ మొత్తం కాక 5,084 గ్రాములబంగారం 2,064 గ్రాముల వెండి, 166 కాసులు కూడా నిధికి విరాళ మివ్వబడినవి.

అసెంబ్లీలో ఒక ప్రశ్నకు ప్రధాని శ్రీ బక్షీ గులాం మహమ్మద్ సమాధానం చెబుతూ ఈ నగదు, బంగారం, వెండి మార్చి 2 వ తేదీని ఇండియా, ఆర్థిక, మంత్రి శ్రీ మొరార్జీదేశాయి యిక్కడికి వచ్చినప్పుడు ఆయనకు అందజేయ్య బడగలదని తెలియజేశారు.

హైదరాబాద్, ఫిబ్రవరి 17:— నిజామాబాద్‌జిల్లాను 'కలరా వ్యాపించివున్న ప్రాంతంగా' పరిగణిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నేడు గెజెట్‌లో ప్రకటించింది.

విశాఖవద్ద లారీప్రమాదం

ఏడుగురు మృతి

(ఆంధ్రప్రభ విలేఖరి)

హైదరాబాదు, ఫిబ్రవరి 17:— శనివారం నాడు బొబ్బిరా విజయనగరం రోడ్డుమీద జరిగిన ఒక లారీప్రమాదంలో ఏడుగురు మరణించారు. మరణించినవారిలో నలుగురుస్త్రీలు కూడా వున్నారు. రోడ్డుమీదనుండి క్రింది గోతిలో లారీ పడిపోయినందున ఈ దారుణ సంఘటన జరిగింది.

మరణించినవారందరు లారీలో వున్నవారే. డ్రైవరుకు గాయాలు తగిలాయి. పోలీసులు ఈ సంఘటనపై దర్యాప్తుసాగిస్తున్నారు.

గజఈతగానికి జలగండం

విశాఖపట్నం, ఫిబ్రవరి 17:— ఇక్కడి హార్బరులోని విశాఖ అనే డ్రెడ్జరులో పనిచేస్తున్న రామారావు (32) లక్ష్మీనారం మధ్యాహ్నం నీటి గండంపాలయినారు.

హార్బరు కాలువవద్ద ఇతరులతో ఈదుతూ వుండగా రామారావు అలలో చిక్కి అదృశ్యమయారు.

ఆయన శవాన్ని తరవాత నీటిలో నుంచి వెదకి తీశారు. మరణ కారణం యేదో తెలియదు. (మా. ప్ర.)

పి.యస్.ఆర్ బ్రాండు కాఫీపొడిని
మీకు నమ్మకమైన కాఫీపొడి కావాలంటే
ఎల్లప్పుడు వాడండి
పి.యస్.ఆర్. కాఫీ & వక్కపొడి MFG Co
పోస్టు బాక్సు నెం 173 . విజయవాడ-1

'భారత్ ఇంగ్లీషు రీడర్సు' అమ్మకమునకు సిద్ధముగా నున్నవి
వేంకట్రామ అండ్ కో వారి
BHARAT ENGLISH READERS I
మూడవ తరగతి
ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటువారి 1-11-62 గెజెటులో ప్రకటించిన నూతన సిలబస్ ప్రకారము వ్రాయబడినది
రచయితలు:
శ్రీ K. A. జోనాథన్ B. Sc., L. T., ప్రిన్సిపాల్, వెస్లీ హైస్కూలు, సికింద్రాబాదు.
శ్రీ S. రామానుజం M. A. M. Ed. మద్రాసు
(సిలబస్ మాత్రము 12 న. పై) కాపీ వెల 70 న. పై.
పబ్లిషర్సు:
వేంకట్రామ అండ్ కో.,
విజయవాడ - మద్రాసు - హైదరాబాదు.
వారి అన్ని బ్రాంచీలలోను, ఇతర పుస్తక వ్యాపారస్థులవద్దను దొరకును



హ్యూలెట్స్ మిక్చర్
వాడి వెంటనే విముక్తి పొందండి
మీ వృత్తి కూర్చున్నచోటునుండి కదలనవసరం లేనిది,, కాయకష్టం లేనిది అయితే మీరు తరచు జీర్ణశక్తి కోల్పోయి బాధపడతారు. ఎందుకలా బాధపడాలి? హ్యూలెట్స్ మిక్చర్ వెంటనే శాశ్వతమైన నివారణ నిస్తుంది. అది జీర్ణకోశం లోపలి భాగమున సురక్షితమైన పూతగా నేర్పడి అందలి చిరాకు కల్గించు ఆమ్లసారములను నిస్సారముచేసి ఆహారము సక్రమంగా జీర్ణమగుటకు తోడ్పడును.
హ్యూలెట్స్ మిక్చర్ పిల్లల జీర్ణాశయ బాధలను కూడా చక్కగా పనిచేస్తుంది. అధికంగా విరేచనాలవుతుంటే నల్లమందు చేర్చిన హ్యూలెట్స్ మిక్చర్‌ను తీసుకోండి.
హ్యూలెట్స్ మిక్చర్ జీర్ణశక్తికి తోడ్పడును.
సి.జె. హ్యూలెట్ & సన్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్
86/A నైనియప్ప నాయకన్ వీధి, మద్రాసు.3
JWT-CJH-1929

సంగ్రహ ప్రకటనలు

ఆర్థిక విషయాలు

వేము తాకట్టు లేకుండ డబ్బు ఏర్పాటు చేస్తాము. నెలసరి వాయిదాలలో చెల్లించవచ్చు. వివరములకు: ఇంగ్లీషులో మాత్రమే వ్రాయండి.
CITIZEN TRADERS, BOMBAY-54.

కావలెను

శ్రీనిమల్ ఏిరాల్, ఎముకల పొడి, చేప పొట్టు, జిప్సం, గిట్టలపొడి, కొమ్ముపొడి, చర్మంపొట్టు, పల్లిమన్నం, వగైరా అమ్మదలచినా, కొనదలచినా మమ్ము సంప్రదించండి.
A. M. S. G. Dastagiri, Bank House, Konavaikalpalayam, Podanur, P.O., (Via) Coimbatore.

ప్రకటన

సర్వమేహరాజకృతం. సకల చర్మవ్యాధులకు ధర రు. 10. చిత్రకల్పం. బొల్లివ్యాధులకు ధర రు. 10. దయానంద ఔషధాలయం, నెల్లూరు (ఏ. పి.)

ఏజంటు కావలెను

రంగులు గ్యారంటీ గల దుప్పట్లను అర్డర్లు సేకరించుటానికి సమర్థతగల ఏజెంట్లు కమీషన్ పద్ధతిపై కావలెను. మంచి కమిషన్, వివరాలకు, ఇంగ్లీషులో వ్రాయండి.
SRI RAJA RANI TEXTILES, Komarapalayam P.O., (VIA) ERODE (S.I.).

కావలెను

రేడియోలు, కుట్టు మెషీన్లు, తాళాలు, ఎలెక్ట్రికల్ సామానులు వగైరాలకు అర్డర్లు బుక్‌చేసే నిమిత్తం ట్రావెలింగ్ ఏజంట్లు కావలెను. నెలకు రు 250/— యింకను ట్రావెలింగ్ అలవెన్సులు యివ్వబడును. రు 9/85 లకు స్పెసిమెన్ యితర పరికరాలు పంపబడును.
MADRAS TRADERS (A.P.) P. Box 1578, Delhi-6.

వేలం నోటీసులు

గోరంట్ల పంచాయితీ (అనంతపురంజిల్లా)

గోరంట్ల పంచాయితీ వారపు సంతమార్కెట్టు మరియు బస్ స్టాండులలో 1963—64 వ సంవత్సరమునకు సుంకములు వసూలు చేయు హక్కులు 28—2—1963 వ తేదీ గురువారం సాయంత్రం 3 గంటలకు గోరంట్ల పంచాయితీ ఆఫీసునందు పంచాయితీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గారిచే బహిరంగవేలం వేయబడును. సదరు వేలంలో పాల్గొనదలచిన వారు అందుకు నిర్ణీతమైన డిపాజిట్లు చెల్లించి పాట పాడవలెను. ఇతర అన్ని విషయములు ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును.
గోరంట్లపంచాయితీఆఫీసు (సం)జె.సుబ్బరాయుడు,
12—2—63. ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్.

కలికిరి పంచాయితీ

1963—64 సం. రము సంతమార్కెట్టు, బంట్‌మోటు, వెజిటబుల్ డైలీ మార్కెట్టు కబేళా వగైరాలకు ఫీజు వసూలుచేయు హక్కు కంట్రాక్టర్లు 1963 సం. రము ఫిబ్రవరి 21 వ తారీకున మధ్యాహ్నము 2 గంటలకు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరువారిచేగాని వారిచే నియమించబడిన అధికారిచేగాని బహిరంగముగా వేలం వేయబడును. ఆదే రోజున చెత్తబండికి ఒక ఎద్దును సప్లయి చేయుటకుగాను మధ్యాహ్నము 4 గంటలకు సీల్డు టెండరు తీసుకొనబడును. వేలములో పాల్గొనువారును, టెండర్లు వేయువారును షరతులను అనుసరించి డిపాజిట్లు చెల్లించి సవాళ్ళలో పాల్గొనవలెను. మిగతా వివరములు ఆఫీసు పనిచేయు వేళలలో తెలుసుకొనవచ్చును.
డి. వెంకటేశ్వర్లు, బి.ఏ.
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

వేలం మరియు టెండరు నోటీసు

కోటిపల్లి పంచాయితీ, తూ.గో. జిల్లా

ది. 28—2—63 సం. రం. తేదీ గురువారం మధ్యాహ్నం 2—00 గం. కు కోటిపల్లి పంచాయతీ కార్యాలయమునందు 1963—64 సంవత్సరములో ఫీజు వసూలుచేసుకొనుటకు ఈ దిగువ వేలపుపాటలు బహిరంగముగా కార్యనిర్వాహకాధికారిచేగాని లేక వారి అనుమతి పొందిన వరియొకరిచేగాని వేయబడును.

1. కోటిపల్లి వైపు బస్సు మరియు, కార్టు స్టాండు. (2) గోదావరి దక్షిణవైపు బస్సు మరియు కార్టు స్టాండు.

పాటలలో పాల్గొన దలచినవారు ఒక్కొక్క బస్సు మరియు కార్టు స్టాండుకు రు. 200— ధరావతు చెల్లించవలెను.

మరియు ఈ దిగువ సుదహరించిన వాటిని సప్లయి చేయుటకు టెండర్లు ఆదే రోజున సాయంకాలం 4—00 గం. వరకు తీసుకొని, 5—00 గం. కు తెరువబడును.

1. పంచాయితీ పెంటబండిని లాగు ఎద్దును మేపుటకు
చెల్లించవలసిన ధరావతు. రు. 20—00

2. గ్రామములో కిరసనాయిలు దీపములు వెలిగించు నిమిత్తం తెల్ల కిరసనాయిలు, అగ్గిపెట్టెలు సప్లయి చేయుటకు.
చెల్లించవలసిన ధరావతు. 20—00

యితర వివరములు పంచాయితీ కార్యాలయం పనిచేయు కాలమునందు తెలుసుకొనవచ్చును.
(సం) జగతా వెంకయ్య,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

కావలెను

ఒక మంచి సెకండ్‌హాండ్ ప్యాసెంజర్ పికప్ వాన్ వెంటనే కావలెను. కెపాసిటి 15 మంది మనుష్యులకు. డీసెల్ అయితే మంచిది. పూర్తి వివరములతో వెంటనేదిగువఅడ్రెసుకువ్రాయండి. బాక్సు నం. 254 ఎం. కేరాఫ్ ఆంధ్రప్రభ లిమిటెడ్, మద్రాసు—2.

వేలం అమ్మకము

ఒక డాడ్జి మిలిటరీ వాన్ బహిరంగ వేలములో 1—3—63 న. 3 గం. కు సొసైటీ ఆవరణలో అమ్మబడును. పాట పెట్టదలచినవారు రు. 500— డిపాజిట్టు కట్టవలెను. బండిని ఆఫీసు వేళలలో తనిఖీ చేసుకొనవచ్చును.
సెక్రటరి, అనకాపల్లి కో ఆపరేటివ్ అగ్రికల్చరల్ అండ్ ఇండస్ట్రియల్ సొసైటీ లిమిటెడ్, తుమ్మపాల, విశాఖపట్టణం డిస్ట్రిక్టు, ఏ.పి.

వేలం నోటీసు

నక్కపల్లి పంచాయతీ సమితి

నక్కపల్లి పంచాయతీ సమితి యాజమాన్య మునగల నక్కపల్లి వారపు సంతలో 1963—64 సం. నకు సుంకములు వసూలు జేసుకొను హక్కును బహిరంగముగా నక్కపల్లి పంచాయతీ సమితి కార్యాలయములో తే. 8—3—1963ది శుక్రవారం మధ్యాహ్నం 3 గం. లకు వేలము వేయబడును. పాటలో పాల్గొనువారు ముందుగా రు. 100 —లు ధరావత్తు చెల్లించవలెను. పాట షరతులు, విధులు మొదలగు వివరములు పంచాయతీ సమితి కార్యాలయములో పనివేళ లందు తెలుసుకొనవచ్చును.
(సం) వి. ఎ. రామరాజు,
బ్లాకుఅభివృద్ధి అధికారి, నక్కపల్లి.

వేలం మరియు టెండరు నోటీసు

చీపురుపల్లి పంచాయతీ

వేలము:—(1) శ్రీకాకుళం జిల్లా, చీపురుపల్లి పంచాయతీ యొక్క యీ దిగువ నుదహరించిన గుత్తలకు 1963—64 సం. రమునకు రుసుములు వసూలు చేసుకొనేహక్కులకు బహిరంగముగా తే. 23—2—63 దీ మధ్యాహ్నం 2 గం. నుండి పంచాయతీ ఆఫీసు భవనములో ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వారివలన గాని వారిచే అనుమతి పొందినవారిచేగాని వేలం వేయబడును. వేలములో పాల్గొన దలచువారు ముందుగా సాల్వెన్సీ సర్టిఫికేటును డిపాజిట్టున్ను దాఖలు చేయవలెను.

టెండర్లు:—(2) చీపురుపల్లి పంచాయతీకి ప్రతి దినము రెండు పూటలకు మూడు చెత్త బండ్లకు బలిష్టమైన మూడు ఎద్దులనూ మరియూ నెల 1—కి ఆరు కిర్సనాయిలు డబ్బాలు హె. పండ్రెండు నెలలకు 1963—64 సం. నకు సప్లయి చేయుటకు సీలువేసిన టెండర్లు తే. 23—2—63 దీ వగలు 12 గం. ల లోగా మాత్రం పైన వేలంలో చెప్పిన విధముగ టెండర్లు పుచ్చుకొని ఆదేరోజు 1 గంటకు టెండర్లు ఆఫీసులో వారి సమక్షమున తెరువబడును. డిపాజిట్లు వగైరాలు షెడ్యూలులో చూపబడినవి.

టెండర్లు:—(3) 1962—63 సం. రము నకు యీ దిగువ నుదహరించిన పనులు పూర్తి చేయుటకుగాను సీలువేసిన టెండర్లు తే. 25—2—63 దీ మధ్యాహ్నం 4 గం. ల వరకు మాత్రము పంచాయతీ ఆఫీసులో ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు వారివలనగాని, వారిచే అనుమతిపొందిన వారివల్లగాని డిపాజిట్లు రసీదులు జతపర్చిన టెండర్లు మాత్రము పుచ్చుకొబడును. అదే రోజు మధ్యాహ్నం 4—30 గం. లకు టెండరుదారు లేక వారిచే లిఖితమైన ఏజెంట్లు సమక్షమున టెండర్లు తెరువబడును.

నోటు:— వేలములో పాల్గొనుటకుగాను షరతులు, మరియు టెండరు దాఖలు చేయుటకు గాను ఫారములు పొందుటగురించిగాని వగైరా వివరములు పంచాయతీ ఆఫీసు పని చేయుకాలములో వచ్చి తెలుసుకోవచ్చును.

వ. నెం. గుత్తవేలముల వివరము.

1. రోజువారీ మార్కెట్టులో ఫీజు వసూలుచేసు కొనే హక్కు. డిపాజిట్టు రూ. 50—
2. వారపుసంతలో ఫీజులు వసూలుచేసుకొనే హక్కు. డిపాజిట్టు రూ. 100—
3. కబేళా ఫీజులు వసూలు చేసుకొనేహక్కు. డిపాజిట్టు మొత్తం రూ. 50—
4. కార్టుస్టాండులో ఫీజులు వసూలుచేసుకొనే హక్కు. డిపాజిట్టు రూ. 50—
5. బస్సుస్టాండులో ఫీజులు వసూలుచేసుకొనే హక్కు. డిపాజిట్టు రూ. 100—
6. బస్సు స్టాండులో కాఫీహోటలు పెట్టుకొనే హక్కు. డిపాజిట్టు రూ. 50—
7. బస్సుస్టాండులో కిళ్లీ బడ్డీ పెట్టుకొనుటకు డిపాజిట్టు మొత్తం రూ. 30—
8. మూడు చెత్తబండ్లకు మూడు ఎద్దులు సప్లయి చేయుటకు
డిపాజిట్టు మొత్తం రూ. 120—
9. నెల 1—కి ఆరు కిర్సనాయిలు డబ్బాలు హె. సప్లయి చేయుటకు.
డిపాజిట్టు మొత్తం రూ. 20—

వ. నెం. 1962—63. సం. నకు పనుల వివరం

1. బస్సుస్టాండులో ప్యాసింజర్సు షెడ్డు రిపేర్సు చేయుటకు
ఎస్టిమేటు. రూ. 2,000—
డిపాజిట్టు మొత్తం రూ. 100—
2. గుల్లివిందాడ అగ్రహారంనుండి శ్మశానంకు పోవు రోడ్డు వేయుటకు.
ఎస్టిమేటు రూ. 1,280—
డిపాజిట్టు మొత్తం రూ. 64—
3. ఇ. ఓ. క్వార్టర్సు కట్టుటకు
ఎస్టిమేటు. రూ. 6,400—
డిపాజిట్టు మొత్తం రూ. 320—

(సం.) టి. రామారావు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

ఎట్టి పరిస్థితినైనా ఎదుర్కొడానికి ప్రజలు సన్నద్ధులు కావాలి

కేంద్ర ఉపమంత్రి ఉద్బోధ

అలహాబాద్, ఫిబ్రవరి 16:— పారిశ్రామిక వ్యవసాయోత్పత్తులను ఇతోధికంగా అభివృద్ధి పరచి చైనీస్ ప్రమాదాన్ని ఎదుర్కొనడానికి ప్రజలు సన్నద్ధులు కావాలని సమాచార బ్రాడ్‌కాస్టింగ్ శాఖ డిప్యూటీమంత్రి శ్రీ షానవాజ్ నిన్న ఇక్కడ విజ్ఞప్తి చేశారు.

పట్నానుంచి విచ్చేసిన డిప్యూటీమంత్రి ఇక్కడికి 12 మైళ్ళ దూరంలో ఉన్న ఫుర్‌పూర్ గ్రామంలో ఒక పంచాయితీ భవనాన్ని తెరిచారు.

చైనీస్ ఏంచేయదలచుకున్నారో చెప్పడం కష్టమని, ఏమైనప్పటికీ ఎట్టిపరిస్థితినైనా ఎదుర్కొనడానికి ప్రజలు సంసిద్ధులుగా ఉండాలని ఆయన హెచ్చరించారు.

"మేమేశాంతికాముకులమని, ఏవిధాన్ని సామ్రాజ్యంగా పరిష్కరించుకోడానికి ఇండియాయే తిరస్కరిస్తున్నదని చైనీస్ ఎలుగెత్తి చాటుతున్నారు. కాని, కొలంబో ప్రతిపాదనలు అంగీకరించకపోవడంవల్ల చైనీస్ నిజస్వరూపం వెల్లడి అయింది. ఎవరు శాంతికాముకులో ఎవరు యుద్ధోన్మాదులో యిప్పుడు లోకానికి తెలిసిపోయింది" అని వివరించారు మంత్రి శ్రీ షానవాజ్.

చైనా ప్రారంభించిన ప్రచ్ఛన్న యుద్ధం మరింత హానికరం

జనరల్ కరియప్ప హెచ్చరిక

కలకత్తా, ఫిబ్రవరి 16:— చైనా ప్రారంభించిన ప్రచ్ఛన్న యుద్ధం, ప్రత్యక్ష యుద్ధం కంటె కూడా ప్రజల ధైర్య స్థైర్యాలకు ఎక్కువ హానికరమని జనరల్ కె. ఎం. కరియప్ప హెచ్చరిక చేశారు.

భారతదేశంలో ఉన్న తమ ఏజంట్ల ద్వారా చైనీస్ తెలివిగా దుష్ప్రచారం సాగిస్తూ భారతీయ యుద్ధ సన్నాహాలను భగ్నపరచడానికి ప్రయత్నిస్తున్నారని కూడా ఆయన అన్నారు.

నిన్న ఇక్కడ ఒక పరిశీలక వర్గం సమావేశంలో జనరల్ కరియప్ప ప్రసంగించారు. దురాక్రమణ దారులను పూర్తిగా వెళ్ళ కొట్టగలిగే బలం భారత దేశానికి పరిపూర్ణంగా లభించే వరకు పశ్చిమ దేశాలనుండి ఆయుధ సహాయం పొందుతూవుండడం అవసరమని ఆయనతెలియజేశారు. సీతాకాలంముగియగానేతిరిగి చైనా, ఇండియాపై దాడి చేస్తుందా అని ప్రశ్నించగా అందుకు జనరల్ కరియప్ప, ఈ ప్రశ్నకు సలుగురు వ్యక్తులు మాత్రమే సరియైన సమాధానం చెప్పగలరని, వారు శ్రీ మావో—త్సె, శ్రీ చౌ—ఎన్—లై, శ్రీ మావ్‌సే—టుంగ్, శ్రీ క్రుశ్చేవ్, తరవాత భగవంతుడు అని ఆయన తెలియజేశారు. మన సైన్యాధికారులు, సైనికులు చాలాగట్టి వారనడంలో సందేహంలేదని, అయితే మన సైన్య పరిమాణం మాత్రం అంత పెద్దది కాదని ఆయన వివరించారు.

కొలంబో ప్రతిపాదనలు ఆమోదించడంలో చైనీస్‌చేస్తున్న జాగు

అనుమానాలకు తావు ఇస్తున్నదని ఖాట్మండూ కమ్యూనిస్టుపత్రికవిమర్శ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15:— కొలంబో ప్రతిపాదనలను ఆమోదించడంలో అనవసరంగా అర్థ రహితంగా చైనీస్ చేస్తున్న జాగుతీవ్రమైన సందేహాలకు కారణమవుతున్నదని, ఇండియాతో వచ్చిన వివాదాన్ని చిత్తశుద్ధితో పరిష్కరించుకునే ఉద్దేశం వారికి లేదేమోనని శంకించవలసి వస్తున్నదని ఖాట్మండూ కమ్యూనిస్టు వారపత్రిక 'సమీక్ష' పేర్కొన్నది.

సరిహద్దులో ఇండియాయే దురాక్రమణ జరిపిందని చైనీస్ ఆరోపిస్తున్నప్పుడు అందుకు కొలంబోలో జరిగిన తటస్థ రాజ్యాల సమావేశం వల్ల ఉత్పన్నమైన పరిస్థితినైనా వారు అవకాశంగా తీసుకోక పోవడం, పరిష్కార సూచనల పట్ల వారి వైముఖ్యాన్ని బుజువు పరచడమే కాక, తప్పు వారిదేనన్న విషయం కూడా ధృవపడుతున్నదని కమ్యూనిస్టు పత్రిక వివరించింది. కొలంబో ప్రతిపాదనలు ఆమోదించడంలో చైనా చేస్తున్న జాగు, వారు నిజంగా శాంతి కాముకులని అంతకుముందు భావించినవారిలో కూడా తీవ్రమైన అనుమానాలను రేకెత్తించిందని పేర్కొన్నది. చైనీస్ వైఖరి ఇండియా, తదితర ఆసియా రాజ్యాలకు ఎట్టి నష్టం వాటిల్లజేసినా, చేయకపోయినా, చైనా — నేపాల్ భావి సంబంధాలపట్ల భయాందోళనలను రేకెత్తిస్తున్నదని కూడా పత్రిక విపులీకరించింది.

చైనీస్ కమ్యూనిస్టులు తటస్థ రాజ్యాల సూచనలను అంగీకరించి కమ్యూనిజం ప్రతిష్ఠను కాపాడడం అవసరమని కూడా ఖాట్మండూ కమ్యూనిస్టు పత్రిక సలహా ఇచ్చింది.

దేశ రక్షణకు 'మహాకుంభాభిషేకం'

శ్రీ శృంగేరి పీఠాధిపతుల సమక్షంలో

శృంగేరి, ఫిబ్రవరి 16:— విశ్వశాంతి కొరకు, ముఖ్యంగా విదేశీ దురాక్రమణనుంచి భారతభూమిరక్షణ నిమిత్తం 'మహాకుంభాభిషేకం' జరుగగలదని శృంగేరి మఠంనుంచి ఒక ప్రకటన వెలువడింది.

ఫిబ్రవరి 28వ తేదీని ప్రారంభమై ఈ ఉత్సవాలు మార్చి 4వ తేదీతో సమాప్తం కాగలవని తెలుస్తున్నది. మార్చి 2, 3 తేదీలు ఇందులో అతిముఖ్యమైనవని ఆ ప్రకటనలో వెల్లడించబడింది.

శృంగేరి పీఠాధిపతి జగద్గురు శ్రీ శంకరాచార్యులవారి ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లుజరుగుతున్నవి. భారతదేశమంతటి నుంచి ప్రముఖ వేదశాస్త్ర పండితులను, సంస్కృతపండితులను ఆహ్వానించడం జరిగింది.

పశుగ్రాసానికి విటమిన్ల ఉత్పత్తి

మాస్కో, ఫిబ్రవరి 16:— సోవియెట్ వైద్యశాస్త్ర పరిషత్తు వార్షిక సమావేశంలో ప్రసంగిస్తూ సోవియెట్ శాస్త్రవేత్త బుకిన్ విలువైన జీవ రసాయనిక పదార్థాలను — విటమిన్ల తోసహా — భారీ స్కేలులో ఉత్పత్తి చేయడానికి సోవియెట్ దేశంలో అన్ని విధాలా సౌకర్యాలున్నాయనీ, వాటిని పశు గ్రాసంలో ప్రవేశపెడితే పశు గణాభివృద్ధికి చాల తోడ్పడుతుందని చెప్పారు. జంతువులకు కొన్ని విటమిన్లు మాత్రమే అవసరమనీ పశుగ్రాసంలో ముఖ్యంగా విటమిన్లు ఎ, డి, బి—12 ప్రవేశపెట్టడం అవసరమనీ సూచించారు.

ఈ విటమిన్ల వల్ల పశుగ్రాసం చౌకగా తయారు చేయవచ్చును. పశువుల ఆరోగ్యంకూడా వృద్ధి అవుతుంది.

మశూచి నిరోధానికి టీకాల మందు ప్రయోజనం

ప్రజలకు డాక్టర్లు నచ్చచెప్పాలని మంత్రిణి సుశీలానయ్యార్ సూచన

పాట్నా, ఫిబ్రవరి 14:— భయ సందేహాలు లేక మశూచి నివారణకు టీకాలు వేసుకోడానికి అందరు చొరవతో ముందుకు రాగలగడానికి డాక్టర్లు అనుకూల వాతావరణం కల్పించాలని కేంద్ర ప్రభుత్వ ఆరోగ్యశాఖ మంత్రిణి డాక్టర్ సుశీలానయ్యార్ యిక్కడ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ బీహార్ శాఖ సమావేశంలో సూచించారు.

మశూచి నిర్మూలన కార్యక్రమం సఫలం కావడానికి డాక్టర్లు బాధ్యత వహించాలని ఆమె చెప్పారు. ప్రతి స్త్రీ, ప్రతి పురుషుడు, బాలిక బాలుడు టీకాలు వేసుకోవలసినదే. టీకాలవల్ల కలిగే మేలు తెలియక చాలామంది టీకాలు వేసుకోడానికి ముందుకు రావటంలేదు. ఉపాధ్యాయులు, స్వచ్ఛంద సేవాదళాల సహాయం తీసుకొని టీకాలు వేసుకొన వలసిందని ప్రజలకు నచ్చచెప్పడానికి డాక్టర్లు కృషి చెయ్యవలెనని ఆమె సలహా యిచ్చారు.

చైనా దురాక్రమణ కారణంగా కుటుంబ నియంత్రణ యిప్పుడు పనికిరాదని కొందరు భావిస్తున్నారని ఆమె చెప్పారు. ఆధునిక పద్ధతిని జరిగే యుద్ధంలో సైనికుల సంఖ్యాబలం కాక సామర్థ్యం ప్రధాన మన్నారు. ఏటా అర్భకులు, దుర్బలులు పుట్టడంవలనకలిగే ప్రయోజనమేమిటాలేదన్నారు.

ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వారు కుటుంబ నియంత్రణ కేంద్రాలను నెలకొల్ప దగునని ఆమె సలహా యిచ్చారు. వైద్యవిద్య ప్రమాణం పడిపోకుండా చూడవలసిన బాధ్యత డాక్టర్లు వహించా లన్నారు. వైద్య కళాశాలలు వైద్య సేవా కేంద్రాలుకూడా కావాలన్నారు. అక్కడ ఆధునిక పద్ధతిని ఆరోగ్య పథకాలు ప్రవేశపెట్టాలని చెప్పారు.

"మా స్వేచ్ఛకు హామీ ఇస్తే నౌకను వదిలివేస్తాము"

వెనిజులా ప్రభుత్వానికి 'అంజోటెగ్వి' నౌకను స్వాధీనంచేసుకొన్న తిరుగుబాటుదార్ల సూచన

కారకాస్, వెనిజులా ఫిబ్రవరి 16:— తమ రక్షణకు హామీయిచ్చే పక్షంలో తాము స్వాధీనం చేసుకొన్న అంజోవా టెగ్వీ నౌకను వెనిజులా జాతీయవిమోచనోద్యమం విప్లవకారులు వదలివేయగలరని ఆ ఉద్యమం ప్రతినిధి ఒకరు నేడు అన్నారు.

తమ ప్రతిపాదనకు ఎమ్మతించే పక్షంలో అంజోనాటెగ్వీనౌక యిప్పుడున్న చోటుకు సెనెటర్ అర్టురో ఉస్లర్ పియత్రి వచ్చి కెప్టెన్ విస్మర్ మెడినా రోజాస్‌తో రాయబారాలు ప్రారంభించాలని ఈ ప్రతినిధి అన్నారు.

ఈ నౌక నేటి ఉదయం సురినామ్‌కు ఉత్తరంగా 300 మైళ్ళ దూరంలో కనిపించింది. అమెరికన్ నౌకాదళానికి చెందిన ఒక విమానం అంజోవాటెగ్వీ నౌకమీదుగా పైన ఎగురుతూ వుందని, అయితే ఇంతవరకు ఆనౌకలో రేడియో ద్వారా ఎట్టివార్తలను పంపలేదని తెలుస్తున్నది.

ఫ్లారిడాలోని జాక్సన్‌విల్లీ స్థావరంనుంచి వెళ్ళిన అమెరికన్ నౌకాదళ విమానమే నౌక ఉనికిని కనిపెట్టింది.

వెనిజులా నౌకాదళాధికారి రియర్ అడ్మిరల్ రికార్డో సొసారియో ఒక ప్రకటనచేస్తూ నౌకలో ప్రభుత్వ సైనికుల ప్రవేశానికి ఆటంకం కలిగిన పక్షంలో అది ముంచివేయబడగలదన్నారు. ప్రెసిడెంట్ రోములా బెటన్‌కోర్ట్ ప్రత్యర్థులైన కమ్యూనిసు లు ఈ నౌకను గత మంగళవారంనాడు స్వాధీనం చేసుకొన్నారు.

19,229 మందికి నేత్ర చికిత్స

ఖమ్మంమెట్టు శిబిరంలో

హైదరాబాద్, ఫిబ్రవరి 16:— అంధత్వ నివారణకు తీసుకోదగు జాగ్రత్తలను గురించి గ్రామీణ ప్రజలకు నచ్చచెప్పవలసిందిగా ఇరిగేషన్ శాఖామంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి డాక్టర్లకు సూచనచేశారు.

ఖమ్మంమెట్టులో నెలరోజులుగా నిర్వహింపబడుతున్న నేత్ర చికిత్సాశిబిరం ముగింపు సందర్భంలో ఆ సూచన చేశారు.

శిబిరాన్ని నిర్వహించిన డాక్టర్ సి. శివారెడ్డి (సరోజినిదేవి హాస్పిటల్ సూపరింటెండెంటు) ని మంత్రి అభినందించారు.

ఈ శిబిరంలో ఈ నెలరోజులలోను 19,229 మందికి నేత్రచికిత్స జరిగింది. వారిలో [illegible]

ఏది ఏమయినా కాశ్మీర్ ఇండియానుంచి విడిపోదు

ఇందులో విదేశాల జోక్యం నిరర్థకమని శ్రీ బక్షి గులాంమహమ్మద్ ఉద్ఘాటన

అమృతసర్, ఫిబ్రవరి 17,— కాశ్మీర్ సమస్యా పరిష్కారానికి కొన్ని దేశాలు చేస్తున్న సూచనలు 'నిర్జీవంగాను, నిర్హేతుకంగాను, నిరకంర్థగాను' ఉన్నవని కాశ్మీర్‌లోని ఏ ప్రాంతాన్నికూడా ఇండియా వదలుకొనడం కలలో మాట అని కాశ్మీర్ ప్రధాని శ్రీ బక్షి గులాంమహమ్మద్ ఉద్ఘాటించారు.

ప్రస్తుత నూతన రాజకీయ పరిణామాలలో భారత—పాకిస్తాన్ దేశాలు సమరసంగా సంప్రదింపులు జరిపి గౌరవప్రదమైన పరిష్కారానికి రావడం సముచితమని విదేశాల ప్రతిపాదనలను ఆమోదించడానికి వీలులేదని శ్రీ బక్షీగులాంమహమ్మద్ సూచించారు.

'అమెరికా, బ్రిటన్‌ల వత్తిడులలావున్నా, ఎవరి సూచనలు ఏమైనా, ఏది ఏమయినా కాశ్మీర్‌ను భారతదేశంనుంచి ఎవరూ విడదీయలేరు' అని శ్రీ బక్షీ పునరుద్ఘాటించారు.

'భారతదేశం ఈ పృథ్విపై మనినంతకాలం కాశ్మీర్ దాని అంతర్భాగమై విరాజిల్లగలదు' అని ఆయన వక్కాణించారు.

అమృతసర్ నగర పాలకసంఘం శ్రీ బక్షీకి సారసన్మానం జరిపింది. తాత్కాలిక అధ్యక్షుడు శ్రీ బిషన్‌చందర్ మెహతా స్వాగతపత్రం సమర్పించారు.

స్వాగతపత్రానికి సమాధానమిస్తూ కాశ్మీర్ ప్రధాని జాతిద్వయ సిద్ధాంతాన్ని పట్టుకు పాకులాడే పాకిస్తాన్ వైఖరిని నిశితంగా విమర్శించారు.

ప్రజాస్వామ్యమైన సెక్యులర్ పద్ధతి రాజ్యాంగ ప్రయోగం కాశ్మీర్ విషయంలో జయప్రదమైనదని సెక్యులర్ సూత్రాలకు కాశ్మీర్ చిహ్నమనీ శ్రీ బక్షీ స్పష్టీకరించారు. పాకిస్తాన్ నేర్పాటుకు పూర్వమే కాశ్మీర్‌లో జాతిద్వయ సిద్ధాంతం బోధించడానికి శ్రీ జిన్నా రాగా ఆ యుసుకశృంగభంగం జరిగిందని శ్రీ బక్షీ పేర్కొన్నారు. భగవంతుని దివ్యఆధిపత్యంలోసంపూర్ణ విశ్వాసంగల వ్యక్తిగా భారతదేశానికి అతి ప్రియమైన 'సెక్యులరిజం'ను ఆరాధించే కాశ్మీర్ ఆదేశంలో సదా అంతర్భాగమై మనగలదని తాను విశ్వసిస్తున్నానని శ్రీ బక్షీ అన్నారు.

కాశ్మీర్ ప్రధానికి స్వాగతమిస్తూ పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ ప్రతాప్‌సింగ్ కైరాన్ దేశంలోని రాష్ట్రాలు చేతికి వ్రేళ్ళవంటివని అన్ని వ్రేళ్ళు కలిపి పిడికిలి బిగిస్తే శత్రువులు కన్నెత్తి అయినా చూడలేరని వక్కాణించారు.

హిందూపురంలో పోలీసు కాల్పులు

నలుగురు పోలీసు అధికారులకు గాయాలు

హైదరాబాద్, ఫిబ్రవరి 15:— అనంతపురం జిల్లాలోని హిందూపురంలో నిన్న ఉదయం రెండు వర్గాల మధ్య జరిగిన కొట్లాట సమయంలో పోలీసులు 24 సార్లు గాలిలో కాల్పులు జరిపారు. ఈ సందర్భంలో నలుగురు ఆఫీసర్లకు, పోలీసులకు గాయాలు తగిలాయి. మరి నలుగురిని ప్రథమ చికిత్సచేసిన తరువాత విడుదల చేశారు.

రమణస్వామి ఉత్సవాల సందర్భంగా రెండు వర్గాల మధ్య ఈ తగాదా బయలుదేరింది. గుర్తుతెలియని ఒక వ్యక్తి రాయి విసరడంతో కొట్లాట ప్రారంభమయింది. ఆ తరువాత అయిదువేలమంది చేరి అల్లరి ప్రారంభించారని తెలుస్తున్నది.

ఈ సందర్భంలో 1600 రూపాయల ఆస్తి నష్టమయింది. పోలీసుల జోక్యంవల్ల పరిస్థితి అదుపులోకి వచ్చింది.

ఒక వ్యతిరేకవర్గంవారి ఆస్తిని దోచుకోడానికి ప్రయత్నించారని తెలుస్తున్నది. జిల్లా కలెక్టర్, పోలీసు సూపరింటెండెంట్ వెంటనే అల్లరి జరిగిన ప్రాంతానికి వెళ్లారు.

నెకొండ సమితి ప్రెసిడెంటు, వైస్ ప్రెసిడెంట్ ఎన్నికఫలితాలు

వరంగల్, ఫిబ్రవరి 16:— శ్రీయుతులు ఘంటా వెంకటరెడ్డి, రామనాధంలు వరసగా ప్రెసిడెంటు, వైస్ ప్రెసిడెంటుగా నెకొండ పంచాయతీసమితి ఎన్నికయారు.

జీప్‌ను ప్యాసింజర్ ఢీకొనగా ఇద్దరి మృతి

సంబల్పూర్ దగ్గర సంఘటనలో మరి ముగ్గురికి గాయాలు

సంబల్పూర్, ఫిబ్రవరి 14: ఝుర్సుగూడకు మైలు దూరంలో లెవెల్ క్రాసింగ్ దగ్గర సంబల్పూర్ ఝుర్సుగూడ ప్యాసింజర్ ఢీకొనగా జీప్‌డ్రైవర్ ఆరేళ్ళబాలికమరణించారు. మరి ముగ్గురికి తీవ్రమైనగాయాలు తగిలినవి.

అన్ని కాలేజీలలో నిర్బంధ సైనిక శిక్షణ

మార్చి 1 న రాజ్యసభలో అనధికార తీర్మానంపై చర్చ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16:— కళాశాలలన్నిటిలో నిర్బంధ సైనిక శిక్షణ ప్రవేశపెట్టే విషయమై రాజ్య సభ మార్చి 1వ తేదీని అనధికార తీర్మానంపై చర్చ జరుపుతుంది.

తీర్మానాన్ని శ్రీ పన్నాలాల్ సరేగి (కాంగ్రెస్) అందజేశారు. అన్ని కాలేజీలలో నిర్బంధ సైనిక శిక్షణను ప్రవేశపెట్టడానికి అనుసరించదగు ఉత్తమ పద్ధతిని పరిశీలించే నిమిత్తం ఒక కమిటీని నియమించాలని తీర్మానంలోకోరబడింది.

మరి రెండు అనధికార తీర్మానాలు కూడా మార్చి ఒకటవ తేదీనిపర్యాలోచించబడగలవు. వీటిలో ఒకటి శ్రీ విమలకుమార్ చోర్డియా (జనసంఘ్) ప్రతిపాదించినది. ఏవర్గంవారిలో నయినా వెనుకబడిన తనాన్నితెలుసుకోదగు ప్రమాణాలను నిర్ణయించడం, కులం, మతం, వర్గం కాక ఆదాయాన్ని బట్టి నిర్ణయాలను సూచించడం ఈ తీర్మానంలోని విషయం. రెండవది: శ్రీ ఏ. యం. తారిక్ (కాంగ్రెస్) ప్రభుత్వం దినపత్రిక [illegible]

ఎల్. జి
మిశ్ర ఇంగువ
లాల్‌జి గోధూ అండ్ కంపెనీ
హెడ్డాఫీసు: బొంబాయి బ్రాంచి: కుంభకోణం
ప్రతి చోట నాణ్యతకు ఉత్తమమైనదిగా పరిగణింపబడినది
దేశీయ ఉత్పత్తి
దేశవ్యాప్తంగా పేరొందినది.
సాపుకారుపేట, మద్రాసు-1.
No. 1.

సూపర్‌ఫాస్ఫేట్
వాడకంతో వేరుశెనగ ఇబ్బడి, ముబ్బడిగా పండుతున్నదని మీకు తెలుసా?
సూపర్‌ఫాస్ఫేట్ మొక్కలకు పుష్టి నివ్వ డానికి అవసరమైన మూడు పదార్థాలలోను ఒకటి. పంట పుష్కలంగా పెరగడానికి మొక్కలకు పుష్టి వుండాలి. విత్తుటనుంచి మొక్కలు ఎత్తగానే వాటికి సూపర్‌ఫాస్ఫేట్ లభ్యమైతే అవి ఏపుగా పెరగడమేగాక గట్టిగా పాదుకొని పోగలవు కూడా. సూపర్‌ఫాస్ఫేట్‌లో నీటిలో కరిగిపోగల భాస్వరపు ఆమ్లం నూటికి 16 వంతులు వుండగలదు కనుక, సూపర్‌ఫాస్ఫేట్ త్వరితంగాను, తేలికగాను మొక్కలకు లభించగలవు.
విస్తృతంగా నిర్వహించబడిన పరిశోధనలలో సూపర్‌ఫాస్ఫేట్ వేసిన పొలాలలో వేరుశెనగ ఎక్కువగా పండినట్లు రుజువైంది. దూసారాలి వృద్ధికి సూపర్‌ఫాస్ఫేట్ వెన్నెముక వంటిది.
మీ వేరుశెనగ పంటకు సూపర్ ఫాస్ఫేట్ అత్యవసరం.
వివరాలకై వ్రాయండి:
సదరన్ రీజినల్ కమిటీ
ది ఫెర్టిలైజర్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా
పి. బి. నెం. 12, మద్రాసు-1
FDS/FA/JTG

మనోహరమైనది... పొదుపైనది
నేషనల్-ఎక్కో
బ్యాటరీ మోడలు బి-755



ఇదిగో నేషనల్-ఎక్కో వారు ఆవిష్కరిస్తున్న ఒక సరి క్రొత్త బ్యాటరీ మోడలు. దానికి అందమైన క్యాబినెట్. 'హై-ఫ్లక్స్' లౌడ్‌స్పీకరు కలవు మరియు అది పనిచేయుటకయే బ్యాటరీ కరెంటు ఖర్చు లెక్కలోనికి రానంత తక్కువ! మీ దగ్గరలోనున్న డీలరు దానిని ఉచితముగా పెట్టమని వేడి వినండి!
మోడలు బి-755 డ్రై బ్యాటరీ సెట్. 5 వాల్వులు, 3 బ్యాండ్‌లు, టోన్ కంట్రోలు ధర రు. 355-00 ఎక్సైజు డ్యూటీతో. సహా; పన్నులు అదనము. మెయిన్స్ కరెంటుమీద పనిచేసే ఎసి/డిసి మోడలు కూడ లభిస్తోంది
నేషనల్-ఎక్కో రేడియోలు శ్రేష్ఠమైనవి... అవి మ్యానుఫాక్చర్ చేయబడినవి
జెనరల్ రేడియో & అప్లయన్సెస్ లిమిటెడ్
బొంబాయి . కలకత్తా . మద్రాసు . ఢిల్లీ
పాట్నా . బెంగుళూరు . సికింద్రాబాదు

ఫినోలెక్స్
పివిసి ఇన్‌సులేటెడ్, బ్రెయిడెడ్ మరియు లాకర్డ్ కేబుల్సు వెనుక ఏమున్నది?

Research, testing facilities, pilot plant runs, production capacity and no doubt experience. These are the reasons for our high quality—a quality which ensures

* High temperature resistance.
* Clear, glossy film.
* Flame retardance.
* Fray prevention.
* Fungus resistance.

Finolex
హౌస్ వైరింగుకు పివిసి ఇన్‌సులేటెడ్ కేబిల్సు, మరియు ఆటో కేబిల్సు, పివిసి ఇన్‌సులేటెడ్, బ్రెయిడెడ్ మరియు లాకర్డ్ కేబిల్సు.
తయారు చేసినవారు:
ఇండియన్ కేబిల్ ఇండస్ట్రీస్
బొంబే పూనా రోడ్డు
పింప్రి (పూనా డిస్ట్రిక్టు)
మహారాష్ట్ర స్టేట్.
స్టాండింగ్ కమిటీ (ఎస్ అండ్ సి) ఆల్ ఇండియా స్టేట్ ట్రాన్స్‌పోర్టు అండర్ టేకింగ్సు కాన్ఫరెన్సుతో కంట్రాక్టు.
హౌస్ వైరింగ్ కేబిల్సుకు డిస్ట్రిబ్యూటర్సు:
సౌత్ ఇండియా కార్పొరేషన్ (ఏజన్సీస్) ప్రైవేట్ లిమిటెడ్,
ఎలెక్ట్రికల్ డిపార్టుమెంటు, 6 ఆర్మీనియన్ వీధి, మద్రాసు—1.
(బ్రాంచీలు: కోయంబత్తూరు, మదురై, విజయవాడ, బెంగుళూరు)

వెకో విరోచన టాబ్లెట్
కడుపులో మెలిపెట్టదు. అన్ని మెడికల్ షాపులలో, కిరాణా కొట్లలో దొరకును.
ఇండియన్ డ్రగ్ కంపెనీ, విజయవాడ-2

నాకాస్
వేటిమండి ఉబ్బసపు వ్యాధితో బాధపడను కిరంలేదు. ఈవ్యాధి నిర్మూలనకుగాను 30సం.ల పరిశోధనా ఫలితముగా అత్యద్భుతమైనటువంటి, పరమ సులభ క్రియలను మూలికలతో తయారైన ఆయుర్వేదవుషధం. ఎంత మొండివ్యాధికైనను శక్తకనె బాధ నివారించ చేయుటయేగాక కొంత కాలము సేవించిన తిరిగి చూపెట్టదు.
శ వి. పీ రు. 3—75. పోస్టేజి ప్రత్యేకము
ఇండియన్ మెడికల్ హాల్, విజయవాడ-2.

భీమవరం డిపోలో ఆర్. టి. సి. బస్సుల దుస్థితి

భీమవరం, ఫిబ్రవరి 17:— ఇక్కడి బస్సు స్టాండులోను యీ ప్రాంతాలలోనూ ప్రయాణికులు నిప్పటినుండి ఆర్. టి. సి. బస్సులు సరిగా లేక నానా అవస్థలు పడుతున్నారు.

ఉన్న ఆర్. టి. సి బస్సులు సరియైన స్థితిలో లేకపోవుటే బస్సులు నడవకపోవటానికి కారణమని తెలియుచున్నది. (మ. వి.)

STEAM PIPES
బాయిలర్ ట్యూబులు
ఫిట్టింగులు
M. J. PATEL & CO.,
177, Nagdevi St., Bombay-3
PHONE: 321816

'వృత్తులు పోయిన స్వర్ణకారులకుపనులు కల్పించాలి'

కొత్తవలసపిర్కా సంఘ అభ్యర్థన

కొత్తవలస, ఫిబ్రవరి 11:— కొత్తవలస పిర్కా స్వర్ణకారుల సంఘ సర్వసభ్య సమావేశం శ్రీ [illegible] అధ్యక్షతగింది స్థానిక వెంకటేశ్వరా టాకీసులో జరిగినది. [illegible] కాంగ్రెసు [illegible] శ్రీ వి. [illegible] ప్రసంగించారు.

14 కేరట్ల బంగారంతో నగలు చేయుటం అత్యంత కష్టతరమైన పనియని, సంజాకి కట్టడం బాటు కాదని, అందుచేత ప్రభుత్వం నగలకు 20 క్యారెట్ల బంగారానికి అనుమతించుట అవసరమని, కావున ప్రభుత్వం బంగారపు నిబంధనను పునః పరిశీలించవలసిందని కోరుచూ తీర్మానించారు.

విద్యార్హత, వయస్సులతో నిమిత్తం లేకుండగా, వృత్తులు కోల్పోయిన స్వర్ణకారులకు ప్రభుత్వ కర్మాగారాలలోను, చేతివృత్తుల కేంద్రాలలోను పనులు కల్పించవలసిందిగాను, అంతవరకు వీరికి తాత్కాలిక ఆర్థిక సహాయం అందజేయవలసిందిగాను ప్రభుత్వాన్ని కోరుచూ తీర్మానించారు.

విశ్వకర్మ ఫెడరేషన్ అధ్యక్షుని విజ్ఞప్తి

యలమంచిలి, ఫిబ్రవరి 12:— స్వర్ణకారుల ఆకలిబాధను తొలగించుటకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సత్వరచర్య తీసుకోవలసిందిగా ఆంధ్రప్రదేశ్ విశ్వకర్మ ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీగానాల రాధాకృష్ణయ్య యలమంచిలితాలూకా స్వర్ణకారుల మహాజనసభలో విజ్ఞప్తి చేశారు.

యలమంచిలి తాలూకా, స్వర్ణకారుల మహాజనసభ మొన్న యిక్కడ శ్రీ వీరభద్రేశ్వర ఆలయంవద్ద శ్రీ వీసం సన్యాసినాయుడు(ఎం.ఎల్.ఎ.) అధ్యక్షతను జరిగింది. శ్రీ గానాల రాధాకృష్ణయ్య సభను ప్రారంభించారు. ప్రభుత్వము బంగారు కంట్రోలు ఆర్డినెన్సు పెట్టుటవల్ల స్వర్ణకారులు క్లిష్టపరిస్థితులకు గురియైనారనియు సమస్య పెరిగి ఆకలిబాధలకు గురియగుచున్నందున ప్రభుత్వం వెంటనే సత్వరచర్య తీసుకోవాలని ఆయన వక్కాణించారు. పరిశ్రామల ఉత్పత్తి ఫ్యాక్టరీలలోను కర్మాగారములలోను, సహకార సంఘముల ద్వారాను, వారికి ఉద్యోగములు కల్పించి జీవనోపాధి చూపించవలెనని అంతదనుక, ప్రభుత్వ సంక్షేమ నిధినుంచి ఆర్థిక సహాయము గావించవలెననీ, ఆయన కోరారు. తాలూకా, జిల్లా సంఘములు తమలోతామువిభేదాలు పెట్టుకొనక, ఐకమత్యముతో ఫెడరేషనుకు అనుబంధముగా నుండవలెననియు ప్రభుత్వముఅమలు పరచినఆర్డినెన్సు అతిక్రమించరాదని, కూడ అన్నారు. స్వర్ణకారుల ప్రాచీన చారిత్రక విషయములతో రాష్ట్రస్థాయిలో జరిగిన బందరు తాలూకా చింకలపూడి సభా నిశేషములను వివరించారు.

శ్రీ అప్పల్ల వీరభద్రం మాట్లాడుతూ, గ్రామస్థాయిమొదలు జిల్లాస్థాయి వరకు గల సంఘములు ఆ యా అధికారులకు తమ నివేదికలను పంపుకొని తగిన కార్యక్రమము రూపొందించుకొనవలసినదిగా కోరారు.

యీ దిగువ తీర్మానములు ఏకగ్రీవంగా ఆమోదింపబడినవి.

తే. 4—2—63 ని బందరు తాలూకా చింకలపూడి గ్రామములో జరిగిన మహాసభలో రూపొందించిన వెండి, బంగారు పనివారల సంఘమునకు యీ తాలూకా సంఘము అనుబంధసంఘముగా నుండవలెను. చింకలపూడి మహాజనసభలో గావింపబడిన తీర్మానములను ఏకగ్రీవముగా ఆమోదించవలెను. గ్రామ, పట్టణ, తాలూకా, స్థాయిలో యీ సంఘము తరఫున ఒక మెమోరాండమును తయారుచేసి, ఆ యా అధికారులకు తమ ప్రతినిధులద్వారా రాయబారము వెడలి మెమోరాండం సమర్పించుటకును తీర్మానించట మయినది.

నిడదవోలు సభ అభ్యర్థన

నిడదవోలు, ఫిబ్రవరి 13:— కొవ్వూరు తాలూకాలోని స్వర్ణకారులు నిడదవోలులోని గౌరిశంకర సత్రంలో సమావేశమై తమ భవిష్యత్తును గురించి చర్చించారు. సభకు సుమారు 400 మంది వచ్చారు. శ్రీ వాదపల్లి సత్యనారాయణ సభకు అధ్యక్షత వహించారు. శ్రీయుతులుగోవరాజు వెంకటానందం, మందరపు విశ్వనాధ శాస్త్రి, పెట్లసాంబయ్య, కొట్టేటు సత్యము, ఎర్రోజు రామాచార్యులు మాట్లాడారు. పిమ్మట దిగువ తీర్మానం ఆమోదించబడింది.

ప్రభుత్వం బంగారంగురించి ఆర్డినెన్సు చేసినది మొదలు స్వర్ణకారులు పనులులేక ఆకలి బాధలతో అల్లాడుతున్నారు గాన ఆర్డినెన్సు అమలులో నున్నంతకాలం స్వర్ణకారులకు ప్రభుత్వం శిల్ప నైపుణ్యం ప్రకటించు కర్మాగారాలలో తగు ఉద్యోగములు కల్పించి వారి సంతతికి ఉచిత విద్యావసతి సౌకర్యములు కల్పించవలసినదిగా ప్రభుత్వమును కోరడమైనది.

దిగువ పేర్కొన్నవారితో స్వర్ణకారుల కార్యవర్గం ఎన్నుకోవడమైనది.

శ్రీయుతులు మందరపు విశ్వనాధశాస్త్రి, బూర్గుల అక్షయలింగం, పెట్ల సాంబశివరావు, కొరుమిల్లి సుబ్బారావు, కొమ్మోజు గున్నయాచార్యులు, మందరపు అప్పారావ్, లావేటి రామలింగాచార్యులు, మండా వెంకటరత్నం, ఎర్రోజు రామాచార్యులు, కందిగంట జంగమయ్య, గున్నాబత్తుల సత్యము.

బంగారం పనివారలకు నగదు, బియ్యం సాయం

విజయవాడ, ఫిబ్రవరి 16:— విజయవాడ పట్టణ విశ్వ కర్మ ఉద్యోగుల సంస్కృతి సంఘమువారి యాజమాన్యమున జూబిలీకళ్యాణ్ హాల్, విజయవాడ—1 లో శ్రీ అల్లూరాం జనరల్ సేఫ్ కంపెనీ ప్రొప్రయిటరు శ్రీ అల్లూరాంగారి అధ్యక్షతను బంగారు పనివారల సహాయార్థము సభ జరిగింది.

శ్రీ అల్లూరాంగారు, గోల్డు కంట్రోలువల్ల నిస్సహాయులైన బంగారు పనివారల బాధలను విని వారి సహాయార్థం రూ. 101— విరాళమిచ్చారు. పై సంఘమువారు 4 బస్తాలబియ్యం బంగారు పనివారల సహాయార్థమిచ్చారు.

మాకవరం స్వర్ణకారుల విజ్ఞాపన

మాకవరం, ఫిబ్రవరి 13:—శ్రీకాకుళంజిల్లా పాత పట్నం తాలూకా మాకవరంగ్రామం స్వర్ణకార్మికులుముఖ్యమంత్రికి, ఆర్థికమంత్రికి మెమోరాండం సమర్పించారు. మెమోరాండంలో ఇలా తెలియజేశారు.

''కేంద్ర ప్రభుత్వము బంగారం విషయమై అమలు జరిపినచట్టముల ప్రకారం మావృత్తులు హఠాత్తుగా ఆగినవి. వేరే వృత్తులు లేనివారమై మాకుటుంబాలతో పస్తు తిండిలేక అనేక యిబ్బందులపడుచున్నాము. ఇక మేము బ్రతుకుటకు తగు రక్షణ సౌకర్యములు కల్పించి ఈ పేదకుటుంబాలు రక్షించుగలందులకుమిక్కిలి ప్రార్థిస్తున్నాము.''

బందరులోని వి. జె. కె. ఇండస్ట్రియల్ స్కూలు వార్షికోత్సవ సభలో జిల్లాకలెక్టరు శ్రీ ఎస్. ఎ. కరీం ప్రసంగిస్తున్న దృశ్యం

డెల్టా రైతుల కడగండ్లు

నివారణకు ప్రభుత్వం పూనుకోవాలని శ్రీ ఎన్. జి. రంగా విజ్ఞప్తి

నిడుబ్రోలు, ఫిబ్రవరి 16:— గుంటూరు, గోదావరి, కృష్ణా జిల్లాలలోని రైతులు నేను కడ బియ్యానికి, ధాన్యానికి వుంటున్న ధరల పరిస్థితి చూచి నిరుత్సాహపడుతున్నారు.

ఈ సందర్భంలో కేంద్రప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించడం అవసరమని మొన్న యిక్కడ శ్రీ ఎన్. జి. రంగా పత్రికాప్రతినిధులతో అన్నారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు:

ధాన్యంధరలు పడిపోయి అన్ని ప్రాంతాల డెల్టా రైతులు దెబ్బతినకుండా ధరలనునిలబెట్టు కలమని పదే పదే కేంద్రమంత్రులు, ప్లానింగ్ కమిషన్ గట్టి హామీలు యిస్తూ వచ్చారు. ఇంతకు పూర్వం ఆరుసంవత్సరాలలోపున ఎన్నడూ నేడున్నంత తక్కువగా యీ ప్రాంతాలలో ధాన్యం ధరలు లేవు.

మిల్లర్లకు బ్యాంకీలు అడ్వాన్సు యివ్వక పోవడం, కేరళ ప్రాంతంలోని బియ్యం కొనుగోలుదార్ల రవాణా అయిన బియ్యం దిగుమతి చేసుకొన నిరాకరించడం, అవసరమైన వ్యాగన్లు రైల్వే సరఫరా చేయకపోవడం, యివన్నీ కలిసి రైతుని యిట్టి దౌర్భాగ్యస్థితికి దిగజారడానికి కారణమని తెలియవచ్చింది.

దీనికి భూమిశిస్తు బిల్లుతోపై 50 శాతం వరకు పెరిగిన పన్నులను రెవిన్యూ అధికారులు వసూలు చేస్తూండడం కూడ కారణంకాకతప్పదు.

ఈ యేడు అర్ధ రూపాయి వాటా పంట కూడా పరి పండలేదు.''

వానిపంట, హెచ్చుపన్నులు వల్ల ధరల తగ్గుదల, రైతుని పేదరాచి వేస్తున్నాయని, యీ పరిస్థితుల నివారించి రైతును పరిరక్షించ ప్రభుత్వంపూనుకోవాలని కూడ ఆయన అన్నారు.

విలక్షణలక్షితం వైద్యుని వృత్తి

రంగరాయ మెడికల్ కాలేజీలో శ్రీ పి.హెచ్.ఎన్.బి. శర్మఅభిభాషణ

కాకినాడ, ఫిబ్రవరి 14:— ఇంజనీరు పొరపాటు వలన వంతెన విరిగి కూలితే ఆ వారధిని పునఃనిర్మించుకోవచ్చు. కాని, హృద్రోగ పరీక్షలో డాక్టరు నిదానం చెసిగి నిర్ణయం భ్రష్టమయితే, వివరకు రోగి గుండెలు స్తంభిస్తే ప్రపంచంలోని డాక్టర్లంతా శ్రమించినా ఆ గుండెను చైతన్యవంతం చేయలేరు. కాగా, వృత్తులన్నింటిలోను డాక్టరు వృత్తి క్లిష్టమైనదీ, అత్యంత విలక్షణమైనదీ, అని ఆంధ్ర పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ శ్రీ పి. హెచ్. ఎన్. బి. శర్మ స్థానిక రంగరాయ మెడికల్ కాలేజి విద్యార్థిసంఘ స్మృతికోత్సవసభలో ప్రసంగిస్తూ వక్కాణించారు.

ఈ సభకు జనరల్ ఆస్పత్రి సూపరెండెంటు డాక్టర్ పి. ఎస్. రావు అధ్యక్షత వహించారు. ప్రధానమైన వైజ్ఞానిక విషయాలలో ఇతోధికమైన పరిశోధన, ప్రత్యేక చింతన, అవసరం అని ఆయన వక్కాణించారు.

వైస్ ప్రిన్సిపాల్ డాక్టరు ఎల్.వి. గోపాలకృష్ణమూర్తి సభాగతులకు స్వాగత మిచ్చారు. కార్యదర్శి శ్రీ బ్రహ్మానందం వార్షిక నివేదిక చదివారు.

విద్యార్థినులు ఆశాలత, లక్ష్మి ప్రభృతులును శ్రీయుతులు అప్పారావు, అయ్యంగార్, రామకృష్ణంరాజులు జాతీయగీతం గానంచేశారు.

ప్రధాన కార్యదర్శి శ్రీ వెంకటేశ్వరరావు వందనసమర్పణతో ఉత్సవ కార్యక్రమాలు ముగిసినవి.

ధన్‌బాద్‌వద్ద అగ్నిప్రమాదం

ఎనిమిదిమంది మృతి

ధన్‌బాద్, ఫిబ్రవరి 16:— జాల్‌గోరా బారారీ బొగ్గు గనులవద్ద జరిగినఅగ్నిప్రమాదంలో ఎనిమిదిమంది కార్మికులు మరణించారు. వీరిలో ముగ్గురు స్త్రీలు కూడావున్నారు. ఒకపాకకునిప్పు అంటుకోగా అందులో నివసిస్తున్న వారు అందరు మరణించారు. పోలీసులు ఈ సంఘటనపై దర్యాప్తు సాగిస్తున్నారు.

ఐ. ఎల్. టి. డి. కార్మికుల హక్కులు

పరిరక్షించుకొనుటకు సంఘం స్థాపన

మంగళగిరి, ఫిబ్రవరి 14:— ఆంధ్రప్రదేశ్ లోని ఐ. యల్. టి. డి. బ్రాంచీల కార్మికుల సమావేశం గత ఆదివారం శ్రీ తమ్మారంగారెడ్డి(అడ్వకేటు గుంటూరు) అధ్యక్షతనుయిక్కడ జరిగింది. ఆంధ్రరాష్ట్ర ఐ. యల్. టి. డి. మజ్దూర్ యూనియన్ అను పేరుతోసంఘమును స్థాపించారు. దీనిని రిజిస్టరు చేయుటకు ప్రత్యేకం కమిటీని నిర్ణయించారు.

ప్రతి డిపోకు ఒక్కొక్క యూనిటును ఏర్పాటు చేయుటకును ఐ. ఎస్. టి. డి. మానేజిమెంటుకును, వర్కర్సు యూనియన్‌లకును మధ్య జరిగిన ఒడంబడిక నిరాకరించుచూ ఆది అమలు పరుచుటకు వీలు లేదని యీ విషయములు ప్రభుత్వ దృష్టికి తీసుకొని వెళ్లి కార్మికుల హక్కులు నిలబెట్టుకొనవలెనని తీర్మానించారు.

ఈ దిగువ కార్యవర్గము ఎన్నుకొనబడెను.

శ్రీ తమ్మారంగారెడ్డి అధ్యక్షులు, శ్రీయుతులు జజ్జులసీతారామయ్య, బుల్లాకోటయ్య చన్నాకోటయ్య ఉపాధ్యక్షులు, శ్రీ జి. వి.ఆంజనేయశర్మ జనరల్ సెక్రటరీ, శ్రీయుతులు శ్రీ పి. సోమసుందరం కె. వెంకటస్వామి సహాయ కార్యదర్శులు, మరి 11మంది సభ్యులు.(మ.వి)

ప్రభుత్వరంగంలో ఎక్కువ ఉద్యోగాలు

విశాఖపట్నంజిల్లా వివరాలు

విశాఖపట్నం, ఫిబ్రవరి 16:— [illegible] సెప్టెంబరు నెల త్రైమాసిక వివరాలను బట్టి చూస్తే విశాఖపట్నం జిల్లాలో ఉద్యోగాలు ప్రభుత్వరంగంలో ఎక్కువగా పెరిగినట్లు తెలుస్తున్నది. ప్రభుత్వ రంగంలో ఈ సంఖ్య 45,466 నుండి 46,079 కి పెరిగింది. కాని ప్రైవేటు రంగంలో 26863 నుంచి 23,652 కు పడిపోయింది.

రోజువారి పనిచేసే కార్మికులను కన్‌స్ట్రక్షన్ డివిజన్‌లో పని పూర్తి అయిన కారణంగా తీసివేసినందునా, జలపుట్ డాం పనిలో ఎలక్ట్రిసిటీ డివిజన్ కార్మికులను తీసివేసినందునా ఈ తగ్గుదల కనిపిస్తున్నదని తెలుస్తున్నది.



పూవు మీ అదృష్టం చెప్పగలదు

మీ భవిష్యత్తులో ఏమి జరుగబోతున్నదిన్నీ, మీ సరియైన వర్తమానము [illegible] ఒక పోస్టు కార్డు పైన మీకు ఇష్టమగు ఒక పుష్పము పేరును, మీరు వ్రాయు తేది, సమయమును [illegible] వెంటనే వ్రాసి పంపండి. జ్యోతిష శాస్త్రములోని [illegible] 12 మాసముల లోపల [illegible] జీవిత మార్గము, [illegible] ఆరోగ్య విషయము, పరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, నిధి నిక్షేపములు, లాటరీ, ఆకస్మాత్తు ద్రవ్యలాభము మొదలగువానిని గురించి స్పష్టముగా మానవారీగా వ్రాసి రు. 1-25 వ. పై. లకు [illegible] వి. పి. గా పంపగలము. (వి. పి. చార్జీలు ప్రత్యేకం. [illegible]) [illegible] ఒకసారి పరీక్షించండి. ఆర్డరు ఇంగ్లీషులో వ్రాయండి.

Pt. Dev Dutt Shastri, Raj Jyotish (AV): JULLUNDUR CITY.

జలుబులు, నొప్పులు, బాధలకు లిటిల్స్ ఓరియంటల్ బాం

నొప్పులు, బాధలకు లిటిల్స్ ఓరియంటల్ బాం తక్షణమే శమనం చేకూర్చి దీర్ఘకాలం గుణమిచ్చును. జలుబులు, నొప్పులు, బాధలు వగైరాలకు సర్వతోముఖంగా అది కల్పించే ప్రత్యేక శమనమువల్లనే, ప్రపంచఖ్యాతి గాంచినది. అందుచేతనే లిటిల్స్ ఓరియంటల్ బాం ప్రతి యింటిలో సిద్ధంగా వుంచబడుతుంది.

రేడియో

మంగళవారం— ఫిబ్రవరి, 19
శక 1884 మాఘ 30

హైదరాబాద్ - ఎ 405.4 మీ

ఉదయం: 6—30 సుప్రభాత్, 6—35 కార్యక్రమ వివరణ, 6—55 సూక్తి ముక్తావళి, 7—00 తే. వా., 7—15 ప్రస్తుతాంశం, 7—20 హిందూస్థానీ సంగీతశిక్షణ, 7—30 జి. వి. శ్రీరాములు, సితార్, 11—40 ఉన్నత పాఠశాలలకు సంస్కృత పాఠము, 12—30 కార్మికుల కార్యక్రమం, 1—30 వాద్యగోష్ఠి, 1—50 తే. వా, 2—00 హైదరాబాద్ బి వలి, 2—20 హైద్రాబాద్ బి వలి, 6—00 స్థానిక ప్రకటనలు 6—05 ప్రాంతీయ వార్తలు, 6—20 సుగమ్ సంగీత్, 6—30 నగరవాణి, 7—00 తే. వా., 7—45 రేడియో వార్తావాహిని, 8—00 శ్రోతలు కోరిన పాటలు, 8—30 ఎస్. ఎల్. వసంతకుమారి, 9—15 ఢిల్లీనుండి రిలే, 10—00 జి. వి. శ్రీరాములు: సితార్, 10—35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్ - బి 89.42 మీ

11—40 హైద్రాబాద్ ఎ వలి, 12—10 అలమేలూ వెంకటేశన్, 12—30 హైద్రాబాద్ ఎ వలి, 2—00 వాతావరణ సూచన అలమేలూ వెంకటేశన్, 6—00 హైద్రాబాద్ ఎ వలి, 6—20 గ్రామస్థుల రేడియో గోష్ఠి, 7—00 తే. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—30 సాహిత్య నందిని, సాహిత్య కార్యక్రమము కథానిక: స్వీయకవిత: పుట్టపర్తి నారాయణాచార్య, 10—30 హైద్రాబాద్ ఎ వలి, 10—35 హరికథ.

విజయవాడ - 357.1 మీ

ఉదయం: 6—30 శుభోదయం, 6—35 ప్రసార విశేషాలు, 6—45 భక్తిరంజని, 6—55 సూక్తి ముక్తావళి, 7—00 తే.వా., 7—15 నేటి విశేషం, 7—20 దేశ భక్తిగేయాలు, 7—30 ఎస్. గోపాలాచారి, 8—15 రామవరపు సుబ్బారావు: వీణ, 11—30 రాష్ట్ర గానము, 12—10 భారతదేశము: వైనా భూతము, 1—00 పేరంటం, 1—30 గీతమంజరి, 1—50 తె. వా., 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—20 గ్రామస్థుల రేడియో గోష్ఠి, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 8—00 పాండిత్యం రూపకం, 8—30 కల్పలత (శ్రోతలు కోరిన పాటలు, 10—00 యోగివేమన కథాకాలక్షేపం, అక్కిరెడ్డి శ్రీరామశర్మ, 10—35 కథాకాలక్షేపము.

మద్రాస్ - ఎ 416.7 మీ

ఉదయం: 7—05 వాద్య సంగీతం, 7—35 వాద్య మాధురి, 8—00 మధురగీతం, 12—30 మాధ్యమిక పాఠశాలలకు, 1—30 గానమంజరి, 1—50 వాతావరణ సూచన, గీతమంజరి, 2—10 ఉన్నత పాఠశాలలకు, సా: 5—30 శె. గోపాలస్వామిచెట్టి, 6—05 ప్రాంతీయవార్తలు: 7—30 చిత్రగానం, 8—00 సంగీతమాల 10—00 సంగీతామృతం, మధుర మణి అయ్యర్

మద్రాస్-బి 211.3 మీ

ఉదయం: 7—00 తె. వా., 7—15 సంగీతమంజరి, 12—30 మద్రాస్ ఎ వలి, 1—00 కదంబం, 1—15 వాద్యగోష్ఠి, 1—40 గీతమంజరి, 1—50 తె. వా., 2—00 మధురగీతం, 2—10 మద్రాస్ ఎ వలి, సా: 6—35 తంగం గోపాలన్, 7—0 తె. వా., 7—15 గోటువాద్యం: నిలయ విద్వాంసుడు, 10—00 మద్రాస్ ఎ వలి,



ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్సుపోర్టు కార్పొరేషన్

టెండరు నోటీసు

దిగువ పనులకు సీల్డు టెండర్లు విడివిడిగా కవర్లలో ఎగ్జిక్యూటివు యింజనీర్, ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్సుపోర్టు కార్పొరేషన్, ఏలూరు డివిజన్, ఏలూరుచే 5—3—63 మ. 3 గం. వరకు, పి. డబ్లియు. డి. హైవేస్ వగైరా రిజిస్టర్డు కంట్రాక్టర్లనుండి తీసుకొనబడి అదేరోజున సా. 3—30 గం. కు హాజరైన టెండరుదారుల సమక్షమున తెరవబడును.

వ. సం.	పనిపేరు	కంట్రాక్టు క్లాసు	టెండరు షెడ్యూలు ఖరీదు	ధరావతు సొమ్ము డిపాజిట్టు
			రు.న.పై	రు.
1.	విజయవాడ డిపోకు సిమెంటు కాంక్రీటింగు, బ్లాక్ టాపు సర్ఫేస్ డ్రెస్సింగ్‌పర్క్సుచేయుట	కే. 2	5—10	901—
2.	విజయవాడ బస్‌స్టేషన్ యార్డుకు సిమెంట్ కాంక్రీటింగు, బ్లాక్ టాపింగ్ చేయుట.	కే. 2	5—10	451—

టెండరు షెడ్యూల్సు ఖరీదు ఆఫీసులో నగదుగాగాని మణి ఆర్డరుద్వారాగాని చెల్లించి, ఏలూరులోని, ఏలూరు డివిజన్, ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్డు ట్రాన్సుపోర్టు కార్పొరేషన్, ఎగ్జిక్యూటివ్ యింజనీరు ఆఫీసునుంచి పొందవచ్చును. ధరావతు సొమ్ముడిపాజిట్టు లేకుండ పంపే టెండర్లు నిరాకరింపబడును.

ఎగ్జిక్యూటివు యింజనీర్,
ఎ. పి. ఎస్. ఆర్. టి. సి.,
ఏలూరు డివిజన్, ఏలూరు.

NO—11027—A2/62.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

జిల్లా పరిషత్తు, కడప

(1) కడప జిల్లా పరిషత్తు మరియు పంచాయతీ సమితి అధికారములో నున్న కార్యాలయములలో పనిచేయుటకు ఈ క్రింద వివరించిన ఉద్యోగములకు 28—2—63 వ తేదీలోగా దరఖాస్తులు కోరబడుచున్నవి. అర్హతగల అభ్యర్థులు తమ స్వంతఖర్చులతో జిల్లా పరిషత్తు ఆఫీసులో, జిల్లా పరిషత్తు జిల్లా సెలెక్షన్ కమిటీ ఎదుట హాజరు కావలయును. ఎన్నుకొనబడిన అభ్యర్థులు కావలసిన శిక్షణను నిర్ణీతస్థలములో పొందవలయును. దరఖాస్తులుతెల్లకాగితములపై వ్రాతమూలముతో ఈ క్రింద కనపరచిన వివరములతో పంపవలయును.

(2) (1) అభ్యర్థి పూర్తిపేరు, (2) తండ్రి పేరు, (3) ప్రస్తుత విలాసము, (4) శాశ్వత విలాసము, (5) కులము, (6) పుట్టిన స్థలము, (7) విద్యార్హతలు, (8) ఏ ఉద్యోగమునకు దరఖాస్తు పెట్టుకొన్నది, (9) గత 5 సంవత్సరములలో అభ్యర్థి పంపత్సరంపైబడి వున్న స్థలములు, విలాసములు, (10) ఇదివరకు వున్న ఉద్యోగములో వుండిన స్థలముల వివరములు, (11) ఏరూపకముగా రూపాయలు చెల్లించబడినది, చలానా తేదీ, పోస్టల్ ఆర్డర్ నెంబరు, తేది (కడప జిల్లాలోని అభ్యర్థులు రుసుమును చలానా మూలకముగావే చెల్లించవలయును) (12) అభ్యర్థి నడవడిక తెలుపు ఇద్దరు పెద్దమనుష్యుల సర్టిఫికెట్లు, (13) అభ్యర్థి సంతకము.

(3) దరఖాస్తు కడప జిల్లా పరిషత్తు సెక్రటరిగారి పేర పంపవలయును. ఏ ఉద్యోగమునకు దరఖాస్తు పెట్టుచున్నారో ఆఉద్యోగము పేరును కవరుపైన వ్రాయవలయును—దరఖాస్తు పై భాగమున కూడా ఉద్యోగ వివరములు వ్రాయవలయును—యోగ్యతా పత్రములయొక్క నకలు (కాపీలు) మాత్రమే గజెటెడ్ ఆఫీసర్ వద్ద అటెస్టు చేయించి పంపవలయును. అర్హతలు, వయోపరిమితి, షరతులు, నిబంధనలు ప్రతి ఉద్యోగమునకు వేరు వేరు దరఖాస్తులను, అందుకు కావలసిన సర్టిఫికెట్లను పంపవలయును. ఒకే దరఖాస్తులో పలురకముల ఉద్యోగములకు పెట్టుకొన్నచో మొదట కనుపరచిన ఉద్యోగమునకు ప్రాధాన్యము ఇవ్వబడును. ఇందు ప్రచురించబడిన ఉద్యోగములకు మాత్రమే దరఖాస్తులు పెట్టవలయును.

(4) ప్రతి అభ్యర్థి రు. 5—(అక్షరాలా ఐదు రూపాయలు) కడప జిల్లాలోని గవర్నమెంటు ట్రెజరీలలో కాని, స్టేటు బ్యాంకులలో గానీ లేక పోస్టల్ ఆర్డరు ద్వారా గాని కడపజిల్లా పరిషత్తు ఫండ్సు ఖాతాకు చెల్లించి పదరు చలానాను దరఖాస్తుకు జతపరచి పంపవలయును. ఈ కనుపరచిన రూపము ప్రచురణ తేదీకి తర్వాత చెల్లించి యుండవలయును. మనియార్డరుద్వారా లేక పోస్టేజి స్టాంపుల ద్వారా లేక మరి ఏ ఇతరవిధముగా పైకము చెల్లించినను అంగీకరింపబడదు. ఎట్టి పరిస్థితులలోను కట్టిన రుసుము తిరిగి యివ్వబడదు.

(5) షెడ్యూల్డు కులములు, షెడ్యూల్డు తెగలు, లేక వెనుకబడినజాతులకుచెందిన అభ్యర్థులకు వయోపరిమితి 5 సంవత్సరములకు సడలించబడును. షెడ్యూల్డు కులములు, షెడ్యూల్డు తెగలు లేక వెనుకబడిన జాతులకు చెందిన వారమని తెలుపగోరు అభ్యర్థులు, మరియు మిలిటరీలో పనిచేసి యుండినవారు తమ దరఖాస్తులవెంట తాలూకా తహసీల్‌దారు వద్దనుండి పొందిన సర్టిఫికెట్టును తీసికొని తమ దరఖాస్తుల వెంట జతపరచి పంపవలయును.

క్రైస్తవమతము స్వీకరించిన షెడ్యూల్డు కులమువారూ, షెడ్యూల్డు తెగలవారూ తాము వెనుకబడిన జాతులవారమని రుజువు చూపుకొనుటకు ప్రాంతీయ క్రైస్తవ ఫాదరివద్ద సర్టిఫికెట్టును పొంది ఆ ప్రాంతపు తహసీల్‌దారువద్ద గాని, ఇండిపెండెంటు డిప్యూటీ తహసీల్‌దారు వద్దగాని రెండవ సంవత్సరము కౌంటర్ చేవ్రాలు చేయించిన సర్టిఫికెట్టును జతపరచి పంపవలయును. అభ్యర్థులు తెలుగుభాషలో చక్కగా చదువను, వ్రాయను, మాట్లాడగలవారుగా యుండవలయును. షెడ్యూల్డు కులమువారు, జాతులవారు వెనుకబడిన తరగతులవారు సరియైన సర్టిఫికెట్లు జతపరచినచో రుసుము చెల్లించవలసిన అవసరములేదు.

పై న తెలుపబడిన విషయములులేని దరఖాస్తులు అంగీకరించబడవు. ఇదివరకు ఉద్యోగముల యున్నవారు తమ దరఖాస్తులను తాము పనిచేయు ఆఫీసు అధికారుల ద్వారా పంపుకోవలయును.

వ. సం.	ఉద్యోగము పేరు	జీతము స్కేలు	ఖాళీలు సుమారు	1—1—63 తేదీ నాటికి వయస్సు	కనీస విద్యార్హతలు
1.	టైపిస్టులు (ఇంగ్లీషు)	80—4—100 —5—150	6	18 సం.లకు పైన, 30 సం. ల లోపు	ఎస్. ఎస్. ఎల్. సి. ప్యాసు, హైయ్యరుగ్రేడ్ టైపురైటింగుప్యాసయి వుండవలయును.
2.	మెటర్నిటి అసిస్టెంటులు.	1. రూరల్ మైద్య శాలలో రు. 50 2. ప్రైమరిహెల్త్ సెంటర్, ఆర్. ఎఫ్. ఓడిస్పెన్సరీలలో. 70—2—90—3—100.	12	వివాహితులైనచో 18 పైగా 35 లోపుగా, అవివాహితులైనచో 20 సం. లోపుగావుండ వలయును.	మిడ్‌వైఫరీ పరీక్షలో ఉత్తీర్ణత పొంది ఆంధ్రా కౌన్సిల్‌లో ఇచ్చిన మిడ్ వైఫ్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్టు పొంది వుండ వలయును.
3.	సిక్ స్టోర్సు క్లర్కులు (సెక్యూరిటీ తోన్న)	80—4—100 —5—150	15.	18 సం.ల పైన 30 లోపుగా	ఎస్. ఎస్. ఎల్. సి. ఉత్తీర్ణత, దానికి సమాన పరీక్షలో ఉత్తీర్ణత. రు. 200— నగదు సెక్యూరిటీ, రు.250లు ఇద్దరివద్దనుండి పర్సనల్ సెక్యూరిటీలు ఇవ్వవలయును.

(సం) ఎస్. దొరస్వామిరెడ్డి,
కార్యదర్శి.

చేనేత వస్త్రప్రదర్శనము

తే. 17-2-63 నుండి 23-2-63 వరకు
ఆంధ్ర జింఖానా క్లబ్ ఆవరణలో
స్పెషల్ రిబేటు ప్రతి 1 రూ పైన 10 న.పై.
తే. 18-2-63 ది కార్యక్రమం: సాయంత్రం 7 గం. లకు
అనూరాధ నాట్యమండలి, విజయవాడ "శాక్యసింహ" నాటకం.
ఎన్. జి. ఓస్. అసోసియేషన్: "రత్నగర్భ" నాటకం.

పంచాయతీసమితి కార్యాలయము, వినుకొండ

టెండరు నోటీసు

వినుకొండ, పంచాయతీ సమితి కార్యాలయములో రిజిష్టరు అయిన కంట్రాక్టర్లవద్ద నుండి యీ దిగువ ఉదహరించబడిన పనులకుగాను నిర్ణీత ఫారములో సీలువేసిన టెండర్లు వినుకొండ పంచాయతీ సమితి బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరుగారిచే సదరు పంచాయతీ సమితి ఆఫీసులో ది. 25—2—63 సాయంత్రము 4—30 గంటలవరకు తీసుకోనబడును. అదేరోజు సాయంత్రము 5 గంటలకు టెండరుదారుల సమక్షములో టెండర్లు బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరుగారిచే తెరువబడును.

టెండరు ఫారములు, స్పెసిఫికేషన్లు వినుకొండ పంచాయతీ సమితి పనిచేయు కాలములో ది. 20—2—63 నుండి 24—2—63 వరకు అమ్మబడును. టెండరు ఫారము ఖరీదు మొత్తమును వినుకొండ పంచాయతీ సమితి జనరల్ ఫండ్సుకు జమకట్టిన చలాను అప్లికేషనుతో జతపరచి టెండరు ఫారములు పొందవచ్చును. ఈ సొమ్ము ఎట్టి పరిస్థితులలోను వాపసు చేయబడదు. ఇన్‌కమ్‌టాక్సు క్లియరెన్సు సర్టిఫికేటు, సాల్వెన్సీ సర్టిఫికేటు ప్రదమ ధరావతు కట్టిన చలాను టెండరుతో జతపరచవలయును. సకాలములో చేరని టెండర్లు పరిగణింపబడవు.

పనిపేరు	ఎస్టిమేటు మొత్తము	టెండరు ఫారము ఖరీదు	ధరావతు	చేయువలసిన ప్రదేశము	కాల పరిమితి
(1)	(2) రూ.	(3) రూ.	(4) రూ.	(5)	(6)
1. పెదకంచర్ల నుండి వినుకొండ వీసుగుపాలెం కొప్పెరపాడు రోడ్డు వరకు మెటలువేసి మెయింటెనెన్స్ చేయుటకు మరియు సదరు రోడ్డు బ్రిడ్జిలు రిపేరు చేయుట	9485	5—10	475	పెదకంచర్ల	25—3—63
2. పి. ఇ. కె. రోడ్డులోని 6 వ మైలులోని రోడ్డు భాగములు స్పెషలు రిపేరు చేయుట	19422	10—20	970	పి. ఇ. కె. రోడ్డు 6వ మైలు	25—3—63

(SD) V. VENKATESWARLU,
Block Development Officer,
Vinukonda.

ఇది మీకు సంబంధించి వుండవచ్చు.

అత్యవసర పరిస్థితి ప్రమాదాల భీమా పథకాలు

(సరుకులు మరియు ఫ్యాక్టరీలు)

కేంద్ర ప్రభుత్వపు గడువుతేదీ పొడిగింపు మూలంగా, మొదటి మూడునెలలకు సంబంధించిన ప్రీమియమ్ చెల్లించుటకు 28 ఫిబ్రవరి ఆఖరుతేదీ అయివున్నది.

చివరిరోజు రద్దీ తగ్గించుటకు దయచేసి మీ ప్రీమియమ్ త్వరగా చెల్లించండి. మరియు

దయచేసి

- దరఖాస్తు ఫారములు
  ఓరియంటల్ ఫైర్ మరియు జనరల్ ఇన్స్యూరెన్స్ కం. లి., వారి ఏ ఆఫీసు నుంచైనా పొందగలరు.
- 'అవుట్‌లైన్ ఆఫ్ ఎమర్జెన్సీ రిస్క్స్ ఇన్స్యూరెన్సు స్కీమ్స్' అను చిన్న పుస్తకమును
  ఓరియంటల్ ఫైర్ అండ్ జనరల్ ఇన్స్యూరెన్స్ కం. లి., వారి ఏ ఆఫీసు నుండైనాసరే లేదా ఓరియంటల్ బిల్డింగ్స్, మహాత్మాగాంధిరోడ్డు, బొంబాయి—1 వద్దనున్నవారి హెడ్డాఫీసునుండైనా పొందవచ్చును.
- ప్రీమియమ్‌ను ఖచ్చితంగా లెక్కకట్టండి.
  భీమా చేసిన ప్రతి వందరూపాయలకూ లేదా అందులో భాగమునకు నిర్ణయించిన రేట్ల ప్రకారం లెక్కకట్టి, దగ్గర రూపాయకు సరిచేయండి. ఉదహరణ: దరఖాస్తు గనుక రు. 82,320—ల సరకుకు భీమాకైనచో మూరురూపాయలకు, 15 న. పై. చొప్పున ప్రీమియమ్ రేటును రు. 82,400—లకు లెక్కకట్టినచో రు. 123—60 న. పై. అగును. దీనిని దగ్గర రూపాయకు సరిచేసినచో, చెల్లించవలసిన ప్రీమియమ్ రు. 124—00 అగును.
- ప్రీమియములు చెల్లించండి.
  దగ్గరలోనున్న ట్రెజరీ ఆఫీసులలోగాని లేదా రిజర్వుబ్యాంకులోగాని లేదా ట్రెజరీ వ్యాపారం చేస్తువున్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలోగాని చెల్లించండి.
- పూర్తిచేసిన దరఖాస్తు ఫారములకు చలానా జతచేర్చి
  దగ్గరలోనున్న ఓరియంటల్ ఫైర్ అండ్ జనరల్ ఇన్స్యూరెన్స్ కం. లి., ఆఫీసులో యివ్వండి.
- అత్యవసర పరిస్థితి ప్రమాదాల భీమా పథకాల క్రింద తమ ఆస్తిని భీమా చేయాలని నిర్బంధమున్నది.
  ఏవ్యక్తైనాగాని వారి ఆస్తిని భీమా చేయవలసియుండి అట్లుచేయనిచో లేదా తమఆస్తిని భీమాచేయవలసిన మొత్తముకంటే తక్కువ మొత్తమునకు భీమాచేసినారని దరిసేలా రుజువైనచో, ఆవ్యక్తి చెల్లించక మానివేసిన మొత్తమునకు అందనా కట్టి వసూలుచేయుటయేగాక చట్టప్రకారం శిక్షార్హులవుతారు.

దయచేసి మీ ప్రీమియములను సకాలములో చెల్లించి, పెద్ద శిక్షలను తొలగించుకోండి.

ప్రభుత్వపు ఏజంటులైన
ఓరియంటల్ ఫైర్ అండ్ జనరల్
ఇన్స్యూరెన్సు కం. లి.,
బొంబాయి-1. వారిచే జారీచేయబడినది.

హోంగార్డుదళాలను శక్తివంతం చేయాలి

యుద్ధం తిరిగి ప్రజ్వరిల్లకున్నా రక్షణ కృషి కొనసాగవలసిందేనని శ్రీ శాస్త్రి ఉద్బోధ

అలహాబాద్, ఫిబ్రవరి 17:— హోంగార్డు దళాలను ఇతర పౌరరక్షణ సంస్థలను మరింత శక్తివంతంగా సంఘటిత పరుస్తూ పౌర రక్షణ కార్యకర్తలు రక్షణ కృషిని కొనసాగించాలని కేంద్ర హోంమంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి నిన్న ఇక్కడ ఉద్బోధించారు.

"యుద్ధం సాగినా, సాగక పోయినా మనం మాత్రం మన రక్షణ దళాలను శక్తివంతంచేసుకోవాలి. ఆధునిక ఆయుధ పరికరాలు సమకూర్చుకోవాలి. పౌరరక్షణ మన పరిపాలనా యంత్రాంగంలో ఒక భాగం కావాలి మన హోంగార్డు దళాలసంఖ్యను కూడా హెచ్చించడం అవసరం" అని వివరించారు శ్రీ శాస్త్రి.

శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి నిన్న ఇక్కడ ప్రాంతీయ రక్షణదళం, పౌరరక్షణ సంస్థల కార్యకర్తల సంయుక్త సమావేశంలో ప్రసంగించారు. మధ్యప్రదేశ్ మాజీముఖ్యమంత్రి శ్రీ కె. ఎన్. కట్జూ ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు.

ఇతరుల భూభాగంలో ఒక్క అంగుళాన్ని కూడా ఆక్రమించుకోవాలని ఇండియా అభిలషించలేదని, దాంతోపాటు తన భూభాగంపై ఇతరులు దురాక్రమణజరపడాన్నికూడా ఇండియా సహించబోదని శ్రీ శాస్త్రి తెలియజేశారు. చైనాతో సంభవించిన సరిహద్దు వివాదాన్ని శాంతియుతంగా పరిష్కరించుకోడానికి ఇండియా సర్వదా సంసిద్ధమై ఉన్నదని, అయితే ఆత్మ గౌరవానికి, హోదాకు భంగకరమైన విధంగా ఎట్టి రాజీకి ఇండియా సమ్మతించబోదని హోంమంత్రి పునరుద్ఘాటించారు.

ఇండియా యుద్ధోన్మాది అని చైనా చేస్తున్న దుష్ప్రచారాన్ని గురించి ప్రస్తావిస్తూ శ్రీ శాస్త్రి కొలంబో ప్రతిపాదనలను విస్పష్టీకరణలతో సహా మొత్తంగా ఆమోదించడం ద్వారా ఇండియా తాను యుద్ధోన్మాదిని కానన్న విషయం ప్రపంచానికి చాటిచెప్పిందని, ఇరుగుపొరుగు దేశాలతో శాంతిగా, స్నేహంగా జీవించాలనే ఇండియా వాంఛిస్తున్నదనే విషయం లోకానికి విస్పష్టమైందని విపులీకరించారు.

మద్రాసురాష్ట్రంలో హోంగార్డులు

మద్రాసు, ఫిబ్రవరి 16:— అత్యవసర పరిస్థితి దృష్ట్యా మద్రాసు రాష్ట్రంలో వెంటనే 20 వేల మందితో హోం గార్డులను ప్రారంభించాలని నిర్ణయించబడింది. హోం గార్డు సభ్యులు పోలీసులకు అనుబంధంగా శాంతి భద్రతలను కాపాడటంలో సహాయంచేస్తారు.

హోంగార్డులకు ఒకటిన్నర నెలవరకుశిక్షణ యిస్తారు.

నర్సుల జీతాల పెంపు

రాష్ట్రసంఘ కార్యవర్గం విజ్ఞాపన

హైదరాబాద్, ఫిబ్రవరి 15:— భారతీయ ట్రెయిన్డ్ నర్సుల సంఘం రాష్ట్ర శాఖ కార్యవర్గం నేడిక్కడ మిస్ ఈ.ఫెల్ థారే అధ్యక్షతన్న సమావేశమై సంక్షేమ సంఘాన్ని నియమించింది.

ఈ సంఘం ఒక్కొక్కరి సమస్యలను వేర్వేరుగాను, సంఘాల సమస్యలను పరిశీలించగలదు. జిల్లాసంఘాలుకూడాయిట్టిసంక్షేమ సంఘాలను నియమించవలసిందిగా సూచించింది. వివిధ శాఖలలో పనిచేసేవారి జీతాల స్కేళ్ళను సంస్కరించవలసిందని, మెడికల్‌సర్వీసెస్ అసిస్టెంట్ డైరెక్టర్ (నర్సింగ్) హోదా క్లాసు 1 ఆఫీసరుగా పెంచవలసిందని, జీతం రు. 600—1,000 లకు హెచ్చు చెయ్యవలసిందని కోరుతూ తీర్మానించేసింది.

నర్సుల వారోత్సవం మేనెల 6 వ తేదీనుంచి జరపడానికి నిర్ణయిస్తూ మరొక తీర్మానం చేసింది. సంస్థలలో పనిచేసే నర్సులకు యిచ్చే అలవెన్సు హెల్త్ విజిటర్లకుకూడా మంజూరు చెయ్యవలసిందని, హెల్త్ విజిటర్లకు అదనంగా గ్రామీణ అలవెన్సు రు. 30లు, యివ్వవలసిందని కోరుతూ తీర్మానించారు.

గుంటూరు పూజారికి శిక్ష ఖాయం

హైకోర్టులో అప్పీలు త్రోసివేత

హైదరాబాద్, ఫిబ్రవరి 15:— గుంటూరు శ్యామలదాసు అగ్రహారం పూజారి అయోధ్య కృష్ణకు తనకు క్రింది కోర్టు విధించిన శిక్షపై పెట్టుకొన్న అప్పీలును హైకోర్టు న్యాయమూర్తి శ్రీ షరీఫ్ ఉద్దీన్ త్రోసిపుచ్చి క్రిందికోర్టు విధించిన మూడేళ్ళశిక్షను ఖాయం చేశారు.

శేషగిరిరావును హత్యచేశాడని పెట్టిన కేసును గుంటూరు అడిషనల్ సెషన్స్ జడ్జి విచారించారు. 1961 జూన్ 2 వ తేదీన తన ఉంపుడుకత్తెతో శేషగిరిరావుకలసివుండగాఅయోధ్యకృష్ణ చూసి చావకొట్టాడట.

హత్యచేసే వుద్దేశ్యం ముద్దాయికిలేదని అడిషనల్ సెషన్సుజడ్జి మూడేళ్ళు ఒకశిక్ష, మూడు నెలలు మరొకశిక్ష విధించి, రెండు శిక్షలు ఒకేసారి అనుభవించాలని తీర్పు చెప్పారు.

భారతీయ సంస్కృతి

అలవరచుకొనుట శ్రేయస్కరమని విద్యార్థులకు హితవు

బందరు, ఫిబ్రవరి 15:— 'పవిత్ర గంగా ప్రవంతివలెనే భారతీయ సంస్కృతి కూడ, అనంతము, దివ్యము. ఎట్టివారికైనా విజ్ఞానార్జన కవకాశం వున్నది. యువలోకమీ సదవకాశాన్ని విస్మరింపరాదు' అని స్థానిక హిందూ కళాశాల విద్యార్థిసంఘం ఆమంత్రణోత్సవ ఉపన్యాసం కావిస్తూ ఇక్కడి ఇన్‌కంటాక్స్ ఆఫీసరు శ్రీ టి. సి. ఎ. రామానుజం మొన్న అన్నారు.

సభకు ఆంధ్ర సైంటిఫిక్ కంపెనీ జనరల్ మేనేజరు శ్రీ వై. ఎస్. నారాయణ అధ్యక్షత వహించారు. సంఘఅధ్యక్షుడు శ్రీఎం. గోపాలరావు స్వాగతం చెప్పారు. కార్యదర్శి ఆర్. పూర్ణచంద్రరావు వార్షికనివేదిక చదివారు.

ప్రిన్సిపల్ డాక్టరు ఎం. గౌరీనాథశాస్త్రి సంఘ కార్యక్రమాలను సమీక్షించారు. డాక్టరు దుర్ల అతాదేవి బహుమతులు పంచారు.

శ్రీ పి.ఎం.చౌదరి వందనసమర్పణచేశారు.

బాగ్దాద్‌లో సైనికదళాలచే కమ్యూనిస్టుల వధ

బాగ్దాద్, ఫిబ్రవరి 16:— ఇరాక్‌సైనిక దళాలు, పోలీసుదళాలు నిన్న బాగ్దాద్ నగరంలో గృహాలలో తలదాచుకున్న కమ్యూనిస్టులను అనేకమందిని వీధులలోనికి తరుముకొని వచ్చి తుపాకులతో కాల్చి చంపివేశారు.

పోలీసులు వందలాది గుప్త ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. ప్రధాని కాశిం ప్రభుత్వాన్ని కూలద్రోయడానికి కమ్యూనిస్టులు కూడా సన్నాహాలను చేశారనీ, అయితే వారికంటె ముందుగా గత శుక్రవారంనాడు విప్లవ కారులు ఆకస్మికంగా విప్లవం జరిపి కాశిం ప్రభుత్వానికి స్వస్తి చెప్పారనీ ఇప్పటి పాశ్చాత్య దౌత్య వర్గాల వారు భావిస్తున్నారు.

మద్యనిషేధం కేసులో ముద్దాయికి శిక్ష

హైకోర్టు తీర్పు

హైదరాబాద్, ఫిబ్రవరి 15:— మద్యనిషేధ చట్టంక్రింద తాడేపల్లిగూడెం జుడిషల్ సెకండ్‌క్లాసు మేజిస్ట్రేటు యిచ్చిన తీర్పుపై ప్రభుత్వం చేసిన అప్పీలును హైకోర్టు న్యాయమూర్తి శ్రీ మీర్జా అంగీకరించారు.

మేజిస్ట్రేటు కోర్టులో యం. వీరరాఘవులు అనే ఆయనపై ప్రొహిబిషన్ చట్టం క్రింద కేసు పెట్టబడింది. 1961 వ సంవత్సరం మే 22 వ తేదీని వెంకటరామన్నగూడెంలో మోటారు కారు ట్యూబులలో దొంగసారా తీసుకు వెడుతున్నాడని నేర మారోపించబడింది. అధికారుల సాక్ష్యమేగాని, దానిని బలపరచే యితర సాక్ష్యబలం లేదని మేజిస్ట్రేటుకేసు కొట్టివేసి, ముద్దాయిని విడుదల చేశారు.

న్యాయమూర్తి శ్రీ మీర్జా అప్పీలును అంగీకరిస్తూ ఒకానొక ప్రత్యేక రకమైన నేరాలను నిరోధించడానికి ప్రత్యేకంగా నియమించబడిన ఉద్యోగుల సాక్ష్యాన్ని—వ్యక్తిగతమైన పగతీర్చుకోడానికి ప్రయత్నిస్తున్నట్లు కనబడితేతప్ప—అంగీకరించవలసిందే నన్నారు. క్రాస్ పరీక్షలో వ్యక్తిగతమైన పగ ఉన్నట్టు సూచించబడలేదు. మేజిస్ట్రేట్ పేర్కొన్న అవకతవకలు చాలా స్వల్పమైనవి వాటివల్ల నేరం జరగలేదని తేలేదు అని న్యాయమూర్తి తన తీర్పులో చెప్పారు. న్యాయమూర్తి ముద్దాయికి 50 రూపాయల జరిమానా విధించారు. జరిమానా చెల్లించకపోతే మూడువారాలు కఠినశిక్ష అనుభవించాలన్నారు.

మంత్రి సుబ్రహ్మణ్యంవద్దకు ఇనుమువర్తకుల రాయబారం

హైదరాబాద్, ఫిబ్రవరి 16:— హైదరాబాద్, సికింద్రాబాద్ నగరాలలోను, విజయవాడ పట్టణంలోను వున్న ఇనుము — ఉక్కు వ్యాపారస్థుల ప్రతినిధులు నిన్న యిక్కడ కేంద్ర ప్రభుత్వ ఉక్కు, భారీ పరిశ్రమల శాఖా మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం వద్దకు రాయబారంవెళ్లారు.

1956 వ సంవత్సరం ఇనుము — ఉక్కు కంట్రోలు ఉత్తరువు అమలు పరచడంవల్ల రిజిస్టర్ కాని వ్యాపారస్థులు పడుతున్న చిక్కులను తెలియజేస్తూ వారు మంత్రికి మెమోరాండం సమర్పించారు.





Printed and Published by S. V. SWAMY, B.A., on behalf of Andhra Prabha Ltd., and Printed at Andhra Prabha Press and Published at Vijayawada-3, Editor: NEELAM RAJU VENKATASESHAIAH.

Regd. No. A-4

ఉదయం THE LARGEST CIRCULATED TELUGU DAILY

VIJAYAWADA. ANDHRA PRABHA.

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకటశేషయ్య

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA & CHITTOOR

సంపుటి: 28 సంచిక: 48 ★ విజయవాడ 19-2-1963 మంగళవారం ★ 6 పేజీలు వెల: 7 నయాపైసలు

808567

"ఆంధ్రప్రభ" చందా వివరాలు

	అధికార నియుక్తులగు ఏజెంట్లుగల ప్రదేశాలలో	పోస్టుద్వారా
	రు. పై.	రు. పై.
ఒక నెలకు	2.40	2.65
3 నెలలకు	7.00	7.90
6 నెలలకు	14.00	15.50
సంవత్సరానికి	28.00	31.00

60 వేల గాలన్ల వృషభరాజం

లండన్, ఫిబ్రవరి 18:— 13 సంవత్సరాల వయస్సు గల మేలుజాతి వృషభం ఒకటి ఇంగ్లండులో ఏటేటా జరిగే సంతలో 60 వేల గాలన్ల (63 వేల పౌనుల) అమ్ముడుపోయింది. ప్రపంచంలో ఎక్కడా ఎద్దుకు ఇంత ధర పలకలేదు. ఇదివరకు ఎద్దుకు పలికిన ధర 47 వేల పౌనులు మాత్రమే. ఈ వృషభరాజాన్ని వేలం లండన్‌లోని ఇవన్స్. డెన్నిస్ క్లింట్‌వాస్సన్ అనే అతను కొన్నాడు.

'చైనా సైనిక పటాటోపానికి ఇండియా లొంగబోదు'

పార్లమెంటు బడ్జెట్ సమావేశాన్ని ప్రారంభిస్తూ రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ హెచ్చరిక

పెకింగ్ దురాక్రమణను అప్రతిహతంగా ప్రతిఘటించడానికై దేశాన్ని సర్వవిధాల సమాయత్తంచేయడంప్రధానకర్తవ్యమనిఉద్బోధ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18:—

ఇండియా - చైనాల వివాదాన్ని శాంతియుతంగా పరిష్కరించుకొనవలెనని భారత దేశం అభిలషిస్తున్నప్పటికీ, సైనిక శక్తికి లొంగి అది ఎంతమాత్రం రాజీ పడబోదని రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్, నేడిక్కడ సెంట్రల్ హాలులో పార్లమెంటు బడ్జెట్ సమావేశాన్ని ప్రారంభిస్తూ స్పష్టంగా ప్రకటించారు.



ఇంతవరకు చైనా ప్రభుత్వం, కొలంబో ప్రతిపాదనలను ఆమోదించలేదని చెబుతూ ఆయన యిలా పేర్కొన్నారు:

"భవిష్యత్‌లో ఎట్టి పరిణామాలు సంభవిస్తాయో ప్రస్తుతం మనం చెప్పలేము. శాంతియుత పద్ధతులను అనుసరించడానికే మన దేశం కట్టుబడివుంది. మనదేశ గౌరవ ప్రతిష్ఠలకు భంగకరం కాని రీతిని, ఏ వివాదాన్నైనా శాంతియుతంగా పరిష్కరించుకొనడానికి మనం ఎల్లవేళలా ప్రయత్నిస్తూనే ఉంటాము."

పార్లమెంటులో ఉపన్యసించడానికి, ఆచారం ప్రకారం రాష్ట్రపతి తన అంగరక్షకులతో పార్లమెంటు భవనానికి విచ్చేశారు. రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ తమ ఉపన్యాసాన్ని ఆంగ్లంలో ప్రారంభించగానే పార్లమెంటులోని సోషలిస్టు సభ్యులు ఉపన్యాసానికి అడ్డు తగిలి హిందీలో ఉపన్యసించవలసినదిగా పట్టుబట్టారు. డాక్టర్ రాధాకృష్ణన్ ఓర్మి వహించవలసినదిగా సోషలిస్టు సభ్యులకు విజ్ఞప్తి చేశారు. కాని ఆయన విజ్ఞప్తిని పెడచెవినిపెట్టి సోషలిస్టు సభ్యులు సభనుంచి వాకౌట్ చేశారు.

డాక్టర్ రాధాకృష్ణన్ తమ ఉపన్యాసాన్ని కొనసాగిస్తూ—ఇండియా, చైనాతో సరిహద్దు వివాదాన్ని శాంతియుతంగా పరిష్కరించుకోవాలని వాంఛిస్తున్నదని, అయితే వరిశా లెలా ఉన్నప్పటికీ, సైనిక శక్తిని ప్రదర్శించి, దానిని లొంగదీయాలని ఎవరు ప్రయత్నించినప్పటికీ, భారతదేశం ఎంతమాత్రం లొంగబోదని, ప్రకటించారు.

గత సంవత్సరం సెప్టెంబరు నవంబరులలో భారతదేశంపై పెద్ద పెట్టున చైనా కావించిన ముట్టడి "దారుణమైన మిత్రద్రోహం" మని ఆయన పేర్కొన్నారు. చైనా కావించిన మిత్రద్రోహాన్ని ఎదుర్కొనడం, దురాక్రమణను శక్తివంతంగా అప్రతిహతంగా ఎదుర్కొనడం, అందుకు దేశాన్ని సమాయత్తం చేయడం మన ప్రథమ కర్తవ్యమని ఆయన వక్కాణించారు. చైనా దురాక్రమణ ప్రమాదంనుంచి మనలను రక్షించడానికి, మన దేశ రక్షణను మన ఆర్థిక వ్యవస్థను శక్తివంతంచేయడానికి మన ప్రభుత్వం తన యావచ్ఛక్తిని కేంద్రీకరించినదని ఆయన పేర్కొన్నారు.

భారత సాయుధబలాలను విస్తృతంచేయడానికి, ఆర్డినెన్సు ఫ్యాక్టరీలు, ఇతర రక్షణ సంస్థలలో ఉత్పత్తిని పెంపొందించడానికి, చాంచర్యలు తీసుకొనబడినవని ఆయన తెలియజేశారు. దేశస్వాతంత్ర్యాన్ని సమైక్యతను కాపాడడానికి ప్రజలందరు ఏకైకదీక్ష వహించినందుకు ఆయన అభినందించారు. మాతృదేశానికి ప్రమాదం వాటిల్లిన తరుణంలో మహత్తరమైన భారతదేశప్రజలు యిట్టి సమష్టి లక్ష్యసాధనకై సంఘటితం కావడం అద్భుతమైనదని ఆయన ప్రశంసించారు.

అంతర్జాతీయ పరిస్థితిలో ద్యోతకమవుతున్న "కొద్దిపాటి అభివృద్ధికి" స్వాగతమిస్తూ ఆయన ఇలా వక్కాణించారు: "ప్రపంచ ఉద్రిక్తతను తగ్గించగల కొన్ని సూచనలు, అణ్వస్త్రనిషేధానికి సంబంధించి ఒక ఒడంబడిక కుదరడానికి అవకాశాలు ద్యోతక మవుతున్నాయి."

పాకిస్తాన్ గురించి ప్రస్తావిస్తూ పాకిస్తాన్‌తో కొన్ని ప్రధానసమస్యలను మనం పరిష్కరించుకొన్నామని, కాని దురదృష్టవశాత్తు మరికొన్ని ప్రధానసమస్యలు అపరిష్కృతంగా అలాగే ఉండిపోయినవని ఆయన పేర్కొన్నారు. సావ్యంగల ఇండియా పాకిస్తాన్‌ల చరిత్ర సంస్కృతి సంప్రదాయాల ననుసరించి ఇండియా పాకిస్తాన్‌లు స్నేహంతో సహకారభావంతో ఇరుగుపొరుగు రాజ్యాలుగా మనలడానికై యిప్పటికింకా అపరిష్కృతంగా వున్న ఈసమస్యలను శాంతియుతంగా పరిష్కరించుకొనడానికి భారతదేశం తహతహలాడుతున్నదని ఆయన స్పష్టీకరించారు.

ఆర్థికంగా భారతదేశం సాధించిన అభ్యుదయాన్ని గురించి ప్రస్తావిస్తూ, వ్యవసాయోత్పత్తులు చెప్పుకొనదగినంతగా అభివృద్ధి అయినవని, లఘుపరిశ్రమలు, గ్రామీణ పరిశ్రమలు, భారీ పరిశ్రమలు పేర్కొనదగిన అభ్యున్నతిని సాధించినవని ఆయన తెలియ

చేశారు. విద్యాస్థాయిని విద్యావ్యాప్తిని యింకా పెంపొందింపచేయవలసిన ఆగత్యం వున్నప్పటికీ, విద్యావిధానం శీఘ్రగతిని పురోగమించినదని ఆయన పేర్కొన్నారు.

చైనా దురాక్రమణ దృష్ట్యా, దేశ రక్షణ అవసరాలకు ప్రాధాన్య మిచ్చి, పారిశ్రామిక పద్ధతులలో తగు మార్పులు తృతీయ ప్రణాళికలో ప్రవేశ పెట్టబడగలవని, కొన్ని మార్పులతో తృతీయప్రణాళిక అమలుజరుగగలదని ఆయన ఎరుక పరిచారు.

శ్రీ పోపోవిక్‌తో శ్రీ ఆర్. కె. నెహ్రూ చర్చలు

బెల్‌గ్రేడ్, ఫిబ్రవరి 18:— భారత విదేశాంగ వ్యవహారాలశాఖ సెక్రటరీ జనరల్ శ్రీ ఆర్. కె. నెహ్రూ నేడిక్కడ యుగోస్లావ్ విదేశాంగ మంత్రి శ్రీ పోపోవిక్‌ను కలుసుకొని, ఆయనతో తమ ఉభయులదేశాలకు సమానంగా సంబంధించిన సమస్యలను గురించి చర్చించారు.

వీరు భారత—చైనా సరిహద్దు వివాదంతో సహా అంతర్జాతీయ సమస్యలను గురించి కూడా వీరు చర్చించినట్లు తెలుస్తున్నది.

1961-62లో రైల్వేల నిర్వహణలో అవకతవకలు

—ఆడిట్ నివేదిక వివరాలు

(ఆంధ్రప్రభ విలేఖరి) న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18:—

రైల్వేల నిర్వహణలో అవకతవకలవల్ల 1961-62లో సుమారు 96 లక్షల రూపాయల నష్టం జరిగిందని లోకసభకు నేడు సమర్పించబడిన ఆడిట్ రిపోర్టులో తెలియజేయబడింది.

అమృత్‌సర్ వద్ద ఛీవ్హాన్‌లో స్లీపర్ల డిపోలో అగ్నిప్రమాదంవల్ల సంభవించిన కోటి రూపాయల నష్టాన్ని ఇందులో చేర్చ లేదు. కాని మొత్తంమీద 1960—61లోకంటె 1961—62లో రైల్వేలలో అవకతవకలవల్ల సంభవించిన నష్టం ఎక్కువ.

1951నుండి 1958వరకు 104కంట్రాక్టులను యిచ్చిన ఒక సంస్థనుండి ఇంతవరకు రైల్వేశాఖ 33.54 లక్షల రూపాయలను వసూలుచేయవలసి వుంది. రైల్వేలనుండి ఈ కంపెనీ తమకు రావలసిన దానికంటె ఎక్కువ సొమ్మును వసూలు చేసుకో గలిగింది.

టెండర్లు పిలువకుండానే స్లీపర్లకోసం ఒకసారి కంట్రాక్టు యివ్వడంవల్ల రైల్వేలకు ఏడు లక్షల రూపాయలు నష్టం సంభవించింది. రెండవేల టన్నుల తీగల సరఫరా నిమిత్తం అంతకుముందే ఆమోదించిన టెండరును తిరస్కరించినందువల్ల 36వేల రూపాయలవరకు నష్టం కలిగింది.

వీటన్నిటికంటె రైల్వేల నిర్వహణఎంత లోపభూయిష్టంగా వున్నదో చెప్పడానికి ఆడిట్‌వారు తమ నివేదికలో ఈ క్రింది సంఘటనను పేర్కొన్నారు. ఏనిమిదిన్నర లక్షల రూపాయలు ఖర్చుతో రైల్వేవారు పది క్లోరైన్ టాంకులను సంపాదించారు. రెండుసంవత్సరాలయినా ఈ టాంకులను వుపయోగించడం లేదు. పది టాంకులువృధాగా పడివున్నాయి.

రైల్వేలకు పట్టీ సరుకులు సరఫరాచేయుచుండగా ఒక కంపెనీ 1.69 లక్షల రూపాయలను మోసంచేసి రైల్వేశాఖనుండి సంపాదించింది. ఈ మోసానికి బాధ్యుడయిన అధికారిపై చర్య తీసుకుంటున్నట్లు ఆడిట్‌నివేదికలో పేర్కొనబడింది.

కాశ్మీర్ సమస్యపై ఇండియా వైఖరిని సైతంఅర్థంచేసుకోవాలి

విమర్శకులకు పాకిస్తాన్ విదేశాంగ మంత్రి శ్రీ భుట్టో సమాధానం

రావల్పిండి, ఫిబ్రవరి 18:— కాశ్మీర్ ముస్లాను సమస్యల పరిష్కారానికై ఇండియాతో సంప్రతింపులు జరుపుతున్న పాకిస్తాన్ ప్రభుత్వ వైఖరిని దుయ్యబడుతున్న విమర్శకులు, ఈ సమస్యలపట్ల భారతదేశ వైఖరిని కూడా తమ పరిగణనలోనికి తీసుకొనవలసి వుంటుందని

(మిగతా 3 వ పేజీలో)

పార్లమెంటు ఉభయ సభల ప్రారంభంలో సోషలిస్టుల వాకౌట్

రాష్ట్రపతి ఇంగ్లీషులో ప్రసంగించినందుకు నిరసనగా

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18:— నేడిక్కడ పార్లమెంటు ఉభయసభలను ప్రారంభిస్తూ రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ ప్రసంగించడంమొదలు పెట్టగానే సోషలిస్టు వర్గానికి చెందిన నలుగురు సభ్యులు పార్లమెంటు సెంట్రల్ హాల్ నుంచి వాకౌట్‌చేశారు.

రాష్ట్రపతి తమప్రసంగాన్ని ఇంగ్లీషులో ప్రారంభించినందుకు నిరసనగా సోషలిస్టు సభ్యులు వాకౌట్ చేశారు. తమ ప్రసంగం హిందీ పాఠాన్ని కూడా ఉపరాష్ట్రపతి అందజేయగలరని, అందాకా ఓపిక పట్టవలసిందని రాష్ట్రపతి విజ్ఞప్తి చేసినప్పటికీ సోషలిస్టు సభ్యులు సమ్మతించలేదు. రాష్ట్రపతి పార్లమెంటులో ప్రసంగిస్తూఉండగా ఇట్టి సంఘటన జరగడం ఇదే మొదటిసారి.

రాష్ట్రపతి తమప్రసంగం ఇంగ్లీషుపాఠాన్ని మొదట ప్రారంభించగానే సోషలిస్టు వర్గనాయకులు శ్రీ రామ్‌సేవక్ యాదవ్, శ్రీమణిరామ్ బగ్రీలు అభ్యంతరం తెలిపారు.

సహనంతో హుందాగా ప్రవర్తించడం ప్రజాస్వామ్యంలో అవసరమని రాష్ట్రపతి విజ్ఞప్తి

(మిగతా 3 వ పేజీలో)

హైదరాబాద్‌లో ఆదివారంనాడు జరిగిన సినీతారల సాంస్కృతిక ప్రదర్శనోత్సవంలో దిలీప్‌కుమార్ ప్రసంగిస్తున్న దృశ్యం. వేదికపై ఆసీనులైనవారిలో మెహబూబ్, గవర్నర్ శ్రీనగేశ్, ముఖ్యమంత్రి సంజీవరెడ్డి, రాజకపూర్, మేయరు కుముదినీదేవి, శ్రీమతి స్నేహలతా భూపాల్, షమ్మీ కపూర్, సాధన కలరు

రాష్ట్ర శాసనసభ బడ్జెట్ సమావేశం నేడే ప్రారంభం

హైదరాబాద్, ఫిబ్రవరి 18:—

19 మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభమై 32 రోజులపాటు జరుగనున్న రాష్ట్ర శాసనసభాసమావేశాలు ఈతూరి బడ్జెట్ చర్చతో పాటు ఇతర ముఖ్యచర్చలతో చాలా రక్తికట్టగలవని భావింప బడుతున్నది.

గత సమావేశాలకు హాజరు కాలేకపోయిన శ్రీ తెన్నేటి విశ్వనాథం, శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య, శ్రీ గౌతు లచ్చన్న, శ్రీ కె. వి. నారాయణరెడ్డిగార్లు ఈసారి అందరూ హాజరు కావడంతో చర్చల స్థాయి, రక్తి మరింతగా ఇనుమడించనున్నది.

భారత రక్షణచట్టం నిబంధనల క్రింద అరెస్టయి నిర్బంధంలో ఉన్న కమ్యూనిస్టు నాయకులు శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య, శ్రీ తరిమెల నాగిరెడ్డి ఇంకా నిర్బంధంలోనే ఉండడంవల్ల, నా రీ సమావేశానికైనా హాజరుకాలేరు. వారి వ్యక్తిగతమైన రికార్డులనుబట్టి అచిరకాలంలో వారివిడుదల జరిగే అవకాశాలుకూడా లేవు. కాగా, సభలో కమ్యూనిస్టుల బెంచీలు శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు, శ్రీ వేములపల్లి శ్రీ కృష్ణగార్ల విడుదలతో కాస్త కోలాహలంగానే ఉండగలవు. తాత్కాలిక ప్రతిపక్ష నాయకత్వం వహిస్తున్న శ్రీమతి ఆరుట్ల కమలాదేవికీ, ఉపనాయకుడు శ్రీ వెల్లంకి విశ్వేశ్వరరావుకూ వీరి విడుదలవల్ల కొంత బలం చిక్కడం సహజం.

వరంగల్ జిల్లా జనగాం నియోజకవర్గంలో లోగడ గెల్చినట్లు ప్రకటించిన శ్రీ గోకా రామలింగం (కాంగ్రెస్) ఎన్నిక చెల్లదని శ్రీ కందుకూరి రాఘవులు (సి. డి. యల్. యఫ్.)

(మిగతా 3 వ పేజీలో)

గ్రామీణ జీవితంపై ముఖ్యమంత్రి మక్కువ

(ఆంధ్రప్రభ విలేఖరి)

హైదరాబాద్, ఫిబ్రవరి 18.— గ్రామీణుడుగానే తన జీవితాన్నిపూర్తిగా గడపాలని కోరుతున్నట్లు ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి నేడు యిక్కడ అన్నారు. 'విజ్ఞానపురి' కాలనీలో కమ్యూనిటీ హాలుకు శంకుస్థాపనకు జరిపిన సందర్భంలో ప్రసంగిస్తూ గ్రామీణుడుగా తన జీవితాన్ని గడపాలన్న కోర్కె ఫలితంగానే పట్టణాలలో స్వంత ఇంటికోసం తాను ఎన్నడూ ప్రయత్నించలేదని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. పట్టణాలలో కంటె గ్రామాలలో గడపడమే హాయిగా ఉండగలదని తాను భావిస్తున్నానని శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

హైదరాబాద్‌కు కొత్త పోలీసు కమిషనర్

హైదరాబాదు, ఫిబ్రవరి 18:— హైదరాబాదు పట్టణ పోలీసు కమిషనర్‌గా శ్రీ యస్. పి. సత్తూర్ నేడు పదవిని స్వీకరించారు. ఇంతకాలం కమిషనర్‌గా పనిచేసిన శ్రీ పి. రంగస్వామి అయ్యంగార్ నేడు పదవి విరమణ చేశారు. గత 25 సంవత్సరాలుగా శ్రీ రంగస్వామి అయ్యంగార్ పోలీసుశాఖలో పనిచేశారు.

శ్రీ నెహ్రూను పదవీ భ్రష్టుని చేయడానికి ప్రతిపక్షాల కుట్ర

శ్రీ డాంగే ఆరోపణ

బొంబాయి, ఫిబ్రవరి 18:— దేశంలోని ప్రతిపక్షాలు—సోషలిస్టు, ప్రజాసోషలిస్టు, జనసంఘం, స్వతంత్రపక్షాలు కాంగ్రెసులోని అభ్యుదయ నిరోధకవర్గాలతో చేతులు కలిపి శ్రీ నెహ్రూను పదవీ భ్రష్టుని చేసి ఆయన సాధించిన తటస్థవిధానం, సోషలిజం మంటగలపడానికి కుట్రచేస్తున్నవని భారత కమ్యూనిస్టు పార్టీ అధ్యక్షుడు శ్రీ ఎస్. ఏ. డాంగే నేడిక్కడ వెల్లడించారు.

ఈ పరిస్థితిలో శ్రీ నెహ్రూ వెనుకనిలిచి మద్దతు నివ్వడమేకాక కమ్యూనిస్టుపార్టీ భారత భూమిపై చైనీస్ దురాక్రమణను నిశితంగా నిష్కర్షగా ఖండించిందని శ్రీ డాంగే తెలియజేశారు.

సోవియట్‌రష్యా, ఇతర సోషలిస్టు దేశాలు మన దేశ రక్షణకై సముచిత సైనిక సహాయం హృదయపూర్వకంగా చేస్తున్నవని ఇటీవలతాను జరిపిన విదేశ పర్యటనవల్ల తెలుసుకున్నానని శ్రీ డాంగే ప్రకటించారు.

భారత—చైనాలమధ్య యుద్ధమేవస్తే 50 ఏళ్ళకు కూడా అది సమాప్తంకాదనీ, నిపరకు ఏమీ తేలదనీ శ్రీ డాంగే వివరించారు. అందువల్లనే కొలంబో సూచనలు పరిశీలించవలసివచ్చిందన్నారు. దేశంలోని కొన్నివర్గాలు, శక్తులు ఈ సూచనలు తిరస్కారమేకాక, టిబెట్ విముక్తి మున్నగు విషయాలు కూడా ప్రస్తావిస్తున్నవన్నారు.

నిరుద్యోగ సమస్యను అధికం చేసినవని బంగారం కంట్రోలునిబంధన అను ఆయన విమర్శిస్తూ ఈ నిబంధనలు బంగారం దొంగవ్యాపారం ఆపవలేవని వక్కాణించారు.

భారీ పెట్టుబడిదారులు, మాజీ పాలకులనుంచి స్వర్ణనిధులు స్వాధీనం చేసుకోవాలన్నారు.

రాష్ట్రంనుంచి సైనిక వైద్యుల తొలిజట్టుకు వీడ్కోలు

హైదరాబాద్, ఫిబ్రవరి 18:—

యుద్ధంలో సైనికులకు చికిత్సచేయడానికిగాను శిక్షణపొందిన సైనిక వైద్యుల తొలిజట్టు లాంఛనంగా జరిపిన 'పెరేడ్' అనంతరం నేడు అసిఫ్‌నగర్‌నుంచి తమ బాధ్యతల స్వీకారానికి పంపబడారు.

సికింద్రాబాద్ సాయుధదళాల స్థానిక కమాండు లెఫ్ కల్నల్ ఎస్. ఎస్. డక్కా సైనిక వైద్యుల తొలిజట్టు నుస్వీకరించివిధినిర్వహణకుసంపించారు.

సైన్యంలో వైద్యుల దళానికి విశేష ప్రాముఖ్యం కలదని, సాయుధ దళాల రక్షణకృషిలో పాల్గొనడం అపూర్వావకాశమని శ్రీ డక్కా వివరించారు. ఉన్నతాదర్శాలతో వైద్యశాస్త్రనీతినియమాలు పాటిస్తూ ప్రస్తుత పరిస్థితిలో జాతీయసేవకు జీవితాలు అంకితంచేయడం అవసరమని కల్నల్ డక్కా వక్కాణించారు. నూతన జీవికలో ప్రవేశించే సైనిక వైద్యనిపుణు లను అభినందిస్తూ వారి జీవితం ఉత్తేజకరం కాగలదని వివరించారు.

అయితే ఇంజనీరింగ్‌దళంలో చేరవలసిందని ఇంపిన ఉత్తరువుకు తృప్తికరమైన ఫలితం కనిపించలేదని, వెయ్యిమందిని ఇంటర్వ్యూచేయగా కద్దరు మాత్రమే తగుయోగ్యతలు కలవారు దొరికారని, 350 మంది కావలసి ఉన్నారని కల్నల్ డక్కా వెల్లడించారు.

కావలసిన 100 మందిలో 56 మందిగల తొలిజట్టులోని డాక్టర్లంతా ఆంధ్రప్రదేశ్‌కు చెందినవారే. ఇందులో 11 మంది పోస్టుగ్రాడ్యుయేట్లు.

విజయవాడకు మరింత సమృద్ధిగా మంచినీరు

రు. 8 లక్షలఖర్చుతో అదనంగా ఒకపథకాన్ని మంజూరుచేసినట్టు శ్రీ ఆలపాటి ప్రకటన

హైదరాబాద్, ఫిబ్రవరి 18:—

విజయవాడలో నీటిసరఫరా సదుపాయాలులేని ప్రాంతాలకు ఆ సౌకర్యాన్ని విస్తరింపజేయ్యడానికిగాను 7.78 లక్షల రూపాయల ఖర్చుతోకూడిన ఒక పథకాన్ని మంజూరుచేసినట్టు మునిసిపల్ వ్యవహారాలమంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య నేడు 'ఆంధ్రప్రభ' విలేఖరికి తెలియజేశారు.

నగర శివారుగల ప్రాంతాలలోని లో ప్రాంతం ప్రజలకు మంచినీటి కొరతను ఎదుర్కొనవలసిన సమస్య లేకుండా చేయడమే ఈ పథకం లక్ష్యమని ఆయన అన్నారు.

ఈ పథకం నిర్వహణకు దాదాపు 5 లక్షల రూపాయలు విలువచేసే పైపు గొట్టాలు అవసరం ఉంటుందని, పథకాన్ని త్వరితగతిని నిర్వహించడానికి గాను అవసరమైన పైపుగొట్టాలను ప్రభుత్వ డిపోనుంచి తీసుకొనడానికి ఫీఫ్ ఇంజినీరుకు ఉత్తర్వులు ఇవ్వబడినవని, ఆయన అన్నారు.

చిత్రజగత్తు!



" ఈ నెలనుంచీ పొదుపు చేద్దాం అన్నావుకదా! చీరకొనమంటావేం? "

"పర్వాలేదు ?... ఈ నెలకి 28 రోజులేగా !..."

కౌన్సిల్ ఉపఎన్నికకు కాంగ్రెస్ అభ్యర్థిగా శ్రీ తోట రామస్వామి

—ప్రదేశ్ కాంగ్రెస్ నిర్ణయం

హైదరాబాద్, ఫిబ్రవరి 18:—

శ్రీ పళ్ళంరాజు మృతి కారణంగా రాష్ట్ర లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో ఏర్పడిన ఖాళీ స్థానానికి అసెంబ్లీ నియోజకవర్గంనుంచి జరుగనున్న ఉపఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేసే నిమిత్తం ప్రదేశ్ కాంగ్రెస్ ఎన్నికల కమిటీ నేడు తూర్పు గోదావరిజిల్లా పరిషత్తు అధ్యక్షుడైన శ్రీ తోట రామస్వామి పేరును సిఫార్సు చేయడానికి ఏకగ్రీవంగా నిరయించినది.

ఈ నిర్ణయానికి కేంద్ర పార్లమెంటరీబోర్డు అంగీకారాన్ని పొందే నిమిత్తం ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి నేటి రాత్రి ఢిల్లీకి వెంటా తమ వెంట ఒక లేఖను తీసుకొని వెళ్లారు.

ప్రదేశ్ కాంగ్రెసు ఎన్నికల కమిటీ నేటి సాయంత్రం ఇక్కడ "గీన్‌లాండ్స్"లో పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య అధ్యక్షతన సమావేశమై ఈ నిర్ణయం గైకొన్నది. ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి, ఆర్థికమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి, ఇరిగేషన్‌మంత్రి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి, సమాచారశాఖామంత్రి శ్రీ పి. వి. నరసింహారావు, శ్రీ వి. బి. రాజు

(మిగతా 3 వ పేజీలో)

పశ్చిమ బెర్లిన్ ఎన్నికలు

పశ్చిమ బెర్లిన్, ఫిబ్రవరి 18:— పశ్చిమ బెర్లిన్‌నగర పార్లమెంటు తొలి ఎన్నికలలో అఖండ విజయం సాధించిన సోషల్ డెమోక్రాట్ పార్టీ 89 స్థానాలు గెలిచింది. 10 స్థానాలు ప్రత్యర్థులకు లభ్యాయి. దీనితో లోగడ మేయర్‌గా ఉన్న శ్రీ విల్లీ బ్రాంట్‌కు తిరిగి పూర్తి విజయం లభించింది.

కృతజ్ఞత

నా సహోదరి చి. సౌ. కమలకుమారి, B. A. చి. రమేష్ బాబు, B. A., M. B. A. ల వివాహమునకు విచ్చేసిన, శుభాకాంక్షలు అందించిన వారందరికీ నా హృదయపూర్వక కృతజ్ఞత తెల్పుచున్నాను.

ఇట్లు
గారపాటి రామకృష్ణారావు
పెదపాడు, పశ్చిమగోదావరిజిల్లా

వస్పక వాడండి
మేలుమేలురకముల
నూర్జహాన్
సెంట్స్, హెయిరాయిల్స్,
బ్రిలియన్టైన్స్ & టాల్కంపౌడరు.

పేరు బాగా కారును
ఐరిస్ ఇంకులు
రీసర్చి కెమికల్ లేబరేటరీస్
బెంగుళూరు—12 మద్రాసు—20

టెండరు ప్రకటన

1963—64 వ సంవత్సరములో బాపట్ల లోని వ్యవసాయ కళాశాలకు కావల్సిన దిగువ తెల్పిన ఎకుపుల ఆహార పదార్థాలను సరఫరా చేయడానికై సీలు వేసిన టెండర్లు పై కాలేజీ ప్రిన్సిపాల్ చే కోరబడుతున్నవి. బాపట్లలోని వ్యవసాయ కళాశాల ప్రిన్సిపాల్ కు 1963 మార్చి 12 వ తేదీ సాయంత్రం 4—00 గంటలవరకు అందునట్లుగా టెండర్లు పంపాలి. టెండరు, కంట్రాక్టు ఫారాలను క్రింది సంతకందారు నుంచి పొందవచ్చు. దీనికై అమ్మకంపన్నుతో పాటు రు. 1—00 చెల్లించాల్సి ఉంటుంది.

1. బియ్యం తవుడు	41,300	కేజి.
2. వేరుశనగపిట్టు.	29,500	కేజి.
3. పప్పుపొట్టు.	13,000	కేజి.
4. ఉనగలు.	4,800	కేజి.

(సం) ప్రిన్సిపాల్,
వ్యవసాయ కళాశాల, బాపట్ల.

మహానంద నదిపై వంతెనప్రారంభోత్సవం

ఉత్తరబీహార్ లో వాణిజ్యపరిశ్రమల అభివృద్ధిసూచకమని జగ్జీవన్ రాం అభిలాషణ

పూర్నియా, ఫిబ్రవరి 16:— మహానంద నదిపై నిర్మింపబడిన 2,097 అడుగులపొడవు వంతెనకు యూనియన్ ప్రభుత్వరవాణా శాఖా మంత్రి శ్రీ జగ్జీవన్‌రాం నిన్న ప్రారంభోత్సవం చేశారు. భారత దేశంలో సాగుతున్న ప్రగతి సాధనలో ఈ వంతెన 'మైలురాయి' అని ఆయన అన్నారు. ఈవంతెన జాతీయ రహదారిగంగా— డార్జిలింగ్ సెక్షన్ లో 15 వ మైలువద్ద కిషన్‌గంజ్ ఘాట్ దగ్గర వున్నది. ఉత్తర బీహార్‌లోని ఈశాన్య మార్గంలోని మూడు పెద్ద ఖాళీలలో ఒకటి ఈ వంతెనవల్ల భర్తీ అయింది.

ఈ వంతెనవల్ల వాణిజ్య, పారిశ్రామిక అభివృద్ధికి కొత్తదశ ప్రారంభమైనది. ముఖ్యంగా ఉత్తర బీహార్‌లోని తూర్పు ప్రాంతంలోని జనుము, మిర్చి, పొగాకు వంటల అభివృద్ధికి యిది పెద్ద అవకాశం కలిగించగలదు.

మంత్రి టేప్ కత్తిరించి వంతెనకు ప్రారంభోత్సవం చేస్తుండగా దాదాపు 15 వేలమంది ప్రజలుకరతాళ, ఉత్సాహంతో జయజయధ్వానాలు చేశారు. ఆదివాసీల బృందం ఆడుతూ, పాడుతూ తమ సంతోషం ప్రకటించింది. అప్పుడా ప్రాంతమంతా శోభాయమానంగా వుంది.

మంత్రి ప్రసంగిస్తూ ఈ వంతెన జాతీయ ఐక్యతకు చిహ్నం. ఇది ప్రజల సంకల్ప బలానికి నిదర్శనం అన్నారు. చైనావారి యుద్ధవిరమణ చూసి మోసపోవద్దని ఆయన హెచ్చరించారు. అతిక్రమణను తిప్పికొట్టడానికి ఇండియా యుద్ధం సాగిస్తున్నదని చెప్పారు. చైనా దాడిని ఎదుర్కొనడానికి ప్రజలు పూర్తిగా పంపిస్తున్నారు వుండాలని వ్యాఖ్యానించారు. ప్రజలు ఎంతటి త్యాగానికయినా సిద్ధపడాల్సారు.

సభకు బీహార్ పబ్లిక్‌వర్క్సు శాఖా మంత్రి శ్రీ భోలా పాస్వాన్ అధ్యక్షత వహించారు.

ఈ వంతెన నిర్మాణం 1961 వ సంవత్సరం మార్చిలో ప్రారంభమైంది. 18 నెలలో పూర్తి అయింది.

ఉత్తుంగ తరంగాలతో ఉధృతంగా ప్రవహించే నదిపై వంతెన నిర్మించడం కోసి దీక్ష అయిన భార్యలో సమాధానపడ్డం వంటిదని మంత్రి చమత్కరించారు. ప్రసన్న వదనలయి, చమత్కారంగా మాట్లాడుతున్నప్పుడు భార్య ఆనందదాయక మైనట్టే, నదీజలాలను స్వాధీనం చేసుకోగలిగితే అవి ఫలప్రదం కాగలవని చెప్పారు.

భార్య వల్ల, నదులవల్ల, ప్రయోజనం పొందడానికి నేర్పు, పథకం కావాలని చెప్పారు. నదుల విషయంలోను, భార్య విషయంలోను అపాయం, ఖర్చు హెచ్చు అని కూడా వ్యాకువ్వారు.

చీఫ్‌యార్డు పనివారలకు భోజనాలు

తెచ్చే స్త్రీల నిరాకరణ

విశాఖపట్నం, ఫిబ్రవరి 16:— స్టానిక్ చీఫ్ యార్డులో పనిచేస్తున్నవారికి, టిఫిన్ క్యారీయర్లలో భోజనాలు రివాజుగా తెస్తున్న ఆడవారిని పేరొక ప్రత్యేక మార్గం వెంబడివచ్చి వెళ్లాలని అధికార్లు ఆజ్ఞ చేశారు. వాళ్లందుకు నిరాకరించారు.

కాగా వేయిమంది ఉద్యోగులు, కార్మికులు వగైరాలకు మధ్యాహ్న భోజనం నిన్న అందక ఉపవాసమాత్రం దక్కింది. ఫలితంగా పనులు కుంటుపడాయి. (ప.వి)

దుర్భిక్ష నివారణకు త్రిశూల రుద్రయాగం

పాజీవీడు, ఫిబ్రవరి 13:—నూజివీడుకు14 మైళ్ళ దూరంలోవున్న నూరవరంగ్రామం కొండపై ప్రతిష్టింపబడియున్న శ్రీ ముక్తేశ్వర స్వామి ఆలయమున శాలివాహనశకాబ్దం శుభకృతునామసంవత్సరం యు మాఘసంవత్సరం గనుక దేశానివృద్ధి యోగములు,దుర్భిక్షాదిపీడలూలిగి దేశసౌభాగ్యముకొరకు మార్చి 10 వతేదీనుంచి 12 వ తేదీవరకు త్రిశూల రుద్రయాగం జరుగుతుంది.

స్వామివారి కల్యాణం ఈనెల 10వ తేదీనుంచి 24 వ తేదీ వరకు విగ్రహప్రతిష్ఠా వేడుకలు, శ్రీమతి వరిమికెట్ట్టి సీతారామమ్మ అధ్వర్యాన జరుగుతుంది.

శ్రీశుభకృత్‌నామ సంవత్సర
మాఘ బహుళ దశమి
1963 ఫిబ్రవరి 19, మంగళవారం
బహుళ దశమి ప. 2—39 వరకు
మూల రా. 2—56వరకు
వర్జ్యం: ప. 10—14 నుంచి 11—54 వరకు
రా. 1—16 నుంచి 2—56 వరకు

ప్రతివానిలో దైవాంశ

ప్రతివానియందూ దైవాంశ కలదనే భారతీయ సిద్ధాంతం—తెలిసినా తెలియకున్నా—ఇతర దేశాల్లో సైతం మెలమెల్లగా తలయెత్తుతున్నది. దీనికి వివరణం మన గ్రంథాల్లో మాత్రమే కలదు. దానినే ఇతర జాతులవారు కూడా అంగీకరించవలసి వస్తున్నది.

—శ్రీ వివేకానంద.

ఆంధ్రప్రభ
1963 ఫిబ్రవరి 19, మంగళవారం

స్వర్ణకారుల ఇక్కట్లు

భారతప్రభుత్వం విధించిన బంగారం కంట్రోలుమూలంగా అందరిలోకీ బంగారంపనివారు ఎక్కువగా చిక్కులపాలైనారన్నది నిర్వివాదం. బంగారం వ్యాపారం హఠాత్తుగా స్తంభించి పోయినందువల్ల ఈ పనివారికి బ్రతుకుతెరువే పోయినట్లయింది. రెక్కాడితేకాని డొక్కాడని దీన స్థితిలో వుండే ఈ లక్షలాది కుటుంబాల యోగక్షేమం విచారించవలసిన బాధ్యత ముఖ్యంగా కంట్రోలు విధించిన ప్రభుత్వానిదే ననడం ఎంత మాత్రం ఆక్షేపణీయం కానేరదు.

దేశం మొత్తంమీద కొన్ని విశాలప్రయోజనాలను సాధించ గోరి ప్రభుత్వం ఈ కంట్రోలును విధించినమాట వాస్తవమే కావచ్చు. ఆశించిన ఆ ఫలితాలు సక్రమంగా రాబట్టడానికి అది ఎన్ని కట్టుదిట్టాలనైనా చెయ్యవలసినదే. కాని, ఆ సందర్భంలో జీవనోపాధి కోల్పోయి అల్లాడే లక్షలాది ప్రజలగోడు పట్టించుకోకుండా వుండడానికి వీలులేదు. పట్టించుకోడమేకాక, ఎట్టి ఆలస్యం జరగకుండా శీఘ్రగతిని వారి ఇక్కట్లు తీరడానికి తగిన పథకాలు అమలు జరపడం కూడా అత్యంతావశ్యకం.

బంగారం వ్యాపారం స్తంభించినందువల్ల, నగలవర్తకులు మొదట చాల చిక్కుపడినమాట నిజం. కాని, షాపుల్లో నిల్వవున్న హెచ్చు వన్నె బంగారం నగలను స్వేచ్ఛగా అమ్ముకోడానికి మొన్నటి 9 వ తేదీవరకూ గడువివ్వడంతో వారిపంట పండింది. హెచ్చువన్నె బంగారం నగలపై మోజుకొద్దీ సంపన్నగృహస్థులు వాటికోసం ఎగబడేసరికి, వ్యాపారస్థు లెంతధర చెప్పితే అంతకు అవి అతిసులభంగా అమ్మడైపోయాయి. కాని, ఇలా చేకూరిన అధికలాభాలలో పనివాండ్రకు భాగస్వామ్యం వుండడానికి వీలులేదు కదా.

14 కారట్లకంటె హెచ్చు వన్నె బంగారంతో ఇక మీద నగలు చెయ్యడానికి వీలులేదు. పోనీ, ఆ తక్కువవన్నె బంగారంతో నగలు చేయించేవారూ, చేయించుకునేవారూ ఉన్నారా అంటే, దాదాపు లేరనే చెప్పాలి. కొంతకాలం పోతేగాని, 14 కారట్ల బంగారపు నగలను గృహస్థులు విరివిగా కొనడం, వ్యాపారస్థులు చేయించడం, పనివారు దానికి అలవాటుపడి చెయ్యడం జరగదు. అంతవరకూ వ్యాపారం స్తంభించినట్లే. స్వర్ణకారులు బ్రతుకు తెరువు కోల్పోయినట్లే.

గ్రామగ్రామానా, పట్టణ పట్టణానా ఈ వృత్తిలో జీవించేవారు నేడు పనులులేక ఎంతగా అల్లాడిపోతున్నదీ ఎల్లరికీ ప్రత్యక్షంగా గోచరిస్తూవున్న విషయమే. ఆకలిమంట అనేది చాలా చెడ్డది. పూటపూటకూ దానికి ఆహుతి కావాలి. లేకపోతే అది తన కాశ్రయమైన శరీరాన్నే విరుచుకు తింటుంది. లక్షలాది కుటుంబాలు హఠాత్తుగా జీవనోపాధి కోల్పోయి ఈ ఆకలిమంటలకు గ్రాగిపోయే దుస్థితిని ప్రభుత్వం ఎన్నడూ ప్రశాంతంగా వీక్షిస్తూ కూర్చోరాదు. అందులోనూ అది, తాను విధించిన శాసనఫలితమైనప్పుడు ఈ ఉపేక్ష ఉంతవ్యంకాదు.

కాలికట్‌లో ఒక స్వర్ణకారుడు ఈ దుర్భర దారిద్ర్యబాధకు తట్టుకోలేక, పదమూడేళ్ళ తన కుమార్తెకు చేతులారా విషమిచ్చి తానుకూడా త్రాగి ఆమెతో పాటు మృత్యుదేవతఒడిలోనికి చేరుకున్నాడట. ఇటువంటి దుస్సంఘటనలు అప్పటప్పట సామాన్యంగా జరుగుతూవుండేవే అనిగాని, ఇలా ఆత్మహత్య చేసుకున్నవారు స్వర్ణకారులలో బహుశా ఎంతోమంది వుండరని గాని ఈ సమస్యను నిర్లక్ష్యం చెయ్యడం తగదు. దీని పరిష్కారానికి తక్షణం తీవ్రంగా కృషి చేయవలసినదే.

రెండు విధాలుగా ఈ సమస్యా పరిష్కారం చేయవచ్చు. ఒకటి, వీలైనంతమందికి ప్రత్యామ్నాయవృత్తులు చూపించడం. రెండవది, స్వర్ణకారవృత్తే తిరిగతిని తిరిగి కోలుకొని కొనసాగే చర్యలు తీసుకోడం. అఖిలభారత స్వర్ణకారుల మహాసభకు న్యూఢిల్లీలో మొన్న అధ్యక్షతవహిస్తూ పార్లమెంటు సభ్యులు శ్రీ బాలగోవింద వర్మగారు దేశంలో గడియారాల పరిశ్రమాభివృద్ధికి వీరి కౌశలాన్ని వినియోగించుకోడం ఎంతైనా బాగుంటుందని సూచించారు. కంటిజోళ్ళ ఫ్రేములు తయారుచేయడంవంటి పెక్కు ఇతర పరిశ్రమలలోకూడా వీరికి స్థానం కల్పించవచ్చు.

ఇక, స్వర్ణకారవృత్తినే సహకారపద్ధతిని పునరుద్ధరించే సూచనలు కొన్ని వున్నాయి. చేనేతపరిశ్రమకువలె ప్రభుత్వం అన్నివిధాలా తగిన సహాయ సంపత్తు లందిస్తే ఈ పరిశ్రమ తిరిగి పుంజుకోడానికి ఎంతోకాలం పట్టదు. 14 కారట్ల బంగారం ముద్రితమై మార్కెట్‌లో విరివిగా దొరికే ఏర్పాటుచెయ్యాలి. ఈ వన్నెలో బంగారపునగలకు ప్రజలు క్రమంగా అలవాటుపడిన కొద్దీ ఈ వృత్తి తిరిగి విజృంభిస్తుంది. కాని, అందుకు ప్రభుత్వం మొదట సర్వవిధాలా సౌకర్యాలు ఒనగూర్చడం అత్యంతావశ్యకం.

శ్రీ దాతార్ మృతికి లోకసభ సంతాపం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18:— బడ్జెట్‌ను చర్చించేందుకు నేడిక్కడ సమావేశం అయిన లోక్‌సభ, అధ్యక్ష వర్గ సభ్యుడు శ్రీ ములచంద్ దూబే, కేంద్ర హోంశాఖ వ్యవహారాల స్టేట్‌మంత్రి శ్రీ బి. ఎన్. దాతార్ల మరణంపట్ల సంతాపం తెలియజేస్తూ సభ్యులంతా రెండు నిమిషాలపాటు నిలబడి మౌనం వహించారు.

సభ సమావేశం కాగానే స్పీకరు గతనెలలో లక్నోలోమరణించిన శ్రీ దూబే(78)గతవారంలో ఇక్కడ మరణించిన శ్రీ దాతార్(68)ల సుగుణాలను గురించి ప్రస్తావించారు.

రాజ్యసభలో

రాజ్యసభలో నేడు శ్రీ దాతార్‌మృతికి సంతాపం తెలియజేస్తూ సభ్యులంతా రెండునిమిషాలసేపు మౌనం వహించారు.

సభాధ్యక్షుడు డాక్టర్ జకీర్‌హుస్సేన్ మాట్లాడుతూ దేశం ఒక గొప్ప దేశభక్తుని కోల్పోయినదన్నారు. ఆయన కార్యశూరుడనీ, నిరాడంబరుడనీ డాక్టర్ జకీర్‌హుస్సేన్ చెప్పారు.

పార్లమెంటు ఉభయసభల సంయుక్త సమావేశంలో రాష్ట్రపతి ప్రసంగించినతర్వాత రాజ్యసభ విడిగా సమావేశం అయింది.

ఫిబ్రవరి 20 వ చర్చింపనున్న రాష్ట్రపతి ప్రసంగం పూర్తిపాఠాన్ని సభాకార్యదర్శి సభవారి ముందు వుంచారు.

దాల్మియా సంస్థల కార్యకలాపాలపై న్యాయమూర్తి వివియన్ బోస్ సమర్పించిన నివేదిక ప్రతులను సభ్యులకు అందజేయవలసినదిగా కమ్యూనిస్టువర్గం నాయకుడు శ్రీ భూపేష్ గుప్తా కోరారు. సభ్యులకు ఆ కాపీలు అందజేయబడగలవని సభాధ్యక్షుడు హామీ ఇచ్చారు.

దాతార్ మృతికి హైదరాబాద్ కార్పొరేషన్ సంతాపం

హైదరాబాద్, ఫిబ్రవరి 18:— హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ నేటి ఉదయం ఇక్కడ సమావేశమై ఇటీవల మరణించిన కేంద్ర హోంశాఖ వ్యవహారాల స్టేట్‌మంత్రి శ్రీ బి.ఎన్. దాతార్ మృతికి సంతాపసూచకంగా సమావేశాన్ని సాయంత్రం 3 గంటలకు వాయిదావేసింది. అంతకు ముందు శ్రీ దాతార్ మృతిపట్ల సంతాపం తెలియజేస్తూ మేయరు ప్రతిపాదించిన తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించింది.

డిప్యూటీ మేయర్ శ్రీ జయనారి ఈ సభా వేశానికి అధ్యక్షత వహించారు.

శ్రీ దాతార్ దేశానికి చేసినసేవను ప్రశంసిస్తూ అన్నిపార్టీలవారు ప్రసంగించారు.

తనంతటతాను చైనాదండయాత్రను ఉపసంహరించుకోడానికి కారణాలు

1949 అక్టోబరు ఒకటోతేదీన చైనాలో కమ్యూనిస్టు ప్రభుత్వం స్థాపించబడింది. దానిని ముందుగా అంగీకరించిన దేశాలలో భారతదేశం ఒకటి. 1950 అక్టోబరులోనే కమ్యూనిస్టు చైనా సైన్యాలు టిబెట్టులో ప్రవేశించినవి. సిమ్లాల ఇండియాను నమ్మించేటందుకు టిబెట్టు సమస్యను సుహృద్భావంతో శాంతంగా పరిష్కరించగలమనీ, ఇండియా చైనా సరిహద్దులను సుస్థిరం చేసుకొనే టందుకు వాంఛిస్తున్నామనీ చైనా ప్రభుత్వం ప్రకటించింది. అందుకు ఇండియా సంతోషించింది. పరంపరాగతమైన అయిన ఇండియా టిబెట్టు సరిహద్దులతో యేమీ మార్పుండరాదని కూడా ఇండియా స్పష్టం చేసింది. తరువాత ఇండియాతో చైనా స్నేహం సటిస్తూనే వచ్చింది. 1954 ఏప్రిల్ 29 వ తేదీన ఇండియా చైనాలమధ్య ఒక ఒడంబడిక జరిగింది. దాని ప్రకారం ఇండియా, టిబెట్టు వ్యాపారము రాకపోకలుస్వేచ్ఛగా జరుపుకోవచ్చును అయితే అంతకుపూర్వం టిబెట్టుపైన తనకుగల ప్రత్యేకాధికారములను హక్కులను ఇండియా వదులుకొన్నది. అంతేకాక టిబెట్టుపైన చైనాకు అధీశ్వరత్వం (సూజరెంటీ) ఉన్నట్లుకూడా ఇండియా అంగీకరించింది. అందువల్ల ఇండియా చైనాలమధ్య ఆకస్మిక యుద్ధానికి అవకాశం కలుగకుండా టిబెట్టు మధ్యస్థంగా (బఫర్ స్టేటుగా) ఉండేస్థితి తప్పిపోయింది. ఇండియా చైనాల సరిహద్దు పొడవు హెచ్చింది. 1954 అక్టోబరులోను, 1956 నవంబరులోను కూడా, చైనా పటాలలో, ఇండియా భూభాగం కొంత చైనాదయినట్లుగా చూపబడుతూన్నదనీ అతప్పు సవరించ వలసిందనీ ఇండియా ప్రధాని, చైనా ప్రధాని చౌ ఎన్—లై ని కోరారు. అని కూమింగ్‌టాంగు ప్రభుత్వం తయారుచేసిన పాత పటాలనీ వాటిని సవరిస్తామనీ, బర్మా విషయంలో మాక్‌మహన్‌రేఖను అంగీకరించినట్లే ఇండియా విషయంలోకూడా ఆరేఖను అంగీకరిస్తామనీ చౌ ఎన్—లై మన ప్రధాని నెహ్రూను నమ్మించాడు. ఇండియా చైనాలమధ్య 'పంచశీల' ఒడంబడిక కూడా జరిగింది. ఐక్యరాజ్యసమితిలో చైనాను చేర్చుకోవలసిందని ఇండియా యెంతో ప్రయత్నంచేస్తూ వచ్చింది. చైనా ఎడల ఇండియా ఇంత మిత్రభావంతో మెలగుతూన్నప్పటికీ 1957 నుండీ లడక్‌లో ఇండియా భూభాగంలోకి ప్రవర్తునంగా చైనా చొచ్చుకొని వస్తూనే వుంది. తుదకు 1959 సెప్టెంబరులో లడక్ లోనూ 'నీఫ' లోను ఇండియా భూభాగంనుండి తనకు 50,000 చదరపుమైళ్ళు రావలసి వుందనిచైనాప్రభుత్వం మొదటిసారి గాఇండియా ప్రభుత్వానికి తెలియపరచింది. ఇందుపైన రెండుదేశాల ప్రధానులకు కొన్ని ఉత్తర ప్రత్యుత్తరాలు జరిగిన పిమ్మట ఇరువురు 1960 లో ఢిల్లీలో కలుసుకొని మాట్లాడుకొన్నారు. తరువాత రెండుదేశాల ప్రభుత్వోద్యోగులు సరిహద్దు లనుగూర్చి చర్చలు సాగించారు. ఈలోగా చైనా ఏమి ఎరుగనట్లు చల్లగా ఇండియా భూభాగాలను ఆక్రమిస్తూనే వుంది. 1961 లో చైనా లడక్ ప్రాంతంలో ఇండియాలోకి చొచ్చుకొని రాకుండా నిరోధించడానికి కొన్ని యేర్పాట్లు జరిగినవి. అంతటితో చైనా బయటపడి దండయాత్ర జరుపక తప్పిందికాదు. 1962 సెప్టెంబరు 8 వ 'నీఫా'లో దండయాత్ర సాగించింది చైనా. 1962 అక్టోబరు 20 వ తేదీని పెద్దయెత్తున ఇండియా యొక్క తూర్పు పశ్చిమ సరిహద్దులలో ఒకనిర్ణీత పద్ధతిని దండయాత్ర చేసింది. కొత్తగా 2500 చదరపుమైళ్ళు ఆక్రమించిన పిమ్మట మరల అక్టోబరు 24 వ తేదీని కొన్ని రాజీసూచనలు చేసింది. దురాక్రమణదారుగా చైనా చేసిన రాజీసూచనలను ఇండియా నిరాకరించింది. చైనా తిరిగి పెద్దఎత్తున 1962 నవంబరు 15 నుండి 19 వరకు ఇండియాపైన దండయాత్ర సాగించింది. 1962 నవంబరు 21 వ తేదీని చైనా, హటాత్తుగా తాను ఆక్రమించిన ప్రదేశాలనుండి తనంతటతాను సైన్యాలను ఉపసంహరించు కొంటానని చెబుతూ కొన్ని రాజీషరతులను కూడా తానే సూచించింది. ఆషరతుల ప్రకారం చైనా ఆక్రమించుకొన్న ప్రదేశాలను ఇండియా సైన్యాలు తిరిగి ఆక్రమించుకో కూడదు. ఇండియన్ సివిల్ అధికారులు మాత్రం ఆ ప్రదేశాలలో వుండవచ్చును. అవగా చైనా తనయిష్టం వచ్చినప్పుడు యేవిధమయిన అడ్డంకూ లేకుండా తిరిగి ఇండియా భూభాగాలను ఆక్రమించుకొనే టందుకు వీలుండాలని అర్థం. అలా అంగీకరించి నప్పటికీ చైనా ఆక్రమించుకొన్న ప్రదేశం ఇంకా కొంత చైనా ఆధీనంలోనే వుంటుంది. చైనా సూచించిన ఈ షరతులకు ఇండియా ఒప్పుకోలేదు. ముందుగా 1962 సెప్టెంబరు 8 కి పూర్వం వున్నస్థితికి చైనా వెళ్లిన యెడలనే, చైనాతో రాజీషరతులయినా మాట్లాడ దానికి ఇండియా అంగీకరించగలదని మన ప్రధాని నెహ్రూ స్పష్టంగా ప్రకటించారు. తరువాత కొలంబో రాజ్యాల ప్రతిపాదనలనుకూడా చైనా నిరాకరించింది.

చైనాదండయాత్రకు కారణాలు

ఇంత దూరం జరిగిన తరువాత సయినా చాలామంది భావిస్తున్నట్లు, ఇది కేవలం సరిహద్దు వివాదంకాదని ప్రపంచం తెలుసుకోవాలి. చైనాకు ఆఫ్రో ఆశియాదేశాలకు నాయకత్వం వహించవలయుననే ఆశపుట్టింది. అందుకు ఇండియా వంటి పెద్దదేశాన్ని హడల కొడితేనేగాని తక్కిన దేశాలు తనకు లోబడవనే అభిప్రాయం కలిగి వుండవచ్చును. అంతేకాక రష్యా, కమ్యూనిస్టు రాజ్యాలకు నాయకమణిగా వ్యవహరిస్తూన్నది. తూర్పుయూరోపుదేశాలలోని కమ్యూనిస్టురాజ్యాలలో దాని ప్రభావం ఎక్కువగా వుంది. రష్యాకంటె చైనా జనాభా కనీసం మూడురెట్లయినాహెచ్చుగా ఉంటుంది. కాబటి తాను కమ్యూనిస్టు రాజ్యాలలో రష్యాతో పోటీ చేయదగిన స్థితిలో వుండడానికి చైనా ఆశించింది. ఇందుకు ఉక్కును తనంతట స్వయంగా ఉత్పత్తిచేస్తూ ఇరుగుపొరుగు దేశాలతో సంబంధాలు తెంచుకుంటూ అవి తన మాటపడేటట్టు కోరింది. దానికి బలం లేనిదే సంతంగా తనకు కూడా కొత్తరకం రాజ్యాలు ఉన్నాయి. అవి వుండేటట్టు అవకాశం జరిగింది. మొదటి యూరోపియుద్ధం పిమ్మట రష్యాలో కమ్యూనిస్టు ప్రభుత్వం ఏర్పడడం రెండవ ప్రపంచ యుద్ధము పిమ్మట తూర్పుయూరోపు దేశాలలో కమ్యూనిస్టు ప్రభుత్వాలు స్థాపించబడడం జరిగినందున యుద్ధం ద్వారా తన చుట్టుపట్ల దేశాలలో తన కమ్యూనిస్టుసామ్రాజ్యాన్ని స్థాపించి తన పలుకుబడిని పెంపొందించుకోగలనని కమ్యూనిస్టు చైనా ఆశించివుంటుంది. అందువలన చైనాకు శాంతియుత సహజీవనంలో ఎంతమాత్రమూ విశ్వాసము లేదు. పైపెచ్చు మాటిమాటికీ "శాంతియుత సహజీవనాన్ని"గూర్చి మాట్లాడుతూన్న సోవియట్ యూనియన్ కడుపునిండిన మాటలు చెబుతూన్నదని చైనా భావం. ఈ అన్ని కారణాలనుబట్టియే చైనాకూ, రష్యాకూ ఉన్న విభేదం కేవలం సిద్ధాంతానికి సంబంధించింది మాత్రమేకాదు. దానికింకా లోతయిన కారణాలు వున్నవని మన అగ్ర నాయకులు కొందరు ప్రకటించడం జరుగుతూన్నది.

టిబెట్టునుతేలికగా ఆక్రమించుకొన్నచైనాకు తన చుట్టూవున్న చిన్న దేశాలు, నేపాల్, భూటాన్, సిక్కిములపై సరేకాక ఆగ్నేయ ఆశియాదేశాలన్నిటిపైనా కన్నువున్నదనేమాట వేరుగా చెప్పనక్కరలేదు. ఇప్పుడీ అన్ని దేశాలు ఇండియాపై చైనా దురాక్రమణనుఅసంధిగ్ధమయిన మాటలలో ఖండించి ప్రతిఘటించకపోవడం ఆత్మ హత్యాసదృశమవుతుంది.

చైనా దండయాత్రకు నిర్ణయించుకొన్న సమయం

ఇండియాపైన చైనా పెద్ద పెట్టున దండయాత్ర చేసేటందుకు నిర్ణయించుకొన్నసమయము మనుగురించి కూడా మనం జాగ్రత్తగా ఆలోచించుకోవలసి వుంది.

క్యూబా యునైటెడ్‌స్టేట్స్ ఆఫ్ అమెరికాకు దక్షిణ తీరంలో సుమారు 90 మైళ్లలోఉన్న ఒక లంక. అందులో వాలుగైదేండ్ల క్రిందట కమ్యూనిస్టు ప్రభుత్వం ఏర్పడింది. అప్పటి నుండి అది సోవియట్ యూనియన్ పలుకుబడి కిందకు వచ్చింది. సోవియట్‌యూనియన్ ఆ దేశంలో అణ్వస్త్రాలకు స్థావరాలను యేర్పాటు చేస్తూన్నది. ఇది అమెరికాకు ప్రమాద కరమని అమెరికన్ అధ్యక్షుడు కెనెడీ గ్రహించి క్యూబాలోని అణ్వస్త్రాలను వెంటనే సోవియట్ యూనియన్‌కు త్రిప్పి తీసుకొని పోయి ఆ స్థావరాలను అక్కడనుండి తొలగించకపోయినట్లయితే అణుయుద్ధంతప్పదని క్రుశ్చేవ్‌కు ఐక్యరాజ్య సమితిద్వారా అంతిమ సందేశం పంపించాడు. అంతకు పూర్వం క్రుశ్చేవ్‌అవలంబిస్తూవున్న వైఖరిని బట్టి, సోవియట్‌యూనియన్‌ను కెనెడీ బెదిరింపులకు లోబడదనీ కనుక అమెరికా, రష్యాల మధ్య యుద్ధం తప్పదనీ అది ప్రపంచసంగ్రామంగా పరిణమిస్తుందనీ అంతర్జాతీయ రాజకీయ వేత్తలు చాలామందిఅభిప్రాయ పడ్డారు. చైనా ఇండియామీద పెద్ద పెట్టున దండయాత్ర చేయదానికదేఅదను అనుకొన్నది. ఎందువల్లనంటే రష్యా అమెరికాలు యుద్ధంలో చిక్కుకొంటవనీ, అందువలన ఇంగ్లండు, ఫ్రాన్సు మొదలగు పాశ్చాత్య రాజ్యాలు అమెరికాకు తోడ్పడేటందుకులవి కూడా యుద్ధంలో ఇరుక్కోకతప్పదనీ చైనా భావించింది. ఇందుమూలంగా రెండు ఫలితాలను ఆశించింది చైనా.—మొదటిది ఇండియాకు పాశ్చాత్య రాజ్యాలు సహాయపడే స్థితిలో ఉండవనీ,—రెండవది కమ్యూనిస్టు ఉద్యమంలో తనకు పోటీగా ఉన్న రష్యా బలహీనపడుతుందనీ చైనా ఊహించింది. కాని కథ అడ్డంగాతిరిగింది. క్రుశ్చేవ్ తానే స్వయంగా అమెరికాతోయుద్ధంలోకి దిగడం రాజనీతి కాదనుకొన్నాడు. కెనెడీతో రాజీపడి తన అస్త్రాలను క్యూబానుండి మరలించుకొన్నాడు. ఇందుకు ప్రపంచమంతా సంతోషించింది. కాని తాను వూహించినట్లు జరుగనందుకుచైనాకుమాత్రంతలగ్రాపంకలిగింది. క్యూబాను నట్టేటలో ముంచాడని క్రుశ్చేవ్‌ను చైనా నిందించింది. అమెరికన్ సామ్రాజ్యతత్వమనే కాగితపు పులినిచూచి క్రుశ్చేవ్ పారిపోయివచ్చాడని హేళన చేసింది. దీనికంతకూ రష్యా యుద్ధంలో చిక్కుకోనందుకు చైనాకు కలిగిన ఉడుకుబోతు తనమే కారణం—అంతేకాని ఆ రెండు కమ్యూనిస్టు దేశాల మధ్యనూ వున్న సిద్ధాంతబేధం యెంతమాత్రంమూకాదు. ఈ మాత్రం గ్రహించలేనంతమందమతికాదు రష్యా.

చైనా తనంతటతాను ఎందుకు ఉపసంహరించుకొన్నది?

ఇందుకు తగిన కారణాలు లేకపోలేదు. కొంతమందిచెబుతున్నట్లు, శీతకాలపు చలికివోర్చుకోలేక చైనా వెనుకకుపోయిందనడం వట్టి వెర్రి భ్రమ. భారత నాయకులు జాతీయ సమైక్యమును పెంపొందించవలయునని పదేపదే ప్రకటనలుచేస్తూ వుండడంవలన ఇండియాలో కులమత భేదాలకు అతీతంగా జాతీయ సమైక్యత పెంపొందింది. దేశంలో కమ్యూనిస్టులు తప్ప అన్ని పార్టీలవారు, ఇండియా ప్రభుత్వానికి సంపూర్ణమద్దతు నిచ్చారు. ఎక్కడ లేని ఉత్సాహంతో స్వచ్ఛందంగా వేలకొలది యువకులు సైన్యంలో చేరడానికి ముందుకు వచ్చారు. చైనా ఆశించినట్లు ఇండియాలో అంతఃకలహాలు జరుగలేదు. అన్నిటికంటె ముఖ్యంగా అమెరికా, బ్రిటను మొదలగు రాజ్యాలు ఇండియాకు ఆయుధాలు సరఫరా చేయడం ప్రారంభించాయి. చైనా ఆక్రమణను ఖండిస్తూ రష్యా దౌత్యపరంగా ప్రకటనలు చేసింది. ఇండియా విషయంలో రష్యా తటస్థంగా వుండడం ప్రారంభించింది. చైనా నిజంగా ఆశించిన ఫలితాలు కలుగలేదు. చైనా దేశంలోని రైతులు కమ్యూనిస్టు పాలనలో ఎంతో కష్టాలు అనుభవిస్తున్నారు. తిండిలేక అనేక ప్రాంతాలలో అలజడులు రేగుతున్నాయి. ఇండియాతో దీర్ఘకాలం యుద్ధం జరిగితే చైనా ఆర్థిక పరిస్థితి దిగజారవచ్చు. లడక్, నీఫా ప్రాంతాలలో దారులు సరిగ్గా లేనందున సైన్యాలకు సరఫరాలు అందించడం కష్టమైంది.

ఇదంతా ఇలా వుండగా తన దేశంలోని పరిస్థితులు కూడా తన కంత అనుకూలంగాలేవని చైనా గ్రహించింది. తన సైన్యంలోనే అసంతృప్తి ప్రబలివుండవచ్చునని చైనాకు తెలుసు. తన దేశంలోని రైతులు కమ్యూనులనే జైళ్ళలో నుండి ఎప్పుడు బయట పడదామా అని తహతహలాడుతూన్నట్లు చైనా ఎరుగకపోలేదు. ఒకవంక టిబెట్టులో తిరుగుబాటు రావచ్చుననీ మరొకవంక ఫార్మోజానుండి కూమింటాంగ్ ప్రభుత్వం చైనా ప్రజలను కమ్యూనిస్టు నిరంకుశత్వంనుండి విముక్తి చేయడానికి అమెరికా మద్దతుతో దాడి చేయవచ్చుననీ చైనాకు ఒకవిధమయిన భీతి కూడా ఆవహించి వుంటుంది. ఈ అన్ని కారణాలవలన చైనా తనంతట తాను వెనుకకు పోవడం జరిగింది.

అదను చూచుకొని చైనా తిరిగీ దండయాత్ర చేసేమాటనిజం. దానిని ఎదుర్కోవడానికి ప్రభుత్వమూ ప్రజలు సర్వసన్నద్ధులయి వుండాలి. ప్రపంచ రాజ్యాలన్నీ ముఖ్యంగా ఆశియాఖండ రాజ్యాలు తమస్వాతంత్ర్య పరిరక్షణకోసం చైనాను ఒకకంట కనిపెట్టి వుండడం మంచిది.

శ్రీ కొడాలి ఆంజనేయులు

శ్రీరంగంలో తాళ్ళపాక అన్నమయ్య కీర్తనలు

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

తిరుపతి, ఫిబ్రవరి 15:— శ్రీ తాళ్ళపాక అన్నమాచార్యులవారు రచించిన కీర్తనలుగల రాగిరేకులు శ్రీరంగం దేవస్థానంలో కొన్ని ఉన్నవనీ, వాటిని తిరుపతి దేవస్థానం ప్రభుత్వంవారు తిరుపతి దేవస్థానానికి ఇవ్వడానికి అంగీకరించినారనీ తెలియవచ్చింది. దేవస్థానంవారు అన్నమాచార్య కీర్తనలను అచ్చువేయిస్తున్న విషయం అందరికీ తెలిసినదే.

రు. 50,000 సరకు ప్రభుత్వ చర్మ పరిశ్రమ కేంద్రాలలో నిలువ

రాష్ట్ర సలహాసంఘం వెల్లడి

విజయవాడ, ఫిబ్రవరి 18:— విజయవాడ, ఏలూరు, ముషీరాబాద్‌లలో వుంటున్న ప్రభుత్వ చర్మ పరిశ్రమ కేంద్రాలలోఖర్చు కాకుండ నిలువుండి పోయిన చెప్పులు, బుతరకం కాలిజోళ్ళు వగైరాలుకు సుమారు రు 50,000లు వరకు నిలువ వున్నట్లు అంచనాలవల తెలింది. రాష్ట్ర చర్మపరిశ్రమసలహాబోర్డు యీవిషయంవెల్లడించారు. ఈ బోర్డు ఉపసంఘ అధ్యక్షులు శ్రీ వి. రామారావు (యం. యల్. ఎ.)। ప్రయుతులు బందారు వందనం, సి.బి.అంద్రూస్ మిగతాసభ్యులు.

ఏలూరు, విజయవాడ, వరంగల్ హైదరాబాద్, గుంతకల్లు పట్టణాలలో వుంటున్న ప్రభుత్వ చర్మ పరిశ్రమ కేంద్రాలకుబోర్డు ఆర్థిక స్తోమతుకరిగించింది.చర్మ తయారీకి జోళ్ళ కుట్టేవారికి సలహాసంపత్తు అందించేందుకు జిల్లాస్థాయిలో సాంకేతిక నిపుణులను నియమించింది. తొమ్మిది విక్రయ శాలలను మంజూరు చేసింది. గతరెండు మాసాలలో బోర్డు సాధించిన పనియిదిఅని వారన్నారు.

"వ్యక్తిగతంగా చర్మకారులకు అప్పులివ్వాలని బోర్డు చూస్తున్నదనీ దీనికి ప్రభుత్వం అనుమతి కావాలని, ప్రస్తుతం నిలువవుండి పోయిన సరకు విడుదలయిన మరికొంత ధనం లభించిన మంచి పనులకుఉపయోగ పడకలదని ఉపసంఘం అన్నది.

చర్మకారీ పనిలో శిక్షణ లాభదాయకంగా వుండేలా చూడవలసివున్నదనికూడ వారన్నారు.

చర్మ పరిశ్రమ కో ఆపరేటివ్ సొసైటీలు ఆర్థికంగా అభివృద్ధి చెందే పద్ధతిని పునర్నిర్మాణం జరగాలన్నారు.

వింపిలోపేటలో ఉప సంఘం సభ్యులకు ప్రదేశ్ చర్మకార సంఘం సన్మానం జరిపారు. శ్రీ పి. కనకయ్య అధ్యక్షత వహించారు. శ్రీ సుందరేశ్వరరావు అధ్యక్షతను జరిగిన బహిరంగ సభలో యీ కమిటీ సభ్యులు ప్రసంగించారు.

వర్ధమాన దేశాల ఎగుమతులపై ఆంక్షలు

సడలించాలని కొలంబో పథకం దేశాల సలహాసంఘం అభ్యర్థన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18:— కొలంబో పథకంలో చేరిన దేశాలనుంచి అభివృద్ధి చెందిన దేశాలకు కావింపబడుతున్న ఎగుమతులపై ఆంక్షలు విధించడం వల్ల, ఎగుమతుల ఆర్థిక పర్గీకరణవల్ల కొలంబో పథకానికి చెందిన దేశాల వర్తకం స్థిరత్వాన్ని కోల్పోతున్నదని, కొలంబో పథక దేశాలసలహాసంఘం తన నివేదికలో వెల్లడించింది.

సలహాసంఘం రూపొందించిన నివేదిక నిన్న యిచ్చట పత్రికలకు విడుదల చేయబడింది. ఈ ప్రాంతానికి చెందిన దేశాలకు ప్రపంచ ఆర్థిక ధోరణులు అస్థిరంగాఅననుకూలంగా వున్నవని నివేదిక పేర్కొన్నది.

ఈ ప్రాంతాలకు చెందిన దేశాలకు ఎగుమతులవల్ల రాబడికంటె దిగుమతులకు ఎక్కువ ధనం ఖర్చుకావడంవల్ల ధనం చెల్లించడం చాల కష్టమౌతున్నదని, అభివృద్ధి చెందిన దేశాలు ఎగుమతులద్వారా, ఎక్కువ విదేశ మారకద్రవ్యాన్ని ఆర్జించగలుగుతున్నాయని, తమ ఎగుమతులపై కృత్రిమంగా విధించిన షరతులను అవి రద్దు చేయాలని నివేదిక సూచించింది.

తమ దేశానికి ఇతర దేశాలనుంచి దిగుమతి అవుతున్న వస్తువులపై విధించిన ఆర్థిక పరిమితులను సడలించాలని, టారిఫ్‌లను తగ్గించాలని, కోటా పరిమితులను రద్దుచేయాలని, అప్పుడే, బడుగుదేశాల వర్తకం అభివృద్ధి కాగలదని నివేదిక సలహా యిచ్చింది.

పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన దేశాలకు తమ వస్తువులను ఎగుమతిచేయడానికి సుకరమైన అవకాశాలు కలిగించాలని నివేదిక అభ్యర్థించింది.

అభివృద్ధిచెందుతున్న దేశాలమధ్య వర్తకం విస్తృతం కావడానికి అవకాశాలన్నింటిని వినియోగించుకోవాలని, అభివృద్ధిపొందినదేశాలనుంచితమ మార్కెట్లులకు దిగుమతి ఆయే వస్తువులపై అభివృద్ధి చెందుతున్న దేశాల, పరిమితి విధించడం తప్పనిసరి అయినదని దీనినితొలగించడానికి అభివృద్ధి చెందిన దేశాలతో ప్రత్యేక మైన ఏర్పాట్లు అవసరంఅని నివేదిక సూచించింది.

కొత్తిమెర్లలో బాలికాహాస్టల్ ప్రారంభానికిప్రభుత్వఅనుమతి

నెల్లూరు, ఫిబ్రవరి 17:— ఈ జిల్లాలోని కొతిమెర్ల గ్రామంలో బాలికలకు సాంఘికసంక్షేమ సంఘం అధ్వర్యంలో వసతి గృహం నెలకొల్పడానికి ప్రభుత్వం అంగీకరించి గ్రాంటు ఇన్ ఎయిడ్ క్రింద రు. 13,050—లు కూడా నిర్వహణార్థం మంజూరు చేసింది. ఇది అక్కడ సోషల్‌వెల్‌ఫేర్ హైస్కూలుకు అనుబంధంగా వుంటుంది. 50మందిబాలికలను చేర్చుకొంటారు.

ప్రిన్సు సిహనౌక్‌తో పి. కె. బెనర్జీ చర్చలు

పెకింగ్ లో

పెకింగ్, ఫిబ్రవరి 18:— పెకింగ్‌లోని భారత దౌత్య ప్రతినిధి డాక్టర్ పి. కె. బెనర్జీ కంబోడియా రాజ్యాధినేత ప్రిన్స్ నరోదమ్ సిహనౌక్‌ను నిన్న ఇక్కడ చైనీస్‌ప్రభుత్వ అతిథి భవనంలో కలుసుకున్నారని భారత దౌత్య ప్రతినిధి ఒకరు తెలియచేశారు.

ప్రిన్స్ సిహనౌక్ అధికార పర్యటనకై విచ్చేసి ప్రస్తుతం పెకింగ్‌లోనే ఉన్నారు.

శ్రీ బెనర్జీ, ప్రిన్స్ సిహనౌక్‌ల మధ్య జరిగిన సంభాషణలలో భారత—చైనాల మధ్య ప్రత్యక్ష సంప్రతింపులు సాగించడానికై కొలంబో సభ ప్రతిపాదనలను గురించి, భారత—చైనా సరిహద్దు సమస్యను గురించి చర్చించబడిందని ప్రతినిధి అన్నారు.

కంబోడియా రాజ్యాధినేత ప్రిన్స్ సిహనౌక్ చైనా ప్రధాని చౌ ఎన్—లైతోను, ఇతర చైనీస్ మంత్రిమండలి సభ్యులతోను చైనా—కంబోడియాల మధ్య ఆర్థికసహకారాన్ని గురించి సంభాషణలు జరిపినట్లు తెలుస్తున్నది.

మున్సిపాలిటీపై ఇన్‌జన్‌క్షన్ రద్దు

సబ్‌జడ్జి ఉత్తరువు

బాపట్ల, ఫిబ్రవరి 18:— స్థానిక మున్సిపాలిటీ దాఖలుచేసిన అపీళ్ళను ఇక్కడి సబ్‌జడ్జి శ్రీ ఎస్. వి. కృష్ణమూర్తి అంగీకరించారు.

హెచ్చువన్నుల వసూళ్ళు నివారిస్తూ మున్సిపాలిటీపై లోగడ జారీచేసిన జిల్లామున్సఫు ఇంటెరిమ్ ఇన్‌జన్‌క్షన్‌ఉత్తరువు కూడా రద్దుచేయబడింది.

దావా రేటు పేయర్ల సంఘం దాఖలుచేసింది. మున్సిపాలిటీ తరఫున శ్రీ కె. వి. శర్మ, రెస్పాండెంట్లు తరఫున శ్రీ పి. హనుమంతరావు వాదించారు. (ప. వి.)

చిన్నవీణ

దినదినం పెరిగిపోతున్నారే దైవమా అని విచారపడడం చాలాకాలం క్రిందటే ఆరంభమైనది.

అందు కేవో నిరోధక ప్రక్రియలను భారీ ఎత్తున ఆరంభించీ చాలాకాలమే అయినది.

అయినా జనసంఖ్య రోజురోజుకూ శుక్లపక్ష చంద్రుడిలా అభివృద్ధి చెందుతూనే ఉన్నది.

ఇంతమందిబరువు మోయలేక వసుంధర మునివేళ్ళపుకు పిదం, మొరపెట్టుకుంటున్నదో లేదో తెలియదు గాని, మన దొరలు మాత్రం నానా హైరానా పడుతున్నారు.

మందులూ మాకులూ పెరిగిపోతున్నవి. తాడుగులూ అవీ పెరిగిపోతున్నవి.

జనన నిరోధంకాక, కుటుంబ నియంత్రణ మంటూ ప్రచారం సాగుతున్నది.

పూర్వం మద్యనిషేధం కాక, మితపానం (టెంపరెన్స్) ఉద్యమం ఒకటి బయలుదేరినది.

అలాగే ఉంది ఇది కూడా.

మరి ఇంత హంగామా చేస్తున్నా ఇదేదో అంతగా ఫలితం ఇవ్వడం లేదేమిటా అని మరింత ప్రచారం తీవ్రతరం చేస్తున్నారు.

కాని ఈ ప్రచారధార ఎక్కడికి వెళ్ళాలో అంత దూరం వెళుతున్నట్లు తోచదు.

• • •

ఇప్పుడు మీరేం చేసినా చేయకపోయినా ఆపలాగా కొన్నాళ్ళకు జనవృద్ధి తగ్గవే తగ్గుతుంది అని ఒక సోవియట్ వైజ్ఞానికుడు పీటర్ పొద్యాకిక్ లనే ఆయన అంటున్నాడు.

దేశాలు క్రమక్రమంగా మరింతగా పరిశ్రమలను పెంపొందించుకున్నకొద్దీ, పట్టణాలు పెరిగినకొలదీ, చదువు నేర్చినకొలదీ, స్త్రీలకు సమాన హక్కులు ఇచ్చినకొలదీ ఈ జనాభా దానంతటదే తగ్గిపోతుం దన్నా డాయన.

భౌతిక సంపదా, సంస్కృతీ, సౌఖ్యావహమైన జీవనం—ఇవన్నీ ఈ జనసంఖ్యను వద్దన్నాతగ్గించి వేయగలవని ఆయన అంటున్నాడు.

అయితే ఫలానా అప్పుడని చెప్పలేముగాని త్వరలోనే పైవన్నీ హెచ్చినప్పుడు తగ్గితీరుతుం దంటున్నా డాయన.

• • •

ఇది నమ్మవలసినట్లే ఉన్నది.

నిజానికి పల్లెల్లోకన్నా పట్టణాలలో జనవృద్ధి తక్కువేనేమో.

నాగరకత పెరిగినకొద్దీ పుట్టుకలు తగ్గిపోతాయేమో.

చదువూ సామూ, ఉద్యోగం సద్యోగం, ఆడపిల్లలు ఆరంభిస్తే వారిదృష్టి విజంగానే మరొకవేపు మారుతుందేమో.

అప్పుడు వివాహం కింత ఆతురతా, ఆతర్వాత మరొకటని లేకుండా సృష్టికార్యంపైనే తమ జనసత్వాలం నన్నింటినీ మీదుకట్టడం ఇలాంటివి తగ్గుతాయేమో!

ఏమైనా మనం మరీ మరీ జన నియంత్రణం, జన నియంత్రణం అని, అందుకే అన్నిటినీ పరిమితం చేసేకన్నా, ఆయన చెప్పినట్లు కాస్త పోయిగా, తెలివిగా బ్రతికే తెరవు లను పెంచుతూపోతే ఈ సమస్య కొంత పర్యాటాలు కాదేమో.

అలాంటి వాటికై ఏదో ప్రయత్నం జరుగుతున్నా, జరగవలసినంత—వెనుకబడిన దేశాలలో ముఖ్యంగా—జరుగుతున్నట్లు లేదు.

ప్రపంచారోగ్య విషయంలో కూడా ఐక్యరాజ్య సమితి ఉపసంస్థల చర్చలూ అవి సలకించినా అంతంతలోనే మన ప్రయత్నాలన్నీ ఉడిగిపోతున్న వని తోస్తుంది.

కాబట్టి ఈ విషయాలపై మన దృష్టిని మరికాస్త మరల్చడం అవసరమే అవుతుంది.

• • •

మనం చూస్తున్నాంకదా, అంతగా నివసిస్తే కుటుంబాలలో వానిలో పిల్లల సంఖ్య తక్కువే. అలాగే పట్టణాలు క్రిక్కిరిసిపోయిన కొంది కూడా ఇది తక్కువ కా కేమవుతుంది?

అయితే మనకు మరొక సమాశ్రయం కూడా ఉన్నది.

రానురానూ ఆడపిల్లలసంఖ్య పెరుగుతున్నది. వారి కేదరుహో సామో చెప్పించడం పై తరగతులలో నైనా ఉంటున్నది.

వారి కెలాగో బొరెడు కట్నంనిసి పెళ్ళి చేయడమన్నది రానురాను కష్టమూ అవుతున్నది.

పైగా స్త్రీలకు తగిన ఉద్యోగాలూ అవీ పెరుగుతూనా ఉన్నవి.

కాబట్టి ఈ కారణా లన్నింటివల్లా గృహిణు లయ్యే కంకంతుల సంఖ్య ఎలాగూ తగ్గిపోక తప్పదు.

అందువల్ల కూడా ఈ జనవృద్ధి కొంత సన్నగిల్లవచ్చు.

మరి సరే, వారికి తగిన పోషణా, ఆరోగ్య పరిశీలనా, అవీ ఇవీ మన మెలగూ సంతృప్తికరంగా చేసుకోలేము గనుక కొంత జనవృద్ధం మనం వద్దన్నా జరగనూ జరుగుతూనే ఉంది.

ఇవన్నీ చాలా?

ఇంకా ఏం చేస్తాం జనక్షయానికి?

• • •

నిజానికి అహోరాత్రి అది విశృంఖలంగా పెరిగిపోతున్నదని రోమ్ములు విరుచుకుంటూనే ఉన్నాం.

సంపదలన్నీ భూగర్భంలోనుంచి వెలికి తీస్తున్నామని జబ్బలు చరుచుకుంటూనే ఉన్నాం.

ప్రపంచంలో విజ్ఞానాభివృద్ధి, అనవరతం పురోగమిస్తున్నదని మాసాలు పొంగిపోతూనే ఉన్నాం.

అయినప్పుడు జనం ఎక్కువైతేనేం? వారికింత తిండి పెయ్యలేమా?

వారి కింత చదువుసాములు చెప్పించలేమా?

వారి కింత పనిచూపి వారితో లాభం పొందలేమా?

మరొక్కటి మరచిపోయాను. ఏవరో శాస్త్రజ్ఞులే అన్నమాట—

తొలికాన్పు పిల్లలకన్నా ఆ తర్వాత తర్వాత పుట్టిన పిల్లలే మంచి తెలివిగలవా రవుతారట! దీని కే మంటాం?

—విశ్వం

కయిరో, ఫిబ్రవరి 18:— ఇరాక్ దేశీయ వ్యవహారాల నూతన మంత్రి శ్రీ మునాధి ఎల్‌రావే నిన్న 19 వార్తాపత్రికలు, ఇతర పత్రికల ప్రచురణకు అనుమతినిచ్చినట్లు మధ్యప్రాచ్య వార్తాసంస్థ ప్రకటించింది.

చేనేత పరిశ్రమకు ఇతోధిక ప్రోత్సాహం

విజయవాడలో ప్రదర్శనానికి ప్రారంభోత్సవం జరుపుతూ శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య విజ్ఞప్తి

విజయవాడ, ఫిబ్రవరి 17:— ఆంధ్రప్రదేశ్ చేనేత పారిశ్రామికుల సహకారసంఘం అధ్వర్యం క్రింద జిమ్‌ఖానాగ్రౌండ్స్‌లో ఏర్పాటుచెయ్యబడిన చేనేత వస్త్ర ప్రదర్శనానికి ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య నేటిసాయంత్రం ప్రారంభోత్సవం జరిపారు.

చేనేత పరిశ్రమ దేశం నలుమూలలా లక్షలాది ప్రజలకు జీవనోపాధి కల్పిస్తున్నదని ప్రజలు, ప్రభుత్వంకూడా దాన్ని అన్నివిధాలా ప్రోత్సహించాలని ఆయన అన్నారు.

రాష్ట్రంలో చేనేత పరిశ్రమ అభివృద్ధికి ఆంధ్ర చేనేత పారిశ్రామికుల సహకారం గావించిన కృషిని ఆయన బహుధా ప్రస్తుతించారు.

చీరాలలో సహకార నూలుమిల్లును నెలకొల్పినందుకు హర్షంవెల్లడిస్తూ, నూలు ధరలు పెరిగిపోకుండా అరికట్టడానికి, పారిశ్రామికులకు చౌకరేట్లపై నూలును సరఫరా చెయ్యడానికి దీనివల్ల ఎంతైనా అవకాశంఏర్పడగలదని ఆయన అన్నారు.

చేనేత పరిశ్రమ విశిష్టతను గురించి ఉగ్గడిస్తూ, పరాయిరాజుల కాలంలో దాన్ని అలక్ష్యం చేయడం జరిగినప్పటికీ, అది గృహపరిశ్రమ కనుక ఎట్టి అవంతరాలనైనా దాటి ప్రజలమధ్య నిలబడగలిగిందని శ్రీ బ్రహ్మయ్య అన్నారు.

చేనేత పరిశ్రమకు, ప్రభుత్వానికిమధ్యసంపూర్ణమైనసహకారం నెలకొనాలని ఒక్కొక్క చేనేత మగ్గానికి ప్రభుత్వం ఇస్తున్న ఆర్థికసహాయం 100 రూపాయలుగాక, 500 రూపాయలవరకు పెరగాలని ఆయన అన్నారు.

ప్రదర్శన నిర్వాహకులు శ్రీ బ్రహ్మయ్యకు ఖాదీ అంగవస్త్రం బహూకరించారు. ప్రదర్శనంలోని ప్రతిశాలకు ఆయనను తోడ్కొనివెళ్లి అక్కడి విశేషాలను ఆయనకు చూపించారు.

శ్రీ డి.రమాకాంతరావు (ఎం.ఎల్.సి.) ప్రారంభోత్సవానికి అధ్యక్షత వహించారు.

సొసైటీ అధ్యక్షుడు శ్రీ ఆర్. జగన్నాథరావు అతిథులకు స్వాగతం చెపుతూ అత్యయికపరిస్థితి కారణంగా రాష్ట్రప్రభుత్వం ఈ యేడాది ఈ ప్రదర్శన నిర్వహణకు ఎట్టి ఆర్థికసహాయం అందచేయలేదని, గడచిన కొద్ది నెలల్లో చేనేత వస్త్రాల అమ్మకం విపరీతంగా పడిపోయి దాదాపు ఒకటిన్నరకోట్ల రూపాయల విలువగల సరుకు నిల్వ ఉండిపోయినందువల్ల, అమ్మకాలను ప్రోత్సహించడానికిగాను సొసైటీ తన స్వంతఖర్చుల మీదనే ఈ ప్రదర్శనాన్ని ఏర్పాటుచేస్తున్నదని అన్నారు.

చీరాల సహకార నూలుమిల్లు అధ్యక్షుడు శ్రీ ప్రగడకోటయ్య ప్రసంగిస్తూ చేనేత పరిశ్రమకు ప్రభుత్వం సహాయపడగలస్థితిలో లేదన్నవాదన సహేతుకమైనదికాదని, బడ్జెట్‌లోఅధమం కోటి రూపాయలు చేనేత పరిశ్రమకు కేటాయించాలని అన్నారు.

శ్రీ ఆర్ జగన్నాథరావు వందన సమర్పణం గావించారు.

శ్రీ కె. రఘురామయ్య బృందంచే శ్రీకృష్ణ తులాభారం నాటకం ప్రదర్శింప బడినది.

కలకత్తాచర్చల తరవాత ఇండో-పాక్ మంత్రుల సమావేశం

జరిగే అవకాశం కలదని శ్రీ భుట్టో వివరణ

రావల్పిండి, ఫిబ్రవరి 17:— కలకత్తా చర్చల తరువాత ఇండియా పాకిస్తాన్ మంత్రుల సమావేశం తిరిగి జరిగే అవకాశంలేదని తాను చెప్పజాలనని పాకిస్తాన్ విదేశవ్యవహారాలమంత్రి శ్రీ భుట్టో నేడు యిక్కడ అన్నారు.

కలకత్తా సమావేశం యింకా జరగలేదని, అందుచేత కలకత్తా చర్చలతో రెండుదేశాలమధ్య సంప్రతింపులు పూర్తికాగలవని తాను చెప్పలేనని అన్నారు.

ఇండియాపట్ల కమ్యూనిస్టు దేశాలలో సానుభూతి

అపారంగా కలదని శ్రీ డాంగే ప్రకటన

బొంబాయి, ఫిబ్రవరి 17:— ఇతర కమ్యూనిస్టు దేశాలనుండి చైనాను వివిక్తం చేయుటలో భారతదేశం అనుసరిస్తున్న తటస్థ విదేశాంగ విధానం జయప్రద మయిందని కమ్యూనిస్టుపార్టీ అధ్యక్షుడు శ్రీ డాంగే నేడిక్కడ ప్రకటించారు. బొంబాయిలోని కార్మికుల పేటలో నేడు జరిగిన ఒక బహిరంగసభలో ప్రసంగిస్తూ ఇటీవల కమ్యూనిస్టుదేశాలను తాను దర్శించినప్పుడు ఇండియాపట్ల ఆ దేశాలలో అపారమైనసానుభూతిని ప్రదర్శిస్తున్నట్లు చూడగలిగానని శ్రీ డాంగే పేర్కొన్నారు.

అత్యవసరపరిస్థితిలో సోవియట్ యూనియన్ నుండి మిగ్‌విమానాల రాకగురించి ప్రస్తావించి, మిగ్ విమానాల ఫ్యాక్టరీ స్థాపనకు కృశ్చేవ్ అంగీకరించారని శ్రీ డాంగే అన్నారు. జెకోస్లోవేకియా చైనాకు ఆయుధాలను సరఫరా చేసినమాట నిజం కాదని ఆయన పేర్కొన్నారు.

మలయేసియాపై శిఖరాగ్ర చర్చలు

మలయా ప్రధాని షరతు

జెసెల్టన్(ఉత్తరమలయా) ఫిబ్రవరి17:— మలయేసియాసమాఖ్య నిర్మాణానికి సంబంధించిన సమస్యలను చర్చించే నిమిత్తం ఆగ్నేయ ఆసియా దేశాలు రౌండుటేబుల్ సమావేశంలో పాల్గొనడానికి తాను సంసిద్ధమేనని మలయా ప్రధాని శ్రీ తుంకు అబ్దుల్‌రెహమాన్ నేటి రాత్రి ఇక్కడ పి. టి. ఐ. విలేఖరికి చెప్పారు. అయితే ఈ సమాఖ్య నిర్మాణంలో సంబంధంలేని మరొక తటస్థ దేశం ఈ సమావేశాన్ని ఏర్పాటు చెయ్యాలని, అట్టి షరతు మీదనే సమావేశంలోతానుపాల్గొనగలనని ఆయనఅన్నారు.

విశాఖవద్ద లారీప్రమాదం

ఏడుగురు మృతి

హైదరాబాదు, ఫిబ్రవరి 17:— శనివారం నాడు బాడ్వారా విజయనగరం రోడ్డుమీద జరిగిన ఒక లారీప్రమాదంలో ఏడుగురు మరణించారు. మరణించినవారిలో నలుగురుస్త్రీలు కూడా వున్నారు. రోడ్డుమీదనుండి క్రిందికి గోతిలో లారీ పడిపోయినందున ఈ దారుణ సంఘటన జరిగింది.

మరణించినవారందరు లారీలో వున్నవారే. ముగ్గురు వ్యక్తులకు గాయాలు తగిలాయి. పోలీసులు ఈ సంఘటనపై దర్యాప్తుసాగిస్తున్నారు.

మహారాష్ట్ర ముఖ్యమంత్రికి వెండితో తులాభారం

బొంబాయి, ఫిబ్రవరి 17:— మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎమ్. ఎస్. కన్నమ్‌వారును ఉత్తరబొంబాయి శివారు జుహూకు చెందిన జ్యూలర్లు వెండితో తులాభారం జరిపి ఆ వెండిని (70 కిలోగ్రాములు 173 గ్రాములు) జాతీయరక్షణనిధికి విరాళంగా సమర్పించారు.

ఈ ఉత్సవానికి బొంబాయి మాజీమేయరు శ్రీ వి. బి. పార్లికర్ అధ్యక్షత వహించారు.

బొంబాయి-హౌరా మెయిల్ ప్రమాదంలో 5 గురి మృతి

జబల్‌పూర్, ఫిబ్రవరి 18:— గత శనివారం నాడు సోగ్‌పూర్—పిపారియాలమధ్య బొంబాయి హౌరా మెయిల్ క్రిందపడి ఒక కుటుంబంలోని 5 గురు సభ్యులు మరణించారు. పిరంత పట్టాలు దాటుతుండగా ఈ ప్రమాదం సంభవించినదని తెలుస్తున్నది.

హైదరాబాద్‌లో ఆదివారంనాడు జరిగిన సినీతారల సాంస్కృతిక ప్రదర్శనోత్సవంలో మ్యూజిక్ డైరెక్టర్ సి. రామచంద్ర తారలచే ఒక గీతాన్ని పాడిస్తున్న దృశ్యం

చైనా, ఇండియా వివాద పరిష్కారంపట్ల ప్రిన్స్ సిహనౌక్ 'కొత్త ఆశ'

పెకింగ్, ఫిబ్రవరి 18:— చైనా - ఇండియాల సరిహద్దు వివాదం శాంతియుతంగా పరిష్కరింపబడగలదని, తనకు "నూతన ఆశాభావం" ఉదయించినదని, కంబోడియా రాజ్యాధినేత ప్రిన్స్ సిహనౌక్ నేడిచ్చట ప్రకటించారు.

తాను ఎనిమిది రోజులుగా చైనా ప్రధాని చౌ ఎన్—లై, పెకింగ్ కున్మింగ్‌లలోని చైనా నాయకులతో జరిపిన సంభాషణలను గురించి నేడిచ్చట విమానాశ్రయంలో విలేఖరులతో ముచ్చటిస్తూ ఆయన పైవిధంగా ప్రకటించారు.

చైనా రిపబ్లిక్ అధ్యక్షుడు లియూషావోచీ, చైనా ప్రధాని చౌ ఎన్—లై, విమానాశ్రయం వద్ద ఆయనకు వీడ్కోలు యిచ్చారు.

ప్రిన్స్ సిహనౌక్ తమ పరివారబృందంతో, చైనా ప్రధానరేవు పట్టణమైన షాంఘైలో ఆగుతారు. అచ్చట, చైనా విదేశాంగమంత్రి మార్షల్ చెన్—యీ ఆయన్ని కలుసుకొంటారు.

సరిహద్దువివాదాన్నిగురించి చైనా, ఇండియాల దృక్పథంలో "కొన్ని భేదా"లున్నమాట నిజమేనని, అయితే ఈ భేదాలు సర్దుబాటు చేసుకోలేనంతటి తీవ్రమైనవి కావని, భవిష్యత్ ఈ విషయాన్ని బుజువు చేయగలదని తన విశ్వాసమని ఆయన పేర్కొన్నారు.

చైనా—కాంబోడియా సంబంధాలనుగురించి ప్రస్తావిస్తూ అనేక రంగాలలో ఉభయ దేశాల సహకారం మరింత అభివృద్ధి కాగలదని, ప్రత్యేకంగా ఇతరుల ప్రమేయంవల్ల ప్రమాదంఏర్పడిన శాంతిని రక్షించడానికి ఉభయ దేశాలు ప్రయత్నించగలవని ఆయన అన్నారు.

ఉభయదేశాల సంబంధాలు, చక్కగా అభివృద్ధి చెందిన దశను సూచిస్తూ ఉభయదేశాల సంయుక్త ప్రకటన త్వరలో వెలువడగలదని ఆయన తెలియచేశారు. చైనా, కాంబోడియాల ఆర్థిక సహకారం విజయవంతంగా కొనసాగుతున్నదని, కాంబోడియా ఆర్థికాభ్యున్నతికి సహాయం చేస్తున్న చైనాకు తన కృతజ్ఞత ప్రకటించుతున్నానని ఆయన అన్నారు.

పార్లమెంటులో వాకౌట్

(1 వ పేజీ తరువాయి)

చేశారు. రాష్ట్రపతి అభ్యర్థనపట్ల సభ్యులంతా తమహర్షాన్ని వెలిబుచ్చినప్పటికీ సోషలిస్టు సభ్యులు మాత్రం మొండిగా అభ్యంతరం తెలుపుతూ సభనుండి వాకౌట్‌చేశారు.

అంతకుముందు ప్రసంగాన్ని హిందీలోనే అందజేయవలసిందని శ్రీ రామ్ సేవక్ యాదవ్ రాష్ట్రపతికి ఒక లేఖ వ్రాయగా అందుకు రాష్ట్రపతి హిందీలో ప్రసంగాన్ని చదవడం తమకు ఇబ్బంది కలిగిస్తుందని తెలుపుతూ దర్మిలా ఉపరాష్ట్రపతి తమ తరపున హిందీలో ప్రసంగాన్ని చదవగలరని హామీ ఇచ్చారు.

రాష్ట్రపతి ఇంగ్లీషులో ప్రసంగంచేసిన అనంతరం ఉపరాష్ట్రపతి డాక్టర్ జకీర్‌హుస్సేన్ ప్రసంగం హిందీ పాఠాన్ని చదివారు.

సోషలిస్టుల చర్యను విచారించడానికి కమిటీ నియామకం

నేడిక్కడ పార్లమెంటు ఉభయ సభలను ప్రారంభిస్తూ రాష్ట్రపతి ప్రసంగిస్తున్న సందర్భంలో కొందరు సోషలిస్టు సభ్యులు వాకౌట్ చేయడాన్ని గురించి విచారించడానికై ఒక కమిటీని ఏర్పాటుచేయాలని లోకసభ నిర్ణయించింది.

కొందరు సభ్యుల అసభ్యప్రవర్తనపట్ల సభవారి విచారాన్ని రాష్ట్రపతికి అందజేయవలసిందిగాను, ఈ విషయాన్ని గురించి విచారించడానికిగాను ఒక కమిటీని వేయడానికి అవసరమగు చర్యలు తీసుకోగలమని ఆయనకు తెలియజేయవలసిందిగాను ప్రధాని నెహ్రూ లోకసభ స్పీకర్‌ను అభ్యర్థించారు.

అంతకుముందు, ఒక్క ప్రజాసోషలిస్టులు తప్ప, తక్కిన అన్నివర్గాలవారు సోషలిస్టు సభ్యులు వాకౌట్‌చేయడాన్ని తీవ్రంగా గర్హించారు. సోషలిస్టుల ప్రవర్తనను సభ్యులు విమర్శిస్తున్న సమయంలో సోషలిస్టు సభ్యులు సభలో లేరు.

ఈ సంఘటన అత్యంతదురదృష్టకరమైనది, విచారకరమైనది అని స్పీకర్ సర్దార్ హుకుంసింగ్ పేర్కొన్నారు.

పార్లమెంటులో ప్రసంగించడానికి రాష్ట్రపతి తమ రాజ్యాంగబద్ధమైన విధిని నిర్వహిస్తూ ఉండగా పార్లమెంటుసభ్యులు ఇట్టి ప్రదర్శన ఇవ్వడం శోచనీయమని, సోషలిస్టు సభ్యుల ప్రవర్తన రాజ్యాంగానికి అవమానకరమేకాక, రాజ్యాంగానికి బద్ధులై ఉంటామని వారు గైకొన్న ప్రతిజ్ఞకే భంగకరమన్న విషయం వారి చర్య చెప్పకనే చెప్పుతున్నదని సర్దార్ హుకుంసింగ్ వివరించారు.

అంతకుముందు శ్రీ జైపాల్‌సింగ్, ఈ విషయమై విచారించడానికి ఒక చిన్న కమిటీని వేయాలని సూచించారు.

సోషలిస్టు సభ్యుల ప్రవర్తన సభా హక్కులకు భంగకరమయినదీ లేనిదీ విచారించాలని, ఫ్రాంక్ ఆంథోని సూచించారు. ఇదికాక వారి ప్రవర్తన పార్లమెంటు సభ్యుల హోదాకు విరుద్ధంగా వున్నదీ లేనిదీ చూడాలని అన్నారు.

శ్రీ సేఠ్ గోవిందదాస్ ప్రసంగిస్తూ ఉదయం జరిగినట్టి సంఘటన ఎప్పుడూ జరగలేదని విమర్శించారు. హిందీ భాషా వ్యాప్తికి తాను కృషిచేస్తున్న వ్యక్తి అని, కాని సోషలిస్టు సభ్యులవంటి వారి ప్రవర్తనవల్లనే హిందీకి ఎక్కువ నష్టం కలుగగలదని హెచ్చరిక చేశారు. ఉభయసభల సమావేశంలో ప్రెసిడెంట్ ఉపన్యాసానికి చక్కని హిందీ అనువాదాన్ని అందచేసిన ఉపరాష్ట్రపతి డాక్టర్ జకీర్‌హుసేన్‌ను శ్రీ గోవిందదాస్ అభినందించారు.

పార్లమెంటులో తిరిగి ఇట్టి సంఘటనలు జరుగకుండా నిరోధించడానికి చర్యలు తీసికోవాలని శ్రీ గోవిందదాస్ విజ్ఞప్తి చేశారు.

ప్రవర్తన నిబంధనావళి

పార్లమెంటు సభ్యుల ప్రవర్తన నిబంధనావళిని తయారు చేయాలని శ్రీ మహావీర్‌త్యాగి సూచించారు. ఈ సూచనను కమిటీ పరిశీలనకు నివేదించాలని శ్రీ హనుమంతయ్య కోరారు.

సోషలిస్టుల నిష్క్రమణ అకస్మాత్తుగా జరిగిన సంఘటన కాదని, చాలకాలంగా ఇలాంటి సంఘటనలు జరుగుతున్నవని శ్రీ హనుమంతయ్య వివరించారు.

ఈ సందర్భంలో శ్రీ హేమ్ బారువా (ప్రజా సోషలిస్టు) లేచి నిలబడి, మొత్తం ప్రతిపక్ష సభ్యులను శ్రీ హనుమంతయ్య విమర్శిస్తున్నారని నిరసన తెలియజేశారు.

శ్రీ యు. యన్. దేబర్ ప్రసంగిస్తూ లోకసభలో నేడు జరిగిన సంఘటన రాజ్యాధినేతపట్ల అవమానకరమైనదని విమర్శించారు. సోషలిస్టు సభ్యులు ముందుగా నిర్ణయించుకొని పార్లమెంటునుండి వాకౌట్ జరిపారని అన్నారు.

సోషలిస్టు సభ్యుల చర్యను కమిటీ విచారించడం సరియైనదేనని జనసంఘ సభ్యుడు శ్రీ యు. యన్. త్రివేది అన్నారు. స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ రంగా మాట్లాడుతూ సోషలిస్టు వర్గ నాయకునితోసహా అన్నిపక్షాల నాయకులను ఆహ్వానించి ఎట్టిచర్య తీసికోవాలో ఆలోచించాలని స్పీకర్‌కు సూచించారు.

లోకసభలో నేడు జరిగిన సంఘటన దురదృష్టకరమైనదని కమ్యూనిస్టు నాయకుడు శ్రీ గోపాలన్ అన్నారు. ఇట్టి సంఘటనలు ముందు ముందు జరుగకుండా చూడాలని ఆయన కోరారు.

స్పీకర్ హుకుంసింగ్ మాట్లాడుతూ సోషలిస్టు సభ్యుల ప్రవర్తన అసహ్యకరంగా వున్నదని అన్నారు. రాజ్యాంగ సూత్రాలను అనుసరించి ఉభయసభలలో ప్రసంగించడానికి వచ్చిన ప్రెసిడెంట్ పట్ల అందరూ గౌరవంగా వ్యవహరించాలని అన్నారు. స్పష్టమైన నిబంధనలు లేనప్పుడు పార్లమెంటు సభ్యులు తమ ప్రవర్తన నిబంధనావళిని పాటించాలని కోరారు.

సోషలిస్టు సభ్యుల చర్యపై విచారించు కమిటీని నియమించాలని స్పీకర్ చేసిన ప్రతిపాదనను లోకసభ ఆమోదించింది.

మధ్యప్రదేశ్‌లో పంచాయతీరాజ్ కార్యక్రమం

త్వరలో అమలుపరచనున్నట్లు కేంద్రమంత్రి శ్రీ డే ప్రకటన

భోపాల్, ఫిబ్రవరి 16:— ఇక్కడికి సుమారు 50 మైళ్లలో గల విదిశాలో, 1.5 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించబడిన భేల్సా జిల్లా సహకార బ్యాంకు భవనానికి, కేంద్ర సమాజాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖా మంత్రి శ్రీ ఎస్. కె. డే నిన్న ప్రారంభోత్సవం జరిపారు.

ఈ సందర్భంలో ప్రసంగిస్తూ శ్రీ డే, మధ్యప్రదేశ్‌లో పంచాయతీరాజ్ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టడంలో నేటి అత్యవసర పరిస్థితి వలన ఆలస్యమైందని, త్వరలోనే పంచాయతీరాజ్ కార్యక్రమాన్ని రాష్ట్రంలో ప్రవేశ పెట్టడం జరుగుతుందని తెలియజేశారు. సహకార సంఘాలను బ్యాంకులను ప్రజలువినియోగపరుచుకుని రోద్యమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ బి.ఏ. మండ్లోయ్ కూడా ఈ ఉత్సవానికి హాజరైనారు. రాష్ట్రంలో పంచాయతీరాజ్ కార్యక్రమాన్ని అమలుపరచడం అవసరమని తెలియజేస్తూ ముఖ్యమంత్రి, దాని వలన వ్యవసాయదారుల ఆర్థిక పరిస్థితులు ఎంతో మెరుగు కాగలవని అన్నారు.

ఈ సందర్భంలో ఒక లక్ష రూపాయలు విలువ చేసే రక్షణ బాండ్లను కొనడానికి భేల్సా సహకార బ్యాంకు నిర్ణయించుకున్నదని బ్యాంకు అధికారులు ప్రకటించారు.

డాక్టర్ రామన్‌కు చకోస్లోవేకియా విజ్ఞాన శాస్త్ర పరిషత్ సభ్యత్వం

బెంగుళూరు, ఫిబ్రవరి 16:— సుప్రసిద్ధ భౌతిక శాస్త్రజ్ఞుడు నోబెల్ బహుమతి గ్రహీత డాక్టర్ సి. వి. రామన్‌కు, చకోస్లోవేకియా విజ్ఞాన పరిషత్ సభ్యత్వమిచ్చేటట్టి "స్క్రోల్" నేడిచ్చట బహూకరింప బడింది.

ఇండియాలోని చకోస్లోవేకియా రాయబారి డాక్టర్ రాహోలి, ఇక్కడ నేడిచ్చట జరిగిన సన్మాన సభలో డాక్టర్ సి. వి. రామన్‌కు ఈ స్క్రోల్‌ను బహూకరించారు.

సభలో డాక్టర్ రామన్ ప్రసంగిస్తూ విజ్ఞాన శాస్త్రాభ్యుదయానికి, మానవత్వ ఔన్నత్యానికి తన జీవితకాలాన్ని వినియోగించడం ద్వారా, యువతరానికి, ఆదర్శ ప్రాయమైన సంప్రదాయాన్ని నెలకొల్పగలనని వక్కాణించారు.

దేశ పారిశ్రామికాభివృద్ధిలో ఫైనాన్స్ కార్పొరేషన్ల పాత్ర

అత్యంత ప్రధానమైనదని రిజర్వుబ్యాంకు గవర్నర్ శ్రీ భట్టాచార్య ఉద్ఘాటన

కలకత్తా, ఫిబ్రవరి 18:— రక్షణ అవసరాలకు, రక్షణ అవసరాల నిమిత్తం ఏర్పాటు చేయబడిన లఘుపరిశ్రమలకు తోడ్పడడంలో రాష్ట్రఫైనాన్షియల్ కార్పొరేషను పూర్తిగా శ్రద్ధ వహించాలని రిజర్వుబ్యాంకు గవర్నర్ శ్రీ పి. సి. భట్టాచార్య నేడిక్కడ విజ్ఞప్తి చేశారు.

ఇటువంటి పరిశ్రమలను అభివృద్ధి పరచడంలో కూడా కార్పొరేషన్‌లు నిర్దిష్టంగా సహాయపడే ఒక రూఢియైన విధానాన్ని అనుసరించాలని ఆయన కోరారు.

దేశంలోని అన్ని రాష్ట్రాల ఫైనాన్షియల్ కార్పొరేషన్ల ప్రతినిధుల 9 వ వార్షిక సమావేశానికి శ్రీ భట్టాచార్య అధ్యక్షత వహించారు. రెండురోజులపాటు జరుగుతున్న ఈ సమావేశానికి ఆర్థిక, వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖల ప్రతినిధులు కూడా హాజరైనారు.

ఒక నూతన పరిస్థితులు ఏర్పడిన సందర్భంలో ఈ సమావేశం జరుగుతున్నదని, ఇంతవరకు చేసిన దానికంటె ఇకముందు దేశంలో పారిశ్రామికాభివృద్ధిలో రాష్ట్ర ఫైనాన్షియల్ కార్పొరేషన్లు మరింత ప్రాముఖ్యమైన పాత్ర వహించవలసి ఉన్నదనే విషయం ఈ సమావేశం గుర్తించగలదని రిజర్వు బ్యాంకు గవర్నర్ తమ ప్రసంగంలో పేర్కొన్నారు. ఋణాలు స్వీకరించడంలోను, ఋణాలు ఇవ్వడంలోను కార్పొరేషన్లకు విస్తృతాధికారాలు కలవని, ఋణాలకు సంబంధించిన ప్రతిపాదనలు పరిశీలించడానికి, పరిశోధించడానికి అవసరమైన యంత్రాంగాన్ని అవి నిర్మించుకున్నవని శ్రీ భట్టాచార్య తెలియజేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పారిశ్రామిక ప్రణాళికలతో కార్పొరేషన్ల కార్యకలాపాలను మరింతగా సమన్వయ పరుచుకోవలసిన ఆవశ్యకత ప్రస్తుతం ఏర్పడిందని ఆయన అన్నారు.

"ఈవిషయాలన్నీ దృష్టిలో ఉంచుకుని కార్పొరేషన్లు తమ నిర్వహణ పద్ధతులలో నూతన శక్తి ఉత్సాహాలను ప్రవేశ పెట్టినట్లయితే దేశంలో ఇతోధికంగా పారిశ్రామిక ఉత్పత్తి జరగడానికి కార్పొరేషన్లు ఎంతైనా దోహదం చేయగలవనడంలో సందేహంలేదు. అంతేగాక అవి జాతీయ ప్రయోజనాలకు సేవ చేసినవి అవుతాయి'' అని వివరించారు శ్రీ భట్టాచార్య.

జాతీయ అత్యవసర పరిస్థితిని గురించి ప్రస్తావిస్తూ శ్రీ భట్టాచార్య, ముఖ్యంగా రక్షణ అవసరాల దృష్ట్యా ఏర్పాటైన మధ్యతరగతి, లఘు పరిశ్రమల వికేంద్రీకరణ ఆవశ్యకత మరింతగా ఏర్పడిందని చెప్పారు. ఈ అవకాశాలను రాష్ట్ర ఫైనాన్షియల్ కార్పొరేషన్లు చక్కగా వినియోగించుకుని సేవ చేయాలని ఉద్బోధించారు.

ప్రదేశ్‌కాంగ్రెస్‌నిర్ణయం

(1 వ పేజీ తరువాయి)

సమావేశానికి హాజరైనారు. ఎన్నికల కమిటీలోని మరి ముగ్గురు ఇతర సభ్యులు—శ్రీ పి. వి. జి. రాజు, విద్యామంత్రి, శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు, శ్రీ పి. బసిరెడ్డి—సమావేశానికి హాజరుకాలేదు.

ఈ ఎన్నికకు ఫిబ్రవరి 22వ తేదీలోగా నామినేషన్లు దాఖలు చెయ్యాలి.

శ్రీ బెండి కూర్మన్న మృతికారణంగా లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో ఏర్పడిన మరొక ఖాళీస్థానానికికూడా రాష్ట్ర అసెంబ్లీ బడ్జెట్ సమావేశకాలంలోనే ఎన్నిక జరుగుతుంది. అయితే ఈ ఎన్నిక కార్యక్రమానికి సంబంధించి ఎట్టి నోటిఫికేషన్ ఇంతవరకు విడుదల కాలేదు గనుక, నేటి సమావేశంలో ఈ స్థానానికి కాంగ్రెసు అభ్యర్థిని నిర్ణయించడం జరుగలేదు.

న్యూయార్కు ప్రత్తి

న్యూయార్కు, ఫిబ్రవరి 18:—

నిన్నటి క్లోజింగ్	34.52
నేటి ఓపెనింగ్	34.82

శాసనసభ బడ్జెట్ సమావేశం

(1 వ పేజీ తరువాయి)

నెల్లిమర్లగా ఎన్నికల ట్రిబ్యునల్ తీర్పు చెప్పడంతో శ్రీ కందుకూరి రాఘవులు అనే నూతన సభ్యుని శాసనసభలో చూడవచ్చు.

దీనితోపాటు ఎన్నికల ట్రిబ్యునల్ చెప్పిన తీర్పు ననుసరించే శ్రీ దంటు భాస్కరరావు (కాంగ్రెసు—కాకినాడ), శ్రీ చెన్నుపాటి రామకోటయ్య (కాంగ్రెస్—కంకిపాడు) శ్రీ ఎస్. ధర్మారావు (యు. డి. యఫ్.) కూడా అసెంబ్లీ సమావేశాలకు గైరుహాజరు కానున్నారు. బద్వేల్ తోపాటు, జగిత్యాల నియోజకవర్గంలో కూడా ఉపఎన్నిక జరుగగలదని త్వరలో ప్రకటింపబడుతుంది. శ్రీ వి. చిదంబరం మృతివల్ల ఇక్కడ ఉప ఎన్నిక జరుగవలసి ఉంది.

ట్రిబ్యునల్ తీర్పుపై అప్పీళ్లకు యింకా గడువు పూర్తి కానందున కంకిపాడు, కాకినాడ నియోజక వర్గాలలో ఇంతలో ఉపఎన్నికలు జరిగే అవకాశం లేదు.

ఆదివారాలతో సహా రెండు సెలవు దినాలలో శాసనసభ సమావేశాలు జరుగవు. ఫిబ్రవరి 26, మార్చి 26 సెలవు దినాలు. ప్రస్తుత కార్యక్రమాన్ని అనుసరించి మార్చి 29 వ తేదీతో సమావేశాలు సమాప్తం కావలసి ఉన్నాయి. అయితే లోగడ ప్రకటించిన తొమ్మిది బిల్లులకంటె ఇంకా కొన్ని బిల్లులు ప్రభుత్వం ప్రవేశపెట్టే పక్షంలో మార్చినెల ఆఖరువరకు పొడిగింపబడవచ్చు. బడ్జెట్‌పై చర్చ ఫిబ్రవరి 25 నుంచి ప్రారంభం కాగలదు.

ఇక బడ్జెట్‌పై జరిగే సాధారణ చర్చలో పాలనలో అవినీతి, నదీజలాల వివాదం, రాష్ట్రంలో భారీ పరిశ్రమలు, కేంద్రం సవతితల్లి ప్రేమ, పంచాయతీ రాజ్య వ్యవస్థ, అత్యవసర పరిస్థితి పొడిగింపు మున్నగు అంశాలు ప్రాముఖ్యంవహించగలవని శ్రీ తెన్నేటి విశ్వనాథం, శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగార్లు భావిస్తున్నారు.

సమావేశాలకు హాజరయ్యే నిమిత్తం అప్పుడే సభ్యులు చాలమంది నగరానికి వచ్చారు. పురోదయం మిగతావారంతా రాగలరు.

బడ్జెట్ సమావేశానికి ఉల్లాసపూరితమైన వాతావరణం

హైదరాబాద్, ఫిబ్రవరి 18:— భారీ విద్యుచ్ఛక్తి పరికరాల ఫ్యాక్టరీ విషయంలో సాధించిన విజయందృష్ట్యా నైతేనేమి, కృష్ణా, గోదావరి నదీజలాలవివాదం విషయంలో, దానిపై దర్యాప్తు జరపడానికై వచ్చిన కేంద్ర బృందానికి ఆంధ్రప్రదేశ్ వాదనను గట్టిగా నచ్చచెప్పడం ఫలితంగా నైతేనేమి ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి రేపటి నుంచి ప్రారంభం కానున్న రాష్ట్ర అసెంబ్లీ బడ్జెట్ సమావేశంలో మంచి ఉల్లాసంగా వ్యవహరించడానికి, ఈ విజయసాధనకు సంబంధించిన ఆనందాన్ని సభ్యులతో కలిసి పంచుకొనడానికి అవకాశాలు చాలా ఏర్పడ్డాయి.

అసెంబ్లీ సమావేశం ఈసారి చాలా దీర్ఘకాలం పాటు కొనసాగుతుంది.

కేంద్ర భారీ పరిశ్రమల మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం ధర్మమా అని ఇటీవల భారీ విద్యుచ్ఛక్తి ఫ్యాక్టరీ విషయంలో ఏర్పడిన అనుమానాలు చాలవరకు తొలగిపోయాయి. వాతావరణం ఇప్పుడు పూర్తిగా చక్కబడి, ఫ్యాక్టరీ నిర్మాణ కార్యక్రమం 'షెడ్యూల్' ప్రకారం జరుగగల సూచనలు స్పష్టంగా కానవస్తున్నాయి.

ఈ విషయంపై కేంద్రమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యాన్ని కలిసికొన్న ప్రతిపక్ష నాయకులు శ్రీ తెన్నేటి విశ్వనాథం, శ్రీ కె. వి. నారాయణరెడ్డి, శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ప్రభృతులు కూడా సమస్య సంతృప్తికరంగా పరిష్కారమైనందుకు సంతోషంగా ఉన్నారు.

అయితే నదీజలాల వివాదం విషయంలో చెలరేగిన అనుమానాలు మాత్రం ఇంకా మనల్ని వెంటాడుతూనే వున్నాయి. ఢిల్లీనుంచి చేరిన సమాచారాన్నిబట్టి కేంద్ర ఇరిగేషన్ మంత్రి శ్రీ హాఫీజ్ మహమ్మద్‌ఇబ్రహీమ్‌పార్లమెంటుబడ్జెట్ సమావేశం ముగిసేలోగానే ఈ వివాదానికితన 'పరిష్కారాన్ని' ప్రకటించగలరని భావించబడుతున్నది. రాష్ట్ర రాజకీయవర్గాలవారు ఈ ప్రకటనకోసం ఆసక్తితో ఎదురు చూస్తున్నారు.

ఇది ఇలా ఉండగా రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి కొరత విపరీతంగా ఉన్న విషయాన్ని గురించి కేంద్రమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం తమ ప్రసంగాలలో చేసిన హెచ్చరికపై రకరకాల వూహాగానాలు వినవస్తున్నాయి. రాష్ట్ర సాధన సంపత్తిలో 'నాగార్జునసాగర్ (ప్రాజెక్టు)' హెచ్చువాటాను మ్రింగివేస్తున్న విషయాన్ని ఆయన అంగీకరించినప్పటికీ విద్యుచ్ఛక్తి పరిస్థితి చక్కబడేవరకు ఆంధ్రలో అదనంగా భారీ పరిశ్రమలు నెలకొల్పే అవకాశాలు అంతగా ఉండవచ్చునని అనుకోవడానికి వీలులేదని శ్రీ సుబ్రహ్మణ్యం హెచ్చరించారు.

శ్రీశైలం, పోచంపాడు, నాగార్జునసాగర్ ప్రాజెక్టుల నిర్మాణానికి అవరోధాలు తొలగించవలసినఅవసరాన్నిగూర్చి పత్రికా విలేఖరులు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానం చెప్పడానికి ఇష్టపడలేదు. అది రాష్ట్రానికి సంబంధించిన విషయమని సమాధానం చెప్పకుండా తెలివిగా తప్పించుకొన్నారు ఆయన. కాకపోతే నాగార్జునసాగర్ ప్రాజెక్టునుంచి ఇరిగేషన్ అవసరాలకు చాలినంతగా నీరు లభించదని ఆయన అన్నమాటలు కొంత ఆందోళనకరంగా ఉన్నాయి. అటువంటప్పుడు శ్రీశైలం ప్రాజెక్టుగతి ఏమవుతుంది? నాగార్జునసాగర్ రెండవదశ నిర్మాణం (హైడెల్ ప్రాజెక్టు) ఏమవుతుంది?

రాష్ట్రంలో ఈ విద్యుచ్ఛక్తి కొరత విషయాన్ని గురించి అసెంబ్లీ సమావేశంలో ప్రతిపక్షాలవారు ఈసారి గట్టిగాచర్చ లేవదీసే సూచనలు కానవస్తున్నాయి. ఈ సమస్యపై శాసనసభ, ప్రజల అభిప్రాయాన్ని, ఆందోళనను కేంద్రం దృష్టికి తేవడానికిగాను ముఖ్యమంత్రి దీనికి అన్నివిధాలా ఊతం ఇవ్వవచ్చునని అనుకుంటున్నారు.

ప్రస్తుతంఅందరిదృష్టి రాష్ట్ర బడ్జెట్‌పై ఉంది. ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి తన బడ్జెట్ ప్రసంగానికి నిన్న రాత్రి చాలా సేపటివరకు తుదిమెరుగులు దిద్దుతూనే ఉన్నారు.

అమెరికారాయబారిపై పాక్‌నాయకుల విమర్శ

తమ దేశ ఆంతరంగిక వ్యవహారాలలో జోక్యం చేసుకొంటున్నట్లు ఆరోపణ

రావల్పిండి, ఫిబ్రవరి 18:— పాకిస్తాన్‌లోని అమెరికా రాయబారి, పాకిస్తాన్ ఆంతరంగిక వ్యవహారాలలో జోక్యం కలిగించుకొనడానికి ప్రయత్నిస్తున్నారని పాకిస్తాన్ మంత్రులు, రాజకీయ నాయకులు నిన్న ఇచ్చట ఆరోపిస్తూ ప్రకటనలు కావించారు.

తూర్పుపాకిస్తాన్, అమెరికాల మధ్య ఎక్కువ ఆర్థిక సహకారం నెలకొనేటట్లు తాను ప్రయత్నించగలనని ఇటీవల డక్కాలో, అమెరికా రాయబారి ఒక ప్రకటన కావించినట్లు చెప్పబడుతున్నది. ఆయన ఈవిధంగా ప్రకటించడం చాల దురదృష్టకరమనీ, అంతేకాక, ఇది పాకిస్తాన్ ఆంతరంగిక వ్యవహారాలలో, జోక్యం కలిగించుకోవడమేననీ, పాకిస్తాన్ సమాచార శాఖామంత్రి శ్రీ ఫజల్ చౌదరి నిన్న యిచ్చట ప్రకటించారు.

అమెరికా రాయబారి ప్రకటనను ప్రభుత్వం తీవ్రమైనదిగా భావిస్తున్నదని, దీనిపై ఉన్నత స్థాయిని చర్చలు జరుగుతున్నవని, సమాచార శాఖా మంత్రి తెలియచేశారు.

ఈ ప్రకటన చాల అవాంఛనీయమైనదని, ముఖ్యంగా ఒక మిత్రదేశానికి చెందిన బాధ్యతగల ఉద్యోగి యిలా ప్రకటించడం తగదని ఆయన అన్నారు.

తూర్పు పాకిస్తాన్‌కు తనకు తానై నరాసరి సహాయం అందచేసే విషయాన్ని అమెరికా సానుభూతితో పరిశీలించగలదనే భావం ఈ ప్రకటనలో కలదని, ఈ విషయాన్ని పాకిస్తాన్ ప్రభుత్వం ఈనెల 23 వ తేదీన సమావేశ చర్చించగలదని ఆయన తెలియచేశారు.

అయితే పాకిస్తాన్ విదేశ వ్యవహారాల మంత్రి శ్రీ భుట్టో మాత్రం, అమెరికా రాయబారి ప్రకటనపై వ్యాఖ్యానించడానికి నిరాకరించారు.

తా నీవిధంగా నిరాకరించడాన్నిబట్టి ఈ విషయాన్ని ప్రభుత్వం తీవ్రంగా భావించనట్లు అర్థం చేసుకోరాదని ఆయన అన్నారు.

తూర్పు పాకిస్తాన్‌కు అమెరికా ప్రత్యక్షంగా నరాసరి సహాయం అందచేయగలదని అమెరికా రాయబారి కావించిన ప్రతిపాదన అత్యంత ప్రమాదకరమైనదని, జాతీయ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ శ్రీ అబుల్ కాసిమ్ ప్రకటించారు. రద్దు అయిన నేషనల్ అవామీ పార్టీ కార్యదర్శి శ్రీ మహమ్మదాలీ విలేఖరులతో ప్రసంగిస్తూ, అమెరికా రాయబారి ప్రకటన పాకిస్తాన్ ప్రజల ఆత్మగౌరవానికి భంగకరమైనదని, పాకిస్తాన్ ఆంతరంగిక వ్యవహారాలలో ఆయన తలదూర్చుతున్నాడని, విమర్శించారు.

లాహోర్ పాకిస్తాన్ టైమ్స్ నిన్న ఒక సంపాదకీయం వ్రాస్తూ అమెరికా రాయబారి తమకు సంబంధించని వ్యవహారాలతో ప్రమేయం పెట్టుకొంటున్నాడని, తూర్పు పశ్చిమ పాకిస్తాన్‌లలో ఆర్థిక వ్యత్యాసం కలదని ఆయన చెప్పడం కేవలం అవాంఛనీయమని, పాకిస్తాన్ ఆంతరంగిక వ్యవహారాలలో ఆయన జోక్యం పెట్టుకొనరాదని విమర్శించింది.

కరాచీలోని అమెరికా రాయబారి వివరణ

కరాచీ, ఫిబ్రవరి 18:—పాకిస్తాన్ ఆంతరంగిక వ్యవహారాలలో తాను జోక్యం కలగించుకొంటున్నట్లు పాకిస్తాన్ పత్రికల నాయకులు అనవసరంగా అపోహపడుతున్నారని, అనవసర గడబిడ చేస్తున్నారని, వీరివైఖరి తన కెంతో ఆశ్చర్యం కలిగించినదని, పాకిస్తాన్‌లోని అమెరికా రాయబారి వాల్టర్ నిన్న యిచ్చట ప్రకటించారు.

డక్కాలో తాను కావించిన ప్రసంగాన్ని పత్రికలు సరిగా ప్రకటించలేదని, మొత్తం పాకిస్తాన్ జాతీయ ఆర్థిక అభ్యుదయాన్ని వాంఛిస్తూ తాను డక్కాసమావేశంలో ప్రసంగించానని, అంతకుమించి తా నేమీ చెప్పలేదని, సహాయక కార్యక్రమాలనుగురించి అమెరికా ప్రభుత్వం పాకిస్తాన్ కేంద్ర మంత్రివర్గంతో నరాసరి సంప్రదింపు తుందని, యిది తనకు సంబంధించిన సమస్య కాదని, అయితే అమెరికా చేయనున్న సహాయం గురించి, దేశంలోని అన్ని ప్రాంతాలవారితో చర్చించడం ప్రయోజనకరమని తాను భావిస్తున్నానని ఆయన అన్నారు.

భుట్టో సమాధానం

(1 వ పేజీ తరువాయి)

సంప్రతింపులలో పాల్గొన్న పాకిస్తాన్ విదేశ వ్యవహారాల మంత్రి శ్రీ భుట్టో, నిన్న లాహోర్‌లో విలేఖరులతో ప్రసంగిస్తూ స్పష్టీకరించారు.

ఇతర ప్రత్యామ్నాయ మార్గాలను అంగీకరించడంద్వారా కాశ్మీర్ సమస్యపై పాకిస్తాన్, ఇండియాతో రాజీపడి కాశ్మీర్ సమస్యపై మొట్టమొదట తాను తీసుకున్న వైఖరిని విడనాడినదని, వెలువడిన వార్తలను ఆయన ఖండించారు. ఈ తర్కమే మంచిదైనట్లయితే, కాశ్మీర్ సమస్యపై పాకిస్తాన్‌తో సంప్రతింపులకు అంగీకరించడంవల్ల ఇండియా, తన మొట్టమొదటి వైఖరిని మార్చుకొని రాజీపడినదని చెప్పవచ్చును కదా అని ఆయన ప్రశ్నించారు. కాశ్మీర్ సమస్యను ఏదో ఒక కోణంనుంచికాక, అన్నికోణాలనుంచి మొత్తంగా పరిశీలించవలసి వుంటుందని ఆయన పేర్కొన్నారు.

సంప్రతింపుల వివరాలు ప్రకటింపబడినప్పుడు కాశ్మీర్ సమస్యపై పాకిస్తాన్ ప్రయోజనాలు కాపాడబడినట్లు స్పష్టపడగలదని ఆయన అన్నారు.

'అనాసిన్'
నొప్పి నివారణకు
చాలా మంచిది
ఎందుకనగా అది నాలుగువిధాల ఉపయోగపడును

నొప్పిని పోగొట్టును	జ్వరమును తగ్గించును
నరములను శమనపరచును	నీరసమును తొలిగించును

మందులతో గూడియున్న అనాసిన్ అధిక ఔషధ శక్తిని సమకూర్చుచుంది మరియు అది అన్ని విధములైన నొప్పులకు చాలా మంచిది... తల నొప్పులు, జలుబులు, పన్ను నొప్పి, వొళ్లు నొప్పులు. అనాసిన్ జ్వరమును తగ్గించుతుంది కూడా, నరముల పోట్లను శమన పరచి, నీరసమును పోగొట్టుతుంది. జ్ఞాపకముంచు కోండి, రెండు బిళ్లలు అనాసిన్ అత్యుత్తమ నొప్పి నివారిణి.



2 బిళ్లలు ధర 13 న.పై. మాత్రమే

Registered User: GEOFFREY MANNERS & CO. LTD.

హిందీ, తెలుగుల కన్న ఇంగ్లీషుకు ప్రాధాన్యం

తగదని శ్రీ పి. శ్రీరామమూర్తి విజ్ఞప్తి

తాడేపల్లిగూడెం, 16:— పశ్చిమ గోదావరి జిల్లా ఉపాధ్యాయ సంఘం స్థానికశాఖ సమావేశంలో శ్రీ పి. శ్రీరామమూర్తి (యం. ఎల్. సి.) ప్రసంగించారు. ఇంగ్లీషుకన్న తెలుగు హిందీలకే ఎక్కువ ప్రాముఖ్యము యివ్వాలని మూడవ తరగతినుంచి ఇంగ్లీషు ప్రారంభించడం తగదని ఆయన అన్నారు.

ప్రతిభాసంవత్సరాలు దండిగాసేసున్నా జీతాలు మాత్రం తగినంత లేనందున ఉపాధ్యాయులకు సంఘంలో గౌరవం వుండటంలేదని సభకు అధ్యక్షత వహించిన హెడ్మిస్ట్రెస్ శ్రీమతి విమలాదేవి అన్నారు.

శ్రీ పి. వి. సుబ్బరాజు వందన సమర్పణ చేశారు. (మ. వి.)

రక్షణనిధికి నాలుగువేలు

నిడదవోలు తాలూకాలోని లక్ష్మీపురం గ్రామ పంచాయతీ అధ్యక్షుడు శ్రీ పాక పాల్గయ (హరిజన్) కృషి ఫలితంగా రాళ్లకొట్టేకూలీలు జాతీయ రక్షణ నిధికి రు. 4,100 లు యిచ్చారు.

రణోత్సాహాన్ని ప్రేరేపించే రచనలు

ఆవసరమని మునగాలపరగణా రచయితల సంఘానికి మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు సూచన

హైదరాబాద్, ఫిబ్రవరి 16:— ఆంధ్ర ప్రభుత్వ న్యాయ సమాచారశాఖామంత్రి శ్రీ పి. వి. నరసింహారావు 14 వ తేదీని రేపాలలో మునగాల పరగణా రచయితల సంఘానికి ప్రారంభోత్సవం చేశారు. సభకు శ్రీ కోదాటి నారాయణరావు అధ్యక్షత వహించారు.

మంత్రి తన ప్రసంగంలో జాతీయ ఆత్యవసర పరిస్థితిని గురించి ప్రస్తావించి దేశరక్షణార్థం ప్రజలను రణోత్సాహ భరితులను చెయ్యడానికి అనువైన నాటికలు, కీర్తనలు రచించాలని సూచించారు. ఈ సంఘం యిట్టి రచనలను సృష్టించడానికి కృషిచెయ్యగలదన్న ఆశాభావాన్ని మంత్రి ప్రకటించారు.

సంఘ సభ్యులు దేశరక్షణపై రచించిన పద్యాలు చదివారు.

దేశరక్షణ యితివృత్తంగా రచింపబడిన ''అగ్నిపరీక్ష'' నాటకం ప్రదర్శింపబడింది. నాటకరచయిత శ్రీ కె. ఎల్. నరసింహారావు. ప్రదర్శించినది గ్రామ వెలుగు నాట్యమండలి.

'గీతా సందేశమే వర్తమాన భారత సందేశం'

పెనుమాక స్కూలువార్షికోత్సవంలో శ్రీవిశ్వనాథసత్యనారాయణప్రసంగం

పెనుమాక, ఫిబ్రవరి 13:— పెనుమాక జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలా వార్షికోత్సవం 9 వ తేదీని జిల్లా పరిషత్తు కార్యదర్శి శ్రీ బి. లక్ష్మీనారాయణ అధ్యక్షతను వైభవోపేతంగా నిర్వహింపబడినది. ఈ ఉత్సవ సందర్భంగా పాఠశాలలో శ్రీ బి. అప్పిరెడ్డి చిత్రించిన కృష్ణార్జున కుడ్య చిత్రమును శ్రీ విశ్వనాథ సత్యనారాయణ, వివేకానంద చిత్రమును శ్రీ ఆవంట లక్ష్మీనరసింహము ఆవిష్కరించారు. వివేకానంద జయంత్యుత్సవం జరుపబడినది. విద్యార్థి చిత్రకళా ప్రదర్శనం ఏర్పాటు చెయ్యబడినది.

సభను శ్రీ విశ్వనాథ సత్యనారాయణ ప్రారంభిస్తూ శ్రీకృష్ణార్జున కుడ్యచిత్రమును ప్రస్తావించి శ్రీ అప్పిరెడ్డి కళాప్రౌఢి నభినందించి, గీతా సందేశమే వర్తమాన భారతజాతికి ఉత్తమ జ్ఞాన సందేశమని వక్కాణించారు. ధర్మ సముద్ధరణ కర్తవ్య నిర్వహణ ముఖ్యం. ఇదే గీతా సారము. ''క్షుద్రం హృదయ దౌర్బల్యం త్యక్త్వోత్తిష్ఠ, పరంతప'' తర్వాత శ్రీ విశ్వనాథ ఆస్తికతా నాస్తికతలను ప్రస్తావించి ఆస్తికవాద ప్రాశస్త్యమును వక్కాణించారు.

శ్రీ ఆవంట లక్ష్మీ నరసింహం శ్రీ వివేకానంద స్వామి జీవిత విశేషములను వివరించుచు, ఆ మహామహుని అమర సందేశం వినిపించారు.

తర్వాత ధార్మికరత్న శ్రీ కారుమంచి వేంకట సుబ్బయ్య పాఠశాలా సంస్థాపకులు శ్రీ మేకా కోటిరెడ్డి ఉదారసేవను ప్రశంసించి పాఠశాలాభివృద్ధికై తమ సంపూర్ణ సహకారమును తెలుపుచు ఉపన్యసించారు.

అధ్యక్షులు శ్రీ బి. లక్ష్మీనారాయణ పాఠశాలాధికారులు విద్యార్థులు ఈ ఉత్సవ నిర్వహణమున ప్రదర్శించిన క్రమశిక్షణను నిర్మాణాత్మక కృషిని ప్రశంసించుచు, ఈనాడు జాతి అభ్యున్నతికి క్రమశిక్షణయే ప్రధాన సాధనమని చెప్పారు.

పాఠశాలా ప్రధానోపాధ్యాయులు శ్రీ టి. జోగారావు సమర్పించినవార్షిక నివేదికను ప్రస్తావించి పాఠశాల దినదినాభివృద్ధి చెందుచున్నదని, ఇది ఇంకను అభివృద్ధిలోనికి రాగలదని ఆశించారు.

పాఠశాలపక్షమున శ్రీ నెమిలికంటి సీతారామయ్య అతిథులకు కృతజ్ఞతాభి వందనములు తెలిపారు.

ఆంతకుముందు ఉదయమే పెనుమాక పంచాయతీ అధ్యక్షులు శ్రీ మేకా కోటిరెడ్డి జాతీయ పతాక ప్రతిష్ఠ, శ్రీ పి. మల్లికార్జునరావు కళాప్రదర్శన ప్రారంభము కావించారు. శ్రీ గాదె బలరామమూర్తి పాఠశాల పతాకమును ప్రతిష్ఠించారు.

రాత్రి విద్యార్థులచేత ''వారగారు'', ''కుంభకోణం'', ''మిత్రద్వయం'' నాటికలు, చిత్రవిచిత్ర వేషములు ప్రదర్శింపబడినవి.

'ప్రజలు పొదుపరితనాన్ని పెంపొందించుకోవాలి'

పోస్టుమాస్టర్ జనరల్ ఉద్బోధ

విజయవాడ, ఫిబ్రవరి 17— సాంప్రదాయ సిద్ధమైన జీవన విధానాలకు ప్రజలు దూరమైపోవడంవల్ల సమాజంలో పొదుపరితనం అనేది నానాటికీ క్షీణించుతున్నదని ఆంధ్ర సర్కిల్ పోస్టుమాస్టర్ జనరల్ శ్రీ ఎం. బి. సారంగపాణి నేడు ఇక్కడ ఉద్ఘాటించారు.

ఆంధ్ర ఫిలిం వాణిజ్యమండలి భవనంలో తంతి, తపాలా శాఖోద్యోగుల సహకార పరపతి సంఘానికి ప్రారంభోత్సవం జరుపుతూ సభ్యుల జీవనప్రమాణాన్ని పెంపొందించడానికి ఇటువంటి సహకార సంఘాలను నెలకొల్పడం ఎంతైనా అవసరమని, ఈ కొత్త సంఘంలోని సభ్యులు పొదుపరితనాన్ని అలవర్చుకొనగలరని ఆశిస్తున్నానని శ్రీ సారంగపాణి అన్నారు.

ప్రారంభోత్సవానికి అధ్యక్షతవహించిన విజయవాడ సహకార సెంట్రల్ బ్యాంక్ అధ్యక్షుడు శ్రీ ఇ. బాలవీరరాఘవయ్య తమ ప్రసంగంలో సహకారోద్యమం ప్రగతి, ప్రత్యేకించి సహకార పరపతిసంఘాల అభివృద్ధిని గురించి వివరించారు. నూతనంగా నెలకొల్పబడిన సహకారపరపతిసంఘం అభివృద్ధికి శక్తివంచన లేకుండా తోడ్పడగలనని సభ్యులకు ఆయన హామీ ఇచ్చారు.

సహకారసంఘాల డిప్యూటీరిజిస్ట్రారు (విజయవాడ) శ్రీ యం. భావనారాయణ ప్రసంగిస్తూ సహకార పరపతిసంఘాలునెలకొల్పబడి 60సంవత్సరాలు కావస్తున్నప్పటికీ తగినంత అభివృద్ధి సాధించబడలేదని, పరపతిసౌకర్యాలను సభ్యులు ప్రయోజనకరమైన పద్ధతిలో వినియోగించుకొనక పోవడమే దీనికి కారణమని అన్నారు.

సంఘ కార్యదర్శి శ్రీ ఆర్. వి. వి. ఎస్. నరసింహారావు, తంతితపాలాఉద్యోగుల సమన్వయ సంఘం కార్యదర్శి శ్రీ పి. రామమూర్తి ఈ సంఘాన్ని ఏవిధంగా ప్రారంభించినదీ వివరించి చెప్పారు. సభ్యులలో ఐక్యత అవసరమని వారు విజ్ఞప్తి చేశారు.

ఆంధ్ర సర్కిల్, టెలిగ్రాఫ్ శాఖడైరెక్టరు శ్రీ కె. శ్రీనివాసన్ కూడా ప్రారంభోత్సవానికి హాజరు ఆయినారు.

పోస్టుమాస్టర్ జనరల్ ఒంగోలునుంచి నిన్ననే ఇక్కడికి వచ్చారు. నేటిమధ్యాహ్నం ఆయనతిరిగి హైదరాబాద్‌వెళ్లారు.

తంతి, తపాలా ఉద్యోగులసహకారపరపతిసంఘానికి ఈ దిగువవారు కార్యనిర్వాహకవర్గ సభ్యులుగా ఎన్నుకోబడినారు శ్రీ సి. హెచ్. సుబ్బారావు, ప్రెసిడెంటు, నరసింహారావు కార్యదర్శి, ఎ. వెంకటరావు, కోశాధికారి.

అస్పృశ్యతా నివారణ ప్రచారక శిక్షణ శిబిరం

మధుర, ఫిబ్రవరి 17:— అఖిల భారత హరిజన సేవక్ సంఘము యొక్క ఆధ్వర్యమున ఆంధ్రప్రదేశ్, మద్రాసు, మైసూరు, కేరళ రాష్ట్రములలో ప్రాంతీయ హరిజనసేవక్ సంఘముల ద్వారా అస్పృశ్యతానివారణప్రచారము గావించుచున్న ప్రచారకుల శిక్షణశిబిరం ఈనెల 10 వ తేదీ ఇక్కడ గాంధీభవన్‌లో మద్రాసు రాష్ట్ర మంత్రి శ్రీ కక్కన్‌చే ప్రారంభింపబడినది. ఈ శిబిరము ఒక నెలరోజులు జరుగును.

సోషలిస్టు సమాజనిర్మాణంలో కాంగ్రెసు వాదుల బాధ్యత

గురుతరమైనదని కేంద్ర మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా ఉద్బోధ

పురులియా, ఫిబ్రవరి 17:— ప్రణాళికా ఫలసిద్ధిని ప్రతి ఒక్క పౌరునకు అందజేసే నిమిత్తం ఆర్థికాభివృద్ధిని సత్వరం సాధించడంలో మరింత దృఢసంకల్పంతో గట్టిగా కృషిచేయాలని కేంద్ర ప్రణాళికామంత్రి శ్రీ గుల్జారీలాల్‌నందా నిన్న ఇక్కడ కోరారు.

రెండురోజులపాటు పర్యటించే నిమిత్తం శుక్రవారంనాడు ఇక్కడికి విచ్చేసిన శ్రీ నందా, నిన్న పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ భవనంలో, కాంగ్రెస్ శాసనసభ్యులు, కార్యకర్తల సమావేశంలో ప్రసంగించారు. కాంగ్రెసువాదుల కర్తవ్యాన్ని గురించి, ప్రభుత్వ బాధ్యతలను గురించి ఆయన ప్రసంగించారు. విదేశ సహాయంపై ఆధారపడరాదని హెచ్చరిస్తూ, ఆర్థిక స్వాతంత్ర్యాన్ని సాధించవలసిన ఆవశ్యకతను గురించి నొక్కి వక్కాణించారు.

దారిద్ర్యం, అవినీతి, సంఘసేవ లోపించడం మున్నగు సమస్యలు పరిపాలనా యంత్రాంగాన్ని బలహీనపరచడమేకాక దేశాభ్యున్నతిని కుంటుపరుస్తున్నవని కూడా శ్రీ నందా వివరించారు. కనుక ఈ సమస్యలన్నిటినీ పరిష్కరించాలంటే ప్రణాళికా పథకాలను అమలు పరచడంలో శీఘ్రమైన గట్టి చర్యలు తీసుకోవడం అవసరమని పేర్కొన్నారు. కాంగ్రెసు లక్ష్యమైన సోషలిస్టు సమాజ వ్యవస్థను సాధించడానికి, కాంగ్రెస్ వాదులందరూ గురుతర బాధ్యతలను వహించి కష్టపడి పనిచేయాలని ఉద్బోధించారు.

అవినీతిని, సాంఘిక అన్యాయాన్ని రూపుమాపి, గాంధీజీ ఆశించిన సోషలిస్టు సమాజ వ్యవస్థను స్థాపించవలసి ఉన్నదని, ఆ పనిలో కాంగ్రెసు విఫలమైనట్లయితే ఆపార్టీ మనజాలదని శ్రీ నందా కాంగ్రెసు వాదులను హెచ్చరించారు.

రేలంగి చిత్రకళా మందిర్ ప్రారంభం

తాడేపల్లిగూడెంలో

తాడేపల్లిగూడెం, జనవరి 15:— ఇక్కడ రేలంగి చిత్రకళా మందిర్ ప్రారంభోత్సవ సభకు జిల్లా కలెక్టరు శ్రీ జి. ఆర్. నాయరు అధ్యక్షత వహించారు. ఇట్టి ప్రారంభోత్సవాలు రక్షణ నిధి సేకరణకు శుభసమయాలని ఆయన అన్నారు.

అప్పుడే తడవుగా శ్రీ రేలంగి వెంకట్రామయ్య (కళామందిర్ యజమాని) నిధికి రు. 1,000 లు కలెక్టరుకు అందించారు.

నిధిసేకరణ ఓటింగు జరిగింది. శ్రీయుతులు జి. ఆర్. నాయర్ (కలెక్టరు) కె. రంగారావు (జాయింటుకలెక్టరు), గుమ్మళ్ల వెంకటేశ్వరరావు (ఆర్. డి. ఒ.) కుమారి జమున, ఎస్. వి. రంగారావు, కాంతారావు (సినిమా నటులు), కె. వి. రెడ్డి, సి. పుల్లయ్య, (సినిమా డైరెక్టర్లు) యింకా యితరులు ఓట్లుపెట్టెలో విరాళాలుంచారు. రు. 6,000 నిధికి వచ్చింది.

తానీ ప్రాంతీయుడే అయినందున స్థానికంగా జరిగే అభివృద్ధి కార్యక్రమాలలోను, కాలేజీ స్థాపనకృషిలోను పాల్గొనగలనని శ్రీ రేలంగి వక్కాణించారు.

కార్మికులను, సాంకేతికనిపుణులను, యింకా యితరులను శ్రీ రేలంగి సత్కరించారు. ఆర్. డి. ఒ. గుమ్మళ్ల వెంకటేశ్వరరావును ఆయన ప్రత్యేకంగా సత్కరించారు. బహుమతిప్రదానం కలెక్టరు సతి శ్రీమతి ఒ. కల్యాణినాయర్ కావించారు.

థియేటరుకు డైరెక్టరు శ్రీ కె. వి. రెడ్డి ప్రారంభోత్సవం చేశారు. శ్రీ ఎస్. వి. రంగారావు తెరకుపూజలు సలిపారు. శ్రీ సి. పుల్లయ్య (డైరెక్టరు) ప్రొజెక్టరుకు ప్రారంభోత్సవం జరిపారు. కుమారి జమున స్త్రీప్రేక్షకుల నాహ్వానించారు.

శ్రీయుతులు అల్లూరు బాపినీడు, కార్యక్రమాలలో పాల్గొన్న డైరెక్టర్లు, సినిమా నటులు శ్రీ రేలంగికి శుభాకాంక్షలు చెప్పారు. థియేటరు దిన దిన ప్రవర్ధమానముగుగాక అని ఆశీర్వదించారు. శ్రీ రేలంగి విందు చేశారు.

భారతసేవక్ సమాజ్ ఆధ్వర్యంలో చౌక డిపోలు

పశ్చిమగోదావరిజిల్లా సంఘ కృషి

నిడదవోలు, ఫిబ్రవరి 13:— పశ్చిమ గోదావరిజిల్లా భారతసేవక్ సమాజం సమావేశం ఇక్కడ 10 వ తేదీని జిల్లా సంఘాధ్యక్షులు శ్రీ ఇవటూరి చెన్న మల్లికార్జునరావు అధ్యక్షతను జరిగింది. శ్రీయుతులు ఇవటూరి చెన్న మల్లికార్జునరావు, ఎస్. బి. సూర్యనారాయణరాజు, జె. వెంకటేశ్వరరావులతో ఒక అడ్మినిస్ట్రేటివు కమిటీ నియమించబడింది. భారత సేవకసమాజం రూపొందించిన సప్తసూత్ర ప్రణాళికను అమలు పరిచి, జాతీయ రక్షణకు తీవ్ర కృషి జరుపగలదు.

నిడదవోలులోను జిల్లాలోని ఆదితర ముఖ్య కేంద్రాలలోనూ భారత సేవక్ సమాజం ఆహారవస్తువులు, కిరసనాయిలు వగైరాలు చౌకడిపోలను ఏర్పాటు చేయుటానికితీర పరిశ్రమలు, చిన్నరకం పరిశ్రమలు కూడా స్థాపించడానికి తీర్మానించడమైనది. ప్రజలలో జాతీయ రక్షణ, మద్యపాన నిషేధం మొదలగుగాగల సమస్యలపై ప్రచారం చేయుడానికి డైరెక్టరును నియమించడానికి కూడా తీర్మానించడమైనది.

ఆల్ సెయింట్సు హైస్కూలుకు 'జైరాజ్ షీల్డు'

హైదరాబాద్, ఫిబ్రవరి 18:— ప్రముఖ సినీనటుడు శ్రీ జైరాజ్ తాను ఇదివరకు చదువుకొన్న ఆల్ సెయింట్సు హైస్కూలుకు ఒక 'షీల్డు'ను బహూకరిస్తానని చెప్పారు. శ్రీ జైరాజ్ ఈ నెల 16 న ఆ స్కూలుకు వచ్చినప్పుడు బ్రహ్మాండమైన స్వాగతం ఇవ్వబడింది. శ్రీ జైరాజ్ వెంట శ్రీ డేవిడ్‌కూడా వచ్చారు. విద్యార్థి సంఘము అధ్యక్షుడు స్వాగతం చెప్పారు.

స్వచ్ఛంద సేవాదళాలు, శ్రామిక రక్షణ బ్యాంకులు

గ్రామాభివృద్ధికి అవసరమని మంత్రి చెన్నారెడ్డి వివరణ

రాజానగరం, ఫిబ్రవరి 12:— గ్రామీణ స్వచ్ఛంద సేవాదళాలు, శ్రామిక రక్షణ బ్యాంకుల సహాయం గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి చాలా అవసరమని, ఈ సంస్థలను బలపరచడానికి సమితి స్థాయిన సాంఘిక విద్యాశాఖ ఆర్గనైజర్ల ఉద్యోగులు, గ్రామస్థాయిని గ్రామ సేవకులు యిక ముందుకూడా వుండగలరని, లోగడఅనుకున్నట్లు ఉద్యోగాలు రద్దు చెయ్యబడవని ప్రణాళిక శాఖా మంత్రి డాక్టర్ యం. చెన్నారెడ్డి యిటీవల యిక్కడ చెప్పారు.

బెండపూడిలో జిల్లాపరిషత్ చైర్మన్ శ్రీ తోట రామస్వామి అధ్యక్షతను జరిగిన బహిరంగ సభలో మంత్రి ప్రసంగిస్తూ పైని పేర్కొన్న విషయం చెప్పారు. సమితి అధ్యక్షుడు శ్రీ వై. వసంతు మంత్రికి స్వాగతపత్రం సమర్పించి జాతీయ రక్షణ నిధికి రు. 1,116 లు సమితి తరపున సమర్పించారు. ఇదివరలో 31 వేల రూపాయలు వసూలు చెయ్యబడింది.

మెట్ట తాలూకాలలో వెనుకబడిన జాతుల అభివృద్ధికి ప్రత్యేకగ్రాంటులు మంజూరుచెయ్య వలసిందిగా శాసనసభ్యులు శ్రీ ఆర్. వి. వి. ఎస్. కృష్ణంరాజు బహద్దర్ కోరారు.

శ్రీమతి కంటిపూడి కమలాదేవి, శ్రీమతి కె. మంగాయమ్మ దేశరక్షణకు స్త్రీలు సర్వవిధాల సహాయపడవలసిందిగా కోరారు.

తరువాత మంత్రి సమితి సిబ్బంది భవనాలకు శంకుస్థాపన చేశారు. ఈ భవనాలు కోటనండూరులో 56,700 రూపాయల ఖర్చుతో నిర్మింపబడుతున్నవి. ఈ సందర్భంలో మంత్రి ప్రసంగిస్తూ సమితుల ఆఫీసు మేనేజర్ల ఉద్యోగాలు, పరిషత్తుల డిప్యూటీ కార్యదర్శుల పదవులు అవసరంలేనందున అవి రద్దుచెయ్యబడగలవని తెలియజేశారు.

సమితి అధ్యక్షుడు శ్రీ సి. హెచ్. చిన నారాయణమూర్తి మంత్రికి స్వాగతపత్రం సమర్పించి రక్షణనిధికి రు. 5,580లు రొఖ్కం మూడు బంగారపు ఉంగరాలు, బంగారపు గాజు యిచ్చారు. లోగడ 35,000 రూపాయలు సేకరింపబడినవి. శ్రీ గాదె అచ్చిరాజు రు. 200 లకు రెండు రూపాయల నోట్లతో హారం తయారుచేసి వేశారు. ఈసొమ్ము రక్షణనిధికి ఇవ్వబడింది. డి. శేషగిరిరావు అనే ఏడేళ్ల బాలుడు తాను నిల్వచేసి దాచుకున్న పదిరూపాయలు రక్షణనిధికి యిచ్చాడు.

మల్లవరంలో సుబ్రహ్మణ్యేశ్వర ప్రతిష్ఠ

కాకినాడ, ఫిబ్రవరి 16:—తూర్పుగోదావరి జిల్లా చేబ్రోలు చేరువలోవున్న మల్లవరంగ్రామములో వెలసిన ఫణీంద్రునకు కట్టిన గుడిలో 3వ తేదీని శివపార్వతి నందీశ్వర శిఖరయుత సుబ్రహ్మణ్యేశ్వరప్రతిష్ఠ కావించారు.

ఈ గుడిని మల్లవరం గ్రామస్థులు శ్రీయుతులు కడిమిశెట్టి అప్పారావు, సత్తిరెడ్డి బుల్లిరాజు, వెంకటరావు సోదరులు కట్టించారు. శ్రీ పచ్చిగోళ్ల వీరరాజుప్రతిష్ఠలు చేశారు. శ్రీ పారుపూడి వెంకటసుబ్బారావు లక్షపత్రిపూజ జరుపుతున్నారు.

ప్రతినిత్యము యిక్కడి సర్పము ప్రక్కనున్న మడుగులో తలమ కూడ నీట మునిచిస్నానము చేయుచున్నందున వేలాది ప్రజలువచ్చి దర్శనము చేసుకొని పోవుచున్నారు. ఈ సర్పము ఆవుపాలను మాత్రమే సేవిస్తున్నది. (మ. వి.)

విద్యాసౌకర్యాలను సరిగా వినియోగించుకోవాలి

నరసారావుపేట కళాశాల సభలో ప్రసంగిస్తూ ముఖ్యమంత్రి ఉద్బోధ

నరసారావుపేట, ఫిబ్రవరి 13:— రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి, మద్యపాననిషేధ శాఖామంత్రి శ్రీ యం. ఆర్. అప్పారావు, చీరాల వెడుతూ నేడిచ్చటకు వచ్చారు. స్థానిక కళాశాల వార్షికోత్సవ సభలో ప్రసంగిస్తూ ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ప్రస్తుతం దేశం అన్నివిధాలా పురోగమిస్తున్నదని పూర్వపురోజుల కంటె యిప్పుడు, విద్యార్థులకు ఎక్కువ విద్యాసౌకర్యాలు కలుగజేయబడ్డాయని, వాటిని విద్యార్థులు సరిగా వినియోగించాలని ఉద్బోధించారు. మంత్రులకు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ రంగనాయకులు స్వాగత మిచ్చారు.

మున్సిపల్ చైర్మన్‌కు పురజనుల సన్మానం

నెల్లూరు, ఫిబ్రవరి 18:— ఇక్కడి సహాట్‌పేట పౌరులు చైర్మన్ శ్రీ పి. లక్ష్మణగుప్తకు స్వాగత సన్మానాలు చేశారు. స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ శ్రీ సి. బి. గుప్త సభ కధ్యక్షత వహించారు. శ్రీ పంచాగ్నుల గోపాలకృష్ణయ్య స్వాగతపత్రం సమర్పించారు.

ప్రజల సహృద్భావంవల్లను సభ్యుల సహకారం తోను మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి ఆశీస్సుల ఫలితంగా నెల్లూరు మున్సిపాలిటీ ఉత్తమ స్థాయిలో పురోగమింపకలదని శ్రీ లక్ష్మణగుప్త వక్కాణించారు. తనకు చేసిన సన్మానానికి కృతజ్ఞత చెప్పారు.

శ్రీ వల్లి నరసింహమూర్తి వందన సమర్పణ కావించారు. (మ. వి.)

తెలుగుసాహిత్యంలో గ్రంథ చౌర్యం

అనర్థదాయకమని శ్రీ శేషేంద్రశర్మ విమర్శ

చిత్తూరు, ఫిబ్రవరి 6:— తనకు తెలిసినదీ, తాను వూహించినదీ, తన భావాభ్యాసాన్ని వ్యక్తం చేయుటమనే ఉత్తమ పద్ధతిని విడిచిపెట్టి ఆంధ్ర రచయితలు పలువురు పురాతన గ్రంథాలనుంచి, సమకాలికుల గ్రంథాలనుంచీ చౌర్యం చేసి ఉపయోగించుకుంటున్నారనీ, అందువలన ఉత్తమసాహిత్యం వెలువడటంలేదని, చిత్తూరు రచయితల సమావేశంలో మునిసిపల్ కమీషనర్ శ్రీ గుంటూరు శేషేంద్రశర్మ అన్నారు.

సమావేశానికి విద్వాన్ విశ్వం అధ్యక్షత వహించారు.

శ్రీ వల్లంపాటి వెంకటసుబ్బయ్య స్వాగతం చెబుతూ, రాజకీయ రంగంలో చైనా బెడద ఎంత ఆందోళనకరంగా ఉందో, ఆంధ్ర సాహితీ రంగంలో గ్రంథచౌర్యం అంత ఆందోళనకరంగా పరిణమించిందనీ, దీనివల్ల తెలుగుసాహిత్యం ఇతర సాహిత్యాలతో పోటీ చేయలేక వెనుక ఉండిపోతున్నదనీ అన్నారు. ఈ పరిస్థితిలో రచయితలు తరచు సమావేశమై, ఈ విషయాన్ని ఎప్పటికప్పుడు సమీక్షించుకోవలసిన అవసరం వుందని ఆయన అన్నారు.

శ్రీ విశ్వం ప్రసంగిస్తూ, ''ఈ గ్రంథచౌర్యం ఒక్క తెలుగు సాహిత్యంలోనే కాక, అనేక ఇతర భాషల్లో కూడా జరుగుతున్నదనీ, బెంగాలీవారు, హిందీవారు కూడా దీన్ని గురించి ఫిర్యాదు చేస్తున్నారనీ తెలియజేశారు. ''సాహిత్యం ఒక్కొక్క దశలో మందకొడితనానికి దిగజారిపోతుంది. రచయితను ఉత్తేజపరచగల సంఘటనలు ఏవీలేనప్పుడు సాహిత్యస్థాయి దిగజారుతుంది. తనను కదిలించేశక్తి ఏదీ లేకపోయినా ఏదో ఒకటి వ్రాసి రచయితగా పేరు నిలబెట్టుకోవాలనే కోరికతో రచయితలు సాహిత్యం ఉత్పత్తి చేస్తారు. వస్తువు ఏదీ లభించక, చౌర్యానికి దిగుతారు. దేశంలో అనేక కథల పత్రికలు ఉన్నాయి. నెల పొడుగునా వాటికి కథలు సరఫరా అవుతూ వుండాలి. అన్నీ మంచి కథలే ప్రచురించాలంటే పత్రికల మనుగడ అసాధ్యమవుతుంది. చెత్తసాహిత్యం ఉత్పత్తికి యిదీ ఒక కారణం. అసలు యిప్పుడుఉత్పత్తి అవుతున్నదంతా కేవలం చెత్తసాహిత్యమే ననడం అతివాద మవుతుంది. అలాగని అంతా మంచిసాహిత్యమేనని సంతృప్తి కడటం ఆత్మవంచన అవుతుంది. ఏది ఏమయినా రచయితలు సమావేశమై పరిస్థితిని సమీక్షించుకోవడం ఎవరికి వారు ఆత్మపరిశోధన చేసుకోవడం అవసరం'' అని శ్రీ విశ్వం అన్నారు.

శ్రీ శేషేంద్రశర్మ యిలా ప్రసంగించారు:

'గ్రంథచౌర్యం అనేది అన్ని కాలాలలోను, అన్ని భాషలలోను జరుగుతున్నమాట నిజమే కానీ, తెలుగుభాషలో యిప్పుడు అది తీవ్రరూపం దాల్చిన దనడంలో సందేహం లేదు. సభల్లోనూ, సమీక్షలలోనూ, పలువురు స్వతంత్ర రచనలు రావటంలేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రపంచ సాహిత్య వేదికపై తెలుగు సాహిత్యానికి స్థానం లభించాలంటే స్వతంత్ర రచనలు రావాలి. అధిక సంఖ్యాకులు కీర్తికి, కాంక్షకు లోనై ఏదో విధంగా సాహితీ రంగంలో చొరబడదామనే వుద్దేశ్యంతో చౌర్యానికి పాల్పడుతున్నారు. స్వయంగా రచించడానికి తగిన సంఘటనలు ప్రపంచంలో లేక పోలేదు. చిత్తశుద్ధి లేకపోవడమే దీనికి కారణం. రచయితలను ఉత్తేజపరచడానికి ఉత్తమ సాహిత్య సృష్టికి దోహదం చేయడానికి, ప్రపంచంలో ప్రత్యేకంగా సంఘటనలు పుట్టుకురావు. సాహిత్య సృష్టికిఅవసరమైనసంఘటనలు అంటే ప్రపంచ యుద్ధాలు, స్వాతంత్ర్యోద్యమాలు, మాత్రమే కానక్కరలేదు. భావుకత, చిత్తశుద్ధి కల రచయితను ఎంత చిన్న సంఘటనైనా ఉత్తేజపరచగలదు. ప్రపంచంలోని మూలమూలలా నేడు అద్భుత పరిణామంగోచరిస్తున్నది. జీవితం అత్యంత క్లిష్టమవుతున్నది. రచయితకు యింతకంటె మంచివస్తువు ఎక్కడ లభిస్తుంది? గొప్ప రచయిత కావాలంటే స్వయంగా ఆతడు ఉత్తముడు, నీతిమంతుడు కావాలి. దొంగబుద్ధి కలవాడు దొంగ రచనలే చేయగలుగుతాడు. గ్రంథచౌర్య దురాచారాన్ని రూపుమాపడానికి అందరూ ఒక ఉద్యమంగా ఏకోన్ముఖమైన కృషి చేయాలి. వ్యాసాల ద్వారా, వ్యంగ్య రచనలద్వారా, విమర్శలద్వారా ఈఉద్యమాన్నిసాగించాలి. చోరులను ఖండించాలి.''

శ్రీ శంకరంబాడి సుందరాచారి తన ప్రసంగంలో సుకవికి, మహాకవికిగల భేదాన్ని వివరించారు. తెలిసింది కొంచెమే అయినా, ఆ కాస్త లోనే సాహిత్యం ఉత్పత్తి చేసేవాడూ, తెలియనిదాన్ని చెప్పకుండా మంచో, చెడో చిత్తశుద్ధితో రచించేవాడూ సుకవిఅనీ, అపారమైన మేధానం పత్తి భాషపై ప్రభుత్వం యదేచ్ఛగా సర్వవిషయాలపైనా సాహిత్యసృష్టి చేయగలవాడు మహాకవి అనీ వారు చెప్పారు. అందరూ మహాకవులు కాలేకపోయినా, కనీసం సుకవులన్నా అయివుంటే చాలుననీ, కానీ, ఇప్పుడు వారు కూడా కరువైపోయారనీ, ఆయన అన్నారు.

శ్రీ నండూరి పార్థసారథి ఈ సమస్యపై 'రచనా వ్యాపారి' అని తాను వ్రాసిన వ్యంగ్య రచనను చదివారు.

శ్రీ వైవశిఖామణి, విమర్శలలో వ్యక్తిగతమైన ఈర్ష్యా ద్వేషాలకు తావు వుండరాదని అన్నారు.

శ్రీ భ్రమరాంబా మల్లేశ్వరస్వామి రథోత్సవం: 23 వ తేదీ

విజయవాడ, ఫిబ్రవరి 18:— శ్రీ భ్రమరాంబా మల్లేశ్వరస్వామివార్ల కల్యాణ, రథ, శ్రీపుష్పయాగోత్సవాలు దేవస్థానం పాలకవర్గము శ్రీ కన్యకాపరమేశ్వరీ అన్నసత్రం కమిటీ వార్లచే 19 వ తేదీనుంచి 25 వరకు జరిగింపబడును. ప్రతిరోజు సా. గం. 6 మొదలు, శివతత్త్వము, శివకేశవభేదము, వేదాంతవివరణ మొదలగు విషయములపై ఉపన్యాసములు జరుగును.

23 వ తేదీ శనివారం సాయంత్రం 5 గంటలు లగాయితు మచిలీపట్నం—హైదరాబాద్ రోడ్డుపై రథోత్సవము జరుగునని ఆలయ ఎగ్జిక్యూటివు ఆఫీసరు శ్రీ రాయసం గంగన్న పంతులు తెలియ చేస్తున్నారు.

నెల్లూరులో టెలిఫోన్ ఎక్స్ఛేంజ్ ప్రారంభం

పోస్టుమాస్టరు జనరల్ వివరణ

నెల్లూరు, ఫిబ్రవరి 17:— 'ఇక్కడ ఆటోమాటిక్ టెలిఫోన్ఎక్స్ఛేంజ్ వెంటనే స్థాపించబడనున్నది. దీని స్థాపనకు అనువయిన ప్రదేశం లభించింది. ఎట్టి పరిస్థితుల్లోనయినా దీనినిమిత్తం భవన నిర్మాణానికి ప్రభుత్వం సిద్ధంగావుంది.

హైదరాబాదు, అంతకి అందుబాటులో వుండే టెలిఫోన్లు ప్రజలు వుపయోగించాలి' అని ఆంధ్రసర్కిల్ పోస్టుమాస్టర్ జనరల్ శ్రీ యం. బి. సారంగపాణి పత్రికా ప్రతినిధులతో 14వ తేదీని యిక్కడన్నారు. (మ. వి.)

ఆర్. టి. సి. బస్సు ట్రిప్పుల కొరత

తాడేపల్లి గూడెం—భీమవరంలలో ప్రయాణికుల కడగండ్లు

తాడేపల్లిగూడెం, ఫిబ్రవరి16:—భీమవరం—తాడేపల్లిగూడెంలమధ్య ఆర్. టి. సి. బస్సులు రోజుకు 24ట్రిప్పులుతిరగవలసియుండగా 12 ట్రిప్పులు మాత్రమే తిరుగు తున్నవి. దీనికి కారణం బస్సులు పాడయిపోయి ప్రయాణంచేయ డానికి అనుకూలంగా వున్న విడి డిపోలో లేక పోవడమే అని తెలుస్తున్నది.

పేసర్ల పార్టీలు, ప్రయాణికులు విపరీతంగా నిలువ వుండి పోతున్నారు. (మ.వి.)

కోటఉరట్ల సమితిలో విస్తృత పుష్టికర ఆహార పథకం

సాధించిన కృషి

హైదరాబాద్, ఫిబ్రవరి 16:— విస్తృత పుష్టికర ఆహారపథకంకింద విశాఖజిల్లా కోటఉరట్ల పంచాయతీ సమితిలోని పది గ్రామాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు 1961—62 సంవత్సరంలో 4,500 పౌనుల కూరగాయలు, 1962—63 సంవత్సరంలో 17,850 పౌనుల కూరగాయలు పండించి వినియోగించారు.

కూరగాయలు ఈ పథకం కింద స్కూళ్లలో ప్రత్యేకంగా వేయబడిన తోటలలో పండింపబడినవి. స్కూళ్ళ తోటలకు నీరు సరఫరా చేసే నిమిత్తం వెంకటాపురం, జల్లూరు గ్రామాలలో రెండు బావులు పునరుద్ధరింపబడినవి. తిమ్మాపురంలో ఒక బావి త్రవ్వబడినది. కోటఉరట్ల, నగరం, కోనూరు గ్రామాలలో మరి మూడు బావులు త్రవ్వబడినవి.

పది గ్రామాలలో ఈ పథకంవల్ల ప్రయోజనం పొందడానికి ఎన్నుకోబడిన 450 మందికి 1962—63 సంవత్సరంలో 12,552 కోడిగుడ్లు పంపిణీచెయ్యబడినవి. ఈ కోడిగుడ్లు కోళ్ళ పెంపకంలో, సేద్యంలో, శిక్షణ పొందిన 30 మంది గ్రామస్థులు సప్లయి చేశారు. ఈ గ్రామస్థులకు పశువైద్యశాఖ సిబ్బంది వారుసహాయం చేశారు.

ఉపకారం పొంద నుద్దేశింపబడిన వారికి పథకంకింద 1961—62 లో 887 పౌనుల చేపలు సరఫరా చెయ్యబడినవి. ఈ చేపలు మత్స్య పరిశ్రమశాఖ ఆధ్వర్యాన పంచాయతీ చెరువులలో పట్టబడినవి.

సంగ్రహ ప్రకటనలు

కావలెను

ఎయిర్ కింగ్ సైకిల్సు కొనండి. రు. 50— ఆర్డరుతో చెల్లించి మిగతాసొమ్ము 8 నెలసరి వాయిదాలలో రు. 15 — ల వంతున తీర్చ వచ్చును. వందలకొలది సైకిల్సు సప్లయి చేయబడినవి. జాబులు యింగ్లీషులో వ్రాయండి.
UNITED INDUSTRIES, Bombay-54.

నోటీసులు

ఎస్టేట్ అబాలిషన్ ట్రిబ్యునల్ చిత్తూరువారి సమక్షమున

O.P. Nos. 68 and 69 of 63

పిటీషనర్లు: ఆర్.పి. వెంకట్రామనారాయణసింహవారు

శ్రీకాళహస్తి తాలూకా పెన్నలపాడు ఎస్టేటుకు గాను డిపాజిట్లు కాబడిన రు. 24682—00 లు పైనల్ కాంపెన్‌జేషన్ మొత్తమును కమ్మపల్లె చేరిన కల్లివెట్టు ఎస్టేటుకు గాను (డిపాజిట్టు కాబడిన) రు. 13825—00 లు అడ్వాన్సు కాంపెన్‌జేషన్ మొత్తమును కోర్టునుండి తీసికొనుటకు పై కనిన పిటీషనరు దాఖలు చేసి యుండు పై కనిన O.P. Nos. 68 and 69 of 63 (respectively) 25-2-63 తేది పగలు 11 గంటలకు విచారణకు వాయిదా వేయబడి యున్నది.
కె. సి. శ్రీనివాసాచారి,
చిత్తూరు, 11—2—63. పిటీషనరులఅడ్వకేటు.

ఎస్టేట్ అబాలిషన్ ట్రిబ్యునల్ చిత్తూరువారి సమక్షమున

ఓ. పి. 82/63

శ్రీమతి ఇమునంటి వేదవల్లి తాయారమ్మ అండ్ మహిళాదేవి —పిటీషనర్లు.

శ్రీకాళహస్తి తాలూకా పెద్దకన్నలి ఎస్టేటుకు గాను డిపాజిట్టు కాబడిన పైనల్ కాంపెన్‌జేషన్ మొత్తము రు. 17776—20 ను కోర్టునుండి తీసికొనుటకు పై కనిన పిటీషన్లు దాఖలు చేసి వుండు పై కనిన వో. పి. 82/63 నెంబరు 1—3—63 తేది పగలు 11 గంటలకు విచారణకు వాయిదా వేయబడి యున్నది.
చిత్తూరు, కె. సి. శ్రీనివాసాచారి,
12—2—63. పిటీషనర్ల అడ్వొకేటు.

ఎస్టేట్ అబాలిషన్ ట్రిబ్యునల్, చిత్తూరు

O.P. No. 67 of 1963

మైనర్ రాజా ఉదేశంకర్ చిక్కరాయల్ వగైరాలకు పెక్సుట్రెండు రాణిసుందరమ్మణ్ణిగారు—మనువుదార్లు.

రాజావీర బవన చిక్కరాయల్‌వారు—ప్రతివాది.

పైమనువుదార్లు పై ట్రిబ్యూనల్‌లో తమకు రావలసిన పుంగమూరు జమీన్ ఆఖరు పరిహారపు రెండవ కంతుమండి రూ. 934—25, మూడవ కంతుమండి రూ. 41,230—82 కు గాను మనువు దాఖలుచేసి 25—2—63 తేదీ పగలు 11 గంటలకు ఆక్షేపణలకు వాయిదావేసి ఉన్నదని యావన్మందికి తెలియజేయడమైనది.
చిత్తూరు, సి. పి. వసంతరాజన్,
25—2—63. వకీలు.

వేలం నోటీసు

సామర్లకోట మునిసిపాలిటి

1963—64 సం. అనగా 1—4—1963 నుండి 31—3—'64 వరకు సామర్లకోట పురపాలక సంఘము వారికి చెందిన యీ దిగువ ఉదహరించిన లీజులలో రుసుములు వసూలు చేసుకొనే హక్కులను సామర్లకోట మునిసిపల్ ఆఫీసులో మునిసిపల్ కమీషనరు గారిచేగాని, వారి అనుమతి పొందినవారిచేగాని 5—3—63 వ తేది మధ్యాహ్నం 2—00 గం.ల లగాయతు మరియు ఆ తదుపరి తేదీలలోను బహిరంగముగా వేలము వేయబడును. వేలంపాటలో పాల్గొనుటకు యీ క్రింద ఉదహరించిన ధరావతుసొమ్ము చెల్లించవలెను. పాటలకు సంబంధించిన మిగిలిన షరతులు, నిబంధనలు మునిసిపల్ ఆఫీసులో పొందవచ్చును.

1. సంతమార్కెట్లలో రుసుములు వసూలు చేసుకొనే హక్కు.
   ధరావతు రు. 500—00.
2. బండ్లదొడ్లయందు పీజులు వసూలు చేసుకొనే హక్కు.
   ధరావతు రు. 200—00.
3. కబేళాలో (ఎద్దులు, దున్నపోతులు, పందులు) రుసుము వసూలు చేసుకొనే హక్కు.
   ధరావతు రు. 50—00.
4. మేకల కబేళాలో రుసుము వసూలు చేసుకొనే హక్కు.
   ధరావతు రు. 50—00.

కె. వి. సుబ్రహ్మణ్యేశ్వరరావు,
కమీషనర్ అండ్ స్పెషల్ ఆఫీసరు.

టెండరు నోటీసులు

ఫిరంగిపురం పంచాయతీ సమితి

టి. నెం. 1/62—63. ది 15—2—63

ఈ దిగువ ఉదహరించిన పనికిగాను సీలు వేసిన టెండర్లు ఫిరంగిపురం పంచాయితీ సమితిలో నమోదుకాబడిన రిజిష్టర్డు కంట్రాక్టర్లవద్దనుండి, శ్రీ ఫిరంగిపురం బ్లాక్ డెవలప్మెంట్ ఆఫీసరు వారిచే ది. 25—2—63 లోగా కోరబడుచున్నవి. తిరిగి టెండర్లు అదే రోజున సాయంత్రం 4 గంటలకు తెరువబడును. టెండరు డాక్యుమెంట్సు ఫిరంగిపురం మేనేజరు గారివద్దనుండి, ఆఫీసు పని చేయు వేళలలో ది. 24—2—63 వరకు పొందవచ్చును. సదరు డాక్యుమెంట్సులను వాటివెలలను ముందుగా సత్తెనపల్లి సబ్ ట్రెజరీలో సమితి జనరల్ నిధులకు చెల్లించి చలానాను జతపరచిన వారికే. ఇవ్వబడును.

1. 12/0 గుంటూరు పొందుగల రోడ్డు నుంచి పెదకూరపాడు—సిరిపురం రోడ్డు లో 6/2 వరకు స్పెషల్ రిపేర్లు చేయుట
   ఎస్టిమేటు మొత్తం రు. 15,300—
   కట్టవలసిన ప్రథమధరావత్తు రు. 395—
   టెండరు డాక్యుమెంట్సు ఖరీదు. రు 5-10
   పూర్తిచేయవలసిన గడువు. 25-3-63లోగా

(సం) డి. రామచంద్రరావు.
బ్లాకుడెవలప్‌మెంటు ఆఫీసరు, ఫిరంగిపురం.

లోకల్ లైబ్రరీ అథారిటీ - గుంటూరు

1962—63 సం.కు స్టేషనరి సామానులు సరఫరా చేయుటకు మరియు బైండింగు పనులు చేయుటకు సీలు వేసిన టెండర్లు సెక్రటరీ, లోకల్ లైబ్రరీ అథారిటీ, గుంటూరు గారిచే గాని వారివల్ల అధికారము పొందిన వారిచేగాని ది. 28—2—1963 తేదీ సాయంత్రము గం. 4 వరకు తీసికొనబడును. ఆదేతేదీ సాయంత్రము గం. 4—30 ని.లకు హాజరుగా వున్న టెండరుదార సమక్షములో టెండర్లు తెరువబడును. టెండరు షరతులు, దరఖాస్తు ఫారములు, ఉచితముగా లోకల్ లైబ్రరీ అథారిటీ ఆఫీసు పనిచేయు కాలమున పొందవచ్చును.

1. స్టేషనరీ సామానులు సుమారు రు. 1,200
2. ప్రింటింగు మరియు బైండింగు పనులు సుమారు రు. 6,000—

స్టేషనరీ సామానులు, సరఫరా చేయుటకు రూ. 200 ధరావత్తు చెల్లించవలయును.

బైండింగు పనులు చేయుటకు రు. 250— ధరావత్తు చెల్లించవలయును.

ధరావత్తు ఈ క్రింది చూపబడిన హెడ్డుకు చలానాద్వారా గుంటూరు జిల్లాలోని ఏ స్టేట్ బ్యాంకుకుగాని సబ్ ట్రెజరీకిగాని చెల్లించవలెను.

"P II deposits not bearing interest of L.F. IV other misce — Library Fund"

సెక్రటరి.
లోకల్ లైబ్రరీ అథారిటీ, గుంటూరు.

ఉండి పంచాయతీ

ఈ దిగువ వ్రాయబడిన పనులకు ది. 26—2—1963 సం. తేదీ మధ్యాహ్నం 3—0 గంటలవరకు ఉండి పంచాయితీ ఆఫీసులో యీ దిగువ సంతకము చేసినవారివలన టెండర్లు తీసుకొనబడును. సదరు తేదీన అప్పటికి హాజరైన టెండరుదార్ల ఎదుట మధ్యాహ్నం నాలుగుగంటలకు అప్పటికి వచ్చిన టెండర్లు తెరువబడును. ఉండి పంచాయితీ రిజిష్టర్డు కంట్రాక్టరు అయిన ప్రతి టెండరుదారు టెండరు డిపాజిట్టు (ఎస్టిమేటు మొత్తమునకు) 5% ముందుగా చెల్లించవలెను. మిగతా వివరములు ఆఫీసు పని చేయు వేళలందు అడిగి తెలుసుకొనవచ్చును.

1. హైస్కూలురోడ్డు మెయింటెనెన్సు.
   ఎస్టిమేటు మొత్తం రు. 1670—
   శ్రీ యమ్. రామరాజు గారి పెద్దమండి
2. రాజులవీధివరకువున్నరోడ్డు మెయింటెనెన్సు.
   ఎస్టిమేటు మొత్తము రు. 1300—
3. రాజుల క్రిటెన్‌కువెళ్ళు రోడ్డు మెయింటెనెన్సు. ఎస్టిమేటు మొత్తం రు.600—
4. గ్రానైటు మెటలు 1½" సైజు వి. పి. రోడ్డునుండి శివాలయం వీధివరకు రోడ్డు పోయుట. ఎస్టిమేటు మొత్తం రు.1750—
5. మాశెళ్లవారివీధి లేటరైట్ మెటలుపోయుట. ఎస్టిమేటు మొత్తం రు. 1000—
6. రైల్వే ఫీడరురోడ్డు గ్రానైటు మెటలు పోయుట. ఎస్టిమేటు మొత్తం రు. 4100
7. కొమ్మినవారివీధి మెయింటెనెన్సు.
   ఎస్టిమేటు మొత్తం రు. 570—

కార్యనిర్వాహకాధికారి.



రేడియో

బుధవారం — ఫిబ్రవరి, 20
శక 1884 ఫాల్గుణ 1

హైదరాబాద్ - ఎ 405.4 మీ

ఉదయం: 6—30 సుప్రభాత్, 6—35 కార్యక్రమ వివరణ, 6—45 భక్తిరంజని, 6—55 సూక్తి ముక్తావళి, 7—00 తె. వా., 7—15 ప్రస్తుతాంశం, 7—20 వాద్యబృందం, 7—30 శాస్త్రీయ సంగీతము. 8—15 దేశభక్తి పాటలు, 8—30 ఏ. బి. వరదమూర్తి: వయొలిన్, మధ్యాహ్నం: 11—40 ఉన్నత పాఠశాలలకు, 12—30 కార్మికుల కార్యక్రమము 1—00 మహిళాసమాజము, 1—30 కె. డి. ఓటేకర్: ఫియాన్, 1—50 తె. వా., 2—20 హైదరాబాద్ బి. వళె 2—00 హైదరాబాద్ బి వళె, సాయంత్రము: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయవార్తలు 7—00 తె. వా., 7—55 విరామసంగీతం, 8—00 నాటిక, 9—45 సుగం సంగీత్ 10—00 కె. డి. ఓటేకర్: ఫియాన్, 10—35 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్ - బి 89.42 మీ

ఉదయం: 6—30 హైదరాబాద్ ఎ వళె, మధ్యాహ్నం: 11—40 హైదరాబాద్ ఎ వళె, 12—10 వి. ఎస్. లక్ష్మీనారాయణన్, — 12—30 హైదరాబాద్ ఎ వళె, 2—00 వాతావరణ సూచన, వి. బి. కనకదుర్గ: వయొలిన్, సాయంత్రము: 6—00 హైదరాబాద్ ఎ వళె, 6—20 గ్రామస్థుల కార్యక్రమము, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—30 వి. ఎస్. లక్ష్మీనారాయణన్, 8—00 హైదరాబాద్ ఎ వళె, 10—00 సంగీతామృతం, 10—30 హైదరాబాద్ ఎ వళె, 10—35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ - 357.1 మీ

ఉదయం: 6—30 శుభోదయం, 6—35 ప్రసార విశేషాలు, 6—45 భక్తిరంజని, 7—00 తె. వా., 7—15 నేటివిశేషం, 7—20 దేశభక్తి గీతాలు, 7—30 చీరాల వెంకటేశ్వర్లు, 8—15 హైదరాబాద్ వళె, మధ్యాహ్నం: 11—30 రాష్ట్రగానము, 11—40 ఉన్నత పాఠశాలకు, 12—10 భారతదేశము: పైనాథాతము, 12—30 కార్మికుల కార్యక్రమము, 1—00 మహిళాసమాజము, 1—30 లలితసంగీతం: 1—50 తె. వా., 2—00 వాతావరణ సూచన, సాయంత్రము: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయవార్తలు, 6—20 గ్రామస్థుల కార్యక్రమము, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—30 బొమ్మరిల్లు పాటలు, 7—45 రణదుందుభి, 8—00 సుశీల పెళ్ళి—నాటిక రచన: డి.బి.జి. తిలక్, 8—40 విరామ సంగీతము, 9—15 ఢిల్లీమండి రిలే, 9—45 లలిత సంగీతం: 10—00 చీరాల వెంకటేశ్వర్లు, 10—35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాస్ - ఎ 416.7 మీ

ఉ: 7—05 వాద్య సంగీతం, 7—35 టి. ఆర్. పి. నటరాజన్: క్లారినెట్, 8—00 మధుర గీతం, 12—30 మాధ్యమికపాఠశాలలకు 1—30 గానమంజరి, 1—50 వాతావరణ సూచన, గీతమంజరి, 2—10 ఉన్నత పాఠశాలకు, 5—30 ఆర్. కృష్ణవేణి: వీణ, 8—10 ఎన్. రామనాధన్, 8—45 ఢిల్లీమండి రిలే—, 9—00 దేశభక్తిపాటలు: ఎన్. నరసింహులు, 9—30 జానపదగేయాలు, 9—45 పి. కె. మధుర: వాద్యవృంద,

మద్రాస్-బి 211.3 మీ

ఉ: 7—00 తె. వా, 7—15 వాద్యగోష్ఠి, 7—50 దేశభక్తి పాటలు, మ: 12—30 మద్రాస్ ఎ వళె, 1—00 కదంబం, 1—40 గీతమంజరి, 1—50 తె. వా., 2—00 మధుర గీతం, 2—10 మద్రాస్ ఎ వళె, సా: 6—35 కదంబం, 7—00 తె. వా., 7—15 బృంద గానము, 7—30 సంగీతమాల, 7—45 స్వీయ కవిత(తెలుగు), 8—30 ఎస్. రవీంద్రన్: వీణ.

శ్రీ కనకలింగేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవం

ఆటపాకలో

ఆటపాక, ఫిబ్రవరి 11:—ఇక్కడ వేంచేసి ఉన్న శ్రీ కనకలింగేశ్వర శ్రీ సర్వమంగళ అమ్మవారి కళ్యాణ మహోత్సవము వైభవముగా జరిగినది. 6వ తేదీ రాత్రి కూచిపూడి వెంకట రామా నాట్యమండలి వారిచే భామకలాపం శ్రీ వేదాంతం సత్యనారాయణ ప్రదర్శించారు.

7వ తేదీ రథోత్సవంలో పారసీలలు పైచుకొని అనేకమంది భక్తులు వీరభద్రులవలె ఆవేశముతో వీరంగముల్లో పాల్గొన్నారు.

8 వ తేదీ శ్రీ బంద కనకలింగేశ్వరరావు కుమారుడు చిరంజీవి గాంధిబాబు పునవయవ మహోత్సవ సందర్భమున ఏలూరు ప్రభాత్ థియేటర్సువారిచే శ్రీ వేంకటేశ్వరమహాత్మ్యం నాటక ప్రదర్శన జరిగినది. ఈప్రదర్శనకు చుట్టుప్రక్కల గ్రామాలనుండి పదివేలమంది ప్రజలు వచ్చారు.

గౌతమీ గ్రంథాలయం కార్యవర్గం

రాజమండ్రి,ఫిబ్రవరి 14:—స్థానిక గౌతమీ గ్రంథాలయం సర్వసభ్య సమావేశం 10 వ తేదీని గౌతమీ గ్రంథాలయంలో శ్రీ వాడ్రేవు బాపిరాజు (అధ్యక్షులు) అధ్యక్షతను సమావేశమై 61—62 సం: ఆడిట్ రిపోర్టు, 62—63సం. జమా, ఖర్చులు, 63—64సం. బడ్జెట్టును ఆమోదించారు. అనంతరం ఈ క్రింది కార్యవర్గాన్ని నూతన సంవత్సరానికి ఎన్నుకున్నారు.

అధ్యక్షుడు: శ్రీ వాడ్రేవు బాపిరాజా, ఉపాధ్యక్షులు: శ్రీ కందుల నరసింహారావు, కార్యదర్శి: శ్రీ యస్. వీర వెంకన్న, సహాయకార్యదర్శి: శ్రీ బి. వి. జి. తిలక్, కోశాధికారి: కక్కిరాల ఆత్మారాం, మరో 16 గురు సభ్యులు.

గ్రంథాలయానికి పెద్దవాటర్‌టాంకును విరాళంగా ఇచ్చిన శ్రీ పప్పు సీతన్నను అభినందిస్తూ వారిని గ్రంథాలయానికి పోషకులుగా నిర్ణయించారు, (మ.వి)

నిధికి దేవస్థానాల సువర్ణ విరాళాలు

ధర్మకర్త శ్రీ పి. వి. జి. రాజు ప్రోత్సాహం

విజయనగరం, ఫిబ్రవరి 15:— వంశ పారంపర్యధర్మకర్త యైన శ్రీ పి.వి. జి.రాజు ప్రోత్సాహ కారణంగా యీ క్రింద ఉదహరించిన దేవస్థానాలు బంగారు బాండ్లను తీసుకున్నాయి. శ్రీరామతీర్థం ఆలయం 1,326 గ్రాములు. శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయం, భీమునిపట్నం: 471 గ్రాములు. శ్రీ కూర్మనాథస్వామి దేవాలయం 3,469 గ్రాములు.

విజయ మహిళామండలి సేకరణ

జనవరిలో రక్షణ నిధికి స్థానిక విజయ మహిళామండలికి విరాళాలందినవి.

బంగారం: శ్రీ ఎస్. సుబ్బారావు తులం, శ్రీ డి. శ్రీరాములు గ్రాము, శ్రీ ఎస్. గణపతిరావు సూర్యలంక్‌లో తులం, శ్రీ పరుచూరు... తులం ముప్పాతిక, శ్రీ పి. ... నాయుడు 18 గ్రాముల బంగారం రు 50 ..., సూర్య కాంతం ఒక గాజు, ఒక ఉంగరం, యం.పి. లక్ష్మి ఉంగరం, కుమారి ... రెండు దుద్దులు, లక్ష్మీ హనుమంత నాయుడు పవరము, సుభాశరణ్ పవరము, శ్రీమతి జంగాల్‌కర్(గిరిపిడి) రు 300లు, శ్రీమతి గౌరదేవి తివారి(ఆంధ్ర లయొల్ కేక్ మీనల్సు) రు 250 లు, శ్రీమతి లక్ష్మీ చంద్ అండ్ నాదని, శ్రీమతి దాగ, శ్రీమతి బొడ్డు సీతారామస్వామి, శ్రీమతి ఇ. వెంకటస్వామి నాయుడు శ్రీమతి కె. కృష్ణమూర్తి, శ్రీమతి బాబులింక్, శ్రీమతి డి. అప్పలస్వామి, శ్రీమతి ఆనాప్ తలా రు 116 లు. స్థానిక వర్తక సంఘం రు 55,111—లు వర్తకుల నుంచి విరాళాలు సేకరించింది.

పై విరాళాలు బ్యాంకికి అంద జేయ బడినవి.

అల్లవరం సమితిలో రు. 69,677 వసూలు

అంబాజీపేట, ఫిబ్రవరి 11:—అమలాపురం తాలూకా అల్లవరం పంచాయతీసమితినుంచి జాతీయ రక్షణనిధికి జనవరి 28వ తేదీవరకు రూ 69,677—39లు, 190 గ్రాముల బంగారం ఇచ్చారు. గ్రామాలవారీగా వివరాలివి:

కొమరగిరిపట్నం: బెండమూర్లంక, రూ—15652—25లు.పేరూరు,రూ 12,742—0 రోళ్లపాలెం రూ 1,217—50 లు., అల్లవరం రూ 1,934—44లు.,కోడూరుపాడు., రూ. 3,316-00లు, దేవగుప్తం,రూ 3,751—50 సామంతకుర్రు, రూ 1,510—00లు., గూడాల, రూ 3,626—25 లు., గోడిలంక,రూ 5,727—లు బోడసకుర్రు రూ 838 లు., ముమ్మిడి వరప్పాడు రూ 872-70లు, తాడికోన రూ 158లు., బెండార్లంక రూ 3,796—45 మాచవరం(అంబాజీపేట)రూ 2,272—15లు నందంపూడి రూ 4,257—75లు., గున్నేపల్లి రూ 696—లు., తాండవరం రూ 491—50 సక్కుర్రు రూ 727—లు.,ఈదరపల్లి, రూ.—33లు, గోడి రూ 2, 128 లు మొగలమూరు రూ 1,368—80లు.రెల్లుగడ్డ రూ 769—లు. తూర్పులంక రూ 864—లు, ఎంట్రుకోన, రూ 928.,

ఇందుపల్లి, తాండవపల్లి గ్రామాలనుంచి ఏమీవసూలు లేదు. పై లెక్కంకాక, పేరూరు, గ్రామంనుంచి 182 గ్రాముల బంగారం, గోడిలంక, 4 గ్రాములు., ఈదరపల్లి 4 గ్రాముల బంగారం ఇచ్చారు.

అల్లవరంసమితి అధ్యక్షులు శ్రీ జిల్లెళ్ళ వెంకట భానోజీరామర్సు వారి కుమార్తెలు 59 గ్రా గ్రాముల రెండు జతల బంగారు గాజులనునిధికి ఇచ్చారు.

నాటక ప్రదర్శనం ద్వారా రక్షణనిధికి విరాళం

మండపల్లి, ఫిబ్రవరి 13:— మండపల్లి పంచాయతీ సమితిలోని కొందరు ఉద్యోగులు, మరికొందరు యువజనసంఘసభ్యులు కలిసి ''మిత్రబృందం''గా ఏర్పడి ఆదే సమాఖ్యపేరు క్రింద డి. 20—1—63 వ తేదీ రక్షణనిధి సహాయార్థం ''పెళ్ళి'' నాటకం ప్రదర్శించారు. ప్రదర్శనానికి వచ్చిన ధనము రు. 577—02 లు అయింది

మార్చి 15 నాటికి పూర్తి నిధి సేకరణ

నెల్లూరు కమిటీ నిర్ణయం

నెల్లూరు, ఫిబ్రవరి 17:— జిల్లా పౌర రక్షణ సంఘ నిధిసేకరణ ఉపసంఘం జిల్లాపరిషత్తు కార్యాలయంలో అధ్యక్ష శ్రీ ఎస్. చంద్రశేఖరరెడ్డి అధ్యక్షతను జరిగింది.

జిల్లా నిధిసేకరణ లక్ష్యం రు. 30 లక్షలు, ఫిబ్రవరి 15 వ తేదీనాటికి రు. 15,09,000 —లు నగదు 6,482 గ్రాముల బంగారం సేకరింపబడింది. ఇదిగాక రు. మూడులక్షలు బాండ్లను 7,985 గ్రాముల బంగారం బాండ్లను జిల్లా ప్రజలు కొన్నారు.

మార్చి 15 నాటికి లక్ష్యం మేరకు నిధిని పూర్తిగా వసూలు చేయాలని నిర్ణయించబడింది.

రు. 1,116 లు నిధికి చీరాల కాలేజీ విద్యార్థుల విరాళం

చీరాల, ఫిబ్రవరి 15:— స్థానిక వి. ఆర్. ఎస్. అండ్ వై. ఆర్. ఎన్. కాలేజీ వార్షికోత్సవం శ్రీ వి. రామయ్య శ్రేష్ఠి అధ్యక్షతను జరిగింది. ఆ మంత్రి తోపాటు వచ్చిన ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి యిచ్చారు. ప్రిన్సిపాల్ డాక్టరు టి. రామారావు ఆయనకు స్వాగతపత్రం సమర్పించారు.

రక్షణనిధినిమిత్తం ముఖ్యమంత్రికి రు. 1,116 లు కాలేజీ విద్యార్థుల తరపున ప్రిన్సిపాల్ అందజేశారు.

ఇంగ్లీషులో యిక్కడ జరిగిన వక్తృత్వ పోటీలు శ్రీ యార్లగడ్డ రంగనాయకులు అధ్యక్షతను జరిగాయి. చీరాల, ఒంగోలు, నిడుబ్రోలు, గుంటూరు ఎ. సి. కాలేజీ విద్యార్థులు పాల్గొన్నారు. నెగ్గినవారికి ముఖ్యమంత్రి బహుమతులు అందజేశారు. బహుమతులను శ్రీ యార్లగడ్డ వెంకన్న చౌదరి విరాళమిచ్చారు.

ముఖ్యమంత్రికి కాలేజీ పాలకవర్గం, ఇంజనీరింగ్ కాలేజీ అడ్‌హాక్ కమిటీ విందుచేశారు.



దక్షిణభారత హిందీ ప్రచారసభ (ఆంధ్ర) అధ్వర్యాన హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న హిందీమహావిద్యాలయ వార్షికోత్సవం శ్రీ బూర్గుల రామకృష్ణరావు అధ్యక్షతన జరిగింది

ఖమ్మంజిల్లాకు అభినందన: కృషకు అభిశంసన

రక్షణనిధి సేకరణవిషయంలో మంత్రి శ్రీ చెన్నారెడ్డి

ఖమ్మం, ఫిబ్రవరి 12:— ప్రణాళికా సత్వరి తాలకు పంచాయతీలే పునాదులు. పంచాయతీలు సమర్థంగా పనిచేయని యెడల అధికార వికేంద్రీకరణ ధ్యేయం భగ్నమయు లేదని బాధనా పరిణమించగలదని ప్లానింగ్ మంత్రి డాక్టరు చెన్నారెడ్డి యిక్కడ కలెక్టరు కార్యాలయంలో జరిగిన జిల్లా పరిషత్తు సమావేశంలో అన్నారు.

గ్రామీణాభివృద్ధి కార్యకలాపాలలో జిల్లా అధికారులు విరివిగా పాల్గొనాలనికూడ మంత్రి అన్నారు. చిన్న చిన్న పనులకుకూడా గ్రామాభివృద్ధి కార్యక్రమాలవిషయంలో ప్రభుత్వ సాయం గ్రామస్థులు వాంఛించడం తగదని, అట్టితత్వం ఉత్సాహకత్తులను క్రుంగదీసి, వారి స్వయంశక్తిని సేవాభావాన్ని తగ్గించగలదని కూడ మంత్రి వక్కాణించారు.

ఆంధ్ర తెలంగాణాల రెంటికి సమగ్రమైన ఒకే పంచాయతీ బిల్లు ప్రస్తుతం సెలెక్టు కమిటీ ముందు వున్నదని, జూన్ నెలలో జరుగనున్న శాసనసభ సమావేశంలో అది చర్చింపబడగలదని శ్రీ చెన్నారెడ్డి అన్నారు.

జిల్లా పరిషత్తులలోని డిప్యూటీ కార్యదర్శి పదవులు, సమితులలోని మేనేజర్ల పదవులు 1 వ ఏప్రిల్‌నుంచి రద్దుచేయబడి ఆయా స్థానాలలో శిక్షణ పొందిన అకౌంటెంట్లు నియమింపబడగలరని కూడ ఆయన అన్నారు.

మంత్రి యింకా యిలా అన్నారు:

''జిల్లా వ్యవసాయాధికారి ఉద్యోగాలు దండుగ. ఆయా కార్యకలాపాలు సమితులలో వుంటున్న వ్యవసాయ విస్తరణోద్యోగులు నిర్వహించగలరు. జిల్లా విద్యాధికారి పదవి జిల్లా పరిషత్తుకు అనుబంధంగా వుండాలి. నిరుద్యోగ నివారణార్థం ఉద్యోగాలు ఎన్నో పెంచబడినవి''

జిల్లా సాంఘిక సంక్షేమం, గిరిజన శాఖలలో వుంటున్న పెద్ద పదవుల సంఖ్య తగ్గించాలి.

ఈ సందర్భంలో ఖర్చు తగ్గే సూచనలను చేయవలసిందిగా కలెక్టరును మంత్రి ఆదేశించారు.

అధికార అనధికారుల పరస్పర సహాయ సంపదలతో జిల్లా అభివృద్ధి చెందుతున్న ఆదర్శవిధానాన్ని పరిషత్తు చైర్మన్ శ్రీ జలగం వెంగళరావు, జిల్లా కలెక్టరు శ్రీ అసదుల్లా సయీద్ మంత్రికి నివేదించారు. వా రుభయులు మంత్రికి రక్షణనిధి నిమిత్తం రు. 87,060—63 లు నగదు సమర్పించారు.

ఇంతవరకు యీ జిల్లాలో నిధికి రు. 95,164—15 లు నగదు ,2,928 గ్రాముల బంగారం సమర్పింపబడింది. కాగా, సేకరణ లక్ష్యాన్ని అధిగమించింది.

వెనుకబడిన ఖమ్మం జిల్లా నిధిసేకరణలో లక్ష్యాన్ని అధిగమించినందుకు మంత్రి అభినందించారు. ఇంకా రు. 18 లక్షల మేరకే సేకరణ కార్యకలాపాలలో వున్న కృష్ణాజిల్లా వెనుకంజను విమర్శించారు.

తరువాత మిత్రరాజ్య సమితి ప్రతినిధి డాక్టరు జహీర్ అహమ్మద్ ప్రసంగించారు. సమాజ వికాస అభివృద్ధి కార్యక్రమాలలో చక్కగ పురోగమిస్తున్న భారతదేశాన్ని పలదేశాలు అభినందిస్తున్నవని ఆయన అన్నారు.

పరిషత్తు ఉపాధ్యక్షుడు కె. వెంకటరమణారావు వందనసమర్పణ కావించారు. (మ. వి.)

వివాహ మహోత్సవాలు

విజయవాడ, ఫిబ్రవరి 12:— డాక్టరు ప్రకాశ చంద్రశతపథి జ్యేష్ఠ పుత్రిక చిరంజీవి సౌభాగ్యవతి పద్మావతికి విశాఖపట్నం వాస్తవ్యులు శ్రీ లోకనాథ శతపథి జ్యేష్ఠ పుత్రులు శ్రీ సురేష్ చంద్రశతపథికి గత 29వ తేదీని పౌవడ గ్రామములో పాణిగ్రహణమహోత్సవం జరిగినది.

నిడుబ్రోలు,ఫిబ్రవరి13:—'లము గణేశము గ్రంథకర్త రిటైర్డు హెడ్ మాస్టరు శ్రీ ఆలూరు రామకృష్ణారావు చతుర్థపుత్రుడు శ్రీ గోపాలకృష్ణకు విజయవాడ వాస్తవ్యులు రిటైర్డు ఇన్‌కంటాక్సు అసిస్టెంటు కమీషనరు శ్రీ పిండిప్రోలు కామేశ్వరరావు ద్వితీయ కుమార్తె చిరంజీవి సౌభాగ్యవతి పొగడ నాగవల్లికి తిరుపతి శ్రీ వేంకటేశ్వరస్వామి సన్నిధిలో వివాహం చేశారు

హైదరాబాద్, ఫిబ్రవరి 17:— శ్రీ వాసుదేవరావు హరనూర్‌గారి ద్వితీయపుత్రిక వి. సౌ. కమలకు, శ్రీ సి. శ్రీనివాసరావుగారి కుమారుడు వి. పాండురంగరావుకు ఈనెల 13 వ తేదీని హైదరాబాద్‌లో వివాహం జరిగింది,

రేపల్లె భూమితనఖా బ్యాంకికి భవనం

నిర్మాణానికి సహాయపడాలని పరిషత్ చెయిర్మన్ శ్రీ వెంగళరెడి సన్మానసభలో విజ్ఞప్తి

రేపల్లె, ఫిబ్రవరి 11:— గుంటూరుజిల్లా పరిషత్ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ భూమితనఖా బ్యాంకు అధ్యక్షులు శ్రీ కాసు వెంగళరెడ్డిని శ్రీ గణపతిశాయి బాబా భక్తసమాజంవారు 8వ తేదీని సాయీ మందిరంలో సన్మానించారు. బాణసంచా పేల్చుతూ ఆయనను పూరేగించి సాయిబాబా మందిరంలో అలంకరింపబడిన సభా వేదిక వద్దకు తీసుకు వచ్చారు.

శ్రీ సిద్దాబత్తుల దుర్గయ్య శ్రీ రెడ్డిని పుష్పమాలాలంకృతులను గావించారు. సభకు మునిసిపల్ చైర్‌మెన్ శ్రీ నేతి వెంకటరమణ అధ్యక్షత వహించారు.

శ్రీ గద్దె వీరరాఘవయ్య స్వాగతపత్రం సమర్పించారు. శాయీ భక్తబృందం తరపున శ్రీ విస్సామొలకల రఘురామయ్య శ్రీ రెడ్డిని ఫలపుష్ప చందన తాంబూల నూతన వస్త్రాలతో సన్మానించారు.

శ్రీ శిద్దా బత్తుల దుర్గయ్య ప్రారంభోపన్యాసంలో తాలూకా ఆఫీసు వెనుకప్రక్కనవున్న స్థలం శివాలయానికి సంపాదించుటలో జరిగిన కృషిని తదుపరి ఇందులో కొంతభాగంలో శ్రీ సాయి భక్తులు సాయీమందిరనిర్మాణం గావించిన చరిత్రను వివరించారు.

శ్రీ వల్లమూడి వాసుదేవ జనార్దనరావు, శ్రీ దాసరి వరిపూర్ణయ్య, శ్రీ యడం చన్నయ్య, శ్రీ ముమ్మలనేని లక్ష్మీనారాయణ, శ్రీ. కొల్లి రాఘవయ్య సభాధ్యక్షులు శ్రీ వెంకట రమణ అంతా శ్రీ వెంగళ రెడ్డి ప్రజాసేవను, కార్య నిర్వహణా దక్షతను శిం సంపత్తి ప్రశంసించారు.

శ్రీ వెంగళరెడ్డి ఉచిత రీతిని సమాధానమిచ్చారు.

రేపల్లెపంచాయతీ సమితి కార్యాలయానికిఆహ్వానించి సమితి అధ్యక్ష ఉపాధ్యక్షులు, శ్రీ ఉన్నవ చింపయ్య, శ్రీ ముత్తురెడ్డి శ్రీరాములు, శ్రీ వెంగళరెడ్డిని పుష్పమాలాలంకృతులనుగావించి స్వాగతం చెప్పారు. అల్పాహారవిందు జరిగిన విాదట శ్రీ వెంగళరెడ్డి సమితి నిర్వహించవలసిన కార్యక్రమాలలో చూపవలసిన శ్రద్ధా భక్తులను వివరించారు.

రేపల్లె భూమి తనఖా బ్యాంకి వసతి భవనంలో ఏర్పాటుచేసిన సన్మానానికి రాగా బ్యాంకి అధ్యక్షులు శ్రీ వెంగపూడి సత్యనారాయణ కార్యదర్శి శ్రీ కారుమూరి నరసింహారావు, శ్రీ వెంగళరెడ్డినిపుష్పమాలాలంకృతులను గావించి స్వాగతం చెప్పారు.

బ్యాంకి మాజీ అధ్యక్షులు శ్రీ ఉన్నవ చింపయ్య బ్యాంకి డైరెక్టర్లను, సిబ్బందిని, శ్రీ వెంగళరెడ్డి పరిచయం చేశారు. తమ బ్యాంకి అప్పులు రైతులకు ఇచ్చుటలోగల సాధక బాధకాలను ఆయన తెలియ జేశారు. సౌకర్యాలు చేయవలసినదిగాను ముఖ్యంగా ఈబ్యాంకిపురాతనమైనదని దీనికి స్వంత భవనంలేనిలోటును తీర్చుటకు తగినసహకార మివ్వవలసినదిగాను విజ్ఞప్తి గావించి నారు.

శ్రీ వెంగళరెడ్డి పూర్వస్థితికి ఇప్పటిస్థితికి గల మార్పులను పేర్కొన్నది. ప్రస్తుతస్థితిలో ఉభయులం కొంతవరకు సహకరించుకొని కొన్ని సౌకర్యాలు చేసుకోగల మన్నారు.

పరిషత్ మల్టీపర్పస్ స్కూలులో శ్రీ వెంగళరెడ్డికి స్కూలు ప్రధానోపాధ్యాయులు శ్రీ వి. వి. సుబ్బారావు స్వాగతాన్ని ఇచ్చి స్కూలు క్లాసులను చూపించారు.

మండల కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ వల్లమూడి వాసుదేవ జనార్దనరావు శ్రీ వెంగళ రెడ్డి గౌరవార్థం వారి స్వగృహంలో అల్పాహార విందు గావించారు.

ఖమ్మం స్కూలులో స్వపరిపాలన దినోత్సవం

ఖమ్మం, ఫిబ్రవరి 13:— ఖమ్మం మల్టీపర్పస్ హైస్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయుల పక్షంగా 'స్వపరిపాలన దినోత్సవం' జరుపబడింది.

సభకు స్థానిక పుర ప్రముఖుడు శ్రీ రాంకిషోర్ అధ్యక్షత వహించారు. ప్రధాన అతిధిగ శ్రీ యం. అసదుల్లాసయీద్(జిల్లాకలెక్టరు)పాల్గొన్నారు.

జిల్లా కలెక్టరు శ్రీ సయీద్ 'సెల్ఫ్ గవర్నమెంటుడే'దినోత్సవంప్రాముఖ్యాన్నివిశదీకరించారు

శ్రీయుతులు హీరాలాల్ మోరియా, డా: సీతారామరావు, డా: వై. రాధాకృష్ణమూర్తి, ఖమ్మం మునిసిపల్ చైర్మన్ శ్రీ చిర్రావూరి లక్ష్మీ నరసయ్య ప్రభృతులు ప్రసంగించారు.

సదస్యులకు ప్రధానోపాధ్యాయులు శ్రీ మజీద్ స్వాగతం చెప్పారు.

విద్యార్థులు ఈ ఉత్సవ సందర్భంగా వసూలు చేసిన రు 116లు జాతీయ రక్షణ నిధికి విరాళంగా సమర్పిస్తూ ఈ మొత్తాన్ని కలెక్టరుకి అందజేశారు.

పాఠ్యపుస్తకాలకు పబ్లిషరులను దూరంగా వుంచాలి

మాజీ మంత్రి శ్రీ ఎస్. బి. పి పట్టాభిరామారావు అభిభాషణ

ఈమని, ఫిబ్రవరి 13:— ఈమని సమితిలోని పెదపాలెం గ్రామంలో ప్రాథమిక పాఠశాల భవనం ప్రారంభోత్సవం శ్రీ యస్. బి. పి. పట్టాభిరామారావు 10 వ తేదీన చేశారు. సభకు శ్రీ నన్నపనేని వెంకట్రావుగారు (యం. ఎల్. ఏ) అధ్యక్షత వహించారు. శ్రీ వాసిరెడ్డి సత్యనారాయణ ప్రసాద్ (వందిగావు పంచాయితీ సమితి అధ్యక్షులు. జండా ప్రతిష్ఠాపన గావించారు.

శ్రీ పట్టాభిరామారావుకు శ్రీ వాసిరెడ్డి శ్రీపతిరావు (పంచాయితీ అధ్యక్షులు) పంచాయితీ తరుపున సన్మానపత్రము సమర్పించారు. శ్రీ వై. శీతారామారావు (బి. డి. ఓ.) ఈమని సమితి ఏరియాలో 10,270 మంది ప్రాథమిక విద్యార్థులు గలరని అన్నారు. శ్రీ వై. రామకృష్ణ ప్రసాద్ (ఆంధ్రయూనివర్సిటీ సెనెటు సభ్యులు) ప్రాథమిక విద్య జాతీయ జీవనంలోగల ప్రాముఖ్యతను వివరించారు.

శ్రీ నన్నపనేని వెంకట్రావు, విద్యావిధానంలో ముఖ్యంగా కాలేజీ కోర్సులలో జరుగుతున్న మార్పులు అస్తవ్యస్తముగా నుండి ఒక నిర్దిష్ట విధానము లేనందున ప్రజలలో అసంతృప్తి కనబడుతున్నదన్నారు.

శ్రీ యస్. బి. పి. పట్టాభిరామారావు ప్రసంగిస్తూ ప్రాథమిక విద్యను ప్రభుత్వం అభివృద్ధి చేయవలసిన అవసరం కలదని దానివలన ప్రయోజనాలు హెచ్చుగా లభించగలవని అన్నారు. పాఠ్యపుస్తకములు జాతీయం చేయడం కుంటుపడుట విచారకరమని తాను మంత్రిగా వున్నప్పుడు డి. పి. ఐ. ఆఫీసుకు విడుగిరులు ఆవతలవుంచబడిన పబ్లిషర్సు నేడు మరల అచట పాగ వేయడం విచారకరమని కూడ ఆయన అన్నారు.

3 వ తరగతి నుండియే ఇంగ్లీషు ప్రారంభించబడు విషయం తాను మంత్రిగా వున్నప్పుడే కమిటీలలో క్షుణ్ణంగా చర్చించబడి నిర్ణయించబడినదని అంతర్జాతీయ భాషగా ఇంగ్లీషుకు గల స్థానాన్ని మనము విస్మరింపరాదని శ్రీ పట్టాభిరామారావు అన్నారు. పెదపాలెం గ్రామంలో ప్రస్తుతమున్న ప్రాథమిక పాఠశాల భవనము స్త్రీలకు ప్రత్యేక మాధ్యమిక పాఠశాలగా మార్చి స్త్రీవిద్యకు దోహదమిస్తే ఆదర్శవంతంగా వుండగలదని, దానికి సమితి అధ్యక్షులు శ్రీ పుతుంబాక శ్రీరాములు కృషిచేయగలరని విశ్వసించుచుంటి వని ఆయన వక్కాణించారు.

సమితి వుపాధ్యక్షులు శ్రీ చిలుకూరి వెంకట సుబ్బారావు కృతజ్ఞత చెప్పారు.

శ్రీయుతులు యస్. బి. పి. పట్టాభిరామారావు, వెనిగళ్ళ సత్యనారాయణ, (గుంటూరు జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు), మంతెనవారిపాలెం వెళ్ళి అనారోగ్యంగావున్న శ్రీ మంతెన వెంకట్రాజును చూచివచ్చారు. (మ. వి.)

పంచవటీ క్షేత్రంలో గోపుర కలశ ప్రతిష్ఠ

ఒంగోలు, ఫిబ్రవరి15:—ఒంగోలుతాలూకా రాజపాలెంలో పంచవటీ క్షేత్రమందు శ్రీరుక్మిణీ బాయి, శ్రీ భక్తాంజనేయస్వామివార్ల ఆలయ గోపురకలశ ప్రతిష్ఠలు విజయవాడలోని దేవాదాయ ధర్మాదాయశాఖ డిప్యూటీ కమిషనర్ గారిచే మార్చి 2వ తేదీ ఉదయం జరుగునని శ్రీ స్వామి విఠల్‌దాసు వ్రాస్తున్నారు. ఫిబ్రవరి 28 వ రాత్రి అంకురార్పణ, ఋత్విక్కుల దీక్షాబంధం, మార్చి 1 వ జలాధివాసం, ధాన్యాధివాసం, హోమాది కార్యక్రమాలు జరుగుతాయి.

వేములపాడు-గుడిపాటిపల్లి మట్టిరోడ్డుకు శంకుస్థాపన

నెల్లూరు, ఫిబ్రవరి 17:— వేములపాడు—గుడిపాటిపల్లి మట్టిరోడ్డుకు పరిషత్తు చైర్మన్ శ్రీ ఎస్. చంద్రశేఖరరెడ్డి మొన్న శంకుస్థాపన చేశారు. వెలిగండ్ల పంచాయితీ సమితి అధ్యక్షుడు శ్రీ పులి వెంకటరెడ్డి (యం. ఎల్. ఎ.) అధ్యక్షతవహించారు.

భారతి గానసభ కార్యవర్గం

విశాఖపట్నం, ఫిబ్రవరి 17:— స్థానిక భారతి గానసభకు యీ నూతన కార్యవర్గం ఎన్నికయింది.

శ్రీయుతులు వాసా కృష్ణమూర్తి — అధ్యక్షుడు, శ్రీ జి. శ్రీరామమూర్తి, ఎ.ఆర్.పరమేశ్వరన్—ఉపాధ్యక్షులు, కె. సత్యారావు — కార్యదర్శి: టి. ఎస్. కృష్ణన్, కృష్ణమాచారి— సంయుక్త కార్యదర్శులు, కె. రత్నారావు — కోశాధికారి, యింకా 12 గురు సభ్యులు.

వార్షికోత్సవాలు వచ్చే మార్చి 20 వ తేదీ నుంచి 26 వరకు జరపాలని నిర్ణయం జరిగింది.

గ్రామోద్యోగులకు అదనపు కార్యభారాలు తొలగాలి

రాష్ట్రసంఘం అధ్యక్షుని విజ్ఞప్తి

విశాఖపట్నం, ఫిబ్రవరి 17:— ఆంధ్ర రాష్ట్ర గ్రామోద్యోగియ సంఘం అధ్యక్షుడు శ్రీ కె. వీరభద్రరావు స్థానిక కింగ్‌జార్జి ఆస్పత్రిలో ఫిబ్రవరి 7 వ తేదీనుంచి చికిత్స పొందుతున్నారు. ఆయన కుడికాలుకు పక్షవాతంవచ్చిందనుకున్నారు. కాని అది పక్షవాతం కాదు ఒకరకమైన తిమ్మిరి అని డాక్టర్లు నిర్ణయించారు. మరొక 10 రోజులలో శ్రీ వీరభద్రరావు సంపూర్ణ ఆరోగ్యం పొందగలరు.

ఆయన ఇలా అన్నారు:

'గ్రామోద్యోగియులకు ప్రభుత్వం సెప్పు పనుల్ల భారం కూడా అప్పచెప్పడం అన్యాయం ఈ పనులు తాలూకా ఆఫీసులు, రెవిన్యూ గుమాస్తాలు మాత్రమే చేయాలి. ప్రత్యేకం యీ పని నిమిత్తం అప్పర్ డివిజన్ గుమాస్తాలు తాలూకా ఆఫీసులలో నియమించబడినారు. ఇట్టి అదనపు పనుల భారం గ్రామోద్యోగియుల నిత్య కార్యకలాప నిర్వహణకు ఆటంకము కాక మానదు.

'దీనికి తోడు గత సర్వే సెటిల్‌మెంటులో జరిగిన అవకతవకలన్నీ సేకరించి చూపాలనే బాధ్యతకూడా గ్రామోద్యోగియులకే వప్పచెప్పబడింది. ఇది మరొక అన్యాయం. ఈ పని చూడవలసినది దీని నిమిత్తం ప్రత్యేకంగా నియమింపబడిన డిప్యూటీ తాసిల్దారులు సర్వేయర్లు మాత్రమే.

'1958 నుంచి భద్రాచలం తాలూకాలోని పటేలులకు స్కేల్సు అమలు పరచలేదు. 1947 సెప్టెంబరు 7 వ తేదీనుంచి లోగడ జమీందారీలో గ్రామోద్యోగియులుగావున్న వార్లకు స్కేల్సు మంజూరు చేయబడగలవని ప్రభుత్వం ప్రకటించింది. కాని అట్టి మంజూరు యింతవరకు జరుగలేదు.

'ఇట్టి అసందర్భాలను వెంటనే తొలగించి గ్రామోద్యోగులకు ప్రభుత్వం సాయపడాలి.''

ఊటుకూరు పంచాయతీ ఆఫీసు భవన శంకుస్థాపన

తిరువూరు, ఫిబ్రవరి 11:— తిరువూరు తాలూకా పూటుకూరు గ్రామానికి రక్షణనిధి వసూలు సందర్భంగా కృష్ణాజిల్లా కలెక్టరు 6వ తేదీని వచ్చిన సందర్భములో ఆయనకు ప్రజలు ఘన స్వాగతమిచ్చారు. కలెక్టర్ వెంట జిల్లా పరిషత్ వైస్ ప్రెసిడెంటు, తిరువూరు బ్లాక్ పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ నన్నకరావు కృష్ణయ్య. (బి. డి. ఒ.) ప్రభృతులు వున్నారు.

తొలుత గ్రామ రక్షణదళం గౌరవవందనం కలెక్టరు స్వీకరించారు. గ్రామ పంచాయతీ ఆఫీసు భవనమునకు కలెక్టరు శంకుస్థాపనచేశారు.

ఈ సందర్భంగా కలెక్టరు ఇలా చెప్పారు:

''నిర్మలమైన మనస్సుతోను, ఈభవనమునకు శంకుస్థాపన చేస్తున్నాను. తాలూకాలో మొదటి పంచాయతీ భవనమును నిర్మించుకుంటున్నందులకు అభినందిస్తున్నాను. మీ గ్రామంలో చాలా అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించబడినాయని విన్నాను. ఈ కృషిని సాధించిన ప్రజలను, అధ్యక్షుని అభినందిస్తున్నాను''.

శ్రీ కృష్ణరాయ సహకారసంఘ గిడ్డంగిభవనఆవరణలో జరిగిన బహిరంగసభ సమితి అధ్యక్షులు శ్రీ నన్నక రామకృష్ణయ్య అధ్యక్షతను జరిగింది. కలెక్టర్ జిల్లా పరిషత్ వైస్‌ప్రెసిడెంట్ సభలో ప్రసంగించారు.

గ్రామం తరపున పంచాయితీ అధ్యక్షులు రావిసెట్టి వేణుగోపాలరావు రక్షణనిధి రు1116 కలెక్టరుకు సమర్పించారు.

రాజమండ్రి టెలిఫోన్ ఇంజనీరింగ్ ఉద్యోగుల సంఘ వార్షికోత్సవం

రాజమండ్రి, ఫిబ్రవరి 13:—అఖిల భారత టెలిఫోన్ ఇంజనీరింగ్ ఎంప్లాయీస్(మూడవ తరగతి) రాజమండ్రిబ్రాంచి యూనియన్ అధ్యక్షులు శ్రీ కె. సి. మహంతి అధ్యక్షతను 10 వ తేదీనసభజరిగింది. యూనియన్‌కార్యదర్శి శ్రీ సి.వి. రెడ్డి ఆవారి స్వాగతం చెప్పారు.

రాజమండ్రి మునిసిపల్ చైర్మన్ శ్రీ ఎస్.వి. నరసింహం మహాసభను ప్రారంభిస్తూ'' టెలిఫోన్ డిపార్టుమెంటువారు దేశానికి చేస్తున్న కృషిని ప్రశంసించి, జాతీయ రక్షణనిధికిఇతోధికంగా విరాళాలివ్వాలని చెప్పారు.

అఖిలభారత టెలిగ్రాఫ్ ఇంజనీరింగ్ ఎంప్లాయీస్ యూనియన్ ఆంధ్రసర్కిల్ అధ్యక్షులు శ్రీ యస్. యల్. నరసింహం దేశంలో అత్యవసర పరిస్థితిఏర్పడిన వెంటనేఅఖిలభారత టెలిగ్రాఫ్ వుద్యోగులు ఏ విధంగా దేశరక్షణ కార్యక్రమానికి పూను కున్నదీ చెప్పారు.

1960లో వచ్చిన గవర్నమెంటు ఉద్యోగుల సమ్మె సందర్భంలో ఉద్యోగులను చాలా అక్రమంగా శిక్షించారు. తరువాత వచ్చిన ప్రెసిడెన్సీవిలా వడపాలో పెద్దాఫీసర్లకు తెలియదని స్పష్టపడిందని వారి అసమర్థతను కప్పుకోడానికే 311 ఆర్టికల్‌కి సవరణ జరుగుతోందని ఆయన వివరించారు.

శ్రీయుతులు ఒ.వి. అప్పారావ్(ఎన్.డి.ఓ.పి.) యస్. పేరాజు, విశాఖడివిజన్ కార్యదర్శి, సి. సూర్యనారాయణ, ఆంధ్రసర్కిల్ కార్యదర్శిటి.వి. వి. సత్యనారాయణ రాజమండ్రి పోస్టల్ మూడవ తరగతి వుద్యోగుల సంఘ కార్యదర్శి మాట్లాడారు.

311 ఆర్టికల్‌కు ప్రభుత్వం సవరణతీసుకు రావడం అక్రమమని, ఆ సవరణను వుపసంహరించుకోవాలని కోరుతూ తీర్మానించారు.

నూతనసంవత్సరానికి అధ్యక్షులుగా శ్రీ కె.సి. మహంతి ఉపాధ్యక్షులుగా శ్రీ వి. పి. అప్పారావు, శ్రీ ఆర్. చిదంబరం, కార్యదర్శిగా, శ్రీ టి. వి. రెడ్డి ఆవారి, సహాయకార్యదర్శులుగా శ్రీ జి. పి. కృష్ణమూర్తి, శ్రీ కే. వెంకటరమణరావు, కోశాధికారి శ్రీయుఫ్.రామారావుమరికొందరిని సభ్యులుగా ఎన్నుకున్నారు.

టెలిఫోన్ ఆపరేటర్ శ్రీ వి. రామారావు రచించిన ''సన్మితాంబరాలం'' నాటకను టెలిఫోన్ సిబ్బంది. ప్రదర్శించారు. కొంతమంది ఏకపాత్రాభినయాలు చేశారు,



ఒక మానవుని సుందర రూపమునకు: చక్కగా దువ్విన ఒత్తయిన వెంట్రుకలే ఉదాహరణం. ఎల్లప్పుడు మీ వెంట్రుకలను బాగా దువ్వి మరియు కాల్కెమికోన్ హెయిర్ క్రీము ఉపయోగించి ఆకర్షవంతంగా ఉంచండి.

లయ్‌జు
ఒక దివ్యమైన హెయిర్ క్రీమ్
ది కలకత్తా కెమికల్ కంపెనీ లిమిటెడ్, కలకత్తా-29.
దక్షిణ ఇండియా ఆఫీసు: 5/149, బ్రాడ్వే, మద్రాసు-1.

BWY-34-TEL

మీరు వుల్ఫ్ డబ్లుయు డి సిరీస్‌నువాడుట ప్రారంభించిన ఉత్పత్తి అధికము



ఖర్చులు తగ్గును
వుల్ఫ్ డబ్లుయు డి సిరీస్
¼" నుంచి ¾" వరకు పెద్దపనులకు ఎలెక్ట్రిక్ డ్రిల్

వుల్ఫ్ పరిశ్రమల మొదటి ఎన్నిక
రాలీ వుల్ఫ్ లిమిటెడ్ రాలీజ్ ఇండియా లిమిటెడ్
బొంబాయి పోస్టుబాక్సు 166 | కలకత్తా పోస్టుబాక్సు 198 | మద్రాసు పోస్టుబాక్సు 153 | న్యూ ఢిల్లీ పోస్టుబాక్సు 714

BIECCO
బికో మోటార్లు



స్క్విరల్ కేజ్ మోటార్లు:
స్క్రీన్-ప్రొటెక్టెడ్, డ్రిప్-ప్రూఫ్ మరియు పూర్తిగా మూయబడినవి.
120 హెచ్.పి. వరకు
స్లిప్‌రింగ్ మోటార్లు:
స్క్రీన్-ప్రొటెక్టెడ్, డ్రిప్-ప్రూఫ్
200 హెచ్.పి. వరకు

ది ఎలెక్ట్రిక్ కన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్, వుల్వర్ హేంప్టన్, ఇంగ్లండ్, వారి సహాయముతో ది బ్రిటిష్ ఇండియా ఎలెక్ట్రిక్ కన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్ కలకత్తా, వారు భారతదేశములో తయారుచేస్తున్నారు.

VOLTAS ఏకైక డిస్ట్రిబ్యూటర్లు: వోల్టాస్ లిమిటెడ్

డీలర్లు: భాస్కర్ ఇంజనీరింగ్ కం., విజయవాడ.; హిందూస్థాన్ ఇంజనీరింగ్ కం. విజయవాడ., కనకదుర్గా మిల్లు స్టోర్సు, విజయవాడ., ... ఇంజనీరింగ్ కం. విజయవాడ., ఆటో డీజెల్ సర్వీసు, తాడేపల్లిగూడెం, ... ఇంజనీరింగ్ కం., ఏలూరు. ఉమా ఎలెక్ట్రికల్ సర్వీసు, నెల్లూరు, లక్ష్మీ ఇంజనీరింగ్ కం., రాజమండ్రి., గాంధీ మిల్ స్టోర్సు, విజయనగరం.

చేనేత వస్త్రప్రదర్శనము

తే. 17-2-63 నుండి 23-2-63 వరకు

ఆంధ్ర జింఖానా క్లబ్ ఆవరణలో

స్పెషల్ రిబేటు ప్రతి 1 రూ పైన 10 న.పై.

తే. 19-2-63 ది కార్యక్రమం: సాయంత్రం 7 గం. లకు

శ్రీ పి. అప్పారావు అండ్ పార్టీ వారిచే 'లలిత సంగీతం'

శారదా కళానికేతన్ విజయవాడ వారిచే 'పోటీ నాటకం' నాటక ప్రదర్శనం.

రిటోన్-దగ్గు బిళ్లలు

అన్ని రకముల దగ్గులకు అమోఘముగా పనిచేయును.

5 బిళ్ళల ప్యాకెట్ ధర 30 న.పై. మాత్రమే.

RETONE PHARMACY,
Main Road, Kakinada.
Manufacturers: (Herbo-Mineral)

పంచాయతీ సమితి, మడకశిర

అనంతపురం జిల్లా

టెండరు నోటీసు

ఈ క్రింద నుదహరింపబడిన పనులకు సీల్డు టెండర్లు పి. డబ్ల్యు. డి. రిజిష్టర్డు కంట్రాక్టరులనుండియు, పేరుపొందిన రిజిష్టర్డు ఫర్ములనుండియు, ఇతర రిజిష్టర్డు కంట్రాక్టరుల నుండియు కోరబడుచున్నవి.

పనుల పేర్లు	ధరావతు మొత్తం
(1) Special Repairs to Penukonda Madakasira Road 19/6 to 22/0. పెనుకొండ మడకశిర రోడ్డును 19/6 నుంచి 22/0 స్పెషల్ రిపేరీ చేయుట. కంట్రాక్టు విలువ మొత్తము రు. 10,260—	రు. 513—00
(2) Special Repairs to Penukonda to Madakasira Road 22/0 to 25/2. పెనుకొండ మడకశిర రోడ్డును 22/0 నుంచి 25/2 స్పెషల్ రిపేరీ చేయుట. కంట్రాక్టు విలువ మొత్తం రు. 12333—	రు. 617—00
(3) Special Repairs to Heemavathi Basavanahalli Road from 41/0 to 44/2 హేమవతి బసవనహళ్లి రోడ్డును 41/0 నుంచి 44/2 స్పెషల్ రిపేరీ చేయుట. కంట్రాక్టు విలువ మొత్తం రు. 7685—	రు. 384—00
ఒక్కొక్క టెండరు డాక్యుమెంటు వెల అదాయపుపన్నుతోసహా	రు. 5—10
కంట్రాక్టు యొక్క ఫారము : కె. 2.	

పై మూడు పనులకు టెండర్లు 27—2—63 వ తేదీ సాయంకాలం 3 గంటల వరకు తీసికొనబడును. మరియు ఆ మూడు టెండర్లు ఆరోజు సాయంత్రము 4 గంటలకు మడకశిర బ్లాక్ డెవలప్మెంటు ఆఫీసరు గారిచే సమితి కార్యాలయములో తెరువబడును.

(5) టెండరు షెడ్యూలు 20—2—63 తేదీ నుండి ఆఫీసు పనిచేయు దినములలో ఒక్కొక్క టెండరు షెడ్యూలు రు. 5—10 లు మడకశిర పంచాయతీ సమితి ఫండ్సుకు మడకశిర సబ్ ట్రెజరీలో చెల్లించి దరఖాస్తులను మడకశిర పంచాయతీ సమితి ఆఫీసుకు పంపవలెను. ఈ మొత్తము ఎట్టి పరిస్థితులలోనైనను వాపసు ఇవ్వబడదు.

(6) ఇన్కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికెటు దాఖలు చేసిన కంట్రాక్టర్లు మాత్రమే టెండర్లు యిచ్చుటకు అర్హులు.

(7) మడకశిర పంచాయతీ సమితి 5 వ స్థాయి సంఘము, ఏ టెండరు గాని, అన్ని టెండర్లు గాని కారణములు చూపకయే నిరాకరించుటకు, గైరు మంజూరుచేయుటకు అధికారము రిజర్వు కాబడినది.

(8) రేట్లు, రూపాయలు, నయాపైసలలో వుండవలయును.

(9) ఇదివరలో మడకశిర పంచాయతీ సమితి పనులకు రిజిష్టర్డు గాని కంట్రాక్టరు రు. 25— మడకశిర సబ్ ట్రెజరీలో, మడకశిర పంచాయతీ సమితి ఫండ్సు క్రింద చలానాను, తాలూకా తహశీలుదారుగారినుండి పొందబడిన తమఆస్తి వసతింపు సర్టిఫికెటు (Latest Solvency Certificate) కూడ దరఖాస్తుతో జతపరచి పంపవలయును. సదరు మొత్తం ఎట్టి పరిస్థితులలోను వాపసు చేయబడదు.

(సం) యం. సుబ్బారాయుడు,
బ్లాక్ డెవలప్మెంటు ఆఫీసరు,
పంచాయతీ సమితి, మడకశిర.

తేది 14—2—63.

తుపాకుల వేలం అమ్మకము

దిగువ సెకండ్హాండ్ తుపాకులు, మందుగుండు సామానులు బహిరంగ వేలములో ఆంధ్రప్రదేశ్ హైదరాబాద్, పెట్లబర్జ్, సిటీపోలీస్ హెడ్క్వార్టర్సు ఆరమ్సు డంప్వద్ద, 4—3—63 ఉ. 10—30 గం. కు ప్రారంభించి అన్ని తుపాకులు వేలంలో పెట్టువరకు అమ్మబడును.

తుపాకుల వివరణ.	మొత్తం.	అప్సెట్ ధరలు
1. ఎయిర్ గన్నులు, షాట్గన్నులు, వివిధ బోరులు.	35	రు. 5— నుంచి రు 500—
2. వివిధ బోరుల రైఫిల్సు	116	రు. 50— నుంచి రు. 600—
3. వివిధ బోరులు రివాల్వర్లు	87	రు. 50— నుంచి రు. 100—
4. డిటో పిస్టల్సు	54	రు. 30— నుంచి రు. 400—
5. డిటో టి బి ఎం ఎల్ తుపాకులు	27	రు. 25— నుంచి రు. 400—
6. డిటో ఎం. ఎల్. పిస్టల్సు	84	రు. 5— నుంచి రు. 75—
7. డిటో ఎం. ఎల్. రివాల్వర్లు	43	రు. 10— నుంచి రు. 50—
8. ఎం. ఎల్. కారబైన్ (బ్లండర్ బస్)	32	రు. 10— నుంచి రు. 100—
9. ఎస్. బి. ఎం. ఎల్. తుపాకులు (మేలిరకం)	348	ఒక్కొక్కటి రు. 25—
10. డిటో (సామాన్యం-కొన్నిభాగాలు లేవు)	102	రు. 10— నుంచి రు. 17—
11. స్క్రాపు ఐరన్ సుమారు 5 టన్నులు.		
12. ఎం. ఎల్. తుపాకులు వగైరా మందుగుండు సామాను.		

పైన తెలిపిన ఆయుధములలో కొన్ని సర్వీసు చేయుగలవు. మిగతావి కొన్నిభాగాలు పోయి మరమ్మతులు చేయబడవలసి ఉన్నది. ఎం. ఎల్. తుపాకులలో విశేషభాగంతప్ప మిగతావి విదేశ తయారీ. ఆయుధములకు నిర్ణయించిన అప్సెట్ ధరల నుంచి పాట ప్రారంభమై లైసెన్సు హోల్డర్లకు మాత్రమే అమ్మబడును.

ఆరమ్సుడీలర్సు ఈవేలములో తాముకొనగలిగిన ఆయుధముల ప్రమాణము తెలిపే, ఆయా అధికారులచే జారీచేయబడిన సర్టిఫికెట్లను చూపవలెను. వారు ధరావతుసొమ్ముక్రింద ఈ ఆఫీసులో రు 2000 — చెల్లించి వేలం తేదీ తరువాత 15 రోజులలో తాము కొన్న ఆయుధముల బాపతు మిగతాసొమ్ము చెల్లించవలెను.

గెలుపొందిన పాటదార్లు పాటమొత్తములో 25% సొమ్ము అచటనేచెల్లించి మిగతా సొమ్ము వేలం తేదీతరువాత 15 రోజులలో చెల్లించి ఆయుధముల డెలివరీ తీసుకొనవలెను. గెలుపొందిన పాటదార్లు మిగతా పైకము 15 రోజులలో చెల్లింపని యెడల, ప్రథమ డిపాజిట్టున్ను ధరావతు సొమ్మున్ను గవర్నమెంటువారు భుక్తపరచుకొనెదరు. ఆయుధములను తిరిగి వేలం వేసినప్పుడు గవర్నమెంటుకు ఏదైనా నష్టము కలిగినచో సదరునష్టమునుకూడ మొదట గెలుపొందిన పాటదారు చెల్లింపవలెను.

అమ్మకంపన్ను రూల్సు ప్రకారం వసూలుచేయబడును.

హెచ్చుపాటదారు అయినా కాకపోయినా ఏపాటదారుకుగాని, ఏఆయుధంగాని ఆయుధములు గాని ఎట్టికారణములు తెలుపకుండనే అమ్మకుండుటకు హైదరాబాద్ పోలీస్ కమీషనరుకు అధికారము కలదు.

[సం] ఎం. సఫ్దర్ హుస్సేన్, ఐ. పి. ఎస్.
డిప్యూటి కమీషనర్ ఆఫ్ పోలీసు, హెడ్క్వార్టర్సు,
పెట్లబర్జ్, హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్.

నం. ఎ ఎస్/12-63, హైదరాబాద్,
తేది 12—2—63.

దేశరక్షణ కృషిలో ప్రజల తోడ్పాటు

కేంద్ర పౌరసమితికి ప్రభుత్వశాఖల సూచనలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18:— తమకు కావలసినవన్నింటినే కొనుక్కోవాలని, అనవసరంగా దుబారా చేయవద్దని, ముఖ్యంగా విందులూ, వినోదాల ఖర్చు తగ్గించుకోవాలని ప్రజలలో ప్రచారం చేయడానికి కేంద్ర పౌర సమితి ఆర్థిక వ్యవహారాల ఉపసంఘానికి కేంద్ర ఆహార వ్యవసాయ శాఖ ఒక ప్రతిపాదనను సూచించినది.

దేశరక్షణకృషిలో ప్రజల ఉత్సాహాన్ని సక్రమైన పద్ధతిలో సమీకరించాలనికూడా కేంద్ర ఆహారశాఖ సూచించింది.

వర్తకులు అధిక లాభాలు లేకుండా స్వల్ప లాభాలతో వ్యాపారం కొనసాగించేటట్లు కనిపెట్టి ఉండాలని, అలాటివి ఏవైనా జరిగితే ప్రభుత్వదృష్టికి తీసుకురావాలని కూడా ఈ శాఖ మరో రెండుసూచనలు చేసింది.

కేంద్ర నీటిపారుదల విద్యుచ్ఛక్తి శాఖ విద్యుచ్ఛక్తి వాడకాన్ని తగ్గించుకోవాలని విజ్ఞప్తి చేసింది.

ఉక్కు రేకుల వాడకాన్ని తగ్గించుకుని దానికి ప్రత్యామ్నాయంగా ఆస్బెస్టాస్ రేకులను వాడవలని భారీ పరిశ్రమలు ఉక్కు శాఖ సూచించింది. రైల్వేమంత్రిత్వశాఖచేసినవిజ్ఞప్తిలో అనవసరంగా అలారంగొలుసునువాడకుండా ప్రజలలో ప్రచారం జరగాలనీ, ఆదివారాలలోనూ, శలవు రోజులలోనూ వ్యాగన్ల ఎగుమతి, దిగుమతి జరిగేటట్లుగా చూడాలనీ కోరింది.

రోడ్ల అభివృద్ధి, నిర్మాణ కార్యక్రమంలో కార్మికులు ఎక్కువగా సహకరించాలని కమ్యూనికేషన్ల శాఖ విజ్ఞప్తిచేసింది.

గ్రామాలలో ఆహారఉత్పత్తులు పెంచడానికి స్వచ్ఛంద సేవాసంస్థలు పూనుకోవాలని కేంద్రసమాజాభివృద్ధిశాఖ కోరింది.

దేశరక్షణకు అకాలీల సంసిద్ధత

అఖిలభారత అకాలీల మహాసభ తీర్మానం

గురు అర్జున్దేవ్ నగర్, ఫిబ్రవరి 18:— చైనాదురాక్రమణవల్ల ఎట్టి అవాంతర సంఘటన లుద్భవించినప్పటికీ వాటిని ఎదుర్కొనే నిమిత్తం జాతీయప్రభుత్వానికి తాము అన్నివిధాలా చేయూత నివ్వగలమని 14 వ అఖిలభారత అకాలీల సమావేశం నిన్న యిచ్చట తీర్మానించింది.

మాతృదేశ స్వాతంత్ర్యాన్ని, సమైక్యతను కాపాడడానికై సిక్కులందరు ప్రభుత్వాన్ని అన్నివిధాలా బలపరచగలరని, సంత్ ఫతేసింగ్ వర్గం ఏర్పాటు చేసిన ఈ మహాసభ తన తీర్మానంలో పేర్కొన్నది. పంజాబ్ రాజస్థాన్ సరిహద్దు ప్రాంతాల ప్రజలకు ప్రభుత్వం ఉదారంగా, ఆయుధ లైసెన్సులను యివ్వాలని మహాసభ అభ్యర్థించింది.

విచ్ఛిన్నకరమైన నాయకత్వంనుంచి సిక్కులను రక్షించినందుకు సంత్ ఫతేసింగ్ను మహాసభ అభినందించింది. ఆయనతో సిక్కులందరు అన్నివిధాలా సహకరించాలని విజ్ఞప్తిచేసింది.

పంజాబీ సుబా నిర్మాణ విషయమై ప్రభుత్వం పంజాబీలపట్ల వివక్షత చూపుతున్నదని, ప్రస్తుత అత్యవసరపరిస్థితి తొలగిపోయిన పిదప పంజాబీసుబా ఆందోళన తిరిగి ప్రారంభం కాగలదని మహాసభ తెలియజేసింది. లడక్ ఈశాన్య సరిహద్దులలో సిక్కులు కావించిన త్యాగం, వారి దేశభక్తిని వేయినోళ్ల చాటుతున్నదని, పంజాబ్లో భారీపరిశ్రమలను నెలకొల్పాలని ప్రభుత్వాన్ని మహాసభ కోరింది.

సంత్ ఫతేసింగ్ నాయకత్వాన హిందూ—సిక్కు ఐక్యతను సాధించడానికి మహాసభ ప్రయత్నాలు కొనసాగించాలని తీర్మానించింది. సిక్కుల దేవాలయాలన్నీ శిరోమణి గురుద్వార్ ప్రబంధక్ కమిటీ అజమాయిషీలోనికి రావడానికై తగు చట్టాన్ని చేయవలసినదిగా మహాసభ, ప్రభుత్వాన్ని అభ్యర్థించింది. పాకిస్తాన్లోని గురుద్వార్ల యాజమాన్యాన్ని ప్రబంధక్కమిటీకి అప్పగించేటట్లు చేయడానికి భారతప్రభుత్వం పాకిస్తాన్ ప్రభుత్వంతో సంప్రతింపులు జరపాలని కూడా మహాసభ కోరింది.

బదరీనాథ్ రోడ్పై లారీ ప్రమాదం

ఇరువురి మృతి

హృషీకేశ్, ఫిబ్రవరి 18:— బదరీనాథ్ రోడ్పై నిన్న జరిగిన మిలిటరీ లారీప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు మృతిచెందారని ఇక్కడకు సమాచారం అందినది.

రియో ప్రయాగ నుంచి వచ్చే మిలిటరీ లారీల వరసలో చివరిలారీ గంగానదిలో పడిపోయింది.

పాక్ ఇండియాల మధ్య చరాస్తుల బదిలీ సమస్య

మార్చి 4, 5 వ తేదీలలో కరాచీలో సమావేశం

జలంధర్, ఫిబ్రవరి18:— చరాస్తుల మార్పిడిని గురించిన ఇండియా పాకిస్తాన్ల కమిటీ మార్చి 4, 5 తేదీలలో కరాచీలో సమావేశం కాగలదని కేంద్ర గృహనిర్మాణశాఖ మంత్రి శ్రీ మెహర్చంద్ ఖన్నా తెలియజేశారు.

కమిటీ, అనేక అంశాలతోపాటు జాయింట్ స్టాక్కంపెనీల విషయంకూడా చర్చించగలదని ఆయన అన్నారు. భారతదేశం తనకు రావలెనని పేర్కొంటున్న 500 కోట్ల రూపాయల విషయమై పాకిస్తాన్ సానుభూతితో ఆలోచించడం లేదని ఆయన అన్నారు. ఈ ధనాన్ని చెల్లించడానికి పాకిస్తాన్ యిష్టపడడం లేదని ఆయన తెలియచేశారు.

తూర్పు పాకిస్తాన్నుంచి కొత్తగా నిర్వాసితులు రాలేదని, బెంగాల్లో శరణార్థుల శిబిరాలు లేవని ఆయన చెప్పారు.

బంగారంవ్యాపారంపై కంట్రోల్బోర్డ్ నిర్ణయాలు

—మరికొన్ని వివరాల ప్రకటన

బొంబాయి, ఫిబ్రవరి 18:—

నగలరూపంలో లేని బంగారంక్రింద బ్యాంకులు అడ్వాన్సులు ఇవ్వడం కొనసాగిస్తూ ఉండవచ్చునని, అయితే అట్టి బంగారం వయోజనులకు ఒక్కొంటికి 50 గ్రాములు, మైనర్లకు ఒక్కొంటికి 20 గ్రాములు అన్న మినహాయింపు పరిమితితో నిమిత్తం లేకుండా బంగారం కంట్రోలు నిబంధనల ప్రకారం అవసరమైన వివరాలతో కూడిన ఒక ప్రకటన చేయవలసి ఉంటుందని బంగారం కంట్రోల్ బోర్డు ఇటీవల డిల్లీలో జరిపిన సమావేశంలో నిర్ణయించినట్లు అధికారికంగా తెలియవచ్చింది.

నగల రూపంలోలేని బంగారం క్రింద ఇప్పటికే అడ్వాన్సులు ఇచ్చిఉన్న వాటివిషయంలో అట్టి బంగారాన్ని బ్యాంకులలో కుదువబెట్టిన యజమాని ఇదివరకే ఒక ప్రకటన చేసి ఉండనిచో, బ్యాంకువారే దాని విషయమై ఒక ప్రకటన చేయవలసి ఉంటుందని పేర్కొనబడింది.

అంతేకాక ప్రతి బ్యాంకుకూడా తనవద్ద కుదువపెట్టుకున్న నగలరూపంలోలేని బంగారంమొత్తం ఎంతో వివరంగా తెలియజేస్తూ ఒక ప్రకటన చేయాలి. ఈ ప్రకటనచేయడానికిగడువు ఫిబ్రవరి 28 వ తేది. బ్యాంకులో ఏవ్యక్తి ఎంత మొత్తం కుదువ బెట్టాడో కూడా ఆ వివరాలను బ్యాంకు ప్రకటించవలసి ఉంటుంది.

బంగారం కంట్రోలు నిబంధనల ప్రకారం నగలరూపంలోలేని బంగారంవిషయం ప్రభుత్వానికి తెలియజేయకుండా దగ్గర ఉంచుకోడం చట్టవిరుద్ధం అవుతుంది కనుక అట్టి బంగారాన్ని కుదువబెట్టడానికి వచ్చే వ్యక్తులచేత దాని విషయమై ప్రకటన చేయించడానికి బ్యాంకులు ప్రయత్నించవలసిఉంటుంది.

బ్యాంకు తన బాకీలను రాబట్టుకోడానికి, తన వద్ద కుదువబెట్టి ఉన్న బంగారాన్ని అమ్మకం చేయవలసిన సందర్భంలో, బ్యాంకువారు నగల రూపంలో లేని బంగారాన్ని, లైసెన్సు పొందిన ఒక వ్యాపారస్థునకు అమ్మకంచేయవచ్చునని స్పష్టంచేయబడింది. బ్యాంకులు తమబాకీలను రాబట్టుకోడానికి తప్పనిసరి అయినప్పుడు నగల రూపంలో కుదువబెట్టబడిన బంగారాన్నికూడా అమ్మకం చేయవచ్చు.

బంగారం కంట్రోలు నిబంధనల ప్రకారం వ్యాపారస్థుడు కానట్టి ఒక వర్తక వ్యాపారస్థుడు కాని, లేక కుదువబెట్టుకుని అప్పులిచ్చేవాడుకాని, బంగారునగలపైద అప్పులిచ్చినట్లయితే తమ అప్పులు చెల్లించబడినతరవాత ఈ బంగారునగలు తిరిగి ఇచ్చివేయవచ్చు. బంగారానికి సంబంధించిన ఇతర వ్యాపారంకాక, కుదువబెట్టుకుని అప్పులిచ్చే వ్యాపారం సాగించేవారికి ఈ పద్ధతి అనుకూలంగా ఉంటుంది.

రాళ్ళనగలు, రత్నాలు పొదిగిన ఆభరణాలఎగుమతి వ్యాపారానికి సంబంధించిన విషయంలో ఒక విధానాన్నికూడా బంగారం కంట్రోల్బోర్డు డిల్లీలో జరిపిన సమావేశంలో రూపొందించినట్లు తెలుస్తున్నది. బంగారు నగలు చేయ డానికి గాని, రాళ్ళ నగలు—రత్నాల ఆభరణాలు తయారు చేయడానికిగాని, అవి దేశంలో అమ్మకానికైనా సరే లేక ఎగుమతిచేయడానికైనా సరే—వాటికి 14 క్యారెట్లవన్నె బంగారాన్ని వాడడాన్నిమాత్రమే ఇక మీదట అనుమతించబడుతుంది.

రాళ్ళనగలుతయారుచేసే వారికి లేక రాళ్ళనగల వ్యాపారం చేసే వారికి, రాళ్ళనగల ఎగుమతి వ్యాపారంచేసేవారికి ఒక సదుపాయం కలిగించబడింది. 14 క్యారెట్లకు మించిన వన్నె బంగారంతో తయారుచేసినరాళ్ళ నగలు జనవరి 10 వ తేదీ ముందు నాటికి(బంగారు కంట్రోల్ నిబంధనలు అమలులోకి వచ్చిననాటికి) తన వద్ద నిల్వ ఉన్న లైసెన్సు పొందిన వ్యాపారస్థుడు, అట్టి నగలను ఎగుమతిచేసుకోవచ్చు. అయితే ఎగుమతిచేసే రాళ్ళనగలోని బంగారం విలువ 20 శాతానికి మించి ఉండరాదు.

నుంకాలు, మారకం కంట్రోలుకు సంబంధించిన ఇతర నిబంధనలనుకూడా వారు పాటించవలసి ఉంటుంది.

బంగారం దిగుమతి, బంగారం నగల ఎగుమతి విషయంలో ఒక ప్రత్యేక పథకాన్నిరూపొందించడం జరిగింది. ఆ పథకం ప్రకారం దిగుమతి ఎగుమతి వ్యాపారాలను ప్రతిదశలోను కచ్చితమైన పర్యవేక్షణక్రింద జరిగించడానికి బోర్డు నిర్ణయించింది.

చిన్న చిన్న బంగారపు పనివారి ఇబ్బందుల విషయాన్నికూడా బోర్డు శ్రద్ధగా పరిశీలించింది. వారు, నగలు తయారుచేయడానికి అవసరమైన కొద్ది బంగారం కొనవలెనంటే కూడావారికి లైసెన్సు ఉండాలి కనుక, చిన్న చిన్న స్వర్ణకారులకు చాలా ఇబ్బంది కలిగే అవకాశం ఉన్నందున వీరు తమ వద్దకువచ్చిన బంగారు నగలను కరిగించి, వస్తువు తయారు చేసే టప్పుడు 14 క్యారెట్లబంగారం కొద్ది మొత్తాన్ని వారివద్ద ఉంచుకోడాన్ని అనుమతిస్తూ బోర్డు ఒక నిర్ణయం చేసింది. ఈ స్వల్ప బంగారంకూడా చిన్న చిన్న ముక్కలుగామాత్రమే వుండాలని స్పష్టపరిచింది.

లైసెన్సు పొందని వ్యాపారస్థుడుకాని లేక స్వర్ణ కారుడు కాని ఎక్కువ వన్నెకల పాత బంగారు నగలు కొనడానికి, వాటిని కరిగించి 14 క్యారెట్లు లేక అంతకు తక్కువవన్నె నగలు తయారు చేయడానికి లేక అమ్మడానికి మాత్రమే ప్రస్తుతంఉన్న నిబంధనలు అనుమతిస్తున్నాయి.

అయితే నగల రూపంలో లేని బంగారాన్ని వారు ఏవిధంగాను దగ్గర ఉంచుకోరాదు.

విపణివీధి

మద్రాసు బులియన్ మార్కెట్

మద్రాసు, ఫిబ్రవరి 18:—

వెండి 1 కిలోగ్రాం	230—00
,, వీసెర (10 గ్రాములు)	2—35

మద్రాసు మార్కెట్ ధరలు

వేరుశనగ పప్పు	63—00
మఫిసిలుయల్	67—00
వేరుశనగనూనె ఏక్స్పోర్ట్ వన్నుతో మద్రాసు గోడౌన్ వద్ద	160—00
తిరుపతూరు ఆముదము ఎక్సుపెల్లర్ మద్రాసు గోడౌన్	149—00
కొబ్బరినూనె 16— కె.జి.టిన్ను	54—50
రాజా ఆరోస్	53—25
పంచదార బోకు (క్వింటాల్)	116—31
వేరుశనగ కేక్	29—50

విశాఖపట్నం రేవుకు రాగల నౌకలు

విశాఖపట్నం, ఫిబ్రవరి 18:— విశాఖపట్నం రేవుకు ఈ క్రింది వాణిజ్య నౌకలు ఆ యా తేదీలలో రాగలవని తెలుస్తున్నది. 'ఇండియన్ కామర్సు'—ఫిబ్రవరి 19, ఆస్ట్రోమాన్టి—ఫిబ్రవరి 20—21, జనూష—ఫిబ్రవరి 22—23, గ్రీన్డే—ఫిబ్రవరి 26, కంటినెంట్ పయనీర్—ఫిబ్రవరి 23, 'విశ్వనిధి'—ఫిబ్రవరి 28, 'హన్సన్'—మార్చి ఒకటవవారం, జలవిహార్—మార్చి 3, ఐరిష్ ట్రేడర్—మార్చి రెండవవారం.

విశాఖపట్నం వార్తలు

విశాఖపట్నం, ఫిబ్రవరి 18:— నర్సీపట్నం రెవిన్యూ డివిజన్లోని ఈ క్రింది పంచాయతీలను వెయ్యిరూపాయల బహుమతి పొందే ఉత్తమ పంచాయతీలుగా నిర్ణయించారు. పెద్దిపాలెం, వై. బి. అగ్రహారం, లింగాపురం, పాయకరావుపేట, దార్లపూడి, మాసిడివాడ, హరిపాలెం.

• • •

గాంధి తత్వ ప్రచార కేంద్రంలో సర్వోదయ కార్యకర్తలు నిన్న సమావేశమై, విశాఖపట్నంలో శాంతిసేన నిర్మాణం విషయమై ఆలోచించారు.

ఆంధ్ర యూనివర్సిటీ లెక్చరర్ శ్రీ బి. వి. ఎస్. పాత్రుడు అధ్యక్షత వహించారు.

కార్మిక నాయకుడు శ్రీ బి. ఎస్. మల్లికార్జునుడు మాట్లాడుతూ యువకులు గాంధీజీ వినోబాజీల పంథాలో నడవాలన్నారు. శ్రీ సి. వెంకటేశ్వర్లు ప్రసంగించిన తర్వాత శ్రీ బి. వి. ఎస్. పాత్రుడు కన్వీనరుగా 'శాంతి శిక్షణ శిబిరం' ఏర్పాటు కార్యక్రమానికి ఒక సంఘం నియమించారు.

• • •

'విశ్వనాయ' నౌకలో జరిగిన అగ్నిప్రమాద కారణం దర్యాప్తుకై ఇరువురి సభ్యులతో ఒక విచారణ సంఘం ఏర్పడింది.



ఉషా నిటింగు కంపెని.
PHONE:346.- తిరుపూరు.- GRAMS:USHA.


మీ శ్రద్ధాశక్తి నిలువ చేయండి మరియు దేశ సంరక్షణలో తోడ్పండి

దేశముయొక్క అవసరాలకు తగినట్లు మీ పొదుపును రూపొందించండి. ఇప్పటి క్లిష్ట పరిస్థితులలో మీరు వృధా చెయక మీ పొదుపును అభివృద్ధి పరచి తద్వారా దేశ రక్షణ ఉద్యమాలకు దోహదించండి. అందుచే మీరు మీ కుటుంబ భవిష్యత్తును. మీ స్వంత భవిష్యత్తును కూడ రూపొందించు వారగుచున్నారు. దేశ క్షేమమే మీ స్వంత క్షేమము.

ఇండియన్ బ్యాంక్ లి.

తన పెద్ద శాఖలతో మీకు వివిధ సౌకర్యములతో సహాయము చేయును.

(స్థాపితం: 1907)

రిజిష్టర్డ్ ఆఫీసు: ఇండియన్ ఛేంబర్ బిల్డింగ్స్, ఎస్ప్లనేడ్, మదరాసు-1

దయచేసి మీకు దగ్గర గల ఇండియన్ బ్యాంకు బ్రాంచికి వెళ్లి మీకు సహాయము చేయ సదా సంసిద్ధులై యుండు మిత్రులైన ఏజెంటును కలవండి.

జి. ఎస్. సుందరం, కార్యదర్శి.

లిప్టన్ లావోజీ టీ

కమ్మదనమునకు ఎక్కువ దిగుబడికి

ఖటావ్ చీరెలు

చీరల ప్రదర్శనం

సందేహమెందుకు, ఖటావ్ .... కలలు గన్న చీరగా సంప్రదాయకమైన ఆకుల లేసు కుట్లతోను, వాటిమీద గోల్డు ప్రింటుతోను మృదువైన రాస్ బెర్రి పింకు కలరులో దొరకును.

* జాతీయ రక్షణనిధికి బంగారం ఇవ్వండి

ఖటావ్ మెకంజీ స్పిన్నింగ్ అండ్ వీవింగ్ కంపెనీ లిమిటెడ్. మిల్సు: బైకుల్లా, బొంబాయి. ఆఫీసు: లక్ష్మి బిల్డింగు, బలార్డు ఎస్టేటు, బొంబాయి—1.

Printed and Published by S. V. SWAMY, B.A., on behalf of Andhra Prabha Ltd., and Printed at Andhra Prabha Press and Published at Vijayawada-2, Editor: NEELAM RAJU VENKATASESHAIAH.

Regd. No. A4

ఉదయం THE LARGEST CIRCULATED TELUGU DAILY

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA & CHITTOOR

VIJAYAWADA. ANDHRA PRABHA.

"ఆంధ్రప్రభ" చందా వివరాలు

	అధికార నియుక్తులగు ఏజెంట్లుగల ప్రదేశాలలో రు. పై.	పోస్టుద్వారా రు. పై.
ఒక నెలకు	2.40	2.65
3 నెలలకు	7.00	7.90
6 నెలలకు	14.00	15.50
సంవత్సరానికి	28.00	31.00

మూత్రపిండంతో ప్రాణభిక్ష

లండన్, ఫిబ్రవరి 19:—ఇంగ్లండ్ ఉత్తర భాగంలో లీడ్స్ జనరల్ ఆస్పత్రిలోని బ్రిటిష్ శస్త్రవైద్యులు ఒక చనిపోయిన వ్యక్తి మూత్రపిండాన్ని ఒక రోగికి అమర్చి అతని ప్రాణాన్ని కాపాడగలిగారు. ఆరోగి పేరు పీటర్ లూకాస్. అతనిప్పుడు బాగా కోలుకుంటున్నాడు. చనిపోయిన వ్యక్తి అవయవంతో రోగిని బ్రతికించడం ప్రపంచంలో ఇదే మొదటిసారి.

సంపుటి: 28 సంచిక: 49 ★ విజయవాడ 20-2-1963 బుధవారం ★ 6 పేజీలు వెల: 7 నయాపైసలు

రైల్వే బడ్జెట్‌లో సరుకుల రవాణాపై 5% అదనపు సర్‌ఛార్జి

దేశరక్షణ అవసరాలకై దానివలన 19 కోట్లు లభించగలదని రైల్వేమంత్రి ప్రకటన

—: x :—

సర్‌ఛార్జినుంచి పాలు, కూరగాయలు వార్తాపత్రికల మినహాయింపు

—: x :—

ప్రయాణీకుల ఛార్జీలు పెంచకుండా 30కోట్లు మిగులు బడ్జెట్ ప్రతిపాదించినందుకు లోకసభసభ్యుల హర్షధ్వానాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19:— దేశరక్షణ సన్నాహాలకు ఉపకరించే నిమిత్తం అదనపు ధనాన్ని సమకూర్చుకొనడానికి, ప్రయాణీకుల ఛార్జీలను హెచ్చించకుండా కేవలం సరుకులు, పార్శిళ్ల రవాణాల సర్‌ఛార్జిని నూటికి అయిదు వంతులు మాత్రమే హెచ్చిస్తూ అదనంగా యించుమించు 19 కోట్ల రూపాయలు చేకూర్చగల 1963-64వ సంవత్సరపు రైల్వేబడ్జెట్‌ను నేడు పార్లమెంటులో రైల్వేమంత్రి సర్దార్ స్వరణ్‌సింగ్ ప్రవేశపెటారు. ఈ సర్‌ఛార్జీ హెచ్చింపు నుంచి కూరగాయలు, వార్తాపత్రికలు, పాలు, మినహాయింప బడ్డాయి.

సర్‌ఛార్జీ హెచ్చింపువల్ల సరకుల రవాణాపై యించుమించు 17కోట్లు, పార్శిల్స్ రవాణాపై 2 కోట్ల రూపాయలు అదనంగా రాగలవని అంచనా వేయబడింది. సర్‌ఛార్జీ హెచ్చింపును గురించి ప్రస్తావిస్తూ 1961 ఏప్రియల్ మొదటి తేదీన అయిదుశాతం సర్‌ఛార్జీ అమలులో వున్నచోట్ల 4.75 శాతం హెచ్చింపబడుతుందని, సర్‌ఛార్జినుంచి మినహాయింప బడినచోట్ల ఈ అయిదుశాతం హెచ్చింపు అమలులోనికి రాగలదని రైల్వే మంత్రి సర్దార్ స్వరణ్‌సింగ్ వివరించారు.

రైల్వేశాఖ స్వంత రవాణాలకు, దేశరక్షణ శాఖకు, ప్రత్యేక టారిఫ్‌లుగల తంతి తపాలా శాఖకు, ఈ సర్‌ఛార్జీ హెచ్చింపు వర్తించబోదని ఆయన ప్రకటించారు.

పార్శిలు రేట్లపై రూపాయికి పది నయాపైసలు సర్‌ఛార్జీ ప్రతిపాదింప బడింది. కూరగాయలు, పాలు, వార్తాపత్రికలు సర్‌ఛార్జీనుంచి మినహాయించ బడ్డాయి. ఈ సర్‌ఛార్జీ హెచ్చింపును కూడా కలుపుకొన్నట్లయితే, వచ్చే ఆర్థిక సంవత్సరంలో మొత్తం 599.69 కోట్ల రూపాయలు రాబడి రాగలదని రైల్వే మంత్రి అంచనా వేశారు.

1963—64 వ సంవత్సరంలో రైల్వేల అదనపు రాబడి 19 కోట్ల రూపాయల వరకు హెచ్చింపబడనదని ఆయన తెలియచేశారు. బడ్జెటులో ప్రతిపాదింపబడిన ఈ సర్‌ఛార్జీ హెచ్చింపు 1963 ఏప్రియల్ మొదటి తేదీనుంచి అమలులోనికి రాగలవని ఆయన ఎరుక పరిచారు.

వచ్చే ఆర్థిక సంవత్సరంలో రైల్వే శాఖకు ఖర్చుల నిమిత్తం 379.18 కోట్ల రూపాయల వినియోగించ వలసి వుంటుంది. ఇది 1962—63 వ సంవత్సరంలో పునఃసవరింపబడిన ఖర్చుల అంచనాకంటె 15.90 కోట్ల రూపాయలు ఎక్కువ. దేశరక్షణసన్నాహాల దృష్ట్యా బొగ్గును నిలవచేయడానికి రైలు మార్గాలు, రైలు వంతెనలు కాపాడడానికి అయే ఖర్చులు ఈ మొత్తంలో చేర్చి లెక్కకట్టబడ్డాయి.

ఈ అదనపు వ్యయాన్ని చాల సబబైనదిగా భావించవలసి వుంటుందని రైల్వే మంత్రి సర్దార్ స్వరణ్‌సింగ్ తెలియజేశారు.

డిప్రిసియేషన్ రిజర్వు ఫండ్, సాధారణ రెవిన్యూలకు చెల్లింపు మున్నగు పద్దులకు కేటాయించగావచ్చేఆర్థికసంవత్సరంలో రు.31 కోట్లు మిగలగలవని ఆయన తెలియచేశారు.



1962—63 వ సంవత్సరం బడ్జెటులో రు 23.20 కోట్లు మాత్రమే మిగులు చూపబడింది.

తృతీయ ప్రణాళికలో రైల్వేల విస్తరణ పథక కార్యక్రమాల నిర్వహణకై రు 325 కోట్లు ఖర్చు కాగలవని రైల్వే మంత్రి ప్రకటించారు.

రైల్వేల ఆదాయంనుంచి కేంద్రప్రభుత్వానికి కేటాయించబడిన డివిడెండ్లు నూటికి 4.25 నుంచి 4.5 కు హెచ్చింపబడ్డాయి. దీనివల్ల 1963—64 లో రైల్వేలవల్ల అదనంగా 4 కోట్ల రూపాయలు కేంద్రానికి చేరగలవు. తృతీయ ప్రణాళిక మిగిలిన రెండు సంవత్సరాలు యిదే విధంగా డివిడెండ్లు హెచ్చింపబడ్డాయి.

రైల్వే డిప్రిసియేషన్ ఫండ్ నిమిత్తం 10 కోట్ల రూపాయలు, అభివృద్ధి నిధి నిమిత్తం 5 కోట్ల రూపాయలు అదనంగా కేటాయించబడ్డాయి.

ఈ ఏడాది రైల్వేల ద్వారా సరుకుల రవాణా చాల చక్కగా కొనసాగినదని, నిరుటికంటె రవాణా ఈ ఏడు ఎక్కువైనదని, వచ్చే ఏడు 17 మిలియన్ టన్నుల బరువుగల సరుకులు అదనంగా రవాణా కాగలవని రైల్వే మంత్రి సర్దార్ స్వరణ్ సింగ్ తెలియచేశారు.

తృతీయ ప్రణాళికాకాలంలో రైల్వేల విస్తరణ పథకాలకు మొదట అనుకొన్నట్లుగా 1325 కోట్లు కాక, 1535 కోట్ల రూపాయలు ఖర్చు కాగలవని, ఇప్పటికే 1470 కోట్ల రూపాయలు వ్యయం కాగల పథకం ఆమోదింపబడినదని ఆయన తెలియచేశారు.

రైల్వేల రవాణా పరిస్థితి బాగుపడినదని, పారిశ్రామిక అవసరాలకు తగినట్లుగా సరుకులను రవాణా చేయుడంలో సంతృప్తికరంగా కృషి కొనసాగినదని, సర్దార్ స్వరణ్‌సింగ్ పేర్కొన్నారు. రైల్వేల కార్యక్రమాన్ని అమలు జరపడంలో సాధించబడిన అభివృద్ధి మెచ్చుకొనదగినదని, నిర్ణీత కాలంలో నిర్దిష్టపథకాలు జయప్రదంగా అమలు జరుపబడగలవనే ఆశాభావం యినుమడించుతున్నదని ఆయన వక్కాణించారు. అత్యవసర పరిస్థితులలో రైల్వే ఉద్యోగులు, సిబ్బంది, తమ శక్తియుక్తు లన్నింటిని సమీకరించి అద్భుతంగా తను విధులను నిర్వర్తించారనీ, యిక ముందు యితకంటె ఎక్కువ దీక్షతో రైల్వే సిబ్బంది పనిచేయగలదని తాను విశ్వసిస్తున్నానని ఆయన సభ్యుల హర్షధ్వానాల మధ్య ప్రకటించారు.

ప్రయాణీకుల ఛార్జీలను హెచ్చించకుండా 1963—64 వ సంవత్సరం బడ్జెటులో రు 31 కోట్లు మిగులు చూపించినందుకు లోకసభ

(మిగతా 3 వ పేజీలో)

చిత్రజగత్తు!

"ఏమయ్యా! మొన్న బారసాల అని సెలవు తీసుకున్నావు. ఇవాళ పెళ్లికి లోనుతీసుకుంటున్నావేం..."

"అదాండీ!... నా పెళ్లికని లోనుకు దరఖాస్తు పెట్టుకున్నా. అదే ఉప్పుడు శాంక్షన్ అయిందండి!"

63-64లో కొత్త రైలు మార్గాలు

నిర్మాణానికి రు. 70కోట్లు కేటాయింపు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19: 1963—64 లో కొత్త రైలుమార్గాల నిర్మాణానికి 70 కోట్ల రూపాయలు రైల్వేబడ్జెట్‌లో కేటాయించడం జరిగింది. కొత్త రైలుమార్గాల నిర్మాణానికి సంబంధించిన 35 పథకాలు, విద్యుచ్ఛక్తి రైల్వేలకు సంబంధించిన14 పథకాలకు ఖర్చుకూడా ఇందులో చేర్చబడివుంది.

మంగళూరురేవు అభివృద్ధి నిమిత్తం ప్రారంభించిన పేలం మంగళూరు రైల్వేమార్గం నిర్మాణానికి తాత్కాలికంగా 55 లక్షలరూపాయలు కేటాయించారు. అనుకున్న వ్యవధిలోనే ఈరైలు మార్గ నిర్మాణం పూర్తిచేస్తారు. హల్దియా రేవుకు సంబంధం కల్పించే రైలుమార్గ నిర్మాణానికి 55 లక్షలరూపాయలను కేటాయించడం జరిగింది. ఈశాన్యరైలుమండలానికిచెందిన రంగపురం—లక్ష్మీపురం మర్కాంగ్ రైలుమార్గ నిర్మాణానికి నాలుగుకోట్ల రూపాయలను ఖర్చు పెడతారు.

శ్రీ హజర్‌నివాస్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి19:—కేంద్ర హోమ్ మంత్రిత్వశాఖలో స్టేట్‌మంత్రిగా శ్రీ ఆర్. ఎమ్. హజర్ నివాస్ నియమితులైనట్టు రాష్ట్రపతిభవనం నుంచి వెలువడిన ఒక ప్రకటనలో వెను పేర్కొన బడినది.

శ్రీ హజర్‌నివాస్ ప్రస్తుతం గనులు, ఇంధన, వ్యవహారాల మంత్రిత్వశాఖలో డిప్యూటీమంత్రిగా పనిచేస్తున్నారు.

రాష్ట్రంలో మంచినీటి సరఫరాబోర్డుఏర్పాటు

—: x :—

ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు శాసనసభలో మంత్రి శ్రీ ఆలపాటి ప్రకటన

హైదరాబాద్, ఫిబ్రవరి 19:— నీటి సరఫరా వ్యవహారాలను చూసేటందుకు ప్రత్యేకబోర్డును ఏర్పాటుచేయాలని రాష్ట్రప్రభుత్వం ఒక ప్రతిపాదనను పరిశీలిస్తున్నదనీ, ఈ బోర్డులను ప్రభుత్వరంగంలో ఏర్పాటుచేసి, ప్రజలకు మంచినీటి సోరేజీలను ప్రైవేటు యాజమాన్యానికి అప్పగించాలని కూడా ప్రభుత్వం యోచిస్తున్నదనీ రాష్ట్ర మున్సిపల్ వ్యవహారాల మంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య నేడు శాసనసభలో వెల్లడించారు.

రాష్ట్రంలోని మురుగునీటి పారుదల, మంచినీటి సరఫరా సౌకర్యాలు ఎలా ఉన్నదీ పరిశీలించేందుకు ప్రభుత్వం ఒక సంఘాన్ని నియమించిందనీ, దానికితాను అధ్యక్షుడుగా ఉంటున్నాననీ, ఆ సంఘం రాష్ట్రంలోని పట్టణాలకూ, గ్రామాలకూ మంచినీటి సరఫరా పథకాలను కూడా తయారు చేస్తుందనీ, శ్రీ జి. సి. కొండయ్య (కాం), కు ఆయన చెప్పారు.

పార్లమెంటు సభ్యుడు డాక్టర్ కె. ఎల్. రావు, స్థానిక స్వపరిపాలన నీటి పారుదల, నాగార్జునసాగర్ శాఖల ప్రధానయింజనీర్లు శ్రీ దిల్దార్ హుస్సేన్, శ్రీ తిమ్మాజీరావు గారలు ఈ సంఘంలో సభ్యులుగా వుంటారన్ని ఆయన చెప్పారు.

శనివారంనాడు న్యూఢిల్లీలో పత్రికాప్రతినిధులనదస్సు తుదిసమావేశంలో శ్రీ నెహ్రూ ప్రసంగించారు. అంతర్జాతీయ ప్రెస్ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ శ్రీ రోహన్‌రివెట్ ఆయనవెనుకనున్నారు

'కొలంబో సూచనలు చైనా ఆమోదించకపోతే ఇండియాకూ అవి వర్తించజాలవు'

—: x :—

ప్రతిపాదనలలో కొన్ని అంశాలను చైనీయులు వ్యతిరేకిస్తున్నట్లు రాజ్యసభలో నెహ్రూవివరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19:— కొలంబో రాజ్యాలు చేసిన సూచనలు చైనా పూర్తిగా ఆమోదించని పక్షంలో మనకు కూడా ఆ సూచనలు ఏ విధంగాను వర్తించజాలవని ప్రధాని శ్రీ నెహ్రూ నేడు రాజ్యసభలో స్పష్టీకరించారు. చైనా కూడా పూర్తిగా ఆ సూచనలను ఆమోదించిన తర్వాతనే వాటిని అనుసరించడం మాట ఉత్పన్నం కాగలదని ఆయన విస్పష్టం చేశారు.

కొలంబో సూచనలను ఆమోదించడం విషయమై చైనీస్ ప్రభుత్వంనుంచి తమకెట్టి వర్తమానమూ రాలేదని శ్రీ నెహ్రూ వెల్లడించారు. అయితే చైనీస్ వైఖరివల్ల, పెకింగ్‌లో అప్పుడప్పుడు చైనీస్ నేతలు చేస్తున్న ప్రసంగాలవల్ల, ప్రకటనలవల్ల కొలంబో ప్రతిపాదనలను వారు పూర్తిగా ఆమోదించలేదని స్పష్టమవుతున్నదని ప్రధాని తెలియజేశారు.

'కొలంబో ప్రతిపాదనలలోని అనేక అంశాలను వారు తీవ్రంగా వ్యతిరేకించారు. అదీ పరిస్థితి. కనుక వారు మొత్తంగా ఆ సూచనలను ఆమోదించబోవడం లేదని మనం భావించడం సహజమే. అందులో పొరబాటేమీ లేదు.' అని శ్రీ నెహ్రూ వక్కాణించారు.

'కొలంబో సూచనలను సూత్రప్రాయంగా మాత్రం ఆమోదించి ఆ సూచనలలో తాము ఆమోదించని కొన్ని సూత్రాలను సంప్రతింపులలో ముఖాముఖిని చర్చించాలని చైనీస్ వాదం. అట్టి చర్చలకు మనం సిద్ధంగా లేము' అని ఆయన ఉద్ఘాటించారు.

శ్రీ ఎ.బి. వాజ్‌పాయీ: 'కొలంబో రాజ్యాలు—ముఖ్యంగా సింహళం ప్రధాని శ్రీమతి సిరిమావో—చేసిన ప్రకటనలనుబట్టి చైనా కొలంబోసూచనలను ఆమోదించడం అనేదానికంటె ఉభయ దేశాలుకలసి సంప్రతింపులు జరపా లన్నదే ప్రధానమని వారు భావిస్తున్నట్లు తేలడంలేదా?

శ్రీ నెహ్రూ: కొలంబో ప్రతిపాదనలు తు. చ. తప్పకుండా పూర్తిగా చైనా ఆమోదించనిదే ఆ దేశంతో చర్చల ప్రసక్తే లేదని ఇండియా విస్పష్టంగా నొక్కివక్కాణించింది. ఇక, కొలంబో రాజ్యాలు అనుకున్నట్లు జరుగుతుందో జరుగదో భవిష్యత్తే నేనేమీ చెప్పలేను.

కొలంబో సూచనలు చైనా అంగీకరించడానికి ఏమైనా వ్యవధి నిర్ణయింపబడిందా అని శ్రీ ఎ. డి. మణి ప్రశ్నించగా ఈ విషయమై చైనాతో ఇండియా ఎట్టి ప్రమేయం పెట్టుకొనలేదని, కొలంబో రాజ్యాలతో—ముఖ్యంగా సింహళ ప్రధానితోనే—తాను ఇందు విషయమై ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుతున్నానని ప్రధాని ప్రకటించారు. ఆ కారణంచేత చైనా ఆమోదానికి మనమై వ్యవధి విధించే ప్రసక్తే రాదని శ్రీ నెహ్రూ వివరించారు.

'యథేచ్ఛగా మనం ఈ విషయంలో వ్యవహరించవచ్చు. ఎట్టి ఆంక్షలు లేవు. వారు ఆమోదించినా లేకున్నా మన స్వేచ్ఛకు ఎట్టి అభ్యంతరం లేదు. మన విధానం మనదే' అని ప్రధాని పేర్కొన్నారు.

చైనీస్ ఖాళీచేసి వెళ్లిన ప్రాంతాలకు మన సాయుధ దళాలను తరలించే ప్రసక్తి లేదని, ఈస్థితిలో అలా తరలించడం వాంఛనీయం కాదని శ్రీ వాజ్‌పాయ్‌కి ప్రధాని శ్రీ నెహ్రూ తెలిపారు.

'సైనిక వ్యవహారాలన్నీ సైనిక సలహాదారుల సలహా ప్రకారం జరుగుతాయి. వారు తీసుకునే ఏ చర్య అయినా మనం సమర్థించాలి. అవసరమయితే తగినన్ని బలాలతో మనం ఆయత్తమై వారి సలహాలను ఆచరణలో పెట్టాలి. కనుక దేనికయినా మిలిటరీ వ్యవహారాలలో వారి సలహా అవసరం. ఈ విషయంలోనూ అంతే.' అని శ్రీ నెహ్రూ వివరించారు.

కొలంబో సూచనలపై చైనా తీసుకున్న నిర్ణయంగూర్చి సింహళ ప్రధాని నుంచి ఎట్టి వర్తమానం రాలేదని శ్రీమతి లక్ష్మీమీనన్ వివరించారు.

లడక్‌రంగంలో 'ప్రత్యక్షాధీనరేఖ' నుంచి తూర్పుదిశకు చైనీస్ ఉపసంహరించుకున్నారని నీఫాలో మెక్‌మహన్ రేఖకు ఉత్తరదిశకు ఉపసంహరించుకున్నారని విదేశాంగశాఖ ఉపమంత్రి శ్రీ దినేష్‌సింగ్ వెల్లడించారు.

కాగా దాదాపు ఈ ప్రాంతా లన్నిటిలోనూ పౌర పరిపాలన నెలకొల్పబడిం దన్నారు.

థాగ్లా పర్వతశ్రేణి ప్రాంతంలో పౌరపరిపాలన లేకపోగా, అన్నిటా నెలకొల్పబడినట్లు శ్రీ నెహ్రూ ఏల చెప్పారని ఒకరు ప్రశ్నించగా విస్తృతమైన ప్రాంతంలో ఇక్కడ అక్కడ అని వివరంగా నిర్దేశించి చెప్పలేదని మొత్తంమీద సంగతి వివరించారని శ్రీ సింగ్ పేర్కొన్నారు.

మిగ్‌విమానాల ఫ్యాక్టరీ స్థాపనపై నివేదిక

త్వరలో తయారు కాగలదని శ్రీ రఘురామయ్య వెల్లడి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19:— సోవియెట్ నిపుణుల సహకారంతో ఇండియాలో మిగ్ విమానాల ఫ్యాక్టరీ స్థాపనకై త్వరలోనే ప్రాజెక్టు నివేదిక తయారు కాగలదని రక్షణాపరికరాల ఉత్పత్తిశాఖ మంత్రి శ్రీ కొత్త రఘురామయ్య నేడు రాజ్యసభలో తెలియజేశారు.

ఫ్యాక్టరీ స్థాపన విషయంలో సోవియెట్ సలహాదారులు ఆలస్యంగా వచ్చిన మాట నిజంకాదని శ్రీ బి. డి. కోబ్రగడే అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ, మంత్రి వివరించారు ఒరిస్సా, మహారాష్ట్రలో ఇంతవరకు ఫ్యాక్టరీ స్థాపనకు నిర్ణయం జరిగిన రెండు స్థలాలను గురించి పరిశీలన జరుగుతున్నదని శ్రీ రఘురామయ్య వివరించారు.

అలసత్వానికి అదను కాదు ఆచరణ కావాలి జాతీయ రక్షణకు మీ విధిని నిర్వర్తించండి

రు 25 కోట్ల మేరకు రైల్వే సప్లిమెంటరీ డిమాండ్లు

లోకసభలో ప్రతిపాదన

ఢిల్లీ, ఫిబ్రవరి 19:— 1961—62 సంవత్సరానికి 25.39 కోట్ల రూపాయల మేరకు రైల్వే శాఖకు చెందిన సప్లిమెంటరీ డిమాండ్లను రైల్వేమంత్రి సర్దార్ స్వరణ్‌సింగ్ ప్రతిపాదించారు.

అత్యవసర పరిస్థితివల్ల రైల్వే నిర్వహణ ఖర్చులు పెరిగినందున రైల్వే రక్షణ దళాలను అదనంగా ఏర్పాటు చేయడంవల్ల ఖర్చులు పెరిగాయి. ఈ ఖర్చుల నిమిత్తమే సప్లిమెంటరీ డిమాండ్లను శ్రీ స్వరణ్‌సింగ్ లోకసభలో ప్రతిపాదించారు.

రాష్ట్ర అసెంబ్లీ బడ్జెట్ సమావేశం ప్రారంభం

—: x :—

ప్రైవేటు రంగంలో ఉక్కు ఫ్యాక్టరీల స్థాపనకు అవకాశం ఇవ్వడానికి నిర్ణయించినట్టు ఆర్థికమంత్రి ప్రకటన

హైదరాబాద్, ఫిబ్రవరి 19:— ఆంధ్రప్రదేశ్ శాసనసభ బడ్జెట్ సమావేశం నేటి మధ్యాహ్నం ఇక్కడ ప్రారంభమైనది. స్పీకరు శ్రీ బి వి సుబ్బారెడ్డి అధ్యక్షత వహించారు.

శాసన సభ మామూలు కార్యక్రమాన్ని ప్రారంభించబోయేముందు ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి సభా నాయకుడు శ్రీ సంజీవరెడ్డిగారికి బదులుగా, ఇదివరకు శాసనసభలో సభ్యులుగా ఉన్న డాక్టర్ ముల్పూరిరంగయ్య, ఎన్. వెంకటయ్యగార్ల మృతికి సంతాపంతెలియజేసే తీర్మానాన్ని ప్రతిపాదించారు. శ్రీ రంగయ్య, శ్రీ వెంకటయ్యగారలు ఇరువురూ దేశభక్తికి సేవానిరతికి పెట్టినదిపేరని శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు.

శ్రీయుతులు అల్లూరి బాపినీడు, వెల్లంకి విశ్వేశ్వరరావు (కమ్యూనిస్టు) పూలసుబ్బయ్య (కమ్యూనిస్టు) సి. బాలిరెడ్డి, ఎం. రాజగోపాలరెడ్డి(ఎస్. డి. ఎఫ్.)గారలుకూడా శ్రీ బ్రహ్మానందరెడ్డి చెప్పిన విషయాలతో ఏకీభవించి డాక్టరు రంగయ్య, శ్రీ వెంకటయ్యగార్లకు నివాళులర్పించారు.

స్పీకరు శ్రీ బి. వి. సుబ్బారెడ్డిమాట్లాడుతూ, డాక్టరు రంగయ్యగారితో తాను తంజావూరు జైలులోనూ, వెల్లూరు జైలులోనూ గడిపానని ఆయన మరణం రాష్ట్రానికి తీరని లోటని అన్నారు. శ్రీ వెంకటయ్య తమ జిల్లాకు చెందిన వారనీ, అనేక రంగాలలో ఆయన పనిచేశారనీ చెప్పారు.

సభవారు వారి గౌరవార్థం ఒక నిముషం మౌనం పాటించారు.

ఆర్థికమంత్రి ప్రకటన

ఉక్కు, దుక్క ఇనుము ఫ్యాక్టరీలు నెలకొల్పడానికి ఒక లక్ష టన్నుల పరిమితివరకు ప్రైవేటు రంగంలో అనుమతించేందుకు వీలుగా నిర్ణయించబడిందని నేడు అసెంబ్లీలో ఆర్థిక మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి తరపున తెలియజేశారు.

ఈ ఫ్యాక్టరీలను ప్రభుత్వ రంగానికి కేటాయించే నిబంధన సవరింపబడిం దన్నారు.

ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికాభివృద్ధి కార్పొరేషన్, కొత్తగూడెంలో దుక్క ఇనుము, తక్కువ ఉష్ణోగ్రతలో కార్బొనైజ్డు కోల్ ఉత్పత్తి చేసే మిశ్రమ ఫ్యాక్టరీ నెలకొల్పడానికి లైసెన్సుకోసం భారత ప్రభుత్వానికి దరఖాస్తు చేసిందని ఆయన శ్రీ నావిలాల గోపాలకృష్ణయ్యకు తెలియజేశారు.

పెట్టుబడి వివరాలు ఇతర వివరాలు సాంకేతిక, ఆర్థిక విషయాలు, [illegible] ఆర్థికమంత్రి తెలియజేశారు.

రాష్ట్రంలో ఉక్కు ఇనుము ఫ్యాక్టరీలు నెలకొల్పడానికి రెండు దరఖాస్తులను సిఫారసుచేసి [illegible], కళింగా ఇండస్ట్రీసువారికి ఖమ్మంజిల్లా, పాల్వంచలో సంవత్సరానికి లక్ష టన్నులఉత్పత్తి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం లైసెన్సు యిచ్చినట్లు ఆర్థికమంత్రి చెప్పారు. అలాగే ఆంధ్రా సిమెంటు కంపెనీకి ఇంకా లైసెన్సుమంజూరు కావలసి వున్నదని ఆయన అన్నారు. కళింగా ఇండస్ట్రీసు తన పెట్టుబడిమొత్తాన్ని ఏడుకోట్ల రూపాయలకు పెంచగలదని తనపని

(మిగతా 3 వ పేజీలో)

17 నెలలుగా జీతాలు అందని ఉపాధ్యాయులు

అసెంబ్లీలో విద్యామంత్రి వెల్లడి

హైదరాబాద్, ఫిబ్రవరి 19:— గత 17 నెలలుగా గుంటూరు జిల్లాలోని వేటపాలెం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు జీతాలు అందటం లేదని విద్యాశాఖమంత్రి శ్రీ పి. వి. జి. రాజు నేడు రాష్ట్ర శాసనసభ ప్రశ్నోత్తరసమయంలో శ్రీ కె. ఎల్. ఎన్. చౌదరి(సి. పి. ఎల్. ఎఫ్.) అడిగిన ఒక ప్రశ్నకు సమాధానం చెప్తూ తెలియజేశారు. నెలవారి 'రిటర్నులు' సకాలంలో అందని కారణంగా అలా జరిగిందని, స్కూలు మేనేజరు ఒక 'రిట్'ను కూడా దాఖలు చేశారని కూడా విద్యామంత్రి చెప్పారు.

ప్రభుత్వానికి రెండు 'రిటర్నులు' అందాయనీ ఒకదాని మీద మేనేజరు సంతకం ఉండి హెడ్‌మాస్టరు సంతకం లేదనీ, మరొకదానిమీద హెడ్మాస్టరుసంతకం వుండి మేనేజరు సంతకం లేదనీ ఆయన అన్నారు. ప్రభుత్వం బకాయిలు, రిట్‌పిటిషన్ పర్యవసానం తేలనిదే చెల్లించటానికి ఏమీ చేయలేదని విద్యామంత్రిచెప్పారు.

శ్రీ ఆరుట్ల రామచంద్రారెడ్డి: ఈ 17 నెలలూ జీతాలు లేకుండా ఉపాధ్యాయులు ఎలా బ్రతుకుతారు?

శ్రీ పిల్లలమర్రి: మంత్రిగారు ఆ ఉపాధ్యాయులకు సహాయం అందేటట్లువెంటనే చర్యలు ఎందుకు తీసుకో కూడదు?

శ్రీ వి. శ్రీకృష్ణ: ప్రభుత్వం కనీసం తాత్కాలిక సహాయం చేయవచ్చును.

మంత్రి: ఇది న్యాయసంబంధమైన సమస్య. అందుచేతనే నేను ఏమీ చేయలేనందుకు విచారిస్తున్నాను. ప్రభుత్వం ఉపాధ్యాయులకు అప్పులు యివ్వలేదు. అది ప్రభుత్వ విధానంకాదు.

మహిళా పాఠశాలలు

శ్రీ అయ్యపురెడ్డి ప్రశ్నకు సమాధానం చెప్తూ వయోజన స్త్రీలకు హైదరాబాద్ వరంగల్, పిట్టలవారిపాలెం, గన్నవరం, గుత్తి, పులివెందులలో ప్రభుత్వ ప్రత్యేకపాఠశాలలు వున్నాయని మంత్రి చెప్పారు. ఎయిడెడ్ పాఠశాలలుగాని, స్థానిక సంస్థలు నడిపే పాఠశాలలు గాని ప్రత్యేకంగా వయోజన స్త్రీలకులేవని ఆయన తెలియజేశారు.

విజయవాడ కనకదుర్గాలయం ట్రస్టీపదవులు

శ్రీ వెల్లంకి విశ్వేశ్వరరావుఅడిగిన ఒకప్రశ్నకు సమాధానం చెప్తూ విజయవాడలోని శ్రీ కనకదుర్గాలయానికి శ్రీ వల్లూరి పూర్ణచంద్రరావు, శ్రీ మాజేటి రామమోహన్‌రావుగార్లను ధర్మకర్తలుగా నియమించినట్లుగా దేవాదాయధర్మాదాయమంత్రి శ్రీమతి టి. ఎన్. సదాలక్ష్మి తెలియ జేశారు.

1372వ ఫసలీకి రు 1,61,815లు ఆదాయం వచ్చిందనీ విద్యాసంస్థలు వేటికీ ఈ నిధిని ఇవ్వాలని ప్రభుత్వం అనుకోవడం లేదనీ ఆమె చెప్పారు.

శ్రీ వెల్లంకి: తిరుపతివలె ఈ దేవాలయం కూడా ఎక్కువప్రాముఖ్యంలోనికి వస్తున్నందున కొన్ని విద్యా సంస్థలకు సహాయం చేయవచ్చును.

మంత్రి: ఆ విషయంలో ప్రభుత్వానికి ఎవరైనా రాయబారంవస్తే ఆలోచించగలం.

పుంగనూరు దేవాలయ పునరుద్ధరణ

చిత్తూరు జిల్లాలోని పుంగనూరు తాలూకాలో [illegible] తారకేశ్వరస్వామి దేవాలయం(కారసానపల్లి) పునరుద్ధరణ కార్యక్రమాన్ని 'కామన్ గుడ్ ఫండ్' పథకం క్రింద ప్రారంభించినట్లుమంత్రి శ్రీ పి. రాజగోపాలనాయుడుకు తెలియ జేశారు.

టెండరు నోటీసు

సీలు వేసిన టెండర్లు, 1963—64 సంవత్సరమునకు (1—4—63 నుంచి 31—3—64 వరకు) కావలసిన పశు, కోళ్ల గ్రాసము గవర్నమెంటు డైయిరీ ఫారమునకు, ప్రాంతీయ కోళ్ళఫారమునకు సప్లయి చేయునిమిత్తము 18—3—63వ తేది 2 గం.వరకు విశాఖపట్టణము గవర్నమెంటు డైయిరీ ఫారము సూపరెంటెండెంటు గారిచే కోరబడుచున్నవి. అదేతేది మధ్యాహ్నము 4 గం.కు టెండర్లు తెరువబడును.

షరతులు, టెండరు షెడ్యూలుతోసహా ఫారము పెట్టుకు రు. 5—10 చెల్లించి డైయిరీఫారము సూపరెంటెండెంటుగారివద్ద నుండి పొందవచ్చును టెండరు ఫారములు ఒకరివి మరియొకరికి బదిలీ చేసికొనకూడదు.

పశు, కోళ్ల గ్రాసము 1963—64 సం. సప్లయి చేయుటకు అని టెండరు కవరుపైన వ్రాయవలయును.

సూపరింటెండెంటు,
గవర్నమెంటు డైయిరీ ఫారము,
హనుమంతవాకాపోస్టు, విశాఖపట్టణం.

వేలం నోటీసు

...పనికిరాని ఒక జీపు ఏ. పి. సి. 872 బహిరంగ వేలములో చిత్తూరు, డిస్ట్రిక్టు హెల్తు ఆఫీసరుచే ఆయన ఆఫీసు వద్ద 11—3—63 తేదీ అమ్మబడును.

1. పాట పెట్టదలచినవారు ఆఫీసు వేళలలో చిత్తూరులోని చిత్తూరు ఎలెక్ట్రిసిటీ కార్పొరేషన్ ఆవరణలో చిత్తూరు, డిస్ట్రిక్టు హెల్తు ఆఫీసరు అనుమతితో పరీక్ష చేసుకోవచ్చును.
2. పాట పెట్టదలచినవారు అమ్మకం ప్రారంభం ముందు రు. 200— డిపాజిట్టు కట్టవలెను. హెచ్చుపాటదారు అమ్మకం ముగిసిన తరువాత పాటమొత్తంలో డిపాజిట్టు పోను సగం సొమ్ము చెల్లించవలెను. ఇతర పాటదారుల డిపాజిట్టు వాపసు చేయబడును.
3. హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్, ట్రాన్సుపోర్టు కమిషనరుచే అమ్మకం ఖాయపరచబడవలెను.
4. ఖాయపరచిన ఆర్డరు చేరిన 3 రోజులలో హెచ్చు పాటదారు పాట మొత్తములోని మిగతా సొమ్ము చెల్లించి బండిని డెలివరీ తీసుకోవలెను.
5. హెచ్చు పాటదారు అమ్మకం షరతులను నెరవేర్చనిచో, బండి తిరిగి వేలము వేయబడి, ఏదైనా నష్టం వచ్చినచో, మొదటి హెచ్చు పాటదారునుండి వసూలు చేయబడును.

డిస్ట్రిక్టు హెల్తు ఆఫీసరు.
చిత్తూరు.

ఆగ్నేయ రైల్వే

రాయగడ స్టేషన్‌వద్ద కాలిన బొగ్గు కణికల వేలం అమ్మకం

42 టన్నులు, 8 క్వింటాళ్ళు 1వ తరగతి బొగ్గు కణికలు(సైజు 1'' అంతకు పైన)16 టన్నులు, 5 క్వింటాళ్ళు 2వ తరగతి బొగ్గు కణికలు(సైజు 1'' అంతకు తక్కువ)ఇంటిలో వంటచెరకు క్రిందను, ఇటుకలఆవములకును పనికి వచ్చునవి—బహిరంగవేలములో రాయగడ, ఆగ్నేయ రైల్వే, షెడ్ ఫోర్మన్ ఆఫీసు వద్ద—30—3—63 ఉ. 11 గం. కు అమ్మబడును.

కొనదలచినవారు స్టాకును ఆఫీసు రోజులలో ఫోర్మన్ షెడ్డువద్ద ఉ. 7 గం.నుంచి 11 గం. వరకు మ. 1 గంట నుంచి సా. 5 గం. వరకు సెలవు రోజులు తప్ప, తనిఖీ చూచుకొనవచ్చును.

దిగువ షరతులు నిబంధనలకు లోబడివేలం అమ్మకము జరుగును.

(1) 1వ తరగతి బొగ్గు కణికల అమ్మకం సెటు టన్ను 1కి రు17—16 ఎ.పై. ఎక్కువ మొత్తం పాటపెట్టు పాటదారుల పేరున పాట కొట్టివేయబడును.

2. హెచ్చుపాటదారు వేలంతేదీ తరువాత 7 రోజులలో రైల్వే ఆవరణమునుంచి స్టాకును తీసుకొని పోవలెను. లేనియెడల స్టాకు రైల్వే ఆస్తిగా పరిగణింపబడి, పదరుతేదీ తరువాత డెలివరీనిరాకరింప బడును.

ప్రత్యేక పరిస్థితులలో రాయగడ, ఆగ్నేయ రైల్వే, షెడ్ ఫోర్మన్‌ద్వారా, వాల్తేరు, ఆగ్నేయ రైల్వే, డివిజనల్ మెకానికల్ ఇంజనీరుకు దరఖాస్తు చేసినచో, గడువుకాలము పొడిగించబడును.

(3) హెచ్చుపాటదారు, పాటమొత్తమును పూర్తిగా రాయగడ ఆగ్నేయ రైల్వే షెడ్‌ఫోర్మన్ వద్ద వేలం అయిన ఆ రోజునవే డిపాజిటు చేయవలెను.

4. బొగ్గు కణికలు హెచ్చు పాటదారుకు వాల్యూములో డెలివరీ చేయబడును. అంతే కాని టన్ను 1కి 56 ఘ. అ.ల తూకములో డెలివరీ చేయబడదు.

డివిజనల్ మెకానికల్ ఇంజనీరు.
వాల్తేరు.

శ్రీ జితేంద్రియ బాలేశ్వరయోగి

విజయవాడ, ఫిబ్రవరి 19:— అమలాపురం తాలూకా కొమరగిరిలో జన్మించి, 1961మార్చి నెలలో యోగదీక్షను ప్రారంభించి, వాటినుంచి ఉపవాసాలో నిమగ్నులైవున్న శ్రీ జితేంద్రియ బాలేశ్వరయోగిగారు భక్తులకోరికపై విజయవాడకు వచ్చి, కందులవారి వీధిలోని 'రాధా కృష్ణ బృందావన్'లో మకాం చేస్తున్నారు.

శ్రీశుభకృత్‌నామ సంవత్సర
మాఘ బహుళ ఏకాదశి
1963 ఫిబ్రవరి 20, బుధవారం
బహుళ ఏకాదశి ప. 2—34 వరకు
పూర్వాషాఢ రా. 3—11వరకు
వర్జ్యం: రా. 3—11నుంచి 12—38 వరకు

పాపబోధ హేయం

మానవజాతి దౌర్బల్యాన్ని మాత్రమే చాటే నాటినాటి భావాలన్నిటికీ స్వస్తి చెప్పవలసివున్నది. పాపమే లేదు—అనే దాక్షసత్యాన్ని బోధిస్తున్నానని ప్రపంచంలో ఈ కొననుండి ఆకొనవరకు నన్ను ఆక్షేపిస్తున్నారు. కాని, నేను పాపబోధ చేయక పుణ్యబోధ చేసినందుకు ఈ ప్రజల సంతానమే నాకు ధన్యవాదా లర్పించే కాలంకూడా తప్పక రాగలదు. —శ్రీ వివేకానంద.

ఆంధ్రప్రభ

1963 ఫిబ్రవరి 20, బుధవారం

రాష్ట్రపతి ప్రసంగం

"మనదేశం శాంతి విధానాలకు కట్టుబడి ఉంది. వివాదాలను శాంతియుతంగా పరిష్కరించుకోడానికే ఎల్లప్పుడూ కృషిచేస్తుంది. అయితే, ఇది మన గౌరవ స్వాతంత్ర్యాలకు భంగం కలిగించేదిమాత్రం కారాదు. సైనికశక్తి ప్రాబల్యాన్ని పురస్కరించుకొన్న ఏ జబర్దస్తీకీ మనం లొంగబోము,—పర్యవసానం ఏమైనా సరే."

పార్లమెంటు బడెటు సమావేశాన్ని ఉపక్రమిస్తూ రాష్ట్రపతి డాక్టరు రాధాకృష్ణన్ భారతజాతి సంకల్ప స్వరూపాన్ని పై మాటలలో అభివ్యక్తం చేశారు. గౌరవం, స్వాతంత్ర్యం,—ఇవి రెండూ మనకు ప్రాణపదమైనవని దీనివలన సుస్పష్టం. ఇవి రెండూ పోతే పేరుకు జాతి బ్రతికివున్నా చచ్చినట్లే; వీటిని పోగొట్టుకొని జీవచ్ఛవంలాగా కాలక్షేపం చెయ్యడం హేయం.

గౌరవం, స్వాతంత్ర్యం ఒకదానితో నొకటి పెనవేసుకొని వున్నాయి. గౌరవహానికి చరమసీమ స్వాతంత్ర్యం కోల్పోవడం. కనుక స్వాతంత్ర్యరక్షణ పూర్వకంగా మన గౌరవాన్ని నిలబెట్టుకోవలసిన అవసరం ఎంతైనా వున్నది. బ్రిటిషువారితో దీర్ఘకాలం పోరాడి మనదేశం స్వాతంత్ర్యం సంపాదించుకున్నది తిరిగి అచిరకాలంలోనే దానిని మరొకరికి ధారాదత్తం చేసుకోడానికి కాదు.

చైనా మన శాంతిప్రియత్వాన్ని అపార్థం చేసుకొని, సరిహద్దు ప్రాంతాలను తన ఇచ్చవచ్చినట్టు గదుముకోవచ్చునని ఆసించింది. అందుకు మనం సుతరాం ఆమోదించకపోయేసరికి, తన సైనికశక్తి ప్రదర్శనతో మనలను భయపెట్టి తన యిచ్ఛకు లొంగేలాగ చేసుకోవాలనుకున్నది. కాని, దాని అంచనాలను మనం తారుమారు చేశాము. యుద్ధరంగంలో దెబ్బ తిన్నా మన గౌరవ స్వాతంత్ర్యాలను వదలుకోడానికి నిరాకరించాము. వాటికి అనుగుణంగా వుండే పద్ధతిలో శాంతి సంప్రతింపులకు షరతులువిధించి, దాని విజేతృత్వాన్ని సైతం లెక్కచేయక నిలబడగలిగాము. ఇందుమూలంగా దానికి కలుగుతూవున్న ఆగ్రహం, ఉడుకుబోతుతనం ఇంతంతకాదు.

బెదిరించడానికి ప్రారంభించిన దండయాత్ర విజయవంతంగా సాగుతున్నప్పటికీ ఇంకనూ కొనసాగించే ధైర్యంచాలక శాంతిప్రియత్వపు ముసుగులో దానిని ఉపసంహరించుకొన్నది చైనా. సంప్రతింపులు ప్రారంభింపజెయ్యడానికై కొలంబోసభవారు చేసిన ప్రతిపాదనలు కూడా తన అంచనాలకు అనుగుణంగా లేకపోయేసరికి, నిజంగా అది గట్టి చిక్కులోనే పడ్డది. కాని, చిత్తశుద్ధి అనేది మొదటినుంచీ మృగ్యమే అయినందువల, కుటిలనీతితో బుకాయిస్తూ కూర్చోడమే అది ఇప్పుడు అనుసరింపదలచిన విధానం.

దీని పరిణామాలు ముందు ముందు ఎలా వుండబోతవో చెప్పలేము. కాని, రాష్ట్రపతి చెప్పినట్లు మన కర్తవ్యం మాత్రం సుస్పష్టం. మన గౌరవ స్వాతంత్ర్యాల రక్షణకై జాతి అంతా ఒక్కటిగా నిలిచి లక్ష్యసిద్ధి పర్యంతం నిర్విరామదీక్ష కొనసాగించవలసి వున్నది. మనలో నిద్రాణమైవున్న జాతీయైక్య భావాన్ని చైనా దండయాత్ర ఏ విధంగా మేల్కొలిపి చైతన్యవంత మొనర్చినదీ ఇటీవల సకలప్రపంచం అచ్చెరువొంది తిలకించియేవున్నది. ఆ చైతన్యం మరల దిగజారిపోకుండా జాగరూకతవహిస్తూ, అంతకంతకు శక్తిమంతమై విజృంభించి అకుంఠిత కార్యరూపంలో పర్యవసించేటటు చేసుకోడమే ఇప్పుడు ముఖ్యంగా కావలసినది.

చైనావలె మనది నియంతృత్వ రాజ్యంకాదు. ప్రజాస్వామ్య పద్ధతులలో సోషలిస్టు సమాజ సాపనం మన ఆశయం. న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాత్రం—అనే లక్ష్యాలతో నిర్మితమైన రాజ్యాంగం మనది. వ్యక్తికి గౌరవమిస్తూ జాతీయైక్యాన్ని సాధించడం మన పద్ధతి. ఈ ఆశయాలన్నీ చక్కగా నెరవేరాలంటే, మనలో ప్రతివ్యక్తీ బాధ్యత గుర్తెరిగి నడచుకోడం అత్యంతావశ్యకం. ఒక నియంత తన అధికారబలంచేత మనలను నియమించడం కాకుండా మనలను మనమే నియమించుకొని దేశశ్రేయస్సును సాధించడం నేర్చుకోవలసివున్నది.

పంచవర్ష ప్రణాళికల నిర్వహణం మరింత పటిష్ఠంగా కొనసాగి, సర్వం దేశరక్షణ కార్యక్రమంలో సమన్వయం పొందినప్పుడే మన దేశానికి భద్రత, భావ్యభ్యుదయం. మిత్రదేశాల సహాయసంపత్తులు కూడా ఈ ప్రయత్నంలో మనకు పుష్కలంగా కావలసివుంటాయి. అత్యంత కృతజ్ఞతతో వాటిని మనం తప్పక స్వీకరిస్తాము. అయితే, వీటినికూడా మనగౌరవ స్వాతంత్ర్యాలకు భంగంరాని పద్ధతులలోనే స్వీకరించవలసి వుంటుందనేది మనం మరచిపోరాదు. ఏలనంటే, చైనావల ననేకాదు, మరెవరి వలనకూడా వీటికి ఉపద్రవం కలుగడం మనం సహించరాదు. నేటి విషమపరిస్థితిలో మనకు సహాయం చేయ నుత్సహించే మిత్రులంతా ఈ ముఖ్యవిషయాన్ని గుర్తించి తదనుగుణంగా ప్రవర్తించగలరనే విశ్వసించవచ్చు.

అసభ్య ప్రవర్తన

రాష్ట్రపతి ఉపన్యాసం మొదట హిందీలో జరగలేదన్న నెపంపై భారత పార్లమెంటు సంయుక్త సమావేశంలో నిన్న డాక్టరు రాధాకృష్ణన్ ప్రసంగిస్తున్నప్పుడు సోషలిస్టుపార్టీ సభ్యులు సామూహికంగా సభనుంచి వెడలిపోవడం రాష్ట్రపతి పట్ల అమర్యాద సూచకమేగాక, పార్లమెంటు ప్రతిష్ఠకు కూడా భంగకరం.

ఇంగ్లీషులో ప్రసంగించిన పిమ్మట తమ హిందీ ఉపన్యాసం సభలో చదవబడగలదనీ, సభ్యులు సహనం వహించవలసిందనీ రాష్ట్రపతి హెచ్చరించిన తరువాతనైనా సోషలిస్టు సభ్యులు తమ బాధ్యతలను గుర్తించి, సభామర్యాదను కాపాడినట్లయితే వారి చర్య ఇంత గర్హనీయమయ్యేది కాదు.

రాష్ట్రపతిహితవును సయితం లక్ష్యపెట్టక అసభ్యంగా ప్రవర్తించడంలో సోషలిస్టుపార్టీ సభ్యులు తమ అవిజ్ఞతను ప్రదర్శించుకొనడమే కాక, భారత జాతినే అవమానించినవారైనారు.

వ్యక్తి దూషణలకు దిగకుండా ప్రభుత్వాన్ని ఎంత తీవ్రంగా విమర్శించినా దోషం లేదు. సభామర్యాదలకు, సత్సాంప్రదాయాలకు విరుద్ధం కాకుండా ప్రభుత్వ విధానాలపట్ల తమ అసమ్మతిని ఏ రూపంలోనైనా ప్రకటించవచ్చు. కాని, వాద ప్రతివాదాలకు, వివిధ రాజకీయకక్షలకు అతీతుడై, మూర్తీభవించిన భారతధర్మ మనదగిన రాష్ట్రపతిపట్ల అవిధేయతను ప్రదర్శించడం ఏ దృష్టిలో చూచినా సమర్థనీయం కాజాలదు.

అవిచారితమైన ఇట్టి చర్యల వల్ల సోషలిస్టుపార్టీవారు దేశంలో హిందీ భాషావ్యాప్తికి దోహదం కలిగిస్తున్నామనుకోవడం కంటె తెలివిమాలినతనం ఉండదు. హిందీ మాతృభాష కాని భారత ప్రజల సానుభూతిని కోల్పోవడానికి ఇంతకంటె సులభమైనమార్గం మరి లేదు. దక్షిణభారతంలో హిందీ ప్రచారానికి ఇట్టి భాషోన్మాదులను మించిన శత్రువులను కనిపెట్టడం కష్టసాధ్యం.

లోకసభ అధ్యక్షులేగాక, పార్లమెంటులోని ఇతర రాజకీయ పార్టీలవారందరూ సోషలిస్టు సభ్యుల ప్రవర్తనపట్ల అసమ్మతిని ప్రకటించినందుకు సంతోషిస్తున్నాము.

రాష్ట్రపతి గౌరవానికి, పార్లమెంటు ప్రతిష్ఠకు, భారతజాతి సభ్యతకూ భంగకరమైన ఇట్టి అకార్యకరణం ఇకముం దెన్నటికీ సంభవించకుండేటటు పార్లమెంటు సభవారు ఏర్పాటుచేసిన ప్రత్యేకసంఘం తగు చర్యలు పుచ్చుకోగలదని విశ్వసిస్తున్నాము.

దున్నేవానికి బంజరు భూములకు పట్టాలు

రేపల్లెతాలూకా రైతుమహాసభలో విజ్ఞాపన

రేపల్లె, ఫిబ్రవరి 19:— జాతీయ అత్యయిక పరిస్థితిలో అధికోత్పత్తి సాధనకు బహువిధాల శ్రమపడుతున్న వ్యవసాయదారులు బంజరు భూములకు పట్టాలు యిమ్మని కోరడం న్యాయమని శాసనసభ్యుడు శ్రీ ఇ. సుబ్బారావు యిక్కడ శుక్రవారం ఈ తాలూకాలోని 20 గ్రామాల రైతులు సమావేశమైన సభలో వక్కాణించారు.

ఆయన తన ప్రసంగంలో రాజకీయ బాధితులను, జవాన్‌లను చూసి తాను ఈర్ష్య చెందడంలేదని వ్యవసాయ దారులకు కూడా బంజరుభూములివ్వ తగునని, వ్యవసాయదారులకివ్వడానికి కూడా చాలినన్ని భూములు కలవని ఆయన వివరించారు.

శ్రీ డోన్‌మోసే, శ్రీ పి. వెంకటరత్నం ప్రసంగిస్తూ కృష్ణా బారేజి భూములను స్వల్పధరలకు కష్టపడి భూమిదున్నేవారికి యివ్వవలసిందిగా కోరారు.

సభకు శ్రీ యం. పిచ్చయ్య(యం. ఎల్.ఏ) అధ్యక్షత వహించారు. ఆయన బంజరు భూములను సాగులోకి తెచ్చి అత్యయిక పరిస్థితిలో అధికోత్పత్తి సాధిస్తున్నవారికి బంజర్లకు పట్టాలివ్వకపోవడం దురదృష్టమన్నారు. దున్నే పేద రైతులకు భూములపై హక్కు ఉండకూడదని ప్రభుత్వ అభిప్రాయమేమోనన్నారు.

ఇంతకుముందు శ్రీ వి. శ్రీకృష్ణ సభకు ప్రారంభోత్సవం చేశారు. శ్రీ యం. శ్రీరాములు అతిథులకు స్వాగత వచనాలు పలికారు.

పినపాడులో వివేకానందస్వామి జయంత్యుత్సవం

తెనాలి, ఫిబ్రవరి 13:—శ్రీ స్వామి వివేకానంద శత జయంత్యుత్సవసమితి, స్థానికశాఖ ఆధ్వర్యాన గత ఆదివారంనాడు, పినపాడులో డాక్టరు ఆర్, శ్రీనివాసాచార్య ఆధ్యక్షతన బహిరంగసభ జరిగినది.

శ్రీ డి. కాయునాథ్ సభికులకు స్వాగతం పలికారు. శ్రీయుతులు దల్లా శంకరయ్య, మన్నవ ఉపేంద్రరావు, యం. యం. వి. నరసింహారావులు శ్రీ వివేకానందుని జీవిత విశేషములను గురించి ప్రసంగించారు. శాసనాలతోను, డబ్బుతోను సంఘాన్ని సంస్కరించలేమని, నిస్వార్థ,దేశభక్తులను తయారు చేయగలిగితేనేగాని, దేశంబాగు పడదని చెప్పిన శ్రీ వివేకానందుని అమూల్య సందేశములను గురించి చెప్పారు.

శ్రీ నోరి నరసింహశాస్త్రి జన్మదినోత్సవం

రేపల్లె, ఫిబ్రవరి 11:— శ్రీ నోరి నరసింహశాస్త్రి 64 వ జన్మదినోత్సవం శ్రీగిరిలో జరుపబడింది. ఈ సందర్భంలో జరిగిన సాహితీసభకు రేపల్లె జడ్. పి. హైస్కూలు హెడ్‌మాస్టరు శ్రీ వి. వి. సుబ్బారావు అధ్యక్షత వహించారు. శ్రీ నారాయణం శ్రీరామాచార్యులు, శ్రీ కోగంటి సీతారామాచార్యులు, శ్రీకావటిపాటి కోటయ్యశాస్త్రి, శ్రీ నరసింహశాస్త్రి కవితాశక్తిని ప్రశంసించారు.

శ్రీ నరసింహశాస్త్రి కృతజ్ఞత తెలియ చరచినారు. ఈ సభ హయగ్రీవ విద్యాపీఠం యాజమాన్యాన ఏర్పాటుచెయ్యబడింది.

ఇండియాలో అమెరికన్ వాణిజ్యావకాశాలు

—: x :—

అంతకంతకు పెరుగుతున్నవని అమెరికా వాణిజ్య పరిశీలక నివేదిక వెల్లడి

వాషింగ్టన్, ఫిబ్రవరి 19:—

ఇండియా ఆర్థికాభివృద్ధిప్రణాళికలు అమెరికా వాణిజ్య, అభివృద్ధి కార్యక్రమావకాశాలను ఇండియాలో మరింత విస్తృతం చేసినవని అమెరికన్ వాణిజ్యశాఖ పరిశీలకనివేదికలో వెల్లడించింది.

'అమెరికన్' ఉత్పత్తుల [illegible] పెట్టుబడులకు ఇండియా [illegible] అయింది.

ఇండియా [illegible] ప్రణాళికల ఆధారంగా పెట్టుబడులు, అమెరికన్ వాణిజ్యం పెరిగే అవకాశాలను పరిశీలించడమే ఈ నివేదిక లక్ష్యం.

1951—61 మధ్య కాలంలో భారతదేశంలో ఆర్థికాభివృద్ధి కార్యక్రమాలతో ముడివేసుకుని అమెరికన్ వాణిజ్యం ఎలా వృద్ధి పొందినదీ నివేదికలో వివరించబడింది.

అమెరికన్ పెట్టుబడిదారులకు, ఎగుమతి వ్యాపారస్థులకు మూడవ ప్రణాళికలో లాభాలు సమకూర్చిపెట్టే నూతన అవకాశాలను గూర్చి కూడా నివేదిక వివరిస్తున్నది. కమ్యూనిస్టు చైనాలో సంఘర్షణకుముందున్న పరిస్థితులను బట్టి వాణిజ్యాభివృద్ధి అవకాశాలను ఇందులో సమీక్షించారు. సంఘర్షణ ప్రారంభమైన తరువాత కూడా రక్షణ పరికరాల ఉత్పత్తి కార్యక్రమాలకోసం ఆర్థికాభివృద్ధి ప్రణాళికలు కుదించకపోవడంవల్ల అమెరికా వాణిజ్యావకాశాలు మరింత విస్తృతమయ్యే అవకాశం కలదట.

అవసరమైన ప్రాజెక్టుల నిర్మాణానికి, ముడి వస్తువులవినియోగానికి అమెరికా ఆర్థికసహాయం ఎక్కువగా ఇండియాకు అందజేయబడుతున్నది. యథాప్రకారమే అమెరికా ఇండియాకు ఆర్థిక సహాయం ఇకముందు కూడా అందజేయగలదట.

'45 కోట్ల భారత ప్రజానీకం, స్థిమితంగా పెరుగుతున్న జాతీయాదాయం ప్రపంచంలో అత్యుత్తమవిపణిగా ఆదేశాన్ని తీర్చి దిద్దగలవు' అని అమెరికన్ వాణిజ్య నివేదిక పేర్కొన్నది.

ఇండోర్‌లో స్వర్ణకారుల నిరాహార దీక్ష

నగలవర్తకుల హర్తాళ్

ఇండోర్, ఫిబ్రవరి 19:— బంగారం కంట్రోల్ నిబంధనలు అమలు జరిపిన ఫలితంగా స్వర్ణకారులకు ఏర్పడిన ఇబ్బందులను దృష్టికి తీసుకురావడానికి, ఇండోర్‌లో ఒక నగల వర్తకుని నాయకత్వాన 10 మంది స్వర్ణకారులు నిన్న ఇక్కడ జరీఫా బజార్‌లో పన్నెండుగంటలు నిరాహార దీక్ష పూనారు.

ఈ బృందానికి నాయకత్వం వహించిన నగల వర్తకుని పేరు శ్రీ వల్లభ శర్మ. ఈయన ఇండోర్ జనసంఘ్ పార్టీ సంయుక్త కార్యదర్శి కూడా.

ఈ సందర్భంలోనే నగరంలోని 400మంది నగల వర్తకులు పూర్తిగా హర్తాళ్ జరిపారు. ఇండోర్‌లోని దాదాపు 2000 మంది స్వర్ణకారుల కోర్కెలను సమర్థిస్తూ ఇండోర్ సర్ఫాసంఘం వారి నిర్ణయం ప్రకారం ఈ హర్తాళ్ జరిగింది.

హోమియో వైద్యునకు ఘన సన్మానం

శ్రీ పోలాప్రగడ జనార్దనరావు

రాజమండ్రి, ఫిబ్రవరి 13: - ఆంధ్రప్రదేశ్ హోమియోపతిక్ మెడికల్ ఎసోసియేషన్ (కోస్తాల్ ఆంధ్ర) పూర్వాధ్యక్షులు డాక్టరు పోలాప్రగడ జనార్దనరావు షష్ఠిపూర్తి సన్మాన ఉత్సవం ఇక్కడికి 26 మైళ్ళ దూరంలో వున్న ఆలమూరులో 11 వ తేదీని జరిగింది.

సభకు శ్రీ గరిమెళ్ళ వెంకటభట్లు అధ్యక్షత వహించారు. తూ. గో. జిల్లా హోమియోపతి వైద్యసంఘ కార్యదర్శి డాక్టరు కందర్ప సూర్యనారాయణ మూర్తి స్వాగతం చెప్పారు.

వేమవరపు వెంకటరమణ శర్మ శ్రీ జనార్దనరావు హోమియో సేవను ప్రస్తుతించారు.

శ్రీ టి. కె. వరాహస్వామి తమ హోమియో సంఘం తరుపున శ్రీ జనార్దనరావుకు సన్మాన పత్రాన్ని సమర్పించారు. శ్రీ కొక్కొండ వాసుదేవరావ్ తాను రచించిన ''జ్వరములు—చికిత్స'' అను గ్రంథాన్ని శ్రీ జనార్దనరావుకు అంకితమిచ్చారు.

శ్రీయుతులు వరదా బ్రహ్మానందం, ఆర్. బి. పెండ్యాల, తాడిమేటి వీరరాజు, పురాణపండ రామమూర్తి, పొన్నాడ శ్రీరామమూర్తి ప్రభృతులు శ్రీ జనార్దనరావు గుణగణాలను ఆయన అద్వితీయ వైద్య ప్రతిభను ప్రశంసించారు. డాక్టరు జనార్దనరావు తనకు జరిగిన సన్మానానికి యథోచితంగా సమాధానమిచ్చారు. శ్రీ పోలాప్రగడ సుబ్బారావు వందన సమర్పణ గావించారు.

అనంతరం శ్రీ చల్లా కృష్ణమూర్తి శాస్త్రి సంగీత కచేరీ జరిగింది. (మ. వి.)

ప్రజాస్వామ్య సాఫల్యానికి యువకుల దీక్ష

గుంటూరు క్రైస్తవకళాశాల వార్షికోత్సవంలో మంత్రి శ్రీ పి. వి. జి. రాజు ఉద్బోధ

గుంటూరు, ఫిబ్రవరి 19:— ప్రజాస్వామ్యం సార్థకమై ఫలప్రదం కావాలంటే యువకులు అందుకు బాధ్యత వహించాలని విద్యాశాఖ మాత్యులు శ్రీ పి. వి. జి. రాజు యిక్కడి ఆంధ్ర క్రైస్తవ కళాశాల 77 వ వార్షికోత్సవ సభకు అధ్యక్షత వహించిన సందర్భంలో వచించారు.

గాంధీమహాత్ముడు, పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ భారతదేశ స్వాతంత్ర్య సాధనకు తమ సర్వస్వం త్యాగంచేశారు. కాని, ఆమహనీయుల అనుచరులు స్వార్థప్రేరితులయి ఆశయాల ఔన్నత్యాన్ని తగ్గించి, ఐకమత్యాన్ని భంగపరచే విభేదాలు కల్పించారని మంత్రి అన్నారు. కనుక ఈ లోపాలను తొలగించడానికి యువకులు నడుము బిగించి, ఆశయోత్తేజితులయి దీక్షతో కృషిచెయ్యడం అవసరమని మంత్రి ఉద్బోధించారు.

ఈ కాలేజీకి ఉజ్వల భవిష్యత్తు కలదన్న ఆశాభావాన్ని మంత్రి ప్రకటించారు.

శ్రీ జమ్మలమడక మాధవరామశర్మ ''నాట్య వేదం'' రెండవసంపుటం ప్రచురణ నిమిత్తం ఆంధ్రప్రదేశ్ నాటక అకాడమీ తరుపున మంత్రి రు. 1,500— గ్రంథకర్తకు అందజేశారు.

కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ జె. వి. విలియమ్స్ కాలేజి వార్షిక నివేదిక చదువుతూ ఈ కాలేజీలో యిప్పుడు 1,555 మంది విద్యార్థులున్నారని తెలియజేశారు. కాని, పరీక్షలలో ముఖ్యంగా, సైన్సు సబ్జక్టులలో యిప్పటికంటె చాలామంది ఉత్తీర్ణులు కావాలన్నారు.

ఈ కాలేజీ కార్యక్రమాలలో ముఖ్యంగా ప్రస్తావించతగ్గ విషయం సంఘసేవ. బొంగరాలబీడు అనే మురికిపేటలో పారిశుద్ధ్యాభివృద్ధికి విద్యార్థి సంఘసేవా సమితి ప్రస్తుతం పని చేస్తున్నది.

మంత్రికి శ్రీ జె. శీలన్ స్వాగతం పలికారు. కలెక్టర్ శ్రీ శ్రావణకుమార్ సతీమణి పోటీలలో గెలుపొందినవారికి బహుమతులు పంచి పెట్టారు.

డాక్టర్ ఎన్. ఇశాక్ వందన సమర్పణచేశారు.

న్యాయాధిపతులకు బార్‌సంఘం విందు

ఏలూరు, ఫిబ్రవరి 17:— స్థానిక బార్ ఎసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయాధిపతులైన శ్రీయుతులు పి. సత్యనారాయణ రాజు, మనోహరప్రసాద్,కుమరయ్య, శేషాచలపతి, ఆంధ్రప్రదేశ్ లా కమిషన్ ఛైర్‌మన్ శ్రీ పి. సత్యనారాయణరావు గార్లను అసోసియేషన్ భవనంలో 13 వ తేదీని సన్మానించారు. సభకు జిల్లాలోని న్యాయశాఖోద్యోగులు, ఆంధ్రప్రదేశ్ రెవిన్యూబోర్డు మెంబరు శ్రీ జె. పి. ఎల్. గ్విన్ వచ్చారు.

బార్ ఎసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ ఎన్. కె. వి. కృష్ణ నరాఠం స్వాగతం చెప్పారు. తేనీటి విందు జరిగింది.

రాజమండ్రి టెలిఫోన్ ఎక్స్‌ఛేంజిక్లబ్ వార్షికోత్సవం

రాజమండ్రి, ఫిబ్రవరి 19:— రాజమండ్రి టెలిఫోన్ ఎక్స్‌ఛేంజి రిక్రియేషన్‌క్లబ్బు ద్వితీయ వార్షికోత్సవం క్లబ్బు అధ్యక్షులు శ్రీ ఓ. వి. అప్పారావు (యస్. డి. ఒ. పి. రాజమండ్రి) అధ్యక్షతను ఘనంగా జరిగింది.

శ్రీ అప్పారావు ''యాంత్రికంగా పనిచేసే ప్రభుత్వ శాఖలలో ఇలాటి వినోద కార్యక్రమాలు జరగడం ముదావహం. ఏ రంగంలో చేసేవారయినా సరే వారి ప్రతిభ వ్యక్తం కావడానికి అవకాశాలు, ప్రోత్సాహం వుండాలి. మానసిక ఆనంద వికాసాలకు క్లబ్‌లు అవసరం'' అన్నారు.

వివిధ ఆటల పోటీలలో గెలిచినవారికి ఆయన బహుమతులు పంచిపెట్టారు. నూతన సంవత్సరానికి కార్యవర్గం ఎన్నుకోబడింది : శ్రీయుతులు ఓ. వి. అప్పారావు అధ్యక్షులు, యస్. జగన్నాథరావు యస్. వేణుగోపాలరావు ఉపాధ్యక్షులు, కె. శ్రీరామమూర్తి (కార్యదర్శి) సి. హెచ్. వెంకట్రావు కోశాధికారి.

తరువాత ఏకపాత్రాభినయం, డిటెక్టివ్ నాటిక, మహాకవి గురజాడ అప్పారావు మునిమనుమలు (యస్. డి. పి. ఒ. కుమార్తెలు) ఓలేటి నరసింహారావు, రామకృష్ణమ్మలు, కన్యాశుల్కంలోని గిరిశం, వెంకటేశం పాత్రలను నటించారు.

పాలకొల్లు చక్కెరఫ్యాక్టరీకి కొత్త డైరెక్టర్లు

పాలకొల్లు, ఫిబ్రవరి 18:— ఇక్కడి సహకార చక్కెర ఫ్యాక్టరీకి ఈ క్రిందివారిని డైరెక్టర్లుగా నియమిస్తూ సహకార సంఘాల రిజిస్ట్రారు ఉత్తర్వులు జారీచేశారు. వీరి కాలపరిమితి 1964 జూలై 31 వ తేదీవరకు ఉండును.

శ్రీ అద్దేపల్లి సత్యనారాయణమూర్తి (యం. ఎల్. ఎ.) ప్రెసిడెంటు, శ్రీ కలిదిండి విజయ నరసింహరాజు—వైస్ ప్రెసిడెంట్, శ్రీయుతులు దాట్ల బలరామరాజు (యం. పి), మన్నెబుల తిరుపతిరాయుడు, లక్ష్మీనారాయణ, పెన్మెత్స సీతారామరాజు, రుద్రరాజు రామలింగరాజు (యం. యల్. సి), జవ్వాది లక్ష్మయ్య నాయుడు, కలగ వెంకటసూర్యనృత్యశంభుప్రసాద్ మంతెన వెంకట్రాజు, డైరెక్టర్లు. (మ. వి)

గుడివాడ మునిసిపల్ కమీషనర్ భవన ప్రారంభోత్సవం

గుడివాడ, ఫిబ్రవరి 18:— స్థానిక మునిసిపాలిటీ వారిచే మునిసిపల్ కమీషనరు నివాసమునకు నూతనముగా గౌరీశంకరపురంలో రూ. 20,000—ల ఖర్చుతో నిర్మింపబడిన భవనమునకు చైర్మన్ శ్రీ కోగంటి రాజాసామయ్య ప్రారంభోత్సవం జరిపారు. ప్రారంభోత్సవ సమావేశమునకు డిప్యూటీ కలెక్టరు శ్రీ డి. సుబ్బారాయులు అధ్యక్షత వహించారు. కమీషనరు శ్రీ యస్. రామమూర్తి వందన సమర్పణ గావించారు.

నిరాయుధీకరణకై శాస్త్రవేత్తల విజ్ఞప్తి

జెనీవా, ఫిబ్రవరి 19:— అణ్వస్త్ర పరీక్షల నిషేధపు ఒడంబడికను కుదుర్చుకొనడానికి [illegible] 18 దేశాల [illegible] విజ్ఞప్తి చేశారు.

[illegible]

బాపట్ల తాలూకాలో రోడ్ల మరమ్మతుకు రు 10 లక్షల మంజూరు

బాపట్ల, ఫిబ్రవరి 16:— ఒంగోలు డివిజన్ హైవేస్ ఇంజనీరు శ్రీ బి. సి. వెంకటేశ్వర్రావు ఆంధ్రపత్రిక ప్రతినిధితో బాపట్ల తాలూకాలోని ఎక్కువరోడ్లు మరమ్మతులో వున్నవని, ప్రభుత్వం యీ సంవత్సరం రు. పదిలక్షలదాకా మంజూరు చేసిందని మొన్న చెప్పారు.

పెదపూడి—బాపట్ల రోడ్డుకు 2.5 లక్షల రూపాయలు, పెదనందిపాడు—పర్చూరు రోడ్డుకు రూ 2 లక్షలు, చీరాల—పర్చూరు రోడ్డుకు రూ 4 లక్షలతో పని మొదలుపెడుతున్నట్లు చెప్పారు. (మ. వి)

అణ్వస్త్రాలపై అణ్వస్త్రేతర రాజ్యాల అజమాయిషీ

అమెరికా అంగీకరించదని ఫాస్టర్ స్పష్టీకరణ

జెనీవా, ఫిబ్రవరి 19:— అణ్వస్త్రాలను అణ్వస్త్రేతర రాజ్యాల జాతీయ అజమాయిషీకి అప్పగించే ప్రతిపాదనను అమెరికా పూర్తిగా వ్యతిరేకించగలదని, నిన్న యిచ్చట నిరాయుధీకరణ సమావేశంలో అమెరికా ప్రతినిధి విలియం ఫాస్టర్ ప్రకటించారు.

ఉత్తరఅట్లాంటిక్ కూటమిరాజ్యాల అణ్వస్త్ర శక్తిని రూపొందించాలనే ప్రతిపాదన, అమెరికా విధానానికి భిన్నమైనది కాదని ఆయన అన్నారు. సోవియట్ ప్రతినిధి వాసిలి కుజ్నెట్సోవ్ అంతకుముందు ప్రసంగిస్తూ, ఉత్తరఅట్లాంటిక్ కూటమి రాజ్యాలకు అణ్వస్త్రాలను సాధించిపెట్టడానికి అమెరికా ప్రయత్నిస్తున్నదని, ఇది అణ్వస్త్రేతర రాజ్యాలకు అణ్వస్త్ర శక్తిని బదిలీ చేయడమేనని విమర్శించారు.

ఈ విమర్శలో నిజంలేదని, ఫ్రాంకో జర్మన్ ఒడంబడికకు అణ్వస్త్రాలకు సంబంధం లేదని, 1954 ఒడంబడికకు కట్టుబడి అణ్వస్త్రాలను కలిగివుండరాదనే నియమానికి జర్మనీ కట్టుబడి వుండాలని ఇటీవల అమెరికా ప్రెసిడెంట్ కెన్నెడీ స్పష్టీకరించారని అమెరికా ప్రతినిధి స్పష్టీకరించారు.

విజయవాడలో శ్రీ రామకోటి మహోత్సవాలు

20 వ తేదీ కార్యక్రమం

ఉ. 7—30 ధర్మసూత్రములు: శ్రీ దెందుకూరి సుబ్రహ్మణ్య సోమయాజులు, 9—30 శ్రీ రుక్మిణీ కల్యాణోత్సవం, మ. 12—30 హరికథ: శ్రీ పిల్లలమర్రి రామదాసు, 2—00 సంకీర్తన: శ్రీ భజనబాబు చౌదరి, సా. 4—30 సంకీర్తన: శ్రీ అవధూతేంద్ర సరస్వతీస్వామి, 6—30 ఉపన్యాసము: శ్రీ తపస్యానంద సరస్వతీస్వామి రా. 7—30 ఉపన్యాసము: శ్రీ అన్నాప్రగడ లక్ష్మీనారాయణ, 9—00 హరికథ: శ్రీ లంకా వెంకటసుబ్బయ్యశాస్త్రి.

హైదరాబాద్‌లో భాగ్యరెడ్డి రోడ్డుకు ప్రారంభోత్సవం

శ్రీ మాడపాటి హనుమంతరావుచే

హైదరాబాద్, ఫిబ్రవరి 19:— స్థానిక నాయకులు చేసిన సేవలకు చిహ్నంగా నగరంలోని రోడ్లకు వారి పేర్లు పెట్టాలనే హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ ప్రతిపాదనను శాసన మండలి అధ్యక్షుడు శ్రీ మాడపాటి హనుమంతరావు ప్రశంసించారు.

సుల్తాన్ బజారులో 'క్లాక్‌టవర్' నుండి చాదర్‌ఘాట్ వంతెనకు పోయే 'భాగ్యరెడ్డి రోడ్డు'కు శ్రీ హనుమంతరావు ప్రారంభోత్సవం చేశారు. స్థానిక నాయకుల సేవకు చిహ్నంగా వారిపేర్లు నగరంలో రోడ్లకు పెట్టడం మూలంగా, వారి ఉత్తమ గుణాలను ముమ్ముందు రాబోయే యువకులు అలవరుచుకోగలరని శ్రీ హనుమంతరావు అన్నారు.

స్వర్గీయ శ్రీ ఎం. వి. భాగ్యరెడ్డివర్మ ప్రముఖ సంఘ సేవకులు. 'ఆది—హిందూ సోషల్ సర్వీస్ లీగ్'ను ఆయన స్థాపించారు. ఆయన జనుల కొరకు, హరిజనుల ఉద్ధరణకు ఎంతో కృషిచేశారు. నైజాం ఫ్యూడల్ పరిపాలనకు వ్యతిరేకంగా పోరాడిన కొద్దిమంది నాయకులలో శ్రీ భాగ్యరెడ్డివర్మ ఒకరు. ఆయన బహుముఖమైన సేవచేశారు.

ఈ సందర్భంలో జరిగిన సభకు డిప్యూటీ స్పీకర్ శ్రీ జయాచారి అధ్యక్షత వహించారు.

నిజామాబాద్ చెయిర్మెన్‌పై విశ్వాసరాహిత్యం నోటీసు

నిజామాబాదు, ఫిబ్రవరి 18:— స్థానిక మున్సిపల్ చెయిర్మన్ శ్రీ కె. వి. గంగాధరంపై మొత్తం 34 కౌన్సిలర్లనుండి 17 మంది, విశ్వాసరాహిత్యాన్ని ప్రకటిస్తూ,అధ్యక్షుని ఎన్నిక తిరిగి జరిపించాలని కోరుతూ జిల్లాకలెక్టరుకు నోటీసు యిచ్చినారు. గత ఆరునెలల క్రితంకూడా ఇలాగే శ్రీ కె. వి. గంగాధర్‌పై విశ్వాసరాహిత్య తీర్మానాన్ని ప్రతిపాదించగా, ప్రదేశ్ కాంగ్రెస్ నాయకులు కలిగించుకొని ఆ తీర్మానాన్ని ఉపసంహరింపజేశారు. (మ. వి)

[illegible] వీణ

ఆవుపాలలో గేదె పాలు కల్పిస్తే కనిపెట్టే యంత్రం మొకటి కనిపెట్టారట.

ఒక చుక్క పాలు గాజుమీద వేసి, అందులో గేదె పాలు కలిసిఉంటే కట్ అని కాంతి తెలుస్తుందట.

బాగానే ఉంది!

కాని, అసలు ఆవు పాలలో గేదె పాలు కలిపే [illegible]!

[illegible]

ఏమి, పరిస్థితి లాంటిది అంతర్వాహినులైనా నిరోధించా ఎక్కడ చెప్పించే వెలుపలు మనకు తెలియవా ?

ఎన్నెన్ని వాగులున్నవి? ఎన్నెన్ని గుంటలున్నవి? ఎన్నెన్ని తటాకాలు, సరోవరాలు ? హోహో మనకు నీళ్లకు కరవా ?

అందులో పాలలో కలపడానికి ?

• • •

అయితే ఇన్ని బావులూ, నదులూ ఏరులూ, వాగులూ, సెలయేళ్ళూ, బుగ్గలూ, పూటు కాలువలూ—ఇలా ఎన్ని ఉన్నా, మరి త్రాగడానికి మనకు మంచినీరు సరఫరా కావడం లేదేమిటి ? అని మీరు ప్రశ్నించవచ్చు.

అది వేరు మాత్రం కాదంటామా ?

కాని అసలు మంచినీళ్లెందు కెందుకూ ?

ఏ నీరయితే నేం ?

నీళ్ళున్నవా ? లేవా ?

మరి అంటురోగాలా అవి రూపుమాపడానికి ''ప్రొటెక్టెడ్ వాటర్ సప్లయి'' అంటూ—అది ఆంగ్లంలో అంటేనే ఆ గభీరత వస్తుంది లెండి—ప్రచారం అదీ చేస్తున్నాం కదా!

అద్దీ చాలు.

ఆ పథకాలూ అవీ ఈనాటికి కాకపోతే మరొకనాటికి, ఈరూపంలో కాకపోతే మరొకరూపంలో రానేవస్తాయికదా?

అంతదాకా ఏదో దొరికిన నీరు త్రాగితే సరి!

మరి రోగాలంటే మనలో మాట—ఆయుస్సు ఉంటే ఎవ రేం చేయగలరు చెప్పండి ?

శివుని ఆజ్ఞ లేనిదే చీమ అయినా కుడుతుందా? మన వెర్రికాకపోతే!

నేలపైన నూకలుంటే ఏ నీళ్ళు త్రాగినా ఏం ఫరవాలేదు. అవి లేకపోతే ఏం చేసినా లాభం లేదు!

అయితే ఆ మాటే గట్టిగా చెప్పుమంటారా ! ఛా ఛా అదేమి టదీ?

మనం ఆధునిక యుగంలో ప్రవేశించాం. అత్యాధునిక జీవన రీతులూ, అత్యధునాతన ఆరోగ్య పద్ధతులూ అవలంబించాలని ఉవ్విళ్ళూరుతున్నవాళ్లంగా మరి.

• • •

ఏమయితే నేం ఏదో ఒక నీరు లభ్యమవుతూనే ఉంది!

ఏదీ లేకపోతే ఎప్పుడో ఒక సమయంలో అర్ధరాత్రో, అపరాత్రో ఏ యింట అరుంధతీ దర్శనంలాగో ఇంత ధారపడే కొళాయి ఒకటి కాకపోతే ఒకటి దొరకదా!

అందుతో ఏమాత్రం పాలయినా చాలు కొన్ని ఇళ్ళకు సరిపడా అనలూ వక్కి కలిపి, చక్ర వక్కీ కట్టి వంపకంచేసే వీలులేదా ?

పైగా ఇది అసాధారణ పరిస్థితి కదా!

మరి ఏదీ వ్యర్థం చేయరాదు కదా ?

పొదుపు అత్యవసరమని అందరూ అంటూనే ఉన్నాం కదా ?

అందువల్ల కాసిని పాలలో నీళ్ళుపోసి పదిమందీ సర్దుకుంటే పోలా ?

మరి చెవులు పిండి డబ్బులు వసూలుచేస్తే రేమిటంటారా.

డబ్బు దేముంది! వెధవ డబ్బు. దాన్ని మనం సంపాదిస్తామా ? మనను అది సంపాదిస్తుందా ?

• • •

ఏ తావతా చెప్పవచ్చిం దేమిటంటే ! దేశ రక్షణ దీక్షాకంకణం ధరించి, లోకసేవార్థం, మానవసేవే మాధవ సేవఅనుకొని అంత అవస్థపడి, దూడ పోరుకట్టి ఇన్ని పాలనీళ్ళు మీకు పంచిపెడుతుంటే—ఏదో ఇంత ప్రతిఫలం పుచ్చుకునే అనుకోండి—ఉగ్గడించకా, సన్మానాదులను చేయకా పైగా ఈ యంత్రాలూ మంత్రాలూ ఏమిటటా!

అసలు కల్తీ లేని దేది స్వామీ ?

లోకమే అంత!

అంతా సర్వం జగన్నాథం అవుతున్న రోజులలో, అన్ని వస్తువులూ సమానమని నోరు తెరచుకోవలసిన దినాలల్లో, పిపీలి కాది బ్రహ్మ పర్యంతం ఒకటే సత్య పదార్థమనివొక్కి వక్కాణించవలసిన కాలంలో ఇలా పాలూ నీరూ అని మీరు వింగడించడం బాగుందా ? తిరియకడుగుతాను.

పోనీ అద్వైతా ఒకటి!

మరి మీరు గేదెపాలు ఏదో తక్కువైనట్టూ, ఆవు పాలలో అవి కలపడం తప్పయినట్టూ ఈ 'డిటెక్టర్' మొదలు పెడతా రేమిటి ?

అలా గేదె సర్వం ఆ పరమాత్మ సృష్టికాదా! వేఁడవిత్తమా ఎంత తప్పుడారిని పడుతున్నావు ?

• • •

ఇలాంటి పనులు మానివేయడం అవసరమే ఎందులో ఏం కలిపి అమ్మినా ఏది ఎంత కమ్మినా ఏది ఎంతగా దాచినా అనకూడదు, అడగకూడదు.

చూచారో లేదో—మీరు పొగ త్రాగుతారో లేదో గనుక ఆ మాట అంటున్నాను—ఎప్పుడో బడ్జెట్ రానున్నదని, అందులో పన్ను అదో వేస్తారని, మంచి సిగరెట్లు అలా ఎగిరి ఆకసంమీద కూచోవడంలా ? ప్రభుత్వం చూస్తూ వూరకోవడంలా ?

కాస్త సంయమనం అలవరుచుకోవాలి మరి! తొందరపడితే ఎలా ? యద్భావం తద్భవతి!

—విశ్వం

మధిరతాలూకా [illegible] గ్రామంలో మార్కెట్ నూతన భవనానికి డా. ఎం. చెన్నారెడ్డి శంకుస్థాపన చేశారు. గ్రామపంచాయతీ అధ్యక్షుడు శ్రీ వి. నరసింహారెడ్డి స్వాగతం చెప్పారు.

'ధరలు పెరుగుదల నిరోధానికి జాగ్రత్త అవసరం'

లోకసభలో ప్లానింగ్‌మంత్రి శ్రీ నందా వివరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19:— వచ్చే ఆర్థిక సంవత్సరంలో దేశరక్షణకు, అభివృద్ధి కార్యక్రమాలకు ఎక్కువ ఖర్చుపెట్టవలసివున్నందున అత్యవసర పరిస్థితులలో ధరలుపెరుగకుండా ప్రభుత్వం మరింత అప్రమత్తతతో వ్యవహరించ వలసివుందని ప్లానింగ్‌మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా లోకసభలో నేడు ప్రకటించారు.

నిత్యజీవితావసర వస్తువుల ధరలు పెరుగకుండా నిరోధించడానికి గత నవంబరులో తీసుకున్న చర్యలపై జరిగిన చర్చలో జోక్యం కల్పించుకుని మాట్లాడుతూ, 1962 సంవత్సరాంతం వరకు ధరలు తగ్గుముఖం పట్టినప్పటికీ, ఆ తరువాత కొంతవరకు ధరలు పెరిగినవని శ్రీ నందా పేర్కొన్నారు. దేశ రక్షణకు అభివృద్ధి కార్యక్రమాలకు, వచ్చే ఏడాది ఎక్కువ ఖర్చు చేయవలసి వస్తున్నందున ధరలు పెరిగే ప్రమాదం కలదని ఆయన అన్నారు. అందుచేత ఈ పరిస్థితులలో అప్రమత్తతతో వ్యవహరించడం అవసరమని, ముఖ్యంగా పంచదార, మందుల ధరలు పెరుగకుండా చూడాలని సూచించారు. ప్రజలకు తగినంత పంచదార లభించునట్లు మార్కెట్‌లో పంచదార విడుదలను క్రమబద్ధం చేయాలని అన్నారు.

సిమెంటును ఎక్కువ ఉత్పత్తి చేసే ఫ్యాక్టరీలకు బోనస్ యివ్వగలమని, ఈ సందర్భంలో శ్రీ నందా ప్రకటించారు. ప్రత్తిధరను నిర్ణయించే విషయం కూడా ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు ఈ సందర్భంలో తెలియజేశారు.

గత మూడు సంవత్సరాలలో కంటే సిమెంటు ఎక్కువగా ఉత్పత్తి చేసిన ఫ్యాక్టరీలకు అదనంగా ఉత్పత్తి చేసిన ప్రతి టన్నుకు రెండున్నర రూపాయలనుండి అయిదున్నర రూపాయల వరకు బోనసు యివ్వగలమని శ్రీ నందా వివరించారు. ఇదేవిధంగా ప్రభుత్వానికి ఎక్కువగా ధాన్యాన్ని సమర్పించిన రైతులకు కూడా బోనసు యివ్వగలమని ప్రకటించారు.

ప్లానింగు కమిషనులో ప్రత్యేకంగా ధరలను పరిశీలించడానికి ఒక విభాగాన్ని ఏర్పాటు చేయనున్నట్లు శ్రీ నందా వెల్లడిచేశారు. ఇదేసందర్భంలో అత్యవసర ఉత్పత్తి సంఘాన్ని కూడా ఏర్పాటు చేసినట్లు వెల్లడి చేశారు.

తృతీయ ప్రణాళికను జయప్రదంగా అమలు జరుపడానికేగాక, ఎగుమతులను పెంచడానికి ధరల స్థిరీకరణ అవసరమని శ్రీ నందా నొక్కిచెప్పారు. దేశంలో ఉత్పత్తి పంపిణీలపై పూర్తి కంట్రోలు విధించడం సాధ్యం గాదని, కంట్రోలు విధానాన్ని పరిమితంగా కొన్ని రంగాలలోనే అమలు జరుపాలని పేర్కొన్నారు.

అసెంబ్లీలో అయిదు ఆరోగ్యశాఖ బిల్లులపై చర్చ

తెలంగాణాకమిటీ పరిశీలనకు పంపాలని నిర్ణయం

హైదరాబాదు, ఫిబ్రవరి 19:— ఆరోగ్య మంత్రి శ్రీ శివరామప్రసాద్ ప్రవేశపెట్టిన అయిదుబిల్లులను ప్రథమ పఠనంలో ఆమోదించిన అనంతరం తెలంగాణా ప్రాంతీయసంఘం పరిశీలనకై నివేదించడానికి రాష్ట్ర అసెంబ్లీ నేడు నిర్ణయించింది.

రాష్ట్ర ఆరోగ్యమంత్రి అసెంబ్లీలో ప్రవేశపెట్టిన అయిదు బిల్లుల వివరాలుయివి: 1962 ఆంధ్రప్రదేశ్ అంటువ్యాధుల నిరోధక చట్టం సవరణబిల్లు. 1962 ఆంధ్రప్రదేశ్ నర్సుల, మంత్రసానుల చట్టం సవరణబిల్లు. 1962 ఆంధ్రప్రదేశ్ అనాటమీ చట్టం సవరణబిల్లు ఆంధ్రప్రదేశ్ కుష్టువ్యాధుల నిరోధక చట్టం సవరణబిల్లు.

మొదటిబిల్లును ప్రవేశపెడుతూ ప్రమాదకరమైన వ్యాధుల నిరోధానికి ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలకు ఒకేశాసనాన్ని రూపొందించడమే దీని లక్ష్యమని ఆరోగ్యమంత్రి శ్రీ శివరామప్రసాద్ వివరించారు. నిజాం ఫర్మానా రూపంలో తెలంగాణాలో అమలులోవున్న శాసనసూతన పరిస్థితులకు అనుగుణంగా లేదని అందుచేత సవరణ బిల్లును ప్రవేశపెట్ట వలసి వచ్చిందని అన్నారు.

కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ వి. సత్యనారాయణ ప్రసంగిస్తూ అంటువ్యాధులు నేడు వెనుకటి కంటె ప్రబలమయినవని పేర్కొన్నారు. అంటువ్యాధులు వ్యాప్తికి కారణాలు గురించి సమగ్రమైన దర్యాప్తును జరపాలని శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య విజ్ఞప్తి చేశారు. అంటువ్యాధుల వ్యాప్తి విషయంలో స్థానికసంస్థలు, ప్రభుత్వాధికారులు పరస్పరం ఆరోపణలు చేసుకొంటూ తమ బాధ్యతను విస్మరిస్తున్నారని శ్రీ వావిలాల విమర్శించారు.

శ్రీ టియస్. రామగోపాలరెడ్డి మాట్లాడుతూ కుటుంబ నియంత్రణం ఆవశ్యకతను గురించి ఆరోగ్యమంత్రి రాజకీయపార్టీలు ప్రచారం సాగించాలని సూచించారు. అంటువ్యాధుల నిరోధక కార్యక్రమాలను అమలుజరుపుటలో ప్రభుత్వానికి ప్రతిపక్షాలు సహకారాన్ని అందజేయాలని శ్రీ కె. అప్పారావు (కాంగ్రెసు) సూచించారు.

శ్రీ బి.పి. వెంకన్న (ఇండిపెండెంటు) ప్రసంగిస్తూ గ్రామీణ ప్రాంతాలకు మంచినీటిసరఫరా సౌకర్యాలను కల్పించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో ప్రజారోగ్య సౌకర్యాలు కొరత ఫలితంగానే అంటువ్యాధులు వ్యాప్తిస్తున్నవని కమ్యూనిస్టుసభ్యుడు శ్రీ పి. శ్యామసుందర రావు అన్నారు. అంటువ్యాధుల నిరోధానికి తీవ్రమైన చర్యలు అవసరమని శ్రీ ఎస్. వేమయ్య సూచించారు.

చర్చకుసమాధానమిస్తూ, ఒక్క కలరాకుతప్ప ఇతర అంటువ్యాధుల వ్యాప్తికి ఒకకాలం అంటూ ఏదీలేదని ఆరోగ్యమంత్రి శ్రీ శివరామప్రసాద్ వివరించారు. ఈ సంవత్సరం అంటువ్యాధులు ఎక్కువయినమాట నిజమేనని, కాని ప్రభుత్వం నిర్లక్ష్యం దీనికి కారణంకాదని మంత్రి విశదం చేశారు. ప్రజలలో కళ్లకు శస్త్రచికిత్సచేస్తున్న నాటువైద్యుల నిరోధానికి మరొక సవరణబిల్లు అవసరమయినదని పేర్కొన్నారు.

ఆంధ్రప్రాంతంలో నాటువైద్యుల శస్త్రచికిత్సలను అరికట్టడానికి శాసనం అమలులో వున్నప్పటికీ ఎట్టి చర్యలు తీసుకోవడంలేదని శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య అన్నారు. జిల్లా ఆస్పత్రులలో కూడా కంటివైద్యులులేరని శ్రీ యస్. వేమయ్య పేర్కొన్నారు.

నర్సుల, మంత్రసానుల సవరణబిల్లు అనుమతించి, ఆక్సిలరీనర్సులు, హెల్త్‌విజిటర్లు కూడా తమపేర్లను నమోదుచేసుకోవలసి వుంటుంది.

అనాటమీ సవరణబిల్లును ప్రవేశపెడుతూ తెలంగాణాలో వైద్యపరీక్షనిమిత్తం శవాలసరఫరా విషయంలో నిర్దిష్టమైన శాసనం అమలులో వున్నదని మంత్రి పేర్కొన్నారు. గుర్తుతెలియని శవాలను వైద్యకళాశాలలకు అప్పగించాలని తెలంగాణాలో నిబంధన అమలులోవుంది.

దీనితరువాత కుష్టువ్యాధి నిరోధక చట్టం సవరణబిల్లును కూడా ఆరోగ్యమంత్రి ప్రతిపాదించారు.

చెక్ రాయబారిచే భారీవిద్యుత్ పరికరాల ఫ్యాక్టరీ స్థలం సందర్శన

హైదరాబాద్, ఫిబ్రవరి 19:— రామచంద్రపురంవద్ద భారీవిద్యుత్ పరికరాల ప్రాజెక్టును నిర్మించవలసిన స్థలాన్ని చెకోస్లవేకియా రాయబారి డాక్టర్ ఇవాన్‌రోహాల్—జిల్‌కోవ్ రాయబార కార్యాలయోద్యోగి శ్రీ జకుల్ గారలు నేడు పరిశీలించారు.

ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, పరిశ్రమలమంత్రి డాక్టర్ ఎం. ఎన్. లక్ష్మీనరసయ్యగారలు కూడా రాయబారివెంట వున్నారు.

న్యూయార్కుప్రత్తి

న్యూయార్కు, ఫిబ్రవరి 19:—

నేటి ఓపెనింగ్	34.80
నేటి క్లోజింగ్	34.85

సోషలిస్టుల చర్య: రాజ్యసభలో ఖండన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19:— పార్లమెంటు ఉభయసభలను ప్రారంభిస్తూ రాష్ట్రపతి ప్రసంగిస్తూ ఉండగా సోషలిస్టు సభ్యులు వాకౌట్ చేయడాన్ని రాజ్యసభలో అన్ని వర్గాలవారు నేడు తీవ్రంగా ఖండించారు.

రాజ్యసభ అధ్యక్షులు డాక్టర్ జకీర్‌హుస్సేన్ ప్రసంగిస్తూ, సోషలిస్టుల ప్రవర్తన తీవ్రంగా ఖండించదగినదని, పార్లమెంటు సభ్యులు చేయకూడనిదని అని పేర్కొన్నారు. రాష్ట్రపతికి అత్యధిక గౌరవం ఇవ్వవలసి వున్నదనిఅందుకు విరుద్ధంగా ప్రవర్తించడానికి ఏసభ్యుడు ప్రవర్తించినా అతను శిక్షార్హుడని ఆయన వివరించారు.

ఈ దుస్సంఘటనపట్ల సభవారు ప్రగాఢ విచారాన్ని వ్యక్తంచేస్తూ, తాము రాష్ట్రపతికి [illegible]న్నామని కూడా డాక్టర్ జకీర్‌హుస్సేన్ తెలియజేశారు.

పి. యస్. పి. ప్రధాన కార్యదర్శి శ్రీ గోరే విమర్శ

పూనా, ఫిబ్రవరి 19:— పార్లమెంటు ఉభయసభల సమావేశాన్ని ప్రారంభిస్తూ రాష్ట్రపతి ప్రసంగిస్తూ ఉండగా, సోషలిస్టు సభ్యులు వాకౌట్ చేయడాన్ని గురించి ప్రస్తావిస్తూ ప్రజా సోషలిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎన్. జి. గోరే, వారి చర్య నిశ్చయంగా గర్హనీయమేనని తెలియజేశారు.

సోషలిస్టుల ప్రవర్తనపై దర్యాప్తుకు కమిటీ ఏర్పాటు

లోకసభ స్పీకర్ ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19:— పార్లమెంటు ఉభయ సభల సమావేశంలో ప్రెసిడెంట్ ప్రసంగానికి నిన్న అవాంతరాలు కలుగజేసిన అయిదుగురు సభ్యుల ప్రవర్తనపై దర్యాప్తు జరిపే నిమిత్తం 15 మంది లోక్‌సభ సభ్యులతో ఒక కమిటీని ఏర్పాటు చేసినట్లు స్పీకర్ సర్దార్ హుకుంసింగ్ నేడు ప్రకటించారు. సోషలిస్టులు మినహా సభలోని దాదాపు అన్ని వర్గాలవారికి కమిటీలో ప్రాతినిధ్యం ఇవ్వబడినది.

డిప్యూటీ స్పీకరు శ్రీ ఎస్. వి. కృష్ణమూర్తి రావు దీనికి అధ్యక్షులుగా ఉంటారు. మార్చి 2 వ తేదీ నాటికి ఈ కమిటీ తన నివేదికను సమర్పించాలి.

కమిటీ దర్యాప్తు జరుపవలసిన అయిదుగురు సభ్యుల పేర్లు యివి: శ్రీయుతులు రామసేవక్ యాదవ్, మణీరాంబాగ్రీ, బి. ఎన్.ఉటీయ, బి. ఎం. మండల్ (సోషలిస్టులు), స్వామి రామేశ్వరానంద్ (ఇండిపెండెంట్).

ఉభయ సభల సంయుక్త సమావేశంలో రాష్ట్రపతి నిన్న ఆంగ్లంలో ప్రసంగించినందుకు వీరు అభ్యంతరం తెలిపారు. సోషలిస్టు సభ్యులు తరువాత వాకౌట్ చేశారు.

ఈ సభ్యుల ప్రవర్తన పార్లమెంటు హోదాకు గౌరవ ప్రతిష్ఠలకు భంగకరంగా ఉన్నదీ, లేనిదీ పరిశీలించి నివేదికను అందచేయవలసిందిగా ఈ కమిటీని కోరడమయినది.

మెక్‌మహన్ శ్రేణి పొడవునా భారీయెత్తున చైనా సేన మోహరింపు?

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19:— మెక్‌మహన్‌రేఖ పొడవునా చైనీస్ ప్రభుత్వం భారీయెత్తున సాయుధసేనలను మోహరించి, కనుమలవద్ద ముమ్మరంగా సైనికదళాలను నిలిపినసంగతిలోని నిజానిజాలను 'ప్రజాశ్రేయస్సు దృష్ట్యా' తాము వెల్లడించ దలచలేదని రక్షణమంత్రి శ్రీ వై. బి. చవన్ నేడు రాజ్యసభలో ప్రకటించారు.

ఈ విషయమై సభ్యులడిగిన ప్రశ్నలకు జవాబుగా ఆ సమాచారం వెల్లడించడానికి రక్షణమంత్రి నిరాకరించారు.

ఇందుపై ఒక 'పాయింట్ ఆఫ్ ఆర్డర్' లేవదీస్తూ శ్రీ ఎ. బి. వాజ్‌పాయ్ ఈ సమాచారం రక్షణమంత్రి ఏల యివ్వరాదో తెలుసుకోగోరుతున్నా మన్నారు. భారత సైనిక దళాల ఉనికినిగూర్చిన సమాచారమైతే దాచినా దాచవచ్చునని, చైనీస్ సేనలకు సంబంధించిన విషయం దాచవలసిన అగత్య మేమిటో తమకు బోధపడడం లేదని శ్రీ వాజ్‌పాయ్ వాదించారు.

ప్రధాని శ్రీ నెహ్రూ జోక్యం కలిగించుకుంటూ గౌరవ సభ్యుని అభిప్రాయంతో తాము పూర్తిగా భేదిస్తున్నామన్నారు. ఈ సమాచారం వెల్లడించడం ప్రజాశ్రేయస్సుకు భంగకరం కాగల దన్నారు.

శ్రీ వాజ్‌పాయ్ అధ్యక్షుని ఈ విషయంలో జోక్యం చేసుకోవలసిందిగా కోరారు.

అధ్యక్షుడు డాక్టర్ జకీర్ హుసేన్ ప్రభుత్వం తోనే తాము ఏకీభవిస్తున్నామని ప్రకటించారు.

అయితే రక్షణమంత్రి జవాబునుబట్టి సరిహద్దులపై చైనీస్ సాయుధ దళాల మోహరింపు జరుగునట్లు భావించవచ్చునని శ్రీ వాజ్‌పాయ్ ప్రకటించారు.

దానిపై అధ్యక్షుడు డాక్టర్ జకీర్‌హుసేన్ 'అది అలా భావించేవారి తప్పుమాత్రమే కాగలదు, అని హెచ్చరించారు.

రైల్వే బడ్జెట్టు

(1 వ పేజీ తరువాయి)

సభ్యులు హర్షధ్వానాలద్వారా తమహర్షాన్ని ప్రకటించారు.

రైల్వే శాఖ ఉపమంత్రి శ్రీ షానవాజ్ ఖాన్ రైల్వే బడ్జెట్టు ప్రతిని రాజ్యసభ సభ్యులకు అందచేశారు.

రైల్వేలలో ఆధునిక యంత్రాలను ప్రవేశపెట్టడానికి అదనంగా ఖర్చు కాగలదని 1962—63 రైల్వే బడ్జెట్టుపై సమర్పించబడిన శ్వేతపత్రంలో ఈ విషయం స్పష్టంచేయబడిందని సర్దార్ స్వరణ్ సింగు పేర్కొన్నారు.

1963—64 లో రైల్వేల విస్తృత అభివృద్ధి పథకం అమలు జరుపడానికి 325 కోట్ల రూపాయలు ఖర్చు కాగలదని అన్నారు. 1961—62 బడ్జెట్ వివరాలను పేర్కొంటూ బడ్జెట్ అంచనాలకు అనుగుణంగానే 500.50 కోట్ల రూపాయల ఆదాయం లభించిందని కాని, సవరించిన అంచనాలకు భిన్నంగా రు. 24.40 కోట్ల రూపాయలు మిగులు తేలిందని వివరించారు.

62-63 బడ్జెట్ వివరాలు

1962—63 లో సవరించబడిన అంచనాలు అనుసరించి 500.62 కోట్ల రూపాయలు ఆదాయం లభించింది. బడ్జట్ అంచనాలకంటే ఇది 4.26 కోట్ల రూపాయలు ఎక్కువ. కాని మొత్తం మీద 1962—63 లో అత్యవసర పరిస్థితి ఫలితంగా రైల్వేల ఖర్చులు పెరిగాయి. రవాణాతోపాటు బొగ్గు ఖరీదు పెరుగడం వేతన నిర్ణాయకసంఘం సిఫార్సులు అమలు జరుపటం, ఇవి బడ్జెట్ అంచనాలకంటే ఖర్చులు పెరుగడానికి ముఖ్యకారణాలని రైల్వేమంత్రి వివరించారు. కానీ, ఖర్చులు పెరిగినప్పటికీ తరుగు నిధికి 67 కోట్ల రూపాయలు కేటాయించిన తరువాత కూడ 1962—63 బడ్జెట్ అంచనాలలో సూచించబడిన విధంగా 23.20 కోట్ల రూపాయలు మిగులు వుండగలదని సర్దార్ స్వరణ్ సింగ్ పేర్కొన్నారు.

1962—63 లో సవరించబడిన పెట్టుబడి బడ్జెట్ అనుసరించి 325 కోట్ల రూపాయలు రైల్వేల విస్తరణ పథకానికి కేటాయించడం జరిగింది. ఇది బడ్జెట్టులో కేటాయించిన దానికంటే 12.74 కోట్ల రూపాయలు ఎక్కువ.

రైల్వే రవాణా లక్ష్యాలు

రైల్వే రవాణా లక్ష్యాలను గురించి ప్రస్తావించి 1961 లో 24.5 కోట్ల టన్నుల సరకులు రవాణా జరుగాలని నిర్ణయించబడిందనీ, కాని, ఈ లక్ష్యాన్ని సవరించవలసి వచ్చిందనీ, సర్దార్ స్వరణ్‌సింగ్ పేర్కొన్నారు. అభివృద్ధి పథకాలను విస్తరణ కార్యక్రమాలను అమలు జరుపడానికి తృతీయ ప్రణాళిక కాలంలో రైల్వేలకు ప్రారంభంలో కేటాయించిన 1325 కోట్ల రూపాయల మొత్తాన్ని 1535 కోట్ల రూపాయలకు పెంచటం జరిగింది. 1535 కోట్ల రూపాయల ఖర్చులోను ఇప్పటికి 1470 కోట్ల రూపాయల మేరకు వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ఆమోదించారు.

1962—63 లో మొత్తంమీద రైల్వేల రవాణా పెరిగింది. ముఖ్యంగా బొగ్గు రవాణాలో అభివృద్ధి కలిగిందని రైల్వేమంత్రి పేర్కొన్నారు. 1962 ఏప్రిల్ నుంచి 1963 జనవరి వరకు ఈ పదినెలలలోను 132 లక్షల టన్నుల మేరకు సరకుల రవాణా పెరిగింది.

బొగ్గు రవాణా

బెంగాలు, బీహారు రాష్ట్రాలనుంచి రైళ్ళలో బొగ్గు రవాణా పెరిగిందనీ, సర్దార్ స్వరణ్‌సింగ్ పేర్కొన్నారు. ఉక్కు కర్మాగారాలకు బొగ్గు శుద్ధి కర్మాగారాలకు అవసరమైన వేలబొగ్గును రైల్వేలు సరఫరా చేయగలిగాయి. గత పదినెలలలోను బెంగాల్, బీహార్ రాష్ట్రాలనుంచి ప్రతిరోజు 3765 వ్యాగన్లలో బొగ్గు రవాణాజరిగింది.

1961—62 తో పోల్చినప్పుడు 1962—63 లో మొత్తంమీద రైల్వేల రవాణా అభివృద్ధి అయినట్లు మంత్రి వివరించారు. అత్యవసర పరిస్థితి దృష్ట్యా, అదనంగా రక్షణ పరికరాలు సైనికుల రవాణా బాధ్యతలను స్వీకరించవలసివచ్చినప్పటికీ ఉనుకున్న లక్ష్యాన్ని మించి రవాణా జరిగినందుకు సర్దార్ స్వరణ్ సింగు సంతృప్తిని ప్రకటించారు.

ఈశాన్య సరిహద్దు రైల్వేలో 65 శాతం పైగా సరకుల రవాణా పెరిగింది. అత్యవసరపరిస్థితి సమయంలో కూడా ప్రయాణీకుల సర్వీసులను యథాప్రకారం కొనసాగించడం జరిగింది.

అస్సాంలో రైల్వేల అభివృద్ధికి చర్యలు

అస్సాంలో రైల్వేల రవాణా శక్తిని పెంచడానికి యిటీవల కొన్ని సంవత్సరాలుగా చర్యలు తీసుకున్నట్లు రైల్వేమంత్రి తెలియజేశారు. అస్సాం రాష్ట్రంలోకి అస్సాం నుంచి బయటి ప్రాంతాలకు త్వరితగతిని సరుకుల రవాణాను అభివృద్ధి చేయడానికి ఆ చర్యలు తీసుకున్నారు. తిడింగా, ఫారక్కా, కేజరియాఘాట్ మీదుగా కలకత్తా నుంచి సిలిగురి వరకు బ్రాడ్‌గేజ్ రైలుమార్గం 191 కిలోమీటర్ల దూరం వరకు నిర్మించడం జరిగింది. ఇదికాక 80 కిలోమీటర్ల దూరం మీటర్ గేజ్‌ను బ్రాడ్‌గేజి మార్గంగా మార్చడం జరిగింది.

రంగియారావ్ నుంచి ఉత్తరదిశ లక్ష్మీపూర్ వరకు 173 కిలోమీటర్ల దూరం మీటర్‌గేజ్ మార్గాన్ని నిర్మిస్తున్నారు. ఇదేసమయంలో ముర్‌కాంగ్ సేలెక్ వరకు అతి దుర్గమ పర్వత ప్రాంతాలలో 161 కిలోమీటర్ల దూరం రైలు మార్గ నిర్మాణం జరుగుతూ వుంది.

డీసెల్ రైలు ఇంజన్లు

దేశంలో డీజిల్ యింజన్లు ప్రవేశపెట్టడం వల్ల భారీరకం సరకుల రవాణాను సమర్థవంతంగా నిర్వహించడానికి వీలయిందని, రైల్వేమంత్రి తన ప్రసంగంలో వివరించారు.

1961—62 లో 528 కిలోమీటర్ల దూరం విద్యుచ్ఛక్తి రైల్వేల ఏర్పాటు జరిగింది. ఇదికాక 1962—63 లో అదనంగా 329 కిలోమీటర్ల దూరం ఎలక్ట్రిక్ రైలుమార్గాలను ఏర్పాటు చేయడానికి నిర్ణయించారు.

దేశంలో అనేక ప్రాంతాలలో డీసెల్ రైలు యింజన్లను ప్రవేశపెట్టడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఒకగ్యాలన్ మేలురకం డీసెల్ నూనెను వినియోగించి, 400 టన్నుల మైళ్ళ రవాణా సాధ్యం కాగలదని, కాని, ఇదే ప్రమాణంలో గల డీసెల్ నూనెతో రోడ్డుమీద 60 టన్నుల మైళ్ళ రవాణా మాత్రమే సాధ్యం కాగలదని మంత్రి వివరించారు. ప్రతియేటా 150 డీసెల్ ఇంజన్లను నిర్మించాలన్న లక్ష్యం నెరవేరగలదని ఆశిస్తున్నానని దేశంలో తయారయ్యే పరికరాలు ఈ ఇంజన్లలో 90 వంతులు వుండగలవని మంత్రి పేర్కొన్నారు.

చిత్తరంజన్ కర్మాగారంలో విద్యుచ్ఛక్తి రైళ్ల నిర్మాణం అనుకున్నప్రకారంజరుగుతున్నది. బెల్జియం, జర్మని, ఫ్రాన్సు, స్విట్జర్లాండు దేశాలలోని సంస్థలతో విద్యుచ్ఛక్తి రైలు ఇంజన్లు తయారు చేయడానికి ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలియజేశారు. ఇందుకు దేశంలోనే తొలి విద్యుత్ పరికరాల ఫ్యాక్టరీలో పరికరాలు ఉత్పత్తి జరుగుతున్నట్లు వివరించారు.

తృతీయ ప్రణాళిక కాలంలో అదనంగా 1200 మైళ్ళదూరం రైలు మార్గాలను నిర్మించాలని తలపెట్టినట్లు రైల్వేమంత్రి పేర్కొన్నారు. కొత్త ప్రాంతాల అభివృద్ధికి ఖనిజ సంపద వినియోగానికి రవాణాను పెంచడానికే, అదనంగా ఈ రైలు మార్గాన్ని నిర్మిస్తున్నారు.

అంతరరాష్ట్రీయ వర్తకంపై అమ్మకం పన్ను హెచ్చింపు

ఒక శాతంనుండి 2 శాతంకు పెంచుతూ లోకసభలో ఆర్థికమంత్రివే బిల్లు ప్రతిపాదన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19:— అంతరరాష్ట్రీయ వర్తక,వాణిజ్యాలపై అమ్మకంపన్ను ఒకశాతం నుండి 2 శాతానికి పెంచుతూ నేడు లోకసభలో ఆర్థికమంత్రి శ్రీ మురార్జీ దేశాయ్ ఒక బిల్లు ప్రవేశపెట్టారు.

సెంట్రల్ సేల్సుటాక్సు చట్టం (1956) సవరించే నిమిత్తం ఈ బిల్లు ఉద్దేశించబడింది.

అమ్మకం పన్ను హెచ్చింపు రేటు, ఏతారీకు నుంచి అమలులోనికి వచ్చేదీ కేంద్ర ప్రభుత్వం ఒక తేదీని నిర్ణయిస్తుంది.

బిల్లు లక్ష్యాలను, బిల్లు ప్రవేశపెట్టడానికి గల కారణాలను తెలియజేస్తూ ఒక ప్రకటన చేయబడింది. 1956 లో అంతరరాష్ట్రీయ వర్తకంపై విధించబడిన అమ్మకం పన్ను విషయంలో అప్పటినుంచి భారీరంగా ఎట్టి మార్పు చేయడం జరగలేదని, అన్ని విధాల సంపత్తులను పూర్తిగా వినియోగించుకోవలసిన ఆవశ్యకత నేడు ఏర్పడడం దృష్ట్యా, అంతరరాష్ట్రీయ వర్తకంలో అమ్మకాలపై పన్ను రేటును సవరించడానికి సంకల్పించడం జరిగిందని బిల్లుకు సంబంధించిన ప్రకటన వివరించింది.

ఒక వ్యాపారస్థుడు అంతరరాష్ట్రీయ వర్తకం జరుపుతూ ప్రభుత్వానికి అమ్మకం చేసిన ఏ సరుకులైనాసరే— వాటి 'టర్నోవర్' మీద ఒక శాతం నుండి 2 శాతం వరకు అమ్మకం పన్ను పెంపుదల ఉంటుంది. ప్రభుత్వం వారుకాక, ఏ ఇతర రిజిస్టర్డు వ్యాపారస్థునికు అయినాసరే అమ్మకంచేసిన కొన్ని సరుకులకు కూడా హెచ్చింపు రేటు వర్తిస్తుంది.

శ్రీ కృష్ణమూర్తి నాయుడిపై ప్రదేశ్ కాంగ్రెస్ చర్య

హైదరాబాద్, ఫిబ్రవరి 19: శ్రీకాకుళం జిల్లాపరిషత్ అధ్యక్షపదవికి జరిగిన ఎన్నికలో కాంగ్రెసుపార్టీ నిర్ణయించిన అధికార అభ్యర్థి శ్రీ టి. పాపారావుతో పోటీచేసినందుకు శాసనసభ్యుడు శ్రీ వాసిరెడ్డి కృష్ణమూర్తినాయుడిని ప్రదేశ్‌కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ జి. బ్రహ్మయ్య నేడు సస్పెండుచేశారు.

కాంగ్రెసునుంచి ఆయనను ఎందుకు తొలగించరాదో సంజాయిషీ చెప్పవలని కూడా ఆయన శ్రీ కృష్ణమూర్తినాయుడికి నోటీసు ఇచ్చారు.

శ్రీ కృష్ణమూర్తినాయుడి పేరును ప్రతిపాదించిన జిల్లాపరిషత్ సభ్యుడు శ్రీ ఎ. అప్పారావుకూడా శ్రీ బ్రహ్మయ్య ఇలాగే సస్పెండ్ చేస్తూ నోటీసు జారీచేశారు.

రక్షణమంత్రి చవన్ రాజ్యసభకు ఎన్నిక

బొంబాయి, ఫిబ్రవరి 19:— మహారాష్ట్ర శాసన సభ నియోజకవర్గంనుంచి రక్షణమంత్రి శ్రీ వై. బి. చవన్ నేడు రాజ్యసభకు పోటీలేకుండా ఎన్నికయినట్లు ప్రకటించబడినది. మహారాష్ట్ర ప్రదేశ్‌కాంగ్రెసుకమిటీ అధ్యక్షుడు శ్రీ వినాయకరావు పాటిల్ రాజీనామా ఫలితంగా ఏర్పడిన ఖాళీస్థానంనుంచి ఈ ఎన్నిక జరిగినది.

అసెంబ్లీ సమావేశం ప్రారంభం

(1 వ పేజీ తరువాయి)

ఖాన్సులో తెలియ పరచినదనీ, ఆంధ్రాసిమెంటు కంపెనీ కూడా తన పెట్టుబడిని అవసరాలను సిద్ధం చేసుకొగలదనీ శ్రీ బ్రహ్మానందరెడ్డి చెప్పారు. రాష్ట్రంలో దుక్కఇనుముప్లాంటును ఆంధ్రప్రదేశ్ ఫైనాన్షియల్‌కార్పోరేషన్ నెలకొల్పదని శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు.

శ్రీ వెల్లంకి విశ్వేశ్వరరావు: లైసెన్సు ఎప్పుడు ఇచ్చారు? ఇంతవరకూ జరిగిన పనేమిటి?!

మంత్రి: 1962 మే 24న లైసెన్సుకు సిఫారసు చేయబడింది.

శ్రీ వి. శ్రీకృష్ణ: పరిశ్రమను ప్రారంభించడానికి ఆలస్యం ఏమిటి?

మంత్రి: వారికొన్ని పరీక్షలు జరపాల్సివుంటుందనీ, నేషనల్‌మెటలర్జికల్ లాబరేటరీ వాటిని పరిశీలించాల్సివుంటుందని తెలుస్తున్నది.

శ్రీ తెన్నేటి విశ్వనాథం: కేంద్ర ప్రభుత్వ విధానంఅనుసరించి దుక్కఇనుము, ఉక్కుఫ్యాక్టరీలు ప్రభుత్వరంగంలో వుండాలి కదా! ప్రైవేటు రంగంలో ఎందుకు ఇచ్చారు?

మంత్రి: సంవత్సరానికి లక్ష టన్నులవరకూ ఉత్పత్తి చేస్తే ఫ్యాక్టరీలకు కేంద్ర ప్రభుత్వం 'మినహాయింపు' ఇచ్చింది.

శ్రీ వావిలాల: కేంద్ర భారీపరిశ్రమలమంత్రి శ్రీ సి.సుబ్రహ్మణ్యం ఇటీవల మాట్లాడుతూ కొత్తగూడెంలోనే గాక విశాఖపట్నంలో కూడా ఒకప్లాంటును నెలకొల్పనున్నట్లు ప్రకటించారు.

మంత్రి: కళింగా ఇండస్ట్రీసు వారు కొత్తగూడెంలో స్థాపించాలనుకుంటున్నారు. విశాఖపట్నంప్లాంటు నాలుగవ ప్రణాళికలో రావచ్చును. అది ఇప్పుడు పరిశీలనలో వుంది.

శ్రీ జి.మల్లిఖార్జున(కాంగ్రెసు)కు సమాధానం చెప్తూ ఖమ్మం జిల్లాలోని బయ్యారం, మెట్ట తిమ్మాపురం, రామచంద్ర పురంలలో ఒకటిన్నర కోట్ల టన్నుల ముడిఇనుపరాయి నిల్వలు లభించగలవని అంచనా వేసినట్లుగా మంత్రి తెలియజేశారు. దుక్కఇనుము ఉత్పత్తి, ఇనుపరాయి నాణ్యత ఇతర విషయాలమీద ఆధారపడి వుంటుందని మంత్రి చెప్పారు.

కలకత్తాకు చెందిన కళింగా ఇండస్ట్రీసుకు ఎన్నెండులో దుక్కఇనుముఫ్యాక్టరీ నెలకొల్పేందుకు లైసెన్సు యివ్వబడిందనీ, బయ్యారానికి అది ఎంతో దూరంలో లేదనీ స్థానికకంగాదొరికే ఖనిజాన్ని వినియోగించుకోవాలనీ మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి చెప్పారు. గుంద్రాతిముడుగులో 45వేల టన్నుల ఉత్పాదక శక్తిగల ప్లాంటు నెలకొల్పడానికి లైసెన్సుకై ఒకటి దరఖాస్తు చేయగా కేంద్ర ప్రభుత్వం దానినితిరస్కరించినదనీ వారి పథకం సక్రమంగా లేదనీ ఆర్థికమంత్రి చెప్పారు.

చైనా అధీనంలోని భారతయుద్ధఖైదీలకు లేఖలు పంపేవిధానం

ప్రభుత్వ ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19:— చైనీస్ అధీనంలోవున్న భారత యుద్ధఖైదీలకు ఉత్తరాలు వ్రాయడంలో అనుసరించవలసిన విధానాలను గురించి భారత ప్రభుత్వం కొన్ని వివరాలను జారీచేసింది.

యుద్ధఖైదీల శిబిరం ముందుగు వివరాలు తెలిసినవారు జాబులు వ్రాసేటప్పుడు ఈక్రింద పేర్కొన్నవిధంగా వివరాలను తెలియచేయవలసి ఉంటుంది:

1. ఖైదీ సంఖ్య, ర్యాంకు, పేరు.
2. 'భారతీయ యుద్ధఖైదీ'.
3. శిబిరం విలాసం.
4. చైనా.

యుద్ధఖైదీల శిబిరం ముందుగు వివరాలు తెలియనివారు ఈ క్రింది విషయాలను పేర్కొనాలి:

1. యుద్ధఖైదీ సంఖ్య, ర్యాంకు, పేరు.
2. 'భారత యుద్ధఖైదీ'.
3. కేరాఫ్ 56, ఎ. పి. ఒ.

కవరుమీద విలాసం వ్రాసేవైపున ఎడమ ప్రక్క పై భాగంలో పెద్ద అక్షరాలతోటి— "యుద్ధ ఖైదీల సర్వీసు" అని విస్పష్టంగా వ్రాయాలి.

లేఖ పంపేవారి వివరాలు: పంపేవారి పేరు, విలాసం కవరు వెనుక భాగంలోను, లేక పోస్టు కార్డు వెనుకభాగంలోను, ప్యాకెట్టు లేక పార్సిలు అయితే క్రిందివైపు ఎడమప్రక్క మూలలోను స్పష్టంగా వ్రాయాలి.

ఉత్తరాలలోగాని, పోస్టుకార్డులలోగాని వ్రాసే విషయాలు పూర్తిగా స్వంతవిషయాలు, కుటుంబ విషయాలు అయి ఉండాలి. పార్సిల్ లేక ప్యాకెట్టు అయితే, వాటిలో పంపే వస్తువుల వివరాల జాబితా తప్ప, మరెట్టి ఉత్తరాలుపెట్టి పంపకూడదు.

ఉత్తరాలకు, పోస్టు కార్డులకు, అచ్చుకాగితాలకు ఎట్టి తపాలాఛార్జీ ఉండదు. పార్సిళ్ళకు మాత్రం చైనాకు పంపడానికి ఈ క్రిందివిధంగా తపాలా ఛార్జీలు వర్తిస్తాయి.

భూమార్గాన టపా పంపడానికి: 1 కిలోగ్రాముకు రు. 4—08 న.పై.లు. 3 కిలోగ్రాములకు రు. 8—15 న.పై.లు, 5 కిలోగ్రాములకు రు. 11—95 న.పై.లు. 10 కిలోగ్రాములకు రు. 18—40 న.పై.లు.

విమానటపా: మొదటి 250 గ్రాములకు రు. 14—10 న.పై.లు. అంతకుపైన అదనంగా రు. 3—00 లు.

ఉత్తరాలు, పోస్టుకార్డులు, అచ్చుకాగితాలు, భూమార్గాన గాంగ్‌టక్ (సిక్కిమ్), మీదుగాను, పార్సిళ్ళు భూమార్గాన, విమానమార్గాన కూడా చైనాలోని అన్ని ప్రాంతాలకు (టిబెట్‌తోసహా) బర్మామీదిగాను పంపబడతాయి.

అమెరికా రాయబారి ప్రకటనపై శ్రీ బుట్టో వ్యాఖ్య

రావల్పిండి, ఫిబ్రవరి 19:— పాకిస్తాన్‌లోని అమెరికా రాయబారి తూర్పు పాకిస్తాన్‌కు అమెరికా సరాసరి ఆర్థిక సహాయం అందచేయగలదని కావించిన ప్రకటనపట్ల ఆందోళన చెందకలదని పాకిస్తాన్ విదేశ వ్యవహారాల మంత్రి శ్రీ భుట్టో నిన్న యిచ్చట ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

అమెరికా రాయబారి తన ప్రసంగం వివరాలను అందచేశారని, అది ప్రభుత్వ పరిశీలనలో వున్నదని ఆయన తెలియచేశారు.

సంఘసేవకు శ్వాన శాబకాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19:— ఆడుతూ పాడుతూ ఉండే అల్సేషన్ జాతికి చెందిన కుక్కపిల్లలు రెండు, హాయిగా సుఖంగా ఉండే ఇల్లు విడిచి ఇప్పుడు, సంఘసేవ అనే గురుతర బాధ్యతను స్వీకరించాయి.

ప్రధాని నెహ్రూ ఇటీవల ఉత్తర ప్రదేశ్ పర్యటనకు వెళ్ళినప్పుడు అక్కడ ఆయనకు ఈ కుక్కపిల్లలు కానుకగా ఇవ్వబడినాయి.

ఢిల్లీ పోలీసువారు ఇప్పుడీ శ్వానశాబకాలను [illegible]దళంలో చేర్చారు.

ఆంధ్రప్రదేశ్ గవర్నర్ కార్యక్రమం

బందరు, ఫిబ్రవరి 18:— జిల్లాకలెక్టరు నుండి చేరిన కార్యక్రమం ప్రకారం ఆంధ్రప్రదేశ్ గవర్నరు శ్రీ నగేశ్ మార్చి 3 న బందరు వస్తున్నారు.

కాంగో అనుభవించిన్న దేశాలకొకగుణపాఠమే

సమితి ఆఫ్రికా ఆర్థిక సహాయసంఘం సమావేశంలో కసావుబూ ఉద్ఘాటన

లియోపోల్డ్‌విల్, ఫిబ్రవరి 19:- కాంగో అనుభవం చిన్న దేశాలన్నింటికి గుణపాఠం కాగలదని తా నాశిస్తున్నానని, రాజకీయస్వాతంత్ర్యం కేవలం ఒక సాధనంమాత్రమేఅని, స్వాతంత్ర్యాన్ని పదిలపరచడానికి ఆర్థిక స్వాతంత్ర్యం అత్యవసరమని, నిన్న యిచ్చట ఆఫ్రికాకు సంబంధించిన మిత్రరాజ్యసమితి ఆర్థికసంఘం పంచమ వార్షికోత్సవ ప్రారంభ సమావేశంలో ప్రసంగిస్తూ కాంగోలీస్ ప్రెసిడెంట్ జోసెఫ్ కసావుబూ ఉద్ఘాటించారు.

ఆఫ్రికాదేశాలలో కాంగో, ఆర్థికంగా అభివృద్ధి చెందిన దేశాలలో ఒకటి అని, కాని రాజకీయ స్వాతంత్ర్యం వచ్చినవెమ్మట, ఈ ఆర్థికాభివృద్ధి చిన్నాభిన్నమైపోయినదని ఆయన అన్నారు.

సమితి ఆర్థిక సంఘం చర్చించనున్న ఎజెండాలో ఆఫ్రికాలో ఆర్థిక సాంఘిక ధోరణులు, ఆఫ్రికాకు అంతర్జాతీయ సహకారం, ఆఫ్రికా అభివృద్ధి బ్యాంకు నిర్మాణానికి చెందిన ముసాయిదా కలవు.

నిన్నటి ప్రారంభసమావేశంలో కాంగోలో మిత్రరాజ్య సమితి కార్యకలాపాలకు ఆధ్వర్యం వహించిన ఘనా జాతీయుడు రాబర్ట్ గార్డినర్ ప్రసంగిస్తూ ఇతరదేశాల సహాయాన్ని చక్కగా వినియోగించుకొనడానికి, దానివల్ల గరిష్ఠ ప్రయోజనాలు సాధించడానికి, ఆఫ్రికాదేశాలు తమ స్వంత వనరులన్నింటిని ఉపయోగించుకోవాలని సలహా యిచ్చారు. ఆఫ్రికా దేశాలు తమ లక్ష్యాలకు అనుగుణంగా అభివృద్ధిని సాధించాలంటే, తమకుతామై కొన్ని స్పష్టమైన నిర్ణయాలు కావించుకోవాలని, ఈ నిర్ణయాలు క్లిష్టంగా వున్నప్పటికీ, వాటిని అమలుజరపడానికి శక్తినంతటినీ కేంద్రీకరించాలని ఆయన ఉద్బోధించారు.

వ్యవసాయము, ఆర్థిక పరిస్థితులను గురించి ప్రస్తావిస్తూ వ్యవసాయోత్పత్తుల ధరలు చాల తక్కువగా వున్నట్లు పరిశీలనవల్ల తెలియవచ్చినదని, వ్యవసాయోత్పత్తుల వర్తకంలో విధించబడిన షరతులు, విదేశమారక ద్రవ్యాన్ని ఆర్జించడానికి ఆటంకంగా వున్నాయని, ఆఫ్రికా దేశాలు విదేశమారక ద్రవ్యాన్ని సంపాదించి, ఉత్పత్తిని బహుముఖాలుగా పెంపొందించడానికి కృషి చేయాలని ఆయన సూచించారు.

ఆఫ్రికా రాజ్యాలకు శ్రీ కృశ్చేవ్ హామీ

మాస్కో, ఫిబ్రవరి 18:— ఆఫ్రికా ఆర్థిక పురోగతికి, స్వాతంత్ర్యానికి 'శాంతి, వలసతత్వ నిర్మూలనం' అత్యంతఆవశ్యకమని లియోపోల్డ్‌విల్‌లో జరుగుతున్న సమితి ఆర్థిక మహాసభకు ఒక సందేశం పంపుతూ సోవియట్ ప్రధాని శ్రీ కృశ్చేవ్ సూచించారు.

ఆఫ్రికా రాజ్యాలకు స్వలాభాపేక్షలేని సోదర భావంతో రష్యా యథాప్రకారం ఆర్థిక, సాంకేతిక సహాయాంచేయగలదని, మహాసభ విజయవంతం కావాలని కోరుతున్నామని సోవియెట్ ప్రధాని ప్రకటించినట్లు 'టాస్' వెల్లడించింది.

చైనీస్ అధీనంలో ఇంకా 3237 మంది యుద్ధఖైదీలు

రాజ్యసభలో రక్షణమంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19:— చైనీస్ అధీనంలో ఉన్న భారత యుద్ధ ఖైదీలను తిరిగి రప్పించే విషయంలో ప్రభుత్వం ఇంతవరకు ఎట్టి గట్టి చర్యలు తీసుకోలేదని రక్షణమంత్రి శ్రీ వై. బి. చవన్ నేడు రాజ్యసభలో ప్రశ్నోత్తరాల సమయంలో తెలియజేశారు.

కృష్ణచంద్ర అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ శ్రీ చవన్, ఇంకా చైనీస్ అధీనంలో 3,237 మంది ఖైదీలు ఉన్నారని స్వస్థులైన 12 మంది శవాలను కాక ఇప్పటివరకు 729 మంది భారత యుద్ధ ఖైదీలను భారత ప్రభుత్వానికి అప్పగింత పెట్టారని ఆయన వివరించారు. చైనీస్ వశంలో ఉన్న ఖైదీలలో 10 మంది మరణించినట్లుగా చైనీస్ తెలియజేశారని కూడా ఆయన అన్నారు.

'శ్రీ కైలాస' శిఖర ఆరోహణకు భారత యువకుల తొలిజట్టు

అహమ్మదాబాద్, ఫిబ్రవరి 18:— గుజరాత్‌కు చెందిన పర్వతారోహక బృందం 22,742 అడుగుల ఎత్తుగల 'శ్రీకైలాస్' శిఖరారోహణ వచ్చే వేసంగిలో జరపడానికి నిశ్చయించింది. ఈ బృందంలో ఏడుగురు యువకులు అయిదుగురు యువతులు ఉండగలరట.

ఘర్‌వాల్ ప్రాంతంలోని ఇతర శిఖరాలను కూడా అధిరోహించడానికి ఈ బృందం ప్రయత్నించగలదట. మేరు, వాసుకి, స్వచ్ఛంద శిఖరాలు అధిరోహించాలని వీరి ఆశయం.

శిఖరారోహకబృందం అధ్యక్షుడు శ్రీ అరవింద్ నరోత్తమ్‌దాస్ విలేఖరులతో మాట్లాడుతూ ఇందుకు లక్షరూపాయలు ఖర్చుకాగలదని వెల్లడించారు. ఇంత ఎత్తుగల హిమాలయ శిఖరం అధిరోహించడం భారత యువతీ యువకుల కిది తొలిఅనుభవమనిఆయన వివరించారు.

హిమాలయ ప్రాంతంలోని ఎత్తయిన శిఖరాలలో శ్రీ కైలాస శిఖరం నాల్గవది.

క్యూబానుండి సోవియట్ సైనికుల ఉపసంహరణ

మూడువారాలలో పూర్తికాగలదట

వాషింగ్టన్, ఫిబ్రవరి 19:— క్యూబాలో ఇప్పటికీ వున్న కొన్ని వేలమంది సోవియెట్ సైనికులను వచ్చేమూడువారాలలోగా ఉపసంహరించుకోనున్నట్లు సోవియట్ యూనియన్ అమెరికాకు తెలియచేసిందని వాషింగ్టన్‌లోని దౌత్యవర్గాలవారు తెలియజేశారు.

సంగ్రహ ప్రకటనలు

నోటీసు

మునిసిపల్ ఆఫీసు, పెద్దాపురం.

సవరణ కాబడిన 1920 సంవత్సరపు ఆంధ్రప్రదేశ్ (ఆంధ్ర ఏరియా) జిల్లా మ్యునిసిపాలిటీల చట్టములోని సెక్షను 78 మరియు 78(బి)ని ననుసరించి జారీచేయబడినది.

ఇందుమూలముగా అందరకు తెలియచేయునది ఏమనగా డి. 15—2—1963 తేదీగల నెం 397 రు తీర్మానంలో పెద్దాపురం పురపాలక సంఘంవారు, పెద్దాపురం మ్యునిసిపల్ ఏరియాలోనున్నట్టి, మరియు ప్రత్యేకముగ వ్యవసాయ పనులకు మాత్రమే వుపయోగింపబడుచున్నట్టి భూములపై ప్రస్తుతము ఆంధ్రప్రదేశ్ ఆంధ్ర ఏరియా జిల్లామ్యునిసిపాలిటీల చట్టములో నందలి సెక్షను 81 (2) ప్రకారం విధింపబడు చున్న ఆస్తిపన్ను విధానముకు బదులు ఆ చట్టమునందలి సెక్షను 81(4) ప్రకారం ఆయా సవరణ కాబడిన మద్రాసు జిల్లాబోర్డులచట్టములో నందలి సెక్షన్ 79లో చెప్పబడినవిధముగా ఆయా భూములపై ప్రభుత్వమువారికి చెల్లించుచున్న వాటర్‌రేటు, ఇతర సెస్సులతోసహా కాంట్రిబ్యూసను సాలుసరి విలువగా నిర్ణయింపబడిన దానిపైన కొంతభాగముగా ఆస్తిపన్ను విధించు విధానమును డి. 1—4—1963 తేదీనుంచి అవలంబించుటకు నిర్ణయించి పదరు వాటర్‌రేటు యితర సెస్సులతోకూడిన లాండురివిన్యూ పందు అర్థసంవత్సరమునకు జనరల్ పర్పసెస్ నిమిత్తం 16 శాతము ప్రకారం 1—4—63 తేదీనుండి మ్యునిసిపల్ ఏరియాలోగల వ్యవసాయపనులకు మాత్రమే వుపయోగింపబడు చున్నట్టి భూములపై ఆస్తిపన్ను విధించుటకు తీర్మానించియున్నారు. అందులకు సంబంధించిన వారు, ఈ విషయమై వారి ఆక్షేపణలుగాని సలహాలుగాని వ్రాతమూలకముగా పెద్దాపురం పురపాలక సంఘంవారికి డి. 20—3—1963 తేదీనిగాని లేదా అంతకుముందుగాని మ్యునిసిపల్ ఆఫీసుకు చేరువిధముగా దాఖలుచేసుకొనవచ్చునని, పురపాలక సంఘంవారు ఆలోచించెదరని ఆంధ్రప్రదేశ్ (ఆంధ్ర ఏరియా) జిల్లామ్యునిసిపాలిటీల చట్టము నందలి సెక్షను 78 లో ఉపసెక్షను 3 ప్రకారం తెలియజేయడమైనది.

(సం.) డి. పి. సుబ్రహ్మణ్యం,
మ్యునిసిపల్ కమీషనరు.



రు. 38 కోట్లకు ఆంధ్రలో హైవేస్ పథకాల నిర్ణయం

ఇంజనీర్ శ్రీ రాఘవేంద్రరావు వివరణ

ఏలూరు, ఫిబ్రవరి 18:— శ్రీ హెచ్. రాఘవేంద్రరావు (సూపరింటెండింగ్ ఇంజనీరు హైవేసు) ఇక్కడి రోటరీక్లబ్‌లో శుక్రవారం జాతీయ రహదారులనుగూర్చి ప్రసంగించారు.

రోడ్ కాంగ్రెసు రూపొందించిన 20 ఏండ్ల జాతీయ రహదార్ల పథకములో మన రాష్ట్రానికి రు 38 కోట్ల ఖర్చుతో పథకాలు తయారైనాయని కాని వాటికి కావలసిన నిధులు—అనేక కారణాలవల్ల అందటంలేదని ఆయన అన్నారు. మోటారుబండ్లపై విస్తారంగా పన్నువసూలు చేస్తున్న ప్రభుత్వముకు రోడ్లను మంచిస్థితిలో వుంచవలసిన బాధ్యతగలదని, రోడ్లుపాడైపోతున్నందున దానిని ప్రభుత్వానికి వినిపించేటంత తీవ్రంగా హెచ్చరికలు చేయటం జిల్లాబోర్డుల కాలలేదని ఆయన అన్నారు.

రెండెడ్ల బండ్ల చక్రాలు వెడల్పుగా లేనందువలన రోడ్లు త్వరితంగాపాడైపోతున్నాయని బండ్లపన్ను విధించటం అవసరమని అన్నారు. మన ప్రజ రోడ్లను ఉపయోగించటం ఇంకా నేర్చుకోవాలన్నారు.

శ్రీ దాదావిశ్వేశ్వరరావు అధ్యక్షత వహించారు. శ్రీ ఆర్. వి. నరసింహారావు వందనాలర్పించారు.

గుడివాడ తాలూకా గ్రామోద్యోగుల విరాళం రు. 2000 లు

గుడివాడ, ఫిబ్రవరి 18:— గుడివాడ తాలూకా గ్రామోద్యోగులు రక్షణా నిధికి సుమారు రు 2000 విరాళం ఇచ్చారు. వెంట్రప్రగడ ఫిర్కానుంచి శ్రీయుతులు శీతంరాజు నారాయణరావు, బి. నాగభూషణరెడ్డి చెరొక 116—00, తదితరులుకలసి 830—00, పామర్రు ఫిర్కాలో శ్రీ యస్. భాస్కరరావు రు 200, శ్రీయుతులు యస్. రాజారావు, పి. సత్యనారాయణ, సి.హెచ్. మాధవరావు, ఆర్. పురుషోత్తమరావు తలా రు 116 లు, తదితరులు కలసి రు 1339 లు నందివాడఫిర్కా శ్రీ యస్. బ్రహ్మరాజు రు 116—లు తదితరులు రు 805—లు ఇచ్చారు. తాలూకా ఆఫీసు సిబ్బంది ఒకరోజు జీతం 154 విరాళమిచ్చారు. (మ.వి.)

సపట్ మలాం
దగ్గర వుంచుకొనడానికి మీరు ఇష్టపడతారు.

తామర, గజ్జి, పాదాలలోను, బొటమన వ్రేళ్లలోను పగుళ్లకు, మొటిమలకు, పుండ్లకు, కురుపులకు దీనిని మీ ఇంటిలో తప్పక ఉంచుకొనండి.
మంట పుట్టదు, చర్మమును మృదువుగా నుంచును.
తయారుచేసినవారు: సపట్ అండ్ కంపెనీ, బొంబాయి-2
ఏజెంట్లు:
ట్రేడ్ ప్రమోటింగ్ కార్పొరేషన్,
పి. బి. 350 విజయవాడ—2.
R.P.C.

లిటిల్స్
గ్రైప్ వాటర్

చంటిబిడ్డలకు ఎడబిడ్డలకు తరచువచ్చే అజీర్ణము మొదలైన ఉదరవ్యాధులనునివారించును. ఉదరమును చక్కబెట్టుటతో పిల్లల ముఖము ఆనందంతో వికసింపజేయును.
తయారుచేయువారు.
లిటిల్స్ ఓరియంటల్ బామ్ అండ్ ఫార్మక్యూటికల్స్ లిమిటెడ్,
మద్రాసు - 2.



విజయ ఫౌండరీ
పాపునాయకన్‌పాళెం, కోయంబుత్తూరు.
GRAMS 'VIJAYAPUMPS' PHONE 2782 & 3932
బ్రాంచి: 9/13-7-5 రాంగోపాల్ వీధి, విజయవాడ.

ప్రయివేటు విద్యాసంస్థలు ప్రజల సహాయంతో వర్ధిల్లాలి

—: x :—

ప్రభుత్వసహాయంకోసం ఎదురుచూడరాదని భీమవరంసభలో మంత్రి పి.వి.జి.రాజు సలహా

భీమవరం, ఫిబ్రవరి 19:— "ఆంధ్రప్రదేశ్‌లోని కొన్ని ప్రయివేట్ కాలేజీలలోని పరిస్థితులు బొత్తిగా అధ్వాన్నంగా వున్నవి. అవి ప్రజావిశ్వాసాన్ని చూరగొన లేకపోవడమే అందుకు ముఖ్యమైన కారణం" అని మొన్న యిక్కడ ఎఫిలియేటెడ్ కాలేజీలో అధ్యాపకుల సంఘం పదునయిదవ వార్షిక సభను ప్రారంభోత్సవం చేస్తూ విద్యాశాఖమంత్రి శ్రీ పి. వి. జి. రాజు అభిభాషించారు.

భీమవరం కాలేజీని సమర్థంగా, సుక్రమంగా నిర్వహిస్తున్నందుకు పాలకవర్గాన్ని మంత్రి అభినందించారు.

సభ్యులకు శ్రీ కాసేశ్వరరావు స్వాగతం పలికారు. స్వాగతపత్రాన్ని మంత్రికి శ్రీ వెంకయ్యనాయుడు సమర్పించారు.

శ్రీ ఏ. ఎస్. సుబ్రహ్మణ్యం ఎఫిలియేటెడ్ కాలేజీలలోని పరిస్థితులను తెలియజేస్తూ మంత్రికి మెమోరాండం సమర్పించారు.

సభకు స్థానిక కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ లక్ష్మీకాంతరావు అధ్యక్షత వహించారు.

రాష్ట్రంలోని వివిధప్రాంతాలనుంచి 150 మంది ప్రతినిధులు సభకు వచ్చారు.

మంత్రి తన ఉపన్యాసంలో ప్రయివేటు సంస్థలయందు ప్రజలకు విశ్వాసం కలుగక పోవడం వాటి దుస్థితికి కారణమని చెప్పారు. అందుచేతనే రాష్ట్రం మొత్తంలో ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో పాలిటెక్నిక్ సంస్థలు మూడు మాత్రమే నెలకొల్పబడినవన్నారు. సంస్థలు స్థాపించి నిర్వహించగల వ్యక్తులకు మన రాష్ట్రంలో కొరతలేదు. సైనిక స్కూళ్లకు డబ్బు చెల్లించే విద్యార్థులను మనరాష్ట్రమే హెచ్చుమందిని పంపిస్తున్నదని మంత్రి ఉదహరించారు.

ప్రయివేటు సంస్థలు ప్రభుత్వ సహాయం కోసం ఎదురుచూడక స్వశక్తిమీద ప్రజాసహాయం మీద నిలబడగలగాలని చెప్పారు. ప్రయివేటు సంస్థలలో ఉన్నత ప్రమాణాలను సాధించకపోతే ప్రభుత్వం కలుగజేసుకోవలసి వుంటుందనికూడ ఆయన సూచించారు.

వైజ్ఞానిక, సాంకేతిక విద్యాభ్యాసానికి వీలు కలిగించగల భాషే బోధన భాషగా వుండాలని కూడా ఆయన అన్నారు.

విద్యాదర్శాల సాఫల్యానికి తోడ్పడవలసిందిగా మంత్రి అధ్యాపకుల నుద్బోధించారు.

ఖమ్మం జిల్లాకు నాగార్జునసాగర్ నీరు

1966 నాటికి లభించగలదని శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి వివరణ

ఖమ్మం, ఫిబ్రవరి 17:— రాష్ట్ర జలవిద్యుత్ శాఖామంత్రి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి పాలేరు సమితి కార్యాలయ నూతన భవన నిర్మాణానికి సంబంధించిన కొన్ని గదులకు 14 వ తేదీని శంకుస్థాపన చేశారు. సభకు పరిషత్ అధ్యక్షుడు శ్రీ జలగం వెంగళరావు అధ్యక్షత వహించారు. పాలేరు బ్లాకు అధ్యక్షుడు శ్రీ ఆర్. సత్యనారాయణరావు స్వాగతం చెప్పారు. పాలేరు బ్లాకులో ముఖ్యమైన గ్రామాలకు విద్యుచ్ఛక్తిని కలుగజేయాలని ఆయన కోరారు.

ఖమ్మం జిల్లాలో పాలేరు, వైరా ప్రాజెక్టుల ఆవశ్యకతను గురించి అధ్యక్షులు వివరించారు. జిల్లాకలెక్టరు శ్రీ యం. అసదుల్లా సంయాద్ జిల్లాలోని నిర్మాణాత్మకపనులను గురించి ప్రసంగించారు.

శ్రీ సుబ్బారెడ్డి యిలా అన్నారు: "ఖమ్మంజిల్లా వెనుకబడ్డ ప్రాంతమని విన్నప్పుడు నాకు చాలా విచారం కలుగుతుంది. నిజానికి ఈ జిల్లాకూడా అభివృద్ధిపథంలో వున్న జిల్లాయే 1966సంవత్సరంనాటికి నాగార్జునసాగరంనీరు మీకు పూర్తిగా లభించగలదు. నీటిసరఫరాలేని వారికి ముందుగా విద్యుత్తు లభించగలదు. ప్రభుత్వం ప్రాజెక్టుల స్కీముల విషయమై మొదట పరిశీలిస్తుంది. ఢిల్లీలోనుండి ప్లానింగ్ స్కీం మనకు వస్తే కుదరదు. ప్లానింగ్ స్కీం గ్రామీణ ప్రాంతాలనుండి ఢిల్లీకి పోవాలి. అప్పుడే ప్రణాళికా విజయం జరుగుతుంది".

శ్రీ సుబ్బారెడ్డి సమితుల విషయమై ప్రసంగిస్తూ—'బ్లాకుఆఫీసులు, తాలూకా ఆఫీసు లవలె ప్రాంతీయ అధికారప్రభుత్వసంస్థలుగా రూపొందింపబడనున్నవని, సమితులు పంచాయితీలపై గురుతరమైన బాధ్యతలు వున్నవనీ ఆయన అన్నారు.

సమితి ఉపాధ్యక్షుడు శ్రీ కిష్టయ్య కృతజ్ఞత చెప్పారు.

పెరవలిసమితిలో తాడిపర్రు ఉత్తమపంచాయితీగా ఎన్నిక

పెరవలి, ఫిబ్రవరి 18:— పెరవలి బ్లాకు లెవెల్ జడ్జింగు కమిటీ ఆర్. డి. ఒ. శ్రీ యమ్. శివాజీరావు (కొవ్వూరు) అధ్యక్షతను సమావేశమై 1961—62 సాలుకు 'తాడిపర్రు' పంచాయతీ ఉత్తమపంచాయతీగా నిర్ణయించారు. శ్రీ గారపాటి వెంకట సుబ్బారావు తాడిపర్రు పంచాయతీ అధ్యక్షుడు. (మ. వి)

వివాహ మహోత్సవాలు

విజయవాడ, ఫిబ్రవరి 18:— ఆంధ్రప్రభ ఉపసంపాదకుడు శ్రీ ఉప్పులూరి వెంకట సుబ్బారావుగారి ద్వితీయపుత్రిక చి. సౌ. విజయలక్ష్మికీ, శ్రీ మల్లవరపు సత్యనారాయణగారి తృతీయ పుత్రుడు చి. రామకృష్ణారావుకూ శనివారం రాత్రి ఇక్కడ వైభవోపేతంగా వివాహంజరిగింది

* * *

పెడన, ఫిబ్రవరి 18:— శ్రీ వెంపటి సత్యనారాయణగారి ప్రథమ కుమార్తె చి. సౌ. రాధాకృష్ణవేణికీ, శ్రీ శేషు(?) నాగయ్యగారి తృతీయ పుత్రుడు చి. రాధాకృష్ణమూర్తికీ నిన్న ఉదయం ఇక్కడ అతివైభవంగా వివాహం జరిగింది.

* * *

కావలి, ఫిబ్రవరి 18:— శ్రీ బేతిరెడ్డి బలరామయ్యగారి కుమార్తె చి. సౌ. సరోజినికీ, శ్రీ బొంతా జాలయ్యగారి తమ్ముని కుమారుడు చి. వెంకటేశ్వరరావుకూ ఆదివారంనాడు శుభగుంటలో వైభవంగా వివాహం జరిగింది.

* * *

బందరు, ఫిబ్రవరి 17:— శ్రీ వేగుంట కొండయ్య కుమార్తె చి. సౌ. జాన్సికిని, శ్రీ వంజారి కృష్ణారావు కుమారుడు శ్రీ విజయమోహన్‌కును వివాహము 13 వ తేదీని క్షీర పండరీక్షేత్రమున జరిగింది.

* * *

కాకినాడ, ఫిబ్రవరి 17:— స్థానిక మున్సిపల్ కమీషనర్ శ్రీ బి. రబీంద్రనాథ్ కుమార్తె చి. సౌ. రాణికిని, విజయవాడ వాస్తవ్యులు శ్రీ కె. రామంకుమారుడు శ్రీ శివాజీకిని 13 వ తేదీని ఇక్కడ వివాహం జరిగింది.

* * *

కాకినాడ, ఫిబ్రవరి :17— దక్షిణ రైల్వే అసిస్టెంటు పబ్లిక్ వర్క్సు ఇన్‌స్పెక్టరు (ద్వారపూడి) శ్రీ తల్లాప్రగడ సుబ్రహ్మణ్యమునకును శ్రీ పోలేటి శేషగిరిరావు (గిరి అండ్ కో) రెండవ కుమార్తె చి. సౌ. సూర్యకాంతంకును ఇక్కడ ఫిబ్రవరి 14 వ వివాహం జరిగింది.

చురుకుగా భూమి పన్నుల వసూళ్లు

గ్రామాధికార్లకు జిల్లాకలెక్టరు ప్రోత్సాహం

యలమంచిలి, ఫిబ్రవరి 17:— ఇక్కడి తాలూకా ఆఫీసులో గ్రామోద్యోగుల సమావేశం జరిగింది.

తాలూకాలో రక్షణ నిధి సేకరణ, భూమి పన్నుల వసూలు చాలా చురుకుగా జరగాలని విశాఖ జిల్లా కలెక్టరు శ్రీ పి. వి. రత్నంఅన్నారు.

ఇంతవరకు జరిగిన పన్నులవసూళ్లు తృప్తికరంగా లేవని మాసాంతానికి 80 శాతం పన్నులు వసూలు కావాలని ఆయన అన్నారు.

రాజభవన్ వార్తలు

హైదరాబాద్, ఫిబ్రవరి 18:— "ఫిల్మ్ తారల" ఉత్సవంలో పాల్గొనడానికై వచ్చిన 'సినిమా తారలు' రాజభవన్‌లో జరిగిన తేనీటివిందుకు వచ్చారు.

గవర్నరు దంపతులు ఫతే మైదానులో జరిగిన 'ఫిల్మ్ తారల' ఉత్సవంలో పాల్గొన్నారు.

శ్రీమతి రాజ కుమారి శినగోర్ సికిందరాబాద్ హిందీవిద్యాలయాన్ని సందర్శించారు.

ఉపాధ్యాయులు జాతీయదృష్టి పెంపొందించుకోవాలి

—: x :—

అల్లిఘర్ సభలో కేంద్ర మంత్రి డాక్టర్ శ్రీమాలి ఉద్బోధ

అల్లీఘర్, ఫిబ్రవరి 19:— చైనీస్ దురాక్రమణను ఎదుర్కోడానికిగాను జాతి క్లిష్టపరిస్థితికి లోనైఉన్న ఈ సమయంలో ఉపాధ్యాయులు తమజీతాలు పెంచాలని ప్రభుత్వంపై ఒత్తిడితేరాదని కేంద్ర విద్యామంత్రి డాక్టర్ కె. ఎల్. శ్రీమాలి నిన్న ఇక్కడ ఉపాధ్యాయులకు సలహాఇచ్చారు.

ఆగ్రా విశ్వవిద్యాలయ ఉపాధ్యాయుల సమ్మేళన సమావేశానికి ప్రారంభోత్సవం చేస్తూ డాక్టర్ శ్రీమాలి ఉపాధ్యాయులు జాతీయ దృష్టిని అభివృద్ధిచేసుకోవాలని, విద్యార్థులలో కూడా అట్టి దృష్టిని ఏర్పడేటట్లు వారు చేయాలని, దేశంలో జాతీయసమైక్యతను సాధించడంలో వారు గురుతరబాధ్యతలను తమభుజస్కంధాలపై వేసుకుని అందుకై కృషి చేయాలని ఉపాధ్యాయులను కోరారు.

శాస్త్ర, సాంకేతిక విజ్ఞానాలను పెంపొందించుకొని ... దేశంతో ... పోరాటం సాగించవలసివున్నదని, కనుక ఉత్తమమైన విద్యార్థులను చేర్చుకుని, దేశంలో ఉత్తమవిద్యా సంస్థలు అభివృద్ధి అయేటట్లు, ఉపాధ్యాయులు గట్టిగా కృషిచేయవలసి ఉన్నదని కేంద్రవిద్యా మంత్రి ఉద్బోధించారు.

"పేదవారు, అర్హులు అయిన విద్యార్థులకు ధనరూపంలో ఋణాలు ఇచ్చి, వారికి ఉద్యోగాలు వచ్చిన తరవాత తిరిగి ఆ ఋణాలు రాబట్టుకునే పద్ధతిలో ప్రభుత్వం ఇటీవల ఒక పథకాన్ని ప్రారంభించిందని డాక్టర్ శ్రీమాలి తెలియజేశారు. ఇట్టి విద్యార్థులలో ఉపాధ్యాయవృత్తిని చేపట్టినవారికి ఋణంలో ఏటేటా నూటికి 10 రూపాయలు రిబేట్ ఇవ్వబడుతుందని కూడా ఆయన వివరించారు.

ధాన్యం ధరలో మాంద్యం

రైతులలో అలజడి

నెల్లూరు, ఫిబ్రవరి 18:— ధాన్యంధర పడిపోవటం వలన యీ ప్రాంతాల రైతులు చాలా అలజడి చెందుతున్నారు. అనలేవంటలు యీ సంవత్సరం పండక రైతులు సతమతమవుతున్నారు. ... యీ సంవత్సరం ... తున్నారు.

అప్పుల ... పెరుగుదల, ... వ్యవసాయ ... మాంద్యం, పన్నుల భారం, నాసి పంట, ఇంకన్నీ యీ ప్రాంతం రైతుల దుస్థితికి కారణమవుతున్నాయి. దీని నివారణకు ప్రభుత్వం ... తప్పదు. (మ. వి)

ఇటీవల విజయవాడలో శ్రీ రామానాటక సభ్యులు ... కల్యాణమహోత్సవములు జరిగినవి. ప్రతిరోజు రాత్రి హరికథలు, ... బుర్రకథలు చెప్పబడినవి.

గంజి కేంద్రాలు ప్రారంభించాలని స్వర్ణకారుల మొర

నెల్లూరుసంఘం విజ్ఞప్తికి కలెక్టరు సానుభూతి

నెల్లూరు, ఫిబ్రవరి 18:— బంగారం కంట్రోలు వల్ల తమకు ఉత్పన్నమైన కఠిన జీవిత పద్ధతులను గురించి స్థానిక స్వర్ణకారుల సంఘం జిల్లా కలెక్టరుకు మొన్న విజ్ఞాపన సమర్పించుకొన్నది. ఇక్కడవున్న వేయికుటుంబాలకు నెలకు కుటుంబంఒకటికి రు. 100 లుచొప్పున ప్రభుత్వము ఋణమివ్వాలని, పట్టణంలో తమ నిమిత్తం గంజికేంద్రాలు ప్రారంభించాలని అభ్యర్థించింది.

... పి. దబ్బయ్య, డి. శాఖలోను స్వర్ణకారులకు ప్రత్యామ్నాయంగా పనులు చూపాలని కోరుతూ శ్రీయుతులు జి. పి. కొండయ్య (యం. ఎల్. ఏ.) ఆర్. దేవానందం, వి. సుబ్బారాయులు, డి. శేషయ్య ప్రభృతులు కలెక్టరు శ్రీ యం. పి. రాజగోపాల్ వద్దకు రాయబారం పోయారు. 14 వ వన్నె తయారీ బంగారాన్ని స్వర్ణకారులకు ప్రభుత్వం సరఫరాచేయించాలని కూడ వారు కోరారు.

బ్రూక్ బాండ్ టీ
ప్యాకెట్టులలో
మీకు లభించేవి


NATIONAL DEFENCE GIVE FOR VICTORY
బ్రూక్ బాండ్ టీనే
ఎల్లప్పుడూ కొనండి

కాకినాడలో మోటారు రవాణా కంపెనీ ప్రారంభోత్సవం

అమలాపురం, ఫిబ్రవరి 18:— కాకినాడలోని సుప్రసిద్ధ శ్రీరామదాసు మోటారు రవాణా కంపెనీ వారిశాఖానికశాఖకు నిన్నటియుదయమట ప్రారంభోత్సవము జరిగింది. శ్రీ ... సూర్యనారాయణ (ఎమ్. ఎల్. ఏ.) అధ్యక్షత వహించారు. కంపెనీ సంయుక్త మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఎస్. సూర్యనారాయణమూర్తి స్వాగతంచెప్పారు. శ్రీ ఎస్. శ్రీరామమూర్తి వందన సమర్పణ చేశారు.

ఈశాఖ యిప్పటినుండి పార్సెల్ మినహా, దిగుమతులకు ఉపయోగించ బడును.

వ్యాసరచన పోటీఫలితాలు

''భారతదేశము సంపద పౌరకర్తవ్యం'' గురించి శ్రీకోనసీమ అభివృద్ధి సంఘమువారు రాష్ట్రము సంపదలికాలేజీవిద్యార్థులలో జరిపించిన వ్యాసరచన పోటీలలో దిగువ బహుమతులు ప్రకటించ బడినవి:

మొదటిబహుమతి: ఇంగ్లీషు, తెలుగు: శ్రీ బి. రంగారావు, వి. ఆర్. కాలేజి, నెల్లూరు, ద్వితీయము: శ్రీ పి. శ్రీమన్నారాయణ, పి. ఆర్. ప్రభుత్వ కళాశాల, కాకినాడ. (మ. ఏ.)

పెనుబల్లి హైస్కూలుకు కొత్త భవనం

మంత్రి డాక్టర్ చెన్నారెడ్డిచే ప్రారంభోత్సవం

ఖమ్మం, ఫిబ్రవరి 18:— రాష్ట్ర ప్రణాళికా శాఖామాత్యులు డా. ఎం. చెన్నారెడ్డికి డా. జహీర్ అహ్మద్‌కి మధిర తాలూకా పెనుబల్లిలో ఘనమైన స్వాగతం యివ్వబడినది.

పెనుబల్లి జిల్లాపరిషత్ హైస్కూల్ నూతన పాఠశాలా భవనానికి డా. చెన్నారెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం జిల్లాపరిషత్ అధ్యక్షులు శ్రీ జలగం వెంగళరావు అధ్యక్షతన బహిరంగ సభ జరుపబడింది.

అతిధులకు శ్రీ జె. కొండలరావు స్వాగతం చెప్పారు. డా. చెన్నారెడ్డి, జహీర్ అహ్మద్ స్థానిక గ్రామపంచాయితీ కమిటీ కృషిని అభినందించారు.

• • •

మధిర తాలూకా కిష్టారం గ్రామంలో శ్రీ జె. వెంగళరావు అధ్యక్షతన ప్రాంతీయ గ్రామ పంచాయితీ అధ్యక్షుల మహాసభ జరుపబడింది. శ్రీ ... అతిథులకు స్వాగతం చెప్పారు. కల్లూరు బ్లాకుసమితి అధ్యక్షులు శ్రీ ... నరసయ్య పరిచయం చేశారు.

గుడివాడ మునిసిపల్ చైర్మన్ శ్రీ కోగంటి రాజబాపయ్యగారి అధ్యక్షతను మొన్న శ్రీ వేంకటేశ్వర కళామందిరంలో శ్రీరామ్ వీరబ్రహ్మకవి గారిచే రచింపబడిన ''ప్రపంచపౌరుడు'' కావ్యావిష్కరణ జరిగినప్పటి ఫోటో

సంగ్రహ ప్రకటనలు

నోటీసు

తెనాలి మునిసిపాలిటి కంపోస్టు వేలం నోటీసు

తెనాలి మునిసిపాలిటీ వారిచే తయారు చేయించబడిన కంపోస్టు ఎరువును 1—3—63 మంచి క్రొత్త కంపోస్టు డిపోవద్ద బహిరంగ వేలము వేయబడును. వివరములకు మునిసిపల్ ఆఫీసులో పనిచేయు వేళలలో తెలిసికొనవచ్చును.

(సం.) యస్. యం. ముర్తుజా, కమీషనర్.

టెండరు నోటీసు

శ్రీకాకుళం మునిసిపాలిటి

1963—64 సంవత్సరమునకు శ్రీకాకుళం మ్యునిసిపాలిటీతాలూకు అచ్చు, మరియు బైండింగ్ పనులు చేయుటకు సీలువేసిన టెండర్లు సదరు మ్యునిసిపాలిటీ కమీషనరుగారిచే తే 5—3—63ది సాయంకాలము 4 గంటలవరకు తీసుకొనబడును. ప్రతి టెండరుతోబాటు రు. 50— ధరావత్తు హైకము చెల్లించవలెను. ఇతర షరతులు మ్యునిసిపల్ ఆఫీసునుండి తెలుసుకొనవచ్చును.

బి. వి. నాయుడు, కమీషనరు.

ప్రకటన

శ్రీ శ్రీ లక్ష్మీనృసింహస్వామి దేవస్థానం యాదగిరిగుట్ట బ్రహ్మోత్సవ సందర్భములో జరుగు సాహిత్య సంగీత సభల నిర్వహణము ఈ సంవత్సరము అనగా 1963 లో ఆర్థియుక పరిస్థితులవల్లను, ప్రభుత్వ ఉత్తర్వుల ననుసరించి ఈ క్రిందిమార్పులు చేయబడినవి.

1. సాహిత్య సభలు:

సాహిత్య సభలలో పాల్గొను పండితులు, కవులు మొదలగువారు కమిటీచే నిర్ణయించబడి ఆహ్వానించిన వారలకు మాత్రమే వేదికావకాశము లభించును. ఆహ్వానాలు పంపనివారికి యేవిధమైన అవకాశములుండనేరవు.

2. సంగీత సభలు:

సంగీత సభలకు సంబంధించిన విద్వాంసులు అనగా, గాయకులు, హరిదాసులు మొదలగువారు ప్రథమతరగతికి చెందినవారికి మాత్రమే సభలలో పాల్గొను అవకాశ మివ్వబడును. గత సంవత్సరములలో వలె రెండవతరగతి మూడవ తరగతి వారలకు వేదికపై ఏవిధమైన అవకాశము లుండనేరవు.

కావున ఈ సంవత్సరము ప్రథమతరగతివారు మాత్రమే పాల్గొనవలయును.

పై నిర్ణయాలను కళాకారులు దృష్టిలో నుంచుకొని సక్రమముగా పాటించగలరని కోరుచున్నాను.

వై. బసవయ్య, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు,
శ్రీ లక్ష్మీనృసింహస్వామి దేవస్థాన కమిటీ,
యాదగిరిగుట్ట తరపున.

నోటీసు

విజయవాడ డి॥ మునసబు కోర్టులో

(A 2) O.S. No. 24/63 I.A.316/63

1. షేకు బాబాసాహెబ్, 2. షేకు బాజి,
3. మహమ్మద్ యూసఫ్ సాహెబ్,
4. కోవెలకార్ హీరోజి — వాదులు.

On behalf of themselves and on behalf of the mutton dealers in Vijayawada.
and
The Municipal council, Vijayawada. —ప్రతివాది.

విజయవాడలోని మటన్ వ్యాపారస్థులు తరఫున పై ముదహరించిన వారలు వాదులుగయుండి C.P.C.R. 1 R 8 ప్రకారం Representative Capacity లో ప్రతివాదిగారి వసూలు మట్టన్ డీలర్సు వసూల Profession tax విధించుటకు వీలులేదనిన్నీ ఆట్టి టాక్సును ప్రతివాదిగారు వసూలుచేయకుండాపర్మినెంట్ ఇంజంక్షన్ ఇప్పించ వలసినదనియు మొదలగు పరిహారములు కోరుచూ Representative Capacity లో దాఖలుచేసిన యీ దావా ది 1—3—63 తారీఖుకు వాయిదా వేసినారుగనుక అక్షేపణలు యున్నవారు వాయిదా రోజు వుదయం గం. 10—00లకు కోర్టువారి యెదుట స్వయముగాని లేక వకీలుగారి ద్వారా గాని హాజరయికోర్టు వారికి మనవిచేసుకోవలసినది.

T. HANUMANTHA RAO, M.A.,L.L.B.,
& ASIF PASHA M.A.,L.L.B.,
Advocates for Plaintiff.
విజయవాడ, 18—2—63.

కావలెను

చౌయువెలవని సిల్కు చీరలు, దుప్పట్లు, జంపకానాలు వగైరాలకు ఆర్డర్లు బుక్‌చేసే నిమిత్తం కమీషన్ ఏజంట్లు కావలెను. షరతులకు తయుపి దిగువ అడ్రెసుకు వ్రాయండి.
క్వాలిటీ టెక్స్‌టైల్సు,
భవాని పొన్ను, వయా ఈరోడ్డు, ద. ఇం.

రాయలసీమ ఏరియాలో పనిచేయుడానికి ఒక సుప్రసిద్ధ ట్రాన్సుపోర్టు కంపెనీకి, బ్రాంచి మేనేజర్లు కావలెను. సెక్యూరిటి డిపాజిట్టు రు. 1000— అవసరం. మద్రాసులో శిక్షణ యివ్వబడును. కనీస అర్హత ఎస్. ఎస్. ఎల్. సి. హెచ్చు అర్హతలుగలవారికి ప్రాధాన్యమివ్వబడును. దిగువ అడ్రెసుకు వ్రాయండి. బాక్సు నం. 255 ఎం., కేరాఫ్ ఆంధ్రప్రభ లిమిటెడ్, మద్రాసు—2.

ప్రకటన

వేల్పూరు పంచాయతి

1963—64 నం. నకు వేల్పూరు పంచాయితీలోయున్న (1) మంగళవారపు సంత, (2) మంగళవారపు పశువుల సంత, (3) రోజువారి సంత, (4) బళ్లగేటు, (5) కబేళాలలో ఫీజులు వసూలుచేసుకొను హక్కును (6) పశువులసంతలో పేడ, చెత్త ప్రోగుచేసుకొను హక్కును (ది 1—4—1963 నుండి 31—3—1964 వరకు) ది. 25—2—63 తేదిని పగలు గం. 2—20 మొదలు పంచాయితీ ఆఫీసువద్ద ఎగ్జిక్యూటివు ఆఫీసరుగారిచే గాని, వారిచే నియమింపబడినవారిచేగాని బహిరంగముగా వేలం వేయబడును. యితర వివరములు ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును.

డి. మీనయ్యశాస్త్రి, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

టెండరు

ఆంధ్ర విశ్వవిద్యాలయం, వాల్తేరు

ఎర్స్‌కిన్ కాలేజి జూ ఆలజీ మొదటి అంతస్తు రీవైరింగు చేసేపనికి సీల్డు టెండర్లు వాల్తేరులోని ఆంధ్ర యూనివర్సిటీ రిజిస్ట్రారుగారిచే 28—2—63 సా. 4 గం. వరకు తీసుకొనబడును. షెడ్యూల్సు స్పెసిఫికేషన్లు వాటి ఖరీదు క్రింద రు. 6— చెల్లించి దరఖాస్తు మీద రిజిస్ట్రారునుండి పొందవచ్చును.

జి. వి. ఎస్. ఎల్. నరసింహం,
అసిస్టెంటు రిజిస్ట్రారు, అకౌంట్సు,
యూనివర్సిటీ ఆఫీసు, వాల్తేరు, 12—2—63

టెండరు నోటీసు

గోవాడ పంచాయితీ

ఈ దిగువ ఉదహరించిన రోడ్డుపనులు మరియు సామానులు సప్లయి చేయుటకుగాను ది. 2—3—'63 వ తేది మధ్యాహ్నం, 3 గంటల వరకు ఈ దిగువ సంతకం చేసిన వారిచేగాని వారి అధికారము పొందినవారిచేగాని సీల్డు టెండర్లు తీసుకొనబడును. అదేరోజు హాజరైన కంట్రాక్టర్ల సమక్షమున 3—30 ని. టెండర్లు తెరువబడును. ఇతర వివరములు ఆఫీసు పనిచేయు వేళలందు తెలుసుకొనవచ్చును.

1. మెయిన్‌రోడ్డు తారువేయుట.
   ఎస్టిమేటు రు. 7200—00.
   డిపాజిట్టు రు. 360—00.
2. రబ్బీను రోడ్లు (11)
   ఎస్టిమేటు రు. 3310—00.
   డిపాజిట్టు రు. 165—00.
3. పిపరాజపేట రబ్బీను.
   ఎస్టిమేటు రు. 1780—00.
   డిపాజిట్టు రు. 90—00.
4. రోంపలు (5)
   ఎస్టిమేటు రు. 1280—00.
   డిపాజిట్టు రు. 65—00.
5. కాకీచెర్వు రివిట్‌మెంటు.
   ఎస్టిమేటు రు. 3900—00.
   డిపాజిట్టు రు. 200—00.
6. పంచాయితీకి ఒక ఎద్దుచే లాగబడు టేకుకర్రతో చేయు బండి సప్లయి చేయవలయును.
   డిపాజిట్టు రు. 40—00.

నోటు: అవసరమని తోచిన అదనముగా 100 కి అదనపు డిపాజిట్టు ఇంకా 5—00 చెల్లించవలసియుండును.

వి. నాగేశ్వరరావు, కార్యనిర్వహణాధికారి
గోవాడ పంచాయితి.

సంస్కృతాధ్యయనం అవశ్యకత

విజయవాడ పాఠశాల వార్షికోత్సవంలో ప్రసంగాలు

విజయవాడ, ఫిబ్రవరి 13:— విజయవాడ సంస్కృత పాఠశాలవార్షికసభ 10వ తేదిని గాంధినగరం హిందూ హైస్కూలులో శ్రీ మండూరి వెంకట రెడ్డి అధ్యక్షతను జరిగింది. అధ్యక్షులు తమ తొలిపలుకులలో సంస్కృతభాషా ప్రాశస్త్యమును గూర్చి ముచ్చటించారు.

ప్రారంభోపన్యాసములో శ్రీ ఉప్పల వేంకటరామయ్య సోపపత్తికముగ భాషావిషయిక నైశద్యము నుగ్గడించిరి. ఈ ఎనిమిది సంవత్సరముల పాఠశాల చరిత్రను గూర్చి పలికి, ఆరు గురుపాధ్యాయులుచితముగ సంస్కృత భాషను బోధించుటనుగురించిచెప్పిరి. దీనిని సార్థకపరుచుకొనవలసినదిగా సభికులను కోరారు.

చిత్తూరు పరీక్షోత్తీర్ణులగు బాల బాలికలను శ్రీ రెడ్డి, శ్రీ శిష్ట్ల లక్ష్మీపతిశాస్త్రిగారు యోగ్యతాపత్ర, బహుమతుల నొసంగిరి. ఈపాఠశాలలోనుచితముగ సంస్కృత భాషనుద్బోధించుచున్న పండితుల నార్యులని గూర్చి పలికిరి. కార్యదర్శి తన నివేదికలో పాఠశాల విశిష్టతను పల్కి, ఈ పాఠశాలకు శాశ్వత భవనమునకై పెద్దలు సహకరింప వలసిందిగా కోరారు.

ఆస్థానకవి మధ్య శ్రీ కాశీకృష్ణాచార్యులుఆశీస్సులనునందజేసిన తంతిని చదివివినిపించారు. పిమ్మట శ్రీయుతులు పైడిపాటి, నేతినుబ్బరాయ శాస్త్రి, మొదలాడి నరసింహగుప్త ఉపన్యసించారు.

వందన సమర్పణలో శ్రీ కంభంపాటి రామగోపాల కృష్ణమూర్తి తమ శాస్త్ర పరిచయమును గూర్చి తెల్పుచు బాల్యమునుండి నేటి వరకు పడిన, పడుచున్న శ్రమను సవివరంగా పలికిరి. ఎవరైనావచ్చిన నుచితంగా శాస్త్రాధ్యయనం చేయించగలమని ఆయన ప్రాకువ్వారు.

మల్లవరం-కాకినాడల మధ్య ప్రత్యేక బస్సుల ఆవశ్యకత

కాకినాడ, ఫిబ్రవరి 16:— జిల్లా పట్టణ ప్రయాణికుల సంఘం పాలకవర్గ సమావేశం శ్రీ జె.వి.కృష్ణారావు అధ్యక్షతను జరిగింది. కాకినాడ విశాఖలమధ్యను డీలక్సుబస్సును వేసినందుకు రామదాసు మోటారు ట్రాన్స్‌పోర్టు కంపెనీని అభినందించారు.

శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర ప్రతిష్ఠ సందర్భంలోను, అక్కడి సర్పరాజము విచిత్రచరిత్ర కారణంగా నిత్యమును పెరిగిపోతున్న యాత్రికులదృష్ట్యాకాకినాడ—మల్లవరం మధ్య వెంటనే ప్రత్యేకం బస్సులు నడపాలని ప్రభుత్వంను కోరుతూ తీర్మానించడమైనది.

కాకినాడవాళ్ళకు అనుకూలమైన విధంగా రైల్వే అధికారులు టైమ్‌టేబిల్సు తయారు చేయించనందునకాకినాడ—సామర్లకోటలు మధ్య సిటీ బస్సులు నడపాలని కోరుతూ కూడా తీర్మానం జరిగింది.

శ్రీయుతులు పి. సలమయ్య, బి. వి. నారాయణరావు, యం. వి. రమణ, కోటిపల్లి సత్యనారాయణరావు సమావేశంలో పాల్గొన్నారు.

తెనాలిలో విశ్వకర్మ జయంత్యుత్సవం

తెనాలి, ఫిబ్రవరి 13:— తెనాలి పట్టణ వర్తక గుమాస్తాల సంఘ అధ్వర్యాన, ఇక్కడఆదివారంనాడు 'విశ్వకర్మజయంతి' జరుపబడింది. సభకు శ్రీ ఎ. ఎస్. యస్. హిమవంతరావు (సంఘ ఉపాధ్యక్షులు) అధ్యక్షత వహించారు.

శ్రీయుతులు, మునగాల కృష్ణమూర్తి, కార్యదర్శి), గార్లపాటి సత్యనారాయణమూర్తి (కోశాధికారి), చుండూరు వెంకట సాంబశివరావు, నల్లమల్లి రాధాకృష్ణమూర్తి, విశ్వకర్మజయంతి ప్రాముఖ్యం గురించి ఉపన్యసించారు.

విశ్వకర్మ చిత్రానికి వేదోక్తంగాపూజాదికములు జరిగినవి.

ప్రతి సంవత్సరం, మాఘశుద్ధ త్రయోదశి, విశ్వకర్మ జయంతి రోజు భారత జాతీయ కార్మిక దినం'గా గుర్తించి దేశం మొత్తానికి సెలవు రోజుగా ప్రకటించాలని, (2) ప్రస్తుత బంగారు కంట్రోలు నిబంధనలవల్ల, నిరుద్యోగులైఅల్లాడుతున్న, స్వర్ణకారులకు, ప్రభుత్వాన్నాయంగా ఇతర వృత్తులలో ఉచిత శిక్షణ, సహకార సంఘాలద్వారా తగు ఆర్థిక సహాయం చేయాలని, భారత ప్రభుత్వాన్ని కోరుతూ, ఏకగ్రీవంగా తీర్మానాలు ఆమోదింపబడినవి.

పాఠ్యగ్రంథాలుగా పానుగంటి కృతులు

యూనివర్సిటీ నిర్ణయించాలని జయంతిసభ సూచన

కాకినాడ, ఫిబ్రవరి 13:— స్వర్గీయ పానుగంటికృత 'రాధాకృష్ణ' నాటకం మధుర భక్తికి గీటురాయి. ఆయన సాక్షి సంఘ దురాచారాలకు కుఠారం వంటిది అని అభినవ కాళిదాస పానుగంటి లక్ష్మీ నరసింహారావు 98 జయంతి ఉత్సవసభకు అధ్యక్షత వహించిన డాక్టరు ఎ. జోగారావు అభిభాషించారు.

ఈ జయంత్యుత్సవాలు స్థానిక ఆంధ్రకళా పరిషత్తు అధ్వర్యంలో శనివారంనుంచి యిక్కడ జరిగినవి. పరిషత్తు కార్యదర్శి శ్రీ రమణ శ్రీ సభాగతులకు స్వాగతాంజలి సమర్పించారు.

శ్రీ డి. ఎస్. ప్రకాశరావు ప్రారంభోపన్యాసం కావించారు. పానుగంటివారి గ్రంథాలను పాఠ్యగ్రంథాలుగాయూనివర్సిటీనిర్ణయించడంఅత్యంత అవసరం అని ఆయన గట్టిగా చెప్పారు.

ఆంధ్ర వాఙ్మయాభివృద్ధికి నరసింహారయం చేసిన సేవ అనంతము. ''పానుగంటి'' ''చిలకమర్తి'' ''కూచి'' యీ త్రిమూర్తులు అధునాతన ఆంధ్ర సారస్వతోపాసకులకు ఆరాధనీయులు. అని డాక్టర్ తోలేటి కనకరాజు (ఎం. ఎల్. సి.) వక్కాణించారు.

శ్రీయుతులుబండారు తమ్మయ్య కె. ఎం. ముకుందరావు, సోమంచి సూర్యనారాయణశర్మ, కనకదండి గోపాలకృష్ణశాస్త్రి ప్రభృతులు స్వర్గీయ పానుగంటి ప్రజ్ఞా విశేషాలను ప్రస్తుతించారు.

ఆదివారం శ్రీ పానుగంటి చిత్రపటాన్ని పురవీధుల వూరేగించారు. ఆనాడు జరిగిన సాహిత్య సభకు డాక్టర్ పి. వి. ఎస్. రాజు అధ్యక్షత వహించారు.

పానుగంటికవి దృశ్యకావ్యరచనా చాతుర్యానికి డాక్టర్ ఎం. వి. కృష్ణారావు జోహారు అర్పించారు. ఆ కవి హాస్యరస పోషణ పాటవాన్ని, బహుభాషా పాండిత్యాన్ని, భావ శబలతను, శ్రీయుతులు సామవేదం శ్రీరామమూర్తి వి. వి. ఎల్. నరసింహారావు, తొపెల్లి కృష్ణబ్రహ్మశాస్త్రి, పానుగంటి వెంకటరమణరావు, ప్రభృతులు గ్గడించారు.

విద్వాన్ పాలెపు వెంకటరత్నం పానుగంటి కవి పద్యాలు చదివారు. కుమారి పి. విజయలక్ష్మి ప్రార్థనగీతం పాడారు.

ఖమ్మంలో వివేకానంద జయంత్యుత్సవం

ఖమ్మం, ఫిబ్రవరి 13:— శ్రీ వివేకానంద స్వామి శత జయంత్యుత్సవం స్థానిక వర్తక సంఘ భవనంలో జరిగింది.

సభకు శ్రీ కవుటూరి కృష్ణమూర్తి అధ్యక్షత వహించారు. స్థానిక న్యాయవాదులు శ్రీ కల్వల రాజారాంపంతులు, శ్రీ గొగినేని సత్యనారాయణరావు, ఇంకా శ్రీయుతులు గెల్లా కేశవరావు, కె. బి. సోమయాజులు, యం. రామలింగం హీరాలాల్ మోరియా ప్రసంగించారు.

శ్రీ మోరియా ప్రసంగిస్తూ, భారతదేశానికి జాతీయ జాగృతిని కలిగించిన శ్రీ వివేక భాస్కరుని ప్రబోధ గ్రంథాలను కళాశాలలో, విశ్వ విద్యాలయాలలో విద్యార్థులకు పాఠ్యగ్రంథాలుగా నిర్ణయించాలని కోరారు.

స్థానిక శ్రీ వెంకటేశ్వరస్వామి ట్రస్టుకమిటీ అధ్వర్యంలో గత 9 వ తేదిని శ్రీ వివేకానందస్వామి శతజయంత్యుత్సవము జరుపబడింది. సభకు స్థానిక ప్రసిద్ధ న్యాయవాదులు శ్రీ కలవల రాజారాం అధ్యక్షత వహించారు.

శ్రీ స్వామివారి జీవిత విశేషాలను గురించి ఖమ్మంకళాశాల ప్రిన్సిపాల్ శ్రీ వై. విశ్వనాథం బృహత్ప్రసంగంచేశారు.

కాకినాడ బొటానికల్ సొసైటీ కొత్త కార్యవర్గం

కాకినాడ, ఫిబ్రవరి 16:— స్థానిక అగ్రి—హార్టి కల్చరల్ అండ్ బొటానికల్ సొసైటీసర్వసభ్య సమావేశం కొత్త కార్యవర్గాన్ని ఎన్నుకొన్నది. శ్రీ పైడా సూర్యనారాయణమూర్తి— అధ్యక్షుడు, శ్రీ టి. యు. వాకో—కార్యదర్శి, శ్రీ ఎస్. ఎస్. కృష్ణాజీ, సంయుక్త కార్యదర్శి, సి. వి. వివేకానంద మూర్తి, పైడా వెంకట నారాయణ, లక్కరాజు సుబ్బారావు, పైడా చలమయ్య—పాలకవర్గం సభ్యులు.

ఇక్కడ మే నెలలో పండ్ల ప్రదర్శన జరుపుటకు నిర్ణయం జరిగింది.

ఇక్కడి పిఠాపురం రోడ్డువద్ద 25 సెంట్ల భూమిని సొసైటీ మ్యూజియం వగైరా నిర్మాణార్థం శ్రీ టి. యు. వాకో విరాళ మిచ్చారు.

గానకళసాయంతో భగవత్సాక్షాత్కారం

త్యాగరాజ ఆరాధనోత్సవాలలో ప్రముఖుల ప్రసంగాలు

రాజమండ్రి, ఫిబ్రవరి 17:— శ్రీ లక్ష్మీగణపతి త్యాగరాజ సంగీతసభ ఆధ్వర్యాన త్యాగరాజ ఆరాధనోత్సవాలు రాకినాడ బ్రహ్మానందభవనంలో 15 వ తేదీని ఆరంభమయాయి. సభకు శ్రీ పోతుల వీరభద్రరావు (యం. ఎల్. ఎ) అధ్యక్షత వహించారు. మొక్కలను త్వరితగతిని పెంచడంలోను, గోవులనుండి ఎక్కువ పాలు రాబట్టుటలోను, చివరికి వర్షాలు కురిపించడంలోను కూడా సంగీతం వుపయోగపడుతున్నదని ప్రయోగాలవల్ల తేలిందని, ఆంధ్రులంతా శాస్త్రీయసంగీతాభివృద్ధికి పాటుపడాలని ఆయన కోరారు.

జిల్లాజడ్జి శ్రీ బి. యస్. రామమోహనరావు వుత్సవాలను ప్రారంభిస్తూ శ్రీ త్యాగరాజు తన అనుపమసంగీతంద్వారా భగవత్సాక్షాత్కారం పొందకలిగా రన్నారు. శ్రీ కె. పి. సోమయాజులు నివేదికను సమర్పించారు.

శ్రీ దాట్ల బలరామరాజు (యం. పి) చిత్రకారుడు శ్రీ యల్. వెంకట్రావు చిత్రించిన శ్రీ త్యాగరాజ పటాన్ని ఆవిష్కరించారు. శ్రీయుతులు జిల్లా సుబ్బారావు, ఆర్. శంకరశాస్త్రిగార్లు ఉపన్యసించారు.

కార్యదర్శి శ్రీ సి. హెచ్. భీమయ్య వందన సమర్పణ గావించారు. శ్రీ పివ్వళ్ల మీరాదాస్సు నాదస్వర కచేరీ జరిపారు. (మ. ఏ.)

విజయవాడలో అడయారు దినోత్సవం

విజయవాడ ఫిబ్రవరి 18:— స్థానికదివ్యజ్ఞాన సమాజమందిరంలో నిన్న సాయంత్రం ఆడయారు దినోత్సవం' జరిగింది. సభ్యులు సంప్రదాయానుసారం దివ్యజ్ఞాన సమాజ నాయకులచిత్రపటాలను పూలమాలలతో అలంకరించారు.

శ్రీ విశ్వనాథ సోమశంకరశాస్త్రి అధ్యక్షతన సభ జరిగింది.

శ్రీ ఆచంట సూర్యనారాయణమూర్తి మాట్లాడుతూ సమాజం ఆశయాలను, ఇంతవరకూ విశ్వమానవ కళ్యాణానికి సమాజం జరిపిన కృషిని వివరించారు.

శ్రీయుతులు ఆయ్యంకి వెంకటరమణయ్య కె. వెంకటాచార్యులు ప్రభృతులు ప్రసంగించారు.

కార్యదర్శి శ్రీ ఎన్. సి. రామానుజాచార్యుల అభినందనలతో సభ ముగిసింది.

శ్రీ జగదీష్ గురుకుల విద్యాలయం వార్షికోత్సవం

విజయవాడ, ఫిబ్రవరి 18:— శ్రీ జగదీష్ గురుకుల విద్యాలయం పంచమ వార్షికోత్సవం శ్రీ రామమోహన గ్రంథాలయంలో నిన్న సాయంత్రం శ్రీ శివలెంక బసవయ్యశాస్త్రి అధ్యక్షతన జరిగింది.

శ్రీ నిడుముక్కల సుబ్బారావు ప్రార్థనచేశారు. కార్యదర్శి శ్రీ జి.కృష్ణమూర్తి నివేదికచదివారు.

అధ్యక్షుడు తన ప్రసంగంలో గురుకులముల పూర్వ ఔన్నత్యాన్ని వివరించారు.

శ్రీ వి. జి. కృష్ణమూర్తి 'రైలుపెట్టెలో' హాస్య మొదలైన ఏకపాత్రాభినయ ప్రదర్శనలు నిర్వహించారు. శ్రీ నిడుముక్కల సుబ్బారావు 'రామదాసు' జైలు సీను ప్రదర్శించారు. శ్రీ వి. హెచ్. రామశర్మ నడకల రీతులను ప్రదర్శించారు.

రేడియో

గురువారం— ఫిబ్రవరి, 21
శక 1884 ఫాల్గుణ 2

హైదరాబాద్ - ఎ 405.4 మీ

ఉదయం: 6—30 ... 6—35 కార్యక్రమ వివరాలు, 6—45 భక్తిరంజని, 6—55 సూక్తిముక్తావళి, 7—00 తె. వా., 7—15 ప్రస్తుతాంశం, 7—30 హిందూస్థానీ సంగీతశిక్షణ, 7—30 శాస్త్రీయసంగీతం. మధ్యాహ్నం: 12—30 కార్మికుల కార్యక్రమము, 1—30 దేశభక్తి పాటలు, 1—50 తె. వా., 2—00 హైదరాబాద్ బి వలె, 2—20 హైదరాబాద్ బి వలె. సాయంత్రము: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయవార్తలు, 7—00 తె. వా., 7—45 రాగం, తానం, పల్లవి (మద్రాస్‌నుండి రిలే), 8—40 విరామసంగీతం, 8—45 యశోదాబాయ్: ఖయాల్, 9—15 ఢిల్లీనుండి రిలే.

హైదరాబాద్ - బి 89.42 మీ

మధ్యాహ్నం: 12—10 క్లారినెట్: విలయ వైద్యంయుడు, 13—30 హైదరాబాద్ ఎ వలె, 1—00 వి. బాలసుబ్రహ్మణ్యం భాగవతార్, 1—30 హైదరాబాద్ ఎ వలె, 2—00 వాతావరణ సూచన, వి. బాలసుబ్రహ్మణ్య భాగవతార్. సాయంత్రము: 6—00 హైదరాబాద్ ఎ వలె, 6—20 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—30జరుగుతున్న సంఘటనలు సమీక్ష: గోరా శాస్త్రి, 7—45 హైదరాబాద్ ఎ వలె.

విజయవాడ - 357.1 మీ

ఉదయం: 6—30 శుభోదయం, 6—35 ప్రసార విశేషాలు, 6—45 భక్తిరంజని, బొమ్మరాజు సీతారామదాసు కృతులు, 6—55 సూక్తిముక్తావళి, 7—00 తె. వా., 7—15 నేటి విశేషం, 7—20 దేశభక్తి గేయాలు, 7—30 చిలకలపూడి వేంకటేశ్వరశర్మ, 8—00 ఆం. వా. 8—15 ఎస్. డి. ఖాసింసాహెబ్: క్లారినెట్. మధ్యాహ్నం: 11—30 రాష్ట్రగానము, 11—40 మాధ్యమిక పాఠశాలలకు, 12—10 భారతదేశం:నైనాభూతము—రూపకము(తెలుగు), 1—00 చిలకలపూడి వేంకటేశ్వరశర్మ, 1—30 మణిమాల, 1—50 తె. వా. సాయంత్రము: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—20 గ్రామస్థుల కార్యక్రమము, 7—00 తె.వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమము, ఇది మా దారి—రూపకం, 7—45 రాగం, తానం, పల్లవి, (మద్రాస్‌నుండి రిలే), 8—40 లలిత సంగీతం, 9—15 ఢిల్లీనుండి రిలే, 9—30 అఖిలభారత నాటక కార్యక్రమము: స్కంధగుప్త, హిందీమూలం: జయశంకర ప్రసాద్, సమర్పణ: బందా కనకలింగేశ్వరరావు,

మద్రాస్ - ఎ 416.7 మీ

ఉదయం: 6—45 మంగళగానం, 7—05 వాద్యసంగీతం, 7—35 వై. రాజగోపాలన్: వయొలిన్, 8—00 మధురగీతం, మధ్యాహ్నం:

(మిగతా 5 వ కాలంలో)

(6 వ కాలం తరువాయి)

12—30 మాధ్యమిక పాఠశాలలకు, 1—00 మహిళామండలి, స్త్రీల కార్యక్రమము, 1—30 గానమంజరి, 1—50 వాతావరణసూచన, గీతమంజరి, 2—10 ఉన్నత పాఠశాలలకు, సాయంత్రము: 5—30 వి. టి. రామస్వామి: వాద్యసంగీతం, 8—15 గీతమంజరి, 8—30 విరామ సంగీతము 9—00 వీణామంగళం: వి. వి. సుబ్రహ్మణ్యం, 10—30 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

మద్రాస్-బి 211.3 మీ

ఉదయం: 6—45 మద్రాస్ ఎ వలె 7—00 తె. వా., 7—15 సంగీతమంజరి, మధ్యాహ్నం: కార్మికుల కార్యక్రమం, 12—30 మద్రాస్ ఎ వలె, 1—00 కదంబం, 1—40 గీతమంజరి, 1—50 తె. వా., 2—00 మధురగీతం, 2—10 మద్రాస్ ఎ వలె, సాయంత్రము: 5—30 పాశ్చాత్య సంగీతము 6—35 చిదంబరం ఎస్. కృష్ణమూర్తి, 7—00 తె. వా., 7—15 వీణాయుగళం: నిలయవిద్వాంసులు, 8—30 శ్రోతలు కోరిన పాటలు, 9—30 అఖిలభారత నాటక కార్యక్రమము, 10—35 ప్రసార సమాప్తి.

ఏ.జీస్ ఆరోరూట్



సాగ్‌సన్స్ కెమికల్ కంపెనీ,
మదరాస్-21.



కాలివేళ్ల మధ్య ఒరుపుడు
పుళ్ళు మడమ పగుళ్ళు
చర్మంలో సహజంగా వుండే
చమురులు లోపించటంవల్ల
కలుగుచున్నవి

కాలివేళ్ళ మధ్య ఒరుపుడు పుళ్ళు, మడమ పగుళ్ళు లిచెన్‌సా వల్ల నయం కాగలవు: ఏమంటే, లిచెన్‌సా చర్మానికి పోషణ ఇస్తుంది త్వరితగతిని దీర్ఘకాలం నిలిచియుండేట్లు గుణమిస్తుంది.



చర్మ రుగ్మతలు లిచెన్‌సాకు శీఘ్రంగా లొంగుతవి
నేడే ఒక ట్యూబువాడి చూడండి
DZ 1413 TG



మీ పండుగకు మంచి జోళ్ల కొనుక్కోవాలంటే మీ దగ్గరున్న బాటా షాపుకు వెళ్లండి. రక రకాల జోళ్లు, రంగు రంగుల జోళ్ల అనేక స్టైల్సులో వున్నాయి. పండుగకు మామూలుగా, పూర్తి దుస్తులతో తొడుక్కోడానికి తగినవి వున్నాయి

Bata

ఆంధ్ర స్టేట్ కో-ఆపరేటివ
బ్యాంక్ లిమిటెడ్.,
పో. బా. నం. 372, : : బకింగ్‌హాంపేట, విజయవాడ-2
ఆంధ్రప్రదేశ్‌లోని కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకులద్వారా
అన్ని కో-ఆపరేటివులకు సెంట్రల్ ఫైనాన్సింగు ఏజన్సీ.)
ప్రెసిడెంట్ : శ్రీ రేబాల దశరథరామరెడ్డి, ఎం. ఎల్. ఏ.,

అధికారం పొందిన షేరు మూలధనం	రూ. 200.00 లక్షలు
చందావేసి చెల్లించిన షేరు మూలధనం	రూ. 115.45 లక్షలు
స్టాచుటరీ తదితర రిజర్వులు	రూ. 53.73 లక్షలు

మొత్తం వ్యాపార మూలధనం రు. 18 కోట్లు పైన
15—2—63 నుండి సవరింపబడిన మా ఫిక్సెడ్ డిపాజిట్ రేట్లు.

3 నెలలు	6 నెలలలోపు	3¾%	24 నెలలు	36 నెలలలోపు	4½%
6 ,,	12 నెలలు	4%	36 ,,	60 నెలలు	5%
12 ,,	24 నెలలు	4¼%	60 ,,	అంతకుపైన	5¼%

అన్నివిధములైన బ్యాంకింగ్ వ్యాపారము నిర్వహింపబడును.
డి. శేషగిరిరావు, బి. ఏ., సి. ఏ. ఐ. ఐ. బి.
సెక్రటరి.

టెలిగ్రాం : "PALAYKAT CO." ఫోన్ : 23040
నాణ్యతలో అత్యుత్తమమైనదని అందరిచేతను కొనియాడబడినది
మా సంగు మార్కు
లైలి, షర్టింగు, చోళీ, చేతి రుమాలు
PALAYAKAT COY. LTD MADRAS MADRAS
రిజిష్టర్డు ట్రేడ్ మార్కు
ది మద్రాస్ పలయకాట్ కంపెనీ, ప్రైవేట్ లిమిటెడ్.,
"సంగు నిలయం"
31, అర్మీనియన్ స్ట్రీట్, మద్రాసు—1

వెంటనే కావలెను
అనేకమంది "ప్రొడక్షన్ వర్కర్సు"
విద్యార్హతలు : ఇ. ఎస్. ఎల్. సి. లేదా దానికి సమానమైన ప్రమాణము.
కనీస శరీర ప్రమాణములు : ఎత్తు 5'—7" తూకం 135 పౌనులు.
వయస్సు : 18—25 సం. లు
(ఈ ప్రమాణములు ఏ పరిస్థితులలోను సడలింపబడవు)
అనుభవము : అనుభవము అవసరంలేదు.
సెలెక్టు అయినవారు 12 నెలలు శిక్షణ పొందవలసి యుండును. ఇంటర్‌వ్యూకు పిలవ బడిన అభ్యర్థులు తమ స్వంత ఖర్చులతో హాజరుకావలెను.
పైన తెలిపిన వివరములు తెలుపుతూ వ్రయముగాగాని, లిఖితపూర్వకంగాగాని దరఖాస్తులు అందజేయండి.
పర్సనల్ ఆఫీసర్,
మద్రాసు రబ్బర్ ఫ్యాక్టరీ లిమిటెడ్.,
తిరువత్తియూర్, మద్రాసు-19.
(గమనించండి. ఈ ఉద్యోగమునకు లోగడ దరఖాస్తులు చేసినవారు తిరిగి పంపనవసరంలేదు)



పేకాడేవారు అన్నిచోట్ల
పాప్యులర్ పేకలనే ఎన్నుకొంటారు

క్లబ్బులలోను, యింటివద్ద మరియు ప్రతిచోట పేక ఆడే ఆటగాళ్లు లక్షలాది మంది చాల ఏళ్ల నుండి పాప్యులర్ పేకలంటే యిష్టపడుతున్నారు. ఎందుకంటె, పాప్యులర్ పేకలు మేలురకపు బోర్డులతో ఆకర్షణీయమైన డిజైనులలో ముక్కలు జారేలా నున్నటి ఫినిష్‌తో తయారు చేయబడ్డాయి.

POPULAR
నేడే ఒక పాప్యులర్ పేకను కొనండి.
పాప్యులర్ ఫైన్ ఆర్ట్ లిథో వర్క్సు
ప్రైవేట్ లిమిటెడ్
133-ఏ, 'వకోలా', సాంతాక్రుజ్ (ఈస్ట్)
బొంబాయి-55

Printed and Published by S. V. SWAMY, B.A., on behalf of Andhra Prabha Ltd., and Printed at Andhra Prabha Press and Published at Vijayawada-3, Editor: NEELAM RAJU VENKATASESHAIAH.

రక్షణనిధికి నరసరావుపేట మునిసిపల్ మాధ్యమిక పాఠశాల నుంచి వసూలుఅయిన రు. 80 లను ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డికి కుమారి నజీర్‌సుల్తానా బహూకరిస్తున్న దృశ్యం

అద్దెకొనుగోలుపద్ధతిని మధ్యతరగతి ప్రజలకు గృహవసతికల్పించాలి

—ముఖ్యమంత్రి సూచన

హైదరాబాద్, ఫిబ్రవరి 19:—

మధ్య తరగతి, అంతకంటె తక్కువ స్థాయిలో ఉన్న ప్రజలకు స్వంత ఇళ్లు కలుగజేయడానికి గాను భారీయెత్తున గృహాలు నిర్మించి అద్దె కొనుగోలు పద్ధతిని బాడుగల కివ్వడం అత్యవసర మని ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి గతరాత్రి సూచించారు.

ఆడిక మెట్టులో 'విజ్ఞానపురి' నివాస గృహాల కాలనీకి ప్రారంభోత్సవంజరుపుతూ ముఖ్యమంత్రి అద్దెలకొనుగోలుపద్ధతి ఢిల్లీనుంచి మనవారునేర్చుకున్నదని ఈ ప్రాంతాలకిది క్రొత్త పద్ధతి అని వివరించారు. నగరంలో నమ్మకర్యం ఎక్కువ కావడం, సుదూరం ప్రయాణించవలసి రావడం సమస్యలుగా ఉన్నవన్నారు. కమ్యూనికేషన్సు సరిగాలేని కారణాన దూర ప్రదేశాలలో ఇళ్లు కట్టడంవల్ల లాభంలేదని, అందువల్ల దగ్గరలో 'అంతస్థుల పద్ధతి'ని గృహాలు నిర్మించవలసి వస్తున్నదని ముఖ్యమంత్రి వివరించారు.

అయితే "అంతస్థుల పద్ధతి" గృహాలలో నివసించే ప్రజలు సహకార తత్త్వం పెంపొందించుకుని మైత్రితో మెలగాలి. ఎట్టి నిబంధనలు వారు ఉల్లంఘించకపోవచ్చు. కాని క్రింది అంతస్థు వారికి పై అంతస్థులలో ఉండేవారు ఇబ్బందులు కలిగించే అవకాశం వుంది. ధనికుల కంటె నిరుపేదలకు, మధ్యతరగతి ప్రజలకు గృహవసతి కల్పించడం అత్యవసరం. గృహ నిర్మాణ సంఘంవారు నిర్మించిన ఇళ్లు చాలా పొందికగా ఉన్నాయి. రెండు పడకగదులు, ఒక కచేరీ గది ఈ ఇళ్లకు ఉన్నాయి. చాలా హెచ్చుగా ఉండకపోవచ్చు. అయినా సామాన్యుని జీవనానికి అవి చక్కని వసతి కలిగిస్తాయి' అని ముఖ్యమంత్రి వివరించారు.

కట్టిన గృహాలను అర్హులయిన వారికి మాత్రమే యివ్వాలని, లాటరీ పద్ధతిని ఇళ్ల కేటాయింపు మంచిదే అయినా అవసరంలోవున్న అర్హులకు బదులు ధనికులకు ఇళ్లువచ్చే అవకాశం వున్నందున అది అంత మంచిది కాదని ముఖ్యమంత్రి సూచించారు. సక్రమమైన కేటాయింపుఅత్యవసరమన్నారు.

అద్దెలు చెల్లిస్తూ, ఇళ్లు కొనుగోలుచేసే పద్ధతి చాలా గొప్ప పద్ధతి అంటూ అది మధ్య తరగతి, అంతకంటె క్రింది స్థాయి ప్రజలకు అత్యంతోపయోగకారికాగలదన్నారు. ఇంట్లో వుంటూనే ఇంటి ఖరీదు నిర్దిష్ట కాలంలో యిచ్చివేసే వసతి యిందులో ఉన్నదన్నారు.

గృహనిర్మాణ సంఘం స్వయం పాలక సంస్థ అనీ ఇట్టి సంస్థలు తమ పని సమర్థంగా నిర్వహించినన్నాళ్లు ప్రభుత్వ జోక్యం ఉండదని శ్రీ సంజీవరెడ్డి అన్నారు. సిమెంటు, కాంక్రీటులతో నిర్మాణం చక్కగా నిర్వహించిన గృహనిర్మాణ సంస్థ కృషిని ఆయన ప్రశంసించారు. స్వతంత్ర సంస్థలకు ప్రభుత్వం సలహా లివ్వవచ్చునన్నారు.

సభకు అధ్యక్షత వహించిన మునిసిపల్ వ్యవహారాల మంత్రి శ్రీ ఆలపాటి వెంకటరామయ్య ప్రజలకు యితోధికంగా గృహవసతి అవకాశాలు కల్పించడానికి నిర్మాణ వ్యయం తగ్గించడానికి ప్రభుత్వం ఆలోచిస్తున్నదని వివరించారు. సున్నం, ఇసుక, చెక్కల ఖరీదులు అదుపుచేసి తగ్గించాలని ప్రభుత్వం గృహ నిర్మాణ సంస్థకు సూచించిందన్నారు. అడవుల నుంచి కలప కొనేటట్లయితే దాదాపు సగానికి దాని ఖరీదు తగ్గిపోతుందన్నారు.

250 ఇళ్లకు 3000 దరఖాస్తుల వంతున నగరాలలో ఇళ్ల అక్కర పెరిగిపోతున్నదని, లాటరీ పద్ధతిని కేటాయింపులు జరుపనగునని శ్రీ ఆలపాటి సూచించారు.

ఇతర రాష్ట్రాలతో పోల్చి చూసినప్పుడు గృహ నిర్మాణపథకాల అమలు విషయంలో ఆంధ్రప్రదేశ్ గొప్ప పురోగతి సాధించినదని ఆయన వెల్లడించారు.

'విజ్ఞానపురి' అంతస్థుల పద్ధతి గృహాల కాలనీ నిర్మాణానికి 8.175 ఎకరాల స్థలం కావలసి వచ్చినదని గృహనిర్మాణ సంస్థ అధ్యక్షుడు శ్రీ ఏ. రాఘవరెడ్డి వివరించారు. కమ్యూనిటీ హాల్, పిల్లల ఆట స్థలాలు ఏర్పాటు చేయబడినవన్నారు. మొత్తం 38 బ్లాకులు, ప్రతి బ్లాకుకు నాలుగు అంతస్థులు కలవన్నారు. ఇందులో మధ్య తరగతి ఆదాయంగల వారికి 12 బ్లాకులు, మిగతావి క్రింది తరగతి ఆదాయం గలవారికి నిర్మించబడినవన్నారు.

మొత్తంమీద 152 కుటుంబాలకు వసతి కలదని దీని నిర్మాణ వ్యయం మొత్తం 20.17 లక్షల రూపాయలు.

ముఖ్యమంత్రికి జాతీయ రక్షణ నిధి నిమిత్తం కంట్రాక్టర్సు తరఫున రు. 4251 బహూకరించబడ్డాయి.

గృహనిర్మాణ సంస్థ సభ్యుడు శ్రీ మక్దూం మొహియుద్దీన్ వందన సమర్పణ చేశారు.

మలయా నావలకు ఇండోనీసియా హెచ్చరిక

జకార్తా, ఫిబ్రవరి 19:— ఇండోనీసియాకు చెందిన సముద్ర ప్రాంతంలో మలయాకు సంబంధించిన చేపలుపట్టే నావలు కనిపించినట్లయితే వాటిని అప్పటనే దహనం చేయగలమని నిన్న యిచ్చుట ఇండోనీసియా నావికాధికారి ఒకరు హెచ్చరించినట్లు అంటారా వార్తా సంస్థ ప్రకటించింది.

గత బుధవారం మలయా నావ ఇండోనీషియా సముద్ర ప్రాంతాలకువచ్చిన సంఘటనను పురస్కరించుకొని ఈవిధంగా హెచ్చరిక చేయబడింది.

నాటకప్రదర్శనవలన రు. 6,000 నిధి వసూలు

బందరు, ఫిబ్రవరి 18:— పట్టణ రక్షణ సంఘం అధ్వర్యాన, రక్షణనిధి సేకరణకు ఇక్కడి కృష్ణాకిశోరుటాకీసులో 15 వ తేదీ రాత్రి 'హరిశ్చంద్ర' నాటకం స్థానిక శివశ్రీ నాటక సమాజమువారిచే ప్రదర్శింపబడినది. రక్షణనిధికి ఖర్చులుపోను షుమారు రు 6000 మిగిలాయి.

వీరస్వర్గ మలంకరించిన లడఖ్ వీరుడు షైతాన్ సింగ్

సైనిక గౌరవలాంచనాలతో జోధ్‌పూర్‌లో అంత్యక్రియలు

జోధ్‌పూర్, ఫిబ్రవరి 19:— లడక్‌వీరుడు మేజర్ షైతాన్‌సింగ్ శవానికి నిన్న సాయంత్రం ఇక్కడసైనిక మర్యాదలతో, సమస్త గౌరవ లాంఛనాలతో దహనసంస్కారాదులు జరిపారు.

మేజర్‌సింగ్ శవాన్ని కాశ్మీర్‌నుంచి ప్రత్యేక విమానంలో నిన్న ఇక్కడికి తీసుకుని వచ్చిన సందర్భంలో విమానాశ్రయంవద్ద గౌరవ పురస్సరంగా స్వాగతం ఇవ్వబడింది. శవాన్ని తీసుకుని వస్తున్నప్పుడు వెంట 9 మంది సైనికాధికారులు ఉన్నారు. 175 మందితో కూడిన ఒక సైనిక దళం ఆయుధాలు దించి వెంట నడిచింది.

మేజర్ సింగ్ శవానికి ఆయన బంధువులు ఆచారప్రకారం జరపవలసిన కొన్ని కర్మకాండలు జరిగించిన పిదప, ఆయన గృహంనుంచి శవాన్ని జోధ్‌పూర్ సర్క్యూట్‌భవనానికితీసుకువచ్చారు. జమ్మూ—కాశ్మీర్ రెజిమెంట్ బ్యాండు వాయిద్యాలతో ముందు నడువగా నగర ప్రధానవీధుల గుండా ఊరేగింపు కొనసాగింది.

కేంద్ర రక్షణమంత్రి తరుపున, యుద్ధతంత్ర కార్యాలయాధ్యక్షుని తరుపున, పశ్చిమ ప్రాంతీయ సేనాని, ఢిల్లీ—రాజస్థాన్ ప్రాంతీయ సేనానుల తరఫున మేజర్‌సింగ్ శవంపై పుష్పహారాలు ఉంచబడినాయి. అలాగే జోధ్‌పూర్ స్టేషన్ కమాండర్,రాజస్థాన్ ప్రభుత్వ మంత్రులుమేజర్ సింగ్ శవంపై పుష్పమాలు ఉంచారు. తుపాకులు ప్రేలుతూ ఉండగా, బాకాలు వూదుతూ ఉండగా మేజర్ సింగ్ శవాన్ని చితిపై ఉంచి దహన సంస్కారం చేయడం జరిగింది.

మేజర్ షైతాన్‌సింగ్, చుసూల్‌రంగంలో 17000 అడుగుల ఎత్తున సమీకరించబడిన ఒక పదాతి దళానికి కమాండర్‌గా ఉన్నారు. నవంబరు 18 వ తేదీన చైనీస్ సైన్యాలు విశేష సంఖ్యలో ఈ దళంపై దాడిచేసి భారీ ఫిరంగులతోను, మోర్టారులతోను అగ్నివర్షం కురిపించాయి.

ఈ పోరాటంలో మేజర్ సింగ్ తమ ప్రాణాలను సయితం లెక్కపెట్టకుండా, తమ సైనికులకు ధైర్యోత్సాహాలను కలిగిస్తూ, ఒక స్థావరం నుంచి మరొక స్థావరానికి వెడుతూ శత్రుమూకలతో భీషణంగా పోరు సాగించారు. తీవ్రంగా గాయపడినప్పటికీ ఆయన లెక్కచేయలేదు. ఇహ ఆయన ప్రాణాలకు భద్రత అనేది కూడా పోయింది. అయినప్పటికీ తమ సైనికులకు వీర ధైర్యాన్ని నూరిపోస్తూ శత్రుమూకలకు అపారమైన నష్టం కలిగించారు. మేజర్ సింగ్ బాహువులపైన, పొత్తి కడుపు మీద తీవ్రమైన గాయాలు తగిలాయి. అయినప్పటికీ ఆయన అక్కడనుంచి ఖాళీ చేసి వెళ్ళడానికి సమ్మతించలేదు. రణరంగాన్ని వీడలేదు. పోరాటం విరమించలేదు. ఆయన ప్రదర్శించిన అనుపమాన ధైర్య సాహసాలు, నాయకత్వం, కర్తవ్య నిర్వహణపట్ల శక్తి, శ్రద్ధలు, ఆయన సైనికులందరికీ నూతన శక్తి ఉత్సాహాలను కలిగించగా వారు వీర విక్రమంతో విజృంభించి, కట్ట కడపటి సైనికుని బొందిలో వూపిరి ఉన్నంతవరకూ శత్రు సేనలతో పోరాడారు.

మేజర్ సింగ్‌కు పరమ వీరచక్రం బహూకరించబడింది.

మేజర్ సింగ్ వయస్సు 37 సంవత్సరాలు. జోధ్‌పూర్‌కు 111 మైళ్ళ దూరంలోగల బన్సార్ గ్రామం ఆయన జన్మ స్థలం. 1947లో ఆయన సైనిక జీవితం ప్రారంభించారు. ఆయన తండ్రి లెఫ్టినెంట్ కల్నల్ హేమ్‌సింగ్ తొలి ప్రపంచ సంగ్రామంలో ప్రముఖ పాత్ర వహించారు.

పార్లమెంటులోని ప్రతిపక్షాల సభ్యులు

సమష్టి వైఖరిని నిర్ణయించు కొనడానికై చర్చలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19:— పార్లమెంటులోని కమ్యూనిస్టు సభ్యులుతప్ప మిగిలిన ప్రతిపక్షాలకు చెందిన సభ్యులు, పార్లమెంటులో చర్చకు రానున్న విషయాలపై ఒక సమష్టి విధానాన్ని అనుసరించడానికి ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. నిన్న యిచ్చుట ప్రతిపక్షాలకుచెందిన నాయకులు సమావేశం జరిపి, చర్చలు ప్రారంభించారు.

చైనాపట్ల మన ప్రభుత్వ వైఖరికి సంబంధించి ప్రతిపక్షాలు సమష్టివిధానం రూపొందించుకొన్నట్లు, కొన్ని అంశాలలో ఏకాభిప్రాయం కుదిరినట్లు తెలియవస్తున్నది.

ఇదే నిజమైనట్లయితే, రాష్ట్రపతి ప్రసంగానికి కొన్ని సవరణలను ప్రవేశపెట్టడానికి ఈ ప్రతిపక్షాల సభ్యులు ప్రయత్నిస్తారు. అంగీకారం కుదరని అంశాలపట్ల ప్రతిపక్షాలు తమ యిచ్చానుసారం సవరణలు ప్రతిపాదించవచ్చునని అంగీకరింపబడింది.

నిన్న సమాలోచనలు జరిపిన ప్రతిపక్షాలలో స్వతంత్రపార్టీ, ప్రజాసోషలిస్టుపార్టీ, జనసంఘం, సోషలిస్టుపార్టీలు వున్నాయి.

పార్లమెంటులోని కమ్యూనిస్టు పార్టీ సభ్యులు ప్రత్యేక సమావేశం జరిపి, కాశ్మీర్ సమస్యపై ఇండియా—పాకిస్థాన్‌ల మధ్య జరిగిన వివరాలను తెలియచేయవలసినదిగా ప్రభుత్వాన్ని అడగడానికి నిర్ణయించుకొన్నారు. సమావేశానంతరం పార్టీ ప్రతినిధి ఒకరు విలేఖరులతో ప్రసంగిస్తూ ఇండియా, పాకిస్థాన్ సంప్రతింపులను గురించి పరస్పర విరుద్ధమైన వార్తలు పత్రికలలో వెలువడుతున్నవని, కాశ్మీర్‌లో స్లెబిసైటు ముచ్చట అంశాలను గురించి కూడా ఈ వార్తలు పేర్కొన్నవని, కనుక పరిస్థితిని స్పష్టపరచవలసినదిగా ప్రభుత్వాన్ని తాము అభ్యర్థించదలచుకొన్నామని తెలియచేశారు.

విపణివీధి

మద్రాసు బులియన్ మార్కెట్

మద్రాసు, ఫిబ్రవరి 19:—

వెండి 1 కిలోగ్రాం	243—00
,, పిల్లర (10 గ్రాములు)	2—45

మద్రాసు మార్కెట్ ధరలు

వేరుశనగ బోల్డు	63—00
సుపీరియర్	66—00
వేరుశనగనూనె పిక్కొత్రేవస్సులతో మద్రాసు గోడౌన్‌వద్ద	163—00
తిరుపుత్తూరు ఆముదము ఎక్సుపెల్లర్ మద్రాసు గోడౌన్	149—00
కొబ్బరినూనె 16— కే.జి.టిన్ను	54—50
రాజా ఆరెంజ్	53—25
పంచదార టోకు (క్వింటాల్)	117—00
వేరుశనగ కేక్	29—00

ఇప్పటికింకా చైనా అధీనంలో 3,214 గురు భారత యుద్ధఖైదీలు

పారిస్, ఫిబ్రవరి 19:— చైనా—భారతదేశ సరిహద్దుల పోరాటంలో చైనా సైనికులు పట్టుకొన్న భారత సైనికులలో యిప్పటికింకా 3,214 మంది చైనా అధీనంలోనే వున్నట్లు నవచైనా వార్తాసంస్థద్వారా యిక్కడకు చేరిన వార్తలనుబట్టి తెలియవస్తున్నది.

గాయపడిన, జబ్బుపడిన 7161 మంది భారత సైనికులను చైనా అప్పగించినదని, చైనా అధీనంలోవున్న 3,214 గురు భారత సైనికుల పేరులను ఇండియన్ రెడ్‌క్రాస్‌సంస్థ చైనా ప్రభుత్వానికి తెలియచేసినదని నవచైనా వార్తాసంస్థ వెల్లడించింది.

ఆంధ్రప్రదేశ్
పశు ప్రదర్శనము
22-2-63 శివరాత్రి సందర్భమున
గోవాడ గుడివర్త, తెనాలితాలూకా, గుంటూరు జి.
బండిలాగుడు - పొంటింపులు జతలు
బండలాగుడు
అన్నిపైజులలో అందములు.
21 వ తేదినాటికి అన్నియు పాల్గొనవలయును.
22 వ తేది పందెములు జరుపబడును
యస్. అమ్మయ్య, ప్రెసిడెంటు.

స్ప్రేయర్సు
లాంతర్లు, ప్లోలాంపులు, వత్తులు
విడిభాగములు: వస్త్రైరాలలో మీకు ఏవి కావలసినను మాకు వ్రాయండి.
షా చంపక్‌లాల్ భోగిలాల్
(స్థాపితం :1939)
25 అబ్దుల్ రెహమాన్ వీధి,
బొంబాయి - 3
(జాబులు యింగ్లీషులో వ్రాయండి.)
Gujarat

ఆయుర్వేద పరీక్షల గైడు
ఆంధ్ర ఆయుర్వేద బోర్డులో రిజిస్ట్రేషను పొంది మార్చి 16, 17లలో జరుగు పరీక్షలకు హాజరు కావలసినవారి కుపకరించును.
1. 2. 3 బ్యాచీల ప్రశ్న - సమాధానములు, సిలబసు ననుసరించిన నోట్సు.
చక్కటి బైండు 5-50
పోస్టేజి 1-56
క్రియాకల్ప ఫార్మశీ అండ్ స్టోర్సు,
గాంధీనగరం : : విజయవాడ—3

చేనేత వస్త్రప్రదర్శనము
తే. 17-2-63 నుండి 23-2-63 వరకు
ఆంధ్ర జింఖానా క్లబ్ ఆవరణలో
స్పెషల్ రిబేటు ప్రతి 1 రూ పైన 10 న.పై.
తే. 20-2-63 ది కార్యక్రమం : సాయంత్రం 7 గం. లకు
ఆంధ్ర ఆర్టిస్టుల అసోసియేషన్ తెనాలి వారిచే 'కురుక్షేత్రం' నాటకప్రదర్శనము
శ్రీ వేమపాటి నరసింహమూర్తి అండ్ పార్టీ.





ముడీస్ జనతా తేయాకు పొడితో తేనీరు తయారుచేస్తే కప్పు ఒకటికి 1½ నయాపైసాకే తేలుతుంది. కొంచెం చక్కెర, పాలు చేరిస్తే అతి చిక్కని రుచికరమైన బంగారువన్నె తేనీరు తయారు అవుతుంది. మరుగుతున్న మంచి నీటిలో వెంచాడు, జనతా తేయాకు పొడి వేస్తే రెండు కప్పుల మంచి టీ అవుతుంది. 500 గ్రాముల పొట్లము 100 చెంచాల జనతా తేయాకు పొడి వుంటుంది. మంచి తేయాకు పొడులు అన్నింటిలోనికి ముడీస్ జనతా అతి చౌక – అయినా అది వాడితే కప్పులో మట్టి తేరుకోదు. కాగా వ్యర్థంగా పోయేది ఏమీ వుండదు. నేడే ముడీస్ జనతా తేయాకు పొడితో ఒక కప్పు మంచి తేనీరు తయారుచేసుకొని త్రాగండి. అప్పుడే మీరు పెట్టిన డబ్బుకు సరియైన విలువగల దానిని కొన్నట్టు కాగలదు!

(ముడీస్ తేయాకు రకాలు ఇతరం కూడా బహు మేలైనవి కలవు:
సూపర్‌ఫైన్
చిక్కగా వుండి, బహు రుచికరంగా వుండే మేలిరకం తేయాకులతో తయారుచేసిన పొడి.
ఫెస్ట్ ముడీస్ బ్లెండ్
అనన్య సామాన్యమైన సువాసన కొరకై ప్రత్యేకంగా ఏరిన తేయాకులతో తయారుచేసినట్టిది.
½ కిలో ముడీస్ జనతా తేయాకు పొడితో 200 కప్పుల టీ తయారుచేయవచ్చు!

BBTC 755 TE EVEREST

వెండితెర నవల అమ్మకమునకు సిద్ధంగావుంది. వెల : 75 న. పై.
ప్రతులకు : స్వతంత్ర పబ్లికేషన్సు. విజయవాడ-3.

Regd. No. A-4

ఉదయం THE LARGEST CIRCULATED TELUGU DAILY

VIJAYAWADA. ANDHRA PRABHA,

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA & CHITTOOR

88569

"ఆంధ్రప్రభ" చందా వివరాలు

అధికార నియుక్తులగు ఏజెంట్లుగల ప్రదేశాలలో	రూ. పై.	పోస్టుద్వారా రూ. న.
ఒక నెలకు	2.40	2.65
3 నెలలకు	7.00	7.90
6 నెలలకు	14.00	15.50
సంవత్సరానికి	28.00	31.00

సౌర 'మారుతం'

మాస్కో, ఫిబ్రవరి 20:—సూర్యునినుండి నిత్యం వీచే 'గాలి' వేగం సెకండుకు 300 కిలోమీటర్లు, అది కాంతివేగంకంటె 1,000 రెట్లు తక్కువ. సోవియట్ శాస్త్రజ్ఞులు రాకెట్లసాయంతో సేకరించిన సమాచారం పరిశీలించి పై అభిప్రాయానికివచ్చారు. సూర్యునిచుట్టూగలకాంతి వలయపు అధికఉష్ణోగ్రతవల్ల యీ 'గాలి' బయలుదేరి అన్ని వైపులకూ వీస్తుంది. అయితే యీ 'గాలి' భూమిమీదకు రాదు.

సంపుటి: 28 సంచిక: 50 ★ విజయవాడ 21-2-1963 గురువారం ★ 6 పేజీలు వెల: 7 నయాపైసలు

1963-64 ఆంధ్ర బడ్జెట్‌లో రు. 10 లక్షలు మిగులు

రెవిన్యూఖాతా క్రింద మొత్తం ఆదాయం రు. 118.36 కోట్లు, వ్యయం రు. 118.26 కోట్లు

రాష్ట్రపతి డాక్టర్ ఎస్. రాధాకృష్ణన్ సోమవారంనాడు ఢిల్లీలో పార్లమెంటు బడ్జెట్ సమావేశాన్ని ప్రారంభించడానికి వెడుతున్న దృశ్యం లోకసభ స్పీకర్ శ్రీ హుకుంసింగ్‌ను, ఉపరాష్ట్రపతి డాక్టర్ జకీర్ హుస్సేన్‌ను కూడా ఈ చిత్రంలో చూడవచ్చు

అమ్మకం పన్నులో తగు మార్పులతో ప్రస్తుత సమావేశంలో బిల్లు ప్రతిపాదన జరగగలదని అసెంబ్లీలో ఆర్థిక మంత్రి ప్రకటన

: x :

రు. 4 కోట్ల మేరకు కొత్తపన్నులు విధించే అవకాశంకలదని సూచన

: x :

విద్యుచ్ఛక్తిపథకాలకు రు. 141 లక్షలు, ఇరిగేషన్ స్కీములకు రు. 111 లక్షలు వైద్యం ప్రజారోగ్య రక్షణ కార్యక్రమాలకు రు. 64 లక్షలు కేటాయింపు

హైదరాబాద్, ఫిబ్రవరి 20 :—

ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేడు శాసనసభకు 10 లక్షల రూపాయలు మిగులు చూపించే 1963–64 వ సంవత్సరపు బడ్జెట్‌ను సమర్పించారు.

రానున్న ఆర్థిక సంవత్సరంలో మొత్తం రు. 118.36 కోట్ల ఆదాయం రాగలదని, రు. 188.26 కోట్లు ఖర్చు కాగలదని అంచనా వేయబడింది.

రానున్న ఆర్థిక సంవత్సరంలో ఎట్టి అదనపు పన్నులను ఆర్థికమంత్రి ప్రకటించలేదు. కాని అమ్మకంపన్ను రేటులో అవసరమైన మార్పులు చేయవలసి వుంటుందని ఆయన సూచించారు.

ప్రభుత్వం, లోకనాథన్ నివేదికను పరిశీలిస్తున్నదని, అవసరమైన మార్పులతో కూడి వున్న బిల్లును, ప్రస్తుత శాసనసభ సమావేశంలో తాను ప్రవేశపెట్టదలుచుకొన్నానని ఆయన తెలియచేశారు.

పట్టణ ప్రాంతాలలో వ్యవసాయేతర భూములపై, తగువిధంగా పన్ను విధించబడే అవకాశమున్నట్లు ఆయన సూచించారు.

1963—64 వ సంవత్సరంలో కనీసం 4 కోట్ల రూపాయలు అదనపు ఆదాయం లభించడానికి చర్యలు తీసికోవడం అవసరం అని, "నీరా షాపుల" అమ్మకపు ఏర్పాట్లను కట్టుదిట్టం చేయడంవల్ల, పునర్వ్యవస్థీకరణంవల్ల కొంతవరకు ఆదాయం రాగలదని భావించబడుతున్నదని ఆర్థిక మంత్రి ఎరుకపరిచారు.

1962—63 లో కంటె 1963—64లో రాబడి రు. 2.90 కోట్లు, ఖర్చు రు. 2.25 కోట్లు ఎక్కువకాగలవని అంచనా వేయబడింది.

వచ్చేఏడాది పథకాలు, ప్రణాళికలు మున్నగువాటి నిర్వహణకై కేంద్ర ప్రభుత్వం సుమారు రు. 48.25 కోట్లు యివ్వగలదనే ఆశాభావంతో 1963—64 వ సంవత్సరపు బడ్జెటు అంచనాలు రూపొందించబడినవని ఆర్థికమంత్రి ప్రకటించారు.

1963—64 వ సంవత్సరపు రాష్ట్ర ప్రణాళికకు రు. 55.27 కోట్లు ఖర్చు కాగలవని అంచనా వేయబడినదని, దీని నిర్వహణకు కేంద్ర ప్రభుత్వం రు. 34.4 కోట్ల మేరకు సహాయం చేయగలదని, మిగతా 20.87 కోట్ల రూపాయల ఖర్చును రాష్ట్ర ప్రభుత్వం భరించవలసి వుంటుందని ఆయన తెలియచేశారు.

1963—64 వ సంవత్సరం ప్రణాళికకు రాష్ట్ర ప్రభుత్వం భరించవలసి వున్న రు. 20.87 కోట్ల రూపాయలను సమకూర్చుకొనవలసి వుంటుందని, ప్రస్తుత ఆదాయంలో మిగులు, అప్పులు, డిపాజిట్లువల్ల రు. 5.87 కోట్లు, రాష్ట్ర విద్యుచ్ఛక్తిబోర్డు, మార్కెట్లు అప్పుంద్వారా రు. 5 కోట్లు, తరుగు నిధికి జమచేయబడే ద్రవ్యంద్వారా 50 లక్షలు, మిగిలిన 9.60 కోట్ల రూపాయలు అదనపు పన్నులవల్ల, ఖర్చును తగ్గించుకొనడంవల్ల అవకాశమున్న ఇతర మార్గాలవల్ల సేకరించుకొనవలసి వుంటుందని ఆయన వివరించారు.

1963—64 వ సంవత్సరం బడ్జెట్టు రు. 18.03 లక్షలతో ప్రారంభం కాగలదని, ఆదాయంలో 10 లక్షల రూపాయలు నామమాత్రం మిగులగలవని, పెట్టుబడి పద్దులో 9.70 కోట్ల రూపాయల లోటు రాగలదని భావించబడినదని ఈ లెక్కల ప్రకారం 1963—64 వ ఆర్థిక సంవత్సరం 9.78 కోట్ల రూపాయల లోటుతో ముగియగలదని ఆయన అన్నారు.

భూమిపై అదనపు పన్నులు, మోటారు బండ్లపై పన్నుల హెచ్చింపు, అమ్మకం పన్ను వసూలు పద్ధతులలో కొన్నిచర్యలు మున్నగువాటికి సంబంధించి డాక్టర్ లోకనాథన్ కావించిన సిఫారసులను అమలు జరిపినట్లయితే, రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక పరిస్థితి చాలవరకు అభివృద్ధి కాగలదని ప్రణాళికలను, పథకాలను నిర్వహించడానికి వీలు కలుగగలదనీ ఆయన అన్నారు.

ఆర్థికమంత్రి ప్రవేశపెట్టినబడ్జెట్టులో విద్యుచ్ఛక్తి పథకాలకన్నింటికంటె ఎక్కువప్రాధాన్యం యివ్వబడింది. విద్యుచ్ఛక్తి పథకాలకు రు. 141 లక్షలు, విద్యకు రు. 25 లక్షలు, వైద్యం, ప్రజారోగ్యానికి రు. 64 లక్షలు, వ్యవసాయానికి రూ. 42 లక్షలు, కమ్యూనిటీ ప్రాజెక్టులకు రు. 40 లక్షలు, బహూళార్థ ప్రయోజనకర నదుల నీటిపారుదలల పథకాలకు రు. 111 లక్షలు, పబ్లిక్ వర్క్సుకు రు. 19 లక్షలు, హైవేస్ నిర్వహణకు రు. 75 లక్షలు, జిల్లా పరిషత్తులు, పంచాయతీ సమితులు, ప్రైమరీ సెకండరీ విద్యకు రు. 84.50 లక్షలు కేటాయించబడ్డాయి.

ఆర్థికమంత్రి ప్రసంగం పూర్తి పాఠం

ఆంధ్రప్రదేశ్ శాసనసభలో, శాసనమండలిలో 1963—64 సంవత్సరపు బడ్జెటును సమర్పిస్తూ 1963 ఫిబ్రవరి, 20వ తేదీన ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిగారు చేసిన ప్రసంగంపూర్తి పాఠం:

"అధ్యక్షా,

1963—64 సంవత్సరపు ఆంధ్రప్రదేశ్ బడ్జెటును సమర్పిస్తున్నాను.

రాష్ట్రంలోనూ, దేశంలోనూ ఉన్న ఆర్థిక పరిస్థితులను దృష్టి లో పెట్టుకొని ఏటేటా బడ్జెట్‌ను తయారు చేయటం జరుగుతూ వుంటుంది. ఇది గౌరవ సభ్యులకు తెలిసినవిషయమే. మూడవపంచవర్ష ప్రణాళికను ప్రారంభించుకున్నాం. దేశంలోని ఆర్థికస్థితిగతులు కొంచెం గడ్డుగానే ఉన్నాయ్. ఇంతలో మిత్రద్రోహిఅయిన మన పొరుగుదేశం మనపై నిర్హేతుకంగా చేసిన దాడిమూలంగా జాతీయ అత్యవసరపరిస్థితి ఏర్పడింది. అందుమూలంగా, ఆర్థికపరిస్థితి మరింత క్లిష్టమైంది. మూడవ ప్రణాళిక లక్ష్యాలను కొనసాగించటంలో, విద్యుచ్ఛక్తి, నీటిపారుదల, రవాణా రంగాలకు చాలా ప్రాముఖ్యంవుంది. కాని ఈ మూడు ముఖ్యరంగాల్లోనూ ఇదివరకే మనం కొన్ని ఇబ్బందులను ఎదుర్కొంటున్నాం. విదేశీ మారక ద్రవ్యం, తదితర విషయాల్లోనూ మనకు ఇబ్బందిగా వుంది. మరి అత్యవసరపరిస్థితిని ప్రకటించటంతో యావత్తు జాతీయ ఆర్థిక వ్యవస్థను యుద్ధావసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దవలసి వచ్చింది. ఒకప్రక్కన మూడవ ప్రణాళిక లక్ష్యాలను సాధించాలి. మరొకప్రక్కన దేశ రక్షణ అవసరాలను తీర్చుకోవాలి. ఇందుకై

(మిగతా 4 వ పేజీలో)

: x :

"సామాన్యుని జీవనాన్ని కష్టతరంచేసిన బడ్జెట్"

—ప్రతిపక్ష సభ్యుల వ్యాఖ్య

హైదరాబాద్, ఫిబ్రవరి 20:—

"కనుచూపు మేరలో కొత్త పరిశ్రమలేమీలేవు. రాష్ట్రానికి కేంద్రం ఈ ఏడు చేసే సహాయం బాగా తగ్గించబడింది. ప్రజలనుంచి ఋణాలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం కేవలం కేంద్రం చెప్పు చేతలలో నడువవలసి వస్తున్నది. పొదుపుకు తగిన నిర్దిష్ట ప్రతిపాదనలు లేవు. అయినా ఆర్థిక మంత్రి ప్రణాళికాలక్ష్యాలన్ని సాధిస్తామంటున్నారు. ఆ ఆశకు బడ్జెట్‌లో ఆస్కారమే కనిపించడంలేదు" అని స్వతంత్ర సభ్యుడు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య వ్యాఖ్యానించారు.

మూడవ ప్రణాళిక కుదించకుండా పూర్తిగా అమలు జరుపగలమన్న ఆర్థికమంత్రి ఆశాభావానికి బడ్జెట్‌లో ఆధారమేమీ కనిపించడంలేదని ఆయన వివరించారు.

ప్రతిపక్ష తాత్కాలిక నాయకత్వం వహిస్తున్న శ్రీమతి ఆరుట్ల కమలాదేవి (సి. డి. ఎల్. ఎఫ్.) జాతీయరక్షణనిధికి సముచితరీతిని విరాళమివ్వలేని ధనికవర్గాల సంగతి బడ్జెట్‌లో ప్రస్తావించలేదన్నారు. ధరల స్థిరీకరణకు, అదుపుకు తగిన ఆచరణాత్మకమైన ప్రతిపాదన లేవీ బడ్జెట్‌లో లేకపోవడం విచారకరమన్నారు. ఉన్నతస్థాయిలో వ్యయకర్షణం, పొదుపుసాధించడానికి అత్యుత్తమ పద్ధతి యేదీ సూచింపబడలేదన్నారు.

యునైటెడ్ డెమోక్రాటిక్ ఫ్రంటు నాయకుడు శ్రీ కె. వి. నారాయణరెడ్డి రెవిన్యూ పద్దులపై మిగులు చూపడం మురిపెమన్నారు. 1960—61 లో 9.3 కోట్ల రూపాయలనుంచి ప్రస్తుతం 17.68 కోట్ల రూపాయలు పెరిగిన భూమిశిస్తుల కారణంగా పేద రైతాంగంపై పన్నుభారం మరింత ఎక్కువయిందన్నారు. ప్రభుత్వ రెవిన్యూ ఖాతాలో ఇది చాలా ఎక్కువ అన్నారు. వ్యవసాయదారులకు ఉపయోగపడే ఉపాయాలు ఏమీ ప్రోత్సాహకరంగా లేవని శ్రీ నారాయణరెడ్డి వివరించారు.

అడ్మినిస్ట్రేటివ్ సర్వీసులలో 1957—58లో ఖర్చుమొత్తం రు. 14.77 కోట్లుకాగా నేడు రు. 33.60 కోట్లకు విపరీతంగా పెరిగిపోవడం దారుణంగా ఉన్నదన్నారు. ప్రస్తుత అంచనాలప్రకారం మొత్తం ఖర్చు రు. 31.25 కోట్లని దానిని కూడా పై ఖర్చు మించిపోయినదని శ్రీ నారాయణరెడ్డి పేర్కొన్నారు.

ప్రస్తుత బడ్జెట్ క్రింద సామాన్యుని జీవితం మున్నెన్నడూ లేనంత నిస్సారమై దుర్భరమైనదని ఆయన వివరించారు.

కౌన్సిల్ సభ్యుల విమర్శ

హైదరాబాద్, ఫిబ్రవరి 20:—1963–64 సంవత్సరపు ఆంధ్రప్రదేశ్ బడ్జెట్ అనేక విధాల

(మిగతా 2 వ పేజీలో)

భారీవిద్యుత్ పరికరాల ఫ్యాక్టరీ విషయంలో ఇక సందేహాలు లేవు'

నిర్ణీత కార్యక్రమంప్రకారం నిర్మాణం కొనసాగుతున్నదని చెక్ రాయబారి ప్రకటన

హైదరాబాద్, ఫిబ్రవరి 20:—

రామచంద్రపురంవద్ద భారీవిద్యుచ్ఛక్తి పరికరాల ఫ్యాక్టరీ స్థాపన విషయంలో నిన్న మొన్నటివరకు వెంటాడిన చిట్టచివరి అనుమానాలన్నీ పూర్తిగా తొలగిపోయినవని, నిర్ణీత కార్యక్రమం ప్రకారం ఫ్యాక్టరీ నిర్మాణ కార్యక్రమం కొనసాగుతున్నదని చెకొస్లవేకియా రాయబారి డాక్టర్ ఇవాన్ రోహల్ ఇల్‌కీవ్ నేడు ఇక్కడ ప్రకటించారు.

ఆంధ్రప్రదేశ్ వాణిజ్య మండలుల సమాఖ్య సమర్పించిన సన్మాన పత్రానికి సమాధానం చెపుతూ ప్రాజెక్టు రెండవ దశలో 100 మెగావాట్ల టర్బో జనరేటర్ల ఉత్పత్తి ప్రారంభం కాగలదని డాక్టర్ ఇల్‌కీవ్ అన్నారు. ఇలాంటి పెద్ద ఫ్యాక్టరీని స్థాపించే సందర్భంలో సాంకేతికమైన ఇబ్బందులు మాటిమాటికి తలయెత్తడం సహజమని చెపుతూ, ప్రస్తుతం ఈ సమస్యలన్నీ సంతృప్తికరంగా పరిష్కారమైనవని, ఫ్యాక్టరీ నిర్మాణానికి ఇక ఎట్టి అవరోధాలు ఉండబోవని ఆయన అన్నారు.

భారీ విద్యుత్‌పరికరాల ఫ్యాక్టరీపై ఆధారపడి ఉండగల చిన్నచిన్న అనుబంధ పరిశ్రమలను స్థాపించే విషయంలో వాణిజ్యమండలుల సమాఖ్య నిర్దిష్టమైన ప్రతిపాదనలు అందజేసినట్లయితే తమ రాయబార కార్యాలయం వాటిని పరిశీలించగలదని ఆయన అన్నారు.

"ఆకాశ ఛత్రం"

భారతప్రభుత్వం ఏ దేశంతోనూ ఆవిషయంపై చర్చించలేదని అధికారవర్గాల పునరుద్ఘాటన

న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 20:— ఇండియాలో వైమానిక రక్షణ ఏర్పాట్ల విషయంపై యేదేశంతోనూ సంప్రతింపులు జరుగలేదని అధికారవర్గాలవారు నేడు ఇక్కడ పునరుద్ఘాటించారు.

విదేశాలనుంచి వచ్చిన యే వైమానిక ప్రతినిధివర్గంతోను భారత ప్రభుత్వం జరిపిన చర్చలలో ఇట్టి రక్షణ ఏర్పాట్లను గురించి ప్రస్తావించడం గాని, ఇతర దేశాలవారు అట్టి సహాయాన్ని వాగ్దానం చెయ్యడంగాని జరుగలేదనివారు స్పష్టీకరించారు. నిజానికి ఇట్టి ప్రతిపాదనపై యే ఒకదేశంతోను చర్చలు జరుగలేదని వారు అన్నారు.

ఏప్రిల్‌లో తిరిగి ఆరు తటస్థరాజ్యాల మహాసభ

జరిగే అవకాశంకలదని వార్త

కొలంబో, ఫిబ్రవరి 20:— చైనా ఇండియా సరిహద్దు వివాద పరిష్కారానికి గత డిసెంబరులో సమావేశమయిన ఆరు తటస్థరాజ్యాలు ఏప్రిల్‌లో తిరిగి సమావేశమయ్యే అవకాశం వుందని 'డెయిలీ మిర్రర్' పత్రిక ప్రకటించింది. ఈ సమావేశం కొలంబోలో జరుగవచ్చునని ఈ పత్రిక తెలియజేసింది.

చైనా ఇండియా ప్రభుత్వాలు సంప్రతింపులకు ప్రాతిపదికగా కొలంబో ప్రతిపాదనలను అంగీకరింపజేసే ఆమోదింప చేయడానికై తిరిగి ఆరు రాజ్యాల సమావేశాన్ని ఏర్పాటు చేయుటకు చర్యలు తీసికోవడం జరుగుతున్నట్లు 'డెయిలీ మిర్రర్' పత్రిక పేర్కొన్నది.

మార్చిలోగాని ఏప్రిల్ నెల ప్రారంభంలోగాని అరబ్ రిపబ్లిక్ ప్రధాని ఆలీసబ్రీ పెకింగ్‌ను దర్శించే అవకాశం వుంది.

తిరిగి కొలంబో రాజ్యాల సమావేశం జరిగే విషయమై తమకు ఏమీ తెలియదని ఢిల్లీలో భారత విదేశ వ్యవహారాలశాఖ ప్రతినిధి ప్రకటించారు.

> వ్యర్థ వ్యయం మానండి
> విలాసాలకు స్వస్తిచెప్పండి
> జాతీయ రక్షణ కృషిని బలపర్చండి

25 వ తేదీకి అసెంబ్లీ సమావేశం వాయిదా

హైదరాబాద్, ఫిబ్రవరి 20 :— ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి 1963—64 సంవత్సరపు బడ్జెట్టును సమర్పించిన పిమ్మట బడ్జెట్ ప్రతిపాదనలను సాకల్యంగా పరిశీలించడానికై వ్యవధి యిచ్చే నిమిత్తం స్పీకరు శ్రీ బి. వి. సుబ్బారెడ్డి రాష్ట్ర శాసనసభా సమావేశాన్ని ఈ నెల 25 వ తేదీకి వాయిదా వేశారు.

హాస్పేట–గుంతకల్ బ్రాడ్‌గేజ్ రైలుమార్గం

1965 నాటికి నిర్మాణం పూర్తి కాగలదని రాజ్యసభలో మంత్రి ప్రకటన

న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 20:— దక్షిణ రైల్వేలోని హాస్పేట — గుంతకల్ స్టేషన్ల మధ్య కొత్త బ్రాడ్‌గేజ్ రైలు నిర్మాణం 1965 డిసెంబర్ నాటికి పూర్తి అయి రాకపోకలు ప్రారంభం కాగలవని కేంద్ర రైల్వేలమంత్రి శ్రీ ఎస్. వి. రామస్వామి నేడు రాజ్యసభలో తెలియజేశారు.

శ్రీయుతులు ముల్కా గోవిందరెడ్డి, శ్రీరామరెడ్డి, గురుపాదస్వామి ప్రభృతులు అడిగిన అనుబంధ ప్రశ్నలకు రైల్వేలమంత్రి సర్దార్ స్వరణ్ సింగ్ సమాధానమిస్తూ ఈ బ్రాడ్‌గేజ్ రైలుమార్గాన్ని హాస్పేటనుంచి హుబ్లీ వరకూ పొడిగించాలన్న మైసూరు ప్రభుత్వ ప్రతిపాదనను, అక్కడనుంచి దానిని పాంజిం (గోవా) కు పొడిగించే విషయాన్ని కేంద్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నదని చెప్పారు.

హాస్పేట — హుబ్లీ బ్రాడ్‌గేజ్ మార్గం నిర్మాణానికి రు 10 కోట్లు ఖర్చు కాగలదు.

దేశరక్షణకు ప్రజల సమీకరణ

అత్యవసర పరిస్థితిని వినియోగించుకోవాలని లోకసభ సభ్యుల సూచన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20:—

చైనీస్ దురాక్రమణ ప్రమాదాన్ని ఎదుర్కొనడానికై ప్రజలను పూర్తిగా సమీకరించుటకు అత్యవసరపరిస్థితిని వినియోగించుకోవాలని ప్రెసిడెంట్ ప్రసంగంపై లోకసభచర్చలో పాల్గొన్న సభ్యులలో చాలమంది సూచించారు.

దురాక్రమణ ప్రమాదాన్ని ఎదుర్కొనుటకై ప్రజలలో వెల్లడిచేసిన ఉత్సాహాన్ని వృథా కానివ్వరాదని అన్నిపక్షాలకుచెందిన సభ్యులు సూచించినప్పటికీ, అత్యవసర పరిస్థితివల్ల సంక్రమించిన అధికారాలను ప్రభుత్వం ఉపయోగించుకొంటున్న విధానాన్ని కొందరు ప్రతిపక్ష సభ్యులు విమర్శించారు.

దేశంలో కొద్దిమంది చేతుల్లో ఆర్థికసంపద కేంద్రీకరణను అరికట్టాలని కమ్యూనిస్టు, రిపబ్లికన్ పార్టీల ప్రతినిధులు సూచించగా, కమ్యూనిస్టుపార్టీని నిషేధించాలని, ప్రణాళికా విధానాన్ని విరమించి, పాశ్చాత్య రాజ్యాలనుండి భారతదేశం పెద్దఎత్తున సైనిక సహాయాన్ని స్వీకరించాలని స్వతంత్రపార్టీ సభ్యులు కోరారు.

బంగారం నిబంధనల విషయంలో సభ్యులు ప్రసంగిస్తూ, సగటు నాణ్యం తగ్గించరాదని విజ్ఞప్తి చేశారు.

ఉత్తర ప్రదేశ్ కాంగ్రెస్ సభ్యుడు శ్రీ ఆర్. యస్. పాండే ప్రసంగిస్తూ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రణాళికా విధానాన్ని, తటస్థ విదేశాంగ విధానాన్ని సమర్థించారు. చైనీస్ దురాక్రమణ ప్రమాదం వున్నప్పటికీ ప్రధాని నెహ్రూ నాయకత్వాన భారతదేశం సమైక్యంగా నిలబడిందని ఇండియా విధానాలు సక్రమమైనవని యావత్ప్రపంచం గుర్తించిందని పేర్కొన్నారు.

చైనీస్ దురాక్రమణదారులను ఎదుర్కొను

(మిగతా 3 వ పేజీలో)

చిత్రజగత్తు!



'ఏమోయ్! ఎన్నడూలేనిది మానేజరుగారు ఆఫీసులో నిద్రపోతున్నారు?'

'రేపు శివరాత్రి కదాండీ! అయ్యగారు జాగరణ. ఉపొసం ఉండకపోతే...అమ్మగారు కాళికావతార మెత్తుతారు!'

మీనన్‌కు కొత్తపదవి?

కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ నాయకునిగా ఎన్నుకొనే సూచన

(ఆంధ్రప్రభ విలేఖరి)

న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 20:— కాంగ్రెస్ అధిష్ఠానవర్గంలో శ్రీ వి. కె. కృష్ణమీనన్‌కు తిరిగి ప్రధాన స్థానాన్ని కల్పించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ నాయకుడుగా శ్రీ మీనన్‌ను ఎన్నుకొనే అవకాశం వుంది.

శ్రీ మీనన్ మిత్రులు కాంగ్రెస్‌పార్టీలో ఈ సమస్యపై సభ్యుల అభిప్రాయాన్ని తెలుసుకోడానికి ప్రయత్నిస్తున్నారు. డిప్యూటీ నాయకుని ఎన్నికపై గత సంవత్సరం ఏర్పడిన వివాదం ఫలితంగా మంత్రులు కానివారు కూడా డిప్యూటీ నాయకునిగా ఎన్నుకోడానికి అంగీకరించబడింది.

కంకిపాడు నియోజకవర్గం ఎన్నిక వివాదం

ట్రిబ్యునల్ తీర్పుపై హైకోర్టు 'స్టే' ఉత్తరువు

హైదరాబాద్, ఫిబ్రవరి 20:— శ్రీ చెన్నుపాటి రామకోటయ్య కృష్ణాజిల్లా కంకిపాడు నియోజకవర్గంనుంచి కాంగ్రెసుఅభ్యర్థిగా ఆంధ్రప్రదేశ్ శాసనసభకు ఎన్నిక కావడాన్ని రద్దుచేస్తూ ఎన్నికల ట్రిబ్యునల్ ఇచ్చిన తీర్పుపై హైకోర్టు నేడు 'స్టే' ఉత్తర్వులు జారీచేసింది.

శ్రీ రామకోటయ్య ఎన్నిక చెల్లదని ఆయన ప్రత్యర్థి శ్రీ ఎం. లక్ష్మణస్వామి (కమ్యూ) ఎన్నికల పిటిషన్ దాఖలుచేశారు. ఆ పిటిషన్‌ను విచారించి ఎన్నికల ట్రిబ్యునల్ శ్రీ రామకోటయ్య ఎన్నికను రద్దుచేస్తూ తీర్పు ఇచ్చిన సంగతి పాఠకులకు తెలిసినదే. దానిపై శ్రీ రామకోటయ్య హైకోర్టులో అప్పీలు చేసుకున్నారు.

ప్రధాన న్యాయమూర్తి శ్రీ చంద్రారెడ్డి, న్యాయమూర్తి శ్రీ గోపాలకృష్ణన్ నాయర్లు ఈ రోజున 'స్టే' ఉత్తర్వులు ఇచ్చారు.

శ్రీ జె. వి. కృష్ణశర్మ అడ్వొకేట్ జనరల్ శ్రీ సర్వరాజు గారలు శ్రీ రామకోటయ్య తరపున వాదించారు.

రాజస్థాన్ సరిహద్దులలో పోలీసు గస్తీచర్యలు

అధికం చేసినట్లు లోకసభలో హోంమంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20:— రాజస్థాన్‌లోని భారత—పాకిస్థాన్ సరిహద్దులలో, బందిపోటు దొంగల అరాచక చర్యలను మరింత సమర్థవంతంగా అరికట్టడానికై పోలీసుగస్తీ ఎక్కువచేయబడినదని కేంద్ర హోంశాఖమంత్రి శ్రీ లాల్ బహదూర్‌శాస్త్రి నేడు లోకసభలో శ్రీ హెచ్. వి. కామత్ అడిగిన ఒకప్రశ్నకు లిఖితపూర్వకంగా ఇచ్చిన సమాధానంలో తెలియచేశారు.

తప్పక వాడండి
పరిమళ సంపూర్ణమగు
నూర్జహాన్
సెంట్సు, హెయిరాయిల్సు,
బ్రిలియన్టైన్సు & టాల్కం పౌడరు.

కనపడుటలేదు

నాగవరపు నాగేంద్రగుప్త

బాబు, నీవు వెళ్ళినప్పటినుండి నేను నీకోసం తిరిగి తిరిగి బాధపడినాను. నీఅక్కయ్య దిగులుతో మంచము ఎక్కినది. నీవు ఎక్కడవున్నది వ్రాస్తే డబ్బు పంపిస్తాను. పై అబ్బాయి 5' ఎత్తు, తెలుపు. ముఖమునందు స్ఫోటకం మచ్చలు కలవు. ఆచూకీ తెలియపరచినను, వప్పగించినను తగిన బహుమతి యివ్వగలవాడను. నాగవరపు భావనారాయణ, మెయిన్‌రోడ్డు, బాపట్ల.

మంచి నాణ్యమైన
దువ్వెనలకు



ట్యూబులర్ ఫోల్డింగ్
దువ్వెనలను కొనండి

చిట్ టెండరు నోటీసు

కర్నూలు జిల్లాలో ఈ దిగువ నిర్దేశించిన ప్రకారం కుందుపరిమీద వివిధచోట్ల కాజ్‌వేస్ నిర్మాణంనిమిత్తం సీల్డు టెండర్లు అనంతపూర్ సర్కిల్, పి. డబ్ల్యు. డి., సూపరింటెండింగ్ ఇంజనీరుచే 6—3—63 మ. 3గం.వరకు అనంతపూర్‌లో ఆయన ఆఫీసులో తీసుకొనబడును.

(1) సిర్వేలు తాలూకాలో రాయపాడు శిల్పపురి మధ్య

(2) కోయిల్‌కుంట్ల తాలూకాలో లింగాల వెల్లంపాడు మధ్య.

3) వంద్యాల తాలూకాలో మద్దూరువద్ద.

2. టెండరు వివరములు, నిర్ణీత ఫారములు, ప్లానులు, షెడ్యూల్సు వగైరా పైన తెలిపిన వనులలో ఒక్కొక్కదానిపెట్టుకు ఆఫీసు వేళలలో 27—2—63 నుండి 5—3—63 వరకు (టెండరులోజాలువుగా) ఖరీదుక్రింద రు 15—(పదిహేను రూపాయలు) అమ్మకం పన్నుక్రింద రు30 న. పై. (ముప్పయి నయాపైసలు) మొత్తం రు 15—30న. పై. చెల్లించి దరఖాస్తుమీద అనంతపూర్, అనంతపూర్‌సర్కిల్, సూపరింటెండింగ్ ఇంజనీరు(పి.డబ్ల్యు.డి.) ఆఫీసు మేనేజరు నుంచి పొందవచ్చును. డాక్యుమెంట్లు ఖరీదు ఒకసారి చెల్లించబడిన తరువాత యే పరిస్థితులలోను వాపసు చేయబడదు.

3. ధరావతుసొమ్ము మూడు పనులలో ఒక్కొక్కదానికి దిగువ తెలిపినప్రకారం చెల్లించవలెను.

1) రాయపాడు, శిల్పపురి మధ్య రు3,500 (మూడువేల అయిదు వందల రూపాయలు.)

2) లింగాల వెల్లంపాడు మధ్య రు 3,500 (మూడువేల అయిదు వందల రూపాయలు).

3) మద్దూరువద్ద రు 5,000—(అయిదువేల రూపాయలు).

ధరావతుసొమ్ము వగడుగా, టెండరు డాక్యుమెంట్లలో జతపరిచిన టెండరునోటీసులో వివరించిన ప్రకారము గవర్నమెంటు ట్రెజరీలో చెల్లించవలెను. కాల్ డిపాజిట్ రశీదులుగాని, ఏ రూపంలోనైనా సేవింగ్సు సర్టిఫికెట్లుగాని లేదా సెక్యూరిటీలుగాని ధరావతుసొమ్ము డిపాజిట్టు క్రింద అంగీకరింపబడవు.

4) ప్రతి టెండరుతో 7—3—62ముందుగా తగినంత వర్కైన అధికారిచే జారీ చేయబడిన ఇన్‌కంటాక్సు వెరిఫికేషన్ సర్టిఫికెట్టు జతపరచి పంపవలెను. లేనిచో టెండరు వెంటనే నిరాకరింపబడును.

5) టెండరుఫారం, కంట్రాక్టు స్పెసిఫికేషన్లు ప్రకారంగాని లేదా ఆంధ్రప్రదేశ్ పబ్లిక్‌వర్క్సు డిపార్టుమెంటుమంచి శి—2 ప్రకారంగాని వుండును.

(సం) పి. రామకృష్ణారావు,
సూపరింటెండింగ్ ఇంజనీరు, పి.డబ్ల్యు. డి.,
అనంతపూర్ సర్కిల్, అనంతపూర్.

విజయవాడలో శ్రీ రామకోటి మహోత్సవాలు

21 తేదీ కార్యక్రమం

మాండూక్యోపనిషత్తు, భాష్యసహితోపన్యాసము బ్రహ్మశ్రీ అంబడిపూడి కొండయ్య శాస్త్రిగారు. శ్రీనివాస కల్యాణము.'రాసపంచాధ్యాయి' పురాణ ప్రవచనము:బ్రహ్మశ్రీ మహావాద్యారి సుబ్రహ్మణ్య శాస్త్రిగారు. శ్రీ రామనామ మహిమ—బ్రహ్మశ్రీ అంక శ్రీరామమూర్తి భాగవతారుగారు. నృత్య సహిత మహా సంకీర్తనం—శ్రీశ్రీశ్రీ(1008)సీతారామ యతీంద్రులవారు. ఉపన్యాసములు: కృష్ణతత్త్వము: ఉపన్యాసకులు—శ్రీమతి రాజ్యలక్ష్మమ్మగారు. హిందూమత ప్రాశస్త్యము — బ్రహ్మశ్రీ ప్రభాకర ఉమామహేశ్వర పండితులవారు. హరికథ—శ్రీయుత అమ్ముల విశ్వనాథ భాగవతారుగారు. 'అవధూత' బుర్రకథ—బ్రహ్మశ్రీ బూర్ల రామమూర్తిగారి బృందం.

శ్రీశుభకృతునామ సంవత్సర
మాఘ బహుళ ద్వాదశి
1963 ఫిబ్రవరి 21, గురువారం

బహుళ ద్వాదశి ప. 1—50 వరకు
ఉత్తరాషాఢ రా. 2—42వరకు
వర్జ్యం: ప. 11—1నుండి 12—35 వరకు
తె. 6—3 నుండి

'విశ్వమంతా ఏకం'

ఉపనిషత్తులనుండి ప్రపంచం గ్రహించవలసిన మరొక గొప్పసిద్ధాంతం 'ఈ విశ్వమంతా ఏకం'—అనేది. —శ్రీ వివేకానంద.

ఆంధ్రప్రభ

1963 ఫిబ్రవరి 21, గురువారం

రాష్ట్ర బడ్జెటు

ఆంధ్రప్రదేశ్ శాసనసభలో ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డిగారు ప్రవేశపెటిన 1963-64 సంవత్సరపు బడ్జెటు అంచనా రు. 18.03 లక్షల తిరుగు నిల్వతో ప్రారంభమై రు 9.78 కోట తరుగునిల్వతో ముగుస్తూ వున్నది. రివిన్యూ ఖాతాక్రింద రు 10 లక్షలు మిగులుతేలినా, పెటుబడి ఖాతా క్రింద రు 9.70 కోట్ల తిరుగు ఏర్పడడమే ఈ పెరుగుదలకు కారణం.

రివిన్యూ ఖాతాలో మొత్తం రివిన్యూ అంచనా రు 118.36 కోట్లు కాగా, మొత్తం ఖర్చు రు 118.26 కోట్లని అంచనా వెయ్యబడింది. పెట్టుబడి ఖాతాలో ప్రణాళికా పథకాలేకాక ప్రణాళికలో చోటులేని కొన్ని అంశాలు కూడా వున్నాయి. ఖాతాలో ఇటివాని నిమిత్తమే చేయబడిన కేటాయింపు రు 4.70 కోట్లు.

1963-64 లో ప్రణాళికకు రు. 55.27 కోట్లు ఖర్చుచేయబో తున్నామనిఆర్థికమంత్రిచెప్పారు. నేటి జాతీయ అత్యవసరపరిస్థితి ఏర్పడకుండావుంటే రు. 64 కోట్ల వరకూ ఖర్చు సంకల్పించబడి వుండేదట. కాని, ప్రస్తుత పరిస్థితిలో కేంద్ర ప్రభుత్వ సహాయం రు. 42 కోట్ల నుంచి రు 34.40 కోట్లకు తగ్గుతూ వున్నందువల్ల,ప్రణాళికవ్యయాన్ని రు 55.27 కోట్లకే పరిమితం చేసుకోవలసివచ్చింది. అనగా, ఇందులో రు. 20.87 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం స్వయంగా సమకూర్చుకోవలసివున్నది.

వచ్చే సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వం స్వయంగా ప్రజల నుంచి ఋణాలను సేకరించబోవడం లేదు. కేంద్రప్రభుత్వం మాత్రమే ఈ ఋణ సేకరణచేసి, రాష్ట్రాలకు అందులో కొంత వాటా ఇస్తుంది. ఆవిధంగా మన రాష్ట్రప్రభుత్వానికి రు. 11 కోట్లు సమకూరే అవకాశ మున్నమాట నిజమే. కాని, అదిరాష్ట్రప్రభుత్వం వచ్చేయేడు చెల్లించవలసివచ్చే పాత ఋణాలచెల్లింపుకే కావలసి వస్తుంది కనుక, ప్రత్యేకంగా ప్రణాళికా పథకాలకు అది ఉపయోగపడేది ఏమీ వుండదు.

ఈ పరిస్థితిలో, ప్రణాళిక నిమిత్తం రాష్ట్రప్రభుత్వం సమకూర్చుకోవలసిన రు. 20.87 కోట్లలోనూ రు. 9.60 కోట్ల మొత్తాన్ని క్రొత్త పన్నుల ద్వారానూ, ఖర్చులో సాధించుకోగల పొదుపులద్వారానూ, తదితర మార్గాలద్వారానూ రాబట్టుకోవలసివుంటుందని ఆర్థికమంత్రి వాక్రుచ్చారు. ఇందులో భూమి పన్ను, మోటారు బండపన్ను పెరుగుదలకై చేసిన ప్రతిపాదనలను శాసనసభ ఇదివరకే ఆమోదించి వున్నది.

అమ్మకం పన్నును వ్యాపారానికి ప్రతికూలంగా వుండని పద్ధతిని సవరించి అభివృద్ధికి తగిన సిఫారసులు చేయడానికై కోరబడిన అప్లైడ్ ఎకనామిక్ రిసర్చి కౌన్సిల్ డైరెక్టర్ జనరల్ డాకరు లోకనాథన్ అందజేసిన రిపోర్టు పరిశీలనలో వున్నదని ఆర్థికమంత్రి తెలియజేశారు. దీనిననుసరించి, అమ్మకం పన్నులో తగు మార్పులతో ఒక బిల్లును ఈ సమావేశంలోనే ప్రవేశపెట్టాలని ఆయన సంకల్పం. ఇదిగాక, సీరాపాపుల అమ్మకం విషయంలో కొన్ని మార్పులు చెయ్యడం ద్వారానూ, పట్టణాలలోని వ్యవసాయేతర భూములపై తగినపన్ను విధించడంద్వారా నూ కూడా కొంత ఆదాయం రాబట్టుకునే ఆలోచన వున్నటు ఆయన సూచించారు.

జాతీయ అత్యవసరపరిస్థితి మూలంగా ప్రణాళికావ్యయాన్ని ఒకప్రక్క తగించుకోవలసి వస్తున్న పరిస్థితిలో రాష్ట్ర సత్వరాభివృద్ధికి కొన్ని ప్రతిబంధకాలేర్పడుతున్న మాట వాస్తవమే. కాని, ఉన్న అవకాశంలో రాష్ట్రాభివృద్ధికి మంచి దోహద మివ్వడానికికూడా ఈ అత్యవసర పరిస్థితే ఉపయోగపడుతుందనే సంగతికూడా మనం మరువరాదు. ఉపయోగించుకోగల ఉత్సాహశక్తి, క్రియాశక్తి మనలో దీప్తంకావడమే కావాలి.

ప్రణాళికను యుద్ధకృషిలో ఏకంచెయ్యడంజరిగిందనీ, ప్రణాళికను అమలుజరపడమనేది దేశభక్తికి నిదర్శనమనీ, మామూలు సమయాల్లో అత్యంత భారమనిపించే బాధ్యతలకు ప్రజలు ఇలాంటప్పుడే పూనుకోవ సిఫుంటుందనీ ఆర్థిక మంత్రి హెచ్చరించారు. ప్రజలలో ఇటి శక్త్యుత్సాహాలు ఉద్దీప్తం కావాలంటే అందుకు ప్రభుత్వాధినేతలు నిర్వర్తించవలసిన బాధ్యత కూడా ఎంతో వున్నది. కర్తవ్య పరాయణత్వం తమలో మొదట నిర్దుష్టంగా అభివ్యక్తం చేసుకోగలిగినప్పుడే ప్రజలను వారు కర్తవ్యపరాయణులనుగా చేయగలిగేది.

వ్యావసాయిక, పారిశ్రామికాది వివిధరంగాలలో వచ్చే సంవత్సరం కొనసాగనున్న రాష్ట్రాభివృద్ధి పథకాలను గురించి ఆర్థికమంత్రి ప్రస్తావించారు. నేటి అత్యవసర పరిస్థితి అపేక్షించే ప్రత్యేక శ్రద్ధాభక్తులు వీటి నిర్వహణంలో అభివ్యక్తం కావడమే ఇప్పుడు ముఖ్యంగా కావలసినది.

టిబెటన్ యువకులకు చైనీస్ ఉన్నత విద్య

మతం, వారసత్వం ద్వేషించాలని ఉపదేశించడానికై పెకింగ్‌కు తరలింపు

గాంగ్‌టాక్, ఫిబ్రవరి 20:—

పెకింగ్‌లోని జాతీయ మైనారిటీ వర్గాల బోధనాసంస్థలో ఉన్నత విద్యాభ్యాసానికై అత్యధిక సంఖ్యలో టిబెటన్ యువకులను చైనావారు తరలిస్తున్నట్లు టిబెటన్ పత్రిక 'సిజాంగ్ ప్రబాంగ్' వెల్లడించింది.

పెకింగులో ఉన్నత విద్య అభ్యసించాలనే ఉత్సాహం నానాటికీ టిబెటన్ యువకులలో పెల్లుబుకుతున్నందున వారిని అత్యధిక సంఖ్యాకులలో ఇటీవల తరలిస్తున్నట్లు ఆ పత్రిక పేర్కొన్నది.

1955నుంచియువతీయువకులను పెకింగ్‌కు విద్యాభ్యాసం పేరిట తరలించడం జరుగుతున్నది. టిబెటన్స్‌కు కమ్యూనిస్టు సిద్ధాంతాలను బలవంతంగానూరిపోయడానికి ఉద్దేశించిన ఈ పథకం క్రింద యిప్పటికి 20 జట్లు టిబెట్ నుంచి వెళ్ళినవట.

కాగా, 12 మంది మొంపా యువకులను కూడా చైనీస్ తీసుకువెళ్ళినట్లు తెలుస్తున్నది. నిఫానుంచి మొంపాలతోపాటు భూటానీస్ యువకులనుకూడా పెకింగులోని మైనారిటీల విద్యాబోధనాసంస్థకు తరలించినట్లు తెలుస్తున్నది.

విద్యాబోధనపూర్తికాగానే వారి వారి ప్రతిభను బట్టి వారిని విద్యా, ప్రచార శాఖలలో నియమించి ప్రజలలో కమ్యూనిస్టు సిద్ధాంతాల పరివ్యాప్తికి పాటుపడేటట్లు చేయడం పెకింగు లక్ష్యం. ప్రజలు తమ వారసత్వం, మతం, ఆచార సంప్రదాయాలు ద్వేషించడానికి తగిన బోధలన్నీ చేయడమే ఈ బుద్ధిమంతుల పని కాగలదట.

''మహత్తర చైనాజాతీయులు'' తమ జీవితాలలో భావాలలో ఎట్టి విప్లవాత్మకమైన మార్పు తెచ్చింది, శిక్షణ పొందిన ఈ యువకులు వివిధ ప్రాంతాలలో ప్రజలకు వివరించగలరట.

చైనాకు రావలసినదిగా శ్రీ భుట్టోకు ఆహ్వానం

చైనా పాకిస్తాన్ సరిహద్దు ఒడంబడికపై సంతకాలకై పెకింగ్ తహతహ

కరాచి, ఫిబ్రవరి 20:— పాకిస్తాన్ విదేశాంగ మంత్రి శ్రీ భుట్టోను పెకింగ్‌కు రావలసిందిగా చైనా ప్రభుత్వంఆహ్వానించిందనీ, శ్రీ భుట్టో ఏప్రిల్ మూడవ వారంలో పెకింగుకు వెళ్ళవచ్చుననీ, గత నవంబరులో రూపొందింపబడిన చైనా పాకిస్తాన్ సరిహద్దు ఒడంబడికపై ఆయన అచట సంతకం పెట్టగలరనీ, స్థానిక పత్రికలు ప్రకటించాయి.

గతవారం పెకింగునుంచి యిచ్చటకు వచ్చిన చైనాలోనిపాకిస్తాన్‌రాయబారి పాకిస్తాన్—చైనా సరిహద్దు ఒప్పందం ముసాయిదాను తనవెంట తీసుకువచ్చినట్లు విశ్వసింపబడుతున్నది. ప్రస్తుతం ఆయన యిచ్చటి విదేశాంగ కార్యాలయోద్యోగులతో చర్చలు జరుపుతున్నారు.

మేనెల లోపునో, లేదా జూన్‌లోనో ఈ ఒప్పందంపై సంతకాలు పూర్తి కావాలని చైనా ఆతృత పడుతున్నట్లు కరాచీపత్రిక ''డెయిలీ న్యూస్'' పేర్కొన్నది.

అక్రమపట్టాల సవరణచట్టం ప్రథమ పఠనం

హైదరాబాద్, ఫిబ్రవరి 20:— రాష్ట్ర శాసనసభ విశ్వఆంధ్రప్రదేశ్ ఇజారాకాలీ అక్రమ పట్టాల రద్దు సవరణ చట్టం 1962 ప్రథమ పఠనం ఆమోదించింది.

కర్నల్ భట్టాచార్య విడుదల సమస్య

రాజ్యసభలో ప్రధాని నెహ్రూ వివరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20:— ఒకటి, రెండు ప్రధాన సమస్యలకు మాత్రమే పరిమితమై ఇండియా, పాకిస్తాన్‌లమధ్య ప్రస్తుతం జరుగుతున్న సంప్రదింపులలో కర్నల్ భట్టాచార్య విడుదల సమస్య చర్చకురావడానికి అవకాశం లేదని, నిన్న రాజ్యసభలో ప్రధాని నెహ్రూ సభ్యుల ప్రశ్నలకు సమాధానమిస్తూ తెలియజేశారు.

శ్రీ వాజ్‌పేయి, శ్రీ భూపేష్‌గుప్త లు తిరిగి అడిగిన ప్రశ్నలకు సమాధానం చెబుతూ, కర్నల్ భట్టాచార్య కేసులో తూర్పుపాకిస్తాన్ కోర్టులు ఆయనకు వ్యతిరేకంగా తీర్పులు యిచ్చాయని, అంతకు ముందు ఈ విషయాన్ని దౌత్య వర్గాల స్థాయిలో చర్చించడం జరిగినదని ప్రధాని నెహ్రూ వివరించారు.

ప్రస్తుతం ఉభయ దేశాలకు జరుగుతున్న సంప్రదింపులలో కర్నల్ భట్టాచార్య విషయాన్ని ప్రస్తావించినట్లు, అయితే, చర్చింపబడుతున్న సమస్యల పరిష్కారానికి అవి ఉపకరించవని ఆయన పేర్కొన్నారు.

గతసంవత్సరంలో రైల్వేప్రమాదాలు

148 మంది మరణించగా,400 మంది గాయపడినట్లు వెల్లడి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20— గత సంవత్సరం ఏప్రిల్, డిసెంబర్ నెలలమధ్య భారత రైల్వేలపై 148 మంది ప్రమాదాలకు గురిఅయి మరణించారు, 400మందికి గాయాలు తగిలినవని నిన్న లోక్‌సభకు అందజేసిన రైల్వే ప్రమాదాల సమాచారంలో వెల్లడించబడింది.

ఈ ప్రమాదాలవల్ల, రు. 18.35 లక్షల రైల్వేఆస్తి కూడా నష్టమైనదని ఆ నివేదికలో వివరించబడింది.

1961—62, 1960—61 ఆర్థిక సంవత్సరాలలో ప్రతి ఏడాది పదిహేను దారుణ ప్రమాదాలు సంభవించినవని, 1961—62 లో 120 మంది మరణించగా, 491మంది గాయపడటమేగాక, రు. 15.07 లక్షలు రైల్వే ఆస్తి నష్టంకావడం జరిగిందనీ, 1960—61 లో 54 మంది మరణించగా, 202 మందికి గాయాలు తగిలి 5.46 లక్షల రైల్వే ఆస్తి నష్టమయినదని నివేదికలో తెలియజేయబడింది.

ఉపాధ్యాయుల ఉద్యోగకాలం

పొడిగించాలని విద్యామంత్రికి అభ్యర్థన

విజయవాడ, ఫిబ్రవరి 19:— ఈరోజు ఇక్కడకు విచ్చేసిన ఆంధ్రప్రభుత్వ విద్యాశాఖామంత్రి శ్రీ పి. వి. జి. రాజుగారికి పశ్చిమగోదావరిజిల్లా ఉపాధ్యాయుల గిల్డు అధ్యక్షులు శ్రీ చేబోలు లక్ష్మణరావు నాయకత్వాన ఉపాధ్యాయవర్గం విజ్ఞప్తిపత్రాన్ని అందజేసింది.

విజ్ఞప్తి పత్రంలో ఉపాధ్యాయుల ఉద్యోగకాలపరిమితి 60 సంవత్సరములకు పెంచవలసినదనీ, ఇంగ్లీషుభాషను 5 వ తరగతినుండి ప్రవేశపెట్టడంచేత, ప్రస్తుతంలో 3 వ క్లాసునుండి 8 వ క్లాసువరకు పాఠాలుచెప్పే సెకండరీగ్రేడు ఉపాధ్యాయులకు ప్రత్యేకశిక్షణ తరగతులు పెట్టవలెననీ, ఎన్. సి. సి. విద్యార్థులకు వలెనే ఎ. సి. సి. విద్యార్థులకుకూడా ఉచిత దుస్తులు, ఫలహారం ఖర్చుయివ్వవలెననీ, 750 మంది విద్యార్థులకు పైగల హైస్కూళ్ళలోను, హయ్యర్‌సెకండరీ స్కూళ్ళలోను ఒక ఫిజికల్ డైరెక్టరు ఉద్యోగాన్ని ఏర్పాటుచేయాలని పేర్కొన్నారు.

మంత్రి ఉపాధ్యాయవర్గం చెప్పిన విషయము లన్నీ సావధానంగా విని తప్పక ఆలోచించగలనని చెప్పారు.

జపాను పారిశ్రామికులపై కేంద్రం వత్తిడి

ప్రత్తి ఉత్పత్తిదారులనుంచే ప్రత్తి కొనవలెనని సూచన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20:— మిల్లుపరిస్థితుల పారిశ్రామికులు ప్రత్తిఉత్పత్తిదారులనుంచే ప్రత్తిని కొని తమ పరిశ్రమలు కొనసాగించాలని కేంద్ర ఆహార వ్యవసాయ, వాణిజ్య పరిశ్రమల మంత్రిత్వశాఖలు ఒత్తిడి చేయగలవని కేంద్రమంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ వెల్లడించారు. తొలుత మిల్లు పారిశ్రామికులు తమ సూచనలు పాటించని పక్షంలో గట్టి ఒత్తిడి తీసుకురాగలమని శ్రీ పాటిల్ వివరించారు.

పత్తి ఉత్పత్తి దారులకు తగు ప్రతిఫలం రాక వారు ఇబ్బందులు పడుతున్నందున ఈచర్య తీసుకొనదలచినట్లు శ్రీ పాటిల్‌చెప్పారు.

ప్రత్తి ఉత్పత్తిదారుల బాధ్యత తమ శాఖదని చెబుతూ శ్రీ పాటిల్ వారి శ్రమకు తగు ప్రతిఫలం ముట్టడానికి, ప్రత్తి పూర్తి వినియోగానికితీసుకొనదగుచర్యలన్నీ తీసుకొనగలమన్నారు.

కామెంగ్ డివిజన్‌లో చైనా సైనికులు కొల్లగొట్టిన ఆస్తులు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20:— చైనా సైనికులు కామెంగ్ డివిజన్ ప్రాంతాన్ని ఆక్రమించుకొనేటప్పుడు, 25 లక్షల రూపాయల విలువగల ఆస్తులను ధ్వంసం చేశారని, లేదా దోచుకొన్నారని అంచనావేయబడింది.

ఇచ్చట ప్రభుత్వానికి, కొందరు వ్యక్తులకు చెందిన ఆస్తులన్నింటిని చైనా సైనికులు కొల్లగొట్టుకుపోయారని నిన్న రాజ్యసభలో విదేశ వ్యవహారాలమంత్రిణి శ్రీమతి లక్ష్మీమీనన్ ఒక ప్రశ్నకు సమాధానంగా వివరించారు.

రాష్ట్రంలో 34 భారీ విత్తనాల సరఫరా క్షేత్రాలు

నెలకొల్పనున్నట్లు వ్యవసాయ మంత్రి శ్రీ బలరామ రెడ్డి వెల్లడి

హైదరాబాద్, ఫిబ్రవరి 20:—

రాష్ట్రంలో 34భారీవిత్తనాల సరఫరాక్షేత్రాలు ఏర్పాటుచేయదలచినట్ల వ్యవసాయమంత్రి శ్రీ అద్దూరి బలరామరెడ్డి నేడు శాసనసభలో వెల్లడించారు.. చిన్నతరహా క్షేత్రాలు లాభసాటిగా లేని కారణా: భారీయెత్తున విత్తనాల సరఫరా క్షేత్రాలు ఏర్పాటు చేయనున్నట్ల ఆయన వివరించారు.

నేడు ప్రశ్నోత్తరాల సమయములో అనుబంధ ప్రశ్నలకు జవాబిస్తూ శ్రీ బలరామరెడ్డి ప్రభుత్వ భూములను తిరిగి స్వాధీనం చేసుకుని ఖచ్చితంగా లాభాలు గడించడానికై భారీ విత్తనాల సరఫరా క్షేత్రాలుత్వరితగతిని ప్రారంభించాలని ప్రభుత్వం నిశ్చయించిం దన్నారు.

శ్రీ తెన్నేటి: 'లాభనష్టాల ప్రసక్తి లేకుండా విత్తనాల సరఫరాక్షేత్రాలు ఎందుకుండరాదు? పెట్టుబడిదారులువలెవాటిపై లాభాలు తీయాలని ప్రభుత్వం ఎందుకు యోచించాలి.

మంత్రి: ఆ పద్ధతిపై వీటిని నడపడం సాధ్యంకాదు.

శ్రీ పి. వి. సత్యనారాయణరాజు(కాం) ప్రశ్నకు జవాబిస్తూ, లోగడ రాష్ట్రంలో 195 విత్తనాల సరఫరా క్షేత్రాలుండేవనీ, 1961—62 లో 18.4 లక్షలు వీటికి వ్యయం చేయబడిందనీ శ్రీ బలరామరెడ్డి వివరించారు.

కేంద్రప్రభుత్వం సూచన ననుసరించి రాష్ట్ర ప్రభుత్వం కౌలుకుతీసుకున్న భూములపై చిన్న తరహా క్షేత్రములు నిర్వహించడంలాభకరం కాదని మానివేసిందని చెప్పారు.

వృత్తులుకోల్పోయే స్వర్ణకారులకు సహాయం

కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ మురార్జీ ప్రకటన

బొంబాయి, ఫిబ్రవరి 20:— బంగారం కంట్రోలు నిబంధనలవల్ల నష్టపడే స్వర్ణకారుల ప్రయోజనాలను కాపాడడానికి కేంద్ర ప్రభుత్వం అవసరమైన చర్యలన్నింటిని గైకొనగలదని ఆర్థికమంత్రి శ్రీ మురార్జీ దేశాయ్, బొంబాయి ప్రదేశ్‌కాంగ్రెస్ కమిటీ అధ్యక్షునికు వాగ్దానం చేసినట్లు ప్రదేశ్ కాంగ్రెస్ కార్యాలయం నిన్న ప్రకటించింది.

బొంబాయి ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శ్రీ యాగ్నిక్, గతవారం కేంద్రమంత్రి శ్రీ మురార్జీని కలుసుకొని ఈ విషయంపై చర్చించారు.

స్వర్ణకారులు తమ వృత్తులలోకాని, లేదా ఇతర వృత్తులలోకాని స్థిరపడడానికి కేంద్ర ప్రభుత్వం అప్పులు యిచ్చే అవకాశం వున్నట్లు శ్రీ మురార్జీ సూచించారు. 14 క్యారెట్ల బంగారు ఆభరణాలను తయారు చేయడానికై స్వర్ణకారులకు తగు శిక్షణ యివ్వబడగలదని ఆయన సూచించారు.

కంట్రోలు నిబంధనలవల్ల నష్టపడే స్వర్ణకారుల పరిస్థితులను పరిశీలించడానికి, బొంబాయి ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఒక సంఘాన్ని నియమించింది. స్వర్ణకారుల కష్టాలను తెలుసుకొని వారికి తగు మార్గాలను సూచించడానికై కమిటీ ఒక కార్యాలయాన్ని తెరిచింది.

నదీజలాల తరలింపు ప్రయత్నం విరమించాలి

— కేంద్రానికి అఖిలపక్షసంఘం విజ్ఞప్తి

హైదరాబాద్, ఫిబ్రవరి 20:—

నదీ పరివాహక ప్రాంతాల ప్రాతిపదికపై నదీజలాలను పంచుకొనవలెనని మైసూరు ప్రభుత్వం కావిస్తున్న వాదన కేవలం న్యాయ విరుద్ధమైనదని, అర్థరహితమైనదని, కృష్ణా, గోదావరి నదీజలాల సమస్యపై ఏర్పడిన అఖిలపక్ష సంఘ సమావేశానికి నిన్న యిచ్చట అధ్యక్షత వహిస్తూ శ్రీ తెన్నేటి విశ్వనాథం ఖండితంగా ప్రకటించారు.

రాళ్ళు రప్పలు గుట్టలు, కొండలు, లోయలు అడవులు నీటిగుండా వరుల జలాలు ప్రవహిస్తూనే వుంటాయని ఇట్టి ప్రదేశాలు నదీ పరివాహక ప్రాంతంలో ఎక్కువ భాగంగా వుంటాయని, నీటిని పరిగణనలోనికి తీసుకోవడం అర్థరహితమే కాక న్యాయానికి విరుద్ధమని కాగా ఈ వాదనను కేంద్ర ప్రభుత్వం తిరస్కరించాలని ఆయన పేర్కొన్నారు.

ఈ సందర్భంలో నదీ పరివాహక ప్రాంతం లేని రాజస్థాన్‌కు కాలువద్వారా నీరు సప్లయ్ కాబడుతున్న ఉదంతాన్ని ఒక ఉదాహరణగా పేర్కొంటూ, మైసూర్ వాదాన్ని కేంద్రం తిరస్కరించితీరాలని కమిటీ అభ్యర్థించింది.

ఆంధ్రప్రదేశ్ ప్రాజెక్టులు, నాగార్జునసాగర్ ద్వితీయ దశతో సహా పూర్తిచేయబడగలవని ఇటీవల యిక్కడకు వచ్చిన కేంద్ర నీరుపారుదలల మంత్రి శ్రీ హఫీజ్, శాసనసభ్యులు శ్రీ తెన్నేటి విశ్వనాథం, శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యలకు యిచ్చిన హామీలపట్ల కమిటీ తన సంతృప్తిని ప్రకటించింది.

ఆయన యిచ్చిన హామీల దృష్ట్యా, హానికరమైన ఆచరణ సాధ్యంకాని, కృష్ణాగోదావరి నదీజలాల తరలింపు ప్రయత్నాన్ని కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విరమించుకోవాలని కమిటీ అభ్యర్థించింది.

1951 వ సంవత్సరపు ఒప్పందం దానికి సంబంధించిన రాష్ట్ర ప్రభుత్వాలు ధృవీకరించాయని, ఇది 10 సంవత్సరాలకు పైగా అమలులోవున్నదని, దీని ప్రాతిపదికపై ఆంధ్రప్రదేశ్‌లో 52 కోట్లు రూపాయలు ఖర్చు పెట్టడానికి అనుమతింపబడినదని, యిన్ని జరిగిన పిమ్మట దీనిని తారుమారు చేయడం న్యాయవిరుద్ధమని కమిటీ పేర్కొన్నది.

కొవ్వూరులో 'మెహెర్‌స్థాన్' భవనప్రవేశ మహోత్సవం

ఫిబ్రవరి 28 తేదీ కార్యక్రమం

పశ్చిమ గోదావరిజిల్లా కొవ్వూరులో గోదావరి తీరాన 'మెహర్‌స్థాన్' భవన ప్రవేశ మహోత్సవము, శ్రీ మెహర్ బాబావారి విగ్రహ ఆవిష్కరణము ఈనెల 28 వ తేదీ ఉదయం 7—32 గంటలకు జరుపబడును.

మహారాణి శాంతాదేవి ప్రారంభోత్సవం చేస్తారు. శ్రీ ఆది కె. ఇరాని బాబా పతాకావిష్కరిస్తారు.

యోగి శుద్ధానంద భారతి, జి. ఎస్. ఎన్. మూర్తి, ఎం. ఆర్. అప్పారావు, పైడి లక్ష్మయ్య ప్రభృతులు ఉపన్యాసాలు చేస్తారు.

రాజమండ్రిలో నీరు సరఫరాకాక ప్రజల కటకట

రాజమండ్రి, ఫిబ్రవరి 20:— రాజమండ్రిలో మొన్న నీటిసరఫరాకు ఆకస్మికంగా అవరోధం కలిగింది. పౌరులు చాలా యిబ్బంది పడ్డారు. ఇదివరలో నీటికి యిబ్బంది కలిగినప్పుడు అధికారులు లారీలద్వారా, తదితర విధానాల నీరు సరఫరా చేసేవారు. అటువంటి ఏర్పాటు ఈసారి యేమీ చెయ్యలేదు.

12 లక్షల రూపాయల ఖర్చుతో అమలు పరచదలచిన మంచినీటి పథకానికి గత ఆగస్టులో మునిసిపాలిటీల మంత్రి శంకుస్థాపన చేశారు, కాని, యింతవరకు పని ప్రారంభంకాలేదు.

వీధులలోని కొళాయిలనుంచి నీళ్ళు తీసుకురావడానికి స్త్రీలు గుంపులు గుంపులుగా చేరుతున్నారు.



అనుబంధపు వంతెనలో ఆరు స్తంభాలు...

''ఇన్ని కబుర్లు చెపుతారు ఇంటిదగ్గర—ఒక్కసారి ఎగ్జిబిషన్ రైలు ఎక్కించలేకపోయారు. కాలేజీలో చదువుతున్నప్పటినుంచి ప్రతిసంవత్సరము రెండు మూడు సార్లయినా ఆ రైలెక్కేదాన్ని. మీదగ్గర కొచ్చారు..ఆ సర్దాలన్నీ రద్దయిపోయాయి''—అని భర్తను సతాయిస్తోందొక ఆధునాతన సావిత్రి!

''అంత అభిలాష వుంటే ఎక్కకపోయావా! నే వద్దన్నానా!.... నీ సర్దాలకు నేను ''మద్దతూ చేయలేను—'రద్దూ' చెయ్యను...'' అన్నాడామె భర్త.

'సరే! నన్ను ఒక్కదాన్నే ఎక్కితిరగమన్నారేమిటి?' అంత కాడికీ విజ్ఞప్తి లెందుకు! అన్నదామె!

''ఎగ్జిబిషను రైలును గురించి వివాహమంత్రాల్లో ఎలాటి వాగ్దానం లేదు. ఒకవేళ వున్నా నేను కూడా వెంట వస్తానని, వచ్చి చెడి టిక్కెట్టు తెస్తానని — నీతోపాటు రైలెక్కి వూరేగురావని ఎక్కడాలేదు'' అన్నాడాయన.

''వతిదానికీ వివాహ వాగ్దానాలు గ్యారెంటీ భర్తకు వండి పెట్టమనివుందేమోగాని వడ్డించమనిలేదు గదా!...ఇవ్వాళ్ళ టొమాటో పప్పు వండమన్నారు మీరు. అది వండటంవరకే నాబాధ్యతకాని, అందులో ఉప్పువెయ్యవలసిన బాధ్యత లేదు అంటే ఏమంటారు మీరు? ఒక భావంలో అనేక భావాలు—చెట్టును తీవలు అల్లుకొన్నట్లు అంటుకు వుంటాయి. మూల భావాల్ని పట్టుకు వ్రేలాడలానంటే —గోడలు లేకుండా దూలాలమీదే ఇల్లు కడదామన్నట్లుంటుంది.''

'నీ ఉపన్యాసం సరేలే! ఆ రైలెక్కించనంత మాత్రాన దాంపత్యశోభ తరిగిపోయిందంటావా?.... అనుబంధపు వంతెనలో ఆరు స్తంభాలు విరిగి, అంతవరకూ నీళ్ళలో కూలిపోయిందంటావా?....ఒక్క విషయం మరిచిపోయావు నువ్వు. అందులో పిల్లలున్నవాండ్లే ఎక్కుతున్నారు. మనకూ ఒక ''ఏడమో'' ''ఈవో'' వుంటే ఒళ్లో పెట్టుకొని కళ్ళు మూసుకుని కూర్చునేవాళ్ళం.

పుత్రకామేష్టి కరపత్రాలు...

ఆ సంతానవతులుమధ్య — మనం లేనికి? లేకపోతే అందులో ఎక్కి పుత్రకామేష్టి మొదలుపెట్ట బోతున్నామని కరపత్రాలు పంచిపెట్టాలి, అడుగున షరాలో పైసంవత్సరం పిల్లవానితోనో పిల్లవాడితోనో ఈ రైలెక్కగలం'. అని రాస్తే ఇంకా బాగుంటుంది అన్నాడాయన కోపంతో.

మొత్తంమీద ఎగ్జిబిషన్‌లో పిల్లలకైనా—పెద్దవాళ్ళనే ఎక్కువ ఆకర్షించింది. హృదయాలు ఆమోదించి సంఘం ఆమోదించని జంటలు...ఎదురు బొదురుగా కూర్చుని చూపులు వంటలు వండించుకోవడానికి, చిరునవ్వులజల్లుల కురిపించడానికి ఈ రైలు బండిమీద షికారు చేస్తూ వచ్చారట.

ఒక సీటుగా తల్లి నాలుగేళ్ళ పిల్లను ఒళ్లో కూర్చోబెట్టుకోవడం...ఎదురు సీటులో ఒకామె ఆరేళ్ళ కుమారుణ్ణి ఆలాగే కూర్చోబెట్టుకోవడం జరిగింది. ఇలాంటి దృశ్యాలు చాలా కనిపించాయి ఆ రైలుబండిలో. వాటిని చూస్తుంటే — శారదాబిల్లు వచ్చేముందు జరిగిన బాల్య వివాహాల దృశ్యాలు జ్ఞాపకం వచ్చాయి.

ఈ రైలుబండిని గురించి ప్రస్తావన వచ్చినప్పుడు ఒకావిడ అంటోంది. ''ఆ రైలు పట్టాలు చూస్తుంటే — నాకు మావారిబుర్ర చటుక్కున జ్ఞాపకం వచ్చింది. అందులో ఏ విషయమున్నా పడెయ్యండి..తిరిగి కాసేపటికి మళ్ళీ అక్కడికే వచ్చి ఆగిపోతుంది. మళ్ళీ దాన్ని బయలుదేర తియ్యాలంటే బోలెడు అవస్థ పడాలి—అదంతా చూస్తుంటే — చిన్నపిల్లల రైళ్లో పెద్దవాళ్ళెక్కి కూర్చున్నట్లే వుండేది నాకు.

ప్రతి మగవాడు నీవని అన్నా తలుపెడితే ఒక్క కూతపెట్టి బయలుదేరుతూ వుంటాడు—ఆ వెళ్ళడమన్నా బి. యన్. ఆర్. ఇంజన్‌లాగా పోతాడు. వెళ్ళి ఏదో సాధించుకొని, మళ్ళీ తిరిగి వస్తాడు.....ఆడవాళ్ళు ఇంటా వివరగలరు గాని..బండినెక్కడి త్రోయ్యగలరు.

ఎన్నేళ్లొచ్చినా రెండెడల్ల బళ్ళ స్పీడే!

నిజం చెప్పాలంటే పూర్వకాలంలో ఆడవాళ్ళ పని ఇంజన్‌లో బొగ్గు నీళ్ళు నింపడమే! ఇప్పుడా పనిచేస్తూ గెండా కూడా వూరపడి వస్తోంది. ఎంతబొగ్గేసినా ఇంజన్లు పరుగెత్తండే. ఎన్నేళ్లొచ్చినా రెండెడల్ల బళ్ళ స్పీడే'' అంది.

ఈ ఎగ్జిబిషన్ రైల్లో మంత్రులు కూడా ఎక్కి తిరిగినట్లు చెప్పుకొన్నారు. వారికున్న 'వర్కన్' మరిచిపోవడంకోసం అలా చేసివుంటారు. పిల్లలతో కలిసిఆడటం, తిరగడం — ఎంతవాళ్ళకైనా శాంతిని, సంతృప్తిని ఇస్తుంది''

''అంతులేని బాధగా మనస్సులో అని ఒకాయన అంటే'' అయితే రెండు రోజులు పిల్లలతో ఆడుకో'' అని మిత్రుడు సలహా చెప్పాడట. అలాటి ఆనందం కల్పించింది ఎగ్జిబిషన్ చాలామందికి.

పిల్లలకు ఆటవస్తువులు కొనడానికి వెళ్ళి వాళ్ళతోపాటు వాటన్నిటినీ చూచి ఆడి సంతోషించారు పెద్దలు. ఒక ఉద్యోగస్థుడు పిల్లవాడికి పూచేసారా కొంటే పిల్లవాడు రుక్మిణిదగ్గర తండ్రినీ, తల్లినీ పూడదమని గొడవ చేశాడు. మళ్ళీ ఒక్కొక్కరే పూడదానికి పీల్లెదన్నాడు. అప్పుడు వేరొకటి తీసుకొని పూడుతుంటే, అతగాడు గంతులువేసి నవ్వడం ప్రారంభించాడు.

చిన్నరకం సీతారామకళ్యాణం

ఒక సామాన్య గృహస్థు ఇంకా భక్తి భావం చావగా వదులుకోనివాడు....పిల్లవాణ్ణి, భార్యనూ తీసుకుని వెళ్ళాడు బొమ్మల దుకాణానికి. సీతారాముల బొమ్మ కొనమన్నా డా కుర్రవాడు.పెద్ద బొమ్మలు కొన్నారు.

ఆ పిల్లవాడు సీతమ్మవారి బొమ్మ తీసి ''అమ్మా! నువ్వు ఇది ఎత్తుకో'' అని యిచ్చి రాములబొమ్మను తండ్రికిచ్చాడు. వాళ్ళిద్దరూ ఆ బొమ్మలనెత్తుకుంటే తను బూరా ఊదుతూ బయలుదేరాలి. ఆవిధంగా ఆపిల్లవాడొక చిన్నరకం సీతారాము కల్యాణం చేయిస్తూ నడిచాడు. ఎగ్జిబిషన్ వీధుల్లో.

నే వెరుగున్న పెద్దమనిషి ఒకాయన పాముకోళ్ళు కొని చంకనుపెట్టుకొని తిరుగుతున్నాడు. ఏమండీ, ఇవి కొన్నారు అన్నాను. అవును. సంసారం వదిలి సన్యాసాశ్రమం స్వీకరించదలిచాను.

''అయితే వెంటనే మాత్రం కాదు. అయిదు సంవత్సరాలు గడువుంది. అప్పటితో అప్పులు తీరుతాయి. ఉద్యోగపు తిప్పలూ వదులుతుంది అందుకని ఈ సంవత్సరం పాముకోళ్ళు కొన్నాను.

పంచవర్ష ప్రణాళికా—పాము కోళ్లు

వచ్చే సంవత్సరం ఎగ్జిబిషన్‌లో కమండలం కొంటాను. ఆ పై సంవత్సరం దండం—ఆపై సంవత్సరం రుద్రాక్షలూ, చివరిసంవత్సరం కాషాయ వస్త్రాలు. అప్పటితో మన ప్రయత్నం పూర్తి అవుతుంది.

ఇక మిగిలిందేముంది? మా మగువను పిలిచి ''మనకిక శలవియ్యి....'ఎర్నడ్‌లీవ్' ఎంతోవుంది అని చెప్పెయ్యడం కై పరమేశ్వరా అంటూ బయలుదేరడం'' అన్నాడాయన.

'ఈ ఆశ్రమ ప్రవేశానికూడా పంచవర్ష ప్రణాళిక తయారుచేశారా స్వామీ' అన్నాను.

''అవునండీ.... లేకపోతే ఇన్నాళ్ళుగా వేలలో పాతుకుపోయిన పూడలు తెగవు. అప్పటిగ్గాని కాళ్ళు ముందుకు సాగవు' అన్నాడాయన గారు నవ్వుతూ.

—రావూరు

చిన్న స్వర్ణకారులకు సౌకర్యాలు

లోక్‌సభలో ఆర్థికమంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20:— దేశంలో చిన్నకారు స్వర్ణకారులకు కొన్ని మినహాయింపులు వర్తింపచేసేమూ, సౌకర్యాలుచేకూర్చే ప్రతిపాదనను బంగారం కంట్రోలుబోర్డు పరిశీలిస్తున్నదని, నేడు లోక్‌సభలో ఆర్థికమంత్రి శ్రీ మురార్జీ దేశాయ్ ప్రకటించారు.

చిన్న ఎత్తున బంగారుపనిపై వ్యాపారం చేసేవారికి, లైసెన్సుఫీజు తగ్గించడం, ముఖ్యముగా ఈ సదుపాయాలలో చేరివున్నవని, ఇవి త్వరలోనే ప్రకటింపబడగలవని, ఆయన తెలియచేశారు.

బంగారం కంట్రోలు వల్ల తలెత్తిన కొత్త యిన స్వర్ణకారుల పరిస్థితిని చర్చించగోరుతూ, వివిధ పార్టీలకు చెందిన 37 మంది సభ్యులు నేడొక కాల్ అటెన్షన్ తీర్మానాన్ని ప్రతిపాదించగా, కేంద్ర ఆర్థికమంత్రి, పై విధంగా ప్రకటించారు.

సభ్యులు వోటును యిచ్చినట్లయితే, ఈ విషయంపై చర్చించడానికి త్వరలోనే సభాకాలంలో చర్చకై కొంతకాలం కేటాయించవలసి వుందని స్పీకర్ హుకుంసింగ్ తెలియజేశారు.

ప్రతిపక్షసభ్యులవ్యాఖ్య

(1 వ పేజీ తరువాయి)

ఆశా భంగం కలిగిస్తున్నదని లెజిస్లేటివ్ కాన్ఫరెన్సులోని ప్రతిపక్షసభ్యులు నేడు విమర్శించారు.

శ్రీ డి. వి. సుబ్బారావు(ఇం) బడ్జెట్‌లో పోచంపాడు ప్రాజెక్టు పూనయినా ఎత్తకపోవడం విచారకరంగా ఉన్నదన్నారు.

శ్రీ పి. శ్రీరామమూర్తి (ఇం) వాడకందార్ల సహకార సంస్థల ప్రయోజనాలు ప్రభుత్వోద్యోగులతో పాటుస్థానిక సంస్థలలోను, ఎయిడెడ్ పాఠశాలలోను పనిచేసేవారికి, ఉపాధ్యాయులకుకూడా వర్తింపచేయాలన్నారు. విద్యావసరాలకు కేటాయింపులు పూర్తిగా తగ్గించబడినవన్నారు. అత్యయిక పరిస్థితిలో సైతం ద్వితీయ వ్యాయామ విద్యకు కేటాయింపులు జరుగలేదన్నారు.

శ్రీ వి. పి. రాఘవాచారి (ఇం) విద్యా విషయానికి గూర్చిన ప్రణాళికా అక్షరజ్ఞాన పాదక విషయమై బడ్జెట్‌లో ఎట్టి ప్రస్తావనలేదని విమర్శించారు. నిర్బంధ ప్రాథమిక విద్య అమలు విషయంపేర్కొనకపోవడం ఉచితంగా లేదన్నారు.

అయితే ఆహారోత్పత్తిని అధికం చేయగల చిన్న తరహాసేద్యపునీటిపారుదల పథకాల అమలుపై శ్రద్ధవహించడం పట్ల ఆయన తమ హర్షం ప్రకటించారు.

శ్రీ రామకృష్ణయ్య (ఇం) ఉపాధ్యాయులను ఉద్యోగములనుండి తొలగించగల ప్రమాదంపై ఆందోళన వెలిబుచ్చారు.

స్వతంత్రపార్టీ ఉపనాయకులు శ్రీమతి గోగినేని భారతీదేవిరంగా పేదా, మధ్యతరగతి ప్రజల జీవన ప్రమాణం పెంచే ఎట్టి ప్రతిపాదనబడ్జెట్‌లో లేదని కేంద్రసహాయంలో కోతవల్ల కలిగిన లోటు భర్తీకి అదనపు పన్నులు విధించడంవల్ల ఆనలేవన్నుల బరువుకు కృంగిపోతున్న రైతులస్థితి మరింత అధ్వాన్నంకాగలదని వివరించారు.

గ్రామీణ ప్రాంతాలలోలఘు, కుటీర పరిశ్రమల అభివృద్ధికి ఎట్టి కేటాయింపు జరుగక పోవడం శోచనీయమని, గ్రామీణులు నిరుద్యోగం సమస్యగానే మిగిలిపోగలదని ఆమె పేర్కొన్నారు.

కొలంబో ప్రతిపాదనలపై భారతప్రభుత్వ వైఖరికి కాంగ్రెస్ హైకమాండ్ సమ్మతి

కుల, మత సంస్థలతో, కాంగ్రెస్‌వాదులు ఎట్టి ప్రమేయం పెట్టుకొనరాదని ఆదేశం ఇవ్వడానికి నిర్ణయం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20:— చైనా - ఇండియా సరిహద్దు వివాదంపై కొలంబోసభ సూచించిన ప్రతిపాదనపట్ల భారతప్రభుత్వం అనుసరించిన విధానానికి అఖిల భారత కాంగ్రెసు కార్యవర్గం నేడు తన పూర్తి సమ్మతిని ప్రకటించింది.

కాంగ్రెసు కార్యవర్గం నేడు ప్రధాని శ్రీ నెహ్రూ ఇంట్లో సమావేశమై భారత — చైనా సరిహద్దు సమస్యను చర్చించింది. ప్రధానమంత్రి కొలంబోసభ ప్రతిపాదనలను వివరించారు.

కేంద్ర విదేశాంగశాఖ ఉపమంత్రి శ్రీ దినేష్ సింగ్ ఈవిషయంలో తయారుచేసిన నివేదికను సభ్యులకు అందజేశారు.

మంత్రుల స్థాయిలో కాశ్మీరు, తదితర సమస్యలపై భారత — పాకిస్థాన్ మంత్రులమధ్య జరిగిన చర్చలలో భారత ప్రభుత్వ వైఖరిని కూడా ఈ సంఘం ఆమోదించింది.

ఆ చర్చలలో భారత ప్రభుత్వం తరపున పాల్గొన్న రైల్వేమంత్రి సర్దార్ స్వరణ్‌సింగ్ ప్రత్యేకంగా ఈ సమావేశానికి హాజరై, చర్చల వివరాలను సభ్యులకు తెలియజేశారు.

కాంగ్రెసు ఆమోదించిన విధానాలను వ్యతిరేకించే జనసంఘం, హిందూ మహాసభ, ముస్లిం లీగు వంటి కుల మత సంబంధమైన సంస్థలూ కమ్యూనిస్టులూ ఏర్పాటు చేసిన సభలూ, సమావేశాలతో పాల్గొనటంగాని, సంబంధం పెట్టుకోవడంగాని చేయరాదని, కాంగ్రెసు పార్టీ సభ్యులకు ఒక ఆదేశం ఇవ్వాలని కార్యవర్గం నిర్ణయించింది.

కాంగ్రెసుపార్టీ విధానాలను బహిరంగంగా వ్యతిరేకించినకాంగ్రెసువారిని అఖిలభారత కాంగ్రెసు పంచాయితీ అడగాలని వచ్చే కార్యవర్గ సమావేశం ముందు దానిని వుంచాలని ఈ సమావేశం నిర్ణయించింది.

ప్రభుత్వ రంగంలో నాల్గవ నూనెశుద్ధి కర్మాగారం

స్థల విషయంపై ఇంకా నిర్ణయం జరగలేదని మంత్రి శ్రీ మాలవీయ ప్రకటన

న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 20:— ప్రభుత్వ రంగంలో నాల్గవ నూనెశుద్ధి కర్మాగారాన్ని ఎక్కడ నెలకొల్పేదీ ఇంకా ఇంతవరకు నిర్ణయం గైకొనబడలేదని గనులు, ఇంధన వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ కె. డి. మాలవీయ నేడు లోకసభలో ప్రకటించారు.

శ్రీ ఎ. ఎస్. విద్యాలంకార్, మరి కొందరు సభ్యులు అడిగిన ప్రశ్నకు వ్రాతపూర్వకంగా సమాధానం ఇస్తూ ఈ కర్మాగారం స్థాపన విషయంలో విదేశ కంపెనీలతో ఒప్పందం కుదిరిన తేదీ మొదలుకొని రెండు నెలలతర్వాత ప్రభుత్వం దీనిపై నిర్ణయం గైకొంటుందని ఆయన అన్నారు.

హోటళ్ల వర్గీకరణ సంఘం నివేదిక

జూన్ నెలలో అందజేయబడగలదని అధ్యక్షుని వెల్లడి

విజయవాడ, ఫిబ్రవరి 20:— కేంద్ర ప్రభుత్వం నియమించిన హోటళ్ల వర్గీకరణ సంఘం తన నివేదికను వచ్చే జూన్ నెలమధ్యలో ప్రభుత్వానికి అందచేయగలదని ఆ సంఘం అధ్యక్షుడూ, యాత్రాసౌకర్యాల శాఖ డిప్యూటీ డైరెక్టరూ అయిన శ్రీ జి. ఆర్. కాడపా నేడిక్కడ తెలియజేశారు.

దేశంమొత్తంమీద 350 హోటళ్లూ, మన రాష్ట్రంలో 12 హోటళ్లూ వర్గీకరణకై దరఖాస్తు చేశాయి.

హోటళ్ల వర్గీకరణవల్ల సౌకర్యాలు, ఆహార పదార్థాల ప్రమాణాలు అభివృద్ధి కాగలవని ఆయన అన్నారు.

ప్రస్తుత అవసరాలకు సరిపోవడానికి దేశంలో కం 11 వేలపడకల సంఖ్యను రెట్టింపు చేయాల్సిన అగత్యంకలదని ఆయన అన్నారు.

హోటల్ యజమానులసంఘం ప్రతినిధి శ్రీ బీరులా, వినిమయదారుల ప్రతినిధి శ్రీ జి. వి. రాజాగారలు ఈ సంఘంలో ఇతరసభ్యులు (ప్రాంతీయ ప్రతినిధి శ్రీ ఆనందరావుకూడా నేడు అధ్యక్షునితో ఇక్కడకు వచ్చారు. వర్గీకరణకు దరఖాస్తు చేసిన స్థానిక వెల్‌కంహోటల్, దుర్గాభవన్, మోడరన్‌కేఫ్‌లను శ్రీ కాడపా నేడుదర్శించారు.

శ్రీ పి. లక్ష్మణరావు అండ్ సన్సు నేటిరాత్రి వెల్‌కం గార్డెన్సులో శ్రీ కాడపా గౌరవార్థం విందుచేశారు. శ్రీ పి. మాధవరావు స్వాగతం చెప్పారు. శ్రీ హెచ్. టి. వాసుదేవరావు, హోటల్ యజమానులసంఘం తరపున ముఖ్య అతిథికి పూలమాలవేశారు.

శ్రీ పి. భోజారావు కృతజ్ఞతాభివందనలు తెలిపారు.

శ్రీ కె. వి. గోపాలరావు (దుర్గాభవన్) అంతకుముందు హోటళ్ల వర్గీకరణసంఘం గౌరవార్థం తేనేటివిందు చేశారు.

బందరు, ఫిబ్రవరి 18:— ఇక్కడి 'ఇనుగుదురుపేటలో 'శ్రీజయలక్ష్మి మ్యాచ్ ఇండస్ట్రీస్' అనే సంస్థచే అగ్గిపెట్టెల పరిశ్రమ ప్రారంభింపబడింది. సంస్థ మేనేజింగ్ పార్ట్‌నర్సు శ్రీయుతులు తుమ్మలపూడి సుబ్బారావు, కృష్ణవానవరయ్య ఆహూతులకు పరిశ్రమ వివిధ భాగాలలో సాగేపనులనుగురించి తెలిపారు. (ఎ. పి.)

వార్సా అట్లాంటిక్ కూటాలమధ్య నిరాక్రమణ సంధి

జెనీవాసభలో రష్యాచే ప్రతిపాదన

జెనీవా, ఫిబ్రవరి 20:— అట్లాంటిక్, వార్సా రక్షణకూటాల మధ్య నిరాక్రమణ సంధి కుదుర్చుకోడానికి ఒక ముసాయిదా ఒడంబడికను సోవియెట్ యూనియన్ తయారుచేసింది. జెనీవా నిరాయుధీకరణ సంఘం సమావేశంలో పాల్గొంటున్న ప్రతినిధులకు ఈ ఒడంబడిక పాఠం ప్రతులను నేడు పంచిపెట్టారు.

సోవియెట్ డిప్యూటీ విదేశాంగమంత్రి కుజ్నెట్సోవ్ ఈ ఒడంబడిక పాఠాన్ని నిరాయుధీకరణ సంఘం సమావేశంలో ప్రవేశపెట్టారు.

రెండు సైనిక కూటాల సభ్యదేశాలు బల ప్రయోగ చర్యలకు దిగకుండా హామీ ఇవ్వాలని, ఈ ఒడంబడిక పాఠం కోరుతున్నది. ప్రపంచ శాంతికి ప్రమాదం కలిగించే పరిస్థితి ఏర్పడినప్పుడు రెండు సైనికకూటాలకు చెందిన సభ్యదేశాలు కలసి సంప్రతింపులు జరుపుకోవాలని కూడా ఈ ఒడంబడిక సూచిస్తున్నది.

సింగరేణి బొగ్గు గనులకు రుమేనియా యంత్రాల సప్లై

ఒప్పందంపై సంతకాలు

హైదరాబాద్, ఫిబ్రవరి 20:— రు. 116.57 లక్షల విలువగల యంత్రాలను, ప్లాంటును సరఫరా చేసేందుకు రుమేనియాకు చెందిన ఒకసంస్థకూ సింగరేణి బొగ్గుగనుల సంస్థకూ ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందంపై నేడు సంతకాలు చేసుకున్నారు.

రామగుండంవద్ద 1800 కిలోవాట్ల థర్మల్ విద్యుత్‌కేంద్రం నిర్మించడానికి ఈ ప్లాంటు, యంత్రాలు ఉపయోగింప బడుతాయి.

ఈ విద్యుత్ కేంద్రం 1965—66 లో ఉత్పత్తిని ప్రారంభించగలదు. సింగరేణి బొగ్గుగనుల అవసరాలకు కావలసిన విద్యుచ్ఛక్తిని ఈ కేంద్రం అందించగలదు. తృతీయప్రణాళికలో 6.1 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యం నిర్ణయింప బడింది.

పశ్చిమ బెంగాలీ కొత్త బడ్జెటులో రు. 10 కోట్లు లోటు

కలకత్తా, ఫిబ్రవరి 20:— పశ్చిమబెంగాల్ ఆర్థిక మంత్రి శ్రీ శంకర్‌దాస్ బెనర్జీ నేడు రాష్ట్ర అసెంబ్లీలో 1963—64 సంవత్సరానికి ప్రవేశపెట్టిన బడ్జెట్టులో మొత్తంమీద రు. 10 కోట్లు లోటు చూపబడింది.

ఈ లోటులో కొంతభాగం, వచ్చే యేడు అదనపు పన్నుల విధింపు ద్వారా (దాదాపు రు. 3.5 కోట్ల మేరకు) భర్తీ చేయ బడగలదని ఆర్థికమంత్రి వివరం చేశారు.

హైదరాబాదు కార్పొరేషన్ సమావేశంనుంచి ప్రతిపక్షాల వాకౌట్

మురుగు నీటిపన్ను విధింపునకు నిరసనగా

హైదరాబాద్, ఫిబ్రవరి 19:— హైదరాబాదు కార్పొరేషన్ నగరంలో మురుగునీటిపన్ను విధిస్తున్నందుకు నిరసనగా కార్పొరేషన్ సమావేశం నుండి నేడు ప్రతిపక్షాల సభ్యులు అందరూ వాక్‌అవుట్ చేశారు. వాకౌట్ చేసినవారిలో, ఇత్తెహాద్ ముస్లిమీన్ సభ్యులు, ఇద్దరు ఇండిపెండెంట్ సభ్యులూ, పౌరసమితి సభ్యులు కూడా ఉన్నారు. నగరంలో చివరకు మురుగునీరు సౌకర్యంలేని వారిపైకూడా ఈపన్నును కార్పొరేషన్ విధిస్తున్నందుకు ప్రతిపక్షంవారు విమర్శించారు.

1963—64 సంవత్సరం బడ్జెట్టుకు సంబంధించిన ఆదాయం వివరాలను కార్పొరేషన్ ఆమోదించింది. రేపటి సమావేశంలో ఖర్చును సంబంధించిన వివరాలను పరిశీలిస్తారు.

నేటి సమావేశానికి డిప్యూటీ మేయర్ శ్రీ జయాచారి అధ్యక్షత వహించారు.

క్రీడాకారుల జట్లులకు రైలు ప్రయాణంలో తగ్గింపు చార్జీలు

ఢిల్లీ, ఫిబ్రవరి 20:— క్రీడాకారుల జట్టులకు రైలు ప్రయాణంలో తగ్గింపు చార్జీల పద్ధతి "సాధ్యమైనంత త్వరలో" పునరుద్ధరించబడగలదని రైల్వేలశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ ఎస్. వి. రామస్వామి నేడు లోకసభలో శ్రీ ఎ. కె. గోపాలన్ అడిగిన ప్రశ్నకు లిఖితపూర్వకంగా సమాధానమిస్తూ వివరం చేశారు.

శాసనసభ్యులు ఉద్రేకపడరాదు

స్పీకర్ శ్రీ సుబ్బారెడ్డి విజ్ఞప్తి

హైదరాబాద్, ఫిబ్రవరి 20:— కృష్ణా గోదావరి నదీ జలాల వివాదంపై సభ్యులు తమ అభిప్రాయాలను వ్యక్తపరిచేటప్పుడు ఉద్రేకపడరాదని నేడు శాసనసభలో స్పీకరు శ్రీ సుబ్బారెడ్డి విజ్ఞప్తి చేశారు.

సభ్యులు ధైర్యంగా స్వేచ్ఛగా తమ అభిప్రాయాలు ప్రకటించుతూనే ప్రజల భావాలకు ప్రాతినిధ్యం వహిస్తూ, వాటిని తెలియజేసే పద్ధతి గంభీరంగా, ఉదాత్తంగా ఉండవచ్చునని ఆయన అన్నారు.

రామచంద్రపురం వద్ద భారీ విద్యుత్ పరికరాల ఫ్యాక్టరీ, వ్యవసాయికవిశ్వవిద్యాలయ నిర్మాణం వాయిదా, స్వర్ణకారుల నిరుద్యోగం మున్నగు అంశాలను గురించి స్పీకరు తమ ఉపన్యాసంలో ప్రస్తావించారు. ఈ సమస్యలు శాసనసభ్యులకేకాక, ప్రజలను సైతం ఆందోళన పరచినవని ఆయన అన్నారు.

'విద్యారంగంలో ఉన్నత ప్రమాణాలను సాధించాలి'

నర్సరావుపేట వార్షికోత్సవంలో విద్యార్థులకు ముఖ్యమంత్రి ఉద్బోధ

నర్సరావుపేట, ఫిబ్రవరి 19:— స్థానిక యస్. యస్. యన్. కళాశాల 13 వ వార్షికోత్సవం ఆంధ్రప్రదేశ్ మద్యనిషేధ శాఖామాత్యులు శ్రీ యం. ఆర్. అప్పారావు అధ్యక్షతన జరిగింది. ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి సభను ప్రారంభించారు.

కళాశాల పాలకవర్గం తరపున మంత్రులకు సన్మానపత్రాలు సమర్పించబడినవి. జిల్లా కలెక్టర్ శ్రీ శ్రావణకుమార్ నర్సరావుపేట రివిన్యూ డివిజన్‌లో వసూలయిన 1,10,000 ల రూపాయల రక్షణనిధినిమిత్తం ముఖ్యమంత్రికి సమర్పించారు. దీనితో రు.9,60,000లు యిచ్చామని రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ శ్రీ నారాయణరావు ప్రకటించారు. కళాశాల విద్యార్థి యూనియన్ తరపున వెయ్యిరూపాయలు సమర్పించారు.

ముఖ్యమంత్రి తమ ప్రారంభోపన్యాసంలో ఇలా చెప్పారు: "మన మిప్పుడు విప్లవ దశలో వున్నాము. కొలది సంవత్సరాలక్రిందటకంటె ప్రస్తుతము వెయ్యిరెట్లు విద్యాసంస్థలు వెలసినవి. విద్యార్థులకు స్కాలర్‌షిప్పులేకాక, అభివృద్ధికి రాగల యువకులకు అప్పుల రూపములో స్కాలరుషిప్పులు ఏర్పాటు చేయబడినవి. భావి పౌరులయిన విద్యార్థులు మహదాశయములతో ప్రస్తుతం వేయబడుతున్న పునాదులపై మహత్తరంగా భారతదేశాన్ని విలసిల్లచేయాలి.

"రాజకోటకళాశాలలోనిఒక సామాన్యవిద్యార్థి లోకోత్తర పురుషుడుగా పరిగణింపబడి ప్రపంచానికే దివ్యజ్ఞానాన్ని ప్రసాదించగలడని ఎవ్వరూ అప్పుడు వూహించలేదు. 2500 సంవత్సరములకు పూర్వము ప్రపంచము గాఢాంధకారములో వున్నప్పుడు భారతదేశములో మహోన్నతమయిన విజ్ఞానసదనములు విశ్వవిద్యాలయాలను స్థాపించారు. పూర్వపు శౌర్యాన్ని, విజ్ఞానాన్ని పరిశోధనా సంపదను, కళా సౌష్ఠవాన్ని సిరిసంపదలను పునరుద్దీపింప చేయాలి".

సభ కధ్యక్షత వహించిన శ్రీ అప్పారావు మాట్లాడుచూ విద్యావిధానములో విప్లవాత్మకమయిన మార్పులు చేయబడుతున్నవని వుద్యోగములకు మాత్రమే గాక స్వయం పోషకం కాగల విధంగా సాంకేతిక విద్యకు అధిక ప్రాధాన్య మివ్వబడుచున్నదని అర్హతగల విద్యార్థులకు ప్రభుత్వం సహాయపడగలదని అధ్యాపకులు విద్యార్థులు కూడా పూర్తిగా సహకరించాలన్నారు.

నైతిక ప్రవర్తన గురించి ఆయన ప్రస్తావించి అమెరికా, ఇంగ్లండు దేశాలు చైనా పాలకుడయిన చియాంగ్ కైషేక్‌కు ధనము ఆయుధములు సరఫరా చేయగా నీతినియమాలు లేని చైనా సైనికులు ఆ ఆయుధాలతో మావో ఏసి—లై పక్షములో చేరారని, అట్లే పండిట్ నెహ్రూ కూడా ఒక చియాంగ్ కైషేకని భ్రమపడ్డాడని చెప్పారు. సైనిక సహాయము కొరకు కోటానుకోట్ల ధనము ప్రజలు సంతోషముతో యిస్తున్నారని, ధనము, ఆయుధాలకన్నా నీతి నియమాలు ముఖ్యమని, విద్యార్థులంతా నైతిక ప్రవర్తన, క్రమశిక్షణతో దేశాభివృద్ధికి పాటుబడాలన్నారు.

ప్రిన్సిపాల్ శ్రీ బి. రంగనాయకులు గారు వందన సమర్పణ చేశారు.

తెలుగు గీతాంజలి ఆవిష్కరణ

సాయంత్రం కాలేజి తెలుగు పండితులు శ్రీ యస్. కృష్ణమూర్తిశాస్త్రి అధ్యక్షతన ఆస్థానకవి శ్రీ కాశీ కృష్ణాచార్యులకు సన్మానం జరిగింది. ఆస్థానకవి తమ జీవితానుభవాలను గురించి తెలుపుతూ సంస్కృత భాషా విశిష్టతను గురించి మాట్లాడారు.

కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ బి. రంగనాయకులు తెలుగులో అనువదించిన విశ్వకవి రవీంద్రనాథ టాగూరు గీతాంజలిని ఆస్థానకవి ఆవిష్కరించారు. రచనలో శ్రీ రంగనాయకులు చూపిన ప్రావీణ్యాన్ని ఆస్థానకవి శ్లాఘించారు. అధ్యాపకులు శ్రీ యం. యస్. హనుమంతరావు గీతాంజలిలోని కొన్ని గేయాలను వినిపించారు.

విద్యార్థి యూనియన్ తరపున శ్రీ కృష్ణాచార్యులకు పట్టుశాలువ, నూట పదహార్లు సమర్పించి సత్కరించారు. వివిధరంగాలలో ప్రజ్ఞను కనపరచిన ఉత్తమ విద్యార్థులకు బహుమతులను శ్రీమతి సావిత్రి నారాయణరావు పంచిపెట్టారు.

హిందపూర్‌లో 144 వ సెక్షన్

హైదరాబాద్, ఫిబ్రవరి 20:— గత గురువారంనాడు జరిగిన అల్లరుల కారణంగా హిందపూర్‌లో 144 వ సెక్షన్ విధించబడింది.

అల్లర్లు జరిగిన ప్రాంతంలో పర్యటించిన అధికారులు ఇప్పుడు అక్కడ మామూలు పరిస్థితి నెలకొల్పబడినట్లుగా చెప్పారు.

తిరిగి కొత్తగా ఏలాటి సంఘటనా జరిగినట్లు వార్తరాలేదు.

రాష్ట్రాలలో విద్యాసెస్సు విధింపునకు అవకాశాలు

పరిశీలించాలని కేంద్రం కోరినట్టు లోకసభలో డాక్టరు శ్రీమాలి ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20:— విద్యాభివృద్ధి కార్యక్రమాలకు ప్రత్యేకంగా సెస్సును విధించే అవకాశాలను పరిశీలించవలసిందని రాష్ట్ర ప్రభుత్వాలను కోరినట్లు కేంద్ర విద్యామంత్రి డాక్టర్ కె. యల్. శ్రీమాలి లోకసభలో ప్రకటించారు.

శ్రీ వాసుదేవన్ నాయర్ అడిగిన ప్రశ్నకు సమాధాన మిస్తూ విద్యామంత్రి ఈ విషయాన్ని తెలియజేశారు. శ్రీమతి సావిత్రి నిగామ్ ప్రశ్నకు సమాధానమిస్తూ అత్యవసరపరిస్థితి దృష్ట్యా ప్రస్తుత ఆర్థికసంవత్సరంలో విద్య కార్యక్రమాలపై ఖర్చును 2.20 కోట్లవరకు తగ్గించినట్లు డాక్టర్ శ్రీ మాలి ప్రకటించారు.

కేంద్రప్రభుత్వం విద్యాభివృద్ధి కార్యక్రమాలకు ఖర్చును తగ్గించినందున రాష్ట్రప్రభుత్వాలు కూడా కొన్ని కార్యక్రమాలను వాయిదా వేయవలసి వచ్చినప్పటికీ అత్యవసరమైన పథకాలకు ఎటువంటి ఇబ్బందివుండదని డాక్టర్ శ్రీమాలి వివరించారు.

ప్రాథమిక విద్యాకార్యక్రమాలను తిరిగిరూపొందించే అవకాశంలేదని రాష్ట్ర ప్రభుత్వాలకు స్పష్టంగా ఆదేశాలు పంపినట్లు ఈ సందర్భంలో విద్యామంత్రి తెలియజేశారు. శ్రీ విద్యాలంకార్ ప్రశ్నకు సమాధాన మిస్తూ అత్యవసరపరిస్థితి ఫలితంగా విద్యాభివృద్ధి కార్యక్రమాలలో కొన్ని సర్దుబాట్లు అవసరం కావచ్చునన్నారు.

జాతీయ విద్యాసంస్థలకు సంబంధించిన కొన్ని కట్టడపు పనులను అత్యవసరపరిస్థితి ఫలితంగా విరమించవలసివచ్చిందని తెలియజేశారు.

జాతీయక్రమశిక్షణ పథకం గురించి అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ, విద్యార్థి సైనికుల శిక్షణ, క్రమశిక్షణపథకాలగురించి రక్షణశాఖతో సంప్రతింపులు సాగిస్తున్నామని డాక్టర్ శ్రీ మాలి అన్నారు.

నిర్బంధ విద్యావిధానం

దేశ మంతటా నిర్బంధ ప్రాథమిక విద్యావిధానాన్ని వీలయినంత త్వరలో అమలుజరుపడమే ప్రభుత్వవిధానమని విద్యామంత్రి మరొకప్రశ్నకు సమాధాన మిస్తూ అన్నారు. అత్యవసరపరిస్థితివల్ల తృతీయప్రణాళికలో విద్యాభివృద్ధి కార్యక్రమాలలక్ష్యాల తగ్గింపు వుండగల ప్రమాదం కలదా అని అంతకుముందు శ్రీమతి రేణుకారే ప్రశ్నించారు.

ప్రెసిడెంట్ ప్రసంగంపై చర్చ

(1 వ పేజీ తరువాయి)

టలో భారతసైన్యం అసమాన ధైర్య సాహసాలను ప్రదర్శించినందుకు శ్రీ పాండే కొనియాడారు.

శ్రీ కె. యల్. రావు (కాంగ్రెస్— ఆంధ్ర) మాట్లాడుతూ స్వాతంత్ర్యం తరువాత భారత దేశం సాధించిన అభివృద్ధి గణనీయమైనదని పేర్కొన్నారు. దేశంలోని వివిధ ప్రాంతాలలో తలపెట్టిన భారీరకం నదీజలాల ప్రాజెక్టుల నిర్మాణాన్ని త్వరితగతిని పూర్తి చేయాలని కోరారు.

ప్రాథమిక హక్కుల పునరుద్ధరణ జరగాలి

కమ్యూనిస్టు నాయకుడు శ్రీ ఎ. కె. గోపాలన్ ప్రసంగిస్తూ ప్రెసిడెంట్ ప్రసంగం అసంతృప్తికరంగా వున్నదని, దేశంలోని ఆర్థిక, రాజకీయ పరిస్థితిపట్ల ప్రభుత్వం అజాగ్రత్తతో వ్యవహరిస్తున్నట్లు ఈ ప్రసంగం సూచిస్తున్నదని విమర్శించారు.

అత్యవసర పరిస్థితి పేరుతో అనవసరమయిన దానికంటె ప్రాథమిక హక్కుల సస్పెన్షన్ కొనసాగించరాదని వీలయినంత త్వరలో వీటిని పునరుద్ధరించాలని శ్రీ గోపాలన్ సూచించారు.

ఇండియాకు పాశ్చాత్య రాజ్యాల సైనిక ప్రతినిధి వర్గాలరాక పట్ల ఆందోళన ప్రకటిస్తూనే, దేశరక్షణ శక్తిని పెంపొందించడానికై ప్రభుత్వం కొనసాగిస్తున్న కృషిని తమ పార్టీ బలపరుస్తున్నదని శ్రీ గోపాలన్ తెలియజేశారు. పాశ్చాత్య రాజ్యాల సైనిక కూటాలలో ఇండియా చేరడానికి తాము వ్యతిరేకులమని స్పష్టం చేశారు.

శ్రీ రంగా విమర్శ

అత్యవసర పరిస్థితివల్ల సంక్రమించిన అధికారాలను కేంద్ర ప్రభుత్వం వినియోగించుకొంటున్న విధానాన్ని స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ రంగా విమర్శించారు. చైనీస్ దురాక్రమణదారులతో తిరిగి పోరాటం కొనసాగించడానికి ఈ అత్యవసర పరిస్థితిని వినియోగించుకోవాలని తాము కోరుతున్నామని కాని ప్రభుత్వం తన స్వార్థ ప్రయోజనాలకు ఈ అధికారాలను వినియోగించుకొంటున్నట్లు తమకు అనుమానం కలుగుతున్నదని వివరించారు.

కమ్యూనిస్టుపార్టీని నిషేధించడానికి ప్రభుత్వం వెంటనే చర్య తీసికోవాలని ఆచార్య రంగా విజ్ఞప్తి చేశారు.

చైనీస్ ప్రమాదం వున్నంతకాలం అత్యవసర పరిస్థితిని విరమించాలని కోరడం తగదని శ్రీ బ్రహ్మప్రకాశ్ (కాంగ్రెస్ — ఢిల్లీ) అన్నారు. శ్రీ ఎ. పి. శర్మ (కాంగ్రెస్ — బీహార్) ప్రసంగిస్తూ కార్మికుల యొక్క న్యాయ సమ్మతమైన హక్కులను అణచివేయడానికి పరిశ్రమల యజమానులు అత్యవసర పరిస్థితిని వినియోగించుకుంటున్నారని ఆరోపించారు.

చైనాపట్ల భారత ప్రభుత్వం వైఖరిని జనసంఘం సభ్యుడు శ్రీ యు. యస్. త్రివేది విమర్శించారు. దేశంనుండి చైనీస్‌ను తరిమివేయడానికి దృఢదీక్షను ప్రకటిస్తూ పార్లమెంటు నవంబరులో తీర్మానించిందని కాని ప్రభుత్వ చర్యలవల్ల దేశంయొక్క ప్రతిష్ఠ పడిపోయిందని పేర్కొన్నారు.

శ్రీ టి. సుబ్రహ్మణ్యమ్ (కాంగ్రెస్ — మైసూరు) మాట్లాడుతూ వ్యవసాయోత్పత్తులను పెంచాలని ప్రెసిడెంట్ తన ప్రసంగంలో చేసిన సూచనపట్ల హర్షాన్ని తెలిపారు.

రాజ్యసభలో చర్చ

న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 20:— చైనానుండి తిరిగి దురాక్రమణ జరిగే ప్రమాదం వున్నందున దేశరక్షణ శక్తిని పెంపొందించాలని రాజ్యసభలో నేడు పలువురు సభ్యులు విజ్ఞప్తి చేశారు. ప్రెసిడెంట్ ప్రసంగంపై రాజ్య సభలో నేడు చర్చ ప్రారంభమైంది.

కాంగ్రెస్ సభ్యుడు శ్రీ అక్బర్ అలీఖాన్ ప్రెసిడెంట్ ప్రసంగానికి అభినందనలు తెలిపే తీర్మానంపై చర్చను ప్రారంభించారు.

కొలంబో ప్రతిపాదనలను పూర్తిగా ఆమోదించే వరకు చైనాతో సంప్రతింపులకు అంగీకరించరాదని శ్రీ అక్బర్ అలీఖాన్ చేసిన సూచనతో కమ్యూనిస్టు నాయకుడు శ్రీ భూపేష్‌గుప్త అంగీకరించారు.

దేశరక్షణ శక్తిని పెంపొందించాలని కాంగ్రెస్ సభ్యులు అందరు కోరారు. అలీనత విధానాన్ని విడనాడకుండానే మిత్రదేశాలనుండి సహాయాన్ని స్వీకరించాలని వీరు సూచించారు.

చైనీస్ ప్రమాదాన్ని ఎదుర్కొనుటలో దేశాన్ని ఆయత్తం చేయలేదని స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ దహ్యాభాయ్ పటేల్ మరికొందరు ప్రతిపక్ష నాయకులు ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు. కొలంబో ప్రతిపాదనలను చైనా తిరస్కరించినందున భారత ప్రభుత్వం తన యుద్ధ లక్ష్యాలు ఏమిటో స్పష్టంగా వివరించాలని ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ ఎ. డి. మణి కోరారు.

అటువంటి నివారణకు అనువుగానైన ప్రాధాన్యం యివ్వడం తనకు భారతభూమిపై దురాక్రమణ జరిపిన దేశంపట్ల ... ప్రజా సోషలిస్టు సభ్యుడు శ్రీ చంద్రశేఖర్ విశదంచేశారు.

ప్రభుత్వసహాయం పొందుతున్న పరిశ్రమలు

సవరణబిల్లు ప్రవేశంపై అభ్యంతరాలు

హైదరాబాద్, ఫిబ్రవరి 20:— రాష్ట్రంలోని పరిశ్రమలకు ప్రభుత్వంచేస్తున్న సహాయానికి సంబంధించిన నిబంధనల సవరణబిల్లు ఒకటి, పరిశ్రమలమంత్రి డాక్టర్ ఎం. ఎల్. అట్లూరి నరసయ్య నిన్న ప్రవేశపెట్టారు.

గెజిట్‌లో ఈ సవరణబిల్లు ప్రచురించిన రెండురోజులకు దానిని అసెంబ్లీలో ప్రవేశపెట్టడానికి గలకారణం ఏమిటో మంత్రి వివరించాలని శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య, శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు, స్పీకరును కోరారు.

స్పీకర్: సవరణలు పత్రములందు ఎందుకుండరాదు?

శ్రీ పిల్లలమర్రి: అలాచేయకపోవడం న్యాయరీత్యా తప్పుగనుక ఆ సవరణకు సవరణ మేం ప్రతిపాదించవచ్చును.

శ్రీ తెన్నేటి: ఇటువంటి లోపాలు వారు చేయకుండా అధ్యక్షులవారు ఇకపై చూడాలి.

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ బడ్జెట్ ఆమోదం

ఆదాయాభివృద్ధికి సభ్యుల సూచనలు

హైదరాబాద్, ఫిబ్రవరి 20:— హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ నేడు 1963—64 సంవత్సరపు బడ్జెట్‌ను రు 1,98,40,102 ల ఆమోదించినది. ఈ బడ్జెట్‌పై కార్పొరేషన్ నాలుగురోజులు చర్చించింది.

నేటి సమావేశానికి డిప్యూటీ మేయర్ శ్రీ జయాచారి అధ్యక్షత వహించారు. కార్పొరేషన్ కమిషనర్ శ్రీ లోకనాథన్, ఇతరసభ్యులూ నగరంలో పౌరసౌకర్యాల అభివృద్ధికి ఆదాయాన్ని పెంచవలసిన అవసరం గురించి ఏకగ్రీవమైన అభిప్రాయాన్ని వ్యక్తంచేశారు.

కార్పొరేషన్ ప్రాథమిక అవసరాలకై ప్రభుత్వాన్ని మూడుసంవత్సరాలవరకూ ఒక కోటిరూపాయల గ్రాంటును కోరవలెనని స్థాయీసంఘంచేసిన సిఫారసును కూడా కార్పొరేషన్ ఆమోదించింది.

ఆక్ట్రాయిపన్ను నమూనా షెడ్యూలు నిబంధనలను జంటనగరాలలో అమలుజరుపమని కొందరు సభ్యులు సూచించారు. ఆస్తిపన్నును తిరిగి మదింపుచేయాలని కొందరు సూచించారు. దాని ద్వారా అదనంగా సంవత్సరానికి రు 50 లక్షలు రాగలదు.

ఇప్పుడువస్తున్న కార్పొరేషన్ ఆదాయం రెండుకోట్లరూపాయలు కార్పొరేషన్ ఖర్చుకు చాలడంలేదు.

రాష్ట్రప్రభుత్వం ఏడాది రు 10 లక్షల గ్రాంటును కార్పొరేషన్‌కు మంజూరుచేసింది.

పన్నులు విధించినా లోటు తప్పలేదు

బడ్జెట్‌పై రాష్ట్ర రైతుసంఘం కార్యదర్శి విమర్శ

హైదరాబాద్, ఫిబ్రవరి 20:— ఎక్కువగా పన్నులు విధించి, ప్రణాళికా పథకాలను రు 64 కోట్లనుంచి రు 55 కోట్లకు తగ్గించినప్పటికీ మొత్తంమీద రాష్ట్ర బడ్జెట్‌లో రు 10 కోట్లు లోటు వున్నదనీ, ఇది చాలా నిరాశను కలుగచేస్తున్నదని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ వై. వి. కృష్ణారావు నేడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బడ్జెట్‌పై వ్యాఖ్యానించారు.

మద్య నిషేధాన్ని రద్దుచేస్తే, ... జమీందార్లకు నష్టపరిహారాన్ని ... వుండవలసినదని ఆయన సూచించారు.

శాసనమండలిలో రెవిన్యూమంత్రిచే బడ్జెట్టు ప్రతిపాదన

సమావేశం మార్చి 4 కు వాయిదా

హైదరాబాద్, ఫిబ్రవరి 20:— రెవిన్యూ మంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి నేడు 1963—64 సంవత్సరానికి రాష్ట్ర బడ్జెట్టును శాసన మండలిలో ప్రవేశపెట్టారు.

శాసనమండలి అధ్యక్షుడు శ్రీ మాడపాటి హనుమంతరావు సమావేశానికి అధ్యక్షత వహించారు.

పిమ్మట సమావేశం మార్చి 4 వ తేదీకి వాయిదా వేయబడింది. ఆనాడు కొత్త బడ్జెట్ ప్రతిపాదనలపై చర్చ ప్రారంభమవుతుంది.

సమావేశం పూర్తి అయిన వెంటనే ప్రతిపక్షనాయకుడు శ్రీమఖ్దూం మొహియుద్దీన్ పత్రికా విలేఖరులతో ముచ్చటిస్తూ, ఈ బడ్జెట్టు దేశం అత్యయిక పరిస్థితిలో వున్న సమయంలో రూపొందించబడిన దైనందున, దానిపై వ్యాఖ్యానించడానికి ముందు దానిని తాను శ్రద్ధగా పరిశీలించదలచానని పేర్కొన్నారు.

అయితే, వ్యయకర్తనరీత్యా కొత్త భవనాల నిర్మాణాన్ని తలపెట్టకుండా వుండడం, ఉద్యోగులు ప్రయాణాల తగ్గింపు, ప్రభుత్వం ఏర్పాటు చేసే సభలు, ఉత్సవాలలో నిరాడంబరతను పాటించడం మున్నగు చర్యల ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి ఒకకోటి రూపాయలు ఆదాచేయబడినందుకు ఆయన హర్షం వెలిబుచ్చారు.

రాష్ట్ర ప్రణాళికకు కేంద్ర సహాయం తగ్గించబడిన దృష్ట్యా దానిని భర్తీచేసుకోడానికి అదనపు పన్నుల విధింపు తప్ప వేరే మార్గంలేని మాట నిజమే అయినప్పటికీ, అందుకు పరోక్షపు పన్నుల విధింపు మాత్రం వాంఛనీయం కాదని శ్రీ మొహియుద్దీన్ తెలియజేశారు. లోటును భర్తీచేసే నిమిత్తం ఆదాయాన్ని పెంచడానికి తగు నిర్మాణాత్మకమైన సూచనలపట్ల ఆయన హర్షం ప్రకటించారు.

బొగ్గుగని కార్మికులకు జీతాల హెచ్చింపు

వేతనసంఘం సిఫార్సులకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19:— బొగ్గు గనుల కార్మికులకు తాత్కాలికంగా జీతాలను హెచ్చిస్తూ వేతనాలసంఘంచేసిన సిఫార్సులను భారతప్రభుత్వం ఆమోదించింది.

హెచ్చింపు జీతాలు వచ్చేనెల ఒకటవతేదీ నుంచి అమలుకు వస్తాయి.

వేతన సంఘం సిఫార్సులు, వాటిపై ప్రభుత్వ నిర్ణయం లోక్ సభకు నేడు సమర్పించబడినవి.

100 గ్రాముల సువర్ణం స్వాధీనం

స్వర్ణకారుల వద్దనుంచి

బాపట్ల, ఫిబ్రవరి 19:— బాపట్ల సర్కిల్ సెంట్రల్ ఎక్సయిజ్ సూపరింటెండెంట్ శ్రీ యస్. తులసీదాసు ఆంధ్రప్రభ ప్రతినిధితో మాట్లాడుతూ వేటపాలెం సెంట్రల్ ఎక్సయిజ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ సి. భరతరావు వేటపాలెంలో ఒకరు 22 కేరట్ల బంగారంతో నగలు చేస్తుండగా 75 గ్రాముల బంగారం పట్టుకొన్నారని చెప్పారు. బాపట్ల ఇన్‌స్పెక్టరు శ్రీ కె. సి. చలపతిరావు బాపట్లలో ఒకరిదగ్గరనుంచి 22 కేరట్ల బంగారం 25 గ్రాములు పట్టుకున్నారని చెప్పారు.

న్యూయార్కు ప్రత్తి

న్యూయార్కు, ఫిబ్రవరి 19:—

నేటి ఓపెనింగ్	34.83
నేటి క్లోజింగ్	34.85

గ్రామోద్యోగుల జీతాల పెంపకం సమస్య

తాత్కాలికంగా వాయిదా వేసినట్లు అసెంబ్లీలో రెవిన్యూమంత్రి ప్రకటన

హైదరాబాద్, ఫిబ్రవరి 20:— గ్రామోద్యోగుల జీతాలు పెంచడానికి ప్రభుత్వం తలపెట్టినదనీ, అయితే ఇందువిషయమై ఉన్నితన్‌కమిటీ నివేదిక పరిశీలనను ప్రస్తుత అత్యవసర పరిస్థితిదృష్ట్యా తాత్కాలికంగా ప్రభుత్వం వాయిదా వేయడం జరిగిందని రెవిన్యూమంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి నేడు రాష్ట్ర శాసనసభలో వెల్లడించారు.

గ్రామ కరణాలు, మునసబులు, వెట్టి తలారి మున్నగు గ్రామోద్యోగుల జీతాలను పెంచడం ప్రభుత్వం యిందువల్ల తాత్కాలికంగా వాయిదా వేయగలదు.

దీనిపై పుంఖానుపుంఖంగా వచ్చిన అనుబంధ ప్రశ్నలకు సమాధానం చెబుతూ రెవిన్యూ మంత్రి గ్రామోద్యోగుల పరిస్థితులు మెరుగుపరచడానికి ఉన్నితన్ కమిటీ నివేదికను పరిశీలించి తగు చర్యలు గైకొనగలమని వివరించారు.

తాలూకా కేంద్రాలలో నయినా కనీసం గ్రామోద్యోగులకు ప్రభుత్వం ఉన్నితన్ నివేదిక ననుసరించి గృహవసతి కల్పించాలని కాని గ్రామోద్యోగులు ముందుకువచ్చి అందులో వారి భాగమైనా వారు భరించగలిగి ఉండాలన్నారు.

శ్రీ తెన్నేటి: 'ధనం అపేక్షించకుండా నాన్‌గెజెటెడ్ ఉద్యోగులకు, పోలీసు ఉద్యోగులకు గృహవసతి కల్పించినట్లు ప్రభుత్వమే గ్రామోద్యోగులకు కూడా ఇళ్లు కట్టించి యివ్వవచ్చును కదా!

మంత్రి: 'అత్యయిక పరిస్థితిలో ప్రభుత్వం అట్టి పథకాలు చేపట్టలేదు'.

శ్రీ మహమ్మద్ తహసిల్: 'తాలూకా కేంద్రాలలో అట్టి గృహాలు గ్రామోద్యోగులకు అవసరంలేదు. ఈ ప్రతిపాదనలు ప్రభుత్వం ఎందుకు రద్దుచేయరాదు?'

మంత్రి: 'ఇది గౌరవ సభ్యుని అభిప్రాయం కావచ్చు కాని ప్రభుత్వం అందుకు అంగీకరించదు.'

శ్రీ స్వర్ణ వేమయ్య: 'తాలూకా కేంద్రాలకు వచ్చే గ్రామోద్యోగుల వసతికై పాత సత్రాలను ప్రభుత్వం మరమ్మతు చేయించవచ్చునుకదా.'

మంత్రి: 'అంతేకాదు. గ్రామోద్యోగుల ప్రయాణ, దినసరి భత్యాలు, జీతాలు మున్నగు విషయాలన్నీ ప్రభుత్వం, పరిశీలించగలదు'

శ్రీ వావిలాల: 'ఇటీవల గ్రామోద్యోగులకు పని ఎక్కువైనందున వారి జీతాలు కూడా పెంచాలి'.

మంత్రి: '1961 నవంబరులో ప్రభుత్వం తాత్కాలిక సదుపాయం వారికి కలిగించింది. అది ఉన్నితన్ కమిటీ సిఫార్సుల మేరకు ఎక్కువగానే జరిగింది. కాని అత్యయిక పరిస్థితి దృష్ట్యా ప్రస్తుతానికిది వాయిదా వేయక తప్పదు.'

శ్రీ వేములపల్లి శ్రీకృష్ణ: అయినదానికీ, కానిదానికీ ప్రభుత్వం అత్యయిక పరిస్థితిని అడ్డుపెట్టుకొనడం తగదన్నారు.

మంత్రి: 'అత్యయిక పరిస్థితిని అడ్డుపెట్టుకొనడం ప్రభుత్వోద్దేశ్యం ఎన్నటికీ కాదు. దైనందిన వ్యవహారాలు యథాప్రకారం పరిశీలింపబడగలవు.'

శ్రీ జి. సి. వెంకన్న: 'జీతాలు చాలని చాలామంది గ్రామోద్యోగులు లంచాలు తీసుకుంటున్నారు. దీనిని అరికట్టడానికి జీతాలు వెంటనే ఏల పెంచరాదు?'

మంత్రి: 'జీతాలు పెంచిన తర్వాత ఏ గ్రామోద్యోగి లంచాలు పుచ్చుకోడని గౌరవ సభ్యుడు హామీ యివ్వగలరా? నిర్దిష్టంగా అవినీతి ఉదంతాలు ప్రభుత్వ దృష్టికి తెస్తే తీవ్ర చర్యలు ప్రభుత్వం తీసుకుంటుంది.'

చాలీచాలని జీతాలు కూడా ప్రతినెలా గ్రామోద్యోగులకు సరిగా ముట్టడం లేదనీ రెండు మూడు నెలలకొకసారి మాత్రమే వారికి జీతాలు అందుతున్నవనీ తహసిల్ ఆఫీసుకు జీతాలకోసం వారు పలుమార్లు తిరుగుతున్నారనీ శ్రీ ఆరుట్ల రామచంద్రారెడ్డి వివరించారు.

ఎక్కడ అలా జరుగుతున్నదో చెబితే చర్య తీసుకుంటామని రెవిన్యూ మంత్రి చెప్పారు.

శ్రీ పిల్లలమర్రి: కార్యభారంతో బాధ పడుతున్న వారికి మరోసారి తాత్కాలిక సదుపాయం ఎందుకు కలిగించరాదు? అత్యవసర పరిస్థితి అనేది అయిదేళ్లుంటుందో పదేళ్లుంటుందో వారికి తెలియదుకదా?'

మంత్రి: 'అత్యయిక పరిస్థితి అయిదేళ్లున్నా ప్రభుత్వం అన్నాళ్లు వారి జీతాల పెంపకం సమస్య వాయిదా వేయదు.'

శ్రీ జిన్న మల్లారెడ్డి: 'గ్రామోద్యోగులు కాగితాలకు, కలాలకు ఖర్చులు వసూలు చేస్తున్నారు.'

మంత్రి: 'ఎక్కడ'.

శ్రీ ఆరుట్ల రామచంద్రారెడ్డి: 'ప్రతి గ్రామంలోనూ రూపాయకు అణావంతున వసూలు చేస్తున్నారు.'

మంత్రి: అట్లా చెప్పడంకంటె ఆ ఊరు పేరు చెప్పండి. ప్రభుత్వం వెంటనే చర్య తీసుకుంటుంది.'

ఈ సందర్భంలో శ్రీ వంకా సత్యనారాయణ తణుకు తాలూకా రాగవరంలో ఎకరానికి 3 రూ వంతున ఏడెనిమిదివేలు అదనంగా వసూలు చేసినట్లు ఫిర్యాదు చేసినా ప్రభుత్వం చర్య తీసుకొనలేదన్నారు.

మంత్రి: 'అదే ఋజువయితే ప్రభుత్వం చర్య తీసుకొని ఉద్యోగులపై చర్య తీసుకొని ఉండేది.'

రైల్వేలకు విదేశ మారకద్రవ్యం

ప్రపంచబ్యాంకుతో చర్చలకై రైల్వేబోర్డు అధ్యక్షుని పయనం

ఢిల్లీ, ఫిబ్రవరి 19:— తృతీయ ప్రణాళిక మూడవ సంవత్సరంలో రైల్వేలకు అవసరమైన విదేశ మారకద్రవ్యం సమకూర్చుడానికై ప్రపంచ బ్యాంకుతో ఋణాలవిషయమై సంప్రతింపులు జరిపే నిమిత్తం రైల్వే బోర్డు అధ్యక్షుడు శ్రీ పి. సి. బైజల్ నేటిరాత్రి విమానంలో వాషింగ్టన్‌కు బయలుదేరి వెళ్ళారు. శ్రీ బైజల్ నాలుగు వారాలపాటు అమెరికాలో గడుపుతారు.

అమెరికాలో ఉండగా అంతర్జాతీయ అభివృద్ధి బ్యాంకు ఏజన్సీ, దిగుమతుల బ్యాంకు అధికారులతో శ్రీ బైజల్ సంప్రతింపులు సాగిస్తారు.

1962 డిసెంబరు వరకు 23.81 కోట్ల రూపాయల మేరకు ప్రపంచబ్యాంకు ఋణాలను రైల్వే శాఖవారు వినియోగించుకున్నారు.

మాయా సబ్బు వాడిన మీకు ఆహ్లాదము కలుగును

మాయా

మృదువు మరియు
సమృద్ధియగు
నురుగు నున్న
తమగు
పరిమళముగల
మాయా

స్వస్తిక్ ఆయిల్ మిల్స్ లిమిటెడ్, బొంబాయి

ఆయిల్ అండ్ నాచురల్ గాస్ కమిషన్

దిగువ ఉద్యోగములకు (టెంపరరీ అయితే కొనసాగవచ్చును) భారత పౌరులనుండి దరఖాస్తులు కోరబడుతున్నవి. అన్యథా వివరింపబడిన తప్ప గవర్నమెంటు ఉద్యోగులకు వయఃపరిమితి సడలించబడును. షెడ్యూల్డు కులములకు, తెగలకు (పాకిస్తాన్ నుండి వచ్చిన నిర్వాసులకు 45 సం. లు), జమ్మూ, కాశ్మీర్ అభ్యర్థులకు గరిష్ట వయఃపరిమితి 5 సం.లవరకు సడలింపబడును. కమీషను ఇష్టానుసారము వయఃపరిమితి, బాగా అర్హులైన వారికి కూడ సడలింపబడును. దరఖాస్తులు సాదాకాగితంమీద పంపవచ్చును. అందులో పేరు, పుట్టినతేదీ, విద్యార్హతలు, జాతి, షెడ్యూల్డు కులాలకు, తెగలకు చెందినవారైనచో సదరు విషయము ప్రస్తుతం అడ్రసుతో యుంటే, పర్మనెంటు అడ్రెసు, అనుభవం వివరములు, ఏదైనా ప్రస్తుతం చేస్తున్న ఉద్యోగము తీసుకుంటున్న జీత భత్యములు వగైరా తెలుపుతూ డైరెక్టర్, ఆయిల్ అండ్ నాచురల్ గాస్‌కమిషన్ ఈస్టరన్ రీజియన్, సిబ్‌సాగర్ (అస్సాం) కు 12—3—63లోగా పంపవలెను. దరఖాస్తులతో రు. 2 రుసుము (షెడ్యూల్డు కులాలకు, తెగలకు 50 న. పై.) పంపవలెను. సదరు రుసుము డైరెక్టర్ ఆయిల్ ఆండ్ నాచురల్ గాస్ కమిషన్ సిబ్‌సాగర్ (అస్సాం)కు చెల్లింపబడేటట్లు క్రాసు చేసిన పోస్టలుఆర్డరు రూపంలో చెల్లించవలెను. డిగ్రీలు, డిప్లమోలు, యోగ్యతాపత్రముల, ఆటెస్టు చేయబడిన కాపీలు దరఖాస్తులతోజత పరచి పంపవలెను. లేనియెడల దరఖాస్తులు నిరాకరింపబడవచ్చును. నిర్ణీత రుసుము లేకుండా పంపే దరఖాస్తులు పరిశీలింపబడవు. గవర్నమెంటు సర్వీసులోగాని, పబ్లిక్ సంస్థలలోగాని యిదివరకే పనిచేస్తున్నవారు దరఖాస్తులను తమ అధికారుల ద్వారా పంపవలెను. అడ్వాన్సు కాపీలు ముందుగా పంపవచ్చును గాని,ఒరిజినల్సుమాత్రము ముగింపు తేదీ తరువాత 15 రోజులలో ఈ ఆఫీసుకు చేరవలెను. ఇంటర్వ్యూకు పిలువబడిన అభ్యర్థులకు రెండువైపుల తక్కువ దూరానికి సింగిల్ రెండవ తరగతి రైలుచార్జీ యివ్వబడును. ఇదివరకే ఉద్యోగంలోలేని అభ్యర్థులుసమీపమునగలయంప్లాయిమెంటు ఎక్స్‌చేంజిలో. తమ పేర్లు రిజిస్టరు చేయించుకుని రిజిస్ట్రేషను నెంబరు, తేదీ, రిజిస్ట్రేషను స్థలము వగైరా దరఖాస్తులమీద ఉదహరించవలెను.

1. ఒక సీనియర్ టెక్నికల్ అసిస్టెంటు (మెకానికల్)
జీతము రు. 325—15—475 అర్హతలు, అనుభవము : మెకానికల్ యింజనీరింగులో డిగ్రీ లేదా, దానికి సమాన మైనది. మెకానికల్ యింజనీరింగ్ వర్కుషాపులో సుమారు ఒక సంవత్సరం అనుభవం, డ్రాయింగ్ ఆఫీసు ఎస్టిమేటింగు, ప్లానింగులో అనుభవం గలవారికి ప్రాధాన్య మివ్వబడును. వయస్సు 25 సం. లోపు.

2. ఇద్దరు మెకానికల్ ఫోర్మెన్
జీతం: రు. 250—10—290—15—380అర్హతలు,అనుభవం: మెట్రిక్యులేట్లు,మెకానికల్ యింజనీరింగులో డిప్లమో, మెకానికల్ యింజనీరింగువర్కుషాపుమెయింటెనెన్సు,రిపేరు, డీజెల్ యింజన్ల ఓవర్‌హాల్, సిమెంటింగ్ యూనిట్స్, రిగ్‌బిల్డింగు వగైరా లలో 5 సంవత్సరములు అనుభవం కలిగి యుండవలెను. అందులో 2 సంవత్సరములు బాధ్యతగల పదవిలో వుండవలెను. వయస్సు : 30 సం. లోపు.

3. ఒక ఫోర్మెన్ ఎలెక్ట్రికల్
జీతం రు. 250—10—290—15—380. అర్హతలు, అనుభవం : మెట్రిక్యులేటు, ఎలెక్ట్రికల్ యింజనీరింగులో డిప్లమో, ఎలెక్ట్రికల్ వర్కుషాపు, ఆపరేషన్లు, రిపేర్లు, ఆల్టర్నేటర్సు మోటార్సు, మెయింటనెన్సులోను, యింజను ఎలెక్ట్రికల్ ఎక్విప్‌మెంట్సులోను, ఐదు సంవత్సరములు అనుభవం కలిగి వుండి, అందులో రెండు సంవత్సరములు బాధ్యతగల పదవి నిర్వహించి వుండవలెను.
వయస్సు : 30 సం. లోపు.

4. పదమూడుమంది ఫిట్టర్లు
(3 ఖాళీలు షెడ్యూల్డు తెగలకు రిజర్వు చేయబడినవి)
జీతము : రు. 150—5—175—6—205.
అర్హతలు, అనుభవము : (1) అత్యవసరం : ఫిట్టింగులో ట్రేడ్‌కోర్సు, పంపులు, మెషిన్ యింజన్లు, వగైరాల ఫిట్టింగు, ట్రాపింగు, ఓవర్‌హాలింగులో కనీసం 5 సం. ల. అనుభవం (2)వాంఛనీయము: మెట్రిక్యులేషన్ సర్టిఫికేటు డ్రిల్లింగు, కంట్రోలు ఇన్‌స్ట్రుమెంట్సులో అనుభవము. వయస్సు : 25 సం. లు.

5. పదకొండుమంది డీసెల్ మెకానిక్కులు
(2 ఖాళీలు షెడ్యూల్డు తెగలకు రిజర్వు చేయబడినవి.)
జీతము: రు. 150—5—175—6—205
అర్హతలు, అనుభవం : (1) అత్యవసరం మెకానికల్ యింజనీరింగులో ట్రేడ్‌సర్టిఫికెట్టు లేదా దానికి సమానమైనది, డీసెల్ యింజన్లు ఓవర్ హాలింగ్, ఫ్యూయల్ యింజక్టర్, పంపింగ్ ఎక్విప్‌మెంటు, నాజిల్ లాంపింగు, కాలిబ్రేషన్ టెస్టింగు, వగైరాలలో కనీసము 5 సం. ల అనుభవం, (2) వాంఛనీయము : మెట్రిక్యులేషన్ సర్టిఫికెట్టు, హెవీ డీసెల్ యింజన్లు, ఫార్మింగ్ (ప్రైంమూవర్, డ్రిల్లింగ్ ప్రొడక్షన్ రిగ్సు అనుభవము. వయస్సు 25 సం లు.

6. ఇద్దరు ఆటో ఎలెక్ట్రీషియన్లు
జీతం : రు. 150—5—175—6—205 ఇబి—7—240. అర్హతలు, అనుభవము : ఎలెక్ట్రికల్ సూపర్‌వైజర్ సర్టిఫికెట్టు, ఆటో ఎలెక్ట్రీషియనుగా 2 సం. అనుభవము.
వయస్సు : 25 సం. లు.

7. ఏడుగురు ఎలెక్ట్రీషియనులు
(నెంబరు పెరుగ వచ్చును.)
(ఒక ఖాళీషెడ్యూల్డు తెగలకు రిజర్వు చేయబడినది):
జీతము : రు. 150—5—175—6—205—ఇబి— 7—240 లు. అర్హతలు, అనుభవము : ఎలెక్ట్రికల్ సూపర్‌వైజరు, సర్టిఫికెట్టు, లేదా, ఎలెక్ట్రికల్ యింజనీరింగులో డిప్లమో, రెండు సంవత్సరముల అనుభవము. వయస్సు : 25 సం. లు.

8. ఎనిమిదిమంది మెకానిక్కులు (రెండు ఖాళీలు షెడ్యూల్డు తెగలకు రిజర్వు చేయబడినవి)
జీతము రు. 110—3—131—4—143—ఇబి—4—171—ఇబి—4—175—5—180 అర్హతలు, అనుభవం : మెకానికల్ యింజనీరింగులో ట్రేడ్ సర్టిఫికేట్టు డీసెల్ యింజన్లు, పంపులు వగైరా పవర్ హాలింగులో సుమారు 3సం.ల. అనుభవము.మెట్రిక్యులేటుకు ప్రాధాన్యమివ్వబడును. వయస్సు 25 సం. లు.

9. ఎనిమిదిమంది ఆటోమెకానిక్కులు
(రెండు ఖాళీలు షెడ్యూలు తెగలకు కేటాయింపబడినవి)జీతము రు.110—3—131—414—3—ఇబి—4—171—ఇబి—4—175 5—180. అర్హతలు, అనుభవము : ఆటోమొబైల్ యింజనీరింగులో ట్రేడ్ సర్టిఫికేట్టు లేదా దానికి సమానమైనది, ఆటోమొబైలు పొవర్ హాలింగులో సుమారు 3 సం. ల. అనుభవము,మెట్రిక్యులేట్లకు ప్రాధాన్య మివ్వబడును. వయస్సు 25 సం. లు.

10. ముగ్గురు టర్నర్లు : జీతము రు. 110-3-131-4-143—ఇబి—4—155 అర్హతలు, అనుభవము: టర్నింగులో ట్రేడ్‌కోర్సు. టర్నింగులో 3 సం. ల. అనుభవము, మెట్రిక్యులేట్లకు ప్రాధాన్య మివ్వబడును. వయస్సు 25 సం. లు.

11. ఎనిమిదిమంది మెషిన్ ఆపరేటర్లు
(2 ఖాళీలు షెడ్యూల్డు తెగలకు రిజర్వు చేయబడినవి. జీతము రు. 110—3—131—4—143—ఇబి—4—155 అర్హతలు : మిల్లింగ్ మెషిన్,షేపింగ్ మిషన్, వర్టికల్ బోరింగ్‌మిల్, హారిజాంటల్ బోరింగ్‌మిల్లు, గేర్ జాయింటింగ్ మెషిన్, గేర్ హాబింగ్ వగైరా మెషిన్‌టూల్సు ఆపరేషనులో ట్రేడ్ సర్టిఫికేట్టు, మెట్రిక్యులేట్లకు ప్రాధాన్య మివ్వబడును. అనుభవము : పైన చెప్పిన మిషన్‌టూల్సులో ఒకటిగాని, ఒకటి కంటె ఎక్కువగాని, అపరేషనులో సుమారు 5 సం. ల. అనుభవము. కటింగ్‌స్పీడ్సు, మైల్డు స్టీల్, కాస్ట్ ఐరన్, కాస్ట్ స్టీల్, అలాయి స్టీల్ నాన్ ఫెరస్ మెటీరియల్సు, వివిధరకాల మెషినింగ్ ఆపరేషను ఫీడ్సు వగైరాలు బాగాతెలిసివుండవలెను. వయస్సు 25 సం. లు.

12. ఇద్దరువల్కనైజర్లు: జీతము:రు.110—3—131—4—143— ఇబి —4—155 అర్హతలు, అనుభవము : వల్కనైజింగ్‌లో ట్రేడ్‌సర్టిఫికేట్టు స్టీం, ఎలెక్ట్రిక్ వల్కనైజింగ్‌లో 3 సం. ల అనుభవము, వివిధ టైపుల అగ్నిమాపక యంత్రములను వాడటం తెలిసివుండవలెను. వయస్సు 25 సం. లు.

13. ఇద్దరు డెంట్ బీటర్లు: జీతము: రు. 110-3-131-4-143- ఇబి -4-155 అర్హతలు, అనుభవము : 3సంవత్సరముల అనుభవముతో మెట్రిక్యులేటు, లేదా 5 సం. ల అనుభవముతో అండర్ మెట్రిక్, వెహికిల్సు, డామేజీఅయిన బాండీవర్కు బకిల్సు తీసివేయకలిగి వుండవలెను. తలుపుపేనల్సు, ఎగువ, దిగువ క్వార్టర్ పేనల్సు, ప్యాశింజరు కారులపై కప్పులు వగైరా మరమ్మత్తులు బాగా తెలిసిండవలెను. టిన్నింగుతో చొట్టలను పూడ్చుట, వాటినిసోల్డరుతో నింపుట, చివరకు సాఫీ పరచుట వగైరా పనులు తెలిసివుండవలెను. వయస్సు 25 సం. లు.

14. ఇద్దరు అప్ హోల్‌స్టర్లు : జీతము: రు. 110—3—131—4—143—ఇబి—4—155 లు. అర్హతలు, అనుభవము : అప్‌హోల్‌స్టరీ పనిలో 5 సం. ల. అనుభవముతో అక్షరాస్యులై వుండవలెను. రెక్సిన్, తోలుతో కప్పబడిన రబ్బర్ఫోంకుషన్లమీద అభ్యర్థులు పనిచేసి వుండవలెను. తలుపులు, కారుల, లోపలిభాగంపై కప్పులు వగైరా లైనింగు మరమ్మత్తులు బాగా తెలిసి వుండవలెను. వయస్సు 25 సం. లు.

15 ముగ్గురుస్టోరుకీపర్లు: జీతము రు.210—10—290—15—320 అర్హతలు, అనుభవము : పరిగణింపబడిన యూనివర్సిటీ గ్రాడ్యుయేటు స్టోరుల మెయింటెనెన్సులో 2 సం. ల అనుభవము, మంచి అనుభవము కలవారి విషయములో అర్హతలు సడలింపబడును. వయస్సు 30 సం. లు.

16.అయిదుగురుఅసిస్టెంటుస్టోరుకీపర్లు
(1 ఖాళీ షెడ్యూలు తెగలకు కేటాయించబడినది)
జీతము : రు. 130—5—160—8—200 ఇబి—8—256—ఇబి—8—280 — 10—300. అర్హతలు : పరిగణింపబడిన యూనివర్సిటీ గ్రాడ్యుయేటు. స్టోరుల మెయింటెనెన్సులో మంచి అనుభవము కలవారికి సడలింపబడును. వయస్సు 25 సం. లు.

17. ఒక స్టెనోగ్రాఫరు: జీతము రు.130—5—160—8—200— ఇబి —8—256—ఇబి — 8—280—10—300 అర్హతలు మెట్రిక్యులేటు. షార్టుహాండులో నిముషానికి 100 మాటలు, టైపింగులో 40 మాటల్ స్పీడు వుండవలెను. వయస్సు 25 సం. లోపు.

18. ఇద్దరు స్టెనో టైపిస్టులు :
(పెరుగ వచ్చును)
జీతము : రు. 110—3—131—4—155 ఇబి—4—175—5—180 లున్నూ, స్పెషల్ జీతం రు. 20 లున్ను యివ్వబడును. అర్హతలు: మెట్రిక్యులేటు, షార్టుహాండులో 80 మాటలు టైపింగులలో 40 మాటలు స్పీడు యుండవలెను. వయస్సు 25 సం. లోపు.

19. ఒక ఆటోఫోర్మన్: జీతం రు.250—10—290—15—380 అర్హతలు, అనుభవము: ఆటోమొబైల్‌యింజనీరింగులో డిప్లమో. పెట్రోల్, డీసెల్‌బండ్లమరమ్మత్తులు, ఓవర్ హాల్ మెయింటెనెన్సు వగైరాలలో 5 సం. ల అనుభవము. అందులో రెండు సంవత్సరములు బాధ్యతగల పదవిలో వుండియుండవలెను. వయస్సు : 30 సం. లోపు.

20. ఇరవై రెండుమంది ట్రాక్టరు డ్రయివర్లు
(ఒక ఖాళీ షెడ్యూల్డు కులాలకు 4 ఖాళీలు షెడ్యూల్డు తెగలకు, కేటాయింపబడినవి)జీతము రు. 140—5—175 అర్హతలు, అనుభవము : క్రాలర్, మరియు న్యూమాటిక్ టైపు ట్రాక్టర్ల ఆపరేషనులో సుమారు 5 సం. ల అనుభవము. బుల్‌డోజర్లు, స్క్రేపర్లు, ఆపరేషను కూడా బాగాతెలిసి వుండవలెను. అక్షరాస్యులై వుండవలయును. వయస్సు అందరికీ 30 సంవత్సరములు.

21. అయిదుగురు క్రేన్ ఆపరేటర్లు :
(1 ఖాళీ షెడ్యూల్డు తెగలకు కేటాయింపబడినది) జీతము రు. 150—5—180 అర్హతలు, అనుభవము : క్రాలర్ మరియు న్యూమాటిక్ టైపు మొబైల్ క్రేనుల ఆపరేషనులో సుమారు 5 సం. ల. అనుభవము కలిగి వుండవలెను. లేదా, ట్రాన్సిట్ క్రేనుల ఆపరేషనులోను, 5 సంవత్సరముల అనుభవముండి హెవీ ట్రాన్సుపోర్టు బండ్ల డ్రయివింగుకు సరైన లైసెన్సు పొంది వుండవలెను. లేదా, ఎలెక్ట్రిక్ ఓవర్‌హెడ్ ట్రావెలింగ్ క్రేనుల ఆపరేషనులో అనుభవముకలిగివుండవలెను. అక్షరాస్యులై వుండవలెను. వయస్సు అందరికీ 30 సం. లు.

22. ఇరవైనలుగురు మోటార్ ట్రక్కు డ్రయివర్లు
(పెరుగవచ్చును) (ఒక ఖాళీ షెడ్యూల్డు కులములకు, 5 ఖాళీలు షెడ్యూల్డు తెగలకు కేటాయింపబడినవి). జీతము రు 110—3—131 4—139 అర్హతలు, అనుభవములు : అక్షరాస్యులై వుండవలెను. జీపు,పికప్స్, డెలివరీవానులు, తేలిక ట్రక్కులు, వంటి మోటారు బండ్లకు సరైన డ్రైవింగు లైసెన్సు పొంది, డ్రయివింగులో కనీసం 3 సం. ల. అనుభవము కలిగివుండవలెను. వయస్సు 35 సంవత్సరములలోపు.

23. ఇద్దరు రోడ్డు రోలరు డ్రైవర్లు : జీతం రు. 110—3—131—4—139 అర్హతలు, అనుభవము : (1) డీసెల్ ఆయిల్ ఇంజన్లు ప్రాక్టికల్ పరిజ్ఞానము(2)ఆర్.టి. ఓ. నుంచి హెవీ వెహికల్సు డ్రయివింగు లైసెన్సు పొందివుండవలెను. (3) రోడ్డు రోలరు డ్రయివరుగా కనీసము 2 సం. లు అనుభవము కలిగి వుండవలెను. వయస్సు 35 సం. లోపు (అన్యథా అర్హతలు కలిగి వుండి అనుభవము గల అభ్యర్థులకు సడలింపబడును.)

24. పదిమంది ట్రక్కు డ్రైవర్లు :
(2)ఖాళీలుషెడ్యూల్డు తెగలకుకేటాయింపబడినవి) జీతము:110-3-131-4-155-ఇబి-4-175-5-180 అర్హతలు, అనుభవము : అక్షరాస్యులై వుండవలెను. హెవీ ట్రాన్సుపోర్టు బండ్ల డ్రయివింగు చేయుటకు సరైన లైసెన్సు కలిగి వుండవలెను. హెవీ ట్రాన్సుపోర్టు బండ్ల డ్రయివింగులో కనీసము 5 సంవత్సరములు అనుభవము వుండవలెను. మిడిల్‌స్కూలు పరీక్ష ప్యాసై డీసెల్, పెట్రోల్ యింజన్ల మరమ్మత్తు, మెయింటెనెన్సులో అనుభవముగలవారికి ప్రాధాన్య మివ్వబడును. వయస్సు 40 సం. లోపు.
నోటు : షెడ్యూల్డు కులాలకు తెగలకు కేటాయించిన ఖాళీల విషయంలో తగిన అభ్యర్థులు దొరకని పక్షంలో [illegible] పరిగణింపబడును.

UA 1098 (8)/62

రాష్ట్రంలో వ్యవసాయ,పారిశ్రామిక రంగాలలో అభివృద్ధి: ఆర్థిక మంత్రి వివరణ

(1 వ పేజీ తరువాయి)

రాష్ట్ర, కేంద్రప్రణాళికలను తిరిగిపరిశీలించటం జరిగింది. జాతీయ ఆర్థికవ్యవస్థకు,దేశరక్షణకు ప్రత్యక్షంగా సంబంధం ఉన్న కార్యక్రమాలవేగాన్ని త్వరితంచేసే విధంగానూ, అంతతొందరలేని కార్యక్రమాలను ఆపటమో లేక కొంచెం నిదానంగా అమలు జరిపే విధంగానూ ప్రణాళికలను సవరించటం జరిగింది. అయితే ప్రణాళికకు తిరిగి రూపురేఖలు తీర్చి దిద్దటంలో ప్రణాళికాసమితి పారిశ్రామిక రంగంలోని కృషిని అధికం చేయాలనటంతో పాటు, వ్యవసాయరంగంలో కూడా ఉత్పత్తి పెరిగేట్టుగా తగినశ్రద్ధ తీసుకుంది. ఎందుకంటే వ్యవసాయపు ఉత్పత్తి పెరిగితే మనం విదేశాలనుంచి ఆహారధాన్యాలను దిగుమతి చేసుకోనక్కరలేదు. అందుమూలంగా విదేశీ ఏహారద్రవ్యాన్ని నిలవచేసుకోగలుగుతాం. ప్రణాళికకు సంబంధించిన మిగతా వివరాలను గురించి సందర్భానుసారంగాచర్చిస్తాను. ప్రణాళికానిర్వహణకై రాష్ట్రాలకు చేస్తున్న ఆర్థికసహాయాన్ని, జాతీయ అత్యవసర పరిస్థితి మూలంగా పెంచటానికి అవకాశం ఉండదని, కేంద్ర ప్రభుత్వం, ప్రణాళికాసమితి, ఆయా రాష్ట్రాలకు తెలియజేసినై. మరివచ్చే సంవత్సరం రాష్ట్రాల బుణాలకోసం ప్రయత్నించవు. ఎందుకంటే కేంద్రప్రభుత్వం తానే ఒక సమగ్రబుణాన్ని సమకూరుస్తుందని, ఆ బుణమే అటు కేంద్రప్రభుత్వానికీ, ఇటు రాష్ట్రాలకూ వినియోగం అవుతుందని తెలియజేసింది. ఇదివరలో ఒక్కొక్క రాష్ట్రానికి ఎంతెంత బుణం లభించేదో అంత మొత్తాన్ని కేంద్రమే ఇప్పుడు సమకూరుస్తుంది. అయితే ఈ సమగ్ర బుణానికి అనుకొన్నదానికన్న ఎక్కువధనం లభిస్తే,అప్పుడు రాష్ట్రాలకు కూడా కొంత అదనపు మొత్తం లభించవచ్చు. ఇక ప్రణాళికకై అంచనా వేసు కొన్న వసతుల్లో తరుగు ఏమైనా సంభవిస్తే, ఆలోటును రాష్ట్రాలే భర్తీ చేసుకోవాలి.

అదనపు పన్నుల ద్వారానో, ఇతర విధానాల ద్వారానో దేశం ఎదుర్కొంటున్న విపత్తు దృష్ట్యానూ, నాయకుల ఆదేశాలకు ప్రజలు చూపిన అత్యధిక ఉత్సాహం దృష్ట్యాను ఈఅదనపు వసతులను సమీకరించటంలో ఏమీ ఇబ్బంది వుండదని నాకు తెలుసు. అదనపుపన్నుల ప్రసక్తి వచ్చినప్పుడు ఈ విషయం గురించి ఇంకెక్కువ వివరంగా మాట్లాడుతాను.

ఇక రాష్ట్రంలోని ఆర్థిక పరిస్థితి— గత సంవత్సరంలాగానే ఈఏడాదీ 1962 లోని ఆర్థిక స్థితిగతులను గురించి ఒక ప్రత్యేక కరపత్రాన్ని తయారుచేయటం జరిగింది. మొత్తం మీద 1962 లో ఆంధ్రప్రదేశ్‌లో పరిస్థితి తృప్తికరంగానే వుందని చెప్పవచ్చు. రాష్ట్రానికి ప్రధానమైన వ్యవసాయ రంగంలోగాని, పారిశ్రామికరంగంలోగాని ఉత్పత్తి వెనుకబడలేదని చెప్పవచ్చు. అయితే ఏడాదిసగటు వినియోగ ధరల సూచీ సంఖ్యల్లో మాత్రం సుమారు 2.1 శాతం పెరుగుదల కన్పించింది. అలాగే ముఖ్యమైన వ్యవసాయపు సరుకుల సగటు టోకు ధరల్లోకూడా క్రితం సంవత్సరపుధరలతోపోలిస్తే కొంత పెరుగుదల ఏర్పడింది. ఒక్క కాయధాన్యాల విషయంలోతప్ప, కార్మికరంగంలో పరిస్థితి పూర్వసంవత్సరంలోకన్న కొంత అభివృద్ధి చెందింది. ఉద్యోగ సదుపాయకేంద్రాలను ఉపయోగించుకుంటున్నవారి సగటు సంఖ్య పెరిగింది గాని, అధిక ఉద్యోగాల పరిస్థితిమాత్రం కొంచెం క్షీణించింది. ఇంతకు ముందు నే చెప్పిన కరపత్రంలోనే 1961—62 లో జరిగిన ప్రణాళిక కార్యక్రమాల పురోగమనం కూడా ఉదహరించబడింది. వివిధరంగాల్లో సాధించిన విజయాలు ఉల్లేఖించబడినై.

వ్యవసాయోత్పత్తి

రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లోని పంటలు అధిక వర్షాలవలన తెగుళ్ళు, జబ్బులవలన ముఖ్యంగా రంపపుపురుగువలన దెబ్బతిన్నయ్. అయినా గడిచిన రెండేళ్ళలో వరి, మిగతా పంటల దిగుబడి బాగానేవుంది. అధికోత్పత్తికై పంటల రక్షణ కార్యక్రమాలను విస్తృతం చేయటం, తీవ్రతరంచేయటం జరిగింది. 1962 లో విమానాలలోనుంచి మందులుచల్లి 25 వేల ఎకరాలలో పంటను సంరక్షించటమైంది. తెగుళ్ళ మందులను, మందులనుచల్లే యంత్రాలను, డస్టర్లను కొనటానికి, విమానాలద్వారా మందులు చల్లే విషయంలో విరాళమివ్వటానికి కేటాయింపును అధికం చేయాలనికూడా భావించబడింది. తెగుళ్ళ మందుల విషయంలో కేంద్రంనుంచి రైతులకు 25 శాతం విరాళం లభిస్తూనే వుంటుంది. కాగా, పదెకరాలకు మించని చిన్నకారు రైతులకు రాష్ట్రప్రభుత్వంకూడా మరియొక 25 శాతం విరాళం ఇవ్వాలని నిశ్చయించింది. ఈ విధానం వల్ల చిన్నకారురైతులు పూర్తి ప్రయోజనాన్ని పొందగలరని ఆశిద్దాం.

పంట బావుల విరాళ పథకాన్ని యీ మధ్య పునః పరిశీలించిన మీదట బావికి రూ. 2,000 వరకు ప్రభుత్వ సహాయమును పెంచుటకు ఉద్దేశింపబడింది. ఈ పథకముక్రింద యిచ్చే సహాయపు మొత్తము ఆయా జిల్లాలలోని భూసారము, త్రవ్వకపు వగైరా ఖర్చులపై ఆధారపడి వుంటుంది. తృప్తికరముగా పూర్తిచేసిన బావులకు యిచ్చిన అప్పులో కొంతభాగం విరాళముగా ఎంచబడును.

ప్రణాళిక, అభివృద్ధి

మన రాష్ట్రపు మూడవ పంచవర్ష ప్రణాళిక మొత్తం రూ. 305 కోట్లు గదా. అందులో కేంద్ర ప్రభుత్వ సహాయం రూ. 200 కోట్లు. రూ. 200 కోట్లు. మిగతా రూ. 105 కోట్లను రాష్ట్రం సమకూర్చుకోవాలి. ఇందులో రూ. 53 కోట్లను అదనపు పన్నుల ద్వారా సంపాదించుకోవాలి.

1961—62 లో ప్రభుత్వం రూ. 49.67 కోట్ల ప్రణాళికను అమలు జరిపింది. అంటే మొదట్లో అనుకొన్నదానికన్న రూ. 1.67 కోట్లు ఎక్కువ. ఈ ఏడాది ప్రణాళికా వ్యయ్యం రూ. 52.54కోట్లు వుంటుంది—మొదట్లోఅనుకొన్న మొత్తం రూ. 49.97 కోట్లు. ఇక వచ్చే ఏడాది వినియోగం రూ. 55.27 కోట్లు ఉంటుంది.

జాతీయ విధానానికి అనుగుణంగా 1962—63 , 1963—64 సంవత్సరాల రాష్ట్ర ప్రణాళికలను పూర్తిగా సవరించి, తిరిగి రూపొందించటం జరిగింది. ఈ దిగువ అంశాలకు ప్రత్యేక ప్రాముఖ్యం చూపబడింది.
1. చిన్న నీటివనర్లు, భూసార సంరక్షణ తోపాటు వ్యవసాయ ఉత్పత్తి.
2. విద్యుచ్ఛక్తి
3. రోడ్లు
4. త్వరగా ఫలితాలు నేకూరే ఎరువు [illegible] పథకాలు, మధ్యరకం నీటిసాగు పథకాలు
5. బోధన జరిగే ఆసుపత్రులు, వైద్య కళాశాలలు
6. సాంకేతిక సిబ్బందికి శిక్షణ కార్యక్రమాలు
7. ఒకటి, రెండు సంవత్సరాలలో ఫలితాలను చేకూర్చే పరిశ్రమలు

మన రాష్ట్రంలో వ్యవసాయం ప్రధానం కాబట్టి వ్యవసాయ రంగానికి ప్రత్యేక ప్రాముఖ్యం చూపబడింది. దేశానికి ప్రధాన రక్షణ అవసరాలలో ఆహారోత్పత్తి ఒకటి. కాబట్టి ఆహారోత్పత్తిని అధికతరం చేయుడానికితగిన కార్యక్రమాలు రూపొందించబడినవి. చిన్న నీటివనర్ల పథకాలకు రూ. 1.74 కోట్లు, భూసార సంస్కరణ పథకాలకు రూ. 7 లక్షలను కేంద్రప్రభుత్వం ఈ ఏడాది అదనంగా సమకూర్చి సహాయపడింది. మొత్తంమీద మన రాష్ట్రం చిన్న నీటివనర్ల క్రింద రు. 5.91 కోట్లు, భూసార సంరక్షణ క్రింద రూ. 33 లక్షలను ఖర్చుపెడుతుంది.

ఈ ఏడాది, వచ్చే ఏడాది అభివృద్ధి రంగంలో ముఖ్యమైన పద్దులకింద చేసిన కేటాయింపులు యిలా ఉంటై.

అంచనాల ప్రకారం మొత్తం రివిన్యూ ఖర్చు రూ. 113.72కోట్లు. సవరించిన అంచనాల ప్రకారం రూ. 116.01కోట్లు. అంటే పెరుగుదల రూ. 2.29 కోట్లు. ఇందుకు కారణమైన ముఖ్యాంశములు — అప్పు తాలూకు వడ్డీక్రింద మిగతా బాధ్యతలవలన కలిగిన పెరుగుదలలు (రూ. 544లక్షలు), వైద్యం(రూ. 23 లక్షలు), ప్రజారోగ్యం(రూ. 16 లక్షలు), నీటిసాగు(రూ. 28 లక్షలు), పించన్లు తదితర విరమణ సౌకర్యాలు (రూ. 18 లక్షలు)ఇందుకు కొంతవరకు ప్రతిగా ఏర్పడిన తరుగుదలలు జనరల్ ఎడ్మినిస్ట్రేషన్ క్రింద (రూ. 40 లక్షలు) వ్యవసాయం (రూ. 23 లక్షలు), పశుపోషణ (రూ. 41 లక్షలు) పరిశ్రమలు (రూ. 25 లక్షలు) విద్యుచ్ఛక్తి పథకాలు (రూ. 261 లక్షలు) రివిన్యూ ఖాతాక్రింద ఖర్చు క్రింద వడ్డీపద్దు క్రింద, విద్యుచ్ఛక్తి పథకాల పద్దుకింద కలిగిన పెద్ద వ్యత్యాసాలకు కారణం లెక్కల్లో చేసిన కొన్ని సర్దుబాట్లు. మిగతా వ్యత్యాసాల గురించి ఆర్థిక కార్యదర్శి వివరణ నివేదికలో (పేజీలు 53 నుంచి 124 వరకు) వివరించటం జరిగింది.

రూ. కోట్లు

పద్దు	1962–63కు మొదట నిర్దేశించిన ప్రణాళిక	1962–63 కు సవరించిన ప్రణాళిక: కేటాయింపు	మొత్తానికి శాతం.	1963–64కునిర్దేశింపబడిన ప్రణాళిక: కేటాయింపు	మొత్తానికి శాతం
(1)	(2)	(3)	(4)	(5)	(6)
1. వ్యవసాయ కార్యక్రమాలు	12.49	13.47	25.7	13.03	23.7
2. నీటిసాగు, విద్యుచ్ఛక్తి	21.45	23.57	44.9	27.45	49.7
3. పరిశ్రమలు, గనులు	4.79	3.43	6.5	3.05	5.5
4. రోడ్డు రవాణా	2.76	3.16	6.0	2.46	4.4
5. సాంఘిక సౌకర్యాలు	8.08	8.41	16.0	8.88	16.0
6. అమూలాబాపతు	0.40	0.50	0.9	0.40	0.7
మొత్తం :	49.97	52.54	100.0	55.27	100.0

మామూలు పరిస్థితులలో అయితే, 1963—64 ప్రణాళిక మొత్తం రూ. 64 కోట్లు ఉండేది. అంటే మొత్తం ప్రణాళిక వ్యయమైన రూ. 305 కోట్లలో 21 శాతం అన్నమాట. ఇందులో కేంద్రసహాయం సుమారు రూ. 42 కోట్లు వుండేది. కానీ, జాతీయ అత్యవసర పరిస్థితి మూలంగా కేంద్రప్రభుత్వం రూ. 32.90 కోట్లు మాత్రమే, సహాయంగా కేటాయించగలిగింది. 1963—64 లో రాష్ట్రప్రభుత్వానికి లభించేరాష్ట్రీయ వసతులదృష్ట్యా, వార్షిక ప్రణాళిక మొత్తం రూ. 55.27 కోట్లు అని నిర్దేశించబడింది.

వచ్చే సంవత్సరం రాష్ట్రప్రభుత్వం చిన్న నీటివనర్లక్రింద రు. 5.42 కోట్లు, విద్యుచ్ఛక్తిపై రూ. 13.50 కోట్లు, నాగార్జునసాగర్ ప్రాజెక్టు క్రింద రూ.10కోట్లు, ఖర్చు పెట్టుతుంది.త్వరలోపూర్తికాగలమిగతా భారీరకంమధ్యరకంనీటిసాగుపథకాలన్నింటికీ కూడా తగు కేటాయింపులు చేయబడినవి. శ్రీశైలం ప్రాజెక్టు, కొత్తగూడెంథర్మల్ స్కీం,బరిమెలఆనకట్టపథకం ఇంకా కొన్నిముఖ్యమయిన విద్యుచ్ఛక్తి పథకాలకు కూడా కేటాయింపులు జరిగినై. పరిశ్రమల రంగంలో , ప్రధానంగా భారీ విద్యుచ్ఛక్తి పరికరాల ప్రాజెక్టుకు సింథటిక్‌డ్రగ్స్ ఫ్యాక్టరీకి కావలసిన స్థలానికి మురుగు పారుదల, నీటి సప్లయికు తగు కేటాయింపుచేయబడింది.అధిక ఆహారోత్పత్తిని పోహదపరిచేందుకై మత్స్యపరిశ్రమ, పశుపోషణ, పాడి పరిశ్రమ, పాల సప్లయి, సహకార రంగం, వీటి అభివృద్ధికి కూడా కేటాయింపులు సరిపోయేంతగా చేయబడినై. సాంఘిక సౌకర్యాల రంగంలో ఎన్. సి. సి. కేడెట్ల శిక్షణకు, వృత్తి పనివారల శిక్షణకు, నిపుణుల శిక్షణకు, వైద్య సహాయక సిబ్బంది శిక్షణకుకూడా తగు కేటాయింపులు చేయబడినై. పౌరసంరక్షణ, సప్లయిల నిర్వహణ, సౌకర్యాల నిర్వహణ, యుద్ధ కృషికి ప్రత్యేకంగా సంబంధించిన తదితర కార్యక్రమాలకు తగిన మొత్తాలను కేటాయించటం జరిగింది.

1961—62 , 1962—63 సంవత్సరాలలో జరిగిన ఆర్థిక వ్యవహారాలను గురించి క్లుప్తంగా సూచించి, ఆ తర్వాతవచ్చే సంవత్సరపు బడ్జెట్టును గురించి తెలియచేస్తాను.

1961_62 లెక్కలు

1961—62 సంవత్సరపు రివిన్యూ ఖాతాకింద వసూళ్ళు, వివిన్యూ ఖర్చు వరుసగా రూ. 85.77 కోట్లు, రూ. 90.64 కోట్లు, అంటే రివిన్యూ తరుగు రూ. 4.87 కోట్లు. ఆ ఏడాది పెట్టుబడి వినియోగం రూ. 33.20 కోట్లు. కాగా, ప్రజా రుణంలో రూ. 39.60 కోట్ల పెరుగుదల కన్పించింది. డిపాజిట్లు,. రుణాలు అడ్వాన్సులు, మిగతాఅప్పు పద్దులు, వీటి ఫలితంగా నికర వ్యయం రు. 1.65 కోట్లు.

1962_63 సవరించిన అంచనాలు

1962—63 సంవత్సరపు మొదటి అంచనాల ప్రకారం మొత్తం రివిన్యూ రూ. 115.47 కోట్లు అని భావించబడింది. సవరించిన అంచనా ప్రకారం మొత్తం రివిన్యూ రూ. 116.43 కోట్లు. వసూళ్ళుకింద కలిగిన రు. 96 లక్షల పెరుగుదల ప్రధానంగా ఈ పద్దులక్రింద జరిగింది. అయితే, కొన్ని ఇతర పద్దులక్రింద ఇందుకు ప్రతిగా కొన్ని తరుగుదలలూ ఏర్పడినై.

పెరుగుదలలు

		లక్షలు
4.	ఆదాయపుపన్నుతో రాష్ట్రవాటా	రూ. 29
9.	భూమి రివిన్యూ	రూ. 395
12.	అమ్మకపుపన్ను	రూ. 87
13.	ఇతర పన్నులు, డ్యూటీలు	రూ. 223
16.	వడ్డీ	రూ. 141
51.	ఆదపులు	రూ. 46
55.	కేంద్రప్రభుత్వపు ఎక్సైజు డ్యూటీలోరాష్ట్రవాటా	రూ. 81
58.	వాణిజ్య, తదితర వ్యవహారాల ఫలితంగవచ్చిన డివిడెంట్లు	రూ. 100

ఈ పెరుగుదలకు ప్రతిగా కింది పద్దుల కింద ఏర్పడిన తరుగుదలలు:—

14.	స్టాంపులు	రూ. 70 లక్షలు
39	[illegible]	రూ. 49 ,,
30	విద్యుచ్ఛక్తి పథకాలు	రూ. 330 ,,
52	[illegible]	రూ. 458 ,,
56	కేంద్రప్రభుత్వంనుంచి సహాయపు గ్రాంటు	రూ. 103 ,,

బడ్జెట్టుకు సంబంధించిన ఆర్థిక కార్యదర్శి వివరణ నివేదికలో (పేజీలు 1 నుంచి 52 వరకు) ఈ మార్పులను గురించి వివరించటం జరిగింది.

రివిన్యూ ఖర్చు :— 1962—63 బడ్జెట్

రివిన్యూ మిగులు :— 1962—63 సవరించిన అంచనాల ప్రకారం రివిన్యూ మిగులు రూ. 42 లక్షలు—మొదటి అంచనాల ప్రకారం రూ. 175 లక్షలు.

పెట్టుబడి ఖర్చు :— ఈ సంవత్సరపు పెట్టుబడిఖర్చు రూ. 30.17 కోట్లు వుండగలదు.

ప్రజా బుణం

1962 మార్చి నెలాఖరుకు ప్రజారుణం రూ. 258.24 కోట్లు. ఈ సంవత్సరం ప్రభుత్వం కొత్తగా రూ. 10.96 కోట్ల ప్రజారుణాన్ని సేకరించింది. ప్రణాళిక పథకాలకు ఇతర విషయాలకు కేంద్రం ఇచ్చిన రుణాలమొత్తం రూ. 51.15 కోట్లు. ఈ సంవత్సరం చెల్లించవలసిన పాతబుణాల దఫాలవారీ మొత్తాలకు కేటాయింపు చేశాక, మొత్తం ప్రజాబుణం 1963 మార్చి మాసాంతానికి రూ. 291.09 కోట్లు ఉండగలదని అనుకుంటున్నాం.

అప్పు, డిపాజిట్లు, వగైరా

1962—63 లో రుణాలు, అడ్వాన్సులు, డిపాజిట్లు, మిగతా అప్పుపద్దు వ్యవహారాలక్రింద జరిగిన వసూళ్ళు పంపకాలు మూలంగా రూ. 4.66 కోట్ల నికరవ్యయం ఉండవచ్చు.

రొక్కపు నిల్వ

నే నిప్పుడు ప్రస్తావించిన రివిన్యూ పెట్టుబడి పద్దులక్రింద వ్యవహారాల ఫలితంగా1962—63 సంవత్సరం రూ. 18.03 లక్షల తరుగునిల్వతో ముగుస్తుందని భావించబడుతోంది.

మరియు ఈ సంవత్సరం రూ. 138.05 లక్షల రొక్కపు నిల్వతో ప్రారంభమయింది.

1963_64 బడ్జెట్ అంచనాలు

ఇక 1963—64 బడ్జెట్‌అంచనాల గురించి ప్రస్తావిస్తాను. 1963—64 రివిన్యూ ఖర్చు అంచనాల ప్రకారం మొత్తం రివిన్యూ రూ. 118.36 కోట్లు ఉంటుంది. ప్రస్తుత సంవత్సరపు సవరించిన అంచనాల రు. 116.43 కోట్ల స్థానే రూ. 1.93 కోట్లు పెరుగుదలకు కారణమైన ముఖ్యాంశాలు—కార్పొరేషన్ పన్ను మినహా మిగతాఆదాయపుపన్నులక్రింద పెరిగినపెరుగుదల (రూ. 34 లక్షలు), భూమి రివిన్యూ(రూ.108 లక్షలు), స్టేట్ ఎక్సైజ్‌డ్యూటీలు (రూ. 56 లక్షలు), మోటారు బండ్లపై పన్ను (రూ. 41 లక్షలు), అమ్మకం పన్ను (రూ. 24 లక్షలు), స్టాంపులు (రూ. 94 లక్షలు), వడ్డీ (రూ. 276 లక్షలు) కేంద్రప్రభుత్వపు ఎక్సైజ్ డ్యూటీలో రాష్ట్రవాటా (రూ. 29 లక్షలు), ఇతర పన్నులు, డ్యూటీలు(తరుగు రూ. 217 లక్షలు) పింఛన్లకు తదితర ఉద్యోగ విరమణ సౌకర్యాలకు కేటాయింపులు (తరుగు రూ. 47 లక్షలు) వాణిజ్య, తదితర వ్యవహారాలనుంచి డివిడెంట్లు వగైరా(తరుగు రూ. 97 లక్షలు),మిగతాపద్దులు (తరుగు రూ. 108 లక్షలు) ఈ వ్యత్యాసాలకు గల కారణాలగురించి ఆర్థిక కార్యదర్శి వివరణ నివేదికలో (పేజీలు 1 నుండి 52 వరకు) వివరంగా తెలియజేయడం జరిగింది.

ఇక ఖర్చుల విషయం 1663 —64 బడ్జెట్ అంచనాల ప్రకారం మొత్తం వినియోగం రూ. 118.26 కోట్లు—సవరించిన అంచనాల్లోని మొత్తం రూ. 116.01 కోట్లు. ఖర్చులోని ఈ రూ. 2.25 కోట్ల పెరుగుదలకు కారణాలు అప్పు తగ్గింపుకు లేదా తొలగింపుకు చేసే కేటాయింపు క్రింద పెరుగుదల(రూ. 177 లక్షలు), విద్య(రూ.25 లక్షలు)వైద్యం, ప్రజారోగ్యం: (రూ.64లక్షలు)వ్యవసాయం(రు.42 లక్షలు), కమ్యూనిటీప్రాజెక్టులు (రు.40లక్షలు)సకలార్థసాధకనదీపథకాలుమిగతానీటిసాగుపథకాలు(111 లక్షలు)విద్యుచ్ఛక్తిపథకాలు(రూ.141 లక్షలు), వీటికి ప్రతిగాఏర్పడినతగ్గింపులు లెక్కలలోనిసర్దుబాట్లు వల్ల వడ్డీకిందజరిగినతగ్గింపు(రు.347 లక్షలు)పబ్లిక్ వర్క్సు(రు. 19 లక్షలు), మిగతా పద్దులు(రూ. 9 లక్షలు.)

1963—64 సంవత్సరపు ఖర్చు బడ్జెట్‌లో ఈ క్రింది పద్దులకు వర్తించే ప్రత్యేక అదనపు గ్రాంట్లు చేర్చబడినై.

	లక్షలు రూ
1. రాష్ట్రప్రధానరోడ్ల నిర్వహణ	రు. 75.00
2. ప్రాథమిక సెకండరీ విద్యకుగాను జిల్లా పరిషత్తులకు పంచాయతీ సమితులకు ఇచ్చే గ్రాంట్లు	రు. 84.50
3. మోటారు బండ్లపై పన్ను టోల్సు విషయంలో కలిగిన ఆదాయ నష్టానికి పురపాలక సంస్థలకు నష్టపరిహారం	రు. 3.00
4. రోగులకై ఆహారపుఖర్చు, మందులకొరకుగోలు	రు. 7.60
5. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు	రు. 9.00
6. పంచదార, చెరుకు ప్రాంతాలలోరోడ్ల నిర్మాణం	రు. 10.00

పెట్టుబడి వినియోగం (ప్రణాళిక కాక)

పెట్టుబడి ఖర్చుకు భారీ పథకాల్ని ప్రణాళికలో చేర్చబడినవి. అయినా నీటిసాగు, రోడ్లు, కట్టడాలు, ప్రజారోగ్యం, పారిశ్రామిక అభివృద్ధి, జమీందార్లకు నష్టపరిహారం వగైరా విషయాలకు చెందిన కొన్ని కోట్ల అంశాలు ఉన్నవి. వాటికి ప్రణాళికలో చోటు లేదు. కాబట్టి వాటిని ప్రణాళికేతర పెట్టుబడి వినియోగంలో కొనసాగించవలసి వస్తుంది. ఈ అంశాలకు గాను వచ్చే ఏడాది బడ్జెట్ లో చేసిన మొత్తం కేటాయింపు రు. 470.13 లక్షలు.

వివరాలు :—

1. జమీందార్లకు నష్టపరిహారం	142.41 లక్షలు
2. పారిశ్రామిక అభివృద్ధిపై పెట్టుబడి వినియోగం	67.96 లక్షలు
3. నీటిసాగు, పడవలకు సౌకర్యాలు వగైరా పథకాలు	37.03 లక్షలు

(మిగతా 5 వ పేజీలో)

వైద్యము

సంవత్సరాల తరుబడి బాధపడుతూ లేక అర్థంలేని మొండువ్యాధులకు నమ్మకమైన చికిత్సకులు. నాడీ పరీక్ష తో వ్యాధిని నిర్ణయింతురు. అపరేషన్ కాకుండా అనేక వ్యాధులను కుదిర్చిరి. ఇప్పటికి నచ్చుటకుసీలులేనివారు ఫారమునుకొరకువ్రాయండి.
రావూస్ ప్రొడక్ట్సు, ఫోన్ :598
పొత్తూరివారితోట, గుంటూరు—1.

పశువుల వేలం నోటీసు

కర్నూలుజిల్లా, మహానందిలోని గవర్నమెంటు పశువులఫారములోని దాదాపు 25 ఏరివేయబడిన ఆవులు,దూడలు, కోడెలు వగైరా ది 3—3—1963వతేది ఉదయం 8వ గంటలకు ఫారంసూపరింటెండెంటుగారిచే బహిరంగముగా వేలం వేయబడును.

వేలములో పాల్గొనదలచినవారు, నూరు రూపాయలు ధరావతు చెల్లించి వేలములో పాల్గొన వచ్చును. ఈ సొమ్ము వేలము ముగిసిన వెంటనేవాపసు చేయబడును. వేలములో గెలుపొందినవారు పూర్తిమొత్తము చెల్లించి పశువులను వెంటనే తీసుకొనిపోవలయును.

వేలమును వాయిదావేయుటకుగాని, రద్దు చేయుటకుగాని, ఫారం సూపరింటెండెంటు గారికి సర్వాధికారములు గలవు.

సూపరింటెండెంటు,
గవర్నమెంటులైవ్‌స్టాక్ ఫారం
మహానంది.



ఉన్మాద చికిత్స

ఒక రోజు మందు వలన లాభము కలుగును
80 రోజుల మందు వెల రు. 25/— మెంటల్ ఆయిల్ వెల రు. 8/—
రాజవైద్య పం. మనోహర్ లాల్ మిశ్రా
శాస్త్రినియలం, ఉన్మాద్ చికిత్సాలయం,
చౌక్ మైదాన్ ఖాన్, చార్‌మినార్
హైదరాబాద్ — ఆం. ప్ర.

సంగ్రహ ప్రకటనలు

ప్రకటన

సౌత్ ఇండియా కో ఆపరేటివు ఇన్సూరెన్సు కంపెనీ వారు తూర్పు గోదావరిజిల్లా ఉండూరు కాపురస్తులు శ్రీ మోర్త గన్నయ్యగారి జీవిత ముపై జారీ చేసిన పట్టా నెం. 94530952 పోయినది. ఈ రోజునుండి నెల రోజులలో మాకు ఎట్టి అభ్యంతరములు రాకుండిన డూప్లికేటు పట్టా జారీచేయబడును.

(సం) పి. యస్. సుందరం,
డివిజనల్ మేనేజరు.

నోటీసు

లైఫ్ ఇన్స్యూరెన్సు కార్పొరేషన్ ఆఫ్ఇండియా, డివిజనల్ ఆఫీసు, మచిలీపట్నం.

మచిలీపట్నం డివిజనల్ ఆఫీసువారిచే బాదర్వాడ సుబ్బరాజు, గుండుగొలను ప. గో. జిల్లా పేర జారీ చేయబడివున్న 12948273నంబరు గల పాలసీ పోయినట్లు నోటీసు యివ్వబడినందున యీతేదీ మొదలు ఒక నెలలోగా ఎట్టి అభ్యంతరమూ మాకు తెలుపబడని యెడల డూప్లికేటు పాలసీ జారీ చేయుడవుగును.

(సం) పి. ఎస్. సుందరం,
డివిజనల్ మేనేజరు.

వేలం ప్రకటన

పార్వతీపురం మునిసిపాలిటి

1963—64 సంవత్సరమునకు మార్కెట్టులు, కబేళాలు, కార్టు స్టాండులు మొదలగు వానియందు రుసుములు వసూలు చేసుకొనే హక్కు 1963 సం. ఫిబ్రవరి 28 వ తేదీ లక్ష్మీవారం మధ్యాహ్నం 1 గంటకు మునిసిపల్ ఆఫీసులో శ్రీ కమీషనరువారిచేగాని, వారి అనుమతి పొందిన వారిచేగాని బహిరంగముగా వేలము వేయబడును. వేలంలో పాడదలచినవారు ఆయా బాపతులకు వివరించిన ధరావత్తులు చెల్లించి వేలంలో పాట పాడవచ్చును. తదితర వివరములు మునిసిపల్ ఆఫీసువద్ద ఆఫీసు పనిచేయు వేళలో అడిగి తెలిసికొనవచ్చును.

(సం.) ఆర్. జె. సీతారు, కమీషనరు.

టెండరు నోటీసు

Roc D/- 2133/62

గోపాలపురం పంచాయతీ సమితి

పశ్చిమ గోదావరిజిల్లా, కొవ్వూరు తాలూకా గోపాలపురం బ్లాకు పంచాయతీ సమితి ఏరియాలో నున్న వివిధ సంస్థలకు లైబ్రరీ పుస్తకములు సప్లయి చేయుటకు ది. 5—3—63 తేదీ మధ్యాహ్నం 3 గం. ల వరకూ పంచాయతీ సమితి ఆఫీసులో బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు గారిచే సీల్డు వేయబడిన కవరులో టెండర్లు స్వీకరించబడును. ప్రతి టెండరుతోపాటు గోపాలపురం పంచాయతీ సమితి నిధికి డిపాజిట్టుగా రు. 450— లు కొవ్వూరు ట్రజరీలో చెల్లించి చలానా జతపరచవలయును. చలానా జతపర్చని టెండర్లు నిరాకరించబడును. టెండరు అదేరోజున సాయంత్రం 4 గం. లకు తెరువబడును. సరఫరా చేయువలసిన పుస్తకముల జాబితా పొందుటకు రు. 5—00 లు రుసుము చెల్లించవలయును. వివరములు కార్యాలయము పనిచేయు వేళలలో కార్యాలయమునుండి పొందవచ్చును.

(సం.) పి. భద్రాచలం,
మండలాధికారి, 17—2—63.

వేలం నోటీసు

చల్లపల్లి పంచాయతీ

ది 27—2—63 వ తేదీ బుధవారం సాయంత్రం 2—00 గంటలకు యీ దిగువ పేర్కొనిన మార్కెట్లలో 1963—64 సం. నకు ఫీజులు వసూలుచేసికొనే హక్కు బహిరంగముగ చల్లపల్లి పంచాయతీ కార్యనిర్వాహణాధికారిచే పంచాయతీ కార్యాలయమువద్ద వేలం వేయబడును. కనుక పాటలో పాల్గొనదలచినవారు వివరములకు ఆఫీసు పనిచేయు కాలములో తెలిసికొనవచ్చును.

వివరములు.	ధరావత్తు.
(1) 1. వారపు సంత	రూ. 250
2. రోజువారీ కూరగాయల మార్కెటు	రూ. 100
3. పశు వధశాల	రూ. 50
4. రోజువారీ చేపలు మాంసము మార్కెటు	రూ. 75
5. బందెల దొడ్డి	రూ. 25

(2) ఆకేపల్లి వెంకటరెడ్డి బజారుకు రబ్బిష్ వేయుట.
యెస్టిమేటు రూ. 1150.
ధరావత్తు రూ. 100.
(3) పంచాయతీకి విజినియల్ సిబ్బందికి యూనిఫారములు సప్లయి చేయుట.
ధరావత్తు రూ. 25.
(4) పంచాయతీకి 1963—64 సం. స్టేషనరీ సప్లయి చేయుట.
ధరావత్తు రూ. 50.

కోనూరి మధుసూదనశర్మ,
కార్యనిర్వాహణాధికారి.

ఏజంట్లు కావలెను

తాళములు, నేంపోర్టులు, ఎంబోసర్సు, బాడ్జీలు వగైరా అమ్మి మంచి కమీషన్‌మీద ధనం బాగా ఆర్జించండి. వివరములకు జాబులు యింగ్లీషులో వ్రాయవలెను.
The Office Supply Co., Mamun Bhanja, Aligarh-U.P.

ప్రకటనలు

హోమియోపతి

పోస్టు ద్వారా హోమియోపతి నేర్చుకొని ఎం. డి. హెచ్. డిప్లమో పొందండి.
HIND HOMOEOPATHY COLLEGE, (A.P.V.) Sonepat (Punjab)

ఆర్టిస్టు కండి

ఫ్రీ హాండ్ (డ్రాయింగు, స్కెచ్‌లు) ఫ్రేప్రింగ్ స్టైన్ బోర్డులు. నేర్చుకొని నైపుణ్యంగల డ్రాయింగు మాస్టరుగను,డ్రాఫ్ట్‌మన్‌గను, పెయింటరుగను,, డిజైనరుగను, "డ్రాయింగ్, అండ్ పెయింటింగ్" పుస్తకం సహాయంతో, తయారై డబ్బు సంపాదించండి. 400 చిత్రములతోను, అవసరమైన పాఠములతోను కంప్లీటు రు. 6—, పోస్టేజి రు.1—25.
EVEREST TRADERS (S-17) GANJ, P.O. AONLA (Bareilly).

గురజాల డిస్ట్రిక్టు మునసబు కోర్టులో

ఒ. ఎస్. 129/62

వాది : గుండా పరవయ్య
ప్రతివాదులు : 1. భవనారి వెంకటాచార్యులు, 2 యీ. లక్ష్మీనారాయణ, 3. యీ. గోపాలరావు 4. యీ. పుల్లయ్య, పాకీపల్లగుడిపాడు గుంటూరుజిల్లా.

పైనంబరు దావాలో 3 వ ప్రతివాదికి నోటీసు నిమిత్తం 27—2—63 వ తేదీకి వాయిదా వేయబడి యున్నది. ఆరోజుకు నిపుణగాని, వకీలు ద్వారాగానీ హాజరయి ఆక్షేపణలు తెలుపుకొనని యెడల ఏకపక్షముగా తీర్మానించబడును.

జె. జానకిరామారావు,
వాది తరఫు అడ్వకేట్టు.

ఇందుమూలమున యావన్మందికి తెలియజేయుడ మేమనగా జమ్ములమడుగు పంచాయతీ వారి (1) దినవారిమార్కెట్టు (2) బండ్లపేట్టు (3) జంతువధశాల మాంసపు మార్కెట్టు (4) బస్సుస్టాండు సుంకములు 1963 —64 సం వత్సరమునకు వసూలు చేసుకొనుటకు 1963 సం: మార్చినెల 2 వ తేది సాయంత్రం 3 గంటలకు పంచాయతీ ఆఫీసువద్ద బహిరంగ వేలములు వేయబడును. మరియు అదే దినమున పంచాయతీ కసువు, మైల బండ్లకు ఎద్దులు మనుష్యులు, సప్లై చేయుటకుసీల్డు టెండర్లు ఉదయం 10 గంటలనుండి సాయంత్రం 4 గంటలవరకు తీసుకొనబడును. టెండరు షరతులు,వేలము షరతులు ఈ ఆఫీసు పనిచేయుకాలములో తెలుసుకొనవచ్చును.

వివరము	కట్టవలసిన డిపాజిట్టు
1. దినవారిమార్కెట్టు	రు 100—
2 బండ్లపేట్టు	రు 80—
3. జంతువధశాల, మాంసపుమార్కెట్టు	రు 50—
4. బస్సుస్టాండు	రు 100—
5. ఎ. కసువుబండి నెం 1	రు. 100—
బి. కసువు బండి నెం. 2	రు. 100—
సి. మైలబండి	రు. 100—

(సం) వి. నరసింహ్మయ్య.,
కార్యనిర్వాహణాధికారి.

వేలం నోటీసులు

పంచాయతీ సమితి కార్యాలయము,
ఈమని, తెనాలి తాలూకా.

ఈమని పంచాయతీ సమితి యేరియాలోగల యీ క్రింది వివరింపబడిన రేవుల సుంకము వసూలు చేయుటకు హక్కుల వేలము ఈమని పంచాయతీ సమితి కార్యాలయములో ది. 12—3—63 వ తేదీ పుదయం 10 గంటల నుండి బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు వారిచే వేయబడును.

జిల్లా	తాలూకా	గ్రామము
గుంటూరు	తెనాలి	1. మున్నంగి, 2 వల్లభాపురం, 3 గొడవర్రు.

వివరములకు, షరతులకు గుంటూరు జిల్లా గజెట్‌లో చూడవచ్చును.

(సం) వై. సీతారామారావు
బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు

అవిడి పంచాయతీ

తూర్పుగోదావరిజిల్లా, కొత్తపేట తాలూకా, అవిడిపంచాయతీ ఆఫీస ముందున్న లక్ష్మీవారపు సంతలో 1963—64 సం. నకు రుసుములు వసూలు చేసుకొనే హక్కును 5—3—63 తేదీ మంగళవారము మధ్యాహ్నము 2 గంటలకు పంచాయతీ ఆఫీసువద్ద ఎక్జిక్యూటివ్ ఆఫీసరుగారిచేగాని, వారిఅధికారమును పొందినవారిచేగాని, బహిరంగముగా వేలం వేయబడును. పాట షరతులు వగైరా ఆఫీసుపని చేయుకాలములో తెలుసుకొనవచ్చును.

రెడ్డి సత్యనారాయణ,
ఎక్జిక్యూటివ్ ఆఫీసర్—ఇన్‌చార్జి.

సోవా డీసలు ఇంజను

డిజైనులో కుదిమట్టమైన సోవా సింగిల్ సిలిండర్, వాటర్ కూల్డు డీసలు యింజను, నమ్మకంగా పనిచేయడమే కాకుండా, అట్టే ఖర్చుకూడా కాదు. సోవా డీసలు ఇంజను ఒక సంవత్సరం పూర్తి గ్యారంటీతో లభిస్తుంది. విడిభాగాలు వెంటనే దొరుకుతాయి.

ప్రతినిధులు: సోవా ప్రైవేట్ లి.

ఏజంటు: బాటిలీబాయ్ అండ్ కంపెని

ప్రొప్రయిటర్సు: భోగీలాల్ లెహెర్‌చంద్ ప్రైవేట్ లి.
87, రాష్ట్రపతి రోడ్డు, సికింద్రాబాద్.
12/20 కాన్వెంటు వీధి, విజయవాడ.

BATLIBOI
participates in planned progress



రేడియో

శుక్రవారం — ఫిబ్రవరి 22
శక 1884 ఫాల్గుణ 3

హైదరాబాద్ - ఎ 405.4 మీ

ఉదయం: 6—30 మంగళవాద్యం, 6—35 కార్యక్రమ వివరణ, 6—45 భక్తిరంజని, 6—55 సూక్తిముక్తావళి, 7—00 తె. వా., 7—15 ప్రసారాంశం, 7—30 జనప్రియ సితార్, 8—15 దేశభక్తి పాటలు, 8—30 వి. సరస్వతి: వీణ. మధ్యాహ్నము: 1—00 రేడియో కళాశాల, ప్రశ్నవేదిక, దేశభక్తి పాటలు, 1—30 జనప్రియ సితార్, 1—50 తె. వా., 2—00 హైదరాబాద్ బి వలె. 2—20 హైదరాబాద్ బి వలె. సాయంత్రం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 7—00 తె. వా., 7—45 కర్నాటక సంగీత కచ్చేరి (మద్రాసు నుండి రిలే), 9—15 ఢిల్లీ నుండి రిలే, 9—45 ప్రకటించబడును.

హైదరాబాద్ - బి 89.42 మీ

మధ్యాహ్నము: 2—00 వాతావరణ సూచన: ఎ. ఆర్. వెంకటరామన్. సాయంత్రం: 6—00 హైదరాబాద్ ఎ వలె, 6—20 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె.వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—30 జయభేరి: రూపకము (మద్రాసు నుండి రిలే), 7—45 హైదరాబాద్ ఎ వలె, 10—00 వి. సరస్వతి: వీణ.

విజయవాడ - 357.1 మీ

ఉదయం: 6—30 శుభోదయం, 6—35 ప్రసార విశేషాలు, 6—55 సూక్తిముక్తావళి, 7—00 తె. వా., 7—15 నేటి విశేషం, 7—20 గాంధీమార్గం, 7—30 పల్లపల్లి సీతాదేవి. మధ్యాహ్నము: 11—30 రాష్ట్ర గానము, 11—40 మాధ్యమిక పాఠశాలలకు, మానవసేవ, ప్రకృతి శక్తులు, అణుశక్తి ప్రసంగం. ఈవారపు కథ, 12—10 భారతదేశము—నైవాహాతము రూపకము, 12—30 కార్మికుల కార్యక్రమం కావ్యగానం: చళ్ళపిళ్ళ వెంకటశాస్త్రి కావ్యముల నుంచి వక్తగా శ్రీ వెంకటశాస్త్రి ప్రసంగము: కాటూరి వెంకటేశ్వరరావు, 1—00 పల్లపల్లి సీతాదేవి, 1—50 తె.వా., సాయంత్రం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు 6—20 గ్రామస్థుల కార్యక్రమం, రంగుల రాట్నం: పిల్లల కార్యక్రమం, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—30 జయభేరి రూపకము, 7—45 సంగీత కచ్చేరి, (మద్రాసు నుండి రిలే), 9—30 శివలీలా మాహాత్మ్యము: నాటిక, 9—45 పుదుక్కోట్టై ఆర్. కృష్ణమూర్తి: వీణ, పుదుక్కోట్టై ఆర్. రామనాథన్: వయొలిన్,

మద్రాస్ - ఎ 416.7 మీ

ఉదయం: 7—05 వాద్యసంగీతం, 8—00 మధురగీతం. మధ్యాహ్నము: 12—30 మాధ్యమిక పాఠశాలలకు, 1—00 హిందూస్థానీ సంగీతం, 1—30 గానమంజరి, 1—50 వాతావరణ సూచన, గీతమంజరి, 2—10 ఉన్నతపాఠశాలలకు, 2—40 విరామ సంగీతం, 2—45 పాఠశాలలకు (తెలుగు), ప్రశ్నోత్తర కార్యక్రమం. సాయంత్రము: 5—30 ముఖవీణ: నిలయ విద్వాంసుడు, 6—00 భజన్, 7—45 చిత్తూరు సుబ్రహ్మణ్యపిళ్లై, వి. సేతురామయ్య: వయొలిన్ మద్రాసు ఎ కన్నన్: మృదంగం, 9—00 వార్త గోష్ఠి, 9—15 కదంబం, 9—30 మెల్లిసై, 9—45 సంగీతామృతం, అరక్కుడి రామానుజ అయ్యంగార్.

మద్రాస్-బి 211.3 మీ

ఉదయం: 7—00 తె. వా., 7—15 సంగీతమంజరి. మధ్యాహ్నము: 12—30 మద్రాసు ఎ వలె, 1—40 గీతమంజరి, 1—50 తె.వా., 2—00 మధురగీతం, 2—10 మద్రాసు ఎ వలె, సాయంత్రము: 6—30 తంగం అయ్యాదురై, 7—00 తె. వా., 7—15 సంగీతమాం 7—30 జయభేరి రూపకం, 7—45 మద్రాసు ఎ వలె.



ఉత్పత్తిదారులు: సుహృద్ గైగీ లిమిటెడ్ వడి వాడి, బరోడా
హోల్ డిస్ట్రిబ్యూటర్లు: సుహృద్ గైగీ ట్రేడింగ్ లిమిటెడ్ పోస్టు బాక్స్ 965, బొంబాయి-1 బి.ఆర్.
SISTA'S-SG-178

నిరశనదీక్ష సాగిస్తున్న శ్రీ మల్లికార్జున గుప్త

8 పౌనుల బరువు తగ్గిపోయినారట

గుడివాడ, ఫిబ్రవరి 19:— ఇక్కడకు ఇరవై మైళ్ల దూరంలోగల మండవల్లి గాంధీసేవాశ్రమములో ఫిబ్రవరి 1 వ తేదీనుండి నిరాహారదీక్ష పూనిన శ్రీ మానేపల్లి మల్లికార్జునగుప్త 8 పౌనుల తూకం కోల్పోయారు. కొంచెం నీరసంగా ఉన్నప్పటికీ తేటగానే కనబడుతున్నారు. "ఆంధ్రప్రభ" ప్రతినిధితో ఆయన మాట్లాడుతూ ఆంధ్రలో సీరాపేరుతో, బెల్లంపేరుతో యిచ్చే కల్లు లైసెన్సులు అరికట్టబడి, మద్యనిషేధం కట్టుదిట్టంగా అమలుజరుపబడేవరకు తమ ప్రాయోపవేశం కొనసాగుతుందనీ, ఇందుకోరకు తమ ప్రాణా లర్పించడానికయినా సిద్ధంగా వున్నానని అన్నారు.

వారివెంటనే ఉన్న తెలంగాణా జిల్లాల మద్య నిషేధ అర్గనైజరు శ్రీ మేడిది సూర్యారావు ఆంధ్రప్రభుత్వం వెంటనే సీరాపేరుతో జరుగుతున్న కల్లు వ్యాపారాన్ని అరికట్టుటకు లైసెన్సులు రద్దుపరచాలనీ, మద్యనిషేధం కట్టుదిట్టంగా అమలుజరుపుటకు పూనుకొని శ్రీ గుప్త ప్రాణాలను కాపాడాలని తమ ప్రకటనలో కోరారు శ్రీ గుప్తకు ఇంతవరకు ఎట్టి వైద్యసౌకర్యం కలుగచేయనందుకు ప్రభుత్వాన్ని విమర్శించారు.

శ్రీ గుప్తను సందర్శించిన వారిలో గుడివాడ నుండి శ్రీ కేతవరపు లక్ష్మీనరసింహారావు, శ్రీ కూరాళ్ల భుజంగభూషణరావు, శ్రీ మరీదు కోటేశ్వరరావు, శ్రీ చలసాని సీతారామయ్య ప్రభృతులు కలరు.

వెంకటాపురం సమితి

అధ్యక్ష, ఉపాధ్యక్షుల ఎన్నిక

భద్రాచలం, ఫిబ్రవరి 19:— వెంకటాపురం సమితి అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా శ్రీ రాజా మధు వీటి రామభూపతిదేవ్ (నూగూరు జమిందారు), శ్రీ చింతలచెరువు వెంకటాద్రి (రైన్‌పేట) నిన్న ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు.

ఎన్నికలను వెంకటాపురంలో డిప్యూటీ కలెక్టర్ శ్రీ రామచంద్రన్ నిర్వహించారు.

"హరి! నా తస్సాగొయ్యా! ఖామందులు కొనుక్కురమ్మన్న ప్యారీ మిఠాయిలన్నీ తినేశాను!"

ప్యారీ మిఠాయిలు అనివార్యమైనవి, ప్రతివాటి అభిరుచిప్రాప్తు రుచికరమైనవి, పుష్టికరమైనవి.

ఈ రుచికరమైన రకరకాలు వాడండి: కాఫీ టాఫీ ● మిల్క్ టాఫీ / సూపర్ బట్టర్ స్కాచ్ / లెమన్ బార్లీ కోకోనట్సు

ప్యారీ అవునో కాదో గమనించండి రాపర్ మీద పేరు ఉంటుంది

Parry's

తయారీ: ప్యారీస్ కన్‌ఫెక్షనరీ లిమిటెడ్, మద్రాసు

JWT/PRS/1966

సాధన సదుపాయాల పరిస్థితి

(4 వ పేజీ తరువాయి)

4. కట్టడాలు, రోడ్లను గురించిన పెట్టుబడి వినియోగం	146.61 లక్షలు
5. ప్రభుత్వ వ్యాపార పథకాలకు సంబంధించిన పెట్టుబడి వినియోగం	48.57 లక్షలు
6. వివిధా పద్దులు	26.65 లక్షలు
మొత్తం:	470.13 లక్షలు

ఋణాలు, అడ్వాన్సులు

(ప్రణాళిక కాక)

కేంద్రంనుంచి ఋణాలు, మిగతా బకాయిలు వసూలు చేసేందుకై 1962—63 సవరించిన అంచనాలలో రు. 5.06 కోట్లు తీసుకోబడినై. ఇందులో బకాయిల క్రింద రు. 2 కోట్లు, మామూలు వసూళ్ళకు గాను మిగతావి, తక్కానీ తదితర రుణాల బకాయిల క్రింద రు. 1.50 కోట్లు వసూలు కాగలవని 1963—64 బడ్జెట్‌లో అంచనా వేయబడింది.

ప్రజా ఋణం

వచ్చే సంవత్సరం ప్రణాళికా పథకాలకు, మిగతా వ్యవహారాలకు, సుమారు రు. 48.25 కోట్లు కేంద్ర సహాయం లభించగలదనే ఉద్దేశ్యంతో 1963—64 బడ్జెట్ అంచనాలు తయారు చేయబడినై. కేంద్రప్రభుత్వం నుంచి, ప్రజల నుంచి తీసుకున్న వివిధ రుణాలను తిరిగి చెల్లించడానికి గాను చేసిన కేటాయింపు రు. 27.50 కోట్లు. వచ్చే ఏడాదిలో ఈ చెల్లింపులు చేయవలసివస్తుంది. ఇందుమూలంగా 1964 మార్చి నెల ఆఖరుకు ప్రజారుణం రు. 311.84 కోట్లు ఉండవచ్చు. అంటే 1963 మార్చి ఆఖరుకున్న నికరంగా రు. 20.75 కోట్లు పెరుగుదల అన్నమాట.

కానా, ఈ సందర్భంలో గుర్తుంచుకోవలసిన మరొక విషయం—వచ్చేఏడాది రాష్ట్రప్రభుత్వాలు ప్రజలనుంచి రుణాలను సేకరించవు. కేంద్రప్రభుత్వమే కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలకు రుణాన్ని సేకరించి, రాష్ట్రాలన్నింటికీ తగు మొత్తాలను సమకూరుస్తుంది. ఆ విధంగా కేంద్రం నుంచి ఆంధ్రప్రదేశ్‌కు రూ. 11 కోట్ల ప్రత్యేకరుణం లభించవచ్చు. అయితే, 1963—64 లో తన స్వంత కార్యక్రమాలకై రాష్ట్ర విద్యుచ్ఛక్తి సంస్థ మాత్రం రూ. 5 కోట్లదాకా సేకరించుకొనడానికి అనుమతించ బడుతుంది.

రొక్కపు నిల్వ

ఇంతకు ముందు నే చెప్పినట్లు 1963—64 సంవత్సరం రూ. 18.03 లక్షల తరుగు నిల్వతో ప్రారంభం అవుతుందని భావించవచ్చు. 1963—64 బడ్జెట్ అంచనాల ప్రకారం రెవిన్యూ ఖాతా క్రింద రూ. 10.00 లక్షలు మిగులు తేలుతుంది. అయితే, పెట్టుబడి ఖాతా క్రింద తరుగు రూ. 9.70 కోట్లు. వీటి ఫలితంగా యీ సంవత్సరం రూ. 9.78 కోట్ల తరుగు నిల్వతో ముగియవచ్చు.

ప్రణాళిక వసతులు, 1963—64

1963—64 రాష్ట్ర ప్రణాళిక మొత్తం వినియోగం రూ. 55.27 కోట్లు. కేంద్ర సహాయం రూ. 34.40 కోట్లు ఉండవచ్చు. మిగతా రూ. 20.87 కోట్లను రాష్ట్రప్రభుత్వం సమీకరించుకోవలసి వుంటుంది. ఇప్పుడు పూర్వసంవత్సరాలలో లాగా కాదు. పాత రుణాలను పెద్ద మొత్తాలలో వచ్చే ఏడాది మనం చెల్లించుకోవాలి. అందుకు రూ. 27.50 కోట్లదాకా కావాలి. అంటే కేంద్రప్రభుత్వం ప్రజారుణం ద్వారా మనకు సమకూర్చే రూ. 11 కోట్లు ప్రత్యేక రుణం 1963—64 ప్రణాళికా పథకాలకు ఉపకరించదు. ఎందుకంటే ఆ మొత్తం పాతరుణాల చెల్లింపుకే అవసరం అవుతుంది. రాష్ట్రప్రభుత్వం సమకూర్చుకునే రూ. 20.87 కోట్లలో రూ. 5.87 కోట్లు ప్రస్తుతం రివిన్యూ మిగులువలన రుణాల డిపాజిట్లు వగైరాల క్రింద వచ్చే నికర వసూళ్ళవలన సమకూరవచ్చు. మరొక రూ. 5 కోట్లను రాష్ట్ర విద్యుచ్ఛక్తి సంస్థ ప్రజారుణాలద్వారానూ, రూ. 40 లక్షలు తన డిప్రిసియేషన్ నిధిలోనుంచి సేకరించవచ్చు. ఇక రూ. 9.60 కోట్ల కొరత మొత్తాన్ని కొత్త పన్నులద్వారా ఖర్చులో పొదుపుద్వారానూ, తదితర మార్గాల ద్వారానూ సమీకరించుకోవాలి.

పన్నులు

శాసనసభ మొదట ఆమోదించిన భూమిపన్ను చట్టాన్ని మళ్ళీ ప్రభుత్వం గౌరవసభ్యుల అభిమతం ప్రకారం కొన్ని యిబ్బందులను తొలగించేందుకై సవరణ బిల్లుద్వారా పునః పరిశీలించి పిలయినంతవరకు యిబ్బందులు తొలగింపబడినవి. ఇందువలన మొదట్లో అనుకున్నదానికన్నా పన్నువల్లవచ్చే ఆదాయం బాగానే తగ్గింది. అయినప్పటికీ రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను కుదుటపరచి ప్రణాళికా లక్ష్యాలను నెరవేర్చడంలో ఇది చాలవరకు ఉపయోగపడుతుంది. ఈ సందర్భంలో సహాయ సహకారాలను సమకూర్చినందుకు గౌరవసభ్యులకు నా ధన్యవాదాలను సమర్పిస్తున్నాను.

మోటారుబండ్ల పన్నుల పెరుగుదలకని చేసిన ప్రతిపాదనలను శాసనసభ ఆమోదించింది. తగిన చట్టాన్ని స్టాట్యూట్ బుక్‌లో చేర్చడమైంది కూడా. ఇందుమూలముగా ఆర్థిక పరిస్థితి ఇంకొంత అభివృద్ధి చెందుతుంది.

1962—63 బడ్జెట్టును సమర్పిస్తూ, రాష్ట్రంలోని అమ్మకపుపన్ను ఎలా పనిచేస్తున్నదీ పరిశీలించి, వ్యాపారానికి ప్రతికూలంగా వుండని పద్ధతిని అభివృద్ధులను సాధించే సిఫార్సులను సూచించవలసిందిగా అప్లయిడ్ ఎకనమిక్ నేషనల్ కౌన్సిల్ కోరడమైందనిశాసనసభకుతెలిపాను. ఈ కౌన్సిల్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ పి. ఎస్. లోకనాథంగారు పన్నుల విధానం సక్రమం చేయుట విషయంలోను, దాని నిర్వహణ విషయంలోను తమ సిఫార్సులను కొద్దిరోజుల క్రితం అందజేశారు. వారికి నా కృతజ్ఞతా పూర్వక ధన్యవాదాలు. వారి రిపోర్టు యిప్పుడు ప్రభుత్వ పరిశీలనలో వుంది. ఆగు మార్పులతో ఒక బిల్లును ఈ సమావేశంలో ప్రవేశపెట్టాలని అనుకుంటున్నాను.

మోటారుబండ్ల పన్ను మార్పులతో సహా పీటివలన వచ్చే ఏడాది సుమారు రూ. 2 కోట్లు అదనపు రివిన్యూ రాగలదని అనుకుంటున్నాం.

1963—64 సంవత్సరంలో మరి నాల్గు కోట్ల రూపాయలు యితర విధానాలవల్ల సమకూర్చాలసి వుంటుంది. అందులో ఒకవిధానం నిరాషాపుల అమ్మకం విషయములో కొన్ని మార్పులతో కూడిన వ్యాపారంలో అమ్మకపు పన్నుల ద్వారా వచ్చే ఆదాయం. ఇంతేకాక ఆంధ్రప్రాంతంలో ఉన్నటువంటి వ్యవసాయ పథకముల నుంచి తీసుకునే కొన్ని చర్యలు సవరించడం, వ్యవసాయేతర భూములపైన అధిక పన్ను విధింపు మొదలైన ఇతర విధానాలు.

చిన్న పొదుపు ఉద్యమం

ఈ పొదుపు ఉద్యమం ప్రచారాన్ని అధికం చేయడంలో కృషిచేస్తున్నాం. అందుకే ఈ సంవత్సరం అందుకున్నట్లు లేదా లక్ష్యం కోటి రూపాయలకు పైగా పొదుపు సేకరించడానికి ప్రణాళికలో సవరించబడింది. కానీ చిన్నపొదుపు పరిమితికి మించి జమ అయినపుడు నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్ల ద్వారా అనుకున్న ప్రకారంగా వసూళ్ళు రావచ్చు. కానా, ఇంకా ప్రజలు పొదుపు ప్రాముఖ్యాన్ని తగినంతగా గుర్తించినట్లు కూడా కన్పించడం— ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో. కాబట్టి ఇకముందు పొదుపు ఉద్యమం ప్రచారాన్ని, వసూళ్ళ బాధ్యతను స్థానిక సంస్థలకు, సాంఘిక సంస్థలకు అప్పగించాలని అనుకుంటున్నాం. ఈ సంస్థలైతే, కేవలం ప్రభుత్వ సంస్థలకన్న ఇంకెక్కువ పటిష్ఠంగా రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకూ వ్యాపింపచేయగలుగుతై.

సాధనా సదుపాయాలు

గడచిన కొంది సంవత్సరాలుగా రాష్ట్రప్రభుత్వపు సాధనా సదుపాయాల పరిస్థితి ఏమంత తృప్తికరంగా లేదు. అందుకు ప్రధాన కారణం—అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా హెచ్చుటం. పన్నులు ఋణాలు వగైరాలను వసూలు చేయుటంకన్న, ఎక్కువ వేగంగా హెచ్చు మొత్తాలను అభివృద్ధి కార్యక్రమాలపై ఖర్చుపెట్టవలసివస్తూవుంటుంది. అంటే రాబడి కన్న ఖర్చువేగం ఎక్కువ. ఇందుమూలంగా మధ్య రాష్ట్రప్రభుత్వం రిజర్వు బ్యాంకునుంచి పెద్ద పెట్టున ఓవర్ డ్రాఫ్టులను చేసుకోవలసివస్తుంది. అయితే అలాంటి సందర్భాలు వచ్చినప్పుడల్లా, కేంద్ర ప్రభుత్వం, రిజర్వు బ్యాంకు చేస్తున్న సహాయంమూలంగా, మనం ఇబ్బందులనుంచి బయటపడగలుగుతున్నాం. 1962—63 సంవత్సరం రూ. 18.03 లక్షలమాత్రమే తరుగు నిల్వలో ముగియగలదని మనం ఇప్పుడు ఆశించవచ్చు.

దేశరక్షణ భారం గురుతరంగా ఉన్న ఈ తరుణంలో, కేంద్రప్రభుత్వంపూర్వంలోవలె యిబ్బందిగా సాధనాసదుపాయాల విషయమై అడ్వాన్సులు వగైరాలిచ్చి రాష్ట్రప్రభుత్వానికి సహాయపడగలదని మనం ఆశించకూడదు. కాబట్టి ప్రణాళికకు, తదితర అవసరాలకు కావలసిన వసతులను సమీకరించుకోవడంలో, మనం మన స్వశక్తిపైనే ఆధారపడగలగాలి.

పరిశ్రమలు

ప్రస్తుత పరిస్థితిలో పరిశ్రమల అభివృద్ధికి మరింత ప్రాముఖ్యం వచ్చింది. ఈ విషయాన్ని, పారిశ్రామిక అధికోత్పత్తి అవసరమనే విషయాన్ని అందరూ గుర్తించారు. ఇది ఎంతో ముదావహమైన విషయం.

రెండవ ప్రణాళిక ముగింపు నాటికి ఉత్పత్తి అవుతున్న 30 లక్షల టన్నులనుండి బొగ్గును మూడవ ప్రణాళిక ముగింపునాటికి 60 లక్షల టన్నులదాకా ఉత్పత్తి చేయాలని సింగరేణి బొగ్గుగనుల కంపెనీ తలపెట్టింది.

మూడవ పంచవర్ష ప్రణాళికలోని విస్తరణ పథకానికి ఈ కంపెనీకి రు. 25.83 కోట్లు కావలసి వుంటుంది. ఈ మొత్తము యీ క్రింది విధంగా సమకూర్చబడుతుంది:—

మూలధనం, పెంపుదల: రూ 6 కోట్లు—రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వపు వాటాలు ఇందులో 3:2 నిష్పత్తిలో వుంటాయి.

ఋణాలద్వారా కంపెనీ సేకరించేది. రూ. 2.5 కోట్లు.

మిగిలింది కేంద్రప్రభుత్వంనుంచి అప్పు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కంపెనీ రూ. 2.40 కోట్లు.రూ. 3.60 కోట్ల విలువగల ఈక్విటీ షేర్లను జారీచేస్తుంది. రాష్ట్రప్రభుత్వము కంపెనీ షేర్ల క్రింద యివ్వవలసిన రూ. 3.60 కోట్ల మొత్తములో రూ. 54 లక్షలు కంపెనీనుండి రావలసిన అప్పును వసూలుకట్టుకోగా మిగిలిన రూ. 3.06 కోట్లు, నగదుగా యివ్వవలసివుంటుంది. దీనికొరకు కేంద్రప్రభుత్వము రాష్ట్ర ప్రభుత్వానికి రూ. 3.06 కోట్లు అప్పుగా యిచ్చుటకు అంగీకరించినది. దీనివలన రాష్ట్ర ప్రభుత్వమునకు యీ కంపెనీ నిర్వహణలో తన ఆదేశాన్ని అమలు జరిపే అధికారం యధాతథంగా వుంటుంది.

నిజాం పంచదార ఫ్యాక్టరీకూడా ఉత్పత్తిని బాగానే పెంచింది.

క్రితంసంవత్సరపు రూ. 68 లక్షల ఉత్పత్తికి ప్రతిగా, ప్రస్తుత సంవత్సరం రూ. 85 లక్షల ఉత్పత్తిని (సొగాటూస్) కార్పొరేషన్ సాధించగలదని అనుకుంటున్నాం. ఈ కంపెనీ తన ప్రస్తుత యూనిట్లను విస్తరణ చేసేకొంటూనే కూకట్లపల్లిలో కొత్త యూనిట్లను స్థాపించుటకు భూమినికూడా సేకరించింది. ఇంతవరకు కలిగిన అడ్డంకులు త్వరలోనే తొలగిపోగలవని కంపెనీకి కావలసిన డబ్బు, విదేశ మారకము లభించగలవని ఆశించవచ్చు.

ఆర్విన్ మెటల్ వర్క్సు తన మూలధనాన్ని ఇటీవల రు. 86 లక్షలతో పెంచి, అధిక ఉత్పత్తి కార్యక్రమానికి పూనుకొంటోంది.

దేశంలోని చాలా బట్టల మిల్లులలాగానే ఆజంజాహి మిల్సుకూడా ప్రత్తి మార్కెట్‌లోని అనిశ్చిత పరిస్థితుల వలన ఏర్పడిన ఇబ్బందులను ఎదుర్కొంటోంది.

రాష్ట్రములోని రెండు ఎరువుల ఫ్యాక్టరీల విషయంలోను కొంత అభివృద్ధి జరిగింది. కొత్తగూడెం ఎరువుల ఫ్యాక్టరీని నిర్వహించే 'ఆంధ్ర షుగర్స్ లిమిటెడ్' సంస్థ విదేశ సహకారం పొందటానికి కేంద్రప్రభుత్వపు అనుమతి కూడా పొందింది. యీ ఫ్యాక్టరీ నిర్మాణమునకు కావలసిన స్థలమును సేకరింపబడుతోంది. యీ ప్రాజెక్టుకు కావలసిన నీటి సరఫరా నిమిత్తం రాష్ట్రప్రభుత్వం కిన్నెరసాని నది పైన ఒక ఆనకట్టను కూడా నిర్మిస్తోంది. యీ ఫ్యాక్టరీ పూర్తి అయిన తర్వాత నెలసరికి 16,000 మెట్రిక్ టన్నుల యూరియాను ఉత్పత్తి చేయగలదు.

విశాఖపట్నంలో నిర్మించబడే రెండవ ప్రాజెక్టులో ప్రతి సంవత్సరము 3.65 లక్షల మెట్రిక్ టన్నుల అమ్మోనియం ఫాస్‌ఫేటూ, 16,500 మెట్రిక్ టన్నుల ప్రిల్డ్ యూరియా తయారు కాగలవు. ఒక సమగ్రమైన ప్రాజెక్టు రిపోర్టు కేంద్ర ప్రభుత్వానికి సమర్పించబడింది. ఈ ప్రాజెక్టుకు అవసరమైన కొన్ని ఆర్థిక వ్యవహారాలు ఇంకా నిర్ణయం కావలసివున్నాయి. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం వారి ఆమోదం త్వరలో లభించగలదని ఆశిస్తున్నాం. ఆ తరువాత పని ప్రారంభించబడుతుంది. ఈ ప్రాజెక్టుల నిర్మాణం సకాలంలో పూర్తయినట్లయితే రాష్ట్రంలో ఎరువుల కొరత చాలావరకు తీరుతుంది. విదేశీ సహకారం లభిస్తే ఈ ప్రాజెక్టు పని త్వరలో ప్రారంభమవుతుంది. కొన్ని ముఖ్యమైన విషయాల్లో కూడా సంప్రదింపులు జరుగుతున్నాయి.

రాష్ట్ర ప్రభుత్వపు సహాయంపై యీ సంవత్సరము 18 కొత్త స్పిన్నింగు మిల్లుల స్థాపనకు కేంద్ర ప్రభుత్వమే లైసెన్సులు యివ్వబడినవి. వాటిలోని మిల్లుల నిర్మాణమునకు ప్రాథమిక చర్యలు అప్పుడే తీసుకుంటున్నట్లు తెలుస్తున్నది. నిర్ణీత కాలములో అవసరమైన పనులను వారు పూర్తి చేయగలరని ఆశింపబడుచున్నది. లేనిచో వారికిచ్చిన లైసెన్సులు రద్దు కావచ్చు.

గుంటూరులోని సహకార స్పిన్నింగు మిల్లు ఉత్పత్తి అప్పుడే ప్రారంభించింది.

యంత్ర సామగ్రి సమకూర్చుకొనుటలో ఎన్నో యిబ్బందులు కలిగినా సహకార పంచదార మిల్లులు వాటి కార్యక్రమములు సాగిస్తున్నాయి. కొన్ని అప్పుడే యీ సంవత్సరమే ఉత్పత్తిని ప్రారంభించాయి. మిగతావి వచ్చే సంవత్సరములో ఉత్పత్తి ప్రారంభిస్తాయని ఆశించవచ్చు.

రాష్ట్రంలోని పరిశ్రమలను పెంపొందించి, అభివృద్ధిపరచేందుకై రెండేళ్ళ క్రితం ఏర్పాటుచేయబడిన పరిశ్రమల అభివృద్ధి కార్పొరేషన్ ఎన్నో పారిశ్రామిక ప్రాజెక్టుల కోసం లైసెన్సులకై కేంద్ర ప్రభుత్వానికి దరఖాస్తులు పెట్టుకుంది. స్టెయిన్లెస్, హోస్పెస్ ఇన్సులేటర్స్ ప్రాజెక్టు విషయంలో కేంద్రప్రభుత్వం అప్పుడే లైసెన్సును మంజూరుచేసింది. బాల్, రోలర్, టేపర్, జనరల్ బేరింగ్సు విషయంలో ఒక లెటర్ ఆఫ్ ఇంటెంటును జారీచేసింది. సమగ్ర స్టీల్ ప్రాజెక్టు విషయంలో, దుక్క ఇనుము ప్రాజెక్టు విషయంలోనూ కేంద్ర ప్రభుత్వ ఆమోదం త్వరలోనే లభించగలదని అనుకుంటున్నాం. ఈ ప్రాజెక్టులకు సంబంధించిన సాంకేతిక సహాయంకోసం, ఈ కార్పొరేషన్ చెకోస్లోవేకియా, జపాన్, హంగేరీలోని సంస్థలతో సంప్రదింపులు జరుపుతున్నది. ఆంధ్రప్రదేశ్‌లో దుక్క ఇనుము ప్రాజెక్టులను ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన కొంతకాలంగా ప్రభుత్వ పరిశీలనలో వుంది. రాష్ట్రంలోని ముడి పదార్థాలనుంచి తగిన దుక్క ఇనుము పొంద్రికలను ఉత్పత్తిచేసే విషయమై జంషెడ్పూర్, నేషనల్ మెటలర్జికల్ లేబొరేటరీ తయారు చేసిననివేదికను పరిశీలించేందుకై కేంద్రప్రభుత్వం ఒక సాంకేతిక సంఘాన్ని నియమించింది. ఈ సంఘం ఈ ప్రతిపాదన అనుసరించదగినదిగానే వుందని భావించి, ఉత్పత్తికి సంబంధించిన ఆర్థిక విషయాలను ఇంకెక్కువ వివరంగా పరిశీలించవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వానికి సలహా ఇచ్చింది. తదనుగుణంగా ఏడాదికి లక్షటన్నుల దుక్క ఇనుము తయారీకి గాను పారిశ్రామిక అభివృద్ధి కార్పొరేషన్ లైసెన్సుకోసం దరఖాస్తు దాఖలు చేసింది. ప్రాజెక్టు మొత్తం ఖర్చు ఏడెనిమిది కోట్ల రూపాయల దాకా ఉండవచ్చని అంచనా వేయబడింది.

రాష్ట్రంలోని వివిధ ఖనిజాల సంపత్తిని వినియోగంలోకి తెచ్చేందుకు, ప్రైవేటురంగముతో సహకరించి, ఖనిజ పరిశ్రమలను పెంపొందించేందుకు ఏర్పాటు చేయబడిన ఆంధ్రప్రదేశ్ మైనింగ్ కార్పొరేషన్ పూర్తిగా ప్రభుత్వయాజమాన్యపు సంస్థ. ఈ సంస్థ ప్రస్తుతం కృష్ణా, కర్నూలు జిల్లాలలోని ముడి ఇనుమును, ఖమ్మం జిల్లాలోని బేరైటుసు వినియోగంలోకి తెచ్చేందుకై కృషి చేస్తుంది. కేంద్రప్రభుత్వ ట్రేడింగ్ కార్పొరేషన్‌ద్వారా ముడి ఇనుము ఎగుమతి చేయబడుతోంది. ఖమ్మంలోని బేరైటుసు కొత్తగూడెం, కెమికల్స్ లిమిటెడ్‌కు సప్లయిచేయుటం జరుగుతోంది. ఈ మైనింగ్ కార్పొరేషన్ కర్నూలుజిల్లాలోని మేలురకం సున్నపురాళ్ళ వినియోగం విషయమై కృషి చేస్తుంది. ఇంకా ఇతర ముడి ఇనుము డిపాజిట్లు, మేంగనీస్, పాలరాయి, ఒండుమట్టి, సున్నపు రాయి, తదితర ఖనిజాల వినియోగానికై కూడా కార్పొరేషన్ కొన్ని పథకాలను రూపొందించింది. ఆస్‌బెస్టాస్, రాగి, గ్రాఫైట్ వగైరా విలువగల ఖనిజాల పరిశోధనకు సంబంధించిన పథకాలు కూడా ఉన్నయ్. రెండు లక్షల టన్నుల ఉత్పత్తిశక్తిగల సిమెంట్ పరిశ్రమకు కార్పొరేషన్ లైసెన్సును మంజూరు చేసింది. ఈ పరిశ్రమ ఖమ్మం జిల్లాలో ఏర్పాటవుతుంది. కానా, సున్నపు రాయి, ఒండు మట్టి, పాలరాయి, గ్రాఫైట్, మైకా, ఇటుకరాయి ఖనిజాలపై ఆధారపడే మిగతా మధ్యరకం పరిశ్రమలు, వీటిని ఏర్పాటు చేసే పథకాలను గురించి కూడా కార్పొరేషన్ ఆలోచిస్తుంది.

సింథెటిక్ డ్రగ్ ప్రాజెక్టు పని అనుకున్న విధంగా సాగిపోతోంది.

రామచంద్రపురంలోని భారీ విద్యుచ్ఛక్తి పరికరాల ప్రాజెక్టు కొన్ని సాంకేతిక యిబ్బందుల వల్ల పూర్తిగా మానివేయబడుటకాని, కాలపరిమితి లేకుండా వాయిదా వేయబడుటకాని జరుగవచ్చునని ప్రజలకు, ప్రభుత్వానికీ మొన్నటివరకు చాలా ఆందోళన కలిగించింది. కాని ముఖ్యమంత్రి ప్రధాన మంత్రికి వ్రాసిన మీదట వారిచ్చిన హామీని బట్టి, కొన్ని రోజుల క్రితం కేంద్ర భారీపరిశ్రమలమంత్రి హైదరాబాదు వచ్చినప్పుడు వారుకూడ యిచ్చిన హామీని బట్టి యీ ప్రాజెక్టుకు కలుగుతాయనుకున్న యిబ్బందులు తొలగిపోయి, అనుకున్న విధంగా ప్రాజెక్టు సాగి, అనుకూలం పారిశ్రామిక వాతావరణం ఏర్పడుతుందని గాఢంగా విశ్వసిస్తున్నాము. వారికి ధన్యవాదాలు.

మధ్యరకం, చిన్నరకం పరిశ్రమలకు ఋణ సహాయం చేసే ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్ 1962—63 లో సుమారు రూ. 58 లక్షల ఋణాలను 32 సంస్థలకు మంజూరు చేసింది. ఈ సంస్థ నిర్వహిస్తున్న వ్యవహారాలు ఏటేటా వృద్ధి చెందుతున్నవి. పారిశ్రామిక ఎస్టేట్లలో ఏర్పాటయ్యే చిన్నరకం పరిశ్రమలకు 1961—62 నుంచి ధారాళంగా

(మిగతా 6 వ పేజీలో)

విపణివీధి

మద్రాసు బులియన్ మార్కెట్

మద్రాసు, ఫిబ్రవరి 20:—

వెండి 1 కిలోగ్రాం	340—00
,, నిష్క (10 గ్రాములు)	2—40

మద్రాసు మార్కెట్ ధరలు

వేరుశనగ నూనె	63—00
నువ్వుల నూనె	68—00
వేరుశనగనూనె ఎక్స్‌ట్రాక్ట్ నల్లతో మద్రాసు గోడౌన్‌వద్ద	163—00

మంచి నాణ్యమైన ఫర్నిచరుకు
CROMELITE MANUFACTURING
ట్యూబులర్ ఫోల్డింగ్ ఫర్నిచరును కొనండి

ఎక్సైడ్ బ్యాటరీలు మిగతావి ఆగిపోయిన తరువాత కూడా పనిచేస్తూనే వుంటాయి

ప్రయోజనం మొత్తంలో సిల్వర్ ఎక్సైడ్ బ్యాటరీలు అతి కష్టతరమైనవి, అత్యంత విశ్వసనీయమైనవి. వాటిని తయారీలోనూ ప్రతి దశలోనూ పరీక్షలు జరుపబడుతుంటాయి.... అంతేకాక అవి ఎక్కువ కాలం పనిచేయగలవు. సిల్వర్ ఎక్సైడ్ బ్యాటరీలు ప్రతి పేరుగల డీలర్ల వద్ద లభించగలవు. అంతకంటే ఆలస్యం చేయక వెంటనే వాటిని తీసుకోండి. అవ్వరు మిగతావన్నీ ఆగిపోయినప్పటికీ అవి, ఇంకా పనిచేస్తూనే వుండగలవు.

సిల్వర్

Exide

ఎక్సైడ్

మీ స్థానిక ఏజంటు:
జనరల్ ఎలెక్ట్రిక్ కంపెనీ ఆఫ్ ఇండియా ప్రయివేట్ లిమిటెడ్, మద్రాసు
బ్రాంచీలు: బెంగుళూరు, కోయంబత్తూరు, సికింద్రాబాద్



నాకసలు పళ్లు లేవోచ్!

నాకు రకం మిఠాయిలు నమలడంవల్ల అబ్బాయిగారి పళ్లకి ఎంత ముప్పో — అరిగిన తరువాత కూడా వాడినందువల్ల మీ టైర్లకు అంత ముప్పు వాటిల్లుతుంది.

కొత్త పళ్లు మళ్లీ ఇట్టే వచ్చెయ్యవు కదా. కొత్త టైర్లు దొరకడం కూడా ఇబ్బందే. అందువల్ల ముందే జాగ్రత్త పడండి. మీ టైర్లు బాగా అరిగిపోక ముందే మావద్దకు తీసుకొచ్చి రీట్రెడ్ చేయించండి.

టైర్ సోల్స్
TYRESOLES
సేన్సేటైర్
అండ్ రబ్బర్ ప్రాడక్ట్సు లిమిటెడ్
తిరుచ్చి రోడ్ • కోయంబత్తూరు

ఫ్యాక్టరీలు:
మద్రాసు తిరుచ్చి వేలూరు విజయవాడ మంగళూరు కోట్టయం సికిందరాబాదు బెంగుళూరు కలకత్తా.

EP-STR-13

మంచి నాణ్యమైన ఫర్నిచరుకు

CROMELITE MANUFACTURING

ట్యూబులర్ ఫోల్డింగ్ ఫర్నిచరును కొనండి

అప్పు తీసుకోనండి

రు 250 నుంచి రు 10,000 వరకు స్వంత పూచీమీద, పెండ్లికి, వ్యాపారానికి, ఇంటికి, కారుకు, స్కూటరు వగైరాలకు స్వంత పూచీల మీద అప్పు తీసుకొని సులభమైన నెలసరి వాయిదాలలో తీర్చండి. ఉచిత ప్రాస్పెక్టసుకు ఇంగ్లీషులో గాని హిందీలోగాని వ్రాయండి.

KUBER FINANCE (P) LTD., (K-42), Amritsar-5.

చేనేత వస్త్రప్రదర్శనము

తే. 17-2-63 నుండి 23-2-63 వరకు

ఆంధ్ర జింఖానా క్లబ్ ఆవరణలో

స్పెషల్ రిబేటు ప్రతి 1 రూ పైన 10 న.పై.

తే. 21-2-63 ది కార్యక్రమం : సాయంత్రం 7 గం. లకు

'సత్యహరిశ్చంద్ర' నాటక ప్రదర్శనము

శ్రీ అలా ఐక్ అంక్ పారీ వారిచే

కృష్ణా జిల్లా పరిషత్, చిలకలపూడి

చిట్ టెండరు నోటీసు

నెం. 15/62—63, తేది 15—2—63

ఈ దిగువ ఉదహరించిన పనులకు సీలువేసిన టెండర్లు ది. 2—3—1963 తేదీ సాయంత్రం నాలుగు గంటలవరకు కృష్ణాజిల్లా పరిషత్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు గారిచే తీసుకొనబడును. టెండరు డిపాజిట్ రొక్క రూపముగా కృష్ణాజిల్లాలోని ప్రభుత్వ ఖజానాలలోగాని, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా శాఖలలోగాని, "కృష్ణాజిల్లా పరిషత్ జనరల్ ఫండ్సు" హెడ్డుకు జమకట్టి సదరు చలానులు ప్రతి టెండరుకు జతపర్చి టెండర్లు వేయవలెను. టెండరు ఫారాలు ది. 1—3—1963 తేదీన ఉదయము 10½ గంటలు నుండి సాయంత్రము 5 గంటలవరకు ఆఫీసులో విక్రయించబడును. ఏ టెండరైనను అంగీకరించుటకుగాని, నిరాకరించుటకుగాని జిల్లాపరిషత్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగార్కి పూర్తి అధికారము కలదు.

నెం.	పనియొక్క పేరు.	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
		రు	రు.			రు. న.పై.
1.	దేవరపల్లి నుండి బయాను గురివింద పాలెంవరకు రోడ్డు వేయుట.	14000	350	ఎస్.ఎస్.	4 నెలలు	5—10
2.	ఘంటసాల స్కూలు రిపేరు చేయుటకు.	6200	160	పరనస్ టేజి	3 నెలలు	5—10
3.	కృష్ణాజిల్లా పరిషత్ ఆఫీసు ఆవరణలో అంబరు రూము కట్టుటకు.	10000	250	ఎస్.ఎస్.	4 నెలలు	5—10
4.	పీరంకితాకు నుండి జి. ఎన్.టి. రోడ్డు (వయా) ఆగినిప్రరు వరకు మెటలుకోడ్ వేయుట.	90000	2225	ఎస్.ఎస్.	4 నెలలు	10—20
5.	జి. ఎన్. టి. రోడ్డునుండి అంకపల్లి (వయా) అప్పారావు పేటవరకు మెటలు రోడ్డు వేయుట.	60000	1500	ఎస్.ఎస్.	4 నెలలు	10—20
6.	చోళగుండి నుండి అంకపల్లి (వయా) శీరంగాపురం వరకు మెటలు రోడ్డు వేయుటకు.	25000	625	ఎస్.ఎస్.	4 నెలలు	10—20
7.	పెడూరు జిల్లా పరిషత్ హైస్కూలునకు అదనపు బిల్డింగు కట్టుట.	42000	1050	ఎస్.ఎస్.	6 నెలలు	10—20

(సం) కె. శ్రీరామమూర్తి,
ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, జిల్లాపరిషత్, కృష్ణా.

దక్షిణరైల్వే, గుంతకల్లు డివిజన్

టెండరు నోటీసు నెం. 1/63

డివిజనల్ సూపరింటెండెంటు (వర్క్సు), దక్షిణ రైల్వే, గుంతకల్ వారిచేత దిగువ తెలుపబడిన సెక్షన్లయందు తేది 1—4—63 మొదలు 31—3—64 వరకు నిల్వయుండు ⅛" పైజాకు తక్కువైన కాలిన బొగ్గుతో గూడిన బొగ్గు బూడిదను కొని తీసికొనిపోవు పనులకు వేరువేరుగా సీలు వేయబడిన టెండర్లు తీసికొనబడును. టెండర్లను 18—3—1963 వ తేది సా. 4 గంటలకు గాని లేక అంతకు ముందుగాగాని అందునట్లు పంపవలెను.

సెక్షను	విస్తీర్ణము	ఎర్నెస్టు సొమ్ము
		రు.
1.	అరక్కోణం (చేర్చక) నుండి రేణిగుంట (చేర్చక) వరకు	1,000
2.	రేణిగుంట (చేర్చక) నుండి గూడూరు (చేర్చక) వరకు	1,000
3.	రేణిగుంట సెక్షన్ లిమిట్స్	3,000
4.	రేణిగుంట (చేర్చక) నుండి నందలూరు (చేర్చక) వరకు	1,000
5.	నందలూరు స్టేషన్స్ లిమిట్స్	1,000
6.	నందలూరు (చేర్చక) నుండి కమలాపురం (చేరి) వరకు	1,000
7.	కమలాపురం (చేర్చక) నుండి రాయలచెరువు (చేర్చక) వరకు	1,000
8.	గుత్తి స్టేషన్ లిమిట్స్‌లను చేర్చక రాయలచెరువు (చేరి) నుండి గుంతకల్లు (చేర్చక) వరకు	1,000
9.	గుత్తి స్టేషన్ లిమిట్స్	1,000
10.	గుంతకల్లు (చేర్చక) నుండి రైచూరు (చేర్చక) వరకు	1,000
11.	రైచూరు స్టేషన్ లిమిట్స్ దక్షిణ రైల్వే లిమిట్స్ మాత్రం	2,000
12.	గుంతకల్లు (చేర్చక) నుండి ధర్మవరం (చేరి) వరకు	2,000
13.	పాకాల స్టేషన్ లిమిట్స్	2,000
14.	పాకాల (చేర్చక) నుండి ములకలచెరువు (చేరి) వరకు	1,000
15.	ములకలచెరువు (చేర్చక) నుండి ధర్మవరం (చేర్చక) వరకు	1,000
16.	గుంతకల్లు (చేర్చక) నుండి హొస్పేట (చేర్చక) వరకు	1,000
17.	హొస్పేట స్టేషన్ లిమిట్స్	1,000
18.	హొస్పేట (చేర్చక) నుండి కొట్టూరు (చేరి) వరకు మరియు రాంగడ్ (చేరి) నుండి సామెహళ్ళి (చేరి) వరకు	1,000
19.	రాగడర్ (చేరి) నుండి ఒబ్బాపురం (చేరి) వరకు	1,000
20.	గుంతకల్లు (చేర్చక) నుండి ద్రోణాచలం (చేరి) వరకు	2,000
21.	ద్రోణాచలం (చేర్చక) నుండి నంద్యాల (చేరి) వరకు	2,000
22.	నంద్యాల (చేర్చక) నుండి దొనకొండ (చేర్చక) వరకు	2,000

ప్రతి ఒక్క టెండరుఫారము సెట్టు ఖరీదు రు. 5— ఈ సొమ్ము తిరిగిరాదు.

ఇతర వివరములు, టెండరుఫారములు కావలసినవారు టెండరు ఫారముల ఖరీదు క్రింద రు. 5— డివిజనల్ సూపరింటెండెంటు, దక్షిణరైల్వే, గుంతకల్లు లేక ఈ డివిజనులోని యే స్టేషను మాస్టరుకుగాని చెల్లించి పొందిన రశీదును డివిజనల్ సూపరింటెండెంటు (వర్క్సు) దక్షిణరైల్వే, గుంతకల్లు వారికి దాఖలుచేసి వారినుండి పొందవచ్చును.

1.	టెండరు ఫారమునకై సొమ్మును డివిజనల్ సూపరింటెండెంటు, దక్షిణ రైల్వే, గుంతకల్లు వారికి చెల్లించుటకు ఆఖరు తేది:	16—3—63 తేది మ. 12—30 గం.
2.	డివిజనల్ సూపరింటెండెంటు (వర్క్సు), దక్షిణ రైల్వే, గుంతకల్లు వారిచేత టెండరు ఫారము జారీచేయుటకు ఆఖరు తేది:	16—3—63 తేది సా. 4 గం.
3.	డివిజనల్ క్యాషియర్, దక్షిణరైల్వే, గుంతకల్లు వారివద్ద ఎర్నెస్టు సొమ్ము డిపాజిటు చేయుటకు ఆఖరు తేది, కాలం,	16—3—63 తేది మ. 3 గం.
	టెండర్లు తెరవబడు తేది :	18—3—63 సా. 4—30 గం.

డివిజనల్ సూపరింటెండెంటు, దక్షిణ రైల్వే, గుంతకల్లువారిఆఫీసు, తేది 14—2—1963.
డివిజనల్ సూపరింటెండెంటు, గుంతకల్లు.

తిరుపతిలో ఇటీవల జరిగిన అంతర్ కళాశాల గేమ్సు, స్పోర్ట్సు పోటీలు రెండింటిలోనుకూడా శ్రీ పద్మావతీ స్త్రీల కళాశాల ఛాంపియన్ షిప్‌లను గెల్చుకొన్నది. పై చిత్రంలో మధ్యన ఆసీనులైవున్నవారు పద్మావతీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి కె. రాజేశ్వరీ మూర్తి

ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి కార్యక్రమాలు

(5 వ పేజీ తరువాయి)

సహాయం చేసే పద్ధతివల్ల చాలా సత్ఫలితాలు చేకూరినై. ఎంతోమంది ముందుకు వచ్చారు. ఈ సంవత్సరం కార్పొరేషన్ ఇచ్చే రేటును ఏడాదికి 7 శాతంనుంచి 7½ శాతం వరకు పెంచింది — అయితే అనుకొన్న గడువులో అప్పుతీర్చేవారికి ½ శాతం ముదరా ఇవ్వబడుతుంది.

నీటి పారుదల

పెద్దరకం, మధ్యరకం నీటి సాగు ప్రాజెక్టుల పని తృప్తికరంగా సాగుతోంది. దురదృష్టవశాత్తు కొన్ని రాష్ట్రాలు నదీజలాల విషయమై వివాదాలను లేవదీశాయి. మన రాష్ట్ర ప్రభుత్వం మన ప్రధాన దృక్పథాన్ని పునరుద్ఘాటిస్తూ, సాధ్యమైనంత వెంటనే శ్రీశైలం, పోచంపాడు ప్రాజెక్టులకు అనుమతి నివ్వవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతోంది. ఎందుకంటే, ఎలాంటి పరిస్థితుల్లో కూడా నీటినింకా వాయిదా వేస్తూ వుండటానికి మాత్రం వీల్లేదు.

విద్యుచ్ఛక్తి పథకాలు

పారిశ్రామిక అభివృద్ధికోసం ప్రభుత్వమూ వివిధ కార్పొరేషన్లు, కంపెనీలు శాయశక్తులా కృషి చేస్తున్నమాట నిజమే. అయినా ఇంకెక్కువగా పురోగమించాలంటే, అందుకు విద్యుచ్ఛక్తి చాలా అవసరం. విదేశీ మారకద్రవ్యం, దిగుమతులు, వగైరా ఇబ్బందులమూలంగా విద్యుచ్ఛక్తి పథకాలు కొంచెం దెబ్బతిన్నయ్. అయితే స్వల్పకాలపు, దీర్ఘకాలపు విద్యుచ్ఛక్తి అవసరాల విషయంలో అభివృద్ధిని సాధించేందుకై ప్రభుత్వం వివిధ కార్యక్రమాలను అప్పుడే అమలు జరుపుతోంది. త్వరలోనే పరిస్థితి అభివృద్ధి చెందగలదని ఆశిద్దాం.

తుంగభద్ర జల—విద్యుచ్ఛక్తి పథకంకింద, తుంగభద్ర—నెల్లూరు హైడ్రో—థర్మల్ పథకం కింద, ఒక్కొక్కదానికి 9 మెగావాట్ల శక్తి ఉన్న 8 యూనిట్ల స్థాపన జరుగుతుంది. ఇందులో నాలుగు యూనిట్లు రెండవ ప్రణాళిక కాలంలో ఏర్పాటు చేయబడినై. మిగతా 4 యూనిట్లకు సంబంధించిన పని జరుగుతోంది. ఇవి 1963—64 లో వినియోగంలోకి రావచ్చు. కాగా, నెల్లూరులో 30 మెగావాట్ల శక్తిగల థర్మల్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని వుంది. యంత్రాలు వగైరాల్లో అధికభాగం అన్[illegible] లభించింది. వచ్చే ఏడాది స్థాపన కార్యక్రమం ప్రారంభం కావచ్చు. 1964 ఏప్రిల్‌నాటికి వినియోగంలోకి రావచ్చు.

ఎగువ సీలేరు జల—విద్యుచ్ఛక్తి పథకపు పనిజాడా చురుగ్గా కొనసాగుతోంది. గుంటవాడవద్ద ఒక 'వెయిర్' నిర్మించబడుతుంది. ఒక్కొక్క దానికి 60 మెగావాట్ల శక్తివున్న రెండు సెట్లుండే జల—విద్యుచ్ఛక్తి కేంద్రం ఒకటి నిర్మించబడుతుంది. యంత్రాలు వగైరాలకు స్విట్జర్లాండు దేశపు పరపతి సహాయంతో ఆర్డర్లను పెట్టటమైంది. సివిల్ పనులు కొనసాగుతున్నయ్.

కొత్తగూడెం థర్మల్ పథకం కింద, కొత్తగూడెంలో 60 మెగావాట్ల శక్తిగల రెండు సెట్లతో ఒక థర్మల్ కేంద్రం ఏర్పాటు చేయబడుతుంది. ఈ పథకానికి ఆర్థికంగా సహాయపడుతున్న ప్రపంచబ్యాంకు తుది ఆమోదం ఇంకా అందలేదు. ఈలోపు సివిల్ పనులకు ఉపక్రమించటమైంది. వచ్చే ఆర్థిక సంవత్సరం యంత్రాలు వగైరాలకు ఆర్డర్లు పెట్టవచ్చు.

అలాగే రామగుండం థర్మల్ విస్తరణ పథకానికై టర్బో—ఆల్టర్నేటర్‌కు కూడా ఇదివరకే ఆర్డర్లు పెట్టబడినవి. బాయిలర్స్, తదితర సామగ్రి ఆర్డర్లను 1963—64లో పెట్టటం జరగవచ్చు.

వినియోగం అత్యధికంగా వుండే సమయంలో విద్యుచ్ఛక్తి కొరతను కొంతవరకైనా తగ్గించడానికైనా హైదరాబాదులో 10 మెగావాట్ల గ్యాస్‌టర్బో సెట్లను ఏర్పాటు చేయాలని వుంది. ఈ సెట్లకు అప్పుడే ఆర్డర్లను పెట్టటమైంది. 1963—64 లో ఈ సెట్లు వినియోగంలోకి రావచ్చు.

ఒరిస్సా ప్రభుత్వంతో చేసుకొన్న ఒడంబడిక ప్రకారం, బలిమెలవద్ద ఆనకట్టను ఒరిస్సా ప్రభుత్వం నిర్మిస్తోంది. ఇది ఉభయ ప్రభుత్వాల సంయుక్త ప్రయత్నం. ఇందుకు కావలసిన ధనాన్ని సవరించిన అంచనాల్లోనూ, వచ్చే ఏడాది బడ్జెట్‌లోనూ కేటాయించటం జరిగింది—మన ప్రభుత్వ వాటాకింద.

వార్ధక్యపు పింఛనులు

వార్ధక్యపు పింఛన్లకై వచ్చే దరఖాస్తులను త్వరగా పరిష్కరించేందుకై, ప్రభుత్వం జిల్లా కలెక్టర్లు పాటించవలసిన మంజూరు నిబంధనలను సవరించింది. పౌరుల జాతీయ రిజిస్టరులో గాని లేదా వోటర్ల జాబితాలోగాని, పేర్కొన్న విషయాల ప్రకారం ప్రస్తుతం వయస్సుకు సంబంధించిన సర్టిఫికెట్లును సమర్పించాలి. కాని కొన్ని విషయాల్లో అలాంటి రిజిస్టర్లలో కావలసిన సమాచారం లభించటంలేదు. అట్టి సందర్భాల్లో, తగిన దరఖాస్తుల విషయంలో దరఖాస్తుదారుని వయస్సును నమోదుచేసే వైద్యాధికారి సర్టిఫికెట్టువుంటే చాలునా అని ప్రభుత్వంయొక్క ఆలోచనలో వుంది.

ఈ పథకమునకు, మరియు క్రిందటి నా బడ్జెట్ ప్రసంగములో సూచించిన మంచి ప్రతిభ గల బాల బాలికల ఉన్నత విద్యాభివృద్ధి పథకానికి, అవసరమగు కేటాయింపులు చేయబడినై.

జాతీయ అత్యవసర పరిస్థితి

స్వాతంత్ర్యం సిద్ధించినప్పటినుంచి మన ప్రధాని చైతన్యవంతమైన నాయకత్వం క్రింద, ప్రజలందరకూ ఉన్నతమైన జీవనప్రమాణం చేకూరేట్టుగా మనం ఆర్థికాభివృద్ధిని వేగపరచటంలో నిమగ్నులమై వున్నాము. అంతర్జాతీయ రంగంలో శాంతియుత సహజీవనం, తటస్థ విధానాలపట్ల మన ప్రజలకు గాఢ విశ్వాసం ఉంది. అలాగే దేశంలో ప్రజాస్వామ్యానికి అనుగుణమైన సోషలిస్టు విధానపు సమాజాన్ని రూపొందించుకోవటంలో మనకు గాఢ విశ్వాసం ఉంది. ఇంతలో చైనా దేశపు యుద్ధోన్మాదులు నిర్హేతుకంగా మన పవిత్ర భూమిపై విరుచుకుపడటంతో మనం దిగ్భ్రాంతి చెందాం. శాంతి మన లక్ష్యం అయినప్పటికీ, మన దేశ రక్షణను పూర్తిగా పటిష్ఠం చేసుకోవలసిన ఆవశ్యకతను అందరూ గుర్తించారు. అలా దేశ రక్షణ పటిష్ఠంగా ఉంటేనే మనం మన విధానాలను, కార్యక్రమాలను నిర్విఘ్నంగా అమలు పరచుకోగలుగుతాం. దేశంలోని ప్రజలందరూ మన ప్రధాని ఆదేశానికి దేశంలోని ఒక్క మనిషిగా లేచి నిలబడ్డారు. ప్రజల సంకల్పదీక్ష మహోత్కృష్టంగా ప్రకటితమైంది. మన రాష్ట్ర ప్రజలూ ఈ ఉత్కృష్ట సంకల్ప దీక్షచే ఉత్తేజితులయ్యారు. మన విధానాల్నే, కార్యక్రమాల్నే అచంచల విశ్వాసాన్ని శత్రువును తరిమివేయాలనేపట్టుదలను ప్రకటించారు. మాతృ దేశాన్ని బలీయంగా, శాంతి నిలయంగా, మహోత్కృష్టంగా బలపరచు కోవాలనే లక్ష్యంతో ఏక మనస్కులైన మన ప్రజల త్యాగశీలానికి గర్వించని వారెవరుం[illegible]రు.

అత్యవసర పరిస్థితిని ప్రకటించగానే, రాష్ట్ర ప్రజా రక్షణ సంఘాన్ని నెలకొల్పాం. ఆసంఘము దాని ఉప — సంఘాలు వాటి వివిధ బాధ్యతలను శ్రద్ధాసక్తులతో నెరవేరుస్తున్నాయి. విరాళాల వసూళ్ళు, వ్యవసాయ, పరిశ్రమల రంగాల్లో అధికోత్పత్తిని సాధించటం, ధరలను అదుపులో పెట్టడం, సాయుధ దళాలవారికీ, వారి కుటుంబాలకు సౌకర్యాలను సమకూర్చటం వగైరా కార్యక్రమాలను గురించి కృషి జరుగుతోంది. ఇదేమాదిరిగా సంఘాలను జిల్లా, మునిసిపల్, బ్లాకు స్థాయిలలోకూడా ఏర్పాటు చేయటం జరిగింది. ఇందుమూలంగా రాష్ట్రంలోని యావత్తు ప్రజానీకం దేశరక్షణ కృషిలో పాల్గొనటానికి వీలవుతుంది.

దేశ రక్షణనిధికి మనం మొదట్లో సంకల్పించుకొన్న 3 కోట్ల ధనాన్ని ఇంత స్వల్ప వ్యవధిలో సమకూర్చిన మన ప్రజలందరికీ ముఖ్యంగా మన రైతాంగానికి నా ధన్యవాదాలు. వారి హృదయపూర్వక సమర్పణ అది. మన ముఖ్యమంత్రి, ఆయన అనుచరులు రాష్ట్రమంతా పర్యటించి ప్రజలకు ప్రస్తుత పరిస్థితిని గురించి ప్రబోధించి వారి సహకార సహాయాలను పొందారు. ఈ సందర్భంలో ఎనలేని కృషి చేసిన జిల్లా కలెక్టర్లకు, ఇతర అధికారులకు, శాసన సభ్యులకు, జిల్లా పరిషత్తుల, పంచాయతీ సమితుల అధ్యక్షులకు ప్రజా ప్రతినిధులకు, సాంఘిక కార్యకర్తలకు నా కృతజ్ఞతను తెలుపుతున్నాను. ఈ అత్యవసర పరిస్థితిలో పారిశ్రామిక రంగంలో శాంతిని పెంపొందించి, ఉత్పత్తి నధికంచేసి, ఆవిధంగా దేశ రక్షణకృషికి తోడ్పడుతూ, దేశ రక్షణనిధికి ధారాళంగా విరాళాలనిస్తూ, తమ దేశభక్తిని ప్రకటిస్తున్న శ్రామిక వర్గాలవారందరికీ నా అభినందనలు.

దేశంకోసం నిరోచితంగా పోరాడే మన జవాన్ల సంకల్ప బలాన్ని స్థిరపరచి, పటిష్ఠం చేయటం అత్యవసరం. అందుకని ప్రభుత్వం జవాన్ల, వారి కుటుంబాల సంక్షేమానికై ఎన్నో కార్యక్రమాలను రూపొందించింది. 1962 డిసెంబరులోనే ప్రభుత్వం ఈవిధంగా ఉత్తర్వులను జారీచేసింది.

(అ) ప్రభుత్వ అధీనంలో ఉండి, ఇంకా ఎవరికీ కేటాయించబడనిబంజరుభూములను పోరాట విరమణ తర్వాత వచ్చే సైనికులకుగాను ప్రత్యేకించి వుంచాలి.

(ఆ) పోరాటంలో పాల్గొంటున్నట్టి, లేదా సరిహద్దులవద్ద నియమింపబడినట్టి రక్షణ సిబ్బంది ఉద్యోగుల పిల్లలకు, ఈ అత్యవసర పరిస్థితి సందర్భంలో వికలాంగులైన లేదా మరణించిన వారి పిల్లలకు పాఠశాలలలో జీతాలను విధించకూడదు.

(ఇ) దేశ రక్షణ సిబ్బంది ఉద్యోగుల భార్యలకు, భర్తలు మరణించిన భార్యలకు ఉద్యోగ సదుపాయాలు కేంద్రాలద్వారా ఏర్పాటయ్యే ఉద్యోగాల విషయంలో ప్రాధాన్యం ఇవ్వాలి.

విద్య, వైద్య, వివిధ సేవలు కూడా జవాన్లకు, వారికుటుంబాలకు ఇంకా ఎన్నో సౌకర్యాలు మంజూరు చేసినై.

కరాచీలో జిన్నా రజత పేటికల చౌర్యం

కరాచీ, ఫిబ్రవరి 20:— పాకిస్తాన్ వ్యవస్థాపకుడు శ్రీ మహమ్మద్ ఆలీజిన్నాకు చెందినకొన్ని రజత పేటికలు, ఇటీవల కరాచీలో ఆయన సోదరి మిస్ ఫాతిమా జిన్నా గృహంనుంచి తస్కరించబడ్డాయి.

ఈ చోరీనిగురించి పోలీసువారికి ఫిర్యాదు చేయబడిందనీ, అయితే దొంగిలించబడిన వస్తువులు ఎక్కడవున్నదీ ఇంతవరకు ఆచూకీతెలియ లేదనీ మిస్ జిన్నా అంతరంగిక కార్యదర్శి విన్న తెలియ జేశాడు.

రమ్యమైన 2 వ వారం

హృదయాలను కదిలించే సన్నివేశాలతో నిండిన చిత్రం!

అన్నపూర్ణావారి ....

వెలుగు నీడలు

నిర్మాత: D. మధుసూధనరావు B.A.
దర్శకుడు: ఆదుర్తిసుబ్బారావు

తెలుగుజాతి చూచితీరవలసిన చిత్రం!

గుంటూరు	—	శ్రీ లక్ష్మి పిక్చర్ ప్యాలెస్
కాకినాడ	—	మినర్వా టాకీస్
ఏలూరు	—	శ్రీ గోపాలకృష్ణా టాకీస్
కర్నూలు	—	వికరి టాకీస్
కడప	—	శ్రీ కృష్ణా పిక్చర్ ప్యాలెస్

నేటి నుండి

విజయవాడ	—	శ్రీ విజయా టాకీస్

—నవయుగ

N. V. K. R.

IGC-539 TE



తళతళ మెరుస్తూ వుండడమేగాక, వాతావరణాన్ని తట్టుకొని ఎక్కువ కాలం నిలిచి వుండగలదు కనుక 'డ్యూలక్స్'నే నేను ఎన్నుకుంటాను.

'డ్యూలక్స్' రంగు వేయడం తేలిక. స్ప్రే చేయవచ్చు. బ్రష్‌తోనూ వేసుకోవచ్చు.

విశేషంగా ఆదరణ పొందిన సింథెటిక్ ఎనామెల్ రంగు 'డ్యూలక్స్'ను మాత్రమే నా బస్సుకు వాడుతాను.

ఉత్పత్తిదారులు :
ది ఆల్కలీ & కెమికల్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లి.

సోల్ సెల్లింగ్ ఏజెంట్స్ :
ఇంపీరియల్ కెమికల్ ఇండస్ట్రీస్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్.
కలకత్తా బొంబాయి మద్రాసు న్యూఢిల్లీ

ICI వాణిజ్యకపు చిహ్నం

దేశ రక్షణ నిధికి ధారాళంగా విరాళాలివ్వండి



క్రూడ్ ఆయిల్‌తో పనిచేస్తుంది

6 హెచ్.పి. లిస్టర్ ఆయిల్ ఇంజను ప్రపంచమంతటా ప్రతి దేశములోను వ్యవసాయదారులచే మరియు పారిశ్రామిక వేత్తలచే బాగుగా పనిచేస్తుందని పేరు గాంచింది. ఇంగ్లండులో మరియు నగరులలో తేలికైన యీ ఇంజను పేరుగాంచిన బ్రిటిష్ ఇంజనీరింగ్ కంపెనీ అగు మెస్సర్స్. ఆర్. ఏ. లిస్టర్ & కంపెనీ లిమిటెడ్‌వారి లైసెన్సు క్రింద మెస్సర్స్. లక్ష్మీరతన్ ఇంజనీరింగ్ వర్క్సు లిమిటెడ్ వారిచే భారత దేశములో తయారుచేయబడుతోంది.

ప్రత్యేకమైన అంశములు :
- అది క్రూడ్ ఆయిల్‌తో పనిచేస్తుంది కనుక ఖర్చు తక్కువ
- అది నమ్మకమైనది మరియు దాని నడుపు ఖర్చు తక్కువ
- దాని విడి భాగములు వెంటనే లభిస్తున్నాయి
- దానికి వోల్టాస్‌వారి దేశమంతటా సర్వీసు మరియు విడి భాగములను అందచేసే ఏర్పాటుల సౌకర్యము కలదు

VOLTAS వోల్టాస్ లిమిటెడ్
హెడ్ ఆఫీస్ : బొంబాయి-1
115-116, అర్మీనియన్ స్ట్రీట్, మద్రాసు 1.

అసమయపు సదవకాశము



తేలిక వాయిదాలు - మామూలు ధరకే

ఇప్పుడే కొంటే వత్తిడి ఉండదు



ఉషా

టేబిలు, సీలింగు పంకాలు అన్ని సైజులలోను రంగులలోను ఇప్పుడు దొరకుచున్నవి.

తక్కిన వివరములకు మీకు సమీపములోనున్న ఉషా పంకాల డీలరును సంప్రదించుడు.

జే ఇంజనీరింగ్ వర్క్సు లిమిటెడ్

ఏజంటు : మెస్సర్సు. ఉషా సేల్స్ ప్రయివేట్ లిమిటెడ్, 120, ఆర్మీనియన్ స్ట్రీట్, మద్రాసు—1.

Printed and Published by S. V. SWAMY, B.A., on behalf of Andhra Prabha Ltd., and Printed at Andhra Prabha Press and Published at Vijayawada-3, Editor: NEELAM RAJU VENKATASESHAIAH.

Regd. No. A-4

ఉదయం THE LARGEST CIRCULATED TELUGU DAILY

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA & CHITTOOR

VIJAYAWADA. ANDHRA PRABHA.

సంపుటి: 28 సంచిక: 51 ★ విజయవాడ 22-2-1963 శుక్రవారం ★ 8 పేజీలు వెల: 7 నయాపైసలు



"ఇండియాలో విదేశ వైమానిక స్థావరాల స్థాపన ప్రసక్తి లేనేలేదు"

మన మిత్రరాజ్యాలలో ఏది కూడా అట్టి సూచనను చేయనేలేదని లోకసభలో నెహ్రూ స్పష్టీకరణ

విమాన దాడుల నుంచి దేశరక్షణ అత్యంత ముఖ్యమనీ, అందుకు 'ఆకాశచ్ఛత్రం' వంటి పథకాలపై ఆధారపడరాదనీ ప్రధాని వివరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21:—

భారతదేశంలో విదేశ విమానదళాలను నిలపడానికిగాని, లేదా, విదేశ వైమానిక స్థావరాల నిర్మాణానికి అవకాశం యివ్వడం కాని, ఎంతమాత్రం జరుగబోదని, వీటి ప్రసక్తి లేనేలేదని, నిజానికి మన మిత్రదేశాలలో ఏ దేశమూ, యిటి సూచన కావించలేదని ప్రధాని నెహ్రూ నేడు లోకసభలో స్పష్టంగా ప్రకటించారు.

కాంగ్రెస్ సభ్యుడు శ్రీ హెచ్. సి. మాథుర్ ప్రవేశపెట్టిన కాల్—అటెన్షన్ తీర్మానానికి సమాధానం చెపుతూ, ప్రధాని నెహ్రూ పై విధంగా ప్రకటించారు.

అమెరికా కామన్వెల్తు దేశాల వైమానిక నిపుణుల సంఘం, భారత వైమానికశాఖ నిపుణుల చర్చలను గురించి ప్రస్తావిస్తూ, భారతదేశం తనశక్తితో తనను రక్షించుకోవలసి వుంటుందని ప్రధాని నెహ్రూ తెలియజేశారు. అవసరమైన పరికరాలను సామగ్రిని సంపాదించుకొవడంలో మిత్రరాజ్యాల సహాయానికి మనం స్వాగతమిస్తున్నామని, అయితే ఒకదేశ ఆకాశమార్గాన్ని రక్షించుకోవడం అత్యంత ప్రధానమైనదని, యిట్టి ప్రధానమైన దానిని ఏవేవో తాత్కాలిక ఏర్పాటులకు, లేదా సహజంగా అలస్యం కాగల ఆకాశచ్ఛత్రంవంటి పథకాలకు విడిచిపెట్టడం మంచిది కాదని ప్రధాని నెహ్రూ తేటపరిచారు.

భారతదేశంలో విదేశ విమానాల ఉనికి, విదేశ విమానస్థావరాల నిర్మాణం గురించి, పత్రికలలో వెలువడిన వార్తలు కేవలం అసత్యమైనవని, నిరాధారమైనవని, ఇది కేవలం వూహాగానమే తప్ప మరేమీ కాదని, ప్రధాని నెహ్రూ స్పష్టీకరించారు.

అమెరికా కామన్వెల్తు దేశాల వైమానిక నిపుణుల బృందం, భారత ప్రభుత్వం ఆహ్వానాన్ని పురస్కరించుకొని యిచ్చటకు వచ్చినదని ఆయన తెలియజేశారు. గత అక్టోబరులో చైనా పెద్ద పెట్టున ఇండియాపై దాడి జరిపినప్పటినుంచి చైనా దురాక్రమణకు వ్యతిరేకంగా మహత్తర బలాన్ని సమీకరించుకొనవలెనన్న లక్ష్యంతో భారతదేశం తన మిత్రరాజ్యాలతో నిత్యసన్నిహిత (మిగతా 2 వ పేజీలో)

మీ నిశ్చయాన్ని పునరుద్ఘాటించండి జాతీయ రక్షణ కృషిలో పాల్గొనండి

రష్యాలో నలుగురికి మరణదండన

మాస్కో, ఫిబ్రవరి 21:—శాంటెన్‌కలాను, సుసుకీను, రేజర్లు, దూళ్లకర్రలు మొదలయినవి [illegible] చేయడంలో అక్రమ లాభాలు గడిస్తున్నారనే నేరంపై నలుగురికి రష్యన్ సుప్రీంకోర్టు మరణదండన విధించింది.

కరాచీ సంభాషణల పర్యవసానం పట్ల ఇండియా ఆశాభంగం

ప్రెసిడెంట్ కెన్నెడీకి భారత ప్రభుత్వం తన అభిప్రాయాలను తెలియజేసినట్లు వార్త

వాషింగ్టన్, ఫిబ్రవరి 21:—

కాశ్మీర్ సమస్య పరిష్కారానికై కరాచీలో జరిగిన మూడవ ఘట్టం సంభాషణలో సూచించిన కొన్ని మినహాయింపులను పాకిస్తాన్ తిరస్కరించినందుకు భారత ప్రభుత్వం తన ఆశాభంగాన్ని తెలియజేస్తూ అమెరికా ప్రభుత్వానికి ఒక లేఖ వ్రాసినట్టు తెలుస్తున్నది.

కాశ్మీర్ సమస్యపై ప్రెసిడెంట్ కెన్నెడీకి ప్రధాని నెహ్రూకు మధ్య ఇటీవల ఉత్తర ప్రత్యుత్తరాలు సాగిన సంగతి అందరికీ తెలిసినదే. లేఖల వివరాలైతే వెల్లడింపబడలేదు.

ప్రెసిడెంట్ కెన్నెడీ ప్రధాని నెహ్రూకు చేసిన విజ్ఞప్తి పురస్కరించుకొని—బహుశాపాకిస్తాన్‌కు కూడ ఆదేవిధంగానప్పచెప్పడానికి అమెరికన్‌వర్గాలవారు ప్రయత్నించి ఉండవచ్చునేభావంతో—కరాచీ సంభాషణల్లో భారత ప్రభుత్వం కొన్ని మినహాయింపులను సూచించడం జరిగింది.

కాశ్మీర్ సమస్యను త్వరితగతిని పరిష్కరించుకోవాలన్నదే దీనికి ప్రధాన కారణం. సంప్రతింపులకు తెంపు అనేది లేకుండా సుదీర్ఘకాలం సాగినట్లయితే ఉభయదేశాలలోను పరిష్కారాన్ని వ్యతిరేకిస్తున్న వ్యక్తులు ప్రజలలో మరింత పెద్ద యెత్తున ఆందోళన రెచ్చగొట్టి ఉభయపక్షాలవారు ఒక రాజీకి రావడానికి వీలులేకుండా నిరోధించడానికి ప్రయత్నించ వచ్చుననే విషయాన్ని అంతా గ్రహించారు కూడా.

నిజానికి కరాచీలో ఏర్పాటైన మూడవ ఘట్టం సంభాషణల్లో ఒక పరిష్కారం, లేదా దానికి దోహదం చేయగల స్పష్టమైన ప్రతిపాదనలను రూపొందించడమైనా జరుగవలసి ఉంది. (మిగతా 3 వ పేజీలో)

చిత్రజగత్తు!

'ఇదిగో! రోజూ నన్నిలా వేపుకు తిన్నావో: వెంటనే వెళ్ళి సైన్యంలో చేరిపోతాను!...'

'సరే, పదండి... నేనూ వస్తాను; ఈ వంటపోరు తప్పిపోతుంది!!'

ఇండియా అటార్నీ జనరల్‌గా శ్రీ దఫ్తరీ నియామకం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21:— ఇండియా సొలిసిటర్—జనరల్ శ్రీ సి. కె. దఫ్తరీ ఇండియా అటార్నీ జనరల్‌గా నియమింపబడినట్లు న్యాయమంత్రిత్వశాఖ నేడు ఒక పత్రికా ప్రకటనచేసింది.

ప్రస్తుతం ఎడిషనల్ సొలిసిటర్ జనరల్‌గా వున్న శ్రీ హెచ్. ఋన్. సన్యాల్ సొలిసిటర్ జనరలుగా నియమింపబడ్డారు. ఆయన స్థానే ఎడిషనల్ సొలిసిటర్ జనరల్‌గా బొంబాయి న్యాయవాది శ్రీ యస్. వి. గుప్తే నియమింపబడినారు.

ఈ నియామకాలు వారు పదవులలో ప్రవేశించింది లగాయితు అమలులోకి వస్తాయి.

క్యూబాలో సంఘర్షణ:

అమెరికన్ నావపై రష్యన్ విమానాలచే రాకెట్ కాల్పులు

వెంటనే తగు చర్యలు గైకొనవలసినదిగా రక్షణ దళాలకు అమెరికా ఉత్తర్వులు

వాషింగ్టన్, ఫిబ్రవరి 21:—

క్యూబాలోని స్థావరాలనుంచి రెండు రష్యన్ మిగ్ ఫైటర్ విమానాలు నిన్నటిదినం ఫ్లారిడా జలాలలో చేపలుపడుతున్న ఒక అమెరికన్ బోటుపై రాకెట్లు ప్రేల్చినట్టు రక్షణశాఖ ప్రతినిధి నేడు ఇక్కడ ప్రకటించారు.

అయితే అమెరికన్ జెట్ ఫైటర్లు వచ్చి అడ్డగించగానే సోవియట్ మిగ్ విమానాలు వెనుకకు మరలి వెళ్లిపోయాయి.

కాల్పులకు గురి అయిన అమెరికన్ [illegible] సిబ్బంది ఇద్దరిలో ఎవరికీ ఎట్టి [illegible] తగులలేదు. అమెరికన్ [illegible] క్యాబినెట్ తర్వాత [illegible] వెళ్లింది.

వైట్‌హౌస్ ప్రకటన

వాషింగ్టన్, ఫిబ్రవరి 21:— [illegible] (మిగతా 8 వ పేజీలో)

వెకో విరోచన టాబ్లెట్
కడుపులో మెలిపెట్టదు. అన్ని మెడికల్ షాపులలో, కిరానా కొట్లలో దొరకును.
ఇండియన్ డ్రగ్ కంపెనీ, విజయవాడ-2

14 వ క్యారట్ బంగారము
14 క్యారట్, యింకా తక్కువ క్యారట్‌లలో బంగారమును తయారుచేయుటకు ఉపయోగపడే లోహమిశ్రమములు, బంగారము యొక్క కాంతి, కళ, మెత్తన, సత్తునంలో మార్పు కలిగించదు. కాంపిలుముక్క 50 న.పై. 10 గ్రాముల ఖరీదు రు 2—50 పోస్టల్ ఖర్చులు అదనము.
భారత గోల్డు మెల్లాయిస్ సిండికేట్
చిలకలపూడి పోస్టు, ...

కాఫీ బోర్డు
బెంగుళూరు - 9
బోర్డు వివిధ పూల్ ఏజంట్లనుంచి లేదా డిపార్టుమెంటల్ డిపోలనుంచి బోర్డు పూల్ సేల్సు డిపోలకు లేదా ఇండియా కాఫీ డిపోలకు లేదా ఇతర పూల్ ఏజంట్లకు లేదా డిపార్టుమెంటల్ డిపోలకు, కాఫీ రవాణాచేసే నిమిత్తం అప్పుడప్పుడు వారిచే టెండర్లు పిలవబడుటకు, బెంగుళూరు, కెంపెగౌడరోడ్డు, వృద్ధిబిల్డింగ్సులోని కాఫీబోర్డు వద్ద, తమపేర్లు రిజిస్టరు చేసుకునేందుకు, మంచి అనుభవముగల ట్రాన్సుపోర్టు కంట్రాక్టర్ల నుండి దరఖాస్తులు కోరబడుతున్నవి.
స్వంతంగా లారీలు కలిగివుండి ఆర్థికస్థోమతు కలిగి, ట్రాన్సుపోర్టు పని తృప్తికరంగా నిర్వహించగల కంట్రాక్టర్లు మాత్రమే దరఖాస్తులు పెట్టుకొనవలెను. దరఖాస్తులు దిగువ సంతకం దారుకు 15—3—63 గాని అంతకు లోపుగాని చేరవలెను.
జి. ఎస్. శ్రీనివాసన్,
చీఫ్ కాఫీ మార్కెటింగ్ ఆఫీసరు,
బెంగుళూరు, 15—2—63.

కాఫీ బోర్డు, బెంగుళూరు
1963 మార్చిలో జరుగు పూల్ కాఫీ అమ్మకం, బహిరంగ పూల్ కాఫీ వేలం.
స్థానిక అమ్మకముల ప్రోగ్రాము
1963 మార్చిలో పూల్‌కాఫీ అమ్మకములు బహిరంగ పూల్‌కాఫీ వేలములు, స్థానిక కాఫీ అమ్మకములు, దిగువచోట్ల ఆ యా తేదీలలో జరుగును.
పూల్ కాఫీ అమ్మకములు

1. మెంగుళూరు	14—3—63
2. విజయవాడ	21—3—63
3. కోయంబత్తూరు	28—3—63

బహిరంగ పూల్ కాఫీ వేలములు

మెంగుళూరు	15—3—63

స్థానిక కాఫీ అమ్మకములు

1. మద్రాసు	15—3—63
2. బెంగుళూరు	15—3—63
3. ట్రిచీ	18—3—63
4. కొట్టాయం	18—3—63
5. గుంటూరు	18—3—63
6. తంజావూరు	20—3—63
7. మధురై	20—3—63
8. విజయవాడ	20—3—63
9. పాలంకోట	22—3—63
10. ఆదోని	25—3—63
11. బళ్లారి	27—3—63
12. ఢిల్లీ	29—3—63
13. కలకత్తా	29—3—63

ఫలితముల ప్రకటనతేదీ గురించిన వివరములు సేల్సు సెంటర్లవద్ద నోటీసుబోర్డులమీద చూడబడును.
జి. ఎస్. శ్రీనివాసన్,
చీఫ్ కాఫీ మార్కెటింగ్ ఆఫీసరు.

కేంద్రప్రభుత్వ తంతి, తపాలా ఉద్యోగుల సమావేశం

నిడదవోలు, ఫిబ్రవరి 21:— నిడదవోలులో గల తంతితపాలా, ఇంజనీరింగు, ఆర్. ఎమ్. ఎస్. స్టేటుబ్యాంకులలోని కేంద్రప్రభుత్వోద్యోగులు ఉంటివరకు శ్రీ ఎన్. ఎల్. నరసింహం అధ్యక్షతను సమావేశమై స్థానికంగాగల వివిధ తంతితపాలా శాఖోద్యోగులయూనియనుల సమస్యలను చర్చించడానికి కో ఆర్డినేటింగు సంఘాన్ని నియమించారు. ఈ సంఘానికి శ్రీ ఎస్. శివగిరిరావు (అధ్యక్షులు)గాను, శ్రీ యు. ఆర్.మూర్తి కార్యదర్శిగాను ఎన్నుకోబడిరి.

శ్రీశుభకృత్‌నామ సంవత్సర
మాఘ బహుళ త్రయోదశి
1963 ఫిబ్రవరి 22, శుక్రవారం
బహుళ త్రయోదశి ప. 12—21 వరకు
శ్రవణం రా. 1—32 వరకు
శేషవర్జ్యం: ఉ. 8—1 వరకు
వర్జ్యం: తె. 5—4 నుంచి

దుఃఖానికి మూలం

దుఃఖమున కంతకూ అజ్ఞానమే మూలమని మన ఉపనిషత్తులు బోధిస్తున్నవి. మనలో ఒకరిమీద ఒకరికి ద్వేషం కలిగేటట్టు చేసేది అజ్ఞానం. అజ్ఞానం వల్లనే ఒకరినొకరం తెలుసుకొనలేక, ప్రేమించుకొనలేక దూరమై పోతున్నాం. ఒకరి నొకరం తెలుసుకోడంతోటే మనలో మనకు ప్రేమపుట్టి తీరుతుంది. ... నికి మనమంతా ఒక్కటేకదా! —శ్రీ వివేకానంద.

ఆంధ్రప్రభ

1963 ఫిబ్రవరి 22, శుక్రవారం

రైల్వేల అభివృద్ధి

ఇదివరకే పెరిగివున్న రైలు ప్రయాణికులచార్జీలను హెచ్చించకుండా వచ్చే సంవత్సరపు రైల్వే బడ్జెటును తయారుచేసినందుకు రైల్వేమంత్రి శ్రీ స్వర్ణసింగ్ తప్పక అభినందనీయుడే. సరుకు రవాణాఛార్జీలపై నూటికి 5 వంతుల సర్చార్జివిధింపు నిశ్చయించుకున్నప్పుడుకూడా పాలు, కూరగాయలు, వార్తాపత్రికలకు మాత్రం అది వర్తించకుండే ఏర్పాటు చెయ్యడం ప్రశంసనీయమే. కాని, సంవత్సరం మొత్తంమీద రు 19 కోట్ల అదనపు ఆదాయం తెచ్చిపెట్టేదిగా అంచనా వేయబడిన ఈ సర్చార్జి విధింపులోని సాధకబాధకాలను పరిశీలించడం కొంత అవసరం.

సరుకు రవాణా ఛార్జీలపై సర్చార్జి అనగానే అది పరోక్షంగా ఆయా సరుకుల ధరల పెరుగుదలకు కారణభూతం కాక తప్పదు. దీని తాకిడి క్రమేణా ప్రజల జీవన వ్యయానికి తగలడం సహజం. ధరలను పెరగనివ్వకుండా అరికట్టాలని ప్రభుత్వం ఒకప్రక్క ప్రయత్నం చేస్తూనే ఇటువంటి హెచ్చింపులు చేయడం కొంత సాహసంతో కూడినపనే. కాని, జాతీయ అత్యవసర పరిస్థితిలో పెక్కు అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణావశ్యకతనుబట్టి ఈ కొద్దిపాటి తెగింపు చేయక తప్పదనే రైల్వేమంత్రి నిశ్చయించుకొని వుండవచ్చు.

నూటికి 5 వంతుల సర్చార్జి గూడ్సు రవాణాఛార్జీలపై విధించబడగా, పార్సెల్ ఛార్జీలపై సర్చార్జి నూటికి 10 వంతులుగా వసూలుచేయాలని నిశ్చయించబడింది. మొదటిదానివలన రు. 17 కోట్లు, రెండవదానివలన రు. 2 కోట్లు అదనపుఆదాయం రాగలదని అంచనా. ఈ రు. 19 కోట్లలో రు. 4 కోట్లను సాధారణ బడ్జెటుకు జమకట్టి, మిగిలినదానిలో రు. 10 కోట్లు రైల్వేల అరుగుదల నిధికి, రు. 5 కోట్లు అభివృద్ధి నిధికి చేరుస్తారు. ఈ చివరి రెండు నిధులూ రైల్వేలకు ఇప్పుడు వెంటనే ఉపయోగానికి రావలసిన పనిలేదుకనుక మొత్తం రు. 19 కోట్లనూ భారతప్రభుత్వం జాతీయ అత్యవసర పరిస్థితి దృష్ట్యా ఇతర కార్యక్రమాలకు తాత్కాలికంగా వినియోగించవచ్చు.

దేశరక్షణ కార్యకలాపాలకు భారతప్రభుత్వానికి ఈ రూపేణా మరికొన్ని కోట్ల రూపాయలు ఒనగూడుతున్నందుకు సంతోషించవలసిందే. కాని, రైల్వేల అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణలలో ఇంకా ఏదోపెద్ద లోపమున్నట్టే కనిపిస్తూ వున్నది. దేశంలో రైల్వేలకు కావలసిన ఇంజన్లు, బండ్లు, ఇతర యంత్రసామగ్రి మొదలైన సమానిఉత్పత్తి బాగా పెరిగినమాట నిజమే. గత సంవత్సరం, ముఖ్యంగా దేశానికి కృతుభయం హెచ్చిన ఇటీవలికాలంలో రైల్వేల నిర్వహణం కడు ప్రశంసనీయంగా కొనసాగింది. విద్యుచ్ఛక్తి, డీసెల్ ఇంజన్లు పూర్వంకంటె ఎక్కువగా ఇప్పుడు వినియోగానికి వస్తూవుండడం సంతోషదాయకం. కాని, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి కార్యక్రమం మాత్రం జరగవలసినంత విస్తృతంగా జరగడంలేదు.

ఉదాహరణకు పనం ఎంత కాలంనుంచో కోరుతూ ఉన్న విశాఖపట్నం - క్రొత్తగూడెం రైలుమార్గాన్నే తీసుకుందాం. విస్తారమైన సహజసంపత్తికి నిలయమైన ఈ ప్రాంతం త్వరితంగా అభివృద్ధికిరావలసిన అవసరం ఎంతగానో వుంది. దేశరక్షణ కార్యక్రమంలో ఈ రైలుమార్గంకూడా ప్రముఖపాత్రనిర్వహించగలదనే నిశ్చయంగా చెప్పవచ్చు. ఇటీవల, రైల్వే ఉపమంత్రి శ్రీ రామస్వామికూడా దీని ప్రాముఖ్యం గుర్తించే ఉన్నారు. కాని, ప్రణాళికలో దీనిని చేర్చే నాథుడుమాత్రం ఇంతవరకు కనిపించలేదు. ఆంధ్రప్రదేశం ఈవిషయంలో బొత్తిగా చిన్నచూపు చూడబడుతున్నదని చెప్పక తప్పదు. విజయవాడ-మచిలీపట్నం మీటర్ గేజిని బ్రాడ్ గేజికి మార్చడం, కోస్తాలైనును జంటమార్గం చెయ్యడానికి పూనుకోడం క్రొత్త పథకాలక్రిందికి ఎలా వస్తాయి ? వీటి సాకున ఇతర ప్రాంతాల అభివృద్ధి అడుగున పడిపోవలసిందేనా ?

సికింద్రాబాదు ముఖ్యస్థానంగా క్రొత్త రైల్వే మండలాన్ని నిర్మించే ఆలోచన ఈ మధ్య కదలబారి నేటి అత్యవసరపరిస్థితి సంరంభంలో మరల సద్దుమణిగిపోయింది. రైల్వేల నిర్వహణం మరింత పటిష్ఠంగా కొనసాగడానికి ఈ నూతన మండల నిర్మాణం అత్యంతావశ్యకం. గత సంవత్సరం రైలు ప్రమాదాలు చాల విపరీతంగా జరిగాయి. ప్రమాదాల నివారణకై కుంజ్రూ కమిటీ సిఫారసులను ఇప్పటికైనా కట్టుదిట్టంగా అమలుజరపాలి. మూడవ తరగతి ప్రయాణికుల సౌకర్యాలను విస్తరింపజేస్తున్నామనీ, రద్దీ తగ్గించడానికి పెట్టెలసంఖ్యను పెంచుతున్నామనీ రైల్వేమంత్రి చెప్పారు. రద్దీ తగ్గినట్టు ప్రత్యక్షంగా రుజువయ్యే పర్యంతం ఈ పెంపుదలనుగురించి సంతోషించడానికి వీలులేదు.

సర్‌ఛార్జి హెచ్చింపువల్ల ధరలు హెచ్చే సూచన

రైల్వే బడ్జెటుపై భారత వాణిజ్య మండలి విమర్శ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21:— పార్సిళ్ళ రవాణాపై సరుకుల రవాణాపై సర్‌ఛార్జిలను హెచ్చించడం చాల అసమంజసమని, భారత వాణిజ్య పారిశ్రామికమండలి రైల్వేబడ్జెటులోని ప్రతిపాదనలను తీవ్రంగా విమర్శించింది.

వస్తువుల ధరలను స్థిరీకరించాలని ప్రయత్నిస్తూవుండగా, సరుకుల రవాణాపై సర్‌ఛార్జి హెచ్చించడం సరియైన పద్ధతి కాదని, దీనివల్ల వస్తువుల ధరలు హెచ్చుగల ప్రమాదం కలదని, అంతేకాక సర్‌ఛార్జి హెచ్చింపువల్ల ఎగుమతులకు దెబ్బతగులుతుందని, వాణిజ్య పారిశ్రామికమండలి తన ప్రకటనలో పేర్కొన్నది.

ఇండియా విదేశాంగ కార్యదర్శితో గాల్‌బ్రైత్ సమావేశం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21:— ఇండియాలోని అమెరికా రాయబారి గాల్‌బ్రైత్, గత సోమవారం యిచ్చట విదేశాంగ కార్యదర్శి శ్రీ దేశాయ్‌ని కలుసుకొన్నారు. ప్రస్తుతం భారతదేశంలోవున్న అమెరికా కామన్వెల్తు వైమానిక సంఘం, అమెరికా రక్షణ ఉత్పత్తి విభాగం సంఘం సభ్యులు కావించిన కృషిని గురించి ఉభయులు చర్చించారు.

ఈ పై సంఘాలు రెండూ, భారత ప్రభుత్వ ఆహ్వానంపై యిచ్చటకు వచ్చినట్లు భారత ప్రభుత్వం ప్రకటించాలని, గాల్‌బ్రైత్ అభ్యర్థించినట్లు తెలియవస్తున్నది. ఈ విషయమై మరొక అభిప్రాయం లేదు కనుక, దీనిని ప్రస్తావించవలసిన అవసరం వున్నట్టు భారత ప్రభుత్వం భావించడం లేదని ఎరుకపడుతున్నది.

ఢిల్లీ, ఫిబ్రవరి 20:— ఢిల్లీకి చెందిన ప్రసిద్ధ పారిశ్రామికవేత్త శ్రీ భరత్‌రామ్ 1963—64 వ సంవత్సరానికి భారత వాణిజ్య, పారిశ్రామిక మండలుల సమాఖ్యకు అధ్యక్షుడుగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు.



ప్రధాని నెహ్రూగారు పదభ్రష్టత సిద్ధించకుండా భారత కమ్యూనిస్టుపార్టీ ఆయనను కాపాడుతున్నదని కమ్యూనిస్టుపార్టీ అధ్యక్షుడు శ్రీ డాంగే ఈమధ్య ప్రకటించారు

త్రిలింగదేశం నలుమూలలా మహాశివరాత్రి మధురదృశ్యాలు

భోగిమంటలతో సంక్రాంతి సాగింది. అల్లుళ్ల అలకలు తీరాయి. కొత్త పెళ్లికూతుళ్ల కోరికలు తీరాయి. పంటలు గాదెల కెక్కాయి. పండగ సరదాలు, వింతలు — వినోదాలు కనుమంగారెంతో ముగిశాయి. ఎవరి ఇళ్లకు వారు వెళ్లారు. రథసప్తమి వచ్చింది. సూర్య రథ చక్రాలు చురుకుగా సాగాయి. కాని చలి యింకా ఉన్నానంటున్నది. తొందరపడివున్నట్లు యిట్టే అస్తమించే సూర్యుడు పొంచి నుంచుంటున్నాడు. దక్షిణాయనంలో చావను — ఉత్తరాయణమే నామరణ కాలం అని పాంచభౌతిక శరీరంయొక్క ఆటల్ని కట్టి — అంపశయ్యమీద పర్వుండి — ఉత్తరాయణ పుణ్యకాలంలోనే — పవిత్రమైన ఏకాదశి

శ్రీ అయ్యగారి విశ్వేశ్వరరావు

తిథినాడే పరమపదించిన భీష్మబ్రహ్మచారి పుణ్యతిథి భీష్మైకాదశి యావద్భారతదేశానికి మహా పర్వదినం. అంతర్వేదిక్షేత్రంలో — ధవళేశ్వరక్షేత్రంలో రథయాత్రలు — ఇవన్నీ గడిచాయి. అనుకుంటే యిట్టే వచ్చింది మహాశివరాత్రి!

ఎంతమంచిది ఉత్తరాయణం. అందుకనే కావచ్చు 'ఉత్తరాయణం వచ్చింది ఉరెట్టుకో' అనే సామెత ఆమెత అయింది. మహాశివరాత్రి మహామంచి పండగ. దీపావళిలాగే రాత్రి పండగ. జన్మానికల్లా శివరాత్రి అంటారు ఆస్తికులు. ముఖ్యంగా జానపదులు శివరాత్రిని మెచ్చుకుంటారు. ప్రకృతితో రాత్రింబవళ్లు దోబూచులాడే కర్షక కార్మికులకు — చెట్టునీడలో గట్టునీడలో తల దాచుకొనే బిచ్చగాండ్రకు చలిబాధ జాస్తి, మేడల్లో — మిద్దెల్లో — దర్జాగా వుండేవారికి నిద్ర ఒక సమస్య కావచ్చునేమో! కాని, చలిబాధ వారికి సమస్య కాదు. ఈ మహాశివరాత్రితో చలి శివ శివా! అంటూ పోతుం దంటారు. అదీ నిజమే మరి. భౌగోళికంగా చూస్తే, మహాశివరాత్రికి పూర్వం రాత్రిభాగం దీర్ఘం, పగటిభాగం హ్రస్వం. కాని మహాశివరాత్రి మొదట యీ రాత్రింబవళ్లను సమంచేస్తుంది.

పౌరాణికంగా పర్యావలోకనం చేస్తే — క్షీరసాగరమథన సందర్భంలో ఆవిర్భవించిన హాలాహలాన్ని విశ్వేశ్వరుడు తన కంఠమధ్యస్థంలోవుంచి గరళకంఠుడైన మహాపర్వదినం — యీ మహాశివరాత్రి.

చారిత్రాత్మకంగా చూద్దాం. భారతదేశంలో మొట్టమొదటి మతం శైవమతం. ఈ శైవులకూ కాలమానం వుండాలిగా మరి. మాస శివరాత్రి వారికొలమానం కాలానికి. అంటే ప్రతిమాసంలోను శివరాత్రి వుంటుంది. మాఘబహుళంలో వచ్చే శివరాత్రి మహాశివరాత్రి అవుతుంది. ద్వాదశసంక్రమణాలలోనూ మకరసంక్రమణం పెద్ద పండుగ అయినట్లు!

మహాశివరాత్రికి భారతదేశంలో పన్నెండుచోట్ల బ్రహ్మాండమైన యాత్ర సాగుతుంది. ఈ క్షేత్రాలను విపులీకరించే ఈ శ్లోకాన్ని చదవండి.

''శ్లో. సౌరాష్ట్రే సోమనాథంచ
శ్రీశైలే మల్లికార్జునం
ఉజ్జయిన్యాం మహాకాలం
ఓంకార మమలేశ్వరం
సేతుబంధేతు రామేశం
నాగేశం దారుకావనే
వారాణస్యాంతు విశ్వేశం
త్ర్యంబకం గౌతమీతటే
హిమాలయేతు కేదారం
ఘుష్మేశంచ విశాలకే.''

ఇదిద్వాదశజ్యోతిర్లింగ చరిత్ర. ఈ ప్రశస్తిని భాగవతుడు పఠిస్తేనే చాలు—ఫలితం?

''ఏతాని జ్యోతిర్లింగాని
సాయంప్రాతః పఠేన్నరః
సప్తజన్మకృతం పాపం
స్మరణేన వినశ్యతి!''

మన తెలుగుదేశం త్రిలింగమధ్య దేశం అన్నారు. శ్రీశైలం—ద్రాక్షారామం—కాళహస్తి లింగాలు తెలుగుదేశానికి ఆనాటి ఎల్లలు. దీన్నిబట్టి చూస్తే తెలుగువారు శైవులా అనిపిస్తుంది. శివమెత్తి ఆడుతున్నాడంటారు. శివా అంటూ బోణీచేయమంటారు. ఓంనమః శివాయ అని ఓనమాలు దిద్దిస్తారు. వీరభద్రుడుపళ్ళాలు వీరుల కొలుపులు చేసే తెలుగువారు శైవమతాభిమానులే కావచ్చు.

ఈ మహాశివరాత్రినాడు శ్రీశైలభ్రమరాంబను సేవించేవారు —ఓంకార సిద్దేశ్వరుని సేవించేవారు — మహానందిలో మహానందీశ్వరస్వామిని సేవించేవారు—నంద్యాలలో బ్రహ్మానందీశ్వరస్వామిని కొలిచేవారు—కాళహస్తిలో శ్రీకాళహస్తీశ్వరస్వామిని కొలిచేవారు—విజయవాడలో దుర్గామల్లేశ్వరస్వామిని కొలిచేవారు—సత్తెనరామేశ్వరంలో శ్రీరామేశ్వరస్వామిని కొలిచేవారు—గునుపూడి సోమేశ్వరస్వామిని కొలిచేవారు—పాలకొలనులో క్షీరరామలింగేశ్వరస్వామిని పూజించేవారు—ఆచంటలో రామలింగేశ్వరస్వామిని కొలిచేవారు— మృకండు క్షేత్రంలో కోటిలింగేశ్వరుని కొలిచేవారు—కోటిపల్లి సోమన్నను—ద్రాక్షారామం భీమన్నను—యిలాగే... కోటప్పకొండలో... ముఖలింగంలో ఎన్నోశివరాత్రియాత్రలు, తైర్థికుల సందడులు, శివభజనలు, ఆనందంగా సాగే అష్టోత్తర పూజలు, నమక చమకాదులు, లఘున్యాస మహన్యాస అభిషేకాలు, జాగరణలు, వినోదాలు—ఆహా! ఆంధ్రదేశమంతటా ఊరూరా మహాశివరాత్రి! భారతీయరక్తంలో కరిగివున్న ఆస్తికతకు— యుగయుగాలుగా—తరతరాలుగా వస్తూవున్న ఆస్తికతకు ఇంతకన్న ప్రబలనిదర్శనం మరేం కావాలి!

ఇప్పుడు వినండి, ఈ మహాశివరాత్రినాడు ఎంతో వైభవంగా వుండే మరోపుణ్యక్షేత్రం అదే బలిఘట్టక్షేత్రం. ఆనందక్షేత్రం. కొండలమధ్య వున్న గొప్పక్షేత్రం. బలిఘట్టం ఊరిపేరు . ఇది నరిసీపట్నం తాలూకా—పూర్వం గొలుగొండ తాలూకాలో వుంది. ఇక్కడ వెలిసిన ఈశ్వరుడు బ్రహ్మలింగేశ్వరస్వామి. మామూలు రోజుల్లో అంత హంగామా హడావిడీ వుండదు కాని మహాశివరాత్రికి నేలయీనినట్టుగా జనం వస్తారు. నమ్మిక గుండెలకుదుపు తగ్గిస్తుంది. ప్రశాంతిని ప్రసాదిస్తుంది. నిత్యశంకితుడు దుఃఖభాగుడని మన ధర్మశాస్త్రాలు చెబుతున్నాయి. ఈ క్షేత్రం విశాఖజిల్లాలో వుంది.

ఈ క్షేత్రం పోవాలంటే నరిసీపట్నం రోడ్డు రైల్వేస్టేషనులో దిగాలి. దిగగానే బస్సులు వుంటాయి. బళ్ళు వుంటాయి. నడిచిపోవడానికి వీలైన రహదారి వుంటుంది. శివరాత్రికి జీడిపిందెలు అన్నట్టు బాగా పూసిన మామిళ్ళు—ఆపూతల్లో దోబూచులాడే పగరు మామిడిపిందెలు— ఆ చిగురుటాకుల సింగారాలు—ఆహారాలకోసం విహారంచేసే కోయిలలు—ఎంత హాయి! ఎటుచూచినా కొండలు, కొండలలోంచి తొంగిచూసే సెలయేర్లు—ఆ కొండలపై మేసే మేకలు—గొర్రెలు—ఆవులు— చాలా మనోహర దృశ్యం—గిరిజనులగూడెములలో — వారి నృత్యగీతాలతో బలేబావుంటుంది బలిఘట్ట ప్రాంతం.

బలి గొప్పదాత. అలాంటి దాతను వామనుడై శ్రీమహావిష్ణువు మూడు అడుగులు అర్థించాడు. శుక్రాచార్యులు దీన్ని పసిగట్టి ఎంతో నచ్చచెప్పాడు బలికి—ఇది సద్దు పద్దని. బలి వినలేదు, దానంచేశాడు, ధారాపాత్రలో కూర్చున్నాడు శుక్రుడు. వామనుడు దర్భతో పొడవగా— పాపం శుక్రుడుకి అప్పటినుంచీ ఒక కన్ను లొట్ట. బలి పాతాళలోకంలోకి పోయాడు, ఈ దృశ్యం అందరినీ చకితుల్ని చేసింది. బ్రహ్మ — శివుడుకూడా బలియొక్క దానసరళిని ప్రశంసించారు. రాక్షసులు శివారాధన చేసేవారు. బలి అస్తమించినచోట బ్రహ్మ శివలింగాన్ని స్థాపించాడు. అదే బ్రహ్మలింగేశ్వర ఆలయం. చిన్న కొండగుట్టమీద వుంటుంది. కాని మహత్తర లింగం!.

శ్లో. బ్రహ్మమురారి సురార్చితలింగం
నిర్మల భాసిత శోభితలింగం
జన్మజదుఃఖ వినాశకలింగం
తత్ప్రణమామి సదా శివలింగమ్.

అని అందరూమతించారు,నుతించారు. నాటినుండి నేటివరకూ ఈ పుణ్యస్థలం బలిఘట్టం అని ఆ శివలింగం బ్రహ్మలింగేశ్వరస్వామి అని అర్చనలూ—ఆరాధనలూ సాగుతూనే వున్నాయి.

ఇది జనవాక్యం. ఉపవాసాలతో — జాగరణలతో— సంకీర్తనలతోమహాశివరాత్రి వైభవంగావుంటుంది ఆహారం—నిద్రలు మాని శివదీక్షాపరులైన ఆ భక్తుల నోళ్ళలోంచి శివనామస్మరణ !

''చంద్రశేఖర! చంద్రశేఖర!
చంద్రశేఖర పాహిమాం
చంద్రశేఖర! చంద్రశేఖర!
చంద్రశేఖర రక్ష మామ్!''

ఈదేవుడికి భక్తులు ఎన్నో రకాలుగా మొక్కుకుంటారు. ఆశయసిద్ధి అయాక ఆ స్వామికి మొక్కులు చెల్లించు కుంటారు, పిల్లలు లేని వాళ్ళు మొక్కుకుంటారు. సంతానం కలిగిన తర్వాత తల్లులు చంటిపిల్లలతో చక్కా వస్తారు సంతోషంతో.భక్త్యావేశంతో''దీవించుశివా నీబాల భక్తుణ్ణి'' అన్నట్టు పరుండ బెడతారు. వళ్ళు జలదరిస్తుంది. చంటి పిల్లలకు తల కొప్పులు తీయిస్తారు. అదొకసందడి. జంగమయ్యల శంఖారావాలు, స్నానాల సందడి—వర్తకుల లాభాల సందడి— ఎన్ని అభిషేకాలు! అంతా తమాషాగా వుంటుంది. భక్తి చేయించే పనులన్నీ ఇవి! ఇక దుకాణాలు —వినోదాలు — లెక్కలేనన్ని—బుర్రకథలు—గిరిజనులనృత్యాలు—బుడబుక్కలవాళ్ళు—బుక్కిదీపం పాటగాళ్ళు — హరికథలు—నాటకాలు చాలా హాయిగా వుంటాయి ! అనాటి పగలు — ఆరాత్రి అంతవైభవంగా వుంటుంది, స్థలాభోగం — శిలాభోగం అన్నట్లు . ఆ తెల్లవారింతర్వాత ఎవ్వరూ వుండరు. కాని ప్రకృతి దృశ్యాలు ఒక సౌందర్యాన్ని ఒలికిస్తే — ఆలయప్రాంగణం ఆస్తికతను చిలికిస్తే.......అందరూ ఆనందంగా చేసిన యీ శివస్తోత్రం

శ్లో. ''గౌరీప్రియాయ రజనీశకలాధరాయ
కాలాంతకాయ భుజగాధిపకంకణాయ
గంగాధరాయ గజరాజవిమర్దనాయ
దారిద్ర్యదుఃఖదహనాయ నమశ్శివాయ!''

శ్రవణానందంగా వుంటుంది. ఇంటికి వచ్చి నిద్రించినా—మహాశివరాత్రి మధురదృశ్యాలే కలలో కులికిస్తాయి. చెవిలో మార్మోగే శివస్తోత్రాలే వీనులవిందు చేస్తాయి. కొంతసేపు అయినా లౌకికజీవనంలో ఎన్నో మానసిక—భౌతిక భారాలను సహించి వహించిన యీ మానవలోకానికి ప్రశాంతినిచ్చి పెట్టిన మహాశివరాత్రి మానవచరిత్రలో మహాపర్వదినమే మరి!

ఈ నాడె శివరాత్రి!

ఏడాది కొక రాత్రి
ఈనాడె శివరాత్రి
శ్రీశైలవాసునే దర్శించగా
కాశికావిశ్వేశు స్మరియించగా॥
శంభో మహాదేవ! శివ,
శివా యనజాలు
శ్రీకాళహస్తీశుడే-తా వచ్చి
శుభము లొనగూర్చునంట-
కిరుణతో
శ్రితజనుల బ్రోచునంట-
కనకాభిషేకములు కావు-
శివునికి
గంగాభిషేకములె చాలు;
ఓంకారరూపుడంట-భవుడు తా
లింగాకృతిని దోచునంట-
కైలాసవాసుడంట-శంకరుడు
కైవల్యపద మిచ్చునంట-
—'భావ'

నెహ్రూ స్పష్టీకరణ

(1 వ పేజీ తరువాయి)

సంబంధాలను పెట్టుకొన్నదని, వివిధ మిత్రదేశాలనుంచి, శీఘ్రగతిని ఉదారమైన సహాయం చేరినదని, ముఖ్యంగా అమెరికా, బ్రిటన్‌లు ఎక్కువగా సహాయపడినవని మనకు సహాయం అందజేసిన మిత్రరాజ్యాలకు మనం కృతజ్ఞత తెలుపుకొన్నామని ఆయన ప్రకటించారు.

భారతదేశ సైనిక దళాలను పటిష్ఠం చేయడం, పునర్నిర్మించడం, పునర్వ్యవస్థీకరించడం సైనిక దళాలకు అవసరమైన పరికరాలను సాధనసంపత్తిని సమకూర్చుకొనడం ముఖ్యమనీ, అది అలా వుండగా, గత నవంబరులో ఈశాన్య సరిహద్దులలోనికి చైనా సైనికులు చొచ్చుకువచ్చిన పరిస్థితులను ఎదుర్కొనడానికి,చైనావల్ల ఉత్పన్నమైన దీర్ఘకాలిక ప్రమాదాన్ని ఎదుర్కొనడానికి ఆకాశమార్గాలను రక్షించుకొనడం అత్యంత ప్రధానమని ఆయన పేర్కొన్నారు. ఈ విషయాలను రెండింటినీ దృష్టిలో పెట్టుకోవాలని, అలాగే, భూమార్గంలో దేనిద్వారా ప్రమాదం వచ్చినప్పటికీ మనం దానిని ఎదుర్కొనడానికి సంసిద్ధంగా వుండాలని, కాగా, వెంటనే మన విమానబలాలను మనం పటిష్ఠం చేసుకోవలసి వుంటుందని ఆయన తెలుపుకొరారు.

హఠాత్తుగా ప్రమాదం సంభవించినట్లయితే దానిని ఎదుర్కొనడానికి ప్రభుత్వం సర్వవిధాలా సంసిద్ధంగా వుండాలని, సంభవించగల పరిణామాల దృష్ట్యా అవసరమైనట్లయితే వెంటనే మిత్రరాజ్యాల సహాయాన్ని స్వీకరించవలసి వుంటుందని ఆయన వివరించారు.

అమెరికా కామన్వెల్తు దేశాల వైమానిక నిపుణుల బృందాలు, భారత వైమానికశాఖ నిపుణులతో కాపిస్తున్న చర్చలలో, చైనా విమాన దాడి ప్రమాదాన్ని గురించి అంచనా వేస్తున్నాయని, దీనిని ఎదుర్కొనడానికి భారతదేశం ఏవిధంగా విమానబలాన్ని పెంపొందించుకోవలసి వుంటుందో పరిశీలిస్తున్నారని తాత్కాలిక ప్రాథమిక చర్యగా, భారతదేశ విమానస్థావరాలను విస్తృతం చేసుకోవడం, రాకపోకల సౌకర్యాలను పెంపొందించుకోవడం ముఖ్యమని భావించబడినదని, ఈ ప్రాథమిక చర్యలవల్ల మన విమానదళాల బలం అధికమై, హఠాత్తుగా ముట్టడి జరిగినప్పుడు, మిత్రరాజ్యాల సహాయంతో, ఎదుర్కొనడానికి వీలు కలుగుతుందని ప్రధాని నెహ్రూ వివరించారు.

గత నవంబరు, డిసెంబరు నెలలో భారత ప్రభుత్వం తన మిత్రరాజ్యాలైన అమెరికా, బ్రిటన్‌లతో ఈ విషయాలను గురించి చర్చించినదని, ఇండియా వైమానిక బలాన్ని పటిష్ఠం చేయడానికి, ఎట్టి చర్యలు గైకొనవలసి వుంటుందో పరిశీలించడానికి, అందుకై అమెరికా కామన్వెల్తు దేశాల వైమానిక నిపుణుల బృందాలు యిచ్చటకు వచ్చినవని, భారత ప్రభుత్వం ఆహ్వానంపై యిచ్చటకు వచ్చిన ఈ బృందాల ఆగమనంపై ప్రభుత్వం జనవరి 23 వ తేదీన ఒక ప్రకటన కావించినదని, అమెరికా కామన్వెల్తు బృందం భారత దేశంలో మూడువారాలుగా వుంటున్నదని, త్వరలోనే తన పరిశీలనను పూర్తి చేయగలదని ఆయన తెలియచేశారు.

వైమానిక స్థావరాలను పటిష్ఠం చేయడం మాట అలా వుంచి, వైమానిక దళాలను శక్తివంతం చేయడానికి ప్రభుత్వం ఎట్టి చర్యలు తీసికొంటున్నదని శ్రీ మాథుర్ ప్రశ్నించగా, ఆధునిక వైమానిక బలాల సమీకరణకై ప్రభుత్వం ఎక్కువ ప్రాధాన్యం యిస్తున్నదని, ఆధునిక విమానాలను సేకరించుకొనడమేకాక వైమానికులకు ఆధునిక పద్ధతులపై శిక్షణ యివ్వవలసి వుంటుందని ప్రధాని నెహ్రూ సమాధానమిచ్చారు.

మరి రెండు మూడు నెలలలోపున ఆకస్మికంగా చైనా కనుక దాడి జరిపినట్లయితే, దానిని ఎదుర్కొనడానికి తగినంత బలం, భారత వైమానిక దళానికి కలదా అని, అట్టి ఆకస్మికదాడి ప్రారంభమైనప్పుడు స్థావరం అవసరం లేకుండానే, ఆకాశమార్గాన్ని రక్షించడానికి ఒకవిధమైన వైమానిక దాడుల రక్షణ ఏర్పాటు అవసరం కాదా అని, ప్రజాసోషలిస్టుపార్టీ సభ్యుడు శ్రీ హెచ్. వి. కామత్ ప్రశ్నించగా, ప్రధాని నెహ్రూ ఇలా సమాధానం యిచ్చారు :

''ఈ విషయాలపై నేను వివరాలలోనికి పోదలచుకోలేదు. స్వల్పకాలిక దీర్ఘకాలిక ప్రమాదాలను ఎదుర్కొనడానికి మనం, సర్వసంసిద్ధంగా వుండాలనేమాట స్పష్టం. స్వల్పకాలమంటే కొన్ని నెలలు కావచ్చును. దీర్ఘకాలమంటే ఒకటి రెండు, మూడు సంవత్సరాలు కావచ్చును. ముమ్ముందు ఎట్టి పరిణామాలు సంభవిస్తాయో చెప్పడం కష్టం. కాని మనం మాత్రం ఎట్టి పరిణామాలనైనా ఎదుర్కొనడానికి సిద్ధంగా వుండాలి.''

శ్రీ పళ్లంరాజు స్థానంలో కౌన్సిల్‌కు కాంగ్రెస్ అభ్యర్థిగా శ్రీ ఎన్. వి. జగన్నాథం

—పార్లమెంటరీబోర్డు నిర్ణయం

హైదరాబాద్, ఫిబ్రవరి 21 :—

శ్రీ యం. పళ్లంరాజు మరణంవల్ల శాసనమండలికి ఏర్పడినఖాళీకి కాంగ్రెస్ అభ్యర్థిగా హరిజన నాయకుడు శ్రీ యం. వి. జగన్నాథమును కాంగ్రెస్ పార్లమెంటరీబోర్డు ఎన్నికచేసింది.

ఈ స్థానానికి తూర్పుగోదావరి జిల్లాపరిషత్ అధ్యక్షుడు శ్రీ తోట రామస్వామిని, ఆంధ్రప్రదేశ్ ఎన్నికల కమిటీ నామినేట్ చేసినట్లు ఆంధ్రప్రభ పాఠకులకు విదితమే.

శ్రీ బెండి కూర్మన్న మరణంవల్ల ఖాళీఅయిన శాసనసభ స్థానానికి శ్రీ తోట రామస్వామి నిర్ణయింపబడగలరని తెలియవస్తున్నది.

కాంగ్రెస్ పార్లమెంటరీబోర్డు కావించిన నిర్ణయం యిచ్చట రాజకీయవర్గాలకు ఆశ్చర్యం కలిగించింది.

ఆహార వస్తువుల అక్రమ నిల్వలు

రాష్ట్రప్రభుత్వం నిర్ణయం

హైదరాబాద్, ఫిబ్రవరి 21:— పాంపాడి, మొక్కజొన్న పిండి, గుడ్లపొడి మున్నగు బహువిధ ఆహారవస్తువులను అక్రమంగా కలిగివున్నా, క్రమంగా వినియోగించకపోయినా దండనార్హమైన నేరంగా పరిగణించవలెనని రాష్ట్రప్రభుత్వం నిశ్చయించింది.

[illegible] వీణ

ప్రధాని నెహ్రూ అప్పుడప్పుడు కొందరు తమ పాండిత్య ప్రకర్షను వెల్లడించడానికని మారు మూల పదాలనూ, వాటిని వాడుతుంటారు. అలాకాక, అందరికీ సులభంగా బోధపడే మాటలతో వ్రాయడం మంచిదే.

ఆయన ఈ విషయం ఇప్పుడే కాదు, అప్పుడప్పుడూ వెల్లడిస్తూనే ఉన్నారు.

ఇందులో సత్యం ఉన్నమాట నిజమే.

భాషకు పరమావధి ఎదిరికి బోధపడడం. మనం వ్రాస్తున్నదేదో, మన మనోగతమేమో వ్రాస్తున్నామో వారికి తెలియాలి. తన భావాలను పలువురకు తెలియజేసి, సాధ్యమైతే వారి అభిప్రాయాలను తన వైపునకు త్రిప్పుకోడానికి ప్రయత్నిస్తాడు రచయిత.

అలాంటప్పుడు, మరి తాను తాను చెప్పేది ఎదిరికి తెలియచేయలేకపోతే, ఇక అందువల్ల వచ్చే ప్రయోజనం ఉండదు.

అందులోనూ, ఏ కావ్యమో, ఏ ప్రత్యేక విషయంమీద ఏ ఉద్గ్రంథమో అయితే వేరు.

మామూలు దైనందినవార్తలో, వ్యాఖ్యలో తెలియచేయవలసిన పత్రికలంటే వాటిని భాష పడుగుపేకకూ బోధపడవలసిందే.

శ్రీ నెహ్రూ పండితులు ముఖ్యంగా హిందీ పత్రికలనే మనసులో పెట్టుకొని అన్నా, అన్ని భాషా పత్రికలకూ ఇది వర్తించేదే.

• • •

అయితే ఇందులో మరొకటి కూడా ఆలోచించవలసి ఉన్నది.

అదృష్టమో, దురదృష్టమో మన నేటి విద్యావంతులలో అత్యధిక సంఖ్యాకులు ఆంగ్లభాషా కోవిదులు.

వారికి ఆ భాష క్షుణ్ణంగా తెలిసినా తెలియకపోయినా, మామూలుగా కొన్ని పదాల సొంపులూ, వంపులూ ఉన్నా అర్థం చేసుకొని, ఆ సొగసును ఎంతో కొంత ఆస్వాదించగల శక్తి ఉన్నది.

మరి అంత విద్యావంతులుకాని, ఏ కొంతో ఆంగ్లం చదువుకున్న వారికైనా మామూళ్లు వ్యవహారంలో వచ్చే మాటలూ అవీ బాగా తెలుసు.

మరి ఆ విద్యావంతులకు తెలుగులో ఆ మాత్రం కాస్త పసిగా, కాస్త నవురుగా, కొత్త కందగల భాష వాడితే, అందులో ఉన్న సొగసును తెలుసుకొనే పాటవం సర్వథా సర్వులకూ ఉందని చెప్పలేము.

కారణం వారు ఆంగ్లంలో చేసినంత కృషి తెలుగులో చేయకపోవడమే తప్ప మరొకటి కాదు.

అదొక బ్రహ్మ విద్య కాదు. కాని, అందుకై వారు ప్రయత్నించింది లేదు.

మరి మామూలు అక్షరాస్యులసంగతంటే మరీ ఘోరం.

ఇందుమూలంగా ఏమాత్రం భక్కగా, కొత్త నడిచేరితిగా, మరీ నగ్నంగాక కాసిని బట్టలూ అవీ వేసి వ్రాస్తే, వారికి తెలియక ఇదంతా పాషాణ పద భూయిష్ఠమని తెలుగుకు మాత్రం నరికే అనే ప్రమాదం లేకపోలేదు.

• • •

ఎంత మాతృభాష అయినా ఎంతో కొంత కృషి, అధ్యయనం లేనిది వంటబట్టదు. ఎంత మామూలు సంగతులయినా, ఎంతో కొంత పదజాలం వాడక సువ్యక్తం కాదు.

ఆ పదాలు తెలుగులో కృషిచేసినవారికీ, అతి సామాన్యులే అయినా చేయనివారికి ఏ నిఘంటువులోనివో అని అనిపించనూ వచ్చు.

దీని కంతటికీ ఆ రచయితలే మూలమనడం న్యాయం కాదు.

వారికి తెలిసినంతలో అవి చాలా సామాన్య పదాలేమో. అదికాక కొన్ని కొన్ని మాటలు కొన్ని పట్టుల విధిగా వాడితేగాని బాగుండదు.

ఈ విషయపరిస్థితిని గూడా మనం మనసులో ఉంచుకుంటే, ఈ అర్థం కావడం లేదన్న గొడవలో కేవలం రచయితలదే కాక, పాఠకులకు కూడా ఎంతో కొంత బాధ్యత ఉన్నదని గ్రహిస్తే పాపం వ్రాసేవారినే తిట్టడం తగని సాహసమేమో.

• • •

వట్టి కేవలం పాండిత్య ప్రకర్ష కోసం, నాకు చాలా పదసంపద ఉన్నదని తెలియడం కోసం, మారుమూల పదాలలో తనకున్న పరిచయం అనల్పమని చెప్పడంకోసం—అన్నట్టుగా ఎవరైనా అనవసరమైనచోట అనర్థక వాగాడంబరం చూపితే అది నింద్యమే, నిష్ప్రయోజనమే.

ఏ కవిత్వంలోనో, దేనిలోనో అయినా పద్యపూర్తి కోసం ఎంతో శ్రమించి కవి ఎక్కడో మాటలతోకాక, చిన్న చిన్న మాటలతోనే అనల్పగంభీరార్థం చెప్తాడు కదా?

మరి మామూలు పాఠకుల కోసం వ్రాస్తే అతను ఆ ధర్మాన్ని పాటించ నక్కర లేదా?

ఇంతకూ తాను వ్రాసిందేదో అసలు తన చదువరులకు తెలియకపోయిన తర్వాత ఇక తాను వ్రాసి లాభ మేముంది?

అదికాక పదాల కున్నశక్తి అనంతం. చిన్నచిన్నగా కానిపించేవే కొన్ని అనల్పార్థరచనకు దోహదం చేయవచ్చు. ఇంతింత లావు, మందం ఉన్న ఉద్ఘాటనలే అనవసరంగా శబ్దించి, గుల్లమనక తుప్పుమని పడిపోనూ వచ్చు.

ఈ వివేకాన్ని రచయిత మన్నించవలసిందే. తప్పదు.

ఎటొచ్చీ వారికి మాత్రమే కాక చదువరులకూ కొన్ని మాటలు చెప్పడం మంచిదన్నది మరచిపోరాదు.

ఎంత ఏం తెలిసినా, తన మాతృభాష కొంత లోతుగా తెలుసుకోవడం తమ ధర్మమని, విధి అని మనలో కాస్త తెల్లబట్టలు వేసుకునే వారైనా గ్రహించడం అవసరం.

ఏ ఆంగ్లంలోనో, హిందీలోనో, మరొకటి లోనో చేసే కృషిలో శతాంశమైనా మనభాషలో చేయడం తప్పనిసరిగా భావిస్తే, ఏ చిక్కూ ఉండదు.

ఇలా వారూ వీరూ కూడా పూనితే తెలుగు అగ్గల కెక్కదా?

—విశ్వం

నాగార్జునసాగర్ ఎడమకాల్వ నిర్మాణం

ఈ ప్రణాళిక చివరకో, తరువాత ప్రణాళిక మొదటి సంవత్సరమో పూర్తికాగలదని

వైరాప్రాజెక్టు సభలో మంత్రి సుబ్బారెడ్డి హామీ

ఖమ్మం, ఫిబ్రవరి 20:— "నాగార్జునసాగర్ ఎడమ కాల్వ మొదటిదశలో లోగడ సాగుకు నిర్ణయించిన విస్తీర్ణం కన్న తక్కువమేర సాగుకాగలదని ప్రస్తుతం తేలినందున ఈ తగ్గిన విస్తీర్ణాన్ని రెండవ దశలో చేర్చాల్సిన మేరకు కాల్వ పొడిగిస్తూ మొదటిదశలోనే కలిపి ఈ ప్రణాళికాంతానికి పూర్తిచేయటం జరుగుతుంది. లేనిపక్షంలో వచ్చేప్రణాళికా మొదటి సంవత్సరానికైనా పూర్తి అవుతుందని హామీ యిస్తున్నాను.

"ఈ పథకం ప్రకారం ఎడమకాల్వకు సంబంధించినంతవరకు రెండవదశ అనేదిలేదు. అంతా ఒకేదశ" అని వైరా ప్రాజెక్టు రైతు మహాసభకు ప్రారంభోత్సవంచేస్తూ ఇరిగేషన్‌శాఖామంత్రి ఏ. సి. సుబ్బారెడ్డి ప్రకటించారు.

ఇవతల భాగం యావత్తూ ఎండిగాను ప్రాంతంవరకు ఈదశలోనే పూర్తి అవుతుందని, దీనికి సుమారు నాలుగుకోట్ల రూపాయల వ్యయం కాగలదని, దీనిని కేంద్రప్రభుత్వం [illegible] సుమారు కోటిన్నర వ్యయం ఎండిగాను ప్రాంతం రైతులు భరించడానికి వాగ్దానం చేశారని శ్రీ సుబ్బారెడ్డి తెలిపారు.

వైరా ప్రాజెక్టు రైతు కాంగ్రెస్ మహాసభ ప్రతినిధులు మధ్యాహ్నం సమావేశంలో వైరా ప్రాజెక్టు అభివృద్ధినిగురించి కొన్ని సూచనలు చేస్తూ ఆమోదించిన తీర్మానాన్ని శ్రీ సుబ్బారెడ్డికి అందజేశారు.

సభకు ఖమ్మంజిల్లా కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి శ్రీ హీరాలాల్ మోరియా అధ్యక్షత వహించారు. వివిధ సంస్థల పక్షాన మంత్రికీ, జిల్లాపరిషత్ అధ్యక్షులు శ్రీ వెంగళరావుకూ స్వాగత సన్మాన పత్రాలు సమర్పించబడినవి. రాష్ట్ర పంచాయితీరాజ్య అధ్యక్షులుగా ఎన్నికైనందుకు శ్రీ జలగం వెంగళరావుకి వైరా ప్రాజెక్టు రైతుల పక్షాన ప్రత్యేకంగా సన్మానం జరిగింది. మహాసభ ఆహ్వానసంఘాధ్యక్షులు శ్రీ కాజా నాగభూషణం శ్రీ వెంగళరావుకు పుష్పహారాలు, నూతన వస్త్రాలు సమర్పించి, వారి కృషిని అభినందించారు.

జిల్లాపరిషత్ అధ్యక్షులు శ్రీ వెంగళరావు మంత్రి శ్రీ సుబ్బారెడ్డిని పరిచయంచేస్తూ, వారు చాలా పట్టుదలగల అభివృద్ధి కాముకులనీ, రైతులకు ఉపయోగమైన కార్యక్రమాలు నిర్వహించడానికి తమ పదవిలోని యావత్ సమయాన్ని అధికారాన్ని వినియోగిస్తారనీ అన్నారు. వైరా ప్రాజెక్టు గిట్టుబాటుకాని ప్రాజెక్టుగా ప్రభుత్వ రికార్డులలో నమోదు అయివుండడనీ, దీని అభివృద్ధికొరకు శ్రీ సుబ్బారెడ్డి ప్రత్యేక శ్రద్ధతో కృషిచేయగలరని తాము గట్టిగా విశ్వసిస్తున్నామని శ్రీ వెంగళరావు అన్నారు.

ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ కాజా నాగభూషణం తమ స్వాగతోపన్యాసంలో "వైరా ప్రాజెక్టు అభివృద్ధికి సుదూరాలలో వున్న నాగార్జునసాగర్ రెండవదశ నిర్మాణానికి లంకెవేయటం కన్న పరిష్కారమైన నీటివరవ లేని ఈ ప్రాజెక్టు రైతులు నానా యాతనలకు గురికావలసి వస్తున్నదని చెప్పారు. నాగార్జునసాగరం ప్రథమ దశకే పదినంవత్సరాలు పట్టినప్పుడు రెండవదశను గురించి వూహించడమే సాహసమనిపిస్తున్నప్పుడు, దీనితో తమ అదృష్టాన్ని లంకెవేసుకున్న రైతులు ఉత్సాహంగా వ్యవసాయాన్ని సాగించడం [illegible] పదవరువేలయకరాల మాగాణి కేవలం [illegible] వుండే దుస్థితి [illegible] పథకాన్ని తక్షణం స్వీకరించి, అక్కడనుంచి కాలవద్వారా నీటిని వైరా ప్రాజెక్టు రిజర్వాయరు సరఫరా చేయటం జరగాలని సూచించారు.

[illegible]

విద్యుచ్ఛక్తి విషయాలు తెలుపుతూ నీటి పారుదల సౌకర్యంవున్న ప్రాంతలకు విద్యుచ్ఛక్తిని ఇవ్వటంలేదని తెలిపారు. ఈ సంవత్సరం ఆంధ్రప్రాంతానికి క్రొత్తగా విద్యుచ్ఛక్తి పథకాలేవీ లేవన్నారు. తెలంగాణాలో ఇప్పటికి 180 గ్రామాలకు విద్యుచ్ఛక్తి అందించడం జరిగిందని అంటూ యీ సంవత్సరం ఖమ్మం జిల్లాలో 18 గ్రామాలకు విద్యుత్తును సరఫరా చేయ గలిగామన్నారు. అందులో వైరాకూడా వున్నదని వివరించారు.

వైరా ప్రాజెక్టు రైతుల నీటి యిబ్బందులు నాగార్జునసాగరం ఎడమ కాల్వ మొదటిదశ పూర్తి అయేవరకు అనగా 1967 సంవత్సరానికి తొలగి పోతాయని బోధించారు.

ఎ. ఐ. సి. సి. కి శ్రీ వి. కృష్ణమూర్తి నాయుడు అప్పీలు

పి.సి.సి. అధ్యక్షుని ఉత్తర్వులపై

హైదరాబాద్, ఫిబ్రవరి 21:— కాంగ్రెస్ నుండి సస్పెండుచేస్తూ, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు తనపై తీసుకున్న చర్యపై శ్రీకాకుళం జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు అఖిలభారత కాంగ్రెసు అధ్యక్షునికి అప్పీలు చేసుకున్నారు.

ఇటీవల శ్రీకాకుళంజిల్లా పరిషత్ అధ్యక్ష పదవికి జరిగిన ఎన్నికలో శ్రీ కృష్ణమూర్తి నాయుడు అధికార కాంగ్రెసుఅభ్యర్థిపై పోటీచేసి ఒక వోటు మెజారిటీతో గెలుపొందిన విషయం పాఠకులు ఎరిగినదే.

నదీజలాల వివాద పరిష్కారానికి శ్రీ హఫీజ్ మహమ్మద్ కృషి

ప్రతిపాదనలు రూపొందించడానికి ముందు ఒరిస్సా, మధ్యప్రదేశ్ ప్రతినిధులను కలుసుకొంటారట

బెంగుళూరు, ఫిబ్రవరి 21:— కృష్ణా గోదావరి జలాల వివాద పరిష్కారానికి ప్రతిపాదనలు రూపొందించడానికి కొద్దిరోజులు ముందు కేంద్ర ఇరిగేషన్ మంత్రి శ్రీ హఫీజ్ మహమ్మద్ ఇబ్రహీమ్ ఒరిస్సా, మధ్యప్రదేశ్ ప్రతినిధులను కలుసుకొని సంప్రదిస్తారని నేడు ఇక్కడ తెలియ వచ్చినది.

మైసూరు, మద్రాస్, ఆంధ్ర, మహారాష్ట్ర ప్రతినిధులతో ఇంతకుముందే ఆయన చర్చలు జరిపి వారివారి అభిప్రాయాలు తెలిసికొన్నారు. కృష్ణా జలాలలో మైసూరుకు సరసమైన న్యాయసమ్మతమైన వాటాలభించాలన్న తమ వాదనను పునరుద్ఘాటిస్తూ మైసూరు ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప ఈవారం ఆరంభంలో తాము ఢిల్లీ వెళ్ళినప్పుడు ప్రధాని నెహ్రూకు ఒక నివేదికను అందచేసినట్లు తెలుస్తున్నది.

శ్రీ నిజలింగప్ప నేడు ఢిల్లీనుంచి ఇక్కడికి తిరిగివచ్చారు. పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ మైసూరు ప్రభుత్వం తనకు న్యాయంగా సంక్రమించ వలసిన హక్కులకు ఎట్టి పరిస్థితులలో విఘాతం కలుగనివ్వబోదని ప్రకటించారు.

శాసనమండలికి రెండవ ఉప ఎన్నిక

అవసరమైతే మార్చి 25న పోలింగు

హైదరాబాద్, ఫిబ్రవరి 21:— శాసన మండలికి జరుగనున్న రెండవ ఉపఎన్నికలో అవసరమైతే మార్చి 25వ తేదీన పోలింగు జరుగుతుంది. శ్రీ బెండి కూర్మన్న మరణంవల్ల ఈ ఉప ఎన్నిక అవసరం అయింది.

ఎన్నికల కమిషన్ మార్చి 5న ఈ ఎన్నికను గురించిన ప్రకటనను జారీచేస్తుంది. నామినేషన్ల దాఖలు చేయడానికి ఆఖరురోజు మార్చి 12, స్క్రూటినీ మార్చి 14, ఉపసంహారణలకు గడువు మార్చి 18, పోటీవుంటే మార్చి 25న పోలింగు.

శ్రీ ఎం. పర్వతరాజు మరణంవల్ల ఏర్పడిన ఖాళీని భర్తీ చేయడానికి జరుగుతున్న ఉప ఎన్నికలో పోటీవుంటే మార్చి 7న పోలింగు జరుగుతుంది.

ఆదాయంఎక్కువగావున్నా అధిక పన్నులు ఎందుకు?

రాష్ట్రబడ్జెట్‌పై శ్రీ తెన్నేటి విశ్వనాథం వ్యాఖ్య

హైదరాబాద్, ఫిబ్రవరి 21:— అత్యవసర పరిస్థితి కారణంగా బడ్జెట్ స్వరూపం అంతా కేంద్రంచే రూపొందించబడినదనీ, అందుచేత రాష్ట్రానికి అంత ప్రాధాన్యత వుండదనీ, నేషనల్ డెమోక్రాట్స్ నాయకుడు శ్రీ తెన్నేటి విశ్వనాథం ఆంధ్రప్రదేశ్ ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నిన్న రాష్ట్ర శాసనసభలో ప్రతిపాదించిన రాష్ట్ర బడ్జెట్‌పై వ్యాఖ్యానిస్తూ అన్నారు.

ఖర్చుకన్న అధికంగా ఆదాయం వున్నప్పటికీ మరింత అధికపన్నులు ఎందుకు ప్రతిపాదించారో కారణం తెలియదని ఆయన అన్నారు. పెట్టుబడి ఖర్చు అప్పులుద్వారా భరించనగునునీ, అయితే అది ఉత్పత్తి పథకాలకు లాభకారిగా వుండాలని ఆయన చెప్పారు.

పశ్చిమ గోదావరిలో రక్షణనిధికి రు. 30.5 లక్షలు వసూళ్లు

జిల్లాపరిషత్ అధ్యక్షుని ప్రకటన

హైదరాబాద్, ఫిబ్రవరి 21:— పశ్చిమ గోదావరి జిల్లాలో రక్షణ నిధికి యింతవరకు రు. 30.5 లక్షలు వసూలు అయినాయని, రు. 50 లక్షల లక్ష్యాన్ని పూర్తి చేయడానికి కృషి జరుగుతున్నదనీ, ఆ జిల్లాపరిషత్ అధ్యక్షుడు శ్రీ అల్లూరి బాపినీడు నేడు తెలియజేశారు.

ఇదిగాక 10 వేల గ్రాముల బంగారం కూడా వసూలు అయిందని ఆయన చెప్పారు.

రాష్ట్ర యిరిగేషనుశాఖ మంత్రి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డిగారిని ఏప్రియల్ మొదటివారంలో రెండు రూపాయల [illegible] తూకంవేయగలరని కూడ ఆయన అన్నారు.

గన్నవరం తాలూకాలో రు. 30,000

నిధిసేకరణ

ఉయ్యూరు, ఫిబ్రవరి 21:— ఉయ్యూరు గ్రామంలో జాతీయ రక్షణ నిధికి రు. 30,001 లు, కృష్ణా కలెక్టరు శ్రీ ఎస్. ఏ. కరీంకు సమర్పించబడింది. ఈ సందర్భంలో జరిగిన సమావేశానికి శ్రీ కాకాని వెంకటరత్నం, (ఎం. ఎల్. ఏ.) అధ్యక్షత వహించారు. కార్యదర్శి శ్రీ సీతారామారావు, తహసీల్దారు శ్రీ జె. వి. వెంకట్రావు, బ్లాక్ డెవలెప్‌మెంటు ఆఫీసరు శ్రీ వి. పూర్ణచంద్రరావు, తదితర ప్రముఖులు సమావేశానికి హాజరైనారు. దిగువ విరాళములు గన్నవరం తాలూకా రక్షణ సంఘముల తరపున సమర్పింపబడినవి.

కె. సి. పి. కార్మికులు రు. 6,800 లు, ఆకునూరుగ్రామం రూ. 2,000 లు, పెనుమత్స రు 1,950 లు, కాటూరు రు. 1,825 లు, మేడూరు రు. 1,207 లు, యెండపల్లి రు. 2,276, కపిలేశ్వరపురం రు. 2,600, కుమ్మమూరు రు. 1,076 లు, పెదవోగిరాల రు.1,250 లు, మునుసూరు రు. 1000, లంకపల్లి రు. 2,000లు, చినవోగిరాల రు.500, హనుమంతపురం రు. 1,200, గండిగుంట రు. 600, కల్వపాముల రు. 897, సందమూరు రు. 500, వేమండ రు. 545 లు.

ఉయ్యూరు రు 444, అమీనాపురం రు 426, యాకమూరు రు 500, గోపువానిపాలెము రు 300, బొళ్లపాడు రు 105, మొత్తం 30,001—00.

శ్రీ పుట్టగుంట శివరామకృష్ణారావు వందన సమర్పణతో సభ ముగిసింది.

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21:— భారత, బర్మీయా దేశాల ఒకసరిహద్దు ఒడంబడిక ... నేడిక్కడ సంతకాలు చేశారు.

కొలంబో ప్రతిపాదనలపై భారతప్రభుత్వ వైఖరికి కాంగ్రెస్ హైకమాండ్ సమ్మతి

కుల, మత సంస్థలతో, కాంగ్రెస్‌వాదులు ఎట్టి ప్రమేయం పెట్టుకొనరాదని ఆదేశం ఇవ్వడానికి నిర్ణయం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20:— చైనా - ఇండియా సరిహద్దు వివాదంపై కొలంబోసభ సూచించిన ప్రతిపాదనపట్ల భారతప్రభుత్వం అనుసరించిన విధానానికి అఖిల భారత కాంగ్రెసు కార్యవర్గం నేడు తన పూర్తి సమ్మతిని ప్రకటించింది.

కాంగ్రెసు కార్యవర్గం నేడు ప్రధాని శ్రీ నెహ్రూ ఇంట్లో సమావేశమై భారత — చైనా సరిహద్దు సమస్యను చర్చించింది. ప్రధానమంత్రి కొలంబోసభ ప్రతిపాదనలను వివరించారు.

కేంద్ర విదేశాంగశాఖ ఉపమంత్రి శ్రీ దినేష్ సింగ్ ఈవిషయంలో తయారుచేసిన నివేదికను సభ్యులకు అందజేశారు.

మంత్రుల స్థాయిలో కాశ్మీరు, తదితర సమస్యలపై భారత — పాకిస్తాన్ మంత్రులమధ్య జరిగిన చర్చలలో భారత ప్రభుత్వ వైఖరిని కూడా ఈ సంఘం ఆమోదించింది.

ఆ చర్చలలో భారత ప్రభుత్వం తరఫున పాల్గొన్న రైల్వేలమంత్రి సర్దార్ స్వరణ్‌సింగ్ ప్రత్యేకంగా ఈ సమావేశానికి హాజరై, చర్చల వివరాలను సభ్యులకు తెలియజేశారు.

కాంగ్రెసు ఆమోదించిన విధానాలను వ్యతిరేకించే జనసంఘం, హిందూ మహాసభ, ముస్లిం లీగు వంటి కుల మత సంబంధమైన సంస్థలూ కమ్యూనిస్టులూ ఏర్పాటు చేసిన సభలూ, సమావేశాలలో పాల్గొనటంగాని, సంబంధం పెట్టుకొనడంగాని చేయరాదని, కాంగ్రెసు పార్టీ సభ్యులకు ఒక ఆదేశం ఇవ్వాలని కార్యవర్గం నిర్ణయించింది.

కాంగ్రెసుపార్టీ విధానాలను బహిరంగంగా వ్యతిరేకించినకాంగ్రెసువారిని అఖిలభారత కాంగ్రెసు సంఘాధ్యక్షుడు వచ్చే కార్యవర్గ సమావేశం ముందు దానిని వుంచాలనీ ఈ సమావేశం నిర్ణయించింది.

ఏప్రిల్‌లో తిరిగి ఆరు తటస్థరాజ్యాల మహాసభ

జరిగే అవకాశంకలదని వార్త

కొలంబో, ఫిబ్రవరి 20:— చైనా ఇండియా సరిహద్దు వివాద పరిష్కారానికి గత డిసెంబరులో సమావేశమయిన ఆరు తటస్థ రాజ్యాలు ఏప్రిల్‌లో తిరిగి సమావేశమయ్యే అవకాశం కలదని 'డెయిలీ మిర్రర్' పత్రిక ప్రకటించింది. ఈ సమావేశం కయిరోలో జరుగవచ్చునని ఈ పత్రిక తెలియజేసింది.

చైనా ఇండియా ప్రధానులమధ్య సంప్రతింపులకు ప్రాతిపదికగా కొలంబో ప్రతిపాదనలను పెకింగ్‌చే ఆమోదింప చేయడానికై తిరిగి ఆరు రాజ్యాల సమావేశాన్ని ఏర్పాటు చేయుటకు చర్యలు తీసికోవడం జరుగుతున్నట్లు 'డెయిలీ మిర్రర్' పత్రిక పేర్కొన్నది.

మార్చిలోగాని ఏప్రిల్ నెల ప్రారంభంలోకాని అరబ్ రిపబ్లిక్ ప్రధాని అలీసబ్రీ పెకింగ్‌ను దర్శించే అవకాశం-వుంది.

తిరిగి కొలంబో రాజ్యాల సమావేశం జరిగే విషయమై తమకు ఏమీ తెలియదని ఢిల్లీలో భారత విదేశ వ్యవహారాలశాఖ ప్రతినిధి ప్రకటించారు.

మెదక్ జిల్లాలో కలరా ఉధృతం

హైదరాబాద్, ఫిబ్రవరి 21:— మెదక్ జిల్లాలోని గజ్వేలు, సిద్దిపేట, నరసాపూర్, నారాయణ్‌కేడ్, సంగారెడ్డి తాలూకాలలో కలరా ఉధృతంగా వ్యాపించింది. ఈ వ్యాధి ఆందోల్, మెదక్, జహీరాబాద్ తాలూకాలలోకూడావ్యాపించే అవకాశం వున్నది. నేటినుంచి 23 వ తేదీ వరకూ ఆందోల్ తాలూకా నాగశనపల్లిలో 'జాతర' జరుగుతుంది.

పొన్నేరి గ్రామం

అదిలాబాద్ జిల్లాలో ఉత్తమ పంచాయతీగా ఎన్నిక

హైదరాబాద్, ఫిబ్రవరి 21:— అదిలాబాద్ పంచాయతీసమితిలోని పొన్నేరిగ్రామాన్ని జిల్లాలో ఉత్తమ పంచాయతీగా అదిలాబాద్ జిల్లాపరిషత్ సమావేశంలో నిర్ణయించారు. జిల్లా కలక్టరు శ్రీ ఎస్. రాఘవ అధ్యక్షత వహించారు. చెన్నూరు పంచాయతీ సమితిలోని శివపురం పంచాయతీ రెండవదిగా ఎన్నికైంది.

మహబూబ్‌నగర్‌నుంచి తాండూరుకు బస్సులు

హైదరాబాద్, ఫిబ్రవరి 21:— మహబూబ్‌నగర్‌నుంచి కొడంగల్, కొసిగివీడుగా తాండూరు, హైదరాబాద్‌నుంచి తాండూరులకు బస్సులు నడపడానికి ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ వారి పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించింది.

కాజీపేటనుంచి ద్వారా — వరంగల్‌కు, విద్యానగర్‌నుంచి సచివాలయానికీ, పాత మలక్‌పేటనుంచి సెక్రటేరియేట్‌కూ బస్ రూట్లకు కూడా ప్రభుత్వం ఆమోదం తెలియజేసింది.

న్యూయార్కు ప్రత్తి

న్యూయార్కు, ఫిబ్రవరి 21:—

నిన్నటి క్లోజింగ్	34 85
నేటి ఓపెనింగ్	34.88

నల్గొండ, ఖమ్మంజిల్లా కలెక్టర్ల ప్రకటన

హైదరాబాద్, ఫిబ్రవరి 21:— ఆంధ్రప్రదేశ్ భూమిశిస్తు (అదనపు అసెస్‌మెంటు) చట్టం క్లాజు 2 ను అనుసరించి ప్రభుత్వ నీటి వనరులను నోటిఫై చేస్తూ, జనవరి 29, ఫిబ్రవరి 12 తేదీలుగల ఆంధ్రప్రదేశ్ గజెట్‌లో నల్గొండ ఖమ్మంజిల్లాల కలక్టర్లు ప్రకటించారు.

నల్గొండ జిల్లాలోని రామన్నపేట, హుజూర్‌నగర్, భోనగిరి, మిరియాలగూడా తాలూకాలు ఖమ్మంజిల్లాలోని మధిర, కొత్తగూడెం, బూర్గంపాడు, భద్రాచలం, ఇల్లందు తాలూకాలు ఈ ప్రకటనకు సంబంధించి వున్నాయి.

క్యూబా సంఘర్షణ

(1 వ పేజీ తరువాయి)

అమెరికన్ నావపై నిన్నటిదినం కాల్పులు జరిపిన క్యూబన్ విమానాలను అదుపులో పెట్టడానికి వెంటనే అవసరమైన చర్యలు గైకొనవలసినదిగా అమెరికా రక్షణ దళాలకు ఉత్తర్వులు జారీ చెయ్యబడినవని వైట్‌హౌస్ నేడు ప్రకటించింది.

క్యూబాలోని స్థావరాలకు చెందిన రెండు మిగ్ ఫైటర్ విమానాలు నిన్న సాయంత్రం అమెరికన్ నావకు చేరువలో రాకెట్లు ప్రేల్చినట్లు వార్త వెల్లడించగానే వైట్ హౌస్‌నుంచి ఈ ప్రకటన వెలువడింది.

ఈ సంఘటనపట్ల క్యూబా ప్రభుత్వానికి తీవ్ర నిరసన తెలియజేసినట్లు కూడా వైట్ హౌస్ ప్రకటనలో పేర్కొనబడినది.

రక్షణనిధికి ఖైదీల విరాళం

ఆహారం తగ్గించుకోవడంద్వారా

హైదరాబాద్, ఫిబ్రవరి 20:— రాష్ట్రంలో కొన్ని జైళ్లలోగల ఖైదీలు తమ ఆహారంలో కొంత తగ్గించుకుని రక్షణ నిధికి విరాళం ఇవ్వడానికి నిర్ణయించారు.

కరీంనగర్, మెదక్ జిల్లా జైళ్లలోని ఖైదీలు ఒకొక్కరూ ప్రతి ఆదివారం పెండగున్నర ఔన్సుల ఆహారం తగ్గించుకోవడానికి స్వచ్ఛందంగా అంగీకరించారు.

వార్సా, అట్లాంటిక్ కూటాలమధ్య నిరాక్రమణ సంధి

జెనీవాసభలో రష్యాచే ప్రతిపాదన

జెనీవా, ఫిబ్రవరి 20:— అట్లాంటిక్, వార్సా రక్షణకూటాల మధ్య నిరాక్రమణ సంధి కుదుర్చుకోడానికి ఒక ముసాయిదా ఒడంబడికను సోవియెట్ యూనియన్ తయారుచేసింది. జెనీవా నిరాయుధీకరణ సంఘం సమావేశంలో పాల్గొంటున్న ప్రతినిధులకు ఈ ఒడంబడిక పాఠం ప్రతులను నేడు పంపిణీచేశారు.

సోవియెట్ డిప్యూటీ విదేశాంగమంత్రి కుజ్నెట్సోవ్ ఈ ఒడంబడిక పాఠాన్ని నిరాయుధీకరణ సంఘం సమావేశంలో ప్రవేశపెట్టారు.

రెండు సైనిక కూటాల సభ్యదేశాలు బల ప్రయోగ చర్యలకు దిగకుండా హామీ యివ్వాలని, ఈ ఒడంబడిక పాఠం కోరుతున్నది. ప్రపంచ శాంతికి ప్రమాదం కలిగించే పరిస్థితి ఏర్పడినప్పుడు రెండు సైనికకూటాలకు చెందిన సభ్యదేశాలు కలసి సంప్రతింపులు జరుపుకోవాలని కూడా ఈ ఒడంబడిక సూచిస్తున్నది.

ఎర్రచైనా నుంచి ప్రభుత్వోద్యోగుల పలాయనం

హాంకాంగ్, ఫిబ్రవరి 21:— కమ్యూనిస్టు చైనా నుంచి గతసంవత్సరాంతంలో ఉన్నత పదవులలో వున్న పదముగ్గురు ఇంజనీర్లు, అధికారులు, చైనా తీరానికి చేరువలో ఉన్న పోర్చుగీసు వలస స్థావరం మకావోకు పారిపోయినట్లు హాంకాంగ్‌లోని ఒక చైనీస్ భాషా పత్రిక నేడు వెల్లడించింది.

చుంగ్‌షేన్ ప్రాంతంనుండి గత యేడాది అక్టోబరు 30వ తేదీన మెహారుగనకు పన్నాగంగా అర్ధరాత్రి వారు రహస్యంగా మకావోద్వీపానికి పారిపోయారట.

మకావోలో అక్కడి అధికారుల శరణుపొంది ప్రస్తుతం వారుహాంకాంగ్‌మీదుగాఫార్మోజావెళ్ళ కొనడానికి ప్రయత్నిస్తున్నట్లు ఈ పత్రిక వ్రాసింది.

క్వాంగ్‌టుంగ్ రాష్ట్రానికి చెందిన ఇండస్ట్రియల్ బ్యూరోలో ఉత్పత్తి టెక్నాలజీ విభాగానికి ప్రధానాధికారి అయిన శ్రీ కోవింగో ఈ బృందానికి నాయకత్వం వహించాడు.

ఉత్తమ పంచాయితీలు

ఏలూరు, ఫిబ్రవరి 21:— ఏలూరు డివిజన్‌లో ఉత్తమ పంచాయతీలను ఎన్నిక చేసేందుకు నియమించబడినసంఘం ఏలూరు రెవెన్యూ డివిజనల్ ఆఫీసరు శ్రీ జి. వెంకటేశ్వరరావు అధ్యక్షతన సమావేశమై ఈ క్రింది పంచాయతీలను ఉత్తమమైనవిగా ఎన్నిక చేసింది.

కామవరపుకోట సమితిలో గుంటుపల్లి పంచాయతి, పెదపాడుసమితిలో భోగాపురం పంచాయతి భీమడోలుసమితిలో కోడూరుపంచాయతి, చింతలపూడి సమితిలో పూతసముద్రం పంచాయతి, దెందులూరుసమితిలో పెదవేగి పంచాయతి, పెంటపాడు సమితిలో అలంపురం పంచాయతి, నల్లజర్ల సమితిలో కొమ్ముగూడెం పంచాయతి, గణపవరం సమితిలో వాముగుంట పంచాయతీలు.

పవర్‌పేట రైలు స్టేషన్‌లో దొంగతనం

ఏలూరు, ఫిబ్రవరి 21:— నేటి సాయంత్రం వాల్తేర్‌నుండిమద్రాసు వెళ్ళే ప్యాసెంజర్‌రైలులో ఎక్కుతూవుండగా ఒక ప్రయాణీకురాలికి చెందిన 50 నవరసుల విలువగల బంగారం వడ్డాణాన్ని ఎవరో దొంగిలించారు. కావలి వెళ్ళడానికై ఆమె, క్రిక్కిరిసివున్న ఒక పెట్టెలో ఎక్కిన ఒక నిమిషానికే తనవడ్డాణం పోయినట్లు గమనించింది. వెంటనే రైలుదిగి ఈవిషయాన్ని పోలీసులకు ఫిర్యాదుచేసింది.

విజయవాడ, ఫిబ్రవరి 20:— కేంద్ర ప్రభుత్వం నియమించిన హోటళ్ల వర్గీకరణ సంఘం తన నివేదికను వచ్చే జూన్ నెలమధ్యలో ప్రభుత్వానికి అందచేయగలదని ఆ సంఘం అధ్యక్షుడూ, యాత్రాసౌకర్యాల శాఖ డిప్యూటీ డైరెక్టరూ అయిన శ్రీ జి. ఆర్. కాడపా నేడిక్కడ తెలియజేశారు.

కరాచీ సంభాషణలు

(1 వ పేజీ తరువాయి)

వాని చివరికి జరిగిన పరిస్థితి ఏమిటంటే భారత ప్రభుత్వం తన పట్టుదలను సడలించి అనుకున్న దానికంటె ఎక్కువ సరళ వైఖరిని ప్రదర్శించిన కొద్దీ పాకిస్తాన్ గొంతెమ్మ కోరికలు మరీమరీ హెచ్చుమీరిపోయాయి.

భారత వ్యతిరేకత జీర్ణించిపోయినవారు తప్పించి మిగతావారంతా పాకిస్తాన్ అనుసరించిన ఈ వైఖరి తీవ్రంగా నిరసించారని ఇక్కడి ఆఖిలపక్షాలవారు అన్నారు.

కావలెను

రన్నింగు కండిషనులోవున్న 75 KVA ట్రాన్సు ఫార్మరు అన్ని ఫిట్టింగులతో వున్నది కావలయును.

వివరములు యీ దిగువ అడ్రసుకు తెలుపవలెను:

చోడే అప్పారావు ఇంజనీరింగు వర్క్సు.

పి. బి. నం. 8. కాకినాడ (ఆంధ్ర).

SWASTIK



1970 నాటికి చంద్రలోకయాత్ర

వాషింగ్టన్, ఫిబ్రవరి 21:— అమెరికన్ రోదసీయాత్రికుడు ఈ దశాబ్దంనాటికి (1970 నాటికి) చంద్రలోకాన్ని చేరగలుగునని అమెరికన్ రోదసీయాన శాస్త్రజ్ఞులు నేడు జోస్యం చెబుతున్నారు.

ఇక్కడ స్మిత్‌సోనియన్ ఇన్‌స్టిట్యూషన్‌లో జరిగిన ఒక ఉత్సవంలో ప్రసంగిస్తూ జాతీయ విమానయాన, రోదసీయాన వ్యవహారాలసంఘం డైరెక్టర్-డాక్టర్ కేమ్సువెబ్, డిప్యూటీ డైరెక్టర్ శ్రీ హ్యూజ్ డ్రైడెన్ పైవిధంగా జోస్యం చెప్పారు.

1962 లో చలన చిత్రాలకు ప్రభుత్వ అవార్డులు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21:— 1962లో చలన చిత్రాలకు ప్రభుత్వంఇచ్చే అవార్డులకుగాను 122 చలన చిత్రాలు 6 చలన చిత్రాలవిభాగాలు పోటీకి వచ్చాయి.

కుటుంబ నియంత్రణకు సంబంధించిన అవార్డుకుగాను కన్నడంలో ఒక ప్రచారక ప్రధాన చిత్రం పోటీకివచ్చింది.

ఏప్రిల్ 20 వతేదీన న్యూఢిల్లీలో జరుగనున్న ఒక ప్రత్యేక ఉత్సవంలో అవార్డులు పంచిపెట్టబడతాయి.

ధరలు అదుపులో పెట్టేందుకు చర్యలు

అసెంబ్లీలో ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి వివరణ

హైదరాబాద్, ఫిబ్రవరి 21:— "ధరల నదుపులో పెట్టుటకు, ఆహార ధాన్యాలను, తదితర ప్రధాన వస్తువులను వినియోగదార్లకు సరసమైన ధరకునముంగా పంపకం చేసే విషయమై ప్రభుత్వం ఒక ముఖ్య కార్యక్రమాన్ని తలపెట్టింది" అని ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నిన్న 1963—64 బడ్జెటు ప్రతిపాదనలను అసెంబ్లీకి సమర్పిస్తూ అన్నారు:

(ఆర్థికమంత్రి బడ్జెటు ప్రసంగం పూర్తిపాఠంలో చాలా భాగాన్ని 'ఆంధ్రప్రభ' నిన్ననే ప్రచురించింది. మిగతా భాగాన్ని ఈ క్రిందపొందు పరుస్తున్నాము. ఎడిటర్.)

ఆయన ఇంకా ఇలా అన్నారు: అదే, సహకార వినియోగదార్ల స్టోర్సును ఏర్పాటుచేయటం. ప్రయోగాత్మక పద్ధతిమీద అన్ని జిల్లాల ప్రధాన నగరాలలోనూ, విజయవాడలోనూ నిర్దిష్ట జీతాలున్న ప్రభుత్వఉద్యోగులకుగాను ఈస్టోర్సు ఏర్పాటు చేయబడినై. ఈ పథకం జయప్రదం అయేందుకు గాను, ప్రభుత్వం ఈ సంస్థలకు వాటాధనం క్రిందతగినంత ఆర్థికసహాయాన్ని సమకూరుస్తుంది. అలాగే నిత్య వ్యవహారాలకు కావలసిన పెట్టుబడిని, ప్రభుత్వ హామీపై స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాద్వారా బుణాలను, తగినంత నిర్వాహకసిబ్బందిని, అన్నింటికన్న ముఖ్య ప్రభుత్వ ఉద్యోగులకు కొనుగోలు పరపతికిగాను "ఫిక్సెడ్ డిపాజిట్ల"పై అడ్వాన్సులను ప్రభుత్వం సమకూరుస్తోంది. ఈ సంస్థలు రిజిస్టరు చేయబడినై. పనిచేయటంకూడ ప్రారంభించాయి. క్రమేణ వీటిని యింకా కొన్ని కేంద్రాలలో కూడా ఏర్పాటు చేయాలని వుంది. అయితే ఈ పథకానికి రెండేళ్ల కాలానికి రూ. 32.80 లక్షల వ్యయం కావాలి — స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు రూ. 56 లక్షలదాకా ఇవ్వవలసిన హామీ కాక.

ఇక ప్రజల సౌకర్యంకోసం కూడా ప్రభుత్వం మరొక పథకాన్ని మంజూరు చేసింది. ఈ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం సూచించింది. దీని ప్రకారం, 50,000 లకు మించిన జనాభా ఉన్న పెద్ద నగరాలలో, బస్తీలలో వినియోగదార్ల స్టోర్సు ఏర్పాటు చేయబడుతై. ప్రస్తుత సంవత్సరంలో అయిదు బస్తీలలో ఈ పథకం అమలు జరుపబడుతోంది. 1963—64 లో మరొక 11 బస్తీలలో ప్రవేశపెట్టబడుతుంది. 1962—63 లో ఇందుకు అయ్యే రూ. 18.77 లక్షలను, 1963—64 లో అయ్యే రూ. 52.51 లక్షలను కేంద్ర ప్రభుత్వం భరిస్తుంది.

ధరలను అదుపులో పెట్టేందుకు, దేశంలోని తరుగు ప్రాంతాలకు సహాయపడటానికి తగినంతగా ఆహార ధాన్యాలను నిలవచేయాలని కేంద్ర ప్రభుత్వం నిశ్చయించింది. కేంద్ర ప్రభుత్వపు సూచనపై, రాష్ట్ర ప్రభుత్వం 1963 లో 2½ లక్షల టన్నుల బియ్యాన్నిపోగుచేయటానికై పూనుకున్నది. ఇందుకు తగిన మొత్తాన్ని కేంద్ర ప్రభుత్వం సమకూరుస్తుంది. ఈ విధానాన్ని స్వచ్ఛంద—నిర్బంధ పద్ధతి ప్రకారం తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు, నెల్లూరు, నిజామాబాద్, వరంగల్ జిల్లాల్లో కూడా అమలు జరపాలని వుంది.

కేంద్ర ప్రభుత్వ విధానాన్ని అనుసరించి, రాష్ట్ర ప్రభుత్వం కూడా ఖర్చులో పొదుపుకు గాను ఖచ్చిత విధానాలను అనుసరిస్తోంది. పెద్ద పెద్ద కట్టడాలపై ఖర్చు ఉండదు. అలాగే ప్రభుత్వ ఆఫీసులలో స్టేషనరీ వగైరా విషయాలలో దుబారా నివారించ బడుతుంది. సిబ్బంది బదిలీలు తగ్గించబడుతై. అధికారపరంగా జరిగే వినోద కార్యక్రమాల ఖర్చుకూడా తగ్గించబడుతుంది. అలాగే కట్టడాల నిర్వహణ వగైరావిషయాలలో కూడా. రూ. 1 న్నర కోట్లు ఖర్చు కాగలదని అంచనావేయబడిన సెక్రెటేరియెట్ భవన నిర్మాణము కూడా వాయిదా వేయబడినది. ఈ అత్యవసర పరిస్థితి సమయంలో, యుద్ధ కృషితో ప్రత్యక్ష సంబంధంలేని కొత్త ఉద్యోగాలపై ప్రభుత్వం ఇంచుమించు నిషేధాన్నే నిర్దేశించింది. చేతనైనంతవరకు ఇప్పటి ఉద్యోగాలవిషయంలో కూడా ఖర్చు తగ్గించాలనే ఉద్దేశం 1963—64 లో అన్ని శాఖలకు సంబంధించిన కంటింజెన్సీలు, ప్రయాణపు అలవెన్సులకు వర్తించే బడ్జెట్ కేటాయింపులో 10 శాతం మినహాయింపును అమలు జరపాలని ఉద్దేశించబడింది. ఈ చర్యలన్నిటి ఫలితంగా ప్రభుత్వ ఖర్చులో సుమారు కోటి రూపాయలు పొదుపు కావచ్చునని అనుకొంటున్నాం.

ముగింపు

మన ఆర్థిక పరిస్థితిని, క్రియారంగంలో మనం సాధించిన విజయాలకు, మన ఆశయాలకు, జాతీయ అత్యవసర పరిస్థితిలో మూడవ పంచవర్ష ప్రణాళిక ఆర్థిక వనరులకు సంబంధించి సమగ్ర పూర్తి చిత్రాన్ని మీకు ద్యోతకం చేయటానికి ప్రయత్నించాను. ఇప్పుడు ప్రణాళికను యుద్ధ కృషితో ఏకం చేయటం జరిగింది. కాబట్టి ప్రణాళికను అమలు జరపటమనేది మన దేశభక్తికి నిదర్శనమన్నమాట. దేశరక్షణ అవసరాలకే అగ్రస్థానం అనుకోండి మరి పౌరుల అవసరాలు ఈ దేశరక్షణ అవసరాలకు లోబడివుండాలి. మనం ఏకదీక్షతో నిలబడి, దేశరక్షణ కృషి పూర్తిగా జయప్రదం అయ్యేట్టు చూడాలి. మన అవసరాలను తగ్గించుకోవాలి. 1940 లో జర్మనీతో యుద్ధంలో చిక్కుకున్న యునైటెడ్ కింగ్డమ్ పరిస్థితిలోనే వుంది మన దేశం కూడా యిప్పుడు. మామూలు సమయాల్లో అత్యంత భారమనిపించే బాధ్యతలకు ఇలాంటప్పుడు ప్రజలు పూనుకొనక తప్పదు. యుద్ధ కృషిలో దేశం ఎలా పాల్గొనవలసింది ప్రఖ్యాత బ్రిటిష్ ఆర్థిక శాస్త్రవేత్త అయిన జాన్‌మేనార్డ్ కేన్స్ ఇలా చెప్పాడు:

"శాంతికాలంలో రొట్టె (వినియోగ ఖర్చు) పరిమాణంచేసే పనిపై ఆధారపడి వుంటుంది. కాని యుద్ధకాలంలో మాత్రం రొట్టె పరిమాణం ఖచ్చితంగా పరిమితమై వుంటుంది. మనం ఇంకెక్కువగా కృషి చేయటం, ఇంకా బాగా పోరాడటం కోసంగాని, ఇంకెక్కువగా అనుభవించటానికి కాదు. కాబట్టి మన మామూలు వినియోగం తగ్గాలి"

ఈ సందర్భంలో ఈ ఉదాహరణ మన విషయంతో ఎంతో ఉచితంగా ఉందని నాకు తోస్తోంది. ఎందుకంటే యుద్ధ కృషితో జత పరచబడిన మన ప్రణాళిక పరిమాణం మాత్రం ఖచ్చితంగా నిర్దిష్టమైనట్టిది. మనం మన క్రియాశక్తిద్వారా, త్యాగశీలం ద్వారా ప్రణాళికా లక్ష్యాలను సిద్ధించుకోవాలి. ఈనాడు త్యాగానికి పరిమితి అంటూ లేదు. ఎందుకంటే ప్రజాస్వామ్యం, శాంతియుత సహజీవనం, ఇవేకాదు నీతి నియమాలు లేని ద్రోహబుద్ధికల శత్రువు వలన మన స్వాతంత్ర్యము, మన జీవనవిధానము ముప్పుకు గురికానున్నవి. దేశరక్షణ కృషిలో పాల్గొనటం అంటే, మన ఉనికినే, మన స్వాతంత్ర్యాన్నే కాపాడుకొనటం అన్నమాట. ఎందుకంటే దేశమే నిర్జీవమైతే ఒక జీవించేదెవరు? అలా కాక దేశమే అమరంగా ఉంటే, మరణించేదెవ్వరు? పరమేశ్వరుడు మనకు తోడ్పడుగాక!

జై హింద్!

సంగ్రహ ప్రకటనలు

కావలెను

రేడియోలు, కుట్టు మెషీనులు, తాళములు, ఎలెక్ట్రికల్ సామాన్లు వగైరాలకు ఆర్డర్లు బుక్‌చేయుటకు నెల 1కి రు. 250/—ఆపైన ట్రావెలింగ్ ఎలవెన్సులు మీద లేదా కమీషన్ పద్ధతి మీద ట్రావెలింగ్ ఏజంట్లు కావలెను. దిగువ అడ్రెసుకు వ్రాయండి.

GEMINI TRADERS (A.A.) Box 1607. DELHI-6.

అప్పులు

రు. 9,600 వరకు అప్పు వ్యక్తిహామీలమీద ఏర్పాటు చెయ్యబడును. తేలిక వాయిదాలలో తీర్చవచ్చును. ఉచిత వివరములకు స్వంత అడ్రెసు వ్రాసి, స్టాంపు అంటించిన కవరు పంపండి.

KUBER CO., Box. 1268, DELHI.

కావలెను

పేరొందిన ఆర్టుసిల్కు, కాటన్ జంపకానాలకు, దుప్పట్లకు, కమీషన్ ఏజంట్లు కావలెను. సాదయప్ప చెక్కుపెల్లప్పు, భవాని, తమిళనాడు.

టెండరు నోటీసులు

జిల్లా పరిషత్తు, విశాఖపట్నం

విశాఖపట్నం జిల్లాపరిషత్తు యాజమాన్యములో నున్న కార్యాలయము ఉపయోగార్థమై ముద్రణ బైండింగు పనులు చేయుటకు విశాఖపట్నం జిల్లాపరిషత్తు కార్యదర్శి వారిని ఉద్దేశింపబడి, సీలువేసిన ప్రత్యేకపు టెండర్లు ఈదిగువ ఆఫీసునకు 15—3—63 సాయంకాలము 3 గంటలకుగాని అంతకు ముందుగాని చేరునట్లు పంపించవలెను. ఆ దినము సాయంకాలము 4 గంటలకు జిల్లాపరిషత్తు ఆఫీసులో కార్యదర్శి గారిచేవల్ల తెరువబడును. పూర్తి షరతులు టెండరు ఫారముకు 1 రూపాయి మనియార్డరు ద్వారా కట్టి పొందవచ్చును.

ఆదిల్‌బేగ్, కార్యదర్శి, జిలా పరిషత్తు, విశాఖపట్నం.

పంచాయతీసమితి ఆఫీసు, రామకుప్పం

ఈ దిగువ కనుపరచిన పనులకు సీలువేయబడిన టెండర్లు 25—2—63 వ తేదీ సాయంకాలం 3 గం.లవరకు క్రింద కనుపరచిన వారిచే అంగీకరించబడును. మరి అదేదినం సాయంత్రం 4—30 గంటలకు టెండర్లు తెరువబడును.

విజలాపురం రోడ్డు 10/0నుంచి13/0కు స్పెషల్ రిపేర్లు
ఎస్టిమేటు మొత్తం రు. 6,000—
డిపాజిట్టు రు. 300—
విజలాపురంరోడ్డు 10/0 నుంచి 19/0కు స్పెషల్ రిపేర్లు.
ఎస్టిమేటు మొత్తం రు. 12,800—
డిపాజిట్టు రు. 640—

తదితర షరతులు రామకుప్పం పంచాయతీ సమితి ఆఫీసు పనిజరుగు కాలమునందు తెలుసుకోవచ్చును.

(సం) ఆర్. సుబ్రహ్మణ్యం. బ్లాక్‌డెవలప్‌మెంట్ ఆఫీసర్, రామకుప్పం

వేలం నోటీసు

చినగంజాం పంచాయతీ

గుంటూరు జిల్లా, బాపట్ల తాలూకా, చినగంజాం పంచాయితీకి సంబంధించిన, దినసరి కూరగాయలు, మాంసపు మార్కెట్లు మరియు బంక్ల స్థలములో 1963—64 సం.కు సీజ వసూలు చేసుకొనే హక్కు ది. 25—2—63 తేది సోమవారం సాయంత్రం 3 గంటలనుండి సదరు పంచాయితీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు వారిచే గాని, వారిచే అధికారము పొందినవారిచేగాని, పంచాయితీ ఆఫీసు ఆవరణలో బహిరంగంగా వేలం వేయబడును. వేలపు షరతులు, తదితర వివరములు పంచాయితీ ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును.

టెండరు నోటీసు

ఈ క్రింద తెలిపిన పనులకు సరియగు టెండరు డిపాజిట్టు కట్టిన రసీదులతో, సీలు వేసిన టెండర్లు, ఈ క్రింద సంతకము చేసిన వారిచేగాని లేక వారి అధికారము పొందినవారిచే గాని ది.27—2—63 బుధవారం సాయంత్రం 4 గంటలవరకు తీసుకొనబడి 4—30 గంటలకు హాజరైన టెండరుదారుల సమక్షములో తెరువబడును.

1. 1963—64 సం.కు పంచాయితీ ఏరియాలో నిర్ణయించిన స్థలములో 15 వీధిలెక్కు పెట్రోమాక్సులైట్లు వెలిగించుట టెండరు డిపాజిట్టు రు. 100—

నోటు: పై పనివివరములు, షరతులు ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును.

2. 1963—64 సం.కు కిరసనాయిల్ సప్లయి టెండరు డిపాజిట్టు రు. 25—

(సం) కె. ముత్తేశ్వరరావు, కార్యనిర్వహణాధికారి, చిన్నగంజాం పంచాయితీ.

కావలెను

ఒక మంచి సెకండ్‌హాండ్ ప్యాసెంజర్ పికప్ వాన్ వెంటనే కావలెను. కెపాసిటి 15 మంది మనుష్యులకు. డీసెల్ అయితే మంచిది. పూర్తి వివరములతోవెంటనేదిగువఅడ్రెసుకు వ్రాయండి. బాక్సు నం. 254 ఎం. కేరాఫ్ ఆంధ్రప్రభ లిమిటెడ్, మద్రాసు—2.

పుస్తకములు

14 భాషల బోధిని. ఇంటివద్ద ట్యూటరు లేకుండ, స్పెన్, జపాన్, అరబము, ఫ్రెంచి, రష్యన్ వగైరా 14 భాషలు నేర్చుకొనండి. ధర రు. 8/— వి. పి. పి. చార్జిలు రు. 2/—

GEMINI'S (A.P.8) Box No. 1607 Delhi.

ప్రకటనలు

తెనాలి—గుంటూరు—విజయవాడలకు కేంద్రముగా బస్‌రూట్లకున్నూ, రోడ్డు, రైల్వే, కాల్వల ప్రయాణ రవాణాలకున్నూ కూడలి—నీరు, కరెంట్, లేబరు సదుపాయములుగల నందివెలుగులో 2,000 చ. గ. ఖాళీస్థలములో వున్న విశాలమైన భవనము లఘుపరిశ్రమలు, గ్రామపరిశ్రమలు స్థాపించుటకు తగిన షరతులతో అద్దెకివ్వబడును. వివరములకు పి. బి. నెం. 1905, ఆంధ్రప్రభ, విజయవాడకు వ్రాయవలెను.

శ్రీ శ్రీ లక్ష్మీనృసింహస్వామి దేవస్థానం యాదగిరిగుట్ట బ్రహ్మోత్సవ సందర్భములో జరుగు సాహిత్య సంగీత సభల నిర్వహణము ఈ సంవత్సరము అనగా 1963 లో ఆత్యయిక పరిస్థితులవల్లను, ప్రభుత్వ వుత్తర్వుల ననుసరించి ఈ క్రింది మార్పులు చేయబడినవి.

1. సాహిత్య సభలు:

సాహిత్య సభలలో పాల్గొను పండితులు, కవులు మొదలగువారు కమిటీచే నిర్ణయింపబడి ఉపన్యసించిన వారలకు మాత్రమే వేదికావకాశమును లభించును. ఆహ్వానాలు పంపనివారికి యేవిధమైన అవకాశములుండనేరవు.

2. సంగీత సభలు:

సంగీత సభలకు సంబంధించిన విద్వాంసులు అనగా, గాయకులు, హరిదాసులు మొదలగువారు ప్రథమతరగతికి చెందినవారికి మాత్రమే సభలలో పాల్గొను అవకాశ మివ్వబడును. గత సంవత్సరములలో వలె రెండవతరగతి మూడవ తరగతి వారలకు వేదికపై ఏవిధమైన అవకాశము లుండనేరవు.

కావున ఈ సంవత్సరము ప్రథమతరగతివారు మాత్రమే పాల్గొనవలయును.

పై నిర్ణయాలను కళాకారులు దృష్టిలో నుంచుకొని సక్రమముగా పాటించగలరని కోరుచున్నాను.

వై. బసవయ్య, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు., శ్రీ లక్ష్మీనృసింహస్వామి దేవస్థాన కమిటీ, యాదగిరిగుట్ట తరఫున.

వరంగల్ జిల్లా, హన్మకొండ, నక్కలగుట్ట కాపురస్థులు తుంగతుర్తి నర్సింహారావుగారి కుమారుడు వెంకటకృష్ణశాస్త్రి తెలియచేయునది ఏమనగా!

నేను 14—7—1355 ఫసలీన దాస్యం వెంకటయ్య, లంకా వెంకట్రామయ్య, రాపాక వెంకటేశ్వరరావు గార్లపేర జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ రిజిష్ట్రీ చేసియున్నాను. దాస్యం వెంకటయ్య, పవర్ ఆఫ్ అటార్నీ యిచ్చిన నాలుగు మాసములకే నా పనినుండి మానుకొనియున్నాడు. లంకా వెంకట్రామయ్య 6 సంవత్సరముల క్రితం పని మానుకొని, సంవత్సరము క్రితము చనిపోయినాడు. రాపాక వెంకటేశ్వరరావు కొద్దికాలం నుంచి నా పని మానుకొని వేరేపని చేసుకొను చున్నాడు. కావున వారి కిచ్చిన జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ యీ రోజునుంచి రద్దుపరచబడ్డినది.

తుంగతుర్తి వెంకటకృష్ణశాస్త్రి.

వరంగల్ జిల్లా, హన్మకొండ, నక్కలగుట్ట కాపురస్థులు తుంగతుర్తి నర్సింహారావుగారి కుమారుడు వెంకటకృష్ణశాస్త్రి తెలియచేయునది ఏమనగా!

నేను, నాకు సంబంధించిన నర్సింహారావుకు గార్డియన్ మధురాబాయమ్మ, రాపాక రత్తమ్మ, మెట్టపల్లి దుర్గమ్మ, మెట్టపల్లి వెంకటేశ్వర్లు అందరు కలసి కృష్ణాజిల్లా, గుడివాడ తాలూకా కాపురస్థులు మెస్సర్సు విజయలక్ష్మి ట్రేడింగ్ కార్పొరేషన్ ఫారం తరఫున మేనేజింగ్ పార్ట్నరుగా పనిచేసిన యన్. వి. యస్. ప్రసాదరావు గారికి ఫరం మరియు మామధ్య జరిగిన కర్రపల్లి ఫారెస్టు కలప కంట్రాక్టు వ్యవహారము మాపేర నడుపుటకు జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ 15—10—60 న హన్మకొండ సబ్‌రిజిస్ట్రారు వారి ఆఫీసులో రిజిష్ట్రీ చేసియున్నాము. సదరు విజయలక్ష్మి ఫరం 14—11—62 న అందరు పార్ట్నర్సు సమ్మతిన డిజాలువు చేసుకొని దస్తావేజు వ్రాసి మాకు యిచ్చియున్నారు. మరియు ఫరం, మామధ్యన జరిగిన కాంట్రాక్టును రద్దుపరచుకొనియున్నాము. కావున యన్. వి. యస్. ప్రసాదరావుగారికి వ్రాసి యిచ్చిన జనరల్ పవరు ఆఫ్ అటార్నీ 14—11—62 నుంచి రద్దుపరచబడ్డినది.

తుంగతుర్తి వెంకటకృష్ణశాస్త్రి.

రామచంద్రపురంలో భారీ విద్యుత్ పరికరాల కర్మాగారం ప్లానును చెకొస్లొవేకియా రాయబారి డాక్టర్ ఇవాన్ రొహాల్ ఇల్‌కివ్ మంగళవారంనాడు పరిశీలించారు. ఈ చిత్రంలో రాష్ట్ర ఆర్థికశాఖా మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, ప్రాజెక్టు ఇంజనీరు శ్రీ రామారావు ప్రభృతులు వున్నారు

ప్రెసిడెంట్ నాసర్‌కు ప్రధాని నెహ్రూ లేఖ

కైరో, ఫిబ్రవరి 21:— యునైటెడ్ రిపబ్లిక్‌లోని ఇండియా రాయబారి శ్రీ అజీవ్ హుస్సేన్, నిన్నయిచ్చట అరబ్ రిపబ్లిక్ మంత్రివర్గమండలి అధ్యక్షుడు శ్రీ అలీసాబ్రీని కలుసుకొని, ప్రెసిడెంట్ నాసర్‌కు, భారతప్రధాని నెహ్రూ వ్రాసిన లేఖను సమర్పించారు.

కొలంబో ప్రతిపాదనలను చైనాచే అంగీకరింపచేయడానికి, ఇండియా చైనాలను సంప్రతింపులకు పూనుకొనేటట్లు చేయడానికి, ఆరుతటస్థ రాజ్యాలు కావించిన కృషిని గురించి భారతప్రధాని నెహ్రూ తమలేఖలో ప్రస్తావించినట్లు అభిజ్ఞవర్గాలద్వారా తెలియవస్తున్నది.

గతవారం, భారతవిదేశవ్యవహారాలశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్. కె. నెహ్రూ, ప్రెసిడెంట్ నాసర్‌ను కలుసుకొని, ప్రధాని నెహ్రూ, నాసర్‌కు వ్రాసిన లేఖను, స్వయంగా ఆయనకు అందచేశారు.

నిన్న ఇండియారాయబారి అందచేసిన లేఖ ఇదివరకు ప్రధాని నెహ్రూ వ్రాసిన లేఖకు, వ్యాఖ్యానం వంటిదని తెలియవస్తున్నది.

1962 లో ఇండియాకు అమెరికా సహాయం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21:—1962 వ సంవత్సరంలో ఇండియాకు అమెరికా మంజూరు చేసిన సహాయం మొత్తం 58 కోట్ల 11 లక్షల డాలరు అని ఆర్థికమంత్రి శ్రీ మురార్జీ దేశాయ్ నేడు లోకసభలో వెల్లడించారు.

దేశరక్షణనిధికి కేరళలో వసూళ్లు రు. 155 లక్షలు

త్రివేండ్రం, ఫిబ్రవరి 21:— కేరళ రాష్ట్రంలో జాతీయ రక్షణ నిధికి ఫిబ్రవరి 18 వ తేదీనాటికి రు. 154.89 లక్షలు వసూలు అయినట్లు నేడిక్కడ అధికారరీత్యా ప్రకటించబడింది.

'ఇండియా అడగనిదే మాకు మేమై సైనిక సహాయం చేయడంలేదు'

—రాయబారి గాల్‌బ్రైత్ స్పష్టీకరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21:—

భారతదేశం అడగనిదే దానికి అమెరికా సైనికసహాయం చేయడంలేదని, సైనికసహాయం విషయంలో తనకేమి కావలసి ఉన్నదో ఇండియాయే నిర్ణయించుకొనవలసి వుంటుందని ఇండియాలోని అమెరికా రాయబారి కెన్నెత్ గాల్‌బ్రైత్, నిన్న యిచ్చట తెలియచేశారు.

తన ప్రకటన గగన తలరక్షణ సమస్యకు కూడా అనువర్తించగలదని, విమానాలను సప్లయ్ చేయడంలో అమెరికా తనంతట తానుగా ఎట్టి ఏర్పాటును కావించడంలేదని, భారతదేశం కోరినంత మేరకు మాత్రమే సహాయపడుతున్నదని ఆయన వివరించారు.

విమానాల సప్లయ్ సమస్యకు బ్రిటన్ కెనడా ఆస్ట్రేలియాలతో కలసి అమెరికా పరిశీలిస్తున్నదని, అంతకు తప్ప దీనిని విధిగా అమెరికా నిర్వర్తించవలసిన అగత్యం లేదని ఆయన అన్నారు.

కాశ్మీర్ సమస్యపై ఇండియా పాకిస్తాన్‌ల అభిప్రాయ భేదాలను సక్కబరచుకొని ఒక పరిష్కారం కుదుర్చుకొనడం ఇండియా పాకిస్తాన్‌లకు మాత్రమే సంబంధించినదని, ఇట్టి పరిష్కారాన్ని కుదుర్చుకొనవలసినదిగా ఉభయదేశాలను తొందరపెట్టడమో, లేక ఒడంబడికకుదర్చడానికి ప్రయత్నించడమో, బ్రిటన్ అమెరికాల పనికాదని, ఆయన పేర్కొన్నారు. ఇండియా పాకిస్తాన్‌లకు ఒప్పందం కుదిరితేనే ఇండియాకు సహాయం చేయగలమని అమెరికా ఎన్నడూ ఎట్టి షరతు విధించలేదని ఆయన తెలియచేశారు.

చైనా దురాక్రమణను ప్రతిఘటించడానికై భారతదేశానికి అమెరికా సహాయం చేయడం, ఇండియాకు తాను కావిస్తున్న ఆర్థిక సహాయం దృష్ట్యా తార్కికంగా సమంజసమైనదని ఆర్థిక సహాయ పర్యవసానమే సైనిక సహాయమని ఆయన తేటపరిచారు.

బృహత్తర సహాయంలో, రక్షణకై సహాయం అందచేయడం ఒక భాగం అని, అయితే సైనిక సహాయం విషయంలోగాని, విమానాలపట్ల సప్లయ్‌లోకాని తానివిధంగా ఏర్పాటు చేయగలనని అమెరికా సూచించినదని, భారతదేశ వాంఛను పురస్కరించుకొని మాత్రమే, అమెరికా సహాయం చేస్తున్నదని, ఆయన స్పష్టీకరించారు.

అమెరికా సైనిక సహాయం అందచేస్తున్నదే కాని, సైనిక స్నేహాన్ని వాంఛించడంలేదని ఆయన వివరించారు.

ఇండియా చైనా దురాక్రమణను గురించి ప్రస్తావిస్తూ చైనా రాజకీయ ప్రచారం భారతదేశ వ్యతిరేకతనే ప్రధానంగా దృష్టిలో పెట్టుకొన్నదని, ఆసియాలో ఇండియా వంటి బలమైన పెద్ద దేశం వుండడం, చైనాకు "కన్నెర్రగా" వున్నదని, అంతేగాక తను విప్లవాన్ని ఎగుమతి చేయవచ్చునని చైనా సిద్ధాంతవేత్తలు నమ్ముతున్నారని, అందుకై చైనా, ఇండియాపై దండయాత్ర జరిపినదని, బలప్రయోగంద్వారా తను విప్లవాన్ని ఇతర దేశాలకు ఎగుమతి చేయవచ్చుననే తన ఉద్దేశాలను చైనా నాయకులు, బహిరంగంగానే ప్రకటించారని, చైనా నాయకుల ప్రకటనలలోని ప్రత్యక్షరాన్ని మనం నిజమని భావించాలని ఆయన అన్నారు.

కనుకనే చైనా ప్రమాదం తాత్కాలికమైనది కాక అది ఎల్లవేళలా వుంటుందని, భారత నాయకులు ప్రకటించారని, చైనా దురాక్రమణకు గురి అవుతున్న దేశం, దానిని ఎదుర్కోవాలంటే తగినంత బలాన్ని సమకూర్చుకోవాలని, సైనికంగానే కాక, ఆర్థికంగా, సాంఘికంగా పటిష్టమైన వ్యవస్థను సాధించుకోవాలని ఆయన వక్కాణించారు.

ప్రాజెక్టులక్రింద పడిన భూములకు పరిహారం

ఏడాదిలోపల యివ్వగలమని మంత్రి శ్రీ సుబ్బారెడ్డి ప్రకటన

హైదరాబాద్, ఫిబ్రవరి 20:— కొన్ని ఇబ్బందులవల్ల అనేక సంవత్సరాలుగా ప్రాజెక్టుల క్రిందపడిన భూముల స్వంతదార్లకు ప్రభుత్వం యివ్వలేని పరిహారాలు ఒక సంవత్సరంలోగా యివ్వగలదని ఇరిగేషన్ మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి నేడుశాసనసభలో ప్రకటించారు.

వేములవాడ ప్రాజెక్టు, బైతుపల్లి ప్రాజెక్టుల క్రింద నీటమునిగే పొలాంతాలూకా భూధారులకు చెల్లించవలసిన నష్టపరిహారంపై వచ్చిన అనేక అనుబంధ ప్రశ్నలకు జవాబిస్తూ శ్రీ సుబ్బారెడ్డిపై ప్రకటన చేశారు.

బైతుపల్లి, వేములవాడు ప్రాజెక్టులక్రింద పడిపోయిన భూములకు పరిహారం యింతవరకు ప్రభుత్వం చెల్లించలేదని ఆయన వెల్లడించారు. మెట్ట భూములకుఎకరానికి50రూపాయలు చొప్పున మాగాణి అయితే ఎకరానికి 350 రూపాయలు చొప్పున పరిహారం చెల్లించబడుతుందన్నారు. ఇన్ని సంవత్సరాలకు వడ్డీ కూడా యిచ్చేనిర్ణయం ఆలోచించడానికిఆయన అంగీకరించారు.

ఈ పరిహారానికి భూములపై వచ్చే ఆదాయం కూడా కలపాలని శ్రీ తమ్మిన పోతరాజు (కమ్యూ) సూచించగా 'అంతటి మా అభివృద్ధి పథకాన్ని మేము విరమించుకోవచ్చు'అని శ్రీ సుబ్బారెడ్డి అన్నారు.

తెలంగాణాలకు చెందిన వేములవాడుపున్నగు ప్రాజెక్టుల తాలూకు భూముల ధరలు సరిగా తెలియవని వాటి తాలూకు వ్యవహారాలన్నీ నైజాం పాలనలో జరిగినవని, పరిహారం నైజాంనుంచి స్వీకరించేవిషయంకూడా ప్రభుత్వం పరిశీలించగలదని శ్రీ సుబ్బారెడ్డి వివరించారు.

వ్యవసాయ వస్తువుల ధరల సలహాసంఘం నియామకం

రాజ్యసభలో ఆహారమంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20:— ప్రణాళికా సంఘానికి చెందిన వ్యవసాయ ఉపసంఘం సూచనల ననుసరించి వ్యవసాయ వస్తువుల ధరలసలహా సంఘ నియామకంపై ఇంతవరకూ ఎలాంటి నిర్ణయం జరుగలేదని కేంద్ర ఆహారమంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ నేడు రాజ్యసభలో తెలియజేశారు.

శ్రీ ఎస్. ఎన్. మిశ్రా అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్తూ ఈ నిర్ణయానికి వచ్చేముందు ప్రభుత్వం, పంటలు మొదలైన ఇతర అంశాలను గురించి ఆలోచించవలసి వున్నదని చెప్పారు.

శ్రీ మిశ్రా: నాకు తెలిసినంత వరకూ ఈ సమస్య చాలాకాలంగా తేలకుండా వున్నది.

మంత్రి: ఆలస్యం అయినందువల్ల ఏమీ నష్టంలేదు. సక్రమమైన నిర్ణయం తీసుకోకపోతే మరింత హాని కలుగుతుంది.

అలీసాగర్‌లో ఫిలిం షూటింగ్

నిజామాబాదు, ఫిబ్రవరి 13:— ప్రఖ్యాత తెలుగుచిత్ర నిర్మాణసంస్థ అన్నపూర్ణ ప్రొడక్షన్సువారు తాజాచిత్రం "చదువుకొన్న అమ్మాయిలు" చిత్రంలోని ఒకపాటను నిజాంసాగర్, అలీసాగర్ ఉద్యానవనములో చిత్రీకరణ కావించారు.

ముఖ్యనటీనటులు శ్రీ నాగేశ్వరరావు, శ్రీమతి సావిత్రి, కుమారి కృష్ణకుమారి షూటింగులో పాల్గొన్నారు. (మ. వి)

• • •

నిజామాబాదు, ఫిబ్రవరి 13:— బోధన్ బస్‌స్టాండులో 10 వ తేది రాత్రి బోధన్ సమితి ఉపాధ్యాయ బృందముచే "అల్లూరి సీతారామరాజు" నాటకం ప్రదర్శింపబడింది. (మ. వి)

ఇంజనీరింగ్, అటవీ వైద్య, విద్యాశాఖలకు అఖిలభారత సర్వీసులు

—ఏర్పాటుకు రాష్ట్రప్రభుత్వం సమ్మతి

హైదరాబాద్, ఫిబ్రవరి 21:

రాష్ట్రాలవారికి తగినంతగా ఉద్యోగాలు కేటాయించబడేపక్షంలో అటవీ, వైద్య, ఇంజనీరింగు, విద్యాశాఖలలో 'అఖిలభారత సర్వీసులు' ఏర్పాటుచేయడానికి రాష్ట్ర మంత్రివర్గం నేడు అంగీకరించింది.

ఇటీవల కన్యాకుమారిలో జరిగిన దక్షిణ ప్రాంతీయ మండలి సమావేశంలో లాంఛనంగా ఈ విషయం ప్రస్తావించబడిన సంగతి పాఠకులకు తెలిసినదే. ఇందు విషయమై రాష్ట్ర ప్రభుత్వాల అభిప్రాయాలను వెల్లడించవలసిందిగా కేంద్రం కోరింది. పై శాఖలకు చెందినంతవరకు అఖిల భారత సర్వీసుల ఏర్పాటుకు చాలా రాష్ట్రాలు తమ సమ్మతి తెలియజేశాయి.

అఖిల భారత సర్వీసులకు సంబంధించిన రాజ్యాంగంలోని 312 వ ఆర్టికల్ ప్రకారం రాజ్యసభలో ఓటింగుద్వారా ఆమోదం కావలసి వుంది. ఇదింకా పెండింగులోనుంది ఆమోదించడానికి రాష్ట్రాల సమ్మతి అత్యావశ్యకం. ఓటింగులో మెజారిటీ ఖచ్చితంగా రావడానికి తొలుత అన్ని రాష్ట్రాల ఆమోదాన్ని కేంద్రం కోరుతున్నది.

సూటిగా రిక్రూట్ చేయబడే ఉద్యోగులు, ప్రమోషన్‌ద్వారా వచ్చే ఉద్యోగులు ఎంతెంత శాతం ఉండగలరనే విషయంపై ఇంకా తుది నిర్ణయం జరుగలేదు.

ఐ. ఎ. ఎస్, ఐ. పి. ఎస్. ఆఫీసర్ల ఉద్యోగ విరమణ వయఃపరిమితి 58 సంవత్సరాలకు పెంచడానికి కూడా రాష్ట్ర మంత్రివర్గం నేడు తన అంగీకారం ప్రకటించింది.

1962 డిసెంబరు 1 వ తేదీకి సర్వీసులో వున్నవారందరికీ ఇది వర్తిస్తుంది.

అయితే 55 సంవత్సరాలు నిండిన వారినిగాని 30 సంవత్సరాల సర్వీసు గలవారినిగాని కారణ వివరాలు చెప్పవలసిన అవసరం లేకుండా మూడు నెలల నోటీసుతో ఉద్యోగవిరమణ చేయించే అధికారం మాత్రం ప్రభుత్వం అలాగే వుంచుకున్నది.

హెడన్‌సా



మూలవ్యాధుల నుండి త్వరితగతిని నిరపాయముగ నివారణ కలిగిస్తుంది

హెడన్‌సా లో స్వర్ణభస్మము పోగొట్టు మందులేని సేవ—బట్టలకు మరకకాదు

DZ-1285 TG

ఆరోగ్యము మరియు ఉత్సాహమునకు హేమో-డ్రాక్షో మాల్ట్!

హేమో-డ్రాక్షో మాల్ట్ జీర్ణశక్తిని హెచ్చించి, ఆకలిని పుట్టించే ఒక టానిక్కు. అది మీ ఆరోగ్యమును బాగుచేసి శారీరకమైన మరియు మానసికమైన అలసటను పోగొట్టును. హేమో-డ్రాక్షో మాల్ట్‌లో శక్తినిచ్చే ఐరన్ లవణములు కలవు. అవి రక్తవర్ధకమైనవి కనుక వరముల వలుబుచ్చును. హేమో-డ్రాక్షో మాల్ట్ మిమ్మల్ని శక్తిఉత్సాహములతో ఉండేలా ఉంచుటలో సహకర్తిస్తుంది.

అలెంబిక్ ఉత్పత్తి

ఆ అదనపు సంతృప్తిని ఆనందించండి లెక్స్ కాల్చండి

మీరు ఆనందిస్తారు లెక్స్ అవి మీకు తృప్తినిస్తాయి!

ది ఇంపీరియల్ టొబాకో కంపెనీ ఆఫ్ ఇండియా లిమిటెడ్

ఇకమీదట ఇండియాకు బ్రిటన్ సైనిక సహాయం

మరింత ఎక్కువ కాగలదని బ్రిటిష్ ప్రభుత్వ ప్రతినిధి ప్రకటన

లండన్, ఫిబ్రవరి 21:— చైనా దురాక్రమణను ప్రతిఘటించేనిమిత్తం ఇండియాకు వీలైనంత వరకు సహాయం చేయగలనని బ్రిటన్ కావించిన వాగ్దానాన్ని పురస్కరించుకొని, భారతసైనికులకు అవసరమైన సైనిక పరికరాలు ఎటివో పరిశీలింపబడినవని, బ్రిటిష్ ప్రభుత్వం మంజూరు చేయబోతున్న ధనాన్ని దృష్టిలోపెట్టుకొని సైనిక పరికరాలను గురించి ఇండియా బ్రిటన్‌లు సమష్టిగా ఆలోచిస్తున్నవని రక్షణ శాఖ ప్రకటించిన శ్వేతపత్రం వివరించింది.

భారతదేశ సైనిక అవసరాలను పరిశీలిస్తున్న ఆంగ్లో—అమెరికన్ సైనిక నిపుణుల నివేదిక యింకా పూర్తికాలేదని నిన్న యిచ్చట ప్రభుత్వ ప్రతినిధి ఒకరు తెలియచేశారు. అయితే, భారతదేశానికి ఎంతమేరకు యికముందు సైనిక సహాయం అందచేయబడగలదో వివరించడానికి ఆయన తిరస్కరించారు. కాని, ఈ సహాయం పెద్దుకొనదగినంతగా వుంటుందని మాత్రం ఆయన ఎరుకపరిచారు.

1963—64 లో తనదేశరక్షణకు బ్రిటన్ 1838 మిలియన్ స్టెర్లింగ్‌లు ఖర్చుపెట్ట వలసి వుంటుందని అధికారరీత్యా అంచనా వేయబడినట్లు ప్రకటనలో పేర్కొనబడింది. ఇది ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో అంచనా వేయబడిన ఖర్చుకంటె 117 మిలియన్ స్టెర్లింగులు ఎక్కువ.

సరిహద్దు వివాదంపట్ల చెకోస్లొవాకియా వైఖరి

వివరించడానికి చెక్ రాయబారి నిరాకరణ

హైదరాబాద్, ఫిబ్రవరి 21:— భారత—చైనా సరిహద్దు సంఘర్షణపట్ల చెకోస్లొవాకియా వైఖరిగూర్చి ఎవ్వరికి తెలిపడానికి చెక్ రాయబారి డాక్టర్ ఇవాన్ రోహల్—ఇల్‌కివ్ నిన్న ఇక్కడ నిరాకరించారు.

'రాజ్యతంత్రరీత్యా ఇది చాలా సున్నితమైన వ్యవహారం. సూత్రప్రాయంగా సరిహద్దు వివాదం సమసిపోయినట్లే నావ్యక్తిగతాభిప్రాయం. కాకపోతే ఉభయదేశాలు కలుసుకొని పరస్పరం సంప్రతింపులు జరపడానికి కొంతకాలం పట్టవచ్చు. కాగా సంఘర్షణ మరల ప్రారంభం కావచ్చునని ఈదేశంలో కొందరు భావిస్తున్నారు. అది కేవలం రాజ్యతంత్ర సిద్ధాంతాలకు సంబంధించిన విషయం. ప్రత్యక్ష రాజకీయవేత్తగా నేను దానికి సమాధానం చెప్పజాలను' అనిచెక్ రాయబారి వివరించారు.

అణ్వస్త్ర యుద్ధమే సంభవిస్తే, మానవజాతి నాశనమే జరుగగలదని, ప్రతి ప్రపంచాలు సహజీవనం చేయలేక పోతే రెండూ నాశనంకాక తప్పదని, డాక్టర్ ఇల్‌కివ్ అన్నారు.

ఇట్టి పరిస్థితులలో శ్రీనెహ్రూనాయకత్వాన భారతదేశం ప్రపంచంలో సహజీవనం నెలకొల్పడానికి ప్రముఖంగా కృషి చేస్తున్నదని ఆయన జోహార్లర్పించారు.

తణుకు, ఫిబ్రవరి 18:— తణుకు బ్లాకు లెవెల్ జడ్జింగు కమిటీ కొవ్వూరు ఆర్. డి. ఓ. శ్రీ యం. శివాజీరావు అధ్యక్షతను సమావేశమై 1961—62 సంవత్సరానకు 'వడ్లూరు' గ్రామ పంచాయతీ ఉత్తమపంచాయతీగా నిర్ణయించారు. శ్రీ కళారి నారాయణరాజు వడ్లూరు పంచాయతీ అధ్యక్షులు.

బడ్జెటు ప్రతిపాదనలు సమంజసమైనవి

శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య వ్యాఖ్య

హైదరాబాద్, ఫిబ్రవరి 21:— డాక్టర్ లోకనాథము సిఫారసులపై ప్రభుత్వం రూపొందించనున్న అమ్మకంపన్ను చట్టంవల్ల చిన్నకారు వర్తకులకు నష్టం కలుగకుండా, వారిని ఉద్యోగులు బెదిరించడానికి అవకాశం లేకుండా తగు శ్రద్ధ తీసుకోవలసివుంటుందని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య నేడిచ్చట సూచించారు.

ఒక్క పెద్దవర్తకులకు మాత్రమే అమ్మకంపన్ను హెచ్చించాలని ఆయన సలహా యిచ్చారు. 1963—64 వ సంవత్సరపు బడ్జెటు ప్రతిపాదనలను సమర్థిస్తూ, చైనా దురాక్రమణ ప్రమాదం పూర్తిగా తొలగిపోయేవరకు, ప్రభుత్వం రక్షణ సన్నాహాలపట్ల తగుశ్రద్ధ తీసుకొనక తప్పదని, వ్యవసాయోత్పత్తులను ఇతర ఉత్పత్తులను అధికంచేయడానికి కృషిచేయాలని, ప్రస్తుత బడ్జెటు వీటిని దృష్టిలో పెట్టుకొని రూపొందింపబడినదని, దీనికి ఆర్థికమంత్రిని అభినందించక తప్పదని ఆయన అన్నారు.

చీరాలలో శ్రీ డి. సంజీవయ్య జన్మదినోత్సవం

చీరాల, ఫిబ్రవరి 20:— అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ దామోదరం సంజీవయ్య 43 వ జన్మదినోత్సవం యిచట 14 వ తేదీన జరుపబడింది. ఈ సందర్భాన పురమందిరంలో జరిగిన సమావేశానికి శ్రీ అక్కల కోటయ్య అధ్యక్షత వహించారు.

పట్టణ కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ స్వర్ణరావు కృష్ణయ్య ప్రసంగించారు. శ్రీయుతులు వేమవరపు వెంకటేశ్వర్లు, యస్. బెంజిమన్ తదితరులు ప్రసంగిస్తూ, సంజీవయ్య గుణగణాలను ప్రశంసించారు.

నీటి తీరువ నూటికి నూరుపాళ్లు హెచ్చింపు

గత జులై 1 నుంచి అమలులోకి వచ్చినట్టు రాష్ట్ర ప్రభుత్వ ప్రకటన

హైదరాబాద్, ఫిబ్రవరి 21:— రాష్ట్రమంతటా నీటితీరువ నూటికి నూరుపాళ్ల హెచ్చించినటు నేడు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన అసాధారణ గెజెట్‌లో వెల్లడించబడింది, 1962 జులై 1 వ తేదీనుంచి ఈ ఉత్తరువు అమలులో ఉంటుంది.

ప్రత్యేకించి వర్తించని ప్రాంతాలంటూ విడిగా పేర్కొనడం జరుగనిపక్షంలో అన్ని ప్రాంతాలకు కూడా ఈ నీటితీరువపెంపు పూర్తిగా వర్తిస్తుందనీ, మాజీ జమీందారీభూములకు కూడా ఇది వర్తించగలదని గెజెట్ ప్రకటనలో వివరించబడింది.

రు. 271.55 కోట్ల మేరకు సప్లిమెంటరీ డిమాండ్లు

లోకసభలో శ్రీ మురార్జిదేశాయ్‌చే సమర్పణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21:— నేడు రు. 271.55 కోట్ల మొత్తానికి సప్లిమెంటరీ డిమాండ్లను కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ మురార్జీ దేశాయ్ లోకసభలో ప్రవేశపెట్టారు. ఈ మొత్తంలో రక్షణ అవసరాలకుగాను కేటాయించిన రు. 37.50 కోట్లుకూడా చేరి ఉన్నాయి.

గత సంవత్సరం ఆఖరులో దేశంలో అత్యవసర పరిస్థితిని ప్రకటించిన తరువాత, అధికమవుతున్న రక్షణ అవసరాలకుగాను ఇప్పటివరకు అదనపు కేటాయింపులు, మొత్తం రు. 132.50 కోట్లు అయింది.

నేడు లోకసభలో ప్రవేశపెట్టబడిన సప్లిమెంటరీ డిమాండ్లలో రు. 98.60 కోట్లు రివెన్యూకు, రు. 59.02 కోట్లు పెట్టుబడికి, తక్కిన రు. 113.93 కోట్లు ఋణాలు అడ్వాన్సులు, ఋణాల చెల్లింపు మొదలైనవాటికి కేటాయించబడినవి.

బంగారందర తగ్గించడానికి ఇతోధికంగా చర్యలు

లోకసభలో వివరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21:— బంగారం ధర తగ్గించడానికి మున్ముందు కూడా ఇంకా చర్యలు తీసుకునే విషయమై ప్రభుత్వం అనవరతమూ పరిశీలిస్తున్నదని నేడు లోకసభలో శ్రీ జస్వంత్ మెహతా అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ శ్రీ మురార్జీ దేశాయ్ తెలియజేశారు.

బంగారం కంట్రోలు నిబంధనలు అమలుపరిచిన తరవాత కూడా బంగారం ధర తగ్గలేదని శ్రీ జస్వంత్ మెహతా అన్నారు. ఇందుకు శ్రీ దేశాయ్ సమాధానమిస్తూ ఈ విషయమై ప్రభుత్వం ఎప్పటికప్పుడు తీసుకోదగు చర్యలను గురించి తీవ్రంగా ఆలోచిస్తున్నదని స్పష్టపరిచారు.

అంతకుముందు ఆర్థికశాఖ డిప్యూటీమంత్రి శ్రీ బి. ఆర్. భగత్, శ్రీ రామేశ్వర్ తాంతియా ప్రశ్నకు జవాబు చెబుతూ, బంగారం కంట్రోలు నిబంధనలు అమలు పరిచిన తరవాత దేశంలోకి దొంగ బంగారం రావడం తగ్గిందని అన్నారు.

శ్రీమతి రేణుకా చక్రవర్తి ప్రశ్నకు వ్రాతపూర్వకమైన సమాధానమిస్తూ డిప్యూటీ మంత్రి, దేశంలో ప్రయివేటుగా వ్యక్తులవద్ద ఎంత బంగారం అక్రమంగా నిల్వ ఉన్నదీ సంక్షిప్తంగానైనా అంచనా లేదని చెప్పారు.

దేశంలో అక్రమంగా నిల్వ ఉన్న బంగారాన్ని రక్షణ అవసరాలకుగాను కైవసం చేసుకునే నిమిత్తం బంగారం కంట్రోలు ఉత్తర్వుకాక మరేవిధమైన చర్యలనైనా ప్రభుత్వం గైకొంటున్నదా అని అడిగిన మరో ప్రశ్నకు జవాబు చెబుతూ డిప్యూటీమంత్రి శ్రీ భగత్, ప్రభుత్వం గైకొనదగిన మున్ముందు చర్యలను గురించి ఈ దశలో సూచించడం సాధ్యంకాదని తెలియజేశారు.

స్వర్ణకారులకు సహాయం చేసే విషయమై పరిశీలనలో ఉన్నదని, ఈ విషయంలో బంగారం కంట్రోల్ బోర్డుతోను, రాష్ట్ర ప్రభుత్వాలతోను ప్రభుత్వం సంప్రతిస్తున్నదని డిప్యూటీ మంత్రి శ్రీ భగత్, డాక్టర్ ఎం. ఎస్. అనేకు తెలియచేశారు.

భారతదేశంపట్ల యుగోస్లావియా వైఖరి

శ్రీ ఆర్. కె. నెహ్రూ వివరణ

బెల్గ్రేడ్, ఫిబ్రవరి 21 — ప్రపంచ సమస్యపట్ల భారతదేశ వైఖరిని, భారతదేశ మవులిక విధానాలను యుగోస్లావియానాయకులుపూర్తిగా అర్థం చేసుకొన్నట్లు తాను టిటో మున్నగు నాయకులతో జరిపిన సంభాషణలవల్ల స్పష్టపడినదని నిన్న యిచ్చట ఇండియా విదేశవ్యవహారాలశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్. కె. నెహ్రూ వక్కాణించారు.

చైనా—ఇండియా సరిహద్దు వివాదంలో యుగోస్లావియా, ఇండియాను సమర్థించినందుకు భారతదేశం మిక్కిలి హర్షిస్తున్నదని ఆయన అన్నారు. ఇచ్చట ఆయన యుగోస్లావియా నాయకులతో సంప్రతించిన పిమ్మట బుడాపెస్ట్‌కు బయలుదేరుతూ నిన్న విమానాశ్రయంలో విలేఖరులతో ప్రసంగించారు.

భారతదేశ తటస్థ విధానాన్ని గురించి మార్షల్ టిటోతో తాను చర్చించానని, తటస్థవిధానాన్ని విడనాడకుండానే భారతదేశం దేశరక్షణను పటిష్ఠం చేసుకొంటున్నదని ఆయన అన్నారు.

ప్రెసిడెంట్ టిటోకు, భారత ప్రధాని నెహ్రూ వ్రాసినలేఖను ఆయనకు తాను అందచేశానని, అంతర్జాతీయ వివాదాల పరిష్కారానికై ఉభయదేశాలు నిర్వహించగల పాత్రను గురించి ఆయనతో చర్చించానని ఆర్. కె. నెహ్రూ తెలియచేశారు.

హాంగ్‌కాంగ్, ఫిబ్రవరి 20 :— ఆస్ట్రేలియా, న్యూజిలాండులలో పర్యటించిన భారత వాణిజ్యప్రతినిధివర్గం ప్రస్తుతం హాంగ్‌కాంగ్‌లో జీడిపప్పు అమ్మకాన్ని పెంపొందించడానికి స్థానిక వర్తకవర్గాలతో సంప్రదింపులు జరుపుతున్నది.

విపణివీధి

మద్రాసు బులియన్ మార్కెట్

మద్రాసు, ఫిబ్రవరి 21:—

వెండి 1 కిలోగ్రాం	240—00
,, చిల్లర (10 గ్రాములు)	2—40

మద్రాసు మార్కెట్ ధరలు

వేరుశనగ బోల్డు	63—00
సుపీరియర్	68—00
వేరుశనగనూనె ఎక్స్‌ట్రాక్ట్ పన్నుతో మద్రాసు గోడౌన్‌వద్ద	163—00
తిరువత్తూరు ఆముదము ఎక్సుపెల్లర్ మద్రాసు గోడౌన్	149—00
కొబ్బరినూనె 16— కే.జీ.టిన్ను	54—50
రాజా ఆరోస్	53—00
పంచదార టోకు క్వింటాల్	117—00
వేరుశనగ కేక్	29—00

తిరిగి కొలంబో రాజ్యాల సమావేశం

తమ కేమీ తెలియదని భారత ప్రభుత్వ ప్రతినిధి ప్రకటన

కొలంబో, ఫిబ్రవరి 21:— కొలంబో ప్రతిపాదనలపట్ల చైనాప్రభుత్వవైఖరిని గురించి చర్చించడానికి మరి ఒక కొలంబో సమావేశం జరుగగలదనే వార్తను గురించి, తమకెట్టి సమాచారం అందలేదని, నిన్నయిచ్చట విదేశవ్యవహారాలశాఖ ప్రతినిధి ఒకరు స్పష్టీకరించారు.

వచ్చే ఏప్రియల్‌లో ఆరుతటస్థరాజ్యాలు తిరిగి కైరోలో సమావేశం కాగలవని వెలువడిన వార్తలపై వ్యాఖ్యానిస్తూ ఆయన పైవిధంగా ప్రకటించారు.

విజయవాడలో శ్రీ రామకోటి మహోత్సవాలు

22 వ తేదీ కార్యక్రమం

"రుద్రము" భాష్యసారోపన్యాసము—బ్రహ్మశ్రీ పానుకుమాటి లక్ష్మీనరసింహశాస్త్రిగారు.

"పార్వతీ కళ్యాణము"—బ్రహ్మశ్రీ పీరుబొట్ల శివరామకృష్ణగారు.

"భక్తమార్కండేయ" హరికథాగానము — బ్రహ్మశ్రీ ప్రతాపగిరి లక్ష్మీనృసింహశాస్త్రి.

"భక్త సిరియాళ" బుర్రకథాగానము — బ్రహ్మశ్రీ పన్నాల రామశేషగిరిశాస్త్రిగారి బృందం.

"మహాసంకీర్తనము" శ్రీశ్రీశ్రీ అవధూతేంద్ర సరస్వతీ స్వాములవారు.

ఉపన్యాసకులు:— "గీతోపదేశము" బ్రహ్మశ్రీ దాడ సుబ్రహ్మణ్య చయనులుగారు, "మానవ కర్తవ్యము"—బ్రహ్మశ్రీ గోవిందలూరి రామకృష్ణశర్మగారు.

"భక్తత్యాగరాజు" హరికథాగానము— బ్రహ్మశ్రీ ములుకుట్ల సదాశివశాస్త్రిగారు.

"లవకుశ" బుర్రకథాగానము — బ్రహ్మశ్రీ బుర్ర్లం రామమూర్తిగారి బృందం.







వెండితెర నవల విడుదలయింది! 0.75 న.పై. ప్రతులకు : స్వతంత్ర పబ్లిషర్సు, విజయవాడ-3.

క్షయ, హృద్రోగాలను దేశంనుంచి పూర్తిగా తుడిచిపెట్టాలి

—రాష్ట్రపతి రాధాకృష్ణన్ ఉద్ఘాటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21:—

క్షయ, హృద్రోగం వంటి ఖాతీలో ఏర్పడే వ్యాధులను ఇండియా నుంచి పూర్తిగా తుడిచిపెట్టి ప్రజారోగ్యసాధనలో గణనీయమైన అభివృద్ధి సాధించడం అత్యవసరమని రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్, ప్రధాని శ్రీ నెహ్రూ గతరాత్రి ఉద్ఘాటించారు.

ఈ వ్యాధులను నిరోధించడానికి జరుగుతున్న సమ్మేళనం ప్రారంభ సభలో గతరాత్రి ప్రసంగించారు. ప్రధాని శ్రీ నెహ్రూ ప్రారంభించారు. 33దేశాల నుంచి వచ్చిన 700 మంది ప్రతినిధులు ఈ సభలో పాల్గొంటున్నారు. 8,000 మంది ఈ సభలో పాల్గొంటున్నారు. ఈ సంస్థ ఏర్పాటు చేసిన సమావేశాలు 'విజ్ఞాన భవన్'లో జరుగుతున్నాయి.

'అమెరికన్ కాలేజీ ఆఫ్ చెస్ట్ ఫిజిషియన్స్' రాష్ట్రపతికి, కేంద్ర ఆరోగ్యమంత్రి డాక్టర్ సుశీలానయ్యర్‌కు 'ఫెలోషిప్'లు ఇచ్చి సత్కరించారు. భారతదేశంలో చికిత్సారంగానికి చేసిన కృషిలో క్షయరోగం పెద్ద సమస్యగా ఉన్నదని అమెరికన్ వైద్యనిపుణులు వక్కాణించారు. ఈ అమెరికన్ ఛాతీవ్యాధుల నిపుణుల సంస్థకు 90 దేశాలలో

అభివృద్ధి పొందిన అన్నిదేశాలనుంచి క్షయ వ్యాధిని నిర్మూలించినప్పటికీ, ఇండియాలో ఇంతవరకు ఆ కృషి ఏల విజయవంతం కాలేదో తెలుసుకోవాలని రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ అన్నారు. మనదేశంలో క్షయ పాతిక శాతం వ్యాధుల [illegible] ఉన్నాయి. అయినప్పటికీ జీవిత పరిస్థితుల దృష్ట్యా హృద్రోగాలుకూడా సర్వసాధారణంగా సంభవిస్తున్నవని రాష్ట్రపతి పేర్కొన్నారు.

(మిగతా 5 వ కాలంలో)



విజయవాడ నందున్న శ్రీ గంగా పార్వతీ సమేత విజయేశ్వర స్వామి ఆలయంలో ప్రస్తుతం పునరుద్ధరణ కార్యక్రమం జరుగుతున్నది

బంగారం కంట్రోలువల్ల తగు ఫలితాలు చేకూరకపోతే...

: x :

కఠినతర చర్యలు తీసుకొనగలమని కంట్రోల్ బోర్డు అధ్యక్షుడు శ్రీ కోటక్ ప్రకటన

అహమ్మదాబాద్, ఫిబ్రవరి 20:—

బంగారం ధరలను తగ్గించడంలో దొంగబంగారం దొంగరవాణాను అరికట్టడంలో బంగారం కంట్రోలు విధానం తప్పక జయప్రదం కాగలదని నిన్న యిచ్చట విలేఖరులతో ప్రసంగిస్తూ కంట్రోలు బోర్డు అధ్యక్షుడు శ్రీ కోటక్ తమ ఆత్మవిశ్వాసాన్ని ప్రకటించారు.

బంగారం కంట్రోలు విధానం వలన ఆశించిన ఫలితాలు సమీపభవిష్యత్తులో కనుపించకపోవచ్చు నని కాని, కొంతకాలం గడిచినపిమ్మట యిది వాంఛించిన ఫలితాలను చేకూర్చగలదని ఆయన పేర్కొన్నారు.

ప్రభుత్వం కఠినచర్యలు తీసుకోబలుకోలేదని, కనుకనే సర్వసాహాయ్యమైన చర్యలు గైకొనబడిన వని ఆయన వక్కాణించారు.

అయితే, ఆశించిన ఫలితాలు సిద్ధించకపోయిన ట్లయితే యితర చర్యలు తీసుకోవలసి వస్తుందని, బంగారం ధరలు తగ్గితీరాలని, బంగారం దొంగ రవాణా ఆగిపోవాలని, ప్రభుత్వం వాంఛించడమే కాక, అలా జరిగేటట్లు చేయడానికి నిర్ణయించు కున్నదని ఆయన తెలియజేశారు.

బంగారం కంట్రోలు విధానం వల్ల నిరుద్యోగులు కానున్న స్వర్ణకారులకు తగిన ఉపాధి లభించే టట్లు చేయడానికై గుజరాత్ ప్రభుత్వం తగు చర్యలు గైకొనదలుచుకున్నట్లు తెలియజేసినదని ఆయన వివరణ పరిచారు.

మద్యనిషేధపట్టం అమలులోకి వచ్చినప్పుడు గీతపనివారల జీవిత విధానాన్ని చక్కబరచడానికి కొన్ని చర్యలు గైకొన్నట్లుగానే స్వర్ణకారులకు సమస్యలను పరిష్కరించడానికి కొన్ని సహాయక చర్యలు గైకొనబడగలవని, గుజరాత్ ప్రభుత్వం తెలియచేసినదని స్వర్ణకారులకు లఘు పరిశ్రమలు నెలకొల్పడానికై అప్పులు యివ్వబడగలవని, బంజరుభూములు కేటాయించగలదని, ప్రభుత్వ ఉద్యోగాలలో చేరడానికి వయఃపరిమితిని సడలించ బడగలదని, స్వర్ణకారుల విద్యార్థులకు స్కాలర్ షిప్పులు పారిశ్రామికాలు ఇవ్వగలరని ఆయన వివరించారు.

గుజరాతు ముఖ్యమంత్రితో తానీ సహాయక చర్యలను గురించి చర్చించగా ఆయన వీటిని అంగీక రించినారని త్వరలోనే రాష్ట్రప్రభుత్వ ప్రకటన వెలువడగలదని ఆయన తెలియజేశారు.

ఇట్టి చర్యలను తీసుకొనవలసిందిగా ఇతర రాష్ట్రాలకు ఆయన విజ్ఞప్తి చేశారు.

అంతకు ముందు ఆయన గుజరాత్ వాణిజ్య మండలి సమావేశంలో ప్రసంగిస్తూ, 14 క్యారెట్ల ఆభరణాలను తయారుచేయడానికి ప్రభుత్వంతగి నంత బంగారం సప్లయి చేయాలనే సూచనను నిరాకరించారు.

బంగారం కంట్రోలు విధానంవల్ల ఇండియా నుంచి పాకిస్తాన్‌కు భారీఎత్తున దొంగతనంగా బంగారాన్ని చేరవేయడానికి అవకాశం వున్నట్లు వా రనుకోవడం లేదనీ, యిది దొంగవర్తకులకు లాభదాయకం కాదనీ ఆయన అన్నారు.

బంగారం కంట్రోలు విధానాన్ని జయప్రదం చేయడానికి ప్రభుత్వంతో వర్తకులు సహకరించా లని ఆయన విజ్ఞప్తి చేశారు. గుజరాతు వాణిజ్య మండలి ఆయన కొక విజ్ఞప్తిపత్రాన్ని సమర్పిస్తూ, బంగారం కంట్రోలునిబంధనలు అనేక సమస్యలను లేవనెత్తాయని వీటిని జాగ్రత్తగా సానుభూతితో పరిష్కరించనప్పుడు మరికొన్ని క్లిష్టసమస్యలు ఉదయించగలవని పేర్కొన్నది.

బంగారం కంట్రోలు బోర్డు కార్యదర్శి శ్రీ శర్మ వాణిజ్య మండలి సమావేశంలో ప్రసంగిస్తూ ఫిబ్రవరి 8 వ తేదీ లోపున తమ తాకట్టు వస్తువు లను విడిపించుకోకుండా వగల తాకట్టు వ్యాపా రస్తుల వద్ద వుండిపోయిన బంగారం విషయమై న్యాయశాస్త్రరీత్యా ఏమి చేయవలసివుంటుందో పరిశీలించబడుతున్నదని తెలియజేశారు.

తాకట్టులో ఉన్న నగల సమస్య క్లిష్టమైన దనీ, దీనిలో న్యాయశాస్త్రరీత్యా సాధక బాధకాలు కొన్ని కలవని ఆయన వివరించారు.

చిన్న వ్యాపారస్తులకు బంగారు నగలు అమ్మ డానికై విధించబడిన లైసెన్సు రుసుము తగ్గించే విషయం పరిశీలనలో కలదని, బహుశా చిన్నవ్యాపా రస్తులకు లైసెన్సు రుసుము తగ్గించబడవచ్చునని ఆయన వివరణ పరిచారు.

కెనరాబ్యాంక్ ఎంప్లాయీస్ వార్షికసభ

విజయవాడ, ఫిబ్రవరి 20:— కెనరాబ్యాంకు ఎంప్లాయీస్ యూనియన్ తొమ్మిదవ వార్షిక సభలను ఈనెల 27 న స్థానిక గుజరాతీ మండలిలో రాష్ట్ర కార్మిక రవాణా శాఖలమంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి ప్రారంభిస్తారు.

అస్సాంలో పాకిస్తానీల ప్రవేశంపై నిర్బంధాలు

హోంమంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20:— అస్సాంలో పాకిస్తానీయులు ప్రవేశించకుండా ప్రభుత్వం సమర్థ వంతమైన చర్యలను తీసుకొంటున్నట్లు హోంమంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి లోకసభలో తెలియజేశారు. సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ ప్రభుత్వం తీసికొంటున్న చర్య లను గురించి తాను వెల్లడిచేయడం బాగుండదని కాని గత రెండునెలలుగా ప్రభుత్వం చర్యలు తీసికుంటున్నదని హోంమంత్రి వివరించారు.

గత రెండు నెలలలోను అక్రమంగా సరిహద్దు దాటి అస్సాంలో ప్రవేశించిన 1315 మంది పాకిస్తానీయులను అరెస్టు చేయడం జరిగిందని, 12 వేలమంది పాకిస్తానీయులు తమంతట తాము తిరిగి స్వదేశానికి వెళ్లిపోయారని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి పేర్కొన్నారు. ఇంతవరకు సేకరించిన వివరాలను బట్టి రెండున్నర లక్షలు మొదలుకొని మూడు లక్షల వరకు అక్రమంగా ప్రవేశించిన పాకిస్తానీయులు కలరని హోం మంత్రి తెలియజేశారు.

పాకిస్తానీయుల ప్రవేశానికి స్థానిక ప్రజలు బాధ్యులు ఎంతవరకని శ్రీ సుఖోద్ హాన్స్‌దా అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ, తగిన ఆధారం లేనిదే ఇలాంటి ఆరోపణపై ఆధారపడి చర్య తీసికోవడం సాధ్యం కాదని హోంమంత్రి విశదం చేశారు.

చైనా జాతివారి రాకపై నిర్బంధాలు

మలయా, సింగపూర్ పౌరులపట్ల వర్తించకుండా నిలుపుదల

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20:— ఇండియాలో ప్రవేశించగోరే చైనా జాతివారు అనుమతి పత్రా లను పొందవలసివుందని ఇటీవల జారీచేసిన ఉత్త రువు మలయా, సింగపూర్ పౌరులపట్ల వర్తించ కుండా తాత్కాలికంగా భారత ప్రభుత్వం ఈ ఉత్తరువును నిలుపుదల చేసింది.

చైనా దురాక్రమణ అనంతరం ఇండియాలో ప్రవేశించే చైనా జాతివారిపట్ల కొన్ని నిబంధన లను ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసినదే.

కాంగ్రెస్ పార్లమెంటరీబోర్డు సమావేశం

పార్టీలోనికి నూతన సభ్యుల ప్రవేశానికి ఆమోదం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20:— కాంగ్రెసు పార్లమెంటరీబోర్డువారు నేడు ఇక్కడ సమావే శమై ఈ క్రిందివారిని కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీలోకి, ఆయారాష్ట్రాల లెజిస్లేచర్‌పార్టీల లోనికి చేర్చుకుంటానికి నిర్ణయించుకున్నారు.

కాంగ్రెసుపార్లమెంటరీపార్టీ: శ్రీ పి. ఎస్. నటరాజపిళ్ళై (లోకసభకు కేరళనుంచి) ఎన్నికైన ఇండిపెండెంటు సభ్యుడు శ్రీ బిరేన్‌రాయ్ (రాజ్య సభకు పశ్చిమబెంగాల్‌నుంచి ఎన్నికైన ఇండిపెం డెంటు)

కాంగ్రెస్ లెజిస్లేచర్‌పార్టీలు: కేరళ: శ్రీయు తులు నారాయణ్‌మరీష్, సి.వి.జనార్దన్ (పూర్వం పి.ఎస్.పి.సభ్యులు పెరియారా (నామినేటెడ్‌రిష్)

యు. పి. శ్రీ ఎ. సి. గ్రిస్(నామినేటెడ్), శ్రీ హెతారామ్ (షేక్‌పురా) మరొకముగ్గురు పి. ఎస్. పి. సభ్యులూ, తొమ్మిదిమంది ఇండి పెండెంట్లు.

ఒరిస్సా: శ్రీ ధ్రువచరణ్‌సాహో (పి. ఎస్. పి), గోకుల్‌నందహరిజ (పి. ఎస్. పి)

రాజస్థాన్: హనుమాన్‌సింగ్ (ఇండి)

పశ్చిమబెంగాల్: డాక్టరు ఉప్పేంద్‌షేంసుదేన్ (ఇండి)

ఐ.ఎ.ఎస్., ఐ.పి.ఎస్ ఉద్యోగుల పదవీ విరమణ వయస్సు

58 సంవత్సరాలకు పెంచడానికి పలురాష్ట్రాల అంగీకారం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20— ఐ. ఎ. ఎస్. ఐ. పి. యస్. ఆఫీసర్ల ఉద్యోగవిరమణ వయ స్సును 55 సంవత్సరాలనుంచి 58 సంవత్సరాలకు పెంచడానికి అన్ని రాష్ట్రప్రభుత్వాలూ ఆమోదిం చాయనీ, ఈ విషయంలో త్వరలోనే ఉత్తర్వులు జారీచేయబడుతాయనీ, కేంద్ర హోంమంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి నేడిక్కడ వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రుల ఇష్టాగోష్ఠి సమావే శంలో ప్రకటించారు.

ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్, మద్రాసు, పంజాబ్, మైసూరు, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, గుజరాత్, మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రులూ, కాశ్మీర్ ప్రధాని పాల్గొన్నారు.

కేంద్రప్రభుత్వం ఇదివరకే, తన ఉద్యోగుల పదవీవిరమణ వయస్సును 58 సంవత్సరాలకు పెంచింది. ఆ ప్రతిపాదనను ఐ. ఎ. ఎస్, ఐ.పి.ఎస్.ల వంటి అఖిలభారత సర్వీసులకు అమలు జరపమని రాష్ట్రప్రభుత్వాలకు సిఫారసు చేసింది.

మైనర్ ఇరిగేషన్‌లపై అన్ని పార్టీలతోను సంప్రతింపులు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20:— మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టులను నిర్మించేటప్పుడు, ప్రభు త్వం అన్ని పార్టీల ప్రతినిధులతోను సంప్రదించ గలదని, ఆహారశాఖామంత్రి శ్రీ పాటిల్ నిన్న లోకసభలో సభ్యులకు వాగ్దానం యిచ్చారు.

మైనర్‌ఇరిగేషన్ పనులు అభివృద్ధికై కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు, ఇతర పార్టీలతో సంప్ర దించగలవాలని శ్రీ ఆచార్య రంగా ప్రశ్నించగా కేంద్రానికి సంబంధించినంతవరకు తాము అన్ని పార్టీలతో చర్చించగలమని, కాని రాష్ట్రాల విషయంలో తానేమీ చెప్ప జాలనని మంత్రి శ్రీ పాటిల్ సమాధానమిచ్చారు.

అలారం గొలుసులు లాగకుండా చర్యలు

రైళ్లలో మఫ్టీలో పోలీసులను ఏర్పాటుచేయనున్నట్లు వెల్లడి

(ఆంధ్రప్రభ విలేఖరి)

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20:— అలారం గొలుసు లను చిత్తంవచ్చినట్లు లాగుతున్న కొన్ని రైళ్లలో మఫ్టీ దుస్తులలో పోలీసులను ఏర్పాటు చేయ దలచినట్లు డిప్యూటీ రైల్వే మంత్రి శ్రీ రామ స్వామి రాజ్యసభలో వెల్లడి చేశారు. అలారం గొలుసులను ఎక్కువగా లాగు సంఘటనలువున్న రైళ్లలోనే ఈ పథకాన్ని అమలు జరుపుతారు.

ఇంతవరకు జరిగిన పరిశీలనపట్టి అలారం గొలుసులను లాగిన సంఘటనలలో నూటికి 80 వంతులు అనవసరమని తేలిందని శ్రీ రామ స్వామి అన్నారు.

(2 వ కాలం తరువాయి)

న్నారు. ఈ వ్యాధులన్నిటికీ మూలకారణమైన బలవర్ధకాహారలోపం తొలగించి సమ్యక్ పోషక ఆహారం ప్రజలకు అందించా లన్నారు.

'జాతి, వర్ణ, మత వివక్షతలనుత్తరించిమానవ సేవకు కంకణం కట్టుకున్న మహాసభలక్ష్యాలను నేను హర్షిస్తున్నాను. వసుధైకకుటుంబకంగా ఈ సేవకొనసాగుగాక! పరోక్షంగా ఆలక్ష్యసిద్ధికే ఇది దారితీస్తున్నది. మహత్తరమైన వసుధైక కుటుంబ లక్ష్యసాధనకు రాజకీయ, ఆర్థిక సంధి, సహకారాలుకాక రోగనిదానప్రక్రియలలోను, సృజనాత్మకకళలలోను పరస్పరావగాహన అత్యవ సరం' అని డాక్టర్ రాధాకృష్ణన్ ఉద్ఘాటించారు.

ప్రధాని నెహ్రూ ప్రసంగం

మహాసభను ప్రారంభిస్తూ ప్రధాని శ్రీనెహ్రూ వైద్య శాస్త్రం అమేయమైన పురోగతి సాధిం చినదని, విదేశ వైద్యనిపుణులతో విజ్ఞానవిశేషాల పరస్పరావగాహన [illegible] వైద్యులకు అత్యవసరమని వక్కాణించారు. ముఖ్యంగా ఛాతీకి సంబంధించిన వ్యాధినిపుణులకు, శస్త్ర చికిత్స కులకు ఇది చాలాఅవసరమన్నారు. 1940—50 మధ్య జీవిత ప్రమాణం భారతదేశంలో సగటున 32 సంవత్సరాలనుంచి 47 కు పెరిగిందని,దానికి తగినట్లు జనాభాకూడా విశేషంగా పెరిగిపోయి నదని శ్రీ నెహ్రూ వివరించారు. అయితే ఈకార ణాలవల్ల మనం వ్యాధినిర్మూలన కృషి విరమించ డంగాని, ఉత్తమ జీవిత పరిస్థితులను కల్పించ డంగాని మానరా దన్నారు.

మానవఅభ్యున్నతికి ప్రపంచ శాస్త్రపరిజ్ఞాన నిధి

ఏర్పడాలని జెనీవా సభలు ముగిస్తూ ప్రొఫెసర్ థాకర్ సూచన

జెనీవా, ఫిబ్రవరి 21:— మానవజాతికి సేవ చేయడానికి 'ప్రపంచ విజ్ఞానశాస్త్ర పరిజ్ఞాన నిధి'ని ఒకదానిని ఏర్పాటుచేయాలని ఐక్యరాజ్య సమితి ఏర్పాటుచేసిన శాస్త్ర, సాంకేతికమహాసభ అధ్యక్షులు ప్రొఫెసర్ ఎం. ఎస్. థాకర్ నిన్న ఇక్కడ కోరారు.

జెనీవాలో జరుగుతున్న శాస్త్ర, సాంకేతిక మహాసభ ముగింపు సమావేశంలో ప్రొఫెసర్ థాకర్ ప్రసంగిస్తూ పై విధంగా సూచించారు.

వర్ధమాన దేశాలలో పనిచేసేటందుకు శాస్త్ర జ్ఞులు, సాంకేతికవేత్తలు వలంటీర్ దళాలుగా ఏర్పడాలని ఆయన అన్నారు. ఈవిధంగా మానవ సేవ చేయడానికి వారు తమ ధీశక్తులను ధార పోయవలసి ఉన్నదని ఆయన వక్కాణించారు.

సభ సమాప్తి అవుతున్న సందర్భంలో ప్రజెడి యస్ సెక్రెటరీ జనరల్ డాక్టర్ హార్లన్ వాగాన్ ప్రసంగిస్తూ, గాంధి మహాత్ముని గురించి ప్రస్తావించారు. మహాత్ముడు విశ్వమానవతా లక్ష్యాలతో నిరాడంబరంగా జీవించారని, చెపుతూ ప్రపంచంలో ప్రతిమానవునకూ ఒకపూట ఆహారం, ఒకపేట అక్షరజ్ఞానం ఉండేటప్పు మానవ కోటి సుఖపడగలదని ఆయన వివరించారు.

పాకిస్తాన్ ప్రెసిడెంట్‌కు ప్రధానశాస్త్ర సలహాదారు ప్రొఫెసర్ అబ్దుస్సలామ్ ప్రసం గిస్తూ, శాస్త్ర, సాంకేతిక విజ్ఞానాలద్వారా బడుగు దేశాలు అభివృద్ధిగాంచాలని నొక్కి చెప్పారు.

రెండున్నరకోట్ల పెట్టుబడితో అయిదు కంపెనీలు

గత డిశంబరులో రిజిస్టర్ అయినవట

హైదరాబాద్, ఫిబ్రవరి 21:— ఒక కోటి రూపాయల పెట్టుబడిగల 'ఆంధ్రఫోర్జింగ్స్‌లిమి టెడ్', మరి ఒకకోటి 55 లక్షల రూపాయల పెట్టుబడిగల ఆంధ్ర కాటన్ మిల్స్ లిమిటెడ్', వెంకట రత్నంబా టెక్స్‌టైల్స్ లిమిటెడ్,ఆంధ్ర న్యూస్ పేపర్సు లిమిటెడ్, చిత్తూరు టెక్స్ టైల్స్ లిమిటెడ్ అనేవాటిను ఇతర సంస్థలు అన్నీ సంకెళ్లై అయిదువేల రూపాయల పెట్టు బడితో రెండు ప్రయివేటు సంస్థలు గత డిసెం బరులో రిజిస్టర్ చేయబడినవి.

సంగారెడ్డి - షాదనగర్‌ల మధ్య బస్సులు

హైదరాబాద్, ఫిబ్రవరి 20:—సంగారెడ్డి-షాద్‌నగర్‌లమధ్య రాకపోకలు ఎక్కువైనందున వెంటనే రాకపోకల సౌకర్యాలను హెచ్చించడానికి ఆంధ్రప్రదేశ్ రోడ్డురవాణా కార్పొరేషన్ నిర్ణ యించుకొన్నది.

హైదరాబాద్‌లో ప్రతిరోజు ఉదయం 11 గంటలకు ఒక బస్సు బయలుదేరి 12—50 గంటలకు సంగారెడ్డిగూడెం చేరి మధ్యాహ్నం 4 గంటలకు తిరిగి హైదరాబాద్ చేరుకొంటుంది. సంగారెడ్డిగూడెంలో మధ్యాహ్నం 1—50 గంట లకు బస్సు బయలుదేరి షాద్‌నగర్ బస్సు, హైదరా బాద్‌ను 10—50 గంటలకు విడిచిపెడుతుంది. అది షాద్‌నగర్ 12—25 గంటలకు చేరుతుంది.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్సుపోర్టు కార్పొరేషన్

టెండరు నోటీసు

దిగువ పనులకు విడివిడి కవర్లలో సీలువేసిన టెండర్లు హైదరాబాద్, ముషీరాబాద్, ఏ. పి. ఎస్. ఆర్. టి. సి. సూపరింటెండింగ్ యింజనీరుచే ఆయన ఆఫీసులో 18—3—63 మ. 3 గం. వరకు పి. డబ్ల్యు. డి. హైవేస్, రైల్వే, మునిసిపాలిటీల రిజిస్టర్డు కంట్రాక్టర్ల నుండి తీసుకొనబడి అదేరోజు సా. 3—30 గం. కు తెరవబడును.

వ. సం.	పనిపేరు	కంట్రాక్టు క్లాసు	టెండరు ఫారాలు ఖరీదు రు.	ధరావత్తు సొమ్ము డిపాజిట్టు నగదు. రు.	దిగువ తేదీ నుండి టెండరు ఫారాలు యివ్వబడును
1.	2.	3.	4.	5.	6.
1.	గుంటూరు డిపో, బస్‌స్టాండ్ పోర్షనులో మట్టిపని, సోలింగ్, మెటలింగ్, మురుం వగైరా.	క్ 2	5—10	1278	1—3—63
2.	ఒంగోలు డిపోవద్ద కొన్ని అంటుకు పనుల నిర్మాణం.	క్ 2	5—10	1747	డిటో
3.	ఒంగోలులో బస్‌డిపో బస్సు స్టేషన్, అప్రోచ్ రోడ్డువద్ద మట్టి నింపుట.	క్ 2	5—10	787	డిటో
4.	ఒంగోలులో అప్రోచ్ రోడ్డు, బస్ డిపో యార్డువద్ద సోలింగ్, మెట లింగు మురుం వేయుట.	క్ 2	5—10	1753	డిటో
5.	ఒంగోలు డిపోవద్ద గరాజికి మేసనరీ పనుల నిర్మాణం.	క్ 2	5—10	1082	డిటో
6.	ఒంగోలు డిపోవద్ద 7'—0" ఎత్తు కాంపౌండ్ గోడ నిర్మాణం, గేటు స్తంభములు, కాంపౌండు గోడమీద ముండ్ల తీగ ఫెన్సింగు.	క్ 2	5—10	709	డిటో
7.	నంద్యాల డిపోవద్ద 7'—0" ఎత్తు కాంపౌండు గోడ నిర్మాణం, గేటు స్తంభములు, కాంపౌండు గోడమీద ముండ్లతీగ ఫెన్సింగు.	క్ 2	5—10	625	డిటో
8.	నంద్యాల డిపోవద్ద గరాజికి మేసనరీ పనుల నిర్మాణము.	క్ 2	5—10	2019	డిటో
9.	నంద్యాల డిపోలో కొన్ని అంటుకు పనుల నిర్మాణం.	క్ 2	5—10	1077	డిటో
10.	నంద్యాల డిపో యార్డువద్ద లెవెలింగు, సోలింగ్, మెటలింగు, మురుంవేయుట.	క్ 2	5—10	1711	డిటో
11.	గుడివాడ బస్సు స్టేషను, డిపోఆఫీసుల క్రింది అంతస్తు నిర్మాణం.	క్ 2	5—10	934	డిటో

టెండరు ఫారాల్సు ఒక్కొక్క దానికి రు. 5—10 న. పై చెల్లించి, 1 నుంచి 6 అయిటములకు, గుంటూరు ఎగ్జిక్యూటివు యింజనీరునుంచి, 7 నుంచి 10 అయిటములకు కర్నూలు, ఏ. పి. ఎస్. ఆర్. టి. సి. అసిస్టెంటు యింజనీరునుంచి లేదా హైదరా బాద్, ముషీరాబాద్, ఏ. పి. ఎస్. ఆర్. టి. సి. సూపరింటెండింగ్ యింజనీరునుంచి 11 వ అయిటముకు ఏలూరు ఎగ్జిక్యూటివు యింజనీరునుంచి ఆఫీసు రోజులలో పొందవచ్చును.

డ్రాయింగులు 1 నుంచి 6 అయిటములకు, గుంటూరు, ఏ. పి. ఎస్. ఆర్. టి. సి. ఎగ్జిక్యూటివు యింజనీరు ఆఫీసులోను, 7 నుంచి 10 అయిటములకు కర్నూలు ఏ. పి. ఎస్. ఆర్. టి. సి. అసిస్టెంటు యింజనీరు ఆఫీసులోను లేదా హైదరాబాద్, ముషీరాబాద్, ఏ. పి. ఎస్. ఆర్.టి.సి. సూపరింటెండింగ్ యింజనీరు ఆఫీసులోను, 11 వ అయిటముకు ఏలూరు ఏ. పి. ఎస్. ఆర్.టి.సి. ఎగ్జిక్యూటివు యింజనీరు ఆఫీసులోను ఆఫీసు వేళలలో చూచుకొనవచ్చును. ధరావత సొమ్ము డిపాజిట్టు లేకుండ పంపే టెండర్లు నిరాకరించబడును.

ఎం. వి. సూర్యప్రకాశం,
సూపరింటెండింగ్ యింజనీర్, హైదరాబాద్, 16—2—63

మీవంటి ఉత్సాహవంతులైన యువకులకు

ఫిలిప్స్

సైకిల్ అవసరము

అందంగా ముద్దులొల్కే ఫిలిప్స్ సైకిల్ మీవంటి నేటి ఉత్సాహ వంతులైన యువకుల ఆవశ్యకతలకు అనుగుణ్యంగా నిర్మించ బడినది. ఎంత చెడతొక్కినా తట్టుకొనేటట్లు అచ్చమైన టెంపర్ ఉక్కుతో తయారైంది. ప్రపంచమంతటా 100 యేళ్ల బట్టీ ప్రఖ్యాతమైన ఫిలిప్స్ సైకిళ్లు, టి. ఐ. సైకిల్స్ వారి అధునాతన ఫ్యాక్టరీలో నిర్మింపబడుతున్నాయి.

PHILLIPS ఫిలిప్స్

టి. ఐ. సైకిల్స్ ఆఫ్ ఇండియా. అంబత్తూరు — మద్రాసు.

IWT/TIC/PH-2098

బంగారంవంటి అవకాశం

6½% బంగారు బాండ్లు కొనడానికి

గడువు ఫిబ్రవరి 28, 1963 వరకు పొడిగింపబడింది.

- అమ్మకం ఆపివేసేలోగా ఈ అవకాశమును వినియోగించుకొనండి.
- సంపదపన్ను, మూలధనపు లాభాల పన్ను వుండవు.
- బాండ్లుకొనడానికి యిచ్చిన బంగారం ఎక్కడ నుండి వచ్చిందని ప్రశ్నించరు.

ఇతర వివరాలకు:

మీ దగ్గరలోనున్న రిజర్వుబ్యాంకు కార్యాలయం, స్టేటు బ్యాంకు శాఖలు, దాని అనుబంధ బ్యాంకులలో గాని విచారించండి.

6½% బంగారపు బాండ్లు (1977) కొనండి

DA 62/765

ప్రకటన

జిల్లా పరిషత్తు - నల్లగొండ

ఈ క్రింద చూపబడిన ఉద్యోగములకు ది. 28—2—63 సాయంకాలము గం. 5 ల వరకు దరఖాస్తులు కోరబడుచున్నవి. అభ్యర్థులకు అర్హతలు, నియమములు, నిబంధనలు ఉద్యోగము వకు ఎదురుగా చూపబడినవి. తగిన అర్హతలుగలవారు ది. 28—2—63 సాయంత్రము గం. 5 ల లోపల దరఖాస్తులను సమర్పించుకొని తమ స్వంత ఖర్చులమీద జిల్లా పరిషత్తు కార్యాలయము వద్ద డిస్ట్రిక్టు సెలక్షను కమిటీ ముందు ది. 5, 6, 7—3—63 గం. 10—30 లకు హాజరు కావలెను.

వ. నెం.	ఉద్యోగముపేరు.	ఖాళీలు	ప్రత్యేకించబడినఖాళీలు ష.కు.	షె.తె.	ఇ.త.	వేతనము.	విద్యార్హతలు.
1.	2.	3.	4.	5.	6.	7.	8.
1.	లోయర్‌డివిజను గుమాస్తాలు.	10.	4.	2.	4.	80—150	హెచ్. ఎస్. సి. లేకఎస్. ఎస్. ఎల్. సి. లేకదానికి సమానమైన పరీక్ష.
2.	టైపిస్టులు.	7.	3.	1.	3.	80—150	లోయర్‌గ్రేడు టైపు రైటింగ్‌నందుత్తీర్ణత.
3.	గ్రామసేవకులు.	13.	5.	2.	6.	80—150	హెచ్. ఎస్. సి. లేక ఎస్. ఎస్. ఎల్. సి. లేక సమానమైన పరీక్ష యందుత్తీర్ణత.
4.	గ్రామ సేవికలు.	8.	3.	1.	4.	80—150	ఆమోదించబడినసంస్థచే హోంక్రాఫ్టు సర్టిఫికెట్ కలిగి యుండి మూడవ ఫారము నందుత్తీర్ణత.
5.	మిడ్‌వైఫ్స్, ప్రాథమికఆరోగ్యకేంద్రములకు.	7.	3.	1.	3.	80—120	మిడ్‌వైఫరీ ట్రైనింగ్ సర్టిఫికెట్టు ప్రభుత్వామోదముపొందిన సంస్థ నుండి జారీచేయబడిన సర్టిఫికెటు కలిగి యుండవలెను.
6.	మెటర్నిటీ అసిస్టెంట్సు రూరల్ డిస్పెన్సరీలకు.	15.	6.	2.	7.		డిటో
7.	సీడుస్టోరు గుమాస్తాలు డిపాజిటు ఉద్యోగము.	18.	7.	3.	8.	80—150	హెచ్. ఎస్. సి. లేక ఎస్. ఎస్. ఎల్. సి. లేక సమానమైన పరీక్ష, డిపాజిట్టు రు. 200 లు, ఒక్కొక్కరు రు. 250 లు హామీ యివ్వ గలవారు యుద్దరు.
8.	సంగీత ఉపాధ్యాయులు.	1.	1.	—	—	70—100	మూడవ ఫారము నందుత్తీర్ణత, ప్రభుత్వామోదము పొందిన ఇన్‌స్టిట్యూట్ ద్వారా సంగీత యోగ్యతాపత్రము లేక సంగీతములో లోయరు గ్రేడు నందు ఉత్తీర్ణత కలిగి యుండ వలెను. పురుషులకు 45 సం. పై వయస్సు కలిగి యుండవలెను.
9.	కుమ్మరి పనిలో మేస్త్రీ.	1.	1.	—	—	80—120	మూడవ తరగతి నందు ఉత్తీర్ణత కలిగి,కుమ్మరి వృత్తి పరిశ్రమలో అర్హతా పత్రము లేక ప్రభుత్వామోదము పొందిన సంస్థలో 11నెలల అనుభవము కలిగి యుండ వలెను.

ఎన్నుకోబడిన అభ్యర్థులకు తాత్కాలికముగా ఖాళీలు ఏర్పడినపుడు ఉద్యోగము లివ్వబడును.

పైన చూపిన అర్హతలు లేని వారి నుండి వచ్చిన దరఖాస్తులు స్వీకరింపబడవు.

ఎన్నికయిన అభ్యర్థులను లోయరు డివిజను గుమాస్తాలుగా నియమించే ఎడల వారికి జిల్లా పరిషత్తు కార్యాలయములో రెండు మాసములు లోయరు డివిజను గుమాస్తాగా శిక్షణ యివ్వబడును. శిక్షణ కాలమునందు రు. 55 లు స్టయిఫండు మరియు మామూలు కరువు భత్యము ఇవ్వబడును.

వయోపరిమితి 18 సంవత్సరములు పైబడి 30 సంవత్సరముల లోపు.

జరుగుచున్న నియామకములన్నియు తాత్కాలికములయినవి. అభ్యర్థులు ముల్కీ సర్టిఫికెటు కలిగి, తెలుగు భాష బాగుగా వచ్చి యుండవలెను.

తగు అర్హతలు కలిగిన అభ్యర్థులు వారి స్వంత ఖర్చులపై జిల్లా పరిషత్తు కార్యాలయములో డిస్ట్రిక్టు సెలక్షను కమిటీ ముందు క్రింద నుదహరించిన తేదీలలో ఇంటర్వ్యూకు హాజరుకావలెను.

1. సంగీతఉపాధ్యాయులు మరియు కుమ్మరిమేస్త్రీ. 5—3—63 ఉ. గం. 10—30 ల.
2. మిడ్‌వైఫ్స్, మెటర్నటీ అసిస్టెంట్సు మరియు గ్రామ సేవికలు. 6—3—63 ఉ. గం. 10—30 ల.
3. లోయరు డివిజను గుమాస్తాలు, టైపిస్టులు, సీడు స్టోర్సు గుమాస్తాలు మరియు గ్రామ సేవకులు. 7—3—63 ఉ. గం. 10—30 ల.

దరఖాస్తులను యీ క్రింద నమూనాలో తెల్లకాగితముపై వ్రాసి సమర్పించుకొనవచ్చును.

న మూ నా

.... ఉద్యోగము కొరకు దరఖాస్తు.

తేది ....

1. దరఖాస్తు దారుని పేరు.
2. తండ్రి లేక సంరక్షకుని పేరు.
3. ప్రస్తుతపు చిరునామా.
4. శాశ్వతపు చిరునామా.
5. పుట్టిన స్థలము, తేదీ.
6. విద్యార్హతలు — పట్టభద్రులైన ఎడల ఏ సబ్జక్టులో ఉత్తీర్ణులైనది.
7. గడచిన ఐదు సంవత్సరములలో నివసించిన స్థలములు.
8. ఇదివరకు ఉద్యోగము చేసివున్న ఎడల ఆ వివరములు.

అభ్యర్థి చేవ్రాలు.

తగిన అర్హతలు గలవారు తమ దరఖాస్తులను యీ క్రింద సంతకదారునకు "........ ఉద్యోగమునకు దరఖాస్తు" అని వ్రాసి పంపవలెను. యోగ్యతా పత్రములపై గెజిటెడు ఉద్యోగితో ఎటెస్టు చేయించి పంపవలెను.

ప్రతి అభ్యర్థియు యీ క్రింద చూపబడిన జిల్లా పరిషత్తు పద్దునకు రు. 5 లు స్టేటు బ్యాంకులో గాని, ప్రభుత్వ ఖజానాలో గాని జమచేసి పొందిన చలానాను దరఖాస్తుతో జతచేసి పంపవలెను.

S. Deposits and advances. Part II deposit not bearing interests.
C. Other deposits accounts Deposit of Local Funds Zilla Parishad fund Nalgonda.

లేక రు. 5 లు ఫీజు పోస్టలు ఆర్డరు ద్వారాగాని, మనియార్డరు ద్వారాగాని పంపవచ్చును.

షెడ్యూల్డు కులములు, తెగలు, వెనుకబడిన జాతులకు చెందిన వారు రు. 5 లు చెల్లింపవలసినది లేదు. కాని అట్టి తెగలకు చెందిన వారలమని తెలుపుకొనుటకు తహశీల్‌దారుగారి నుండి గాని, సాంఘిక సంక్షేమాధికారి నుండి గాని, లోకసభ సభ్యులనుండి గాని లేక శాసనసభ్యుల నుండి గాని అట్టి వారమని పొందిన సర్టిఫికెటు నకలును దరఖాస్తుతో జతచేసి పంపవలెను.

ఇదివరకే ఉద్యోగము కొరకు యీ ఆఫీసులో దరఖాస్తు పెట్టుకొనినవారు తిరిగి నిర్ణయించిన ఫారములో, నిర్ణయించిన ఫీజు చెల్లించుకొని దరఖాస్తులను పెట్టుకొనవలెను.

ది. 28—2—63 సాయంత్రము గం. 5—00 ల తదుపరి వచ్చిన దరఖాస్తులు తీసుకొనబడవు.

కార్యదర్శి,
జిల్లా పరిషత్తు, నల్లగొండ.

రేడియో

శనివారం— ఫిబ్రవరి, 23
శక 1884 ఫాల్గుణ 4

హైదరాబాద్ - ఎ 405.4 మీ

ఉ: 6—30 సుప్రభాత్. 6—35 కార్యక్రమ వివరం, 6—45 భక్తిరంజని, 6—55 సూక్తి ముక్తావళి, 7—00 తె. వా., 7—15 [illegible], 7—20 సంగీత శిక్షణ, 7—30 బృంద గానం: దేశభక్తి గీతాలు, 7—45 [illegible] 11—40 ఉన్నత పాఠశాలలకు [illegible] ప్రసంగం, 12—30 కార్మికుల కార్యక్రమము కృషితోనే విజయం [illegible], 1—30 లలిత సంగీత్, 1—50 తె. వా., 2—00 హైదరాబాద్ బి ఎకె,2—20 హైదరాబాద్ బి ఎకె, 3—30 బాలానందము, పిల్లల కార్యక్రమము, 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాం. వా.,7—00 తె. వా., 7—15 ఘజల్, 7—45 లబ్ధప్రతిష్ఠుల అభిప్రాయం 8—10 వీరావు సంగీతం, 8—40 వీణావాద సంగీతము, 8—45 పరిచయవ్యాసం,9—15 ఢిల్లీనుండి రిలే, 9—30 అఖిలభారత సంగీత కార్యక్రమము ఎమ్. బాలమురళీకృష్ణ (ఢిల్లీనుండి రిలే).

హైదరాబాద్ - బి 89.42 మీ

రా:11—40 హైదరాబాద్ ఎ ఎకె,12—10 నేటి గ్రామీణ కార్మిక యూనిట్, 12—30 హైదరాబాద్ ఎ ఎకె, 2—00 వాతావరణ సూచన, నేటి గ్రామీణ కార్మిక యూనిట్, 3—30 హైదరాబాద్ ఎ ఎకె, సా: 6—00 హైదరాబాద్ ఎ ఎకె 6—20 గ్రామస్థుల కార్యక్రమము, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—45 హైదరాబాద్ ఎ ఎకె, 8—00 లయ వీక్షణం: చతురశ్ర త్రిపుటతాళం.

విజయవాడ - 357.1 మీ

ఉ: 6—30 శుభోదయం, 6—35 ప్రసార విశేషాలు, 6—45 భక్తిరంజని: నారాయణదాస్ కృతులు వి. వి.రమణయ్య భాగవతార్ చల్లా కృష్ణమూర్తి శాస్త్రి మంచింబా సత్యనారాయణమూర్తి, 6—55 సూక్తి ముక్తావళి,7—00 తె. వా., 7—15 నేటి విశేషం, 7—20సంగీత శిక్షణ, 7—30 వాద్యబృందము, 8—15 బలిజేపల్లి రామకృష్ణశాస్త్రి,,మ:11—30రాష్ట్ర గానము, 11—40 ఉన్నత పాఠశాలలకు (హైదరాబాద్ నుండి రిలే) 12—10 భారతదేశము: చైనా భూతం రూపకము, 12—30 కార్మికుల కార్యక్రమము(హైదరాబాద్‌నుండి రిలే)1—00 వనితావాణి నౌకాభంగం నాటిక(3వ భాగము) టాగూర్ నవలకు రేడియో అనుకరణ:1—30 గానసుధ, 1—50 తె. వా., 2—00 వాతావరణ సూచన బొమ్మరిల్లు6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాం.వా., 6—20 గ్రామస్థులకార్యక్రమం భారతదర్శన బుర్రకథ, 7—00తె.వా., 7—15గ్రామస్థుల కార్యక్రమం,7—30వసంగము, 7—40 వీరావు సంగీతం, 7—45అభిజ్ఞుల అభిప్రాయము, 8—00 ఫిల్మ్ సంగీతం, 8—40 లలిత సంగీతం, 9—30 అఖిలభారత సంగీత కార్యక్రమం ఎమ్. బాలమురళీకృష్ణ (ఢిల్లీనుండి రిలే).

మద్రాస్ - ఎ 416.7 మీ

ఉ: 7—05 వాద్య సంగీతం7—35సరోజినీ సుందరేశన్, 8—00 మధురగీతం, మ:1—00 కదంబం, 1—30 గానమంజరి, 1—50 వాతావరణసూచన, గీతమంజరి2—10 వయొలిన్ యుగళం: నిలయవిద్వాంసులు, 3—30కమలా కైలాసనాథన్,సా:5—30 వి. సుబ్రహ్మణ్యం, 6—00 వాద్య సంగీతం,7—30 ఎస్. రమణి వేణువు, 8—40 వాద్యసమ్మేళనం, నిలయ విద్వాంసుడు 9—00 టి.ఎస్. త్యాగరాజన్, 9—15 మధురగీతం, 9—30 అఖిలభారత సంగీత కార్యక్రమం ఎమ్. బాలమురళీకృష్ణ (ఢిల్లీనుండి రిలే).

మద్రాస్-బి 211.3 మీ

ఉ: 7—00 తె. వా., 7—15 సుప్రభాతం సంస్కృతకార్యక్రమం,మ1—00మద్రాస్ ఎ ఎకె, 1—40 గీతమంజరి,1—50 తె.వా.,సా6—35 ఎస్. వి. అఖిల, 7—00 తె. వా., 7—15 సంగీతమాల, 8—30 శారదా శంకరన్.

మహాశివరాత్రికి వేదపారాయణ

విజయవాడ, ఫిబ్రవరి 20:— విజయవాడ కనక దుర్గాలయమెట్లదగ్గరనున్న శంకరమఠంలో నడుపబడుతున్న గురుకులంలోని అధ్యాపకులు విద్యార్థులు ఏకాహదీక్షతో కృష్ణయజుర్వేద పారాయణ శివరాత్రి పుదయం 6—30 గంటల నుండి 24 గంటలు నిర్విఘ్నంగా పూర్తి వేద పారాయణ జరపడానికి ఏర్పాట్లు జరిగినవి. శృంగేరిలో జరుగు సహస్రచండీయాగంలో పాల్గొనబోవు కొందరు అధ్యయనపరులుగూడ పాల్గొనవచ్చునని చల్లపల్లి కృష్ణమూర్తి తెలుపుతున్నారు.

వివాహ మహోత్సవాలు

వెలుదుర్తి, ఫిబ్రవరి 13:— గుంటూరు జిల్లా వెలుదుర్తి గ్రామవైద్యాలయ చికిత్సకులు డాక్టర్ దివి రంగనాథాచార్యులు తన తృతీయ పుత్రిక చిరంజీవి సౌభాగ్యవతి కమలకుమారిని కొయ్యలగూడెం కాపురస్థులు శ్రీ గుడిపూడి అప్పల నరసింహాచార్యులు తృతీయపుత్రుడు శ్రీ వెంకటాచార్యులుకు యిచ్చి 13 తేదీని వెలుదుర్తి గ్రామంలో వివాహం చేశారు. డాక్టర్ చక్రవర్తుల నరసింహాచార్యులు మొదలగు ప్రముఖులు వధూవరులను ఆశీర్వదించినారు. పరిసర గ్రామప్రజలు పదివేలమందికి అన్నప్రదానం జరిగింది.

* * *

బాపట్ల, ఫిబ్రవరి 19:— శ్రీ బొల్లిశెట్టి సీతారామయ్య ద్వితీయపుత్రుడు శ్రీ ప్రభాత్‌కుమార్ (యం.పి.ఎ., ఎం. ఎ., యల్. యల్. బి.) కు విజయవాడ వాస్తవ్యులు పూర్ణా పిక్చర్సు అధినేత శ్రీ మంగరాజు మునుమూరాలు చిరంజీవి సౌభాగ్యవతి లక్ష్మి (బి. ఎ.) కు విశాఖపట్నం పూర్ణాహౌస్‌లో వివాహమహోత్సవం జరిగింది. ఈ సందర్భంలో బాపట్ల చిత్ర కళా మందిరంలో శ్రీయుతులు నిజాంపూరి లక్ష్మి, సరస్వతుల గానకచ్చేరీ ఏర్పాటుచేయ బడినవి.

గుంటూరు జిల్లాలో రు. 29 లక్షలు రక్షణనిధి వసూళ్లు

జిల్లా కలెక్టరు ప్రకటన

గుంటూరు, ఫిబ్రవరి 19:—గుంటూరు జిల్లాలో ఇంతవరకూ రు 29 లక్షల రూపాయల దాకా రక్షణ నిధికి వసూలు అయినవని జిల్లా కలెక్టరు శ్రీ శ్రావణ్‌కుమార్ నేడు పత్రికా విలేఖరులకు తెలియజేశారు.

ఇదిగాక 4,200 గ్రాముల బంగారంకూడా వసూలు అయిందనీ రు 3.5 లక్షల రక్షణ బాండులు అమ్మకము అయినవని కూడా ఆయన తెలియ జేశారు.

జిల్లాకు కేటాయించిన ఒక కోటి రూపాయల లక్ష్యంలోనూ కనీసం రు 50 లక్షలు మార్చి నెలాఖరులోగా వసూలు చేయాలనికృషి జరుగుతున్నదని మార్చి 4న ఆంధ్రప్రదేశ్ గవర్నరు, జనరల్ శ్రీ జగేశ్ ఇక్కడకువచ్చి వస్తువులు అయుపకు ఒక పర్యటన బహూకరించబడునని కూడా కలెక్టరు చెప్పారు.

గుంటూరు జిల్లాలో ఈ సంవత్సరం పండిన పంటలో 35వేల టన్నుల ధాన్యం ప్రొక్యూరు చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించినదనీ, బాపట్ల, తెనాలి, రేపల్లె తాలూకాలలో ప్రత్యేకంగా 7గ్రూప్‌ప్రొక్యూర్‌మెంట్ ఆఫీసరులుందుకు కృషిచేస్తున్నారనీ, 2,400 టన్నులు సేకరించబడిందనీ ఆయన తెలియ జేశారు.

గుంటూరు జిల్లాలో నిరుద్యోగ సమస్య పరిష్కారానికీ, అధికాహారోత్పత్తికీ కొత్తగా రెండు 'పైలెట్' ప్రాజెక్టులను వాదెళ్ల, సంతమాగులూరు బ్లాకులలో ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం రు 2 లక్షలు మంజూరు చేసిన దని ఆయన తెలియ జేశారు.

ఇటీవల వర్షాలవల్ల దెబ్బతిన్న 35వేల ఎకరాలకూ రెమిషన్ ఇవ్వవలసి సిఫారసు చేసినట్లుగా ఆయన చెప్పారు.

పర్చూరు సమితి రక్షణసంఘం నిధిసేకరణ రు. 15,000

బాపట్ల, ఫిబ్రవరి 19:— పర్చూరు పంచాయితీసమితివారు శ్రీ మద్దుకూరు నారాయణ— (సమితి అధ్యక్షులు) చైర్మన్‌గా, బ్లాక్‌డెవలప్‌మెంట్ ఆఫీసర్ శ్రీ జి. వి. మల్లికార్జునరావు— కార్యదర్శిగాను, మరి 21 మంది సభ్యులతో బ్లాక్ స్థాయిని రక్షణసంఘం ఏర్పాటుచెయ్యబడింది. ఇంతవరకు కమిటీవారు సుమారు 15 వేల రూపాయలు బంగారం రక్షణ నిధికి వసూలు చేశారు.

కొవ్వూరు తాలూకాలో నిధి సేకరణ రు. 1,20,000/—

కొవ్వూరు తాలూకా తహసీల్దారు శ్రీ పి. సంజీవరావు, శ్రీ సి. కృష్ణారావు(డిప్యూటీ తహసీల్దారు) తమసిబ్బందితో జాతీయ రక్షణ నిధికి ఈ తాలూకాలో మొత్తం రు. 1,20,000 వసూలుచేశారు.

ప్రావిడెంటు సౌకర్యం

అన్ని మిల్లులలో కార్మికులకు కలిగించాలని విజయవాడసభ విజ్ఞప్తి

విజయవాడ, ఫిబ్రవరి 13:— విజయవాడ ఫ్యాక్టరీ లేబరు యూనియన్ వార్షిక మహాసభ యూనియన్ ఆఫీసులో శ్రీ రెడ్డి రామచంద్రయ్య అధ్యక్షతన జరిగింది. వివిధ ఫ్యాక్టరీలనుండి 105 మంది ప్రతినిధులు మహాసభకు హాజరైనారు.

సభను శాసనసభ్యులు శ్రీ తమ్మినపోతరాజు ప్రారంభిస్తూ విజయవాడ ఫ్యాక్టరీ లేబరు యూనియన్ పట్టణములోనున్న పాత ట్రేడ్ యూనియన్‌లలో ఒకటని, దీని నాయకత్వాన కార్మికులు అనేక విజయాలు సాధించారని, అయినప్పటికీ, ఇంకా అనేకం సాధించాలని, కనుక పట్టణంలోనున్న ఇతర కార్మిక సంఘాల సహకారంతో సంఘమును బలపర్చుకొని ఐక్యశక్తిగా యుండి, హక్కులరక్షణకు, కోర్కెలను సాధించుటకు ప్రతి కార్మికుడు ప్రతిన బూనాలని ఉద్బోధించారు.

కార్యదర్శి శ్రీ పల్లా కనకయ్య యూనియన్ కార్యకలాపములపై ప్రవేశపెట్టిననివేదికనుజమాఖర్చుల పట్టికను సభలో చర్చించి ఆమోదించారు.

నూతనసంవత్సరానికి కార్యవర్గం ఎన్నుకోబడింది. శ్రీ బొడ్డపాటి వెంకట్రాయులు అధ్యక్షులుగా,శ్రీ వి.అప్పలస్వామి ఉపాధ్యక్షులుగా, శ్రీ పి. కనకయ్య కార్యదర్శిగా, శ్రీ యం. పోతరాజు సహాయకార్యదర్శిగా, శ్రీ షేక్ మస్తాన్ కోశాధికారిగా మరి 12 మంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకోబడ్డారు.

విజయవాడ పట్టణములోనున్న ఫ్యాక్టరీలన్నిటిలో కనీసవేతనాలచట్టమును అమలుపర్చాలని,చట్ట ప్రకారం ప్రావిడెంటుఫండును, అమలుపర్చాలని,ఫ్యాక్టరీచట్టప్రకారం సెలవులు మున్నగునవి ఇవ్వాలని కోరుతూ తీర్మానించారు.

భారతసేవక్ సమాజ్ పశ్చిమ గోదావరిజిల్లా ప్రచారశాఖ డైరెక్టర్

నిడదవోలు, ఫిబ్రవరి 19:— శ్రీ గోనరాజు వెంకటానందం పశ్చిమగోదావరిజిల్లా భారత సేవకసమాజ్ ప్రచారశాఖ డైరెక్టర్‌గా నియమించబడ్డారు. పశ్చిమగోదావరిజిల్లాలో భారతసేవక్ సమాజ్ తరఫున వివిధ కార్యక్రమాల ప్రచారం ఆయన ఆధ్వర్యాన జరుగగలదు.

శ్రీ ఎస్. బి. సూర్యనారాయణరాజు (భీమవరం)ను భారతసేవక్‌సమాజ ఉపాధ్యక్షులుగాను శ్రీ జొన్నల వెంకటేశ్వరరావును కార్యదర్శిగాను చేసిన నియామకానికి రాష్ట్ర భారతసేవ సమాజం ఆమోదించినదని జిల్లాసంఘఅధ్యక్షులు శ్రీ ఇవటూరి చెన్నమల్లికార్జునరావు తెలుపుతున్నారు.

హోమియోవైద్యులు డాక్టరు ఎ. రామమూర్తి భారతసేవక సమాజం తరఫున పేదలకు ఉచితవైద్య సహాయం చేయడానికి నియామకం చేసింది.

కోరుమామిడిలో అగ్నిప్రమాదం

నిడదవోలు సమీపగ్రామం కోరుమామిడిలో రెండుపూరిళ్లు పరశురామప్రీతియైన ఫలితంగా సుమారు రు. 2,100లు నష్టం వచ్చింది. నిడదవోలునుండి అగ్నిమాపకదళంవారు వెళ్లి మంటలు ఆర్పివేశారు.

సక్రమంగా పసుపు వ్యాపార నిర్వహణకు ప్రభుత్వంతోడ్పాటు

: x :

దుగ్గిరాల విక్రయశాల ప్రారంభోత్సవంలో కలెక్టర్ ప్రభృతుల వివరణ

తెనాలి, ఫిబ్రవరి20:—తెనాలి సమితి పరిధియాలోని దుగ్గిరాలలో 15వ తేదీ ఉదయం గుంటూరు జిల్లా కలెక్టరు శ్రీ శ్రావణకుమార్ అధ్యక్షతను జరిగిన బహిరంగ సభలో ఆంధ్రప్రదేశ్ మార్కెటింగు శాఖ డైరెక్టరు శ్రీ కె. సుబ్బారావు మార్కెటు యార్డులో పసుపు క్రయ విక్రయాల ప్రారంభోత్సవం చేశారు.

శ్రీ శ్రావణకుమార్ తమఅధ్యక్షోపన్యాసంలో మార్కెటు యార్డువల్ల పుత్పత్తిదార్లు వర్తకులు కూడా లాభముపొందగలరనీ, త్వరలోనే దుగ్గిరాలలోనున్న సెంట్రల్ వేర్‌హౌస్‌లో పసుపు నిల్వకు వసతి ఏర్పాటుచేయబడు ప్రయత్నించగలవనీ చెప్పారు. శ్రీ యన్. వెంకయ్య తన కార్యదర్శి నివేదికలో గత నవంబరు 20వ తేదీన జి. ఒ.లో పసుపు వ్యాపారంలోని అక్రమాలను తొలగించి వ్యాపారాన్ని క్రమబద్ధం చెయ్యడానికి ప్రభుత్వం బహిరంగ మార్కెటు యార్డులలోనే అమ్మకం, కొనుగోలు జరగాలని నిర్దేశించిందనీ, అవుత్తరువుల మేరకు గుంటూరు జిల్లాలో పసుపు పండించు8000 ఎకరాలలో 80% పంట పుత్పత్తిచేసే తెనాలి తాలూకాలో కేంద్రమైన దుగ్గిరాలలో మార్కెటుయార్డు ప్రారంభించబడినదని చెప్పారు. దీనిస్థాపనకు చేయూత నిచ్చిన దుగ్గిరాల టర్మరిక్ అండు జనరల్‌మర్చంట్సు అసోసియేషన్ వారికి కృతజ్ఞత తెలిపారు.

మార్కెటింగు శాఖ డైరెక్టరు శ్రీ కె. సుబ్బారావు పసుపు వేలం పాటలకు ప్రారంభోత్సవం జరిపారు. ఆంధ్రప్రదేశ్‌నుండి దాదాపు 50వేల టన్నుల పసుపు ఎగుమతి అగుచున్నదని, దానిలో చాలా భాగము బొంబాయి, మద్రాసు లాంటి రేవుస్థలములనుండి విదేశములకు ఎగుమతి అగుచున్నదనీ, ఆంధ్రులు ఎగుమతి వ్యాపారస్థులుగా గాక మధ్య దళారులుగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఎగుమతి వ్యాపారస్థుల దయాదాక్షిణ్యములపైనే పసుపు ధరల నిర్ణయించబడుచుండుట శోచనీయమనీ. ఈ విషయం ఢిల్లీలోని కేంద్ర ప్రభుత్వ వ్యాపారమంత్రిత్వ శాఖకునివేదించబడినదనీ తెలిపారు. విజయవాడ సర్కిల్‌నుండి యెక్కువ ఎగుమతులు జరుగుతున్నను యిపటికి 7500వాగన్‌లు మాత్రమే సప్లయి చేయబడుతున్నవనీ తిరువునాపల్లి వంటి కేంద్రాలకు 13 వేల వాగన్‌లు యివ్వబడుచుండగా ఎక్కువగా బియ్యం, పసుపులాంటి పదార్థములు ఎగుమతి చేసే విజయవాడకు తక్కువగా వాగెను సప్లయి అగుచున్న విషయం రైల్వేబోర్డు వారి దృష్టికి తీసుకొని రాబడినదనీ. ఈ మధ్యనే 1000వాగన్‌లు ఎక్కువ యివ్వబడినట్లు తెలుస్తున్నదన్నారు.

పసుపు వ్యాపారానికి అభివృద్ధిదాయకమైన ఫార్వర్డు మార్కెటు పద్ధతి వ్యాగన్లసప్లయి కొరత అరి కట్టకపోతే పసుపు పండించురైతులు దెబ్బతినిపోగలరని తాను శ్రీ మనూభాయ్‌షా (కేంద్ర వ్యాపార మంత్రికి) నివేదించితిమని కూడా తెలిపారు. పసుపు వ్యాపారం అభివృద్ధికై యితర దేశాలలో మన కేంద్ర ప్రభుత్వం ప్రచారశాఖను గూర్చి, ట్రేడ్‌కమిషనర్ల నియామకమును గూర్చి ప్రసంగించారు.తర్వాత మార్కెటింగుయార్డుల పరిపాలనలో గలవ్యత్యాసములను వివరించారు. హైదరాబాదు చట్టం దేశంమొత్తంపై ఆదర్శప్రాయమైనదని, మద్రాసు రాష్ట్రంతో సహా అన్ని రాష్ట్రాలు ఆమలు జరుపుతున్నప్పటికి, మన ఆంధ్ర జిల్లాలకు మాత్రము పాతమద్రాసు చట్టాన్ని అనవర్తింపజేయుట మార్కెటింగు యార్డుల విస్తరణకు వ్యవస్థకు ఆటంకంగా ఉన్నదని విచారము ప్రకటించారు. రైతులు వర్తక సంఘములవారు సమావేశమై స్థానిక సమస్యలను నివేదించినచో తానుపరిశీలించి తగు సహాయం చేసెదనని వాగ్దానం చేశారు. మార్కెట్ సావనర్ చేయూత నిచ్చిన స్థానిక పెద్దలకు కృతజ్ఞత తెలిపారు. గుంటూరు జిల్లాకాంగ్రెసు అధ్యక్షులు శ్రీ వెనిగళ్ల సత్యనారాయణ (యం. ఎల్. సి.) ప్రసంగిస్తూ పసుపు పండించు రైతులకు, రవాణా సౌకర్యములు, గోతములసప్లయి, అమ్ముడు కాని సరుకుపై అడ్వాన్సులు, స్టోరేజి సౌకర్యములు కలుగజేయవలెననికోరిరి. శ్రీ సంగమేశ్వర శర్మ (టర్మరిక్ రిసెర్చి ఆఫీసరు పెదపాలెం) రైతులు పసుపు ఉత్పత్తిదార్లసంఘములఏర్పాటుచేసుకొనవలెననిరీతోదనకేంద్రంలో జరుగుచున్న కృషిని గుర్తించి దానివల్ల సహాయంపొందవలెననీ, పాలిషింగుచెయుటలో మైసూరు, పుడ్‌రిసెర్చి లేబరిటీస్‌వారు సూచించిన యంత్రములు లాభదాయకము ఆదరణ యోగ్యమునని తెలిపారు.

శ్రీవాసిరెడ్డి మీనయ్య, శ్రీచింతమనేనిభావయ్య శ్రీ వెనిగళ్ల వీరయ్య రైతులకుగల యిబ్బందులను తెలియ జేశారు. శ్రీ పి. అమ్మాదాసు ఆమోదందు వర్తక సంఘంవారి సమస్యలను వివరించిరి. కార్యదర్శి వందన సమర్పణతో సభాకార్యక్రమం ముగిసెను. దుగ్గిరాల టర్మరిక్ మర్చెంట్సు అసోసియేషన్‌వారు అతిధుల గౌరవార్థం విందు చేశారు.

శ్రీ జలగం వెంగళరావుకుసన్మానం

ఖమ్మం, ఫిబ్రవరి 13:— ఇటీవల రాష్ట్ర పంచాయితీ సమాఖ్య అధ్యక్షులుగా ఎన్నికైన శ్రీ జలగం వెంగళరావుకు ఖమ్మం తాలూకా గట్టుసింగారం గ్రామంలోసన్మానంజరుపబడింది.

గట్టు సింగారం గ్రామ పంచాయితీ కమిటీ, గ్రామ యువజనమండలి, మహిళామండలి, పాలేరు మండల కాంగ్రెసు కమిటీ పాలేరు సమితి కాంగ్రెస్ కమిటీల పక్షంగా శ్రీ వెంగళరావుకు సన్మాన పత్రాలు సమర్పించబడినవి.

శ్రీ వెంగళరావు సేవలను కొనియాడుతూ తాలూకా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ వెలంపల్లి రామచంద్రయ్య, శాసన సభ్యుడు శ్రీ కత్తుల శాంతయ్య, పార్లమెంటు సభ్యుడు శ్రీ కోట పున్నయ్య ప్రభృతులు ప్రసంగించారు.

శ్రీ వెంగళరావు తమ సన్మానానికి కృతజ్ఞత తెలిపారు.

స్వర్ణకారులకు జీవనోపాధి

చూపాలని శ్రీకాకుళంజిల్లా సభలో ప్రభుత్వానికి అభ్యర్థన

శ్రీకాకుళం, ఫిబ్రవరి 19:— శ్రీకాకుళం జిల్లా బంగారు పనివారల మహాసభ 15 వ తేదీని స్టాటు బిల్డింగ్‌లో లోకసభసభ్యులు శ్రీ బి. రాజగోపాలరావు అధ్యక్షతను జరిగినది. శాసనసభ్యులు శ్రీ అందవరపు తవిటయ్య సభకు ప్రారంభోత్సవం చేశారు.

శ్రీ కేకి సత్యనారాయణగారి సభికులకు స్వాగతం చెప్పారు. శ్రీ గురుకుసాంబమూర్తి వినతి పత్రం చదువుతూ వందలాది కుటుంబాలు తిండిలేక మలమలమాడుతున్నవని, వయోవృద్ధులు కుటుంబాలను పోషించలేక సతమతమగుచున్నారని కాబట్టి వీరికి ఏదైనావృత్తి కల్పించడంగాని, గృహస్థులు 14 కేరటుతో వస్తువులు చేయించుకొనడానికి వీలుగా నిబంధనలు చేయాలని, వయస్సుచెల్లిన స్వర్ణకళాకారులకు, నెలకు రు 100 లు గ్రాంటు యివ్వాలని విజ్ఞప్తిచేశారు. సహకార సంఘాలద్వారా స్వర్ణాభరణాలు అమ్ముటకు పథకంవేయాలని అర్థించారు. సింగుపురం చేతివృత్తుల పనివారలసంఘం తరఫున సన్మానపత్రం సమర్పిస్తూ—ఇది భరించలేనిబాధ అని, కళ్లనీళ్లుకార్చుతూ చెప్పారు.

శ్రీయుతులు బి. ఎస్. శాస్త్రి టి. వి. శివరావుకూడా మాట్లాడారు.

శ్రీ రాజగోపాలరావు మాట్లాడుతూ మీబాధకు సానుభూతి ఉందని, అత్యవసరపరిస్థితిద్వారా దేశరక్షణకోసం బంగారం కంట్రోలు ఏర్పాటు చేయబడినదని, మీకు ఏవిధంగా తోడ్పడాలో ప్రభుత్వం యోచిస్తున్నదని, తానుకూడా ఢిల్లీలో తగినవిధంగా వినతిపత్రంలోని విషయములు ప్రభుత్వం ముందరపెట్టి తోడ్పడగలనని చెప్పారు.

శ్రీ దేవు మృత్యుంజయాచారి వందన సమర్పణతో సభ ముగిసినది.

అత్తిలి, తణుకు రైలుస్టేషన్‌లలో టిక్కెట్ల కొరత

నిడదవోలు, ఫిబ్రవరి 1:— పశ్చిమగోదావరి జిల్లాలో అత్తిలి, తణుకు మొదలుగాగల రైల్వే స్టేషనులలో ప్రయాణికులు టిక్కెట్లుఅడంగగా టిక్కెట్లులేవని యిరువదిమంది ప్రయాణికులకు మొత్తంగా ఒక కాగితంమీద ఒకే టిక్కెట్టుక్రింద వ్రాసి యిస్తున్నారు.

రాంతీర్థ బ్రాహ్మీ ఆయిల్
స్పెషల్ నం. 1. రిజిష్టర్డు
జుండు, వెండ్రుకలు రాలడం నివారించడానికి అమూల్యమైన హెయిర్ టానిక్. మెదడును చల్లపరిచి, శరీరమునకు బలమును ఇచ్చి హాయిగా నిద్రపట్టించు విశిష్టమైన ద్రవ్యములతో ఇది శాస్త్రీయంగా తయారుచేయబడింది. శరీర వర్థనకు కూడ మంచిది. అన్ని ఋతువులలో ప్రతివారికి ప్రయోజనకారి. ప్రతిచోట దొరకును.
శ్రీ రాంతీర్థ యోగాశ్రమం,
దాదార్, సెంట్రల్ రైల్వే, బొంబాయి-14.
Tel: 62899 Grams: "PRANAYAM", Dadar, Bombay.

కృష్ణా జిల్లా పరిషత్, చిలకలపూడి

చిట్ టెండరు నోటీసు

నెం. 15/62—63, తేది 15—2—63

ఈ దిగువ ఉదహరించిన పనులకు సీలువేసిన టెండర్లు ది. 2—3—1963 తేదీ సాయంత్రం నాలుగు గంటలవరకు కృష్ణాజిల్లా పరిషత్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు గారిచే తీసుకొనబడును. టెండరు డిపాజిట్ రొక్క రూపముగా కృష్ణాజిల్లాలోని ప్రభుత్వ ఖజానాలలోగాని, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా శాఖలలోగాని, "కృష్ణాజిల్లా పరిషత్ జనరల్ ఫండ్సు" హెడ్డుకు జమకట్టి సదరు చలానులు ప్రతి టెండరుకు జతపర్చి టెండర్లు వేయవలెను. టెండరు షెడ్యూల్సు ది. 1—3—1963 తేదిన ఉదయము 10½ గంటలు నుండి సాయంత్రము 5 గంటలవరకు ఆఫీసులో విక్రయించబడును. ఏ టెండరైనను అంగీకరించుటకుగాని, తిరస్కరించుటకుగాని జిల్లాపరిషత్ ఎగ్జిక్యూటివ్ యింజనీరుగార్కి పూర్తి అధికారము కలదు.

వరుస నెం.	పనియొక్క పేరు.	అంచనా మొత్తము	ధరావతు మొత్తము	కంట్రాక్టు విధానం	పనిపూర్తి చేయుటకు గడువు	టెండరు ఫారము ఖరీదు
		రు	రు.			రు. న.పై.
1.	దేవరపల్లి నుంచి పలూరు గురివింద పాలెంవరకు రోడ్డు వేయుట.	14000	350	ఎల్.ఎస్.	4 నెలలు	5—10
2.	ఘంటసాల స్కూలు రిపేరు చేయుటకు.	6200	160	పరసన్‌టేజి	3 నెలలు	5—10
3.	కృష్ణాజిల్లా పరిషత్ ఆఫీసు ఆవరణలో లంబరు రూము కట్టుటకు.	10000	250	ఎల్.ఎస్.	4 నెలలు	5—10
4.	వీరంకిలాకు నుండి ఐ. ఎన్.కె. రోడ్డు (వయా) అగినిపర్రు వరకు మెటలురోడ్ వేయుట.	90000	2225	ఎల్.ఎస్.	4 నెలలు	10—20
5.	ఐ. ఎన్. కె. రోడ్డునుండి లంకపల్లి (వయా) అప్పారావు పేటవరకు మెటలు రోడు వేయుట.	60000	1500	ఎల్.ఎస్.	4 నెలలు	10—20
6.	చోరగుడి నుంచి లంకపల్లి (వయా) శ్రీరంగాపురం వరకు మెటలు రోడ్డు వేయుటకు.	25000	625	ఎల్.ఎస్.	4 నెలలు	10—20
7.	మేడూరు జిల్లా పరిషత్ హైస్కూలునకు అదనపు బిల్డింగు కట్టుట.	42000	1050	ఎల్.ఎస్.	6 నెలలు	10—20

(సం) కె. శ్రీరామమూర్తి,
ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, జిల్లాపరిషత్, కృష్ణా.



ఆలిండియా బాడ్మింటన్ టోర్నమెంటు

గుడివాడ, ఫిబ్రవరి 19:— రాజమండ్రిలో మునిసిపల్ ఎంప్లాయీస్ రిక్రియేషన్ క్లబ్ ఆధ్వర్యాన ఏప్రిల్ 2 వ తేదీనుంచి 7 వ తేదీవరకు ఆలిండియా బాడ్మింటన్ టోర్నమెంటు జరుగుటకు బాల్ బాడ్మింటన్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా [illegible] వారు అనుమతించారనీ, అందు [illegible] క్లబ్బులు మాత్రమే పాల్గొనవచ్చునని ఆంధ్ర బాల్ బాడ్మింటన్ అసోసియేషన్ కార్యదర్శి శ్రీ అడ్డువిల్లి రామమోహనరావు వ్రాస్తున్నారు.

చైనీస్ కిరాతక పాలనపట్ల టిబెటన్ మహిళల ఏవగింపు

తేజపూర్, ఫిబ్రవరి 21:— ఈశాన్య సరిహద్దు ప్రాంతంలో చైనీస్‌చేతఁబడ్డ [illegible] వారి సైన్యంలో నర్సులుగా చేర్చుకోబడిన టిబెటన్ మహిళలు చైనీస్ పరిపాలనతో తాము [illegible] మోంపాజాతి స్త్రీలకు [illegible] తెలుస్తున్నది.

[illegible] సంస్కృతి, స్వాతంత్ర్యము— అన్నీ చైనీస్‌వలన ధ్వంసమైనవని కూడ టిబెటన్ మహిళలు వాపోయారు.

ఈశాన్య సరిహద్దు ప్రాంతంలో వివిధ మోంపా గ్రామాలలో గతవారం పర్యటించి వచ్చిన తేజ్‌పూర్ మహిళా సమితి కార్యదర్శి శ్రీమతి మీనా అగర్వాలా ఈ విషయాలను ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా విలేఖరికి వెల్లడించారు. టిబెటన్ బాలికలను చైనీస్ తమలో బలవంతంగా చేర్చుకుని, లడఖ్, ఈశాన్య రంగాలలో నాటివేసిన సమయంలో చైనీస్ సేనలతో పాటు వారిని నర్సులుగా పంపడం జరిగినట్లు మోంపా స్త్రీలు తమకు తెలియజేశారని శ్రీమతి అగర్వాలా అన్నారు. తరువాత ఆ ప్రాంతాలను చైనీస్ ఆక్రమించుకున్న సమయంలో ఈ బాలికలు ఈశాన్య సరిహద్దు ప్రాంతం కొండజాతి ప్రజల స్వాతంత్ర్యాలను [illegible] ''— [illegible] చేశారని కూడా శ్రీమతి అగర్వాలా తెలియజేశారు. చైనీస్ సైన్యంలో తామనుభవిస్తున్న దుర్భర జీవితాన్ని గురించి టిబెటన్ బాలికలు మోంపాజాతి ప్రజలకు ఎన్నెన్నో కథలుగా చెప్పారని కూడా ఆమె వివరించారు.

తాను వెళ్ళినచోటల్లా గ్రామ ప్రజలు తనకు హృదయపూర్వకమైన స్వాగతం ఇచ్చారని, మోంపాలు చాలా సహాయకారులుగాను, ముఖ్యంగా స్త్రీలు గ్రామాంతో సంఘ సేవ చేయడంలో చాలా ఉత్సాహం కలవారుగాను తనకు కనుపించారని శ్రీమతి అగర్వాలా వివరించారు.

నాలుగు జిల్లాలుగా సిక్కిమ్ విభజన

ఏప్రిల్ 1 వ తేదీనుంచి

గాంగ్‌టక్, ఫిబ్రవరి 21:— ఈ సంవత్సరం ఏప్రిల్ 1 వ తేదీ నుంచి సిక్కిమ్‌ను నాలుగు పరిపాలక విభాగాలుగా విభజించనున్నట్లు అధికార ప్రతినిధి ఒకరు నిన్న ఇక్కడ వెల్లడించారు.

సిక్కిమ్‌ను గాంగ్‌టక్, మంగన్, నమాచి, గెజింగ్ అను పేర్లతో 4 జిల్లాలుగా విభజించడం జరుగుతుందని, ప్రతి జిల్లాకు ఒకజిల్లా అధికారి ఉండగలరని, న్యాయ, రివెన్యూ శాఖలను, తదితర అభివృద్ధి కార్య కలాపాలను ఆయన నిర్వహించగలరని ప్రతినిధి వివరించారు.

రాజాం సమితిలో కోటాకు మించి నిధి వసూలు

రాజాం, ఫిబ్రవరి 20:— శ్రీకాకుళంజిల్లా రాజాం పంచాయతీ సమితికి యుద్ధనిధి రు. 37,000—లు కేటాయించ బడింది. ఇప్పటికి రు. 50,164—54 న. పై. వసూలు అయింది.

శ్రీమతి సరోజినీదేవి జన్మదినోత్సవం

భీమవరం, ఫిబ్రవరి 17:— పట్టణ మహిళా సంఘం 13 వ తేదీని శ్రీమతి సరోజినీదేవి 84 వ జన్మదినోత్సవం ఇక్కడి సరోజినీదేవి మునిసిపల్ స్త్రీల గ్రంథాలయం జరిపింది. శ్రీమతి దిగుమర్తి సీతారత్నం అధ్యక్షత వహించారు. సంఘాధ్యక్షురాలు శ్రీమతి మోచర్ల సుబ్బలక్ష్మి ఉపన్యసిస్తూ నేటి మహిళలు సరోజినీదేవిని ఆదర్శంగా తీసుకొని రాజకీయరంగమందేగాక సాహిత్యరంగములోనూ రాణించాలి అన్నారు. శ్రీమతులు రాడిమళ్ళ రమణాదేవి, భారతి, లక్ష్మి మొదలైనవారు జాతీయగీతములనుపాడారు.

చేనేత వస్త్రప్రదర్శనము

తే. 17-2-63 నుండి 23-2-63 వరకు
ఆంధ్ర జింఖానా క్లబ్ ఆవరణలో
స్పెషల్ రిబేటు ప్రతి 1 రూ పైన 10 న. పై.
తే. 22-2-63 ది కార్యక్రమం: సాయంత్రం 7 గం. లకు
'భరతనాట్యం'
కుమారి శ్రీమతి, బి.ఏ., మద్రాసు.





Printed and Published by S. V. SWAMY, B.A., on behalf of Andhra Prabha Ltd., and Printed at Andhra Prabha Press and Published at Vijayawada-3, Editor: NEELAMRAJU VENKATASESHAIAH.

Regd. No. A-4

ఉదయం THE LARGEST CIRCULATED TELUGU DAILY

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA & CHITTOOR

VIJAYAWADA. ANDHRA PRABHA,

"ఆంధ్రప్రభ" చందా వివరాలు

	అధికార నియుక్తులగు ఏజెంట్లుగల ప్రదేశాలలో	పోస్టుద్వారా
	రు. న.	రు. న.
ఒక నెలకు	2.40	2.65
3 నెలలకు	7.00	7.90
6 నెలలకు	14.00	15.50
సంవత్సరానికి	28.00	31.00

నభో వీధిలో నవ తార

స్టాక్‌హోం, ఫిబ్రవరి 22:— హెర్క్యులస్ రాశికి లైరారాశికి మధ్య నయనతారగా గోచరించి, నవతారగా ధ్రువపడిన నక్షత్రమొకటి ఫిబ్రవరి 6 వ తేదీ రాత్రి ఎనిమిది గంటలవేళ గుర్తించబడింది. తన 13 వ యేట ఖగోళపరిశోధన మొదలిడి 69 యేళ్లు నిండేవేళకు స్వీడిష్ విద్యుత్‌శాఖానిపుణుడు శ్రీ దహలీ గ్రీన్ ఈ తారను కనుగొన్నారు. ఖగోళపరిశోధన ఆయన ఇష్ట విద్య.

సంపుటి: 28 సంచిక: 52 ★ విజయవాడ 23-2-1963 శనివారం ★ 6 పేజీలు వెల: 7 నయాపైసలు

చైన విమానదాడుల నెదుర్కోడానికి ఇండియాకు ఫైటర్ విమానాలు

ఢిల్లీ అభ్యర్థించే పక్షంలో అమెరికా దానిని మన్నించగలదని ప్రెసిడెంట్ కెన్నెడీ ప్రకటన

వచ్చే నాలుగైదు వారాలలో ఇండియాకు సమకూర్చదగు సహాయావకాశాల పరిశీలన జరగగలదని సూచన

వాషింగ్టన్, ఫిబ్రవరి 22:— భారత నగరాలపై చైనీస్ కమ్యూనిస్టుల ఆకస్మిక ముట్టడులు జరిపే పక్షంలో ఫైటర్ విమానాలకై ఇండియా చెయ్యదగు అభ్యర్థనను అమెరికా "మన్నించగల"దని ప్రెసిడెంట్ కెన్నెడీ నిన్న పత్రికా ప్రతినిధుల సమావేశంలో పేర్కొన్నారు.

ఇండియా అభ్యర్థనను అమెరికా ఎంతవరకు మన్నించేదీ అమెరికన్ వైమానిక రాయబారవర్గం సిఫారసులపైన, ఇండియా అభిలషించిన సహాయంపైన, అమెరికా శక్తిస్తోమతలపైన ఆధారపడి వుండగలదని శ్రీ కెన్నెడీ అన్నారు.

కమ్యూనిస్టు చైనానుంచి ఏర్పడదగు ప్రమాదాన్ని ఎదుర్కోవడంలో ఇండియా రక్షణలను బలపరచడానికి అమెరికా చెయ్యదగు సహాయం విషయం వచ్చే నాలుగు లేక ఐదు వారాలలో పరిశీలించబడగలదని ఆయన అన్నారు.

ఇటీవలి సరిహద్దు పోరాటానికి పిదప కమ్యూనిస్టు చైనా ఇండియాపై విమానదాడులు ప్రారంభించేపక్షంలో బ్రిటన్, కెనడా, ఆస్ట్రేలియా, అమెరికాలను ఫైటర్ విమానాలను సరఫరా చెయ్యవలసినదిగా ఇండియా కోరదలచినట్లు వ్యాపించిన వార్త విషయంలో మీ రేమి అభిప్రాయపడుతున్నారని ప్రశ్నించగా గత నవంబరులో అట్టి అభ్యర్థన అందినదనీ, దీనిపైనే అమెరికానుంచి కామన్వెల్త్ దేశాలనుంచి ఒక రాయబారవర్గం పరిస్థితిని పరిశీలించడం నిమిత్తం ఇండియాకు వెళ్లినదనీ శ్రీ కెన్నెడీ అన్నారు.

తన పొరుగు రాజ్యమైన ఇండియాతో ముందు స్నేహంగా వుండి, ఆ తర్వాత ఏ హెచ్చరిక లేకుండానే దాని సరిహద్దులపై ఒక రాజ్యం ముట్టడి జరిపిందనీ, అతిముఖ్య ప్రాంతమైన ఇండియా తన స్వాతంత్ర్యాన్ని కోల్పోవడంవల్ల ప్రపంచానికి అత్యధికమైన నష్టం సంభవించగలదనీ ఆయన అన్నారు.

ఇండియాకు ఏర్పడ్డ సవాల్ ఎట్టిదో, దాని శక్తిసామర్థ్యాలు ఎంతవరకు వున్నవో స్పష్టంగా తెలిస్తే ఇండియా అవసరాలను అమెరికా మన్నించగలదని కూడా శ్రీ కెన్నెడీ అన్నారు.

విదేశాంగశాఖ ప్రకటన

ఇండియాపై కమ్యూనిస్టు చైనా విమానదాడులను ప్రారంభించే పక్షంలో వాటి నెదుర్కొనగలగడానికి వీలుగా ఫైటర్ విమానాలను సమకూర్చడం విషయమై అమెరికా ఎట్టి నిర్ణయానికి రాలేదని అమెరికన్ విదేశాంగ, రక్షణశాఖాధికారులు నేడు కాంగ్రెస్ సభ్యులకు తెలియజేశారు.

ప్రతినిధులసభకు చెందిన తూర్పు ఆసియా వ్యవహారాల ఉపసంఘం సమావేశంలో విదేశాంగశాఖ పశ్చిమ, దక్షిణ ఆసియా వ్యవహారాలశాఖ ఉపమంత్రి శ్రీ ఫిలిప్ టాల్బోట్ ప్రసంగిస్తూ ఇండియాకు అమెరికాగాని, కామన్వెల్త్ దేశాలుగాని విమాన రక్షణనిచ్చే ఆలోచన ఏమీ ప్రస్తుతానికి లేదనీ, ఇటీవల ఇండియాను దర్శించిన ప్రతినిధుల సిఫారసు లందిన తర్వాతనే అట్టి పరిశీలనకు ప్రాతిపదిక ఏర్పడగలదనీ ఆయన అన్నారు.

రక్షణశాఖా ఉపమంత్రి శ్రీ విలియం బూండి కూడా ఈ సందర్భంలో ఇంకా ఏ నిర్ణయమూ చెయ్యలే దన్నారు.

అమెరికన్ నావలపై దాడులకు ప్రతీకారచర్య

కరిబియన్ సముద్రం అంతర్జాతీయ జలాలలోని ఏ అమెరికన్ నావపైనైనా, విమా

(మిగతా 2 వ పేజీలో)

గత బుధవారంనాడు ఢిల్లీలో క్షయ, హృద్రోగం మున్నగు ఛాతీవ్యాధులపై జరిగిన అంతర్జాతీయ మహాసభకు రాష్ట్రపతి రాధాకృష్ణన్, ప్రధాని నెహ్రూ హాజరైనారు. మహాసభకు శ్రీ నెహ్రూ ప్రారంభోత్సవం చేశారు.

అప్రమత్తులై వుండండి
దేశరక్షణకృషిలో పాల్గొనండి

క్యూబాపై దాడిజరిపితే తృతీయ ప్రపంచ యుద్ధం తథ్యం

అమెరికాకు సోవియట్ రక్షణ మంత్రి మాలినోవిస్కీ హెచ్చరిక

మాస్కో, ఫిబ్రవరి 22:— క్యూబాపై దండయాత్ర జరిపినట్లయితే, తృతీయ ప్రపంచయుద్ధం సంభవించి, కేపిటలిస్టు వ్యవస్థ శాశ్వతంగా భూస్థాపితం చెయ్యబడుతుందని సోవియట్ యూనియన్ రక్షణ మంత్రి మార్షల్ రోడియోన్ మాలినోవిస్కీ నేడు అమెరికా ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

అణ్వస్త్ర రాకెట్ స్థావరాలు గానీ, పొలారిస్ రాకెట్లు, అమెరిన్ జలాంతర్గాములుగాని అమెరికా ఆశిస్తున్న సైనిక ప్రయోజనాలను ఎన్నటికీ సాధించలేవని, రష్యా ఆయుధబలం ముందు ఇవన్నీ కూడ దేనికీ కొరగావని ఆయన అన్నారు.

ప్రపంచంలో తిరిగి యుద్ధం అనేది వంటూ విస్తే అదే ఆఖరియుద్ధ మౌతుందని చెపుతూ అమెరికా కనుక దానికి సాహసించినట్లయితే ఆ దేశంలోని యుద్ధ స్థావరాలన్నీ శాశ్వతంగా తుడిచిపెట్టుకు పోయేటంత తీవ్రంగా సోవియట్ యూనియన్ తిరిగి దెబ్బకొడుతుందని ఆయన అన్నారు.

అమెరికన్ రాకెట్ స్థావరాలకు అవకాశం ఇచ్చిన దేశాలుకూడా ఈ దెబ్బతో పూర్తిగా తుడిచి పెట్టుకు పోగలవని ఆయన హెచ్చరించారు.

"కాబట్టి సర్వనాశనానికి దారితీయగల యీ మహా ప్రమాదాన్ని తమంతతామై తెచ్చిపెట్టుకోవడం మంచిది కాదని వారికి మేము సలహా ఇస్తున్నాము" అన్నారు.

సోవియట్ సైనిక నౌకాదళాల 45 వ వార్షికోత్సవసందర్భంగా క్రెమ్లిన్‌లో జరిగిన సభలో ప్రసంగిస్తూ మార్షల్ మాలినోవిస్కీ ఈ హెచ్చరిక చేసినప్పుడు పెద్దపెట్టున హర్షధ్వానాలు చెలరేగినవి. ప్రధాని కృశ్చేవ్, ప్రెసిడెంట్ బ్రెజ్నేవ్‌లు కూడ సభకు హాజరైనారు.

చిత్రజగత్తు!

[illegible] లాభం: బంగారానికి విలువ పోయినా మీకు 'గోల్డు మెడల్' వచ్చింది: నా ఖర్మ!...

చైనా - పాకిస్తాన్ సరిహద్దు ఒప్పందం

వచ్చేవారం పెకింగ్‌లో సంతకాలు జరుగగలవని శ్రీ భుట్టో ప్రకటన

రావల్పిండి, ఫిబ్రవరి 22:— చైనా-పాకిస్తాన్ సరిహద్దు ఒడంబడికపై పెకింగ్‌లో వచ్చేవారం సంతకాలు జరుగగలవని పాక్ విదేశాంగ మంత్రి శ్రీ భుట్టో నేడు ఇక్కడ వెలడించారు.

శ్రీ భుట్టో ఫిబ్రవరి 24వ తేదీనపెకింగ్ బయల్దేరి వెళుతున్నారు. ఒప్పందంపై ఫిబ్రవరి 27, లేక 28 తేదీలలో సంతకాలు జరుగవచ్చు.

పత్రికావిలేఖరులతో మాట్లాడుతూ "చైనాకు (సింకియాంగ్ ప్రాంతం) పాకిస్తాన్ ప్రత్యక్ష ఆధీనంక్రింద దాని రక్షణలో ఉన్న ప్రాంతాలకు మధ్య సరిహద్దును ఈ ఒప్పందం నిర్వచిస్తుంది" అని శ్రీ భుట్టో అన్నారు.

విలేఖరుల ప్రశ్నలకు సమాధానం చెపుతూ కాశ్మీర్, తదితరఅనుబంధసమస్యలపై ఇండియా, పాకిస్తాన్‌లమధ్య చర్చలకు ఈఒప్పందం ఏవిధంగా విఘాతం కలిగించగలదో తనకు బోధపడడం లేదని అన్నారు ఆయన.

(ఈ సరిహద్దు ఒప్పందం విషయంపై చైనా—పాకిస్తాన్‌లమధ్య జరిగిన చర్చలకు భారత ప్రభుత్వం లోగడ తీవ్రమైన నిరసన ప్రకటించి ఉంది. ఈ ఒప్పందంతో సంబంధంకలిగి ఉన్న ప్రాంతాన్ని పాకిస్తాన్ చట్టవిరుద్ధంగా ఆక్రమించుకొన్నది, కనుక, దీనిపై సంతకాలు జరుగరాదని భారత ప్రభుత్వం ఖండించింది. అంతే గాక అటువంటి సరిహద్దు ఒప్పందం అంతర్జాతీయ న్యాయసూత్రాలకు విరుద్ధమైనదని కూడా భారత ప్రభుత్వం హెచ్చరించింది.)

సరిహద్దు ఒప్పందంపై చైనా ప్రభుత్వం తరఫున మార్షల్ చెన్—యీ బహుశా సంతకం చెయ్యవచ్చునని, ఈ ఒప్పందాన్ని పాకిస్తాన్ జాతీయ అసెంబ్లీ ధృవీకరించ వలసిన అవసరం లేదని (రాజ్యాంగంలో అటువంటి నిబంధన లేదు కనుక) శ్రీ భుట్టో అన్నారు.

ఒప్పందంపై సంతకాలు జరిగిన పిమ్మట సరిహద్దు రేఖను సూచిస్తున్న చిత్రపటాలు విడుదల కాగలవని, అటుపైన సాధ్యమైనంత త్వరలోనే సరిహద్దుల విభజన కార్యక్రమం ప్రారంభం కాగలదని ఆయన అన్నారు.

చైనా తన పూర్వ పటాలలో సూచించిన ప్రకారం పాకిస్తానుకు చెందిన కొన్ని ప్రాంతాలను తనఅధీనంలోకి తీసుకొనడానికి (ఈఒప్పందం దృష్ట్యా) ప్రయత్నిస్తుందా అని ప్రశ్నించగా శ్రీ భుట్టో ఆ పటాలను తాను చూడలేదని అన్నారు.

"సూత్రరీత్యా కుదిరిన ఒప్పందం" పై లోగడ జరిగిన చర్చలలో ఒకటి రెండు అంశాలు అపరిష్కృతంగా నిలిచిపోయినవని, వాటిని తిరిగి చర్చించి ఒక అభిప్రాయానికి వచ్చిన తర్వాత అసలు 'ఒప్పందం' పై సంతకాలు జరుగుతాయని శ్రీ భుట్టో అన్నారు.

(మిగతా 3 వ పేజీలో)

'చైనా-పాకిస్తాన్ సరిహద్దు ఒప్పందం గుర్తించబోము'

భారతప్రభుత్వ ప్రతినిధి పునరుద్ఘాటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22:— చైనాతో సరిహద్దు ఒప్పందంపై వచ్చేవారం పెకింగ్‌లో పాకిస్తాన్ సంతకం చెయ్యగలదని పాక్ విదేశాంగ మంత్రి శ్రీ భుట్టో చేసిన ప్రకటనపై విదేశ వ్యవహారాలశాఖ ప్రతినిధి ఒకరు నేడు వ్యాఖ్యానిస్తూ న్యాయసమ్మతం కాని ఇటువంటి ఒప్పందాన్ని గుర్తించబోమని ఈ ఒప్పందంపై సంతకం చేయడం అమిత్రచర్యగా భారత ప్రభుత్వం భావించడంలేదా అని ఒకవిదేశవిలేఖరి ప్రశ్నించగా, దాన్ని మిత్రచర్య అని నేను అనుకోను" అని అన్నారు ఆయన.

ఇండియా నిరసనకు చైనా తిరస్కృతి

పెకింగ్, ఫిబ్రవరి 22:— చైనా, పాకిస్తాన్‌ల మధ్య సూత్రప్రాయంగా ఇటీవల జరిగిన సరిహద్దు ఒప్పందంపై ఇండియా తెలియచేసిన నిరసనను "పూర్తిగా అసంబద్ధమైనదిగా" చైనా నేడు త్రోసిపుచ్చింది. నిన్న ఇక్కడగల భారత రాయబార కార్యాలయానికి అందజేసిన చైనా లేఖ నేడు ప్రకటింపబడింది. అందులో ఇండియా బుద్ధిపూర్వకంగా చైనా, దాని పొరుగు రాజ్యాల మధ్య సంబంధాలను భంగపరిచేందుకు ప్రయత్నిస్తున్నదనీ, ఇండియా నిరసన పత్రంలోని ఆరోపణలన్నీ పూర్తిగా అసంగతమైనవిగా వున్నవనీ ఆరోపించింది.

ఆఫ్రేషియన్ దేశాల సమైక్యతను బలపర్చుకోవాలనీ, ప్రపంచ శాంతిని కాపాడాలనీ, ఎప్పటివలెనే చైనా ఆకాంక్షిస్తూ ఇండియా, చైనాలు తమ వివాదాన్ని శాంతియుతంగా పరిష్కరించుకోగలవనీ ఆశిస్తున్నానని ఈ లేఖలో పెకింగ్ పేర్కొన్నది.

చైనా, ఇండియా పాకిస్తాన్ దేశాలు రెండింటితోనూ మైత్రిని కాంక్షిస్తున్నదనీ ఇండియా, పాకిస్తాన్‌లు శాంతియుతమైన సత్సంబంధాలతో మనగలగాలనీ ఆశిస్తున్నాననీ కూడా ఆలేఖలో పేర్కొనబడింది.

ఈవిధంగా వున్న చైనా వైఖరిని ఇండియా భంగపరచ జాలదని కూడా అందులో చైనా తెలియజేసింది.

క్యూబానుంచి సోవియట్ సైనికుల ఉపసంహరణ

ప్రారంభమైనటు వాషింగ్టన్‌వర్గాల ప్రకటన

వాషింగ్టన్, ఫిబ్రవరి 22:— సోవియట్ నౌక బాల్టికా నేడు హవానానుంచి బైల్దేరిందని, ప్రధాని కృశ్చేవ్ లోగడ ప్రకటించిన ప్రకారం క్యూబానుంచి ఉపసంహరించబడిన సోవియట్ సైనికులను ఇది స్వదేశానికి తీసుకొనివెడుతూ వుండవచ్చునని అమెరికన్ అధికార వర్గాలవారు నేడు యిక్కడ వెల్లడించారు.

నౌకలో సోవియట్ సైనికులు ఎంతమంది ప్రయాణిస్తున్నదీ ఖచ్చితంగా తెలియదనీ, కాకపోతే బాల్టికా నౌక చాలా పెద్దదని వారు అన్నారు.

లిబియాలో ఘోరమైన భూకంపం

బార్కే నగరం శిథిలమై 500 మంది దుర్మరణం చెందినట్లు వార్త

బెంఘాజీ (లిబియా), ఫిబ్రవరి 22:— గతరాత్రి ఇక్కడకు అరవై మైళ్ల దూరానగల బార్కే నగరంవద్ద ఘోరమైన భూకంపం సంభవించింది. నేటి రాత్రివరకు అందిన వార్తలనుబట్టి 500 మంది పైగా మరణించినటు, వందలాది క్షతగాత్రులైనట్లు, బార్కే నగరం సగం శిథిలమైపోయినట్లు తెలుస్తున్నది. పన్నెండువేలమంది నిరాశ్రయులైనారు.

బ్రిటిష్ సైనికదళాలు హుటాహుటిని రక్షణ కార్యక్రమాలకు పూనుకున్నాయి. అమెరికన్ విమానాలు ఆహారం, మందులు, వైద్యుల జట్లు అవసరమైనచోట్ల దింపి సహాయపడుతున్నాయి. ట్రిపోలీవద్ద వీలస్ విమానస్థావరం నుంచి అమెరికన్ విమానాలు అవసర సహాయం అందజేస్తున్నాయి. సిరెనాయికాలో బార్కే లోగడ ఇటాలియన్ స్థావరంగా ఉండేది.

నిన్నసాయంకాలం 7—30కు సంభవించింది. రంజాన్ పండుగ సందర్భంగా ఉపవాస విరమణ చేస్తుండగా కుంభవృష్టిగా వాన మొదలై భూమి కంపించడం ప్రారంభించింది. అటుతర్వాత ఈ విపరీతం సంభవించింది.

రెండవ ప్రపంచ యుద్ధంలో బార్కే ఇటాలియన్ యుద్ధకేంద్రంగా ఉండేది.

ఇక్కడకు 300 మైళ్ల దూరాన గల వీలస్ నుంచి రెండు అంబులెన్సులు, 36 పడకలుగల ఆస్పత్రిని తరలించారు.

తైవాన్‌లో భూకంపం

తైపే, ఫిబ్రవరి 22:— నిన్న తెల్లవారుజామున ఉత్తర తైవాన్ ప్రాంతంలో భూమి కంపించింది. అయితే నష్టమేమీ జరిగినట్లు వార్తలు అందలేదు.

శ్రీ హజర్నవిస్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22:— కేంద్ర ప్రభుత్వ హోంశాఖలో హోంశాఖ వ్యవహారాల స్టేట్ మంత్రిగా శ్రీ ఆర్. ఎం. హజర్నవిస్‌చే రాష్ట్రపతి నేడు ప్రమాణం స్వీకరింప చేశారు.

ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ, హోంమంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రిగారలు ఈ ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరైనారు.

రాజ్యసభ సభ్యులుగా రక్షణమంత్రి ప్రమాణస్వీకారం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22:— మహారాష్ట్ర నుంచి రాజ్యసభకు ఎన్నుకోబడిన రక్షణమంత్రి శ్రీ వై. బి. చవన్, నేడు రాజ్యసభలో సభ్యుల హర్షధ్వానాల మధ్య ప్రమాణస్వీకారం చేశారు.

ఇండియాకు పశ్చిమజర్మనీ తక్షణ ఋణసహాయం

పూర్వ ఒప్పందం సవరిస్తూ కొత్త ఒప్పందంపై బాన్‌లో సంతకాలు

బాన్, ఫిబ్రవరి 22:— "ఇండియాపై చైనా దురాక్రమణ ఫలితంగా ఉత్పన్నమైన తీవ్ర పరిస్థితి దృష్ట్యా" ఇండియాకు ఆర్థిక సహాయం త్వరితగతిని అందజేసేందుకు నేడు పశ్చిమ జర్మనీ ఒప్పందంపై సంతకం చేసిందని విదేశాంగశాఖ ప్రకటించింది.

విద్యుచ్ఛక్తి ఉత్పత్తికి, తంతి వార్తా సంబంధాలకు, రైల్వే, పోర్టుల నిర్మాణానికి, పరిశ్రమలలో ఉపయోగించే యంత్ర పరికరాలు జర్మనీ నుంచి దిగుమతి చేసుకునేందుకు ఇండియాకు ఈఒప్పందంవలన 107 మిలియన్ మార్కులు (దాదాపు 9,500,000 స్టెర్లింగ్) ఋణం వెంటనే లభిస్తుంది.

ఇండియాకు తృతీయ ప్రణాళికా కాలంలోని ద్వితీయ సంవత్సరానికి యంత్ర సామగ్రిని కొనుగోలు చేసేందుకు 470 మిలియన్ మార్కుల ఋణసహాయం చేయడానికి గత సంవత్సరం ఇండియా, పశ్చిమ జర్మనీల మధ్య ఒప్పందం జరిగింది. ఇప్పుడు జరిగిన ఒప్పందం ద్వారా అది సవరించబడింది.

శాసనమండలి ఉపఎన్నిక

శ్రీ జగన్నాధం ఒక్కరి నామినేషన్‌మాత్రమే దాఖలు

హైదరాబాద్, ఫిబ్రవరి 22:— శ్రీ ఎం. పళ్లంరాజు మరణంవల్ల ఏర్పడిన ఖాళీలో శాసనమండలికి జరుగుతున్న ఉప ఎన్నికలో నామినేషన్లు దాఖలు చేయడానికి నేడు ఆఖరురోజు. కాంగ్రెసు అభ్యర్థి శ్రీ ఎస్. వి. జగన్నాధం ఒక్కరే నామినేషన్ దాఖలు చేశారు. అందుచేత ఆయన ఎన్నికైనట్లు మార్చి 7 వ తేదీన ప్రకటిస్తారు.

కౌన్సిల్ రెండవ స్థానానికి కాంగ్రెస్ అభ్యర్థి

కాంగ్రెస్ హైకమాండ్ నిర్ణయం

హైదరాబాద్, ఫిబ్రవరి 22:— శ్రీ బెండి కూర్మన్న మరణంవల్ల ఆంధ్రప్రదేశ్ శాసనమండలిలో ఏర్పడిన ఖాళీకి కాంగ్రెస్ అభ్యర్థిగా శ్రీ తోట రామస్వామిని నియమించడానికి, కాంగ్రెస్ హైకమాండ్ నిర్ణయించింది. అయితే యిందుకై ఆయన తూర్పుగోదావరి జిల్లాపరిషత్ అధ్యక్షపదవికి రాజీనామా యివ్వాలని ఆదేశింపబడింది.

కాంగ్రెస్ హైకమాండ్ నిర్ణయాన్ని కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి శ్రీ కె. కె. షా నిన్నరాత్రి ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి, ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్యలకు టెలిఫోన్‌ద్వారా తెలియచేశారు.

శ్రీ తోట రామస్వామి ముఖ్యమంత్రి, ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులతో చర్చించిన పిదప, తూర్పుగోదావరి జిల్లాపరిషత్ అధ్యక్షపదవికి రాజీనామా యిచ్చి, లెజిస్లేటివ్ కౌన్సిల్‌కు కాంగ్రెస్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయడానికి నిర్ణయించుకొన్నారు. తన నిర్ణయాన్ని ఆయన ప్రకటించారు. అభ్యర్థులు మార్చి 12 వ తేదీలోగా నామినేషన్ పత్రాలను దాఖలు చేయవలసి వుంటుంది. ఎన్నిక మార్చి 25 వ తేదీన జరుగుతుంది.

ధూమపాన ఆచారం

విందులో ధూమపానం తగునా!

మర్యాదైన విందులయందు ధూమపానం ఈనాడు నిషేధం కాదు. ప్రతిస్థానమందును సిగరెట్ గాని, బూడిదెపాత్రగాని వుంచబడిన యెడల మీరు నిరాటంకంగా ధూమపానం చేయవచ్చును. బూడిదె పాత్ర ఉంచబడనప్పుడును, సిగరెట్లు అందరికీ పంచబడనప్పుడును మీ స్వంత సిగరెట్ ముట్టించకుండుట మంచి మర్యాద.



ధూమపానమునకు బహూకరించుటకు మంచి ఆహ్లాదకరమైనవి

పనామా

గోల్డెన్ టొబాకో కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్.
బొంబాయి-24.

భారతదేశమందు ఇట్టి పరిశ్రమల్లో గొప్ప జాతీయ సంస్థ

GT 612 TEL

Greens' Advtg.

తప్పక చూడండి
నూర్జహాన్
సెంట్స్, హెయిరాయిల్స్, బ్రిలియన్‌టైన్ & టాల్కంపౌడర్లు

మిలిటరీ ఇంజనీర్ సర్వీసులు

విశాఖపట్నంవద్ద ఆఫీసు, స్టోరేజి, నివేశనముల నిర్మాణమునకు విశాఖపట్నం—4, గారిజన్ ఇంజనీర్‌గారు 1963, ఫిబ్రవరి 28నాటికి దరఖాస్తులు పంపగోరుచున్నారు. అంచనా వేయబడిన ఖరీదు రు. 1.32 లక్షలు. ఇతర వివరములకు 16—2—1963 తేది ఇండియన్ ట్రేడ్ జర్నల్ చూడండి.

డిఎ—250 (1)/62.

శ్వాలహరిణి

పరిణాము టూలకు లేక కడుపు నొప్పులకు ప్రసిద్ధిగాంచిన దివ్యౌషధము పై వ్యాధి ఎన్ని సంవత్సరములనుంచి యున్ననూ, ఎంత పోడావున్ను సేవించి యున్నను, ఏ వయస్సులో యున్ననూ బాగుచేయబడును. ఆపరేషన్ అవసరం లేదు.
15 రోజుల మందు ఖరీదు రు 20/— ముందుగా రు. 5—/ అడ్వాన్సు పంపాలి.
అనుభవ వైద్యశాల
హెడ్ ఆఫీస్ నెల్లూరు—2.
బ్రాంచి: 177, గోవిందప్పనాయకన్‌వీధి, మద్రాసు—1
Swastik.

సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫిషరీస్ టెక్నాలజీ,
పి. బి. నం. 39, చిత్తూరు రోడ్డు, ఎర్నాకులం.

ముగ్గురు టిండాల్సు, ఇద్దరు డ్రయివర్లు (లాంచి) కావలెను. జీతము రు 110—3—131 ఋమ్మా, సెంట్రల్ గవర్నమెంటు రేట్ల ప్రకారం అలవెన్సులున్ను యివ్వబడును. అర్హతలు: టిండాల్సు (1) సెరంగుగా మర్కంటైల్ మెరైన్ డిపార్టుమెంటుచే యివ్వబడిన లాంచి సెర్టిఫికెట్టు. (2) లాంచి మెయింటెన్సులో రెండు సంవత్సరముల అనుభవము. ఫిషింగ్ నెట్సు, గేర్ ఆపరేషనులో అనుభవమున్న యెడల అది అదనపు అర్హతగా పరిగణింపబడును. డ్రైవరు: (1) మర్కంటైల్ మెరైన్ డిపార్టుమెంటుచే యివ్వబడిన డ్రైవర్స్ టిక్కెట్టు. (2) రెండు సంవత్సరముల అనుభవము—యింజన్ల ఓవర్‌హాలింగు, చిన్న మరమ్మతులు వగైరాలలో అనుభవమున్న యెడల అది అదనపు అర్హతగా పరిగణింపబడును. వయస్సు: 25 సం. ల లోపు. ప్రత్యేక సందర్భములలో సడలింపబడును. పని స్థలము: సెలెక్టు అయిన వారు వేరవల్, కాకినాడ, లేదా హీరాకుడ్‌వద్ద పై ఇన్‌స్టిట్యూటు శాఖకు సబ్‌స్టేషన్లలో ఒక దానియందు పనిచేయవలెను. అర్హతలు, అనుభవము మొదలైన పూర్తి వివరములతో దరఖాస్తులు పై ఇన్‌స్టిట్యూట్ డైరెక్టరుకు 15—3—63 దాటకుండ అందునట్లు పంపవలెను.

డిఎ — 2326 (3) 62

దక్షిణ రైల్వే
టెండరు నోటీసు

మద్రాసు సెంట్రల్, మద్రాసు ఎగ్మూరు లిక్ ట్రెయిన్ ఎగ్జామినర్ల నుంచి ఇన్‌స్పెక్షన్ క్యారేజీలు వగైరాల శాఖకు లినెన్ మద్రాసు సెంట్రల్, ట్రెయిన్ లైటింగ్ డిపో, ఎయిర్ కండిషనింగ్, ఫోర్మన్‌నుంచి, మద్రాసు ఎగ్మూరు, ట్రెయిన్ లైటింగు డిపో, అసిస్టెంటు ఎలెక్ట్రికల్ ఫోర్మన్‌నుంచి, ఎయిర్ కండిషండ్ కోచీలు వగైరాల లినెన్ 1—4—63 నుంచి 31—3—64 వరకు వారానికి మూడు పోర్ల వనులుచేసి, తీసుకువెళ్లి, ఉతికి, డెలివరీ చేసేనిమిత్తం సీల్డు టెండర్లు నిర్ణీతఫారములో మద్రాసు—13, రాయపురం, దక్షిణ రైల్వే, డివిజనల్ సూపరింటెండెంటు(మెకానికల్)గారిచే 15—3—63మ. 3 గం.వరకు తీసుకొనబడును. కావలసిన ధరావతుసొమ్ము రు. 500—14—3—63మ.3గం.వరకు మద్రాసు—13, రాయపురం, దక్షిణ రైల్వే, డివిజనల్ పేమాస్టరుచే 14—3—63 మ. 3 గం. వరకు తీసుకొనబడును.

పూర్తి స్పెసిఫికేషన్సు గల టెండరుఫారం, దాని ఖరీదుక్రింద మద్రాసు—13, రాయపురం, డివిజనల్ పేమాస్టర్‌కు రు 2—(రెండు రూపాయలు)చెల్లించి(ఈ సొమ్ము ఏ పరిస్థితులలోను వాపసు చేయబడదు) సదరు రశీదు చూపించిన మీదట మద్రాసు — 13, రాయపురం, దక్షిణ రైల్వే, డివిజనల్ సూపరింటెండెంటు (మెకానికల్) నుంచి పొందవచ్చును.

టెండరు ఫారములక్రింద పోస్టులో పంపేటి ఆర్డర్లు 9—3—63 తరువాత డివిజనల్ పేమాస్టరు చే తీసుకొనబడవు. అయినా, స్వయంగా టెండరుఫారం కొనదలచిన టెండరుదారులు టెండరుఫారం ఖరీదు 14—3—63మ.12గం. వరకు డివిజనల్ పేమాస్టరుకు చెల్లించవచ్చును.

టెండర్లు 15—3—63 మ. 3—30 గం. కు మద్రాసు—13, రాయపురం, డివిజనల్ సూపరింటెండెంటు (మెకానికల్) ఆఫీసులో తెరవబడును.

డివిజనల్ సూపరింటెండెంట్,
మద్రాసు—13
18—2—63.

శ్రీశుభకృత్‌నామ సంవత్సర
మాఘ బహుళ చతుర్దశి
1963 ఫిబ్రవరి 23, శనివారం
బహుళ చతుర్దశి ప. 10—14 వరకు
ధనిష్ఠ రా. 11—47 వరకు
శేషవర్జ్యం: ఉ. 6—43 వరకు
వర్జ్యం: తె. 6—21 నుంచి

దుఃఖహేతువు

ఉపనిషత్తులు ఎంత గొప్పవైనా, మన పూర్వ ఋషులగురించి మన మెంత డంభాలు చెప్పుకొంటున్నా ఇతర జాతులతో పోల్చిచూచినప్పుడు మనం దుర్బలులమై జీవచ్ఛవాలవలె ఉన్నామని చెప్పకతప్పదు. మన శారీరక దౌర్బల్యమే మన దుఃఖాలలో కనీసం మూడింట ఒకభాగం కారణం.
—శ్రీ వివేకానంద.

ఆంధ్రప్రభ
1963 ఫిబ్రవరి 23, శనివారం

విమాన సహాయం

భారతదేశంలో విదేశ విమానాలను నిలపడానికిగాని, విదేశ వైమానిక స్థావరాలను నిర్మించడానికిగాని అవకాశమిచ్చే ప్రసక్తి ఎంతమాత్రం లేదనీ, మన మిత్ర రాజ్యాలలో ఏదీకూడా నిజానికి అటి సూచన చేసివుండలేదనీ ప్రధాని నెహ్రూ పార్లమెంటులో అసందిగ్ధంగా ప్రకటించారు. దేశంలో కొంతకాలంనుంచి ఈ విషయంపై చెలరేగుతున్న గాలిదుమారం ఇకనైనా అణగారి పోగలదని ఆశించవచ్చు.

ప్రస్తుతం మనదేశంలో మన వైమానికశాఖ నిపుణులతో చర్చలు జరుపుతున్న అమెరికా, కామన్వెల్తురాజ్యాల వైమానిక నిపుణులసంఘం భారతప్రభుత్వాహ్వానంపై ఇచటికి విచ్చేసింది గాని, తనంతటతానుగా తన సలహాలు మనపై మోపడానికి వచ్చి వుండలేదు. చైనావల్ల దాపురించిన ఉపద్రవందృష్ట్యా, దేశాన్ని విమానదాడులనుంచి రక్షించుకోడానికి తగు కటుదిటాల విషయంలోకూడా మనం జాగ్రత్త పడవలసివచ్చింది. మన విమానబలాన్ని మరింత పటిష్ఠమొనర్చుకోడం ఇప్పుడు కొనసాగించవలసిన కార్యక్రమంలో ఒక ముఖ్యాంశం. మనక్షేమం కోరే మిత్రరాజ్యాల సహాయ సంపత్తులతోపాటు సలహాసంప్రతింపులు కూడా ఇందుకు అవసరమై తోచినందువల్లనే అమెరికాను, కామన్వెల్తు రాజ్యాలను కోరి పైన పేర్కొన్న నిపుణుల సంఘాన్ని రప్పించుకున్నాము. ఆక్షేపణచేసే అవకాశం ఇందులో ఎవ్వరికీ ఏమీ లేదు.

అయితే, పశ్చిమరాజ్యాలు ఏమిచేసినా, చేయబూనినా అనుమానించేవర్గాలు దేశంలో కొన్ని వున్నాయి. భారతదేశపు సంకటావస్థను అవకాశంగా తీసుకొని, ఈ రాజ్యాలు మన దేశంలో తమ విమానదళాలను నిలుపడానికీ, తమ వైమానిక స్థావరాలను నెలకొల్పడానికీ మంత్రాంగం చేస్తున్నట్లు ఈ వర్గాలవారు గోలచెయ్యడం మొదలుపెట్టారు. ఇట్టి ప్రసక్తి లేనేలేదనీ, పశ్చిమరాజ్యాలు అసలీ సూచనే చేసివుండలేదనీ ప్రధాని నెహ్రూ ఇప్పుడు స్పష్టం చేశారు గనుక, ఎట్టిఆధారకల్పనగా ఈ ప్రచారం జరిగిందో తేలికగా వూహించుకోవచ్చు.

భారతదేశంలో విదేశ విమానదళాలను నిలుపనివ్వడంగాని, విదేశవైమానిక స్థావరాలను నెలకొల్పనివ్వడంగాని అత్యంత ప్రమాదకరమని ప్రధాని నెహ్రూ గ్రహించినంతగా మరొకరు గ్రహించలేరు. ఈ చిక్కు తెచ్చిపెట్టుకోకుండా మిత్రరాజ్యాల సహాయ సంపత్తులే విధంగా అందుకొని చైనా విమానదాడుల నుంచి దేశానికి రక్షణ కల్పించుకోవచ్చునన్నదే సమస్య. ప్రధాని నెహ్రూ ఆశయాన్ని మన్నిస్తూ పశ్చిమరాజ్యాలుకూడా తదనుగుణంగానే తమ సలహా సంప్రతింపులతో కార్యసాధనకు సహకరిస్తున్నాయని నిస్సందేహంగా చెప్పవచ్చు.

ఆధునిక విమానాలు అవలీలగా వచ్చిపోవడానికి వీలుగా దేశంలోని విమాన స్థావరాలను అభివృద్ధి నొందించవలసిన అవశ్యకత ఈ సంప్రతింపుల ఫలితంగా గుర్తించబడిందని ప్రధాని తెలియజేశారు. ఈ స్థావరాలలో శత్రువిమానపు జాడలను దూరంనుంచే పసికట్టగల రాడార్ సౌకర్యాలు మొదలైనవి అమర్చవలసిన అవసరం వుంటుంది. భారత విమానదళాన్ని బలిష్ఠం చెయ్యడానికి ఎటి సహాయ సంపత్తులు పశ్చిమరాజ్యాలవలన ఒనగూడేదీ ఈ సంప్రతింపుల్లో నిర్ణీతంకావచ్చు. ఇతరులవలన సాధన సంపత్తి సహాయం ఎంతగా పొందినా భారతదేశపు రక్షణబాధ్యత మాత్రం పూర్తిగా భారతీయబలాలదే నని శ్రీ నెహ్రూ స్పష్టీకరించారు.

అయితే, చైనావంటి బలిష్ఠమైన శత్రువు నిజంగా భారతదేశంపై విమానదాడులకే పూనుకుంటే, భారత విమానదళం ఎంతగా బలపడి వున్నప్పటికీ దాని శక్తి చాలకపోవడం సహజం. యుద్ధరంగాలలోనేకాక, దేశంలోని వివిధ పారిశ్రామిక కేంద్రాలలోకూడా శత్రు విమానదాడుల నెదుర్కోడానికి సంసిద్ధంగా వుండవలసిన సందర్భమిది. భారతజాతి మనుగడకే ముప్పు తెచ్చిపెట్టగల ఆ తరుణంలో మిత్రసహాయం మనకు ఎంతగానో కావలసివుంటుంది. ప్రధాని నెహ్రూ సూచించినదాన్నిబటి అట్టి సహాయం మనకు అమెరికా, కామన్వెల్తు రాజ్యాల నుంచి పుష్కలంగా లభించగలదనే విశ్వసించవచ్చు.

భారతదేశాన్ని తన సైనిక కూటంలో చేర్చుకోవాలనేఆమర్దా అమెరికాకు ఏమాత్రం లేదని అమెరికన్ రాయబారి శ్రీ గాల్‌బ్రైత్ నిన్న న్యూఢిల్లీలో వక్కాణించినదాన్ని శంకించవలసిన అగత్యం లేదు. అట్టి అవసరం అమెరికాకు ప్రస్తుతం లేదని కూడా ఆయన వివరించిచెప్పారు. కమ్యూనిస్టు చైనా విజృంభణను అరికట్టే ప్రయత్నంలో అమెరికా భారతదేశాల ప్రయోజనా లిప్పుడు ఏకమౌతున్నాయి కనుక, ఈ ప్రయత్నంలో భారతదేశానికి విశాలబుద్ధితో అన్నివిధాలా అండదండ అందివ్వడమే అమెరికా తన పరమధర్మంగా భావించుకోడం సహజం.

ఈ వ్యాసం ముగించిన సమయానికే అమెరికా ప్రెసిడెంటు కెన్నెడీ భారతదేశానికి అవసరమైతే తాము చేయగల విమాన సహాయం గురించి పత్రికా విలేకరుల గోష్ఠిలో చేసిన ప్రకటన అందింది. భారతీయ నగరాలపై చైనా అకస్మాత్తుగా దాడులు జరిపే పక్షంలో భారతదేశపు కోర్కెననుసరించి విమానాల సహాయం అందివ్వడానికి అమెరికా సిద్ధంగావున్నదని ఆయన సూచించారు. ఒక విధంగా ఇది చైనాకు కూడా తర్జని చూపడమే.

విజయవాడలో శ్రీ రామకోటి మహోత్సవాలు

23 వ తేదీ కార్యక్రమం

ఉ. 7—30 గీతాభాష్యం : శ్రీ మద్దులపల్లి మాణిక్యశాస్త్రి, మ. 12—30 పురాణం : శ్రీ కంగ ఆంజనేయశాస్త్రి, సా. 4—30 యోగవిద్య : శ్రీ వల్లగొండ రామచంద్రరావు, సా. 6—0 ఉపన్యాసములు : శ్రీ దివి శ్రీనివాసాచార్యులు, శ్రీ డి. వి. కృష్ణయ్య, హరికథ : శ్రీ ఆత్మకూరి గురుబ్రహ్మగుప్త.

చైనా, సిరియాల వాణిజ్య ఒడంబడిక

పెకింగ్, ఫిబ్రవరి 21 :— జాకీం చెల్లింపుల విషయంలోను, ఆర్థిక, సాంకేతిక సహకార వ్యాప్తికి చైనా, సిరియాలు నేడు వాణిజ్య ఒడంబడికలపై సంతకాలు చేసుకొన్నవని నేటి రాత్రి యిక్కడ ప్రకటించబడింది.

'కాశ్మీర్ ఇండియాలో అంతర్భాగమే'

—: x :—

దాని విషయమై సంప్రతింపుల ప్రసక్తే లేదని లోకసభలో పలువురు సభ్యుల సూచన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22:— కాశ్మీర్ భారతజాతీయతకు, మతరాహిత్యానికి చిహ్నంగా వెలుగొందుతున్నదని, దానినిగురించి ఎటి సంప్రతింపులు జరపడానికి ఎంతమాత్రం అవకాశమేలేదని, కాశ్మీర్ భవితవ్యానికి భంగం వాటిల్లజేసేతలంపుతో జరుగుతున్న ఎటి ఒత్తిడులకు ప్రభుత్వం తావివ్వరాదని నిన్న లోకసభలో కాంగ్రెసు, కమ్యూనిస్టు, ఇండిపెండెంట్ సభ్యులు పలువురు ప్రభుత్వాన్ని గట్టిగా కోరారు.

రాష్ట్రపతి ప్రసంగంపై రెండవనాటి చర్చను కొనసాగిస్తూ సభ్యులు కాశ్మీర్ ఇండియాలో అంతర్భాగమేనన్న విషయాన్ని మరొకమాటు స్పష్టపరిచారు.

ఈ చర్చలో మరొకగమనార్హమైన విషయం: భారత కమ్యూనిస్టుపార్టీ చైనా వ్యవహారాల ప్రతినిధి చైనాదుశ్చర్యను ఖండించడం. చైనీస్ ప్రమాదాన్ని ఎదుర్కొనడానికి ప్రభుత్వం తగినంతగా చర్యలు గైకొనలేదని ప్రజాసోషలిస్టు, స్వతంత్రపార్టీల సభ్యులు విమర్శించారు.

ఆర్థికరంగాన్ని గురించి ప్రస్తావిస్తూ సభ్యులు వ్యవసాయంవిషయంలో ప్రభుత్వం మరింత శ్రద్ధ వహించాలని, అవినీతిని అరికట్టాలని, నిరుద్యోగులైన స్వర్ణకారులకు తగు ఉద్యోగ సౌకర్యాలు కల్పించాలని సూచించారు.

ప్రజాసోషలిస్టువర్గ నాయకుడు శ్రీ ఎస్. ఎన్. ద్వివేదీ చర్చను కొనసాగిస్తూ, జాతీయ రక్షణకుగాను ప్రజల శక్తిని పూర్తిగా సమీకరించడంలో ప్రభుత్వం విఫలమైందని, పైగా గత కొన్ని మాసాలుగా ప్రభుత్వ ప్రతినిధులు చేస్తున్న ప్రకటనలు దేశంలో ఒకవిధమైన సన్నద్ధతను సృష్టించినవని, చైనాపట్ల మనం అనుసరించవలసిన విధానంలో అస్పష్టతను సృష్టించి, దేశంలో ఏర్పడిన సమైక్యతను కొంత భంగపరిచినవని ఆరోపించారు. చైనీస్ దురాక్రమణను ఎదుర్కోడంలో ప్రభుత్వం తీసుకో సంకల్పించిన చర్య లేమిటో స్పష్టంగా రాష్ట్రపతి ప్రసంగంలో పేర్కొనడం జరగలేదని శ్రీ ద్వివేదీ అన్నారు.

ఇండియా ప్రాంతీయసమగ్రతను కాపాడుకోడానికి మిత్రరాజ్యాలన్నిటినుండి అవసరమైన సహాయం తీసుకునే విధానాన్ని ప్రధాని నెహ్రూ అనుసరించవలసి ఉన్నదని, ఈ విషయంలో కమ్యూనిస్టులు ఏం చెప్పినప్పటికీ పట్టించుకోరాదని ఆయన వివరించారు.

శ్రీ హెచ్. ఎన్. ముఖర్జీ (కమ్యూనిస్టు—పశ్చిమబెంగాల్) ప్రసంగిస్తూ, అత్యవసర పరిస్థితి వలన ఉత్పన్నమైన వాతావరణంలో ప్రజల ఉత్కంఠకు అనుగుణంగా తీసుకోదగు చర్యలేమిటో రాష్ట్రపతి ప్రసంగంలో సూచించబడలేదని అన్నారు.

ఇండియా ఆమోదించిన కొలంబో ప్రతిపాదనలను చైనాచే ఆమోదింపజేయడానికి, వారు తమ వైఖరిని మార్చుకునేటట్లు చేయడానికి ప్రపంచంలో అన్నిప్రాంతాలవారు చైనాను గట్టిగా కోరవలసి ఉన్నదని ఆయన చెప్పారు.

వ్యవసాయాన్ని గురించి మాట్లాడడం ఎక్కువగా జరుగుతున్నదే కాని వ్యవసాయదారుల విషయంలో శ్రద్ధచూపడంమాత్రం తక్కువగా ఉంటున్నదని, వ్యవసాయదారులు ప్రభుత్వానికి చెల్లించవలసిన వివిధరకాల సుంకాలను తగ్గించాలని శ్రీ పి. ఆర్. పటేల్ (కాంగ్రెసు—గుజరాత్) తెలియజేశారు.

శ్రీ అబ్దుల్ ఘనీగోని (కాంగ్రెసు—జమ్ము, కాశ్మీర్) ప్రసంగిస్తూ, కాశ్మీరు విషయంలో జోక్యం కలిగించుకొనవలసినదిగా బ్రిటన్, అమెరికాలు ఒత్తిడి చేయడాన్ని గురించి హెచ్చరించారు. భారత జాతీయతకు, మతరాహిత్యానికి కాశ్మీర్ చిహ్నంగా వెలుగొందుతున్నదని, కాశ్మీర్ లేని ఇండియా శిరస్సులేని దేహంవంటిదని ఆయన పేర్కొన్నారు. ఇండో—పాక్ సంప్రతింపులను గురించి ప్రస్తావిస్తూ శ్రీ ఘనీ పాకిస్తాన్‌ను సంతృప్తిపరచడానికై కాశ్మీర్‌ను విభజించడం జరుగుతుందనే వదంతులు బయలుదేరినవని, ఇలాంటి దేదైనా జరగడం ఇండియాకు తీరని అనర్థమని వివరించారు.

శ్రీ సి. ఎన్. తివారి (కాంగ్రెసు—బీహార్) అత్యవసర అధికారాలను సమర్థించారు. చైనాకు అనుకూలురుగా ఉంటున్న కమ్యూనిస్టులను మాత్రమే అరెస్టు చేయడం జరిగిందని చెపుతూ ప్రభుత్వచర్యను సమర్థించారు. హిందీ విషయాన్ని గురించి ప్రస్తావిస్తూ, సభ్యులు తమలో సహనాన్ని ప్రదర్శించడం అభివృద్ధిపరచుకోవాలని అన్నారు.

డాక్టర్ ఎల్. ఎం. సింఘ్వీ(ఇండిపెండెంట్—రాజస్థాన్) మాట్లాడుతూ, భారీఎత్తున విదేశ సహాయాన్ని పొందడానికై ఇండియా తన విదేశ విధానాన్ని సవరించుకోవాలని సూచించారు. కాశ్మీర్ సమస్యపై కొనసాగుతున్న ఇండో—పాక్ చర్చలను ఆయన వ్యతిరేకించారు. కాశ్మీర్ విషయంలోగాని, ఇండియాలోని మరే ప్రాంతం విషయంలోగాని సంప్రతింపులు జరపబోమని ప్రభుత్వం స్పష్టంగా ప్రకటించాలని కోరారు.

ప్రభుత్వం అనుసరిస్తున్న తటస్థవిధానాన్ని శ్రీ మాత్యూమణియాంగడన్ (కాంగ్రెస్ — కేరళ) ప్రశంసించారు.

శ్రీ గురుముఖ్‌సింగ్ ముసాఫిర్ (కాంగ్రెసు—పంజాబ్) ప్రసంగిస్తూ చైనీస్ మున్ముందు దురాక్రమణను జరపకుండా నిరోధించడంతో ప్రభుత్వం సంతృప్తిచెంది వూరుకోరాదని, చైనీస్ ఆక్రమించుకున్న ప్రాంతాలను తిరిగి రాబట్టుకోడానికి ప్రభుత్వం కృషిచేయడం అవసరమని తెలియజేశారు.

ప్రభుత్వం అనుసరిస్తున్న రక్షణ, ఆర్థిక, విదేశ విధానాలను మహారాణి గాయత్రీదేవి (స్వతంత్ర—రాజస్థాన్) విమర్శించారు.

అత్యవసర పరిస్థితిని కాంగ్రెసు తనపార్టీ ప్రయోజనాలకు వినియోగించుకుంటున్నదని ఆమె ఆరోపించారు.

శ్రీ బాలకృష్ణవాస్నిక్ (కాంగ్రెసు—మహారాష్ట్ర) మాట్లాడుతూ, విమానదాడి రక్షణ చర్యలను గురించి ప్రస్తావించారు. మన సర్వసత్తాక ప్రతిపత్తికి భంగకరమైన ఎట్టి సహాయాన్ని అయినా మనం వ్యతిరేకించాలని స్పష్టపరిచారు.

అస్సాంలో రవాణా, వార్తాసంబంధాలు, ఆర్థిక సంపద అభివృద్ధి పరచాలని శ్రీమతి రేణుకాదేవి (కాంగ్రెసు—అస్సాం) కోరారు.

దక్షిణభారతంలో ఏర్పడిన విద్యుచ్ఛక్తికొరత సమస్యను పరిష్కరించడానికి ప్రభుత్వం తగు చర్యలు గైకొనవలెనని శ్రీ రాజారాం (డి. ఎం. కె.—మద్రాసు) విజ్ఞప్తి చేశారు.

శ్రీ మహేశ్వరనాయక్ (కాంగ్రెసు—ఒరిస్సా) మాట్లాడుతూ అత్యవసరపరిస్థితిని కాంగ్రెసు తన స్వంతప్రయోజనాలకు ఉపయోగించుకుంటున్నదనేవారిని, రక్షణనిధికి విరాళాలు వసూలు చేయడంలో బలాత్కారం జరుగుతున్నదనేవారిని విమర్శించారు. ఇలాంటి ప్రసంగాలవల్ల చిక్కులు కలిగించి, తద్వారా తామే ప్రయోజనం పొందాలని వారు ఆశిస్తున్నారని ఆయన తెలియజేశారు.

శ్రీ పి. సి. బారువా (కాంగ్రెసు—అస్సాం) ప్రసంగిస్తూ, తూర్పుకోసప్రాంతాన్ని అస్సాం, ఈశాన్య సరిహద్దు, నాగాప్రాంతం, మణిపూర్, త్రిపుర—అను 5 భాగాలుగా విభజించడం జరిగిందని, ఈ విధానాన్ని మార్చాలని సూచించారు. ఈ ప్రాంతాలలోని ప్రజలమధ్య అన్నిదశలలోను సమైక్యత ఏర్పడేటట్లు చూడడం అవసరమని, ఆర్థికంగాకూడా ఈ ప్రాంతాలను అభివృద్ధిపరచాలని ఆయన తెలియజేశారు.

శ్రీ కెన్నెడీ ప్రకటన

(1 వ పేజీ తరువాయి)

నంపైనైనా దాడి జరిగితే వెంటనే తిరుగుదెబ్బ తీసుకొనే ఏర్పాటు చెయ్యవలసినదిగా రక్షణశాఖను తాను కోరానని ప్రెసిడెంట్ కెన్నెడీ నేడు అన్నారు.

ఫ్లోరిడా జలసంధిలో చేపలు పట్టుకొనే అమెరికన్ నావపై రెండు క్యూబన్ మిగ్‌ఫైటర్ విమానాలు జరిపిన దాడిని గురించి ప్రశ్నించినపుడే శ్రీ కెన్నెడీ పైవిధంగా అన్నారు.

ఇటువంటి దాడులు తిరిగి జరగకుండా వారించడానికి ''అవసరమైన చర్య''ను అమెరికన్ సాయుధబలాలు గైకొనగలవని శ్రీ కెన్నెడీ అన్నారు.

క్యూబాలోని తన బలాలను ఉపసంహరించుకొనడానికి రష్యా నిర్ణయించడం చిరంగానే వున్నదని, వచ్చే కొలది వారాలలో అమెరికా ఈ ఉపసంహరణతీరును గమనించగలదని శ్రీ కెన్నెడీ అన్నారు.

అణ్వస్త్ర పరీక్షలు

అణ్వస్త్రపరీక్షల విరమణకు గడువు ఏదీ నిర్ణయించబడలేదని, ఈ పరీక్షలను నిలిపివేయడానికి చేసుకోదగు ఒడంబడికలో చేరడానికి రష్యా సిద్ధపడేదీ లేనిదీ వసంతఋతువులో తేలవచ్చుననీ ఆయన అన్నారు.

సార్వత్రిక అణ్వస్త్రబలం నిర్మాణం

సార్వత్రిక అణ్వస్త్ర బల నిర్మాణం విషయమై నస్సావ్‌లో కుదిరిన ఒడంబడిక యిప్పటికే చెల్లగలదని, అది జలాంతర్గామి విధశమైనా, మామూలుగా పయనించే నౌకలైనా కావచ్చుననీ, ఏమైనప్పటికీ అట్టి బలానికి అణ్వస్త్రాలను సమకూర్చడానికి కాంగ్రెస్ అనుమతించవలసి వుంటుందనీ శ్రీ కెన్నెడీ అన్నారు.

బుడాపెస్ట్‌కు శ్రీ ఆర్. కె. నెహ్రూ రాక

భారతప్రభుత్వ విదేశాంగశాఖ సెక్రటరీ జనరల్

వియన్నా, ఫిబ్రవరి 22:— భారతప్రభుత్వ విదేశాంగశాఖ సెక్రటరీ జనరల్ శ్రీ ఆర్. కె. నెహ్రూ కొన్నిరోజులపాటు హంగరిని దర్శించడంకోసం బుడాపెస్ట్‌కు వచ్చారని హంగరియన్ న్యూస్‌ఏజెన్సీ 'ఎంటిఐ' నిన్న ప్రకటించింది.

శ్రీ నెహ్రూ నిన్న ఉదయం హంగరియన్ విదేశాంగమంత్రి శ్రీ జానోస్ పీటర్‌ను కలుసుకొన్నారు. నిన్నరాత్రి హంగరీలోని భారత రాయబారి శ్రీ ఎం. ఎస్. వి. పటేల్ శ్రీ ఆర్. కె. నెహ్రూ గౌరవార్థం విందుచేశారు.

శ్రీ పీటర్, హంగరి సాంస్కృతిక శాఖామంత్రి పాల్ ఇల్కూ, వాణిజ్యమంత్రి, ఇతర హంగరియన్ ప్రముఖులు విందుకు హాజరైనారు.

అమెరికాచే భూగర్భంలో రెండు అణ్వస్త్ర పరీక్షలు

వాషింగ్టన్, ఫిబ్రవరి 22:— అమెరికా నిన్న నెవడాలో రెండుసార్లు భూగర్భ అణ్వస్త్ర పరీక్షలు జరిపింది.

ఈ రెండు ప్రయోగాలలోను ఒకటి ఒక అణ్వాయుధం పాటవపరీక్షకోసమనీ, రెండవది శాంతికాల ప్రయోజనాలకై అణుశక్తి అభివృద్ధికి సంబంధించినదనీ అమెరికన్ అణుశక్తి వ్యవహారాల సంఘం ప్రకటించింది.

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22:— ఇండియాలో ఆస్ట్రేలియా హైకమిషనర్‌గా సర్ జేమ్స్ ప్లిమ్‌సోల్ నియమించబడ్డారు.

అవిద్యా నిర్మూలనకు స్వచ్ఛంద సంస్థల కృషి

—: x :—

అత్యవసరమని కేంద్రవిద్యామంత్రి డాక్టర్ శ్రీమాలి సూచన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22:— దేశంలో నిరక్షరాస్యతా నిర్మూలనానికి స్వచ్ఛంద సేవాసంస్థలన్నీ కంకణం కట్టుకొని కష్టించి కృషిచేయాలని కేంద్ర విద్యామంత్రి డాకర్ శ్రీమాలి సూచించారు. ప్రజాస్వామ్యం ప్రవర్ధిల్లాలంటే నిరక్షరాస్యతా నిర్మూలనం అత్యవసరమని ఆయన వక్కాణించారు.

'ధనం, ప్రభుత్వ యత్నం ఈ సమస్యను పరిష్కరించలేవు. ప్రజాసందోహాన్ని అక్షరాస్యులను చేయగల స్వచ్ఛంద సేవా సంస్థల నిర్మాణాత్మక కృషివల్లనే ఇది సుసాధ్యం. వేసవి సెలవులలో గ్రామీణ ప్రాంతాలలో శిబిరాలు నెలకొల్పి అక్కడి ప్రజలకు విద్యాబోధన చేయడానికి స్కౌట్స్ గైడ్సు గట్టి కృషి చేయాలి. భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ సంస్థ ఈ కృషికి పూనుకోవాలి. ఈ బాధ్యత మనదే—మనమే వహించకపోతే ఈ బాధ్యత మరెవ్వరూ వహించలేరు' అని డాక్టర్ శ్రీమాలి వక్కాణించారు.

'భారత — చైనా సరిహద్దు వివాదం కేవలం సరిహద్దు తగాయిదాకాదు. రెండు విభిన్న సిద్ధాంతాల మధ్య సంఘర్షణ. రెండు జీవిత విధానాల మధ్య సంఘర్షణ. ఒకటి నిరంకుశ నియంతృత్వం మరొకటి అచ్చమైన ప్రజాస్వామ్యం. ఏ ఆదర్శమూర్త్యాలకై ఇండియా నిలబడిందో వాటిని, భారత ప్రజాస్వామ్య వ్యవస్థను నాశనం చేయడమే చైనా లక్ష్యం. శాంతియుత సహజీవనంలో దానికి విశ్వాసంలేదు. వాళ్ల చెప్పుచేతలలో నైనా ఉండాలి. లేదా వైరుధ్యం వహించాలి. అదే చైనీస్ సిద్ధాంతం' అని డాక్టర్ శ్రీమాలి విమర్శించారు.

గైడ్ కమిషనర్ల ఆయిదవ అఖిలభారత మహాసభను ప్రారంభిస్తూ డాక్టర్ శ్రీమాలి గ్రామీణ ప్రజలను విద్యావంతులను చేయడమే మన పరమ లక్ష్యం కావాలన్నారు.

మాణిక్యవీణ

వైజ్ఞానికంగా ప్రగతి సాధించినంతగా మనిషి ఈనాడు నైతికంగా పురోగతిని సాధించలేకపోతున్నాడు.

—విజ్ఞానానికీ, నీతికీ, పరిపాలనా దక్షతకూ మధ్య అఘాతం రాను రాను పెరిగిపోతున్నది.

—ఇందుమూలంగా మానవజాతి నేడు మహోపద్రవాన్ని ఎదుర్కొంటున్నది.

—అణువిజ్ఞానం మానవతకే ఎసరు పెట్టినా ఆశ్చర్యం లేదు.

ఈ భావం వెలిబుచ్చే మాటలతో డాక్టర్ కొఠారి భారత జాతీయ విజ్ఞాన పరిషత్తు వార్షికోత్సవాలను ప్రారంభించారు.

నిజంగా ఇంత ప్రమాదకరమైన అసాధారణ పరిస్థితిని ఆసాంత జాగ్రత్తతో పరిశీలించరేమని ఆయన ఆవేదన పడడం న్యాయమే.

• • •

ఒక్కొక్క సమయంలో ఒక్కొక్క విజ్ఞానశాఖలో అపారవ్యాపారం కొనసాగుతుంది.

అందులో ఎన్నెన్నో వినూత్న విషయాలో ఆవిష్కృతాలు అవుతాయి.

ఒక దశలో అవి చేపట్టించుకున్న మనిషి కాస్త నీతినియమాలను లెక్కించనివాడే అయితే ఇక ఆ విజ్ఞానం మానవప్రగతికికాక దుర్గతికే సోపానాలు నిర్మిస్తుంది.

అలాంటివి ఆ సమయాన్నిబట్టి అంతగానూ పూర్వంకూడా జరుగుతూనే వచ్చినవి.

మనం మంత్రాలనో, మాయలనో నమ్మినా, నమ్మకున్నా ఎలా అయితేనేం కొన్ని అప్రతిమానశక్తులను సంపాదించుకున్నవారు లోకకంటకులు కావడం, తిరిగి వారిని తొలగించి ఏదో ఒక నైతికధర్మ సమన్వయంకోసం కొందరు పాటుపడడం జరుగుతూనే ఉన్నది.

రావణాదుల కథలన్నీ అలాంటివే.

ఒకానొక అమానవశక్తిని, పోనీ—అసామాన్యమైన శక్తిని సాధించుకోవడం గొప్పే.

కాని ఆ శక్తిని సర్వమానవహితంకోసం, జనయోగక్షేమాదులకోసం కాక, తనకోసం, తన అధికారం కోసం, తన హాయికోసం, తన గొప్పను సంస్థాపించుకొనడంకోసం వినియోగిస్తే వాడు రాక్షసుడే అవుతాడు.

వానిబారినుండి లోకాన్ని తప్పించడంకోసం ప్రయత్నం జరగనే జరుగుతుంది.

• • •

మనుపటి తామసప్రకృతులవలెనే నేడు ఎన్నెన్ని వైజ్ఞానికశక్తులో మనుషులకు స్వాధీనమౌతున్నది.

ఆ స్వాధీనంచేసుకొనేంతవరకే తప్పు, వైజ్ఞానికులకు ఆపైని వానిపై అధికారం పోతున్నది.

మంత్రాలో, మాయలో అయినా కనీసం అంతదాకా నానాఅవస్థపడి సాధించుకున్నవానికే దక్కుతాయి.

ఇవి అలాకాక ఏ ప్రభుత్వాధినేతలకో, ఏ ధనాధిపతులకో దక్కిపోతాయి.

మరి, వారు నైతికనిష్ఠకు దూరులైతే ఇక లోకానికి ప్రమాదం కలుగక తప్పదు.

• • •

అందుకనే ఎప్పటికప్పుడు విజ్ఞానంతోపాటు జ్ఞానంకూడా పెరుగుతూ రావాలి.

మనిషి తనశక్తులను పెంపొందించుకుంటే చాలదు—ఆ శక్తులను లోకకళ్యాణంకోసం వినియోగించగల హృదయాన్నికూడా సాధించకొవాలి.

ఇలా రాజకీయాలకూ, విజ్ఞానానికీ, ధార్మిక జీవనానికీ మధ్య అఘాతం పెరిగిపోతే ఆ సాధించిన అభివృద్ధి యావత్తూ దుర్వినియోగం కాసాగితే ఇదంతా సర్వవినాశమైపోతుంది.

అలాంటి విజ్ఞానం లేకపోతేనే మెరుగు గదా అనిపిస్తుంది.

ఒకప్పుడు మాయల మరాఠీలనూ, మంత్రగత్తెలనూ అంత భయంభయంతో చూసి, అంతగా తరిమి తగులవేసేవారంటే ఇలాంటి ప్రమాదాన్ని వూహించే.

ఎన్నో సిద్ధులను చెప్పినా, ఆ సిద్ధులకోసం కాక, అంతకంటె ఆత్యున్నతమైన మానవతా పరిధిని దాటి దివ్యత్వంకోసం పనిచెయ్యాలనిమహర్షులా నాడంతగా చెప్పడం, శాస్త్రీకులందరూ విజ్ఞానంకంటె జ్ఞానం గొప్పదని అంతగా అనడం ఇందువల్లనే.

• • •

ఎప్పుడూ ఏదోవిధంగా ఈ ప్రమాదస్థితి వస్తూనూ ఉన్నది, మరే ప్రవక్త పుణ్యానో పోతూనూ ఉన్నది.

మనుష్యశక్తి పెరిగినకొద్దీ తద్వినియోగంలో అవసరమైన విచక్షణాజ్ఞానంకూడా పెరుగుతూ రావాలి.

మామూలు కవిత్వభాషలో అన్నట్లు, తల పెరిగితే చాలదు, అందుకు సరిసమానంగానో, కాస్త ఎక్కువగానో హృదయం పెరుగుతూ రావాలి.

ఇవి రెండూ సమఉజ్జీలుగా ఉంటున్నప్పుడే మానవుడు దానవుడుకాక, దేవుడు కావడానికి ప్రయత్నంచేస్తాడు.

అలాకాక, అవి రెండూ విడిపోయి తల ఎంత పెరిగినా, మానవతా హీనుడైన మనిషి ఎంత ప్రతిభాశాలీ, ఎంతవిజ్ఞానవేత్తా అయినా ఆతడు పైకి వెళ్లడానికి కాకతన్నూ, తనవారినీకూడా అధఃపాతాళంలో అణచివేయడానికే ప్రయత్నిస్తాడు.

• • •

ఈనాడు మానవత కూడలిలో కూర్చున్నది.

సత్పథగామి అయి ఈ సమన్వయం కుదుర్చుకుంటే ఎన్నడూ కని విని యెరుగని ఉన్నతస్థానాలను చేరుకో కలుగుతుంది. లేదా ఏడు నిలువుల లోతున కూరుకొనిపోతుంది.

ఆ సంగతిని గ్రహించడం, హృదయాన్ని విశాలం చేసుకోవడం నేటివారి కర్తవ్యం కదా మరి! ఆ కర్తవ్యాన్ని విస్మరించి ఒకేమోయిన విజ్ఞానాన్ని రాసులు పోసుకుంటూ, నైతిక పునరుజ్జీవనంకోసం ఏ మాత్రం ప్రయత్నించక పోతే ఏం గతి?

—విశ్వం

(శ్రీకాకుళంజిల్లా, టెక్కలి తాలూకాలోని కనితివూరులో బ్రాంచి పోస్టాఫీసును పోస్టాఫీసుల ఇన్‌స్పెక్టరు (పాలకొండ సబ్ డివిజన్) శ్రీ కె. ఎస్. ఆర్. మూర్తి ప్రారంభోత్సవం చేశారు. బ్రాంచి పోస్టుమాస్టరుగా శ్రీ సి.హెచ్. రామస్వామిని నియమించారు.

టెలిఫోన్

ఫోనులో ఫిడేలు రాగాలు

'ప్రతి వాడికి ఒకఫోను, ఒకఫోను కావాలి సార్' అన్నాడు మొన్న సిటీలో చిన్న ఉద్యోగస్థుడొకాయన.

నిజమే ఫోనుంటే. . . ఇంట్లో కూర్చుని సిటీని దగ్గిరికి లాక్కోవచ్చు. రేడియోవుంటే—కొన్నిచోట్ల మాట్లాడేమాటలూ, పాటలే వస్తాయి దగ్గిరికి. ఫోనుంటే — ఫోనున్నచోటినుంచల్లా ఏదో ఒకవార్త వినవచ్చు—చెప్పొచ్చు.

మనబుర్రలో ఎన్నోభావాలుంటాయి..మనస్సులో ఎన్నో అభిలాష లుంటే అవన్నీ మనమే దాచుకొని ఏం చేస్తాం...ఫోనుంటే వూరంతా అరగంటలో టముకువేయ్యవచ్చు. ఏం మనతో పాటు వాళ్ళు సంతోషిస్తారు. అటువైపున ఫోనులోవాళ్ళు నవ్వుతుంటే—ఇక్కడ మనం విని సంతోషంతో చొక్కాగుండీలు గిరగిరా తిప్పుకోవచ్చు.

అలా మాట్లాడటంలో ఒక్కొక్కప్పుడు యోగక్షేమాలు తెలుసుకోవచ్చు. ఒక్కొక్కప్పుడు మనసులోవున్న మూగభావాల్ని మేల్కొల్పవచ్చు...కొన్నికొన్ని సందర్భాల్లో మనకు తెలియకుండా మహత్తర సందేశాలే అందించవచ్చు...

ఇంతేకాదు—ఇటీవల ఒకపెద్దమనిషి ఫోనుచేసి ''నేను ఫిడేల్ వాయిస్తున్నా కాసేపువింటారా? రాగంబేగడ...టింట్లో చాలాకొత్తపోళ్ళు కలిపాను'' అని వాయించడం ప్రారంభించాడు. పావుగంట అయినా విడిచిపెట్ట లేదు. చెయ్యి నొప్పెట్టి రిసీవర్ బల్లమీద పడేసి కూర్చున్నా...ఆయనగారు వదల్లేదు. మధ్యమధ్య 'ఎలా వుంది?' అని మాత్రం ప్రశ్నించడం ప్రారంభించాడు.

గత్యంతరంలేక 'చాలా బాగుంది' అన్నాను. మరి కొంచెం 'పెహాప్' అంటూవుండండి. కొత్త ఎంకరేజ్ చేస్తేకమాను చక్కగాసాగుతుంది'' అన్నాడాయన.

''చాల్లెండి—మీఇంటికే వచ్చి వింటాను. మరి ఫోనులో కొందరితో మాట్లాడాలి అన్నాను. ''కొంచెం ఆగండి..మధ్యలో ఆపడం కష్టం. ఇంకోనాలుగు ఆవృతా లున్నాయి'' అన్నాడు.

'ఈయనగారికి వినేవాళ్లు దొరకలేదు గావన్ను రాప్రభూ' అనుకొని ఫోనుపెట్టేసి మళ్లీ రింగ్ చేస్తాడేమోనని మరొక నెంబరుకి రింగ్‌చేశాను. వాళ్లతో మాట్లాడి ఫోనుపెట్టగానే మళ్లీ బెల్ మోగింది. తీసి ''హల్లో'' అనగానే మాటా పలుకూ వినిపించలేదు...ఫిడేలు ధ్వనులే వచ్చేస్తున్నాయి. కొందరు ఫోనుద్వారా ఇలాటి సరదాలు తీర్చుకొంటూ వుంటారు—

నెంబర్ రాంగ్‌అయినా టోన్ బాగుంది

ఇటీవల ఒక యువకుడు ఎవరికో ఫోనుచేశాడట. అవతలనుంచి ఒక అమ్మాయి పలికిందిట. ఇతడు ఫలానావారువున్నారా? అని అడిగాడట..ఆ అమ్మాయి 'రాంగ్ నెంబర్‌ప్లీజ్' అందిట. ఆ స్వరం అతగాడి కెంతో నచ్చింది. వెంటనే ''నెంబరు రాంగ్ అయితే అయింది. టోన్ కరెక్టుగా వుంది. కాసేపు మాట్లాడమన్నాడట...ఆ అమ్మాయి ''ఎవరు నువ్వు'' అని కోపంగా ప్రశ్నించిందిట.

ఇతగాడు కళ్లుపెద్దవి చేసుకొని ''సౌందర్యోపాసకుణ్ణి—గానప్రియుణ్ణి...అలాటివాటికోసమై ఆహరహం అటమటించే మానవుణ్ణి'' అన్నాడు.

ఆ అమ్మాయికి కోపం వచ్చిందిట. వెంటనే ''నీ నెంబరు?'' అందిట.

''డోరునెంబరు 4—3—900 ఫోను నెంబరు చెప్పేంలాభం...ఇది పబ్లిక్‌ఫోను...దయవుంటే నీఫోను నెంబరుచెప్పు...ఇలాగే ఎప్పుడైనా ఫోనుచేసి నీస్వరంవింటా...ఎంత చక్కటిస్వరం...

ఈరెండుమాటలు వినేటప్పటికి చెవ్వు 'పిచ్చికారి'చేసినట్లయింది. నీస్వరంవినడం నాపుణ్యం..ఫోనుపుణ్యం... టెలిఫోను సిస్టమ్‌కే పుణ్యం..దయచేసి నీనెంబరు, పేరూ చెప్పు' అన్నాడట.

ఆ అమ్మాయి కోపంతో రెండుతిట్టి ఫోను పెట్టేసిందిట. అప్పటినుంచీ ఆకుర్రవాడు ఏదో తోచిన నెంబరికి ఫోనుచేస్తూంటాడు. ఆడగొంతు వినిపిస్తే ఇలాగే మాట్లాడుతూవుంటాడట...మొగగొంతు వినిపిస్తే ''నువ్వా! ఇరవైనయాపైసలు దండగఅయినా నీకు ఫోనెందుకు ఏఅమ్మాయికన్నా ఇవ్వెయ్యి'' అని పెట్టేస్తాడట.

పోరా ఇది పోగాకు హోల్‌సేల్ కొట్టు...

ఇలా రాంగ్‌నెంబర్లు పిలవడం సామాన్యంగా జరుగుతూనే వుంటుంది. ఇటీవల మామిత్రుడొకాయన రైల్వే ఎంక్వయిరీకి ఫోనుచెయ్యాలని రింగ్ చేశాడు. అవతలనుంచి 'హల్లో' అని వినిపించింది. ''హౌరా ఎప్పుడు బయలుదేరుతుంది?'' అన్నాడు మావాడు.

అవతలగొంతు ''హౌరానా?''

మావాడు ''అవును...హౌరా''.

అవతలిగొంతు: ''పోరా! అవతలికి! ఇది పొగాకు హోల్‌సేల్ కొట్టు. ఫోనుకిందపెట్టు'' అని ఆయన అక్కడ పెట్టేశాడుఫోను.

ఇంకోసారి మామిత్రు డొకాయన తన భోజనానికి వస్తానన్న బంధువు ఇంటికి ఫోను చెయ్యాలని చేశాడు. అవతలనుంచి 'హల్లో' వినిపించింది. మావాడు ''ఈపూట అక్కడికి భోజనానికి రావడంలేదు. కొంచెం చిక్కొచ్చింది. మీరు తినెయ్యండి'' అన్నాడు. అవతలనుంచి ''ఎవరు మాట్లాడేది?'' అన్నాడు.

''నేనే, రాజారావుని''

'ఇది రాజభవన్'అని చెప్పారు అవతలనుంచి. మావాడు ''సారీసారీ, ఎక్స్యూజ్‌మీ సార్''అని రిసీవర్ పెట్టేశాడు. ఆతర్వాత అరగంట గజగజ లాడిపోయాడు.

''పొరపాటు జరిగింది. ఏం చేస్తావు?'' అన్నా అతడు పాపం చాలా విచారపడుతూనే వున్నాడు. అప్పటినుంచీ ఫోను నెంబరు పెద్దపెద్ద అంకెలు వేసుకొని ఒక్కొక్కదానివంకే చూస్తూ, చేస్తూ వుంటాడు—

ఒకసారి ఒకాయన ఎవరో ఆఫీసరుగారితో మాట్లాడాలని ఫోనుచేశాడు. అవతలనుంచి ''హల్లో''అనే మాట వినిపించింది. ఈయనగారు ''నమస్కారం సార్. తమదర్శనం చేసుకోవాలి సార్. దయవుంచి టైంచెపితే వస్తా సార్. మీకుశ్రమ ఇస్తున్నాను,క్షమించాలిసార్'' అన్నాడట.

నాకు దణ్ణమేమిటయ్యా నేను నౌకర్ని...

ఇదంతా వినిఅవతలవ్యక్తి ''ఎందుకుసార్ ఆడక్కుండా అంత చెప్పారు. నేను ఆఫీసరుగారిని కాదు. వారిబంట్రోతును'' అన్నాడట.

ఇవతలవ్యక్తి తెల్లబోయి ''బంట్రోతువా! మరి మాట్లాడవేం?'' అన్నాడట.

''మీరు ఆపితేగా? నే మాట్లాడేందుకు''

''కాస్త ఆరవకపోయావు ఆపివేద్దును.''

''అరవనా!కరవనా ఆ వరసన చెప్పుకొస్తుంటే అయినా నమస్కారం సార్, దయవుంచండి సార్ అంటుంటే ఎలా ఆపమంటావయ్యా'' అన్నాడట నౌకరు.

''అది విని ''పోనీలే! దండగేం వుందిలే! నమస్కారమేగా నే ఇచ్చింది..తీసుకో...నీకుపెట్టడంలో మాత్రం నేలులేదు! కాస్త జ్ఞాపకం వుంచుకో నాపేరు పాపారావు'' అన్నాడట పాపం ఆయన.

ఫోనుల్లో మాట్లాడదాని కన్నా కొన్ని మర్యాద లున్నాయి...వాటిని పాటిస్తే సగం బాధ అయినట్టే! ఆవిషయం మరోసారి.

—రాపూరు.

అభివృద్ధి పథకాల పర్యవేక్షణకై నాలుగు ఉపసంఘాలు

రాష్ట్ర ప్రభుత్వంచే ఏర్పాటు

హైదరాబాద్, ఫిబ్రవరి 22 :— తృతీయ ప్రణాళికలో చేరిన అభివృద్ధి పథకాల కృషిని, పథకాల వివరాలను పరిశీలించి ప్రభుత్వ ప్రణాళిక సలహాసంఘానికి తోడ్పడడానికై రాష్ట్రప్రభుత్వం నాలుగు ఉపసంఘాలను నియమించింది.

వ్యవసాయం, నీటిపారుదలలు, రోడ్లు, పరిశ్రమలు, విద్యుచ్ఛక్తి పథకాలను ఈ నాలుగు ఉపసంఘాలు సాకల్యంగా పరిశీలించగలవు. ఆ యా శాఖల మంత్రులు ఈ ఉపసంఘాలకు అధ్యక్షులుగాను, ఆ యా శాఖల కార్యదర్శులు కార్యదర్శులుగాను వుంటారు.

వ్యవసాయం, పశుపెంపకం, సహకారంపై ఏర్పడిన ఉపసంఘానికి వ్యవసాయమంత్రి అధ్యక్షులుగా వుంటారు. ప్లానింగ్‌శాఖమంత్రి, ఆర్థికమంత్రి, ప్లానింగ్‌శాఖ కార్యదర్శి, ప్రతిపక్ష నాయకులు శ్రీ సుందరయ్య, రాజగోపాలనాయుడు, జి. రఘూత్తమరెడ్డి, కె. అచ్యుతరెడ్డి, చంద్రశేఖరరెడ్డి, శ్రీమతి యశోదారెడ్డి, ఎక్స్ అఫీషియో సభ్యులుగా వుంటారు.

నాగార్జునసాగర్‌వంటి బహుళార్థక ప్రాజెక్టులు, పెద్ద చిన్న మధ్యరకం నీటిపారుదలలు, రోడ్లు, రోడ్లపై రవాణాలపై నియమింపబడిన సంఘంలో నీటిపారుదలలశాఖమంత్రి అధ్యక్షుడుగా, ప్లానింగ్‌శాఖ కార్యదర్శి, పబ్లిక్ వర్క్సుశాఖ కార్యదర్శి, శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య, శ్రీ శీలం సిద్దారెడ్డి, శ్రీ బాగారెడ్డి, శ్రీ తరిమెల నాగిరెడ్డి, శ్రీ హుస్సేన్, శ్రీ రఘూత్తమరెడ్డి ఎక్స్—అఫీషియో సభ్యులుగా వుంటారు.

పరిశ్రమలు, విద్యుచ్ఛక్తి ఉపసంఘానికి పరిశ్రమల మంత్రి అధ్యక్షుడుగా వుంటారు. ప్లానింగ్ మంత్రి, ప్లానింగ్‌శాఖ కార్యదర్శి, పరిశ్రమలశాఖ కార్యదర్శి, శ్రీ టి. నాగిరెడ్డి, శ్రీ కె. వి. నారాయణరెడ్డి, డాక్టర్ కె. యల్. రావు, శ్రీ పన్నాలాల్ బన్సీలాల్, శ్రీ వి. రామకృష్ణ, శ్రీ జయచంద్, శ్రీ జి. సంజీవరెడ్డి ఎక్స్—అఫీషియో సభ్యులుగా వుంటారు.

మలయాసియాఏర్పాటుకు ఇండియా సుముఖత్వం

లోకసభలో ప్రధాని వివరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22:— అస్వతంత్ర ప్రాంతాలకు స్వాతంత్ర్యం సార్వభౌమాధికారం లభించడానికి దోహదపడగలదనే ఉద్దేశంతో, మలయాసియా నిర్మాణానికి భారత దేశం స్వాగతమిచ్చినదని, నేడు లోకసభలో ప్రధాని నెహ్రూ తెలియచేశారు.

మలయాసియా నిర్మాణంవల్ల తత్ప్రాంతంలో ఏర్పడిన ఉద్రిక్తతను సడలింప చేయడానికై మిత్రరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి జరిపిన ప్రయత్నాలు ఫలించగలవని తానాశిస్తున్నట్లు ప్రధాని ప్రకటించారు.

శ్రీ కామత్ ప్రతిపాదించిన కాల్‌అటెన్షన్ తీర్మానానికి సమాధానం చెపుతూ, మలయా, సింగపూర్, బ్రూనీ, సారవాక్, ఉత్తరబోర్నియోలు మలయాసియా ఫెడరేషన్‌లో చేరగలవని, 1962 సెప్టెంబరులో జరిగిన కామన్వెల్తు దేశాల ప్రధానుల సమావేశంలో ఈ విషయం ప్రస్తావించబడినదని, ఈ ప్రాంతాల స్వాతంత్ర్య సముపార్జనకు భారతదేశం వాంఛిస్తున్నదని, ఇటీవల బ్రూనీలో చిక్కులు ఏర్పడ్డాయని, మలయాసియాకు వ్యతిరేకంగా అనుకూలంగా అభిప్రాయాలు వెలువడ్డాయని ప్రధాని నెహ్రూ వివరించారు.

మలయాసియా నిర్మాణానికి, భారతదేశ సానుభూతిని పొందడానికి మలయా ప్రయత్నించినదా అని, శ్రీ కామత్ ప్రశ్నించగా ఈ విషయమై మలయా, ఇండియాను ప్రత్యేకంగా అభ్యర్థించినట్లు తనకు జ్ఞాపకం లేదని, ఆయన సమాధాన మిచ్చారు.

ఎవరెస్టు విజేత టెన్సింగ్ రష్యా పర్యటన

డార్జిలింగ్, ఫిబ్రవరి 22:— ఎవరెస్టు విజేత టెన్సింగ్ ఫిబ్రవరి 26 వ తేదీన మాస్కో వెళ్ళనున్నారు.

ఆయన రష్యాలో రెండువారాలపాటు పర్యటిస్తారు. సోవియట్ యూనియన్ పర్వతారోహకుల సమాఖ్యవారి ఆహ్వానంపై శ్రీ టెన్సింగ్ రష్యా వెడుతున్నారు.

శ్రీ టెన్సింగ్ 1953 మే 29వ తేదీ ఎవరెస్టు శిఖరాన్ని ఆరోహించారు. అప్పటి నుంచి ఆయన కమ్యూనిస్టు దేశానికి వెళ్ళడం ఇదే మొదటిసారి. మార్చి 16వ తేదీనాటికి ఆయన తిరిగి భారతదేశానికి వస్తారు.

మార్చి 1 వ తేదీన రాజస్థాన్‌లో ప్రధానికి స్వర్ణ తులాభారం

జయపూర్, ఫిబ్రవరి 22 :— రాజస్థాన్‌లోని గంగాసాగర్ జిల్లాకు చెందిన హనుమాన్ గఢ్‌లో మార్చి 1 వ తేదీన జరిగే ఒక బహిరంగ సభలో ప్రధానమంత్రి శ్రీ నెహ్రూను ఆయన బరువుకు సమానమైన బంగారంతో తూస్తారు.

మాస్కోలో భారత శాంతి యాత్రికులు

మాస్కో, ఫిబ్రవరి 22:— ఎనిమిది నెలలపాటు పాదయాత్రచేసి ఢిల్లీనుంచి ఇక్కడకు వచ్చిన ఇరువురు భారత శాంతి యాత్రికులు ప్రభాకర మీనన్, సతీష్‌కుమార్‌లు ఇంకా ఇక్కడే వుండి విశ్రాంతి తీసుకుంటున్నారు.

అణ్వస్త్ర ప్రయోగాలను నిలిపివేయమని సోవియట్ ప్రధానిని కలుసుకుని స్వయంగా విజ్ఞప్తి చేయగలమని తాము భావిస్తున్నట్లు శ్రీ మీనన్ చెప్పారు. తాము అడిగినట్లు సోవియట్ శాంతిసంఘం ఇంటర్వ్యూను ఏర్పాటు చేయగలదని ప్రయత్నిస్తున్నదని కూడా ఆయన అన్నారు.

ఉత్తమ గ్రంథాలకు బహుమతులు

కేంద్ర విద్యాశాఖ ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22:—నిరక్షరాస్యత నిర్మూలనకై ఉపకరించే గ్రంథాలు వ్రాసే రచయితలు పోటీలకై తమ గ్రంథాలను జూన్ 30 వ తేదీలోపున పంపించవలసివుంటుందని కేంద్ర విద్యాశాఖ ప్రకటించింది.

ఈ పోటీలో ఉత్తమగ్రంథాలకు 500 రూపాయల చొప్పున 40 బహుమతులు యివ్వబడతాయి. రచయితలు తమ వ్రాతప్రతులనుకాని, అచ్చు అయిన గ్రంథాలనుకాని పోటీలకు పంపవచ్చును. ఈ పోటీలో ఎన్నికైన 40 గ్రంథాలలోను ప్రథమశ్రేణికి చెందిన 5 గ్రంథాలకు 500 రూపాయలు అదనంగా బహుమతి యివ్వబడుతుంది.

లోటుబడ్జెట్ మిగులుగా చూపడం పొరబాటు

శ్రీ గౌతు లచ్చన్న విమర్శ

హైదరాబాద్, ఫిబ్రవరి 22:— 1963–64 ఆంధ్రప్రదేశ్ బడ్జెట్‌లో సామాన్యుని జీవనానికి ఆశాకిరణమంటూ వెదకినా కనిపించక పోవడం విచారకరమని శాసనసభలో స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ గౌతు లచ్చన్న చెప్పారు.

'బడ్జెట్ యథాప్రకారం పన్నుచెల్లించేవానిని మరింత పీల్చి పిప్పిచేయడంతప్ప విశేషమేమీలేదు' అని శ్రీ లచ్చన్న వ్యాఖ్యానించారు.

'లోటు బడ్జెట్‌ను మిగులు బడ్జెట్‌గా ఆర్థిక మంత్రి ఎలా ప్రవేశపెట్ట గలిగారో ఆశ్చర్యకరంగా ఉన్నది. దురదృష్టవశాత్తూ ప్రతి సంవత్సరం అప్పులుచేసి లోట్లుపూడ్చి మామూలు రెవిన్యూ క్రింద జమకట్టి మిగులుచూపడం ప్రభుత్వానికి అలవాటైపోయింది. ప్రణాళిక వ్యయాలలో 20 కోట్లు విడిగా చూపించి 1963—64 బడ్జెట్టు మిగులు బడ్జెట్టుగా ప్రదర్శించడం మరోపొరబాటు. కాగా కొత్త పన్నుల ప్రతిపాదనలు లేవని ఎవరైనా భావిస్తే అది తప్పే కాగలదు. వేయగలమన్న పన్నుల స్వరూప స్వభావాలేమిటో శాసనసభ్యులకు బడ్జెట్ సమర్పణ సమయంలోకూడా ఇదమిత్థంగా తెలియజేయక పోవడం భావ్యంకాదు' అని శ్రీ లచ్చన్న పేర్కొన్నారు.

విద్యుచ్ఛక్తిరేట్ల హెచ్చింపు పిండిమరలకునష్టదాయకం

మంత్రి శ్రీ సుబ్బారెడ్డికి పిండిమరల యజమానుల అభ్యర్థన

హైదరాబాద్, ఫిబ్రవరి 22:—హైదరాబాద్, సికింద్రాబాద్ నగరాలలోని పిండిమరల యజమానులకు ప్రాతినిధ్యం వహిస్తున్న భారత జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసునాయకులు కొందరు ఇరిగేషన్, విద్యుచ్ఛక్తిశాఖమంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి వద్దకు రాయబారంవెళ్ళి, విద్యుచ్ఛక్తిరేట్లు పెంచడం, పిండిమరలయజమానులకు పిడుగుపాటువంటిదే కాగలదని మంత్రికి తెలియజేశారు.

వారు మంత్రికి ఒక 'మెమొరాండాన్ని' సమర్పించారు.

జంటనగరాలలో 400 పిండి మరలు ఉన్నవని, యజమానులతో సహా వీటిలో 4,000 మంది పనిచేస్తున్నారని విద్యుచ్ఛక్తిరేట్ల పెరుగుదల మూలంగా వీరందరికీ పెద్ద దెబ్బతగలగలదని మెమొరాండంలో వారు వివరించారు.

గ్రామస్థాయి కార్యకర్తలకు అధిక సౌకర్యాలు

ప్రణాళికామంత్రికి సమ్మేళనంవిజ్ఞప్తి

హైదరాబాద్, ఫిబ్రవరి 21:— గుంటూరు జిల్లా గ్రామస్థాయి కార్యకర్తలు, గ్రామ సేవికల సమ్మేళనానికి చెందిన రాయబార సంఘం సభ్యులు రాష్ట్ర ప్రణాళికా శాఖ మంత్రి డాక్టర్ ఎం. చెన్నారెడ్డిని కలుసుకొని తమ శాఖకు కేటాయించిన ఉద్యోగాల సంఖ్యనునిర్ణయించి నిబంధనలను రూపొందించి, త్రివిధ సౌకర్య పథకాన్ని అమలుపర్చాలని గ్రామస్థాయి కార్యకర్తలకు, గ్రామ సేవికలకూ అమలు జరపవలసినదిగా విజ్ఞప్తి చేశారు.

గ్రామస్థాయి కార్యకర్తల పదవిని, గ్రామాభివృద్ధి ఆర్గనైజర్ అనిగాని, లేదా ఇన్‌స్పెక్టర్ అని గ్రామ సేవికను మహిళా సంక్షేమ ఆర్గనైజర్ అని మార్చి అర్హతలు, విధులు ... రు 110 — 200 గ్రేడు, స్పెషల్ గ్రేడు రు 150 — 250 గ్రేడు జీతం ఇవ్వాలని కోరుతూ వారు ఒక విజ్ఞప్తిని మంత్రిగారికి సమర్పించారు.

ఆగ్నేయరైల్వేలో టికెట్టులేని ప్రయాణికులు

కలకత్తా, ఫిబ్రవరి 22:— ఆగ్నేయరైల్వేలో గత సంవత్సరం డిసెంబరులో అంతమైన తొమ్మిది మాసాలలోనూ టిక్కెట్టు లేకుండా ప్రయాణం చేసినందుకు 3,11,250 మంది ప్రయాణీకులు ... ఆదనపు చార్జీలక్రింద 8,63,203 రూపాయలు వసూలు చేశారు. 1,886 ప్రయాణీకులను ప్రాసిక్యూట్ చేశారు.

జాతీయ సమైక్యత సాధన సమస్య

పూర్తిగా పరిష్కరింపబడినట్లు భావించరాదని శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22:—అత్యవసర పరిస్థితివల్ల, జాతీయ సమైక్యత పరిస్థితి చెప్పుకోదగినంతగా అభివృద్ధి చెందినప్పటికీ ఈ సమస్య యింక తలయెత్తకుండా పరిష్కరింపబడినట్లు భావించరాదని రాజ్యసభలో హోంమంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి ప్రకటించారు.

చైనా దురాక్రమణ ఫలితంగా దేశంలో జాతీయ సమైక్యత సాధింపబడినదికనుక యింక, జాతీయ సమైక్యత సాధనసంఘంచేయవలసిన పనిలేదని సంఘాధ్యక్షులు తన నివేదికలో తెలియచేశారట—నిజమేనా? అని ఒక సభ్యుడు ప్రశ్నించగా, తాను నివేదిక చూడలేదని, కాని అంతమాత్రాన ఈ సమస్య పూర్తిగా పరిష్కరింపబడినట్లు, యింక తలయెత్తదన్నట్లు భావించరాదని శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి వివరించారు.

జాతీయ సమైక్యత సాధనసంఘం నియమించిన మూడు కమిటీలలో, రెండు కాలపరిమితిలేకుండా వాయిదా వేయబడ్డాయని, మూడవది తన నివేదికను అందచేయవలసి వున్నదని ఆయన తెలియజేశారు. ఈ కమిటీల సమావేశాలు తాత్కాలికంగా రద్దుచేయబడ్డాయనీ, అవసరమైతే యివి సమావేశం కావచ్చుననీ, ఆయన వివరించారు.

చైనా దురాక్రమణ జరుగుతున్నసమయంలో ఈశాన్యసరిహద్దు తేజ్‌పూర్‌లోని ముస్లిములు, పాకిస్తాన్, చైనాలపట్ల మొగ్గు చూపించినమాట నిజంకాదని ఆయన మరొక ప్రశ్నకు సమాధానంగా తెలియజేశారు.

వర్కింగ్ జర్నలిస్టుల ఉద్యోగవిరమణ వయఃపరిమితి

లోకసభలో అనధికార బిలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22:—వర్కింగ్ జర్నలిస్టుల పదవీ విరమణ వయఃపరిమితి, ఒకే ఒక విధంగా వుండేటట్లు చేయడానికి వీలుకల్పించే అనధికార బిల్లును నేడు లోకసభలో శ్రీ సి. కె. భట్టాచార్య ప్రతిపాదించారు.

వర్కింగ్ జర్నలిస్టులు 65 వ ఏడు వచ్చేవరకు ఉద్యోగ విరమణ చేయనక్కరలేదని విధించే సరికొత్త క్లాజ్, జర్నలిస్టుల ఆక్టులో చేర్చబడాలని యీ బిల్లు ప్రతిపాదిస్తున్నది.

ప్రస్తుత చట్టంలో వర్కింగ్ జర్నలిస్టుల ఉద్యోగ విరమణకై వయఃపరిమితి నిర్ణయింపబడలేదు. పత్రికాధిపతులు ఎప్పుడైనాసరే వర్కింగ్ జర్నలిస్టుల ఉద్యోగాన్ని రద్దుచేయడానికి అవకాశంవుంది. కాగా, 55 సంవత్సరాలు నిండక ముందే చాలమంది వర్కింగ్ జర్నలిస్టులు తొలగింపబడిన సంఘటనలు చాలా వున్నాయి.

మృతవీరులకు పట్టణ కాంగ్రెసు జోహార్లు

విజయవాడ, ఫిబ్రవరి 22:— మాతృదేశ రక్షణకై అశువులు బాసిన భారత సైనికులకు శివరాత్రి పర్వదినాన పట్టణ కాంగ్రెసు కమిటీ ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటుచేసి, కృష్ణానదీ తీరానగల గాంధీ ఘాట్‌లో 'భక్త్యంజలి' ఘటించింది.

ఉదయం 8 గంటలకు పట్టణ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ మరుపిళ్ళ చిట్టి నాయకత్వాన కాంగ్రెసు కార్యకర్తలు పెద్ద ఊరేగింపుగా బయలుదేరి గాంధీఘాట్‌కు చేరారు. కాంగ్రెసు కార్యకర్తలు పలువురు శ్రీ చిట్టి నాయకత్వాన మృతవీరులకు తర్పణాలు విడిచారు. సామూహిక ప్రార్థనలు జరిగాయి. ఏడవమండల కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు శ్రీ శిరిపురపు కోటేశ్వరరావు పౌరోహిత్యం నిర్వహించారు. పట్టణ కాంగ్రెసు కార్యదర్శి శ్రీ ముమ్మనేని వెంకటరామయ్య జాతీయ పతాకం ఎగురవేశారు.

మధ్యాహ్నం 5 వేలమందికి అన్నదానం జరిగింది. సాయంత్రం శ్రీ దిట్టకవి వీరరాఘవయ్య అధ్యక్షతన హరిజన సంజీవకాంగ్రెస్ సేవాదళం, శ్రీరామ గరిడి బృందం వారు చెడిచేతలు, సాము ప్రదర్శించారు.

బహిరంగ సభకు శ్రీ చిట్టి అధ్యక్షత వహించారు.

శ్రీయుతులు శిరిపురపు కోటేశ్వరరావు, దిట్టకవి వీరరాఘవయ్య, ముత్యాల ఏసుదాసు భాగవతార్‌గార్లు ప్రస్తుత పరిస్థితులపై ఉపన్యసించారు.

రాత్రి పద్మభూషణ కళాసమితి వారు 'ఇదేమిటి' నాటకం ప్రదర్శించారు.

శ్రీ ముమ్మనేని వెంకటరామయ్య అభినందనలు తెలిపారు.

పట్టణంలోని వివిధ మండల కాంగ్రెసు సంఘాలు మృతవీరులదినోత్సవాన్ని నేడుజరిపాయి.

సత్యనారాయణపురం రైలు స్టేషన్ వద్ద అగ్నిప్రమాదం

ఆరు పూరిళ్లు దగ్ధం

విజయవాడ, ఫిబ్రవరి 22:— సత్యనారాయణపురం రైల్వేస్టేషన్‌వద్దగల ఆరుపూరిండ్లు నేటి రాత్రి అగ్నిప్రమాదానికి గురిఅయినాయి. మంటలనార్పడానికి వచ్చిన అగ్నిమాపకయంత్రం పనిచేయనందున మరొక దానిని తీసుకువచ్చారు.

ఇక్కడనుంచి మూడు అగ్నిమాపక యంత్రాలలో ఒకటి ఉపయోగించబడ్డానికి గంటకోట పంపారు.

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22:— రాష్ట్రపతి కార్య ప్రణాళిక పరిశీలించడానికై నియమింపబడిన కమిటీ, తన నివేదికను సమర్పించే కాలపరిమితిని 1963 ఆగస్టు 30 వ తేదీకి పొడిగిస్తూ రాజ్యసభ నేడొక తీర్మానాన్ని ఆమోదించింది.

చైనా ఆకస్మికంగా విమానదాడి జరిపితే...

మిత్ర రాజ్యాలు ఆదుకొనగలవని ఇండియా ఆశిస్తున్నట్లు శ్రీమతి లక్ష్మీమీనన్ ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22:— భారతదేశంపై చైనా ఆకస్మికంగా విమానదాడి జరిపినట్లయితే, తన మిత్రరాజ్యాలు తమ విమానబలాలతో తనకు సహాయపడగలవని సహజంగా భారతదేశం ఆశిస్తున్నదని, భారత విదేశ వ్యవహారాలశాఖ మంత్రిణి శ్రీమతి లక్ష్మీమీనన్ నిన్న యిచ్చట కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ స్థాయీ సంఘ సమావేశంలో ప్రసంగిస్తూ చెప్పినట్లు తెలియవస్తున్నది.

అయితే ఇట్టి సహాయాన్ని పొందడానికై లాంఛనప్రాయమైన ఒడంబడిక ఏదీ జరగలేదని ఆమె ఒక ప్రశ్నకు సమాధానంచెపుతూ తెలియచేశారు. కాని అట్టి ప్రమాద పరిస్థితి ముంచుకువచ్చినప్పుడు మిత్రరాజ్యాలు ఇండియాను ఆదుకొనగలవన్న అవగాహన కలదని ఆమె అన్నారు. అయితే ఈ సహాయం ఏవిధంగా అమలు జరుగగలదో, ఆమె విశదపరచలేదు.

అంతమాత్రాన ప్రమాద పరిస్థితి తల ఎత్తినప్పుడు దానిని ఎదుర్కొనే నిమిత్తం, తన వైమానిక దళాల బలాన్ని సమకూర్చుకొనడంలో భారత ప్రభుత్వం నిర్లక్ష్యంగా వుంటుందని భావించరాదని విమాన దళాలను పెంపొందించుకోవడంలో భారతదేశం దీక్షతో ప్రయత్నిస్తుందని ఆమె స్పష్టీకరించారు.

కొలంబో ప్రతిపాదనలు, కాశ్మీర్‌పై ఇండియా పాకిస్తాన్ సంప్రతింపులు, చైనా ఆధీనంలో వున్న భారత యుద్ధ ఖైదీల సమస్యలపై సమావేశం చర్చించింది. సమావేశానికి విదేశ వ్యవహారాలశాఖ ఉపమంత్రి శ్రీ దినేష్‌సింగ్ కూడా హాజరయారు.

పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ ప్రాంతానికి చెందిన 3000 చదరపు మైళ్ల ప్రాంతాన్ని ఇటీవల కుదిరిన ఒడంబడికద్వారా, పాకిస్తాన్ ప్రభుత్వం చైనాకు అప్పగించినదని ప్రభుత్వం తరఫున కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ స్థాయీ సంఘానికి తెలియచేయబడింది.

కొలంబో ప్రతిపాదనలను గురించి పూర్తి వివరణలు కమిటీకి తెలియచేయబడ్డాయి. ఈశాన్య ప్రాంతం గురించి ఉభయదేశాలకు అంతగా అభిప్రాయభేదాలు లేవని, 1959లో తాము లడక్‌లో ఆక్రమించుకున్న ఏడు స్థావరాలను అట్టేపెట్టుకోవాలని చైనీయులు పట్టుపడుతున్నారని, నిస్సైనికీకరణ మండలంలో పౌర గస్తీ స్థావరాలను ఇండియా ఏర్పరచుకోడానికి మాత్రం చైనా అంగీకరించడం లేదని వివరించబడింది.

సింద్రీ ఎరువుల ఫ్యాక్టరీలో ఉత్పత్తి తగ్గుదల

లోకసభలో సభ్యుల ప్రశ్నలకు సమాధానమిస్తూ మంత్రి వివరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22:— సింద్రీ రసాయనిక ఎరువుల ఫ్యాక్టరీలో ఉత్పత్తి తగ్గుదలను గురించి నేడు లోకసభలో ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులు ప్రస్తావించడం జరిగింది.

ఫ్యాక్టరీ నెలకొల్పి 10 సంవత్సరాలైనప్పటికీ, ఉత్పత్తి లక్ష్యాలను ఫ్యాక్టరీ ఎందుకు సాధించలేకపోయిందని ఆచార్య ఎన్. జి. రంగా ప్రశ్నించారు.

కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం సమాధాన మిస్తూ, ఫ్యాక్టరీ ఏడాదిలో 365 రోజులు పనిచేస్తే, సంవత్సరానికి 3,55,000 టన్నుల ఉత్పత్తిని సాధించగలదని, అయితే ఏడాది పొడుగునా ఫ్యాక్టరీని పనిచేయించడం సాధ్యంకాదని తెలియజేశారు. వాస్తవానికి 4, 5 సంవత్సరాలపాటు ఫ్యాక్టరీని 365 రోజులు పనిచేయించి పూర్తి ఉత్పత్తిని సాధించడానికి ప్రయత్నం జరిగిందని, అయితే దర్మిలా యంత్రాలు పగిలిపోవడం సంభవించిందని ఆయన అన్నారు.

ఫ్యాక్టరీ ఇప్పుడు 330 రోజులు పనిచేస్తున్నదని, దానికి తగినట్లుగా 3,25,000 టన్నుల ఉత్పత్తిని సాధిస్తున్నదని మంత్రి వివరించారు. ఇంకా ఎక్కువ ఉత్పత్తికి ప్రయత్నిస్తే యంత్రాలు పగిలిపోగలవని ఆయన స్పష్టపరిచారు.

ఫ్యాక్టరీలో అమ్మోనియాసల్ఫేట్, నైట్రేట్, యూరియాలు కూడా ఉత్పత్తి చేయబడుతున్నవని మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం, శ్రీ ఎ. పి. జైన్‌కు సమాధానమిస్తూ తెలియజేశారు.

హోంమంత్రి శ్రీ శాస్త్రి నేపాల్ పర్యటన

మార్చి మొదటివారంలో

ఖాట్మండూ, ఫిబ్రవరి 22:— నేపాల్ మంత్రివర్గం ఉపాధ్యక్షులు డాక్టర్ తులసీగిరి ఆహ్వానంపై భారతహోంమంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి మార్చి 1 వ తేదీనుండి 4 వతేదీ వరకు నేపాల్‌ను సందర్శించగలరని నిన్న ఇక్కడ నేపాల్ ప్రభుత్వం ప్రకటించింది.

శ్రీ శాస్త్రి నేపాల్ పర్యటన కార్యక్రమం ఇంకా రూపొందించబడనప్పటికీ, ఖాట్మండూకు వాయువ్యదిశగా 50 మైళ్ళదూరంలోగల త్రిశూలికి ఆయన ప్రయాణం చేయగలరని తెలుస్తున్నది. త్రిశూలివద్ద భారతీయ సహాయంతో ఏర్పాటుచేయబడిన జలవిద్యుచ్ఛక్తి ప్రాజెక్టు ఉన్నది.

శ్రీ శాస్త్రి, నేపాల్‌రాజును, డాక్టర్‌గిరిని కలుసుకుని సంభాషణలు జరుపగలరని తెలుస్తున్నది.

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22:— ప్రభుత్వం ... బంగారం ... మార్చి 4 వ తేదీన లోకసభలో చర్చ జరుగగలదని తెలుస్తున్నది.

ప్రణాళికేతర వ్యయం అదుపులో పెట్టడానికి అవసరమైన చర్యలు

ప్రభుత్వానికి అంచనాల సంఘం సూచన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22:— ప్రణాళికలకు, అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించని వ్యయం పెరుగుదల నిరోధానికి మరింతగా గట్టి చర్యలు తీసుకోవాలని అంచనాల సంఘం, ప్రభుత్వాన్ని కోరింది. నేటిఅత్యవసరపరిస్థితిలోపొదుపును పాటించమని మరింత గట్టిగాచెప్పడం సాధ్యం కాదని కమిటీ భావిస్తున్నది. ప్రణాళికలకు, అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన వ్యయం పెరుగుదలను అరికట్టడానికి ఆర్థికమంత్రిత్వశాఖ గట్టి చర్యలు తీసుకోవాలని కూడా కమిటీ సూచించింది.

అంచనాల సంఘం అధ్యక్షులు శ్రీ హెచ్. సి. దాసప్ప, కమిటీ 17 వ నివేదికను నేడు లోకసభకు సమర్పించారు.

క్యూబాలోని రష్యన్ సైనికుల ఉపసంహరణ

మార్చిమాస మధ్యంలోగా జరుగగలదని వైట్‌హౌస్ ప్రకటన

వాషింగ్టన్, ఫిబ్రవరి 22:— క్యూబా సైనికులకు శిక్షణనిచ్చే నిమిత్తం అక్కడవున్న కొన్ని వేలమంది రష్యన్ సైనిక సిబ్బందిని యిప్పటినుంచి మార్చిమాస మధ్యంలోపుగా తాము ఉపసంహరించుకొనదలచినట్లు సోవియట్ యూనియన్ అమెరికన్ ప్రభుత్వానికి తెలియజేసినట్లు వైట్ హౌస్ నిన్న ప్రకటించింది.

ఈ చర్య అంతర్జాతీయ ఉద్రిక్తతను తగ్గించడానికిఉపకరించగలదనివైట్‌హౌస్‌అన్నది.

క్యూబాలో సోవియట్ సైనికులు, సాంకేతిక నిపుణులు 17000 మంది వున్నారని అంచనా వేయబడింది.

రాబడిపన్నుల విధింపులో తక్కువ అంచనాలు

అధికారుల చర్యపై పబ్లిక్ అక్కౌంట్సుకమిటీ విమర్శ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22:— కేంద్ర పన్నుల వసూలు యంత్రాంగం, కేంద్ర రెవిన్యూ బోర్డులు, ఆదాయపు పన్నులను తక్కువ అంచనావేస్తూ కస్టమ్స్ డ్యూటీలను వసూలు చేయడంలో చాల జాప్యం చేసినవని, పబ్లిక్ అక్కౌంట్సు కమిటీ తన నివేదికలో తీవ్రంగా విమర్శించింది.

కమిటీ నివేదిక నిన్న లోకసభకు అందచేయబడింది. ఇండియన్‌కస్టమ్స్‌టారిఫ్ పుస్తకాలవంటి అతి ముఖ్యమైన అక్కౌంటు పుస్తకాల ఖాతా పద్దులను సరిగా వుంచక పోవడంలో విఫలమైనందుకు అధికారులను కమిటీ నిశితంగా విమర్శించింది. ఇలాంటి ముఖ్యమైన పద్దుల విషయంలో అసంతృప్తి ఏమాత్రం ప్రదర్శించినా, దానిని తీవ్రమైనదిగా భావించాలని కమిటీ పేర్కొన్నది.

ఆదాయపు పన్ను విధించడంలో 120.77 కోట్ల రూపాయలు నష్టపరచినదని, ఇన్‌కమ్‌టాక్స్ శాఖ 1621 కేసులలో తక్కువగా అంచనా వేసినదని కమిటీ వివరించింది.

పాకిస్తాన్‌లో అమెరికా వ్యతిరేక భావాలు

రావల్పిండి, ఫిబ్రవరి 22:— పాకిస్తాన్‌లో ప్రబలమైన అమెరికన్ వ్యతిరేక భావాల సంగతి పరిశీలించడానికి పాక్ మంత్రివర్గం శనివారం నాడు సమావేశం కాగలదు.

గత వారం ఢక్కాలో అమెరికా రాయబారి శ్రీ మెక్కొనాటీ తూర్పుపాకిస్తాన్ వెనుకబడి ఉన్నందున దాని అభివృద్ధికి ఇకపై అమెరికా ఇతోధికశ్రద్ధ వహించగలదని ప్రకటించారు. అప్పటినుంచి అమెరికా వ్యతిరేకభావాలు విపరీతంగా చెలరేగుతున్నవట.

తూర్పు పాకిస్తాన్‌కు పాక్ ప్రభుత్వం పట్ల అవిశ్వాసం రెచ్చగొట్టడమే అమెరికన్ రాయబారి ప్రసంగంలోని ఆంతర్యమని అందుకు సంజాయిషీ అడిగిపుచ్చుకోవలసిందని ప్రతిపక్షాలు పట్టుపడి చేస్తున్నవట. మార్చి మొదటివారంలో ఢక్కాలో నేషనల్ అసెంబ్లీసమావేశంలో ఈ విషయం చర్చకు రాగలదట. తమ ఢక్కా ప్రసంగానికి శ్రీ మెక్కొనాటీ లాహోర్‌లో చెప్పిన అర్థవివరణం వల్ల పాక్ రాజకీయ రంగంలో చెలరేగిన కల్లోలం చల్లబడలేదు.

అమెరికా వ్యతిరేక భావాలు చెలరేగడం పాకిస్తాన్‌కు ఇది మొదటిసారికాదు. ... పాకిస్తాన్‌లో ... వెల్లడించింది.

కాశ్మీర్, పాక్ ... దెబ్బ తగులుతుందని ... అయూబ్‌ఖాన్ ... వించారు.

మహాభారతం రష్యన్ అనువాదం

ద్వితీయభాగం ప్రధాని నెహ్రూకు బహూకరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22:— రష్యన్‌లోనికి అనువదితమైన 'మహాభారతం' ద్వితీయ భాగం ప్రధాని శ్రీ నెహ్రూకు రష్యన్ పండితమండలి కానుకగా పంపింది. దీనిని ఇటీవలనే సోవియట్ యూనియన్‌లో ప్రచురించారు.

ఈ భారతేతిహాసాన్ని ఆసియన్ ప్రజాశాస్త్ర విజ్ఞాన సంస్థ లెనిన్‌గ్రాడ్‌శాఖ అధిపతి శ్రీ వి.ఐ. కల్యానోవ్ రష్యన్‌లోకి అనువదించారు.

వెండివ్యాపారంపై కంట్రోలు ప్రసక్తిలేదు

లోకసభలో మంత్రి శ్రీ మనూభాయ్ షా ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22:—వెండిపై చట్టా వ్యాపారాన్ని ప్రభుత్వం నిషేధించడంవల్ల సత్ఫలితాలు చేకూరినవని బంగారం వ్యాపారంపై కంట్రోలు విధించినట్లుగా, వెండివ్యాపారంపై నిబంధనలను ప్రవేశపెట్టవలెనని ప్రభుత్వం అనుకోవడంలేదని నేడు లోకసభలో విదేశ వ్యాపారశాఖామంత్రి శ్రీ మనూభాయ్‌షా తెలియజేశారు.

సమీప భవిష్యత్తులో న్యూస్‌ప్రింట్ కంట్రోలు ఉత్తర్వు ఉపసంహరింపబడే అవకాశం లేదని ఒకప్రశ్నకు సమాధానంగా విశదపరిచారు. న్యూస్‌ప్రింట్ ఉత్పత్తికై అనుకొన్నవిధంగా మూడు ఫ్యాక్టరీలు నెలకొల్పబడినపిమ్మట కూడా న్యూస్‌ప్రింట్ కొరత వుంటుందని ఆయన అన్నారు.

"అమెరికన్ నావపై క్యూబా విమానం రాకెట్లు ప్రేల్చలేదు"

మరతుపాకులే ప్రయోగించిందని నావికుల వివరణ

కీవెస్ట్, ఫిబ్రవరి 22:—ఫ్లోరిడా జలసంధిలో ఒక క్యూబన్ మిగ్‌ఫైటర్ విమానం దాడికి గురియైన అమెరికన్ నావ యజమానులు ఇద్దరు నీగ్రోలు నిన్న ఒక ప్రకటన చేస్తూ, క్యూబన్ విమానం తమపై మరతుపాకులతోనే జరిపిందనీ, రాకెట్లను ప్రయోగించలేదనీ అన్నారు.

వీరిలో ఒకరు పారిస్ జాన్సన్. మరొకరు బెంజమిన్ రాఫింగ్టన్. తమ నావ 'ఆలా' మిగ్ విమానం కాల్పులమూలాంగా పయనించే అవకాశం లేకుండా పోయినప్పుడు విమానం మోత విని తాము ఒక గుడ్డను పైకి ఊపామనీ, మరతుపాకిగుళ్లు నీళ్లలో పడ్డవనీ, రాకెట్ అయితే నావకు తగిలి వుండేదనీ అన్నారు.

సరిహద్దు ఒప్పందం

(1 వ పేజీ తరువాయి)

ముస్లింలీగ్ పార్లమెంటరీ పార్టీ సమావేశానికి హాజరుకావడానికి వీలుగా మార్చి 6 వ తేదీనాటికి తాను ఢక్కాకు తిరిగి రాగలనని ఆయన అన్నారు.

కాశ్మీర్ సంభాషణలకు ఈ ఒప్పందం వల్ల విఘాతం సంభవించగలదా అని ప్రశ్నించగా ఇందులో కొత్త విషయం ఏమీ లేదని, లోగడ డిసెంబర్ 21 వ తేదీన సూత్ర రీత్యా ప్రకటించిన ఒప్పందానికి ఇది తార్కికమైన పరిణామం మాత్రమేనని శ్రీ భుట్టో అన్నారు.

కాశ్మీర్ సంభాషణలపట్ల భారత ప్రభుత్వ వైఖరిలో ఇది ఎట్టి మార్పుకైనా దారితీయవచ్చునా అని ప్రశ్నించగా ఇండియా — చైనా సరిహద్దు వివాద పరిష్కారానికి కొలంబో సభ సూచించిన ప్రతిపాదనలు, తర్వాత వాటిపై ఇచ్చిన వివరణలు ఉభయపక్షాల మధ్య సంప్రతింపులకు విఘాతం కలిగించబోవని పాకిస్తాన్ ఏవిధంగా భావించలేదో, ఇండియాకూడా అదే విధంగా కాశ్మీర్ సంభాషణలకు ఈ ఒప్పందం విఘాతం కలిగిస్తుందని భావించదనే తాను అనుకుంటున్నానని శ్రీ భుట్టో అన్నారు.

విలేఖరులు అడిగిన మరికొన్ని ప్రశ్నలకు సమాధానం చెపుతూ కాశ్మీర్ సమస్యపై ఇండియా, పాకిస్తాన్ సంభాషణలు ఒక కొలిక్కి వచ్చేవరకు పాకిస్తాన్ తన అభివృద్ధి కార్యక్రమాలను వాయిదా వెయ్యడం, లేక పూర్తిగా నిలిపివెయ్యడంగాని చెయ్యజాలదని, పాకిస్తాన్ ఆవిధంగా చెయ్యాలని అనుకొనడం ఎవరికైనా అనుచితమే అవుతుందని ఆయన అన్నారు.

కాశ్మీర్ సమస్యపై ఉభయ దేశాల ప్రతినిధి వర్గాలమధ్య ఇప్పటికి మూడుసార్లు సంభాషణలు జరిగినవని, నాల్గవ మట్టం సంభాషణలు కలకత్తాలో జరుగనున్నవని శ్రీ భుట్టో అన్నారు.

చైనా — పాకిస్తాన్ సరిహద్దులపై "సూత్ర రీత్యా కుదిరిన ఒప్పందాన్ని" ప్రకటించి నప్పుడు పాకిస్తాన్ ఏదో దురుద్దేశంతో ఆటువంటి చర్యకు పూనుకున్నట్లు ఆరోపణలు చెయ్యబడినవని, ఇది చాలా దురదృష్టకరమైన విషయమని ఆయన అన్నారు.

"కాశ్మీర్‌లో పాకిస్తానుకు ప్రధానమైన ప్రయోజనాలు ఉన్నాయి. చిత్తశుద్ధితోను, ఇన్నాళ్ళుగా వెంటాడిన అవరోధాలను అధిగమించి ఒక పరిష్కారాన్ని సాధించాలన్న సంకల్పంతోను భారత ప్రభుత్వంతో పాకిస్తాన్ సంప్రతింపులు కొనసాగిస్తున్నది. ఇతర విషయాలు వేటినో దృష్టిలోకి తీసుకొని ఈ సంభాషణలకు అంతరాయం కలిగించడం గాని, ఇతర విషయాలకు ప్రాధాన్యం ఇచ్చి వీటిని వెనుకకు నెట్టి వేయడం గాని జరుగరాదు" అని అన్నారు శ్రీ భుట్టో.

పాకిస్తాన్ వార్తల ఖండన

న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 22:— మత సంబంధమైన ఉద్రిక్తత ఫలితంగా అస్సాంనుంచి వేలాది ముస్లిములు తూర్పు పాకిస్తానుకు పారిపోయి వచ్చినట్లు పాకిస్తాన్ పత్రికలు, రేడియో ఇటీవల ప్రకటిస్తున్న వార్తలు పూర్తిగా నిరాధారమైనవని విదేశ వ్యవహారాల ప్రతినిధి ఒకరు నేడు ఖండించారు.

భారతదేశంనుంచి ముస్లిములు ఆవిధంగా వలస వెళ్లడం అనేది ఎక్కడా జరుగలేదని ఆయన స్పష్టీకరించారు.

విదేశాంగశాఖలో సాంస్కృతిక విభాగం ఏర్పాటు

సూత్రప్రాయంగా కేంద్రప్రభుత్వం ఆమోదం

న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 22:— కేంద్రప్రభుత్వ విదేశాంగ వ్యవహారాలశాఖలో సాంస్కృతిక విభాగం ఒకదానిని ఏర్పాటు చేయడానికి కేంద్ర ప్రభుత్వం సూత్రప్రాయంగా ఆమోదించింది.

ఐతే సిబ్బంది కొరత, తగిన వసతి లేకపోవడం మొదలైన కారణాలవల్ల ఇందుకు కొంత ఆలస్యం జరగవచ్చును.

ఈవిషయం నేడు లోకసభకు సమర్పించబడిన అంచనాల సంఘం 12 వ నివేదికలో తెలియజేయబడింది.

బోనస్ కమిషన్ నివేదిక

జూలై ఆఖరుకు ప్రభుత్వానికి సమర్పించే సూచన

న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 22:— గత నాలుగు రోజులనుంచీ ఇక్కడ జరుగుతున్న బోనస్ కమిషన్ సమావేశాలు నేడు ముగిశాయి. బోనస్ కమిషన్ తమ నివేదికను వచ్చే జూలై చివరికి ప్రభుత్వానికి అందచేయగలదని తెలుస్తున్నది.

ఈ కమిషన్‌కు అధ్యక్షులైన శ్రీ ఎం. ఆర్. మెహర్ నేడు ఉత్తర భారత యజమానుల సంఘం, ఫెర్టిలైజర్ కార్పొరేషన్, ... సంస్థలకు చెందిన ప్రతినిధులనుంచి సాక్ష్యం సేకరించారు.

అహ్మదాబాద్, బొంబాయి, కలకత్తా, మద్రాసు నగరాలలో ఈ కమిషన్ సాక్ష్య సేకరణ పనిని పూర్తి చేసింది.

డాక్టర్ ఎన్.సుబ్బారెడ్డి 'రిట్' పిటిషన్

హైదరాబాద్, ఫిబ్రవరి 22:—ఆంధ్రా యూనివర్సిటీ ఆంత్రోపాలజీశాఖలో రీడరు డాక్టరు ఎన్. సుబ్బారెడ్డి, యూనివర్సిటీ అధికారులు తనకు హాని కలుగచేయడానికి ప్రయత్నిస్తున్నారనీ, తమ ఉద్దేశం నెరవేర్చడానికి యూనివర్సిటీ అధికారులు వక్రమార్గాలు అవలంబించకుండా ఉత్తర్వులుజారీచేయమని ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో రిట్‌పిటిషన్‌ను దాఖలుచేశారు.

ఆంత్రోపాలజీశాఖ ప్రధానోద్యోగి పదవినుంచి తనను తొలగించాలని యూనివర్సిటీ అధికారులు యోచిస్తున్నారని కూడా ఆయన తన పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ పిటిషన్‌ను విచారించిన న్యాయమూర్తి శ్రీ బసిరెడ్డిగారు యూనివర్సిటీ అధికారులు ... తాత్కాలికంగానే ఆంత్రోపాలజీ శాఖాధిపతిగా పురమాయించవచ్చునని అందుకు ఉత్తర్వులు ఏమీ అవసరం లేదని పేర్కొన్నారు.



రాజాం సమితిలో బావుల త్రవ్వకానికి రు. 18,750

స్థాయిసంఘం మంజూరు

రాజానగరం, ఫిబ్రవరి 20 :— తూర్పుగోదావరి జిల్లా రాజానగరం పంచాయితీ సమితి 5 వ స్థాయీసంఘ సమావేశం సమితి అధ్యక్షులు శ్రీ వడ్డి ముత్యాలరావు (ఎం. ఎల్. ఏ.) అధ్యక్షతన 12 వ తేదీని జరిగింది.

సమావేశంలో రైతులకు కొత్తగా బావులు త్రవ్వుకునేందుకుగాను రు. 18,750 లు సబ్సిడీ గ్రాంటును మంజూరు చేశారు. సమితి ఏరియాలో చేస్తున్న ప్రాథమికోపాధ్యాయుల ఇళ్ళు ఆదనపు జీతాల క్రింద రు. 15,700 లు, సెప్టిక్ ట్యాంక్ లెట్రెన్స్ నిర్మాణానికి అవసరమైన సింగాణీరాళ్ళు వగైరాలు కొని సరఫరా చేసేందుకు గాను రు. 13,637 లను మంజూరు చేస్తూ, ఏకగ్రీవంగా తీర్మానించారు.

గుడివాడ సబ్‌జడ్జి శ్రీ పి. యస్. సాగర్ ఇక్కడనుంచి బదిలీ అయిన సందర్భంలో లాయర్ల సంఘం శ్రీ గాదె గోపీపతిరావు అధ్యక్షతను సభ జరిపి ఆయన గౌరవార్థం తేనేటివిందు ఇచ్చారు.

మద్యనిషేధంక్రింద రు. 2,775 వసూలు

పొన్నూరు పరిసరగ్రామాలలో

పొన్నూరు, ఫిబ్రవరి 20 :— పొన్నూరు మద్యనిషేధశాఖ సబ్‌ఇన్‌స్పెక్టరు శ్రీ కె. కోటయ్య పెట్టీ ఆఫీసర్ శ్రీ అబ్దుల్ మన్నన్‌సిబ్బంది సహాయంతో పొన్నూరు, నిడుబ్రోలు, చుట్టుప్రక్కల 24 గ్రామాలమీద జనవరిలో దాడిచేసి పులిసిన కల్లు, 23గాలన్ల కాపుసారా, 19 గాలన్ల సారా తయారుచేసే సామగ్రి పట్టుకుని కేసులు పెట్టారు.

99 మందికి వివిధ సెక్షనులక్రింద 15 మొదలు 150 రూపాయల వరకు జరిమానాలు విధించి, మేజిస్ట్రేటు మొత్తం రు. 2775 లు వసూలు చేశారు. ముగ్గురికి వారం నుండి 6 వారాలవరకు జైలు శిక్ష పడింది. (మా. వి.)

జిల్లా కోపరేటివు సెంట్రల్ బ్యాంకు ఎస్టాబ్లిష్మెంటు ఆఫీసరు శ్రీ డి. సత్యనారాయణ జాయింటు రిజిస్ట్రారుగా హైదరాబాద్ ఉన్నత పదవికి ప్రమోటు చెయ్యబడిన సందర్భమున నర్సాపురంలో వీడ్కోలుసభ జరిగింది.

గండక్ ప్రాజెక్టు నిర్మాణం

ఒప్పందం అమలులో నేపాల్ ఎలాంటి అభ్యంతరాలు తెలుపలేదని లోకసభలో మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21 :— గండక్ ప్రాజెక్టు ఒప్పందాన్ని అమలు జరిపే విషయంలో పరిపాలనా సంబంధంగా కొంత ఆలస్యం జరిగినప్పటికీ నేపాల్ ప్రభుత్వం ఏవిధమైన అభ్యంతరాన్ని లేవనెత్తలేదని కేంద్ర ఇరిగేషను, విద్యుచ్ఛక్తి శాఖల స్టేట్‌మంత్రి శ్రీ ఒ. వి. అలగేశన్ నేడు లోకసభలో తెలియజేశారు.

వచ్చే ఋతువులో బ్యారేజి మీద పని ప్రారంభం కాగలదని 1966 నాటికి పూర్తి కాగలదని, ఆయన శ్రీ డి. ఎన్. తివారీకి చెప్పారు.

వివాహమహోత్సవం

భీమవరం, ఫిబ్రవరి 20 :— భీమవరం గ్రామ కాపురస్థుడు శ్రీ వసంతాల సత్యానందరావు తన జ్యేష్ఠపుత్రిక చి. సౌ. విజయలక్ష్మి భారతిని శ్రీ సుబ్బారాయుడు (బి. ఎస్. సి. ఆనర్సు)కు యిచ్చి ద్వారక తిరుమలలో వివాహమహోత్సవం జరిపించారు.

ద్రవరూప వాయువు ఉత్పత్తికి అస్సాంలో ఫ్యాక్టరీ

—రుమేనియా రాయబారి వివరణ

జైపూర్, ఫిబ్రవరి 21:—

ద్రవరూప 'వాయువు' ఉత్పత్తికి ఒక ఫ్యాక్టరీని అస్సాంలో నెలకొల్పడానికై రుమేనియా, భారతప్రభుత్వానికి ప్రతిపాదనలు చేసిందని ఇండియాలోని రుమేనియన్ రాయబారి శ్రీ ఇయాంషు హోరేష్యూ నిన్న ఇక్కడ పత్రికా విలేఖరులకు తెలియజేశారు.

ఈ ప్రతిపాదనలను గురించి భారతప్రభుత్వం పరిశీలిస్తున్నదని కూడా ఆయన అన్నారు. ద్రవరూపవాయువు గృహ అవసరాలకు, లఘుపరిశ్రమలకు ఉపయోగపడుతుందని వివరించారు.

వివిధరకాల పరిశ్రమల ఉత్పత్తి విషయంలో కూడా రుమేనియా కొన్ని ప్రతిపాదనలు చేసిందని, వీటిని కూడా భారతప్రభుత్వం పరిశీలిస్తున్నదని రుమేనియా రాయబారి వెల్లడించారు. ఇండియాలో కొత్తగానెలకొల్పే కర్మాగారాలను నిర్మించే ప్రతిపాదనల విషయంలోకూడా రుమేనియా పరిశీలిస్తున్నదని అన్నారు.

భారతదేశంలో నూనె ఉత్పత్తుల విషయంలో 1965లో 1 కోటి 70 లక్షల టన్నులవరకు ఉండగలదని అంచనా వేయబడిందని, ఈ విషయం ఏటేటా 20 లక్షల టన్నుల మొదలు 30 లక్షల టన్నుల దాకా పెరిగేఅవకాశం ఉన్నదని, కనుక దేశంలో ఇంకా ఎక్కువగా నూనెశుద్ధి కర్మాగారాలను నెలకొల్పు వలసిన అవసరం కలదని ఆయన వివరించారు.

భారతీయ నిపుణులతో ఇప్పుడు అస్సాంలో పనిచేస్తున్న నూన్మతి నూనెశుద్ధి కర్మాగారంలో 5 గురుమాత్రమే రుమేనియన్ సలహాదారులు ఉన్నారని శ్రీ హోరేష్యూ పేర్కొన్నారు. గౌహతిలో 55 మంది రుమేనియన్‌లు ఉన్నారని, మరి కొంత కాలానికే భారతీయనిపుణులే తమంతట తాము నూనెశుద్ధి కర్మాగారాలను ఏర్పాటుచేసుకోగలరని ఆయన అన్నారు.

భారతదేశంనుండి రుమేనియా ముడిఇనుము పొందడమేకాక అనేక లక్షల గజాల నూలు వస్త్రాలను, ఇంజనీరింగు వస్తువులను దిగుమతి చేసుకుంటున్నదని తెలియజేశారు.

1962 లో భారత–రుమేనియాలమధ్య జరిగిన వర్తకం మొత్తం దాదాపు 10 కోట్ల రూపాయల వరకు ఉంటుందని 1963 లో 13 కోట్ల రూపాయల దాకా వర్తకం జరగగలదని అంచనా వేయబడిందని ఆయన విపులీకరించారు.

గాజు, ఇటుకలు, సిమెంటు ఉత్పత్తులకై ఫ్యాక్టరీల నిర్మించడానికి గల అవకాశాలను పరిశీలించే నిమిత్తం ఇప్పుడు రుమేనియా నిపుణుల బృందం ఒకటి న్యూఢిల్లీలో ఉన్నదని ఆయన తెలియజేశారు.

ఉపఎన్నికలలో ప్రభుత్వాన్ని విమర్శించే హక్కు

దేశ రక్షణచటం అనుమతించగలదా అని రాజ్యసభలో ప్రశ్న

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22:— రానున్న ఉపఎన్నికలలో ప్రభుత్వ విధానాలను విమర్శించడానికి, అత్యవసర పరిస్థితుల నిబంధనల ఫలితంగా ప్రతిపక్షాలకు హక్కు కలదా లేదా అని నిన్న రాజ్యసభలో పెక్కుమంది సభ్యులు ప్రశ్నించారు.

6 పార్లమెంటు స్థానాలకు, 28 రాష్ట్ర శాసనసభలకు ఉపఎన్నికలు జరపడంలో ఆలస్యం జరగరాదని ఎన్నికల కమిషన్ కావించిన నిర్ణయాన్ని న్యాయశాఖఉపమంత్రి శ్రీ బిభూతి మిశ్ర నిన్న రాజ్యసభకు తెలియచేస్తూగా, సభ్యులు పైవిధంగా ప్రశ్నించారు.

ఎన్నికలలో తమ ప్రచారాన్ని కొనసాగించుకోడానికి ప్రతిపక్షాలకు ప్రాథమిక హక్కులుండగా, అత్యవసర పరిస్థితుల నిబంధనలు, దీనికి ఆటంకం కలిగించగలవా అని శ్రీమిణి ప్రశ్నించారు.

ప్రతిపక్షాలు, ప్రధానమంత్రిని విమర్శింపవచ్చునంటే, దేశరక్షణ నిబంధనలప్రకారం, అది నేరం అవునా కాదా అని శ్రీ వాజ్‌పాయ్ ప్రశ్నించారు. ప్రభుత్వాన్ని, ప్రధానమంత్రిని విమర్శించడం ఒక నేరమే అయితే, ఎన్నికలు న్యాయంగా స్వేచ్ఛగా జరిగినట్లు భావించకూడదని ఆయన అన్నారు.

ఇది న్యాయశాస్త్రానికి సంబంధించిన ప్రశ్న అని, ఎన్నికల ప్రచారాన్ని జరపడానికిగల స్వేచ్ఛకు నాటికప్పుడు హక్కులకు భంగం కలదని, ప్రభుత్వాన్ని విమర్శించడం దేశరక్షణ నిబంధనలక్రింద నిషిద్ధమౌతావా అనే విషయమై దేశరక్షణచట్టంలోని నిబంధనలు స్పష్టంగానిర్వచించబడ్డాయని సమాధానమిచ్చారు.

భారత్ సేవక్ సమాజ్ కృషిని పరిశీలించాలి

అంచనాలకమిటీ సూచన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21:— భారత్ సేవక్ సమాజ్ కృషిని నిష్పక్షపాతంగా అంచనా వేయడానికి ప్రయత్నించాలని, కేంద్ర సమాచార బ్రాడ్కాస్టింగ్‌శాఖ, భారత్ సేవక్ సమాజ్‌కు యిస్తున్న గ్రాంట్లను యికముందు కూడా కొనసాగించవచ్చునా అనే సమస్యను పరిశీలించడానికై, సమాజ్ చేస్తున్నకృషి ఏమిటో దర్యాప్తు చేయాలని పార్లమెంటు అంచనాల కమిటీ తన నివేదికలో సూచించింది.

ఈ విషయమై విచారణ జరుపవలెనని తాను చేసిన సూచనను ప్రభుత్వం అమలు జరపనందుకు అంచనాల సంఘం ప్రభుత్వాన్ని విమర్శించింది. విచారణ కమిటీలో భారత్ సేవక్ సమాజ్ ప్రతినిధియను చేర్చడం సమంజసం కాదని అంచనాల సంఘం పేర్కొన్నది.

అంతర్జాతీయ చలనచిత్ర ప్రదర్శనోత్సవాలకు ఫిలిం పరిశ్రమనుంచి ప్రతినిధులను ఎన్నుకోవాలని అంచనాల కమిటీ కొండిన సూచనలో ప్రభుత్వం నిశిదించింది.

"నీవు-నీ రూపము" ఆవిష్కరణ

గుడివాడలో ఫిబ్రవరి 24 న

గుడివాడ, ఫిబ్రవరి 22:— కవిరాజ సాహిత్య వార్షికోత్సవం, కవిరాజ స్మరంతి, డాక్టర్ తుపురనేని వెంకటేశ్వరరావు రచించిన "నీవు—నీ రూపము" గ్రంథావిష్కరణ గుడివాడలోని శ్రీ వెంకటేశ్వర కళామందిరంలో ఫిబ్రవరి 24 వ తేదీన జరుగుతుంది.

తెనుగు, కన్నడ భాషల అభ్యాసనం

మైసూరు కాలేజీ విద్యార్థుల సభలో సలహా

మైసూరు, ఫిబ్రవరి 20 :— మైసూరులో జరిగిన సెంట్‌ఫిలోమినా కాలేజి తెలుగు సంఘం వార్షికోత్సవంలో మైసూరు విశ్వవిద్యాలయ తెలుగుభాషా శాఖాధ్యక్షులు ప్రొఫెసర్ కె. సుబ్బరామప్ప ఉపన్యసిస్తూ, మైసూరురాష్ట్రంలోని తెలుగు విద్యార్థులకు కన్నడభాషకూడా నేర్చుకునే అవకాశం వున్నది కాబట్టి ఆ భాషా సాహిత్యాలను బాగా పరిచయం చేసుకుని కన్నడంలోని సత్ఫలితాన్ని తెలుగువారికీ, తెలుగులోని తేటదనాన్ని కన్నడిగులకూ అందివ్వాలని ఉద్బోధించారు.

దక్షిణదేశ భాషలకు విమర్శకులు సి. పి. బ్రవున్, కిట్టెల్, గుండర్ట్, కాల్డ్వెల్, కర్నల్ మెకంజీ వంటివారు చేసిన సేవను కొనియాడారు.

కళాశాల ప్రిన్సిపాలు రెవరెండు ఫాదర్ థామస్ సభకు అధ్యక్షత వహించారు.

తెలుగు అధ్యాపకులు శ్రీ కె. నారాయణప్ప సుబ్బరామప్ప తెలుగు, కన్నడభాషలకు ఉమ్మడిగా చేస్తున్న సేవను ప్రశంసించారు.

వివిధ పోటీలలో గెలిచిన తెలుగు విద్యార్థులకు శ్రీ సుబ్బరామప్పగారు బహుమతులు పంచిపెట్టారు.

రక్షణకృషిలో మహిళా వలంటీర్ దళాలు

కేంద్ర పౌరసమితి నిర్ణయం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21:— కేంద్ర పౌరసమితి నిన్న ఇక్కడ శ్రీమతి ఇందిరాగాంధీ అధ్యక్షతన సమావేశమై, ఒక పౌరదళాన్ని, ఒక మహిళావలంటీర్‌దళాన్ని ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనలను ఆమోదించింది.

ప్రజలను—ముఖ్యంగా సరిహద్దు ప్రాంతాలలోని ప్రజలను మరింత స్వయంశక్తి సంపన్నులనుగా చేయడానికి అవసరమైన ఒక పథకాన్ని కూడా సమావేశం ఆమోదించింది.

సమావేశానికి ముఖ్యమంత్రులు, కేంద్రమంత్రులు, తదితర ప్రముఖులు హాజరైనారు. హాజరైనవారిలో శ్రీ మురార్జీదేశాయ్, శ్రీ ఎస్. కె. పాటిల్, డాక్టర్ శ్రీమాలి, శ్రీ అశోకమెహతా శ్రీ కె. కె. షా (కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి), ఢిల్లీ మేయర్ శ్రీ నూరుద్దీన్ అహమ్మద్ మున్నగువారు వున్నారు.

రక్షణ సన్నాహాలకు ముమ్మరంగా ఉంటూ, రక్షణ సమీకరణలో ప్రజలు ఒక అవగాహన శక్తితో పాల్గొనేటట్లు చేయడమే పౌరదళం ఏర్పాటు చేయడంలోగల ఉద్దేశ్యం.

మహిళా వలంటీర్ దళానికి శ్రీమతి ఇందిరా గాంధీ ప్రధాన కంట్రోలర్‌గా ఉంటారు.

హోంగార్డు దళాలవంటి సంస్థలలోచేరడానికి వీలులేని మహిళలు ఈ దళంలోచేరవచ్చు. వైద్య, రవాణా, వార్తాసంబంధాలు, ప్రజావిద్య లాంటి కార్యక్రమాలలో వీరు తోడ్పడతారు.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్సుపోర్టు కార్పొరేషన్

టెండరు నోటీసు

దిగువ పనులకు ఐటెమ్ రేట్లలో సీలువేసిన టెండర్లు, హైదరాబాద్, ముషీరాబాద్, ఎ. పి. ఎస్. ఆర్. టి. సి. సూపరింటెండింగ్ యింజనీరుగారి ఆఫీసులో 18—3—63 మ. 3 గం. వరకు పి. డబ్ల్యు. డి. ఫారమ్, హైవేస్, మునిసిపాలిటీ రిజిష్టర్డు కంట్రాక్టర్ల నుండి స్వీకరించబడి అదేరోజు సా. 3—30 గం. కు తెరవబడును.

నెం.	పనిపేరు	కంట్రాక్టు క్లాసు	టెండరు షెడ్యూలు ఖరీదు రు.	ధరావత్తు సొమ్ము డిపాజిట్టు నగదు రు.	దిగువ తేదీ నుంచి టెండరు షెడ్యూలునిస్తారు
1.	2.	3.	4.	5.	6.
1.	గుంటూరు డిపో, బస్‌స్టాండ్ పోర్షనులో మట్టిపని, సోలింగ్, మెటలింగ్, మురుం వగైరా.	క 2	5—10	1278	1—3—63
2.	ఒంగోలు డిపోవద్ద కొన్ని అయిటము పనుల నిర్మాణం.	క 2	5—10	1747	డిటో
3.	ఒంగోలులో బస్‌డిపో బస్సు స్టేషన్, అప్రోచి రోడ్డువద్ద మట్టి నింపుట.	క 2	5—10	787	డిటో
4.	ఒంగోలులో అప్రోచి రోడ్డు, బస్ డిపో యార్డువద్ద సోలింగ్, మెటలింగు మురుం వేయుట.	క 2	5—10	1733	డిటో
5.	ఒంగోలు డిపోవద్ద గరాజికి వేసవి పనుల నిర్మాణం.	క 2	5—10	1382	డిటో
6.	ఒంగోలు డిపోవద్ద 7'—0" ఎత్తు కాంపౌండ్ గోడ నిర్మాణం, గేటు స్తంభములు, కాంపౌండు గోడమీద ముండ్లతీగ ఫెన్సింగు.	క 2	5—10	709	డిటో
7.	నంద్యాల డిపోవద్ద 7'—0" ఎత్తు కాంపౌండు గోడ నిర్మాణం, గేటు స్తంభములు, కాంపౌండు గోడమీద ముండ్లతీగ ఫెన్సింగు.	క 2	5—10	625	డిటో
8.	నంద్యాల డిపోవద్ద గరాజికి వేసవి పనుల నిర్మాణము.	క 2	5—10	2019	డిటో
9.	నంద్యాల డిపోలో కొన్ని అయిటం పనుల నిర్మాణం.	క 2	5—10	1077	డిటో
10.	నంద్యాల డిపో యార్డువద్ద శోలింగు, సోలింగ్, మెటలింగు, మురుంవేయుట.	క 2	5—10	1711	డిటో
11.	గుడివాడ బస్సు స్టేషను, డిపోఆఫీసుల క్రింది అంతస్తు నిర్మాణం.	క 2	5—10	934	డిటో

టెండరు షెడ్యూల్సు ఒక్కొక్క దానికి రు. 5—10 న. పై. చెల్లించి, 1 నుంచి 6 అయిటములకు, గుంటూరు ఎగ్జిక్యూటివు యింజనీరునుంచి, 7 నుంచి 10 అయిటములకు కర్నూలు, ఎ. పి. ఎస్. ఆర్. టి. సి. అసిస్టెంటు యింజనీరునుంచి లేదా హైదరాబాద్, ముషీరాబాద్, ఎ. పి. ఎస్. ఆర్. టి. సి. సూపరింటెండింగ్ యింజనీరు నుంచి, 11 వ అయిటమునకు ఏలూరు ఎగ్జిక్యూటివు యింజనీరునుంచి ఆఫీసు రోజులలో పొందవచ్చును.

డ్రాయింగులు 1 నుంచి 6 అయిటములకు, గుంటూరు, ఎ. పి. ఎస్. ఆర్. టి. సి. ఎగ్జిక్యూటివు యింజనీరు ఆఫీసులోను, 7 నుంచి 10 అయిటములకు కర్నూలు ఎ. పి. ఎస్. ఆర్. టి. సి. అసిస్టెంటు యింజనీరు ఆఫీసులోను లేదా హైదరాబాద్, ముషీరాబాద్, ఎ. పి. ఎస్. ఆర్. టి. సి. సూపరింటెండింగ్ యింజనీరు ఆఫీసులోను, 11 వ అయిటముకు ఏలూరు ఎ. పి. ఎస్. ఆర్. టి. సి. ఎగ్జిక్యూటివు యింజనీరు ఆఫీసులోను ఆఫీసు వేళలలో చూచుకొనవచ్చును. ధరావతు సొమ్ము డిపాజిట్టు లేకుండ పంపే టెండర్లు నిరాకరించబడును.

ఎం. వి. సూర్యప్రకాశం,
సూపరింటెండింగ్ యింజనీర్, హైదరాబాద్, 16—2—63

వారు మీకు కృతజ్ఞులు

వారు బడి నుండి ఇళ్లకు తమ రొట్టె మరియు 'అమూల్' వెన్న కోసం పరుగిడుదురు. ఎందుకనగా సువర్ణ సాటియైన 'అమూల్' వెన్నయొక్క రాజా సువాసన. మీగడవంటి రుచి వారికెంతో ప్రీతి. 'అమూల్' వెన్న శుద్ధమైన, రాజా మీగడ నుంచియే తయారైనది మరియు క్రిమి నిరోధకమైన పరిశుద్ధత కోసం జాగ్రత్తగా శోధించ బడినది.



అమూల్ కొనుట ఉత్తమం

కైరా డిస్ట్రిక్ట్ కో-ఆపరేటివ్ మిల్క్ ప్రొడ్యూసర్స్ యూనియన్ లిమిటెడ్. ఆనంద్

సంగ్రహ ప్రకటనలు

టెండరు నోటీసు

పశ్చిమ గోదావరి జిల్లా లోకల్ లైబ్రరీ అథారిటీకి కావలసిన కార్డులు సప్లయి చేయుటకు సీలువేసిన టెండర్లు యీ క్రింద సంతకము చేసినవారిచే ది. 1—3—63 తేదీ సాయంత్రం గం. 6—00 వరకు తీసుకొనబడును. పూర్తి వివరములు, షరతులు ఆఫీసు నుండి తెలుసుకొనవలయును.

(సం.) సి. గోవిందరావు, సెక్రటరీ.
లోకల్ లైబ్రరీ అథారిటీ,
పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరు.

టెండరు నోటీసు

కొమరిపాలెం పంచాయతీ

తూర్పు గోదావరిజిల్లా, రామచంద్రపురం తాలూకా, కొమరిపాలెం గ్రామ పంచాయతీలో ఈ క్రింద చూపబడిన పని నెరవేర్చుటకుగాను ది 2—3—63 న సాయంత్రము గం. 4—00 ల వరకు పంచాయతీ ఆఫీసునందు సీలువేసిన టెండర్లు రిజిష్టరు చేయబడిన కంట్రాక్టర్ల వద్దనుండి ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారిచే గాని, వారి అనుమతి పొందినవారిచేగాని తీసుకొనబడును. అదేరోజు సాయంత్రం గం. 4—30 ని. లకు హాజరైన టెండరుదార్ల సమక్షమున వచ్చిన టెండర్లు తెరువబడును. రిజిష్టర్డు కంట్రాక్టర్లు కానివారిచేగాని, ధరావతు చెల్లించనివారిచేగాని పెట్టబడిన టెండర్లు నిరాకరించబడును. ఇతర వివరములు ఆఫీసు పనిచేయుకాలములో తెలుసుకొనవచ్చును.

1. పంచాయతీ ఆఫీసు బిల్డింగ్ కట్టుట
ఎస్టిమేటు మొత్తం రు. 20,000—00
డిపాజిట్టు రు. 1,000—00

ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్.

వేలం నోటీసులు

బొబ్బిలి మునిసిపాలిటీ

1963—64 సం. నకు బొబ్బిలి మ్యునిసిపాలిటీకి చెందియున్న, బండి, జట్కా, బస్సు స్టాండులు, కమేలా వగైరాలులో రుసుము వసూలు చేసికొను హక్కు, బస్సుస్టాండులో కిళ్లీబడ్డీ, కాఫీహోటలు పెట్టుకొను హక్కు కమీషనరుగారిచే, మ్యునిసిపలు ఆఫీసులో తే. 4—3—63 ది మధ్యాహ్నము గం. 2 ల నుండి బహిరంగముగ వేలం వేయబడును. సదరు పాటకు సంబంధించిన షరతులు వగైరా 0.50. (ఏభై నయాపైసలు) చెల్లించి అప్లికేషను ద్వార ఆఫీసు పనిచేయు వేళలలో పొందవచ్చును.

ఆర్. కె. ప్రగడ, కమీషనరు.

2—3—63 వ తేదీ శనివారము సాయంత్రము 3 గం. లకు పుంగనూరు పంచాయతీ ఆఫీసులో వుండు యీ క్రింద తెలుపబడిన మార్కెట్లు వగైరాలు పుంగనూరు పంచాయతీ ఆఫీసులో ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారిచే గాని వారిచే అధికారముపొందినవారిచేగాని 1963-64 సం. కు బహిరంగముగా వేలము వేయబడును. వేలముపాట పాడగోరువారు యీ క్రింద తెలిపియుండు డిపాజిట్టు చెల్లించి వేలము పాడవలెను. ఇతర వివరములు ఆఫీసు పనిచేయు కాలములో ఆఫీసులో తెలుసుకొనవచ్చును.

	చెల్లింపవలసిన ధరావతు
(1) వారపు ఎద్దుల సంతలో రుసుం వసూలు హక్కు.	500—
(2) వారపు ఎద్దుల సంతలో దళారి లైసెన్సు వసూలు హక్కు.	50—
(3) ఎద్దుల సంతలో చెత్త పెంట లగునవి ఎత్తుకొను హక్కు.	20—
(4) దినసరి మరియు వారపు కూరగాయల మార్కెట్టులో సుంకం వసూలుచేయు హక్కు.	200—
(5) బస్‌స్టాండులో బస్సులవద్ద సుంకము వసూలుచేయు హక్కు.	100—
(6) స్లాటర్ హౌస్‌లో రుసుము వసూలుచేయు హక్కు.	50—
(7) బస్‌స్టాండులో పూలు అమ్ముకొను హక్కు.	10—
(8) 1963—64 వ సం. కు కిరసనాయిల్ సప్లయి చేయుట.	50—
(9) 1963—64 వ సం. రెండు ఎద్దులకు మేత వగైరాలు సప్లయిచేయుట.	50—

పుంగనూరు, తేది 18—2—63.
(సం.) కె. రామిరెడ్డి,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్,
పుంగనూరు పంచాయతీ.

వేలం నోటీసులు

శ్రీ శ్రీ శ్రీ విజయనగరం మహారాజా ప్రూసాటి విజయరామ గజపతిరాజు మహారాజా మన్యసుల్తాను బహద్దరు వారి తాలూకా విజయనగరంలో వుండుకున్న ప్రిన్సు ఆఫ్ వేల్సు మార్కెట్టులోనున్నూ యిందులో జతపరచిన షెడ్యూలులో వివరించిన శ్రీ మహారాజావారి ఖాళీ స్థలములయందున్నూ ప్రవేశించే బండ్లకున్నూ అమ్మకం నిమిత్తం వచ్చే యావత్తు సామానులు, పశువులు, దినుసులు, కూరలు, పళ్లు వగైరాలు షెడ్యూలు వాఖలా రేట్లప్రకారం తే 1—4—63 ది లగాయతూ తే 31—3—66 ది వరకూ బాతంబా వసూలు చేసుకొనే హక్కు కోటలో శ్రీ దివానుగారి ఆఫీసులో తే 6—3—63 ది మధ్యాహ్నం 3 గంటలనుండి శ్రీ దివానుగారు వేలం వేయుదురు. గనుక వేలంలో పాడదలచినవారు హాజరుకావలయును. పాడదలచినవారు పాట షరతులు, ప్లానులు, రేట్లు వగైరాలు మార్కెట్టు ఆఫీసులో గాని, శ్రీ దివానుగారి ఆఫీసులోగాని చూడవచ్చును.

(సం) బి. చిరంజీవిరావు,
మార్కెట్టు సూపరింటెండెంటు.

అనంతపురంజిల్లా పెనుగొండ తాలూకా కొత్తచెర్వు పంచాయతీకి చెందిన వారపుసంతలో 1963—64 సంవత్సరములో సుంకములు వసూలు చేసుకొను హక్కును కొత్తచెర్వు పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గారిచే కొత్తచెర్వు పంచాయతీ ఆఫీసులో 5—3—63 వ తేదీ మంగళవారం సాయంత్రం 4 గంటలకు బహిరంగ వేలము వేయబడును. సవాలుదారులు రు. 50— ధరావతు చెల్లించి సవాలు చేయవలెను. మిగతా వివరములు ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకోవచ్చును.

కొత్తచెర్వు, 15—2—63.
(సం) బి. పోన్నూర్ రెడ్డి,
కార్యనిర్వహణాధ్యోగి.

పొందూరు పంచాయతి

పొందూరు పంచాయతీకి చెందిన కార్టు స్టాండు, మేకల కమేలాయొక్క, 1963—64 సం. నకు రుసుములు వసూలు చేసుకొను హక్కు బహిరంగ వేలంలో పొందూరు పంచాయతీ ఆఫీసు వద్ద తే 2—3—63 ది శనివారము మ. 3 గం. లకు సేలు నోటీసు షరతులకు లోబడి అమ్మబడును. వలయువారు ఆఫీసు పనిచేయు కాలములో సేల్ షరతులు అడిగి తెలుసుకొనవచ్చును. మరియు 63—64 సం. నకు కాన్సర్వెన్సీ ఎద్దులకు మేత సప్లయి చేయుటకై సీల్డు టెండర్లు ఆదినమునసే సా. 4గం. ల వరకు తీసుకొనబడును. షరతులు ఆఫీసులో తెలుసుకొనవచ్చును.

(సం) యస్. అప్పారావు,
యెగ్జిక్యూటివ్ ఆఫీసరు.

నోటీసు

ఎస్టేట్సు అబాలిషన్ ట్రిబ్యునల్ వారి సమక్షమున, చిత్తూరు

శ్రీ రాజా వెలుగోటి సర్వజ్ఞ కుమార కృష్ణ యాచేంద్ర బహదూరువారు, రాజా ఆఫ్ వెంకటగిరి —పిటీషనరు

పైన పేర్కొనబడిన పిటీషనరు కాళహస్తి తాలూకాలోని దిగువ ఎస్టేట్లకు దిగువ తెల్పిన నష్ట పైనల్ కాంపెంజేషన్ తీయుటకు గాను దిగువ తెల్పిన పిటీషనులను దాఖలుచేసియున్నారు. ఇవి 4—3—63 తేదీ ఉ. 11 గంటలకు విచారణకై వాయిదా వేయబడియున్నవి.

ఒ. పి. నం. 90/63 మంగనెల్లూరు
రూ. 15,633—00

ఒ. పి. నం. 91/63 పెల్లకూరు
రూ. 17,870—80

ఎన్. కె. విశ్వనాథయ్య, పిటీషనరుతరపు అడ్వకేటు

నోటిఫికేషన్

శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటి

రచయితలు మరియు ప్రకాశకులు తమ పుస్తకములు పాఠ్య పుస్తకములుగ లేక రెఫరెన్సు పుస్తకములుగ మెట్రిక్యులేషను, ప్రీ-యూనివర్సిటీ, ప్రీ-ప్రొఫెషనల్, మూడు సం. ల డిగ్రీకోర్సు మరియు మాస్టరేట్ డిగ్రీపరీక్షలకై నిర్ణయింపబడుటకు కిష్టపడువారైన యెడల తమ ప్రచురణ కాపీలను రిజిస్ట్రారువారికి తేదీ 30—4—63 లోగా పంప గోరడమైనది. ప్రచురణలు దాఖలుచేయు విషయమునకు సంబంధించిన షరతులకై రిజిస్ట్రారువారికి స్టాంపు అంటించిన స్వదస్తూరి కవరును పంపి దరఖాస్తుచేసి పొందవచ్చును.

రిజిస్ట్రారు,
శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటి, తిరుపతి.

సవరణ

కుంటుముక్కల పంచాయతి

ఆంధ్ర ప్రభ దినపత్రిక 16—2—63 తేదీ 4 వ పేజి 2 వ కాలంలో ప్రచురింపబడిన పై ప్రకటనలో సీల్డు టెండర్లు తీసుకొను తేది 28—1—63 బదులు 4—3—63 అని చదువుకొనవలెను.

ప్రకటనలు

సర్వమహారాజకృతం. సకల చర్మవ్యాధులకు ధర రు. 10. చిత్రకల్పం. బొల్లివ్యాధులకు ధర. రు. 10. దయానంద ఔషధాలయం, వేలూరు (ఎన్. ఏ.)

చిత్తూరు బ్లాకు పంచాయతి సమితి ఆధీనములో నున్న (1) యాదమరి, (2) దక్షిణ బ్రాహ్మణపల్లి, (3) నరహరిపేట, వారపు సంతలలో రుసుములు 1963—64 సం. నకు వసూలు చేసుకొను హక్కు 28—2—63 తేదీన, శుక్రవారం 11 గంటలకు, చిత్తూరు బ్లాకు పంచాయతి సమితి ఆఫీసునందు, యేలము వేయబడును. సవాలు వేయుదలచినవారు, పై తేదీన హాజరు కావచ్చును. యేలము షరతులను చిత్తూరు జిల్లా గెజిటులో ప్రచురింపబడు ప్రకటనలో గాని సమితి ఆఫీసునందు గాని తెలిసికొనవచ్చును.

(సం) సి. సుబ్రమణ్యం,
బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు, చిత్తూరు.

కావలెను

యస్. డి. యస్. ఆర్. బాలికా ప్రాథమికోన్నత పాఠశాల, (కోరుకొల్లు, భీమవరం తాలూకా)లో పనిచేయుటకు(1)పార్టు టైము హిందీ టీచర్ (2) సంగీత టీచరుగా పనిచేయుటకు దరఖాస్తులు ది 26—2—63 లోగా మేనేజరుకి పంపవలెను. స్త్రీ అభ్యర్థులకు ప్రత్యేకత యివ్వబడును.

మేనేజరు.

యస్.వి.యస్.ఎ.హైస్కూలు,చాతగడ్డ (పి.ఓ) రేపల్లెతాలూకా, గుంటూరు జిల్లా

యస్. వి. యస్. ఎ. హైస్కూలు (చాతగడ్డ)లో ది. 12—8—1963 వ తేదీనుండి రు. 180—7½—210—10—290—15—350 స్కేలులో హెడ్మాస్టరుగా పని చేయుటకు దరఖాస్తులు కోరబడుచున్నవి.

అర్హతలు:— బి. ఏ. డిగ్రీ మరియు బి. ఇడి లేక బి. టి. డిగ్రీలు కలిగి యుండి, సెకండరీ స్కూళ్ళ హెడ్మాస్టర్ల అకౌంటు పరీక్ష ప్యాసైయుండి, హైస్కూలునందు 5 సంవత్సరముల బోధనా అనుభవము కలిగి యుండవలయును.

పూర్తి వివరములతో దరఖాస్తులు పాఠశాల కరస్పాండెంటుగారికి 15—3—1963 వ తేదీలోగా పంపుతూ కాపీని జిల్లా విద్యాశాఖాధికారిగారికి పంపవలయును. డిగ్రీల యొక్క నకలులను కూడ దరఖాస్తుతో పంపవలయును.

యం. రాజగోపాలరావు, కరస్పాండెంటు.

టెండరు నోటీసు

Roc D/- 2183/62

గోపాలపురం పంచాయతీ సమితి

పశ్చిమ గోదావరిజిల్లా, కొవ్వూరు తాలూకా గోపాలపురం బ్లాకు పంచాయతి సమితి ఏరియాలో నున్న వివిధ సంస్థలకు లైబ్రరీ పుస్తకములు సప్లయి చేయుటకు ది. 5—3—63 తేదీ మధ్యాహ్నం 3 గం. ల వరకూ పంచాయతీ సమితి ఆఫీసులో బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు గారిచే సీల్డు వేయబడిన కవరులో టెండర్లు స్వీకరింపబడును. ప్రతి టెండరుతోపాటు గోపాలపురం పంచాయతి సమితి నిధికి డిపాజిట్టుగా రు. 450— లు కొవ్వూరు ట్రెజరీలో చెల్లించి చలానా జతపరచవలయును. చలానా జతపర్చని టెండర్లు నిరాకరింపబడును. టెండరు అదేరోజు సాయంత్రం 4 గం. లకు తెరువబడును. సరఫరా చేయవలసిన పుస్తకముల జాబితా పొందుటకు రు. 5—00 ల రుసుము చెల్లించవలయును. వివరములు కార్యాలయము పనిచేయు వేళలలో కార్యాలయమునుండి పొందవచ్చును.

(సం.) పి. భద్రాచలం,
మండలాధికారి, 17—2—63.

కావలెను

వెస్టెండ్ వాచీలకు ఆర్డర్లు బుక్‌చేసే నిమిత్తం రు. 20— కమీషన్‌మీద ఏజంట్లు, సేల్సుమెన్ కావలెను. పెట్టుబడి లేదు. అనుభవం లేదు. ఫ్రీ కేటలాగుకు వ్రాయండి.

MORISON WATCH CO.
232, D. Naoroji Road, Fort, Bombay-1.

ప్రకటన

మద్దికెర పంచాయితీవారి ఆఫీసులో ఈ దిగువ కనుపరచిన గుత్తలు 1963—64 సంవత్సరమునకు వసూలు చేసుకొనుటకుగాను 4—3—63 తేదీ సోమవారం సాయంత్రము 3 గంటలకు పంచాయతి ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వలన గాని లేక వారి అనుమతి పొందిన వారివలన గాని వేలము వేయబడును.

1. పంచాయతీ సంత మార్కెట్టు
డిపాజిట్టు మొత్తం రు. 100.00
2. మాంసము మార్కెట్టు
డిపాజిట్టు మొత్తం రు. 50.00
3. జంతువధశాల
డిపాజిట్టు మొత్తం రు. 50.00

మరియు ఈ పంచాయతికి సంబంధించిన ఎరువు 6—3—63 తేదీ బుధవారం సాయంత్రం 4 గంటలకు (Compost yard) కంపోస్టు యార్డులో వేలము వేయబడును. డిపాజిట్టు రు. 100—00 కట్టి పాటలో పాల్గొనవలెను. ఇతర వివరములు పంచాయతీ పనిచేయుకాలములో తెలుసుకొనవచ్చును.

ఎస్. నారాయణరెడ్డి 18—2—63
ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, మద్దికెర పంచాయతీ,
(కర్నూలు జిల్లా)

టెండరు నోటీసు

చిత్తూరు మునిసిపాలిటి

ఈ క్రింద కనిన సరికరము సప్లయి చేయుటకుగాను దిగువ సంతకము చేసిన వారిచే 1—3—1963 లేక అంతకుముందుగా సీలు వేసిన టెండర్లు (సాయంత్రం 4 గంటల వరకు) తీసికొనబడును. టెండరు డిపాజిట్టు రు. 1000 లతో కూడ పంపవలయును. లేకున్న టెండర్లు అంగీకరించబడవు. ఆర్డరు తేదీ మొదలు 1 నెలలోగా సప్లయి చేయవలయును.

"హైడ్రాలిక్ మెకానిజముతో కూడిన 32 హెచ్.పి. గల, ముందుచక్రములు 600×16, వెనుక చక్రము 10×28 గల డీజిలు ట్రాక్టరు సప్లయి చేయుట. సదరు ట్రాక్టరు రోడ్డు రోలరుగా (Mounter) 3½ టన్నుల బరువుగల (బాలస్టు కానిది) రోల్లునందు తగిన బాలస్టు కలిగి సుమారు 6 టన్నుల వరకు బరువు అధికరింపుట (స్టాండర్డు చేసిస్) మరియు 5½ టన్నుల రోలరు (బాలస్టు కానిది) 8 టన్నుల వరకు అధికరించుట (Heavy chassis) అమర్చుటకు వీలుగా నుండవలయును."

చిత్తూరు, 14—2—63.
(సం) జి. కేశవేంద్రవర్మ,
కమీషనరు.

నోటీసు

నెల్లూరు జిల్లా కోర్టులో

IA 52/1963 O.S. 28/1901

వెంకటగిరిపూల్ హౌస్ ట్రస్టు —పిటీషనర్లు

నెల్లూరు జిల్లాకోర్టు పంయలు ఎ. యస్. 49/1937 నెంబరున రాజసిన రాజి డిక్రీ మేరకు కలిచేడు గ్రామములో పై ట్రస్టుకు హక్కుగల యస్ 43—20 ల భూమిని ప్రతివాదుల(లేటు దుప్పూరు నారాయణరెడ్డి వార్సులు) స్వాధీనము తొలగించి, తమకు స్వాధీన పరచవలసినదిగా కోరి, నాయనారు పిటీషన్లు యీమనబు కోర్టులో పిటీషనర్లు దాఖలు చేయబడియుండుటచే, లేటు దుప్పూరు నారాయణరెడ్డి వార్సులు, యిప్పుడు స్వాధీనము చేసుకొనుటకు పిటీషనర్లకు హక్కు లేదని వాదించుచుండగా, సదరు భూములను తమ స్వాధీనములోనే వుంచుకొనుటకుగాను, పిటీషనర్లకు రూ. 10,000 లు చెల్లించుటకును, యేర్పాటు చేసుకొని, సదరు రాజీని కోర్టువారు ఆమోదించవలెనని, పై పిటీషను పిటీషనర్లు దాఖలు చేసియున్నారు. అందు విషయమునందు ఎవరికైనా ఆక్షేపణలున్నయెడల, పై కోర్టువారి ఎదుట తే 28—2—1963 ది న పగలు 10—30 గంటలకు హాజరయి తెలుపుకొనవలసినదిగా యిందు మూలముగా తెలియజేయడమైనది.

న్యాపతి పురుషోత్తమరావు,
పిటీషనర్ల అడ్వొకేటు, నెల్లూరు



కలకత్తా కెమికల్ కంపెనీ లిమిటెడ్. కలకత్తా—29.
సౌత్ ఇండియా ఆఫీసు :
5/149 బ్రాడ్వే, మద్రాసు 1.

సైనిక కుటుంబాలకు వృత్తి, ఉద్యోగాల ఏర్పాటు

—: x :—

ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు మంత్రి శ్రీ అప్పారావు వివరణ

హైదరాబాద్, ఫిబ్రవరి 21:— అత్యయిక పరిస్థితిలో సైనిక కుటుంబాలకు వివిధరకాలైన ఉద్యోగవృత్తులు కల్పించే విషయం రాష్ట్ర ప్రభుత్వంపరిశీలించగలదనిఎక్సయిజ్ శాఖామంత్రి శ్రీ ఎం. ఆర్. అప్పారావు గారిక్కడ ప్రకటించారు.

పంచాయతీసమితుల సాయంతో సాంఘిక సంక్షేమ కార్యక్రమాలు గ్రామాలకు వ్యాపింప చేయాలని సాంఘిక సంక్షేమ దినోత్సవం సందర్భంగా ప్రసంగిస్తూ శ్రీ అప్పారావు అన్నారు.

రాష్ట్రంలోని సాంఘిక సంక్షేమ సంస్థలన్నీ స్వతంత్రంగా సాగవలసినవని వాటి అభివృద్ధికి ప్రజల సహకారం అవసరమని, హైదరాబాదు నగరంలోనే ముఖ్యమంత్రి సహాయ ప్రకారం జంటనగరాలలో 150 సాంఘిక సేవా సంస్థలున్నాయని ఉద్భవించగలవని మంత్రి శ్రీ అప్పారావు చెప్పారు.

సైనిక కుటుంబాల విషయమై ప్రభుత్వం బాధ్యత వహించి సైనికుల పునర్వ్యవస్థీకరణ తోడ్పడగలదని, సైనికుల పునర్వ్యవస్థ కలిగించడం అత్యవసరమని శ్రీ అప్పారావు వక్కాణించారు. కనీస అవసరాలను ప్రభుత్వం తీర్చగా, అదనపు అవసరాలను సాంఘికసంక్షేమసంస్థలు చూడగలవని శ్రీ అప్పారావు అన్నారు.

విద్యాశాఖమంత్రి శ్రీ పి. వి. జి. రాజు అధ్యక్షత వహించారు. యుద్ధరంగంలో మరణించిన, గాయపడి వికలాంగులైన సైనికుల పిల్లలకు రక్షణ కల్పించి అన్ని వసతులు వారి కుటుంబాలకు కల్పించవలెనని సాంఘికసేవాసంస్థల ప్రధాన కర్తవ్యమని ఆయన వివరించారు.

శ్రీమతి రోడామిస్త్రీ మాట్లాడుతూ మహిళలతో కలిసి పనిచేసే శక్తిని ప్రోత్సహించాలని వనుగ్రహాయులకు బదులు వికలాంగులకు తగు చోట్ల వృత్తి కల్పించి ప్రోత్సహించవలెనని సూచించారు.

రేడియో

ఆదివారం — ఫిబ్రవరి, 24
శక 1884 ఫాల్గుణ 5

హైదరాబాద్ - ఎ 405.4 మీ

ఉదయం:6—30సుప్రభాత్, 6—35కార్యక్రమవివరణ,6—45భక్తిరంజని,6—55సూక్తి ముక్తావళి, 7—00తె. వా.,7—15ప్రసన్నాంశం, 7—20 సంగీతశిక్షణ, 7—45 ప్రభాకాళే ఖయాల్, 8—15దేశభక్తిపాటలు, 8—30సుబద్ధసంగీత్, 8—45పిల్లలకుపాటలు 9—30వి. ఎస్. అనంతరావు:వీణ, 10—00 ముస్తాక్ఆలీ:హిందూస్థానీ గాత్రము, 12—30 చిత్రజగత్,1—00రంగవల్లి:స్త్రీలకార్యక్రమము ముగ్గురమ్మాయిలు నాటిక, రచన:ఐ. సరస్వతీదేవి, 1—50తె. వా., 2—00 వాతావరణ సూచన, ప్రదేశిక్సుగం సంగీత్, 2—20 బాలవినోదం:మీర్ ఆలం జూలో విహారం రూపకము పట్టిభావ శివరాత్రి జాగారం, 3—00కాంచనమాల నాటిక రచన:వి. సహజానంద, సాయంత్రం: 6—00స్థానిక ప్రకటనలు, 6—05గ్రాం.వా., 6—20నగరవాణి, హైదరాబాద్ డైరీ, అంచాలకు లయ అరికట్టాలోయ రూపకం: త్యాగానికి ఇదే తరుణం, రూపకం, 7—00తె. వా.,7—45 హైదరాబాద్ బి వళె, 8—00 చిత్రసీమ, 8—40 ప్రభాకాళే, 9—45 దేశభక్తి పాటలు, 10—00 ప్రభాకాళే: ఖయాల్, 10—35వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

హైదరాబాద్ - బి 89.42 మీ

ఉదయం:8—30 సేదునూరి కృష్ణమూర్తి మాతెళ్ళ కేశవరావు:వయొలిన్, వి. ఎస్. లక్ష్మీ నారాయణన్ మృదంగం,మధ్యాహ్నము:12—30 హైదరాబాద్ ఎ వళె, 2—10 శాస్త్రీయ సంగీత్:అరియక్కుడి రామానుజయ్యంగార్, 2—20హైదరాబాద్ ఎ వళె, సాయంత్రము: 6—00హైదరాబాద్ ఎ వళె, 6—20గ్రామస్థుల కార్యక్రమము, 7—00తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—30 వాద్య బృందము:నిలయ విద్వాంసులు, 8—00హైదరాబాద్ ఎ వళె, 10—00సంగీతావ్యుతం హోలేటి వెంకటేశ్వర్లు, 10—35వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

విజయవాడ - 357.1 మీ

ఉదయం:6—30శుభోదయం, 6—35 ప్రసారవిశేషాలు, 6—45 భక్తిరంజని:ఇతర ప్రాంతముల భక్తిగీతాలు,6—55 సూక్తిముక్తావళి, 7—00 తె.వా.,7—10నేటి విశేషం, 7—20సంగీత శిక్షణ, 7—30అమరవాణి, సంస్కృతకార్యక్రమము, నక్షత్రేష్టి పఠనం, నిష్మలభోగరాజావధాని, చల్లపల్లి సీతారామావధాని, 7—45 త్యాగరాజకృతి సమారాధ్యాయం:డి. పశుపతి, 8—15 ఫిల్మ్ సంగీతం, 8—30: పాలవెల్లి పిల్లలకార్యక్రమము. మధ్యాహ్నము 12—30 మానిక్‌వర్మ, 1—50తె. వా. 3—00 తాన్ సేన్ సంగీతరూపకం, సాయంత్రం 6—00స్థానిక ప్రకటనలు, 6—05గ్రాం.వా 6—20 గ్రామస్థుల కార్యక్రమము, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమము, దేశముకోసం రూపకము, 7—30 చదలవాడ సుబ్బయ్య:వయొలిన్ యెల్లాసోమన్న: మృదంగం 8—40 దేశభక్తి గేయాలు, 9—45 లలిత సంగీతం:ఎస్. గోపాలరత్నం, 10—00 పాటల పాల్గొనేవి, 10—35వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

మద్రాస్ - ఎ 418.7 మీ

ఉదయం:7—05వాద్య సంగీతం,7—35 వయొలిన్:నిలయవిద్వాంసుడు, 8—00మధురగీతం, 8—15 ఆలత్తూరు రామచంద్రన్, చిత్తూరు గోపాలకృష్ణన్: వ యొ లి న్, కోయంబత్తూరు ఎస్. రామస్వామి:మృదంగం, సి. ఆర్. వీరభద్రన్:కంజీర, మధ్యాహ్నము: 12—30కీర్తనమాల,1—00హిందూస్థానీసంగీతం:లతామంగేష్కర్1—30గానమంజరి1—50 వాతావరణ సూచన, గీతమంజరి, 2—10 వీణ, వేణువు:నిలయవిద్వాంసులు, 2—30రాజం రామకృష్ణన్, 3—00సదిదాహం నాటిక (తెలుగు), 3—50దేశభక్తిపాటలు (తెలుగు). సాయంత్రం: 5—30కె.ఎస్. వేదనాయకి, 7—30రుక్మిణీ రాజన్ వీణ, 8—00వి. లక్ష్మి, 8—30 ఢిల్లీ నుండి రిలే, 8—45 నిలయ విద్వాంసుడు, 9—00 పట్టమ్మ డి. కృష్ణన్, 9—30 హరికథ, టి. ఎస్. బాలకృష్ణశాస్త్రిగళ్, 10—30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

మద్రాస్-బి 211.3 మీ

ఉదయం:7—00తె. వా.,7—15 సంగీత మంజరి, 7—30మద్రాసు ఎ వళె, 8—15 మద్రాసు ఎ వళె,. మధ్యాహ్నము: 10—45 ఆట విడుపు:పిల్లల కార్యక్రమము, 1—00 వాద్య గోష్ఠి, 1—40 గీతమంజరి, 1—50 తె.వా., 2—00మధురగీతం, సాయంత్రము. 6—35కదంబం, 7—00తె. వా., 7—15 ముఖవీణ:నిలయవిద్వాంసుడు, 7—45మద్రాస్ ఎ వళె, 8—30టి. ఆర్. మహాలింగం:వేణువు, 10—35ప్రసారసమాప్తి.

'నిధి సేకరణలో నిర్బంధం లేదు'

నెల్లూరుజిల్లా కలెక్టర్ వివరణ

నెల్లూరు, ఫిబ్రవరి 21:—కమ్యూనిస్టుల మార్గాన్ని నిరోధించడానికి తగుచర్యలు తీసుకొనబడగలదని నెల్లూరుజిల్లా కలెక్టర్ చెప్పారు. జాతీయ రక్షణనిధి సేకరణ విధానాన్ని విమర్శిస్తూ కోవూరుతాలూకా కమ్యూనిస్టుపార్టీ కరపత్రం ప్రచురించింది. కలెక్టరు రక్షణసమితి సమావేశంలో ఈ కరపత్రం గురించి ప్రస్తావించారు.

రక్షణసమితి సభ్యుడు శ్రీ వి. రాఘవయ్య ఈ కరపత్రం విషయమై చెప్పి కమ్యూనిస్టుల యెడల కఠిన చర్యతీసుకొనవలసిందిగా కలెక్టర్‌ను కోరారు.

జిల్లాలో నిధివసూళ్ళను గురించి కలెక్టర్‌సవివిక్షిస్తూ నిధి సేకరణలో నిర్బంధం, ఒత్తిడి ఎంతమాత్రం లేదని, ప్రజలు ఐచ్ఛికంగానే విరాళాలిస్తున్నారని స్పష్టీకరించారు.

శ్రీ రాజగోపాల్ మాట్లాడుతూ ఈ జిల్లాలోని వసూళ్ళ ముఖ్యమంత్రికి ఆశాభంగం కలిగించినవన్నారు.

శ్రీ ఆనం సంజీవరెడ్డి (ఎం. ఎల్. ఏ) జిల్లాలోని అన్నిసమితుల ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్లను నిధి సేకరణకు వినియోగించవలెనన్నారు.

కమ్యూనిస్టు నాయకుడు శ్రీ చంద్ర రాజేశ్వరరావు యిక్కడ సెంట్రల్ కో ఆపరేటివ్ బ్యాంకిలో జరిగిన బహిరంగసభలో ప్రసంగిస్తూ అధికారులు నిర్బంధంగా ప్రజల దగ్గరనుంచి నిధి వసూలు చేస్తున్నారని, అలావసూలు చెయ్యడం చట్టవిరుద్ధమని అన్నారు.

ఒత్తిడిచేసి వసూలు చెయ్యడంవల్ల ప్రజలలో ఉత్సాహం, విశ్వాసం తగ్గిపోగలవని ఆయనచెప్పారు.

ధనికులు మాత్రమే రక్షణకృషికి తోడ్పడంలేదని, ధనికుల దగ్గరనుంచి మాత్రం ధనం నిర్బంధించి వసూలు చెయ్య తగునని అన్నారు.

తెనాలితాలూకా ప్రయివేటు ప్రాథమికోపాధ్యాయ సంఘానికి క్రొత్త కార్యవర్గం

తెనాలి, ఫిబ్రవరి 19:— తెనాలి తాలూకా ప్రైవేటు ప్రాథమికోపాధ్యాయ సంఘ సర్వసభ్య సమావేశం శ్రీ కొలవలమసీతారామయ్య అధ్యక్షతన ఆదివారం ఇక్కడ జరిగింది. సంఘానికి వచ్చే సంవత్సరానికి నూతన కార్యవర్గ ఎన్నుకోబడింది.

శ్రీ వఝల వెంకటరత్న మాణిక్యరావు—అధ్యక్షులు, శ్రీ కొరె సుబ్రహ్మణ్యం, శ్రీ దేశబోయిన వీరాస్వామి—ఉపాధ్యక్షులు, శ్రీ నీలి కనకరామచంద్రరావు—ప్రధాన కార్యదర్శి, శ్రీ నంబిరాజు అప్పారావు, శ్రీ పొందరపు సత్యనారాయణరావు—సహాయకార్యదర్శులు, శ్రీ భీమరాజు నారాయణరావు— కోశాధికారి.

రిటైరైన హెడ్‌మాస్టరుకు సన్మానం

పిఠాపురం, ఫిబ్రవరి 20:— పిఠాపురం హైస్కూలు పూర్వవిద్యార్థులు. హైస్కూలు ప్రధానోపాధ్యాయులుగా చాలకాలము పనిచేసి, అనేక మందికి విద్యాదానంచేసి రిటైరు అయిన శ్రీ చిల్లరిగ భీమసేనరావును నూతన వస్త్రాలతో సన్మానించి, రు 714—లు బహూకరించారు. ఈ సందర్భములో జరిగిన బహిరంగ సభలో శ్రీయుతులు సోమసుందరం, కోకా కాంతిరావు, కొత్త వీరభద్రరావు, డి. రామారావు, ఎస్. పుల్లయ్య, వి.లక్ష్మణస్వామి, మంత్రాల అచ్యుతరామయ్య,బ్రహ్మోజీమొదలగువారు మాట్లాడారు.

శ్రీ భీమసేనరావు ఉచితరీతిని సమాధానమిచ్చారు.

అనంతరము సభవారు శ్రీ కోకా కాంతిరావును కన్వీనరుగా ఎన్నుకొని కమిటీని నియమించి, ఈ సంవత్సరము పూర్వవిద్యార్థులసంఘ సమావేశం జరుపుటకు తీర్మానించారు.

గుడివాడ రెవిన్యూ డివిజన్‌లో ఉత్తమ పంచాయతీలు

గుడివాడ, ఫిబ్రవరి 18:— గుడివాడ రెవిన్యూ డివిజనులో గుడివాడ సమితిలోని చినపారుపూడి, మోటూరు సమితిలోని అంగలూరు, కైకలూరు సమితిలోని శీతనపల్లి, మండవల్లి సమితిలోని రుద్రపాక, పామర్రు నాన్‌బ్లాక్ ఏరియాలోని పామర్రు ఉత్తమపంచాయతీలుగా నిర్ణయించబడినవి.

విశాఖపట్టణంలో ఇళ్లకు కొళాయిలు

పౌరులకు సులువయిన పథకం అమలు

విశాఖపట్నం, ఫిబ్రవరి 21: విశాఖపట్నంలో ఇళ్ళకు కొళాయిలద్వారా నీరు సరఫరా చెయ్యడానికి మునిసిపాలిటీ ప్రజలకు కొళాయిలు కలిగించే పథకం రూపొందించింది.

ఈ పథకంక్రింద గృహయజమానులు మొదట వాయిదాలలో వాయిదాకు 25 రూపాయలు చొప్పున చెల్లిస్తూ కనెక్షన్లు పొందవచ్చునని, మొత్తం 250 రూపాయలు ఒకసారి చెల్లించనక్కరలేకుండా ఈ సదుపాయం చెయ్యబడింది.

వెయ్యి కొళాయిలకు కనెక్షన్లు మంజూరు చెయ్యబడినవి. ఈ పథకం చాలామందికి, ముఖ్యంగా మధ్యతరగతివారికి అనుకూలంగా వుండగలదని స్పెషల్ ఆఫీసర్—కమిషనర్ శ్రీ అజిత్‌సింగ్ అన్నారు.

కొళాయిల కనెక్షన్లు కావలసిన వారు దరఖాస్తులతో మొదటి వాయిదా 25 రూపాయలు చెల్లిస్తే సరిపోతుంది. మిగిలిన డబ్బు నియమానుకంగా నెలవాయిదాలలో చెల్లించాలి. ఒక్క వాయిదా చెల్లించకపోయినా కనెక్షన్లు తీసివేయబడగలవు.

పొన్నూరు నిడుబ్రోలు మునిసిపాలిటీ

ఏర్పాటు అయినప్పటినుంచి పంచాయితీ నియమ నిబంధనావళి రద్దుకు నిర్ణయం

పొన్నూరు, ఫిబ్రవరి 20 :— పొన్నూరు, నిడుబ్రోలు కలిపి పొన్నూరు మునిసిపాలిటీగా ఏర్పాటు చెయ్యడానికి పొన్నూరు పంచాయితీ నియమ నిబంధనావళిని,పునర్వ్యవస్థీకరింపబడిన నియమ నిబంధనావళిని మునిసిపాలిటీ ఏర్పాటు చేసిన తేదీ నుంచి రద్దుపరచుటకు పొన్నూరు పంచాయితీవారికి అభ్యంతరంలేదని ఏకగ్రీవంగా పొన్నూరు పంచాయితీబోర్డు రుటీవల అత్యవసర సమావేశంలో తీర్మానించింది.

సమావేశానికి శ్రీ కొప్పాక వెంకయ్య అధ్యక్షత వహించారు. 12 మందికిగాను ఏడుగురు సభ్యులు హాజరైనారు.

మద్రాసుగ్రామ పంచాయితీచట్టం 3 (2) (సి) నిబంధన మేరకు ఆ రెండు నిబంధనలను మునిసిపాలిటీ ఆయిన తేదీ నుండి ఎందుకు రద్దు చేయకూడదో తెలుపవలసిందిగా పొన్నూరు పంచాయితీబోర్డుకు గుంటూరు జిల్లా కలెక్టరు నోటీసు యిచ్చారు. అందుకు పైని పేర్కొన్నవిధంగా తీర్మానం జరిగింది. (మ. వి)

కావ్య పఠన ప్రయోజనం

రాజమండి సభలో ప్రసంగం

రాజమండ్రి, ఫిబ్రవరి 19:— స్థానిక హిందూసమాజంలో సంస్కృతాంధ్ర విద్వాంసులు శ్రీ మల్లంపల్లి శరభయ్య 17 వ తేదీని 'భక్తి కావ్యములు' పై ప్రసంగించారు.

శ్రీ చింతలూరి జానకిరామయ్య సభికులకు స్వాగతం చెప్పారు.

శ్రీ చెరుకుపల్లి జమదగ్నిశర్మ శ్రీ శరభయ్యను సదస్యులకు పరిచయం చేశారు.

శ్రీ శరభయ్యతమప్రసంగంలో ఇలాచెప్పారు: ''భక్తితత్త్వంగాని కావ్యసౌందర్యంగాని తెలుసుకోవటం,తెలియజేయటంసులభంకాదు. ఆలోచనపరుడైన ఏ ఒక్కరికైనా కొంచెం వెనకో ముందో భక్తి కలిగితీరుతుందిపు. ఆనాను పుంభావుగావచ్చి పడే విషయోపభోగాలను తట్టుకుంటూ భక్తులు తమ సాధనద్వారా మోక్షగాములవుతున్నారు. కవి భావన, రచనా సామర్థ్యంచేత ఒకవిధంగా కనబడుతోన్న ప్రపంచమును మరొక విధంగా కనబడేలాగ చేయగలుగుటయేగాక సరసహృదయుడూ భక్తిహృదయుడూ అయిన చదువరికి భక్త్యావేశాలు కలుగజేస్తాడు. మోక్షప్రాప్తికి పురాణములను కావ్యాలను పఠించడం, అవసరం.''

బసవ పురాణంనుంచి ఇతర ప్రాచీన కావ్యకర్తల రచనలనుంచి అనేక పద్యములను ఆయన చదివి వినిపించారు.

శ్రీ జానకిరామయ్య వందన సమర్పణ గావించారు.

కొవ్వలిగ్రామంలో రక్షణనిధికి 8 వేలు సమర్పణ

ఏలూరు, ఫిబ్రవరి 21:— పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టరు శ్రీ జి. ఆర్. నాయర్ నిన్న కొవ్వలి గ్రామానికి వచ్చారు. రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ శ్రీ జి. వెంకటేశ్వరరావు కూడా ఆయనవెంట వున్నారు. జిల్లాకలెక్టరుకు రు. 8,200 లు రక్షణనిధికి బహూకరించబడింది. అదిగాక 23 గ్రాములబంగారంకూడా రక్షణనిధికి ఇవ్వబడింది.

శ్రీమతి వి. కనకదుర్గాదేవి ఒక బంగారు గాజులను, శ్రీ పి. ప్రకాశ్ బంగారం ఉంగరాన్ని ఇచ్చారు.

రక్షణ నిధికి ఇవ్వబడిన ఒక గడియారాన్ని జిల్లా కలెక్టరు వేలం వేయగా రు 250—లు లభించింది.

రక్షణనిధి సహాయార్థం ఆటల పోటీలు

కొత్తగూడెం, ఫిబ్రవరి 20:— ఖమ్మంజిల్లా కొత్తగూడెం బ్లాకు నాగారం గ్రామంలో 18 వ తేదీన చెడుగుడుపోటీలు గ్రామయువక మండలి నిర్వహించినది.

పోటీలో నాగారం యువక మండలి టీం ప్రథమ బహుమతి, జగన్నాథపురం సుభాన్ టీం ద్వితీయ బహుమతిని గెలుచుకొన్నవి. రొక్కము బహుమతులు మొత్తం 50—రు రక్షణనిధికి కొత్తగూడెంబ్లాక్ డెవలప్‌మెంటుఆఫీసర్ శ్రీ సి. సుదర్శనరావుకు సమర్పించారు.

సభకు అధ్యక్షత వహించిన శ్రీ పానుగంటి పిచ్చయ్యకు సంగం గ్రామస్థులు 108-రక్షణనిధికి విరాళాన్ని సమర్పించారు. ఈ పోటీలలో పాల్గొన్న ఆటగాండ్రను సమితి అధ్యక్షులు ప్రశంసించారు.

నిరుద్యోగ నివారణకు ప్రయోగాత్మకపథకాలు

—: x :—

నాదెండ్ల, సంతమాగులూరు సమితులలో అమలు పరచడానికి మంజూరు

గుంటూరు ఫిబ్రవరి 21— గ్రామీణ ప్రజలలో నిరుద్యోగాన్ని నివారించి పనులు కల్పించే నిమిత్తం నాదెండ్లసమితి బ్లాక్‌లోను సంతమాగులూరు సమితి బ్లాకులోను ప్రయోగాత్మక పథకాలనుచేపట్టేందుకు ప్రభుత్వం మంజూరు చేసిందని జిల్లా కలెక్టర్ శ్రీ గ్రాంట్ కుమార్ నిన్నవత్రికా ప్రతినిధుల గోష్ఠిలో చెప్పారు.

ఈ పథకంక్రింద పైనపేర్కొన్న సమితులకొంటికి చెరిరెండు లక్షల రూపాయలుమంజూరు చెయ్యబడగలవు. ఇరిగేషన్ పథకాలకు, బావులత్రవ్వకానికి ఈ సొమ్ము వినియోగింపబడగలదు. వినుకొండ సమితిలో ప్రయోగాత్మక పథకమొకటి అమలు పరచబడింది.

గుంటూరు, తెనాలి, రేపల్లె, బాపట్ల తాలూకాలలో పంటలు పోయినవారికి శిస్తు రెమిషన్ కొంతవరకు తాను సిఫారసు చెయ్యగలనని కలెక్టర్ చెప్పారు. 35 వేల టన్నులకు రేపల్లె, బాపట్ల తెనాలి తాలూకాలలో 2,400 టన్నుల ధాన్యం సేకరింపబడినది.

ఈ జిల్లాలో జాతీయ రక్షణనిధికి 29లక్షల రూపాయలు, 4, 200 గ్రాముల బంగారం(3 లక్షల 50వేల రూపాయలవిలువ) వసూలుచేయబడినవి. ఈ జిల్లా కోటా కోటిరూపాయలునిర్ణయించబడినప్పటికీ మార్చి నెలాఖరుకు కనీసం 50 లక్షలయినా వసూలు చెయ్యడానికి నిశ్చయింపబడిందనిఆయన తెలియ జేశారు.

మార్చి 4 వ తేదీని గవర్నర్ యిక్కడికివచ్చినప్పుడు ఆయనకు జాతీయ రక్షణనిధి నిమిత్తం పర్సు సమర్పింపబడగలదు.

చీట్ల పేకల విరాళం

ఎల్. వి. ఆర్. అండ్ సన్స్‌క్లబ్ ప్రెసిడెంటు శ్రీ జి. చంద్రమౌళి జవాన్‌ల వినియోగం నిమిత్తం క్లబ్ తరపున చీట్లపేక సెట్లు 1,116 పాత వాగాజైన్‌లు 110 కలెక్టర్‌కు అందజేశారు.

జైహింద్‌క్లబ్ ఆధ్వర్యాన ఏర్పాటు చెయ్యబడిన సభలో ఆంధ్ర విశ్వ విద్యాలయం'రీడర్ ఇన్ పాలిటిక్స్ డాక్టర్ ఆర్. వి. ఆర్. చంద్రశేఖరరావు ప్రసంగిస్తూ కమ్యూనిజమువ్యాపింప చేయడమే చైనాదాడి ఆంతర్యంగా తోకుతోస్తున్నదన్నారు. వివిధదేశాలలో కమ్యూనిస్టులలో విభేదాలేర్పడిన తరుణంలో ఈదాడి అవివేకంగా జరిపారని ఆయన చెప్పారు.

సభకు శ్రీ పి. మృత్యుంజయరావు అధ్యక్షత వహించారు.

కార్యదర్శి శ్రీ ఆర్. ఎల్. నరసింహారావు వందన సమర్పణ చేశారు.

శ్రీ చంద్రశేఖరరావు మహిళా కళాశాల విద్యార్థినుల సభలో కూడా ఉపన్యసించారు. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి శారదాబాయ్ అధ్యక్షతవహించారు.

గ్రంథావిష్కరణ

''ఆశా సంస్మృతి'' గ్రంథాన్ని డాక్టర్ సదాశివరావు గృహంలో జరిగినసభలో శ్రీ నార్ల వెంకటేశ్వరరావు మొన్న(కుమారి ఆశాదేవి 21వ జన్మదినోత్సవం) ఆవిష్కరించారు. కుమారి ఆశాదేవి సారస్వత ప్రియత్వంగురించి శ్రీయుతులు వావిలాల సోమయాజులు, అనుదేంద్ర బి. వి. నరసింహారావు ప్రసంగించారు.

విద్యార్థుల క్రమశిక్షణ

నూజివీడు హైస్కూలు హెడ్ మాస్టర్ శ్రీ యం. వీరభద్రరావు నాయుడు మొన్న జరిగిన రవిట్యుటోరియల్‌కాలేజీ కొత్సవానికి అధ్యక్షత వహించి యువకులను శిక్షణ పొందవలసిన ఆవశ్యకతను గురించి ఉపన్యసించారు. అఖిలభారత పోటీ పరీక్షలలో ఘనంగా ఉత్తీర్ణులయ్యే లాగ నిష్ఠతో విద్యాభ్యాసంచేసి ఉన్నత ప్రమాణాలనందుకోవాలని ప్రబోధించారు.

వాలిడిక్టరీ ప్రసంగం డాక్టర్ ఆర్. వి. ఆర్. చంద్ర శేఖరరావుచేశారు.

పోటీలలో గెలుపొందినవారికి శ్రీ పి. మృత్యుంజయరావు బహుమతులు పంచిపెట్టారు.

శ్రీ జగన్నాథరావు తన ప్రసంగంలో విద్యార్థులు ఉపాధ్యాయుల యెడల వినయులై నడుచు కోవాలని హితవు పలికారు.

తెలుగు పండితులు శ్రీ వి.వి. నరసింహాచారి ప్రసిద్ధ వైతాళికుడు శ్రీ టి. ఎస్. సి. వి. నరసింహాచార్యులను గురించిరచించిన జీవితచరిత్రను శ్రీ సి. వి. ఎస్. ధన్ ఆవిష్కరించారు.

శ్రీ వి. వి. నరసింహాచారికి పీతాంబరాన్ని, సన్మాన సంఘంవారు నూటపదహార్లు బహూకరించారు.

శ్రీ వీరభద్రరావుకు బట్టలు పెట్టారు.విద్యార్థుల నాటిక ప్రదర్శనలు జరిగినవి.

ఎర్రకాల్వ స్కీము

మూడవ ప్రణాళికలో చేర్చలేదట

నిడదవోలు, ఫిబ్రవరి 19:— మూడవ ప్రణాళికలో చేర్చబడిందని ప్రచారంలో నున్న ఎర్రకాల్వ రిజర్వాయరుస్కీమును రాష్ట్ర ప్రభుత్వం ఇంతవరకు మూడవప్రణాళికలో చేర్చలేదని కేంద్రప్రభుత్వం ఎర్రకాల్వ ముంపు నిరోధక సంఘం సహాయకార్యదర్శి శ్రీ వి. ఎన్. ప్రకాశరావుకువ్రాసిన ఉత్తరంవల్లస్పష్టమైంది.

కేంద్రప్రభుత్వ ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి మంత్రిత్వశాఖనుంచి వచ్చిన ఉత్తరంలో ఎర్రకాల్వ రిజర్వాయరు పథకమును కేంద్రజలవిద్యుచ్ఛక్తి కమీషనుకు సంబంధించిన సాంకేతిక నిపుణులు పరిశీలించి, తమసిఫార్సులను రాష్ట్రప్రభుత్వానికి పంపినారని వారు, ఈ విషయంలో రాష్ట్రప్రభుత్వం జవాబుకొరకుఎదురుచూస్తున్నారని, ఈ ఎర్రకాల్వ పథకం రాష్ట్రప్రభుత్వం తమమూడవప్రణాళికలో చేర్చలేదని గలదు.

కేంద్రప్రభుత్వం ఈ పథకాన్ని అనుమతించుటకు దానికి ముందుగా రాష్ట్రప్రభుత్వం దీనిని మూడవప్రణాళికలోచేర్చడం అవసరమనికూడా కేంద్రప్రభుత్వం వ్రాసినలేఖలో గలదు.

సైన్యంలోకి రిక్రూట్‌మెంటు

అభ్యర్థులతో విశాఖ ఎక్స్‌ఛేంజి ఆఫీసు క్రిక్కిరిసిపోయినదట

విశాఖపట్టణం, ఫిబ్రవరి 21:— సైన్యంలోకి డ్రైవర్లు,వైర్‌లెస్ ఆపరేటర్లు,రేడియో మెకానిక్స్‌ను రిక్రూటు చెయ్యడానికి యిక్కడి ఎంప్లాయిమెంటు ఎక్స్‌ఛేంజివారు చేసిన కృషి ఫలితంగా సోమవారంనాడు 500 మందికి పైగా ఎక్స్‌ఛేంజి ఆఫీసుకు వచ్చారు. ఆఫీసు ఆవరణ క్రిక్కిరిసిపోయింది.

సైనిక సేవకు కావలసిన దేహ సౌష్ఠవాది లక్షణాల విషయంలో విధింపబడిన యోగ్యతలు హెచ్చుగా వుండడంచేత సైన్యంలో చేరే అవకాశం ఎక్కువమందికి కలగలేదని చెప్పబడుతున్నది.

రేపల్లె సమితి సిబ్బందికి గృహవసతి

స్థలం మంజూరు చేయవలసినదిగా పరిషత్‌కు అభ్యర్థన

రేపల్లె, ఫిబ్రవరి 20 :— రేపల్లె పంచాయితీ సర్వసభ్య సమావేశం సమితి అధ్యక్షులు శ్రీ ఉప్పల వెంపయ్య అధ్యక్షతను సమితి కార్యాలయంలో జరిగింది.

4 వ స్థాయీసంఘంలో శ్రీమతి గరికపాటి తాయారమ్మ స్థానంలో శ్రీమతి సరోజినీ, 6 వ స్థాయీ సంఘంలో శ్రీ కొనరాజు కృష్ణమూర్తి స్థానంలో శ్రీ చిట్టిబోతు రాఘవయ్య ఎన్నుకోబడ్డారు.

పంచాయితీ సమితి భవనాలకు సిబ్బంది వసతి గృహాలు నిర్మించుటకు 3 యకరముల భూమిని ఉచితముగా యిప్పించవలసిందని అలా యివ్వడానికి వీలుగానిచో యకరం 1 కి రు. 500 లు ధరకు యిప్పించవలసిందని జిల్లా పరిషత్తును కోరుతూ తీర్మానించారు. సమావేశానికి హాజరైన జిల్లా ఆటవీశాఖాధికారి సమితి ఉపాధ్యక్షులు శ్రీ ముత్తురెడ్డి శ్రీరాములు సభ్యుల కోరికపై అటవీ ప్రాంతంలో బంజర్లు సాగుకు యిచ్చుటకుగల అవకాశాలను పరిశీలించగోరుతూ తీర్మానించారు.

విజయవాడ, ఫిబ్రవరి 20:— కాకినాడ మునిసిపల్ కమీషనర్ శ్రీ బి. రవీంద్రనాథ్ కొమార్తె చిరంజీవి సౌభాగ్యవతి రాణికి, శ్రీ కె. రామంగారి కుమారుడు శ్రీ శివాజీకీ ఈనెల 13న కాకినాడలో వైభవంగా వివాహం జరిగింది.

"ఎడిసన్" ఎలెక్ట్రికల్ అప్లయన్సెస్
ఖరీదుఎక్కువైనా దీర్ఘకాలం పనిచేయును. దేశమంతటా అమ్మబడుతున్నవి
ఆంధ్రప్రదేశ్ కోస్తా జిల్లాలకు సేల్సు రిప్రజెంటేటివులు :
ఆనంద్ ఏజన్సీస్,
గాంధీనగర్ పి. ఓ. విజయవాడ-3,

ఊపిరి తిరగనీయకుండా బాధించే పొడి
దగ్గుకు
శ్రీఘ్రమైన, నిశ్చయమైన గృహస్థ నివారిణి
Alembic గ్లైకోడిన్
టెర్ప్ వసాకా

అన్ని విధాలా శ్రేష్ఠమైనవి...



ప్రీమియర్ టైర్స
ఉత్పత్తి చేయుటకు సహాయకులు యు. ఎస్. రబ్బర్, యు.ఎస్.ఎ.
టైర్ ఆధునిక సాంకేతిక శాస్త్ర పరిశోధనల ప్రయోజనాలన్నీ ప్రతి ప్రీమియర్ టైర్‌లో ఎడతెగ కుండా పొందుపొరుపబడి ఉన్నాయి
ప్రీమియర్ — టైర్లు నమ్మకం, సుఖం కలిగిస్తాయి.
ప్రీమియర్ టైర్సు లి.
PT-102 TELUGU

టెండరు నోటీసు

కమలాపురం పంచాయతీ సమితి, కడప జిల్లా

[illegible] 28—2—63 [illegible] 5 గం. [illegible] రూ. 25 [illegible]

పనిపేరు	ఎస్టిమేటు మొత్తము	ధరావతు మొత్తము
మెటల్‌రోడ్డు వేయుట.		
[illegible] కమలాపురం రోడ్డు పై 7/0 నుండి 8/0 వరకు	రూ. 85,000	రూ. 213
—8/0 నుండి 9/0 వరకు	రూ. 8,000	రూ. 200
— 9/0 నుండి 10/0 వరకు	రూ. 10,000	రూ. 250
తారురోడ్డు వేయుట		
—9/0 నుండి 10/2 వరకు	రూ. 12,500	రూ. 315

కె. వెంకట్రాయనాయుడు,
బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు,
కమలాపురం.

చేనేత వస్త్రప్రదర్శనము

తే. 17.2.63 నుండి 23.2.63 వరకు
విజయవాడ, ఆంధ్ర [illegible] ఆవరణలో
స్పెషల్ రిబేటు ప్రతి 1 రూ పైన 10 న.పై.
తే. 23-2-63 ది కార్యక్రమం: సాయంత్రం 7 గం. లకు
'పిల్లల కార్యక్రమము' ఆకాశవాణి 'బాలభారతి' వారిచే.
శ్రీ వెంకటేశ్వర నాట్యమండలి కూచిపూడివారిచే 'ఉషాపరిణయం'
శ్రీ చింతా కృష్ణమూర్తి అండ్ పార్టీ.

జర్మెక్స్

అన్ని రకాల చర్మ వ్యాధులకు



ఎగ్జిమా, ఏనుగు దురద, తామర, మొటిమలు, ఉడుకు దెబ్బలు, పుండ్లు ఇతర రకాల చర్మ వ్యాధులను నివారించగలదు.

[illegible] ఓరియంటల్ [illegible] లిమిటెడ్, మద్రాసు

లాభదాయకమైన లఘు పరిశ్రమ ప్రారంభించండి

"అధునాతన కుటీర పరిశ్రమలు" (తెలుగు) పుస్తకంలో [illegible] 878, సుమారు 300 బొమ్మలు, ధర రూ. 13 [illegible] రూ.1—61.

Phone: 229835
COTTAGE INDUSTRY, (N.A. 84) 1262, Jamuna Road, Delhi-6.

అత్యవసర పరిస్థితికి సంబంధించిన కార్యక్రమాల నిర్వహణ

ఉన్నతస్థాయీసంఘాలను నెలకొల్ప వలసినదిగా రాష్ట్రాలకు శ్రీ శాస్త్రి సూచన

[illegible]

అరుణ
[illegible]

ఆత్యయిక పరిస్థితికి తగినట్లుగా దేశీయ విధానాలలో మార్పులు

—రాజ్యసభ చర్చలో సభ్యుల సూచన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22:—

ఆత్యయిక పరిస్థితికి తగినట్లు దేశీయపాలనా విధానాలు మార్చుకొన వలెనని ధనిక పేద వర్గాలమధ్యగల వ్యత్యాసం పూర్తిగా త్వరిత గతిని తొలగించవలెనని రాష్ట్రపతి ప్రసంగంపై రెండవనాడు రాజ్య సభలో జరిగిన చర్చలో పలువురు సభ్యులు సూచించారు.

[illegible]

వేలం నోటీసు

భీమునిపట్నం మున్సిపాలిటీ

1. 1963—64 సం.నకు [illegible] 4 [illegible] 1963—64నుండి 1965—66 [illegible] 1—4—63 నుండి 31—3—66 తేదీవరకు [illegible] 8—3—63 శుక్రవారం సాయంత్రం 4 గంటలనుండి [illegible]

2. 1963—64 సం. లగాయతు 1968—69 సం.వరకు అనగా 1—4—63 తేదీ నుండి 31—3—69 తేదీవరకు [illegible]

గ్రామం పేరు	సర్వే నెంబరు	భూమి యొక్క విస్తీర్ణము	కట్టవలసిన ధరావతు	వేలంతేదీ
1. [illegible]	86/3	5—75 సెంట్లు	50	5—3—63
2. [illegible]	198/1	2—44 ఎకరం		
	182	3—58 సెంట్లు		
	198/2	0—93 సెంట్లు		
	180	1—21 ఎకరం	100	6—3—63
	203	4— 0 ఎకరం		

3. ఈ పురపాలక సంఘములో [illegible] 1963—64 సం.నకు [illegible] 4 [illegible] 9—3—63 సాయంత్రము 4 గంటలకు [illegible]

(సం) కె. వెంకటరావు
కమీషనర్.

భీమునిపట్నం,
ది. 19—2—63.

దక్షిణ రైల్వే

టెండరు నోటీసు నం. 9 / సియి / సియన్ / 1963 తేది 19—2—1963

చీఫ్ ఇంజనీర్ / కన్‌స్ట్రక్షన్, దక్షిణ రైల్వే, ఎగ్మూరు, మద్రాసు-8, దిగువ తెల్పిన పనులకు ఆయావాటికి ఎదురుగ చూపబడిన తేది మ. 1 గం. వరకు సీలువేసిన విడి టెండర్లు కోరుచున్నారు.

వరుస నం.	పని వివరము	సుమారు వ్యయము విలువ రు	ధరావతు సొమ్ము రు	టెండరు ఫారము ఖరీదు రు	పని పూర్తి చేయవలసిన కాలము	టెండరుఫారములు జారీచేయుబడు ఆఖరు తేది	ధరావతుసొమ్ము కట్టుటకు ఆఖరు తేది	టెండర్లు తీసికొనబడు ఆఖరు తేది	టెండర్లు తెరువబడు తేది
1.	2.	3.	4.	5.	6.	7.	8.	9.	10.
1.	విరుదునగర్-మానామదురై రైల్వే నిర్మాణం								
ఏ.	మానా మదురై వద్ద సి. హెచ్. 212/860 నుండి [illegible]	1,26,500	3,163	10	5 నెలలు	21—3—63	21—3—63	25—3—63	25—3—63
బి.	[illegible] సి. హెచ్. 73900 మరియు 1,09,000 [illegible]	67,500	1,688	10	4 నెలలు	21—3—63	21—3—63	25—3—63	25—3—63
సి.	[illegible]	21,500	538	10	3 నెలలు	12—3—63	12—3—63	15—3—63	15—3—63
డి.	విరుదునగర్ జంక్షన్‌వద్ద — 16 యూనిట్లు టైపు 1 సిబ్బంది క్వార్టర్సు నిర్మాణం.	43,000	1,075	10	4 నెలలు	15—3—63	15—3—63	19—3—63	19—3—63
ఇ.	[illegible] నిర్మాణం.	25,300	633	10	2 నెలలు	12—3—63	12—3—63	15—3—63	15—3—63
2.	నార్త్ ఈస్టు లైనులో తుని, గోపాలపట్నం [illegible] నిర్మాణం. [illegible] టైపు 1, టైపు 2 [illegible] క్వార్టర్సు నిర్మాణం.	51,800	1,295	10	2 నెలలు	15—3—63	15—3—63	19—3—63	19—3—63
3.	[illegible] 165" [illegible]	29,500	738	10	$3\frac{1}{2}$ నెలలు	15—3—63	15—3—63	19—3—63	19—3—63

ధరావతు సొమ్ము [illegible] తేది మ. 12—00 గం. లోపున [illegible] దక్షిణ రైల్వే, పార్కు టవున్, మద్రాసు-3 [illegible]

టెండర్లు ఆయా పనులకు ఎదురుగ తెల్పబడిన తేది మ. 2—30 గం. లకు తెరువబడును.

[illegible]

ఇతర వివరములు, [illegible] దక్షిణ రైల్వే, [illegible] మద్రాసు—8, [illegible] 12 గం. [illegible] రూ. 10— [illegible] దక్షిణ రైల్వే, పార్కు టవున్, మద్రాసు—3. [illegible]

పాలని శ్రీ వాజపేయ్ సూచించారు.

కాశ్మీర్‌లో ఏ ప్రాంతాన్ని పాకిస్తాన్‌కు దత్తం చేయరాదని ఇందు విషయమై ఎట్టి సంప్రతింపులు జరుపరాదని శ్రీ వాజ్‌పేయి (జనసంఘ్), శ్రీ తారిక్ (కాం) శ్రీ ఎ. డి. మణి (ఇం) మున్నగువారు [illegible]

[illegible] శ్రీ మోహన్‌లాల్ సక్సేనా (కాం) [illegible]

[illegible]

సైనిక వైద్యాధికారుల బాధ్యతలు గురుతరమైనవి

గవర్నర్ శ్రీనగేశ్ ఉద్బోధ

హైదరాబాద్, ఫిబ్రవరి, 22:—

[illegible] ఆంధ్రప్రదేశ్ గవర్నర్, జనరల్ ఎస్. ఎం. శ్రీనగేశ్ [illegible]

[illegible] కారులు 50 మందిలోను అధిక సంఖ్యాకులు ఆంధ్ర ప్రదేశ్‌కు చెందిన వారే. ఆంధ్ర ప్రదేశ్‌కు చెందినవారు 24 మంది, మద్రాసు ప్రదేశ్‌కు చెందినవారు 15 మంది, పశ్చిమ బెంగాల్ నుండి 4 గురు, పంజాబ్ [illegible] ఇద్దరిద్దరు, ఢిల్లీ, ఉత్తర ప్రదేశ్ కేరళల నుండి ఒక్కొక్కరు ఉన్నారు. [illegible] వారిలో 6 గురు [illegible] వీరిలో 4 గురు ఆంధ్ర ప్రదేశ్‌కు చెందినవారు.

[illegible]

విపణివీధి

మద్రాసు బులియన్ మార్కెట్

మద్రాసు, ఫిబ్రవరి 22:

వెండి 1 కిలోగ్రాం	240—00
,, [illegible] (10 గ్రాములు)	2—40

మద్రాసు మార్కెట్ ధరలు

[illegible]	63—00
[illegible]	68—00
[illegible] మద్రాసు గోడౌన్‌వద్ద	163—00
[illegible]	
మద్రాసు గోడౌన్	140—00
[illegible] 16— [illegible]	54—00
[illegible]	53—00
[illegible] క్వింటాల్	117—00
[illegible] 15	29—00

పంచదార ధరను తగ్గించవలసిన అవసరం

ఎంతైనా కలదని చెరకుసలహా సంఘంలో వ్యవసాయమంత్రి విజ్ఞప్తి

హైదరాబాద్, ఫిబ్రవరి 21:— [illegible] 25 [illegible] 75 శాతం [illegible]

[illegible]

సహకార సెంట్రల్ బ్యాంకులో డిపాజిట్లు

తిరిగి చెల్లించడానికి రాష్ట్రప్రభుత్వం హామీ

హైదరాబాద్, ఫిబ్రవరి 21:— [illegible] రు.50,00,000 [illegible]



RONUK

CENTRELESS AUTOMATIC
POLISHING-BUFFING MACHINE



RONUK INDUSTRIES LTD.
11 ఎ వర్లి సీ ఫేస్
తంతి: RONUKIND బొంబాయి — 18 టెలిఫోన్ 6355

ప్రాజెక్టుల పురోగతికి చేయూత



[illegible]

* [illegible] 19,500 [illegible]
* [illegible]
* [illegible]
* [illegible]

బెడ్‌ఫర్డ్ డీసిల్ అండ్ పెట్రోల్

హిందూస్తాన్ మోటార్స్ లిమిటెడ్, కలకత్తా-1.

అధికారము పొందిన డీలర్లు:
ఎస్. ఎం. అబ్దుల్ హక్ సాహెబ్ అండ్ బ్రదర్సు, రంగయ్యప్పారావు వీధి, విజయవాడ.
శ్రీ కృష్ణా మోటార్సు అండ్ ఇంజనీరింగ్ వర్క్సు, విజయనగరం సిటీ.
ఆటోఫిన్ లిమిటెడ్, 8571, రాష్ట్రపతి రోడ్డు, సికింద్రాబాద్.

Printed and Published by S. V. SWAMY, B.A., on behalf of Andhra Prabha Ltd., and Printed at Andhra Prabha Press and Published at Vijayawada-3. Editor: NEELAMRAJU VENKATASESHAIAH.

ఉదయం THE LARGEST CIRCULATED TELUGU DAILY   Regd. No. A-4   VIJAYAWADA.   ANDHRA PRADESH

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకటశేషయ్య

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA & CHITTOOR

సంపుటి: 28   సంచిక: 53 ★ విజయవాడ   24-2-1963   ఆదివారం ★ 10 పేజీలు వెల: 13 నయాపైసలు

308572



దక్షిణ ధ్రువమండలంలో అరణ్యాలు

మాస్కో, ఫిబ్రవరి 22:—సుమారు 10 కోట్ల సంవత్సరాల క్రితం దక్షిణ ధ్రువ మండలం అడవులతో నిండివుండేదని సోవియెట్ శాస్త్రవేత్త కాన్‌స్టాంటిన్ మార్కోవ్ అభిప్రాయపడుతున్నారు. దీనికిసాక్ష్యాధారంగా కొన్ని చెట్ల అవశేషాలు అక్కడ కనిపించాయి. తరవాత యుగాలలో యీ భూఖండం క్రమంగా దక్షిణానికి జరిగింది. తరవాత మంచు శాశ్వతంగా ఏర్పడింది. ఈ మంచు పూర్తిగా కరిగిపోవడమన్నది ఎన్నడూ జరగలేదు.

ప్రస్తుత పరిస్థితిలో సమష్టి సహకార వ్యవసాయ క్షేత్రాల ప్రాముఖ్యం

వ్యవసాయకార్మికులకు అవి ఎంతైనా సహాయకారి కాగలవని మంత్రి శ్రీ ఎస్.కె.డే ఉద్ఘాటన

మత్స్య, పాడి పరిశ్రమలను సయితం సహకార పద్ధతులపై చక్కగా నిర్వహించవచ్చునని సలహా

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23:— భూములులేని వ్యవసాయ కార్మికులకు, పేద రైతులకు, కొద్దిపాటి భూములుగల వ్యక్తులకు సహాయపడడానికి, సమష్టి సహకార వ్యవసాయ క్షేత్రాలను ఏర్పరచడమే ఉత్తమ మార్గమని నేడిచ్చట పునర్నిర్మింపబడిన జాతీయ సహకార వ్యవసాయక్షేత్ర సలహాసంఘ ప్రథమ సమావేశంలో ప్రసంగిస్తూ కేంద్ర సమాజాభివృద్ధి సహకారశాఖామంత్రి శ్రీ ఎస్. కె. డే ఉద్ఘాటించారు.

పార్టీ రాజకీయాలలో ప్రవేశించివీయకుండా సాంకేతిక సహాయం అందచేస్తూ నిర్వహణ చక్కగా కొనసాగేటట్లు చేసినట్లయితే, వ్యవసాయ క్షేత్రాలవల్ల మహత్తరమైన ఫలితాలు కలగగలవని గత రెండేండ్ల అనుభవంవల్ల స్పష్టపడినదని ఆయన పేర్కొన్నారు.

దేశాన్ని పారిశ్రామికీకరణ చేసినంతమాత్రాన అందరికీ ఉద్యోగ సౌకర్యాలు కలిగించి నిరుద్యోగ సమస్యను పూర్తిగా పరిష్కరించడం సాధ్యం కాదని, సమష్టి సహకార వ్యవసాయ క్షేత్రాలు వ్యవసాయ ఉత్పత్తులను పెంపొందించడానికి మాత్రమేకాక, గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయిక—పారిశ్రామిక శాఖలుగా పెంపొంది, ఆర్థిక పరిస్థితిని చక్కబరచగలవని ఆయన అన్నారు.

దేశంలో జనాభా పెరుగుదలను తగువిధంగా అరికట్టడంతో పెక్కు ఇబ్బందులు కంపెని, పెద్ద పరిశ్రమలలో ఆధునిక యంత్రాల వినియోగం, పేటెల్లు మనారి తొలగింపు మున్నగు సమస్యల దృష్ట్యా ప్రస్తుత పరిస్థితులలో సమష్టి సహకార వ్యవసాయ క్షేత్రాల ఏర్పాటు అత్యవసరమని ఆయన పేర్కొన్నారు.

వ్యవసాయ క్షేత్రాలవేకాక, పాడి పరిశ్రమ, మత్స్య పరిశ్రమ, కుటీర పరిశ్రమలు, అను పరిశ్రమలు, సమష్టి సహకార పద్ధతులపై నిర్వహించడానికి అవకాశం కలదని ఆయన సూచించారు.

భూమిలేని వ్యవసాయ కార్మికులకు జీవనోపాధి కలిగించడానికై ప్రభుత్వ బంజరుభూములను ఉపయోగించుకోవచ్చునని, వాటిని సమష్టి సహకార వ్యవసాయ క్షేత్రముగా రూపొందించి, వ్యవసాయ కార్మికులను అక్కడ స్థిరపడేటట్లు చేయాలని ఆయన సలహా యిచ్చారు.

ఇటీవల దండకారణ్య ప్రాజెక్టులో కొన్ని పరిణామాలు గోచరించినప్పటికీ, సమష్టి సహకార వ్యవసాయక్షేత్ర నిర్మాణం విషయమై ఎట్టి ప్రయత్నమును కనిపించలేదని, సమష్టి వ్యవసాయక్షేత్ర కార్యక్రమం నిర్విఘ్నంగా కొనసాగడానికి జాతీయ సలహాసంఘం కృతనిశ్చయంతో పాటుపడాలని ఆయన అన్నారు.

చిత్రజగత్తు!

"ఏమండోయ్: పంపు బొత్తిగా తొణకడం మానేసింది: మనవాళ్ళు మద్రాసుకే నీళ్ళు యిచ్చేశారా ఏమిటి...?"

దక్షిణ ఇండియాలో నూనెశుద్ధి కర్మాగార స్థాపన సమస్య

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23:— దక్షిణ ఇండియాలో నూనె శుద్ధి కర్మాగార స్థాపన విషయమై స్టాండర్డ్ వేక్యూమ్ కంపెనీకి చెందిన ఇద్దరు అధికారులు డార్లీ మార్టిన్, ఫ్రెడ్ జాక్సన్, ప్రభుత్వంతో చర్చలు జరపడానికి ఢిల్లీకి వస్తున్నారు. ఈ కంపెనీ ప్రతిపాదన అనుసరించి దక్షిణ ఇండియాలో నెలకొల్పే నూనెశుద్ధి కర్మాగారంలో 25 లక్షల మెట్రిక్ టన్నుల నూనె ఉత్పత్తి కాగలదు.

కేంద్ర పౌరమండలి సమావేశం ఢిల్లీలో ఈ నెల 20 వ తేదీని రాష్ట్రపతి భవన్‌లో శ్రీమతి ఇందిరాగాంధీ అధ్యక్షతన జరిగింది. చిత్రంలో ఎడమవైపునుంచి మూడవవారు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి

జాతీయ రక్షణనిధికి రు. 45.28 కోట్లు

15,66,891 గ్రాముల బంగారం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి23:—జాతీయ రక్షనిధికి నేటి సాయంత్రం వరకు రు 45.28కోట్లు వసూలు అయింది.

బ్రిటన్‌నుంచి వచ్చిన రు 27.06లక్షలు, ఇతర దేశాలనుంచి వచ్చిన రు 40.92లక్షలు ఈ మొత్తంలో చేరి వున్నవి.

ఇదిగాక బంగారం, బంగారు నగల రూపంలో జాతీయ రక్షణనిధికి 15,66,891 గ్రాములు (దాదాపు 1,34,538తులాలు) వసూలైంది.

మిలిటరీలాండ్సు, కాంటోన్మెంట్ సర్వీసులు దాని అనుబంధసంస్థలు రు 1,36,351 లు విరాళంగా ఇచ్చారు.

లండన్‌కు అమెరికా, కామన్వెల్తు దేశాల సైనిక ప్రతినిధుల పయనం

ఢిల్లీ, ఫిబ్రవరి 23:— చైనా దురాక్రమణ దృష్ట్యా, అత్యవసర పరిస్థితిని ఎదుర్కొనడానికై ఇండియాకు అవసరమైన విమానరక్షణకు సంబంధించిన వివరాలను పరిశీలించిన అనంతరం అమెరికా, కామన్వెల్తు దేశాల విమానదళం ప్రతినిధులు నేటిరాత్రి లండన్‌కు బయలుదేరివెడతారు.

లండన్ చేరిన తరువాత అమెరికా బ్రిటన్, కెనడా, ఆస్ట్రేలియా, దేశాలకు చెందిన విమాన బలాల ప్రతినిధులు తమ నివేదికలను తయారుచేసి సమర్పిస్తారు. ఇండియాలో గడపిన మూడు వారాలలోను వీరు ప్రస్తుతం భారతదేశంలో వున్న సదుపాయాలను పరిశీలించారు. భారత విమానదళానికి చెందిన సాంకేతిక నిపుణులను కలుసుకుని ఇండియాకు అవసరమయిన ఆధునిక విమానాలు ఇతర పరికరాలు గురించి చర్చించారు.

నేడు కామన్వెల్తు దేశాల ప్రతినిధులు, అమెరికా అధికారులు, రక్షణమంత్రి శ్రీ చవన్‌ను రక్షణశాఖ కార్యదర్శి శ్రీ పి. వి. ఆర్. రావును కలుసుకొన్నారు.

పోర్చుగీస్ తూర్పు ఆఫ్రికాలో భారతీయులు

ఇక 300 మాత్రమే మిగిలివున్నారట

నైరోబీ, ఫిబ్రవరి 23:—పోర్చుగీసు తూర్పు ఆఫ్రికాలో నివసిస్తున్న భారతీయులలో 850 మంది యిటీవల 'సర్ధనా' నౌకలో వెళ్ళిపోయిన పిదప అక్కడ యింకా సుమారు300 మంది భారతీయులు మాత్రమేమిగిలివుంటారని యిక్కడి ఇండియన్ హైకమీషనర్ కార్యాలయానికి చేరిన భోగట్టా తెలుపుతున్నది. ఈ నౌక మార్చి మాసారంభంలో బొంబాయికి రాగలదనుకొంటున్నారు.

ఇప్పటికి ఇండియాకు తిరిగిపంపించివేయబడవలసిన వారిసంఖ్య ఏ వెయ్యో అంతకుపైనో వుంటే వారిని ఇండియాకురప్పించడానికిప్రత్యేకంగా ఒక నౌకను కుదిర్చేఏర్పాటు చెయ్యడాన్ని గురించి భారతప్రభుత్వం శ్రద్ధగా ఆలోచించి వుండేదని ఇండియన్ హైకమీషనర్ కార్యాలయం ప్రతినిధికరు అన్నారు.

ఈ విధంగా తిరిగి వచ్చినవారికి ఉపాధి కల్పించడానికి భారత ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలు శాయశక్తుల కృషి చెయ్యగలవని కూడా ఈ ప్రతినిధి అన్నారు.

మకావో ప్రభుత్వానికి ఇండియాలోని చైనీయుల దరఖాస్తు

హాంకాంగ్, ఫిబ్రవరి 23:— ఇండియాలో నివసిస్తున్న 50 మంది చైనీయులు గత సంవత్సరంలో చైనా, ఇండియాల మధ్య సరిహద్దు సంఘర్షణకు పిమ్మట మకావోలో స్థిరపడాలని నిర్ణయించి హాంగ్‌కాంగ్‌లోని పోర్చుగీసు కాన్సులేటు జనరల్ ద్వారా దరఖాస్తు చేసినట్లు యిక్కడి పోర్చుగీసు కాన్సల్ నేడు అన్నారు.

ఈ దరఖాస్తులలో 10 నుంచి 15 వరకు మకావో ప్రభుత్వం ఆమోదించి పదనీ, మిగిలినవి పరిశీలించబడుతున్నవనీ, ఆయన అన్నారు.

కాశ్మీర్‌పై కలకత్తాలో జరగనున్న ఇండో-పాక్ చర్చలు

ఫలించవచ్చునని పాకిస్తాన్ వాణిజ్యమంత్రి ఆశాభావం

కొలంబో, ఫిబ్రవరి 23:— కాశ్మీర్ సమస్యపై వచ్చేనెలలో భారత - పాకిస్తాన్‌లమధ్య కలకత్తాలో జరుగనున్న సంభాషణలు ఫలప్రదం కాగలవని, ఉభయదేశాలవారు ఒక న్యాయమైన పరిష్కారమార్గానికి రాగలరని పాకిస్తాన్ వాణిజ్యమంత్రి శ్రీ వహీదుజ్జమాన్ నిన్న ఆశాభావాన్ని వెలిబుచ్చారు.

ఒక వాణిజ్య ప్రతినిధివర్గానికి నాయకత్వం వహిస్తూ సింహళానికి విచ్చేసిన పాకిస్తాన్ వాణిజ్యమంత్రి ఇప్పుడు ఇక్కడే ఉన్నారు.

నిన్న ఇక్కడ ఒక పత్రికా విలేఖరుల సమావేశంలో ప్రసంగిస్తూ పాక్ వాణిజ్యమంత్రి, ఈ ప్రదేశంలో ఎవరినైనా అతని సంకల్పానికి విరుద్ధంగా ప్రవర్తించేటట్లు చేయడం ప్రజాస్వామ్య విరుద్ధమైన విషయమని పేర్కొన్నారు. తమకు ఎవరి పరిపాలన కావాలో ప్లెబిసైట్ ద్వారా నిర్ణయించుకునే సహేతుకమైన హక్కు కాశ్మీర్ ప్రజలకు ఇవ్వబడాలని ఆయన అన్నారు. ఈ వాస్తవాన్ని ఇండియాకు తెలియ జెప్పడానికి గాను, ఈ సమస్యపై సంప్రతింపులు ప్రారంభం కావడానికి ముందునుంచి కూడాను, మిత్రరాజ్య సమితి, భద్రతాసంఘం మధ్యవర్తిత్వం ద్వారాను ప్రయత్నిస్తూనే వచ్చిందని పాకిస్తాన్ వాణిజ్య మంత్రి వివరించారు.

చైనాను గుర్తించి, మిత్రరాజ్య సమితిలో చైనాకు స్థానం ఇవ్వవలసి ఉన్నదని, మిత్రరాజ్య సమితిలో చైనాకు కనుక సభ్యత్వం ఉండి ఉన్నట్లయితే భారత — చైనా సరిహద్దు సమస్య అక్కడే తేలిపోయి ఉండేదని శ్రీ వహీదుజ్జమాన్ తెలియజేశారు. ఉభయ బలంతో సమస్యలను పరిష్కరించుకోవాలనే వాదాన్ని తాము విశ్వసించజాలమని ఆయన పేర్కొన్నారు.

సింహళానికి అమెరికా సహాయం నిలిపివేయడాన్ని గురించి ప్రస్తావిస్తూ పాక్ మంత్రి, అమెరికా చర్యను పాకిస్తాన్ హర్షించజాలదని తెలియజేశారు.

పాకిస్తాన్ — సింహళాల మధ్య వాణిజ్యం విషయంలో జరిగిన సంభాషణలలో, పాకిస్తాన్ సింహళానికి ఇతోధికంగా బంగాళా దుంపలు, ఎండు చేపలు ఎగుమతి చేయడానికి గల అవకాశాలను గురించి చర్చించబడినాయి. బియ్యం విషయం కూడా చర్చించబడింది.

సింహళంనుంచి పాకిస్తాన్ మరింతగా కొబ్బరి నూనె, తేయాకు కొనే అవకాశం కలదని కూడా పాక్ వాణిజ్యమంత్రి శ్రీ వహీదుజ్జమాన్ వెల్లడించారు.

వార్సా నగరానికి శ్రీ ఆర్.కె.నెహ్రూ రాక

వార్సా, ఫిబ్రవరి23:— భారత ప్రభుత్వ విదేశాంగశాఖ సెక్రటరీ జనరల్ శ్రీ ఆర్. కె. నెహ్రూ రెండు రోజులపాటు పోలెండు సందర్శనకై నేడు యిక్కడకు వచ్చారు.

శ్రీ నెహ్రూ ఇక్కడ ఉన్న రోజులలో చైనా—ఇండియా సరిహద్దు సంఘర్షణ సందర్భంగా ఇండియా వైఖరి పోలిష్ విదేశాంగశాఖకు చెందిన ఉన్నతాధికారులకు వివరిస్తారు.

శ్రీ నెహ్రూ బుడాపెస్ట్‌నుంచి బయలు దేరడానికి ముందు విమానాశ్రయంలో పత్రికా ప్రతినిధులతో ప్రసంగిస్తూ, హంగేరియన్ ప్రభుత్వ సభ్యులతో ఇండియా, హంగేరీలకు పరస్పరంగా ప్రయోజనకరమైన సమస్యలను గురించి తాను చర్చించాననీ, మొత్తంమీద ఈ సమావేశాలు లాభదాయకములనే తాను విశ్వసిస్తున్నాననీ ఆయన అన్నారు.

పారిశ్రామిక శాంతి తీర్మానాన్ని అమలుజరపాలి

ప్రభుత్వానికిభారతజాతీయట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ కార్యవర్గం విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23:— గత నవంబరులో భారతప్రభుత్వం ఏర్పాటుచేసిన కార్మిక మహాసభ ఆమోదించిన పారిశ్రామిక శాంతి తీర్మానాన్ని అమలు జరపాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు భారత జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ కార్యవర్గం నేడు విజ్ఞప్తి చేసింది.

దేశంలో రక్షణ సన్నాహాలను బలపరుస్తూ ఉత్పత్తిని పెంచడానికి, వివాదాలను మధ్యవర్తిత్వం ద్వారా వీలయినంత వరకు పరిష్కరించుకోడానికి పారిశ్రామిక శాంతి తీర్మానంలో ఉభయవర్గాల ప్రతినిధులు అంగీకరించారని ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ కార్యవర్గం నేడు ఒక తీర్మానంలో పేర్కొన్నది.

పారిశ్రామిక రంగంలో యజమానులు, కార్మికుల మధ్య సంబంధాలలో అత్యవసర పరిస్థితి ప్రభావం కనిపించడం లేదని, ప్రారంభంలో ఉన్న ఉత్సాహం తగ్గిందని ఈ తీర్మానం తెలియజేస్తున్నది. అత్యవసర పరిస్థితిసమయంలో ఆమోదించిన పారిశ్రామిక శాంతి తీర్మానాన్ని అమలు జరపడానికి భారత జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్‌కు చెందిన ప్రతి కార్మికుడు పాల్గొనగలడని హామీ యివ్వగలమని ఈ తీర్మానంలో స్పష్టం చేయబడింది. ఇందుకు అనుగుణంగా ప్రైవేట్, ప్రభుత్వ రంగాలలోని పరిశ్రమల యజమానులు అందరు పారిశ్రామిక శాంతి తీర్మానాన్ని అమలు జరపగలమని హామీ యివ్వాలని తీర్మానం సూచిస్తున్నది.

పారిశ్రామిక శాంతి తీరానాన్ని అత్యవసర పరిస్థితిలో ఆమోదించ నప్పుడు మామూలు పరిస్థితులలో వివాదాల పరిష్కారానికి మధ్యవర్తిత్వంపై ఆధారపడడానికి అవకాశాలు తక్కువగా వుండగలవని తీర్మానం స్పష్టం చేస్తున్నది.

దేశమంతటా ప్రతి ఫ్యాక్టరీలోను అత్యవసర ఉత్పత్తి సంఘాలను ఏర్పరచాలని జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ కార్యవర్గం మరొక సూచన చేసింది.

రాష్ట్ర స్థాయిలో ప్రతి పరిశ్రమకు ఉభయ వర్గాల ప్రతినిధులతో కమిటీని ఏర్పరచాలని ప్రధాన పరిశ్రమల విషయంలో పారిశ్రామిక సంఘాలను పునరుద్ధరించాలని కూడా మరొక సూచన చేయబడింది.

చైనా దురాక్రమణవల్ల ఏర్పడిన సమస్య ఇప్పటికీ పరిష్కారం కానందున కార్మికులు అప్రమత్తులై వుండడం అవసరమని మరొక తీర్మానంలో హెచ్చరిక చేయబడింది.

సివిల్ ఉద్యోగులకు ఇప్పుడు వున్న రక్షణను తగ్గిస్తూ రాజ్యాంగం 311 నిబంధనను సవరించడానికి జరుగుతున్న ప్రయత్నాలను విరమించాలని ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ కార్యవర్గం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

ట్రేడ్‌యూనియన్ కార్యకర్తల ఎన్నికలకు సంబంధించిన వివాదాలను పరిష్కరించే అధికారం కార్మిక న్యాయస్థానాలకు సంక్రమింపజేస్తూ ట్రేడ్‌యూనియన్ చట్టాన్ని సవరించడానికి జరుగుతున్న ప్రయత్నాలను కూడా విరమించాలని కార్యవర్గం కోరింది.

అప్పిలేట్ కోర్టు అధికారాలు ట్రిబ్యూనల్స్‌కు యివ్వడానికి వీలుగా పారిశ్రామిక వివాద చట్టాన్నిసవరించాలనికూడా కమిటీసూచించింది.

కృతనిశ్చయం
కావాలి
పట్టుదలగా
పని చేయండి
జాతీయ రక్షణ
కృషిలో
పాల్గొనండి

చైనా-పాకిస్తాన్ ఒడంబడిక తప్పదట

ఇండియా గుర్తించ నిరాకరించినా తమకు బాధలేదని భుట్టో ప్రకటన

రావల్పిండి, ఫిబ్రవరి 23:— కాశ్మీర్‌పై ఇండియా, పాకిస్తాన్‌లమధ్య కలకత్తాలో జరిగే సంభాషణలు ఎంతవరకు న్యాయసమ్మతమన్న సమస్యపై ఇండియాకు ఉన్న అభిప్రాయాలవల్ల పాకిస్తాన్ వైఖరిలో ఎట్టి మార్పు వుండదని పాక్ విదేశాంగమంత్రి జడ్. ఏ. భుట్టో నేడు ప్రకటించారు.

''చైనా పాకిస్తాన్‌లమధ్య సరిహద్దు ఒడంబడిక అమలులోకి వస్తుంది. ఈ ఒడంబడికను ఇండియా గుర్తించినా, నిరాకరించినా, దానివల్ల కలిగే నష్టం ఏమీ లేదు'' అని అన్నారు భుట్టో.

చైనా పాకిస్తాన్ ప్రభుత్వాలు కుదుర్చుకునే సరిహద్దు ఒడంబడికనుఇండియా గుర్తించబోదని ఢిల్లీలో భారత విదేశాంగశాఖ ప్రతినిధి చేసిన ప్రకటనపై వ్యాఖ్యానిస్తూ, శ్రీ భుట్టో పైవిధం అన్నారు.

సవూదీ అరేబియాలో విప్లవంరావడం తథ్యం

యెమెనీ ప్రెసిడెంట్ ప్రకటన

ఏడెన్,ఫిబ్రవరి 23:—సవూదీ అరేబియాలో విప్లవం రావడం తథ్యమని తమకు సమాచారం చేరిందని యెమెనీ ప్రెసిడెంట్ సలాల్ నిన్న ఇక్కడ తెలియజేశారు.

అయితే సవూదీ ప్రజలు విజయం సాధించగలరని కూడా ఆయన అన్నారు.

సన్నాలోని గ్రాండ్ మసీదులో ప్రెసిడెంట్ సలాల్ ప్రసంగించారు. ఈ ప్రసంగాన్ని సన్నా రేడియో 'రిలే' చేసింది.

శత్రు విమానాలను దారిలోనే విధ్వంసం చేయగల రాకెట్‌లు

ఇండియాకు అమెరికా సప్లయిచేసే సూచన

వాషింగ్టన్, ఫిబ్రవరి 23:— చైనా విమానదాడులను ఎదుర్కొనే నిమిత్తం భారతదేశానికి విమానాలనుంచి ప్రయోగించే విమానవిధ్వంసక రాకెట్లను సప్లయిచేయవలసినదిగా అమెరికా. కామన్వెల్తుదేశాల వైమానిక నిపుణులబృందం అమెరికాకు సిఫారసు చేయవచ్చునని నేడిచ్చట తెలియ వచ్చింది.

ఫార్మోజా రక్షణ నిమిత్తం జంగ్‌కైషేక్ ప్రభుత్వానికి ఇలాంటి విమాన విధ్వంసక రాకెట్లను అమెరికా సప్లయ్ చేసినదని, తెండుమూడుసార్లు పెకింగ్ ప్రభుత్వం ఫార్మోజాపై విమానాలతో దాడి జరుపగా, ఈ విమాన విధ్వంసకరాకెట్లు దారిలోనే అడ్డగించి పెకింగ్ విమానాలను ధ్వంసం చేసినవని, కనుక, ఇవి భారతదేశానికి చక్కగా ఉపకరించగలవని ఈ సందర్భంలో పేర్కొనబడుతున్నది.

ఇండియా అమెరికాల వ్యోమమార్గంలోవిమానాల రాకపోకలసౌకర్యాలను గురించియేర్పాటుచేసుకోవాలని, ఈ కార్యక్రమంలో ఒక భాగంగా శ్రీనగర్‌నుంచి లెహ్‌వరకు అన్నివేళల ఆకాశమార్గాన రాకపోకలు జరగడానికి ఏర్పాట్లు జరగవలని, దీనిని శీఘ్రంగా సాధించడానికి, అమెరికానుంచి ఇండియా సాంకేతిక నిపుణులను ఆహ్వానించి పరికరాలను దిగుమతి చేసుకోగలదని చెప్పబడుతున్నది.

శ్రీనగర్‌నుంచి లెహ్‌వరకు యిట్టి రోడ్డు దారిని నిర్మించడంలో ఇండియాకు అమెరికా సహాయం చేయనున్నది కనుక, కార్గిల్ తనదని పాకిస్తాన్ కావిస్తున్న వాదనను అమెరికా త్రోసిపుచ్చినట్లు కాగలదని వాషింగ్టన్‌పోస్టు పత్రిక వివరించింది.

కాశ్మీర్‌పై మూడవసారి ఇండియా పాకిస్తాన్‌లకు జరిగిన సంప్రతింపులలో, కార్గిల్‌పై తమకు హక్కుకలదని పాకిస్తాన్ విదేశాంగమంత్రి భుట్టో వాదించారని, లడఖ్ ప్రాంతమంతా పాకిస్తాన్‌కు అప్పగించినట్లయితే, చైనా దాడినుంచి దానిని రక్షించే బాధ్యతను పాకిస్తాన్ స్వీకరించగలదని కూడా శ్రీ భుట్టో తెలియజేశారని వాషింగ్టన్‌పోస్టు పత్రిక పేర్కొన్నది.

వచ్చేఏడాది రు. 120 కోట్లకు పైగా కొత్తపన్నులు

విధించే అవకాశం కలదని వార్త

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23:— వచ్చే ఆర్థిక సంవత్సరంలో 120 నుండి 130 కోట్ల రూపాయల మేరకు కొత్త పన్నులను ఆర్థికమంత్రి విధించే అవకాశం కలదని వాణిజ్య వర్గాలవారు అంచనా వేస్తున్నారు.

శ్రీ మురార్జీదేశాయ్ విధించే కొత్తపన్నుల వివరాలు అతి రహస్యంగా ఉంచడం జరుగుతూవుంది.

1962—63 లో 68 కోట్ల రూపాయల మేరకు మాత్రమే పన్నులను విధించినప్పటికీ, 80 కోట్ల రూపాయల వరకు ప్రభుత్వానికి ఈ పన్నులవల్ల ఆదాయం లభించేఅవకాశంవుంది.

కొత్తబడ్జెట్టును ప్రతిపాదించడానికి అయిదు రోజులు మాత్రమే వ్యవధి వుంది. ఆర్థికమంత్రి శ్రీ మురార్జీదేశాయి నేడు రిజర్వుబ్యాంకు గవర్నరు శ్రీ పి. సి. భట్టాచార్యతో సంప్రదింపులు జరిపారు. దేశంలో పెట్టుబడి, మార్కెట్, పరపతి సౌకర్యాలతోపాటు ఆర్థిక పరిస్థితిని కూలంకషంగా నేడు పరిశీలించారు.

పరిశ్రమలకు బ్యాంకులలో యిచ్చే అప్పులపై కొద్దిగా పెన్నును విధించే అవకాశం వుంది. దీనితోపాటు కంపెనీ పన్నుల నిబంధనలను కఠినతరం చేయడం కూడా జరుగుతుంది.

ఎక్కువ ఆదాయం వచ్చే వర్గాలపై ఆదాయం పన్ను రేట్లను పెంచడంతోపాటు ఉక్కు, పెట్రోలియం, కార్లు, ఇతర విలాసవస్తువులపై సుంకాల రేట్లను కూడా పెంచే అవకాశం వుంది.

అన్నింటికంటే ఆదాయం పన్ను విధించడానికి ఇంతవరకువున్న పరిమితిని ఆర్థికమంత్రి తగ్గించే అవకాశం కలదని వదంతి వ్యాపించింది. నిర్బంధంగా పొదుపుచేయడానికి కూడ ఒక పథకాన్ని ప్రవేశపెట్టాలని ఆర్థికమంత్రి ఆలోచిస్తున్నందున ఆదాయంపన్ను విధించడానికి ఆదాయ పరిమితిని తగ్గించనున్నది ఎంతవరకు సత్యమో వేచి చూడవలసి వుంది. (స. ని.)

బర్మాలో దేశీయ, విదేశీ బ్యాంకులజాతీయకరణ

రంగూన్, ఫిబ్రవరి 23:— బర్మాలోని దేశీయ, విదేశీయ బ్యాంకులన్నిటిని జాతీయం చేస్తూ బర్మీస్ ప్రభుత్వం నేడొక ఉత్తరువును జారీచేసింది. నేటి మధ్యాహ్నం ఒంటిగంటనుండి ఈ ఉత్తరువు అమలులోకి వచ్చింది.

విదేశీ బ్యాంకులలో యూరాపు, చైనా, ఇండియా, పాకిస్తాన్, దేశాలకు చెందినవి వున్నాయి. మొత్తంమీద బర్మాలో పది దేశీయ బ్యాంకులు 14 విదేశీయ బ్యాంకులు వున్నాయి. వీటి నన్నింటినీ బర్మా ప్రభుత్వం జాతీయం చేసింది.

జాతీయం చేయబడిన బ్యాంకుల వ్యవహారాలను చూడడానికై కర్నల్ కియావ్ సో అధ్యక్షతన ఒక ప్రత్యేక కమిటీని బర్మా ప్రభుత్వం ఏర్పాటుచేసింది. బ్యాంకుల వ్యాపారం యధాతథంగా కొనసాగగలదని, అందుచేత ప్రజలు ఆందోళన పడరాదని ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది.

జాతీయం చేయబడిన బ్యాంకుల లెక్కలను పరిశీలించిన తరువాత [illegible] నష్టపరిహారం గురించి బర్మా ప్రభుత్వం నిర్ణయం చేయగలదు.

అల్బేనియాలో భూకంపం

టిరానా, ఫిబ్రవరి 23:— అల్బేనియాలోని [illegible] ప్రాంతంలో భూకంపం వల్ల నిన్న సుమారు భవనాలు ధ్వంసమయ్యాయి. కాని, ఈ సంఘటనలో ఎవరూ చనిపోలేదని అల్బేనియా వార్తాసంస్థ ప్రకటించింది.

ఆంధ్రప్రభ శోభకృత్ పంచాంగం

ఎప్పటివలెనే ఈ సంవత్సరంకూడ శ్రీ గురు భాస్కరాచార్య జ్యోతిష సిద్ధాంతి కంభం సుబ్రహ్మణ్య శాస్త్రిలుగారి కుమారుడు కే. ఎస్. రామమూర్తి శర్మ సిద్ధాంతిగారిచే గుణింపబడిన శోభకృత్ నామ సంవత్సర పంచాంగమును సర్వాంగ సుందరముగా ప్రకటించుచున్నామని తెలుప సంతోషిస్తున్నాము. కాపీలు మార్చి మొదటివారములో అమ్మకమునకు సిద్ధమగును. కాపి వెల నాలుగు అణాలు.

ఆంధ్రప్రభ పాఠకులు, తదితరులు తమకు కావలసిన కాపీలను ముందుగా మా ఏజంట్లవద్ద రిజర్వుచేయించుకొనండి.

మా ఏజంటు వారి ఇండెంట్లను వెంటనే పంపవలసిందిగా కోరబడుతున్నాము.

మేనేజరు,
ఆంధ్రప్రభ, విజయవాడ.



వివరములకు:
జనరల్ కేన్ ఫర్నిచరు మార్టు,
16/3ఫి, రాయపేటహై రోడ్డు,మద్రాసు-14
ఉచిత కేటలాగుకు వ్రాయండి.

ప్రకటన

లిమా (lima) యంత్రములో పని చేయుటానికి ఒక ఆపరేటర్ కావలెను. పూర్వానుభవం, అర్హతలు, కావలసిన జీతం వివరాలతో దరఖాస్తు చేయువలెను.

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, పి.డబ్ల్యు.డి. మెకానికల్ డివిజన్, గార్లదిన్నె, అనంతపురంజిల్లా.

లైట్‌హౌసెస్ మరియు లైట్‌షిప్స్ డిపార్టుమెంటు

అండమాన్ మరియు నికోబర్ ద్వీపములలో ఉన్న కేటింగ్ పాయింట్ (కార్‌నికోబర్ ద్వీపము) వద్ద పాత ఇనుము టవర్ మరియు సిబ్బంది నివేశనముల పునాదుల నిర్మాణమునకు సీలు వేసిన టెండర్లు 30—4—63 వరకు డైరక్టర్ జనరల్ ఆఫ్ లైట్‌హౌసెస్ అండ్ లైట్ షిప్సు, మినిస్ట్రీ ఆఫ్ ట్రాన్స్‌పోర్ట్ అండ్ కమ్యూనికేషన్స్, ట్రాన్స్‌పోర్ట్ డిపార్టుమెంటు సెంట్రల్ సెక్రటేరియట్ బిల్డింగ్, న్యూఢిల్లీ, వారిచే కోరబడుచున్నవి. అంచనా వేయబడిన ఖరీదు రు. 5,50,700—. టెండరు డాక్యుమెంట్ల ఖరీదు రు. 15—. ఇతర వివరములకు ది. 23—2—63 ఇండియన్ ట్రేడ్‌జర్నల్ చూడండి. డి—2206(17)62.

మనస్సు
హద్దులో నుంచి తప్పితే
ఉన్మాదం అవుతుంది

• వింతమేలం, వింత అలవాట్లు.
• పిచ్చిగా చూడడం.
• చింత, విచారం.
• జ్ఞాపకశక్తి నశించుట.
• అయోమయపు ఆలోచన
అన్నవిన్ద్రా రాహిత్యం
భ్రాంతి, మతి విభ్రమం.

ఇవన్నీ ఉన్మాద లక్షణాలు
వీటిని ప్రారంభంలోనే
అంతమొందించండి
వీరిని సంప్రదించండి.

కవిరాజ్ పండిత్
దుర్గాదత్తశర్మ,
వైద్య వాచస్పతి

NAVRATNA-KALPA PHARMACY,
JULLUDUR CITY (India).
68

తయారుచేసినవారు:
భారత్ ఎలెక్ట్రికల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్.
ఏజంట్లు:
ఓరియంటల్ మర్కంటైల్ కంపెనీ., లిమిటెడ్.
కలకత్తా, బొంబాయి, కాన్పూరు, ఢిల్లీ, మద్రాసు.

శారదా సంగీత పరిషత్‌లో త్యాగరాజ జయంతి

అనకాపల్లి, ఫిబ్రవరి 22:—అనకాపల్లిలోని లింగమూర్తి హాలులో 17వ తేదీని శ్రీ మధురవాణి అయ్యర్ సంగీత కచేరీ జరిగింది. శ్రీ లాల్‌గుడిజయరామన్ ఫిడేల్, శ్రీ వెల్లూర్ రామభద్రన్ మృదంగం నిర్వహించారు.

సంగీత పరిషత్ రజితచిహ్నాలను ఊటీ మ్యూజిక్ మేనేజరు శ్రీ పరమేశ్వరన్ బహూకరించారు.

కార్యదర్శివందన సమర్పణముతో సభ ముగిసింది.

శ్రీశుభకృత్‌నామ సంవత్సర

మాఘ బహుళ అమావాస్య
ఫాల్గుణశుద్ధ పాడ్యమి
1963 ఫిబ్రవరి 24, ఆదివారం

అమావాస్య ప. 7—38 వరకు
శుద్ధపాడ్యమి తె. 4—35
శతభిషం రా. 9—39 వరకు
శీవర్జ్యం: ఉ. 7—49 వరకు
వర్జ్యం: తె. 3—24 నుంచి 4—50 వరకు

సాహసోక్తి

మొదట మన యువకులు బలిష్ఠులు కావాలి. మతనిష్ఠ ఆ పిమ్మట తనంతట తానే వస్తుంది. ముఖ్యంగా నా యువ సోదరులకు నేను చేసే విజ్ఞప్తి ఇది: 'ముందు బలిష్ఠులు కండు. భగవద్గీతా పారాయణంకంటె 'ఫుట్ బాల్' ఆటయే మిమ్ము శీఘ్రంగా మోక్షమార్గాన గొంపోగలదు.' ఇలా అనడం మహాసాహసమే. అయినా చెప్పక తప్పదు.

—శ్రీ వివేకానంద

ఆంధ్రప్రభ
1963 ఫిబ్రవరి 24, ఆదివారం

చైనా-పాకిస్తాన్ ఒడంబడిక

చైనా పాకిస్తానుల మధ్య సరిహద్దు ఒడంబడిక ఒకటి కుదిరిందనీ, దానిపై సంతకం చెయ్యడానికి పాకిస్తాన్ విదేశాంగ మంత్రి శ్రీ భుట్టో నేడు పెకింగ్‌కు బయలుదేరి వెళ్ళబోతున్నారనీ రావల్పిండినుంచి వెలువడిన వార్తకు మన మిప్పుడు క్రొత్తగా చికాకుపడవలసినపని లేదు. పాకిస్తాన్ అనుచితధోరణులకు మన మిదివరకే బాగా అలవాటుపడిపోయినాము.

వచ్చే నెల కలకత్తాలో ఇండియా పాకిస్తానుల మధ్య మరల కాశ్మీరు సమస్యపై సంప్రతింపులు ప్రారంభం కానున్న తరుణంలో పాకిస్తానుకీవిపరీతబుద్ధి ఏమిటని వితర్కించడం అనవసరం. రెండు నెలల క్రిందట రావల్పిండిలో తొలిదొర్తిగా ఈ సంప్రతింపులు మొదలయ్యే ముందు కూడా జంకుగొంకులు లేకుండా పాకిస్తాన్ ఇటువంటి ఘనకార్యమే చేసివుంది.

చైనా పాకిస్తానులమధ్య సరిహద్దు ఒడంబడిక ఆనాడు 'సూత్రప్రాయం'గా కుదిరినట్టు ప్రకటించారు. ఇప్పు డది పూర్తిగా కుదిరినట్టు సూచించబడుతూవున్నది. ఆనాటి ఒడంబడిక కిది పర్యవసాన మన్నమాట. భారతప్రభుత్వం దానిపట్ల ఆక్షేపణ ఆనాడే తెలిపింది. ఇప్పుడూ తెలుపుతూనే వుంది. కాని పాకిస్తాన్ తాను చేయదలచుకున్నది మానే ధోరణిలో లేదు.

కాశ్మీరు సమస్యా పరిష్కారానికి ఇండియా పాకిస్తానులు చిత్తశుద్ధితో కృషిచేయగలవని ఎల్లరూ ఆశించిన రావల్పిండి సంప్రతింపులనాడే ఔచిత్యం, సంయమం ప్రదర్శించలేకపోయిన పాకిస్తాన్ ఇప్పుడు కలకత్తా సంప్రతింపుల ముందు తద్భిన్నంగా ప్రవర్తిస్తుందని ఎలా అనుకోగలం? తా నాసించిన కాశ్మీరులోయను తనకు ధారాదత్తం చెయ్యడానికి భారత ప్రభుత్వం సుతరాం అంగీకరించబోదని మొన్నటి కరాచీ సంప్రతింపుల్లో స్పష్టంగా తేలిపోయిన తర్వాత ఇక వక్రమార్గంలో భారతదేశాన్ని బెదిరించాలనే ధోరణి పాకిస్తాన్‌లో మరింత ప్రబలిపోయిందని చెప్పక తప్పదు.

చైనా పాకిస్తానుల మధ్య ఇప్పుడు కుదిరినట్టు చెప్పబడుతూవున్న ఒడంబడిక పాకిస్తాన్ అక్రమాక్రమణలో వున్న ఆజాద్ కాశ్మీర్ ప్రాంతానికి సంబంధించింది. దానిపై ఒడంబడిక కుదుర్చుకునే అధికారం అంతర్జాతీయ న్యాయసూత్రాలప్రకారం పాకిస్తానుకు ఎంతమాత్రం లేదు. కాని, తన ఇద్దాను సారంగా తాను రాజకట్టదలచుకొన్న ప్రాంతాల సంపాదన కొరకు ఏ అంతర్జాతీయ ధర్మాలనూ పాకిస్తాన్ పాటించ దలచుకోనట్టే కనిపిస్తుంది.

ఇక్కడ మరింత గర్హింపవలసిన విషయ మిది: భారతదేశంపై కోపం కొద్దీ పాకిస్తాన్ కుటిలతంత్రంతో చైనా ఆడే చదరంగంలో తానొక పావు కావడానికి సిద్ధపడుతున్నది. భారతదేశంతో వచ్చిన సరిహద్దు తగాదాలో తనయిష్టను కొనసాగించుకోడానికి చైనా తక్కిన పొరుగురాజ్యాలతో సరిహద్దు ఒడంబడికల తతంగ మొకటి ప్రారంభించింది. భారతదేశమొక్కటే బేసబబుగా తనతో సరిహద్దు తగాదా పెట్టుకున్నదని లోకంలో దుష్ప్రచారం కొనసాగించడానికి కిది ఒక యెత్తు.

కాని, చైనా కుయుక్తితో ఇట్టి ఒడంబడికలు ఏ దేశాలతో ఎన్ని చేసుకున్నా భారతదేశంపై అది జరిపిన దురాక్రమణను అవి న్యాయసమ్మతం చెయ్యజాలవు. చరిత్ర, సంప్రదాయం, ఒప్పందాలు, - ఇలాంటివన్నీ త్రోసిపుచ్చి, చైనాలో కమ్యూనిస్టుప్రభుత్వం క్రొత్తగా ఏర్పడింది గనుక సరిహద్దులుకూడా అది కోరినప్రకారం క్రొత్తగా నిర్ణీతం కావాలంటే అది ఎలా చెలామణీ అవుతుంది? భారతదేశం ఈ జబర్దస్తీకి ఎంతమాత్రం లొంగిపోజాలదు.

ఇప్పుడు చైనా పాకిస్తానుల మధ్య కుదిరినట్టు చెప్పబడుతున్న ఒడంబడిక స్వరూపస్వభావాలు రేపు పెకింగ్‌లో దానిపై సంతకం చెయ్యబోతున్న శ్రీ భుట్టోకే సరిగా అవగాహన అయినట్టు కనిపించదు. చైనా తాను లోగడ ప్రకటించిన దేశ పటాలప్రకారం తనవిగా చెప్పుకునే ప్రాంతాలను ఈ ఒడంబడికవల్ల సంపాదింపకోగలిగిందా? అని అడుగగా, ఆ దేశపటాలను తాను చూడనే లేదని ఆయన సమాధానం చెప్పాడట! ఒడంబడికకు కొనసాగిన సంప్రదింపుల లక్షణం ఇంత చక్కగా వుంది! 'ఆజాద్ కాశ్మీరు'లో ఏ ప్రాంతాలను చైనా గదుముకున్నా ఆయనకు చింతలేదనే అనుకోవాలి.

చైనాతో ఒడంబడిక ఇండియాతో కలకత్తా సంప్రతింపులకు భంగం కలిగించదా అని ప్రశ్నించగా, కొలంబో సభ ప్రతిపాదనలు భంగం కలిగించనప్పుడు ఇవీ కలిగించవలసిన పని లేదని అతని సమాధానం. చైనాతో తమ ఒడంబడికకు కొలంబో ప్రతిపాదనలతో సాదృశ్యం తెచ్చిన శ్రీ భుట్టో వితండవాద ప్రజ్ఞకు ఇక వేరే వ్యాఖ్యానం అనవసరం.

చైనా - పాకిస్తాన్ ఒడంబడికను భారతప్రభుత్వం ఎంతమాత్రం గుర్తించబోదని ప్రత్యేకించి చెప్పనక్కరలేదు. ఈ బెదిరింపులద్వారా పాకిస్తాన్, భారతప్రభుత్వాన్ని లొంగదీసుకుని కాశ్మీరు సమస్యను తన ఇద్దానుసారంగా పరిష్కరించుకోగలుగుతానను కుంటే మాత్రం, అది పూర్తిగా ఆత్మవంచనే కాగలదు.

★ రాజధాని విశేషాలు ★

— మా ప్రత్యేక ప్రతినిధి —

విద్యుచ్ఛక్తి అభివృద్ధికి దోహదాలు

పరిశ్రమాభివృద్ధికేమి ప్రజాజీవన సౌభాగ్యానికేమి, వ్యవసాయ సదుపాయాలకేమి విద్యుచ్ఛక్తి ఎంతో అవసరం. మన రాష్ట్రంలో, ప్రయత్నాలు విరివిగా జరుగుతున్నా, పథకాలు ఎన్నో వేసినా—ఇంకాచాలినంత విద్యుచ్ఛక్తి లభించడం లేదు.

ఈ విషయాన్ని గురించి బడ్జెట్ ప్రసంగంలో ఆర్థికమంత్రి బ్రహ్మానందరెడ్డిగారు ప్రసంగిస్తూ "విదేశమారకం, యంత్రాందిగుమతులు, వగైరా కారణాలవల్ల పథకాలు కొంచెం దెబ్బతిన్నాయి" అన్నారు. మనకు త్వరలో లభించబోయే విద్యుచ్ఛక్తి కేంద్రాలను ఆర్థికమంత్రి పేర్కొన్నారు.

ప్రస్తుతం తుంగభద్ర—నెల్లూరు హైడ్రో ఎలక్ట్రిక్ పథకం క్రింద రెండవ ప్రణాళికకాలంలో నాలుగుయూనిట్లు ఏర్పాటైనాయి. ఇదికాక ఇంకొక నాలుగుయూనిట్ల పని జరుగుతోందనీ, 1963—64 నాటికి సరఫరా ప్రారంభం కాగలదని చెప్పారు. ఇదికాక నెల్లూరులో 30 మెగావాట్ల థర్మల్ కేంద్రాన్ని స్థాపించదలచారు. ఇది 1964 ఏప్రియల్ నాటికి విద్యుత్తును సరఫరా చెయ్యగలదు.

ఎగువసీలేరు పని చురుగ్గా సాగుతోందన్నారు. మహానది మీద గుంటపాడవద్ద 'పవర్' నిర్మించబడుతుందనీ, 60మెగావాట్లశక్తిగల రెండుసెట్లు జలవిద్యుత్‌కేంద్రం స్థాపించబడుతుందనీ మంత్రిగారు పేర్కొన్నారు. ఇదిగాక క్రొత్తగూడెం థర్మల్ పథకంక్రింద 60 మెగావాట్లుగల రెండుసెట్లు ఏర్పాటుచేస్తున్నారు.

ప్రస్తుతం తెలంగాణాకు విద్యుచ్ఛక్తి సప్లయి చేస్తున్న రామగుండం థర్మల్ కేంద్రాన్ని విస్తరించడం జరుగుతుందన్నారు. ఇంటనగరాలలో "పీక్ అవర్సు"లో తగినంత శక్తిని అందించడం కోసం హైదరాబాదులో 10 మెగావాట్ల గ్యాస్‌టర్బైన్ల ఏర్పాటు చేయదలిచామనీ, 1963—64 లో అవి అమలులోకి రావచ్చని మంత్రిగారు పేర్కొన్నారు. శ్రీశైలం, పోచంపాడుల విషయం చెప్పలేదు.

మొత్తంమీద రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి కొరత వుంది. దీన్ని తొలగించడానికి గాను ప్రయత్నాలు జరుగుతున్నాయి. శ్రీశైలం ప్రాజెక్టు అమలులోకి వస్తే చాలావరకు కొరత తీరేది. దాని కోసం ఎంతో ఎదురు చూస్తున్నాం. ఆర్థికమంత్రిగారు వారి ప్రసంగంలో ఇతర స్కీములను గురించి ఆశాభావం వెలిబుచ్చారు. అన్నీ ఒక్కసారి కాకపోయినా ఒక్కొక్కటి రూపం తాలుస్తూంటే —విద్యుచ్ఛక్తి చిక్కులు తీరిపోతాయి.

మార్చి ఒకటినుంచి క్రొత్తరేట్లు

ఇక ప్రస్తుత విషయాలకు వద్దాం. రాష్ట్రంలో మార్చినెల ఒకటవతేదీనుంచి ఎలక్ట్రిసిటీ రేట్లలో కొంత మార్పు ప్రవేశపెట్టబోతున్నారు. చాలినంత సప్లయి లేకపోయినందువల్లనా? అని కొందరు సందేహిస్తున్నారు. రేట్లు పెరిగితే, వాడుక తగ్గించుకొంటారనే అభిప్రాయంతో ఇలాచేస్తున్నారని కొందరి ఉద్దేశ్యం. రైతులకు సౌకర్యాలుకలిగించాలనీ, గృహస్థులకు పన్ను అధికం చేశారని మరి కొందరు సాధారణం తీశారు.

ఈ రేట్లమార్పును గురించి ఆలోచించే ముందు, ఎలక్ట్రిసిటీ బోర్డును గురించి కొంత చెప్పడం అవసరం. ఆంధ్రప్రదేశ్ స్టేటు ఎలక్ట్రిసిటీ బోర్డు 1—4—1959 లో స్థాపించబడింది. విద్యుచ్ఛక్తిని తయారుచేసి, సప్లయి చెయ్యడం ఈ బోర్డుపని.

"ఇంతవరకు అమలులోవున్నరేట్లు 1955 లో నిర్ణయించ బడ్డాయి. కాని అప్పటినుంచి విద్యుచ్ఛక్తి తయారు చేయడం, ఇతర ప్రాంతాలకు తీసికొని పోవడం, సప్లయిచెయ్యడం—వీటన్నిటికీ ఖర్చు అధికమవుతోంది. కారణం—బొగ్గుధర పెరగడం, ఎలక్ట్రికల్ సామానులు తీగలు, స్తంభాలు, కూలి ఇవన్నీకూడా అధికం కావడం.

"అందువల్ల ఈ రేట్లతో విద్యుచ్ఛక్తి సరఫరా చెయ్యడం సాధ్యంకావడం లేదు. నష్టం లేకుండా వ్యాపారం నడపవలసిన బాధ్యత బోర్డుపైనవుంది. అందువల్ల రేట్లు హెచ్చింపు చెయ్యవలసి వచ్చింది. అదికాకుండా, ప్రస్తుతం, తెలంగాణా, సర్కారు ప్రాంతాల్లో వేరువేరురేట్లున్నాయి. అంతటా ఒకరకంరేట్లు అమలులో పెట్టవలసిన అవసరంకూడావుంది. అందువల్ల 1963 మార్చి ఒకటవతేదీనుంచి రేట్లలో మార్పులు నిర్ణయించాం" అని బోర్డుచేసిన ప్రకటనలో వుంది.

రేట్లమార్పులు పరిశీలిద్దాం. . . ఇళ్లలో లైట్లు, ఫానులు వగైరాలకుగాను సర్కారుల్లో వున్న రేట్లు:

మొదటి 25 యూనిట్లకు—	31 నయాపైసలు	
రెండో 25 యూనిట్లకు	28	"
50 యూనిట్లపైన	25	"
తెలంగాణాలో		
మొదటి 20 యూనిట్లకు	34 నయాపైస	
తర్వాత 30 "	22	"
50 యూనిట్లపైన	12.5	"

ఆంధ్రప్రదేశ్ అంతటా అమలుజరుపబడనున్న క్రొత్తరేట్లు:

మొదటి 25 యూనిట్లకు	31 నయాపైస	
తర్వాత 75 "	30	"
తర్వాత 100 "	25	"
200 లకుమించిన యూనిట్లకు	15	"

ఈ ప్రకారం స్లాబ్‌సిస్టం ఏర్పాటుచెయ్యబడింది. ఈ క్రొత్తరేట్లు 25 యూనిట్లకు మించి కరెంటువారికి కొంత నష్టం కలిగిస్తాయి. తెలంగాణా ప్రాంతంలో మొదటి 25 యూనిట్లవారికి కొంచెం లాభం కలుగుతుంది. గృహస్థుల్లో 25 యూనిట్లకుపైగా విద్యుచ్ఛక్తి వాడేవారు చాలామంది వుంటారు. వారందరికీ ఆదనపు ఖర్చుతగిలే మాట వాస్తవమే. చాలామంది కరెంటు విషయంలో 'పొదుపు' ప్రారంభించారు. ఈ పొదుపు ఉభయతారకంగా వుంటుంది. వారికి ఖర్చుతగ్గుతుంది పరిశ్రమలకు మరికొంత కరెంటు లభిస్తుంది.

వ్యవసాయరంగం!

మినిమమ్ ఛార్జి

పోతే వ్యవసాయానికిగాను వినియోగించే కరెంటు విషయం ఆలోచిద్దాం. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయపు రేట్లు ఇలా వున్నాయి:

మొదటి 200 యూనిట్లు,	9 నయాపైసలు	
200 మించి 500 మించని పరిస్థితిలో	8	"
500 మించిన పరిస్థితిలో	6	"
తెలంగాణా ప్రాంతంలో		
మొదటి 300 యూనిట్లకు 12	నయాపైసలు	
3000మించిన పరిస్థితిలో	"	"

ఇప్పుడీ రేట్లు అన్ని ప్రాంతాలకు కలిపి ఇలా మార్చబడింది—ఎంత పవర్ వాడినా యూనిట్‌కు ఎనిమిదినయాపైసల చొప్పున మార్చబడింది.

పోతే ఆదివరలో 'మినిమమ్ ఛార్జి' హార్సుపవర్‌కు 20 రూపాయలు మాత్రమే వుండేది. ఇప్పుడు దీన్ని రూ. 45 లకు పెంచారు. ఇంత మొత్తం భరించడం రైతులకు కష్టంగా వుండొచ్చు. అప్పుడే ఈ విషయంలో రాయబారాలు వెడుతున్నాయి మంత్రులవద్దకు. పది హార్సుపవర్లు వాడుకొనే రైతు ముందుగానే రూ. 450 లు కట్టవలసి వుంటుంది. కరెంటు రేటు తగ్గినందువల్ల కలిగిన సౌకర్యం ఈ మినిమమ్ ఛార్జీలభారంవల్ల కొంత సడలింది.

మొన్న రాయలసీమ ఎలక్ట్రిసిటీ వాడుకదారుల సంఘంపక్షాన పట్టాభిరెడ్డిగారూ, మరి కొందరూ మంత్రిగారిని కలుసుకొని, యూనిట్‌కు ఎనిమిది నయాపైసలు వెయ్యడం, మినిమమ్‌ఛార్జీ రూ. 45 లకు మార్చడంవల్ల రైతులకు నష్టం వస్తుందని చెప్పారు. క్రొత్తగా కరెంటు ఇచ్చినప్పుడు దానికయ్యే అసలుఖర్చులే తీసుకోవాలిగాని, మొత్తంమీద రూ. 350 చొప్పున తీసుకోరా దన్నారు.

దానికి మంత్రిగారు మినిమమ్ కరెంటు వాడుకొనేవారిసంఖ్య నూటికి యనభైకిమించి వుంటే—ఆ అదనపు మొత్తాన్ని తగ్గిస్తామని చెప్పారు. ఇంకా కొంత ఈ విషయంలో విజ్ఞప్తులు చేసినట్లు తెలుస్తోంది. ప్రభుత్వం ఏమి నిర్ణయిస్తుందో గమనించాలి.

ఛైయిర్‌మన్‌గా అధికారేతర వ్యక్తి నియామకం

మొత్తంమీద ప్రభుత్వ సంకల్పం అటు వ్యాపారరంగానికీ, ఇటు ఆహారోత్పత్తికీ తగినంత విద్యుచ్ఛక్తి సరఫరా చేయాలనే. ఆర్థికమంత్రిగారు చెప్పినట్లు వీటికి చాలా అడ్డంకులున్నాయి. ముఖ్యంగా ఆర్థికస్తోమతు కావాలి. విద్యుచ్ఛక్తి గ్రామాలకు తీసుకుపోవాలంటే—తైన్లను ఎంతో ఖర్చు అవుతుంది—ఎంతో 'మెటీరియల్' కావాలి.

ప్రభుత్వం ఒకవైపుకు ఋణం తీసుకుపోవాలంటే—అక్కడనుంచి వచ్చేసొమ్ము, ఖర్చుపెట్టే సొమ్ములో (సంవత్సరానికి) పదోవంతైనా అయి వుండాలి. అలావేస్తే పది సంవత్సరాల్లోగాని ఆ పెట్టుబడి రాదు. అందువల్ల ఆర్థికపరిస్థితి అనుకూలంగా వుండాలి.

అందువల్లనే రాష్ట్రప్రభుత్వం ప్రజాఋణం తీసుకోవడం మానివేసినా, ఎలక్ట్రిసిటీ బోర్డుకుమాత్రం 5 కోట్లవరకూ ఋణం తీసుకోవడానికి నిర్ణయించింది.

మరి ఒక విషయం—ఇంతవరకూ ఈ బోర్డు ప్రభుత్వం క్రింద వుంది. ముందు ఒక అధికారేతర వ్యక్తిని ఛెయిర్‌మన్‌గా నియమిస్తారని వదంతిగా వుంది. అలా నియమిస్తే—ఎక్కువ శ్రద్ధతీసుకొని బోర్డును మరింత చక్కగా నడిపే అవకాశాలుంటాయని భావించవచ్చు.

తెలుగు-ఉరుదూ ఎకాడమీ

స్వర్గీయ అయ్యదేవర కాళేశ్వరరావుగారు హైదరాబాదులో 'తెలుగు—ఉరుదూ ఎకాడమీ ఆఫ్ సైన్సు ఎండ్ హిస్టరి' అనే సంస్థను స్థాపించారు. దీనికిగాను వారు సుమారు 40 వేల రూపాయలు నిధి వసూలు చేశారు. సుమారు 17 తెలుగు గ్రంథాలు ప్రచురించారు. కొన్ని ఉరుదు గ్రంథాలు కూడా అచ్చువడ్డాయి. 'మన పార్లమెంటు' అనే గ్రంథాన్ని శ్రీ మాడభూషి అనంతశయనం అయ్యంగారు వ్రాసిన గ్రంథం, శ్రీ గొబ్బూరి వెంకటానందంగారు వ్రాసిన 'జ్యోతిర్వేదం' అనే గ్రంథం, తురుష్క ప్రజానీకం, వైనావిప్లవం, అమెరికా సంయుక్త రాష్ట్రాలు అనే శ్రీ కాళేశ్వరరావుగారి గ్రంథాలు, 'పరమాణుశక్తి' పేరుతో శ్రీ విస్సా అప్పారావుగారు వ్రాసిన గ్రంథం, — వీటిలో ముఖ్యమైనవి. ఉరుదులో పి. హెచ్. కె. షెర్వానీ, డా. యస్. ఎం. మాషిమ్‌గారలు ఉరుదూ సంస్కృతి, జంతు జీవితంలో విచిత్రాలు అనే గ్రంథాలు ప్రచురించబడ్డాయి. ఈ ఎకాడమీ మరికొన్ని పుస్తకాలు త్వరలో వెలువరించబోతోంది.

ఈ ఎకాడమీవారు మొన్న సమావేశమై శ్రీ బూర్గుల రామకృష్ణారావు ఎం. పి. గారిని అధ్యక్షులుగా ఎన్నుకొన్నారని తెలుస్తోంది. రామకృష్ణగారు బహుభాషాకోవిదులు. వీరి అధ్యక్షాన ఈ సంస్థ మరింతగా అభివృద్ధి చెందగలదనీ, ఉరుదు తెలుగు సారస్వతాలకు చక్కటి వంతెన కట్టగలదని విశ్వసించవచ్చు.

రక్షణ సన్నాహాలను మందగించనీయరాదు

రాజ్యసభలో పలువురు సభ్యుల సూచన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23:—

రక్షణసన్నాహాలను ఏమాత్రం మందగింపజేయకుండా యథాప్రకారం చురుకుగా కొనసాగించవలసిన ఆవశ్యకతనుగురించి, అత్యవసర పరిసితిలోగల అధికారాలను అధికోత్పత్తిసాధనకు వినియోగించవలసిన అవసరాన్నిగురించి నిన్న రాజ్యసభలో కాంగ్రెసుసభ్యులు, ప్రతిపక్షసభ్యులుకూడా నొక్కిచెప్పారు.

రాష్ట్రపతి ప్రసంగంపై నిన్న రాజ్యసభలో చర్చ కొనసాగింది.

స్వతంత్రసభ్యుడు శ్రీ రత్నస్వామి మాట్లాడుతూ రాష్ట్రపతి ప్రసంగంలో అత్యవసరపరిస్థితికి సంబంధించిన చిక్కులు ఏవీ కనుపించలేదని అన్నారు. రక్షణ సన్నాహాలవిషయంలోను, రక్షణ పరికరాల విషయంలోను ఒక శ్వేతపత్రాన్ని ప్రకటించాలని ఆయనకోరారు.

యుద్ధకృషిని చురుకుగా కొనసాగింపడానికి గాను అత్యవసర అధికారాలను వినియోగించడంలో ప్రభుత్వం విఫలమైందని శ్రీ ఎం. గోవిందరెడ్డి (పి. ఎస్. పి.) ఆరోపించారు.

కాంగ్రెసు సభ్యులు శ్రీ ఎస్. సి. దేబ్, కుమారి కాంతా వసిష్ఠ్ లు మాట్లాడుతూ, ప్రభుత్వం సాగిస్తున్న యుద్ధకృషిని ప్రతిపక్ష సభ్యులు విమర్శించడం ఏమాత్రం సబబుగా లేదని చెప్పారు.

అత్యవసరపరిస్థితిని తమ రాజకీయ ప్రయోజనాలకు వినియోగించుకోడానికి వారు ప్రయత్నిస్తున్నారని అన్నారు.

బంగారం కంట్రోలు ఉత్తర్వులను కాంగ్రెసు సభ్యులుకూడా తమహర్షాన్ని వెలిబుచ్చారు ... బంగారం అక్రమనిల్వలను బయటికి రప్పించడానికి నిబంధనలను మరింత తీవ్రంగా అమలు పరచాలని వారిలో చాలామందిసభ్యులు కోరారు.

చర్చకు ఫిబ్రవరి 25 వతేదీ సోమవారంనాడు ప్రధాని నెహ్రూ సమాధానం చెప్పనున్నారు.

ప్రభుత్వంలోనిఉన్నతపదవులకు షెడ్యూల్డు కులాలవారిని తగినంతమందిని చేర్చుకోడం జరగడంలేదనీ, షెడ్యూల్డుకులాలు, తెగలుమున్నగు వెనుకబడిన వర్గాలవారి దుస్థితిని మెరుగుపరచడానికి ప్రభుత్వం నిర్దిష్టమైన చర్యలు ఏవీ తీసుకున్నట్లు కనిపించడంలేదని శ్రీ బి. కె. గైక్వాడ్(రిపబ్లికన్—మహారాష్ట్ర) విమర్శించారు.

శ్రీ సత్యచరణ్(కాంగ్రెసు— ఉత్తర ప్రదేశ్) మాట్లాడుతూ, ప్రాచ్యదేశాలనుంచిగాని,పశ్చిమదేశాలనుంచిగాని సైనికసహాయం పొందడం ద్వారా ఇండియా సైనికశక్తిని బలపరచుకోవలసి ఉన్నదని తెలియచేశారు.

శ్రీ ఎం. రత్నస్వామి(స్వతంత్ర—మద్రాసు) ప్రసంగిస్తూ ప్రభుత్వం తన తటస్థవిధానానికి ఐదులు, మిత్రత్వసంధి చేసుకోవాలని సూచించారు. కనీసం థాయిలాండు, మలయా, జపాన్, వంటి ఆసియా దేశాలతోను, ఆస్ట్రేలియాతోను కూడా ఇండియా, మిత్రత్వ సంధి చేసుకోవలసి ఉన్నదని ఆయన తెలియచేశారు.

ఇకముందు కలకత్తాలో జరగనున్న ఇండో—పాక్ సంభాషణలు ఫలించవలెనని, ఉభయదేశాల మధ్య సామరస్యం ఏర్పడడానికి న్యాయబద్ధమైన ఒక ప్రాతిపదిక ఏర్పడగలదని శ్రీ సురేంద్రమోహన్‌ఘోష్. (కాంగ్రెసు—పశ్చిమ బెంగాల్) ఆశాభావాన్ని వ్యక్తపరిచారు.

దేశరక్షణసన్నాహాలను బలపరచుకోవాలనే నొక్కిచెపుతూ శ్రీ ప్యారేలాల్ కురీ(సోషలిస్టు—ఉత్తరప్రదేశ్) అత్యవసరపరిస్థితిని, ఇండియా రక్షణ నిబంధనలను ముమ్ముందుకూడా కొనసాగించవలసిన పని లేదనే అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు.

శ్రీ ఎస్. ఎం. అన్వార్(కాంగ్రెసు—మద్రాసు) మాట్లాడుతూ, దేశంలోలో కొందరు బ్లాక్ మార్కెట్ ద్వారా గడించిన డబ్బును బయటికి లాగి దానిని రక్షణ అవసరాలకు వినియోగించడానికి అవసరమగు చర్యలను ప్రభుత్వం తీసుకోవాలని కోరారు.

మహారాజులవద్ద పోగైఉన్న డబ్బును గుంజడానికి ప్రభుత్వం తన అత్యవసర అధికారాలను ఉపయోగించాలని, ఆదాయపుపన్నులు కూడా ఎగవేస్తూఉండే ధనికవర్గాలవారి నుంచి నిధులను ఇతోధికంగా సేకరించాలని శ్రీ ఎం. గోవిందరెడ్డి (పి. ఎస్.పి—మైసూరు) సూచించారు.

సోషలిస్టు సమాజాన్ని నిర్మించాలని ప్రభుత్వం దీక్ష వైకొన్నదేకాని, దానిని నెరవేర్చడంలో ప్రభుత్వం తీవ్రమైన శ్రద్ధ తీసుకోడంలేదని శ్రీ పి. సి. మిత్రా(కాంగ్రెసు— బీహార్) అన్నారు.

యుద్ధం విషయంలో ప్రభుత్వంచేస్తున్న కృషిని, జాతీయనాయకత్వాన్నివిమర్శించడంద్వారా ప్రతిపక్ష పార్టీలవారు శత్రువుకు సహాయంచేసిన వారు మాత్రమే అవుతున్నారని శ్రీ ఎస్.సిదేబ్ (కాంగ్రెసు— అస్సాం), పేర్కొన్నారు.

ప్రభుత్వం తనవిధానాలను సక్రమంగానూ, తీవ్రంగానూ అమలు పరచడంలేదని శ్రీ గోరేముర హరి(సోషలిస్టు—ఉత్తర ప్రదేశ్)ఆరోపించారు.

శ్రీ జోసఫ్ (కాంగ్రెసు—కేరళ) మాట్లాడుతూ, రక్షణ సన్నాహాల విషయంలో ప్రభుత్వం గోప్యంగా ఉండడం అవసరమని నొక్కిచెప్పారు. రక్షణసన్నాహాలకు సంబంధించిన వివరాలను ప్రజలు అడగరాదనికూడా ఆయన అన్నారు.

18—40 సంవత్సరాల మధ్యవయస్సు గల వారందరికీ తప్పనిసరిగా సైనికశిక్షణను ప్రవేశపెట్టాలని కుమారి కాంతా వసిష్ఠ్(కాంగ్రెసు—ఢిల్లీ) ప్రభుత్వాన్ని కోరారు.

శ్రీ సీతారాం జయపూరియా(ఇండిపెండెంట్ ఉత్తర ప్రదేశ్) ప్రసంగిస్తూ, జాతీయ రక్షణ నిధికి వ్యాపారస్థులు ఎక్కువగా విరాళాలుఇవ్వ లేరనే విమర్శ కేవలం'అన్యాయమైం'దని అభిప్రాయ పడ్డారు.

శ్రీ లక్ష్మన్ ఆచోర (కాంగ్రెసు—ఉత్తర ప్రదేశ్) మాట్లాడుతూ, అత్యవసర పరిస్థితిలో కూడా పారిశ్రామికవేత్తలు ఉత్పత్తిని మందగింపజేశారని ఆరోపించారు. ఇందుకు వారిపై చర్య తీసుకోవాలని కోరారు.

దాల్మియా— జైన్‌సంస్థలపై బోస్‌కమిషన్ నివేదికనుగురించి ప్రస్తావిస్తూ శ్రీ ఆరోరా, నేటి ఆత్యవసరపరిస్థితిలో ఈ గ్రూపుకు చెందిన సంస్థలన్నిటినీ ప్రభుత్వం తక్షణం స్వాధీన పరుచుకోవలసి ఉండగా, అలాంటివేవీ ప్రభుత్వం చేయలేదని, త్వరలో ప్రభుత్వం ఆ పనిచేయగలదని ఆశిస్తున్నామని అన్నారు.

శ్రీ వి. ఎం. బోర్డియా (జనసంఘం—మధ్యప్రదేశ్) ప్రసంగిస్తూ, జాతీయ రక్షణ నిధి వసూళ్ళ విషయంలో అధికార ఒత్తిడి జరుగుతున్నదని ఆరోపించారు.

శ్రీ ఎం. ఎం. మెహతా(కాంగ్రెసు—గుజరాత్) మాట్లాడుతూ, పెట్టుబడిదారులు జాతీయ నాయకత్వంపై దాడిచేయడానికి అత్యవసర పరిస్థితిని దుర్వినియోగ పరుచుకుంటున్నారనివిమర్శించారు.

శ్రీ పన్నా లాల్ సరోగీ (కాంగ్రెసు—పశ్చిమ బెంగాల్) ప్రసంగిస్తూ, పంచశీలద్వారా చైనాతో స్నేహంగా ఉండడానికి ప్రయత్నించడం ద్వారా ఇండియా, పొరపాటుచేసిందని, చైనా సరిహద్దు సంఘటనలు బుజావు పరిచినవని అన్నారు.

పారిశ్రామిక పురోభివృద్ధి విషయంలో ప్రభుత్వం విధానాలలో పూర్తిగా మార్పులు చేస్తే తప్ప లేకపోతే పరిస్థితిని తట్టుకోడం కష్టతరంకాగలదని శ్రీ ఎం. ఎస్. గోవిందన్‌నాయర్(కమ్యూనిస్టు—కేరళ) హెచ్చరించారు.

అత్యవసర పరిస్థితి పేరుతో ప్రయివేటు రంగంలో ఇంకా ఇంకా పరిశ్రమలను కేటాయించే ధోరణి కనుపిస్తున్నదని,ఈ ధోరణి చాలా ప్రమాదకరమైందని ఆయనవివరించారు.

శ్రీ కృష్ణచంద్ర(కాంగ్రెసు—ఉత్తరప్రదేశ్) మాట్లాడుతూ, అత్యవసర పరిస్థితిని రద్దు చేయాలనే వారిలో తాము ఏకీభవించజాలమని, మన రక్షణ సన్నాహాలమరింత తీవ్రంగా కొనసాగితీర వలసిందేనని వివరించారు.

శ్రీ బి. డి.ఖోబర్‌గడే (రిపబ్లికన్— మహారాష్ట్ర) మాట్లాడుతూ, ఇతర పార్టీలవారు ఏర్పాటు చేసిన సభలకు కాంగ్రెసు నాయకులు హాజరుకాకూడదని తెలియచేస్తూ కాంగ్రెసు వర్కింగ్ కమిటీ చేసిన తీర్మానాన్ని విమర్శించారు.

వివియన్‌బోస్ విచారణ సంఘం నివేదికపై చర్చ

రాజ్యసభలో శ్రీ సత్యనారాయణసిన్హా సూచన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23:— వివియన్‌బోస్ విచారణ సంఘం నివేదికపై రాజ్యసభ చర్చించగలదని పార్లమెంటరీ వ్యవహారాలమంత్రి శ్రీ సత్యనారాయణ సిన్హా, నిన్న రాజ్యసభలో సూచించారు.

అయితే చర్చ ఏతారీకున జరిగేదీ ఆయన తెలియజేయలేదు. శ్రీ భూపేష్‌గుప్తా (కమ్యూనిస్టు) అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ ఆయన ఈ విషయాని తెలియజేశారు.

నేపాల్‌కు అమెరికాచే మరికొంత సహాయం

ఖాట్మండూ, ఫిబ్రవరి 22:— నేపాల్‌కు మరికొంత ఎక్కువ ఆర్థిక సహాయం చేయడానికై అమెరికా అంగీకరించింది. గతవారం కుదిరిన ఒప్పందం ప్రకారం అమెరికా, 73 లక్షల రూపాయలకుపైగా, నేపాల్‌కు సహాయం చేస్తుంది.

అమెరికా, అనుసరిస్తున్న నేపాల్ సహాయ విధానాన్ని ఇటీవల నేపాల్ పత్రికలు తీవ్రంగా విమర్శించాయి.

ఇంతవరకు అమెరికా, నేపాల్‌తో ప్రాజెక్టుల నిర్మాణానికి, వ్యవసాయరంగాభివృద్ధికి, మొత్తం ఒకకోటి 84 లక్షల 37 వేల 500 రూపాయలు సహాయం చేయడానికి అంగీకరించింది.

ఫ్లోరిడా, ఫిబ్రవరి 23:— గతబుధవారం ఫ్లోరిడావద్ద క్యూబా మిగ్‌విమానాలచే ముట్టడి ఆరుపబడిన ఆనౌక సురక్షితంగా యిప్పటి రేవుకు చేరుకొన్నది.

స్వర్ణకారుల సమస్యా పరిష్కారానికి పరిశ్రమల స్థాపన

రాజమండ్రి సభలో అభ్యర్థన

రాజమండ్రి, ఫిబ్రవరి 22:— స్థానికస్వర్ణకారుల సంఘ సర్వసభ్యసమావేశం శ్రీ పెదగాడ వీరాచారి అధ్యక్షతను జరిగింది.

శ్రీ కొల్లూరి ఉమామహేశ్వరరావు (కార్యదర్శి)సభికులకు స్వాగతం చెబుతూ ఇలా అన్నారు. "బంగారంమీద ప్రభుత్వం ఆంక్షవిధించినప్పటినుంచీ స్వర్ణకారులు పడేబాధలనుబంగారు వర్తకులకు వివరించాము. ఎన్నోసంవత్సరాలనుంచీ పదవద్ద పనిచేసిన వారికే దుర్భరపరిస్థితిలో కనీసం ఒక నెల రోజులకు సరిపడే సహాయం చేయకపోతే పట్టణంలోగల వేయికుటుంబాలకు చెందిన అయిదు వేలమంది బాధపడుతున్నారు. వర్తకులు సహకరించడానికి నిరాశ చూపారు.

కంట్రోలు వచ్చినా చాటుగా బంగారపుఅమ్మకం సాగుతోంది. కాబట్టి రూపాయకు, అర్ధకు కక్కుర్తిపడి ఒకపూట తిండికి పనిచేస్తే ఆరు నెలల శిక్ష అనుభవించాలి. అలాకక్కుర్తిపడి వర్తకులను యాచించవద్దని ఈ స్థితిలో ఎంత యాచించిన 20 కుటుంబాలకన్న ఎక్కువ మందికి పని దొరకదు"

శ్రీయుతులు ఇమ్మంది వెంకన్న పంతులు బ్రహ్మానందం, శ్రీ కొసన అర్జునరావు (సహాయ కార్యదర్శి) పెదగాడ ముత్యం గొర్తి పెద్దబ్బాయి, కడియాల ఈశ్వరరావు మోగడ కామేశ్వరరావు, దార్ల వెంకట్రావు, పోలేపల్లి నారాయణ ర్యాలిరామలింగం, కొమ్మోజు రామబ్రహ్మం ప్రసంగించిన తరువాత ఈ తీర్మానాలు ఆమోదింపబడినవి.

"ప్రభుత్వంబంగారు కంట్రోలు ఆర్డరు జారీచేసిన తరువాత నిరుద్యోగులైన స్వర్ణకారులకు వారికుటుంబాలకు రెండువందల రూపాయల చొప్పున సహాయపడి, వెంటనే ప్రభుత్వరంగా చిన్న పరిశ్రమలు స్థాపించడంగాని, సహకారపద్ధతి పరిశ్రమలు స్థాపించడంగాని చేయాలని, ఆయా పరిశ్రమలలో స్వర్ణకారులకు వృత్తికల్పించడానికి స్వర్ణకారులకున్నటువంటి చేయుచ్చి పనినేర్పించి పై పరిశ్రమలలో వృత్తులు కల్పించాలి."

పాలకొల్లులో ధర్మోపన్యాసాలు

పాలకొల్లు, ఫిబ్రవరి22:— పాలకొల్లుక్షీరా రామలింగేశ్వరస్వామి ఆలయంలో సుమారు నెలరోజులనుంచి, శ్రీవాజపేయాజుల సుబ్రహ్మణ్యశాస్త్రి శ్రీమద్రామాయణమును పురస్కరించుకొని, ధర్మోపన్యాసాలుచేశారు. శ్రీశాస్త్రిని పురజనులు సుమారు రు 500/—విలువగల నగదు, వస్త్రాలంకారాదులతోసత్కరించి, ఆర్షవిద్యాపీఠకార్యదర్శిగా శ్రీ శాస్త్రి చేస్తున్న ధర్మసేవను అభినందించారు.

శ్రీ శాస్త్రి తమ సమాధానంలో పాలకొల్లు గ్రామం పంచారామాలకు ప్రధానమగుటేగాక భారతదేశమునకే ఆధ్యాత్మిక కేంద్రమని, సద్ధర్మము నమగ నిరూపించి ఆంధ్ర రాష్ట్రవేదశాస్త్ర పరిషత్కార్యకలాపములకు కేంద్రంగా వ్యవహరించుటకు పలువురు వాగ్దానం చేశారు.

[illegible] వీణ

విభిన్న భారతీయభాషలను సమర్థ్యయనం చెయ్యడం అవసరమని డాక్టర్ గోపాలరెడ్డిగారిచ్చిన సలహా ఎంతైనా ఉగ్గడించదగినది.

విదేశభాషలను నేర్చుకొనడంపై చూపే మోజు, మనవారు తమ భాషమీదా, తమతోటి భారతీయుల ఇతర భాషల మీదా కనబరచకపోవడం చిత్రమే.

భారతీయ సంస్కృతి, సాహిత్యం ఒకమాయ నుండే బయలు దేరినవి.

దాక్షిణాత్యమైనా ఔత్తరాహమైనా మన సాహిత్యంలో రూపురేఖలన్నీ ఒక మోస్తరువే. మరొకటి, వీటన్నిటా సంస్కృత పదజాలం ఎక్కువగా ఉండడం ఒక భాషవారు మరొక భాషను నేర్చుకొనడంలో సాయపడుతుంది.

ఆ గీర్వాణ శబ్దాలు కొన్ని ఒక్కొక్క ప్రాంతంలో ఒక్కొక్కరీతిని అర్థ మిచ్చేవి ఉన్నా వానిసంఖ్య అత్యల్పం.

మరి, అలంకార శాస్త్రాదులు, దర్శనాలు, సమస్యలు, సందర్భాలు, పూర్వకథలూ ఇలాంటివెన్నో ఒకే నిధినుండి తీసుకున్నవే గనుక, అన్ని భాషల సాహిత్యంలోనూ ఒకానొక ఏకరూపత గోచరింపజేస్తాయి.

• • •

మరి, ఒకరిభాషను అర్థంచేసుకోవడం సులభమైనప్పుడు, అధ్యయనం చేయడం సులభమైనప్పుడు, ఏకదేశమన్న భావం నెగడుటకది ఆస్కారమవుతున్నప్పుడు ఇందుకోసం గట్టిగా ప్రయత్నించకపోవడం ఎందుకు?

అందరిదీ ఒకదేశం, ఒకే జాతి అనుకుంటూనే ప్రక్కనున్న తోడి భారతీయుల భాషలను నేర్చుకోలేక, వారి సాహిత్యాన్ని ఎక్కడో ఉన్న ఆంగ్లంద్వారా తెలుసుకో వలసిన దుర్గతి మనం ఎందుకు పొల్పడాలి?

ఇటు దక్షిణాది భారతీయాన్ను ఉత్తరాదివారూ, బెంగాలీ టాగూరును ఆదిదరులూ ఆంగ్లంద్వారా భారతీయులే గ్రహించలేకపోవడం ఎందుకు?

మరి, ఆంధ్రుల సాహిత్యం అంతగా ఆంగ్లంలోనికి ఎక్కలేదు గనుక, ఇతరులు నాలుగు పేర్లనైనా మన కవులలోనుంచి విని ఉండని దుస్థితి ఎందుకు కలగాలి?

ఏ ఫ్రెంచో, జర్మనో నేర్చుకోగల వారికి మన భాషలే నేర్చుకోవడం బ్రహ్మవిద్య అవుతున్నదా?

• • •

మరి, ఆ ఆంగ్లస్థానంలో హిందీని పెట్టుకొని తద్వారా మిగత భాషలలోని విషయపరంపరను తెలుసుకోవచ్చునన్న భావం కూడా అంత అభిలషణీయం కాదు.

మిగత భాషల లాగే హిందీని నేర్చుకోవచ్చు. అంతేకాని, అన్ని తోడి భారతీయ సాహిత్యాలనూ హిందీలో చదువుకున్నా అదికూడా పరోక్ష పరిచయమే అవుతుంది కదా?

హిందీని అందరూ జాతీయభాషగా నేర్చుకుంటే నేర్చుకుంటారు.

ఏ కవిత్వంలాంటి సారస్వతశాఖనో ఎంత మంచి అనువాదాలద్వారానైనా గ్రహించగలిగే ఏ శతాంశమో, సహస్రాంశమో మాత్రమే.

మాటకి మారుపోల్చు అందరి సారస్యం తెలుసుకోవా లనుకున్నప్పుడు అందరి మాధుర్యం సరానరి ఆస్వాదించాలనుకున్నప్పుడు ఆ భాషలే నేర్చుకోవాలి.

అదంత కష్టంకానప్పుడు ప్రయత్నించ పోవడం దేనికి?

• • •

మరొకటి కనీసం దాక్షిణాత్యమైన ఆంధ్రుల కన్నడం,తమిళం, కర్ణాటకులు తమిళం, తెలుగూ వీరందరూమలయాళం—ఇలా నేర్చుకోవడమైనా లేదు.

నిజానికి తెలుగు సాహిత్యంతో, భాషతో ఈ భాషలకున్న సాపత్యం, సాన్నిహిత్యం, సారూప్యం కూడా చాలా హెచ్చు.

ఒకప్పుడు కన్నడం తెలుగును, తమిళం కన్నడాన్ని, మలయాళాన్ని ఇలా ఎంతగానో ప్రభావితం చేశాయి.

మన ప్రాచీన కావ్యాలలోని ఎన్ని పదాలో, పదర్థాలో తోడి కన్నడం, తమిళం వస్తే సులువుగ తెలిపోయే వీలున్నది.

అలనాడు కర్ణాటాంధ్రులు,వానిలోని కవులు కళాకారులూ ఎంతగానో కలసి మెలసిపోయి ఉండేవారు.

మరిప్పు డిలా ఇంతగా దూరమై పోవడం ఎందుకు? ఎక్కడికక్కడ తోడివారిని తూలనాడడం, వారిని కించపరచడం, లేదా తక్కువగా చూడడం—విభిన్నతలూ, విభేదాలూ, విద్వేషాలు దాకా పెరిగిపోవడం ఇవన్నీ ఇలా ఎవరిదారిని వారు పడిపోవడంవల్ల రోజురోజూ పెరిగిపోవడం లేదా?

ఇంత దగ్గరిభాషలు, ఇంత సన్నిహిత సాహిత్యాలూ ఒకరి నొకరు తెలుసుకోవడం ఎంత సులువు?

• • •

ఇందుకు ఈ నమ్మెక్యాధికారులు చేయ్యవలసిన పనులూ కొన్ని ఉన్నవి.

పరస్పరం భారతీయభాషల సమర్థ్యయనానికి కావలసినన్ని స్వయంశిక్షణావాచకాలను ప్రచురించాలి.

ఒకరి సాహిత్యాన్ని మూర్చి మరొకరి వర్తికలో విరివిగా—ఇప్పటికంటె విరివిగా— ప్రచురింపవలెను.

భారతీయ భాషలలో ద్విభాషా (త్రిభాషా) కోశాలు చాలా ప్రచురించేటట్లు చూడాలి.

ఎక్కడికక్కడ యువజనులు నేర్చుకొనేందుకు వీలుగా విభిన్న భాషలు నేర్పే పాఠశాలలలో విద్యాలయాలలో విరామ సమయాలలో చదువుకునేందుకు అనువుగా ఏర్పరచాలి.

భారతీయ భాషా సాహిత్యాల సమాన ధర్మాలను ఎత్తిచూపే గ్రంథాలు, కరపత్రాలు, వ్యాసాలు విరివిగా వెలువడేటట్లు చూడాలి.

ఇలాంటివెన్నో జరిగితేగాని అందరూ అన్ని భాషలూ నేర్చుకునేందుకు ఆస చూపరు.

అందుకు తగిన వాతావరణం కల్పించవలసిన నేటి సాహిత్యకారులు, సాహిత్య పిపాసులు, విద్యావేత్తలు.

—విశ్వం.

ఇండో-పాక్ చర్చలు ఫలించగలవని తోచదు

పాకిస్తాన్ విదేశాంగ మంత్రి శ్రీ భుట్టో ప్రకటన

రావల్పిండి, ఫిబ్రవరి 23:—

కాశ్మీర్ సమస్యపై నాల్గవసారి కలకత్తాలో జరుగనున్న ఇండియా పాకిస్తాన్ సంభాషణల ఫలితాలపట్ల తన కేమీ ఆశాభావం కనిపించడంలేదని పాకిస్తాన్ విదేశవ్యవహారాలశాఖామంత్రి శ్రీ భుట్టో నిన్న యిచ్చిన పత్రికా విలేఖరులతో ప్రసంగిస్తూ ప్రకటించారు.

ఫలితం ఏమైనప్పటికీ, సమస్యపై ఒకపరిష్కారం కుదరదానికి "మనం సంప్రతింపులు కొనసాగించవలసి వుంటుం"దని ఆయన అన్నారు.

చైనా—పాకిస్తాన్‌ల సరిహద్దు ఒడంబడికవల్ల అమెరికా పాకిస్తాన్ సంబంధాలలో ఏమైనా మార్పురాగలదా అని విలేఖరులు ప్రశ్నించగా, పాకిస్తాన్ సూత్రప్రాయంగా చైనాతో ఒడంబడిక కుదుర్చుకొన్నదని అమెరికాకు తెలుసునని, ఒడంబడికపై సంతకాలుపెట్టడం మామూలుగా జరిగే వ్యవహారమే అని ఆయన సమాధానం ఇచ్చారు.

పాకిస్తాన్‌లోని అమెరికా రాయబారి ఇటీవల డక్కా ప్రెస్‌క్లబ్‌లో కావించిన ప్రసంగాన్నిపత్రికలు అపార్థద్యోతకంగా ప్రకటించి వ్యాఖ్యానించాయని, పాకిస్తాన్ ఆంతరంగికవ్యవహారాలలో ఆయన జోక్యం కలిగించుకొంటున్నట్లు ఆయన్ని విమర్శించాయని శ్రీ భుట్టో పేర్కొన్నారు.

తూర్పుపాకిస్తాన్ అమెరికాలమధ్య యిప్పటికంటె ఎక్కువ సహకారం నెలకొనేటట్లు తాను ప్రయత్నించగలనని అమెరికా రాయబారి డక్కా ప్రెస్ క్లబ్‌లో అన్నట్లు చెప్పబడుతున్నది.

కేంద్రప్రభుత్వంతో సంబంధంలేకుండా, తూర్పు పాకిస్తాన్‌కు అమెరికా తనంతటతాను సహాయం చేయగలనని అమెరికా రాయబారి ప్రకటననుబట్టి అర్థమౌతున్నట్లు తూర్పుపాకిస్తాన్ నాయకులు, గవర్నర్, మంత్రులు వ్యాఖ్యానించారు.

చైనాప్రధాని చౌ—ఎన్‌లైని పాకిస్తాన్ సందర్శించవలసిందిగా ఆహ్వానించగలరా అని విలేఖరులు ప్రశ్నించగా దీన్నిగురించి యిప్పుడిప్పుడే చెప్పడం మంచిది కాదని ఆయన సమాధానం చెప్పారు. పాకిస్తాన్ చైనా విర్యర్థ ఒడంబడికను గురించి తాను చైనా నాయకులతో చర్చించే విషయమ్మై తానేమీ చెప్పజాలనని ఆయనమరొక ప్రశ్నకు సమాధానమిచ్చారు.

భారత శాస్త్రపరిశోధన, సాంస్కృతిక వ్యవహారాల శాఖామంత్రి ప్రొఫెసర్ హుమయూన్ కబీర్, బల్గేరియా విద్యా, సాంస్కృతిక వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ గానోచ్ గనేవ్ ఢిల్లీలో ఈ నెల 20 వ తేదీని భారత-బల్గేరియా సాంస్కృతిక ఒప్పందంపై సంతకాలుచేసినప్పటి చిత్రం

ఇండియాలో మిగ్ విమానాల ఫ్యాక్టరీ

రష్యా వివరణ

మాస్కో, ఫిబ్రవరి 23:— ఇండియాకు భారీ ఎత్తున రష్యా సైనిక సామగ్రిని సరఫరా చెయ్యగలదంటూ కొన్ని విదేశ పత్రికలు ప్రచురించిన వార్తలను పేర్కొని సోవియెట్ వార్తా సంస్థ టాస్ అసలు పరిస్థితిని స్పష్టీకరించింది.

"విమానిక సాంకేతిక సహకారంపై కుదిరిన ఒడంబడికలను పురస్కరించుకొని ఇండియా మిగ్ పైటర్ విమానాలు నిర్మించుకొనడానికి ప్లానులువేసి ఒక ఫ్యాక్టరీని నిర్మించి యివ్వగలదని, 1963 లో ఆరు మిగ్ 21 విమానాలను 1964 లో ఆరు మిగ్ విమానాలను అందజేయడానికి కూడా ఈ ఒడంబడికలు నిర్దేశించబడినవని టాస్ అన్నది.

సరిహద్దు స్తంభం తొలగింపు

రంగమతి డిప్యూటీ కమీషనరు కు త్రిపురజిల్లా మాజిస్ట్రేటు ఆక్షేపణ

అగర్తాలా, ఫిబ్రవరి 23:— భగవన్‌తిల్లా వద్ద ఒక సరిహద్దు స్తంభాన్ని కొంతమంది పాకిస్తానీ పౌరులు కొన్నిరోజుల క్రితం తొలగించిన సందర్భంలో తూర్పు పాకిస్తాన్‌లోని రంగమతి డిప్యూటీ కమిషనర్‌కు త్రిపుర జిల్లా మాజిస్ట్రేటు తీవ్రమైన ఆక్షేపణ నందజేశారు.

వివాదగ్రస్త ప్రాంతమైన జలైయాలో పాకిస్తాన్‌అధికారులు తమ పౌరులకు భూములను ప్రత్యేకించి నందుకు కూడా జిల్లా మాజిస్ట్రేటు ఆక్షేపణ తెలియజేశారు.

ఇండియా స్టెర్లింగ్ నిల్వలు

రు. 100 కోట్ల పరిమితిని దాటిన పరిస్థితి

(ఆంధ్రప్రభ విలేఖరి)

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23:— కొన్ని నెలల తరువాత మొదటిసారిగా ఇండియా స్టెర్లింగ్ నిల్వలు—గతవారం నూరుకోట్ల రూపాయల పరిమితిని దాటింది. ఫిబ్రవరి ఎనిమిదవ తేదీన 95—17 కోట్ల రూపాయలవరకు స్టెర్లింగ్‌నిల్వలుండగా 15 వ తేదీకి 105—08 కోట్ల రూపాయలవరకు స్టెర్లింగ్ నిల్వలు పెరిగాయి.

జనవరి నెలలో ఎగుమతులు ఎక్కువకావడం వల్లనే స్టెర్లింగ్ నిల్వలు పెరిగాయి. ఈ నెలలో కూడా ఎగుమతులు మామూలుగానే జరిగినందువల స్టెర్లింగ్ నిల్వలుపడిపోలేదు.

జనవరిలో 62.5కోట్ల రూపాయలకు దిగుమతులు జరిగాయి. 1962 జనవరిలో జరిగిన ఎగుమతుల కంటె 5.5 కోట్లరూపాయలు ఈ ఎగుమతులు ఎక్కువ. 1962—63 మొదటి పది నెలలోనూ 1961—62 మొదటి పది నెలలో కంటె 16.5 కోట్ల రూపాయలు ఎక్కువగా ఎగుమతులు జరిగాయి. కాని దిగుమతులలో మాత్రం పెద్ద మార్పులేదు.

రక్షణ పరికరాల ఉత్పత్తి సమన్వయ సంఘం

ఉన్నతస్థాయిలో ఏర్పాటు

(ఆంధ్రప్రభ విలేఖరి)

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23:—రక్షణపరికరాల ఉత్పత్తి వరకూ, వివిధమంత్రిత్వ శాఖలమధ్య సమన్వయ సాధన నిమిత్తం ఉన్నత స్థాయిలో శ్రీ టి. టి. కృష్ణమాచారి రక్షణమంత్రి శ్రీ చవాన్ హోం మంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రిలతో కలిపి ఒక కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీ సమావేశం నేడు మొదటిసారిగా జరిగింది. అమెరికా,కామన్వెల్తు దేశాల సైనికప్రతినిధులు అమెరికానుండి ఉత్పత్తి వ్యవహారాల అధికారులు మన దేశాన్ని దర్శించిన తరువాత ఈ కమిటీకి ప్రాధాన్యత పెరిగింది.

ఏలూరులో లారీ ప్రమాదం

ఏలూరు, ఫిబ్రవరి 23:— ఏలూరు మెయిన్ బజారులో నేటి ఉదయం 9 గంటలకు దారుణమైన లారీ ప్రమాదం సంభవించింది. 14 సంవత్సరాల బాలుడొకడు లారీ, గోడల మధ్య బాగా చితికిపోవడం జరిగింది. ఈ ప్రమాదకరమైన పరిస్థితిలో గాయపడిన బాలుని ఆసుపత్రిలో చేర్చారు.

ఆస్పత్రిలో మరణ వాఙ్మూలాన్ని కూడా తీసుకున్నారు. లారీ డ్రైవర్‌ను పోలీసులు అరెస్టు చేశారు. కాని తరువాత జామీనుపై అతనిని వదలిపెట్టారు. ప్రస్తుతం ఆస్పత్రిలో బాలుని పరిస్థితి ప్రమాదకరంగా లేదని తెలుస్తున్నది.

దెందులూరువద్ద లారీ ప్రమాదం

ఏలూరు, దెందులూరుల మధ్య గ్రాండ్ ట్రంక్ రోడ్డుమీద ప్రయాణిస్తున్న సందర్భంలో ఒక లారీ చెట్టుకి ఢీకొంది. లారీ బాగా దెబ్బతిని పోయింది కాని, డ్రైవర్ ప్రమాదం నుండి జాగ్రత్తగా తప్పుకొన్నాడు. కాని లారీ క్లీనర్ కాలు విరిగిపోయింది.

పాక్ ప్రయోజనాల రక్షణకు శ్రీ భుట్టో హామీ

చైనాతో ఒడంబడికవల్ల ఇండియాతో చర్చలకు ప్రమాదం ఏమీ లేదట

కరాచీ, ఫిబ్రవరి 23:— చైనాతో సరిహద్దు ఒడంబడికపై సంతకాల సమయంలో పాకిస్తాన్ 'ప్రయోజనాలు'' పూర్తిగా కాపాడబడగలవని పాక్ విదేశాంగ మంత్రి శ్రీ జడ్ ఎ. భుట్టో నేడు యిక్కడ అన్నారు. రావల్పిండినుండి ఇక్కడకు రాగానే విమానాశ్రయంలో మాట్లాడుతూ ఆయన పైవిధంగా అన్నారు.

శ్రీ భుట్టో రేపు సాయంత్రం పెకింగ్‌కు బయలుదేరి వెడతారు. 27,28 తేదీలలో ఒడంబడికపై సంతకాలు జరుగుతాయి.

చైనాతో ఒడంబడిక ఫలితంగా హుంజాలోని మూడువేల చదరపుమైళ్ళ భాగాన్ని పాకిస్తాన్ వదలుకోవలసి వస్తున్నమాట నిజమేనా అని ప్రశ్నించగా, సంతకాలు జరిగిన తరువాత ఒడంబడిక వివరాలు బయటపడగలవని శ్రీ భుట్టో అన్నారు. ఒడంబడికపై విరికి తోచిన అభిప్రాయాలను వారు వెల్లడించవచ్చునని, ఆయన అన్నారు.

చైనాతో ఒడంబడికవల్ల ఇండియాతో కరాచీలో జరిగే చర్చలకు ప్రమాదం కలిగే అవకాశం కలదా అని ప్రశ్నించగా అలాంటిదేమీ వుండదని భావిస్తున్నానని పాక్ విదేశాంగ మంత్రి అన్నారు. మొదటి మూడు సమావేశాల వలె నాలుగవ సమావేశంలో కూడా కాశ్మీర్‌పై సుహృద్భావ వాతావరణంలో చర్చలుకొనసాగగలవని అన్నారు.

చైనాతో సరిహద్దు ఒడంబడికపై సంతకాలు జరగడానికి అకస్మాత్తుగా నిర్ణయం జరుగలేదని శ్రీ భుట్టో వివరించారు. చౌ ఎన్—లైను పాకిస్తాన్‌కు రావలసిందని ఆహ్వానిస్తారా అన్న ప్రశ్నకు సమాధానమిస్తూ, విదేశాంగ మంత్రిగా మాత్రమే పెకింగ్‌కు తాను వెడుతున్నానని శ్రీ భుట్టో అన్నారు.

తూర్పు పాకిస్తాన్ గవర్నర్‌చే ఆర్డినెన్సు ప్రకటన

ప్రభుత్వోద్యోగుల సమ్మె ప్రయత్నాన్ని నివారించడంకోసం

ఢాకా, ఫిబ్రవరి 23:— ప్రభుత్వోద్యోగుల సమ్మెలను నిషేధించే అధికారాన్ని రాష్ట్రప్రభుత్వానికిచ్చే ఒక ఆర్డినెన్సును తూర్పు పాకిస్తాన్ గవర్నర్ ప్రకటించారు.

ఎక్కువవేతనాలకోసం వచ్చే ఏప్రిల్ 10వ తేదీనుంచి సమ్మె చెయ్యడానికి సివిల్ ఉద్యోగుల అసోసియేషన్ నిర్ణయించిన వెంటనే ఈ ఆర్డినెన్సు ప్రకటించబడింది. ఈ అసోసియేషన్ మార్చి అయిదవ తేదీని అధికారులకు సమ్మె నోటీసుగా అందజేస్తుంది.

తక్షణమే అమలుకువచ్చిన ఈ ఆర్డినెన్సు ప్రకారం తప్పుచేసినవారికి ఏడాదివరకు కఠినశిక్ష వెయ్యిరూపాయలవరకు జరిమానావిధించవచ్చు. ప్రభుత్వం ప్రజాశాంతిభద్రతలరక్షణపై మూడు నెలలపాటు సమ్మెలను నిషేధించవచ్చునుకూడా.

విజయవాడలోని పోలీస్ గ్రౌండ్సులో జిల్లా కలెక్టరు శ్రీ ఎస్. ఎ. కరీం అధ్యక్షతను పోలీస్ ట్రెయినింగ్ విన్యాసాలు 24 వ తేదీ సా. గం. 4—30 లకు జరుగుతవి. శ్రీమతి జి. ... బహుమతులు పంచుతారు.

నదీజలాల సమస్య సత్వర పరిష్కారం

జాతీయసమైక్యతా రక్షణకు అత్యవసరమని లోకసభలో శ్రీమతి లక్ష్మీకాంతమ్మ హెచ్చరిక

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23:—

జాతీయ సమైక్యతా పరిరక్షణకై పక్షపాతం చూపిస్తున్నదన్న అపప్రథ తొలగించుకొని కేంద్రప్రభుత్వం నదీజలాలవివాదం తక్షణం పరిష్కరించవలసి ఉన్నదని శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ (కాంగ్రెస్-ఆంధ్ర) నిన్న లోకసభలో రాష్ట్రపతి ప్రసంగంపై మూడవనాటి చర్చలో ప్రసంగిస్తూ ఉద్ఘాటించారు.

కాశ్మీర్ సమస్యాపరిష్కార విషయంలో ఎట్టి విదేశీ వత్తిడులకు లొంగరాదని, చైనీస్ దాడి పీడ తొలగించడానికి యుద్ధసన్నాహ కృషి నిర్విరామంగా జరపాలని రాష్ట్రపతి ప్రసంగంపై లోకసభలో నిన్న మూడవనాడు జరిగిన చర్చలో పలువురు సూచించారు.

చైనాపై తీవ్రతరమైన వైఖరి వహించాలని ప్రతిపక్షసభ్యులు సూచించారు.

ఒక కమ్యూనిస్టు సభ్యుడు తన ప్రసంగమంతా దాదాపు చైనీస్ దురాక్రమణదారులను విమర్శించడానికే వినియోగించారు.

శ్రీ హేమ్‌బారువా (పి.యస్.పి.) చైనీస్ దురాక్రమణ ప్రతిఘటనకు వలసిన దైహిక, మానసిక చైతన్యం, జాగృతి ప్రభుత్వానికి లేవని విమర్శించారు. కొలంబో ప్రతిపాదనలను ఆమోదించడం అప్రతిష్ఠాకర మన్నారు. చైనీస్ వైఖరినిబట్టి చూస్తే కొలంబో సూచనలకు కట్టుబడి వుండాల్సిన పరిస్థితి మనకూ లేదనే ప్రస్తుతం చెప్పవలసి వుంటుందని శ్రీ హేమ్ బారువా వ్యాఖ్యానించారు.

శ్రీమతి యశోదారెడ్డి (కాంగ్రెస్—ఆంధ్ర) కాశ్మీర్ ప్రతిపత్తిని మార్చడానికి విదేశాలు వత్తిడి చేసేఅవకాశం మనం అసలు యివ్వరాదని సూచించారు. ఇతరుల ఆజ్ఞలను మనం శిరసావహించ జాలమని ఆమె వక్కాణించారు.

శ్రీ సరుజపాండే (కమ్యూనిస్టు) కమ్యూనిస్టుల పట్ల ప్రభుత్వవైఖరిని కఠినంగా విమర్శించారు. జెయిల్లో ఉన్నా, బయట ఉన్నా దేశస్వాతంత్ర్య గౌరవ రక్షణలో కమ్యూనిస్టులు మరెవ్వరికీ తీసిపోరని ఆయన అన్నారు.

స్వయంశక్తిపై ఆధారపడడం అత్యవసరమని, అయితే మిత్రదేశాల సహాయంకూడా స్వీకరించ తగునని కేవలం విదేశాలు సహాయంచేస్తే తప్ప ఇండియా మనజాలదనే అపకీర్తి కొనితెచ్చుకొనరాదని శ్రీ కె. సి. పంత్ (కాంగ్రెస్) వివరించారు.

శ్రీమతి లక్ష్మీకాంతమ్మ (కాంగ్రెస్—ఆంధ్ర) జాతీయసమైక్యతాపరిరక్షణకుఅంతర్రాష్ట్రీయ నదీజలాల వివాదం త్వరితగతిని పరిష్కరించాలని సూచించారు. కేంద్రం ఏదో ఒక రాష్ట్రాన్నే అభిమానిస్తున్నదనే అనుమానాలకు బొత్తిగా తావు లేకుండా చేయాలని ఆమె వక్కాణించారు.

శ్రీ బి.యస్. సింగ్ (స్వతంత్ర) ప్రస్తుతం భారతదేశం తటస్థవిధానం అవలంబించడంలో అర్థంలేదని, పశ్చిమరాజ్యాల సాయంతో సైనిక బలాలు పెంచి పటిష్ఠం చేసుకోవాలని వాదించారు. శ్రీ ఎం. పి. స్వామి కాంగ్రెస్ కష్ట నష్టలకు గురి అవుతున్న చేనేత పరిశ్రమకు ప్రభుత్వం సహాయం చేయాలని సూచించారు.

బార్కేలో తిరిగి భూమి ప్రకంపనం

కొత్తగా నష్టమేమీ జరగలేదట

బెంఘాజీ,(లిబియా), ఫిబ్రవరి 23:—నిన్న దారుణ భూకంపం సంభవించిన అనంతరంతిరిగి గతరాత్రి బార్కేనగరంవద్ద భూమి కంపించినట్లు తెలియవచ్చింది. అయితే మళ్లీ ఎట్టినష్టంవాటిల్లలేదు. నిన్నటి భూకంపంలో 300 మందిదుర్మరణం పాలైనట్లు అధికారరీత్యా ప్రకటించబడింది. నగరంలో ఇళ్లు లన్నీ కూలిపోయాయి. చాలా మంది ఏమైనదీకూడా తెలియడంలేదు. 2000 మంది నిరాశ్రయులైనారు.

లిబియాలో అత్యవసర పరిస్థితి ప్రకటించబడింది. బ్రిటిష్, అమెరికన్ దళాలు విమానాల త్వరితగతిని అవసర కార్యక్రమములు నిర్వహిస్తున్నాయి.

రాష్ట్రపతి సానుభూతి సందేశం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23:— లిబియాలో సంభవించిన దారుణమైన భూకంపంలో విపరీత ఆస్తి, ప్రాణనష్టాలు కలిగినందుకు లిబియా ప్రెసిడెంటుకు రాష్ట్రపతి తమసానుభూతిని తెలియజేస్తూ ఒకసందేశం పంపించారు.

'భారత ప్రజలపక్షాన, ప్రభుత్వపక్షాన విశేష ప్రాణ నష్టానికి, ఆస్తినష్టానికి గురిఅయిన లిబియా ప్రజలకు నేను మా ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నాను' అని రాష్ట్రపతి ఆసందేశంలో పేర్కొన్నారు.

త్రిపుర అభివృద్ధికి ఏటా కేంద్రంచేసే రు. 11 కోట్లు ఖర్చు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23:— త్రిపుర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ప్రతిఏటా సగటున 11 కోట్లు ఖర్చుపెడుతున్నది. ఇది త్రిపుర రాబడికంటె 20 రెట్లు ఎక్కువ.

మొన్న యిక్కడ కేంద్ర హోంమంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి అధ్యక్షతను, త్రిపుర పరిపాలక సలహా సంఘం సమావేశం జరిగింది. సలహా సంఘం సమావేశం యికముందు జరగదు. ఇదే ఆఖరు సమావేశం. త్రిపురప్రాంత రాబడి ముఖ్య విషయాలను చర్చించడానికి త్రిపురకు స్వంత అసెంబ్లీ, కౌన్సిల్ ఏర్పడగలవు.

ప్రజల అభివృద్ధికొరకు అసెంబ్లీ, కౌన్సిల్ చక్కగా పనిచేయగలవని తా నాశిస్తున్నట్లు శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి ప్రకటించారు. రానున్న ఆర్థిక సంవత్సరంలో వరదల నిరోధక చర్యలు గైకొనబడగలవని, కుమార్‌ఘాట్ వద్ద పారిశ్రామికవాడ నెలకొల్పబడగలదని సభ్యులకు తెలియచేయబడింది.

భారతీయ చలన చిత్రాలనునిషేధించాలి

ప్రభుత్వానికి పాకిస్తాన్ సినీ కళాకారుల అభ్యర్థన

రావల్పిండి, ఫిబ్రవరి 23:— పాకిస్తాన్‌లో భారతీయ చలనచిత్రాలను ప్రదర్శించరాదని యిక్కడి చలనచిత్ర కళాకారులు, నిర్మాతలు, సాంకేతిక నిపుణులు లాహోరు నగరం వీధులలో నిన్న సాయంత్రం ఒక వూరేగింపు జరిపారు. భారతీయ చిత్రాలను బహిష్కరించ వలసిందని సినిమా థియేటర్ యజమానులను ప్రజలను కోరే జెండాలు వూరేగింపులో ప్రదర్శించబడ్డాయి. గవర్నర్ భవనం ఎదుట కూడా వీరు ఒక ప్రదర్శనం జరిపారు. ఢాకా హైకోర్టు భారతీయ చిత్రాల ప్రదర్శనకు అనుమతినిస్తూ ఒక తీర్పు ఇవ్వవచ్చునని వీరు భయపడుతున్నారు. అయిదేళ్లపాటు భారతీయ చిత్రాలను నిషేధించాలని వీరు యిప్పుడు వాదిస్తున్నారు.

విజయవాడకు గవర్నర్ రాక

మార్చి 3 వ తేదీని

చింతలపూడి, ఫిబ్రవరి 23:— ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ శ్రీనగేశ్ విజయవాడకు, బందరుకు రాగల అనుకున్నట్లు మార్చి 2, 3 తేదీలలోకాక 3, 4 తేదీలలో రాగలరు. విజయవాడకు 3 వ తేదీన, బందరుకు 4 వ తేదీన రాగలరు.

ఢిల్లీనుంచి పెకింగ్‌కు స్నేహయాత్రదళం

శ్రీ శంకరరావ్ దేవ్ నాయకత్వాన త్వరలోనే పయనం

అల్హాబాద్, ఫిబ్రవరి 23:— మార్చి మొదటి తేదీన ఢిల్లీలోని గాంధీజీ సమాధివద్దనుంచి బయలుదేరనున్న "ఢిల్లీ—పెకింగ్ స్నేహయాత్ర" దళానికి సర్వోదయ నాయకుడు శంకరరావు దేవ్ నాయకత్వం వహిస్తారు.

సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ కూడా ఈ బృందంతోపాటు బయలుదేరి 400 మైళ్ళవరకు సాగనంపి వస్తారు.

ఈ బృందంలో బ్రిటన్, జపాన్, అమెరికాలకు చెందిన ప్రసిద్ధసంస్థల ప్రతినిధులుఉన్నారు.

ఏలూరులో అగ్ని బాధితులకు ప్రభుత్వ సహాయం

కలెక్టర్‌చే రు. 9,700 మంజూరు

(ఆంధ్రప్రభ విలేఖరి)

ఏలూరు, ఫిబ్రవరి 23:— పశ్చిమగోదావరి జిల్లా కలెక్టరు శ్రీ జి. ఆర్. నాయర్ అగ్ని ప్రమాదం వల్ల నష్టపోయిన కుటుంబాలకు సహాయంగా 9,700రూపాయలను నిన్న మంజూరు చేశారు. 323 కుటుంబాలకు ప్రతికుటుంబానికి 30 రూపాయల చొప్పున ఈ మొత్తాన్ని పంచిపెట్టారు.

శ్రీ బి. అప్పలస్వామిఅధ్యక్షుడు, శ్రీ ఏ. అప్పలస్వామి కోశాధికారిగా ఏర్పాటయిన అనధికార సంఘంవారు అగ్ని బాధితుల సహాయార్థం 3,600రూపాయల నగదును, రెండువేలవెదుళ్లను సేకరించారు. అగ్నిబాధితులకు అనధికార సంఘంవారు వెదుళ్లను అవసరమైన సామగ్రిని పంచిపెట్టారు.

విజయవాడలో అగ్ని ప్రమాదాలు

30 పాకలు దగ్ధం

(ఆంధ్రప్రభ విలేఖరి)

విజయవాడ, ఫిబ్రవరి 23:— విజయవాడలో నేటి మధ్యాహ్నందుర్గాఅగ్రహారంలో అగ్నిప్రమాదం జరిగినందున విద్యుచ్ఛక్తి తీగలు తెగిపోయి, పట్టణంలోని చాలా ప్రాంతాలకు విద్యుచ్ఛక్తి సరఫరా ఆగిపోయింది. విద్యుచ్ఛక్తి శాఖవారు చురుకుగా మరమ్మత్తు పనులుసాగించిన పిమ్మట అయిదు గంటలకుగాని విద్యుచ్ఛక్తి సరఫరా ప్రారంభం కాలేదు.

మధ్యాహ్నం 1—30గంటలకు 20 పాకలు అగ్నిప్రమాదంవల్ల దగ్ధమయ్యాయి. మొత్తం ఆరు వేల రూపాయల ఆస్తి ఈ ప్రమాదం వల్ల నష్టమయింది. కాని అదృష్టవశాత్తూ ఎవరూ మరణించలేదు. ఒకరు మాత్రం విద్యుచ్ఛక్తి తీగతగిలి గాయపడడం జరిగింది.

సాయంత్రం సత్యనారాయణపురం స్టేషన్ సమీపంలో గడ్డివాముతగలబడిపోయింది.

విజయవాడకు 20మైళ్ల దూరంలో వున్న గొట్టుముక్కల గ్రామంలో నేడు అగ్నిప్రమాదం జరిగినట్లు వార్త అందింది. ఆరు పాకలు,ఒక పొగాకుబ్యారన్, రెండు పశువుల కొట్టాలు అగ్నిప్రమాదంవల్ల దగ్ధమయ్యాయి. మొత్తం మూడువేల రూపాయలఆస్తి నష్టమయింది. అగ్నిమాపకదళంవారు వెంటనే వెళ్లి అగ్నిని చల్లార్చారు.

ఏలూరులో గడియారాల దుకాణం సోదా

అక్రమ రవాణావస్తువుల స్వాధీనం

ఏలూరు, ఫిబ్రవరి 23 ఏలూరు సెంట్రల్ ఎక్సైజ్ సిబ్బందిఇక్కడ మెయిన్ బజారులోని ఒక గడియారముల షాపును నిన్న ఉదయం 12గం. నుంచి రాత్రి 8 గం.వరకు సోదాచేసి ఏడు రిస్టువాచీలు, రెండు గడియారపుగొలుసులు అక్రమ రవాణా వస్తువులనే ఆరోపణపై స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తున్నది.(మ.వి)

విజయవాడ గాంధీనగర్‌లోని ఎన్. జి. ఓ కార్యాలయంలో 24 వ తేదీ సా. గం. 5 లకు ఇక్కడ తాసిల్దారుగా ఉన్న శ్రీ ఎం. రాజారావు డిప్యూటీ కలెక్టరుగా ప్రమోషన్ అయిన సందర్భంలో ఆయనకు పట్టణ యువజన కాంగ్రెస్ సంఘం స్థానిక ఫైర్‌ఫుడ్ మర్చంట్సు అసోసియేషన్ సన్మాన సభ జరుపుతున్నారు.

నేపాల్‌లో పశుపతీనాథ స్వామికి క్షీరాభిషేకం

శివరాత్రి సందర్భంగా వేలాది యాత్రికుల రాక

ఖాట్మండూ, ఫిబ్రవరి 23:—నిన్న మహాశివరాత్రి పర్వదినాన ఇక్కడ ఖాట్మండూలో భాగ్మతీ నదీతీరానగల ప్రసిద్ధ దేవాలయంలోని పశుపతినాథస్వామికినేపాల్‌నుంచి, భారతదేశంలోని వివిధ ప్రాంతాలనుంచి వచ్చిన వేలాది యాత్రికులు క్షీరాభిషేకంచేశారు.

స్వామికి అభిషేకించబడిన ఈ క్షీరం పవిత్ర భాగ్మతీ నదిలోనికి ప్రవహించింది.

నిన్న మధ్యాహ్నం నేపాల్‌రాజు మహేంద్ర సైనికదళంతో విచ్చేసి తుపాకులు ప్రేలుస్తూ శివునకు సైనికవందన సమర్పణ కావించారు. మంత్రులు, విదేశ దౌత్య ప్రతినిధులు కూడ ఈ ఉత్సవానికి హాజరైనారు.

ఉభయ గోదావరులకు అగ్రతాంబూలం

హైదరాబాద్, ఫిబ్రవరి 23:— తూర్పు గోదావరి రు 37 లక్షలు, పశ్చిమ గోదావరి రు 32 లక్షలు జాతీయ రక్షణ నిధి సేకరించి ఆంధ్రప్రదేశ్ జిల్లాలలో అగ్రతాంబూలం అందుకున్నాయి.స్వర్ణదానంలోపశ్చిమగోదావరిజిల్లాఅగ్రస్థానం పొందుతున్నది. 10,000 గ్రాముల బంగారం ఈజిల్లా రక్షణ నిధికి సమర్పించింది.

ఇంతవరకు రాష్ట్రం మొత్తంమీద వసూలయిన రు 3.7 కోట్లలోను 4 సర్కారు జిల్లాలు కలసి ఒక కోటిరూపాయలు సేకరించాయి. కాగా 3,000 గ్రాముల బంగారంలోను 26,000 గ్రాముల బంగారం ఈ నాలుగు జిల్లాలు సమర్పించాయి.

విశాఖజిల్లా రు 28 లక్షలు సేకరించింది. అన్నిటిలోనికి తక్కువ వసూళ్లు హైదరాబాద్ నగరంలో జరిగాయి. అయితే స్వర్ణ నిధి సేకరణలో రెండవస్థానం వహిస్తున్నది. హైదరాబాద్ 9,000 గ్రాముల బంగారం సేకరించింది.

సహకార డిపోల స్థాపనకై మునిసిపల్ ఉపాధ్యాయులకు ఆర్థిక సహాయం

అందజేయాలని మంత్రికి విజ్ఞప్తి

విజయవాడ, ఫిబ్రవరి 23:— వినియోగదార్ల సహకార డిపోలకు ఆర్థిక సహాయ సౌకర్యాలను మునిసిపాలిటీలక్రింద పనిచేసే ఉపాధ్యాయులకు కూడా వర్తింపచేయాలని కోరుతూ రాష్ట్ర ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డికి ఆంధ్రప్రదేశ్ మునిసిపల్ ఉపాధ్యాయుల సంఘం తరఫున ఒక మెమోరాండం సమర్పించబడింది.

ఉపాధ్యాయులు చెల్లించే వాటా ధనానికి సమానంగా మునిసిపాలిటీలు కూడా డిపోలకు అవసరమైన పెట్టుబడిని సమకూర్చాలని ప్రభుత్వం ఆదేశాలు యివ్వాలని మెమోరాండంలో కోరారు. మునిసిపల్ ఉపాధ్యాయుల సంఘం కార్యదర్శి శ్రీ శంకర కృష్ణమూర్తి ఈ మెమోరాండంను మంత్రికి సమర్పించారు.

కృష్ణాజిల్లా కాంగ్రెస్ వ్యవహారాలు

పరిష్కారానికి శ్రీ భార్గవ సూచనలు

చింతలపూడి, ఫిబ్రవరి 23:— కృష్ణాజిల్లా కాంగ్రెస్ వ్యవహారాలను గురించి భార్గవ నివేదిక అఖిలభారత కాంగ్రెస్ కమిటీకి నివేదించబడింది. నివేదిక పరిశీలనలో వున్నది. అందలి అంశాలు పర్యాలోచింపబడుతున్నవి.

జిల్లా కాంగ్రెస్ కమిటీని రద్దు చెయ్యాలని భార్గవ నివేదికలో సిఫారసు చెయ్యబడలేదు. కాని, ప్రధాన కార్యదర్శి శ్రీ టి. ఎల్. నరసయ్యను మార్చాలని, ఉపాధ్యక్షులలో ఒకరిని అధ్యక్షునిగా చెయ్యాలని సూచించబడింది. మాజీ శాసనసభ్యుడు, సీనియర్ కాంగ్రెస్ ప్రముఖుడు శ్రీ మరుపిళ్ల చిట్టిని అధ్యక్షుని చెయ్యదగునని సూచింపబడింది. శ్రీ పరమేశ్వరరావును ఉపాధ్యక్షునిగాను, శ్రీ చెన్నుపాటి రామకోటయ్య ప్రధాన కార్యదర్శిగా వుండదగునని సూచింపబడింది.

కార్యవర్గంలోని ఆరు ఖాళీలకు చాలామంది కాంగ్రెస్‌వారు ఎగబడుతున్నారు. కాని, ఫిర్యాదు చేసినవారు అధ్యక్షుని, కార్యవర్గానికి ఎన్నికలు జరగాలని పట్టుపడుతున్నారు.

శ్రీ కాకాని వెంకటరత్నం, శ్రీ మండలి వెంకటకృష్ణారావు అధ్యక్ష పదవిని ఆశిస్తున్నారు.

విజయవాడలో శ్రీరామకోటి మహోత్సవాలు

24 వ తేదీ కార్యక్రమం

ఉ: 7—30 గీతాభాష్యం: శ్రీ ముదిగొండ వెంకటరామశాస్త్రి, . 12—30 పురాణం, 2—00 హరికథ: గుడిపాటి దుర్గా మహాలక్ష్మి, సా. 4—30 ఉపన్యాసములు: శ్రీ అగ్రజ సత్యనారాయణశాస్త్రి, శ్రీ జటావల్లభుల పురుషోత్తం, శ్రీ జమ్ములమడక మాధవరామశర్మ, రా. 9—00 హరికథ: శ్రీ రాజశేఖరుని లక్ష్మీపతి.

త్యాగరాజ సంగీతోత్సవములు

విజయవాడ, ఫిబ్రవరి 23:— సద్గురు సంగీతసభ యాజమాన్యమున వెలిదండ్ల హనుమంతరాయ గ్రంథాలయ హాలులో ఫిబ్రవరి 24 సాయంత్రం గం. 4—15 లకు త్యాగరాజ సంగీతోత్సవాలు శ్రీ నీలంరాజ వెంకట శేషయ్య గారిచే ప్రారంభించబడును.

శ్రీ పోలవరపు రామచంద్రరావు (అడ్వొకేట్) గారు అధ్యక్షత వహిస్తారు.

సంగీత కార్యక్రమములు:: ఆదివారం 24 సా4—45 కు శ్రీ డి. పశుపతి: గాత్రం, శ్రీ పుల్లెల పేరిసోమయాజులు: వయొలిన్, శ్రీ ఎం. రాధాకృష్ణరాజు: మృదంగం, శ్రీ నిడుమోలు రాఘవయ్య: ఘటం, రా. గం. 8—30 శ్రీమతి నిడదవోలు ప్రభావతి: గాత్రం, శ్రీ గౌరవరపు రామమోహనరావు: వయొలిన్, శ్రీ క్రొవ్విడి సీతారామ్: మృదంగం.

ఢిల్లీ, ఫిబ్రవరి 23:— లిబియాలో ఇటీవల భూకంపంవల్ల నష్టపడిన వారికి మందులు సరఫరా చేయాలని భారత ప్రభుత్వం నిర్ణయించింది.

దొంగ కరెన్సీనోట్ల కేసు

19 మందిపై ఛార్జిషీటు దాఖలు

మద్రాసు, ఫిబ్రవరి 23:— మూడు, పది, అయిదు దొంగరూపాయల నోట్లు తయారుచేసి చెలామణి చెయ్యడానికి అంతర్రాష్ట్రీయంగా జరిగిన కుట్ర సందర్భంగా 19 మందిపై మద్రాసు నగరం పోలీసుఅధికారులు నేడు ఛార్జిషీటు దాఖలు చేశారు.

ఈ సందర్భాన నిర్బంధింపబడిన21 మందిలో ఇద్దరు అప్రూవరు లైనారు.

పోలీసు కమిషనర్ కేసు వివరాలను తెలుపుతూ 300 దొంగ కరెన్సీ నోట్లు, అయిదు ముద్రణ యంత్రాలు, ఒక కటింగ్ మెషిను, వెయ్యికిపైగా పత్రాలు — సుమారు 25 వేల రూపాయల విలువగలవి స్వాధీనం చేసుకోబడినవని, మద్రాసు, మైసూరు, ఆంధ్రప్రదేశ్‌లకు చెందిన వారు 250 మందికి పైగా నిందితుల విషయంలో తమకు తెలిసిన సంగతులు చెప్పారని అన్నారు.

రామచంద్రప్ప అనే బెంగుళూరు వాస్తవ్యుని వద్ద నూరు రూపాయల దొంగ కరెన్సీ నోటు వున్నట్లు 1962 సెప్టెంబర్ 8 వ తేదీని బెంగుళూరు పోలీసులు తెలిపిన మీదట మద్రాసు సిటీ క్రైమ్ బ్రాంచి పోలీసులు కృష్ణస్వామి సుందరేశన్ అనేవారిని పట్టుకొని వారినుంచి 11 నూరు రూపాయల దొంగ కరెన్సీ నోట్లు స్వాధీనం చేసుకొన్నారని, అసిస్టెంటు పోలీసు కమిషనర్ శ్రీ ఎస్. రామలింగం కృషి ఫలితంగా మద్రాసులోని నారాయణస్వామిరాజు, సోమిరెడ్డి అనే పశ్చిమ గోదావరిజిల్లా వాస్తవ్యుడు ఈ దొంగనోట్లు చెలామణి చేస్తున్నట్లు కనుగొన్నారని శ్రీ మహదేవన్ అన్నారు.

శ్రీ సోమిరెడ్డి ఒకసారి అయిదేళ్ళ జైలుశిక్ష ననుభవించాడని 30 ఏళ్లుగా దొంగ కరెన్సీనోట్లు ముద్రిస్తున్నాడని, ఆంధ్ర మైసూర్ మద్రాసు రాష్ట్రాలలో పెక్కు చోట్ల ముద్రణ సాగిస్తూ వచ్చాడని అన్నారు.

పలమనేరు పంచాయతీబోర్డు ప్రెసిడెంటు రాధాకృష్ణన్‌కు, చిత్తూరు మాజీ మున్సిపల్ అధ్యక్షుడు శ్రీ వీరరాఘవన్‌కు తాను 210 వంద రూపాయల దొంగనోట్లు అమ్మినట్లు సోమిరెడ్డి చెప్పాడనీ, ఒక సబ్‌యిన్‌స్పెక్టర్‌ను పోలీసులు సోమిరెడ్డితోపాటు మఫ్టీలో పంపి నోట్ల కొనుగోలు బేరం పూర్తి అయిన స్థితిలో 210 వంద రూపాయల నోట్లు, కొన్ని పది, అయిదు రూపాయల నోట్లు అసిస్టెంట్ కమిషనర్ స్వాధీనం చేసుకొని, తంగవేలుచెట్టి, రాధాకృష్ణన్, వీరరాఘవన్‌లను అరెస్టు చేశారని, ఆతర్వాత మద్రాసులోను, అవంతపురంలోను నెల్లూరులోను దొంగనోట్ల ముద్రణ సాగించిన వెంకటస్వామి నాయుడు, రాఘవరావు, వరదం పాలు చెట్టి, ఆయన రెండవభార్య కృష్ణవేణి అరెస్టయినారని కమిషనర్ వివరించారు.

ఆతర్వాత సోమిరెడ్డి, నారాయణస్వామిరాజు, కణ్ణన్, బళ్లారిలో సుభాన్ అనే బీడీల వ్యాపారస్థుడు సమకూర్చిన రెండు అచ్చు యంత్రాలను, ఒక కటింగ్ మెషిన్‌ను ఉపయోగించి నోట్లు ముద్రణ సాగించారని, సెప్టెంబర్ 18 వ సుభాన్‌ను అరెస్టుచేసి, అచ్చు యంత్రాలను కటింగ్ మెషిన్‌ను స్వాధీనం చేసుకొన్నామని నారాయణస్వామిరాజు, వెంకటస్వామినాయుడు అప్రూవరు లుగా మారారని కమిషనర్ అన్నారు.

ఈ సంవత్సరము మంచి పెద్ద పంట!

ఈ వ్యవసాయదారుని దూర దృష్టివలన మంచి ఫలితములు లభించినవి! పంటలు ఇప్పుడు బాగున్నవి; మునుపటి సంవత్సరముకన్న ఫలసాయము ఎక్కువైనది. అతడు ఆధునిక వ్యవసాయ పద్ధతులలో నమ్మకమున్నవాడు. అతడు మంచి విత్తనములను వాడతాడు—మరియు వాటితో సమానముగా ముఖ్యమైన ఎరువులు, రాలీస్ వారిచే తయారుచేయబడినవి, వాడతాడు. రాలీస్ 'చెట్టు బ్రాండ్' ఎరువులు ఎంతో నమ్మకమైనవి మరియు ఎంతో సులభముగా దొరకును. ఎల్లప్పుడు రాలీస్‌వారి ప్రతినిధి సహాయపడుటకు సిద్ధముగా నున్నాడు!

RALLIS TREE BRAND FERTILIZERS

రేలీస్ ఇండియా లిమిటెడ్

భారతదేశ మంతటా

RFY-46 TEL

48 కిలోగ్రాముల టెలిగ్రాఫ్ తీగెల అపహరణ

సొత్తుతో ఇద్దరి అరెస్టు

నర్సారావుపేట, ఫిబ్రవరి 21:— గుంటూరు జిల్లాలో యిటీవల టెలిగ్రాఫు తీగెల దొంగతనాలు ఎక్కువగా జరుగుతున్నవి. వాటిని అరికట్టుటకు కృషిచేస్తున్న జిల్లా పోలీసు సింటెంటు శ్రీ సి. యం. రాధాకృష్ణ నాయుడు (శ్రీయుతులు సి. వెంకటేశ్వరరావు, పి. కాశీ. పున్నయ్య (సబిన్‌స్పెక్టర్లు) సహాయంతో ఇద్దరిని 48 కిలోగ్రాముల టెలిగ్రాఫు తీగెలతోసహా అరెస్టుచేసి నర్సారావుపేట సబ్‌డివిజనల్ మున్సిఫు మేజిస్ట్రేటు కోర్టులో హాజరుపరచారు.

ఖమ్మంజిల్లాలో రు. 9,58,164 లు సేకరణ

ఖమ్మం, ఫిబ్రవరి 21:— ఖమ్మంజిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విద్యాశాఖామాత్యులు డాక్టరు చెన్నారెడ్డికి ఖమ్మం జిల్లాపరిషత్ చైర్మన్ శ్రీ వెంగళరావు ప్రభుత్వానికి విరాళాల జాతీయరక్షణ నిధికి సమర్పించారు.

ఖమ్మంలో వివిధ ఉద్యోగులు వసూలుచేసిన మొత్తం రు. 13,154—63, ఇల్లెందు రు. 9,692—00, కొత్తగూడెం రు. 10,400, ... రు. 3,900—00, భద్రాచలం రు. 7,021—00, నూగూరు రు. 3,115, ... రు. 1,500—00, సూదిమళ్ళ రు. 5,297—00, అశ్వారావుపేట రు. 2,307 ...... రు. 1,168—00, డి. యస్. ఓ. ...... రు. 1,501—00, పోలీసు రు 10,005—00, పంచాయతి సమితి, మధిర రు. 2,314—00, పంచాయతి సమితి తిరు. ......, పదివేలు రూపాయలు, వైరా రు. 8,600, ... రు. 2,997—00, ఎక్సైజు ...... రు. 561—00 మొత్తం రు. 87,060—63. లోగడ ఇచ్చిన ...... మొత్తము వసూళ్ళు ఇప్పటి వరకు రు. 9,58,164—15. బంగారము 2,928 గ్రాములు.

సబ్బవరం సమితి మహిళా శిక్షణాశిబిరం

దేశసేవలో స్త్రీల కర్తవ్యంగురించి సూచనలు

యలమంచిలి, ఫిబ్రవరి 21:— సబ్బవరం పంచాయతీ సమితికి చెందిన చింతనివ్వల అగ్రహారంలో గతవారము గ్రామ స్త్రీల శిక్షణశిబిరము సమితిఅధ్యక్షుడు శ్రీ పిలావుచిన అప్పలనాయుడు (ఎం.ఎల్. ఏ) ఆధ్యక్షతను నిర్వహించబడింది.

శ్రీమతి చింతా దుర్గా సుందరమ్మ పతాక ఆవిష్కరణ గావించారు. శిక్షణ శిబిరానికి జిల్లా పరిషత్ కార్యదర్శి జనాబ్ అదిల్ బేగ్ సాహెబు, డిప్యూటీ కార్యదర్శి శ్రీ గంపా గోపాలరావు, అసిస్టెంటు కలెక్టరు శ్రీ విజయ భారతరెడ్డి, శ్రీ జి. బాపురెడ్డి రెవెన్యూ డివిజనల్ ఆఫీసరుకూడా వచ్చారు.

స్త్రీ జనాభ్యుదయ ప్రదర్శనానికి జనాబ్ఆదిల్ బేగ్ ప్రారంభోత్సవం గావించారు. శ్రీ పి. హెచ్. సుందరరావు (బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసర్), కార్యదర్శి, డిప్యూటీ కార్యదర్శి, బ్లాకు విస్తరణాధికార్లు పంచాయతీ రాజ్యంలో స్త్రీలకర్తవ్యం, చైనా దండయాత్రలవలన దేశములో ఏర్పడిన అత్యవసర పరిస్థితులలో స్త్రీలు నిర్వహించవలసిన పాత్ర గురించి మాట్లాడారు. శ్రీమతులు సీతమ్మ, లక్ష్మి పలువురు మహిళలు స్త్రీజనాభ్యుదయము గురించి మాటాడారు. శ్రీ చింతా పెదబాలన్న, స్త్రీలను జాతీయ రక్షణనిధికి విరాళముల విచ్చవలసినదిగా కోరారు.

ప్రదర్శనకు ప్రారంభోత్సవంచేసినప్పుడు ఉపయోగించిన కత్తెరను వేలం వేయగా రు 116 లకు పాడి మహిళా మండలి సభ్యులు రక్షణ నిధికి సమర్పించారు. మరి రు 115 లు వెరసి రు 231 లు వసూలయింది. చింతా సుబ్బారావు అనే బాలుడు తనవేలి ఉంగరం, నాగిరెడ్డి అప్పయ్యమ్మ 2½ గ్రాములు, దొడ్డి యశుకమ్మ 1½ గ్రాములు, గరగడం పైడితల్లి — గ్రాము బంగారం, శ్రీ చింతా పెద బాలన్న 3 బస్తాలు ధాన్యము, చిల్లరగా మరి 8 బస్తాలు—మొత్తం 11 బస్తాలు, ధాన్యము రక్షణనిధికి సమాలయింది. జిల్లాస్టాటిస్టికల్ ఆఫీసర్ శ్రీ కాలపాణి కూడా సభకు హాజరైనారు. చిత్ర ప్రదర్శనం, బుర్రకథ కథనం జరిగినవి.

కయిరోకు ఇరాక్ ప్రతినిధుల రాక

వివిధరంగాలలో సాన్నిహిత్యం పెంపొందించుకొనడానికి చర్చలు

కయిరో, ఫిబ్రవరి 22:— రక్షణ విషయంలోను, సమిష్టి విధానాలను అవలంబించడంలోను, ఆర్థిక సహకారం పెంపొందించుకొనడంలోను అత్యధిక సాన్నిహిత్యం సంఘటించుకొనడం విషయమై ఇరాక్, యునైటెడ్ అరబ్ రిపబ్లిక్‌ల మధ్య సంప్రతింపులు అధికారపూర్వకంగా ప్రారంభమైనాయని నేడు యిక్కడ అధికార పూర్వకంగా తెలియవచ్చింది.

ఇరాక్ ఉపప్రధాని, దేశీయ వ్యవహారాల మంత్రి అయిన మహమ్మద్ సాలి ఎల్ నర్ది నిన్న మధ్యాహ్నం ఈజిప్టు సిరియా యూనియన్ (ఇప్పుడు రద్దయినది) అయిదవ వార్షికోత్సవానికి హాజరై యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ అధికారులతో సంప్రదింపులు ప్రారంభించారు.

ఇరాక్ ప్రతినిధి వర్గానికి నాయకత్వం వహించినది ఉపప్రధాని మాత్రమేగాక బాత్‌ పార్టీ సెక్రటరీ జనరల్‌కూడి కావడంవల్ల రెండుదేశాల మధ్య రాజకీయ సహకారం పెంపొందించడానికి తగు ప్రాతిపదికను నిర్ణయించడానికే ఇరాక్ ప్రతినిధివర్గం పూనుకొన్నట్లు తోస్తున్నదని పరిశీలకులు అన్నారు.

ఇదే సమయంలో కమ్యూనిస్టుపార్టీ మినహా మిగిలిన రాజకీయ పక్షాలన్నిటి ప్రాతినిధ్యం వహించే మరొక అనధికార ప్రతినిధివర్గం కూడా యిప్పుడు కయిరోలో వున్నది.

నిన్నరాత్రి జరిగిన ఈజిప్టు—సిరియా యూనియన్ వార్షికోత్సవ సమావేశంలో ఇరాక్ ఉపప్రధాని ప్రసంగిస్తూ ప్రెసిడెంట్ నాసర్‌కు శుభాకాంక్షలనందజేశారు. ఇరాక్ నూతన విప్లవ నాయకులకు తన అండదండలను శ్రీ నాసర్ వాగ్దానం చేశారుకూడా.

ఇరాక్‌లో తిరిగి అరబ్ జాతీయతత్వ వికాసం

నాసర్ హర్షం

కయిరో, ఫిబ్రవరి 22:— ఇరాక్‌లో తిరిగి అరబ్ జాతీయ తత్వ వికాసం జరిగిన గత సంవత్సరంలో అనేక విజయాలు సాధించబడినవని ప్రెసిడెంట్ నాసర్ నిన్న యిక్కడ జరిగిన ఒక బహిరంగసభలో పేర్కొన్నారు.

ఇప్పుడు ఇరాక్ యునైటెడ్ అరబ్ రిపబ్లిక్‌లకు 'ఒకే ఒక లక్ష్యం' ఏర్పడ్డదని కూడా ఆయన అన్నారు.

"అయితే యునైటెడ్ అరబ్ రిపబ్లిక్, ఇరాక్‌లమధ్య సంబంధాలను చెడగొట్టడానికి అప్పుడే ప్రచారం ప్రారంభమైంది. ఈప్రచారం పత్రికలలోను రేడియో వార్తలలోను కూడా కానవస్తున్నది. వాకున్న 11 సంవత్సరాల అనుభవంతోను లక్షణమే చెప్పగలను" అని కూడా ఆయన అన్నారు.

ఆఫ్రికా—ఆసియాదేశాల సమావేశంలో భారత ప్రతినిధివర్గం ప్రవర్తన

కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ స్థాయీసంఘ సమావేశంలో విమర్శ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22:— మోషిలో జరిగిన ఆఫ్రికా — ఆసియా దేశాల సమైక్య సాధన సమావేశంలో, భారత ప్రతినిధివర్గం ప్రవర్తించిన తీరును, కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ స్థాయి సంఘం సమావేశంలో పెక్కుమంది సభ్యులు తీవ్రంగా విమర్శించారు.

సమావేశంలో ఇద్దరు కాంగ్రెస్ వాదులు పాల్గొనడం ఆభ్యంతరకరమైన విషయమని, చాలమంది సభ్యులు విమర్శించారు. ఇట్టి సంస్థలతో కాంగ్రెస్ వాదులు సంబంధం పెట్టుకొనేటప్పుడు కొన్ని సూత్రాలను నిర్దేశించడానికై ఈ విషయాన్ని ప్రధానమంత్రికి, కాంగ్రెస్ అధ్యక్షునకు వివరించడానికి సమావేశం నిర్ణయించుకొన్నది.

ఆఫ్రికా — ఆసియా దేశాల సమైక్య సాధన సమావేశానికి ప్రతినిధివర్గాన్ని పంపడంలో, ప్రభుత్వానికి ఎట్టి సంబంధంలేదని, అక్కడ ఏమిచేయవలసి వుంటుందో, ప్రభుత్వం తరఫున ప్రతినిధులకు చెప్పబడలేదని, ప్రతినిధులు తమ వ్యక్తిగత హోదాలో సమావేశంలో పాల్గొన్నారని, వీరి ప్రయాణ ఖర్చులను సమావేశ కర్తలు భరించారని విదేశాంగ వ్యవహారాలమంత్రిణి శ్రీమతి లక్ష్మీమీనన్, స్థాయి సంఘానికి తెలుపరిచినట్లు తెలియవస్తున్నది.

కాంగ్రెస్‌పార్టీ ప్రధాన లక్ష్యాలతో విభేదిస్తున్న సంస్థలతో కాంగ్రెస్ వాదులు, సంబంధం పెట్టుకొనరాదని స్థాయి సంఘ సభ్యులు అభిప్రాయపడ్డారు.

ఆఫ్రికా—ఆసియా దేశాల సమైక్య సాధన సంఘం కమ్యూనిస్టుల ఆధ్వర్యాన పనిచేస్తున్న సంఘం అని, దీని ఖర్చులు మూడువంతులలో చెరి సమానంగా రష్యా, చైనాలు భరిస్తున్నాయని, అంతేకాక, ఆసియా ఆఫ్రికా దేశాల కమ్యూనిస్టుపార్టీల మద్దతు సంపాదించి, చైనా ఈ సంస్థలో ఆధిపత్యం వహిస్తున్నదని సభ్యులు అభిప్రాయపడ్డారు.

పెనిసిలిన్ ఉత్పత్తి హెచ్చింపు ప్రయత్నాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22:— అత్యవసర పరిస్థితిదృష్ట్యా పింప్రిలోని హిందుస్థాన్ యాంటీ బయాటిక్స్ లిమిటెడ్‌లో యాంటీ బయాటిక్స్ ఉత్పత్తిని అధికంచేయడానికి ప్రభుత్వం కొనసాగుతున్నదని ...... మంత్రి శ్రీనిత్యానందకానుంగో నేడు లోక్‌సభలో తెలియచేశారు.

1961—62లో పెన్సిలిన్ ఉత్పత్తి 40 యం.యం.యు. నుంచి 45 యం.యం.యు. వరకు హెచ్చినదని, 1962—63లో ...... యం.యం.యు.కు హెచ్చునిదని, 63—64లో 50 60 యం. యం. యు. కు పెరుగుతుందని ఆయన వివరించారు.

...... 45 ....

"ఆఫ్రోషియయన్ సభలో చైనా వాదాన్ని విన్నవారేలేరు"

మోషీనుంచి తిరిగివచ్చిన భారత ప్రతినిధి వర్గనాయకుడు దివాన్ చమన్‌లాల్ వివరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22:— ఇటీవల మోషీలో జరిగిన తృతీయ ఆఫ్రోషియన్ దేశాల సమైక్యతా మహాసభలో 'నిరాయుధీకరణ, ప్రపంచ శాంతి, సహజీవన సిద్ధాంతం, వంటి ప్రధాన విషయాలలో చైనా పూర్తిగా వదిలి వేయబడిందని ఆ మహాసభలో పాల్గొని వచ్చిన భారత ప్రతినిధివర్గం సభ్యులు నేడిక్కడ అన్నారు.

ఆఫ్రోషియన్ దేశాల సమైక్యతకై ఇండియాలో కృషిచేస్తున్న సంఘం వారు ఏర్పాటు చేసిన ఒక సమావేశంలో భారత ప్రతినిధివర్గం నాయకుడు శ్రీ దివాన్ చమన్‌లాల్ మాట్లాడుతూ, ఆ సమావేశంలో అంతా భారతదేశం వాదాన్నే బలపరిచారని, చైనా వాదాన్ని ఎవరూ విన్నవారు లేరని ఆయన అన్నారు.

ప్రతినిధివర్గంలో ఇతర సభ్యులైన డాక్టర్ గోపాల్‌సింగ్, శ్రీ ఎ. ఎస్. ఆర్. చారి, శ్రీ రమేశ్‌చంద్ర గారలు కూడా ప్రసంగించారు.

ఒక ఆఫ్రికన్ నాయకునికి 20 వేల పౌన్లు ఇవ్వబడ్డాయని డాక్టర్ గోపాల్‌సింగ్ ఆరోపించారు.

తిరుగుబాటుదారులు గొనిపోయిన నౌక

బ్రెజిల్‌చే తిరిగి వెనిజులాకు అప్పగింత

బెలెమ్, బ్రెజిల్, ఫిబ్రవరి 22:— బ్రెజిలియన్ అధికారులు వెనిజులాలోని కొందరుతిరుగుబాటుదారులు స్వాధీనంచేసుకొన్న 'అంజోటెగుయ్' సరుకునౌకను తిరిగి వెనిజులియన్ అధికారులకునిన్న అప్పగించారు. ఎనిమిదిరోజుల్కితం ఈ నావను స్వాధీనంచేసుకొన్న తొమ్మండుగురు రేవు ఒక బ్రెజిలియన్ విమానంలో యిక్కడి నుంచి రియోకు గొనిపోబడతారు.

సిబ్బందిలోని ఒక నౌకాదళం అనుమతిలో నిర్బంధన వుంచి ఆ తర్వాత రాజకీయాశ్రయం యిస్తారని బ్రెజిలియన్ విదేశాంగశాఖకు చెందిన సనార్ జోర్జ్ ఆల్మిదా అన్నారు.

విజయవాడ లయన్సు క్లబ్ చార్టరు వార్షికోత్సవాలు

విద్యార్థులకు స్కాలర్‌షిప్పులు : వక్తృత్వ పోటీల ఏర్పాటు

విజయవాడ, ఫిబ్రవరి 22:— విజయవాడ లయన్సు క్లబ్ చార్టరు వార్షికోత్సవాలు మార్చి 2 వ తేదీన కృష్ణాజిల్లా రైసు మిల్లర్సు కార్యాలయ భవనంలో జరుగుతాయి. ఈ ఉత్సవాలను పురస్కరించుకుని క్లబ్‌వారు విజయవాడలోగల హైస్కూళ్లకూ, కళాశాలలకూ చెందిన విద్యార్థులకు రు 50, రు 100 స్కాలర్‌షిప్పులు ఇస్తారు. ఆవిషయం ఆయావిద్యాసంస్థల అధికారులకు క్లబ్‌వారు తెలియజేశారు. దీనితో బాటు ఇంగ్లీషు, తెలుగు, హిందీ భాషలలో విద్యార్థులకు వక్తృత్వ పోటీలు నిర్వహిస్తారు. ఇందులో పాల్గొనగోరేవారు తమ దరఖాస్తులను ఇంగ్లీషుకు ఈనెల 26 వ తేదీలోగానూ, తెలుగు, హిందీలకు 27 వ తేదీలోగానూ కార్యదర్శికి అందజేయాలి.

కర్ణాటక సంగీతంలో కూడా బాల బాలికలకు పోటీలు జరుగుతాయి. ఇందుకు దరఖాస్తులు పంపేవారు ఈనెల 27 వ తేదీలోగా లయన్ బి. జె. ప్రభాత, తాతా ప్రభాత, గవర్నరుపేట, విజయవాడ—2 కు పంపాలి.

ఈత, శరీరపోటీలు ఈనెల 28 న జరుపుతారు. ఇందులో పాల్గొనగోరేవారు లయన్ శ్రీ జె. చంద్రమౌళి, కెనాల్ రోడ్, విజయవాడ—1 కు తమ దరఖాస్తులు పంపాలి. ఇతర వివరాలు కావలసినవారు క్లబ్ కార్యదర్శి శ్రీ కె. సీతారామన్, కాశేశ్వరరావు రోడ్డు, విజయవాడ—2 నుంచి పొందవచ్చును. చార్టర్ వార్షికోత్సవాలలో లయన్సు క్లబ్ గవర్నరు శ్రీ ఎం. ఆర్. శాస్త్రి పాల్గొంటారు. క్లబ్ శిశు ప్రదర్శనలను కూడా నిర్వహించాలని కృషిచేస్తున్నది.

నేపాల్‌లో జాతీయ పంచాయత్‌కు శ్రీ విశ్వబంధు తాపా ఎన్నిక

ఖాట్మండూ, ఫిబ్రవరి 23:— నేపాల్ దేశీయ వ్యవహారాలమంత్రి శ్రీ విశ్వబంధుతాపా, జాతీయ పంచాయత్‌కు ఎన్నుకోబడినట్లు ప్రకటించ బడింది.

నూతన రాజ్యాంగం ప్రకారం జాతీయ పంచాయత్, ఉన్నతశాసనాధికారులుగల సభ.నారాయణ్ మండలం అని పిలవబడే దక్షిణ నేపాల్ కేంద్ర నియోజకవర్గంనుంచి శ్రీ తాపా పోటీ లేకుండా ఎన్నుకో బడ్డారు. ఈ ...... జాతీయ పంచాయత్‌కు ...... 9 ...... ఉన్నవి.

పాయకరావుపేట పంచాయతీకి బహుమతి

పాయకరావుపేట, ఫిబ్రవరి 22:— విశాఖ జిల్లా పాయకరావుపేట పంచాయతి సమితి ...... 1961—62 ...... పంచాయతీల ...... పంచాయతి ...... ఈ పంచాయతీకి ...... పంచాయతీ ...... శ్రీ వి. ...... శ్రీ టి. వి. వెంకట్రాజు.

.... 90 .... 1963 ......

బ్రిటన్‌లో పోలారిస్ జలాంతర్గామి స్థావరాల ఏర్పాటు

లేబర్‌పార్టీ వ్యతిరేకిస్తుంది శ్రీ విల్సన్ ప్రకటన

లండన్, ఫిబ్రవరి 22:— బ్రిటిష్ లేబర్ (ప్రతిపక్షం) పార్టీ నాయకుడు శ్రీ హెరాల్డ్ విల్సన్ నిన్నరాత్రి బ్రిటిష్ ప్రజల నుద్దేశించి రేడియోలో ఒక ప్రకటనచేస్తూ ఉత్తర అట్లాంటిక్ రక్షణ వ్యవస్థను ఆపార్టీ సమర్థించగలదని, బ్రిటన్‌లో అమెరికా కంట్రోల్ క్రింద పోలారిస్ అణుశక్తి చోదిత జలాంతర్గామి స్థావరాల ఏర్పాటును వ్యతిరేకించగలదని అన్నారు.

ఉత్తర అట్లాంటిక్ రక్షణవ్యవస్థ సభ్యత్వాన్ని పురస్కరించుకొని బ్రిటన్ ఆ సంస్థపరంగా తమకుగల బాధ్యతలను నెరవేర్చవలసివున్నామని, యుధ్ధ (పోలారిస్ స్థావరాలు) అట్లాంటిక్ రక్షణ వ్యవస్థ బాధ్యత కాదని శ్రీ విల్సన్ అన్నారు.

వచ్చే జనరల్ ఎన్నికలలో కన్సర్వేటివ్‌లతో పోటీలో తమపార్టీకి నాయకత్వంవహించడానికి పార్టీ ఉపనాయకుడు శ్రీ జార్జి బ్రౌన్‌ను ఎన్నుకున్నారు.

ఉదకమండలం ఫ్యాక్టరీలో ముడిఫిలిం ఉత్పత్తి

వచ్చేసంవత్సరంలో ప్రారంభం అవుతుందని మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి22:— ప్రభుత్వ రంగంలో ఉదకమండలంలో స్థాపించిన ముడిఫిలిం ఫ్యాక్టరీ వచ్చే ఏడాదిలో ఉత్పత్తిని ప్రారంభించగలదని కేంద్ర ప్రభుత్వరేడియో, సమాచారశాఖఉపమంత్రి శ్రీ శామ్‌నాథ్‌నేడులోక్‌సభలో తెలియ జేశారు.

భారతచిత్రాల నిడివిని పదివేల అడుగులకు పరిమితంచేయుమని కాంగ్రెసు సభ్యుడు ఒకరు ప్రవేశపెట్టినబిల్లుపై జరిగిన చర్చలో జోక్యం కలిగించుకొని మంత్రి పై విషయాన్ని చెప్పారు.

ఆ బిల్లును ప్రవేశపెట్టిన సభ్యుడుశ్రీరామేశ్వర్‌తాంతియా. ఆమీదట తన బిల్లును ఉపసంహరించుకున్నారు.

శ్రీ తాంతియా చెప్పిన పద్ధతిని తాను అంగీకరించజాలనని శ్రీ శామ్‌నాథ్ తెలియజేశారు. రాజ్యాంగంప్రకారం ఆవిషయం రాష్ట్రాల అధికారానికి చెందినది కావడం, గతకొద్ది సంవత్సరాలుగా ముడిఫిలిం దిగుమతులు విదేశాలనుంచిచెప్పుకోతగినంతగాతగ్గిపోవడం, స్వచ్ఛందంగానే ఫిలింలనిడివి తగ్గించుకునే పథకం ఇదివరకే ఫిలింపరిశ్రమలో అమలులోవుండటం దీనికి కారణాలని ఆయన అన్నారు. ఇటీవలజరిగిన ఫిలింసలహా సంస్థ సభ్యుల సమావేశంలో తాను ఈవిషయాన్ని నొక్కిచెప్పానని కూడా శ్రీశామ్‌నాథ్ అన్నారు.

ఇనుం ఉత్పత్తికి ఆంధ్రప్రదేశ్ బొగ్గు

గోవాలో ఉక్కు ఫ్యాక్టరీ స్థాపనకు అనుకూల పరిస్థితులు

ఉదకమండలం, ఫిబ్రవరి22:— ఉక్కు కర్మాగారం స్థాపనకు గోవా అనువైన ప్రాంతమని జంషెడ్‌పూర్ ఉక్కుసంస్థ అధినేత శ్రీ జహంగీర్‌గాంధీ నేడు సూచించారు. 'కోక్' కొరత నివారించడానికి విదేశాలనుంచి దిగుమతిచేసుకునే ప్రతిపాదనను చర్చించే సందర్భంగా రక్షణ సిబ్బంది కళాశాలలో మాట్లాడుతూఆయన ఆ సూచనను చేశారు.

కోస్తాతీరప్రాంతమైన గోవావంటిచోట 'ఉక్కు కర్మాగారం' స్థాపిస్తే 'కోక్' దిగుమతులు చాలావరకు సులభం కాగలవని ఆయన అన్నారు. ఈ విషయంలో తుది నిర్ణయం ఆయాప్రాంతాలకు గల అనుకూలపరిస్థితుల పరిశీలనపై ఆధారపడివుంటుందని నేను ముందుగా ఆ విషయాన్ని ఊహించి చెప్పలేననీ ఆయన అన్నారు.

ఇనుము తయారుచేయడానికి ప్రత్యామ్నాయ ఇంధనాలు ఉపయోగించే ప్రతిపాదనలనుకూడా ఆయన వివరించారు.

ఆంధ్రప్రదేశ్‌లో లభించే (కోక్ బొగ్గుకాని) బొగ్గును కూడా ఇనుముతయారుచేయడానికి ఉపయోగించవచ్చునని ఆయన అన్నారు.

ఇండియాకు బ్రిటన్ సైనిక ఆర్థిక సహాయం

మరికొంత అందచేయగలమని బ్రిటిష్ ఉపమంత్రి ప్రకటన

లండన్, ఫిబ్రవరి 22:— భారతదేశానికి మరికొంత ఆర్థిక సహాయాన్ని అందచేసే ప్రతిపాదనను బ్రిటన్ పరిశీలిస్తున్నదని, నిన్న కామన్స్ సభలో, కామన్వెల్తు వ్యవహారాల ఉపమంత్రి జాన్‌టెన్లే ప్రకటించారు.

ఈ విషయమై బ్రిటన్, తన సహచర దేశాలతో చర్చించిన పిమ్మట త్వరలోనే తన నిర్ణయాలను ప్రకటించగలమని ఆయన వివరించారు.

లేబర్‌పార్టీ సభ్యుడు రిజినాల్డ్ సోరెన్సన్, ఈ సహాయం సైనికంగానేకాక ఆర్థికంగా కూడా వుంటుందా అని ప్రశ్నించగా, ఆయన "అవునని" ప్రత్యుత్తర మిచ్చారు.

పొగరేగి సంధ్యాగావారిన పగలు

లండన్, ఫిబ్రవరి 23:— లండన్ నగరంలో నేడు పట్టపగలు సంధ్యాసమయంగా మారిపోయింది. కర్మాగారాలనుంచి ఎగసివచ్చే పొగ అంతా క్రిందుగా వచ్చిన మబ్బులు అల్లుకొనడం, ... నగరంపై అలముకుపోవడంతో సూర్యకాంతి మసకబడి అంతా చీకటి అయిపోయింది.

బ్రిటన్‌లో పొగమంచుపట్టి .... గ్రామీణులు ...... బాధపడుతున్నారు. ఉత్తరస్కాట్లాండ్‌లో ...... రాత్రి .... 29 ....

...... ఫిబ్రవరి22:— .... గ్రామంలో ...... పోస్టల్ ఇన్‌స్పెక్టర్ ...... చేశారు. శ్రీ ధర్మవరపు ....

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము - పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటు

చిట్ టెండరు నోటీసు

...... యస్. ఫారిసులో ...... శ్రీ విజయవాడ సర్కిలు సూపరింటెండింగు ఇంజనీరుగారిచే ...... 22—3—1963 తేదీ సాయంత్రము గం. 4—00 ల వరకు తీసుకొనబడును.

నెం.	పనిపేరు	ప్రథమ ధరావతు	అదనపు ధరావతు	టెండరు ఫారముల ఖరీదు
		రు.	రు.	రు.న.పై.
1.	బాపట్ల వ్యవసాయ కళాశాలలో శ్రీ ప్రొఫెసర్ పథకము క్రింద విద్యార్థులకు "వికస్" క్రైస్తవ వసతిగృహము కట్టుట.	11,500	11,500	15—30
2.	బాపట్ల వ్యవసాయ కళాశాలలో విద్యార్థుల సంఖ్య పెంపు పథకముక్రింద విద్యార్థులకు "వికస్" క్రైస్తవ వసతిగృహము కట్టుట.	11,500	11,500	15—30

టెండరు ఫారముల కొరకు దరఖాస్తు పెట్టుకొనుటకు ఆఖరుతేదీ 15—3—1963. దరఖాస్తులు విజయవాడ సర్కిలు సూపరింటెండింగు ఇంజనీరువారి పరిపాలన ఆఫీసులకు వారికి పంపవలెను.

(సం) యస్. సుబ్బారావు,
సూ. ఇం., వి. సర్కిలు.

గులాబీ పూల వర్షం

ఒక పౌను గులాబీల నూనె తయారు చేయుటకు సుమారు 4000 పౌనుల గులాబీ పువ్వులు కావాలి.... కాని మనోల్లాస కరమైన గులాబీ పూల వర్షం వలె హాయి గొలుపుటకు మీకు కావలసిందల్లా ఒక గోద్రెజ్ నం. 1. సబ్బు బిళ్ల. గులాబీల మనోహరమైన కమ్మని పరిమళము దివ్యముగా తిరిగి వలె వర్పు కోబడి సబ్బులలో రాజా యనదగు ఈ సబ్బు యందు, యంత్ర మూలమున ఇముడ్చ బడినది.

నూతన పరిశోధనలు, పద్ధతులున్నూ, ఆధునిక యంత్రములు మరియు సంవత్సరాల తరబడిగా పొందిన అధికానుభవమున్నూ, ఇతర గోద్రెజ్ సబ్బులతో పాటు ఈ మొదటి కూరగాయల నూనె టాయిలెట్ సబ్బు యందరి సాంప్రదాయంగా పరిశుభ్రపరుచునట్టిన్ని మార్దవకర మైనట్టిన్ని పదార్థములను ఇంకా ఎక్కువగా వృద్ధిపొందింపజేసినవి.



గోద్రెజ్ నం. 1. టాయిలెట్ సబ్బు
పెద్ద—సైజు

అతి శ్రేష్ఠమైనది మరియు ......



గోద్రెజ్ సబ్బులకు అత్యుత్తమ నామచిహ్నమే

తృతీయ పంచవర్ష ప్రణాళిక కేటాయింపు!

గిడ్డంగులలో నిల్వచేయడానికి బస్తాల కొలది ధాన్యం-రవాణా కానిచో ఎన్నో ఇబ్బందులు మన పొలాలలో పండినట్లే. కాని పంట బాగా పండాలంటే నీటి సరఫరా ధారాళంగా వుండాలి కిర్లోస్కర్ డీసెల్ ఎంజన్‌లు చేసే సహాయం ఇదే. నదులనుంచి, నూతులనుంచి, చెరువులనుంచి నీటిని ధారాళంగా తోడి, నీటిని సరఫరా ద్వారా ఏటేటా మంచి పంట పండేటట్లు చేసే సంస్థలకు కిర్లోస్కర్ డీసెల్ ఎంజన్‌లు సరుకుగంపు. అనేక సంవత్సరాల అనుభవంతో శ్రేష్ఠంగా వుండి నమ్మకంగా పనిచేయగలిగేటట్లు తయారుచేయబడిన ఈ ఎంజనులు అధికోత్పత్తికి, కొను నివారణకు సహాయంచేసి అత్యంత ప్రధానమైన ఆఖరి సమస్యలను తృతీయ పంచవర్ష ప్రణాళిక కాలంలో పరిష్కరించగలవు.



ఆంధ్రప్రదేశ్ తెలంగాణా ప్రాంతానికి సోల్ డిస్ట్రిబ్యూటర్లు :
మెస్సర్స్. గంటి అండ్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్,
128, ... రోడ్డు, సికింద్రాబాద్.

సంగ్రహ ప్రకటనలు

పుస్తకములు

విద్యార్థులారా! విజయము గ్యారంటీ. టి. టి. మొదలు 8 వ ఫారమువరకు. యస్. ఆర్. గైడ్సు చదవండి. మీ గ్రామములోనే కొనండి.

అమ్మకము

వరివారు అమ్మబడును

ఏ. పి. ఒ. 19 తోటూర్నాలు లేత వరివారు అమ్మబడును. ఘనూరు మసూరు ఎకరాలకు మాత్రమే వున్నది.

కొట్టుర్తి మోహన్‌దాస్, పటమట—విజయవాడ—6.

ఔషధములు

క్షయ సంజీవి

క్షయ అండ్ దగ్గు వ్యాధులకు మంచి చికిత్స. 15 దినములలో గుణము చూపును. వివరములకు : క్షయవ్యాధి చికిత్సా నిపుణులు.

డాక్టర్ మహోదాశ్యం భాష్యకార్లు, R.I.M.P. బ్రాహ్మణవీధి, పోస్టాఫీసుఎదుట, మల్లికార్జునపేట, విజయవాడ-1.

ప్రకటన

కాళీపట్నం పంచాయతీకి చెందిన (1) పాతపాడు రేవు. (2) కాళీపట్నం రేవు. (3) పాతపాడు వారపుసంత. (4) కాళీపట్నం రోజువారి మార్కెట్టులలో 1963—64 సం. పను రుసుములు వసూలుచేయు హక్కు వేలం యీ ఆఫీసువద్ద ది 2—3—63వ తేదీ మధ్యాహ్నం 12,1,3,5 గంటలకు వరుసగా బహిరంగవేలం వేయబడును. పాట షరతులు ముందుగా పంచాయతీ ఆఫీసులో తెలుసుకొని వేలం పాడవలెను.

శిష్ట్లా పిచ్చయ్య, అధ్యక్షుడు.

వేలం నోటీసు

కాళహస్తి మునిసిపాలిటీ

దిగువ సుదహరించిన గుత్తలు వసూలు చేసుకొనుటకై 1963—64 సంవత్సరములో వసూలుచేసికొను హక్కు తే 5—3—63 ది మంగళవారము మధ్యాహ్నము 2—30 గంటల మొదలుకాళహస్తి మునిసిపల్ ఆఫీసులో కమీషనరువారిచేగాని లేక వారి అధికారముపొందిన వారిచే గాని బహిరంగముగా వేలము వేయబడును. వేలపు షరతులు ఇతర విషయములు మునిసిపల్ ఆఫీసులో తెలిసికొనవచ్చును. లేదా వ్రాసి పొందవచ్చును. 1) తేరువీధి కూరగాయల మార్కెట్టు (2) మాంసము మరియు చేపల మార్కెట్టు (3) మాంసము స్టాల్సు (4) బండ్లదొడ్డి (5) బస్సుస్టాండు (6) బస్సుస్టాండు హోటల్ (7) జంతువధశాల మరియు (8) రోజువారి మార్కెట్‌లో పెట్టబడు దుకాణములకు రుసుములను వసూలు చేసికొనుట.

19—2—63, (సం.) ఆ. రామచంద్రన్, కాళహస్తి. కమీషనరు.

ఎలెక్ట్రికల్ సామానులు

ఫిబ్రవరి 28 వతేదీ ఆఫ్ సీజన్ రిబేట్లకు కడపటి తేదీ. ఆఖరుక్షణంవరకు వేచివుండవద్దు. ఇప్పుడే కొని డబ్బు ఆదా చేసుకొండి. ఫాన్‌హౌస్ మద్రాసు—1 ఫోన్: 33514/32596.

అప్పులు

రు. 9,600— వరకు స్వంత పూచీమీద ఋణం తీసుకొనండి. సులభమైన నెలసరి వాయిదాలలో తీర్చవచ్చును. ఉచిత వివరాలకు ఇంగ్లీషులో వ్రాయండి.

RAJ & CO (P.L) Box 1494. Delhi-6.

జ్యోతిషము

సీలు వేసిన కవరులో 5 ప్రశ్నలను పంపిన ఆ కవరును విప్పకనే దేవీ ఉపాసనతో సరియైన జవాబులు పంపబడును. వి. పి. రు. 2. శ్రీ గాయత్రీ మంత్రాలయం, పి. బి. నం. 808, బెంగుళూరు—2.

వైద్యము

నత్తి యుందా? డా. నారకోకర్ "ఆంటీ స్టామర్ సెట్టు" వాడి చక్కగా మాట్లాడండి. అనేకులు లాభపడ్డారు. Ramakant Bros, 480 Shanwarapeth, Poona-2. ఉత్తరాలు ఇంగ్లీషులో వ్రాయవలెను.

EDUCATIONAL

ఇంజనీరింగ్ డిగ్రీకి 1963 ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి ఎంట్రెన్సు పరీక్ష. పి. యు. సి. లు అర్హులు. లోగడ ప్రశ్నాపత్రములకు, గైడ్ పుస్తకాలకు రు.2—50లు మనీ ఆర్డరు చేయండి.

PRABHA PUBLICATIONS, Madras-5

పుస్తకములు

శ్రీ బులుసు వెంకటేశ్వర్లుగారి

1. భారతీయ తత్త్వశాస్త్రము 5 భా. రు. 25
2. భగవద్గీత (సర్వేపల్లి రాధాకృష్ణ) రు 5
3. మహర్షుల చరిత్రలు 8 భాగములు రు 20
4. సారస్వత విమర్శలు 2 భాగములు రు 6
5. రామాయణ నాటకములు రు 5
6. భారత విజయము (వైనాయుద్ధం) రు 2

బి. వి. అండ్ సన్సు, రామారావుపేట, కాకినాడ.

నోటిఫికేషన్

శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ

రచయితలు మరియు ప్రకాశకులు తమ పుస్తకములు పాఠ్య పుస్తకములుగ లేక రెపరెన్సు పుస్తకములుగ మెట్రిక్యులేషను, ప్రీ—యూనివర్సిటీ, ప్రీ—ప్రొఫెషనల్, మూడు సం. ల డిగ్రీకోర్సు మరియు మాస్టరుడిగ్రీ పరీక్షలకై నిర్ణయింపబడుటకు కోరదలచువారైన యెడల తమ ప్రచురణ కాపీలను రిజిస్ట్రారువారికి తేది 30—4—63 లోగా పంపగోరడమైనది. ప్రచురణలు దాఖలుచేయు విషయమునకు సంబంధించిన షరతులకై రిజిస్ట్రారువారికి స్టాంపు అంటించిన స్వదరనామా కవర్లను పంపి దరఖాస్తుచేసి పొందవచ్చును.

రిజిస్ట్రారు,
శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ, తిరుపతి.

కళాసాహిత్య విజ్ఞాన వేదిక

గాంధీపథం
ప్రభాకర్‌జీ డైరీనుంచి

సుభాషితం

రోజూ రాత్రి గాంధిజీ పడుకోగానే, వారి పాదాలు, తల ఆవు నెయ్యితో ఆశ్రమవాసులు మర్దిస్తారు. బాపూజీ, ఆరు బయట వెల్లకిలా పడుకొని, ఆకాశం వంక చూస్తూ పిచ్చాపాటీగా ఏవేవో సంగతులు చెప్తూవుంటారు. చెప్తూ చెప్తూనే నిద్ర పోతారు. ఆశ్రమవాసులు ఆయన చుట్టూ పడుకొంటారు.

ఒకనాడు, పాదాలు, తల, ఆవునెయ్యితో రుద్దుతూండగా గాంధిజీ ఈ సంగతులు చెప్పారు:

"ప్రతి మనిషీ పెందలకడనిద్ర పోవటం, పెందలకడ లేవడం అలవాటు చేసుకోవాలి. పడుకోటోయేముందు మూత్రవిసర్జనముచేసి ఒకగ్లాసుడు నీళ్లు త్రాగాలి. పురుషులైతే ధోవతి, స్త్రీలైతే చీరె వదులుచేసి పడుకోవాలి. ఇందువల్ల ఉచ్ఛ్వాస నిశ్వాసములు నిరాటంకంగా సాగి, స్వప్నములు లేనిగాఢనిద్ర పట్టుతుంది, అన్నంబాగా జీర్ణమౌతుంది. వెల్లకిలనైనా లేక ఎడమచేతివైపు తిరిగైనా పడుకోవాలి. ముడుచుకొని పడుకోరాదు. అవసరాన్నిబట్టి గుడ్డగానీ, దుప్పటిగానీ కప్పుకోవాలి. ముఖం మీద కప్పుకో కూడదు. పిల్లనంతమట్టుకు ఆరు బయటనే పడుకోవాలి. నిద్రపోయేముందు నక్షత్రాలవంక చూస్తూ నక్షత్రశాస్త్రం నేర్చుకోవటం మంచిది. దక్షిణాఫ్రికాలో ఉండేటప్పుడు ఆరుబైట పడుకొని పిల్లలకు నక్షత్ర శాస్త్రం బోధిస్తూ ఉండేవాణ్ని......"

ఈ మాటలంటూ ఉండగానే బాపూజీకి నిద్ర పట్టింది. ఆకాశాన నక్షత్రాల నడుమ చంద్రుడు ప్రకాశిస్తున్నాడు. ఆశ్రమ వాసుల నడుమ మహాత్ముడు నిద్రిస్తున్నాడు.

చరఖా జయంతి

గాంధిజీజయంతిని చరఖాజయంతిఅని మనం పిలుస్తున్నాము. ఈ పేరు మార్పునకు కారణం గాంధిజీయే. చరఖాకూ ఆయనకూ అటాటి అవినాభావసంబంధం ఉంది.

ఒక ఏడు ఆశ్రమంలో చరఖా జయంతి వేడుకగాజరిగింది. వర్ధాలో ఉన్న అనేక నిర్మాణ కార్యక్రమసంస్థల తాలూకు కార్యకర్తలు ఈ వేడుకలలో పాల్గొన్నారు. వీరందరూ కానుకలు పట్టుకువచ్చారు. ఇక ఆశ్రమ వాసుల సంగతి చెప్పనక్కరలేదు.

కస్తూరిబా ఉంటేకుటీరం పంచలో రెండు పీటలువేసి, గాంధిజీని, కస్తూరిబాను కూర్చో పెట్టారు. ఒక్కొక్కరే వచ్చి, వారిరువురికీ నమస్కరించడం, కానుకలు సమర్పించడం జరుగుతున్నది. కానుకలన్నీ వస్త్రరూపంలోఉన్నాయి. గాంధిజీకి ధోవతులు, కండువాలు, కస్తూరిబాకు చీరెలు సమర్పిస్తున్నారు. కొంతసేపటికి కస్తూరిబాపైవున్న బట్టల దొంతర బాపూజీ పైవున్న దానికంటె రెండింతలైంది. బాపూజీ చూశారు. "ఆగండి" అన్నారు. అందరూ ఎక్కడి వారక్కడ నిలిచారు.

బాపూజీ నవ్వుతూ "ఈ జయంతి నాదా? కస్తూరిబాదా?" అని ప్రశ్నిస్తూ "కొందరు నాకు ధోవతి, బా కు చీరె ఇచ్చి పోతున్నారు. సరే, కొందరు నాకు వట్టి నమస్కారంచేసి, ఆమెకు చీరె ఇచ్చి పోతున్నారు"అనగానే అందరూ పకపక నవ్వారు.

బాపూజీ మళ్లీ అందుకొన్నారు."కస్తూరిబా కూడా తన జయంతి జరిపించుకోవాలని వాళ్లకీ వీళ్లకీవ్రాసి, పంచాంగాలు చూపించుకొనిపుట్టిన తేదీ తెలుసుకోవాలని ప్రయత్నించింది. కాని, ఆధారమేమీ దొరక లేదు. ఒకటే మాత్రంనాకు తెలుసు. నా కంటే బా ఆరు మాసాలు పెద్దదంటారు" అని ఆయన చెప్పగానే అందరూ గొల్లున నవ్వారు. కస్తూరిబా సిగ్గుపడిదిగ్గున పీటనుండి లేచి, కుటీరంలోనికి వెళ్లిపోయింది.

గాంధిజీ చిరునవ్వు నవ్వుతూ మరలా ఇలా అన్నారు: "నేనన్న మాటలలో అర్థం లేకపోలేదు. ఇది చరఖాజయంతి. కస్తూరిబా నూలు వడికేటప్పుడు ఆ నూలులో తానే కలిసిపోతున్నదా అన్నంత తాదాత్మ్యంతో వడుకుతుంది. ఆ సమయంలో ఆమెను చూచి నప్పుడు చరఖానుగూర్చి నాకు అచంచలమైన విశ్వాసం కలుగుతుంది. చరఖాపై ఆమెకు గల భక్తి శ్రద్ధలు నాకు నూతనోత్సాహాన్ని కలిగిస్తూ ఉంటాయి."

ఈ మాటలు విని, నవ్వు ముఖాలన్నీ ఒక్కసారి గంభీరభావపూర్ణములైనవి.

ఆశ్రమ నియమం

కీర్తి శేషులైన బారు రాజారావుగారు చాలా కాలం అఖిలభారత కాంగ్రెసుకమిటీ కార్యాలయ కార్యదర్శిగా పనిచేశారు. వారి కుమారుడైన గోవిందరావును, దేశభక్త కొండా వేంకటప్పయ్య పంతులుగారు, జాబివ్రాసి ఆశ్రమానికి పంపించారు. ఆశ్రమంలో ఈ యువకుని మంచి చెడ్డలు చూడవలసిన బాధ్యత ప్రభాకర్‌జీకి ఒప్పగించారు.

ఒకనాడు కుష్ఠురోగి బట్టలు ఉతకవలసిందని గోవిందరావుకు ఆశ్రమ వ్యవస్థాపకుడు చెప్పాడు. "నాకు భయం, నేనుతాకను" అని గోవిందరావు మొరపెట్టాడు. వ్యవస్థాపకుడు వినలేదు. "క్రమ శిక్షణకు ఆశ్రమంలో భంగం కలుగకూడదు. ఏ పని చెప్తే ఆపని చేయాలి. చెప్పిన పని చేస్తావా? ఆశ్రమం విడిచి వెళ్తావా? ఈ రెండింటిలో ఏదో ఒకటి నిర్ణయించుకో." అన్నాడు వ్యవస్థాపకుడు.

గోవిందరావు ఏడుస్తూ ప్రభాకర్‌జీ దగ్గరకు వచ్చి సంగతి చెప్పాడు. ప్రభాకర్‌జీ వ్యవస్థాపకుని సద్దకుపోయి "అతడు భయ పడ్డాడు. ఈ పని మరొకరికి చెప్పిచేయించవచ్చును. కొంత కాలమైన తర్వాత నచ్చజెప్పి అతనిచేతచేయించ

[మిగతా 8 వ పేజీలో]

ఆంధ్ర విశ్వకళాపరిషత్తు నలంకరించిన సంస్కృతాంధ్ర పండిత ప్రముఖులు

రచన : **శ్రీ యస్వీ జోగారావు**

ఆదినుండియు ఆంధ్ర విశ్వవిద్యాలయము ఉన్నతాదర్శములకును, ఉత్తమ విద్యాప్రమాణములకును ఆలవాలము. ఇక్కడ పనిచేసిన పండితులు భారత రాష్ట్రపతులైరి, కేంద్రప్రభుత్వ మంత్రులైరి, అన్య విశ్వవిద్యాలయముల కర్ణధారులైరి, సుప్రసిద్ధులైరి, పద్మభూషణులైరి, పరదేశములందును యశఃపతాకలు నెలకొల్పిరి. అందరును భారత సంస్కృతిని, దానికి మూలకందమైన సంస్కృతమును విశేషముగ అభిమానించినవారే. కొందరు తెలుగుతేజమునుగూడ ప్రకటించిరి.

తెలుగు-మన మాతృభాష. ఆ భాషామతల్లికి పెంపుడుతల్లి సంస్కృతము. సంస్కృతప్రభాకర ప్రభాకరమే తెలుగువెన్నెల. ఆ రెండింటి కట్టి యనుబంధము. అట్టి యనుబంధముతో ఈ విశ్వకళాపరిషత్తున ఇదివరకే ఏర్పడియున్న ఉత్తమ పండితసంప్రదాయాధ్వమున పెట్టిన దీపములుగా వెలుగొందుచు, సంస్కృతాంధ్రభాషా శాఖలను దీపింపజేయుచున్న ప్రముఖ పండితులగూర్చి ముక్తసరిగా ముచ్చటింతును. వీరెల్లరు నాకు గురుస్థానీయులు. చిరకాలానుగతమైన వీరితోడి సాంగత్యమును, వ్యాసంగమును ఒక అపూర్వభాగధేయముగా నా జీవితప్రస్థాన పాథేయముగా పరిగణించుకొందును. ఈ బుధజన విధేయుడు, భక్తికృతజ్ఞతా సహకృతముగా వారి కర్పించెడి చిన్ని యుడుగరయే యీ వ్యాసము. వయోనుపూర్విగ ఒక్కొక్కరిని పేర్కొందును.

శ్రీ దువ్వూరి వెంకటరమణ శాస్త్రి

తెలుగునాట వైయాకరణులుగా సుప్రసిద్ధులైన వీరి అభిజనము తూర్పుగోదావరి జిల్లా రామచంద్రపురం తాలూకా మసకపల్లి. జననము 1898 సం. విజయనగరమున మహారాజ ప్రాచ్య విద్యాకళాశాలలో వ్యాసంగము చేసి విద్వత్పరీక్ష యందు ప్రథమగణ్యులుగాఉత్తీర్ణులైరి. ఆంధ్ర వైయాకరణ శిరోమణి శ్రీ వఝల చినసీతారామ స్వామిగారు వీరి గురువర్యులు. సంస్కృత వైయాకరణ సార్వభౌములైన మహామహోపాధ్యాయ తాతా సుబ్బారాయుడు శాస్త్రిగారి కథిమాన పుత్రులీయన. పరీక్షమాత్రమే కాక ఆ యిరువురితోడి యనుబంధమే వీరిఉభయభాషాపాండిత్యమునకుతగినప్రమాణము.కొంతకాలము ఆ విజయనగర కళాశాలలోనే పండితపదవి నలంకరించిరి. తరువాత గుణజ్ఞులైన శ్రీమత్తిరుమల గుడిమెళ్ళ వరదాచార్యులవారు వీరి ప్రతిభను గుర్తించి వీరిని తాము బందరుదరి చిట్టిగూడూరులో స్థాపించిన ప్రాచ్యకళాశాలలో ఆంధ్రశాఖకు ప్రధానాచార్య పదవికై ఆహ్వానించిరి. అట సుమారిరువది వత్సరములు కోవిద కోరకములను తన జ్ఞానభానువులచే వికసింపజేసి విశాలానుభవమును మూటగట్టుకొని 1941 లో విశ్వవిద్యాలయమున ఆంధ్రశాఖయందు గురుస్థానమున ప్రవేశించిరి. (అంత వరకు నందే పనిచేయుచుండిన శ్రీ వఝలవారప్పుడు విశ్రాంతిగైకొనిరి.) నాటినుంటి నేటిదాక వ్యాకరణము, ఛందస్సు, అలంకారము, కావ్యములు—వీనిలో విద్యార్థులను విద్వాంసులను జేయుచున్నారు. వీరి కభిమాన విషయము వ్యాకరణము. అందును చిన్నయసూరిగారి బాలవ్యాకరణమనిన ఆయనకు బహుప్రీతి. వ్యాకరణము లోని నిబద్ధత వారి వాక్కున, జీవితమునను చక్కగా ప్రతిఫలించినది. అట్లనియనవాడే వైయాకరణప్రక్యకు తగినవాడు. వ్యాకరణ మను గురువువెడ ఎంత భక్తియో శాస్త్రిగారికి కావ్యసుందరు లన్న అంత వల్లమాలినమోజు. అసలు వారిని వ్యాకరణరసికు లనవచ్చును. వ్యాకరణ పాఠమును కావ్యపాఠమువలె కమ్మగా చెప్పుదురు. కావ్యపాఠము పరేసరి, అందును తిక్కనగారి భారతమును, పింగళి సూరన్న కళాపూర్ణోదయమును పాఠము చెప్పునపుడు వారి సాభినయ ప్రవచన చాతుర్యమును చూడవలెనే గాని, చెప్ప నలవికాదు. వారికి సూరి యొకకన్ను, సూరన్న యొకకన్ను, నడుమ నిగిడిన చూపు భారతము.

ఆయన బాలవ్యాకరణ కళాపూర్ణోదయముల గూర్చి అనేక వ్యాసములు వ్రాసినారు, ఉపన్యాసము లొసగినారు. అహోబలపండితీయమును పరిష్కరించినారు. ప్రకృతము 'రమణీయ' మను పేర బాలవ్యాకరణమున కొక రమణీయ వ్యాఖ్యనమును రచించుచున్నారు. అందు గుప్తార్థ ప్రకాశికులు, గ్రాంథికాంధ్రభక్షకములు మొదలగువానియందును లేని విశేషములెన్నో యుండగలవు.

ఆయన మహామేధావి. లోకజ్ఞ శిఖామణి, గొప్ప పరేంగితజ్ఞులు. చాదస్తములేని నాజూకైన నాగరకపద్ధతి వారిది. "ఒరులేయవి యొనరించిన నరవరా అప్రియము తనమనంబున కగుతానొరులకు నవి సేయకునికి పరాయణము పరమధర్మపథములకెల్లన్" అను భారతధర్మ మొంటబట్టిన తత్త్వము వారిది. ఆయనమాటతీరు అడుగడుగున చమత్కారరూపు. సూరనగారి చూపు, తిక్కనగారి యొడుపు, మారిగారి పొదుపు ముప్పిరిగొన్నట్లుండును.భారతమున సంజయుడు వారికి నచ్చిన పాత్రము. ఆయన ఎప్పుడెవరితో మాటలాడినను హృదయము వాయి బెట్టుకొని మాటలాడినట్లు ఆప్యాయత ఉటిపడుచుండును. అయితే గంభీరహృదయులు వారు.. తిక్కన సూరనలవలె చప్పున పలుకుబడిలో పట్టుబడి పోవు రకముగాడు. వారి సంభాషణ అది యొక రచన. అది యొక శిల్పము. నామట్టుకు నాకు ఆయనకు కవనము, నటనము, న్యాయవాదవృత్తి వీనియందు ప్రవృత్తి యేర్పడలేదుగాని యేర్పడిన నెంతటి విశాల యశఃకళాప్రపూర్ణులై యుండెడివారో! అని యనిపించును. వీరి కోప మెట్లుండునో చూడవలెనని నా కొక యుబలాట మును గలదు. "అంతర్బహిశ్చ రవ్యాసి" అని వరదాచార్యులవారు వీరి కిచ్చిన కితాబు. శ్రీ శాస్త్రిగారు శివాద్వైతి.

శ్రీ గంటిజోగి సోమయాజి

ఆంధ్రభాషా చరిత్ర చతురాననాస్పద బిరుద విరాజితులై ఆంధ్ర విశ్వవిద్యాలయము ఆంధ్రశాఖ కధ్యక్షులై యున్నవీరి అభిజనము విశాఖ మండలమందలి చల్లపేట అగ్రహారము. జననము 1900 సం. వీరి వ్యాసంగము, వైదుష్యము నతివిశాలమైనవి. ఎమ్. ఏ.(సంస్కృతము),విద్వాన్(తెలుగు)పి. ఓ. యల్, ఎల్.టి. మొదలగు పట్టములుపొందిరి. సంస్కృతాంధ్రములందును,తమిళ కన్నడములందునుకోవిదులు. సాహిత్యమునందేకాక వ్యాకరణము, భాషా శాస్త్రము, తర్క మీమాంసాది శాస్త్రములందును పరిశ్రమ చేసినవారు.రసాయనశాస్త్రము, వైద్యము, లా, కామర్సుమొదలగు విద్యలందును ప్రామాణికమైన పరిజ్ఞానము సంపాదించినారు. శ్రీగంటి సూర్యనారాయణ శాస్త్రిగారు, శ్రీ అప్పల్ల జోగన్నశాస్త్రిగారు, శ్రీమాన్ మేడేపల్లి వేంకట రమణాచార్యులవారు, డాక్టర్ ఏ. ఎల్. నారాయణగారు, శ్రీ మేడేపల్లి నరసింహ స్వామిగారు మున్నగు మహనీయులు వీరి గురువర్యులు.

రామచంద్రుని హంపీయాత్ర, మతోద్ధారకుడు అను పద్య కావ్యములు, ధర్మ సామ్రాజ్య మనునవల, ద్రావిడభాషలు, ఆంధ్రభాషావికాసము అను భాషాశాస్త్ర గ్రంథములు, కాళిదాసకవితా విమర్శనము, మేఘసందేశమునకు ఆంగ్లవ్యాఖ్యానము మున్నగునవి వీరి రచనలు. ఆంధ్రభాషావికాసము వీరి బహుముఖ పాండిత్య ప్రకర్షకును ప్రజ్ఞాపాటవమునకు తగిన తార్కాణ. తెలుగున భాషాశాస్త్ర వ్యాసంగమునకు వీరువేసిన రాచబాట యిది. వీరి కీర్తి కేతన ధ్వజ మది. వీ రింకను అనేకగ్రంథములకు సంపాదకులై పరిష్కరించి విశ్వకళా పరిషత్తువారిచే ప్రకటింపజేసిరి.

దేశమున పేరుమోసిన పెద్ద పెద్ద సంస్థలలో అధ్యక్షులుగను, సభ్యులుగను పనిచేయుచు ఇంటను బయటను తెనుగునకు వన్నెయువాసియు తెచ్చిన వారు. ఆంధ్రభాషావ్యాకరణ సాహిత్యములందు పరిశోధనను వికసింపజేసిన విజ్ఞాన భాస్వంతులు వీరు. శ్రీ భద్రిరాజు కృష్ణమూర్తి,శ్రీ కొత్తపల్లి వీరభద్రరావు, శ్రీ తంగిరాల నారాయణశాస్త్రి, శ్రీ వేదాంతం గోపాలకృష్ణమాచార్యులు, శ్రీ యస్వీ జోగారావు వీరికడ వ్యాసంగముచేసి డాక్టర్ పట్టభద్రులైరి. శ్రీ తూమాటి దొణప్ప ప్రభృతులు మరికొందరు కానున్నారు.

శ్రీ సోమయాజిగారు పేరికి తగినట్లు తల పెట్టిన ప్రతి వ్యాసంగమును నియమము, దీక్షయుగలవారు. ఏ విషయము నెత్తుకొన్నను విషయము నాలుగంచులును చిక్కి చెప్పగల సామర్థ్యము వారిసొత్తు. ప్రతి విషయము యొక్క మూల ప్రకృతిని స్పృశింపనట్టిది వారి చూపు శాస్త్రనికషాయితమైనది వారిమాట. వారిపాఠప్రవచనము శిష్యులకొక భవిష్యద్దర్శనమిచ్చు మహోపదేశము. వారు భాషా శాస్త్రమునుగూర్చి యుపన్యసించునపుడు తర్కవ్యాకరణాది శాస్త్రమర్యాద లెన్నెన్నో తరుముకొని వచ్చును. సాహిత్య విమర్శ చేయునప్పుడు ఆనందవర్ధనుడు, విశ్వనాథుడు, విద్యానాథుడు జగన్నాథుడు మొదలగు ఆలంకారికులు దిగివత్తురు. ఒక మహోపాధ్యాయిత కుండతగినసామగ్రి వారిది. ఆయన గొప్పఅద్వైతి.

శ్రీ కరి రామనుజాచార్యులు

ఈ వైయాకరణ ఫణీంద్రుల అభిజనము సింహాచలము. జననము 1900 సం. విజయనగర సంస్కృత కళాశాలలో శ్రీరాయుడుశాస్త్రి, శ్రీ పెరి కోయిల కందాళై వెంకట రామాచార్యులు, శ్రీ అప్పల్ల జోగన్నశాస్త్రి,శ్రీ పేరి వేంకటేశ్వరశాస్త్రి మున్నగు గురుపాదుల కడ ప్రగాఢమైన పరిశ్రమను చేసి సంస్కృత వ్యాకరణ శిరోమణి, పి. ఓ. యల్. పరీక్షలందుత్తీర్ణులగుటయేగాక, తమ తరము వైయాకరణులలో అగ్రగణ్యు లనిపించుకొనిరి. ఆంగ్లమును స్వయంకృషిచే సాధించిరి. వీరి ప్రజ్ఞను గుర్తించి శ్రీ వరదాచార్యులవారు వీరిని తమ చిట్టిగూడూరు ప్రాచ్య కళాశాలలో సంస్కృత వ్యాకరణశాఖాధ్యక్షునిగా నియోగించిరి. తరువాత కొంతకాలము విజయనగర సంస్కృత కళాశాలలోను, కొంత కాలము బందరు జాతీయ కళాశాలలోను పండిత పదవినలంకరించిరి. ఆటుపిమ్మట 1956 సం:లో ఆంధ్ర విశ్వ విద్యాలయమున సంస్కృతశాఖ పని చేయుట కారంభించినప్పటినుండి ఆ శాఖలో పండిత ప్రధానులుగా నున్నారు.

ఏండ్ల తరబడి పాఠము చెప్పి, మహాభాష్యము నాపోశనము పట్టిన మనిషి పాఠము చెప్పునప్పుడు వీరి ఆత్మ విశ్వాసము మిక్కిలి ప్రశంసనీయము. ఆ ప్రవచనపద్ధతి మంచి పకడ్‌బంద్‌గా నుండును. వారినడక యెంత చురుకో మాటయు అంత చురుకు. సున్నితమైన చమత్కారస్ఫూర్తియు గలది. ఆ మేధానైశిత్య మంతకంటెను విశిష్టమైనది. చక్కని కలుపుగోరుతనము, సభ్యత, కావ్యరసికతలతో మరీ విశిష్టమైనది వారి వ్యక్తిత్వము. అన్నటను విశిష్టు లచ్చపు విశిష్టాద్వైతులాయన.

శ్రీ మధుసూదన పతంగి

ఈ ఉత్తమోపాధ్యాయ, ఓ మహావ్యక్తి ఉత్కళదేశీయులు. అభిజనము పర్లాకిమిడి. జననము 1910 సం. వీరు సంస్కృత సాహిత్య విద్యా ప్రవీణులు. ఉత్కళ భాషా విశారదులు. ఉభయ భాషా ప్రవీణులు. బి. ఏ. పట్టభద్రులు. వీరి సంస్కృత విద్యా గురువులు శ్రీ అనంత త్రిపాఠి, శ్రీరాయుడ శాస్త్రిగారలు. మహామంత్రి దీక్షా గురువులు, మహంతి శ్రీ నిత్యానందదాసుగారు. వేదాంత గురువులు శ్రీ కళ్యాణానంద భారతీస్వామి. వారికడ వీరు ప్రస్థానత్రయము చదివిరి. మధుసూదన మహాపాత్రులు వారి యొక గురు స్థానము.1935 సం: నుండి నేటిదాక ఆంధ్రవిశ్వకళా పరిషదాంధ్ర భాషా శాఖలో సంస్కృతాచార్యులుగా నున్నారు. అనడుమ కొంతకాలము కటకమునందలి రెవిన్‌షా కళాశాలలో ఆధ్యాపకత్వము నిర్వహించిరి.

వీరు సంస్కృతమున కావ్య నాటకాలంకార ప్రతోళికలందేకాక ప్రస్థానత్రయము, చతుర్వేదములు, షడంగములు, అష్టాదశపురాణములు, అష్టోత్తర శతోపనిషత్తులు, అనేకస్మృతులు మొదలైన ఆముష్మికవిద్యామహోద్యాన వాటికలందువిహరించుచుందురు. వీరొక నిత్యవిద్యార్థి. ఉపాధ్యాయుడిగా జీవింపదలచుకొన్నవాని కుండవలసిన లక్షణమది. విద్యార్థుల ఆక్కర దీర్పవట్ల విసుగన్నది లేనివారు. తరగతిలోనేకాదు ఇంటను బయటను అడిగినవారి కెల్ల వల్లకాదనక "నా బొందో" యని పాఠము చెప్పువారు. నిరాడంబరులు, నిగర్వి, అల్ప సంతోషులు, అనునిత్యము భాగవత భారతీ తీర్థమును, చైతన్యోపదేశ ప్రసాదమును సేవించు పరమ భాగవతులు.

(మిగతా 8 వ పేజీలో)



మోహినీ కేశవస్వామి ఆలయదృశ్యం, ర్యాలి

ఫిబ్రవరి 26 శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి వర్ధంతి:

కథక చక్రవర్తి శ్రీపాదసుబ్రహ్మణ్యశాస్త్రి

కాలం గడిచినకొద్దీ సాహిత్యం కొత్త పుంతలు తొక్కుతోంది.రాను రాను ప్రజలకు వ్యాకరణం బాధలేని సాహిత్యం అంటే ఆసక్తి పెరుగుతూ వచ్చింది. వ్యావహారికభాషలో ప్రజలకునచ్చేటట్లు రసభావంతో రచన సాగించడం మాటా క్లిష్టతరమే!

శ్రీ పాద సుబ్రహ్మణ్యశాస్త్రిగారి రచన ఏ తెలుగువాడు చదవనివారుండరనడం అతిశయోక్తి కాదు. కందుకూరి వీరేశలింగం పంతులుగారి యుగంలో వచనరచనలో ప్రతిభావంతుడని గౌరవం గడించుకున్న ప్రముఖ వ్యక్తి ఈయన.ఆంధ్ర కథా సారస్వతానికి కీర్తి నాపాదించిన ఈ ప్రజ్ఞానిధి మరణించిన రోజు 1961 ఫిబ్రవరి 26 కనుక వారిని స్మరించడం మన కర్తవ్యం.

వేద వేదాంగ విదుల వంశంలో లక్ష్మీపతిసోమయాజి సిద్ధాంతి, మహాలక్ష్మి సోమిదేవమ్మ పుణ్య దంపతులకు మూడవ మగబిడ్డగా జన్మించారీయన. తండ్రి శ్రీ లక్ష్మీపతి సోమయాజిసిద్ధాంతిగారు గణుతి కెక్కిన జ్యోతిష్కులు కూడా.

అన్నగార్ల వలె శాస్త్రిగారు కూడా కుల విద్యలైన జ్యోతిష్యం, వేదం, సంస్కృతం అభ్యసించారు. ఆరోజుల్లో వీరు ప్రశ్న చెబితే అమోఘంగా జరిగి తీరేది.

వీరి వివాహసంగతి ఒక విచిత్రం. ఈరోజుల్లోలా ప్రేమ వివాహం కాకపోయినా, మేనరికమే

శ్రీ బులుసు వెంకటేశ్వర్లు

ఐయినా తాను కోరుకున్న 'సీత' నే పెళ్ళి చేసుకున్నారు శాస్త్రిగారు. సీతమ్మగారు కూడా భర్తకు తగిన యిల్లాలు.

అన్నగార్లు తండ్రిగారు చెప్పిన చొప్పున నడచు కుంటున్నా, తండ్రిగారు చండశాసనుడైన సదాచార సంపన్నుడైనా వీరికి చిన్నప్పటి నుంచి కుల విద్యలమీదవిముఖతా ఇతరవిద్యల యెడ మమత కలిగింది.

సంగీతం నేర్చుకోవాలని చాలా ఉబలాట పడ్డారువారు. దానికోసం చాలా కష్టాలు పడుతూ వచ్చారు, ఒకప్రక్కకవిత్వం సాధించుకుంటూనే. కర్ణాటక సంగీతమంటే ఎంత యిష్టమో హిందుస్థానీ అంటే అంత వెగటూను. అసలా యిష్టమేఆయన్నుసంగీతం నేర్చుకోడానికి ప్రేరేపించింది. కాని ఆయన సంగీత ప్రీతి "జీర్ణం జీర్ణం"అయిపోయింది. అందుకోసం శ్రమపడ్డ నెలా పదిహేను రోజుల్లోనూ ఒక వచన గ్రంథమన్నా వ్రాసి ఉందునే అని బాధ పడ్డారాయన.

నాటకసమాజాన్నొకదానిని నిర్వహించి నాటకాలాడడం ఆయనకు సరదాగా ఉండేది. ఆయన స్త్రీ పాత్రలుకూడా ధరించారన్న విషయం గమనించ దగ్గది.

మహాకవులుగా వెలుగొందుతూవున్న తిరుపతి వేంకట కవులు, రామకృష్ణ కవులలో ఎవరిని గురువుగా స్వీకరించాలని అనుకున్నప్పుడు ఈయన చాతుర్యం చూడండి.

ఫోటోలలో తిరుపతి వేంకట కవులు శుద్ధ ఛాందసంగా కనుపించారుట ఈయనకు. అందుకని మూడు పూటలా సంధ్యావందనం చేయిస్తారేమోఆనవేత అని భయం పట్టుకుంది. రామకృష్ణ కవులదగ్గర శిష్యులై వారి ఆదరగౌరవాలనందుకున్నారు తరువాత్తరువాత.

కవిత్వం చెప్పడంలో మంచిసాధన చేశారు సుబ్రహ్మణ్యశాస్త్రిగారు.ఆయన అష్టావధానం చెయ్యడానికి సంకల్పం చిత్రంగా జరిగింది. ఆయనపరిచితులొకాయన''కవినంటావు అష్టావధానం చెయ్యలేనివాడివేమి కవివయ్యా నువ్వు'' అని కవ్వించారు. దాంతో శాస్త్రిగారికి అష్టావధానం చెయ్యాలనే అభిప్రాయం కలిగింది.తరువాత వారు చాలా చోట్ల అష్టావధానాలు చేసి ప్రశంసల నందు కున్నారు.

రామకృష్ణకవుల దగ్గర చేరకముందూ చేరే కాకూడా శాస్త్రిగారు పద్య రచనే యెక్కువచేసే వారు. ముఖ్యమైన విశేషం సుబ్రహ్మణ్యశాస్త్రిగారి వచన గ్రంథాలు మనం చదివి సంతోషించగలగడానిక్కారణం రామకృష్ణ కవులే!

అప్పట్లో అసలు గద్యరచనమీద వ్యామోహం కూడాలేదెవరికీ.వీరేశలింగం పంతులుగారి ధర్మమా అంటూ గద్య వాఙ్మయం విలువ బైట పడింది. గురువుల మాటను మన్నించి శాస్త్రిగారు వచన రచన మీదకు దృష్టి సారించారు. ఐతే ఈయన వ్యావహారికంలో రచనలు చేస్తారని మాత్రం రామకృష్ణ కవు లను కొని ఉండరు.

ఇంగ్లీషు నేర్చుకోవాలని శాస్త్రిగారు



ఉబలాట పడేవారు. కాని అది కుదరలేదు. దాన్ని గురించి వారి అనుభవాలలో ఇలా వ్రాసుకున్నారు.

"యోగంలేకపోయిందన్నది డాబులు చెప్పుకోడం కాదుగాని పూనుకుంటే యిప్పుడున్నా ఎం. ఏ కూడా అయిపోగలన్నేను అవలీలగా'' ఇంగ్లీషు భాషమీద ప్రీతి వయస్సు ముదిరాక ఇంకా పెరిగింది. ఆయన కా భాషమీద ఉన్న ప్రీతి ఆయన తన రచనల్లో వాడిన ఇంగ్లీషు పదాలే చెబుతాయి.

ఆయన రచనల్లోకల్లా ఆణిముత్యాల వంటివి రపూజ, వడ్ల గింజలు, రాజరాజు, కలంపోటు,మార్గదర్శి,మిథునానురాగం,రక్షాబంధనం మొదలైనవి. ఆయన ప్రతిరచనా సన్నటి హాస్యాన్ని, విమర్శని గుమ్మరిస్తూనే ఉంటుంది.

ఎంత ఖ్యాతి గడించినా శాస్త్రిగారు జీవితంలో ఎన్నో ఒడుదుడుకులు పడ్డారు. తాను వ్రాసిన''మిథునానురాగం'' అన్న పుస్తకాన్ని అచ్చు వేయించు కోడాని కాయన యెంతో శ్రమ పడవలసి వచ్చింది. ఆవిషయమే ఇలా వ్రాసు కున్నారు.

''ఎవరిగ్రంథం వారే అచ్చు వేయించు కోవలసి రావడం కంటే మరి దౌర్భాగ్యంలేదు కవులకు. వనితలకు తమంతతామై వలచి వెళ్ళవలసి రావడం వంటిది కవులకిది''అని. ఈమాటల్లో ఎంతసత్య మున్నది?

రచన సాగించే టప్పుడీయన పట్టుదలా, పడ్డ బాధా చాలా ఉంది.

''వర్షంలో బహు మితంగానే డబ్బుండినా, దృష్టి రచనావ్యగ్రమై కదలలేక—కలమూ కాగితాలూ క్రింద పెట్టలేక, కూరలకోసం బజారుకు వెళ్ళాలన్నస్ఫురణకలక్క 'కూరగాయలేమీ లేవుమరి' అంటూ వంటింట్లో నుంచి కేక వినవచ్చినా ప్రకతిలో పడలేక, వేళకి మాత్రం పీటమీదకువెళ్ళి,ఆ పూటకు పూరగాయలతోనూ, చారుమజ్జిగలతోనూ భోజనం అయిందనిపించుకుని చెయ్యి ఆరడం తడవుగా మళ్ళీ కలంపట్టి దాంతో ప్రసం

(మిగతా 7 వ పేజీలో)

కవిరాజు త్రిపురనేని రాదాకృష్ణులు

శ్రీ శతావధాని, కవిరాజు, త్రిపురనేని రామస్వామిగారు అమృతప్రవాహమనదొప్పు మధుర భాషలో భారతభూమికెల్ల వారాధీయుడైన తమ్ములగు శ్రీ రాధాకృష్ణుల నిజవృత్తాంతమును బయట బెట్టుటలో ఆంధ్ర సాహిత్య రసజ్ఞుల ప్రత్యేకాభిమానమును జూరగొనుటయేకాక, సర్వభారతభూమిలో నీ శృంగార దేవతాద్వయము నర్చించు భక్తకోటుల యనంత కృతజ్ఞతకేక పాత్రమ్మునం బాత్రులైరి.

ఆర్యవిజృంభణము భారతభూమియందనాదిగా వసించు ద్రావిడులమహోన్నతిని ద్రుంచెననియూ వారి నధోగతిపాలు చేసెననియు, వారిని, వారికిందోడ్పడిన ద్రవిడ రాజకీయవేత్తలను భేదింపని కవిరాజుగారు శ్రీకృష్ణుం డార్యులగు పాండవులతో జెల్మిసల్పి ద్రవిడ విధ్వంసము చేసెనని యెంతో బాధ తన మనస్సునం దుండియు, నీ భారతీయారాధ్యులైనమునెడ నే కృష్ణభక్తుసకుం దగ్గని ప్రేమను గనపరచుట యీ కవిశేఖరుని జీవితమునందే చాల విచిత్ర ఘట్టము. భారత భూమిలో వెల్లడ భక్తకోటుల పూజలందు శ్రీ రామచంద్రుని ఇడ ముంబోని కలముతో దీవ

శ్రీ దుగ్గిరాల రాఘవ చంద్రయ్య సచ్ఛాస్త్రి

విమర్శ చేసిన కవిరాజుగారి రచన యీ ద్రవిడ భూపాల విధ్వంసక దైవమునెడ వింత సౌమ్యత నేలపూనెనో ముందు చూతము.

పురాణమ్ములందుగల యనంతమ్ములగు ననత్యముల నిజమ్ము నెరుంగంగోరి కవిరాజు సూతమహర్షి వర్తించె. ఆతండు రామస్వామిగా రానత్యపరంపరనెరింగి లోకమ్మునకు నిర్భయమ్ముగా జెప్పగల దక్షునిగా గవిరాజుం గుర్తించి యమ్మహర్షి నందియమ్ములెల్ల దీర్చబూనె. రామస్వామి గారు ''శ్రీకృష్ణచరిత్రంబున వీరా రెరింగినయంతవట్టును జెప్పవే?' అని కోరె. అట్లడుగుటలో గూడ దన ప్రత్యేకాభిమానమును రామస్వామిగారు

గీ. పోకముడి విప్ప నీయని పోకలాడి
రైకముడి విప్పనీయని సోకులాడి
బరిరి! యుండెరైరంట వ్రేపల్లెయందు
గృష్ణుపోకిళ్లనే......''
సూ. పు. వ. ఆ. పు 37

అను మాటలచే దేటపరచిరి.

కంసుని బారినుండి తప్పించుకొని శ్రీకృష్ణుడు వ్రేపల్లెం జేరి

గీ. నందునింటను గృష్ణుఁ డానందగరిమ
పెరుగుచుండె పెరుగుద్రావి వెన్న దినుచు
.........''

ఇట్లానందమయ మూర్తియై యీ వెన్నదొంగ హాయిగా పెరుగుటకు గారణ మెవరు?
"నందగోపకుని చెల్లెలు రాధ యనునామె... ... నలల మల్లాదముద్దుగా సాకుచుండె'' సూ. పు. 4 ఆ. పు. 50. మరి నందుడు సామాన్యగొల్లవాడు కాదు. ఆ పల్లెకు దొర. కృష్ణుడు లేక పుట్టిన బిడ్డ. ఆట్టిచో గృష్ణుడు దుండుడుకు పనులు నేర్వకముందే పోటు యుండుమ?
అని కవిరాజుగారే సమర్థించిరి.

మరియు శ్రీ కవిరాజుగారు శ్రీకృష్ణ బాల్యచేష్టలు చెప్పుకొనుచు వానందింప నటుపోట్లయట్లు "గోపికలు నెత్తిపై కుండ లుంచికొనుచు యమునా జలము దెచ్చికొను చుండ కొంటెవెలికాండంగాడి బాణముతో గుండలకు చిల్లులు పొడిచి నేరుబాణముతో నీరు కారనీకుండ విల్లుచుండె'' వని మెచ్చె.

ఇటు మేనత్త రాధ అవువెన్నలతో పాడుతో ఆలమితోమి సిర్వోసి, సాంబ్రాణి పొగలేచి పెంచుచు, అవునేతితో దాలింపు వేసిన కూరలు పెట్టి సాపడజేయుచు దరిని గూర్చుండి పెంచె.

ఈ పై జెప్పిన దంతయు మేనత్త రాధ ప్రేమతో పెంచిన విధానము. గొల్లకృష్ణుడప్పుడు పెరిగి పెద్దవాడై మందలం దౌకొంటి పాలమ్ముంలకేగు స్థితికి వచ్చె.

మరొక్క గోపబాలిక రాధ తన వంశవృత్తి తెరంగున గృష్ణునిడేగు పాలములకడ దాముకూడ గోవులం గాయుచుండె. ఆమె "నవ్య తారుణ్య లావణ్య దివ్యగాత్రి.'' ఆ వెన్నదొంగ కీ గోపబాలిక మిత్రురాలగుట తటస్థించినది.

ఒక్క యీడు, ఒక్క వృత్తి. ఆ వృత్తి ప్రొద్దుపొడిచి, ప్రొద్దుకుంకువరకు నిరువురు నొకచోట నుండువృత్తి. అందుచే వారిద్దరు గీ.... ఒకరి నొక్కరు విడనాడి యుండలేక

అనిపి వింతముద్దులు చెప్పుకొనుచుముంద్రు మరియు వెన్నెల రాత్రులందు ''వెన్నెల కుప్ప'' లాటలు ఆడియాడి రాధయును, గృష్ణుడు రాగబద్ధులై విహరించుచుండెడివారు. ఇట్లు రోజులు, నెలలు, ఏండ్లు కడచినవి. ఇరువురు పెరుగుచుండ యౌవ్వనము సమీపించె. ఆమె జననమందే 'నవ్య తారుణ్య లావణ్య దివ్యగాత్రికదా ? ఇప్పుడు వయస్సురాగా

వం ... ముంగురుల్
మురువు మొగంబుమీద బడ ముద్దులు మూటగట్టుచుండె.'' ఇది లోకములోని వారికి. మరి వెన్నదొంగ కామె నిమురము పిడని చెలిమికత్తె. ఇంతకంటె విశేష మేమనగా, ఆమె మాన ప్రాణముల నా గోపుల సొంకునం దర్పించిన పతివ్రత. అగుటచే

గీ. ప్రొద్దుపొడవక మునుముందె పారలిలేచి

దూపురుడిలోన విరిపూలు తురిమి తురిమి శ్రీకృష్ణుని సన్నిధికి ఆ యందం దోలకొనివచ్చుచుండెను. ఇరువురకు నప్పుడప్పుడే పొటమరించుచున్న యౌవ్వనము ఒకచోట విహారము దొంగ కృష్ణుని మనస్సునోగూడ నానాటికీ వేరునుండదీ మణుల పొత్తులేదు. మరి...

గీ. ... రాధికావకోరాక్షి నేత్రయుగమునకు
నెందు కనరారు శ్రీకృష్ణు డొకడు దక్క.

అట్టితరుణమునందు నూతన యౌవ్వనావిర్భావమేచందంబునకు దరలినదో చూడుడు.

ఉ. రాగములేని రాధ యనురాగము. సాగుచుండగా
రాగ... కృష్ణున సరాగముపాడెడి కొర్కెవుట్టి...

సుమనరాగమును జల్లుటకు బట్టుకొని వచ్చుచుండె. మరియు దొంగ కృష్ణుండు పిల్లనగ్రోవి. నెత్తి నెమలివించ మలరుచుండగా, పూగుత్తులం దెప్పి పిల్లనగ్రోవికి నలంకరించుచు నాతనికంట

(మిగతా 8 వ పేజీలో)

దొంగలున్నారు జాగ్రత్త!

క్రన్నతల్లి కైశ్యంలో
కదిమిపూవు కైలాసం-
అమలామలమందాకిని
అమ్మహారనువిలాసం—

శాంతిధర్మ సూత్రాలకు
సత్యాహింసల నీతికి
కట్టువడిన భరతజాతి
పట్టి పీరు లనుకుందా?

చీనా దుశ్శాసనునకు
చిక్కిందా తల్లి వేణి?
కుటిలవైరి కోరచూపు
కోరిందా మణిహారం?

పిరికికండ లేని నరుల
పురిటిగడ్డ యీ దేశం
పూని 'సాదు'రేగిన తల
వాలమునినే నిలచునా?

నెత్తు రుడికెనేని గుండె
నొత్తిమంట లెగసెనేని
నలుబదికోట్లబుజా లొక
నాడు కత్తులై లేచును.

—శ్రీ ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రి



భువన మోహనమైన మోహిని కేశవస్వామి విగ్రహం - ర్యాలి

పాపికొండలు

(గత ఆదివారం సంచిక తరువాయి)

27

"డాక్టర్ మోహన్!"

"నాన్నగారు లోపల ఉన్నారండీ!" తలవాకిట్లో కుర్చీవేసుకొని కూర్చున్న మోహన్ సమాధానం చెప్పాడు.

ఉత్సాహంతో వస్తున్న డాక్టరు ప్రసాదు ఆ సమాధానం విని చటుక్కై తేరుకొని వెళ్ళి అతడు ఖాళీచేసిన కుర్చీలో కూర్చొని నవ్వుతూ అన్నాడు: "ఎంత తగాదాపడ్డా కావాలని వెదకు కొంటూ వచ్చిన ఘనిష్ఠిని విదలించుకోవటం ఏమీ బాగుండలేదు. అందులో కంగ్రాచ్యులేషన్స్ చెప్పి పోదామనివచ్చినవానిని అరటపేయటం బొత్తిగా బాగుండలేదు."

"వైద్యముఖాలీ! నారదుని చేతిలోనుంచి మహతి ఎప్పుడు లాక్కొన్నారు" మోహన్ నవ్వాడు.

"మహతి లాక్కోవటం ఏమిటి ? నాకు బొత్తిగ సంగీతం రాదే ?"

"అంటే వైద్యవృత్తి మాని తగాదాలు పెట్టటం ఎప్పటినుంచి నేర్చుకొన్నారు ?"

"బెంగాలీబాబుగారూ! వైద్యవృత్తి ఇంతవరకు మానలేదు. ఈ సాయంకాలంకూడా పేషెంట్‌ను చూచి వచ్చాను. పోతే, పోట్లాడేస్వభావం నాకున్నమాట వాస్తవమే. కాని పోట్లాటపెట్టే స్వభావం నాకే కాదు, మావంశంలో ఎవరికీ లేదు. కావాలంటే నాగర్భశత్రువునైనా అడగవచ్చు."

"సభలో అంతగోల జరిగిన తరువాత నాకు కంగ్రాచ్యులేషన్స్ చెప్పటానికి వస్తున్నారంటే అర్థమేమిటి ? నిజంగా అంత సద్భావమే ఉంటే ఆ తిట్లో దీవెనలో మా నాన్నగారిద్వారా అందజేస్తే సరిపోయేదిగదా!" మోహన్ ప్రశ్నించాడు.

ప్రసాద్ సమాధానం చెప్పబోతుండగా— బాలయ్య కుర్చీతెచ్చి మోహన్‌కు వెనుకగా వేస్తూ "అయ్యగారు పంపించారు" అని చెప్పాడు.

"మీ నాన్నగారిని చూస్తే ఒక్కొక్కప్పుడు నమస్కరిద్దామా, ప్రేమించదామా అన్నంత కోపం వస్తుంది."

"ఎందుకో ?" మోహన్ బాలయ్య తెచ్చిన కుర్చీలో కూర్చున్నాడు.

"ఏం, బాలయ్యా! నీవు పోయి మీ అయ్యగారిని 'మీతో పోట్లాడాలనిడాక్టరుగారు వచ్చికూర్చొని వచ్చారు, మరిరి మార్గులాన్ని వెంటవేసుకొని కూర్చున్నారు' అని చెప్పి పిలుచుకురా. త్వరగా రావాలి."

"నవ్వ త్రొక్కుకొని వచ్చిన అతిథితో పోట్లాడటం నాకు చేతకాదు. సంప్రదాయంకూడా ఒప్పుకోదు" మాధవరావు నవ్వుతూ బయటికి వచ్చాడు.

తన కుర్చీ తండ్రికిచ్చి మోహన్‌రావు నిలబడ్డాడు. బాలయ్య మరి మూడుకుర్చీలు లోపలినుంచి తెచ్చి డాక్టరుసమీపంలో వేశాడు.

"మహావా డాక్టర్ మోహన్! పోట్లాడటంలోనే మీ నాన్నగారు కూతుర్ని మరొకర్ని సాయంతెచ్చుకొంటున్నారు. సాక్షాత్తుగ ధర్మదాజూరున్నారా!" ప్రసాదు నవ్వాడు.

"డాక్టరుగారూ! మీలాంటివాళ్ళకు ఇలాంటి తొందరపాటు తగదు. ఆ రెండోవ్యక్తి ఎవరో కాదు, పశ్యంతి. సభనుంచి శారదతోపాటు నేరుగ ఇక్కడికే వచ్చింది. ఆమె మీ సిస్టరేకదా ?"

"కావచ్చు, అయినా మీ శిష్యురాలు. పైగా పర్ణకుటీరంతో నిరశిపోయిన ఈ రోజులలో ఆమె నన్ను సమర్థిస్తుందా ? మీరే చెప్పు మోహన్! తండ్రి తవాకైనా ధర్మం చెప్పాలి. అందులో మీపక్షాన పోరాడవచ్చిన వ్యక్తికి ద్రోహంచెయ్యరాదు."

"యంత్రాల విషయంలో ఏదైనా అడిగితే చెప్పగలముగాని ఈ లౌకిక వ్యవహారాలు నా కేమి తెలియవు, క్షమించండి" మోహన్ అక్కడనుండి బయలుదేరబోయాడు.

"చెప్పకపోతే చెప్పకపోయావు. అలా కూర్చో డాక్టర్" ప్రసాదు బలవంతాన మోహన్ను కూర్చోబెట్టాడు.

"నమస్తే డాక్టర్‌సాబ్!" అంటూ శారద వచ్చి కుర్చీలో కూర్చుంది.

"గుడ్ ఈవినింగ్ డాక్టర్" పశ్యంతి విష్ చేసింది.

ప్రసాదు మాట్లాడలేదు.

"వెన్నెల్లోప్పైనబట్టా కొంతమందికి జ్ఞానం కలుగదే, ఎందువల్ల నంటారు ?" శారదతండ్రిని ప్రశ్నించింది.

"ఇంతకు నీ స్వర్ణ్ణ కాళ్ళకు లేవు. ప్రతిపోయాను. పశ్యంతి అటు కూర్చో. ఇది అనవసరమైనదిలే" ప్రసాదు హెచ్చరించాడు.

"తేలిపోయాం మేము, ఉన్నాయి. అయినా వాటి కోపానికిపాత్ర పాత్రలమై ఉన్నాయి" శారద ప్రసాదువంక కోపంగా చూసింది.

"సారీ ఇన్‌సల్ట్, ఈ అవకాశం కోసమే ఇంతకాలంనుంచి ఎదురుచూస్తున్నాను. నేను విద్యార్థి మెడికల్ ప్రాక్టీసుచేయనే కాని 'డాక్టర్' పదంతో పిల్చోవటానికి నాను. దానికి

శ్రీ జి. వి. కృష్ణరావు

అన్నాడు మోహన్. అతనికి ఏమ్ చెప్తున్నారను కొన్నాను. అంతమాత్రాన నోరు ఇలా ఎందుకు పారేసుకోవాలో అర్థం కావటంలేదు."

"సందర్భాన్నిబట్టి అయినా అర్థం చేసుకోలేని ప్రతిభావంతులతో వాదన అనవసరం. తిరిగి కూడ లేదు."

"పిలిచి తగాదా పెట్టుకొంటావని అందరికి తెలుసు తల్లీ, ఇవాళ పోట్లాడాలని వచ్చింది నీతో కాదు. మీనాన్నగారితో. కాబట్టి ఈనాటికి మాత్రం చూస్తూ కూర్చోవటమే. కాదంటే నమస్కారంతో బాటే ఫ్లవ్వర్స్" ప్రసాదు వెకిలిగ నవ్వు ఉచ్చరించాడు.

"అనవలసిన అభినందనలు ఏమా రద్దు సంగతి తెలియక వచ్చాను. క్షమించండి, మాధవరావు లేచిపోయాను."

"మాస్టారూ! పిల్లల్లగా ఇంకా చిన్నపిల్లలే మీ ఆపొవా. నానావానికి మనంతవాళ్ళు అయ్యారు. ఒకరిదంగా చూస్తే మన ఇద్దర్నీ కూడ మించిపోయారు," ప్రసాదు హెచ్చరించాడు.

"శారదా! మనం బయటకు వెళ్ళిపోదామా. నల్లగారి తగిలిలేదన్నా అంటొప్పి తగ్గుతుందేమో!" మోహన్ సూచించాడు.

"బాగానే ఉంటుంది. కాని భోజనాలకు పిలుపు వస్తుందేమో!"

"బాలయ్యా! ఈపిన్నినే వెలుపలా ఉంటావు. ధర్మారావుగారు వస్తే పిలుపు" మోహన్ హెచ్చరించాడు.

"పశ్యంతి మాతోపాటు వస్తే అభ్యంతరం లేదుగా", శారద ప్రసాదును ప్రశ్నించింది.

"నీతోనే అయితే మా పశ్యంతిని పంపించే వాణ్ణే కాదు. కాని మా మోహన్ ఉన్నాడు కాబట్టి పంపిస్తున్నాను."

"మా అత్తయ్యపూర్వజన్మలో ఎంతసుకృతం చేసుకుందో! అనుకొని ప్రయోజనంలేదు. వెలుదాం, రా, అన్నాయ్. ఏమ్ సిస్టర్, మీ డాక్టరుకు కన్నులు అందిస్తుండాలి. విషంలో ముంచి అందిస్తుందు. మరిచిపోయేవు" శారద కుర్చీలోనుంచి లేచింది.

"బాగుందమ్మా, బాగుంది. మీరు మీరు అనుకోవటమేమిటి! మధ్యలో పశ్యంతిపై విరుచుకపడటమేమిటి ? అమ్మా, పశ్యంతి, శారదను ఇకనన్నా అదుపులో పెట్టుకోకపోతే నీ భావి జీవితం నరకమే. ఆ సంగతేదో పోయి తేల్చుకో" మాధవరావు నవ్వుతూ పశ్యంతిని హెచ్చరించాడు.

"ఎంత ప్రియశిష్యురాలైనా ఇంతపక్షపాతం పనికిరాదు నాన్నగారూ!" శారద మూతి వంకర టించింది.

"పక్షపాతం కాదమ్మా! ధర్మనిరతి" మాధవరావు వింతగ నవ్వుతూ మోహన్‌వంక చూచాడు.

"రోగం చక్కగ కుదిర్చారు" ప్రసాదు చప్పటు చరచి, శారదను వెక్కిరించాడు.

"ఓ, ఐ సీ. ఇంతకూ మార్క్సు చెప్పింది అక్షరాల నిజమేనన్నమాట."

"మార్క్సు ఏమి చెప్పాడు ?" పశ్యంతి అమాయకంగా ప్రశ్నించింది.

"All ideas and ideologies are nothing but the outcome of vested interests".

"మాస్టారుకు వెస్టెడ్ ఇంట్రెస్ట్!" పశ్యంతి లోకారేలు సార్థకం చేసుకొన్నది.

"అమ్మాయిగా! నువ్వు నేర్చావు. లాభంలేదు. సంగతేదో తేల్చుకోవలసిందే. రా" శారద గబగబా పశ్యంతిని చేయిపట్టుకొని ఈడ్చుకొంటూ బయలుదేరింది. మోహన్ వాళ్ళవెనుక బయలుదేరాడు.

"మా పశ్యంతికి ఏమైనా జరిగిందో మీ అన్నా చెల్లెళ్ళసంగతి తేల్చుకోవలసి వస్తుంది సుమా!" ప్రసాదు శారదను హెచ్చరించాడు.

"తేల్చుకోవాల్సినసంగతికూడ మరొక విధంగా మునుపొల్లె తేలిపోతుందిలెండి!" శారద నవ్వుతూ పశ్యంతి మోహన్‌లతో నిష్క్రమించింది.

"ఇంతకూ మా శారదకు స్వాస్థ్యం చేకూరిందంటారా ?" మాధవరావు ప్రసాదును ప్రశ్నించాడు.

"మాస్టారూ! మీరు నిజంగా అదృష్టవంతులు. శారదకు ఏమి ఇంకా... కాని మన పిల్లలు ఆపొవాలి చూసుకోవాలి. అది అలా ఉంచండి. అసలు నేను వచ్చినపని చెప్తా."

"ఎక్స్ప్లెయినా వచ్చామని ఇందాకనే చెప్పారుగా, ఇక కానివ్వండి!" మాధవరావు నవ్వాడు.

"నువ్వింతే సరిపోతుందనుకొంటున్నారేమో. అదే మీ పొరపాటు. ఇవ్వాళ సభలోని మీ ప్రసంగమేమీ బాగుండలేదు. జరిగిపోయిందేదో జరిగిపోయింది. ఇకనైనా మీ అభిప్రాయాన్ని మార్చుకోవటం మంచిదని చెప్పిపోవటానికి వచ్చాను."

"అంటే ?" మాధవరావు డాక్టరువంక తేరిచూచాడు.

"అమెరికాగూండి మీవాడు ఏ బ్రహ్మాస్త్రం సిద్ధం చేసుకొచ్చినాడు, అది లోకాన్నేనాశం చేస్తుందికూడా పసిగట్టేయున్నాను ప్రసాదించిన సందేహమో చెప్పకపోతారు. కాదు, అనవసరంగా చేశారు. అతనికి భక్తిపరిపాటి ఉన్నదని కనుక నరిపోయిందని నా, మరొకరుంటే ఏమి జరిగేదో తెలుసా ?"

"తాపీగా ఆలోచించే మాట్లాడుతున్నారా ?"

"ఆలోచన అనేది ఏ జాతిసొత్తు కాదు, ఏ వ్యక్తిసొత్తూ కాదు."

"బాబయ్యా స్వామీ! కాదు. అర్థంచేసుకోలేనంత రాయిగుర్తుకున్నారు ? అంత ఆవేశం దేనికి ?" మాధవరావు వెంటనే తప్పునిగ్రహించుకొన్నాడు.

"మాస్టారూ! మీరు వివేకవంతులు. జీవితమన్నా పురుషార్థాలన్నా మీకొక దృక్పథముంది. నాలిప్రమాణం నేనుమనుకొంటున్నారు."

"కాదు, నవుకుకోవటానికి ప్రయత్నిస్తున్నాను."

"సరే. అలాగే నమ్ముకోవటానికి ప్రయత్నిస్తున్నారంటండి. మీకున్నట్టే ఇతరులకుకూడ భిన్న భిన్న దృక్పథా లుండవచ్చును. ఆ దృక్పథాలను పురస్కరించుకొని వయుసింప్తూ ఉండవచ్చును. అంతమాత్రాన 'నేనే సరిగా వయుసిస్తున్నాను. ఇదే కళ్యాణపథం. తతిమ్మావి కాపథాలు. వారు పతనం పొందుతున్నారు' అని నిరసించడానికి మీ కెవరు అధికారం ఇచ్చారో బోధపడటంలేదు."

"అనుభవం ఉన్నది. తర్కం వెనుకున్నది."

"ఇతరులూ అదేమాటే అంటున్నారు. నిజానికి జీవులకు ఆహారం అవసరం. అయితే మానవుడు ఆహారంతోనే సంతృప్తిపడడు. అలా పడేవాడు పశువు అవుతాడేమోకాని, మానవుడుకాడు. అతనికి సత్యం, సౌందర్యం, సౌఖ్యం కావాలి. ఆ సత్యాన్వేషణలోనే అతడు సౌందర్యం దర్శిస్తాడు, యోగ్యులకు ప్రదర్శిస్తాడు. తాను సౌఖ్యం పొందుతాడు. పాత్రులకు అందిస్తాడు. మీవాడి సంగతే తీసుకోండి. ప్రకృతిని పరిశీలించి దాని నుంచి అనంతశక్తిని సంగ్రహించే మార్గం కనిపెట్టాడు. లోకోత్తరమైన యంత్రాన్ని సృష్టించాడు. ఆ అన్వేషణలో నియతిబద్ధమైన ప్రకృతి సౌందర్యాన్ని దర్శించాడు. చూచి ఆనందించాడని దానిని అధికారులకు ప్రదర్శిస్తున్నాడు. అన్నిట్లో అజరామరమైన కీర్తి, అపారమైన ధనం సంపాదించి, తాను సుఖపడబోతూ ఇతరులకు సౌఖ్యం కల్పించబోతున్నాడు. అలాంటి మేధావిని, పరమోపకారిని పట్టుకొని నిండుసభలో అలా అవమానించారు. ఇదంతా ధర్మంపేరుతో, మానవకళ్యాణం పేర వంకతో చేశారు. అంతేనా."

మాధవరావు ముఖంలో నవ్వు మాయమై చిరాకు దోబూచులాడింది.

"కోపం దేనికి? నేను చెప్పదలచిన దానిని పూర్తిగ చెప్పనీయండి. తరువాత మీ ఇష్టం వచ్చినట్లు తిట్టినా కొట్టినా పడడానికి సిద్ధంగా ఉన్నాను. మీవాడు కనిపెట్టిన యంత్రం అన్యాయుధం కాదు. ప్రాణాలు తీయదు. సక్రమంగా వాడుకొంటే ప్రతిమానవుడూ ఆకలిదప్పులకు అతీతుడై ఇచ్ఛాసిద్ధి—అంటే మీరుచెప్పేఅభ్యుదయంకాని నిఃశ్రేయసంకాని పొందవచ్చు. అయితే మీరు ఇక్కడచెప్పే ఆక్షేపణ ఏమిటి ? ఇప్పటి పరిస్థితులలో ఈ యంత్రాన్ని జాగ్రతగా ఆలోచించి వాడుకోవాలి. లేకపోతే ఈనాటి పరిస్థితులు, సామాజిక వ్యవస్థలు తల్లకిందులైపోతాయి. అధికారమత్తులైనవారలు ఈ యంత్రాన్ని అణచివేస్తారు. దీనికెదురుతిరిగితే మీవాడిప్రాణాలు అపహరిస్తారు. లేదా, ఈ యంత్రంతో సంప్రాప్తించే అధికారాన్ని దుర్వినియోగపరుస్తారు— ఇదేకదా మీ భయం. ఈభయంతో మానవవిద్రోహాలు చేసేవనిని మీఅబ్బాయిని చేయమంటున్నారు. ఇదే ధర్మమంటున్నారు. ఇందులో న్యాయమెక్కడుందో బోధపడటంలేదు. అడిగేక వద్దైల నేటిదన్నట్లుగా ఆ యంత్రాన్ని ఎలా వినియోగించుకోవాలో తెలియక అణచివేయమంటున్నారు. అలాంటి యంత్రం ఒకటి ఉన్నదని తెలిస్తే దానికి సంబంధించిన సమస్యలు నేడుకాకపోతే రేపైనా మరొకమేధావి పరిష్కరించవచ్చును. దానికి మీ రెందుకు ఒప్పుకోంటారు. ఒప్పుకోరు. తెలివితేటలు మీకుతక్కా మరొకరికి లేవు. ఇకనుండు కలగవు. అంతేనా. మీ అనుపర్యతకోసం ఇన్నేళ్ళు చేసిన తపస్సును వ్యర్థం చేసుకోవాలి. రానున్న లక్ష్మలాది ద్రవ్యం కాదనుకోవాలి. అప్పుడే వివేకస్యతో అతడు యోగి, జీవన్ముక్తుడు. ఈ లెక్కలో శరతల్పం గమించిన భీష్ముడు, పద్మవ్యూహంచొచ్చిన అభిమన్యుడు వ్యర్థజన్ములు. మీరు, మీవాన్నావులు సార్థకజన్ములు. జాగ్రదవస్థకంటె ఆ స్మృతిరహితమైన గాఢసుషుప్తి వన్న మీకు దొరికింది. నమస్కారం. అస్తి తి కింకా మేము చేరలేదు. మాకు చీమునెత్తురులు, ఆకలిదప్పులు, రాగద్వేషాలు, ధనకీర్తికాంక్షలు ఉన్నాయి.

ఒకవేళ మేము అనుకంపనీయులమయితే కావచ్చునేమో కాని, ద్వేష్యులం నిందాపాత్రులం కాము. అనుగ్రహించి మోహన్ మనస్సును వికలంచేయకండి. ఇదివరకే అతడు కొంత చిరాకు పడుతున్నట్లు నాకిచ్చిన మొదటిసమాధానం చెబుతున్నది కదా!" ప్రసాదు గటుక్కున లేచివెళ్ళి మాధవరావు చేతులు పట్టుకొన్నాడు.

"డాక్టర్! డాక్టర్! ఏమి టిది ?"

"ప్రొఫెసర్. మీ ఉత్తుంగ జ్ఞానశృంగంనుంచి సామాన్యులతో పరికించి క్షమించాలనివిజ్ఞాపన."

"ఇంతకూ మీకూ మీ సహచరునికి ప్రబలశత్రువును నేనే నంటారా?" మాధవరావు నిట్టూర్చాడు.

"శత్రువులు కారు. కాని ప్రపంచంలో ఈనాడు మోహన్‌ను నిరోధించగలిగినవారు మీ కంటె మరొకరు లేరు. 'తలలు బోడులైన తలపులు బోడులా?' అన్న సూక్తి మీ కెరుగనిది కాదు. అకారణగ్లాన విప్పించి మోహనుణ్ణీ, అతన్ని అభిమానించే మాలాంటివాళ్ళనూ భ్రష్టులను చేయకండి."

"డాక్టరుగారూ! లేనిపోని గౌరవ మంటగట్టి కొండమీద కూర్చోపెడుతున్నారు. నా కంత జ్ఞానం లేదు, శక్తిలేదు. గుడ్డివెలుగులో దారి కానలేక పడుతూలేస్తున్నాను. అయినా వివాడితో ఒకముక్క చెప్పండి—జీవిక పోతుంది. ప్రాణం అంతరిస్తుంది. ఇష్టార్థం నశిస్తుంది. గౌరవం మంటగలుస్తుంది. కీర్తి అంతరిస్తుంది. లోకం నిందిస్తుంది—ఇలాంటి భయాలకు తా వివ్వద్దని చెప్పండి. ధర్మాధర్మాలేవో వాడికి నేను చెప్ప నక్కరలేదు. కేవలజ్ఞానతో ఎన్నోసార్లు ఎన్నో లెక్కలు చేసి ఉంటాడు. ఆ లెక్కలు చేసుకొన్నట్లే తాను తలపెట్టిన కార్యకలాపాలనుకూడ నిర్వర్తించుకోవాలని చెప్పండి. ఈ ముక్కకూడ చెప్పవలసినపని లేదు. కాని పుత్రవ్యామోహం నాతో ఇంకా పావలేదు" మాధవరావు ముఖం తిప్పుకొన్నాడు.

(సశేషం)

విజయప్రచోదనాశీః

శ్రీమద్భారతధాత్రీ దివ్యత్వసంపత్ సమేధతాం నిత్యమ్
చైని స్పర్శే ధర్మం జ్ఞాత్వా సద్బుద్ధయోఽస్య భూయాసుః॥

స్వస్తి స్వతః పుణ్యభువే భవత్యై
మహర్షి రాజర్షి సుధీ సవిత్ర్యై
సుక్షేత్ర తీర్థాద్రి పరిష్కృతాయై
ధర్మాశ్రియై భారత మాతృదేవ్యై॥

స్యాన్నిర్భయం శాంతిహిత వ్రతానాం,
స్యాన్నిర్భయం నః ప్రభుభక్తి భాజామ్
స్యాన్నిర్భయం భారతపుణ్యభూమేః
స్యాన్నిర్భయం తజ్జయ మిచ్ఛతాంచ॥

వర్ధతాం శౌర్య మస్మాకం ధైర్యం స్థైర్యం వివర్ధతామ్
వర్ధతాం ధీ రభీ స్త్యాగః శ్రీ రస్మాకం ప్రవర్ధతామ్॥

భారతపై నాయుద్ధే పూర్ణో విజయోఽస్తు భారతీయానామ్;
వీరస్వర్గ స్సిద్ధ్యేత్ జయసిద్ధ్యై ముంచతాం మసూన్ వీరాణామ్॥

ఆర్తైర్యం త్రైస్తం తే ఋద్ధం దేశమాతరమ్ పుణ్యామ్
ధర్షయితు ముద్యయతాం నాశ స్స్యా ద్భారతీయశత్రూణామ్॥

★ ★ ★

శ్రీ శంభు ర్హిమగిరి గౌ, రీశంక ర్మాధురస్తు సరాదా
అదిష్టవాన్ హ చైనీన్, సిద్ధైః కందార్ధ మూర్ధ్వబాహుస్సన్॥

నాపై నీ తొమ్మున నిడి
యా చోటున్ దాటి కనుచు నే నిల్చితి నిన్;
నీవా తలత్రిం చైతిక
నీచో పేలేక నీటు నిల్తును, చైనా!"

శ్రియం విశతు న స్సదా సకలరక్షకః శ్రీపతి,
భయం హరతు దుష్టజం ప్రమథరా ధ్వనీపతి,
స్వయం వనతు నిశ్చలా సకలయుందిరే ష్మిందిరా,
జయం భజతు సంతతం భరతభూతధాత్రీ ధ్రువమ్॥

—శ్రీ కాశీ కృష్ణాచార్య

ఆంధ్ర విశ్వకళాపరిషత్తు....

(6 వ పేజీ తరువాయి)

సంప్రదాయం విచేదులు. వారిన్ను కూడ వీరి శిష్యులు ఎన్నో చన్నగా రాణించగలరు.

డాక్టర్ కె. వి. ఆర్. నరసింహం

కొన్నాళ్ళ క్రిందట ఆంధ్ర విశ్వకళా పరిషత్తు అలాంటి "పి. హెచ్. డి" గౌరవ వ్యవహరింపబడు చుండెడివారు వీరు. ఇంత విశ్వ విద్యాలయమున ఇంకను ఎందరో పి.హెచ్.డి పట్టభద్రులుగలరు కదా వీరి కీ ప్రత్యేక వ్యవహారమెట్లుండుడా అని ఆశ్చర్యపొందితిని మొదట. నిజము నిదానించగా ఆంధ్ర విశ్వ కళా పరిషత్తు పి.హెచ్.డి. పట్టభద్రులలో వీరు ప్రథములని తెలిసినది. అది వీరి వైశిష్ట్యమున కొక గుర్తు.

వీరి అభిజనము శ్రీకాకుళము జిల్లా సీతానగరము. జననము 1914 సం. విద్యాభ్యాసంగము పార్వతీపురమున, విజయనగరమున, ఆంధ్ర విశ్వకళాపరిషత్తునను సాగినది. ఎమ్. ఏ అయిన తరువాత ఆచార్య పింగళి లక్ష్మీకాంతముగారి పర్యవేక్షణకడ ఆంధ్రప్రబంధ వాఙ్మయముపై ఘనమైన పరిశోధనజరిపి 1945లో డాక్టరు పట్టమునుపొందిరి. కొద్దికాలము విజయనగర కళాశాలలో ఆంధ్రశాఖయందు ఉద్యోగము చేసి 1947 సం. ఏ విశ్వకళాపరిషదాంధ్ర భాషాశాఖయందు దుపన్యాసకులుగా ప్రవేశించిరి. ప్రకృతమురీడరు పదవి యందున్నారు.

సంస్కృతాంధ్ర గ్రంథములు మూడింటనుకృతశ్రమములు.

చదువుకొన్నది పాశ్చాత్యపద్ధతిలో నైనను పరిశ్రమనుబట్టి పండిత శబ్దవాచ్యులు వీరు. పట్టి పండితులే కాక గట్టి కవులును. కవులు మాత్రమే కాదు, ఉత్తమ కథానికా, నవలా, సంగీతరూపక రచనాదక్షులు, సాహిత్య పరిశోధన విమర్శాత్మక వ్యాసకర్తలును. సుజాతయను పద్యకావ్యము, ఉషోదాగమును సంగీత రూపక సంపుటి, రఘునాథరాయలు, కనకాభిషేకము అను చారిత్రక నవలలు, దక్షిణాంధ్రయుగ వాఙ్మయ చరిత్రయనునవి వీరి కృతులు. ఆచార్య శ్రీ కొత్త సచ్చిదానంద మూర్తిగారితో కలసి డేకార్ట్స్ వ్రాసిన డిస్కోర్స్ ఆన్ మెథడ్ అనుగ్రంథము నాంధ్రీకరించిరి.

వీరు వ్యాపయుద్ధమ్మముగా చదువుకొన్నది నిత్యము ప్రవచనముచేయునది సాహిత్యమైనను వట్టి సాహిత్య పౌరోహిత్యముతో సంతృప్తులు కాక వివిధ మత వేదాంత జ్ఞానోపాసనము గురినిపే శముతో చేయుచుందురు. భగవద్గీత యనగా, భారత భాగవత రామాయణము అనగా వారి వైదుష్య సీరిమునకు సోపానప్రాయములు. అందలి శ్లోకముల లాలనకు వక్కాణలకులు. వీరి పర్యవేక్షణక్రింద పనిచేసి శ్రీమతి వేమూల రాజేశ్వరమ్మగారు, శ్రీ చిలుకూరి సుబ్రహ్మణ్య శాస్త్రిగారును డాక్టరు పట్టభద్రులైరి. శ్రీ కోర్లపాటి శ్రీరామమూర్తి ప్రభుతులు మరి కొందరు కానున్నారు.

హాస్యపేశలమైన వాగ్ధోరణి వీరిది. నవ్వగలరు, నవ్వించగలరు. వీరికాని కలమునుకుఖిపించి రచన సాగించిరని శ్రీ శ్రీ. పానుగంటి, విశ్వనాథ కవిరాజు, శ్రీ మునిమాణిక్యం నరసింహారావు గారలవలె తెలుగు సాహిత్యమున హాస్యపు పంటలు పండించగలరు. ప్రాచ్యపాశ్చాత్య ప్రాచీన నవీన పద్ధతులకు, సిద్ధాంతములకును చక్కని సమన్వయము ప్రతిపాదించునట్టి చూపుగలవారు. శబ్దజగత్తునుండి భావస్వారాజ్యమున ప్రవేశించు యోగ్యత సంపాదించని శుష్క భాషాశాస్త్ర శుకానువాదకులను జూచిన వీరి కెనలేని జాలి. నీరసముల్లైనవారి పలుకులను వక్క పలుకుల పాటియు పాటిసేయరు. రసనశంపదమానసులు వీరు. మిడిమేలుతనుని వీరి నెవరైన ప్రశ్నించినచో నగర్వముగా "నాది సాహిత్యమతం" అని సమాధానము చెప్పు స్వభావము వీరిది.

శ్రీ అప్పల సోమేశ్వర శర్మ

ఈ వ్యాకరణ విద్యాధరుని, రసిద్ధుని అభిజనము విశాఖమండలము శాయవరము దరి అగ్రహారము, జననము 1920 సం. పుట్టగోరులు పెట్టినప్పటినుండియే గురుకుల క్లిష్టులై విశాల వ్యాసంగము చేసినారు. విజయనగరము సంస్కృత కళాశాలలో శ్రీ రాయుడుశాస్త్రి, శ్రీ అప్పల జోగన్నశాస్త్రి, శ్రీ పేరి వెంకటేశ్వర శాస్త్రి ప్రముఖ గురువరేణ్యులకడ వ్యాసపీఠము వట్టి, బాసికమట్టు వేసికొని సరస్వతి నూపాసించినారు. వ్యాకరణ విద్యాప్రవీణ, సాహిత్య విద్యాప్రవీణ, పి. ఓ. యల్, భాషాప్రవీణ (తెలుగు), ఎమ్. ఏ., (సంస్కృతము) పరీక్షలందు అన్నిట ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులైనారు. మొదటి నాల్గు పరీక్షలందును ప్రప్రథమస్థానము వీరిదే. 1939 సం. న. వర్య విద్యా ప్రవీణ పరీక్షలందును సర్వోత్తమ స్థానమును పొందినవారి కాంధ్రవిశ్వవిద్యాలయమువారు బహూకరించు స్వర్ణ పతకమును గూడ పొందిరి. కొంతకాలము పద్మనాభము, సింహాచలము సంస్కృత పాఠశాలలందును, విజయనగర సంస్కృతకళాశాలయందును, తదుపరి తిరుపతి శ్రీ వేంకటేశ్వర ప్రాచ్య కళాశాలయందును సంస్కృతాచార్య పదవి నిర్వహించిరి. తిరుపతిలో నున్నపుడే సంస్కృతమున అలంకారశాస్త్ర వికాసమును గూర్చి వీరు వ్రాసిన థీసిస్ "సాహిత్య విమర్శ" యను గ్రంథమును, శ్రీ కె. మానవల్లి రామకృష్ణ కవిగారితో సహసంపాదకత్వము వహించి వీరు వెలయించిన "సాహిత్య సారము" అను గ్రంథమును, వీరి స్వతంత్ర సంపాదకత్వమున వెలువడిన "విహితావ్యయోపసర్గవృత్తి" యను గ్రంథము శ్రీ వెంకటేశ్వర ప్రాచ్య పరిశోధన సంస్థవారు ప్రకటించిరి. వీరి సహకారముతో వీరి గురువర్యులు పితృవ్యులు నైన శ్రీ అప్పల జోగన్నశాస్త్రిగారు ఆకరాగమునుమున్నూ వైయాకరణ సిద్ధాంత కౌముదికి ఆంధ్రమున వ్యాఖ్యానము రచించి జయపుర మహారాజా విక్రమదేవవర్మగారి సహాయమున రెండు సంపుటములు ప్రకటించిరి. అక్కడికి కౌముదిలో నాల్గవవంతు మాత్రమే పట్టు. కడమ మూడువంతులు పనిని గుర్వాదేశముపై కొనసాగింప సమకట్టి నారియున. అందు చాలభాగమును పూర్తిచేసి ముద్రణమునకు సిద్ధపరిచినారు. ఇదికాక మహాభాష్యము పాఠము చెప్పి శాబలుతేరియున్న వీరు సంస్కృత వ్యాకరణ విషయమున గొప్ప పరిశోధనలు చేయుచున్నారు. తిరుపతినుండి వీరు మరల విజయనగరము వచ్చి మహారాజాంగ్ల కళాశాలలో కొంతకాలము పండితపదవి, తదుపరి ప్రాచ్య భాషాశాఖా కధ్యక్షపదవి నలంకరించి యిటీవల ఆంధ్రవిశ్వవిద్యాలయ సంస్కృత శాఖయందుపన్యాసక పదవియందు నియుక్తులైరి.

ఈయన నిండుకుండవంటి మనిషి. మహత్త్వం నంతరి మనిషి. ఉదారచరితులు. సమన్వయవాది. వ్యాకరణ విద్యాధరులేకాదు సాహిత్యమునమునునును. సంస్కృత విజ్ఞాన భాండాగారమున తక్కిన శాఖలందును మిక్కిలి పౌరవగలవారు. సరస్వతీ వరప్రసాదులు.

• • •

సంస్కృతాంధ్రములవలె కలుపుగోలు తనము, పరస్పర మైత్రియుగల యీ సరస్వతీ పుత్రులకు హితు లార్యగురును నా ఆంధ్ర విశ్వవిద్యాలయ స్థాన పండితపదమున కాకరములు ముకురప్రాయులు దీప్తులు నుభిక్షిత శ్రీత సుభద్రమైన వారి శక్తి శిష్యగణ మహార్యంతి రోద్యాసితమై ఈ శిష్య విద్యావంశము వర్ధిల్లుగాక!

మనుష్య ధర్మం

శ్రీ కంచికామకోటి జగద్గురు చంద్రశేఖరేంద్ర సరస్వతీ శంకరాచార్యస్వామి

ప్రపంచంలోని ప్రతిప్రాణీ ఏదో ఒకకార్యంలో నిమగ్నమై యుండటం మనం నిత్యమూ చూస్తున్నాము. ఒక్క మానవులేకాక, పశుపక్షికీటకాదులు కూడ ఎడతెగక ఏదో ఒక కార్యాన్ని చేస్తూనే ఉంటవి. చీమ బియ్యపుగింజను శ్రమపడి తన కన్నంలోనికి లాక్కొని వెళ్తుతూంటుంది. పావురాలు ఆకాశంలో ఎగురుతవి. నత్త మండగను వంచేస్తూ ఉంటుంది. పైకి కన్నులు మోసుకొని మనుష్యుడు కచ్చేరీలకువెళ్ళి తుంటాడు. అది లేకపోతే ఏమౌతామో ఒక పొంతో ఉద్యోగాని పండిస్తూంటాడు. పనిలేని వాడొక్కడూ లేడు. అనివార్యంగా, అనవరత కాలక్షేపం చేస్తూ వుంది ప్రపంచలోకం. అందుకనే గీతలో భగవానుడన్నాడు:

"నహికశ్చిత్ క్షణమపిజాతుతిష్ఠత్యకర్మకృత్"

ఈ విషయం అనుభవైకవేద్యం.

కష్టంలేకుండా సుఖంగా కాలక్షేపం చెయ్యాలంటే మనం ఎన్నో సదుపాయాలు చేసుకోవాలి. వానికి ధర్మం అవసరం. కర్మ చేయకుండా ఒక క్షణం కూర్చోవటమంతకష్టమైన కార్యం మరొకటి ఉండదు. అనుదినం ఎదురయ్యే సమస్యలు వాటిలో నిస్తరించటానికి చికిత్స చేస్తేనే పోతుంది. వ్యాధికి మందు ఎట్లు పరిష్కరించుకోవాలో అనుదినం ఆలోచిస్తాం. ఆహారానికి ఒక నియతి, నిరూపణం ఉండాలి.

ఐతే ఆకలితీరితే చాలునా? ధనవంతునికి అన్నానికి కొరతలేదు. వానికి కార్యం చేయవలసిన అవసరమేమి? నిజానికి వానికున్న పనులు తెలియజేయలేనివి. సంపాదించిన ద్రవ్యం జాగ్రత్తచేయాలి. ఇంకొంత సంపాదించాలి, ఇంకొంత దానం ఇవ్వాలి, ఇంకొంత ఖర్చుపెట్టాలి— ఇట్లా వాని కార్యాలు నడుస్తుంటాయి.

స్త్రీలకున్నంత కార్యాలు పనులు, వ్రతాలు, పితృకార్యాలు కొన్ని, సాంకేతికం ఉంటుంటాయి. ఇట్లా చాలవన్నట్లు, మోజుకొద్దీ పెంచే, పెట్టి, ఇంటి కాదే కుక్కా—పిల్లికై పనిపాట్లు—సేవకులు, స్నేహితులు, గ్రామ సంబంధమైన కార్యాలు, పరిషత్ జీవితాల కర్మాణ్యలంకారాలతో సంబంధించిచేస్తున్నాయి.

దంత ధావనాదులు, మజ్జన భోజనాదులు స్వదేహమైన కార్యాలు, గృహనిర్మాణం, జీవనోపాధికి వలసిన వస్తు సేకరణ, తనకేకాక, తనకు దగ్గరిగా సంబంధించిన వారికిన్నీ ఉపయోగపడేవి. రోడ్లు వేయటం, కాలువలు త్రవ్వటం, అనువ్రతులు కట్టడం సామాజిక కార్యాలు, బీదలకు దానం చేయడం రోగులకు శుశ్రూష చేయడం, సానుభూతిని చూపే కార్యాలు. వార్ధక్యంలో తవపనులు తాము చక్కబెట్టుకొనలేక పోయినప్పుడు వారికి చేసేసేవ, ఋణాన్ని తీర్చుకోవేకార్యాలు. శ్రీశవంతో తల్లిదండ్రులవలె పోషింపబడి, వారి వృద్ధాప్యంలో, తాను పెద్దవాడై వారికి చేసేసేవ ఇలాంటిది:

ఇవికాక, ఇంకాకొన్ని కార్యాలు మనుష్యుడు చేస్తుంటాడు. ఒక పెద్ద భవనాన్ని నిర్మించి దానిపై శివలింగ స్థాపించి అక్కడకుతరచు వెళ్ళి తుంటాడు. లేదా, రుద్రాక్షలను ధరించి, విభూతిని నెత్తిని పూసుకొని శివశివ యని జపం చేస్తుంటాడు. మరొకడు తీర్థపుణ్యాదులను దర్శి పూరూరా తిరుగుతుంటాడు. వీని వలన ఆకలి తీరదు. వస్త్ర ప్రయోజనముండదు. ఒకడు సంధ్యావందనం చేస్తాడు. మరొకడు శ్రాద్ధం పెడుతాడు ఇంకొక సంతర్పణలు చేస్తుంటాడు. వేరొకడు కొండలను వరిరి కోవెలలను కట్టుతాడు. మరికొందరు, మతము పేరిట కలహ భోజనంచేస్తూ, తలలు పగులగొట్టుకొంటూ వుంటారు. వీనివలన ప్రయోజన మేమి? ఇవి చాలవన్నట్టు, ఊరూరా భజనమండలు, ప్రతిరాత్రి గొంతుకలెండిపోయేటట్టు భజన చేస్తుంటారు. దీనికీ ఆకలీ వనికిన్నీ ఏ విధమైన సంబంధములేదు. ఇది అవసరమా ?

ఎవనికైనా నీకు ఒక పూట భోజనంకావాలా? లేక పదిరూపాయలు కావాలా? అనిఅడిగితే రూపాయలే ఇవ్వవలని కోరుకుంటాడు. రూపాయలను నిలువ చేసుకొనే సులువున్నది. ఒక పూటఅవసరం అన్నం తీరిస్తే, పదిరూకలు అవసరం పది రూపాయలు తీరుస్తవి. దీర్ఘకాలిక ప్రయోజనాన్ని ప్రతి యెంచ్చుకు పాటిస్తారు. వాంఛలు అపరిమితమై పోయినవి ఈ రోజుల్లో. పూర్వం బస్సులు, రైలు బండ్లు ఉండేవికావు. ఎంతదూరమైనా నడచి వెళ్ళవలసి వచ్చేది. దానికి తగిన ఓర్పు ప్రయాణావసరాలూ పరిమితితో ఉండేవి. ఇప్పుడట్లు కాదు. ఎక్కడికైనా పోవచ్చును. ఎంతైనా ఖర్చుపెట్టవచ్చు. అందుచే అవసరాలూ, అపరిమితంగా దానికి చేసే యత్నాలూ, అపరిమితమై పోయినవి. ఆ కాలంలో ఎంతదూరమైనా కాలికి బుద్ధి చెప్పేవారు. కాళ్ళు బలంవేవి. ఇప్పుడు అరమైలుదూరం వెళ్ళడానికి రిక్షాకార్లు అవసరం. మితమనే మాట మన కోశంలో ఏమూల గాలించినా కనపడదు.

దూరాలోచనతో, భావికాల బాగ్యానికి, ద్రవ్యం ఆర్జిస్తున్నాం. ఎంతని నిలువచేయుడం? వేయి రూపాయలా, పదివేలా, లక్షా? ఆయుః పర్యంతం ఆనందంగా వుండాలని అందరి వాంఛ. మనకెంత ఆయువో మనమెరుగము. ఆ పరమేశ్వరునికే తెలియవలెను.

మనం సేకరించేవస్తువులు ప్రాణమున్నంత వరకు ప్రయోజన పడుతున్నంతలో ఏ మాత్రం సందేహములేదు. కాని ఆయుతర్వాత ఆ ప్రయోజనమిస్తాయని పెట్టుకున్నాం. భవిష్యత్తులో నిక్కై, పలువిధాల పరిశ్రమిస్తున్నా, నిరంతర సౌఖ్యాన్నిచ్చే కార్యాలు చేస్తున్నామా అంటే లేదు. నశించేది దేహమే కాని ఆత్మకాదు. అవినాశియైన ఆత్మలాభానికై అనుష్ఠించే కార్యాలు, దేహాంతర కరనరణాదులందవు కనుక, ఇహమందే నిర్వర్తించుకోవాలి. అంటే ఆత్మజ్ఞానాన్నిమనం ముందు జాగ్రతతో ఇన్సూర్ చేసుకోవాలి.

'ఈ లోకం వాస్తవం. దీన్ని ఆలోకిస్తున్నాము కనుక, పరలోకం మనం చూడలేదు.' ఇహంలో సౌఖ్యంగా వుండవలసిన విధి ఎంతైనా వుంది. మరణించిన పిదప మన మున్నామోలేదో ఎవరికెరుక ? అని ఎవరయినా అడిగితే, ఒక వేళ ఉన్నాయనే అనుకొందాం. అప్పుడేమిచేయవలె? విశ్వసలేనా? 'నాస్తీతే న్నాస్తీనోహి అస్తీతే న్నాస్తికోహితః' దేహాంతరం జీవముంటున్నదనుకొన్నవాడు రెండువిధాల బాగు పడుతాడు. లేదనుకొన్న నాస్తికుడు మోసపోతాడు. సత్కార్యాలవల్ల మంచి ఎన్నడూ ఉంది.

ఎక్కడికైనా ప్రయాణం పూనుకొన్నప్పుడు మనస్సు ప్రశాంతంగాఉండాలని కోరుకొంటాము. ఆట్లే అంతిమ ప్రయాణం ఆనందంగా వుండాలని కోరుకొంటే, దానికి తగిన విధులను నిర్వర్తించాలి. చేసే కర్మకు ప్రస్తుతం ఫలం లేకపోయినా, పిదప తప్పక ఉంటుందన్నది జ్ఞానమార్గంలో మనకు బాగా అవగతమవుతుంది. ఒక శక్తికి ప్రతిఫలం ఎప్పుడైనా ఉంటుందన్న న్యూటన్ సిద్ధాంతం ఆత్మీకంగా మన పెద్దలు ఏనాడో గుర్తించి ఉన్నారు. క్రైస్తవులు జన్మాంతర సిద్ధాంతాన్ని ఒప్పుకోరు. కానీ మరణానంతరం ఒక న్యాయ తీర్పు ఉందని, దానిలో కర్మానుసారం, స్వర్గమో, నరకమో నిశ్చయించ బడుతుందని, సుఖదుఃఖాలను అనుభవించిన మృతదేహం, సమాధిలో పెట్టేలోపునప్పటికీ దేశాంతరంలో దానికి సుఖదుఃఖాలను అనుభవించేశక్తి వున్నదనే నమ్మకద్వారా,తమకు తెలియకుండానే వాళ్ళకు జన్మాంతర సిద్ధాంతంలో విశ్వాసమున్న సంగతిని సూచిస్తుంది. మనసుఖదుఃఖాలకు కారణం పూర్వం చేసుకొన్న కర్మ. పురాకృత ఫలం ఈ జన్మ. ఈ జన్మలోని సుకృత దుష్కృతాలను, ఫలితమైన సుఖదుఃఖాలను అనుభవించే దానికి మరొక జన్మ అవసరం కాదా?.

అందుచే మతంలోని దనలను మనం విశ్వసించి,మత సంబంధమైన కార్యాలుచేస్తే, ఇహానికేకాక పరానికి కూడ ప్రయోజన పడుతుంది.

వనవాసానికి బయలుదేరిన శ్రీ రామచంద్ర మూర్తిని కౌసల్యాదేవి,

యంపాలయసి ధర్మత్వం ధృత్యాచనియమేనచ

సన్వై రాఘవశార్దూల ధర్మస్త్వామభిరక్షతు—యని ఆశీర్వదిస్తున్నది. ఆయన ఏధర్మాన్ని అనుష్ఠిస్తున్నాడో, ఆ ధర్మమే ఆయనను కాపాడుతుందని ఆ తల్లి విశ్వసించినది. ధర్మాన్ని మనం రక్షిస్తే, ధర్మం మనలను రక్షిస్తుంది. ఈశ్వర రాజ్యంలో చెలామణి అయ్యే నాణులే ధర్మం.

నిరంతరానందాన్ని పొందాలంటే ఏంచేయాలి? చేసే ప్రతికార్యం ఈశ్వరార్పణచేయాలి. అట్టి కర్మ అనశ్వరమైన ఆనందాన్నిస్తుంది. నూతన మార్గాలను త్రొక్కకుండా, పరంపరగా మన పెద్దలువేసిని ఆచరించినారో; వానినే మనమూ, మతంలో ఆచరిస్తే, అవి సులభంగానూ ఉంటవి. సౌఖ్యాన్ని ఇస్తవి. ఒక కార్యం చెడ్డదైనా పరే ద్వేషరహితమైన కామక్రోధ కారణంగా కాక, స్వకష్టంభరిత్వంకోసంకాక, ఒక అధిక విశేషాన్ని అర్థించి మనం చేస్తే, దాన్ని ఈశ్వరార్పితం చేస్తే అది ధర్మమే.

మరి మనం ఏ ధర్మాన్ని పాటించాలి. పరంపరగా వచ్చే ఆచారములను మన పెద్దలనుష్ఠించి పరమ సౌఖ్యాన్ని పొందినట్లు తెలుస్తున్నది. మారతం ధాలంలోని బాగోగులు మనకు తెలియవు. అనవరతశ్రమ స్వప్రయోజనంకోసంకాక, బంధు స్నేహవర్గ ప్రీతి భాజనం కోసంకాక, సాముదాయక క్షేమార్థంకాక, స్వార్థలాభప్రాప్తికోసం పరంపరగా మనకు ప్రాప్తించిన యే సత్కార్యాలను వినయంతో, ధృతితో, ధైర్యంతో, ఈశ్వరార్పణబుద్ధితో అనుష్ఠిస్తామో అదే ధర్మం. మనవాక్కాయములనే త్రికరణాలతో చేసే ప్రతి కార్యమూ ధర్మబద్ధంగా వుండవలెను. మనద్రవ్యాన్ని ధర్మ ద్రవ్యంగామార్చుకోవలె. అది కాలపరిమిత పరంకాక, సార్వకాలిక ప్రయోజనకంగా ఉండవలె.

మనుష్యుడు నిరంతరం ఉన్నతికి దారిచూపే కార్యాలు చేయాలి. ప్రాణివర్గంలో మనుష్యుడొక్కడే నిలువుగా పెరిగేది. తక్కినవన్నీ అడ్డంగా పెరిగేవి. అవితిర్యక్కులు. మనుష్యుడొక్కడే నేరుగా, ఎత్తుగా పైకి పైకి పోయేవాడు. వాని రూపమే వాని ఉన్నతిని చాటుతుంది. ధర్మాన్ని పాటించిన రామచంద్రమూర్తికి తిర్యక్కులు సహితంసాయపడినవి. అధర్మం మార్గంలో పోయిన రావణాసురునికి సొంతతమ్ముడే సాయపడలేదు.

యాంతి న్యాయప్రవృత్తస్య
తిర్యంచో పిసహాయతామ్
అపంథానంతు గచ్ఛంతం
సోదరో పి విముంచతి (అనర్ఘ రాఘవం)

ధర్మానికి ఏకాలంలోనూ, ఏదేశంలోనూ అడలేదు. అందుచే ధర్మాన్ని పాటించడం మనకు అత్యవసరమయిన ధర్మం. —వికో

గాంధీ పథం

(5 వ పేజీ తరువాయి)

వచ్చును. ఇప్పుడు బలవంతం చేయడం ...... కాదను కొంటాను" అంటూ నంపో చెప్పారు.

వ్యవస్థాపకునకు కరుణ కలుగలేదు. "నేరమును క్షమించను, చేసి తీరవలసిందే" అని అర్చితరింగా చెప్పాడు.

ఇక దేశసేవ లేక ప్రభాకరజీ గాంధీజీ దగ్గరకు వెళ్ళారు. జరిగిన సంగతి యావత్తూ పూసగ్రుచ్చినట్లు చెప్పారు. అంతా విని బాపూజీ చిరునవ్వు నవ్వుతూ ఇలా తీర్పు చెప్పారు:

"కుష్ఠురోగి గుడ్డలు ఉతకక పూర్వమే అతడు మనసా కుష్ఠురోగియై పోయినాడు! భయపడినవానిచేత, భయపెట్టి పనులుచేయించరాదు. నేను చెప్పాను వ్యవస్థాపకునితో చెప్పు ఇష్టంతో తినుకొని చేసేవానిచేత, ఆపని చేయించవలెగాని బలవంతంతో చేయించడం ఆశ్రమ నియమం కాదు. నవ్వుచెప్పి చేయించడమే ఆశ్రమనియమం. తెలిసిందా?"

నియమాలకు అతీతుడైన నియమబద్ధుడి తీర్పును ఆశ్రమవ్యవస్థాపకుడు శిరసావహించాడు.

—శ్రీ ఉట్ల కొండయ్య

మరల రేటు కంట్రాక్టుమీద!

రైతులకు

పంచాయత్ సమితులకు, తదితరులకు సలహా

శ్రేష్ఠమైనవాటినే ఎన్నుకోనండి

(స్ప్రేయర్లు, డస్టర్లు వగైరా)

మీరు ఖరీదు పూర్తిగాగాని, 75%గాని చెల్లిస్తున్నారు. కాబట్టి మిక్కిలి శ్రేష్ఠమైనవాటినే ఎన్నుకోడానికి తక్కువ ప్రమాణంగలవాటిని తిరస్కరించడానికి మీకు హక్కు కలదు.

మీరే నిర్ణయించండి

గత అనుభవాన్నిబట్టి, స్పేరు భాగాలు త్వరగాను, రవాణాను సప్లయిచేయటం, సర్వీస్ సౌకర్యాలు, పరికరాలు వెంటనే సప్లయిచేయడం మొదలైన అంశాల దృష్ట్యా ఏవి శ్రేష్ఠమైనవో మీరే నిర్ణయించుకోండి.

'మారుత్' 'పసలి' 'గేటర్' 'మారుతి' 'ఆస్పి'
పాకెట్ డస్టర్ రాకింగ్ ఫుట్ పవర్‌స్ప్రేయర్
స్ప్రేయర్ స్ప్రేయర్ స్ప్రేయర్ అండ్ డస్టర్

గత సంవత్సరంవలెనే ఈయేడుకూడ పైవాటిని ఆంధ్ర గవర్నమెంటు రేటు కంట్రాక్టులో చేర్చివున్నారు. మీకు శ్రేష్ఠమైనవి కావాలంటే వీటినే తీసుకోనండి. ఆంధ్రలో 50,000 పైగా పరికరములు పనిచేస్తున్నవి.

తయారుచేసేవారు:

అమెరికన్ స్ప్రింగ్ అండ్ ప్రెస్సింగ్ వర్క్సు ప్రైవేట్ లిమిటెడ్, బొంబాయి.

ఆంధ్రలో ఏజంట్లు:

శ్రీ రామా కార్పొరేషన్

పి. బి. నం. 61, రాజమండ్రి. ఫోన్: 9.

పి. బి. నం. 303, విజయవాడ-2. ఫోన్: 598.



ఆ
సంపూర్ణ
సౌందర్యతనం కోసం
గోల్డెన్ ఆమ్లా



కేశ తైలం
బెంగాల్ కెమికల్ ....
కలకత్తా - బొంబాయి
కాన్పూరు.

సంస్తవ పరివర్తం

తర్వాత శుద్ధావాసకాయికులనే దేవపుత్రులు బోధిమండవాసీనుడైన తథాగతునికి ప్రదక్షిణంచేసి, దివ్యచందన చూర్ణం అతనిపై చల్లి, ఈ గాథలతో స్తోత్రం చేశారు. ఆ గాథలభావమిది:

"ఓ లోకనాథుడవైన దేవా నీవు లోకప్రకాశంగా అవతరించి లోకాన్ని ప్రభామయంచేశావు. యుద్ధంలో జయించి అంధీభూతమైన లోకానికి చూపును ఇచ్చావు.

"నీవు సంగ్రామంలో జయించి పూర్వపుణ్యాలవల్ల పూర్ణమనోరథుడ వయావు. నీవు పరిశుద్ధ ధర్మాలతో పరిపూర్ణుడవయావు. జనులను సంతోష పరుస్తావు.

"ఈ గౌతముడు పాపపు బురద నుండి వెలికి వచ్చి, నిర్దోషుడై గట్టుకెక్కి నిలబడ్డాడు. మహా ప్రవాహం నుంచి బయటకు వచ్చిన ఇతడు ఇతర ప్రాణులను తరింప చేస్తాడు.

"నీవు మహా ప్రాజ్ఞుడుగాను, సాటిలేనిపుణ్యల భావపూర్ణుడుగాను రూపొందినావు. నీటిలోని కమలంలాగే లోక ధర్మాలు అంటనివాడివి.

"అంధకారం కప్పుకొని బహుకాలంగా నిద్రపోతున్న లోకాన్ని ప్రజ్ఞాదీపంతో మేల్కొల్పగల సమర్థుడివి నీవే.

"క్లేశ వ్యాధులతో వికలాంగా గ్రస్తమయిన ఈ లోకపు సర్వ వ్యాధులనూ పోగొట్టడానికి అవతరించిన వైద్య రాజువు.

"నీవు—లోకనాథుడవైన నీవు అవతరించగానే, అంతా శూన్యమూ, అక్షణమూ అయింది. మనుష్యులు, దేవతలు సుఖసమన్వితులవుతారు.

"ఓ సౌమ్యుడా, పురుషర్షభా, నీవు ఒక్కసారి ఎవరికైనా దర్శన మిచ్చినా, వారు కల్ప సహస్రమైనా దుర్గతి పొందరు.

"నీ ధర్మం విన్నవారు పండితులు, రోగ రహితులు, గంభీరులు, ఉపధీరహితులు, విశారదులు అవుతారు.

"వారందరూ క్లేశబంధనాలనుంచి విడివడి, ఉపాదానరహితులై శ్రేష్ఠమూ, శుభమయీ అయిన ఫలప్రాప్తిని అనుభవిస్తారు.

"వారు ఆహుతులను పరిగ్రహించేవారై లోకంలో పూజ్యులవుతారు. ప్రాణికోటికి నిర్వాణకారణంకాని తక్కువ దక్షిణ ఏదీ వారికి ఉండదు".

శుద్ధావాసకాయికులైన దేవపుత్రులు ఈ విధంగా స్తోత్రంచేసి అంజలిఘటించి ఏకాంతంగా ఒక చోట నిలబడ్డారు.

తర్వాత ఆభాస్వరులనే దేవపుత్రులు బోధిమండవాసీనుడైన తథాగతుని నానాప్రకారమైన దివ్య పుష్పాలతోను, ధూపంతోను, గంధంతోను, చూర్ణదండలతోను, విలేపనంతోను, ఛత్ర ధ్వజపతాకలతోను పూజించి ప్రదక్షిణంచేసి, ఈ గాథలలో స్తోత్రం చేశారు. వాటి భావ మిదీ.

"ఓ గంభీరబుద్ధి ఆయన మునీశ్వరుడా, నీవు మధురస్వరుడివి. బ్రహ్మస్వరుడివి. నీవు మునివరులచే మహింపబడినవాడివి. నీవు శ్రేష్ఠమైన బోధి అనే పరమార్థం పొందావు. నీ స్వరంతో సర్వస్వరాలూ కలిశాయి. నీవు పారంగతుడివి. నమస్కారం. నీవు లోకరక్షకుడివి. లోకానికి దీపంవంటివాడివి, పరాయణుడివి. లోకనాథుడివి. లోకంపై కృపా మైత్రీబుద్ధి గలవాడివి. నీవు శల్యాలు తొలగించే ఉత్తమ వైద్యుడివి. నీవు పరమహితంకరుడైన చికిత్సకుడివి.

"నీవు దీపంకరబుద్ధుని కూడా ధర్మింప చేస్తున్నావు.—నిన్ను దర్శిస్తే దీపంకరబుద్ధుని దర్శనం చేసుకున్నట్టే. నీవు మైత్రి అనే, కృప అనే ఆకాశగంగను భువికి తెచ్చావు. ఓనాథా, అమృతధారను వదిలి, సురనరులతాపం పోగొట్టు.

"నీవు మూడు జన్మల దోషమూ అంటని పద్మం వంటి వాడివి. నీవు మేరువులాగ చలనం లేనివాడివి. నీవు అచల ప్రతిజ్ఞగల వజ్రసమానుడివి. సకల గుణాలను పొందిన చంద్రుడివి."

ఈ విధంగా ఆభాస్వర దేవతలు తథాగతుని స్తుతించి అంజలి చేస్తూ ఒక వైపు నిలబడ్డారు.

తర్వాత సుబ్రహ్మమొదలయిన బ్రహ్మకాయికులైన దేవతలు బోధిమండవాసీనుడైన తథాగతుని అనేక కోటి మణి రత్నాలు చెక్కిన రత్నజాలంతో కప్పి, ముమ్మారు ప్రదక్షిణం చేసి, ఈ సారూప్యగాథలతో స్తుతించారు.

"ఓ శుద్ధ విమల ప్రజ్ఞ గలవాడా, ప్రభాపూరితుడా, ముప్పయిరెండు లక్షణాలు గలవాడా, స్మృతిమంతుడా, మతిమంతుడా, గుణజ్ఞానం కలవాడా, అకిలాంతకుడా శిరస్సుతో నమస్కరిస్తున్నాను.

"అమలుడా, విమలుడా, మూడు మలాలు త్రుంచినవాడా, త్రిలోకవిఖ్యాతుడా, త్రివిద్యాగతుడా, మూడు విధాలయిన మోక్ష మార్గాలను తెలిపే చూపును ఇచ్చేవాడా, త్రినేత్రుడైన నిన్ను నమస్కరిస్తున్నాను.

"కలికలుషం నుంచి ఉద్ధరించేవాడా, దాంత చిత్తుడా, కృపాళో, కరుణామూర్తి, జగత్ప్రియో జనక్షేమం అవతరించిన వాడా, ముని, ముదితా గుణం కలవాడా, ప్రశాంత మనస్సు కలవాడా, స్వయమునే బుద్ధినిపోగొట్టేవాడా, ఉపేక్షా గుణ [illegible], ప్రతిభాసంపన్నుడా, ఖచరీ, వికుర్వ(?) మొదలయిన విద్యలలో పారంగతుడా, చతురార్యసత్యాలను తెలుసుకొన్నవాడా, విమోక్షగతుడా, నీవు ముక్తుడయావు. ఇతరులను ముక్తులను చేస్తావు.

"నముచి ఎంతో బల వీర్యాలతో ఇక్కడికి వచ్చాడు. నీ పరాక్రమం తెలుసుకొని, నీమైత్రి గుణంతో పరాజితు డయాడు. నీవు శ్రేష్ఠమైన అమృత పదం పొందావు. ఓ శతచమూమథనా నీకు నమస్కారం."

సుబ్రహ్మదేవపుత్రుడు మొదలయిన బ్రహ్మకాయిక దేవతలు ఈ విధంగా తథాగతునిస్తుతించి నమస్కరిస్తూ, ఏకాంతంలో నిలబడ్డారు.

తర్వాత శుక్లపాక్షికులనే మారపుత్రులు తథాగతుని వద్దకు వచ్చి, మహారత్నచ్ఛత్రాలతోను,

శ్రీయుతులు :
తిరుమల రామచంద్ర,
బులుసు వేంకటరమణయ్య

చామరసీంతోను(?), అతనిని కప్పి, అంజలిఘటించి గాథలతో స్తుతించారు. వాటి భావ మిది.

"నీ విపులబలంతో మహాభయంకరమైన మారుని సైన్యం ఒక్క క్షణంలో పరాజితమైంది. నీవు లేవ లేదు. నీ శరీరం అలసిపోలేదు. నీవు ఒక్క పలుకు పలుకలేదు. సర్వార్థసిద్ధుడై సర్వలోకపూజ్యుడైన నిన్ను నమస్కరిస్తున్నాము.

"అనేక కోటి నయుత సంఖ్యగల గంగానదీ [illegible] లాగ అసంఖ్యాకంగా ఉన్న మారులు నిన్ను బోధిమండలంనుంచి కదలించలేక పోయారు. అనేక కోటి నయుత గంగాసైకతరేణువుల సంఖ్యలో నీవు యజ్ఞాలు చేశావు. ఆ పుణ్యం తోనే నీవు ప్రకాశిస్తున్నావు.

"శ్రేష్ఠమైన బోధిచర్య నలుపుతున్న నీవు ప్రియపుతమురాలైన భార్యను, ప్రీతికలిగిన దాసీలను, దాసులను, ఉద్యానాలను, నగరాలను, రాష్ట్రాలను, దేశాలు సంఘాలను, అంతఃపురసహితమైన రాజ్యాలను, చేతులను, కాళ్ళను, శిరస్సును, కన్నులను, నాలుకను దానం చేశావు. ఆ దానపుణ్యముతో ఇప్పుడు ప్రకాశిస్తున్నావు.

"నేను బుద్ధుడవుతాను. అనేక కోటి నయుత ప్రాణులను ధ్యానబుద్ధికవచంతో,సద్ధర్మనావలో దుఃఖ సముద్రంనుంచి ఉద్ధరిస్తాను—అని పలుమారు అన్నావు. ఇప్పుడామాట పరిపూర్ణమయింది. కనుక నీవు ప్రాణులను తరింపజేసి నీ ప్రతిజ్ఞను నిలుపుకుంటావు.

"లోకానికి జ్ఞాన నేత్రం ప్రసాదించిన వాడి వృషభునిస్తోత్రం చేయడంవల్ల కలిగిన పుణ్యముతో సంతోష చిత్తులమై సర్వజ్ఞత్వం కోసం ప్రార్థిస్తాము. పూర్వ బుద్ధులు వర్ణించిన శ్రేష్ఠమైన సాటిలేని బోధిని తీసుకునివచ్చి, మారసైన్యం మధించి సర్వజ్ఞత్వం తెలుసుకుందాము."

ఈ విధంగా మార పుత్రులు తథాగతుని స్తోత్రంచేసి, అంజలి ఘటించి ఏకాంతంలోఒక వైపు నిలబడ్డారు.

తర్వాత వరనిర్మితవశవర్తి అనే దేవపుత్రుడు అనేక దేవపుత్ర శతసహస్రాలతోపాటు వచ్చి బంగారు రంగు పద్మాలతో తథాగతునిపూజించి, సముఖాన నిలబడి ఈ గాథతో స్తుతించాడు.

'అవిడిత అలుడిత అవితథవచనా అపగత తమరజ అమృతగతి శీతాలరహసి దివి భువి [illegible] ప్రియమతులా అతిద్యుతి స్మృతిమతి ప్రణిపతి శిరసా.'

ఇలాటి మరికొన్ని గాథల భావ మిది:

"ఇతరులను పీడించనివాడా, చాంచల్యంలేని వాడా, వ్యర్థమైన మాట లేని వాడా, తమోరజో గుణాలు తొలగిన వాడా, అమృతగతినిపొందిన వాడా భూలోకంలోను,దేవలోకంలోను,అతులమైన సిరికి [illegible] అర్హుడివి. నీవు లోకోత్తర తేజస్సు, స్మృతి మతి కలవాడివి. శిరసా ప్రణమిస్తున్నాను.

"ఓ ప్రీతికరుడా, రణజేతా, రజోమలాన్ని తొలగించే వాడా; సురనరవాక్కులతోసంతోషిస్తున్నావు. వికసించి విస్తరించిన నీవు కాయకాంతితో సురనరపతివలె ఈ లోకాన్ని జయిస్తున్నావు.

"నీవు శత్రు సేనలను మథించినవాడివి. నరులకు కుశలం కలిగించేవాడివి. శ్రేష్ఠమయిన బుద్ధి గలవాడివి. నరులకు, దేవతలకు ప్రియంకరుడివి. దశబలోపేతమైన మార్గంలోనరించు(?).

"ఏక తెగని భవబంధాన్ని వదలుకొని, వ్యర్థమైన దుఃఖాలను పోగొట్టుకొని, దేవ మనుష్యులను వినయ సత్యమార్గంలో ప్రవర్తింప చేశావు. చంద్రుడు ఆకాశంలో లాగ నాలుగు దిక్కులలోను సంచరిస్తున్నావు. ఈ త్రిభువనానికి శ్రేష్ఠమైన నేత్రంవంటివాడివి కనుమ్ము.

"నీవు నరులకు, దేవతలకు ప్రియం చేసే వాడివి. విషయ సుఖరూరుడివి(?). కామరతి విరతుడవై విహరిస్తున్నావు. నీతో సమానుడు త్రిభువనాలలోనే లేడు. నీవు జనహితంకోసం మనస్సు చేసేవాడివి నాథా!"

ఈ విధంగా వశవర్తి దేవ పుత్రుడు మొదలయిన పరనిర్మిత వశవర్తి దేవపుత్రులు తథాగతుని స్తోత్రంచేసి, అంజలిఘటించి ఏకాంతంలో నిలబడ్డారు.

తర్వాత సునిర్మితుడనే దేవ పుత్రుడు దేవ సంఘాలతో 'సహా నానా రత్న [illegible] వస్త్ర కుసుమమాల్యాలతో తథాగతుని సత్కరించి సన్నిధిలో ఈ గాథలతో స్తోత్రం చేశారు. వాటి భావమిది.

"ధర్మలోకంనుంచి ఉద్భవించి, త్రివిధ మలాలను పోగొట్టుతూ, మోహాన్ని అంధకారాన్ని అవిద్యను నాశనంచేస్తూ, హ్రీ శీలసంపూర్ణుడై మిథ్యామార్గ రహితులైన మానవులను అమృతమార్గంలో స్థాపించడానికి, లోకాన్ని మేల్కొల్పడానికి దేవలోకంలోను, భూలోకంలోను శ్రేష్ఠుడయిన వాడు అవతరించాడు.

"ఓ నాయకుడా, నీవు దేహ ధారుల సకల వ్యాధులు పోగొట్టి, [illegible] కుశల చికిత్సలు చేసే వైద్యుడివి. వారిని శ్రేష్ఠమైన జనమార్గంలో పెట్టేవాడివి. గనుక వైద్య తముడివిగా భూలోకంలో విహరిస్తున్నావు.

"సిరి నిండి ఘనుడవైన నీముందు చంద్ర, సూర్య కాంతి, నక్షత్రాల కాంతి, మణుల ప్రకాశం, అగ్నివెలుగు, ఇంద్ర బ్రహ్మల తేజస్సు వెలవెలపోతుంది. ప్రజ్ఞాలోక కరుడు, ప్రభాకరుడు, ప్రభా శ్రీ ధరుడు అయిన నిన్ను ప్రత్యక్షంగాచూచి తెలుసుకొని, అందరూ శిరస్సులో నమస్కరిస్తారు.

"నీవు సత్యాసత్య కథలు గలవాడివి. వినాయకుడివి. మధుర వాక్కులు గలవాడివి. దాంతుడివి, శాంతుడివి. జితేంద్రియుడివి. ప్రశాంతమైన మనస్సు గలవాడివి. శాస్త్రవు. శాసింపదగిన నర సుర పరిషత్తుల వారిని శాసిస్తావు. సుర నర పూజిత, నరర్షభా, శాక్యముని నీకు నమస్కారం.

"నీవు జ్ఞానివి. జ్ఞాన కథలను గొప్పవాటిని జ్ఞాపకం పెట్టుకున్న వాడివి. త్రిభువనాలలోను ఉన్న వారికి జ్ఞానం కలిగిస్తావు. మూడు విద్యలను, మూడు మోక్ష మార్గాలను ఉపదేశించే వాడివి. త్రిమలాలను పోగొట్టేవాడివి. భవ్యాభవ్యుడివి. మునివి.వినయ మార్గం పూర్తిగా ఎరిగిన వాడివి. ఈ త్రిసాహస్రలోకంలో ఖ్యాత మహిమాన్వితుడయిన నీకునమస్కారం.'

అదాఈ విధంగా సునిర్మిత ప్రముఖుడైన దేవపుత్రులు తథాగతుని ఈ విధంగా స్తుతించి చేతులు జోడించి నమస్కరిస్తూ ఒక ఏకాంత ప్రదేశంలో నిలబడ్డారు.

అనంతరం సంతుషితుడనే దేవపుత్రుడు తుషితకాయిక దేవపుత్రులతోపాటువచ్చి, బోధిమండవాసీనుడైన తథాగతుణ్ణి దివ్య వస్త్రాలతో కప్పి ఈ గాథలతో స్తోత్రం చేశారు.

"ఓ దేవా నీవు తుషితాలయంలో వసించి నప్పుడు ఏ ఉదారధర్మం ఉపదేశించావో, ఆధర్మం విచ్ఛిన్నం కావడం లేదు. ఇప్పటికీ సుర పుత్రులు ఆచరిస్తూనే ఉన్నారు.

"ఓ గుణసాగరా, లోకానికి దీపం వంటివాడా నిన్ను దర్శించక పోవడంవల్ల నీనుంచి ధర్మం వినకపోవడంవల్ల మాకు తృప్తి కలుగడం లేదు. నిన్ను మనసా, శిరసా నమస్కరిస్తున్నాము.

"నీవు తుషితాలయంనుంచి కదిలిపోలేదో అందరి కష్టాలూ అడుగంటి పోయాయి. నీవు బోధిద్రుమం కింద కూర్చోగానే అంతరికేశాలు అణగారి పోయాయి.

"నీవు మారుణ్ణి జయించగానే, ఉదారమైన బోధి స్వయంగానే సంప్రాప్తించింది. ఇక నీవు చేసిన ప్రతిజ్ఞ [illegible] పరిపూర్ణమయింది. త్వరగా ధర్మ చక్రం ప్రవర్తింప జేయి.

"దిక్కు దిక్కులలోను వేలాది ప్రాణులు ధర్మాశక్తితో ధర్మం వినడం కోసం కాచుకొని ఉన్నాయి. త్వరగా ధర్మ చక్రం ప్రవర్తింప జేయి. ప్రాణులను సంసార బంధనం నుంచి విడిపించు."

ఈ విధంగా సంతుషితుడనే దేవపుత్రుడు సపరివారంగా బోధి గతుడైన తథాగతుణ్ణి స్తోత్రం చేసి, అంజలి ఘటించి నమస్కరిస్తూ ఒక చోట నిలబడ్డాడు.

తర్వాత సుయామ దేవపుత్రుడు మొదలుగా సుయామ దేవతలు తథాగతుని వద్దకు వచ్చి నానాపుష్ప, ధూప, గంధ, మాల్యవిలేపనాలతో తథాగతుని పూజించి, ఈ గాథలతో స్తోత్రంచేశారు. వాటి భావ మిది.

"ఓ తథాగతుడా, నీకుసమానుడైనవాడు మరొకడు లేడు. శీల సమాధితోను, ప్రజ్ఞతోను, అధి ముక్తిని, విముక్తిని తెలుసుకున్న వాడివి. నీకు తలవంచి నమస్కరిస్తున్నాము.

"బోధి మండలంలో దేవతలు రచించిన వ్యూహాలుచూచాను. చాల అందంగా ఉన్నాయి. దేవ మనుష్య పూజితుడైన నీకు ఆ వ్యూహాలు తగినవికాని, ఇతరులకు అవి తగవు.

"నీవు వ్యర్థంగా అవతరించలేదు. నీవు ఎంతో దుష్కరతపస్సు చేసి, శక్తుడైన మారుని సైన్యంతో సహా జయించి, అనుత్తరబోధిని సాధించావు.

"నీవు దశ దిక్కులకూ వెలుగులు చిమ్మావు. ప్రజ్ఞా దీపంతో త్రిలోకాలకు వెలుగులు [illegible]. నీవు లోకపు అజ్ఞానాంధకారం [illegible] ప్రసాదించావు.

"[illegible]"

ఈ విధంగా సుయామ [illegible] నిలబడ్డారు.

అనంతర దేవేంద్రుడయిన శక్రుడు, త్రాయస్త్రింశకాయిక దేవతలతోపాటు వచ్చి నానావిధ పుష్పధూపదీప గంధమాల్య విలేపన చూర్ణచీవర ఛత్రధ్వజ పతాకాదులతో తథాగతుని పూజించి, ఈ గాథలతో స్తుతించారు. వాటి తాత్పర్యమిది:

"ఓ మునీ, నీవు దోషాలు తొట్రుపాటు లేక మేరువులాగ స్థిరంగా ఉండి, దశ దిక్కులకూ జ్ఞానప్రభను విరజిమ్మావు. ఓ పుణ్య తేజోన్వితుడా, సహస్రకోటిపూర్వ బుద్ధులతో పూజింపబడినవాడా నీకు నమస్కారం. నీలోని నిశ్చయమేమిటంటే బోధిద్రుమం కింద మార సేనను జయించావు.

"నీవు శీలశ్రుత సమాధి ప్రజ్ఞలకు ఆకరమైన వాడివి. జ్ఞాన మనేదే నీ పతాకం.నీవు జరామరణాలను పోగొట్టే వైద్యరాజువు. లోకానికి జ్ఞాన నేత్రం ప్రసాదించేవాడివి. నీవు మూడు మలాలు పోగొట్టుకొని, జ్ఞానేంద్రియం [illegible], చిత్తం శాంతించి లోకానికి కళ్యాణం కలిగించేవాడివి. ఓ శాక్యర్షభా, ధర్మరాజా నిన్ను శరణు వేడు తున్నాము.

"నీవు బోధిలో చరించేవాడివి. అనంతసత్వకుడివి. అపూర్వ వీర్య బలోపేతుడివి. నీకు ప్రజ్ఞాబలం. ఉపాయ మైత్రీ[illegible] బలం. బ్రహ్మపుణ్యం బలం నీవు అనంతతుల్యమైన బలం కలవాడివి. నీవు బోధికోసం బయలు దేరగానే ఇలాటి బలాలు సమకూరినవి. ఇప్పుడు బోధిమండలంలో దశబలోపేతుడయాడు.

"మారుని అనంతసత్వంగల సేనను చూచి దేవతలు కూడా భయపడి పరుగెత్తి పోయారు. అలాటి మారుని [illegible] జయించావు. [illegible] మార సేనను జయించావు.

"నీవు బోధి సింహాసనం అధిష్ఠించి, శ్రేష్ఠమైన బోధిని పొందావు. నీతో సమానులైన వారు ఇతరులు లేరు. నీవు [illegible] సర్వజ్ఞత్వం, బలం పొందావు. [illegible] లోకోత్తములను, స్వయంభువు [illegible] నావు."

ఈ విధంగా దేవేంద్రుడయిన శక్రుడు త్రాయస్త్రింశ దేవతలతోపాటు తథాగతుణ్ణి స్తోత్రం చేసి, చేతులు జోడించి ఒక ప్రక్క నిలబడ్డారు.

తర్వాత నలుగురు మహారాజ దేవతలు చతుర్మహారాజ కాయిక దేవతలతోపాటు, అభిముక్తాసందపకాది కుసుమ మాలలు తీసుకొని, అనేక సహస్ర అప్సరోగణాలు దివ్య సంగీతం పాడుతుండగా వచ్చి, తథాగతుని ఈ గాథలతో స్తుతించారు. ఆ గాథల తాత్పర్యమిది.

"ఓ మునీ, నీవు మధురవచనుడివి. నీ ధ్వని మనోజ్ఞం. నీవు ప్రసన్న చిత్తంతో చంద్రుని వలె అందరికీ ప్రశాంతి కలిగించేవాడివి. నీవు ఎప్పుడూ నవ్వుతూవున్న ముఖం కలవాడివి. నీ నాలుక గొప్పది. నీవు పరమ ప్రీతి కలిగించే వాడివి. నీకు నమస్కారం.

"నీ మధుర రవం సర్వలోకాల నరులకు దేవతలకు ప్రేమ కురిపిస్తుంది. నీ మంజుఘోషం ముందు అందరి స్వరమూ తీసి కట్టు.

"నీవు ఇతరులలోని రాగ దోష మోహ క్లేశాలను పోగొట్టి అతిలోకమైన విశుద్ధప్రీతి కలిగిస్తావు. అకలుష హృదయంతోధర్మం ఉపదేశించి, పారంపరకూ పూజ్యమైన ముక్తిని కలిగిస్తావు.

"నీవు అవిద్వాంసులను అవమానించవు. నీకు విద్వాంసుడనే మదమేమీలేదు. నీవు సాగర మధ్యంలోని పర్వతంలాగ ఎప్పుడూ ఉన్నతుడివే కాని, అవనతుడివికావు.

"నీకోటి సత్వగుణసంతన్నులు(?) భూలోకంలో అవతరించడం వలన మనుష్యులకు మహాలాభం కలిగింది. [illegible] అయిన శ్రీ ధన[illegible], నీవు దర్శనం సర్వలోకాలలోను [illegible]."

ఈ విధంగా చతుర్మహారాజ ప్రముఖులైన మహారాజ కాయిక దేవతలు బోధిమండలాసీనుడైన తథాగతుని స్తోత్రంచేసి, అంజలి ఘటించి ఒక చోట నిలబడ్డారు.

అనంతరం అంతరిక్ష దేవతలు తథాగతుని సన్నిధికి వచ్చి, అధిసంబోధి పూజ కోసం అంతరిక్షమంతా రత్నాల జాలరులను, మువ్వలసరాలను, రత్నచ్ఛత్రాలను, రత్నపతాకాలను, రత్నాలు కుట్టిన పట్టు గుడ్డలను, రత్నావతంసాలను, వివిధ ముక్తాహారాలు, పుష్పమాలికలు, మొదలయినవి అర్ధకాయిక దేవతలు తీసుకొని రాగా అలంకరించి, అర్థ చంద్రులతోను అలంకరించి, పుష్పాలు వెదజల్లారు. వెదజల్లి, ఈ గాథలతో స్తోత్రం చేశారు. వాటి భావ మిది.

"ఓ మునీ, మేము ఉండేది గగనంలోఅయినా లోకంలోని వారివలెనే నీ సత్వచర్యనుచూస్తున్నాము. ఓ శుద్ధసత్వుడా, నీ దుష్కర చర్య చూచాము. దానిలోను, నీచిత్తంలోను ఒక్క పొరబాటునుగూడ చూడ లేకపోయాము.

"ఓ బోధిసత్వుడా, నిన్ను పూజించడానికి వచ్చిన నరనాయకులతో ఆకాశంనిండి నిబిడీకృతమైంది. అయితే, విమానాలకు హాని కలుగలేదు. ఎందుకంటే అవి గగనాత్మభావమైనవి.

"ఆకాశంనుంచి అనేక సహస్ర సంఖ్యలో నీ శిరస్సుపై వర్షించే పూవులు నీ శిరస్సుకు చూడాబంధంవంటి శోభనిస్తూ, నదులు సముద్రంలో పడినట్టు నీ దేహంపై పడుతున్నవి.

"దేవతలు ఆకాశంనుంచి విడుస్తున్న ఛత్రాలు, అవతంసకాలు, చంపక పుష్పమాలలు హారాలు, చంద్రులు, అర్థచంద్రులు నీకు అలంకారం కాకపోగా, తమకు తాము అలంకార మవుతున్నాయి."

"దేవతలంతా అంతరిక్షంలో క్రిక్కిరిసిపోవడం వల్ల పిల్లవానికి కూడా దూరే అవకాశం లేదు.

(మిగతా 8 వ పేజీలో)



"ఏసునాథుని కంటిని!"

ఆర్థర్ కోయిస్లర్ ప్రఖ్యాతిగాంచిన రచయిత. పత్రికా సంపాదకుడు. మాజీ కమ్యూనిస్టు. దీర్ఘకాలం రాజకీయాలలో నిమగ్నుడైన కోయిస్లర్‌వయస్సు ఎందుచేతనో మతవిషయాలపై మరలింది. ప్రపంచంలోని వివిధ మతాలను గురించి, వాటి తారతమ్యాలను గురించి పరిశీలన సాగించాడు. ఇందునిమిత్తం అనేక దేశాలు పర్యటించాడు. ఆ యా దేశాలలో మహనీయులను, మత గురువులను సందర్శించి వారితో మాట్లాడాడు. చివరకు "క్రైస్తవమతమే అన్నిటికంటె ఉన్నతమైనది. ఏ కాలంలోనైనా, ఎట్టి పరిస్థితులకైనా అనువగురీతిగా అభివృద్ధిచెందే లక్షణాలు ఆ మతంలోనే వున్నవి" అనే తీర్మానానికి వచ్చాడు. అంతేకాదు, క్రైస్తవమతంపై ఈయన కున్న అభిమానంవల్ల వెనుకబడిన దేశాల సంస్కృతిని, ఆదేశ ప్రజల ఆధ్యాత్మిక జీవితాన్ని చిన్న చూపు చూడడం కూడా సంభవించింది. ఇటీవల ఈయన భారతదేశంవచ్చి, దేశమంతటా సంచారం చేసి పలువురు మహాపురుషులతో అనేక విషయాలను గురించి చర్చించాడు.

ఇండియాలో శ్రీ కోయిస్లర్ సందర్శించిన వారిలో శ్రీ కంచికామకోటి పీఠాధిపతులు శ్రీ శంకరాచార్యస్వామివారొకరు. తన పర్యటనలో తన అనుభవాలను "ది లోటస్ అండ్ ది రాబట్" అను పుస్తకంలో వివరించియున్నాడు. కామకోటి పీఠాధిపతులతో తనకు జరిగిన సంభాషణలను, వారిని గురించిన వర్ణనలతోసహా ఆ పుస్తకంలో పొందుపరిచాడు.

"గుడిప్రక్కగా శిథిలమైన ఒక చిన్న యిల్లు, మేము ఆ యింటిలోపలికి వెళ్ళాలి. మా ముందంతా చీకటి. ఇరుకైన సందు. ఆ సందులో నుంచి మెల్లగా నడుస్తున్నాము. ఆ సందుకు అడ్డంగా కొంతదూరంలో ఒక మేనా కనిపిస్తున్నది. దానికి ముందూ, వెనకా రెండువైపులా బలమైన రెండుకర్రలు అమర్చబడివున్నాయి. వంచపాలిని అనుకుని. తెరదీలను బంధించే గదివంటి ఒకచోటు. అక్కడ వేయబడిన చాప మీదనే మేము ఆసీనులమైనాము.

మందస్వరంతో కొన్ని నిముషములసేపు సంభాషణ జరిగిన పిమ్మట ఒక యువకుడు ఆ మేనాను సమీపించి ఏమో మాట్లాడాడు.

మేనాలోపల కుంకుమపువ్వురంగు శాల్వ ఒకటి కదలుతున్నది. సందివరకె కన్పించే ఆ శాల్వ లోనుంచి శ్రీ శంకరాచార్యస్వామి మినుకుమినుకుమంటూ కనిపించసాగారు. మేనాలోనించి వెలుపలికి రావడానికి ముందు ఆ శాల్వను తన తల చుట్టూ కప్పుకున్నారు.

సన్నగావున్నా సుస్వరరూపియైన ఒక వ్యక్తి ఆ చీకటిగదిలోకి వచ్చి కాలిమీద కాలు (బావిపట్టు) వేసుకుని, నన్ను పరకాయించి చూచారు. ఆ గదిలో వున్నవారంతా లేచి సందుదారిలో నిలబడ్డారు. కొందరుమాత్రం మా సంభాషణలు వినవలెనన్న కుతూహలంతో కిటికీని ఆనుకుని లోపలికి చూస్తూ వున్నారు. మద్రాసు వివేకానంద కళాశాల వేదాంతపండితు లొక్కరు మా యిరువురి మాటలను తర్జుమా చేశారు.

అర్థనిమిషం మౌనం. అప్పుడు నేను ఆచార్య స్వామివారి అప్రతిమానమైన ముఖతేజస్సును అవలోకించాను. కఠినతను తపోవితఫలితంగా ఆచార్యునివదనం వాడిన ట్లున్నా, నేత్రాలు మాత్రం తేజోవంతాలై కాంతులు వెదజిగక్కుతున్నవి. ఒక్కొక్కమాటనే కొలిచి వెలువరించడంలో పెదవులు మందమందంగా కదులుతున్నవి.

"ఏనిమిత్తంగా మీరు ఇండియాకు వచ్చారు?" అని మెల్లగా ప్రారంభించారు ఆచార్య స్వాములు. "ఈ దేశాన్ని, ఇక్కడ వుండే ప్రజలను చూడడానికి వచ్చారా ? లేక, వారి కేదైనా మంచి మార్గం చూపడానికి వచ్చారా ?"

"ఈ దేశంలోవున్నవారిని గురించి తెలుసుకోడానికే ఇక్కడికి వచ్చాను" అన్నాను.

"ఒక్కొక్కరి సంకల్పబలమే తనచుట్టూవున్న పరిస్థితులను మార్చగల శక్తిని కలిగివుంటుంది. అంతకుమించి ఆ వ్యక్తి ఏమీ చెయ్యవలసినది లేదు..."

"దానిని గురించే నేను తలపోస్తున్నాను. మన పీడను మనం పేరుపేసుకోలేముకదా..." అన్నాను.

సంభాషిస్తున్నప్పుడు స్వామి ప్రశాంతత నన్ను ఆకట్టింది. వారినవ్వు నన్ను మరింత ఆకర్షించింది. దానిని పోలిన అమాయకపు నవ్వును నా జీవితంలో నేను చూచి ఎరుగను. అసాధారణమైన సమ్మోహనశక్తితో ప్రేమామృతాన్ని వర్షించే దైవికమైన అట్టి ముఖమండలాన్ని ఇంతవరకు నేను దర్శించనే లేదు.

అనురాగం ఉట్టిపడే ఏసుక్రీస్తు ముఖాన్ని ఎన్నో చిత్రాలలో చూచి ఆశ్చర్యపడ్డాను గాని, ఇట్టి వశీకరణశక్తి ఆ చిత్రాలలో వున్నదా అని సందేహిస్తున్నాను.

శ్రీ కోయిస్లర్ : హిందువుల దేవాలయాలలో ప్రశాంత వాతావరణం లేదు. ముప్పొద్దులూ 'గణగణ' గంటలసందడి. చెవులు గింగురు మనే మేళతాళాలు. గొంతులు చినిగిపోయే కేకలు. ఇట్టి పరిస్థితులలో భగవంతుని నెమ్మదిగా ధ్యానించడానికి సాధ్యమేనా ?"

సమాధానం : "నిజమే. హిందువుల ఆలయ పద్ధతులకు ఇతరమతస్థుల విధానాలకు వ్యత్యాసం వున్నది. హిందువులు దేవాలయాలకు పోవడం ముఖ్యంగా భగవంతునివట్ల కృతజ్ఞతకల్గి ఆయనకు తమ ఋణాన్ని చెల్లించుకోడానికే. రాజుకు పన్ను చెల్లించినవిధంగా ఈశ్వరునికి ప్రసాదాలు సమర్పించి మొక్కుతున్నాము. ఇదిగాక, హిందువు అందరి ఇండ్లలో ప్రార్థనకుగాను ప్రత్యేకం పూజామందిరా లున్నవి. అక్కడే వారు ప్రశాంతంగా భగవంతుని ఆరాధిస్తారు.

కోయిస్లర్ : "కొందరిని చూచి 'వీరు ఆత్మజ్ఞానం కలవారు' అని చెబుతున్నారే. అటువంటి జ్ఞానులను కనుగొనడం ఎట్లా ? దేనినిబట్టి వారు ఆత్మజ్ఞానులుగా నిశ్చయించడం ?

సమాధానం : మనస్సుచందం ముఖంలో గోచరిస్తుంది. హంతకునిముఖం చూడగానే 'వీడు హంతకుడు' అని చెప్పడం లేదా ? కోపోద్రిక్తులైనవారిని చూచి 'వీరు కోపిష్ఠులు' అనడం లేదా ? అట్లాగే ఆత్మజ్ఞానం పొందినవారిని కూడా ముఖం చూచే గ్రహించవచ్చు."

ఈ సందర్భంలో కోయిస్లర్ తన గ్రంథంలో ఇలా వ్రాశారు : ముఖాన్నిబట్టి ఆత్మజ్ఞాని అవునా కాదా అని గ్రహించగల మనే ఈ మహాత్ముడు తానే అలాంటి ఆత్మజ్ఞానిని అన్నమాట తెలుసుకోన్నాడా ? అట్టితేజస్సు తన ముఖంలోనే ప్రసరిస్తున్న సంగతి వారికి తెలియదేమో! మనంమాత్రం ప్రత్యక్షంగా చూస్తున్నాము."

మూర్తీభవించిన దైవతేజస్సును సందర్శించే నిమిత్తం అర్జెంటీనానుంచి, మిస్. యూగినా బోర్గినీ(బ్యూనోసేర్స్)అను ఒక యువతి వచ్చి, ఇళైయాత్తంగుడి (శ్రీ కంచి కామకోటిపీఠాధిపతుల ప్రస్తుతనివాసం)లో కొన్నిరోజు లున్నారు. అక్కడి మనుష్యుల సౌందర్యాన్ని, అతిప్రశాంతతను కూడ కట్టుకున్న ఆ కుగ్రామాన్ని చూచి ఆమె "నేను ప్రపంచంలో పెక్కుదేశాలు తిరిగి వచ్చాను. ఆకాశాన్ని అంటే భవనాలను, అనేకమైన అద్భుతాలను చూచాను. అయినా, ఇళైయాత్తంగుడిలో నాకు కనిపించే ప్రకృతిసౌందర్యం, ప్రశాంతరామణీయకం మరెక్కడా నేను చూడలేదు. ఈ ప్రదేశాన్ని వదిలిపెట్టి పోవడానికి నాకు మనసు రావడంలేదు" అన్నారు.

అత్యంత ప్రతిభానంతుశాలైన చిత్రకారులు చిత్రించిన జీసస్ క్రీస్తు చిత్రాలలో సంయుతం జగద్గురు ఆచార్యస్వామి ముఖబింబంలో కన్పించే మందహాసరుచులు గోచరించలేదని శ్రీ కోయిస్లర్ అనగా, "శ్రీ స్వామివారిలోనే నేను ఏసునాథుని గాంచినాను" అని శ్రీమతి యూగినా బోర్గినీ అన్నారు.

ఆమెమాట లివి : "శ్రీ శంకరాచార్యస్వామిని సందర్శించడం నా జీవితంలో గొప్ప భాగ్యంగా పరిగణిస్తున్నాను. ఏసుక్రీస్తు శ్రీ స్వామివారి రూపంలో భూమిపై తిరిగి అవతరించినట్లే నేనుభావిస్తున్నాను. ప్రేమస్వరూపులుగా కనిపించే శ్రీ స్వామివారిని చూచినదిమొదలు కరుణాసముద్రుడగు ఆ మహనీయుని అనుగ్రహం వలన ఆధ్యాత్మికమైన కొన్ని ప్రధానాంశములను, జ్ఞానబోధలను గ్రహించగలుగుతున్నాను."

"శ్రీ ఆచార్యస్వామి ఏసుక్రీస్తువలెనే జీవిస్తున్నారు—వారికి ఇల్లులేదు, వాకిలి లేదు. పరమపవిత్రమైన సన్యాసంతో, త్యాగంతో, శివస్మృతో, భగవదారాధనతో, ఉపదేశంతో సర్వమానవశ్రేయం కోసం సర్వదా పాటుబడుతున్నారు. సదా వారి చరణారవిందాలకు ప్రణమిల్లడమేనా అభిమతం" అని ఆ మహిళామణి అన్నది. (శ్రీ శి. గోపాలన్‌చే 'ఆనంద వికటన్' నుంచి అనువాదితం.)

శ్రీపాదసుబ్రహ్మణ్యశాస్త్రి

(8 వ పేజీ తరువాయి)

దం మరిచిపోయిన సందర్భాలెన్నో ఉన్నాయి వాటి తంతో'' అని వ్రాసుకున్నారు వారొకచోట.

చమత్కారంతో నిండి, విలువైన రచన చెయ్యడం శాస్త్రిగారి ప్రత్యేకత. శాస్త్రిగారు ఒక సందర్భంలో "సుబ్రహ్మణ్యశాస్త్రి ఒక్కడేచెయ్య గలడని అది" అని చెప్పుకోవడంచూస్తే అల్పులకది అసమంజసంగా కన్పించవచ్చును. కాని వారి ఆత్మ గౌరవం నిలుపుకోవడం కోసం ఆత్మ విశ్వాసంతో అన్నమాటలివి.

శాస్త్రిగారు వ్రాసిన 'వీరపూజ' లో మేవాడ రాణాలు అల్లాఉద్దీనుకు పద్మినీదేవి నద్దంలో చూపించి అతణ్ణి సగౌరవంగా సాగనంపడమూ, ఆ సందర్భంలో అల్లాఉద్దీను భీమసింహుణ్ణి చెరపట్టడమూ—దీనిమీద శాస్త్రిగారు చేసిన ఆక్షేపణ విని పానుగంటి నరసింహారావు పంతులుగారు నలుగురిలో వ్యంగ్యంగా మాట్లాడిన దానికి సమాధానంగా అన్నారు శాస్త్రిగారు పైమాటలు.

శాస్త్రిగారు పత్రికాధిపతులుగా [illegible] ఆరోజుల్లో చాలాపేరు తెచ్చుకున్నారు. కొన్నాళ్లు వీరు సొంతప్రెస్సు పెట్టుకునే పత్రిక నడిపారు. దానిపేరు "ప్రబుద్ధాంధ్ర" పత్రికైతే మంచి కీర్తి నార్జించిందికాని అది సక్రమంగా నడువడం కోసం శాస్త్రిగారు చాలా శ్రమపడ్డారు. ప్రెస్సు అమ్ముకోవలసి వచ్చింది. కాకినాడస్కేపు అండ్ కో, రాజమండ్రిలో సరస్వతి పవర్ ప్రెస్సు ప్రింటు చేసే వారా పత్రికను, నెలకు సరిభయ్యారు రూపాయల కానీ బిళ్ళలతో పోస్టు అయ్యేదా పత్రిక.

ఒకనెల ఆపత్రిక పోస్టు చెయ్యడానికి ఆయన అనుభవించిన యాతనఇది. ముప్పైఎనిమిది రూపాయల పైచిల్లరతో కానీ బిళ్ళలుకొని "స్వయంరాజా , స్వయం మంత్రి" అన్నట్లు తానే స్వయంగా బిళ్ళంటించినారు. పత్రికలు అన్నీ పోస్టవ్వాలంటే ఇంకా ఎనిమిది రూపాయలు కావాలి. ఒక్కకానీ చేతిలో లేదు. టైమయి పోతోంది పోస్టుకి.

బల్లమీదికి మోచేతులానుకుని కళ్ళుమ్మూలాగా గుచ్చేనుకుని మరి తీవ్రంగా ఆలోచించారుట అప్పుడాయన. బల్లమీద చప్పుడై ఉలిక్కిపడిలేస్తే ఎదురుగా పోస్టుమేన్. సరిగ్గా ఎనిమిది రూపాయల మనిఆర్డరు. వెంటనే పోస్టాఫీసుకు వెళ్ళి తతంగం పూర్తి చేసుకుని నెత్తిమీద కొండదింపుకున్నంత తేలిగ్గా వచ్చారు. ఇదాంతా ఎలా జరిగిందో ఆయనకు విచిత్రంగా కనుపించింది. అందుకనే "ప్రతీ మనిషి జీవితంలోనూ సంభవిస్తూనే ఉంటాయి విచారణకందని వెన్నో అని వ్రాసుకున్నారు శాస్త్రిగారు తన" అనుభవాలూ—జ్ఞాపకాలూను''లో.

తిరుపతి వేంకటకవుల్లో ఒకరైన శ్రీ చెళ్ళపిళ్ల వేంకట శాస్త్రిగారికీ సుబ్రహ్మణ్యశాస్త్రిగారికీ వచ్చింది ఒకసారి గొడవ. గొడవ అంటే సామాన్యమైనదికాదుకాదు. ఒకరికొకరుచెప్పులు చూపించుకోడం దాకా వెళ్ళిందది.

తిరుపతి వేంకట కవులు వ్రాసిన'పాణిగృహీత' 'శ్రవణానంద'లు చదివారు శాస్త్రిగారు. అందులో పొరపాట్లు సహించనూ లేకపోయారు వారు.

'పాణిగృహీత శ్రవణానంద శృంఖల' అని విమర్శ ఒకటివ్రాసి అచ్చు వేయించారు. తమంత వారికి శృంఖలాలు తగిలించారన్న కోపంతో వేంకట శాస్త్రిగారు దుర్భాషలాడారు సుబ్రహ్మణ్యశాస్త్రిగారిని. అదిన్నీ ఎక్కడోగాదు రాజమండ్రిమెయిన్ రోడ్డుమీద వీరేశలింగం పంతులుగారి విగ్రహానికి కొంచెం దక్షిణంగా.

ఎంత సహన శీలుడైనా సమర్థుడైన మహారచయితకి ఆత్మ గౌరవం నిలుపుకోవలసిన బాధ్యత ఉన్నదికదా! కనుకనే సుబ్రహ్మణ్యశాస్త్రిగారున్నూ తీసిపోలేదు ఆయనకు.

ఐనా సుబ్రహ్మణ్యశాస్త్రిగారికి వేంకటశాస్త్రిగారిమీద కోపంలేదు. జరిగినదానికి విచారించారు. కూడా. వారికి వేంకటశాస్త్రిగారి మీద చాలా గౌరవం ఉన్నది. ఈమాట శాస్త్రిగారు తమ 'అనుభవాల్లో' వ్రాశారు కూడా.ఈగౌరవంతోనే చెళ్ళపిళ్ళ వెంకటశాస్త్రిగారికి బందరు పౌరులు సన్మానం జరిపినప్పుడు 'కవిపూజ' అని కృష్ణా పత్రికలో వ్యాసం వ్రాశారు.

అప్పట్లో 'భారతి'తో సుబ్రహ్మణ్య శాస్త్రిగారి రచనల కొక ప్రత్యేక స్థానం ఉండేది.'మీగడ తరకలు' అన్న శీర్షిక క్రింద శాస్త్రిగారి రచనలెన్నో భారతిలో ప్రచురణ అయ్యాయి. భారతిలోనే చెళ్ళపిళ్ళ వేంకట శాస్త్రిగారి షష్టిపూర్తిని పురస్కరించుకొని "షష్టిపూర్తి" అని వ్యాసం వ్రాశారు శాస్త్రిగారు.

దీన్నిబట్టి తెలుస్తుంది శాస్త్రిగారిహృదయం. ఆయన పట్టుదలగలవ్యక్తి అయినా ఎవరినిగౌరవించాలో తెలిసిన సంస్కారి.

అనేక సమావేశాల్లో సభల్లో పాల్గొన్నారు శాస్త్రిగారు..ఇప్పటి ఆంధ్రప్రభ సంపాదకులైన శ్రీ నీలంరాజు వేంకటశేషయ్యగారూ, గూడవల్లి రామబ్రహ్మంగారూ మద్రాసులో ఎంతో చక్కగా నిర్వహించిన నాటక కళా పరిషద్వార్షికోత్సవానికి వెళ్ళి వచ్చాక అంత చక్కగా నడిచిన సమావేశం మరెక్కడా చూడలేదన్నారు శాస్త్రిగారు. కాలం మారినకొద్దీ ఏసమావేశమైనా, దాని సందర్భం ఎలాంటిదైనా రాజకీయాలు చొరబడి పోతున్నాయని వారి అభిప్రాయం.

ఆయుర్వేదంలో మంచి ప్రవేశంఉంది శాస్త్రిగారికి. కొంతకాలం'గంధర్వ ఫార్మసీ' అనే పేరుతో ఆయుర్వేద శాలను నడిపారు. కారణాంతరాలవల్ల అది మూసివేసినా ఆయనచనిపోయేదాకా మందుల కోసం ఆర్డర్లు వస్తూనే ఉండేవి. ఆయన ఆయుర్వేదంపై కూడా కొన్ని గ్రంథాలు వ్రాశారు.

శాస్త్రిగారి మొదటి రచన'వారకాంత' అనే నాటకం. ఆంధ్ర చంద్రిక,కవిత, భారతి మొదలగు పత్రికలద్వారా ప్రజానీకానికి చిర పరిచితులైనారు శాస్త్రిగారు. ఇంకెవరికీ లేని ప్రత్యేక వాడుక భాషలో, మృదుమధుర శైలిలో కథలు చరిత్రలు, మీగడ తరకలు వర్ణ చిత్రాలు,మెరుపు దెబ్బలు, వ్యాఖ్యానాలు. . . . ఎన్నో సంఖ్యాకంగా రచించారు.

ఆయన వ్రాసిన "చిన్న కథలు" ఆయన కెవ్వలేని గౌరవం చేకూర్చి 'కథక చక్రవర్తి'గా చిర కీర్తిని సంపాదించాయి. హాస్య బ్రహ్మ భమిడిపాటి కామేశ్వరరావు గారి రచనల్లో వలెనే వీరి ప్రతి రచనలోను హాస్యం కనిపిస్తూనే ఉంటుంది. అరుకు విమర్శనలలో కూడా హాస్యం కనిపిస్తుంది.

రచయితా, ప్రచురణ కర్తా తానే అయి'కళాభివర్ధనీ పరిషత్' అనే పుస్తక ప్రచురణ సంస్థను నెలకొల్పి నిర్వహించారు సుబ్రహ్మణ్య శాస్త్రిగారు. నలుబదేండ్లు రాజమహేంద్రవరంలో నివసించారు.

ఈ మహా రచయితకు ఆస్థానకవి పదవి నలంకరించి కీర్తిశేషులైన శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రిగారి అధ్యక్షతన రాజమండ్రిలో షష్టిపూర్తి ఉత్సవ సన్మానం జరిగింది.1951 లో ప్రస్తుతం మన ఆంధ్రప్రదేశ్ శాసనసభలో ప్రముఖవక్త తెన్నేటి విశ్వనాథం గారి అధ్యక్షతన మహావైభవంగా విశాఖపట్టణంలో కనకాభిషేకం జరిగింది.

జీవితంలో ఎన్నో ఆర్థిక ఇబ్బందులు వచ్చినా సుబ్రహ్మణ్యశాస్త్రిగారు తమ రచనావ్యాసంగం ఆపలేదు. అది నిజంగా మన అదృష్టమనే అనుకోవాలి. లేకపోతే వ్యావహారిక భాషలో మనకు మంచి గ్రంథాలు కొన్నిలోపించి ఉండేవి.

శాస్త్రిగారి దంపతులకు ఒక కుమార్తెపుట్టి పోయినది. వారి బంధువుల కుమార్తె నొకామెను చేరదీసి ఆదరాభిమానములతో వివాహం జరిపించి తమ కన్న కూతురు వలెచూచుకున్నారు.

చనిపోయినప్పటికి ఆయనకు 70వ సంవత్సరం. ఆకస్మాత్తుగా పక్షవాతానికి గురిఅయి నాల్గు రోజులు [illegible] 1961 వ సంవత్సరం ఫిబ్రవరి 26వ తేదీ సాయంకాలం ఐదు గంటలకు కన్ను మూశారు శాస్త్రిగారు.

ఈ వార్త విని అనేకమంది పట్టణ ప్రముఖులు బంధుమిత్రులువచ్చి వారి అంతిమ దర్శనం చేసుకున్నారు. సుబ్రహ్మణ్య శాస్త్రిగారు పోవడంతో ప్రజల్లో వ్యావహారిక రచనల్లో ఆసక్తి పెరుగుతూవున్న రోజుల్లో ఒక మహా రచయితను పోగొట్టుకున్న లోటు కలిగింది.

ప్రచురణ పొందినవే శతాధికం కాగా అముద్రితాలైనవారి రచనలు చాలా ఉన్నాయి, వారు చనిపోయేనాటికి.

తన 70 యేళ్ళ జీవితంలోనూ అసంఖ్యాకమైన రచనలు చేసి గౌరవంపొందిన శ్రీ పాద సుబ్రహ్మణ్య శాస్త్రిగారు బహుముఖ ప్రజ్ఞావంతులు, 'కథక చక్రవర్తి' అని చెప్పడం ఎంతో సమంజసము.. ఆయనఒక మరువరాని మనిషి.

వైద్యము

సంవత్సరాల తరబడి బాధపడుతూ లేక అర్థం లేని మొండివ్యాధులకు నమ్మకమైన చికిత్సకులు. నాడీ పరీక్షతో వ్యాధిని నిర్ణయింతురు. ఆపరేషన్ కాకుండా అనేక వ్యాధులను కుదిర్చిరి. ఇప్పటికి వచ్చుటకువీలులేనివారు ఫారముకొరకు వ్రాయవలెను.

రావూస్ ప్రొడక్ట్సు, ఫోన్ :598
పొత్తూరివారితోట, గుంటూరు—1.

బాక్లా

384 గ్రాముల సీసా వెల రూ. 3/-. ఒకేసారి 3 [illegible] రూ. 8-50. [illegible] దయచేసి ఉత్తర ప్రత్యుత్తరాలను ఇంగ్లీషు, హిందీలలో వ్రాయండి.

ది బాక్లా ఔషధాలయం 149 మహాత్మా గాంధీ రోడ్, కలకత్తా-7



అభివృద్ధికరముగా తయారీ,
జమ్నా ఆటో ఇండస్ట్రీస్, యమునా నగర్, పంజాబ్.

డిస్ట్రిబ్యూటర్లు :
శ్రీ రామదాసు మోటారు ట్రాన్సుపోర్టు ప్రైవేట్ లి.
మెయిన్ రోడ్డు, కాకినాడ (ఆ. ప్ర.)

బ్రాంచి ఆఫీసు : పాత ఫీల్‌ఖానా, హైదరాబాదు.

తారాబలం-చంద్రబలం

24—2—1963 మొదలు 2—3—1963 వరకు

గ్రహస్థితి

కర్కాటకంలో, కుజ, రాహువులు. ధనుర్మాశంలో, శుక్రుడు. మకరంలో శని, బుధకేతువులు. కుంభంలో సూర్య, గురులు. కుంభ, మీన, మేష, వృషభాలలో చంద్రుడు.

వ్యాపార భవిష్యత్తు

వెండి—మందీ. ప్రత్తి, నూనె, వస్త్రములు—మందీ. నూనె, విత్తనములు — స్థిరతేజీ. పసుపు—నిలకడగా యుండి పెరుగుదలను చూపిస్తుంది. కొనడం విషయం.

మేషం

(..., కృత్తిక 1 పా.)

ప్రయోజనకర మార్గాలలో ప్రయత్నం కొనసాగుతుంది. మీ పెట్టుబడులకు, పరిశ్రమకు, తగిన ఫలితం పొందగలుగుతారు. స్నేహసంబంధాలలో మనోభావాలు, పిల్లలవలన ఆనందం. వ్యాపారాలు తెలుసుకొని ఉండాలి. వ్యాపార వృత్తి సంబంధమైన మార్గాలు అనుకూలంగా ఉంటాయి. వ్యాపారంలో మీ స్నేహితుల వలన, శక్తికి మించి పోకూడదు. అన్ని అభివృద్ధి కార్యాలలో

ంలో కొంచెం శ్రమ కనుపిస్తుంది. గృహస్థ జీవితం ప్రశాంతంగా సాగిపోతుంది. సంతతివలన సుఖ సంతోషాలు లభిస్తవి.

వృషభం

(కృత్తిక 2,3,4 పా., రోహిణి, మృగ. 1,2 పా.)

మీ అశ్రద్ధ కారణంగా పెరిగిన పనులను బాధ్యతలను ఏదోవిధంగా నెరవేర్చుకో కలుగుతారు. ప్రయోజనసంపాటు ఎలా ఉన్నా లావ్యవిషయాలలో మీ గౌరవ ప్రతిపత్తి పెరుగుతుంది. సాహితీ వ్యాపారాలలో మీ సమర్థతకు తగినస్థానం, సహాయసహకారాలు గౌరవం లభిస్తుంది. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహంగా ముందుకు సాగుతవి. నూతనోద్యోగప్రయత్నానుకూలం. విద్యార్థులకు మంచి సమయం. ఎదురుచూస్తున్న ఆదాయం చేతి కందే అందక మునుపే ఖర్చు అవుతుంది. కుటుంబంలో పిల్లల ఆరోగ్యం అంత బావుండదు. కాని సుఖసంతోషాలకు ఎట్టి లోపం కలుగదు.

మిథునం

(మృగ. 3,4 పా., ఆర్ద్ర, పున. 1,2,3 పా.)

అన్నివిధాల అనుకూలించినట్లే కనుపిస్తుంది. గౌరవం లభిస్తుంది. క్రొత్త కార్యభారం పై బెట్టుకొని జయప్రదంగా నిర్వహిస్తారు. వ్యవహార రంగంలో మీ మాటకు గౌరవం లభిస్తుంది. విదేశ దానాలలో ఖర్చులు పెరుగుతూనా ఆర్థిక స్థితి మీ శక్తిని పరీక్షిస్తుంటుంది. మిత్ర సహాయమున ఏదోవిధంగా కొరత కనుపించదు. వృత్తి వ్యాపారాలలో కొంత అనుకూలత కనుపిస్తుంది. రాబడి పెద్దగా పెరుగకపోయినా మంచిపేరు గౌరవం లభిస్తుంది. కుటుంబంలోని వారి ఆరోగ్యం తరచు లోపిస్తుంటుంది. దైవకార్యాలు నెరవేరుతవి.

కర్కాటకం

(పునర్వసు 4 పా., పుష్యమి, ఆశ్లేష)

వ్యావహారిక, రాజకీయ రంగాలలో చిక్కులు మీ శక్తిని పరీక్షిస్తుంటవి. నమ్మిన వ్యక్తులు రకరకాలుగా రంగులు మారుస్తుంటారు. మీ సంకల్పం మీ ధైర్యం స్థిరంగా ఉండటం అవసరం. విషయంలోను వెనుకాడవలసిన పని లేదు. క్రమంగా మీ శ్రమకు, ధనవ్యయముకు తగిన ఫలితం పొందుతారు. ఉద్యోగ—వ్యాపారాలలో నిలకడ చిక్కి ముందుకు పోగల అవకాశములు లభిస్తవి. కుటుంబంలో అందరి అభిప్రాయాలు ఏకీభవించక పోవచ్చు. నిర్బరం అవసరం. డబ్బు విషయంలో ఒకటి కంటె ఎక్కువ మార్గాలలో ప్రయత్నించడం మంచిది.

సింహం

(మఖ, పుబ్బ, ఉత్తర 1 పా.)

మంచితనంతో చిక్కులను సర్దుబాటు చేసుకొనుచు క్రమంగా ముందుకు పోగలుగుతారు. తరచు ప్రయాణాలు అధికవ్యయం అగుపిస్తున్నా అందుకు తగిన ఫలితం పొందగలుగుతారు. మీ కీర్తి సంకోచి, సహాయసహకారాలు లభిస్తవి. మీ అభివృద్ధికి, కీర్తి ప్రతిష్ఠలకు చెందిన కార్యకలాపాలు అనుకూలంగా కొనసాగిస్తారు. అధికారుల ఆదరణ లభించి, ఉద్యోగ, వ్యవహార చిక్కులు తొలగుతవి. ఇతర ప్రదేశాలలో పర్యటన అవసరం, గౌరవం సమకూరుతుంది. బంధువులనుండి అనుకూలతలు లభిస్తవి. మీ ఆరోగ్యం శ్రద్ధగా చూసుకోవాలి. శుభ పుణ్య కార్యాలలో పనులు సుమంగళంగా నెరవేరుతవి.

కన్య

(ఉత్తర 2,3,4 పా., హస్త, చిత్త 1,2 పా.)

సమృద్ధిగా సాధించ తలచిన పనులలో శ్రమ అధికం. తోటివారు చేసిన అవకతవకలను కూడా సరిచేసుకొని రావలసిన బాధ్యత పైబడుతుంది. మీ బుద్ధిబలంతో నలుగురిని ఒకదారికి తెచ్చి కార్యం సాధించకలుగుతారు. విజ్ఞానాత్మకంగా మీరు సాధించిన కృషికి, సంఘంలో ప్రోత్సాహం, గౌరవసన్మానములు లభిస్తవి. వృత్తి వ్యాపారాలలో కొంచెం శ్రమ కనుపించినా తగిన ఫలితం పొందగలుగుతారు. విదేశయానాలలో ఖర్చులు పెరిగి కలవరపెట్టుచుంటవి. సమర్థించుకోగలుగుతారు. మిత్రులకు సాయపడవలసివస్తుంది. కుటుంబంలో సామాన్య ఇబ్బందులు తప్పవు.

తుల

(చిత్త 3,4 పా., స్వాతి, విశాఖ 1,2,3 పా.)

సాంఘిక విషయాలకు సాధ్యమైనంతదూరంగా ఉండదలుస్తారు కాని సాధ్యపడదు. ఏదో రూపంలో సంబంధం కల్పించుకోవలసివస్తుంటుంది. గౌరవంతోబాటు ఖర్చులు సహితం పెరుగుతుంటవి. ఉద్యోగ వ్యాపారములలో కొంత అనుకూలత లభిస్తుంది. విజ్ఞానాత్మక విషయాలలో మీ అభిరుచులకు తగిన అవకాశాలు లభిస్తవి. తరచు సన్మానాలతో ప్రయాణాలు సంభవమవుతుంటవి. కుటుంబంలో ముందు జరుగవలసిన శుభకార్యములుగూర్చి కొంత ప్రయత్నం సాగుతుంది. తలచని తలంపుగా ఆదాయం లభించి అవసరములు గడుస్తవి.

వృశ్చికం

(విశాఖ 4 పా., అనూరాధ, జ్యేష్ఠ)

మిత్రులవలన ఆశించినంతగా ప్రయోజనం కనుపించదు. స్వశక్తిపై ఆధారపడి ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగండి. ఆరంభంలో కొంత శ్రమకనుపించినా చివరకు అన్నిపనులు అనుకూలంగా కలిపిస్తవి. ఆరోగ్యం జాగ్రత్తగా చూసుకొనుట అన్నిటికంటె ముఖ్యం. ఉద్యోగవ్యాపారాలు ఉత్సాహంగా ముందుకు సాగుతవి. అన్ని, అభివృద్ధి ప్రయత్నాలలో కొన్ని ఆటంకాలను ఎదుర్కోవలసి వస్తుంది. స్థలమార్పుకు లేక వృత్తి మార్పుకు చేయు యోచన అంత మంచిది కావు. కుటుంబంలో శుభములగూర్చి ఖర్చులు పెరుగుతవి. సుఖసంతోషాలు లభిస్తవి.

ధనుస్సు

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా.)

వృత్తికి సంబంధించిన పనులలో మధ్య మధ్య ప్రతికూల వాతావరణం కనుపిస్తున్నందున, ఏ... విధంగా అసంతృప్తి కలుగుచుంటుంది. అవసరమున ఖర్చులు ఎదురుచుంటవి. వ్యాపారాలలో పెట్టుబడుల అవసరం అధికమవుతుంటుంది. ఏదో విధంగా సాహసించక తప్పదు. ఉద్యోగములలో సంబంధంలేని కార్యక్రమాలు పై బడుచు విసుగు దలతోస్తుంటుంది. వ్యవహారరంగంలో నలుగురిని కూడగట్టుకొని కార్యం సాధిస్తారు. ధనసమర్థత చేయు ప్రయత్నం ఫలించి అవసరములు గడుస్తవి. పుణ్య కార్యాలు నెరవేరుతవి.

మకరం

(ఉ.షా. 2,3,4 పా., శ్రవణం, ధనిష్ఠ 1,2 పా.)

ఉత్సాహం మరొక సమయంలో కనుపించదు. ఆర్థిక, ఆరోగ్య సమస్యలే అందుకు కారణమవుచుంటవి. వృత్తి వ్యాపారాలలో అనేక ఆటంకాలను ఎదుర్కొనుచు ముందుకు పోవలసి వస్తుంది. స్థలమార్పు వలన కలిగెడి ఇబ్బందులవలన ప్రశాంతత లోపిస్తుంది. ఎన్ని అవాంతరములొచ్చినా దైవానుగ్రహమున పోనివేయకుండా తొలగిపోతుంటవి. సాహితీ మార్గాలలో ప్రోత్సాహం లభిస్తుంది. మిత్ర సహాయమున ఆర్థికఇబ్బందులు తీరుతవి. దైవకార్యాలు నెరవేరుతవి.

కుంభం

(ధనిష్ఠ 3,4 పా., శత., పూ.భా. 1,2,3పా.)

కొన్నివిధాల చిక్కులున్నా, ప్రస్తుత కాలం ప్రశాంతంగా సాగిపోతుంది. తలచిన పనులు సక్రమంగా నెరవేరుచుంటవి. వృత్తికి సంబంధించిన పనులనుగూర్చి తరచు ప్రయాణాలు ఇతర ప్రదేశ ప్రవాసాలు సంభవిస్తుంటవి. ధనరూపంలో ఫలితం తక్కువేలయినా సంఘంలో మంచి పేరు, గౌరవం లభిస్తవి. శక్తి సంపద లేకుండా ఇతరులకు సాయపడకలుగుతారు. విద్యావృత్తి వ్యాపారాలలో కూడా కొంత అనుకూలత లభిస్తుంది. అనుభవంలేని పనులలో దిగకండి. సెక్యూరిటీసు వంటి వ్యాపారాలలో కొలది అనుకూలత. ఆదాయం కనుపిస్తుంది. దైవకార్యాలు నెరవేరుతవి.

మీనం

(పూర్వాభాద్ర 4 పా., ఉత్తరాభాద్ర, రేవతి)

శక్తికి మించిన పనులను పై బెట్టుకొనుట వలన అన్నివిధాలా కొంచెం శ్రమపడవలసివస్తుంది. భాగస్థులు, నౌకరులు వంటి వారితో కొన్ని పేచీలు ఏర్పడుతుంటాయి. విశ్రాంతి లేని కారణంగా ఆరోగ్యం లోపిస్తుంది. ప్రయాణాలలో ధనవ్యయం అధికమవుతుంది. దైవానుగ్రహమున అన్నిటిని సమర్థించుకొని ముందుకు పోగలుగుతారు. ఉద్యోగ—వ్యాపారములలో పరిశ్రమ ఫలించి అభివృద్ధికి పోగల మార్గాలు అగుపిస్తవి. కుటుంబంలో సోదరులతో కొన్ని అభిప్రాయ భేదాలు రాగల అవకాశము లున్నవి.

మేలుకొలుపు

గాలిమాటలు తాలిపోటులు
జాలిజాలి కబుర్లుమాని
మేలుకోరా మేలుకోరే
మేలుకొల్పులు పాడరా॥

మేలుకొల్పులు నీవుపాడగ
మేలుక్రొల్వులిగములుగా
భారతప్రాజ్య ప్రపంచక
మే రహించును సోదరా॥

పగరగుండెల తొగరునెత్తుటి
పొగరు డిగిరే మగ కవిత్వం
వ్రాయరా! అది నినదభీషణ
గేయమై చైనీనుగుండెల
గాయమై జ్వలియించురా॥

రుద్రవీణలుమీటి ఆహవ
భద్రకాళికి స్వాగత మ్మిడి
క్షుద్రశాత్రవపక్షవిదళన
ముద్రలో నీ జాతి, సంస్కృతి
భద్రతలు వెలయించరా ని
ద్రిదగర్జన సేయరా॥

—శుభశ్రీ

కవిరాజు త్రిపురనేని

[6 వ పేజీ తరువాయి]

బడకయు. పాడియు "...పూచౌదలమాటున దాగిలిమూత..." లాడుచుండెడిది. మరియు 'కొండగొగువ్వాపుఁదెచ్చి యూతనిసిగకుజుట్టుచు వెనుకి కుంచెమును నెత్తిపైబెట్టి కుదిలింపుము బుక్కాము విరజిమ్మి బొందుమల్లెదండ చేతికిగట్టి' వీం మాధవా యనుచు విల్లుచు దండము పెట్టుచు ఆటలు, పాటలు, వెక్కిరింపులు, వేళా కోళములు సల్పుచుండెడిది.

కుటి శ్రీకృష్ణుం డమాయకుడా ? కలియుగనిపనితి నిన్ని శృంగారరీతు లామెనే లేయుండు కొని ఆమెనే ననంతరింబు నేర్పిన యాతండు

"కతకోకుంబమ్ము కర కిరీటా వెక్కిర్చెగిట్టుల్లేవి ? పకటలకమ్ముల పుప్పొడి నీ తనువుపై నే యున్నది సుమా ? క్రొమ్మావి పూవులంగొసరిచా యిగో నీ ప్రేళ్ళు సిగ్గవిరిసవి." అని పెక్కుశృంగాల విలాసవాక్యులాడి "ఒక్కచోట గూర్చుండుట వేరగాదా రాధా! అనుచు"... చిట్టిప్రేమతో మెల్లగా చెంపమీటి ముద్దుకృష్ణుండు రాధను బుజ్జగించు. ... అసభ్య శృంగారము దేవతలందున్నను లెక్కగొనక, యుగ్రవాదులు నెంతయో ఖండించిన కవిరాజుగారికి రాధతో గృష్ణ వీరిటం జరించినను "ముద్దుకృష్ణు"డె యుట. నిజ పెట్టిదే. ఎవరి నేవరు ప్రేమింతురో వారి చేష్టలు క్రమముకైనను గాకున్నను ప్రేమాస్పదములుగనే తోచుచుండును. సరాగముల దక్కనతిక్రమించిన రాధ కింది శృంగారచేష్టలం గవిరా జెట్లు మెచ్చెనోచూడుడు.

సీ. జారుపయ్యెద సక్కై సవరించు నెపముచే
వలుద పాలిండ్ల గన్నరచుచుండు
కందోయి ముసాకో తంపుచిరుగ్రంటంటుతు
టా దుమారంబు ముంచియొత్తు
గుమ్మపాలనుదెచ్చి కోకొమ్ము పాపాయు
యుని పాలదుత్తను వందియుచ్చు
కనుగొమ్ము నే నెవర్తనోయుంచుగనుమాయు
వెనుకగా రొమ్ముల వెన్నునాన్చి
తెలిసియో తెలియుకొనకో కలికిమిన్న
దొంగకృష్ణుని ప్రేమంబు దొంగిలింప
జగము లన్నియు దిగ్రమింగజాలు జాణ
కందచందము లన్నియో యుట్టిచూపు.

అప్పటికి రాధ యమాయక స్థితినుంచి శృంగార రసపిపాస కలదైనది. కవిరాజుగా రీమె వివాహితయో, అవివాహితయో అను ధర్మవిచక్షణ చేయుక కృష్ణ సహచర్యపాత్రనుగా సమ్మతించి మెచ్చె. ఇక గృష్ణు డీ ఘట్టములో రామస్వామిగారికి "జాములన్నియు దిగిమింగజాలు జాణ" యే.

లీలామానుష విగ్రహుని కొనియాడబడు శ్రీకృష్ణుడు జగములేలు నెరజాణ కాగా, అరుస ప్రేయసిని రాధను ఆరోజులలో సంస్కారములేని గొల్లపిల్లగా — అందును భుక్తి కొరకు దానై సూర్యోదయమునుండి సూర్యాస్తమయము వరకును గొల్లలంగాయు నౌకరిచేయుని నౌకరిని శృంగార రసశాస్త్ర పరమావధింగాచిన నెరజాణనుగా గవిరాజ గారు చిత్రించిరి. చూడుడు

సీ. కర్ణికారమునెదొచ్చి కర్ణయుగ్మంబున
సొగసుగా గిలించి సొక్కుచుండు
పెట్టతామరదండ పెడసింద దిగమైచి
ముసిముసి నవ్వులో మునుగుచుండు
కలువపూవులపేరు కలకంఠి సిగచుట్టు
జారకుండగజుట్టి పంతసించు
పొగడొండు క్రొందావి పొగడపూవులసరుల్
మణిబంధమునగట్టి గొణుగుచుండు
పోముదమ్ముపై పుప్పొడి బొట్టుపెట్టి
యుగాగి వెనుశింపూకల జూచి యురలినవ్వు.

ఇన్ని చేష్టలంజేసి తనిసి తనియించి రాధగి. ముద్దుకృష్ణుని రాధిక ముద్దులిడుచు
మెలగు బృందావనవీథిని మేనుమరచి

యశోద యుయ్యేలలో జన్మనవులతోజెంచిన నాటి ముద్దుకృష్ణుండు రాధతో శృంగారరస సముద్రమున నీదులాడుచున్న యా శృంగార ఘట్టమ్ములందును శ్రీ కవిరాజుగారి హృదయములో ముద్దుకృష్ణుడే. ముద్దుకృష్ణుని పేరు నెచ్చెరొంగను యశోదవే పచ్చినది. కాని, శృంగార సముద్ర విహారవముదాలు ఈ ముద్దుకృష్ణుని పేరు శ్రీ రామస్వామిగారి ముద్దులచే వచ్చినది. ఇందులకు నిదర్శన మేమన ఈ శృంగార రాధతోడి కృష్ణుని తెలిమిని శాస్త్రీయముగా ఖరిగణించి తనతల్లమ్ములోని సహజమగు తీవ్రతను సొమ్ముగా గవిరాజ మార్చిరని, యిదివరకేచెప్పితిమి.

సీ. కొండటముంగొరి కొంప కొంపలు దూరి
విసిమి వెన్నలముద్ద మెనవచ్చె

ఇకరుల యిండ్లకేగి వారి వెన్నలం దొంగిలించి కృష్ణుండు తినుట నేల వరి ఎవలయును ? ఇంతకంటెను గమనింపదగినది మరియుందు శ్రీకృష్ణుని చర్య కలదు. అదేదనగా :

సీ. కిలికిట యమునలో జలకమాడెడి గొపి
కల కోకలను మూటగట్టనేర్చె.

కొంటెయు పెగటుగా నుండునట్టి వర్ణంబంగూడ శ్రీ కవిరాజుగా రవి వెన్నదొంగ చేసిన పనుటవే

సీ. కొంపెరన మేల లాకుండు గొప్పయుంటి
బిడ్డకును బెల్లఁబడియుంత వద్దమేమి
అనుచు గాదనుగా లేవరైక నుండు
వారి నిజముగా నొక గొల్లవల్లియుండె"

అని యా కొంటెపనులు గూడ సమర్థించుట నిజముగా గవిరాజుగారికి శ్రీకృష్ణునియందు గల ప్రేమయే కారణము. అది యుట్టులుండె.

ఇంతవరకును పైన వర్ణించిన రాధాకృష్ణుల శృంగారపట్టు మాంధ్రసాహిత్యములో సాటిలేనిది. ఆంధ్రసాహిత్యములో రాజులకును, రాణులకుం గల శృంగారము జదివితిమి. అడవిలో దొరకిన మత్స్యగంధివంటి సామాన్య వనితను ప్రేమించు ఘట్టములు జదివితిమి. వెంకినాయుడు బావల శృంగార గాథ కలరింగితిమి. మదనకామరాజకథల శృంగార గాథలు కవిరాజుగారు వర్ణించిన యీ శృంగార గాథ వంటి శృంగారగాథ మరొండు లేదు. సంస్కృత పదజాల మెక్కుడైనను మధురభాషలో వింకపాటి వెంకట రామానుజశర్మగారు (వాటి రోజులలో వస్తుయున్న కళాశాల పండితులు). పెక్కు చక్కని శృంగారగాథా సముద్రమగు "చమత్కార కథ కల్లోలిని"లో వర్ణించిరి.

కాని, అవియన్నియు నొకయెత్తు, నీ రాధాకృష్ణుల గాథ మరొక యెత్తు. తేటతెలుగు మాటలనింతమనోహరముగా వైదేండ్లప్రాయము నందు మైత్రియేర్పడి, విష్కలుషములగు బాలబాలికల యాటలతో మొదలిడి, "మైత్రి" అను దానికి నాదర్శమని చెప్పదగినరీతి పెంపొంది గోపికనమే యిర్వురకును వృత్తియై, క్షాత్రపాండిత్యాదులు నేర్పినట్లు కానరాకున్నను, దేశకాలకు లను సుత్తమ క్షత్రియ, బ్రాహ్మణ వంశ్యుల కంటెను సుస్పష్టమగు సంస్కారమును స్పష్టముగా జాటు రసికజనోచిత లీలలతో యుక్త వయస్సు వచ్చుదాక మెలంగుటయే కాక, జీవితాంతము వరకు సర్వ ప్రపంచమునకు నానందమును గూర్చునట్టి శృంగారగాథ మన సాహిత్యమున మరొక్కటి లేదు. మరియు నిది వివాహితయగు మేనత్తతోడి యసభ్య శృంగారము కాదని నిరూపించుటచే దీని నిదియే సాటియైనది. శకాపూర్వోదయాదులలో కష్టజీవుల శృంగార గాథ లున్నను వాని కీ మహత్త్వక్కడిది? శ్రీకృష్ణుని దైవాంశమాట యెట్లున్నను సత్పురుషుడు త్రిలోకంబుల నెందుండును ? సంధ్యావందనాదులెరుగడు. వేదము చదివినట్లు లేదు. అతని వాక్కులలో సర్వవేదములు ప్రతిఫలించుచుండును. యుద్ధవిద్యందుండి నేర్చలేదు. కాని, యొక వాడు పెనుబండిని గూలదన్నును, మరొకనాడు పెన్నాముసుక్కడంచును, ఒకనాడు యమునలో దూకును, మరొకనాడు రాకాసి మొకముం దన్నును. ఇట్టి మహావీరోచిత గాథలు పెక్కులు. వీనిం జూచిన రాధ శ్రీకృష్ణుని దేవునంతటివానిగా దలంచె. ఈ చిన్నదొంగ యనంత సహజవిద్యలు సహజ కవితానాథుండు శ్రీ కవిరాజ మెచ్చి యూతని యార్యపక్షపాతమును, ద్రవిడరాజ్య విధ్వంసనమ్మునుమరచునట్లు చేసె. శ్రీకృష్ణుడు పదునారువేల కన్నెలతో నసభ్య వర్తనము సలిపెనాతండు నమ్మలేదు. ఎవరును నమ్మరు. కవిశ్రుల యతిశయోక్తియు, శ్రీకృష్ణుని యసాధారణ రసికతయు, బ్రజలలో, కవులలో నిట్టి విచిత్ర వార్తలు పుట్టుటకు హేతువులై నిప్పుమ రాజకీయ దక్షత, సహజ క్షాత్రపాండిత్యాది లోకోత్తర గాథలచే వచ్చిన మహాయశస్సులో నెనసి కొత్త క్రొత్త కథలు పుట్టి, జనులు కృష్ణుని పరించిరి.

ఇక రాధికయో మహా పతివ్రతయు, భక్తురాలును. శ్రీకృష్ణుని వీక్షణమ్ముం జూచి యామె తనని "దేవునంతటివాని"గా ఎంచెనంటిని. అందుచే ఆమె

సీ. నిరత మాతని బనాదించు పరవశయుయు
మరియు మరులజడపేసి పైసేసి మరులుగొల్పు

వెన్నుకృష్ణుం డామె చీరం బట్టుకొని పోవుచుండును. ఇట్లైనమె పతివ్రతయు, భక్తురాలును, దోషరహితయు నగుటచే అసూయలేక "... మేన యుత్తరా ముసిముసి నవ్వు నవ్వుకొని హొదము వందుచునుండు రాధయున్" ఇట్లు సర్వతోముఖ సంస్తుత, పవిత్ర శీలయు ప్రేమనిదానమునగు రాధను మెచ్చియు, రాధతో ప్రేమాంకురముయున కాళిందిరోజులకే శృంగార ఘట్టముమండి మరలి జన్మతో వేర్పిన క్షాత్ర రాజకీయముల పెంపున "రాధనువీడి" వ్యయంనిర్ణయముచే రాజకీయ రంగ మెక్కి వివాహ బంధుత్వములచే దనబలము ననంతరముగా బెంచి, తాను నాటికి రాజుగాకున్నను భోజరాజ పుత్రిని "రుక్మిణిం" రాక్షస వివాహమ్మునం బెండ్లాడి, కవిరాజుగారి మాటలలోనే "బాటకమ్ములతో" సత్యభామను బెండ్లాడి, మరియు నిట్టి పెండ్లిండ్లచేసంతకలహమ్ములతో నున్న తన కులమ్ము వారలను బలవంతులుగా జేసి, బలవంతుం డగుచుండ, మాగధపతి జరాసంధుండు దండెత్తిరాగా, నిరువదిసారు లోడియు నాతనిచే బిక్కలుంగ లెరిగి, మహాబలసంపన్నుడు కంసుడు యుద్ధసన్నద్ధు డగుచుండ, నాతనిని మధురకేగి "కుబ్జ" యనుపేరం బరగు కంసుని దాసితో జెలిమి చేసుకుని, రహస్యమ్ము లెరింగి, యా లోకోత్తరవీరుని కొల్పుకొలటంబున నెల్లరముండ జంపి, సిద్ధి తా నెక్కిక యూతని తండ్రిని రాజుంజేసి, యూతని చెరనున్న భార్యలను విడిపించి, జరాసంధుడు తనపై నెత్తిరాగా నోడి, మాయమై, దనపై శిశుపాలుండును, మగధరాజును నెత్తిరానుండుటయు, తన దాయలు కాపట్యములతో నుంటయు గుర్తించి, ద్రావిడుల చెలిమి దుస్సాధ్యమని మహాబలసంపన్నుడగు పాండవపతి ధర్మరాజ చెల్మింగోరి యన్నకూతు నభిమన్యునకిచ్చి పెండ్లిచేసి, పాండవులచే దన లోకోత్తర రాజకీయదక్షతం గుర్తింపజేసి, వారి కావార్యంబై, రాజ్యతంత్రంబు నడిపి, సంధిని జెరచి, సర్వభారతికి ధర్మజుని సమ్రాట్టును జేసెనని వర్ణించిన కవిరాజ శ్రీకృష్ణభగవానుని లోకోత్తర ప్రతిభ, సంస్కారము, తాను రాజుగావలయునను కోరిక లేని నిస్సంగత్వము చాల మెచ్చి శ్రీకృష్ణు, నెంతో మెచ్చి మాతపురాణ చతుర్థాశ్వమమ్మున నెంతో మనోహరమ్ముగా వర్ణించె. రాధ సంస్కార, పాతివ్రత్య, నిరాడంబర జీవితములు, నిరుపమ ప్రేమయు, గవిరాజాంగరంపు వాంధ్రసాహిత్యములో సాటిలేని రాధాకృష్ణ ప్రేమం బీ తీరంచి ఆంధ్రులకు మేలిత లో నుండ్ర శృంగార చర్చల నంటగట్టిన మచ్చం దొలగించి, సర్వభారతిలోని భక్తుల కృతజ్ఞతకు బాత్రుం డాయెను.

సంస్తవ పరివర్తం

(7 వ పేజీ తరువాయి)

స్వప్నదోత్త ముక్తైన నీకు వారంతా పూజలు దిస్తున్నారు. నీకు బెనిపల్లి గర్వం కాని ఆశ్చర్యం కాని కలుగడం లేదు.

ఈ విధంగా అంతరిక్ష దేవతలు బోధిమండల గతుడైన తథాగతుణ్ణి స్తోత్రంచేసి, అంజలి ఘటించి, ఒక వైపు నిలబడ్డారు.

పిదప భూమిదేవతలు తథాగతుని పూజకోసం సమస్త ధరణీతలాన్ని చిమ్మి, అలికి, గంధోదకంతో తడిపి, పూవులు చల్లి, చిత్రవిచిత్రమైన వితానాలు (చాందినీలు) తీసుకొని వచ్చారు. ఈ గాథలతో స్తోత్రం చేశారు.

"వజ్ర విమ ఆశేద్యా సంస్థితా త్రిసహస్రా వజ్రమయ పదేనాయం స్థితో బోధిమండే, ఖహ మమ త్వతమానసం తుష్యతా మస్మిమాత్మా సంచలహ అప్పశిత్వా బోధి ఉత్థేయ అస్మాత్. సవిభవ నరసింహా సర్వియం త్రిసహస్రా వ్యకరిమ ఆధిష్ఠానం స్యాద్విదీర్ణ శేషి తాదృశ మహావేగా అగతా బోధిసత్త్వా విష క్రమతలేభిః కంపితాక్షేత్రకోట్యః లాభ ఖహ మల్మా భూమిదేవై రుదారా యుత్ర పరమనత్వ త్వంక్రమీ మేదిని యే, యుత్రకు రజలోకే సర్వం ఐణాసితాస్తే నేతితం త్రిసహస్రః కింపున సుఖ్యలాయుం తేస్తి శతసహస్రం యూపాతి క్షాపిక్షోందో ధరణి తల జగస్యా యూపశి క్షోపితాన్యః, సర్వం వయం రితో మేదినీత్రిసహస్రం సర్వం తవ దదామో భుక్తి మాంత్యం యు... యుత్రతవస్మి హేద్యా చంక్రమో ద్యా తయుద్యా యేపి సుగతపుత్రా: శ్రావకా గౌతమస్య, ధర్మకథికచేంతే యేపి యాం శృణ్వంతి సర్వకుశలమూలం బోధయే నామయామః."

వీటి తాత్పర్య మిది: "ఈ త్రిసహస్రలోకధాతువు వజ్రంవలెకె అభేద్యంగా ఉండిపోయింది ఈ బోధిసత్త్వుడు బోధిమండలంలో వజ్రం వలె స్థిరంగా ఆసీనుడయాడు. ... వాజ్ఞర్యం, మానసం, అస్థి, మజ్జ—ఏవైనా తన్నిక్కించి పోసి. నేను సామ్రాజ్యం బోధిని స్వీకరించి ఈ బోధి మండలంనుంచి లేవను—అని ఈ బోధిసత్త్వుడు వజ్ర సంకల్పంతో ఆసీను డయాడు.

"ఓ, విభవ పూర్ణుడా, నరసింహుడా, పూర్వబోధిసత్త్వులందరూ మహావేగంతో సిద్ధికి వచ్చారు. ఆ మహావేగానికి ఈ సకల త్రిసహస్ర లోకాలు కూలిపోతున్నట్లయి, నిలువ దొక్కుకోలేకపోతున్నవి. కోటాను కోటి క్షేత్రాలు కంపించిపోతున్నాయి.

"పరమ సత్పురుషుడైన నీవు ఈ భూమిపై నడయాడడంవల్ల భూదేవులకు గొప్పలాభం కలిగింది. లోకంలో రజోగుణ మనేదే లేకపోయింది. సకల రజస్సు నీ మహిమవల్ల ప్రకాశమాన మయింది. త్రిసహస్రలోకాలూ మేల్కొన్నాయి.

"ఈ సత సముద్ర పరివృతమైన భూమిని, ఆనన్యంభరాలు, ధరణీతలంలోని సకలజీవులకు మేము భరిస్తున్నాము. మీకు త్రిసహస్రలోకాలను అర్పిస్తున్నాము. ఈ శేష్యంగా అనుభవించు.

"నీవు నిలిచే చోటు, నీవు నడిచేచోటు, పడుకొనేచోటు, గౌతముని శ్రావకులైన సుగత పుత్రులు, ధర్మకథలు చెప్పేవారు, వినేవారు, ఇదంతా, వీరంతా బోధికి కుశలమూలం. వీటికంతా తల ఒగ్గుతున్నాము."

ఇది లలిత విస్తరణ మహాపురాణంలో 'సంస్తవ పరివర్తం' అనే ఇరవై మూడవ అధ్యాయం.

పుస్తక పరిచయం:

వందేమాతరం

వందేమాతరం: నాటిక, రచన: శ్రీ గొల్లపూడి మారుతీరావు. మూల్యం: ఒక్కరూపాయి. ప్రాప్తిస్థానం: సమాచారకేంద్రం, సమాచార పౌరసంబంధశాఖ, ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్.

"వందేమాతరం" మన భారత దేశానికి ఒక ఉత్తేజపదం. ఈ శతాబ్దారంభంలోనే మన భారత దేశంలో స్వాతంత్ర్య కాంక్షతో ఉప్పొంగిన నవ్యస్ఫూర్తి అన్నింటికి "వందేమాతరం" ఒక పర్యాయపదం అయింది. ఆ దివ్యపదాన్ని అంటుకొనే మన దేశం స్వాతంత్ర్యం సాధించింది. నేడు సంయుతం "వందేమాతరాన్ని" స్మరించని భారతీయుడు ఉండడు. "వందేమాతరం" భారతీయులు మరచిపోలేని ఒక దివ్యమంత్రం.

శ్రీ మారుతీరావుగారు తమ నాటికకు "వందేమాతరం" అని పేరు పెట్టారు. మన దేశ స్వాతంత్ర్య పరిరక్షణకయి నేఫా ప్రాంతంలో ప్రజలు చైనా సైన్యాలను ఎదిర్చి, ప్రతిఘటించి, నిలిచి, పోరాడి అసువులుబాసిన మన భారత వీరులగాథ, ఈ నాటికకు కథావస్తువు. మహోన్నతములయిన మంచు శిఖరాలమధ్య ఒక భారత సైనిక స్థావరం ఈ నాటికకు రంగం. సముద్రాపుమీదలో చైనా శత్రుస్థావరాలు భయంకరంగా కనుపిస్తున్నాయి. రెండవ వైపున కొద్దిదూరంలో కళకళలాడుతూ భారతీయులతో నిండివున్న మన పట్టణం. శత్రు జలాలకు, భారతప్రజలకు మధ్య ఉన్న ఒక చిన్న భారత సైనిక స్థావరంలో ఈ నాటిక అంతా నడుస్తుంది.

భారత దేశంలోని నలభై కోట్ల ప్రజలకు ప్రతినిధులుగా ఆ స్థావరంలో నిలిచి పోరాడే కొద్ది సైనికులే ఈ నాటకంలో పాత్రలు.

తెర లేవకముందే "జననీ జన్మభూమిశ్చ స్వర్గాదపి గరీయసి" అనే వాక్యం పెద్ద గొంతులో వినబడుతూ వినవస్తుంది. ప్రక్కనే ఉన్న పట్టణంనుంచి "వందేమాతరం" "భారత మాతాంకీ జై" అనే నినాదాలు ప్రతిధ్వనిస్తూ వినవస్తాయి. వెంటనే రెండువైపులనుంచి భయంకరంగా, బాంబుల ప్రేలుడులు, తుపాకి కాల్పులు వినవస్తాయి. కొన్ని క్షణాలు భయంకరమైన నిశ్శబ్దం. ఇంతలో మన ప్రధానమంత్రిగారి సందేశం వల్లగా వినవస్తుంది. హఠాత్తుగా ఒక సైనికుని వెర్రికేక మన గుండెల్లోకి చీల్చుకుపోతూ వినవస్తుంది. ప్రధాని గొంతు నిలచిపోతుంది. ఆదుర్దా రణవాద్యాలు గుండె అదిరేలా వినవస్తాయి. దూరంగా వందలాది సైనికులు మార్చిచేస్తున్న శబ్దం మన గుండెలు మార్చిని అవిచక్షిరంగా అనుకరింప సాగుతాయి. ఇంతలో తెర తొలగుతుంది.

ఇప్పుడు నేఫా యుద్ధరంగంలో మన మున్నాము. అక్కడ మన సైనిక స్థావరాన్ని చూస్తున్నాము. అక్కడ నలుగురు మన ఆఫీసర్లు ఉన్నారు. చైనా సైన్యం బారినుంచి మన నలభై కోట్ల భారతీయుల పరిరక్షణ భారం అంతా వారు మోస్తున్నట్లు వారి కాలచాలన్లో స్పష్టం. ఇలా ఈ రసవంతమయిన నాటకం ప్రేక్షకుల ఎదుట, అతి భీకర పరిస్థితుల మధ్య ప్రారంభమవుతుంది.

ఆ స్థావరంలో ఉన్న నలుగురు ఆఫీసర్లు మహావీరులే. కాని వారందరూ ఒకే రకమయిన మనుష్యులు కారు. కల్నల్ రావు చాల గట్టి మనిషి. తన బాధ్యతలు, విధులు తప్ప అతని దృక్పథంలో మరేమీ లేవు. రెండవ వీరుడు మేజర్ సింగ్. కర్తవ్య నిర్వహణే అతని జీవిత లక్ష్యం. ప్రేమ, అభిమానాలు లేని మనిషి. కెప్టెన్ రాయ్ మూడవమనిషి. శతడు. జీవితం యుద్ధో తియ్యదనాన్ని, సుఖాలను ఇక డనుభవించాడు. వెనుకటి బాంధవ్యాలు ఇంకా ఇతనిని వెన్నాడుతూనే ఉన్నాయి. ఇక నాల్గవ వాడు లెఫ్టినెంటు నాయర్. యుద్ధానికి, జీవితానికి కూడా ఇతడు సరిక్రొత్త.

వీరు నలుగురు అప్పటి తీవ్రపరిస్థితిని గూర్చి ఆలోచిస్తారు. అక్కడికి దాదాపు ఒక మైలుదూరంలోనే మన మొదటిస్థావరం ఉంది. అక్కడ కొద్దిమంది భారతసైనికులు అసంఖ్యాకమైన చైనా సైన్యంతో తలపడిపోరాడు తున్నారు. ఏ క్షణంలోనయినా ఆ మొదటి స్థావరం కూలవచ్చు. వెంటనే కట్టలు త్రెంచుకొన్న ప్రవాహంలాగ చైనాసైన్యంవచ్చి మీద పడుతుంది. అంతవరకూ ఈ వీరుల జీవితం.

ఒక వ్యూహును ఎదుట పెట్టుకొని పద్ధతులను, పరిస్థితులనూ కల్నల్ రావు వివరిస్తుంటాడు. డిస్పాచ్ రైడర్ మొదటిస్థావర వర్తమానాలను వీరులకు అందజేస్తుంటాడు. రెడ్ క్రాస్‌వారు మొదటి స్థావరంవద్ద పడిపోయిన భారతవీరుల శవాలను వీరుల ఎదుట గానే తరలిస్తుంటారు. యుద్ధంలో జీవితం క్షణభంగురం. అందులో ఆధునిక యుద్ధాల మాటేమి టంక?

కల్నల్ రావు చలించడు. మిగిలిన వారిని చలింపనీయడు. అందరూ ఏకంగా భారత రక్షణకు శపథం చేస్తారు. ఇంతలో వీరివద్ద ఒక మూగ కుర్రాడు చేరుతాడు. కొంతసేపటికి ఇతడు చైనా వారి గూఢచారి అని కల్నల్ రావు పసికట్టాడు. తుపాకితో వానిని కాల్చేస్తాడు.

రెండవ సైనిక స్థావరంలో ఉత్సాహరంగా ఉరేగింపు బయలు దేరుతుంది. "వందేమాతరం" "భారత జననాంకీ జై" అనే నినాదాలతో వారు ఈ రెండవ స్థావరానికి చేరుకుంటారు. యుద్ధ రంగంలో ప్రజలు రావడం చాల అపాయకరం. సైనికులకు యుద్ధం అప్పుడు మరీ కష్టతరం అవుతుంది. అందుచేత కల్నల్ రావు వారలను రంగంనుంచి వెనుక పట్టణానికి తరలిపొమ్మని నచ్చజెప్తాడు. అందరూ వెళతారు. కాని విశ్వనాథ్ వెళ్ళడు.

విశ్వనాథ్ యువకుడు. యుద్ధం గురించి అతనికి ఆలోచనే లేదు. అతనికి ఉన్నవి ఉద్రేకం, దేశభక్తి, త్యాగం అంతే. అతడు మాత్రం రావు మాట వినడు. ఇంతలో మొదటి స్థావరం పడిపోతుంది. రెండవస్థావరం మీదకు కొందరు చైనాసైనికులు వచ్చి పడతారు. బయట తీవ్రంగా పోరాటం జరుగుతుంది. రంగంలోకి వచ్చిన చైనా సైనికుల నొకరిని ... విశ్వనాథ్ రావును రక్షిస్తాడు. కాని తాను కూలిపోతాడు. ఫలితాన్ని తానూ సాధిస్తాడు.

"శత్రు విజయం తుదకే" అన్న మాటలతో ఈ నాటిక పూర్తి అవుతుంది. మన "జనగణమన" గీతంతో ముగుస్తుంది.

దేశభక్తి, త్యాగం ఈ నాటికలో ప్రస్ఫుటిస్తాయి. శ్రీ మారుతీరావుగారు నిస్సందేహంగా మనల్ని ఈ నాటికలో తమతోపాటు నేఫా ప్రాంతపు యుద్ధరంగానికి తీసుకువెళతారు. అక్కడ పోరాడిన మన భారతవీరులను కళ్లకు కట్టినట్లు మనకు ప్రదర్శిస్తాడు. నాటకం అంతా చాలా సరళంగానే నడచిపోతుంది. సంభాషణలలో చక్కని పలుకుబడి వుంది. పాత్రలలోని వైవిధ్యం, వ్యక్తిత్వం కూడా చక్కగా చిత్రింపబడింది. ఇంతే కాదు. ఘోరమైన నేఫా యుద్ధరంగ వాతావరణం సైతం ఈ నాటికలో ప్రస్ఫుటమయింది.

నేడుదయించిన నవచైతన్యంతో, మనదేశంలో



దేశభక్తి సమున్నరించి మన వీరులనుగురించి అనేక రచనలు కల్పన అవుతున్నాయి. కాని యుద్ధరంగంలో మన వీరుల గాథలనుగూర్చి రచించిన ప్రథమ దృశ్య కావ్యం ఇదే. ఆయుటు వీరులువడి, అడకగ్గడీ, ధనవంతమయిన "వందేమాతరం" నాటకం.

—ఆ. గో.

గ్రంథస్వీకారం

ప్రబంధ వాఙ్మయ పరిశీలన—స్వారోచిష మను సంభవము:—గ్రంథకర్త: చిన్నకోట మాధవరావు. మూల్యము: రు 1—75, ప్రకాశకులు: ఉదయ పబ్లిషర్సు, గుడివాడ.

CHINESE AGGRESSION:—By Vandemataram Veerabhadra Rao, Ramachandra Rao, Price: 60 nP.; For copies:—Hans Publications, Begum Bazar, Hyderabad.

కలియుని బాటలు: మూలము: యాదవేంద్ర శర్మ 'చంద్ర', ఆంధ్రీకరణ: కోనేరు తిరుమలరావు, వెల: రు 3—00. ప్రకాశకులు: ఆంధ్రా బుక్ హౌస్, సుల్తాన్‌బజారు : హైదరాబాద్.

సాహిత్య అకాడమీవారి—పన్నాలాల్ పటేల్—కలసిన జీవితాలు: అనువాదం: వేమూరి ఆంజనేయ శర్మ. వెల రు 5—00., ప్రతులకు: ఆంధ్రాబుక్ హౌస్, హైదరాబాద్.

ధాత్రి (Mid wife): రచన: డా: ఆరికి వెంకటేశ్వర్లు. మూల్యం: రు 5—00. ప్రతులకు: డాక్టర్ ఆరికి వెంకటేశ్వర్లు. శివరామపురం, పెదకళ్ళేపల్లి పోస్టు, కృష్ణాజిల్లా.

ప్రసన్న రాఘవనాట్య ప్రబంధము—చొడ్డు చెర్ల చినతిమ్మయ ప్రణీతము., సంపాదకుడు: బి. రామరాజు. వెల: రు 6. ప్రతులకు: ఆంధ్ర రచయితల సంఘము, హైదరాబాద్—7.

రత్నమాల: వెల: అమూల్యం. శ్రీ శారదా రచయితలసమితి, రాజాం వారి ప్రచురణ.

"కర్మశ్రీ" గీతాలు: ప్రతులకు వెంకటేశ్వర బుక్ డిపో, కొత గూడెం.

భారతీయద్యగ్గణిత కోశకృతు నం: గంటల పంచాంగం: ప్రవంచపలితములు 1963—1964 శ్రీ తల్లా వెంకటారమణ సిద్ధాంతి, మాచవరం, విజయవాడ—2 వెల: రు 0—62.

వందేమాతరం (నాటిక): రచన గొల్లపూడి మారుతీరావు: మూల్యము: ఒక రూపాయి. ప్రతులకు: సమాచార కేంద్రం, సమాచార పౌర సంబంధ శాఖ, ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్.

EMERGENCY RISKS INSURANCE:—By V. N. C. Narichania, Surveyor & Adjuster; Price: Rs. 15.00; Publishers: V. N. C. Narichania & Co., Publication Division, P.O. Box No. 207 A; 22, Sir P. Mehta Road, Fort, Bombay-1, B.R.

జ్యోతి: సచిత్ర మాసపత్రిక—మానేజింగ్ ఎడిటర్ వి. వి. రాఘవయ్య, సంపుటం—ఒకటి, సంచిక—ఒకటి, విడిప్రతి వెల 60 న. పై. సాలుచందా ఏడురూపాయలు, ప్రాప్తిస్థానం: బకింగ్‌హామ్‌పేటపోస్టు, విజయవాడ—2.

శ్రీరామపూజాయంత్రము: రచన: దోనేపూడి భాస్కరమూర్తి, శ్రీరామపురం, భీమవరం, ప. గో. జిల్లా, వెల: రు. 2—00.

ఆదిరాజావారి జీవితచరిత్ర: రచయిత: పుల్లాబొట్ల వెంకటేశ్వర్లు, ఎం. ఏ. బి. యిడి, ఖమ్మం, మూల్యము: 1—75.

చెట్టు—చేమ: రచన టి. రామచంద్రరావు, వెల రు. 1—50, ప్రతులకు నవోదయ పబ్లిషర్స్, విజయవాడ—2.

విక్రమార్కుని విహారాలు—ఇతర భారతీయ జానపదకథలు — అనువాదం: శ్రీమతి ఏ. సి. కృష్ణారావు, వెల రు. 1—80, ప్రతులకు: విజయ పబ్లికేషన్స్, మద్రాస్—17.

బృందావన మంజీరాలు: రచన: కొలిపాక మధుసూదనరావు, మూల్యము: ఒక రూపాయి, ప్రతులకు: భారత సాహిత్య కళాపరిషత్, ఖమ్మం.

పిల్లలకు నాట్యవిద్య: ఆంగ్ల మూలం: మృణాళినీ సారభాయి, అనువాదం: కనకదుర్గా రామచంద్రన్, వెల: రు. 1—40. ప్రతులకు, దక్షిణభాషా పుస్తకసంస్థ, మద్రాసు—34

శ్రీకంఠం కేదారలింగ జీవితము: ఆయుత్యప్రసంఘ ప్రచురితము, ప్రతులకు: యలమంచిలి సత్యనారాయణమూర్తి, శివాలయంవీధి, తాడేపల్లిగూడెం.

వీరకంకణము: రచయిత, వీరుభొట్ల సూర్యనారాయణ, తాడేపల్లిగూడెం, వెల: 0—50

1. నవ్వులబండి డుంబు బొమ్మలకథలు.
2. పాతబంగారం—డిటెక్టివ్ గోపి—రెండు బొమ్మలకథలు — పై రెండు పుస్తకములు రచన: బుజ్జాయి, వెల ఒక్కొక్కపుస్తకము 75 నయాపైసలు, సోలడిస్ట్రిబ్యూటర్సు: కమలా పబ్లికేషన్సు, చోడవరపు దేవరాజవీధి, విజయవాడ—2.

జర్మన్ కథలు: అనువాదం డాక్టరు ఏ. ఎస్. శర్మ, వెల: రు. 1—25, ప్రతులకు: ఇండో జర్మన్ ఫ్రెండ్‌షిప్ సొసైటి, 14—4—1 ఆచారివీధి, నెల్లూరు.

మహాకవి కర్ణ: రచయిత్రి యుద్ధమిల్లి విజయలక్ష్మి, వెల 80 న. పై. ప్రతులకు రవీంద్ర పబ్లిషింగ్ హౌస్, తణుకు.

చైనా దురాక్రమణ: బుర్రకథ రచన: వేమూరి గంగాధరం, వెల: రు. 0—50. ప్రకాశకులు: కొండపల్లి వీరవెంకయ్య అండ్ సన్స్, రాజమండ్రి.

భారత—చైనా సంఘర్షణ: రచన: విజయ భాస్కరరావు, బి. ఏ., బూర్గంపాడు, ఖమ్మం జిల్లా. వెల: 25 న. పై.

చైనా దురాక్రమణ—గొల్లకథ— రచన: ఎ. హెచ్. రాజలింగం, సిరిసిల్లా, వెల: 20 న. పై. ప్రకాశకులు: కరీంనగర్ జిల్లా రచయితలసంఘం.

ధూర్త చైనా! రచన: యడ్లపల్లి దేవయ చౌదరి, విడుప్రోలు, వెల: 0—75.

తిరుపతి క్షేత్రం: రచన: వెంపుకన్ను శ్రీరామమూర్తి, వెల: మూడురూపాయలు, ప్రచురణ క్షేత్రచరిత్ర ప్రచురణసంఘం.

గీతోపదేశము: ధనకుధరం వరదాచార్యులు. శ్రీ లక్ష్మీనారాయణపురము, గుంటూరు— అమూల్యము.

అభిప్రాయాలు: రచన శిష్టు కృష్ణమూర్తి, వెల: రు. 1—00, ప్రచురణ: ఆనంద సాహితి, హైదరాబాద్.





ల్లగాను, హాయిగాను
గాజమైన చల్లదనానికి ప్రత్యేకమైనది
ట్రాపికల్ ఫాన్
Tropical
ట్రాపికల్
ఫీలు
తయారు చేసినవారు:
భారత్ ఎలెక్ట్రికల్
ఇండస్ట్రీస్ లిమిటెడ్.
ఏజంట్లు:
ఓరియంటల్ మర్కంటైల్ కంపెనీ లిమిటెడ్,
కలకత్తా—బొంబాయి—కాన్పూరు—ఢిల్లీ—మద్రాసు.



స్త్రీల ఆరోగ్య సౌభాగ్యములకు
లోధ్ర
కేసరి కుటీరం
(ప్రైవేట్) లిమిటెడ్
రాయపేట, మద్రాసు-14
ఏజంట్లు:
సీతారామ జనరల్ స్టోర్సు (ఏజన్సీస్)



మీ ఇంటికి
ఘనమైనది!
Krefft
MODEL. T A-67
RADIO
ఐన్నాల్ రేడియో
కార్పొరేషన్ ఆఫ్ ఇండియా
80/8 శక్తినగర్, ఢిల్లీ - 6
Interads BR-8/63

ఆరోగ్య
సుఖపూరిత
కుటుంబంలో
సహచారి
ధూతపాపేశ్వర్
శ్యామల
ఆయుర్వేదీయ
అభినవ
సంయుక్త కల్పం
ధూతపాపేశ్వర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్
పన్వెల్-బొంబాయి
may/62/dil 7
ధూతపాపేశ్వర్ బ్రాంచి
సుల్తాన్ బజార్,
హైదరాబాద్.
రాయలసీమ జిల్లాలలో
ఆంధ్రప్రదేశ్ డిస్ట్రిబ్యూటర్లు
మెసర్స్. జైన్ మెడికల్ స్టోర్
ఆదోని.
నర్సాపూర్ జిల్లాలకు
డిస్ట్రిబ్యూటర్లు:
మెసర్స్. పద్మా ఏజన్సీస్
గుంటూరు.

రూపవాణి

బొంబాయి కబుర్లు

ఇటీవల బొంబాయి లోటస్ సినిమాలో అభిజ్ఞాతిక్‌వారి 'అభిజాన్' బెంగాలీ చిత్రం ప్రదర్శించబడింది. తొలినాటి సాయంత్రం ప్రదర్శనకు హీరో శ్రీ సౌమిత్రచటర్జీతోపాటుదర్శక నిర్మాత శ్రీ సత్యజిత్‌రాయ్ కూడా హాజరైనారు.

ఇటువంటి తొలిప్రదర్శనలకు రావడానికి నాకు యిదే మొదటిసారి అని ఆయన అన్నారు. సర్వసాధారణంగా కలకత్తాలో కూడా ఆయన తొలిప్రదర్శనలకు హాజరుకారను కొంటారు. చిత్రంలోని నాయిక వహీదారహమాన్, దిలీప్ కుమార్, [illegible], డేనియల్ [illegible], మెహబూబ్‌ఖాన్, [illegible] సర్దార్, ఫిలిం నిర్మాతలు జేన్స్ వంటి, జాన్ మార్షల్ కూడా హాజరైనారు.

శ్రీరాయ్ నాలుగుకోజులు [illegible]. 'అభిజాన్'ను పత్రికాప్రతినిధులకుకూడా చూపించారు. భార్య, కుమారుడు సందీప్ కూడా ఆయనతో వచ్చారు. "బొంబాయి నగరం నాకు కొత్తకాదు, మావివాహానికి ముందు నాలుగేళ్ళు యిక్కడ వున్నానంది" ఆయన సతీమణి.

సందీప్‌కుమారుతం బలేసరదాగావుంది. చిన్నవాడైనా అప్పుడే తండ్రి అడుగుజాడల ననుసరిస్తున్నాడు. తనచిన్న 8 మిలిమీటర్ కామెరాతో తండ్రి నిర్మించే ఫిల్మునన్నివేశాలను తానుకూడా [illegible] వుంటాడు.

• • •

శ్రీరాయ్ గౌరవార్థం రచయితల క్వాజా అహమ్మద్ అబ్బాస్, ఇంద్రరాజ్ ఆనంద్‌లు విందిచ్చారు. ఈవిందుకు ముందు అబ్బాస్ నిర్మిస్తున్న 'షహర్ ఔర్‌సప్నా' చిత్రం ప్రదర్శింపబడ్డాయి. సర్దార్ జాఫ్రి, రాజేంద్రసింగ్‌బేడీ, బలరాజ్‌సహానీ మున్నగువారు హాజరైనారు. కొత్త ఇతివృత్తాలతో చిత్రాలు నిర్మించే వారు పెట్టుబడికోసం తదితరత్ర ఎదుర్కొంటున్న చిక్కులపై చర్చజరిగింది. ఈ చర్చలో జరిగిన సూచనలు బొంబాయిలో యిటీవల ప్రభుత్వంచే ఏర్పాటు చెయ్యబడిన ఫిలింసలహా సంఘానికి అందజేయబడవచ్చు. ఇటువంటి సమావేశాలు కలకత్తాలోను,మద్రాసులోనుకూడా జరగాలని శ్రీ అబ్బాస్ సూచించారు.

శ్రీరాయ్ తాను ఒక అపూర్వ [illegible] ఉద్యోగంచేస్తూ ఆదివారాలలోను, సెలవులలోను మాత్రమే 'పథేర్‌పంచాలి' చిత్రం షూటింగ్ జరిపించే వాడనని వెల్లడించారు. ఆ చిత్రమే ఆయన [illegible] పెట్టింది.

ఇప్పుడు శ్రీ [illegible] వల ఆధారంగారెండుదశాబ్దాలక్రితం బెంగాల్‌ను వూపివేసిన క్షామాన్ని గురించి ఒక చిత్రం పూర్తి చేస్తున్నానని ఆయన వివరించారు. క్షామంలో ఒకహరిజన బాలిక మరణిస్తుంది. ఒక బ్రాహ్మణ యువకుడు ఆమెకు అగ్నిసంస్కారం చేస్తాడు. ఇది ప్రధానంగా ఇతివృత్తం.

[illegible] మాసంలో ఔట్‌డోర్ దృశ్యం చిత్రీకరణ పూర్తి అవుతుందని ఆయన అన్నారు.

'అప్నా బనాకే దేఖో' చిత్రంలో నజీర్ హుస్సేన్, మనోజ్‌కుమార్, ఆశాపరేఖ్

చిత్ర సమీక్ష :

అప్నా బనాకే దేఖో

సంగ్రహంగా కథయిది.

ఆటోమొబైల్ ఇంజనీరింగ్‌లో శిక్షణపొంది దీపక్ (మనోజ్ కుమార్) తిరిగి స్వదేశానికివస్తాడు. తిరిగి రాగానే అతనికోసం ఒకఫ్యాక్టరీ నిర్మిస్తానని తండ్రి చౌధురి మాన్సింగ్ వాగ్దానం చేస్తాడు. తనతండ్రి తన బంధువు రంజన్ సలహాపై బొంబాయిలోని శ్రీ హరిగోపాల్ ఖన్నాతో మరొక వ్యాపారం చేస్తున్నట్లు తెలుసుకొంటాడు. ఆ వ్యాపారంలో డబ్బుబిగిసేసుకొని మోటారుకార్ల ఫ్యాక్టరీ స్థాపించవలసిందని తండ్రిని అడుగుతాడు. తండ్రి అందుకు నిరాకరించడమేగాక ఖన్నాకుమార్తెను పెళ్లిచేస్తానంటాడు.

మార్గాంతరంలేక దీపక్ ఇంటినుంచి వెళ్లిపోతాడు. బొంబాయి చేరుకొని అక్కడ తనస్నేహితుడు, మోటారుగారేజీ యజమాని అయిన మాస్త్రం (సుందర్) దగ్గర వుంటాడు. ఒకనాడు గీత అనే అందమైన అమ్మాయి (ఆశాపరేఖ్) తన కారురిపేర్‌చెయ్యమంటూ వస్తుంది. దీపక్‌ను చూసి మెకానిక్కు అనుకొని కోపంగా 'మా యజమానితో మా ఇంటికి కొత్త డ్రైవర్ని పంపమని చెప్పమంటుంది. తన స్నేహితునిద్వారా ఖన్నాకుమార్తె గీత ఈ అమ్మాయేనని గ్రహించి తినేకారుడ్రైవర్‌గా చేరుతాడు. చీటికీ మాటికీ ఆమెతో ఘర్షణపడుతూ వుంటాడు. చివరకు ఆనొకరినుంచి పామ్మంటూ గీత తల్లి వారించి పుండనిస్తుంది.

గీతను రంజిత్ కిచ్చి పెళ్లిచేస్తామని దీపక్ తండ్రి మాన్సింగ్ ఖన్నాకు ఉత్తరం రాస్తాడు. ఈసంగతి గ్రహించి దీపక్ గీతతో పరిచయాలు మొదలుపెడతాడు. అతడు బర్మానుంచి వచ్చిన ఇంజనీరు అని మాస్త్రం గీతకు చెప్పేస్తాడు.

రంజిత్ ఖన్నాను బెదిరించి, తన తండ్రికి వ్యతిరేకంగా కుట్రచేస్తున్నట్లు గ్రహించి దీపక్ గీత సహాయంకోరతాడు. మాన్సింగ్ బొంబాయి వస్తాడు. అతనితో సమాధానపడడానికి ఖన్నా నిరాకరించి నిజపరిస్థితి కుమార్తెకు చెబుతాడు. రంజిత్ గీతదగ్గరవున్న దస్తావేజులకోసం ఆమెను బలవంతంగా తీసుకుపోతాడు. దీపక్, అతడు కొట్టుకొంటారు. చివరకు దీపక్ గీతను పెళ్లిచేసుకొంటాడు.

ఆశాపరేఖ అందచందాలు, నాట్యంమట్టుకు ముందుగా ప్రేక్షకులను ఆకర్షిస్తాయి.

దీపక్‌గా మనోజ్‌కుమార్ బాగానేనటించాడు. నజీర్‌హుస్సేన్, అచలాసచ్‌దేవ్, సుందర్, తదితరులు ఫర్వాలేదనిపించారు. రవి సంగీత దర్శకుడు.

అపరాజిత ఫిలింసువారు విడుదలచేస్తున్న ఈ చిత్రం త్వరలోనే శీష్‌మహల్‌లో విడుదల కాబోతుంది. బుధవారంనాడు పత్రికాప్రతినిధులకు ప్రత్యేకంగా చూపబడింది.

> నిర్మాణం: చిత్రసంగమ్, నిర్మాతలు: గౌతమ్‌ముఖర్జీ,జగదీశ్ నిరుల, దర్శకుడు: జగదీశ్ నిరుల, కథభావం: గోవింద్ మూనిస్, స్క్రీన్‌ప్లే: రంజన్‌బోస్, పాటలు: ఎస్. హెచ్. బిహారీ, ఆశాద్ భూపాలీ, మాటలు: వ్రజేంద్రగౌరు, ఛాయాగ్రహణం: అలోక్‌దాస్‌గుప్తా, సంగీతం: రవి, శబ్దగ్రహణం: దిరూభాయ్‌దేశాయ్, నటీనటులు: ఆశాపరేఖ్, మనోజ్‌కుమార్,నజీర్‌హుస్సేన్,సుందర్, అచలసచ్‌దేవ్, మోహన్‌చోటీ, జానీ విస్కీ, సజ్జన్ మున్నగువారు.



రాజ్‌కపూర్ యిటీవల హైదరాబాద్ వచ్చినపుడు తన అభిమాని అయిన ఒక శిష్యుకు ఆటోగ్రాఫ్ యిస్తున్న దృశ్యం

చిత్ర సమీక్ష :

★ వాల్మీకి ★

> నిర్మాణం : జూపిటర్ పిక్చర్స్. నిర్మాత : ఎమ్. హబీబుల్లా ఎం. ఏ. దర్శకుడు : శ్రీ సి. ఎస్. రావు. మాటలు, పాటలు : శ్రీ సముద్రాల రాఘవాచార్య. నటీనటులు : ఎన్. టి. రామారావు, లీలావతి, రాజసులోచన, రాజనాల, కాంతారావు, రఘురామయ్య, పద్మనాభం, మీనాకుమారి, శారద, మిక్కిలినేని మున్నగువారు.

సంగ్రహంగా చిత్రంలోని కథ యిది : రత్నాకర్ (శ్రీ ఎన్. టి. రామారావు) దారిదోపిడీ వృత్తిగా జీవిస్తున్న దొంగ. ఒకనాడు అతను చౌర్యం చేస్తుండగా రాకుమారి కల్యాణి (లీలావతి) ఎదురవుతుంది. ప్రథమ సందర్శనంలోనే అతణ్ణి ప్రేమిస్తుంది. ఆ చౌర్యం ముగిసినపిదప, అతడు ఆమెను రాజసౌధంవద్ద దిగబెట్టి రావలసి వస్తుంది.

రాజు అతడెవరని అడుగుతాడు. తన్ను దొంగలబారినుంచి కాపాడిన రాజపుత్రుడంటుంది. అందుకోసం అతనిని సత్కరిస్తానంటాడు. అయితే అతడు దొంగ అని ఒకరు బయటపెడతారు. రాజు (శ్రీ మిక్కిలినేని) రత్నాకర్‌కు ఉరిశిక్ష విధిస్తాడు. అతడు రాకుమార్తె సహాయంతో తప్పించుకుపారిపోతూ వుండగా తరుముతూ వెళ్లిన రాజ సైనికులు బాణాలు వదులుతారు. ఒక బాణం తగిలి రత్నాకర్ నదిలో పడిపోతాడు.

మరొక బందిపోటు దొంగలముఠానాయకుని కూతురైన తార (రాజసులోచన) ఆ నదిలో విహరిస్తూ స్మృతిలేక కొట్టుకుపోతున్న రత్నాకర్‌ను చూస్తుంది. దొంగలగూడెమునకు తీసుకుపోతుంది. వైద్యచికిత్స చేయిస్తుంది. సపర్య చేస్తుంది. రత్నాకర్, తారలు ఒకరి నొకరు ప్రేమించుకొంటారు. తారను అంతకుముందే ప్రేమించిన దుందుభి (శ్రీ రాజనాల) కిది ఆగ్రహకారణమవుతుంది.

పెళ్లి బేతాళుని (శ్రీ పద్మనాభం) అర్థిస్తాడు, కాని ఫలించదు. రాకుమారి కల్యాణి వచ్చి రత్నాకర్‌ను తనతో రమ్మంటుంది. తార (శ్రీమతి రాజసులోచన) రత్నాకర్‌లు ఒక ఉపాయం ఆలోచిస్తారు. మాయబాకుతో రాకుమారి తారను పొడుస్తుంది. ఆమె చనిపోయినట్లు నటిస్తుంది. తారను తాను హత్య చేశానని భయపడ్డ రాకుమారి మతి చలిస్తుంది.

పాతాల (మీనాకుమారి) బేతాళుని ప్రేమించి దుందుభి సహాయం కోరుతుంది. తారను అతను పొందడానికి సాయం చేస్తానంటుంది. వంచలించిన రాకుమార్తెను రత్నాకర్ చూడడానికి వెళ్లినప్పుడు విషపుష్పాన్ని తారకు వాసన చూపిస్తాడు దుందుభి ఆమె స్మృతికోల్పోగా చనిపోయిందంటారు. ఆ మృతదేహాన్ని తీసుకొనిపోయి కాళికాదేవిని రత్నాకర్ ప్రార్థిస్తాడు బ్రతికించుమని. ఆమెకు స్పృహవస్తుంది. దుందుభి ఆడిన నాటకం బయటపడిపోతుంది. ఇద్దరూ పోరాడతారు. దుందుభి చనిపోతాడు.

తార రత్నాకర్‌ను పెళ్లిచేసుకొన్న పిదప నాగరత్నమాల కావాలంటుంది. దానికోసం అతడు పాములన్నిటిని చంపివేస్తుంటాడు. మహావిష్ణుపు లక్ష్మీదేవి కంఠసీమ నలంకరించిన ఆ మాలను నారదునికిచ్చి పంపుతాడు. దానిని తనకిమ్మంటాడు రత్నాకర్.

"నువ్వు చేస్తున్న పాపం నీబంధువులు, భార్య పంచుకొంటారేమో అడిగిరమ్మంటాడు" నాంటాడు నారదుడు.

వారు "మాకేంపని. మేము పంచుకోము" అంటారు. రత్నాకర్‌కు జ్ఞానోదయమవుతుంది.

నారదుని ఉపదేశానుసారం తపస్సు ప్రారంభిస్తాడు. తారకూడా అక్కడకే వచ్చి మరణించి ప్రత్యక్షంగా మారిపోతుంది. రత్నాకర్‌పై పుట్ట పెరుగుతుంది. శివుడు,పార్వతి వచ్చి ఆ పుట్టను తొలగించి అతనికి ప్రాణమిస్తారు. వల్మీకం

(మిగతా 2 వ కాలంలో)

భార్యాభర్తలు

ఆంధ్రప్రదేశ్ నందలి వివిధ కేంద్రాలలో శతదినోత్సవములు జరుపుకుని 'రాష్ట్రపతి రజిత పతకం' పొందిన ప్రసాద్ ఆర్ట్సుపిక్చర్స్‌వారి 'భార్యాభర్తలు' చిత్రం మార్చినెల 1 వ తేదీన రెండవసారి ఆంధ్రప్రదేశ్‌లో విడుదల అవుతుంది. ఈ చిత్రనిర్మాత శ్రీ ఎ. వి. సుబ్బారావు, దర్శకుడు కె. ప్రత్యగాత్మ, నటీనటులు శ్రీయుతులు అక్కినేని నాగేశ్వరరావు, గుమ్మడి, పద్మనాభం, రేలంగి, రమణారెడ్డి, కృష్ణకుమారి, నిర్మల, గిరిజ, సూర్యకాంతం మున్నగువారు.

(4 వ కాలం తరువాయి)

నుంచి వచ్చాడు కనుక వాల్మీకి అంటారు. నారదుని ఆదేశానుసారంగా వాల్మీకి రామాయణం రాస్తాడు.

సుమారు 10, 12 సంవత్సరాల క్రితం శ్రీకస్తూరినరసింహారావు,తదితులతో వాల్మీకి చిత్రం వచ్చింది. ఇటీవల జూపిటర్‌వారు కన్నడంలో 'వాల్మీకి' చిత్రం నిర్మించారు. అదే కథను యిప్పుడు తెలుగులో కూడా నిర్మించారు.

ఇంటర్వెల్‌వరకు కథ మందంగా నడిచినట్లు తోచింది. రత్నాకర్‌కు జ్ఞానోదయమైన ఘట్టం నుంచి చిత్రం రక్తికట్టింది.

శ్రీ ఎన్. టి. రామారావు తన పాత్రను బాగా పోషించారు. ముఖ్యంగా చిత్రం ద్వితీయార్థ భాగంలో ఆయన అభినయం హృదయాన్ని కదిలిస్తుంది. తారగా శ్రీమతి రాజసులోచన, రాకుమారిగా లీలావతి, దుందుభిగా శ్రీ రాజనాల, మహావిష్ణువుగా శ్రీ కాంతారావు, బేతాళుడుగా పద్మనాభం, నారదుడుగా శ్రీ రఘురామయ్య, శ్రీ మిక్కిలినేని, మీనాకుమారి మున్నగువారు తమపాత్రలకు న్యాయం చేశారు.

శ్రీ సముద్రాలవారి మాటలు, పాటలు రసవంతంగా వున్నవి. శ్రీ ఘంటసాల సంగీతం బాగుంది. వాల్మీకి రామాయణ కావ్యగాన చిత్రీకరణ చిత్రానికి నిండునిచ్చింది.

భక్తిరసాత్మకమైన చిత్రాల అభిమానులకు బాగా నచ్చుతుంది. [illegible] విడుదల చేసిన ఈ చిత్రం యిప్పుడు విజయవాడలోని [illegible] ప్రదర్శించబడుతూవుంది.

—రాధాకృష్ణ

'నవతికొడుకు' చిత్రంలో గిరిజ

రాజ్యం పిక్చర్స్‌వారి చిత్రంలో కొత్త నటుడు లొల్లా సూర్యనారాయణ

చిన్న కథ

అబద్ధమాడలేని అమ్మాయి

అమెరికాలోని ఇంగ్లీషువారి వలసరాష్ట్రాలు తమస్వాతంత్ర్యంకోసంయుద్ధం చేస్తున్నరోజులవి. ఆరాష్ట్రాలలో ఒకదానికి గవర్నరుగా ఉన్న గ్రిస్వోల్డ్ బ్రిటిష్ సైనికులబారినుంచి తప్పించుకొని పారిపోవలసి వచ్చింది. సముద్ర తీరంలో ఉన్న తన బంధువుల యింటిలో తల దాచుకున్నాడు ఆయన. శత్రువులకు ఆయనజాడ తెలిసిపోయింది. సముద్రం ఒడ్డున ఒక పడవను దుబ్బుగా ఉన్నగడ్డిమరుగున దాచి ఉంచాడు. అక్కడికి చేరుకొని పడవ ఎక్కి పారిపోవాలి.

పడవను చేరుకోడానికి గబగబా పరుగెత్తడం మొదలుపెట్టాడు. దారిలో ఒకతోటలో పన్నెండేళ్ల అమ్మాయి కనబడింది. రంగువేసిన బట్టలు ఆరబెట్టి ఒక చెట్టుకింద కుట్టుపని చేసుకుంటూ కూర్చుంది. ఆమెపేరు హెటీ. తన దగ్గర ఒక బాల్చీలో నీళ్లుపెట్టుకొని ఆడపా దడపా బట్టలమీద నీళ్లు చల్లుతూ ఉంది. పరుగెత్తుకొని వస్తూవున్న మనిషిని చూసి హెటీ కంగారుపడింది. గుర్తుగా చూసి అతను తనబంధువే అని గ్రహించింది ఆబాలిక.

"నువ్వా, అన్నా? ఎవరో అనుకొని భయపడ్డాను. ఎక్కడికి ఇలా పరుగెడుతున్నావు? అంది హెటీ.

"సైనికులు తరుముకొని వస్తున్నారు. నేను సముద్రం ఒడ్డున ఉన్నపడవను చేరుకోలేకపోతే వాళ్ళ చేతుల్లో పడి చచ్చిపోవలసి వస్తుంది. నువ్వు వాళ్ళనైపువెళ్ళు. నన్నుగురించి వాళ్ళు నిన్ను అడుగుతారు. మెయిల్‌బండిలో ఎక్కి వెళ్లిపోడానికి నేను అటువైపు వెళ్లిపోయానని చెప్పు. వాళ్లు తప్పుదారి పడతారు." అన్నాడు గ్రిస్వోల్డ్.

"అయ్యో, అన్నా నేను అలా అబద్ధం ఎలా చెప్పగలను? నువ్వు ఫలానా దిక్కుకు వెడుతున్నావని నాతో చెప్పకుండా ఉండవలసిందే" అంది హెటీ.

"నన్ను పగవాళ్లకు అప్పచెప్పేస్తావా, హెటీ? అదుగో, వాళ్లు వచ్చేస్తున్నారు. గుర్రాల డెక్కల చప్పుడు వినిపిస్తుంది. నేను అటువైపు వెళ్లిపోయానని చెప్పవూ?" అని బతిమాలాడు గ్రిస్వోల్డ్.

"సరే అన్నా. ఇక పరిపో. వాళ్లు నన్ను చంపివేసినాసరే నువ్వుఫలానా దిక్కుగా వెళ్లావని మాత్రం నేనుచెప్పను" అందిహెటీ.

"అమ్మా, ఇంక లాభం లేదమ్మా. పారిపోడానికి సమయం మించిపోయింది. ఎక్కడైనా దాగుకోవడమే గతి. ఎక్కడ దాగుకో మంటావో చెప్పు, హెటీ." అన్నాడు గ్రిస్వోల్డ్.

"అయితే కానియ్యి. ఈ బట్టకింద పండుకో. బట్ట నీమీద కప్పివేసి దానిమీద నీళ్లు చల్లుతూ ఉంటాను." అంది హెటీ.

"ఇంక వేరేగతి లేదు. అలాగే చేస్తాను" అని గ్రిస్వోల్డ్ బట్టకిందకి జారుకున్నాడు.

హెటీ బట్టను చక్కగా పరిచి వేసింది. అంతలో గుర్రపుదళం అక్కడికి చేరుకుంది.

సైనికాధికారి హెటీని సమీపించి, "ఏయ్, అమ్మాయ్, ఇటువైపు ఒకమనిషి పరుగెత్తుకుంటూవచ్చాడు. నువ్వు చూచావా?" అని గద్దించాడు.

"చూచానండి" అంది హెటీ జంకులేకుండా.

"అతను ఎటువైపు వెళ్లాడు?"

"అతను ఎటువైపు వెళ్లిన సంగతి నేను చెప్పనని మాటయిచ్చానండి."

"కాని నువ్వు చెప్పితీరాలి. లేకపోతే చూసుకో ఏపని, ఏమవుతుందో."

"నేనుచెప్పనండి. నే నన్నమాట దాటకూడదు కదా".

సైనికులకు దారి చూపెట్టడానికి వాళ్లతో ఒకరు—ఆ ప్రాంతంవాడే—ఉన్నాడు. నాడు హెటీని గుర్తుపట్టాడు. "ఉండండి, ఆమె సంగతి నేను కనుక్కుంటాను." అంటూ వాడు ముందుకు వచ్చాడు.

"ఏమమ్మా, నీపేరు హెటీమార్విన్ కాదూ?"

"అవునండి".

"ఇటు పరుగెత్తుకొని పోయిన ఆయన నీకు అన్న అవుతాడు కదూ?"

"అవునండి".

"మేము ఆయనతో మాట్లాడాలి. ఆయన ఇటువైపు వచ్చినప్పుడు ఏమన్నాడు నీతో?"

"తన ప్రాణం కాపాడుకోడానికి పారిపోతున్నానని చెప్పాడు ఆయన."

"అవును. నిజమే. ఆయన ఎక్కడికి దాగుకోడానికి పోతున్నాడో!"

"అన్న సముద్రం ఒడ్డుకు వెళ్లి అక్కడ ఉన్న పడవ ఎక్కాలని అనుకున్నాడు. తాను మెయిల్ బండిలో ఎక్కడానికి అటువైపు వెళ్లిపోయానని తనను వెతుక్కుంటూ వచ్చిన వాళ్లతోచెప్పవలసిందని నాతో అన్నాడు".

"ఎంత మంచిదానవమ్మా నువ్వు! నువ్వు నిజం చెబుతావని మాకు తెలుసు! హెటీ. తరవాత మీ అన్న ఏమన్నాడు?"

"నన్ను పగవాళ్లకు అప్పచెబుతావా? చంపిస్తావా?"అన్నాడు దానికి నేను అన్నాను కదా 'వాళ్లకు సమాచారం చెప్పనందుకు వాళ్లు నన్ను చంపి వేసినా సరే నేను చెప్పను. దాన్నిగురించి భయపడవద్దని నేను అన్నాలో అన్నాను."

"ఎంత ధైర్యం ఆయిన దానవమ్మా. దానికి అతను నిన్ను మెచ్చుకొని ఉంటాడు. అతను ఆటువైపేవెళ్లిపోయిఉంటాడు కదూ—మెయిల్ బండి వైపు?"

"అయ్యా, అతను ఫలానావైపు వెళ్లాడని నేను చెప్పను అని మాట ఇచ్చాను కదండీ. విషయం ఎలా చెబుతాను?"

"పోనీలే. అతను చివరి సారిగా అన్నమాట లేమిటో మళ్లీ ఒక్కసారిచెప్పు. ఇంక నిన్నుబాధ పెట్టను."

"ఇంక వేరే గతి లేదు. అలాగే చేస్తాను'—ఇవి ఆయన అన్న చివరి మాటలు".

పాపం హెటీకి పట్టరాని దుంఖం వచ్చింది. గట్టిగా ఏడ్చేసింది. బట్టతో ముఖం కప్పివేసుకొంది. తమకు కావలసిన సమాచారం దొరికిందని సైనికులు అనుకున్నారు. వాళ్లు సముద్ర తీరానికి దౌడు తీశారు.

తన బంధువుల యింటిలో దాగి ఉన్నప్పుడు గ్రిస్వోల్డ్, పడవ వాళ్లకు కొన్ని గుర్తులు చెప్పాడు. తను ఉన్న ఇంటి కిటికీనుంచి పగలు తెల్లగుడ్డ కనబడితే కాని రాత్రి పూట దీపం కనబడితేకాని పడవ వాళ్ళు, సిద్ధంగా వుండాలి.

గ్రిస్వోల్డ్ బంధువులు కిటికీలో తెల్లగుడ్డ వేలాడ దీశారు. పడవవాళ్లు అది చూసి పడవను సిద్ధం చేశారు. అంతలో బ్రిటిష్ సైనికులు పడవ దగ్గరకు వస్తుండడం చూసి పడవవాళ్లు గబగబా పడవను సముద్రంలో నెట్టుకొని పారిపోయారు. సైనికులు అక్కడికి చేరేటప్పటికి పడవ కనుచూపు దూరం దాటి పోయింది. గ్రిస్వోల్డ్ ఆ పడవలో దాగేశాడని శత్రువులు నిర్ణయించుకున్నారు. కాని గ్రిస్వోల్డ్‌తోటలో క్షేమంగా బట్టకింద పండుకొని ఉన్నాడు.

సాయం కాలం అయింది. గ్రిస్వోల్డ్ హెటీని ఇంటికి పంపాడు. హెటీ అమ్మ కిటికీలో దీపం వెలిగించింది. పడవవాళ్లు ఆ గుర్తు చూచుకున్నారు. పడవ సిద్ధం అయింది. గ్రిస్వోల్డ్ చీకటిలో పడవ చేరుకొని దానిలో సురక్షితంగా పారి పోయాడు.

ఎలాంటి కష్టంలో అయినా సరే మనం సత్యం, అహింస విడిచిపెట్టకూడదని గాంధీతాత బోధించారు. సత్యానికి అహింసకూ భంగం కలగకుండానే మనం జిత్తులమారి చిన్నారి చిత్తు చేయవచ్చునని చిన్నారి హెటీ కథమనను జ్ఞాపకం చేస్తోంది.

—కళ్యాణసింగ్.

బాలవిహారం

రాంబాబు లేఖ

ప్రియమైన చెల్లాయిలకూ, తమ్ముళ్లకూ!

మీకు గమ్మత్తయిన కబుర్లెన్నో చెప్పాలని ఎప్పుడూ అనుకుంటాను. కాని, అనుకున్నంతా అక్షరాలా చేసే అలవాటులేకపోవడం వల్లనూ 'బాలవిహారం' కాలమ్సను మరీ తరుచుగా నాకోసమే ఉపయోగించుకోవడం యిష్టంలేక పోవడం వల్లనూ 'రాంబాబు కబుర్లు' ఎక్కువగా చెప్పడం సాధ్యం కావడంలేదు. అందుకనే, చాలా కాలానికి ఈలేఖ రాస్తున్నాడు రాంబాబు.

"మన రాష్ట్రంపేరు ఆంధ్రప్రదేశ్. మన భాష ఆంధ్రం. కాని మనం ఆంధ్రులం కాదు" అన్నారు 'తెన్గ్రీ'గారు ఒకోజున—పబ్లిక్ గార్డెన్స్‌లో కనిపించి. నాకు నవ్వొచ్చింది కాదు. నవ్వు నాలుగువిధాల నష్టం కలిగించడం మాట అటుంచి, నవ్వకపోతే నలభై విధాల నష్టం అంటారు ప్రఖ్యాత హాస్యనాటకకర్త—"హాస్య కావ్యధురీణ" శ్రీ భమిడిపాటి రాధాకృష్ణగారు.

"అబ్బాయ్! నవ్వలేకపోవడం అనేది సామాన్యమైన జబ్బు కాదు. ఇన్‌ఫ్లూయెంజాకన్న ఒకపట్టిది పెద్ద జబ్బే. అంచాత ఏ సమయంలోనూ నవ్వక పోవడమనే జబ్బుకు లోనుగాకు" అని ఆశీర్వదించారు, మా గురువులు 'తెన్గ్రీ'. 'తెన్గ్రీ' అంటే మీకు గుర్తుంది కదూ—తెనాలి రామకృష్ణులు.

"ఏమిటి స్వామీ! అసలు విషయం" అన్నాను వచ్చినపరువుమీద కూచుంటూ.

ఆయనా కూచుని, "మనం ఆంధ్రులం కాదన్నంత మాత్రాన కాకపోములే. కాని, మన దురదృష్టం చూచావ్. మనలో ఆంధ్రలక్షణాలు ఏ కొంచెమూ కనిపించకుండా పోయినయ్ రాంబాబూ! అందుకే అలా అన్నాను" అన్నా రాయన, నాక్కొన్న వక్కపొడి చేతిలోవేసి, తాను పటుక్కున కొరుకుతూ.

నేనేమీ పలక్కుండానే, వక్కపొడి నోట్లో వేసుగుని, ఆయన ముఖంలోనికి చూస్తూ కూచున్నాను. ఆయనే చెప్పడం ప్రారంభించారు.

"ఇదంతా ఏదో ముసలాడి ఆవేదన—వీడి కెవరో అన్యాయం చేశారు—అంచాత యిట్లా అంటున్నాడని మాత్రం అనుకోవద్దు. ఈ ఆంధ్ర రాజధాని నగరాన్ని ఒక్కసారి చూస్తే, 'ఏమిటి! మనం ఆంధ్రులమేనా?' అన్న అనుమానం పెనుభూతంగా కన్పిస్తుంది." ఒక్కక్షణం ఆగి దూరంగానడచిపోతున్న విద్యార్థులవంక చూపిస్తూ "అదిగో! ఆ పిల్లల్ని చూడు—ఆ ముగ్గురూ మాట్లాడుతున్న భాషేమిటో తెలుసా? ఇంగ్లీషునీ, హిందీని సంకరంచేసి, వింతభాషలో మాట్లాడుకుంటూ ఆనందిస్తున్నారు. ఇంకా తెలివైనవాళ్లం చేస్తూ రనుకున్నావ్! తెలుగునూ, హిందీని కలబోసి, లోకంమీదికి గుప్పుతారు. "ఏక్ రుపయా అరణా" "పరేషాన్ అయిపోయింది" అంటారు. ఆ దెంత పాండిత్య మనుకున్నావ్? ఇట్లామాట్లాడడం తెలుగు రాకనే అనుకున్నావా? బాగా తెలుగు వచ్చిన మహామహులే యిట్లా చేస్తారు" అన్నా రాయన, లోలోపల కుతకుత ఉడుకుతున్న ఆవేదనను వెళ్ళగక్కుతూ.

భాగ్యనగరాన్ని దర్శించినపుడు మా గురువుల మాటలు నిజమనిపించక తప్పుతాయా? ఆశ్చర్యపోయాను. తెలుగుదేశానికి రాజధానిగా నిర్ణయింపబడ్డ యిచ్చోట తెలుగే వినిపించక పోవడమా? వినిపించే నాలుగుముక్కలైనా సంకరాలా? ముక్కుమీద వేలేసుకున్నాను. మరో ఆశ్చర్యకరమైన సంగతి—ఆంధ్ర తెలంగాణా విభేదం హెచ్చు. ఆంధ్రజిల్లాలనుండి ఉద్యోగాలకోసం హైదరాబాద్‌మీదికి దండెత్తి వస్తున్న వాళ్లను చూస్తుంటే, తెలంగాణావారికి ఎంత కోపమో!

ఆంధ్రరాజధాని నగరం గురించి వింతలూ విశేషాలూ తరచూ పత్రికల్లో మీరు చదువుతూనే ఉంటారు. మీకు తెలియని విశేషాలు ఒకటో, రెండో ఈ లేఖలో చెప్పాలన్న ఆలోచనతోనే రాంబాబు ఈలేఖ రాస్తున్నాడు. రెండునెలల క్రిందట తమ్ముడు చి. ఎ. సుబ్బారావుకు (కావలి) ఉత్తరం రాస్తూ—"హైదరాబాదు నగర వాతావరణం అతిచిత్రమైనది. జీవంలేని మూసీనది ఒడ్డున, జీవించిన ఒకనాటి భాగ్యనగర శోభలో సగపాలు యిప్పటికీ జీవించే ఉంది. కాదంబి, రూపుమారి, భాషమారి, వేషంమారి, నాగరికత ముసుగులో మారి, హడావిడి హెచ్చింది . . ." అన్నాను.

పదునాలుగు లక్షలకుపైగా జనసమూహం గల ఈ మహానగరద్వయం (హైదరా, సికిందరాబాదులు) ఎల్లప్పుడూ కోలాహలంగానే ఉంటుంది. జనం క్రిక్కిరిసిన సుల్తాన్‌బజార్, మొజంజాహి మార్కెట్, ఆబిడ్స్ సర్కిల్, కింగ్‌కోఠి, సికింద్రాబాద్ మార్కెట్‌స్ట్రీట్, రాష్ట్రపతిరోడ్ వగైరా స్థలాలు చూడముచ్చటగా ఉంటాయి. నానా సంస్కృతులూ ముద్ద కట్టి, రూపు దాల్చిన ఈ మహానగరాన్ని ఆంధ్రరాజధాని అంటే ఆశ్చర్యం కలుగుతుంది. అలనాటి మహమ్మదీయుల (రాజ్య) ప్రాభవ చిహ్నాలమాటున దాగిన జీవితాలు [illegible] నాక, అంతటా [illegible]. నూతన [illegible] ఉంటాయి.

జంటనగరాలమధ్య సరిహద్దుగా హుస్సేన్‌సాగర్ [illegible] జలాశయముంది. ఆ పెద్ద చెరువు నానుకుని కట్టిన విశాలమైన రోడ్డు మీద సాయంతన సమయాలను హాయిగా గడప వచ్చు. దానినే "టాంక్‌బండ్" అంటారు. ఒక భావుకు డంటాడు—"డబ్బుంటే రిట్స్ హోటల్ అంతర్భాగంలో ఆనందాన్నందుకోవచ్చు. లేకుండానే, టాంక్‌బండ్‌పై పీచే సాయంతన మరుద్వీచికలను గుండెల నింపుకుని సంతోషను భూతి పొంద వచ్చు" నని.

హైదరాబాదు పేరెత్తితే గుర్తుకొచ్చేది—చార్మినార్, సాలార్‌జంగ్ మ్యూజియమ్, నగరానికి ఆరుమైళ్ళ దూరానగల అలనాటి గోలుకొండ పురాధీశుని యిప్పటికీ నిలిచి ఉన్న కోట. ఆంధ్ర రాజధాని అయినతరువాతనేనాలుగుండి ఆంధ్రులు భాగ్యనగరాన్ని దర్శించగల అవకాశాన్ని పొందగలిగారు. తీర్చిదిద్దిన వీధులు—మహమ్మదీయ సంస్కృతికి ప్రతిబింబంగా నిలిచిన పురాతనాధునాతన భవనాలు—పారశీకుల సౌందర్యాన్ని పుణికి పుచ్చుకున్న హైదరాబాదు నగరాన్ని మెచ్చుకోని వా రుండరు.

అఫ్జల్‌గంజ్ (నయాపూల్) దగ్గర నుండి చూస్తే మూసీనది కనిపిస్తుంది. వర్షాకాలంలో నైతే పొంగుతూ, లూగుతూ, పరవళ్ళుతొక్కుతుంది. మిగత కాలాల్లో, సన్నని జలధారయై మెల్లగా, నవాబుగారి హుక్కాగొట్టపు పొగలా మత్తుగా నడుస్తుంది. నయాపూల్‌కు దగ్గరే హైకోర్టు, ఇటుగా రాష్ట్రాని కంతకూ పెద్దదైన గ్రంథాలయం, అటు చార్మినార్, దాని ప్రక్క సాలార్‌జంగ్ మ్యూజియం ఉన్నాయి. గోలుకొండకుగాని—హైదరాబాదు నగరానికి మంచినీటి సరఫరాకు ముఖ్యంగా ఉపయోగపడే ఉస్మాన్‌సాగర్ (గండిపేట)కు గాని పోయేందుకు దారి అదే. నగరంలో యింకా యూనివర్సిటీ భవనాలు, పబ్లిక్ గార్డెన్సు, కాశీలోని ఎత్తయిన మెడికల్ కాలేజీ, ఆంధ్రాబేంక్ భవనాలు, రవీంద్ర భారతి వగైరా ఉన్నాయి.

హైదరాబాదుకన్న సికిందరాబాదు చూడ ముచ్చటగా ఉంటుంది. విశాలమైన వీధులు—రోడ్లప్రక్కను ఎర్రరపుపూలతో తలలు విరబోసు గుని చల్లదనాన్ని కలిగించే చెట్లు—కాదంటే ప్రభుత్వ కార్యాలయాలన్నీ హైదరాబాదులోనే ఉండడంవల్లనేమోనండికి సికింద్రాబాదుఅందాన్ని సరికించే అవకాశం ఉండదు. సికింద్రాబాదుకు ఆటుచివర ఉన్న పెరేడ్‌గ్రౌండ్స్‌లో భారత స్వాతంత్ర్య రిపబ్లిక్ దినోత్సవాలనాడు, ఆంధ్రప్రదేశోత్సవాలనాడు జరిగే సైనికదళ విన్యాసాలు తిలకించేందుకు పోయేవారికి ఈ అవకాశం కలుగుతుంది. రాత్రివేళ, నాంపల్లి స్టేషన్ నుండి సికిందరాబాదుకు రైలుబండిలో ప్రయాణిస్తే, హుస్సేన్‌సాగర్ ఒడ్డున వెలిగే వేయిదీపాల కాంతులు అందంగా కనిపించి, మనస్సును ఉక్కిరిబిక్కిరి చేస్తాయి.

జంటనగరాల్లో మొత్తం నలభై యారు సినిమా థియేటర్లున్నా, బ్లాకులో టిక్కెట్లు కొనవలసిన అదృష్టం పట్టక తప్పదు! రాజధాని దర్శించే కొత్తవారికి, సినిమా చూడాలన్న అభిలాష కలిగితే, ఇదొక పెద్ద అడ్డంకి.

23 వ అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనం జనవరి ఒకటవతేదీనుండి ఫిబ్రవరి పదివరకూ, ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ (గాంధీభవన్ దగ్గర) లో జరిగింది. నేనది చూడడం యిదే ప్రథమం. ప్రతిఏడాదీ ఈ సంవత్సరం ఉత్సాహవంతంగా లేదని ఇక్కడివాళ్లు అభిప్రాయపడ్డారు. జాతీయ రక్షణనిధికి రోజుకు రు. 500 లు చొప్పున ఎగ్జిబిషన్ కమిటీ మన ముఖ్యమంత్రికి అందజేశారు.

పారసీక సౌందర్య లక్షణాలను జ్ఞప్తికి తెచ్చే భాగ్యనగర వాతావరణం అందరికీ ఆహ్లాదప్రదం. ఎత్తుపల్లాల రోడ్లపై సైకిలు త్రొక్కడం, 'గాయత్రి భవన్'లో కూచుని గారెలు తినడం భలే సరదాగా ఉందినాకు.

హైదరాబాదుగురించి ఏమీ విశేషాలు చెప్పకుండానే ఉత్తరం ముగిస్తున్నాను. మరోసారి, పూర్తి వివరాలతో రాయడానికి ప్రయత్నిస్తాను. మీరు హైదరాబాదు రావడం గనుక తటస్థిస్తే, చార్మినార్‌కు దగ్గరగా ఉన్న సాలార్‌జంగ్ మ్యూజియంను తప్పక చూడండి. వీలైతే రాంబాబును కలుసుకుని మాట్లాడండి. ఇక్కడ గారెలు భలే రుచిగా ఉంటాయి. గారెలు తినేందుకైనా మీరు వస్తారుగదూ!

మీ. రాంబాబు
హైదరాబాద్

బాలవిహారం సభ్యుల సమావేశం

మార్చి 3 వ తేదీ ఆదివారం మధ్యాహ్నం 3—30 కు ఏలూరు రోడ్డులోని బెజవాడ మెడికల్ అసోసియేషన్ హాలులో 'వివేకానంద జయంతి' జరుపుతున్నాము. స్వామి వివేకానంద మీద 'ఒక్కొక్క' ప్రసంగిస్తారు. సభ్యులుకూడా ఇంగ్లీషులోగాని, తెలుగులోగాని మాట్లాడవచ్చు. సభ్యులందరూ రావాలనికోరుతున్నాను.

—అన్నయ్య

ప్రబోధం

పదరా! .... పదరా! ... పదపదరా!...
పదరా ముందుకు పదరా పోరుకు
పదరా వైరులమదం అణచగ
— పదరా

[illegible] జన్మభూమిని [illegible] రిపు
[illegible]
— పదరా

[illegible] వీరుల [illegible] గుర్తెరిగ
[illegible]
ముట్టించగ —పదరా

బుద్ధిలేక దుర్బుద్ధిలో చీని
మిద్దులు [illegible] యుద్ధము
తర్మరి —పదరా

—సూరపనేని శ్రీబాబు

నా దేశం

దేశమే శరీరంగా
శరీరమే దేశంగా
యెంచుకొని ప్రేమించు
భరత భూమి నీ శరీరంగా
హిమవన్నగమే నీశిరస్సుగా
కామరిన్ నీ అంగుష్ఠంగా
యెంచుకొని ప్రేమించు.
దివ్యజటాజూటంనుండి
ప్రవహిస్తున్నాయి పవిత్ర
సింధు బ్రహ్మపుత్ర ప్రవంతులు
కోరమాండల్ మలబారులే
నీ పాదద్వయమ్ముగా
వింధ్యాచలములే నీ కటికి
బద్ధకంకణంగా అలరుతాయి.
నీదండ కండలో రక్తం
హిందూదేశ సర్వస్వం
నీదే నని ఘోషిస్తున్నది
నీ కేంద్రం వారసత్వం వుంది
నీ మాటలలో నీ పాటలలో
రచనలలో ఉచ్ఛ్వాస నిశ్వాసలలో
దేశరక్షణ కర్తవ్యం
దేశ స్వాతంత్ర్య రక్షణ
నిత్యకల్యాణం పచ్చతోరణంలా
వెలిగించే సిపాయివిగా
కదనానికి కదలుతానని
పవిత్ర ప్రతిజ్ఞ చేసుకో.

మూలం: స్వామి రామతీర్థనారి
'ఐ. ఆమ్ ఇండియా'

స్వేచ్ఛానుసరణ: ఎ. నరసింహయ్య,
బి. ఎ. (స్పెషల్) అనంతపురం.

సుభాషితాలు

యుద్ధములో దృఢప్రతిజ్ఞ, వోటమిలో ప్రతీకారవాంఛ, విజయములో ఉన్నతాశయము, శాంతిలో సహృదయత ప్రతి ఒకరికీ వుండుట మంచిది.
—విన్స్టన్ చర్చిల్

• •

దేశముయొక్క రక్షణ, గౌరవప్రతిష్ఠ, దేశ క్షేమం ఎల్లప్పుడును ఎప్పటికిని మొదట వచ్చును, ప్రజల గౌరవం, క్షేమం, దాని వెన్వెంటవచ్చును. నీ సుఖసంతోషాలు ఎల్లప్పటికిని కడపట వచ్చును.
—ఫీల్డ్ మార్షల్ లార్డ్ ఫిలిప్ చేట్ వోడ్.

హిందూదేశమును గురించి తెలుసు కొనవలెన న్నచో వివేకానందుని మననము చేసితీరవలెను. అతనిలో ప్రేమించుటే తప్పదుకుని ద్వేషించుటం కన్పడదు.
—టాగూర్.

• •

అమెరికాను కనిపెట్టినది కొలంబస్ అయితే దాని పవిత్ర ఆత్మీయతను సంపాదించినవాడు వివేకానందుడు.
—'బంకిమ్ చంద్ర'

• •

సాంస్కృతికసంస్థలకు వివేకానందుని నామము పాస్ పోర్టు వంటిది. అతని శిష్యులు ప్రపంచమునకు సాంస్కృతిక రాయబారులని చెప్పవచ్చును.
యం. ఆర్. జయకర్.

• •

తథాగతునివంటి హృదయము, శంకరాచార్యస్వామియొక్క జ్ఞానము కల్గుటట్లు ఆశించుటే మనలక్ష్యము.
—వివేకానంద.

• •

పుట్టుకతో గాక ప్రవర్తనవల్లనే ఒకమనిషి బ్రాహ్మణుడుగాను, మరి ఇతర కులములకు సంబంధించిన వాడు గాను తయారగును.
—బుద్ధుడు

సేకరణ: ఎ. నరసింహయ్య (బి.ఎ., స్పెషల్)
అనంతపురం—7

భారతదేశం

నాదేశం! నాదేశం!
భారతదేశం నాదేశం!

రాణీమల్లమ వీరనాగమ
పృథ్వీరాజుమరి రత్నరాయలు
ఆదిగవీరుల వెలుగునుగాంచిన
వీరులదేశం నాదేశం!

నాదేశం! నాదేశం!
భారతదేశం! నాదేశం!

బమ్మెరపోతన కమ్మనికవితతో
కవిత్రయపుత్రయు రసవాహినులతో
శ్రీనాథుని తీయని కవితతో
పునీతమైనది పుణ్యభారతి!

నాదేశం! నాదేశం!
భారతదేశం! నాదేశం!

గాంధిమహాత్ముని సత్య అహింసల
గౌతమబుద్ధుని ధర్మసూత్రముల
పండిత నెహ్రూ శాంతివచనముల
వెలిగే అనుంగుతెలుంగుదేశం

నాదేశం! నాదేశం!
భారతదేశం! నాదేశం !!

కానాదిభట్ల వెంకటసుబ్బారావు

వచ్చే సంచికలో

ఫలించని ఆశ కథ
వి. ఎల్. ఎస్. ప్రసాద్ రచన

• • •

డైరీ: వేమకోటి సీతారామశాస్త్రి
పరిగి రాధాకృష్ణ గేయం
ఇంకా ఎన్నో.........



బుద్ధ భగవానుడు

—చిత్రకారుడు: కె. ఎ. సుబ్బారావు



రేడియో

సోమవారం—ఫిబ్రవరి, 25
శక 1884 ఫాల్గుణ 6

హైదరాబాద్ - ఎ 405.4 మీ

ఉ: 6—30 సుప్రభాత్, 6—35 కార్యక్రమ వివరణ, 6—45 భక్తిరంజని, 6—55 సూక్తి ముక్తావళి, 7—00 తె. వా., 7—15 ప్రస్తుతాంశం, 7—30 శాస్త్రీయ సంగీతము, 8—15 దేశభక్తి పాటలు, 8—30 బాపూరావ్: ఖయాల్. మ: 11—40 ఉన్నత పాఠశాలలకు, 1—00 ఎమ్. ఎస్. సుబ్రహ్మణ్యం, 1—50 తె. వా. 2—00 హైదరాబాద్ బి వలె, 2—20 హైదరాబాద్ బి వలె, సా: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయవార్తలు, 6—20 విజయవిపంచి, 7—00 తె. వా., 7—20 గీత్, 8—40 హైదరాబాద్ బి వలె, 9—15 ఢిల్లీనుండి రిలే, 9—30 ఆంధ్రదేశపు జానపదగేయాలు, 9—45 ధ్వని, మాగజైన్ కార్యక్రమం.

హైదరాబాద్ - బి 89.42 మీ

మ: 11—40 హైదరాబాద్ ఎ వలె, 12—10 వాద్య కదంబం, 12—30 హైదరాబాద్ ఎ వలె, 2—00 వాతావరణ సూచన, ఎమ్. ఎస్. సుబ్రహ్మణ్యం, సా: 6—00 హైదరాబాద్ ఎ వలె, 6—20 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా. 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 8—40 కర్ణాటక సంగీత కచేరీ.

విజయవాడ - 357.1 మీ

ఉ: 6—30 శుభోదయం, 6—35 ప్రసార విశేషాలు, 6—55 సూక్తి ముక్తావళి, 7—00 తె. వా. 7—15 నేటి విశేషం, 7—20 దేశభక్తి గీతాలు, 7—30 రామలక్ష్మి రంగనాథం: వీణ. మ: 11—30 రాష్ట్ర గానము, 12—10 భారతదేశము, చైనా భూతము, రూపకము, 12—30 కార్మికుల కార్యక్రమము, ఆంధ్రలో పింగాణీ పరిశ్రమ, 1—00 రామలక్ష్మి రంగనాథం: వీణ, 1—30 ఫిల్మ్ సంగీతం, 1—50 తె. వా. సా: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—20 గ్రామస్థుల కార్యక్రమము, 7—00 తె. వా. 7—15 గ్రామస్థుల కార్యక్రమము, విజయపథము,—రూపకము, 7—30 విజయవాడ నగరంలో జరుగుతున్న సంగీతకచేరీ, 8—40 సంగీత కచేరీ.

మద్రాస్ - ఎ 416.7 మీ

ఉ: 7—05 వాద్య సంగీతం, 7—35 చంద్రాసపల్, 8—00 మధురగీతము. మ: 12—30 మాధ్యమిక పాఠశాలలకు, 1—30 గానమంజరి, 1—50 వాతావరణ సూచన, గీతమంజరి. సా: 5—30 ఎస్. వెంకటరామన్, ఎమ్. శ్రీనివాసన్: వీణ, 7—30 నెట్టికూరిచిన్, 7—40 విశ్వవిద్యాలయాలకు, సెన్సార్, విద్యార్థుల గోష్ఠి, అధ్యక్షులు: డా. ఎ. సి. చెట్టియార్, 8—00 పలని విజయలక్ష్మి, 8—35 వాద్య సంగీతం, 9—00 కదంబం, 9—15 ప్రసంగము (హిందీ) 9—30 ఆర్. పిచ్చుమణి: వీణ, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాస్-బి 211.3 మీ

ఉ: 7—00 తె. వా. 7—15 వాద్యగోష్ఠి. మ: 12—30 మద్రాస్ ఎ వలె, 1—00 కదంబం, 1—40 గీతమంజరి, 1—50 తె. వా., 2—00 మధురగీతం. సాయంత్రము: 6—5 కదంబం, 7—00 తె. వా., 7—15 విలాంగుడి ఆర్.వెంకటరామన్, 7—50 శ్రోతలపరిచయం—శ్రోతల ఉత్తరాలకు జవాబులు, 8—00 శ్రోతలు కోరిన పాటలు, 8—30 కె. ఎస్ రుక్మిణీ వెంకటాచలం, 9—30 అభిజ్ఞాన శాకుంతలం నుండి ఒక ఘట్టము.

హైదరాబాద్‌లో గత బుధవారంనాడు సాంఘిక-సంక్షేమ దినోత్సవం సందర్భంగా జరిగిన ఒక సభలో శ్రీమతి రోడా మిస్త్రీ (ఎమ్. ఎల్. ఏ.) ప్రసంగించారు. రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖామంత్రి శ్రీ ఎం.ఆర్.అప్పారావును, విద్యామంత్రి శ్రీ పి. వి. జి. రాజును కూడా ఈ చిత్రంలో చూడవచ్చు

స్వయంకృషితో అభివృద్ధిసాధన

ఖమ్మంజిల్లా ఆదిమజాతి సభలో మంత్రిణి శ్రీమతి సదాలక్ష్మి హితవు

ఖమ్మం, ఫిబ్రవరి 20 :— దేవాదాయ శాఖ మంత్రిణి శ్రీమతి టి. ఎన్. సదాలక్ష్మి మొన్న హనుమంతులపాడు గ్రామంలో ఖమ్మంజిల్లా ఆదిమజాతిసంఘ మహాసభను ప్రారంభోత్సవం చేస్తూ ఇలా చెప్పారు.

"భారతదేశంలో నూటికి 85 మంది ప్రజలు వెనుక బడిన జాతులకు చెందిన వారే. వారి జీవన స్థాయి అన్ని రంగాలలో సమధికంగా అభివృద్ధి చెందవలసి వున్నది. వెనుకబడ్డవారి అభివృద్ధికి అన్ని వర్గాలవారు అధిక శ్రద్ధ చూపించవలసిన అవసరం వున్నది. మన స్వాతంత్ర్యం మన సమగ్ర కృషి మీదనే సుస్థిరంగా నెలకొనగలదు. వీరు కృషిచెయ్యకపోతే అలాగే వెనుకబడి వుంటారు."

జిల్లా కాంగ్రెసు కార్యదర్శి శ్రీ హీరాలాల్ మోరియా ప్రసంగిస్తూ, ప్రభుత్వం అన్నివిధాలా వెనుకబడిన వారికి ప్రాధాన్య మిచ్చి వారి అభివృద్ధికి కృషిచేస్తున్నది. కాని, కల్పించబడే సౌకర్యాల వల్ల అనుకున్నంత ప్రయోజనం జరగటం లేదు. ఇందుకు కారణం కృషి పూర్తిగా ఆ యా వర్గాల ప్రతినిధుల మీదనే ఆధారపడి వుంది. జిల్లా వెనుకబడిన జాతులవారికి జిల్లా పరిషత్తు, సమితులు ఎంతో శ్రద్ధవహిస్తున్నాయి. వెనుకటికీ, యిప్పటి వారి పరిస్థితులలో కొంత మార్పు వచ్చింది. వెనుకబడిన జాతులవారు తాము కూడా తమ అభివృద్ధికి కృషి చేసుకోవాలన్నారు.

రాష్ట్ర ఆదిమజాతి సేవకసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ బి. రామదేవ్ రాష్ట్రంలో ఆదిమజాతీయుల పరిస్థితులను గురించిన నివేదిక వినిపించారు. ఆదిమ జాతీయుల అభివృద్ధి నిమిత్తం కొన్ని అత్యవసరమైన పథకాలను రాష్ట్రసంఘం ప్రభుత్వానికి నివేదించాలని తలపెట్టింది. 1963 64 సంవత్సరానికి సూచించతలచిన ఈ పథకం ప్రస్తుత దేశ క్లిష్టపరిస్థితి దృష్ట్యా, పరిమితం చేయబడి, 1,18,600 రు. ల ఖర్చుతో కూడిన పథకాన్ని సూచించ తలపెట్టింది. ఆదిమ జాతీయ విద్యాభివృద్ధికి ఆరోగ్య సౌకర్యానికీ, మంచినీటి వసతికీ ఈ మొత్తం వినియోగించబడగలదు.

ఈ సందర్భంగా అన్నివిధాల సంఘ ప్రాతినిధ్యమందుఆసక్తి చూపుతూ, రాష్ట్ర ఆదిమజాతీయులు అభివృద్ధికి తగువిధంగా సహకరిస్తున్న కేంద్ర ప్రభుత్వాన్ని ప్రత్యేకంగా సాంఘిక సంక్షేమ శాఖకు కృతజ్ఞతాభివందనాలు సమర్పిస్తున్నామన్నారు. జిల్లా పరిషత్తులు, సమితులు, తమ తమ ప్రాంతాలలోని ఆదిమ జాతీయులభివృద్ధికి తగువిధంగా సహకరిస్తాయని విశ్వసిస్తున్నామన్నారు.

సుదిమళ్ళ పంచాయితీ సమితి ఉపాధ్యక్షులు శ్రీ ఎల్. వెంకటేశ్వరరావు తాలూకా, కాంగ్రెసు కార్యదర్శి శ్రీ దాసరి వెంకట్రామయ్యలు, శ్రీ పూకా నాగయ్య, దొడ్డా నరసయ్యకూడా ప్రసంగించారు.

శ్రీ నాదెళ్ళ శంకర్రావు తమ అధ్యక్షోపన్యాసంలో బ్లాకులో జరిగే అభివృద్ధి పనులను సమీక్షించారు. ఆంధ్రప్రదేశ్ ఆదిమజాతిసంఘ సహాయ కార్యదర్శి శ్రీ ఎస్. ఆర్. పావర్ కృతజ్ఞతా సమర్పణతో సభ ముగిసింది.

పంచాయతీ అధ్యక్షుని అరెస్టు

(మన విలేఖరి)

గుంటూరు, ఫిబ్రవరి 22:— డ్యూటీమీద వున్న అధికారులను వారి ఉద్యోగ విధులను నిర్వర్తించకుండా అడ్డుతగిలి నందుకు గుంటూరు తాలూకా పోలీసులు విశదల పంచాయతీబోర్డు అధ్యక్షుడు శ్రీ పి. పట్టాభిరామయ్యనూ, మరి ఇద్దర్నీ నిన్న అరెస్టు చేశారు.

నల్లపాడు బ్లాకుకు చెందిన కో—ఆపరేటివ్ సబ్ రిజిస్ట్రారు తన సిబ్బందితో ఫిబ్రవరి 17న విశదల గ్రామం వెళ్లి కో—ఆపరేటివ్ సంస్థను ఏర్పాటు చేయడానికి ప్రయత్నించగా పైవారు ఆ అధికారులను అడ్డగించి పుస్తకాలను లాక్కుపోయారు.

అధికారులు ఎన్నికలు జరపకుండానే తిరిగివెళ్లి పోలీసులకు ఈవిషయం ఫిర్యాదు చేశారు. స్థానిక మేజిస్ట్రేటు వీరికి బెయిలు ఇవ్వడానికి నిరాకరించారు.

ఉత్తమ పంచాయతీగా జీలకర్రగూడెం ఎన్నిక

జీలకర్రగూడెం, ఫిబ్రవరి 21 :— కామవరపుకోట పంచాయతీ సమితి ఏరియాలో గల పంచాయతీలలో ఉత్తమ పంచాయతీగా గుంటుపల్లి (జీలకర్రగూడెం) పంచాయతీ ఎన్నుకోబడింది. అది వెయ్యి రూపాయల బహుమతిని గెలుచుకున్నది. గత సంవత్సరంకూడా ఈ పంచాయతీకి బహుమతి లభించింది.

ఈ పంచాయతీ అధ్యక్షులు శ్రీ రాజా రాఘవ రాజు సూర్యనారాయణ రాజు.

సభలు-సమావేశాలు

ఆంధ్ర సోషలిస్టు పార్టీ కార్యవర్గ సమావేశం ఈ నెల 24 వ తేదీ మధ్యాహ్నం 1 గంటకు విజయవాడ రాంగోపాల్ సత్రంలో జరుగుతుంది. ఉభయ సభలకు కార్యవర్గ సభ్యులు, జిల్లా కార్యదర్శులు తప్పక హాజరు కావలసిందిగా ఆంధ్ర పి. ఎస్. పి. కార్యవర్గ సభ్యులు ఈమని కోటేశ్వరరావు కోరుతున్నారు

బంగారం కంట్రోలు నిబంధనలు

సడలించాలని బాపట్లసభలో విజ్ఞాపన

బాపట్ల, ఫిబ్రవరి 20 :— బాపట్ల పట్టణ సమితి విశ్వకర్మ వెండి బంగారు పారిశ్రామిక సంఘం ఆధ్వర్యాన శ్రీ కె. నరసింగరావు అధ్యక్షతన భావనారాయణస్వామి దేవాలయం దగ్గర 14 వ తేదీ బహిరంగసభ జరిగింది.

శ్రీయుతులు ఎన్. వీరాచారి, యల్. వీరాచార్యులు, (ఆంధ్రప్రదేశ్ బంగారు పనివారల సంఘ అధ్యక్ష, ఉపాధ్యక్షులు) భారత బంగారు కంట్రోలు నిబంధనలవలన పనివారలకు కలుగుచున్న యిబ్బందులను గూర్చి ప్రసంగించారు. బంగారు కంట్రోలు నిబంధనలు సడలించాలని, పనిపోయిన కార్మికులకు ఏవో వృత్తులు చూపించాలని ప్రభుత్వాన్ని కోరారు.

అప్పాపురం ప్రాజెక్టు కాల్వ నిర్మాణం

జూన్ నెలనుంచి నీరుసరఫరా చేయించాలని అభ్యర్థన

కాకుమాను, ఫిబ్రవరి 20:— అప్పాపురం రైతుసంఘ కార్యవర్గ సమావేశం 16 వ తేదీని కాకుమానులో జరిగినది. సమావేశానికి శాసన సభ్యులు శ్రీ నరహరిశెట్టి వెంకటస్వామికూడా హాజరైనారు. కార్యదర్శి శ్రీ బండి వెంకటేశ్వర్లు ప్రాజెక్టు ఏరియాలో గడచిన పంటల నష్టాన్ని గురించి రైతులకు ప్రాజెక్టులోవున్న యిబ్బందులు మొదలైన విషయాలు తెలియజేశారు. తరువాత క్రింది తీర్మానాలు ఆమోదించబడినవి.

ప్రాజెక్టు మెయిన్ ఛానల్ మరమ్మత్తు చేయుటకు కాల్వమొదటినుంచి చివరివరకు ఎస్టిమేట్లు చేసినట్లు తరువాత ఎస్టిమేట్లలో కొంతమేరకు పంపి మిగతా భాగం మరమ్మత్తు చేయుట అవసరంలేదని ఆపివేసినట్లు తెలిసినది. కావున పి. డబ్ల్యు. డి. వారు కాలువ చివరివరకు ఎస్టిమేట్లు తయారుచేయించి సక్రమ పద్ధతిలో త్రవ్వకం మొదలయిన మరమ్మత్తులు చేయించాలి నీటిపారుదలకు ఆటంకముగావున్న సూపర్‌పాసెన్‌లకు ప్రక్కన ప్రత్యేకంగా తూములు వేయించి, సక్రమంగా నీరుపారుదల ఏర్పాట్లతో ఆరునెలల సాగుకు జూన్ మొదటినుండి నీరుసప్లయి చేయాలని కోరారు.

ఈ సంవత్సరం ఆరు అణాల అంచనావరకు రెమిషన్ యిప్పించాలని అర్థించారు.

అప్పాపురం ప్రాజెక్టు ప్రాంతంలో గత నవంబరు నెలలో పైరువారీగా చూసి, అంచనాలు తయారుచేశారు. కాని, అప్పటి అంచనాకు, దరిమిలా పంటరాలుబడికి చాలా తేడావచ్చినది. ముఖ్యంగా ఆరుఅణాలు అంచనా వేసిన భూములు యకరా 1—కి ఒకబస్తా కూడాపండలేదు. ఇందుకు కారణం అంచనాలు తయారుచేసిన తరువాత వర్షములు కురిసి వరదలు రావటం, తెగుళ్ళు తగలటం వలన నవంబరు నెలలో వేసిన అంచనాలు తారుమారైనవి. కావున ఆరు అణాల అంచనా వరకు యీసంవత్సరం పూర్తి రెమిషన్ యిప్పించాలని అర్థించారు.

ప్రతి గ్రామంలోను రెమిషన్ యిచ్చిన సర్వే నెంబర్లు రైతులపేర్లు జాబితా తయారుచేయించి గ్రామ చావడిలోగాని, పంచాయితీ ఆఫీసులోగాని, రైతులందరికి తెలియునట్లుగా వుంచాలని కోరారు.

ప్రాజెక్టులో వుప్పుమురుగు యిబ్బందిని లోగడ మా మెమోరాండంలో తెలియజేసినాము. ఈ మురుగుకు మూడు ప్రధానమైన ఆటంకాలు వున్నవి. కొల్లిమర్ల మీదుగా ప్రవహించు నక్కవాగు, కొండపాటూరు మీదుగా ప్రవహించు నల్లమడ వాగు. పూంట్లచానల్ ప్రక్కనవున్న డ్రైన్ కాలువను పునరుద్ధరించుట.

ఈ మొత్తమునకు లోతు వెడల్పులు పెంచి, కట్టలు పోసి కొప్పుమూరు చానలు క్రింద మురుగు పోవుటకుఇప్పుడున్నవిగాక యింకాకొన్ని తూములు పెంచవలెనని అభ్యర్థించారు.

శాంతి సైనికుల శిక్షణశిబిరం

విశాఖపట్టణంలో నడపడానికి సర్వోదయ కార్యకర్తల నిర్ణయం

విశాఖపట్నం, ఫిబ్రవరి 20:—విశాఖ గాంధి తత్వప్రచార కేంద్రంలో యూనివర్సిటీ లెక్చరర్ శ్రీ బి. వి. ఎస్. ప్రాగడు అధ్యక్షతను సర్వోదయ కార్యకర్తల సమావేశం జరిగింది. ఆచార్య శ్రీ దిగుమర్తి రామస్వామి శాంతి సైనికుల ఆవశ్యకత, సైనికుల ప్రతిజ్ఞ గూర్చి ముచ్చటించారు. కార్మికనాయకులు శ్రీ బి. ఎస్. మల్లికార్జునరావు సర్వోదయ సమాజం, శాంతి స్థాపనగూర్చి ప్రసంగించారు. శ్రీ చింతా వెంకటేశ్వర్లు (యూనివర్సిటీ ప్రతినిధి) శ్రీ వినోబా ఉద్యమలక్ష్యం, మన కర్తవ్యం గూర్చి ఉద్బోధించారు. అధ్యక్షులు ప్రస్తుత అత్యవసర పరిస్థితులలో సేవాసైన్యములో యువకులు చేరి దేశానికి చేయవలసిన మహత్తర సేవను గూర్చి ప్రస్తావించారు. గాంధి తత్వ ప్రచార కేంద్రం శాంతి సైనికుల శిక్షణ శిబిరము [illegible] ఏర్పాటు చేయ నిర్ణయించింది. అధ్యక్షులు [illegible] ప్రాంతాలలో జరుగుతున్న సర్వోదయ కార్యక్రమాలను తెలియజేసి వందనసమర్పణ గావించారు.

శ్రీ బులుసు వేంకటేశ్వర్లుకు సన్మానం

కాకినాడ, ఫిబ్రవరి 22:— కాకినాడలోని ప్రభుత్వ పి. ఆర్. కాలేజి ప్రధానాంధ్రోపన్యాసకులు శ్రీ బులుసు వెంకటేశ్వర్లుకు ఫిబ్రవరి 25 వ తేదీని కాకినాడలో సన్మానం జరుగుతుంది. సభకు జిల్లాకలెక్టర్ డాక్టర్ రామ్. కె. వేపా అధ్యక్షత వహిస్తారు.

ఖాట్మండూలో టెలివిజన్ కేంద్రం

ఖాట్మండూ, ఫిబ్రవరి 23:— త్వరలోనే యిక్కడ ఒక టెలివిజన్ కేంద్రం నెలకొల్పబడనున్నది, దీని నిర్మాణానికై నేపాల్ ప్రభుత్వం ఒక స్విస్ కంపెనీకి అనుమతియిచ్చినది, దీని నిర్మాణానికి 30 వేల రూపాయలు కాగలవని తెలియవస్తున్నది.

గొప్ప అపరాధ పరిశోధక చిత్రం
అతి త్వరలో విడుదల
విజయవాడ-శేష్‌మహల్, రాజమండ్రి-విజయటాకీసు
నెల్లూరు - న్యూటాకీ పిక్చరు ప్యాలెస్
వర్మా ప్రొడక్షన్సు వారి

"ఆంఖ్ మిచోలీ"
మాలాసిన్హా శేఖర్ అండ్ నజీర్
దైరెక్షన్: రవీంద్రదవే మ్యూజిక్: చిత్రగుప్త
—వెరైటీ రిలీజు

తిరిగి చూచుటకు లభించు అపూర్వ అవకాశం
శతదినోత్సవాలు జరుపుకొని, రాష్ట్రపతి రజిత పతకము పొందిన చిత్రం!

త్వరలో: ముఖ్య కేంద్రాలలో
—నవయుగ

N. V. K. R.

ఆంధ్రప్రదేశ్‌కు డిస్ట్రిబ్యూటర్లు :
మర్కంటైల్ డిస్ట్రిబ్యూటర్సు, తెనాలి.

ఉచితము
"కాశ్మీర్ బ్యూటీ"
చేనేత చీరెలు తెప్పించుకొనండి. 6 గజాలది రు. 8/—లు. రెండు చీరెలు రు. 14/—
మూడు చీరెలు రు. 21/— ప్యాకింగ్, పోస్టేజి ఉచితం. మూడు చీరెలు కొను వారికి కొత్త సంవత్సరపు పాకెట్ డైరీ, ఒక బ్లౌజు ముక్క ఉచితం.
KASHMIR STORES
(A.P.V.) Jama Masjid, Delhi-6.

కొత్త ప్రింట్లతో విడుదలకు సిద్ధంగా వున్నది.
రంజిత్ మూవీటోన్ వారి
తాన్ సేన్
(హిందీ)
సైగల్, ఖర్షీద్, ముబారక్ మొ.
డిస్ట్రిబ్యూటర్లు: యం. కొండయ్య, పోదు, నరసరావుపేట.

ఆయుర్వేద పరీక్షల గైడు
ఆంధ్ర ఆయుర్వేద బోర్డులో రిజిస్ట్రేషను పొంది మార్చి 16, 17లలో జరుగు పరీక్షలకు హాజరు కావలసినవారి కుపకరించును.
1, 2, 3 బ్యాచీల ప్రశ్న - సమాధానములు, సిలబసు ననుసరించిన నోట్సు.
చక్కటి బైండు 5-50
పోస్టేజి 1-56
క్రియాకల్ప ఫార్మసీ అండ్ స్టోర్సు, గాంధీనగరం : : విజయవాడ—3.



డాక్టరునుగాని యఫ్. పి. క్లినిక్ నుగాని సంప్రదించండి

Printed and Published by S. V. SWAMY, B.A., on behalf of Andhra Prabha Ltd., and Printed at Andhra Prabha Press and Published at Vijayawada-3. Editor: NEELAMRAJU VENKATASESHAIAH.

ఉదయం THE LARGEST CIRCULATED TELUGU DAILY Regd. No. A-4 VIJAYAWADA. ANDHRA PRABHA,

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA & CHITTOOR

"ఆంధ్రప్రభ" చందా వివరాలు

	అధికార నియుక్తులగు ఏజెంట్లుగల ప్రదేశాలలో	పోస్టుద్వారా
	రు. న.	రు. న.
ఒక నెలకు	2.40	2.65
3 నెలలకు	7.00	7.90
6 నెలలకు	14.00	15.50
సంవత్సరానికి	28.00	31.00

వరి పొట్టు నుంచి నూనె

లండన్, ఫిబ్రవరి 24:— వరిపొట్టునుంచి వంటలకు పనికి వచ్చే నూనెను ఉత్పత్తి చేయడానికి బ్రిటిష్ గయానాలో ఒక ఫ్యాక్టరీని నిర్మిస్తున్నారు. ఈ ఫ్యాక్టరీ నిర్మాణం ఈ సంవత్సరాంతం నాటికి పూర్తి కాగలదట. దానిలో సాలీనా 1,60,000 గాలన్ల వరినూనె ఉత్పత్తి కాగలదట.

సంపుటి: 28 సంచిక: 54 ★ విజయవాడ 25-2-1963 సోమవారం ★ 6 పేజీలు వెల: 7 నయాపైసలు

సింకియాంగ్‌లోని చైనీస్ అణుశక్తి కేంద్రంలో పెద్ద ప్రేలుడు

మరి ఆరుమాసాలవరకు అక్కడ పని కొనసాగకపోవచ్చునని తూర్పుజర్మన్ నిపుణుల వెల్లడి

పెకింగ్ తలపెట్టిన అణ్వాయుధ ప్రయోగం మరికొంతకాలం వాయిదా పడినట్టే

బెర్లిన్, ఫిబ్రవరి 24:— కమ్యూనిస్టు చైనాలోని అణుశక్తి పరిశోధనకేంద్రంలో ఇటీవల పెద్ద ప్రేలుడు సంభవించి విపరీతమైన నష్టం వాటిలినట్లు తూర్పుజర్మనీలోని అణుశాస్త్ర నిపుణులకు అందిన సమాచారాన్నిబట్టి తెలుస్తున్నది.

దీని ఫలితంగా చైనావారు ఈ కేంద్రంలో కొనసాగిస్తున్న అటంబాంబు నిర్మాణ కార్యక్రమానికి విఘాతం కలిగినట్లు భావించబడుతున్నది. ఈ నెల ఆరంభంలో ఈ ప్రమాదం సంభవించిందని అనుకుంటున్నారు.

తూర్పు యూరోపియనువర్గాల అంచనాలను బట్టి చూసినట్లయితే, చైనావారు మరొక ఆరు నెలలవరకు ఈ కేంద్రంలో నిర్మాణ కార్యక్రమాన్ని కొనసాగించలేక పోవచ్చు.

చైనావారు తలపెట్టిన మొట్టమొదటి అటంబాంబు ప్రయోగం, లోగడ నిపుణులంచనావేసినట్లు ఎప్పటికప్పుడేగాక, యింకా మరింత ఆలస్యం కావచ్చునని ఈ వర్గాలవారు అంటున్నారు.

సింకియాంగ్ రాష్ట్రంలోగల ఈ కేంద్రంలో రెండు అటమిక్ రియాక్టర్లు పనిచేస్తున్నాయి. వీటిలో ఒకటి 15 కిలోవాట్ల శక్తి కలది. రెండవది 10 వేల కిలోవాట్ల శక్తి కలది.

అమెరికాలో శిక్షణపొందివచ్చిన డాక్టర్ తియన్-హాయ్—చిన్ ఈ కేంద్రంలో అటంబాంబు నిర్మాణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.

సింకియాంగ్‌లోని ఈ కేంద్రాన్ని సోవియట్ యూనియన్ సహాయంతో చైనావారు 1958లో నిర్మించారు. 25 మంది సోవియట్ శాస్త్రజ్ఞులు దీనినిర్మాణంలో సహకరించారు. మాస్కో, పెకింగుల మధ్య సిద్ధాంత సంబంధమైన విభేదాలు తలెత్తడంతో సోవియట్ యూనియన్ తన నిపుణులను ఉపసంహరించింది.

ఇండియాపై తిరిగి దాడికి పెకింగ్ సన్నాహాలు

(మన విలేకరి)

లండన్, ఫిబ్రవరి 24:— చైనీస్ అధికారులు వెల్లడించే విషయాలను తీసుకోదగు వర్గాల విషయంలో భిన్నమైన వార్తలు వస్తున్నవి.

సిద్ధాంతాల విషయంలో రష్యాతో ఏర్పడిన విభేదాలను చైనా పరిష్కరించుకోదలచినట్లు కొన్ని వార్తలు సూచిస్తున్నప్పటికీ, కొన్ని వార్తలు శీతాకాలం ముగియగానే చైనా ఇండియాపై తిరిగి ముట్టడి జరపవచ్చునని సూచిస్తున్నవి.

చైనీస్ వైమానిక శాఖ 14 బి. ఓ. ఏ. సి. బ్రిటానియా—102 తరగతి విమానాలను సైనికుల రవాణా నిమిత్తం కొనదలచినట్లు 'సండే టెలిగ్రాఫ్' పత్రిక సూచిస్తున్నది.

చైనీస్ సైనిక, పౌర విమాన నిపుణులు ఒక నెలరోజులుగా ఈ విమానాలను పరిశీలిస్తున్నారు. చైనీస్ విదేశ వాణిజ్య శాఖ ఉపమంత్రి శ్రీ లుహసు—వాంగ్ బ్రిటిష్ వాణిజ్య శాఖాధ్యక్షుని ఆహ్వానంపై వచ్చేనెల లండన్ వెళ్లినపుడు 25 లక్షల స్టర్లింగ్ ఖరీదుచేసే ఈ విమానాలకు ఆర్డరిస్తారు.

మధ్య టిబెట్‌ను చైనీస్ సైనిక స్థావరంగా రూపొందించి సైన్యాలను గొనివస్తున్నారని, రోడ్ల నిర్మాణానికి టిబెట్‌యువకులను ఉపయోగించుకొంటున్నారని 'సండే ఎక్స్‌ప్రెస్' న్యూఢిల్లీ విలేకరి తెలుపుతున్నాడు.

టిబెట్‌లోని చైనీస్ సైన్యంలో పారాచూట్ దళాలు, మిగ్ ఫైటర్ బాంబర్ విమానాలు కూడా కలవట.

టిబెట్‌లో రోదసి పరిశోధన కేంద్రం

రాకెట నిర్మాణానికి చైనీస్ కమ్యూనిస్టుల సన్నాహాలు

డార్జిలింగ్, ఫిబ్రవరి 24:— కమ్యూనిస్టు చైనా టిబెట్‌లో ఒక రోదసి పరిశోధనకేంద్రాన్ని ఏర్పాటుచేస్తున్నట్లు నేడు ఇక్కడకు చేరిన విశ్వసనీయమైన వార్త తెలుపుతున్నది. టిబెట్ రాజధాని లాసాకు, చైనా సరిహద్దుకు మధ్యగల ప్రధాన రహదారికి చాలా దగ్గరగా వున్న ఈ పరిశోధక కేంద్రంలో భూమినుంచి ఆకాశంమీదికి ప్రయోగించదగు రాకెట్ల నిర్మాణానికి చైనీస్ సన్నాహాలు చేస్తున్నారని ఈ వార్త వివరిస్తున్నది.

బాగ్దాద్, ఫిబ్రవరి 24:— ఇరాక్ పోలీసులు నేడు మువ్వురు కమ్యూనిస్టు నాయకులను అరెస్టు చేశారనీ, మరొక నాయకుని తుపాకి యుద్ధంలో చంపివేశారనీ విశ్వసనీయవర్గాలవారు నేడు ఇక్కడ పేర్కొన్నారు.

ఇదే సమయంలో యింతవరకు ప్రక్క నగరంలో వున్న టాంకులు రాజధానికిలోతిరిగి బాగ్దాద్ వీధులలోనికి వచ్చాయి. ఇవి రప్పించబడిన కారణం తెలియలేదు. అయితే రంజాన్ మాసాంతంలో జరిగే విందు సందర్భంగానే రప్పించబడివుండవచ్చునని కొందరు పరిశీలకులు తలపోస్తున్నారు.

పోలీస్ మంత్రులతో ఆర్.కె. నెహ్రూ సమావేశం

వార్సా, ఫిబ్రవరి 23:— భారత ప్రభుత్వ విదేశాంగశాఖ సెక్రటరీ జనరల్ శ్రీ ఆర్. కె. నెహ్రూ నేడు పోలిష్ విదేశాంగ మంత్రి శ్రీ జోసెఫ్ వినివిక్జ్, విదేశ వాణిజ్య మంత్రి శ్రీ విటోల్డ్ ట్రాంపిజిన్స్కిని, సాంస్కృతిక మంత్రి శ్రీ టాడ్యాస్ జటిన్స్కిని కలుసుకొన్నట్లు పోలిష్ వార్తాసంస్థ పి. ఏ. పి. నేటి రాత్రి ప్రకటించింది.

పోలిష్ విదేశాంగ మంత్రి నేటిరాత్రి శ్రీ నెహ్రూ గౌరవార్థం ఒక విందుచేశారు. వార్సాలోని భారత రాయబారి శ్రీ శరణ్‌సింగ్‌జాదా ఈ విందుకు హాజరైనారు.



చిత్రజగత్తు!

'ఏంటిగురూ! దుక్కలాంటివాడివి... బక్కచిక్కిపోతున్నావ్!...'
'అఁ... ఈ మధ్య పెళ్లి అయిందిగా' ఇదివరకంటే స్వయంపాకం మరి!...

"చైనాతో పాకిస్తాన్ సరిహద్దు ఒప్పందాన్ని ఇండియా, అమెరికా, బ్రిటన్‌లు గర్హిస్తున్నాయి"

చెరకుపంట అభివృద్ధికి చర్యలు

ఢిల్లీ సమావేశంలో నిర్ణయాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24:— ప్రతి ఏటా 40 లక్షల టన్నుల పంచదార ఉత్పత్తికి అవసరమైన చెరకు పంటను ఆయుదుమండి పది సంవత్సరాలలో ఉత్పత్తిని పెంచే విషయమై పరిశీలిస్తారు. ప్రభుత్వం నిర్ణయించిన లక్ష్యాలకు అనుగుణంగా చెరకు పంట ఉత్పత్తి జరిగే అవకాశాలు ఉన్నాయి.

ఈ లక్ష్యాన్ని అందుకోవడానికి ప్రస్తుతం వున్న చెరకు పంటను కనీసం 50 శాతం పెంచవలసి వుంటుంది.

చెరకుపంట ఉత్పత్తిని పెంచడానికి ఢిల్లీలో ఇటీవల జరిగిన సమావేశంలో ఇకముందు తీసుకోవలసిన చర్యలు గురించి చర్చించారు. ఈ సమావేశాన్ని కేంద్ర ఆహారశాఖ కార్యదర్శి శ్రీ వి. శంకర్ ఏర్పాటుచేశారు.

పంచదార ఫ్యాక్టరీలు విడిగా స్వంతంగా చెరకుపంట పొలాలను ఏర్పాటు చేసుకోవాలని ఈ సమావేశంలో ఒక సూచన చేయబడింది. ఉత్తరప్రదేశ్, బీహార్, పంజాబు రాష్ట్రాలలో చెరకుపంట అభివృద్ధికి సాంద్ర వ్యవసాయ పద్ధతులను ప్రవేశ పెట్టాలని మరొక నిర్ణయం తీసికోబడింది.

ఉత్తర, దక్షిణ ఇండియాలలోని పంచదార ఫ్యాక్టరీలు అన్నిటికీ ఇకమీదట ఉత్పత్తిదారులు, ఫ్యాక్టరీ యజమానుల ప్రతినిధులతో అభివృద్ధి సమితులను ఏర్పాటు చేస్తారు. ఫ్యాక్టరీల సమీపంలో వున్న చెరకు పరిశోధన కేంద్రాల అధికారులు ఈ సమితులలో పనిచేస్తారు.

గోవా ఇండియాలమధ్య కస్టమ్సు నిర్బంధాల రద్దు

పాంజిమ్, ఫిబ్రవరి 24:— గోవా, డామన్ డయ్యూలకు, దేశంలోని యితర ప్రాంతాల మధ్యగల కస్టమ్సు నిర్బంధాలు రద్దు చేయబడినట్లు నేడు ఇక్కడ అధికార పూర్వకంగా ప్రకటించబడింది.

శ్రీ విశ్వనాథ సత్యనారాయణ 'విశ్వనాథ మధ్యాక్కరలు'కు కేంద్ర అకాడమీ బహుమతి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23:— కవిసామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ రచించిన "మధ్యాక్కరల"కు కేంద్ర సాహిత్య అకాడమీ బహుమతి లభించింది. 1959 నుండి 1961 వరకు మూడు సంవత్సరాలలోను ఎనిమిది భారతీయ భాషలలో వెలువడిన గ్రంథాలకు 1962 సంవత్సరపు బహుమతులను సాహిత్య అకాడమీ ప్రకటించింది.

సాహిత్య అకాడమీ కార్యవర్గం నేడు సమావేశమై ఈ బహుమతులను నిర్ణయించింది. సమావేశానికి ప్రధాని నెహ్రూ అధ్యక్షత వహించారు. శ్రీ నెహ్రూ అకాడమీ అధ్యక్షులయిన విషయం తెలిసినదే.

అయిదువేల రూపాయలు విలువగల రక్షణ బాండ్లు తామ్ర ఫలకంతోవున్న పేటికను బహుమతి పొందిన వారికి సమర్పిస్తారు.

మార్చి 31 వ తేదీన ప్రధాని నెహ్రూ స్వయంగా ఆయా గ్రంథకర్తలకు ఈ బహుమతులను అందజేస్తారు.

సాహిత్య అకాడమీ 1962 సంవత్సరపు బహుమతులను పొందిన గ్రంథకర్తల పేర్లు యివి:

(1) ఆనంద శంకర్‌రే—"జపానే" బెంగాలీ.
(2) ప్రొఫెసర్ వి.ఆర్. త్రివేది. ఉపయాస గ్రంథ్— గుజరాతీ భాషలో విమర్శక వ్యాసాల సంకలనం.
(3) దేవుడు నరసింహశాస్త్రి: "మహాక్షత్రియ" కన్నడం నవల.
(4) శ్రీ పి. వై. దేశపాండే: "అనామికాచి చింతానిక" మరాఠీ.
(5) శ్రీ బల్వంతగార్గి: 'రంగమంచ్' పంజాబీ భారతీయ నాటకకళపై రచన.
(6) శ్రీ పి. ఎ. సోమసుందరం: "అక్బరాయ్ చెమాయిల్" తమిళం.
(7) శ్రీ విశ్వనాథ సత్యనారాయణ "విశ్వనాథ మధ్యాక్కరలు" తెలుగు.
(8) అక్తారుల్ ఇమాన్: "యాదెన్" ఉర్దూ గేయాలు.

ఎగుమతి వస్తువుల రవాణా రేట్లు తగ్గించే సూచన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24:— ఎగుమతిచేసే వస్తువులలో చాల వాటికి రవాణా రేట్లను తగ్గిస్తూ త్వరలోనే రైల్వేశాఖ ఒక ప్రకటన చేయగలదని తెలుస్తున్నది. వస్త్రాలు, వేరుశనగనూనె, సైకిళ్లు, ఇంజనీరింగ్ పరికరాల రవాణా రేట్లను తగ్గించే అవకాశం వుంది.

ఇతర దేశాలలో వున్న ధరలకంటె మనదేశంలో ఈ వస్తువుల ధరలు చాల ఎక్కువగా వున్నందున రవాణా రేట్లను తగ్గించాలనే ఆలోచన కలిగింది.

తేయాకు, జనుము వస్తువుల ఎగుమతుల విషయంలో రవాణా రేట్లను తగ్గించాలనే ఆలోచనలేదు. ఎగుమతిచేసే వస్తువుల రవాణాపై అదనంగా విధించనున్న అయిదు శాతం సర్‌ఛార్జిని మినహాయించాలని రైల్వేశాఖ పరిశీలిస్తున్నది.

మనోవాక్కాయ కర్మలలో భారతదేశ సేవ చేయండి

విజయవాడకు రైల్వే ప్రమాదాల సంఘ సభ్యుల రాక

ఉద్యోగులనుండి సాక్ష్యం సేకరణ

విజయవాడ, ఫిబ్రవరి 24:— దక్షిణ రైల్వేలో వివిధ వర్గాలనుండి సాక్ష్యాన్ని సేకరించే నిమిత్తం రైల్వే ప్రమాదాల విచారణ సంఘం సభ్యులు నేటి ఉదయం ఇక్కడకు వచ్చారు. ఎనిమిదిరోజులపాటు వీరు అధికారులనుండి సాక్ష్యాన్ని సేకరిస్తారు.

కమిటీ అధ్యక్షుడు శ్రీ హెచ్. యస్. కుంజ్రూ, శ్రీ సత్యనరణ్, శ్రీ యస్. ఆర్. యస్. స్వామి రాలేదు. నేడు వచ్చిన కమిటీ సభ్యులలో శ్రీ జయపాల్‌సింగ్, శ్రీ టి. బి. విఠల్‌రావు, శ్రీ వి. యస్. నందా, శ్రీ డి. దత్, కార్యదర్శి శ్రీ పి. సి. శుక్ల వున్నారు.

నేడు రైళ్లను సురక్షితంగా నడిపించడానికి బాధ్యులయిన రైల్వే ఉద్యోగుల సాక్ష్యాన్ని కమిటీ సభ్యులు నమోదు చేశారు. సాక్ష్యాన్ని అందజేసిన వారిలో స్టేషన్ మాష్టర్లు, అసిస్టెంటు స్టేషన్ మాష్టర్లు, యార్డు మాష్టర్లు, పాయింట్స్‌మెన్, ట్రయిన్ ఎగ్జామినర్లు, వున్నారు. శ్రీ జయపాల్‌సింగ్ కమిటీ అధ్యక్షుడుగా వ్యవహరించారు.

రైల్వే సర్వీసునుండి పని విరమణచేసిన కొందరి సాక్ష్యాన్ని కూడా నేడు సేకరించారు. ఉదయం కమిటీ సభ్యులు విజయవాడలోని మార్షలింగ్ యార్డును పరిశీలించారు. కృష్ణా రైల్వే బ్రిడ్జిని కూడా వీరు దర్శించారు. డివిజనల్ సూపరింటెండెంటు శ్రీ సి. యస్. పరమేశ్వరన్ కమిటీ సభ్యులకు స్వాగతం చెప్పారు.

విజయవాడ డివిజన్‌లోని వివిధ శాఖల అధిపతులతో కమిటీ సభ్యులు చర్చలు జరిపారు.

ఏలూరులో భార్యపై హత్యాప్రయత్నం

ఆమె మరణించిందని భావించి భర్త ఆత్మహత్య

(మన విలేకరి)

ఏలూరు, ఫిబ్రవరి 24:— ఇక్కడ గాంధీ నగరంలో ఈ రాత్రి శ్రీ ముంగండ సీతారామయ్య అనే నాయీ బ్రాహ్మణుడు శ్రీమతి మహాలక్ష్మి అనే తన భార్య శిరస్సు ఖండించి పడిపోయిన కత్తెరతో ఆమెను పొడిచాడనీ, ఆమె చనిపోయిందని భావించి ఆ కత్తెరతోనే తాను ఆత్మహత్య చేసుకున్నాడనీ పోలీసుల ద్వారా తెలుస్తున్నది.

శ్రీమతి మహాలక్ష్మిని ఆస్పత్రిలో చేర్చి మరణ వాఙ్మూలం తీసుకున్నారు. ఆమె పరిస్థితి ప్రమాదకరంగా లేదని తెలియజేయబడింది.

రెండవ పట్టణ పోలీసు సబిన్‌స్పెక్టర్ శ్రీ యస్. నాగేశ్వరరావు దర్యాప్తు జరుపుతున్నారు.

పెకింగుకు భుట్టో పర్యటన పట్ల అమెరికా ఆందోళన

కాశ్మీర్ సమస్యపై పాక్ రాయబారితో శ్రీ డీన్‌రస్క్ సంభాషణలు

వాషింగ్టన్, ఫిబ్రవరి 24:— అమెరికా విదేశాంగమంత్రి శ్రీ డీన్‌రస్క్ నిన్నటిదినం ఇక్కడ పాకిస్తాన్ రాయబారి శ్రీ అజీజ్ అహమ్మద్‌తో కాశ్మీర్ సమస్యను గురించి గంటసేపు సంభాషణలు జరిపారు.

సంభాషణల వివరాలు వెల్లడించబడలేదు. విదేశాంగశాఖ అధికారులు ఎట్టి సమాచారాన్ని వెల్లడించడానికి నిరాకరించారు.

అయితే, చైనాతోను సరిహద్దు ఒప్పందంపై సంతకం చెయ్యడానికి పాక్ విదేశాంగమంత్రి శ్రీ భుట్టో పెకింగ్‌కు వెళ్లనున్నవిషయంవల్ల శ్రీ డీన్‌రస్క్ ఆందోళన వెల్లడించినట్లు అత్యంత విశ్వసనీయంగా తెలుస్తున్నది.

ఒప్పందంలోని వివరాలను గురించి అమెరికా ప్రశ్నించడంలేదని, కాకపోతే కాశ్మీర్ సమస్యపై వచ్చే నెలలోనే తిరిగి ఇండో-పాక్ సంభాషణలు ప్రారంభంకానున్న తరుణంలో శ్రీ భుట్టో పెకింగ్ పర్యటన తలపెట్టడం వాషింగ్టన్ వర్గాలలో ఆందోళన కలిగిస్తున్నదని అభిజ్ఞవర్గాలవారు అన్నారు.

చైనా—పాకిస్తాన్ ఒప్పందంలో పాకిస్తాన్ ఆక్రమణక్రింద గల కాశ్మీర్ ప్రాంతంకూడా చేరి వుంటుందికనుక కలకత్తాలో జరుగనున్న ఇండో-పాక్ సంభాషణలపై దీని ప్రభావం తప్పనిసరిగా ఉంటుందని ఈ వర్గాలవారు అన్నారు.

కాశ్మీర్ సమస్య పరిష్కారానికి ఇండియా—పాకిస్తాన్‌లు శక్తి వంచనలేకుండా తమ ప్రయత్నాలను కొనసాగించాలని అమెరికా కోరుతున్నదని పాక్‌రాయబారితో జరిపినసంభాషణల్లో దీనికి ఎంతమాత్రం విఘాతం కలుగరాదని విదేశాంగమంత్రి శ్రీ డీన్ రస్క్ పదే పదే నొక్కి చెప్పారనికూడా ఈ వర్గాలవారు అన్నారు.

చైనావల్ల ఇండియా, పాకిస్తాన్‌దేశాలు రెండింటికీ ప్రమాదం ఏర్పడిందని, కాశ్మీర్‌సమస్యపై విభేదాలను పరిష్కరించుకొనకపోయినట్లయితే ఉప ఖండరక్షణకై సాగుతున్నకృషికి తీరని ఆటంకం ఏర్పడుతుందని కూడా శ్రీ డీన్‌రస్క్ హెచ్చరించినట్లు ఈ వర్గాలవారు వెల్లడించారు.

పాక్-చైనా సరిహద్దు సంధికి అమెరికా, బ్రిటన్, ఇండియా ప్రాతికూల్యం: శ్రీ భుట్టో ప్రకటన

కరాచీ, ఫిబ్రవరి 24:— వచ్చేవారం పెకింగ్‌లో చైనాతో సరిహద్దు ఒడంబడికపై సంతకాలు చెయ్యడానికి పాకిస్తాన్ చేసుకొన్న నిర్ణయంపై ఇండియా, అమెరికా, బ్రిటన్‌లు తమ అభిప్రాయాలను పాకిస్తాన్ ప్రభుత్వానికి తెలియజేశాయి.

పాకిస్తాన్‌లోని ఇండియా హైకమీషనర్ శ్రీ జి. పార్థసారథి, అమెరికన్, బ్రిటిష్ రాయబారులు నిన్న పాకిస్తాన్ విదేశాంగ మంత్రి శ్రీ జడ్. ఏ. భుట్టో ఇక్కడకు రాగానే విడివిడిగా సమావేశాలు జరిపారు.

చైనాతో చేసుకొంటున్న ఒడంబడిక న్యాయసమ్మతమే అనీ, ఏ సరిహద్దు విషయంలో ఒడంబడిక జరుగుతున్నదో అది పాకిస్తాన్ ఆక్రమణలో వున్న కాశ్మీర్‌లోనిది కావడమే దీనికి కారణమని ఇండియా స్పష్టీకరించినట్లు విదితమవుతున్నది.

కాశ్మీర్‌పైన, అందుకు సంబంధించిన యితర అంశాలపైన సంభాషణలు కలకత్తాలో మార్చి 12 వ తేదీని ప్రారంభం కానున్న సమయంలోనే ఈ ఒడంబడికపై సంతకాలు చెయ్యడానికి తలపెట్టడంపట్ల అమెరికన్, బ్రిటిష్ రాయబారులు శ్రీ భుట్టోతో జరిపిన సమావేశాలలో తమ ఆందోళనను వ్యక్తం చేసినట్లు తెలియవస్తున్నది.

రాయబారాలద్వారా పరిష్కారం చేసుకోవాలని సూచించినది అమెరికా, బ్రిటన్‌లే కనుక యిప్పుడు చైనాతో చేసుకోనున్న ఒడంబడిక వల్ల భారతీయ ప్రతినిధుల కార్యభారం క్లిష్టం కావచ్చునని అవి భయపడుతున్నాయి.

(మిగతా 3 వ పేజీలో)

పెకింగ్‌కు శ్రీ భుట్టో పయనం

కరాచీ, ఫిబ్రవరి 24:— చైనాతో సరిహద్దు ఒడంబడికపై సంతకాలు చేయడానికై పాకిస్తాన్ విదేశాంగమంత్రి శ్రీ భుట్టో నేటి సాయంత్రం పెకింగ్‌కు బయలుదేరి వెళ్లారు. శ్రీ భుట్టో సోమవారం నాటికి పెకింగ్ చేరుకుంటారు.

చైనాకు చెందిన సింకియాంగ్, పాకిస్తాన్ ఆక్రమణలోవున్న ఆజాద్ కాశ్మీర్ సరిహద్దును నిర్ణయిస్తూ కుదుర్చుకొన్న ఒడంబడికపై బుధవారంనాడు కాని గురువారం కాని సంతకాలు జరుగుతాయి. శ్రీ భుట్టో వెంట మరి అయిదుగురు ప్రతినిధులు కూడా బయలుదేరి వెళ్లారు.

విమానంలో బయలుదేరే ముందు విలేకరులతో మాట్లాడుతూ ఇండియాతో కాశ్మీర్ వివాదం పరిష్కారమయ్యేవరకు ఈ ఒడంబడిక తాత్కాలికంగానే వుంటుందని శ్రీ భుట్టో పేర్కొన్నారు. కాశ్మీర్ వివాదపరిష్కారమయిన తరువాత కాశ్మీర్‌పై సార్వభౌమాధికారం గల దేశం చైనాతో ఒడంబడికను చేసుకోవచ్చునని అన్నారు.

ఆంధ్రప్రభ శోభకృత్ పంచాంగం

ఎప్పటివలెనే ఈ సంవత్సరంకూడ శ్రీ గురు భాస్కరాచార్య జ్యోతిష సిద్ధాంతి కంభం సుబ్రహ్మణ్య శాస్త్రిగారి కుమారుడు కే. ఎస్. రామమూర్తి శర్మ సిద్ధాంతిగారిచే గుణింపబడిన శోభకృత్ నామ సంవత్సర పంచాంగమును సర్వాంగ సుందరముగా ప్రకటించుచున్నామని తెలుప సంతోషిస్తున్నాము. కాపీలు మార్చి మొదటివారములో అమ్మకమునకు సిద్ధమగును. కాపి వెల నాలుగు అణాలు.

ఆంధ్రప్రభ పాఠకులు, తదితరులు తమకు కావలసిన కాపీలను ముందుగా మా ఏజంట్లవద్ద రిజర్వుచేయించుకొనండి.

మా ఏజంట్లు వారి ఇండెంట్లను వెంటనే పంపవలసిందిగా కోరబడుతున్నారు.

మేనేజరు.
ఆంధ్రప్రభ, విజయవాడ.

ఇటీవల జరిగిన కలకత్తా ఆంధ్రసాహిత్యపరిషత్తు వార్షికోత్సవం సందర్భంలో కేంద్ర రేడియో-సమాచార శాఖామంత్రి డాక్టర్ బి గోపాలరెడ్డిగారు కవిసమ్రాట్ విశ్వనాథ సత్యనారాయణగారిని పుష్పకిరీటంతో సత్కరించినప్పటి చిత్రం

చదవాలి - సుఖపడాలి!

దాంపత్య జీవితంలో బంధాలను, వాటియొక్క వాటి నివృత్తిసాధనలను ప్రముఖ డాక్టర్లు కనుగొన్న మంచి సులభ దారులు, "జీవిత రహస్యాలు" పుస్తకంలో ఉన్నాయి. ఇంకా అందులో ఒక పంటు రాతుకు 80 సంతుల రక్తం నష్టమవుతుందనేది అబద్ధమని ఎలా నిరూపించారు, వీర్యాల పటుత్వపు వ్యాకులతలు, వాటితో 'స్త్రీలవల్ల, బుద్ధ, సరిబీజాలు, సుఖవ్యాధులు, స్వప్నస్ఖలనాలు రాకుండా, తీసుకోవలసిన జాగ్రత్తలు, దాంపత్య జీవితాన్ని ఆనందమయం చేసుకోవడానికి, శిశు పెంపకాన్ని అవటానికి, యింకా వివా జీవితంలో వెంటనే తెలుసుకోవలసిన అనేక సంగతులు "జీవిత రహస్యాలు" అనే ఈ తెలుగు పుస్తకంలో ఉన్నాయి. వెల రూ 3—50. పోస్టు ఖర్చు ఉచితం. ఈ క్రింది చోట దొరుకును: దేశసేవ ప్రచురణలు, అశోక నగరు, ఏలూరు ఆంధ్రకు వ్రాస్తే వి. పి. పోస్టు ద్వారా పంపబడును.

తస్సక వాడండి
పరిమళ సంపూర్ణమైన
నూర్జహాన్
సెంట్స్, హెయిర్ ఆయిల్స్
బ్రిలియన్ టైన్ & టాల్కం పౌడర్లు

వేకో
వికో వజ్ర దంత టాబ్లెట్
ఇదువులో మెరిపెట్టేదు. అన్ని మెడికల్ షాపులలో, కిరానా కొట్లలో దొరకును.
ఇండియన్ డ్రగ్ కంపెనీ విజయవాడ-2

అప్పు తీసుకొనండి
రు 250 నుంచి రు 10,000 వరకు స్వంత పూచీమీద, పెండ్లికి, వ్యాపారానికి, యింటికి, కారుకు, స్కూటరు వగైరాలకు స్వంత పూచీలమీద అప్పు తీసుకొని సులభమైన నెలసరి వాయిదాలలో తీర్చండి. ఉచిత ప్రాస్పెక్టసుకు యింగ్లీషులో గాని హిందీలోగాని వ్రాయండి.
KUBER FINANCE (P) LTD.,
(K-42), Amritsar-5.

THE ONLY REPLY TO FOREIGN MAKE

manufacturers of
M. S. ROLLING SHUTTERS, GEAR & ELECTRICAL ROLLING SHUTTERS, ROLLING GRILLS & COLLAPSIBLE GATES
with required magnificent special arrangements.
SARVODAYA ROLLING SHUTTERS & ENGINEERING WORKS
[illegible]char, Relief Road, AHMEDABAD-1.
Phone 20861 - Gram: STEELROLL
డిస్ట్రిబ్యూటరు:
శ్రీనివాస ఇంజనీరింగ్ కార్పొరేషన్,
పవర్ పేట, స్టేషన్ రోడ్డు,
ఏలూరు (ప. గో. జిల్లా)

'ప్రెసిడెంటు పట్టయ్య' ప్రదర్శనం

నెల్లూరు, ఫిబ్రవరి 21:— శ్రీ కొండేటి సుబ్రహ్మణ్యం తాము రచించిన సాంఘిక నాటకం "ప్రెసిడెంటు పట్టయ్య" శ్రీ ఆర్. ఎల్. రెడ్డికి కృతిసమర్పణచేశారు. ఈ సందర్భంలో నెల్లూరు పురమందిరంలో సభ జరిగింది.

ప్రభుత్వ ట్రెయినింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. గోపాలకృష్ణమూర్తి సభకు అధ్యక్షత వహించారు.

కావ్యకర్త శ్రీ జి. సి. కొండయ్య గ్రంథాన్ని ఆవిష్కరిస్తూ, నాటక యితివృత్తంలో పంచాయతీ అధ్యక్షుని అహంకారం స్వార్థపరత్వం చిత్రింపబడినవని, యివి మానవ సహజ దౌర్బల్య లక్షణాలేనని చెప్పారు.

డాక్టర్ గోపాలకృష్ణమూర్తి గ్రంథాన్ని గురించి పరిచయ వాక్యాలు పలికారు.

శ్రీయుతులు సి. వి. ఎల్. నరసింహారావు (హెడ్ మాస్టర్, సెయింటు పీటర్ హైస్కూలు) బి. గురవారెడ్డి (లెక్చరర్, వి. ఆర్. కాలేజి) ఎర్రపల్లి వెంకటేశ్వర్లు, ఎ. రామిరెడ్డి ప్రసంగించారు. పిమ్మట నెల్లూరు ఆర్టిస్ట్సు ఫెడరేషన్ వారు నాటకాన్ని ప్రదర్శించారు.

శ్రీ విశ్వనాథ సత్యనారాయణకు సన్మానం

ఆహ్వానసంఘ నియామకం

ఖమ్మం, ఫిబ్రవరి 22:— శ్రీ విశ్వనాథ సత్యనారాయణకు ఖమ్మంమెట్టులో ఘనసన్మానం జరిపేనిమిత్తం ఖమ్మం జిల్లాపరిషత్ అధ్యక్షులు శ్రీ జలగం వెంగళరావు అధ్యక్షతన స్థానిక పుర ప్రముఖులతో ఆహ్వానసంఘం ఏర్పాటు గావించబడినది. సభకు ఖమ్మం కళాశాల ఆంధ్రోపన్యాసకులు శ్రీ యడవల్లి ఆదినారాయణ అధ్యక్షత వహించారు.

ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ జె. వెంగళరావు, ఉపాధ్యక్షులు:పార్లమెంటుసభ్యులు శ్రీ కోట పున్నయ్య, గెల్లా కేశవరావు, కోశాధ్యక్షులు శ్రీ ఆర్వపల్లి బాలకృష్ణయ్య, కార్యదర్శి: శ్రీ హీరాలాల్ మోరియా, సహాయకార్యదర్శులు: శ్రీ పెండ్యాల యజ్ఞనారాయణ, శ్రీ కొలిపాక మధుసూదనరావు, అయ్యదేవర రామచంద్రరావు.

అచ్యుతాపురంలో గురజాడ శతజయంతి సభ

రాజానగరం, ఫిబ్రవరి 20:— తూర్పుగోదావరిజిల్లా కోరుకొండ పంచాయతీ సమితికి చెందిన అచ్యుతాపురంలో 17వ తేదీన, శ్రీ గురజాడ అప్పారావు శతజయంత్యుత్సవం జరపబడింది.

ఈ సందర్భంగా జరిగిన సభకు పంచాయతీ ప్రెసిడెంట్ శ్రీ గుర్రాల సూర్యారావు అధ్యక్షత వహించారు. అభ్యుదయ సమితి కార్యదర్శి శ్రీ దేశం గోవిందరాజులు, డాక్టర్ కె. వి. రమణమూర్తి ప్రభృతులు ఆంధ్రసారస్వతానికి శ్రీ గురజాడ చేసినసేవకు తమభక్త్యంజలి ఘటించారు.

ప్రారంభంలో అభ్యుదయసమితి అధ్యక్షులు శ్రీ వి. ఎస్. ప్రకాశరావు స్వాగతం చెప్పారు. శ్రీ దిడుసాగి గాంధి వందన సమర్పణ చేశారు.

జాతీయ విపత్కర పరిస్థితిలో సాంఘిక సేవా సమీకరణ

దేశంలో జరుగుతున్న సాంఘిక సేవాకార్యక్రమాలు స్వేచ్ఛందంగా నడుస్తున్నవికావడం చేత ఆయా ప్రాంతాలలోని అవసరాలను బట్టి, ప్రజలలో చైతన్యాన్నిబట్టి, కార్యకర్తల ఉత్సాహ సామర్థ్యాలనుబట్టి, వివిధ పద్ధతులలో నడుస్తున్నాయి. వీటికొక సమన్వయాన్ని కలిగించి సుసంఘటితమైన విధానాలలో నడపడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది గత పదిహేను సంవత్సరాలనుంచి.

నేటి జాతీయ విపత్కర పరిస్థితిలోసాంఘిక సేవయొక్క ప్రాముఖ్యత ఇనుమడించింది.కార్యకర్తలు కూడా ఇనుమడించాయనడంలో సందేహం లేదు.

ఈ పరిస్థితులలో సాంఘికసేవాకార్యక్రమాలు ఎలావుండాలి? చైనా దురాక్రమణ కారణంగా మన దేశానికి ఒక హెచ్చరిక, ప్రజలలో ఒక నూతన చైతన్యం కలిగాయి. వారి అంతరాంతరాలలో దేశభక్తి, స్వార్థత్యాగం, జాతీయాభిమానం మొదలైన ఉత్తమభావాలు, కులమత భాషా ప్రాంతీయ సంకుచితభావాలను ఛేదించుకొని వెలువడ్డాయి. స్వాతంత్ర్యం తరువాత జాతి నంతటినీ ఏకం చేసిన సంఘటన ఇదొక్కటేననవచ్చు. ఆసేతుహిమాచలపర్యంతం దేశ ప్రజలలో జాతీయ భావం మెదలుతున్నది.

ఈ పెల్లుబికిన జాతీయతాభావానికి ఒకదారి చూపి, ఐక్యం ఏర్పరచి వాటివల్ల సత్ఫలితాలను సాధించవలసిన తరుణం ఇదే. ఈ ఉత్సాహం చల్లారకుండానే తిరిగి సంకుచితభావాలు మొలకెత్తకుండానే, ఈ జాతీయతాభావం సుస్థిరంగా నిలిచిపోయేటట్లు, మిగతావానికన్నా ప్రాముఖ్యంగా నిలచేటట్లువుండవలసిన శుభసమయం ఇది. నలభైకోట్ల జనాభాను పటిష్టమైన, శక్తివంతమైన జాతిగా నిర్మించడానికి ఇది మంచి అవకాశం.

ఈ అవకాశాన్ని ఉపయోగించి భారత జాతిని ఉత్కృష్టమైన జాతిగా తయారుచేయడంలో సాంఘిక సేవాసంస్థలు నిర్వహింపవలసిన పాత్ర ఎంతైనా ఉన్నది.

యుద్ధం చేస్తున్న సైనికులకు అవసరమైన వెచ్చటిదుస్తులు తినుబండారాలు, చదువుకునేందుకు పుస్తకాలుమొదలైనవాటి సేకరణ మొట్టమొదటి కార్యక్రమం. సైనికులకు బహుమతులు పంపాలని ఎందరో ఉవ్విళ్ళూరుతున్నారు. ఎన్నోన్నోకానుకలు పంపుతున్నారు కూడా. అయితే ఏ కానుకలు పనికివస్తాయో, ఏవేవివారికి పంపడానికి అనువుగా ఉంటుందో ప్రజలందరికీ తెలియదు.

దుస్తులైతే 6 అడుగుల 6 అంగుళాలనుండి 6 అడుగుల పొడవువారికి సరిపడే కొలతలు కావాలి. తిను బండారాలు పాడిపొడిగాఉన్నవి, చాలాకాలం నిలవ వుండేవి కావాలి.పుస్తకాలయితే గాయాలు తగిలి ఆసుపత్రిలో చికిత్సపొందే వారికి మనస్సుకు ఆహ్లాదకరంగా, కాలక్షేపానికి పనికివచ్చేవిగా ఉండాలి. మనకి అక్కర్లేని సామాను వారికి పంపడంకాకుండా మనకి ఉన్నవాటిలో మంచివి, ఉపయోగకరమైనవి, బహుమతిగా ఇవ్వడానికి పనికివచ్చేవిగా ఉండాలి. ఈ విషయాలు ప్రజలకు తెలియజెప్పి వారినుండి సేకరించి మిలటరీఅధికారులకు వీటిని అందజేయడం సంఘాలు చేయగలవు, చేయాలి.

తరువాత కర్తవ్యం యుద్ధరంగంలో ఉన్న జవానులతాలూకు బంధువుల ఎడ మనము నెరవేర్చవలసిన బాధ్యత. అంతా యుద్ధరంగానికి పోలేరు. వయస్సు, ఆరోగ్యం, శిక్షణ,ధైర్యం, స్థైర్యం, నిబ్బరం ఇన్నీ ఉండాలి యుద్ధం చేయడానికి. ఇన్నీ కలిగిన మన యువకులు యుద్ధరంగంలో ఉన్నారు. అయితే వారికి భార్యా బిడ్డలు, తల్లిదండ్రులు, ఇతరబంధువులు ఉంటారు. యుద్ధంలోతమకి ఏమైనా జరిగితే తమవారి సంగతేమిటా అనే విచారం, ఆలోచన వారికి కలగడం సహజం. దేశమంతా వారి త్యాగాన్ని గుర్తించి, వారి కుటుంబాలకు తగిన సదుపాయాలు చేస్తుందనే ధైర్యాన్ని, విశ్వాసాన్ని వారికి కలిగిస్తే, వారు ఏ ఆందోళన లేకుండా, మరింత నిబ్బరంగా యుద్ధరంగంలో తమ కర్తవ్యాన్ని నెరవేర్చ కలుగుతారు. ఇది ప్రజల కనీస కర్తవ్యం. ఈ కర్తవ్యాన్ని ప్రజలకు తెలియపరచి, వారు తమ బాధ్యతను నెరవేర్చుకొనేట్లు చేయడంలో సేవాసంస్థలు కృషిచేయాలి. సైనికులకుటుంబాల వివరాలు రాష్ట్రస్థాయిలో హైద్రాబాదులోను, జిల్లా స్థాయిలో ప్రతిజిల్లాలోను, సైనికులు, నావికుల సంఘాల నుండి లభిస్తాయి. వాటిని తెలుసుకొని ఆ కుటుంబాల వద్దకువెళ్లి వారి స్థితిగతులు కనుక్కొని సహాయం కావలసిన స్త్రీలు, బాలురు, వృద్ధులు, అందరకు సముచితమైన సహాయం చేయాలి. వృద్ధులకు వృద్ధాప్య పేటలు, చదువుకొన్నస్త్రీలకు వృత్తి శిక్షణ, ఉద్యోగాలు, చదువురానిస్త్రీలకు సంక్షిప్త విద్యా ప్రణాళికల ద్వారా విద్యా బోధన, పిల్లలకు ఉచిత విద్య, ఉచితవేతనాలు, సెలవు శిబిరాలు, అవసరమైతే అనాథశరణాలయాలలో ఆశ్రయం మొదలైనవి కలుగజేయాలి. సైనికుల కుటుంబాలతో సన్నిహితసంబంధం ఉంచుకొని, వారివారికి కావలసిన సదుపాయాల వివరాలను సేవాసంస్థలు తెలియపరచితే కేంద్ర సాంఘిక సంక్షేమసంస్థ వారి కోరకు ప్రత్యేకపథకాలనుమంజూరుచేస్తారు. అలాగే ప్రభుత్వ, ప్రభుత్వేతరసంస్థలన్నింటిలో జవానుల కుటుంబాలలోనివారికి ముందుగా ప్రవేశము దొరుకుతుంది. ఈ సదుపాయాలను జవానుల కుటుంబాలు పొందేటట్లు చేయుటలో సేవాసంస్థలు ఎంతో కృషిచేయాలి.

సేవా సంస్థలు నిర్వహింపగల ముఖ్యమైన బాధ్యత మరొక్కటున్నది. యుద్ధానికి సహాయం చేయడమంటే యుద్ధంలో పోరాడడమే కాదు, వారి కుటుంబాలకు సహాయం చేయడమేకాదు, ప్రతివ్యక్తి తానున్న ప్రదేశంనుండి, తాను చేస్తున్న పనిద్వారానే యుద్ధానికి తోడ్పడగలడు. ఇదెలా

"జాతీయ విపత్కర పరిస్థితిలో దేశం స్థైర్యముగా నిలబడడానికి తోడ్పడేవి అనేకసంపద, సర్వశిలాలు, వంటలు, దేశం స్వయంసమృద్ధమైనంతే, జాతిలో జీవనంనించే, వన్నెల్ని విపత్కర పరిస్థితిని ఎదుర్కోవలసి వస్తేనా బయటపడుతుంది. ఇది గ్రహించితే ప్రజలు సంతోషంతో వంటి పనిచేసి పంటలను, సర్వశిలాలను పెంపొందించ గలరు. ఈ భావాలు ప్రజలలో విరివిగా ప్రచారంచేసి వారితో నిలువకుండాపోయేలాగు పనిచేయడానికి సేవాసంస్థల కన్న సమర్థులైనవారెవ్వరు? ఒక అంగుళం స్థలం వృథాపోకుండా కూరగాయలు, పంటలను పండించాలి. మిల్లులలో, ఫ్యాక్టరీలలో వృథాకలహాలు, సమ్మెలు లేకుండా ప్రత్యేకంగా వస్తువులను తయారు చేయాలి, శాస్త్రవిజ్ఞానం పెంపొందాలి.

అలాగే ప్రతివ్యక్తి తన కుటుంబాన్ని,తనను పోషించుకోడానికే కాలాన్నంతా వెచ్చింపకుండా, రోజుకు కొన్నిగంటలు, నెలకు కొన్ని రోజులు దేశాభివృద్ధి కార్యక్రమాలకోసం వినియోగించటం అలవాటు చేసుకోవాలి.ఇది ప్రతివ్యక్తి చేయదగిన కనీస త్యాగం.

ఈత్యాగభావాన్ని పురికొల్పడానికి సేవా సంస్థలు నిర్విరామంగా కృషిచేయాలి. ప్రభుత్వ సహాయంతో ఒక దేశవ్యాపిత కార్యక్రమాన్ని ప్రారంభించి దానికోసం ప్రజలందరి సహకారాన్ని, శ్రమదానాన్ని సంపాదించాలి, గ్రామీణ వృద్ధింపజేసే పథకాలకు పూర్తి సహకారాన్ని ఇవ్వాలి.

పాడిపంటల్ని వృద్ధి చేయడంతోనే మన బాధ్యత పూర్తికాదు. వాటిని పొదుపుగా వాడుకుంటూ, ఎక్కువభాగాన్ని యుద్ధావసరాలకుపదిలేయాలి. ప్రతి చిన్న విషయంపై ధ్యాసఉంచి, పొందికగా వాడుకొంటే వస్తువుల వినియోగం తగ్గకమానదు. యుద్ధానికి సహాయకరం కాకమానదు.

ప్రజలలో, మారుమూల ప్రాంతాలలో నివసిస్తున్న గ్రామీణులలో ఇలాంటి భావాలు ప్రచారం చేయడానికి తగు సాధనాలు సాంఘిక సేవా సంస్థలకు ఉన్నట్లు ఇంకొకరికి లేవు. పెందుకంటే సమాజంలోని సంకుచిత భావాలను పోగొట్టి, వివాహభావాలను, అభ్యుదయభావాలను కలిగించడానికి వారు కంకణం కట్టుకున్నారు. వారికి ఇదివరకే ఇలాంటి విషయాలలో అనుభవం వున్నది.

నేడు ముఖ్యంగా కావలసినది భావవిప్లవం. రక్షణనిధికి కొంత విరాళంఇచ్చి, ఒకసారి రక్తదానంచేసి 'నైనికులకుపుస్తకాలో', తిను బండారాలో బహుమతులలో పంపించి, ఎంతో త్యాగంచేశామని ఎవరైనా అనుకొంటే, వారుచేసిన పనులు మంచివే అయినా, మరిభావాలు మాత్రం సరిగాలేవు అనుకోవాలి. ఇది ఒకదం ఎవరికోసం చేస్తున్నదికాదు. ఇతరులను ఉనితంగా సహాయంచేస్తున్నదికాదు. స్వరక్షణకోసం, స్వగౌరవం నిలబెట్టుకోవడానికి, జాతి గౌరవాన్ని పెంపొందించుకోడానికి ఖర్చు చేస్తున్నామని ప్రతివారు భావించాలి. తాము పెట్టిన ఖర్చులన్నింటిలోను దేశరక్షణ కోసం చేసే ఖర్చు ఉత్తమోత్తమమైనది గ్రహించాలి. మాతృదేశ ఋణాన్ని తీర్చుకోడానికి సామాన్యులందరకూ సాధారణంగా అవకాశాలురావు. ఈ వచ్చిన మహదవకాశాన్ని వినియోగించుకొని ధన్యులవుదామని పౌరులంతా భావించేంతవరకు సేవా సంస్థలు తమ కృషిని సాగిస్తూనే ఉండాలి.

శ్రీమతి ఏ. శ్యామలాదేవి

[ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంఘిక సంక్షేమసలహామండలిఅధ్యక్షురాలు]

'సాంఘిక, నైతిక ధర్మ నిర్వహణకు తోడ్పడాలి

గాంధీపురం బేసిక్ ట్రెయినింగ్ స్కూలు వార్షికోత్సవంలో హితవు

గుడివాడ, ఫిబ్రవరి 21:— గాంధీపురంలోని ప్రభుత్వ బేసిక్ ట్రెయినింగ్ పాఠశాల తృతీయ వార్షికోత్సవం గుంటూరు విద్యాశాఖ రీజినల్ డైరెక్టరు శ్రీ పి. ఆదినారాయణ అధ్యక్షతన 18వ తేదీని జరిగింది. శ్రీ సాధు సుబ్రహ్మణ్యం వతాకోత్సవం చేసినపిమ్మట పశ్చిమ గోదావరిజిల్లా విద్యాశాఖాధికారి శ్రీ యు. సత్యనారాయణచౌదరి సభను ప్రారంభించారు. బేసిక్ విద్యావిధానం మానవునిలో సాంఘిక, నైతిక, ఆధ్యాత్మిక విలువలను ప్రతిబింబింపజేసే అద్దంలాంటిదనీ, విద్యార్థులు శ్రమపడి పనిచేసినప్పుడే ఆనందం, తృప్తి, అనుభవం కలుగుతాయని అన్నారు.

అధ్యక్షులు మాట్లాడుతూ ఈ విద్యాలయం బేసిక్ విద్యావిధానమునకు అనుగుణంగా గ్రామీణ వాతావరణంలో ఏర్పాటుచేయబడిందని కాని, చిన్న రకు మంచినీటివంటి కనీససౌకర్యంకూడా లేకపోవటంవిచారకరమనీ, గ్రామపెద్దలు జిల్లాలోని దాతలుపాఠశాలవురోభివృద్ధికితోడ్పడాలనికోరారు. 1962 లో నాటికి 95 శాతం పరీక్షలలో ఉత్తీర్ణులైనందుకు ఉపాధ్యాయబృందమును, విద్యార్థులను అభినందిస్తూ తమ పట్టుదల సడలకుండా పనిచేయా అన్నారు.

ఈ విద్యావిధానంవల్ల విదేశాలలో భిన్నాభిప్రాయాలుకలవనీ, దీని మూలసూత్రాలు పరిశీలించి ఆలోచిస్తే దాని ఉత్కృష్టమైనవని, ప్రణాళిక ఆశయంకూడా అదేననీ, మనదేశం ఆర్థికంగా,వ్యావసాయికంగా,పారిశ్రామికంగా అభివృద్ధి చెందినప్పుడు, ఆ ఫలితాలు సామాన్యమానవునికి కలిగినప్పుడు, ఈ విద్యావిధానములోని ప్రయోజనము కనపడుతుందన్నారు. ఈ విధానంలో విద్యార్థులు బోధకులు ఎంతో సహనంతో సమష్టిగా వ్యవహరించాలని, లేకపోతే వాతావరణం కలుషితమవుతుందన్నారు.

ప్రధానోపాధ్యాయులు శ్రీ కె. యస్. వి. యం. ప్రసాదరావు పాఠశాల వార్షిక నివేదిక చదివారు. స్కూలుకు మంచిరోడ్డు ఫర్లాంగు దూరంనుండి విద్యార్థులు కావిళ్ళతో మోసుకు రావలసివస్తున్నదన్నారు.

డాక్టర్ త్రిపురనేని వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పాఠశాలలో సరియైన వసతి సౌకర్యం లేకపోవటంవల్ల విద్యార్థుల ఆరోగ్యానికి భంగం కలుగుతుందన్నారు. సెక్యులర్ స్టేట్ అనదమే గాని యింకా కులమత వివక్షతలేటన్నూనే ఉన్నాయని, ఇవి రాజకీయవేత్తల స్వప్రయోజనాలకు ఉపయోగపడుతున్నాయనీ యీ పరిస్థితిలో సామాన్య ప్రజల సామాజిక ఆర్థిక స్థాయిలు పెరగట మనేది దూరమైన విషయమనీ, ఆధ్యాత్మికచింతతోపాటు శాస్త్రీయ దృక్పథం కూడా అలవరచుకొని అన్యదేశాలతోపాటు ముందడుగు వేయకపోతే ప్రజలకు దేశానికి తీరని అపకారం కల్గుతుం దన్నారు.

రిటైర్డు ప్రధానోపాధ్యాయులు శ్రీ యస్. వి. యల్. నరసింహాచార్యులు విద్యార్థులు గమనించవలసిన ముఖ్యవిషయాలను సూచించారు. అంగలూరు ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని శ్రీమతి రాజ్యలక్ష్మమ్మ యీ విద్యావిధానం మానవత్వం కలిగిన మనిషిని తయారు చేస్తుందనీ, అదేలోకకల్యాణమునకు పునాది అని అన్నారు. శ్రీ సాధు సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో వ్యవహరిస్తే అమరత్వం పొందవచ్చని బాపూజీ ఆశించినట్లు విద్యార్థులు ఉత్తమ సమాజ నిర్మాణానికి కారణభూతులు కాగల రన్నారు.

ఆటలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతు లొసంగిన పిదప విచిత్ర వేషములు 'పాండవ ఉద్యోగం' లో మొదటిరంగం, 'దొంగ', 'మానవుడు' నాటికలు ప్రదర్శించారు.

ఎర్రగడ్డ ఆస్పత్రి సిబ్బందికి గృహవసతి

హైద్రాబాద్, ఫిబ్రవరి 24:—ఎర్రగడ్డ యీఆస్పత్రి సిబ్బందికి గృహాలు నిర్మించడంలో జరుగుతున్నఅనవసరజాప్యాన్ని నివారించి ఆకార్యక్రమాన్ని వెంటనేతమలు చేయవలసిందిగారాష్ట్ర భవననిర్మాణశాఖమంత్రి శ్రీ ఎం. ఎం. హాషిమ్ ఆలీఖాన్ నిన్న ఉత్తర్వులు జారీచేశారు. పబ్లిక్ వర్క్సుశాఖ ఇంజనీర్లతో కలసి ఆయన నిన్న ఆస్పత్రులను సందర్శించారు.

సాంఘిక సంక్షేమ దినోత్సవం

ఆంధ్రయూనివర్సిటీ ఆధ్వర్యంలో

విశాఖపట్నం, ఫిబ్రవరి 24:— ఆంధ్రా యూనివర్సిటీ సాంఘిక విద్యాశాఖ, జాలరిపేట కమ్యూనిటీ కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం సాంఘిక సంక్షేమదినోత్సవం జరిగింది.

సాంఘిక సంక్షేమశాఖమంత్రి శ్రీ యం. ఆర్. అప్పారావు, రాష్ట్ర సాంఘికసంక్షేమబోర్డు అధ్యక్షురాలు శ్రీమతి శ్యామలాదేవి సమావేశం ఆశయాలను ఆశీర్వదిస్తూ సందేశాలు పంపారు.

ఆచార్య యం. వి. మూర్తి సభ కధ్యక్షత వహించారు. వ్యక్తి సౌభాగ్యానికి, అభివృద్ధికి స్వయంకృషి స్వర్ణసోపాన మని ఆయన వక్కాణించారు.

ప్రసిద్ధ సంఘ సేవక శ్రీమతి కమల బయంకర్, వెనుకబడిన తరగతుల సదాచారములవరకు కాని, స్థాపును పాటించి అభ్యున్నతికి పురోగమించాలని హితవు చెప్పారు. ఈమే సభను ప్రారంభించారు.

వేద యుగంనుండి వస్తున్న సాంఘికసేవ చరిత్రను ఆంధ్రయూనివర్సిటీ అధ్యాపకుడు శ్రీ బి. వి. ఎస్. పాత్రుడు సమీక్షించారు.

శ్రీయుతులు బి. జి. యం. ఎ. నరసింగరావు, కంచర్ల శ్రీరామమూర్తి (యం. ఎల్.ఎ.) ఎన్.అప్పలనాయుడు, యాదగిరి,కుమారి పుష్పకుమారి, ప్రభృతులు ప్రసంగించారు. శ్రీ చింతా వెంకటేశ్వర్లు కృతజ్ఞత చెప్పారు.

సిరిపురం వనితా మండలిలోను వాల్తేరు ప్రాథమిక పాఠశాలలోను కూడ యీ ఉత్సవాలు జరిగినాయి. (మ. వి.)

విద్యాపోషణకు విజయనగరసంస్థానం కృషి

మహిళాకళాశాల వార్షికోత్సవంలో ప్రముఖుల ప్రశంసలు

విజయనగరం, ఫిబ్రవరి 24— స్థానిక మహారాజామహిళాకళాశాల ఎ. యు. ఎస్. యూనియన్ నాటక సంఘాల అమంత్రణోత్సవం లక్ష్మీవారం జరిగింది. డాక్టరు ఎం. రామమోహనరావు నేడు వైద్యంలో జరుగుతున్న పరిశోధనలగురించి, అభివృద్ధిని గురించిప్రసంగించారు. శస్త్ర చికిత్సలో జరుగుతున్న ప్రగతిని గురించి ముఖ్యంగా నిరోధానికి టీకాల ఆవశ్యకతను గురించి కూడ ఆయన వక్కాణించారు.

స్థానిక స్టేటు బ్యాంకి ఏజంటు శ్రీ సి. ఎస్. ప్రకాశరావు సభ కధ్యక్షతవహించారు. విద్యాభివృద్ధికి సదా మహారాజావారి కుటుంబంముఖ్యంగా శ్రీ పి. వి. జి. రాజ చేస్తున్న కృషిని ఆయన అభినందించారు. కాలేజీకి రు116—లు ఆయన విరాళమిచ్చారు.

కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీమతి జి. లక్ష్మి నరసమ్మ నివేదిక చదివారు. కాలేజీ అభివృద్ధికి మహారాజావారు చేస్తున్న సాయాన్ని ఆమె అభినందించారు.

పోటీలలో నెగ్గినవారికి శ్రీ ప్రకాశరావు బహుమతులందించారు. ఇంగ్లీషు, హిందీ, తెలుగు నాటికల ప్రదర్శన జరిగినవి.

కుమారి జి. పుష్ప (యూనియన్ ప్రెసిడెంట్) వందన సమర్పణ చేశారు. (మ. వి.)

విజయవాడలో శ్రీ కాశేశ్వరరావు వర్ధంతి సభ

విజయవాడ, ఫిబ్రవరి 24:—శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుపంతులుగారి వర్ధంతిసభ ఈ నెల 26 సాయంత్రం 6 గంటలకు శ్రీవేంకటేశ్వర ఆయుర్వేద కళాశాలలో శ్రీ కుందేరు సత్యనారాయణ అధ్యక్షతన జరుగుతుందని ఆ కళాశాల పాలకవర్గం అధ్యక్షుడు శ్రీ లక్కరాజు సంతులు,మేనేజింగ్ డైరెక్టరు డాక్టరు నోరి వెంకటేశ్వరశాస్త్రిగారలు వ్రాస్తున్నారు. ఆ రోజున రాజసభ్యుడు డాక్టర్ టి. వి. ఎస్. చలపతిరావు శ్రీ కాళేశ్వరరావుగారి ఛాయా పటాన్ని ఆవిష్కరిస్తారు.

శ్రీయుతులు వై. సూర్యనారాయణరావు మరుపిళ్ల చిట్టి, కాకరపర్తి భావన్నారాయణ ప్రభృతులు ప్రసంగిస్తారు.

దేశంలో ప్రతిఒక్కరూ గ్లైడింగ్ నేర్చుకోవాలి

ఢిల్లీ గ్లైడింగ్ క్లబ్ వార్షికోత్సవాలలో ప్రధాని సూచన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24:— 'గ్లైడింగ్' అతి ఆహ్లాదకరమైన క్రీడలని, యుద్ధసమయంలోనుకూడ సమయంలోను కూడా ఈ క్రీడ సెక్కువిధాల ఉపయోగ పడుతుందనీ, ఇది దేశానికి, మనుష్యుకు కూడా ఎంతోసుంచిది అని ప్రధాని నెహ్రూ నేడిక్కడ ప్రసంగించారు.

ఢిల్లీ 'గ్లైడింగ్ క్లబ్' వార్షిక ఉత్సవ విన్యాసాల సందర్భంగా ప్రధాని నెహ్రూ ప్రసంగించారు. ఈ ఉత్సవాలు నేటి ఉదయంతో సఫదర్ జంగ్ విమానాశ్రయంవద్ద జరిగాయి.

దేశంలో ప్రతి ఒక్కరూ కూడా కొద్ది గొప్పో గ్లైడింగ్ ను గురించి తెలుసుకోవాలని ప్రధాని కోరారు. ఇంజనుతో ఉన్న విమానంలో విహరించడం కంటె ఒక 'గ్లైడర్' లో చక్కని విహాయస వీధుల్లో ఒక విహంగంలా విహరించడం నిజంగా ఒక అద్భుతమైన అనుభవమని ప్రధాని అభివర్ణించారు. నిత్యజీవితంలో ఉండే ఆలోచనలనుంచి, గందరగోళాలనుంచి బయట బడడానికి గగన విహారం కొంత తోడ్పడుతుందని జీవితానికి ఇది ఒక నూతన దృక్పథాన్ని కూడా చేకూర్చి పెడుతుందని ఆయన వివరించారు. భారతదేశంలో ముఖ్యంగా బాలికలుగ్లైడింగ్ చేస్తుంటే చూడడం తమ కెంతో ఆనందం కలిగిస్తుందని, ఇదివారిలో ఒక నిర్భయమైన ఉత్సాహ శక్తులను పెంపొందింప చేస్తుందని ఆయన తెలియజేశారు.

ఈ ఉత్సవాలకు రక్షణమంత్రి శ్రీ వై. బి. చవాన్, రవాణా, కమ్యూనికేషన్లమంత్రి శ్రీ జగజీవన్ రామ్ లు కూడా హాజరైనారు.

క్లబ్ వారు ఏర్పాటు చేసిన వివిధరకాల 'గ్లైడింగ్' పోటీలలో గెలుపొందినవారికి ప్రధాని నెహ్రూ బహుమతులు పంచి పెట్టారు.

వరంగల్ డివిజన్ లో ఆహారపరిస్థితి

సంతృప్తికరంగావున్నట్లు ఆర్. డి. ఓ వివరణ

వరంగల్, ఫిబ్రవరి23:—వరంగల్ రెవిన్యూ డివిజన్ లో ఆహారపరిస్థితి తృప్తికరంగా వున్నదనీ, చౌక డిపోల ప్రారంభించే ఆవశ్యకత లేదని 'ఆంధ్రప్రభ' ప్రతినిధితో ఆర్. డి. ఓ. అన్నారు. శ్రీరాంపల్లి, రాంపూరు, ఆత్మకూరు, నార్మెట్ట, దూర్మిట్ట, తిరుమాంపూరు, యల్లమల, పెద్దవంగర, గీసకొండ, నేంచెర్ల కొయ్యంపేట—ఉత్తమ గ్రామ పంచాయతీలుగా వరంగల్ డివిజన్లో వున్న 11 బ్లాకులలోను యీయేడు నిర్ణయింపబడినట్లుకూడ ఆర్. డి. ఓ. అన్నారు. (మ.వి.)

"ఇండియాను వంచించే యత్నాలు కమ్యూనిస్టులు ఇక చేయరాదు"

కేంద్రమంత్రి శ్రీ పాటిల్ హెచ్చరిక

బొంబాయి, ఫిబ్రవరి 23:— అమెరికా బ్రిటన్ లు ఇండియాకు కావించిన సహాయానికి ఏవో షరతులు విధించబడుతున్నట్లు కమ్యూనిస్టులు, వారి అనుచరులు ప్రచారం చేయడం తగదని నిన్న యిచ్చట అంతర్జాతీయ క్లబ్ లో ప్రసంగిస్తూ కేంద్ర ఆహారశాఖ మంత్రి శ్రీ పాటిల్ హెచ్చరించారు.

ఇది పరీక్షాసమయమని, మనకు ఎవరు నిజమైన మిత్రులో, ఎవరు శత్రువులో మనం అర్థం చేసుకొన్నామని, మరల తిరిగి వంచింపబడడానికి వీలైన పరిస్థితులను కమ్యూనిస్టులు, వారి అనుచరులు సృష్టించరాదని ఆయన అన్నారు.

అమెరికన్ బ్యాంకర్ రాక్ ఫెల్లర్ గౌరవార్థం అంతర్జాతీయ క్లబ్ ఏర్పాటుచేసిన విందు సందర్భంలో ప్రసంగిస్తూ రాక్ ఫెల్లర్ కుటుంబం ప్రపంచ దేశాల అభివృద్ధికి సహాయంచేస్తున్నదని పాటిల్ ప్రశంసించారు.

సంతచెరువు పరిరక్షణ

వెంటనేప్రారంభానికి కౌన్సిల్ చే రు 19,000 లు మంజూరు

కాకినాడ, ఫిబ్రవరి23:— స్థానికమున్సిపల్ కౌన్సిల్ అత్యవసరసమావేశం ఛైర్మన్ శ్రీ సుంకర అప్పారావు అధ్యక్షతను 19 వ తేదీని జరిగింది.

ఇక్కడి సంతచెరువుకు చుట్టూ సిమెంటుతో నిర్మించిన దడులకట్ట, ప్రజలు చెరువు ప్రాంతాలను కల్మషం చేయకుండా నివారించటానికి, అందంగా రూపొందించటానికి కౌన్సిలు రు. 19,000లు మంజూరుచేసింది.

ఈ చెరువు మరమ్మతు నిమిత్తం రు 70,000లు లోగడనే కౌన్సిలు కేటాయించింది. ఈ పనులు 1963 మార్చినాటికి ప్రారంభించవని యెడల తన కౌన్సిలు సభ్యత్వానికి రాజీనామా యిస్తానని శ్రీ గాంధీ లోగడ అన్నారు.

బండ్లు, బస్సుస్టాండులు, కసాయిగృహాలు టోలుగేట్లు, బల్లకట్టు, మార్కెట్టు పన్ను వసూలు పాటదార్ల నుంచి మున్సిపాలిటీకి గత ఏప్రిల్ నుంచి రావలసిన ధనం వసూలుచేయక జాప్యంచేస్తున్న అధికార్లపై క్రమశిక్షణ చర్య తీసుకోవాలని కౌన్సిల్ మరొక తీర్మానం చేసింది.(మ.వి)

విజయవాడలో శ్రీ రామకోటి మహోత్సవాలు

25 వ తేదీ కార్యక్రమం

ఉ 7—30 గీతాభాష్యం: శ్రీ ముదిగొండ విశ్వయ్యశాస్త్రి, మ 12—30 పురాణం: శ్రీ తూపురాణి వెంకటాచార్యులు, 2—00 కథా సంకీర్తన: శ్రీ కేతవరపు రామకృష్ణశాస్త్రి, సా. 6—00 ఉపన్యాసములు: శ్రీ నందిపాటి వెంకటనారాయణశాస్త్రి, శ్రీ ముదిగొండ వెంకట రామశాస్త్రి, రా 9—00 హరికథ:శ్రీ తెల్లాకుల వెంకటేశ్వర్లు.

లేఖలు:

బియ్యం కొనుగోలులో ప్రభుత్వం వైఖరి

ఆర్యా,

మిల్లర్ల దగ్గర మణుగు రు 17—25 లకు ముతకబియ్యం కొనుటకు ప్రభుత్వం నిర్ణయించింది. మామూలుగా బియ్యం నాలుగుమణుగుల ధాన్యంనుంచి వస్తాయి. ఈ లెక్కప్రకారం నాలుగు మణుగుల ధాన్యం అనగా బస్తాకు 75 కిలోగ్రాముల చొప్పున 2 బస్తాల ధాన్యం ధర రూ 51—75 ప. పైసలగును. అనగా బస్తా ధాన్యం ధర రు 25—87 నయాపైసలగును. బస్తాకు ఒక రూపాయి మిల్లింగు వగైరా ఖర్చులుపోను మిల్లర్లు బస్తా ధాన్యము రు 24—87 లకు కొనవచ్చును.

కాని, యిపుడు 76 కిలోగ్రాముల బస్తా ధాన్యం కృష్ణాజిల్లా డెల్టా ప్రాంతములో రు. 22—50 లకు మాత్రమే కొంటున్నారు. కొంతకాలము రు 24—00 ల వరకు కొనియున్నారు. బియ్యం ధర అప్పుడూ ఇప్పుడూ ఒకే మాదిరిగా నున్ననూ ధాన్యం ధర తగ్గించి కొనుటచే రైతులకు నష్టం కలిగిస్తున్నారు. ప్రభుత్వం బియ్యం ధర తగ్గించినచో మణుగు రు 16—50 లకుచైతుకుగ్గ్రతే బియ్యము కొనవలెనని ప్రకటించింది.

మిల్లర్లదగ్గర కొనేధరకంటె రైతుల దగ్గర మణుగుకు 75 నయాపైసలు తగ్గించి కొనుట ప్రభుత్వమునకేమి ధర్మం? మిల్లర్లకిచ్చే ధరనుబట్టి ధాన్యం ధరను నిర్ణయించి ఆ ధరకు మిల్లర్లు కొనునట్లు చేయవలెను. లేనిచో ప్రభుత్వమే తమ తరఫున మిల్లర్లచే కొనిపించవలెను. బ్యాంకులపెట్టుబడి తగ్గుటచేతను, బియ్యము రవాణాకు వాగన్లు లేకపోవుటచేతను మిల్లర్లు ధాన్యం కొనలేక పోవుటచేతను ధాన్యం ధర తగ్గి రైతులు నష్టపడుచున్నారు.

1959 సంవత్సరం ధాన్యం ధరపై నాలుగు శాతము హెచ్చించుటకు కేంద్రప్రభుత్వం అంగీకరించినట్లు ప్రకటించ బడినది. కనుక ధాన్యం ధర యిపుడు కనీసం 75 కిలోగ్రాముల బస్తా రు 25—00 లుండునట్లు మిల్లర్లు ఆ ధరకు కొనునట్లు ప్రభుత్వం వెంటనే చర్యతీసుకొనవలెను. లేనిచో పంటతగ్గి, కూలిరేట్లు, సిస్తులు హెచ్చి బాధపడుచున్న సామాన్యరైతులు మిల్లర్ల సంఘటిత శక్తివల్ల యింకనూ నష్టపడెదరు.

ప్రభుత్వం ధాన్యం బస్తా 75 కిలోగ్రాములుండవలెనని నిర్ణయించి ప్రకటించిననూ మిల్లర్లు యిప్పటికిని 73 కిలోగ్రాములు వేసి కొనుచున్నారు. ప్రభుత్వమువారు యీ అన్యాయమును అరికట్టజాలరా? రైతుసంస్థలు, శాసనసభ్యులు ఈ విషయములో వెంటనే తగుచర్య తీసుకోవాలని కోరుతున్నాను.

మంకర సూర్యనారాయణ (బి.ఏ., బి.ఇడి), కంచకచర్ల.

గోదావరి డెల్టాలో రెండవపంటకు నీరు

ఆర్యా,

గోదావరి డెల్టాలో రెండవపంటకు సుమారు 3 లక్షల యకరాలు సాగుచేస్తున్నారు. రెండవ పంట ఊడ్పులు పూర్తి కావస్తున్నాయి. రైతులు రసాయనిక ఎరువులు (కెమికలు ఫెర్టిలయిజర్లు)వేయడానికి అలవాటుపడ్డారు. ఈకెమికలు ఫెర్టిలయిజర్లు వేసినపుడు ఏమాత్రం నీటి లోటువచ్చినా లాభంకంటె నష్టం ఎక్కువ వుంటుంది. ప్రభుత్వం ప్యాకేజీస్కీము పెట్టి కావలసినంత రసాయనిక ఎరువులు సప్లయి చేస్తున్నారు. అయితే నీటివిషయం?

గోదావరిలో నీరు సాధారణముగా ఫిబ్రవరి 15వ తారీఖువరకు ఆనకట్టమీద పార్చిపోతూంటుంది. ఈ సంవత్సరం అనగా 1962 డిసెంబరు నెలలో గోదావరికి వరదనీరు వచ్చినది అంటే డిసెంబరు నెలలో గోదావరి లోయలో వర్షములు కురిసినవి. కాబట్టి యీ సంవత్సరం మార్చి 1 వ తారీఖువరకు ధవళేశ్వరం ఆనకట్టవద్ద తలుపుల మీదనుండి నీరుపొర్లుతూ వుంటుందని ఆశించవచ్చు.

అయితే మోటారుకార్లు వగైరా రహదారికి ఆనకట్టవద్దనున్న నీటిని, అందున్నూలులు తెరవడము మూలమునగాని, ఆనకట్ట తలుపులు వడగొట్టడము వల్లగాని నీటిమట్టము తగ్గిస్తూ, మోటారు రహదారి ముందుగా తెరుస్తూవస్తే, అందువల్ల రెండవపంటకువచ్చేనష్టము మునుగుర్తించి ప్రభుత్వం గత మూడు సంవత్సరములనుంచి నీటిని అట్టిదుర్వ్యయము చేయకుండా అపుచేసినారు గత 3 సంవత్సరములలోను నీటిలేమికి రయితులవద్దనుండి ఫిర్యాదులులేవు.

ఈ సంవత్సరం అకస్మాత్తుగా ఫిబ్రవరి 1 వ తేదీకి కాలవలలో నీరుతగ్గింది. పేరి లంబుజర్ను వేసినవేలు దెబ్బతినడము మొదలుపెట్టాయి అకస్మాత్తుగా గోదావరి నీటిమట్టం ఎందుకు తగ్గిందో ఆశ్చర్యముగా నున్నది. నీరుదుర్వినియోగం చేయకపోతే గతమూడుసంవత్సరములలో నన్నటినన్నగుయింకానంవత్సరంబాగుగా యుండగలదు. కాబట్టి గోదావరిలోనున్న ప్రతి నీటిబిందువు పంటకే వుపయోగపడేలాగ చూడాలని కోరుతున్నాను.

పుణ్యమూర్తుల అమ్మిరాజు, నర్సాపురం.

నాడీ గ్రంథాలు

ఆర్యా,

"వేను—నాడీవిశారదు" అనే శీర్షికలో ఆచార్య విస్సా అప్పారావుగారు ప్రాసిన సంస్కృతినిగూర్చి అనేకవిషయాలు వెల్లడించారు. అందులో ముఖ్యంగా నాడీగ్రంథాలలో "కాకభుజంగ నాడీగ్రంథంలోని" విషయాలు 1930 లోనే సంపాదించి 1939 లో జర్మన్ యుద్ధ కాలంలో తేదీ వారీలుగా ఆ విషయాలు అన్నీ ముందుగానే వెల్లడించగా, ఆ విషయాలన్నీ జరిగినందులకు లోటి మిత్రులంతా ఆశ్చర్యచకితులైనారు అని వ్రాశారు. శ్రీ విక్రమదేవ వర్మగారు లాంటివారికి కూడా ఈ విషయాలు అన్నీ తెలుసునన్నారు.

ఆ విషయాలు చదివినపిమ్మట నేటి దేశపరిస్థితిలో రానున్న పరిణామంవల్ల ఏమి జరుగునోనా అనే కుతూహలం అందరికీ కలుగుతుంది. గాన ఆ నాడీ గ్రంథాలద్వారా వారు సేకరించిన వివరాలు — ముఖ్యంగా — నేటి చైనా—భారత్— పాకిస్థాన్ సంబంధాలు ఏలా పరిణమిస్తాయో,మన్దేశానికి ఎంతటి భవిష్యత్ రానున్నదో ఆ వివరాలన్నీ ఈ పత్రికద్వారా తెల్పి ప్రజలకు దేశానికి సేవ చేయవలసినదిగా శ్రీయుతులు అప్పారావుగారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

ముక్త్యేవి శ్రీ రంగాచార్యులు (పెద ముత్తేవి— కృష్ణాజిల్లా)

హిన్నమండలో ఆసుపత్రి సౌకర్యం

ఆర్యా,

హిస్సమండ తూర్పుగోదావరిజిల్లా పరిషత్తుకు సగరం సమితికి చెందిన పెద్దగ్రామం.సుమారు ఆరేడు వేలు జనాభాకలిగి నాల్గువైపుల పాడవు గలది. ఆరు ప్రాథమిక పాఠశాలలు, ఒక ఉన్నత పాఠశాల, ఒక పోలీస్ స్టేషన్, రెండురైసు మిల్లులు, వసతిగృహాలు, వ్యాపారులు గలదిచే నాక, కేశవపల్లి, కరవాక, కాట్రేనుపాడు, నాగిన మంతం, మగటపల్లి, మొరిపాలెం, కడలి, మునిపల్లి, సూనవరం, గ్రామాలన్నిటిని ఆనుకొని,యీ గ్రామాలన్నిటినుండి కాలిబాటలు, కంకరబాటలు కలిగి వీటన్నిటికి మధ్యగల గ్రామము.

ఇక్కడ ఉన్నది ఒక చిన్న పోస్టాఫీసుమాత్రమే. ఆసుపత్రి ఆసలేలేదు. కావలసినస్టాంపులు, దొరకవు. కవర్లు స్టాంపులు కావలసినా, వైద్యం కోసమైనా యున్న గ్రామాల ప్రజలూ యిక్కడకు ఏడెనిమిదిమైళ్ళ దూరమునున్న రాజోలుకు పోవలసినదే.

హిస్సమండలో ఒక సబు పోస్టాఫీసు, ఒక ఆసుపత్రి పెట్టించవలెనని యీ గ్రామాల ప్రజలు చాలాకాలమునుండి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూనే ఉన్నారు. పోస్టాఫీసుకు కావలసిన వసతి కొన్నాళ్ళపాటు ఉచితంగా యివ్వడానికి కొందరు ముందుకువచ్చారు. ఆసుపత్రికి యిట్లానే తోడ్పడేవారు లేకపోలేదు. అయినా అవి లభించలేదు. ప్రస్తుత రాజకీయాలు ఎవరికి ఎక్కడ ఏది అవసరమో అనే దానికి ప్రాధాన్యమివ్వుటలేదు.

హిస్సమండలో ఒక సబుపోస్టాఫీసు, ఒక ఆసుపత్రి నెలకొల్పి పేద, మధ్య రకపు ప్రజానీకం హెచ్చుగాగల ఈ గ్రామాల యీ అవసరాలు తీర్చాలని కోరుచున్నాను.

ఉండ్రు వెంకట రెడ్డి.

పాకిస్తానీ బందిపోటు మూకచే ఇరువురు భారతీయుల వధ

కరీంగంజ్ సమీప గ్రామంలో సంఘటన

కరీంగంజ్, ఫిబ్రవరి 24:— కరీంగంజ్ కు 80కిలో మీటర్లదూరంలోగల శేల్కాగ్రామంపై సాయుధులైన పాకిస్తానీ బందిపోటు దొంగల ముఠా ఒకటి గతవారంలోదాడిచేసి ఇరువురు భారతీయులను వధించినట్లుగా నేడిక్కడ అందిన ఒక వార్త వలనతెలియ వచ్చింది.

పాకిస్తానీలు సర్మానదినిదాటి అక్రమంగా భారత భూభాగంలోనికిప్రవేశించారని, గ్రామం మీదపడి ఆస్తులు దోచుకున్నారని, ఉమేర్ దాస్ అక్సినీదాస్ లను ఇరువురు భారతీయులను హత్యచేశారని వార్తలు వివరించింది.

1963 జనవరిలో రు. 62.5 కోట్ల మేరకు ఎగుమతులు

నిరుడుకంటె రు 55 కోట్లు అధికం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24:—1963 జనవరిలో రు. 62.5 కోట్ల రూపాయల విలువగల వస్తువులు భారతదేశంనుంచి ఎగుమతి అయినాయి.

గత సంవత్సరం జనవరిలో జరిగిన ఎగుమతులకంటె ఈ సంవత్సరం జనవరినెలలో ఎగుమతులు రు. 5.5 కోట్ల మేరకు హెచ్చుగా జరిగాయి.

1962—63 సంవత్సరం మొదటి 10మాసాలలోను జరిగినమొత్తం ఎగుమతులు రు.572.5 కోట్లు.

1961—62 సంవత్సరంలో తొలి 10మాసాలలోను జరిగిన ఎగుమతులు రు. 556 కోట్లు. కనుక ఆ మొత్తంతో పోల్చిచూస్తే 1962.63 సంవత్సరంలో తొలి 10 మాసాలలోను జరిగిన ఎగుమతులు రు 16.5 కోట్లు ఎక్కువ.

పోలవరంలో శ్రీ సీతారామస్వామి దేవాలయ నూతన ప్రతిష్ఠ

పోలవరం, ఫిబ్రవరి 23— పశ్చిమ గోదావరి జిల్లా, పోలవరం గ్రామంలో శ్రీ సీతారామస్వామి ఆంజనేయస్వాములవార్ల జీర్ణ దేవాలయములను పునరుద్ధరించి, దాన మాణిక్యమ్మగారు నూతన దేవాలయ నిర్మాణము గావించియున్నారు. ఈ నెల 24 మొదలు 28 వ తేదీ వరకు ప్రతిష్ఠా మహోత్సవములు శ్రీ వైఖానస ఆగమోక్తవిధానముగా జరుపబడును. ఈ సందర్భమున అన్నప్రదానము, పండిత ఉపన్యాసములు శ్రీ పూజ్యపాదులగు అవధూతేంద్రసరస్వతీస్వామి మొదలగు మహర్షులు దివ్యనామ సంకీర్తనములు, పురాణ పఠనములు, హరికథా గానములు జరుగగలవు. ఎల్లరు విచ్చేసి ఈ కార్యక్రమమును జయప్రద మొనర్చి భగవదనుగ్రహమునకు పాత్రులు కాగోరుచున్నామని కన్వీనరు డాక్టరు చక్రవర్తుల నరసింహాచార్యులు గారు తెలియచేస్తున్నారు.

శ్రీశుభకృతునామ సంవత్సర
ఫాల్గుణ శుద్ధ విదియ
1963 ఫిబ్రవరి 25 సోమవారం
శుద్ధ విదియ రా. 1—22
పూ. భా. రా. 7—12 వరకు
వర్జ్యం: ఉ. 3—48 నుంచి 5—14 వరకు

వ్యంగ్య వీణ

ఒకొక్కరి జీవికకు ఒక్కొక్కటి ఆధారం.

అలాంటి జీవనాధారానికి అపాయం కలిగితే వారి కడుపు కొట్టినట్లే కదా!

అందువల్లనే అందుకు బాధ్యులైనవారు అందుకు నష్టపరిహారం చెల్లించుకోవాలి.

ఈ సూత్రాన్ని న్యాయస్థానాలు పాటిస్తున్నవి.

ఒకానొకనటరాజ కాలు కాస్త ఒక చిన్న విమానం మూలంగా కృష్ణించ నుకున్నది.

కాట్యమంతా అడుగులమీద నడవారి కదా! అది కాస్తా పోతే ఇక అతను కాట్యమేం చేయగలడు?

కాబట్టి మిస్టర్ పీసే అనే అతనికి ఆవిమానం కంపెనీ అయిదువేలా మున్నూరెండు లీనుల నష్టపరిహారం చెల్లించవలసిందిగా అండన్ హైకోర్టు తీర్పు చెప్పింది.

• • •

ఇంకొన్ని పరోక్షంగా నష్టం కలిగించిన రావు కూడా ఇటీవలే ఒకటి వినవచ్చింది అమెరికాలో.

ఒక రైల్వే ఉద్యోగి అతను ఓహియాకు చెందిన క్లీవ్ లాండ్ లో పనిచేస్తున్నాడు.

అక్కడ అతను పనిచేసే చావుకు దావునే ఒక మురికినీటిగుంట ఉన్నది. నిలిచిననీటిగుంట.

దాని మూలంగా అతని కాళ్లలో వరుసగా కురుపులు లేవడం ఆరంభమైంది. ఆ మురికిగుంటలోని కీటకం కరవడం దీనికి మూలకారణం.

కట్టకడపటికి ఆ రోగగ్రస్తమైన పాదాలవే నరికివేసే శస్త్రచికిత్స చేయవలసి వచ్చింది.

అతనేమో రైల్వేకంపెనీమీద మానష్టం దావా వేశాడు.

ఒకకోర్టులో నష్టపరిహారం ఇవ్వాలంటే ఆపై కోర్టు అక్కరలేదంటే, తుట్టతుదకు సుప్రీంకోర్టు 5,25,000 డాలర్లు అచ్చుకోవలసిందిగానే ఆతని యజమానులను ఆదేశించింది.

• • •

ఇలాంటివి అప్పుడప్పుడూ న్యాయస్థానాల నివేదికలలో కనబడడం కద్దు.

మనదేశంలో ఇలా ఇవ్వడం ఆరంభిస్తే ఎలా ఉంటుందో?

నిజానికి ఒకానొక జీవనాధారమైన అవయవమేంఖర్మం? అసలు జీవితమే ప్రమాద స్థితిలో పడిపోతూంటే!

మనకు వస్తున్న అంటురోగములలో ముక్కాలు మువ్వీసం ప్రజారోగ్య వ్యవహారాలు చక్కగా లేక వస్తున్నవే.

మన పట్టణాల్లో ఉన్నవి మురికి కూపాలు (సంకర సమాసం చాలదా వీనికి?) అసంఖ్యాకాలు.

వాటిద్వారా ఉత్పన్నమవుతున్న క్రిమికీటకాదుల సంఖ్య కూడా అనంతమే.

మరి ఆ క్రిమికీటక దంశనంతో దడ దడ లాడిపోతున్న జనసంఖ్య కూడా తాతో పెద్దలంతో లోనే ఉంటూ ఉంటుంది.

ఇలా అనేక రోగాలకు గురిఅవుతూ పోతూ కుంటున్నవారూ, మంచాన పడినవారూ, మూడి పోతున్నవారూ ఇదంతా మన కర్మ అనే అనుకుంటున్నారో, ఏం కర్మో తెలియదు.

• • •

మరి పరోక్షంగానే కాక ప్రత్యక్షంగా వీధి సరాలు బాగులేక, తగినన్ని వనరులులేక నానా బాధ పడుతూ అనేక రుజలకు గురి అవుతున్నవారు అనంతంగా ఎక్కడబడితే అక్కడ ఉంటూనే ఉన్నారు.

ఇక దరిద్రంలాంటి పెద్ద రోగంతో అవస్థపడుతూ అందువల్ల ఏదంటే అది తినీ, ఎక్కడంటే అక్కడ పడుకొని సంపాదించుకుంటున్న ఆధివ్యాధులూ ఇన్నని చెప్పలేము.

నిజానికి ఇవన్నిటినీ నిర్మూలించేసి, పరిసరాలను బాగుపరచి, వారికి అనువైన జీవనగతిని కల్పించవలసిన అధికారులు పరోక్షంగాకొన్నిటా, ప్రత్యక్షంగా కొన్నిటా ఈ రోగాలన్నిటికీ నిదానం.

ఆ మూల కారణానికి చికిత్సచేస్తే తప్పనిసరి ఏ అక్షతాన్నిబట్టో అక్కడ కాస్తముందు రాష్ట్రోపోయే వ్యాధులు కావివి.

• • •

పూర్వం ఎక్కడో ఎవడో ఒక బాలుడు చనిపోతే నీ రాజ్యంలో ధర్మముంటే ఇలా ఎందుకు జరుగుతుంది—ధర్మభ్రష్టమైన పరిపాలనం కనుకనే ఇలా ఉండంటూ రాజాస్థానం ముందు ఆ శిశు శవం పెట్టుకొని ఒకాయన వాపోతే రాముడు తన రామరాజ్య మీదా అని గడగడ లాడి పోయినాడు.

మరి అలా అన్ని వ్యత్యయాలకూ, అత్యయాలకూ ఎలాగూమూలకారణం తామని గ్రహించే పాలకులు ఎందరుంటారు?

అదంతా కట్టుకథతో పిట్టకథో అన్నా, ఆ సూత్రం మన పెద్దలు సుదీర్ఘంగా ఆలోచించి కనీసం మానసికంగా అంగీకరించారనేందుకైనా ఆ నిదర్శనంచాలు.

అలాంటి ఆలోచనైనా రాకపోవడం శోచనీయం కదా మనకు?

• • •

మరి ఇలా ఏదో లౌకికమైన అవయవాలకు పోగొట్టుకున్నవారే కాక, మన కర్మం చాలక మన దేశంలో మనసుకు పోగొట్టుకునేవారూ, మరిపోగొట్టుకునేవారూచాలామంది ఉంటున్నారు.

వీరేమో తమ గుండె నెవరో దోచుకున్నారనో, తమ తల నెవరో కాజేసినారనో వెర్రి మొర్రిగా విలపిస్తూవుంటారు.

ఇలాంటివారిలో కవులూ,కళాకారులూ కూడా అనంతంగా ఉన్నారు.

పాపం వీరికి రాదా ఆ గుండె దోచిన సుకుమారి ఎవరోకనుక్కొని, ఆవిడ ద్వారా ఆ నష్టపరిహార మేదో చెల్లించే ఏర్పాట్లు ఎవ్వరైనా చేస్తే బాగుండును.

• • •

ఏమైనా అనలుకే మోసంగా ఉన్నప్పుడు ఇలాంటి వాటికోసం వేకారడం కూడా ఆ విధంగా మరిపోయేనేమో!

"ఆశాపాశము దాగడుచ్"విబుధ

—విశ్వతి

ఆయుధ విసర్జన చర్చలలో ప్రతిష్టంభన

: x :

ప్రత్యక్ష తనిఖీల సంఖ్య విషయంపై ఇంకా ఇప్పటికీ సమాధానం కుదరని వైనం

జెనీవా, ఫిబ్రవరి 24:—

ఆయుధ విసర్జన సమస్యపై జెనీవాలో జరుగుతున్న చర్చలలో పాల్గొంటున్న సోవియెట్ ప్రతినిధివర్గ నాయకుడు శ్రీ వాసిలీ కుజ్నెట్సోవ్ గతరాత్రి అకస్మాత్తుగా మాస్కోకు బయిల్దేరి వెళ్లారు.

శ్రీ కుజ్నెట్సోవ్ బహుశా తన ప్రభుత్వంతో సంప్రదింపులకై వెళ్ళిఉండవచ్చునని రాజకీయ పరిశీలకులు కొందరు అన్నారు.

వాషింగ్టన్‌లోని అమెరికన్ అధికారవర్గాల వారైతే అణ్వస్త్ర పరీక్షల విరమణ సమస్యపై సోవియట్ యూనియన్ తిరిగి పెద్దయెత్తున ప్రచారయుద్ధం ప్రారంభించవచ్చునని జోస్యం చెపుతున్నారు.

ఆయుధ విసర్జన సమస్యపై తిరిగి జెనీవాలో చర్చలు ప్రారంభమై ఇప్పటికి రెండు వారాలు గడిచిపోయాయి. అణ్వస్త్ర పరీక్షల నిషేధ సంధిని కట్టుదిట్టంగా అమలు పర్చడానికి అవసరమయిన యజమాయిషీ ఏర్పాట్లు—ప్రధానంగా సాలీనా జరుగవలసిన ప్రత్యక్ష తనిఖీల విషయంలో ఏర్పడిన ప్రతిష్టంభన ఇంకా కొనసాగుతునే ఉన్నది.

సోవియట్ భూభాగంపై సాలీనా ఏడుసార్లు పరీక్షలు జరుపడానికి తాము అంగీకరించగలమని సోవియట్ ప్రతినిధులతో ప్రైవేటుగా జరిపిన సంభాషణలలో అమెరికన్ ప్రతినిధులు సూచించారు. ఇంతకు ముందు వారు సూచించిన సంఖ్య కంటె ఒక్కటి తక్కువ.

అయితే, సోవియట్ ప్రతినిధివర్గ నాయకుడుగా శ్రీ కుజ్నెట్సోవ్ మాత్రం ససేమిరా తన పట్టు విడువలేదు. ప్రధాని కృశ్చేవ్ లోగడ సూచించిన ప్రకారం ఏటా రెండు లేక మూడు తనిఖీలకు తగ్గించి, సోవియట్ యూనియన్ అంగీకరించిందని, ఆయన ఐచ్ఛికంగా వారికి చెప్పివేశారు. పశ్చిమ రాజ్యాలవారు దీన్ని ఎంతమాత్రం అంగీకరించలేదు.

చైనీస్ దురాక్రమణ పూర్తిగా తొలగేవరకు విశ్రమించరాదు

ప్రజలు మరింత దృఢసంకల్పులు కావాలని అశోకమెహతా ఉద్బోధ

అలహాబాద్, ఫిబ్రవరి24:—చైనీస్ దురాక్రమణమూలంగా దేశం అత్యంత ప్రమాదకరమైన, క్లిష్టపరిస్థితిని ఎదుర్కొనవలసివస్తున్నదని, చైనా, ఇండియాపై తిరిగి పెద్ద పెట్టున ఎప్పుడు దాడి జరుపుతుందో ఎవరికీ తెలియదని ప్రజాసోషలిస్టు పార్టీ అధ్యక్షులు శ్రీ అశోకమెహతా నిన్న రాత్రి ఇక్కడ హెచ్చరించారు.

శ్రీ మెహతా ఒక బహిరంగసభలో ప్రసంగిస్తూ, కొలంబో ప్రతిపాదనలను భారతప్రభుత్వం ఆమోదించడంవలన ప్రజలలో ఉత్సాహం చురుకుదనం మందగించినవని పేర్కొన్నారు. అనేక సంవత్సరాలుగా చైనా నిర్దిష్టమైన సరిహద్దు విధానాన్ని అనుసరిస్తూ వస్తున్నదని, సరిహద్దు విషయంలో వారికి ఒకనిర్దిష్టమైన శూ అంటూ లేని కారణంగా వారి చెప్పే సరిహద్దు ఎప్పటి కప్పుడు మారుతూ, కొత్త భూభాగాలను తమవేనని వాదించడానికి అవకాశం కల్పిస్తూ వచ్చిందని వివరించారు. చైనీస్ యుద్ధ విరమణ ప్రకటించినంత మాత్రాన దేశానికి చైనీస్‌ప్రమాదం తగ్గిపోయిందనిగాని, మన స్వాతంత్ర్యం సురక్షితంగా ఉన్నదనిగాని ప్రజలు భావించరాదని ఆయన హెచ్చరించారు. చైనీస్ దురాక్రమణ పూర్తిగా తొలగేవరకు విశ్రమించబోమని ప్రజలుమరింతదృఢసంకల్పంతో దీక్షబూనాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

కాశ్మీర్ సమస్యపై ఇండో—పాక్ సంభాషణలను గురించి ప్రస్తావిస్తూ, శ్రీ మెహతా, సమస్యాపరిష్కారానికి సంభాషణలు జరుగుతున్న సమయంలోనే పాకిస్తాన్ ఇండియాకు వ్యతిరేకంగా చైనాతో చేతులు కలిపిందని అన్నారు.

ఏంజరుగుతుందో ఎవరూ చెప్పజాలరని కనుక, ఎట్టి పరిస్థితులనైనా ఎదుర్కోడానికి ప్రజలు సన్నద్ధులు కావాలని ఆయన ఉద్బోధించారు.

కీన్యా రాజ్యాంగంపై విభేదాలు

తీర్పవలసినదిగా శ్రీ శాండీస్‌కు ప్రత్యర్థి రాజకీయపక్షాల అభ్యర్థన

నైరోబీ, కీన్యా, ఫిబ్రవరి 23:— రాజ్యాంగాన్ని పూర్తి చెయ్యడంలో ఏకాభిప్రాయం జరిగే అవసరం లేకుండా ఇప్పటికే సమావేశం కుదరని వివాదాంశాలపై తను నిర్ణయాలను చెయ్యవలసినదిగా యిక్కడి ప్రత్యర్థి ఆఫ్రికన్ రాజకీయ పక్షాలు బ్రిటిష్ కలోనియల్ మంత్రి శ్రీ డంకన్ శాండీస్‌ను కోరినట్లు నేడు యిక్కడ ప్రకటించబడింది.

కాస్ట్రో తత్వాన్ని నిర్మూలించుతాము

అమెరికా రక్షణమంత్రి హెచ్చరిక

వాషింగ్టన్, ఫిబ్రవరి 23:— క్యూబానుంచి కమ్యూనిజాన్ని "కాస్ట్రోతత్వాన్ని" నిర్మూలించడమే అమెరికా విధానమని నిన్నయిక్కడ అమెరికా సెనేటు, సాయుధసర్వీసుల సంఘం ముందు రక్షణశాఖ మంత్రి రాబర్ట్ మెక్నమారా, వాగ్దానంచేశారు.

ఈ విధానాన్ని అమలుపరచడం చేయడానికి, అమెరికా ఏమిచేయగలదో నిర్ణయించుకొనడానికి వీలులేదని, "అది రహస్యము" అని ఆయన పేర్కొన్నారు.

క్యూబాపై అమెరికా దాడిచేస్తుందంటే అది, తృతీయ ప్రపంచ యుద్ధానికి దారితీయగలదని సోవియెట్ రష్యా రక్షణమంత్రి మార్షల్ రోడియన్ మాలినోవ్‌స్కీ చేసిన హెచ్చరికను గురించి ప్రశ్నించగా ఆయన ఇలా అన్నారు: "రక్షణ, విదేశాంగవిధానాలలో మన విధానాలను రష్యానైనికవాయువు ప్రచారాన్నిబట్టి రూపొందించుకొన్నట్లయితే, అమెరికా పిరికితనానికి చెందిన దేశంగా తయారౌతుంది."

కాంగ్రెస్ నాయకుల ప్రకటనలపై దర్యాప్తు

ఏ.ఐ.సి.సి. ప్రయత్నం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24:— కొంతమంది ప్రముఖ కాంగ్రెస్ నాయకులు ఇటీవలె చేసినట్లు వెలువడిన ప్రకటనలు ఎంతవరకు నిజమో తెలుసుకోడానికై ఏ. ఐ. సి. సి. ఆయా కాంగ్రెస్ నాయకులకు ఉత్తరాలు పంపనున్నది.

అత్యవసర పరిస్థితి సమయంలో విభిన్న ప్రకటనలు వెలువడకుండాచూడడానికై కాంగ్రెస్ హైకమాండు ఈచర్య తీసుకొంటున్నది. ఇక్కడ పత్రికలలో కొందరు కాంగ్రెస్ వాదుల ప్రకటనలను చూపిన తరువాత దర్యాప్తు జరపాలని ఇటీవల కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ నిర్ణయించింది.

ఏడు విద్యుచ్ఛక్తి మండలాల ఏర్పాటుకు ఢిల్లీసభ సిఫారు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24:— కేంద్ర విద్యుచ్ఛక్తి సంస్థ అధికారాలను పెంచడానికి తగిన చర్యలను తీసికోవాలని, దేశమంతటా విద్యుచ్ఛక్తి సరఫరా నిమిత్తం ఒకే గ్రిడ్‌ను ఏర్పరచడానికై థర్మల్ విద్యుత్ కేంద్రాలను, మండలాలకు చెందిన గ్రిడ్‌లను నిర్వహించడానికి ఏడు ప్రాంతీయ సంస్థలను నెలకొల్పాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన విద్యుచ్ఛక్తి వ్యవహారాల నిపుణులు సూచించారు. అత్యవసర పరిస్థితిలో దేశమంతటా కల విద్యుచ్ఛక్తి వనరులను బాగా వినియోగించుకోవాలని ముఖ్యమైన పరిశ్రమలకు విద్యుచ్ఛక్తి సరఫరా జరుగునట్లు చూడాలని నిపుణులు సిఫారు చేశారు.

విద్యుచ్ఛక్తి వ్యవహారాల నిపుణుల సమావేశానికి కేంద్ర జల విద్యుత్ సంఘం సభ్యుడు శ్రీ కె. పి. యస్. నాయర్ అధ్యక్షత వహించారు. మండలాల గ్రిడ్‌లను ఏర్పరచడానికై దేశాన్ని ఏడు మండలాలుగా విభజించాలని ఈ సమావేశం సిఫారు చేసింది. సమావేశం సిఫారు చేసిన ఏడు మండలాల పేర్లివి:

(1) పశ్చిమ మండలం: కేరళ, మద్రాసు, మైసూరు.

ఆంధ్ర దక్షిణ ప్రాంతం :

(2) తూర్పు మండలం: ఆంధ్రప్రదేశ్ ఉత్తర ప్రాంతం, ఒరిస్సా దక్షిణ ప్రాంతం, మహారాష్ట్ర తూర్పు ప్రాంతం, మధ్య ప్రదేశ్ దక్షిణ, మధ్య ప్రాంతాలు.

(3) సత్పురా మండలం: గుజరాత్‌రాష్ట్రం, మహారాష్ట్ర పశ్చిమ ప్రాంతం, మధ్యప్రదేశ్ పశ్చిమ ప్రాంతం, రాజస్తాన్ దక్షిణ ప్రాంతం.

(4) పశ్చిమ హిమాలయ మండలం: కాశ్మీర్, హిమాచల ప్రదేశ్, పంజాబు, ఢిల్లీ, రాజస్తాన్.

(5) కేంద్ర హిమాలయ మండలం: ఉత్తర ప్రదేశ్, మధ్యప్రదేశ్, ఉత్తర ప్రాంతం.

(6) తూర్పు హిమాలయ మండలం: బీహార్ పశ్చిమ బెంగాల్, ఒరిస్సా ఉత్తర ప్రాంతం.

(7) అస్సాం, మణిపూర్, త్రిపుర, ఈశాన్య సరిహద్దు నాగాల్యాండు ప్రాంతాలు.

వివిధ మండలాలలో విద్యుచ్ఛక్తి సంస్థల కార్యక్రమాలను సమన్వయ పరచే అధికారం కేంద్ర విద్యుచ్ఛక్తి సంస్థకు అధికారం వుండగలదు.

హైద్రాబాద్ రోటరీక్లబ్ అధ్వర్యాన జరిగిన నృత్యప్రదర్శనం సందర్భంలో మద్యనిషేధశాఖా మంత్రి శ్రీ యం. ఆర్. అప్పారావుతో నర్తకులు కోరాడ, జయశ్రీ, మంజులా

కోరాడ-జయశ్రీ-మంజుల నృత్య ప్రదర్శనలు

హైదరాబాద్, ఫిబ్రవరి 24:— హైదరాబాదు రవీంద్ర భారతిలో రోటరీక్లబ్ యాజమాన్యాన, రక్షణనిధికిగాను కోరాడబృందం నృత్య ప్రదర్శనలిచ్చింది 23 వ తేదీన.

శ్రీ కోరాడ అంతర్జాతీయ ఖ్యాతి గడించిన నటుడు. శ్రీమతి ఇంద్రాణితో శ్రీ కోరాడ— ఒక్క భారతదేశంలోనే కాకుండా, ప్రపంచ దేశాలు పెక్కింటిలో 'కూచిపూడి' నాట్యకళా వైదుష్యాన్ని వెన్నెలలాగా పంచిపెట్ట కలిగారు.

కూచిపూడి అతి ప్రాచీన సంప్రదాయం. సిద్ధేంద్రయోగి ఆంధ్రులద్వారా భారతావనికి అందించిన అద్భుతకళా సృష్టి.

తరతరాలుగా కూచిపూడి నటులు కాపాడిన ఈ కళను భారత ప్రభుత్వం ఆదరణపొందడమే కాకుండా, దూరదేశాలలో కూడా ప్రచారంచేసే రాగలిగాడు శ్రీ కోరాడ.

శ్రీ కోరాడబృందం నగరంలో నృత్య ప్రదర్శనలివ్వడం ఇదే తొలిసారి. తొలిప్రదర్శనమే ప్రేక్షకలోకాన్ని ముగ్ధుల్ని చేసింది. ఆయనతోపాటు నృత్యం చేసిన కుమారి జయశ్రీ మనస్సును అదిలించి దానిచేత నాట్యశాస్త్రాన్ని అప్పచెప్పించకుండా, శాస్త్రాన్ని అవగాహన చేసుకొని, తనలో తగిన ఆలంబన కల్పించుకొని, తాదాత్మ్యాన్ని పొందడానికి ప్రయత్నిస్తున్నట్లు గోచరించింది.

ఇటీవల ఒక ప్రఖ్యాత నర్తకి కూచిపూడి నృత్యాన్ని గురించి ప్రసంగిస్తూ "ఆ నాట్యంలో కొంచెం మొరటుతనం కనిపిస్తుంది'' అన్నది.

"ఎందువల్ల అని'' ప్రశ్నించాను.

"స్త్రీ పాత్రలు ఆదినుంచీ పురుషులు ధరించి అభినయిస్తూ వస్తున్నారు. అందువల్ల ఆ పాత్రలలో అవసరమైన లాలిత్యం మృగ్యమవుతున్నది'' అన్నది.

శ్రీ కోరాడ బృందం అలాటి విమర్శలను దూరం చేసింది. స్త్రీ పాత్రలు ఇంద్రాణి, జయశ్రీ వంటి ఉత్తమ కళోపాసకులు అభినయించడంవల్ల—విమర్శకులు కోరిన లాలిత్యానికే ఔన్నత్యం కల్పించగలిగారు.

కుమారి జయశ్రీ అతి చిన్న వయస్సులోనే తను నిర్వహించే పాత్రలకు వన్నెలు దిద్దకలిగింది. అభినయంలో అనువైన కదలికలకు అందాన్ని సమకూరుస్తాయి. శాస్త్రానికి వెలితిలేని అంతస్సులు కల్పిస్తాయి. ఆ సులువులన్నీ జయశ్రీ నటనలో మేళవించాయి. తరంగాభినయంలో ఆమె కురంగ గమనాలు కల్పించింది. వర్ణాభినయనంలో, స్వర్ణ కలశంగా రూపొందింది. కుమారి భినిప్పత్తులో కోరిన కిరీటం ధరించగలదు.

శ్రీ కోరాడ శివతాండవంలో అద్భుత లాస్య విన్యాసం ప్రదర్శించారు. దశావతారాలలో అభినయ ప్రక్రియకు అందులు దిద్దుకోగలిగారు. నవరస శ్లోకాభినయంలో పదనాన్ని నేత్రాలనూ రసప్లావితం చేసుకోగలిగారు. ఈ అన్నిటిని అధిగమించి హిరణ్యకశ్యప భూమికలో ఆయన జీవించారనిపిస్తుంది. ఈ పాత్రలు కూచిపూడికే కానుకలు.

ఈ ప్రదర్శనలో కుమారి మంజుల కథాకళి నృత్యప్రదర్శనం కూడా జరిగింది. మంజుల పదగమనం ఆమె అభినయానికి విలువ కల్పించింది. ఈమె లక్ష్మీ నాట్యప్యలైన శ్రీ వెంకటరావు పుంకార్ గారి శిష్యురాలు.

ఈ కళాకారుల సేవ, దేశరక్షణకు వినియోగపడటం హర్షింపతగ్గ విషయం.

విజయవాడ రైఫిల్ శిక్షణ కేంద్రం సభ్యుల విన్యాసాలు

పోటీలలో గెలుపొందిన వారికి బహుమతుల ప్రదానం

(ఆంధ్రప్రభ విలేఖరి)

విజయవాడ, ఫిబ్రవరి 24:— విజయవాడలోని పౌర రైఫిల్ శిక్షణ కేంద్రంలో తర్ఫీదు పొందిన మొదటి జట్టు విన్యాసాలు నేడు పోలీసు గ్రౌండ్స్‌లో జరిగాయి. విన్యాసాలలో పాల్గొన్న 141 మందిలోను 39 మంది బాలికలు వుండడం గమనార్హం.

జిల్లా కలెక్టర్ శ్రీ యస్. ఏ. కరీం అధ్యక్షత వహించారు. కలెక్టర్ రాగానే విన్యాసాల కమాండర్ శ్రీ జి. యస్. రాజు ఆయనదళం సభ్యులు సైనిక వందనం సమర్పించారు.

ఈ సందర్భంలో నివేదికను సమర్పిస్తూ అధికారులు, అనధికారులమధ్య సహకారానికి నేటి విన్యాసాలు నిదర్శనమని శ్రీ జి. ఎస్. రాజు పేర్కొన్నారు. 1956 లో 30 మంది సభ్యులతో రైఫిల్ కేంద్రం ప్రారంభించబడిందని, 1957 లో గుంటూరు, ఏలూరు, విజయవాడల మధ్య జరిగిన పోటీలలో విజయవాడ జట్టు విజయం సాధించిందని శ్రీ జి. యస్. రాజు వివరించారు. ప్రస్తుతం రైఫిల్ శిక్షణ పొందుతున్న దళంలో 172 మంది వున్నారు. వీరిలో 41 మంది స్త్రీలు వున్నారు.

కలెక్టర్ కరీం ప్రసంగిస్తూ సైనిక విన్యాసాలలో పాల్గొన్న వారిని అభినందించారు.

శ్రీమతి జి. సుదర్శనమ్మ బహుమతులను, సర్టిఫికెట్లను పంచిపెట్టారు. నేడు పంచిపెట్టిన 11 కప్పులలో నాలుగింటిని శ్రీ కర్లపూడి వెంకటేశ్వరరావు బహూకరించారు.

పోటీలలో గెలుపొందిన వారి పేర్లివి.

స్త్రీలు: శిక్షణపొందినవారిలో ఉత్తమశ్రేణికి చెందినవారు, కుమారి నికోడమస్, కుమారి కృపపతి, కుమారి శారదాదేవి.

రైఫిల్ షూటింగ్: కుమారి నికోడమస్, కుమారి సుజాత.

పురుషులు: శిక్షణ పొందినవారిలో ఉత్తమశ్రేణికి చెందినవారు. శ్రీ ఆట్లూరి సీతారామారావు, శ్రీ వి.సూనె ప్రభాకరేశ్వరరావు, శ్రీ పి. ఫిలిప్.

రైఫిల్ షూటింగ్:— శ్రీ యస్. సాంబమూర్తి, శ్రీ ఆట్లూరి సీతారామారావు.

పోలీస్ ఆఫీసర్ శ్రీ వెంకన్నకు రైఫిల్ శిక్షణ యిచ్చినవారిలో ఉత్తములుగా నిర్ణయించి బహుమతి యిచ్చారు.

సార్జెంట్ నికోడమస్, శ్రీ టి. డి. నాగభూషణం గార్లకు బహుమతులను యివ్వడం జరిగింది.

డాక్టర్ పి. రామకృష్ణారావు గారి వందన సమర్పణతో సమావేశం ముగిసింది.

ఏలూరు, ఫిబ్రవరి 24:— ఫతేబాదాలో ఒక పూరిల్లు అంటుకొని పూర్తిగా కాలిపోయింది. అగ్నిమాపకదళంవారు, జిల్లా ఫైర్ ఆఫీసర్ శ్రీ ని. కె. కె. రావు నాయకత్వాన వచ్చి మంటలు వ్యాప్తికాకుండా అదుపులోకి తెచ్చారు.

'దేశభాషలలో తెలుగే సంస్కృతానికి దగ్గర'

కలకత్తా ఆంధ్ర సాహిత్య పరిషత్తు సభలో శ్రీ విశ్వనాథ సత్యనారాయణ అభిభాషణ

కలకత్తా, ఫిబ్రవరి 23 :—"దేశభాషలన్నింటిలోతెలుగే సంస్కృతానికి అతి సన్నిహితమైనది. మిగిలిన భాషలు కేవలం సంస్కృత పదజాలమునే తమలో యిముడ్చుకొనగా, తెలుగు సంస్కృత పదజాలంతోపాటు దాదాపు పూర్తిగా దాని వ్యాకరణమును కూడా గ్రహించిన'' దని నిన్న యిక్కడ కలకత్తా ఆంధ్రసాహిత్య పరిషత్తు తమకు జరిపిన సన్మానమునకు జవాబిస్తూ, కవిసామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ అన్నారు.

పరిషత్తు వార్షికోత్సవం 16 వ తేదీని స్థానిక ఇన్ఫర్మేషన్ సెంటరు హాలులో జరిగింది. నగరం నలుమూలలనుండి ఆంధ్రులు, ఆంధ్రేతరులు, అనేకమంది హాజరైనారు. సభకు కేంద్ర సహాయ శిక్షామాత్యులు డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంలో కవిసామ్రాట్ శ్రీ విశ్వనాథసత్యనారాయణకు సుప్రసిద్ధ వంగసాహితీవేత్త శ్రీ పులిన్ బిహారీసేన్‌కు సన్మానాలు జరిగినవి. డాక్టర్ గౌరీనాథశాస్త్రి ప్రధాన అతిథిగా విచ్చేశారు.

ప్రారంభంలో పరిషత్తు అధ్యక్షులు శ్రీ కపిల కాశీపతి సభికులకు స్వాగతం చెబుతూ, ఆంధ్ర—వంగ సాహిత్యాలకు అమూల్య సేవచేసిన యిద్దరు సాహితీ వేత్తలను సాహితీ ప్రియులూ, ఆంధ్ర సాహిత్య అకాడమీ, తెలుగు భాషా సమితుల అధ్యక్షులూ అయిన డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి సభాపతిత్వంలో సన్మానించుకొనగలగడం పరిషత్తు మహద్భాగ్యంగా భావించుకుంటాం' అన్నారు. పరిషత్తు కార్యదర్శి శ్రీరావినూతల సత్యనారాయణ వార్షిక నివేదికను సమర్పించారు.

వంగ సాహిత్యానికి శ్రీ పులిన్ బిహారీసేన్ గావించిన సేవను ప్రస్తుతిస్తూ, వారికి వంగభాషలో సమర్పించబడిన సన్మాన పత్రమును పరిషత్తు ఉపాధ్యక్షులు శ్రీ బొమ్మిన విశ్వనాథం చదివారు. సభాధ్యక్షులు డా.గోపాలరెడ్డి శ్రీ సేన్‌కు కాశ్మీరు శాలువను కప్పి 'రవీంద్ర సాహిత్య విశారద' బిరుదును ప్రసాదించారు.

తనకు జరిపిన సన్మానమునకు జవాబిస్తూ, శ్రీ సేన్ గురుదేవ్ రచనలను సంగ్రహించే విషయంలో యిప్పటికి కొంత కృషి జరిగినప్పటికీ ఆయన రచనలను గూర్చిన విమర్శనా, పరిశోధనా గ్రంథములను సంగ్రహించే పనిని యింకా చేయవలసియున్నదన్నారు. తరువాత ప్రధాన అతిథి డా. గౌరీనాథశాస్త్రి సంస్కృతంలో ప్రసంగించారు. కవిసామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణగారి బహుముఖ ప్రజ్ఞా విశేషములను ఆంధ్ర సారస్వతమునకు వారొనరించిన సేవను ఉగ్గడిస్తూ, పరిషత్తు తెలుగులో సమర్పించిన సన్మాన పత్రమును శ్రీ కపిల కాశీపతి చదివారు. ప్రొ. విష్ణుపదభట్టాచార్య 'గిరికుమారుని ప్రేమగీతాల'నుంచి ఒక గీతాన్ని వంగభాషలోనికి అనువదించి చదివారు.

డా. గోపాలరెడ్డి, డా. గౌరీనాథశాస్త్రి గారలు పుష్పకిరీటమును, కవిసామ్రాట్టుకు అలంకరించారు. ఈ సంఘటన అనేక సంవత్సరాల క్రితం మద్రాసులో మహర్షి బులుసు సాంబమూర్తి గారి అధ్వర్యంలో స్వర్గీయ చెళ్ళపిళ్ళ వెంకటశాస్త్రికి జరిగిన పుష్పకిరీటాలంకారమును జ్ఞప్తికి తెచ్చినది.

కవిసామ్రాట్ తనకు పరిషత్తు చేసిన సన్మానమునకు ధన్యవాదములను తెలియజేస్తూ, ఆంధ్రాంగ్ల సంస్కృత భాషలలో ప్రసంగించారు. డా. గోపాలరెడ్డి వంటి సారస్వత ప్రియుని అధ్యక్షతను డా. గౌరీనాథశాస్త్రి వంటి మహా సంస్కృత పండితుడు ప్రధాన అతిథిగా విచ్చేసిన మహాసభలో అనేకమంది ఆంధ్ర, వంగ సాహితీ ప్రియుల సమక్షములో తా నిట్టి సన్మానమును పొందడానికి నిర్వి[illegible]స్తున్నా మన్నారు.

దేశభాష లన్నింటికీ మాతృభాష అయిన సంస్కృతం ప్రాధాన్యతను వివరిస్తూ, శ్రీ సత్యనారాయణగారు దేవభాష నుండి ప్రాంతీయ భాషలు వేరుకారా దన్నారు. మన దేశంలోని వివిధ భాషల, సంస్కృతుల మధ్య సమన్వయాన్ని సాధించడానికి సంస్కృతం ప్రధాన సాధనం కాగలదని, సంస్కృతం లేనినాడు యీ గడ్డ భారతభూమి కాజాలదనీ ఆయన వక్కాణించారు.

సహాయ కార్యదర్శి శ్రీ పసుపులేటి ముక్కామల లక్ష్మణరావు వందన సమర్పణ చేశారు.

వార్షికోత్సవం సందర్భంలో పరిషత్తు వెలువరించిన శుభకృతు సాహిత్య సంచికను డా. గోపాలరెడ్డి ఆవిష్కరించారు.

"రెండు భాషలకు చెందిన యిద్దరు గొప్ప సాహితీ వేత్తలను ఒకే వేదికపైకి రప్పించి, ఆంధ్రసాహిత్య పరిషత్తు యీ విధంగా సన్మానించటం నా కెంతో ఆనందాన్ని కలిగించింది. వివిధ భాషలకు చెందినసాహితీవేత్తలు తరచు కలుసుకుని పరస్పరంభావాలనువ్యక్తీకరించుకొనడం అవసరం. ఇటువంటి సాహితీ సభలు, సన్మానములు, దేశ సమైక్యతకు ఎంతగానో తోడ్పడుతాయి.

"కవిసామ్రాట్‌విశ్వనాథ సత్యనారాయణగారు ఆధునికాంధ్రసాహితీ వేత్తలలో అగ్రగణ్యులు. వివిధ సాహితీశాఖలలో, భాషంలో శిక్కరు మించిన రచనలను చేసి, తెలుగుసారస్వతానికిఅమూల్యమయిన సేవచేసిన మహామనీషి. పండిత భాషను, పామరభాషను సమాన చాతుర్యంతో రచించగల దిట్ట. ఆయన యిటీవల ఢిల్లీలో రేడియో సాహిత్య సమ్మేళనానికి అధ్యక్షత వహించడం ఆయన అఖిలభారత స్థాయి నందుకున్నారనడానికినిదర్శనం. ఆంధ్రదేశం వెలుపలగలతెలుగుసంస్థలలయనసులభ్యంనిచి యా ప్రాంతాలలోని ఆస్థానముల వారికే ఆయన ప్రతిభను చాటాలి. ఇక శ్రీ పులిన్ బిహారీ సేన్ రవీంద్ర సాహిత్యంలో విశేష కృషి సలిపి గురుదేవుని అమూల్య రచనలు ఒక్కటి పోకుండా కాపాడి వాటిని సంగ్రహించి, పాఠకలోకానికి అందిస్తున్న సాహితీవేత్త. ఏ రిద్దరిని ఆంధ్ర సాహిత్య పరిషత్తు సన్మానించటం ముదావహం.''

దేశప్రజలు తమ మాతృభాష నేకాక, వీలైనన్ని యితర ప్రాంతీయ భాషలనుకూడా నేర్చుకోవలసిన ఆవశ్యకతను గూర్చి నొక్కి వక్కాణిస్తూ, డా. గోపాలరెడ్డి, వివిధ భారతీయ భాషలను బోధించడానికి ప్రతిరాష్ట్రంలోఅనేకపాఠశాలలను నెలకొల్పడం అవసరమని, రాష్ట్రప్రభుత్వాలు విశ్వవిద్యాలయాలు, అవసరమయితే, నిర్దిష్టమైన పరిధులను అతిక్రమించి అయినా యిందుకు తగిన యేర్పాట్లను చేయాలని ఆయన సూచించారు.

గత 100 సంవత్సరములలో భారతీయభాషలు సాధించిన గొప్ప అభివృద్ధిని గురించి పేర్కొని రాబోవు వంద సంవత్సరాలలో అవి మరింత అభ్యున్నతిని పొందగలవని ఆయన అన్నారు. భారతీయ భాషలన్నీ ఒక పుష్పదామంలోని రంగురంగుల పుష్పాలవంటివని, వీటి అన్నింటినీ యేర్చి కూర్చి పూలహారాలను తయారు చేసినట్లు వాటిమధ్య సమన్వయాన్ని సాధించి, భిన్నత్వంలో ఏకత్వాన్ని రూపొందించాలని కూడా శ్రీ గోపాలరెడ్డి అన్నారు.

ఇండియాకు సామ్రాజ్య విస్తరణ కాంక్ష కలదట

—పాకిస్తాన్ వాణిజ్యమంత్రి ఆరోపణ

కొలంబో, ఫిబ్రవరి 24:—

ఇండియాకు రాజ్యవిస్తరణకాంక్ష కలదని పాకిస్తాన్ వాణిజ్యమంత్రి శ్రీ వహీదుజ్జమాన్ ఆరోపించారు.

స్థానిక వార్తాపత్రిక 'సండే అబ్జర్వర్' ప్రతినిధికి ఇచ్చిన ఒక 'ఇంటర్వ్యూ'లో పాకిస్తాన్ మంత్రి పై విధంగా ఆరోపణచేశారు.

ఇండియాకు సామ్రాజ్యవిస్తరణ కాంక్ష కలదని పాకిస్తాన్ అనుమానించడానికి తగిన హేతువులున్నవని కూడా ఆయన అన్నారు.

"ఈ అనుమానాలు ప్రతి ఒక్కరికీఉన్నాయి. అయితే మేంమాత్రం బయటికి చెప్పడంలేదు" అని చెప్పారు, పాకిస్తాన్ వాణిజ్యమంత్రి.

ఇండియాకు గల ఉద్దేశాలేమిటో పాకిస్తాన్ కూడా చెప్పజాలదని అంటూ శ్రీ వహీదుజ్జమాన్ "పశ్చిమ రాజ్యాలనుంచి ఇండియాసైనిక సహాయం పొందుతున్నది. ఈ సైనిక బలాన్ని ఇండియా, చైనాపైన, పాకిస్తాన్‌పైన (సింహళంపైన) లేదా ఈ ప్రాంతంలో మరెవరిపైనైనా ఉపయోగించవచ్చు—"అని వివరించారు.

తాము ఇండియాకు చేస్తున్న సైనిక సహాయం పాకిస్తాన్‌కు వ్యతిరేకంగా ఉపయోగించడం జరగదని అమెరికా, బ్రిటన్‌లు ఇచ్చిన హామీలను గురించి ప్రశ్నించగా పాక్‌మంత్రి, "అవును. అది ఒక అర్థంలో వాస్తవమే కావచ్చు. కాని ఈ సంభాషణలలో పాల్గొన్నవారితో మేము ఎన్నో విషయాలు చెప్పుతున్నాము. అట్టి హామీలు ఇవ్వడంవరకుమాత్రంతో సరిపోదు. హామీలకు తిరిగి హామీ ఎవ్వరివ్వగలరు?—'' అని వివరించారు.

కాశ్మీర్ విషయంలో పరిష్కారం కుదురుతుందో లేదో సంభాషణల విషయంలో పశ్చిమ రాజ్యాలు పాకిస్తాన్‌పై ఒత్తిడి తెస్తున్నవా అని అడిగిన ఒక ప్రశ్నకు సమాధానం ఇస్తూ శ్రీ వహీదుజ్జమాన్, అలాంటి ఒత్తిడేమీ [illegible] సంభాషణలు విఫలం కాక తప్పదని తెలియజేశారు.

"ఏవిధమైన ఒత్తిడులకు లొంగవలసిన పనిలేదు మాకు. కాశ్మీర్‌సమస్యపై మావైఖరియేమిటో ప్రపంచమంతటికీ తెలుసు. కాశ్మీర్ సమస్యపై ప్రజాభిప్రాయ సేకరణ విధానాన్ని మేం విడనాడేం ఎన్నటికీ జరగదు''—అని ఆయన స్పష్టం చేశారు.

చైనా—పాక్ సంబంధాలను గురించి ప్రస్తావిస్తూ, పాక్‌వాణిజ్యమంత్రి, ఉభయ దేశాల సంబంధాలు నిస్సంశయంగా అభివృద్ధిగాంచినవి. అయితే చైనా—భారత్‌వివాదంమూలంగా చైనా—పాక్ సంబంధాలు అభివృద్ధి అయినవనటం తప్పు అని పేర్కొన్నారు.

సైనికసంధులనుంచి పాకిస్తాన్ వైదొలగాలనే [illegible], రక్షణ ప్రయోజనాలకు సంబంధించినవి కావడమే ఇందుకు కారణమని ఆయన చెప్పుకొచ్చారు.

"అయితే ఆ సంధి ఒడంబడికలు, [illegible] రాజ్యాలమధ్య స్వాతంత్ర్య విధానంపై [illegible]. ప్రతి ఒక్కరికీ తోసి మేం స్వేచ్ఛగానే ఉంటున్నాము. అంతేకాని ఈ మిత్రత్వసంధులు దురాక్రమణకై ఉద్దేశించబడినవికావు''— అని ఆయన వివరించారు.

ఒక వాణిజ్యప్రతినిధివర్గానికి నాయకులుగా ఇక్కడికి విచ్చేసిన పాక్‌వాణిజ్యమంత్రి నిన్న సాయంత్రం సింహళంతో జరిగిన ఒక వాణిజ్యఒడంబడికపై సంతకాలు చేశారు. ఈ ఒడంబడిక ప్రకారం ఈ సంవత్సరం సింహళం నుండి పాకిస్తాన్ 10 లక్షల పౌనుల తేయాకును ఖరీదు చేస్తుంది. 1962లో పాకిస్తాన్ సింహళంనుండి 2 లక్షలపౌనుల తేయాకును మాత్రమే దిగుమతి చేసుకున్నది.

దీనికి బదులుగా సింహళం పాకిస్తాన్‌నుండి సుమారు 20 వేల టన్నుల పిండిబియ్యాన్ని, 4 వేలటన్నుల బంగాళాదుంపలను తెప్పించుకుంటుంది. ఒప్పందం ప్రకారం ఈ సంవత్సరం సింహళం పాకిస్తాన్‌కు పొకచెక్కలఎగుమతికూడా అధికం చేసే అవకాశం ఉన్నది.

సద్గురు సంగీతసభ

త్యాగరాజఉత్సవముల ప్రారంభం

విజయవాడ, ఫిబ్రవరి 24:—"కళలన్నిటిలో సంగీతకళ సమగ్రమైనది సమ్మోహనమైనది. ఇంద్రియ సుఖానుభవాన్నేగాక, అతీంద్రియమైన ఆనందాన్ని కూడా ప్రసాదించగలది. అట్టి కళకు భక్తికూడా తోడైనప్పుడు మానవునికి భుక్తిముక్తులు రెండూ సమకూరినట్లే'' అని విజయవాడలోని సద్గురు సంగీతసభత్యాగరాజ ఉత్సవములకు ప్రారంభోపన్యాసం చేస్తూ శ్రీ సింగరాజు వెంకట శేషయ్యగారన్నారు. ఇంకావారిలా చెప్పారు:

"పశు పక్ష్యాదులే గాక, వృక్షజాతులు కూడా సంగీత ప్రభావానికి లోను కాగలవని ఆధునిక శాస్త్రజ్ఞులు పరిశోధనలో రుజువుచేస్తున్నారు. 'రహిమీట్ట తంత్రగాత్రముల [illegible] యేల గాంధర్వంబు..' అన్న మాటలు కేవల అతిశయోక్తి కాదని రుజువుకాగల రోజు రాగలదేమో!"

"పుణ్యతలిపి, జన్మప్రకృతిని సైతం ప్రభావింప చేయగల సంగీతకళ మానవులయందలి పాశవికతను పరిహరించి, దైవత్వాన్ని సిద్ధింపజేయగల దనడానికి సందేహంలేదు''.

అట్టి సంగీతకళను ఉపాసించి పూతాత్ములు కావడమెలాగో శ్రీ త్యాగరాజు తన కీర్తనలలో బోధించివున్నారు. ఉపాధిసాధకమైన సంగీతమేదో, ఉదరపోషణకు మాత్రమే వినియోగించునదేదో కూడాత్యాగయ్య వివరించినారని చెబుతూ ఉపన్యాసకులు త్యాగరాజకృతులలోనుంచి సందర్భానుసారంగా ఉదాహరణలను పేర్కొన్నారు.

సభాధ్యక్షత వహించిన వేణుగాన ప్రవీణులు శ్రీ పాలపర్రు రామచంద్రరావుగారు శాస్త్రీయ సంగీత మెట్టిదో, దానిని అభ్యసించే విధానమెట్టిదో సంగీతరత్నాకరంమొదలైన గ్రంథాలనుంచి అనేక ప్రమాణాలతో ఉపన్యసించారు. తెలియని వారిని సైతం సంగీతం ఆనందింపగలదని, తెలిసినవారు మరింత హర్షింపగలరని, అందుచేత సంగీతకళను తెలిసికొని హర్షించే శక్తిని శ్రోతలు సంపాదించవలెనని పేర్కొన్నారు.

కార్యదర్శి శ్రీ టి. ఆర్. సుబ్రహ్మణ్యం స్వాగతం చెప్పారు. సభ ఉపాధ్యక్షులు శ్రీ బి. ఎస్. రామచంద్రరావుగారు వందన సమర్పణ చేశారు.

తరువాత, తిరుపతి సంగీతకళాశాల అధ్యాపకులు శ్రీ డి. పశుపతి గారి గాత్రకచేరి చాలా రక్తిగా జరిగింది. శ్రీ పుల్లెల పేరి సోమయాజులు వయొలిన్, శ్రీ ఎం. రాధాకృష్ణరాజు మృదంగం, శ్రీ నిడుమోలు రాఘవయ్య ఘటం వాయించారు.

వర్తకుల వద్ద నిల్వ ఉన్న బంగారపు ఆభరణాలు

కంట్రోల్ బోర్డు సూచన

బొంబాయి, ఫిబ్రవరి 24:—నగలవ్యాపారస్తుల వద్ద 14 కేరట్లకు మించి ఎక్కువ వన్నె గలిగిన బంగారపు ఆభరణాలను ఏవిధంగా విడుదల చేయవలసినదీ బంగారం కంట్రోలు బోర్డు నిన్నొక ప్రకటనలో విశదీకరించింది. జనవరి 8వ తేదీకి పూర్వం తయారు చేయబడి ఉన్న ఇటువంటి ఆభరణాల అమ్మకానికి ఫిబ్రవరి 8వ తేదీవరకు కంట్రోలు బోర్డు గడువు విధించిన విషయం పాఠకులకు విదితమే. ఈ గడువులనంతరం ఇట్టి ఆభరణాలను అమ్మడంగాని, ప్రదర్శించడంగాని పూర్తిగా నిషేధించబడింది.

నగలవ్యాపారస్తులు తమ వద్ద అమ్ముడు కాకుండా మిగిలిపోయిన ఇటువంటి ఆభరణాలను విడుదల చేయడానికి కంట్రోలుబోర్డు నిన్నటి ప్రకటనలో మూడు మార్గాలు సూచించింది.

(1) ఎక్కువవన్నెగల బంగారు ఆభరణాలను 14కారెట్లవన్నెగల ఆభరణాలుగా మార్పు చెయ్యడం (2) అలాసాధ్యంకాని పక్షంలో వర్తకులు వాటిని తమవద్దనే ఉంచుకోవాలి. ఎట్టి పరిస్థితులలో వాటిని అమ్మ కూడదు. (3) ఎక్కువ వన్నెగల బంగారపు ఆభరణాలను బంగారపు బాండ్లలో కుదువ పెట్టవచ్చు.

(1 వ పేజీ తరువాయి)

అయితే శ్రీ భుట్టో నిన్న పత్రికా ప్రతినిధులతో ప్రసంగిస్తూ, పాకిస్తాన్ వైఖరిని స్పష్టంచేశారు.

న్యాయరీత్యా చెల్లదనిగాని మరేవిధంగా చైనా ఇండియా అభిప్రాయపడితే దానికి తమ అభ్యంతరంలేదని, ఇండియా ఏవిధంగా భావించినప్పటికీ ఒడంబడికపై సంతకాలు జరుగగలవని శ్రీ భుట్టో అన్నారు.

దీనినిబట్టి కాశ్మీర్‌పై చర్చలు ఫలించక పోవచ్చునన్న అభిప్రాయంతోనే చైనాతో ఒడంబడిక పూర్తి చేసుకోడానికై పాకిస్తాన్ దృఢంగా నిశ్చయించుకొన్నట్లు తేటపడుతున్నది.

సంభాషణలు నిలిపివేసినట్లు బహిరంగంగా చెప్పకుండానే ఇండియాపట్ల, పాశ్చాత్యరాజ్యాల పట్ల తనకు ఏమీ లక్ష్యం లేనట్లే స్పష్టం చేసిందని, సంభాషణల వైఫల్యానికి పాకిస్తాన్‌దే బాధ్యత అనిపించుకోకుండా పేరుకుమాత్రమే వాటిలో పాల్గొంటుందని యిక్కడి అభిజ్ఞ పరిశీలకులు విశ్వసిస్తున్నారు.

చైనా — పాకిస్తాన్ సరిహద్దు ఒడంబడికను గురించి 'పెద్ద ఆర్భాటం' చేస్తున్నదని ఒకస్థానిక ఇంగ్లీష్ దినపత్రిక ఇండియాను నిందించింది. సంభాషణలను నిలిపివేయడానికి ఇండియా ఈ ఒడంబడికను సాకుగా ఉపయోగించుకొంటుందనికూడా ఈ పత్రిక అన్నది. సంభాషణలు విఫలం కాక తప్పదనే అభిప్రాయంతోనే పాకిస్తాన్ వ్యవహరిస్తున్నదనీ, దాని బాధ్యతను ఇండియాపై త్రోసివేయడగు పరిస్థితిని కల్పించడానికై ఆతృతపడుతున్నదనీ అనుకొంటున్నారు.

ప్రతి పట్టణంలోనూ స్త్రీల కళాశాల

: x :

ఏర్పాటుకావాలని మంత్రి శ్రీ ఎం. ఆర్. అప్పారావు ఉద్ఘాటన

హైద్రాబాద్, ఫిబ్రవరి 24 —

ప్రతి పట్టణంలోనూ ఒక స్త్రీల కళాశాల ఏర్పాటుకావాలనీ, ప్రైవేటు వ్యక్తులు ఎవరూ ఇందుకు ముందుకు రాకపోతే, ప్రభుత్వమే ఆ బాధ్యతను చేపట్టాలనీ, రాష్ట్ర సాంఘిక సంక్షేమం, అబ్కారీశాఖల మంత్రి శ్రీ ఎం. ఆర్. అప్పారావు నిన్న యిక్కడ రాజ్‌బహదూర్ వెంకటరామరెడ్డి కళాశాలలో ప్రసంగిస్తూ అన్నారు.

ఆ కళాశాలవిద్యార్థినులవీడ్కోలుఉత్సవసభలో మాట్లాడుతూ శ్రీ అప్పారావు ఇంకా ఇలాఅన్నారు. "బాలికలను దూరప్రాంతాలనుంచి వచ్చిచదువుకోమనడం భావ్యం కాదు. వారికి తగిన అవకాశాలు కల్పిస్తేనేగాని దేశాభివృద్ధి కార్యక్రమాలలో పురుషులతోబాటుగా పాల్గొనేందుకు వారికి వీలుపడదు''. ఆయన ఇంకా ఇలా అన్నారు.

'టంగుటూరి ప్రకాశంపంతులు, అయ్యదేవర కాళేశ్వరరావుగార్లవంటి మహానాయకుల మృతి వల్ల ఇప్పుడు రాష్ట్ర నాయకత్వం తెలంగాణా వారిపై బడింది. తెలంగాణా ఇప్పుడుఈ సవాలును స్వీకరించి, తన శక్తిని నిరూపించుకోవాలి'.

మహిళా విద్యాలయసంఘం అధ్యక్షుడు శ్రీ కె. వి. రంగారెడ్డి స్వాగతం చెప్పారు.

కళాశాలప్రిన్సిపాల్ కుమారి ఇందిర కళాశాల అభివృద్ధిని గురించిన వివరాలు తెలిపారు.

శ్రీఅప్పారావుఉత్తర్వాతబహుమతులుపంచారు. కళాశాల విద్యార్థినీ సంఘం అధ్యక్షురాలు కుమారి ఎం. విశాల అభినందనలు తెలిపారు.

రైల్వేశాఖ పనివారల మధ్య సహకారం

అవసరమని రైల్వే పనివారల ఫెడరేషన్ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24:— రైల్వేశాఖ, కార్మికులమధ్య సన్నిహిత సహకారం అవసరమని అఖిలభారత రైల్వే పనివారల ఫెడరేషన్ నేడు విజ్ఞప్తి చేసింది. అత్యవసర పరిస్థితి దృష్ట్యా కార్మికులు ఉత్పత్తిని రెట్టింపు చేయగలరని ఫెడరేషన్ హామీయిచ్చింది.

రక్షణ సన్నాహాలను కొనసాగించడానికి కార్మికుల సహకారం పొందడానికి ఇంతవరకు ప్రభుత్వం నుండి ఎట్టి ప్రయత్నం జరుగలేదు.

పారిశ్రామిక శాంతి తీర్మానాన్ని ఇంతవరకు రైల్వేశాఖవారు అమలుజరపలేదని రైల్వే పనివారల ఫెడరేషన్ తీర్మానంలో విమర్శించింది.

రు. 15 వేల దొంగ నల్లమందు స్వాధీనం

కోయంబత్తూరు, ఫిబ్రవరి 23 :— నిన్న ఒక ట్రెయినులో బొంబాయినుంచి ప్రయాణం చేస్తున్న ఒక ప్రయాణీకునివద్ద సుమారు రు 15 వేలు విలువచేసే దొంగ నల్లమందునుతాము స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలియజేశారు. ఆ ప్రయాణీకుని అరెస్టు చేశారు.

రక్షణనిధికి రు. 7 కోట్ల విరాళం

బొంబాయి, ఫిబ్రవరి 23:— లోగడ జాతీయ రక్షణ బాండ్లకుయిచ్చిన రు 5 కోట్లు కాక మరల రు 2 కోట్లు భారత జీవితబీమా కార్పొరేషన్ యిచ్చింది. రెండు పద్దుల మొత్తం రు 7కోట్లు.

రోమ్, ఫిబ్రవరి 24:—అమెరికా ప్రెసిడెంట్ కెన్నడీ వచ్చే మే నెలలో సతీ సమేతంగా రోమ్, ఫ్లారెన్సు, టురిన్, మిలాన్ నగరాలను సందర్శించబోతున్నట్లు రోమన్ కేథలిక్‌వార్తాపత్రిక "ఇల్ టెంపో"నిన్న ఇక్కడ ప్రకటించింది.

విద్యాభివృద్ధి పథకాల కంటె విద్యుచ్ఛక్తికి ప్రాధాన్యం

గుంటూరులో శ్రీ బ్రహ్మానందరెడ్డి వివరణ

(ఆంధ్రప్రభ విలేఖరి)

గుంటూరు, ఫిబ్రవరి 24:— ఆంధ్రప్రదేశ్‌లో ఆర్థిక, పారిశ్రామిక రంగాలలో అభివృద్ధిని సాధించడానికి తగినంత విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేసే నిమిత్తం కొంతకాలం వరకు సాంఘిక సంక్షేమం, విద్యాభివృద్ధి తదితర అభివృద్ధి కార్యక్రమాలను నిలిపివేయవచ్చునని రాష్ట్ర ఆర్థిక మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడిక్కడ అన్నారు.

బండ్లమూడి హనుమాయమ్మ బహూకర్త్ర సాధక బాలికల పాఠశాలలో సాయంకాలం ఆసెంబ్లీ హాలు, ప్రకృతి శాస్త్రం, గృహనిర్వహణ శాస్త్ర విభాగాలకు ప్రారంభోత్సవం జరుపుతూ బడ్జెట్‌లో కేటాయించిన దానికంటె తృతీయ ప్రణాళికాకాలంలో అదనంగా 20 కోట్ల రూపాయలు విద్యుచ్ఛక్తి ఉత్పత్తికి అవసరమని ఇంజనీర్లు సూచించారని తెలియజేశారు. గుంటూరులో బాలికల పాలిటెక్నిక్ సంస్థను ఏర్పరచాలన్న విజ్ఞప్తిని ప్రస్తావించి, రాష్ట్రంలోని 20 జిల్లాలలోను 17 జిల్లాలలో బాలురకు పాలిటెక్నిక్ సంస్థలను నెలకొల్పడం జరిగిందని, ప్రతి జిల్లాకు ఒక పాలిటెక్నిక్ సంస్థను నెలకొల్పడం ప్రభుత్వ ఆశయమని ఆర్థిక మంత్రి వివరించారు. మిగిలిన జిల్లాలలోకూడా పాలిటెక్నిక్ సంస్థలను నెలకొల్పవలసి వున్నందున గుంటూరులో బాలికలకు పాలిటెక్నిక్ నెలకొల్పాలన్న ప్రతిపాదన ప్రభుత్వం యొక్క ఆమోదాన్ని పొందక పోవచ్చునని, అందుచేత దాతలు ఉదారంగా విరాళాలు యిచ్చి ప్రభుత్వంచేత బాలికల పాలిటెక్నిక్ సంస్థను నెలకొల్పునట్లు చేయవలసిందని శ్రీ బ్రహ్మానందరెడ్డి సూచించారు.

పాఠశాల కమిటీ కార్యదర్శి శ్రీ పి. వెంకటేశ్వరరావు అంతకుముందు ప్రసంగిస్తూ, గుంటూరు నగరంలో ఎక్కువమంది సెకండరీ పాఠశాలలకు వెళ్లే బాలికలు వున్నందున ఆడపిల్లలకు మరొక కాలేజి అవసరమని సూచించారు. కాలేజి స్థాపనకు పాఠశాల కమిటీ సంసిద్ధంగా కలదని, ప్రజలనుండి తగిన ప్రోత్సాహం లభిస్తున్నదని ఆయన వివరించారు. దేవాదాయ సంస్థల క్రిందవున్న శారదా నికేతన్ భవనం, ఆస్తులు, కమిటీకి అప్పగించడం జరిగిందని కూడా ఈ సందర్భంలో తెలియజేశారు.

ప్రధానోపాధ్యాయిని కుమారి లీల పాఠశాల వార్షిక నివేదికను చదివి వినిపించారు. పాఠశాలకు 682 మంది బాలికలు హాజరవుతున్నారని, పరీక్షా ఫలితాలు ఉత్సాహకరంగా కలవని వివరించారు.

ఆస్థాన కవి శ్రీ కాశీ కృష్ణాచార్య సమావేశానికి అధ్యక్షత వహించారు. శ్రీ ఏకా ఆంజనేయులుగారి సతీమణి కీర్తిశేషురాలయిన శ్రీ ఏకా ఆదిలక్ష్మమ్మ చిత్రాన్ని శ్రీ కాశీ కృష్ణాచార్య ఆవిష్కరించారు.

పాఠశాల కమిటీ అధ్యక్షుడు, శ్రీ ఏకా ఆంజనేయులు నివేదికను సమర్పిస్తూ గుంటూరులో మూడువేలమంది విద్యార్థినులు వున్నందున బాలికలకు పాలిటెక్నిక్ అవసరమని సూచించారు. శ్రీమతి ఆదిలక్ష్మమ్మ జ్ఞాపకార్థం 'శాంతి' అను పేరుతో ముద్రించిన గ్రంథం తాలూకు వేయి కాపీలను పాఠశాలకు సమర్పించారు. చైనీస్ దురాక్రమణపై చక్కని వ్యాసం వ్రాసిన కుమారి వాసిరెడ్డి తారకు వెండి కప్పును బహూకరించారు. ఆ తరువాత బాలికలచేత చక్కని నృత్య సంగీత ప్రదర్శనలు జరిగాయి.

ఉప ఎన్నికల నిర్వహణ సమస్య

కేంద్ర ఎన్నికల కమిషనర్‌కు కమ్యూనిస్టు నాయకుల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి24:—దేశంలోని అన్ని రాజకీయ పార్టీలనూ సమావేశపరచి, ఉపఎన్నికలు జరిపే సమస్యను చర్చించాలని పార్లమెంట ఉభయసభల కమ్యూనిస్టు పక్షాల నాయకులు శ్రీ ఎ. కె. గోపాలన్, శ్రీ భూపేశ్‌గుప్తాలు నిన్న కేంద్ర ఎన్నికల కమీషనర్‌ను కలుసుకుని విజ్ఞప్తి చేశారు.

ఎన్నికల కమీషనర్‌కు వారు సమర్పించిన విజ్ఞప్తిలో 'దేశంలో ఉప ఎన్నికలు నిర్వహించడానికే ఎన్నికల కమీషన్ నిర్ణయించినందుకు వారు విచారం వెలిబుచ్చారు. దేశంలో అత్యవసర పరిస్థితి వున్నంతవరకూ, ఎన్నికలు స్వేచ్ఛా వాతావరణంలో న్యాయంగా జరగడానికి అవకాశం లేదని వారు తమ విజ్ఞప్తిలో తెలియజేశారు.

దేశంలో కమ్యూనిస్టు నాయకులను, కార్యకర్తలను అరెస్టు చేసినందుకు తమ పార్టీ కార్యక్రమం ఎక్కడి ఎక్కడ నిలిచిపోయిందని వారు పేర్కొన్నారు.

కాంగ్రెసు వాదులు భూదానోద్యమంలో ఎక్కువగా పాల్గొనాలి

శ్రీ భావే హితవు

కలకత్తా, ఫిబ్రవరి 24:— కాంగ్రెసు సంస్థ సంకల్పించిన సోషలిస్టు పద్ధతిపై నవ సమాజ నిర్మాణానికి కాంగ్రెసు వాదులు భూదానోద్యమంలో ఎక్కువగా పాల్గొనాలని ఆచార్య వినోబాభావే నిన్న ఇక్కడ విజ్ఞప్తి చేశారు.

శ్రీ భావే పశ్చిమబెంగాల్ ప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గ సమావేశంలో ప్రసంగిస్తూ, ఇటీవల తనను ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ ఒకగ్రామములో కలుసుకున్నారని, అప్పుడు జరిగిన బహిరంగసభలో ప్రసంగిస్తూ ఇప్పుడు దేశానికి ప్రధానశత్రువు పేదరికమేనని శ్రీ నెహ్రూ చెప్పారని శ్రీ భావే అన్నారు.

భద్రాచలం బ్లాక్ ప్రెసిడెంటు ఎన్నిక ఫలితం

భద్రాచలం, ఫిబ్రవరి 24:— భద్రాచలం బ్లాక్ సమితి ప్రెసిడెంటుగా శ్రీ పిన్నింటి రామమోహనరావు, వైస్ ప్రెసిడెంటుగా శ్రీ వి. విశ్వనాథం ఎన్నికయారు.

ఆర్. డి. ఓ. శ్రీ [illegible] ఎన్నికలు జరిపారు.

సమితిలో కాంగ్రెసు సభ్యులు 16 మంది, కమ్యూనిస్టు 12 మంది వున్నారు. (మ. వి.)

నిధికి నెల్లిమర్ల బ్లాక్ విరాళం రు. 25,000 లు

విజయనగరం, ఫిబ్రవరి 24:— నెల్లిమర్ల బ్లాకులో రక్షణనిధికి రు 25,203 నగదు 413 గ్రాముల బంగారం ఫిబ్రవరి 15వ తేదీనాటికి సేకరించబడింది. మొయిద, విజయరామపురం, భూతికపేట గ్రామస్థులు రు 200లు యిచ్చారు. ప్రభుత్వ బాలికా పాఠశాల అధ్యాపకులు, సిబ్బంది రు 3,057—లు సమర్పించారు. ప్రతి నెల ఒకరోజు జీతం ఆత్యయికపరిస్థితి వున్నంత కాలం యివ్వటానికి కూడ నిశ్చయించారు. (మ. వి.)

టెలిఫోన్ సౌకర్యాల అభివృద్ధికి రు 20 కోట్లు

ప్రపంచబ్యాంకు అప్పుగాఇచ్చినట్టు కేంద్ర ఉపమంత్రి శ్రీ బి. సి. భగవతి ప్రకటన

గౌహతి, ఫిబ్రవరి 24 —

కమ్యూనికేషన్ శాఖ అమలు జరిపే భూగర్భ మైక్రోవేవ్ లింక్ కేబిల్సు తదితర ప్రాజెక్టులకు ప్రపంచబ్యాంకు 20 కోట్ల రూపాయలు అప్పుగా ఇచ్చినదని కేంద్రప్రభుత్వ కమ్యూనికేషన్ల శాఖ ఉపమంత్రి శ్రీ బి. సి. భగవతి నిన్న ఇక్కడ అఖిలభారత ఉత్పత్తిదార్ల సంస్థ గౌహతి శాఖ సమావేశంలో తెలియజేశారు.

టెలి కమ్యూనికేషన్ల అభివృద్ధి విషయంలో దేశం యావత్తూ వెనుకబడి వున్నదని, కేవలం అస్సాంలో మాత్రమే అభివృద్ధి జరగలేదని అనుకోవటం పొరపాటని ఆయన అన్నారు.

దేశంలో టెలికమ్యూనికేషన్లను అభివృద్ధి చేయడానికి అన్నివిధాలా కృషి జరుగుతుందని శ్రీ భగవతి చెప్పారు.

వ్యాపారస్తులు ఎక్కువగా టెలిఫోన్లు కావాలనే కోర్కెను వ్యక్తపరిచిన దేశంలో రెండు లక్షల మంది టెలిఫోన్లు కావాలని దరఖాస్తులు పెట్టుకున్నారనీ, అందులో బొంబాయినుంచి ఒక లక్షమంది దరఖాస్తులు చేశారనీ, 42వేలమంది కలకత్తానుంచి, 32 వేలమంది ఢిల్లీనుంచి దరఖాస్తులు చేశారని ఆయన వివరించారు.

టెలిఫోన్లు కావాలని ఎక్కువమంది కోరుతున్నందున వారి అవసరాలను తీర్చలేకపోతున్నామని ఆయన అన్నారు.

తంతి, తపాలాశాఖ డైరెక్టరు జనరల్ శ్రీ ఎల్. పి. జైన్ మాట్లాడుతూ అస్సాంలో జరిగిన తంతి తపాలా సౌకర్యాల అభివృద్ధిని వివరించారు.

కేంద్ర సర్వీసులలో ప్రమోషన్లు

షెడ్యూల్ కులాల నిమిత్తం 12½ శాతం కేటాయించుటకు నిర్ణయించినట్లు వార్త

ఢిల్లీ, ఫిబ్రవరి 24.—

కేంద్ర సర్వీసులలో మూడు నాలుగుతరగతులకు చెందిన ఉద్యోగాలలో ప్రమోషన్ల నిమిత్తం షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగలవారికి 12—½ కేటాయించడానికి కేంద్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలుస్తున్నది. అయితే వాటికి పైతరగతులకుచెందిన ఉద్యోగాల విషయంలో మాత్రం ఇటువంటి కేటాయింపులేవీ ఉండవు. ఉద్యోగుల ప్రతిభను బట్టి ఒకటి, రెండుతరగతులలో ప్రమోషన్లు ఉంటాయి.

చైనా-మంగోలియా సరిహద్దు సంధి

హాంగ్‌కాంగ్, ఫిబ్రవరి 23:— చైనా, మంగోలియాలమధ్య సరిహద్దుల విషయమై జరిగిన సంధిని చైనీస్ స్టేట్ కౌన్సిల్ నేడు ధ్రువపరచినట్లు న్యూచైనా న్యూస్ ఏజెన్సీ ప్రకటించింది.

విదేశాలనుంచి నిరుడు ఇండియా పొందిన ఋణాలు

వాటి వినియోగాల వివరం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24:— గతసంవత్సరం ఆఖరు వరకు ఇండియా రు 3,222.51కోట్ల మేరకు విదేశ ఋణాలను పొందగలిగింది. అందులో రు 1812.94కోట్లు మాత్రమే భారత ప్రభుత్వం ఉపయోగించుకున్నది. పైపంచవర్ష ప్రణాళికలతో విదేశ కరెన్సీ రూపంలో ఇచ్చే ఋణాలు, రూపాయల రూపంలో ఇచ్చే ఋణాలుకూడా చేరి ఉన్నాయి.

1962 సెప్టెంబరు 31 నాటికి విదేశ కరెన్సీ రూపంలో ఇండియా పొందగలిగిన ఋణం మొత్తం రు. 2389.23కోట్లు. ఇందులో ఉపయోగించుకొన్న మొత్తం రు 1400.26 కోట్లు మాత్రమే.

ఋణాలను ఇంత తక్కువగా వినియోగించుకోవడానికి, పలు ప్రాజెక్టులు అమలు జరగడంలో ఆలస్యం జరగడం కూడా కారణం. మరోపక్క నిర్దిష్ట దేశాలనుండి ఋణాలు [illegible] కోవటంలో అనుసరించవలసి ఉన్న [illegible] పద్ధతులవల్లనే ఇండియా తాను పొందిన ఋణాలను పూర్తిగా ఉపయోగించుకోలేక పోయింది.

ప్రపంచ బ్యాంకు సహాయం క్రింద ఇండియా రు 389.25కోట్లు సహాయమును ఇండియా పొందగలిగింది. అయితే ఈ మొత్తంలో రు 320.93కోట్లు మాత్రమే వినియోగించుకోగలిగింది.

దీనికి అనుబంధ సంస్థ అయిన అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ విషయంలో కూడా పరిస్థితి దారుణంగా ఉంది. సంస్థనుండి ఇండియా రు 101.18 కోట్ల మేరకు సహాయం పొందగలిగింది. కాని, అందులో రు 5.82 కోట్లు మాత్రమే ఉపయోగించుకున్నది.

సమితిసభ్యదేశాలమధ్య వివాదపరిష్కారసమస్య

మధ్యవర్తిత్వానికి వీలుగా సమితి ప్రణాళికను సవరించాలని జయప్రకాశ్ సూచన

కాన్పూర్, ఫిబ్రవరి 24:—

మిత్రరాజ్యసమితిలో సభ్యత్వంగల రాజ్యాలమధ్య ఏర్పడేవివాదాలలో మధ్యవర్తిత్వం వహించడానికిగాని లేదా పరిష్కర్తను నియమించడానికిగాని వీలుగా మిత్రరాజ్యసమితి ప్రణాళికను సవరించాలని సర్వోదయనాయకులు శ్రీ జయప్రకాశ్ నారాయణ సూచించారు.

[illegible] వివాదాన్ని అంతర్జాతీయ న్యాయస్థానానికి నివేదించాలని, న్యాయస్థానం దానిని పరిష్కరించవచ్చునని, లేదా దానిపై ఒక నిష్పక్ష [illegible] చేయాలని ఆయన వివరించారు. ఈ న్యాయస్థానంలో ఉండే న్యాయాధికారులు ప్రపంచంలో రాజకీయంగా సమస్యల్ని పరిష్కరించటానికి వీలుగా [illegible] శ్రీ జయప్రకాశ్ తెలియజేశారు.

శ్రీ జయప్రకాశ్ నిన్న ఇక్కడ [illegible] సమావేశంలో ప్రసంగించారు.

చైనాతో ఏర్పడిన వివాదాన్ని పరిష్కారానికి సూచించబడిన కొలంబో ప్రతిపాదనలు మన జాతీయ గౌరవ ప్రతిష్ఠలకు అనుగుణంగా ఉన్నవని, వీటిని భారతపార్లమెంటు ఆమోదించవలసినదిగాను, ప్రజాస్వామిక సంఘంతో ఇండియా [illegible] మరొక మాటు [illegible] శ్రీ జయప్రకాశ్ వివరించారు. కొలంబో ప్రతిపాదనలు ప్రధాని నెహ్రూ [illegible] స్పష్టీకరణలను బట్టి చూస్తే, చైనీస్ సేనలు 1962 సెప్టెంబరు 8వ తేదీనాటి స్థావరాలవెనుకకు పోవాలనే మన వాదాన్ని బలపరుస్తున్నట్లు బోధ పడుతున్నదని ఆయన తెలియజేశారు. అంతేకాక వీటిని ఆమోదించడంమూలంగా కొన్ని చోట్ల ఇండియా స్థితి లాభకరంగా ఉండగలదని అన్నారు.

జాతీయ, అంతర్జాతీయ సమస్యలన్నిటినీ సైన్యంద్వారా, పోలీసుబలం ద్వారా పరిష్కరింపచేసుకోవాలనుకోడానికి బదులు 'శాంతిసేన' ద్వారానే పరిష్కరింపకోడానికి ప్రయత్నించాలని ఆయన నొక్కి చెప్పారు.

మెదక్ జిల్లాపరిషత్ సమావేశం

1963–64 బడ్జెట్ ఆమోదం

హైదరాబాద్, ఫిబ్రవరి 24:— మెదక్ జిల్లా పరిషత్ బడ్జెట్ సమావేశం సంగారెడ్డిలో ప్రెసిడెంట్ శ్రీ యం. బాగారెడ్డి అధ్యక్షతన ఇటీవల జరిగింది. 1963—64 సంవత్సరానికిగాను బడ్జెటును ఈ సమావేశంలో ఆమోదించారు. 52,84,179లు ఆదాయం, రు49,35,642లు ఖర్చు ఈ బడ్జెట్టులో ప్రతిపాదించబడింది.

విద్యావిషయాలకు రు 2,54,000 లు గ్రాంటును మంజూరు చేశారు.

మరొక పోస్టు ఆఫీసు ప్రారంభం

తాడేపల్లిగూడెంలో

తాడేపల్లిగూడెం, ఫిబ్రవరి 23— ఇక్కడి బజారులోవుంటున్న పోస్టాఫీసును డిపార్టుమెంటలు ఆఫీసుగా 19వ తేదీనుంచి మార్చారు. ఈ సందర్భంలో జరిగిన సభకు పట్టణసంఘం ఉపాధ్యక్షులు శ్రీ వెలగల దానిరెడ్డి అధ్యక్షతవహించారు. సబ్‌పోస్టుమాస్టరు శ్రీ వడ్డాది వెంకట్రావు పోస్టు ఆఫీసుల ఇన్‌స్పెక్టరు శ్రీ ఎస్. చిన్నయ్య ప్రసంగించారు.

ఈ కొత్తపోస్టాఫీసు ఉ. గం. 7 నుంచి10 వరకును, మధ్యాహ్నం గం. 2 నుంచి సా గం.5 వరకును పనిచేస్తుంది. త్వరలో తంతి,ఫోను స్థాపన కూడ జరుగగలదు. (మ. వి.)

'గొర్లపాడు'

మహబూబ్‌నగర్ బ్లాకులో ఉత్తమ గ్రామంగా ఎన్నిక

హైదరాబాద్, ఫిబ్రవరి 24:— మహబూబ్‌నగర్ బ్లాకులో ఉత్తమగ్రామంగా 'గొర్లపాడు'ను నిర్ణయించినట్లు ఆర్. డి. ఓ. శ్రీ రాజారాం కరన్ నిన్న ప్రకటించారు. పోలేపల్లి, అమిస్తాపూర్ (జడ్చర్ల) కృష్ణానగర్, మోగిలిగిద్ద (షాదునగర్ బ్లాకు) కాతెరెడ్డిపల్లి, రంగారెడ్డి గూడ (షాద్‌నగర్ బ్లాకు) ఆమంగల్, ఆకుపల్లి (ఆమంగలబ్లాకు) గ్రామాలు కూడా, ఉత్తమమైనవిగా ప్రకటించారు.

మహబూబ్‌నగర్ డివిజనల్ కో-ఆర్డినేషన్ కమిటీ సమావేశంలో ప్రసంగిస్తూ ఆర్థికసంవత్సరం ముగిసేసమయంలో బ్లాకు డెవలప్మెంటు ఆఫీసర్లు ఖర్చులకు పరుగెత్తరాదనీ, ఒక నిర్దిష్టమైన ప్రణాళిక ప్రకారం ఖర్చు చేయాలనీ ఆయన సలహా యిచ్చారు.

CASTOPHENE

CHOCOLATE LAXATIVE

మీ మలబద్ధ అవస్థలన్నింటికీ నిరపాయమైన, శీఘ్రంగా గుణమిచ్చే ఆరోగ్య చికిత్స.

కాస్టోఫీన్ మాన్యుఫాక్చరింగ్ కం.

నర్సీ, బొంబాయి—18.

పూవు మీ అదృష్టం చెప్పగలదు

మా జ్యోతిష్యులతో మీకు జరుగబోతున్నదేమో, మీ సరియైన భవిష్యత్తు గురించి మీరు తెలుసుకోగోరినట్లయితే ఒక పోస్టుకార్డు పైన మీకు ఇష్టమైన ఒక పుష్పము పేరున్నూ, మీరు వ్రాయు తేదీ, నెల వివరములున్నూ, మీ సరియైన చిరునామాయున్నూ వెంటనే వ్రాసి పంపండి. జ్యోతిష శాస్త్రముతోని దానిని గణించి మీ ... 12 మాసముల ... లాటరీ, ఆకస్మిక ద్రవ్యలాభము మొదలగువానిని గురించి స్పష్టముగా మాసవారీగా వ్రాసి రు. 1-25 ... వి. పి. గా పంపబడును. ... ఇంగ్లీషులో వ్రాయండి.

Pt. Dev Dutt Shastri, Raj Jyothish (AV): JULLUNDUR CITY.

ప్రస్తుత పరిస్థితిలో యువకుల కర్తవ్యం

అనకాపల్లి యువజన కాంగ్రెస్ సభలో సూచనలు

అనకాపల్లి, ఫిబ్రవరి 20:— అనకాపల్లి యువజన కాంగ్రెస్ ప్రారంభోత్సవం అక్కడవరపు కోట పంచాయతీసమితి ప్రెసిడెంట్ శ్రీ కె. వి. ఎస్. పద్మనాభరాజు ఆధ్వర్యమున జరిగినది. కార్యదర్శి శ్రీ దాసరి కృష్ణారావు కార్యదర్శి నివేదిక చదివారు. శాసనసభ్యులు శ్రీ భాట్టం శ్రీరామమూర్తి ఈ సమయంలో యువకులు తమ శక్తికొలది దేశానికి కృషిచేయాలని ప్రబోధించారు. ఆంధ్ర యూనివర్సిటీ అధ్యాపకులు శ్రీ వి. వి. ఎస్. పాత్రుడు చైనా దురాక్రమణను తీవ్రముగా నిరసిస్తూ, దేశద్రోహుల మాటలను నమ్మక, ముఠాతత్వములకు వశంగాక యువకులు దేశ రక్షణకు తోడ్పడవలసినదిగా హితవు పలికారు. తాలూకా కాంగ్రెసు కార్యదర్శి డాక్టర్ కె. రామజోగినాయుడు, శాసనసభ్యుడు శ్రీ పీసం సన్యాసి నాయుడు, శ్రీ భీశెట్టి అప్పారావు, విశాఖజిల్లా యువజన కాంగ్రెసు కార్యదర్శి శ్రీ ఆరాధ్యుల అప్పారావు, వైస్‌ఛైర్మన్ శ్రీ కర్రి వరదేశి నాయుడు ప్రభృతులు ప్రసంగించారు. పట్టణ కాంగ్రెసుఅధ్యక్షులు శ్రీ వుప్పల శ్రీరామమూర్తి, ఆఫీసు ఇన్‌ఛార్జి శ్రీ వేల్పూరి రామారావు, కాంగ్రెస్ పెద్దలు తమ సలహాలు యిచ్చారు.

హైదరాబాద్‌లో శ్రీ కోరాడ బృందంచే నాట్య ప్రదర్శనలు

రక్షణనిధికి రు. 4 వేలు సేకరణ

హైదరాబాద్, ఫిబ్రవరి 24:— ప్రసిద్ధ రవీంద్ర భారతిలో ప్రముఖనాట్యకారుడు శ్రీ కోరాడ నరసింహారావు, కుమారిలు జయశ్రీ, మంజుల, మణికుమార్, జెరికాత్యాయినిలు ప్రదర్శించిన శాస్త్రీయ నృత్యప్రదర్శనలు ప్రేక్షకులను ముగ్ధులను చేశాయి.

జాతీయరక్షణనిధి నిమిత్తం సేకరణకై హైదరాబాద్ రోటరీక్లబ్ ఈ ప్రదర్శనను ఏర్పాటు చేసింది. ఈ ప్రదర్శనద్వారా రు 4 వేలు వసూలు అయినాయి.

శ్రీమతి కె. జె. సరోజ వద్దు రంగం, గాత్రం నిర్వహించారు. ఆర్కెస్ట్రా చాలా బాగుంది.

ఈ ప్రదర్శనకు అధ్యక్షత వహించిన రాష్ట్ర ఆబ్కారీశాఖమంత్రి శ్రీ ఎం. ఆర్. అప్పారావు శ్రీ కోరాడను, జయశ్రీని అభినందించారు.

రోటరీక్లబ్ కళాకారులకు బహుమతులు ఇచ్చారు.

రాజకీయ అస్పృశ్యత

కాంగ్రెసువాదులకు వర్కింగ్ కమిటీ ఆదేశంపై శ్రీ తెన్నేటి వ్యాఖ్య

హైదరాబాద్, ఫిబ్రవరి 24:— ఇతర రాజకీయ పక్షాలు ఏర్పాటుచేసే సమావేశాలలోను, సభలలోనూ కాంగ్రెసువాదులు పాల్గొనకూడదని కాంగ్రెసు కార్యవర్గం ఇటీవల ఇచ్చిన ఆదేశం కొత్తరకమైన రాజకీయ అస్పృశ్యతను ప్రవేశపెట్టడమేనని నేషనల్ డెమోక్రాటిక్ పక్ష నాయకుడు శ్రీ తెన్నేటి విశ్వనాథం నిన్న ఇక్కడ వ్యాఖ్యానించారు.

కాంగ్రెసు నాయకులు ఇప్పుడు గల అధికారంవల్ల తాము ఇప్పుడు నాటుతున్న విత్తు ఏదో, దానివల్ల జాతీయ సమైక్యత ఏవిధంగా దెబ్బ తింటుందో తెలుసుకోలేకుండా వున్నారని ఆయన హెచ్చరించారు.

రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుడు కూడా ఇలాగే ఇతర పార్టీలు ఏర్పాటుచేసే, జాతీయరక్షణ ప్రచారసభలలో పాల్గొనరాదని ఇచ్చిన ఆదేశాన్ని శ్రీ విశ్వనాథం ఈ సందర్భంగా ప్రస్తావించారు.

కాంగ్రెసు కార్యవర్గం ఆమోదించిన తీర్మానంలో మొదట 'కొన్నిపార్టీలు'అని చెప్పి చివరలో కాంగ్రెసు ఆమోదించిన విధానాలను వ్యతిరేకించే పార్టీలు అని చెప్పడంతో దానివల్ల కలిగే సాధకబాధకాలను గుప్తంగా వుంచడమేదాని "లక్ష్యం" వై వుంటుందనికూడా ఆయన అన్నారు.

సంగ్రహ ప్రకటనలు

అప్పులు

రు. 9,600 వరకు అప్పు వ్యక్తిహామీలమీద ఏర్పాటు చెయ్యబడును తేలిక వాయిదాలలో తీర్చవచ్చును. ఉచిత వివరములకు స్వంత అడ్రసు వ్రాసి, స్టాంపు అంటించిన కవరు పంపండి.

KUBER CO., Box. 1268, DELHI.

పుస్తకములు

14 భాషల బోధిని ఇంటివద్ద ట్యూటరు లేకుండ, స్విస్, జపనీస్, అరవము, ఫ్రెంచి, రష్యన్ వగైరా 14 భాషలు నేర్చుకొనండి ధర రు. 8/— వి పి పి ఛార్జీలు రు 2/—

GEMINI'S (A P 8)
Box No 1607 Delhi

అమ్మకము

నోటుపుస్తకముల అట్టలు

ఆకర్షణీయమైన డిజైన్లతో ఫోటో ప్రాసెస్‌లో ముద్రించబడినవి, అమ్మకమునకు సిద్ధముగా ఉన్నవి.

Subbanna Trading Corporation, No: 37, New Road, Sivakasi

నోటిఫికేషన్

మొగల్‌తూరు పంచాయతీ సమితి

మొగల్‌తూరులో ఆఫీసు బిల్డింగు నిర్మించే నిమిత్తం సీల్డు టెండర్లు 12—3—63 సా: 4—30 గం. వరకు, దిగువ సంతకందారుచే తీసుకొనబడును. టెండరు డాక్యుమెంట్లు దిగువ వివరించిన ప్రకారం సదరు ఖరీదు చెల్లించి ఆఫీసు వేళలలో దిగువ సంతకందారునుండి పొందవచ్చును.

మొగల్‌తూరులో ఆఫీసు బిల్డింగు నిర్మాణం.
టెండరు షెడ్యూలు ఖరీదు,
అమ్మకంపన్నుతో రు 5—10న.పై.
ధరావతుసొమ్ము డిపాజిట్టు రు. 1250—

(సం) డి. ఎస్. శర్మ,
బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసరు.

ప్రకటన

మునిసిపల్ అకౌంటు కోడులోని 177వ ఆర్టికల్ క్రింద రేపల్లె మునిసిపల్ కమీషనరు వారి ప్రకటన

1963—64 ఆర్థిక సంవత్సరమునకు మార్కెట్లు, బస్సుస్టాండులు, కబేళాలు, బండ్ల రోడ్లు వగైరాలలో రుసుములు వసూలు చేయు హక్కులను, స్వాధీ సీతారాం మార్కెట్టు ముందు కొట్లు చెక్కు బంకుల అద్దెలున్నూ ది. 12—3—63 వ తేదీ మంగళవారము ఉదయం గం. 8—30 ల నుండి, మరియు అవసరమైన తరువాత రోజులలోను రేపల్లె మున్సిపలు కమీషనరు, లేక వారి అధికారము పొందినవారిచేగాని, మున్సిపలు ఆఫీసునందు బహిరంగముగా వేలము వేయబడును. మరియూ ఈ దిగువ చూపబడిన వస్తువులను ఆదేతేదీ సాయంత్రం 4 గం. వరకు టెండర్లు తీసుకొనబడును. పాటలు మరియు టెండరు నిబంధనలు తదితర విషయములు ఆఫీసు పనిచేయు వేళలలో పొందవచ్చును.

1. ప్రింటింగు, 2. స్టేషనరీ, 3 పబ్లిక్ హెల్తుకు సంబంధించినవి, 4. కిరసనాయిలు. 5. బండ్లు, సైకిళ్ళ బిళ్ళలు,(కన్సర్వెన్సీ సామానులు వగైరా)6. పుడ్ సాంపిల్సు కొరకు వస్తువులు వగైరాలు.

(సం) కె. యల్. నరసింహం, కమీషనరు.

కావలెను

రేడియోలు, కుట్టు మెషీనులు, టార్చిలైట్లు, ఎలెక్ట్రికల్ సామాను వగైరాలకు ఆర్డర్లు బుక్ చేయుటకు నెల 1 కి రు. 250—లు, అనుభవజ్ఞులైన ట్రావెలింగ్ ఏజెంట్లమీద , లేదా కమిషన్ పద్ధతిమీద ట్రావెలింగ్ ఏజంట్లు కావలెను. దిగువ అడ్రసుకు వ్రాయండి

MADRAS TRADERS (APA),
Box 1576, DELHI-6

అమ్మకము

అందమైన, ఆకర్షణీయమైన డిజైన్లు గల వివాహ ఆహ్వాన పత్రములు, ఫోటో ప్రాసెస్‌తో ముద్రించబడినవి, అమ్మకమునకు సిద్ధముగా ఉన్నవి. డీలర్లకు మంచికమీషను, లాభములు, వివరములకు ఇంగ్లీషులో వ్రాయండి

GNANAM PICTURE MART
P.B No 143, Sivakasi

ప్రకటనలు

తెనాలి—గుంటూరు—విజయవాడలకు కేంద్రముగా బస్‌రూట్లకున్నూ, రోడ్డు, రైల్వే, కాల్వల ప్రయాణ రవాణాలకున్నూ కూడలి—నీరు, కరెంట్, లేబరు సదుపాయములుగల నందివెలుగులో 2,000 చ. గ. ఖాళీస్థలములో వున్న విశాలమైన భవనము ఆఫీసు పరిశ్రమలు, గ్రామపరిశ్రమలు స్థాపించుటకు తగిన షరతులతో అద్దెకివ్వబడును. వివరములకు పి. బి. నెం. 1905,ఆంధ్రప్రభ,విజయవాడకువ్రాయవలెను

నోటీసు

విజయవాడ మునిసిపాలిటి

విజయవాడ మునిసిపాలిటి మార్కెట్లు, జంతువధ శాలలు, నూరుజీ ఫారం, వగైరాలలో 1963—64 సం.కు రుసుములు వసూలు చేసుకొనుహక్కు బహిరంగ వేలంలో 2—3—63 ఉ.9 గం.కు మునిసిపల్ ఆఫీసువద్ద అమ్మబడును.

డిపాజిట్ గురించిన వివరములు, షరతులు వగైరా 1963 ఫిబ్రవరి, కృష్ణా డిస్ట్రిక్టు గజెట్టులో ప్రకటింపబడినవి.

(సం) మహమ్మద్ బషీర్ అహ్మద్,
కమీషనరు.

బహిరంగ వేలము

పెద్దాపురం మునిసిపాలిటి

1963—64 సం. రం. ను పెద్దాపురం మున్సిపాలిటి యొక్క మార్కెట్లు,కార్టుస్టాండ్లు, బస్సుస్టాండు మరియు మేకల కబేళా వగైరాలలో ఫీజులు వసూలుచేసుకొనుహక్కు మరియు అదితర లీజుల హక్కులను ది 4—3—63 తేదీ సోమవారం సాయంత్రము గం. 3—00లకు మరియు పాటపూర్తి యగువరకు ప్రతిదినమును సాయంత్రము గం. 3—00 లనుండి పెద్దాపురం మున్సిపలు కమీషనరుగారిచేగాని లేదా వారిచే అధికారము పొందిన వారిచేగాని మున్సిపలు ఆఫీసువద్ద బహిరంగముగా వేలము వేయబడును. షరతులతో నోటీసు లేఖా ఆఫీసు పనిచేయు కాలములో పొందవచ్చును. లేదా రూ. 0—25 స్టాంపులు పంపినచో వారు కోరిన అడ్రసుకు సాధారణ పోస్టుద్వారా పంపబడును.

(సం) డి. పి. సుబ్రహ్మణ్యం,
మున్సిపలు కమీషనరు.

సనత్‌నగర్ సంఘర్షణ

పోలీసుల వైఖరిపై శ్రీ మొహియుద్దీన్ తీవ్ర విమర్శ

హైదరాబాద్, ఫిబ్రవరి 24:— సనత్‌నగర్‌లో ఇటీవల రెండు వర్గాల కార్మికులమధ్య జరిగిన సంఘర్షణలో జిల్లా పోలీసు పక్షపాత వైఖరిని ప్రదర్శించారని శాసనమండలిలో ప్రతిపక్ష నాయకుడు శ్రీ మగ్దూం మొహియుద్దీన్ నేడు విమర్శించారు.

శ్రీ మొహియుద్దీన్ ఆంధ్రప్రదేశ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ అధ్యక్షులు కూడాను.

ఆ సంఘటనలో దెబ్బలుతిన్న ఆంధ్రప్రదేశ్ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసువారు పోలీసులకు ఆంధ్రప్రదేశ్ జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసువారి దురుసుతనంపై ఫిర్యాదు చేయగా వారిని కొట్టినవారిని చూపించమని పోలీసులు అన్నారనీ, ఈ సందర్భంలో తాను ముఖ్యమంత్రిని కలుసుకుంటున్నానని శ్రీ మొహియుద్దీన్ తెలియచేశారు.

ముదునూరులో ఆటల పోటీలు

తాడేపల్లిగూడెం, ఫిబ్రవరి 20 :— యువజనసంఘం ఆధ్వర్యాన ముదునూరులో ఆటల పోటీలు జరుపబడినవి. పెంటపాడు పంచాయతీ సమితిలోని అన్ని గ్రామములనుంచి పలువురు యువకులు పాల్గొన్నారు.

ఈ సందర్భంలో ఏర్పాటు చేసిన సభకు శ్రీ మొఖమట్ల రామచంద్రరావు (పంచాయతీ అధ్యక్షులు) అధ్యక్షత వహించారు.

శ్రీ ఘంట సత్యనారాయణ (పంచాయతీ సమితి అధ్యక్షులు) బహుమతిప్రదానం చేశారు.

యువజనసంఘ కార్యకలాపములను గురించి సమితిలోని ఉద్యోగులు గ్రామములోని యువకులు ప్రసంగించారు.

ఆటలపోటీ ఫలితాలు : బ్యాడ్‌మింటన్ విన్నర్సు మాధవరం, రన్నర్సు పెంటపాడు, క్యారమ్సు విన్నర్సు పెంటపాడు, రన్నర్సు పెంటపాడు, వేడుగుడు విన్నర్సు ఆకుతీగపాడు, రన్నర్సు ముదునూరు, స్లో సైకిలు రేసు విన్నర్సు వి. శ్రీరాములు రన్నర్సు కె. లక్. కృష్ణ.

సభలు - సమావేశాలు

తెనాలిలోని శ్రీ లక్ష్మీపతి ఆయుర్వేద గురుకులంలో డాక్టర్ ఆచంట లక్ష్మీపతి 84 వ జయంతి సభ మార్చి 3న జరుగుతుందని గురుకుల వ్యవస్థాపకులు శ్రీ కవిరాజమోహన్ రావుగారు అన్నారు.

చైనా బ్యాంకు శాఖల మూసివేత

తిరిగి పెకింగ్ నిరసన

హాంకాంగ్, ఫిబ్రవరి 24:— బొంబాయి, కలకత్తాలలోని చైనా బ్యాంకు శాఖలనుమూసివేసి, భారతప్రభుత్వం వాటిని బలవంతగా స్వాధీనపరుచుకున్నందుకు చైనా విదేశాంగ మంత్రిత్వశాఖనిన్న తిరిగిమరోకసారినిరసన తెలియజేసినట్టు నవచైనావార్తా సంస్థ ప్రకటించింది.

బ్యాంకు సిబ్బందిని భారతఅధికారులు కష్ట కార్పణ్య ఇబ్బందులకు గురిచేసినందుకు కూడా చైనా నిరసన తెలియజేసింది.

మధ్యప్రదేశ్‌లో 121 మంది బందిపోటు దొంగల పద

రాష్ట్రపోలీసుల కృషి వివరాలు

భోపాల్, ఫిబ్రవరి24:— మధ్యప్రదేశ్ లోనిపత్ర, ఈశాన్య జిల్లాలలో 1962జనవరి నుంచి ఇంతవరకూ రాష్ట్ర పోలీసులు బందిపోటుదొంగలనిర్మూలన కార్యక్రమంలో121 మంది బందిపోటు దొంగలను చంపి వేశారని 437 మందిని అరెస్టు చేశారని అధికారపూర్వకంగా నిన్న ఇక్కడ తెలిసింది.

చంబల్ ప్రాంతంలో జరిపిన ఈ కార్యక్రమ నిర్వహణలో ముగ్గురు మరణించారు. అందులో ఒక సబ్‌ఇన్‌స్పెక్టరు, ఒక హెడ్‌కానిస్టేబుల్ ఒక కానిస్టేబుల్ ఉన్నారు.

ఇండోనేసియాకు మలయా ప్రధాని హెచ్చరిక

కౌలాలంపూర్, ఫిబ్రవరి 24:— "మలయా మీద కనుక ఇండోనేసియా దాడి జరిపినట్లయితే, మాతో రక్షణ ఒప్పందాలు చేసుకున్న దేశాలనుండే కాక, మా పట్ల సౌహార్దభావంగల దేశాలనుండి కూడా సహాయాన్నిపొందగలం—" అని మలయాప్రధాని టుంకూ అబ్దుల్ రహమాన్ నిన్నరాత్రి ఇండోనేసియాకు ఒక హెచ్చరిక చేశారు.

ఇండోనేసియా పశ్చిమ ఇరియన్‌ను సాధించుకున్న తరవాత ఇప్పుడు అది మలయాపై దాడి చేయడానికి దృష్టి మరల్చిందని, మలయాపై వెన్నుపోటు పొడవడానికి ప్రయత్నిస్తున్నదని ప్రధాని టుంకూ తీవ్రంగా విమర్శించారు.

విజయవాడలోని పున్నమ్మ తోటలో వున్న శ్రీ రామకృష్ణ సమితి ఆధ్వర్యంలో శ్రీ రామకృష్ణ పరమహంస వారి 128 వ జయంతి 28 వ తేదిని మార్చి 3 వ తేదీ సాయంత్రం గం.5—00 బహిరంగసభ జరుగును.

బ్రిటన్‌నుంచి మరింత చురుకుగా సాంకేతిక సహాయం

సర్ ఆండ్రూ కోహెన్ వివరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24:— బ్రిటన్ సాంకేతిక సహకారశాఖ డైరెక్టర్ జనరల్ సర్ ఆండ్రూ కోహెన్ నిన్న ఇక్కడ పత్రికా విలేఖరులతో ప్రసంగిస్తూ, ప్రస్తుతం తను భారతదేశ పర్యటన,రాజధానిలోని ఇంజనీరింగ్, టెక్నికల్ కళాశాలల అభివృద్ధి విషయంలోను, బ్రిటను నుంచి సాంకేతిక సహాయాన్ని మరింత చురుకుగా కొనసాగించే విషయంలోను చర్చలు జరుపడానికి ఉద్దేశించబడిందని తెలియజేశారు.

ఈ విషయాలను గురించేకాక, కొలంబో ప్రణాళిక క్రింద తమ దేశం అందజేస్తున్న సహాయంతో కార్యక్రమాలు ఎలా అమలు జరుపబడుతున్నదీ కూడా తాముచర్చించామని ఆయన అన్నారు.

విద్యుచ్ఛక్తి ఉత్పత్తిలో అనుకున్న లక్ష్యాలకన్నా తగ్గుదల

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24:— ప్రస్తుత ఆర్థిక సంవత్సరంఆఖరు నాటికి విద్యుచ్ఛక్తి ఉత్పత్తి నిర్ణయించుకున్న లక్ష్యాలకన్నా 200,000కిలోవాట్లు కొరతగా ఉండగలదని తెలుస్తున్నది.

విద్యుచ్ఛక్తి ఉత్పత్తి కార్యక్రమాలను మరింత చురుకుగా కొనసాగించడానికి ప్రయత్నించినప్పటికీ మూడవ ప్రణాళిక ప్రారంభంలోనే 1,00,000కిలోవాట్లు కొరత ఏర్పడి, ఆకొరత ద్విగుణీకృతమైంది.

మూడు రోజులుగా ఇక్కడ జరుగుతూ నిన్నటితో ముగిసిన విద్యుచ్ఛక్తి పరిశీలక సమావేశంలో ఈ విషయాలు వెల్లడించబడినాయి.

ఈ సమావేశానికి రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డులనుండి, ప్లానింగు కమిషనునుండి ప్రతినిధులు హాజరైనారు. కేంద్ర జలవిద్యుచ్ఛక్తి కమిషను సభ్యులు శ్రీ కె. పి. ఎస్. నాయర్ సమావేశానికి అధ్యక్షత వహించారు.

లక్ష్యాన్ని నిర్ణయించుకొని బయలుదేరండి....

కార్పొరేషన్ బ్యాంక్

క్యుములేటివ్ డిపాజిట్ స్కీం

మీరు జీవితములో అన్ని అవసరములు పొందడానికి మంచి అవకాశము కలిగించును.

కరెంట్ వడ్డీ రేటు: సాలుకు 5%

మీ జీవితంలో మొదటి లక్ష్యాన్ని ఈ దినమే నిర్ణయించుకొని మీ పొదుపులను ఆంధ్రప్రదేశ్‌లోని దిగువనొన్న మా బ్యాంకు బ్రాంచీలలోనే సి. డి. అకౌంటులో జమచేయండి

★ చిత్తూరు ★ రాయచూరు ★ ఆదోని ★ హైదరాబాద్
★ సికింద్రాబాద్ ★ నెల్లూరు ★ కడప ★ ప్రొద్దుటూరు
★ నంద్యాల ★ తాడిపత్రి ★ చీరాల

The Canara Banking Corporation Limited

కెనరా బ్యాంకింగ్ కార్పొరేషన్ లిమిటెడ్

(స్థాపితము, 1906)

రిజిస్టర్డు ఆఫీసు ఉడిపి   అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసు మంగళూరు

ఈ

ఆఖరి అవకాశాన్ని వినియోగించుకోండి

6½%

1977

బంగారపు బాండ్లను

వెంటనే కొనండి

1963 ఫిబ్రవరి 28 వ తేదీ తరువాత వీటి అమ్మకం నిలిపివేయబడుతుంది

వివరాలను

రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా కార్యాలయాలు, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖలు, వాటి సబ్సిడియరీ బ్యాంకులలో పొందవచ్చును.

DA 62/776

రేడియో

మంగళవారం—ఫిబ్రవరి, 26
శక 1884 ఫాల్గుణ 7

హైదరాబాద్ - ఏ 405.4 మీ

ఉ: 6—30 సుప్రభాత్, 6—35 కార్యక్రమ వివరణ, 6—45 భక్తి రంజని, 6—55 మాక్తి ముక్తావళి, 7—00 తె. వా. 7—15 ప్రస్తుతాంశం, 7—20 హిందూస్థానీ సంగీత శిక్షణ, 7—30 వీరేంద్రకుమార్: సరోద్ 7—45 శాస్త్రీయ సంగీత్, మ: 11—40 ఉన్నత పాఠశాలలకు, రాబిన్‌హుడ్, రూపకం, 12—30 కార్మికుల కార్యక్రమము, కార్మిక శిక్షణా కేంద్రాలు, ప్రసంగం, 1—30 వాద్య గోష్ఠి, 1—50 తె. వా. 2—00 హైదరాబాద్ బి వలె, 2—20 హైదరాబాద్ బి వలె, 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—20 మగం సంగీత్, 6—30 నగరవాణి, డాక్యుమెంటరీ చిత్ర సమీక్ష, వీరగాథల చిత్రింపు ప్రాచీన కావ్యములనుండి పద్యాలు, దేశభక్తి గీతాలు, 7—00 తె. వా. 7—45 రేడియో వార్తావాహిని, 8—00 శ్రోతలు కోరినపాటలు, 9—30 అఖిలభారత రూపక కార్యక్రమము, దేశ రక్షణ దళం, తెలుగు: డి. వహీదర్, 10—00 వెదకబోయిన తీగ, నాటిక, రచన: టి. వెంకటాద్రి.

హైదరాబాద్ - బి 89.42 మీ

మ: 11—40 హైదరాబాద్ ఏ వలె, 12—10 సుశీలా శివరామ్, 12—30 హైదరాబాద్ ఏ వలె, 2—00 వాతావరణ సూచన, సుశీలా శివరామ్, సా: 6—00 హైదరాబాద్ ఏ వలె, 6—20 గ్రామస్థుల రేడియోగోష్ఠి, 7—00 తె. వా. 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—45 హైదరాబాద్ ఏ వలె, 8—30 శాస్త్రీయ సంగీతం,

విజయవాడ - 357.1 మీ

ఉ: 6—30 శుభోదయం, 6—35 ప్రసార విశేషాలు, 6—45 భక్తి రంజని, శివపంచాక్షరి: నక్షత్రమాల, ఎన్. సి. సత్యనారాయణ, వి. లక్ష్మి, 6—55 మాక్తి ముక్తావళి, 7—00 తె. వా. 7—15 నేటి విశేషం, 7—20 దేశభక్తిగేయాలు, 7—30 లాల్‌గుడి జి. జయరామన్, శ్రీమతి: పటూరిను, 8—15 విజయమూరి లక్ష్మి, మ: 11—30 రావ్యగానం, 12—10 భారతదేశము: చైనాభూతము, 1—00 పేరంటం, ప్రసిద్ధ లేఖలు — టాగూర్ లేఖలు: ప్రసంగము, 1—30 గీతమంజరి, 1—50 తె. వా. సా: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—20 గ్రామస్థుల రేడియో గోష్ఠి, వర్జీనియా పొగాకు — క్యూరింగ్ పద్ధతి, రూపకం, 7—00 తె. వా. 7—15 గ్రామస్థుల కార్యక్రమము, దేశకోసం, నాటకం, 7—30 సాహిత్య నందిని, కథానిక: రచన: కాటూరి విజయసారధి, స్వీయకవిత: కందుకూరి రామభద్రరావు, 8—00 పాంచజన్యం, రూపకము, 8—30 కల్పలత — శ్రోతలు కోరిన పాటలు,

మద్రాస్ - ఏ 416.7 మీ

ఉ: 7—05 వాద్యసంగీతము, 7—35 భక్తిరంజని, టి. విశ్వనాథన్: వేణువు, 8—00 మధురగీతం, మ: 1—30 గానమంజరి, 1—50 వాతావరణ సూచన, గీతమంజరి, సా: 5—30 టి. కె. వెంకటరామన్, 7—30 చిత్రగానం, 8—55 వాద్యసంగీతము, 9—00 సంగీతమాల, 9—45 కవిలోక్ శేఖర్: స్వీయకవిత, మదీ జ్ఞాన్, 10—00 సంగీతామృతం, సెమ్మంగుడి శ్రీనివాస అయ్యర్.

మద్రాస్-బి 211.3 మీ

ఉ: 7—00 తె. వా. 7—15 సంగీతమంజరి, మ: 12—00 కార్మికుల కార్యక్రమం, 12—30 మద్రాస్ ఏ వలె, 1—00 కదంబం, 1—15 వాద్యగోష్ఠి, 1—40 గీతమంజరి, 1—50 తె. వా. 2—00 మధురగీతం, సా: 6—35 ఎస్. జయలక్ష్మి, 7—00 తె. వా. 7—15 గోటు వాద్యం, వింధ్యవిద్యామధు, 7—30 ఈద్—ఉల్—ఫిత్ర్, ప్రసంగము (తమిళము) ఎమ్. ఎ. వహాబ్.

9—30 తత్సంబంధం రేడియో సంక్షిప్త శబ్దచిత్రం.

టీ హొస్టెస్ పోటీలు

రాజమండ్రిలో

రాజమండ్రి, ఫిబ్రవరి23:—బ్రూక్‌బాండ్ టీ హోస్టెస్ పోటీలు యిక్కడ 20వ తేదీని ప్రభుత్వబాలికామల్టీ పర్పస్ స్కూలులో జరిగాయి. పదవతరగతి చదువుతున్న కుమారి కె. నిర్మలకు ప్రథమబహుమతి, కుమారి జి. రాణీ శకుంతలకు ద్వితీయ బహుమతివచ్చినవి.

శ్రీయుతులు మద్దూరి హనుమంతరావు, పి. వి. శేషగిరిరావు, కుమారి పి. ఎ. కోరవాటి (టీచరు), శ్రీ కె. వి. రత్నం విర్ణేతలుగా వ్యవహరించారు.

బ్రూక్ బాండ్ కంపెనీ కంట్రోలరు శ్రీ కె. వి. రత్నం, సేల్సుమెన్ శ్రీయుతులు వి. కె. ఎన్. వి. శర్మ, ఎన్.కృష్ణారావుల సాయంతో ఈపోటీలు నిర్వహించారు.

స్కూలు తాత్కాలిక హెడ్మిస్ట్రస్ శ్రీమతి వి. దుర్గకుమారి బహుమతులు పంచారు.(మ.వి)

గుడివాడసమితిలో రాష్ట్ర యువజనమండలుల డైరెక్టర్ పర్యటన

గుడివాడ, ఫిబ్రవరి 20:— ఆంధ్రప్రదేశ్ యువజన మండలుల డైరెక్టరు శ్రీ డి. యల్. ఆనందరావు (హైదరాబాదు), గుడివాడ సమితి బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసర్ శ్రీ కె. సీతారామయ్య, తన సిబ్బందితో కలిసి 13, 14 తేదీలలో గుడివాడ సమితిలోని పెదపారుపూడి, వెంట్రప్రగడ, చినపారుపూడి, కొమరవోలు గ్రామాలలో పంచాయతీ సమితివే నిర్వహింపబడుతున్న మహిళా మండలులు, యువతీమండలులు, యువజన మండలులు, గ్రామ స్వచ్ఛందసేవాదళములనుచూసి, అవిచేస్తున్న కార్యక్రమాలను తెలుసుకొని, అవి యింకాచేయవలసిన కార్యక్రమములను గురించి, వాటి కార్యతలను గురించి సూచనలు ఇచ్చారు.

ఖమ్మంజిల్లా ప్రజలకు ముఖ్యమంత్రి అభినందనలు

కోటానుమించి రక్షణనిధికి సమర్పించినందుకు

కొత్తగూడెం, ఫిబ్రవరి 23:— జాతీయ రక్షణనిధికి కోటాకుమించి విరాళంయిచ్చినందుకు ఖమ్మంజిల్లా ప్రజలను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి అభినందించారు. ఖమ్మం జిల్లాకు నిర్ణయించిన ఏడులక్షల రూపాయల కోటా మించి ఆ జిల్లాలో రక్షణనిధికి వసూలు అయింది.

అధికార, అనధికారుల సమావేశంలో ప్రసంగిస్తూ, ఖమ్మం జిల్లాను ఉత్సాహవంతమైన జిల్లా పరిషత్తు అధ్యక్షుడు కలిసి, ఆ జిల్లాకు తగినట్లు రక్షణనిధికోటా నిర్ణయించలేదని, తామనుభవిస్తున్నట్లు ముఖ్యమంత్రి వివరించారు. అత్యవసర పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని పన్నులను వసూలు చేయాలని శ్రీ సంజీవరెడ్డి సూచించారు.

దేశ రక్షణ నిబంధనల క్రింద ప్రభుత్వానికి అధికారాలు ఎక్కువగా వున్నప్పటికి కమ్యూనిస్టులను నిర్బంధించడం తప్ప ప్రభుత్వం ఆ అధికారాలను వినియోగించుకోలేదని అన్నారు.

అంతకు ముందు జిల్లా కలెక్టరు అసదుల్లా నయీమ్ ప్రసంగిస్తూ, 9—6 లక్షల రూపాయలు 2,940 గ్రాములబంగారాన్ని ఖమ్మంజిల్లా ప్రజలురక్షణనిధికిసమర్పించినట్లు తెలియచేశారు.

జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ జలగం వెంగళరావు ప్రసంగిస్తూ, శత్రువు సరిహద్దులో ఉన్నంతకాలం ఈ జిల్లా ప్రజలు ఎట్టి త్యాగం చేయనైనా చేయగలరని అన్నారు.

ఉగాదికి మరి రు 25 వేలు

రాజానగరం బ్లాక్‌లో సేకరణకు నిర్ణయం

రాజానగరం, ఫిబ్రవరి 22:—తూర్పుగోదావరిజిల్లా రాజానగరంబ్లాక్ రక్షణమండలి సమావేశం, పంచాయతీసమితి అధ్యక్షులు శ్రీ పత్సి ముత్యాలరావు (ఎం.ఎల్.ఏ.) అధ్యక్షతన 18 వ తేదీని ఇచ్చట జరిగింది.

సమావేశంలో గ్రామీణస్వచ్ఛంద దళాన్ని బలపర్చాలని, ఇంత వరకు జాతీయ రక్షణ నిధికి జమకట్టిన 85వేల రూపాయలుగాక, వచ్చేఉగాదినాటికి, మరి 25వేల రూపాయలను వసూలుచేయాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. (మ. వి.)

రాజానగరం పంచాయతీసమితికి చెందిన నరేంద్ర పురంలోను, ఇటీవల శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి మహోత్సవాలు వైభవోపేతంగా జరిగాయి.

శ్రీ పత్సి రామచంద్రరావు ప్రభృతులు ఈ కార్యక్రమాలను జయప్రదంగా నిర్వహించారు.

మాచెర్ల సమితిలో రు 1,21,000 సేకరణ

మాచర్ల, ఫిబ్రవరి 22:— మాచర్ల పంచాయతీ సమితిలో జాతీయరక్షణనిధికి రు. 1,21,000 వసూలు చెయ్యబడినవి. వీటిలో కొన్ని వివరాలివి:

మాచర్ల వర్తకులవద్ద నుండి రు. 400, నాగార్జున కుడికాల్వ సిబ్బంది సంగీత కచేరీద్వారా సేకరించినది రు. 25,579—47, రామకృష్ణ సిమెంట్సు మాచర్ల రు. 25,000, కొత్తపల్లి గ్రామం రు. 1,732—45, మాచర్ల రు. 998, జమ్మలమడక రు. 902, తుమ్మకోట రు. 1,856, శ్రీగిరిపాడు రు. 5,500, నాపరాయి గనులవారినుండి రు. 892 వెల్దుర్తి రు. 5091 ముటుకూరు రు. 3,300, పల్లెపాడు రు. 1813 గన్నవరం రు. 1,400—25, పిల్యాయి రు. 1,893, నాగులవరం రు. 1,929, కంభంపాడు రు. 3,000, కొలుగుట్ల రు. 1,450, కెట్టిపాళెం రు. 800, శైరవునిపాడు రు. 557, పోలేపల్లి రు. 1,500, ఉప్పలపాడు రు. 2,00, రాయవరం రు. 1,862, కొత్తూరు రు. 943, కొప్పునూరు రు. 927, ఆత్మకూరు రు. 10000 వెల్దుముళ్ళ రు. 416, మల్లవరం రు. 286, వనర్లపాడు రు. 900.

ఏలూరు అగ్నిబాధితులకు సహాయం

ఏలూరు, ఫిబ్రవరి 21:— ఏలూరు అగ్ని బాధితుల సహాయార్థము శ్రీ బోను అప్పలస్వామి అధ్యక్షులుగాను, శ్రీ ఆముదాల అప్పలస్వామి కోశాధికారిగాను తదితరులు సభ్యులుగాను ఒక కమిటీ ఏర్పాటై రు. 3,600 లు రొక్కము, 2,000 వెదుళ్లను వసూలు చేశారు.

స్థానిక సర్ సి. ఆర్. ఆర్. కళాశాల విద్యార్థులు ఇంటింటికి తిరిగి బియ్యం, దుస్తులు సేకరించి బాధితులకు అందజేయుచున్నారు.

ఒకటి రెండు రోజులలో జిల్లా అధికారులు ప్రతి గృహస్థునకు రు. 30 లు వంతున ఇవ్వగలరని తెలియుచున్నది.

నల్లూరులో కుమ్మరి సంచాలక కేంద్రం

రేపల్లె, ఫిబ్రవరి 20:— రేపల్లె పంచాయతీ సమితి లోని నల్లూరు గ్రామంలో కుమ్మరి సంచాలక కేంద్రానికి బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరు శ్రీ ఎస్. జానకిరామయ్య ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంలో ఆయన యిలా చెప్పారు:

"మృణ్మయపాత్రల తయారీ మీకు గృహపరిశ్రమగా ఉపయోగించవలెను. ఈ పాత్రలవల్ల వంటకాలకి, భోజనం చెయ్యడానికి సంపూర్ణమైన ఆరోగ్యాన్ని కలిగించినవారు కాగలరు. ఈ పరిశ్రమ కేవలం ముఖ్యమే కాక, మీకు చాలా లాభదాయకం కూడా. దేశరక్షణ కృషిలో ముఖ్యంగా మీరు లేబరు బ్యాంకిని స్థాపించుకొనాలి. పొదుపు చేసి, రక్షణ నిధికి సహాయం చేయాలి."

పరిశ్రమల విస్తరణాధికారి శ్రీ జె. మొహమ్మద్ గ్రామ పంచాయతీఅధ్యక్షులు శ్రీ యార్లగడ్డ సుబ్బారావు కూడా మాట్లాడారు.

పంచాయతీలు ప్రాతిపదికగా అధికార వికేంద్రీకరణ

పంచాయతీరాజ్ మండలి ఏర్పాటు చెయ్యబడినదని మంత్రి చెన్నారెడ్డి వివరణ

ఆంధ్ర నాటక కళా పరిషత్తు వారు రవీంద్ర భారతిలో నిర్వహించిన "హరిశ్చంద్ర" ప్రత్యేక పాత్రాభినయపు పోటీలలో ఉత్తమ నటుడుగా ప్రథమ బహుమతి నందుకున్న శ్రీ యం. అల్లాబక్షి (కర్నూలుజిల్లా, లొద్దిపల్లె)

ఖమ్మం, ఫిబ్రవరి 22:— గ్రామపంచాయతీలు అధికారవికేంద్రీకరణకు పునాది. ప్రభుత్వ, ప్రజాధికారుల సామాన్యం గ్రామపంచాయతీలపై ఆధారపడివున్నది. గ్రామ పంచాయతీలు సమర్థంగా పనిచేయుటకు జిల్లా పరిషత్తుల పురోభివృద్ధికి "ఆంధ్రప్రదేశ్ ఛేంబర్ ఆఫ్ పంచాయతీరాజ్" ఏర్పాటుచెయ్యబడింది." అని ఖమ్మంజిల్లాపరిషత్ సర్వసభ్య సమావేశంలో ప్రణాళికాశాఖామాత్యులు శ్రీ ఎం. చెన్నారెడ్డి చెప్పారు.

గ్రామ పంచాయతీలు పన్నులు సక్రమంగా వసూలుచేయుటలేదని, పంచాయతీ సమితుల పురోభివృద్ధి ప్రజల ఉత్సాహం, పన్నులవసూలు మీదనే ఆధారపడివున్నదని, ప్రతిపంచాయతీ పన్నుల వసూలు ఆధారపడవలెనని, ప్రయత్నం చేయాలని ఆయన పిలుపు యిచ్చారు.

జిల్లాపరిషత్ విద్యాసంస్థల్లో పంచాయతీసమితులలో ఆఫీసు సిబ్బంది పనులను ఏప్రిల్ 1వ తేదీని రద్దుచేయబడుతుందనితెలియచేశారు. జిల్లావ్యవసాయశాఖాధికారి, ఆయన కార్యాలయ సిబ్బంది, ఖర్చులు తొలగించబడినవి. లేదనిజిల్లాపరిషత్తులు, పంచాయతీసమితులు, నిర్వహించవలెను. జిల్లా వ్యవసాయ శాఖాధికారి నిర్వహించే పనులు అన్ని సమితులలో వ్యవసాయ ఎక్స్‌టెన్షన్ ఆఫీసరు నిర్వహిస్తున్నందున జిల్లా వ్యవసాయ శాఖాధికారి కార్యాలయం అనవసరమని ఇందువలనకొంత పొదుపు చేయుటకు వీలు కలుగగలదని చెప్పారు. అదే విధంగా జిల్లావిద్యా శాఖాధికారి కార్యాలయ సిబ్బందిని కొంతతగ్గించి, జిల్లావిద్యాశాఖాధికారి కార్యాలయమును జిల్లాపరిషత్తులో విలీనం చేసి, పాఠశాలలపర్యవేక్షణాధికారిగా నియమించినచో జిల్లాపరిషత్తు ఆధీనంలోని ఉన్నత మాధ్యమిక పాఠశాలల ఉన్నతికి దోహదము కాగలదని సూచించారు. ప్రస్తుతం మునిసిపాలిటీలలోఉన్న పాఠశాలలను అతిత్వరలో జిల్లాపరిషత్తులో విలీనముచేయుటజరుగునని, ఖమ్మం జిల్లాలో, ఇతర జిల్లాలలో సోషల్‌సర్వీసుఆఫీసర్, గిరిజన సంక్షేమశాఖాధికారి, స్పెషల్‌వెల్‌ఫేర్ ఆఫీసరు పేర్లతో, డిప్యూటీడైరెక్టరు, రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ హోదాలతో సమానమైన ఉద్యోగులు కలరని, తీసుకుంటున్న కార్యాలయోద్యోగులక్రింద, కొన్ని వేలరూపాయలు ప్రభుత్వమునకు ఖర్చు అగుచున్నవని ఇంతమంది ఉద్యోగులు ప్రతి జిల్లాకు అనవసరమని చెప్పారు. ఇలాగే జిల్లాపరిషత్తులు, పంచాయతీ సమితుల సభ్యులపై నుజహరించిన పొదుపు అనుగుణముగా తమతమ సూచనలు అందజేయవలసినదని కోరారు. తెలంగాణా గ్రామ పంచాయతీ ఆంధ్రపంచాయతీల ఉభయ చట్టములు రెండు సమన్వయ పరుచుటకు సలహా సంఘము నియమించబడినదని, దీనిని బిల్లు స్వరూపములో రాబోవు జూన్ అసెంబ్లీ సమావేశములోప్రవేశ పెట్టగలదని, నుడివారు.

ఖమ్మం జిల్లాపరిషత్ ఆంధ్రప్రదేశ్‌లో సమర్థమైన మూడు జిల్లాల పరిషత్తులలో ఒకటి అని,ఈ జిల్లా చాలా వెనుకబడి, అన్ని జిల్లాలలో చాలా చిన్న జిల్లాఅయినను, అయినప్పటికి జాతీయ రక్షణ నిధికిమాత్రము చాలా ముందంజవేసి ఇప్పటివరకు తొమ్మిది లక్షలపై చిలుకు వసూలుచేయుట చాల ముదావహమని, ఖమ్మంజిల్లా సరిహద్దునున్న కృష్ణాజిల్లాలో వడపోరులక్షలు మాత్రము వసూలుగుట చాల శోచనీయమని, ఇప్పటికి రాష్ట్రములో వసూలు అయిన నాలుగుకోట్ల రూపాయలు, భారతదేశ రక్షణ నిధికి చాలస్వల్పమని, అయినప్పటికి మన నైతిక బలము, ధైర్యసాహసములు, దేశరక్షణకై ప్రజల బాధ్యత మొదలగునవి బుజువు కాగలవని మన పురోగమనము సక్రమమైనదని పలికారు.

ప్రారంభములో ఖమ్మంజిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ జలగంవెంగళరావు, జిల్లాకలెక్టర్ శ్రీ అసదుల్లానయీమ్, ఇప్పటివరకు జరిపిన జిల్లాలోని పురోభివృద్ధిని సభ్యులకునివేదించారు.

దళపతుల కర్తవ్యం

బొబ్బిలి సభలో జిల్లాకలెక్టర్ ప్రభృతుల సూచనలు

బొబ్బిలి, ఫిబ్రవరి 20:— పార్వతీపురం సమితికి చెందిన పంచాయతీ బోర్డుల అధ్యక్షులు దళపతులు, గ్రామ స్వచ్ఛందదళముల సభ్యులతో యువజనసంఘ సభ్యుల సభ యిటీవల జరిగింది.

శ్రీకాకుళం కలెక్టరు దళపతులకు పట్టీసిద ట్లను పంచిపెట్టారు. దళపతుల గ్రామ స్వచ్ఛంద దళముల ప్రాముఖ్యమును గూర్చి కలెక్టరు చెప్పారు. నేటి అత్యవసర పరిస్థితులలో దళపతులు చేయవలసిన పనులను తెలియజేశారు.

పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ ఒకటే వరకు రాం నాయుడు బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరు శ్రీ కె. ఎస్. శాస్త్రి, ముఖ్య సేవికకుమారి వెంకమాంబ, ఎన్. ఎస్. రామారావు, దళపతుల విధుల బాధ్యతలను గూర్చి చెప్పారు.

కలెక్టరుకు రివిన్యూ డివిజనల్ ఆఫీసరుకు వేసిన దండలను వేలంవేయగా మొత్తం రు. 116లు వచ్చినవి. ఆ మొత్తము జాతీయ రక్షణనిధికి ఇచ్చారు. శ్రీ మిగత జనార్దన చెట్టి (అడ్వకేటు)వందన సమర్పణతో సభ ముగిసింది.

ఉత్తమ పంచాయతీగా శీతనపల్లి ఎన్నిక

కైకలూరు, ఫిబ్రవరి22:— కైకలూరు పంచాయతీ సమితిలో 1961—62సంవత్సర మునకు ఉత్తమ పంచాయతీగా శీతనపల్లి పంచాయతీ నిర్ణయింపబడింది. ఈ పంచాయతీ 1960—61సం.లో కూడా పోటీలలోపాల్గొని ఉత్తమ పంచాయతీగా నిర్ణయింపబడింది.

కపిలేశ్వరపురంలో విజ్ఞానశాస్త్ర పోటీలు

బహుమతి ప్రదానం

కపిలేశ్వరపురం, ఫిబ్రవరి 22:— భారత ప్రభుత్వశాస్త్ర పరిశోధన సాంస్కృతిక వ్యవహారాల మంత్రిత్వశాఖ విజ్ఞాన మందిరం (కపిలేశ్వరపురం) ఆధ్వర్యాన నిర్వహించబడు రున్న వార్షిక విజ్ఞాన శాస్త్ర పోటీల బహుమతి ప్రదానోత్సవం ఇటీవల తూర్పుగోదావరిజిల్లా, కలెక్టర్ డాక్టర్ రావ్. కె. వేహా అధ్యక్షతన స్థానికసర్పి దుస్సత పాఠశాలలో జరుపబడింది.

విజ్ఞానమందిర కార్యాలయంవద్ద విజ్ఞాన శాస్త్ర ప్రదర్శనం ఏర్పాటు చేయబడింది. సభాధ్యక్షులు విజ్ఞానమందిరసంస్థ చేస్తున్న ప్రజాసేవనుగూర్చి చెప్పారు. విజ్ఞానమందిర్ ఆఫీసర్ శ్రీ జి. ఎల్. కె. రావు, విజ్ఞానమందిర్ సాధించిన యభ్యుదయమును తెలియజేశారు. శ్రీఎన్.ఎల్. నరసింహారావు విజ్ఞానమందిర్‌సంస్థ ప్రయోజనాలను గూర్చి ప్రసంగించారు. బహుమతిప్రదానోత్సవమునకు పోజరైనప్రముఖులలో శ్రీ సి. ఎస్. లాల్(ఆర్. డి. ఒ.)రాజమండ్రి, శ్రీమతి డాక్టరు సి. రాజేశ్వరి(ఎమ్. డి. డి. ఒ. ఎఫ్. ఎ. సి. ఎస్.), శ్రీ ఎస్. టి. పి. బి. కె. సత్యనారాయణరావు (పంచాయతీసమితి అధ్యక్షులు) కూడా కలరు.

సభాధ్యక్షులు వివిధ పాఠశాలలమండి గెలుపొందిన విద్యార్థులను, విద్యార్థినులను, వారు చూపిన నైపుణ్యమును ప్రశంసించారు. పాటలు నృత్యము, నాటికలు, సినిమాప్రదర్శనములతో కూడిన వినోద కార్యక్రమములు సభ్యులను ఎక్కువగా ఆకర్షించెను. స్త్రీలు, పురుషులు ఎక్కువగా సభకు హాజరయిరి.

సంగీతంలో పోటీలు

విజయవాడ, ఫిబ్రవరి 23:— విజయవాడలోని లయన్స్ క్లబ్ వార్షికోత్సవ సందర్భంలో ఫిబ్రవరి 28 వ తేదీ మధ్యాహ్నం 2—30 గంటలకు శ్రీ రామకృష్ణ గాంధర్వ విద్యాలయం(రామమోహన లైబ్రరీ చేరువున — బందరురోడ్డు) లో సంగీత (గాత్రం) పోటీలు జరుపబడుతవి. 20 సంవత్సరాలలోపు బాల బాలికలు, విద్యార్థులు పాల్గొనవచ్చు. దరఖాస్తులు 27 వ తేదీలోగా లయన్స్ వి. జి. ప్రభాకర్ ఆఫ్ తారా ప్రభాత — గవర్నర్‌పేట, విజయవాడ అని వ్రాయవచ్చు.

కవితా గానం

ఖమ్మం, ఫిబ్రవరి22:—ఖమ్మం ప్రభుత్వ కళాశాలలో "ఆంధ్రకళా"తరపున కవిసమ్మేళనం జరుపబడింది. సమ్మేళనానికి శ్రీ కవిరాజమూర్తి అధ్యక్షతవహించారు.

శ్రీయుతులు హీరాలాల్ మోరియా,మామునూరు వరసింహారావు, కొలిపాకమధుసూదనరావు, వి. బాబూరావు, ఎన్.సత్యనారాయణ, దర్వేషి, సికందర్ మొహసిన్, షేక్ అహ్మద్, వెంకట రమణ స్వీయకవితలను వినిపించారు.

ఈ సమ్మేళనం తెలుగు, హిందీ, ఉర్దూ భాషలలో జరిగింది.

"సింగరేణికాలరీస్ మజ్దూర్ సంఘ"కార్యవర్గం శ్రీ నంద వెంకటేశం అధ్యక్షతన సమావేశమైంది.

మజ్దూరు సమస్యలనుగురించి, వెంపటివేతనాల వారి ఇంక్రిమెంట్సుగురించి ముచ్చటించారు. శ్రీ వెంకటేశం తమ అధ్యక్షోపన్యాసంలో తిరిక వేళలలో జాతీయ రక్షణ నిధిని సేకరించే కార్యక్రమంలో కార్మికులు శ్రీనమై కృషిచేయాలన్నారు.

కళాధికవృద్ధు శ్రీ చోడే సుబ్బారాయుడు కాలధర్మం

కాకినాడ, ఫిబ్రవరి 23 :— యల్లవరం నియోజకవర్గ శాసనసభ్యుడు శ్రీ చోడేమల్లి కార్జునుని తండ్రి శ్రీ సుబ్బారాయుడు తన 107 వయేట రాజపొమ్మంగి బ్లాక్ గ్రామమైన లాగ్రాయిలో కాలధర్మం చెందారు.

తనసొంతానికి యంత్రం మాత్రం వుంచుకొని మిగతాయ. 200 లు రన తెగవారికి శ్రీ సుబ్బారాయుడు లోగడ యిచ్చివేశారు.

అల్లూరి సీతారామరాజు పితూరి రోజులలో లాగ్రాయి గ్రామం చాలా ప్రసిద్ధి కెక్కింది. శ్రీ సుబ్బారాయుడుకు లోనాసనాలంటే చాలా అభిమానం. నిరతం భక్తించినా యీనాయనకు అపాయం జరుగలేదు.

ఈయనకు ఒకరే కుమారుడు వున్నారు.

విద్యార్థుల అభిరుచులకు తగినట్టు విద్యాశిక్షణ

తాడేపల్లిగూడెం కేంద్ర ఉపాధ్యాయుల సభలో సూచన

తాడేపల్లిగూడెం, ఫిబ్రవరి 20:— "విద్య విధానం నిరంతరం మారుతున్నది, ఉపాధ్యాయులు నూతన విధానాలు ఎంతవరకు అవసరమో తెలుసుకోవాలి. ఈ అభ్యుదయానికి త్వరితంగా మార్పులు జరుగుతున్నాయి ప్రయత్నిస్తున్నాము" అని శ్రీ అల్లూరి కృష్ణారావు (శాసన సభ్యులు) తాడేపల్లిగూడెం కేంద్ర ప్రాథమికోపాధ్యాయ సంఘం వారి కొత్తసభ సభకు అధ్యక్షత వహిస్తూ అన్నారు.

శ్రీ పి. వాసుదేవరావు (బ్లాక్‌డెవలప్‌మెంట్ ఆఫీసరు) సభను ప్రారంభిస్తూ ప్రభుత్వం సూచించే బోధనా పద్ధతులను అవగాహనచేసుకొని విద్యార్థులను మంచి వాతావరణంలో శిక్షణ నివ్వవలసిందని అన్నారు.

విద్యాధికారులు: నేటి పిల్లలను రేపటి పౌరులుగా సరియైన పద్ధతిలో తయారుచేయుటకు తగిన వయస్సు. పిల్లలలో వున్న అభిరుచులకు తగినవిధంగా ఉత్సాహపరచవలసిన విధి ఉపాధ్యాయులమీద వుందన్నారు.

ముందుగా శ్రీ వెల్ల నాగేశ్వరరావు (కార్యదర్శి) స్వాగతం చెప్పారు. కార్యదర్శి నివేదిక సమర్పించారు.

శ్రీ బి. వి. నరసింహారావు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయసంఘం గౌరవించుకోవడం ఎంతో మెచ్చుకోదగినది. ఈవిధమైన సన్మానం ఇంతకుముందు జరగలేదు. ఆ గౌరవం ఈ సంఘంకు దక్కుటం, గౌరవించే భాగ్యము నాకు కలుగుట అదృష్టం. పిల్లలు అడిగే అమాయకపు విచిత్రమైన ప్రశ్నలకు సరియైన సమాధానమిచ్చి ఉత్సాహపరచటం అలవాటుచేసుకోవాలి గాని నిరుత్సాహపరచరాదని చెప్పారు.

శ్రీ ఎ. బి కృష్ణమూర్తి (సీనియర్‌డిప్యూటీ యినస్పెక్టరు ఆఫ్ స్కూల్సు అర్బన్ రేంజి, ఏలూరు),మూడవ తరగతి నుంచి ఇంగ్లీషులో బోధనవిధానము అమలు పరచుటలో ప్రభుత్వంతో సహకరించవలసిందని విజ్ఞప్తిచేశారు.

శ్రీ చంద్రరావు పంచవర్ష ప్రణాళికలమీద గేయం చదివారు.

శ్రీ బి. వి. నరసింహారావు నిన తాడేపల్లి ఉపాధ్యాయులు మహమ్మద్ విరాసా మొహిద్దీన్‌ను సంఘం తరపున రు. 116 లు రొక్కం, ఖద్దరు శాలువాతో సన్మానించారు.వారు స్వయంగా కూడా ఖద్దరు శాలువాతో సన్మానించారు.

మహమ్మదు విరాసా మొహిద్దీన్, వారి సోదరులు ఆమినా తమకు తన సోదరునికి జరిగిన సన్మానానికి కృతజ్ఞత తెలియజేశారు.

ముందుగా శ్రీ వంకెన వెంకటరత్నం (పంచాయతి అధ్యక్షులు) జాతీయజెండా ప్రతిష్ఠించారు.

శ్రీ నెక్కలపూడి రఘునాయకులు (విశాల సహకార సంఘము అధ్యక్షులు) ఈ సందర్భంలో ఏర్పాటుచేసిన ప్రదర్శన ప్రారంభించారు.

మధ్యాహ్నం విద్యావిషయక సమావేశంలో ఉపాధ్యాయులు ఎదుర్కొనే సమస్యలను గురించి చర్చించి కొన్ని తీర్మానములు గావించారు.

శ్రీ అల్లూరి కృష్ణారావు శ్రీ నరసింహారావును సంఘం తరపున ఖద్దరు శాలువతో సత్కారించారు.

తాడేపల్లిగూడెం కేంద్ర ప్రాథమికోపాధ్యాయ సంఘంవారు "సన్మానం" నాటిక, రవీంద్ర నాటక కళాశాల (తాడేపల్లిగూడెం) "పగపట్టిన పాము" శ్రీ వెంకటేశ్వర నాట్యమండలివారు 'ఊర్వశీశాప విమోచనము' ప్రదర్శించారు.

అధికారుల పర్యవేక్షణ లేకుండా పరీక్షలు

తాడికొండలో నిర్వహణ

తాడికొండ, ఫిబ్రవరి 22:— 1963 వ సంవత్సరం మార్చినెలలో జరుగనున్న ప్రభుత్వ పరీక్షలకు హాజరు కానున్న యిచటి యస్. వి. వి. హైస్కూలు విద్యార్థులకు, ప్రీ—పబ్లిక్ పరీక్షలు జరిగాయి. ఈ పరీక్షలకు పరీక్ష గదులలో సూపరింటెండెంట్లు లేకపోవడం విశేషం.

ఇపుడిచట అమలు పర్చబడిన ఈ నూతన విధానం ఫలప్రదమగునెడల, పబ్లిక్ పరీక్షలలో గూడ ఈ పద్ధతినే, అనుసరించెదమని చెప్పి, దీనివలన, విద్యార్థుల శక్తి, సామర్థ్యములు, నిజాయతీ వెల్లడి కాగలదని, ప్రధానోపాధ్యాయులు శ్రీ కె. వి. సుబ్బయ్య "ఆంధ్రప్రభ"విలేకరితో చెప్పారు.

అమెరికాలో ఉన్నతవిద్య అభ్యసించి తిరిగి వచ్చిన విద్యార్థికి అభినందనలు

అత్రేయపురం, ఫిబ్రవరి 20 :— శ్రీ నడింపల్లి మూర్తిరాజు (ఎం. ఎస్ సి., కొలొరెడో అమెరికా) మూడున్నర సంవత్సరాలు అమెరికాలో విద్యాభ్యాసం చేసి యిచ్చటికి తిరిగి వచ్చారు. ఆ సందర్భంలో మహాత్మాగాంధి హయ్యరు ఉన్నత పాఠశాలవారు తమ పూర్వవిద్యార్థి శ్రీ మూర్తిరాజు గౌరవార్థం తేనీటివిందు చేశారు. శ్రీ కె. సూర్యనారాయణ అధ్యక్షతన బహిరంగసభ జరిగింది. శ్రీ ఎం. అచ్యుతరామయ్య అధ్యక్షులను, అతిథిని సభికులకు పరిచయం గావించారు. శ్రీ సి. హెచ్. సుబ్బరాజు, బి. శ్రీరాములు స్వాగతం చెప్పారు. విద్యార్థి నాయకుడు చక్రధర్‌రావు, శ్రీయుతులు ఎన్. వి. నరసింహారావు, సిహెచ్. వెంకటశాస్త్రి, టి. రామారావు, ఎం. వి. కృష్ణంరాజు, ఎం. గోపాలరాజు, ఎ. వెంకట్రామయ్య, సిహెచ్. సూర్యనారాయణరాజు, ఎం. కృష్ణంరాజు విద్యార్థి వి. సత్యనారాయణరాజు ప్రసంగించారు.

ప్రధానోపాధ్యాయులు శ్రీ పి. వి. రాఘవాచార్యులు శ్రీ మూర్తిరాజును అభినందించారు.

వివాహ మహోత్సవం

కైకలూరు, ఫిబ్రవరి 20 :— శ్రీ అన్నే జగన్నాథరావు తన జ్యేష్ఠ పుత్రిక చిరంజీవి సౌభాగ్యవతి కల్పవాదేవిని ప్రొద్దుటూరు వాస్తవ్యులు శ్రీ వైకుంఠం మునయ్య నాయుడు తృతీయ పుత్రుడు శ్రీ వెంకటనాగ మునిరాజుకు యిచ్చి కైకలూరు గ్రామంలో 15వతేదీనివివాహంచారు.

సెర్పిటాల్

సరసముల బలహీనతకున్నూ, రక్తపోటునకున్నూ రామబాణము. అనుభవ యుక్తముగా చేయబడినది.

8 ఔ సీసా 5-75 పోస్టేజి 1-75

ఇండియన్ మెడిసిన్ హౌస్, విజయవాడ-2.

మీకురుచికరమైనవక్కపొడికావాలంటె
పి.యస్.ఆర్ బ్రాండు
వక్కపొడినే ఎల్లప్పుడు వాడండి.
పి.యస్.ఆర్.కాఫీ &వక్కపొడి MFG Co
పోస్టుబాక్సునెం 173 . విజయవాడ-1



గొంతు నొప్పి త్వరలో నివారింప బడినది...

అతని గొంతు నొప్పిగానుండి గుండెల్లో బరువుగానుండెను అతనేమి చెయ్యాలి? గొంతు మరియు గుండె బిళ్లలైన పెప్స్ పిసాకోసం అతను మందుల వ్యాపారి వద్దకు వెళ్లెను. అతను ఈ ఉరిత్తమైన పెప్స్ బిళ్లలను చప్పరించ నారంభించాడు. ఫలితం అద్భుతం.

అందరి కనుసరిత అదిరుదు క్రమంలు దంపి త్వరలో నొప్పిని పోగొట్టెను. గొంతు మరియు గుండె బిళ్లలైన పెప్స్ అతని గొంతు నొప్పిని అంతవేగంగా నివారించినవి.

పెప్స్

గొంతు మరియు గుండె బిళ్లలు దగ్గుకు, రొమ్ము పడిశెములు, గొంతు నొప్పులు, జలుబుకు.

సి. ఇ. ఫుల్‌ఫోర్డ్ (ఇండియా) ప్రైవేట్ లి.,

లోల్ ఏజంట్లు దాదా అండ్ కంపెనీ, 86 నైనియప్పనాయకన్‌వీధి, మద్రాసు—3



దేశదేశాల్లో వనస్పతి వాడబడుతోంది!

వనస్పతి మరియు అటువంటి జిడ్డు పదార్థములు ప్రపంచమంతటా—జీవన ప్రమాణము తక్కువ స్థాయిలోగల దేశములలో కూడా — వాడబడుతున్నాయి. డెన్మార్క్, హాలెండ్ మరియు అమెరికావంటి వెన్న సమృద్ధిగాగల దేశములలో కూడా యీ జిడ్డు పదార్థములకు, పాలనుండి లభించే జిడ్డు పదార్థముల కంటె ఎక్కువ గిరాకీ ఉంది..

వనస్పతి మరియు అటువంటి జిడ్డు పదార్థములు ప్రపంచమంతటా వాడబడుతున్నాయి!

వనస్పతి తయారు మొదలవక ముందు ప్రపంచమంతటా పాలు, జిడ్డు పదార్థములు, అంతక్రొవ్వు మరియు శాక నూనెలు మాత్రమే వంటకు వాడబడే జిడ్డు పదార్థములుగా ఉండేవి. అంతక్రొవ్వు మరియు పాల జిడ్డు పదార్థములు కావలసినన్ని లభించేవి కావు. నూనెలు ద్రవ రూపములో ఉండుటచేత యిబ్బందిగా ఉండడమే కాకుండా వాటిలో ఎన్నో మలిన పదార్థములు ఉండేవి మరియు విటమినులు ఉండేవి కావు. అందువలన, తక్కువ ధరదైన, పోషకమైన, సేరుకొన్న వంటకు వాడే జిడ్డు పదార్థము కలైప్రపంచమంతటా పరిశోధనలు జరుపబడ్డాయి. వాటి ఫలితముగా కనుగొనబడ్డదే వనస్పతి!

శాక నూనెను శుద్ధీకరించి, వాసన తీసివేసి, హైడ్రొజెన్ చేర్చి మరియు దానికి విటమినులు చేర్చి తయారుచేసినదే వనస్పతి. శుద్ధీకరించుట వలన ముడిశాక నూనెలలో ఎల్లప్పుడూ ఉండే జిగటమన్ను, దుమ్ము, 'ఫ్రీఫేటీ ఆసిడ్స్' మరియురంగు తీసివేయబడతాయి. వాసనను పోగొట్టు పద్ధతి వలన చెడ్డ వాసన మరియు చెడ్డ రుచి తీసివేయబడతాయి. హైడ్రొజెన్‌ను చేర్చుట ద్వారా ద్రవ రూపములో వున్న నూనె పేర్కొంటుంది మరియు ఎక్కువ కాలము పాడవకుండా ఉంటుంది. విటమినులను కలుపుట వలన వనస్పతి శాక నూనెల కంటె పోషకములో ఎక్కువ శ్రేష్ఠమైనదిగా, అతి శుద్ధమైన పాల జిడ్డు పదార్థములతో సరిసమానమైనదిగా అవుతుంది.

వనస్పతితక్కువధరదైన, సేరుకొన్న వంటకు వాడే జిడ్డు పదార్థమే కాక ఒక శ్రేష్ఠమైన ఆహార పదార్థము కూడా! వసంతకాలంలో తీసుకొండి. గోధుమ లేక బియ్యము కంటె వనస్పతి శక్తి రెట్టింపు ఎక్కువ పోషణను యిస్తుంది. ఇంకా అది కార్ఖానాలో తయారైనప్పుడు శుద్ధముగా, తాజాగా, పోషకవంతముగా మీకు లభిస్తుంది. వనస్పతి ప్రతి గ్రాముకు పెరుగుదలను కలిగించే, చర్మము మరియు కంటికి రక్షణ కలిగించే విటమిను 'ఎ' పుష్కలముగా ఉంది.

ఇంకా వివరములకు యీ ఎడ్రసుకు వ్రాయండి:

ది వనస్పతి మ్యాన్యుఫేక్చరర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా
ఇండియా హౌస్, ఫోర్ట్ స్ట్రీట్, బొంబాయి

యుక్తకాలపు ప్రత్యేక కానుక

ప్రతి రెండు కేకులతో ఆకర్షణీయమైన ఒక సబ్బు పెట్టె ఉచితం

(స్టాకు అంతా పూర్తి అయ్యేవరకు)





మెరోలిన్ మీ శుభవర్ఛస్సునకు మరింత మెఱుగుదు తీర్చును... చర్మముయొక్క ఆరోగ్యము యదాస్థితికి పెంచును...శారీరక దుర్గంధమును తొలగించును. దీనిలోని ఓషధీకృతమైనట్టియు, దుర్గంధము తొలగించునట్టియు శక్తివలన మీ అంతరంగ పోషణకు వృద్ధికారకమగును.

ఇప్పటికే మీరు యీ సబ్బునంత మీ సొమ్ముకు మించిన విలువను పొందుచున్నారు - ఇప్పుడు అదనపు లాభం కూడా పొందగలరు!



వెజిటబుల్ సోప్ వర్క్స్ కాలికట్

SNP/M-224 TE

తిరుపతి దేవస్థానం నిర్వహణలో అవినీతి నిర్మూలన

రాష్ట్రప్రభుత్వంచే ప్రత్యేకోద్యోగి నియామకం

హైదరాబాద్, ఫిబ్రవరి 24:— తిరుపతి తిరుమల దేవస్థానంలో జరుగుతున్న అక్రమాలు, ఉద్యోగుల లంచగొండితనం నిరోధించడానికి రాష్ట్ర ప్రభుత్వం దేవాదాయధర్మాదాయశాఖ అసిస్టెంటు కమీషనర్‌ను ఒకరిని నియమించినట్లు ఇక్కడ తెలుస్తున్నది.

ఈయన ఒకసంవత్సరంపాటు తిరుపతిలో కార్యాలయం ఏర్పాటు చేసుకుని తన పనిని నిర్వర్తిస్తారు.

ఆయన కార్యాలయానికి ఇరువురు అప్పర్‌డివిజన్ గుమాస్తాలు, ఒక టైపిస్టు కూడా నియమించబడ్డారు.

విలువగల వస్తువులూ, డబ్బు దేవాలయ హుండీనుంచి అక్రమంగా దొంగిలించబడుతూ వున్నాయనీ, దేవస్థానంరవాణాశాఖలో అవినీతి, దుష్పరిపాలనా ఎక్కువైన ఆయాయనీ, ఇటీవల యాత్రికులపై ఉద్యోగుల గొంద ఏర్పాటులు సన్నగిల్లాయనీ వచ్చిన ఫిర్యాదులే ఈ అధికారి నియామకానికి కారణం.

ఇప్పటి ఎగ్జిక్యూటివ్ అధికారితన విధులను పూర్తిగా నిర్వహించి, సిబ్బందిపై సరైన అజ్మాయిషీ జరిపేందుకు తగినంత అవకాశంలేదనీ యాత్రికులసంఖ్య రోజా అధికంగా వుంటున్నదనీ కూడా తెలిసింది.

కొందరు ఉన్నత అధికారులు సస్పెండుఅయినారనికూడా ధ్రువపడని వార్తలు తెలుపుతున్నాయి.

● అమలాపురం, ఫిబ్రవరి 23:— స్థానిక మున్సిపలు కమీషనరు శ్రీ కె. హనుమంతరావుగారు హైదరాబాదు కార్పొరేషనులో వేల్యుయేషన్ ఆఫీసరుగా బదిలీ అయ్యారు.

‘జహీర్‌పురా’ నిర్మాణం

డాక్టర్ జహీర్‌అహ్మద్ ప్రజాసేవకు చిహ్నంగా

వైరా, ఫిబ్రవరి 21:— ప్రణాళికా శాఖ మంత్రి డాక్టర్ యం. చెన్నారెడ్డి ఖమ్మంజిల్లా మధిర తాలూకాపాలడుగు గ్రామం సందర్శించారు. వెరి వెంట ఐక్యరాజ్యప్రతినిధి డాక్టరు జహీర్ అహమ్మద్, జిల్లా పరిషత్ ఛైర్మన్ శ్రీ జలగం వెంగళరావు, జిల్లా కలెక్టరు శ్రీ అనుముల్లా సయీద్ ఉన్నారు.

పాలడుగు గ్రామంలో డాక్టర్ జహీర్ అహమ్మదు 1953 సంవత్సరములో హైదరాబాదు ప్రభుత్వంలో డెవలప్‌మెంటు కమీషనర్‌గా వున్నప్పుడు హరిజన కాలనీ, గ్రామ పునర్నిర్మాణం, రోడ్లు మొదలగు అభివృద్ధి కార్యములు జరిపి హైదరాబాదులో పేరు ప్రఖ్యాతులు గడించారు. ఖమ్మంజిల్లా డిప్యూటీ కలెక్టర్‌గా గూడా అనేక ప్రజాహితకార్యాలు చేసినందుకు ఆయనయందు గౌరవచిహ్నంగా ఖమ్మంలో “జహీర్ పూరా”పేటను నిర్మించారు. ఈ సందర్భములో పాలడుగు గ్రామపంచాయతీ అధ్యక్షులు శ్రీ కొంపల్లి జగన్మోహనరావు డాక్టరును సన్మానించి ఆయనకు సన్మానపత్రము సమర్పించారు.

పాలడుగు వాస్తవ్యులు శ్రీమతి భద్రమ్మ రు 20—, శ్రీమతి సుశీల రు 32— రక్షణనిధికి విరాళము సమర్పించారు.

మంత్రి డాక్టరు జహీర్ అహమ్మద్ వైరా పంచాయతీ సమితిలో సిరిపురము గ్రామం సందర్శించారు. గ్రామ వలంటీరు దళాధిపతి కందిబండ వేదగిరిరావు సైనికవందనముతో స్వాగత మిచ్చారు. గ్రామపంచాయతీ అధ్యక్షుల కందిబండ రంగారావు మంత్రికి, డాక్టరుకి స్వాగతపత్రము సమర్పించి గ్రామపునర్నిర్మాణమునకు కొంత బంచరాయిభూమిని, వైరాప్రాజెక్టులో తగినంతగా నీరు లేనందున రైతులు పంటనష్టపొందుతున్నారని, మునేరుమీద ఆనకట్ట నిర్మించి, సత్వరము ప్రాజెక్టుకు నీరు సప్లయి చేయవలసినదిగా విజ్ఞప్తి చేశారు.

భారతీయ ధర్మవ్యాప్తితో లోకసంక్షేమసాధన

వివేకానందస్వామి జయంత్యుత్సవంలో హితవచనం

వేటపాలెం, ఫిబ్రవరి 20:— శ్రీ స్వామి వివేకానంద శతజయంత్యుత్సవ సభలు సారస్వత నికేతనములో 15 వ తేదీని శ్రీ స్వామి అనుభవానంద అధ్యక్షతన జరిగినవి.

నికేతన గౌరవ కార్యదర్శి శ్రీ ఆదుసుమిల్లి శ్రీనివాసరావు ఆహూతులకు స్వాగతం చెప్పారు. శ్రీ శేషు సాంబశివరావు స్వీయకవిత ‘వివేకానంద స్మరణము’ సభికులకు వినిపించారు.

శ్రీ స్వామి అనుభవానంద తమ ఉపన్యాసంలో ఇలా చెప్పారు.

“వేదకాలమునుంచి నేటివరకు అవిచ్ఛిన్నముగా ‘ఆర్షధర్మము’ ఆధ్యాత్మిక స్వరూపముగ ప్రవహిస్తూ వచ్చింది. యావత్ప్రపంచమునకే భారతదేశం జ్ఞానభిక్షను ప్రసాదించినది. ఆధునికమున కమ్యూనిజము, మెటీరియలిజం, చార్వాక సిద్ధాంతములవంటినూతములవల్లను ఇతరజాతులు ఈ దేశములో ప్రవేశించుటచే వారి సిద్ధాంతములకు భారతజాతి వశమగుట సంభవించుటవల్లను ఆర్షధర్మమునకు ఆర్యసంస్కృతికి విఘాత మేర్పడి ధర్మచ్యుతి జరుగ సంభవించింది. ధర్మసంస్థాపనార్థం శ్రీ రామకృష్ణపరమహంస భగవత్పరూపునిగ అవతరించారు. ఎన్నెన్నో మతసాధనలు సిద్ధాంతములు, అనుభవపూర్వకముగా శ్రీ రామకృష్ణ ‘భారతవాణి’గా గడించిన విజ్ఞానమంతను శ్రీ వివేకానందస్వాములు విశ్వవాణిగా పరివ్యాప్తి కాంచారు. ప్రపంచ జాతులలో భారతజాతికి పేరు ప్రతిష్ఠలు గడించిపెట్టారు. ఆధ్యాత్మికముగ అభివృద్ధి చెందవలెనన్న ఒక్క భారతదేశమువల్లనే అది నెరవేరగలదని నొక్కి వక్కాణించారు.

దేశములోను, విదేశములలోను, స్వామిజీ పర్యటన చేయునప్పుడు ఎదుర్కొనిన కష్టములను వాటిని ఆత్మవిశ్వాసముతోను, ఆత్మ బలముతోను అధిగమించిన ఘట్టములను అనుభవానంద ములవారు ఎరుక పరిచారు.

ఈనాడు కలకత్తాలో 25 లక్షల రూపాయలతో వివేకానంద విశ్వవిద్యాలయము కన్యాకుమార్యాగ్రమున గల శిలాతలమున నెలకొల్పు వివేకానంద విగ్రహమును ఆచంద్రతారార్కముగవిలసిల్లగలవని తెలిపారు.

మాతాజీ ప్రసంగించుచు వేదకాలమునుండియు భారతీయులు ఆత్మజ్ఞానమును పెంపొందించుకొనగా, విదేశీయులు లౌకిక జ్ఞానమునకు పశుశక్తి రని చెప్పారు. శ్రీ వివేకానందస్వామి ప్రాచ్య, పాశ్చాత్య విజ్ఞానములను ఆపోశన పట్టినవాడన్నారు భౌతికజ్ఞానముకన్న ఆత్మజ్ఞానము మిన్న అని ఆదియే వేదాంతమని ప్రపంచమునకు చాటి చెప్పారు. శ్రీ వివేకానందులు ప్రాక్ పశ్చిమ దేశములకు సేతువన్నారు.

చీరాలలో

చీరాల, ఫిబ్రవరి 20:— స్థానిక భారతీయ కళాసమితి ఆధ్వర్యమున ఆదివారం సాయంత్రం యిచ్చట వివేకానంద శతజయంతి ఉత్సవ సందర్భంలో వక్తృత్వపు పోటీలు జరిగాయి.

పోటీలలో యిచ్చట కళాశాల, ఉన్నత పాఠశాలల విద్యార్థులు, విద్యార్థినులు పాల్గొన్నారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన శ్రీ మన్నవ బాపయ్య శ్రీ స్వామి వివేకానందుని జీవితోపదేశములను గురించి ఉపన్యసించారు.

వక్తృత్వపు పోటీలలో గెలుపొందినవారికి శ్రీ వెన్నెలకంటి చలపతిరావు బహుమతులు పంచిపెట్టారు.

విశాఖపట్నంలో

ఆంధ్ర విశ్వవిద్యాలయం విద్యార్థి సంఘం 15 వ తేదీనుంచి 17 వ తేదీవరకు వివేకానంద స్వామి శతజయంత్యుత్సవం జరిపింది.

శ్రీ రాంభట్ల లక్ష్మీనారాయణ, ప్రొఫెసర్ వేణుమాధవ్, స్వామి జ్ఞానానంద ప్రభృతులు వివేకానంద స్వామి జీవితవిశేషాలను, సందేశాన్ని గురించి ఉపన్యసించారు. సాంస్కృతిక ప్రదర్శనలు ఏర్పాటు చెయ్యబడినవి.

విద్యార్థి సంఘ కార్యాలయ భవనంలో వివేకానందస్వామి చిత్రపటం ఆవిష్కరింపబడింది.

బొండాపల్లి పంచాయతీ బోర్డు అధ్యక్షుడుగా శ్రీ బి. ఏ. నరసింహరాజు ఎన్నుకోబడ్డారు. ఎన్నికను పంచాయతీ ఆఫీసర్ శ్రీ కె. సీతారామస్వామి నిర్వహించారు.

తాడేపల్లిగూడెంలో

తాడేపల్లిగూడెం, ఫిబ్రవరి 20:— వివేకానంద శతజయంత్యుత్సవం లలితకళాసమితి కార్యాలయంలో ఆధ్యాత్మిక సేవాసదనం ఆధ్వర్యంలో ఏర్పాటు చేయబడింది.

శ్రీ చిరంతనానందస్వామి వివేకానంద సందేశం, జీవితవిశేషాలనుగురించి ప్రసంగిస్తూ ఇలాచెప్పారు.

“వివేకానందుడనే ఆధ్యాత్మిక కేసరి వల్లనే కొంత అయినా రామకృష్ణపరమహంస మహాత్మ్యం ప్రపంచానికి తెలిసింది. నిజమైన ఆధ్యాత్మిక మహనీయులు లోకుల మన్ననలను ఏమాత్రము లెక్కచేయరు. ఆధ్యాత్మిక మహాత్తు అందరికీ అందేది కాదు. తన మూర్తిత్వం, వ్యక్తిత్వం వల్లనే వివేకానందుడు రామకృష్ణ పరమహంస శిష్యులలో అగ్రగణ్యు లయినారు. లౌకికంగా, రాజకీయంగా ఎటువంటి స్థితి పొందినా ఆధ్యాత్మికంగా గట్టిపునాది లేకపోతే ఏమీ ప్రయోజనం లేదు. లౌకికంగా ఎటువంటి ఐశ్వర్యం సంపాదించినా, నైతిక ధార్మిక తత్త్వం కొంతవరకు అయినా అర్థంచేసుకునేందుకు ప్రయత్నించకపోతే ఆ ఐశ్వర్యమంతా బూడిదలో పోసిన పన్నీరు మాదిరే అవుతుంది. ఈ వివేకానందుడు ఈ శరీరము ధరించి ఏమి సాధించాడో యింకొక వివేకానందుడు వుంటే తెలిసేది. అనే ఆయన వాక్కులోని పరమ సత్యాన్ని ప్రతివారు గుర్తించవలసి వుంది. భారతదేశ భక్తులకేకాక, పునర్నిర్మాణ కర్తలకు వివేకానందుడు మార్గదర్శకుడు. అవతార పురుషుడు.ఆయున సందేశము ఆధ్యాత్మిక గానము.

“శాసనాలతో ప్రయోజనం సాధించడం అరుదు. ప్రజలలో విరివిగా ప్రచారం చేయాలి. మత ధర్మములకు రాజకీయంతో సంబంధం లేదనుకోవడం పొరపాటు.

ముందుగా శ్రీ యాళ్ళబండి తాతారావు స్వాగతం చెప్పారు. స్వామీజీకి స్వాగతపత్రం సమర్పించారు.

అనంతరం శ్రీ రామజోగి వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది.

అనంతరం శ్రీ స్వామిజీ సమక్షములో శ్రీ యాళ్లబండి తాతారావు భాగవతులు వివేకానంద జీవితం కడు రమ్యంగా గానంచేసి స్వామిజీ ప్రశంసలకు కూడ పాత్రులయ్యారు.

పొన్నూరులో

పొన్నూరు, ఫిబ్రవరి 20:— పొన్నూరులోని సంస్కృత కళాశాలలో వివేకానంద శతజయంత్యుత్సవసభ 15 వ తేదీని జరిగింది. సభకు సంస్కృత కళాశాల ప్రిన్సిపాలు శ్రీ ప్రభాకర శ్రీకృష్ణభగవాన్ అధ్యక్షత వహించారు. ఆయన ఇలా అన్నారు:

వివేకానందుడు ఒక వ్యక్తి కాదు. అతడు గొప్ప సంస్థ. స్వామి కేవలము మత ప్రచారకుడు మాత్రమే గాదు, గొప్ప రాజకీయవేత్త కూడా. కేవలం ఆర్థిక, సాంఘికాభివృద్ధి లో మాత్రమే జాతి పురోగమించదు. దేశం చైతన్యవంతం కావాలంటే మనుష్యులు మారాలి. రాజకీయ ఆర్థికవేత్తలు శరీరమునకు కావలసిన విధానములు మాత్రమే సమకూర్చేదరు.

దారిద్ర్యము, నిరక్షరాస్యత, అస్పృశ్యత తొలగించుటయే నా మతమని ఆదియే పథ్యమనుగు హిందూ ధర్మము,ని స్వామి ఎలుగెత్తి చాటినాడు ‘ఆత్మ విశ్వాసము, ధైర్యము, యువ భారత దేశమునకు మిక్కిలి అవసరమని స్వామి చాటినారు. కాంతా కనకములను ద్వేషించి, స్వామి తన జీవితమంతయు ప్రజాసేవచేసి, నవయుగ వైతాళికుడని కీర్తిగడించినాడు. మన దేశమును పొరుగుదేశమగు చైనా ఆక్రమించుచున్న ఈక్లిష్టపరిస్థితులలో వివేకానందునివిజయశంఖారావమునుస్మరించి దేశరక్షణకై ప్రతి భారతీయుడు కృషిసల్పుట తక్షణకర్తవ్యం,

శ్రీ డి. వి. ఎ. ఆచార్య తమ ఉపన్యాసములో స్వామిజీ చరిత్రలోని ప్రధాన ఘట్టాలను తెలియచేస్తూ, ఇలా చెప్పారు.

“వివేకానందుడు సూక్ష్మబుద్ధి కలవాడు. ఏకసంతాగ్రాహి, వాక్చతురత గలవాడు, 16 వ సంవత్సర వయస్సునుండే తన అధ్యాపకునిచే గొప్ప వక్తగా రామకృష్ణుని ఉపదేశములతో భగవత్సాక్షాత్కారమును పొంది పశ్చిమ దేశాలలో భారత తత్త్వశాస్త్రములకు విజయదుందుభిని మ్రోయించినాడు. వివేకానందునిది అనుష్ఠాన వేదాంతము. దేశసమైక్యానికి సర్వమానవ సౌభ్రాత్ర్యానికీ,సర్వమతసామరస్యమునకు, స్వామి మిక్కిలి పాటుపడినాడు. ఆయనలో ప్రతి రక్తబిందువు దేశాభిమానముపొంగిపొరలినది.”

వివేకానంద శతజయంత్యుత్సవం పొన్నూరు మండల కమిటీ ఉపాధ్యక్షులు శ్రీ కొత్తమాసు కృష్ణారావు వివేకానంద సందేశమును వాడవాడల ప్రచారం చేయాలన్నారు. కమిటీ సహాయ కార్యదర్శి శ్రీ పి. వి. ఆర్. అప్పారావు వందన సమర్పణ చేశారు.

వివేకానంద వ్యాసరచనలో ఆంధ్రునకు అగ్రస్థానం

వేమూరు హైస్కూలు విద్యార్థి శ్రీ వి. రాధాకృష్ణ

తెనాలి, ఫిబ్రవరి23:— వంగదేశంలోని 24 పరగణాలలోవున్న నరేంద్రపూర్ రామకృష్ణ మిషన్ ఆశ్రమం 1963లో నిర్వహించిన శ్రీ వివేకానంద శతజయంతి అఖిలభారత వ్యాసరచనపోటీలలో గ్రూపు బి(తెలుగు)లో ప్రథముడుగాను, గ్రూపు బి (ఇంగ్లీషు)లో ద్వితీయుడుగాను శ్రీ వి. రాధాకృష్ణ వచ్చారు. ఈయన తెనాలి తాలూకా వేమూరు జిల్లాపరిషత్తు హైస్కూలులో పదవ తరగతి చదువుతున్నారు.

ఇటీవల జరిగిన 23వ ఆంధ్ర నాటక కళాపరిషత్ నాటక పోటీలలో “ఆరణి” నాటకమునకు ఉత్తమ నాటక ప్రదర్శనగాను “వాన వెలిసింది” నాటికకు ఉత్తమ నాటిక ప్రదర్శనగాను ప్రథమ బహుమతుల నందుకొన్న విద్యానగర్ కల్చరల్ అసోసియేషన్, హైదరాబాదు బృందం

ఆర్థిక పరిస్థితినిబట్టి వెనుకబడిన తనాన్ని నిర్ణయించాలి

రాష్ట్రాలకు తిరిగి కేంద్రం సూచన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24:— వెనుకబడిన తనాన్ని నిర్ణయించడానికి కులాన్నిగాక, ఆయా వర్గాల ప్రజల ఆర్థిక పరిస్థితిని ప్రమాణంగా గైకొనడం సముచితమని రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్రం తిరిగి మరొకసారి సూచించింది.

ప్రస్తుతం ఉన్నషెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు జాతుల జాబితాలు తప్పించి అఖిల భారత స్థాయిలో తిరిగి కొత్తగా వెనుకబడిన తరగతుల జాబితాను మరొకదాన్ని రూపొందించవద్దని కూడా భారత ప్రభుత్వం కోరింది.

ఇది ఇలా ఉండగా, సాలుసరి ఆదాయం 1200రూపాయలకు మించని వారిని ఇతర వెనుకబడిన తరగతుల జాబితాలో చేర్చడం ప్రారంభించినట్లు కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్రానికి తెలియజేశాయి. ఆర్థికంగావెనుకబడిఉన్నకుటుంబాలవారి పిల్లలుస్కాలర్ షిప్పులు, ఉపకారవేతనా లువుంజారు చెయ్యడానికి ఈ చర్యనైకొనినట్లు రాష్ట్ర ప్రభుత్వాలు వివరించాయి.

ప్రాతక్రొత్తల మేలుకలయికతో భవిష్యత్తు నిర్మాణం

చీరాల సంస్కృతీ సమితి ఆధ్వర్యాన సభలో వివరణ

చీరాల, ఫిబ్రవరి 20:—ఇక్కడ సంస్కృతీ సమితి యాజమాన్యాన ఏర్పాటుచేయబడిన సభలో శ్రీ ఎస్. వి. బ్రహ్మం ‘ప్రాత—క్రొత్త’ అన్న విషయంపై ప్రసంగించారు. ప్రాత క్రొత్త భేదాలను దేశాలకుగాని కాలాలకుగాని ముడిపెట్టి చూడడం పొరపాటని ఆయన అన్నారు. మూఢ విశ్వాసంతో, విధేయతాభావంతో,పరమత అసహనంతో కూడిన మతసంబంధమైన యోచనా పద్ధతిని ప్రాతగాను—వివేకం,విమర్శ స్వానుభవంపై ఆధారపడ్డ శాస్త్రీయమైన యోచనా పద్ధతిని క్రొత్తగాను ఆయన వర్గీకరించారు.సుమారు12శతాబ్దాలకుపైగా క్రైస్తవ మతాధికారం క్రింద స్తంభించిపోయిన యూరపు సమాజం ప్రాచీన గ్రీకు విజ్ఞాన స్పర్శతో పునర్వికాసం పొంది వెలుగుబాటలో శాస్త్రీయంగా పురోగమిస్తున్నదనీ, భారతీయసమాజం తనప్రాచీనవిజ్ఞానాన్ని మరచిపోయి రెండువేలయేళ్ళనుంచి అజ్ఞానాంధకారంలోపడి కోలుకోలేకుండా వున్నదనీ ఆయన చెప్పారు. నేడు మనం పొరపాటుగా ఆధ్యాత్మికవాద మనుకొని భ్రమిస్తున్న వైరాగ్యం,సన్యాసం భారతీయుల ప్రత్యేకత మాత్రమే కాదనీ, సైథాగరియన్ల మొదలు క్రైస్తవసన్యాసుల వరకు పాశ్చాత్యదేశాలలో కూడా యివి అనాదిగా వున్నవేననీ చెప్పారు.

విదేశీయులు కొద్దిమంది జరిపిన ప్రతిదండయాత్రకు భారతదేశం దాసోహ మనడానికి కారణం—ప్రాపంచిక జీవితంపట్ల విముఖత, ఆత్మద్వేషం, నిరాశ, నిస్పృహల ఫలితంగా ఉత్పన్నమయ్యే వైరాగ్యభావం యిక్కడ ప్రచారంలో వుండడమే నన్నారు. ఆత్మవిశ్వాసంతో, ఆశాభావంతో కూడిన స్వేచ్ఛాదృష్టి లేనివారికి దాస్యమే శరణ్యమని వారు స్పష్టీకరించారు.

భారతదేశం సభ్య దేశాలమధ్య తలయెత్తుకొని మెలగాలంటే—మనం ఆధునిక విజ్ఞానం సహాయంతో మన గతాన్ని పునర్విమర్శ చేసుకొని,వర్తమానాన్ని పునర్నిర్మాణం చేసికొని, భవిష్యత్తును చక్క దిద్దుకోవలసివుంటుందని వివరించారు. విజ్ఞానం ఎక్కడ ఎప్పుడు బయలుదేరినా అది దేశ కాలాలకు అతీతంగావుండి ప్రపంచ మానవులందరిసొత్తు అవుతుందనీ, పూర్వం మనదేశం వైజ్ఞానికంగా ఉన్నస్థితిలో వున్నప్పుడు పాశ్చాత్యులు మన విజ్ఞానాన్ని గ్రహించి తమఅభివృద్ధికి దోహదం చేసుకొన్నారనీ, అలాంటప్పుడు పాశ్చాత్యుల అనుభవాలనుంచి గుణపాఠాలను గ్రహించడంలో మన మే మాత్రం సిగ్గుపడవలసినపనిలేదనీ వారు ఉద్ఘాటించారు.

పోచారం చెరువు పునర్నిర్మాణం

80 వేల రూపాయలకు ఎస్టిమేట్లు సిద్ధం

ఖమ్మం, ఫిబ్రవరి22:— ఖమ్మంజిల్లా, బోనకల్లు సమీపంలోగల నారాయణపురం గ్రామంలో శిథిలమైన పురాతనపు పోచారం చెరువును పునర్నిర్మించడానికి 80వేలరూపాయల వ్యయంతోఎస్టిమేట్లు తయారైనాయనీ, ఇది ప్రస్తుతం చీఫ్‌ఇంజనీరు పరిశీలనలోవుందని తాముతప్పక దీనిని పరిశీలించి, మంజూరు చేయించే విషయం ఆలోచిస్తామనీ, రాష్ట్ర ఇరిగేషన్‌శాఖామంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి చెప్పారు. ఈ చెరువుక్రింద 800 యకరములు మాగాణి ఆయకట్టు సాగు కాగలదట.

కనిగిరి తాలూకాలోని సర్వకారులు తమ సంఘానికి శ్రీ వై. సంగయ్య అధ్యక్షతను కార్యవర్గం ఎన్నుకున్నారు. శ్రీయుతులు కె. నారాయణ—అధ్యక్షులు, ఎం.సుబ్రహ్మం— ఉపాధ్యక్షుడు, టి. నరసింహాచారి,కార్యదర్శి షేక్ పాచామియా, సహాయ కార్యదర్శి ఎం. సుబ్బారావు కోశాధికారి. ఇంకా 12 మంది సభ్యులు.

మహిళా శిక్షణ శిబిరం

చింతనిప్పల అగ్రహారంలో

యలమంచిలి, ఫిబ్రవరి 21:— సబ్బవరం పంచాయతీ సమితికి చెందిన చింతనిప్పల అగ్రహారంలో గతవారం గ్రామ స్త్రీల శిక్షణ శిబిరం సమితి అధ్యక్షుడు శ్రీ సాలాపు చినఅప్పలనాయుడు (ఎం.ఎల్.ఎ.) అధ్యక్షతను నిర్వహించబడింది.

శ్రీమతి చింతా దుర్గసుందరమ్మ పతాకావిష్కరణ గావించారు. శిక్షణ శిబిరానికి జిల్లా పరిషత్తు కార్యదర్శి జనాబ్ అబెల్‌బేగ్ సాహెబ్ డిప్యూటీకార్యదర్శి శ్రీ గంపా గోపాలరావు,అసిస్టెంటు కలెక్టరు శ్రీ విజయభారతరెడ్డి, శ్రీ కె. బాపురెడ్డి, రివిన్యూడివిజనలు ఆఫీసరుకూడా వచ్చారు.

స్త్రీజనాభ్యుదయ ప్రదర్శనానికి జనాబ్ అదిల్‌బేగ్ ప్రారంభోత్సవం గావించారు.

కన్నాపురం స్త్రీల ముందంజ

కొయ్యలగూడెం, ఫిబ్రవరి 17:—పశ్చిమగోదావరిజిల్లా,కన్నాపురంలోని శ్రీమతికామిల్లి వెంకటనరసమ్మ పర్వీసు హోం సిబ్బంది విద్యార్థినులు, గ్రామంలోని ఉత్సాహవంతులగు కొందరుస్త్రీలతో సహా గ్రామం అంతా తిరిగి ఇంటింటా స్త్రీల తరఫున రు. 200 లును, ఒకే సవరను బంగారం ప్రోగుచేసి రక్షణ నిధికి సమర్పించారని సర్వీసు హోం సిబ్బంది ప్రతినెలా ఒకరోజు జీతం రక్షణ నిధికి సమర్పించుచున్నారనియు సూపరెంటెంటు కుమారి కృపావేణి తెలియ జేస్తున్నారు.

వీడ్కోలు సభ

కొయ్యలగూడెం, శ్రీ చిత్రపు వరదరాజులు (బి. డి. ఒ.) ట్రాన్సఫరు సందర్భమున వీడ్కోలును, కొత్తగా వచ్చిన శ్రీ యస్. దశరథరామయ్య (బి. డి. ఒ.)కు స్వాగతమును శ్రీ పి. అప్పారావు (సమితి అధ్యక్షులు) అధ్యక్షతన యివ్వబడింది. పలువురుపున్యసించిరి. అనంతరం తేనీటివిందు జరిగింది. శ్రీ జే. సోమయ్య అభివందనములతో సభ ముగిసింది.

నావిక పక్షపత్రిక విడుదల

కాకినాడ, ఫిబ్రవరి 23:— శ్రీ మల్లాది స్వామి సంపాదకత్వంలో 15 వ తేదీని ‘నావిక’ అనే పక్షపత్రిక వెలువడింది.

ముఖ్యంగా మత్స్యకార్మికులకు సంబంధించిన విషయాలు, నావికా వృత్తికి సంబంధించిన విషయాలుప్రాముఖ్యంగానుయీపత్రికలోఉంటాయి.



“మీ ఇంటికి, ఆఫీసుకు దివ్యమైనవి...



ఖీరా స్టీల్ క్యాబినెట్లు

ఆధునికమైన మెషీన్లతో యీమధ్యనే పెద్దది చేయబడిన బొంబాయిలోవి మా కార్ఖానాలో ఆధునికమైన ఉత్పత్తి పద్ధతులలోనే ఖీరా స్టీల్ క్యాబినెట్లు తయారుచేయబడుతున్నాయి. త్రుప్పు పట్టకుండా మరియు ఉనిచేయ బడకుండా ఉండే స్టీలునుండి తయారుచేయబడిన ఖీరా క్యాబినెట్లకు 8 విధములుగా తాళముచేసే ఏర్పాటు కలదు. వీని షెల్ఫులను మీ యిష్టమువచ్చినట్లు అమర్చుకోవచ్చును మరియు వాటి మెరుగు చాల కాలము ఉంటుంది.

ఖీరావారి అధికారముపొందిన డీలర్ల వద్ద అన్ని ముఖ్య కేంద్రములలోను అమ్మబడుతున్నాయి.
ఖీరా స్టీల్ వర్క్స్ ప్రైవేట్ లిమిటెడ్, బొంబాయి-54

JWT KSW-4368

అధికారము పొందిన డీలర్లు & స్టాకిస్టులు:
శ్రీరామా కార్పొరేషన్,
ఏలూరు రోడ్డు, విజయవాడ, మరియు: రాజమండ్రి.

రక్షణ సేవింగ్స్‌బాండ్లలోను, సర్టిఫికెట్లలోను పెట్టుబడి పెయ్యండి.

దేవీదయాల్ కేబిల్స్

భద్రతకు మన్నికకు పూర్తి రక్షణ కలిగినవి

అద్వితీయమైన మేలిమి విగ్రహం — దేవీదయాల్ P. V. C. మరియు రబ్బరు ఇన్సులేటెడ్ కేబిల్స్ సాంకేతిక నైపుణ్య రహస్యము. ప్రతి ఒక్క కేబిల్ కూడా అమ్మకానికి పంపే ముందు బ్రేక్‌డౌన్ వోల్టేజికిపైన పరీక్ష కావింపబడును.

దేవీదయాల్ కేబిల్ అంటే, అత్యుత్తమమైనది

CE/DC-3179

తయారుచేయువారు:
దేవీదయాల్ కేబిల్స్ ఇండస్ట్రీస్ (ప్రైవేట్) లిమిటెడ్, బొంబాయి
సౌత్ ఇండియాకు అమ్మకపు ఏజెంట్లు:
ది క్రాంప్టన్ ఇంజనీరింగ్ కంపెనీ (మద్రాసు) లిమిటెడ్
హెడ్ ఆఫీసు: సెకండ్‌లైన్ బీచ్, మద్రాసు-1
బ్రాంచిలు: కోయంబత్తూరు - మధురై - సికింద్రాబాదు - విజయవాడ

పౌడర్లలోకెల్ల మేలైనది

రాజా టాల్కం పౌడర్ మంచి సువాసనగలది.

మణ్యం & కంపెనీ, బెంగుళూరు-20.

క్రింది చోట్లయందు లభించును:
బెజవాడ వెంకన్న & సన్సు, రాజమండ్రి. • పువ్వాడ పుల్లయ్య & సన్సు, విజయవాడ. • రామా ఏజెన్సీ, నెల్లూరు. • రవి & కంపెనీ, 212, బందరువీధి, మద్రాసు-1. • సిటీ ఎంపోరియం, మాణిక్యమందిర్, కాకినాడ.





కీళ్లవాతమూ, వాతపునొప్పులు అలసట, నిస్త్రాణ...

స్లోన్స్ లినిమెంట్‌తో ఆ బాధను దూరం చేసుకొనండి

మధ్య మధ్య స్లోన్స్ బాం ఉపయోగించండి. మీరు చేయవలసిందల్లా కాస్త రాసుకొనడమే. దాని మృదువైన వెచ్చదనం మీకు సత్వర ఉపశాంతినిస్తుంది.

స్లోన్స్ లినిమెంట్

“ఒక సీసా అనేక చికిత్సలు”

వార్నర్ లేంబర్ట్ ఫార్మస్యూటికల్ కంపెనీ (మితబాధ్యతలతో యు. ఎస్. ఎ.లో స్థాపితము)

Printed and Published by S. V. SWAMY, B.A., on behalf of Andhra Prabha Ltd., and Printed at Andhra Prabha Press and Published at Vijayawada-3, Editor: NEELAM RAJU VENKATASESHAIAH.

ఉదయం THE LARGEST CIRCULATED TELUGU DAILY Regd. No. A-4 ANDHRA PRABHA, VIJAYAWADA.

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA & CHITTOOR

సంపుటి: 28 సంచిక: 55 ★ విజయవాడ 26-2-1963 మంగళవారం ★ 6 పేజీలు వెల: 7 నయాపైసలు



ఎయిర్ కండిషనింగ్‌పై రాష్ట్రపతి వైముఖ్యం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25:— ఎయిర్ కండిషనింగ్ అంటే రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్‌కు ఇష్టంలేదు. ప్రతిరోజూ ఆయన తమ ఆఫీసులో ప్రవేశించగానే, మొదటచేసేపని ఎయిర్ కండిషనర్‌ను నిలిపివేయమని చెప్పడం. కృత్రిమ వాతావరణ పరిస్థితులు తమ ఆరోగ్యానికి సరిపడవని, ఎయిర్ కండిషన్డు పడకగదిలో తమకు సరిగా నిద్రపట్టదని ఆయన అంటారు.

కాశ్మీర్ సమస్యపై నాల్గవ ఘట్టం సంభాషణలు సందేహాస్పదమే

చైనాతో సంధికి పాకిస్తాన్ నిర్ణయాన్ని ప్రభుత్వం సమర్థించజాలదని ప్రధాని నెహ్రూ ప్రకటన

ఈ విషయాలన్నిటిని సాకల్యంగా పరిశీలించి, పరిస్థితులకు అనుగుణంగా తగు నిర్ణయం గైకొనగలమని లోకసభలో వివరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25:—

కాశ్మీర్‌లో ఒక ప్రాంతానికి సంబంధించి చైనాతో సరిహద్దు ఒప్పందంపై సంతకం చేయడానికి పాకిస్తాన్ దృఢనిర్ణయం చేసుకొనడం దృష్ట్యా వచ్చే నెలలో కలకత్తాలో జరుగవలసి ఉన్న ఇండో-పాక్ సంభాషణలు కొనసాగడం బహుశా సందేహాస్పదమే.

ప్రధాని నెహ్రూ నేడు లోకసభలో ఒక సభ్యుని ప్రశ్నకు సమాధానం చెప్తూ ప్రభుత్వం దీనికి సంబంధించిన విషయాలన్నిటిని పరిశీలిస్తున్నదని, పరిస్థితులను బట్టి తగు నిర్ణయం గైకొనగలదని ప్రకటించారు.

చైనా — పాకిస్తాన్ సరిహద్దు ఒప్పందం విషయాన్ని గురించి సభ్యుల ప్రశ్నలకు సమాధానం చెప్తూ భారత ప్రభుత్వ అభిప్రాయం దీనికి ఏమాత్రం సుముఖంగా లేదనేది సుస్పష్టమేనని ఆయన అన్నారు.

"పాక్ విదేశాంగ మంత్రి శ్రీ భుట్టో పెకింగ్ వెళ్లడానికి గల కారణంగాని, ప్రత్యేకించి ఈ సమయంలో ఆయన అక్కడికి వెళ్లడంగాని సరియైనదని మేము భావించడం లేదు" అని అన్నారు శ్రీ నెహ్రూ.

చైనాతో సరిహద్దు ఒప్పందం కుదుర్చుకొనడానికి పాకిస్తాన్ సాగిస్తున్న తంత్రాంగానికి నిరసన తెలియజేస్తూ భారత ప్రభుత్వం వ్రాసిన లేఖకు కరాచీనుంచి ఇంతవరకు లాంఛనంగా కూడా ఎట్టి సమాధానం రాలేదని శ్రీ నెహ్రూ అన్నారు.

ఈ ఒప్పందం పట్ల భారత ప్రభుత్వం తన అభిప్రాయాలు ఏమిటో కరాచీలోని భారత హైకమిషనర్ ద్వారా పాక్ విదేశాంగ మంత్రికి మరొకసారి స్పష్టం చేసిందని, శ్రీ భుట్టో ఆయనకు నామమాత్రంగా ఏదో సమాధానం చెప్పారని శ్రీ నెహ్రూ అన్నారు.

శ్రీ హెచ్.సి. మాథుర్: పాకిస్తాన్ ఈ విషయంలో మొండిగా ముందుకు పోతున్నదే కాక, చైనా నడవడి తర్వాత మనకు వ్యతిరేకంగా ప్రచారం సాగిస్తున్నది. ఈ పరిస్థితిలో పాకిస్తాన్‌తో సంప్రదింపులు కొనసాగించడం ఎంతవరకు సమర్థనీయం?

శ్రీ నెహ్రూ: ఏది సమర్థనీయం, ఏది కాదు అనే విషయాన్ని గురించి నిర్ణయించడం చాలా కష్టం. అయితే పాకిస్తాన్ ఈ సమయంలో చైనాతో సంధికి ప్రయత్నించడాన్ని మేము చేస్తూ సభ్యుడు చెప్పిన మాటలు సమంజసంగానే ఉన్నాయి. ఆయన వాదన కొంతవరకు నిజంగా సమర్థించదగినదే. అయినప్పటికీ అన్ని విషయాలను మనం దృష్టిలో ఉంచుకొని ఆలోచించాలి. ఇప్పుడు అదే పని చేస్తున్నాము. పరిస్థితులను బట్టి ఏది సముచితమో ఆలోచించి ఒక నిర్ణయం గైకొంటాము. అంతకు తప్పించి ప్రస్తుతానికి ఈ విషయంపై ఇదమిత్థంగా నేను ఏదీ చెప్పలేను.

చైనా — పాకిస్తాన్ ఒప్పందం 'వారు చెప్తున్న ప్రాంతానికే' పరిమితమై ఉన్నదో, లేక భారతదేశంపై భవిష్యత్తులో 'సమష్టి చర్యలు' సాగించడానికి ఒప్పందంలో రహస్యమైన ఏర్పాట్లు ఏవైనా పొందుపరచబడి ఉన్నవేమో భారత ప్రభుత్వం తెలుసుకొనడానికి ప్రయత్నించినదా అని శ్రీ నాథ్‌పాయ్ ప్రశ్నించారు.

శ్రీ నెహ్రూ: ఈ ఒప్పందాన్ని గురించి మాకేమీ తెలియదు. సభ్యుడు అడిగిన ప్రశ్నకు నేను సమాధానం చెప్పలేను. బహిరంగంగా వెల్లడించబడిన విషయాలు ఏమిటంటే ఉభయ దేశాలవారు తమకు ఉచితమని తోచినరీతి సరిహద్దు లను నిర్దేశించుకుంటున్నారనిమాత్రమే."

చైనాతో తలపెట్టిన సరిహద్దు సంధిని అపవిత్ర చర్యగా భావిస్తున్నట్లు భారత ప్రభుత్వం పాకిస్తానుకు తెలియజేసినదా అని, రావల్పిండిలోగాని, కరాచీలోగాని జరిగిన చర్చలలో ఈ విషయం ప్రత్యక్షంగా, లేక పరోక్షంగానైనా ప్రస్తావనకు వచ్చినదా అని శ్రీ హెచ్. వి. కామత్ ప్రశ్నించారు.

శ్రీ నెహ్రూ: పాకిస్తానుకు మన అసమ్మతి తెలియజేశాము. అంతేగాక అటువంటి ఒప్పందాన్ని గుర్తించబోమని కూడా స్పష్టంగా చెప్పాము.

"మొన్న తెచ్చి గూట్లో పెట్టిన పాత పత్రిక ఒకట్టి కనిపించడం లేదేం?..."

"అదీ ... చిత్తుకాయితాలవాడికి ఇచ్చేశా ... నేవరో కొనుక్కున్నారు"

"ఓంపాపు...కొత్త కథొకటి రాసి పంపిస్తానని వాళ్ళకి మాట యిచ్చాను. ఏల్రా ఖాయనూ ...'

బంగారం కంట్రోలు నిబంధనలపై 27 వ అసెంబ్లీలో చర్చ

హైదరాబాదు, ఫిబ్రవరి 25:— ఫిబ్రవరి 27 వ తేదీ 12 గంటలనుండి బంగారం కంట్రోలు నిబంధనలపై అసెంబ్లీ చర్చించగలదని స్పీకర్ నేడు ప్రకటించారు. బడ్జెట్‌పై చర్చ అనంతరం అసెంబ్లీ సమావేశాన్ని వాయిదా వేస్తూ స్పీకర్ ఈ విషయాన్ని తెలియజేశారు.

కాశ్మీర్ సమస్యపై కలకత్తాలో జరిగే చర్చలే తుదిఘట్టం

పరిష్కారం కుదరకపోతే పాకిస్తాన్ ఇక సంభాషణలు కొనసాగించదని భుట్టో ప్రకటన

కలకత్తా, ఫిబ్రవరి 25:—

కాశ్మీర్ సమస్యపై ఇండియా - పాకిస్తాన్‌ల మధ్య మంత్రివర్గ స్థాయిలో జరుగుతున్న సంప్రతింపులు కలకత్తా సమావేశంతో పరిసమాప్తి కాగలవని పాక్ విదేశాంగ మంత్రి శ్రీ భుట్టో నిన్న ఇక్కడ ప్రకటించారు.

చైనా—పాకిస్తాన్ సరిహద్దు సంధిపై సంతకం చెయ్యడానికిగాను పెకింగ్ వెళుతూ శ్రీ భుట్టో నిన్నరాత్రి ఇక్కడ డమ్ డమ్ విమానాశ్రయంవద్ద కొద్దిసేపు ఆగారు.

పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ కలకత్తాలో మార్చి 12 వ తేదీనుంచి ప్రారంభం కానున్న నాల్గవ ఘట్టం సంభాషణలు అంతటితో పరిసమాప్తం కాగలవని, అదే తుది ఘట్టమని, ఒక పరిష్కారం కుదరకపోయినట్లయితే సంభాషణలను తిరిగి కొనసాగించే ఉద్దేశం పాకిస్తానుకు లేదని శ్రీ భుట్టో స్పష్టం చేశారు.

కాశ్మీర్ సమస్య పరిష్కారానికి పాకిస్తాన్ ఇప్పటికే అనేక కొత్త ప్రతిపాదనలు చేసిందని, ఇక చెయ్యడానికి కొత్త ప్రతిపాదనలేమీ లేవని, భారతదేశమే కొత్త ప్రతిపాదనలు ఏవైనా చెయ్యగలదని ఆశిస్తున్నానని శ్రీ భుట్టో అన్నారు.

ప్రత్యక్ష సంప్రతింపులద్వారా ఈ సమస్యను పరిష్కరించుకోవాలని పాకిస్తాన్ కోరుతున్నదని చెపుతూ సంప్రతింపులు విఫలమైనట్లయితే మధ్యవర్తిత్వం మొదలైన ప్రత్యామ్నాయ మార్గాలను గురించి పాకిస్తాన్ పరిశీలించగలదని ఆయన అన్నారు.

కాశ్మీర్ సమస్యపై కలకత్తాలో జరుగనున్న సంభాషణలపై చైనా — పాకిస్తాన్ సరిహద్దు ఒప్పందం ప్రభావం ఏమైనా ఉండవచ్చునా అని ప్రశ్నించగా ఉభయదేశాలవారు ఒకరి కోరకు అర్థం చేసుకొనడానికి ఒప్పందం ప్రతిబంధకం కాదనే తాను ఆశిస్తున్నానని శ్రీ భుట్టో అన్నారు.

ఒప్పందంలోని వివరాలను వెల్లడించడానికి శ్రీ భుట్టో నిరాకరించారు. అయితే ఒకటి రెండు స్వల్ప విషయాలపై చైనాతో అభిప్రాయ భేదాలు పొడసూపినవని, పెకింగ్‌లో తాను జరుపనున్న సంభాషణల్లో అవి పరిష్కారం కాగలవని భావిస్తున్నానని ఆయన అన్నారు.

భారతదేశానికి సైనిక సహాయం అందజేస్తున్నందుకు [illegible] ఇండియా — పాకిస్తాన్ [illegible] సైనిక సహాయం పాకిస్తానుకు [illegible] శ్రీ భుట్టో అన్నారు.

రైల్వే ప్రమాదాల దర్యాప్తు సంఘంచే మెట్టుగూడా వర్క్‌షాప్ సందర్శన

హైదరాబాద్, ఫిబ్రవరి 25 — రైల్వే ప్రమాదాల దర్యాప్తు సంఘం నేడు మెట్టుగూడలోని సిగ్నల్, టెలిఫోన్, టెలిగ్రాపు సంబంధాల వర్క్‌షాపును సందర్శించింది. సెంట్రల్ రైల్వేలో కెల్లా పెద్దదైన ఈ వర్క్‌షాపును చూసి వారు మెచ్చుకున్నారు.

ఐదేండ్లక్రితం ఈ వర్క్‌షాపులో 5 లక్షల రూపాయల విలువగల ఉత్పత్తి జరిగేది. ప్రస్తుతం ఇదే వర్క్‌షాపులో రు. 32 లక్షల విలువగల ఉత్పత్తులు జరుగుతున్నాయి. వర్క్‌షాపు వివిధ భాగాలు, సిగ్నల్ ఇంజనీరింగ్ స్కూలు వారు తిలకించారు.

శ్రీ జయపాల్‌సింగ్ ఎం. పి. తాత్కాలిక అధ్యక్షుడుగా ఉన్న ఈ సంఘంలో శ్రీ టి. బి. విఠల్‌రావు, శ్రీ జె. ఎస్. నందా, శ్రీ దేవ్‌దత్, శ్రీ పి. సి. శుక్లా సభ్యులు. రాత్రి వీరంతా రాయచూరు వెళ్లారు.

సెంట్రల్ రైల్వే డివిజనల్ సూపరింటెండెంటు శ్రీ జె. మదన్ వారికి స్వాగతమిచ్చారు.

జామీనుపై టారసోవ్ విడుదల

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25:— ఢిల్లీ సెంట్రల్ జైలునుండి రష్యన్ నావికుడు టారసోవ్ జామీనుపై విడుదల చేయబడ్డాడు. ఫిబ్రవరి 21 వ తేదీనాడే మేజిస్ట్రేటు జామీను దరఖాస్తును అంగీకరించారు.

గతసంవత్సరం నవంబరులో రష్యన్ నూనె టాంకర్ 'ఉఖర్ట్' నుండి 900 రూపాయలు దొంగతనం చేశాడన్న ఆరోపణపై టారసోవ్‌ను పోలీసులు అరెస్టు చేశారు.



డాక్టర్ విల్బర్ శ్రామ్ నాయకత్వాన ప్రస్తుతం ఇండియాలో పర్యటిస్తున్న సామూహిక ప్రచార విషయాలకు సంబంధించిన నిపుణులు ఇటీవల ఢిల్లీలో ప్రధాని నెహ్రూను కలుసుకొన్నారు.

కాశ్మీర్‌పై పాకిస్తాన్‌తో చర్చలు

ఇండియా విరమించుకొనబోదని వార్త

(ఆంధ్రప్రభ విలేఖరి)

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25:— చైనా పాకిస్తాన్ సరిహద్దు ఒడంబడికపట్ల తీవ్రవ్యతిరేకతను వెలిబుచ్చినప్పటికీ, కలకత్తాలో కాశ్మీర్‌పై జరిగే చర్చలనుండి ఇండియా ఉపసంహరించుకోవడం జరుగదని తెలుస్తున్నది. విదేశవ్యవహారాలపై కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సలహా సంఘం సమావేశంలో ప్రసంగిస్తూ ప్రధాని నెహ్రూ ఈ సూచన చేశారు.

కలకత్తాలో జరిగే ఇండియా పాకిస్తాన్ మంత్రుల సమావేశం చివరి సమావేశం కాగలదని పాకిస్తాన్ విదేశాంగమంత్రి శ్రీ భుట్టో చేసిన ప్రకటనపై వ్యాఖ్యానిస్తూ నిరవధికంగా చర్చలు కొనసాగించడంలో ఇండియాకు ఆసక్తి లేదని ప్రధాని స్పష్టం చేశారు.

చైనా పాకిస్తాన్ సరిహద్దు ఒడంబడికదృష్టితో కలకత్తా చర్చలు కొనసాగించడం ఎంతవరకు సమంజసం కాగలదో అర్థం కావడం లేదని లోకసభలో ఒక ప్రశ్నకు సమాధానంగా శ్రీ నెహ్రూ చేసిన ప్రకటన అపార్థాలకు దారితీసింది.

చైనా పాకిస్తాన్ ఒడంబడిక ప్రభావం కలకత్తా చర్చలపై వుండగలదని పరిశీలకులు భావిస్తున్నారు.

రాష్ట్రాభ్యున్నతికై ప్రభుత్వ ప్రయత్నాలు

బడ్జెటుపై చర్చను ప్రారంభిస్తూ ప్రతిపక్షసభ్యుల ప్రశంస

హైదరాబాద్, ఫిబ్రవరి 25:—

రాష్ట్ర ఆర్థిక పారిశ్రామికాభివృద్ధి సాధనకు అడ్డువస్తున్న అవరోధాలను తొలగించవలసినదిగా కేంద్రానికి నచ్చచెప్పడంలో రాష్ట్ర ప్రభుత్వం కావించిన ప్రయత్నాలను, నేడు శాసనసభలో బడ్జెట్‌పై చర్చను ప్రారంభిస్తూ కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ వి. శ్రీకృష్ణ ప్రశంసించారు.

ఈ విషయంలో ముఖ్యమంత్రి వ్యక్తిగతంగా చాల కృషి కావించారని, పరిస్థితిని మన పార్లమెంటు సభ్యులకు తెలియచేసి అవసరమొచ్చినట్లయితే పార్లమెంటులో ఈ విషయాన్ని ప్రస్తావించడానికి మన పార్లమెంటు సభ్యులకు ఈ రీతిగా అవకాశం కలిగించారని ఆయన అన్నారు.

రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సంతృప్తికరంగా వున్నదని ఆర్థిక మంత్రి కావించిన ప్రకటనతో తాను ఏకీభవించజాలనని, ఆయన అన్నారు.

గత రెండేండ్లుగా, వడ్లు తదితర ధాన్యాలు సంతృప్తికరంగా పండినవనే అభిప్రాయం సరియైనదికాదని దేశరక్షణ నిధికై రాష్ట్రమంతటా పర్యటించిన మంత్రులు, పంటలు నష్టపడిన విషయాన్ని గమనించకపోవడం చాల ఆశ్చర్యంగానే వున్నదని, ఆయన అన్నారు.

గుంటూరు జిల్లాలో ఎకరానికి 7 బస్తాలు, కృష్ణా జిల్లాలలో 5 బస్తాలు, ఉభయ గోదావరి జిల్లాలలో సగానికి సగం ధాన్యం పంట తగ్గిపోయినదని, ఆయన తెలియచేశారు.

ఆదేవిధంగా ధాన్యం ధరలు సైతం తగ్గిపోయినవని, నల్లగొండ, వరంగల్ జిల్లాలలో ఒక క్వింటాల్ ధాన్యం ధరలో 6 రూపాయలు తగ్గిపోయిందని, పరిస్థితులిలా వుండగా, రైతులపై పన్నుల భారం మోపబడిందని, బకాయిలను కట్టుదిట్టంగా వసూలు చేస్తున్నారని, ఎకరానికి కొంత ధనాన్ని విధించి, అధికారులు రక్షణనిధికి విరాళాలు సేకరిస్తున్నారని ఆయన అన్నారు.

నిరుద్యోగ సమస్య అపరిష్కృతంగా అలాగే వుండిపోయినదని, క్రొత్తగా ఉద్యోగావకాశాలు కల్పించలేదు సరికదా, బంగారం కంట్రోలువల్ల సుమారు లక్షా 50వేలమంది సువర్ణకారులకు నిరుద్యోగ సమస్య ఎదురైనదని, విద్యావిధానంలో కొత్త ప్రయోగాల ఫలితంగా 1600 మంది ఉపాధ్యాయులు ఉద్యోగాలు కోల్పోయారని, ఇండియన్ లీఫ్ టుబాకో కంపెనీ తన శాఖలను మూసివేసినందున, దీనివల్ల ఎందరో నిరుద్యోగులైనారని ఆయన పేర్కొన్నారు.

బడ్జెటులో సూచించబడిన పాలసీలు అస్పష్టంగా వున్నాయని, యివి పాటింపబడతాయనే నమ్మకం లేదని, నామమాత్రంగా చూపబడి...

(మిగతా 3 వ పేజీలో)

వార్సానుంచి ప్రేగ్‌కు శ్రీ ఆర్. కె. నెహ్రూ పయనం

వార్సా, ఫిబ్రవరి 25:— భారత విదేశాంగ శాఖ కార్యదర్శి శ్రీ ఆర్. కె. నెహ్రూ నేడు వార్సానుంచి విమానంలో ప్రేగ్ వెళ్లారు. ఇండియాకు ఆర్థిక, వైజ్ఞానిక సహకారం బలపరచడానికి తూర్పు యూరోపియన్ దేశాలలో ఆయనపర్యటన కొనసాగిస్తున్నారు. 1966—67 మధ్య అమలుపరచనున్న పంచవర్ష ప్రణాళిక ఇండియాతో ఇతోధికంగా సహకరించడానికి పోలిష్ ప్రభుత్వం సమ్మతించిందని బయలుదేరి వెళ్లేముందు విలేఖరులకు శ్రీ ఆర్. కె. నెహ్రూ తెలియజేశారు.

మీకు ప్రియతమమైన వాటి రక్షణకై అధికంగా పొదుపు చేయండి

అణ్వస్త్ర పరీక్షల నిషేధంపై కొత్త ఒడంబడిక ముసాయిదా

అమెరికా తయారుచేస్తున్నదట

జెనీవా, ఫిబ్రవరి 25:— సంవత్సరానికి ఏడు సార్లు తనిఖీ ఏర్పాట్లు అమలుజరగాలని ఇటీవల చేసిన ప్రతిపాదన అనుసరించి అణ్వస్త్రపరీక్షల నిషేధంపై అమెరికా నూతన ఒడంబడిక ముసాయిదాను రూపొందిస్తున్నది. నిరాయుధీకరణ సంఘం సమావేశం అనంతరం విలేఖరులతో అమెరికన్ ప్రతినిధి మాట్లాడుతూ ఒడంబడిక ముసాయిదా ఎప్పుడు తయారుకాగలదో చెప్పడం కష్టమని అన్నారు.

మూడురాజ్యాలు మాత్రమే అణ్వస్త్రపరీక్షల నిషేధ చర్చలు కొనసాగించాలన్న సూచనపట్ల సోవియట్ యూనియన్ విముఖంగా వున్నందున 17 రాజ్యాలతోకూడిన నిరాయుధీకరణ సంఘం చర్చలను కొనసాగించడంపట్ల అమెరికా, బ్రిటన్‌లు తమ సంసిద్ధతను తెలియజేశాయి.

ఇండియాకు రు. 114 కోట్ల అమెరికా ఋణ సహాయం

ప్రాజెక్టులకు చెందని దిగుమతులకై వినియోగించుకునే ఒప్పందంపై సంతకాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25 —

తృతీయ పంచవర్ష ప్రణాళిక అమలు జరుపడానికి ప్రాజెక్టులకు కాకుండా ఇతర పథకాలను అమలు జరుపడానికి వలసిన దిగుమతులు చేసుకునే నిమిత్తం 24 కోట్ల డాలర్ల (రు. 114 కోట్లు) ఋణం యివ్వడానికి అమెరికా అంగీకరించింది. భారత అమెరికన్ ప్రభుత్వాల తరఫున ఈ ఋణం తాలూకు ఒప్పందంపై నేడే సంతకాలు జరిగాయి. ఇండియాకు అమెరికా ఇంతవరకు 'ఏకమొత్తంగా' చేసిన ఋణసహాయాలలో ఇది పెద్దది.

కేంద్ర ఆర్థికశాఖ కార్యదర్శి శ్రీ ఎల్. కె. ఝా, అమెరికా రాయబారి శ్రీ గాల్‌బ్రైత్ ఉభయ ప్రభుత్వాలపక్షాన ఒప్పందంపై సంతకాలు చేశారు. సంతకాలు జరిగినప్పుడు ఆర్థిక మంత్రి శ్రీ మురార్జీదేశాయ్ అగ్రాసనం స్వీకరించారు.

తృతీయ ప్రణాళిక రెండవ సంవత్సరపు

(మిగతా 3 వ పేజీలో)

'చైనా పట్ల అజాగ్రత్తతో ఎన్నడూ ప్రవర్తించలేదు'

రాజ్యసభలో ప్రధాని నెహ్రూ స్పష్టీకరణ; రాష్ట్రపతి ప్రసంగంపై తీర్మానానికి ఆమోదం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25:—

చైనాపట్ల భారత ప్రభుత్వం అజాగ్రత్తతో ఎన్నడూ వ్యవహరించలేదని ప్రధాని నెహ్రూ రాజ్యసభలో నేడు ప్రకటించారు. నాలుగు రోజులపాటు ప్రెసిడెంట్ ప్రసంగంపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ శాంతి, తటస్థ విధానాలను అనుసరిస్తూనే, సరిహద్దులలో చైనా దురాక్రమణను ఎదుర్కొనడానికి ఇండియా ఆయత్త ధారణ చేసిందని పేర్కొన్నారు.

మిత్రదేశాలనుండి సహాయం పొందుతూనే ఇండియా స్వశక్తిపై ఆధారపడవలసి వుందని సైనిక కూటాలలో చేరడంకాని, ఇండియా దేశరక్షణ బాధ్యత మరొకరికి అప్పగించడం కాని పూర్తిగా తప్పని స్పష్టంచేశారు. దేశరక్షణ బాధ్యతను పరదేశాలకు అప్పగించడంవల్ల ఆత్మగౌరవాన్ని కోల్పోవలసివస్తుందని ప్రధాని వివరించారు.

దురాక్రమణ ప్రతిఘటనకు దృఢదీక్షవహించిన ప్రజలముందు ప్రపంచంలోని విమానాలు అన్ని సరితూగవని ఈ సందర్భంలో ప్రధాని వివరించారు.

భారతదేశం అనుసరిస్తున్న తటస్థవిధానాన్ని సమర్థిస్తూ, ప్రస్తుతం ఇండియాకు సహాయం చేస్తున్న దేశాలలో ఒకటి కూడా తటస్థవిధానాన్ని విడవాడవలసిందని సూచించలేదని పేర్కొన్నారు. భారతదేశ రక్షణ బాధ్యతను పూర్తిగా స్వీకరించాలనే అభిప్రాయాన్ని కూడా మిత్రదేశాలు ఏవీ వెలిబుచ్చలేదని ఈ సందర్భంలో అన్నారు.

ప్రధాని నెహ్రూ 75 నిమిషాలపాటు ప్రసంగించారు. అతరువాత ప్రెసిడెంట్ ప్రసంగానికి ధన్యవాదాలు అర్పిస్తున్న తీర్మానాన్ని రాజ్యసభ ఆమోదించింది.

టిబెట్‌లో 12 సంవత్సరాల క్రిందట చైనా ప్రవేశించిన రోజునుండి దేశానికి ఏర్పడిన నూతన ప్రమాదాన్ని భారత ప్రభుత్వం గుర్తించిందని, కాని ఇంతత్వరలో చైనా దాడి చేయగలదని భావించలేదని ప్రధాని అన్నారు.

ప్రధాని నెహ్రూ తన ప్రసంగంలో ప్రభుత్వం అనుసరిస్తున్న జాతీయ, అంతర్జాతీయ విధానాలను గట్టిగా సమర్థించారు.

దేశరక్షణకు పరిశ్రమల అభివృద్ధి

దేశరక్షణ శక్తిని పెంపొందించడానికి పారిశ్రామిక పునాదిని బలపరచవలసిన అవసరం కలదని రక్షణకు అవసరమైన సామగ్రినిపూర్తిగా తయారుచేసే లక్ష్యంతోనే ఆర్థిక, సైనిక రంగాలలో అభివృద్ధి పథకాలను ప్రభుత్వం అమలు జరుపుతున్నదని ప్రధాని వివరించారు.

చైనీస్‌దాడి రాగలదని భారతదేశం భావించలేదని, ఆర్థిక, సైనిక రంగాలలో కొన్ని సంవత్సరాలలోనే దేశాన్ని ఆయత్తం చేయాలని భారత ప్రభుత్వం ఆశించిందని, కాని చాల ముందుగానే చైనీస్ దురాక్రమణ జరిగిందని ప్రధాని వివరించారు.

"దేశరక్షణ బాధ్యత మనదే"

దేశరక్షణ బాధ్యతను ఇతరదేశాలకు అప్పగించాలని కొందరు సభ్యులు చేసిన సూచనను ప్రధాని అపహాస్యం చేశారు. ఇతర దేశాలకు రక్షణ బాధ్యతను అప్పగించడంవల్ల ఆత్మగౌరవం పోగొట్టుకోవలసి వుంటుందని, దీనితో భారతదేశం అన్నిటిని కోల్పోవలసి వుంటుందని హెచ్చరికచేశారు. అందుచేత ఒకవైపు మిత్రదేశాలనుండి సహాయాన్ని స్వీకరిస్తూనే దేశరక్షణ శక్తిని పెంపొందించడానికి భారతదేశం కృషి చేయవలసి వుంటుందని అన్నారు.

సిక్కింం రక్షణకు ఏర్పాట్లు

సిక్కిం రక్షణకు భారత ప్రభుత్వం ఏర్పాట్లు చేసిందని, భూటాన్ రక్షణకు కూడా సహాయానికి సిద్ధంగా కలదని ప్రధాని వివరించారు. సిక్కిం రక్షణ బాధ్యత ఇండియాపై కలదని మరొకసారి స్పష్టంచేస్తూ ఈ బాధ్యతను సక్రమంగా నెరవేర్చడానికి ప్రయత్నించగలమని శ్రీ నెహ్రూ హామీయిచ్చారు.

భూటాన్ గురించి మాట్లాడుతూ ఇంతవరకు భూటాన్ ప్రాదేశిక సమగ్రతకు ప్రమాదం సంభవించలేదని కాని భూటాన్ ప్రభుత్వం కోరికపై ఆ దేశ రక్షణకు ఇండియా సహాయం చేయగలదని అన్నారు.

పాలకొల్లులో భార్యాభర్తల ఆత్మహత్య

పాలకొల్లు, ఫిబ్రవరి 25:— ఇక్కడ నిన్న రాత్రి భోజనం చేసిన అనంతరం ఏకపాన్పుపై పరున్న శ్రీ పిసాల సింహాచలం (30), అతనిభార్య శ్రీమతి అవ్వాయమ్మ ఇరువురు మరణించివున్నట్లు నేటి ఉదయం చుట్టుప్రక్కలవారు, పోలీసులు కనుగొన్నారు. వీరికి వివాహం జరిగి 7 సంవత్సరాలైంది. పిల్లలు లేరు.

సబ్‌ఇన్స్‌పెక్టర్ శ్రీ వెంకటేశ్వరరెడ్డి దర్యాప్తు చేస్తున్నారు. శవపంచాయితీ పూర్తి అయింది. వారు విషంత్రాగి మరణించి వుంటారని భావింపబడుతోంది.

పేరా ఫాగా కారును
ఐరిస్ ఇంకులు
శీసర్సి కెమికల్ లేబరేటరీస్
బెంగుళూరు—12 మద్రాసు—20

పట్టణాలలో అండర్ బ్రిడ్జిల నిర్మాణం

శాసనసభలో మంత్రి వివరణ

హైదరాబాదు, ఫిబ్రవరి 25:— మున్సిపాలిటీలు అండర్ బ్రిడ్జిల వరకూ రోడ్ల నిర్మాణానికి అయే ఖర్చును భరించే టట్లయితే, అవసరమైన వంతెనల నిర్మాణ పథకాలను తృతీయ ప్రణాళికలో ప్రభుత్వం చేర్చగలదని రాష్ట్ర ప్రభుత్వ రహదార్లు, భవనాల శాఖ మంత్రి శ్రీ మీర్ అహ్మద్ అలీఖాన్ నేడు శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో ప్రకటించారు.

ఆర్థిక కొరత కారణంగా కొత్తగూడెం పట్టణంలోని భద్రాచలం రోడ్ రైల్వే స్టేషన్‌వద్ద 'అండర్—బ్రిడ్జి' నిర్మాణం ఆలస్యం అయిందని, మరికొన్నాళ్ళు పడుతుందని ఆయన శ్రీ పి. సత్యనారాయణ (పి. డి. ఎల్. ఎఫ్.)కు సమాధానం చెప్తూ తెలియజేశారు.

(శ్రీ ఏ. రామచంద్రారెడ్డి (పి. డి. ఎల్. ఎఫ్.) అడిగిన ఒక ప్రశ్నకు సమాధానం చెప్తూ నల్గొండ జిల్లాలో భోనగిరి వద్ద రైల్వేలైను దాటేందుకు రైల్వే గేటును త్వరలోనే ఏర్పాటు చేయనున్నట్లుగా తెలియజేశారు.

నెల్లూరు జిల్లా కనిగిరి తాలూకాలోని [illegible] 'అప్పవెర్ర్యు' నిర్మాణానికి అంచనాలుపూర్తి అయివాయని ఇంకా వాటికి అసిస్టెంటు ఇంజనీరు (మైనరు ఇరిగేషన్) సాంకేతిక ఆమోదం ఇవ్వవలసి వున్నదని రాష్ట్ర ప్రణాళికా శాఖ మంత్రి డాక్టర్ ఎం. చెన్నారెడ్డి శ్రీ కె. గురుస్వామిరెడ్డి (పి. డి. ఎల్. ఎఫ్.)కు తెలియజేశారు.

కాపీయినుల జీతాలు

ఆంధ్ర తెలంగాణా ప్రాంతాలలోని కాపీయిస్టులకు ఒకేమాదిరి జీతాలను అమలు జరిపే ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని రాష్ట్ర హోమ్ మంత్రి శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి శ్రీ జి. రాములు (కాంగ్రెసు)కు తెలియజేశారు.

రెవెన్యూ డిపార్టుమెంటులో 130 మంది కాపీయిస్టులు వున్నారని అందులో ఆరుగురు [illegible] వున్నారని ఆయన చెప్పారు. ఆంధ్రప్రాంతంలో కాపీయిస్టులకు రు. 12 నుంచి రు 15 లు వరకూ జీతం రు 30 కరువుభత్యం ఇస్తున్నారని తెలంగాణాలో నిర్ణీతమైన జీతం లేదని ఆయన అన్నారు.

కుడికాల్వ క్రింద భూములు సాగు [illegible] కుడికాల్వ క్రింద 14 వేల ఎకరాలకు ఇరిగేషన్ పాక [illegible] కలుగజేయబడ్డాయని, మొత్తం 28,199 ఎకరాలు మాగాణి వ్యవసాయానికి సిద్ధం చేయబడ్డాయని, అక్కడ ఎక్కువగా [illegible] (కాంగ్రెసు)కు తెలియజేశారు. అక్కడక్కడా ఎర్రమట్టి కూడా వున్నదని, వల్లభూమికి, ఇతర రకం భూములన్నీ ఎక్కువ నీరు అక్కరలేదని కూడా మంత్రి చెప్పారు.

చిత్తూరు జిల్లాలోని కుంబకుప్పం చెరువు (కు. హెచ్.) పథకం తృతీయ పంచవర్ష ప్రణాళికలో అమలు చేయడానికి చేర్చబట్టుగా శ్రీ పి. [illegible] రెవెన్యూమంత్రి చెప్పారు. [illegible] ఆమోదం కావలసి వున్నది కూడా ఆయన అన్నారు.

సభ్యులు ప్రవేశపెట్టే వాయిదా తీర్మానాలు

వాటివిషయం సభలో అడగరాదని అసెంబ్లీలో స్పీకర్ రూలింగ్

హైదరాబాదు, ఫిబ్రవరి 25:— సభ్యులు ప్రవేశపెట్టే వాయిదా తీర్మానాలు [illegible] తీర్మానాల విషయంలో [illegible] అడగరాదని స్పీకర్ శ్రీ బి. వి. సుబ్బారెడ్డి నేడు రాష్ట్ర అసెంబ్లీలో రూలింగ్ ఇచ్చారు.

ఇలాంటి తీర్మానాలు నోటీసులు ఇచ్చిన ప్రతి సభ్యునకు నిబంధన ప్రకారం వాటిని గురించి తెలియజేయడం జరుగుతుందని, అంతేకాని సభలో వాటిని గురించి ప్రశ్నిస్తే తమకు సరిగా గుర్తులేక సమాధానం చెప్పజాలక పోవచ్చునని ఆయన వివరించారు.

శృంగేరి మఠంలో అతిరుద్రయాగం

లోకకళ్యాణార్థం హోమాలు ప్రారంభం

బెంగుళూరు, ఫిబ్రవరి 25:— శృంగేరి మఠంలో నేడు అతి రుద్రయాగం ప్రారంభమయింది. ఈ సందర్భంగా ఒక వారంపాటు అక్కడ హోమాలు జరుగుతాయి. లోకకళ్యాణార్థం ఈ యాగం నిర్వహింపబడుతున్నది. హోమాలలో పాల్గొనడానికి విద్యావేత్తలు, మహా పండితులు చాలామంది వచ్చేశారు. విరిగాకతోను, ఉదితర ఏర్పాట్లతోను శృంగేరి మఠానికి ఒక నూతన శోభ చేకూరింది.

దక్షిణాఫ్రికాలో బంగారం ఉత్పత్తి

జోహాన్స్‌బర్గ్, ఫిబ్రవరి 25:— దక్షిణాఫ్రికా బంగారం ఉత్పత్తిని నాటికి 11 వంతులు హెచ్చింది. ఈ ఏడాది దక్షిణాఫ్రికాలో 636000000 డాలర్ల విలువచేసే బంగారం ఉత్పత్తి అయింది.

శ్రీశుభకృత్‌నామ సంవత్సరం

ఫాల్గుణ శుద్ధ తదియ

1963 ఫిబ్రవరి 26, మంగళవారం

[illegible] రా. 10—7

ఉత్తరాభాద్ర సా. 4—42 వరకు

[illegible] రా. 3—29 నుండి 4—55 వరకు

అనుభవోక్తి

నేను కొంచెం అనుభవం సంపాదించుకుని మీ జబ్బులు, మీ కంగారులు నాకా కొంచెం [illegible] అర్థం చేసుకోగలుగుతారు. మీ లోపల నాకా కొంచెం [illegible] ప్రవహిస్తే శ్రీకృష్ణుని మహిమలాన్ని, ప్రతిభా విశేషాన్ని చక్కగా అర్థం చేసుకో గలుగుతారు. మీ పాదాలమీద మీరు [illegible] సమగ్రంగా గ్రహించగలుగుతారు.

— శ్రీ వివేకానంద.

ఆంధ్రప్రభ

1963 ఫిబ్రవరి 26, మంగళవారం

మహిళా కళాశాలలు

ప్రతి పట్టణంలోనూ ఒక స్త్రీల కళాశాల ఏర్పాటు కావాలని, ప్రయివేటు వ్యక్తు లెవరూ ఇందుకు ముందుకు రాకపోతే ప్రభుత్వమే ఆ బాధ్యతను చేపట్టాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖామంత్రి శ్రీ యమ్. ఆర్. అప్పారావు హైదరాబాదు రాజ్‌బహదూర్ వెంకటరామరెడ్డి మహిళా కళాశాలలో ప్రసంగిస్తూ వాక్రుచ్చారు.

స్త్రీజన సంక్షేమాన్నీ, వారిలో విద్యావ్యాప్తినీ అభిలషించే వారంతా ఈ సదాశయంతో తప్పక ఏకీభవిస్తారనడానికి సందేహంలేదు. స్త్రీలకు విద్య— ఉన్నతవిద్యనైతం ఎంత అందుబాటులో వుంటే అంత మంచిది. దూరప్రాంతాలకుపోయి వారు చదువులు చదువుకోవడం ప్రస్తుత భారతదేశ పరిస్థితులలో సుసాధ్యమైన విషయం కాదు.

వయస్సు వచ్చినకొద్దీ స్త్రీల విద్యాసౌకర్యాల విషయమై సమాజంగాని, ప్రభుత్వంగాని ప్రత్యేకశ్రద్ధ వహించవలసి వుంటుంది. సమాజాభివృద్ధి విషయాల్లో ఈనాడు ప్రభుత్వమే విశేషబాధ్యత వహిస్తూ వున్నది గనుక, సమాజంలోని ఉదార హృదయులైన శ్రీమంతులను తగినరీతిగా ప్రోత్సహించి తగినన్ని స్త్రీ విద్యాలయాలు సర్వత్రా వెలిసేటట్టు చేయవలసిన విద్యుక్తధర్మంకూడా ప్రభుత్వానిదే నని చెప్పక తప్పదు. తగిన విద్యాసౌకర్యాలు అందుబాటులో లేకపోతే. మహిళల విద్యాభ్యాసం మూడునాళ్ళ ముచ్చటగా తయారై తిరిగి వారిని ఎప్పటి అజ్ఞానకూపంలోనే కూలద్రోసే ప్రమాదమున్నది.

స్త్రీలు చదువులు చదువుకొని మాత్రం ఏమి చేస్తా రనేవారు కొంద రుండవచ్చును. వివాహం చేసుకొని గృహిణి. కుటుంబిని అయితే ఈ చదువుకొన్న చదువంతా వృథయేకదా అని వారి ఉద్దేశం. కాని, అట్టి గృహిణులు, కుటుంబినుల చదువు వారి కుటుంబానికి ఉపయోగపడినా అది సద్వినియోగమైనట్టు కాదా? చదివిన చదువు వొంటపట్టినదైతే ఎన్నటికీ వృథా కానేరదు.

అయితే వారు చదివే చదువు వారి భవిష్యజ్జీవితానికి ఉపయోగపడేది కావడం అవసరం. మద్రాసులోని అమెరికన్ కాన్సల్-జనరల్ డాక్టరు సైమన్స్ కూడా ఇట్టి అభిప్రాయాన్నే వ్యక్తీకరించడం గమనించ దగినది. మధురలో ఒక మహిళా కళాశాల వార్షికోత్సవ సందర్భంలో ప్రసంగిస్తూ, భార్యలుగానేమి, తల్లులుగానేమి, ఉత్తమ పౌరులుగానేమి తమ బాధ్యతలను చక్కగా నిర్వర్తింప చేయగల విద్యాసంస్కారం విద్యార్థినులకు అత్యంతావశ్యకమని ఆయన ఉద్ఘాటించారు. నేటి నవనాగరిక దేశాలలోకెల్లా అగ్రగామిగా భావించబడే అమెరికా దేశపు ప్రముఖ దొరకు ఈ విధంగా వ్యాఖ్యానించడంలో నిజంగా గొప్ప విశేషము ఉన్నది.

మహిళల ఉపయుక్తజీవితాని కుపయోగపడేవిద్య వారికి నేర్పించాలన్నప్పుడు, అందుకొరకు వారికి ప్రత్యేక విద్యాసంస్థలు వెలయాలనడంలోకూడా ఔచిత్యమున్నది. దేశ జనాభాలో ఇంచుమించు సగముంది స్త్రీ లైనప్పుడు, అట్టి స్త్రీజనాని కుపయోగపడే విద్యాశిక్షణకొరకు ప్రత్యేక విద్యాలయాలను విరివిగా నెలకొల్పజేయడం సర్వదా అపేక్షణీయమే అవుతుంది. ప్రత్యేక విద్యాలయాలలో చదువుకున్నందువల్ల, విద్యార్థినులు స్వేచ్ఛగా, ధారాళంగా విద్యాభ్యాసంచేసి తమ విజ్ఞానాన్ని చక్కగా అభివృద్ధి నొందించుకో గలుగుతారు.

ప్రత్యేక కళాశాలలు లేకపోవడంవలనే విద్యార్థినులు తప్పనిసరిగా ఉన్నతవిద్యను మిశ్రమకళాశాలలలో అభ్యసించడం జరుగుతూవున్నది. విద్యార్థి జనంలో తగిన చిత్తసంస్కారం లోపించినప్పుడు ఈ విద్యాభ్యాసం వెర్రితలలు వేయడం సామాన్యంగా మనం చూస్తున్నాము. ముఖ్యంగా, విద్యార్థినుల విద్యావ్యాసంగం అనేకవిధాల సంకోచం పొందకుండా వుండేటందుకైనా వారికి ప్రత్యేక విద్యాలయాలు అత్యంతావశ్యకం.

స్త్రీలకు ప్రకృతిసిద్ధంగా ఎక్కువ ఉపయోగపడే జీవన మార్గాలు అనేకం వున్నాయి. వాటన్నిటిలోనూ వారినే ఇతోధికంగా ప్రోత్సహిస్తే, భారత పునర్నిర్మాణంలో వారు నిర్వహించే పాత్ర కూడా ఘనమైనదే కాగలదు. రాష్ట్ర సాంఘిక సంక్షేమ మంత్రి పట్టణ పట్టణానా వెలయాలని ఆశించే మహిళా కళాశాలలు ఇట్టి విషయాలకే తమ పాఠ్య ప్రణాళికల్లో విశేష ప్రాముఖ్యమిచ్చి పూర్ణవికాసం చెందవలసి వుంటాయనే సంగతి ప్రత్యేకించి వివరించవలసిన పని లేదు.

అణ్వస్త్ర పరీక్షల నిషేధ సమస్య

జెనీవాలో ప్రస్తుతానికి అమెరికా కొత్త ప్రతిపాదనలు చేయబోదట

జెనీవా, ఫిబ్రవరి 25:— ఆయుధ నిర్మూలన సమస్యపై జెనీవాలో జరుగుతున్న 17రాజ్యాల సమావేశంలో అమెరికా ప్రతినిధివర్గ నాయకుడుగా పాల్గొంటున్న శ్రీ విలియమ్ ఫాస్టర్ తన ప్రభుత్వంతో సంప్రతింపుల అనంతరం వాషింగ్టన్‌నుంచి నిన్ననే ఇక్కడికి తిరిగివచ్చారు.

పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ అణ్వస్త్ర పరీక్షల నిషేధం విషయంపై ఒక ఒప్పందాన్ని సాధించడానికి అమెరికా తన యావచ్ఛక్తిని వినియోగించి కృషి సాగిస్తుందని శ్రీ ఫాస్టర్ అన్నారు.

అణ్వస్త్ర పరీక్షల నిషేధ సంధికి కొత్త పథకాన్ని దేన్నైనా ప్రతిపాదించనున్నారా అని ప్రశ్నించగా ''ఇంతవరకు అట్టి ఆలోచన లేదని'' శ్రీ ఫాస్టర్ అన్నారు.

ముసాయిదా సంధిపై అంగీకారానికి రావడానికి ముందు వివిధ మెట్టాలను అధిగమించవలసి ఉంటుందని, ప్రస్తుతానికి సమావేశంలో కుదిరి ప్రతిపాదనలు వేటినీ రాను ప్రవేశపెట్టబోవడంలేదని ఆయన అన్నారు.

అణ్వస్త్ర పరీక్షల నిషేధ సంధిని కట్టుదిట్టంగా అమలు జరిపే విషయంలో కచ్చితంగా జరుగవలసిన ప్రత్యక్ష తనిఖీల సంఖ్యను విడవరకు తగ్గించడానికి సోవియట్ యూనియన్ కొన్ని షరతులను ఆమోదించిన పక్షంలో, అమెరికా అంగీకరిస్తుందని శ్రీ ఫాస్టర్ అన్నారు. సోవియట్ ప్రతినిధి శ్రీ వాసిలీ కుజ్నెట్సోవ్ ఆకస్మికంగా మాస్కోకు వెళ్లడాన్ని గురించి ప్రశ్నించగా ఆ విషయంపై తన ప్రతినిధివర్గాన్ని అడిగి వివరాలు తెలుసుకోవలసి ఉంటుందని శ్రీ ఫాస్టర్ అన్నారు.

దీన్నిబట్టి శ్రీ కుజ్నెట్సోవ్ మాస్కో పర్యటన గురించి శ్రీ ఫాస్టర్‌కు ముందు తెలిసి ఉండకపోవచ్చునని రాజకీయ పరిశీలకులు కొందరు అన్నారు.

మద్రాస్-ఢిల్లీల మధ్య సరాసరి విమానసర్వీస్

మద్రాసు, ఫిబ్రవరి 25:— ఇండియన్ ఎయిర్‌లైన్స్ కార్పొరేషన్, బర్మానుంచి [illegible] మద్రాసుకు సరాసరి [illegible] ప్రారంభించబడగలదని, శ్రీ సతీష్‌చంద్ర నిన్న యిక్కడ తెలియజేశారు.

1963-64 బడ్జెటు ప్రతిపాదనల సంగ్రహ సమీక్ష

ఈనెల 20వ తేది అసెంబ్లీలో ఆంధ్రప్రదేశ్ విధాన సభకు, సమర్పించిన 1963—64 సంవత్సరాల బడ్జెట్ల ప్రతిపాదనలు అందజేశారు. [illegible] అభివృద్ధి [illegible] ప్రణాళిక [illegible] కేంద్ర [illegible] ప్రభుత్వం [illegible] అనుకున్న విధంగా అందచేస్తామని అన్నారు.

ఆంధ్రప్రదేశ్ బడ్జెట్లు రివిన్యూ ఖాతాలో మిగులు అని, పెట్టుబడి ఖాతాలో తరుగు అని ఆర్థికమంత్రి సభచేశారు. బడ్జెట్లు ప్రతిపాదనలలో తృతీయ పంచవర్ష ప్రణాళిక మొదట వేసిన అంచనా ప్రకారం ఏ సంవత్సరానికి ఆ సంవత్సరం వారాలు వున్నవి. ఆంధ్రప్రదేశ్‌కు సచ్చే శించిన 305కోట్ల ప్రణాళికను ఈ క్రిందివిధంగా సంవత్సరాల వారీగా విభజించి అంచనా వేశారు. అందులో ఈ మూడు సంవత్సరాల అమలు చూడవచ్చును.

మూడవ ప్రణాళిక (కోట్లలో)

సం.	అంచనా	వ్యయం
1961—62	53.00	49.67
1962—63	57.00	52.54
1963—64	61.00	55.27
1964—65	65.00	—
1965—66	69.00	—
	305.00	157.48

అంటే మిగతా రెండు సంవత్సరాలలో 148.52 కోట్ల వ్యయం చెల్లించవలసి వుంటుందన్నమాట. అంటే రానున్న సంవత్సరాలలో 74 కోట్లు ప్రతి సంవత్సరం వ్యయం చేయడం ఎంత సాధ్యమవుతుందో తృతీయ ప్రణాళికయందు వింటేయగలమో ఆలోచించుకోవలసి వుంది.

ఈ ప్రణాళికలో ప్రతి సంవత్సరం ఆ యా వర్గాల క్రింద వ్యయం చేయవలెనని మొదట వేసిన అంచనాలలో మరల యెప్పటికప్పుడు జరుగుతున్న మార్పులుగమనించితే వ్యవసాయజీవనంలో నిరతమవుతూ, సమంగా పారిశ్రామికాభివృద్ధి లేకపోతే ముక్తి లేదని భావించిన ఈ ప్రణాళికా యుగంలో కేంద్రం చిన్నచూపు చూస్తున్నదని ఆంధ్రప్రజలతో ప్రభుత్వంకూడా వ్యథపడుతూ మాడా పారిశ్రామిక రంగానికి కేటాయింపులలో యేవిధమగు తేడాలు వస్తున్నవో అట్టి అసలు ద్వితీయ, తృతీయ ప్రణాళికలలోని పరిణామాలు ఈ క్రింద గమనించవచ్చును.

ప్రణాళికలు (లక్షల్లో)

వన్ను	ద్వితీయ	తృతీయ	1961—62	62—63	63—64
వ్యవసాయం	3737	7808	1025	1347	1303
ఇరిగేషను, విద్యుచ్ఛక్తి	9598	14117	2404	2357	2745
పరిశ్రమలు, గనులు	1015	1943	300	343	305
రవాణా	952	1156	312	316	246
సాంఘిక సేవ	3305	5551	779	841	888
ఇతరములు	264	425	34	50	40
మొత్తం	18859	30500	4854	5254	5527

పారిశ్రామికాభివృద్ధికి దాని ప్రాముఖ్యతను బట్టి బడ్జెట్లు ఉపన్యాసంలో ప్రస్తావించినా వివరాలు కేటాయింపులలోకి వచ్చేసరికి యథాతథంగానే మిగిలిపోయింది మూడు కోట్లు మాత్రమే. అంటే రె కాతమే. అటు కేంద్రం యేర్పరిచే పరిశ్రమలు లేక, యిటు రాష్ట్రం యేర్పరిచే పరిశ్రమలు లేకపోతే యువకులు చదువులు చదివినా, వ్యవసాయం మీదన్నా ఆధారపడాలి. లేక ఆఫీసు గుమాస్తాలుగా నన్నా తయారు కావాలి. అందువేతనే ఉద్యోగాలపై పడడం—బంధుప్రీతి లంచగొండితనం క్రమబద్ధమైనవి నియామకాలు, వాటినిక్రమంచేయకబాధపడటం—ఒకరికి సృష్టి, మరొకరి నియామకం, యువకులలో నిరాశా నిస్పృహలు కలిగిస్తున్నవంటే ఆశ్చర్యపడవలసిన పని యేముంది? ఇదే మద్రాసు, మహారాష్ట్రలలో చూస్తే నిరుద్యోగ నివారణలయిందనలేము కాని, అవకాశా లెక్కువ కల్పింపబడుతున్నాయి.

ఉద్యోగావకాశాలు

ప్లానింగు ఫలితం ఉద్యోగావకాశాలు కల్పించడం. దేశాన్నిపీడుస్తూంటున్న నిరుద్యోగసమస్య యెంతవరకు తీరింది అనేది ప్రధానసమస్య. వ్యవసాయ జీవనంలో ఏమిజరుగుతున్నది ఎవరికీ తెలియదు. అందుకు సంబంధించిన అంకెలు సేకరించే విధానం ప్రభుత్వం అవలంబించనేలేదు.

ఇక బస్తీలలో చదువుకున్న యువకుల ఉద్యోగావకాశం తెలుసుకోడానికి ఉద్యోగాలకు కేంద్రాలు (ఎంప్లాయిమెంటుఎక్స్‌ఛేంజిలు) యేర్పరిచారు. అందులో నమోదుచేసుకొనడమే ఒక గండం. ఆ తర్వాత ఉద్యోగం లభించుతుందనే నమ్మకం లేదు. దానికి ముడుపులు, సిఫార్సులు. ఈ సంవత్సరం బడ్జెట్లు సందర్భంలోయిచ్చిన వాటికిసంబంధించినఅంకెలు చూస్తే ఈ గాథ బోధపడుతుంది.

ఉద్యోగ కేంద్రాలు

సం. నెల	నమోదు	ఉద్యోగాలు లభించింది	నిసిగి జాబితా నుంచి తొలగినవారు	ఉద్యోగాలకు ఎదురు చూస్తున్నవారు
1960	174100	18935	157242	105620
1961	194858	30356	163324	106798
1962(చివరకు)	201500	26079	163642	118577
1962 నవంబరు	16494	2535	13998	116997
1962 డిసెంబరు	15496	2108	11808	118577
1963 జనవరి	14036	1945	10609	120059

అంటే జనవరినాటికి ఉద్యోగాలులభించినవారు 1960 నుంచి 65 లక్షలమంది వుంటే ఉద్యోగాలు లభించినవారు 75,000 మంది. అంటే 8.5శాతం మాత్రమే. అయినా [illegible] వారు 48,00,000 అంటే 113,00000. [illegible] ఈ ఉద్యోగాలు నెల రోజులు, వారం రోజులు వుండేవి యిచ్చి నిరుద్యోగ జాబితా నుంచి తొలగించవడానికి జరిగే ప్రయత్నంలో జయట [illegible]

[illegible] నాటికి 1.5 శాతం లభించినట్లున్నాయి.

ధరవరలు

ఉత్పత్తుల కాలమ్మీద నూరికి 1.5కాతంలో [illegible] ధరల [illegible]

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య

యిచ్చిన ఇండెక్సు ధరల నూరికి నిర్ధారణం. ఒక్కొక్కటి మాత్రమే యిచ్చారు. అవి యిట్లా వున్నాయి.

ధరల ఇండెక్సులు

1961—62	
హైదరాబాద్ 1944—100	220—211
వరంగల్లు	237—228
గుల్బర్గా (?)	237—229
1936—100	
విశాఖ	476—466
ఏలూరు	553—545

జిల్లాలలో ధరలు తగ్గినట్లు కనిపించుతున్నవి. [illegible] ఇక గ్రామసీమల లెక్కలు యీ క్రిందివిధంగా వున్నవి.

గ్రామాల ధరల ఇండెక్సు

1936—100

గ్రామం, జిల్లా	1962 జనవరి	ఏప్రిల్	జులై	అక్టో	జన1963
తెట్టంగు (శ్రీకాకుళం)	687	667	667	664	706
అవిడివరం (విశాఖ)	582	572	602	609	610
అలమూరు (ప. గో.)	493	507	551	543	522
మాధవరం (కర్నూలు)	564	564	607	648	650

ఇందుపై వ్యాఖ్య అనవసరం. అంతకే ఆ పరిస్థితులు తెలియజేస్తున్నవి. అటు నిరుద్యోగం, ఇటు అధిక ధరలు, సామాన్యుని జీవితం ఎంత దుర్భరమవుతున్నదో వూహించవచ్చు, అనుభవిస్తూనే వున్నాం.

ఉత్పత్తి

ఇక ఉత్పత్తి గమనించుదాం. అధికోత్పత్తి సాగించవలెనని ప్లానింగు ఆద్యుపదం చేయవలెనని ఇన్నాళ్ళనుంచి చెప్పటం. చైనా దాడితో దేశ రక్షణకు అధికోత్పత్తి పరమలక్ష్యంగా వుంచుకొన్నాం. అంతేకే. మనం సాధించింది ప్రభుత్వ లెక్కలు ఈ విధంగా వున్నవి. 1959—60 నుండి 1960—61 సంవత్సరానికి ఉత్పత్తిలో తరుగు పెరుగుదలలు చూడండి.

వ్యవసాయదినుసులు (ఇండెక్స్)

ధాన్యం	1959—60	1960—61
చిరుధాన్యాలు	171.09	154.52
అపరాలు	92.04	87.43
ఆహార ధాన్యాలు	165.96	150.17
నూనెగింజలు	73.62	50.03
ప్రత్తి	77.02	98.81
ఇతరాలు	121.79	120.92
అన్ని వస్తువులు	135.82	122.55

అంటే, 1960—61 నుంచి 61—62 ధాన్యంలో, జొన్నలో 29.5 శాతం దెబ్బతిన్నది. తక్కిన పంటలు అన్నీ అధికంగా పండినట్లు తేలుతున్నది. ఈ తేడాలు ఎంతవున్నవో యింకా వివరంగా లెక్కలందిస్తే వేగానివెప్పలేకుండావున్నాం. ఇక పారిశ్రామిక వస్తూత్పత్తి ఈవిధంగావుంది.

పారిశ్రామికోత్పత్తి

పరిశ్రమ.	శాతం.
నూలు	— 7.0
గుడ్డలు	— 1.7
నార	+14.6
రేయాన్ నూలు	—44.8
రేయాన్‌గుడ్డ	—26.5
సోడా గ్యాస్	+32.6
సిగరెట్లు	+ 9.9
ఆస్బెస్టాస్	+42.3
గ్లాసు	— 7.6
సిమెంటు	+ 0.3
కాగితం	—28.1
చక్కెర	+22.3

వనస్పతి	+ 8.0
సెం టొన్నులు	+ 9.9
ఉప్పు	+18.6

ముఖ్యంగా నిత్య, నూలు, కాగితం ఉత్పత్తిలో [illegible] ఆశించినంతగా చెప్పుకోతగినంత ఉత్పత్తి పెరుగుదల లేదు. పారిశ్రామిక రంగంతో జీవన అవసరాలతో

అన్ని విస్తృతంగా వుంది. [illegible] ఆదాయం [illegible] తెలంగాణా [illegible]

పన్నులు

ఈ ఆర్థిక పరిస్థితులలోనూ రాష్ట్రప్రభుత్వం విధింపుటకు అవసరమగు ఆదాయం ఏదో పన్నులలోనే ప్రభావం ఏమీ విధంగా విధించుటయ్యేదో గమనించుదాం.

పన్నుల ఆదాయం (లక్షల్లో)

	1956—58	1961—62	62—63	63—64
కేంద్ర పన్నులనుండి	1007	1574	1846	1911
భూమిశిస్తు	1038	1020	1660	1768
ఎక్సైజు	633	872	890	945
స్టాంపులు	272	235	222	316
[illegible]	246	411	390	400
[illegible]	57	105	135	140
[illegible]	234	275	330	371
అమ్మకాల పన్ను	803	1336	1330	1349
[illegible]	69	143	160	165
ఇతర పన్నులు	133	203	359	142
విద్యుచ్ఛక్తి, [illegible]	202	209	162	163
ఇతర [illegible]	1422	2187	4156	4162
మొత్తం	6232	8576	11664	11835

ఇవికాక యింకా అమ్మకంపన్నుచట్టం, డాక్టర్ [illegible] ఇంకా 9 కోట్ల తరుగు వుంటుందని [illegible] పెంచారు.

ఇక వ్యయవిధానం గమనించుదాం. ఆ వివరాలు యివి.

(మిగతా 4వ పేజీలో)

వేములవాడ వంతెన నిర్మాణం

శాసనసభలో మంత్రి వివరణ

హైదరాబాద్, ఫిబ్రవరి 25:— వేములవాడ దేవాలయానికి వెళ్లేరోడ్డుమీద వంతెన, వేములవాడ దేవాలయాన్ని జిల్లా—షహరానికి కలిపే పనులు త్వరలోనే ప్రారంభించనున్నట్లు రాష్ట్రప్రభుత్వరహదార్ల శాఖమంత్రి శ్రీ మీర్ అహ్మద్ అలీఖాన్‌నేడు తెలియ జేశారు.

ఈ పథకానికి రు 7.17లక్షలు ఖర్చు అవుతుంది.

(శ్రీ ఎ. రామచంద్రారెడ్డి నేడు శాసన సభలో ఈ విషయమై ఒక కాల్ అటెన్షన్‌మోషన్ ద్వారా ప్రస్తావించారు.

చైనా-పాకిస్తాన్ సరిహద్దు ఒడంబడిక

కాశ్మీర్‌పై ఇండియాతో చర్చలకు భంగకరం కాబోదని శ్రీ భుట్టో ప్రకటన

హాంగ్‌కాంగ్, ఫిబ్రవరి 25:— చైనా—పాకిస్తాన్‌ల మధ్య జరగనున్న సరిహద్దు ఒడంబడిక, కాశ్మీర్ సమస్యపై ఇండియాతో పాకిస్తాన్ జరిపే సంభాషణలకు ఎట్టి భంగమూ కలిగించబోదని పాకిస్తాన్ విదేశాంగమంత్రి శ్రీ జడ్. ఏ. భుట్టో నేడిక్కడ పేర్కొన్నారు.

కాశ్మీర్ సమస్యలో అంతర్గతంగా ఉన్న వాస్తవాలకు, పాకిస్తాన్—చైనా ఒడంబడికలో అంతర్గతంగా ఉన్న విషయాలకు ఎట్టిసంబంధమూ లేదని ఆయన వివరించారు.

విమానంలో నేడిక్కడికి విచ్చేసిన శ్రీ భుట్టో రేపు ఒక ప్రత్యేక రైలులో కాంటన్ మీదుగా పెకింగ్‌కి వెళతారు. చైనాతో ఏర్పాటుచేసుకున్న సరిహద్దు ఒడంబడికపై సంతకంచేయడానికి ఆయన వెడుతున్నారు.

ఈ ఒడంబడిక ప్రకారం ఉభయ దేశాలు మరింత అవగాహనతో మెలగ గలవని, పాకిస్తాన్‌కు పూర్తిగా రక్షణ లభించగలదని శ్రీ భుట్టో వివరించారు. ఈ ఒడంబడిక, ఆగ్నేయఆసియా రాజ్యాల రక్షణ సంధికి ఎట్టి భంగం కలిగించబోదని కూడా ఆయన స్పష్టం చేశారు.

తాము పెకింగ్‌లో ఒక వారం రోజులపాటు ఉండవచ్చునని కూడా ఆయన అన్నారు.

బంగారం కంట్రోలు రద్దు కావాలి

రాజాజీ అభిలాష

మద్రాసు, ఫిబ్రవరి 25:— బంగారం కంట్రోలు నిబంధనలు రద్దుకావాలని స్వతంత్ర పార్టీ నాయకుడు శ్రీ రాజగోపాలాచారి, నిన్న యిచ్చట కందస్వామి దేవాలయంవద్ద బహిరంగ సభలో ప్రసంగిస్తూ, అన్నారు. 22 క్యారెట్ల బంగారం నగలకు తక్కువ క్యారెట్ల నగలను ధరించవలదని, ఆయన మహిళలకు సలహా యిచ్చారు.

ఆహార పదార్థాలకు కల్తీచేసినట్లుగానే శక్తివంతే ప్రభుత్వం బంగారాన్ని కల్తీచేయడానికి ఎలాసమ్మతించినదో ఆశ్చర్యంగావున్నదని, దీనివల్ల బంగారం ధర, బంగారం దొంగ వ్యాపారం పెరుగుతాయని ఆయన అన్నారు.

చైనాను ప్రతిఘటించడానికి భారతదేశం అమెరికాతో గట్టి ఏర్పాటు చేసుకోవాలని, ఆయన సలహా యిచ్చారు.

ఇట్టి ఏర్పాటును చేసుకొన్నట్లయితే, ఆయుధాలకోసం మనం ధనం ఖర్చుపెట్టవక్కర లేదని, పన్నులు విధించే అవసరం వుండదని ఆయన పేర్కొన్నారు.

ఢిల్లీ, ఫిబ్రవరి 25:—. 'ఈద్' పండుగ సందర్భంగా ఉపరాష్ట్రపతి డాక్టర్ జకీర్ హుసేన్ విస్సాసాయంకాలంవిందుచేశారు. విందుకు ప్రధాని నెహ్రూ, కేంద్రమంత్రులు, పార్లమెంట్ సభ్యులు, రాయబారులు, పుర ప్రముఖులు హాజరయారు.

ప్రస్తుత పరిస్థితిలో స్కౌటు ఉద్యమం విస్తరణ

ఎంతైనా అవసరమని ఉపరాష్ట్రపతి ఉద్బోధ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25 ప్రస్తుత ఆత్యవసర పరిస్థితికి అనుగుణంగా స్కౌట్ ఉద్యమం విస్తరింపచేయాలని ఉపరాష్ట్రపతి డాక్టర్ జకీర్ హుసేన్ నిన్న ఇక్కడ అన్నారు. భారతస్కౌట్స్, గైడ్సు ఏర్పాటు సభలో మాట్లాడుతూ, బాలబాలికలు దేశంలో మార్పు చెందుతున్న పరిస్థితులకనుగుణంగా ప్రవర్తించడానికి వీలుగా శిక్షణను ఇస్తున్న ఈ ఉద్యమం తప్పక అభివృద్ధి కావాలని ఆయన అన్నారు.

గ్రామాలలో కూడా ఈ ఉద్యమాన్ని విస్తరింపచేస్తున్నందుకు ఆయన తన సంతోషాన్ని ప్రకటించారు.

మాతృదేశ రక్షణకు ముస్లిముల దీక్ష

మహమ్మద్ ఇస్మాయిల్ 'ఈద్' సందేశం

మద్రాసు, ఫిబ్రవరి 25 :— సంపూర్ణంగా, దేశంపట్ల ప్రజల యెడల తమకుగల బాధ్యతలను ముస్లింలంతా సమైక్యంగా నిర్వర్తించాలని, భారత ముస్లింలీగ్ అధ్యక్షుడు శ్రీ ఎం. మహమ్మద్ ఇస్మాయిల్ నిన్న ఈద్‌సందర్భంగా యిచ్చిన సందేశంలో పేర్కొన్నారు.

మాతృభూమి ప్రాదేశిక సమగ్రతను, స్వాతంత్ర్యాన్ని నిష్కళంకమైన గౌరవాన్ని పరిరక్షించాలని ఆయన ముస్లింలకు విజ్ఞప్తి చేశారు.

పెరవలి, ఫిబ్రవరి23:—పెరవలి పంచాయతీ సమితికి 1963 అక్టోబరు 2 (గాంధిజయంతి) కి ఎన్నికలు నిర్ణయిస్తూ ఉత్తర్వు జారీ కాబడినవి.

గోదావరిలో స్నానంచేస్తూ మద్రాసు శాసనసభ్యుడు శ్రీ పళనిపిళ్లై మృతి

రాజమహేంద్రవరంలో శివరాత్రినాడు దుర్ఘటన

మద్రాసు, ఫిబ్రవరి 25:— మద్రాసు శాసనసభలో తిరువణ్ణామలై నియోజకవర్గం [illegible] శ్రీ పి. పళని పిళ్లై (58) గోదావరి నదిలో మునిగిపోయినట్లు ఇక్కడ సమాచారం అందినది. కాంగ్రెసు సభ్యుడైన ఆయనకు ఇక్కడ ఇంకా వర్తమానం అందినది.

శ్రీ పళని పిళ్లై రాజమహేంద్రవరం వద్ద గల ముమ్మడివరానికి శివరాత్రి సందర్భంగా కుటుంబ సహితంగా యాత్రకు వెళ్ళారు.

ఆయన గోదావరిలో స్నానం చేస్తుండగా మునిగిపోయారు. తర్వాత ఆయన శవాన్ని తిరువణ్ణామలైకి తీసుకువెళ్ళారు.

[illegible]

చేదుగా ఉన్నా మందు గుణమిస్తుంది. అలాగే తియ్యగా ఉన్నా కొన్ని వస్తువులు శరీరానికి హాని కూర్చును.

కాని మందు తియ్యగా కూడా ఉంటే మరింత మంచిదే.

నత్యం చెప్పాలి, ప్రియం చెప్పాలి. అప్రియమైన నత్యం మాత్రం చెప్పకూడ దన్నారు పెద్దలు.

(నత్యం బ్రూయాత్, ప్రియంబ్రూయాత్ న బ్రూయాత్ నత్యమప్రియం.)

అట్లే రోగగ్రస్తులకు ఔషధం ఇవ్వటం సింటే, ఇష్టించవలసిందే.

కాని చేదుమందు మాత్రం ఇష్టించకూడదు. ఇలాంటి చేదైనా నూక్తి ఉంటే బాగుండును దాదాపు అలాగే నీతులను ఘాటుగా మీ రిం చేస్తే నరకానికి పోతారన్నట్టు కాకుండా, కాస్త కాంతా నమ్మితంగా చెప్పడం అవసరమనే కావ్యాలు బయలుదేరాయంటారు.

అలాగే తియ్యని మందులూ—చక్కెర పూత పూసినవి వస్తున్నవి.

• • •

అంటే ఎంత పాపకం పూసినా మందు మందుకే.

ఎంత తేనె అనుపానంగా పుచ్చుకొన్నా ఔషధం ఔషధమే.

అలా కూడా రాకుండా కేవలం మామూలుగా మనుష్యులు ఏది హితవుకాదు తమ రోగానికి అనుకుంటారో, దానినే మందుగా మార్చి ఇస్తే, ఇంతెంత బాగుంటుందో.

మాటకు, వంకాయ వంటి కూరయన్నారు.

కొందరికి ఆ వార్తాకం అంటే పంచప్రాణాలు వారికి ఆ కాయ తినకూడని రోగం వస్తుందనుకొండి.

అప్పుడిక పథ్యం అంటే వారికి రోగంకంటే మించే ఆ హంసకాస్త లేచిపోతుంది.

కాబట్టే, ఈదే వంకాయకూరే పథ్యంపెట్టి—కాదు దానినే మందుగా తినిపిస్తే, ఇక ఆ రోగి నాలుగు గంటలసేపు ఆ ఔషధ సేవ చెయ్యడా?

నన్నకం కాదు బాబూ ఒక మందులం. మందే పుచ్చుకుంటానని వైద్యుని బతిమాలి తెయ్యడా?

అసలు ఆయుర్వేదం మందులు కొన్ని నెనఃకబడి ఆల్లోపతివేవు ఎక్కువమంది తిరస్కరించలో ఈ పథ్యపానాదుల స్వారుకూడా (వ[illegible] నాశలో) అంత అల్పమేమీకాదు.

ఉప్పూ, కారం, వంకాయ, మూనె, కొబ్బరి—ఇలా ఒక జాబితా చెప్పి, ఇవేవీ ముట్టకూడదు మందులే బోలెడు, అందులో.

ఆయా రోగాలనుబట్టి ఆ జాబితా ఇటూ అటూ మారినా అదేదో పెరిగిపోయానే ఉంటుంది మందుకంటే పథ్యమంటే హడలిపోతారు రోగి.

అందుకోసమే ఏమో లేన్యాటా అది [illegible] స్వేచ్ఛా పథ్యంగా ఇచ్చినా అవి మరీ మందులు మండలాలు తినాలి. అదైనా మామూలు మాన్యరులాంటి రోగాలకే.

బలమైనవాటికి బలమైన పథ్యం అవసరమంటారు.

మరి అల్లోపతిలో అలాంటి నిష్టత పథ్యమూ లేదు, అంతగా పడక పథ్యమూ లేదు.

• • •

కొత్త, రానురాను కొత్త కొత్త రోగాలుపుట్టుకొస్తున్నవి. కొంచెం అల్లోపతిలోనూ కేవలం మందులు చాలవని, విటమిన్లు కావాలని, కొన్ని పదార్థాలు రోగాన్ని పెంచుతాయని అవడం మొదలెట్టి, వారు కొంత జాబితా తయారుచేశారు.

అది ఆహార వస్తువులు అంతగా పట్టించుకున్నా విలాసవస్తువులని వస్తువులు మేమన్నారే వాటికి పరివ్యాప్త మవుతున్నది.

అందులో పరిణామం కూడా అంటూమే అలాంటి డుకోడినల్ అల్సర్లకూ, హైపర్ ఆసిడిటీ రక్తపు పోటుకూ, శ్వాస కాసలకూ—ఇలాంటి మరికొన్నిటికీ వారి పథ్యపట్టిక పెద్దదే.

అందులో మొట్టమొదటి నిషిద్ధ వస్తువు సిగరెట్.

ధూమపానం నీతినియమాలకు తిరిగి తేల్చుకుంటే సరే తెమ్మనుకోవచ్చు!

అందులో ఎప్పుడో ఏ కాస్తలో తప్పుతుందంటే అప్పటికి ధూరాపాని ఈ అగ్నికార్యం తడవ నడుపుతూ రావచ్చు.

కాని, అవలు నీకు మంటే లాగా అదీ— వస్తుంటే, మందులిస్తూ, ఇస్తూ, స్వామీ, మీ తిన్నాడు సిగ తాగారా అది కాస్త నిం[illegible] కటుతుందని అంటే—

అయ్యో, మీ రక్తపు పోటు మరి ధూమపానం తేకాగా మిన్నుముట్టుతుందంటే—

మహాశయా మీ శ్వాసకాసలకు సిగరెట్టే ఇక దేవుడే దిక్కంటే—

మరి ఆ ప్రాణి అవస్థ ఎలా ఉంటుంది.

అదానికి వంత ప్రాణాలతో పాటూ ఈ ఆరోగ్య ప్రాణం పోదా చచ్చేంత ప్రేమ పిడివే మరి ఎట్లా?

• • •

ఇంత గడ్డు సమస్యను కాస్త ఆ బుకారిష్టులో ఎవరో వైద్య విద్యా ధన్వంతరులు తీర్చి పారవేస్తున్నారట.

అన్నా మిత్రులకు ఎలాంటి శుభవార్త, విన్నారా! పత్రికలో చాలుపెట్టి సిగిలేట్, వానిలో చేయవలసిన వార్త—చెయ్యరుగాదేమి!

సిగిరెట్టులే వారికి పథ్యం పెడతారు. ఆయుర్వేదంతోలాగే పథ్యమే ఔషధం కూడా.

ఆ పొగతోనే తమ ధూమ్యా, ఆంత్ర వ్రణాలూ, శ్వాసకాసలూ, పెద్దురు పోటూ అలాంటివన్నీ మాయమవుతాయంటే ఇంకేం, కావాలి?

ఇలాగే ఎవరో పుణ్యం కట్టుకొని మరికొన్నిటికి కూడా ఇలా ఎవరెవరు ఏ వ్యసనంతో బాధపడుతున్నారో ఆ వ్యసన రూపంలోనే ఔషధం కనిపెట్టి పారవేస్తే.........

ఆలాంటి రోజు వస్తుంటే [illegible] [illegible]

[illegible] ధూమపానం చేయవచ్చు. [illegible]

—విశ్వం

చైనీస్ వైదొలగిన ప్రాంతాలలో సివిల్ కేంద్రాల నిర్మాణం

లడఖ్‌లో ఇంకా ఇంతవరకు జరగలేదని లోకసభలో శ్రీ నెహ్రూ ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25: — లడఖ్‌లో చైనీస్ ఖాళీచేసిన ప్రాంతాలలో భారతదేశం ఇంకా ఇంతవరకు ఎటువంటి సివిల్ కేంద్రాలను నెలకొల్పలేదని ప్రధాని నెహ్రూ నేడు లోకసభలో ప్రకటించారు.

సభ్యుల ప్రశ్నలకు సమాధానం చెబుతూ చైనావారు వాస్తవ అధీనరేఖ అని చెపుతున్న ప్రాంతానికి తూర్పుగా 20 కిలోమీటర్ల మేరకు వెనుకకు వైదొలగినవారని, నిస్సైన్యీకృత మండలం అనబడేది దానితో ఏర్పడిందని శ్రీ నెహ్రూ అన్నారు.

"ఆ ప్రాంతం నుంచి వారు వైదొలగి వెళ్ళిపోయారు. కాని మనం మాత్రం అక్కడ ఇంకా ఎటువంటి సివిల్ కేంద్రాలను నెలకొల్పలేదు" అని అన్నారు శ్రీ నెహ్రూ.

చైనీస్ ఖాళీచేసిన ప్రాంతాలలో సివిల్ కేంద్రాలను నెలకొల్పే విషయంలో భారత ప్రభుత్వం మిగతా ఇతర రంగాలలోవలెగాక లడఖ్ రంగంలో విభిన్నమైన వైఖరిని అవలంబించడానికి కారణం ఏమిటని శ్రీ హెచ్. వి. కామత్ ప్రశ్నించారు. భారత సేనలు అక్కడ సివిల్ కేంద్రాలను నెలకొల్పడానికి వీలులేకుండా ఎవరైనా అటకాయించడం జరుగుతున్నదా? అని అడిగారు ఆయన.

శ్రీ నెహ్రూ దానికి సమాధానం చెపుతూ ఇలా అన్నారు:

"మనల్ని ఎవరూ అటకాయించడం లేదు. నిజానికి కొన్ని ప్రాంతాలలో మన సేనలు ముందుకు కదిలివెళ్ళాయికూడా. తాము ఎప్పుడు ఏమి చేయాలో ఏ సమయంలో ఎటువంటి చర్యలు గైకొనాలో, తమ సదుపాయాన్నిబట్టి మన సైన్యాలే నిర్ణయించుకోవలసి ఉంటుంది."

చైనీస్ ఖాళీచేసిన ప్రాంతాలకు ఆక్రమించుకొనడానికి సైనికాధికారులకు ప్రభుత్వం స్వేచ్ఛ ఇచ్చినదాఅని, ఎప్పుడు ఏ సమయంలో ముందుకు కదిలి వెళ్లవలసినదీ నిర్ణయించే బాధ్యత కేవలం సైనికాధికారులదేనా అని ప్రొఫెసర్ ఎన్. జి. రంగా ప్రశ్నించారు.

శ్రీ నెహ్రూ: అది కేవలం సైనిక సంబంధమైన విషయం. సైనికాధికారులే దాన్ని నిర్ణయించాలి. వారికి మేము స్వేచ్ఛ ఇవ్వడమనే సమస్యే లేదు. విదేశవ్యవహారాల మంత్రిత్వశాఖ అధికారులతో వారు చర్చలు జరుపుతారు. చివరి నిర్ణయం వారిదే.

శ్రీ ఎస్. ఎస్. ఆనే అడిగిన ప్రశ్నకు సమాధానం చెపుతూ చైనీస్‌కు సంబంధించినంతవరకు కొలంబో ప్రతిపాదనలకు వారు రెండు మినహాయింపులు సూచిస్తున్నారని విదేశ వ్యవహారాలశాఖ స్టేట్ మంత్రి శ్రీమతి లక్ష్మీమీనన్ చెప్పారు. మెక్‌మోహన్ రేఖవరకు సేనల తరలింపు అనేది వాటిలో ఒకటి అని, రెండవది లడఖ్ రంగంలో చైనీస్ ఖాళీచేసిన ప్రాంతాలలో స్థావరాల కంట్రోలుకు సంబంధించినదని ఆమె అన్నారు. లడఖ్ ప్రాంతంలోని తమ ఏడు స్థావరాలను యథాతథంగా కొనసాగనివ్వాలని చైనా వారు కోరుతున్నారని, ఆ కేంద్రాలు 1959 సంవత్సరానికి పూర్వం నెలకొల్పబడినవని, మిగతా స్థావరాలు 1959 తర్వాత నెలకొల్పబడినవి కనుక భారతదేశం వాటిని వదిలిపెట్టాలని వారు వాదిస్తున్నారని, ఈ ప్రాతిపదికపైనే కొలంబో ప్రతిపాదనలను చైనావారు అంగీకరించడంలేదని ఆమె వివరించి చెప్పారు.

నీఫాలో పరిస్థితి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25:— ఈశాన్యసరిహద్దు రంగంలో చైనీస్ ఖాళీచేసిన ప్రాంతాలకు మనం ఎప్పుడు కోరితే అప్పుడు అస్సాం రైఫిల్ దళాలను, సైనికులను పంపవచ్చునని ప్రధాని నెహ్రూ నేడు లోక్‌సభలో చెప్పారు.

భారతదేశం ఈ ప్రాంతాలకు సైనిక దళాలను పంపడానికి ఎట్టిఅవరోధాలూలేవని ఆయన అన్నారు.

శ్రీ హేమ్‌బారువా అడిగిన ప్రశ్నకు సమాధానంచెపుతూ భారత ప్రభుత్వం ఈ విషయంలో క్రమ క్రమేణా అవసరమైన చర్యలుగైకొంటున్నదని, ప్రస్తుతానికి మన గస్తీ దళాలను అక్కడికి పంపుతున్నామని, ఎప్పుడు కావాలనుకుంటేఅప్పుడు అస్సాం రైఫిల్ దళాలను, సైనికులను అక్కడికి పంపవచ్చునని శ్రీ నెహ్రూ అన్నారు.

భారత చైనా సరిహద్దు చిత్రపటాలు

పెద్దసైజు ప్రతిబ్లాకులలోను ఏర్పాటు చేయగలమని మంత్రి శ్రీ నరసింహారావు ప్రకటన

హైదరాబాద్, ఫిబ్రవరి 25:— రాష్ట్రంలోని ప్రతిబ్లాకులోను భారత—చైనా సరిహద్దును స్పష్టంగా చిత్రించే పెద్దరకం మ్యాపులను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం నిశ్చయించినట్లు సమాచారశాఖమంత్రి శ్రీ నరసింహారావు నేడు శాసనసభలో వెల్లడించారు.

లోగడ 'ఆంధ్రప్రదేశ్' సంచికలో నీఫా, లడక్ ప్రాంతాలకు చెందిన రెండు మ్యాపులను ప్రకటించి బ్లాకులన్నిటికీ పంపడం జరిగింది. సరిహద్దు పరిస్థితి ప్రజలకు వివరంగా తెల్పడానికిపెద్దమ్యాపులు ప్రకటించాలనినిశ్చయించారు

శ్రీ అయ్యపురెడ్డి అడిగిన ప్రశ్నకు జవాబిస్తూ మంత్రి శ్రీ నరసింహారావు ఉచితంగా గ్రామ పంచాయితీలకు 'ఆంధ్రప్రదేశ్' సంచిక సప్లయి చేయడం లేదన్నారు. దానివెల సంవత్సరానికి 3 రూపాయలే నన్నారు. 'ఆంధ్రప్రదేశ్' తెలుగు సంచిక సర్క్యులేషన్ 10000 కాపీలున్నదని అందులో 8000 కాపీలు పంచాయితీలకే పంపబడుతున్నవని శ్రీ నరసింహారావు వివరించారు. ఈ సంవత్సరం మరో 5 వేల కాపీలు సర్క్యులేషన్ పెంచదలచినట్లు చెప్పారు.

ప్రభుత్వమే పంచాయితీలకు బ్లాకులకు ఈ సంచికలు కరపత్రాలు పంపకూడదాఅని శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు అడిగారు. 'ఆంధ్రప్రదేశ్' సంచికలు సకాలంలో అందడం లేదని, ఒక్కొక్కసారి 2, 3 నెలలని ఒకేసారి యిస్తున్నా రన్నారు.

మంత్రి: 'ఇది నిజంకాదు. ప్రతినెలా 5 వ తేదీని అచ్చయి, 10 వ తేదీకి అందరికీ సంచికలు పంపడం జరుగుతున్నది.'

హైదరాబాద్, ఫిబ్రవరి 25:—హైదరాబాద్ నగరంలోని ఒక బ్యాంకికి ఒక వ్యాపారస్తుడు చిల్లరకోసం వందరూపాయల నోట్లను రెంటిని తీసుకు వెళ్ళగా వాటిలో ఒక దొంగనోటును పోలీసులు మొన్న స్వాధీన పరుచుకున్నారు.

GANESH'S

గణేశ్ ఫ్లోర్ మిల్సు కంపెనీ లిమిటెడ్.

64-65 నజఫ్‌గర్ రోడ్

న్యూ ఢిల్లీ-15

సంతోషపూర్వకముగా తెలియపరచునదేమన

1. ప్రదీప్ ఎలెక్ట్రిక్ కార్పొరేషన్
(ప్రొ॥ డి. కృష్ణమూర్తి)
3119 రాష్ట్రపతి రోడ్డు, సికింద్రాబాద్ - ఏ. పి.
సికింద్రాబాద్‌కు అధరైజుడు డీలర్లుగాను

2. బిజ్‌లీ మహల్
జవహర్‌లాల్ నెహ్రూ రోడ్డు, హైదరాబాద్ - ఏ. పి.
ఫోన్: 4559
హైదరాబాద్‌కు అధరైజుడు డీలర్లుగాను

గణేశ్ డిలైట్

ఫానులకు

నియమింపబడి ఉన్నారు.

తెలంగాణా ఏరియాకు ఏజంట్లు:
మదురై సౌత్ ఇండియా కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్
6-సి. రాష్ట్రపతి రోడ్డు, సికింద్రాబాద్.
టెలిఫోన్: 74879
Telegram: CAUSTIC

గోదావరిపై రోడ్డువంతెన నిర్మాణం

పరిశీలనలో వున్నట్లు శ్రీ స్వరణ్‌సింగ్ వెల్లడి

ఢిల్లీ, ఫిబ్రవరి 25:— రాజమహేంద్రవరం వద్ద గోదావరిపై రోడ్డువంతెన నిర్మాణం విషయం పరిశీలనలో కలదని రైల్వేమంత్రి సర్దార్ స్వరణసింగ్ కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ రైల్వేవ్యవహారాల స్థాయీ సంఘం సమావేశంలో తెలియజేశారు.

అత్యవసర పరిస్థితిలో రైల్వేల అభివృద్ధి, వాటిపాత్ర పరిశీలన నిమిత్తం నేటి సమావేశం జరిగింది.

అస్సాంలో రైల్వేల విస్తరణ గురించి పరిశీలనలోకలదని పాకిస్తాన్‌తో సంబంధాలు క్రమంగా విషమిస్తున్నందున ఇది చాల అవసరమని శ్రీ స్వరణసింగ్ అన్నారు.

మిగులు రైల్వేబడ్జెట్‌ను ప్రవేశపెట్టినందుకు శ్రీ స్వరణసింగ్‌ను అభినందిస్తూ స్థాయీ సంఘం తీర్మానించింది.

కేరళలో రాకెట్ కేంద్రం స్థాపన

ఇండియా ప్రతిపాదనకు సమితి సంఘంలో ప్రతినిధుల సమర్థన

మిత్రరాజ్యసమితి, ఫిబ్రవరి 25:— మిత్రరాజ్యసమితి ఆధ్వర్యాన కేరళలో ఒక వాతావరణ పరిశోధనలకు పనికివచ్చే రాకెట్ కేంద్రాన్ని నెలకొల్పాలన్న ఇండియా ప్రతిపాదనను సమితి రోదసీ వ్యవహారాల సంఘం సమావేశంలో చాల మంది ప్రతినిధులు బలపరిచారు. అమెరికా రష్యా ప్రతినిధులు కూడా ఈ ప్రతిపాదనను సమర్థించారు.

రాకెట్‌స్థావరం స్థాపన నిమిత్తం అమెరికా, ఇండియాల మధ్య ఒడంబడిక కుదిరిందని భారత ప్రతినిధి శ్రీ బి. కె. చక్రవర్తి తన ప్రసంగంలో తెలియజేశారు.

ఇండియాలో తయారయిన మొదటి విద్యుచ్ఛక్తి రైలు ఇంజను

బొంబాయి, ఫిబ్రవరి 25:— భారత రైల్వేలో చిత్తరంజన్‌లో తయారయిన విద్యుచ్ఛక్తి రైలు ఇంజన్లను ఉపయోగించడం నేటినుండి ప్రారంభమయింది. బొంబాయి స్టేషన్‌నుండి "లోకమాన్య" అను పేరుగల మొదటి ఇంజన్ నేటి సాయంత్రం 5—10 గంటలకు బయలు దేరింది.

విద్యుచ్ఛక్తి రైలుఇంజన్ గంటకు 70 మైళ్ల వేగంతో ప్రయాణం చేయగలదు. గూడ్సు బండిని గంటకు 35 మైళ్ల వేగంతో ఈ ఇంజన్ లాగుకొనిపోగలదు. ఈ ఇంజన్ బరువు 126 టన్నులు.

చేనేత వస్త్రాలకు అదనంగా రిబేటు

మార్చి 1 నుండి 15 రోజులు వరకు అనుమతి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25:— చేనేత వస్త్రాల నిల్వలు తగ్గించి, వెంటనే దేశంలో చేనేతపరిశ్రమకు తగిన సహాయం చేయడానికై మార్చి ఒకటవతేదీనుండి 15 రోజులవరకు చిల్లర అమ్మకాలపై ప్రతి రూపాయకు ప్రత్యేకంగా అయిదు నయాపైసలు, టోకు అమ్మకాలలో రూపాయకు మూడు నయాపైసలు అదనంగా రిబేటు యివ్వడానికి భారత ప్రభుత్వం అనుమతించింది.

ప్రస్తుతం ప్రతిరూపాయకువున్న రిబేటుకాక అదనంగా ఈ రిబేటును ప్రభుత్వం మంజూరు చేసింది. ప్రస్తుతం చిల్లర అమ్మకాలలో రూపాయకు అయిదు నయాపైసలు, టోకు అమ్మకాలలో రూపాయకు మూడు నయాపైసలు రిబేటు యిస్తున్నారు.

కాశ్మీర్ సరిహద్దులు దురాక్రమణదారులు నిర్ణయించ జాలరు

శ్రీ రషీద్ నిశిత విమర్శ

శ్రీనగర్, ఫిబ్రవరి 25:— పాక్ ఆక్రమిత కాశ్మీర్, చైనా సరిహద్దుల నిర్ణయానికి పాకిస్తాన్ కుదుర్చుకొనబోతున్న సంధి భారత సార్వభౌమాధికారానికి సవాల్ కనుక దానిని ఏమాత్రం సహించరాదని కాశ్మీర్ జాతీయమహాసభ జనరల్ సెక్రటరి శ్రీ బక్షీ అబ్దుల్ రషీద్ నేడు వక్కాణించారు.

కాశ్మీర్‌కు సంబంధించినంతవరకు చైనా, పాకిస్తాన్‌లు రెండూ దురాక్రమణదారులేననీ, వాటికి చెందని ప్రాంతపు సరిహద్దులను ఆ దేశాలు నిర్ణయించజాలవని శ్రీ రషీద్ వివరించారు. ప్రజాస్వామికమైన ఇండియాపై పాకిస్తాన్ కుటిలతంత్రాలు ప్రయోగించడం ఆసియా, ఆఫ్రికా ప్రజలకు దిగ్భ్రాంతి కలిగించినదని శ్రీ రషీద్ అన్నారు. మోషేమహాసభలో భారత వ్యతిరేక వైఖరులు వహించిన చైనా, పాకిస్తాన్‌లను ఆసియా, ఆఫ్రికా దేశాలు దూరంగా ఉంచి ఇండియాను మనస్ఫూర్తిగా బలపరచినవని ఆ మహాసభకు భారత ప్రతినిధిగా వెళ్లిన శ్రీ రషీద్ వివరించారు.

భారత పారిశ్రామిక సంస్థలకు రు. 60లక్షల ఋణ సహాయం

వాషింగ్టన్, ఫిబ్రవరి 24:— అమెరికన్ వాణిజ్య సంస్థలకు అనుబంధంగాఉన్న భారతీయ పారిశ్రామిక సంస్థలకు 60,35,000 రూపాయల మేరకు మూడు ఋణాలు మంజూరు చేయడానికి అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ నేడు

అసెంబ్లీలో బడ్జెట్‌పై చర్చ

(1 వ పేజీ తరువాయి)

మిగులు, కేవలం అంకెల గారడీ అని, రెవిన్యూ ఆదాయం వల్ల వచ్చే మిగులు ధనం తగ్గిపోతూనే వున్నదని, పన్నులవల్ల తప్ప ఇతరత్రా రాబడి పెంచుకొనే మార్గాలను ఆలోచించడంలేదని ఆయన విమర్శించారు.

వచ్చే మూడేండ్లలో ప్రభుత్వం 157 కోట్ల రూపాయలు మాత్రమే సేకరించగలనని ప్రకటించివుండగా, వచ్చే రెండేండ్లలోను ప్రణాళికలోని పథకాలకు 150 కోట్లు ఖర్చు పెట్టగలదని ఎలా అనుకొంటున్నదో అర్థం కావడంలేదని ఆయన అన్నారు.

పారిశ్రామిక రంగం చాల అరాచకంగా వున్నదని, సకాలంలో కేంద్ర ప్రభుత్వ సహాయాన్ని స్వీకరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైనందువల్ల సింగరేణి బొగ్గుగనులలో, రెండు గనులు ఉత్పత్తి ప్రారంభించలేకపోయినవి, బొగ్గుపులుసు వాయువు ఉత్పత్తిచేసే కర్మాగారాన్ని నెలకొల్పే ప్రయత్నం సఫలం కాలేదని, ఆయన అన్నారు. నదీజలాల వివాద విషయంలో సైతం మంత్రులు పరస్పర విరుద్ధ ప్రకటనలు చేస్తున్నారని, ఆయన అన్నారు.

విద్యావిధానంలో ఇటీవల ప్రవేశపెట్టిన మార్పులు మొగలాయి పరిపాలనను జ్ఞాపకం చేస్తున్నాయని, మూడవ తరగతినుంచియే ఆంగ్లభాష ప్రవేశపెట్టబడినదని, ప్రాంతీయ భాషల స్థానం ఏమిటో ఎవరికీ తెలియదని మంత్రులు మారడంతోపాటు విధానాలు మారుతున్నాయని ఆయన విమర్శించారు.

కాంగ్రెస్ సభ్యుడు శ్రీ వెంగళరావు మాట్లాడుతూ, నీరా దుకాణాల అమ్మకంద్వారా, రాబడిని పెంచుకోవాలనే ప్రతిపాదన హర్షణీయమని అన్నారు. పట్టణ ప్రాంతాలలో స్థలాలపై పన్ను విధించడంవల్ల రైతులు ఫిర్యాదుచేయ నక్కరలేదని, అమ్మకం పన్ను ఎక్సైజ్ బకాయిలు సరిగా వసూలు చేసినట్లయితే నూటికి 25 వంతులు పరిస్థితి బాగుపడగలదని ఆయన అన్నారు.

ఇతర బొగ్గుగనులవద్దకంటె సింగరేణి గనులలో బొగ్గు ఉత్పత్తికి ఎక్కువ ధనం ఎందుకు ఖర్చు అవుతున్నదో పరిశీలించాలని ఆయన సూచించారు. ఈ భేదం టన్నుకు ఏడు రూపాయలుంటున్నదని, ఆయన తెలియచేశారు.

విద్యాబోధనలో గ్రామాలు నిర్లక్ష్యం చేయబడుతున్నాయని, విద్యకై బడ్జెటులో ఎందుకు కేటాయింపు తగ్గించారో అర్థం కావడం లేదని, 1600 మంది ఉపాధ్యాయులను ఉద్యోగాలనుంచి తొలగించేకంటె నిరర్థకమైన, ఖాదీ పరిశ్రమలను ఎత్తివేసినట్లయితే బాగుండునని ఆయన అన్నారు.

గిరిజనుల సంక్షేమ శాఖ ఖర్చుపెడుతున్న ధనం కేవలం నిష్ప్రయోజనకరమని, ఆయన అన్నారు. పన్నులను వసూలు చేయడంలో శాసనసభ్యులు ప్రభుత్వంతో సహకరించగలరని, అయితే కొత్త పన్నులు విధించబోమని ప్రభుత్వం హామీ ఇవ్వాలని, ఈ ఏడు చాలవరకు పంటలు దెబ్బతిన్నాయని, ప్రభుత్వం నిర్ణయించిన ధరకంటె తక్కువ డబ్బును మిల్లు యజమానులు రైతులకు చెల్లిస్తున్నారని ఆయన అన్నారు.

స్వతంత్రపార్టీ సభ్యుడు శ్రీ సి. డి. నాయుడు మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా బడ్జెటు రూపొందింపబడినట్లు కనిపించడం లేదని, నిర్బంధ సైనిక శిక్షణ అవసరమని, ఇతర రాష్ట్రాలను ఆదర్శంగా స్వీకరించి, ఉద్యోగుల పదవీ విరమణ వయః పరిమితిని 58 ఏండ్లకు పొడిగించాలని, ఖర్చులు నూటికి 25 వంతులు తగ్గించుకొని, రక్షణకై ఖర్చు పెట్టాలని, జమీందారులకు చెల్లించే నష్టపరిహారాన్ని గృహనిర్మాణ కార్యక్రమాలను వాయిదా వేయాలని సూచించారు. సమితులలో ఖర్చులు తగ్గించాలని, అసెంబ్లీ కౌన్సిల్‌ల సమావేశాలు తగ్గించి డబ్బు కూడబెట్టాలని నీరా షాపులను వేలం వేయడంవల్ల ఎక్కువ ధనం రాదు సరికదా, అవినీతి పెరుగుతుందని ఆయన అన్నారు.

కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ సి. బాలిరెడ్డి ప్రసంగిస్తూ మంత్రులు గ్రామాలలో పర్యటించి, ప్రజల అభిప్రాయాలను తెలుసుకోవాలని కడపజిల్లా పరిస్థితులు హృదయ విదారకంగా వున్నాయని, పన్నులు వేయరాదని ఎంత మొరపెట్టుకొన్నప్పటికీ, ప్రభుత్వం ఆలకించ లేదని, కొత్తపన్నులు, బకాయిలు ఈ ఏడే రైతులు చెల్లించాలని ప్రభుత్వం పట్టుపట్టినట్లయితే, రైతులకు చాల యిబ్బంది కలుగగలదని, ఆయన అన్నారు. రైతులకు విద్యుచ్ఛక్తి సౌకర్యాలుమున్నగునవి కలిగించనప్పుడు పంటలు ఎక్కువ పండించాలంటె ఎలా కుదురుతుందని ఆయన ప్రశ్నించారు. రైతులకు పెద్ద పెద్ద మొత్తాలు అప్పు ఇవ్వాలని ఆయన సూచించారు.

కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ యస్. ఆర్ దాట్ల ప్రసంగిస్తూ, పశ్చిమ గోదావరి జిల్లాలో రక్షణనిధిని బలవంతంగా వసూలు చేస్తున్నారని, మామూలు పరిస్థితులలో అయితే, రైతులు విరాళాలు ఎక్కువగా యిచ్చే వుండేవారు, కాని వరదలవల్ల పంటలు పాడైపోయినవని, దానికి తోడు పన్నులభారం ఎక్కువైనదని అన్నారు.

ఎట్టి పరిస్థితులలోను ఎకరానికి 5 రూపాయలకు తక్కువ వసూలు చేయవలదని, నర్సాపురం తహసీల్దారు, బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు, గ్రామోద్యోగులకు పంపించిన సర్క్యులర్‌ను, ఆయన శాసనసభలో చదివి వినిపించారు. 19 గ్రామాలలో 2 లక్షల రూపాయలు వసూలు చేశారని, ఇద్దేనా ఒక్క డిపార్టుమెంటుకాక, విద్యాశాఖ, కమర్షియల్ డిపార్టుమెంటులు సైతం వసూలు చేశాయని ఆయన పేర్కొన్నారు.

ప్రతి విద్యార్థివద్దనుంచి మొదట ఒక రూపాయి పిమ్మట రెండు రూపాయలు వసూలు చేయవలసినదిగా, ఉపాధ్యాయులు ఆదేశింపబడ్డారని, ఇట్టి నిర్బంధ విధానాలు విడనాడాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

గోదావరిమీద రెండవ బ్రిడ్జి నిర్మాణాన్ని రైల్వే బోర్డు మంజూరు చేసినదని, దీనిని బారేజిగా మార్పించడం కొరకు, కేంద్రంతో రాష్ట్ర ప్రభుత్వం సంప్రతించడానికి ఇదే

దుబారాను అరికట్టి, ధరల పెరుగుదల నిరోధానికి వినిమయదార్ల సహకార డిపోలను నెలకొల్పడంవంటి బడ్జెట్ ప్రతిపాదనలు హర్షించదగినవని శ్రీ భాట్టం శ్రీరామమూర్తి (కాంగ్రెస్) అన్నారు. రక్షణనిధికి నిర్బంధంగా విరాళాలను వసూలు చేస్తున్నట్లు ప్రతిపక్షాలు చేసిన ఆరోపణలు నిరాధారమైనవని పేర్కొన్నారు.

బంగారం కంట్రోలు నిబంధనలవల్ల, కనీసం పదిలక్షలమంది నిరుద్యోగులయ్యే ప్రమాదం వున్నదని, అందుచేత ప్రభుత్వం స్వర్ణకారులకు సహాయం చేయాలని శ్రీ భాట్టం శ్రీరామమూర్తి సూచించారు. వ్యావసాయిక పారిశ్రామిక రంగాలు రెండిటిలోను ఉత్పత్తితగ్గుతూ వచ్చిందని, రాష్ట్రం ఆర్థిక పరిస్థితిని సంతృప్తికరమని శ్రీ బ్రహ్మానందరెడ్డి వెలిబుచ్చిన అభిప్రాయంతో తాము ఏకీభవించలేనని అన్నారు. విశాఖపట్టణంనుండి మెరీన్ ఇంజన్ల ఫ్యాక్టరీని తరలించడం, రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు లైసెన్సులను జారీచేయడంలో ఆలస్యం చేయడం మొదలైన వానినిబట్టి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిపట్ల కేంద్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు, ఋజువు అవుతున్నదని శ్రీరామమూర్తి పేర్కొన్నారు. పరిశ్రమల స్థాపనకు రాష్ట్రంలో 361 దరఖాస్తులు పెట్టుకోగా 173 లైసెన్సులను ఆమోదించారని, రెండవ ప్రణాళికాకాలంలో దేశమంతటా మంజూరయిన లైసెన్సులలో ఇది నూటికి నాలుగువంతులుమాత్రమేనని అన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో విశాఖపట్టణంజిల్లా మరీ హీనస్థితిలో కలదని దేశం మొత్తంమీద ఆంధ్రప్రదేశ్ పరిస్థితితో రాష్ట్రంలో విశాఖపట్టణ పరిస్థితిని పోల్చవచ్చునని శ్రీరామమూర్తి అన్నారు.

శ్రీ యమ్. రామగోపాలరెడ్డి (నేషనల్ డెమాక్రాట్) ప్రసంగిస్తూ, రక్షణనిధికి నిర్బంధంగా వసూలు చేసిన విషయం తనకు తెలియదని అన్నారు. పలుకుబడిగల కొందరు వ్యక్తులు ధరలు పెరగాలని కోరుతున్నారని, వీరిపై ప్రభుత్వం చర్యను తీసికోవాలని ఆయన సూచించారు.

శ్రీ మల్సూర్ ప్రసంగిస్తూ బడ్జెట్‌ను రూపొందించుటలో వెనుకటి సంవత్సరంబడ్జెట్ పై సభ్యులు చేసిన విమర్శలను పరిగణనలోకి తీసికోలేదని విమర్శించారు.

శ్రీ పేట బాపయ్య (కాంగ్రెస్) మాట్లాడుతూ భారీవిద్యుత్‌పరికరాల ఫ్యాక్టరీని సాధించినవిధంగానే కృష్ణాగోదావరిజలాలలోన్యాయంగా రావలసిన వాటాను ప్రభుత్వం సాధించాలని విజ్ఞప్తి చేశారు. రైతులకు ఎరువులను సరఫరా చేయాలని నీరాసంఘాలను స్థాపించడం మద్య నిషేధాన్ని రద్దుచేయడంతో సమానమేనని శ్రీ బాపయ్య అన్నారు.

శ్రీ బి. నాగభూషణరావు (యునైటెడ్ డెమాక్రటిక్ ఫ్రంట్) మాట్లాడుతూ రాష్ట్రంలో పెద్దఎత్తున అమ్మకంపన్ను ఎగవేత కొనసాగుతున్నదని విమర్శించారు. రాష్ట్రంలో అదనంగా ఉద్యోగాలను ప్రభుత్వం కల్పించలేదని విమర్శించారు.

ఆతరువాత అసెంబ్లీ సమావేశం 27 నాటికి వాయిదా పడింది. 26 వ తేదీ 'రంజాన్ పండుగ' కారణంగా సెలవు.

బర్మాలో బ్యాంకుల జాతీయకరణ

సాధకబాధకాలపై నేడో, రేపో లోకసభలో ఆర్థికమంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25:— బర్మాలో బ్యాంకుల జాతీయకరణను గురించి పూర్తిగా సమాచారం సేకరించబడిన పిదప, ఒకటి రెండు రోజులలో దాని విషయమై ఆర్థికమంత్రి శ్రీ మురార్జీ దేశాయ్ లోకసభలో ఒక ప్రకటన చేయగలరని ప్రధాని నెహ్రూ నేడు లోకసభలో తెలియజేశారు.

బర్మాలో బ్యాంకులను జాతీయం చేయడాన్ని గురించి ఒక కాల్ అటెన్షన్ నోటీసును అందజేసిన శ్రీ రామేశ్వర్ తాంతియాకు సమాధానం ఇస్తూ శ్రీ నెహ్రూ పైవిషయాన్ని వెల్లడించారు.

ఆర్థిక మంత్రి శ్రీ మురార్జీదేశాయ్ నేడు సభకు హాజరుకాలేదు.

లిబియాలో తిరిగి భూ ప్రకంపనాలు

బార్సె (లిబియా), ఫిబ్రవరి 25:— బార్సె జిల్లాలో నిన్న తిరిగి భూమి అనేకసార్లు ప్రకంపించింది. ఇక్కడకు 18మైళ్ల దూరంలో సముద్ర తీరానగల టోలెమైడ్‌లో పెక్కుగృహాలు ఈ భూకంపాల ఫలితంగా దెబ్బతిన్నవి. అయితే ప్రాణనష్టం సంభవించినట్టు వార్తలేమీ ఇంతవరకు రాలేదు.

గత గురువారంనాడు సంభవించిన భూకంపం ఫలితంగా మరణించిన వారి సంఖ్య ఇప్పుడు 262కు పెరిగింది.

సిరియా ప్రభుత్వంలో మార్పు సంభవం

కయిరో, ఫిబ్రవరి 25:— సిరియాలో అతి త్వరలోనే కొత్త ప్రభుత్వం నెలకొల్పబడవచ్చునని డమాస్కస్‌లోని రాజకీయ పరిశీలకులు విశ్వసిస్తున్నారు.

సిరియా ప్రస్తుత మంత్రివర్గంలో దాదాపు సగంమంది రాజీనామా చెయ్యడంవల్ల ప్రభుత్వంలో మార్పు తప్పనిసరి అని భావించబడుతున్నది.

కవల సోదరీమణులకు ఒకేసమయంలో కాన్పు

లండన్, ఫిబ్రవరి 25:—కవలలుగా జన్మించిన సోదరీమణులు ఒకే సారి, ఒకే సమయంలో వేరు వేరు ఆస్పత్రులలో ప్రసవించారు. వారిద్దరికీ మగ పిల్లలే పుట్టారు.

ఈ సోదరి మణుల పేర్లు శ్రీమతి పమేలాఎలిట్యాన్, శ్రీమతి అన్నాక్రామర్‌లు.

న్యూయార్కు ప్రత్తి

న్యూయార్కు, ఫిబ్రవరి 25:—
నేటి ఓపెనింగ్ 34.89

నేఫా ప్రాంతానికి ప్రజల పునరాగమనం

లోక్‌సభలో నెహ్రూ వివరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25:— చైనా దాడి సందర్భంలో ఈశాన్య ప్రాంతంనుంచి కాందిశీకులుగా వెళ్ళిన 10,500 మంది ప్రజలలోను 1,835 మంది తిరిగి తమ స్వగృహాలకు చేరుకున్నారు. మిగతావారు కూడా త్వరలో తిరిగి రాగలరని భావించబడుతోంది.

చైనా దురాక్రమణ సందర్భంలో కొంతమంది ప్రజలు కూడా మరణించినట్లు ప్రధాని నెహ్రూ నేడు లోకసభలో శ్రీ బేర్యాకోటాకు ప్రాతిమూలకంగా సమాధానమిచ్చారు. వారిసంఖ్య ఇదమిత్థంగా ఇంకా తెలియరాలేదు.

చైనావారివలన ఆహారధాన్యాలు, ఆస్తి కోల్పోయిన కాందిశీకులకు సహాయ కార్యక్రమాలకుగాను రు. 9,54,000 ఖర్చు చేయబడినట్లు నెహ్రూ తెలియజేశారు.

1961 జనాభా లెక్కల ననుసరించి ఈశాన్య ప్రాంతం జనాభా 3,36,558 అని ప్రధానమంత్రి అన్నారు.

బొండిలా ఆసుపత్రికి సరఫరాలు

బొండిలాలోని ఆసుపత్రికి అవసరమైన దుప్పట్లు, లినెన్, మందులు, తదితర వైద్య సామగ్రి ఇప్పటికప్పుడే పంపబడినట్లు నెహ్రూ తెలియజేశారు.

ఈ సామగ్రి కొలదిరోజులలో బొండిలా చేరగలదని ఆయన అన్నారు.

సంవత్సరాంతానికి టర్బోజెట్ ఇంజన్

బెంగుళూరులోని హిందూస్థాన్ ఎయిర్‌క్రాఫ్టు ఫ్యాక్టరీలో టర్బోజెట్ నమూనా ఇంజన్ నిర్మాణం ఈ సంవత్సరాంతానికి పూర్తికాగలదనీ, దీని పరిశీలన ఆ తరువాత ప్రారంభం కాగలదని రక్షణ ఉత్పత్తిశాఖామంత్రి శ్రీ కె. రఘురామయ్య తెలియజేశారు.

భూసంస్కరణల అమలుకై రాజ్యాంగ సవరణ

ప్లానింగ్ కమిషన్ సూచించిన విధంగా భూసంస్కరణలు అమలు జరపడానికి వీలుగా రాజ్యాంగాన్ని సవరించే విషయం భారత ప్రభుత్వం శ్రద్ధగా పరిశీలిస్తోంది.

ఈ సమాచారం నేడు లోకసభలో తెలియజేస్తూ, రాష్ట్ర ప్రభుత్వాలతో ఈ విషయంలో సంప్రదించామని కూడా ప్రణాళికామంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా అనారు.

కొల్లాపూర్ బ్లాకులో రక్షణనిధికి రు. 81 వేలు వసూలు

హైదరాబాద్, ఫిబ్రవరి 25:— మహబూబ్‌నగర్ జిల్లా కొల్లాపూర్ బ్లాకు జాతీయ రక్షణనిధికి ఇంతవరకు ఎనుబది ఒక్కవేల రూపాయలు సమర్పించింది. రక్షణనిధి వసూలుకు సహాయపడిన వారిని కలెక్టరు శ్రీ జి. దస్తగిర్ ఖురేషీ అభినందించారు.

ప్రజలకు కాంగ్రెసుచేసిన వాగ్దానాల అమలు

పార్లమెంటు సభ్యులతో శ్రీ సంజీవయ్య చర్చలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి25: — 1962 ఎన్నికల ప్రణాళిక ననుసరించి కాంగ్రెస్‌పార్టీ భారత ప్రజానీకానికి చేసిన వాగ్దానాలు, శపథాలు అమలు పరచడానికి తీసుకొనదగు చర్యలను గూర్చి పార్లమెంటులోని కాంగ్రెస్ సభ్యులతో వరుసగా చర్చలు జరుపడానికి కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ దామోదరం సంజీవయ్య నిశ్చయించారు.

రేపు 27 వ తేదీనుంచి అస్సాం, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలకు చెందిన పార్లమెంటు సభ్యులతో శ్రీ సంజీవయ్య చర్చిస్తారు.

అమెరికా ఋణం

(1 వ పేజీ తరువాయి)

ఖర్చుల నిమిత్తం ఇండియా ఆర్థిక సహాయ సంఘానికి చెందిన దేశాలు నంబై మూడున్నర కోట్ల డాలర్ల మేరకు ఋణం యివ్వడానికి అంగీకరించాయి. అందులో ఇప్పుడిచ్చిన ఋణం అమెరికా యివ్వవలసిన భాగం.

అమెరికా యిచ్చిన ఋణంతో ఇనుముతప్ప మిగతా లోహాలు, ఉక్కు, టైర్‌కార్డ్, కార్బన్, డి. డి. టి., మట్టి త్రవ్వే యంత్రాలు, రిఫ్రాక్టరీ యంత్రాలు, మున్నగువాటిని ఇండియా దిగుమతి చేసుకొనగలదు.

మార్షల్ ప్రణాళికాకాలంనుంచి ఏకమొత్తంగా అమెరికా ఏ దేశానికీ ఇంత భారీఋణం యివ్వలేదని అమెరికా రాయబారి శ్రీ గాల్‌బ్రెయిత్ సంతకాలు అయిన తర్వాత అభిభాషించారు.

'ఇండియా స్వయంసమృద్ధి సాధక అభివృద్ధి కార్యక్రమానికి ఎగుమతులు బాగా ఎక్కువ ఇండియానుంచి జరుగడం అవసరమని మాకు తెలుసు. ఆ లక్ష్యసాధనకు మేమిచ్చిన ఋణం ఉపయోగించగలదని, మేము ఆశిస్తున్నాము. ఎగుమతులు బాగా చేయగలస్థితివస్తే ఇటువంటి ఆర్థిక సహాయాలతోనే భవిష్యత్తులో నిమిత్తం ఉండదు' అని శ్రీ గాల్‌బ్రెయిత్ వివరించారు.

ఈ ఋణం తాలూకు షరతుల విషయంలో భారతదేశానికి ప్రస్తుతమున్న ఆర్థిక వత్తిడులు మనస్సులో పెట్టుకుని అమెరికా వ్యవహరించిందన్నారు. 'మొదటి పది సంవత్సరాలలో బాకీ తిర్మానం ప్రసక్తేలేదు. నలభై సంవత్సరాల వ్యవధి ఉన్నందున సముచితంగానే షరతులున్నవని మీరు భావించగలరని మా విశ్వాసం' అని శ్రీ గాల్‌బ్రెయిత్ వక్కాణించారు.

సరిహద్దు ప్రాంతాల సమస్యల పరిశీలన

కేంద్ర పౌరసమితిచే ఉపసంఘం ఏర్పాటు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25 :— సరిహద్దు ప్రాంతాలలోని సమస్యలను పరిశీలించడానికి కేంద్ర పౌర సమితికి చెందిన ప్రజా సహకార సంఘం ఒక ఉపసంఘాన్ని నియమించింది.

ఈ ఉపసంఘం జరిపిన పరిశీలనను దృష్టిలో వుంచుకొని సరిహద్దు ప్రాంతాలలోని ప్రజలకు సాంఘిక, ఆర్థిక విషయాలలో శిక్షణయిచ్చి స్వయం పోషకులుగా తయారు చేయడానికి కేంద్రాలను ప్రారంభిస్తారు.

ఇండియా విమాన రక్షణ అవసరాలపై నివేదికలు

అమెరికా కామన్వెల్తుదేశాలకు త్వరలో సమర్పించనున్నట్లు శ్రీ చవన్ వెల్లడి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25:— ఇండియా విమాన రక్షణ అవసరాలను పరిశీలించడానికి ఇటీవల వచ్చిన అమెరికా, కామన్వెల్తు దేశాల సైనిక ప్రతినిధులు త్వరలోనే తమ ప్రభుత్వాలకు నివేదికను సమర్పించగలరని రక్షణమంత్రి శ్రీ చవన్ లోకసభలో నేడు తెలియజేశారు. భారత ప్రభుత్వానికి వీరు నివేదికను సమర్పించబోరని ఈ సందర్భంలో శ్రీ చవన్ ప్రకటించారు.

శ్రీ టి. కె. చౌదరి అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ రక్షణమంత్రి పైవిషయాన్ని వెల్లడించేశారు.

విదేశాలతో ఏర్పాట్లు లేకుండానే ఆకస్మికి లోబడి ఇండియా ప్రభుత్వం స్వయంగా రక్షణ పథకాన్ని రూపొందిస్తున్నమాట నిజమేనా అని శ్రీ హెచ్. యన్. ముఖర్జీ అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ భారత ప్రభుత్వం దేశరక్షణ అవసరాలను స్వయంగా పరిశీలిస్తున్నమాట నిజమేనని రక్షణమంత్రి అన్నారు.

అమెరికా, కామన్వెల్తు దేశాల సైనిక ప్రతినిధుల చర్చలలో భారత విమానదళం ప్రతినిధులు పాల్గొన్నారా అని ప్రశ్నించారు.

దీనికి సమాధానమిస్తూ భారత సైనిక ప్రతినిధులు ప్రభుత్వానికి నివేదికను సమర్పించారని రక్షణమంత్రి తెలియజేశారు.

భారత ప్రభుత్వం విమానరక్షణ అవసరాలను గురించి అమెరికా, కామన్వెల్తు దేశాల ప్రతినిధులకు తెలియజేసిందని శ్రీ మాథూర్ ప్రశ్నకు సమాధానంగా శ్రీ చవన్ తెలియజేశారు.

చైనా ఆటంబాంబులను తయారు చేసే అవకాశాలు గురించి భారత ప్రభుత్వం చర్చించలేదని మరొక ప్రశ్నకు సమాధానమిస్తూ శ్రీ చవన్ అన్నారు.

సైనికసామగ్రి సరఫరా గురించి అమెరికాకు భారత ప్రభుత్వం విజ్ఞప్తి చేసిందని, ప్రజాసంక్షేమందృష్ట్యా వివరాలను వెల్లడి చేయడం తగదని శ్రీ చవన్ వ్రాతపూర్వకంగా యిచ్చిన సమాధానంలో తెలియజేశారు.

ఆస్ట్రేలియా, కెనడా, ఫ్రాన్సు, ఇటలీ, న్యూజీలాండ్, రొడీషియా, బ్రిటన్, అమెరికా, రష్యా, పశ్చిమ జర్మనీ దేశాలు ఇండియాకు సైనిక సామగ్రిని అందజేసినట్లు రక్షణమంత్రి వెల్లడించేశారు.

శ్రీ కేదార్‌నాథ్ సైగల్ మృతి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25:— పంజాబ్‌రాష్ట్ర శాసనసభ మాజీసభ్యుడు, విప్లవకారుడు అయిన శ్రీ కేదార్‌నాథ్ సైగల్ నేటి మధ్యాహ్నం గుండెపోటువల్ల మరణించారు. ఆయనవయస్సు 68.



అంధత్వంతో బాధపడే ప్రజలు

దేశంలో 1.50 కోట్లు ఉన్నట్లు అధికార పరిశీలనలో వెల్లడి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25:— భారతదేశంలోని ప్రజలలో కొంతవరకు అంధత్వం కలవారు లేక పూర్తిగా అంధత్వం కలవారు తేది 1 కోటి 50 లక్షల మందిదాకా ఉన్నారని ఒక అధికార పరిశీలనద్వారా తెలియవచ్చింది.

కేంద్ర ప్రభుత్వం కార్యకలాపాలలో ఒక భాగంగా, 'ట్రకోమా' (కంటి వ్యాధి) నిరోధక ప్రయోగాత్మక పథకం క్రింద ఈ పరిశీలన జరిగింది.

కొంతవరకు అంధత్వం కలవారు, అనగా కళ్ళు ఉండికూడా పనిపాటలు చేసుకోడానికి సమర్థత లేనివారు, దాదాపు 30 లక్షలనుండి దేశంలోని గ్రామీణ ప్రాంతాలలో ఉన్నారని, ప్రతిరెండు కళ్ళూ [illegible] ఉన్నప్పటికీ కూడా రెండు మీటర్లకన్నా ఎక్కువ దూరంలో ఉండే వ్రేళ్ళను వీరు లెక్కించలేరని పరిశీలన తెలియజేసింది.

'ట్రకోమా' నిరోధక ప్రయోగాత్మక పథకం తెలియజేసిన ఈ సంఖ్యా వివరాలు ఆరోగ్య మంత్రిత్వశాఖ ప్రచురించే 'హెల్త్—హెరాల్డ్' అను పత్రికలో, అంధత్వ సమస్య అను ఒక వ్యాసంలో పేర్కొనబడినాయి. కొంతవరకు అంధులుగా ఉంటున్న ప్రతి పదిమంది వ్యక్తులకీ ఒక కన్నుగాని లేక రెండు కళ్ళుగాని పూర్తిగానో లేక పాక్షికంగానో దృష్టిలోపించినవారు ఇద్దరు ఉన్నారని ఆ వ్యాసంలో వివరించబడింది.

నివారించ సాధ్యమైన అంధత్వానికి గల ముఖ్య కారణాలను గురించి పేర్కొంటూ, వాటిలో 'ట్రకోమా' ప్రధానమని వ్యాసం తెలియజేసింది. ట్రకోమా వ్యాధి తీవ్రమైన అంధత్వానికి సంబంధించిన అనేక బాధలకు త్రోవతీయగలదని, ముఖ్యంగా పరిసరాలు, పారిశుద్ధ్యం ముఖ్యముగనని పరిగాలేని ప్రదేశాలలో నివసించే పేద ప్రజలకు ఈ వ్యాధి వచ్చే అవకాశం ఉన్నదని కూడా వ్యాసం తెలియజేసింది. ఈ వ్యాధి రాజస్థాన్, పంజాబ్, ఉత్తర ప్రదేశ్, గుజరాత్, బీహార్, మధ్యప్రదేశ్—ఈ 6 రాష్ట్రాలలోను 35 శాతం మొదలు, 78 శాతంవరకు వ్యాపించి ఉన్నదని, మైసూరు, అస్సాం, జమ్ము—కాశ్మీర్‌లలో 25 శాతంవరకు కలదని వ్యాసం వెల్లడించింది.

ఆంగ్లభాషపట్ల అనాదరణ తగదు

న్యాయమూర్తి శ్రీ రామచంద్ర అయ్యర్ హితవు

మధురై, ఫిబ్రవరి 25:— ప్రపంచంలో ఆంగ్ల భాష అన్నింటికంటె ప్రాధాన్యం వహిస్తున్నదని, విజ్ఞాన శాస్త్రంలో దీని ప్రాముఖ్యం విస్మరించరానిదని, సాంకేతిక విజ్ఞాన శాస్త్రాలలో దీనిని ఉపయోగించుకోవడానికి వసంగ, నిరాకరించినట్లయితే అభివృద్ధి సిద్ధించజాలదని దీనిని బోధనాభాషగా స్వీకరించక తప్పదని నిన్న ఇక్కడ మద్రాసు హైకోర్టు న్యాయమూర్తి శ్రీ రామచంద్రయ్యర్ పేర్కొన్నారు.

మధురై కళాశాల వార్షికోత్సవ సభలో ప్రసంగిస్తూ, ప్రతి మార్పు మంచిదే అని భావించడం పొరపాటు అని, మార్పువల్ల అభ్యుదయం సాధించగలిగితేనే దానిని ఆహ్వానించాలని ఆయన అన్నారు.

ప్రయోజనకరమైన కృషిలో విద్యార్థులు పాల్గొనడానికి అవకాశం

శ్రీమన్నారాయణ ప్రకటన

కాన్పూరు, ఫిబ్రవరి 24:— పాఠశాలలు, కళాశాలలలోని విద్యార్థులు ఏదో ఒక ప్రయోజనకరమైన కార్యక్రమంలో పాల్గొనేట్లు అవకాశం కల్పించడానికి నిన్నసింగ్‌కమిషన్ కేంద్ర విద్యామంత్రి త్వరలోనే ఒక పథకాన్ని ప్రవేశపెట్టడానికి సంకల్పించినట్లు ప్లానింగ్ కమిషను సభ్యుడు శ్రీ శ్రీమన్నారాయణ నిన్న యిక్కడ వెల్లడించారు.

అఖిల భారత యూనివర్సిటీ అధ్యాపకుల సమావేశము ప్రారంభోత్సవం జరుపుతూ, విద్యావిధానాన్ని పటిష్ఠతరం చేయడానికే కాకుండా విద్యార్థులలో క్రమశిక్షణను, ప్రయోజనకరమైన కృషిలో పాల్గొనాలన్న ఉత్సుకతను పెంపొందింపడానికి ఈ పథకం సంకల్పింపబడిందని శ్రీ శ్రీమన్నారాయణ వివరించారు.

కలకత్తా, ఫిబ్రవరి 25:—భారత—యుగోస్లావియాలు సంయుక్తంగా అమలు జరుపుతున్న గొట్టపుబావుల పథకాన్ని పశ్చిమబెంగాల్ పబ్లిక్ వర్క్సుశాఖమంత్రి శ్రీ కె. ఎస్. దాసుగుప్త నిన్న 24 పరగణాలలోగల ఉర్లాలో ప్రారంభించారు.

బడ్జెటు ప్రతిపాదనలపై సమీక్ష

(2 వ పేజీ తరువాయి)

వ్యయ విధానం (లక్షల్లో)

వివరం	1956—57	1961—62	1962—63	1963—64
జాత్యభివృద్ధికి	1814	5070	5636	5793
ఉద్యోగులకు	1355	267,	3356	3360
అప్పుల క్రింద	322	754	2184	2252
పన్నుల వసూళ్ళకు	310	563	425	421
మొత్తం	3801	9064	11601	11826

అంటే సిబ్బంది వ్యయం 56—57 నుండి 63—64 కు ఇబ్బడి పెరిగింది. అప్పుల పద్దుల క్రింద నాలుగు వంతులు పెరిగింది. పన్ను వసూళ్ళలో క్రమంగా తగ్గుతుండటం మంచి సూచనే. సిబ్బందిఖర్చు పెరిగినా, క్రిందిఅంతస్తులలో వారికి మార్పు యేమీ లేదు.

అంతేకాదు, అభివృద్ధి కార్యక్రమాలలో పెట్టుబడి వ్యయంలో కాకుండా అప్పుచేస్తుందనటానికే పైగా పెరగడం సమర్థవంతంగా శాస్త్రీయంగా పనిజరగలేదనడానికి నిదర్శనం.ఇక ఈ జాత్యభివృద్ధికి చేసిన వ్యయం ఏయే శాఖల కెంతెంత జరిగిందో పరిశీలిద్దాం.

కారులు ఇచ్చారు. అధికారులకు చెప్పుకుంటే ముందుకు వెళ్ళలేరంటే, తర్వాతేమాస్తారంటారు.

అన్నశాఖ పన్నులోగాని, అన్యాయంలోగాని, గ్రామపు శిస్తుల్లో గాని పెరుగుదలలు [illegible] పెరుగుతుని చెబుతున్నవి. అలాగు కేంద్ర పన్నులేట కమిటీ చెప్పినట్లు, ధరలు పెరుగుతున్నా, ఏళ్ళ వ్యాపార్ కార్పొరేషను పన్నులలో కోట్లకొలది పెరిగి, పోటుంచె ఆ బకాయిల వసూలు పట్టించుకోవడం లేదు. దాదాపు 150 కోట్లపైబకాయి ఉంటుంది దన్నారు. అట్లే, రాష్ట్రాలలో ముఖ్యంగా మన రాష్ట్రంలో బకాయిలు

జాత్యభివృద్ధి వ్యయం (లక్షల్లో)

పద్దు	1956—57	1961—62	1962—63	1963—64
		(రెవిన్యూ ఖాతాలో)		
విద్య	672	2122	2196	2221
వైద్యం	185	571	584	610
ఆరోగ్యం	78	162	256	294
వ్యవసాయం	104	328	393	435
పశువైద్యం	44	149	185	210
సహకారం	58	155	176	176
పరిశ్రమలు	93	207	183	169
ప్రజా నిర్మాణాలు	259	616	764	745
సమాజాభివృద్ధి	191	460	556	596
సంక్షేమం	126	295	340	338
రెవిన్యూ పద్దు మొత్తం	1813	5069	56366	5792

పెట్టుబడి ఖాతాలో

నీటిపారుదల	894	1710	1654	1662
విద్యుచ్ఛక్తి	912	435	422	372
పరిశ్రమలు	34	235	434	365
వ్యవసాయ పరిశోధన	9	806	5774	1674
ప్రజా నిర్మాణాలు	164	519	445	390
ఆరోగ్యం	79	92	115	101
ఇతరం	29	319	113	216
పెట్టుబడి మొత్తం	2123	3320	3017	3124
అసలు మొత్తం రు.	3936	8389	8653	8916

అత్యవసర పరిస్థితులదృష్ట్యా, అంతేకాకుండా అసలు పొదుపు సక్రమ ప్రభుత్వ నిర్వహణద్వారా వ్యయం ఎంతో తగ్గించుకోవలసివుంది.కానీ,క్రింది అధికారులజీతాలలో క్రమవిధానం లేకపోవడం ఒక పొరపాటు. అయితే, వారిని తగ్గించవలెనని ఆలోచించడం మరింత ప్రమాదం. అంతకు మించి ప్రమాదం పెద్ద ఆఫీసరుల సంఖ్య పెంచటం, వారి జీతాలు పెంచడం, వారికి రు. 1000 ల పైగా జీతాలు కలవారికి 250 లు ప్రత్యేక అలవెన్సులు అంటూ యివ్వడం పొదుపు అనిపించుకోదు. పైగా క్రింది జీతాలవారికి పొదుపుపేర 10 శాతం తగ్గించటం మరీ అన్యాయం.

వంశధారా ప్రాజెక్టుకు 1962—63 లో 10 లక్షలకు తిరిగి సవరణ బడ్జెట్టులో 5 లక్షలు చేసి, 63—64 లో లక్ష మాత్రమే వేయటం బాగాలేదు. పోచంపాడుకు నడుస్తున్న సంవత్సరం 49,91,000 అంచనా వేసి రానున్న సంవత్సరానికి 15 లక్షలు వేయడం పని మందకొడి కావడమే అవుతుంది. ఇక శ్రీశైలం, సీలేరు విషయం విద్యుచ్ఛక్తి బోర్డుకు సంక్రమింపజేయడం శాసనసభకు తెలియనే తెలియదు. అందువల్లనే బడ్జెట్టులో లేదు. ఈ విద్యుచ్ఛక్తిబోర్డు రుణం చేస్తుంది దన్నారు.

మన రుణపరిస్థితి చూస్తే అయోమయం. ఇతరరాష్ట్రాలలోకొట్లకొలదివచ్చింది,కొరిగేసినను, విద్యుచ్ఛక్తి, పారిశ్రామిక ప్రాజెక్టులు కేంద్రమే నిర్మిస్తుంటే అంధ్రలో రాష్ట్రప్రభుత్వం బాధ్యత వహించిన ప్రాజెక్టులకు రుణాలు యివ్వడమే కష్టమవుతున్నది. ఇంతవరకు పొందిన రుణాలు యివి.

5 నుండి 10 కోట్లవరకు వున్నవి. చిన్నవాటి పద్ధ వసూలు చేయడంలో చూపే కాఠిన్యంలో వంద పాళ్ళైనా పైవారియెడ చూపడం లేదు. ఆదనపు భూమిశిస్తును పెంచడమే కాకుండా ఇరిగేషను శాసనం క్రింది మెట్ట ప్రాంతాలలో పొగుచేసే నీటివనరులపై 1956 లో నూటికి 25 శాతం పెంచారు. 1958 లో 50 శాతం చేశారు. దానిని ఈనెల నూటికి మూడు వంతులు చేస్తూ గెజిట్‌లో ప్రకటించారు. చేసిన పన్నులైనా వసూలు చేయడంలో శ్రద్ధ లేదు.

ఆఫీసులలో కాగితాలు కదలవు. ఆరువిషయంలో శ్రద్ధలేదు.పంజాబులో మంత్రుల సంఖ్య తగ్గించారు, పొదుపుకోసం. మైసూరు ప్రభుత్వం ప్రత్యేక కమిటీని వేసింది. వారు మంత్రుల సంఖ్య తగ్గించవలెనని, మంత్రుల ప్రమాణాలు తగ్గించవలెనని, మొత్తం ప్రయాణఖర్చులలో నూటికి 20 వంతులు తగ్గించవలెనని, సాదరు ఖర్చుల క్రింద 20 శాతం తగ్గించవలెనని, అమ్మకాల పన్నుల వసూలు సులభతరంచేసి ఉద్యోగస్థులను తగ్గించవలెనని, ఖాదీబోర్డు ఖర్చులలో శ్రద్ధవహించవలెనని సూచించారు.

మన రాష్ట్రంలో ఉద్యోగస్థుల ప్రయాణ కార్యక్రమాలు పంపడంలో బుక్‌పోస్టు చేయడానికి బదులు కవర్లలో అలస్యంగా ఎక్స్‌ప్రెస్ డెలివరీల వల్ల, తంతుల పంపడంవల్ల దాదాపు 8 లక్షలు అవుతుందని పొదుపుసంఘం ముందు శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు. అయినా ఆవిధంగా సాగిపోతున్నది. ఒక్కొక్క శాఖలో ఎంతెంత దుబారా జరుగుతున్నదో గమనించేవారు కనుపించరు. కనుపించినా వారిపై చర్యతీసుకోవడం లేదు.

కేంద్రం ఋణాలు (లక్షల్లో)

సంవత్సరము	ఇచ్చింది	తిరిగివాపసు	నికరరుణం	సంవత్సరాంతమునకు
1957—58	2754	1233	1521	12186
1958—59	2367	622	1745	13931
1959—60	1914	1567	347	14278
1960—61	3557	2012	1545	15823
1961—62	5761	2884	2877.	18758
1962—63	4976	1418	3558	22258
1963—64	4695	2403	2292	24550

కేపిటలు బడ్జెట్టులో 9 కోట్లు తరుగు వుందని తేల్చారు. ఇదివరకు మాదిరి రాష్ట్రాలు రుణాలు ప్రకటించవలదని కేంద్రమే రుణాలు ప్రకటించి, వారు దయతలంచి ఆ యా రాష్ట్రాల అవసరాలనుబట్టీ యిస్తామని తేల్చడంలో ఇక బజారు రుణాలు రావు.

అప్పటికి పన్నులభారం మితిమీరిపోయింది. అత్యవసరపరిస్థితిగా దేశరక్షణనిధికి తమ సహజదేశభక్తికి ప్రదర్శనంగా ప్రజానీకం చేత పైవంతా ఇచ్చారు. అసలు శిస్తు ఎంతో, అదనం దాంతో 'డిమాండునోటీసులు గ్రామాధి

ఈనాటి అత్యవసరపరిస్థితులలో రక్షణావసరాలకుతప్ప అదనంగా సిబ్బందిని వేయం అంటూనే అడిషనల్ సెక్రటరీలను సృష్టించారు. సహాయ కార్యదర్శులను వరుసగా పెంచివేస్తున్నారు. ఆటే మంచే ఆలోచించి గుమాస్తాలను, అవసులను పదులలో, వందలలో తీసివేసి, 500 పైగా జీతగాండ్రను వకట్లల్లో, పదులలో వేస్తుంటారు. వ్యయకర్తవం అవసరం. సమర్థవంతముగ్గు పరిపాలన అవసరం. ఈనాటి బడ్జెట్టులో అందుకు సూచన ఏమీ చేయలేదు కదా! ఆశాపూరిత వాతావరణం కలిగించడం లేదు. ఇందుకు ప్రజానీకం, శాసనసభలు, ప్రభుత్వం పూనుకోవాలి.

చైనా-పాక్ సరిహద్దు వేర్పాటుప్రయత్నాలు

విమానాలద్వారా సర్వే

రావల్పిండి, ఫిబ్రవరి 25:— చైనా — పాకిస్థాన్ సరిహద్దు ప్రాంతాన్ని వేర్పాటు చేయడానికి, విమానాలద్వారా తగ్గ్రాంతం సర్వే చేయబడింది. ఈ ప్రాంతంలో 8 కనుమలు, వున్నాయి. దీని పొడవు 300 మైళ్ళు. ఇప్పటి సరిహద్దుల వేర్పాటుకు 40 స్తంభాలను పెలకొల్పవలసి వుంటుందని, అంచనా వేయబడింది.

పెకింగ్‌లో సరిహద్దు ఒడంబడికపై సంతకాలు జరిగిన పిమ్మట్లు, యీ వేర్పాటు ప్రారంభమవుతుంది.

మద్య నిషేధాన్ని రద్దుచేయాలి

శ్రీమతి ఈశ్వరీబాయ్ సూచన

హైదరాబాద్, ఫిబ్రవరి 25:— మద్య నిషేధాన్ని రద్దు చేయవలసిందిగా భారత రిపబ్లికన్ పార్టీ రాష్ట్రశాఖకార్యదర్శి శ్రీమతి ఈశ్వరీబాయ్ రాష్ట్రప్రభుత్వాన్ని కోరారు. మద్య నిషేధం విఫలమయినదనీ, దీని వలన ప్రభుత్వఆదాయానికి చాలా నష్టం వస్తున్నదనీ ఆమె వివరించారు. ప్రజాభిప్రాయం మద్య నిషేధం రద్దుకు అనుకూలంగా వున్నదనీ,ప్రజాభిప్రాయాన్ని ప్రభుత్వం పాటించాలనీ ఆమె ఒక ప్రకటన చేశారు.

కొత్తగూడెంలో బొగ్గువుల్పు వాయువు ఉత్పత్తి కర్మాగారం

ముఖ్యమంత్రిచే శంకుస్థాపన

కొత్తగూడెం, ఫిబ్రవరి 25 :— ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నిన్న ఉదయం ఇక్కడ కోలుబడ [illegible] ఫ్యాక్టరీకి శంకుస్థాపన చేశారు. ఆయనను ఫ్యాక్టరీ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఎ. ఎస్. [illegible] ఫ్యాక్టరీ అధికారులు, [illegible] స్వాగతం చెప్పారు.

కేరళం కార్పొరేషను ఉన్నతాధికారులు ఆరుబాక్యాల రసాయనిక ఖర్చుతో ఏర్పాటు అవుతున్న ఈ కార్పొరేషను ఉత్పత్తి, బొగ్గుపులుసు వాయువు ఉత్పత్తి చేసే కర్మాగారానికి ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు.

ముఖ్యమంత్రి సింగరేణి బొగ్గు గనులనుకూడ సందర్శించారు. తరువాత ముఖ్యమంత్రి కార్మికుల కాలనీలు చూశారు. [illegible]

అనంతరం ఆయనకు అతిథి భవనంలో గనుల అధికారులతో, ప్రభుత్వోద్యోగులతో చర్చలు జరిపారు. ఎరువుల ఫ్యాక్టరీ మేనేజింగ్ డైరెక్టర్‌తో, చీఫ్ ఇంజినీర్ శ్రీ పల్లా రెడ్డితో కూడా చర్చలు జరిపి, ఫ్యాక్టరీ అభివృద్ధిని గురించి తెలుసుకున్నారు. ఈ అత్యాధునిక పరిస్థితిలో చీఫ్ ఇంజినీరే పేపరు యింతర పనులకు లాభదాయకంగా వినియోగించుకోవడగలుగున్నారు. రెవిన్యూశాఖవారు ఫ్యాక్టరీకి సుమారు నాలుగవేల యకరాల భూమిని యివ్వడానికి సిద్ధం చేశారు. కాని దాని నింకా ఫ్యాక్టరీ మేనేజిమెంటు వారు వినియోగించుకోలేదు.

యంత్రానికి ఆర్డరు యిచ్చిన తరువాత అది ఇక్కడికి రావడానికి 16 నెలలు పడుతుందని, వచ్చిన తరువాత నిర్మాణం పూర్తి కావడానికి 24 నెలలు పడుతుందని మేనేజింగ్ డైరెక్టర్ చెప్పారు. ఇంతవరకు ఆర్డర్లు ఇవ్వలేదని, బహుశః ఆగస్టు తరువాత ఆర్డరు ఇవ్వబడగలదనికూడా ఆయన అన్నారు. ఎరువుల ఫ్యాక్టరీకి దాదాపు 30 వేల యకరాల స్థలం కావలసి వుంటుంది.

శ్రీ సంజీవరెడ్డి పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ ఈ నాలుగేళ్లలో కొత్తగూడెంలో చాలా అభివృద్ధి కార్యాలు జరిగినట్టు గమనించా నన్నారు. మరి పదేళ్లలో ఈప్రాంతం దక్షిణ భారతంలోనే పెద్ద పారిశ్రామిక కేంద్రం కాగలదన్న ఆశాభావం ప్రకటించారు.

నిరశనదీక్ష సాగించడానికే శ్రీ గుప్త నిర్ణయం

విజయవాడ, ఫిబ్రవరి 25:— విజయవాడ శాసనసభ్యులు శ్రీ టి. వి. యస్. చలపతిరావు, సర్వోదయ నాయకులు శ్రీ గోరా, శ్రీ అన్నవరపు సుబ్బారావుగుప్త, శ్రీ లవణం, శ్రీ గురజాడ వెంకటేశ్వరరావు, నిన్న సాయంత్రం మండపల్లి వెళ్లి అక్కడ ఫిబ్రవరి 1 వ తేదీనుంచి నిరశన వ్రతం సాగిస్తున్న శ్రీ మానేపల్లి మల్లికార్జున గుప్తను చూసివచ్చారు.

ఈ 24 రోజులలో శ్రీ గుప్త పది పౌనుల బరువు తగ్గిపోయినారు. కాని, వారి హృదయ స్పందనం, నాడి, రక్తపుపోటు, మూత్రం ఇంత వరకూ ఎక్కువ తేడాలేకుండా ఉన్నవని, శ్రీ గుప్త ఉత్సాహంగానే వున్నారనీ, నిమ్మరసం, తేనె కలిపి పుచ్చుకునే నీరు ఇంతవరకూ ఉదర కోశంలో నిలుస్తోందనీ చెప్పారు. ఆయను ఆటూ, ఇటూ, నడవగలుగుతున్నారు. డాక్టరు చలపతిరావు శ్రీ గుప్తను వైద్యపరీక్ష చేశారు.

శ్రీ గోరా, డాక్టరు చలపతిరావు ప్రభృతులు రెండుగంటలకు పైగా శ్రీ మల్లికార్జున గుప్తతోను, శ్రీ సాధు సుబ్రహ్మణ్యంతోను చర్చలు జరిపారు. ఈ చర్చలలో వారు శ్రీ గుప్తను నిరశనదీక్ష విరమించ వలసిందనీ, ఇతర సత్యాగ్రహ పద్ధతులు అవలంబించ వలసిందనీ విజ్ఞప్తి చేశారట.

ఇందుకు శ్రీ గుప్త ఇతర సాధనాలన్నీ విఫలమైన పిదపటనే ఉపవాస నిర్ణయం తీసుకోవలసి వచ్చిందనీ, లౌకికంగా తన కృషి పూర్తి అయిందనీ, ఇక మానసికంగా ఉపవాసంద్వారా ప్రయత్నిస్తున్నాననీ చెప్పారట. ఆయన తన రెండు కోర్కెలను స్పష్టంగా చెబుతూ సీరా పేర లైసెన్సులు ఇవ్వడం జరిగినా యథార్థానికి అవి కల్లు లైసెన్సులుగా మారాయి కనుక వాటిని రద్దు చేయాలని, మండపల్లి గ్రామంలో పంచాయతీ అధ్యక్షుని నిరంకుశ ప్రవర్తనవల్ల గ్రామంలో జీవించడం దుర్భరమైపోయిందని, ప్రజాశ్రేయస్సుకై దీనిని పరిశీలించాలని కోరినట్లు తెలిసింది.

ఈ రెండు కోర్కెలు తీరేవరకూ తాను నిరశనదీక్షను కొనసాగిస్తానని తెలిపారట. శ్రీ సాధు సుబ్రహ్మణ్యంగారు కైకలూరు, గుడివాడ తాలూకాలు పర్యటించి గుప్తగారి కోర్కెలకు ప్రజా సానుభూతిని సమీకరించ గలరని తెలిసింది.

ఖమ్మంజిల్లాలో రు. 13,50,000 సేకరణ

కొత్తగూడెం, ఫిబ్రవరి 25:— ఖమ్మంజిల్లా జాతీయ రక్షణ నిధికి 13 లక్షల 50 వేలరూపాయలు సేకరించబడినవి. ఈ మొత్తం నిన్న కొత్తగూడెంలో ముఖ్యమంత్రికి అందజేయబడిన అయిదు లక్షల రూపాయలు చేరివున్నవి.

రాష్ట్ర గవర్నరు పర్యటన కార్యక్రమం

హైదరాబాద్, ఫిబ్రవరి 25:— రాష్ట్ర గవర్నరు శ్రీ నగేశ్ నిన్న ఉదయం విశాఖపట్నం బయలుదేరారు. వీరివెంట మిలిటరీ కార్యదర్శి కూడా ఉన్నారు.

పాల కేంద్రాలలో పరిశోధన విభాగాలు

తొలగించడానికి ప్రభుత్వ యోచన

హైదరాబాద్, ఫిబ్రవరి 25:— [illegible] పాల కేంద్రాలలోని పరిశోధన విభాగాన్ని తొలగించడానికి ప్రభుత్వం యోచిస్తున్నదని [illegible] శ్రీ [illegible] ప్రకటించారు. అయితే వాటి వల్ల తగినంత ప్రయోజనం లేదని [illegible] ఆ కేంద్రాలను [illegible] ప్రభుత్వం ఆలోచిస్తున్నదని మంత్రి [illegible]

శ్రీ జి. [illegible] ప్రశ్నకు సమాధానం [illegible] పాలకేంద్రానికి 1959,1960,1961లో [illegible] మంత్రి చెప్పారు. ఆ కేంద్రంలో పశువుల పెరుగుదల [illegible] కొన్ని మంచి పశువులు [illegible] అనీ, సిబ్బందిని [illegible] ప్రభుత్వం అనుకుంటున్నదని మంత్రి వివరించారు. శ్రీ పి. గున్నయ్యకు సమాధానమిస్తూ, ఆ కేంద్రాన్ని అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని మంత్రి చెప్పారు.

శ్రీ ఎ. వెంకటేశ్వరరావు వేసిన ప్రశ్నకు సమాధానమిస్తూ, వరంగల్ [illegible] సిబ్బంది [illegible] ప్రభుత్వానికి లేదని మంత్రి చెప్పారు.

రాష్ట్రంలో [illegible] అభివృద్ధిచేయడానికి ప్రభుత్వం ఒక పథకాన్ని [illegible] మంత్రి చెప్పారు.

ఈశాన్యసరిహద్దు ప్రాంతంలో సైనిక సమీకరణ

తృప్తికరంగా ఉన్నట్లు లోకసభలో చవన్ ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25:— ఈశాన్య సరిహద్దు ప్రాంతాలలో సైనికులను రిక్రూట్ చేసుకోవడం చాలా సంతృప్తికరంగా ఉన్నదని, ప్రజలు ఉత్సాహంతో ముందుకు వస్తున్నారని రక్షణమంత్రి శ్రీ వై. బి. చవన్ నేడు లోకసభలో తెలియజేశారు.

హిమాలయ సరిహద్దు ప్రాంతాలలో— ముఖ్యంగా ఈశాన్య సరిహద్దు ప్రాంతాలలో సైనిక సిబ్బందిని చేర్చుకోడానికి ప్రత్యేకంగా ఒక రిక్రూటింగ్ ఆఫీసు ఏర్పాటు చేయబడిందని, దాని ప్రధాన కార్యాలయం గౌహతిలోను, మరొక సబ్—రిక్రూటింగ్ ఆఫీసు తేజపూర్‌లోను కలదని శ్రీ చవన్ శ్రీ హేంబారువాకు తెలియజేశారు.

ఖమ్మంలో సంఘటిత సాంఘిక సేవా కార్యక్రమంపై గోష్ఠి

ఖమ్మం, ఫిబ్రవరి 23 :— జాతీయ అత్యవసర పరిస్థితిలో "సాంఘిక సేవాకార్యక్రమ సంఘటితము" అనే విషయముపై ఖమ్మం జిల్లా కలెక్టరు శ్రీ ఎం. అసదుల్లా సంబాద్ అధ్యక్షతన జిల్లా ప్రచారకశాఖా కార్యాలయంలో 20 వ తేదిని గోష్ఠి జరిగింది.

జిల్లా సోషల్ సర్వీసు డిపార్టుమెంటు ఆధ్వర్యాన జరిగిన ఈ గోష్ఠిలో స్థానిక పుర ప్రముఖులు జిల్లా కాంగ్రెసుకార్యదర్శి శ్రీ హీరాలాల్ మోరియా, గెల్లా కేశవరావు, ఖమ్మం కళాశాల ఆంగ్లోపన్యాసకులు, శ్రీ కె. వై. ఎల్. నరసింహారావు, జిల్లా వైద్య శాఖాధికారి డి. మొహమ్మద్ గౌస్ పాల్గొన్నారు.

అతిథులకు జిల్లా సాంఘికసేవాధికారి శ్రీ పి.వి. కృష్ణారావు స్వాగతం చెప్పారు. ప్రస్తుతం దేశావసరాలకి సాంఘిక సేవా సంస్థలు నిర్వహించవలసిన కార్యక్రమాలు గోష్ఠిలో చర్చించబడినవి.

వక్షోవ్యాధులపై మహాసభ

జయప్రదంగా సమాప్తం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25:— వక్షోవ్యాధుల అంతర్జాతీయ మహాసభ నిన్న యిక్కడ ముగిసింది. సభకు 33 దేశాలనుంచి 80 మంది ప్రతినిధులు హాజరయారు. హృద్రోగాలు, క్షయ మొదలైన వ్యాధుల గురించి మహాసభ సాకల్యంగాచర్చించింది. మహాసభలో వైద్యానికి సంబంధించిన 30 ఫిల్ములు ప్రదర్శింపబడ్డాయి. వచ్చేసారి మహాసభ మెక్సికోలో జరుగుతుంది.

రాజ్యాంగ చట్టానికి సవరణ ప్రతిపాదన

రైల్వే కార్మికనాయకుని విమర్శ

తిరుచినాపల్లి, ఫిబ్రవరి 25:— రాజ్యాంగ చట్టం 311 వ ఆర్టికల్‌కు తలపెట్టిన సవరణ వల్ల 50 లక్షలమంది, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన ఉద్యోగులకు ఉద్యోగ రక్షణ లేకుండా పోతుందని, అందుచేత ప్రభుత్వం ఆసవరణను ఉపసంహరించుకోవాలని, అఖిలభారత రైల్వే పనివారల సమాఖ్య ప్రధాన కార్యదర్శి పీటర్ అల్వారిస్ నిన్న ఇక్కడ విజ్ఞప్తి చేశారు.

పరిశ్రమలకు అప్పులు

(ఆంధ్రప్రదేశ్‌లో మాత్రమే)

రు. 10,000 నుంచి రు. 20,00,000 వరకు

• ఉత్పత్తి • పరిరక్షణ • విద్యుచ్ఛక్తి ఉత్పాదన • మైనింగ్ • హోటళ్ళు • రోడ్డుమీద లేక నీటి మీద రవాణా: మొదలైన పరిశ్రమలు నిర్వహిస్తున్నవారికి యివ్వబడును. కాలపరిమితి 10-12 సం.లు. డెఫర్డు పేమెంటు గ్యారంటీలు అంగీకరింపబడును.

మిగతా వివరములకు:

ఏ. పి. స్టేట్ ఫైనాన్షల్ కార్పొరేషన్,

చాపెల్ రోడ్డు, గన్‌ఫౌండ్రి, హైదరాబాద్, ఆం. ప్ర.

సంగ్రహ ప్రకటనలు

అప్పులు

రు. 9,600— వరకు స్వంత భూమిమీద ఋణం తీసుకోండి. సులభమైన నెలసరి వాయిదాలలో తీర్చవచ్చును. ఉచిత వివరాలకు ఇంగ్లీషులో వ్రాయండి.

RAJ & CO (P.L.) Box 1494. Delhi-6.

ఎలెక్ట్రికల్ సామానులు

ఫిబ్రవరి 28 వతేదీ ఆఫ్ సీజన్ రిబేట్లకు కడపటి తేదీ. ఆఖరువరకు వేచివుండవద్దు. ఇప్పుడే కొని డబ్బు ఆదా చేసుకొనండి. ఫాన్‌హౌస్ మద్రాసు—1 ఫోన్: 33514/32596.

నోటీసు

ఎస్టేటు అబాలిషన్ ట్రిబ్యునల్ (జిల్లాజెడ్జి) చిత్తూరు
ఓ. పి. 83/63

ఆర్. డి. కె. వెంకట మహీపాల్ బహదూర్ వారు.

రాజా ఆఫ్ కాళహస్తి—మనుపుదారు.

పై మనుపుదారు కాళహస్తి తాలూకా, కాళహస్తి సమస్థానం గ్రామాదులకు పై కోర్టులో డిపాజిట్టు చేసియుండు ఫైనల్ కాంపెన్‌జేషన్ మొత్తం రు. 54168—00 తనకు సదరు ఎస్టేటుకు ప్రాపంటురు హోదాతో చేరవలయునని కోరుచు పై మనుపును ఎస్టేటు అబాలిషన్ ఆక్టు 42 సెక్షన్ క్రింద దాఖల్‌చేసియున్నారు. సదరు మనుపు 2—3—63 ఉదయం 11 గంటలకు విచారణ వాయిదా వేసివున్నది. సదరి మనుపుకు ఆక్షేపణ యుండువారు సదరు వాయిదా రోజున కోర్టువారికి తెలుపుకొనవచ్చును.

చిత్తూరు, 7—2—63. వి. వెంకటసుబ్బయ్య, మనుపుదారు అడ్వకేటు.

టెండరు నోటీసులు

కృష్ణా జిల్లా, పోరుమామిళ్ళ పంచాయతీకి 1963—64 సం.కు క్రింద తెలిపిన వాటి సప్లయికి సీల్డు టెండర్లు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుచే తే 6—3—63 సా. 4 గంటలవరకు తీసుకోబడును. ఆ రోజే సా. 4—30 గంటలకు తెరువబడును. టెండరు ధరావత్తు మొత్తం ముందుగా చెల్లించి రశీదు పొందవలెను. షరతులు వగైరా వివరములు ఆఫీసునుండి తెలుసుకోవచ్చును.

1. నెల 1కి 15 రోజుల ప్రకారం 6 పెట్రోమాక్సులైట్లు (300 సి. పి.) కిరసనూ వీధులలో వెలిగించుట వగై (15 రో. 1కిమొత్తమునకు టెండరు) ధరావత్తు రు. 50—
2. నెల 1 కి 24 గ్యాలన్లు (6 డబ్బాలు) తెల్ల కిరసన్ సప్లయి ధరావత్తు రు. 15
3. పంచాయతీ ఆఫీసు బిల్డింగు మేపుట మెయింటెనెన్స్ చేయుట. (నెల 1కి మొత్తమునకు టెండరు) ధరావత్తు రు. 30—

ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్.

దాలిపర్రు పంచాయతి
దివి తాలూకా (కృష్ణా)

ఈ దిగువ వ్రాయబడిన పనులకు తే. 12—3—1963 వ తేదీన మధ్యాహ్నము 3 గంటలకు దాలిపర్రు పంచాయతి ఆఫీసులో ఈ దిగువ సంతకము చేసిన వారివలన టెండర్లు తీసికొనబడును. సదరు తేదీన అప్పటికి హాజరైన టెండరుదార్ల ఎదుట మధ్యాహ్నం 4 గంటలకు అప్పటికి వచ్చిన టెండర్లు తెరువబడును. సదరు వర్కులకు రిజిష్టరు కంట్రాక్టరు అయిన ప్రతి టెండరుదారు టెండరు డిపాజిట్టు (ఎస్టిమేటు మొత్తమునకు) నూటికి 5 రూపాయలు చొప్పున ముందుగా చెల్లించవలెను. మిగతా వివరములు ఆఫీసు పనివేళలందు అడిగి తెలుసుకొనవచ్చును.

1. నాగిడిదు అనే మంచినీళ్ల చెరువు రివటిమెంటు వర్కు. ఎస్టిమేటు మొత్తం రూ. 3331—00
2. హరిజనవాడ చెరువుకు మట్టి త్రవ్వకము Ramp. కట్టడములు కలిపి చేయువర్కు. ఎస్టిమేటు మొత్తం రూ. 2600—00
3. గంగానమ్మ దొడ్డికి శ్రీటిన్ గోడ కట్టుటు ఎస్టిమేటు మొత్తం రూ. 2200—00
4. హరిజనవాడకు పడమట ప్రక్కన అంటి యున్న పరిషత్ రోడ్డుమండి, మంచినీళ్ల బావివరకు సైడు కాలువలు త్రవ్వించి, శివెల్ చేయించి యిసుకను బండ్లతో తోలించుటకుగాను. ఎస్టిమేటు మొత్తం రూ. 350—00
5. శీమనది చానల్ 13/0 ఫర్లాంగునుండి 13/3 ఫర్లాంగు వరకు శివెల్ చేయించి యిసుక పరిపించి రబ్బిను తోలించుటకుగాను. ఎస్టిమేటు మొత్తం రూ. 700—00

మూరుపూడి వెంకటేశ్వరరావు, పంచాయతి అధ్యక్షులు.

వేలం నోటీసులు

1963—64 సం. నకు పోరుమామిళ్ళ పంచాయతీ తాలాకు బస్సుస్టాండు—బండ్లపెట్టు రుసుములు వసూలు చేసుకొనుహక్కున్నూ 1 కసువు బండికి ఏర్పడు, డ్రైవరునూ సప్లయి చేయుటకున్నూ తే. 7—3—63 సా. 2 గంటలనుండి పంచాయతి ఆఫీసువద్ద సదరు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరచే ప్రతి అంశమును ప్రత్యేకంగా పబ్లిక్ వేలం వేయబడును. సవాల్ దార్లు సదరు షరతులు వగైరా వివరములు యీ ఆఫీసునుండి తెలుసుకొనవచ్చును.

తేది, 19—2—63. (సం.) బి. వి. శీలయ్య, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్.

1963—64 సం.నకు అనంతపురం జిల్లా బుక్కపట్నం పంచాయతి వారపు సంతమార్కెట్లు మరియు బస్సుస్టాండునందు ఫీజు వసూలుచేయు హక్కు బుక్కపట్నం పంచాయతీ ఆఫీసులో ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుచే నిర్ణయించిన మేరకు 8—3—1963 తేది మధ్యాహ్నం 3 గంటలకు వేలము వేయబడును. పాడదలచిన వారు ఈ క్రింద కనపరచిన ధరావత్తు పంచాయతీ ఆఫీసులో చెల్లించి వేలములో పాల్గొనవలయును. ఇతర వివరములు ఆఫీసు పనివేయు కాలములో తెలిసి కొనవచ్చును.

(ఎ) బుక్కపట్నం పంచాయతీ వారపు సంత మార్కెట్టులో ఫీజు వసూలు చేసికొను హక్కు ధరావత్తు రు. 50—

(బి) బుక్కపట్నం పంచాయతీ బస్సుస్టాండు ఫీజువసూలుచేసికొను హక్కు ధరావత్తు రు. 50:—

(సం) కె. రామచంద్రారెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.



కాలివేళ్ల మధ్య ఒరుపుడు పుళ్ళు మడమ పగుళ్ళు

చర్మంలో సహజంగా వుండే చమురులు లోపించటంవల్ల కలుగుచున్నవి

'కాలివేళ్ళ' మధ్య ఒరుపుడు పుళ్ళు, మడమ పగుళ్ళు లిచెన్‌సా వల్ల నయం కాగలవు: ఏమంటె, లిచెన్‌సా చర్మానికి పోషణ ఇస్తుంది, త్వరితగతిని దీర్ఘకాలం నిలిచియుండేట్లు గుణమిస్తుంది.



చర్మరుగ్మతలు లిచెన్‌సాకు శీఘ్రంగా లొంగుతవి నేడే ఒక ట్యూబువాడి చూడండి! DZ 1613 TE

పనుచిగుళ్ల బాధలు మరియు దంతక్షయం సందర్భాలలో ఆశ్చర్యకరమైన ఫలితాలు

అయాచితమైన జాబులు* ఫోర్‌హాన్స్ టూత్‌పేస్టు యొక్క దంత చికిత్సా విలువను ఋజువు పరచుచున్నవి

అనేక టూత్‌పేస్టులను వాడిచూచిన తరువాత, నా 50 వ. ఏట, ఫోర్‌హాన్స్ అత్యుత్తమమైనదిగా గ్రహించాను. గత 20 ఏళ్లనుంచీ దానిని వాడుతున్నాను. చాలామంచి ఫలితములు లభించినవి. నా 72 వ. ఏట, పరిపూర్ణంగా వున్న, ఆరోగ్యవంతమైన నా పళ్ల సహజస్థితికి కారణం ఫోర్‌హాన్స్ మహిమయే. జి.ఎస్., మద్రాస్.

నేను మీ ఫోర్‌హాన్స్‌ను 20 ఏళ్లకు మించి వాడుచున్నాను. దాని ఫలితమేమనగా, నేటికి నా వయస్సు 65 ఏళ్ల 5 మాసములు అయినా ఇప్పటికీ నా 32 పళ్ళున్నూ ఆరోగ్యవంతంగా బాగున్నవి. ఈ రోజు వరకూ ఏ పళ్ల బాధయూ ఎరుగను. డి.ఎన్.డి అస్సామ్.

నాకు ఫోర్‌హాన్స్ కలిగించిన మహోపకారమును స్వయంగా చూచినప్పటి నుంచీ మా కుటుంబంలో అందరూ ఇప్పుడు ఫోర్‌హాన్స్ నే వాడుచున్నారు. అంతకు ముందు నేను పళ్ల నొప్పులు, పను చిగుళ్ల బాధల వల్లా అనుభవించి యుండే వాడను. ఇప్పుడు నా పళ్లు గట్టిగాను తెల్లగాను వున్నవి, నా పను చిగుళ్లు ఆరోగ్యవంతంగా వున్నవి. ఫోర్‌హాన్స్‌కు ధన్యవాదాలు. కొన్ని ఏళ్ల నుంచీ పను చిగుళ్ల బాధ లేదు. ధన్యుడను! నేను మరియొక టూత్‌పేస్టును వాడుటకు కలలోనైనా తలంచను. బి.ఎస్. రెడ్డి

* ఈ యోగ్యతా పత్రములను క్వాల్సు మేనర్స్ అండ్ కం., లిమిటెడ్ వారి ఏ ఆఫీసులోనైనా చూడవచ్చును.

ఒక దంత వైద్యునిచేత తయారు చేయబడిన టూత్‌పేస్టు



రేడియో

బుధవారం— ఫిబ్రవరి, 27
శక 1884 ఫాల్గుణ 8

హైదరాబాద్ – ఎ 405.4 మీ

ఉ: 6—30 మంగళవాద్, 6—35 కార్యక్రమ వివరణ, 6—40 భక్తిరంజని, 6—55 సూక్తిముక్తావళి, 7—00 తె. వా. 7—15 ప్రమ్ముఖాంశం, 7—20 వాద్యబృందము, 7—30 శాస్త్రీయ సంగీతము, 8—15 దేశభక్తి పాటలు, 8—30 ఎస్. కేశవరావు పహ్మెలిన్, మ: 11—40 ఉన్నత పాఠశాలలకు, బాలికల సమ్మేళనము, 1—00 మహిళాసమాజం, స్త్రీల కార్యక్రమము, ధర్మపథం: నాటిక, రచన: శి. ఎస్ కృష్ణశాస్త్రి, పిలుస్తోంది వారి లోకం, 1—30 ఎస్ బి. దేశపాండే: ఖయాల్, 1—50 తె. వా 2—00 హైదరాబాద్ బి వలె, సా: 6—00 హైదరాబాద్ బి వలె, సా: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 7—00 తె వా. 8—00 [illegible] రేఖలు, నాటిక, 9—15 [illegible], 9—45 నుగం సింగ్, 10—00 ఎస్. బి. దేశపాండే. ఖయాల్,

హైదరాబాద్ – బి 89.42 మీ

మ. 11—40 హైదరాబాద్ ఎ వలె, 12—10 [illegible], 2—00 వాతావరణ సూచన, ఎస్. కేశవరావు [illegible], సా. 6—00 హైదరాబాద్ ఎ వలె. 6—10 గ్రామస్థుల కార్యక్రమము, 7—00 తె. వా. 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 8—00 హైదరాబాద్ ఎ వలె, 10—00 సంగీతావళి [illegible] అలత్తూర్ సోదరులు, వి సుందరేశన్: వయొలిన్, టి శ్రీ. మూర్తి మృదంగం, డి. స్వామినాథన్ [illegible] కంజీరా, 10—30 హైదరాబాద్ ఎ వలె.

విజయవాడ – 357.1 మీ

ఉ: 6—30 శ. భోదయం, 6—35 ప్రసార విశేషాలు, 6—55 సూక్తిముక్తావళి, 7—00 తె వా. 7—15 పేట పిలుపు, 7—20 దేశభక్తి గీతాలు, 7—30 ఎస్. నరసింహులు, మ: 11—30 లాస్యాసకము, 12—10 భరత దేశం వైభవాతము రూపకము, 12—30 కార్మికుల కార్యక్రమ ము, పూలు పరిశ్రమ ప్రసంగము, 1—20 లలిత సంగీతం, ఎ. సీత, ఎ. పత్యవతి, 1—50 తె. వా. సా: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయవార్తలు, 6—20 గ్రామస్థుల కార్యక్రమము, లాభసాటి పంటలు, పొగాకు సేద్యము, దారుణ వ్యధులు: నివారణోపాయము: మమారి, 7—00 తె. వా. 7—15 గ్రామస్థులకార్యక్రమము, చెప్పుకోతగ్గ వార్తలు, 7—30 అమూల్యనవతి, రెండవభాగం (సంస్కృతం) విశాఖదత్తుని 'ముద్రారాక్షసం' ఆధారంగా రేడియో అనుసరణ: అవధానం చంద్రశేఖరశర్మ, 8—40 వివిధ సంగీతము, 9—15 ఢిల్లీనుండి రిలే, 9—30 ఢిల్లీనుండి రిలే, 9—45 లలిత సంగీతం: ఎ. సీత, ఎ. సత్యవతి, 10—00 శె. రంగస్వామి.

మద్రాస్ – ఎ 416.7 మీ

ఉదయం:7—00వాద్య సంగీతం, 7—35 టి. ఎస్. వసంతకుమారి, 8—00మధురగీతం, మధ్యాహ్నము: 1—30 గానమంజరి 1—50 వాతావరణసూచన, గీతమంజరి, 2—10 ఉన్నత పాఠశాలలకు కార్యక్రమం:5—30 ఎస్. రంగనాయకి వీణ, 8—45మద్రాసు బి వలె, 8—55 వాద్యసంగీతం, 9—00భక్తి పాటలు:బి. కీలావతి, 9—30వరం జావలి టి. బృంద, టి. ముక్త, 9—45 సాహిత్యోపన్యాసం అప్పుతానంద జోగి, 10—30వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

మద్రాస్–బి 211.3 మీ

ఉదయం: 7—00తె. వా., 7—15 వార్తా వ్యా,7—50దేశభక్తి పాటలు. మధ్యాహ్నం: 12—30మద్రాసు ఎ వలె, 1—00కదంబం, 1—40 గీతమంజరి, 1—50 తె. వా., 2—00 మధుర గీతం, 2—10 మద్రాసు ఎ వలె, సాయంత్రము:6—35 కదంబం, 7—00 తె వా., 7—15 బృందగానం, 7—30 సంగీత మాల, 7—45 విజ్ఞాన విధులు సవిస్తర డా. బి. రామకృష్ణారావు, 8—30 లలితాభాను 10—35 ప్రసార సమాప్తి.

'75 కిలోల ధాన్యం బస్తా వెల రు. 25లకు నిర్ణయించాలి

గుడివాడలో ధాన్యం ఉత్పత్తిదార్ల సభ అభ్యర్థన

గుడివాడ, ఫిబ్రవరి 23:— ఇక్కడి శ్రీనివాస సినిమాహాలులో శ్రీ పిన్నమనేని బసవయ్య అధ్యక్షతను ధాన్యం ఉత్పత్తిదారుల మహాసభ జరిగింది. ధాన్యపు ప్రతినిధుల వెంకటేశ్వరరావు, శ్రీ [illegible] రామయ్య, శ్రీ వడ్డే శోభనాద్రి, శ్రీ [illegible], శ్రీ పర్వతనేని [illegible], శ్రీ పిన్నమనేని రామబ్రహ్మం, శ్రీ [illegible] (తెనాలి), శ్రీ [illegible] నాగభూషణం, శ్రీ కలపాల సూర్యప్రకాశరావు, [illegible] విషయాలు వివరించారు.

చైనా దురాక్రమణ మూలంగా దేశంలో ఏర్పడిన [illegible] పరిస్థితిలో [illegible] పౌర సరఫరా నిర్ణయాలను, [illegible] సహాయ పడుటకు [illegible] [illegible] 1951 [illegible] ప్రభుత్వాన్ని కోరారు.

ఈ సంవత్సరము ధాన్యం పంట [illegible] పోయినందున, [illegible] ఆర్థిక ఇబ్బందులను ఏర్పరచి, దైనిక జీవితమును ఇబ్బంది, కలిగించింది. [illegible] ధాన్యం ధర నిర్ణయించగా, 75 కిలోగ్రాముల బస్తా ఖరీదు రూ. 25— లు చేయు ఎలసినదిగా కోరుతూ తీర్మానించారు.

[illegible] సంవత్సరం జనవరి 15 వ తేదీనుండి జూలై 15 వ తేదీ వరకు [illegible] సిటీ పరిహరా చేయవలసినదిగా [illegible] ఆదేశించవలసినదిగా ప్రభుత్వాన్ని కోరారు.

[illegible] [illegible] ప్రభుత్వాన్ని అర్థించారు.

[illegible] 2 వ తేదీన ప్రభుత్వం వద్దకు రాయబారము వెళ్ళుటకు ఒక కమిటీని ఏర్పాటు చేశారు:

శ్రీయుతులు పర్వతనేని వెంకటరత్నం, లక్కంజయ్య, పర్వతనేని రామబ్రహ్మం, కోగంటి వెంకటరత్నం, కలపాల సూర్యప్రకాశరావు, వడ్డే శోభనాద్రి, [illegible] నాగభూషణం, శ్రీ పర్వతనేని బలసుందరం, కొన్నెగంటి జగ్గయ్య,కోగంటి దుర్గాప్రసాదరావు, శ్రీ దుగ్గిరాల రామారావుగారి కమిటీ సభ్యులు.

నిధికి సింగరేణి కాలరీస్‌గ్రూప్ విరాళం రు. 5,00,000 లు

ముఖ్యమంత్రికి సమర్పణ

కొత్తగూడెం, ఫిబ్రవరి 24:— [illegible] ఆంధ్రప్రదేశ్‌లో [illegible] భారతదేశానికి [illegible] ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి [illegible] అన్నారు.

[illegible] కార్మికుల [illegible] సమావేశంలో ఆయన ప్రసంగించారు.

[illegible] మేనేజరు [illegible] ముఖ్యమంత్రికి రక్షణ నిధి నిమిత్తం రు 5 లక్షల చెక్కును అందించారు.

కొత్తగూడెం, బెల్లంపల్లి, మందమర్రి,రామగుండం సింగరేణి కాలరీస్ [illegible], కార్మికులు కలిసి మొత్తంలో రు 4 లక్షలు యిచ్చారు. మిగిలిన [illegible] కాలరీస్ కంపెనీ యిచ్చింది.

దేశరక్షణ నిధిని గుర్తించి నిధిని సమర్పించిన కాలరీస్ వారిని ముఖ్యమంత్రి అభినందించారు.

[illegible] సందర్భంలో [illegible] వారల గురుతర బాధ్యతను గూర్చి ముఖ్యమంత్రి ప్రస్తావించారు.

దురాక్రమణదారులను [illegible] భారత ప్రజలు విశ్రమించరాదని శ్రీ సంజీవరెడ్డి హెచ్చరించారు. కుల, జాతి, భాషా, మతరహితంగా, ఏకదీక్షతో నేడు భారతీయులందరు సమైక్యతతో దేశరక్షణకార్యం దీక్షవహిస్తున్నందుకు ముఖ్యమంత్రి అత్యంత హర్షాన్ని ప్రకటించారు.

[illegible] లక్ష్యానికి మించి రక్షణనిధి లొసగినందుకు రాష్ట్రాన్ని శ్రీ సంజీవరెడ్డి అభినందించారు. రక్షణనిధిని విరివిగాయిస్తుండుకు, బీదవారు కూడ ఆయన అభినందించి, విరాళ దానాలలో వెనుకాడుతున్న ధనిక వర్గాలను ముఖ్యమంత్రి గర్హించారు.

సింగరేణి కాలరీల, పౌర రక్షణ సంఘ కార్యదర్శి శ్రీ శ్రీ గులాంగౌస్ వందన సమర్పణ గావించారు.

ఇంతకుముందు [illegible] ముఖ్యమంత్రికి సింగరేణిగనుల జనరల్ మేనేజరు శ్రీ నర్సింగరావు, డిప్యూటీ జనరల్ మేనేజరు శ్రీ [illegible] స్వాగతం చెప్పారు. (ప. వి.)

ప్రపంచ నాయకత్వం కోసం చైనా ఆరాటం

ఖమ్మంసభలో ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి వివరణ

ఖమ్మం, ఫిబ్రవరి 24:— [illegible] ప్రపంచ నాయకత్వం [illegible] చైనా భారతదేశంమీద యుద్ధం ప్రారంభించింది. [illegible] ప్రారంభం. [illegible] దేశరక్షణ నిమిత్తం సర్వశక్తులను వినియోగించాలి'' అని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి యిక్కడ జరిగిన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ఉపన్యసించారు.

శ్రీ సంజీవరెడ్డికి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ [illegible], జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ జె. వెంకటరావు, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ హీరాలాల్ మోరియా, ఉపాధ్యక్షుడు శ్రీ [illegible] స్వాగతం చెప్పారు. సమావేశానికి శ్రీ సిద్ధారెడ్డి అధ్యక్షత వహిస్తూ, శ్రీ సంజీవరెడ్డి గారి హయాంలోనే శ్రీశైలం పోచంపాడు ప్రాజెక్టుల పని ప్రారంభించాలని కోరారు. శ్రీ [illegible], శ్రీ హీరాలాల్ మోరియా, శ్రీ సంజీవరెడ్డి వ్యక్తిత్వాన్ని ప్రశంసించారు.

చైనా కొలంబో ప్రతిపాదనలు అంగీకరించినదీ లేనిదీ ఇదమిత్థంగా తెలియటం లేదని శ్రీ సంజీవరెడ్డి అన్నారు. చైనా షరతులకు మనం లొంగితే యుద్ధం ఆగుతుంది. లేకుంటే ఏమైనా కావచ్చు. లోగడ ప్రారంభించినది చోటునుండే తిరిగి దాడి ప్రారంభం అవుతుందని చెప్పలేము. నేఫాకు బదులుగా సిక్కింలో ప్రారంభంకావచ్చు. లడక్‌కు బదులుగా పంజాబ్‌లో కావచ్చు. 25000 మైళ్ళ సరిహద్దులో యెక్కడైనా, యెప్పుడైనా దురాక్రమణ ప్రారంభం కావచ్చును. చైనా యిప్పుడున్న స్థాయిలో బలానికి సరిపోను మనం సిద్ధంకావాలంటే అందుకు మూడేండ్లు పట్టవచ్చు. కాబట్టి యీ మూడేండ్లు మనకు గడ్డు పరిస్థితే. ఆ తరువాత మనం వాళ్ళంత బలవంతులం కాగలం అని కూడ ఆయన అన్నారు. ఇప్పుడు మన దేశానికి చైనావల్ల శాశ్వతమైన ప్రమాదం కలిగింది కాబట్టి, మనం అభివృద్ధి కార్యక్రమాలను కొంతకుంటుపరచుకొనిఅయినా దేశరక్షణకు అధికంగా శ్రద్ధవహించాలి.అధికవ్యయం చేయాలి అని ముఖ్యమంత్రి అన్నారు.

రక్షణ కృషిలో యేలాంటి అభిప్రాయ భేదాలు లేవని కమ్యూనిస్టులు కూడా దేశరక్షణ నిమిత్తం నిర్మాణంచేశారని,కాని, వారిలోవారికే అభిప్రాయ భేదాలున్నాయి. అందులో చైనాను బలపరిచేదెవరో, రష్యాను బలపరచేదెవరో వారే తెల్పుకొనవలెనని ఆయన అన్నారు. అదంతా వివేకశూన్యమే. ఒకరు రష్యాను బలపరిస్తే మరొకరు చైనాను బలపరుస్తారు. కాని, భారతదేశాన్ని, జాతీయ తనూ బలపరచటం అన్నది కన్పించదు అని కూడ ఆయన వివర్శించారు. కాంగ్రెస్ సాధించిన స్వాతంత్ర్యాన్ని రక్షించుకొనవలసిన బాధ్యత కాంగ్రెస్ వారులపైనే అధికంగావుంది. ప్రజాస్వామ్య సిద్ధాంతంపట్ల విశ్వాసంవున్న రాజకీయ పక్షాలన్నిటి సహకారంతో దేశాన్ని, రక్షణకృషిని పటిష్టం చేయాలి'' అని శ్రీ రెడ్డి అన్నారు.

రాష్ట్రంలో ప్రజాసహకారంద్వారా శాంతి సంరక్షణ చక్కగా వున్నదని, ధరల పెరుగుదలకూడా లేదని అంటూ, రైతులకు గిట్టుబాటు లేనంత రేటుకు ధాన్యంధర తగ్గిందని, దీన్ని కొంచెం పెంచడానికి ప్రభుత్వం రెండు మూడు జిల్లాల్లో ధాన్యసేకరణ కొనసాగించటం అవసరమని ఆన అభిప్రాయాన్ని సూచించారు.

కొత్తగూడెం ఎరువుల ఫ్యాక్టరీ, థర్మల్ కేంద్రం నిర్మాణం పనులలో ఉత్సాహం పురికొల్ప వలసిన అవసరం యేర్పడ్డదని, తాము కొత్తగూడెం వెళుతున్నామని శ్రీ సంజీవరెడ్డి తెలిపారు. (ప. వి.)

వేలాదిభక్తులకు ముమ్మిడివరం బాలయోగి దర్శనం

శివరాత్రి నాడు ఆర్థిక మంత్రితో సహా తండోపతండాలుగా యాత్రికుల రాక

అమలాపురం, ఫిబ్రవరి 24:— గురుతర కార్యభారాలను [illegible] ఉత్సాహ శక్తిని [illegible], ఈ సంవత్సరం కూడా శివరాత్రినాడు బాలయోగి సందర్శనార్థం వేల యాత్రికులు ముమ్మిడివరంకు యాత్రతులువచ్చారు. వీరిలో మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, మంత్రిణి శ్రీమతి సదాలక్ష్మి ఇంకా లనేక అధికార అనధికార ప్రముఖులు, అటు విజయనగరం, ఇటు విజయవాడ, యింకా దూర ప్రాంతాలనుండి కూడా వచ్చినవారు ఉన్నారు.

1930 లో ఆంధ్ర హరిజన కుటుంబంలో పుట్టి 1946 లో తపస్సులో మునిగి నేటి వరకు దీక్షలో ఉంటున్న ముమ్మిడివరం బాలయోగి చరిత్ర భారత భారతేతరవాసులకు సుపరిచితమే.

నిన్న ఉదయం గం. 4—ల నుండి రాత్రి 12 గంటల వరకు పద్మాసనసిద్ధుడై బాలయోగి దర్శనాభిలాషులకు సందర్శన మిచ్చారు. ముమ్మిడివరం ఆనాడు పెద్ద యాత్రాకేంద్ర మయింది.

సమితి ఆధ్వర్యంలో ప్రదర్శనలు

ఈ సందర్భంలో ముమ్మిడివరం పంచాయతీ సమితి వ్యవసాయక, మత్స్య, కుటుంబ నియంత్రణాది ప్రదర్శనలు నిర్వహించింది. అనాథవరం గ్రామ సేవాకేంద్రం ప్రాతినిధ్యం వహించింది.

హరిజన సభ

మాజీ మంత్రి శ్రీ వేముల కూర్మయ్య అధ్యక్షతను హరిజనసభ జరిగింది. శ్రీ [illegible] స్వాగతం చెప్పారు.

అమలాపురం తాలూకా, పెద్దాపుర్లు [illegible] ఫెడరేషన్ తాలూకా ఆదిఆంధ్ర [illegible] అపరేటివుశాఖ హాస్టల్సు మంత్రిణి సదాలక్ష్మికి విజ్ఞాపనలు సమర్పించారు.

హరిజనులునుఆలయంలో అర్చకులుగను, నిర్వహణాధికారులుగను నియమించాలని ఆలయ భూములు హరిజనులకు దీర్ఘకాలిక కౌళ్ళు యివ్వాలని విజ్ఞాపనలో కోరారు. నివేశనస్థలాలు కూడ మంజూరు చేయించాలని అభ్యర్థించారు.

ఆమె ఆర్థికుల విషయం ప్రస్తావిస్తూ, ప్రభుత్వంయాజమాన్యంలో శిక్షణకేంద్రం ప్రారంభించిందని హరిజనులు ఆకేంద్రంలో చేరి శిక్షణ పొందవలసిందని శ్రీమతి సదాలక్ష్మి సలహా యిచ్చారు. ఇతర అభ్యర్థనలు పరిశీలింపబడగలవన్నారు.

శ్రీ బొజ్జ అప్పలస్వామి వందన సమర్పణ కావించారు.

శ్రీమతి సదాలక్ష్మి ముమ్మిడివరంలోని మునేశ్వరస్వామి, కేశవస్వామి ఆలయాలు చూచారు.

అమలాపురం కళాశాలకు శ్రీమతి సదాలక్ష్మి రాక

అమలాపురంలో ఎస్. కె. బి. ఆర్. కళాశాలను శ్రీమతి సదాలక్ష్మి సందర్శించారు. హరిజన హాస్టలు విద్యార్థిసంఘం ఆ మంత్రి ఆహ్వానంలో ఉపన్యసించారు.

హరిజన హాస్టల్సు ప్రభుత్వం తీసుకోవాలని విద్యార్థులు కోరగా, విషయం పరిశీలింపబడగలదని మంత్రిణి అన్నారు. (ప. వి)

వికలాంగులయిన విద్యార్థులకు స్కాలర్షిప్పులు

హైదరాబాద్, ఫిబ్రవరి 24:—మన రాష్ట్రానికి చెందిన, శరీరావయవలోపంవల్ల వరిబంధకంగల ఈ క్రింది విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం స్కాలరు షిప్పులను ఇచ్చింది.

వారిపేర్లు:ఎస్. వెంకటనారాయణ,(పి.యు.సి.) కె. వెంకటసుబ్బారావు (పి. యు. సి.) కుమారి జి. సులోచన, (పి. యు. సి.) వి. ఆర్. ఎస్. అండ్ వై. ఆర్. ఎన్. కాలేజి, చీరాల) కుమారిలక్ష్మీనరసమ్మ,(పి. యు. సి.) (ప్రభుత్వ స్త్రీల కళాశాల) కుమారి కె. వారుమతి. బి. ఏ. ప్రథమ, (గుంటూరు) మహ్మద్ సిరాజ్ అలి బి. ఏ., ప్రథమ, (ఆంధ్ర జాతీయ కళాశాల బందరు)

కె. కామేశ్వరరావు, బి. ఎస్. సి., నిజాం కాలేజి, సి. హెచ్.అప్పలనరసింహరాజు, బి. ఎ. ఫైనల్ (సాయంకళాశాల)బి. ఓంప్రకాశ్ (బి. ఇ.) (ఉస్మానియా) సి. హెచ్. కె. నరసింహారావు (హైదరాబాద్‌లోని పారిశ్రామిక శిక్షణసంస్థ)

'మానవతా వికాసం ప్లానింగ్ ఆశయం'

మహమ్మదాపురంలో మంచినీటి పథకం శంకుస్థాపన చేస్తూ జిల్లాకలెక్టరు వివరణ

నెల్లూరు, ఫిబ్రవరి23:—మానవతావికాసం పెంపొందించుకొని, ఆత్మవిశ్వాసంతో వ్యక్తిపురోగమించునట్లు చేయుటే ప్లానింగు ఆదర్శమని జిల్లాకలెక్టరు శ్రీ యం. వి. రాజగోపాల్ 20వ తేదీని ఇక్కడికి 26 మైళ్ళలో వున్న మహమ్మదాపురంసభలో అన్నారు.

గ్రామీణమంచినీటి పథకానికి అక్కడ ఆయన శంకుస్థాపన చేశారు. ఈ పథకానికి రు 20,000లు రూపాయలు అందవావేయబడింది. ఈ మొత్తంలో రు 15,000 లు జిల్లాపరిషత్తు, గ్రామపంచాయతీ రు 5,000లు యిస్తున్నాయి.

సభకు పరిషత్తుచైర్మన్ శ్రీ ఎస్. చంద్రశేఖరరెడ్డి అధ్యక్షతవహించారు. మహమ్మదాపురంలోవున్న దొడ్ల కేశిరెడ్డి పరిషత్తు హయ్యర్ సెకండరీ స్కూలు సైన్సు లేబొరేటరీ భవనాలకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ భవన నిర్మాణానికి రు 26,000లు అంచనా వేయబడింది. దీనికి పరిషత్తు రు 14,000లు యిస్తున్నది.

వేజర్లపంచాయతీ సమితిలోని రోడ్ల అభివృద్ధికి పరిషత్తు రు 30,000లు మంజూరు చేసిందని పరిషత్తుచైర్మన్ తెలియ చేశారు. ఈ సందర్భంలో శ్రీ ఆనం సంజీవరెడ్డి(యం. ఎల్. ఏ.)కృషిని ఆయన అభినందించారు.

గ్రామీణవిద్యుత్తు విస్తరణార్థం పరిషత్తు ఋణాలివ్వదలచిందని కూడ శ్రీ చంద్రశేఖరరెడ్డి వెల్లడించారు.

దొడ్ల కేశిరెడ్డి స్కూలు హెడ్మాష్టరు శ్రీ ఆర్. హనుమంతరావు రక్షణ నిధి నిమిత్తం రు 1116—లు కలెక్టరుకు ఇచ్చారు.

వేజర్లసమితి బి. డి. ఓ. శ్రీ కామేశ్వరరావు రు 500లు నిధి నిమిత్తం కలెక్టరుకుసమర్పించారు. (ప. వి.)

చుట్టల పరిశ్రమకు ప్రభుత్వ సహాయం

రాజమండ్రి సభ అభ్యర్థన

రాజమండ్రి, ఫిబ్రవరి 24 :— ఆంధ్ర రాష్ట్ర చుట్ట పనివారల సంఘ నిర్వాహక అద్వా సంఘ సమావేశం శ్రీ సి. వి. కె. రావు అధ్యక్షతను నిన్న యిక్కడ జరిగింది.

చుట్ట కార్మికుల సంఘాలను పటిష్టంచేసి కార్మికుల అభివృద్ధికి కృషి చేయాలని, యీ పరిశ్రమాభివృద్ధికి కార్మికుల పురోభివృద్ధికి, ప్రభుత్వం సహాయం చేయాలని కోరాలని సమావేశం నిర్ణయించింది.

దేశ రక్షణకు సంఘం కృషిచేయాలని, ట్రేడ్ యూనియన్‌లు బాధ్యతవహించాలని శ్రీ సి. వి. కె. రావు అన్నారు.

రేపు కూడా సభ జరుగుతుంది.

నిధిసేకరణలో పెద్దాపురం సమితికి ప్రశంస

కాకినాడ, ఫిబ్రవరి 24 :— పెద్దాపురం సమితి బ్లాకు రక్షణ సంఘ సమావేశం పెద్దాపురంలో 20 వ తేదీని జరిగింది.

రు. 81,000 ల నిధికి సమర్పించినందుకు పెద్దాపురం సమితిని పరిషత్తు అధ్యక్షులు శ్రీ తోట రామస్వామి అభినందించారు. మార్చి నెల చివర 50,000 లు సేకరించి ఈ సమితి ఆదర్శవంతం కావాలని ఆయన అన్నారు.

సమావేశానికి సమితి అధ్యక్షులు శ్రీ పి. రాజారావు అధ్యక్షత వహించారు. అవిరళకృషితో ఉత్తమ నిధి సేకరణ జరుగగలదని ఆయన హామీయిచ్చారు.

చైనా దురాక్రమణ ఉదంతాన్ని కొలంబో ప్రతిపాదనల సారాంశాన్ని ప్రజా సంబంధాల అధికారి శ్రీ ఎస్. దొరస్వామి రెడ్డి విపులంగా వివరించారు.

బి. డి. ఓ. శ్రీ కె. గోపాలరావు నిధి సేకరణ కృషిని గూర్చి ప్రసంగించారు. సమితి ఉపాధ్యక్షుడు శ్రీ ఎన్. కామేశ్వరరావు వందన సమర్పణ గావించారు.

ఇంతకు ముందు రాయభూపాలపట్నం లోని [illegible] నిమిత్తం సమితికి 8,900 లు [illegible].

[illegible] రు. 100 లు [illegible] మంజూరు చేసింది. (ప. వి.)

స్వర్ణకారుల సహాయార్థం విరాళాల సేకరణ

తెనాలి, ఫిబ్రవరి23:—ఇక్కడ 500స్వర్ణ కారులకు బంగారం కంట్రోలు వలన వృత్తి పోయింది. పట్టణ బంగారం, వెండికార్మికుల సంఘం రు 1500లు, కొన్ని బస్తాలబియ్యం, సేకరించి దరిద్రులైన స్వర్ణకారులకు పెద్ద వారికి రోజుకు16 ఔన్సులు, పిల్లలకు 8ఔన్సుల చొప్పున యిస్తున్నారు. (ప.వి)

విశాఖపటణంలో వయోజన రాత్రి పాఠశాలకు ప్రారంభోత్సవం

విశాఖపట్నం, ఫిబ్రవరి24:—[illegible] అధ్యక్షతంలో బుధవారంనాడు ఇక్కడ వయోజన రాత్రి పాఠశాల ప్రారంభింపబడింది. సంఘ సేవకుడు శ్రీ సూరిశెట్టి అప్పారావుగారి అధ్యక్షత వహించారు. ఆయన గ్రంథాలయానికి కొన్ని పుస్తకాలు బహూకరించారు.

నిరక్షరాస్యత తొలగింపునిమిత్తం [illegible] నాయుడు, ఆర్. పాండురంగం, కె. అప్పారావుప్రభృతులు [illegible] జేంచారు. గ్రంథాలయ కార్యదర్శి కృతజ్ఞత చెప్పారు. (ప.వి)

బాలికల వసతి గృహానికి ప్రారంభం

కొడిమెర్ల

నెల్లూరు, ఫిబ్రవరి 23:— వంటయింటి పిండ్రావ్యాధిపత్యంకన్న దేశాభివృద్ధి కార్యక్రమాలలో మహిళలకు గురుతర బాధ్యతవున్నదని ఇక్కడకు 28మైళ్ళలోవున్న కొడిమెర్లలో బాలికల వసతి గృహానికి 20వతేదిని ప్రారంభోత్సవం చేస్తూ జిల్లా కలెక్టరు శ్రీ యం. వి. రాజగోపాల్ అన్నారు.

శ్రీ ఆనం సంజీవరెడ్డి(యం. ఎల్. ఏ.) సభకు అధ్యక్షత వహించారు. [illegible] గ్రామీణాభివృద్ధి లో [illegible] యున్న ఆలసభావాన్ని ఆయన విమర్శించారు.

శ్రీయుతులు కె. చిన్నయ్య, ఎ. రామయ్య, యం. విజయరత్నం ప్రసంగించారు.

ఆత్మకూరు బి. డి. ఓ. శ్రీ కె. శ్రీనివాసరావు సమితి సాధించిన కార్యక్రమాలను సమీక్షించారు. (ప. వి.)

వ్యవసాయంలో శిక్షణ తరగతులు

గోవన్నపాలెంలో

ఏలూరు, ఫిబ్రవరి 23 :— ఏలూరుకు సుమారు ఆరు మైళ్ళ దూరంలో వున్న గ్రామసేవకుల శిక్షణ కేంద్రం గోవన్నపాలెంలో ఉద్యోగులకు, యువరులకు వ్యవసాయ విధానాలలో, దానికి సంబంధించిన విషయాలలో స్వల్పకాలిక శిక్షణ తరగతులు 11వ తేది నుంచి 17 వ తేది వరకు నిర్వహించారు.

వ్యవసాయ రంగంలోని వివిధ శాఖలలోని ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. యువకుల కార్యక్రమాల డైరెక్టరు శ్రీ డి. ఎల్. ఆనందరావు, శ్రీ జె. ఎన్. విద్యార్థి, కుమారి [illegible], శ్రీ సి. గాంధిదాను, శ్రీ వెంకటేశం [illegible] వారికి [illegible].

కుమారి [illegible] ముగింపు సమయంలో శిక్షణలో పాల్గొన్నవారికి యోగ్యతా పత్రాలు బహూకరించారు.

రవాణాశాఖ మంత్రిపదవికి ఆర్. టి. సి. కార్మిక నాయకుల రాయబారం

హైదరాబాద్, ఫిబ్రవరి 24:— ఆంధ్రప్రదేశ్ స్టేట్‌రోడ్‌ట్రాన్సుపోర్టు కార్పోరేషన్ ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు శ్రీమగ్దూంమొహియుద్దీన్, శ్రీ ఎం. ఎస్. [illegible] రవాణాశాఖమంత్రి శ్రీ [illegible] కలుసుకుని ముషీరాబాద్‌లోని ఆర్. టి. సి. కార్మికుల ఇబ్బందులను వివరించారు.



చాలినంత మరియు నిలువరు

ఉపయుక్తం (1 నుంచి 10 హెచ్. పి. సెట్లు)

Kirloskar

కిర్లోస్కార్ ఎలెక్ట్రిక్ పంపింగ్ సెట్లు. ఈ నాడు రైతులకు [illegible] నీరు పెట్టుటలో [illegible] వంటివారికి [illegible]. ఎందుకంటే, [illegible] ఏకధారగా ప్రవహింతే సమృద్ధి యిన నీరువల్లలలో కిర్లోస్కార్ పంపులు తెలివైన ఎన్నిక [illegible].

అత్యధికంగా పనిచేసే అత్యంత సామర్థ్యంగల కిర్లోస్కార్ ఎలెక్ట్రిక్ పంపింగ్ సెట్లు, రైతులను, పిదాదిపాడుగూచా అత్యధికంగా — అపారం పనిచేయు [illegible] పంటలను — పండింపగలిగించుచున్నవి. చాలినంత మరియు [illegible] — కిర్లోస్కార్ వారివే మీరు కూడా [illegible].

కిర్లోస్కార్ [illegible]

కిర్లోస్కార్ [illegible] లిమిటెడ్.

338/2 [illegible], సికింద్రాబాద్.

హెడ్ ఆఫీస్ :— కిర్లోస్కార్‌వాడి, జిల్లా., సాంగ్లి. (మహారాష్ట్ర స్టేట్)

రీటోన్ దగ్గు బిళ్లలు

5 బిళ్లల ప్యాకెట్టు 30 న.పై

గొంతునొప్పి,స్వరపేటికవాపు,బ్రాంకైటిస్. మరియు టాన్సిల్సు. తదితరవాటివలన వచ్చుదగ్గులకు అమోఘముగాపనిచేయును

RETONE PHARMACY KAKINADA



కాల్గేట్ టూత్ బ్రష్ మీ దంతములను ఎక్కువ శుభ్రపరచునట్లుగా శక్తివంతముగా తయారైనది!

COLGATE Nylon TOOTH BRUSH



మా అభిమానులకు, కాతాదారులకు, డిస్ట్రిబ్యూటర్లకు ఈద్ ముబారక్

★

ఎల్లప్పుడు శ్రేష్ఠమైనవాటినే వాడండి

కరీం బీడీలు & కరీం జూనియర్ బీడీలు

★

తయారుచేసినవారు:

ఎ. అబ్దుల్ కరీం అండ్ కంపెనీ,

కరీం బీడి ఫ్యాక్టరి అండ్ ప్రెస్.

మద్రాసు-21.

నకిలీలను గురించి జాగ్రత్త!

బ్రిటానియా గ్లేక్సో

బ్రిటానియా బిస్కట్లు

శ్రీ బ్రిటానియా బిస్కట్ కంపెనీ లిమిటెడ్

విద్యాసంస్థలలో క్రీడలు

అభివృద్ధిచేయాలని రాష్ట్ర ఆర్థికమంత్రి సూచన

హైదరాబాద్, ఫిబ్రవరి 25 — రాష్ట్రంలోని అన్ని విద్యాసంస్థలలోను క్రీడలు అభివృద్ధి చేయడం చాలా అవసరమని నిన్న ఆర్థికమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి వాక్కువక్కాణించారు. నిజాం కళాశాలలో జరిగిన వార్షికోత్సవానికి మంత్రి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం చాలినంత ఆర్థికసహాయం చేయగలదని హామీ ఇచ్చారు. క్రీడలు విద్యార్థుల శీలసంపదను పెంపొందించి, సహకార భావాన్ని కలుగజేస్తాయనీ, క్రమశిక్షణను అలవరుచుకునేందుకు సహాయపడగలవనీ మంత్రి వివరించారు. వివిధ పోటీలలో విజేతలకు మంత్రి బహుమతులను పంచిపెట్టారు.

హైదరాబాద్, ఫిబ్రవరి 25 — విశాఖపట్నం జిల్లాలోని నరసాపట్నం రెవిన్యూడివిజన్‌లో ఈ క్రింది 7 పంచాయితీలు ఉత్తమమైనవిగా ఎన్నిక చేశారు. పెద్దిపాలెం, వై. బి. అగ్రహారం, లింగాపురం, పాయకరావుపేట, దార్లపూడి, మామిడివాడ, హరిపాలెం.

'విభేదాలు విస్మరించి ఏకజాతిగా నిలవండి'

సరిహద్దు పరాజయాలను సవాలుగా స్వీకరించాలని ప్రజలకు రాష్ట్రపతి ఉద్బోధ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25 —

ఇటీవల ఉత్తర సరిహద్దులో సంభవించిన పరాజయాలను ఒక్క సవాలుగా స్వీకరించి, మానవ నిర్మితములైన వ్యత్యాసాలన్నిటిని తొలగించుకుని జాతిని శక్తివంతంగా చేసుకోవాలని రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ ప్రజలకు ఉద్బోధించారు.

మనమంతా ఎట్టి విభేదాలు లేని ఒక సమైక్య జాతీయ సమాజంగా లేనప్పటికీ, ఏకకుటుంబానికి చెందిన ఒకేజాతిగా నిలబడినప్పుడే ఈ పని సాధ్యమవుతుందని కూడా రాష్ట్రపతి తెలియజేశారు.

ఆర్య సమాజ స్థాపకుడు మహర్షి దయానందులవారి 'బోధ్— ఉత్సవం' జరపడానికై నిన్న ఇక్కడ ఏర్పాటు చేసిన ఒక సభలో రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ ప్రసంగించారు. స్వామి దయానందులు మహామేధావి, గొప్పసంఘసంస్కర్త అని ఆయన పేర్కొన్నారు. సాంఘిక అన్యాయాలు చూచి ఆయన ఎంతో విచారం పొందారని, స్వల్పమైన అనేక విషయాలలో ఇప్పటికీ తర్జనభర్జనలతో తగవులాడుకుంటున్న మనకు, ఈ నాటికీ ఆయన బోధలు అత్యంత ప్రధానమైనవని రాష్ట్రపతి వివరించారు.

గతంలో మన దేశం అన్ని రకాలదాస్యంలో మగ్గిపోవడానికి గల హేతువులను గురించి పేర్కొంటూ డాక్టర్ రాధాకృష్ణన్, మనలో మనకు గల అంతరంగికమైన విభేదాలు, విభజనలు, పరస్పరం సహనం లేకపోవడం కారణాలని తెలియజేశారు.

"కనుక ఈ విషయాన్ని తెలుసుకుని గతంనుంచి మనం గుణపాఠం నేర్చుకోకపోతే, తిరిగి మనం గతంలో మాదిరిగానే జీవించవలసి వస్తుంది—" అని ఆయన హెచ్చరించారు.

మన హేతువును, పరిపక్వతను ఆచరణలో పెట్టడమే 'తపస్సు' అను దానికి అర్థమని, ప్రపంచాన్ని చూచి మన భావనలకు, హేతుబద్ధమైన వాదనలకు సరిపడేటట్లు మన శక్తియుక్తులతో ప్రతి విషయంలోని మంచి చెడ్డలను నిర్ణయించుకోవలసి ఉన్నదని డాక్టర్ రాధాకృష్ణన్ ఉద్బోధించారు.

"తపస్సు హేతువాదసూత్రాన్ని గౌరవిస్తే, పరమాత్మ ఒక్కడేనన్న విషయాన్ని వేలెత్తి చూపుతుంది—" అని ఉద్ఘాటించారు.

"ఆధ్యాత్మికమైన కలవరం దేశంలో అలముకున్న తరుణంలో స్వామి దయానందులు, సత్యంపట్ల గాఢమైన భక్తితోను, సాంఘిక సమానతయెడల తీవ్రమైన ఆకాంక్షతోను, ఉత్సాహంతోను ముందుకువచ్చారు. రాజకీయ, సాంఘిక, సాంస్కృతిక, మతవిషయంగా మన దేశాన్ని దాస్యంనుండి విమోచనం చేయడానికి ఆయన నిరంతరం కృషి చేశారు —" అని ఉగ్గడించారు రాష్ట్రపతి.

స్వాతంత్ర్యం సాధించిన అనంతరం మన సాంఘిక శాసనాలకు స్వామి దయానందుల దివ్యసందేశాలు మార్గదర్శకములైనవని పేర్కొన్నారు. దేశంలోని స్త్రీ, పురుషులందరికీ సమానత్వాన్ని ప్రసాదించడమే ఈ సాంఘిక శాసనాల ఉద్దేశమని ఆయన స్పష్టపరిచారు.

"బోధ్—ఉత్సవానికి హాజరైనవారిలో ఢిల్లీ మేయర్ శ్రీ నూర్—ఉద్దీన్ అహమ్మద్, ఆంధ్రప్రదేశ్‌మాజీ గవర్నరు శ్రీ భీమసేన్ సచార్ ఉన్నారు.

మధ్యప్రదేశ్‌కు "రాష్ట్ర కలశం"

డాక్టర్ రాంసుభాగ్‌సింగ్‌చే బహూకరణ

భోపాల్, ఫిబ్రవరి 25 — అఖిలభారత స్థాయిలో రాబి పంటకు 1959—60 సంవత్సరానికి జరిగిన పోటీలో మధ్యప్రదేశ్ సాధించిన జాతీయ ట్రోఫీ, "రాష్ట్ర కలశాన్ని" నిన్న కేంద్ర వ్యవసాయ మంత్రి డాక్టర్ రాంసుభాగ్‌సింగ్ ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ మాండ్లాయ్‌కి బహూకరించారు. ఈ సందర్భంగా ఒక ఉత్సవం జరిగింది. ఆ రాష్ట్రంలో పండిన పేరుకపు ధాన్యంతో కలశాన్ని నింపారు. ఈ ఉత్సవానికి రాష్ట్ర గవర్నరు శ్రీ పటాస్కర్, మంత్రివర్గ సభ్యులు, ఇతర ప్రముఖులు హాజరయ్యారు.

డాక్టర్ రాజేంద్రప్రసాద్‌కు కంబ రామాయణం హిందీప్రతి బహూకరణ

పాట్నా, ఫిబ్రవరి 25 — బీహార్ రాష్ట్ర భాషా పరిషత్ ప్రచురించిన కంబ రామాయణం హిందీ తర్జుమా ప్రతిని డాక్టర్ రాజేంద్రప్రసాద్‌కు నిన్న ఉదయం సదాకత్ ఆశ్రమంలో బీహార్ విద్యామంత్రి శ్రీ సత్యేంద్ర నారాయణసిన్హా బహూకరించారు.

ఆసమయంలో దక్షిణ భారత హిందీ ప్రచార సభకు ఇదివరలో సంయుక్త కార్యదర్శిగా పనిచేసిన శ్రీ ఆరద్‌నందన్, ఈ గ్రంథాన్ని తమిళంనుంచి తర్జుమా చేసిన ప్రొఫెసర్ ఎన్. జి. రాజగోపాలన్‌లు హాజరైనారు.

శ్రీ రాజగోపాలన్ తమిళ పద్యాలను, దానికి తను వ్రాసిన హిందీ తర్జుమాను చదివి వినిపించారు.

డాక్టర్ రాజేంద్రప్రసాద్ ఈ ప్రచురణకు తన సంతోషాన్ని వెలిబుచ్చి, జాతీయ సమైక్యతకు ఇది ఉపయోగపడగలదనే ఆశాభావాన్ని వ్యక్తంచేశారు.

పరిశ్రమలకు కావలసిన ఉక్కు, దుక్క ఇనుము

సరిగా సరఫరా అయేటట్లు ప్రభుత్వం చర్యలు

ఉజ్జయిని, ఫిబ్రవరి 25 — రక్షణావసరాలకు ఉక్కు, దుక్క ఇనుము నిల్వలను మళ్లించడంవల్ల పరిశ్రమలకు ఏర్పడిన ఆవాంతరాలను తొలగించడానికి కేంద్ర ప్రభుత్వం ఆవసరమైన అన్ని చర్యలనూ తీసుకున్నదని, కేంద్ర ప్రభుత్వంలో ఉక్కు, భారీ పరిశ్రమల మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నిన్న ఇక్కడ అన్నారు.

పరిశ్రమలకు కావలసిన ముడి పదార్థాలు సమృద్ధిగా అందేటట్లు చూడటానికి కూడా ప్రభుత్వం అన్ని చర్యలూ తీసుకున్నదని ఆయన అన్నారు.

శ్రీ సుబ్రహ్మణ్యం నిన్న ఇక్కడ సహకార పద్ధతిపై పనిచేసే పారిశ్రామిక ఎస్టేట్‌ను ప్రారంభించారు.

ఇకమీదట నగల తయారీకి బంగారం విడుదల కాబోదు

— కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ మురార్జీ ప్రకటన

లక్నో, ఫిబ్రవరి 25 —

దేశం ఎదుర్కొంటున్న సంక్షోభ పరిస్థితులదృష్ట్యా, నగలు తయారు చేయడానికి ఇకముందు ఎంతమాత్రం బంగారం విడుదల చేయబడదని, నిన్న యిచ్చట కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ మురార్జీదేశాయ్ ప్రకటించారు.

ఉత్తరప్రదేశ్ షరాఫ్ సమితి ఆయనకు యిచ్చట నిన్న ఒక విజ్ఞప్తి పత్రాన్ని సమర్పించింది. బంగారం కంట్రోలువల్ల షరాఫ్‌లు పడుతున్న ఇబ్బందులను గురించి ఆయనకు వివరించబడిందని సమితి ప్రతినిధి ఒకరు తెలియజేశారు.

బంగారం వర్తకుల వద్ద, షరాఫ్‌లవద్ద ప్రస్తుతమున్న బంగారంతో 14 క్యారెట్ల నగలు చేసుకొనవచ్చునని, 14 క్యారెట్ల బంగారం నగలను పూతపూయడానికి కైతం, ప్రభుత్వం బంగారం సప్లయ్ చేయబోదని శ్రీ మురార్జీ, ప్రతినిధివర్గానికి తెలియచేశారు. 14 క్యారెట్ల బంగారం నగలకు మాత్రమే విద్యుచ్ఛక్తితో పూతపూయడానికి అంగీకరింపబడగలదని ఆయన ప్రకటించారు.

బంగారం కంట్రోలును ఎక్కువమంది ప్రజలు హర్షిస్తున్నారని ఏ కొద్దిమంది మాత్రమే దీనిని వ్యతిరేకిస్తున్నారని, శ్రీ మురార్జీ దేశాయ్ నిన్న యిచ్చట కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తూ పేర్కొన్నారు. ప్రాచీన కాలంలో బంగారాన్ని దాచుకోవడానికి కొంత అర్థముంటూ వుండేదని, సంక్షోభ పరిస్థితులు సంభవించిన ప్రస్తుత కాలంలో బంగారాన్ని నిల్వచేయడం అర్థంలేని పని అని ఆయన అన్నారు.

బంగారాన్ని ప్రభుత్వానికి యిచ్చి, బాండ్లు కొనుక్కోవడంద్వారానే కాక, ఉత్పత్తిని పెంపొందించడంద్వారా ప్రజలు దేశానికి సేవ చేయాలని ఆయన అన్నారు.

శాసనసభ కార్యక్రమం వివరాలు

హైదరాబాద్, ఫిబ్రవరి 25— అమ్మకం పన్ను వల్ల వస్తున్న ఆదాయాన్ని అభివృద్ధి చేయడానికి ఉద్దేశించబడిన ఆంధ్రప్రదేశ్ జనరల్ సేల్సుటాక్సుసవరణబిల్లు 1963 మార్చినెల 29 వ తేదీన శాసనసభలో ప్రవేశ పెడతారని, 30 వ తేదీన జాయింటు సెలెక్టు కమిటీ పరిశీలనకు దానిని పంపిస్తారు.

ఆంధ్ర శాసన సభలో స్పీకరు శ్రీ బి. వి. సుబ్బారెడ్డి నేడు, శాసన సభా కార్యక్రమనిర్వహణసంఘం సూచించిన కార్యక్రమాన్ని ప్రకటించారు. ముఖ్యమైన డిమాండులు, అవి పరిశీలించే తేదీలూ, లాండ్ రెవెన్యూ, జిల్లాపరిపాలన, జాగీర్‌దార్లకు నష్టపరిహారం మార్చి 4,5 వ్యవసాయం, అడవులు, మార్చి 6,7 సమాజాభివృద్ధి మార్చి 8 పదీ పథకాలు, నీటి పారుదల 11, 12 విద్యుచ్ఛక్తి, మార్చి 13, పబ్లిక్ వర్క్సు మార్చి 14, ఎక్సైజు, వెనుకబడ్డ కులాలు, తరగతులు మార్చి 15, 16, పరిశ్రమలు మార్చి 18, 19 మోటారు వాహనాలపై పన్నులు, కార్మికశాఖపద్దు మార్చి 20, ఆరోగ్యం, వైద్యశాఖలు మార్చి 21, జైళ్లు, న్యాయశాఖ మార్చి 22,23, రాష్ట్ర శాసనసభలు, మంత్రుల పద్దు మార్చి 25, 27 సప్లిమెంటరీ డిమాండ్లపై చర్చ, ఓటింగు మార్చి 28. అప్రోప్రియేషన్ బిల్లు మార్చి 29.

నేటి క్షుభిత జగతికి బుద్ధబోధలే శరణ్యాం

లడఖ్ బౌద్ధవిహారానికి ప్రారంభోత్సవం జరుపుతూ ప్రధాని శ్రీ నెహ్రూ ఉద్ఘాటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25:—

కల్లోలితమై, యుద్ధభీతిలో సంక్షుభితమైపోతున్న నేటి ప్రపంచానికి, సత్యం, దయ, అహింస, ప్రేమ, ప్రబోధించిన బుద్ధభగవానుని బోధలే మార్గదర్శకాలని, మనశ్శాంతికి ఆరాధనలు, ఆస్వాద్యాలు అని, అటి బుద్ధదేవుని ఉపదేశాలపై నేటి ప్రపంచం తన దృష్టిని మరల్చవలసి ఉంటుందని ప్రధాని నెహ్రూ వక్కాణించారు.

ఒక ఎకరం స్థలంలో ఆరులక్షల రూపాయల వ్యయంతో నిర్మించబడిన లడఖ్ బౌద్ధ విహారానికి ప్రధాని నెహ్రూ ప్రారంభోత్సవం జరిపారు. ఈ బౌద్ధ విహారం బుద్ధదేవుని తత్త్వమైన మానవతను లోకంలో ప్రచారం చేయగల ప్రముఖ బౌద్ధ కేంద్రంగా భాసించగలదనే తాము ఆశిస్తున్నామని ప్రధాని నెహ్రూ అన్నారు.

ఈ విహారం టిబెటన్ నిర్వాసులకు, లడఖీయులకు, ఈశాన్యసరిహద్దు ప్రాంతంనుండివచ్చిన నిర్వాసులకు ఆశ్రయం ఇస్తున్నందుకు తాము ఎంతో సంతసిస్తున్నామని, సుమారు 40 వేల మందికి పైగా టిబెటన్ నిర్వాసులు ఇప్పుడు భారతదేశంలో నివసిస్తున్నారని శ్రీ నెహ్రూ వివరించారు.

వీరి బౌద్ధమతాన్ని అణచివేయడానికి ప్రయత్నాలు జరిగినందువల్లనే వీరు భారత దేశానికి వచ్చారని, అలా రావడంతో వీరు బుద్ధదేవునే శరణుకోరి వచ్చినట్లున్నదని ఆయన అన్నారు.

టిబెటన్ నిర్వాసులను భారతదేశం హృదయపూర్వకంగా ఆహ్వానించిందని, ఈ దేశంలో వారు ఎక్కడ జీవించినాసరే వారి స్వీయ సంస్కృతిని వారు అవలంబించవచ్చునని తెలియజేశారు. లడఖ్‌కూడా పరాయి దురాక్రమణకు గురి అయినట్లు ద్యోతకమైందని, కొందరు లడఖీయులు, ఈశాన్య సరిహద్దు ప్రాంతంనుండి కూడా కొందరు ప్రజలు వచ్చారని అన్నారు.

"వీరిలో కొందరు తిరిగి తమ ప్రదేశాలకు వెళ్లిపోయారు. కాని వారి బిడ్డలు మాత్రం ఇంకా ఇక్కడే ఉన్నారు. ఈ పిల్లలకు సరియైన విద్యాబుద్ధులు అలవడేటట్లు చూడడం మన కర్తవ్యం" — అని వక్కాణించారు.

అంతకుముందు, కాశ్మీర్ ప్రభుత్వంలో లడఖ్ వ్యవహారాల మంత్రి, విహారానికి అధ్యక్షులు అయిన శ్రీ కుషక్ బకూలా ప్రధాని నెహ్రూకు, ఇతర అతిథులకు స్వాగతమిచ్చారు. లడఖ్ ఇండియాలో ఒక అంతర్భాగమే. అయినప్పటికీ భారతదేశం స్వాతంత్ర్యం పొందేవరకు, అంతకు మునుపు ఉన్న ప్రభుత్వం లడఖ్‌ను ఏమాత్రం పట్టించుకోకుండా వదిలివేసిందని, ఇండియాకు స్వాతంత్ర్యం సిద్ధించిన పిదప, లడఖ్ ప్రజల సాంఘిక, ఆర్థిక పరిస్థితుల స్థాయిని పెంచడానికి కృషి జరిగిందని శ్రీ కుషక్ బకూలా తమ ప్రసంగంలో వివరించారు.

కేంద్ర శాస్త్ర పరిశోధక, సాంస్కృతిక వ్యవహారాల మంత్రి శ్రీ హుమయూన్ కబీర్ ప్రసంగిస్తూ, బౌద్ధమత తత్త్వానికి, రాజధానిలో సంస్కృతికి ఈవిహారం సజీవమూర్తిగా భాసించగలదని తెలియజేశారు.

భారత ప్రభుత్వము, కాశ్మీరు ప్రభుత్వము అందజేసిన ఆర్థిక సహాయంతో లడఖ్ బౌద్ధ సంఘంవారిచే నిర్మితమైన ఈ బౌద్ధ విహారంలో ఒక ఆలయం, ఒక గ్రంథాలయం, ఒక విశ్రాంతి మందిరం, 42 గదులు, 4 శయన మందిరాలు ఉన్నాయి.

శ్రీ కాళేశ్వరరావు వర్ధంతి బహిరంగసభ

విజయవాడ, ఫిబ్రవరి 25:— స్వర్గీయ శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు పంతులుగారి వర్ధంతి సందర్భంగా విజయవాడ పట్టణకాంగ్రెసు ఆధ్వర్యాన రేపు మంగళవారం సాయంత్రం 5 గంటలకు గాంధీ పార్కులో శాసనసభ్యుడు శ్రీ తెన్నేటి వెంకట శేషాచలపతిరావు అధ్యక్షతన బహిరంగసభ జరుగుతుందని, శ్రీ మరుపిళ్ల చిట్టి ప్రకటిస్తున్నారు. శ్రీయుతులు కుందేటి సత్యనారాయణ, దిట్టకవి వీరరాఘవయ్య, అన్నవరపు సుబ్బారావుపంతులు, అయ్యంకి వెంకట రమణయ్య, చింతా పర్వారావు ప్రభృతులు ప్రసంగిస్తారు.



కేలీస్ పంకాలు హెచ్చు గాలిని యిస్తాయి. గుర్తుంచు కొనండి ... ప్రతి కేలీస్ పంకాకు రెండు సంవత్సరాలు గ్యారంటీ వుంది.

ఆంధ్రప్రదేశ్‌కు డిస్ట్రిబ్యూటర్లు:—
మెసర్స్. బెల్లే ఇంజనీరింగ్ కంపెనీ, 144, రాష్ట్రపతి రోడ్డు, సికింద్రాబాద్—దక్కన్.

కేశ శృంగారమునకు తగిన హేర్ ఆయిల్

ప్రతి రోజూ శిరస్సునకు నూనె రాసి ఇనికేటట్లు మర్దన చేయుటవల్ల భారతీయ పురుషుల కేశము ఒత్తుగా పెరుగుటయు మరియు నిలువుగాను వుంటాయి.

నూనె ధారాళంగా మొదలంట చేరుచుండుటవల్ల శిరోజములు ఒత్తుగా ఎదుగుతాయి. అందుచేతనే పుట్టియుండగ సహజసారమును. హెచ్చించేనిమిత్తం వారే నూనెను ఎన్నుకొనుట మానవునికి చాలాముఖ్యం.

టాటావారి హేర్ ఆయిల్స్ మీ శిరోజములకు పోషక సారముల నిచ్చి, వాటిని ఒత్తుగా పెరుగుటకును, ఆరోగ్యముగా నుంచుటకును సహాయపడును. ఇవి కేశములకు ప్రకాశమునిచ్చి నున్నగా అణచి వుంచుతాయి.

టాటావారి కోకొనట్ మరియు కేస్టర్ హేర్ ఆయిల్స్ మనోహరమైన పరిమళం గలవి. మూడు సైజులలో లభించు చున్నవి.

టాటావారి హేర్ ఆయిల్స్

THOY-11-TEL.





ప్రథమ సాధనము

చర్మ ఆరోగ్యానికి మరియు సౌందర్యానికి సింథాల్ రూఢియైన సాధనము. సింథాల్ యందున్న అద్భుత క్రిమి నిరోధకమైన జీ-11™ శిశువుయొక్క సున్నితమైన చర్మమును, దానిమీద సామాన్యంగా పెరుగుచుండే లక్షలకొలది క్రిములబారినుండి కాపాడును...చర్మ పొడలను, ఉక్కపోతను, బట్టరాపిడివల్ల కలిగే చర్మరోగుడును పోగొట్టి నిరోధించును.

మనోల్లాసకరంగా పరిమళ మొసర్చబడిన సింథాల్ చాలా సౌమ్యమైనది, శుభ్రపరచుచూ రక్షణనిచ్చును... అది కళ్లకు హానిచేయనిది... శిశువులుగల గృహమందు ఉండవలసినది.



పోగమ్మ గలిగించె సబ్బు.
దుర్గంధమును తొలగించును కూడా.

సంపూర్ణ రక్షణకోసం, మనోహరమైన సువాసనగల, దుర్గంధమును తొలగించే, శమనకరమైన జీ-11తో కూడిన గోద్రెజ్ సింథాల్ టాయిలెట్ పౌడర్ వాడండి.

"జీ-11-నిమిటి" అనే ఉచిత సలహా పుస్తకము కోసం 'గోద్రెజ్', బొంబాయి-12'కు వ్రాయండి.

* ఎల్. గివోడాన్ కంపెనీ యొక్క ట్రేడ్ మార్కు

Godrej గోద్రెజ్ సబ్బులలో ఉత్తమ నామము

CTr. 2/63 (23 cm x 4) TEL.

అవును
ఆమె ఈ బిడ్డను సీగోల్డ్ మీద పెంచింది

నా పుత్రిక బలహీనంగా, చిక్కిపోయి ఉండింది. నా భార్య ఈమెకు సీగోల్డ్ షార్క్ లివర్ ఆయిల్ ఇచ్చింది. ఇందుమూలంగా ఈ బిడ్డ ఎంత చురుకుగా ఉందో చూడండి! సీగోల్డ్ షార్క్ లివర్ ఆయిల్‌లో కావలసినంత ఎ, డి విటమిన్లు, తేలికగా వంటబట్టేగల కొవ్వు ఉన్నవి. కాబట్టి ఇది ఎదిగే బిడ్డలకు ఉత్తమమైన ఆహారం.

సీగోల్డ్ బ్లెండెడ్ షార్క్ లివర్ ఆయిల్

ఆహారాలకు ఎ, డి విటమిన్లతో పుష్టి నిస్తుంది
200 మరియు 500 మిలీలీటర్ల సీసాలలో ప్యాక్ చెయ్యబడింది.



గవర్నమెంట్ ఆయిల్ ఫ్యాక్టరీ, కాలికట్-1
విటమిన్ నూనెల ఉత్పత్తియందు ప్రప్రథములు (ఒక కేరళ ప్రభుత్వ సంస్థ)

Printed and Published by S. V. SWAMY, B.A., on behalf of Andhra Prabha Ltd., and Printed at Andhra Prabha Press and Published Vijayawada-2, Editor: NEELAMRAJU VENKATASESHAIAH.

ANDHRA PRABHA, VIJAYAWADA. ఉదయం THE LARGEST CIRCULATED TELUGU DAILY Regd. No. A-4

"ఆంధ్రప్రభ" చందా వివరాలు

	అధికార నియుక్తులగు ఏజెంట్లుగల ప్రదేశాలలో	పోస్టుద్వారా
	రూ. న.	రూ. న.
ఒక నెలకు	2.40	2.65
3 నెలలకు	7.00	7.90
6 నెలలకు	14.00	15.50
సంవత్సరానికి	28.00	31.00

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA & CHITTOOR

సంపుటి: 28 సంచిక: 56 ★ విజయవాడ 27-2-1963 బుధవారం ★ 6 పేజీలు వెల: 7 నయాపైసలు

శస్త్రచికిత్సలో గుర్రపు వెండ్రుకల ఉపయోగం

వాషింగ్టన్, ఫిబ్రవరి 26:— గుర్రపు వెంట్రుకలను మహావేగంతో ఇంజక్షన్‌ద్వారా పంపించడంవల్ల మెదడు ఆపరేషన్‌లో అద్భుతమైన ఫలితాలు సాధించవచ్చునని, డాక్టర్ జాన్ గల్లాఘేర్ తన పరిశోధనలవల్ల కనుగొన్నారు. మెదడులోని ధమనులు ఉబ్బి నెత్తురు గడ్డకట్టకుండా, ఉబ్బినభాగాన్ని గుర్రపు వెంట్రుకలు, కోసివేయగలవని, సాధారణంగా దీనికి ఒక్క వెంట్రుకే చాలునని, కాని నాలుగైదు వెంట్రుకలను ఇంజక్షన్ చేయడంవల్ల ఫలితాలు శాశ్వతంగా వుంటాయని స్పష్టపడింది.

కృష్ణా-గోదావరి జలాల వివాద పరిష్కారానికి కొత్త ప్రయత్నం

ఆంధ్ర, మైసూరు, మద్రాసు, మహారాష్ట్ర పార్లమెంటుసభ్యుల సమావేశం జరపడానికి కృషి

నదీజలాల పంపిణీలో వివిధ రాష్ట్రాల హక్కులను సర్దుబాటు చేయడానికి ఎంతవరకు వీలున్నదో ఈ సమావేశంలో పరిశీలిస్తారట

(ఆంధ్రప్రభ విలేఖరి) న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26:— కృష్ణా-గోదావరి జలాల వివాద పరిష్కారానికి ఇంతవరకు జరిగిన ప్రయత్నాలకంటె భిన్నమైన పద్ధతిలో ఈ సమస్యను పరిష్కరించడానికి ఢిల్లీలో ప్రయత్నాలు జరుగుతున్నాయి.

నదీజలాల పంపిణీ సమస్యను సహేతుకంగా పరిశీలించడానికై మైసూరు, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, మద్రాసు రాష్ట్రాలకు చెందిన పార్లమెంటు సభ్యులను సమావేశ పరచడానికి కృషి జరుగుతూ వుంది. కృష్ణా గోదావరి జలాల వివాద పరిష్కారంలో ఆసక్తిగల కొందరు సభ్యులు ఈ సమావేశం జరపడానికి నిశ్చయించారు.

గుల్హాతి కమిషన్ నివేదిక, వివిధ రాష్ట్రాలు తలపెట్టిన ప్రాజెక్టులు, అభివృద్ధి పథకాలు సమావేశం చర్చలకు ప్రాతిపదిక కాగలవు. పార్లమెంటు సభ్యుల సమావేశంలో వివిధ రాష్ట్రాల హక్కులను ఎంతవరకు సర్దుబాటు చేయడానికి వీలుకలదో పరిశీలిస్తారు.

చిత్రజగత్తు!

"రోజూ మన వూరు యింత పరిశుభ్రంగా ఉండాలంటే ... నెలకొకసారి ... ఏ గవర్నరుగారో వచ్చి వెళ్తుండాలి! ఏమంటారు ?..."

ఢిల్లీలో ఈద్ పండుగ ప్రార్థనలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26:— ఢిల్లీ నగరంలో నేడు ఈద్ పండుగ సందర్భంగా రెండు లక్షల మంది ముస్లింలు ప్రార్థనలు జరిపారు. వివిధ మతాలకు, కులాలకు చెందిన ప్రజలు పరస్పరం అభినందనలు అందజేసుకొంటూ అందరు ఉల్లాసంగా గడిపారు.

జుమ్మా మసీదులో ఉపరాష్ట్రపతి డాక్టర్ జకీర్ హుసేన్, ముస్లిం దేశాలకు చెందిన రాయబారులు ప్రార్థనలు జరిపారు.

ఇరిగేషన్ మంత్రి శ్రీ హాఫీజ్ మహమ్మద్ ఇబ్రహీం, రైల్వే డిప్యూటీమంత్రి శ్రీ షానవాజ్ ఖాన్, పౌర విమానశాఖ డిప్యూటీమంత్రి మహమ్మద్ మొయినుద్దీన్ కాంగ్రెస్ పార్లమెంటు సభ్యులకు విందు చేశారు. ఈ విందులో ప్రధాని నెహ్రూ కూడా పాల్గొన్నారు.

జమ్మూలో కాశ్మీర్ ప్రధాని బక్షీగులాం మహమ్మద్ నేడు ఇద్గా మసీదులో ప్రార్థనలు జరిపారు. కొన్నివేలమంది ప్రజలు కాశ్మీర్ ప్రధాని యింటికివెళ్లి ఈద్ పండుగ అభినందనలు అందజేశారు.

సిమ్లా, వారణాసి, అలహాబాద్, శ్రీనగర్ మొదలైన నగరాలలో ఈద్ పండుగ సందర్భంగా పెద్దఎత్తున ప్రార్థనలు జరిగినట్లు వార్తలు వచ్చాయి.

హైదరాబాదులో

నిజాం నవాబు హాజరు

హైదరాబాద్, ఫిబ్రవరి 26 :— ఈద్-ఉల్-ఫితర్ సందర్భంగా జామ్మామసీదులో నేటి ఉదయం జరిగిన ప్రార్థనలో 50 వేల మంది ముస్లిములు పాల్గొన్నారు. నిజాం నవాబు జాకీరు మసీదులో జరిపారు.

నజరాబాగ్‌లో కొత్తగానిర్మించిన ఈ మసీదులు కూడా నేడు మామూలు ప్రజలకు తెరిచారు.

ముకరంఝా యువరాజు, బేరారు యువరాణి ప్రార్థనలకు హాజరైనారు.

కలకత్తాలో

కలకత్తా, ఫిబ్రవరి 26:— ఈద్-ఉల్-ఫితర్ ఉత్సవాల సందర్భంగా 50 వేలమంది ముస్లింలు, నేటి ఉదయం ఇక్కడ ప్రార్థనలు జరిపారు.

హజరత్ మౌలానా అబుసల్మాషఫీ అహ్మద్, మదర్సా ఆలియా, ముహదాస్ ఈ ప్రార్థనలు నిర్వహించారు. ఈ ప్రార్థనలలో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ పి.సి.సేన్ కూడా హాజరైనారు.

జబల్‌పూర్‌లో

'ఈద్' సందర్భంగా నేడిక్కడ జరిగిన ప్రార్థనలలో 20వేల మంది ముస్లింలు పాల్గొన్నారు.

ఆదివారంనాడు ఢిల్లీ గ్లైడింగ్ క్లబ్‌వారి ప్రదర్శనను శ్రీ నెహ్రూ తిలకిస్తూ "ఆకాశంలో విహంగంలా ఎగురుతూ పోవడం ఎంతో ఉల్లాసకరంగా ఉండితీరాలి" అన్నారు

చైనా శాంతిప్రియత పాక్ మిత్రత్వానికి కారణమట

కాంటన్‌లో శ్రీ భుట్టో స్తోత్రపాఠాలు

పెకింగ్, ఫిబ్రవరి 26:— కమ్యూనిస్టు చైనాకు, దాని 65 కోట్ల ప్రజానీకానికి సభ్యత్వం లేని మిత్రరాజ్య సమితిని ఐక్యరాజ్య సంస్థగా పేర్కొనడం తగదని పాక్ విదేశాంగమంత్రి శ్రీ భుట్టో నేడిక్కడ ప్రకటించారు.

క్వాంటంగ్ రాష్ట్ర గవర్నర్ పాక్ ప్రతినిధి వర్గం గౌరవార్థం కాంటన్‌లో యిచ్చినవిందులో మాట్లాడుతూ శ్రీ భుట్టో ప్రపంచశాంతికి ఇతోధికంగా కృషిచేసే నిమిత్తం కమ్యూనిస్టు చైనాకు సమితిలో సభ్యత్వం కలిగే మంచిరోజు రానున్న దన్నారు.

భారత, చైనా సరిహద్దు వివాదం సంప్రతింపులద్వారా శాంతియుతంగా పరిష్కరించుకోవలెనని శ్రీ భుట్టో సూచించారు.

విధానాలు ఒకటే కావడంవల్ల చైనా పాకిస్తాన్‌లు అతిసన్నిహితమవుతున్న వన్నారు.

రాష్ట్ర కమ్యూనల్ జి.వో. పునఃపరిశీలన - కేంద్రం ఆదేశంపై జరగగలదట

హైదరాబాద్, ఫిబ్రవరి 26:— ప్రభుత్వ ఉద్యోగాలలో 55 శాతం వెనుకబడిన తరగతులకు, షెడ్యూల్డు కులాలకు, షెడ్యూల్డు జాతులకు ప్రత్యేకించాలన్న రాష్ట్ర 'కమ్యూనల్ జి. వో' కేంద్ర ప్రభుత్వం ఆదేశం ఫలితంగా పునః పరిశీలించబడవచ్చునని నేడిక్కడ తెలియవచ్చింది.

వెనుకబడినతనాన్ని నిర్ణయించడంలో 'ఆర్థిక అవసరాలే' ప్రమాణం కావాలికాని, 'కులం' ప్రమాణం కారాదు.

గత రెండు దశాబ్దాల కాలంలోను, పురోభివృద్ధిజాతులవారికి ఉద్యోగాలలో శాతం తగ్గించి, వెనుకబడిన తరగతులవారి శాతం హెచ్చించడం వలన వారి ఉద్యోగాలవిషయంలో బాగా అభ్యున్నతి గోచరిస్తున్నది.

తరవాత పై పదవులకు 'ప్రమోషన్' చేయడంలో 'సీనియారిటీ' ని గమనించకుండా తీసుకున్న చర్యకూడా ఎంతో హర్షించదగ్గది. ఈ చర్యవలన వెనుకబడిన తరగతులవారికి ఎక్కువ మందికి ఉద్యోగాలలో ప్రయోజనం చేకూరింది.

అయితే ఒక సత్యాన్నిమాత్రం కాదనడానికి వీలులేదు. పట్టణ ప్రాంతాలలో నివసించే వెనుకబడిన జాతులవారిలో కొందరు బోలెడంత ఆస్తిపాస్తులు కలిగివుండి, సాంఘిక, వ్యాపార రంగాలలో ప్రముఖులుగా ఉంటున్నారు. అయినప్పటికీ వీరు వెనుకబడినజాతులుగా పరిగణింపబడుతూ వారికి లభించే సౌకర్యాలను అనుభవిస్తున్నారు.

మరొక అసంగతమైన విషయం ఏమంటే, ఆంధ్రప్రదేశ్‌లో అన్ని ప్రాంతాలలోని వెనుకబడిన తరగతుల వారిని ఒకేవిధంగా జాబితాలో చేర్చడం జరగలేదు. ఉదాహరణకు 'తెలగ' కులం [illegible]. ఆంధ్రప్రాంతంలో వీరిని వెనుకబడిన తరగతుల జాబితాలో చేర్చగా, తెలంగాణాలో వీరిని ముందడుగు తరగతులుగా ఎంచడం జరుగుతున్నది.

వెనుకబడినతనాన్ని నిర్ణయించడంలో ఆర్థిక అవసరాలే ప్రాతిపదిక కావాలికాని, కులం ప్రాతిపదిక కారాదని భావిస్తూ ఆవిధంగా వెనుకబడినతనాన్ని నిర్ణయించే విషయం ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచిస్తున్నది.

ఇప్పుడున్న 'కమ్యూనల్ జి. వో.' ను తక్షణమే సవరించడం జరగదు. అయితే దీన్ని గురించి నిర్ణయం తీసుకోడానికి ముందు ప్రభుత్వం ప్రజాభిప్రాయాన్ని గమనించగలదని తెలుస్తున్నది.

హాంగ్‌కాంగ్, ఫిబ్రవరి 26:— కౌలూన్ ప్రాంతంలో ఒక అంతస్తుల భవనం నిన్న ఉదయం కూలిపోయిన కారణంగా 100 మంది నిర్వాసితులైనారు.

ప్రాణాలు లేచివచ్చిన ప్రాచీన బల్లి

మాస్కో, ఫిబ్రవరి 26:— అయిదువేల సంవత్సరాల క్రిందట మంచులో కూరుకొని పోయిన బల్లిజాతికి చెందిన ఒక జంతువును సోవియట్ భూగర్భ శాస్త్రజ్ఞులు బయటికి తీయగా తిరిగి సజీవమై మూడువారాలపాటు జీవించిన అద్భుత సంఘటనను మాస్కో రేడియో నేడు ప్రకటించింది. ఈ బల్లి జంతువును 25 అడుగుల లోతునుండి శాస్త్రజ్ఞులు బయటికి తీశారు.

ప్రాణాలు వచ్చిన తరువాత ఈ బల్లి అయిదు వేల సంవత్సరాల క్రింద జీవించినట్లే మూడు వారాలపాటు తన పరిసరాలకు అనుగుణంగా ఈగలు, దోమలు, జెర్రి వంటివి తిని, హాయిగా విశ్రమించడం ప్రారంభించింది. ఈవిధంగా మూడువారాలపాటు ఈ జంతువు జీవించగలిగింది.

ఇంతకుముందు తక్కువ లోతునుండి బయటికి తీయబడిన మరొక 'బల్లి' ఒక సంవత్సరం పూర్తిగా జీవించిందని మాస్కో రేడియో వెల్లడించింది. ఇది కూడా అయిదువేల సంవత్సరాలనాటిదే.

సోవియట్ శాస్త్రజ్ఞులు భూమినుండి బయటికి తీసిన బల్లిజాతికి చెందిన ఈ జంతువు అతి ప్రాచీనకాలంలో ఓ జలచరసర్పానికి చెందిన వెన్నెముక జంతువని, మాస్కో రేడియో వివరించింది.

శరీరంలోని జీవకణాలు పనిచేయడం ఆగిపోయిన తరువాత కొన్నివేల సంవత్సరాలు గడచిన అనంతరం ఈ వెన్నెముక జంతువులను తిరిగి 'మేల్కొల్పడం' సాధ్యమని [illegible] విశ్వాంతరాళంలో ఇతర గ్రహాలకు ప్రయాణం చేసే రోదసీ యాత్రికులకు ఈ పద్ధతిని వినియోగించవచ్చునని మాస్కో రేడియో వివరించింది.

ఇతర గ్రహాలను సమీపించి చేరుకోడానికి కొన్నినెలలు, సంవత్సరాలు పట్టుతుంది. రోదసీ యాత్రికులు తమయాత్ర జరుపుతున్నంత కాలం [illegible] ఆహారపదార్థాలను [illegible] వెంటతీసుకువెళ్లవలసి వుంటుంది. దీనికి [illegible] శాస్త్రజ్ఞులు [illegible] బల్లులవలె [illegible] వారిలోని జీవకణాలు పనిచేయకుండా వుండేటట్లు [illegible]. ఈ పరిస్థితిలో వారు [illegible] వుండడంవల్ల గాలి, నీరు, ఆహారపదార్థాలు అవసరం వుండదు. [illegible]

[illegible] సోవియట్ శాస్త్రజ్ఞులు [illegible] బల్లులకు [illegible] ప్రాణశక్తిని కల్పించడం సాధ్యం కావని శాస్త్రజ్ఞులు భావిస్తున్నారు. [illegible]

వ్యవసాయోత్పత్తుల ధరల స్థిరీకరణ అవసరం

ఆసియా దేశాల ఆర్థికాభివృద్ధి సంఘ సమావేశాన్ని ప్రారంభిస్తూ శ్రీ పాటిల్ ఉద్ఘాటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26:— ప్రభుత్వ ధరలస్థిరీకరణ విధానం, కొనుగోలుదారుని వద్దనుంచి, ఉత్పత్తిదారుని వద్దకు మరలినదని. ఈ విధానమే ఇకముందు కొనసాగగలదని, కేంద్ర వ్యవసాయశాఖమంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్, నేడిచ్చట ఆసియా దూరప్రాచ్య దేశాల ఆర్థికసంఘ సమావేశాన్ని ప్రారంభిస్తూ తెలియజేశారు.

మార్చి 8 వ తేదీ వరకు జరుగనున్న ఈ సమావేశం నేడిచ్చట ప్రారంభమైంది. ఆసియా దూరప్రాచ్య దేశాల భూముల పరిస్థితి, పంటల పద్ధతి, వ్యవసాయ సౌకర్యాలు, రైతులకు అప్పులు, ధరల పద్ధతి, మున్నగువాటిని, సమావేశం పరిశీలిస్తుంది.

ఈ ప్రాంతంలోని దేశాల ప్రజల జీవన ప్రమాణం హెచ్చుపరచాలంటే, వ్యవసాయోత్పత్తులు అధికం కావాలని, అభివృద్ధి చెందిన దేశాల మార్కెటింగ్ విధానంలో సమన్వయం ఉన్నట్లే ఆసియాదేశాల మార్కెటింగ్ విధానంలో సమన్వయం కుదుర్చుకోవాలని ఆయన అన్నారు.

ఉత్పత్తుల ధరల స్థాయిని నిర్ణయించడానికి ప్రజల విశ్వాసాన్ని చూరగొనడం అవసరమని, వాస్తవిక విషయాలపై ఆధారపడిన ప్రాతిపదిక మాత్రమే సత్ఫలితాలను చేకూర్చుతుందని, ఆర్థిక సమస్యల పరిశీలన, విధాననిర్ణాయకసంఘం, విధానాన్ని అమలుపరచే యంత్రాంగం ఈ సందర్భంలో అత్యవసరమని ఆయన పేర్కొన్నారు.

సంపదలను పంపిణీ చేయడానికి, మార్కెటింగ్ బలమైన ఆయుధం వంటిదని, ఈ ఆయుధాన్ని డాక్టర్ శస్త్ర చికిత్సకు ఉపయోగించే కత్తివలె ఉపయోగించుకోవాలని, అది హంతకుని చేతిలోని కత్తివలె ఉపయోగపడనీయరాదని ఆయన అన్నారు. కనుకనే మార్కెటింగ్‌ను ప్రత్యేక వ్యక్తులకు విడిచిపెట్టక, ప్రభుత్వం, మార్కెటింగ్ ఏజన్సీలద్వారా దీనిని క్రమబద్ధం చేసినదని ఆయన వివరించారు.

ధరల స్థిరీకరణ చేసేటప్పుడు, రైతు తమ పాత్రను నిర్వహించడానికి, వారిని సహకార సంఘాలద్వారా సమీకరించాలని ఆయన సలహా యిచ్చారు. విదేశీమారక ద్రవ్యందృష్ట్యా మార్కెటింగ్ ప్రాధాన్యం వహిస్తున్నదని, ఆయన పేర్కొన్నారు.

సాంద్రవ్యవసాయ పథకాలను గురించి ప్రస్తావిస్తూ, వ్యవసాయాన్ని అభివృద్ధి చేయాలని రైతులకు తెలియకపోదని, కాని వారి కీమార్గంలో తగు సహాయం అందచేయడానికే వీటిని రూపొందించామని, ఎక్కువ పెట్టుబడివల్ల ఎక్కువ ఫలితాలు సాధించవచ్చునని, ఉత్పత్తి సాధనకు ప్రభుత్వం ఋణాలను యిచ్చి, మార్కెట్టు ధరలలోని అనిశ్చయ ధోరణిని తగ్గించాలని ప్రయత్నిస్తున్నదని ఆయన పేర్కొన్నారు.

పరిమితమైన మార్కెటింగ్ ద్వారా వ్యవసాయోత్పత్తుల ధరలను స్థిరీకరించడం వల్ల, ఆసియా దేశాల ఆర్థికాభివృద్ధి సత్వరమే చేకూరగలదని, ఆర్థికాభివృద్ధికి ఇది అత్యావశ్యకమని, ఈవిధంగా ధరల స్థిరీకరణ కావించడంవల్ల రైతులు తమ ఉత్పత్తిని పెంపొందించడానికి ప్రోత్సాహకరంగా వుంటుందని ఆయన అన్నారు.

వ్యవసాయశాఖ కార్యదర్శి శ్రీ కావత్, సభ్యులకు స్వాగతమిస్తూ, ధరలనుస్థిరీకరించేటప్పుడు ఆ యా ప్రాంతాల బేధాలను, ఉత్పత్తుల నాణ్యతను పరిగణన లోనికి తీసుకోవాలని సూచించారు. అనేకరకాల పంటలు మార్కెట్టుకు చేరుతూ వుండే ఇండియావంటి దేశంలో, ఉత్పత్తుల నన్నింటిని దృష్టిలో పెట్టుకొని ఒకదానితో ఇంకొకదాన్ని సరిపోల్చిచూచి మరీ ధరలను స్థిరీకరించవలసి వుంటుందని ఆయన వివరించారు. కేంద్ర ఆహారశాఖ కార్యదర్శి శ్రీ శంకర్ ప్రసంగిస్తూ, ఉత్పత్తిదారునకు, కొనుగోలుదారునకు మధ్య అనేక దళారీలు వున్నప్పటికీ, బియ్యం విషయంలో కొనుగోలుదారుని ధరలో నూటికి 80 వంతులు ఉత్పత్తిదారునికి ముడుతున్నదని తేటపరిచారు.

ఉత్పత్తి పద్ధతులనుంచి, ధరల సమస్యను వేరుచేయజాలమని, 60 మిలియన్ల రైతు కుటుంబాలను శాస్త్రీయ పద్ధతులపై సమీకరించడమంటే సులభం కాదని, ఇలా సమీకరించినప్పటికీ, సాంకేతిక సహాయం, ఉత్పత్తి సాధనకు సహాయం చేయవలసి వుంటుందని, యిందుకు నిపుణులు అవసరమని ఆయన పేర్కొన్నారు.

గత పదేండ్లలో జనసంఖ్య నూటికి 23 వంతులు పెరిగినదని, ఆహారధాన్యాల ఉత్పత్తి, 40 శాతం హెచ్చినదని, ఈ హెచ్చుదల చెప్పుకో తగినదే నని ఆయన అన్నారు.

భారత దేశ సంపద అమూల్యమైనది వృధా చేయవద్దు

పాకిస్తాన్ పార్లమెంటు సభ్యునిపై కాల్పులు

రావల్పిండి, ఫిబ్రవరి 26:— పాకిస్తాన్ పార్లమెంటు సభ్యుడు మాలిక్ పరీఖాన్ కుఖికెల్ పై ఎవరో ఒక గుర్తు తెలియని వ్యక్తి కాల్పులు జరిపాడు. పెషావర్‌లో ఈద్ పండుగ సందర్భంగా మసీదులో ప్రార్థనలు జరిపి బయటకు రాగానే ఈ సంఘటన జరిగింది.

మాలిక్ పరీఖాన్ పరిస్థితి ప్రమాదకరంగా వున్నదని ఆస్పత్రి అధికారులు ప్రకటించారు. కాల్పులు జరిపిన వ్యక్తి గుంపులో మెల్లగా తప్పించుకొని వెళ్లిపోయాడు.

మాస్కో, ఫిబ్రవరి 26:— లిథుయేనియా ఉపప్రధాని సొంగాయ్లాను పదవినుండి తొలగించినట్లు తెలుస్తున్నది. సొంగాయ్లా లిథుయేనియా వ్యవహార మంత్రిగా వ్యవహరిస్తున్నాడు.

యెమెన్ సైనికులపై బ్రిటిష్ సైనికుల కాల్పులు

ఏడెన్‌వద్ద సంఘటనలు

లండన్, ఫిబ్రవరి 26:— ఏడెన్ సరిహద్దునాటి వచ్చిన యెమెన్ రిపబ్లిక్ సైనికులపై బ్రిటిష్ సైనికులు పది నిమిషాలపాటు నేడు కాల్పులు జరిపారు.

కాల్పుల అనంతరం యెమెన్ సైనికులు సరిహద్దు నుండి తమ భూభాగంలోకి తరలిపోయారని కామన్స్ సభలో బ్రిటిష్ ప్రభుత్వ ప్రతినిధి వెల్లడించారు.

అస్సాం నూనె రాయల్టీ వివాదంలో శ్రీ నెహ్రూ అవార్డు

ప్రతి టన్ను నూనెకు రు 7-50 లు రాష్ట్రానికి చెల్లించాలని తీర్పు

షిల్లాంగ్, ఫిబ్రవరి 26:— అస్సాం రాష్ట్రం, కేంద్ర ప్రభుత్వాల మధ్య నూనె రాయల్టీపై ఏర్పడిన వివాదంలో ప్రధాని నెహ్రూ మధ్యవర్తిగా తన అవార్డును నేడు ప్రకటించారు. ఈ అవార్డును అనుసరించి అస్సాం ప్రభుత్వానికి ప్రతి టన్ను నూనెకు ఏడున్నర రూపాయలు రాయల్టీని చెల్లించ వలసివుంటుంది.

ప్రధాని నెహ్రూ అవార్డుకు సంబంధించిన కాపీలను అస్సాం రాష్ట్ర అసెంబ్లీ సభ్యులకు శనివారంనాడు పంచిపెట్టారు. అస్సాంలో నూనె ఉత్పత్తికై కౌలుకు యిచ్చిన ప్రాంతాల విషయంలో తాను యీ రాయల్టీ రేటును నిర్ణయించానని, కాని దేశమంతటా ఇదే రేటును అమలు జరపవచ్చని ప్రధాని నెహ్రూ తన అవార్డులో సూచించారు. భవిష్యత్తులో రాయల్టీలను చెల్లించే విషయమై అందుకు అనుగుణంగా పెట్రోలియమ్, సహజవాయువు నిబంధనలలో తగిన మార్పులు చేయవచ్చునని శ్రీ నెహ్రూ పేర్కొన్నారు.

ప్రధాని నెహ్రూ నిర్ణయించిన రాయల్టీ రేటు 1962 నవంబరునుండి అమలులో రాగలదు. ప్రస్తుతం నాలుగు సంవత్సరాల వరకు ఈ అవార్డు అమలులో వుండగలదు. నాలుగు సంవత్సరాల తరువాత రాయల్టీ రేటును సవరించవచ్చు. ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలలోని నూనె శుద్ధి కర్మాగారాలకు సరఫరాచేసే క్రూడ్ ఆయిల్ ధర అనుసరించి రాయల్టీ రేటు నిర్ణయించడం మంచిదని శ్రీ నెహ్రూ తన అవార్డులో వివరించారు.

'ఈద్' పండుగపేరిట ఇండియాపై 'డాన్' అభాండాలు

చైనాకు శుభాకాంక్షలు

కరాచీ, ఫిబ్రవరి 26 :— ఈద్ సందర్భంగా పాక్ పత్రిక 'డాన్' నేడొక సంపాదకీయం వ్రాస్తూ ఆసియాలో పశ్చిమ రాజ్యాలు సామ్రాజ్యతత్వంతో కుట్రలు చేస్తున్నవనీ భారతదేశం సైనికబలంతో ప్రమాదకారిగా పరిణమించిందనీ ఆరోపించి పెకింగ్ నెయ్యాల్లను వర్ధిల్లాలంటూ ప్రవచనాలు పలికింది.

చైనా పాక్ సరిహద్దు నిర్ణయానికి శ్రీ భుట్టో ప్రతినిధివర్గం పెకింగ్ వెళ్లడం సరిగా ముస్లిముల పండుగ 'ఈద్' కూడా కలసిరావడం మహత్తరంగా ఉన్నదని 'డాన్' హర్షం వెల్లడించింది.

'అత్యంత సంతోష సౌఖ్యాలను ఒనగూర్చే పండుగనాడు పొరుగుదేశంతో శాంతియుతంగా పాకిస్తాన్ తన సమస్యలు పరిష్కరించుకుంటున్నది. అయితే మరో పొరుగు దేశంలో మాత్రం అతి నీచమైన దురాక్రమణ వాంఛ, సైనిక పటాటోపం రేకెత్తడం శోచనీయం. దీనితో సామ్రాజ్య తత్వవాదులైన కుట్రదారు రంగంలోకి దింపింది. ఆసియా శాంతిగా ఐక్యంగా, దృఢంగా నిలబడడం వారికి గిట్టదు. అందువల్లనే చైనాతో సహజీవనం చేయ దలచిన పాక్ విధానమంటే కన్ను కుట్టి కంటగింపుగా వారు చూస్తున్నారు. అందుకే సరిహద్దు ఒడంబడికపై సంతకాలు చేయనుందంటూ వత్తిడి చేస్తున్నారు' అని 'డాన్' కింపవంతులతో పహా విమర్శకు పాల్పడింది.

«ఆఫ్రో-ఆసియన్ సభలకు భారత ప్రతినిధులు వెళ్లడం సక్రమమే»

శ్రీ నెహ్రూ సమర్థన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26:— టాంగన్యీకాలో జరిగిన ఆసియా ఆఫ్రికా దేశాల మహాసభలో భారత ప్రతినిధులు పాల్గొనడానికి అనుమతి యివ్వడం సరియైనదేనని ప్రధాని నెహ్రూ నేడు [illegible]. కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ కార్యవర్గ సమావేశంలో ప్రసంగిస్తూ భారత ప్రతినిధులు ఆఫ్రో-ఆసియన్ రాజ్యాల సభలో కొంతవరకు ప్రశంసనీయమైన కార్యక్రమాన్ని నిర్వహించగలిగారని శ్రీ నెహ్రూ పేర్కొన్నారు.

ఆఫ్రో-ఆసియన్ రాజ్యాల సభకు చైనానుండి అధిక సంఖ్యలో ప్రతినిధులు వెళ్లారని, చివరకు సోవియట్ ప్రతినిధులు సమావేశంలో పాల్గొనడం పట్ల ఆక్షేపణ తెలియజేశారని వివరించారు. భారత ప్రతినిధులు సమావేశంలో పాల్గొనకపోవడంవల్ల చైనావారు సమావేశాన్ని తమ ప్రచారానికి వినియోగించుకోవడానికి వీలులేకపోయిందని అన్నారు. భారత ప్రతినిధులు ఆఫ్రో-ఆసియన్ రాజ్యాల ప్రతినిధులకు ఇండియా వైఖరిని వివరించారని పేర్కొన్నారు.

పెళ్లి నడక నడుస్తున్న రైళ్లవల్ల ఇక్కట్లు

కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ సమావేశంలో పలువురు సభ్యుల నిశిత విమర్శ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26:— రైళ్లు ఆలస్యంగా నడవడంవల్ల ప్రయాణీకులకు అనేక రీతుల ఆటంకం కలుగుతున్నదని వెంటనే అందుకు నిరోధక చర్యలు గైకొనాలని నేడు కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో రైల్వే బడ్జెట్‌పై జరిగిన చర్చలో పలువురు సభ్యులు సూచించారు.

మరి కొందరు నానాటికీ పెరిగిపోతున్న రైల్వే ఖర్చుల విషయం తక్షణం విచారణ జరిపి అదుపులో పెట్టాలని గట్టిగా వక్కాణించారు.

త్రిపుర, మణిపూర్‌లను కలుపుతూ రైలు మార్గం ఒకటి వేయవలెనని మణిపూర్‌కు చెందిన సభ్యు లొకరు సూచించారు. [illegible] ఈ ప్రాంతాలకు వచ్చినప్పుడు ఈ స్థానిక ప్రజలు వారిని త్రిప్పి కొట్టారని ఆయన వివరించారు. రైల్వే భోజన ఫలహార శాఖవారి పని విధానం తృప్తికరంగా లేదని ఒకరు వెల్లడించారు.

ఇప్పటి సౌకర్యంగా పరిశీలించి శ్రద్ధగా తగు చర్యలు తీసుకోగలమని రైల్వేల మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ ప్రకటించారు. రైళ్ల ఆలస్యం [illegible] ప్రకారం [illegible] ఆలస్యం ఎంతేమీ కాదని శ్రీ స్వరణ్‌సింగ్ అన్నారు.

[illegible] డిపార్టుమెంటు భోజన, ఫలహారశాఖ పని తృప్తికరంగానే ఉన్నదని ఆయన ప్రకటించారు.

సూర్యకాంత్ సెంట్స్, హెయిరాయిల్స్, బ్రిలియన్‌టైన్ & టాల్కంపౌడరు.

సంగ్రహ ప్రకటనలు

పోయినది

ది 21—2—'63 న గుడివాడ బస్సు స్టాండులో వా ఎస్ ఎస్ ఎల్ సి (రిజిస్టరు నెం. 26796-సి) పుస్తకం పోయింది దొరికిన వారు తెలిపినచో బహుమతి ఇవ్వబడును సూరిశెట్టి వెంకటరత్నం, కేరాఫ్ శ్రీ పి తాతయ్య, కట్సుర్ గులాంవీధి విజయవాడ—1

అమ్మకము

శ్రీ రంజమైన, ఆకర్షణీయమైన డిజైన్లు గల వివాహ ఆహ్వాన పత్రములు, ఫొటో ప్రాసెస్‌లో ముద్రింపబడినవి, అమ్మకమునకు సిద్ధముగా ఉన్నవి. డీలర్లకు మంచికమీషను, లాభములు, వివరములకు ఇంగ్లీషులో వ్రాయండి

GNANAM PICTURE MART,
P.B No 143, Sivakasi

ట్రెయినింగు

మంచి ఉద్యోగ అవకాశములుగల, అసిస్టెంటు స్టేషను మాష్టర్లుగను, టెలిగ్రాఫిష్టులుగను, టెలిఫోన్ ఆపరేటర్లుగను, ట్రయినింగ్ యివ్వబడును పూర్తి వివరములకు 25 న. పై. పంపవలయును

A. T & W T COLLEGE,
Pothurivarithota, Guntur-1.

నోటీసు

ఒంగోలు సబ్ కోర్టులో
ఓ ఎస్ 71/55

శిష్ట్ల హనుమయ్య వగైరా—వాదులు.
ఉటూరి పార్థసారధివగైరా—ప్రతివాదులు
భూశిపాళ్ల హనుమయ్య — మేనేజింగు ట్రస్టీ

మువ్వవరం గ్రామం (ఒంగోలు తాలూకా) లోని సిద్ధప్పకుంట, మాన్యములకు లోగడ ట్రస్టీ అగడువు తీరిపోయినందున ట్రస్టీలుగా వుండదలచినవారు తే. 28—2—63 ది. 11 గంటలలోపల పై కోర్టువారికి పిటీషనులు పెట్టుకో వలసినదిగా ప్రకటించడమైనది తాయిదా 28—2—63.

లక్కరాజు రాధాకృష్ణమూర్తి,
మేనేజింగు ట్రస్టీ తరవు అడ్వకేటు, ఒంగోలు

నోటీసు

లింగసముద్రం (?) కొండ పంచాయతి
1963—64 వ సం. పేల్చు

లింగరాయకొండ పంచాయతి ఆధీనములోగల బస్‌స్టాండు, దినసరి మార్కెట్టు, కార్టు స్టాండు, మరియు ఎరువుల యాలములు తేదీ 1—4—1963 మొదలు 31—3—1964వ సం.వరకు ఫీజు వసూలు చేసుకొను హక్కును ఈ క్రింద సంతకము చేయబడిన వారిచేగాని లేక వారి అనుమతి పొందిన వారిచేగాని పదరు పంచాయితి ఆఫీసులో తారీఖు 11గం.లకు 11—3—1963 తేదీన బహిరంగముగా యాలములు వేయబడును, పాటదారులు సెక్యూరిటీ డిపాజిట్లు చెల్లించవలెను పాల్గొనదలచిన ఇతర విషయములు ఆఫీసు పనిచేయు కాలములో తెలుసు కొనవచ్చును.

పి. గోపాలస్వామి, కార్యనిర్వాహణ అధికారి,
లింగసముద్రం కొండ పంచాయితి, నెల్లూరుజిల్లా.

టెండరు నోటీసు

చిత్తూరు టెక్స్‌టైల్స్, లిమిటెడ్,
బంగారిపాళ్యం, చిత్తూరు జిల్లా

చిత్తూరుజిల్లా బంగారిపాళ్యంలోస్పిన్నింగ్‌మిల్లు బిల్డింగుల నిర్మాణమునకు సీల్డు టెండర్లు కోరబడుతున్నవి. ఉక్కు (స్ట్రక్చర్లు, ఉక్కు ట్రస్సులు,రూఫింగు,తలుపులు, కిటికీలు, మినహా పనియొక్క మొత్తపు షుమారు విలువ రు 2,50,000 లు రు. 500 లు ధరావతు డిపాజిట్టుగ పంపవలసి యుండును. ఈ మొత్తము గెలుపొందని టెండరుదార్లకు టెండర్లు పరిష్కారము పిమ్మట వారము దినముల లోపున వాపసు చేయబడనై యుండును గెలుపొందిన టెండరుదారు అగ్రిమెంటు చేసుకొనుటకు పూర్వము పని యొక్క అంచనా వేయబడిన విలువ లో 2 న్నర శాతం కు సమమైన మొత్తము అదనపు సెక్యూరిటీ ధరావతుగ చెల్లించవలెను. ఈ మొత్తము పని సంతృప్తికరముగ పూర్తి చేయబడి, అకౌంటు పరిష్కారమైనప్పుడు వాపసు చేయబడనై యుండును.

టెండరు డాక్యుమెంట్లు రు. 10 లు (వాపసు చేయబడదు.) రొక్కముగాగాని, మనీయార్డరు ద్వారా గాని, చెల్లించి, చిత్తూరు ఎస్ పి. సి బిల్డింగ్స్, చిత్తూర్ టెక్స్‌టైల్స్ లిమిటెడ్ ఆఫీసు మేనేజరు వద్దనుంచి ది 9—3—1963 సా 4 గం. వరకు కొనుక్కొనవచ్చును టెండర్లు రొక్కముగాగానీ, చిత్తూరు టెక్స్‌టైల్స్ లిమిటెడ్ పేరట డిమాండు డ్రాఫ్టుగాని చెల్లింపబడిన ధరావతు సొమ్ము డిపాజిట్టు చేర్చి పంపబడవలెను. టెండర్లు ది 12—3—1963 సా. 3 గం ల వరకు తీసుకొనబడి అదే రోజున తెరువబడును. టెండరు సీలువేసిన కవరులో కవరుమీద "బంగారిపాళ్యం స్పిన్నింగు మిల్లు బిల్డింగుల నిర్మాణమునకు టెండరు" అని వ్రాసి చిత్తూర్ టెక్స్‌టైల్స్ లిమిటెడ్ మానేజింగు ఏజంట్లకు అడ్రసు చేసి పంపవలెను.

ఎన్ పి సి నాయుడు,
ఫర్ ఎస్. పి. సి అండ్ కంపెనీ,
మానేజింగు ఏజంట్లు, చిత్తూరు
టెక్సటయిల్స్ లిమిటెడ్.

శ్రీశుభకృత్‌నామ సంవత్సర
ఫాల్గుణ శుద్ధ చవితి
1963 ఫిబ్రవరి 27, బుధవారం
శుద్ధ చవితి రా 7—00 వరకు
రేవతి ఎ ఎ—17 వరకు
వర్జ్యం లేదు

ఆత్మభావన

ఆద్భుతమైన ఆత్మభావనే మన కిప్పుడు ఆవశ్యకమైన ఏతం ఆత్మయొక్క అఖండ శక్తిని, అఖండ దార్ఢ్యాన్ని, అఖండ పవిత్రతను, శాశ్వత పరిపూర్ణతను మనం అనుభూత మొనర్చు కోవాలి నాకొక బిడ్డవుంటే అది పుట్టినది మొదలు 'నీవు బ్రహ్మమవు' అని దానికి నూరి పోస్తాను

— శ్రీ వివేకానంద

ఆంధ్రప్రభ
1963 ఫిబ్రవరి 27, బుధవారం

విద్యుత్పథకాల సమన్వయం

భారత దేశంలో విద్యుచ్ఛక్తి ఉత్పాదన నేడు ఒక తీరుగా సాగడం లేదు. అవకాశాన్నిబట్టి, తాహతునుబట్టీ వివిధరాష్ట్రాలు తమ తంటాలు తాము పడి విద్యుదుత్పాదన చేసుకుంటూ వున్నవి. దీని ఫలితంగా విద్యుదుత్పాదన యందు కొన్ని రాష్ట్రాలు ముందంజ వెయ్యడం, కొన్ని వెనుకబడిపోవడం అనివార్య మయింది. వెనుకబడిన రాష్ట్రాలు ముందుకు రావాలని పెనుగులాడుతూ వుండగా, ముందున్న రాష్ట్రాలు ఇంకా ముందుకు పోవాలని ఉత్సహిస్తున్నాయి. ఈ పరిస్థితిలో, ఒకవంక ఖర్చులో కలిసి వచ్చి, వివిధప్రాంతాల అభివృద్ధితోపాటు మొత్తం దేశానికంతకీ ఉపయోగపడగల సమగ్ర పథకాన్ని రూపొందించడం ఎలాగనే సమస్యకు విశేషప్రాధాన్యం రావడం సహజం

చైనా దండయాత్ర పరితంగా దేశాని కేర్పడిన ఉపద్రవం దృష్ట్యా, అటు రక్షణ పరిశ్రమల సత్వరాభివృద్ధి కొరకే కాక వాటికి ఆధారభూతమైన సామాన్య ప్రణాళికా నిర్వహణం కొరకుకూడా దేశంలో విద్యుచ్ఛక్తి ఉత్పాదన అతివిస్తారంగా పెరగవలసిన ఆవశ్యకత ఏర్పడింది. ఏ రాష్ట్రానికా రాష్ట్రం విడివిడిగా తమకు వీలైన పథకాలు తాము నిర్వహించుకుంటూ పోయినందువల్ల ఈ లక్ష్యం నెరవేరదు. ఈ పథకాల నన్నిటినీ సమన్వయపరచి సమగ్రమైన ఒక బృహత్పథకంలో వాటిని ఇమిడ్చే ప్రయత్నంకూడా జరిగితే, పొదుపరితనానికి మంచి అవకాశ మేర్పడి, అల్పతర వ్యయంతోనే అధికతర ప్రయోజనాలు సాధించ వీలౌతుంది. పెట్టుబడులకు ఎంతెంత ధనమైనా చాలక వెతుకులాడుకోవలసివస్తూవున్న ప్రస్తుత క్లిష్ట పరిస్థితులలో ఇది యెంతగా కూడివస్తుందో ప్రత్యేకించి వివరించవలసిన పని లేదు.

ఈ కారణంచేతనే మొన్న న్యూఢిల్లీలో సమావేశమై ఈ విషయం చర్చించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విద్యుత్పథక నిర్వహణ కోవిదులు సమగ్రమైన అఖిలభారతబృహత్పథకం క్రమేణా రూపొందడానికివీలుగా దేశాన్నంతనీ ఏడుమండలాలుగా విభజించి. ఆయా మండలాలలో విద్యుత్పథకాలను సుసంఘటితం చేసే బాధ్యతను మాండలిక వ్యవస్థలకు అప్పగించాలని సూచించినట్లు తెలుస్తున్నది. పశ్చిమ పర్వతమండలం,తూర్పు పర్వత మండలం, సాత్పురా పర్వత మండలం, పశ్చిమ హిమాలయ మండలం, మధ్య హిమాలయ మండలం, తూర్పు హిమాలయ మండలం, ఈశాన్య పర్వతమండలం—అనే పేరులతో ఈ విభజనం చేయబడింది.

పశ్చిమ పర్వతమండలంలో కేరళ, మైసూరు, మద్రాసురాష్ట్రాలతోపాటు దక్షిణాంధ్రప్రాంతాన్ని చేర్చి, తూర్పు పర్వత మండలంలో ఉత్తరాంధ్రం, దక్షిణ ఒరిస్సా, తూర్పు మహారాష్ట్రం, దక్షిణ మధ్యప్రదేశ్ ప్రాంతాలను చేర్చారు. ఆంధ్రప్రదేశం ఈ విభజనలో రెండు మండలాల లోనికి చేరుతున్నమాట వాస్తవమే. కాని, రాష్ట్రప్రభుత్వాల అనుమతితోనే ఈ మండల వ్యవస్థలు స్థాపించబడుతాయనీ, రాష్ట్ర ఎలక్ట్రిసిటీ బోర్డులకు వాటిలో ప్రాతినిధ్యం ఉంటుందనీ, కేంద్ర ఎలక్ట్రిసిటీ అధికారవ్యవస్థ ఆధ్వర్యాన జాతీయ దృక్పథంతో ఆయా మండలాలలో విద్యుత్పథకాల సమన్వయం జరగగలదనీ సూచించబడింది. ప్రాంతీయ ప్రయోజనాలకు భంగంకలగని విధంగా ఈ సమన్వయం జరగవలసివుంటుందని ఇక్కడ ప్రత్యేకంగా నొక్కి చెప్పవలసివున్నది. లేనియెడల వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి కిది ప్రతిబంధకంగా పరిణమించవచ్చు

పైన చెప్పినరీతిగా పశ్చిమ పర్వతమండలాన్ని ఏర్పాటుచేసి విద్యుదుత్పత్తిపథకాలను సమన్వయపరచడంవల్ల ఈ తృతీయ ప్రణాళికాకాలంలోనే 265 మెగావాట్ల విద్యుదుత్పాదకశక్తి కూడివచ్చి రు.22.73 కోట్ల పెట్టుబడి, రు. 2.60 కోట్ల పాలీనా నిర్వహణవ్యయం కలిసిరాగలదని అంచనా వేయబడింది. అలాగే తూర్పు హిమాలయ మండలం లోనూ 350 మెగావాట్ల విద్యుదుత్పాదకశక్తి, రు. 27.15కోట్ల పెట్టుబడిఖర్చు, రు 4.5 కోట్ల నిర్వహణ వ్యయం కలిసి రాగలదట. ఇటువంటి పొదుపు ఉద్యమాలే ఇప్పుడు ముఖ్యంగా చేపట్టవలసినవి

కిరోసిన్ వాడకంలో పొదుపు అత్యవసరం

ప్రజలకు కేంద్రమంత్రి శ్రీ మాళవియా విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26 —

దేశంలో ఇప్పుడు కిరసన్‌ఆయిల్ పరిస్థితి మెరుగు అయిందనీ, దేశీయంగా ఎక్కువ కిరసన్‌ఆయిల్ ఉత్పత్తి అవుతున్నదనీ, ప్రజలు ఎక్కువగా పొదుపు చెయాలనీ ముఖ్యంగా వంటలకు కిరసన్ ఆయిల్ వాడకం మానివేసి విదేశ మారకద్రవ్యం లభించేందుకు తోడ్పడాలనీ, కేంద్రప్రభుత్వ గనులు. ఇంధనశాఖ మంత్రి శ్రీ కె డి మాలవీయ నిన్నరాత్రి ఆకాశవాణి ఢిల్లీకేంద్రంనుంచి 'కిరసన్ ఆయిల్, విద్యుచ్ఛక్తి పథకాలలో పొదుపు' అనే విషయంపై ప్రసంగిస్తూ ప్రజలకు విజ్ఞప్తి చేశారు

దేశంలో ఎక్కువగా నూనెశుద్ధి కర్మాగారాలను స్థాపించడంతో కిరసన్ ఆయిలు ఎక్కువగా ఉత్పత్తి అవుతున్నదనీ, అయితే, యింకా కొంతవరకు మనం విదేశాలనుంచి దిగుమతి చేసుకోవలసివున్నందున విదేశ మారకద్రవ్యం ఖర్చు అవుతున్నదనీ శ్రీ మాళవియ తన ప్రసంగంలో అన్నారు

ఆయన యింకా ఇలా అన్నారు.

"ప్రభుత్వ రంగంలో నూనెశుద్ధి కర్మాగారాల స్థాపనకు బృహత్ ప్రణాళికను ప్రారంభించాం అలాంటి కర్మాగారాలలో మొట్టమొదటిది గౌహతిలో సంవత్సరం క్రిందట స్థాపించాం అక్కడ ఏడాదికి 1,05,000 టన్నుల కిరసన్ ఆయిలు ఉత్పత్తి అవుతుంది ఈ ఏడాది ముగిసేనాటికి ఇలాంటివే మరికొన్ని కర్మాగారాలను ప్రభుత్వం స్థాపించనున్నది అప్పుడు పరిస్థితి మెరుగు అవుతుంది. అయినా, ప్రజలు కిరసనాయిల్ వాడకాన్ని తగ్గించుకోకపోతే పరిస్థితి ఎప్పుడూ ఇలాగే వుంటుంది దాని ఫలితంగా చెప్పకోతగినంత విదేశీ మారకద్రవ్యం ఖర్చు అవుతుంది ఇప్పుడు మనం కిరసన్ ఆయిల్ మీద ఖర్చుపెట్టే టంత విదేశ మారకద్రవ్యం మరే యితర పెట్రోలియం వస్తువులమీద ఖర్చుచేయడం లేదు

చివరకు తన ప్రసంగాన్ని ముగిస్తూ, ఆయన ఇలా విజ్ఞప్తి చేశారు మీరు ఒక లీటరు కిరసనాయిల్‌ను ఒకయూనిట్ విద్యుచ్ఛక్తిని పొదుపు చేస్తే అది స్వర్ణదానంతో సమానం కాగలదు''

"గుల్హాతీ నివేదికను ప్రకటించాలి"

ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం తీర్మానం

హైదరాబాద్, ఫిబ్రవరి 26 — ఆంధ్రప్రదేశ్ రైతుసంఘ కార్యవర్గం మొన్న ఇక్కడ సమావేశమయి గుల్హాతీ నివేదికను ప్రకటించాలని తీర్మానించింది

పోచంపాడు, శ్రీశైలం ప్రాజెక్టులను వెంటనే అమలు పరచాలనీ, నాగార్జునసాగర్ ప్రాజెక్టు ద్వితీయ దశకు సంబంధించిన కార్యక్రమాన్ని అమలు పరచాలనీ, కోరింది.

అదనపు భూమిశిస్తు చట్టాన్ని సవరించాలనీ, మధ్యనిషేధాన్ని రద్దుచేయాలనీ, జమీందార్లకు పరిహారం చెల్లింపు వాయిదా వేయాలనీ, మరొక తీర్మానంలో రాష్ట్రప్రభుత్వాన్ని సమావేశం అర్థించింది

34 కొత్త సమితుల ఏర్పాటు

రాష్ట్రప్రభుత్వ నిర్ణయం

హైదరాబాద్, ఫిబ్రవరి 26 — 1963 ఏప్రియల్ 1వ తేదీనుంచి వివిధ బ్లాకులలో 34పంచాయతీ సమితులన ఏర్పాటుచేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఒక ప్రకటన చేసింది సంగం,చింతాడ, తెర్లాం(శ్రీకాకుళంజిల్లా), భోగపురం, శృంగవరపుకోట, అనంతగిరి, గంపరాయి, గంగరాజ మడుగు (విశాఖపట్నం)రాజోలు, రాజబొమ్మంగి (తూ గోదావరిజిల్లా) వీరవాసరం (ప గోదావరి జిల్లా) కూచిపూడి, తోట్లవల్లూరు(కృష్ణా), భట్టిప్రోలు,పెద్దకాకాని(గుంటూరు),రాపూరు, గుడ్లూరు(నెల్లూరు), పుంగనూరు, పలమనేరు (చిత్తూరు) తాడిపత్రి, పామిడి (అనంతపూర్) కోయిలకుంట్ల(కర్నూలు)దేహగాన్(అదిలాబాద్) జమ్మికుంట, మాతలపూర్ (కరీంనగర్), అల్లదుర్గ్ (మెదక్), వొడికొండ (వరంగల్),నగరం, తురకపల్లి (నల్గొండ), ఎల్లెందు, కూసరం (ఖమ్మం), మక్తల్(మహబూబ్‌నగర్‌జిల్లా)

ఆంధ్ర గీర్వాణపీఠంలో అక్రమాలు

ప్రభుత్వంచే దేవాదాయచట్టం అమలు

హైదరాబాద్, ఫిబ్రవరి 26 — పశ్చిమ గోదావరి జిల్లాలోని కొవ్వూరులో గల "ఆంధ్ర గీర్వా విద్యాపీఠంకు" ఆంధ్రప్రదేశ్, ఆంధ్రప్రాంతం(దేవాదాయ, ధర్మాదాయచట్టం నిబంధనలను 1951) వర్తింపచేస్తూ, రాష్ట్ర ప్రభుత్వం నేడు గజెట్‌లో ప్రకటన చేసింది

ఈ విద్యాపీఠం పరిపాలనలో అక్రమాలు వున్నాయనివచ్చిన ఫిర్యాదుల కారణంగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవలసివచ్చింది.

సహకార వ్యవసాయ క్షేత్రాలకు ప్రభుత్వ బంజర్లు కేటాయింపు

న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 26 — సహకార వ్యవసాయ క్షేత్రాలకు, ప్రభుత్వ బంజరు భూములను, భూకమతాల గరిష్ఠ విధింపువల్ల వచ్చిన అదనపు భూములను కేటాయించడానికి ఏడు రాష్ట్ర ప్రభుత్వాలు అంగీకరించాయి కేరళ, గుజరాత్, మధ్యప్రదేశ్, కాశ్మీర్, ఒరిస్సా పశ్చిమ బెంగాల్, అస్సాంలు, వాటికి ప్రాధాన్యం యివ్వాలని పైవిధంగా నిర్ణయించుకొన్నాయి.

అయితే పంజాబ్‌లో సమష్టి వ్యవసాయ క్షేత్రాలకు పనికివచ్చే ప్రభుత్వ బంజర్లు లేవు కాని, భూకమతాల గరిష్ఠవిధింపు చట్టంవల్ల కొంతవరకు అదనంగా భూమి లభిస్తుంది.

కాశ్మీర్, గుజరాత్‌లు బంజర్లను అదనపు భూములను వ్యవసాయ క్షేత్రాలుగా మార్చడానికి ప్రత్యేక పథకాలను రూపొందించాయి.

సహకార వ్యవసాయశాఖలను ఏర్పాటు చేసిన ఆంధ్ర, మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్ ప్రభుత్వాలు, ఇదేవిధంగా బంజరులను, అదనపు భూములను సమష్టి వ్యవసాయ క్షేత్రాలకు కేటాయించగలవని ఆశింపబడుతున్నది రాజస్థాన్ ప్రభుత్వం సహకార వ్యవసాయక్షేత్ర సలహా సంఘాన్ని నియమించింది సహకార వ్యవసాయక్షేత్ర పథకాన్ని అమలు జరపడానికి ఒరిస్సా ప్రభుత్వం ఒక ఉపసంఘాన్ని నియమించింది

ప్రభుత్వ బంజరు భూములను, అదనపు భూములను వ్యవసాయ క్షేత్రాలకు కేటాయించవలసినదిగా, జాతీయ సహకార వ్యవసాయక్షేత్ర సలహాసంఘం సిఫారసులను పురస్కరించుకొని పైవిధంగా రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయించుకొన్నాయి.

అమెరికాలో ఆర్థికమాంద్యం

ప్రెసిడెంట్ కెన్నెడీ హెచ్చరిక

వాషింగ్టన్, ఫిబ్రవరి 26 — ప్రెసిడెంట్ కెన్నడీ నిన్న యిక్కడ అమెరికన్ బ్యాంకర్లసంఘం సమావేశంలో ప్రసంగిస్తూ, దేశంలో ఆర్థికమాంద్యం సంభవించగల ప్రమాదాన్ని గురించి తీవ్రంగా హెచ్చరించారు.

ఈ ప్రమాదందృష్ట్యా, ఈ యేదాది పన్నుల సంస్కరణ కార్యక్రమానికి కాంగ్రెసు ఆమోదం పొందడానికై సాగిస్తున్న యత్నాలను ప్రభుత్వం విరమించవచ్చునని, దానికి బదులు పన్నులలో స్వల్పమైన కోతను అంగీకరించవలసిందిగా కాంగ్రెసును కోరవచ్చునని, ప్రెసిడెంట్ కెన్నడీ అన్నారు.

హిందుస్థాన్ ఎయిర్‌క్రాఫ్ట్ సంస్థకు రు 73·08 లక్షలు నికర లాభం

లోకసభలో వార్షికనివేదిక సమర్పణ

న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 26:— హిందుస్థాన్ విమాన నిర్మాణ సంస్థకు 1961—62 సంవత్సరంలో రు 73 08 లక్షల నికర లాభం వచ్చింది. అంతకుముందు సంవత్సరంలో ఈ సంస్థకు రు 61.79 లక్షలు నికరలాభం వచ్చింది

1961—62 సంవత్సరానికి సంబంధించిన ఈ సంస్థ వార్షిక నివేదికను నిన్న లోక్‌సభలో సమర్పించారు. విమానశాఖలో ఈసంస్థకు కొంత లోపం జరిగినప్పటికీ మంచి అభివృద్ధిని సాధించింది.

ఒక బ్రిటన్‌సంస్థ సహకారంతో కొన్నిరకాలైన లోహాలను ఉత్పత్తి చేసేందుకు ఈ సంస్థ కొన్ని పథకాలను పరిశీలిస్తున్నది ఈ పథకాలు త్వరలోనే ఖరారు కాగలవని ఈ నివేదికలో తెలియ చేయబడింది.

టాంకర్‌కు అగ్నిప్రమాదం

హేగ్, ఫిబ్రవరి 26 — నిన్న ఒక బ్రిటిష్ టాంకరుతో ఢీకొనడంవల్ల అగ్నిప్రమాదానికి గురి అయిన సనామెరియన్ టాంకర్‌లోని ఏన మండుగురు నావికులు కనుపించటంలేదని తెలియవస్తున్నది టాంకరుకు చెందిన మూడవ ఇంజనీయర్ మరొక ఉద్యోగి అగ్నిమంటలకు ఆహుతి అయ్యారు మొదటి ఇంజనీర్ కనిపించటం లేదు మంటలు 150 అడుగుల ఎత్తున వ్యాపించాయి బ్రిటిష్‌నౌకలోనివారెవరూ గాయపడ లేదు

సాలార్‌జంగ్ మ్యూజియం

హైదరాబాద్, ఫిబ్రవరి 26 — నవాబ్ సాలార్‌జంగ్ (111) వర్ధంతి కారణంగా మార్చి రెండవ తేదీన సాలార్‌జంగ్ మ్యూజియం వ రాసి వేయబడుతుంది

ఢిల్లీ, ఫిబ్రవరి 25 — దేశంలో ఈయేడు గోధుమ ఉత్పత్తి నిరుటికంటె దాదాపు ఏడు లక్షల టన్నులు అధికంకావచ్చునని తెలుస్తున్నది.

రాజస్థాన్‌లోని ప్రభుత్వోద్యోగుల పదవీ విరమణ వయస్సు

55 సంవత్సరాలనుంచి 58 కి పెంచడానికి ప్రభుత్వ నిర్ణయం

జైపూర్, ఫిబ్రవరి 26.— రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల పదవీ విరమణ వయస్సును 55సంవత్సరాలనుంచి 58 సంవత్సరాలకు పెంచడానికి తన ప్రభుత్వం నిర్ణయించినదని రాజస్థాన్ గవర్నరు శ్రీ సంపూర్ణానంద్ నిన్న రాష్ట్ర శాసనసభ బడ్జెట్టుల సమావేశాన్ని ప్రారంభిస్తూ అన్నారు

విజయవాడ లయన్స్‌క్లబ్ చార్టరు దినోత్సవాలు

శిశుప్రదర్శన ఏర్పాటు : మార్చి 3 న రాష్ట్ర గవర్నరుచే బహుమతుల ప్రదానం

విజయవాడ, ఫిబ్రవరి 26— విజయవాడ లయన్స్‌క్లబ్ తృతీయ చార్టరు వార్షికోత్సవాల సందర్భంగా శిశు ప్రదర్శన పోటీలు మార్చి నెల 1 వ తేదీన శుక్రవారం గాంధీనగరం హిందూ హైస్కూలు ఆవరణలో సాయంత్రం 2 నుంచి 5 గంటలవరకూ జరుగుతాయి. ఆరోగ్యవంతులైన రెండు సంవత్సరాల లోపుగల శిశువులు ఈ పోటీలలో పాల్గొనవచ్చునని లయన్స్ క్లబ్ కార్యదర్శి శ్రీ కె. సీతారామన్ తెలియజేస్తున్నారు.

చార్టర్‌దినోత్సవం మార్చి 2 వ తేదీన కృష్ణా జిల్లా రైస్ అండ్ ఆయిల్ మిల్లర్సు అసోసియేషన్ భవనంలో జరుగుతుంది క్లబ్ నిర్వహించిన పోటీలలో గెలుపొందిన వారికి మార్చి మూడవతేదీన ఆంధ్రప్రదేశ్ గవర్నరు, జనరల్ శ్రీనగేశ్ బహుమతులు ఇస్తారు

ప్రభుత్వ బస్సులలో నిలబడే ప్రయాణీకులు

హైదరాబాద్, ఫిబ్రవరి 26:—ఆంధ్ర ప్రాంతంలో ప్రభుత్వ బస్సులలో ప్రయాణీకులు నిలబడి ప్రయాణంచేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించడానికి నిర్ణయించింది. ప్రయాణీకుల రద్దీ ఎక్కువయినందున ప్రభుత్వం ఈ నిర్ణయం చేసింది

తెలంగాణా ప్రాంతంలో బస్సులలో నిలబడి ప్రయాణంచేసేందుకు ప్రభుత్వం ఇంతక్రితమే అంగీకరించింది.

మునిసిపల్ పట్టణాలలో రోడ్లపై నడిచే ప్రభుత్వ బస్సులకే ఇది వర్తిస్తుంది

రాష్ట్రంలో కలరా పరిస్థితి

హైదరాబాద్, ఫిబ్రవరి 26 — రాష్ట్రంలో దాదాపు పది జిల్లాలలో క్రిందటి జూన్ నెల నుంచి కనుపించిన కలరా ఇప్పుడు పూర్తిగా అదుపులోకి వచ్చినదని ప్రజారోగ్యశాఖ డైరెక్టరు డాక్టర్ గులాం అహమ్మద్ తెలియజేశారు

పేరేచర్లలో యోగానంద ఆశ్రమ వార్షికోత్సవం

పేరేచర్ల, ఫిబ్రవరి 26 — గుంటూరు—నర్సారావుపేట రాస్తాలోనిపేరేచర్ల రైలుస్టేషను సమీపాన నెలకొల్పబడిన శ్రీ యోగానంద ఆశ్రమ 18 వ వార్షికోత్సవం మార్చి 5 వ తేదీ నుండి మూడు రోజులు జరుగుతుంది అర్చన, హరికథ, ఉపన్యాస కార్యక్రమాలు ఉంటవని శ్రీ యోగానందస్వామివారుతెలియచేస్తున్నారు.

సింహళం నుంచి పాక్‌కు తేయాకు సప్లయ్

ఉభయదేశాల వర్తక ఒప్పందం

కరాచీ, ఫిబ్రవరి 26 — సింహళం వద్ద నుంచి పాకిస్తాన్ 10 లక్షల పౌనుల తేయాకు కొనుక్కొంటుంది ఈ మేరకు ఈ నెల 23 వ తేదీన ఉభయ దేశాలకు ఒక ఒప్పందం కుదిరింది ఉభయ దేశాలు బియ్యం, బంగాళా దుంపలు, కొబ్బరి, తేయాకు, క్రయ విక్రయాలు ... జరిగాయి ... అని ఇచ్చిన పాకిస్తాన్ వాణిజ్యమంత్రి ప్రకటించారు.

చైనీస్ అధీనంలోవున్న భారతీయ ఖైదీలు

పెకింగ్‌కు రెడ్‌క్రాస్‌సంస్థ సూచన

జెనీవా, ఫిబ్రవరి 26 — చైనా — ఇండియాలమధ్య యుద్ధముల జరిగిన సంఘర్షణలో ఖైదీలుగా పట్టుబడిన భారతీయ సైనికులను అమ ప్రతినిధులు కలిసి కొండానికి అవకాశమివ్వవలసినదిగా రెడ్‌క్రాస్‌సంస్థ అంతర్జాతీయసంఘం నేడు చైనీస్ ప్రభుత్వాన్ని మరొకసారి అభ్యర్థించింది

ఈ అభ్యర్థన కమిటీ బులెటిన్‌లో ప్రకటించబడింది రెడ్‌క్రాస్‌సంస్థ అంతర్జాతీయ కమిటీఅధ్యక్షుడు చైనీస్ ఉపప్రధాని, విదేశాంగమంత్రి అయిన మార్షల్ చెన్‌యికి లేఖ వ్రాస్తూ భారతీయ ఖైదీలనుకలుసుకొనడానికి అనుమతించవలసినదిగా కోరారని ఈ బులెటిన్ అప్పుడే భారతీయ ఖైదీల ఆదరణ విషయంలో తమ ప్రభుత్వం అన్నివిధాల శ్రద్ధ వహిస్తున్నదనీ, ఖైదీలకు సంబంధించిన సమస్యలను చైనా ఇండియాలే స్వయంగా పరిష్కరించు కోవాలనీ చైనీస్ విదేశాంగ మంత్రి జవాబిచ్చినట్లు ఈ బులెటిన్ తెలియజేసింది

ఇండియా జాతీయ ఆదాయంలో 2 శాతం పెరుగుదల

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26 — కేంద్ర గణాంక సంస్థ నిన్న ఇక్కడ విడుదల చేసిన పదవ వార్షిక శ్వేతపత్రంలో వెల్లడించబడిన అంచనాల ప్రకారం 1961—62 లో ఇండియా జాతీయ ఆదాయం 2 1 శాతం పెరిగింది

ద్వితీయప్రణాళిక కాలంలోజాతీయ ఆదాయం పెరుగుదలకు సంబంధించి శ్వేతపత్రంలో ఈ దిగువ వివరాలు వెల్లడించబడ్డాయి

1948—49ధరలప్రకారం 1955—56లో ఇండియా జాతీయ ఆదాయం 10 480 కోట్లు నుంచి 12.750కోట్లవరకు పెరిగింది ద్వితీయ ప్రణాళిక ముగిసేనాటికి ఈ ఆదాయం 13 020 కోట్ల వరకు పెరిగింది

1948—89 ధరల ప్రకారం తలసరి ఆదాయం 1955—56 లో 267 8 రూపాయలు కాగా, 1960—61 లో 293.7 రూపాయలవరకుపెరిగింది అయితే, 1961—62లో తలసరి ఆదాయం 293 4 రూపాయల వరకు మాత్రమే ఉంది ద్వితీయ ప్రణాళికా కాలంలో తలసరి ఆదాయం మొత్తం పెరుగుదల 8.6 శాతం వరకు ఉంటుందని అంచనా వేశారు.

దాల్మియా - జైన్ కంపెనీల వ్యవహారాలు

వివియన్‌బోస్ కమిషన్ నివేదికను ప్రభుత్వం పరిశీలిస్తున్నదట

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26— వివియన్‌బోస్ కమిషన్ విచారణలో అవినీతిచర్యలకు పాల్పడినట్టుగా రుజువైనవ్యక్తులపై భారతప్రభుత్వం ఆటార్నీ జనరల్‌తో సంప్రదించి ఆయన సలహా ప్రకారం తగు చర్యలు గైకొనగలదని వాణిజ్య పరిశ్రమల శాఖమంత్రి శ్రీ కె సి. రెడ్డి నిన్న రాజ్య సభలో ప్రకటించారు

దాల్మియా — జైయిన్ కంపెనీల వ్యవహారాలపై వివియన్ బోస్ కమిషన్ సమర్పించిన నివేదికను ప్రభుత్వం పరిశీలించినదా, లేదా ? అని పలువురు సభ్యులు ప్రశ్నించిన సందర్భంలో శ్రీ కె. సి రెడ్డి పైవిధంగా తెలియజేశారు

కమిషన్ నివేదికను మొదట స్థూలంగా పరిశీలించిన అనంతరం కొన్ని ప్రత్యేక వ్యవహారాలకుసంబంధించి అందులో పేర్కొనబడినసాక్ష్య సమాచారాన్ని ప్రభుత్వం సమగ్రంగా పరిశీలిస్తున్నదని, అది పూర్తిఅయిన పిమ్మట ఆటార్నీ జనరల్ శ్రీ సి కె దఫ్తరీ సలహాను అనుసరించి నేరస్థులపై న్యాయశాస్త్రరీత్యా తగు చర్యలు గైకొనగలదని శ్రీ కె. సి రెడ్డి అన్నారు.

భవిష్యత్తులో ఇటువంటి అక్రమ చర్యలు జరుగకుండా నివారించడానికి వివియన్‌బోస్ కమిషన్ చేసిన సిఫార్సులనుకూడా ప్రభుత్వం పరిశీలిస్తున్నదని ఆయన తెలియజేశారు.

కమిషన్ నివేదికను త్వరితగతిని పరిశీలించాలని ఆటార్నీ జనరల్ శ్రీ దఫ్తరీ మద్రాస్ హైకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి శ్రీ ఎ ఎ. విశ్వనాథ శాస్త్రిని కోరారని, కమిషన్ నివేదికలో నేరస్థులుగా పేర్కొన బడినవారిపై న్యాయశాస్త్రరీత్యా గైకొనవలసిన చర్యలను గురించి సలహా యివ్వమని కూడా ఆటార్నీ జనరల్ ఆయనను కోరడం జరిగిందని శ్రీ కె సి రెడ్డి చెప్పారు. నేరస్థులపై ఎట్టిచర్యలు గైకొనేదీ ప్రభుత్వం ఎప్పుడు నిర్ణయిస్తుందని శ్రీ జయభాయ్ పటేల్ ప్రశ్నించగా, ఈ వ్యవహార మంతటినీ ఇద్దరు ప్రసిద్ధ న్యాయశాస్త్ర వేత్తల పరిశీలనకు నివేదించడం జరిగిందని శ్రీ కె సి రెడ్డి అన్నారు

దేశంలోని యితర పెద్ద వాణిజ్యసంస్థలపై కూడా ఇటువంటి విచారణ జరిపించడానికి ప్రభుత్వం సంకల్పించినదా అని శ్రీ నరేన్‌ఘోష్ ప్రశ్నించారు.

శ్రీ కె సి రెడ్డి దానికి సమాధానం చెబుతూ, ప్రభుత్వానికి ప్రస్తుతం అటువంటి ఉద్దేశ్యమేదీ లేదనీ, కంపెనీల చట్టాన్ని అమలు పరిచే టప్పుడు ఏ పరిస్థితిలో నైనా అక్రమమైన పనులు జరుగుతున్నట్లు ప్రభుత్వ దృష్టికి వస్తే ఎట్టి చర్యలు గైకొనేదీ ప్రభుత్వం అప్పుడు ఆలోచించవలసి వుంటుందని వివరించారు.

దేశంలోని వివిధ ప్రాంతాల్లో మశూచికం

వ్యాపించడంపట్ల కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ స్థాయీ సంఘం ఆందోళన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26:—

దేశంలోని వివిధ ప్రాంతాలలో మశూచికం అంటువ్యాధిరూపంలో వ్యాపించినదని వస్తున్న వార్తలపట్ల కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ, ఆరోగ్యానికి సంబంధించిన స్థాయీ సంఘం నిన్న ఇక్కడ తీవ్రమైన ఆందోళనను వెలిబుచ్చింది.

ఆరోగ్యానికి సంబంధించిన కాంగ్రెసు పార్లమెంటరీపార్టీ స్థాయీసంఘం నిన్న ఇక్కడ సమావేశమైంది

మైసూరు, గుజరాత్, పంజాబ్ రాష్ట్రాలలో ముందుగానే టీకాలువేసే కార్యక్రమాన్ని చేపట్టినందువల్ల, ఆ రాష్ట్రాలలో మశూచికం సోకిన సంఘటనలు కొంతవరకులేదని కేంద్ర ఆరోగ్యమంత్రిణి శ్రీమతి సుశీలానయ్యర్, స్థాయీసంఘం సభ్యులకు తెలియజేశారు మశూచిక వ్యాప్తికిగల కారణాలలో, మతసంబంధమైన అభ్యంతరాలు చెబుతూ ప్రజలు టీకాలు వేయించుకోడంలో తగినంత ఉత్సాహం చూపకపోవడం ఒకటి అని ఆమె అన్నారు. గ్రామ పంచాయతీలద్వారా, తదితర సంస్థలద్వారా ప్రజలను విద్యావంతులుగా చేయడం అవసరమని ఆమె తెలియజేశారు గ్రామీణ ప్రాంతాలలో వివిధ సంస్థల కార్యకలాపాలకు సమన్వయపరచవలసిన ఆవశ్యకత కుందనికూడా ఆమె నొక్కి చెప్పారు

టీకాలు వేసే కార్యక్రమం, గ్రామీణ జనాభాలో 40 శాతం మేరకే పరిపోగలదని ఆమె అన్నారు

అలహాబాద్ యూనివర్సిటీ విద్యార్థి యూనియన్ కార్యదర్శి నిరాహారదీక్ష

విద్యార్థుల కోర్కెలు తీర్చవలసిందిగా కోరుతూ

అలహాబాద్, ఫిబ్రవరి 26 — అలహాబాద్ యూనివర్సిటీ విద్యార్థుల యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ సత్యదేవ్ త్రిపాఠి, విద్యార్థుల కోర్కె లను గురించి ఒత్తిడి తేవడానికై, యూనివర్సిటీ వైస్—ఛాన్సెలర్ కార్యాలయం ముందు నిన్న నిరాహారదీక్ష ప్రారంభించారు

విద్యార్థుల కోర్కెలు ఇవి (1) ఆలస్యంగా చేర్చుకోబడిన విద్యార్థుల హాజరుపట్టీ విషయంలో వారు ఏనాడు చేరారో, ఆనాటినుంచే రోజులు లెక్క కట్టాలికాని, కళాశాలలు తెరిచినప్పటినుంచి కాదు (2) నిర్ణీత తేదీనాటికి పరీక్ష రుసుము చెల్లించని మాజీ విద్యార్థులను, పరీక్ష రుసుము చెల్లించిన పిదప వారు పరీక్షకు కూర్చోడానికి అనుమతించాలి (3)50 శాతం మేరకు హాజరుపట్టీ ఉన్నవారిని పరీక్షకు కూర్చోడానికి అనుమతించాలి.

విశ్వవిద్యాలయంలో సరైన వాతావరణం నెలకొనడానికి, యధావిధిగా కార్యకలాపాలు కొనసాగడానికి విద్యార్థులు తమతో సహకరించాలని విశ్వవిద్యాలయ వైస్—ఛాన్సెలర్ డాక్టర్ బలభద్రప్రసాద్, ఒకప్రకటనద్వారా విద్యార్థులకు విజ్ఞప్తి చేశారు. అంతే కాని విశ్వవిద్యాలయాన్ని మూసివేసే పరిస్థితులను కల్పించవద్దని ఆయన కోరారు

విద్యార్థుల కోర్కెలను గురించి ప్రస్తావిస్తూ, వాటి విషయమై విశ్వవిద్యాలయ కార్యవర్గ సమితి మార్చి 2 వ తేదీన సమావేశమై పరిశీలించగలదని ఆయన తెలియజేశారు. నిరాహార దీక్ష విరమించుకోవలసినదని, దానివలన సమస్య పరిష్కారం కాజాలదని ఆయన అభ్యర్థించారు.

కేంద్రమంత్రి కె సి. రెడ్డితో ఐక్యఅరబ్ రిపబ్లిక్ మంత్రి సమావేశం

న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 26 — ఐక్య అరబ్ రిపబ్లిక్ వార్తాసంబంధాల మంత్రి శ్రీ ముస్తఫా ఖాలిక్, నిన్న ఇక్కడ కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రి శ్రీ కె సి. రెడ్డిని కలుసుకుని సంభాషణలు జరిపారు

ఈజిప్టు రైల్వేల డైరెక్టర్ జనరల్ శ్రీ మహమ్మద్ అబ్దుల్ సలాం, నౌకా రవాణా శాఖ డైరెక్టర్ జనరల్ శ్రీ మహమ్మద్ ఐ శోభీలు కూడా ఈ సమావేశానికి హాజరైనారు

భారత — ఈజిప్టు దేశాలమధ్య, పారిశ్రామిక, శాస్త్రీయ విజ్ఞాన, వర్తక రంగాలలో సహకారానికిగల అవకాశాలను గురించి ఐక్య అరబ్ రిపబ్లిక్ మంత్రి చర్చలు జరిపారని తెలుస్తున్నది

మంత్రి శ్రీ ముస్తఫా ఇదివరకే కలకత్తా, మద్రాసు, బెంగుళూరు నగరాలలో పర్యటించి వచ్చారు. భారతదేశంలో పారిశ్రామిక రంగంలో సాగుతున్న అభివృద్ధి తమకెంతో సంతృప్తిని కలిగించిందని ఆయన తెలియజేశారు.

యావజ్జీవ కారాగారవాసశిక్ష హైకోర్టుచే ఖాయం

హైదరాబాద్, ఫిబ్రవరి 26 — మహమ్మద్ లతీఫ్ ఉద్దీన్‌కు మెదక్ సెషన్సుజడ్జి విధించిన యావజ్జీవ కారాగారవాస శిక్షను హైకోర్టు ఖాయపరిచింది హైకోర్టు డివిజన్ బెంచిలో న్యాయమూర్తి శ్రీ జగన్మోహనరెడ్డి, న్యాయమూర్తి శ్రీ నరసింహం క్రిమినల్ అప్పీలును కొట్టివేశారు క్రిందికోర్టు విధించిన శిక్షను ఖాయపరిచారు

భీమడోలు పంచాయతీ సమితి నిధి సేకరణ

తాడేపల్లి ... ఫిబ్రవరి25 — భీమడోలు ... 19,0... రూపాయలు ... జాతీయ రక్షణనిధి ... ఏయాలు చేసింది మధ్యతరగతి ప్రజలే విరాళాలు ... ముందుకు వస్తున్నారు.

స్వర్ణకారులకు ఉద్యోగావకాశాలు

కలిగించడం సాధ్యంకాదని శ్రీ మురార్జీ అభిప్రాయం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25 —స్వర్ణకారులకు ఉద్యోగసౌకర్యాలను కలిగించవలెననే సూచనను నేడు రాజ్యసభలో ఆర్థికమంత్రి శ్రీ మురార్జీదేశాయ్ త్రోసిపుచ్చారు. దేశంలోఉన్న నిరుద్యోగులందరికి ఉద్యోగాలు చూపించే దశకు ఘనం యింకా చేరుకొనలేదని ఆయన అన్నారు

మంగళసూత్రానికి 14క్యారెట్లకు మించిన వన్నెగల బంగారాన్ని అనుమతించాలని శ్రీ మణి సూచించగా ఒకదానికి యిలా మినహాయింపులు యిచ్చినట్లయితే ఈ మినహాయింపును ఆసరా తీసుకొని, నిబంధనలన్నిటిని ఉల్లంఘించే ప్రమాదము కలుగుతుందని శ్రీ మురార్జీ అన్నారు.

బంగారం కంట్రోలు స్వర్ణకారులకునష్టదాయకం

శ్రీ తెన్నేటి విశ్వనాథం విమర్శ

హైదరాబాద్, ఫిబ్రవరి 25 — బంగారం కంట్రోలు ఉత్తర్వు యుద్ధ కృషికి సహాయ్యం తోడ్పడదనీ, అయితే అది స్వర్ణకారులను శాశ్వతంగా రూపుమాపగలదనీ శ్రీ తెన్నేటి విశ్వనాథం నేడు ఇక్కడ పేర్కొన్నారు.

లక్షలాది స్వర్ణకారుల బాధలను కేంద్ర ఆర్థిక మంత్రి నిర్లక్ష్యంగా చూస్తున్నారని, స్వర్ణకారులు శతాబ్దాల తరబడి వారి ప్రతిభను స్వర్ణాభరణాలపై ప్రదర్శించారని, 14 క్యారట్ల బంగారం స్వర్ణకారులకు వృత్తి కల్పించదని నూటికి 95 మంది స్వర్ణకారులు క్రొత్త యంత్ర సామగ్రిని కొనలేని స్థితిలో వున్నారని సామాన్య స్వర్ణకారులు 14 కారట్ల బంగారంతో నగలు చేయలేరని శ్రీ విశ్వనాథం వివరించారు ఈ బంగారం చాలా గట్టిగా ఉంటుంది గనుక గట్టిగా కొడితే విరిగిపోతుందనీ, రాళ్లు దానికి వీలుండదనీ, ముక్కు కమ్మలు మొదలగు సున్నితమైన నగలకు పనికిరాదనీ పేర్కొన్నారు

ఈ కారణాలవల్ల, బంగారం కంట్రోలు ఉత్తర్వు సాంఘిక సమస్యగా పరిణమించినదనీ బంగారానికి వ్యతిరేకంగా ప్రచారం చేసేవారు ఈ దృష్టిలో విషయాన్ని పరిశీలించాలని శ్రీ విశ్వనాథం సూచించారు.

అఖిలభారత జంతు సంరక్షణ సంఘం ప్రధాన కార్యాలయం

వచ్చేనెలలో మద్రాసులో ఏర్పాటు

మద్రాసు, ఫిబ్రవరి 25:— అఖిలభారత జంతు సంరక్షణ సంఘం ప్రధాన కార్యాలయం మద్రాసులో నెలకొల్పబడుతుంది.

సంఘం సమావేశానికిహాజరై, నేటి ఉదయం ఢిల్లీ నుంచి విచ్చేసిన సంఘం అధ్యక్షురాలు శ్రీమతి రుక్మిణీదేవి పత్రికావిలేకరులతో ప్రసంగిస్తూ, వచ్చే నెలలో ఇక్కడ కార్యాలయాని ప్రారంభోత్సవం జరుపడానికి కేంద్ర ఆహార మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్‌రాగలరని తెలియజేశారు.

కరీంనగర్ జిల్లాలో జాతీయ రక్షణ కృషి

ఇంతవరకు రు. 17 లక్షలకుపైగా వసూలు

హైదరాబాద్, ఫిబ్రవరి 25:—కరీంనగర్ జిల్లాలో రెవిన్యూమంత్రి శ్రీ రామచంద్రారెడ్డి పర్యటించినప్పుడు ఆయనకు జిల్లా కలెక్టరు జాతీయ రక్షణ నిధికి గాను ఒక లక్ష తొంబై వేల రూపాయలు సమర్పించారు.

దీంతో కలసి ఇంతవరకు ఆ జిల్లాలో రక్షణ నిధికి వసూలుఅయిన మొత్తం రు17,29,50 రూపాయలు

ధోల్‌పూర్‌లో బంగారం వర్తకుల సమ్మె

ధోల్‌పూర్, ఫిబ్రవరి 26 — బంగారం కంట్రోలు నిబంధనలను వ్యతిరేకిస్తూ స్థానిక బంగారునగల వర్తకులు, స్వర్ణకారులూ నాలు రోజులపాటు సమ్మెచేయాలని నిర్ణయించా...

నెల్లూరులో సంగీత పోటీలు

నెల్లూరు, ఫిబ్రవరి 26 —నెల్లూరు "గానామృత కళామండలి"ఆధ్వర్యాన జిల్లాస్థాయి భూపాల్‌రాగం, కాఫీరాగంలలో — పద్యములు శ్లోకములు, కీర్తనలు, పాటలు (శాస్త్రీయ లలిత) సంగీత పోటీలు నెల్లూరు టవున్‌హాలులో మార్చి 2వ తేది ఉదయం జరుగుతవి. మర్నాడు మార్చి 3 వ తేది బహుమతిప్రదానం జరగుతుంది

దరఖాస్తులు ఫిబ్రవరి 28 వ తేదిలోగా గానామృతమండలి కార్యదర్శిని "శ్రీమతి సి రాజ్యలక్ష్మి, ఫౌస్ 326, కస్తూరిదేవినగర్, నెల్లూరుకు అంద జేయవచ్చును.

యు.పి. కాంగ్రెస్ అధ్యక్షపదవికి శ్రీ జైన్ రాజీనామా వార్త

లక్నో, జనవరి 26 :— ఉత్తరప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఎ. పి. జైన్ తన పదవికి రాజీనామా యిచ్చినట్లు తనకు తెలియదని, ముఖ్యమంత్రి శ్రీ సి. బి. గుప్తా, నిన్న యిచ్చట విలేఖరులకు తెలియచేశారు.

రాష్ట్ర లెజిస్లేటివ్ అసెంబ్లీలోని 14గురు ప్రతిపక్ష సభ్యులు ప్రదేశ్ కాంగ్రెసు పార్టీలో ప్రవేశించకుండా కాంగ్రెస్ లెజిస్లేచర్‌పార్టీలో చేర్చుకున్నందుకు నిరసనగా శ్రీ జైన్ తన పదవికి రాజీనామా యిచ్చినారని పత్రికలలో వార్తలు వెలువడ్డాయి.

ఈ సభ్యులుగురు ప్రతిపక్ష సభ్యులను కేంద్ర పార్లమెంటరీ బోర్డు కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీలో చేర్చుకోవడానికి నిర్ణయించుకున్నది. వీరిని కేంద్ర పార్లమెంటరీబోర్డు కాంగ్రెసు లెజిస్లేచరు పార్టీలో ఎలా చేర్చుకోగలదని ప్రశ్నించగా అన్ని కాంగ్రెస్ సంఘాలకంటే కేంద్ర పార్లమెంటరీబోర్డు ఉన్నత స్థాయికి చెందినదని, కాని, ఏట్టి నిర్ణయాన్ని చేయడానికైనా దానికి హక్కు కలదని శ్రీ గుప్తా సమాధాన మిచ్చారు.

పత్రికా విలేఖరులు శ్రీ జైన్‌ను కలుసుకోగా తన రాజీనామా వార్తను ఆయన ధ్రువపరచనూ లేదు, ఖండించనూ లేదు.

ఆదివారంనాడు న్యూఢిల్లీలో లడఖ్ విహారం ప్రారంభోత్సవం సందర్భంగా తాను పాతిన ఒక మొక్కకు ప్రధాని నెహ్రూ నీరు పోస్తున్నప్పటి చిత్రం

పెద్ద పత్రికల ఎడ్వర్టయిజ్‌మెంట్లపై సెస్సు విధింపు

ప్రభుత్వపరిశీలనలో కలదట

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26:— వార్తాపత్రికలలో మొత్తం 40 పంతులు పైగా అడ్వర్టయిజ్‌మెంట్లు కల పత్రికలపై సెస్సువిధించాలన్న ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో వుంది. 28 వ తేదీన బడ్జెట్‌ను ఆర్థికమంత్రి ప్రతిపాదించినప్పుడు ఈ ప్రతిపాదనపై ప్రభుత్వం తుది నిర్ణయం తీసికొన్నదీ లేనిదీ వెల్లడికాగలదు.

మొత్తం 40 పంతులు స్థలానికి మించి అడ్వర్టయిజ్‌మెంటులను పత్రికలు ప్రచురించరాదన్న నిబంధనను విధించాలని సమాచారమంత్రి శ్రీ గోపాలరెడ్డి ప్రారంభంలో భావించారు. చిన్న పత్రికలకు అడ్వర్టయిజ్‌మెంటులు రావడానికై ఈ నిబంధనను అమలులోకి తీసికొనిరావాలని శ్రీ గోపాలరెడ్డి ప్రయత్నించారు. కాని ఈ ప్రతిపాదనను విరమించి పెద్దపత్రికలపై సెస్సును విధించడం మంచిదని ప్రభుత్వం అభిప్రాయపడింది.

డాక్టర్ కట్జూ

సేనపై క్రమశిక్షణచర్య వార్త నిజంకాదని ప్రకటన

భోపాల్, ఫిబ్రవరి 26:— కాంగ్రెసు అధిష్ఠానవర్గం తనపై క్రమ శిక్షణ చర్యతీసుకోవాలని యోచిస్తున్నదని కొన్ని పత్రికలలో ప్రకటించిన వార్త పూర్తిగా నిరాధారమైనదని మధ్యప్రదేశ్ మాజీముఖ్యమంత్రి డాక్టర్‌కట్జూ నిన్న ఇక్కడ చెప్పారు.

ఇటీవల కొంతకాలం నుంచి తానెట్టి రాజకీయ ప్రసంగం చేయలేదని, ప్రకమశిక్షణచర్యను గురించి కాంగ్రెసు అధిష్ఠానవర్గంనుంచి తనకు ఎట్టి లేఖగాని, సర్క్యులర్‌గాని రాలేదని ఆయన పత్రికావిలేఖరుల సమావేశంలో వివరించారు.

భోపాల్‌వెదురూ డాక్టరు కట్జూ ఇక్కడ కొద్ది సేపు మకాం చేశారు.

పదవినుంచి కొల్లూరు గ్రామోద్యోగి తొలగింపు

విజయవాడ, ఫిబ్రవరి 26.— అధికారుల ఉత్తరువులను ఉల్లంఘించి భూమిశిస్తు వసూళ్లకు ఆటంకం కలిగించిన కారణంగా తెనాలి తాలూకా కొల్లూరు గ్రామం అసిస్టెంటు కరణం శ్రీ కుప్పా వెంకటప్పయ్యను తెనాలి రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ శ్రీ పి. ధనంజయరావు 'సస్పెండ్' చేశారు. గ్రామ మునసబు రెవిన్యూ ఇన్‌స్పెక్టర్లతో ఆయన సహకరించలేదని కూడా ఆరోపించబడింది. హెడ్ కరణం శ్రీ పోలేపెద్ది శ్రీరామమూర్తి రికార్డులను స్వాధీనం చేసుకొని భూమిశిస్తు వసూళ్ళ జరుపడానికి నియుక్తులైనారు.

మధ్యప్రదేశ్‌లో ఎరువుల ఫ్యాక్టరీ

రు. 20 కోట్ల వ్యయంతో నిర్మించనున్నట్లు కేంద్రమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం ప్రకటన

భోపాల్, ఫిబ్రవరి 26:—

ప్రభుత్వం చేసిన తాత్కాలిక నిర్ణయం ప్రకారం మధ్యప్రదేశ్‌లో జబల్పూర్ జిల్లాలోని కట్నీవద్ద రు. 20 కోట్ల వ్యయంతో రసాయనిక ఎరువుల ఫ్యాక్టరీ నెలకొల్పబడుతుందని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమలమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నిన్న తెలియజేశారు.

ఈవిషయాన్ని 'ఆంధ్రప్రభ' ప్రతినిధికి వెల్లడిస్తూ శ్రీ సి. సుబ్రహ్మణ్యం ప్రభుత్వ రంగంలో నెలకొల్పే ఫ్యాక్టరీ ఉత్పత్తిశక్తి సుమారు ఒక లక్ష టన్నుల నైట్రేట్ బొగ్గు అని తెలియజేశారు. ఫ్యాక్టరీని నిర్వహించడానికి ఒక కార్పొరేషన్‌ను నెలకొల్పడం జరుగుతుందని కూడా ఆయన అన్నారు.

కొబ్రావద్ద ఒక అల్యూమినియం ఫ్యాక్టరీ ఏర్పాటు చేయడానికి హంగరీ నిపుణుల బృందం ఒకటి తన నివేదికను అందజేసిందని, మూడవ ప్రణాళికాంతంనాటికి ఫ్యాక్టరీలో ఉత్పత్తి ప్రారంభంకావచ్చునని ఆయన వివరించారు. ఈ ఫ్యాక్టరీ ప్రభుత్వరంగంలో ఉంటుందని కూడా అన్నారు.

భిలాయ్, దుర్గాపూర్ కర్మాగారాలలో సాధించబడిన ఉత్పత్తిని గురించి ప్రస్తావిస్తూ శ్రీ సుబ్రహ్మణ్యం, భిలాయ్ ఉక్కు కర్మాగారం ఉత్పత్తి 105 మొదలు 110 శాతం వరకు వెళ్లిందని, దుర్గాపూర్ కర్మాగారంలో మాత్రం సుమారు 95 శాతం ఉత్పత్తి జరిగిందని తెలియజేశారు.

ఇక్కడ ఒక పత్రికా విలేఖరుల గోష్ఠిలో ప్రసంగిస్తూ శ్రీ సుబ్రహ్మణ్యం ప్రోత్సాహకర బోనస్ పథకాన్ని గురించి ప్రస్తావించారు. ఈ పథకాన్ని భోపాల్ భారీవిద్యుత్పరికరాల ఫ్యాక్టరీలో ఏప్రిల్ 1 నుంచి ప్రవేశపెట్టడం జరగవచ్చునని అన్నారు.

ఈ పథకం వివరాలకు తుదిరూపం ఇవ్వడం జరుగుతున్నదని, ఒక బ్రిటిష్ నిపుణుడు రూపొందిస్తున్న ఈ పథకం చాలా శ్రేష్ఠమైనదిగా ఉండగలదని, త్వరలోనే ఈ పథకాన్ని గురించి కార్మికులకు తెలియజెప్పడం, వారి వైఖరి ఏమిటో తెలుసుకోడం జరగగలదని ఆయన వివరించారు.

వారణాసిలో శ్రీ విజయానంద్ కుమార్తె వివాహం

వారణాసి, ఫిబ్రవరి 26:— విజయనగరం మహారాజకుమార్ శ్రీ విజయానంద గజపతి కనిష్ఠ పుత్రిక కుమారి కాశికామాక్షి దేవికి, షాహ్‌గఢ్ వాస్తవ్యులు శ్రీ శ్రీపతి సింహజీ కుమారుడు శ్రీ ధీరేంద్ర ప్రతాప్‌సింగ్‌కు మొన్న యిక్కడ వివాహం జరిగింది. విజయనగర్ భవనంలో జరిగిన ఈ వివాహానికి ఉత్తరప్రదేశ్ గవర్నర్ శ్రీ విశ్వనాథదాస్, మాజీ గవర్నర్ శ్రీ బి. రామకృష్ణారావు, అలహాబాదు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ యమ్. సి. దేశాయ్, ఉత్తర ప్రదేశ్ మంత్రులు, ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి శ్రీ పి. వి. జి. రాజు హాజరయ్యారు.

రాష్ట్రపతి రాధాకృష్ణన్, ఉపరాష్ట్రపతి డాక్టర్ జకీర్ హుసేన్, ప్రధాని నెహ్రూ, డాక్టర్ రాజేంద్రప్రసాద్ ప్రభృతులు ఈ సందర్భంలో శుభ సందేశాలు పంపారు. సందేశాలు పంపిన వారిలో కేంద్ర మంత్రులు, రాష్ట్ర గవర్నర్లు, మాజీ సంస్థానాధిపతులు వున్నారు.

న్యూయార్కు ప్రత్తి

న్యూయార్కు, ఫిబ్రవరి 26:—

నేటి ఓపెనింగ్	34.85
నేటి క్లోజింగ్	34.88

గుంటూరులో గ్రంథ ప్రదర్శనం

విజయవాడ రేడియో స్టేషన్ డైరెక్టర్ శ్రీ సేన్ చే ప్రారంభోత్సవం

గుంటూరు, ఫిబ్రవరి 26:— 'గ్రంథాలయం అంటే విద్యా సముద్రం. ఆ సముద్ర ఘోషలో వాణి వినిపించదు. కాని విద్యోపాసకులకు శారద దర్శనమిచ్చే దివ్యక్షేత్రం యీ గ్రంథాలయాలలోనే' అని విజయవాడ ఆలిండియా రేడియో డైరెక్టరు శ్రీ డి. కె. సేన్ యిక్కడ అన్నారు.

ఆయన అమెరికా సంస్కృతి కేంద్రం ఆధ్వర్యంలో ఇక్కడ నిర్వహింపబడిన గ్రంథప్రదర్శనకు ప్రారంభోత్సవం చేశారు. ఈ సభకు జిల్లా కలెక్టరు శ్రీ శ్రావణకుమార్ అధ్యక్షత వహించారు.

అంతర్జాతీయంగా దేశాలమధ్య పరస్పరం సుహృద్భావం, సద్భావం పెంపొందించే గ్రంథాలు ఏప్రాంతాలవైనా చదువరులకు అందించడం లైబ్రేరియనుల ధర్మం అని కేంద్రం డైరెక్టరు శ్రీ సి. జనార్దనం అన్నారు. అమెరికా భారత దేశాల మధ్య సద్భావాభివృద్ధికి కృషిచేసే అధికార అనధికార సంస్థలెన్నో అమెరికాలో వున్నవని కూడ ఆయన అన్నారు.

ధనికుడు, దరిద్రుడు, ఫకీరు, పాదుషా, ఏకోన్ముఖంగా విద్యాదేవిని ఆరాధించే ఉత్తమాలయం గ్రంథాలయమే అని కూడా శ్రీ సేన్‌గుప్త ప్రవంగిస్తూ వక్కాణించారు.

భారతీయ సంస్కృతి, భారతీయులులంటే అన్యదేశీయు లే భావంతో వున్నారో తెలుసుకొని, లేని విషయాలు అలవరచుకోవడం అవసరమని శ్రీ శ్రావణకుమార్ వాక్రుచ్చారు. (మ. వి.)

డాక్టర్ ఆర్. పి. సాతే

బొంబాయి యూనివర్శిటీ వైస్-ఛాన్సలర్‌గా నియామకం

బొంబాయి, ఫిబ్రవరి 26:— ప్రముఖ వైద్యుడూ, ప్రపంచ వైద్యసంఘం, (1962-63) అధ్యక్షుడూ అయిన డాక్టర్ ఆర్. పి. సాతే బొంబాయి యూనివర్శిటీ వైస్ — ఛాన్సెలర్‌గా నియమించబడ్డారు.

డాక్టర్ సాతే మార్చి 1 న తమ నూతన పదవిని స్వీకరిస్తారు.

త్వరలోనే మిగ్ విమానాల ఫ్యాక్టరీ నిర్మాణం

రష్యాసహాయంతో ప్రారంభం కాగలదని లోకసభలో శ్రీ చవన్ ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26:—

భారతదేశానికి విచ్చేసిన సోవియట్ ప్రత్యేకనిపుణులు తమ నివేదికను అందజేసిన పిమ్మట, సోవియట్ యూనియన్ సహాయంతో త్వరలోనే మిగ్‌విమానాల ఉత్పాదక కర్మాగార నిర్మాణం ప్రారంభం కాగలదని నిన్న లోకసభలో రక్షణమంత్రి శ్రీ చవన్ తెలియచేశారు.

సోవియట్ యూనియన్ సహాయంతో మిగ్ విమానాల కర్మాగారాన్ని నిర్మించడానికి నిపుణులు పథక వివరాలను రూపొందిస్తున్నారని రష్యానుంచి కొన్ని మిగ్ విమానాలు చేరడమేకాక, కొందరు నిపుణులు సైతం వచ్చారని ఆయన ఎరుక పరిచారు.

మిగ్ విమానాల కర్మాగారాన్ని నిర్మించడానికి సహాయపడడమే కాక, మన దేశరక్షణకై సహాయం చేయగలవని రష్యా వాగ్దానం చేసినదా? అని శ్రీ హంసదా ప్రశ్నించగా, ప్రజాక్షేమం దృష్ట్యా దీనికి సంబంధించిన సమాచారం వెల్లడించకూడదని శ్రీ చవన్ సమాధాన మిచ్చారు.

ఈ నెల 14 వ తేదీన నిఫ్ఫ టాంకు నేలకొరిగి విరాట పడడంవల్ల సాగర్ వద్ద 8గురు జవానోఁచారని, 8 గురు గాయపడ్డారని, ఈ సంఘటనను విచారణ చేయడానికి ఒక సంఘం నియమింపబడినదని, విచారణ ఫలితాలకోరకు ఎదురు చూస్తున్నామని ఆయన తెలియజేశారు.

ఈ టాంకును మన సైనికుల స్వీనం కొరకు రక్షణశాఖ యింజనీరింగు విభాగం నిర్మించినదని, దీనిగోడ హఠాత్తుగా కూలిపోయినదని ఆయన వివరించారు.

హిందూస్థాన్ ఎయిర్‌క్రాఫ్టు లిమిటెడ్ సిబ్బంది సూచనల ప్రకారం 1961—62 లో కంపెనీ వ్యవహార నిర్వహణలో 2.3 లక్షల రూపాయలు మిగులనని కంపెనీ నివేదిక వెల్లడించింది. కంపెనీ వార్షిక నివేదిక నిన్న లోకసభకు అందజేయబడింది.

శ్రీ సంజీవరెడ్డి నాయకత్వాన రక్షణకృషి కొనసాగించండి

మండపేట సభలో ఉద్బోధ

(మన విలేఖరి)

మండపేట, ఫిబ్రవరి 26:— ఇక్కడికి 6 మైళ్ళ దూరంలోగల పిసపర్రు గ్రామంలో హైదరాబాద్ కెమికల్స్, ఫర్టిలైజర్సు లిమిటెడ్ వారి డిస్ట్రిబ్యూటర్స్ శ్రీ సంగిత గంగరాజు అండ్ సన్స్ వారి నూతన సంస్థకు జిల్లాపరిషత్తు ఉపాధ్యక్షులు, రాయవరం పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ ఉండవల్లి సత్యనారాయణమూర్తి యం. యల్. సి. (రాయవరం మునసబు) ప్రారంభోత్సవ సందర్భమున ఏర్పాటు చేయబడిన బహిరంగసభలో ప్రసంగిస్తూ ఎరువులను ఎక్కువగా ఉపయోగించి అధికాహారోత్పత్తికి పడుముకట్టాలని ఉద్బోధించారు. శ్రీ సంజీవరెడ్డిగారి నాయకత్వాన విభేదాలు విస్మరించి జాతీయ రక్షణకృషి సాగించాలని అన్నారు.

సభలో శ్రీయుతులు అద్దేపల్లి నాగేశ్వరరావు, మెండు సూర్యారావు, ఉప్పర్ల లక్ష్మీనారాయణ, కోట వెంకటరమణయ్య, ఏలేటి నారాయణమూర్తి కూడా ఉపన్యసించారు.

గ్రామపంచాయతీ తరఫున శ్రీ మెండు ఏరన్నగారు సన్మానపత్రం సమర్పించారు.

శ్రీ సంగిత రామమూర్తి వందన సమర్పణ చేశారు.

సంగ్రహ ప్రకటన

టెండరు నోటీసు

కాకినాడ మునిసిపాలిటి

దిగువ పనికి సీల్డు టెండర్లు మునిసిపల్ కమిషనరుచే గాని ఆయన ప్రతినిధిచే గాని ఆయన ఆఫీసులో 8—3—63 సా. 4 గం. వరకు తీసుకొనబడును. టెండర్లు అదేరోజు సా. 4—30 గం. కు తెరవబడును. టెండరు డాక్యుమెంట్లు సదరు ఖరీదు చెల్లించి 7-3-63 ఈ. 2—30 గం. వరకు మునిసిపల్ యింజనీరు ఆఫీసునుంచి పొందవచ్చును. కావలసిన మిగతా వివరములు ఆఫీసు వేళలలో మునిసిపల్ యింజనీరు ఆఫీసునుంచి పొందవచ్చును.

ధరావతుసొమ్ము డిపాజిట్టు మునిసిపల్ ట్రెజరీలో 7-3-63 గానిలోపలగాని చెల్లించవలెను. సదరు చలాను రశీదు టెండరుతో జతపరచి పంపవలెను. చెక్కులు అంగీకరింపబడవు. ఎట్టి కారణములు తెలుపకుండనే టెండర్లు అంగీకరించుటకు, నిరాకరించుటకు కౌన్సిలుకు అధికారము కలదు.

1. గంజాంవారి వీధినుంచి బ్యాంకుపేట రోడ్డు వరకు వల్లభాయ్‌వీధి పొడుగూనా బి. టి. రోడ్డు వెడల్పు చేయుట.

టెండరు డిపాజిట్టు	రు. 880—
టెండరు షెడ్యూలు ఖరీదు	రు. 5—10
పూర్తి చేయవలసిన కాలం:	3 నెలలు.

మునిసిపల్ యింజనీర్ అండ్ కమీషనర్ డెలిగేట్.

తూర్పు పాకిస్తాన్‌కు వెళ్ళిన నాగ తిరుగుబాటుదార్ల పునరాగమనం

షిల్లాంగ్, ఫిబ్రవరి 26:— గత సంవత్సరం మేనెలలో తూర్పు పాకిస్తాన్‌కు వెళ్ళిన 200 మంది నాగ తిరుగుబాటుదార్లలోను 100మంది తిరిగి ఇండియాకు వచ్చారని విశ్వసనీయంగా తెలుస్తున్నది. బర్మానుండి మణిపూర్‌లో ప్రవేశించారు గతవారం ప్రవేశించారని ఇక్కడకు చేరిన వార్తలు తెలుపుతున్నాయి.

200 మంది తిరుగుబాటు దార్లలోను పంరికొందరు బర్మా సరిహద్దులోని పర్వత ప్రాంతాలను చేరుకొన్నారు. నాగ తిరుగుబాటుదార్లను అడ్డగించడానికి వెళ్లిన బర్మా సైనికులు పర్వత ప్రాంతమయినందున వారి లక్ష్యం నెరవేరలేదు.

విజయవాడలో నాటక ప్రదర్శనల పోటీలు

మార్చి 7 నుంచి 10 వరకు సాంస్కృతిక సభలలో

విజయవాడ, ఫిబ్రవరి 26:—శ్రీ వెల్లిదండ్ల హనుమంతరాయ గ్రంథాలయ తృతీయ ఆంధ్ర సాంస్కృతిక మహాసభలు, మార్చి 7వ తేదీనుండి 10వ తేదీ వరకు జరుగ గలవు.

గ్రంథాలయం నిర్వహించే నాటక, నాటిక, గిరీశం ఏకపాత్రాభినయం పోటీలకు 7 నాటకాలు, 12 నాటికలు, 6 గిరీశం ఏకపాత్రాభినయం ప్రాథమిక పరిశీలనలో ఎన్నుకోబడ్డాయి.

నాటకాలు:ఎస్. జి. ఓం కల్చరల్ అసోసియేషన్, విజయవాడ 'రత్నగర్భ',వసంతవని,మచిలీపట్నం— అపరాజిత, థియేటర్ సెంటర్, మచిలీపట్టణము— క్రీనీడ, నటీనటసమాఖ్య—నెల్లూరు ప్రసిడెంటు పట్టయ్య, శారదకళానికేతన్,విజయవాడ—పోటీనాటకం,విజయకళాసమితి;విజయవాడ శారద, సత్యకళానికేతన్, విజయవాడ—నీలినీడలు.

నాటికలు:జనతా ఆర్ట్సు థియేటరు తెనాలి—చీకటి తెరలు,గురజాడఆదర్శ కళాసమితి,ఏలూరు: మారిన మనసులు, వి. ఏ. డి. అసోసియేషన్ విజయవాడ—గాంధీనగరం పరిష్కృతి, రైల్వేఇన్‌స్టిట్యూట్, రాజమండ్రి—తెరవెనుక, శ్రీ నవోదయనాట్యమండలి, విజయవాడ—ఏమిజీవితాలు, శ్రీ నటరాజసంగీతనాటకకళామండలి,కొండపల్లి—దురాక్రమణ, యువజనాభ్యుదయనాట్యమండలి, గుంతకల్—రైలుప్రమాదం, శ్రీ కల్పనాకళామందిర్, విజయవాడ—ఆరాత్రి, దివ్యశ్రీ ఆర్ట్సు థియేటరు, వీరవాసరం—'గెలుపెవరిది' వాహినీ థియేటర్, విజయవాడ—పడిన, నటరాజఆర్ట్సు థియేటరు, పాలకొల్లు—విధివశం, నాగార్జునకళామందిర్, నెల్లూరు డైవర్సు,

ఏకపాత్ర: పి. రాజగోపాలరావు గన్నవరం పుష్పగిరి శంకర్ తెనాలి, ఇ. ఎస్. నారాయణ మచిలీపట్నం, యం. వి. చలపతిరావు విజయవాడ, దొంతంశెట్టి విశ్వేశ్వరరావు ఏలూరు, డా. టి హనుమంతరావు గుంటూరు.

ఈ కార్యక్రమాలలో ప్రఖ్యాత సినీ నటులు, శ్రీమతి సావిత్రీగణేష్, శ్రీయుత జెమినీగణేష్ పాల్గొన గలరు. సాహిత్య కళారంగాలలోని మరి కొందరు ప్రముఖులు కూడాఆహ్వానింపబడగలరు.

నిరాయుధీకరణ సంఘంలోని తటస్థరాజ్యాల చర్చలు

జెనీవా, ఫిబ్రవరి 26:— జెనీవా నిరాయుధీకరణ సంఘం సమావేశంలో పాల్గొంటున్న ఎనిమిది తటస్థ రాజ్యాల ప్రతినిధులు అణ్వస్త్ర పరీక్షల నిషేధ సమస్యపై ఏర్పడిన ప్రతిష్టంభనను తొలగించడానికి నేడు సమావేశమై చర్చించారు.

ఈ సమావేశంలో ఇండియా, బర్మా, ఎథియోపియా, నైజీరియా, అరబ్ రిపబ్లిక్, స్వీడన్, మెక్సికో, బ్రెజిల్‌దేశాలు పాల్గొన్నాయి.

శ్రీ కాళేశ్వరరావుకు శ్రద్ధాంజలి

విజయవాడ, ఫిబ్రవరి 26:— దేశభక్తులు, పద్మభూషణ డాక్టర్ అయ్యదేవర కాళేశ్వరరావు పరమపదించి నేటికి సంవత్సరం పూర్తి అయిన సందర్భంలో నేటి ఉదయం వారి అంత్యక్రియలు జరిగిన ప్రదేశమున(కృష్ణా బిడ్జి వద్ద)పలువురు పూలమాలలు వేసి భక్తిప్రపత్తులు వెల్లడించి శ్రద్ధాంజలి సమర్పించారు.

ఈ కార్యక్రమంలో శ్రీ కాళేశ్వరరావు కుమారుడు శ్రీ మోహనరావు, కోడలు శ్రీమతి మాలతి, శ్రీయుతులు మల్లెల శ్రీరామమూర్తి, గాదిరాజు వెంకటేశ్వరరావు, తుర్లపాటి సంగమేశ్వరరావు, రాయని రాములు, బయన వీరరాఘవరావు, డి. వి. ఎల్. నరసింహారావు ప్రభృతులు పాల్గొని పుష్పమాలలు, ఖాదీ మాలలు సమర్పించి, అంజలి ఘటించి, జోహారు అర్పించారు.

సాయంత్రం వైశ్య కల్యాణమందిరంలో ప్రథమ వర్ధంతి సభ ఏర్పాటు చేయబడింది.

లిబియా భూకంపబాధితులకు ఇండియా సహాయం

ఢిల్లీ, ఫిబ్రవరి 26:— లిబియా భూకంప బాధితుల సహాయార్థం పదివేల రూపాయల ఖరీదు చేయగల మందులను భారత ప్రభుత్వం సరఫరా చేసింది.

'నేపాలో' ఇందిరాగాంధి పర్యటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26:— ఈశాన్య సరిహద్దు ప్రాంతంలో శ్రీమతి ఇందిరాగాంధి పర్యటన ప్రారంభిస్తారు. రేపటినుండి ఈ పర్యటన ప్రారంభం అవుతుంది.

తేజ్‌పూర్‌లో జరిగే జాతీయ విద్యార్థి సైనికుల ప్రదర్శనలకు శ్రీమతి ఇందిరాగాంధి హాజరవుతావుంది.

హైదరాబాద్, ఫిబ్రవరి 26:— ప్రస్తుత అత్యవసర పరిస్థితిలో వాకఫ్‌బోర్డు మరి హెచ్చు బాధ్యతతో నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ ముస్లిం వాకఫ్‌బోర్డు అధ్యక్షుడు డాక్టర్ సయ్యద్ అబ్దుల్ లతీఫ్ ప్రభుత్వాన్ని అభ్యర్థించారు.

అడ్రసు మార్పు

షాలిమార్ పెయింట్, కలర్ & వార్నిష్ కంపెనీ లిమిటెడ్

ఈ కంపెనీ హెడ్డాఫీసు 1963, మార్చి 1 లగాయతు 6 లయన్సు రేంజి, కలకత్తా-1 నుండి గోవేరియా, బొటానిక్ గార్డెన్ పోస్టాఫీసు, హౌరా (ఫోన్ 67-2014) కు మార్చబడును.

SPW-727.

"నేను అన్నిరకాల మిఠాయిలను వాడిచూచాను న్యూట్రిన్ అన్నిటికన్న ఎంతో ఉత్తమమైనది"

అంటున్నది సావిత్రి గణేశ్

''పాపపరిహారం'' చిత్రంలో అందాలతార

నేను రకరకాలను పోల్చిచూచి అందులో ఏది ఉత్తమమైనదో విశ్వసించు కొంటాను. న్యూట్రిన్ మిఠాయిలలోని సుగుణాన్ని మీరు రుచి చూడవచ్చును. ఏమి ఎసెన్సులు! ఎన్నెన్ని రకములు! ప్రతిసారి నేను న్యూట్రిన్ నే తీసుకొంటాను.

నాణ్యత నెరిగి...... ......న్యూట్రిన్ కొనండి

న్యూట్రిన్ కన్ఫెక్షనరీ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్ చిత్తూరు, ఆం. ప్ర.

ఫోటో: బుద్ధా పిక్చర్సువారి సౌజన్యం—ఎ. వి. ఎమ్.

లిప్టన్ LAOJEE లావోజీ టీ

కమ్మదనమునకు ఎక్కువ దిగుబడికి



Railway Service Commission, Madras.

Employment Notice No.: 2/63/3/16.

APPLICATIONS are invited for the following posts in the categories mentioned below on the Southern Railway:—

I. TRAINEE CHARGEMAN 'C'—SCALE: Rs. 205-280. Grant of higher initial start in pay will be considered for deserving candidates. (Stipend: Rs. 205/- p.m., during training period of about 6 months). **2 Posts:** (1 reserved for Scheduled Castes) **AGE:** Below 30 years. **QUALIFICATIONS:** Passed Matriculation or equivalent examination with Diploma in Mechanical Engineering. Should possess 5 years experience in a Mechanical Engineering Workshop dealing with maintenance, repair and overhaul of diesel engines of which 2 years must be in a responsible capacity.

II. APPRENTICE JUNIOR CHEMICAL AND METALLURGICAL ASSISTANT—SCALE: Rs. 150-300 Grant of higher initial start in pay will be considered for deserving candidates. (Stipend: Rs. 130/- p.m., during training period of 6 months). **12 Posts.** (2 reserved for Scheduled Castes). **AGE:** Between 20 and 30 years. **QUALIFICATION:** Degree in Chemistry, Metallurgy or Chemical Technology. Candidates with experience in recognised Metallurgical Laboratory will be preferred. **OTHER CONDITIONS:** Selected candidates should furnish a cash security deposit of Rs. 100/- before appointment.

III. LABORATORY ASSISTANT—SCALE: Rs. 110-200. 2 Posts. AGE: Between 20 and 30 years. **QUALIFICATION:** Degree in Chemistry, Metallurgy or Chemical Technology. Candidates with experience in recognised Metallurgical Laboratory will be preferred.

IV. JUNIOR READER—SCALE: Rs. 110-180. 1 Post. (reserved for **SCHEDULED CASTES**). **AGE:** Between 18 and 25 years. **QUALIFICATION:** Passed Matriculation or equivalent examination. Should possess practical experience in Proof-reading work for a minimum period of one year. Those possessing (i) professional certificate in Proof-reading (ii) experience in Hand Composing will be preferred

Note. For categories I, II and IV if SC candidates with the requisite qualifications and/or experience are not available, the same will, at the Commission's discretion, be relaxed if the candidates are otherwise well qualified and found suitable. If, however, suitable SC candidates are not available for these categories, candidates belonging to 'other' communities will be considered.

2. Candidates who have appeared for an examination, the passing of which would render them eligible for the above posts may also apply. Applications of such candidates will, at the discretion of the Commission, be considered provisionally, subject to their furnishing, before or on the date of interview, proof of having passed the examination.

3. The number of vacancies in each category is provisional and may vary according to exigencies.

4. In the case of candidates selected for Trainee/Apprentice categories, the Trainees/Apprentices will not be allowed to withdraw from training, except for any reasons, which are beyond their control and, if selected for appointment against working posts on completion of training/apprenticeship, they will have to serve the Railway Administration for a minimum period of five years, if required by the Administration. Failure to satisfy any of these conditions, will entail the Trainees/Apprentices repaying to the Government all moneys received by them and also refunding to the Government the whole cost of training at the rate prescribed by the Government. Each Trainee/Apprentice, before starting training/Apprenticeship will be required to produce an Indemnity Bond binding himself and one Security jointly and severally to refund, in the event of his failing to satisfy any of the above conditions, the cost of training/apprenticeship as also all moneys paid to him during the period of such training/apprenticeship.

5. The prescribed age-limit of candidates **MUST** be satisfied on 1-3-1963. The upper age-limit is relaxable by 5 years for Scheduled Castes and Scheduled Tribes candidates. For categories I, III and IV it is relaxable (a) by 5 years for candidates of the former French Settlements in India who have been receiving their education through the medium of French; (b) upto 40 years for Reservists and bonafide displaced persons from Pakistan and unliberated areas of Jammu and Kashmir; (c) upto the extent of war service and subsequent military service in continuation of War Service rendered, if accompanied by Certificates issued by Gazetted Officers or Magistrates for War Service candidates; (d) by 3 years for repatriates from Ceylon who are Indian Citizens, if accompanied by a certificate to that effect from the High Commission for India in Ceylon and (e) according to extant orders few serving Class III and IV Railway employees, i.e. excluding casual labourers. Candidates entitled to any of these or other relaxations in age **MUST** indicate their claim to that effect against 'AGE' on the first page of the application form.

6. Free Railway passes will be issued to SC/ST candidates for their journeys when called for Test/Interview.

7. Applications should be submitted only on the **PRESCRIBED FORM** of any of the **RAILWAY SERVICE COMMISSIONS** obtainable, in person, from important Railway Stations on payment of Rupee One (25 nP. for Scheduled Castes, Scheduled Tribes and Displaced persons). Forms are not stocked and sold in the Commission's office at Madras and therefore, candidates should **NOT** address this Commission for supply of forms.

8. Candidates **MUST** attach to their applications (i) one untouched passport size copy of their recent photograph, duly signed by them, (ii) a statement showing details of present and previous service and experience, (iii) a self-addressed and **stamped 15 nP** envelope for communicating the result of their candidature, (iv) another self-addressed **unstamped** envelope of oblong size 9" x 4" for issue of admission certificates and (v) all the documents as specified in the Application Form. No postal stamp should be affixed on the printed card/sheet provided in the Form nor is it required to be filled in. Candidates who wish to apply for more than one category, MUST submit separate applications, complete in all respects, for each category.

9. In supersession of the relevant instructions printed on the application form, persons already in Government Service, permanent or temporary, must apply through proper channel. If they anticipate unavoidable delay in their applications submitted through proper channel reaching the Commission before the closing date, they may submit their **applications on the prescribed form to the Commission direct before the closing date, simultaneously bringing this fact to the notice of their employers. Their applications will be considered provisionally by the Commission, subject to the condition that they will be admitted to the written test/interview only on the production of a 'No objection certificate' from their employers.**

10. The Applications should reach the SECRETARY, RAILWAY SERVICE COMMISSION, CATHEDRAL ROAD, MADRAS-6 before 5-30 P.M. on 16-3-1963.

11. Candidates are advised to study the instructions in this Notice as also those printed on the Application Form carefully, before filling in the Form. Applications (a) not properly filled in (b) containing erasures, alterations, over-writings, etc. (c) filled in DIFFERENT ink or (d) submitted not in compliance with any of the instructions are liable to be rejected. ANY FORM OF CANVASSING WILL DISQUALIFY A CANDIDATE.

ప్రకటన

ఇందుమూలమున ప్రకటించునది ఏమన, తే. 16—2—1963 తేది జనరల్ మీటింగులో కంపెనీచే ఆమోదింపబడిన డ్రాఫ్టు అగ్రిమెంటులోని షరతులు, నిబంధనలమీద, బంగారిపాళ్యం మెస్సర్సు చిత్తూరు టెక్స్‌టైల్సు లిమిటెడ్ కు మానేజింగ్ ఏజంట్లుగ చిత్తూరు, మెస్సర్సు ఎస్. వి. సి. అండ్ కంపెనీ యొక్క నియామకమునకు ఆమోదమును కోరుచు కేంద్ర ప్రభుత్వమునకు దరఖాస్తు చేయబడుచున్నది. డ్రాఫ్టు అగ్రిమెంటు తనిఖీ చేసుకొనుటకు బంగారిపాళ్యంలో కంపెనీ యొక్క రిజిస్టర్డు ఆఫీసు నందు ఆది వారములు, ఇతర సెలవు దినములు మినహా ఆఫీసు వేళలలో లభించగలదు.

వి. వెంకటకృష్ణయ్య,
బోర్డు ఆఫ్ డైరెక్టర్ల చేర్మన్,
చిత్తూరు టెక్స్‌టైల్సు లిమిటెడ్.,
బంగారిపాళ్యం.

సివిల్ ఏరోడ్రోమ్, విజయవాడ

విజయవాడ సివిల్ ఏరోడ్రోమ్ వద్ద దిగువ తెల్పిన హక్కులయొక్క గుత్త విజయవాడ, సివిల్ ఏరోడ్రోం ఆఫీసర్ ఇన్-చార్జి ఆఫీసులో 1963 మార్చి 5 ఉ. 11 గం. కు వేలం వేయబడును.

1. గడ్డి కోసుకొను హక్కులు, 320 ఎకరములు, 31—3—64వరకు

2. పనికిరాని పొదలు తీసికొను హక్కులు (ఏ) 1963—64 సీజనుకు 286 మామిడిచెట్లు మరియు (బి) 1963—64 సీజనుకు 1400 (సుమారు) తాటిచెట్లు.

పాట కొట్టివేసిన వెంటనే పుక్కిలి హెచ్చుపాట మొత్తములందు 50 % నగదు వసూలు చేయబడును. మిగిలిన మొత్తము న్యూఢిల్లీ డైరెక్టర్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషనువారి ఆమోదము వచ్చిన మీదట వసూలు చేయబడును. ఏ పాటనుగాని, అన్ని పాటలను గాని, ఎట్టి కారణమును తెలుపకుండ నిరాకరించుటకు వీరికి హక్కు కలదు. ఇతర షరతులు ఉ. 11 నుండి సా. 4 గం. లోపున ఆఫీసు పనిచేయు దినములలో ఏ దినమున నైనను పై ఆఫీసు నుండి పొందవచ్చును.

డి. పి. —2179(71)/62

నేవీ ఆఫీసు, విశాఖపట్నం

కావలెను

(ఏ) ఒక గైరో — మెకానిక్. జీతం రు. 150—5—175—6—205—ఇబి—7—240.

అర్హతలు/అనుభవము: మెట్రిక్యులేషన్ లేక తత్సమానము. ఆధునిక ఎలక్ట్రికల్ వర్కుషాపులో కనీసం 5 సంవత్సరములు పనిచేసియున్న అనుభవము కలిగియుండవలెను. గైరో కాంపస్ లో థియరిటికల్ మరియు ప్రాక్టికల్ విజ్ఞానము కలిగియుండవలెను.

(బి) ఒక రేడియో మెకానిక్: జీతం రు. 150—5—175—6—205—ఇబి—7—240.

అర్హతలు/అనుభవము: మెట్రిక్యులేషన్ లేక తత్సమానము. ఎస్సోసియేట్ మెంబర్ ఆఫ్ ది ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రేడియో ఇంజనీర్సు అయిన ఎంపిక లేదా రేడియో ఇంజనీరింగులో పరిగణింపబడిన డిప్లొమా, హెచ్చు శక్తిగల వైర్‌లెస్ ట్రాన్స్‌మిటర్లు మరియు రేడియో రిసీవర్లు నిర్వహించుటలో కనీసము 5 సంవత్సరములు ప్రాక్టికల్ అనుభవము కలిగియుండవలెను.

(సి) ఒక ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్: జీతం రు. 150—5—175—6—205—ఇబి—7—240.

అర్హతలు/అనుభవము: 8 వ తరగతి ప్యాసు యుండవలెను. పనిముట్లు ప్రధానంగా ఎలెక్ట్రికల్ కొలపనిముట్లు, మరమ్మతు చేయుటలో 5 సంవత్సరములు ప్రాక్టికల్ అనుభవము కలిగియుండవలెను.

ఉద్యోగములు తాత్కాలికమైనవి, కాని నిరవధికంగా పొడిగింపబడ దగినవై యున్నవి. విటికి కేంద్ర ప్రభుత్వపు రేట్లలో ఎలవెన్సులున్నవి. అన్ని ఉద్యోగములకు వయసు: 45 సంవత్సరములలోపు, నిబంధనల ననుసరించి షెడ్యూల్డు తెగల / కులముల అభ్యర్థులు, మాజీ సైనికులు వగైరాలకు సడలింపబడవచ్చును.

అర్హతలు, అనుభవము వగైరా పూర్తి వివరములు నివ్వదగు దరఖాస్తులు సర్టిఫికెట్లు మరియు టెస్టిమోనియల్సు యొక్క ఎటెస్టు చేయబడిన కాపీలతోపాటు కమొడోర్ ఇన్‌ఛార్జ్, విశాఖపట్నంకు 1963, మార్చి 10 కి చేరవలెను. అభ్యర్థులు విశాఖపట్నం, నేవల్ బేస్‌వద్ద టెస్టు/ఇంటర్‌వ్యూకు తమ స్వంత ఖర్చుపైన హాజరు కావలసియుండును.

డి.పి.—203(10)/62.



పిఠాపురం సమితి అధ్యక్షుని ఎన్నిక

శ్రీ తుమ్మల శ్రీరామమూర్తి

పిఠాపురం, ఫిబ్రవరి 26:— కాంగ్రెసు అభ్యర్థి శ్రీ తుమ్మల శ్రీరామమూర్తి పిఠాపురం పంచాయతీ సమితి అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు.

ఇదివరలో అధ్యక్షులుగా పనిచేసిన శ్రీ తుమ్మల శ్రీరాములు చనిపోవుటచే ఆ ఖాళీని భర్తీ చేయుటకు కాకినాడ రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ శ్రీ మీర్ ముస్తాఫ్ హుస్సేన్ అధ్యక్షతను 23 వ తేదీని సమితి సభ్యులు హాజరైనారు.

శ్రీ చెరుకువాడ వెంకటరత్నం కాంగ్రెసు అభ్యర్థి శ్రీ తుమ్మల శ్రీరామమూర్తి పేరు ప్రతిపాదించారు. ప్రతిపక్షంవారు ఇంకెవరిని ప్రతిపాదించలేదు. శ్రీ తుమ్మల శ్రీరామమూర్తి ఏకగ్రీవముగా ఎన్నుకోబడ్డట్లు ప్రకటింపబడింది.

ఈ సందర్భంలో సామర్లకోట కాంగ్రెసు సభ్యులు శ్రీ మహ్మద్ ఇస్మాయిల్, పిఠాపురం కాంగ్రెసు సభ్యులు శ్రీ రావుసాహెబ్, శ్రీయుతులు కె. వి. కొండలరావు, చెరుకువాడ వెంకటరత్నం మాట్లాడారు.

కెనడా ప్రధానికి లండన్ నగర స్వేచ్ఛా పౌరసత్వం

లండన్, ఫిబ్రవరి 21 :— కెనడా ప్రధాని శ్రీ జాన్ డిఫెన్‌బేకర్‌కు నిన్నటి దినం యిక్కడ లండన్ నగర స్వేచ్ఛాపౌరసత్వం యివ్వబడినది.

శ్రీ డిఫెన్‌బేకర్ సతీసమేతంగా ప్రభుత్వవాహనంలో గిల్డ్‌హాల్‌కు వెళ్ళి పౌరసత్వాన్ని స్వీకరించారు.

శ్రీ డిఫెన్‌బేకర్ ఈ సందర్భంలో ప్రసంగిస్తూ, కామన్వెల్తు సంబంధాలను పటిష్టతరం చేసుకోవలసినఆవశ్యకతనుగురించి ఉద్ఘాటించారు.

కాంగోకు ప్రత్తి ఆహార వస్తువుల సరఫరా

అమెరికా వ్యవసాయశాఖచే రెండు ఒప్పందాల ప్రకటన

వాషింగ్టన్, ఫిబ్రవరి 26 :— శాంతియుత ప్రయోజనాలకు ఆహారం అనే పథకం క్రింద కాంగోకు ఆహారం, ప్రత్తి సరఫరా చేయడానికి అవకాశం కల్పిస్తూ అమెరికా వ్యవసాయశాఖ నేడు రెండు ఒప్పందాలను ప్రకటించింది.

కాంగోలీస్ ఫ్రాంకులను చెల్లించి కాంగో ప్రభుత్వం ఈ సరుకులను అమెరికానుండి కొంటుంది. అయితే, ఈ చెల్లించే సొమ్ములో 90 శాతం మిత్రరాజ్య సమితి ఆధ్వర్యం క్రింద కాంగోలో ఆర్థికాభివృద్ధి పథకాల నిర్వహణకు ఖర్చుపెడతారు.

ఈ రెండు ఒప్పందాలతోను ఒకదాని క్రింద 21,20,000 డాలర్ల విలువగల ఆహార వస్తువులను కాంగోకు అమెరికా అమ్ముతుంది. రెండవ ఒప్పందం 1,90,000 డాలర్ల విలువగల ప్రత్తిని కాంగోకు అమ్మడానికి అవకాశం కల్పిస్తుంది.

ఉత్తర బోర్నియోలో ప్రజాభిప్రాయ సేకరణ

వీలుకాదని బ్రిటిష్ విదేశాంగశాఖ ప్రకటన

లండన్, ఫిబ్రవరి 25:— వచ్చే ఆగస్టు 31 వ తేదీని మలయేషియాలో చేరనున్న ఉత్తర బోర్నియోలోని మూడు బ్రిటిష్ ప్రాంతాలలోను ప్లెబిసైట్ జరిపించడానికి మిత్రరాజ్య సమితి ప్రయత్నిస్తున్నట్లు వ్యాపించినవార్త నిరాధారమని బ్రిటిష్ ప్రభుత్వానికేమీ తెలియదని బ్రిటిష్ విదేశాంగశాఖ ప్రతినిధి నేడు అన్నారు.

ఫ్రాన్సు-జర్మనీ సంధిపట్ల పోలెండ్ ఆందోళన

మాస్కో, ఫిబ్రవరి 26 :— ఫ్రాన్సు, జర్మనీ సహకార ఒడంబడిక పట్ల పోలిష్ ప్రభుత్వం ఆందోళన వెల్లడిస్తూ, ఫ్రెంచి ప్రభుత్వానికి ఇటీవల ఒక లేఖ పంపినట్లు సోవియట్ వార్తాసంస్థ టాస్ నేడు ప్రకటించింది.

ఫ్రాన్సు పశ్చిమ రాజ్యాలమధ్య సమస్యలను శాంతియుతంగా పరిష్కరించుకోవడానికి గల అవకాశాలను ఈ ఒప్పందం దెబ్బతీస్తున్నదని పోలిష్ ప్రభుత్వం తన లేఖలో పేర్కొన్నది.

రూర్కెలా వైద్యుల అద్భుత శస్త్రచికిత్స

రూర్కెలా, ఫిబ్రవరి 26:— ఒక యువకుని గుండెల్లో గుచ్చుకు పోయిన గునపాన్ని విజయవంతంగా శస్త్రచికిత్స చేసి ఇస్పాత్ జనరల్ ఆస్పత్రి శస్త్రవైద్యులు వెలుపలికి తీశారు.

ఆ యువకుడు ఒక గనిలో పనిచేస్తుండగా ఈ ప్రమాదం జరిగింది.

ఆ యువకుడు 'ప్రతికడం' చాలా అదృష్టమైన విషయమని వైద్యులు ప్రకటించారు.

జాతీయసంఘం చేసిన ప్రధాన సిఫారసులు

మహిళా విద్యాభివృద్ధికి అమలుపరచాలని శ్రీమతి రాజ్‌కుమారి శ్రీనగేశ్ సూచన

హైదరాబాద్, ఫిబ్రవరి 26:— మహిళా విద్యను గురించి జాతీయసంఘంచేసిన ప్రధాన సిఫారసులనైనా అమలుపరచడం అవసరమని శ్రీమతి రాజ్‌కుమారి శ్రీనగేశ్ నిన్న ఇక్కడ నొక్కి వక్కాణించారు.

ఎగ్జిబిషన్ క్లబ్బులో వనితా మహా విద్యాలయం వార్షికోత్సవానికి శ్రీమతి రాజ్‌కుమారి శ్రీనగేశ్ అధ్యక్షత వహించారు. మహిళావిద్య ఇప్పటికీ నిర్లక్ష్యంగా చూడబడుతున్నదనీ, మహిళలలో నూటికి పదమూర్గురు కూడా అక్షరాస్యులుకారనీ పురుషులలో నూటికి ముప్ఫది నలుగురు అక్షరాస్యులని ఆమె వివరించారు. జాతీయసంఘం చేసిన ప్రధాన సిఫారసులనైనా అమలుపరిస్తే మహిళాలోకంలో నిరక్షరాస్యత చాలావరకు తొలగిపోగలదని ఆమె పేర్కొన్నారు.

అంతకుముందు ప్రిన్సిపాల్ కుమారి టీగో సభికులకు స్వాగతం చెప్పారు. కళాశాలలో ప్రవేశపెట్టిన్న మూడు సంవత్సరాల డిగ్రీకోర్సును ఉస్మానియా విశ్వవిద్యాలయం గుర్తించగలదని ఆశాభావాన్ని ఆమె వ్యక్తం చేశారు.

ఒక వెయ్యిరూపాయల విలువగల పుస్తకాలను శ్రీ వి. కె. టగో ఈ సంస్థకు విరాళంగా సమర్పించారు.

కుమారి ఆర్. ఎస్. అహమ్మద్ అభినందనలు తెలియజేశారు.

చైనా - పాక్ ఒప్పందం భారతదేశ ప్రజలు అంగీకరించబోరు

లోక్‌సభలో కమ్యూనిస్టు సభ్యుని ఉద్ఘాటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26 :— భారతదేశ సార్వభౌమాధికారానికి భంగంకలిగేరీతిగా పాకిస్తాన్, చైనాలు కాశ్మీర్‌పై కావించుకున్న ఒప్పందాన్ని భారతప్రజలు ఎన్నటికీ అంగీకరించజాలరని నిన్న లోక్‌సభలో కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ వాసుదేవ నాయర్ ఉద్ఘాటించారు.

రాష్ట్రపతి ప్రసంగంపై చర్చను కొనసాగిస్తూ ఆయన పైవిధంగా ప్రకటించారు.

అత్యవసర పరిస్థితులను తన స్వంతప్రయోజనాలకు ప్రభుత్వం వినియోగించుకుంటున్నదని ప్రతిపక్ష సభ్యులు కొందరు ఆరోపించారు. ఈ ఆరోపణలు కేవలం ఆధార రహితమైనవని కాంగ్రెస్ సభ్యులు ఖండించారు. బంగారం కంట్రోలు అత్యవసర పరిస్థితులు ఉత్పన్నం కాకముందే అమలు జరుపబడినదని జనసంఘం సభ్యుడు శ్రీ బ్రిజ్‌రాజ్‌సింగ్ విమర్శించారు.

కాంగ్రెసు సభ్యురాలు శ్రీమతి సుభద్రాజోషి ప్రసంగిస్తూ, పారిశ్రామిక వివాదాలను విరమించడానికై నిశ్చయించుకున్న కార్మికుల ఔదార్యాన్ని పెట్టుబడిదారులు తమప్రయోజనాలకు ఉపయోగించుకుంటున్నారని అన్నారు. కాంగ్రెసు సభ్యుడు శ్రీ రామశేఖర ప్రసాద్‌సింగ్ ప్రణాళికలు, పథకాలపట్ల విశ్వాసంతున్న ఉద్యోగులనే వాటిని అమలు జరుపడానికి నియమించాలని సూచించారు. కాంగ్రెసుసభ్యులు శ్రీ గజరాజ్‌సింగ్ అత్యవసర పరిస్థితులు రద్దుకారాదని, చైనా ప్రమాదాన్ని ఎదుర్కొనడానికి మనప్రయత్నాలను ముందుగించవలెనని అన్నారు. ఆదాయపు పన్ను 253 కోట్ల రూపాయలు వరకు వసూలు చేయకపోవడం నీతిబాహ్యమైన చర్యలని ఉద్యోగులు తగుశ్రద్ధ తీసుకోవాలని శ్రీమతి సరోజినీమహిషి అన్నారు.

చైనా తిరిగి ఆకస్మికంగా విరుచుకుపడే ప్రమాదం వున్నదని, కనుక, దీనిని ఎదుర్కొనే టానికి దేశం సర్వసన్నద్ధంగా వుండాలని, శ్రీ ఆర్ హెచ్చరించారు. సరిహద్దు ప్రాంతాలలో రైలు మార్గాలు, రోడ్ల అభివృద్ధి పొందాలని శ్రీ మహాదేవ్ ప్రసాద్ సూచించారు. చైనా దురాక్రమణను ప్రతిఘటించడంలో విఫలమైన ప్రభుత్వానికి అధికారంలో ఉండడానికి నైతికంగా హక్కు లేదని స్వతంత్రపార్టీ సభ్యుడు శ్రీ సింగ్ అన్నారు.

బంగారంకంట్రోలు నిబంధనలు అవసరమని, దీనిని విమర్శిస్తున్న స్వతంత్రపార్టీ విమర్శకు తలా తోకా లేదని శ్రీ నారాయణ అన్నారు. ఆర్డినెన్సు ఫ్యాక్టరీలను ఆధునిక పరికరాలతో అభివృద్ధి చేసి, ఫ్యాక్టరీల సిబ్బందికి సౌకర్యాలు చేకూర్చాలని శ్రీమతి లక్ష్మమ్మదేవి సూచించారు. ఇండిపెండెంటు సభ్యుడు శ్రీ ప్యారే ప్రసంగిస్తూ, ప్రభుత్వాన్ని విమర్శించే హక్కు ప్రతిపక్షాలకు లేనప్పుడు ఉపఎన్నికలు కేవలం పిరికిభాగవతం గానే తయారు కాగలవని అన్నారు.

రాష్ట్రపతి పార్లమెంటులో ఈ నెల 18 వ తేదీన ప్రసంగిస్తున్నప్పుడు, తమ పార్టీ సభ్యులు వాకౌట్ చేయడం సరియైనదే అని సోషలిస్టు సభ్యులు శ్రీ రాంసేవక్ యాదవ్ సమర్థించుకొన ప్రయత్నించారు. మన తటస్థ విధానం అగ్నిపరీక్షలో గెలుపొందినదని, చైనా దురాక్రమణను ప్రతిఘటించడంలో అది ఎంతమాత్రం అడ్డురాలేదని కాంగ్రెసు సభ్యుడు శ్రీ చక్రవర్తి ఉద్ఘాటించారు.

సైనికంగా బలహీనంగా వున్న ఇండియా వంటి దేశం తటస్థ విధానాన్ని అనుసరించడంలో అర్థం లేదని స్వతంత్రపార్టీ సభ్యుడు శ్రీ వర్మ విమర్శించారు.

చర్చ బుధవారం నాడు కొనసాగుతుంది.

పాకిస్తాన్ ప్రెసిడెంటుకు సింహళ ప్రభుత్వ ఆహ్వానం

కరాచీ, ఫిబ్రవరి 25:— పాకిస్తాన్ ప్రెసిడెంటు అయూబ్‌ఖాన్‌ను తమ దేశంలో పర్యటించవలసిందిగా సింహళ ప్రభుత్వం ఆహ్వానించినదని పాకిస్తాన్ వాణిజ్యమంత్రి శ్రీ వహీద్‌ఖాన్ తెలియజేశారు. పాకిస్తాన్ వాణిజ్యమంత్రి నిన్న కొలంబోనుండి ఇక్కడకు వచ్చారు.

తేజు ప్రాంతంలో గిరిజనులు

ధైర్యస్థైర్యాలు గలవారని శ్రీ మేధీ ప్రశంస

జోర్హట్, ఫిబ్రవరి 26:— ఈశాన్య సరిహద్దు తేజు ప్రాంతంలో గిరిజనులకు ధైర్యస్థైర్యాలు మెండుగా గలవని మద్రాసు గవర్నరు శ్రీ విష్ణురాం మేధీ మొన్న ఇక్కడ ప్రకటించారు.

మద్రాసు గవర్నరు ఆస్సాం ఎగువ ప్రాంతంలో పర్యటిస్తూ తేజు సందర్శించారు.

మైదానంలోని సామాజిక వ్యవస్థలతో విద్యావంతులు తరుచుగా గిరిజనులను సందర్శిస్తూ ఉండాలనీ, తద్వారా గిరిజనుల సాంఘిక, సాంస్కృతిక ఆర్థిక పరిస్థితి అభివృద్ధి కాగలదనీ పత్రికా విలేఖరుల సమావేశంలో శ్రీ మేధి తెలియజేశారు.

కొన్ని సైనిక స్థావరాలను కూడా ఆయన సందర్శించారు. సరిహద్దులను సంరక్షించే సైనికులను కలుసుకున్నారు.

విజ్ఞానం విధ్వంసానికి హేతువు కారాదు

ఉపరాష్ట్రపతి ఉద్బోధ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26 :— ఆధునిక విజ్ఞానశాస్త్ర సాంకేతిక సాధనాలు ప్రపంచ వినాశనానికి హేతువు కాకుండా వుండాలంటే, ప్రపంచదేశాలు పరస్పరత్వంతో సహకరించుకోవడం అత్యంతావశ్యకమని, ఉపరాష్ట్రపతి డాక్టర్ జకీర్‌హుస్సేన్ నిన్న యిక్కడ విశ్వవిద్యాలయ ఆవరణలో అర్థశాస్త్రాభివృద్ధి సంస్థ ప్రారంభోత్సవ సభలో ప్రసంగిస్తూ ఉద్ఘాటించారు.

ప్రస్తుత ప్రపంచంలో మానవుల అభ్యున్నతికి అవసరమయిన సాధనాలనేకం సమకూడి వున్నవని, ఇట్టి సమయంలో ఒక్కుమ్మడిగా ప్రపంచ ప్రళయాన్ని తీసుకురావడం పై శాస్త్రవేత్తలు పనిచేయరాదని, ఆయన అన్నారు. అజ్ఞానం, దారిద్ర్యం, అవిద్య, వ్యాధులు ప్రబలమై యున్న ప్రస్తుత పరిస్థితులలో విజ్ఞానశాస్త్రాన్ని వినియోగించి మనిషి పరిస్థితిని సరిదిద్దాలని, ప్రజల జీవనపరిస్థితులు అభివృద్ధిపరచాలని ఆయన ఉద్బోధించారు.

కేవలం అన్నం కోసమే మానవుడు జన్మించలేదనీ, భక్తి పుష్కలంతమాత్రాన జీవితం సుఖప్రదం కాబోదని, అల్లకల్లోల పరిస్థితులతో నిండివున్న ప్రపంచంలో శాంతి నెలకొనడం అవసరమని ఆయన అన్నారు.

ప్రపంచ హిందువుల మహాసభ

జరపడానికి సన్నాహాలు

ఖాట్మండూ, ఫిబ్రవరి 26 :— ప్రపంచ హిందూమహాసభను జరుపడానికై తాను నేపాల్ సహకారాన్ని సహాయాన్ని పొందడానికి ప్రయత్నిస్తున్నానని అఖిలభారత హిందూమహాసభ నాయకుడు శ్రీ దేశపాండే ప్రకటించారు. ఆయన మహాసభ ప్రతినిధివర్గ నాయకుడుగా యిప్పుడు వచ్చారు. తాను నేపాలురాజు మహేంద్ర ఆశీర్వాదాన్ని, సలహాను అభ్యర్థించగలనని, ప్రపంచ హిందూమహాసభ భారతదేశంలో కాని, లేదా మరెచ్చటనైనా కాని, జరుగగలదని ఆయన తెలియజేశారు.

భారతదేశంలోని ప్రాథమిక పాఠశాలల పిల్లలకు మధ్యాహ్న భోజనం

తృతీయ ప్రణాళికాంతానికి లక్ష్యం పూర్తికాగలదని 'కేర్' సంస్థ డైరెక్టర్ ప్రకటన

మద్రాసు, ఫిబ్రవరి 26:— ఇండియాలో 'కేర్' సంస్థ డైరెక్టరుగావున్న డాక్టర్ ఎరిక్ స్టీవ్ నిన్న ఇక్కడ పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ, భారతదేశంలోని కోటిమంది ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు మధ్యాహ్నం భోజనాలు పెట్టే కార్యక్రమం లక్ష్యం తృతీయ ప్రణాళిక యుగాంతం లోపలగా నెరవేరుతుందని అన్నారు.

'కేర్' సంస్థ ఇప్పటికి 4,150,000 మంది బాల బాలికలకు మధ్యాహ్నం భోజన సౌకర్యాన్ని సమకూర్చిందని కూడా ఆయన అన్నారు.

ఈ సంవత్సరం జూన్‌నెలలో మైసూరు రాష్ట్రంలో ఈ కార్యక్రమం అమలుజరుగుతుందని అప్పుడు మరొక 5,00,000 మంది పిల్లలకు కూడా మధ్యాహ్న భోజన సౌకర్యం కలుగుతుందని ఆయన చెప్పారు.

దొంగిలించిన రాగితీగెలతో ముగ్గురి అరెస్టు

ఖాజీపేట పోలీసుల దర్యాప్తు

వరంగల్, ఫిబ్రవరి 26:—రాష్ట్రంలోని పలు భాగాలలో దొంగిలింపబడిన రాగి తీగను స్వాధీనంలో వుంచుకొన్నారనే ఆరోపణపై ముగ్గురును బుధవారం నాడు ఖాజీపేట పోలీసులు అరెస్టు చేశారని తెలియ వచ్చింది.

రాగి, ఇత్తడి తీగెలు, యింకా యితర సామానుల మొత్తం 3,000 లు ఖరీదుగల ఆస్తి వీరివద్దనుంచి పోలీసులు స్వాధీనం చేసుకొన్నారని కూడా తెలుస్తున్నది.

దర్యాప్తు జరుగుతోంది. (వా.వి.)

వరంగల్‌లో సిమెంటు కొరత

వరంగల్, ఫిబ్రవరి 26:— ఇక్కడ సిమెంటు కొరత ఏర్పడింది. సిమ్మెంటు కంట్రోలు ప్రభుత్వం అమలు పరచినప్పటినుంచి రు. 7—36 లకు లభించే సిమ్మెంటు బస్తా ధర రు. 12—00 లకు పెరిగింది.

కీ. శే. గోపాళం మస్తానయ్య

బ్రాహ్మణ శ్రీ ఆంధ్రదేశానైన గోపాళం మస్తానయ్యగారు గుంటూరుజిల్లా, ఏలూరు గ్రామములో స్వగృహమందు తే. 20—2—63 వ తారీఖున దైవాధీనులైనందున కర్మకాండలు పెద్దకర్మ 6—3—63 బుధవారం జరుపబడును.

ఇట్లు,
గోపాళం వీరరాఘవరావు.

విశ్వవిద్యాలయాల, కళాశాలల అధ్యాపకులకు జీతాల స్కేళ్లు

దేశమంతటా ఒకేవిధంగా ఉండాలని అఖిలభారత సమాఖ్య మహాసభ అభ్యర్థన

కలకత్తా, ఫిబ్రవరి 26 :— దేశంలోని అన్ని విశ్వవిద్యాలయాలలోను కళాశాలలలోను, గల అధ్యాపకసిబ్బందికి ఒకేవిధమైన జీతాలస్కేళ్ళు అమలు పరచాలని అఖిలభారత విశ్వవిద్యాలయ, కళాశాల అధ్యాపక సంస్థల సమాఖ్య వారు కోరారు.

రెండు రోజులుగా యిక్కడ జరుగుతున్న సమాఖ్య మహాసభ నిన్నటితో ముగిసింది. విశ్వవిద్యాలయాలలోను, కళాశాలలలోను గల అధ్యాపకు లందరికీ ఒకేవిధమైన జీతాల స్కేలు (రు.400—950) ప్రవేశపెట్టడానికి తక్కినతరగతులకు చెందిన అధ్యాపక సిబ్బందికి ఉచితరీతిగా జీతాలస్కేళ్ళు ప్రవేశపెట్టడానికి విశ్వవిద్యాలయాల గ్రాంట్సు కమిషన్, ప్రభుత్వము కూడ వెంటనే అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ మహాసభవారు ఒక తీర్మానం చేశారు.

గ్రాంట్సు కమిషన్‌ను రాష్ట్రస్థాయిలో ఏర్పాటు చేయాలని కోరుతూను, కళాశాలలలోను, విశ్వవిద్యాలయాలలోను, అధ్యాపకవర్గానికి ఒకేవిధమైన ఉద్యోగనిబంధనలను రూపొందించి, దేశమంతటా నిర్దిష్టమైన నిబంధనలు అమలుపరచాలని సూచిస్తూను, మహాసభ మరొక తీర్మానం ఆమోదించింది.

ప్రభుత్వ కళాశాలలకు ప్రభుత్వేతర కళాశాలలకు గల వ్యత్యాసాలను తొలగించాలని కూడా సభవారు కోరారు.

విద్యార్థుల క్రమశిక్షణా రాహిత్యాన్ని గురించి పేర్కొంటూ, విశ్వవిద్యాలయాలలోను, కళాశాలలలోను అధ్యాపకుల — విద్యార్థుల నిష్పత్తి 20 మంది విద్యార్థులకు ఒక అధ్యాపకుని చొప్పున ఉండాలనే అభిప్రాయాన్ని సభవారు వెలిబుచ్చారు. అధ్యాపకులను, విద్యార్థులకు మధ్యగల ఆత్మీయ సంబంధాలు మెరుగు కావాలని తెలియజేశారు.

విద్య విషయంలో మూడవ ప్రణాళిక దగినంతగా దోహదం చేయనందుకు మహాసభ తన నిరసనను వెలిబుచ్చింది. వివిధ రాష్ట్రప్రభుత్వాల బడ్జెట్లలో విద్యకు కేటాయించిన మొత్తాలలో కోత ఉంటున్నందుకు అభ్యంతరం తెలుపుతూ, దేశంలో రక్షణ అవసరాల దృష్ట్యా విద్యావిషయిక మైన కేటాయింపులు మరింత హెచ్చు మొత్తాలలో ఉండాలని తెలియజేసింది.

డాక్టర్ మునీంద్ర మోహన్ చక్రవర్తి (పశ్చిమ బెంగాల్) అధ్యక్షులుగాను, ప్రిన్సిపాల్ హృదయనారాయణ్‌సింగ్ (ఉత్తర ప్రదేశ్) ప్రధాన కార్యదర్శిగాను, సమాఖ్యకు ఒక నూతన కార్యవర్గాన్ని మహాసభ ఎన్నుకున్నది.

వీధి కుక్కలకు 'రక్షణ దొడ్లు'

జంతు సంక్షేమసంఘం సూచనలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24:— 'వీధులలో అనవసరంగా తిరిగే ఊరకుక్కల సంఖ్యనుతగ్గించడానికి జంతు సంక్షేమ బోర్డు సూచించిన సూచనలలో 'బాధలేకుండా' చంపివేయడం ఒకటి.

ఈ బోర్డు సమావేశం మొన్న ఇక్కడ జరిగినప్పుడు గ్రామాలలోను, పట్టణాలలోనూగల ఊర కుక్కల సమస్యను చర్చించింది.

వాటి రక్షణకు 'కుక్కలదొడ్లు' ఏర్పాటు చేయడం, 'బాధలేకుండా' చంపివేయడం, మంచిదని ఈ సమావేశం సూచించింది.

ఎగుమతులపై దృష్టిని కేంద్రీకరించాలి

రిజర్వుబాంక్ గవర్నర్ సలహా

బొంబాయి, ఫిబ్రవరి 26 :— ఉత్పత్తిని అధికం చేయడానికై నిరంతరం ప్రయత్నించినప్పుడు ప్రతి పరిశ్రమ తన ఉత్పత్తిలో కొంత భాగాన్ని విదేశాలకు ఎగుమతి చేయగలిగినప్పుడు భారతదేశ పారిశ్రామికీకరణ పథకం జయప్రదం కాగలదని, రిజర్వు బ్యాంకు గవర్నరు శ్రీ భట్టాచార్య నిన్న థానావద్ద విద్యుత్‌కేబిల్ ఫ్యాక్టరీ నిర్మాణానికి శంకుస్థాపన కావిస్తూ వివరించారు.

భారతదేశానికి అవసరమయిన వస్తువులను మాత్రమే కాక, విదేశాలకు కావలసినవి సరుకులను మనం ఉత్పత్తి చేయాలని, దిగుమతుల నిష్పత్తి, ఎగుమతుల నిష్పత్తి ఒకేలాగ ఉండాలని ఆయన అన్నారు.

అవసరానికి ఆదుకొనే అప్తుడు

జీప్ ఫ్లాష్‌లైట్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, అలహాబాద్

తాజాగా వుండేది
కమ్మని సువాసన గలది
సంతృప్తి నిచ్చునది

కేఫే బ్రాండ్ ఫ్రెంచి కాఫీ

బ్రూక్ బాండ్ వారి ఉత్పత్తి

ముచ్చట
అయిన
జుట్టు
రహస్యం...

అందంగా, వొత్తుగా, పొడుగుగా పెరుగుతు పెంచు కొనడంలోగల రహస్యం క్రమం తప్పకుండా కేశ పోషణ చేసుకొనడంలోనే గానుంది. తగిన తల నూనెను ఎన్నుకొనడంలోనే వుంది.

క్రమం తప్పకుండా వాడి అది జుత్తును రాలకుండా చేసి వొత్తుగా పెంచగలదని తెలుసుకున్నవారే కలకత్తా కెమికల్‌వారి కాస్టోరల్‌ను ఎంచుకుంటారు.

పెద్ద సీసాలోను చిన్న బుడ్లలోను లభించును.

కాస్టారాల్

మంచి సువాసనలీనే ఆముదపు నూనె.

ది కలకత్తా కెమికల్ కం. లి., కలకత్తా-29.
దక్షిణ ఇండియా ఆఫీసు: '5/149, బ్రాడ్వే, మద్రాసు-1.

జాతీయ రక్షణ నిధికి ఉదారంగా విరాళాలివ్వండి

నోటీసు

రేపల్లె మునిసిపల్ కౌన్సిలు వారు ది. 12—2—63 తేదీ గల నెం. 519 రు తీర్మానములో రేపల్లె మునిసిపలు పరిహద్దులలోగల అన్ని కట్టడములయొక్క వాటిని ఆక్రమించుకునియున్న మరియు వాటికి సంబంధించిన స్థలముల యొక్క సంవత్సరపు అద్దె విలువమీద విధించబడుచున్న సిపఫున్ను రేటును మాటికి అర్ధసంవత్సరమునకు రు. 1¾ నుండి 2¼ వరకు ది 1—4—1963 తేదీ నుండి పెంచుటకు తీర్మానించి యున్నారు. అట్టి పున్దేశ్యమునకు అనక్తులున్న వ్యక్తులనుండి వచ్చు ఆక్షేపణలు నోటీసు ప్రచురణ తేదీ నుండి 30 దినములలోపల రేపల్లె మునిసిపలు ఆఫీసులో అందిన యెడల కౌన్సిలువారిచే విచారించబడును. ఆస్తిపన్ను వివరములు ఈ దిగువ తెలిపిన వివరములు ప్రకారము ప్రస్తుతము విధించురేట్లు సవరణ చేయదలచిన రేట్లు ఈ దిగువ నుదహరించబడినవి.

పన్ను వివరము	దానియొక్క భాగము	ప్రస్తుతపు పన్ను	పెంచదలచిన పన్ను
కట్టడములు, మరియు స్థలములు, మదరాసు జిల్లా మునిసిపాలిటీల అక్టుయొక్క 81 1) సెక్షను.	సామాన్య కార్యముల కొరకు పన్ను	మాటికి రు. 5—00	పెంపుదల లేదు
	పాకీపన్ను	,, 1¼ (రు. 1—25)	డిటో
	దీపపుపన్ను	,, 1¾(1—75)	(2—25)
కాలీస్థలములమీద పన్ను వదర ఆక్టుయొక్క 81(3)సెక్షను	సామాన్యకార్యముల కొరకు పన్ను	,, కాపిటల్ విలువమీద ¼(రు 0—25)	మాటికి 2¼ పెంపుదల లేద.
	పాకీపన్ను	" 1/16	డిటో
	దీపపు పన్ను	" 1/16	డిటో
వ్యవసాయభూములమీద పన్ను, వదరు ఆక్టుయొక్క 81 (4) సెక్షను	సామాన్య కార్యముల కొరకు	మాటికి సంవత్సరపు విలువమీద రు. 2¾	డిటో
	పాకీపన్ను	రు. 1—00	డిటో
	దీపపుపన్ను	రు. ¾ "	డిటో

మరియు ఈ దిగువ వివరించిన రేట్ల ప్రకారము ఆస్తిపన్నుపై సర్‌చార్జీగా విద్యాపన్ను యింతవరకు మాదిరిగానే విధించబడును.

1 సవరణ కాబడిన 1920 సం. మద్రాసు జిల్లా మున్సిపాలిటీల చట్టము సెక్షను 81(1) క్రింద భవనములమీదను, భవనములను ఆక్రమించియున్న లేక వాటికి చెందినట్టి స్థలముల మీదనూ విధించబడియున్న ఆస్తిపన్ను 14 2/7 శాతం

2 సవరణ కాబడిన 1920 సం. మద్రాసు జిల్లా మునిసిపాలిటీల చట్టము సెక్షను 81(3) క్రింద ప్రత్యేకముగా సాగుచేయబడని స్థలములమీద విధించబడియున్న ఆస్తిపన్ను 16 2/3 శాతం

3 సవరణ కాబడిన 1920 సం. మదరాసు జిల్లా మునిసిపాలిటీల చట్టము సెక్షన్ 81(4) క్రింద వ్యవసాయమునకు మాత్రము వుపయోగపడుచున్న భూములపై విధించబడు ఆస్తి పన్ను 12 ½ శాతం

మున్సిపలు ఆఫీసు (సం.) ఐ. యల్. నరసింహం,
రేపల్లె ది. 21—2—1963 కమీషనరు



విశిష్టతకు
పేరు పెట్టినవి
సర్వత్రా శ్లాఘించబడుతున్నవి

The India Fans

అతి మెరుగైన వస్తు సముదాయంతో, శాస్త్రీయ పరిరక్షణ నిబంధనల క్రింద అతి శ్రద్ధగా తయారు చేయబడుచున్నవి ఇండియా ఫ్యానులు.

విశ్వసనీయమైన ప్రాంతములకు గాలిని వీచ గలవు. ... విద్యుచ్ఛక్తితో నడుపవచ్చును. ... ఇండియా ఫ్యానులు.

★ ఇండియా
★ సోటాన్
★ విహారా
★ విహారో స్పీడుమాస్టర్
★ రంజిత్ డీలక్స్
★ టేబుల్ ★ కేబిన్
★ పెడస్టల్

ది ఇండియా ఎలెక్ట్రిక్ వర్క్సు లిమిటెడ్
(ఇండియా ప్రభుత్వం వారి నిర్వహణలో వున్నది)
హె. ఆ. కలకత్తా-34
మద్రాసు ఆఫీసు: 19/29, మౌంట్ రోడ్డు, మద్రాసు-2.
ఢిల్లీ, బొంబాయి, కాన్పూరు, పాట్నా లలో బ్రాంచీలు కలవు.

రేడియో

గురువారం—ఫిబ్రవరి, 28
శక 1884 ఫాల్గుణ 9

హైదరాబాదు - ఎ 405.4 మీ

ఉదయం: 6—30 సుప్రభాత్, 6—35 కార్యక్రమ వివరణ, 6—45 భక్తిరంజని, 6—55 సూక్తిముక్తావళి, 7—00 తె. వా. 7—15 ప్రస్తుతాంశం, 7—20 హిందుస్థానీ సంగీతకచ్చేరి, 7—30 శాస్త్రీయ సంగీత్, మధ్యాహ్నం: 12—30 కార్మికుల కార్యక్రమం, 1—30 లలిత్‌సంగీత్: ఎస్. వరలక్ష్మి, ఎస్. ఎస్. రావారావు, 1—50 తె. వా., 2—00 హైదరాబాద్ బి వరి, 2—20 హైదరాబాద్ బి వరి, సాయంత్రము: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 7—00 తె. వా., 7—45 ముదికొండాన్ వెంకటరామ అయ్యర్ రాగం, తానం, పల్లవి (మద్రాస్‌నుండి రిలే), 8—40 విరామసంగీతం, 8—45 గజాననరావ్ జోషి: వయొలిన్, 9—15 ఢిల్లీ నుండి రిలే, 9—30 కవితాగోష్ఠి, దేశరక్షణపై కవిత.

హైదరాబాద్ - బి మీ 89.42

మధ్యాహ్నం: 12—10 వీణ: నిలయవిద్వాంసుడు, 12—30 హైదరాబాద్ ఎ వరి, 1—00 జి. మీనాక్షి, 1—30 హైదరాబాద్ ఎ వరి, 2—00 వాతావరణ సూచన, జి. మీనాక్షి, సాయంత్రము: 6—00 హైదరాబాద్ ఎ వరి, 6—20 గ్రామస్థుల కార్యక్రమము, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమము 7—30 రాష్ట్రపత్రిక, సహకార మార్కెటింగ్ సంఘాలు, ధాన్యంకొనుగోలు, విక్రయంఃవర్తు, నిర్వహణ: కె. సూర్యనారాయణ, 7—45 హైదరాబాద్ ఎ వరి.

విజయవాడ - 357.1 మీ

ఉదయం: 6—30 శుభోదయం: 6—35 ప్రసార విశేషాలు, 6—45 భక్తిరంజని, దేవీస్తుతి, 6—55 సూక్తి ముక్తావళి, 7—00 తె. వా., 7—15 నేటివిశేషం, 7—20 దేశభక్తిగేయాలు, 7—30 ఎస్. ఆర్. జానకిరామన్, 8—15 కె. కన్నన్: వేణువు, మధ్యాహ్నం: 11—30 రాష్ట్రగానము, 11—40 మాధ్యమిక పాఠశాలలకు, 12—10 భారతదేశము: వైనాథాతము రూపకం, 12—30 కార్మికుల కార్యక్రమము 1—00 ఎస్. నరసింగరావు: వీణ, 1—30 మణిమాల, 1—50 తె. వా., సాయంత్రము: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయవార్తలు, 6—20 గ్రామస్థుల కార్యక్రమము, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమము, ఇదిమాదారి రూపకం, 7—45 రాగంతానం, పల్లవి (మద్రాసు నుండి రిలే), 8—40 లలితసంగీతం, 10—00 సంగీతరూపకములనుండి పాటలు, నవశక్తి 10—15 శ్రీరంగం గోపాలరత్నం.

మద్రాస్ - ఎ 416.7 మీ

ఉ: 7-05వాద్యసంగీతం, 7-35 కున్నకుడి ఆర్. వైద్యనాథన్: వయోలిన్, 1—00 మధురగీతం మధ్యాహ్నం: 12—30 మాధ్యమిక పాఠశాలలకు 1—00 మహిళా మండలి, హిందీ నవలా పరిచయము: బుధవాకి బేటీ ప్రసంగము, 1—30 గానమంజరి, 1—50 వాతావరణ సూచన, గీతమంజరి, 1—10 ఉన్నత పాఠశాలలకు, సాయంత్రము: 5—30 పి. మీనాక్షి సుందరం, నాదస్వరం, 7—30 వాహోద్యమం, 7—40 పాడియగువోం పాటనేర్చుకుందాం, 8—15 గీత మంజరి, 8—50 సంగీతమాల, 9—00 టి. రుక్మిణి, 9—30 విల్లుపాట్టు, టి. ఎం. తంగప్ప, బృందం, 10—00 కె. ఎస్. వెంకటరామయ్య: వయోలిన్.

మద్రాస్-బి 211.3 మీ

ఉదయం 7—00 తె. వా., 7—15 సంగీత మంజరి, మధ్యాహ్నము: 12—00 కార్మికుల కార్యక్రమం, 12—30 మద్రాసు ఎ వరి, 1—00 కదంబం, 1—40 గీతమంజరి, 1—50 తె.వా., 2—00 మధురగీతం, సాయంత్రము: 6—35 పి. జి. విశ్వానందం సి. జి. సదానందం, 7—00 తె. వా., 7—15 వీణ యుగళం: నిలయవిద్వాంసులు, 7—45 రాగం తానం, పల్లవి: ముదికొండాన్ వెంకటరామ అయ్యర్ తిరుచ్చి బాలసుబ్బరాయలు: వయోలిన్ కుచిం(దంకృష్ణన్: మృదంగం, 8—30 శ్రోతలు కోరిన పాటలు.

ఒంగోలు, ఫిబ్రవరి 23 భారతీయ విద్యాపరిషత్తు యాజమాన్యాన శ్రీ రమణ నిలయంలో శివ శంకరుల అధ్యక్షతన జరిగిన సమావేశంలో శ్రీ చిల్లర భవానీ శంకరరావు రమణమహర్షి ఆత్మ విచారం గురించి ప్రసంగించారు.

నిధి సేకరణకు ఇతోధిక శ్రద్ధ

రేపల్లె, పల్లపట్టసమితుల అధికారులకు జాయింటు కలెక్టర్ సూచన

రేపల్లె, ఫిబ్రవరి 23:— గుంటూరుజిల్లా జాయింటు కలెక్టరు శ్రీ సయ్యద్ సౌను మొన్న యిచ్చటికివచ్చి తాలూకా ఆఫీసులో రేపల్లె, పల్లపట్ట సమితుల అధికార అనధికార ప్రముఖుల సమావేశం జరిపారు. దేశ రక్షణను చెయ్యవలసిన కృషినిగూర్చి, ముఖ్యంగా ధన సేకరణనుగూర్చి ఆయన చెప్పారు.

అనంతరం గ్రామోద్యోగులకు మరుకుగా రెవెన్యూపనులు చెయ్యాలని, ఇంకను నిర్వహించవలసిన వారి విధులను తెలియజేశారు.

అనంతరం మున్సిపాలిటీ అధికారంలోగల శ్రీ చంద్రమౌళి భవనంలోని జి. ఎల్. ఎ. గ్రంథాలయాన్ని తిలకించి అందులోని పార్కును, విశాలమైన భవనాన్ని చూసి ఆనందించి ఈ భవనంలో విద్యార్థిపాలు లేకపోవడం చాలా కొరతగా వున్నదని ఈ కొరతను వెంటనే తీర్చవలెనని, అందుకు తాము రు 50లు విరాళమిస్తున్నామని ఛైర్మను శ్రీ నేతి వెంకటరమణ, కమీషనరుకు శ్రీ ఐఎల్. నరసింహంకు చెప్పినారు. ఆయన గ్రంథాలయం గురించి తెలుసుకున్నారు.

కాకినాడ ఆస్పత్రికి ప్రత్యేక వార్డులు

మెడికల్ ఎడ్యుకేషన్ సొసైటీ విరాళం

కాకినాడ, ఫిబ్రవరి 23 :— స్థానిక జనరల్ ఆసుపత్రిలో ప్రజోపయోగార్థం రంగారాయ మెడికల్ కాలేజీ పాలకవర్గం ప్రత్యేక వార్డులు నిర్మించి ప్రభుత్వానికి యిచ్చింది. ఈ వార్డుల నిర్మాణానికి రు. 40,000 లు అయింది.

మెడికల్ కాలేజీ ఉపాధ్యక్షులు డాక్టర్ బి. వెంకట్రాజు ఆదివారం యీ భవనాలకు ప్రారంభోత్సవం చేశారు. జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంటు డాక్టర్ పి. నారాయణరావు ప్రభుత్వం తరపున మెడికల్ ఎడ్యుకేషను సొసైటీకి కృతజ్ఞతలు చెప్పారు. డాక్టర్ సి. రాజేశ్వరి (ప్రొఫెసర్) విందు చేశారు.

మెడికల్ కాలేజీ విద్యార్థులకు అధ్యాపకులకు యీ ప్రత్యేక వార్డులలో మూడు గదులు కేటాయించబడినవి. (మ. వి)

డాక్టర్ సూర్యనారాయణరావుకు సన్మానం

విజయవాడ, ఫిబ్రవరి 25:—'ఆయుర్వేద పునరుద్ధరణకు' తగిన ప్రణాళికను తయారు చేసేందుకుగాను రాష్ట్రంలోగల ఆయుర్వేద పండితుల సమావేశం ఒక దానిని ఏర్పాటుచేయవలసినదిగా, శాసన సభ్యుడు డాక్టరు టి. వి.ఎస్. చలపతిరావు, ఇటీవల జరిగిన డాక్టర్ వై. సూర్యనారాయణరావుగారి సన్మాన సభలో సూచించారు.

డాక్టరు సూర్యనారాయణరావు ఆయుర్వేద బోర్డు అధ్యక్షులుగా ఎన్నికైనందుకు, ఆంధ్ర ఆయుర్వేదపరిషత్ సన్మానంచేసింది. ఆ సభ డాక్టర్ చలపతిరావు అధ్యక్షత వహించారు.

డాక్టరు కంభంమెట్టు విష్ణువర్ధనరావు సన్మాన పత్రం సమర్పించారు.

శ్రీయుతులు అయ్యంకి వెంకటరమణయ్య, ఎ. సత్యనారాయణశాస్త్రి, కవిరాజు, యు. ఎస్. మోహన్, ఎం. శోభనాచలచక్రవర్తి, ప్రకాశ చంద్రశతపతి, వి. శ్రీనివాసాచార్య ప్రభృతులు ప్రసంగించారు.

డాక్టరు సూర్యనారాయణ తమ కృతజ్ఞతలు తెలియ జేశారు.

శ్రీ జి. వసుశ్చినాయ అభినందనలతో సభ ముగిసింది.

శ్రీ నల్లగొండ రామచంద్రరావు యోగవిద్యా ప్రదర్శనలు

కాకినాడ, ఫిబ్రవరి 25:— కాకినాడ పుర మందిరంలో డాక్టరు పి. వి. యన్. రాజు అధ్యక్షతను శ్రీ నల్లగొండ రామచంద్రరావు 84 యోగాసనాలు, సూర్యనమస్కారాలు, 108 ఆంజనేయ నమస్కారాలు సకల విధ ప్రాణాయామాలు ప్రదర్శించారు. ఈయన వయస్సు 63 సంవత్సరాలు. యువకునివలె ఉత్సాహంతో ప్రదర్శనలు చూపారు. ఈయనకు మాటపదహార్లతో సత్కారం జరిగింది.

హైదరాబాద్, ఫిబ్రవరి 25—ఆంధ్రప్రదేశ్ శాసనసభ భవనందగ్గరగా అరమైలు ప్రాంతంలో ఎక్కడా ఊరేగింపులూ, సమావేశాలూ జరుగరాదని పోలీసు కమీషనర్ నిషేధాజ్ఞలు జారీ చేశారు.



నేమగ్ర నమన్వయత
సత్వర షేవింగు
ఎంతో పరిశుభ్రము...ఎంతో పొదుపు!

పామోలివ్ షేవ్ స్టిక్—పామోలివ్ షేవ్ స్టిక్ ఎంతో తక్కువ ధరలో లభించును. దానితో గడ్డము తిరుగా కాకుండా ఉంచే నురుగు సమృద్ధిగా వచ్చును. ఒక్క స్టిక్‌తో మీరు మృదువుగా వుండేలా శ్రేష్ఠముగా చాలా వారములు గడ్డము చేసుకోగలరు!

పామోలివ్ షేవింగ్ బ్రష్—పామోలివ్ షేవింగ్ బ్రష్ ... స్టాండర్డ్ లేక డీలక్స్ కుచ్చుతో ...నురుగును బాగుగా పట్టించు

అపారమైన మంచి నురుగు...
వ్యయము స్వల్పము...

31 మార్చి 1963

తేదీకి మీ జీవితభీమా పట్టాలు పూర్తి చేసినచో
1963 మార్చి 31 వ తేదీ కాలాంతమునకు

నాల్గవ మదింపు ద్వారా

వెల్లడి కాబడిన లాభాలలో పాల్గొనగలవు.

పూర్తి భీమా మొత్తమునకు 1963 మార్చి 31వ తేదీన అమలులో వున్న లాభాలతో గల పట్టాలన్నీ నాల్గవమదింపుద్వారా వెల్లడికాబడిన లాభములో భాగమునకు అర్హత కలిగియుండును. 1963 మార్చి 31వ తేదీకి జీవిత భీమా ప్రతిపాదనలు ఏవయితే అన్ని విధముల పూర్తి అయి పాలసీలుగా పరిగణింపబడుతాయో అవిమాత్రమే బోనసు పొందుటకు అర్హత కలిగియుండును.

మీరు జీవిత భీమా చేయగోరుతారని మాకు పూర్తి విశ్వాసము ఉన్నది. ఇప్పుడే జీవిత భీమా చేయమని మా సలహా. మీరు జీవిత భీమా ప్రతిపాదనలు పంపడం ఆలస్యమైతే, అవి ఆ తేదీలోగా పూర్తి కాక, బోనసు పొందే అవకాశం దాటిపోవచ్చు. అందుచేత యిప్పుడే మీ ఏజెంటుని కలుసుకొని, మీరు పంపే ప్రతిపాదనలు ఆ తేదీలోగా అన్నివిధముల పూర్తి అయేలాగున చూడండి. తక్కువ మొత్తమునకు పెయిడప్ చేయబడిన పట్టాలుగాని లేక 1963 మార్చి 31వ తేదీనగాని అంతకుముందుగాని ఆగిపోయిన పట్టాలుగాని బోనసు పందుటకు అర్హత పొందజాలవు.

యిప్పుడే లాభాలతోగల పట్టాలను కొని ఆఖరు తేదీన రద్దీ తగ్గించండి.

జీవిత భీమాకు
ప్రతిగా మరొకటి లేదు

క్లియర్‌టోన్...
మీ యింట్లో
వాడుకొనుటకు తగినట్లు
డిజైనుచేయబడిన
ఒకటో రకమైన
తయారులు

నిర్మాణశక్తిగల పనితనం క్లియర్‌టోన్ ఉపకరణములలో పని పొదుపుగా అవుతుంది. వాటితో మీ యిల్లు ఆధునికముగాను ఆకర్షణీయముగాను ఉంటుంది. వాటిని వాడుట ఎంతో సులభము, అవి తేలికపాటివిగాను చెల్లచెదరకుండ మరియు చేతికి అందేవిగా తయారుచేయబడ్డాయి.



GRA

జెనరల్ రేడియో & అప్లయన్సెస్ లిమిటెడ్



మీ విలువైన వస్తువులను
భద్రపరచుకొనుటలో
ఇంక కష్టము లేదు

మీ గృహము ప్రమాదవశముగా పటువంటి సురక్షితమైనదిగాకపోవచ్చును. అది బహుశాఎలువైన నగలను ముఖ్యమైన పత్రములను దాచుకొనవలసిన స్థలముగాకపోవచ్చును. మీ విలువైన వస్తువులను దొంగతనము, అగ్నిప్రమాదము తదితర చిక్కుల మూలకంగా గోల్పోవునట్టి ప్రమాదవశముగానే: స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క స్థానిక హెడ్ ఆఫీసులున్ను, బ్రాంచీలున్ను మీ స్వంత వస్తువులను పరసమైన కొద్ది బాడిలతో భద్రపరచే నిమిత్తం సౌకర్యవదుపాయములను సమకూర్చియున్నవి.

స్థానిక హెడ్ ఆఫీసులయందును, అనేక ముఖ్య బ్రాంచీలయందును వివిధ సైజుల లాకర్‌లను అద్దెకు తీసుకొనే వసతులుకూడా లభించుచున్నవి.

మీ విలువైన వస్తువులను స్టేట్ బ్యాంక్ కాష్టతకు వొప్పగించుటవల్ల వాటి భద్రతనుగురించిన చింతను మీయంతట మీరే తొలగించుకొన్న వారగుదురు.

ఇంకా యితర వివరములకోసం మీ సమీప బ్రాంచీ ఏజెంటును దయచేసి కలుసుకోండి.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
భారత దేశపు ప్రముఖ బ్యాంక్

Firestone

ఫైర్‌స్టోన్
శ్రేష్ఠతకు - సేవకు
మీ గుర్తు



ప్రపంచ మంతటా అనేకాది మోటారిస్టులుయున్న ప్రముఖులు నడిపేకారికిన్ని ఫైర్‌స్టోన్ అంటె ఎక్కువ విలువ — దానికి తగిన కారణములున్నవి: ఫైర్‌స్టోన్, టైర్ మరియు రబ్బర్ పరిశోధనలో ప్రపంచమందు ప్రాముఖ్యత వహించింది. నేడు ఉత్తమం, రేపు అత్యుత్తమమైన టైర్లను ఎడతెగక నిర్మించే పోటీని ఢీకొని విజయమందింది. 22 సంవత్సరములు నుంచి ఫైర్‌స్టోన్ ఈ విధంగా భారతదేశంలో టైర్లను నిర్మించుచున్నది. నిజంగా, మీ కారుయొక్క ఏ విడిభాగమైనా కాని ఫైర్‌స్టోన్ టైర్లకంటె ఎక్కువ దృఢంగా నిలిచి పనిచేసి యుండదు.

మీరు ఫైర్‌స్టోన్ గురించి ఏమి ప్రమాణం పొందుతున్నారో మీకు తెలుసు.

అధిక భద్రత మరియు ఖర్చు తక్కువ కోసం
ఫైర్‌స్టోన్ న్యూ డిలక్స్ ఛాంపియన్ టైర్లను ఎన్నుకోండి.

బెంగాల్ కాలిఘాట్ పళ్ళపొడి



దంతములను శుభ్రపరచి యిగుళ్లను బలపరచును.

యూనివర్సల్ కెమికల్ ఇండస్ట్రీస్, మదరాస్-7

తిరిగి చూచుటకు లభించు అపూర్వ అవకాశం!
ప్రజల, పత్రికల ప్రశంసలను పొందిన చిత్రం!!
హృదయాలను కదిలించే సన్నివేశాలుగల చిత్రం!!!

భరణీవారి **బాటసారి**

నాగేశ్వరరావు, భానుమతి, జానకి. డైరెక్షన్: రామకృష్ణ.

1-3-63 శుక్రవారమునుండి ముఖ్య కేంద్రాలలో

—నవయుగ

N. V. K. R.

కొలంబో ప్రతిపాదనలు

చైనా ఆమోదించకపోతే....

:x:

అవి తుడిచిపెట్టుకు పోయినట్లేనని లోకసభలో ప్రధాని నెహ్రూ వివరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25:— కొలంబో ప్రతిపాదనలను చైనా ఆమోదించక పోయినట్లయితే, అవి వృథా అయినట్లే అని, ఇక అవి లేనట్లే అని ప్రధాని నెహ్రూ నేడు లోకసభలో ప్రకటించారు.

కొలంబో ప్రతిపాదనల పట్ల చైనా వైఖరి ఏమిటో తెలుసుకొనడానికి, భారత ప్రభుత్వం ఎంతకాలం నిరీక్షించగలదని శ్రీ మాథుర్ ప్రశ్నించగా, దేనికోసమో నిరీక్షించడ మనే ప్రశ్నే లేనేలేదని, అలా నిరీక్షించినట్లయితే, అదిమనకు నష్టదాయకమని మనం అలాగ నిరీక్షించకుండా అవసరమైన రక్షణ సన్నాహాలను చేసుకొంటున్నామని ప్రధాని సమాధానమిచ్చారు.

కొలంబో ప్రతిపాదనల పట్ల చైనా ప్రభుత్వ వైఖరి ఏమిటని ఒక కాంగ్రెస్ సభ్యుడు ప్రశ్నించగా, ఈ ప్రతిపాదనలను గురించి పార్లమెంటు రెండురోజులు చర్చించినదని, అయినప్పటికీ చైనా వైఖరి ఏమిటో సభ్యునకు అర్థం కాకపోయినట్లయితే, "అతడు, సరాసరి చైనాకు వ్రాసి తెలుసుకోవడం మంచిదని ప్రధాని సమాధానం యిచ్చారు.

అంతట ప్రతిపక్ష సభ్యులు శ్రీ రంగా, శ్రీ వాజ్‌పాయ్, శ్రీ హేమ్‌బారువా, శ్రీ త్రివేది, తమ అభ్యంతరాన్ని తెలియచేస్తూ ప్రధానివైఖరి సరియైనది కాదని వాదించారు.

ప్రధానమంత్రి నోటివెంట ఏమాట వెలువడినా, దానిని సభవారు అంగీకరించాలని ప్రధాని భావమా అని శ్రీ రంగా ప్రశ్నించారు. సందర్భ శుద్ధిగానో, అసందర్భంగానో, ఏదో ఒకటి చెప్పడానికి ప్రతిపక్షానికి మాత్రమే హక్కు కలదని ప్రధానినెహ్రూ చమత్కారంగా సమాధానం యిచ్చారు.

అంతట స్పీకర్ జోక్యం కలిగించుకొని, ప్రభుత్వం తనవద్ద వున్న సమాచారాన్ని మాత్రమే సభ్యులకు తెలియచేయ గలదని, అంతకు తప్ప చైనాప్రభుత్వం వద్దవున్న సమాచారాన్ని తెలియజేయడానికి దానికి అవకాశం లేదని వివరించారు.

కొలంబో ప్రతిపాదనలను ఫలానా తేదీలోపున ఆమోదించవలసి వుంటుందని, ఆటుపిమ్మట అవి రద్దు అయినట్లే అని, కొలంబో రాజ్యాలు ఏదైనా ఒక తేదీని నిర్దేశించినవా అని శ్రీ శివమూర్తి శాస్త్రి ప్రశ్నించగా, తుది తేదీని నిర్ణయించడమనే ప్రశ్న లేదని, మనం ఏమి చేయదలచుకొన్నప్పటికీ, మన ప్రయత్నాలకు "తేదీ నిర్ణయించక పోవడం" అడ్డురాబోదని, మనం మన రక్షణ సన్నాహాలను కావించుకొంటూనే వుంటామని ప్రధాని నెహ్రూ తేటపరిచారు.

కొలంబో ప్రతిపాదనలను భారతదేశం అంగీకరించిన పిమ్మట చైనీస్ వైఖరి పట్ల భారత ప్రభుత్వ అభిప్రాయ మేమిటని శ్రీ మాథుర్ ప్రశ్నించగా, చైనా వైఖరిపట్ల మన అభిప్రాయం ఏమిటనే ప్రశ్న లేదని, సాధారణంగా చేయువలసివున్న పనులను మనం చేసుకొంటూనే వుంటామని, కొలంబో ప్రతిపాదనలను చైనా ఆమోదించక పోయినట్లయితే, అవి తుడిచి పెట్టుకు పోయినట్లే అని, ఇది మాత్రం స్పష్టమని ప్రధాని నెహ్రూ ప్రత్యుత్తరమిచ్చారు.

కొలంబో ప్రతిపాదనలను భారత దేశం పూర్తిగా ఆమోదించినట్లు మనం, సింహళ ప్రధాన మంత్రిణికి తెలియచేశామని, వీటిపట్ల చైనా అభిప్రాయమేమిటో అధికారరీత్యా మనకింకా తెలియలేదని, విదేశ వ్యవహారాల శాఖ మంత్రిణి శ్రీమతి లక్ష్మీమీనన్ ఎరుకపరిచారు.

మార్మగోవారేవు అభివృద్ధి

లోకసభలో మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25:— మార్మగోవారేవు అభివృద్ధి విషయాలను పరిశీలించిన కమిటీ నివేదిక కేంద్ర ప్రభుత్వ పరిశీలనలో కలదని కేంద్ర ప్రభుత్వ విదేశాంగ శాఖలో స్టేట్ మంత్రి శ్రీమతి లక్ష్మీ మీనన్ నేడు లోకసభలో తెలియజేశారు.

సపట్ మలాం

దగ్గర వుంచుకొనడానికి మీరు ఇష్టపడతారు.

తామర, గజ్జి, పాదాలలోను, వేళ్ళలోను పగుళ్ళకు, మొటిమలకు, పుండ్లకు, కురుపులకు దీనిని మీ ఇంటిలో తప్పక ఉంచుకొనండి.

మంట పుట్టదు, చర్మమును మృదువుగా నుంచును.

తయారుచేసినవారు: సపట్ అండ్ కంపెనీ, బొంబాయి-2

ఏజంట్లు: శ్రీ ప్రమోటింగ్ కార్పొరేషన్, పి. బి. 350 విజయవాడ—2.

R.P.O.

తారుణ్యం కొరకు మరియు ఉత్సాహమునకు



ప్రాచీన కాలమునందు వృద్ధుడయిన చ్యవన మహర్షులు "చ్యవన ప్రాస"ను సేవించుటమూలంగా నవతారుణ్యాన్ని మరియు ఉత్సాహాన్ని పొందగలిగినారు. మకరధ్వజయుక్తమైన "చ్యవన ప్రాస" తారుణ్యమును మరియు కోల్పోయిన వుత్సాహాన్ని సమకూర్చుననుటలో ఏ విధమైన సందేహము లేదు. "అర్క-శాలా"వారి మకరధ్వజయుక్తమైన చ్యవనప్రాసను వాడండి. ఈ ఔషధము సర్వవిధములైన శక్తిప్రదాత మరియు ఉత్తమమయిన మూలికల లేహ్యము.

అర్క-శాల చ్యవనప్రాస

'మకరధ్వజ'తో

ఆయుర్వేదీయ అర్క-శాల లి. సతారా

ఆంధ్ర, కేరళ మరియు మైసూరు రాష్ట్రములకు పంపిణీదారులు:— ఆయుర్వేద అర్క-శాలా విక్రయ కేంద్రము: కొప్పీకరు రోడ్డు హుబ్లి. వ్యాపార షరతులకుగాను వ్రాయండి.

Pratibha:ARK-62. 7 Tel.

సఫలసిద్ధపురుషులకు సొగసైన బట్ట

మఫత్‌లాల్ గ్రూప్ సూటింగులు

MAFATLAL GROUP

మఫత్‌లాల్ గ్రూప్

న్యూ శోరక్ (శోరక్) అహమదాబాద్
న్యూ శోరక్, నడియాద్
స్టాండర్డ్ బొంబాయి
స్టాండర్డ్ (న్యూ చైనా) బొంబాయి
స్టాండర్డ్ దేవాస్
సాస్సూన్ బొంబాయి
సాస్సూన్ (న్యూ యూనియన్) బొంబాయి
సూరత్ కాటన్, సూరత్
మఫత్‌లాల్ ఫైన్, నవసారి.

Aiyars MGS-275-TL

చూడండి **4వ వారం**



పద్మిని పిక్చర్సు

పెంపుడు కూతురు

నిర్మాత-దర్శకుడు: **బి.ఆర్.పంతులు**

VANAJA

...విజయ రిలీజ్...

వెండితెర నవల అమ్మకమునకు సిద్ధంగా వున్నది. వెల 75 న. పై. ప్రతులకు: స్వతంత్ర పబ్లికేషన్సు, విజయవా

గోద్రెజ్ తయారుచేసిన

మరొక మేలిరకం తాళం



రూ. 4. (అమ్మకం పన్నులు అదనం)

సక్రమ పద్ధతిని, యంత్రాలపై పలువిధముల్లైని, మేలిరకం తాళాలు తయారుచేస్తున్న గోద్రెజ్ ఇప్పుడు మీ సైకిళ్ళను భద్రపరచుకొనడానికిగాను ప్రత్యేక రకమైన తాళం తయారు చేసింది.

Godrej గోద్రెజ్ పిన్-సిలిండర్ సైకిల్ తాళం
చిరకాలం మనగల నల్ల ఎనామెల్ పూత

సైకిళ్ల తాళాలలో నామం **గోద్రెజ్** లంగరు మార్కు శ్రద్ధగా గమనించండి

CL 1/12-62 (28 cm x 2) Tel.

త్యాగమే మన ఆయుధము

భారతదేశంలో ఆడవారికి ధైర్యమూ, సాహసమూ హెచ్చు. చిత్తూరు పద్మిని, అహమద్‌నగర్‌కు చెందిన చాంద్ బీబీ, ఝాన్సీరాణి, సీత, దమయంతి, ద్రౌపది—వీరందరూ మన దేశపు ఆడవారికి పూజనీయులు. మన ఆడవారు—అవసర సమయాలలో చాలా సాహసం చూపారు. తమ కొడుకులనూ, అన్నదమ్ములనూ, భర్తలనూ—పోరాటమునకు, చిరునవ్వుతో పంపించారు. మన ఆడవారికి ఈ నాడు కొత్త విపత్తు వచ్చినది. చైనావారు మన దేశముపై దాడి చేశారు. మన సైనికులు వారితో పోరాడుతున్నారు. ఈ సమయంలో శత్రువును ఓడించాలి అంటే, ఇంకా హెచ్చు ఆయుధాలు పరికరాలు, ఊలుబట్టలు కావాలి. విదేశాలనుంచి ఆయుధాలు కొనడంలో-ఆడవారు-తమ బంగారాన్ని, నగలనూ, ఇంకా అనేక విలువైన వస్తువులనూ ఇచ్చి సాయపడుతున్నారు. అయితే ఇది సరిపోదు. ఇంకా చాలా త్యాగం చేయ వలసి వుంది. ఈ పోరాటం మన అందరికీ సంబంధించినది-మన గౌరవాన్ని, స్వాతంత్ర్యాన్ని కాపాడు కొనేటందుకు అందరం నడుం కట్టాలి.

జై జవాన్ జై హింద్

దేశ శ్రేయస్సు కోసము
సాహూ జైన్ గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ వారు
విడుదల చేసినది

Printed and Published by S. V. SWAMY, B.A., on behalf of Andhra Prabha Ltd., and Printed at Andhra Prabha Press and Published at Vijayawada-3. Editor: NEELAM RAJU VENKATASESHAIAH.

ANDHRA PRABHA, VIJAYAWADA. ఉదయం THE LARGEST CIRCULATED TELUGU DAILY Regd. No. A4

అవతార్ మెహెర్ బాబా
కాంశ్య విగ్రహమును కొవ్వూరునందు మెహెర్‌స్థాన్‌లో
ఆవిష్కరణ మహోత్సవ సందర్భమున
ఆంధ్ర ప్రజానీకమునకు మా శుభాకాంక్షలు
మా జేటి రామమోహనరావు,
వస్త్ర వ్యాపారులు - విజయవాడ-1.

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకటశేషయ్య
SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA & CHITTOOR

88576

జనం రద్దీ తగ్గించే ఉపాయం

అమ్‌స్టర్‌డాం, ఫిబ్రవరి 26:— మోటారుకారు వేగంగాను, సైకిలు నెమ్మదిగాను వెళ్లేటప్పుడు ఉత్పన్నమయ్యే ట్రాఫిక్ రద్దీ యిబ్బందులను తట్టుకొనడానికి నెదర్లాండ్స్‌లోని ఎయిన్ హోలెన్ మున్సిపాలిటీవారు టెలివిజన్‌ద్వారా కొత్త పద్ధతిని చూపించారు. నలుమచ్చలన్నిటిని దజను కెమెరాలు వ్యవస్థీకరించి పోలీసు కేంద్రానికి ప్రసరింపజేస్తాయి. వాటిని బట్టి పరిష్కారమార్గాలను వారు అన్వేషిస్తారుట.

సంపుటి: 28 సంచిక: 57 ★ విజయవాడ 28-2-1963 గురువారం ★ 6 పేజీలు వెల: 7 నయాపైసలు

కాశ్మీర్‌పై కలకత్తా చర్చలలో పాల్గొనడానికే ఇండియా నిర్ణయం

రాష్ట్రపతి ప్రసంగంపై లోకసభలో జరిగిన చర్చకు సమాధానమిస్తూ ప్రధాని నెహ్రూ ప్రకటన

:x:

అయితే, పాక్ విదేశాంగమంత్రి పెకింగ్ ప్రయాణ ప్రభావం ఇండో-పాక్ సంభాషణలపై తప్పక కానరాగలదని స్పష్టీకరణ

:x:

ఆత్యయిక పరిస్థితి ఉపసంహరణ జరగబోదని పునరుద్ఘాటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 27:— చైనాతో సరిహద్దు ఒడంబడికపై సంతకాల నిమిత్తం పాకిస్థాన్ విదేశాంగమంత్రి శ్రీ భుట్టో పెకింగ్‌కు వెళ్లినప్పటికీ, కాశ్మీర్ వివాదంపైన దానికి సంబంధించిన ఇతరసమస్యలపైన పాకిస్తాన్‌తో ఇండియా సంప్రతింపులు కొనసాగించ గలదని ప్రధాని నెహ్రూ లోకసభలో నేడు ప్రకటించారు.

ప్రధాని ప్రసంగం అనంతరం ప్రెసిడెంట్‌కు అభినందనలు తెలిపే తీర్మానాన్ని లోకసభ ఆమోదించింది.

ప్రెసిడెంట్ ప్రసంగంపై అయిదురోజుల పాటు జరిగిన చర్చకు సమాధానమిస్తూ కాశ్మీర్ సంభాషణలపై శ్రీ భుట్టో పెకింగ్ యాత్రా ప్రభావం వున్నప్పటికీ సంభాషణలనుండి నిష్క్రమించరాదనే నిర్ణయానికి భారత ప్రభుత్వం వచ్చిందని ప్రధాని తెలియజేశారు.

పాకిస్తాన్ విదేశాంగమంత్రి శ్రీ భుట్టో పెకింగ్‌కు వెళ్లడం, కాశ్మీర్‌పై మొదటిసారి సంభాషణలు ప్రారంభమయ్యే ముందుగానే సూత్రప్రాయంగా చైనా పాకిస్తాన్‌ల మధ్య సరిహద్దు ఒడంబడిక కుదరడం—ఈ సంఘటనలు హఠాత్తుగా సంభవించినవి కావని, అంతకుముందు ఆలోచించుకొని ఒక పథకం ప్రకారం జరిగినవేనని శ్రీ నెహ్రూ స్పష్టం చేశారు. ఇండియాతో ఒడంబడిక కుదుర్చుకోవడానికి పాకిస్తాన్ గట్టిగా కోరడం లేదని చెప్పడానికి ఇది నిదర్శనమని ప్రధాని అన్నారు.

ఆత్యవసర పరిస్థితిని ఉపసంహరించడం వీలు కాదని స్పష్టంచేస్తూ ప్రధాని నెహ్రూ యిలా అన్నారు:

"చైనా ప్రమాదం పూర్తిగా వైదొలగలేదు. రాబోవు మూడు నాలుగు వారాలలో ఏమి జరుగనున్నదో నేను చెప్పలేను."

"రక్షణ సన్నాహాలను ఒకవైపు కొనసాగిస్తూనే, సంప్రతింపులద్వారా చైనాతో వివాద పరిష్కారం సాధ్యం కాదని మనం ఖచ్చితంగా చెప్పలేము. కాని ఇప్పుడున్న పరిస్థితులలో సంప్రతింపులవల్ల ఒడంబడికకు అవకాశాలు తక్కువగా వున్నాయి."

తటస్థవిధానానికి సమర్థన

దేశంలో సోషలిస్టు సమాజ నిర్మాణం, అంతర్జాతీయంగా శాంతి, స్నేహ, తటస్థ విధానాలను అనుసరించడం ఇవి సరియైనవేనని, అనుక్షణం మార్పులకు గురి అవుతున్న ఈ ప్రపంచంలో ఇకముందు కూడా ఈ విధానాలు అనుసరణీయమేనని శ్రీ నెహ్రూ విశదం చేశారు. భారత ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు సరియైనవేనని బుజువయిందని, అందుచేత ఇకముందు కూడా ఈ విధానాలనే అనుసరించగలమని అన్నారు.

ప్రధాని నెహ్రూ ప్రసంగం అనంతరం ప్రెసిడెంట్ ప్రసంగంపై అభినందనలు తెలిపే తీర్మానాన్ని లోకసభ ఆమోదించింది. ప్రతిపక్ష సభ్యులు ప్రతిపాదించిన సవరణలు అన్నీ వీగిపోయాయి.

చైనీస్ ప్రమాదాన్ని ఎదుర్కొనడానికి మిత్రదేశాలనుండి భారత ప్రభుత్వం సహాయాన్ని స్వీకరించగలదని, కాని భారతదేశానికి 'విమాన రక్షణ' కల్పించాలన్న సూచన అర్థంలేనిదని ప్రధాని విమర్శించారు. మిత్రదేశాలు విమానరక్షణ యివ్వడం అంటే, ఇండియాకు ఏదీ చేతగాదనే భావం కలుగుతుందని శ్రీ నెహ్రూ అన్నారు.

చైనాతో సరిహద్దు ఒడంబడికపై సంతకాల నిమిత్తం శ్రీ భుట్టో పెకింగ్‌కు వెళ్లడానికి నిర్ణయించినట్లు వెలువడిన వార్త దిగ్భ్రాంతిని కలిగించిందని శ్రీ నెహ్రూ అన్నారు.

చైనా ప్రమాదాన్ని ఎదుర్కొనడానికి ఎల్లకాలం విదేశాలపై ఆధారపడడం తగదని, అందుచేత ఆర్థికంగా ఇండియా స్వయంసమృద్ధిని సాధించడానికి కృషిచేయాలని ప్రధాని పేర్కొన్నారు.

మిత్రదేశాలనుండి సహాయాన్ని ఇండియా స్వీకరించగలదని, కాని అన్నిరంగాలలోనూ, ఇండియా స్వశక్తిని పెంపొందించుకోవాలని అన్నారు.

'ఓసి...నీ గురి బంగారంగానూ... నన్ను రైఫుల్ ట్రైనింగులోకి ఎలా తీసుకున్నారో!'

'శాంతియాత్ర' తో ప్రభుత్వానికి ఎట్టి ప్రమేయం లేదు

రాజ్యసభలో శ్రీ నెహ్రూ ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 27:— పెకింగ్‌కు శాంతియాత్రగా చెప్పబడుతున్న దానితో ప్రభుత్వానికి కట్టే ప్రమేయమూ లేదని, అయితే ఇండియాలో పాల్గొనేవారికి వలసిన ప్యాస్‌పోర్టులు మాత్రం యివ్వడం జరుగుతుందని ప్రధాని శ్రీ నెహ్రూ నేడు రాజ్యసభలో వెల్లడించారు.

ఇంతవరకు వారినుంచి ప్యాస్‌పోర్టులకై దరఖాస్తులు రాలేదని శ్రీమతి లక్ష్మీమీనన్ వివరించారు.

'ఈద్ మిలాప్' సందర్భంగా హైద్రాబాద్‌లో శ్రీ ఎమ్. ఏ. రషీద్ (ఎం. ఎల్. ఏ.) ఏర్పాటుచేసిన సమావేశానికి గవర్నర్ శ్రీ శ్రీనగేశ్, ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రభృతులు హాజరైనప్పటిచిత్రం

శ్రీశైలం ప్రాజెక్టుకు త్వరలో అనుమతి

:x:

సంపాదించడానికి శాయశక్తుల ప్రయత్నిస్తున్నామని ముఖ్యమంత్రి ప్రకటన

:x:

విద్యుచ్ఛక్తి అభివృద్ధికై దశలవారీ పథకం రూపొందించబడినట్లు అసెంబ్లీలో వివరణ

హైద్రాబాద్, ఫిబ్రవరి 27:— రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి ఉత్పాదనకై ప్రభుత్వం దశలవారీ పథకాన్ని రూపొందించినదని, దీనివల్ల తృతీయ ప్రణాళిక ఆఖరునాటికి 500 మెగావాట్లు, చతుర్థప్రణాళిక కాలంలో 1000 మెగావాట్లు విద్యుచ్ఛక్తి ఉత్పత్తికాగలదని, ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నేడు శాసనసభ సమావేశంలో తెలియజేశారు.

సమావేశంలో అనేక ప్రశ్నలకు సమాధానం చెపుతూ, విద్యుచ్ఛక్తి సాధారణ పరిస్థితి బాగానే వున్నదని, కాని తెలంగాణాలో మాత్రం సంతృప్తికరంగా లేదని, కొత్త పరిశ్రమలకు అవసరమైన విద్యుచ్ఛక్తిని రాష్ట్రప్రభుత్వం సప్లయి చేయాలదని, అనడం యదార్థం కాదని, రాష్ట్రప్రభుత్వం కేంద్రానికి తెలియజేసినదని, ఆయన వివరించారు.

ప్రాజెక్టుల నిర్మాణంలో జాప్యం

కొన్ని విద్యుత్ ప్రాజెక్టులను యింతకంటె ముందుగా నిర్మించడానికి తగు సన్నాహాలు చేయకపోవడంలో ఆంధ్రప్రదేశ్ పొరపాటు కావించకపోలేదని, సీలేరు ప్రాజెక్టు వివాదం యింతకంటే ముందుగానే పరిష్కారం కావలసి వుండెనని, శ్రీశైలం ప్రాజెక్టు అంతరరాష్ట్ర వివాదంగా కొనసాగుతూనేఉన్నదని, ఈ విషయంలో కేంద్రం మహారాష్ట్ర, మైసూరు, ఒరిస్సా, మద్రాసులు పొరపాటు చేసినట్లు, ఆంధ్రప్రదేశ్ మాత్రమే సబబైన మార్గం అనుసరించినట్లు చెప్పడం సమంజసం కాదనీ, ఒకరి నొకరిని దుయ్యబట్టుకొనడంవల్ల సాధించేదేదీ లేదనీ, ఆయన అన్నారు.

కాంగ్రెస్ సభ్యుడు శ్రీ భాట్టం శ్రీరామమూర్తి అడిగిన ప్రశ్నకు సమాధానం చెబుతూ కొత్తగా పరిశ్రమలు నెలకొల్పేవారికి అవసరమైన సహాయం చేసి ప్రోత్సహిస్తున్నామని, స్థలసేకరణ నీరు, విద్యుచ్ఛక్తి సప్లయ్‌చేయడంలో ప్రభుత్వం తోడ్పడుతున్నదని, 27—4—1961 వ జి. ఓ. ప్రకారం వీటికి విద్యుచ్ఛక్తి సగంరేట్లకు లభింతగలదని ముఖ్యమంత్రి తెలియజేశారు.

ఆంధ్రప్రదేశ్‌లో తగినంత విద్యుచ్ఛక్తి సప్లయ్ కానందున, పారిశ్రామికదారులు, ఇచ్చట పరిశ్రమలు నెలకొల్పడానికి భయపడుతున్నట్లు కేంద్రమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం ప్రకటించారు కదా, మరిఆయనకురాష్ట్రప్రభుత్వం యిస్తున్న ఈ సౌకర్యాలమాట తెలియదా? అని శ్రీ వంకా సత్యనారాయణ ప్రశ్నించగా ముఖ్యమంత్రి ఇలా సమాధానమిచ్చారు.

"మనవంతు బాధ్యతను మనం చక్కగా నెరవేర్చుతున్నాము. ఆంధ్రప్రదేశ్ విషయంలో పొరపాటు లేదని మనం చెప్పలేము. మనం యింతకంటె మూడు నాలుగేళ్ళు ముందుగా పథకం వేసుకోవలసి వుండెను".

భారీ విద్యుత్‌పరికరాల ఫ్యాక్టరీ మనకు వస్తుందా అని శ్రీమల్లారెడ్డి అడుగగా, "వాఉద్దేశ్యంలో దీనివిషయమై ఎలాంటిసందేహం లేదని" ముఖ్యమంత్రి సమాధానమిచ్చారు. విద్యుచ్ఛక్తి దుర్వినియోగం కాకుండా పరిశ్రమలకై పాదుపు చేయుడానికి ఏమిచర్యలు తీసుకుంటున్నారని శ్రీ వెల్లంకి విశ్వేశ్వరరావు ప్రశ్నించగా, వీలైన అన్నిచర్యలు గైకొంటున్నామని, వీధులలో చాలావరకు దీపాలు సైతం తీసివేశామనీ, ఈ సంగతి శ్రీ హాఫీజుమహమ్మద్ ఇబ్రహీమ్‌కు తాను తెలియజేశానని ముఖ్యమంత్రి సమాధానమిచ్చారు.

విద్యుచ్ఛక్తి రేట్లు ఒకేలా లేవని శ్రీ స్వర్ణ వేమయ్య పేర్కొనగా తెలంగాణాలో రేట్లు తగ్గించబడ్డాయని, ఈ తగ్గింపు పరిశ్రమలకే యివ్వబడినదని, ఎలక్ట్రిసిటీ బోర్డు నష్టంపైనడుపబడుతున్నదని, యింతకంటె ఎక్కువ నష్టం రావడం వాంఛనీయం కాదని, కనుక రేట్లు తగ్గించడానికి మరి అవకాశంలేదని ముఖ్యమంత్రి వివరించారు.

శ్రీశైలం ప్రాజెక్టు సమస్య

1951 వ ఒప్పందం ప్రకారం కేంద్ర ప్రభుత్వం శ్రీశైలం ప్రాజెక్టును ఎందుకు మంజూరు చేయరాదని శ్రీ కె. యల్. నరసింహం అడుగగా, "1951 వ సంవత్సరపు ఒప్పందం ఒక పెద్ద ప్రశ్న. దాని జోలికి పోకుండానే, శ్రీశైలం ప్రాజెక్టును మంజూరు చేయవచ్చు, శ్రీశైలం ప్రాజెక్టు స్వల్పవిషయం కనుక, నదీజలాల వివాదం పరిష్కార మయేలోపునే, దీనిని మంజూరు చేయించాలని మేము, శాయశక్తుల ప్రయత్నిస్తున్నామని" ముఖ్యమంత్రి సమాధానమిచ్చారు.

మరికొన్ని వివాదాలను తలయెత్తనీయకుండా, శ్రీశైలం ప్రాజెక్టువిషయమై, ఇరుగు పొరుగు రాష్ట్రాల సద్భావాన్ని పొందడానికి తాను ప్రయత్నిస్తున్నానని, తాను ఈ నెల 20వ తేదీన ఢిల్లీ వెళ్ళినప్పుడు మైసూరు రాష్ట్రానికి చెందిన పార్లమెంటు సభ్యులందరిని కలుసుకొని, శ్రీశైలం ప్రాజెక్టు మైసూరుకు ఏవిధంగానూ నష్టంకలుగచెయ్యబోదని నచ్చచెప్పడానికి ప్రయత్నించానని ముఖ్యమంత్రి తెలియచేశారు.

అయితే ఇరుగుపొరుగు రాష్ట్రాల తప్పేమీ లేదని, తప్పంతా ఒక్క ఆంధ్రప్రదేశ్‌దే అని ముఖ్యమంత్రి ఉద్దేశమా అని శ్రీ అత్తులూరి ప్రశ్నించగా, ముఖ్యమంత్రి ఇలా సమాధానమిచ్చారు:

"రెండు చేతులూ కలిస్తేనే, చప్పుడు అవుతుంది. కనకనుసం చెడ్డవాళ్ళమని ఇతరులు మంచివారని, లేదా మనం మంచివాళ్ళమని, ఇతరులు చెడ్డవారని నేను చెప్పడంలేదు".

శ్రీ సర్వేశ్వరరావు: ఈ విషయాలన్నింటినీ స్పష్టంగా చర్చించడానికి అసెంబ్లీ సభ్యుల

(మిగతా 3 వ పేజీలో)

ఎగుమతుల ప్రోత్సాహానికి పెక్కు వస్తువులపై రవాణా రేట్లు తగ్గింపు

:x:

మాంగనీసు మొదలైనవాటిపై 50 శాతం మినహాయిస్తూ లోకసభలో రైల్వేమంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 27:— ఎగుమతులకు ఉద్దేశించబడిన వస్తువులపై రైల్వే రవాణారేట్ల తగ్గింపును మరికొన్నిటికి వర్తింపజేస్తూ రైల్వేమంత్రి సర్దార్ స్వరణ్ సింగ్ నేడు లోకసభలో మినహాయింపులు ప్రకటించారు.

ప్రధానంగా ముడి మాంగనీసు ఎగుమతులపై రైల్వే రవాణా రేట్లు ఎక్కువగా తగ్గించబడినవి. మిగతా వస్తువులపై తగ్గింపు మామూలు రవాణా రేట్లకంటె 25 శాతంనుంచి 50 శాతం వరకు తక్కువగా ఉన్నది.

ఎగుమతుల నిమిత్తమై రైల్వే రవాణా రేట్లలో మినహాయింపులు పొందుతున్న వస్తువుల జాబితాలో కొత్తగా చేర్చబడిన వస్తువులు ఇవి: వేరుసెనగనూనె, వనస్పతి, నూలు వస్త్రాలు, పాత ఇనుమువస్తువులు, రేకుడబ్బాలు, ఉక్కుట్యూబులు, నూనెమిల్లుల యంత్రాలు, డీసిల్ ఇంజన్లు, ఎలక్ట్రిక్ పంకాలు, ఎండుచేపలు, ఉప్పుచేపలు, కుట్టుమెషీన్లు, సైకిళ్లు, సైకిల్ విడిభాగాలు, ఉక్కు పెట్టెలు, ఉక్కు ఫర్నీచరు, పవర్ ఆల్కహాల్, ఫెర్రో-మాంగనీస్, ఫెర్రో—సిలికాన్, పోతఇనుము గొట్టాలు.

ప్రస్తుతం ఇట్టి మినహాయింపులు పొందుతున్న కొన్ని వస్తువుల విషయంలో ఒక నిర్ణీతమైన రైల్వేస్టేషన్‌నుంచి, మరొక నిర్ణీతమైన రేవుకు వాటిని రవాణాచేయాలన్న నిర్బంధం ఇకమీదట ఉండదని, దేశంలో యే స్టేషన్ నుంచైనా, యే రేవుకైనా వాటిని రవాణా చేసుకొనవచ్చునని, వెనుకటి మినహాయింపు సౌకర్యాలే ఇప్పుడు కూడా వాటికి వర్తించబడతాయని రైల్వేమంత్రి ప్రకటించారు.

ముడి మాంగనీసు ఎగుమతులపై సవరింపు రవాణారేట్లు హెచ్చుదూరపు ప్రయాణాలసందర్భంలో కనీస ప్రయాణపు రేటునుబట్టి నిర్ణయించబడతాయి. వీటిపై అదనపు సర్‌ఛార్జి ఉండదు.

ఈ మినహాయింపులవల్ల రైల్వేశాఖకు ఏటా 2.5 కోట్ల రూపాయల ఆదాయం తగ్గుతుంది.

రవాణా రేట్లలో మినహాయింపులకు సంబంధించిన వివరాలు ఇవి:

వేరుసెనగనూనె, వనస్పతి, డీసెల్ ఇంజన్లు, ఫెర్రో—మాంగనీస్ మొదలైన వస్తువులకు 50 శాతం వరకు రేట్లు తగ్గించబడ్డాయి.

నూలు వస్త్రాలు, ఎండుచేపలు, ఉప్పు చేపలకు 25 శాతం రేట్లు తగ్గించబడ్డాయి.

కుట్టుమెషీన్లు, సైకిళ్లు, ఉక్కుట్యూబులు, టంకులు మొదలైనవాటికి ప్రస్తుతం అందజేయబడుతున్న సౌకర్యాలు దేశం అంతటా అన్ని ప్రాంతాలకు విస్తరించబడతాయి.

ముడి మాంగనీసు రవాణారేట్లు సవరించబడ్డాయి. వాటిపై సర్‌ఛార్జి ఉండదు.

ఇనుము, ముడి మాంగనీస్‌తో సహా ఇప్పటికే 66 వస్తువులకు ఈ మినహాయింపు సౌకర్యాలు అందజేయబడుతున్నాయి.

100 కిలోమీటర్లు అంతకుతక్కువ దూరం రవాణా చేయబడేవాటికి ఈ మినహాయింపు సౌకర్యం వర్తించదు.

అంతర్జాతీయ వాణిజ్య శాఖతో చర్చించి రైల్వే మంత్రి ఈ మినహాయింపులను నిర్ణయించారు.

ఎగుమతులకు ఉద్దేశించబడిన సరుకులపై కొత్త మినహాయింపు రవాణారేట్లు ఈ యేడాది ఏప్రిల్ ఒకటవ తేదీనుంచి అమలులోకి వస్తాయి.

మీ క్రమశిక్షణ భారత దేశానికి బలం

ఇండియాకు వచ్చిన విమాన రక్షణ ప్రతినిధివర్గం

ముందుగా తమ ప్రభుత్వాలకు నివేదిక నందజేస్తుందని శ్రీ చవన్ ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 27 :— అమెరికా, బ్రిటన్, కెనడా, ఆస్ట్రేలియాలనుంచి ఇండియాను దర్శించిన విమాన రక్షణ ప్రతినిధివర్గం తమప్రభుత్వాలకు నివేదికలను అందజేయగలవనీ, వాటి ఫలితం ఆ తర్వాతనే తెలియగలదని, భారత ప్రభుత్వ రక్షణమంత్రి శ్రీ వై. బి. చవన్ నేడు రాజ్యసభలో పేర్కొన్నారు.

శ్రీ నిరేన్‌ఘోష్ ప్రశ్నకు జవాబిస్తూ, ఈ విమాన రక్షణ ప్రతినిధివర్గం నిర్ణయాలను గురించి పత్రికలలో ప్రచురించబడిన వార్తలు ఎంతవరకు నిజమైనది తాను చెప్పలేనని ఆయన అన్నారు.

"ఆ ప్రతినిధివర్గం మనం కోరిన నిమీదటనే వచ్చింది. తమ ప్రభుత్వాలకు వారు నివేదికలను అందజేస్తారు. ఆ ప్రభుత్వాలు మనకు తెలియజేస్తాయి. అవి తమ ప్రభుత్వాలకు భారత ప్రభుత్వానికి ఏకకాలానుండే నివేదికలను అందజేయక పోవచ్చు" అని కూడా శ్రీ చవన్ అన్నారు.

హైదరాబాద్, ఫిబ్రవరి 27:— 'ఆంధ్రా హెరాల్డ్' అనే ఇంగ్లీషు వారపత్రిక సంపాదకుడు శ్రీ వి. రమణారావుమీద నైజాం నవాబు ఆర్థిక సలహాదారు శ్రీ సి. బి. తారాపోర్‌వాలా నగర 5 వ మేజిస్ట్రేటు కోర్టులో పరువునష్టం దావా దాఖలుచేశారు.

ఢిల్లీలో సర్ ఆలివర్ గుణతిల్లకే

ఢిల్లీ, ఫిబ్రవరి 27:— సింహళం మాజీ గవర్నర్—జనరల్ సర్ ఆలివర్ గుణతిల్లకే నేడు రాజఘాట్‌కు వెళ్లి, గాంధీజీసమాధిపై పుష్పదామాన్ని వుంచినవారు.

సర్ ఆలివర్ ఇక్కడ అయిదురోజులు వుంటారు.

ఆంధ్రప్రదేశ్‌లో అనావృష్టిప్రాంతాల అభివృద్ధికి పథకం

—అమలు జరపాలని కేంద్రం ఆదేశం

(ఆంధ్రప్రభ విలేఖరి) న్యూఢిల్లీ, ఫిబ్రవరి 27:— ఆంధ్ర ప్రదేశ్‌లోని అనావృష్టి ప్రాంతాల అభివృద్ధి నిమిత్తం రూపొందించిన పథకాన్ని ప్రస్తుత ఆర్థిక సంవత్సరంనుండే అమలు జరపవలసిందని కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది.

పార్లమెంటు సభ్యుడు శ్రీ వెంకటసుబ్బయ్యకు కేంద్ర ఆహార వ్యవసాయ శాఖవారు ఈ విషయాన్ని తెలియజేశారు.

అనావృష్టి ప్రాంతాల అభివృద్ధికి రూపొందించిన పథకం అమలు జరపడానికి 6.91కోట్ల రూపాయలు ఖర్చుకాగలవు. 1963—64 సంవత్సరంలో వ్యవసాయ పథకాల ఖర్చునుండి మిగిలిన సొమ్మును ఈ కార్యక్రమాన్ని అమలు జరపడానికి వినియోగించి, కేంద్రం నుండి ఆ సొమ్మును తిరిగి సంపాదించుకోవలసిందని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగింది.

డిప్యూటీ మంత్రి శ్రీ యస్. వి. కృష్ణప్ప ఆహారశాఖ డిప్యూటీ కార్యదర్శితో కలసి అనావృష్టి ప్రాంతాలను ఇదివరకే దర్శించినందున, తిరిగి ఈ ప్రాంతాలలో పర్యటన నిమిత్తం ఒక ప్రతినిధి వర్గాన్ని పంపవలసిన అవసరంలేదని భారత ప్రభుత్వం భావిస్తున్నది. అనావృష్టి ప్రాంతాల అభివృద్ధి గురించి శ్రీ యస్. వి. కృష్ణప్ప రాష్ట్ర ముఖ్యమంత్రి, ఇతర మంత్రులను కలుసుకొని ఇదివరకే చర్చించారు.

పారిస్, ఫిబ్రవరి 26:— అల్జీరియన్ రహస్యసైనికోద్యమం ముఖ్య నాయకులలో ఒకరైన మాజీ కర్నల్ ఆంటోయిన్ ఆర్గో ఆరెస్టయినట్లు నేడు ప్రకటించబడింది.

చైనా అణ్వస్త్ర పరీక్ష వార్త

ఇంతవరకు ధ్రువపడలేదని లోక్‌సభలో నెహ్రూ ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 27 :— చైనావారు అణ్వస్త్ర పాటవ పరీక్షలు జరిపి ఉండవచ్చునని వినవచ్చిన వార్తలేవీ ఇంతవరకు ధ్రువపడలేదని ప్రధాని నెహ్రూ నేడు రాజ్యసభలో ప్రకటించారు.

గోబీ ఎడారిలో అణ్వస్త్రాన్ని ఉపయోగించడానికి చైనా ప్రయత్నిస్తున్నట్లు ఇటీవల పత్రికలలో వెల్లడైన వార్తలను ప్రభుత్వం గమనించినదా అని శ్రీ ఎ. వి. మణి అడిగిన ప్రశ్నకుడి వ్రాతపూర్వకంగాసమాధానం ఇస్తూ, శ్రీ నెహ్రూ ఇలా అన్నారు.

"రేడియేషను ప్రమాణంలో ఎక్కడైనా పెరుగుదల సంభవించిందేమో కనిపెట్టి చూడడానికి కాశ్మీర్‌తో సహా భారతదేశంలోని వివిధ ప్రాంతాలలోని మట్టి నమూనాలను గాలిని, నీటినీ ఎప్పటి కప్పుడు పరీక్షించడం జరిగింది. తాజాగా జరిపిన పరీక్షలలో రేడియేషను ప్రమాణములో కొత్తగా పెరుగుదల ఏమీ కానరాలేదు."

పన్నుల హెచ్చింపువల్ల అవినీతి మితిమీరుతుంది

:x:

రాష్ట్ర శాసనసభలో శ్రీ తెన్నేటి హెచ్చరిక

హైద్రాబాద్, ఫిబ్రవరి 25 — ప్రతి కొత్త పన్ను ఆదాయాన్ని చేకూర్చగలదని భావించడం వివేకవంతం కాదనీ, విపరీతమైన పన్నుల విధానంవల్ల అవినీతి మితిమీరి ప్రజల నైతిక స్థాయి దిగజారిపోగలదనీ శ్రీ తెన్నేటి విశ్వనాథం (ఎన్.డి.ఎఫ్.) నేడు శాసనసభలో బడ్జెట్‌పై జరిగిన చర్చ సందర్భంగా మాట్లాడుతూ అన్నారు.

ఒక దానితో యింకొకదానిని సాప్యం చేసుకు రావడం ప్రమాదం అని కూడా శ్రీ విశ్వనాథం హెచ్చరించారు.

కేంద్రప్రభుత్వం దేశంలోని పన్నులవిధానాన్ని పరిశీలించడానికి నియమించిన విదేశ నిపుణుడు కలసరి ఆదాయాన్ని దృష్టిలో పెట్టుకోకుండా పన్నుల శాతం పెంచాలని సిఫారసు చేశాడనీ, మన దేశ ఆర్థికదుస్థితిని అతడు గమనించలేదని ఆయన అన్నారు.

ప్రణాళికా సంఘం కావించిన ప్రతి సిఫారసును ప్రభుత్వం అంగీకరించ వక్కరలేదనీ, అమ్మకం పన్ను హెచ్చించే టప్పుడు రాగల విపరీత పరిస్థితులను ప్రభుత్వం ఆలోచించి మరీ అందుకు పూనుకోవాలనీ, అమ్మకం పన్ను హెచ్చింపు సామాన్యుడికి దెబ్బతగులుతుందనీ, ఆయన అన్నారు.

ప్రతి కొత్తపన్నూ ఆదాయాన్ని ఎక్కువ చేస్తుందనీ, అనుకోవడం వివేకవంతం కాదనీ, కేంద్రం స్థాయిలో తలసరి రు. 24 లు పన్ను వుండగా, మన రాష్ట్రంలో రు. 35 లు ఉండటం శోచనీయమనీ, ఆయన విమర్శించారు. కేంద్ర స్థాయిన తలసరి ఆదాయం కన్న రాష్ట్ర స్థాయి తలసరి ఆదాయం తక్కువనీ, అలాంటప్పుడు ప్రతి నయాపైసా కూడా బాధాకరమేనని, శ్రీ విశ్వనాథం అన్నారు.

ప్రతిపక్షం విమర్శలను ప్రభుత్వం తక్కువ అంచనా వేస్తున్నదని, ఆయన విమర్శించారు.

శ్రీ విశ్వనాథం తన ప్రసంగంలో యింకా ఇలా అన్నారు.

"అత్యవసర పరిస్థితి స్వేచ్ఛగా ఆలోచించే శక్తిని అణచివేస్తుంది. వాతావరణం అంతా ఉక్కిరి బిక్కిరిగా ఉంది. అయితే, అత్యవసరపరిస్థితి వల్ల వాస్తవిక పరిస్థితులు కాదనడానికి వీలు లేదు. ప్రజలు జీవించాలి, అభివృద్ధి పొందాలి.

అదనపు భూమిశిస్తు బిల్లుకు ఎంతో వ్యతిరేకత వున్నప్పటికీఆమోదించటం జరిగింది. ఇప్పుడు ప్రభుత్వం ఒక సవరణ ద్వారా దాని ప్రభావాన్ని తగ్గించడానికి చూస్తున్నది. బిల్లును ఆమోదించడానికి ముందే ప్రభుత్వానికి ఈ పని చేయువలసిన అవసరం గురించి తెలుసును. జీవనవ్యయ ప్రమాణం అంతు లేకుండా పెరిగి పోయింది. ఇందుకుఇందెక్కువలే నిదర్శనం. సామాన్య ప్రజలను ఇలా బాధిస్తూంటే ఇక ప్రభుత్వం ఎవరికోసం వున్నట్లు?" అని ఆయన ప్రశ్నించారు.

ఆదాయానికి కొత్తమార్గాలను సూచిస్తూ, ఆయన యింకా ఇలా వివరించారు."

"ప్రభుత్వ శాఖలలో జరిగే అనవసరపుఖర్చే ప్రభుత్వానికి పెద్ద గుదిబండ. అంచనాలసంఘం, పబ్లిక్ అకౌంట్సు సంఘం ఈ విషయంలో అనేక సందర్భాలను పేర్కొన్నాయి. రామచంద్రపురం భారీ విద్యుత్ కర్మాగారమే ఇందుకు ఉదహరణ. దానిమీద ఎక్కువ సొమ్ము ఖర్చుచేశారు. హఠాత్తుగాదానినితిరుచునాపల్లికి మార్చాలనుకున్నారు. రాష్ట్రంలో ఎక్కువ ఆందోళన జరిగిన తర్వాత ఆ విషయం మానుకున్నారు. ఒక నిర్దిష్టమైన ప్రణాళిక లేదా ?

శ్రీ విశ్వనాథం తన ప్రసంగంలో ప్రభుత్వం నిర్మించిన డాములు, ప్రాజెక్టులు, భవనాల పరిస్థితిని పరిశీలించడానికి నిష్పాక్షిక (శర్మ) విచారించడం లేదనీ, అవి నిర్మించబడిన నమూనాలను అనుసరించి నిర్మించారో లేదో చూడడానికి కూడా అంతగా పట్టించుకోవడమే లేదని అన్నారు. అది కేవలం తన విధిని, ధర్మాన్ని నిర్వర్తించడమే నని ఆయన అన్నారు.

చైనా-పాకిస్తాన్ సరిహద్దు ఒడంబడిక

వివరాలు తెలియవని శ్రీ నెహ్రూ ప్రకటన

ఢిల్లీ, ఫిబ్రవరి 27:— అజాద్ కాశ్మీర్‌లోని హుంజా ప్రాంతాన్ని చైనాకు పాకిస్తాన్ అప్పగించిన విషయమై తమకు సమాచారం అందలేదని ప్రధాని నెహ్రూ రాజ్యసభలో ప్రకటించారు. శ్రీ బి. డి. కోబ్రాగడే ప్రశ్నకు సమాధానమిస్తూ చైనాతో సరిహద్దు ఒడంబడిక కుదుర్చుకొంటున్నందుకు ఇండియా నిరసన తెలియజేసిందని అన్నారు.

చైనా పాకిస్తాన్ సరిహద్దు ఒడంబడిక వివరాలు ఇంతవరకు తెలియదని, కాని హుంజా ప్రాంతంపై 30 సంవత్సరాల నుండి వివాదం వుందని శ్రీ నెహ్రూ పేర్కొన్నారు.

హైదరాబాద్, ఫిబ్రవరి 27:— కరీంనగర్ జిల్లాను కరవు ప్రాంతంగా రాష్ట్ర ప్రభుత్వం నేడు ప్రకటించింది.

అప్పు తీసుకొనండి

రు 250 నుంచి రు 10,000 వరకు స్వంత పూచీమీద, పెండ్లికి, వ్యాపారానికి, ఇంటికి, కారుకు. స్కూటరు వగైరాలకు స్వంత పూచీల మీద అప్పు తీసుకొని సులభమైన నెలసరి వాయిదాలలో తీర్చండి. ఉచిత ప్రాస్పెక్టసుకు ఇంగ్లీషులో గాని హిందీలోగాని వ్రాయండి.

KUBER FINANCE (P) LTD., (K-42), Amritsar-5.



అమర్ కోన్

జనసత్వాలకు పరిశుద్ధమైన గ్లూకోజ్ పొడి

అమర్‌చంద్ కోఠారిఅండ్, మద్రాసు-3.

తంతి: కనకదుర్గ ఫోన్: పి. బి. ×

చక్కని ఎరుపాయములలో స్నానపు గదులు అమర్చిన విశాలమైన గదులలో టెలిఫోనులతోను మోటారు కార్లు ఉంచుటకు ప్రత్యేకమైన జెడుపాయములు కల్గి, భవనము ముందు గార్డెన్ తోను, అన్నింటికి కూడలిస్థలములోనున్న మిలిటరి భోజన విశ్రాంతి భవనము.

నేడే ప్రారంభం

శ్రీ కనకదుర్గా నివాస్

బోర్డింగ్ అండ్ లాడ్జింగ్.

జాజాగార్డెన్సు — విశాఖపట్నం—4 కు దయచేయుడు.



ఉన్మాద చికిత్స

... రోజుల మందు వెల రు. 25/— పోస్టేజి రు. 3/—

... హైదరాబాద్ — ...

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షలు

1963 జూన్-స్పెషల్ మరియు డిపార్టుమెంటల్ టెస్టులు

స్పెషల్ మరియు డిపార్టుమెంటల్ టెస్టులు ఈ కమీషనుచే 1963 జూన్‌లో జరుపబడును. స్పెషల్ టెస్టులకు దరఖాస్తులు కమిషన్ ఆఫీసులో 1—4—63 గాని అంతకు లోపుగాని చేరవలెను. డిపార్టుమెంటల్ టెస్టులకు దరఖాస్తులు ఆయా ఆఫీసుల లేదా డిపార్టుమెంటుల హెడ్డుకు 23—3—63 లేదిగాని అంతకు లోపుగాని చేరవలెను.

దరఖాస్తు ఫారములు సెక్రటరీ, ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్, జాంబాగ్, హైదరాబాద్—1 నుంచి పొందవచ్చును. ఇందుకుగాను లిఖితపూర్వకముగా రిక్విజిషను పంపి, దానితో స్వంత అడ్రెసు వ్రాసి 15 న. పై. పోస్టేజి స్టాంపులు అంటించిన, కవరును జతపరచవలెను. అభ్యర్థులు తాము దరఖాస్తు చేయదలచిన టెస్టుల పేరునుకూడ స్వంత అడ్రెసుగల కవరుమీదను, కమిషనుకు పంపే బయటి కవరుమీదను వ్రాయవలెను. అట్టి కవరు లేకుండ పంపే రిక్విజిషను గమనింపబడదు.

మిగతా వివరములు 21—2—63 తేది ఆంధ్రప్రదేశ్ గజెట్టులో ప్రకటించిన నోటిఫికేషన్ చూచుకొనవచ్చును.

షరా: స్వంత అడ్రెసు వ్రాసిన కవరు 9" పొడవు వుండవలెను.

చర్మ పరిశ్రమదార్లకు అప్పులు

వెంటనే ప్రభుత్వం ఇవ్వాలనిఅభ్యర్థన

హైదరాబాద్, ఫిబ్రవరి 27:— చర్మ పరిశ్రమదార్లకు ఇవ్వదలచిన అప్పులను సాధ్యమైనంత త్వరగా పంచిపెట్టాలని సికింద్రాబాద్ చర్మ కార్మికుల సంఘం అధ్యక్షుడు శ్రీ మహాదేవరావు, ప్రధాన కార్యదర్శి శ్రీ ఏ. సత్యనారాయణ ప్రభుత్వాన్ని అర్థించారు. చర్మ వ్యాపారం సంవత్సరంలో ఒక కాలంలోనే జరుగుతుందనీ, ప్రత్యేకించి వేసవికాలం ఈ వ్యాపారానికి అనుకూలమనీ, అందుచేత ప్రభుత్వం అప్పులను వెంటనే ఇవ్వాలని వివరించారు.

క్రీ. శే. మునలయ్య

విజయవాడ, ఫిబ్రవరి 27:— విజయవాడ, ఆకాశవాణి కేంద్రంలో మోటారు కారు డ్రైవరుగా గడచిన పదునాలుగేండ్లుగా పనిచేస్తూవున్న మునలయ్య నిన్న ఉదయం మృతిచెందారు. ఆకాశవాణి ఉద్యోగులందరూ నేటి ఉదయం స్టేషన్ డైరెక్టరు శ్రీ పేస్ గుప్త అధ్యక్షతను సమావేశమై, అతని ఆత్మకు శాంతిని కోరుతూ, అతని కుటుంబానికి తమ సానుభూతి తెలుపుతూ తీర్మానించారు.

హాంగ్‌కాంగ్, ఫిబ్రవరి 26:— 1961 లో చైనా లర్ధరిచ్చిన లరువైకౌంట్ టర్బోప్రాపెల్లర్ విమానాలను ఈ సంవత్సరం వేసవికాలంలో అందజేయగల వీలుకుంటున్నామని విక్కర్సు హాంగ్‌కాంగు ప్రతినిధి ... అన్నారు.

శ్రీశుభకృత్‌నామ సంవత్సర

ఫాల్గుణ శుద్ధ పంచమి

1963 ఫిబ్రవరి 28, గురువారం

శుద్ధ పంచమి సా. 4—7 వరకు

అశ్విని ప. 12—5 వరకు

వర్జ్యం: ఉ. 8—27 నుంచి 9—54 వరకు

రా. 8—57 నుంచి 10—26 వరకు

ఎల్లరికీ వర్తిస్తుంది

ఉపనిషత్తుల ప్రబోధం ప్రతి పురుషునికి, స్త్రీకి, బిడ్డకు, వారెట్టి వృత్తి కలవారైనా, అందరికూ వర్తిస్తుంది. ఉపనిషత్తుల ఆదర్శాలను ఎల్లరూ బెస్తవాండ్రుసైతం—ఎలా అనుసరించవచ్చునో ఆ మార్గం తెలుపబడేవున్నది. తాను ఆత్మస్వరూపినని భావించగలిగిన బెస్తవాడు తన బెస్త వృత్తియందు ఉత్కృష్టుడు కాగలుగుతాడు.

—శ్రీ వివేకానంద.

ఆంధ్రప్రభ

1963 ఫిబ్రవరి 28, గురువారం

వ్యవసాయోత్పత్తుల ధరల స్థిరీకరణ

ఆసియా, దూరప్రాచ్య దేశాలలోని వ్యవసాయపు పంటల ధరల విధానాలు, మార్కెటింగు పద్ధతులనుగురించి పరిశీలన జరిపే నిమిత్తం న్యూఢిల్లీలో సమావేశమైన నిపుణుల సభను ఉపక్రమిస్తూ భారత ఆహార, వ్యవసాయమంత్రి శ్రీ యస్. కె. పాటిల్, ఉత్పత్తిదారుకు గిట్టుబాటైన ధరల నిర్ణయానికై టారిఫ్ కమిషన్‌వంటి వ్యవస్థ నొకదానిని ఏర్పాటుచేయవలసిన అవసరాన్ని గురించి ఉద్ఘాటించారు.

వ్యవసాయపు పంటల ధరలు ఉత్పత్తిదారుకు గిట్టుబాటైనవి కాకపోతే అది చాల ఘోరమైన అన్యాయం అనిపించుకుంటుంది. లోకానికంతకీ ఉపయోగపడే పంటలను వారు పండించేది తాము నష్టపడి కష్టాలపాలు కావడానికి కాదు. సరియైన ధర ఇచ్చి వారి పంటలను లోకం వినియోగించుకున్నప్పుడే, ఆ వినియోగం ధర్మబద్ధమవుతుంది. కనుక ఆయా దేశ ప్రభుత్వాలు కడుజాగరూకతతో ఇందుకు తగిన కట్టుదిట్టాలు చెయ్యడం అత్యంతావశ్యకం.

వ్యవసాయదారులకు గిట్టుబాటైనధరలను నిర్ణయించడంతో పాటు మార్కెటింగుకు సంబంధించిన ఆర్థిక సమస్యల పరిశీలనకు తగిన ఏర్పాట్లుచేసి, నిర్ణయించిన ధరలను రాబట్టుకొడానికి తగిన యంత్రాంగాన్ని నెలకొల్పవలసి వుంటుందని కూడా శ్రీ పాటిల్ సూచించారు. నిజమే; నిర్ణయించిన ధరలు కాగితాలమీదనే కనిపించి క్రియలో అమలు జరగకపోతే అందువలన ఏమి ప్రయోజనం?

వ్యవసాయపు పంటల ధరలు వ్యవసాయదారులకు గిట్టుబాటైనప్పుడే, వాటిని ఇతోధికంగా పండించే ఉత్సాహం వారిలో వృద్ధిపొందుతుంది. ప్రపంచ జనాభా విస్తారంగా పెరిగిపోతున్న ప్రస్తుత సందర్భంలో ఇట్టి ఉత్సాహాన్ని వారిలో ఉద్దీపింపచెయ్యకపోతే పంటలుతగ్గి ప్రపంచం దుర్భరయాతనల పాలయ్యే దుస్థితి దాపురించవచ్చు. పంటలకు సరియైనధరలు రాబట్టడమేకాక, పంటలను పండించడంలో వ్యవసాయదారులకు అనేకవిధములైన సౌకర్యాలను ఒనగూర్చడానికికూడా పెద్దయెత్తున సర్వత్రా తగిన ఏర్పాటులు జరగడం అవసరం.

ఏలనంటే, తక్కువఖర్చుతో ఎక్కువపంటలు పండించే నేర్పరితనంకూడా వ్యవసాయదారులలో పెంపొందవలసివున్నది. అంటే, వారి వ్యవసాయపుఖర్చులు పెరగకూడదని కాదు; వ్యవసాయపుఖర్చు పెరుగుదల నిష్పత్తికంటె పంటరాబడి పెరుగుదల నిష్పత్తి హెచ్చుగావుంటే, ఆ వ్యవసాయం తక్కువఖర్చుతో చేసినట్లే. పంటలు పండించడంలో ఇట్టి కౌశలాన్ని వారు ప్రదర్శించగలిగినప్పుడే వారికి గిట్టుబాటు ధరలను తక్కువ ప్రమాణంలో నిర్ణయించి మొత్తంమీద దేశంలో ధరల పెరుగుదలను అరికట్టడానికికూడా వీలౌతుంది. దేశాల అభ్యుదయసాధనం ఒడుదుడుకులు లేకుండా కొనసాగడానికి ఇవి ఎంత అవశ్యకమో ప్రత్యేకించి వివరించవలసిన పని లేదు.

తక్కువఖర్చుతో అధికతరోత్పత్తులు సాధించడానికి ఒక ప్రక్క కృషి చేస్తూ, వేరొక ప్రక్క మార్కెటింగు విధానాలలో తగిన మార్పులను ప్రవేశపెట్టగలిగినప్పుడే అటు ఉత్పత్తిదారులకు, ఇటు వినియోగదారులకు కూడా సుఖావహమైన పరిస్థితులు ఏర్పడుతాయి. శ్రీపాటిల్ చెప్పినట్లు మార్కెటింగు విధానం నిజంగా ఒక కత్తి వంటిదే. శస్త్రచికిత్సకుని చేతిలో అది ప్రాణప్రదం అయితే, ఒక హంతకునిచేతిలో అది ప్రాణాంతకమౌతుంది. అటు పంటదారుని గాని, ఇటు వాడకందారునుగాని నష్టపరచే మార్కెటింగు విధానం ఎంతమాత్రం సహించదగింది కాదు. క్రియారూపేణా ఈ వైపరీత్యాన్ని నివారింపగలిగినదే నిజమైన సంక్షేమరాజ్యం.

దక్షిణాఫ్రికాలో 2 వేలమంది నిర్బంధం

జోహాన్సుబర్గు, ఫిబ్రవరి 27:— ట్రైహీడ్ నాటాల్‌లో 2 వేలమంది ఆఫ్రికన్‌లను నిర్బంధంగా రెండు డేరాలలోనికి తరలించినట్లు జోహాన్సుబర్గ్ స్టార్ పత్రిక ప్రకటించింది. స్టార్ పత్రిక తన మొదటిపుటలో ఈ డేరాల ఫోటోలను ప్రచురించింది. దక్షిణాఫ్రికాలో యుద్ధసమయంలో నెలకొల్పబడిన కాన్సెంట్రేషన్ క్యాంపులను ఇవి గుర్తుకు తెస్తున్నవని స్టార్ పత్రిక ప్రకటించింది.

ట్రైహీడ్‌లోని నగరం నుంచి ఆఫ్రికన్‌లను అక్కడకు 28 మైళ్ళ దూరంలో వలకుటేరాలలో నిర్బంధించి వుంచారని, దక్షిణఆఫ్రికాలోని వివిధ జాతుల ప్రజలు వేర్వేరుగా నివసించాలనే గ్రూపు ఏరియా చట్టం ప్రకారం ఇది అమలు జరుపబడిందని, స్టార్ పత్రిక పేర్కొన్నది. ఈ కుటేరాలు భరించరేనంత వేడిగావున్నాయని, ఆఫ్రికన్‌లు ఫిర్యాదు చేశారు.

[6వ కాలం తరువాయి]

కొరత దీనికి మూలకారణమని విచారిస్తే తెలుస్తుంది.

రెండు నిదర్శనాలు

రాష్ట్రంలోని ఆర్థికస్థితిగతులకు సూచికలుగా రెండు విషయాలను పరిశీలిద్దాం. అవి వాడకందార్ల ధరలస్థాయి, ఉద్యోగ సౌకర్యాల కల్పన.

ప్రధానమైన ఐదు నగరాలలో వస్తువుల ధరల సూచి 1961 లో 466 కాగా, 1962 లో 476 కు పెరిగింది. అంటే పది పాయింట్లు, లేక 2.1 శాతం పెరిగిందన్నమాట. ఆ ఐదునగరాలలోనూ ఆహారవస్తువుల ధరలు పెరిగాయి. అత్యధికపెరుగుదల వరంగల్లులో సంభవించింది. అక్కడ ఆహార వస్తువుల ధరలు ఐదు శాతం పెరిగాయి. హైదరాబాదు, విశాఖపట్నం, నిజామాబాదు, ఏలూరులలో నిత్యం వాడకం వస్తువులన్నీ ముఖ్యంగా ఆహార వస్తువుల ధరలు పెరిగాయి. పప్పు ధాన్యాలధరలన్నీ పెరిగాయి. పొగాకు, మిర్చి, పసుపు, టోకు ధరలు విపరీతంగా పెరిగాయి. దానినిబట్టి చిల్లరధరలు ఇంకా ఎక్కువగా పెరిగి ఉంటాయనేది నిశ్చయం.

1962 వ సంవత్సరంలో రాష్ట్రంలో ఉద్యోగ పరిస్థితి చాలా క్షీణించింది. వివిధ రకాల యజమానులు తెలియబరచిన ఖాళీల విషయంలో నేమి, నియామకాల విషయంలో నేమి పరిస్థితి క్షీణించింది. ప్రకటించిన ఖాళీలసంఖ్య 1961 లో 39.160 కాగా, 1962 లో 35.841. అంటే 8.5 శాతం తగ్గింది. నియామకాల సంఖ్య 4,277 అంటే 14.1 శాతం తగ్గింది. ఎంప్లాయిమెంటు ఎక్స్‌చేంజి కార్యాలయాలను ఉపయోగించుకుంటున్న యజమానుల సంఖ్య 771నుంచి 838 కి పెరిగినా పై తగ్గుదల ఏర్పడింది. 1962 లో రాష్ట్రంలో నిరుద్యోగుల సంఖ్య పెరిగిన దనడానికి నిదర్శనం ఎంప్లాయిమెంటు ఎక్స్‌చేంజీ కార్యాలయాలలో పేర్లను నమోదు చేయించుకున్నవారి సంఖ్య1962లో2,01,500 1961 లో వారి సంఖ్య 1,64,858. 1962 వ సంవత్సరం ఆఖరుకు పేర్లను నమోదుచేయించుకుని ఉద్యోగాలు రానివారి సంఖ్య 1,18,577. ఉద్యోగాలు లేనివారు అందరూ తమ పేర్లను ఆ కార్యాలయాలలో నమోదు చేయించుకోరుకాబట్టి దీనినిబట్టి రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య ఎంత తీవ్రంగా ఉందో వూహించుకోవచ్చు.

తృతీయ ప్రణాళిక విజయవంతం కావడానికి ఇతర అంశాలతోపాటు రెండు ముఖ్య షరతులను మనం ఆ ప్రణాళికలో వ్రాసుకున్నాం. అవి:— వస్తువుల ధరలు పెరుగకుండా అరికట్టడం, ఉద్యోగ సౌకర్యాలను పెంపొందించి నిరుద్యోగుల సంఖ్యనుతగ్గించడం, అతిముఖ్యమయిన ఈ రెండు అంశాల విషయాలలోను ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించినంతవరకూ చెప్పుకోతగిన అభివృద్ధి సాధించలేకపోగా, పరిస్థితి కొంతవరకు క్షీణించిందని అధికారసమీక్ష తెలుపుతున్నది.

అంటే ఆర్థిక వ్యవస్థపై ఒత్తిడి ఎక్కువగానే ఉన్నదనీ, ప్రజల ఆర్థిక పరిస్థితి మొత్తంమీద మెరుగుపడలేదనీ, అభివృద్ధి పేరుతో ఎంతధనం వ్యయమయినా, ఎన్ని పథకాలు అమలు జరిగినా, వాటికి సరితూగే ఫలితం లేదనీ తెలుస్తున్నది. మనం అప్పుడే తృతీయ ప్రణాళికా కాలం మూడవ సంవత్సరంలో ఉన్నాము.

(కాపీరైట్: ఇండియా న్యూస్ అండ్ ఫీచర్ ఏలయన్సు)

ఆంధ్రప్రదేశ్ బడ్జెట్: రాష్ట్ర ఆర్థికపరిస్థితి

రచన: శ్రీ సి. వి. హెచ్. రావు

ఆంధ్రప్రదేశ్ 1963—64వ సంవత్సరపు బడ్జెటులో రాష్ట్ర ఆర్థిక వనరులపై అత్యవసర పరిస్థితియొక్క ప్రభావం ద్యోతకమౌతున్నది. వచ్చే సంవత్సరానికి రాష్ట్ర ప్రణాళిక మొత్తం వ్యయం మొదట్లో నిర్ణయించుకున్న రు. 62 కోట్లనుంచి రు. 55.27 కోట్లకు తగ్గించవలసి రావడం దీనికి నిదర్శనం. వ్యవసాయాభివృద్ధి, ఆహారోత్పత్తి పథకాలు, విద్యుచ్ఛక్తి ఉత్పత్తి, కమ్యూనికేషన్సు, సాంకేతిక విద్యాభివృద్ధి, వైద్య, విద్య విస్తరణ పథకాలకు ఇచ్చిన అత్యధిక ప్రాధాన్యంలో కూడా యీ ప్రభావం ప్రతిబింబింపచేయబడింది.

ప్రణాళికావ్యయం పునఃపర్యాలోచనల, ప్రాధాన్యక్రమాల సవరణ దృష్ట్యా వ్యవసాయాభివృద్ధి, ఆహారోత్పత్తి, విద్యుచ్ఛక్తి ఉత్పత్తి, పథకాల విషయంలో హెచ్చునేసిన పెట్టుబడి వ్యయం రీత్యాను, రాష్ట్రానికి, ప్రజలకూ, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకూ, నిష్పత్తి దృష్ట్యా ప్రయోజనాలు చేకూరితే ఎంతో సహాయకారిగా ఉంటుంది.

ఉదాహరణకు యీ ప్రయోజనాలు పరిశ్రమలకూ, వ్యవసాయ అవసరాలకూ, విద్యుచ్ఛక్తి ఎక్కువగా సరఫరా అవడం, వాడకందార్లకు చవుకగా విద్యుచ్ఛక్తి లభించటం రూపంలో సమకూరితే చాలా మేలు చేకూరుతుంది.

ఆచరణలో లోపాలు

చిన్నతరహా నీటివసరులు, భూసార రక్షణ కార్యక్రమాలకూ, కేటాయించిన అధికమొత్తాలు, కేంద్రం ఇన్స్టా ప్రత్యేక గ్రాంట్లు పూర్తిగా సద్వినియోగం చేసుకునే బాధ్యత పంచాయితీరాజ్ సంస్థలు, పంచాయితీ విస్తరణ సిబ్బంది, గ్రామ వాలంటీరు దళాలపై ఎక్కువగా ఆధారపడిఉన్నది. ఈ విషయంలో ప్రముఖపాత్ర నిర్వహించవలసింది యీ సంస్థలు, వాటిలో పనిచేసేవారే.

అందుకు కేటాయించబడిన నిధులను, ప్రయోజనకరంగానూ, త్వరగానూ, వినియోగమయ్యేటట్లు వారు చూడాలి. సేద్యపు నీటివసరులను పూర్తిగా వినియోగించుకునేటట్లు రైతులను ప్రోత్సహించాలి. పారిశ్రామిక రంగంలోని అభివృద్ధి గ్రామపరిశ్రమలు, చిన్నతరహా పరిశ్రమలూ, ఆ పరిశ్రమలు ప్రారంభించేవారికి పరిశ్రమల వాడలలో పరిశ్రమలు నెలకొల్పిన లేక నెలకొల్పనున్నవారికి విద్యుచ్ఛక్తి సరఫరా పథకాలను రూపొందించటంపై ఆధారపడి ఉన్నది. పరిశ్రమల అభివృద్ధికి కీలకం విద్యుచ్ఛక్తి సరఫరా. అందువల్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తిని సమీప భవిష్యత్తులో పెంపొందించడంపై కృషిని కేంద్రీకరించాలి. దానికి కావలసిన పరికరాలను యంత్రాలను త్వరితగతిని నెలకొల్పడానికి ప్రయత్నించాలి. అనగా ఈ విషయము లన్నింటిలోను, పథకాలు కార్యరూపం దాల్చేటట్లు చేయడం వాటివలన ఫలితములను సంపాదించడం అత్యంతావసరం అన్నమాట.

ఆర్థిక పురోభివృద్ధి కృషిని వేగంగా కొనసాగించడం, రాష్ట్ర ప్రణాళికా పథకాలను కేంద్రం ఇచ్చే ఆర్థిక సహాయం తగ్గించినందున ఆ లోటును భర్తీచేయడం, నాలుగుకోట్ల రూపాయల అదనపు పన్నులు విధించడానికి ముఖ్య కారణం గాని, అత్యవసర పరిస్థితి మాత్రమే అందుకు కారణం కాదు.

కొత్త పన్నులు

నగర ప్రాంతాలలోని వ్యవసాయేతర భూములపై పన్నువిధింపు కొత్తగా తలపెట్టిన పన్నులలో ఒకటి. ఆ పన్ను ఏ రూపంలో ఉంటుందో ఆర్థికమంత్రి ప్రసంగంలో స్పష్టం చేయలేదు. దాని విధింపుకు సంబంధించిన సూత్రాలూ, లక్ష్యాలూ, స్పష్టంగా నిర్వచించబడాలి.

ఈ సందర్భంలో ముఖ్యంగా దృష్టిలో ఉంచుకోవాల్సిన విషయం నగర ప్రాంతాలలో ముఖ్యంగా హైదరాబాదు, విజయవాడ, గుంటూరు, వరంగల్, వంటి ముఖ్య నగరాలలో వ్యవసాయానికి ఉపయోగించని భూముల ఖరీదులు విపరీతంగా పెరుగకుండా చూడటం. నగరప్రాంతాలలో భూముల క్రయ విక్రయాలు ఇళ్ళ కొరతను తీర్చడానికి మునిసిపాలిటీలకూ, గృహనిర్మాణ సహకార సంస్థలు, గృహనిర్మాణ సంస్థలు, విడి వ్యక్తులూ, ఇండ్లు కట్టుకోడానికి మాత్రమే జరిగేటట్లు తగిన కట్టుదిట్టాలు చేయాలి. ఆ విధంగా విధించే పన్ను ద్వారా వచ్చే ఆదాయంలో కొంతభాగం పౌర సౌకర్యాల కల్పనకు మునిసిపాలిటీలకు, పంచాయితీలకు ఇవ్వడం అవసరం, న్యాయం కూడా. పట్టణాలలో రద్దీని అరికట్టడం, మంచినీటి సరఫరా, పారిశుద్ధ్య సౌకర్యాలు, వినోద సౌకర్యాలు, మొదలైన వాటి కల్పనకు ఆ మొత్తాన్ని మునిసిపాలిటీలు వినియోగించేటట్లు నిబంధనలు ఏర్పాటు చేయాలి. ఆర్థికలోటును పూర్తి చేయడానికి తలపెట్టిన ఇంకొక విధానం సారాషాపుల అమ్మకాన్ని పటిష్టం చేయడం. ఈ విధానం మద్యనిషేధం ఆచరణలో కొంతవరకు మార్పును సూచిస్తోంది. కాని, ఆ కార్యక్రమంలోని ముఖ్య లోపాలను తొలగించడానికి సహాయపడుతుందా? అనేది సందేహం.

మితవ్యయ చర్యలు

ప్రభుత్వం అనుసరించ తలపెట్టిన మితవ్యయపుచర్య అత్యవసర పరిస్థితి ప్రభావంరీత్యా తీసుకున్న చర్యలలో ఒకటి. మితవ్యయం, పొదుపు చర్యలు ప్రకటించడం తేలికే కాని, వాటివల్ల ఆచరణలో ఎక్కువ ఉపయోగం కనుపించడం లేదు. ప్రభుత్వ శాఖలలో పనిలోనూ, ప్రభుత్వోద్యోగులవైఖరిలోనూ, పొదుపుమనస్తత్వం ఎక్కడ కన్పించడం లేదు.

సభలు, సమావేశాలు సంఖ్య కొంతవరకు తగ్గినమాట నిజమే. అధికారరీత్యా జరిగే విందు వినోదాల ఆడంబరం కూడా తగ్గింది. కాని, ఇతర రంగాలలో పొదుపుగాని, మితవ్యయం కాని, మచ్చుకైనా కన్పించడం లేదు. మితవ్యయం, పొదుపు చర్యలవల్ల ఆదా చేయదలచిన ఒక కోటి రూపాయలు నిజంగా ఆదా చేయగలుగుతారా? ప్రభుత్వ ధనం దుబారా చేయకుండా మితవ్యయం జరుగుతున్నదా అన్న విషయం తెలుసుకోడానికి ప్రభుత్వ కార్యదర్శి కార్యాలయాన్ని, ప్రభుత్వ శాఖల చర్యలను, కొంతకాలమైన తరువాత పరిశోధిస్తే, దాని నిజం తేలుతుంది.

అత్యవసర పరిస్థితి కార్యక్రమాలు

బడ్జెట్‌లో అత్యంత అవసరం పరిస్థితి సందర్భంగా తీసుకోబడ్డ చర్యలలో జవాన్‌ల కుటుంబాలకు కల్పించిన సౌకర్యాలను గురించి మాత్రం చెప్పబడింది. ఆ సందర్భంలో ఏర్పాటు కాబడే ప్రజా రక్షణ కార్యక్రమాలను గురించి ముఖ్యంగా హోంగార్డ్సు దళాలు, గ్రామ వాలంటీరు దళాల ఏర్పాటును గురించి ఎట్టి ప్రశంసా చేయబడలేదు. ఈ కార్యక్రమాలను విస్తృతం చేయవలెనని కేంద్రప్రభుత్వం ఆదేశం ఉన్నప్పుడు వాటి ఏర్పాటుకు, నిర్వహణకు ఎంత డబ్బు కేటాయించవలసింది రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించవలసి ఉంది. ఇంతవరకు వీటికి ఎట్టి ఎస్టిమేట్లు తయారయినట్లు కన్పించదు.

రాష్ట్ర ఆర్థికపరిస్థితులు

ఏ ప్రభుత్వము యొక్క—ముఖ్యంగా ప్రజాస్వామ్య బద్ధమయిన అభివృద్ధికృషికి కట్టుబడివున్న ప్రభుత్వం యొక్క ఆర్థిక విధానం ఆర్థిక కార్యక్రమాల ఫలితాలు, ప్రజల ఆర్థికపరిస్థితుల మెరుగుదల, అట్టి అభివృద్ధిని సాధించడానికి జరిగే పథకాల ఆచరణను బట్టి నిర్ణయించవలసి ఉంటుంది.

ఆర్థికమంత్రి శాసనసభకు సమర్పించిన "రాష్ట్ర ప్రణాళిక, ఆర్థిక పౌరసబల సమీక్ష" నుంచి యీ విషయంలో కొన్ని నిర్ణయాలకు రావడానికి వీలున్నది.

వ్యవసాయ ఉత్పత్తి

1962 లో వ్యవసాయ ఉత్పత్తి 1961 లో కంటె 5.75 పాయింట్లు, పారిశ్రామిక ఉత్పత్తులుఆరుపాయింట్లు పెరిగాయి. 1961–62 లో సాగులో ఉన్న భూమి 273.75 లక్షల ఎకరాలు. 1960—61 లో సాగులో ఉన్న భూమి 264.54 లక్షలఎకరాలు. అంటే 1961—62 లో సాగుభూమి 3.5 శాతం పెరిగిం దన్నమాట.

ఆహార ధాన్యాల మొత్తం ఉత్పత్తి 1961—62లో62.92లక్షల టన్నులు కాగా, 1960—61 లో 60.34 లక్షల టన్నులు. ఈ పెరుగుదల 2.58 లక్షలటన్నులు లేక, 4.3 శాతం. పప్పు ధాన్యాల ఉత్పత్తి 17.2 శాతం పెరిగినా సంవత్సరం పొడవునా వాటి ఖరీదు ఎక్కువగానే ఉంది.

ఉత్పత్తి పెరుగుదల, సాగుబడి, భూమిపెరుగుదలకు అనుగుణంగానే ఉన్నదని అంగీకరించినా, వ్యవసాయ విస్తరణ, ఆధునిక వ్యవసాయ పద్ధతుల అమలు, సహకార పరపతి, రసాయనిక ఎరువులు, విత్తనాలు, పరికరాల సప్లై, చిన్నతరహా నీటివసరులు,భూసారరక్షణచర్యలకుఖర్చుపెట్టిన, ఖర్చుపెట్టబడుతూన్న సొమ్ముతో పోలిస్తే, ఈ అభివృద్ధి అంత సంతృప్తికరంగాలేదు. భూసార రక్షణ చర్యలు చురుకుగా అమలు జరిపి, చిన్నతరహా నీటివసరులను పూర్తిగా వినియోగించుకున్నట్లయితే, ఉత్పత్తి మరికొంత పెరిగిఉండేది. ముఖ్యంగా మొదటి రంగంలో ఇంతవరకూ జరిగిన కృషి చాలా తక్కువగా ఉన్నది.

మొత్తంమీద చూస్తే వ్యవసాయ ఉత్పత్తుల మొత్తం పెరుగుదల 123.3 పాయింట్లు నుంచి 129.05 పాయింట్లకు అంటే 4.7 శాతం పెరిగింది. ఆహార ధాన్యాల ఉత్పత్తి 4.3 శాతం పెరిగినాఅది తృతీయప్రణాళికలోఆశించిన సంవత్సరానికి ఆరుశాతం పెరుగుదలకంటె చాలా తక్కువే. 1965 నాటికి 100 మిలియన్ టన్నుల ఆహార ధాన్యాలను ఉత్పత్తిచేయా లన్నది లక్ష్యం. ఆ లక్ష్యాన్ని సాధించడానికి వ్యవసాయం ప్రధాన పరిశ్రమగావున్న ఆంధ్రప్రదేశ్‌లో కృషి ఇంకా చాలా ఎక్కువగా ఉండాలి.

పరిశ్రమల ఉత్పత్తి

వ్యవసాయ ఉత్పత్తి దేశం మొత్తంమీద నిర్ణయించిన సగటు ఉత్పత్తి కంటె తక్కువగా ఉండగా, పరిశ్రమల అభివృద్ధి అంతకంటె కూడ తక్కువగా ఉన్నది. 1961 వ సంవత్సరంలో యీ రంగంలో పెరుగుదల 1960 కంటే 10.1 శాతం ఎక్కువ ఉంటే 1962 లో 1961 లో కన్నా 3.7 శాతం మాత్రం పెరిగింది. కొన్ని కొన్ని పరిశ్రమల ఉత్పత్తి అదివరకుకంటె పెరిగినమాట నిజమే. కాని, మొత్తంమీద అభివృద్ధిని హెచ్చుస్థాయిలో నిల్పుకోలేకపోతున్నాం. దానివల్ల రాష్ట్ర ఆర్థిక పరిస్థితిలో ప్రజల జీవిత ప్రమాణంలో చెప్పుకోతగ్గ మార్పు లేకుండా పోతున్నది. రాష్ట్రంలో ఏర్పడ్డ విద్యుచ్ఛక్తి

(మిగతా 3 వ కాలంలో)

కాంగోలోని భారత సైనిక సిబ్బంది

—: x :—

పరిపాలనా కార్యక్రమాలకు సంబంధించిన వెయ్యిమందిని అక్కడ ఉంచడానికి ఢిల్లీ సమ్మతించినట్టు వార్త

మిత్రరాజ్యసమితి, న్యూయార్కు, ఫిబ్రవరి 27:— కాంగోలో ప్రస్తుతం ఉన్న తన సైనిక సిబ్బంది 5,600 మందిలోను పరిపాలనా నిర్వహణకు, తదితర కార్యక్రమాలకు ఉపయోగించబడుతున్న వారిని సుమారు వెయ్యిమందిని అవసరం ఉన్నంతవరకు అక్కడ ఉంచివెయ్యడానికి భారతప్రభుత్వం అంగీకరించినట్టు నిన్న ఇక్కడ తెలియవచ్చినది.

సైనికదళాలలో మొదట 459 మంది కాంగో నుంచి తిరిగివస్తారు. వారు రెండు జట్లలో మార్చి 26, ఆతర్వాత ఏప్రిల్ 19 తేదీలలో బొంబాయికి చేరుకొనవచ్చునని భావించబడుతున్నది.

కాంగోలోని తనమొత్తం సైనిక సిబ్బందినంతటిని రెండు నెలల్లో ఉపసంహరించాలని భారతదేశం మొదట్లో నిశ్చయించిందిగాని, మిత్రరాజ్యసమితి అభ్యర్థనపై పరిపాలకసిబ్బందిని మాత్రం అక్కడ ఉంచివేయడానికి అంగీకరించింది. అయితే వారుకూడా వచ్చే ఒకటిరెండు నెలల్లో ఉపసంహరించబడువచ్చునని తర్వాత తెలియవచ్చింది.

యుద్ధంలో పాల్గొనే సైనికులుగాక కాంగోలో భారతదేశానికి చెందిన 80 మంది సైనికోద్యోగులు, నలుగురు వైమానికోద్యోగులు, 932మంది పరిపాలక సిబ్బంది అక్కడ ఉన్నారు. ప్రస్తుతానికి వారు కొంతకాలం కాంగోలోనే ఉంటారు.

పరిపాలక సిబ్బందికి చెందినవారిలో చాలా మంది ఆసుపత్రులలోను, సప్లయి కార్యక్రమాలలోను పనిచేస్తున్నారు. సమితి కార్యదర్శి శ్రీ థాంట్ అభ్యర్థనపై కొంతకాలంపాటు వారిని అక్కడే ఉంచి వెయ్యడానికి భారత ప్రభుత్వం అంగీకరించినట్లు తెలుస్తున్నది.

కాంగోలో సైనిక చర్యలు ప్రారంభమైన తొలిరోజులలో భారత ప్రభుత్వం అక్కడ వెయ్యి పడకలుగల పెద్ద ఆసుపత్రిని నెలకొల్పింది. ఈ పడకల సంఖ్యను ఇప్పుడు 300 వరకు తగ్గించివేస్తారు. సమితి సైనికదళాలు కాంగోలో ఉన్నంతవరకు ఈ ఆసుపత్రి పనిచేస్తూనే ఉంటుంది.

రాగల రెండు మాసాలలోను కాంగోలోని తన సైనిక సిబ్బందిని మిత్రరాజ్య సమితి 20 వేలనుంచి 12 వేలకు తగ్గించివేయడంతో సప్లయి కార్యక్రమాలలో పాల్గొంటున్న సిబ్బందికూడా క్రమక్రమేణా తగ్గించబడుతుంది.

'నేను ఎవరికీ బంటును కాను'

కాంగో ప్రధాని ప్రకటన

లియోపోల్డ్‌విల్, ఫిబ్రవరి 26:— తాను ఎవరికీ బంటుగా వుండబోనని కాంగో ప్రధాని శ్రీ అదోలా నిన్న ప్రకటించారు. అమెరికా—కాంగోలమధ్య జరిగిన వాణిజ్య ఒప్పందం సందర్భంగా ఇచ్చిన సందేశంలో శ్రీ అదోలా తాను కమ్యూనిస్టునీ, అమెరికన్‌నీ కాననీ, తాను ప్రథమంగా కాంగో దేశస్థుణ్ణి, తర్వాత ఆఫ్రికా ఖండానికి చెందిన వాడినీ అని అన్నారు.

శుక్రగ్రహంలో ప్రాణికోటిలేదా?

మారినర్-2 సేకరించిన సమాచారం వివరాలు

వాషింగ్టన్, ఫిబ్రవరి 27:— శుక్రగ్రహం ఉపరితలంఉష్ణోగ్రత 800 ఫారన్‌హీట్ డిగ్రీల వరకు (426 సెంటిగ్రేడ్ డిగ్రీలు) ఉంటుందని అమెరికా విమాన, రోదసీయాన వ్యవహారాల సంఘం (నాసా) నిన్న ప్రకటించింది.

మారినర్—2 ఉపగ్రహం సేకరించిన సమాచారం ఫలితంగా ఈ సంగతి తెలియవచ్చింది.

మారినర్—2 ఉపగ్రహం గత డిసెంబరు 14 వ తేదీన 21,600 మైళ్ళ దూరంలో (34,560 కిలోమీటర్లు) శుక్రగ్రహాన్ని దూసుకుని వెళ్ళింది.

శుక్రగ్రహం ఉష్ణోగ్రత, తదితర సమాచారాన్ని సేకరించడానికి ఈ ఉపగ్రహంలో వివిధ పరికరాలు అమర్చబడ్డాయి.

శుక్రగ్రహం ఉపరితలంపై కానవచ్చిన ప్రచండమైన ఈ ఉష్ణోగ్రతనుబట్టి చూసినట్లయితే ఎటువంటి ప్రాణికోటి అక్కడ జీవించడానికి అవకాశాలు లేనట్టే తోస్తున్నదని నాసా ప్రకటించింది.

శుక్రగ్రహం ఉపరి వాతావరణంలో స్వల్పోష్ణోగ్రత కలిగిన మేఘాల పొర ఒకటి కప్పబడి ఉన్నదని కూడా 'నాసా' వెల్లడించింది.

ఇండియాలో నిర్బంధానవున్న చైనీస్ పౌరులు

ఎట్టి ఇబ్బందులు పడటంలేదు: హోంమంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 27:— ఇండియాలో నిర్బంధించబడిన చైనీస్ పౌరులు చిక్కుల నెదుర్కొంటున్నట్టు పెకింగ్‌నుంచి జరిగిన ఆరోపణలు ఎంతమాత్రం నిజంకావని కేంద్రప్రభుత్వ హోంమంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి నేడ లోకసభలో పేర్కొన్నారు.

శ్రీ హేంబారువా అడిగిన ప్రశ్నకు జవాబిస్తూ చైనీస్ నిర్బంధితులు చిక్కుల నెదుర్కొంటున్నారని ఎంతమాత్రం నిజంకాదన్నారు.

హోం వ్యవహారాల స్టేట్‌మంత్రి శ్రీ హాజరనవీస్ శ్రీ డి. ఎన్. తివారి ప్రశ్నకు జవాబిస్తూ 1443మంది చైనీస్ నిర్బంధితులు స్వదేశానికి తిరిగి వెళ్ళిపోవడానికి సంసిద్ధతను తెలియజేశారని, వీరికోసం నౌకలు పంపగలమన్న చైనీస్ ప్రభుత్వంనుంచి వివరాలుఏవీ అందలేదనిఅన్నారు.

బర్మాలో బ్యాంకుల జాతీయకరణ

భారతీయబ్యాంకులకు న్యాయం జరగగలదనే శ్రీ మురార్జీ ఆశాభావం

న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 27:— బర్మాలోని భారతీయ బ్యాంకులను కూడా జాతీయం చేసిన సందర్భాన వాటికి చెల్లించవలసిన పరిహారం విషయంలో బర్మీస్ ప్రభుత్వం న్యాయసమ్మతమైన వైఖరి నవలంబించి, వాటికి చెల్లించ వలసిన ద్రవ్యం ఇచ్చివేయగలదనే తాను ఆశిస్తున్నానని భారత ప్రభుత్వ ఆర్థికమంత్రి శ్రీ మురార్జీ దేశాయ్ లోకసభలో పేర్కొన్నారు.

బర్మాలోని భారతీయ బ్యాంకుల పెట్టుబడి లాభాల ఎక్కువగా వుండకపోవచ్చునని ఆయన అన్నారు.

బ్యాంకులను జాతీయం చెయ్యడానికై బర్మీస్ ప్రభుత్వం ఎందుకు నిర్ణయించిందనే ప్రశ్నను గురించి తాను చర్చించడం అసంభావ్యమని, బర్మాలోని భారతీయ బ్యాంకుల ఆస్తిపాస్తులు క్రమబద్ధంగా కొత్త మేనేజింగ్ కమిటీకి అప్పగించబడడం, వాటి ఆస్తులు ద్రవ్యం ఇండియాలోని ఆ బ్యాంకుల ప్రధాన కార్యాలయాలకు త్వరలో అందడం మాత్రమే తమకు ఇప్పుడు ముఖ్యమని శ్రీ దేశాయ్ అన్నారు.

ఈ సందర్భంలో ఇండియాకుతిరిగి రావలసివున్న ఆ బ్యాంకులలోని భారతీయోద్యోగులు స్వదేశానికి తిరిగి రావడానికి వారు తాము దాచుకొన్న డబ్బును తెచ్చుకోడానికి బర్మీస్ ప్రభుత్వం అంగీకరించగలదనేఆశిస్తున్నాననికూడా ఆయనఅన్నారు.

శ్రీ కేదార్‌నాథ్ సైగల్ అంత్యక్రియలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 27:— మొన్న యిక్కడ గుండెజబ్బుతో మరణించిన ప్రముఖ విద్యావేత్త శ్రీ కేదార్‌నాథ్ సైగల్ భౌతిక దేహానికి నిన్న సాయంత్రం ఇక్కడి నిగంబోధ్ ఘాట్‌లో అంత్యక్రియలు జరిగాయి.

ఆంధ్రప్రదేశ్ మాజీ గవర్నరు శ్రీ భీమసేన్ సచార్, పంజాబ్ మంత్రి శ్రీ రణబీర్‌సింగ్, పెద్దసంఖ్యలో ప్రముఖులు అంత్యక్రియలలో పాల్గొన్నారు.



మీ నెంబ రివ్వండి – రింగ్ చేస్తాం!

వెనుకటికి ఒక పెద్దమనిషి — ఒక టెలిఫోన్ గరల్‌కోసం పత్రికల్లో ప్రకటనచేస్తూ —ఆవిడ లక్షణాలు పేర్కొన్నాడు. వయస్సు పాతిక దాటకూడదనీ, అందంగా వుండాలనీ, కోయిలగొంతుండాలనీ చెపుతూ — చిట్టచివరకు 'ఫోనులో అవసరమైనప్పుడు అబద్ధాలు చెప్పడంకూడా అలవాటైవుండాలి' అని వ్రాశాడు.

నిజమే! కొన్ని కొన్ని సందర్భాల్లో అబద్ధాలు వ్యక్తుల్నీ, కాలాన్నీ రక్షిస్తాయి..ఒక మిత్రుడన్నట్లు ఎదుటపడి అబద్ధం చెప్పడంకన్న ఫోనులో అబద్ధమాడటం తేలిక. ఎదుటపడినప్పుడు అబద్ధమాడే ముఖాన్ని అవతలవాళ్ళు తేలిగ్గా గుర్తుపట్టవచ్చు. ఎంతో అలవాటుఅయితేగాని, ఎదుట నిలబడి బెదురులేకుండా అబద్ధం చెప్పడం చేతకాదు.

ఫోనులో అయితే, అవసరమైతే ఆ వ్యక్తే గొంతుమార్చి "ఇంట్లోలేరని చెప్పొచ్చు. లేదా, ఇంకొకళ్ళతో చెప్పించవచ్చు. అందువల్ల చాలా మంది ఫోనులద్వారా కొంత విశ్రాంతి కల్పించుకోవచ్చు.

ఫోనుదగ్గర మరొకళ్ళు వుంటే పిలిచేదెవరో కనుక్కొని ఆ నామధేయాన్నిబట్టి — ఉన్నారనో 'లేరనో' చెప్పెయ్యవచ్చు. ఫోనుదగ్గర వున్న వాళ్ళు "హల్లో! ఆయన ఇప్పుడే ఎక్కడికో వెళ్ళారు" అని చెపుతూవుంటారు.

"పోనీ ఎప్పుడొస్తారో చెప్పగలరా?" అని అవతలవాళ్ళడిగితే—

"అది వారేమీ చెప్పివెళ్ళలేదండి! ...వెళ్ళిన చోటునుంచి మరోచోటుకు వెళ్ళవచ్చు. కనుక చెప్పడం కష్టం."

"సరేలెండి. ఇంకో అరగంట తర్వాత ఫోను చేస్తాం" అంటారవతలవాళ్ళు.

"ఎందుకూ మీ ఫోను నెంబరివ్వండి వారు రాగానే రింగ్‌చేస్తాం" అంటారు.

ఆ తర్వాత అయిదు గంటలు కూర్చున్నా రింగురాదు— ఏమీరాదు— దాన్నిబట్టే ఇవతల వాళ్ళకు అక్కడెంత పలుకుబడి వుందో అర్థమవుతుంది.

ముఖ్యంగా పెద్ద పెద్ద ఉద్యోగస్తులంతా ఇలా ఫోనుదగ్గర ఒకర్ని వుంచి ...సాధ్యమైనంతలో పిలుపులు తప్పించుకోవడానికి ప్రయత్నిస్తారు. లేకపోతే ఫోను మూతికి ఆనించుకొని ఎంతసేపని కూర్చుంటారు.....తిండి తినే అవకాశంకూడా వుండదు.

అయ్యగారు పైకి వెడితే ఫోను బంద్

కొందరు టెలిఫోనుదగ్గర వుండేవాళ్ళు కేవలం అబద్ధమాడలేక రకరకాల జవాబులు చెపుతూ వుంటారు. కొందరు "ఇప్పుడే పైకి వెళ్ళారండి.. అయిదింటిదాకా రారు" అంటారు.

"పైకి పోనీ కొంచెం కబురు చేస్తారా?" అంటే.

"లేదండీ! అలాచెయ్యడం మామూలు లేదు"

"మరి అర్జంట్ పనులుంటే"

"అర్జంటులు కూడా అయిదు తర్వాతే"—

"అందాకా గడువు లేదండీ... ఈలోగా మాట్లాడాలి".....

"పోనీ అదేమిటో చెప్పండి. మేము వ్రాసుకొంటాం...వారెవరైనా పనిమీద క్రిందకువస్తే చెపుతాం" అంటారు.

ఇట్లా వ్యక్తులు అనవసరంగానో అవసరంగానో పైకి క్రిందికీ పోవడం జరుగుతూ వుంటుంది—పాపం వారిప్పుడే పైకి వెళ్ళారండి ఇప్పుడప్పుడే దిగలేరండీ అని జాలిగా ఫోనులో చెపుతూవుంటే ఒక ఘనమైన వ్యక్తినిగురించి మాట్లాడుతున్నట్లుండదు.....ఒక గర్భిణీ స్త్రీని గురించి చెపుతున్నట్లుంటుంది. ....

ఏరా! నే వారిలాగా తిరుగుతానా!

ఫోనులో అబద్ధమాడటం విషయం వచ్చింది గనుక ఒక విషయం చెపుతాను. '...' చిత్రంలో ఒక పెద్దమనిషి వుంటాడు. ఆయన కుమార్తెకు వరుడు కావాలని పత్రికలో ప్రకటిస్తాడు. దాని ఫలితంగా అంతులేని ఫోను పిలుపులు వస్తాయి...విసుగెత్తిపోతాడు ఆ జవాబులు చెప్పలేక....

వచ్చి సోఫాలో కూలబడతాడు. మళ్ళీ ఫోను వస్తుంది. నౌకర్నివెళ్ళి ఇంట్లో లేరని చెప్పమంటాడు.

పాపం నౌకరు ఫోను తీస్తాడు "ఫలానావారున్నారా!" అని అడుగుతారు.

"ఇంట్లో లేరండీ" అని జవాబు.

"ఎక్కడికి వెళ్ళారో తెలుసా?" అని మళ్ళీ ప్రశ్న.

"ఏమో, ఎక్కడికెళ్ళారో నాకేం తెలుసు?"

"ఎప్పటికొస్తారో తెలుసా!"?

"ఏమో! ఇల్లు కదిలితే కాకిలాగా తిరుగుతాడు కొంపనొడవే వుండడు మళ్ళీ" అని ఫోను పెట్టేస్తాడు.

అది విన్న యజమానికి కోపం వస్తుంది.... "ఏమిట్రా నే కాకిలాగా తిరుగుతానా" అని నౌకరు మీద పడబోతాడు.

"అదేమిటండీ...అలా కోప్పడుతారు? అవతలవాళ్ళకు నచ్చేట్టు చెప్పాలా వద్దా?....అందులో ఆడేది అబద్ధమాయె..... మళ్ళీ తెలుసుకొనేట్లు ఆడితే ఎట్లా? అంటాడు.

పాపం, యజమాని దానికేం చెపుతాడు. తనలో తనే సణుక్కొని కూర్చుంటాడు. అంతలోనే మళ్ళీ ఫోను మ్రోగుతుంది. నౌకరువచ్చి అడుగుతాడు "ఇందాక అలా చెపితే మీకు కోపం వచ్చింది ఇప్పుడేం చెప్పమన్నారు!" అని.

ఇప్పుడా! 'నేచచ్చానని చెప్పు' అంటాడు కోపంగా.

నౌకరు విచారం తెచ్చుకొని అవతలికి ... ఏడుస్తూ "మా అయ్యగారు పోయారుసార్" అని ఏడుపు ప్రారంభిస్తాడు. అవతలవాళ్ళు ఉలిక్కి పడతారు. పైగా ఆ పిలిచింది పెళ్ళివాళ్ళు...అందులో కాబోయే అల్లుడు.

ఏం గుండెలో...సోడా బుడ్ల గుళ్ళకన్నా తేలికైనాయి!

అతను విచారంలో వాళ్ళ నాన్నదగ్గరికి పరుగెత్తి "నాన్నోయ్, నాన్నా! మా మామగారు చచ్చిపోయారండీ" అంటాడు. ఆయనగారు ఏమనుకోకుండానే

"లేకపోతే నీకు పిల్లనిస్తానన్నాడు ... అంతా అల్లుడు అడుగుపెట్టిన తర్వాత చచ్చి సగమవుతారు.....నీ విషయంలోముందుగానే ఆయన సొంతం చచ్చిపోయాడు అంటాడు.

ఇద్దరూ ఫోనుదగ్గరికి వస్తారు. "ఎలా పోయారు.....ప్రొద్దున బాగానే వున్నారే" అని అడుగుతారు.

నౌకరు ఆ దుఃఖం ప్రదర్శిస్తూ "ప్రొద్దున బాగానే వున్నారు...మధ్యాహ్నం పూటభోజనం చేసి చుట్టకాలుస్తున్నారు....ఇంతలో గుండె ఆగిపోయింది....చచ్చిపోయారు" అంటాడు.

అది విని కాబోయే అల్లుడుగారు "ఏం గుండెలో సోడాబుడ్లలో గుళ్ళకన్నా కనాకష్టమైనాయి" అనుకొంటాడు.

పాపం, రాయిలాగా అవతల కూర్చున్న యజమాని ఇదంతా వినవలసి వచ్చింది. తను పోయినట్లు చెపుతున్నా "నా నేనక్కడ చచ్చాను" అనడానికి వీలులేకపోయింది.

ఒక్కొక్కప్పుడు అబద్ధాలు చెప్పించడంలో ఇలాటి అవాంతరాలు కొన్ని వచ్చిపడుతూ వుంటాయి...అనుకొని తిట్లుకూడా తినాల్సివస్తుంది.

అయిదయితే పీక నొక్కుతుంది!

మొన్న ఒక ఆఫీసుకి వెళ్ళాను. సుమారు ఐదు గంటలైంది. అక్కడున్న ఒక ఉద్యోగి ఎవరితోనో మాట్లాడుతానని ఫోనుతీసి "హలో! హలో" అన్నాడు. వెంటనే గుడ్లు పెద్దవిచేసి "పీక నొక్కేసింది" అన్నాడు.

"అదేమిటండీ....ఎవరు? ఏమిటి?" అంటే

"మా టెలిఫోన్ గరల్" అన్నాడు.

"పీకనొక్కడ మేమిటి? అంటే"....

"ఆ అమ్మాయి అయిదు అవగానే వెళ్ళిపోతుంది. మావన్నీ ఎక్కువ టెన్షన్ ఫోనులు...ఆవిడ వెళ్ళిందంటే మా పీకనొక్కినట్టేగా మరి"...అన్నాడు.

కొందరు మనం ఫోను చెయ్యగానే 'చెప్పండి' అంటారు.....

అది వినగానే "చెప్పండి పోది" అన్న ధ్వని వినిపిస్తుంది....మాట్లాడాలనుకొన్నది కూడా మరిచిపోతాం...."ఆ, ఏం లేదు....మీరు ఆరోగ్యంగా వున్నారా!" అని ముందుగా అనేస్తాం.

"ఆ! ఫర్వాలేదు....చెప్పండి"

"అంటే కొంచెం తగ్గించి చెప్పమన్నట్లు తోస్తుంది...అలాగే తగ్గించి చెప్పి ఫోను అవతలపెట్టేస్తూ వుంటాం.....

కొందరు మనం విన్నంతలో "సరే! ఆ విషయం తెలిసింది.... ఇప్పుడు నాకో ట్రంకుకాల్ వస్తుంది. అందుకని మీరు ఫోను పెట్టెయ్యండి ... రేపో ఎల్లుండో మాట్లాడదాం" అంటారు.

అక్కరలేని పిలుపులు, అంతులేని పిలుపులు— ఎంత పిలుపు, సొంతంకాని పిలుపులు—అనేకం వుంటాయి ఫోనుల్లో".

ఎదురుగా లేరనుకొంటాంగాని ఆ మాటల్లో వాళ్ళ ముఖం కనిపించే అద్దాలుంటాయి.

—రావూరు

ఆక్ట్రాయ్ పన్ను విధించేందుకు మునిసిపాలిటీలకు అధికారం

ప్రభుత్వం కల్పిస్తుందని రాష్ట్ర శాసనసభలో మంత్రి శ్రీ అలపాటి ప్రకటన

హైదరాబాద్, ఫిబ్రవరి 27:—

ప్రభుత్వ అనుమతి ముందుగా పొంది ఆక్ట్రాయ్ పన్ను విధించడానికి మునిసిపాలిటీలకు అధికారం ఇవ్వబడుతుందని మునిసిపల్ పరిపాలన శాఖమంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య నేడు రాష్ట్ర శాసనసభలో ప్రకటించారు.

ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీ జి. సి కొండయ్య (కాంగ్రెస్) ఆదితరులు వేసిన ప్రశ్నలకు సమాధానమిస్తూ అన్ని మునిసిపాలిటీలలోను ఆక్ట్రాయ్‌పన్నుపై కంట్రోలు ప్రవేశపెట్టాలని ప్రభుత్వం సంకల్పించినదని మంత్రి తెలియజేశారు. 1961—62 లో తొలిసారిగా నిజామాబాద్ మునిసిపల్ కౌన్సిల్ ఆక్ట్రాయ్ పన్ను విధించినదనీ, అయితే ఇప్పుడు ఆక్ట్రాయ్ పన్ను అది విధించడంలేదని చెప్పారు. ఆంధ్ర ప్రదేశ్ (ఆంధ్రప్రాంతం) జిల్లా మునిసిపాలిటీల చట్టం ప్రకారం ఆంధ్రప్రాంతంలో ఆక్ట్రాయ్ పన్ను విధించడానికి వీలులేదని అన్నారు. అయితే సమగ్ర మునిసిపల్ బిల్లులో, ప్రభుత్వ అనుమతి ముందుగా పొంది ఆక్ట్రాయ్‌పన్ను విధించడానికి వీలుగా ఒక క్లాజు కలదని మంత్రి చెప్పారు.

ఖాదీ పాలసరఫరా పథకాన్ని కర్నూలు, గుంటూరు, నెల్లూరు, తిరుపతి, చిత్తూరు పట్టణాలలో అమలుపరుస్తున్నారనీ, రాష్ట్రంలో అన్ని తాలూకాలకు ఈ పథకాన్ని వర్తింపచేయాలనే ప్రతిపాదన ఏదీ లేదనీ ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు శాసనసభలో శ్రీ పి రాజగోపాలనాయుడు (స్వతంత్రపార్టీ) వేసిన ప్రశ్నకు సమాధానమిస్తూ చెప్పారు

సహకార మార్కెటింగ్ సంఘాలు

సహకార మార్కెటింగ్ సంఘంలో సభ్యులనుండి ఆయా సరుకులు కొనడానికి ఉప నిబంధనలు కలవని ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి శ్రీ రాజగోపాలనాయుడు వేసిన ప్రశ్నకు సమాధానమిస్తూ చెప్పారు. దీనికి అనుమతి ఏదీ అవసరంలేదని చెప్పారు మార్కెటింగ్ కార్యక్రమాలు నిర్వహించడానికి సహకార మార్కెటింగ్ సంఘాలు పెట్టుకునే అప్పుల దరఖాస్తులను పరిశీలన చేయడానికి డిప్యూటీ రిజిస్ట్రార్లందరికీ అధికారం ఇవ్వబడినదని చెప్పారు. ఈ సంఘాలకు అప్పులకోసం నిధులను సమకూర్చి అడిగినప్పుడు వీటికి మంజూరుచేయ వలసిందిగా ఇండియా స్టేట్ బ్యాంకిని ప్రభుత్వం కోరినదని కూడా మంత్రి చెప్పారు.

భూమిశిస్తు క్రింద నగదుకు మారుగా చిన్న మొత్తాల పొదుపు సర్టిఫికెట్లను పుచ్చుకోవలసిందిగా రివిన్యూ ఉద్యోగులకు ఉత్తర్వులు జారీ చేయాలనే ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని ధర్మాదాయశాఖ మంత్రిణి శ్రీమతి సదాలక్ష్మి శ్రీ కె రాజమల్లుకు సమాధానమిస్తూ చెప్పారు. ఈ సందర్భంగా త్వరలో ప్రభుత్వం ఒక నిర్ణయం చేస్తుందని చెప్పారు. శ్రీ కె. వి నారాయణరెడ్డి వేసిన ప్రశ్నకు సమాధానమిస్తూ హైదరాబాద్‌నగరం పరిసరాలలో పెరిగి పోతున్న భూముల ధరలను అరికట్టాలనే ప్రతిపాదన ఏదీ లేదని ఆమె తెలియజేశారు

పాఠ్యపుస్తకాలపై ఆదాయం

శ్రీ కె సత్యనారాయణ వేసిన ప్రశ్నకు విద్యామంత్రి తరపున సాంఘిక సంక్షేమశాఖ మంత్రి శ్రీ అప్పారావు సమాధానమిస్తూ ప్రాథమిక పాఠశాలలకు పాఠ్యపుస్తకాల అమ్మకం ద్వారా ప్రభుత్వానికి 1958—59 లో దాదాపు రు. 23,018 లు, 1959—60 లో రు. 67,848 లు, 1960—61 లో రు. 3,11,855 లు, 1961—62 లో రు4,33,274లు ఆదాయంవచ్చినదని చెప్పారు లెక్కలన్నీ తేలినపిమ్మట నికరఆదాయమెంతో తేలగలదని చెప్పారు

పుస్తకాల పంపకంలో ఆలస్యం జరుగుతున్నదని అనుబంధ ప్రశ్నలు అనేకం వచ్చాయి. దీనిని గురించి ప్రభుత్వం విచారణ జరుపుతుందని మంత్రి సమాధానమిచ్చారు.

పాఠ్యపుస్తకాల పంపకాన్ని జిల్లా పరిషత్తులకు, సమితులకు అప్పగించిన పిమ్మట పరిస్థితి బాగా మెరుగుగా నున్నదనీ, ఈ వ్యాపారంలో లాభంవస్తే మేలురకం పుస్తకాలు అచ్చువేయ బడతాయనీ అన్నారు. లక్షలాదిగా పుస్తకాలను అచ్చువేయిస్తే ప్రభుత్వానికె హెచ్చుగా లాభం వస్తుందని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి కలుగజేసుకుని చెప్పారు. గత రెండు సంవత్సరాలనుంచీ పుస్తకాల పంపకంపై ఫిర్యాదులు వస్తున్నాయని ఇప్పుడీ పంపకాన్ని జిల్లా పరిషత్తులకు, సమితులకు ప్రభుత్వం అప్పగించింది గనుకను, వీటిలో సభ్యులు అనధికారులు గనుకను లోపాలు వీరు సర్దుబాటు చేయాలని చెప్పారు.

ఆయిదవ తరగతివరకు మాత్రం ప్రస్తుతం దాదాపు యాభై అయిదు లక్షల ప్రతులు అచ్చు వేయబడుతున్నాయని మంత్రి శ్రీ అప్పారావు తెలియజేశారు.

అయినా పంపకం జరగలేదని చాలామంది సభ్యులు విమర్శించారు. కొన్ని పాఠశాలలకు సెప్టెంబరు నెలలో కూడా పుస్తకాలు సరఫరా కాలేదని అన్నారు

మంత్రి — ఫిర్యాదులు వస్తే ప్రభుత్వం తగిన చర్య తీసుకుంటుంది

శ్రీ తెన్నేటి విశ్వనాథం — ప్రతి విద్యా సంవత్సరం ప్రారంభంలోను పత్రికలలో అనేక లేఖలు మనచూస్తున్నాము ఆ సంగతి ప్రతి సంవత్సరం సభ్యులు ఇక్కడ పేర్కొంటూ ఉన్నారు. చాలా ఆర్జీలు ప్రభుత్వానికి వస్తూనే ఉంటాయి. ఇంకా ఏరకమైన ఫిర్యాదు ప్రభుత్వం వాంఛిస్తున్నది? [illegible] ప్రభుత్వం పూర్తిగా ఎందుచేత [illegible] కూడదు ?

మంత్రి — ఈ విషయాన్ని [illegible] ప్రభుత్వం విచారణ జరుపుతుంది

శ్రీ పూల సుబ్బయ్య — [illegible] గాని లేకుండా ప్రభుత్వం ఈ పాఠ్య గ్రంథా[illegible] ఎందుచేత అమ్మకూడదు ?

మంత్రి — దానిగురించి ఆలోచించవలెను దీంట్లో వచ్చే లాభం ఈ పద్ధతి అభివృద్ధి చేయుటానికే వినియోగింపబడుతుంది

శ్రీ కె. ఆదినారాయణరెడ్డి వేసిన ప్రశ్నకు సమాధానమిస్తూ మూడవ తరగతినుంచీ ఆంగ్లం బోధించాలనే పథకాన్ని ఉపసంహరించడమంటూ ఉండదని మంత్రి శ్రీ అప్పారావు తెలియజేశారు. ఆంగ్లం బోధించడానికి ఉపాధ్యాయులకుశిక్షణ ఇప్పించాలని ప్రభుత్వం యోచిస్తున్నదని చెప్పారు

శ్రీ వావిలాల — ఈ పథకాన్ని ముప్పదివేలరూపాయలఖర్చుతో, ఈసంవత్సరమే ప్రభుత్వం అమలు పరచగలదా? ఈసంవత్సరానికి ఈ పథకాన్ని అమలు పరచలేమని ప్రభుత్వం ఎందుచేత ప్రకటించకూడదు.

మంత్రి.—ఈ పథకాన్ని ఆపటమంటూ ఉండదు

శ్రీ టి పాపారావు — ఏ పద్ధతిలో శిక్షణ ఏర్పాటు చేస్తున్నారు ?

మంత్రి — ఇదొక పెద్ద ప్రశ్న సమాధానాన్ని సభా వేదికపై ఉంచుతాను

శ్రీ సి డి నాయుడు వేసిన ప్రశ్నకు సమాధానమిస్తూ పాఠశాలలలో హిందీ నిర్బంధసబ్జెక్టుగా చేయబడినదని మంత్రి శ్రీ అప్పారావు చెప్పారు

ఆయుర్వేద వైద్యం

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యవేసిన ప్రశ్నకు సమాధానమిస్తూ ఆయుర్వేద వైద్యానికి ఆయే ఖర్చు ఏమాత్రం తగ్గలేదని ఆరోగ్యమంత్రి శ్రీ ఎన్ ఆర్. వై. శివరామప్రసాద్ చెప్పారు క్రమక్రమంగా ఆయుర్వేదానికి యునానికి చేసేఖర్చు పెరుగుతున్నదని అన్నారు ఆయుర్వేద వైద్యానికి 1962—63లో రు 14,47,600లు,యునాని వైద్యానికి అదే సంవత్సరంలో రు16,85,200లు ఖర్చయాయన్నారు

శ్రీ సి డి నాయుడు — ఆయుర్వేద మందులు తయారు చేసేందుకు శుద్ధమైన బంగారం ఇవ్వరాలేక 14 కారెట్ల బంగారం ఇస్తారా?

ఈ ప్రశ్నకు సమాధానం ఇవ్వడానికి స్పీకరు అంగీకరించలేదు.

శ్రీ తెన్నేటి విశ్వనాథం వేసిన ప్రశ్నకు సమాధానమిస్తూ శ్రీ రామమోహన ఆయుర్వేద కళాశాలలో డిగ్రీలు పొందినవారిని "ఏ"తరగతివైద్యులుగా రిజిస్టరు చేసే విషయం ప్రభుత్వ పరిశీలనలో నున్నదని మంత్రి చెప్పారు

శ్రీ కె. వి. నారాయణరెడ్డి వేసిన ప్రశ్నకు సమాధానమిస్తూ కేంద్ర ప్రభుత్వం ఆదేశంపై 1960 లో రాష్ట్ర ప్రభుత్వం ఎగుమతుల అభివృద్ధి కమిటీని ఏర్పాటుచేసిందని, ఎగుమతులు పరిస్థితి నంతటినీ ప్రభుత్వం ఆజమాయిషీ చేస్తుందని పరిశ్రమల మంత్రి డాక్టర్ లక్ష్మీనరసయ్య చెప్పారు.

తూర్పుపాకిస్తాన్‌కు వెళ్ళిన నాగ తిరుగుబాటుదార్ల పునరాగమనం

షిలాంగ్, ఫిబ్రవరి 26 — గత సంవత్సరం మేనెలలో తూర్పు పాకిస్తాన్‌కు వెళ్ళిన 200 మంది నాగ తిరుగుబాటుదార్లలోను 100మంది తిరిగి ఇండియాకు వచ్చారని విశ్వసనీయంగా తెలుస్తున్నది బర్మానుండి మణిపూర్‌లో వీరందరు గతవారం ప్రవేశించారని ఇక్కడకు చేరిన వార్తలు తెలుపుతున్నాయి.

200 మంది తిరుగుబాటు దార్లలోను మరి కొందరు బర్మా సరిహద్దులోని పర్వత ప్రాంతాలను చేరుకొన్నారు. నాగ తిరుగుబాటుదార్లను అడ్డగించడానికి వెళ్ళిన బర్మా సైనికులు పర్వత ప్రాంతమయినందున వారి లక్ష్యం నెరవేరలేదు

నిరాయుధీకరణ సంఘంలోని తటస్థరాజ్యాల చర్చలు

జెనీవా, ఫిబ్రవరి 26 — జెనీవా నిరాయుధీకరణ సంఘం సమావేశంలో పాల్గొంటున్న ఎనిమిది తటస్థ రాజ్యాల ప్రతినిధులు అణ్వస్త్ర పరీక్షల నిషేధ సమస్యపై ఏర్పడిన ప్రతిష్టంభనను తొలగించడానికి నేడు సమావేశమై చర్చించారు

పాకిస్తాన్ పార్లమెంటు సభ్యునిపై కాల్పులు

రావల్పిండి, ఫిబ్రవరి 26 — పాకిస్తాన్ పార్లమెంటు సభ్యుడు మాలిక్‌వలీఖాన్ కుకీ ఖెల్‌పై ఎవరో ఒక గుర్తు తెలియని వ్యక్తి కాల్పులు జరిపాడు. పెషావర్‌లో ఈద్ పండుగ సందర్భంగా ప్రార్థనలు జరిపి బయటకు రాగానే ఈ సంఘటన జరిగింది

మాలిక్‌వలీఖాన్ పరిస్థితి ప్రమాదకరంగా వున్నదని ఆస్పత్రి అధికారులు ప్రకటించారు కాల్పులు జరిపిన వ్యక్తి గుంపులో వెళ్లగా తప్పించుకొని వెళ్ళిపోయాడు

'నేఫాలో' ఇందిరాగాంధి పర్యటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26 — ఈశాన్య సరిహద్దు ప్రాంతంలో శ్రీమతి ఇందిరాగాంధి పర్యటన ప్రారంభిస్తారు రేపటినుండి ఈ పర్యటన ప్రారంభం అవుతుంది

తేజ్‌పూర్‌లో జరిగే జాతీయ విద్యార్థి సైనిక దళ ప్రదర్శనకు శ్రీమతి ఇందిరాగాంధి [illegible]

హైదరాబాద్, ఫిబ్రవరి 26 — [illegible] ఆంధ్రప్రదేశ్ ముస్లిం వక్ఫ్‌బోర్డ అధ్యక్షుడు డాక్టర్ [illegible] ప్రభుత్వాన్ని అభ్యర్థించారు.



పరిశ్రమలకు కావలసిన ముడిపదార్థాలు దిగుమతి చేసుకొనడానికై వడ్డీ లేకుండా 114 కోట్ల రూపాయల ఋణాన్ని అమెరికా ఇండియాకు ఇవ్వడానికి అంగీకరించే ఒడంబడికపై సోమవారంనాడు న్యూఢిల్లీలో అమెరికన్ రాయబారి శ్రీ గాల్‌బ్రైత్, భారతప్రభుత్వ ఆర్థిక మంత్రిత్వశాఖ కార్యదర్శి శ్రీ ఎల్. కె ఝా సంతకాలు చేశారు

మోషిసభలో రష్యా ప్రతినిధులపట్ల చైనా అభ్యంతరం

పెకింగ్ ప్రతినిధుల అనుచిత ప్రవర్తన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 27 .— ఇటీవల మోషిలో జరిగిన ఆఫ్రికా — ఆసియా దేశాల సభలో సోవియట్ యూనియన్ ప్రతినిధులు పాల్గొనడం పట్ల చైనా ప్రతినిధివర్గం అభ్యంతరం పెట్టినదని ప్రధాని నెహ్రూ నిన్న కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ కార్యనిర్వాహకవర్గ సమావేశంలో ప్రసంగిస్తూ తెలియజేశారు

మోషి సమావేశంలో సోవియట్ ప్రతినిధులు పాల్గొనరాదని, రష్యా, ఇటు ఆఫ్రికాకుకాని, అటు ఆసియాకు కాని, చెందిన దేశం కాదని, చైనా ప్రతినిధులు వాదించారని ఆయన వెల్లడించారు

ఇండియా — చైనా సరిహద్దు వివాదం పట్ల తమ వైఖరిని బలపరచవలసిందిగా చైనా ప్రతినిధులు మహాసభకు వచ్చిన ఇతర దేశాల ప్రతినిధులలో ప్రచారం కావించారనీ, ఆ సమావేశంలో చైనా వాదనను పూర్వపక్షం చేసే ఇంకొక దేశ ప్రతినిధులు లేకపోయినట్లయితే, చైనా ప్రతినిధులు తమ యిష్టం వచ్చినట్లు ప్రవర్తించి సమావేశాన్ని తమ గుప్పిట ఉంచుకుని నడిపించి వుండేవారని ఆయన పేర్కొన్నారు మహాసభకు మన దేశంనుంచి వెళ్లిన కాంగ్రెసు పార్లమెంటు సభ్యులు తమ వ్యక్తిగత హోదాలోనే పాల్గొన్నారని, వీరిలో ఒకరు తన అనుమతిని కూడా పొందారని ఆయన తెలియజేశారు.

నిరుద్యోగులైన స్వర్ణకారులకు ప్రభుత్వం సహాయం

శాసనసభలో ముఖ్యమంత్రి హామీ

హైదరాబాద్, ఫిబ్రవరి 27 —

స్వర్ణకారులు సహకార సంఘాలుగా ఏర్పడి స్వయంగా లఘుపరిశ్రమలను స్థాపించి కృషిచేసే పక్షంలో బంగారం కంట్రోలు నిబంధనలవల్ల నిరుద్యోగులైన వారికి ప్రభుత్వం సహాయంచేయగలదని ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నేడు శాసనసభలో ప్రకటించారు

ఈ సందర్భంలో స్వర్ణకారులకు అనుబంధించగల కొన్ని కుటీరపరిశ్రమల జాబితాను ముఖ్యమంత్రి పేర్కొన్నారు ఇదిపరిశ్రమలశాఖ తయారుచేసింది ఇందుకు కావలసిన సిబ్బంది పెట్టుబడి వివరాలు కూడా ఆయన ఆ జాబితానుంచి వివరించారు.

'బంగారం కంట్రోలు నిబంధనలవల్ల నిరుద్యోగులైన స్వర్ణకారులకు పనికల్పించే సమస్యపై ఎన్నడూ రెండు అభిప్రాయాలంటూ లేవని ఈ విచారకర పరిస్థితిలో వారికి వృత్తి కల్పించాలని రాష్ట్రప్రభుత్వం ఆత్రపడుతున్నదని ముఖ్యమంత్రి వెల్లడించారు అయితే వారుపని చేయగల లఘుపరిశ్రమలను ప్రారంభించడానికి సహకార సంఘాలుగా వారేర్పడి తగినపథకాలతో వారుముందుకురావాలి ప్రస్తుతానికి ఈపథకం స్వర్ణకారులు [illegible] ప్రాంతాలలో వర్తిస్తుంది స్వర్ణకారులు అనడంవల్ల ఆ వృత్తిలోవున్న అన్నికులాలవారికీ అది వర్తిస్తుందిగాని ప్రత్యేకంగా ఒక కులానికి మాత్రం కాదు' అని ముఖ్యమంత్రి ప్రకటించారు

బంగారం కంట్రోలు నిబంధనలను పూర్తిగా బలపరిచిన శ్రీ ఎం. రామగోపాలరెడ్డి (నేషనల్ డెమొక్రాట్)ని ముఖ్యమంత్రి అభినందించారు

వే డి సమస్యపై ప్రసంగించినవారిలో నిబంధనల మంచి చెడులపైకంటె దాని ఫలితాలపై అందరూ ప్రసంగించడంతో 'టన్ను ఆవేశానికి ఆవున్న అర్థ సందర్భాలతో' చర్చ రక్తికట్టింది తాళికి వలసిన బంగారం కూడా దొరకనీయని నిబంధనలను విమర్శిస్తున్నప్పుడు నైతిక మూల్యంతో సానుభూతి సభ అంతటా ఆవరించింది అయితే దాచిన బంగారాన్ని, దొంగబంగారం కొనడానికి వెచ్చించే బ్లాక్‌మార్కెట్ ద్వారా సంపాదించే డబ్బును ఈ నిబంధనలు నిరోధించగలవని ముఖ్యమంత్రి అన్నారు

ఈ నిబంధనల లక్ష్యమే సిద్ధించకపోతే కఠినతర చర్యలు గైకొని నిబంధనలు మరింత కట్టుదిట్టం చేయడానికి నెహ్రూ ప్రభుత్వం వెనుకాడదు శ్రీ సంజీవరెడ్డి స్పష్టం చేశారు

నిరుద్యోగులైన స్వర్ణకారులకు విరాళాలు పంచిపెట్టాలనే ప్రతిపాదన నిరసించదగినదంటూ అందుకు ప్రభుత్వం వ్యతిరేకించగలదని, అదేపద్ధతిపై రాయలసీమ క్షామ ప్రాంతాలలో గంజి కేంద్రాల ఏర్పాటుకుసైతం తాము వ్యతిరేకులమనీ శ్రీ సంజీవరెడ్డి ఉద్ఘాటించారు

14 కారెట్ల బంగారంతోనే స్వర్ణకార వృత్తిని నిజాయితీతో అవలంబించి కష్టించి పనిచేసే వ్యక్తులకు ప్రభుత్వం ఋణాలిచ్చి ప్రోత్సహించగలదని ముఖ్యమంత్రి వివరించారు

ఆదర్శ పంచాయతీ

(ఆంధ్రప్రభ విలేఖరి)

ఏలూరు, ఫిబ్రవరి 27 —పశ్చిమ గోదావరి జిల్లా ఏలూరు తాలూకాలోని పూళ్ల పంచాయతీ వారు 1962—63 సంవత్సరానికి చెందిన పన్నులన్నిటిని ఫిబ్రవరి 15 నాటికే వసూలు చేశారు. ఆర్థిక సంవత్సరం ముగియడానికి నెల రోజులు ముందుగానే 46640 రూపాయల మేరకు పన్నులను అన్నిటిని వసూలు చేయగలిగారు పశ్చిమ గోదావరి లోని 47 నోటిఫైడ్ పంచాయతీలలో పన్నులను నూటికి నూరుపాళ్ళ వసూలు చేయడం సాధ్యం కాగలదని జిల్లా పంచాయతీ ఆఫీసర్ ఆశిస్తున్నారు.

ప్రస్తుతం విదేశాంగ విధానాన్నే పెకింగ్ ఇకముందు కూడా అనుసరిస్తుందట_చౌ ఎన్-లై ప్రకటన

హాంకాంగ్, ఫిబ్రవరి 27—

చైనా ప్రస్తుతం అనుసరిస్తున్న విదేశాంగ విధానాన్నే ముందుకూడా అనుసరించగలదని చైనాప్రధాని చౌ ఎన్-లై నిన్న ఒక ప్రకటనలో పేర్కొనినట్లు నవచైనా వార్తాసంస్థ వెల్లడించింది

అఖిలచైనా వ్యవసాయ—శాస్త్రవిజ్ఞాన మహాసభలో ప్రసంగిస్తూ చైనా ప్రస్తుతం అనుసరిస్తున్న విదేశాంగ విధానం సరియైనదని [illegible] విషయాలవల్ల రుజువైనదని శ్రీ చౌ ఎన్-లై అన్నారు

పెకింగ్‌లో గత శుక్రవారం సోవియట్ రాయబారి శ్రీ ఎస్ వి చెర్వొనెంకో, చైనీస్ కమ్యూనిస్టుపార్టీ అధ్యక్షుడు మావో—సే-టుంగ్ మధ్య జరిగిన సమావేశం దృష్ట్యా చౌ ఎన్—లై చేసిన ఈ ప్రకటనకు అత్యంత ప్రాధాన్యం కలదని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు

కమ్యూనిస్టు కూటంలో విభేదాలకు కారకు లెవరు ?

హాంకాంగ్, ఫిబ్రవరి 27 సోవియట్ ప్రధాని శ్రీ కృశ్చేవ్‌కు [illegible] ప్రెసిడెంట్ ఐసెన్‌హోవరుకు మధ్య [illegible] జరిగిన సమావేశం పిమ్మటనే ప్రపంచ కమ్యూనిస్టు పార్టీలమధ్య విభేదాలు తలయెత్తినవని పెకింగ్ రేడియో నిన్న ప్రకటించింది

పీపుల్స్ డెయిలీ పత్రికలో ప్రకటితంకానున్న సంపాదకీయంనుంచి కొన్ని విభాగాలను ఉదాహరిస్తూ కాంప్‌డేవిడ్ సమావేశం కమ్యూనిస్టు దేశాలు లోగడ మాస్కోలో చేసిన ప్రకటనకు పూర్తిగా భిన్నమైనదని పెకింగ్ రేడియో వ్యాఖ్యానించింది

"విభేదాలకు కారకులెవరు" అన్న శీర్షికతో పీపుల్స్ డెయిలీ ప్రకటించనున్న ఈ సంపాదకీయం ఫ్రెంచి కమ్యూనిస్టుపార్టీ నాయకుడు శ్రీ మారిస్ థోరేకు సమాధానంగా ఉద్దేశించబడిందని పెకింగ్ రేడియో వివరించింది

ఏవో కొన్ని రాజ్యాలమధ్య శిఖరాగ్ర చర్చల ద్వారా ప్రపంచ శాంతిని సాధించవచ్చుననే అభిప్రాయంతో చైనా ఏకీభవించదని కూడా పెకింగ్ రేడియో ప్రకటించింది

లిబియా భూకంపబాధితులకు ఇండియా సహాయం

ట్రిపోలి, ఫిబ్రవరి 26 — లిబియా భూకంపబాధితుల సహాయార్థం ఎనిమిదివేల రూపాయలు ఖరీదు చేయగల మందులను భారత ప్రభుత్వం సరఫరా చేసింది

మాస్కో, ఫిబ్రవరి 26 — [illegible] యేనియావ్యవహారమంత్రిగా వ్యవహరిస్తున్నాడు.

నేఫాలో పోరాటంపై పరిశీలన

ఇప్పటికీ జరుగుతున్నదని శ్రీ చవన్ ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 27 — ఈశాన్య సరిహద్దు (నేఫా) ప్రాంతం పోరాటంపై ప్రభుత్వం పరిశీలన ఇప్పటికీ కొనసాగుతున్నదని కేంద్ర రక్షణ మంత్రి శ్రీ వై బి చవన్ నేడు రాజ్యసభలో శ్రీ ఎ బి వాజపాయికి సమాధానమిచ్చారు.

సింగరేణి బొగ్గు గనులలో రాష్ట్ర, కేంద్రాల వాటాలు

లోక్‌సభలో మంత్రి శ్రీ మాలవియా వివరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 27 — సింగరేణి బొగ్గుగనుల కంపెనీలో ఎవరికి ఎంతవాటా వుండాలి, ఎవరెంత పెట్టుబడి పెట్టాలి వి షయమై చర్చలింకా, పరిశీలనలో వున్నవని నేడు లోక్‌సభలో, మంత్రి శ్రీ మాలవియా శ్రీ యశోదారెడ్డి ప్రశ్నకు సమాధానంగా తెలియజేశారు

కంపెనీలో పెట్టుబడి పెట్టడానికై కేంద్రప్రభుత్వం కొన్ని షరతులపై ధనం మంజూరు చేయాలని రాష్ట్రప్రభుత్వం అడిగినదనీ, ఈ షరతులింకా తుదిరూపం దాల్చనందున సింగరేణి బొగ్గుగనుల కంపెనీలో పెట్టుబడుల సమస్య పరిష్కారం కాలేదని, ఆయన వివరించారు

ఈ లోపున యథాతథ పరిస్థితి కొనసాగుతూ వుంటుందనీ, పెట్టుబడులలో నూటికి50 వంతులవరకు [illegible] ఆంధ్రప్రదేశ్‌కు [illegible] కంపెనీ [illegible] కు 4 కోట్ల రూపాయలు ఋణమివ్వడనీ, ఈ విస్తరణ కార్యక్రమం కొనసాగింపనున్నదిగా తెలియజేయబడినదని, ఆయన తెలియజేశారు

న్యూయార్కు ప్రత్తి

న్యూయార్కు, ఫిబ్రవరి 27-

నిన్నటి కోటింగ్	34.3
నేటి ఓపెనింగ్	34.[illegible]

శ్రీశైలం ప్రాజెక్టు సమస్య

(1 వ పేజీ తరువాయి)

[illegible] "చెప్పడానికి కొత్తఅంశం అంటూ ఏదీ లేదు"

శ్రీ విశ్వేశ్వరరావు కొత్తగూడెం థర్మల్ కేంద్రం విషయంలో ఏవివాదమూ లేదు కదా, మరి అది ఎందుకు ఆలస్యం చేయబడుతున్నది?

ముఖ్యమంత్రి ఎలాంటి యంత్రసామాగ్రి రానున్నదో తెలియదు కనుక పునాది వేయడం ఆలస్యమయింది ఇప్పుడిక ప్రపంచ బ్యాంక్‌తో చర్చలు ముగియనున్నాయి కనుక పని త్వరగా జరుగుతుంది

శ్రీ వావిలాల [illegible] విషయంలో మన వైఖరి సబబైనదని, ఇరుగు పొరుగు రాష్ట్రాలు పొసగని అభ్యంతరాలు తెచ్చిపెడుతున్నాయని, వాటికి కేంద్రం తోడ్పడుతున్నదనీ మనం వాదిస్తున్నాం. ఇదేకదా సరియైన పరిస్థితి?

ముఖ్యమంత్రి అవునండి, అవును శ్రీ వావిలాల చెప్పినమాట నిజం, మన వైఖరి మాత్రమే సబబైనది,మద్రాసు—మైసూరు,మహారాష్ట్ర, ఒరిస్సా కేంద్రప్రభుత్వాల వైఖరి, బేబబైనది నేనీమాట చెప్పకపోతే, నేను అప్పుడు పదవిలో ఆంధ్రుణ్ణి కానని నన్ను దుయ్యబట్టుకొంటారు

శ్రీ వాసుదేవ్‌నాయక్ ప్రైవేటు రంగంలో పరిశ్రమదారులు, స్వంతంగా విద్యుచ్ఛక్తిని ఉత్పత్తిచేసుకొనడానికి ఎందుకుఅనుమతించకూడదు? ముఖ్యమంత్రి అందుకు వారు సిద్ధంగా వుంటే, ప్రభుత్వం విధిగా వారిని ప్రోత్సహిస్తుంది సింగరేణి గనుల కంపెనీ స్వంతంగా విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేయడానికి ఏర్పాటు చేసుకొంటున్నది దీనికి అవసరమైన విదేశమారక ద్రవ్యాన్ని కేంద్రప్రభుత్వం కేటాయించింది

పోతుల గున్నయ్య శ్రీకాకుళంజిల్లా వెనుకబడిన జిల్లా కనుక విద్యుత్ అభివృద్ధి పథకాలలో దీనికి ఎందుకు ప్రాధాన్యం యివ్వకూడదు?

ముఖ్యమంత్రి. అవును శ్రీకాకుళంజిల్లా వెనుకబడ్డ జిల్లాయే విద్యుచ్ఛక్తి సప్లయ్ విషయంలో దీనికి ప్రాధాన్యం యిస్తాము

వివాదగ్రస్తమైన ప్రాజెక్టుల విషయంలో ఆంధ్రప్రదేశ్, ఇతర రాష్ట్రాల పొరపాటులను గురించిన ముఖ్యమంత్రి ప్రకటన స్పష్టంగా లేదని శ్రీ వంకా సత్యనారాయణ పేర్కొనగా ముఖ్యమంత్రి ఇలా ప్రత్యుత్తరమిచ్చారు

"నాకు విశాలమైన దృక్పథం వుంది ముఖ్యమంత్రిగా నేను ఆంధ్రుల ప్రయోజనాలను కాపాడవలసివుంది ఆంధ్రకు అవసరమైన ప్రాజెక్టులను సాధించడానికి నా శాయశక్తులా నేను ప్రయత్నిస్తాను. అయితే, వీటికోసం ఇరుగుపొరుగు రాష్ట్రాలతో పోరాడాలని నాకు లేదు మైసూరు, మహారాష్ట్ర, ఒరిస్సావంటి ఇరుగుపొరుగు రాష్ట్రాలు చెడ్డవని మనం అనలేము అందరూ చెడ్డవారుగా వుండడం ఎలా కుదురుతుంది? ఈ విషయాలలో సాధారణ చర్చలతో ఐక్యంకలుగజేసుకోవడమే నాసామాన్య వైఖరి

[illegible] ఉత్పత్తి చేయడానికి ఒక ఫ్యాక్టరీని నెలకొల్పే ప్రతిపాదన ఏదీ లేదనీ, వాటిని ఉత్పత్తి చేసేనిమిత్తం రామదాస్ మోటార్ కంపెనీ, లైసెన్సుకొరకు దరఖాస్తు పెట్టినదని, అయితే ఫ్యాక్టరీని స్థాపించే స్థితిలో, ఈ కంపెనీ వున్నదో లేదో, పరిశీలించబడుతుందని ముఖ్యమంత్రి మరొక ప్రశ్నకు సమాధానంగా తెలియజేశారు

ఇట్టి ఫ్యాక్టరీని (ప్రాగాటూల్స్) కార్పొరేషన్, ఎందుకు నెలకొల్పరాదని ఒక సభ్యుడు ప్రశ్నించగా (ప్రాగాటూల్స్) కార్పొరేషన్ విస్తరణ కార్యక్రమాలు అమలులోకివచ్చినప్పుడు దీనిని గురించి ఆలోచించవచ్చుననీ, ఇంతకీ, ఈ కార్పొరేషన్ కేంద్రప్రభుత్వానిదని ముఖ్యమంత్రి వివరించారు

ఏలూరులో విజయా ప్లాస్టిక్స్ సంస్థకు ప్రారంభోత్సవం

(ఆంధ్రప్రభ విలేఖరి)

ఏలూరు, ఫిబ్రవరి 27 — విజయా ప్లాస్టిక్స్ సంస్థ యాజమాన్యాన ప్లాస్టిక్ కేస్ తయారుచేయడానికి నెలకొల్పిన యంత్రానికి పారిశ్రామిక ఎస్టేటులో రాష్ట్ర వాణిజ్యశాఖ అసిస్టెంటు డైరక్టర్ శ్రీ వీరాస్వామి ప్రారంభోత్సవం జరిపారు

దక్షిణ ఇండియాలో ప్లాస్టిక్స్ వస్తువుల ఉత్పత్తి చేసే సంస్థలలోకెల్లాపెద్దదని పేర్కొంటూ విజయాసంస్థ నిర్వాహకులు డాక్టర్ ఆర్ వి యస్ శర్మను శ్రీ వీరాస్వామి అభినందించారు పారిశ్రామిక ఎస్టేటు అధ్యక్షుడు శ్రీ ఆలపాటి రామచంద్రరావు సేల్సు విభాగానికి ప్రారంభోత్సవం జరిపారు

ఏలూరు, ఫిబ్రవరి 27 — ఫిబ్రవరి 25 నాటికి పశ్చిమ గోదావరి జిల్లాలో రక్షణనిధికి 3133028—15 రూపాయలు వసూలు అయినవి ఇవికాక 10750 గ్రాముల బంగారం కూడా రక్షణ నిధికి లభించింది.

మిల్క్ ఆఫ్ మెగ్నీసియా అంటే ఏమిటి?

అది మెగ్నీసియం హైడ్రాక్సైడ్ యొక్క ఎమల్షన్—పిత్తమును అరికట్టి, విరోచనకారిగా పనిచేసి, సకల విధములగు గ్యాస్ట్రిక్ పరిస్థితులను మాన్పుటకు విరివిగా వాడబడుచున్న పదార్థము.

మిల్క్ ఆఫ్ మెగ్నీసియాకు మెగ్నీసియం హైడ్రాక్సైడ్ మిక్చరు బి పి , మెగ్నీసియా మాగ్మా యూ ఎస్. పి , క్రీం ఆఫ్ మెగ్నీసియా బి. పి , మొదలగు పేర్లు గూడా ఉపయోగిస్తారు దానికి ఏపేరు పెట్టినా, అసలు పదార్థము ఒక్కటే. ఎల్లరు అంగీకరించే ఫార్మకోపియాలో విధించిన సరిసమాత్రాలను, ప్రమాణాలను అనుసరించియే ఇది తయారుచేయబడుతుంది వ్యాపార సరళికొరకు ఒక పేరు పెట్టి మిల్క్ ఆఫ్ మెగ్నీసియాను అమ్మినప్పటికీ, ఆ వస్తువు నాణ్యత ఎంతమాత్రము తగ్గుట గాని, హెచ్చుటగాని జరుగదు దానిని తయారుచేయువారిని గుర్తించుటకు మాత్రమే ఆ పేరు పనికొస్తుంది.

కాని, వాడుకదారుని మనస్తత్వము ప్రకారము ఈ వ్యాపార నామము వలన ముఖ్యత ఏర్పడుతుంది. ఏమంటే, ఎల్లరు మంచిదిగా ఎరిగిన పేరు దానిని తయారుచేయువారి నిజాయితీని గూర్చి వాడుకదారునికి వలసిన హామీ నిస్తుంది అందువలననే లెక్కకు మిక్కుటమగు వాడుకదార్లు ప్రతిరోజు MandH మిల్క్ ఆఫ్ మెగ్నీసియాను కొంటున్నారు అది యునైటెడ్ స్టేట్స్ ఫార్మకోపియాలోని సూత్రాల ననుసరించి తయారుచేయబడి, ఉత్పత్తివిధానంలో ప్రతిమెట్టు వద్ద దాని నాణ్యత గౌరవించబడకుండ పరీక్షించబడి, స్వచ్ఛంలోను, పనితనములోను సంపూర్ణ దోషరహితముగ నుండుటయేకాక, అన్నిటికన్న మిన్నగ, తదితర MandH ఫార్మాస్యూటికల్ వస్తువులవలె ఔషధ క్షేత్రంలో ఏభై ఏండ్లకు పైగా గడించిన అనుభవము దీనికంటియుండుట తటస్థించినది.

మార్టిన్ అండ్ హరిస్ ప్రైవేట్ లిమిటెడ్, మర్కెంటైల్ బిల్డింగ్స్, లాల్ బజారు, కలకత్తా-1



పశ్చిమజర్మనీ రక్షణమంత్రి వాషింగ్టన్‌కు రాక

అమెరికా రక్షణశాఖ కార్యదర్శితో చర్చలు

వాషింగ్టన్, ఫిబ్రవరి 26:— పశ్చిమ జర్మనీ రక్షణమంత్రి డాక్టర్ వాన్ హస్సెల్ నిన్నటిదినం ఇక్కడ అమెరికా రక్షణశాఖ కార్యదర్శి శ్రీ రాబర్ట్ మెక్‌నమారాను కలిసికొని ఆయనతో సంభాషణలు జరిపారు.

శ్రీ హస్సెల్ రేపు ప్రెసిడెంట్ కెన్నెడీని కలుసుకొంటారు.

రక్షణమంత్రి పదవిని స్వీకరించిన అనంతరం డాక్టర్ వాన్ హస్సెల్ వాషింగ్టన్‌కు రావడం ఇదే ప్రథమం. రక్షణశాఖ కార్యాలయం వద్ద సైనిక లాంఛనాలతో ఆయనకు పునస్వాగతం ఇవ్వబడినది.

కొచ్చిన్‌లో నౌకాశ్రయ నిర్మాణం

త్వరలో ప్రారంభమయే సూచన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 27:— కొచ్చిన్‌లో ద్వితీయ నౌకాశ్రయనిర్మాణం త్వరలోనే ప్రారంభం కాగలదని తెలియవస్తున్నది. కొన్ని వారాల క్రితం యిచ్చటకువచ్చిన జపాన్ నిపుణుల బృందం తన నివేదికను మార్చి నెలలోపున అందజేయగలదని, అది అందినవెమ్మట త్వరలోనే నౌకాశ్రయ నిర్మాణం ప్రారంభం కాగలదని ఆశింపబడుతున్నది.

ఇండియాకు చైనా పాక్‌ల సమష్టి ప్రమాదం

ప్రజలు అప్రమత్తులై ఉండాలని శ్రీ అశోక మెహతా హెచ్చరిక

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 27:—

చైనా పాకిస్తాన్‌లవల్ల సమష్టిగా, భారతదేశానికి ప్రమాదంకలదని ఎట్టి అపాయం సంభవించినప్పటికీ, దానిని జయప్రదంగా ఎదుర్కొనడానికి, దేశరక్షణ ప్రయత్నాలను ఇనుమడింపజేసి, ప్రజలందరు సర్వసిద్ధంగా వుండాలని నిన్న ఇచ్చట లయన్స్ క్లబ్ ఆధ్వర్యాన జరిగినసభలో ప్రసంగిస్తూ ప్రజాసోషలిస్టుపార్టీ అధ్యక్షుడు శ్రీ అశోక్ మెహతా ఉద్బోధించారు.

కాశ్మీరు సమస్య పరిష్కరింపబడినట్లయితే పాకిస్తాన్ ఇండియాలు సమష్టిగా చైనాను ప్రతిఘటించడానికి అవకాశం కలుగుతుందనే వాదన అర్థరహితమైనదని, భారత దేశానికి వ్యతిరేకంగా చైనా — పాకిస్తాన్‌లు కట్టుకడుతున్నప్పుడు, భుజం భుజం కలుపుకుంటున్నప్పుడు ఇట్టి అవకాశం కలదని చెప్పడం అవివేకమని ఆయన అన్నారు.

ఇదివరకు భారతదేశం పాకిస్తాన్‌కు అనేక విషయాలలో ఔదార్యం చూపించి ఎన్నో సౌకర్యాలు కలిగించిందని, పాకిస్తాన్‌తో మన సంబంధాలు అభివృద్ధి చేసుకోవడానికి ప్రయత్నించవలసినదే అనీ, కాని, చైనాను ప్రతిఘటించడానికి పాకిస్తాన్ ఇండియాతో కలిసివస్తుందనుకోవడం కేవలం భ్రమ అనీ, ఉభయ దేశాలకు సమష్టి విదేశాంగ విధానం ఉన్నప్పుడు శత్రువును జయించాలనే సమష్టి లక్ష్యం కుదిరినప్పుడు తప్ప, చైనా దురాక్రమణను ఉభయదేశాలు సమష్టిగా ఎదుర్కొనగలవని భావించడం పగటికల వంటిదని ఆయన పేర్కొన్నారు.

చైనా యిప్పటికింకా మనదేశ ప్రాంతాలను ఆక్రమించుకుని ఉండగా, చైనా దురాక్రమణ ప్రమాదం యిప్పటి కింకా అలాగే వుండగా, దేశంలో అత్యవసర పరిస్థితులు తొలగిపోయినట్లు ప్రభుత్వాన్ని ప్రకటించమని కోరడంలో అర్థం లేదని ఆయన అన్నారు.

భారతదేశం పేదదేశం కనుక, అది పశ్చిమ రాజ్యాల కూటమిలో కలిసిపోవాలని స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ రాజగోపాలాచారి వాదిస్తున్న వాదంలో వివేకం కనుపించదని, భారతదేశ రక్షణ బాధ్యత పశ్చిమ రాజ్యాలకు అప్పగించాలని దీని అర్థమని, ఇట్టి విధానం మన దేశ ప్రయోజనాలకు ప్రమాదకరమని, ఆయన హెచ్చరించారు.

మన దేశరక్షణకై మనం కావలసినవన్నీ మనం చేసుకుంటూనే మిత్రరాజ్యాలనుంచి వీలైనంత ఎక్కువ సహాయాన్ని పొందడానికి ప్రయత్నించాలని, చైనాకు రష్యా కావిస్తున్న ఆయుధాల సప్లయి తగ్గడానికి ప్రయత్నించాలని, ఆయన సలహా యిచ్చారు.

భారతదేశ తటస్థ విధానంలో తాను ఏకీభవిస్తున్నాననీ, కాని, ఈ విధానంలో ద్యోతకమవుతున్న వివరీత ధోరణులు తనకు దురవగాహంగా వున్నవని, ఆయన పేర్కొన్నారు. పాకిస్తాన్‌కు, అమెరికా ఆయుధాలను సప్లయి చేస్తున్నప్పుడు తన అసమ్మతిని ప్రకటించిన భారత ప్రభుత్వం రష్యా, చైనాకు ఆయుధాలను సరఫరా చేస్తున్నప్పుడెందుకుమిన్నకుండిపోయిందో తనకు బోధపడడం లేదని ఆయన అన్నారు.

పాశ్చాత్య రాజ్యాలలో ఫ్రాన్స్, కమ్యూనిస్టు దేశాలలో చైనా తమకొరకై ప్రత్యేక కూటములను ఏర్పాటు చేసుకున్నవని, అణ్వస్త్ర ఆయుధాల ఉత్పత్తికి ఫ్రాన్స్ సమాయత్తమయినదని ఆయన పేర్కొన్నారు.

సోవియట్‌యూనియన్, అమెరికా, ఫ్రాన్సుల కూటముల విషయంలో భారతదేశం తటస్థంగాపుండాలని, చైనా కూటమిపట్ల అలా వుండడానికి వీలులేదని, ఆయన సలహాయిచ్చారు.

కృష్ణాజిల్లాలో రు. 20,29,334 సేకరణ

4,591 గ్రాముల బంగారంకూడ

బందరు, ఫిబ్రవరి 26:— కృష్ణాజిల్లాలో జాతీయరక్షణ నిధికి ఫిబ్రవరి 21 వ తేదీవరకు రు. 20,29,334—65 న. పై. 4,591 గ్రాములు బంగారం వసూలాయినట్లు కలెక్టరు ఆఫీసులో తెలిసినది. జిల్లా కలెక్టరు శ్రీ ఎస్. ఎ. కరీం, ఫిబ్రవరి 17వ బందరులో రు. 15,000, సేకరించారు. కైకలూరు తాలూకాలో ఇప్పటికి రు. 40,000 500 గ్రాముల బంగారం

హైదరాబాద్, ఫిబ్రవరి 27:— నల్గొండ జిల్లా గణపవరంలో కొత్తగా మహిళామండలి నెలకొల్పబడింది. శ్రీమతి చిన అనసూయ అధ్యక్షురాలు — శ్రీమతి పి. అప్పాయమ్మ కార్యదర్శి, శ్రీమతి ఏ. చినకోటమ్మ కోశాధికారి.

రాష్ట్రపతి ప్రసంగంలో సోషలిస్టుల వాకౌట్

అత్యంత సమంజసమని శ్రీ సింగ్ వివరణ

భోపాల్, ఫిబ్రవరి 26:— పార్లమెంటు ఉభయసభలను ఉద్దేశించిన రాష్ట్రపతి ప్రసంగ సందర్భంలో సోషలిస్టు సభ్యులు 'వాకౌట్' చేయడం సమంజసము, న్యాయము, గౌరవప్రదానము అని సోషలిస్టుపార్టీ చైర్మన్ శ్రీ రాజ్‌నారాయణ్‌సింగ్ నిన్నసిక్కడ విలేఖరులతో ముచ్చటిస్తూ అన్నారు.

'వాకౌట్' చేయడం సోషలిస్టు సభ్యుల హక్కులకు లోబడి న్యాయసమ్మతంగా గౌరవప్రదంగా జరిపినట్టిదే అని శ్రీ సింగ్ వివరించారు.

ఇంగ్లీషులో తమ ప్రసంగం రాష్ట్రపతి చదువడం రాజ్యాంగ నిబంధనలను ఉల్లంఘించడమేనని శ్రీ సింగ్ పేర్కొన్నారు. ఇంతకంటే 'వాకౌట్'కు మరో తరుణం ఉండబోదని ఆయన వివరించారు.

పొలంలో ఒక అమ్మాయి శవం

జబల్పూర్ జిల్లాలో సంఘటన

జబల్పూర్, ఫిబ్రవరి 26:— జబల్పూర్ జిల్లాలో ముర్వారా తహశీల్‌లోని పహారా నారాయణ్‌కాట్నా అను గ్రామానికి చెందిన ఒక పొలంలో నగ్నంగా ఉన్న 22 సంవత్సరాల ఒక అమ్మాయి శవం కనుపించినట్లు ఇక్కడ అందిన వార్తవలన తెలియవచ్చింది.

ఈ అమ్మాయి 6 రోజులబట్టీ కనుపించడం లేదట.

శవం పూర్తిగా చివికిపోయి ఉన్నదని, చేతులకు తొడుగుకునే గాజుముక్కలు కొన్ని శవం ప్రక్కన పడి ఉన్నవని వార్త తెలియజేసింది.

ఇది హత్య కేసుగా పోలీసులు నమోదు చేసకున్నారు. హత్యచేయబడడానికి ముందు ఈ అమ్మాయిపై తీవ్రంగా అత్యాచారం జరపబడి ఉంటుందని విశ్వసిస్తున్నారు.

పోలీసులు ఇంతవరకూ ఎవరినీ అరెస్టు చేయలేదు.

ఈ సంవత్సరము ఇంటి కప్పు పెంకులతో నిర్మించబడునా ?

ఆహా ! మంచి వ్యవసాయదారుడు ముందుచూపు పరిస్థితులు బాగుండుటకై పని చేయును. తన భూమిని సాధ్యమైనంత వరకు సద్వినియోగ పరచుకొంటాడు. అతడు ఆధునిక వ్యవసాయ పద్ధతులలో నమ్మిక ఉన్నవాడు. అతడు మంచి విత్తనములను వాడతాడు — మరియు వాటితో సమానముగా ముఖ్యమైన ఎరువులు, రేలీస్ వారిచే తయారు చేయబడినవి, వాడతాడు. రేలీస్ "చెట్టు బ్రాండ్" ఎరువులు ఎంతో నమ్మకమైనవి ఎంతో సులభముగా దొరకును. ఎల్లప్పుడు రేలీస్ వారి ప్రతినిధి సహాయ పడుటకు సిద్ధముగా నున్నాడు !

RALLIS TREE BRAND FERTILIZERS

రేలీస్ ఇండియా లిమిటెడ్

భారతదేశ మంతటా

విజయవాడలో స్వర్గీయ శ్రీకాళేశ్వరరావు స్మృతిచిహ్నం

నెలకొల్పాలని ప్రథమ వర్ధంతి సభలలో ప్రముఖుల సూచన

విజయవాడ, ఫిబ్రవరి 27:—

శాసన సభాధ్యక్షుడుగా శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు ఉత్తమ సంప్రదాయాలను నెలకొల్పారని, ఆయన స్మృత్యర్థం విజయవాడలో ఒక స్మారకచిహ్నాన్ని నెలకొల్పాలని నిన్న ఇక్కడ జరిగిన ఆయన ప్రథమ వర్ధంతి సభలలో పెక్కుమంది ప్రముఖులు సూచించారు.

నిన్న ఉదయం పట్టణ కాంగ్రెసు కార్యాలయంలో అధ్యక్షుడు శ్రీ చిట్టి, కార్యదర్శి శ్రీ ముమ్మనేని వెంకటరామయ్యగారలు, ఇతర కార్యకర్తలు కాళేశ్వరరావుగారి చిత్రపటానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు.

కొందరు కార్యకర్తలు శ్మశాన వాటికకు వెళ్లి కాళేశ్వరరావుగారి అంత్యక్రియలు జరిగినచోట పూలమాలలు వేసి శ్రద్ధాంజలులు ఘటించారు.

పట్టణ కాంగ్రెసు ఆధ్వర్యాన సభ

శాసన సభాపతిగా శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారు ఉత్తమమైన సంప్రదాయాలను నెలకొల్పినారని, ఆయన విజయవాడ పట్టణానికి ఎనలేని సేవ చేశారనీ, నిన్న సాయంత్రం గాంధీ పార్కులో పట్టణ కాంగ్రెసు ఆధ్వర్యాన జరిగిన ఆయన ప్రథమ వర్ధంతి సభలో పలువురు ప్రముఖులు జోహార్లు అర్పించారు.

శాసనసభ్యుడు డాక్టర్ టి. వి. ఎస్. చలపతిరావు అధ్యక్షత వహించారు.

పట్టణ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పరుపిళ్ల చిట్టి ప్రసంగిస్తూ శ్రీ కాళేశ్వరరావుగారు నిజాయితీపరుడనీ, విజయవాడ అభివృద్ధికి విశేషమైన కృషి చేశారనీ అన్నారు.

డాక్టర్ చలపతిరావు శ్రీ కాళేశ్వరరావుగారు మొదటినుంచీ తమ జీవితాన్ని దేశ సేవకు అంకితం చేశారనీ, విజయవాడలో ఏ. ఐ. సి. సి. సమావేశం జరగడానికి ఆయనే కారణమనీ మునిసిపల్ ఛైర్మన్‌గా ఆయన విశేషంగా సేవ చేశారనీ చెప్పారు.

శ్రీయుతులు అయ్యంకి వెంకటరమణయ్య చింతపునేని భావయ్య ప్రభృతులు ప్రసంగించారు.

శ్రీ రాయని రాములు ప్రార్థన చేశారు.

శ్రీ దిట్టకవి వీరరాఘవయ్య అభినందనలు తెలిపారు.

వెంకటేశ్వర ఆయుర్వేదకళాశాలలో

శ్రీ వెంకటేశ్వర ఆయుర్వేద కళాశాలలోదారుకుసిద్ధ నిన్న సాయంత్రం కాళేశ్వరరావు పంతులుగారి వర్ధంతి జరిగింది. డాక్టర్ చలపతిరావు కాళేశ్వరరావుగారి చిత్రపటాన్ని ఆవిష్కరించారు.

శ్రీ కుందేటి సత్యనారాయణ అధ్యక్షత వహించారు.

ఆయుర్వేదపోర్డు అధ్యక్షుడు డాక్టర్ వైద్యనాథ సూర్యనారాయణరావు శ్రీ కాళేశ్వరరావుగారి చిత్రపటాన్ని బహూకరించారు.

శ్రీ సత్యనారాయణ కాళేశ్వరరావు పంతులుగారి జీవిత విశేషాలను వివరించారు.

శ్రీయుతులు మైనంపిళ్ల చిట్టి, వై. సూర్యనారాయణరావు ప్రభృతులు ప్రసంగించారు.

శ్రీ నోరి వెంకటేశ్వరశాస్త్రి అభినందనలు తెలిపారు.

ఈ సభలో శ్రీ కాళేశ్వరరావుగారి కుమారుడు శ్రీ సీతారామారావు కూడా పాల్గొన్నారు.

అన్నపూర్ణ కల్యాణమందిరంలో

అన్నపూర్ణ కల్యాణ మందిరంలో శ్రీ వారణాసి భావనారాయణ అధ్యక్షతన శ్రీ కాళేశ్వరరావు వర్ధంతి జరిగింది.

శ్రీ పల్లెల శ్రీరామమూర్తి ప్రసంగిస్తూ శ్రీ కాళేశ్వరరావుగారి 50 సంవత్సరాల రాజకీయ జీవితంలోనూ నిష్కల్మషంగా వ్యవహరించారన్నారు.

ఆయనకు విజయవాడలో శాశ్వతమైన స్మారక చిహ్నం నెలకొల్పాలన్నారు.

శ్రీయుతులు సుంకర కనకారావు, డి. వి. ఎల్. నరసింహారావు, రాయనిరాములు, కూనల పూర్ణచంద్రరావు ప్రభృతులు ప్రసంగించారు.

శ్రీ కాళేశ్వరరావుగారు నిర్యాణం చెందిన తదుపరి ఏర్పడిన స్మారక సంఘంవారు వెంటనే పూనుకుని ఆయనకు స్మారక చిహ్నాన్ని విజయవాడలో ఏర్పాటు చేయాలని ఈ సభ తీర్మానించింది.

శ్రీ శిఖాకొల్లి వెంకటేశ్వర్లు అభినందనం తెలిపారు.

బంగారం కంట్రోలు నిబంధనలు

స్వర్ణ కారులకు అరిష్టమని రాష్ట్ర లెజిస్లేచర్ స్వతంత్రపార్టీ విమర్శ

హైదరాబాద్, ఫిబ్రవరి 27:— ఆంధ్రప్రదేశ్ లెజిస్లేచర్ స్వతంత్రపార్టీ రంగా భవనంలో నిన్న సమావేశమయింది. బంగారం కంట్రోలు నిబంధనలు స్వర్ణకారులకు వృత్తి లేకుండా చేశాయని సమావేశం అభిప్రాయపడింది. అదిగాక చిన్నచిన్న వ్యాపారస్తులకు, రైతులకు ముఖ్యమైన పరపతి ఆధారంలేకుండా చేశాయనికూడా సమావేశం అభిప్రాయపడింది.

కాంగ్రెస్ ప్రభుత్వం తలపెట్టిన భారమైన ప్లానింగువల్ల పన్నులు హెచ్చుగా విధిస్తున్నారనీ, 1963—64 రాష్ట్ర బడ్జెట్ సామాన్య మానవునిపై అదనంగా పన్నులను విధిస్తుందనీ సమావేశం వివరించింది.

అత్యవసర పరిస్థితిని రద్దుచేసి రాజ్యాంగం రీత్యా పౌరులకు సంక్రమించిన ప్రాథమిక హక్కులను ప్రభుత్వం తిరిగి కలుగజేయాలని సమావేశం సూచించింది.

ముఖ్యమంత్రి పర్యటన కార్యక్రమం

హైదరాబాద్, ఫిబ్రవరి 27:— ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి మార్చి రెండవ తేదీన నల్గొండకు బయలుదేరుతారు. అక్కడ అధికారులను, అనధికారులను కలుసుకుంటారు. జాతీయ రక్షణసంఘం అక్కడ ఏర్పాటుచేసే సాంస్కృతిక కార్యక్రమానికి అధ్యక్షత వహిస్తారు. ఆనాడే తిరిగి హైదరాబాద్ చేరుకుంటారు.

పోర్చుగీసు తూర్పు ఆఫ్రికానుంచి భారతీయుల పయనం

నైరోబి, ఫిబ్రవరి 26:— పోర్చుగీసు తూర్పు ఆఫ్రికానుంచి వెయ్యిమందికి పైగా భారతీయులు స్వదేశానికి బయలుదేరారు. వీరిని ఇండియాకు తీసుకువస్తున్న బ్రిటిష్—ఇండియా నౌక, దార్—ఎస్—సలామ్‌కు నిన్నటిరోజు చేరుకొన్నది.

మలయా రక్షణకు యువకు లందరూ ఆయుధాలు చేపట్టాలి

ప్రధాని టుంకూ హెచ్చరిక

కౌలాలంపూర్, ఫిబ్రవరి 26:— బయటినుంచి ఏరాజ్యంవల్ల ప్రమాదం వాటిల్లినాసరే, దేశాన్ని రక్షించుకోడానికి దేశంలోని యువకులందరూ కూడా ఆయుధాలు ధరించవలసి ఉంటుందని మలయా ప్రధాని టుంకూఅబ్దుల్ రెహమాన్ తెలియ జేశారు.

ముస్లింల ఉపవాసమాసం (హరిరాయ) సమాప్తి అయిన సందర్భంలో ప్రధాని టుంకూ నేడు మలయా ప్రజలకు ప్రత్యేక సందేశాన్ని అందజేశారు. మలయాను, ఒక దురాక్రమణ దారుకుసిద్ధ ఒక యుద్ధమే సంభవిస్తే, అది మలయాకు మాత్రమే పరిమితం కాక ప్రపంచంలో విశాల ప్రాంతానికి వ్యాపిస్తుందని ఆయన అన్నారు. "మనశత్రువు సన్నం లవలంబించే ద్రోహులు మలయాలో ఉన్నారు—"అని కూడా హెచ్చరించారు. ఒక విదేశ రాజ్యం మలయాను స్వాధీనం చేసుకొని, మనం ఇప్పుడు జీవిస్తున్న ప్రజాస్వామ్యాన్ని ధ్వంసం చేయగలదనే ఆశతో ఈ ద్రోహులు చిక్కులు కలిగించడానికి ప్రయత్నిస్తున్నారని టుంకూ వివరించారు.

పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని అనుసరిస్తున్న మలయా ప్రజలు సుఖ సంతోషాలతో జీవిస్తున్నారని, నియంతృత్వ పరిపాలనే వస్తే, ప్రజలు భయంతో, దైన్యంతో, దారిద్ర్యంతో జీవించవలసి వుంటుందని ఆయన స్పష్టం పరిచారు.

ప్రధాని టుంకూ ఇండోనేసియాలను గురించే ఈ హెచ్చరికను చేస్తున్నారనేది స్పష్టం. ద్రోహులను మలయాలో ఉండనివ్వరాదని ఆయన ప్రజలను కోరారు. యుద్ధంలాంటి యేవిధ తటస్థించకుండా మలయాను కాపాడమని అల్లాను ప్రార్థించారు.

సంగ్రహ ప్రకటనలు

ప్రకటనలు

హోమియోపతీ

పోస్టు ద్వారా హోమియోపతి నేర్చుకొని ఎం. డి. హెచ్. డిప్లమో పొందండి.

HIND HOMOEOPATHY COLLEGE (A.P.V.) Sonepat (Punjab)

అర్థిస్తుకొండి

ఫ్రీహేండ్ డ్రాయింగు, స్పెసిల్సు డ్రెస్ డిజైన్ సైన్‌బోర్డులు, నేర్చుకొని నైపుణ్యం గల డ్రాయింగు మాస్టరుగను, డ్రాఫ్ట్స్‌మన్‌గను, పెయింటరుగను, డిజైనరుగను, "డ్రాయింగ్, అండ్ పెయింటింగ్" పుస్తకం సహాయంతో, తయారై డబ్బు సంపాదించండి. 400 చిత్రములతోను, అవసరమైన పాఠములతోను, కంప్లీటు రు 6 — పోస్టేజి రు 1-25.

GARRICKS (INDIA) (C-17) Mamubhanja, Aligarh.

కావలెను

ఎయిర్ కింగ్ సైకిల్సు కొనండి. రు. 50— ఆర్డరుతో చెల్లించి మిగతాసొమ్ము 8 నెలసరి వాయిదాలలో రు. 15 — ల వంతున కట్టవచ్చును వందలకొలది సైకిల్సు సప్లయి చేయబడినవి జాబులు యింగ్లీషులో వ్రాయండి.

UNITED INDUSTRIES, Bombay-84.

ఉసిరిక పొడి, ఎముకల పొడి, వేప పిట్టు, జిప్సం, గిట్టలపొడి, కొమ్ములపొడి, చర్మంపొట్టు, సున్నపురాయి, పశ్చైరా అమ్మేదలిచినా, కొనదలచినా మమ్ము సంప్రదించండి.

A. M. S. G. Dastagiri, Bank House, Kodavalkalpalayam, Podahur, P.O., (Via) Coimbatore.

మా 'కాంచన సువాసన పొగాకు' అమ్మటానికి ఏజెంట్లు కావలెను. ఇంగ్లీషుతో వ్రాయండి. వివరములకు: నం. 7 కొవెల్ వీధి, దిండిగల్.

రేడియోలు, కుట్టు మెషినులు, తాళములు, ఎలెక్ట్రికల్ సామాన్లు వగైరాలకు ఆర్డర్లు బుక్‌చేయుటకు నెల 1కి రు, 250/—ఆపైన ట్రావెలింగ్ ఎలవెన్సులు పెద్ద లేదా కమిషన్ పద్ధతి మీద ట్రావెలింగ్ ఏజంట్లు కావలెను. దిగువ అడ్రెసుకు వ్రాయండి.

GEMINI TRADERS (A.A.) Box 1607, DELHI-6.

ఔషధములు

అశ్వగంధాది కల్పం

నీరసము, ధాతుపుష్టి, పుష్టివ్యాధులు, వృద్ధాప్యలవం హరించును. సీసా రు. 6— పోస్టు ప్రీ. ఓరియంటల్ డ్రగ్ హౌస్, (ఫోన్ 2240) 23-5-14 సత్యనారాయణపురం, విజయవాడ—3.

అమ్మకము

మేడ ఇల్లు అమ్మకము

క్రింద్రువే సికింద్రాబాదు ఓబివేస్ సెంటరు. శివాజీనగర్ నెం. 6565 కాపురముకు అన్ని వసతులు కలది. అద్దె రు. 125 అడ్వాన్సు రు. 24,000 బాక్సు నెం. 1906, ఆంధ్రప్రభ, విజయవాడ.

కావలెను

పేరొందిన భవాని జంపకానాలకు, దుప్పట్లకు కమీషను ఏజంట్లు కావలెను. వివరములకు దిగువ అడ్రెసుకు వ్రాయండి.

SRI JAGATHAMBAL TEXTILES Bhavani, (Tamil Nadu).

టెండరు నోటీసులు

మునిపల్లి పంచాయతి

ప. గో. జిల్లా, కొవ్వూరు తాలూకా, మునిపల్లి పంచాయతి ఏరియాలో రు. 3850— ల విలువ గల గ్రావెలు రోడ్డు పనులు చేయుటకు ది 8—3—63 సా. 4—00 గం. లోగా రిజిస్టర్డు కంట్రాక్టరులనుండి ప్రెసిడెంటుగారిచే సీల్డు టెండర్లు తీసుకొనబడును. అదే తేదీ సా. 4—30 గం, లకు టెండర్లు పరిశీలింపబడును. డిపాజిట్టులేని టెండర్లు అంగీకరింపబడవు. డిపాజిట్టు (5 పర్సెంటు హే. వ) చెల్లించిన రసీదులు టెండర్లుతో జతపర్చవలెను. పంచాయతీలో రిజిష్టరు కాదలచుకున్న కంట్రాక్టరులు ది 4—3—63 లోగా రిజిస్టరు చేయించుకొనవలెను. ఇతర వివరములు ఆఫీసు పనిచేయు వేళలలో తెలుసుకొనవచ్చును.

(సం.) జజ్జవరపు శీతారామయ్య, ప్రెసిడెంటు, మునిపల్లి పంచాయతి.

గుంటూరు మునిసిపాలిటి

ది 12—3—63 వ తేది 3 గంటల వరకు శ్రీ కమీషనరు మరియు స్పెషల్ ఆఫీసరుగారిచే 1963—64 సం. కు కావలసిన సామానులకు ఈ దిగువ కనబరచిన షెడ్యూల్సు ప్రకారము సీల్డు టెండర్లు తీసుకొనబడును. వచ్చిన టెండర్లను అదేరోజు సాయంత్రము 4 గంటలకు హాజరైన టెండర్ల సమక్షమున తెరువబడును. టెండరు షెడ్యూల్సును, నిబంధనల వగైరాలను షెడ్యూలు ఒక్కింటికి రు. 1—00 (ఒక రూపాయి) చొ. న చెల్లించి మునిసిపల్ ఆఫీసులో పొందవచ్చును.

1. స్టేషనరీమరియు సప్లైటింగుసామానులు ధరావతు రు. 200—00
2. అచ్చుపని ధరావతు రు. 200—00
3. జంతువులకు మరియు వాహనములకు పన్ను చెల్లించినట్లుగా బిళ్లలు. ధరావతు రు. 50—00

(సం.) బి. సూర్యనారాయణరావు, కమీషనరు మరియు స్పెషల్ ఆఫీసరు.

రామచంద్రపురం పంచాయతి సమితి

తూర్పు గోదావరి జిల్లా, రామచంద్రపురం పంచాయతి సమితికి ఈ దిగువ చూపబడిన అయిటములు 1962—63 సం. లం. లో సరఫరా చేయుటకు సీల్డు టెండర్లు ది. 10—3—1963 వ తేదీ మధ్యాహ్నం గం. 3—00 లకు లోపుగా రామచంద్రపురం పంచాయతీ సమితి బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు వారికి చేరవలెను. రు. 3 లు రామచంద్రపురం పంచాయితీ సమితి జనరల్ ఫండ్సుకు రామచంద్రపురం సబ్‌ట్రజరీలో జమకట్టి, సదరు చలాను పంచాయితీ సమితి ఆఫీసులో చూపించి, టెండరు ఫారము పొందవచ్చును. ఈ డబ్బు ఎట్టి పరిస్థితులలోను తిరిగి వాపసు యివ్వబడదు.

అయిటములు

1. పిల్లల పార్కులకు ఆట పరికరములు.
2. ఇంకుబేటరు (కోడి, పిల్లలను పొదించు మిషను) కరెంటుతో పనిచేయునది.

టెండరు డిపాజిట్టు రు. 50 లు, రామచంద్రపురం పంచాయతీ సమితి జనరల్ ఫండ్సుకు రామచంద్రపురం సబ్‌ట్రజరీలో జమకట్టి, చలాను సీల్డు టెండరుతో జతపర్చవలెను. టెండర్లు ది. 10—3—1963 సం. లం. తేదీ సాయంకాలము గం. 4—00 లకు బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరువారిచేగాని, వారి అనుమతి పొందినవారిచేగాని, తెరువబడును. పూర్తి వివరములు పంచాయతీ సమితి ఆఫీసులో తెలుసుకొనవచ్చును.

పంచాయతి సమితి, రామచంద్రపురం.

టెండరు నోటీసు

పంచాయతీ సమితి, పిడుగురాళ్ల

ఈ దిగువ కనబరచిన పనులకు సీలువేసిన టెండర్లు పిడుగురాళ్ల పంచాయతీ సమితి ఏరియాలో రిజిష్టరు కాబడిన కంట్రాక్టర్ల వద్ద నుండి ది 5—3—63 వ తేదీ సాయంత్రం 3—00 గం. వరకు పిడుగురాళ్ల బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరువారిచే తీసుకొనబడును. మరియు ఆదేరోజు సాయంత్రము 3—30 గం. కు టెండర్లు తెరువబడును.

1. పిడుగురాళ్ల జూలకల్లు రోడ్డులో 2/2 నుండి 3/0 వరకు 4 ఫర్లాంగుల రోడ్డు రిపేరు.
   ఎస్టిమేటు మొత్తము రూ. 5000—
   ప్రథమ డిపాజిటు రు. 125—
   టెండరు ఫారము ఖరీదు. రు. 5—10
2. పిడుగురాళ్ల పిల్లుట్ల రోడ్డులో 0/0 నుండి 2/2 వరకు 6 ఫర్లాంగుల రోడ్డు రిపేరు.
   ఎస్టిమేటు మొత్తము రు. 5,000—
   ప్రథమ డిపాజిటు రు. 125—
   టెండరు ఫారము ఖరీదు రు. 5—10

తదితర షరతులు పిడుగురాళ్ల పంచాయతీ సమితి ఆఫీసు పనిజరుగు కాలమందు తెలుసుకొనవచ్చును.

(సం) మొగిలి తిరుపతిరాయుడు, బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు.

నోటీసులు

విశాఖపట్టణం మునిసిపాలిటి

మునిసిపాలిటీకి చెందిన మార్కెట్లు, కార్టుస్టాండులు, జంతువధశాలలు, బస్‌స్టాండులు వగైరాలవద్ద రుసుములు వసూలుచేసుకొనే హక్కు, టర్నర్స్ సత్రంలో ఒక కాంటీన్, కిరాణాషాపు, రెస్టారెంటు నడుపుకొనడానికి మునిసిపాలిటికి చెందిన వివిధ స్థలములలో పచ్చగడ్డి, తాటాకులు, కోయకొని తీసుకువెళ్లడానికి కొబ్బరిచెట్లు, మామిడిచెట్లు వగైరాల ఫలసాయమును అనుభవించడానికి 1963—64 సం. కు, బహిరంగవేలములో మునిసిపల్ ఆఫీస్ వద్ద 14—3—63 ఉ. 10 గం. కు అవసరమైనచో దరిమిలా రోజులలోనూ అమ్మబడును.

పూర్తి వివరములు సేలు నోటిఫికేషన్‌లో ప్రకటింపబడినవి. సదరు నోటిఫికేషన్ కాపీలు దరఖాస్తుమీద మునిసిపల్ ఆఫీసునుంచి పొందవచ్చును.

(సం.) ఆజిత్‌సింగ్, కమీషనర్ అండ్ స్పెషల్ ఆఫీసరు.

దగ్గును దూరం చేసుకోనండి

సేవించండి

వాటర్‌బరీస్ కాంపౌండు | ఎర్ర లేబిలు

— కేవలం నివారిణియే కాదు నమ్మికమైన టానిక్కు కూడా!



వాటర్‌బరీస్ కాంపౌండు మీద, అనేక తరాలుగా, కుటుంబాలు నమ్మకముంచి ఆధారపడడానికిగల అనేక మంచి కారణాలలో నాలుగింటిని ఈ క్రింద ఉదహరిస్తున్నాము.

1. వాటర్‌బరీస్ కాంపౌండు దగ్గులను సత్వరం ఫలప్రదంగా నిర్మూలిస్తుంది.
2. వాటర్‌బరీస్ కాంపౌండులో క్రియోసోటు మరియు గయాకోల్ గలవు. అవి వాయునాళికలను శుభ్రపరుస్తాయి.
3. వాటర్‌బరీస్ కాంపౌండు నివారిణియేగాక నమ్మకమైన టానిక్కు కూడా. శరీర ప్రతిఘటన శక్తిని పెంపొందించడంలో సాయపడుతుంది.
4. వాటర్‌బరీస్ కాంపౌండు ఆకలిపుట్టిస్తుంది. జీర్ణమగుటలో సాయపడుతుంది. రక్తమును శుభ్రపరుస్తుంది. మరియు ఖనిజలవణముల నష్టమును భర్తీ చేస్తుంది.

వాటర్‌బరీస్ కాంపౌండు | ఎర్ర లేబిలు



వార్నర్-లేంబర్ట్ ఫార్మసూటికల్ కంపెనీ (పరిమితమైన బాధ్యతలతో యు. ఎస్. ఎ లో స్థాపితము)

దక్షిణ రైల్వే
టెండరు నోటీసు

డిపార్టుమెంటలుగా నిర్వహింపబడుతున్న రిఫ్రెష్‌మెంట్ రూమ్‌లకు, డైనింగ్ కార్లకు దిగువ తెల్పిన అయిటములు సప్లయి చేయుటకు దక్షిణరైల్వే, చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంట్ (కేటరింగ్) గారిచే సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

వ. నం.	వస్తువుపేరు	కంట్రాక్టు కాలము		చెల్లింపవలసిన ధరావతుసొమ్ము
1.	నువ్వులనూనె	1—4—63 నుండి ఆరు నెలలు		రు 500—
2.	ఉప్పుడుబియ్యం	డిటో	డిటో	రు 300—
3.	మినపపప్పు	డిటో	డిటో	రు 500—
4.	ఎండుమిర్చి	డిటో	డిటో	రు 300—
5.	కందిపప్పు	డిటో	డిటో	రు 500—
6.	చింతపండు	డిటో	డిటో	రు 250—
7.	పచ్చిబియ్యం 100 టన్నులు మొత్తం కొనుగోలు			టెండరు విలువలో 2½%

టెండరుఫారము జారీచేయబడు కడపటితేది 4—3—63 సా. 3 గం. వరకు.
చీఫ్ కాషియర్ దక్షిణరైల్వే, మద్రాసు—3, కు ధరావతు సొమ్ము చెల్లించుటకు కడపటి తేది 8—3—63.
టెండరుఫారము తీసికొనబడు కడపటితేది 11—3—63 సా. 3 గం. వరకు.

టెండరు ఫారములు, చీఫ్ కాషియర్, దక్షిణరైల్వే, మద్రాసు—3, కు స్వయంగాగాని, మనియార్డరుద్వారాగాని, పై అయిటములలో 1 నుంచి 6 అయిటములకు టెండరుఫారం 1 కి రు. 5— లును, 7 వ అయిటంకు టెండరుఫారం 1 కి రు. 2— లును చెల్లించి, మద్రాసు—3, దక్షిణరైల్వే, చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంట్ (కేటరింగ్) గారి ఆఫీసునుండి పొందవచ్చును.

1 నుంచి 6 అయిటములకు కొటేషను ఒకటే టెండరు ఫారములో ఇవ్వవచ్చును.

మిగతా వివరములు టెండరు డాక్యుమెంట్లలో చూచుకొనవచ్చును.

చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంట్.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
ఎలెక్ట్రిసిటీ డిపార్టుమెంటు
కొత్తగూడెం తెర్మాల్ స్కీము

Tender Notice—SE/KTS/5.

దిగువ పనులకు సీల్డు టెండర్లు సూపరింటెండింగ్ ఇంజనీరు, కొత్తగూడెం—తెర్మాల్ స్కీము, కొత్తగూడెం (ఖమ్మం జిల్లా) చే ఆయన ఆఫీసులో 29—3—63 మ. 3 గం. వరకు తీసుకొనబడును.

పని పేరు	పనుల షుమారు విలువ రు.(లక్షలు)	టెండరు సెట్టు ఖరీదు రు. న.పై	ధరావతు సొమ్ము డిపాజిట్టు రు.	పనులు పూర్తి చేయుటకు గడువు
1. కొత్తగూడెం తాలూకా, పాల్వంచ వద్ద నివాస గృహముల నిర్మాణం. 8 బ్లాకులు — ఒక్కొక్కటి 2 'ఎఫ్' టైపు	1.80	10—20	4,500—	4 నెలలు
1. కొత్తగూడెం తాలూకా పాల్వంచ వద్ద నివాస గృహముల నిర్మాణం 40 బ్లాకులు ఒక్కొక్కటి 2 'జి' టైపు.	4.80	15—30	12,000—	8 నెలలు

2 కంట్రాక్టు ఫారం—లంప్సం.

3 వివరములుగల టెండరు స్పెసిఫికేషన్లు, ఫారములు, షెడ్యూల్సు, పైన తెలిపిన ఖరీదు చెల్లించి ఆఫీసు వేళలలో 5—3—63 తరువాత కొత్తగూడెంలోని, కొత్తగూడెం తెర్మాల్ స్కీం సూపరింటెండింగ్ ఇంజనీరు ఆఫీసునుంచి పొందవచ్చును. పోస్టులో టెండరు సెట్లు పంపబడవు.

4. ధరావతు సొమ్ము డిపాజిట్టు పైన తెలిపిన ప్రకారం స్టేట్ బ్యాంకు ఆఫ్ హైదరాబాద్‌లో గాని, రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియాలోగాని, దాని తాలూకు ఏ బ్రాంచిలో గాని, ఆంధ్రప్రదేశ్‌లోని గవర్నమెంటు ట్రెజరీలలోగాని దిగువ హెడ్ క్రింద చెల్లించవలెను.

'REVENUE DEPOSITS ON ACCOUNT OF SUPERINTENDING ENGINEER, KOTHAGUDEM THERMAL SCHEME-EARNEST MONEY DEPOSIT FOR QUARTERS"

సదరు చలాను ఒరిజినలులో టెండరుతో జతపరచవలెను.

5. టెండర్లు 29—3—63 సా. 4 గం. కు సూపరింటెండింగ్ ఇంజనీరుచే గాని, ఆయన తాలూకు నామినీచే గాని, అప్పటికి హాజరు కాదలచిన టెండరుదారుల లేదా వారి అధికారము పొందిన ప్రతినిధుల సమక్షమున తెరవబడును.

సూపరింటెండింగ్ ఇంజనీరు (సివిల్)
కొత్తగూడెం, తెర్మాల్ స్కీము.

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్
అడ్వర్‌టైజ్‌మెంటు నం. (31) 1962-63

ఆంధ్రప్రదేశ్ ఎడ్యుకేషనల్ సబార్డినేట్ సర్వీసులో డైరెక్టు రిక్రూట్‌మెంటు ద్వారా నింపబడు దిగువ ఉద్యోగములకు 28—3—63 సా. 5 గం. వరకు దరఖాస్తులు కోరబడుతున్నవి.

ఉద్యోగంపేరు		ఖాళీల సంఖ్య: తెలంగాణా ఏరియా	అందరికీ అవకాశం కలవి.
1 ఫిజికల్ డైరెక్టరు గ్రేడు 2.	...	11	7
2. ఫిజికల్ డైరెక్ట్రెస్, గ్రేడు 2	...	—	2
మొత్తం..		11	9

నోటు తెలంగాణా ఏరియాకు తెలిపిన ఖాళీలు తెలంగాణా ఏరియాలో 15 సం. ల. నివాసపు జోవి స్పైల్ అర్హతగల అభ్యర్థులచే భర్తీ చేయబడును.

అర్హతలు: దిగువ అర్హతలు గాని వాటికి సమానమైన (ఇండియన్ లేదా విదేశపు) అర్హతలు గాని కలిగి వుండవలెను. (1) స్టేటులో యూనివర్సిటీ డిగ్రీ, (2) పరిగణింపబడిన యూనివర్సిటీలో ఫిజికల్ ఎడ్యుకేషన్‌లో డిప్లమో—లేదా హైదరాబాద్, గవర్నమెంటు కాలేజీ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్‌చే గ్రాడ్యుయేట్లకు ఫిజికల్ ఎడ్యుకేషన్‌లో యివ్వబడిన డిప్లమో — లేదా సైదాపేట, వై. ఎం. సి. ఏ. కాలేజి ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్‌చే ఫిజికల్ ఎడ్యుకేషనులో యివ్వబడిన డిప్లమో — లేదా మద్రాసు గవర్నమెంటుచే స్త్రీలకు ఫిజికల్ ఎడ్యుకేషన్‌లో యివ్వబడిన డిప్లమో.

నోటు: పై అర్హతలతోపాటు, టీచింగ్ డిగ్రీ కలిగివున్న వారికి ప్రాధాన్య మివ్వబడును.

వయస్సు: 1—7—63 నాటికి 18 సం. లు పైన, 30 సం. లోపు.

గరిష్ఠ వయః పరిమితిలో సౌకర్యములు యివ్వబడిన వ్యక్తుల తరగతులు కమిషన్‌వారి "Instructions etc., to candidates" లో వివరింపబడినవి.

రుసుము: చెల్లింపవలసిన రుసుము రు. 10 — యుద్ధం సర్వీసు చేసినవారు (ఐ. ఎస్. ఏ. ఉద్యోగులు సహా) షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగలకు, వెనుకబడిన తరగతులకు, ఆదివాసులకు (ఏజన్సీ ఏరియా) చెందినవారు రుసుము చెల్లింప నవసరం లేదు.

జీతము: నెలకు రు. 140—5—155—7½—200—10—250.

పూర్తి వివరములు, దరఖాస్తు ఫారము హైదరాబాద్—దక్కన్ ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషను సెక్రటరీ నుంచి పొందవచ్చును. ఇందుకుగాను ఉద్యోగముపేరు తెలుపుతూ లిఖితపూర్వకంగా రిక్వెస్టు పంపి, స్వంత అడ్రసు వ్రాసి, తగినంత పోస్టేజీ అంటించిన కవరున్నూ, ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీసు కమిషను అసిస్టెంటు సెక్రటరీకి చెల్లింపబడేటట్లు 50 న. పై. లకు ట్రెజరీ రసీదున్నూ, లేదా వ్రాసుచేసిన ఇండియన్ పోస్టల్ ఆర్డరున్నూ జతపరచి పంపవలెను. ట్రెజరీరశీదు విషయములో సదరు సొమ్ము గవర్నమెంటు ట్రెజరీలో గాని, రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియాలో గాని, ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు ఖాతాలో "XXI—Miscellaneous Deparnents —(a) Fee for Application form—Andhra Pradesh Public Service Commission." హెడ్ క్రింద చెల్లింపవలెను.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ వెలుపల ఏ ట్రెజరీలో అయినా సొమ్ము చెల్లించినచో చలాను పై భాగమున కుడిమూల బాగా కనపడేటట్లు ఎర్రసిరాలో "ఆంధ్రప్రదేశ్ స్టేట్" అనే మాటలు వ్రాయవలెను.

పోస్టలు ఆర్డర్లు లేదా ట్రెజరీ రశీదులుబదులు కమిషన్ ఆఫీసులో మనీఆర్డర్లుగాని నగదుగాని అంగీకరింపబడవు. స్టాంపు అంటించిన కవరున్నూ, ట్రెజరీ రశీదున్నూ లేదా పోస్టల్ ఆర్డరున్నూ జతపరచకుండా పంపే రిక్వెస్టులను గమనింపబడదు.

షరా:— స్వంత అడ్రసు వ్రాసినకవరు 9" పొడవుండి, దానికి 15 న. పై. పోస్టేజి స్టాంపు అంటించి కవరుపైన "ఫిజికల్ డైరెక్టరు, గ్రేడు 2, ఫిజికల్ డైరెక్ట్రెస్, గ్రేడు 2 ఉద్యోగమునకు దరఖాస్తుఫారం కొరకు" అని సూపర్‌స్క్రైబు చేయవలెను.

అనకాపల్లి కాలేజీ సాధించిన కృషి
వార్షికోత్సవంలో ప్రముఖుల అభినందనలు

అనకాపల్లి, ఫిబ్రవరి 26:— అనకాపల్లిలో లింగమూర్తి కళాశాల తొమ్మిదవ వార్షికోత్సవం ఆదివారం జరిగింది. విశాఖపట్నం మెడికల్ కాలేజీలో పెథాలజీ అండ్ గ్రేడెడ్‌శాఖ డైరెక్టర్ డాక్టరు డి. జనార్దనరెడ్డి సభాధ్యక్షత వహించారు. కాలేజీ కృషిని ఆయన అభినందించారు.

కళాశాల కరస్పాండెంటు శ్రీ వి. సన్యాసయ్య సెట్టి స్వాగతసత్రం సమర్పించారు. కాలేజీ స్థాపన సమయంలో ప్రిన్సిపాల్‌గావున్న స్వర్గీయ ఎస్. పార్థసారథినాయుడు, కరస్పాండెంటుగా పనిచేసిన శ్రీ టి. నూకయ్యసెట్టి చేసిన సేవలను ఆయన అభినందించారు. నేటి ప్రిన్సిపాల్ శ్రీ ఆర్. సుబ్బయ్య కూడా ఆనాటి ఉన్నతాశయాలను నిలబెట్టి కళాశాల అభివృద్ధికి తోడ్పడుతున్నారని ఆయన వక్కాణించారు.

కళాశాల ఉత్తమస్థాయిని నిలబెడుతున్న విద్యార్థులోకాన్ని శ్రీ సెట్టి ప్రశంసించారు.

కళాశాల ఆర్థికపరిస్థితి క్రమాభివృద్ధి చెందుతున్నదనీ, అదనంగా భవనాలు నిర్మింపబడుతున్నందున ఇరకాటం ఉండనేరదని, లేబొరేటరీలు, హాస్టలు భవనాలకు నిధులు మంజూరయినవని కూడ కరస్పాండెంటు అన్నారు.

ప్రిన్సిపాల్ శ్రీ ఆర్. సుబ్బయ్య వార్షిక నివేదిక చదివారు. పరీక్షలలో విద్యార్థుల ఫలితాలు సంతృప్తికరంగా ఉంటున్నాయనీ, ఆయన వక్కాణించారు. విద్యాస్థాయి నాసిగావున్న విద్యార్థుల విషయంలో ప్రత్యేకశ్రద్ధ వహిస్తున్నందుకు తోడిఅధ్యాపకవర్గానికి ఆయన కృతజ్ఞత అందించారు.

ప్రీ—యూనివర్శిటీ తరగతులు విరమించే పక్షంలో చిన్నరకం కళాశాలలు ఆర్థికంగా దెబ్బతినక తప్పదనీ, ఇట్టి అవాంతరాన్ని తప్పించేందుకు రాష్ట్రప్రభుత్వం వాటికి ఆర్థికసాయ మందించి ఆదుకొనకతప్పదని ప్రిన్సిపాల్ గట్టిగా చెప్పారు.

కాలేజీలో ఎన్. సి. సి. దళం, ఎన్. సి. సి. రైఫిల్ కంపెనీ చక్కగా పనిచేస్తున్నవని శ్రీ సుబ్బయ్య వాక్రుచ్చారు.

అధ్యాపక వర్గానికి యు. జి. సి. జీతాలు యిస్తున్నందుకు పాలకవర్గానికి ఆయన ధన్యవాదాలు సమర్పించారు. (మ. వి.)

వ్యవసాయ సహాయ కార్యక్రమాలు
కొట, పొదిలి సమితులలో అమలుపరచడానికి నిర్ణయం

నెల్లూరు, ఫిబ్రవరి 25:— గ్రామీణ ప్రజల శక్తి యుక్తుల వినియోగానికి పనులు కల్పించడం నిమిత్తం నెల్లూరుజిల్లా కోట పంచాయతీ సమితిలోను, పొదిలి పంచాయతీ సమితిలోను ప్రయోగాత్మక పథకాలు అమలు పరచడానికి నిర్ణయించింది. ఈ రెండు బ్లాకులలోను పనులు వెంటనే అమలు పరచబడవలసివుంది.

ఈ పథకం క్రింద ఈ రెండు సమితులకు చెరి రెండు లక్షల రూపాయలు యివ్వ బడగలవు. ఈ మొత్తంలో సగం గ్రాంటు, సగం అప్పు. ఈ సొమ్ము త్వరలోనే అందజెయ్యబడగలదు.

ఈ పథకం కింద యిదివరకు నిర్ణయించబడిన వ్యవసాయ పనులు మాత్రమే — భూసార రక్షణ, భూరక్షణ, మైనర్ ఇరిగేషన్, మెరక పల్లాలగట్లు వంటి పనులే ప్రారంభించబడగలవు. గొట్టం బావులు, గ్రామీణ పరిశ్రమలు, భవనాల నిర్మాణం, కోళ్ల పెంపకం, పాడికేంద్రాలు వంటిపనులు ఈ పథకం క్రిందనిషిద్ధం. అమలు పరచే కార్యక్రమాలలో ఏదీ 30 వేల రూపాయల ఖర్చుకు మించి వుండరాదు. ఈ ఖర్చులలో నూటికి 80 వంతులు కార్మికుల వేతనాలక్రింద వినియోగింపబడాలి. ఈ పనులు గ్రామ పంచాయతీల ద్వారానో, లేబర్‌కో—ఆపరేటివ్ సొసైటీలద్వారానో జరగాలి.

పొదిలి తాలూకా అనావృష్టి ప్రాంతంగా ప్రకటన

నెల్లూరు, ఫిబ్రవరి 25:— నెల్లూరుజిల్లా పొదిలి తాలూకా అనావృష్టి ప్రాంతంగా ప్రకటింపబడిందని జిల్లా పరిషత్ చెయిర్మన్ శ్రీ ఎస్. చంద్రశేఖరరెడ్డి నిన్న ఆంధ్రప్రభ ప్రతినిధికి తెలియజేశారు.

ఈ సందర్భంలో కొత్త బావుల సబ్సిడీ పథకం కింద ఈయేడు ఈ తాలూకాలో 260 సబ్సిడీ బావుల త్రవ్వకానికి ప్రభుత్వం లక్షా 95 వేల రూపాయలు మంజూరు చేసింది.

పాల్వంచ థర్మల్ స్టేషన్ సిబ్బందికి గృహ నిర్మాణం
ముఖ్యమంత్రిచే పరిశీలన

కొత్తగూడెం, ఫిబ్రవరి 25:—ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి అధికార అనధికార ప్రముఖులతోకలిసి యిక్కడికి సుమారు రెండుమైళ్ళ దూరంలో పాల్వంచదగ్గర థర్మల్ స్టేషన్‌కు సంబంధించిన సిబ్బందికి, కార్మికులకు గృహవసతి కల్పించడానికి ఉద్దేశింపబడిన స్థలంనిన్నచూశారు.

చీఫ్ ఇంజనీర్ శ్రీ ఎస్. ఎ. ఖాదర్, సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీ సి. రామచంద్రరావు ముఖ్య మంత్రికి స్వాగతమిచ్చారు. వారు ముఖ్యమంత్రికి భవనాల ప్లానులు చూపారు.

ప్రభుత్వం మంజూరుచేసిన 45 లక్షల రూపాయలలో యింతవరకు 35 లక్షల రూపాయలు ఖర్చుఅయినవి. 180 ఇళ్ళ కట్టడం జరుగుతున్నవి. గృహనిర్మాణ కార్యక్రమం చురుకుగా సాగుతున్నది. అప్పుడక్కడ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ వెంకటేశ్వరరావు, డివిజనల్ ఇంజనీర్ శ్రీ రామచంద్రరావు, అసిస్టెంటుఇంజనీర్ శ్రీ మొహియుద్దీన్ (ఖమ్మం) ప్రభృతులున్నారు.

ముఖ్యమంత్రి విద్యుదుత్పాదక భవనసంనాహా చూశారు. కిన్నెరసాని ప్రాజెక్టుదగ్గర అక్కడ ప్రజ స్త్రీలు, పిల్లలతో సహా శ్రీ సంజీవరెడ్డికి స్వాగత మిచ్చారు. ఆయన అక్కడ జరుగుతున్న కృషిని తనిఖీచేశారు. తరువాత ఆయన హైదరాబాద్ వెళ్లారు.

యాత్రా కేంద్రంగా రాజమహేంద్రవరం అభివృద్ధి
కేంద్ర డిప్యూటీ డైరెక్టర్ జనరల్‌కు విజ్ఞాపన

రాజమండ్రి, ఫిబ్రవరి 23: కేంద్రప్రభుత్వ టూరిస్టుశాఖడిప్యూటీ డైరెక్టర్ జనరల్ శ్రీ జి. ఆర్. కడప రాజమండ్రి వచ్చిన సందర్భంగా మొన్నరాత్రి ఆయన గౌరవార్థం హోటల్ శ్రీనివాస్‌లో వారి గౌరవార్థం రాజమండ్రి పట్టణ హోటల్ యజమానుల సంఘంవారు విందును, సభ ఏర్పాటు చేశారు.

సభకు తూర్పు గోదావరి జిల్లా జడ్జి, సెషన్సు జడ్జి శ్రీ వి. ఎస్. రామమోహనరావు అధ్యక్షత వహించారు.

కార్యదర్శి శ్రీ ఎస్. ఎస్. బాల సన్మానపత్రం సమర్పించారు. అందులో రాజమండ్రి చాలా పురాతనమైన పట్టణమని, పుణ్యక్షేత్రమని, ఏటా లక్షలాది తీర్థ యాత్రికులు గోదావరిలో స్నానం చెయ్యడానికి వస్తూంటారని, ఇది గాక ప్రతిరోజూ 50 వేలమంది పొరుగూరు జనం వచ్చి పోతుంటారని, పన్నెండేళ్ల కొకసారివచ్చే గోదావరి పుష్కరమపుడు సుమారు 20 లక్షల తీర్థయాత్రికులు ఆ పదిహేను రోజులలోవస్తారని, రాజమండ్రి పురాతన కాలంనుంచి చారిత్రక, సాంఘిక, సాంస్కృతిక ప్రాముఖ్యం కలిగినదని, ఇన్ని వున్నా ఇంతవరకూ దీనిని తీర్థ యాత్రాస్థలంగా ప్రభుత్వం ప్రకటించని కారణంగా అందమైన వీధులు, పార్కులు, తగినంతవిద్యుత్‌కాంతిలేకకళాహీనంగా ఇరుకు సందులతో, మురికివానవతో వుంది. అందుచేత శ్రీ కడపదీనినియాత్రాస్థలంగా చేయడంలో శక్తివంచన లేకుండా సహాయపడాలని కోరారు.

హోటల్ యజమానుల సంఘాధ్యక్షులు శ్రీ వి. అప్పారావు శ్రీ కడపను సదస్యులకు పరిచయం చేస్తూ, ప్రభుత్వంహోటళ్ళ అంటే మాంసాహారహోటళ్ళకే ఇంతవరకూ సహాయం చేస్తూవస్తోందని, పరిశుభ్రతలోను, దేశవిదేశ యాత్రికులకు రుచియైన శాకాహారాన్ని సరఫరా చెయ్యడంలోను చాలాముందంజవేస్తున్న శాకాహారహోటళ్లకు కూడా ప్రభుత్వంతోడ్పడాలని, విద్యుచ్ఛక్తిని ప్రత్యేక తగ్గింపు రేట్లకు హోటళ్లకు సప్లయిచేయాలని పారిశ్రామికంగా కూడా ఇప్పుడిప్పుడే ముందుకువస్తున్నరాజమండ్రి పట్టణాన్ని శోభాయమానంగా చెయ్యడానికి కృషిచేయాలని చెప్పారు.

శ్రీ దామెర్ల వెంకటరావు రాజమండ్రిపట్టణాన్ని యాత్రాస్థలంగా ప్రకటించడానికి గల అర్హతలనుగురించి ప్రసంగిస్తూ, రాజమండ్రి పట్టణం, పరిసర ప్రాంతాలలో గలక్షేత్రాలను గురించి, పరిశ్రమలనుగురించి, చక్కగా సేవ చేస్తూ ప్రజల నాకర్షిస్తున్న వివిధ ప్రజాహిత సంస్థలను గురించి చెప్పారు.

శ్రీ క్రొవ్విడి లింగరాజు రాజమండ్రి ఏనాటినుంచో తీర్థయాత్రాస్థలంగాను, పుణ్యస్థలంగాను వినుతి కెక్కిందని, అయితే ప్రభుత్వం అధికార పూర్వకంగా యాత్రాస్థలంగా ప్రకటించి యాత్రికులకు అవసరమూ ఆకర్షణీయమూ అయిన అన్ని హంగులను సమకూర్చడం ఒక్కటే తరువాయి అని ఆబాధ్యతఎప్పటికైనా ప్రభుత్వానిదే నని అన్నారు.

శ్రీ కడప తమకు చేసిన గౌరవానికికృతజ్ఞత తెలియ జేస్తూ, రాజమండ్రిని యాత్రాస్థలంగా ప్రకటించే హక్కు తనది కాదని, రాష్ట్రప్రభుత్వము చొరవతీసికొని కేంద్ర ప్రభుత్వానికి నివేదిస్తే, తాను చేయగలిగింది కూడా చేయగలనని చెప్పారు.

శ్రీ అప్పారావు వందన సమర్పణచేశారు. విందు అనంతరం భరతనాట్య ప్రదర్శన జరిగింది.

ఒంగోలులో అడిషనల్ సబ్‌కోర్టు స్థాపన

ఒంగోలు, ఫిబ్రవరి 23:— ఒంగోలులో అడిషనల్ సబార్డినేటు కోర్టు స్థాపింపబడినది. శ్రీ పి. సత్యానందసాగర్ ప్రిన్సిపల్ సబార్డినేటు జడ్జిగా చార్జి తీసుకున్నారు. ఇప్పటివరకు ప్రిన్సిపల్ సబార్డినేటు జడ్జిగా పనిచేస్తున్న జనాబ్ యస్. నాసిర్ హుసేన్ అడిషనల్ సబార్డినేటు జడ్జిగా పనిచేస్తున్నారు.

జిల్లామున్సిఫ్‌గా వెడుతున్న శ్రీఉప్పల నీలాద్రిరావుకు సన్మానం

అనకాపల్లి, ఫిబ్రవరి 26:— స్థానిక అడ్వకేటు శ్రీ ఉప్పల నీలాద్రిరావు, జిల్లామునసబుగా ఎన్నికయారు. ఆయనకు మిత్రులు నిన్న అభినందనసభ యేర్పాటుచేశారు. సభకు స్థానిక అదనపు జిల్లామునసబు శ్రీ యం. సత్యానందం అధ్యక్షత వహించారు.

స్థానిక వర్తకసంఘం కార్యదర్శి శ్రీ గంధి రామకృష్ణారావు, ఆంధ్రయూనివర్సిటీ కాలేజి ప్రిన్సిపల్ ఆచార్య ఎస్. వెంకట్రామన్, శ్రీయుతులు బి. జగన్నాథరావు, బి. లక్ష్మణరావు ప్రభృతులు శ్రీ నీలాద్రిరావుకు శుభాకాంక్షలు చెప్పారు.

శ్రీ నీలాద్రిరావు తనకు జరిపిన సన్మానానికి కృతజ్ఞతలు చెప్పారు.

శ్రీ వి. సన్యాసిసెట్టి వందనసమర్పణ కావించారు. (మ. వి.)

విజయవాడలో హిందీ మహావిద్యాలయం

విజయవాడ, ఫిబ్రవరి 25:—విజయవాడ పట్టణ హిందీ ప్రేమీమండలి మార్చి 1నుంచి దక్షిణభారత హిందీ ప్రచారసభ ఆంధ్రశాఖ కార్యాలయభవనంలో ప్రారంభమగునని హిందీ ప్రేమీమండలి కార్యదర్శి శ్రీ ఎం. నారాయణరావు ఆహ్వాన కమిటీతరఫున తెలియ చేస్తున్నారు. మార్చి 1నుంచి 15వరకు విద్యార్థులు చేరవచ్చును. ఇతర వివరాలు విద్యాలయంప్రధానోపాధ్యాయునివద్ద తెలుసుకొనవచ్చును.

భద్రాచలంలో తరచు టెలిఫోన్ అసౌకర్యాలు

భద్రాచలం, ఫిబ్రవరి 26:—ఇక్కడి ఆటోటెలిఫోన్ ఎక్స్చేంజి సమర్థంగా పనిచేయటంలేదు. రోజుల తరబడి తరచు అంతరాయం కలుగుతున్నందున స్థానికంగాను, ట్రంకు ఫోనులలోను అసౌకర్యం కలుగుతున్నది. (మ. వి.)

తోట్లవల్లూరు, కూచిపూడి బ్లాకులు
ప్రథమశ్రేణి సమితులుగా మార్పు

బందరు, ఫిబ్రవరి 26:— ఏప్రిల్ 1 వ తేదీనుంచి తోట్లవల్లూరు, కూచిపూడి పూర్వ విస్తరణ బ్లాకులు, ప్రథమశ్రేణిసమితులుగా మార్పుటానికి ఉత్తర్వులు పరిషత్‌కు అందినవి.

ఇటీవల జరిగిన జిల్లాపరిషత్ అయిదవ (ఆర్థిక) స్థాయిసంఘ సమావేశమువారుఈక్రింది పథకాలు ఆమోదించగా అవి ప్రస్తుతం అమలు జరుగుతున్నవి.

వ్యవసాయోత్పత్తుల అభివృద్ధికి తోడ్పడేందుకును, పూర్తిగాను, పాక్షికముగాను వృత్తులు లేనివారికి జీవనోపాధి కలిగించేందుకును రెండు లక్షలఖర్చుతో జగ్గయ్యపేట, కంచికచర్ల, నందిగామ సమితులలో పైలెట్ ప్రాజెక్టు మంజూరయింది.

ఒక్కొక్కదానికి రు 4000—లు సబ్సిడీ వంతున 25 ఆర్టిసన్ నూతులు త్రవ్వకానికి గన్నవరం, నూజివీడు, వీరవల్లిబ్లాకులలో పథకాలు అమలు జరుగుతున్నవి.

• • •

రు 1,46,000 ల మంచి నీటి వసతుల అభివృద్ధి పథకం జిల్లాలో దాదాపు అన్ని సమితుల పూర్వ విస్తరణ బ్లాకులలో గల గ్రామసీమలలోను అమలు జర్గుచున్నవి.

రు. 50,000 ఆస్తి అగ్గిపాలు
బాదంపూడిలో 56 గృహాల నష్టం

తాడేపల్లిగూడెం, ఫిబ్రవరి 25:—ఇక్కడికి సమీపమందున్న బాదంపూడి గ్రామంలో 56హరిజనగృహాలు లక్ష్మీవారం అగ్గి పాలయాయి.

అగ్నిమాపకదళోద్యోగి శ్రీ డి. బుచ్చిరాజు సిబ్బందితో వెళ్లిమంటలు ఆర్పారు.

రు 50,000లు నష్టం వుండవచ్చునని అంటున్నారు.

భీమవరంలో అంధవిద్యార్థుల స్కూలుసహాయార్థం ప్రదర్శనలు

భీమవరం, ఫిబ్రవరి 26 :— స్థానిక శాసన సభ్యుడు శ్రీ నాను వెంకట్రామయ్య ఆధ్వర్యాన నడుపబడుతున్న ఆంధ్ర బ్లయిండ్ మోడల్ స్కూలు సహాయార్థం యిచ్చుట మినర్వా ఆర్టు థియేటర్‌లో 'శ్రీ రాఘవ నాట్యకళామందిర్'వారు 'అనంతం'అను నాటిక ప్రదర్శించారు. గుడ్డి విద్యార్థులచేకార్యక్రమాలు కూడా ఏర్పాటు చేయబడినవి.

ఈ సందర్భంలో జరిగిన సభకు డాక్టర్ ఎం. ఎస్. శాస్త్రి అధ్యక్షత వహించారు.

స్కూలు ప్రధానోపాధ్యాయులు శ్రీ వి. శంకరం, వారి బోధనా పద్ధతులను గురించి చెప్పారు.

శ్రీయుతులు ఇ. లక్ష్మీనాదరావు, సి.వి. శంకరరావు, ఉద్దరాజు అచ్యుతరామరాజు, తాడిమళ్ళ జగన్నాథరావు మాట్లాడారు.

ఈ ప్రదర్శనకు వివిధ సంస్థలవారు రు. 300 లు సేకరించారు. డబ్ల్యు. జి. బి. కాలేజీ విద్యార్థులు సిబ్బంది కలసి రు. 45 లు శ్రీ ఉద్దరాజు అచ్యుతరామరాజు రు. 25 లు, శ్రీనివాస రేడియో హవుస్‌వారు రేడియోసెట్టు అంధ విద్యార్థులకు బహూకరించారు.

తణుకు తాలూకాలో స్వర్ణకారులకు సహాయం
జిల్లా కలెక్టరుచే కమిటీ నియామకం

తణుకు, ఫిబ్రవరి 23:— తణుకు తాలూకాలోని అన్ని గ్రామాల స్వర్ణకారులు 20వ తేదీని ఇక్కడ శ్రీ మందరపు కామేశ్వరరావు అధ్యక్షతను సమావేశమయి,తాలూకాసంఘానికి శ్రీయుతులు మందరపు కామేశ్వరరావు అధ్యక్షులుగను, చిప్పాడ వరహానరసింహశాస్త్రి, కార్యదర్శిగను, బల్లపల్లి సత్యనారాయణ కోశాధిగారిగను మరి 15 మంది సభ్యులను ఎన్నుకొన్నారు.

ఇక్కడ మకాంచేసి జిల్లా కలక్టరు శ్రీ జి. ఆర్. నాయరును దర్శించిబంగారుకంట్రోలు చట్టంవలన కలిగిన ఇబ్బందులను తెలియజేశారు 14 వన్నె బంగారం మార్కెటులోనికిరాకపోవుటచే పనులు ఏమీ లేవని, మరమ్మత్తు పనులు చేసుకొంటామంటే ప్రభుత్వ ఒత్తిడి హెచ్చుగా వున్నదని వివరించారు.

కలెక్టరు సావధానంగా విని 14 వన్నె బంగారం మార్కెట్టుకు సరఫరా చేయవలసినదిగా ప్రభుత్వమునకు సిఫార్సు చేయగలనని చెప్పారు.

తణుకులో పూర్తిగా నిరాధారులైన స్వర్ణకారుల జాబితా తయారుచేసి వారికి ఫిబ్రవరి 28 వరకు తగిన బియ్యం అందించవలసినదిగా కోరుతూ శ్రీ ముళ్లపూడి హరిశ్చంద్ర ప్రసాద్ అధ్యక్షులుగను, శ్రీ మృత్యుంజయరావు కార్యదర్శి గను, అధ్యక్షుని వీలునుబట్టి సభ్యులను ఎంచుకొని సహాయము పనులు చేసి అందించుటకు కమిటీని కలెక్టరు నియమించారు.

లోగడనే ఇక్కడి బంగారు నగల వర్తక సంఘం 10 బస్తాల బియ్యం, ఉతరులు 10 బస్తాల బియ్యం వసూలు చేసి స్వర్ణకారులకు పంచి పెట్టారు. (మ. వి)

పెందుర్తి స్వర్ణకారులవిజ్ఞప్తి

విశాఖపట్నం, ఫిబ్రవరి 24:— బంగారం కంట్రోలుఆర్డరువల్ల వృత్తిని కోల్పోయి నిరాధారులైన పెందుర్తి గ్రామ స్వర్ణకారులు వెంకటాపురంలో సమావేశం జరిపారు. ఈ సభకు శ్రీ కె. బాబూరావు అధ్యక్షత వహించారు.

వృత్తిని కోల్పోయిన స్వర్ణ కారులకు ప్రత్యామ్నాయవృత్తులు కల్పించాలని, అంతవరకుతాత్కాలికసాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ సమావేశం తీర్మానించింది.

చాలామంది బీద స్వర్ణకారులు దుర్భర పరిస్థితిలో వున్నారని, ప్రభుత్వం సాయం చేయవలసిన కొనడం అవసరమని ఆంధ్రప్రభ ప్రతినిధితో శ్రీ బాబూరావు అన్నారు. (మ. వి)

శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి జయంత్యుత్సవాలు

రాజానగరం, ఫిబ్రవరి 26:— తూర్పు గోదావరిజిల్లా కోరుకొండ పంచాయతీ సమితికి చెందిన శ్రీ రంగపట్నంలో 17 వ తేదీనుంచి 22 వ తేదీవరకు, శ్రీ విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వాముల జయంత్యుత్సవాలు వైభవంగా జరుపబడినాయి.

ఈ సందర్భంగా ప్రతిరోజూ "కాలజ్ఞాన పఠనం" దానిపై ప్రత్యేక వ్యాఖ్యానం జరిగింది. ఇంకా నాటిక, నాటక, భరతనాట్య ప్రదర్శనలు, బుర్రకథ, హరికథ, పురాణ కాలక్షేపాలు జరిగాయి. శ్రీరంగపట్నం గ్రామస్థులు ఈ ఉత్సవాలకు సంపూర్ణ సహకారం ఇచ్చినందుకు ఉత్సవ కమిటీవారు గ్రామస్థులకు తమ కృతజ్ఞత తెలిపారు.

సంఘ సేవా సంస్థల కృషిలో సమన్వయం
అవసరమని రాజమండ్రి 'సాంఘిక దినోత్సవం'లో సూచన

రాజమండ్రి, ఫిబ్రవరి 23:— అఖిలభారత సంఘసేవకుల సమితి రాజమండ్రిశాఖ ఆధ్వర్యాన 20వ తేదీని మునిసిపల్ మ్యూజియం హాలులో 'సాంఘిక దినోత్సవం' జరుపబడింది. సభకుతూర్పు గోదావరిజిల్లా సెషన్స్ జడ్జి శ్రీ బి. ఎస్. రామమోహనరావు అధ్యక్షత వహించారు. ఆయనసభలో చెప్పారు:

"సమాజంలో బాధ్యతా రహితంగా కొంతమంది చేసేకుమిమర్శలకు చలించక సాంఘికసేవ చేసేవారు ఆత్మ విశ్వాసంతో సేవా భావంతో ముందుకు సాగిపోవాలి. దీనజనులకు ఆర్తులకు సేవచేస్తే భగవత్సేవ చేసినట్లే. వివిధ సాంఘిక సేవాసంస్థలు ప్రజాహితసంస్థలు రాజమండ్రిలో చక్కగా పనిచేస్తున్నప్పటికీ వివిధ కార్యకర్తలమధ్య,వివిధ సంస్థలమధ్య క్రోడీకరణ, సహకారం లేనందువల్ల ఎక్కువగా రాణించటం లేదు. సామూహికంగా పాల్గొంటూఉంటే రాజమండ్రిలోని సాంఘికసేవ ఇతోధికంగా రాణించగలదు."

లేడీస్ రిక్రియేషన్‌క్లబ్బు కార్యదర్శిని శ్రీమతి దాట్ల సత్యవతీరాజు క్లబ్బు తరఫున పట్టణంలో జరుగుతున్న సాంఘిక కార్యక్రమాలను గురించి, గిల్డ్ ఆఫ్ సర్వీస్ కారదర్శిని శ్రీమతి పుడిపెద్ది లక్ష్మీ సుబ్బారావు తమ సేవాసమాజంకొనసాగిస్తున్న పనులను గురించి, రెడ్‌క్రాస్ సొసైటీ కార్యదర్శి శ్రీ పోతాప్రగడ సూర్యనారాయణ చేపట్టి నిర్వర్తిస్తూన్న సేవా కార్యాలనుగురించి, శ్రీ దామెర్ల వెంకట్రావు రాజమండ్రిలోనూ చుట్టుప్రక్కల భారతసేవక్‌సమాజ్, జీవకారుణ్య సంఘం సోషల్ సర్వీస్ లీగ్ ప్రభృత సంస్థలు చేస్తున్న కార్యక్రమాలను గురించి ప్రసంగించారు.

శ్రీ పోతాప్రగడ సూర్యనారాయణ వందన సమర్పణ గావించారు. కుమారి ఉండవిల్లి లావణ్య సభా ప్రారంభంలోనూ ఆఖరున జాతీయగీతాలను ఆలాపించారు.

వ్యభిచార నేరానికి 16 మందికి జుల్మానా
విశాఖపట్నంలో

విశాఖపట్నం, ఫిబ్రవరి 26 :— వ్యభిచార నిరోధకచట్టం అతిక్రమించిన నేరారోపణపై 16 గురు స్త్రీలకు, తలా రు. 10 చొప్పున స్థానిక మునిసిఫ్ మేజిస్ట్రేటు శ్రీ ఎం. సత్యానంద నిన్న జుల్మానాలు విధించారు.

పోలీసు డిప్యూటీ సూపరింటెండెంటు శ్రీ కె. రంగారావునాయుడు యీ కేసులు దాఖలు చేశారు.

ఒంగోలులో 14 మంది స్త్రీలకు జరిమానాలు

ఒంగోలు, ఫిబ్రవరి 23:— పోలీసు డిప్యూటీ సూపరిండెంటు,శ్రీ యం. సత్యనారాయణ,పోలీసు సర్కిల్ ఇనస్పెక్టరు శ్రీ వి. రాజశేఖరరెడ్డి,పట్టణ పోలీసు సబ్ యినస్పెక్టరు శ్రీ యస్.సుబ్బారావు సిబ్బంది సహాయంతో ఒంగోలుపట్టణంపై దాడి జరిపి వ్యభిచార నిరోధక చట్టం క్రింద 14 మంది స్త్రీలను అరెస్టు గావించి, అడిషనల్ మునిసిఫ్ మేజిస్ట్రేటు ఎదుట హాజరు పెట్టగా, వారు ఒక్కొక్కరికి 25 లు జరిమానా విధించారు.

వైద్యము

సంవత్సరాల తరబడి బాధపడుతూ లేక అర్ధంలేని మొండివ్యాధులకు నమ్మకమైన చికిత్సకులు నాడీ పరీక్షతో వ్యాధిని నిర్ణయింతురు. ఆపరేషన్ కాకుండా అనేక వ్యాధులను కుదిర్చిరి. ఇప్పటివచ్చుటకువీలులేనివారు ఫారముకొరకు వ్రాయండి.

రావూస్ ప్రాడక్ట్సు. ఫోన్: 598
పాతమ్మారువారితోట, గుంటూరు—1.



డన్‌లప్
ట్రక్కు
మరియు
బస్సు
టైరులు

దృఢమైన కేసింగ్
పగులు రానివ్వదు

ప్రతి టైరును ఎక్కువసార్లు
రీట్రెడ్ చేసుకోవచ్చు

ప్రతి మైలుకు
తక్కువ ఖర్చు

డన్‌లప్
ఉత్పత్తిలో ఇండియాలో ఎక్కువ
అనుభవం కలిగివున్నది

దక్షిణ రైల్వే
టెండరు నోటీసు నం. 10 / సియి / సియన్ / 1963 తేది 25—2—1963

చీఫ్ ఇంజనీర్ / కన్‌స్ట్రక్షన్, దక్షిణ రైల్వే, ఎగ్మూరు, మద్రాసు-8, దిగువ తెల్పిన పనులకు ఆయావాటికి ఎదురు చూపబడిన తేది మ. 1 గం. వరకు సీలువేసిన విడి టెండర్లు కోరుచున్నారు,

వరుస నం.	పని వివరము	షుమారు నగదు విలువ	ధరావతు సొమ్ము	టెండరు ఫారము ఖరీదు	పని పూర్తి చేయవలసిన కాలము	టెండరుఫారములు జారీచేయబడు ఆఖరు తేది	ధరావతుసొమ్ము కట్టుటకు ఆఖరు తేది	టెండర్లు తీసికొనబడు ఆఖరు తేది	టెండర్లు తెరువబడు తేది
1.	ఈశాన్యపు లైనులో తుని, గోపాలపట్నం బ్లాకు మధ్య జంట మార్గముల నిర్మాణం.								
	(ఎ) రేగుపాలెం (మినహా), యలమంచిలి (సహా) మధ్య మేజర్ & మైనర్ బ్రిడ్జిల నిర్మాణమునకు కావలసిన గ్రానైట్ రాయి జెల్లి, ఇసుక, పిచ్చింగ్ రాళ్ళు వగైరా సప్లయి.	రు. 1,67,200	రు. 4,180	రు. 10/—	ఆరు నెలలు	29—3—63	29—3—63	2—4—63	2—4—63
	(బి) యలమంచిలి (మినహా), అనకాపల్లి (సహా) మధ్య—డిటో—పని.	6,65,000	13,300	10/—	పన్నెండు నెలలు	29—3—63	29—3—63	2—4—63	2—4—63
	(సి) అనకాపల్లి (మినహా). దువ్వాడ (సహా) మధ్య—డిటో—పని.	4,40,200	10,000	10/—	తొమ్మిది నెలలు	29—3—63	29—3—63	2—4—63	2—4—63
2.	విరుధునగర్ - మానామదురై రైల్వే నిర్మాణం. వరలొట్టి, అరుప్పుకోట్టై మధ్య సి.హెచ్. 70,500 వద్ద బ్రిడ్జి మీద తలపెట్టబడిన రోడ్డు.	1,87,200	4,680	10/—	ఆరు నెలలు	1—4—63	1—4—63	4—4—63	4—4—63
3.	పశ్చిమ కోస్తా లైనులో తిన్నపట్టి, సేలం మధ్య జంట మార్గముల నిర్మాణం. కడపటి బాలెస్టింగుకు 1½" మరియు 1" సైజు గట్టి గ్రానైట్ రాయి బాలెస్టు సప్లయి.	1,74,500	4,363	10/—	ఆరు నెలలు	1—4—63	1—4—63	4—4—63	4—4—63
4.	ఈశాన్యపు లైనులో బాపట్ల, చుండూరు మధ్య జంట మార్గముల నిర్మాణం. బాపట్ల, అప్పికట్ల, నిడుబ్రోలు, చుండూరు స్టేషన్ల వద్ద టైప్ 2 సిబ్బంది క్వార్టర్లు నిర్మాణము.	55,300	1 383	10/—	నాలుగు నెలలు	1—4—63	1—4—63	4—4—63	4—4—63

ధరావతు సొమ్ము అడ్వాన్సుగ పైని వివరించినట్లు ఆయా పనులకు ఎదురుగ తెల్పబడిన తేది ను. 12—00 గం. లోపున చీఫ్ క్యాషియర్, దక్షిణ రైల్వే, పార్కుటౌన్, మద్రాసు-3 కు చెల్లించి, ఆ రసీదును టెండరుతో తప్పనిసరిగ చేర్చి పంపవలెను.

టెండర్లు ఆయా పనులకు ఎదురుగ తెల్పబడిన తేది మ. 2—30 గం.లకు తెరువబడును.

ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికెటును టెండరుతో తప్పక చేర్చి పంపవలెను. లోగడనే పంపియున్నచో అది ఏ పనికి పంపబడినదో రిఫరెన్సు ఇవ్వవలెను

ఇతర వివరములు, టెండరు ఫారములు (వీటిని ఒకరిని మరొకరికి మార్చుకొనకూడదు) చీఫ్ ఇంజనీర్/కన్‌స్ట్రక్షన్, దక్షిణ రైల్వే, ఎగ్మూర్, మద్రాసు—8, వారి ఆఫీసునుండి ఆయా పనులకు ఎదురుగ తెల్పబడిన తేది మధ్యాహ్నం 12 గం. లోపున పొందవచ్చును. ఇందుకుగాను ప్రతి టెండరుఫారము సెట్టు ఖరీదు క్రింద రు. 10/— (వాపసు చేయబడదు) చీఫ్ క్యాషియర్, దక్షిణ రైల్వే, పార్కుటౌన్, మద్రాసు—3, కు గాని దక్షిణ రైల్వేలోని ఏ స్టేషన్‌మాస్టరుకుగాని చెల్లించి ఆ రసీదును హాజరు పెట్టవలెను. టెండరు ఫారముల ఖరీదు క్రింద చెల్లింపబడు సొమ్ము చీఫ్ ఇంజనీర్/కన్‌స్ట్రక్షన్, వారిచే నేరుగ స్వీకరింపబడదు.

అస్సాం రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలు

1963-64 సంవత్సరానికి ప్రణాళికా సంఘం రు. 29 కోట్లు కేటాయించినట్లు వార్త

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 27 —

అస్సాం రాష్ట్రంలో 1963—64 వ సంవత్సరానికి నిర్వహించవలసిన ప్రణాళికా కార్యక్రమాలకు రు 29.5 కోట్లను కేంద్ర ప్రణాళికా సంఘంవారు కేటాయించాలని అనుకుంటున్నట్లు తెలుస్తున్నది.

అస్సాం ముఖ్యమంత్రి శ్రీ బి పి చాలిహా నిన్న ప్రణాళికా సంఘం సభ్యులతో ఈ విషయమై చర్చించారు

ముఖ్యమంత్రి శ్రీ చాలిహా, కపిలి విద్యుచ్ఛక్తి ప్రాజెక్టు ఎనిని ప్రారంభించడానికి, మరొక సాధ్యకం ఇరిగేషన్ ప్రాజెక్టుకూ, కొండ జిల్లాలో అభివృద్ధి పనులకూ రాష్ట్రానికి ఇంకా ఎక్కువ సొమ్మునివ్వాలని విజ్ఞప్తిచేశారు

శ్రీ చాలిహా గురువారంనాడుకూడా తిరిగి ప్రణాళికాసంఘం సభ్యులతో చర్చిస్తారు

నిన్న ఆయన ప్రధానమంత్రి శ్రీ నెహ్రూను కలుసుకుని రాష్ట్రంలోని పరిస్థితిని తెలియజేశారు

ఎన్నికల ఖర్చులపై పరిమితి

తొలగింపజెయ్యడానికి పార్లమెంటు సభ్యుల ప్రయత్నం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26 — పార్లమెంటుకు, రాష్ట్ర శాసనసభలకు పోటీచేసే అభ్యర్థుల ఎన్నికల ఖర్చులపై చట్టరీత్యా విధించిన పరిమితిని తొలగింపజెయ్యడానికి పార్లమెంటు సభ్యులు పెక్కుమంది తిరిగి కొత్తగా ప్రయత్నాలు ప్రారంభించారు

దీనికి సంబంధించిన వ్యవహారం అంతటిని సమగ్రంగా పరిశీలించడానికి న్యాయమంత్రిత్వ శాఖ ఇటీవల హామీ ఇవ్వడం దృష్ట్యా ఈ ప్రతిపాదన తిరిగి తలయెత్తినది

గడిచిన జనరల్ ఎన్నికలకు ముందు ప్రజాప్రాతినిధ్య చట్టాన్ని సవరించిన సందర్భంలో ఈ ప్రతిపాదన చర్చకు వచ్చింది కాని, పార్లమెంటు సభ్యులు విభిన్నాభిప్రాయాలు ప్రకటించడం దృష్ట్యాను, ప్రభుత్వం కూడ దానికి అంతగా సుముఖత ప్రదర్శించక పోవడం దృష్ట్యా ఆ వ్యవహారాన్ని అప్పట్లో అంతటితో ఆపివేశారు.

అయితే గత ఎన్నికలలో గడించిన అనుభవాన్ని బట్టి చూసినట్లయితే ఎన్నికల ఖర్చులకు సంబంధించి అభ్యర్థులు అందజేసిన వివరాలు అనేక సందర్భాలలో వారు నిజంగా ఖర్చుపెట్టినదానికి విరుద్ధంగా ఉన్నాయి

ఈ కారణాల దృష్ట్యా ప్రజాప్రాతినిధ్య చట్టంలో ఎన్నికల ఖర్చులకు సంబంధించిన అధ్యాయాన్ని తొలగించడమో, లేక తగువిధంగా సవరించడమో మంచిదని చాలామంది శాసన సభ్యులు భావిస్తున్నారు

పార్లమెంటు ప్రస్తుత సమావేశంలోనే శ్రీ ఎస్ పి భార్గవ ప్రతిపాదించిన బిల్లు రాజ్యసభలో చర్చకు వచ్చినప్పుడు ఈవిషయంపై చర్చ జరుగగలదు

ఆంధ్రప్రదేశ్ ఆయుర్వేద బోర్డు అధ్యక్షులుగా ఎన్నికైన డాక్టర్ వై. సూర్యనారాయణరావుగారికి ఆంధ్ర ఆయుర్వేద పరిషత్‌వారు డాక్టర్ టి. వి. ఎస్. చలపతిరావు అధ్యక్షతన విజయవాడలో సన్మానం చేసింది. చిత్రంలో (ఎడమనుంచి కుడికి) డాక్టర్ సూర్యనారాయణరావు, డాక్టర్ చలపతిరావు, డాక్టర్ ముగ్గాముల వెంకటశాస్త్రి (పరిషత్ ఉపాధ్యక్షులు) కలరు

నిజామాబాద్‌లో నూలు మిల్లు

త్వరలో నెలకొల్పబడుతుందని శ్రీ రామకృష్ణప్రసాద్ ప్రకటన

హైదరాబాద్, ఫిబ్రవరి 26 — యాభై లక్షల రూపాయల పెట్టుబడితో ఎన్నెండువేల కదుర్లు ఉండే ఒక నూలు మిల్లు నిజామాబాద్‌లో నెలకొల్పబడుతుందని ప్రముఖ పరిశ్రమదారు శ్రీ ఎస్ ఆర్. వై. రామకృష్ణప్రసాద్ నేడు ఇక్కడ ప్రకటించారు. వచ్చే సంవత్సరం మధ్యలో మిల్లు ఉత్పత్తి ప్రారంభించవచ్చు వలుకుబడిగల వ్యక్తులు డైరెక్టర్లుగా ఉంటారు

మానికొండలో నూటికినూరుపాళ్లు పన్నులవసూళ్లు

విజయవాడ, ఫిబ్రవరి 27 — కృష్ణాజిల్లా గన్నవరంతాలూకా మానికొండగ్రామ పంచాయితీ 1962—63 సంవత్సరానికి వసూలు కావల్సిన పన్నులు అన్నీ ఈ నెల 24 నాటికేపూర్తిగా వసూలయినాయని ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు శ్రీ కె గౌస్ మొయిద్దీన్ తెలియజేస్తున్నారు.

విపణివీధి

విజయవాడ బులియన్ మార్కెట్

విజయవాడ, ఫిబ్రవరి 27:—

వెండి 1 కిలోగ్రాం		235—00
10 గ్రాములు		2—38

మద్రాసు బులియన్ మార్కెట్

మద్రాసు, ఫిబ్రవరి 27 —

వెండి 1 కిలోగ్రాం		234—00
,, చిల్లర (10 గ్రాములు)		2—38

మద్రాసు మార్కెట్ ధరలు

వేరుశనగ బోల్డు	64—00	63—00
మసీడియర్	67—00	68—00
వేరుశనగనూనె ఎక్స్‌ప్రెస్‌మిల్లుతో		
మద్రాసు గోడౌన్‌వద్ద		163—00
తిరువణ్ణూరు ఆముదము ఎక్స్‌పెల్లర్		
మద్రాసు గోడౌన్		148—00
కొబ్బరినూనె 16— కె.జి టిన్ను		54—25
రాజా ఆరోస్		52—50
వేంచదార టోకు క్వింటాల్		

మదురైలో ప్రెంచి అధ్యాపకురాలు

మదురై, ఫిబ్రవరి 27.— శైన్సు (ఫ్రాన్సు) యూనివర్సిటీలో భాషా విషయాల అధ్యాపకురాలు భారత వ్యవహారాలసంస్థ అధ్యక్షురాలూ అయిన మదాం కొలెట్ కాలెట్ నిన్న ఇక్కడ మాట్లాడుతూ, ఫ్రెంచివారు విదేశీభాషలు నేర్చుకోవడంలో రాజకీయ ప్రాధాన్యత వున్నదనీ, గత 15 సంవత్సరాలుగా ఫ్రెంచివారు రష్యన్ భాషను ప్రత్యేకంగా విజ్ఞానశాస్త్రాభివృద్ధికై నేర్చుకుంటున్నారనీ చెప్పారు

ఆమె భారతదేశంలో ఆరువారాలపాటు పర్యటించ నున్నారు మదాం కాలెట్ సంస్కృత పండితురాలు

స్థానిక వై డబ్ల్యు సి. ఏ ఆధ్వర్యాన ఆమె గౌరవార్థం సభ జరిగింది

బర్మాలో బ్యాంకుల జాతీయకరణ

సోషలిస్టుసమాజ వ్యవస్థకు పునాదులు వేయడమేనని ప్రభుత్వ ప్రకటన

రంగూన్, ఫిబ్రవరి 26:— బర్మాలోని బ్యాంకులను జాతీయం చేయడంతో సోషలిస్టు ఆర్థికవ్యవస్థకు బర్మా విప్లవ ప్రభుత్వం పునాదులువేసినదని బర్మాప్రభుత్వం ఒకప్రకటనలో పేర్కొన్నది.

బ్యాంకులు జాతీయం చేయడానికి గల కారణాలను తెలియజేస్తూ విడుదలైన అధికారప్రకటనలో, బ్యాంకులు దేశ ఆర్థికవ్యవస్థలో కీలకమైన స్థానాన్ని ఆక్రమించి వున్నవనీ, ప్రైవేటు బ్యాంకుల పెట్టుబడిలో నూటికి 43 వంతులు లాభాలను అవి సంపాదించాయని పేర్కొన్నారు. అంతపెద్ద సొమ్ముతో వ్యవహరించే సంస్థలను ప్రైవేటు వ్యక్తుల చేతులలోవుంచడం భావ్యం కాదని ప్రభుత్వం భావించినట్లు ఆ ప్రకటన వివరించింది.

ప్రభుత్వం జాతీయంచేసిన బ్యాంకులకు కొత్తగా జనరల్ మేనేజర్లను, మేనేజర్లను నియమించింది. అందులో చాలామంది సైనిక, నౌకా, శౌఖ అధికార్లు.

ఈ బ్యాంకులలో భారతదేశానికి చెందిన సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇండియా ఓవర్సీస్ బ్యాంకు, పంజాబ్‌నేషనల్ బ్యాంకు, యునైటెడ్ కమ్మర్షియల్ బ్యాంకు, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాల శాఖలుకూడా వున్నాయి

శాంతిసైన్యంలో ప్రజలు చేరడం అవసరం

శ్రీ జయప్రకాశ్ నారాయణ్ విజ్ఞప్తి

ఆగ్రా, ఫిబ్రవరి 27 — సర్వోదయమండలి సవీకరించుతున్న శాంతి సైన్యంలో ప్రజలు ఎక్కువగా చేరవలసినదిగా, నిన్న యిచ్చట బహిరంగ సభలో ప్రసంగిస్తూ శ్రీ జయప్రకాశ్ నారాయణ్ విజ్ఞప్తి చేశారు

ప్రజల ధైర్యాన్ని యినుమడింప చేయడానికి, యిట్టి సైన్యం అవసరమని ఆయన పేర్కొన్నారు

ఆసియా దేశాలలోని వ్యక్తులను ప్రజలను తీసుకుపోయి, వారికి తరిఫీదు యిచ్చి ఆసియా దేశాలలో కుట్రలను పన్నడమే చైనా కమ్యూనిస్టుల లక్ష్యమని, చైనా దురాక్రమణను ప్రతిఘటించడానికి ప్రజలు ఆయత్తం కావాలని ఆయన అన్నారు

ఇండోర్ మహిళలచే జవానులకు హోలీ బహుమతుల సేకరణ

ఇండోర్, ఫిబ్రవరి 25 — యుద్ధరంగంలో పనిచేస్తున్న జవానుంకు, మధ్య ప్రదేశ్‌లో నివసిస్తున్న జవానుల కుటుంబాలకూ 'హోలీ' కానుకలు సేకరించడానికి నిన్న కొందరు మహిళా సాంఘిక సేవా కార్యకర్తలు నగరమంతా తిరిగారు

వీరు ఒక వారంరోజులపాటు ఇలా తిరిగి కానుకలు సేకరిస్తారు ఇండోర్ రాష్ట్రీయ సురక్షా మహిళాసమితి, మహారాణి ఉషారాజే నాయకత్వాన ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు

వారు 2 వేల బహుమతి పొట్లాలను లడఖ్, నీఫా రంగాలలోని జవానులకు పంపాలని యోచిస్తున్నారు

పామర్రులో యోగ వ్యాయామ శిక్షణ శిబిరం

విద్యావనం, ఫిబ్రవరి 27— కృష్ణాజిల్లా పామర్రువద్ద విద్యావనములో యిటీవల యోగ వ్యాయామ విద్యాశిక్షణశిబిరం నిర్వహించబడింది శిబిర దర్శకులుగా భీమవరంలోని శ్రీ రామకృష్ణ ప్రకృతిఆశ్రమ వైద్యులు శ్రీప్రకృతి శర్మగారు పనిచేశారు శిక్షణార్థులకు యోగాసనములు, సూర్యనమస్కారములు, వాయుధారణ, ఆరోగ్యవిజ్ఞానము, ఆదర్శజీవనవిధానము మున్నగు విషయములు బోధింపబడినవి 39 మందికి ఆచార్య పుచ్చా వేంకటాప్పయ్య యోగ్యతాపత్రములు నొసంగిరి

కలకత్తా, ఫిబ్రవరి 26 — దొంగతనంగా సరుకులను చేరవేస్తున్నారనే నేరంక్రింద అరెస్టు చేయబడిన ఇద్దరు న్యూజిలాండ్ నావికులను మొత్తం 30 వేల రూపాయలు జెయిలుమీద నిన్న కలకత్తా ప్రధాన మేజిస్ట్రేటు విడిచిపెట్టారు

Printed and Published by S V SWAMY B A on behalf of Andhra Prabha Ltd and Printed at Andhra Prabha Press and Published at Vijayawada-3 Editor NEELAM RAJU VENKATASESHAIAH.

రక్షణ చర్యలను వివిధ సంఘాలు బలపరచాలి

రాష్ట్ర గవర్నర్ శ్రీ శ్రీనగేశ్ ఉద్బోధ

హైదరాబాద్, ఫిబ్రవరి 27 —

చైనీస్ దురాక్రమణను తొలగించడానికి తీసుకుంటున్న జాతీయ రక్షణచర్యలను వివిధ సంఘాలు కలిసి పటిష్ఠవంతం చేయాలని రాష్ట్రగవర్నరు శ్రీనగేశ్ నిన్న ఉద్బోధించారు

ఈద్ పండుగసందర్భంగా యాకుత్‌పురాలో బస్తీ కాంగ్రెసు కమిటీ యేర్పాటుచేసిన బహిరంగసభలో రాష్ట్ర గవర్నరు ప్రసంగించారు హిందువులు, ముస్లిములు అనేకమంది ఈ సభకు హాజరయ్యారు.

చైనాదురాక్రమణను ఎదుర్కొనడానికి సాగుతున్న యుద్ధం ప్రజల యుద్ధమని ఈద్ పండుగ చాటిచెప్పుతున్నదనీ, ఈ పవిత్ర సమరంలో సైనికులంభార మెంతటిదో ప్రజలభారం కూడాఅంతటిదేననీ గవర్నరు విశదపరిచారు

రాష్ట్రంలో ప్రధాన మతాల మైత్రీభావంతో మెలుగుతున్నందుకు ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిమతస్థులను అభినందించారు. హిందువుల పండుగలలో ముస్లిములు, ముస్లిముల పండుగలలో హిందువులు స్నేహభావంతో పాల్గొంటూ ఉన్నందుకు మంత్రి హర్షం వెలిబుచ్చారు ఇలా పాల్గొనడంవల్ల రెండు మతాల మధ్య సుస్థిరమైత్రి యేర్పడగలదని వక్కాణించారు

అంతకుముందు నియోజకవర్గ శాసనసభ్యుడు శ్రీ ఎం ఏ రషీద్ సభికులకు స్వాగతం చెప్పారు. శ్రీ నరేందర్‌జీ, తదితరులు కూడా సభలో మాట్లాడారు

శ్రీ భన్సీలాల్ అభినందనలు తెలిపారు.

రాజస్థాన్ శాసనసభలో ఐక్య సోషలిస్టుపార్టీ కొనసాగింపు

జైపూర్, ఫిబ్రవరి 27 — రాజస్థాన్ శాసనసభలోని ఐక్య సోషలిస్టుపార్టీని కొనసాగించడానికి నిర్ణయిస్తూ, రాష్ట్ర ప్రజాసోషలిస్టు పార్టీ కార్యవర్గం ఒక తీర్మానాన్ని ఆమోదించినందుకు హర్షిస్తూ, రాజస్థాన్ సోషలిస్టుపార్టీ కార్యవర్గం ఒక తీర్మానాన్ని ఆమోదించింది.

ప్రణాళికకు చెకొస్లొవేకియా సహకారం

చెక్ ప్లానింగ్ కమిషన్ అధ్యక్షునితో శ్రీ ఆర్. కె. నెహ్రూ చర్చ

ప్రాగ్, ఫిబ్రవరి 27 — భారత ప్రభుత్వ విదేశాంగశాఖ సెక్రెటరీజనరల్ శ్రీ ఆర్. కె. నెహ్రూ నిన్న చెకొస్లొవక్ ప్రభుత్వ ప్లానింగ్ కమిషన్ అధ్యక్షుడు శ్రీ ఏ ఇంద్రాను కలుసుకొని భారత పంచవర్ష ప్రణాళికలో చెకొస్లొవేకియా సహకరించడానికిగల అవకాశాలనుగురించి చర్చించారని సెటికా వార్తాసంస్థ ప్రకటించింది.

శ్రీ నెహ్రూ నేడు చెక్ వాణిజ్యమంత్రి శ్రీ ఎఫ్ హె మోజ్‌ను కూడా కలుసుకొని జరిపిన చర్చలలో ఉభయ ప్రభుత్వాలు తమదేశాల మధ్య వాణిజ్య సంబంధాలను చక్కబరుచుకొనడానికి గట్టి ప్రయత్నం చేస్తున్నట్లు తెలుపబడింది

శ్రీ ఆర్ కె నెహ్రూ గౌరవార్థం చెక్ విదేశాంగమంత్రి విందుచేశారు ప్రాగ్‌లోని భారత రాయబారి శ్రీ ఎం పి మధగాన్ కూడా ఆయన గౌరవార్థం విందుచేశారు ఈ విందుకు చెక్ విద్యామంత్రి శ్రీ ఎఫ్ కావా, విదేశ వాణిజ్య మంత్రులు హాజరైనారు

తూర్పుయూరప్ దేశాలకు జీడిగింజల బెరడు ఎగుమతి

ఎర్నాకులం, ఫిబ్రవరి 26 — 1963వ సంవత్సరంలో రష్యా, జెకొస్లొవేకియా, యుగొస్లావియా, పోలెండ్, తూర్పుజర్మనీ, హంగరీ, రుమేనియా, బల్గేరియా మున్నగు తూర్పు యూరప్ దేశాలకు జీడిమామిడి గింజల బెరడును ఎగుమతి చేయుడానికై కేంద్ర ప్రభుత్వం ఇటీవల ఒక వాణిజ్య ప్రణాళికను ఇటీవల ఒక వాణిజ్య ప్రణాళికను పూర్తిచేసిందని, ఎగుమతుల అభివృద్ధి సమితి ఎర్నాకులం ప్రకటించింది.

తూర్పు యూరపు దేశాలకు జీడిమామిడి గింజల బెరడు ఎగుమతి ఇటీవలి కాలంలో బాగా ఎక్కువైంది 1961లో ఈ ఎగుమతులు 6 వేల టన్నులు కాగా 1962లో 10 వేల టన్నుల దాకా ఉన్నట్లు అంచనా వేయబడింది

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 27 — వచ్చేనెల రెండవ వారంలో జరుగనున్న కామన్వెల్తు దేశాల వాణిజ్యమంత్రుల సమావేశం కామన్వెల్తు దేశాల వర్తకం గురించి చర్చిస్తుంది.



● ప్రత్యేకంగా శిక్షణ పొందిన సిబ్బంది సరుకుల ఎగుమతి, దిగుమతులను నిర్వహిస్తుంది
● స్టేషన్‌నుంచి బయలుదేరే ముందు ప్రతి లారీకి భద్రతకోసం తాళాలు వేయబడగలవు
● ప్రతి లారీకి టాకోగ్రాఫ్ అమర్చబడి వున్నందున, ఎక్కువ తక్కువలు లేకుండా ఒకే ఒక క్రమమైన పద్ధతిలో అది నడప బడేటట్టు చూడబడుతుంది
● నిర్ణీతమైన వేళలకు ఖచ్చితంగా లారీలు నడపబడగలవు
● 348 స్టేషన్‌లలో గట్టి కప్పులుగల గిడ్డంగులు వున్నందున మీ సరుకులను బట్వాడా చేసే వరకు భద్రంగా వుంచడానికి సాధ్యమౌతుంది
● ప్రతి రోజూ మా లారీలు 50,000 కిలోమీటర్ల దూరంలో ప్రయాణం చేస్తున్నవి

మీ పార్శిళ్ళను పసిపాపను తీసికొని వెళ్లినంత జాగ్రత్తగా రవాణా చేయగలము

TVS రోడ్డుపై మీ సరుకును రవాణా చేయండి
సదరన్ రోడ్‌వేస్ ప్రైవేట్ లిమిటెడ్
(టివియస్ సంస్థ)
మదురై

FDS/SR/4 TE



సరఫరాదారులు: నవ్యుగ్యుయాటాకీస్ డిస్ట్రిబ్యూటర్స్ మద్రాసు.. విజయవాడ.. గుంటకల్.. సికింద్రాబాద్.

దగ్గుల శీఘ్రనివారణ కోసం సేవించేది
'ZEPHROL'
Trade Mark Brand
'జెఫ్రోల్' కాఫ్ సిరప్ సేవించండి
M&B నిర్మాతలు మే అండ్ బేకర్ లిమిటెడ్
డిస్ట్రిబ్యూటర్లు మే అండ్ బేకర్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్
బొంబాయి • కలకత్తా • గౌహతి • మద్రాస్ • న్యూఢిల్లీ



ఫోన్: 1259 గ్రాము: "సెసిషన్"
దుర్గా డీసెల్ హౌస్ (రిజిష్టర్డు)
మైకో — బాష్ సర్వీసు ఏజెంట్సు,
గోపాలరెడ్డి రోడ్డు, విజయవాడ-2.

పెర్కిన్సు	మెడోస్	డేవిడ్ బ్రౌన్	లిస్టర్
బెంజి	ఫోర్డుసన్	బైలారస	సెంట్రల్
లేలెండ్	ఫెర్గూసన్	పెట్టర్	సిడ్లీ

పైన తెలియపర్చిన డీసెల్ ఇంజన్ల పంపులు, పవర్ కేలిబ్రేషన్, అరుగుదల తక్కువగా ఉన్న పాత నాజిల్సు రీ కండిషనింగ్, ఆధునిక యంత్రములపై అనుభవము కల పనివారిచే ఆటోమొబైల్ ఇంజనీరు పర్యవేక్షణ క్రింద సకాలంలో చేయబడును అన్ని పంపులకు మైకో — బాష్ ఎలిమెంట్సు, డెలివరి వాల్వులు, నాజిల్సు సరసమైన ధరలకు మావద్ద లభించును